Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA

ఉపయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808385

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఒక నెలకు	2—40	2—65
3 నెలలు	7—00	7—90
6 నెలలు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

30 ఏండ్లు శివజాగరణ

[illegible] 30 —
[illegible] 30 యేండ్లుగా [illegible] 34 యేండ్ల తర్వాత [illegible]

సంపుటి : 25 సంచిక : 331 ★ విజయవాడ 1-12-1960 గురువారం ★ 6 పేజీలు వెల : 7 నయాపైసలు

పార్లమెంటు చరిత్రలో మొదటిసారిగా సంయుక్త సమావేశ పశ్యకత

వరకట్నాల నిషేధం బిల్లు సవరణ విషయమై ఉభయసభల భిన్నాభిప్రాయాల ఫలితం

—: x :—

బిల్లుకు తన సవరణ ఉండవలసిందే అని రాజ్యసభ పునరుద్ఘాటన

ఢిల్లీ, నవంబర్ 30 —

వరకట్న నిషేధం బిల్లుపై నేడు తిరిగి రాజ్యసభ లోకసభ అభిప్రాయంతో ఏకీభవించలేకపోవటంచేత ఇండియా పార్లమెంటు చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రెసిడెంట్ రాజ్యాంగంలోని 108వ సూత్రం క్రింద గల అధికారాలను వినియోగించి ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరం ఏర్పడింది.

బిల్లుకు తాను సూచించిన సవరణలు ఉండవలసినదే అని రాజ్యసభ నేడు పునరుద్ఘాటించింది. 'వరకట్నం' నిర్వచనం గురించి, కట్నం కోరినందుకు శిక్ష విధించటం గురించి రెండు సభలకు విభిన్నాభిప్రాయాలున్నవి.

రాజ్యసభ లోగడ చేసిన సవరణలపై ఇప్పుడంత పట్టుపట్టడం లేదని న్యాయశాఖ మంత్రి ప్రవేశపెట్టిన తీర్మానంపై మూడు రోజులు చర్చ జరిపిన పిమ్మట నేడు ఓటింగు జరిగినది. [illegible]

ఇతే బిల్లు పేరును గురించి, దాని అమలు మాత్రాన్ని గురించి లోకసభ చేసిన రెండు సవరణలు మాత్రం రాజ్యసభ ఆమోదించింది.

ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ కట్నం కోరడం నేరం క్రిందికి రావాలని, వివాహ సందర్భంలో ఇచ్చే కానుకలు కూడా నిషేధించాలని రాజ్యసభ సవరణ నిర్దేశిస్తున్నది.

కట్నం కోరడాన్ని శిక్షార్హంగా చేయటం లోకసభ అనగా ఇది అనవసరమైన బాధలకు, దొంగ కేసులకు దారి తీస్తుందనీ, అందుచేత దీనిని బిల్లులో నుంచి తొలగించాలనీ రాజ్యసభ పట్టుపట్టింది.

న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్ సేన్ మూడు రోజుల చర్చకు సమాధానం చెప్తూ రెండు సభలు కట్నాలను నిషేధించాలన్న సూత్రంపై భేదించడం లేదనీ, ఆ సూత్రాన్ని ఆచరణలో పెట్టడానికి ఉపయోగించవలసిన శబ్దజాలం విషయంలో మాత్రమే భేదాభిప్రాయాలున్నవని చెప్పారు. ఉభయ సమావేశం ఏర్పాటుచేయడం రాజ్యాంగ విరుద్ధమేగాని కొందరు సభ్యులు వాదించినట్లుగా అసాధారణ పరిస్థితి కాదని ఆయన అన్నారు.

ప్రభుత్వానికి ఈ బిల్లు విషయంలో స్పష్టమైన ఆలోచనలు లేకపోవటం చేతనే ప్రస్తుత వైరుధ్యం ఏర్పడిన విషయం [illegible] మంత్రి అన్నారు.

మహిళా సభ్యుల అభ్యర్థనపై ప్రభుత్వం ఈ బిల్లు జారీచేయలేదని [illegible] ప్రస్తుత వైరుధ్యానికి కారణమని [illegible] చెప్పారు.

కట్నం భార్యకుగాని ఆమె వారసులకు గాని చెందిన ఆస్తి [illegible] వివాహ విషయం [illegible] కట్నాలు కోరి [illegible] కుమారులకు [illegible] న్యాయశాఖా మంత్రి చెప్పారు.

ఉభయ సభలలో ఒకటి ఆమోదించిన బిల్లును రెండవది తిరస్కరించినా లేక ఒక బిల్లుకు సంబంధించిన సవరణలలో రెండు సభలు అంగీకారం కుదరకపోయినా, లేక ఒకటి ఒక బిల్లును ఆమోదించి రెండవ సభకు పంపిన తర్వాత ఆ రెండవసభ ఆ బిల్లుకు 6 మాసాలవరకు ఆమోదం ఇయ్యకపోయినా ప్రెసిడెంటు రాజ్యాంగంలోని 108వ సూత్రం ప్రకారం ఉభయసభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయగోరుతున్నట్లు రెండు సభలకు తెలియచేయవచ్చు.

అలాంటి సందర్భంలో ప్రెసిడెంట్ ఎప్పుడైనా ఉభయసభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయవచ్చు. అలాంటి సమావేశానికి లోకసభ స్పీకర్ అధ్యక్షత వహించాలి. వైస్‌—ప్రెసిడెంటు రాజ్యసభకు ఎక్స్—అఫీషియో చైర్మన్ మాత్రమే కనుక ఆయన ఈ సంయుక్త సమావేశానికి హాజరు అయ్యే అవకాశం లేదు.

కట్నాల నిషేధం బిల్లుపై జరిగే సంయుక్త సమావేశం రెండు సభలు వేటిపై భేదించినవో ఆ సవరణలను మాత్రమే పరిశీలించాలి.

సంయుక్త సమావేశంలో పాల్గొన్న రెండు సభల సభ్యులలో అధిక సంఖ్యాకులు ఏలా సవరణను ఆమోదిస్తే ఆ సవరణలతో బిల్లును రెండు సభలు ఆమోదించినట్లే అవుతుంది. ఆపిమ్మట అది ప్రెసిడెంట్ ఆమోదానికి పంపబడుతుంది.

ఆంధ్ర యూనివర్సిటీలో ఇంజనీరింగు టెక్నాలజీ

5 సంవత్సరాల కోర్సు ఏర్పాటుకు గ్రాంట్సు కమిషన్ సహాయం

హైదరాబాదు, నవంబరు 30:—

హయ్యర్ సెకండరీ పరీక్ష అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు నిర్వహించే 4 సంవత్సరాల ఇంజనీరింగు, టెక్నాలజీ కోర్సును 5 సంవత్సరాల ఇంటెగ్రేటెడ్ కోర్సుగా మార్చేందుకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రు 1.92 లక్షలు ప్రతి సంవత్సరం గ్రాంటు క్రింద, రు. 60,000 ఒకదఫా మాత్రమే ఇచ్చే గ్రాంటు క్రింద మంజూరు చేసింది.

[illegible]-రెసిడెంట్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయం

[illegible]లో నాన్—రెసిడెంట్ [illegible] సహాయంతో ఏర్పాటు [illegible] యూనివర్సిటీ కమిషన్ సూత్రప్రాయంగా అంగీకరించింది.

ఈ సెంటరును ఏర్పాటు చేయుటలో రు 70,000 ఖర్చును భరించేందుకు కూడా యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ ఆమోదించింది [illegible] మొత్తమును ఆంధ్ర విశ్వవిద్యాలయం, తన [illegible] భరించవలసివుంటుంది.

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య

—: x :—

బిల్లు శాసనసభచే ప్రాంతీయ సంఘానికి నివేదన

హైదరాబాద్, నవంబర 30 —

రాష్ట్రంలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టగోరుతున్న బిల్లును, గిడ్డంగులను క్రమబద్ధంచేసి లైసెన్సులిచ్చే బిల్లును, మద్రాసు వ్యవసాయిక తెగుళ్ల, వ్యాధుల చట్టాన్ని తెలంగాణాకు వర్తింపచేసే బిల్లును శాసనసభ నేడు ప్రాంతీయ సంఘానికి పంపింది.

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టే బిల్లుపై మొదటి పఠనానికి సమాధానమిస్తూ యీ కార్యక్రమాన్ని దశలవారిగా 1961 జూన్ మొదటి తేదీ నుంచి అమలు చేయాలని ప్రభుత్వం చాలా పట్టుదలతో ఉన్నదని విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు చెప్పారు.

జాతీయం చేయబడిన పాఠ్యగ్రంథాల ధరలు అధికంగా వున్నవన్న విమర్శ, అవి విద్యార్థులకు సకాలంలో అందటం లేదన్న విమర్శ సమర్థనీయం కాదని, ప్రభుత్వం పుస్తకాలు సకాలంలో చేరటానికి చేయగలిగినదంతా చేసినదని మంత్రి చెప్పారు. వచ్చే సంవత్సరం రెండు తరగతులపుస్తకాల జాతీయం పూర్తి అవుతుందని కూడా ఆయన చెప్పారు.

బాలికలవిద్యకు అధిక ప్రాధాన్యమియ్యాలని శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ కోరారు.

మాజీ విద్యామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే మాట్లాడుతూ జాతి అభివృద్ధి దృష్ట్యా విద్యకు ముఖ్యంగా ప్రాథమికవిద్యకు అధిక ప్రాధాన్యమివ్వాలని అన్నారు.

విద్యా విస్తరణతోపాటు విద్యా ప్రమాణాన్ని కూడా నిలబెట్టాలని ఆయన అన్నారు.

ప్రాథమిక విద్యా విధానాన్ని విజయవంతంగా అమలు చేయటానికి తగిన పరిస్థితులను కల్పించాలని శ్రీ పి. రాజగోపాలనాయుడు చెప్పారు. పాఠశాలలు విద్యార్థులకు దేరువలో వుండాలని, అలా వున్నపుడే యీ బిల్లును ధిక్కరించిన వారిని శిక్షించడం న్యాయంగా ఉంటుందని శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి అన్నారు.

శ్రీ సహబ్ ఆలీ ఖాన్, శ్రీమతి కనకరత్నమ్మ బిల్లును సమర్థించారు.

వ్యవసాయ పని తరుణాలను దృష్టిలోపెట్టుకొని పాఠశాలలు పనిచేసే, పిల్లల తల్లిదండ్రులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా యీ బిల్లు విజయవంతం కాగలదని శ్రీ ఎస్. వి. కె. కృష్ణావతారం అన్నారు. అంతటితో బిల్లు ప్రాంతీయ సంఘానికి పంపబడింది.

రాష్ట్రంలో గిడ్డంగులను క్రమబద్ధంచేసి లైసెన్సులు యిచ్చే బిల్లును ప్రవేశపెడుతూ ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఒకే శాసనం అమలులో ఉండటం కోసం యీ బిల్లు కొని తేబడినదని వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి చెప్పారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ పి. ఎస్. శేషాద్రి బిల్లుపై చర్చలో ప్రసంగించారు.

చర్చకు సమాధానమిస్తూ వ్యవసాయోత్పత్తి మార్కెట్ చట్టం రాష్ట్రంలోని రెండు ప్రాంతాలకు ఒకేవిధంగా ఉండేరీతిలో యీ సమావేశంలో గాని లేక వచ్చే సమావేశంలో గాని ప్రవేశపెట్ట బడగలదని మంత్రి చెప్పారు.

ఆ పిమ్మట బిల్లును ప్రాంతీయ సంఘానికి పంపటానికి సభ ఆమోదించింది.



"గోవా స్వేచ్ఛకై పోరుసాగుతున్నది సమితిలోనే" — నిజానికి

గుర్తుతెలిని విమానంలో శ్రీ లుముంబా అదృశ్యం

—: x :—

ప్రధాని బసనుంచి కాంగోనది వరకు భూగర్భంలో సొరంగం

—: x :—

విమానం లుముంబా కుడిభుజమైన శ్రీ గిజెంగాదై వుంటుందని అధికారుల భావన

లియోపాల్డ్‌విల్లి, నవంబర్ 30 —

పదవీభ్రష్టుడై పలాయనం సాగిస్తున్న శ్రీ పాట్రిస్ లుముంబాను గుర్తుతెలియని విమానం ఒకటి నిన్న ఉదయం పదిగంటలకు చేరవేసుకుపోయినట్లు నేడిక్కడ అధికారపక్షాలవారు చెప్పుతున్నారు. ఈక్వేటర్ రాష్ట్రానికి వెలుపల కొద్దిమైళ్ళమీదాన పోయిండా సమీపాన విమానం దిగడానికి తాత్కాలికమైన ఏర్పాటుజరుగగా ఆ విమానం అక్కడవిగి ఆయనను చేరవేసుకుపోయినట్లు తెలుస్తున్నది. తప్పించుకుపోవడానికై ఆయన జరుపుతున్న ప్రయాణంలో నివరిఘట్టం దీనితో ప్రారంభమయింది.

లుముంబాను చేరవేసుకుపోయిన విమానం స్టాన్లీవిల్లిలోని ఆఫ్రికన్ పార్టీ నాయకుడు, లుముంబా కుడి భుజము అయిన శ్రీ ఆంటోయిన్ గిజెంగా నిర్వహణలోనున్న రెండు విమానాలలో ఒకటై వుంటుందని ఇక్కడి అధికార వర్గాల వారు విశ్వసిస్తున్నారు.

శ్రీ లుముంబా పలాయనాన్ని గురించి శ్రీ గిజెంగాకు ముందే తెలుసునని ఆయన, అనుయాయులు శ్రీ లుముంబాను లియోపాల్డ్‌విల్లి నుంచి సరిహద్దుల అవతలకు యీక్వేటర్ రాష్ట్రంలోనికి భద్రంగా చేరవేశారనీ, అక్కడనుంచి ఆయన విమానం చేరవేసుకు పోయిందని యీ వర్గాలవారన్నారు.

ఇది ఇలా వుండగా, లియోపాల్డ్‌విల్లిలోని శ్రీ లుముంబా భవనాన్నుంచి కాంగో నదివరకు భూమిలోపల ఒక సొరంగం వున్నట్లు మిత్రరాజ్య సమితి సరిశీలకులు కనుగొన్నారని అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

అయితే ఆదివారంనాడు, శ్రీ లుముంబా తప్పించుకుపోయినప్పుడు ఆయన దీనిని ఉపయోగించిన సూచనలేవీ లేవు.

యీ సొరంగానికి ఇనుప తలుపులు వున్నట్లు కూడా తెలుస్తున్నది.

దయాళ్—కసావుబూఘేటి

కాంగోలో మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ ప్రెసిడెంటు కసావుబూతో నిన్న రెండు గంటలసేపు సమావేశమై శ్రీ లుముంబా అదృశ్యమవడంతో ఏర్పడిన పరిస్థితి చర్చించారు.

శ్రీ లుముంబా అదృశ్యమైన కొన్ని గంటలకే ఆ విషయాన్ని కర్నల్ మొబుటుగాకు మిత్రరాజ్య సమితి తెలిపారు [illegible] ఆసియా దౌత్య [illegible] వున్నట్లు తెలుస్తున్నది.

ప్రకాశం బ్యారేజి

షట్టర్లు బిగించడం పరిపూర్తి

విజయవాడ, నవంబరు 30:—

నాలుగేళ్ల క్రిందట ప్రారంభించిన ప్రకాశం బ్యారేజి నిర్మాణం అన్ని ఉక్కుతలుపులు బిగించడంతో పూర్తయింది.

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు ఆంధ్ర ముఖ్యమంత్రిగానున్న దినాలలో రాష్ట్రంలో ప్రప్రథమంగా ప్రారంభించిన ప్రజోపయోగ కార్యక్రమం ఇది. తర్వాత శ్రీ నీలంసంజీవరెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రిగా బ్యారేజికి అనుబంధించిన రహదారి వంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ "ప్రకాశం బ్యారేజి" అని నామకరణం చేశారు. దీని నిర్మాణానికి సుమారు మూడు లక్షల రూపాయల ఖర్చు అంచనా వేశారు.

ఉక్కు కావలసినంతగా లభించక పోవడంచేత తలుపులు బిగించడంలో ఒక సంవత్సరం పైగా ఆలస్యం అయింది. ఇందుకు కావలసిన తలుపులు అన్నీ సీతానగరం వర్కుషాపులోనే తయారయినాయి.

పూర్వం ఆనకట్ట తలుపులు ఆరు అడుగుల ఎత్తు వుండడంచేత సుమారు పదిలక్షల ఎకరాలకు నీరు [illegible] బ్యారేజీ షట్టర్లవల్ల పది అడుగుల ఎత్తు వరకు నీటిని నిలువుకోవచ్చును. ఇందువల్ల అదనంగా ఒక లక్ష ఎకరాలు సాగు కావచ్చునని అంచనా.

లాంఛన ప్రాయంగా యీ బ్యారేజి నిర్మాణం పూర్తయిన ఉత్సవాన్ని త్వరలో జరుపుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బాబూజీ

మిత్రరాజ్యసమితికే అప్పుతీసుకోకుండా జరగటం లేదు — నేను కొంచెం ఉప్పు అప్పుతీసుకుంటే ఏం?

కార్పొరేషన్ కౌన్సిలు

సమావేశంనుంచి మజ్లిస్ సభ్యుల "వాకౌట్"

హైదరాబాదు, నవంబరు 30 —

నేటిరాత్రి జరిగిన హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంనుంచి ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు. ముస్లిమ్ సభ్యులపట్ల కార్పొరేషన్ కౌన్సిలులోని కాంగ్రెసు పక్ష సభ్యుల వైఖరికి నిరసనగా తాము "వాకౌట్" చేస్తున్నామని మునిసిపల్ మజ్లిస్‌పార్టీ కార్యదర్శి శ్రీ సయ్యద్ అహమ్మద్ అన్నారు.

మజ్లిస్ సభ్యుడు శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్, మేయర్, డిప్యూటీమేయర్ సిటింగు అలవెన్సు వారికి ప్రతినెల ఇచ్చే రు 250, రు 200 లను వెన్నుకు (మొయిరు మేయరు డిప్యూటీ మేయరుకు) ఏవిరుకోవాలని ఒక తీర్మానం ప్రతిపాదించాడు. ఈ తీర్మానంపై చర్చ వాల్యాయిది తీరుకుంది చర్చ జరుగుతూ వుండగానే మజ్లిస్ సభ్యులు యీ వాకౌట్ చేశారు.

ఆ తరువాత తీర్మానం ఓటుకు పెట్టగా వీగిపోయింది.

ఢిల్లీకి శ్రీ పళ్లంరాజు పయనం

—: x :—

కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో మంత్రివర్గ విస్తరణ సంప్రదింపులకై వెళ్ళినట్లు వార్త

—: x :—

శాసనమండలికి శ్రీ పసల సూర్యచంద్రరావు అభ్యర్థిత్వం త్రోసివేతపై ఎన్నికల సంఘం చర్చ

హైదరాబాద్, నవంబరు 30.—

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖామంత్రి శ్రీ యం. పళ్లంరాజు ఇవ్వాళ ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

మంత్రివర్గవిస్తరణ ప్రతిపాదన విషయమై కాంగ్రెసు అధ్యక్షునితో కేంద్ర పార్లమెంటరీ బోర్డుతోను ఆయన చర్చించగలరని ఇక్కడ రాజకీయ వర్గాలలో ఆయన ఢిల్లీపర్యటనకు ఆపాదిస్తున్నారు.

తర మంత్రివర్గంలో వారి వ్యవసాయ వం [illegible] కాంగ్రెస్ శాసన సభా పక్ష నాయకుడు శ్రీ డి. సంజీవయ్య కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు అనుమతిని కోరారని తెలుస్తున్నది.

ఇదివరలో అనుకున్నట్లు గాక, శ్రీ పళ్లంరాజు తర మంత్రి పదవిని ముందుగానే వికిధి పెట్టగలరని ఇప్పుడు ధృవపడినట్టుగా భావింపబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఇవ్వాళ మధ్యాహ్నం సమావేశమైంది. శాసనమండలికి, ప్రదేశ్‌కాంగ్రెస్ ఎన్నికల సంఘం శ్రీ పసల సూర్యచంద్రరావు అభ్యర్థిత్వాన్నిగూర్చి ఏకగ్రీవంగా నిర్ణయించగా కేంద్ర పార్లమెంటరీ బోర్డు దానిని త్రోసివేయటంపట్ల ఎన్నికల సంఘం సభ్యులలో ఒకరైన శ్రీ పి. వి. జి. రాజు తమ ఆశ్చర్యాన్ని ప్రకటించారని తెలియజేయబడింది. ప్రదేశ్ ఎన్నికల సంఘం కేవలం అభ్యర్థులను సిఫారసు చేసే సంఘమే కాని తుది నిర్ణయాధికారం కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకే ఉన్నదని ఎన్నికల సంఘం సభ్యులు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. శాసనమండలికి యిదివరలో జరిగిన ఎన్నికలలో యిద్దరు మైనారిటీ అభ్యర్థుల విషయంలో కేంద్ర పార్లమెంటరీ బోర్డు విశాలభావంతో పరిగణించలేదని భావిస్తున్నట్లు తెలియజేయబడింది. ఏదైనా తగినంత బలమైన కారణం లేనిదే సాధారణంగా కేంద్రకాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ప్రదేశ్ ఎన్నికల సంఘం చేసిన ఏకగ్రీవ నిర్ణయానికి విరుద్ధంగా నిర్ణయించటం జరుగదు. అయినప్పటికీ శ్రీ పి. వి. జి. రాజు యీ విషయమై పట్టుదల వహించటం లేదు. శ్రీ పళ్లంరాజు ఢిల్లీ వెళ్లారని తెలియజేయబడింది. యీ పరిణామాలను రాజకీయ వర్గాలవారు శ్రద్ధతో గమనిస్తున్నారు.

ఎయిర్ మార్షల్ శ్రీ ఇంజనీరు
(భారత వైమానిక దళాధిపతి)

శ్రీ పి. వి. జి. రాజు ఢిల్లీ పయనం

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఇవ్వాళ ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

న్యూయార్కుకు శ్రీ కృష్ణమీనన్ పయనం

న్యూఢిల్లీ, నవంబరు 30 —

మిత్రరాజ్యసమితిలో భారత ప్రతినిధివర్గం నాయకుడు, భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఇరాన్ మీదుగా న్యూయార్క్‌కు పయనమై వెళ్ళారు.

తాజా వార్తలు
[4వ పేజీలో]

ఆంధ్రప్రాంతానికి హౌసింగుబోర్డు విస్తరణ

—: x :—

ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 30 —

ఆంధ్రప్రాంతంలోని పదకొండు జిల్లాలకు విస్తరింపజేసేందుకు వీలుగా హైదరాబాదు హౌసింగు బోర్డు చట్టాన్ని సవరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఇవ్వాళ సాయంత్రం ప్రకటించారు.

విస్తృతంగా గృహాల నిర్మాణానికిగాను త్వరితగతిని అవసరమైన భూములను స్వాధీనం చేసుకునేందుకు హౌసింగుబోర్డుకు విస్తృతాధికారాలు ఇచ్చేందుకుకూడా నిర్ణయించబడిందని ఆయన తెలియజేశారు.

హైదరాబాదులో నిర్మించనున్న హౌసింగు బోర్డు నిర్వహణలో "అద్దెలకిచ్చే గృహ నిర్మాణ పథకానికి" శంకుస్థాపన చేస్తూ నేడు ముఖ్యమంత్రి పై విషయాలు తెలియజేశారు.

గృహ నిర్మాణ పథకాలకు జీవిత బీమా కార్పొరేషన్ ఋణాలను విరివిగా ఇవ్వవలసిన ఆయన అన్నారు. ఈ సదుపాయాన్ని హౌసింగుబోర్డు పూర్తిగా వినియోగించుకొని నగరంలో గృహవసతికి గల కొరతను తీర్చగలదని ముఖ్యమంత్రి ఆశ విశ్వాసాన్ని వెల్లడించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, యుద్ధానంతరం అన్ని పట్టణాలలోను గృహ వసతికి కొరత ఏర్పడిందన్నారు.

అన్ని ప్రధాన నగరాల్లో అనేక కాలనీల నిర్మాణం [illegible] హైదరాబాదులో [illegible] ప్రయత్నాలు [illegible] లేవనీ, వాని ప్రభుత్వం పైననే ఎక్కువగా ఆధారపడియున్నారని అన్నారు.

ఈ సమస్యపరిష్కార విషయంలో ఎంతోయం చేసేందుకు ప్రభుత్వం వెనుకాడదని, అయితే కేవలం ప్రభుత్వ ప్రయత్నాల వలననే ఈ సమస్య తీరదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మంత్రులకు, హౌసింగు బోర్డు అధ్యక్షుడు శ్రీ ఏ. రాఘవరెడ్డి స్వాగతం చెప్పారు.

ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ అచ్యుతరెడ్డి ప్రసంగిస్తూ బోర్డు నిర్మించిన ఆనేక గృహాలను ప్రభుత్వం బోర్డుకు బదిలీ చేయటం మీద తన విచారాన్ని వ్యక్తంచేశారు.

బోర్డు సభ్యుడు, శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మఖ్దూమ్ మొహియుద్దీన్ వందన సమర్పణ గావించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధిపత్యమున శాస్త్రోక్తముగా తయారైన

INCO'S Statesman easy flow FOUNTAIN PEN INK
Sponsored by Ind & Com. Govt of A. P.

స్టేట్స్‌మన్
సిరా నాటి బహుమతు లకు ప్రయత్నించండి.

వివరములు దుకాణదారుని అడిగి తెలుసుకోండి

డిస్ట్రిబ్యూటర్లు — (సర్కారు, రాయలసీమ, వరంగల్ ఖమ్మం జిల్లాలకు)
స్పాకో జనరల్ ఏజన్సీస్, విజయవాడ-1.

ప్రకటన

డి. ఎమ్. సి. కంపెనీ, బొంబాయివారి సూపరఫాస్ఫేటు, యితర రసాయనిక ఎరువులు అమ్ముటకు తూర్పుగోదావరి జిల్లాలో సమర్థులైన సబ్ ఏజంట్లు కావలెను. కావలసినవారు వెంటనే పత్రి మాతో సంప్రతించవలయును

ది గ్రేటు యీస్టర్న్ ఏజన్సీస్,
(పోస్టుబాక్సు నెంబరు [illegible])
పాత పోస్టాఫీసు వీధి :: కాకినాడ.

శూల హరిణి

వెరిగాటు కొత్త లకులేక కడుపు నొప్పు లకు. ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పైస్వాధి ఎప్పు నిలవత్సరముల నుండి యున్నను, యెంత సోపుపప్పు సేవించి యున్నను, ఏ వైద్యుల్లో యున్నను బాగుచేయబడును. ఆపరేషన్ అవసరము లేదు.
15 రోజుల మందుఖరీదు రు. 20/— ముందుగా రు. 5/— అడ్వాన్సు పంపాలి.
హెడ్ ఆఫీసు: నెల్లూరు.
అనుభవ వైద్యశాల, 177, గోవిందప్పనాయకన్‌వీధి, మద్రాసు-1

సంగ్రహ ప్రకటనలు

అప్పుకావలెను

విశాఖపట్నము టర్నరు సత్రమువద్ద మెయిన్ రోడ్డు ఆనుకుని 500 చ.గ. జాగాలో క్రొత్తగా కట్టిన సుమారు రు. 40,000 రాతిభవనముపై రు. 10,000 రుణము కావలయును. వడ్డీ సాలుకు 9 శాతము వరకు యివ్వబడును. వివరములకు యిన్‌ఫర్మేషనుబ్యూరో, విశాఖపట్నం.

అమ్మకము

స్టీల్ పైపులు, ఫిట్టింగులలో మీకు కావలసిన వాటికి దిగువ వారికి వ్రాయండి. ఖండేల్‌వాల్ (బ్రదర్స్) ప్రైవేట్ లిమిటెడ్, 82 సెంబుదాస్ వీధి, మద్రాసు — 1.

పుస్తకములు

1. Five Pandits Notes 1961 March.
2. ఎస్.ఎస్.ఎల్.సి. తెలుగు టెస్టు పేపర్లు రు. 1
3. 7 ఫారం. సేవా పదనం నోట్సు 75 న. పై.
4. 5 కాపీలకు తక్కువ పోస్టు ద్వారా పంపబడవు.
5. టి.వి. అండ్ కో, 22/234 రాజమండ్రి.

సవరణ

రాజవోలు పంచాయతి

26—11—60 విజయవాడ ఆంధ్రప్రభ 2 వ పేజీ మొదటి కాలంలో ప్రచురింపబడిన పై ప్రకటనలో "రాజవోలు పంచాయతి సమితి" బదులు "రాజవోలు పంచాయతి" అని చదువుకొనవలెను.

టెండరు నోటీసు

జిల్లాపరిషత్తు. కాకినాడ

తూర్పుగోదావరి జిల్లాపరిషత్తువారి యాజమాన్యములోగల ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థులు కూర్చుండు నేలపీటలు సప్లయి చేయుటకు, సీలువేసిన టెండర్లు ది. 12—12—60 తేదీ మధ్యాహ్నం 4—00 గంటలవరకు జిల్లా పరిషత్తు ఆఫీసులో తీసుకొనబడును. టెండరుదార్లు పూర్తి వివరములు ఈ ఆఫీసు నుండి తెలుసుకోవచ్చును. టెండర్లు ఆ దినమే సాయంత్రము 5—00 గంటలకు జిల్లా పరిషత్తు ఆఫీసులో సెక్రటరీవారివల్లగాని వారిచే అనుమతి పొందబడినవారిచేగాని తెరువబడును.

(సం.) టి. త్ర్యయంబకం, సెక్రటరీ.

టెండరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

దిగువ ఆయిటముకు సీల్డు టెండర్లు ఈ ఆఫీసుకు 19—12—60 మ. 12 గం.లోగా చేరులాగున కోరబడుతున్నవి. సదరు టెండర్లు అదేరోజు సా. 3—30 గం.కు తెరవబడును.

1. సివిల్ ఇంజనీరింగు వర్క్సు నిమిత్తం హైదరాబాదు నుండి విజయవాడ, మచిలీపట్టణం, గుంటూరు, ఏలూరు వగైరాలకు 1—1—61 నుండి 30—6—61 వరకు సిమెంటు, ఉక్కు, ఇసుక మొదలైనవి రవాణా చేసేందుకు లారీల సప్లయి.

ధరావతుసొమ్ము డిపాజిట్టు రు. 500.

షరతులు సంబంధిత సలతోసహా టెండరు ఫారములు రు. 5 చెల్లించి ఆఫీసు వేళలలో హైదరాబాద్, ఎగ్జిక్యూటివు యింజనీరు నుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు.

గురుప్రసాద్, చీఫ్ ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

నోటీసు

చిత్తూరు డిస్ట్రిక్టు జడ్జి ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో

ఒ. పి. నం. 416 నుండి 420/1960.

శ్రీ సి. వి. వసంతరాజన్ రిసీవరు ఆఫ్ శ్రీ హతిరాంజీమఠ్, తిరుపతి, పిటీషనరు.

గవర్నమెంటుచే దరిమిలా నిర్ణయింపబడు తుది పరిహారమునకు భంగము లేకుండ, యిదివరకే యివ్వబడిన అడ్వాన్సు కంపెన్సేషను ప్రతివాదికిగాను, దిగువ ఎస్టేట్లమీద రావలసిన మైనర్ కంపెన్సేషను బదులు గవర్నమెంటు వారిచే యిప్పించవలసిందిగా కోరుతూ పిటీషనరు దాఖలు చేసిన పై 5 పిటీషనులు నోటీసుకు 15—12—60 తేదీకి వాయిదా వేయబడినవి.

ఒ. పి. నం. 416—60 పొన్నేరిపల్లి రు. 1900.
ఒ. పి. నం. 417—60 కాటూరు రు. 3900.
ఒ. పి. నం. 418—60 శివనాథపల్లి రు. 6900.
ఒ. పి. నం. 419—60 రాగిగుంట రు. 1500.
ఒ. పి. నం. 420—60 అలతూర్ రు. 11300.

కే. రాజగోపాలాచారి, పిటీషనరు తరపు అడ్వకేటు.

శ్రీ శార్వరినామ సంవత్సర మార్గశిర శుద్ధ త్రయోదశి
1960 డిశంబర్ 1. గురువారం
శుద్ధ త్రయోదశి ఉ: 7—35 వరకు భరణీ సా. 6—16 వరకు. వర్జ్యం లేదు.

ఆంధ్రప్రభ

1960 డిశంబరు 1, గురువారం

ఇప్పటికైనా....

ఒకే ప్రభుత్వం క్రింద పనిచేస్తూ, ఒకే తరగతికి చెందిన ఉద్యోగుల వేతనాలలో వ్యత్యాసం ఉండడం ఏమాత్రం సమర్థనీయం కాదు.

కాని, ఆంధ్రప్రదేశ్ లో మాత్రం—కారణ మేదైనప్పటికీ — తెలంగాణా ప్రాంతం వారికంటె ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రభుత్వోద్యోగులకు ముట్టుతున్న వేతనాల స్థాయి చాలా తక్కువ.

ఒకే ప్రభుత్వంలో కలిసి పనిచేయ వలసిన ఉద్యోగుల విషయంలో, ప్రాంతాల ప్రాతిపదికపై, ఇట్టి తరతమ భేదాలు ఉండరాదని మే మిదివరకు అనేక పర్యాయాలు సూచించే పున్నాము.

రెండురకాల స్కేళ్లను రద్దుచేసి, ఒకే పద్ధతిని ప్రవేశపెట్ట వలసిన అవసరం ఏనాడో గుర్తించబడినా, అది ఏ విధంగా చెయ్యాలో తేల్చుకోలేక పోవడంచేత, ఎప్పటి వ్యత్యాసమే ఇప్పటికీ ఇంకా నిలిచిపోయి వెక్కిరిస్తూ ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన యంత్రంలో తగు సంస్కరణలు సిఫారసు చేసే నిమిత్తం నియమింపబడ్డ ఉన్నితన్ కమిటీ పుణ్యమా అని అయినా, ఈ వ్యత్యాసానికి వెంటనే ఉద్వాసనం చెప్పడం జరిగితే, ప్రభుత్వయంత్రంలోని ఒక గొప్పలోటు సర్దుబా టయినట్టు చెప్పుకోవచ్చు.

రెండు రకాల స్కేళ్లలోనూ, తక్కువ స్కేలు జీతాలు పుచ్చుకునే ఉద్యోగులకు వెంటనే ఎక్కువ స్కేలు జీతాలు ఇవ్వాలని కమిటీ సిఫారసు చేసింది. ఖర్చు కోసం వెనుకాడకుండా తక్షణం ఈ పని చెయ్యడం అవసరమని కమిటీవారి అభిప్రాయం. ఒకే రకమైన పని చేసే ఉద్యోగులు కొందరు హెచ్చు జీతాలు తీసుకుంటూ ఉండగా, మరికొందరు తక్కువ జీతాలు తీసుకోడంలో అర్థం లేదు. తెలంగాణావారి జీతాలు తగ్గించడం సబబుకాదు కనుక, ఆంధ్ర ప్రాంతీయోద్యోగుల జీతాలు ఆ మేరకు పెంచడమే న్యాయం.

జీవనవ్యయం నానాటికీ పెరిగిపోతున్నరోజు లివి. తెలంగాణావారికంటె తక్కువ జీతాలు పుచ్చుకుంటున్నామనే బాధకు తోడు, పెరిగిపోయిన జీవన వ్యయానికి తట్టుకోలేకపోతున్న బాధకూడా ఆంధ్ర ప్రాంతీయోద్యోగులను పీడిస్తున్నది. ఈ పరిస్థితిలో వారి వేతనాలను తెలంగాణావారి వేతనాలతో సమంగా పెంచడంకంటే ఉత్తమ పరిష్కారమార్గం మరి లేదు. ఆంధ్రప్రభుత్వం తక్షణం ఈ సిఫారసును అమలులో పెట్టగలదని ఆశిస్తున్నాము.

పరిపాలన యంత్రం చురుకుగా, సమర్థతతో పని చెయ్యడానికి కమిటీచేసిన సిఫారసులలో ఇది ఒక ముఖ్యాంశం. సరిపోని జీతాలతో సిబ్బంది అసంతృప్తులై ఉంటే, పరిపాలన చక్కగా కొనసాగదు. జీతాలు పెంచినప్పటికీ పనిచెయ్యని బద్ధకస్తులు ఉంటూనే ఉంటారనేది సరియైన మాట కాదు. అట్టివారిచేత గట్టిగా పని చేయించని దోషం వారిపైన అజమాయిషీ కేర్పడ్డ అధికారులది.

వివిధ ప్రభుత్వ శాఖలను క్రమేణా మూడు దశలలో సెక్రటేరియట్‌లో లీనం చెయ్యడానికి ఉన్నితన్ కమిటీ సూచించిన పథకంకూడా పనులలో వృధా కాలయాపన నెంతో తగ్గించి, త్వరితంగా నెరవేరేటట్టు చేయగల దనడానికి సందేహం లేదు. వివిధశాఖల డైరెక్టర్లకు అసిస్టెంటు సెక్రటరీవంటి హోదాలిచ్చి, మంత్రులకు సరాసరి కాగితాలు పంపే ఏర్పాటు చేయడంద్వారానేమి, ప్రతిశాఖకూ ఆర్థిక సలహాదార్లను ప్రత్యేకించి నియమించడం ద్వారానేమి, శాఖాచంక్రమణం కొంత వరకైనా తగ్గే అవకాశం ఉంది. సాలీనా బడ్జెటులో ఆయా శాఖల పథకాలకు స్థూలంగా కేటాయించబడ్డ మొత్తాలకు లోబడి, ఏ శాఖకాశాఖలో అవసరాన్నిబట్టి కొన్ని సర్దుబాటులు- ఆర్థిక కార్యదర్శి పరిశీలనతో నిమిత్తంలేకుండా- చేసే స్వేచ్ఛ ఆయా శాఖాధికారుల కివ్వడంకూడా చాలా సముచితమైన మార్పే.

అయితే, పైన సూచించినట్టు, ఈ మార్పులన్నీ చెయ్యడం ఒక యెత్తు, వీటి సత్ఫలితాలను చక్కగా చిక్కబట్టుకోడం మరొక యెత్తు. పై అధికారులలో చిత్తశుద్ధి, నీతి నియమాలు, కార్యోత్సాహం లోపిస్తే, శీఘ్రగమనానికి తీసిన అడ్డదారులుసైతం చుట్టు త్రోవలుగా మారిపోతాయి. పై అధికారుల సద్ధర్మనిష్ఠయే క్రింది ఉద్యోగుల్లో ప్రతిబింబిస్తుంది.

రవిస్‌కాల్వ గట్టుమీద నివాసాలు

విజయవాడ, నవంబరు 30 :—

రవిస్‌కాలవ గట్టుమీద నివాసాల ఏర్పరచుకున్న వారి తొలగింపును ఆపుచేస్తూ పబ్లిక్‌వర్క్సు శాఖ ఉత్తర్వు చేసింది. విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరును ఈ విషయంలో అభిప్రాయాన్ని తెలియజేయాలని ప్రభుత్వం కోరింది.

తమకు ఆ స్థలాలను కౌలుకు యిచ్చారనీ, చిన్నచిన్న పరిశ్రమలు నెలకొల్పుకుని ఉన్నామనీ, ఇప్పుడు కదలవలసి వస్తే, నష్టపడగలమని రవిస్‌కాలువగట్టుమీద "సెటిల్మెంటు — యజమానులు" కొందరు పెట్టుకున్న దరఖాస్తులమీద ఈ ఉత్తర్వు జారీచేశారు.

ఏలూరు కాలువకు ఇరువైపులా గల గట్లమీద నివాసాలు దాదాపు తొలగించివేయటం జరిగింది. ముత్యాలంపాడు కాలనీలో దాదాపు ఒక వెయ్యి పూరిపాకలు నెలకొల్పారు. ముత్యాలంపాడు కాలనీలో అన్ని సదుపాయాలూ కలుగజేయడానికిగాను రాష్ట్రప్రభుత్వాన్ని మూడు లక్షల రూపాయలు అప్పుగా కోరారు. ఈ మొత్తం మంజూరు కాగలదని స్పెషలాఫీసరు విశ్వాసంతో ఉన్నారు.

వరంగల్‌లో మంత్రి శ్రీ లక్ష్మణ్

వరంగల్, నవంబరు 29 :—

పురమందిరంలో మున్సిపల్ కౌన్సిల్ 27 వ తేదీన ఏర్పాటుచేసిన స్వాగతసభలో లఘుపరిశ్రమల శాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌కు కౌన్సిల్ తరపున స్వాగతపత్రాన్ని సమర్పించారు. పరిశ్రమల స్థాపనకు కావలసిన సదుపాయాలను కలుగచేయవలసిందిగా మంత్రి మునిసిపాలిటీకి సూచించారు.

ఈ సభకు శ్రీ బుచ్చయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కె.రాజన్‌బాబు వందనసమర్పణచేశారు.

జిల్లా వెనుకబడిన తరగతుల సభను ప్రారంభిస్తూ, స్వకులప్రయోజనాలను కాంక్షించి కుల తత్వాలను ప్రేరేపించవద్దని మంత్రి శ్రీ లక్ష్మణ్ హితవు గరిపారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. మధుసూదనరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. హయగ్రీవాచారి, శాయిలు, లింగం, టి. ఎస్. మూర్తి, బి. సత్యదేవ్ ప్రసంగించారు.

ప్రయిజ్ బాండుల "డ్రా" పర్యవేక్షణ కమిటీ

హైదరాబాద్, నవంబరు 28:—

హైదరాబాదు జూబిలీహాలులో డిసెంబరు 1 న ఉదయం పదినుండి జరిగే రెండవ ప్రయిజ్ బాండుల డ్రా పర్యవేక్షణకు క్రింది కమిటీని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

చైర్మన్ : శ్రీ పి. దశరథరామరెడ్డి, శ్రీమతి ఎ. శ్యామలాదేవి, శ్రీమతి మునీర్‌జారీ, నేషనల్ సేవింగ్సు డైరెక్టర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్, అకౌంటెంట్ జనరల్ శ్రీ ఆర్. ఎస్. చటర్జీ, పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ జె. ఆర్. సేన్ గుప్తా, రిజర్వు బ్యాంకుకు చెందిన శ్రీ కె. అవన్ (కార్యదర్శి).

ఢిల్లీ, నవంబరు 30 :—

యాథాతథంగా మార్పులు లేకుండా ముద్రించబడిన డి. హెచ్. లారెన్స్ రచించిన 'లేడీ ఛాటర్లీస్ లవర్' నవలపై నిషేధాజ్ఞను తొలగించే అభిప్రాయం భారతప్రభుత్వానికిలేదని కేంద్ర హోమ్ శాఖా స్టేట్‌మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

"రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతాలలో వ్యత్యాసాలను తొలగించాలి"

ఉన్నితన్ కమిటీ సిఫారసు; సెక్రటేరియట్‌లో వివిధశాఖల కార్యాలయాల విలీనం జరగాలని సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, నవంబర్ 30—

సెక్రటేరియట్‌తో వివిధ శాఖల అధిపతుల కార్యాలయాలను కలిపివేయాలనీ, ఈ కార్యక్రమాన్ని మూడు దశలలో పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉన్నితన్ పరిపాలనా సంస్కరణల సంఘంవారు సిఫార్సు చేశారు.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఉద్యోగుల వేతనాలలోని వ్యత్యాసాలను తొలగించాలని కూడా పరిపాలనా సంఘం నివేదికలో ప్రభుత్వానికి సూచించింది. వేతనాల వ్యత్యాసాలను తొలగించేటప్పుడు తక్కువ జీతాల బదులు, తెలంగాణాలోని అధిక వేతనాల స్థాయికి రెండు ప్రాంతాల ఉద్యోగుల వేతనాలను తీసికొని రావాలని వీరు సిఫార్సు చేశారు. ఇదేవిధంగా తెలంగాణా ప్రాంతంలోకంటె ఆంధ్రప్రాంతంలో అధిక వేతనాలు ఉంటేపక్షంలో ఆ జీతాలనే రెండు ప్రాంతాలవారికి యివ్వాలని కూడా నివేదికలో స్పష్టంచేశారు.

ప్రభుత్వానికి నిన్ననే ఉన్నిత కమిటీ తన నివేదికను సమర్పించింది. ఈ నివేదికలోని ఇతర అంశాలివి:

"ఆర్థిక, పరిపాలనా విషయాలలో వివిధ శాఖల అధిపతులకు ఎక్కువ అధికారాలను యివ్వాలి. గెజిటెడ్ ఆఫీసర్లపై క్రమశిక్షణ చర్యలు తీసికోడానికి, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ఫిర్యాదుల పరిశీలనకు ఉన్నతాధికారాలతో కూడిన ఒక ట్రిబ్యూనల్‌ను ఏర్పాటుచేయడం అవసరం."

సెక్రటేరియట్‌తో వివిధ శాఖల అధిపతుల కార్యాలయాలను కలిపివేయాలని ఈ కార్యక్రమాన్ని మూడు దశలలో పూర్తిచేయాలని ఉన్నితన్ కమిటీ సిఫార్సు చేసింది. ఉన్నితన్ కమిటీముందు సాక్ష్యం యిచ్చిన అనధికారులలో ఒకరు అసలు సెక్రటేరియట్‌ను రద్దు చేయాలని సూచించారని, దీనివల్ల ప్రభుత్వ పరిపాలనా వ్యయం చాలవరకు తగ్గిపోగలదని చెప్పడం జరిగిందని ఈ నివేదికలో వెల్లడయింది.

సెక్రటేరియట్‌ను రద్దుచేసే బదులు సెక్రటేరియట్‌తో ప్రభుత్వ కార్యాలయాలను కలిపివేయడం మంచిదని బాగా ఆలోచించిన అనంతరం ఉన్నితన్ కమిటీ ఈ నిర్ణయానికి వచ్చింది. ఈ కార్యక్రమాన్ని మూడు దశలలో పూర్తిచేయాలని చెప్తూ, మూడవ దశలో సెక్రటేరియట్, ప్రభుత్వ కార్యాలయాల విలీనం పూర్తికావాలని పరిపాలనా సంస్కరణల సంఘం తన నివేదికలో స్పష్టం చేసింది.

ఈ మూడు దశల కార్యక్రమాన్ని ఉన్నితన్ కమిటీ ఈ క్రిందివిధంగా వివరించింది. మొదటి దశలో సెక్రటేరియట్, ప్రభుత్వ కార్యాలయాల విలీన కార్యక్రమం ఈ క్రింది విధంగా అమలు జరుగుతుంది.

వివిధ శాఖల అధిపతులను జాయింటు, లేదా డిప్యూటీ సెక్రటరీగా లేక అడిషనల్ సెక్రటరీగా పరిగణించాలి. ఆ యా శాఖల కార్యదర్శితో ముందే కుదిరిన ఒడంబడిక ననుసరించి, మంత్రికి ప్రభుత్వ శాఖల అధిపతులు నేరుగా కొన్ని రకాల ఫైళ్లను అందజేయవచ్చు. ఏలయితే సెక్రటేరియట్‌లో వీరు ఉండిపోవడానికి ఏర్పాట్లు చేయటం అవసరం.

ఇక రెండవదశలో అమలు జరుగవలసిన విలీన కార్యక్రమాన్ని ప్రభుత్వ శాఖల అధిపతులు కార్యదర్శులు ఆ యా ప్రభుత్వ శాఖల ఆర్థిక సలహాదారులతో కలసి రూపొందిస్తారు. కానీ, రెండవదశలో సెక్రటేరియట్ కార్యాలయంలో కానీ, ఏదో ప్రభుత్వశాఖల అధిపతుల కార్యాలయంలో కానీ, ఒకచోట ఏ ప్రతిపాదనపై గానీ, తుది పరిష్కారం జరిగేట్లు చూడటం జరగాలి. దీనికి అనుగుణంగా సెక్రటేరియట్‌లో నిర్వహించే పనులను సమీక్షించటం అవసరం. రెండవ దశలో ప్రభుత్వం అనుమతి పొందవలసిన కార్యక్రమాలను సెక్రటేరియట్‌లో పరిశీలించటం జరుగుతుంది. ఇక ప్రభుత్వశాఖల అధిపతుల కార్యాలయాలలో వారి పరిమితులతోనే తమ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

మూడవ దశలో ప్రభుత్వ కార్యాలయాలను సెక్రటేరియట్‌లను పూర్తిగా విలీనం చేస్తారు. వివిధ శాఖల అధిపతుల కార్యాలయాలు సెక్రటేరియట్‌లోనే ఉండిపోతాయి. దీని కనుగుణంగా కొత్త సెక్రటేరియట్ కార్యాలయాన్ని నిర్మించాలి.

సెక్రటేరియట్, ప్రభుత్వ శాఖల విలీనం చెయ్యడంలో కొందరు ఉద్యోగులు మిగిలిపోతారు. కానీ తృతీయ ప్రణాళికా కాలంలో చాలామంది ఉద్యోగుల అవసరం ఉంది కాబట్టి రిట్రెంచిమెంటు అవసరం ఉండబోదు.

రివెన్యూబోర్డు: జిల్లాల పునర్నిర్మాణం

సెక్రటేరియట్, ప్రభుత్వ శాఖల విలీన కార్యక్రమాన్ని మూడు దశలలో అమలు జరుపాలని ఉన్నితన్ కమిటీ సూచన చేసిందికాని, తన నివేదికలో రివిన్యూ బోర్డును గురించి ప్రస్తావించలేదు. రెవిన్యూబోర్డు గురించి ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలిస్తున్నందున ఉన్నితన్ కమిటీ ఈ విషయమై చర్చించలేదు.

కాని సాధ్యమయినంత త్వరలో జనాభావిస్తీర్ణం దృష్టిలో పెట్టుకొని జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరగాలని ఉన్నితన్ కమిటీ సిఫార్సు చేసింది. రాష్ట్రంలో మిగిలిన 13 జిల్లాలలోను జాయింట్ కలెక్టర్లను నియమించాలని, రాష్ట్రమంతటా ప్రధానంగా తెలంగాణాలో రివెన్యూ ఆఫీసులలో ఉద్యోగుల సంఖ్యను పెంచాలని సూచించారు.

జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలతోనే ప్రజలకు అనుదిన సంబంధం ఉన్నందున ఈ కార్యాలయాలను అభివృద్ధి చేయాలని వీరు తమ నివేదికలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ది పథకాలను అమలు జరపడానికి త్వరితగతిని నిర్ణయాలు తీసికోడానికి వీలుగా, బడ్జెటులో ఒక పథకానికి కొంత మొత్తాన్ని కేటాయించిన అనంతరం, ఆ పథకాలను అమలు జరిపేబాధ్యత పరిపాలనాశాఖలకే వదలివేయడం అవసరమని ఉన్నితన్ కమిటీ సూచించింది. ఒక్కసారి ప్రభుత్వం ఆమోదించిన అనంతరం మరల మరల ఆర్థికశాఖ ఆయా పథకాలకయ్యే ఖర్చుగురించి పరిశీలించడం అనవసరమని ఉన్నితన్ కమిటీ అభిప్రాయపడింది.

పరిపాలనలో ఆర్థికశాఖ జోక్యాన్ని పరిమితం చేయడం అవసరమని మొత్తంమీద పరిపాలనా సంస్కరణల సంఘం అభిప్రాయపడింది. దీనితో పనులు త్వరగా జరగడమే కాకుండా అభివృద్ధి ప్రణాళికలు కుంటుపడకుండా సాగిపోగలవని వీరి అభిప్రాయం.

సెక్రటేరియట్‌లో ఆయా శాఖల కార్యదర్శి క్రింద డిప్యూటీ సెక్రటరీ హోదాలో ఒక ఆర్థిక సలహాదారుని నియమించడం అవసరమని ఉన్నితన్ కమిటీ మరొక సూచన చేసింది. అయితే తుది నిర్ణయంచేసే అధికారం ఆయాశాఖల కార్యదర్శికే ఉండాలని వీరు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆర్థిక సలహాదారుడు, కార్యదర్శి మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడితే తుదినిర్ణయంకోసం ఆర్థిక కార్యదర్శికి నివేదించే పద్ధతికి స్వస్తి చెప్పాలి. ఆయాశాఖలలో ఆర్థిక విషయాలపై తుది నిర్ణయంచేసే బాధ్యతను, అధికారాన్ని కార్యదర్శులకే అప్పగించాలని ఈ కమిటీ స్పష్టం చేసింది.

సెక్రటేరియట్‌లో డిప్యూటీ సెక్రటరీ హోదాతో ఆర్థిక సలహాదారులను నియమించినట్లే ఆయా ప్రభుత్వశాఖల కార్యాలయాలలో అకౌంట్సు విభాగాలను ఏర్పాటు చేయాలని వీరు సూచించారు.

ప్రభుత్వ శాఖలకు అయ్యే డబ్బును అకౌంటెంటు జనరల్ ఆఫీసుద్వారా మంజూరుచేసే పద్ధతివల్ల పరిపాలనకు ఎంతో ఆలస్యం జరుగుతున్నదని ఉన్నితన్ కమిటీ విమర్శించింది. ఇలా కాకుండా స్థానిక ట్రెజరీలు అవసరమైన డబ్బును మంజూరు చేయవచ్చుని, అకౌంటెంటు జనరల్ ఆఫీసు డబ్బు మంజూరుచేసే ముందు ఆడిట్ చేసేబదులు తరువాత ఆడిట్ చేయవచ్చని వీరు సిఫార్సు చేశారు.

మూడవ ఫైనాన్సు కమిషన్

త్వరలో అధ్యక్షుని నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 30 :—

మూడవ ఫైనాన్సు కమిషన్ అధ్యక్షుని నియమించడానికి త్వరలోనే కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోగలదని తెలుస్తున్నది. ఇదివరకే ఫైనాన్సుకమిషను అధ్యక్షుడుగా శ్రీ జి. ఎల్. మెహతాను ప్రభుత్వం నియమించింది. కానీ అనారోగ్యకారణంగా ఆయన యీబాధ్యతనుండి తొలగించాలని కోరినందున ప్రభుత్వం మరొకరిని నియమించే విషయమై ఆలోచిస్తున్నది. ఈ సందర్భంలో అడిషనల్ జనరల్‌గా పనిచేసిన శ్రీ వి. కె. చందా పేరు వినబడుతూ వుంది.

ఢిల్లీలో అంతర్జాతీయ భవన నిర్మాణం

జపాన్ యువరాజుచే శంకుస్థాపన

న్యూఢిల్లీ, నవంబరు 30 :—

ప్రధాని నెహ్రూ, ప్రెసిడెంట్ ప్రసాద్, విదేశ రాయబారులు ఢిల్లీప్రముఖులు సమక్షములో ఢిల్లీలో అంతర్జాతీయ భవన నిర్మాణానికి జపాన్ యువరాజు అకిహిటో నిన్న శంకుస్థాపనచేశారు. లోధి ఎస్టేటులో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు.

జపాను రాజధాని టోక్యో నగరంలో ఇలాంటి అంతర్జాతీయ కేంద్రం ఒకటి వుంది. మూడు సంవత్సరాల క్రిందట ప్రధాని నెహ్రూ జపాన్‌ను సందర్శించినప్పుడు టోక్యోలోని ఈ అంతర్జాతీయ కేంద్రములో ప్రసంగించారు.

శంకుస్థాపన సందర్భంలో ప్రసంగిస్తూ, ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతులకు భారతదేశం వారధివంటిదని జపాను యువరాజు అన్నారు. ఢిల్లీలో నిర్మించే అంతర్జాతీయభవనంలో జరిగే సాంస్కృతికోత్సవాలు, సమావేశాలు ఇండియాకేకాక మొత్తం ప్రపంచానికే చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

రాజఘాట్ సందర్శన

ఢిల్లీ, నవంబరు 30:—

జపాన్ యువరాజు అకిహిటో, యువరాణి మిచికో నేటి ఉదయం రాజఘాట్ సందర్శించి గాంధీజీ సమాధిపై పూలదండ ఉంచారు.

యువరాజ దంపతులు రాజఘాట్‌కు వెళ్ళిన సందర్భంలో నాలుగుమైళ్ళ మార్గానికి యిరువైపుల నిలబడివున్న ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

వీరితోకూడా ఢిల్లీలోని జపాన్ రాయబారి వున్నారు. ఢిల్లీ చీఫ్ కమిషనర్ శ్రీ భగవాన్ సహే వారికి స్వాగతమిచ్చారు.

సమాధి ద్వారందగ్గర జపాన్ యువరాజ దంపతులకు అక్కడ గుమిగూడివున్న పౌరులు సుమారు వెయ్యిమంది స్వాగతమిచ్చారు.

అచ్చటనే నిర్మించబడుతున్న గాంధీజీ స్మారక చిహ్నాన్ని గురించి యువరాజు అకిహిటో పెక్కు ప్రశ్నలడిగారు.

గాంధీజీ స్మారకనిధి తరపున యువరాజుకు, యువరాణికి గాంధీజీపై వ్రాయబడిన గ్రంథాలు, గాంధీ వ్రాసిన 17 గ్రంథాలు బహూకరించబడినవి.

ఆంధ్రకు ఉక్కు, ఇనుము

[4 వ పేజీ తరువాయి]

దేవాలయాల అధికారులనుండి వ్యవస్థిత విరాళాలను మాత్రమే ఆమోదిస్తారన్నారు.

సహకారసంఘాలకు ఎన్నికలు రహస్యపద్ధతి ద్వారా మాత్రమే జరపాలన్న శ్రీ శంకరయ్య సూచనను మంత్రి శ్రీ చంద్రమౌళి నిరాకరించారు. సహకార సంఘాల ఎన్నికలు, ఆయా సంఘాల బై—లాల ప్రకారం జరుగుతాయనీ, కొన్ని రహస్య ఓటింగు పద్ధతినీ, మిగిలినవి బహిరంగ పద్ధతినీ ఎన్నుకున్నాయనీ చెప్పారు.

ఈ ఎన్నికల విషయంలో రహస్య ఓటింగ్ పద్ధతిని అన్నిటికీ వర్తింపచేసేట్లు నిబంధనలను ప్రభుత్వం రూపొందించాలని సభ్యులు పట్టుపట్టగా, ఈ వ్యవహారాన్ని ఆయా సంఘాల నిర్ణయానికి వదలడం వాంఛనీయమని మంత్రి చెప్పారు. ఈ స్వాతంత్ర్యంకూడా లేకుండా చేయడం ప్రభుత్వ విధానం కాదని చెప్పారు.

ప్రాసిక్యూషన్ సిబ్బంది

తెలంగాణా, ఆంధ్రా ప్రాంతాలలో ప్రాసిక్యూషన్ సిబ్బంది సర్వీస్ నిబంధనలను సమన్వయపరిచే ప్రశ్నను 1957 లోనే ప్రభుత్వం పరిశీలించిందనీ, అయితే ఈ పథకాన్ని అమలుపరిచే పక్షంలో దాదాపు అరవై అయిదువేల రూపాయలు ప్రభుత్వానికి అదనంగా ఖర్చవుతాయని అందువల్ల ఆ పథకాన్ని అమలు పరచలేదని ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి శాసనసభలో నేడు శ్రీ యస్. యం. శ్రీనివాసరావు వేసిన ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

ఆంధ్రాప్రాంతంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కలెక్టరు అధికారంలో ఉంటారనీ, తెలంగాణాలో పోలీసు ప్రాసిక్యూటింగు ఆఫీసర్లు, పోలీసు సూపరింటెండెంట్ అధికారంలో ఉంటారనీ, వీరిని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ నియమిస్తారనీ రెండు ప్రాంతాల విభేదాలను, ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ, ఆర్థికమంత్రి వివరంగా చెప్పారు.

"నైలాన్" వలలు

క్రిందటి సంవత్సరం తొంభై నైలాన్ వలలను సబ్‌సిడీ ధరలకు, చేపలు పట్టేవారికి ప్రభుత్వం పంచిపెట్టిందని మత్స్య పరిశ్రమ శాఖామంత్రి శ్రీ పద్మరాజు ఇవాళ శాసనసభలో శ్రీ పి. రాజగోపాలనాయుడు వేసిన ప్రశ్నకు సమాధాన మిచ్చారు. ఈ వలలను సరఫరా చేయడంతో రు. 214 టన్నుల మేరకు అదనంగా చేపలు దొరకవచ్చునని అంచనా వేశారన్నారు.

నెల్లూరు జిల్లాలో సహాయ కార్యక్రమాలు

పత్రికాగోష్ఠిలో కలెక్టర్ శ్రీ రామకృష్ణ ప్రకటన

(మన విలేఖరి) నెల్లూరు, నవంబరు 30:—

నెల్లూరు జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలవల్ల కలిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ జి. వి. రామకృష్ణ వివరిస్తూ మున్పై అయిదు వేల ఎకరాలు మాత్రం నీట మునిగినవనీ, సుమారు ఆరురోజులలో నీరు తీసిందనీ, ఈ పరిస్థితిలో పంట నష్టాన్ని అంచనా వేయడం సాధ్యంకాదనీ అన్నారు.

కలెక్టర్ శ్రీ రామకృష్ణ నిన్న పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ఇటీవల వర్షాలవల్ల అరవై లక్షల రూపాయలదాకా నష్టం సంభవించిందన్న వార్తలను ధ్రువపరిచారు.

నెల్లూరు జిల్లాలో ఇళ్ళు, రోడ్లు, చెరువులు బాగా దెబ్బతిన్నవన్న విషయాన్ని అంగీకరించారు. పదిరోజులలో పెద్దపెట్టున వర్షాలు పడడమే దీనికి ప్రధానకారణ మన్నారు.

మొత్తం 281 చెరువులకు గండ్లు పడినప్పటికీ, చాలావరకు వెంటనే తిరిగి గట్లువేయడం జరిగిపోయిం దన్నారు. అందువల్ల పెద్దగా నష్టం కలగలే దన్నారు.

3,559 ఇళ్ళు నష్టపడ్డవనీ, పద్దెనిమిదివేల మందికి దెబ్బతగిలిందనీ, అయితే వారంతా నిరాశ్రయులైనారని చెప్పడానికి వీలుకాదనీ వివరించారు.

మనుష్యు లెవరికీ ప్రమాదం సంభవించలేదనీ, నూరు పశువులుమాత్రం కొట్టుకుపోయాయనీ చెప్పారు.

సహాయ కార్యక్రమాలు

సహాయ కార్యక్రమాలను వివరిస్తూ తాము, ఇతర అధికారులు కలిసి ఇంతవరకూ మున్పై అయిదువేల అయిదు వందల ఇరవై రూపాయలదాకా బాధితులకు పంచిపెట్టామనీ, ఈ మొత్తంలో నెల్లూరు మున్సిపాలిటీ ఇచ్చిన విరాళంకూడ చేరివున్నదనీ కలెక్టర్ వివరించారు.

గూడూరు పట్టణ సహాయానికిగాను రాష్ట్రప్రభుత్వం తొమ్మిదివేల అయిదు వందల రూపాయలు మంజూరుచేసిందని తెలియజేశారు. ప్రధానినిధినుండి మంజూరైన వెయ్యిలో ఆరు వందలు రూపాయలు దుస్తులకు ఖర్చుచేశారన్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్రశాఖ అయిదువందల వస్త్రాలను పంపిందనీ, వాటిని బాధితులకు పంచుతూ ఉన్నారనీ అన్నారు.

గవర్నర్ కూడా తమ విచారాన్ని వెలిబుచ్చారనీ, సహాయం చేస్తామని వాగ్దానం చేశారనీ అన్నారు.

ఆషామాషీ

మెడమీద కాడి

నిన్న అలుమగల సంపాదనల విషయం కొంతవరకు పేర్కొన్నాం.... అలా ఇరువురూ అర్జనపరులైనప్పుడు ప్రతినిత్యం ఎన్నో తర్జనభర్జనలు తప్పవు....

సంపాదన ఇద్దరి మనస్తత్వాలను మార్చివేస్తుంది. సమానత్వం కాని సహానత్వం ప్రతిపాదిస్తుంది. జోడెద్దుల మెడమీద వేసే కాడి సమంగా వుంటే, బండిగాని, నాగలిగాని చక్కగా నడుస్తుంది.

దంపతుల్నికూడా, సామాన్యంగా జోడెద్దులతో పోలుస్తూ వుంటారు. కాని ఇక్కడ "కాడి" అంత సమానంగా వుండకూడదు. స్త్రీ మెడమీద మెత్తు పల్లంగా వుంటే ఎంతో ఏస కనిపిస్తుంది.

ఎత్తు తక్కువ వైపుకే బరువెక్కువ పడుతుందనే మాట సత్యమే. నిజానికి స్త్రీ జీవితం అంతే. పురుషుడు ఎంత బాధ్యత వహిస్తాడో, స్త్రీ అంత బరువు భరించాలి. ఆ బరువును తగ్గించడంకోసమే, సామాన్యంగా పురుషుడు — భార్యను అందంగా వుంచాలని, ఎక్కడలేని ఆభరణాలతో అలంకరించాలని ప్రయత్నించాలి. పరాయివాళ్ళు "ఫలానా ఆయన భార్య చాలా హుందాగా వుంటుంది" అని చెప్పుకొంటూ వుంటే వినాలని కుతూహల పడుతూవుంటాడు.

నా పనేంవుంది!

అలాంటి ఆవిడకూడా సంపాదించడం ప్రారంభిస్తే "ఇక నాపనేం వుంది." అన్న భావం అతనిలో మెదులుతుంది. 'రాళ్ళు మోసైనా నీకో గళ్లచీర కొనిపెడతానంటాడు జానపద వీరుడు... మాటలో ఎంత ఆనందం వుంది? ఎంత ఆరాధన వుంది? చూడండి జానపద హృదయంలో ఎంత త్యాగం, చమత్కారంవున్నాయో! అతడు "కొత్తలో

అతడు: "కొత్తకోక కొంటానే చిన్నదానా!
బొత్తాల రైక కొంటా....
కొత్తపూవు చూడాలే నావంక
సిలోన సాదాలి వెలవంకా?
ఆమె: కొనితేవ కొనితేవ నారాజా!
క్రొత్తచీర కట్టి, క్రొత్త రైక తొడిగి
నీ సిత్తమొచ్చినట్లే ఆడేను
నా మనసు మెత్త మంత శ్వేసను.
అతడు: తోటలోని సిరిసింత
దోరదాంగు కాయకాసి
కాపిడేసి కాయలమ్మి
వపరమొకటి కొనితెస్తా.
ఆమె: సవరంతో ముడిపుట్టే
పూవులన్ని మాలకట్టి
ముడిముట్టు తీస్పినట్టే
పాదాల దణ్ణమెడతా!
నీదాని నేహంతో నారాజా!

ఇలా భర్త ప్రతివస్తువును ఒక కానుకగా తెచ్చి ఇవ్వడం..... అవి స్వీకరించి ఆవిడ మురిసిపోవడం — ఆ ఆనందంలో అతని పాదాలను వందమాట్లు మొక్కడం ఒక అద్భుత ఘట్టంగా పరిణమించేది...

కరుణ కరిగి ప్రేమ మరిగి

అలా కానుకలు సంపాదించి ఇవ్వడంలో పురుషునిలో వున్న కఠినత్వం కరగడం, స్త్రీలో ఆనందం మరగడం జరుగుతూ వుంటాయి.

దంపతు లెవరో ఒకసారి, అనుకోకుండా పోట్లాడుకొన్నారట. భర్త చివరికి గ్రహించాడు, 'అనుకోకుండా ఆమెకు బాధ కల్పించానే' అని. అప్పుడతడన్నమాట.

"మల్లెపూలు తెచ్చి నిన్ను
మంచి చేసుకొంటా చిన్నదానా!
మంచిక్రింద మొక్కజొన్న
గింజలన్ని ఒలిచి తెచ్చి
దోసిట్లో పోసి నవ్వులన్ని
దోచుకొంటా చిన్నదాన"

చూడండి, ప్రణయ కలహాలు కూడా భర్త అందించే కానుకల ద్వారా పటాపంచలైపోతాయి. పల్లీ మనస్సులు మలయ మారుతంగా మారతాయి.



ఈ చీరెప్పుడు కొన్నావు?

ఆలిమగలు సంపాదించుకొంటూన్న ఇంట్లో, భార్య చీర కట్టుకు బైటికి వస్తే — క్రొత్తవాడు చూచినట్లే ఆ భర్తకూడా చూడాల్సి వస్తూవుంటుంది. అక్కడికీ మనస్సు ఆపుకోలేక "ఎప్పుడు కొన్నావీ చీరె? అని ప్రశ్నిస్తాడు.

"సరే! సంవత్సరమ్మైంది" అంటుందావిడ.

"మరి ఎప్పుడూ కట్టుకోలేదేం?"

"కట్టుకోకేం? అప్పుడు మీరు క్యాంపుకి వెళ్ళారో, లేకపోతే నే క్యాంపులో వుండగా కట్టుకొన్నానో".

"అంతే అయివుండాలి" అని భర్త ఆవేశ్యక్తి సమాధానం చెప్పుకొంటాడు కాని ఆయన ఆత్మ అనే పదార్థం చుక్కల్లే ఎలా ఉడికిపోతుందో ఎలా చెప్పడం!

అదే ఏ చమత్కారం గల భార్యో అయితే "ఎంత వుంటుందంటూ రీ చీరె" అంటుంది.

"చీరవిలువ నా కెందుకు! నీ విలువ తెలిసింది?..." అంటాడాయన తన సొమ్ము ఖర్చుకాలేదన్న సంతోషంతో.

వాళ్లకు తెలియని శివాలు— గళ్లుదాటిన అనుభవాలు

ఇలాంటి తమాషాలు చాలా జరుగుతూ వుంటాయి ఇంటి దాంపత్యాల్లో — కాని జానపదులుమాత్రం — ఆలుమగలుకూడా కష్టపడి పొలాల్లో పనిచేస్తూ వుంటారు. ఒకరి కొకరు తోడుగా నీడగా వుంటారు. కాని వాళ్ళకి ఒళ్ళు తెలియని శివాలు, గళ్ళుదాటిన అనుభవాలు కాదు.....

ఇద్దరు ఎంతో ఆప్యాయతతో ఆనందంతో కాలం గడుపుతూ వుంటారు. కష్టం చేస్తూ వుంటారు. దృష్టి ఒక్కటే వారికి, కాయకష్టంలో అలసట వుంది. అలసటలో నిస్సహాయత వుంది. నిస్సహాయతలో ఆశ్రయ వాంఛ వుంది. అందువల్ల వారొకరి హృదయంలో ఒకరు ప్రాలిపోతారు. ఒకరి నొసటి చెమట బిందువు లొకరు చిదుపుతారు....పైటకొంగుతో ఈమె విసిరితే, పైబట్ట కొంగుతో ఆయన విసురుతాడు.

ఆ సేవలో మనస్సులు ద్రవించి ఏకమైపోతాయి. మధురానుభవాలు పండి కుప్పలు పడతాయి. దాంపత్య భావం చరితార్థమవుతుంది. కాయకష్టంచేసి సంపాదించే ఆ జానపదులకూ, ఉద్యోగాల పేరుతో ఉలిపిరి గాలిపటాలై ఎగిరే వీరికీ ఎక్కడ పోలిక....

ఒకరి ఇంటికి పనిచేసేమనిషి వచ్చింది. ఆ ఇంటి యజమానురాలు కొంచెం హల్వా పెట్టిందామెకు. అది చూచి నవ్వుకొన్నదా పనిమనిషి. ఆ గృహిణి "ఆ కాస్తా నోట్లో వేసుకోవే" అంది.

నాకెక్కడిది నోరు?

"నాకెక్కడిది నోరు! ఆయన నోట్లో వెయ్యందే నేనెలా వేసుకోనమ్మగారూ.... మొన్న నెవరో గుప్పెడు జీడిపప్పులు పెడితే, మూటగట్టి మూడు పూటలకు తెచ్చిచ్చాడు నాకోసం" అన్నదా పనిమనిషి.

అలాటి ఆసక్తి, అద్భుత ప్రేమ వుండాలి దాంపత్యాలలో. ఈ రోజుల్లో భర్త రోజుకు పదిమాట్లు హోటళ్లలో తినివస్తాడు! ఆమె ఉద్యోగస్తురాలైతే అలాగే చేస్తుంది. అంతేగాని అది నోట్లో వేసుకొనే సమయంలో చటుక్కున రెండోవారు జ్ఞాపకం రావడం, చెయ్యి అలాగే బిరుసబారిపోవడం ఎక్కడుందీరోజుల్లో? 'చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష' అనే స్వార్థపరులెంతమందో వున్నారు.

కళేబరం—కంకాళం

అలాటి సమయంలో ఆడేదీ సంపాదిస్తోందని కూడా తెలిస్తే అసలు ఆవిడ విషయం ఎందుకు జ్ఞాపకం వస్తుంది. అతడే వస్తున్నైనా ఇంటికెందుకు తెస్తాడు! కరుణా దయాలేని ఆ కళేబరమే నడిచి, స్నేకిలెక్కో సాయంత్రానికింటికి చేరుతుంది!

ఇల్లంతా చక్కబరిచి, సాయంత్రంపూట వంట చేస్తూ, కిటికీలోనుంచి పతి దర్శనంకోసం నిరీక్షిస్తూవుండవలసిన వెలత — ఆయన వచ్చిన ఏ గంటకో, పూడ్చుకొంటూ వచ్చి కుర్చీలో కూలబడుతుం దా కంకాళం.

అది సంసారం మాత్రం కాదు— నర్తాలైతే కావచ్చు.

—రాపూరు

బహుమతిబాండుల రెండవ 'డ్రా'

పర్యవేక్షణసంఘాల నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 29 :—

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, నాగపూరు, లక్నో, పాట్నా, హైదరాబాదులలో డిసెంబరు 1 వ తేదీన జరిగే బహుమతి బాండుల రెండవ డ్రాను పర్యవేక్షించేందుకు భారత ప్రభుత్వం తొమ్మిది స్థానిక సంఘాలను నియమించింది.

ఢిల్లీ స్థానికసంఘంలో 14 మంది సభ్యులు వుంటారనీ, ఢిల్లీ మేయర్ శ్రీ శ్యామనాథ్ అధ్యక్షులుగా ఉంటారనీ, ఒక అధికార పత్రికా ప్రకటన పేర్కొన్నది.

లోక్ సభ:

1962 ఆఖరుకే చౌకధర కారు

ప్రభుత్వరంగంలో ఉత్పత్తి కాగలదని పరిశ్రమల మంత్రి శ్రీ షా ప్రకటన

ఢిల్లీ, నవంబర్ 30:—

ప్రభుత్వ రంగంలో చౌకధర చిన్న కారు 1962 ఆఖరుకు గాకపోతే కనీసం 1963 ఆరంభంనాటికైనా ఉత్పత్తి కాగలదని తాను ఆశిస్తున్నానని పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్‌షా నిన్న లోక్‌సభలో తెలియజేశారు.

మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోవుండే విధంగాను, పెద్దపెట్టున ఉత్పత్తి చేయుటానికి వీలుగాను ఈపని జరుగుతుంది. "దేశంలో పేరు ప్రఖ్యాతి సంపాదించిన" ప్రభుత్వ రంగంలో పెట్టే ఉత్పత్తి జరుగుతుందని కూడా ఆయన తెలియజేశారు.

మొదనాట సాలి 20 వేల కార్ల ఉత్పత్తి ఉత్పత్తవనీ, దరిమిలా సాలీనా 50 వేల కార్లవరకు యీ ఉత్పత్తి పెరుగుతుందనీ శ్రీ షా తెలియజేశారు. చివరకి వాడకందార్లు కొనుక్కోవటపు వచ్చేసరికి కారు ధర 6 వేలు మొదలు 6,500 రూపాయిలు మించి వుండరాదని, కొనుగోలుదారుకు కొన్ని సదుపాయాలు చూపించడం జరుగుతుందని, వాయిదాల పద్ధతిని చెల్లింపు అవకాశం యిటువంటి వాటిలో ఒకటనీ ఆయన అన్నారు.

పెట్రోలు విషయంలో దాదాపు స్వయం సమృద్ధి

నున్మతి, బుర్కైని పెట్రోలుశుద్ధి కర్మాగారాలు పూర్తిగా పనిచేయడం ప్రారంభమైనప్పుడు ఇండియాకు కావలసిన పెట్రోలు వస్తువులలో నాటికి 82 పాళ్ళు దేశీయఉత్పత్తులవల్లలభించగలవని గనులు, మానౌ శాఖల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ తెలియజేశారు. 1951 లో నాటికి పది పాళ్ళు మాత్రమే ఈ విధంగా లభించేదనీ, ప్రస్తుతం నాటికి 75 పాళ్లు లభిస్తున్నదనీ ఆయన అన్నారు.

శ్రీ కల్యాణ్‌సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రస్తుతం ప్రైవేటు రంగంలోవున్న పెట్రోలు శుద్ధి కర్మాగారాలు ఇప్పటికే పూర్తిస్థాయిని ఉత్పత్తి జరుపుతున్నవని ఆయన తెలియజేశారు.

కృత్రిమ వర్షోత్పత్తి: రష్యా సహాయాభ్యర్థన

శుష్క ఎరంగాల సహాయంతో కృత్రిమంగా వర్షాలు కురిపించే పద్ధతిని వివరాలు తెలియజేయ వలసిందని సోవియట్ ప్రభుత్వాన్ని ఇండియా ప్రభుత్వం కోరిందని శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక శాఖల ఉపమంత్రి డాక్టర్ ఎమ్. ఎమ్. దాస్ ఇవాళ లోక్‌సభలో తెలియజేశారు.

శ్రీమతి ఇలాపాల్ చౌధురికి ఆయన ఇలా తెలియజేశారు.

కోర్బా బొగ్గుగనుల పరిశీలనకృషి

ఉక్కు, గనులు, ఇంధనాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ శ్రీ విఠల్‌రావుకు సమాధానమిస్తూ, మధ్య ప్రదేశ్‌లోని కోర్బా బొగ్గుగనుల త్రవ్వకం ఏర్పాటులను గురించిన మూడు కార్యక్రమాల విషయంలోను సోవియట్ నిపుణులిచ్చిన నివేదికను జాతీయ బొగ్గుగనుల అభివృద్ధి సంస్థ ఆమోదించినదని తెలియజేశారు.

దక్షిణాదిని ఉక్కు కర్మాగారం ఏర్పాటు అవకాశాలు

దక్షిణాదిని ఉక్కు కర్మాగారం ఏర్పాటుకుగల అవకాశాలను పరిశీలించడానికి గాను కొంత కాలం క్రిందట నియమించబడిన సంఘం, తన నివేదికను వచ్చే సంవత్సరం మధ్యకాలం తరువాత మాత్రమే అందగలదని ఉక్కు, గనుల మంత్రి, సర్దార్ స్వరణ్ సింగ్ యివాళ లోక్‌సభలో సూచించారు.

ఆ సంఘం, తాను సిఫారసు చేసిన విధంగా భూగర్భ పరిశోధనలు జరిగి, లిగ్నయిట్, ఇనుము రాయి, సున్నపురాయి వంటి వాటి మచ్చులు తీసుకుని వాణిజ్య రీత్యా పెద్దపెట్టున పరీక్షలు జరిపిన మీదట మాత్రమే నివేదిక తయారు కాగలదని శ్రీ డి. సి. శర్మ మరి నలుగురు సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన తెలియజేశారు. పరీక్షలకుగాను తగినంత లిగ్నయిట్ 1961 మధ్యకాలంనాటికి మాత్రమే లభ్యం కాగలదని భావిస్తున్నారు.

ప్రభుత్వరంగం: షెడ్యూల్ కులాలు

షెడ్యూలు కులాలకు, షెడ్యూల్డు జాతులకు ఉద్యోగాలలో ప్రత్యేకింపు అనేది ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేసే పరిశ్రమంలలో ఉద్యోగాలకు వర్తించబోదని ఇండియా ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు స్పష్టం చేస్తున్నది. దేశీయ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ యివాళ లోక్‌సభలో శ్రీ బి. సి. కంబ్లేకి యీ విధంగా తెలియజేశారు.

భోపాల్‌నవాబ్ వారసులు

దేశీయ వ్యవహారాల మంత్రి పండిట్ పంత్ శ్రీ రామర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, కీర్తిశేషుడైన భోపాల్ నవాబు వారసునిగా ఎవ్వరిని ఇండియా ప్రభుత్వం గుర్తించలేదని తెలియజేశారు.

నవాబు మరణానంతరం ఎవరికి వారు తామే వారసులమంటూ ముగ్గురు ఇండియా ప్రభుత్వానికి తెలియజేశారని కూడా ఆయనన్నారు.

'ఆఫ్రికన్ రాజ్యాల మండలి'

షోంబి మద్దతు

బ్రజ్‌విల్లి, నవంబరు 29:—

పాశ్చాత్య కూటాలకు దూరంగా ఉండి ఆఫ్రికా ఖండ సమస్యలను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఒక 'ఆఫ్రికన్ రాజ్యాల మండలి' నెలకొల్పాలి అన్న సూచన సముచితమైనదని కాటంగా అధ్యక్షుడు మోయిసేషోంబే యిక్కడ ప్రకటించారు. ఫ్రెంచి కాంగో జాతీయదినోత్సవాలలో పాల్గొనడానికి షోంబి నిన్న యిక్కడకు వచ్చారు.

కాంగో ప్రెసిడెంట్ కసావుబూ, కాసై రాష్ట్ర ప్రెసిడెంట్ కలోంజీ కూడా బ్రజ్‌విల్లికి రానున్నారు. షోంబివెంట బెల్జియమ్ సైనిక సలహాదారుడు, ఉన్నతోద్యోగులు ఉన్నారు, వీరిని బట్టి చూడగా కసావుబూ, ఇతర కాంగో నాయకులు—షోంబేల మధ్య ముఖ్యమైన సంభాషణలు జరుగవచ్చని తెలుస్తున్నది.

కెనడాలో బస్సుప్రమాదం 16 మంది పిల్లల మృతి

లామాంట్, ఆల్బర్టా, నవంబరు 29:—

ఒక కెనడియన్ నేషనల్ రైలుబండి నేడు పిల్లలతో నిండిన స్కూలుబస్సుతో ఢీకొనడం ఫలితంగా 16 మంది పిల్లలు మరణించారని 25 మంది గాయపడ్డారనీ తెలుస్తున్నది.

32 మంది పిల్లలతో బస్సు వెళుతూ వుండగా ఈ ప్రమాదం సంభవించిందని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ ల తర్వాత ప్రకటించారు.

బొంబాయి, నవంబరు 28:—

పంజాబు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌రాష్ట్రం నుంచి దేశంలోనిమరిఏయితర ప్రాంతానికి బెంగాల్ దేశ ప్రత్తి—తన అనుమతి పొందకుండా—చేరవేయరాదని నిషేధిస్తూ టెక్స్టైల్ కమిషనర్ నేడిక్కడ ఒక పత్రికా ప్రకటనగావించారు.

రాజ్యసభ:

మిడుతల నిరోధానికై విమానాల కొనుగోలు

జరపాలని ఆహార వ్యవసాయశాఖ యత్నిస్తున్నట్లు శ్రీ పాటిల్ ప్రకటన

ఢిల్లీ, నవంబర్ 29:—

మిడుతల దండులను అరికట్టడానికిగాను చిన్నరకం విమానాలను కొన్నిటిని కొనడానికై ఆహారవ్యవసాయశాఖ యత్నిస్తున్నదని ఆ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇవాళ రాజ్యసభలో తెలియజేశారు. ఇవి కొనాలంటే విదేశీ ద్రవ్యమారకం అవసరమనీ, దానిని సంపాదించడానికి కొన్ని ఇబ్బందులున్నవనీ ఆయన అన్నారు. పాకిస్తాన్‌నుంచి ఇండియాలో ప్రవేశించిన మిడుతలను బాగా అరికట్టడం అయితే ఏటువంటి విమానాల వాడకం వల్లనే సాధ్యమౌతుందని కూడా ఆయన తెలియజేశారు.

ఇంతకు పూర్వం, ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప శ్రీ ఆర్. పి. ఎన్. సిన్హాకు సమాధానమిస్తూ, సెప్టెంబర్ నుంచి సుమారు 108 మిడుతల దండ్లు ఇండియాలో ప్రవేశించినవని, మూడు దండులు తప్ప [illegible] తెలియజేశారు. యీ మూడు దండులు [illegible] కారణంగా పశ్చిమ పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లలేక ఇండియా లోని తూర్పుప్రాంతాలలో తిరుగాడుతున్నవి. సామాన్యంగా యీ మిడుతల దండులు అక్టోబర్ ఆఖరు నాటికి పశ్చిమ దిశనుంచి ఇండియాలో ప్రవేశించి ఆ తరువాత పశ్చిమ పాకిస్తాన్‌కు తిరిగి వెడతవని శ్రీ కృష్ణప్ప అన్నారు. అయితే దక్షిణ బుతుపవనాలు తీవ్రంగా వున్న కారణాన యీ దండులు యిప్పుడు ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌లలో తిరుగాడుతున్నవి.

అంతర్జాతీయ పంచదారమహాసభ: ఇండియా సభ్యత్వ యత్నం

అంతర్జాతీయ పంచదార మహాసభలో ఇండియా సభ్యత్వానికై యత్నిస్తున్నదని శ్రీ ఎస్. కె. పాటిల్ తెలియజేశారు.

ఎగుమతి మార్కెట్టులో ఇండియాకు స్థానం లభించాలన్నా అమెరికాకు పంచదార ఎగుమతి చేయాలన్నా ఇది అవసరమని ఆయన అన్నారు. అంతర్జాతీయ ధరల కంటే అమెరికాలో పంచదార హెచ్చుధరనికూడా ఆయనతెలియజేశారు.

నగర్ హవేలీ, దాద్రాల సమస్య

ఢిల్లీ, నవంబరు 28:—

దాద్రా, నగర్‌హవేలి [illegible] విషయాన్ని [illegible] భారత ప్రభుత్వం అంగీకరించిందనీ, ఏర్పాట్లు రూపొందిస్తూ ఉన్నారని నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా విదేశవ్యవహారాలశాఖడిపుటీమంత్రిణి శ్రీమతిలక్ష్మీమీనన్‌చెప్పారు.

ఆ ప్రాంతాలలోని అధికారుల సూచనపై, ఒక సీనియర్ ఆఫీసర్‌ను అక్టోబర్ 17 నుండి ఆ ప్రాంతాల పాలకవ్యవస్థ అధీనంలోఉంచుతున్నారు. ఇతర సాంకేతిక నిపుణుల సహాయం ఇవ్వడానికి కూడా మొత్తంమీద భారత ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇతర ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ రెండు ప్రాంతాలను ఇండియన్ యూనియన్‌లో విలీనీకరించడంలో ఎట్టి న్యాయసంబంధమైన ఇబ్బందులు లేవనీ, ఇది అడుసుకాదని నిర్ణయించడం జరిగిందన్నారు.

దాదాపు రు. 19 లక్షల రిజర్వును ఆ ప్రాంతాల పాలకవ్యవస్థ చేకూర్చగలిగినదనీ, అక్కడ అభివృద్ధి పథకాలకు ఆ మొత్తాలను ఖర్చుపెట్టాలని ఇప్పుడు సంకల్పించబడిందన్నారు. అదును వచ్చినప్పుడు ఆ ప్రాంతాలనుయూనియన్‌లో చేర్చుకోగలమన్నారు.

బడిపిల్లలపై బెత్తాల ప్రయోగం

సింహళంలో పోలీసుల చర్య

కొలంబో, నవంబరు 29:—

ఇక్కడకు 10 మైళ్ళ దూరంలోగల జేలా పట్టణంలో నిరసన ప్రదర్శనలు జరుపుతున్న బడిపిల్లలను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు బెత్తాలను ప్రయోగించారు.

ఊరేగింపులపై విధించబడిన నిషేధాజ్ఞను ఉల్లంఘిస్తూ బడిపిల్లలు ప్రదర్శనలు ప్రారంభించారు. చెదరిపోవలసినదిగా హెచ్చరించినా వినక రాళ్ళు రువ్వడంతో, పోలీసులు బెత్తాలను ప్రయోగించవలసి వచ్చింది. ఎవరికీ గాయాలు తగుల లేదు.

గ్రాంటులను పొందుతున్న పాఠశాలలను డిసెంబరు 1 నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నందుకు వ్యతిరేకంగా రోమన్‌కాథలిక్‌లు సాగిస్తున్న ఆందోళనలో యీ పిల్లల ప్రదర్శన కూడా ఒక భాగం.

పశ్చిమ తీరానగల రోమన్ కాథలిక్ పాఠశాలలన్నీ నిన్నటిదినానే రేపుకూడా మూసివేయబడినాయి. ప్రభుత్వం యీ పాఠశాలలను స్వాధీనం చేసుకోరాదంటూ బడిపిల్లల తల్లిదండ్రులు పాఠశాల ఆవరణలలో మకాం చేసుకుని వున్నారు.

భారత-పాకిస్తాన్ సంయుక్త పత్రికా నిబంధనావళి

అమలుజరపడంలో సహకరించాలని పత్రికలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 28:—

భారత పాకిస్తాన్ దేశాలకు సంయుక్త పత్రికా నిబంధనావళిని అమలు జరుపడంలో సహకరించి, ఉభయదేశాలమధ్య స్నేహసంబంధాలను పెంపొందించడానికి ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉండవలసిందని భారత, పాకిస్తాన్ సమాచార శాఖల సంయుక్త సంఘం ఉభయదేశాలలో పత్రికలకు విజ్ఞప్తి చేసింది.

గత శనివారంనుండి రావల్పిండిలో సమావేశమవుతున్న యీ సంఘం సంయుక్త ప్రకటనపై విధంగా విజ్ఞప్తిచేసింది. భారత పాకిస్తాన్ దేశాలలోని పత్రికలు, రేడియో, చలనచిత్రాలు, ప్రచురణల వైఖరులను యీ సంఘం సమీక్షించింది.

భారత పాకిస్తాన్ ఒడంబడికలను అమలు జరుపడంలో ఉభయ దేశాలూ జరుపుతున్న కృషిని యీ సంఘం ప్రశంసించింది. తమ దేశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాలను గురించి సమీక్షించడంలో పత్రికావిలేఖరులకు అధికంగా సౌకర్యాలు కల్పించినట్లయితే, ఉభయదేశాలమధ్య అవగాహనకు మరింత తోడ్పడుతుందని ప్రస్తుతనిధానం మరింత నిర్బంధంగా ఉన్నదని సంఘం పేర్కొన్నది.

భారత ప్రతినిధి వర్గానికి డాక్టర్ డి. వి. కేస్కర్, పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి శ్రీ జడ్. ఏ. భుట్టో నాయకత్వం వహించారు.

ప్రపంచ వ్యవహారాలలో స్వతంత్ర ఆఫ్రేషియన్ రాజ్యాల ప్రముఖపాత్ర

—రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ ప్రస్తుతి

మాస్కో, నవంబర్ 29:—

ఆసియా, ఆఫ్రికాలలోని స్వతంత్ర రాజ్యాలు అంతర్జాతీయ వ్యవహారాలలో అతిముఖ్యమైన పాత్రను నిర్వహిస్తూ వుండడం ఈ శతాబ్దపు ప్రత్యేక విశిష్టతలలో ఒకటిగా పేర్కొన వచ్చునని సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడు కంబోడియా నాయకుడు ప్రిన్స్ సిహనౌక్ గౌరవార్థం చేసిన విందులో పేర్కొన్నారని సోవియట్ వార్తాసంస్థ టాస్ అన్నది.

ఇటీవల స్వాతంత్ర్యం సంపాదించుకొన్న పెక్కురాజ్యాలు ఇంపీరియలిస్టు రాజ్యాల హక్కులను తిరస్కరిస్తూ, తాటస్థ్యం ప్రాతిపదికగా శాంతియుత విదేశాంగ విధానాన్నే పరిగ్రహించినవని శ్రీ కృశ్చేవ్ పేర్కొన్నారు.

"ఆసియా, ఆఫ్రికాల ప్రజలు స్వాతంత్ర్యం సంపాదించుకొన్న తర్వాత కలోనియల్ రాజ్యాల సంరక్షకత్వంతో నిమిత్తం లేకుండా విశిష్టంగా వ్యవహరింపగలవనడానికి మీదేశమే చక్కని తార్కాణమై వెలసింది. కలోనియల్ దోపిడీదారుల కంటె ఈ రాజ్యాలు యిప్పుడు ఎక్కువ విజ్ఞతతో తమ సంపదలను వినియోగించుకొంటున్నవి" అని కూడా శ్రీ కృశ్చేవ్ అన్నారు.

ప్రిన్స్ సిహనౌక్ సమాధానమిస్తూ సోవియట్ యూనియన్‌తో తమకుగల మైత్రికి కంబోడియా గర్విస్తున్నదనీ, కొన్ని అంతర్జాతీయ సమస్యలపట్ల విభేదాలున్నప్పటికీ, భిన్న సాంఘిక వ్యవస్థలనే అనుసరిస్తున్నప్పటికీ, సోవియట్ యూనియన్ నిస్వార్థంగా తోడ్పడడం కూడా తమకు గర్వకారణమౌతున్నదనీ అన్నారు.

"ఆయుధ విసర్జన, కలోనియలిజం నిర్మూలన, శాంతియుత పునర్నిర్మాణంవంటి ప్రధాన సమస్యలపై ఏకాభిప్రాయం ఏర్పడివున్నందున ఈ విభేదాలు అంత ముఖ్యమైనవి కావని మాకు తెలుసు" అని కూడా శ్రీ సిహనౌక్ అన్నారు.

డిఫెన్స్ పట్టం (సవరణ) బిల్లు

గురువారంనాడు లోక్‌సభలో చర్చ

ఢిల్లీ, నవంబర్ 29.—

డిఫెన్స్ [illegible] (సవరణ) బిల్లుపై లోక్‌సభలో చర్చ గురువారం నాడు జరుగగలదని తెలుస్తున్నది. దానిపైన అన్ని పార్టీల వారు ఆరు గంటల కాలం కేటాయించారు. ప్రస్తుత చట్టాన్ని 1961 మొదలు మరి మూడు సంవత్సరాల పాటు అమలులో వుంచాలని యీ బిల్లు కోరుతున్నది.

తగ్గింపు ధర

ఆంధ్రప్రదేశ్ గురించి అమూల్య సమాచార గ్రంథం

ఆంధ్రదర్శిని

1/4 క్రౌన్ 862 పేజీలు.

1960 డిసెంబరు ఆఖరులోగా కొన్నవారికి

రు 10/- ల పుస్తకం రు 8/- లకే ఇవ్వబడును.

పోస్టేజి అదనం.

విశాలాంధ్ర ప్రచురణాలయం,

బకింగ్‌హామ్‌పేట పోస్టు :: విజయవాడ-2.

N.V.K.R's

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదూ?

అయితే సకాలములో ప్రీమియం నోటీసులో పేర్కొన బడిన కార్యాలయములో చెల్లించండి.

తప్పకుండా ప్రీమియం నోటీసు [illegible]. ఆ నోటీసు మీ వద్ద లేక పోతే క్రింది వివరాలు తెలుపుతూ ప్రీమియం చెల్లించండి:

- మీ పట్టా నెంబరు
- గడువు తేది
- చెల్లింపు విధము (మాసవారీ, త్రైమాసికము, అర్ధసం॥కం॥ సాలీనా)

ప్రీమియం నోటీసు మీకు అందకపోతే [illegible]

సకాలములో ప్రీమియములను చెల్లించండి

జీవిత భీమా — మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ కలుగుతుంది

ASP/LIC/AS-148 TEL.

వివాదాల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగం

ఏర్పాటు చేయాలని రైల్వే పనివారల జాతీయ సమాఖ్య జనరల్ కౌన్సిల్ విజ్ఞప్తి

డెహ్రాడూన్, నవంబరు 29—

కార్మిక వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వసూత్రాన్ని నిస్సంశయంగా అంగీకరించి - పరస్పర విశ్వాసం, సుహృద్భావం నెలకొల్పేటందుకు తగిన యంత్రాంగాన్ని ఏర్పాటుచేయవలసిందని, భారతీయ రైల్వే పనివారల జాతీయసమాఖ్య జనరల్ కౌన్సిల్ నేడు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రెండురోజులు యిక్కడ జరిగిన యీ కౌన్సిల్ సమావేశం నేడిక్కడ ముగిసింది. పారిశ్రామిక రంగంలో శాంతి నెలకొనాలంటే, వివాదాలను త్వరితగతిని పరిష్కరించేందుకు సమగ్రమైన, సమర్థవంతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ఒక్కటే మార్గమని కౌన్సిల్ ఒక తీర్మానంలో పేర్కొన్నది. ప్రభుత్వరంగంలో యజమానులు, పనివారు సమానమైన భాగస్వాములే కనుక, సంప్రతింపులకు, మధ్యవర్తిత్వానికి ప్రభుత్వరంగంలో యంత్రాంగం ఏర్పాటును చేయడం భారత ప్రభుత్వం విధి అనీ, యీ సూత్రాన్ని అమలుపెట్టకపోయినట్లయితే ప్రభుత్వరంగంభవిష్యత్తు అగమ్యగోచరంగా వుంటుందనీ కౌన్సిల్ భావించింది.

వేతన నిర్ణాయకసంఘం సిఫారసులకు సంబంధించి అంగీకారం కుదరని అన్నివివాదాలపై మధ్యవర్తిత్వం జరిపేందుకు రైల్వే మంత్రిత్వశాఖ రైల్వే పనివారల జాతీయ సమాఖ్యతో సంప్రతించి ఒక ట్రిబ్యునల్‌ను నియమించాలని కూడా కౌన్సిల్ గట్టిగా కోరింది. ఈ ట్రిబ్యునల్ నిర్ణయానికి ఉభయపక్షాలు కట్టుబడి వుండాలని తీర్మానం పేర్కొన్నది.

గత జూలైనెలలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె జరిగిన సందర్భంలో దేశభక్తినీ, విధినిర్వహణ వాంఛనీ ప్రదర్శించినందుకు రైల్వే పనివారలను అభినందిస్తూ కౌన్సిల్ మరొకతీర్మానం గావించింది. దేశానికి స్వాతంత్ర్యం లభించినప్పటినుంచి యిప్పటివరకు జాతీయభద్రతకు యీ సమ్మె ఒక పెద్ద సవాలు అనీ, అది విజయవంతమైవుంటే దేశానికి అవ్యవస్థస్థితి, క్షీణదశ పట్టివుండేదని తీర్మానం పేర్కొన్నది.

రాజకీయ పక్షాలకు కంపెనీల విరాళాలు

పరిమితి విధిస్తూ ప్రభుత్వంచే సవరణ

ఢిల్లీ, నవంబర్ 29:—

కంపెనీలు రాజకీయ పక్షాలకు విరాళాలు ఇవ్వడానికి అనుమతిస్తున్న కంపెనీ చట్టం సవరణబిల్లులోని క్లాజును వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు లోక్‌సభలో ఒక సవరణ ప్రతిపాదించారు. ఈ సవరణ కంపెనీల విరాళాలపై పరిమితి విధిస్తున్నది.

కంపెనీలు రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడానికి అనుమతిస్తూ కంపెనీలబిల్లులో ఉన్న క్లాజును నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులందరు వ్యతిరేకించారు.

ప్రతిపక్ష సభ్యుల వ్యతిరేకతను పురస్కరించుకొని ఈ విరాళాలకు ఒక పరిమితి విధిస్తున్న ఒక సవరణను వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు సభలో ప్రవేశపెట్టారు.

ఒక కంపెనీ ఒక రాజకీయ పార్టీకి ఏ ఆర్థిక సంవత్సరంలోను కూడ రు 25 వేలు గాని [illegible] ముందున్న మూడు సంవత్సరాల [illegible] నూటికి 5 వంతులు గాని యీ రెండింటిలో ఏది అధికమైతే అంతవరకు మాత్రమే విరాళం ఇవ్వవచ్చునని ఈ సవరణ నిర్దేశిస్తున్నది.

అయితే ఈ సవరణ ప్రతిపక్ష సభ్యుల [illegible] తగ్గించజాలకపోయింది. [illegible] సభ్యులు విమర్శించారు.

పెట్టుబడిదారులు రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వటం ప్రజాస్వామ్యానికి [illegible] ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ, ఆచార్య కృపలానీ విమర్శించారు.

పార్టీలకు కంపెనీలు విరాళాలు ఇవ్వరాదని [illegible] శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి [illegible] అన్ని కంపెనీలకు అన్ని పార్టీల విధానాలు పూర్తిగా తెలుసు అనీ, అందుచేత కంపెనీలు తమ విరాళాల ద్వారా పార్టీల విధానాలను మార్చే అవకాశం లేదని అన్నారు. [illegible]

[illegible] కాంగ్రెసు సభ్యులకు [illegible] చెప్పారు.

[illegible] శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, ఆచార్య కృపలానీ [illegible]. కాంగ్రెసుకు [illegible] జరిగింది.

శ్రీ కృపలానీ కాంగ్రెసుతో సీనియర్ సభ్యులు [illegible] శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అనగా తాను కాంగ్రెస్ కార్యదర్శిగా 12 సంవత్సరాలు కూడ కాంగ్రెసు [illegible] ఆచార్య కృపలానీ అన్నారు. [illegible] కూడ ఆయన అన్నారు.

ప్రస్తుత దేశ పరిస్థితులలో [illegible] అందుచేత పార్టీలు కంపెనీల విరాళాలు స్వీకరించ [illegible] ఈ సమస్యను సభ్యులు వాస్తవిక దృక్పథంతో పరిశీలించాలని కూడ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి చెప్పారు.

మాలీ ఘనాల ఉమ్మడి పార్లమెంటు

కామన్వెల్తులో ఘనాసభ్యత్వానికి ఆటంకం ఉండదని వ్యాఖ్య

లండన్, నవంబరు 29:—

మాలీతో కలసి ఉమ్మడి పార్లమెంటును ఏర్పరచుకోవడానికి ఘనా నిశ్చయించినప్పటికీ, కామన్‌వెల్త్‌తో దానిసభ్యత్వానికి ఎలాంటి ఆటంకాలు ఉండబోవని ఇక్కడి అధికారవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు. ఫ్రెంచి సమాఖ్యతో మాలీకి సభ్యత్వం ఉంది. కాని లండన్‌లోని కామన్‌వెల్త్ వ్యవహారాల కార్యాలయం ఈ విషయమై ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు.

హైదరాబాద్, నవంబరు 28:—

[illegible] రచించిన "[illegible]" గురించి ఒక ప్రత్యేక వార్తాప్రసారం ఢిల్లీ రేడియోనుండి జరుగుతుంది. విజయవాడకేంద్రంద్వారా డిసెంబరు 1 వ తా॥ రా॥ 8-45 ని॥ ల ప్రసారాన్ని వినవచ్చు.

ఫూల్‌సన్

భారతదేశమందు అత్యుత్తమ మరియు ఈనాటి అన్నిటి కంటె పెద్దఎ.డి.వి. స్టీల్ వీల్



ఉత్తమ ఎన్నిక కోసం

ఆకర్షణీయ రూపు

అతిశ్రేష్ఠత

అధికబరువులకు నమ్మకమైనది

దీర్ఘకాలం పనిచేయును

ఫూల్‌సన్

భారతదేశంలో ఉక్కు చక్రములు మరియు ఇరుసులు తయారుచేసే చాలాగొప్ప సుప్రసిద్ధ నిర్మాతలు.



ఫూల్‌సన్ అగ్రికల్చరల్ ఇండస్ట్రీస్ (రిజిష్టర్డ్)

3బి/3 సరస్వతి మాన్షన్, ఆసఫ్అలీరోడ్, న్యూ ఢిల్లీ.

టాటావారి హెయిర్ ఆయిల్స్‌ను ఉపయోగిస్తూ ఉండాలి

టాటావారి పెర్‌ఫ్యూమ్డ్ కోకొనట్ హెయిర్ ఆయిల్ — శుద్ధిచేయబడిన మరియు పూల పరిమళముగల కల్తీలేని కొబ్బరి నూనె

టాటావారి కేస్టర్ హెయిర్ ఆయిల్ — విశేష గుణములు మరియు మంచి సువాసనగల ఆముదపు నూనె

మీ కేశముల పోషణకు మరియు సొగసుదనముకు టాటావారి హెయిర్ ఆయిల్స్‌ను ఉపయోగించండి!

టాటా తయారీలు

డిసెంబరునాటికి ప్రభుత్వోద్యోగులందరికీ నూతన జీతాల స్కేళ్లు

: x :

అమలు జరపడం పూర్తికాగలదని అసెంబ్లీలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

: x :

ఉపాధ్యాయులు, స్థానికసంస్థల ఉద్యోగుల జీతాల సవరణ త్వరలో పూర్తి కాగలదని వెల్లడి

(ఆంధ్రపత్రిక విలేఖరి) హైదరాబాదు, నవంబరు 30:—

ప్రాథమిక సంస్థలు, ప్రైవేటు మేనేజిమెంటు క్రింద ఉన్న పాఠశాలలతో పాటు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను సవరించిన జీతాల స్కేళ్లను అమలు జరపడం జరిగిందని ఆర్థికమంత్రి శ్రీ కా. బ్రహ్మానందరెడ్డిగారు అసెంబ్లీలో నేడు ప్రకటించారు.

రాష్ట్రమంతటా కొత్త జీతాల స్కేళ్ళ నిర్ణయ కార్యక్రమం కొనసాగుతూ ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

... కొత్త జీతాల స్కేళ్ల నిర్ణయం డిసెంబరు నాటికి పూర్తికాగలదని, ఇతర ఉద్యోగుల జీతాల స్కేళ్ల నిర్ణయ కార్యక్రమం నాలుగు నెలలో పూర్తి కాగలదని ఆర్థికమంత్రి వెల్లడించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగుల కొత్త జీతాల స్కేళ్ల నిర్ణయ కార్యక్రమం చాలా క్లిష్టమైనదని ఆయన అన్నారు.

జీతాల స్కేళ్ల నిర్ణయ కార్యక్రమంలో తప్పులు రాకూడదని, అందుకే పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానం గల ఉద్యోగులు ఇందుకై ... ఆర్థికమంత్రి వివరించారు.

సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, జీతాలను సవరించవలసిన సంస్థలు ఇప్పటికే వెల్లడి అయినందున కొత్త జీతాల స్కేళ్ళ నిర్ణయ కార్యక్రమం పూర్తి కాలేదని, ఆలస్యానికి ఇదే కారణమని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు పేర్కొన్నారు.

నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల కొత్త జీతాల స్కేళ్లను నిర్ణయించే బాధ్యతను ఆర్థికశాఖకు అప్పగించడం జరిగిందని, స్థానిక సంస్థల ఉద్యోగుల కొత్త జీతాలను లోకల్ ఫండ్ ఎగ్జామినర్ నిర్ణయిస్తున్నారని ఆర్థికమంత్రి పేర్కొన్నారు. ఉపాధ్యాయుల జీతాల స్కేళ్ల కార్యక్రమం విద్యాశాఖ డైరెక్టర్ ఆధ్వర్యాన కొనసాగుతున్నదని ఆయన వెల్లడించారు. అక్టోబరు నెలాఖరు నాటికి ఉపాధ్యాయులతో సహా 177,500 మంది ఉద్యోగులకు కొత్త జీతాల స్కేళ్లను నిర్ణయించడం జరిగిందన్నారు. స్థానిక సంస్థలలో పనిచేసే ఉద్యోగులలో 7,313 మంది సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు, 19,517 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు, 17,384 మంది ఇతర ఉద్యోగులకు కొత్త జీతాల స్కేళ్లను నిర్ణయించడం జరిగిందన్నారు. 2,187 మంది సెకండరీగ్రేడు టీచర్లకు, 8,483 ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు, 6,662 మంది ఇతర ఉద్యోగులకు ఇంతవరకు కొత్త జీతాలను నిర్ణయించడం లేదన్నారు.

ప్రైవేటు మానేజిమెంటు క్రింద ఉన్న పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులలో 9,920 మంది సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు 15,943 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కొత్త జీతాలు నిర్ణయించడం జరిగిందనీ, వీరు కాక 3,041 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, 20289 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కొత్త స్కేళ్ళను నిర్ణయించవలసి వుంటుందనీ వెల్లడి చేశారు. ఈ ఉపాధ్యాయులలో ప్రభుత్వం, జిల్లా పరిషత్తులు స్వాధీనం చేసుకున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు 17,500 మంది కూడా ఉన్నారు.

ఆలస్యానికి కారణాలు

స్థానిక సంస్థల ఉద్యోగుల, ఉపాధ్యాయుల వేతనాలను నిర్ణయించడంలో జరుగుతున్న ఆలస్యానికి కారణాలను వివరిస్తూ, ప్రారంభంలో ప్రభుత్వం రద్దుచేసిన మునిసిపాలిటీల స్పెషలాఫీసర్లు, కమీషనర్లు, ప్రయివేటు మేనేజిమెంటువారు, తమ ఆధ్వర్యాన ఉన్న పాఠశాలలకు ఇతర సంస్థలకు సంబంధించిన జీతాల వివరాలను అందజేయలేదని ఆర్థికమంత్రి వివరించారు.

పైనీ సంగతులను కొందరు ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వం కొంతవరకు జీతాలు పెంచినదనీ, దీనితో రాష్ట్రమంతటా పైనీ ఉపాధ్యాయుల జీతాలను ఎలా నిర్ణయించవలసి వచ్చిందనీ అన్నారు.

స్థానిక సంస్థలు ప్రారంభంలో పంపిన జీతాల నివేదికలు తప్పులతో కూడివున్నందున తిరిగి వాటిని పంపవలసివచ్చిందని కొత్త జీతాల స్కేళ్ళ కార్యక్రమం త్వరితగతిని పూర్తి కాకపోవడానికి ఇదే కారణమని ఆర్థికమంత్రి పేర్కొన్నారు.

అక్టోకులాల్ బహదూర్ శాస్త్రి ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబరు 30:—

హోంమంత్రి శ్రీ ... పంతో వెళుతున్నందున భారత హోంశాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇవాళ ... బయలు దేరి వెళుతున్నారు.

... అక్కడ ఇండో ... దుర్గ రోజు తిరుగుతూ ... రాజీ ప్రయత్నాలు సాగిస్తున్నారు.

ఉస్మానియా యూనివర్శిటీ మార్చి పరీక్షలు

హైదరాబాద్, నవంబరు 28 :—

1961 మార్చి, ఏప్రియల్ నెలలో జరిగే ఉస్మానియా యూనివర్శిటీ పరీక్షలకు హాజరు కాదలచినవారి పరీక్షరుసుం, దరఖాస్తులు "లేటుఫీ" లేకుండా డిసెంబరు 10 వరకు పంపాలి. "లేటుఫీ" తో అయితే, రోజుకు రూపాయి వంతున 17 వరకు పంపవచ్చుని పరీక్షల కంట్రోలర్ నేడు ఒక పత్రికా ప్రకటన చేశారు.

స్థానిక సంస్థల ఉద్యోగుల నిర్ణయ కార్యక్రమం డిసెంబరునాటికి పూర్తి చేయడానికి తగు ప్రయత్నాలు చేయగలమని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు హామీ ఇచ్చారు.

ప్రభుత్వోద్యోగులందరకు ఒకే విధమైన పెన్షన్ నిబంధనలు

: x :

వేతనాల కమిటీ పరిశీలిస్తున్నట్టు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, నవంబరు 28 :—

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వోద్యోగులందరికీ ఒకేవిధమైన పెన్షన్ నిబంధనలు వర్తింపజెయ్యడానికి ప్రభుత్వం యోచిస్తున్నదనీ ప్రస్తుతం ఆ విషయం వేతనాల కమిటీ పరిశీలనలో ఉన్నదనీ ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి గారు నేడు శాసన సభలో వెల్లడించారు.

ఆంధ్రలోనూ, తెలంగాణా ప్రాంతంలోనూ ప్రస్తుతం విభిన్నమయిన పెన్షను నిబంధనలు అమలులో ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో భారత ప్రభుత్వం సవరించి, ప్రకటించిన పెన్షన్ నిబంధనలు అమలులోఉండగా ఆంధ్ర ప్రాంతములో ఇంకా యిప్పటికే మద్రాసు పెన్షను కోడ్‌కు సంబంధించిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ వ్యత్యాసాన్ని తొలగించి, రాష్ట్రం మొత్తంపై ఒకే పద్ధతి అమలులో ఉండేటట్లుగా కేంద్ర ప్రభుత్వ పెన్షను నిబంధనలను ప్రవేశపెట్టడానికి రాష్ట్రప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అన్నారు.

అయితే, ఈ విషయంపై ఇంకా ఏట్టి నిర్ణయం జరుగలేదని ఆయన చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అమలులోవున్న వేరు వేరు పెన్షన్ నిబంధనలు, అవి ఏయే ప్రభుత్వోద్యోగులకు వర్తింపజేయబడుతున్నది వివరాలను ఆర్థికమంత్రి ఈవిధంగా వెల్లడించారు: (1) 1951 పూర్వం నియమించబడిన తెలంగాణా ఉద్యోగులకు హైదరాబాద్ సివిల్ సర్వీస్ నిబంధనలు వర్తింపజేయబడుతున్నాయి. (2) 1951 తర్వాత నియమించబడిన ప్రస్తుత తెలంగాణా ఉద్యోగులకు మాజీ హైదరాబాద్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1951 నాటి సవరింపు పెన్షన్ నిబంధనలు వర్తింపజెయ్యబడుతున్నాయి. (3) 1950 ముందు నియమించబడిన ఆంధ్ర ప్రభుత్వోద్యోగులకు ఆంధ్ర పెన్షన్ కోడ్‌కు సంబంధించిన నిబంధనలు వర్తింపజేయబడుతున్నాయి. (4) 1950 తర్వాత నియమించబడిన ఆంధ్రప్రభుత్వోద్యోగులకు 1950 నాటి ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ పెన్షన్ నిబంధనలు వర్తింపజేయబడుతున్నాయి.

హైదరాబాద్ సివిల్ సర్వీస్ రెగ్యులేషన్స్‌కు సంబంధించిన పెన్షన్ నిబంధనలు ఇంకా ఇప్పటికే సర్వీసులోఉండి సదరు నిబంధనలక్రింద నిర్దేశించబడినవారికి మాత్రమే వర్తింపచెయ్యబడతాయి. 1951 జూన్ తర్వాత నియమించబడిన వారికి అవి వర్తించవు.

తెలంగాణా ఉద్యోగుల నిమిత్తం 1951 లో ప్రవేశపెట్టబడిన సవరింపు పెన్షన్ నిబంధనలు భారతప్రభుత్వం ప్రకటించిన సముదాయమైన నిబంధనల ననుసరించి రూపొందించబడ్డాయి. 1951 జూన్ తర్వాత మాజీ హైదరాబాద్ ప్రభుత్వ కాలంలో నియమించబడిన తెలంగాణా ఉద్యోగులకు, లేదా అంతకుముందు నియమించబడి తమకు కూడా సదరు నిబంధనలు వర్తింపజెయ్యాలని కోరినవారికి మాత్రమే అవి వర్తింపజేయబడుతున్నాయి. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం 1956 నవంబర్ 1 వ తేదీ తర్వాత నియమించబడినకొత్త ఉద్యోగులకు అవివర్తించవు.

ఆంధ్ర పెన్షన్‌కోడ్‌లో చేరి ఉన్న సివిల్ సర్వీస్ నిబంధనలు 1950 పూర్వం నియమించబడిన మాజీ ఆంధ్ర (మద్రాస్) ప్రభుత్వం ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తాయని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అన్నారు. 1950 తర్వాత కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ పెన్షన్ నిబంధనలు అమలులోకి వచ్చి 1950 తర్వాత ఉద్యోగాలలో నియమించబడినవారికే వర్తింపజేయబడుతున్నాయి.

ఆంధ్ర పెన్షన్ కోడ్‌క్రింద 25 సంవత్సరాలు లేక అంతకు ఎక్కువ కాలం సర్వీసు చేసినవారికి పూర్తి పెన్షన్ ఇవ్వబడుతున్నదనీ, అయితే 1950 కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ పెన్షన్ నిబంధనలక్రింద వచ్చిన ఆంధ్ర ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ పెన్షన్‌కోడ్ ప్రకారం సగం పెన్షన్ మాత్రమే చెల్లించబడుతున్నదనీ, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు వివరించారు. మిగతా సగం పెన్షన్ స్థానే వారి సర్వీసులో ఎప్పటికప్పుడు వారు తీసుకొన్న నెలజీతంలో రూపాయికి 5 నయాపైసలు చొప్పున లెక్కగట్టి ప్రభుత్వంవారికి చెల్లిస్తున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

తెల్లపులి అమెరికా ప్రయాణం

బొంబాయి, నవంబరు 29:—

ఇంతకాలం మధ్యప్రదేశ్‌లోని రీవా మహారాజా వద్దవున్న 'మోహిని' అనే ఆడ తెల్లపులి నిన్నరాత్రి బొంబాయినుండి వాషింగ్టన్‌కు విమానంలో బయలుదేరి వెళ్ళింది. ఈ పులి యికమీదట వాషింగ్టన్ లోని జాతీయ జంతు ప్రదర్శన శాలలో నివసిస్తుంది. అత్యంత అపురూపమైన జాతికి చెందిన యీ పులిని వాషింగ్టన్ జంతు ప్రదర్శనశాల డైరెక్టర్ డాక్టర్ థియొడోర్‌రీడ్ కొన్నారు. ఈ 'మోహిని'కి యీడూ జోడూగా వుండే తెల్ల మగ పులికోసం ఆయన ప్రపంచమంతా గాలిస్తున్నారు.

సికిందరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో నవంబరు 26 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య క్రొత్త వార్డులకు ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం

రాష్ట్రానికి కేటాయించిన ఉక్కు, ఇనుము

: x :

పంపడంలో జరుగుతున్న జాప్యంపట్ల ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అసంతృప్తి

హైదరాబాద్, నవంబరు 30:—

ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ఇనుము, ఉక్కు కోటాలను, ఉత్పత్తి కేంద్రాలనుండి పంపడంలో జరుగుతున్న జాప్యం పట్ల నేడు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అసంతృప్తిని వెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కూడా ఉద్దేశించి, వ్యాగనులలో ఎక్కించిన ఉక్కు, ఇనుము కోటాలు వ్యాగనులు కదలటోయే ముందు "లేబుల్" మార్చి, మరి ఒకచోటికి పంపిన సంఘటనలు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వచ్చిన అన్నారు.

ఇటువంటి లోపాలను జరగకుండా చేసే సంకల్పంతోనే, జమ్‌షెడ్‌పూర్‌లో ఒక ఆఫీసర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఉంచిం దన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉద్దేశించిన కోటాను వ్యాగనులలో ఎక్కించే ఏర్పాటుచేయడమే కాకుండా, ఎర్రైన సమస్యలకైనా ఆ వ్యాగనులు వెళ్లేటట్లు కూడా ఆ ఆఫీసర్ చూడవలసివున్న దన్నారు.

ప్రారంభంలో శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ సంజీవయ్య 1957—58 లో 21,063 టన్నులు, 1958—59 లో 30,553 టన్నులు, 1959—60 లో 64,044 టన్నులు ఉక్కు, ఇనుము రాష్ట్రానికి కేటాయించామనీ, కోటా రాష్ట్రానికి చాలనందున అనేకసార్లు ఈ విషయంతో ఇండియా ప్రభుత్వానికి వ్రాయడం జరిగిందనీ, చెప్పారు. అయితే, దేశంలో చాలినంత ఇనుము, ఉక్కు లేనందున కోటాను తగినంతగా పెంచడం జరగలేదన్నారు. కొత్తగా నెలకొల్పిన ఉక్కు కర్మాగారాలనుండి ఉక్కు, ఇనుము లభ్యమైన పరిస్థితి మెరుగు కాగానే, ఎక్కువ కోటాలు ఇస్తామని ప్రభుత్వం హామీఇచ్చిం దన్నారు.

ఉక్కుకొరతవల్ల రాష్ట్రంలోని ప్రాజెక్టుల పనికి ఏమైనా అంతరాయం కలుగుతున్నదా అన్న ప్రశ్నకు సమాధానంగా ప్రాజెక్టులకు ప్రాధాన్యం ప్రాతిపదికంగా కేటాయింపులు చేస్తుండడంవల్ల, కేటాయించిన కోటాలు రావడంలో కొంత జాప్యం జరిగినా, ఉక్కుకొరత కనిపించడం లేదన్నారు.

జిల్లా కలెక్టర్లకూ, కంట్రోల్డ్ వస్తువుల అసిస్టెంటు డైరెక్టర్లకూ జిల్లాస్థాయిలో ఉక్కుకోటా లిచ్చే బాధ్యతను అప్పగించే విషయమై పరిశీలిస్తామని చెప్పారు.

శ్రీ ప్రగడ కోటయ్య చేసిన సూచనకు సమాధానంగా శ్రీ సంజీవయ్య పంపిణీని సహకార సంఘాల రిజిస్ట్రార్‌కు అప్పగించడంవల్ల ఈ సమస్య ఎంతవరకు పరిష్కారమవుతుందో తాము చెప్పజాల మన్నారు.

శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కలకత్తా ఉక్కు, ఇనుము కంట్రోలర్ కేటాయింపుల ప్రాతిపదికగా రాష్ట్రంలో లఘుపరిశ్రమలకు ఇనుము, ఉక్కులను ప్రభుత్వం కేటాయిస్తున్నదని శ్రీ సంజీవయ్య చెప్పారు. అర్ధ సంవత్సరానికి ఒకసారి కేటాయింపులు జరుగుతున్నవనీ, 1959 అక్టోబర్ నుండి 1960 మార్చివరకూ 375 లఘుపరిశ్రమలకు కోటాలు అందిన వన్నారు.

ఆర్థిక సలహాదారు కార్యాలయాలు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా పబ్లిక్ వర్క్సు మంత్రి తరఫున మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ఆర్థిక సలహాదారు కార్యాలయాలను, నాగార్జున సాగర్ ప్రాజెక్టు చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ కార్యాలయాన్ని వేరుచేసే విషయానికి సంబంధించిన ప్రతిపాదన ఏదీ లేదన్నారు.

చిన్న రేవుల అభివృద్ధి

శ్రీ యల్లమందారెడ్డి అడిగిన ప్రశ్నకు విద్యాశాఖామంత్రి శ్రీ పట్టాభిరామారావు సమాధానమిస్తూ తృతీయప్రణాళికలో రాష్ట్రంలోని చిన్నరేవుల అభివృద్ధికి మొత్తం రు.144 లక్షలు కేటాయించాలని రాష్ట్రశాఖల అభివృద్ధి బోర్డు కోరినదని ప్రభుత్వాన్ని కోరిం దన్నారు. ఇవి నాలు ఏయే మార్పులను సూచిస్తున్నారు.

అనుబంధప్రశ్నకు సమాధానంగా రాష్ట్రంలో చిన్నరేవులు: కాకినాడ, మచిలీపట్నం, భీమునిపట్నం, కళింగపట్నం, నర్సాపురం, భీమునిపట్నం, వాడరేవు అని చెప్పారు.

శ్రీ సుబ్బయ్య సమాధానం ఇస్తూ చిన్నరేవు ఉద్యోగావకాశాలను కలిగించే పథకాన్ని వేరుచేస్తూ ప్రభుత్వం రూపొందించలేదని శ్రీ పట్టాభిరామారావు చెప్పారు.

దేవాలయాల సాముదాయిక నిధి కమిటీ

శ్రీ పి. గోపాలరెడ్డికి సమాధానంగా దేవాదాయ శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి రాష్ట్రంలో దేవాలయాల సాముదాయక నిధి కమిటీని 1956 లో ఏర్పాటుచేశారనీ, ఆ కమిటీ కాల అనధికారసభ్యుల కాలపరిమితి పూర్తి అయినదనీ, తిరిగి ఆ కమిటీని పునర్నిర్మించే విషయం ప్రభుత్వపరిశీలనలోఉందనీవివరించారు.

ఈ కమిటీ ఇంతవరకూ దాదాపు రు. 1.34 లక్షలు దాకా పనులు చేసిం దన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ నిధిని దేవాదాయసంస్థల లక్ష్యాల అన్నిటికీ, లేదా వాటిలో ఒకదానికైనా ఖర్చుచేయవచ్చు నన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

లోక్‌సభ :

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య రైళ్లరాకపోకలు

: x :

కేవలం "స్వల్పమైన ఏర్పాటు" అని ప్రధానమంత్రి నెహ్రూ స్పష్టీకరణ

ఢిల్లీ, నవంబర్ 30:—

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య రైళ్లు నడపడానికి జరిగిన ఒప్పందం పట్ల ఇవాళ లోక్‌సభలో పలువురు సభ్యులు ఆందోళనను ప్రకటించగా, ఇది కేవలం "స్వల్పమైన ఏర్పాటు" అనీ, దీనికి సంధి గౌరవాన్నివ్వడం అతిశయోక్తి కాగలదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సమాధాన మిచ్చారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య రైలు మార్గాన్ని ఏర్పాటు చేసే విషయమై జరిగిన ఒప్పందం విషయమై యివాళ లోక్‌సభలో కొద్దిగా కలవరం బయలుదేరింది. యీ ఒప్పందం వివరాలు కావాలని ప్రతిపక్ష సభ్యులు కోరగా వీటిని ప్రభుత్వం యింకా పరిశీలిస్తున్నదని రైల్వే మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ సమాధానం చెప్పారు.

విషయాన్ని సభవారు దృష్టికి తేవడానికి గాను ప్రవేశపెట్టిన తీర్మానానికి సమాధానమిస్తూ ఒప్పందం పైన యింకా సంతకాలు జరుగలేదని తెలియజేశారు. ఉభయపక్షాల అధికారులు ఇటీవల రావల్పిండిలో కొన్ని నిర్ణయాలకు వచ్చారని, వాటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

అధికారులమధ్య ఒప్పందం జరిగిపోయిన తరువాత, ఆ ఒప్పందం వివరాలను పరిశీలిస్తున్నందున చాలామంది ప్రతిపక్ష సభ్యులు వెంటనే అభ్యంతరాన్ని ప్రకటించారు.

శ్రీ మహావీర్ త్యాగి మాట్లాడుతూ, ఈ ఏర్పాటు దీర్ఘకాలం పాటు ఉండేదో, లేక ఇది ఒక సంధి అంత బలీయమైనదో తాను తెలుసుకొన గోరుతున్నానని అన్నారు.

రైల్వే మంత్రి సమాధాన మిస్తూ, ఈ ఏర్పాటు ఒక నిర్దిష్ట కాలంపాటు అమలులో వుంటుందని అన్నారు. ఈవిషయమై ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ కూడా మాట్లాడుతూ, "ఈ స్వల్పమైన ఏర్పాటు" నకు సంధి గౌరవం యివ్వడం అతిశయోక్తి అని అన్నారు.

వైద్యానికి అణుశక్తి

(బొంబాయిలోని అణుశక్తి సంస్థ వైద్య విభాగం ఆధ్వర్యాన "అణువైద్య" శాఖను, లేక "రేడియో ధార్మిక కిరణ వైద్య" శాఖను ఏర్పాటు చేయాలని అణుశక్తి సంఘం ఆలోచిస్తున్నట్టు, ఇవాళ లోక్‌సభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తెలియజేశారు.

పరిశోధనలకు, రోగనివారణకు, చికిత్సకు రేడియో ఐసోటోపులను వాడే విషయంలో వైద్యులకు ఈ శాఖ శిక్షణ నిస్తుంది.

శ్రీ నెహ్రూ, శ్రీ డి. సి. శర్మకు సమాధానమిస్తూ, రేడియో ఐసోటోపుల సంబంధ పరిశోధనాలయం ఒకటి ఏర్పాటు చేయాలని అణుశక్తి సంఘం ఆలోచిస్తున్నదని తెలియజేశారు.

కేంద్రపబ్లిక్‌వర్క్సు శాఖలో అవినీతి నివారణచర్యలు

కేంద్ర పబ్లిక్‌వర్క్సు శాఖలో అవినీతి ఏయే పద్ధతుల ద్వారా జరుగుతున్నదో పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ కె. సి. రెడ్డి ఇవాళ లోక్‌సభలో శ్రీ రామకృష్ణన్ గుప్త అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు.

ఈ సంఘంలో ఈ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, చీఫ్ ఇంజనీరు, ప్రత్యేక పోలీసుశాఖ ఇన్‌స్పెక్టర్ — జనరల్, కేంద్ర పబ్లిక్‌వర్క్సు శాఖ చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్, ఈ శాఖలోని

(మిగతా 8 వ కాలంలో)

రాజకీయపక్షాలకు కంపెనీల విరాళాలు

: x :

ప్రభుత్వ సవరణతో బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఢిల్లీ, నవంబరు 30—

రాజకీయపక్షాలకు కంపెనీలు విరాళమియ్యటానికి అనుమతిస్తున్న కంపెనీలచట్టం సవరణబిల్లులోని క్లాజును లోక్‌సభ నేడు ఆమోదించింది.

ఈ క్లాజును ప్రతిపక్షాలు నేడు తెలుసు పార్టీ ఓటింగు జరిపి ఓటమిపాలయిం. ప్రతిపక్షాలు రెండు డివిజన్లలోను ఓడిపోయిన తరువాత కంపెనీలు పార్టీలకు యిచ్చే విరాళాలకు పరిమితి విధిస్తున్న ప్రభుత్వ సవరణతో క్లాజు ఆమోదించబడినట్టు ప్రకటించారు.

యీ సవరణను కూడా వోటుకుపెట్టి నెగ్గినట్టు ప్రకటించారు.

కంపెనీలు రాజకీయ పక్షాలకు యిచ్చే విరాళాలను పూర్తిగా నిషేధించడానికి ప్రతిపక్షాలు కొందరు కాంగ్రెస్ సభ్యులు కలసి సంఘటితంగా నేడు ప్రయత్నం చేశారు. యీ ప్రయత్నంలో వోటింగు జరిగింది ఆ ప్రయత్నం ఫలితంగానే వచ్చింది.

ఇలా కంపెనీలు పార్టీలకు విరాళాలియ్యడం నైతికంగా, రాజకీయంగా అనుచితమని వాదించిన వారిలో జి. ఎస్. టి. ఎం. సి. నాయకుడు శ్రీ రాంసింగ్ భాయ్ వర్మ, కాంగ్రెస్ సభ్యులు శ్రీ మహావీర్ త్యాగి, డాక్టర్ ఎం. ఎస్. అనే, స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసాని, ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ అశోక్ మెహతా ఉన్నారు.

ఈ విరాళాల ద్వారా పెట్టుబడిదారుల అధికారపక్షం పెట్టుబడిదారి మార్గం అవలంబించేటట్టు చేయగలరని నేడు ప్రతిపక్ష సభ్యులు తిరిగి విమర్శించారు.

యీ క్లాజును సమర్థించవలసిన భారం నేడు తిరిగి శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రిపైనే పడింది.

కాంగ్రెస్ పెట్టుబడిదారుల ధోరణిలోని పార్టీ అనటం సరికాదని శ్రీ శాస్త్రి ఖండితంగా సమాధానమిచ్చారు.

వోటింగులో మొదటిసారి ప్రతిపక్షాలకు 45 మంది, ప్రభుత్వానికి 122 మంది వోటు వేశారు. రెండవసారి క్లాజుకు వ్యతిరేకంగా 47 మంది, అనుకూలంగా 132 మంది వోటువేశారు.

అంతకు ముందు సభలో వోటింగు జరిగినప్పుడు ముందు కాంగ్రెస్ సభ్యులందరు ప్రభుత్వసవరణకు అనుకూలంగా వోటువేయాలని విప్ జారీ చేసినందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాను ఆచార్య కృపలానీ విమర్శించినట్లు విదితమైంది.

దీనిపై స్వేచ్ఛగా వోటింగు జరుగుతుందని మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సభలో చేసిన వాగ్దానానికి యీ విప్ విరుద్ధమని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ అంతరంగిక విషయమని శ్రీ సత్యనారాయణ సిన్హాతోపాటు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ కూడా సమర్థించారు.

ఏ కంపెనీ కూడా ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక రాజకీయ పార్టీకి రు. 25 వేలు గానీ లేక అంతకు ముందు మూడు సంవత్సరాల సగటు నికరాదాయంలో నూటికి 5 వంతులకు మించకుండా గానీ, వీటిలో ఏమొత్తం అధికమైతే ఆ మొత్తానికి విరాళం యివ్వవచ్చునని ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ నిర్దేశిస్తున్నది.

డిశంబరు 17, 18 లలో కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 30:—

వచ్చే—జనవరిలో భావనగర్‌లో జరుగనున్న కాంగ్రెసు వార్షిక మహాసభకు మూసాయిదాతీర్మానాలు రూపొందించేందుకు కాంగ్రెసుకార్యవర్గం డిశంబరు 17,18 తేదీలలో ఇక్కడ సమావేశమవుతుంది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబరు 30:—

నేటి ఓపెనింగ్	32.02
నేటి క్లోజింగ్	32.10

పెట్రోల్ అన్వేషణలో విదేశ కంపెనీల పాత్ర

—ప్రభుత్వ నూతన విధానం

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, నవంబర్ 28:—

దేశంలో పెట్రోలు అన్వేషణ హక్కులకొరకు దరఖాస్తులు పెట్టే విదేశ నూనె కంపెనీల పట్ల భారతప్రభుత్వం అవలంబించనున్న విధానమేమిటో చూచాయగా తెలుస్తున్నది.

ఇప్పటికే సుమారు అరడజను కంపెనీలు పెట్రోలు అన్వేషణ హక్కులకోసం ప్రభుత్వానికి దరఖాస్తులు అందజేశాయి.

కాని పెట్రోలు లభించిన ప్రాంతాలలో నూనెను శుద్ధిచేసే, మార్కెట్టుచేసే అన్ని అధికారాలు ప్రభుత్వానికే ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేయనున్నదని తెలుస్తున్నది.

ఇంతలో ఫ్రాన్స్ ఆయిల్ ఉత్పత్తితో లాభాలు ... ప్రతిపాదనను ప్రభుత్వం ... పరిశీలించినది ... నిర్ణయం ... ఉత్పత్తి ... ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది.

విదేశ నూనె కంపెనీలతో జరిగే ఒప్పందం ప్రకారం ... అధికారం, పెట్రోలు అన్వేషణలో భారతీయ సిబ్బందిని ... ప్రభుత్వం ... అవకాశం వుంది.

ఇటలీ, రుమేనియా, సోవియట్ దేశాలతో కలిసి పెట్రోలు అన్వేషణ కార్యక్రమంలో ఆయిల్ ఇండియా పాటు నాలుగుసంవత్సరాలు ఉండి ... ఒక ఇటాలియన్ కంపెనీ సహాయపడింది. కాని పెట్రోలు అన్వేషణలో సత్ఫలితాలు లభించినప్పటికీ నూనెశుద్ధి చేసే మార్కెట్టుల అన్ని అధికారాలు కంపెనీలకు ధారాదత్తం చేస్తామని ఇదివరకు ప్రభుత్వం చెప్పలేదు.

పెట్రోలు అన్వేషణహక్కులకొరకు అనేకవిదేశ కంపెనీలు ప్రభుత్వానికి దరఖాస్తులు అందజేశాయి. అమెరికన్ స్టాండర్డు వాక్యూం, బర్మా షెల్ కంపెనీలు మొదటిస్థానంలో ఉన్నాయి.

ఇటీవలి నూనెగనుల శాఖా కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా విదేశాలలో పర్యటించివచ్చారు. విదేశాలలో ఉన్నప్పుడు ఆయన అనేకమంది కంపెనీల ప్రతినిధులను కలుసుకున్నారు. కాని యింతవరకు శ్రీ ఎస్. ఎస్. ఖేరా ప్రభుత్వానికి నివేదిక సమర్పించలేదు. పెట్రోలు అన్వేషణ కార్యక్రమంలో పాల్గొనాలని విదేశీనూనెకంపెనీలు ఆసక్తిగాఉన్నట్టుగా అభిప్రాయంతో శ్రీ ఎస్. ఎస్. ఖేరా తిరిగి స్వదేశానికి వచ్చారు.

తాజావార్తలు

మెదనుపూరుకు దయాళ్ లేఖ

లియోపోల్డ్‌విల్లే, నవంబరు 30

గురువారం ఐక్యరాజ్య సమితి పైనికులపై కాంగో సైనికులు జరిపిన హింసాకాండనుగూర్చి, సమితి సెక్రటరీ జనరల్ ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్, కల్నల్ మొబుటూకు తీవ్రపదజాలంతో కూడిన ఒక లేఖను పంపినట్లు తెలుస్తున్నది.

• • •

ఢిల్లీ, నవంబరు 30

ద్విసభ్య నియోజక వర్గాల రద్దు చట్టమ్మెన్న ఓటింగునకై రేపు జరగాలని కున్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశం డిసెంబరు 8కి వాయిదా పడినట్లు- పార్టీ కార్యాలయం ఇవాళ ప్రకటించింది.

• • •

టునిస్, నవంబరు 30—

ఆఫ్రికాలోని పోర్చుగీసు వలసలకు స్వయం నిర్ణయాధికార హక్కు ఇచ్చేందుకు పోర్చుగీసు ప్రధానమంత్రి శ్రీ సాలాజార్ నిరాకరించారు.

(6 వ కాలం తరువాయి)

పరిపాలనా నిర్వహణ సామర్థ్య వ్యవహారాల విభాగపు ఉపకార్యదర్శి సభ్యులుగా వుంటారు.

కాశ్మీరులో బాంబుప్రేలుళ్లు విధ్వంసక చర్యలు

1957 లో కాశ్మీరులో బాంబు ప్రేలుళ్లు విధ్వంసకచర్యలు జరిగిన నాటినుంచీ పాకిస్తాన్ అక్కడ ఇంకా ఇప్పటికీ వాటిని జరిపించడానికి యత్నాలు కొనసాగిస్తూనే వున్నదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధాన మిచ్చారు.

శ్రీ అనిరుధ్ కు సమాధానమిస్తూ జమ్మూ రాష్ట్రంలోని హీరానగర్‌కు సుమారు 5 మైళ్ల దూరాన చీనాబ్ ప్రాంతాన గతమాసంలో రెండు బాంబులు ప్రేలినట్టు వార్తలు వచ్చినవని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

పంచదార కార్మికుల వేతనాలు ప్రభుత్వ నిర్ణయం

పంచదార కార్మికుల వేతన నిర్ణాయక సంఘ నివేదికపైన తన నిర్ణయాలను ఇండియా ప్రభుత్వం కొద్ది వారాలలో ప్రకటిస్తుందని కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆబిద్ ఆలీ శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈ నివేదిక గత సోమవారంనాడు అందిందనీ, ఇది ఏకగ్రీవ నివేదిక అని తాను భావిస్తున్నాననీ శ్రీ ఆబిద్ ఆలీ అన్నారు.

ఈ సిఫారసులు 171 ఫ్యాక్టరీలకు, 1,88,000 కార్మికులకు వర్తిస్తాయని కూడా ఆయన తెలియజేశారు.

ప్రభుత్వానికి వచ్చే ఆకాశరామన్న ఉత్తరాలు

ప్రభుత్వానికి వచ్చే ఆకాశరామన్న ఉత్తరాలను అలక్ష్యం చేయడంలేదనీ, వాటి నిర్దిష్టమైన ఆరోపణలు ఏమైనా వుంటే వాటిని పరిశీలించడం జరుగుతుందని ప్రధాన మంత్రి నెహ్రూ తెలియజేశారు.

అలా గాక, ఆ లేఖలో అస్పష్టమైన ఆరోపణలు మాత్రమే వుంటే వాటిని విచారించడం లేదని కూడా ఆయన అన్నారు.

120 వేల టైరుల దిగుమతి ఏర్పాటులు

మోటారు కార్ల యజమానుల అవసరాలు తీర్చడానికిగాను 1,20,000 టైర్లను స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ద్వారా దిగుమతి చేసుకోవడానికిగాను ఏర్పాటులు జరిగినవని పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా తెలియజేశారు.

శ్రీ ఎల్. ఖదిల్కర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, 50 వేల టైర్లను ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

జపాన్‌కు ముడి ఇనుము ఎగుమతి పెరిగే సూచన

జపాన్‌కు 1960—61 లో ముడి ఇనుము ఎగుమతులు 25 లక్షల టన్నుల వరకు పెరగవచ్చునని వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీష్ చంద్ర శ్రీ మొరార్కాకు తెలియజేశారు. 1959—60 లో 19.42 లక్షల టన్నులు మాత్రమే ఎగుమతి అయింది.

దీర్ఘకాలిక ఒప్పందం ప్రకారం 1960 జూన్‌తో అంతమైన గత మూడు సంవత్సరాల కాలంలోను మొత్తంమీద 46.63 లక్షలటన్నుల ముడి ఇనుము జపాన్‌కు ఎగుమతి అయిందని ఆయన అన్నారు.

తల ఒక్కింటికి ఆదాయం తగ్గుదల

1948—49 ధరలను బట్టి జాతీయ ఆదాయాన్ని "శ్రేష్ఠ పద్ధతిని" కేంద్ర గణాంక సంస్థ అంచనా వేయగా, ఇండియాలో తల ఒక్కింటికి ఆదాయం 1958—59 లో 293.61 రూపాయలుండగా 1959—60 నాటికి 291.3 రూపాయలకు పడిపోయినట్లు తేలిందని విదేశ వ్యవహారాల మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ శ్రీ కలికాసింగుకు తెలియజేశారు.

1959—60 లో జాతీయ ఆదాయం 1958—59 లో దానికంటె మాటికి .5 పాళ్ళు అధికంగా ఉండేదనీ, కాని జనాభా పెరుగుదల వేగం ఇంకాఎక్కువగా ఉండడంవల్ల తలఒక్కింటికి ఆదాయం పడిపోయిందని ఆయన అన్నారు.

గరీబ్

ఎప్పుడూ నిందపడేవాడొకడుండాలి!



"నీ ఆరోగ్యం సంగతి ఏమైందోయీ"

"దాదాజీ ఆరోగ్యం సరిగా లేనందువల్ల ఆ విషయం ఏం తేలలేదు"

"దాదాజీ ఎందుకు వ్యవహారం జరపాలి? నీ అంతట నీవే తెముల్చుకోవచ్చుగా"

"అయన్నే మాటనీ—ఏదైనా పొరపాటు జరిగితే నేనప్పుడు ఆయన్నే నిందించవచ్చు!"

రేడియో

శుక్రవారం, డిశంబరు 2
శక. 1882 మార్గశిర 11

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని సుబ్రహ్మణ్యస్తుతి, 7—00 తె. వా., 7—15 ఎస్. ఆర్. రాజమణి, 7—40 గాంధి కథ (విజయవాడ నుండి రిలే), 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ హిమోద్. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1—00 హిందీలో స్త్రీల కార్యక్రమము, 1—30 కమలాదేవి ధన్‌శ్రీ: ఖయాల్ షుద్ సారంగు, 1—50 తె. వా., 2—00 రవిశంకర్ సితార్, 2—10 ఉ. వా., 2—20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే). సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 రూపకము (ఉర్దూ), కవ్వాలి, 7—00 తె. వా., 7—15 గాంధికథ (ఉర్దూ), 7—30 కర్ణాటక సంగీత కచేరీ, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 చైతన్య తరంగిణి సంగీత నాటిక, రచన: వి. ఆనందమూర్తి, సంగీతం: ఎస్. కె. రావు, 9—45 సుగమ్ సంగీత్, 10—00 కమలాదేవి ధన్‌శ్రీ: ఖయాల్ షుద్ కల్యాణ్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 ఎస్. ఆర్. రాజమణి, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వీణ: నిలయ విద్వాంసుడు, 2—20 ఆర్. కనకవల్లి, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 భక్తి మకరందము: పారాయణ తీర్థులహరి తరంగాలు, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె, 7—40 గాంధి కథ, గాంధీజీ జీవితగాథలు, భజన్, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 క్రా ఉమామహేశ్వరరావు, 1—30 లలిత సంగీతం, ఎస్. వి. గోవిందాచారి, 1—50 తె. వా., 3—30 శ్రోతలు కోరిన పాటలు, 3—45 మాధ్యమిక పాఠశాలలకు, 4—15 వాతావరణ సూచన. సాయంత్రం : 6—00 ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 మద్రాస్ వలె, 9—00 ఆం. వా., 9—15 త్యాగరాజ కృతి సమారాధన్యయము: వి. లక్ష్మి, 9—30 హైదరాబాద్ వలె, 9—45 క్రా ఉమామహేశ్వరరావు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం. 6—55 మంగళగానం, 7—15 వా., 7—30 తిరుప్పావై వలె, 8—00 మధురగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 తె. వా., 3—20 వాద్య సంగీతం.. సాయంత్రం: 6—00 భజన్, 7—15 త. వా., 7—30 డి. ఆర్. మహాలింగం, ఆర్. కె. వెంకటరామ శాస్త్రి: వయొలిన్, ఎన్. వి. ఎస్. నారాయణన్: మృదంగం, 9—00 కదంబం, 9—15 వాద్య గోష్ఠి, 9—30 పుదుమలర్—లలితసంగీతం నిర్వహణ: లలిత సంగీతశాఖ, 9—45 సంగీతామృతం, ఆరియక్కుడి రామానుజ అయ్యంగార్, కోటినదులు—తోడి (ఆది) సరసిజనాభ సోదరి—నాగగాంధారి, వరాలిరాగం, తానం, పల్లవి, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—35 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—30 ఆం వా, 1—40గానమంజరి, తె.వా., 1—50 2—00 మధుర గీతం, 2—10 ఉన్నత పాఠశాలలకు (తమిళము) సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 టి. కె. స్వామినాథన్, 7—00 తె. వా., 7—15 సంగీత మాల, 7—30 మద్రాస్ ఎ వలె 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

పూరన్‌భగత్

పంజాబీలో ప్రసిద్ధి చెందిన హిందూ సాంప్రదాయిక జానపద కథ పూరన్‌భగత్ జాతీయకార్యక్రమాలలో విజయవాడ, హైదరాబాదు,మద్రాస్ నిలయాలనుండి డిశంబరు, 1న రాత్రి 9.30గంటలకు ప్రసారంచేస్తారు. పంజాబీసాహిత్యంలో ఈరచనగొప్ప ఉత్కృష్టమైనదిగా పరిగణిస్తారు. అనేక సాహితీపరులు మెచ్చుకొన్నది. పద్యరూపంలో కుదేర్‌యార్ అనే ఆయన రచించాడు. జలంధర్, ఆకాశవాణికి చెందిన సహాయసంజాబీ ప్రయోక్త శ్రీ స్విజ్ఞిత్‌సింగ్‌సేతీ రచించిన—రేడియో అనుసరణకు శ్రీ రాచకొండ నరసింహమూర్తి తెలుగు అనువాదం పై కేంద్రాలనుండి ప్రసారం అవుతుంది.

రోటరీ ప్రసంగం

గుంటూరు, నవంబరు 29:— స్థానిక రోటరీక్లబ్‌లో శ్రీ జి. నరహరి "కులము—ఆర్థిక విప్లవంలోని పాత్ర" అనే విషయంపై ప్రసంగించారు. (మ. ప్ర.)

బాలల దినోత్సవాలు

—:x:—

శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం నాడు తెలుగునాడు అంతటా వేడుకలు

సామర్లకోటలో

ఈనెలలో జరిగిన శ్రీ పండిత జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భమున సామర్లకోట పంచాయతీసమితి జరుపుచున్న బాల దినోత్సవములందు శ్రీ నవరగ్రామ కాపురస్థులు శ్రీ వెన్నా వీరరాఘవులు పిల్లలపార్కు నిమిత్తమై నవరగ్రామమున 40 సెంట్ల భూమి, శ్రీ తోట పుత్ర సత్యానందంగారు శ్రీ ఆత్కూరి సూర్యనారాయణగారు రు 250—లు పార్కునందువేయు ఆటవస్తువులు కొనుటకు దానమిచ్చిరి. బోయినపూడి వస్త్రవ్యులు ప్రాథమిక పాఠశాలా భవనము నిర్మించిరి. ఆయినవిల్లిదిన శ్రీ చెలికాని వెంగళరావు ఆవిష్కరించిరి. ఆ సందర్భమున పురజనులు రూ 135— ఆటస్థలమును వేయు పరికరములకై దానముచేసిరి. అరవలేరిన పెద బ్రహ్మదేవ పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ ములకల సూర్యారావుగారు సుమారు రూ 150 విలువగల దుస్తులను హరిజన పాఠశాల యందలి బాలబాలికలకు పంచిపెట్టిరి. గ్రామప్రజలు రూ 250— ఆటస్థలము నందువేయు వస్తువులకు విరాళములు యిచ్చిరి. ఒక ఆటస్థలము కూడ యిచ్చిరి.

నవంబరు 7న మేడపాడు గ్రామ కాపురస్థులు శ్రీ వలిరెడ్డి వెంకటరాయుడుగారు ప్రాథమిక పాఠశాలా భవననిర్మాణమునకై రూ 1000— శ్రీ నలమాటి అబ్బాయిగారి సతీమణి శ్రీమతి నాంచారమ్మగారు రూ 6000— విలువగల 60 సెంట్లు భూమియు శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భమున దానమిచ్చిరి. పౌరులు రూ 240— విలువగల మాలుజతల బట్టలను హరిజన బాలబాలికలకు పంచిపెట్టిరి.

• • •

సామర్లకోట పంచాయతీసమితివారి ఆధ్వర్యమున 1—11—60 నుండి 14—11—60 వరకు జరుగుచున్న శ్రీ పండితనెహ్రూ జన్మదినోత్సవమ్ను అద్భుతాపురగ్రామములోని అద్భుతాపురమందు ది 10—11—60న అద్భుతాపుర గ్రామకాపురస్థులు బాలదినోత్సవ సందర్భములో శ్రీ ఆడపాల తాతయ్యగారు సుమారు 80 సెంట్లు భూమి పిల్లల ప్రాథమిక పాఠశాల నిమిత్తము పార్కు నిమిత్తము విరాళముగ నిచ్చిరి. అదే సందర్భములో గ్రామప్రజలు వెయ్యిరూపాయలు భవననిర్మాణం నిమిత్తము విరాళమిచ్చిరి. ఈసందర్భములో శ్రీ చెలికాని వెంగళరావు, (సమితి అధ్యక్షులు) బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ జి. సత్యనారాయణ, సహకారసంఘ అధ్యక్షులు శ్రీ ఆడపాల సత్తిరాజుగారు విద్యావశ్యకత భావియందు బాలల విద్యుక్త ధర్మము, దానికి పెద్దల సహకారము గూర్చి మాట్లాడిరి.

ది 12—11—60న వెంకటకృష్ణరాయపుర ప్రజలు బాలల దినోత్సవ సందర్భములో 40 సెంట్లు భూమి సమిష్టిగ విరాళమిచ్చిరి. గ్రామ యువజనులు బాలల పుస్తక భండాగార నిమిత్తము రూ 152— పార్కులో వేయు ఆటవస్తువుల నిమిత్తము రూ 90— విరాళముగ నిచ్చిరి. స్త్రీలు బాలపార్కులో వేయు ఆటవస్తువుల నిమిత్తము రూ 160—విరాళముగ నిచ్చిరి. గ్రామప్రజలు పంచాయతీరాజ్య ప్రథమ వార్షికోత్సవ సందర్భమున సుమారు 2500 మందికి అన్నదానము చేసిరి. శ్రీ గొల్లపల్లి బులిసత్తిరాజు పంచాయతీ అధ్యక్షులు పిల్లల పాఠశాల నిర్మాణ నిమిత్తము రూ 1000 (వెయ్యి) విరాళముగ నిచ్చిరి.

• • •

సామర్లకోట కొత్తూరు నెం. 1 మునిసిపల్ పాఠశాల ప్రాంగణములో భారత ప్రధాని శ్రీ నెహ్రూ 71 వ జన్మదినోత్సవము, బాలచే శ్రీ నెహ్రూ బాలానంద సంఘ స్థాపన జరుపబడెను.ఉదయం శ్రీ మునిసిపల్ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు గారైన శ్రీ బి. పెదకాపు అధ్యక్షతను సభ జరిగెను.

మోటూరులో

స్థానిక హైస్కూలులో 'బాలల ఉత్సవము' కడువైభవముగా జరిగినది. హెడ్మాస్టరు శ్రీ బి. హెచ్. కృష్ణమూర్తి, శ్రీయుతులు ఆర్. జనార్దనరావు, చలమయ్య (వి. యల్. టి. మోటూరు) శ్రీ జవహర్‌లాల్ 71 వ జన్మదినోత్సవమును, బాలల ఉత్సవమును గూర్చి ఉపన్యసించిరి.

మంగళగిరిలో

శ్రీ నెహ్రూ 71 జన్మదినోత్సవ సందర్భమున బాలల ఉత్సవము శ్రీ వెంకటేశ్వరరావు ప్రయివేటు స్కూలులో శ్రీఖాన్ యం. వి. యస్. ఆర్. ఆచార్య జాతీయ జండా ఎగురవేశారు.

సెంట్‌పీటర్స్ హైస్కూలులో నెహ్రూ జన్మదినోత్సవం వైభవోపేతంగా జరిగింది.

ఖమ్మంలో

శ్రీ పండిత జవహర్‌లాల్ నెహ్రూగారి జన్మదినోత్సవ సందర్భమున బహుళార్థ సాధకోన్నత పాఠశాల ఖమ్మం బాలబాలికల దినోత్సవము జరుపబడినది. తమ ఉత్సాహమును వెదజల్లుటకై ఈ పాఠశాల సాంఘిక సేవాసమితి విద్యార్థులు తమ కన్వీనరు గారైన శ్రీ పి. నారాయణగారి ఆధ్వర్యమున శ్రమదానం చేశారు.

ఈ కార్యక్రమములో శ్రీ కె. రాజారాం, శ్రీ సి. హెచ్. నాగభూషణం, స్కౌట్‌మాష్టర్లున్ను, శ్రీ టి. శ్యామల్‌రావ్ పాల్గొనిరి.

భోజుడీలో

భోజుడీ రైల్వే కాలనీలో పండిత నెహ్రూ జన్మ దినోత్సవాన్ని ఆంధ్ర విజ్ఞాన సమితివారు జరిపారు.

రేపల్లెలో

రేపల్లె శ్రీ చంద్రమపులి భవనంలో బాల విజ్ఞాన సర్వస్వ ప్రధాన సంగ్రాహకులు శ్రీ కవిరావుగారి అధ్యక్షతన బాలల దినోత్సవం అత్యంత జయప్రదంగా జరిగినది. యీ సందర్భంలో బాలల చిత్ర ప్రదర్శనాన్ని జి. ఎల్. ఎల్. ఎ. రైబ్రరీ యస్ శ్రీ వెలగ వెంకటప్పయ్యగారు యేర్పాటు చేసినారు. అధ్యక్షులు తాము సంపుటీకరిస్తున్న బాల విజ్ఞాన సర్వస్వంలోని కొన్ని కొన్ని సందర్భాలను బాలబాలికలకు ఉత్సాహాన్ని కలిగించునట్లుగా వివరించారు. శ్రీకొండూరి సీతారామయ్య

నాం పండిట్‌నెహ్రూకే భారత భావి పౌరులైన బాలబాలికలపైనాడ గల ప్రేమాతిశయమును నెహ్రూ జన్మదినోత్సవాన్ని బాలల జన్మదినోత్సవంగా జరుపుటకు కారణమన్నారు. శ్రీ వెంగ వెంకటప్పయ్యగారు కూడా ఏర్పాట్లనిమిడుట పిల్లలకు పప్పు బెల్లాలు పంచి పెట్టినారు.

అయోనా గరల్సు హైస్కూలులో నెహ్రూ జన్మదినోత్సవం అతి వైభవంగా జరిగినది. నెహ్రూగారి బాల్యంనుంచి నేటివరకు గల నిరంతు బాలికలు నాటకంగా చాలాఅద్భుతంగా ప్రదర్శించినారు. అనంతరం ఆటలు పాటలు పోటీలు జరిగినవి. స్వీట్లు విరివిగా పంచి పెట్టినారు.

నూజివీడ్ బేసిక్ విద్యార్థులు నెహ్రూజీ విద్యార్థులు నెహ్రూజీ పటంను ఊరేగించారు. మాత్రయజ్ఞం జరిగినది. శ్రీ పల్లూరు వెంకట రత్నమాచార్యులు గారు నెహ్రూజీ జీవిత విశేషాలను వివరించారు. పిల్లలకు స్వీట్లు పంచిపెట్టినారు.

• • •

జగ్గాపురంలో

విజయనగరం తా. జగ్గాపురం గ్రామంలో బాలల దినోత్సవం జరుపబడింది.

రాత్రి శ్రీరామ జయంతి గ్రంథాలయ భవనంవద్ద—బహిరంగసభ, ప్రదర్శనలు జరుపబడ్డాయి. సభకు — గంట్యాడ—పంచాయతీ సమితి విస్తరణాధికారి శ్రీ ఎస్. గున్నేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ పత్సవాయి సత్యనారాయణశర్మ బహుమతీ ప్రదానం చేసారు. గ్రంథాలయ సహాయకార్యదర్శి శ్రీ జయంతి రామలక్ష్మణమూర్తి ప్రసంగించారు.

బందరులో

స్థానిక లేడీస్ రిక్రియేషన్ క్లబ్ యాజమాన్యమున లైబ్రరీ ప్రారంభోత్సవమును పిల్లల దినోత్సవమునాడు జరుపబడెను కృష్ణాజిల్లా జిల్లా జడ్జి శ్రీ జె. ఎస్. వ్యాఘ్రె అధ్యక్షత వహించి దేశనాయకుడైన పండిత నెహ్రూకు ధన్యవాదాలు అర్పించిరి. భావిపౌరులైన బిడ్డల పురోభివృద్ధికి వారు చూపు ఉత్సాహసక్తులను కొనియాడిరి.

క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి అరతి గంగోపాధ్యాయ క్లబ్ కార్యకలాపాలను వివరించిరి. నూతనముగా స్థాపించిన క్లబ్ లైబ్రరీకి చల్లపల్లి రాజావారు రు.1500—విరాళమిచ్చిరనియు క్లబ్ కార్యదర్శి శ్రీమతి భీగేశ్వరరావు పెక్కు గ్రంథాల నందజేశారని తెలిపారు. స్థానిక రోటరీ క్లబ్ పక్షాన వజాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. శ్రీధరం తమ శుభాకాంక్షలతోపాటు రు. 100—విరాళమును అందజేసిరి.

శ్రీ శివరామప్రసాద్ పుస్తక భాండాగార ప్రారంభోత్సవము చేశారు.

శ్రీ కోపురి నరసింహారావు ప్రసంగించిరి. గత దినం జరిగిన ఆటలలో గెలుపొందిన బాలురకు శ్రీమతి అరతి గంగోపాధ్యాయ బహుమతులు పంచి యిచ్చిరి. స్థానిక జాన్సీ అదర్శ మహిళాసంస్థ విద్యార్థినులు నాటికను ప్రదర్శించిరి. శ్రీమతి ఇందిరా భగవతీ క్లబ్ ఉపాధ్యక్షురాలు వందన సమర్పణ చేసిరి.

• • •

బందరు సర్కిల్‌పేటలోని శ్రీ సరస్వతీ పాఠశాలలో పిల్లల దినోత్సవం జరిగింది. జాతీయ కళాశాలలో ఉపన్యాసకులు శ్రీ డి. వి. ఎస్. ఆర్. కుమారస్వామిశాస్త్రి నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ ఎం. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

పెక్కులిలో

బాలల దినోత్సవము నేడు స్థానిక ఉన్నతోన్నత పాఠశాలలో ప్రధాన సహాయోపాధ్యాయుడు శ్రీ క్రొవ్విడి రామం అధ్యక్షతను జరుపబడెను.

శ్రీయుతులు యం. నర్సింగరావు (ఆంగ్ల భాషాశాఖ) యస్. నారాయణరావు- (విద్యార్థి సంఘ అధ్యక్షుడు) ఉపన్యసించారు.

• •

అంతర్జాతీయ బాలల దినోత్సవము స్థానిక ఆధికోన్నత ప్రాథమిక పాఠశాలలోను, (ఉన్నతోన్నత పాఠశాలలోను) మరియు సీతాపురం గ్రామీణ విద్యాలయమునందు ఉత్సాహముతో జరుపబడెను.

కాకినాడలో

ఆంధ్ర కళాపరిషత్తు ఆధ్వర్యాన నెహ్రూ జయంతి జరిగింది. డాక్టరు పి. వి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు. కవి సమ్మేళనం, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

పాలకొల్లులో

జాతీయ దినోత్సవ సందర్భమున పాలకొల్లు మహిళా మండలి నిర్వహించుచున్న "బాల బృందావన్" ఆధ్వర్యమున కడువైభవంగా నిర్వహించారు మహిళా మండలి అధ్యక్షురాలైన శ్రీమతి సరోజా మదనగోపాల్ అధ్యక్షత వహించిరి. అనంతరం ఆటల పోటీలు జరిగినవి. విజయం పొందిన వారికి బహుమతులు పంచిరి.

సంఘ కార్యదర్శి శ్రీమతి సాలన కమలాంబ వందన సమర్పణతో సభ ముగిసింది.

సఖినేటిపల్లిలో

సఖినేటిపల్లిలో లూథరన్‌మిషన్ హైస్కూలు నందు పుత్సవం వైభవముగా జరిగింది. వక్తలు ప్రసంగించారు. ఆటల పోటీలు బాలబాలికలకు అనేక వేడుకలుజరిపారు. బహుమతులు పంచారు. హెడ్మాస్టరు శ్రీ పి. చార్లెస్ కృతజ్ఞత తెలిపారు.

రాజోలులో

రాజోలు తాలూకాలో "బాలల దినోత్సవము" పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 71 వ జయంతి వేడుకగా జరుపబడింది. అధికార, అనధికార సంస్థలు అనేకంగా యీ ఉత్సవాన్ని ఉత్సాహపూరితంగా జరుపుకొన్నాయి.

రాజోలు జిల్లా పరిషత్తు యెలిమెంటరీ పాఠశాల నెం 1 రు ఆధ్వర్యమున ఉత్సవము జరుపబడింది. సభకు రాజోలు మేజర్ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నేదునూరి గౌరీపతిరావు అధ్యక్షత వహించారు. ఆర్. ఆదినారాయణరావు ప్రార్థన గీతం పాడారు. రాజోలు సీనియర్ డిప్యూటీ యిన్‌స్పెక్టర్ శ్రీ మంగిపూడి సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మిస్టర్ నయ్యద్ రహీమ్ మహమ్మద్ ప్రధాని నెహ్రూ చరిత్రను స్తుతించారు. బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టారు. ఆటల పోటీలలో

అర్హత పొందినవారికి మేజర్ పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ బిక్కిన నారాయణమూర్తి బహుమతులు పంచిపెట్టారు. బహుమతుల ఖరీదుకి కావలసిన విరాళాలను శ్రీ మూకరి విజయసారథి రు 15 లు, శ్రీ నిడుమర్తి వెంకట సత్యనారాయణమూర్తి రు 10 లు యింకా యితరులు యిచ్చి తోడ్పడ్డారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ దుర్గా శంకరరావు కృతజ్ఞత తెల్పారు.

తాటిపాకలో

తాటిపాకలో వాజీ మంత్రి శ్రీ బిక్కిన వీరాస్వామి బాలల పుత్సవానికి ప్రారంభోత్సవం జరిపారు. విద్యార్థి సంరక్షకులు సంఘంగా యేర్పడి శ్రమదానము చేశారు కూడా. ఆటస్థల మరమ్మత్తు, బిల్డింగుకి వెల్ల, సామగ్రి మరమ్మతుదారు చేసిన పనులలో ముఖ్యములు. మేజర్ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బిక్కిన గోపాలకృష్ణరావు బహుమతులు పంచారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. వెంకటేశ్వరరావు కృతజ్ఞతాభివందనాలు అర్పించారు.

మోరిలో

మోరిలో పరిషత్తు యెలిమెంటరీ పాఠశాల ఆధ్వర్యమున ఉత్సవము జరిగింది. శ్రీ కుందేం సత్యనారాయణమూర్తి అధ్యక్షతను సమావేశం జరిగింది. శ్రీ పోతురాజు వెంకటరత్నం బహుమతులు పంచారు. శ్రీ మంగళంపల్లి సూర్యనారాయణ (హెడ్మాస్టర్) కృతజ్ఞత తెల్పారు.

నగరంలో శ్రీ బలభద్ర సత్యనారాయణగారు సతాకోత్సవము జరిపి పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

కేశనపల్లిలో

కేశనపల్లిలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎనుముల బాసిరాజు పుత్సవము జరిపించారు.

నాగాయలంకలో

కృష్ణాజిల్లా పరిషద్పోత్త పాఠశాల—నాగాయలంక బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ జన్మదినోత్సవ సందర్భమున విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులగు శ్రీ రాయసం సుబ్బారావు అధ్యక్షతన సభ జరిగెను.

కైకలూరులో

కైకలూరు పరిషత్ హైస్కూలులో బాలల దినోత్సవము జరిగినది. బాల బాలికల సభ జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ వేములపల్లి రామబ్రహ్మం సభకు అధ్యక్షత వహించిరి. హిందీ పండిట్ శ్రీఅడిని వెంకటేశ్వరరావుఉపన్యసించిరి.

ఆటల పోటీలు జరిగినవి. సాయంత్రము బహుమతి ప్రదాన సభకు శ్రీ మహమ్మద్ అబ్దుల్ సుభానీ అధ్యక్షత వహించిరి. శ్రీ యంత్రపాటి నరసయ్య విజేతలకు బహుమతి ప్రధానమొనర్చిరి. కైకలూరు సబ్‌యిన్‌స్పెక్టరు శ్రీ సామంచి క్రిష్ణమూర్తి బాలల సంరక్షణార్థం ట్రాఫిక్ రూల్సును వివరించిరి. శ్యామలా లలిత కళాసమితి వారు యేర్పరచిన మిఠాయిలు బాలబాలికలకు పంచిపెట్టిరి. విద్యార్థి నాయకుడు శ్రీ జె. వీరవెంకయ్య వందన సమర్పణతో సభ ముగిసినది.

అరకులోయలో

యువజన సంఘం శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం నాడు, కొద్దిమంది నెంబర్లతో, శ్రీ చెరుకూరి సన్యాసిశెట్టిగారిచే ప్రారంభోత్సవం చేయించారు. ప్రెసిడెంటు శ్రీ బి. మరియదాసు, సెక్రటరీ శ్రీ వి. అనంతాచారి, శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భమున పేటి యువజన సంఘం "ఝాన్సీరాణీ" బుర్రకథ చెప్పారు.

నిడదవోలులో

హైస్కూలులోను, తదితర ఎలిమెంటరీ పాఠశాలలలోను పండిత జవహర్లాలు నెహ్రూ జన్మదినోత్సవం జరుపబడింది.

స్థానిక విజ్ఞాన కళాశాలలోనూ అభ్యుదయ సమితి బేసిక్ పాఠశాలలోను, నిడదవోలు మండల కాంగ్రెసు కార్యాలయంలోను కూడా నెహ్రూ జన్మదినోత్సవం జరుపబడింది.

ఒంగోలులో

భారత ప్రధాని శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 71 వ జన్మదినోత్సవము రోటరీక్లబ్ యాజమాన్యమున జరిగెను. యీసందర్భములో శిశుప్రదర్శనములు రెడ్‌క్రాస్ భవనములో జరిగెను.

లేడీ డాక్టర్లు కుమారి ఆర్. ఎ. జాకబ్, శ్రీమతి జీవరత్నంనాయుడు, శ్రీమతి పిల్లి సుందరం, శ్రీ పుదిస్లేవియా పురుషోత్తంరెడ్డి గారలు ఆరోగ్యమైన పిల్లలను నిర్ణయించిరి. యీ ప్రదర్శనములో 75 మంది శిశువులు పాల్గొనిరి.

యీ సందర్భములో జరిగిన సభకు డా. యస్. సుందర రాజారావు (క్లబ్ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు.

తదుపరి కుమారి ఆర్. ఎ. జాకబ్, డి. రాఘవరావు, చిరంజీవి యస్. కే. నరసింహారావు (విద్యార్థి) శ్రీ నెహ్రూ జీవితమును గురించి యింగ్లీష్‌లో ఉపన్యసించిరి. శ్రీమతి యు. జి. మార్టిన్ బహుమతులు పంచిపెట్టిరి. శ్రీ ఎస్. పార్థసారథి అభినందనలు తెలిపిరి.



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రపత్రికలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

శ్రీ మంకర వెంకటకోటేశ్వరరావు, విజయవాడ	11—00
శ్రీ గ్రంధి సూర్యనారాయణ, మండపేట	6—50
శ్రీ కొమ్మూరి వీరభద్రరావు, రాజోలు	5—02
శ్రీ సత్యనారాయణ రైసుమిల్లు, తాటిపర్తి	5—00
శ్రీ యనమదల సూర్యనారాయణ, చెయ్యేరు అగ్రహారం	5—00
యువక సంఘం, కపిలేశ్వరపురం	5—00
శ్రీ రామా మెడికల్ మార్టు, చల్లపల్లి	5—00
శ్రీ లనపోజు సింహాచలం, చల్లపల్లి	5—00
శ్రీ చల్లపల్లి నరసింహమూర్తి, చల్లపల్లి	5—00
శ్రీ పాలకం జానకిరాములు అండ్ సన్సు, నేలకొండపల్లి	5—00
శ్రీ గొరిపట్నపు సన్యాసిరావు అండ్ వెంకట సత్యారావు, విశాఖపట్నం	5—00
శ్రీ వీపూరి సత్యనారాయణరాజు, కొత్తలంక	5—00
శ్రీ పల్లపోతు శ్రీనివాసరావు, గుంటూరు	5—00
శ్రీ పుప్పాల నాగేశ్వరరావు, పళ్ళపూరు	5—00
శ్రీమతి కె. వరలక్ష్మి, నిడదవోలు	5—00
సంకర వెంకన్న	3—25

రూ. 2—00 విరాళ మిచ్చినవారు : దాసం బుల్లిరాజు అనే రామచంద్రుడు, తల్లపు సాంబమూర్తి.

రూ. 1—00 విరాళ మిచ్చినవారు : కళా సూర్యనారాయణమూర్తి, పూసపాటి అప్పల నరసింహరాజు, అమరాది బుల్లిఅబ్బాయి, పేరూరి సూర్యారావు, ఆడపా శేషారావు, నప్పా గంగరాజు, గ్రంధి సూర్యప్రకాశం, తుమ్మూరి చినవెంకటరమణ, కరణం మాణిక్యం, నల్లల చిన్నసూర్యరావు, కొద సత్యం, మొగిలికొళ్ళ కామరాజు, సాద పద్మయ్య, గ్రంధి శ్రీరామచంద్రమూర్తి, దాట్ల సూర్యనారాయణరాజు, దాట్ల సత్యనారాయణరాజు, పులవర్తి సత్యనారాయణమూర్తి, గ్రంధి మాణిక్యం, మాదేపల్లి అప్పారావు, జెట్టి సత్యనారాయణమూర్తి, బొడ్డు సత్యనారాయణ, కొవ్వూరి ఆదిరెడ్డి, గెడ్డం అబ్బులు, యస్. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, ఆర్. కె. మూర్తి, ఆర్. మన్మథరావు.

రూ. 0—50 విరాళమిచ్చినారు: సిగిరెడ్డి అబ్బులు, గ్రంధి భద్రరావు, బిట్రా నేరమ్మ, గిడుతూరి రాయుడు, కందర్ప శరణానందం 0—25

నిన్నటివరకు వసూలయిన
మొత్తం : రు. 1,26,641—83

వెరశి · రు. 1,26,759—85

గుమ్ములూరులో అగ్నిప్రమాదం

పాలకొల్లు, నవంబరు 28:— ఇక్కడకు దగ్గరలోనే వున్న గుమ్ములూరు గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించింది. నాలు తాటియాకుల ఇళ్లు దగ్ధమైనాయి. ఒక ఇంటిలో నిద్రించుచున్న కడలి సూరన్న (వయస్సు 25) పూర్తిగా కాలిపోయి మృతినొందాడు. ఈ నాల్గు ఇళ్లు సెట్టి బలిజీలకు చెందినవి. ఒకే కుటుంబీకులవి. (మ. ప్ర.)

కీ. శే. త్రిపురనేని రామస్వామి శిలా ప్రతిమ

గుడివాడలో స్థాపనకు సన్నాహాలు

గుడివాడ, నవంబరు 28 :— గుడివాడ మునిసిపల్ మిడిల్‌స్కూలులో డాక్టరు టి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను కవిరాజ సాహిత్య విహార సాధారణ సమావేశం జరిగింది.

కార్యదర్శి నివేదిక అనంతరం డాక్టరు టి. వెంకటేశ్వరరావుగారుసంస్థ భవిష్యత్కార్యక్రమం వివరించారు. శ్రీ గోపరాజు సాంబశివరావు సంస్థ ఆదర్శాలనుప్రశంసించారు. శ్రీ యర్రోజు మాధవాచార్యులు సంస్థ అభ్యుదయ భావాలతో సర్వులు సహకరించాలన్నారు.

తరువాత ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినవి.

కార్య నిర్వాహకవర్గం

అధ్యక్షులు: శ్రీ త్రిపురనేని శివప్రసాదరావు, ఉపాధ్యక్షులు: శ్రీ గోపరాజు సాంబశివరావు, కోశాధికారి: డాక్టరు త్రిపురనేని వెంకటేశ్వరరావు, కార్యదర్శులు: శ్రీ యర్రోజు మాధవాచార్యులు. శ్రీ సూరపనేని శోభనరావు. సభ్యులు: శ్రీ చెరుకూరి పిచ్చయ్యచౌదరి, డాక్టరు సూరపనేని శ్రీరాములు, శ్రీ పొట్లూరి నాగభూషణం, శ్రీ శ్రీ ఉప్పలపాటి వీరభద్రరావు.

కీ. శే. కవిరాజు త్రిపురనేని రామస్వామిగారి శిలాప్రతిమను గుడివాడలో స్థాపించుటకు కావలసిన నిధిని సేకరించుటకు దిగువవారితో ఉపసంఘ మేర్పడినది: శ్రీయుతులు టి. శివప్రసాదరావు, డాక్టరు. టి. వెంకటేశ్వరరావు, డాక్టరు సూరపనేని శ్రీరాములు,డాక్టరు కొడాలి బసవయ్య చౌదరి, సూరపనేని చలమయ్య, కొరివిపల్లి నాగభూషణము, చెరుకూరిపిచ్చయ్య చౌదరి, ఈడ్పుగంటి ప్రకాశరావు, ఉప్పలపాటి వీరభద్రరావు, డాక్టరు అన్నే రామకృష్ణారావు, చెరుకూరి శ్రీరామమూర్తిగారలు.

భీమవరంలో కాలేజీ విద్యార్థుల అరెస్టు

భీమవరం, నవంబర్ 29:— పలుగురు స్థానికకళాశాల విద్యార్థులు వంగూరి వెంకటనారాయణ (తణుకు) అద్దిని వైకుంఠరావు (కొమ్ముగూడెం) వల్లూరి పుండరీకాక్షుడు (కోరుమామిడి) సూరంపూడి వెంకటసూర్యనారాయణ (భీమవరం) ఇండియన్ పీనల్ కోడ్ 147, 427, 454 సెక్షన్ల క్రింద పక్షి ఉత్సవ సంఘర్షణల సందర్భంగా అరెస్టయినారు.

డబ్ల్యు. జీ. బి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనాథరావు పట్టణంలోని ప్రముఖులను ఈ అరెస్టు పరిస్థితులను గురించి చర్చించేనిమిత్తం సమావేశం జరిపించారు.

క్రమబద్ధ వ్యాపార క్షేత్రాల ఏర్పాటు

—:x:—

వ్యవసాయశాఖ డైరెక్టర్ విశ్వనాధరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి) పలమనేరు, నవంబరు 29—

వాణిజ్య పంటల క్రయ విక్రయాలలో మోసకృత్యాలను అరికట్టి రైతులకు రక్షణ కల్పించే విషయమై క్రమబద్ధ వ్యాపార క్షేత్రాలను ఏర్పాటుచేయటం జరుగుతున్నదనీ, వీటి ఫలితంగా రైతులకు గానీ లేక వ్యాపారులకు గాని హక్కులకు ఏ విధంగానూ భంగం వాటిల్లదనీ రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి అన్నారు.

"ప్రథమంలో ఆంధ్ర ప్రాంతంలో 10 జిల్లాలలో మాత్రం మార్కెట్టు కమిటీలు ఏర్పాటు చేశాను. రైతు కష్టానికి తగ్గ ప్రతిఫలం లభింపజేసేందుకు ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తూవుంది. రైతు వ్యవసాయ ఉత్పత్తిలో చాలా ఇక్కట్లను ఎదుర్కొంటున్నాడు. రైతు సమస్యలను గురించి సరిశీలన జరిపి రక్షణ కల్పించేందుకు తగు కార్యక్రమాన్ని నిర్దేశించే ఉద్దేశంలో 1926 లో రాయల్ కమిషన్‌ను ఏర్పాటు చేయటం జరిగింది. ఉత్పత్తి వ్యవస్థలో రైతుకు ఏలాటి లోపంలేదనీ, పండించిన పంటను సకాలంలో గిట్టుబాటు ధరలకు అమ్ముకోలేక పోతున్నాడనీ, ఇందుకు మార్కెట్టు కమిటీలను ఏర్పాటుచేసి వాణిజ్య పంటల వ్యవసాయ క్షేత్రాలను నిర్వహించాలనీ ఈ సంఘం సిఫార్సు చేసింది.

ఈ సంఘం చేసిన సిఫార్సులను అమలు జరిపేందుకు ప్రథమంలో పాత హైదరాబాదు రాష్ట్రం ముందుకు వచ్చింది. హైదరాబాదులో హెచ్చుగా వాణిజ్య పంటల వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పి చాలా విజయవంతంగా పనిచేస్తున్నవి. ఇదేవిధంగా 1935 లో దక్షిణ ఆర్కాటు జిల్లాలో ఒక మార్కెట్టు కమిటీని ఏర్పాటు చేశారు. కొద్దికాలంలోనే స్థానిక రైతులు పండించే పంటలో 90 పాళ్లు ఈ సంస్థ ఆధ్వర్యంలోనే క్రయ విక్రయాలు జరిగాయి. క్షేత్రాలలో తరచుగా బహిరంగ వేలం పద్ధతుల ద్వారా సరుకు అమ్మకం జరిపిస్తారు. ఈ క్షేత్రాల వల్ల టోకు వ్యాపారులకు కూడా హెచ్చు లాభం ఉంది. ప్రస్తుతం వ్యాపారులు అధికంగా సరుకు కొనటానికి హెచ్చు ప్రాంతాలు తిరుగవలసి ఉంది. ఈవిధంగా కాకుండా వ్యాపార క్షేత్రాలలోనే కావలసినంత సరుకును ఒకదఫా కొనుక్కోవటానికి వ్యాపారులకు అన్ని రకాల వసతులు కల్పించటం జరుగుతుంది. ఈ క్షేత్రాలలో రైతులు తమ సరుకును నిల్వ చేసుకొని ఋణాలు తీసుకోవటానికి కూడా తగు వసతులను ఏర్పాటు చేయటం జరుగుతుంది.

రాష్ట్ర, కేంద్ర గిడ్డంగు నిర్మాణ సంస్థలు మన రాష్ట్రంలో హెచ్చుగా గిడ్డంగులను ఏర్పాటు చేస్తున్నవి. కేంద్ర సంస్థ మన రాష్ట్రంలో 19 గిడ్డంగులను నిర్మించనున్నది. రాష్ట్ర సంస్థ ఆధ్వర్యంలో 19 గిడ్డంగులను ఏర్పాటు చేస్తారు. ఎక్కువ గిడ్డంగులను నిర్మించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇతోధికంగా ఆర్థిక సహాయం చేయగలవని ఆశిస్తున్నాను."

25 న చిత్తూరు మార్కెట్టు సంఘ ఆధ్వర్యంలో పలమనేరులో నిర్మించనున్న క్రమబద్ధ వ్యాపార క్షేత్రానికి శ్రీ విశ్వనాథరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ ఉత్సవానికి చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ బషీర్ అహమ్మద్ తాహిర్ అధ్యక్షత వహించారు. చిత్తూరు మార్కెట్టు సంఘ కార్యదర్శి శ్రీ జి. సదాశివరెడ్డి స్వాగతం చెప్పారు.

చాటపర్రు మత్స్య పెంపక క్షేత్రం

—:x:—

రెండవ కొలనుకు ప్రారంభోత్సవం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఏలూరు, నవంబర్ 30—

"ఆంధ్రప్రదేశ్‌లో మత్స్య పరిశ్రమ శైశవావస్థలో ఉన్నది. చేపల పెంపకానికి రాష్ట్రంలో ప్రారంభించిన పెద్ద క్షేత్రమల్లా ఇదే—120 ఎకరాలు. ఈ క్షేత్రాన్ని పెంపొందించి, ఒక ప్రమాణ స్థాయికి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సహాయపడుతుంది" అని చాటపర్రులో ఆదివారం నాడు శ్రీ జ్యోతి మత్స్య క్షేత్రానికి సంబంధించిన రెండవ కొలనులో చేప గుడ్లను ప్రవేశపెడుతూ మత్స్యశాఖా డైరెక్టర్ డాక్టర్ వి. జాన్ చెప్పారు.

ఈ ప్రారంభోత్సవానికి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ జె. లక్ష్మన్న అధ్యక్షత వహించారు. చాటపర్రు పంచాయితీ అధ్యక్షులు శ్రీ కె. హరిహరబ్రహ్మం జాతీయ జెండాను ప్రతిష్ఠించారు. జ్యోతి మత్స్యక్షేత్రం తరుపున శ్రీ ఎం. దేవేంద్రరావు డైరెక్టరుకు ఒక స్వాగత పత్రాన్ని సమర్పించారు.

ప్రారంభంలో రెండవ కొలనుకు ప్రారంభోత్సవం చేస్తూ, కలెక్టరు శ్రీ వై. ఎం. సర్దార్ ఖాన్ ధనికులకు, బీదలకు, అందరకూ అందుబాటులో వుండే పుష్టికరమైన ఆహారాన్ని సమకూర్చే మత్స్యపరిశ్రమ అభివృద్ధి ఆవశ్యకతను వివరించారు. అన్నివిధాలా క్షేత్రానికి సహాయపడగల మన్నారు.

పెదపాడు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ వి. దశరథరామయ్య మత్స్య రవాణావాన్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ వాన్ క్షేత్రంకు, ఏలూరుకు మధ్య తిరుగుతుంది. మత్స్యశాఖ ఈ వాన్‌ను యిచ్చింది.

డైరెక్టర్ శ్రీ జాన్ స్వాగత పత్రాలకు సమాధానమిస్తూ, ఇక్కడ మత్స్యాలు నిలువచేసే, మంచులో భద్రపరిచే పరిశ్రమను స్థాపించే అవకాశాలు గల వన్నారు. పాలకవర్గం అందుకు ప్రభుత్వ సలహాపొంది, ఆ పరిశ్రమ నెలకొల్పా లన్నారు. ఇక్కడ వాస్తవ పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసి, సహాయం సంపాదించడానికి ప్రయత్నిస్తామని హామీ యిచ్చారు.

శ్రీ వి. లక్ష్మీనారాయణ, యితరులుకూడా మాట్లాడారు.

శ్రీయుతులు శ్రీ నికొడమస్, సి. హెచ్. వెంకట రమణయ్య, జె. వి. హెచ్. దీక్షితులు, ఎన్. వ్యాసారావు, రామశాస్త్రి, ప్రభృతులు హాజరైనారు.

శ్రీ ఎం. దేవేంద్రరావు వందన సమర్పణ చేశారు.

రాంతీర్థ బ్రాహ్మీ ఆయిల్

స్పెషల్ నెం. 1 (రిజిస్టర్డు)

చుండు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను పట్టువలె మృదువుగాను, కాంతిగాను నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి, కండ్ల వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్ర పట్టించును.

యోగాసన చార్టు — పవిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసమువల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి. పోస్టేజితో ధర రు. 3/— లు మాత్రమే.

శ్రీ రాంతీర్థ యోగాశ్రం

దాదర్, బొంబాయి 14.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చును

అయిల్తే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, నిగ్గివూ, చుండు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:— ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ—కేరళస్టేట్.

రు 1,85,000 బహుమతులు గెలవండి

కె. సి. ఛారిటీస్ ఫండు ఒరిస్సా లాటరీ

ముగింపుతేది 7-12-1960 టిక్కెట్లు ఎత్తుతేది 31-12-1960

1 వ ప్రయిజు రు 1,00,000, 2 వ ప్రయిజు రు 30,000, 3 వ ప్రయిజు రు 10,000 మరి ఇతర ప్రయిజులు రు 45,000.

1 టిక్కెట్టు రు. 1—15 న. పై., 2 టిక్కెట్లు రు. 2—00, 3 టిక్కెట్లు రు. 2—75 న. పై., 4 టిక్కెట్లు రు. 3—50 న. పై., 10 టిక్కెట్లు రు. 7—30 న.పై., 19 టిక్కెట్లు రు. 12—00, 76 టిక్కెట్లు రు. 40—00, 95 టిక్కెట్లు రు. 50—00, 114 టిక్కెట్లు రు. 60—00, 133 టిక్కెట్లు రు. 70—00, 152 టిక్కెట్లు రు. 80—00, 171 టిక్కెట్లు రు. 90—00 190 టిక్కెట్లు రు. 100—00. వి. పి. లు పంపబడవు. ఒకేపేరున ఎన్ని టిక్కెట్లయినా కొనవచ్చును. మీకు కావలసిన టిక్కెట్లకై మనియార్డర్లు గానీ బ్యాంకు డ్రాఫ్టులు గానీ పంపండి.

బి. రామకృష్ణ, సాలూరు, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర.

ఉచితము

ఒక అందమయిన క్యాలెండరు (1961) పొందుట్టకు ఒక ట్యూబు

బర్నాల్

కొనండి. బర్నాల్ క్రిమినాశిని కోతలు, గాయములు, పురుగు కాట్లు, పుండ్లను మాన్పుటకు ఆదర్శమయినది. 20 ఏళ్ల పైగా పేరుగాంచినది.

ఒక శ్రేష్ఠ మయిన బూట్స్ తయారు

NATIONAL 88 17

పెరిలైన్ లావెండర్ బ్రిల్లియంటైన్

PEARLINE-FARIS PRIVATE LTD.
P. O. Box 493, BOMBAY 1.

క్రీడాలోకం:

యూనివర్సిటీ కబడ్డీ ఫైనల్సులో నాగపూరు జట్టు గెలుపు

తిరుపతి, నవంబరు 28:—

అఖిలభారత అంతర విశ్వవిద్యాలయ కబడ్డీ ఫైనల్సులో బొంబాయి జట్టు (గత యేడాది రన్నర్సు) నిన్నటిదినం నాగపూర్ జట్టును ఓడించి ఆంధ్ర యూనివర్సిటీ కప్పును గెల్చుకొన్నది.

గత యేడాది జరిగిన పోటీలలో నాగపూర్ జట్టు బొంబాయిని ఓడించి ట్రోఫీని గెల్చుకొన్న విషయం పాఠకులకు విదితమే. బొంబాయి ఆటగాళ్ళు ఈసారి ఫైనల్సులో విజయం సాధించి నాగపూర్‌పై ఎదురుదెబ్బ తీశారు. 1957—58 తర్వాత బొంబాయి జట్టు ఇప్పటికి వరుసగా మూడుసార్లు ఫైనల్సుకు రావడం జరిగినప్పటికీ ఫైనల్సులో విజయం పొంది విన్నర్సుగా రావడం ఇదే ప్రథమం. నాగపూర్ జట్టు వరుసగా మూడేళ్ళు విన్నర్సుగా వచ్చి ఈ యేడాది ట్రోఫీకు వెనక్కి నిష్క్రమించారు.

మొదటి అరగంటలో ఆట అంతగా రక్తి కట్టలేదు. ఆట ప్రారంభమైన అయిదవ నిమిషంలో కవారీ పట్టుబడ్డాడు. మొదటి అరగంటలో బొంబాయి జట్టుకు వచ్చిన పాయింటు అది ఒకటి మాత్రమే. నాగపూర్ జట్టు సాహసించి ముందడుగు వేయకపోవడం వల్ల ఆట ఇంచుమించు చాలా చప్పగా చప్పగా సాగింది. రెండవ అరగంటలో పరిస్థితి కొన్ని రసవంతంగా ఉండి బొంబాయి ఆటగాళ్ళు ఎత్తుపై ఎత్తులతో చాకచక్యంగా ఆటసాగించి వరుసగా నాలుగుపాయింట్లు గెల్చుకున్నారు. నాగపూర్ జట్టు రెండవ అరగంటలో కూడా సాహసించి ముందుకు ప్రారంభించలేదు. ఫైనల్ విజిల్ వినబడేసరికి ఒక్క పాయింటుకూడా లభించకుండా నాగపూర్ జట్టు నిలువునా క్రుంగిపోయి ఓటమిని నెత్తిమీద పెట్టుకొని రిక్తహస్తాలతో బైటికి వచ్చేశారు.

వేంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ గోవిందరాజులు నాయుడుగారు విజేతలకు, రన్నర్లకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు బహూకరించారు.

రెండు జట్లలోని ఆటగాళ్ల పేర్లు ఇవి: బొంబాయి: ఎ. ఎస్. కొండాల్కర్, జె. ఎ. కదమ్, ఎస్. జి. మాత్రే, ఎస్. జి. కదూ, పి. ఎ. ప్రియోస్, ఎస్. పి. కామ్కర్. నాగపూర్: ఎస్. ఎస్. హోలియా, డి. గడ్కారీ, డి. ఎల్. కవారీ, యస్. డి. నిమ్బారే, ఎస్. ఆర్. ఖేడ్, ఎస్. ఆర్. సాంబరా, ఎస్. బి. షిండే.

ప్రాసి అవసరమైన వివరాలు తెలుసుకొనవచ్చు. చిరునామా: కార్యదర్శి, వెల్‌కమ్ క్రికెట్ టోర్నమెంట్, పోస్టుబాక్సు నంబర్ 410, గాంధీనగర్, విజయవాడ — 2.

రోవర్సు కప్ ఫుట్‌బాల్

ఆంధ్రప్రదేశ్, మహమ్మడన్ స్పోర్టింగ్ జట్ల పోటీ 'డ్రా'

బొంబాయి, నవంబరు 30:—

రోవర్సు కప్ ఫుట్‌బాల్ సెమీఫైనల్సులో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుకు, మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టుకు నిన్నటి దినం జరిగిన పోటీ డ్రా అయినది. దీనిమూలంగా లక్ష్మీవారంనాడు జరుపదల్చుకున్న ఫైనల్సు పోటీ వాయిదా పడినది.

గుడివాడ సమీపాన లారీ ప్రమాదం

ఇద్దరి మృతి, మరి ముగ్గురికి గాయాలు

(మన విలేఖరి)

గుడివాడ, నవంబరు 29:—

హనుమాన్ జంక్షన్ వైపునుండి వచ్చే ఒక లారీ జనార్దనపురం సమీపాన ఒక సైకిల్‌రిక్షాను డీకొన్న ఫలితంగా గతరాత్రి ఇద్దరు వ్యక్తులు ప్రాణాలను కోల్పోయారు.

ఒక నెల పసిగుడ్డు మాత్రం విచిత్రంగా రిక్షానుండి ఒక పచ్చికబయలుమీదకు విసిరివేయబడి బ్రతికింది.

మరి ముగ్గురు వ్యక్తులకు తీవ్రంగా గాయాలు తగిలాయి. లారీ డ్రైవర్ పరారీ అయాడని చెబుతున్నారు.

ఈ సందర్భంలో, ఈ సంఘటనతో సంబంధం కలదని భావించబడే ఒక లారీ డ్రైవర్‌ను ఒక వర్క్‌షాపులో లారీ భాగాలను విడకొట్టిస్తూ ఉండగా ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. వి. కృష్ణారావు అరెస్టుచేశారని తెలియజేశారు.

"గుడుంబా" తాగినందున మరణం

హైదరాబాద్, నవంబరు 30:—

సక్కర్ కోట ప్రాంతంలో నిన్న ఉదయం లింగప్ప అనే ముప్ఫది సంవత్సరాల వయస్సుగల వ్యక్తి "గుడుంబా" (దొంగసారా) ఎక్కువగా తాగి మరణించాడని తెలిసింది. ఇతడు రోడ్డు పక్క చచ్చిపడి ఉన్నాడు.

పోలీసులు శవపంచాయితీ చేసి శవాన్ని బంధువులకు అప్పగించారు.

ఆంధ్ర జట్టుకు తొలి విజయం

హైదరాబాద్ టేబుల్ టెన్నిస్

హైదరాబాద్, నవంబరు 29:—

అంతర్రాష్ట్ర సంఘాల టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రజట్టు నేడు మధ్యప్రదేశ్ జట్టును ఓడించి (5—2) తొలి విజయాన్ని సాధించినది.

ఆంధ్రజట్టులో నెంబర్ 1 ఆటగాడైన భాస్కర్‌ను ఈ విజయానికి ముఖ్య కారకుడుగా పేర్కొనాలి. ఎస్. ఎమ్. ఖాన్, మల్‌హోత్రా, ఐ. హసన్లను వరుసగా అతడు మాటాడు ఆటల్లో ఓడించాడు.

మూడవరోజున జరిగిన పోటీలలో ఇతర జట్లు సాధించిన ఫలితాలు ఈవిధంగా ఉన్నాయి:

పురుషుల పోటీలలో ('ఏ' వర్గం) బొంబాయి రైల్వేజట్టు నేడు వారు పాల్గొన్న మొత్తం 8 పోటీలలోను విజయం సాధించారు. ఇంత వరకు ఈ రెండుజట్లు దెబ్బతినకుండా ముందడుగులోనే ఉన్నాయి.

ఢిల్లీకూడా ఒక్క పోటీలో తప్ప మిగత ఏడు పోటీలలో విజయం సాధించి క్రమేణా పైరెండు జట్ల స్థాయిని జేరుకుంటున్నవి. స్త్రీల పోటీలలో కూడా రైల్వే జట్టు తమ ఆధిక్యతను నిలబెట్టుకున్నారు. వరుసగా ఆరు పోటీలలో వారికి విజయాలు లభించాయి.

'ఏ' వర్గంలో బొంబాయి జట్టు మద్రాసును మరొకసారి ఓడించినప్పటికీ, బొంబాయి జట్టులోని ప్రముఖ ఆటగాడైన ఆర్. దివాన్ తిరిగి రెండవసారి నేడు అపజయాన్ని ఎదుర్కోవలసివచ్చింది. మద్రాస్ జట్టుకు చెందిన ఎ. రామచంద్రన్ అతన్ని 3—2 ఆటలలో ఓడించాడు.

నేడు జరిగిన పోటీలలో వివిధ వర్గాలకు చెందిన జట్ల జయాపజయాలు వివరాలు ఇవి:

'ఏ' వర్గం: బెంగాల్ రాజస్థాన్‌ను (5—0), బొంబాయి, మద్రాస్‌ను (5—1), ఉత్తరప్రదేశ్ బీహార్‌ను (5—2) ఆంధ్రజట్టు మధ్యప్రదేశ్‌ను (5—2) ఓడించాయి.

'బి' వర్గం: ఢిల్లీ మైసూరును (5—0), కేరళ గుజరాత్‌ను (5—3) సెంట్రల్ విదర్భను (5—3) ఓడించాయి.

స్త్రీలు: 'ఏ' వర్గం: రైల్వే జట్టు రాజస్థాన్‌ను (3—0, మైసూరు బొంబాయిని (3—2), గుజరాత్ బీహార్‌ను (3—0), హైదరాబాద్ విదర్భను, బెంగాల్ మధ్యప్రదేశ్‌ను ఓడించాయి. 'బి' గ్రూపు: మైసూరు, బరోడాను (3—0), బొంబాయి పంజాబ్‌ను (3—0) సెంట్రల్ మద్రాసును (3—1) మద్రాస్ బరోడాను (3—1), పంజాబ్ ఢిల్లీని (3—1) ఓడించాయి.

జూనియర్లు: ఆంధ్రజట్టు మధ్యప్రదేశ్‌ను (3—0), విదర్భ రాజస్థాన్‌ను (3—1), బొంబాయి బీహార్‌ను (3—1), హైదరాబాద్ బరోడాను (3—0), మద్రాస్ కేరళను (3—2) ఓడించాయి.

'బి' గ్రూపు: మహారాష్ట్ర గుజరాత్‌ను ఓడించింది (3—2).

విజయవాడలో వెల్‌కమ్ క్రికెట్టు టోర్నమెంటు

డిసెంబర్ 25 నుంచి ప్రారంభం

విజయవాడ, నవంబరు 30:—

విజయవాడలో అయిదవ వెల్‌కమ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు వచ్చేనెల డిసెంబరు 25 నుంచి ప్రారంభమౌతాయి. పోటీలలో పాల్గొనదలచుకొన్న జట్లు టోర్నమెంట్ కార్యదర్శికి

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, నవంబరు 30:—

కాటాస్పేత్ ఆర్డినరీ—	రు. 141.75
ఇండియన్ జరస్—	రు. 23 80
వెండి (పుష్య)—	రు. 198.20
బంగారం (పుష్య)	రు. 116 20
వేరుసెనగ (ఫిబ్రవరి)	209.00
ఆముదాలు (మే)	179.00
ప్రత్తి అకిల్లా (ఏప్రిల్)	584.00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, నవంబరు 30:—

వేరుశనగపప్పు 240.36కిలో గ్రాములు కాండి	
కొత్త పంట	195.00 నుంచి 200.00
వేరుశనగ నూనె 226.86 కిలో గ్రాములు	420.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడీ తిరువత్తూరు ఆముదాలు	335.00
16.5 కిలో గ్రాముల డబ్బా క్యాండీ ఎం. ఎస్.	47 75
రాజా ఆరోస్	47 00
వేరుశనగకేకు	27.25

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, నవంబరు 30:—

సవరన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం. బంగారం రెడీ 10 గ్రాములు	117.75
నాణెపు బంగారం రెడీ 10 గ్రాములు	115.75
వెండికడ్డీ రెడీ (1 కిలో గ్రాము)	198.00
,, చిల్లర (10 గ్రాములు)	2.03

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, నవంబరు 30:— మధ్యాహ్నం 2 గంటకు

బంగారం మూనా	135.00
సావరిన్	91
వెండి 100 తు.	222.00
వెండి 1 తు.	2.25

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, నవంబరు 30 :—

(మాగాణి) పెసలు బర్మా	46—00
(మెట్ట) పెసలు	45—00
చల్లపెసలు పీపాలు 45.00	46—00
మినుములు	48—00
కందులు	42—00
శనగలు	46—00

దగ్గు నివారించబడును

నా దగ్గు భరించ లేనంత ఎక్కువైంది నేను సరియైన పని చేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ సీసా కోసం సరాసరి నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించుచుండగా, నా బాధ మాయమైంది.

అందరి శమనకర ఆవిరులు క్రిములను నిర్మూలించినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గరుంచుకొంటున్నాను.

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, 86, నైనియప్ప నాయకవీధి, మద్రాసు—3

నేటినుండి మ్యాట్నీలతో
విజయవాడ — శేష్‌మహల్
రాజమండ్రి — విజయా టాకీస్
గుంటూరు — క్రిష్ణమహల్
ఉత్తర భారతంలో దిగ్విజయముగా నడుచుచూ, ప్రస్తుతం హైదరాబాద్‌లో 14వ వారం నడుచుచున్న 'విశ్వభారతి ఫిలిమ్స్'వారి

"బర్సాత్-కి-రాత్"

సంగీతం ప్రత్యేకాకర్షణ.
మధుబాల, శ్యామా, భరత్‌భూషణ్.
మ్యూజిక్: రోషన్. డైరెక్షన్: సంతోషి.
—పూర్ణా రిలీజ్.

అన్ని డీసెల్. పెట్రోల్ ఇంజనులకు విడిభాగములు హోల్‌సేల్ దారలను
సిగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.,
పి. బి. 1961 మద్రాసు—1.

సెంట్రల్ ఫిషరీస్ టెక్నలాజికల్ రీసర్చి స్టేషన్, కొచ్చిన్.

ఎర్నాకులం హెడ్‌క్వార్టర్సుగా దిగువ ఉద్యోగములకు షెడ్యూల్డు కులాల అభ్యర్థులనుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఒక రీసర్చి అసిస్టెంటు, 3 వ తరగతి నాన్ గెజిటెడ్. జీతం రు. 210—10—290—15—320—ఇ బి—15—425 లున్ను, సెంట్రల్ గవర్నమెంటు రేట్ల ప్రకారం ఏవైనా అలవెన్సులున్ను.

అర్హతలు :

కెమిస్ట్రీలో ఒకటవ లేదా రెండవ తరగతితో సైన్సులో మాస్టర్స్ డిగ్రీ లేదా కెమిస్ట్రీతో బి. ఎస్‌సి. ఒకటవ తరగతి. వాంఛనీయము కనీసము మూడు సంవత్సరములు రీసర్చి లేబరేటరీలో అనుభవము కలిగి ఉండవలెను. వయస్సు 30 సం. లు, షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు సడలింపబడును. ఉద్యోగము తాత్కాలికము—1961 ఫిబ్రవరి అంతంవరకు మంజూరు చేయబడింది. అయితే కాలపరిమితి లేకుండ కొనసాగవచ్చును.

అర్హతలు, అనుభవము మొదలైన పూర్తి వివరములతో దరఖాస్తులు 31—12—60 లోగా వేరులాగున, ఎర్నాకులం, చితన్నూరు రోడ్డు, సెంట్రల్ ఫిషరీస్ టెక్నలాజికల్ రీసర్చి స్టేషన్, అసిస్టెంటు డైరెక్టరు (ప్రాసెసింగు)కు అందేటట్లు పంపవలెను. డి. ఎ. : 536 (10)—60.

"మత కల్లోలాలు లేకుండా జీవించాలి"
—అని చాటే ఉత్తమ చిత్రం

కృష్ణా పిక్చర్స్‌వారి

దేసింగురాజు కథ

నేడే చూడండి!

భానుమతి, పద్మిని, రాగిణి, యం.జి. రామచంద్రన్, యస్. యస్. రాజేంద్రన్, తంగవేలు

—శ్రీ ఫిలింస్ రిలీజ్.

ఎవరు గొప్ప
మానవుడా లేక దేవతలా?
మునాస్ మూవిటోన్ వారి
దేవసుందరి
వివరముగా తెలియజేయును
వెండితెరకు త్వరలో రానున్నది



3 వ వారం
పత్రికా విమర్శకులు ఏక కంఠంతో ప్రశంసించిన చిత్రం

ఆంధ్రపత్రిక
"కొండంత సన్నాహం, కొల్లలుగా హాస్యం, కొరవ లేని మంత్ర తంత్రాలతో కన్నుల పండువగా వుంది."

ఆంధ్రప్రభ
"ప్రేక్షకులను సమ్మోహితులను చేస్తుంది ప్రతీ వారు కుటుంబంతో సహా చూచి ఆనందించ వచ్చును."

విశాలాంధ్ర
"కత్తియుద్ధాలు, మాయలు, తంత్రాలు, ముమ్మరంగా వున్నాయి. నటీనటులు అందరు బాగా నటించారు. సంగీతం బాగుంది."

ఆంధ్రజ్యోతి
"మంచి పౌరాణిక పద్ధ కథ, విన సొంపైన సంగీతం, కనకవర్షం కురిపించుకునే చిత్రం."

విఠల్ ప్రొడక్షన్స్ వారి
కనకదుర్గ పూజామహిమ
నిర్మాత,దర్శకుడు
బి.విఠలఆచార్య

రచన జి.కృష్ణమూర్తి * సంగీతం రాజన్_నాగేంద్ర

కొద్ది సన్‌లైట్
చాలా బట్టలను ఉతికింది
—అట్లు చేసినట్టిది దాని అధిక నురగ.

కల్లారా చూస్తే నమ్మకం; శంకరం సీత ఉతికిన మెరిసే తెల్ల వస్త్రను చూచి చాలా సంతోషించినట్లున్నారు. తెల్లగాను, కాంతిగాను, ఉతుకబడిన ఈ బట్టల దొంతర, దుప్పట్లు, తువ్వాళ్లు, చూడండి — ఇవన్నీ అంత కొద్ది సన్‌లైట్‌తో ఉతుకబడినవి!

సన్‌లైట్‌యొక్క గుణవంతమగు సమృద్ధయిన నురగ బట్టలను చాలా శుభ్రముగా ఉతుకును మరియు బాధక్కర్లేకుండానే బట్టలోగల ప్రతీ మురికి అణువునూ తొలగించి వేయును! దీనిని మీరే స్వయంగా ఋజువు చూచుకోండి!

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును

S.267-X76 TL

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌వారి ఉత్పత్తి.

Printed and Published by S. V SWAMY, B.A., at the Andhra Prabha Press, Gandhinagar, Vijayawada 2 Editor: NEELAMRAJU VENKATA SESHAIAH

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్ల ద్వారా		పోస్టు ద్వారా
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఉదయం
ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య 808386
ANDHRA PRABHA, VIJAYAWADA.

సచిత్ర భారతం

ఢిల్లీ, నవంబరు 30 — దేశవిస్తృతంగా ఇటుక నేలవిద్య వేయడం భూస్వామ్యపరిమితంగా చెరువులు, పొలాలు పంచాయితీ భవనం మున్నగు వివరాలతో ప్రతి గ్రామానికి ఒక కొత్త మ్యాపు తయారౌతుంది. ఆరు లక్షల గ్రామాలకు ఆరు లక్షల మ్యాపులు ఇప్పుడు ప్రభుత్వంవద్ద తయారుగా వున్నవనీ తెలుస్తున్నది.

1,40,000 గ్రామాల జ్ఞాపకంకూడా మ్యాపులు తయారైనవట

సంపుటి: 25 సంచిక: 332 ★ విజయవాడ 2-12-1960 శుక్రవారం ★ 8 పేజీలు వెల : 7 నయాపైసలు

యు.పి. అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా గుప్తా ఏకగ్రీవ ఎన్నిక

హోం మంత్రి శ్రీ పంత్ కృషిఫలితంగా పోటీనుంచి మంత్రివర్గం పక్షంవారి ఉపసంహరణ

హైదరాబాద్‌లోవున్న గవర్నర్‌కు రాజీనామా టెలిగ్రాం ద్వారా పంపినట్లు సంపూర్ణానంద్ ప్రకటన

లక్నో, డిశెంబరు 1:— ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చంద్రభాను గుప్తా కాంగ్రెసు శాసనసభా పక్షం నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడని నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ గుప్తా పేరును మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ ప్రతిపాదించగా బేగం రసూల్ మరికొందరు బలపరచారు.

పదవీ విరమణ చేస్తున్న నాయకుడు డాక్టర్ సంపూర్ణానంద్ అధ్యక్షతన పార్టీ సమావేశం నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిగింది.

హోం మంత్రి శ్రీ పంత్ నేటి ఉదయం మంత్రివర్గ పక్షం సభ్యుల సమావేశంలో ప్రసంగించిన తరువాత వారు తిరిగి సమావేశమై పార్టీ నాయకుని ఎన్నికలో పోటీ చేయరాదన్న నిర్ణయం తీసికొన్నారు.

శ్రీ గుప్తా పార్టీ నాయకుడుగా ఎన్నిక కాక ముందు ఈ ఎన్నికలో తాము పాల్గొనబోవటం లేదని మంత్రివర్గంలోని 19 మంది తరఫున డాక్టర్ సంపూర్ణానంద్ ఒక ప్రకటనను చదివారు.

నూతన ప్రభుత్వం ఏర్పాటుకు తాము ఏవిధంగానూ భాగస్వాములము కాబోమని కూడ వారు ఆ ప్రకటనలో తెలియచేశారు.

మంత్రివర్గ పక్షంలోని సాధారణ సభ్యుల తరఫున ఇలాంటి మరొక ప్రకటనను కూడ డాక్టర్ సంపూర్ణానంద్ చదివి వినిపించారు.

ప్రభుత్వ సభ్యుల తరఫున చేసిన ప్రకటనపై ఐదుగురు కేబినెట్ మంత్రులు, ఆరుగురు స్టేట్ మంత్రులు సంతకాలు చేశారు. మిగిలినవారు డిప్యూటీ మంత్రులు. దీనిపై సంతకం చేసిన కేబినెట్ మంత్రులు: శ్రీయుతులు గిరిధరిలాల్, ఆలీజహీర్, కమలాపతి త్రిపాఠి, విచిత్రనారాయణ్ శర్మ, మోహన్‌లాల్ గౌతమ్.

ఎన్నిక అనంతరం డాక్టర్ సంపూర్ణానంద్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం సెలవుమీద హైదరాబాద్‌లో వున్న గవర్నర్ శ్రీ బి. రామకృష్ణారావుకు తన రాజీనామాను టెలిగ్రాండ్వారా పంపినట్లు చెప్పారు. శ్రీ గుప్తా పార్టీ నాయకుడుగా ఎన్నికైనారనీ, కొత్త నాయకుని ప్రభుత్వం ఏర్పరచ వలసిందిగా అడగవలసిందని కూడ ఆ టెలిగ్రాంలో తాను వివరించినట్లు డాక్టర్ సంపూర్ణానంద్ చెప్పారు.

గవర్నర్ హైదరాబాద్ నుంచి డిసెంబరు 6వ తేదీని లక్నో చేరనున్నారు.

ఎన్నిక అనంతరం శ్రీ చంద్రభాను గుప్తా ఒకచోట మాట్లాడుతూ ప్రభుత్వంలోని 19 మంది సభ్యులు చేసిన ప్రకటనకు తాను విచారిస్తున్నాననీ, కాంగ్రెసు సంస్థలో ఐకమత్యం కోసం తాను వారిలో ప్రతి ఒక్కరినీ కలిసికొనగలనని చెప్పారు.

డాక్టర్ సంపూర్ణానంద్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇంకా ఇలా అన్నారు: "శాసనసభాపక్షం ముందు రాజీనామాను అంగీకరించింది. నేను చదివిన రెండు ప్రకటనల ఉద్దేశం ఒక్కటే. ఈ ఎన్నిక విషయంలో శాసనసభా పక్షానికి స్వేచ్ఛ లేకుండా పోయింది కనుక వాటిపై సంతకాలు చేసినవారు దానిలో తాము పాల్గొనబోవటంలేదని తెలుపటమే ఆ ప్రకటనల ఉద్దేశం.

"శ్రీ గుప్తా పేరు ఒక్కటే మాత్రమే ఎన్నికకు ప్రతిపాదించబడింది. ఈ ప్రతిపాదనను తాము బలపరుస్తున్నామని చెప్పటానికి చాల మంది లేచి నిలబడ్డారు.

"కొందరు సభ్యులు మరొక పేరును ప్రతిపాదించ బోతున్నట్లు నాకు తెలుస్తున్నదని, అయితే అలా చేయవద్దని నేను అంతకుముందే సభ్యులకు విజ్ఞప్తి చేశాను. ఇది చాల ముఖ్యమైన ఎన్నిక అనీ, ఎన్నికను వాయిదా వేయటానికి కాంగ్రెసు అధ్యక్షుడు అసాధారణమైన చర్య తీసికొన్నారనీ, ఇలాంటి భారతదేశంలో ఇంతకుముందెన్నడూ జరగలేదనికూడా నేను వారికి చెప్పాను. అంతేకాక పండిట్ పంత్, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి దీనికోసం ఇక్కడకు వచ్చి ఉన్నారనీ, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పేరుకూడ దీనిలో వాడబడినది ఈ పరిస్థితులలో మరొక పేరును ప్రతిపాదించటం మంచిది కాదనికూడ నేను వారికి విజ్ఞప్తి చేశాను."

భారత విమాన దళాధిపతిగా ఎయిర్‌మార్షల్ ఇంజనీర్ పదవీస్వీకారం

ఢిల్లీ, డిసెంబరు 1:— ఎయిర్ మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్ భారత విమానదళాధిపతిగా పదవీస్వీకారం చేశారు.

"ఇంజనీర్ నేడు బెంగుళూర్ నుంచి ఇల్యూషిన్ విమానంలో ఇక్కడకు రాగానే విమాన సిబ్బంది డిప్యూటీ చీఫ్ ఎయిర్ వైస్—మార్షల్ ఎ ఆర్. నందా ఆయనకు ముందుగా స్వాగతమిచ్చారు. విమానదళ కొత్త అధిపతికి స్వాగతమియ్యటంకోసం నౌకాసిబ్బంది డిప్యూటీ చీఫ్ … కె చటర్జీ, ఎయిర్ జాయింట్ సెక్రటరీ శ్రీ ఎస్. డి. ఎర్లోల్వాలా విమానాశ్రయానికి వచ్చారు.

ఆ పిమ్మట ఎయిర్ మార్షల్ ఇంజనీర్ విమానదళాల గౌరవవందనం స్వీకరించారు.

తాజా వార్తలు
[4వ పేజీలో]

విమానాశ్రయంలో వివిధ హైకోద్యోగులతో పరిచయం అయిన తరువాత విమానదళ పోలీసుల … కారులపై పూరేగింపుగా రాగా ఎయిర్ మార్షల్ ఇంజనీర్ తమ ప్రధాన కార్యాలయానికి వెళ్ళారు.

నేటిమధ్యాహ్నం ఆయన ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను, ఆతర్వాత ప్రధాని శ్రీ నెహ్రూను కలిసికొన్నారు.

మార్షల్ ఇంజనీర్ నేడు విమానదళ సభ్యులను సిబ్బందిని ఉద్దేశించి తాను చాల విచారకర పరిస్థితులలో ఈ పదవిని స్వీకరించవలసి వచ్చిందనీ, స్వర్గీయ ఎయిర్ మార్షల్ ముఖర్జీ భారత విమాన దళానికి తండ్రివంటి వారని అన్నారు. అయితే విమాన దళాన్ని సంఘటితం చేయవలసిన పని ఇంకా మిగిలిఉన్నదని ప్రతిఒక్కరి సహాయం తనకు లభించగలదనే ఆశిస్తున్నానని కూడ ఆయన ఆ ప్రకటనలో అన్నారు



రాజఘాట్‌లో మహాత్మాగాంధీ సమాధిపై జపాను యువరాజు, యువరాణి పుష్పమాలలు వుంచుతున్నదృశ్యం

'నదీజలాల వివాదంపై కేంద్రం వైఖరి ఆశ్చర్యకరం'

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ అల్లూరి ప్రసంగం

హైదరాబాద్, డిశంబరు 1:— కృష్ణా-గోదావరీ నదీజలాల పంపకం విషయంలో 1951 లో చేసుకున్న ఒడంబడికను సవరించాలని కొన్నిరాష్ట్రాలు కోరడంపట్ల కేంద్రప్రభుత్వం మూకీభావంతో ఉన్నందుకునీటిపారుదలశాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

కృష్ణా — గోదావరీ జలాల పంపకం విషయంలో ప్రస్తుతం లభిస్తున్న(?) వివాదాన్ని పరిష్కరించవలసిందిగా శ్రీ సత్యనారాయణరాజు ఒక తీర్మానాన్ని నేడు శాసనసభలో ప్రవేశ పెట్టారు. ఇరుగుపొరుగు రాష్ట్రాల కోరిక ఎంతమాత్రం సహేతుకంగా లేదన్నారు.

ఒడంబడికలో ఏమాత్రం మార్పు తీసుకురావడానికి యత్నించినా వివిధ రాష్ట్రాల మధ్య తీవ్రమైన వాదోపవాదాలకు దారితీస్తుందనీ, మూడవ ప్రణాళికా కాలంలో అమలుపరచవలెనని తలపెట్టిన నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాల అమలుకు బాగా భంగం కలుగుతుందనీ ఇంతకితం చేసిన హెచ్చరికను మంత్రి నేడు తిరిగి చేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య చర్చను ప్రారంభిస్తూ ఈ తగాదా విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను తాను, తనపార్టీ సంపూర్తిగా బలపరుస్తున్నామని చెప్పారు.

మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాల కోరికలు అన్యాయమైనవనీ, అక్రమమైనవనీ శ్రీ సుందరయ్య అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైన హక్కుల పరిరక్షణకు అన్ని పక్షాలు కలిసి ఒకటిగా కృషి చేయాలని శ్రీ సుందరయ్య విజ్ఞాపన చేశారు.

ఈ తీర్మానంపై చర్చ శనివారంతో అంతమవుతుందని సభాపతి శ్రీ కాశీశ్వరరావు ప్రకటించారు. ఈ చర్చలో సభ్యులందరూ పాల్గొనడానికి రేపు, ఎల్లుండి, సమావేశంలో ప్రశ్నల సమయాన్ని రద్దుచేశామన్నారు.

శ్రీ అల్లూరి తొంబది నిమిషాలసేపు ఈ తగాదాను గురించిన ఒక ప్రకటనను చదివిన పిమ్మట అన్నిపక్షాల సభ్యులు హర్షధ్వానాలు చేశారు. ఈ ప్రకటనను 31 పుటలలో ముద్రించారు.

శ్రీ సత్యనారాయణరాజు ప్రవేశ పెట్టిన తీర్మానం ఇలా ఉన్నది:

"కృష్ణా గోదావరి నదీ జలాల పంపిణీని కొత్తగా కేటాయించాలని కొన్ని ఇరుగు పొరుగు రాష్ట్రాలు చేస్తున్న ప్రయత్నాలకు ఈ శాసనసభ ఆందోళన చెందుతున్నది. ప్లానింగు కమిషన్ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విషయాలు, అవసరాలు, ప్రయోజనాలు సమగ్రంగా పరిశీలించిన మీదటనే మొదటి కేటాయింపు ఒప్పందం జరిగింది. రాష్ట్రాల పునర్నిర్మాణం మూలంగా అవసరమైన కొద్దిపాటి మార్పులుతప్ప ఆ ఒప్పందాన్ని మార్చితే ఆంధ్రప్రదేశ్‌కు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా గల ప్రయోజనాలకు తీవ్రనష్టం సంభవిస్తుంది.

"అందుచేత ఇటీవల కృష్ణా గోదావరి నదీ జలాలపై జరిగిన అంతర్ — రాష్ట్ర సమావేశంలో 1951 ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవలంబించిన వైఖరిని ఈ శాసనసభ బలపరుస్తున్నది."

శ్రీ అల్లూరి ఈ సందర్భంలో చేసిన ప్రకటన ఆయన ఇటీవల ఈ సమస్యపై పత్రికా విలేఖరుల సమావేశంలో చేసిన ప్రకటనవలెనే ఉన్నది. 1951 ఒప్పందం భారత ప్రభుత్వం ఆధ్వర్యం క్రింద, ప్లానింగు కమిషన్ ఆధ్వర్యం క్రింద జరిగినదనీ, వారి ఆధ్వర్యం క్రిందనే దానిపై సంతకాలు జరిగినవనీ అందువేత ఈ ఒప్పందంలో వారికి కూడ భాగస్వామ్య మున్నదనీ శ్రీ అల్లూరి అన్నారు. ఆ కారణంగా ఈ ఒప్పందాన్ని అందరు గౌరవించేటట్లు కేంద్రము, ప్లానింగు కమిషన్ చూడాలని చెపుతూ ఈవిషయంలో కేంద్రం వహిస్తున్న నిశ్శబ్ద వైఖరికి ఆయన తన విచారం వెల్లడించారు.

వివిధ రాష్ట్రాలకు ఉపయోగకారులుకాగల అన్ని ప్రాజెక్టులను పరిశీలించటానికి అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో, అనుభవజ్ఞులైన ఇంజనీర్లతో ఒక అఖిలభారత సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య సూచించారు.

ఒక రాష్ట్రంలోని ప్రాజెక్టుల దర్యాప్తు నివేదికలను ఇతరరాష్ట్రాలకు పంపాలని కూడ శ్రీ సుందరయ్య సూచించారు

శ్రీ సుందరయ్య తన ప్రసంగం పూర్తి చేయకముందే శాసనసభ రేపటికి వాయిదాపడింది

సభాహక్కుల ఉల్లంఘన

డాక్టర్. రాయ్ ప్రధానినెహ్రూలపై బెంగాల్ శాసనసభ్యుని అభియోగం

కలకత్తా, డిశంబరు 1:— "సభాహక్కు తిరస్కారనేరానికి" ప్రధానమంత్రి నెహ్రూ పాల్పడ్డారా, లేక, ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి రాయ్ పాల్పడ్డారా అంటూ ప్రతిపక్ష సభ్యుడొకరు అడిగిన దానిపై తన రూలింగును తరువాత ఇస్తానని పశ్చిమబెంగాల్ శాసనసభ స్పీకర్ శ్రీ అశుతోష్ మల్లిక్ ప్రకటించారు.

"నెహ్రూ—నూన్ ఒప్పందం జరిగినప్పుడు పశ్చిమ బెంగాల్‌తో సంప్రతించలేదనడంపూర్తి నిజం కాదు" అని ప్రధాన మంత్రి పార్లమెంటులో చేసిన ప్రకటనపై చర్చ జరగాలని కోరుతూ శ్రీ సుబోధ్ బెనర్జీ (సోషలిస్ట్ యూనిటీ సెంటర్) వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే ఈతీర్మానానికి అనుమతి నిరాకరించబడింది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో సంప్రతించలేదని శాసనసభలో ముఖ్యమంత్రి అన్నారు. అటువంటి ముఖ్యమంత్రిపైన ప్రధాన మంత్రి ప్రకటన నిందారోపణ చేస్తున్నది అని శ్రీ బెనర్జీ తన తీర్మానాన్ని ప్రవేశ పెడుతూ అన్నారు. ఇలాగాక, శాసనసభకు ఏదైనా మంత్రి తప్పుడు సమాచారాన్ని అందజేస్తేఅది హక్కులను ఉల్లంఘించడమవుతుంది. ఏవిధంగా చూచినప్పటికీ, ప్రధానమంత్రిగాని, ముఖ్యమంత్రిగాని సభాహక్కును ఉల్లంఘించిన నేరానికిపాల్పడి వుండాలనీ, అందువల్ల ఈవిషయాన్ని సభాహక్కుల సంఘ విచారణకు పెట్టాలనీ శ్రీబెనర్జీ అన్నారు.

అన్యప్రాంతాల విలీనం బిల్లుచెల్లనేరదు

కలకత్తా, డిసెంబరు 1:— 1960 సంవత్సరపు అన్య ప్రాంతాల విలీనం బిల్లు "చెల్లనిది" రాజ్యాంగ విరుద్ధమైనది" అని ప్రకటిస్తున్న తీర్మానాన్ని పశ్చిమ బెంగాల్ శాసనసభ ఇవాళ ఏకగ్రీవంగా ఆమోదించింది.

శాసనసభ తన అభిప్రాయాలను తెలియజేయడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం ద్వారారాష్ట్రపతి సంపించారు.

ఈబిల్లును అందజేయడానికి అవలంబించిన పద్ధతి రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగాలేదని ప్రకటిస్తున్నది.

ఇండో-పాక్ ఆర్థిక సమస్యల తగ్గుదల

పాకిస్తాన్ ఆర్థికమంత్రితో జరిపిన చర్చలపై లోక్‌సభలో శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 1:— తాను ఇటీవల పాకిస్థాన్ ఆర్థికమంత్రితో జరిపిన చర్చల ఫలితంగా ఇరు దేశాలమధ్యగల ఆర్థికసమస్యలు మరికొంత తగ్గిపోయినవనీ, ఇప్పుడు ఉభయులు ఎవరివారి దృక్పథం పూర్తిగా అవగాహనచేసికొనగలిగారని ఆర్థికమంత్రి శ్రీమొరార్జీదేశాయినేడు లోక్‌సభలో తెలియజేశారు.

తమ చర్చలు సమస్యలను పరిష్కరించివేయలేనందుకు తాను కూడ నిరాశ చెందినప్పటికీ దానివలన తాను పెద్దగా ఆందోళన చెందటం లేదని, ఆచర్చలు ఉభయులు ఒకరి దృక్పథాలను నొకరు అర్థం చేసికొనటానికి ఉపయోగించినవని ఆయన చెప్పారు.

దేశ విభజనానంతరం ఒక దేశాన్ని మరొక దేశంకోరుతున్న ఆర్థికపరమైన సర్దుబాట్లు ఈ చర్చలలో పరిష్కరించ బడినవనీ, చర్చలు తుది వరకు చాల సామరస్య పూర్వక వాతావరణంలో జరిగినవని శ్రీ మొరార్జీ చెప్పారు. ఆర్థిక మంత్రులిరువురు మళ్ళీ సమావేశం కావాలని కూడ అంగీకరించ బడినదనీ, పాక్ ఆర్థిక మంత్రితో సంప్రదించి ఈసారి చర్చల కార్యక్రమం నిర్ణయించ బడుతుందని ఆర్థికమంత్రి చెప్పారు.

నేడు రాజ్య సభలో కూడ ఇలాంటి ప్రకటన ఒకటి చేయ బడింది.

డిటెన్షన్ బిల్లుపై లోక్‌సభ చర్చ

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని మరి మూడు సంవత్సరాలు పొడిగించే బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని నేడు ప్రతిపక్ష సభ్యులు కోరారు.

హోం వ్యవహారాల శాఖలోని మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ ప్రవేశపెట్టిన ఈబిల్లును రాజకీయకారణాలతో ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు.

బిల్లుపై నేడు జరిగిన అసంపూర్తి చర్చలో, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు, స్వతంత్రపార్టీల సభ్యులందరూ దానిని వ్యతిరేకించారు. ఈచట్టాన్ని ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచటానికి దుర్వినియోగం చేసినదనివారు విమర్శించారు. బిల్లును పూర్తిగా మానివేయలేకపోతే దానిని ఇప్పటి పార్లమెంటు కాలపరిమితి వరకే పొడిగించాలని శ్రీ అశోక్ మెహతా సూచించారు.

నేడు చర్చలో పాల్గొన్న ఒకేఒక కాంగ్రెసు సభ్యుడు ఈచట్టం శాశ్వతంగా ఉండాలని, దీనిని రాజ్యాంగంలో చేర్చాలని అన్నారు.

ఈచట్టం ఏరాజకీయ పక్షాన్ని అణచటానికి తేవటం లేదని, గూండాలను నిర్బంధించటానికే ఇది వినియోగించ బడినదని శ్రీదాతార్ చెప్పారు.రాజకీయ కారణాలతో 1960 సెప్టెంబరు 30 వరకు 8 మందిని మాత్రమే నిర్బంధించారని కూడ ఆయన చెప్పారు.

ఈబిల్లును ప్రవేశపెట్టకుండా హోంమంత్రి శ్రీ పంత్ … (?) అని ప్రతిపక్ష సభ్యులు నిరసనాత్మకంగావ్యాఖ్యానించారు.

ఈబిల్లు ప్రకారం కొన్ని సలహా సంఘాలు ఏర్పాటు చేయబడవలసి ఉన్నదనీ, వాటికి కొంత ఖర్చు రానున్నది కనుక, … నిధి నుంచి తీసుకుంటే … ప్రెసిడెంట్ … (?) … స్వతంత్ర సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ అభ్యంతరం తెలిపారు.

ఇది ధనానికి సంబంధించిన బిల్లు కాదు కనుక ప్రెసిడెంట్ అనుమతి అవసరం లేదని శ్రీ దాతార్ చెప్పారు.

కంపెనీలచట్టం సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఢిల్లీ, డిసెంబరు 1:— కంపెనీల నిర్వహణను కట్టుదిట్టం చేయుటానికి కంపెనీల చట్టానికి ప్రతిపాదించిన సవరణ బిల్లును తృతీయపఠనంతో లోక్‌సభ నేడు ఆమోదించింది.

బిల్లు తృతీయ పఠనంలో జరిగిన చర్చలో సభ్యులు సాధారణంగా ఈసవరణ బలపరచి కంపెనీ లా నిర్వహణను కొనియాడారు.

బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ కంపెనీల మేనేజింగ్ ఏజంట్లు ఈ బిల్లులోని అధికారాలను వినియోగించ వలసిన పరిస్థితి రాకుండా తమ వ్యవహారాలను కట్టుదిట్టంగా క్రమబద్ధం చేసికొనగలరని ఆశిస్తున్నానని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హీరేన్ ముఖర్జీ ఈ సవరణను ప్రతిఘటించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. సి. గుహ కంపెనీలు ఇంతవరకు దుర్వినియోగం చేస్తున్న అధికారం భవిష్యత్తులో వాటికి ఉండబోదని అన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు అవార్యరంగా ప్రసంగిస్తూ కంపెనీలు రాజకీయ పక్షాలకు విరాళాలియ్యటానికి అనుమతించే పద్ధతిని విమర్శించారు. కంపెనీ లా నిర్వహణను స్వతంత్రమైన ఒక చట్టబద్ధమైన సంస్థకు అప్పగించాలని ఆయన సూచించారు.

స్వామి చిన్మయానంద భక్తబృందం సమావేశం

విజయవాడ, డిసెంబరు 1:— స్వామి చిన్మయానంద భక్తుల సమావేశం గవర్నరుపేట … బంగళాలో రేపు డిసెంబరు 2 సాయంత్రం 5—30 కు జరుగుతుంది. త్యాగి పత్రికా సంపాదకులు శ్రీ … సమావేశం నిర్వహిస్తారు.

పాక్ ప్రెసిడెంట్‌కు బర్మాలో ఘనస్వాగతం

రంగూన్, డిసెంబరు 1:— బర్మా ప్రభుత్వం ఆహ్వానంపై మూడురోజుల పాటు వుండిపోవడానికిగాను పాకిస్థాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఈసాయంత్రం రంగూన్ విమానాశ్రయంలో దిగినప్పుడు ఆయనకుఘన స్వాగత మిచ్చారు.

బర్మా ప్రెసిడెంట్ ఉ విన్ మాంగ్, ప్రధాని జనరల్ నెవిన్, విదేశాంగ మంత్రి సా కున్ కియో ఆయనకు స్వాగతంమిచ్చారు. ఆయన గౌరవార్థం 21 ఫిరంగులు పేల్చారు.

'ఒప్పందానికి కట్టుబడి ఉండుటయే మంచిది'

బెరుబారిపై భారతప్రభుత్వానికి పాక్‌ప్రభుత్వం సలహా ఇచ్చినట్లు అయూబ్‌ఖాన్ వివరణ

రంగూన్, డిశంబర్ 1:— నెహ్రూ- నూన్ ఒప్పందం బెరుబారీని పాకిస్తాన్‌కు బదిలీచేసే బిల్లును ఆమోదింపచేయటంలో భారత ప్రభుత్వం కొంత ఇబ్బంది పడుతున్నదని ఇండియాలోని పాకిస్తాన్ హైకమీషనర్ ద్వారా తనకు ఒకసూచన అందినదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడిక్కడ వెల్లడించారు.

బర్మా, ఇండోనేషియా, థాయిలెండ్, ఫిలిప్పైన్స్ జపాన్‌లలో మూడు వారాల పర్యటనకు బయలుదేరుతూ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ నేడిక్కడ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ యీ విషయం చెప్పారు.

పాకిస్తాన్‌కు బెరుబారీని బదిలీచేసే బదులు దానికి ప్రత్యామ్నాయంగా మరొకటి ఏదైనా పాకిస్తాన్ ఆలోచించగలదా అన్న సూచన ఒకటి కలదని ఆయూబ్‌ఖాన్ చెప్పారు.

భారత దేశం ఒక ఒప్పందాన్ని అమలు చేయనప్పుడు దానికి బదులు మరొక దానిని అమలు పరచగలరన్న హామీ ఏమిటి? అని ఆయన యీ సందర్భంలో ప్రశ్నించారు.

"భారత కేంద్ర ప్రభుత్వం అస్సాం, పశ్చిమ బెంగాల్, అస్సాంలతో … కాకపోతే మరొక ఒప్పందంగానీ, ప్రత్యామ్నాయ మార్గంగానీ, అమలు చేయడం కూడా జరుగదు." అని కూడా పాకిస్తాన్ ప్రెసిడెంటు అన్నారు.

లోగడ అంగీకరించినదానికి కట్టుబడి వుండడమే భారత దేశానికి మంచిదని పాక్ ప్రభుత్వం భారతప్రభుత్వానికి సలహా యిచ్చినదని కూడా మార్షల్ అయూబ్‌ఖాన్ చెప్పారు. రాజ్యాంగం … ఒకసారి అంగీకరించిన దానిని విచ్ఛిన్నం చేస్తే మరొక ఒప్పందం అమలు పరచబడుతుందన్న భరోసా ఏమీ వుండదని కూడా ఆయన అన్నారు.

బాబూజీ

"లక్నో విశ్వవిద్యాలయంలో అల్లర్లా? అయితే వారు కూడా కాంగ్రెసు వార్లిస్తాయికి చేరుకుంటున్నా రన్నమాట!"

విశాఖలో డ్రైడాక్ నిర్మాణం వాయిదా?

విదేశసహాయం లభిస్తేనే తృతీయప్రణాళికలో ప్రారంభిస్తారని లోక్‌సభలో మంత్రి సమాధానం

ఢిల్లీ, డిశెంబర్ 1:— విశాఖపట్నం వద్ద డ్రైడాక్ ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన విదేశ మారకద్రవ్యం తగినంతగా విదేశసహాయంగా లభిస్తే తృతీయ ప్రణాళికాకాలంలో ప్రారంభించబడగలదని రవాణా కమ్యూనికేషన్ల స్టేట్ మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ టి. బి. విఠలరావు, శ్రీ విజయానంద అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆ ప్రాజెక్టుకు కావలసిన ధనం, విదేశమారక ద్రవ్యం మొదలైన వివరాలు తయారు చేయబడుతున్నవని మంత్రి చెప్పారు.

ఈ ప్రాజెక్టు ఖర్చు రు 3 కోట్లు కనుక దానిని తృతీయ ప్రణాళికలో నే ఎందుచేత ప్రారంభించలేము? అని శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ రఘునాథ్ సింగులు ప్రశ్నించారు.

రవాణా కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ సుబ్బరాయన్ జోక్యం కలిగించుకొని … నిర్మాణానికి మొదట ప్రాధాన్యం యివ్వాలని, దానికి తరువాత ప్రాధాన్యం … యీయబడుతున్నదని చెప్పారు. ఆర్థిక మంత్రిత్వశాఖ, ప్లానింగు కమిషన్‌లు చేసిన కేటాయింపునుంచి దీనికి ధనం వినియోగించవలెనని డాక్టర్ సుబ్బరాయన్ చెప్పారు

కైరోతో కసావుబూ తెగతెంపులు

లియోపోల్డ్‌విల్లీ, డిశెంబరు 1:— కాంగోలోని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ రాయబారి శ్రీ మురాద్ ఘాలెబ్‌ను, ఆయన సిబ్బందిని తాను గుర్తించడం లేదని ప్రెసిడెంట్ జోసెఫ్ కసావుబూ ఇవాళ ప్రకటించారు.

వీరికిబదులుగా ఇతరులను ఎవరినీ మరికొంతకాలంపాటు నియమించరాదని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్‌కు ప్రెసిడెంట్ కసావుబూ ఒకలేఖలో తెలియజేశారు.

ప్రయాణానికి విమానసదుపాయాలు జరగగానే వెళ్లిపోవడానికి సన్నద్ధంగా వుండవలసిందని రాయబారి ఘాలెబ్ తన సిబ్బందికి తెలియజేశారు.

కాంగో అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకుంటున్నారనే ఆరోపణపై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, గినియా రాయబారులను … (?) యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ రాయబార కార్యాలయం సిబ్బందికి విమానాన్ని ఏర్పాటు చేస్తామని కాంగో దేశీయ వ్యవహారాలశాఖ కమిషనర్ జనరల్ జోసెఫ్ నావ్‌బూమ్ తెలియ జేశారు. వెళ్ళిపోవలసినదేనని ఏదైనా ఉత్తర్వు వస్తే

(మిగతా 4వ పేజీలో)

కనపడుట లేదు



కె. పరమేశ్వరన్, మలబారు యువకుడు, వయస్సు 22 సంవత్సరములు, సుమారు 5 అ. ఎత్తు, సన్నగా, ఎర్రగా ఉంటాడు. కుడికన్ను తెల్లగుడ్డి దెబ్బతగిలిన మచ్చవలదు. మనస్సు చలించి తిరుగుతున్నాడు. ఆచూకీ తెలిపినవారికి, స్వయముగా తీసుకువచ్చినవారికి, తగిన బహుమతి యివ్వబడును. (మలబారుభాష, తెలుగు, ఇంగ్లీషు ఎస్.ఎస్.ఎల్.సి. ప్యాసయినాడు. తెలుగు రాదు.) ఎస్. గోపాలం, కొన్స్టేబుల్, పెద్దిపల్లం (ప. జిల్లా).

సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

డి. ఎస్. టి., ఎస్. టి., ఎస్. డి., కోర్సులకు దరఖాస్తులు విశాఖపట్టణం —4 విశాఖపట్టణం మెడికల్ కాలేజీ ఆఫ్ నాచురల్ థెరాప్యూటిక్స్ డైరెక్టరుచే కోరబడుచున్నవి. ప్రాస్పెక్టసుకు, మూడు 8 న. పై. పోస్టేజి స్టాంపులు పంపండి.

కావలెను

వేలిరకం జంపకానాలకు, గట్టిచాయ దుప్పట్లకు, విల్లరగా ఆర్డర్లు సంపాదించుటకు కమీషనుమీద సమర్థులైన ఏజంట్లు కావలెను. శివనాక్షి కార్పెట్‌వర్క్సు, భవాని పి. ఓ. (ఏయా) ఈరోడు ఎస్. ఐ.

కావలెను

నాయుడు కులమునకు చెందిన గెజిటెడ్ ఆఫీసరు కుమార్తెకు (మెట్రిక్), ఇద్దరు కుమారులకు (బి.ఎ.) తగిన సంబంధములు కావలెను. కట్నముతో అంత పట్టింపు లేదు. వివరములకు బాక్సు నెం. 1044, ఆంధ్రప్రభ విజయవాడ — 2.

వేలం ప్రకటన

గుంటూరు కాపురస్థులు తూనుగుంట్ల శ్రీ అప్పారావు వగైరా రుణ బాకీలు ఆస్తులు ఈ క్రింద ట్రస్టీలవల్ల డి. 27—12—60 మధ్యాహ్నం 3 గంటల లగాయితు 7 గం. వరకు గుంటూరులో వేలము వేయబడును.

గుంటూరు సంగడిగుంటలో 1193 చ. అ. భూమున్నూ, యందులోని డాబా, పెంకుటిళ్లు, సుమారు కిమ్మత్తు రు. 7,500—00
డిటో — 253 చ. అ. దొడ్డిస్థలం కిమ్మత్తు రు. 500—00
డిటో గ్రామంలో భూమి య. 5—15 సెంట్లు కిమ్మత్తు 8,000—00
శ్రీ గుంటూరు మిర్చియార్డు జిన్ అండ్ రైస్ ఫ్యాక్టరీ లిమిటెడ్ గుంటూరులో షేరు 1 కి కిమ్మత్తు రు. 900—00
శ్రీ కృష్ణా కాటన్ స్పిన్నింగ్ కంపెనీ లిమిటెడ్ గుంటూరు షేరు 1 కి 50—00

ట్రస్టీలు 1 పులికొండ వెంకటప్పయ్య, రైస్‌మిల్ బజారు, గుంటూరు
2. ఆకే కృష్ణయ్య, విజయవాడ 1

టెండరు నోటీసు

బాగలమర్రి పంచాయతీ
కర్నూలు జిల్లా

బాగలమర్రి పంచాయతీలో యీ క్రింద సూచించిన పనులు చేయుటకు 15—12—60 వ తేదీలోపల సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు ఆఫీసు పని వేళలలో తెలుసుకొనవచ్చును.

1. ముళ్ళావాండ్లవీధికి పాయిఖానాదొడ్లి కట్టుట.
ఎస్టిమేటు విలువ రు. 2000/—
ధరావత్తు మొత్తం రు. 100/—
2. ఉప్పర వీధిలో పాయిఖానాదొడ్లి కట్టుట.
ఎస్టిమేటు విలువ రు. 1780/—
ధరావతు మొత్తం రు. 90/—
3. [illegible] వీధిలో పాయిఖానా దొడ్లి కట్టుట.
ఎస్టిమేటు విలువ రు. 1780/—
ధరావతు మొత్తం రు. 90/—

(సం.) పి. [illegible]రెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

టెండరు నోటీసు

సోమేశ్వరం పంచాయతి.

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా సోమేశ్వరం పంచాయతీలో యీ క్రింది పనులు చేయుటకుగాను సీల్డు టెండర్లు డి. 2—12—60వ తేదీ సోమవారం సాయంత్రం —00 వరకు సోమేశ్వరం పంచాయతి ఆఫీసులో యీ క్రింది సంతకముచే స్వీకరింపబడును. దాఖలైన టెండర్లు ఆరోజు సాయంత్రం 4—30 గం. లకు తెరువబడును. ఇతర వివరములు షరతులు, పంచాయతీ ఆఫీసులో తెలియవచ్చును.

(1) సోమేశ్వరంలో మార్కెట్టు షెడ్లు కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రూ. 22,000—00
చెల్లించవలసిన ధరావతు: రు. 1100—0
2) మార్కెటు షెడ్లుకు కట్టు [illegible] మెరక వేయుట:
ఎస్టిమేటు రూ. 5,000—00
ధరావతు: రూ. 250—00

ఎస్. శివాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

శ్రీ శార్వరినామ సంవత్సర మార్గశిర శుద్ధ చతుర్దశి
1960 డిశంబర్ 2: శుక్రవారం
శుద్ధ చతుర్దశి ఘ: 8—34 వరకు
కృత్తిక ప. 6—53 వరకు.
వర్జ్యం ఉ. 7—03 నుండి 8—49 వరకు.

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 2, శుక్రవారం

అక్రమం, అనుచితం

కృష్ణా గోదావరి జలాల పంపిణీ విషయంలో మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు క్రొత్తగా బయలుదేర తీసిన వివాదం నేడు ఆంధ్రశాసన సభలో చర్చించబడుతున్నది. ఈ సందర్భంలో మనం మైసూరు, మహారాష్ట్రల వారివలె రోష, కాపే షాలకు లోనై తబ్బిబ్బు చెంద వలసిన అవసరం ఎంతమాత్రం లేదు. మనది బలమైన వాదం. తొట్రుపాటు చెందక నిబ్బరంగా దానిని ఉద్ఘాటించి చెప్పడమే ముఖ్యంగా కావలసింది.

మన పబ్లికు వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారు ఈ సందర్భంలో గావించిన ప్రకటనలో హుందాతనం తొణికిసలాడుతున్నది. ఆమూలాగ్రం అది చదివిన వారికి, మనది న్యాయ పక్షమని నిస్సందేహంగా తేటతెల్లంకాకపోదు. మైసూరు మహారాష్ట్రల వారు అర్థరహితంగా ఈ లేనిపోని తగాదాను ఎందుకు రేకెత్తించారో అని కూడా ఆశ్చర్యం కలిగే మాట నిశ్చయం.

కృష్ణా గోదావరులకు నీటిని అందించే ఎగువ ప్రదేశాలు కొన్ని తమకు చెందినవి కావడం చేత, కేవలం దాని పైన ఆకాశ హర్మ్యాలు నిర్మించుకొని తమకు ఎంతెంతగానో వాటాలు రావలసి వుంటుందని యాగీ చెయ్యడం ప్రారంభించారు. నదుల నీటి పంపిణీలకు వారు ప్రతిపాదించే సూత్రాలన్నీ ఇంతకు పూర్వం ఏ దేశంలోనూ ఎక్కడా పాటించబడినవి కావు. ఇప్పుడు వాటిని వారు క్రొత్తగా లేవనెత్తితే న్యాయం తెలిసినవారెవ్వరూ ఆమోదించరు.

కృష్ణా నదికి ఉపనది యైన తుంగభద్ర నీటి పంపిణీ విషయంలో, మైసూరు, మద్రాసు రాష్ట్రాల మధ్య ఒప్పందం 1944 లోనే జరిగింది. తక్కిన కృష్ణా గోదావరి జలాల పంపిణీని గూర్చిన ఒప్పందం 1951 లో మద్రాసు, మైసూరు, హైదరాబాదు, బొంబాయి, మధ్యప్రదేశాల మధ్య జరిగింది. దరిమిలా భాషా రాష్ట్ర ప్రాతిపదికపై రాష్ట్ర పునర్విభజనం జరిగగా ఇప్పటి ఆంధ్ర ప్రదేశ్, మైసూరు, మహారాష్ట్రలు ఏర్పడ్డాయి. న్యాయతః వెనుకటి ఒడంబడికలకు ఇప్పటి ప్రభుత్వాలు కూడా కట్టుబడి ఉండాలి. కాని, మైసూరు, మహారాష్ట్రలు సంప్రదాయానికి విరుద్ధంగా, ఒడంబడికలను నీటిపై వ్రాతలుగా మార్చివేయగల పద్ధతి ననుసరించడం శోచనీయం.

1951 ఒడంబడికను మైసూరు ప్రభుత్వం దరిమిలా ధ్రువపరచ లేదనే మాటలో సారంలేదు. నిజానికి, ఇప్పుడు మైసూరు క్రొత్తగా కోరుతున్న వాటా ఆనాడు బొంబాయి రాష్ట్రంలో కర్ణాటక ప్రాంతాలకు సంబంధించినదేనని వేరుకాదు. వాటికి ఆనాడు ప్రాతినిధ్యం వహించిన బొంబాయి ప్రభుత్వం ఒడంబడికను ధ్రువపరచే ఉన్నది. అయినప్పుడు మైసూరు ప్రభుత్వం ధ్రువపరచక పోయినంత మాత్రాన ఒడంబడికకు వచ్చిన లోపేమున్నది? ఇది కాక, కేవలం తుంగభద్రజలాలసంపిణీ విషయంలో 1944 లో మైసూరు మద్రాసు మధ్య జరిగిన ఒడంబడిక ఉండనే ఉన్నది. 1951 లోనే కాక 1960 లో సైతం అది అమలులో ఉన్నట్లేలెక్క.

1944 ఒడంబడిక గాని, 1951 ఒడంబడిక గాని, ప్రముఖ ఇంజనీర్లు ప్రపంచంలో సర్వత్రా చలామణి అవుతున్న రివాజుల ననుసరించి చేసిన నిర్దేశాల ప్రకారం జరిగినవే కాని, ఇందులో ఎవరూ ఏమీ వేలు పెట్టడానికి అస్కారం లేదు. న్యాయంగా తమకు రావలసిన వాటాల కంటె ఎక్కువ నీటిని రాబట్టుకోవాలనే ఆవేశంతో ఇప్పుడు మైసూరు, మహారాష్ట్రలు ప్రతిపాదించే సూత్రాలు రివాజులుగా చలామణి కావడానికి ఇప్పట్లో అవకాశం లేదు.

నదుల ఎగువ ప్రాంతాలు సామాన్యంగా ఆ నీటిని వ్యవసాయ ప్రయోజనాలకు విరివిగా వినియోగించుకోడానికి అనుకూలమైనవిగా ఉంటాయి. దిగువప్రాంతాలే వాటిని వినియోగించుకోగల యోగ్యతను ఎక్కువగా కలిగి ఉంటాయి. ప్రపంచంలోని ఏ దేశపు అనుభవాన్ని బట్టి చూచినా ఇది సుస్పష్టం అవుతుంది. ఆ అనుభవాన్ని అనుసరించే లోగడ ఇంజనీర్లు కృష్ణా గోదావరి జలాల పంపిణీలు చెయ్యటం జరిగింది. ఇప్పుడు వాటిని కాదనడం సహేతుకమెలా అవుతుంది ?

1951 ఒడంబడిక జరిగినప్పుడు, బొంబాయి తరపున హేమాహేమీలైన మహారాష్ట్ర ప్రముఖులే పాల్గొన్నారు. కేంద్ర జల విద్యుత్ సంఘం ఈ పంపిణీని ఆమోదించింది. దాని ప్రాతిపదిక పైనే మనం కొన్ని ప్రాజెక్టులు నిర్మించుకోడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకొన్నాం. వాటిని అమలు జరుపుకోటమే తరువాయి. ఈ పరిస్థితిలో, ఆ ప్రణాళికలకు భంగం కలిగించే పద్ధతిలో వచ్చే ఆక్షేపణలు ఎంత మాత్రం మన్నించదగినవి కావు.

మైసూరు, మహారాష్ట్రలు తాము నిర్మించుకోదలచిన క్రొత్త ప్రాజెక్టులేమైనా ఆలోచించుకొన్నాయంటే అలాంటిదేమీ లేదు. నీరు కేటాయించుకొని ఇక ముందు పథకాలు యోచిస్తామన్న మాట. అవి యెంత వ్యయభరితమైనవిగా తయారౌతాయో చెప్పలేము. దుస్సాధ్యమైనవి నిర్మించబూనినపుడు వ్యయం అత్యధికమే కదామరి! కాని, వారికి ఆ లెక్క తో నిమిత్తంలేదు. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్ళంటూ ఆంధ్రలో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులకు అడ్డు తగులడమే వారికి కావాలి.

మైసూరు, మహారాష్ట్రల వాదాన్ని చలామణి కానిస్తే, దేశంలో అధికతరోత్పత్తి కార్యక్రమం దెబ్బతినే ప్రమాదముంది. దేశక్షేమసమగ్రదృష్టితో వీక్షించే కేంద్ర ప్రభుత్వం ఈ విపరీతామాంసు నివారించడం అత్యంతావశ్యకం.

కృష్ణా గోదావరి జలాలలో మైసూరు, మహారాష్ట్రలకు 1951 ఒడంబడిక ప్రకారం సముచితమైన వాటాలే వున్నవి. వాటి ననుసరించి కొన్ని ప్రాజెక్టులు ఇదివరకే నిర్మాణం అయినాయి. రాబోతాయి. వాటితో తృప్తి పడక, మైసూరు మహారాష్ట్రలు కృష్ణా గోదావరులు సర్వస్వతంత్రంగా ప్రవహించే దిగువప్రాంతాలవారి హక్కులపై ధ్వజమెత్తడం అక్రమం, అనుచితం.

ఏ పార్టీకి చెందినవారుగాని, ఆంధ్ర శాసన సభ్యులలో ఈ విషయాన భిన్నాభిప్రాయ ముంటాయని మేము అనుకోము. ఆంధ్రులెల్లరూ ఈ సందర్భాన ఒక్కమాటై అసెంబ్లీ చర్చ ద్వారా బుజువుచేయగలరని ఆశిస్తున్నాం.

శ్రీ మాగంటి బాపినీడు దేశ సేవా నిరతి

మద్రాసు జన్మదినోత్సవ సభలో ప్రశంస

మద్రాసు, డిసెంబర్ 1:— శ్రీ మాగంటి బాపినీడు దేశ సేవను ఇవ్వాళ జన్మదినోత్సవ సందర్భంగా పలువురు ప్రముఖులు కొనియాడారు.

శ్రీ మాగంటి బాపినీడుగారి 65 వ జన్మదినోత్సవ సభ నిన్న సాయంకాలం సెంట్ మేరీస్ హాలులో మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను జరిగింది. ప్రార్థనానంతరం జన్మదినోత్సవ సంఘ అధ్యక్షులైన డా. యు. కృష్ణారావుగారు అతిథులను ఆహ్వానించి, శ్రీ బాపినీడుగారు చేస్తున్న దేశసేవను ప్రజాసేవను ప్రస్తుతించారు.—శ్రీబాపినీడుగారు గాంధి తరానికి చెందిన వ్యక్తి అని, శ్రీ నాగేశ్వరరావు పంతులు, డా. పట్టాభి సీతారామయ్య, శ్రీకాశేశ్వరరావు, శ్రీప్రకాశం పంతులు మొదలైన నాయకులతో ఈయన కలిసిపనిచేశారని, డా. కృష్ణారావు అన్నారు. ఆయన ఇంకాఇంకా దేశసేవ, ప్రజాసేవ, నిర్మాణ కార్యక్రమం జరపటానికి భగవంతుడు ఆయనకు దీర్ఘ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు.

ఆతర్వాత డా. ఎ. లక్ష్మణస్వామి మొదలియార్‌గారు ప్రసంగిస్తూ శ్రీ బాపినీడుగారు తనకు చాలకాలంనుండీ తెలుసుననీ, ఈయన దేశనాయకులు దాదాపు అందరితోను కలసి దేశం కోసం ఎంతో పనిచేశారనీ, ముఖ్యంగా హరిజనోద్ధరణకై శ్రీ బాపినీడుగారిసేవ అమూల్యమైనదనీ అన్నారు. ఆయన నరసుడు సహృదయుడు స్నేహపాత్రుడు. శ్రీ బాపినీడుగారి పేరు దేశసేవకు, ప్రజాసేవకు ప్రతిరూపంగా ఉన్నదనీ, చెప్పి 65 వ జన్మదినోత్సవసందర్భాన శ్రీ బాపినీడుగారికి పంపబడిన శుభాకాంక్షలు, అభినందనలు ఉన్న గ్రంథాన్ని ఆయనకు సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ శ్రీ బాపినీడు గారికి 65 సంవత్సరాలు వచ్చిన వంటే నమ్మటానికి వీలులేకుండా ఉన్నదనీ, ఈయన వయస్సు అంత ఉన్నట్లు కనబడదనీ, ఈయన భావాలలోకూడ పిన్నవయస్కులుగా కనిపిస్తారనీ అన్నారు. ఈయన కాంగ్రెసును అంటిపెట్టుకొని జాతీయసేవ చేస్తున్నారు. సాంఘికసేవపట్ల వీరి కున్న అభిమానం అందరికీ తెలిసినటువంటిదే. ఈ అమూల్యసేవను వారు ఇకముందుకు కొనసాగించేట్లుగా భగవంతుడు వారికి దీర్ఘ ఆయురారోగ్యములు ప్రసాదించాలని కోరుతున్నానని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

జన్మదినోత్సవ సంఘం తరపున శ్రీ బాపినీడు దంపతులకు డా. యు. కృష్ణారావుగారు నూతన వస్త్రాలు బహూకరించారు.

అతర్వాత మద్రాసు హోంమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ప్రసంగిస్తూ, శ్రీ బాపినీడుగారు ఒక వ్యక్తి కాదనీ, ఒక వ్యవస్థ అనీ అన్నారు. అమెరికా లో వ్యవసాయ విద్య చదివి దేశానికి తిరిగి వచ్చిన వెంటనే గాంధి పిలుపు ననుసరించి స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొన్నారు. ఈయన అనేకరంగాలలో పనిచేసి ఘనవిజయాలను సాధించారు. సంస్థలను స్థాపించి వాటిని ఉత్సాహంతో నిర్వహించే కార్యదక్షత గలవ్యక్తి శ్రీ బాపినీడు. ఏపనిని చేపట్టినా దానిని శ్రద్ధతో ఉత్సాహంతో పట్టుదలతో నిర్వహించి జయాన్ని పొందటం ఆయనలో ఉన్న ఒక గొప్పవిశేషం. ప్రస్తుతం ఆయన దక్షిణభారతదేశంలో భారతసేవక్ సమాజ్ ఆర్గనైజరుగా జరుపుతున్న సేవను ప్రశంసించారు.

శ్రీ బాపినీడుగారి దేశసేవను, ప్రజాసేవను ప్రస్తుతించుతూ, శ్రీమతి మోనాహాన్స్‌మన్ శ్రీ ఎస్. అంబుజమ్మాళ్ ప్రసంగించారు. ఈ క్రింది సంస్థలు శ్రీ బాపినీడుగారికి పూలదండలు వేసి వారిపట్ల తమకున్న భక్తి-గౌరవాలను ప్రకటించినవి — భారతసేవక్ సమాజ సిబ్బంది, ఆంధ్ర మహిళాసభ, పొట్టి శ్రీరాములు హిందూ స్కూలు, చెన్నపురి ఆంధ్ర మహాసభ, యతిరాజ కాలేజి, లయోలా కాలేజి, స్టెల్లామేరీస్ కాలేజి, [illegible] హాల్ మందిరం, మద్రాసు ఆంధ్ర హరిజన సంఘం, ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితి.

సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ మాగంటి బాపినీడు తాము ఇంత ఉత్సాహంగా, పట్టుదలగా కృషిచేయ్యాడటానికి నిరుత్సాహం లేకపోవటం, మనశ్శాంతితో పనిచెయ్యటం, క్రమమైన అలవాట్లను కలిగి యుండటం కారణం అన్నారు. జీవితంలో చిక్కులు వచ్చినప్పటికీ తాను నిరుత్సాహపడలేదనీ, కృషినే ఆరాధించాననీ, అదే ఉత్సాహంతో ఇప్పుడుకూడా పని చేస్తున్నాననీ అన్నారు. తనపట్ల ఆదరాభిమానాలను చూపించి సందేశాలు పంపినవారందరికీ మనః పూర్వకంగా కృతజ్ఞత తెలియచేశారు.

సందేశాలు

శ్రీ బాపినీడుగారి 65 వ జన్మదినోత్సవ సందర్భాన ఆయనకు శుభాకాంక్ష లందచేస్తూ ఈ కిందివారు సందేశాలు పంపించారు:

రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి డా. రాధాకృష్ణ, శ్రీ ఎం. విశ్వేశ్వరయ్య, శ్రీ సి. రాజగోపాలాచారి, సర్ సి. వి. రామన్, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి, లోకసభా స్పీకర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్, ఇండియా రైల్వే మంత్రి శ్రీ జగ్జీవన్ రామ్, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్, శాస్త్రీయ పరిశోధన శాఖమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్, రవాణా శాఖమంత్రి డా. పి. సుబ్బరాయన్, ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, రెవిన్యూమంత్రి డా. బి. గోపాలరెడ్డి, శ్రీ జైసుఖలాల్‌హాథి, శ్రీ ఎస్. వి. రామస్వామి, శ్రీ టి. ఎస్. [illegible], రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. రఘురామయ్య, మద్రాసు గవర్నరు శ్రీ బిష్ణురామ్‌మేధి, కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి, ఉత్తరప్రదేశ్ గవర్నర్ డా. బి. రామకృష్ణారావు, మహారాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీప్రకాశ, గుజరాత్ గవర్నరు జనాబ్ మెహదీనవాజ్‌జంగ బహదూర్, ఆంధ్ర శాసనసభ స్పీకరు శ్రీ కాళేశ్వరరావు, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, సౌరాష్ట్ర ముఖ్యమంత్రి డా. జీవరాజ మెహతా, మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, ఆంధ్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్, డా. ఎస్. గోవిందరాజులు, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. డి. ఎస్. రెడ్డి, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. వి. ఎస్. కృష్ణ, మైసూరు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ బచ్చు జగన్నాథదాస్, శ్రీ హాజీ బషీర్ అహమ్మద్ సయీద్, శ్రీ జె. శివషణ్ముగంపిళ్లె, శ్రీ కె. వెంకటస్వామినాయుడు, డా. ఎస్. ముత్తులక్ష్మిరెడ్డి, శ్రీమతి రామేశ్వరి నెహ్రూ, శ్రీ [illegible]ధారి అగర్వాల్, ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ వి. ఆర్. నార్ల, ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శంభుప్రసాద్, విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కె. రాజగోపాలరావు, ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ ఎన్. వి. శేషయ్య, శ్రీ ఎన్. జి. రంగా, శ్రీ స్వామి శివానంద, డా. స్వామి జ్ఞానానంద, శ్రీ జి. డి. నాయుడు, శ్రీ జి. రామచంద్రన్, మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్.

జన్మదినోత్సవ సంఘ కార్యదర్శి డా. కె. వి. స్వామిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

జీవిత సంగ్రహం

శ్రీ మాగంటి బాపినీడు పశ్చిమ గోదావరి జిల్లా, చాటపర్రులో 1895 లో జన్మించారు. భారత దేశంలో విద్యాభ్యాసం పూర్తి అయ్యాక ఉన్నతవిద్యాభ్యాసానికి అమెరికా వెళ్ళారు. అక్కడ 1922 లో కార్నెల్ యూనివర్సిటీలో చేరి, వ్యవసాయ బి. ఎస్. సి. డిగ్రీ పొందారు. కాలిఫోర్నియా యూనివర్సిటీ ఉన్నతశాఖలో ఎం. ఎస్. సి. డిగ్రీ సంపాదించారు. 1923 లో ఇండియాకు తిరిగిరాగానే కాంగ్రెసులో చేరి జాతీయ ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించారు. అయిదుసార్లు జైలుకు వెళ్ళారు. స్వాతంత్ర్యోద్యమ సమరంలో వారి సతీమణి శ్రీమతి అన్నపూర్ణాదేవి వారిని అనుసరించింది.

శ్రీ బాపినీడు, శ్రీ సుభాస్‌చంద్రబోసు, [illegible] భారత రక్షణదళంలో చేరారు. ఆ తర్వాత దీనిని కలకత్తా యూనివర్సిటీ దళం అని పిలిచేవారు.

1921 నుండి మహాత్మాగాంధీతో శ్రీ బాపినీడుకూ, వారి కుటుంబానికి సన్నిహిత సంబంధం ఉండేది. అప్పటినుండి గాంధీ సిద్ధాంతాలపట్ల అకుంఠిత విశ్వాసం వారిలో ఏర్పడింది. శ్రీ ఠక్కర్ బాపాతో వారికి కలిగిన పరిచయంతో హరిజన ఉద్యమంతో సన్నిహిత సంబంధం ఏర్పడింది. అస్పృశ్యతా నివారణకు వారు అన్ని విధాలా కృషి చేశారు. 1952 వరకూ హరిజనసేవక్‌సంఘ కార్యదర్శిగా పనిచేశారు.

మంచి నిర్మాణాత్మకమైన శక్తి సామర్థ్యాలు గల వ్యక్తి. ప్రస్తుతం దక్షిణమండల భారత సేవక సమాజ ఆర్గనైజింగు కార్యదర్శిగానూ, మద్రాసు ప్రదేశ్ జాయింటుకన్వీనరుగానూ పనిచేస్తున్నారు.

శ్రీ బాపినీడు ఇదివరకే "బొమ్మలలో గాంధి చరిత్రను" జయప్రదంగా తయారు చేశారు. "బాలల భారతం," రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల బహుమతులను పొందింది. "ఆంధ్ర వీర వనితలు" "తెలుగు తల్లి" గ్రంథాలు వీరు వ్రాసి, ఆంధ్రులకు, ఆంధ్ర దేశానికి "విజ్ఞాన సర్వస్వము" సంకలనం చేశారు.

జిల్లా బోర్డులలో ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్, సిండికేట్, అకడమిక్ కౌన్సిలులో సభ్యులుగా పనిచేశారు. రాజాజీ మంత్రివర్గంలో పార్లమెంటరీ కార్యదర్శిగా వ్యవహరించారు. మంచి సంఘ సంస్కర్త.

శ్రీ తిమ్మయ్య తరువాత జనరల్ థాపర్

భారత సర్వసేనానిగా నియమించాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— పదవీ విరమణ చేసేముందు జనరల్ కె. ఎస్. తిమ్మయ్య మూడు నెలలు సెలవు తీసుకోనున్నందున, ఆయన స్థానంలో పశ్చిమ మండలం సేనాని లెఫ్టినెంట్ జనరల్ పి.ఎన్. థాపర్‌ను భారత సర్వ సేనానిగా నియమించడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే అధికార ప్రకటన వెలువడవచ్చు.

జనరల్ థాపర్ ఫిబ్రవరిలో పదవిని స్వీకరిస్తారు. జనరల్ తిమ్మయ్య 1961 మే 8 వ తేదీన పదవీ విరమణ చేయవలసి వున్నది.

సైన్యాధికారు లందరిలో జనరల్ థాపర్ ఎక్కువ అనుభవం వున్నవ్యక్తి. ఇటీవల ఆయన కొంతకాలం జనరల్ తిమ్మయ్య స్థానంలో పనిచేశారు కూడా. లెఫ్టినెంట్ జనరల్ థాపర్, లెఫ్టినెంట్ జనరల్ థొరాట్, లెఫ్టినెంట్ జనరల్ వదాలియా, లెఫ్టినెంట్ జనరల్ చౌధురిల్లు నలుగురిలో లెఫ్టినెంట్ జనరల్ థాపర్‌ను ఈ పదవికి ఎన్నికచేశారు.

బ్రిటన్‌లోని శాండరస్ట్ సైనిక శిక్షణ కేంద్రంలో 1926 లో ఆయన శిక్షణపొందారు. అప్పటినుంచి పంజాబ్‌రెజిమెంట్‌లో 10 సంవత్సరాలు పనిచేశారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆయన బర్మా, మధ్యప్రాచ్యం, ఇటలీలలో మిత్రమండలి సైనిక దళాలలో పనిచేశారు. 1946 లో ఇండోనేసియాలో పంజాబు రెజిమెంటు ప్రథమ దళానికి ఆయన నాయకత్వం వహించారు.

లెఫ్టినెంట్ జనరల్ కల్వంత్‌సింగ్ స్థానంలో పశ్చిమ మండలంలో నియామకం కాకముందు జనరల్ థాపర్ దక్షిణ మండలం సేనానిగా వుండేవారు.

భీమవరంలో ప్రశాంత స్థితి

చైర్మన్ శ్రీ వెంకట్రామయ్య ప్రకటన

భీమవరం, డిశంబర్ 1 — నూతన పరిణామాల దృష్ట్యా, భీమవరం కళాశాల పనిని తిరిగి ఈనెల అయిదవ తేదీనుండి యథాతథంగా జరపడానికి డబ్ల్యు. జి. బి. కాలేజి ప్రిన్సిపాల్ అంగీకరించారు అని కొంత సభ్యులు, భీమవరం మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ఎస్. వెంకట్రామయ్య ఒక ప్రకటనలో వివరించారు.

ఇక్కడ ఉత్పన్న సంఘటనల పరిశీలన [illegible] జరిపిన పిమ్మట శ్రీ వెంకట్రామయ్య క్రిందివిధంగా ఒక ప్రకటన చేశారు.

"సబ్ కలెక్టరు శ్రీ [illegible] పోలీసు అధికారులు శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ సీతారామయ్య నాయుడు, శ్రీ సంతానరావుగారల కృషి ఫలితంగా భీమవరం పట్టణంలో పరిస్థితి అదుపులోకి తేబడింది. ఎట్టిభయం లేకుండా విద్యార్థులు కాలేజీకి హాజరు కావచ్చు. శ్రీరామపురంలోని ప్రముఖులతో సంప్రదించాను. శ్రీరామపురం ప్రాంతములో ప్రశాంతవాతావరణాన్ని నెలకొల్పడానికి వారంతా హృదయపూర్వకంగా సహకరిస్తామని హామీ యిచ్చారు. ఈ పరిస్థితులదృష్ట్యానే ప్రిన్సిపాలు కాలేజీపనిని ఈనెల 5 నుండి ప్రారంభించడానికి అంగీకరించారు. అందువల్ల ఎట్టి భయం లేకుండా విద్యార్థులు కాలేజీకి వెళ్ళవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. తాము చదివే విద్యాసంస్థ ప్రతిష్ఠ తెల్పేవిధంగా విద్యార్థులు మెలగగలరని విశ్వసిస్తున్నాను."

ఇద్దరు బెయిలుమీద విడుదల

[illegible] ఇటీవల ఇక్కడ జరిగిన అల్లర్ల సందర్భంగా అరెస్టు అయిన స్థానిక కళాశాల విద్యార్థులైన శ్రీ వి. వెంకటనారాయణ, (తణుకు) శ్రీ ఎస్. వెంకట సత్యనారాయణ (భీమవరం) బెయిలుమీద విడుదల అయినారు.

ఆషామాషీ

స్త్రీధనం—చిన్నతనం

"ఏదైనా భరించవచ్చుగాని" సంపాదించే స్త్రీ చేతి కింద వుండటం — ఆ సొమ్ము తిని, అరిగించుకోవడం చాలా కష్టసాధ్యమైన పనులు. అసలు శాస్త్రం చెపుతోంది — స్త్రీ ధనం అనుభవించడం సిగ్గుచేటని.

ఎంతో ఉదాత్తంగా, స్వతంత్రంగా వుండవలసిన పురుషుడు, కుదించుకొని, కుదించుకొని—[illegible] వున్నట్లు — ఆ స్త్రీమూర్తి ఎదుట పడివుండాలి.

ఆమె మంచిది కావచ్చు, మన్ననతో లోపం లేకపోవచ్చు. కాని 'ఆమె సంపాదిస్తుందనేది' ఒక బర్వు — తను సంపాదనాహీనుడన్న లనేది రెండో బర్వు. — ఈ రెండూ కత్తిరగా మారి ఆతని సుఖాన్ని, శాంతిని కత్తిరించివేస్తూ వుంటుంది ప్రతిక్షణం.

ఉదాహరణకు చెపుతాను. . . అతడింకోసారి ఎక్కువ కాఫీ త్రాగుతా డనుకోండి — అది ఆమె సంపాదించేదైతే, "ఏమిటిలా యిదారా చేస్తున్నారు. . తెలంగా వచ్చిందిగదా అని త్రాగెయ్యడమేనా" అనే అర్థం స్ఫురిస్తుంది.

సంపాదన లేనిదే యనుకోండి "అలా ఎక్కువగా కాఫీ త్రాగకండి మీ కాళ్ళు పట్టుకొంటాను ఆరోగ్యం చెడిపోతుంది. మీ ఆరోగ్యం నాకు మహా భాగ్యం." అన్నట్లుగా స్ఫురిస్తుంది.

కనుక స్త్రీ సంపాదనతో కొంత [illegible] పురుషుడు [illegible] వుంటాడు. [illegible] ఉద్రేకంతో వుంటాడు మాదా!

నే నెరుగున్న వ్యక్తి ఒకాయన భార్య ఆయన కంటె ఎక్కువ సంపాదించే అవస్థ తటస్థించింది. దాంతో ఆయన చాలా బాధపడుతూ వుండేవాడు. ఆయనకు [illegible] దాంతో ధర్మం తలక్రిందులై పూరుకొంది.

చద్దిఅన్నం తిని పడివుండు

ఆమె ఏదిపెట్టినా, ఆయనకు [illegible] తోచేది. ఆమె ఏదో [illegible] 'నీ పాతివ్రత్యం' అంటూ సంభాషించింది.

వెంటనే అతగాడు "అప్పుడు నాది పొరపాటే! [illegible] ఇంత పద్దెకినేను పెట్టుకొనిని ఉంటున్నాం" అన్నాడు.

ఆమె [illegible] "ఇన్నాళ్లు [illegible] ధర్మం [illegible] కాదు. ఉప్పునా, ఉప్పనా, ఏదిపెట్టినవాపకే!

ఆకోజాలు పోయాయి. . అణగారిపోయిన స్త్రీ ఆత్మ పైకివచ్చింది. అధర్మాన్ని ధర్మం ధిక్కరించవచ్చుగాని — జీవిని జీవి ధిక్కరించే అధికారం లేదు. .' అని ఆమె ఉపన్యాసం ప్రారంభించింది.

పాపం, ఇలా తక్కువ సంపాదనవున్న భర్తలు, అసలు సంపాదనలేని భర్తలు — ఎంత పెద్ద వాళ్లయినా ప్రతిక్షణం 'చిన్నపుచ్చు' కొంటూ జీవించాల్సిందే!

అమ్మగారి నడుగు

అందులో సంపాదనేది లేకుండా భార్య సంపాదన అనుభవిస్తూ కూర్చునేవారి జీవితం మరీ అధ్వాన్నం. పాపం వాళ్లను ఏది అడిగినా "అమ్మగారి నడుగు" అనడం జరుగుతూ వుంటుంది.

"ఏమండీ! బంగారాలు [illegible] తీసుకొంటారా!"
"అమ్మగారి నడుగు. . ."
"కాస్త ఉపాహారం చేస్తారా ?"
"అలానెల్లి అమ్మగారిని కేకెయ్యి"
"అయ్యా. . మీతో కొంచెం మాట్లాడాలి"
"అమ్మగారి నడుగు. . ."
"మీరేమన్నా సరుకు ప్రతిష్ఠ ఉన్నారా"
"అమ్మగారి నడుగు. . ."
"కాఫీ తీసుకొంటారా."
"అమ్మగారి నడుగు. ."
"అయ్యా. . [illegible]. . ."
"అమ్మగారి నడుగు. . ."

ఈ దాంపత్యాలనింక చూస్తే పురుషుడు తలమీద బుట్ట బోర్లించుకొన్నట్లు, స్త్రీ తన తలమీద కిరీటం పెట్టుకొన్నట్లు — ఆమె ఆదేశిస్తున్నట్లు — ఆయన అనుసరిస్తున్నట్లు వుంటుంది.

అయ్యగారి ఎదుట-అమ్మగారికి దణ్ణాలు

పైగా ప్రతివాళ్లూ వచ్చి ఆయన్ని చూచి "ఒక్కసారిటు అమ్మగారిని పిలుస్తారు ?" అంటారు. పాప మాయన పిలవక తప్పదు. ఆవిడ రాగానే, ఒకప్పుడు — అక్కడ ఒక్కటే కుర్చీ వుంటే — తను లేచి వెళ్లిపోవలసి వస్తుంది. లేదా ఆమెకు వచ్చినవాళ్ళ నమస్కరిస్తుంటే చూస్తూ కూర్చోవలసి వస్తుంది.

"మీ రెవరికి నమస్కరిస్తున్నారో, నే నావిడ భర్తనయ్యా. . అంటే ఆమెపాలిటి దైవాన్ని. . ముందు నాకు నమస్కరించాలి. ." అని వాళ్లతో పోట్లాడా లనిపిస్తుంది.

నమస్కారాలు స్వీకరిస్తూ నవ్వుతూ కూర్చున్న భార్యతో "ఏమ్! అంత అజ్ఞానంలో పడ్డావేం? నా ఎదుట అలా నవ్వులూ, నమస్కారాలూనా ? నా ఆధిక్యత మంటకలిపావా! ఏదైనా వుంటే నాతో మాట్లాడమని చెప్పకూడదూ — వాళ్లతో" అని పోట్లాడాలనిపిస్తుంది. కాని, ఏమీ చెయ్యలేని కొయ్యగా మారిపోతాడు.

అయ్యగారు తప్పుకోవాలి

అలా సంపాదనలోపడి, పదవిబందితో పరిచయాలు కలిగిన స్త్రీల ఇంటికి వారూ, వీరూ వచ్చిపోతూ వుంటారు సామాన్యంగా. అలాటప్పుడు — భర్త అనే వ్యక్తి కూడా ఒకమూల కుర్చీలో నక్కి కూర్చోవలసి వస్తుంది. ఒకొక్కప్పుడు కుర్చీలు తక్కువైతే — చెప్పకుండానే ఆయన అక్కడినుంచి లేచిపోయే అలవాటులోపడి వుంటాడు పాపం.

అలాటి సందర్భాల్లో, వచ్చినవారి హోదా ననుసరించి, వారికి కాఫీలు వగైరాలు సప్లయి చేసే బాధ్యతకూడా ఆయనమీదే వుంటుంది. భర్త అనుకోకుండా బట్లర్‌గా మారే అవస్థం —ఇలాటి సంసారాల్లో తటస్థిస్తూ వుంటుంది.

ఒకొక్కప్పుడు దామె వచ్చినవారితో "ఆఫీషియల్ విషయాలు మాట్లాడవలసిన అవసరం కూడా రావచ్చు. అప్పుడు దామె భర్త అనే వ్యక్తికి ఏదోవిధంగా ఆవిషయం తెలియ చెయ్యడం— ఆయన అక్కడనుంచి నిష్క్రమించడం కూడా జరుగుతూ వుంటుంది.

ధనం, నిత్యజీవితాన్ని అవతలకు నెట్టడానికే గానీ అంతకుమించికాదు — అసలు ధర్మాలు వేరు — అనే సత్యాన్ని పాటించినవారి కిలాటి బాధలుండవు. అలా కాకుండా సంపాదన ఆనేదాన్ని అధిక్యతక్రింద తీసుకొన్నవాళ్లకే ఇలాటి చిలిపితనం వచ్చిపడుతుంది.

చన్నీళ్ల వేన్నీళ్లగా

ఈ దరిద్రపు సంపాదనలోపడి తగవులాడుకోవడం కంటె, స్త్రీలు సింగర్సుగా బయలుదేరితే మంచిది — అని ఒక భర్త బలవంతంగా భార్య ఉద్యోగాన్ని మాన్పించాడు. అలాటివాళ్ళ దృష్టిలో 'స్త్రీకి ఏవిధంగానూ ఆధిక్యత వుండరాదనేదే' కనిపిస్తుంది.

సంపాదన ఆధిక్యతకాదు — సహకారం. చన్నీళ్ళ వేన్నీళ్ళగా ఇరువురి సంపాదనా కలుపుకొని హాయిగా కాలం గడపటానికిమాత్రం వుపయోగించాలి.

ఒకావిడ అతనికి వచ్చిన జీతం వేరేతీసి దాచి దాంతో వాళ్ళాయనపేర 'భీమా కట్టడం' ప్రారంభించింది. ముందుగా ఆయనగారికది మంచిదనిపించలేదు తోచిందిగాని — కొంచెం నిదానంగా ఆలోచిస్తే అందులో సత్యం తెలిసింది.

ఆవిడతో ఇలా పోట్లాట ప్రారంభించాడు. "నీ సంగతి తెలిసిందిలేనాకు. నీ సంపాదన నీకే వినియోగించుకొంటున్నావు. . నాకు దక్కకుండా చేస్తున్నావు' అని పోట్లాడాడు.

"అదేమిటండీ! భీమాచేస్తే తప్పా' అంది.

"తప్పేంవుంది ? నాకు ముప్పు కలగాలి త్వరగా. . అప్పటికి నా సంపాదన మిగలదని ఇప్పటినుంచీ జాగ్రత్తపడుతున్నావు. భీమావల్ల నీకెంత ధీమా వచ్చింది' అన్నాడు.

"పోనీ మీ డబ్బుతోనే కట్టండి" నా డబ్బు ఇంట్లో వాడతాను' అంది.

ఆయన ఆలోచించి "ఏదైనా ఒకటే! నీ డబ్బైనట్టు — నా సొమ్ము నే తిన్నాననే గౌరవమున్నా నాకు దక్కదు' అన్నాడు.

దెప్పిపొడుపులేకుండా గుప్పెడు మెతుకులు

నిజం చెప్పాలంటే — ఈ రోజుల్లో స్త్రీలకు సంపాదన అవసరమే! కాని అది సభ్యతకు, సాంప్రదాయాన్ని [illegible]. . అలా సంపాదించడం సంభవిస్తే — ఆ ఇద్దరి [illegible] దెప్పిపొడుపు లేకుండా — గుప్పెడు మెతుకులు తినే అవకాశం వుంటుంది.



తలమీద బుట్ట కప్పుకొని తలవంచాడు

ఆహారంలో, ఔషధంలో ఆవాల ఉపయోగం

ఆవమొక్క రమారమి రెండుమూరల ఎత్తు వరకు పెరుగును. ఈమొక్కకు విస్తారముగా వున్న శాఖ లుండును. ఆకులు కుక్కపొగాకు ఆకు వలె చుట్టునూ ఎగుడుదిగుడుగా వంకరలు కలిగి నుమారు జానెడుపొడుగు వరకు నుండును. పువ్వులు గుత్తుగుత్తులుగా పసుపువచ్చ రంగుగా నుండును. కాయలు సన్నముగాను, కొంచెము పొడవుగాను వుండును. ప్రతికాయకు 6 లేక 7 గింజ లుండును. దానిలో ఎరుపు నలుపు తెలుపు గౌరవర్ణము గల-నాలుగురకములు గలవు. వీనినే ఎర్రావాలు, నల్లావాలు, తెల్లావాలు, పచ్చఆవాలు ఆని అందురు.

ఈచెట్టుయొక్క సర్వాంగములు, వైద్యమునకేకాక వనవంటకములలోనికికూడా పనికి వచ్చును.

ఆవాలు చూచుటకు చాలా చిన్నగింజలుగా నుండును. కాని అవి మిక్కిలి వేడిచేయు చున్నవు. కారము, చేదు కలసి రుచిగా నుండును. పాకమున కారపు రుచిగా మారును.

కఫవాతమును పొగొట్టును. రక్తపైత్యమును చేయును. మిక్కిలి జఠరదీప్తి గలవున్నవు. గ్రహబాధలను నివర్తించును. కుష్ఠరోగములు, దురదలు, పొత్తికడుపులోవి మలి పురుగులను హరించును.

ఆవాలు మిక్కిలి వుపయోగకరమైనవి. దీనిని వంటకములలోను, ఔషధములలోను వాడుదురు. ఆవాలను నూనెగా రాయుదురు. ఆవాలకూర తీసుకొని తినిన విరోచనములు గల్గును. అమ్ల పైత్యమును వృద్ధిచేయించును. గురుగుణము కలిగియుండును. కొంచెము తీపిగా నుండును. కఫమును హరించును.

ఆవనూనెను తల వెంట్రుకలకు వ్రాసిన వేడిపుట్టును. దేహమునకు రుద్దిన చర్మరోగములు కుష్ఠరోగములు తగ్గును. నేత్రములకు మంచిది. పిత్తము పెంచి తాపము గల్గించును. నులిపురుగులు, పాండు రోగములను తగ్గించును. ఆవనూనె వస్తికర్మకు వాడుదురు. గింజలు పొడిచేసి పొగవేసిన గ్రహములు తొలగిపోవునందురు. ఆవాలు పోపుకు వుపయోగింతురు. పిండినూరి కూరలలో వేయుదురు. పచ్చళ్లు కూడా తయారు చేయుదురు.

ఆవకాయను గురించి తెలియనివా రుండరు. ఊరగాయలలో కెల్ల గొప్పది. ఆంధ్రులు ప్రతి దినము దీని ఆధారువుగా వుపయోగింతురు.

ఆవకాయ

ఆవాలు, పుప్పుకారము సమభాగములుగా కలిపి అందుకొంచెము మెంతులు చేర్చినువ్వులనూనెతో కాని, ఆవనూనెతోగాని, కుసుమనూనెతోగాని కలిపి పుల్లని మామిడికాయముక్కలను చేర్చి, జాడీలలోనైనను, కుండలోనైనను ఎక్కించెదరు. దీనిలో ఎంతమాత్రం నీరు కలుపనివ్వరాదు. దీనిని భద్రంగా కుండీలలో (జాడీలలో) పెట్టి కొంచెము కొంచెముగా తీసి వాడుకొందురు. దీనినే ఆవకాయ అందురు. ఇది మిక్కిలి రుచిగా నుండును. విశాఖపట్టణము జిల్లాలోను, ఉత్తర భారతదేశములోను దీనిలో బెల్లము కలుపుదురు. బెల్లము చేర్చుటవల్ల ఆవకాయ కొంచెము చెడిపోవును. ఆవకాయ అజీర్తికి మిక్కిలి వుపయోగపడును.

ఆవనూనె, కానుగనూనె, వేపబీరగింజల నుండి తీసిననూనె కలిపి వ్రాసిన కుష్ఠువ్యాధి నయమగును. స్నానము చేయుటకు ఒకగంట ముందుగా ఈనూనెతో శరీరమంతయు రుద్దవలెను. ఈవ్యాధి కలవారు స్నానము చేయునప్పుడు ఎప్పుడునబ్బును వుపయోగించరాదు. సీకాయపొడిగాని, నున్నిపిండిగాని మాత్రమే వాడవలెను.

శరీరమందు ఏభాగమైనను వాపువచ్చిన లేదా దెబ్బతగిలి వాపు కలిగిన ఆవాలును, కానుకగింజలును మెత్తగనూరి పట్టువేసిన తగ్గిపోవును.

ఆవనూనెను ప్రతిదినము పైనరాసియు, వంటకములలోపోపులు పెట్టుకొనియుదానితోపిండి వంటలు చేసుకొనియు తినుచుండిన శీపదరోగము శమించును. ఆవనూనె తరచుగా వుపయోగించు దేశములలో బోదకాలురోగము లుండవు.

పెద్దఆవాలు, కానుకగింజలు, గొర్రెమూత్రముతో మెత్తగా నూరి, ఎండనిచ్చి కంటికి కలిగము వేసిన ఘోరమైన అపస్మారములు ఉన్మాదులు హరించును.

ఆవాలచూర్ణము, ఉప్పు కలిపి పన్నులు తోమిన దంతరోగములు నశించును. చిగుళ్ల నుండి రక్తముకారుట, చీముపట్టుట మొదలగు రోగములు నయమగును.

పచ్చఆవాలు ముద్దగానూరి, అరికేతులకు అరికాళ్లకు రుద్దిన వాతరక్తవ్యాధి పోవును.

వర్ణావాలు, బెల్లము, సైంధవలవణము కలిపి వ్రాసిన చర్మాదుల కుష్ఠు పోవును. ఇలా ఆవాల వలన అనేక వుపయోగములు కలవు.

వర్షాలు, వరదలువల్ల నెల్లూరు జిల్లాలో కోటి రూపాయల నష్టం

శాసనసభలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వివరణ

హైదరాబాద్, డిశంబర్ 1:—

ఇటీవల నెల్లూరు జిల్లాలో కురిసిన వర్షాలవల్లా, వరదలవల్లా ఒక కోటిరూపాయలకు పైగా నష్టం సంభవించిందనీ, బాధితులకు సహాయపడటానికి ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలనీ మాజీ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో స్పష్టీకరించారు.

శ్రీ సుబ్బారెడ్డి తాము ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ, సూళూరుపేట, గూడూరు తాలూకాలలో [illegible] చెరువులకు పైగా గండ్లు పడ్డాయనీ, దాదాపు ముప్ఫై అయిదువేల ఎకరాల భూమిని ముంచెత్తివేసి ఉన్నారు. పంటపూర్తిగా ధ్వంసం అయిందనీ, అనేక ఇళ్లు కూలిపోయినవనీ అన్నారు. నెల్లూరుకు దక్షిణాన ఉన్న అన్ని రోడ్లకు గండ్లు పడ్డాయనీ, రాకపోకల సౌకర్యాలు దెబ్బతిన్నాయనీ అన్నారు.

మంత్రులు పర్యటనకే రాలేదు!

కనీసం [illegible] ప్రజలు బాధలకు గురైనప్పటికీ, జిల్లాలో సంబంధించిన ఒక్క మంత్రికూడా పర్యటన చేయకపోవడంపట్ల విచారాన్ని వెలిబుచ్చారు. పరిస్థితిని మానవతా దృష్టితో పరిశీలించి [illegible] ప్రజలకు ధైర్యస్థైర్యాలను కలిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధికారుల నివేదికలపై ఆధారపడితే ప్రయోజనం ఉండదన్నారు.

ఉపముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం

ఈ తీర్మానంపై చర్చకు సమాధాన మిస్తూ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రజలకు తగినంతగా ప్రభుత్వం సహాయపడుతుందనీ, దెబ్బతిన్న ప్రాంతాలలో ఈనెల [illegible] తాము పర్యటిస్తామని హామీ ఇచ్చారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి హామీ ఇచ్చిన పిమ్మట, శ్రీ సుబ్బారెడ్డి తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

నెల్లూరు జిల్లా దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు అయిదురోజులు పడ్డాయనీ, దాదాపు నాలుగువందల చెరువులకు గండ్లు పడ్డాయనీ, హాతో ఆ ప్రాంతమంతా జలమయమైయుండెదనీ శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

సూళ్ళూరుపేట తాలూకాలో మూడు సంవత్సరాల క్రిందట వరదలు వచ్చాయనీ, ఇప్పుడు మళ్ళీ వరద బాధను [illegible] ప్రజలు [illegible] వచ్చిందనీ, వారంరోజులు పైగా చేలు నీటిలో మునిగిపోయి ఉండవలసివచ్చిందనీ, దాదాపు వంద పశువులు చనిపోయాయనీ, కొత్తగా నిర్మిస్తున్న మళ్ళింపురోడ్డు బాగా దెబ్బతిన్నదనీ, ఈరోడ్డు మీాది అయిదారు బ్రిడ్జీలు కొట్టుకుపోయాయనీ శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంలో ఇంజనీర్లను, కంట్రాక్టర్లను విమర్శించారు.

శ్రీ పి. కోదండరామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన బాధానివారణ కార్యక్రమం సరి పోదన్నారు. జిల్లాలో వరదల నివారణకు ప్రభుత్వం శాశ్వత చర్యలు తీసుకోవాలని సూచించారు.

శ్రీ బి. శంకరయ్య మాట్లాడుతూ దాదాపు మూడువేల అయిదు వందల ఇళ్ళు కూలిపోయాయనీ, కుటుంబానికి రు 30 ల వంతున ప్రభుత్వం మంజూరు చేసిందనీ, ఇది ఎంతమాత్రం చాలదనీ, కనీసం కుటుంబానికి నూరు రూపాయలైనా మంజూరు చేయాలనీ సూచించారు.

ఉపముఖ్యమంత్రి సమాధానం

నెల్లూరు జిల్లాలో అపరిమితంగా వర్షం కురిసినమాట వాస్తవమేననీ, ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు పరిస్థితిని ప్రభుత్వానికి తెలియజేస్తున్నారనీ, ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకుంటున్నదనీ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి సమాధాన మిచ్చారు.

అతివృష్టి ప్రాంతాలకు మంత్రులు వెళ్ళలేదని శ్రీ సుబ్బారెడ్డి చేసిన ఫిర్యాదునుగూర్చి మాట్లాడుతూ కొంతమంది మంత్రుల ఆరోగ్యం సరిగా లేనందున ఆప్రాంతంలో పర్యటించలేదని ఉపముఖ్యమంత్రి చెప్పారు. మంత్రులు ఆ ప్రాంతంలో పర్యటించినంత మాత్రంతో ప్రజల బాధలు తొలగిపోవనే విషయాన్ని జ్ఞాపకం ఉంచుకోవాలని శ్రీ రంగారెడ్డి చెప్పారు. డిప్యూటీ కలెక్టర్లు, తదితర ఉద్యోగులు ప్రజలఅవసరాలను చూస్తున్నారని మంత్రి చెప్పారు.

సభాపతి ప్రకటన

డిశంబరు 10, 11 తేదీలలో ఈ విషయాన్ని చర్చించవచ్చునని ఇంతకుముందు చేసిన నిర్ణయం అలాగే ఉంటుందని సభాపతి శ్రీ [illegible] ప్రకటించారు. ప్రజల కష్టాలను సభ్యులు అప్పుడు తెలియజేయవచ్చు నన్నారు. ఈలోపున ఈ విషయాన్ని గూర్చి ఇప్పుడు చర్చించడానికి అంగీకరించ నన్నారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి సమాధానమిచ్చిన పిమ్మట వాయిదాతీర్మానాన్ని శ్రీ సుబ్బారెడ్డి ఉపసంహరించుకోడానికి సభాపతి అంగీకరించారు.

ఆకాశవాణి సమీక్ష

విజయవాడ, డిశంబరు 1:—

ఇండియా, పాకిస్తాన్ జట్ల మధ్య బొంబాయిలో రేపటినుంచి జరుగనున్న మొదటి టెస్ట్ పోటీ విశేషాలను హైదరాబాద్, విజయవాడ రేడియో కేంద్రాలు ప్రసారం చేస్తాయి.

రైతు రాజ్యం

ఆఫ్రికన్ గుఱ్ఱపు జబ్బు

రచన: కీ. శే. డాక్టర్ యేజెళ్ల శ్రీరాములు చౌదరి

ఆఫ్రికన్ గుర్రపు జబ్బు భయంకరమైన అంటువ్యాధి. ఇది గుర్రాలకు, గాడిదలకు, ఒంటెలకు సోకుతుంది. ఈ వ్యాధి మొదట ఆఫ్రికా ఖండములో పుట్టి యిప్పుడు హిందూదేశమునకు వ్యాపించింది. మన ఆంధ్రప్రదేశ్‌కు ఒరిస్సా రాష్ట్రంద్వారా అంటవచ్చునని అభిప్రాయము. ఈ రోగము యిటీవల ఎర్రసముద్ర ప్రాంతములందు, కాంగో, ఉత్తర రొడీషియాలోను, మధ్యధరా సముద్ర ప్రాంతము అందును ఉధృతంగా వ్యాపించింది. పురాణయుగములోను ప్రబంధయుగములోను గుర్ర మాక్రమించిన చోటు చెప్పనలవికాదు. శ్రీరామచంద్రుడు అశ్వమేధయాగం చెయ్యటంవల్లనే తిరిగి లవకుశులనుకలుసుకోవటం తటస్థించింది. గుర్రము విశ్వాసం గల జంతువు. అది సామాన్యంగా తన యజమాని క్షేమంకోరుతుంది. బ్రిటను, రష్యా, అమెరికా, ఆస్ట్రియాదేశాలలో పశువులకు బదులు గుర్రాలచేత దుక్కిదున్నించుతారు. ఒక్క వ్యవసాయమునకే గాక బండ్లులాగుట, స్వారి చేయుట, నీళ్ల తోడుట, పందెములు మొదలయిన వాటికి గుర్రము విశేషంగాఉపయోగకారి. మారణాయుధాలు అధికంగా వచ్చినప్పటికీ నేటి యుద్ధాలలో అశ్వదళం ఉండటం తప్పలేదు. కార్లు, లారీలు, టాంకులు వెళ్లటానికి వీల్లేని దుర్గమారణ్య ప్రదేశాలలో సరకుల రవాణాకు ఈనాటికీ గుర్రముల వాడకం అమలులో ఉన్నది. యుద్ధరంగము లందలి సైనికులకు కావలసిన సంచారముల నందించుటలో అశ్వముల పాత్ర శ్లాఘనీయ మయింది.

గుర్రాల యజమానులు యావన్మంది దేశక్షేమం కొరకైతేనేమి, స్వలాభం కొరకైతేనేమి ఈ గుర్రాల జబ్బును తగ్గించు నిమిత్తము పశువైద్యులకు సహాయభూతులై యుండుట వారికర్తవ్యము. ఈ జాడ్యము ఒక గుర్రము నుండి వేరొక గుర్రమునకు వ్యాపించుతుంది. నదులు, తటాకములు, సెలయేర్లు, మురుగునీరు ప్రవహించు ప్రాంతములందు ఉధృతముగా నుంటుంది. బురదప్రాంతములం దుండు గుర్రాలకు యెక్కువగా అంటుతుందని పాడి ప్రాంతా లందుండు వాటికి సామాన్యముగా అంటదని అభిప్రాయము. ఏప్రిల్, మే, నెలలలో ఈవ్యాధి సామాన్యముగా సోకదు. వర్షాలు యెక్కువగా కురియుట వలనను, వాతావరణ ప్రకోపము వలనను, డిశంబరు జనవరి నెలలలో వరదలు అధికంగా యుండుట వలనను, వర్షాలు కురిసిన తర్వాత పెరిగిన పచ్చికను గుర్రాలు తినుట వల్లను కలుగుతుంది. ఈ రోగముతో యుండే గుర్రాలను మంచి గుర్రాలు నాకుటచేతను, రోగి యొక్క మలమూత్రములను, మేత వగైరాలను మంచిగుర్రాలు ముట్టుటచేతను, వ్యాధితగిలిన గుర్రాల కుపయోగించు తొట్లు, మట్టిపాత్రలు, బకెట్లు మున్నగునవి మంచి గుర్రాలకు వాడుటచేత ఈవ్యాధి తగిలిన గ్రామాల ద్వారా మంచి గుర్రాలనుసంతలకుగాని, బంధువులయిండ్లకుగాని తోలుకొని వెళ్ళుటచేతను, రాబందులు, గ్రద్దలు, కాకులు, కుక్కలు మొదలగు దిక్కులేని జంతువులు ఈవ్యాధిచే చనిపోయిన గుర్రాల మాంసమును తినుటవల్లను, చచ్చిన జంతువులను పాతిపెట్టక పోవుటవలను వ్యాప్తిచెందుతుంది.

ఈ వ్యాధి తగిలిన గుర్రమునకు ఆరంభములో కొంచెము జ్వరము తగిలి క్రమేపి రోజు ఒక డిగ్రీచొప్పున జ్వరము పెరుగుతుంది. రానురాను జ్వరము 106 డిగ్రీలు కలిగి నాడి అధికంగా కొట్టుకుంటుంది. కొన్ని జంతువులకు శ్వాస యెక్కువగా యుండి దగ్గు, నోటిమండి చొంగ పడుతుంది. కొన్నిటికి ముక్కులనిండా, తలమీద, శరీరభాగములమీద వాపు లుంటాయి. ఆవాపులను తాకిన గుర్రములు కొన్ని [illegible].

ఈ వ్యాధికి మందుల వంటి సంరక్షణయే ముఖ్యము. ఈ జాడ్యము [illegible] చలిగాలి వీచినప్పుడు, అధికముగా మంచుకురిసినప్పుడు, వాతావరణ ప్రకోపమువలన రావచ్చును. [illegible] అయినా కాలపరిస్థితులను బట్టి జాగ్రత్తగా కాపాడవలయును. ప్రతి గంటకు ముక్కులను, నోటిని, వేపచెక్క కషాయముతో కడుగవలెను, ఈగలు, దోమలు వ్రాలకుండా సాంబ్రాణి పొగను ధూపమువేసి ముక్కులకు పసుపు, వేపాకు పసరు సమాన భాగాలుగా కలిపి రాయాలి. దాహము కావాలని కోరినపుడు పసుపు 2 తులములువేసి కాచిన నీటిని కొంచెము త్రాగించాలి. ముక్కు రంధ్రములకు నువ్వులనూనె రాస్తూ, మలమూత్రాలను తీసివేస్తూ, [illegible] తుడుస్తూ, గుర్రాలను, గాడిదలను, యితర జంతువులను మంచి పశువుల దగ్గరకు రానీయకుండా మలమూత్రాదులను తీసివేసి దేహము శుభ్రం చేస్తూ కాపాడాలి.

ఈ జబ్బుతో [illegible] జబ్బు జంతువులున్న స్థలముతో సంబంధించిన కొట్టాల్ని గోడలు నేల, నీటి తొట్టెలు శుభ్రముగా ఉంచాలి. రోగి జంతువులకు చికిత్స చేయువారు [illegible] స్థలములలో తిరుగు కుక్కలను, గాసి, కాకులనుగాని, మంచి జంతువులను [illegible] రానీయరాదు. చనిపోయిన జంతువులను [illegible] రెండు అడుగుల లోతున పాతిపెట్టుట మంచిది. ఈ వ్యాధి ఆఫ్రికాలోని గుర్రాలకు, గాడిదలకు, ఒంటెలకు ఒకవిధమయిన 'వైరస్'అను సూక్ష్మజీవి వలన వచ్చెను. ఇది భయంకరమయిన వ్యాధి. సూక్ష్మజీవులకు కారణము ఈగ॥తాయి. మరికొన్ని కరవకుండానే శరీరము మీాది పుండ్ల రసినిగానీ, యెండినపుండ్ల రసినిగానీ ఆహారముగా తీసుకుంటాయి. ఈగలకాట్లు దురద పుట్టించుటయేకాక, దిమ్మ, గురక మొదలైన గుర్రాలకు కలిగించుతాయి. ఈగలు నొప్పిని కలుగచేయు కాట్లను వేస్తాయి. అందువలన గాయములనుండి రక్తము కారుతుంది. అందుచే యింకా ఎక్కువగా ఈగలుచేరి రక్తమును నష్టపరుస్తాయి. కాబట్టి ఈగలను చంపే సూత్రమును కనిపెట్టాలి. జంతువుల కొట్టాలను శుభ్రం చేస్తూ, వాటి కొట్టాలకు వేపాకుతోరణాలు కట్టి సాంబ్రాణిపొగ ధూపం వేయించాలి. గుర్రాలకు, ఒంటెలకు, గాడిదలకు ఈ వ్యాధి ఫలితంగా అవి చనిపోవచ్చు. అందువల్ల జంతువుల యజమానులు ఈ చిన్న వ్యాసము చదివి, తమ జంతువులను కాపాడుకుంటారని ఆశించుతాము.

ఈ దిగువ చికిత్సఈరోగమురాని మంచి గుర్రములకు ముందుగా యిచ్చిన రాదని "శాలిహోత్ర సంహితం" యను ప్రాచీన గ్రంథము తెలుపుచున్నది. కాన ఆ యా యజమానులు వాడగలందులకు కోరుచున్నాను. ఇదిదీర్ఘ అంటురోగము.

మిరియాలు — 2 తు.
వాయులవంగాలు — 2 తు.
రత్నపురి గుగ్గిలం — 2 తు.
గంధిచీడు — 2 తు.
పొంగించిన వెలిగారం — 2 తు.
కటుకరోహిణి — 1 తు.
శొంటి — 1 తు.
వస — 1 తు.
ఇంగువ — 1 తు.
తాటిబెల్లము సవాసేరు

పై వస్తువులనుతెచ్చి పరిశుభ్రముచేసి, చూర్ణముచేసి, వస్త్రఘాళితము మంచిగుడ్డతో పట్టించి, బెల్లముతో కలిపి త్రొక్కిన ఒకవిధమగు సువాసన గల లేహ్యముగాతయారగును. ఈ లేహ్యమునుఉదయము,సాయంకాలములయందు నిమ్మకాయఅంత పరిమాణము నాలుకకు నాకించినగానీ, లేక, అర్ధసేరు గోరువెచ్చని నీటిలో కలిపి గాని యిచ్చి తరువాత ఫిరంగి సాంబ్రాణిని ముక్కురంధ్రములకు, శరీరమునకు ధూపముగా పట్టించవలెను. అప్పుడప్పుడు వేపనూనెను ముక్కు రంధ్రములకు వ్రాయ వలెను.

పశువుల జాడ్యాలు; వాటి నివారణోపాయాలు

గేదెకు ముగ బంతి జబ్బు సాధారణంగా నత్తగుల్లలు వున్న ప్రాంతంలో నీళ్ల త్రాగుట వలన వస్తుంది. ఈ జబ్బుకు మామూలు చిటకాలు, మందులు పని చేయవు. పశువుల ఆస్పత్రికి తీసుకెళ్ళి ఇంజక్షన్లు చేయించాలండి. ఇంజక్షన్లు చేయించిన తర్వాత జబ్బు నయమవుటకు ఈ మందు వాడండి. శొంఠి రెండు తులాలు, హారతికర్పూరం రెండు తులాలు, నవాసాగరం రెండుతులాలు పొడిచేసి బెల్లంతో ముద్దచేసి మూడు రోజులు తినిపించండి. తగ్గిపోతుంది.

ఎద్దుకు పడిశం

మా ఎద్దుకు పడిశం కారుతుందన్నారు? శొంఠి మూడు తులాలు, మిరియాలు రెండు తులాలు, నవాసాగరంమూడు తులాలు, అతిమధురం మూడుతులాలు బెల్లంతో కలిపి, దాదాపు నాలుగురోజులు తినిపించండి. మా ఎద్దుకు పడిశం కారటం తగ్గిపోతుంది. ఎద్దు ఆరోగ్యంగా వుంటుంది.

మా ఆవుదూడ మాయ తిన్నదని వ్రాశారు? మాయ తినటంవల్ల ప్రమాదం ఏమీ లేదండి.

పొదుగు చెయ్యని ఆవు

ఆవు పొదుగు చేయడం లేదని పాలు సరిగా ఇవ్వటం లేదని తీసుకొన వలసిన చర్యలను గురించి వ్రాయుచున్నారు?

విరేచనపు వుప్పు నాలుగు తులాలు, తినే వుప్పు రెండు తులాలు, సూరేకారం రెండు తులాలు, అస్సఫిధి ఒక తులం, సోడావుప్పు మూడు తులాలు, టించర్ నక్సువామికా అరఔన్సు, సెలవాము మూడు తులాలు, శొంఠి రెండు తులాలు, సోపుగింజలు రెండు తులాలు, బెల్లంతో కలిపి నాలుగురోజులు తినిపించండి. అప్పుడప్పుడు పొదుగుపైన వంటాముదము రాస్తూవుండాలి. ఇలా చేస్తూ వుంటే మా పాడి పశువులు బాగా పాలిస్తుంటాయి.

దున్నపోతు ఉదయం ఆరుగంటలకు నీడ కట్టు వేసుండికూడా ఒగర్చు చున్నదని వ్రాశారు? నివారణోపాయాలు చెప్ప మన్నారు?

దాన్ని మన రోగమంటారు. తామర దుంపలు మూడు తులాలు, అస్సఫిధి ఒక తులం, గంధకం రెండు తులాలు, శొంఠి రెండుతులాలు బెల్లంతో కలిపి వారం రోజులు తినిపించండి. తగ్గుతుంది.

గేదెకు మూర్ఛలు

గేదెకు నూడిగా వున్నప్పుడు మూర్ఛలువస్తున్నవి, నివారణోపాయం చెప్పమనిఅడిగారు?

ప్రతి రోజూ ఇచ్చే దానాలో మినరల్ మిక్చర్ మూడు పిడికిళ్ళు, ఉప్పు ఉంచండి. మూర్ఛ తగ్గటమే గాక, [illegible] లాంటి జబ్బులు కూడా రావండి. మినరల్ మిక్చర్ వాడటంవల్ల, మూర్ఛ తక్కువ కావచ్చు. ఇంకా తొందరగా ఈ మూర్ఛలు తగ్గాలంటే పశువులను ఆస్పత్రికి తీసుకునివెళ్ళి కాల్షియం ఇంజక్షను ఇప్పించండి. తగ్గిపోతుంది.

గేదె మేత మాని రంగుమారి చనిపోయిందని ఇటువంటి జబ్బులకు నివారణోపాయాలు చెప్ప మన్నారు?

హారతి కర్పూరం రెండు తులాలు, యూకలిప్టస్ ఆయిల్ మూటఎనబై చుక్కలు, నవాసాగరం రెండు తులాలు, బెల్లంతో కలిపిముద్ద చేసి, అవసరమైతే రోజు రెండుసార్లు చొప్పున మూడురోజులు తినిపించండి. ఈ లోపుగా డాక్టరుగారికి కబురు చేయటం ఎంతైన అవసరం.

పశువులకు నాలి దొమ్మ

పశువులకు వచ్చే నాలిదొమ్మను గురించిచెప్ప మన్నారు?

విరేచనపు వుప్పు ఆరు తులాలు, తినేవుప్పు ఆరు తులాలు, శొంఠి రెండు తులాలు, సూరేకారం రెండుతులాలు నవాసాగరం రెండుతులాలు ఇవన్నీ చేర్చి, మెత్తగానూరి పొడిచేసి బెల్లంతో ముద్ద చేసి, మూడురోజులు వరుసగా తినిపించి నట్లయితే పశువులకు వచ్చే నాలిదొమ్మ తక్కువ అవుతుంది.

పశువుల్లకప్పు వేసి బలహీన పడుతుందని నివారణోపాయం తెలియ జేయుమన్నారు?

వేప వేను మూడుతులాలు, శొంఠి మూడు పొడిచేసి బెల్లంతో ముద్ద చేసి, ఒక వారంరోజులు తినిపించండి. మా పశువుకు ఆరోగ్యము చేకూరుతుంది. ఈజబ్బుసాధారణంగాజొరీగలవలన వస్తుంది. కనుకజొరీగలనుదగ్గరకు రాకుండా తగిన కట్టుదిట్టాలు చేయవలెను.

పశువుకు ఎండువాతం ఉన్నదని అది రాకుండాను తగ్గుటకు నివారణోపాయాలు చెప్పమన్నారు?

ప్రతి రోజూ దానాలో నాలుగుతులాలుమినరల్ మిక్చర్‌వాడుతూ, నవాసారంరెండుతులాలు, సూరేకారం అరతులం, పొటాషియం అయోడైడు అరఔన్సుటించర్‌నక్సువామికాబెల్లంతోకలిపి, వారం రోజులు తినిపించండి. గేదెలకువచ్చిన ఎండువాతం ఇలాచేస్తే తగ్గ వచ్చును.

'పసిరిక'కు మందు

పసిరికలను గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం:

పసిరికలన్నా కామెర్లన్నా ఒకటేనండి. మనం తినే అన్నాన్ని జీర్ణంచేసి శరీరానికి పుష్టి ని చేకూర్చే అవయవాన్ని కార్యం లేక కాలేయం అంటారు. దానికే ఇంగ్లీషులో లివర్ అని కూడా అంటారు. ఇది దెబ్బతిన్నప్పుడు ఆహారం జీర్ణంకాదు. అలా జీర్ణంకాకపోవటం మూలాన మలబద్దం ఏర్పడటం, పసరు పెరుకోటం జరుగుతుంది. దీనివల్ల కళ్ళు పచ్చబడటం జరుగుతుంది.

ఈ జబ్బు నివారణ కావాలంటే లివరుకు తగినంత విశ్రాంతి నివ్వాలి. జీర్ణమయ్యే తేలికయైన ఆహారంమాత్రమే తీసుకోవాలి. ఈజబ్బువచ్చినప్పుడు కటికలంకణాలు పెట్టిస్తారు. లివరుకు పూర్తి విశ్రాంతి నివ్వటమే దీని ముఖ్యోద్దేశం. సాఫీగా విరోచనం అయ్యేటట్లు చూడాలి. గ్లూకోజువాడటం ఈ జబ్బు నివారణకు చాలా అవసరం. ఈజబ్బు ముఖ్యంగాలివర్‌వల్లవస్తుంది. గనుక లివరుకు తగిన విశ్రాంతి ఇవ్వడం చాల అవసరం.

వ్యవసాయ తెగుళ్ల బిల్లు

హైదరాబాద్, డిసెంబరు 1:—

వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నిన్న శాసనసభలో 1919 మద్రాసు వ్యవసాయ తెగుళ్ళ శాసనాన్ని తెలంగాణా ప్రాంతానికి వర్తింపచేయడానికి ఉద్దేశించిన బిల్లును ప్రతిపాదించారు. బిల్లును ప్రతిపాదిస్తూ, మద్రాసు శాసనం ఆంధ్ర ప్రాంతములో అమలులో ఉన్నదనీ, హైదరాబాదు వ్యవసాయ తెగుళ్ళ రెగ్యులేషన్ తెలంగాణా ప్రాంతములో అమలులో ఉన్నదనీ అన్నారు. రెండు ప్రాంతాలలో ఒకేరకమయిన శాసనాలు అమలులో ఉండాలన్న తలంపులో మద్రాసు చట్టాన్ని కొన్ని సవరణలతో తెలంగాణా ప్రాంతానికి వర్తింపచేయడానికీ, హైదరాబాదు చట్టాన్ని రద్దుచేయడానికీ ఈ బిల్లు ఉద్దేశించబడింది అన్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు బిల్లుపై మాట్లాడుతూ, తెగుళ్ళ నిరోధానికి ప్రస్తుత ఏర్పాట్లు తగినంతగా లేవన్నారు. తెగుళ్ళ నిర్మూలన విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు.

శ్రీ నాగినేని వెంకయ్య గ్రామ గ్రంథాలయాలకూ, వ్యవసాయదారులకూ, తెగుళ్ళ నిర్మూలనా విధానాలను వివరించే కరపత్రాలు సరఫరా చేయా లన్నారు. గ్రామసేవకులవద్ద తెగుళ్ల క్రిమి సంహార మందులను విరివిగా ఉంచే ఏర్పాటు చేయా లన్నారు.

చర్చకు సమాధానమిస్తూ, తెగుళ్లనిర్మూలన విషయంలో పరిశోధన జరుగుతూ ఉన్నదనీ, పొగాకు, చెరకు పంటల విషయంలో పరిశోధన ఫలితాలు వ్యవసాయదారులకు అందజేయబడ్డాయనీ మంత్రిచెప్పారు. విదేశ మారక ఇబ్బందివల్ల తగినంతగా క్రిమి సంహార మందులు సరఫరా కావడంలేదన్న అంశాన్ని అంగీకరించారు. తృతీయ ప్రణాళికలో ఇందుకు సంబంధించిన పరికరాలు తగినంతగా సరఫరా చేయడానికి ప్రయత్నిస్తున్నా మన్నారు.

ఈ బిల్లుపై శ్రీ నాగినేని వెంకయ్య మాట్లాడుతూ ఉండగా, శ్రీ కె. సీతయ్యగుప్త చైర్‌లో ఉన్న శ్రీ పి. నర్సింగరావుకు కోరంలేదని చెప్పారు. అప్పుడు గంటకొట్టారు.

వెనుకబడిన జాతుల, హరిజన సంక్షేమానికి రు. 45 లక్షలు

తృతీయ ప్రణాళికలో కేటాయించారని మంత్రిణి శ్రీమతి మసూమాబేగం ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) బందరు, నవంబర్ 29:—

తృతీయ ప్రణాళికలో హరిజన, వెనుకబడిన జాతుల సంక్షేమానికి రు. 45 లక్షలు ప్రత్యేకించారనీ, ఇదిగాక వారికి ఇళ్ల స్థలాల నిమిత్తం మరి రు. 25 లక్షలు కేటాయించారనీ, మరి ఎన్నోవిధాల హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులకు సదుపాయాలు జరుగుతున్నవనీ సాంఘికసంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి మసూమా బేగం తెలియజేశారు.

బందరుకు 14 మైళ్ల దూరంలోగల డోకిపర్రు గ్రామంలో ప్రభుత్వోన్నత పాఠశాలకు గాను నిర్మింపబడిన నూతన భవనాలకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి మసూమాబేగం ప్రారంభోత్సవం జరిపారు. సభకు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య అధ్యక్షత వహించారు.



విజయవాడనుండి వచ్చిన మంత్రిణిగారికి, శ్రీ వెంకటగంగాధరరావు, వారి తండ్రి శ్రీ జగపతిరావు, హెడ్‌మాస్టరు శ్రీ ఎస్. వెంకన్నగార్లు 26 సాయంకాలం స్వాగతమిచ్చారు.

బాలికల ప్రార్థనానంతరం, ఉపాధ్యాయ, విద్యార్థి బృందం మంత్రిణిగారికి స్వాగతపత్రం సమర్పించారు.

శ్రీ గంగాధరరావుగారిని వారి భూరి విరాళమునకు అభినందిస్తూ గ్రామస్థులపక్షాన అభినందనపత్రం సమర్పింపబడెను.

శ్రీమతి మసూమా బేగం ప్రసంగం

శ్రీమతి మసూమాబేగం భవన ప్రారంభోత్సవంచేయుటతోపాటు, శ్రీ వెంకటగంగాధరరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఆమె ఈవిధంగా ప్రసంగించారు: "గంగాధరరావు గారి వితరణం ప్రశంసనీయం. దానిని ఆదర్శంగా మిగతావారు తీసుకోవాలి. వారితోపాటు యితర దాతలనుకూడ నేను అభినందిస్తున్నాను.

ఈమాదిరిగా హరిజనులకు, వెనుకబడిన జాతులకు ప్రత్యేకశ్రద్ధ చూపుతూ, పనిచేయుచున్న విద్యాసంస్థలు ఆంధ్రదేశమున మూడు మాత్రం గలవు. ఈ పాఠశాలలోఉన్న విద్యార్థులు 376 గురిలో 137 గురు హరిజనులున్నారని విని సంతోషమగుచున్నది. ఈవిధంగా గ్రామ గ్రామానా విద్యాసంస్థలేర్పడి హరిజనాది పతితసోదరులు ఉద్ధరింపబడగలరని ఆశిస్తున్నాను.

ప్రభుత్వం ప్రజలది, ప్రభుత్వం వేరూ ప్రజలు వేరు అని తలవరాదు. జరుగుతున్న పనులలో పొరపొటుకుండా చూచుకోవలసిన బాధ్యత ప్రజలది.. సంఘీభావం, సమష్టి భావం ప్రజలు అలవర్చుకోవాలి.

భావిపౌరులైన బాలురు యిప్పటినుండే క్రమశిక్షణలో మెలుగుతూ తమ తమ శాఖలలో ప్రావీణ్యత సంపాదించాలి."

మంత్రిణిగారి హిందీఉపన్యాసమును శ్రీ ఉటుకూరి నరసింహారావు (ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘ కార్యదర్శి) తర్జుమా చేశారు.

అధ్యక్షతవహించిన శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు కాంగ్రెసు పూర్వచరిత్రను, గాంధిజీ, నెహ్రూ నాయకత్వాల విశిష్టతను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలద్వారా వహిస్తున్న గురుతరబాధ్యతలను, అందు ముఖ్యముగా ఆహార సమస్యాపరిష్కారానికి పొందుతున్న ఆరాటమును, చేస్తున్న కృషిని పేర్కొని ప్రజల బాధ్యతలనుగూర్చి హెచ్చరించారు. ఎంత పండించినా, ఎంత దిగుమతి చేసినా చాలకుండాపోతున్న ఆహారధాన్యపరిస్థితిని తట్టుకోవాలంటే నిరంతరం పెరుగుతున్న జనాభాఅభివృద్ధిని అరికట్టాలన్నారు. ఈవిధంగా వారు తమసహజధోరణిలో ప్రజల నుర్రూతలూగిస్తూ ఒక గంట ప్రసంగం చేశారు. గంగాధరరావుగారు, తదితరులూ చూపిన దారి కలవారికి వరవడికావా లన్నారు.

చిన్న చిన్న నాటికలు, బుర్రకథ మున్నగు వినోద కాలక్షేపాల అనంతరం శ్రీ వీరమాచనేని జగపతిరావు వందనాలర్పించారు.

అనంతరం శ్రీ వెంకటగంగాధరరావు ఏర్పరచిన విందు భోజనంలో పాల్గొని, రాత్రికి విజయవాడకు మంత్రిణిగారు బయలుదేరి వెళ్లారు.

కేసుల విచారణలో జాప్యం నివారణ

ఎట్టిపథకం ఆలోచనలో లేదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 1:—

నేటి ఉదయం శాసనసభలో ఆర్థిక, న్యాయశాఖలమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కోర్టులోని కేసుల విచారణలో జరుగుతున్న ఆలస్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఏదైనా పథకం ఆలోచించిందా అని శ్రీ ఎస్. కాసిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా "లేదు" అని జవాబు చెప్పారు. సప్లిమెంటరీలకు జవాబిస్తూ, కేంద్రప్రభుత్వం అలాంటి ఆలస్యాలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్న దన్నారు. ఇటీవలనే సివిల్ ప్రొసీజరు కోడ్‌ను సవరించారనీ, రాష్ట్రప్రభుత్వం ఎక్కువగా కేసులు ఉన్న ప్రాంతాలలో అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నదనీ, మంత్రి చెప్పారు.

ఈ సందర్భంలోనే ఆయన సమన్వయ పరచబడిన పంచాయితీ చట్టం అమలులోకి వచ్చి 'న్యాయ పంచాయితీలు' ఏర్పడినప్పుడు పరిస్థితి మెరుగవగలదని ఆశించారు.

పోలీసులకు ఇండు

ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ మందుగుల నరసింగరావు శ్రీ నందా నారాయణప్ప అడిగిన ప్రశ్నకు సమాధానంగా అనంతపురంజిల్లా ఉరవకొండలో పోలీసులకు వసతి గృహాలను నిర్మించాలనే ప్రతిపాదన ఈ సంవత్సరానికి లేదన్నారు.

సప్లిమెంటరీలకు సమాధానంగా ఆయన పోలీసుల వసతిగృహ నిర్మాణానికి గాను ఒక కోటి రూపాయల ఖర్చుతో ఒక పథకాన్ని వర్తమాన సంవత్సరంలో ఆమోదించి దన్నారు. హైదరాబాదు, కర్నూలు, కాకినాడ పట్టణాలలో సాయుధ రిజర్వు పోలీసు దళాలు వున్నచోటులనుమలుచేస్తున్నా మన్నారు.



కుష్ఠు సమస్త మహావ్యాధులకు బొల్లి
మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!!
లెప్రిన్ అమోఘ ఔషధము!!
వివరములకు గ్రంధే రఘురామ గుప్త
అమరజ్యోతి పొడక్ట్స్ [illegible]

దీర్ఘకాల మన్నికకు ఉషా బనియనులు వాడండి
USHA KNITTING COMPANY TIRUPUR

సంగ్రహ ప్రకటనలు

రైసుమిల్లు అద్దెకు

కృష్ణాజిల్లా, బందరు తాలూకా వడ్లమన్నాడ గ్రామంలోవి శ్రీ ద్రోణేశ్వర రైసు మిల్లును ది15-12-1960 లగాయతు 30-11-62 తేదిగల కాలపరిమితికి అద్దెకిచ్చుటకు గాను 11—12—60 తేదీ ఆదివారము పగలు 2 గంటలకు బహిరంగముగ పాట పాడబడును. కావలసినవారు పాటలో పాల్గొనవచ్చును. వివరములు పాటకాలమందు తెలుపబడును.

బాదరవాడ పిచ్చిరాజు, మేనేజింగు పార్టనర్

టెండరు నోటీసు

ఆకివీడు పంచాయతీ

ది 8 డిశంబరు 1960 మధ్యాహ్నం 4గం.ల వరకు యీ దిగువ సంతకము చేసిన వారికి ఆకివీడు పంచాయతీ వాటర్ వర్క్సుకు "ఎక్స్‌టెన్షన్ స్కీముకు" టెండర్లు అందు కొనబడును. ఎస్టిమేటు మొత్తం రు. 24640 — డిపాజిట్టు రు. 1435 — ధరావత్తు కట్టి టెండరు పెట్టవలెను. ఆఫీసునందు వివరములు తెలుసుకొనవచ్చును. ధరావత్తు లేని టెండర్లు ఆమోదింపబడవు. ఆ దినమే సాయంత్రం 5 గం.లకు ఆఫీసునందు టెండర్లు తెరువబడును.

మేడి వేణుగోపాల స్వామి, కార్యనిర్వాహణాధికారి.

నోటీసు

పిఠాపురం మునిసిపాలిటీ

1920 వ సంవత్సరపు మదరాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టు, సెక్షన్ 78 క్రింద జారీ చేయబడిన నోటీసు ది 28—11—1960 సంవత్సరము తేదీన నెం. 579 గల స్పెషల్ ఆఫీసరు గారి తీర్మానము.

1920 సంవత్సరపు మున్సిపాలిటీల ఆక్టు, సెక్షన్ 368 క్రింద నియమింపబడ్డ పిఠాపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసరు గారు సెక్షన్ 368 (3) ద్వారా సంక్రమించిన అధికారములను చెలాయించుచూ పిఠాపురం మున్సిపాలిటీలో యీ దిగువ నుదహరించిన పన్ను ది 1—10—60 వ తేదీ నుండి విధించబడి వసూలు చేయబడునని తీర్మానించిరని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

ఈ నోటీసు ప్రచురించ బడిన తేదీ లగాయతు నెలలోగా వచ్చిన ఆక్షేపణలను స్పెషల్ ఆఫీసరు గారిచే విచారణ చేయబడును.

విద్యా పన్ను:

ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ చట్టము సెక్షన్ 34 క్రింద విద్యా పన్ను సవరణ కాబడిన జిల్లా మున్సిపాలిటీ ఆక్టు సబ్ సెక్షన్ 1, 2, 3, సెక్షను 81 అనుసరించి పిఠాపురం మున్సిపల్ సరిహద్దులలో మున్న యిండ్లమీద భూముల మీద (ఖాళీ స్థలముల మీద) సేద్య భూములు మీద వసూలు చేయబడు ఆస్తి పన్నుపైన జిల్లా మున్సిపాలిటీ ఆక్టు 78 సెక్షన్ అనుసరించి అర్ధ సంవత్సరమునకు 100 కి 12½ రూపాయలు చొ.న 1—10—1960 నుంచి విద్యా పన్ను విధించబడును.

(సం.) సి. సీతారామయ్య,
కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్.

టెండరు నోటీసు

రాజోలు పంచాయతీ

తూర్పు గోదావరి జిల్లా రాజోలు పంచాయతీ ఏరియాలో యీ దిగువ నుదహరించిన పని చేయుటకు 15—12—1960 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు టెండర్లు అందుకొనబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

1. సులాపల్లి సూర్యనారాయణమూర్తిగారి ఇంటి వద్దనుంచి సొంపల్లి [illegible] సిమ్మెంటుతూర్లు పెట్టుట.
ఎస్టిమేటు మొత్తం 9000/—
ధరావతు 450/—
2. పిల్లల పార్కులో ఆటవస్తువులు సప్లయి చేయుట.
ఎస్టిమేటు మొత్తం
ధరావతు 50/—

(సం.) సయ్యద్ రహీం మొహిద్దీన్,
కార్యనిర్వాహక అధికారి.

నోటీసు

పిడుగురాళ్ల పంచాయతీ సమితి

గుంటూరు జిల్లా, గురజాల తాలూకా పిడుగురాళ్ల పంచాయతీ సమితి ఏరియాలోని ఇంజనీరింగు పనులను నిర్వహించుటకుగాను కంట్రాక్టరుగా రిజిస్టరు చేసికొనుటకు అనుభవము గలవారినుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారు రు. 25 — (ఇరువది అయిదు రూపాయలు) ను గురజాల సబ్ ట్రెజరీలో "పిడుగురాళ్ల పంచాయతీ సమితి ఫండు" పద్దు క్రింద చెల్లించి చలానాను అర్జీతో జతపరచి పంపవలెను. యీ పైకము యెట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

దరఖాస్తుదారులు తమ అర్జీతోపాటు తహశీల్దారువారి నుండి తీసుకున్న తమ ఆస్తి వివరముల సర్టిఫికెట్లు జతపరచి పంపవలయును. అట్లు లేనిచో అర్జీలు ఆలోచించబడవు. అర్జీ దాఖలుకు ఆఖరు తేదీ 25—12—60.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్.

శ్రీ పళ్లంరాజు ఢిల్లీ ప్రయాణం రద్దు

హైదరాబాద్, డిశంబరు 1

హైదరాబాద్‌కు ఈనెల ఏడవతేదీన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రయాణ కార్యక్రమం ప్రకారం రావలసియున్నందున, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. పళ్లంరాజు ఢిల్లీ వెళ్లే ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు.

ప్రారంభంలో ఢిల్లీకి వెళ్లాలని నిశ్చయించుకున్నారని, శ్రీ సంజీవరెడ్డి కార్యక్రమం దృష్ట్యా అనుచరులతో సంప్రదించిన పిమ్మట ఆ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారని, తెలియవచ్చింది.

(డిసెంబర్ ఒకటవ తేదీ 'ఆంధ్రప్రభ'లో పడిన ఢిల్లీకి వెళ్లిన వార్త పొరపాటుని ఇప్పుడు తెలియజేయబడింది —ఎడిటర్)

గురువారంనాటి రాత్రి పోలీసు లాకప్‌నుంచి తప్పించుకున్న చైనా జాతీయుడు టాంగ్ షేక్ శనివారంనాడు తిరిగి అరెస్టు అయ్యాడు. ఇతడు మొట్టమొదట రెండునెలల క్రితం ... ఆనుమానించబడి అరెస్టు అయ్యాడు.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 1:—

ఉప్పుడుబియ్యం	64.00	నుంచి	74.00
ముతకబియ్యం	49.00	,,	52.00
అక్కుళ్లు	51.00	,,	60.50
వ 19 కు	52.50	,,	57.50
కుసుమ	59.00	,,	60.50
ఐటీవెళ్	60.50	,,	61.00
యస్. కె. జె.	62.50	,,	64.50
వ 24 కు.	65.00	,,	67.00
బన్సీ గోధుమ	55.00	నుండి	66.00
గోధుమ ఎరుపు	47.00		48.00
జవార్ గుండు	37.50	నుండి	47.50
జవార్ బద్ద	36.00	నుంచి	37.00
జవార్ ఘుమ్ము	32.50	నుండి	33.00
పెసలు	45.20	,,	45.00
పెసరపప్పు	59.00	నుండి	60.50
కందిపప్పు పెద్దది	63.00	నుండి	71.00
కందిపప్పు చిన్నది	53.00	నుండి	59.00
మినుములు	42.00	నుండి	48.00
మినపపప్పు	63.50	నుండి	64.00
శనగలు	42.00	నుండి	47.00
శనగపప్పు	54.50	నుండి	55.30
బెల్లం	33.00	నుండి	50.00

రెడీ బులియన్ మార్కెట్

వెండి	ఓపెనింగ్	226.00
	క్లోజింగ్	223.00
బంగారం	ఓపెనింగ్	134.75
	క్లోజింగ్	134.30

శాస్త్రాభివృద్ధి ఆటంకాలు

ప్రొఫెసర్ ధాకర్ వివరణ

హైదరాబాదు, డిసెంబరు 1.—

శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనల మండలి డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ ఎస్. ఎస్. ధాకర్ వేదిక్కడ మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞాన బోధన, శాస్త్ర విజ్ఞాన పరిశోధనల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు విసుగెత్తించేవిగా ఉన్నవని, నిజానికి వీటిని పాటించవలసిరావడమే అభివృద్ధిని అరికడుతున్నవని అన్నారు.

భారత దేహధర్మ, ఔషధ శాస్త్రజ్ఞుల ఆరవ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈవిధంగా అన్నారు.

శాస్త్ర, సాంకేతిక విద్యల బోధన విషయంలో చాలా లోపాలున్నవని ప్రొఫెసర్ ధాకర్ అన్నారు. వీటి ఫలితంగా శాస్త్ర విజ్ఞాన సముపార్జన అసమగ్రమై పోతున్నది. ప్రస్తుతం జరుగుతున్న శాస్త్ర విజ్ఞానాభివృద్ధిని, ఆధునిక పోకడను విద్యార్థులు అవగతం చేసుకొనడానికి వివిధ పాఠశాల పాఠ్యక్రమాలు తోడ్పడడం లేదు. ఆ పాఠ్యక్రమాలు నిర్దిష్టంగాను, కాలదోషం పట్టిన ధోరణిలోను, ప్రాథమిక ధోరణిలోను వున్నవి. ఇంజనీరింగు, సాంకేతిక విద్యలవంటి వృత్తివిద్యలలో కూడా ప్రాతిపదిక పరిశోధనలు లోపించినవని శ్రీ ధాకర్ అన్నారు.

అయితే, శాస్త్రవిజ్ఞాన విద్యాబోధకులను ప్రోత్సహించే విషయంలో ఇటీవలి సంవత్సరాలలో చాలా అభివృద్ధి జరిగినందుకు తాను చాలా సంతోషిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

చాలా శాస్త్రవిజ్ఞాన బోధన సంస్థలు అధికో తమకున్న లోపాలను సరిదిద్దుకున్నవని, అయితే, వీటిలోకూడా అధికార యంత్రాంగపు నియమ నిబంధనలు విపరీతం. వీటిని పాటించవలసి రావడంతో శాస్త్రజ్ఞుల, శాస్త్ర విద్యార్థుల చొరవ, ఉత్సాహం క్షీణించి పోతున్నాయి.

పారిశ్రామిక వైద్య రంగంలోను, వ్యవసాయ పరిశోధనల విషయంలోను చాలా పథకాలు ప్రభుత్వామోదానికై వచ్చిన పని ప్రొఫెసర్ ధాకర్ తెలియజేశారు.

రష్యాచే రోదసీ నౌక ప్రయోగం

: x :

రెండు కుక్కలు, తదితర జంతుజాలంతో సునిశితశాస్త్రపరికరాలతో భూప్రదక్షిణప్రారంభం

మాస్కో, డిశంబరు 1:—

రష్యా ఇవాళ రెండు కుక్కలను రోదసిలోనికి పంపించింది. వాటిని మోసేసిన రోదసీనౌక ఐదుస్సరిటన్నుల బరువున్నది. రష్యా పంపిన రోదసీనౌకలలో ఇది మూడవది. అతి సున్నితమైన శాస్త్ర పరికరాలను నింపుకున్న ఈ నౌక ఇప్పుడు 88.6 నిముషాలకొక్కసారి భూప్రదక్షిణం చేస్తున్నది.

ఈరోదసీ నౌకలో ఇంకా ఇతర జంతువులు కీటకాలు, మొక్కలుకూడా వున్నవి. ఇందులో పంపిన కుక్కలపేర్లు: చెల్కా, ముష్కా (చిన్న తేనెటీగ, చిన్నఈగ).

ఈనౌకలో అంతా అనుకున్న ప్రకారంబాగా వున్నదనీ, ఈనౌక భూమిపైనున్న వార్తాగ్రాహకకేంద్రాలకు టెలిమెట్రిక్ సమాచారాన్ని ప్రసారం చేస్తున్నదనీ, టెలివిజన్ కెమెరాలు కుక్కలు ఎలా ప్రవర్తిస్తున్నవో సూచిస్తున్నవనీ సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

లండన్‌కు సమీపాన గ్రీన్‌విచ్‌లోగల రాడార్ కేంద్రంలో, రోదసీనౌకనుంచి వచ్చిన సంకేతాలు గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం సాయంత్రం ఆరుగంటల 18 నిమిషాల మొదలుసాయంత్రం ఆరుగంటల 38 నిమిషాల వరకు వినిపించినవి.

నౌకలోని పరికరాలు, రసాయన పదార్థాల నుంచి స్వశక్తినుంచి వెలువడే విద్యుచ్ఛక్తితో పనిచేస్తున్నవని కూడా టాస్ వార్తా సంస్థ ప్రకటన తెలియజేస్తున్నది.

ఈరోదసీనౌక కక్ష్య కోడిగుడ్డు ఆకారంలో వున్నదనీ, 19.995 మెగా సైకిల్స్ పైన ఇది సమాచారాన్ని ప్రసారం చేస్తున్నదనీ టాస్‌వార్తాసంస్థ ప్రకటించింది.

కెన్నడీ తొలి మంత్రి

ఉప విదేశాంగమంత్రి మెన్నెన్ విలియమ్స్

వాషింగ్టన్, డిశంబరు 1:—

అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జాన్ కెన్నడీ తన మంత్రివర్గంలో ఆఫ్రికా వ్యవహారాల ఉప విదేశాంగ మంత్రిగా మిషిగాన్ గవర్నర్ మెన్నెన్ విలియమ్స్‌ను ఎన్నుకున్నారు. తనమంత్రివర్గంలో పనిచేయడానికిగాను శ్రీ కెన్నడీ నియమించిన మొట్టమొదటి వ్యక్తి ఈయన.

ఈయన నిర్వహించే బాధ్యత ప్రభుత్వంలోని ఇతర బాధ్యతలకంటె తక్కువ ప్రాధాన్యం కలది కావని ఈ సందర్భాన శ్రీ కెన్నడీ తెలియజేశారు.

జపాను యువరాజ దంపతులకు ఢిల్లీలో పౌరసన్మానం

న్యూఢిల్లీ, నవంబరు 30:—

జపాను యువరాజు అకిహిటో యువరాణి మిచికోల గౌరవార్థం నేడు ఢిల్లీలోని ఎర్రకోట వద్ద బ్రహ్మాండమైన పౌరసన్మానం జరిగింది. ప్రధాని నెహ్రూ ఢిల్లీ కార్పొరేషను సభ్యులు పలువురు ప్రముఖులు అశేష ప్రజానీకం, ఈ సందర్భంగా హాజరయ్యారు. సభాస్థలిని అత్యంత శోభాయమానంగా అలంకరించారు. శహనాయి, మంగళ వాద్యాలూ, ప్రమోగుతూ వుండగా, జపాను యువరాజు యువరాణి శ్రీ నెహ్రూ ఎర్రకోటవద్దకు వచ్చారు. యువరాజు, యువరాణి తెలుపు, నారింజరంగు దుస్తులు ధరించారు. వారు వేదికను అలంకరిస్తూ ఉండగా, ప్రజలు సంతోషాతిరేకంతో హర్షధ్వానాలు చేశారు. ఢిల్లీ మేయరు శ్రీ శ్యామనాథ్ యువరాణికి ఎర్ర గులాబీలతో కూర్చిన పెద్ద హారాన్ని సమర్పించగానే హర్షధ్వానాలు తిరిగి చెలరేగాయి. బాలికాబృందం ఆలపించిన స్వాగతగీతంతో సన్మాన కార్యక్రమం ప్రారంభమయింది.

ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ యువరాణి మిచికో సౌందర్యాన్ని, సుకుమారాన్ని ప్రశంసించారు. "ఇక్కడఉన్నవారందరూఆమెలో జపానుదేశపు వికసితమైన సౌందర్యాన్ని, సొగసును, తిలకించారు" అని శ్రీ నెహ్రూ అనగానే హర్షధ్వానాలు చెలరేగాయి.

భారతజపానుదేశాలమధ్య అనాదిగా ఉంటున్న సోదరభావమే ఉభయ దేశాలకూ మధ్య పరస్పర అవగాహనకు, సహకారానికీ, ప్రాతిపదిక కాగలదనీ, యువరాజు అకిహిటో సన్మానానికి సమాధానం చెబుతూ అన్నారు.

ఇండియా-చైనా సరిహద్దు పై చర్చ

తాత్కాలికంగా వాయిదా

రంగూన్, నవంబరు 30:—

చైనా — ఇండియాల సరిహద్దుకు సంబంధించిన పత్రాల నిరూపణపై భారత చైనీస్ ప్రభుత్వాల ఉద్యోగుల మధ్య జరుగుతున్న చర్చలు తాత్కాలికంగా వాయిదా పడ్డవని ఇక్కడి రాయబారవర్గాలవారు అన్నారు.

భారతీయోద్యోగులు బర్మీస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన విశ్రాంతి పర్యటన సాగిస్తున్నారని, ఈ సంభాషణలు వచ్చే వారం పూర్తి అయి నివేదికలు భారత, చైనీస్ ప్రధానులకు సమర్పించబడగలవనీ కూడా ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

రాష్ట్ర తృతీయ ప్రణాళిక స్వరూపం

మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 1:—

ఆంధ్రప్రదేశ్ తృతీయ పంచవర్ష ప్రణాళిక గరిష్ఠ పరిమితి రు. 305 కోట్లు, అందులో కేంద్ర సహాయం రు. 200 కోట్లువుండడానికి ప్లానింగ్ కమిషన్ అంగీకరించిందని నేడు శాసనసభలో ప్రణాళికా శాఖామంత్రి శ్రీ పి. రంగారెడ్డి చెప్పారు. ఈ గరిష్ఠ పరిమితిలో ఇంకా ఏవీ తగ్గుదల ఉండదన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మంత్రి దృష్టికి ఒక పత్రికా వార్త తేగా, పై ప్రకటనను మంత్రి చేశారు.

ప్రణాళికా వివరాలు తయారౌతున్నాయనీ స్థిరం కాగానే శాసనసభకు అందజేస్తామనిచెప్పారు.

[1వ పేజీ తరువాయి]

దానిని మన్నిస్తామని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, గినియా మిత్రరాజ్య సమితికి ఇంతకు పూర్వం తెలియజేసినవి.

ఇక్కడి గినియా రాయబారిని కూడా బహిష్కరిస్తానని శ్రీ నాసర్ గత వారంలో సూచించారు. గినియా దౌత్య ప్రతినిధివర్గాన్ని దేశం వదలి వెళ్లిపొమ్మనడంకూడా కొద్ది రోజులలోనే జరుగగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రెసిడెంట్ కసావుబూ ప్రకటన

యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్‌తో కాంగో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకున్నట్లు ప్రెసిడెంట్ జోసెఫ్ కసావుబూ ప్రకటించారు. ప్రెసిడెంట్ నాజర్‌కు ఒక లేఖ వ్రాస్తూ రాయబారి డాక్టర్ మొరాద్ ఘాలెబ్‌ను, రాయబార కార్యాలయంలోని మిగిలిన సిబ్బందిని తక్షణం తిరిగి పిలిపించుకోవలసిందని ఆయన కోరారు. వారికి బదులు మరికొందరిని కొంత కాలంవరకు నియమించరాదని కూడా ప్రెసిడెంట్ కసావుబూ తెలియజేశారు.

కాంగో సైన్యంచే లుముంబా అనుయాయుల అరెస్టు

ప్రధాన పదవి నుంచి తొలగించ బడిన శ్రీ పాట్రిస్ లుముంబా ఇటీవల లియోపాల్డ్‌విల్లి నుంచి తప్పించుకు పోగానే, అదే సమయంలో అదృశ్యమైన ఆయన ముఖ్య సహాయకులు ఇద్దరిని కాంగోలీస్ సైనికులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

ఆదివారంనాటి రాత్రి తప్పించుకు పోయిన శ్రీలుముంబా తనబలీయ స్థావరమైన స్టాన్లీవిల్లీకి ప్రయాణం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈస్టాన్లీవిల్లీ ఇక్కడికి వాయువ్యంగా సుమారు వెయ్యిమైళ్ళ దూరానవున్నది.

ఇండియాలో ప్రస్తుతం పర్యటిస్తున్న సోవియెట్ యువజనప్రతినిధివర్గం ఈ నెల 27 న ప్రధాని శ్రీ నెహ్రూను దర్శించినప్పటి చిత్రం. ప్రతినిధులు యిచ్చిన టోపీని ప్రధాని ధరించారు.

'ఏదిఏమైనా కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం ఖాయం'

: x :

ప్రైవేట్ పెట్టుబడిదారుల సహాయానికి వేచిఉండబోమని శ్రీ సంజీవయ్య స్పష్టీకరణ

: x :

విశాఖపట్టణంలోకూడా మరొక ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు జరగగలదని ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిశంబరు 1:—

కొత్తగూడెంలో ఎరువులఫ్యాక్టరీస్థాపన తథ్యమని, ఈ విషయంలో ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంకోసం ఎదురుచూడడం జరుగదని ముఖ్యమంత్రి సంజీవయ్య నేడు అసెంబ్లీలో ప్రకటించారు. విశాఖపట్టణంలో మరొక ఎరువుల ఫ్యాక్టరీ ప్రైవేట్‌రంగంలో నెలకొల్పడం ఖాయమని ఆయన వెల్లడి చేశారు.

కొత్తగూడెం ఎరువులఫ్యాక్టరీపట్ల ప్రభుత్వం ప్రస్తుత వైఖరి వివరించవలసిందని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వల్లంకి విశ్వేశ్వరరావు ప్రవేశపెట్టిన తీర్మానానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి సంజీవయ్యగారు పైవిధంగా అన్నారు.

శ్రీ విశ్వేశ్వరరావు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించే ప్రయత్నాలను రాష్ట్రప్రభుత్వం విరమించుకొనే అవకాశాలున్నవని కొన్ని పత్రికలలోవార్తలు వెలువడ్డాయని, దీనితో ప్రజలకు కొంత ఆందోళన బయలుదేరిందని చెబుతూ ప్రభుత్వవైఖరి ఏమిటో వివరించవలసిందని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు దీనికి సమాధానమిస్తూ, 1956 లో ఒక ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పవలసిందని కేంద్రాన్ని అర్థించిందని, కాని అప్పట్లో కేంద్ర ప్రభుత్వందానికి అంగీకరించలేదని వివరించారు.

ఆతరువాత కేంద్రప్రభుత్వ సహాయంతో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం తలపెట్టిందని, దురదృష్టవశాత్తు, దీనికి కూడా కేంద్రప్రభుత్వం సమ్మతించలేదని ఆయన అన్నారు.

శ్రీ సంజీవయ్యగారు తన ప్రసంగంలో యింకా యిలా పేర్కొన్నారు:

"కేంద్ర ప్రభుత్వం సహాయాన్ని నిరాకరించినప్పటికీ ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో ఏదోఒకచోటఎరువులఫ్యాక్టరీనెలకొల్పాలనిరాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబరులో రాష్ట్రప్రభుత్వం రూపొందించిన పథకాన్ని ఆమోదించింది."

"ఆతరువాత సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ నిర్వహణలో విశేషానుభవం ఉన్న సీనియర్ ఐ. సి. యస్. ఉద్యోగి శ్రీ పి. యమ్. నాయక్‌ను ఈ ఎరువుల ఫ్యాక్టరీకి సంబంధించిన పథకాన్ని రూపొందించడానికి నియమించడం జరిగింది. కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీకి అనుగుణమైన స్థలాన్ని పరిశీలన అనంతరం ఎన్నుకోవడం పూర్తి అయింది. ఈ స్థలం ఫ్యాక్టరీ నిర్మాణానికి తగినదో కాదో నిర్ణయించడానికి భూసారపరీక్షలు కూడాపూర్తి అయ్యాయి."

విశాఖపట్టణం ఫ్యాక్టరీ

కొత్తగూడెంలో ఏర్పాట్లు ఒకవైపు జరుగుతుండగా, విశాఖపట్టణంలో ఎరువుల ఫ్యాక్టరీని ప్రైవేట్‌రంగంలో స్థాపించడానికి అవకాశం కల్గిందా అని రాష్ట్రాన్ని కేంద్రప్రభుత్వం కోరిందని ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య అన్నారు. ఇటీవల ఢిల్లీకి పోయినప్పుడు వాణిజ్య పరిశ్రమల మంత్రితో తాను ఈ విషయమై చర్చించానని తెలియజేశారు. విశాఖపట్టణంలోని కాల్టెక్సు మానెశుద్ధికర్మాగారంలోని పెట్రోలియాన్ని ఉపయోగించి ఎరువులఫ్యాక్టరీ స్థాపనకు కొన్ని అమెరికన్ కంపెనీలు, మరికొన్ని ప్రైవేట్ సంస్థలు ముందుకు వచ్చాయని చెపుతూ ముఖ్యమంత్రి యింకా యిలా అన్నారు:

"విశాఖపట్టణంలో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ముందుకువచ్చిన ప్రైవేట్ సంస్థలలో ఒకటి కొత్తగూడెం ఫ్యాక్టరీ స్థాపనకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. రాష్ట్రప్రభుత్వం ఈ సూచనను ఆహ్వానించింది. కొత్తగూడెం ఫ్యాక్టరీ నిమిత్తం కేటాయించిన 25 కోట్ల రూపాయలను రాష్ట్రంలో మరి కొన్ని పరిశ్రమలను స్థాపించడానికి వినియోగించవచ్చునే ఉద్దేశ్యంతోనే ఈ సూచనపట్ల రాష్ట్రప్రభుత్వం హర్షాన్ని వెలిబుచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని, అన్ని ప్రతిపాదనలను పరిశీలిస్తూ ఉందని చెపుతూ ముఖ్యమంత్రి యిలా అన్నారు

"కొద్ది వారాలలోనే ప్రైవేట్ కంపెనీల ప్రతిపాదనలను పరిశీలించిన పిమ్మట విశాఖపట్టణం ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ కొత్తగూడెంలోను, విశాఖపట్టణంలోను రెండు ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన తప్పక జరిగితీరుతుంది.

ముఖ్యమంత్రి ప్రసంగం ముందు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ విశ్వేశ్వరరావు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ గత అయిదు సంవత్సరాలుగా, ఎరువుల ఫ్యాక్టరీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదని, దీనితో రాష్ట్ర ప్రభుత్వం ఎవరి సహాయంనిమిత్తం లేకుండానే స్వశక్తిపై ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకోవలసి వచ్చిందని వివరించారు.

కాని ఇటీవల కొత్తగూడెం ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం వదలుకోవచ్చునని పత్రికలలో వెలువడిన వార్తలు ప్రజలలో ఆందోళన కలిగించా యన్నారు. విశాఖపట్టణంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి ముందుకు వచ్చిన అమెరికన్ కంపెనీ మరొక రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించగలదేమోనని కేంద్ర ప్రభుత్వం కోరినట్లు 'కాపిటల్' పత్రిక ఇటీవలనే ప్రకటించిన విషయాన్ని శ్రీ విశ్వేశ్వరరావు ప్రభుత్వదృష్టికి తెచ్చారు.

ఇటీవలనే లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీవిషయమై రాష్ట్రప్రభుత్వం పునరాలోచిస్తున్నట్లు వాణిజ్య పరిశ్రమలశాఖ ఉపమంత్రి ప్రకటించారని, ఈ వార్తలన్నీ ప్రజలలో ఆందోళన కలిగిస్తున్నాయని శ్రీ విశ్వేశ్వరరావుగారు పేర్కొన్నారు.

రాష్ట్రంలో అన్నిప్రాంతాలు పరిశీలించిన అనంతరం కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు నిర్ణయం జరిగిందని శ్రీ విశ్వేశ్వరరావు అన్నారు. ఇలాంటి పరిస్థితులలో కొత్తగూడెం బదులు విశాఖపట్టణంలో ఫ్యాక్టరీ నెలకొల్పాలని ప్రభుత్వం తన వైఖరి మార్చుకొనటంలో ఏమాత్రం సబబు లేదన్నారు.

ఎరువుల తరలింపుపై నిర్బంధాల విధింపు

: x :

శాసనం ఇంకా పరిశీలనలో ఉన్నట్టు లోకసభలో శ్రీ పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబర్ 1:—

ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి ఎరువుల తరలింపుపై నిర్బంధాలు విధిస్తూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టదల్చుకొన్న శాసనం ఇంకా పరిశీలనలోనే ఉన్నదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో అన్నారు.

శ్రీ పాణిగ్రాహి అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ, ఎరువుల తరలింపుపై నిర్బంధాలు కేవలం ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రం వరకే కాక, జిల్లా నుండి జిల్లా వరకు కూడా వర్తించేటట్లు శాసనం రూపొందించబడాలని మద్రాసు ప్రభుత్వం చేసిన సూచన దృష్ట్యా, మొత్తం సమస్యను తిరిగి పరిశీలించటం జరుగుతున్నదని శ్రీ పాటిల్ అన్నారు.

మద్రాసు ప్రభుత్వం చేసిన సూచనను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలన్నీ అంగీకరించాయా అని శ్రీ రామ్‌సాయ్ ప్రశ్నించగా, రాష్ట్రప్రభుత్వాలకు లేఖలువ్రాసి కేంద్రంవారిఅభిప్రాయాలను తెలుసుకొన్నామని శ్రీ పాటిల్ సమాధానం చెప్పారు. ఒక జిల్లా నుంచి, మరొక జిల్లాకు ఎరువుల తరలింపుపై నిర్బంధాలు విధించటం కష్టమని చెపుతూ, ఒక జిల్లాలోని రైతులు ప్రక్కనున్న మరొక జిల్లాను అనుసరించికూడా భూములు కలిగివుండటం సంభవించవచ్చు, అటువంటప్పుడు ... అయినప్పటికీ మద్రాసుప్రభుత్వం చేసిన ప్రతిపాదనను పరిశీలించటం జరుగుతున్నదనీ శ్రీ పాటిల్ వివరించారు.

అత్యావసరపరిస్థితులను ఎదుర్కొనడానికి ఎరువుల నిల్వచేసే ఆలోచన ఏదైనా ఉన్నదా అని శ్రీ పాణిగ్రాహి ప్రశ్నించగా దేశంలో ఎరువుల ఉత్పత్తి బాగా అభివృద్ధి చెయ్యాలని ప్రభుత్వం కాంక్షిస్తున్నదనీ, ప్రతిరాష్ట్రంలోనూ ఒక్కొక్క ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఆయన అన్నారు. దేశీయ ఉత్పత్తి స్వయంపోషకస్థాయిని చేరుకునేవరకు ఎరువుల దిగుమతులకు గల అవకాశాలన్నింటినీ వినియోగించుకోవడం జరుగుతుందని కూడా శ్రీ పాటిల్ అన్నారు.

మరొక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఎరువుల ప్రయోజనాన్ని దక్షిణరాష్ట్రాలవారు గ్రహించినంతగా ఉత్తరాది రాష్ట్రాలవారు గ్రహించలేదనీ, క్రమేణా వాటిప్రయోజనాన్ని గుర్తించి వారుకూడా తగినలాభం పొందగలరని విశ్వసిస్తున్నాననీ శ్రీ పాటిల్ అన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబరు 1:—

నేటి ఓపెనింగ్	32.12
నేటి క్లోజింగ్	32.15

ప్రభుత్వోద్యోగాలకు తెనుగు భాషాజ్ఞానం

: x :

ప్రస్తుత నిబంధనల ప్రకారం తగినంతగా ఉండనవసరంలేదని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, డిశంబరు 1:—

ప్రస్తుతం అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారం, తెనుగు భాషలో తగినంతగా పరిచయం ఉన్నా, లేకపోయినా అందరూ ప్రభుత్వోద్యోగాలకు అర్హులేనని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

అయితే, తెనుగు తెలియని అభ్యర్థులు తగినంత తెలుగుభాషా పరిచయం లేకుండా ఉద్యోగాలకు ఎంపికబడినప్పుడు, ప్రొబేషన్ కాలంలో తెనుగులో ఒక పరీక్షలో ఉత్తీర్ణులవా లన్నారు. ఉద్యోగంలో చేరిన మూడేళ్లకు కూడా భాషా పరీక్షలో ఉత్తీర్ణులుకాని పక్షంలో ఉద్యోగాల నుండి తగ్గించడం జరుగగల దన్నారు. అందువల్ల, గ్రామీణ ప్రాంతాల ప్రజలతో సన్నిహిత సంబంధంగలఉద్యోగాలకుకొంతవరకుతెలుగుభాష రానిఉద్యోగులను ఎంచడం జరిగి ఉండదన్నారు.

తెలుగుభాష రాని వ్యక్తులను తీసికోరాదని శాఖలకు ప్రభుత్వం ఆదేశాలిస్తుందా అన్న ప్రశ్నకు సమాధానంగా, పైన పేర్కొన్న పరిస్థితి దృష్ట్యా ఆ ప్రశ్న ఉదయించ దన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ సంజీవయ్య కొన్ని జిల్లాలలో తాలూకాస్థాయిలో జరిగే వ్యవహారాలన్నీ తెనుగులో జరిపే పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్టిందనీ, ఈ పద్ధతి పని చేసే తీరును పరిశీలించిన పిమ్మట ఇంకా చర్యలు తీసుకోవడం జరగగలదనీ చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభుత్వ ఉద్యోగుల తెలుగు పరీక్షకు నిర్ణయించిన ప్రమాణం చాలా తక్కువగా ఉన్నదని సూచించి, ఆ ప్రమాణాన్ని స్కూలు ఫైనల్ స్థాయికి ప్రభుత్వం పెంచుతుందా అని ప్రశ్నించారు. ఈ సూచనను పరిశీలించగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

పెనాల్టీలు

పట్టాదిహాములమీద గ్రామస్థులు ఇళ్ళు కట్టుకున్నప్పుడు రెవిన్యూశాఖ పెనాల్టీలు విధిస్తుందా అని శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి "లేదు" అని సమాధాన మిచ్చారు.

భుజబలపట్నం వ్యవసాయక్షేత్రం

శ్రీ పి. రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఉప ముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి కృష్ణాజిల్లా కైకలూరు తాలూకాలోని భుజబలపట్నం కో—ఆపరేటివ్ కలెక్టివ్‌ఫార్మింగు సొసైటీకి 1161.79 ఎకరాలు ఉన్నదనీ, అందులో ఈ ఏడాది మే—జూన్‌లో 948 ఎకరాలు సాగయిందనీ చెప్పారు. సొసైటీకి 6820 బస్తాల ధాన్యం వచ్చాయన్నారు.

సహకార క్షేత్రంతో అంత తక్కువ పంట వచ్చినప్పుడు, సహకార వ్యవసాయం జయప్రదంగా ఉందని ప్రభుత్వం ఎలా చెప్పగలుగుతున్నదని ఒక సభ్యుడు అడగ్గా, ఏ కారణాలవల్ల పంట తగ్గిందో తాము సరిగా చెప్పలేమని,అయితే ఎరువులు, లేదా మేలురకం విత్తనాలు, లేదా అవసర అప్పులు సకాలంలో సొసైటీకి అందక పోవడం కారణం కావచ్చన్నారు.

ఖమ్మంజిల్లా సెంట్రల్ బ్యాంక్

ఖమ్మంజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ పాలకవర్గాన్ని సూపర్‌సీడ్ చేశారా అని శ్రీ శంకరయ్య అడగ్గా, దేవాదాయశాఖామంత్రి శ్రీ చంద్రమౌళి "అవును" అని సమాధాన మిచ్చారు.

ప్రసన్న వెంకటేశ్వరస్వామిదేవస్థానం (నెల్లూరుజిల్లా ఇన్‌దుపూర్) ధర్మకర్తల బోర్డు పరిమితి ఏప్రిల్ 21 తో అంతమయిందని శ్రీ చంద్రమౌళి చెప్పారు. ధర్మకర్తలనియామకానికి దరఖాస్తులు మరిఏమీ రానందున పాత వారినే తిరిగి నియమించడం జరిగిం దన్నారు.

పెద్దతుంబలం రామాలయం

ఆదోని ప్రాంతంలోని పెద్దతుంబళం, శ్రీ రామాలయ పునరుద్ధరణకుగాను సాముదాయిక నిధినుండి రు. 7 వేలు కావాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందనీ, ఆనిధి కమిటీ ఇంకా పునర్నిర్మాణం కావలసి ఉన్నందున, ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా ఎట్టిచర్య తీసుకోలేదనీ, కమిటీ పునర్నిర్మాణం అయిన తర్వాత ఆ దేవాలయానికి ప్రాధాన్యం ఇస్తామనీ, మంత్రి శ్రీ చంద్రమౌళి హామీ ఇచ్చారు. శ్రీ తిమ్మయ్య శెట్టి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పై సమాచారం చెప్పారు.

క్రోడీకరించిన చట్టాల సంపుటి

శ్రీ పి. కోదండరామయ్యకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్‌లోని చట్టాలు, నిబంధనలు, జారీ అయిన ఆర్డినెన్సులు అన్నీ క్రోడీకరించిన ఒక సంపుటిని తయారుచేస్తున్నారని చెప్పారు.

తాజావార్తలు

కైరో, డిసెంబరు 1:—

ఇక్కడి బెల్జియన్ బ్యాంకు ఆదితర ఆస్తి సంస్థలను యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం నేడు జాతీయం చేసిందని కైరోరేడియో ప్రకటించింది.

•

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 1:—

లియోపాల్డ్‌విల్లీకి తూర్పుగా 600 కిలోమీటర్ల దూరంలో వున్న కిక్విట్ పట్టణంలో శ్రీ లుముంబా కుటుంబ సభ్యులు ఐదుగురు అరెస్టు చేయబడినట్లు నేడు ఇక్కడ తెలియజేయబడింది.

జోసెఫ్ ఇలియో స్థానే సెనెట్ అధ్యక్షుడుగా నియమింప బడినజోసెఫ్ ఒకిటో కూడా అరెస్టు చేయబడ్డాడని ఈ వర్గాలవారు అంటున్నారు.

శ్రీ లుముంబా కిక్విట్ ప్రాంతంలో ప్రజలకు ఉపన్యసిస్తూ "అసలైన స్వతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు" తాను లియోపాల్డ్‌విల్లీ వెళ్తున్నట్టు తెలియజేస్తున్నారనికూడావారన్నారు.

•

లక్నో, డిశంబరు 1:—

తన శక్తికొలది, ఎల్లరు ఆశించిన విధంగా రాష్ట్ర శ్రేయోభివృద్ధికై సహకార, విశ్వాసపూరిత వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తానని శ్రీ చంద్రభాను గుప్త, ఉత్తరప్రదేశ్ శాసనసభాపక్ష నాయకుడుగా ఎన్నుకోబడిన తరువాత ఒక సుదీర్ఘ ప్రకటన చేశారు.

•

మాస్కో, డిశంబరు 1:—

నవంబరు 10 వ తేదీనుంచి ఇక్కడ జరుగుతున్న కమ్యూనిస్టు రాజ్యాల శిఖరాగ్ర సమావేశం నేటి ఉదయంతో ముగిసిందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ సమావేశం విషయమై అధికార ప్రకటన రేపు వెలువడగలదని కూడా తెలుస్తున్నది.

•

మాస్కో, డిశంబరు 1:

కంబోడియా సందర్శించ వలసిందిగా వచ్చిన ఆహ్వానాన్నిసోవియట్ప్రధాని కృశ్చేవ్ఆమోదించినట్లు 'టాస్' నేడు ప్రకటించింది.

ఆర్జెంటీనా రాజధాని నగరంలో ప్రేలుడులు

: x :

ప్రభుత్వంపై పెరాన్ అభిమానుల తిరుగుబాటు తప్పదని వదంతుల వ్యాప్తి

బ్యూనోస్‌ఏయిర్స్, డిసెంబర్ 1—

ఆర్జెంటీనా రాజధాని బ్యూనోస్ ఏయిర్స్‌లో నిన్నరాత్రంతా ప్రేలుడులకు పిమ్మట పెరాన్ అభిమానులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరపవచ్చుననే వదంతులు వ్యాపించాయి.

ప్రభుత్వంపై తిరుగుబాటు చెయ్యనున్నారనే వదంతులు వ్యాపించినపిదప రోసారియో నగరం బారకాసులలో సైనిక పటాలాలమధ్య సంఘర్షణ జరిగినట్లు వార్తలు వచ్చాయి.

రోసారియో నగరం సైనిక బారకాసులలో మరతుపాకి కాల్పులు నేటి ఉదయమే వినిపించాయి. "ఇక్కడ చాలామంది చస్తున్నారు" అని టెలిఫోన్ ఆపరేటర్లు తెలియజేశారు.

దేశం అంతటా సైన్యాలు తమ బారకాసులు దాటి రాకూడదని ఉత్తరువు చెయ్యబడింది. విమానదళం సన్నద్ధం చెయ్యబడింది.

ఇతర ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్లు తెలియవస్తున్నది.

ఇప్పటికి బ్యూనోస్ ఏయిర్స్‌లో దౌర్జన్యసంఘటనలు పదిహేనుకు ప్రేలినట్లు తెలియవస్తున్నది. ఆస్తినష్టం మేగాని, ప్రాణనష్టం సంభవించలేదు.

రోసారియో నగరంలో పెరాన్ అభిమానుల తిరుగుబాటు ఫలితంగా యిప్పటికి పదిమంది నిహతులైనారని, యాభైమంది గాయపడ్డారని తెలుస్తున్నది.

సాల్టా రాష్ట్రంలోని ఇపోర్గలలో పెరాన్ అభిమాని అయిన మాజీ సైనికోద్యోగి ఒకరు పెక్కు ప్రభుత్వభవనాలను స్వాధీనం చేసుకొనడానికి చేసిన ప్రయత్నం విఫలంకాగా ప్రభుత్వ బలాలకు లొంగిపోయారని వార్తలు వస్తున్నవి.

సుమారు 40 మంది ఉద్యోగులు రోసారియో నగరం బారకాసులను స్వాధీనం చేసుకొన్నారు. సి. దగ్గరలోనేవున్న శాన్‌నికొలాస్, శాంటాఫెట్‌లోని సైన్యాలను వెంటనే రోసారియో నగరానికి వెళ్లవలసినదిగా ప్రభుత్వ బలాలు ఉత్తర్వు చేశాయని తెలుస్తున్నది.

బొంబాయికెర్బు రేట్లు

బొంబాయి, డిసెంబరు 1:—

బొంబాయిలో గురువారం రాత్రి 10 గంటలకు వున్న కెర్బు రేట్లు:—

టాటా స్టీల్ (ఆర్డి)	141.50
ఇండియన్ ఐరన్	23.76
సెంచరీ	459.00
సెన్సరల్ రేయాన్	483.00
స్టాండర్డ్	1055.00
బాంబే డైయింగ్	581.00
కెల్కో	208.00
వెండి :—	
వారం రేటు	196.75
బంగారం :—	
వారం రేటు	114.55
ఆసి ఏర్పాటు మే	33.72
ప్రత్తి జరిల్లా ఏప్రిల్	597.00
ఆముదాలు మే	178.62
వేరుశనగ ఫిబ్రవరి	203.50
ఓవెన్‌పాల్ ఓపెనింగ్ 18.26	
బాంబే డయింగు	64.30
వోల్టాస్	263.00
కోహినూర్	286
ప్రీ ఆటో	179.00
ప్రత్తి విస్తుల	84.00
బయోకెమికల్ అండ్ సింథటిక్	3.62

నౌకా యానానికి ఉపయోగపడే ఉపగ్రహం

అమెరికాచే ప్రయోగం

కేప్‌కెనవరల్, డిసెంబరు 1:—

అస్థిరకాల వాతావరణ పరిస్థితులలోను నౌకాయానం చేసేవారికి దిక్సూచికవలె ఉపయోగపడే ఒక ఉపగ్రహాన్ని అమెరికా నిన్న ప్రయోగించింది. 400 మైళ్ల ఎత్తున భూమిచుట్టూ పరిభ్రమించే ఈ ఉపగ్రహం నౌకాయానం చేసేవారికి ఉపయోగపడుతుంది.

ఇలాంటి ఉపగ్రహాల రెండింటిని అమెరికా ఇదివరకే ప్రయోగించింది.

గరీబ్

పొగత్రాగి సానుభూతి చెప్పాలి!



కోయంబత్తూరు దొంగనోట్ల కేసు

కాగితపు పరీక్షరాలు అమ్మినట్లు సాక్ష్యం

[illegible], డిసెంబరు 1:—

బొంబాయి [illegible] కంపెనీకి చెందిన శ్రీ జి. సి. [illegible] కోయంబత్తూరు దొంగనోట్లకేసులో [illegible] 1959 జనవరిలో [illegible] రు. 461 కు [illegible] కంపెనీ అమ్మిందని కోర్టులో చెప్పారు.

బొంబాయిలో [illegible] కాంటాబిళ్ళీసా ఆఫీసుకి [illegible] (బ్రోకరేజీకింద తనకు రు. 150 లు [illegible] యని సాక్ష్యంలో తెలియ చెప్పారు.

ఆంతోనీ, ఆయన [illegible] 1956 నుంచీ [illegible] పనిచేసిన [illegible] తెలియ చెప్పారు.

కాగితం కొనటంలో సహాయం చేయమని ప్రత్యేకించి లంబోనీ ఆయనను అడిగాడనీ, వ్యాపార సంబంధం లంబోనీతో ఎంత [illegible] తనంతట తానే ఈయనకి పూనుకున్నాననీ, క్రాస్ పరీక్షలో ఈయన చెప్పారు. 1959 లో కొన్నా యం తాను వెళ్ళినప్పుడు ఆంతోనీ "నంబరింగ్ మెషీన్"ను గూర్చి అడిగాడనీ, కాని దానినివ్వలేం చేయలేకపోయాననీ క్రాస్‌పరీక్షలో సమాధాన మిచ్చారు.

బొంబాయి సి. టి. ఆఫీసు గుమాస్తా శ్రీ ఆర్. డి. గంగూలీ సాక్ష్యం చెపుతూ 1958 జూన్ 28న కోయంబత్తూరు ఫోన్ నంబరు 381కి, అంటే జి. కృష్ణన్‌లో బొంబాయి సి. టి. ఒ. నుంచి ఒకరు ట్రంక్‌ఫోన్‌చేసి మాట్లాడారన్నారు. "ట్రంక్‌కాల్" బుక్‌చేసేవారిపేర్లను రిజిష్టరులో వ్రాయరని క్రాస్‌లో చెప్పారు.

సి. టి. ఒ. లో ఇంకొక గుమాస్తా శ్రీ యం. జేకబ్ సాక్ష్యమిస్తూ 1959 జనవరి 20 వ కోయంబత్తూరు 381 వ నంబరుతో మూడు నిమిషాలసేపు బొంబాయి ఆఫీసునుంచి ఒకరు మాట్లాడారని చెప్పారు.

బొంబాయి జనరల్ పోస్టాఫీసులో జాయంట్ హెడ్‌క్లర్క్ శ్రీ యస్. యల్. పెషావరీ కూడా నిన్న కోర్టులో సాక్ష్యం చెప్పారు. రు. 5 వేల ఇన్సూరు, 1959 జనవరి 24 న కె. ఏ. హమీద్‌కు తన ఆఫీసునుంచి ఇచ్చారని చెప్పారు.

తిరుచెంగోడ్‌లో కొంత యంత్రసామాగ్రిని 1959 లో దింపడాన్ని గూర్చి ఇరువురు కోయంబత్తూరు కూలీలు కూడా నిన్న కోర్టులో సాక్ష్యం చెప్పారు.

కళాశీల సాక్ష్యం

కోయంబత్తూరు లారీబ్రోకరు శ్రీ కె. ఎ. వాహబ్‌వద్ద వీరిరువురూ కళాశీలు. ఒకరిపేరు శ్రీ ఎ. యస్. హమీద్. రెండవ వ్యక్తిపేరు శ్రీ పి. మహమ్మద్.

1959 లో పొంగల్ పండుగ అయినపిమ్మట తన యజమాని ముద్దాయీలకు సంబంధించిన పని చేయవలసిందిగా చెప్పాడనీ, లారీలో యంత్ర సామాగ్రిని, ఇంకా కొంతమందిలోకలిసి ఎక్కించి, జనార్దన మిల్లులలోకి చేర్చామనీ శ్రీ హమీద్ చెప్పారు. ఒకనెల గడచిన పిమ్మట లారీ సర్వీస్ ఆఫీసునుంచి మూడు కాగితాల కట్టలను తెచ్చామని చెప్పారు.

అంతకుముందు చెప్పినదానికి కోర్టులో చెప్పిన దానికి వ్యత్యాసముందని క్రాస్‌పరీక్షలో ప్రశ్నించగా కోర్టులో, చెప్పిందే సరైనదనీ, అంతకు ముందు చెప్పినదాంట్లో ఏదైనా వ్యత్యాసంఉంటే జ్ఞాపకంలేక అలా చెప్పిఉంటాననీ శ్రీ హమీద్ సమాధాన మిచ్చారు.

శ్రీ పి. మహమ్మద్ కూడా శ్రీ హమీద్ ఇచ్చిన సాక్ష్యాన్ని ధృవపరిచే సంగతులను కోర్టులో చెప్పారు.

తాను ముస్లిము అయినందున పొంగల్‌పండుగ చేయలేదని క్రాస్ పరీక్షలో ఈ సాక్షి సమాధాన మిచ్చారు.

ఇచ్చినగ్రాంటు మురిగి పోకుండా చర్యలు

ప్రభుత్వం తీసుకున్నట్లు రాజ్యసభలో ప్రకటన

ఢిల్లీ, నవంబరు 30:—

నకాలంలో ద్రవ్య వినియోగం జరిగేటందుకు ఇచ్చిన గ్రాంటులను కాలదోసం పట్టకుండా చూచేటందుకుగాను ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నదని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా డాక్టర్ ఎ. సుబ్బారావుకు ఇవాళ రాజ్యసభలో తెలియజేశారు. [illegible] జరిగింది. [illegible]

అస్సాం కల్లోల బాధితుల సహాయవ్యయం

జులైలో అస్సాంలో జరిగిన అల్లరుల [illegible] బెంగాల్, అస్సాం ప్రభుత్వాలు [illegible]

తెనాలి, నవంబరు 29:—

[illegible] శ్రీరాములు [illegible] అధ్యక్షత వహించారు. [illegible] వివరించారు.

మత్స్య పరిశోధనలకు టెలివిజన్ కెమెరా

లండన్, నవంబర్ 30 :— స్కాట్లెండ్ [illegible] మత్స్య [illegible] టెలివిజన్ కెమెరా తయారవుతున్నది. [illegible] కెమెరా. [illegible] ఉపయోగ పడుతుంది. [illegible] ఈ టెలివిజన్ కెమెరా ఉపయోగపడు తుంది.

నాటకరచన-లైబ్రేరియన్ షిప్

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వచ్చే ఏడాదినుంచీ ప్రారంభం

హైదరాబాదు, డిసెంబరు—1: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వచ్చేవిద్యా సంవత్సరం నుండి "నాటకరచన"పై ఒక కోర్సును ప్రారంభిస్తున్నారు. విశ్వవిద్యాలయంవారిప్పుడు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

"లైబ్రేరియన్‌షిప్"లో డిప్లమా సర్టిఫికెట్ కోర్సులు కూడా ఏర్పాటు చేస్తున్నారు.



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

శ్రీమతి గుడిపాటి వెంకటసీతామహాలక్ష్మి, కొరుకొల్లు	25—00
శ్రీ పాగోలు అంజయ్య, తాడేపల్లి	20—00
శ్రీ సత్యనారాయణ ప్రెస్, రాజమండ్రి	10—00
శ్రీ పొట్లా సన్యాసిరావుగుప్త, రాజాం	10—00
శ్రీ పుల్లెపు కృష్ణమూర్తి, అయిబందుపోలవరం	5—09
శ్రీ పళ్లెకొండ అయ్యంగారప్ప, బోడవాడ	5—00
శ్రీ పెనుముచ్చు భాస్కరరావు, మండెపూడి	5—00
శ్రీ వెలివర్ల పేరయ్యశాస్త్రి, చిన్నాపురం	5—00
శ్రీ పబ్బరాపు కృష్ణమూర్తి, పిప్పర	5—00
శ్రీ కోమూరి సత్యమూర్తి, హుక్కుంపేట	5—00
శ్రీ పర్వతని అన్నపూర్ణయ్య, గంగవరం	5—00

రూ. 2—00 వంతున పంపినవారు : మున్నంగి సీతమ్మ, లోట వెంకటేశ్వరరావు, మలిశెట్టి రామకృష్ణారావు, కొత్త లింగయ్య, ఊటుకూరు అప్పలరావు.

రూ. 1—00 వంతున పంపినవారు : కొంటూరు మంగమ్మ, యం. హరిప్రసాదరావు, గున్నా కూర్మయ్య, కోరాయి నాయప్ప, పులిమి శ్రీరాములు, యస్. ఎ. నారాయణ, యస్. వి. యస్. ఆచారి, వడ్లపన్నాటి పుల్లయ్య, విష్ణుభొట్ల విశ్వనాథం.

నిన్నటివరకు వసూలయినది

మొత్తం : రూ 1,26,759—85

వెరశి : రూ 1,26,878—94

1959-60 లో తలసరి ఆదాయం తగ్గిన వైనం

జనాభా పెరుగుదల కారణమని లోకసభలో వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 1:— **1958-59** సంవత్సరంతో పోల్చినప్పుడు జనాభా పెరుగుదల ఫలితంగా 1959-60 లో తలసరి ఆదాయం తగ్గింది. 1958-59 లో తలసరి ఆదాయం 293.6 రూపాయలు కాగా 1959-60 లో 291.6 రూపాయలు మాత్రమేనని పరిశీలనవల్ల తేలింది.

లోక్‌సభలో శ్రీ కాళికాసింగ్ అడిగినప్రశ్నకు ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ యిచ్చిన సమాధానంలో ఈ విచిత్రమైన అంశం వెల్లడయింది.

1958—59లో కంటె 1959—60 లో జాతీయాదాయం నూటికి 0.5 శాతం పెరిగింది. జాతీయాదాయం పెరుగుదల కూడా చాల తక్కువేనని చెప్పాలి.

జాతీయాదాయం చాలకొద్దిగా పెరగడానికి, తలసరి ఆదాయం పడిపోవడానికి కారణం వ్యవసాయోత్పత్తులు నూటికి 3.9 శాతం పడిపోవడమేనని శ్రీ సాదిక్ అలీ తన సమాధానంలో వివరించారు.

వాతావరణ పరిస్థితులు అనుకూలాలంగా లేనందున గత సంవత్సరం వ్యవసాయోత్పత్తులు పడిపోయినవనీ, కాని ముందు ముందు ఈపరిస్థితి ఉండకపోవచ్చుని శ్రీ సాదిక్ అలీ అన్నారు. అన్నిరంగాలలో అధికోత్పత్తిని సాధించడానికి తగిన చర్యలు తీసికోవడం జరుగుతున్నప్పటికీ, వ్యవసాయోత్పత్తులపై వాతావరణ పరిస్థితుల ప్రభావం తప్పక ఉండగలదనీ, ఈ ప్రభావాన్ని తొలగించడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

నేపాల్‌లో బజంగ్ రాజా నిర్బంధం

ఖాట్మండూ, నవంబరు30:— బజంగ్ రాజాను దేశరక్షణ చట్టం క్రింద నేపాల్ ప్రభుత్వం ఇవాళ నిర్బంధంలో వుంచింది. నేపాల్ శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రకటనను ఆయన [illegible], ఖాట్మండూలో ఆయన చేశాడనే ఆరోపణతో ఆయనను ఇలా నిర్బంధించారు.

ఇంతకు పూర్వం నేపాలు రాజులు ఇచ్చిన స్వపరిపాలనాధికారాన్ని తాను కోరుతున్నాననిఆయన అన్నారు. తన ప్రజలకు తాను స్వపరిపాలనాధికార మివ్వడానికి గాను తాను దానిని కోరుతున్నానని కూడా ఆయన తెలియ జేశారు.

రైలుపెట్టెలలో పంకాల దొంగతనం

ఈశాన్యరైల్వేలో 2వేలపంకాలు దొంగిలించబడినట్లు లెఖ

న్యూఢిల్లీ, నవంబరు 29 :— ఈశాన్యరైల్వే బ్రాంచి మార్గాల రైళ్ళలో మూడవ తరగతి కంపార్టుమెంటులలో పంకాలను తాత్కాలికంగా తీసివేసినట్లు రైల్వేశాఖా ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దొంగతనాలు అధికం కావడంవలన ప్రయాణీకులు నాటిని యిష్టంవచ్చినట్లు వాడిపాడుచేస్తున్నందునవాటిని తీసివేశారనీ, పంకాలను సరిగా వాడకపోవడంవలన లైట్లుకూడా సరిగా వెలుగటంలేదనీ ఆయన చెప్పారు. ఇప్పటివరకు 2,000పంకాలు యీ రైళ్ళలో దొంగలించబడినాయనీ, వచ్చే వేసవినాటికి వీటిని అమర్చడం సాధ్యపడదనికూడా శ్రీ రామస్వామి తెలియజేశారు.

"పంజరం" కు బహుమతి

జంషెడ్‌పూర్, నవంబరు 29:— ఆంధ్ర నాటక సాహిత్య సంఘంవారు వెంపల కొండలరావు స్మారక నాటక పోటీలలో చలనసమితి ప్రదర్శించిన 'పంజరం' నాటకానికి ఉత్తమ ప్రదర్శనకు, రంగాలంకరణకు, ఉత్తమ నటి శ్రీమతి శాంతాదేవికి (రాజమండ్రి) డాక్టరు పాత్రధారికి ప్రత్యేక బహుమతులు లభించినవి. రెండవ బహుమతి 'గాలివానకు' (ఖరగ్‌పూర్) వచ్చింది.

భద్రాద్రినిధికి రు 140 సమర్పణ

నర్సాపురంసమితిసభ్యులనిర్ణయం

పాలకొల్లు, నవంబరు 30:— నర్సాపురం సమితి సభ్యులు అందరు తమకు మొదటి సమావేశానికి వచ్చే బత్తెం రు 140 ఆంధ్రప్రభ భద్రాద్రి నిధికి సమర్పించారు. ఈ మొత్తాన్ని విలేఖరి శ్రీ వి. బంగార్రాజుకు అందజేశారు.

శ్రీ రామాలయ అభివృద్ధి సంఘం

"సమాచార కేంద్రం" ప్రారంభోత్సవం

విజయవాడ, నవంబరు 28:— భద్రాచల శ్రీరామాలయ అభివృద్ధి సంఘ "సమాచార కేంద్రం" నేటిరాత్రి గవర్నరుపేట శ్రీ కొల్లిపర సత్యనారాయణగారి కలప అడితిలో ప్రారంభించబడింది. ఈ ప్రారంభోత్సవ సభకు ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య అధ్యక్షత వహించారు. విజయవాడ కేంద్ర అధిపతి శ్రీ కొల్లిపర సత్యనారాయణ ఆహూతులకు స్వాగతం చెప్పారు.

శ్రీ చుండూరి వెంకటరెడ్డి సభాప్రారంభం చేశారు.

శ్రీయుతులు కొంకిపూడి నాగభూషణరావు, దిగవల్లి శేషగిరిరావు, ప్రభాకర ఉమామహేశ్వర పండితులుగార్లు ప్రసంగించారు.

శ్రీ దాసరి లక్ష్మణదాసు నివేదిక చదివారు. రామాలయ అభివృద్ధిసంఘ కార్యకలాపములు వివరించారు.

శ్రీ చిలంకుర్తి శ్రీరాములునాయుడు అభినందనలు తెల్పారు.

గురజాడ జయంతి

హైదరాబాదు, డిసెంబరు—1: స్వర్గీయ గురజాడ అప్పారావు జయంతి ఉత్సవాన్ని సీతాఫలమండిలో నవ్యాంధ్రకళా కేంద్రం వారు జరిపారు.

మెస్సర్స్ శ్రీ బి. వి. శేషయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

శ్రీ మతి యస్ కృష్ణకుమారి, శ్రీ దాశరధి రంగాచారి మాట్లాడారు. శ్రీ మహబూబ్ ఒక పాట పాడారు. శ్రీ పలపతిరావు కృతజ్ఞత తెలిపారు.

జనవరి ఒకటినుంచి ఓటర్ల నమోదు

ఢిల్లీ, నవంబరు 30: — కేంద్ర ప్రభుత్వం ఎలక్షను కమిషనుతో సంప్రదించి ఓటర్ల నమోదుకు సంబంధించిన నియమావళిని రూపొందించింది. 1961 జనవరి 1నుంచి ఇది అమలులోకి వస్తుంది.

అప్పటికి 21 ఏళ్ళు నిండినవారు, సాధారణంగా వారెక్కడ నివసిస్తున్నారో అక్కడ ఓటర్లుగా నమోదు చేయబడతారు. వారు భారత పౌరులై వుండాలి.

ఎలక్షను కమిషను ఆదేశించిన భాష లేదా భాషలలో అది పేర్కొన్నప్రకారం, ప్రతి నియోజకవర్గంలోనూ ఓటర్ల జాబితా తయారు చేయబడుతుంది. అది కొన్ని భాగాలుగా విభజించబడుతుంది. వాటికి నెంబర్లుంటాయి. సాధారణంగా, ఏభాగంలోనూ ఓటర్లసంఖ్య 2000 కు మించదు.

ప్రతిభాగంలోనూ ఓటర్ల పేర్లు ఇళ్ళ నెంబర్ల వరుసలో వుంటాయి. అయితే, అకారాదిక్రమంలోనూ లేదా యీరెండు విధాల ప్రకారమూ వుండడం సుకరమని ఎన్నికల శాఖ ప్రధానోద్యోగి తలిస్తే అలా వుంటాయి.

ఈ జాబితాలో ప్రతిభాగంలోని ఓటర్ల పేర్లకూ, ఆచరణ సాధ్యమైనంతవరకూ నెంబర్లు వేస్తారు. ఒకటితో ప్రారంభమయ్యే వేరువేరు వరుసలుంటాయి.

ఒక నియోజకవర్గంలోనూ, లేదా అందులో ఒక భాగంలోనూ వున్న ఇళ్ళలో నివసించేవారివద్ద నుంచి వయస్సు మొదలైన సమాచారం కోరడానికి రిజిస్ట్రేషను ఆఫీసరుకు అధికారం వుంది. వారు శక్తివంచన లేకుండా కోరిన సమాచారం అందచేయాలి.

ఒక క్లెయిముకు గురించి లేదా ఒక అభ్యంతరాన్ని గురించి విచారణ జరపవలసి వచ్చినప్పుడు, రిజిస్ట్రేషను ఆఫీసరులేదా ఆయన నియోగించిన ఉద్యోగి జననమరణాల రిజిస్ట్రరునుగాని లేదా విద్యాసంస్థల ప్రవేశపట్టికనుగాని తనిఖీ చేయవచ్చును. ఆ జాబితాలనుంచి సమాచారం అందజేయబడుతుంది.

జాబితా తయారైనవెంటనే, రిజిస్ట్రేషను ఆఫీసరు కార్యాలయం ఆ నియోజక వర్గంలోనే వుంటే ఆ కార్యాలయంవద్ద లేదా ఆయన పేర్కొన్న ప్రదేశంలోను ఆజాబితా ప్రదర్శించబడుతుంది.

ఆజాబితాలో ప్రతిభాగంతాలూకు ప్రతినీ తనిఖీ చేసేందుకు ప్రజలకు అందుబాటులో వున్నచోట వుంచుతారు.

జాబితా ప్రకటించబడిన తేదినుంచి 30 రోజులవరకూ అభ్యంతరాలనుగానీ క్లెయిములనుగాని పంపుకునేందుకు అనుమతిస్తారు. అయితే ఎలక్షను కమిషను యీ గడువును పొడిగించవచ్చును.

దరఖాస్తు అందిన ఒకవారం తరువాత, తాను సంతృప్తి చెందితే, దర్యాప్తు లేకుండానే క్లెయిమును గానీ, అభ్యంతరాన్నిగానీ రిజిస్ట్రేషన్ ఆఫీసరు ఆమోదించవచ్చును. అలాకాని పక్షంలో విచారణ జరిపేందుకు నోటీసు ఇస్తారు.

చట్టం నిర్దేశించిన ప్రకారం కొత్తగా ఏర్పడినా నియోజకవర్గం హద్దులు మారినప్పుడు, ఆ ప్రకారం ఓటర్ల జాబితాలో తగు సవరణలు చేయించడానికి ఎలక్షను కమిషనుకు అధికారం వుంది. అట్టి జాబితాలను కూడా ప్రచురిస్తారు.

ఫిలిం వాణిజ్య ప్రముఖుడు శ్రీ జయంతిలాల్ మృతి

బెంగుళూరు, నవంబరు 30:— బెంగుళూరుకు చెందిన ప్రసిద్ధ ఫిలింవాణిజ్య ప్రముఖుడు శ్రీ జయంతిలాల్ ఠాకూర్ బొంబాయిలోని తనునివాసంలో నేటి ఉదయం గుండె ఆగి మృతిచెందినట్లు నేటి మధ్యాహ్నం యిక్కడికి చేరిన టెలిఫోన్ సమాచారంవలన తెలుస్తున్నది. ఆయన వయస్సు 864. ఫిలిం వాణిజ్యరంగంలో నిజాయతీ, చిత్తశుద్ధిగల వ్యక్తిగా ఆయనకు పేరు ప్రతిష్ఠలు వున్నాయి.

బొంబాయిలోని రాయల్ ఒపేరాహౌస్ అనే థియేటరు యీయన క్రిందనే ఉన్నది. బెంగుళూరులోని అలంకార్, ప్రభాత్ థియేటర్లకూ, అలంకార్‌చిత్ర, ఫేమస్ పిక్చర్స్‌డిస్ట్రిబ్యూటింగు సంస్థలకు ఆయన యజమాని. మద్రాసులోని బ్రాడ్వేథియేటరుకూడా ఆయనదే.

ఒంగోలు టౌన్ టైలర్సు యూనియన్

ఒంగోలు, నవంబరు 29:— ఇటీవల ఒంగోలు టౌన్ టైలర్సు సుమారు 120మంది సమావేశమై 'టౌన్ టైలర్సు యూనియన్' స్థాపించిరి. యీ యూనియన్‌కు 'షేక్ బాబూసాహెబ్' (అధ్యక్షులు), షేక్ అబ్బాస్ సాహెబు (కార్యదర్శి), శ్రీ పాటేట్ల కోటయ్య, టి. భుజంగరావు,యస్.ఖాసిం, యస్. రహమాన్, యస్. అనూరుసాహెబుగారలను తాత్కాలికకమిటీగా ఎన్నుకొనిరి.

నిడదవోలు అభ్యుదయ సమితి

నిడదవోలు, నవంబరు 29:— నిడదవోలు అభ్యుదయ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఈ దిగువవారిని నూతనకార్యవర్గసభ్యులుగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: శ్రీ కొంపెల్ల వామేశ్వరరావు, ఉపాధ్యక్షులు: సయ్యదు షరుఫుద్దీన్, కార్యదర్శి: శ్రీ ఇలపర్తి నారాయణమూర్తి, సహాయ కార్యదర్శి: అయ్యగారి సూర్యప్రకాశరావు, కోశాధికారి : శ్రీ చామర్తి శాస్త్రిగారు, సభ్యులు శ్రీ గోపరాజు వెంకటానందం, శ్రీ రాయప్రోలు రామలింగదీక్షితులు, శ్రీ ఎస్.వి.ఎస్. జోగయ్య, శ్రీ పి. శ్రీరామమూర్తిగార్లు.

'కాల్వలఒప్పందంఅన్ని విధాలా ఉత్తమమైనది'

లోకసభలో ప్రధాని నెహ్రూ సమర్థన: ఒడంబడికపై సభ్యుల తీవ్ర విమర్శ

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 1 :— పాకిస్తాన్‌తో సింధు నదీజలాలపై కుదుర్చుకొన్న ఒప్పందాన్ని ప్రధాని నెహ్రూ లోక్‌సభలో నిన్న సమర్థించారు. ఇప్పటి పరిస్థితులలో ఈ ఒడంబడిక అన్నివిధాలా ఉత్తమమైనదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌తో కుదుర్చుకొన్న ఒప్పందంపై వెనుక అనేకసార్లు పార్లమెంటులో వివరించడం జరిగిందనీ, అయినప్పటికీ సభ్యులు ఇంత విస్తృతంగా విమర్శించడం విచారకరమని శ్రీ నెహ్రూ అన్నారు.

నిన్న జరిగిన చర్చలో సింధునది జలాల ఒప్పందాన్ని లోక్‌సభ సభ్యులు చాలమంది తీవ్రంగా విమర్శించారు.

ఒకవైపు జపాన్ యువరాజులో కలసి ఢిల్లీ పురపాలక సంఘం ఏర్పాటు చేసిన సన్మానసభకు పోవలసి ఉన్నప్పటికీ చర్చమధ్యలో జోక్యం గరిగించుకొని సభ్యుల విమర్శలన్నింటికీ ప్రధాని నెహ్రూ సమాధానమిచ్చారు. అనేక సంవత్సరాల సంప్రతింపుల అనంతరం అన్నివిషయాలు జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం ఒడంబడిక కుదుర్చుకోవడం జరిగిందన్నారు.

కాల్వల త్రవ్వకం నిమిత్తం పాకిస్తాన్‌కు భారత ప్రభుత్వం 83 కోట్ల రూపాయలు యివ్వడానికి అంగీకరించడం 'తెలివితక్కువ తనమని' సభ్యులు చేసిన విమర్శను ప్రస్తావించి శ్రీ నెహ్రూ యిలా అన్నారు :

"83 కోట్ల రూపాయలకంటె తక్కువ మొత్తాన్ని యివ్వడానికి ఒడంబడిక కుదిరిఉంటే బాగానే ఉండేది. కాని ఈ ఒడంబడికద్వారానే శాంతిని సాధించాము. ఇంతవరకు ఒడంబడిక ఉభయదేశాలకు చాల ఉత్తమమైనదనే చెప్పాలి."

"పది సంవత్సరాల అనంతరం ఒడంబడిక ఫలితంగా ఇండియా తననీటిని స్వేచ్ఛగా వాడుకోవచ్చు. ఈ ఒడంబడిక ఫలితంగానే ఇది సాధ్యమయింది."

పాకిస్తాన్‌తో జరిగిన సంప్రతింపులలో భారత దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చర్చలు సాగించిన భారత ఇంజనీర్లను, ఇతర ప్రతినిధులను ప్రధాని నెహ్రూ ప్రశంసించారు.

పాకిస్తాన్‌తో ఒడంబడిక కుదుర్చుకోవడం మరొకదేశ విభజన వంటిదని ఒక సభ్యుడు చేసిన వ్యాఖ్యను ప్రస్తావించి, ఈ మాటలు తనకెంతో విచారాన్ని కలిగించినవని శ్రీ నెహ్రూ అన్నారు.

కాల్వల త్రవ్వకానికి 83 కోట్ల రూపాయలు పాకిస్తాన్‌కు ఇండియా ఇవ్వడం సముచితమైనదే నన్నారు. ప్రారంభంలో 350 కోట్ల రూపాయలు ఖర్చుకాగల పథకాన్ని పాకిస్తాన్ రూపొందించినదని, కాని భారత ప్రభుత్వం యిందుకు అంగీకరించలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

లోక్‌సభలో నిన్న రెండున్నర గంటలసేపు సింధునది జలాలపై చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న సభ్యులలో చాలమంది ఒడంబడికను తీవ్రంగా విమర్శించారు.

సంధి జరగడానికి పన్నెండు సంవత్సరాలు పట్టిన విషయాన్ని శ్రీ నెహ్రూ జ్ఞాపకంచేశారు.

"సంధిలోని ప్రతిచిన్న అంశంపైన సుదీర్ఘమైనవాదోపవాదాలుజరిగి, ఆ అంశాలను అత్యంత శ్రద్ధా సక్తులతో పరిశీలించిన మీదట తప్ప అందులో ఏదీ కూడా ఆమోదించలేదని, కనీసం ఈ సత్యం సభవారికి నమ్మిక కుదురుస్తుందని" ఆయన అన్నారు.

కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు, అనే తేడాలేకుండా, చర్చలో పాల్గొన్న వారందరూ సంధిపట్ల ఆగ్రహాన్ని ప్రకటించారు. ఇదిపాక్షికమైనదనీ, నిరాశానహమైనదనీ, "దసోహపు సంధి" అని వర్ణించారు.

లోక్ సభలో విమర్శలు

ప్రజాసోషలిస్టుపార్టీ తాత్కాలిక నాయకుడు శ్రీ అశోక్ మెహతా మాట్లాడుతూ, "మనం ఎంతో నిశ్వసించినవారు" దేశాన్ని "భంగపుచ్చా"రని అన్నారు.

డాక్టర్ ఎ. కృష్ణస్వామి (స్వతంత్ర) సంధిని హర్షించిన ఏకైక సభ్యుడు. ఈసంధి "అత్యంత నిర్మాణాత్మకంగా"వున్నదని ఆయన అన్నారు.

[illegible] తరువాత, సింధు జలాల ఒప్పందం చారిత్రకంగా అతిపెద్ద అంతర్జాతీయ సహకారకృషి అని ఆయన అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశం

నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖలపై నిన్న కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ స్థాయీసంఘం సమావేశం జరిగింది. భారత, పాకిస్తాన్ దేశాలమధ్య కుదిరిన సింధుజలాల ఒడంబడికను కొందరు సభ్యులు తీవ్రంగా విమర్శించినట్లు తెలుస్తున్నది. నీటిపారుదల శాఖామంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, ఉపమంత్రి శ్రీ సుకలాల్‌హాథీ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఇండియా పాకిస్తాన్‌కు చాలా ఎక్కువగా లొంగిపోయిందనీ, తన అవసరాలకుకూడా సరిగా [illegible] సభ్యులు విమర్శించినట్లు తెలుస్తున్నది.

వాషింగ్టన్ సంభాషణలలో భారత ప్రతినిధివర్గం నాయకుడైన శ్రీ ఎన్.డి. గుల్హాటి ఒడంబడికలోని ప్రధాన అంశాలను సభ్యులకు వివరించారు. ఈ ఒడంబడిక వలన రాజస్థాన్, పంజాబు, జమ్మూ, కాశ్మీరు, హిమాచలప్రదేశ్‌లకు నీటిపారుదల వసతి [illegible] పంజాబు రాజస్థాన్ పరిసరాలు జమ్మూ, కాశ్మీరులకు మూడురెట్లు అధికంగా జలాలు లభిస్తాయని ఆయన హామీనిచ్చారు.

ఈ ఒడంబడికవలన రాజస్థాన్‌కు అదనంగా 35 లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల లభిస్తుందనీ, రాజస్థాన్ కాలువ ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టిఆటంకంకలుగదనీకూడా శ్రీ గుల్హాటి చెప్పినట్లు తెలుస్తుంది.

ఇండియా భరించవలసిన ఖర్చు 83 కోట్ల రూపాయలనీ, యీ ఖర్చు పాకిస్తాన్ ప్రారంభించిన కాలువ త్రవ్వకం పనులకు ఏవిధంగా సంబంధించినది కాదనికూడా ఆయన వివరించారు.

టిబెట్‌పై చైనా-ఇండియాల సంధి

రద్దుచెయ్యాలన్న సూచనకు శ్రీ నెహ్రూ తిరస్కృతి

ఢిల్లీ, నవంబరు 30:— ఇండియా, టిబెట్‌ల వాణిజ్యానికి సంబంధించి 1954 లో ఇండియా, చైనాల మధ్య జరిగిన వాణిజ్యసంధిని రద్దుచెయ్యాలన్న సూచనను భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో తిరస్కరిస్తూ, అటువంటి చర్య తీసుకోవడంవల్ల ప్రయోజనమేదీ వుండబోదన్నారు.

టిబెట్‌లో భారతీయవర్తకులకు చైనీస్ అధికారులు కలిగిస్తున్న ఇబ్బందులదృష్ట్యానే ఆ సంధిని రద్దుచెయ్యాలనే సభ్యులు సూచించగా ఆ ఒడంబడికను రద్దుచేస్తే టిబెట్‌లోని భారత ప్రభుత్వ ప్రతినిధిని, వాణిజ్యప్రతినిధిని ఉపసంహరించుకోవలసివుంటుందని, ఇప్పుడున్న పరిస్థితులలోకూడా అక్కడవున్న మన ప్రతినిధులు అనేకవిధాల ప్రయోజనకరంగా వున్నందున వాణిజ్యసంధి రద్దుచెయ్యడం అభిలషణీయం కాదని కూడ ప్రధాని వక్కాణించారు.

నెహ్రూతో పంజాబ్ సిక్కు శాసనసభ్యుల సమావేశం

ఢిల్లీ, నవంబరు 30 :— పంజాబ్ శాసన సభలోని 5 గురు కాంగ్రెసు సభ్యులు (సిక్కులు) నేడు ప్రధాని నెహ్రూను కలిసి కొన్నారు. వీరిలో మాజీ మంత్రులు శ్రీ హరచరణసింగ్, శ్రీగురు బాచన్‌సింగ్ బాజ్వాలు కూడ ఉన్నారు.

పంజాబీసుబా ఆందోళనను అంతమొందించటానికి చర్యలు గైకొనవలసిందిగా వారుశ్రీ నెహ్రూను కోరారు. పంజాబీసుబా ఆందోళన నియంత శ్రీ ఫతేసింగు డిసెంబరు 18 నుంచి ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించ నుండటం పట్లవారు తమ ఆందోళన వెల్లడించారు.

అకాలీ ఆందోళన మృతప్రాయమైనదే అని ముఖ్యమంత్రి శ్రీకైరాన్ ప్రధాని నెహ్రూకు హామీ ఇచ్చారని తెలుస్తున్నది. శ్రీ ఫతేసింగునిరాహారదీక్ష ఆందోళనకు కొత్తబలం ఇయ్యజాలదని కూడ శ్రీ నెహ్రూకు ఆయన చెప్పారట. సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్ నిన్న శ్రీనెహ్రూతో సత్వవసరంగా సంభాషణలు జరిపారు.

విశాఖపట్టణం, నవంబరు 28:— ఆంధ్రప్రదేశ్ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ల మహాసభ డిసెంబర్ 25,26 తేదీలలో శ్రీ హెచ్. కె. దత్తా అధ్యక్షతన జరపడానికి విశాఖజిల్లా కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ల మేనేజర్లసభ నిర్ణయించింది.

క్రింది ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు : అధ్యక్షుడు శ్రీ వి. వి. రమణమూర్తి, కార్యదర్శి శ్రీ వి. ఎన్. నారాయణ, సహాయ కార్యదర్శులు శ్రీ జి. ఠె. శాస్త్రి, శ్రీ వి. ఎస్. ఆర్. మూర్తి, ట్రెజరర్ శ్రీ వి. నరసింహం.

ఉన్నితన్ కమిటీ సిఫార్సులు

మరికొన్ని వివరాలు

హైదరాబాదు, నవంబరు 30:— రాష్ట్రంలో గెజిటెడ్ సెక్రటరీల సంఖ్య పెంచడం అవసరమని ఉన్నితన్ కమిటీ అభిప్రాయపడింది.

ప్రతి రెండు సంవత్సరాల కొకసారి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు విశ్రాంతి సెలవు యివ్వాలని, సెలవురోజుల్లో ఇంటికి పోయిరావడానికి అయ్యే దారిఖర్చులను ప్రభుత్వం భరించాలని వీరు సూచించారు.

సర్వీస్ కమిషన్ బాధ్యతలను తగ్గించాలి

ఒక్క సెక్రటేరియట్ ఆఫీసుతప్ప మిగిలిన కార్యాలయాలలోని గుమాస్తాలను నియమించే బాధ్యతను సర్వీస్ కమిషన్ నుండి తప్పించాలని ఉన్నితన్ కమిటీ మరొక సిఫారసు చేసింది. ప్రతి జిల్లాలోను ఎక్కడికక్కడ ఉద్యోగులను నియమించుకోవాలని, ఈవిధంగా ప్రభుత్వోద్యోగాలలో నియామకం వికేంద్రీకరించడం అవసర మన్నారు. రివెన్యూబోర్డు ఈ ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించాలని, ఈ పరీక్షలలో నెగ్గినవారిని ఆయా జిల్లా అధికారులు నియమించుకోవచ్చుని సూచన చేశారు.

ఆర్థికాధికారాలను పెంచడం అవసరం

అన్నిరకాల ఆఫీసర్ల ఆర్థికాధికారాలను నాలుగురెట్లు పెంచడం అవసరమని మరొక ముఖ్యమైన సూచనను సంస్కరణల కమిటీ చేసింది. దేశంలో ధరలు పెరిగినందున ఈ అధికారాలను పెంచాలని వీరు సూచించారు. కొన్ని పరిమితులకు లోబడి అన్నిరకాల ఆఫీసర్లు ఈ అధికారాలను వినియోగించుకోడానికి అవకాశం యివ్వాలని నివేదికలో వీరు వివరించారు.

ప్రభుత్వ ముద్రణాలయంలోను, స్టేషనరీ కార్యాలయాలలోను ప్రభుత్వం పనులు త్వరగా సాగడానికి వీలుగా వీరు మరికొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు.

సమన్వయ సంఘం

ప్రభుత్వంయొక్క వివిధశాఖల కార్యక్రమాలను సమన్వయపరచడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని, ఈ సమన్వయసంఘం ప్రతి మూడునెలల కొకసారి సమావేశంకావాలని ఉన్నితన్ కమిటీ సూచించింది. ఈ సమన్వయసంఘానికి ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా ఉండాలి. ఈ విధంగానే ఒకేశాఖకుచెందిన కార్యాలయాలమధ్య సమన్వయసంఘాలను ఏర్పాటుచేయడం అవసరమన్నారు.

శాశ్వత పరిపాలనా సంస్కరణల సంఘం

పరిపాలనాస్థాయిని పెంచడానికి, ఉన్న లోపాలను ఎప్పటికప్పుడు సవరించి ప్రభుత్వానికి సలహా యివ్వడానికి శాశ్వతంగా ఒక పరిపాలనా సంస్కరణల కమిటీని ఏర్పాటుచేయాలని మరొక ప్రధానమైన సూచన చేశారు.

రివెన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఉన్నితన్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిపాలనా సంస్కరణల కమిటీని ఏర్పాటు చేసింది. మొత్తం ఆరుగురు సభ్యులు ఈ కమిటీలో ఉన్నారు. ఇతర సభ్యుల పేర్లివి: శ్రీ యల్. యన్. గుప్త, శ్రీ సి. నరసింహం, శ్రీ బి. జె. నాయుడు, శ్రీ జి. వి. నరసింహారావు, శ్రీ యస్. యాగంటి.

శ్రీ బి. జె. నాయుడు మెజారిటీ సభ్యులు సమర్పించిన నివేదికతో ఏకీభవించలేదు. సెక్రటేరియట్‌తో ప్రభుత్వశాఖల విలీనీకరణం పట్ల, ట్రిబ్యునల్స్ నియామకంపట్ల ఆయన వ్యతిరేకత వెలిబుచ్చారు.

పరిపాలనలో జరిగే ఆలస్యాన్ని తుదముట్టించాలని అంగీకరిస్తూనే వివిధశాఖల కార్యాలయాలకు, సెక్రటేరియట్‌కు తేడా ఉన్నదని, వివిధ శాఖల ప్రతిపాదనలను పరిశీలించి ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పరిపాలన నిర్వహిస్తున్నదీ లేనిదీ పరిశీలించడమే సెక్రటేరియట్ ప్రధాన బాధ్యత అని శ్రీ నాయుడు తన ప్రత్యేక నివేదికలో పేర్కొన్నారు.

బొబ్బిలి, డిసెంబరు 1:— ఎస్. ఎమ్. పి. స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు గీతాజయంతి జరిపారు. ఉదయం గీతాపారాయణ జరిగింది. సాయంత్రం శ్రీ వి. వి. సంగమేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ కె. శివరామశాస్త్రి ప్రసంగించిరి.

NOTIFICATION

కపిలేశ్వరపురం పంచాయతి

కృష్ణాజిల్లా కపిలేశ్వరపురం పంచాయితిలో యీ దిగువ కనుపర్చిన రోడ్ల పనులు మరియు యితర పనులకు సీల్డుచేసిన టెండర్లు ది. 10—12—60 తేది సాయంత్రము 4—0 గంటలకు తీసికొనబడును. వచ్చిన టెండర్లు అదేరోజు 4—30 గంటలకు తెరువబడును. తక్కువ టెండరును ఆమోదించబడును. ఈ దిగువ కనుపర్చిన డిపాజిట్టు చెల్లించవలయును. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగాని, తనచే నియమించబడిన వ్యక్తిచేగాని టెండర్లు పుచ్చుకొనబడును. ఇతర విషయములు ఆఫీసు పనివేళలలో తెలిసికొనవచ్చును.

రోడ్డు వివరము	ఎస్టిమేటు	డిపాజిట్టు
1. గూడెములో పబ్లిక్ పాయిఖానా దొడ్డి కట్టుట —	2,000—00	25—00
2. సుబ్బమ్మగారి బావినుండి పసుపుర పాయిఖానా దొడ్డివరకు రద్దుష్ వేయుట —	250—00	25—00
3. [illegible] నారి యిండ్ల మధ్య సిమెంటు [illegible] వేయుట —	135—00	13—00
4. వనారి బుల్లెమ్మ యింటినుండి మాదిగల శ్మశానం వరకు రద్దుష్ వేయుట.	1820—00	182—00
5. మానేపల్లి సుబ్బయ్యగారి యింటినుండి కాల్వవరకు రద్దుష్ వేయుట —	950—00	95—00
6. తొట్టెంపూడి రాఘవయ్యగారి యింటినుండి కె. నాగయ్యగారి యింటివరకు రద్దుష్ వేయుట —	500—00	50—00
7. కంచర్ల ఆదెయ్య యింటినుండి వసుకూరు వెంకటప్పయ్య యింటివరకు రద్దుష్‌వేయుట	750—00	75—0
	6405—00	640—00

(సం) జి. ఎ. ప్రకాశరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నవంబర్ 25 న ఏలూరులో జరిగిన జిల్లా నృత్య సంగీత సదస్సులో జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ గోకరాజు రంగరాజుగారు అధ్యక్షోపన్యాసం ఇస్తున్నప్పటి చిత్రం. ఆంధ్రప్రభుత్వ సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి రాజ్యం సిన్హానుకూడా చిత్రంలో చూడవచ్చు.

రేడియో

శనివారం, డిసెంబరు 3
శక. 1882 మార్గశిర 12

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 విజయవాడ ఎ వెళ, 7—45 సంగీతశిక్షణ, 8—00 ఆంగ్లములో వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 వాతావరణం. మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము. 1—00 వనితావాణి (విజయవాడనుండి రిలే). 1—30 లలిత సంగీత్ : కె. సరోజినీ. 1—50 తెలుగులో వార్తలు, 2—00 ఒకే సులువు అభిఖా) : ఖయాల్, తుమ్రి. 2—10 ఉర్దూలో వార్తలు. 2—20 బొమ్మరిల్లు (విజయవాడనుండి రిలే). 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు 6—15 'యువవాణి', 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంస్కృతంలో కె వర్ధనావార్య : యోగావిద్యాస్ కా ఆచార్య పతంజలి ప్రసంగము (హిందీ), వార్తవాద్ మిశ్రా. 7—30 విజయవాడ ఎ వెళ, 7—40 ప్రసంగము (ఉర్దూ), 7—50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—15 నై. సత్యనారాయణ : సితార్. 8—40 సంగీతం, 8—45 నేటి ప్రసంగము, 8—55 వివిధ సంగీతం, 9—00 ఆంగ్లములో వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, రామనాథపురం కృష్ణన్ (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వెళ, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వెళ, 2—10 వయొలిన్ : నిలయవిద్వాంసుడు, 2—20 హైదరాబాద్ ఎ వెళ, 3—00 వాతావరణ సూచన, 6—00 హైదరాబాద్ ఎ వెళ, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వెళ, 7—40 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 7—50 హైదరాబాద్ ఎ వెళ, 9—15 విజయవాడ వెళ, 9—30 హైదరాబాద్ ఎ వెళ, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని : శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఎ. వెంకటేశ్వరరావు : వయొలిన్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే), 1—00 'వనితావాణి', 1—30 శాస్త్రీయ సంగీతం, అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 1—50 తెలుగులో వార్తలు, 2—00 పిల్లలకు సంగీత శిక్షణ, 2—20 బొమ్మరిల్లు, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హిందీ సాహిత్య పరిచయము: భావవిలాస్ (దేవకవి రచనలు) ప్రసంగము, డి. రాఘారావు, 7—40 ఫిల్మ్ సంగీతం, 8—00 ఎ. వెంకటేశ్వరరావు : వయొలిన్, 8—40 లలిత సంగీతం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 నాగరిక నాయిక నాటిక, రచన : రజని, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, రామనాథపురంకృష్ణన్ (ఢిల్లీనుండిరిలే) 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 6—55 మంగళగానం, 7—15 తమిళమున వార్తలు, 7—30 పాలఘాట్ సుబ్రహ్మణ్య అయ్యర్, 8—00 మధురగీతం, 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, 3—20 వాద్య సంగీతం, సాయంత్రం 5—15 వాతావరణ సూచన, 5—30 ఎస్. ఎస్. బాలనారాయణమూర్తి, 7—15 తమిళమున వార్తలు, 7—30 పి. ఎల్. సరస్వతీ రావ్, 8—00 ఎ. నారాయణ అయ్యర్ : గోటువాద్యం, 8—40 వాద్య సంగీతం, 8—45 వార్తాగోష్ఠి, 9—00 వేమనూరి కృష్ణమూర్తి, 9—15 మధుర సంగీతం, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, రామనాథపురం కృష్ణన్ (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55 మద్రాస్ ఎ వెళ, 7—00 తెలుగులో వార్తలు, 7—15 'సుప్రభాతమ్', 7—30 మద్రాస్ ఎ వెళ, 8—00 ఆంగ్లమున వార్తలు, మధ్యాహ్నం 1—00 కదంబం, 1—30 ఆంగ్లమున వార్తలు, 1—40 గీతమంజరి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధుర గీతం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లమున వార్తలు, 6—05 మద్రాస్ ఎ వెళ, 6—20 కె. ఎల్. లింగదాసు : వేణువు, 7—00 తెలుగులో వార్తలు 7—15 సంగీతమాల, 8—00 మద్రాస్ ఎ వెళ, 8—30 నాగర్ కోయిల్ ఎస్. గణేశ అయ్యర్, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

కోరిపి దొమ్మీ కేసులో మరి ఇద్దరు అరెస్టు

మహబూబాబాద్, నవంబరు 27:—

మహబూబాబాద్— అగ్రహారపాలెంరోడ్డు మీద కొరివి గ్రామం వద్ద నవంబరు 14రాత్రి జరిగినదొమ్మీ దోపిడీసందర్భంగా ఇంతవరకూ పరారీలో వున్నారని చెప్పబడే బనోరేదేవ్‌జియా, బదావత్ మంజియాలనే వారిద్దరిని లంబాడీలను ఇటీవల పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు. ఇది వరలో ఈకేసుకు సంబంధించి నలుగురిని అరెస్టు చేశారు.

పోలీసు దర్యాప్తు సాగుతున్నది.

కోయంబత్తూరు దొంగనోట్ల కేసు

30 రీముల కాగితం ముద్దాయికి అమ్మినట్లు సాక్ష్యం

మద్రాసు, నవంబరు 30 :—

1959 జనవరిలో కె. ఆర్. ఆంథోనీకి వాటర్ మార్కుగల ''అశోక స్తంభం'' ముద్రగల రీములు అమ్మినట్లు గోదావరి కాగితాల వర్తకుడు శ్రీ పి. యస్. మోడీ కోయంబత్తూరు దొంగనోట్ల కేసులో నిన్న కోర్టులో సాక్ష్యం చెప్పారు.

కాగితం కొనవచ్చునని ముందుగా నమూనాగా చూపించిన ప్రతి కాగితాన్ని కడిచి, గట్టితనాన్ని ఆంథోనీ పరీక్షించాడని సాక్ష్యంలో శ్రీ మోడీ చెప్పారు.

మరునాడు ఆంథోనీ వీటికోసం డబ్బు పంపాడని, ఒక లారీ సర్వీస్ ద్వారా కాగితం ఎర్నాకుళం పంపానని ఈసాక్షి చెప్పారు. తాను ఆంథోనీకి అమ్మిన కాగితాన్ని కోర్టులో సాక్షి గుర్తుపట్టారు.

ఎర్నాకుళంలో కాగితం ముట్టించినట్లు అందినట్లు ఉందని, ఎవరికి పంపానో వారి ఇతర వివరాలు రసీదులో లేవని సాక్షి ప్రాసిక్యూషన్ అంగీకరించారు. ''అశోక స్తంభం'' అంటే అర్థమేమిటో తనకు తెలియదన్నారు. ఆంథోనీ కాగితాన్ని పరీక్షించినపుడు కాగితం కొంటానికి ఇంకొందరు వచ్చినట్లు పరీక్షించారని క్రాస్ ఎగ్జామినేషన్ లో శ్రీ మోడీ తెలియజేశారు.

లారీడ్రైవరు సాక్ష్యం

కోయంబత్తూరులో లారీ డ్రైవరు శ్రీ కె. ఎ. వాహిద్ కోర్టులో సాక్ష్యమిస్తూ 1959 జనవరిలో తురువెంగోడ్‌నుంచి కొంత యంత్రసామాగ్రిని తీసుకు రావటానికి ముద్దాయి పద్మనాభన్‌కు ఒక లారీని, కొంత మంది కూలీలను ఏర్పాటుచేశానని చెప్పారు. లారీ కోయంబత్తూరుకు రాత్రిపూట వచ్చిందన్నారు. ఒక నెల గడిచిన పిమ్మట తిరుచూరునుంచి అనేక (శ్రీ వాహిద్‌వేర) పంపుతున్న పెద్దమొత్తాల కట్టలను తీసుకొవలసిందిగా పద్మనాభన్ తనకు ఫోనుచేశాడని చెప్పారు.

యంత్రసామాగ్రి దేనికో తనకు తెలియదని క్రాస్ పరీక్షలో సాక్షి చెప్పారు.

కోయంబత్తూరు లారీ సర్వీస్‌లో క్లీనరు శ్రీ కె. గోవిందస్వామి నిన్న కోర్టులో సాక్ష్యమిస్తూ 1959 జనవరి 25 న శ్రీ వాహిద్ ఒకరికి ఏర్పాటుచేసిన లారీలో తాను పనిచేశానన్నారు. పుల్లికార్ మిల్లుల ఆవరణలోకి లారీ వెళ్ళి ఒక బంగళా దగ్గర ఆగిందనీ, అతనిని అతని అనుచరులను వెంగా కూలీలను ''టీ'' తాగి రమ్మని పంపారనీ, వారు తిరిగి వచ్చేసరికి లారీ పక్క ఒక యంత్రం ఉందని అరవ ముద్దాయి పెరియసామి అక్కడ ఉన్నాడనీ, యంత్రాన్ని లారీలోకి ఎక్కించుకొని తిరువెంగోడ్‌కు రాత్రిపూట వెళ్ళామనీ సాక్ష్యంలో చెప్పారు. యంత్రాన్ని జనార్దన మిల్లుల అతిథి గృహం వద్దకు తీసుకు వెళ్ళామనీ, మున్సిపాలిటీ ఉప్పలో, పద్మనాభన్, పెరియసామి వారిద్దరు వచ్చారని చెప్పారు. ముందు దర్వాజా తలుపుల్ని వెడల్పు చేసిన పిమ్మట యంత్రం లోపలికి వెళ్ళించారు.

ఆనాటి రాత్రి లారీ నడిపిన డ్రైవరు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో తెలియదని క్రాస్ పరీక్షలో క్లీనరు శ్రీ గోవిందస్వామి చెప్పారు.

పిటిషన్ కొట్టివేత

టాక్సీడ్రైవరును విచారించ కూడదని ముద్దాయి తరపున దాఖలుచేసిన పిటిషన్‌ను మేజిస్ట్రేట్ మొన్నటి సోమవారం కొట్టివేశారు. అదనంగా సాక్షుల జాబితాను ప్రాసిక్యూషన్ దాఖలుచేస్తే చట్టవిరుద్ధం కాదని తీర్పు చెప్పారు.

టాక్సీడ్రైవరు శ్రీ పద్మనాభన్ సాక్ష్యం చెపుతూ 1958 మే నెలలో ఆంథోనీ, కె. ఎ. ఆహమ్మద్, శ్రీ కె. యస్. వి. మణి, శ్రీ అయ్యర్, వీరిని కొట్టాయంనుంచి కోయంబత్తూరుకు తన ''టాక్సీ'' లో తీసుకు వెళ్ళారన్నారు. ఒక నెలతరువాత ఆంథోనీ, శ్రీ మణి, శ్రీ కురియకోస్, ఆండనా ఇప్పు ఒక వ్యక్తిని తన టాక్సీలోనే ఎర్నాకుళంనుంచి కోయంబత్తూరుకు తీసుకు వెళ్ళానన్నారు.

బొంబాయిలో బ్యాంకులు చేసే వ్యాపారస్థుడు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకి క్యాషియర్ మొన్న సోమవారం కోర్టులో సాక్ష్యమిచ్చారు.

వ్యవసాయ కళాశాలలో సాంస్కృతిక ఉత్సవాలు

బాపట్ల, నవంబరు 27:—

బాపట్ల వ్యవసాయ కళాశాలలో సాంస్కృతిక వారోత్సవాలు జరిగినవి. వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రారంభించారు. విద్యార్థి సంఘంవారు, విద్యార్థి పూజారు గర సింహారెడ్డి రచించిన పంచరత్నాలతో మంత్రి గారికి స్వాగతమిచ్చారు. మంత్రిగారు, కళాశాల కృషినుకు అలంకరించిన పిమ్మట, అందు ప్రదర్శించు అత్యుత్తమమైనవాటికి బహుమతులు సమర్పించిరి. ఆది పాండురంగారావు అను రెండవ సంవత్సరపు విద్యార్థి కృతతో చెప్పిన పిమ్మట.

ఉమ్మం సీతారామమూర్తిగారు, కూచిభొట్ల ప్రభాకరశాస్త్రిగారు, రాయప్రోలు సుబ్బారావు రావుశాస్త్రిగారు, జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు సారస్వతముపై ముచ్చటించిరి. శ్రీ గుర్రం మల్లయ్య గారు చిత్రకళనుగూర్చి, నటరాజ రామకృష్ణగారు నాట్యమునుగూర్చి ముచ్చటించిరి. శ్రీ ఆచంట జానకిరామ్ సంపుర్ణ విలువలగూర్చి, శ్రీ బి. ఓ. నరసింహారావు పిల్లల మనస్తత్వాన్నిగూర్చి ఆధిభాషించారు.

శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ కళాశాల నాన సమాజమునకు ప్రారంభోత్సవం జరిపి, కర్ణాటకసంగీతకచేరీ చేసిరి. శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు గారు వాయులీనం, మహాదేవు రాధాకృష్ణరాజుగారు మృదంగం వాయించారు.

ఆఖరురోజున వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి. వి. రెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ రామయ్య బహుమతులు పంచారు.

ఢిల్లీ, నవంబరు 30 :—

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమురార్జీదేశాయ్ ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇండియా—పాకిస్తాన్ ఆర్థిక సంభాషణల ఫలితాలను గురించి లోక్ సభలో ఒక ప్రకటనచేయ వచ్చునని తెలుస్తున్నది. (ప్ర. వి)

శ్రీకాకుళం కోపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు ఆధ్వర్యమున జరిగిన 'సహకార సప్తాహం'లో బ్యాంకు ఉద్యోగులు శ్రీ తిమ్మరాజు వెంకటసుబ్బారావుగారిచే రచింపబడిన ప్లానింగు నృత్యనాటిక 'సహకారం' ప్రదర్శించారు. మధ్య కూర్చున్నవారు శ్రీ శివరావు

జనరల్ రెవెన్యూకు రైల్వేల చెల్లింపులు

నూటికి 4¼ శాతం వరకుపెంచాలని

పార్లమెంటు రైల్వే కన్వెన్షన్‌సంఘం సిఫారసు

ఢిల్లీ, నవంబర్ 30:—

జనరల్ రెవెన్యూకు రైల్వేలు ఇచ్చేడివిడెండ్ రేటును 1961నుంచి ఐదు సంవత్సరాలవరకు 4శాతంనుంచి నాలుగుంపాతిక శాతానికి పెంచాలని పార్లమెంటు రైల్వే కన్వెన్షన్ సంఘం సిఫారసు చేసింది.

ఈ సంఘం నివేదిక నేడు పార్లమెంటుకు సమర్పించారు.

రైల్వే టికెట్లపై వున్నారు టికెట్ల రేటుతో కలిపివేయాలని రైల్వేశాఖ చేసిన ప్రతిపాదనను ఈ సంఘం ఆమోదించింది. ఈ పన్నుక్రింద రైల్వేలు తృతీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వానికి రు 12.50 కోట్లు చెల్లించాలని ఈ సంఘం సిఫారసు చేసింది.

అరుగుదల భర్తీ రిజర్వునిధికి రైల్వేలు తృతీయ ప్రణాళికా కాలంలో మొత్తం రు 300 కోట్లు గాని, సాధ్యమైతే అంతకు ఎక్కువగా గాని ఉంచాలనికూడా ఈ సంఘం సిఫారసు చేసింది.

రైల్వేవ్యయాన్ని ఆయా శాఖలమధ్య ప్రస్తుత ముస్న నిష్పత్తిలోనే ఉంచటానికి ఈ సంఘం అంగీకరించింది.

> 4 ఏళ్ళుగా పెన్షన్ మంజూరు కాని ఉపాధ్యాయుడు!
>
> శ్రీకాకుళం, నవంబర్ 30—
>
> ప్రభుత్వ ఎలిమెంటరీ ఉపాధ్యాయుడుగాపనిచేసి షుమారు నాలుగుసంవత్సరాల క్రిందట రిటైరు అయినప్పటికీ, ఒక మాజీ ఉపాధ్యాయునికి రావలసిన పెన్షన్ నేటికీ మంజూరు కాలేదని, రు. 10.లు చొప్పున మాత్రమే యిస్తున్నట్లు తెలియజేయబడింది.

డిటెన్షన్ చట్టంపై లా కమిషన్ సలహా

తీసుకోవలసిందిగా నెహ్రూకు ప్రతిపక్ష సభ్యుల సూచన

ఢిల్లీ, నవంబరు 30:—

డిటెన్షన్ చట్టం అంశాలపై, ముఖ్యంగా పౌర స్వేచ్ఛలను నిర్లక్ష్యం చేసేటంతగా పరిపాలనా యంత్రాంగానికి ఈ చట్టం ఇస్తున్న అధికారాలపై లా కమిషన్ సలహా తీసుకోవాలని అపోజిషన్, మరి నలుగురు ప్రతిపక్ష సభ్యులు శ్రీ నెహ్రూకు సూచించారు.

డిటెన్షన్ చట్టాన్ని మూడు సంవత్సరాల వరకు పొడిగించ గోరుతున్న బిల్లును లోక్‌సభ ఈవారంలో చర్చించవలసి ఉన్నది.

శ్రీ నెహ్రూకు ఈ సూచన చేస్తూ వ్రాసిన లేఖపై సంతకాలు చేసిన మిగిలిన నలుగురు సభ్యులు శ్రీయుతులు అశోక్ మెహతా, ఎం. ఆర్. మసాని, ఆర్. కె. ఖదిల్‌కర్, ఎ. బి. వాజపేయి.

ఇండియాకు ప్రపంచ విజ్ఞాన సమితిసాయం

సముద్రశాస్త్ర పరిశోధనల విషయంలో

బొంబాయి, నవంబరు 30:—

ఇటీవల పారిస్‌లో జరిగిన ప్రపంచ విజ్ఞాన సమితి భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఇవాళ శాంతాక్రజ్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, సముద్రశాస్త్ర పరిశోధనలు హిందూ మహా సముద్రంలో జరిపేటందుకుగాను ఈసంస్థ ఆర్థికసహాయం చేస్తానని మాట ఇచ్చినట్లు తెలియజేశారు.

ఎదురు మొండి అడవి భూములు చీఫ్ కన్సర్వేటర్ పరిశీలన

అవనిగడ్డ, నవంబరు 28:—

ఎదురుమొండి రిజర్వుడు అడవిభూములను వ్యవసాయమునకు యోగ్యమైనవని స్థానికులు ప్రజలకు భూములను యిప్పించి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడాలని పెద్దలు కోరుచున్నారు. శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని పరిశీలించుటకు చీఫ్ కన్సర్వేటర్ శ్రీ కరియప్ప, జిల్లాకలెక్టర్ శ్రీ గోపాలయ్య, జిల్లా ఫారెస్టు ఆఫీసరు శ్రీ రమణ, పార్లమెంటు సభ్యులు శ్రీ కృష్ణారావుగార్లు కలసి ఎదురుమొండి రిజర్వు ఫారెస్టు భూములను చూచారు. ఎదురుమొండి ప్రాజెక్టు స్థితిని గురించి యిన్వెస్టిగేషను యింజనీరు శ్రీ రఘుపతి రావునాయుడు పై అధికార్లకు వివరించి చెప్పినారు.

పొన్నూరు హోమియో పరిషత్తు

పొన్నూరు, నవంబరు 28:—

పొన్నూరు హోమియోపరిషత్తు వారి ఆధ్వర్యాన స్థానిక సంస్కృత కళాశాల ఆవరణలో ఒక సమావేశం జరిగింది. శ్రీ గొల్లపూడి గోపాల కృష్ణమూర్తి గారు అధ్యక్షత వహించారు.

డాక్టర్ డి. ఎ. యం. ఆచార్య కోస్తాంధ్ర విజ్ఞాన వ్యాపారములు వ్యాధులను గూర్చి సవిస్తరంగా ఉపన్యసించారు.

హోమియోపతిషత్తువారు ప్రతివారం ఒక సమావేశం జరిపి సభ్యులకు వివిధ వ్యాధులను గూర్చి ఉపన్యసించుటకును హోమియో మందులను వాడి వ్యాధులను పోగొట్టు సత్ఫలితాలను చేయుటకు ఒకతీర్మానాన్ని ఆమోదించారు. డాక్టర్ పిసపాటి గోపాలరావు (బాచిలర్ ఆఫ్ హోమియో) వందన సమర్పణ చేశారు. (ప్ర. వి)

ప్రదేశ్ ఎన్నికల సంఘ సమావేశం

ముఖ్యమంత్రి కార్యాలయంలో నేడే

హైదరాబాదు, నవంబరు 29:—

ప్రదేశ్ ఎన్నికల సంఘం రేపు ఇక్కడ ముఖ్యమంత్రి కార్యాలయంలో సమావేశం కాబోతున్నది. ప్రజారోగ్య వైద్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు కోరికపైన ఈ సమావేశం జరుగుతున్నది.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం శ్రీ పి. సూర్యచంద్రరావును శాసనమండలి ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా ఏకగ్రీవంగా నిర్ణయించగా కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు శ్రీ అబూ యూసఫ్ పేరును సిఫారసు చేసిన విషయాన్ని ఈ సందర్భాన స్మాపకం చేయవలసి వున్నది.

శ్రీ అబుయూసఫ్, శ్రీ సూర్యచంద్రరావు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థిత్వ పత్రాల ఉపసంహరణకు డిసెంబరు 3 కట్టకడపటి తేదీ.

చివరక్షణంలో విజ్ఞప్తివల్ల ప్రస్తుత పరిస్థితి తలక్రిందులు కావచ్చునని, శ్రీ సూర్యచంద్రరావును బలపరుస్తున్నవారు ఇప్పటికీ నమ్ముతున్నారు.

అంతర్విశ్వవిద్యాలయ రేడియో నాటకపోటీ ఫలితాలు

అల్లూరి సీతారామరాజు నాటకానికి ప్రథమ బహుమతి

హైదరాబాదు, నవంబరు 30 :—

ఆకాశవాణి నిర్వహించిన అంతర్విశ్వవిద్యాలయ రేడియో నాటక పోటీలో తెలుగునాటకాలలో బహుమతులు పొందిన నాటకాలు పేర్లు ప్రకటించారు. హైదరాబాదులోని సాయం కళాశాల (ఉస్మానియా విశ్వవిద్యాలయం) తాలూకు శ్రీ డి. ప్రభాకరరావు, శ్రీ యస్. వెంకటేశ్వరరావులు రచించిన ''అల్లూరి సీతారామరాజు'' నాటకానికి, ప్రథమ బహుమతి, వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయం తాలూకు శ్రీ కె. మనస్విమల ప్రసాదరావు రచించిన ''ఆంధ్రశ్రీ'' నాటకానికి ప్రోత్సాహకబహుమతులు వచ్చాయి.

సాలార్‌జంగ్ మ్యూజియంకు భవనం

త్వరలో కట్టడంపని ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 30 :—

సాలార్‌జంగు మ్యూజియమ్ పెట్టడానికిగాను మూసీనదీ తీరాన ముప్పై లక్షల రూపాయల ఖర్చుతో ఒక సువిశాల భవనాన్ని నిర్మించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ కాశిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా నేడు శాసనసభలో విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. పట్టాభిరామారావు పై విషయాన్ని వివరిస్తూ ఈ రు 30 లక్షలలో రాష్ట్ర ప్రభుత్వం ఐదుమ లక్షల రూపాయలు భరించ అంగీకరించినట్లు చెప్పారు. త్వరలోనే కట్టడం పని ప్రారంభం కాగలదన్నారు.

ఇంటూరు పంచాయితీ భవన ప్రారంభోత్సవం

(మన విలేఖరి)

తెనాలి, నవంబరు 24:—

తెనాలి తాలూకా ఇంటూరు గ్రామ పంచాయితీ నూతన కార్యాలయ భవనానికి జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ నేమూరి నాగేశ్వరరావుగారు 21వ తేదీ ప్రారంభోత్సవం జరిపారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మండవ వెంకటేశ్వరరావు గారధ్యక్షత వహించారు. శ్రీ ఆలపాటి కోటేశ్వరరావు బాటియలతోనాన్ని ఎగురవేశారు.

పంచాయితీ అధ్యక్షులు శ్రీ ఆళ్ళ సాంబిరెడ్డి గారు, శ్రీ నాగేశ్వరరావు, వెంకట్రామయ్య, ఆలపాటి వెంకట్రామయ్య, లోకల్ అప్పుసిస్టెంట్ కిడిపి యస్ ఇన్‌స్పెక్టరుగారిపైన టి. రంగారెడ్డి గార్లకు స్వాగతపత్రాలను సమర్పించారు.

తెనాలి పురపాలక సంఘాధ్యక్షులు, కౌన్సిలు సభ్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు కీలక గ్రామ పశుపోషణ ఉపకేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ రంగారెడ్డిగారు కూడా ఉపన్యసించిన అనంతరం, పంచాయితీ అధ్యక్షులు శ్రీ సాంబిరెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఢిల్లీ, నవంబరు 30:—

కొత్తగా ప్రవేశపెట్టబడిన సుంకిని వసూలుకై ఓటింగును ఉప సంహరించు చేయాలంటే యిచ్చిన లను కేంద్ర ప్రభుత్వం పునరాలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌లోచేర్చరాదు

భారత ప్రభుత్వ నిర్ణయంపట్ల పశ్చిమ బెంగాల్ శాసనసభ్యుల తీవ్ర విమర్శలు

కలకత్తా, నవంబర్, 29—

బెరుబారి యూనియన్ ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగంగా వుండాలని పునరుద్ఘాటిస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని పశ్చిమ బెంగాల్ శాసనసభ ప్రత్యేక సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

రెండున్నర గంటలసేపు జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి డాక్టర్ రాయ్ యిలా అన్నారు :

''ఈ బిల్లును చర్చించే అవకాశం మనకు (పశ్చిమ బెంగాల్ శాసనసభ) లభించివుంటే బాగుండేది. బెరుబారిని వదులుకోవడం మాకు యిష్టంలేదని చెశానికి, ప్రపంచానికి చాటిచెప్పే హక్కు మనకు వున్నది. తూర్పు పాకిస్తాన్ నిర్వాసితులు వేలాదిమంది బెరుబారి ప్రాంతంలో నివాసం ఏర్పరచుకున్నారు. ఆ ప్రాంతపు అభివృద్ధికై ఎంతోడబ్బు వెచ్చించాము. రాష్ట్రంలోని యీభాగాన్ని యిప్పుడు శాసనసభ అమోదంలేకుండా యిచ్చివేస్తామనడం సహించరానిది. 1958 సెప్టెంబరులో జరిగిన నెహ్రూ—నూన్ ఒడంబడికలో ఈ ప్రాంతం చేర్చబడింది కూడా. ఈప్రాంతం లోగడ ఎప్పుడూ వివాదగ్రస్తం కాలేదు.''.

ఈ విషయముపై రెఫరెండం జరపాలనీ, యీ సమస్యను సుప్రీంకోర్టుకు అప్పజెప్పాలనీ, ప్రతిపక్షాలు ప్రతిపాదించిన 5 సవరణలను అంతకుముందే శాసనసభ త్రోసిపుచ్చింది.

ప్రజల కోరికలను నిర్లక్ష్యంచేసి, బెరుబారిని పాకిస్తాన్‌లో చేర్చాలని ప్రధాని నెహ్రూ పట్టుబడుతూ ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారనీ, జాతీయ శ్రేయస్సును కాలదన్ని వ్యక్తిగత ప్రతిష్ఠకు అయన ప్రాధాన్య మిస్తున్నారని పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శించారు. నేటి సమావేశంలో అత్యధిక విమర్శలకు గురిఅయింది శ్రీ నెహ్రూయే.

నేడు శాసనసభలో జరిగిన చర్చల సమాచారాన్ని యథాతథంగా పార్లమెంటుకూ, ప్రధాని నెహ్రూకూ పంపాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు (కమ్యూనిస్టు) సూచించారు.

ఈ యిష్టం వచ్చినట్లు బహూకరించు కొనేందుకు బెరుబారి ప్రధాని నెహ్రూ స్వంత ఆస్తికాదని శ్రీ బాసు అన్నారు. పిత్రార్జిత మైన ఆస్తియైనంత దుబారాచేసే దివాళాకోరు వంశోద్ధారకునివలె శ్రీ నెహ్రూ ప్రవర్తిస్తున్నారని ఆర్. ఎస్. పి. సభ్యుడు శ్రీ జతిన్ చక్రవర్తి అన్నారు. ప్రజల అభిప్రాయాలను పెడచెవినపెట్టి భారత ప్రభుత్వం తన యిష్ట ప్రకారం పాకిస్తాన్‌కు బెరుబారిని యివ్వడం అంటూ వస్తే, నియోజకవర్గాలలో తీర్మానంలో ఖండించాలేననీ, అట్టి పరిస్థితి వస్తే శాసనసభ సభ్యులంతా రాజీనామాచేసి ఆందోళన సాగించాలని కూడా అయన సూచించారు.

బెరుబారి సమస్యపై మంత్రివర్గం రాజీనామా యివ్వాలని పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ దినేష్ గుప్తా కోరారు.

> ## ఆకాశరామన్న ఉత్తరాలు
>
> న్యూఢిల్లీ, నవంబరు 30 :—
>
> పేరు బయటపెట్టకుండా ప్రజలనుంచి వచ్చే ఆకాశరామన్న ఉత్తరాలను ప్రభుత్వం సాధారణంగా బుట్టదాఖలు చెయ్యదనీ, వాటిలో నిర్దిష్టమైన ఆరోపణలు ఏమైనా పేర్కొనబడివుంటే ప్రభుత్వం వాటిని తప్పనిసరిగా పరిశీలిస్తుందనీ, ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో వివరించారు.
>
> వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాలలో ప్రస్తుతం యిటువంటి ఉత్తరాలు అనేకం గుట్టలు గుట్టలుగా పడివున్నాయట.
>
> శ్రీ జయపాల్‌సింగు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆకాశరామన్న ఉత్తరాలకు సంబంధించి, ప్రత్యేకమయినవిధంగా ఏమీ లేవనీ, వాటిలో స్పష్టమైన ఆరోపణలు ఉంటే ప్రభుత్వం పరిశీలిస్తుందనీ, లేకపోతే వాటిని మూల పారవేస్తుందనీ, శ్రీ నెహ్రూ అన్నారు.

లక్నో యూనివర్శిటీ వద్ద నినాదాలు

విద్యార్థుల అలజడి

లక్నో, నవంబర్ 29:—

లక్నో యూనివర్శిటీ విద్యార్థులు నేడు యూనివర్శిటీ ఆవరణలో పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ గోలెంత అల్లరి చేశారు.

నిన్నటిదినం జరిగిన అల్లర్లను పురస్కరించుకొని యూనివర్శిటీ నేడు మూసివేయబడింది. రేపుకూడ యూనివర్శిటీని తెరవరు.

యూనివర్శిటీ రిజిస్ట్రారు ఈ విషయాన్ని గూర్చి నేడు ఒక పత్రికా ప్రకటన చేస్తూ—విద్యార్థులు వైస్‌ఛాన్సలర్‌ను, యూనివర్శిటీ అధికారులను నిందిస్తూ అసభ్యకరమైన నినాదాలు చేసినట్లు పేర్కొన్నారు.

చైనా దురాక్రమణ: ప్రజాస్వామికపార్టీల కర్తవ్యం

శ్రీయర్రమిల్లి నరసింహారావు సూచన

తణుకు, నవంబరు 28: —

''భారత చైనా సరిహద్దు సమస్య నానాటికి తీవ్రతరూపం దాలుస్తున్నది. పంచశీల సూత్రాలకు అనుగుణ్యంగా సహజీవన సిద్ధాంతాలపట్ల విశ్వాసంగల మన ప్రభుత్వం శాంతియుత సంప్రదింపులద్వారా ఈ సమస్య సాధనకు ప్రయత్నిస్తూనే వుంది. కాని ఇటీవల మరల దేశ సరిహద్దులలో చైనా సృష్టించిన నూతన సమస్యలు పరిస్థితులను క్లిష్టతరం చేస్తున్నాయి. 12,000 చ. మై. ఆక్రమించు కొనుటతో తృప్తిపడక అనేక దురదృష్టకర సంఘటనలు జరుపుతూ, విమాన వర్గాలలోకనుకు పూనుకొంటున్న చైనా దురాక్రమణ వైఖరిని సామ్రాజ్య విస్తరణ వాంఛను గురించి ప్రజలలో కలుగుచున్న ఆందోళనకు తగిన విధంగా వాస్తవ పరిస్థితులను ప్రచారం చేయవలసిన బాధ్యత దేశంలోని ప్రజాస్వామిక పార్టీలపైన ఉన్నది. నేడు కమ్యూనిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో చైనా ప్రమాదాన్ని గురించి మరుగుపెట్టడం జరుగుతున్నది. పార్లమెంటులో ప్రధాని నెహ్రూ దేశం తీవ్ర పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరిస్తూనే ఉన్నారు. దేశంలోని ప్రజాసీకాన్ని అప్రమత్తుల్ని చేయవలసిన వ్యక్తులు, పార్టీలు ప్రచారాన్ని అరికట్టాలి. పశ్చిమప్రాంతాన్ని ఆక్రమించి దీర్ఘకాలిక ప్రమేయం కాకుండ నిర్మాణాత్మకంగా ఈ సమస్య యీలాగే ఉంటే అప్పుడు ప్రచారం దేశంలో జరుగుతున్నది. కాని టిబెట్ స్వాతంత్ర్య ఆపహరణకు ముందే భారత సరిహద్దులపైన్ చైనా దురాక్రమణ జరిగిన సంగతి అందరికీ తెలిసిందే! ఇటువంటి అనేక విషయాలు పత్రికలద్వారాను బహిరంగ సభల ద్వారాను ప్రజలకు తెలియ చేయాలి'' అని పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ యర్రమిల్లి నరసింహారావు సూచిస్తున్నారు. ఈకర్తవ్య నిర్వహణలో పార్టీ రాజకీయాలకుగాని ముఠాతత్వంగాని ఏ నిమిత్తం దేశాన్ని ముందుకు తీసుకొని పోవాలి. సరిహద్దు ఏమరుపాటు నిస్పృహత మూల జాతీయ సార్వభౌమత్వానికి విఘాతం. ప్రజాస్వామిక పార్టీలు ఐక్యతతోను విడివిడిగాను కూడా సమస్యను ప్రజలలోనికి తీసుకొని పోవాలి. ఈపుంచవచ్చును రాష్ట్ర కాంగ్రెస్, ప్రజాసోషలిస్టుపార్టీ, స్వతంత్ర పార్టీ ప్రజాపార్టీ అధ్యక్షులు ఐక్యతతో కృషి చేయవలసివుంది'' అని కూడా శ్రీ నరసింహారావు విజ్ఞప్తి చేస్తున్నారు.

బాగ్దాద్, నవంబరు 30 :—

అమెరికా పురావస్తు శాస్త్రజ్ఞులు అద్భుత పరిశోధన జరిపారనీ, నాలుగువేల ఏళ్ళ నాటి ఎముకల ప్రాకారాలను వారు దక్షిణ ఇరాక్‌లో కనుగొన్నారనీ చేటితరాతి ఇక్కడ వెలువడిన అధికార ప్రకటనలో తెలియజేస్తున్నది. ప్రాచీన కాలంలో సుమేర్, బాబిలోనియాలు వున్నచోట ఇవి దొరికినవి.

ఒరిస్సా సరిహద్దుల రైతుల ఇబ్బందులు

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిహామీ

టెక్కలి, నవంబరు 29 :—

ఒరిస్సా సరిహద్దునగల శ్రీకాకుళం జిల్లా గ్రామాలలో పండిన పంటను ఆంధ్రప్రాంతమునకు తీసే రైతులు తమ తమ గ్రామాలకు తరలించుకు పోవునప్పుడు అక్కడ పుద్యోగులవల్ల అనేక యిబ్బందులు కలుగుతున్నవని మలియపుట్టి గ్రామంలోని రైతులు ఆంధ్రప్రదేశ్ ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారికి విజ్ఞప్తి చేశారు.

మంత్రి ఈ సమస్యను త్వరలో ఒరిస్సా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సంప్రదించగలమనీ, అప్పుడూ పరిష్కారం కానట్లయితే, కేంద్ర ప్రభుత్వం కల్పించుకునేట్లు కోరగలమనీ అన్నారు.

మంత్రి శ్రీకాకుళంజిల్లాలో పర్యటిస్తూ, ఇక్కడకు వచ్చారు. టెక్కలి జ్లాకు పనిని ప్రారంభించారు.

శ్రీ బొండి కూర్మన్న (జిల్లా పరిషత్ అధ్యక్షులు), జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లుకలాపు లక్ష్మణదాసు, సబ్‌కలెక్టరు శ్రీ వి. నారాయణ రావుగార్లు సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ రొక్కం రామమూర్తి నాయుడు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు ఆర్. చంద్రయ్య, జి. నీల కంఠం పట్నాయక్ గార్లు ప్రసంగించారు.

మంత్రి పోలాకిలో యువకసంఘం గోష్ఠిలో ప్రసంగించి, సహకారకేంద్రం ప్రారంభించారు.

మంత్రి పాతపట్నం వెళ్ళారు.

సహకార సంఘ ఎన్నికలు

గూడెంమాధవరం, నవంబరు 26 :—

విజయవాడ తాలూకా గూడెంమాధవరం గ్రామ సహకార పరపతి సంఘమునకు కార్యవర్గపు ఎన్నికలు జరిగినవి. బొడేపూడి సీతారామయ్య అధ్యక్షులుగాను, పోటంపల్లి నారాయణ కార్యదర్శిగాను, వేమవరపు పాపయ్య, గద్దె రామయ్య, వేమవరపు సుబ్బయ్య, సభ్యులుగాను ఎన్నికైరి. ఈ ఎన్నికలు విజయవాడ కోఆపరేటివ్ బ్యాంక్ ఉపాధ్యక్షులైన శ్రీ పెద్దిరెడ్డి వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగినవి.

తెనాలి, నవంబరు 28 :—

ఆఫీసర్ పదవికి శ్రీ యడ్లపల్లి శ్రీరాములుగారి అంగీకరించడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం సభ్యులు శ్రీ ఆలపాటి ఆంజనేయులుగారు సంతాపం ప్రకటించారు.

వినయాశ్రమమునుండి శ్రీ తుమ్మల బసవయ్య శ్రీరాములు పొందిన మరణానికి తమ గాఢ సంతాపం తెలియజేశారు.

కలిదిండి మండల కాంగ్రెసు తీర్మానాలు

కలిదిండి, నవంబరు 28 :—

కలిదిండి మండల కాంగ్రెసు ఇటీవల శ్రీ పెంటా సుబ్బయ్య అధ్యక్షతన సమావేశమై పెదలంకపురం మండి కుమిటివరకు ఎడిమనాయి కొత్తకోట చానల్ పరిమిత్తం కొరుకున్నారు. పెద్దలంక చానల్ పనులన్ని మాడగా రోడ్డును నిర్మించవలెనని సమితి వారిని కోరారు. శ్రీ నందిపర్తి మంత్రి వర్గం బంజరు భూములను పేదవారికి పట్టాలు ఇవ్వడాన్ని ఈ సభవారు అభినందించారు.

తెనాలి అర్బన్‌బ్యాంకు ఎన్నికలు

తెనాలి, నవంబరు 28 :—

తెనాలి పట్టణ అర్బన్ బ్యాంకు భవనములో నిన్న గెడ్డం వెంకయ్యగారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశము జరిగినది. ఈ క్రిందివారు డైరెక్టర్లుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు గెడ్డం వెంకటేశ్వర్లు, ముద్దన వెంకట శివరాములు, పంతకాపూడి నిర్మలయ్య, శిఖా సుబ్బయ్య, ముప్పాళ్ళ ఆదినారాయణ, పెద్ది కృష్ణదాసు, వారణపూడి వీరరాఘవులుగారలు.

శ్రీ నీలం రాఘవయ్యను గుంటూరు జిల్లాకు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు, శ్రీ వెంకటరావు సుబ్బారావును రాజమండ్రి కోఆపరేటివ్ యూనియన్‌కు, శ్రీ బొడ్డపాటి సుబ్బారావును గుంటూరు మార్కెటింగు సొసైటీకి బ్యాంకి తరపున ప్రతినిధులుగా ఎన్నుకొనిరి.

మైసూర్ కాంగ్రెసులో ప్రతిష్ఠంభన

వివాదాలు త్వరలో అంతరించగలవని శ్రీ నిజలింగప్ప ఆశాభావం

(మన విలేఖరి)

బెంగుళూరు, నవంబరు 30 :—

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్నటిదినం యిక్కడ సమావేశమై, ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి తన పదవికి రాజీనామా యివ్వాలనీ, లేదా శాసనసభా విశ్వాసాన్ని కోరాలనీ, లోగడ ఆమోదించిన తీర్మానం అనంతరం రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితిని గూర్చి సుదీర్ఘంగా చర్చించింది.

పార్టీ శ్రేయస్సు దృష్ట్యా ప్రస్తుత ప్రతిష్ఠంభనను తొలగించడానికి తీసుకోవలసిన చర్యలకు సంబంధించి, సభ్యులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించినట్లు భావించబడుతున్నది.

అయితే, పార్టీలో చీలికకు సంబంధించి కార్యవర్గం నిర్దిష్టమైన నిర్ణయాన్ని చేసినట్లు కనబడదు. కార్యవర్గం తిరిగి రేపు సమావేశమవుతున్నది. ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్పఆధీనంలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనతో జరిగిపిన్న చర్చల వివరాలు తదితర పరిణామాలను గూర్చి నేటి సమావేశంలో సభ్యులకు వివరించి చెప్పారు.

నూనె కమీషన్ వ్యవహారాలకు సంబంధించి, శ్రీ నిజలింగప్ప డిసెంబరు 2 వ తేదీన ఢిల్లీ వెళ్ళనున్నారనీ, ప్రదేశ్ కాంగ్రెసు వివాదాన్ని గూర్చి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కోరినప్రకారం అధిష్ఠానవర్గం వారితో తిరిగి చర్చలు జరుపడానికి ఆ సందర్భాన్ని ఆయన వినియోగించుకోవచ్చుననీ తెలుస్తున్నది.

శ్రీ బి. డి. జెట్టి డిసెంబరు 8 వ తేదీన ఢిల్లీ వెళతారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, శ్రీ నిజలింగప్ప ఇలా అన్నారు :

''ప్రదేశ్ కాంగ్రెసులో ప్రస్తుతం ఏర్పడిన ప్రతిష్ఠంభనను గూర్చి కాంగ్రెస్ అధ్యక్షుడు అధిష్ఠాన వర్గంవారు ఆందోళన వెల్లడిస్తున్నారు. సమస్య త్వరలో పరిష్కారం కావాలని కోరుతున్నారు. పార్టీ శ్రేయస్సుదృష్ట్యా, త్వరలో ఒకపరిష్కారం జరుగగలదని,నేనువిశ్వసిస్తున్నాను.'' ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఇటీవల ఆమోదించిన తీర్మానానికి సంబంధించినది అందినట్లు తప్ప హైకమాండునుండి మరే విధమయిన ఇతర వర్తమానం తనకురాలేదని శ్రీ నిజలింగప్ప అన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

బెంగుళూరు, నవంబరు30:—

మైసూర్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని విభేదాలవిషయమై, కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో చర్చలు జరిపేందుకే నిమిత్తం మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప ఢిల్లీ వెళ్ళనున్నారు.

శ్రీ నిజలింగప్ప డిసెంబరు 2 వ తేదీన బయలుదేరుతారు. శ్రీ జట్టి డిసెంబరు 4 వ తేదీకి ఢిల్లీకిలో ఉంటారని తెలుస్తున్నది.

బెంగుళూరు రెండు హత్యల కేసు

విచారణకు సెషన్సుకు నివేదన

బెంగుళూరు, నవంబరు 30:—

బెంగుళూరు రెండు హత్యల కేసులో నలుగురు వ్యక్తులపైన సిటీ మేజిస్ట్రేట్ నిన్న నేరాలను రూపొందించారు. ఈ నలుగురిలో ముప్పది అయిదు సంవత్సరాల వయస్సుగల ఒక యువతికూడా కలదు.

ఈ రెండు హత్యలకు పోలీసులు ప్రత్యేక నేరాపోపణ పత్రాలను దాఖలుచేశారు.

ఈ సందర్భంలో ఆరెస్టయిన ఆయువతిరిలో ఒకరిని కోర్టు షరతులపై క్షమించి, ఆప్రూవర్‌గా విచారణ జరిపారు.

ఇరువురు సోదరుల హత్య గావింపబడ్డారనే నేరానికి సిటీ మేజిస్ట్రేట్ శ్రీ జి. శ్రీనివాసరావు ఈ కేసును విచారణకు సెషన్సు కోర్టుకు నిన్న పంపారు.

ఒక హత్య 1958 ఏప్రిల్‌లోను, రెండవ హత్య ఈ సంవత్సరం ఆగస్టులోను జరిగాయని చెపుతున్నారు.

ఈకేసులో మూడవ ముద్దాయి అయిన జయమ్మభర్త రామనాథ్ 1958లో నారాయణ స్వామిని హత్య గావించాడని, వీరుపురుగా ప్రాణ స్నేహితులని తెలిసింది.

ప్రాసిక్యూషన్ కథనం:—

గంగాధర నారాయణస్వామి అన్నదమ్ములు, అన్న హత్య గావించబడిన 28 నెలలకు బెంగుళూరు ఎల్లేపాల్లెంలో ఇతనుకూడా హత్య గావింపబడ్డారు.

నేలమీదను గుమ్ములో పెట్టి రెండు శవాలను సూటిలో దాచిన వివరాలు, నేరాలకు సంబంధించిన వివరాలు ఆసమాయిషీని ప్రాసిక్యూషన్ హెడ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ రామారావు తెలిపారు.

అయితే రెండవ శవాన్ని పెట్టిన గుమ్ములో చాలినంత బరువు రాళ్ళను ఉంచినందున పొట్టపై కి తేలిందని అంతటితో హత్య బయటపడిందని చెపుతున్నారు.

శవాల స్థలంపట్టి మూస్తే గాని స్పష్టంగా పుచ్చిపోయినట్లు అనుకుంటున్నారు.

అయితే ఆప్రూవర్ రాధాకృష్ణన్, తానే గంగాధరను చంపానని అంగీకరించాడు.

యువతి మరణం

(మన విలేఖరి)

బందరు, నవంబర్ 30:—

ఎల్. ఐ. సి. డివిజనల్ ఆఫీసులో పనిచేసే శ్రీ సంతాన గోపాలన్ భార్య శ్రీమతి సరళ నవంబర్ 27 రాత్రి మరణించింది.

నిన్న మధ్యాహ్నం ఆ శవాన్ని శ్మశానానికి తీసుకు వెళ్ళబోతూ వుండగా, ఆమె తాలూకు దగ్గిర బంధువు ఒకరు ఇనుకుమరు పోలీసులకు పిర్యాదు చేశారని తెలిసింది. పోలీసులు శవాన్ని స్వాధీనపర్చుకున్నారు. ఇంక్వెస్టు జరిపారు. శవాన్ని పరీక్షకు పంపారు.

విశాఖపట్నం మున్సిపాలిటీ

పారిశుద్ధ్యశాఖ పనివారి సమ్మెపై మంత్రి వివరణ

హైదరాబాద్, నవంబరు 30:—

విశాఖపట్నం పురపాలక సంఘం పారిశుద్ధ్య పనివారలు క్రిందటి జులై 20 న సమ్మెచేశారని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసనసభలో శ్రీ జి. యల్లమందారెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

అరవై సంవత్సరాలు నిండిన కొంతమంది పనివారలకు, నిబంధనల ననుసరించి, ఆరు నెలలలో రిటైరు కావలసిందిగా, నెల ముందుగా నోటీసు ఇచ్చారనీ, ఇది సమ్మెకు కారణమనీ, ఆరోగ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

అరవై సంవత్సరాలు నిండితే పని చాలించి కొశాలనే నిబంధన ఏదీకావాలనీ, మరణించేవరకూ లేక అస్వస్థులయేవరకూ పనిచేస్తూ ఉండవలెననీ, ముఖ్యంగా పనివారలు అభ్యంతరం తెలిపారనీ; తరువాత రిటైరు అయితే ఏర్పాటేహాలో రిటైరు అయేవారు సూచించినవ్యక్తులను నియమించాలని అటు సిమ్మెట్టు పనివారలు కోరారనీ, నిబంధనల ప్రకారం అధికారులు ఈ కోర్కెలను తీర్చడానికి అంగీకరించకపోయినా, రిటైరైనవారి స్థానంలో కొంతమందిని ఖాళీలలో నియమించడానికి అంగీకరించారనీ ఆరోగ్యమంత్రి సమ్మెను గూర్చి వివరంగా చెప్పారు.

అమెరికా మొక్కజొన్న పిండి

అమెరికా మొక్కజొన్నపిండి డిసెంబరు నెలాఖరికి గాని జనవరి మొదటివారంలోగాని రావచ్చునని వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి రాష్ట్ర ఆహార పరిస్థితిపై వేసిన చాలా అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు. సబ్సిడీ ధరకు మణుగు ఒకటికి పదికొండు రూపాయల చొప్పున చవకధరల దుకాణాలద్వారా ఈ పిండిని పంచిపెడతారన్నారు.

ప్రస్తుతం మొక్కజొన్నలను పంచిపెట్టడం లేదన్నారు. కేంద్రప్రభుత్వం మొక్కజొన్నలను సర్ఫరా చేయలేకపోయిందన్నారు.

బంగారు తీగెల బియ్యం ఎగుమతి

దక్షిణ మండలికి చెందని బొంబాయివంటి ప్రాంతాలకు బంగారు తీగెల బియ్యం మన రాష్ట్రంనుండి ఎగుమతి చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందనీ, ఎగుమతి ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందనీ, కేంద్రప్రభుత్వమే నిధులను అప్పుడప్పుడే డబ్బుచెల్లించి కొనుక్కుంటుందనీ, వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.

అరువేల టన్నుల గోధుమలను, ఆంధ్రకు ఈ సంవత్సరపు పూర్తి కోటా, పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందని మంత్రి తెలియజేశారు.

ఉస్మానియా బి. ఇ. ఫలితాలు

HYDERABAD, Nov. 30

Following is the provisional list of successful candidates at the Engineering examinations of the Osmania University held in September, 1960:

B.E.I.

Passed: 1 2 3 7 9 15 16 18 19 20 22 23 26 37 34 38 43 49 50 51 56 57 60 62 63 64 66 68 71 72 74 77.

Completed the Examination: 81 to 88 90 to 116 18 to 46.

Following have passed in all subjects except in the subject mentioned:

Mathematics II: 24 45 61.

Applied Physics & Chemistry: 13 17 53 58

Civil Engineering I: 73.

Strength of Materials & Theory of Structures: 21.

Surveying I: 4 6 8 42 44 48 54 65 67 70 78.

Drawing I: 40 47.

B.E. II (COMMON)

Passed: 147 48 49 51 53 56 59 61 64 65 67 to 74.

Completed the Examination: 175 to 82 84 to 99 200 to 04.

Following have passed in all subjects except in the subject mentioned:

Strength of Materials Theory: 158.

Mechanical Engineering Theory: 160 66.

Electrical Engineering Theory: 154 57 63

Drawing III — Theory: 150.

B.E. II (CIVIL)

Passed: 208 09 11.

Completed the Examination: 217 18 19 20.

Following have passed in all subjects except in the subject mentioned:

Pure & Applied Mathematics: 210.

Surveying Practical: 205 12 13.

B.E. II (ELECTRICAL)

Passed: 222 23.

Completed the Examination: 226 28 30

B.E. II (MECHANICAL)

Passed: 231 34 39 41 44.

Completed the Examination: 245 46 47

Following have passed in all subjects except in the subject mentioned:

Strength of Materials: 233.

Machine Design & Drawing Theory: 232 42 43.

B.E. II (MINING)

Completed the Examination: 253 to 58

Following have passed in all subjects except in the subject mentioned:

Electrical Engineering Theory: 249.

Strength of Materials Theory: 252.

B.E. III (MINING)

Passed: 259.

B.E. III (CIVIL)

Second Class: 260 63 66 68 73 75 77 to 81 84 to 87 89 to 94.

Following have passed in all subjects except in the subject mentioned:

Hydraulic Theory: 261 69.

B.E. III (ELECTRICAL)

Second Class: 295 97 99.

B.E. III (MECHANICAL)

Second Class: 300 01 03 04 06 07 09 to 14.

Following have passed in all subjects except in the subject mentioned:

Strength of Materials Theory: 302.

Theory of Machines Theory: 305 08.

No. 315 has passed in Metallurgy & Machine Tools Theory.

B.E. IV (MINING)

Second Class: 317 18.

ప్రాంతీయ భాషల పరీక్ష ఫలితాలు

HYDERABAD, Nov. 30

Following is the provisional list of the roll numbers of successful candidates at the Departmental Examination in Regional Languages, Higher and Lower Grades, held in October this year.

HIGHER GRADE

Telugu: 1 3 4 5 8 9 10 14 & 18.

Marathi: 15 & 17.

LOWER GRADE

Telugu: 3 8 10 12 13 15 16 18 20 23 to 26 28 29 32 35 36 & 46.

Marathi: None passed.

భగవద్గీత సూక్తులు ప్రతివారికీ కావలసినవే

విజయవాడ గీతా జయంతి సభలో శ్రీ ఓరుగంటి నరసింహయోగి ఉద్ఘాటన

"ఉపనిషత్ సూక్తులవలె భగవద్గీతాసూక్తులు స్వర్ణాక్షరాలు. జీవితము తరించడానికి గీత ఎంతో ఉపకరించగలదు. కర్మయోగులకు, జ్ఞానయోగులకు ప్రతివారికీ గీత కావలసిందే."

(ఆంధ్రప్రభ ప్రతినిధి) విజయవాడ, నవంబర్ 30:—

శ్రీ ఓరుగంటి నరసింహాయోగి నిన్న రాత్రి జాగృతి కార్యాలయంలో జరిగిన గీతా జయంతి సభలో ఉపన్యసిస్తూ పై విధంగా అన్నారు. ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య అధ్యక్షత వహించారు. జాగృతి సంపాదకులు శ్రీ అక్కిరాజు ఉమాకాంతరావు స్వాగతం చెప్పారు. భారతమాత చిత్రపటానికి శ్రీ పాణ్యపల్లి రామసుబ్రహ్మణ్యశాస్త్రి ప్రార్థన చేశారు. శ్రీ చిమ్మిరియానందస్వామి ఉపనిషదుచ్చారణ చేశారు. జాగృతి సహాయ సంపాదకులు శ్రీ కందర్ప రామచంద్రరావు పరిచయం చేశారు. అధ్యక్షులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య తమ ప్రారంభోపన్యాసంలో ఇలా అన్నారు:

భౌతికశాస్త్ర పరిశోధనలద్వారా ప్రకృతి శక్తులను వశపరుచుకోవడమే పాశ్చాత్యజాతులు ప్రధానలక్ష్యమయింది. అయినా అణ్వాయుధాల నిర్మాణంవల్ల అగ్రరాజ్యాలపరస్పరం అవిశ్వాసం ఎక్కువ సర్వత్రా అశాంతి వ్యాపిస్తోంది. మన దేశంలోకూడా నేటి పాశ్చాత్యనాగరికతకు ముగ్ధులైనవారు, దానిచే ప్రభావితులైనవారూ విశేషంగా ఉన్నారు. మానవుని గమ్యమేది? ప్రకృతిశక్తులను జయిస్తే మానవుడు సుఖాన్నీ శాంతినీ పొందగలడా? తన్ను తాను జయించకుండా నిజమయిన శాంతినీ ఆనందాన్నీ అనుభవించగలడా? అన్న జిజ్ఞాస ఆధునికులలో బయలుదేరింది.

ఈ విధంగా ప్రస్తుతం మనం జీవించుతున్నది సంధియుగమని చెప్పవచ్చు. ఈ పరిస్థితులలో మనసమస్యలకు పరిష్కారాన్ని భగవద్గీతనుంచే పొందవలసివున్నది.

గీతయందు మానవుని నిత్యజీవితములోని సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. శ్రీమతాచార్యులే కాకుండా ఆధునికులు, తిలక్, గాంధీజీ, మొదలైన మహానాయకులు గీతచే ప్రభావితులైనారంటే అన్ని కాలాలకూ, అన్ని రంగాలలో పనిచేసే వ్యక్తులకూ అనువర్తించే మహత్తర సందేశమేదో గీతలో వుండకపోదు. గీతలో నిత్యనూతనమైన సర్వకాలాబాధితమైన సందేశం ఉండడమే దానికి కారణం. గీతాసందేశం సర్వమానవులకు వర్తిస్తుంది కనుకనే మాక్సుముల్లర్ మొదలైన ఎందరో విదేశీయులు సైతం గీతవిశిష్టతను గుర్తించారు. గీతకేవలం పారాయణచేసుకోవలసింది కాదు. నిత్యజీవిత సమస్యలను పరిష్కరించుటలో వ్యక్తికీ, సంఘానికీ ఉపకరించేది."

శ్రీ దొడ్డేటి వెంకటకృష్ణయ్య ప్రసంగిస్తూ, భగవద్గీత మానవుని సందేహాలు తీర్చగలదు. సమస్యలకు సమాధానం ఇవ్వగలదు. గీతలో ధర్మం చెప్పబడింది. గీత కొన్ని విషయాలు ఖండితంగా చెప్పింది. మానవ జీవితంలో ధర్మానురక్తి కల్గినవా రందరికీ గీత ప్రజ్ఞానం ప్రసాదిస్తుంది. గీతాజయంతి నిత్యం జరగాలి. ధర్మరక్షణకై యుద్ధం చేయవలసిందని మానవుని ప్రతినిధి అయిన అర్జునునకు కృష్ణభగవానుడు ప్రబోధించాడు. భగవానుడు దాల్చిన అవతారాలలో శ్రీకృష్ణావతారం పూర్ణావతారం. శ్రీకృష్ణుడు స్వయంగా ప్రవచించిన గీత సర్వులకు శిరోధార్యం.

శ్రీ శ్రీవాత్స ప్రసంగిస్తూ, గీతాపఠనంవల్ల తమకు కలిగిన అనుభవాలు చెప్పారు. తన కుటుంబపు పిల్ల లెంత ఉత్తరులను ఎలా మలుస్తుంటినో, మనో వైకల్యాన్ని గీత తొలగింపచేసేనో చెప్పారు.

శ్రీ నరసింహయోగి ప్రసంగిస్తూ, 'గీతాభాష్యము' ప్రతివారూ చదవాలి. అది సులువుగా సందేహాలు నివృత్తి చేస్తుంది. అశాస్త్రీయమైన వ్యాఖ్యానాలు ఎక్కువవడంవల్ల పుస్తకవిషయాలు తారుమారు అవుతాయి. అపార్థములు కలుగజేస్తాయి. సంస్కృత భాషను ప్రతివారూ నేర్చుకుని గీతను పఠించాలి. గీత ఫలాంవ్రైన సముద్రం లాంటిది.

శ్రీ నీలంరాజు శేషయ్య చివరకు ప్రసంగిస్తూ, సంస్కృతవాణిని ప్రతివారూ అభ్యసించాలన్నారు.

శ్రీ కందర్ప రామచంద్రరావుగారు అభినందనలు తెలుపుతూ, గీతను పౌరా అన్నివేళలా అందరికీ అందజేయడానికి జాగృతి నిర్వాహకులు చేసే కృషికి ఆంధ్రప్రభ జనరల్ మేనేజరు శ్రీ ఎన్. పి. స్వామి, శ్రీ అక్కిరాజు నిరంజనరావు, శ్రీ బోడు వెంకటేశ్వరరావు, శ్రీ వాసిరెడ్డి గోపాలకృష్ణ మహేశ్వరప్రసాద్ ప్రభృతులు అందించిన సహాయానికి కృతజ్ఞత తెలిపారు.

ఒంగోలు బంగారు వర్తకుల సంఘ కార్యాలయం

ఒంగోలు, నవంబరు 26:—

ఒంగోలు సువర్ణ, రజిత, రత్నవర్తక సంఘ కార్యాలయానికి డా. బి. పి. యల్. నారాయణగారు ప్రారంభోత్సవం నెరవేర్చారు. సభకు స్థానిక న్యాయవాది శ్రీ యం. యస్. ఆర్. వి. కృష్ణారావుగారు అధ్యక్షత వహించారు.

సంఘాధ్యక్షులు శ్రీ దాసరి నారాయణరావుగారు మాట్లాడారు.

కార్యదర్శి, శ్రీ కొండవీటి వాలకొండయ్యగారు కార్యదర్శి నివేదికను చదివారు. శ్రీ నల్లపల్లి శ్రీ రంగనాయకులుగారి వందనాలతో కార్యక్రమం ముగిసింది.

క్రింది తీర్మానాలు ఆమోదించారు:

బంగారంపై పన్ను విషయంలో ఆంధ్రప్రదేశ్ బంగారు వెండి వైడుర్య వర్తక సంఘ కార్యవర్గం బందరులో ఆమోదించిన తీర్మానాలను బలపరిచారు. సేల్స్టాక్స్ ఆఫీసర్లు అక్రమంగా తమ వ్యాపారాలపై విధిస్తున్న జనరల్ టాక్సు ఆపుదల చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

బందరు, నవంబర్ 30:—

బందరు కోటలు పోయే రైల్వేమార్గం ప్రక్కన గుర్తింపబడని ఒక కాలిన పురుషుని శవం ఒకటి 24 న కనుగొనబడింది. ఈ శవాన్ని పరీక్షకు పంపారు.

బందరు విద్యార్థులకు పంటి; కంటి జబ్బులు

ప్రభుత్వ అధికారి వివరణ

బందరు, నవంబరు 29:—

బందరులో ఎలిమెంటరీస్కూళ్ళ విద్యార్థులలో సాధారణంగా కానవస్తున్న పంటిజబ్బును గూర్చి ప్రభుత్వానికి అందిన నివేదికను పురస్కరించుకుని ఆంధ్రప్రభుత్వం డా. ఎ. యస్. కాదిర్ తెలంగాణా రీజనల్ ఆహార ఆరోగ్య శాఖాధికారిని విద్యార్థులను పరీక్షించి, నివేదిక పంపారు.

డా. కాదిర్ యిక్కడ వారంరోజులు పైగా వుండి, 40 ఎలిమెంటరీపాఠశాలలలోనూ, దాదాపు 8000 విద్యార్థులను పరీక్షించారు. వారి యీ పనిలో మునిసిపల్ స్కూళ్ళ సూపర్వైజరు శ్రీ రాయల్ల సూర్యనారాయణ వారివెంట ఉన్నారు.

బందరులో డాక్టర్ కాదిర్ ఉనికిని అవకాశముగా తీసుకుని మునిసిపల్ కమీషనరు శ్రీ మూర్తిజా జనాభాలెక్కల అధికారులకై రుస్తుంబాదా పాఠశాలలో సమావేశమైన ఉపాధ్యాయులకు ఆహార సమస్యలనుగూర్చి ఉపన్యాసమిప్పించారు.

తను పరీక్షించిన బాలురలో పండ్ల శిథిలత, కంటిమాపు లోపాలూ, విస్తారం కనుపిస్తున్నవన్నారు డా. కాదిర్.

తెనాలిలో హోటళ్ల హర్తాల్

(మన విలేఖరి)

తెనాలి, నవంబరు 29:—

నిన్న తెనాలి పట్టణ హోటల్ వ్యాపారుల యాజమాన్యాల అమ్మకం పన్నుకు వ్యతిరేకంగా పూర్తి హర్తాల్ జరిగింది. నగరంలోని అనేక ఇతర దుకాణాలు కూడా సానుభూతిసూచకంగా మూసివేశారు.

సాయంకాలం జరిగిన బహిరంగసభకు శ్రీ మాధవపెద్ది నాగభూషణంగారు అధ్యక్షతవహించారు.

గుంటూరుజిల్లా అఖిల వర్తక మహాసభ కార్యదర్శి శ్రీ కొంజేటి రోశయ్య, కొల్లిపూడి జాలారావు, కొత్తమాసు చినకృష్ణారావు, గొల్లపూడి సత్యనారాయణ, జిల్లా జనసంఘ కార్యదర్శి టి. రామాచార్యులు, రావిపాటి ఆంజనేయులు, కొత్తమాసు మోహనరావు, నిమ్మగడ్డ లక్ష్మీనారాయణగారలు ప్రసంగించారు.

శ్రీ నాగభూషణంగారు హైదరాబాద్ సెమినార్ విశేషాలు వివరించిన తరువాత శ్రీ హెచ్. సుబ్బారావుగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

తెనాలిలో గృహనిర్మాణ సంఘం ఎన్నికలు

తెనాలి, నవంబరు 28:—

గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సందలి హాలులో నిన్న ఉదయం 9 గంటలకు దావుర్ల సుబ్బారావుగారి అధ్యక్షతను శ్రీ వెంకటేశ్వర కో-ఆపరేటివ్ గృహ నిర్మాణ సంఘ సభ్యుల సమావేశం జరిగి ఈ క్రిందివారు కార్యనిర్వాహక సంఘ సభ్యులుగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు: ఆలపాటి వెంకట్రామయ్య ఎం. ఎల్. ఎ., ఉపాధ్యక్షులు: గొల్లపూడి సత్యనారాయణ, డైరెక్టర్లు: దావుర్ల సుబ్బారావు, సిద్దాబత్తుని వెంకటదాసు, వీసుకుర్తి నాగేంద్రం, నెరెళ్ల సుబ్బారాయుడు, మువ్వల రఘురామయ్య, ఒగ్గు లక్ష్మీనారాయణగారు.

హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవం

ఉయ్యూరు, నవంబరు 26:—

స్థానిక హిందీ ప్రేమీమండలి ద్వితీయ వార్షికోత్సవము శ్రీమాన్ నందూరి శోభనాద్రాచార్యులవారి యధ్యక్షతను జరుపబడినది. శ్రీ వంగల సుబ్రహ్మణ్యశర్మ గారిచే కావ్యగానం చేయబడినది. మండలి అధ్యక్షులకు శ్రీ డాక్టరు కనకమేడల రంగారావుగారి వందన సమర్పణాల తోడ వార్షికోత్సవ సభ ముగిసెను.

తదనంతరము జరిగిన మండలి వార్షిక సర్వసభ్య సమావేశంలో గత సంవత్సరపు ఆదాయ వ్యయ పట్టీకను నూతన సంవత్సరపు ఆదాయ వ్యయ అంచనాల పట్టీకను ఆమోదించారు. ఈ క్రిందివారు నూతన కార్యవర్గముగ ఎన్నుకొనబడిరి:

అధ్యక్షులు: శ్రీ డాక్టరు కనకమేడల రంగారావు, ఉపాధ్యక్షులు: శ్రీ కసుపూరి శీతారామాంజనేయశర్మ, కోశాధ్యక్షులు: శ్రీ యడపల్లి శ్రీరామమూర్తి, కార్యదర్శి: శ్రీ తంగిరాల వెంకట శివరామకృష్ణప్రసాద్, సహాయ కార్యదర్శి: శ్రీ గాయత్రి దైవజ్ఞశర్మ, సభ్యులు: శ్రీ కుప్పా పూర్ణానందం, శ్రీ గన్నేలు సుబ్బయ్యం జయశాస్త్రి, శ్రీ యస్. ఎ. కృష్ణారావు, శ్రీ యడ్ల జగన్నాథరావు, శ్రీ మల్లాది లక్ష్మీనరసింహమూర్తి, శ్రీ ఇటికాల శివరామబ్రహ్మం, శ్రీ వీరమాచనేని సత్యనారాయణ, శ్రీ నాగినేని సుందరామిరావు, శ్రీ పి. ఉమామహేశ్వరరావు, శ్రీ పోలగాని మల్లికార్జునరావు.

ఢిల్లీ, నవంబరు 30:—

జనవరి నెల మొదటిలో భావనగర్లో జరుగనున్న కాంగ్రెసు వార్షిక మహాసభలో చర్చకు వచ్చే అధికార తీర్మాన విషయాలను గురించి ఆలోచించడానికి గాను కాంగ్రెసు కార్యవర్గ డిసెంబరు 17న ఇక్కడ సమావేశకావాలని నిర్ణయించారు.



(శ్రీ బుఱుసు వెంకటసుబ్బారావు ఎమ్. ఎ. "నవీన వ్యవసాయము" అనే గ్రంథాన్ని వ్రాసినందుకు వీరికి భారత ప్రభుత్వము ఉత్తమ ప్రజారంజకసాహిత్యబహుమానాన్ని ఇచ్చి సత్కరించింది. వీరు ఇదే బహుమానాన్ని క్రిందటి సంవత్సరం కూడా అందుకొన్నారు.)

జాడతెలియని లారీకి పోటీ యజమానులు

హైదరాబాద్లో విచిత్ర సంఘటన

హైదరాబాద్, నవంబర్ 29:—

హైదరాబాద్ నగరం పోలీసు కమీషనర్ కార్యాలయం ముందు రోడ్డు మీద నిలిపి వుంచిన 3963 నెంబరు లారీ నిలిపి వుంచగా అది కనిపించకుండా పోయినదంటూ వచ్చిన కేసును విచారిస్తున్న పోలీసులకు లారీ తన దంటూ శ్రీ మోహన్ సింగ్ తన ఫిర్యాదులో తెలియ జేసిన విషయం సరికాదంటూ వేరొక ఫిర్యాదు వచ్చింది.

యీ రెండవ ఫిర్యాదు చేసిన వ్యక్తి శ్రీ గోవింద శాయన్న- యీయన దెగ్లూర్వాసి. తను నిజమైన లారీ యజమానినని కొంత కాలం క్రిందట దానిని నమ్మారు పోలీసులు స్వాధీనం చేసుకున్నారనీ అత్యవసర వస్తువుల చట్టంలో కొన్ని సెక్షనులను ఉల్లంఘించినందుకు గాను వాటిలా చేశారని ఆయన మిర్చౌక్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు.

దరిమిలా, ఈ లారీని కోర్టునుండి కోర్టులో హాజరుపరిచే షరతుమీద లారీని బోధన్లోని మొదటి తరగతి మేజిస్ట్రేటు ఆయన కిచ్చివేశారట.

న్యాయస్థానాన్నుంచి లారీ రిజిస్ట్రేషన్ పుస్తకాన్ని నాయక్ అనే ఆయన పుచ్చుకున్నట్లు, శ్రీ గోవింద్శాయన్న ఆరోపించారు. దరిమిలా, మానిక్ లారీని తన కుమారుడైన విఠల్ పేర భట్వారు. ఆతరువాత విఠల్ దానిని మోహన్ సింగుకు బదిలీచేశాడు.

సెక్షన్ 420, 468, 109 సెక్షన్ల క్రింద ఈముగ్గురిపైన పోలీసులు ఎస్.ఐ.ఆర్.ను నగరం మేజిస్ట్రేటు ముందు దాఖలుచేశారు.

గుంటూరులో గాంధీతత్వ ప్రచార కేంద్రం

గుంటూరు, నవంబరు 24:—

గుంటూరు గాంధీ తత్వప్రచారశాఖ ప్రారంభ సమావేశం ఆంధ్ర సంసత్ సంస్కృతి సదనంలో శ్రీ వడ్డెంపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు ఆధ్యక్షతన జరిగింది.

విజయవాడ కేంద్ర ప్రచారకులు శ్రీ పాతూరి నాగభూషణం ప్రార్థన చేశారు. గుంటూరు శాఖా నిర్వాహకులు శ్రీ హెచ్. ఆర్. వడ్లమూడి (గుంటూరు ట్యాస్ ప్లేయిలా సంపాదకులు) ప్రారంభ పలుకులు చెప్పారు.

తరువాత శ్రీ పాలపర్తి రామమూర్తి మాట్లాడుతూ భగవత్ స్వరూపమైన గాంధీ తత్వాన్ని గూర్చి ప్రచారం చేయవలసి రావడం విచారకరమన్నారు.

శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి మాట్లాడుతూ గాంధీ తత్వమొకటే ఏజాతికీ మోక్షము లేదు అన్నారు.

ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజి ప్రధానాచార్యులు శ్రీ సి. హెచ్. మల్లికార్జునరావు హింసావిధానం ఎప్పుడూ నష్టదు. విద్యార్థులలో గాంధీ తత్వప్రచారం ప్రతిఃసిద్ధమైన ఆలోచనను ప్రేరేపిస్తుంది. ప్రముఖ నైతిక నియమాలతో గూడిన సాంఘిక జీవనానికి గాంధీ తత్వమొంతైనా ఉపకరిస్తుందన్నారు.

శ్రీమతి అయ్యదేవర బాలాత్రిపుర సుందరమ్మ మాట్లాడుతూ పౌరాణిక యుగంనుండి గూడా ప్రచారం అనాదిలో వుంది. స్త్రీలలో, పురుషులలో విద్యార్థులలో మహాత్ముని బోధలు ప్రచారం చెయ్యడం అవసర మన్నారు.

అధ్యక్షులు శ్రీ యన్. పి. యల్. నరసింహారావు ప్రసంగిస్తూ గాంధీ తత్వప్రచారం గీతాపారాయణం లాగ తయారు కాకూడ దన్నారు. గాంధీ తత్వం నిత్యజీవితానికి ప్రయత్నించాలన్నారు. యువకులు, విద్యార్థులైనవారు గాంధీ తత్వాన్ని జీర్ణించుకొని సత్ఫలితాలు సాధించాలన్నారు.

సంస్కృతి సదన వార్షికోత్సవం

(ఆంధ్రప్రభ విలేఖరి)

గుంటూరు, నవంబరు 28:—

ఆంధ్ర భీష్మ పితామహ శ్రీ హరిప్రసాదరావుగారి స్మారక చిహ్నముగా ఆంధ్రసంసత్ వారిచే నిర్మింపబడిన శ్రీ హరిప్రసాద సంస్కృతి సదన ప్రథమ వార్షికోత్సవం నిర్వహింప బడినది. శ్రీ వడ్డెంపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు గారు యీ ఉత్సవ సభకు అధ్యక్షత వహించి ఆంధ్ర సంసత్ కృషిని ప్రశంసించారు.

ఆంధ్ర సంసత్ కార్యదర్శి శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి నివేదిక సమర్పించి, గతసంవత్సరం జరిగిన సంగీత సాహిత్య నృత్య నాటక కార్యక్రమ విశేషాలను వివరించారు.

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ, శ్రీ పింగళి నాగేశ్వరరావు, శ్రీ శిరిపాటి సూర్యనారాయణగార్లు ప్రసంగించారు.

రెండవరోజు కుమారి మేళ్ళ చెరువు సరస్వతీదేవి శాస్త్రీయసంగీతగానం చేశారు. శ్రీ రాజనాల వెంకట్రామయ్యగారు ఫిడేలు, శ్రీ చిట్టా సూర్యనారాయణ గారు మృదంగం వాయించారు.

కార్యదర్శి శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి గారి వందన సమర్పణతో ఉత్సవ కార్యక్రమం సమాప్తమైనది.

శ్రీ జాషువా ప్రతిభ

తెనాలి సన్మానసభలో సాహితీవేత్తల ప్రశంస

(మన విలేఖరి) తెనాలి, నవంబరు 30:—

ఆదివారం సాయంకాలం తెనాలి పురపాలక నాగరకామందిర్ ఆవరణలో అనేకమంది పురప్రముఖులు, కళాకారులు, కవులు, పండితుల సమక్షంలో ప్రఖ్యాతకవి శ్రీ గుర్రం జాషువాకు సన్మానం జరుపబడింది.

శ్రీ ఏకా ఆంజనేయులు అధ్యక్షత వహించారు. గుంటూరు హిందూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పలభొట్ల సుబ్బారావు ప్రారంభోపన్యాసం చేశారు.

సభకులకు సన్మానసంఘం తరఫున స్వాగతం పలుకుతూ శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి, నేడు కనికొకల గండుకోకిలలు కూయనారంభించటంతోనే మొట్టమొక్కల గల కాకులన్నీ లేచిపోయి కోయిలకు విప్రతిపత్తి స్పష్టాయని అన్నారు. సాహిత్యరంగం ఆయసారిదులులేకుండా అల్లకల్లోలమవుతుందనీ, ఈ సభ బహారంగాలతో ఏకైకుడైన "ఏకా" వారి అధ్యక్షతన జరగటం సంతోషప్రదమనీఅన్నారు. గుంటూరు ధనాన్నిచ్చిందనీ, తెనాలి ముద్రవేస్తున్నదనీ చమత్కరించారు.

శ్రీ సుబ్బారావుగారు తమ ప్రారంభోపన్యాసంలో జాషువాగారి స్నిగ్ధ గంభీర ఘోషణలు తాను చాలాకాలంక్రిందటనే విన వారంభించాననీ, వారిది పాలకవిత్వమనీ, ఎక్కడ చూచినా ఒక్కటే సాంద్రత కనపడుతుందనీ అన్నారు.

శ్రీ ఏకావారు తమతొలిపలుకులలో తాము ఏ విధంగా జాషువాకవిత్వంపట్ల ఆకర్షింపబడిందీ వివరిస్తూ, వాటిలో "గుర్రం" పోకడ కనపడం దన్నారు.

సన్మానసంఘం తరఫున శ్రీ రావెలత్తుని భావనారుషిగారు సన్మానపత్రాన్నీ, నూతన వస్త్రాలనూ, వేయినూటపదహార్లనూ, పట్టణ సువర్ణ రజిత వస్తునిర్మాణ సంఘం తరఫున శ్రీ ముగడ నరసింహారావుగారు సన్మానపత్రాన్నీ, రైల్వేవారు అర్ధనూట పదహార్లనూ శ్రీ జాషువాగారికి సమర్పించారు.

శ్రీయుతులు పోతుకుచ్చి వెంకటేశ్వరశాస్త్రిగారు తా మీ సందర్భంలో రచించినశ్లోకాలనూ, ఆబ్రహాం, దేవరపల్లి గోపాలరావు, భుజంగరాయ భాగవతార్, అత్తోట వెంకటరత్న కవి, మోషేగారలు పద్యాలను చదివారు.

గుంటూరు హిందూ కళాశాల ఉపన్యాసకులు శ్రీ అమరేంద్రగారు మాట్లాడుతూ కండబలము మెండుగా గలిగిన వినుకొండలో పుట్టిన మెండుకవిగా జాషువాను వర్ణించారు. కళాన్ని కులంతో కొలిచేకాలంలో జాషువా సాహితీ సేవచేయటం అపూర్వమనీ, వారికవిత్వం కాలంతోపాటు ముందుకు నడిచిందనీ అన్నారు.

ప్రముఖ సంస్కృత విద్వాంసులు, గుంటూరు కైస్తవ కళాశాల ఉపన్యాసకులు శ్రీ జమ్మలమడక మాధవరామశర్మగారు మాట్లాడుతూ సాహిత్యలక్షణాలను వివరించి, కేవలం వ్యుత్పత్తికవిత్వం పుంతే దానిలో ప్రజ్ఞాపాటవం ఉండదనీ, ప్రజ్ఞవలన దీప్తిమాత్రమే ఉంటుందనీ అన్నారు. శ్రీ జాషువాలో ఘన్నపు ప్రకృతిమైనా రచన మాత్రం కొత్తగా, క్రొంగొత్తగా ఉందనీ, ఆయన తనరచనలద్వారా వీరభావోత్తేజనం ఇవ్వటానికి ప్రయత్నంచేశాడనీ, ఆయనది భావవీరత్వ మనీ అన్నారు. భారతీయసాహిత్యాన్ని, భారతీయమర్యాదానుసారంగానే పరిశీలించాలని చెప్పి కేవలం కవిత్వంద్వారా, ప్రబోధం ద్వారా వచ్చే సంస్కరణ దృఢంగా హృదయంలో ఉదితమౌతుందనీ, దానికి కవిత్వంద్వారా శాశ్వత వీరభావము, హితమైన సాహిత్యప్రజ్వలంచాలి కందింపటం అవసరమనీ, దానినే పునరుత్థానోద్యమం మనీ అన్నారు.

శ్రీ కొండవీటి వెంకటకవిగారు జాషువాగారి "పిరదౌసి" కావ్యాన్ని గురించి మాట్లాడారు. శ్రీయుతులు ప్రత్తిగొడుపు రాఘవరాజు, చిన్నము రామయ్య, ధూళిపాళ్ల వెంకట సూర్యనారాయణ మహమ్మద్ జైనుల్లాబ్దీన్గారలుకూడా జాషువాగారి కవిత్వప్రతిభను గురించి విశదంగా ప్రసంగించారు.

శ్రీ జాషువాగారు ఉచితరీతిని సమాధానమిస్తూ, తన నివిధంగా సన్మానించి నందుకు కృతజ్ఞతను తెలిపారు.

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

తదనంతరం ఉప్పల సోదరీమణులు, కృష్ణ సరోజనీల భరతనాట్య ప్రదర్శనం జరిగింది, తరువాత బాలబాలికలచే "పిరదౌసి" ప్రదర్శన జరిగింది.

డాక్టర్ విశ్వేశ్వరశాస్త్రి అభినందనసభ

తెనాలి, నవంబరు 28:—

తెనాలి మ్యునిసిపల్ బాలికోన్నత పాఠశాలలో అక్టోబరు 30న శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షతన ఆయుర్వేదాచార్య డా. ములుగు విశ్వేశ్వరశాస్త్రిగారు ఆంధ్ర ప్రదేశ్ దేశీయ వైద్యశాఖల ప్రత్యేకోద్యోగ పదవినుండి విరమించిన సందర్భంలో ఆయుర్వేద మహామండలి తెనాలి తాలూకా పట్టణ సంఘాల ఆధ్వర్యాన సభ జరిగింది.

శ్రీ శాస్త్రిగారి భవనంలో ధన్వంతరి పూజ తదనంతరం శ్రీ విశ్వేశ్వర శాస్త్రిగారిని మంగళవాయిద్యాలతో తెనాల పురవీధులలో ఊరేగింపుగా సభాస్థలికి తీసుకొనివచ్చిరి.

శ్రీమతి లక్ష్మీనరసింహారావు సన్మాన పత్రం సమర్పించారు. రాజ్య సభా సభ్యులు శ్రీ అయినంపూడి [illegible] సభా ప్రారంభం జరిపారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి కవిరాజ మోహన్, శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి, డా. వేజెండ్ల శ్రీరాములు చౌదరి, డా. వెంపటి కోటీశ్వరశాస్త్రి, డా. ఒందు సుబ్బారావు, డా. పల్లెల శోభనాచల చక్రవర్తి, కొండపనేని పలమయ్యగారలు శాస్త్రిగారిని గురించి మాట్లాడిరి.

సాయంత్రం శ్రీ శాస్త్రిగారి అధ్యక్షతన జరిగిన వైజ్ఞానిక సభలో క్షయరోగ చికిత్సావిధానాన్నిగూర్చి శ్రీ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి, పల్లెల శోభనాచల చక్రవర్తి, కందు సుబ్బారావు మొదలగువారు మాట్లాడిన తదనంతరం ప్రసాద్ దళమువారిచే "చిట్టిబాబు" అను బుర్రకథ చెప్పబడింది. (ఎ. వి.)

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద బోర్డు

పదవీకాలం పొడిగింపు

విజయవాడ, నవంబరు 30:—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1957 వ సంవత్సరం జూన్ నెలలో నియమించిన ఆయుర్వేద బోర్డు యొక్క ఏడాదు సంవత్సరాల కాలపరిమితి ముగిసినందున ఈ బోర్డు యొక్క సభ్యత్వాన్ని తిరిగి ఒక సంవత్సరంపాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఈ నెల తొమ్మిదవ తేదీన ప్రకటించింది. ఈ బోర్డులో ఈ క్రిందివారు సభ్యులుగా వున్నారు.

అధ్యక్షులు: డాక్టర్ ఆచంట లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు: డాక్టరు వైద్యసూర్యనారాయణరావు, శాసనసభ్యుడు: శ్రీ సంబూరి శ్రీనివాసరావు, డాక్టర్లు: కంభంమెట్టు విష్ణువర్ధనరావు, ముక్కామల వెంకటశాస్త్రి, కవిరాజ ఉరిటి సూర్యనారాయణమోహన్, డాక్టరు నోరి వెంకటేశ్వరశాస్త్రి, హకీంమహమ్మద్ ఫజులూర్ రహీం, డాక్టరు. ఎం. కృష్ణారావు, దీవి రంగాచార్యులు, ఎం ఆంజనేయులు, ఎం. సుబ్బరామయ్య, శ్రీరామారావు, వి. వెంకటరాజు, ఫి. యూసఫ్ హుస్సేన్ ఖాన్, ఎం. వెంకట రమణయ్య పాత్రుడు, పి. సి. అయ్యవారప్పయ్య, కె. హరి హరస్వామిగార్లు. ఈ బోర్డుకు ఎన్నికలు జరిగేటంత వరకూగాని లేక సంవత్సరం వరకూ గాని ఏదిముందు అయితే అంతవరకు పదవిలో వుంటారని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులో వుంది.

"బొమ్మలాట" ప్రదర్శనాలు

కాకినాడ, నవంబర్ 28:—

శ్రీ శారదా నృత్యనికేతన వ్యవస్థాపకులు, దర్శకులు అయిన శ్రీ యం. వి. రమణమూర్తిని భారతప్రభుత్వం 'తోలుబొమ్మలాట' కళకు వైజ్ఞానిక పరిశోధకునిగా ఎన్నికచేసినవిషయం తమకు తెలిసి యున్నదే.

'ఇండోనీసియా' నుండి వచ్చిన ఆహ్వానాన్ని భారతప్రభుత్వం ఆమోదించి వారి బృందమును త్వరలో అచ్చటకు పంపుటకు తగు సన్నాహములు చేయుచున్నది. వీరి బృందములో ముఖ్యస్త్రీ సహాయకురాలు నికేతన నాట్యోపాధ్యాయిని అయిన కుమారి సీతాలక్ష్మి భరతనాట్యములు, జానపద నృత్యములుకూడా 'ఇండోనీషి' యాలో ప్రదర్శింప బడతాయి.

'ఇండోనీసియా' వెళ్లేముందు ఆంధ్రదేశంలో వీరునూతనముగా ప్రవేశపెడుతున్న 'బొమ్మలాట' ప్రదర్శనాలు ఇవ్వదలిచారని కార్యదర్శి శ్రీ కె. ఏ. ఆచార్య వ్రాస్తున్నారు.

ఒంగోలు తాలూకా ఆయుర్వేద మండలి వార్షికోత్సవం

ఒంగోలు, నవంబరు 24:—

ఒంగోలు తాలూకా ఆయుర్వేదమండలి వార్షికోత్సవములు శ్రీ వి. టి. వి. రామానుజస్వామిగారి ఆధ్యక్షతన జరిగెను.

ప్రథమమున శ్రీ యన్. పి. యస్. కృష్ణమాచార్యులు ప్రార్థనగావించిరి. శ్రీ నారాయణం కేశవాచార్యులు స్వాగతం చెప్పారు.

శ్రీ పెద్దింటి వెంకటాచార్యులు (ఏలూరు) శిశుపక్షవాతము—హిస్టీరియా వ్యాధుల చికిత్సలను గురించి యుపన్యసించిరి.

శ్రీయుతులు వెన్నెలకంటి అప్పారావు (కావలి) బి. వెంకటసుబ్బయ్య (పీసుకుర్తి), కె. పోడరెడ్డి (కందుకూరు తాలూకా), గంటా సుబ్బారావు (ఒంగోలు) గార్లు ఆయుర్వేద వైద్య విధాన అభివృద్ధికి మార్గములను సూచించారు.

డా. తూములూరి సుబ్బయ్య (ఒంగోలు) గారు ప్రసూతి వైద్యము, గ్రామీణ వైద్యుల నిర్వహణను గురించి యుపన్యసించిరి. అనంతరం శ్రీవిలకపాటి అనంతకృష్ణమాచార్యులు (ఒంగోలు) శ్రీ వేదాంతం శ్రీనివాసాచార్యులు (జిల్లామండలి అధ్యక్షులు) గారలు ఉపన్యసించిరి.

తదుపరి శ్రీ ప్రకాశచంద్ర శిలపతి (ఆంధ్రప్రదేశ్ మండలి ప్రధాన కార్యదర్శి) ఆయువారిస్తూ మిలపై నిర్బంధములు వెంటనే సడలించవలసినదిగా ప్రభుత్వమును కోరిరి.

నూతన సంవత్సరమునకు శ్రీయుతులు డా. తూములూరి సుబ్బయ్య (అధ్యక్షులు), టి. లక్ష్మయ్యశర్మ, రంగు రామాచారి (ఉపాధ్యక్షులు). నారాయణం వెంకటాచారి (ప్రధాన కార్యదర్శి) సహాయ కార్యదర్శులు: శ్రీ కోసంకి వెంకటసుబ్బయ్య, పెళ్లూరి సత్యనారాయణ ఎన్నికైరి.

భీమవరం రేటుపేయర్ల సభ

భీమవరం, నవంబర్ 28:—

భీమవరం రేటుపేయర్ల అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గం యొటీవల డాక్టర్ యస్. యస్. శాస్త్రి అధ్యక్షతను సమావేశమై యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ మునిసిపల్ ఏరియాలో యీసువర్ణ రోడ్ల యొక్కపుగుంట వలన, నిత్యం పైన తారు రోడ్లను సిమ్మెంటు రోడ్లను నిర్మింపవలసింది గాను, నాటిపాటి కాలిబాటను ఏర్పాటు చేయవలసిందిగా కోరుచూ తీర్మానించారు. పట్టణములోని రోడ్లు యిరుకుగా నుండుటవలన ప్రమాదకరంగా వున్నవి. పాతకొల్లు పాపురు రోడ్డు అభివృద్ధి చేసిగాని లేక గుడివాడ నూతనంగా రైలుకు పేరలల్గా ఒకరోడ్డుగా నిర్మించుటకు అవకాశమును పరిశీలించుటకు తీర్మానించారు. కోతులబాధ నివారణకు రోడ్ల ప్రక్కల షాపుల నిర్మాణంలో యీ సంఘంచే తీర్మానాలు మీద పురపాలక సంఘం తీసుకొన్న చర్యను గురించి వివరించవలసిందిగా పురపాలక సంఘాన్ని కోరుతూ తీర్మానించారు. సెక్రటరీ శ్రీ యమ్. సోమేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

తెనాలి పురపాలక సంఘ సమావేశం

(మన విలేఖరి)

తెనాలి, నవంబరు 28:—

తెనాలి పురపాలక సంఘ సాధారణ సమావేశం శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షతన 24 న జరిగినది.

ప్రారంభములో ఆంధ్ర ఆయుర్వేద విద్యాపీఠ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ విశ్వేశ్వరశాస్త్రిగారి పదవీ విరమణను పురస్కరించుకొని సభ్యులు వారి సేవలను ప్రశంసించారు.

తదనంతరం శ్రీ పొదరిగారు ఆయుర్వేదంలో పరిశోధించి హైడాలకు సేవచేసింది ఆంధ్రదేశంలో పేరు సంపాదించారనీ, వారిమరణం పట్ల సానుభూతి ప్రకటించుటకై తీర్మానించిరి.

తెనాలి నగరపాలికలో సందులు అపరిశుభ్రంగా పరిస్థితులు ఏర్పడుచున్నవి కాబట్టి, వాటిని తిరుగనివ్వరాదని ప్రకటించి, అందుకు విరుద్ధంగా ప్రవర్తించిన యజమానులపై చర్య తీసుకోవలసినదిగానూ, పిల్లలను వీధులలో మలవిసర్జన చేయించు దురభ్యాసమును నిర్మూలించుటకు తీర్మానించిరి.

తెనాలి పురపాలక ఓపెన్ ఎయిర్ థియేటరును ప్రజాబాహుళ్యమునకు సంబంధించిన వివిధ విషయములకు ఉపయోగించుకొనుటకు అవకాశమును కల్పించవలసినదిగా ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి.

పూనా ఆంధ్ర సంఘ ఉత్సవం

పూనా, నవంబరు 28:—

పూనా ఆంధ్ర సంఘము 19 వ వార్షికోత్సవం దక్కన్ జిమ్ఖానాలో నున్న ఆంధ్ర సంఘం స్వంత భవనంలో పూనా మెడికలు కాలేజీ ప్రొఫెసర్ డా. ఆర్. ఆంజనేయులుగారి అధ్యక్షతను వైభవంగా జరిగింది. డా. (శ్రీమతి) జానకిగారు అధ్యక్షులను పరిచయం చేశారు. డా. ఆంజనేయులుగారు మాట్లాడుతూ కొలది కాలంలోనే పూనా ఆంధ్ర సంఘం సాధించిన విజయాలను ప్రశంసిస్తూ ఇతర పట్టణాలలోని ప్రవాస ఆంధ్ర సంఘాలతో పోల్చి చూస్తే పూనా ఆంధ్ర సంఘం అగ్రగామి అని మెచ్చుకున్నారు.

శ్రీమతి ఆంజనేయులుగారు వార్షికోత్సవ సందర్భంలో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు. టేబుల్ టెన్నిసులో శ్రీ నిర్మల్ చందర్ (పూర్వపు మధ్యప్రదేశ నంబరు 2) కారమ్సులో శ్రీ సి. వి. ఆర్. పామర్తి, చదరంగములో శ్రీ జి. వి. రఘునాథరావు బహుమతులను, ఆ యా ఆటల కుద్దేశించిన రోలింగ్ కప్పులను గెలుపొందారు. టేబుల్ టెన్నిస్, కారమ్స్, రింగ్ టెన్నిస్ (సింగిల్స్ మరియు డబుల్స్) చదరంగము, వాలీబాల్ ఆటలలో కూడ పోటీలు జరుపబడినవి.

బహుమతి ప్రదానానంతరం ఆంధ్ర సంఘం నటవర్గం డా. శ్రీ బెల్లంకొండ రామదాసుగారిచే రచింపబడిన 'ఆకాశరామన్న' నాటకం అత్యంతముంగా ప్రదర్శించ బడినది. నాటకానికి జి. వి. సుబ్బారావు దర్శకత్వం వహించడమే కాక జయశంకర్ గోపినాథ్ (ఆకాశరామన్న) పాత్రను ఎంతో చక్కగా నిర్వహించారు. ఇతర నటుల నటనకూడ అత్యుత్తమ స్థాయినందుకుంది. నాటకాన్ని ఆంధ్రులేకాక ఆంధ్రేతరులు కూడ ఎంతో మెచ్చుకున్నారు.

కార్యదర్శి శ్రీ ఎస్. కె. ఎన్. రామారావుగారి వందన సమర్పణతో ఆనాటి కార్యక్రమం ముగిసింది.

భీమవరం బస్సు ప్రయాణీకుల అవసరాలు

భీమవరం, నవంబరు 28:—

బస్ ప్రయాణీకుల అవసరాలను గుర్తించి భీమవరంతాలూకా బస్ ప్రయాణీకుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. గాను యీతాలూకాలోని ప్రయాణీకులు వారివారి అవసరాలనుగురించి యీ సంఘానికి తెలియపర్చిన వాటిని నెరవేర్చుటకు యీసంఘంవారు శక్తివంచనలేకుండా కృషిచేయగలరని సంఘకార్యదర్శి శ్రీ చెరుకువాడ వెంకటరమణమూర్తి తెలియపరుస్తున్నారు.

ఈ సంఘ అధ్యక్షులు శ్రీ దివి. వెంకటరెడ్డి ఆధ్వర్యమున యీసంఘప్రతినిధులు స్థానిక ఆర్.టి.సి.అధికారులనుకలుసుకొని ప్రయాణీకుల అవసరాలను వివరించగా వారు తగుసలహాలను ఇచ్చారు.

ఖమ్మంలో స్త్రీల శిక్షణ శిబిరం

ఖమ్మంమెట్టు, నవంబరు 26:—

స్త్రీల గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం పంచాయితి సమితి పాలేరు బ్లాక్ జూపూడిరాపుపేట గ్రామంలో శ్రీమతి వైదేహి జయసింహగారిచే జరుపబడినది. శ్రీమతి యం. జి. దయామణి సభికులకు స్వాగతము తెలిపిరి. శ్రీమతి స్వర్ణకుమారిచే ప్రారంభోపన్యాసము చేయబడినది. శ్రీమతి సరోజినీదేవి, శ్రీమతి రత్నాకర్, డాక్టర్ సరోజిని, పతిరాజు రుక్మిణమ్మగార్లు స్త్రీల బాధ్యతలు స్త్రీవిద్య వారిహక్కులు, కుటుంబ నియంత్రణం గురించి ప్రసంగించిరి. తదుపరి వైజ్ఞానిక ప్రదర్శనములు జరుపబడి, శ్రీమతి యం. జి. దయామణిగారి వందన సమర్పణతో శిక్షణ ముగిసినది. తదుపరి విస్తృత ప్రదర్శనకు శ్రీమతి భారతి విశ్వేశ్వరరావుగారిచే అధ్యక్షత వహింపబడినది.

అంతర్వేది శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ట్రస్టీల నియామకం

నర్సాపురం, నవంబరు 30:—

అంతర్వేది శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ట్రస్టీలుగా శ్రీ ముసునూరి వెంకటరత్నం (మోరి) శ్రీ రుద్రరాజు భీమరాజు (గుడిమూలం) శ్రీ జంపన రామరాజు (అంతర్వేదిపాలెం) శ్రీ బళ్ల శ్రీరాములు (రామేశ్వరం) శ్రీ బెల్లంకొండ శ్రీరాములు (అంతర్వేదిపాలెం) నియమింపబడినారు. వీరి పదవీ కాలం మూడేండ్లు.

పితృవియోగం

విజయవాడ, నవంబరు 29:—

ఆంధ్రప్రభ సంపాదక వర్గంలో పనిచేస్తున్న శ్రీ అవసరాల సూర్యారావుగారి తండ్రి అవసరాల వెంకట హనుమంతరావు (73) నిన్న తెల్లవారు జామున స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించారు. "పింగసేన విజయం" అనే నాటకం రచించారు. వీరికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలరు.

స్థానిక వార్తలు

ఆంధ్రప్రజాపార్టీ కార్యవర్గం

విజయవాడ, నవంబరు 29:—

'ఆంధ్ర ప్రజాపార్టీ సంయుక్త కార్యదర్శి డా. ప్రకాశచంద్ర శతపథీగారిలా ప్రకటిస్తున్నారు:

ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశము పార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతను హైదరాబాద్లోని ఖైరతాబాద్ చింతలగూడాలోని 6—2—647 నంబరు శ్రీ పెద్దాడ పాపారావుగారి గృహంలో 1960 డిశంబరు 7న మధ్యాహ్నం 3 గం. జరుగును.

శ్రీనగర్పేటలో సౌకర్యాలు

విజయవాడ, నవంబరు 29:—

విజయవాడలోని శ్రీనగర్పేట వాస్తవ్యుల సంఘం యొక్క సర్వసభ్య సమావేశం మొన్న ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఈసంఘ అధ్యక్షులుగా శ్రీ సోపూరి శేషగిరిరావు ఉపాధ్యక్షులుగా శ్రీ మునిపల్లె వీరరాఘవయ్య, కార్యదర్శిగా శ్రీ ప్రభల రాధాకృష్ణమూర్తి, సహాయ కార్యదర్శిగా శ్రీ ఉప్పలపాటి వెంకట నరసరాజు, కోశాధికారిగా శ్రీ కాశీనాథుని నాగభూషణంగార్లు ఎన్నికైనారు.

ఈ ప్రాంతంలో రోడ్లు మొదలగు కనీస సౌకర్యములు లేకపోవడంగురించి పురపాలక సంఘం వారి దృష్టికి తీసుకొని విజ్ఞప్తులుపంపుటకు తీర్మానించిరి.

శ్రీ పొట్టి శ్రీరాములు జయంతినాడు ప్రభుత్వం శలవుదినంగా ప్రకటించవలసినదిగా కోరారు. శ్రీ సోపూరి శేషగిరిరావు అధ్యక్షత వహించారు.

శ్రీ మరిపిళ్ళ చిట్టి జన్మదినోత్సవం

విజయవాడ, నవంబరు 29:—

విజయవాడ నాల్గవ మండల యువజన కాంగ్రెసు కార్యాలయంవద్ద శ్రీ మరుపిళ్ల చిట్టి జన్మదినోత్సవం జరిగింది. కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య జాతీయ పతాకం ఆవిష్కరించారు. మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పైడిపాటి సింహాచలం బీదలకు అన్నదానం చేశారు. పట్టణ కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ చింతా సర్వారావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో పలువురు ఉపన్యసించారు.

• • •

విజయవాడ పట్టణ 1వ మండల కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ చిట్టిగారి జన్మదినోత్సవ సందర్భంగా శ్రీమతి పోతిన అప్పాయమ్మ పూజలు జరిపారు. శ్రీరాంపిల్ల సూర్యనారాయణస్వాగతం చెప్పారు. సాయంత్రం జరిగిన బహిరంగసభలో డాక్టరు తెన్నేటి వెంకటశేషాచలపతిరావు, పచ్చవ పాపయ్యగార్లు 62 జ్యోతులును వెలిగించారు. శ్రీ చిట్టిగారి జీవిత విశేషాలను గురించి పలువురు ప్రసంగించారు.

శ్రీ తొత్తడి కృష్ణమూర్తి అభినందనలు తెలిపారు.

యువజన కాంగ్రెసు కార్యదర్శుల పర్యటన

విజయవాడ, నవంబర్ 28:—

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జె. రాధాకృష్ణరెడ్డి, కార్యదర్శులు శ్రీయుతులు వి. పురుషోత్తమ రెడ్డి, రాధాకిషన్ రావుగార్లు యీ క్రింది కార్యక్రమం ప్రకారము వివిధ జిల్లాలలో పర్యటించనున్నారు. కాన యువజన కాంగ్రెసు కార్యకర్తలు ప్రజామండలి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయగలందులకు కార్యదర్శి శ్రీ పి. రాధాకిషన్రావు విజ్ఞప్తి చేస్తున్నారు.

కార్యక్రమం: డిశంబరు 1,2 తేదీలు కరీంనగర్, డిశంబరు 3, 4 తేదీలు నిజామాబాద్, డిశంబర్ 5 వ తేదీ: హైదరాబాదు, డిశంబరు 6 వ తేదీ సికింద్రాబాద్, 7వ తేదీ వరంగల్, డిశంబరు: 8, 9 తేదీలు ఖమ్మం, డిశంబరు 10, 11 నల్గొండ, డిశంబరు 12వ తేదీ మెదక్, డిశంబర్ 14వ తేదీ గుంటూరు.

మండల కాంగ్రెసు కార్యాలయ ప్రారంభోత్సవం

మంగళగిరి, నవంబరు 23:—

ఇప్పటకు 7 మైళ్లలోవున్న రామచంద్రపాలెం మండల కాంగ్రెసు కార్యాలయ ప్రారంభోత్సవం శ్రీ ఆలపాటి వెంకటరామయ్య నాయకత్వలో జరిపారు. సభకు శ్రీ తమ్మా రంగారెడ్డి, రావిపాటి ఆంజనేయులు, కొమ్మారెడ్డి వెంకటరెడ్డి, గణపా రామస్వామిశెట్టి యం. యల్.ఏ. గోలి వీరాంజనేయులు మరికొందరు కాంగ్రెసువారు విచ్చేశారు. మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తమ్మా రోసిరెడ్డి నాయకులకు పుష్పమాలలు వేసి స్వాగతమిచ్చారు. సభకు శ్రీ మేకా కోటిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ గణపా రామస్వామిరెడ్డి, తమ్మా రంగారెడ్డి, కొమ్మారెడ్డి వెంకటరెడ్డి, జిల్లాస్థాయీసంఘఉపాధ్యక్షులు శ్రీ జి.ఆర్.కే. రెడ్డి, కె. వెంకట సుబ్బయ్య చౌదరిగార్లు కాంగ్రెసు విధానాలు, ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధి పనులనువివరించారు.

గుంటూరులో కాళిదాసు జయంతి

గుంటూరు, నవంబరు 28:—

'పద్మశ్రీ' కాశీ కృష్ణాచార్యులు ఆంధ్ర సంసత్ ఆధ్వర్యాన 'శ్రీహరిప్రసాద సంస్కృతి సదనములో జరిగిన కాళిదాసు జయంతి ఉత్సవముల ప్రారంభిస్తూ కాళిదాసును మించిన కవి ప్రపంచమున లేడని వాల్మీకి వ్యాస మహర్షులు కేవలం కవులుమాత్రమేకారనీ, కాని కాళిదాసు సామాన్యమానవుడే అయినను తన ప్రతిభా విశేషంచేత 'కవీనాం కవి' అయి రామాయణ భారత భాగవత గ్రంథములతోపాటు తన రచనలకు కూడా శాశ్వతత్వమును సాధించుకోకలిగా డన్నారు.

ఉత్సవ సభకు శ్రీ కావూరి సుబ్బరామయ్య ఆధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎన్. వెంకటకృష్ణ, ముళ్ళపూడి నారాయణశాస్త్రి గారలు ప్రసంగించారు.

తరువాత సంస్కృత పండితులు, విద్యార్థులు సంస్కృత శాకుంతల నాటకములోని కొన్ని దృశ్యములను రసవంతగా ప్రదర్శించారు.

కార్యదర్శి శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి గారి వందన సమర్పణతో ఉత్సవ కార్యక్రమం సమాప్తమైనది.

క్రీడాలోకం:

బొంబాయి జట్టుకు ఛాంపియన్‌షిప్ టైటిల్

—x—

టేబిల్ టెన్నిస్ పోటీలలో రైల్వేస్‌పై గెలుపు

హైదరాబాద్, నవంబర్ 30—

23వ అంతర్రాష్ట్ర టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పురుషుల పోటీలలో బొంబాయి జట్టు నేడు రైల్వేస్ జట్టును ఓడించి బార్నా బెల్లాక్ కప్పు గెల్చుకొన్నది.

బొంబాయి జట్టు ఈ కప్పును గెల్చుకొనడం ఇది 8 వ సంవత్సరం.

జూనియర్స్ ఛాంపియన్ షిప్‌కు సంబంధించిన శావాగ్రాన్ ట్రాఫీని కూడ బొంబాయి ఆటగాళ్లే గెల్చుకొన్నారు. మైసూరును 3—0 ఆటలతో ఓడించి బొంబాయి జట్టు ఈ ట్రాఫీని కైవసం చేసుకొన్నది. ఈ ట్రాఫీ లభించడం వారికి ఇది మూడవసారి.

స్త్రీల పోటీలకు సంబంధించిన జయలక్ష్మీ కప్పు రైల్వేస్ జట్టు గెలుచుకున్నారు. ఈ పోటీలలో వీరు గెల్పొందడం ఇది రెండవసారి.

గౌతమ్ ఆర్ దివాన్ సుధీర్, కె. థక్కర్, ఎస్ ఆర్ బొడాకే ప్రభావంతంగా ఆడి రైల్వేస్ జట్టును చిత్తుచేసి ఛాంపియన్‌షిప్ సాధించారు. రన్నర్స్‌గా వచ్చిన రైల్వేస్ జట్టులో కె. నాగరాజ్, పి. ఎ. హర్యాంపరేలు ప్రశంసనీయంగా ఆడారు.

ఇక జూనియర్స్ పోటీలో మైసూరు, ఐదవ స్థానంతో నెగ్గుతో ఆడి బొంబాయి జట్టుకు ట్రాఫీ సంపాదించి పెట్టారు. నేడు జరిగిన పోటీలలో ప్రత్యేకించి పేర్కొనదగ్గ సాగించిన ఆటను టేబిల్ టెన్నిస్ చరిత్రలో చిరస్మరణీయమైన సన్నివేశంగా పేర్కొనాలి. టేబిల్ టెన్నిస్‌లోని యుక్తులు, కుయుక్తులు అన్నిటినీ ప్రదర్శించి ఎంతో ఉత్సాహంతో, వారు ఆటసాగించి ప్రత్యర్థులను చిత్తు చిత్తు చేశారు.

నేడు జరిగిన పోటీలలో వివిధ జట్ల జయాపజయాలకు సంబంధించిన వివరాలు ఈ దిగువ ఇవ్వబడినవి

పురుషులు: బొంబాయి రైల్వేస్ జట్టును ఓడించినది. 5—0

'ఏ' గ్రూప్ : మహారాష్ట్ర జట్టు బరోడాను (5—1), బెంగాల్ ఉత్తరప్రదేశ్‌ను (5—0), హైదరాబాద్ జట్టు రాజస్థాన్‌ను (5—0), బరోడా బీహార్‌ను (5—1), మద్రాస్ మహారాష్ట్ర జట్టును (5—2), బొంబాయి హైదరాబాద్‌ను (5—0), మద్రాస్ రాజస్థాన్‌ను (5—0) ఉత్తరప్రదేశ్ బరోడాను (5—1), మహారాష్ట్ర బెంగాల్‌ను (5—4) ఓడించారు.

'బి' గ్రూప్: రైల్వేస్ జట్టు విదర్భను (5—0) ఢిల్లీ మధ్యప్రదేశ్‌ను (5—0), సిలోన్ కేరళ జట్టును (5—1), గుజరాత్ ఆంధ్ర జట్టును (5—1) రైల్వేస్ మైసూరును (5—0) సిలోన్ మధ్యప్రదేశ్‌ను (5—1) ఢిల్లీ విదర్భను (5—2) కేరళ ఆంధ్ర జట్టును (5—4) ఓడించారు.

స్త్రీలు: 'ఏ' గ్రూప్: బెంగాల్ బీహార్‌ను (3—0) హైదరాబాద్ రాజస్థాన్‌ను (3—0) మైసూరు బొంబాయిని (3—2) బెంగాల్ హైదరాబాద్‌ను (3—0) రైల్వేజట్టు మహారాష్ట్రను (3—0) ఓడించాయి.

'బి' గ్రూప్ ఢిల్లీ కేరళ జట్టును (3—0) సిలోన్ కేరళ జట్టును (3—1) మద్రాస్ బరోడాను (3—1) పంజాబ్ ఢిల్లీని (3—1), ఓడించాయి.

జూనియర్స్: 'ఏ' గ్రూప్: బొంబాయి ఆంధ్రను (3—0) బీహార్ విదర్భను (3—0) మధ్యప్రదేశ్ రాజస్థాన్‌ను (3—0) ఓడించాయి.

'బి' గ్రూప్, కేరళ హైదరాబాద్‌ను (3—1) మైసూరు మద్రాస్‌ను (3—0) ఓడించాయి.

'సి' గ్రూప్: బెంగాల్ ఉత్తరప్రదేశ్‌ను (3—0) బొంబాయి మైసూరును (3—0) ఓడించాయి.

ఇండియా-పాకిస్తాన్ మొదటి టెస్ట్ పోటీ నేడే ప్రారంభం

—

భారతజట్టులోని ఆటగాళ్ళ పేర్ల ప్రకటన

బొంబాయి, డిసెంబరు 1 —

పాకిస్తాను జట్టుతో, రేపటినుంచి ఇక్కడ ప్రారంభం కాబొన్న మొదటి అన్నీ టెస్ట్ పోటీలో పాల్గొనడానికి గాను భారత జట్టులో ఈ దిగువ ఆటగాళ్ళను ఎన్నుకొనడం జరిగింది.

వారిపేర్లు: నారీకంట్రాక్టర్ (కెప్టెన్) పి. రాయ్, అబ్బాస్ ఆలీబెగ్, వి. ఆర్. మంజ్రేకర్, ఆర్. జి. నడకర్ణి, వి ఎల్ మంజ్రేకర్, సి. జి బోర్డే, ఎస్ పి గుప్త, పి జి జోషి (వికెట్ కీపర్) ఆర్ సుర్తి, ఆర్ బి దేశాయ్, 12వ ఆటగాడు : ఎమ్. ఎల్. జయసింగ్. రిజర్వు: సల్మాసింగు, ఇంద్రజిత్ సింగు, ఎ. ఎల్. వడేకర్.

రాజస్థాన్‌కు చెందిన ఆల్‌రౌండ్ ఆటగాడు ఆర్. సుర్తి, ఒక్కడే టెస్ట్ టీములో కొత్త ఆటగాడు.

జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలు

జయపూర్, నవంబరు 30:—

జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలు నిన్నటి దినం ఇక్కడ ప్రారంభమయాయి. మొదటి లీగు సర్వీసెస్ జట్టుతో జరిగిన పోటీలో ఆంధ్ర జట్టు ఓడిపోయినప్పటికీ మంచి నేర్పును ప్రదర్శించి మొదటినుంచి చివరివరకు 'సవాల్' నాన్న ధోరణిలో తీవ్రంగా ప్రతిఘటించి ఆడారు. స్కోర్: 64—58.

విజయవాడ క్రికెట్

రామచంద్రరావు మెమోరియల్ పోటీలు

విజయవాడ, నవంబరు 30:—

విజయవాడలో జరుగుతున్న రామచంద్రరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటు మొదటి రౌండు ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడినవి:

27 వ తేదీన జరిగిన మొదటి రౌండు పోటీలో విజయా క్రికెట్‌క్లబ్ దుర్గా క్రికెట్ క్లబ్ పై జట్టుపై గణనీయమైన విజయం సాధించింది. విజయాక్లబ్ ఆటగాళ్ళు సూరి, గోఖలే, బ్యాటింగ్‌లో మంచి ప్రతిభ ప్రదర్శించి, మరుమరి 66—30 పరుగులు చేశారు. రామకృష్ణ పరుగు 7 వికెట్లు పడగొట్టటంతో పాటు ఒంటి హ్యాట్ ట్రిక్ కూడా సాధించాడు.

దుర్గా జట్టులోనివాళ్ళంతా చిన్నవాళ్ళు కావడంవల్ల విజయాజట్టు ధాటికి తట్టుకొలేక పోయారు.

స్కోర్ వివరాలు : విజయాజట్టు 5 వికెట్లకు 163 పరుగులు, సూరి 66, గోఖలే 30, ఉదార్బన్ 3—33, దుర్గా జట్టు : 14 పరుగులకు అంతా అవుటయ్యారు. రామకృష్ణ ఒక్క పరుగుకు 7 వికెట్లు పడగొట్టారు.

మరొక రౌండులో (ఫండ్సు) యూనియన్ క్రికెట్‌క్లబ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టును 74 పరుగుల తేడాతో ఓడించింది. స్కోరు వివరాలు : ఫండ్స్ యూనియన్ జట్టు : 112 పరుగులకు అంతా అవుటయ్యారు. బి. ఆర్. పటేల్ 64, శేఖర్ 4—24, నటరాజన్ 3—51 పాలిటెక్నిక్ : జట్టు : 38, పటేల్ 6—10 ఈ పోటీ 28 వ తేదీన జరిగింది.

ఇటీవల ఢిల్లీలో జరిగిన అఖిలభారత చేనేత సదస్సు ప్రతినిధులతో ప్రధాని శ్రీ నెహ్రూ ముచ్చటిస్తున్న దృశ్యం. ఇందులో అఖిలభారత చేనేత వ్యవస్థ అధ్యక్షులు శ్రీ మూదాని సోమప్ప ప్రభృతులు వున్నారు.

తెనాలి పురప్రముఖులు శ్రీయుతులు నటరాజ రామకృష్ణ, అర్జా జనార్దనరావు జి కుమార్ గార్లకు సన్మానం చేశారు.

గోవాపై పోర్చుగల్ చారిత్రక హక్కులు

—:x:—

గుర్తించలేదని ఇండియాపై సాలజార్ ఆక్షేపణ

లిస్బన్, డిసెంబర్ 1—

గోవా భూభాగంపై పోర్చుగల్ దేశానికి ఉన్న చారిత్రక హక్కులను భారత నాయకులు గుర్తించి నిరాకరించడం తనకు 'సంక్షుభితాశ్చర్యాలను' గలిగించినదని పోర్చుగీసు ప్రధాని సాలజార్ నిన్న యిక్కడ ప్రకటించారు.

పోర్చుగీసు వలస ప్రాంతాలపై జనరల్ అసెంబ్లీలో జరిగిన విమర్శలకు పార్లమెంటులో సమాధానమిస్తూ పోర్చుగల్ అంతరంగిక వ్యవహారాలపై సమితి జోక్యాన్ని తాను సహించబోవడంలేదని, గోవా గురించి ప్రస్తావిస్తూ, జనరల్ అసెంబ్లీలో పోర్చుగల్‌ను విమర్శించడంలో ప్రముఖపాత్ర వహించడం ద్వారా పోగొట్టుకొన్న ప్రతిష్ఠను తిరిగి పొందడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని సాలజార్ ఆరోపించారు.

ఆఫ్రికాలో ఉన్న పోర్చుగల్ ప్రాంతాల విషయంలో చిక్కులు కల్పించడం ద్వారా గోవా సమస్యపై మరింత ఒత్తిడి తెచ్చే లక్ష్యంతో భారత ప్రభుత్వం పోర్చుగల్‌పై విరుచుకొని పడుతున్నదని ఆయన అన్నారు.

సాలజార్ తన ప్రసంగంలో ఇండియాపై తీసుకున్న అభిప్రాయం పూర్తిగా వెల్లడించారు. ఆయన ప్రసంగంలోని ఇతర అంశాలివి.

"ఒక్క గోవాపైన మాత్రమే కాకుండా ఆఫ్రికా ప్రాంతంపై కూడా ఇండియా కన్నువేసింది. ఏదో ప్రాంతాన్ని చైనాకు అప్పగించాలని ఇండియా లక్ష్యం. ఇలాగే ఇండోనేషియాలోని న్యూగినీ ప్రాంతాన్ని ఇండోనేషియాకు అప్పజెప్పాలని భారతదేశం వాదిస్తున్నది. ఈ న్యూగినీ ప్రాంతంపై తనకు హక్కులేదని ఇండోనేషియాకు కొన్ని సంవత్సరాల క్రితం చెప్పింది."

ఇండియా ఏజెంట్లు కెన్యాలో నివసిస్తున్న వేలాది గోవా నివాసులను ఆశలు చూపి వెలికించి మళ్ళీ వెళ్ళడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ వారు గోవా స్వాతంత్ర్య ప్రారంభోత్సవ సంస్థలో వారిలో ఎవ్వరూ ప్రతికూల ప్రదర్శనలు చేయలేదని సాలజార్ అన్నారు.

సాలజార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ యింకా యిలా అన్నారు.

"ఆసియాలో ఒక మహోత్తర దేశంగా ఇండియాను మేము గౌరవిస్తున్నాము. అదేశంతో స్నేహసంబంధాలు నెలకొల్పుకోవడమే మా లక్ష్యం.

"భారతదేశంలో చెలరేగుతున్న కరువులు, అంటు రోగాలు, ఇతర ఈతిబాధలు గురించి మేము గోరంతలు కొండంతలు చెయ్యడంలేదు. ఆ లక్ష్యం మాకులేదు కూడా. భారత ప్రభుత్వం తనచేతనయినంత తన ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి కృషిచేస్తున్నదనే నా నమ్మకం"

"కాని భారత ప్రభుత్వం గోవాలోని పోర్చుగీసు నాగరికతను అవహేళన చేయడం సహించరానిది. లక్షలాదికంది గోవాపై పోర్చుగల్ దేశానికి ఉన్న చారిత్రక హక్కులను భారత నాయకులు గుర్తించి నిరాకరించడం మాకెంతో సంక్షుభితాశ్చర్యాలను గలిగిస్తున్నాయి."

"భారత భూభాగంలో ఉన్న పోర్చుగల్ ప్రాంతాలయిన దాదర్, నాగర్‌హవేలీ ప్రాంతాలకు దారిహక్కు గురించి స్పష్టంగా అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును భారత ప్రభుత్వం గుర్తించకపోవడం మరింత విషాదాశ్చర్యాలను గలిగిస్తున్నది. నాగర్ హవేలీ, దాదర్ ప్రాంతాలకు దారిహక్కు విషయమై అంతర్జాతీయ న్యాయస్థానం మాకు అనుకూలంగా తీర్పు యిచ్చింది. కాని ఈ తీర్పును అమలుజరపడానికి మేము ప్రయత్నించారు. కాని ఇప్పుడున్న అంతర్జాతీయ నిబంధనల దృష్ట్యా బలప్రయోగానికి పూనుకోవడం తగదు."

"గోవా చిన్నపిల్లలాంటిది. చిన్న భూభాగమైన గోవా భారతదేశానికి ఏవిధంగాను ఉపయోగపడదు. తరతరాలుగా ఉన్న సంబంధాల దృష్ట్యా గోవాలో పోర్చుగల్‌కు మాత్రమే ఆసక్తి ఉంది. హక్కులున్నాయి."

ఆయుధ విసర్జనపై కెనడా ప్రతిపాదన

సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ విమర్శ

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, నవంబరు 29:—

ఆయుధ విసర్జన సమస్యను పరిశీలించడానికి సమితి ప్రత్యేక పరిశీలక సంఘాన్ని ఏర్పాటుచేయాలంటూ, కెనడా విదేశాంగమంత్రి శ్రీ హోవార్డ్ గ్రీన్ చేసిన ప్రతిపాదనతో వాస్తవికమయిన ఆయుధ విసర్జనాభిలాష ఎంతమాత్రం కనిపించదని సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడు ప్రాస్తావిక అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ పేర్కొన్నారు.

కెనడా ప్రతిపాదన, ఆయుధవిసర్జనకు అంగీకరించడానికి ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలు నిరాకరించినవనే సంగతిని సుస్పష్టంచేసిందని ఆయన అన్నారు.

ఆయుధవిసర్జనవిషయమై రష్యా అనుసరించిన వైఖరిని పాశ్చాత్యదేశాల రాజకీయనాయకులు తారుమారు చేశారని, ఈ సందర్భంలో బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌ను ముఖ్యంగా పేర్కొనవచ్చునని సోవియెట్ ప్రధాని అన్నారు.

సమితి రాజకీయసంఘం ముందున్న పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనలను విమర్శిస్తూ, ఆ రాజ్యాలు ఆయుధ విసర్జనసాధనకు అడ్డుపడుతున్నాయని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

ఎంతో ఓపికతోనూ, పూనికతోనూ, శ్రీ హోవార్డ్ గ్రీన్ సిద్ధంచేసిన ఈ ప్రతిపాదన నెగ్గబోదనే శ్రీ కృశ్చేవ్‌విమర్శ సూచించిందని రాజకీయపరిశీలకులు పేర్కొన్నారు.

సమితి కార్యదర్శికి సహాయోద్యోగులు

—:x:—

నియమించే విషయమై హామర్‌షెల్డు పరిశీలిస్తున్నట్లు వార్త

న్యూయార్కు, డిసెంబర్ 1—

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డ్ తనక్రింద అతి ముఖ్యమైన ముగ్గురు సహాయోద్యోగులను నియమించవచ్చని. వీరిలో ఒక సైనికవ్యవహారాల ప్రవీణుడు ఉండవచ్చని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

మిత్రరాజ్య సమితితో మార్పులుచేసే విషయమై జనరల్ అసెంబ్లీ లో అన్యుక్తులుగా వాదిస్తున్న ముగ్గురితో హామర్ షెల్డ్ సంప్రతింపులు సాగిస్తున్నారు. మూడు రోజులలో ఈ సంప్రతింపులు పూర్తి కాగలవని ప్రారంభంలో అనుకొన్నప్పటికీ, అవిరామంగా ఇప్పటిదాకా సాగుతున్నాయి.

కెనడా నాటి విదేశాంగ మంత్రి పియర్సన్, థాయిలెండ్ దిప్యూటి ప్రధాని రాకుమారుడు వాన్ వాథియాకొర్, సెనిగాలీ విదేశాంగమంత్రి అంద్రెస్ బెలాండే—వీరు ముగ్గురు ఏర్పులలో పాల్గొంటున్నారు. సర్పుల నిమిత్తం హామర్ షెల్డ్ స్వయంగా వీరిని న్యూయార్కు పిలిపించారు.

సమితి కార్యాలయం పాశ్చాత్య రాజ్యాలకు అనుకూలంగా ఏర్పాటయిందని సోవియెట్ కూటమి రాజ్యాలు సాగిస్తున్న విమర్శల దృష్ట్యా తగు మార్పులు చేయడానికి హామర్ షెల్డ్ ప్రయత్నిస్తున్నారు. సమితి ప్రధాన కార్యాలయంలో తమ దేశీయులకు ఎక్కువ స్థానం యివ్వాలని ఆఫ్రికా ఆసియా దేశాలు, సోవియెట్ రష్యా ఆందోళన చేస్తున్నాయి.

సమితికి ఒక్క ప్రధాన కార్యదర్శి బదులు, ముగ్గురు కార్యదర్శులు ఉండాలని ఇటీవలనే సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ సూచన చేశారు. ఈ సూచన అంగీకరించేపక్షంలో సమితి ప్రణాళిక సవరించవలసి ఉంటుంది.

కాంగో, మధ్యప్రాచ్య దేశాల పరిస్థితుల పరిశీలనకు, సైనిక వ్యవహారాల ప్రవీణుని అవసరమని హామర్ షెల్డ్ స్వయంగా భావిస్తున్నారు. ఈ రెండు ప్రాంతాలను సమితి సైన్యం దేశాలు ఉన్నవిషయం తెలిసినదే.

ప్రస్తుతం కాంగోలో సమితి ప్రతినిధిగా పనిచేస్తున్న భారతీయ సైనిక ధికారి బ్రిగేడియర్ రిఖీ బహుశా హామర్ షెల్డ్ కు సైనిక వ్యవహారాల సంప్రదాయకు కావచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

మీ హృదయానందం ఉప్పొంగిదా!

మీసొగసు ప్రతిబింబించగా!

మెరుగైనా సౌందర్యముతో సహజమైన కాంతి హెచ్చిపోవగా—మిమ్మును మాచినా అందరి మెప్పుని సయనానందం పెచ్చుపెరిగెను—అందునే అవి స్వయంగా మీ సురూప మూలమని మీకు దృఢ విశ్వాసం!

ఉన్నమూ సొగసుగా లేనిదే సంపూర్ణ సౌందర్యం పుండదని సినిమాతార లాగే నాగా ఏదుగును ఆమె ఇలా చెప్పుచున్నది, 'అందుకే సొగ్సునైన లక్స్ యందు నాకు గాఢ నమ్మకం, దాని పరిమళమైన నురుగ నా చర్మమును, కోమలముగా మెరయుచుండునట్లు వుంచును.'

పరిమళానికి సౌందర్యమునిచ్చే

LUX TOILET SOAP

శుద్ధమైన, సొమ్ముగుల పట్టు

LTS. 54-X29 TL

హిందుస్తాన్ లీవర్ ఉత్పత్తి

రోవర్స్ కప్ ఫుట్‌బాల్ :

ఆంధ్ర పోలీసు జట్టు ఫైనల్స్‌కు చేరిక

బొంబాయి, డిసెంబరు 1:—

రోవర్సుకప్ ఫుట్‌బాల్ పోటీలో ఆంధ్ర జట్టు (హైదరాబాదు) ఈ సాయంత్రం ఇక్కడ జరిగిన సెమీఫైనల్సు ఆటలో మహమ్మడన్ జట్టు (కలకత్తా) ను 2—0 గోల్సు తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరింది.

భూమి తనఖా బ్యాంకి బిల్లు

"ఎమాల్గమేట్" చేయాలని ప్రాంతీయ సంఘ సిఫారు

హైదరాబాదు, డిశంబరు 1 :—

ఆంధ్ర సహకార సెంట్రల్ భూమితనఖా బ్యాంకి బిల్లును పరిశీలించి ప్రాంతీయ సంఘం నివేదికను నిన్న శాసనసభకు సమర్పించింది.

హైదరాబాద్ సహకార సెంట్రల్ భూమితనఖా బ్యాంకును ఆంధ్రా సహకార సెంట్రల్ భూమితనఖా బ్యాంకితో విలీనంచేయడానికి ఈ బిల్లు ఉద్దేశింప బడింది.

"మర్జర్" కి బదులు "ఎమాల్గమేట్" చేయాలని ప్రాంతీయ సంఘం సిఫార్సు చేసింది. నివేదికను శ్రీ కె. అచ్యుతరెడ్డి శాసనసభకు అందజేశారు. "ఎమాల్గమేటెడ్ బ్యాంకి" మేనేజిమెంటు బోర్డులో 1962 జూన్ 30 వరకు అయా సభ్యులుండాలని కూడా సంఘం సిఫార్సు చేసింది.

సూరత్‌లో అగ్నిప్రమాదం

125 మందికి పైగా నిరాశ్రయ పరిస్థితి

సూరత్, నవంబరు 30:—

నేటి ఉదయం దారుణమైన అగ్నిప్రమాదం సంభవించి మూడు పెద్ద పెద్ద భవనాలు, అనేక పూరిపాకలు దగ్ధమైపోయాయి. 125మందికి పైగా నిరాశ్రయులయ్యారు. నిరాశ్రయులైనవారు చెక్కువభాగం కార్మికులు. క్రిందటి సంవత్సరం వీరంతా తపతినది వరదలవల్ల దెబ్బ తిన్నవారే. వీరికి యిటీవలనే పునరావాసం కల్పించబడింది. నేటి అగ్ని ప్రమాదంలో ప్రాణనష్టమేమీ సంభవించలేదు.

లాంగ్జూనుంచి చైనీస్ నిర్గమనం?

ఢిల్లీ, డిసెంబరు 1 :—

రాజ్య సభలో ప్రశ్నోత్తరాల సమయాన శ్రీరామారెడ్డి లడిగిన ప్రశ్నకుజవాబిస్తూ, భారత ఈశాన్యసరిహద్దులోని లాంగ్జూ నుండి చైనీసులు ఖాళీచేసిన వార్తసంగతి తనకేమీ తెలియదని, అది పూర్తి గాని చేసే అవుపుండాలని, ప్రధాని నెహ్రూ అన్నారు

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 1 :—

కాటాన్సీడ్ ఆర్డినరీ—	రు. 142.00
ఇండియన్ ఐరన్—	రు. 23.84
వెండి (పుష్య)—	రు. 198.25
బంగారం (పుష్య)	రు. 115.95
వేరుసెనగ (ఫిబ్రవరి)	208.25
ఆముదాలు (మే)	178.50
ప్రత్తి జరిల్లా (ఏప్రిల్)	584.25

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 1:—

వేరుశనగపప్పు 240.86కిలో గాములు కాండి	
కొత్తపంట 195.00 నుంచి	200.00
వేరుశనగమూనె 226.86 కిలోగ్రాములు	4,5.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లంగరెడీ తిరుపతూరు ఆముదాలు	335.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్రైలన్ ఎం. ఎస్.	47 75
రాజా ఆరోస్	47 00
వేరుశనగకేకు	27 25

మద్రాసు బులియన్ మార్కెట్

సవరన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎన్.ఎం.బంగారంరెడీ 10 గ్రాములు	117.50
మూసబంగారంరెడీ 10 గ్రాములు	115.50
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	198.75
,, చిల్లర (10 గ్రాములు)	2.[illegible]3

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ. డిశంబరు 1:—

మధ్యాహ్నం 2 గంటకు

బంగారం మూస	135.00
సావరిన్	91.25
వెండి 100 తు.	222.00
వెండి 1 తు.	2.25

విజయవాడ మార్కెట్ ధరలు

(మాగాణి) పెసలు బస్తా	46—00
(మెట్ట) పెసలు	45—00
నల్లపెసలు నీలాలు 45.00	46—00
మినుములు	48—00
కందులు	42—00
శనగలు	46—00

లక్నో యూనివర్సిటీ

మరిమూడు రోజులవరకు మూసివేత

లక్నో, డిసెంబరు 1:—

లక్నో యూనివర్సిటీ డిసెంబరు ఒకటవతేదీ నుండి మరి మూడురోజులవరకు మూసివేస్తున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గతరాత్రి ప్రకటించారు. నవంబరు 28 వ తేదీన విద్యార్థుల నిరసన ప్రదర్శనలు జరిగిన అనంతరం డిసెంబరు 1 వ తేదీవరకు యూనివర్సిటీని మూసివేసినట్లు ప్రకటించిన విషయంతెలిసినదే.

దీర్ఘకాల మన్నికకు
వీనస్ బనియనులు
వాడండి
VENUS KNITTING COMPANY
TIRUPUR

ఇండియా గవర్నమెంటు

ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ

(ఆహార శాఖ)

నం 2 (20) 60 ఎస్. టి. ఐ (పి.అం డి) — ఏ — ఆవడి సెంట్రలు స్టోరేజి డిపో లోనూ, మద్రాసు హార్బరు గోడౌన్లలోనూ మద్రాసు సిటీ గోడౌన్లలోనూ, వున్న సుమారు 460 మణుగుల బియ్యం మద్రాసు—7 చూళై డెమెల్లోరోడు నం. 2 వద్ద 14—12—60 ఉ. 11 గం.లకు మద్రాసు-4, మైలాపూరు నం 64 లజ్ చర్చిరోడ్డులో రీజనల్ డైరెక్టర్ (ఆహారశాఖ) వారిచే అమ్మబడును. వేలంషరతులు వగైరా దరఖాస్తునిమీద ఆయన వద్దనుండి పొందవచ్చును. డి.పి—540 (19) 60

సంగ్రహ ప్రకటన

అమ్మకం

1. T. Shore & sons, England. 18 HP స్టీంబాయిలరు యింజనులై పెన్ను అమ్మబడును.

2. క్రాస్లిక్రూడ్ ఆయిలుఇంజను 25 HP

3. 6 టన్నుల సైజ్ ట్రాక్టరు టయిలరు పై మూడూ రర్కంగు ఆర్డరులో వున్నవి. వివరములకు ఆత్మకూర్ రఘురామిరెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా.

కుచేల – సుచేల



BINNY—a great name in textiles

బిన్నీ—గుడ్డలలో గొప్ప పేరు

సుచేల: "ఇప్పుడు ఒరేయ్, నిరాశపడకు, అనుకుంటాను పీ బట్టలేరా కారణము ..."

కుచేల: "ఆ ఏమిటి బట్టలా? వాటిమీద ఎంత డబ్బు పెడుతున్నానో తెలుసా?"

సుచేల. "అయితే నీవు తీసుకొనే బట్ట మంచిది కాదు. నేను చెబుతాను—బిన్నీస్ సూటింగులు కొను. బిన్నీవారి విశిష్టత వారి ఉత్పత్తిని విగ్రహిస్తుంది. కంటికి కనిపించకుండా బట్టలో ఉండే లోటుపాట్లు జాగ్రత్తగా తీర్చబడినాయి ఎప్పటికప్పుడు సరిచేయబడుతున్నాయి. అందుచేతే బిన్నీవారి సూటింగ్‌లు బల్లనూరుతూ చాలాకాలం మన్నుతాయి.

ప్రతి ఏటా బిన్నీస్ సుమారు 90 మిలియను గజాల బట్ట తయారీ చేస్తున్నారు ఇదిగో వారివి కొన్ని రకాలు

షర్టింగులు — ఖాకీ డ్రిల్లులు — చలువచేసిన మరియు రంగు డ్రిల్లులు ఆంటిక్రీజ్ సూటింగులు—టస్సోరులు—యూనియన్ ఫాబ్రిక్స్ — తువ్వాళ్లు — శిల్కు చీరలు — రగ్గులు వగైరా.

గమనించండి:—మీకు కావలసిన బిన్నీ బట్టలన్నీ మా కంట్రోల్ ధరలకు అనుమతి పొందిన "బిన్నీస్ స్టాకిస్ట్స్" అని సైనుబోర్డు పెట్టిన వారిదగ్గర దొరకును.

WE STOCK QUALITY FABRICS BINNY & CO. MADRAS LTD

బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్

బెంగళూర్ ఉలెన్ కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

మేనేజింగ్ ఏజంట్లు : బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

Printed and Published by S V SWAMY, B.A., at the Andhra Prabha Press, Gandhinagar, Vijayawada & Editor, NEELAMRAJU VENKATA SESHAIAH.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 80887

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	16—00
సంవత్సరానికి	28—00	31—00

ప్లాస్టిక్ నాణెములు

లండన్, డిశంబరు 1:—
ఇటువైన (బిటన్‌లో ప్లాస్టిక్‌తోనే పెన్నీలను తయారు చేసే అవకాశం కలదని బ్రిటిష్ టంకశాల డిప్యూటీ మాస్టర్ శ్రీ జె. హెచ్. జేమ్స్ తనవార్షికనివేదికలో పేర్కొన్నారు. చిన్న నాణెములకే ప్లాస్టిక్‌ను వాడి పెద్దనాణెములకు వెండి, కరెన్సీకి కాగితం ఉపయోగించవచ్చునని కూడా ఈయన సూచించారు.

సంపుటి: 25 సంచిక: 333 ★ విజయవాడ 3-12-1960 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

రాష్ట్ర ప్రణాళికకు అప్పులు అదనపు పన్నుల ద్వారా రు. 15 కోట్లు

మొత్తం రు. 305 కోట్ల ప్రణాళికకు కేంద్రసహాయం రు. 200 కోట్లు. రాష్ట్రం వాటా రు. 105 కోట్లు

వ్యవసాయరంగానికి 149, విద్యుచ్ఛక్తికి 65 పరిశ్రమలకు 19 కోట్ల కేటాయింపు

చిత్తు ప్రణాళికలో చేర్చిన అనేక పథకాలపై సవరించిన ప్రస్తుత ప్రణాళిక మౌనం

హైదరాబాద్, డిశంబరు 2:—

రాష్ట్ర తృతీయ ప్రణాళిక పెట్టుబడికి కేంద్రం రు. 200 కోట్లు ఇయ్యగలదనీ, రాష్ట్రప్రభుత్వం రు. 90 కోట్లు పెట్టుబడి పెట్టగలదనీ, ఇవికాక రాష్ట్రప్రభుత్వం అదనపు పన్నులద్వారా అప్పుల ద్వారా మరొక 15 కోట్లు సంపాదించి, మొత్తం పెట్టుబడి రు. 305 కోట్లు ఖర్చుచేయవలసి ఉంటుందని ఇప్పుడు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రణాళికలో ఆయా అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన మొత్తాలు మొత్తంమీద జాతీయ ప్రణాళికలో రాష్ట్రాంతరంగంలో అనుసరించిన ప్రాధాన్యతల ననుసరించే నిర్ణయించారు. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయిక ప్రాంతం కావటం చేత ఎక్కువ ధనం(రు 76.23 కోట్లు) నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి కేటాయించటం జరిగింది. దీని మూలంగా వైద్యసేవకు కేటాయించిన మొత్తం కొంత వరకు తగ్గిపోయింది. నీటి పారుదలకు కేటాయించిన ధనంలో ఎక్కువ భాగం (రు45కోట్లు) నాగార్జున సాగర్ ప్రాజెక్టుకే ప్రత్యేకించటం జరిగింది.

రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడిలో 48. 95 శాతం (రు.149. 31 కోట్లు) వ్యవసాయానికి, నీటిపారుదలకు కేటాయించ బడింది. ఆ తరువాతి పెద్దపద్దు విద్యుచ్ఛక్తి కి(రు64.94కోట్లు) కేటాయించారు.

విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం మొదలైన సాంఘిక సేవలకు మొదటి రెండు ప్రణాళికల తోను తగినంత ప్రాధాన్యం ఇయ్యలేదు. ... సారి రు 55.51 కోట్లు కేటాయించి, వీటికి తృతీయ ప్రణాళికలో తగిన ప్రాధాన్యమియ్యటానికి ప్రయత్నం జరిగింది.

పరిశ్రమలకు రు 19. 43 కోట్లు మాత్రమే కేటాయించినప్పటికీ ప్రైవేటు పెట్టుబడులు కేంద్ర ప్రభుత్వపు పెట్టుబడులు కలిసి ఈ మొత్తం బాగా పెరగ గలదని భావిస్తున్నారు.

ఇవికాక, రవాణాకురు 11.56 కోట్లు, చిల్లర మల్లర వాటికి రు 4. 35 కోట్లు, కేటాయించ బడినవి.

మొత్తం ప్రణాళిక పెట్టుబడిలో రు 199 కోట్లు యిప్పటికే ప్రారంభించిన పనులకే వినియోగం కావలసి యున్నది.

ప్రణాళిక పెట్టుబడి అయిదు సంవత్సరాలలో ఈ క్రింది విధంగా వ్యయం చేయబడుతుంది.

1961—62 లో రు. 53 కోట్లు
1962—63 లో రు. 57 కోట్లు
1963—64 లో రు. 61 కోట్లు.
1964—65 లో రు. 65 కోట్లు.
1965—66 లో రు. 99 కోట్లు.

సంవత్సరాల వారీగా యీ కేటాయింపు తాత్కాలికమైనది మాత్రమే. ... కేంద్ర సహాయాన్ని ... దృష్టిలో పెట్టుకొని ప్లానింగు కమిషన్‌తో సంప్రతించి యీ కేటాయింపు చేయబడింది.

సవరించబడిన యీ ప్రణాళికలో ఒక కోటి రూపాయలు గాని, అంతకు మించి గాని వ్యయం కాగల పథకాలు 25 వున్నవి. యీ ప్రణాళికలో ధనం కేటాయించబడిన కొన్ని ప్రధానమైన ప్రాజెక్టుల వివరాలు యీ క్రింద పొందుపరచబడినవి.

పోచంపాడు ప్రాజెక్టు రు. 4 కోట్లు, శ్రీశైలం ప్రాజెక్టు రు. 8 కోట్లు, కొత్తగూడెం థర్మల్ పథకం రు. .54 కోట్లు, రాజమండ్రి కాగితాల మిల్లు ... రు. 4 కోట్లు, గోస్తని నది కొత్త పథకం రు. 2.94 కోట్లు, విశాఖపట్నం నీటి సరఫరా అభివృద్ధి పథకం రు 2.02 కోట్లు, మంజీర నీటి సరఫరా పథకం రు 2 కోట్లు.

రాజేంద్రనగర్ వద్ద ఏర్పాటు చేయదలచిన గ్రామీణ విశ్వవిద్యాలయానికి యీ ప్రణాళికలో కేటాయింపు జరుగలేదు. చిత్తు ప్రణాళికలో దీనికి రు. 226 లక్షల కేటాయింపు ఉండగా యీ సవరించబడిన ప్రణాళికలో దాని పేరేలేదు.

తిరుపతిలో ఒక వ్యవసాయ కళాశాల స్థాపించడానికి, బాపట్ల, హైదరాబాద్‌లలో ప్రస్తుతమున్న వ్యవసాయ కళాశాలలను అభివృద్ధి చేయటానికి మాత్రం దీనిలో కొంత ధనం కేటాయించ బడింది.

వ్యవసాయోత్పత్తి, రాష్ట్రంలో 94.68 లక్షల టన్నులు జరగాలని తృతీయ ప్రణాళిక నిర్ణయిస్తున్నది. అంటే, యీ ప్రణాళికా కాలంలో అదనంగా 24.04 లక్షల టన్నుల ఆహారం ఉత్పత్తి చేయవలసి వుంటుంది. తృతీయ ప్రణాళికాంతానికి చెరుకు ఉత్పత్తి ఏటా 73 లక్షల టన్నుల ఉంటుంది. ప్రత్తి ఉత్పత్తి 35 వేల

(మిగతా 4 వ పేజీలో)

తాజావార్తలు
[4 వ పేజీలో]



లుముంబా అవతారాలు

లుముంబా అరెస్టైనట్లు మొబుటూ ప్రకటన

ఇది అసాధ్యమని సమితివర్గాల సందేహం

కాటంగాలో ల్యూనా పట్టణంపై బాలుబా జాతివారి దాడి

లియోపాల్డ్‌విల్లీ, డిశంబర్ 2 —

పదవీ భ్రష్టుడైన కాంగో ప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబాను కాసై రాష్ట్ర రాజధాని అయిన లులువా బోర్గ్‌లో అరెస్టుచేసినట్లు ఇవాళ ప్రకటన జరిగింది. ఇది ఇలా వుండగా, కాటంగాలో ... విస్తారంగాజరిగే ల్యూనా పట్టణంపై మరొకసారి దాడిచేయటానికిగాను బాలుబా జాతివారు గుమిగూడుతున్నారు.

ఈ వారాంతాన లియోపాల్డ్‌విల్లీలోని తన గృహనిర్బంధం తప్పించుకుపోయిన శ్రీ లుముంబాను నిన్నను లులువాబోర్గ్‌లో అరెస్టు చేసినట్లు, ఇక్కడి కాంగోలీస్ అధికారవర్గాల వారు తెలియ జేశారు. స్టాన్‌లీవిల్లీ మార్గ మధ్యంతో యీ అరెస్టు జరిగినది.

శ్రీ లుముంబా తనకు ప్రబల స్థావరమైన స్టాన్‌లీవిల్లీకి వెడుతున్నట్లు తెలుస్తున్నది. తన ప్రభుత్వాన్ని అక్కడ ఏర్పాటుచేయడానికి గాను అయన వెడుతున్నట్లు భావిస్తున్నారు.

కర్నల్ మొబుటూ యివాళ ఒక ప్రకటనచేస్తూ లియోపాల్డ్‌విల్లీలో తన సైనికుల కాపలానుంచి తప్పించుకుపోయిన శ్రీ పాట్రిస్ లుముంబాను స్టాన్‌లీవిల్లీకి వెడు వుండగా కాసై రాష్ట్ర రాజధాని అయిన లులువాబోర్గు వద్ద ... అరెస్టు చేసినట్లు తెలియ జేశారు.

అరెస్టువార్త అనుమానాస్పదమట

శ్రీ లుముంబా అరెస్టు అయినట్లు ఐక్యరాజ్య సమితికి మాత్రం నిర్ధారణగా ఏమీ వార్త రాలేదు.

ఇక్కడి ఐక్యరాజ్య సమితి కార్యాలయం లోని ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ లులువా బోర్గు వద్ద శ్రీ లుముంబాను అరెస్టు చేయడం సాధ్యం కాదని, ఎందువల్లనంటె నిన్నను అంతకు పూర్వం పోర్ట్ ఫ్రాంక్వీ వద్ద వున్న వ్యక్తి ఆ సాయంత్రానికల్లా స్టాన్‌లీవిల్లీకి చేరడం కేవలం అసాధ్యమని తెలియ జేశారు.

శ్రీ లుముంబా అరెస్టు నిజానిజాలను తెలియజేస్తూ లులువాబోర్గులోని ఘనా సైనికుల వద్దనుంచి వార్త కోసం ఐక్యరాజ్య సమితి ఇవాళ ఎదురు చూస్తున్నట్లు ఆ ప్రతినిధి తెలియ జేశారు.

బాలుబాల దాడి

ఎలిజబెత్‌విల్లీ, డిసెంబరు 2 —

ఎలిజబెత్‌విల్లీకి వాయువ్యంగా సుమారు 150 మైళ్ల దూరాన వున్న ల్యూనా పట్టణం పైన పెద్ద పెట్టున దాడి చేయడానికి నాలు సుమారు మూడువేలమంది బాలుబా జాతివారు ఇవాళ గుమిగూడు తున్నట్లు కాటంగా దేశీయ వ్యవహారాల శాఖ ప్రకటించింది.

నేటి ఉదయం సుమారు 150మంది బాలుబా జాతివారు దాడి జరిపి, పట్టణపు ఆఫ్రికన్ ప్రాంతంలో ముగ్గురు ఆఫ్రికన్లను చంపి

(మిగతా 4 వ పేజీలో)

తెలంగాణా పంచాయతీ ఎన్నికలు

డిశంబరు 17, ఫిబ్రవరి 17 మధ్య నిర్వహించాలని ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, డిశంబరు 2:—

తెలంగాణాలోని పాత గ్రామపంచాయతీలకు 1960 డిశెంబరు 17, 1961 ఫిబ్రవరి 17 తేదీల మధ్య లో ఎన్నికలు జరుగుతాయని రాష్ట్రప్రభుత్వం నేడు ప్రకటించింది.

రెవిన్యూ సిబ్బంది అంతా జనాభా లెక్కల తయారు చేయుటంలో నిమగ్నులై వుంటారు గావున యీ ఎన్నికలు 1961 మార్చి 15 వరకు వాయిదా వేయవలసిందిగా జనాభాలెక్కల సూపరింటెండెంటు కోరినప్పటికీ, యీ ఎన్నికలు యింతకు పూర్వం 1960 లోనే రెండు సార్లు వాయిదా వేయబడి వున్నందునను, ఎన్నికలు వాయిదా వేసేందుకు ప్రజాభిప్రాయం అనుకూలంగా లేనందునను జనాభాలెక్కల సూపరింటెండెంటు అభ్యర్థనను ప్రభుత్వం మన్నించజాలక పోతున్నదని ప్రభుత్వం నేడు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

ఎన్నికలు జరిగే కాలంలో కూడా, ఎలాంటి ఇబ్బంది లేకుండా జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం అమలు జరుగ గలదని కూడా యీ ప్రకటనలో పేర్కొనబడింది.

అందుచేత ప్రభుత్వం యీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించవలసిందిగా స్థానిక స్వపరిపాలనా శాఖను కోరింది.

ప్రకటించబడిన విధంగా తెలంగాణా పంచాయతీలకు ఎన్నికలు జరుగ గలవని ప్రభుత్వం తెలియ జేస్తున్నది.

ఆంధ్రలో తుఫాను

మద్రాసు, డిసెంబరు 2:—

రాబోయే 48 గంటలలో గంటకు 40 మైళ్లకు మించిన వేగంతో ఆంధ్ర ప్రదేశ్ కోస్తాప్రాంతంలోను, దానికి పరిసరాన వున్న మద్రాసు రాష్ట్రపు కోస్తా ప్రాంతంలోను తుఫానుగాలి వీయవచ్చునని తెలుస్తున్నది.

1962 ఎన్నికలలో వివిధ పక్షాల బలం

కాంగ్రెసు పార్లమెంటుసభ్యుల చర్చలలో శ్రీ సంజీవరెడ్డి సమీక్ష

ఢిల్లీ, డిశంబర్ 2:—

1962 ఎన్నికలలో కాంగ్రెస్ బలం, ప్రతి పక్షాల బలం ఎలా వుండగలదో కాంగ్రెస్ అధ్యక్షుడు యీ వారంలో వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులతో జరిపిన సమావేశంలో సమీక్షించినట్లు తెలుస్తున్నది.

పార్లమెంటు ప్రస్తుత సమావేశం పూర్తి అయిన తరువాత కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులందరు తమ తమ నియోజక వర్గాలలో పార్టీ ... వేసి తిరిగి ... తెలియ జేయవలసిందిగా శ్రీ సంజీవరెడ్డి వారికి సూచించినట్లు కూడా తెలిసింది.

శ్రీ సంజీవరెడ్డి నేడు ... కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులతో చర్చలు జరిపారు. ద్విసభ్య నియోజక వర్గాలను ఉంచటమే లాభదాయకమని వారు ఆయనకు చెప్పారు.

రోదసీనౌకలోని శునకాల పరిస్థితి

పరిభ్రమణవేగాన్ని తట్టుకొని ఆరోగ్యంగా ఉన్నట్టు టాస్ ప్రకటన

మాస్కో, డిసెంబర్ 2 —

భూమిచుట్టూ ప్రదక్షిణం చేస్తున్న మూడవ రోదసీనౌక ప్రచండ వేగాన్ని అందులోని రెండు కుక్కలు తట్టుకోగలిగినవని, వాటి ఆరోగ్యపరిస్థితి బాగున్నదని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

... 19.995 ... 180 కిలోమీటర్ల ఎత్తున ఉన్నదని టాస్ పేర్కొన్నది.

(రోదసి ... 4 వ పేజీలో)

రష్యా కొత్త రూబుల్

ఇండియా రూపాయకు ఇబ్బంది ఉండదని మొరార్జీ హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 2:—

సోవియట్ రష్యా కొత్త రూబుల్ నాణెమును ... ఇండియా రూపాయిపై ఎలాంటి ప్రభావం ఉండదని భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లోక్‌సభలో నేడు ప్రకటించారు. ఇటీవలనే రష్యా వచ్చేఏట్నుంచి కొత్త రూబుల్‌ను ప్రవేశపెట్టడానికి నిర్ణయించిన విషయం తెలిసినదే.

బాబూజీ



"మళ్లీ ట్రంక్ కాల్, అంతేనా!"

జనరల్ ఇన్సూరెన్స్ జాతీయం చేయాలి

లోక్ సభలో తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 2:—

జనరల్ ఇన్సూరెన్సును జాతీయం చేయాలని కోరుతూ ... శ్రీ ... లోక్ సభ నేడు రెండు గంటలు చర్చ జరిపింది.

...

సొగసుగా కనపడండి...
సొగసుదనమును అనుభవించండి...
సొగసుగా ఉండండి... మీరు ఎంపికొండుకుపిలుగా
మొరార్జీ కంపెనీ వివిధ రకముల మరియు రంగుల ఒక్టిలను అందచేస్తోంది. వీటితో మీరు అన్ని సమయములలోను సొగసుగా ఉండటమే కాకుండా ఆ అనుభవమును కూడి పొందగలరు.

మొరార్జీ మిల్స్ బొంబాయి 12

ఆంధ్రప్రదేశ్ యొందలి గుంటూరు, కృష్ణా, ... మరియు ఉభయ గోదావరి జిల్లాలలో ఆధునిక పద్ధతులలో పొగాకు ఎదుగుచేయుటకు ... వర్జీనియా పొగాకు ... గుంటూరు, ... వర్జీనియా సిగరెట్ పొగాకును ...

-పొగాకు గాథ...5

పనామా
మంచి సిగరెట్ —
చివరిదమ్ము వరకూ మంచిది

బొంబాయి—57
భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT-705 TEL

వకో విరేచన చాక్లెట్
కనుగులతో
తెప్పించండి.
ప్రతి షాపులోను దొరకును.
ట్రేడ్ కంపెనీ, విజయవాడ—2.

డాక్టరుగా వుండండి !
ఇంటివద్ద మనస్సున్నపుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజీనుంచి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

క్రాస్ పోలియో క్రెడిల్ విడిగాగాని, ఫ్రేమ్‌తోగాని కావలయును. అమ్మదలచినవారు వివరములు మాకు వ్రాయండి.
"ఒంటగారు న్యూస్", గుంటూరు—2.

అమ్మకము

(1) ఒక లంకాషైర్‌బాయిలరు 30'×8', 1080 రేటింగు — మంచి స్థితిలో ఉన్నది. పిట్టింగులతో కంప్లీటు (2) ఒక ఆష్టన్ ఆండ్ ఫ్రాస్టు, లాంగు స్ట్రోక్ హారిజాంటల్ కాంపౌండ్ స్టీం యింజన్ — కోర్లిస్ వాల్వులతో అమర్చబడింది. 450 హా. ఫ. వరకు పనిచేయునది (3) ఒక స్టీల్ చిమ్నీ — సుమారు 60 అ ఎత్తు 3½ అ. డయామీటరు (బాటంలో) అమ్మబడును. వివరములకు: బాక్సు నం. 1045, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—2.

కావలెను

శ్రీ పద్మావతీ కళాశాలయందు మెకానిక్ (ఎలక్ట్రిక్) పనికి ఖాళీయున్నది. పదవునకు అర్హత కలవారివద్దనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. వయస్సు పరిమితి 35 సం. లు. మెట్రిక్, ఎలక్ట్రికల్, మెకానికల్ పనిలో గవర్నమెంటువారిచే ఆమోదింపబడిన ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్‌వారిసర్టిఫికేట్టు పొందియుండవలెను. ఫిట్టింగు ఉత్తీర్ణులైనవారు 2 సం. ల అనుభవము కల్గియుండవలెను. సదరు ఉద్యోగము యొక్క స్కేలు రూ 70—3—100+డి.ఎ. సదరు ఉద్యోగమునకు అర్జీ తేదీన్ని 15—12—1960లోపల ఈ క్రింద సంతకముచేసినవారికి పంపుకోవలెను.
పి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
టి. టి. దేవస్థానములు, తిరుపతి.

టెండర్లు నోటీసు

కొలకలూరు పంచాయతీ.

కొలకలూరు పంచాయితీ యేరియాలో సుమారు రు 2,080—లు యస్టిమేటు విలువ గలిగిన 9 గ్రావెలు రోడ్లు మరమ్మతు చేయుటకు ది 12—12—60 తేదీ సాయంత్రం 4 గం. లకు తగువ సంతకము చేసిన వారిచ్చే సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ప్రతిపనికి యస్టిమేటు విలువపైని నూటికి రు. 5 లు ధరావతు చెల్లించవలెను. వచ్చిన టెండర్లను అదే రోజు, హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు, ఇతర వివరములు ఆఫీసుపనిచేయుకాలమందు తెలుసుకొనవచ్చును.
సం) ఉప్పల గోపాలరావు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

నోటీసు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, హైదరాబాదు.
అప్పీలు నెం. సి.యమ్.యస్.ఏ. 60/55.
... అప్పీలుదారులు— ... అప్పీలువాదులు
ప్రతివాదులు
పై అప్పీలులో 1వ ప్రతివాది అయిన ... అంబన్న అయ్యగారికి,—
పై అప్పీలు వాదులచేత దాఖలు చేయబడి హైకోర్టులో పెండింగుగా ఉన్నది. మీకు జారీ చేయబడిన నోటీసులు మీరు తీసికొనలేదు.
కనుక ఈనోటీసు తేదీనుంచి 30 రోజులలోగా మీరు ఖుద్దునగాని వకీలు మూలముగాని హాజరు కానిచో అప్పీలు మీవాదుల్ని వినబడి కోర్టువారి ఉత్తరువు ప్రకారం ఈ నోటీసు ఇవ్వబడినది.
హైదరాబాదు — నల్లూరి పార్థసారథి
8—11—60 — అప్పీలువాదుల అడ్వకేటు.

జపాన్‌కు ముడి ఇనుము ఎగుమతి

ఈ ఏడాది 25 లక్షలటన్నులని వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 2:—
భారతదేశం ఈ సంవత్సరంలో 25 లక్షల టన్నుల ముడి ఇనుమును ఎగుమతి చేయగలదని తెలుస్తున్నది. గత సంవత్సరం 19.42 లక్షల టన్నుల ముడి ఇనుమును ఇండియా ఎగుమతి చేయగలిగింది.
1960—61 సంవత్సరంలో ఎగుమతుల విషయమై సంప్రదింపులు జరుగుచున్నాయి.

(6 వ కాలం తరువాయి)

ఎందుకు కాంగ్రెస్ అనే మహాసంస్థలో ఒక పైస్థానంలో ఉంచినందుకు. నాపట్ల విశ్వాసాన్ని ప్రదర్శించి ఈ ఉన్నతాధికార పదవిని నాకు అప్పగించినందుకు కృతజ్ఞత ప్రకటిస్తూ రాష్ట్ర శ్రేయోభివృద్ధికై ఎల్లరు ఆశించిన విధంగా శక్తికొలది కృషిచేస్తానని మిత్రులకు, ప్రజలందరికి వినయంతో మనవి చేస్తున్నాను.

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర శుద్ధ పూర్ణిమ
1960 డిశంబర్ 3. శనివారం
పూర్ణిమ ఘ. 9—55 వరకు
రోహిణి రా. 8—57 వరకు.
వర్జ్యం ప. 12—16 నుండి 2—00
తె: 3—6 నుండి 4—52 వరకు

1960 డిశంబరు 3, శనివారం

రాజకీయ పక్షాలకు విరాళాలు

రాజకీయపక్షాలకు కంపెనీలు ఎట్టి విరాళాలనూ ఇవ్వరాదని నిషేధించగల తెగువ కేంద్ర ప్రభుత్వం చూపలేకపోయింది. ఆ ఇచ్చే విరాళాలకు ఒక పరిమితిని మాత్రం నిర్ణయిస్తూ లోక్ సభలో కంపెనీల చట్టాని కొక సవరణను ఆమోదింపజేశారు.

ఈ సవరణ ప్రకారం, ఒక కంపెనీ, ఏ రాజకీయ పక్షానికైనా, ఒక సంవత్సరంలో, రు. 25,000 లు గాని, లేక లోగడ మూడు సంవత్సరాల సగటు నికరాదాయంలో నూటికి 5 వంతుగాని, ఈ రెంటిలో ఏది ఎక్కువ అయితే అది, విరాళంగా చెల్లించడానికి ఎట్టి అభ్యంతరమూ ఉండదు.

ఈ విరాళాల ద్వారా దేశంలో ఎట్టి అవినీతి ప్రబలడానికి వీలుందో తేలికగా ఊహించుకోవచ్చు. కాంగ్రెసు పక్షంమీద ఇప్పటికే కొన్ని ఆరోపణలు పడిఉన్నాయి. ప్రతిపక్షసభ్యులు చేసిన ఆరోపణలను శ్రీ లాల్ బహదూరు శాస్త్రిగారు గట్టిగా నిరాస చేశారే అనుకోండి. ఈ విరాళాల విషయంలో కంపెనీలను కాంగ్రెసు పార్టీతరఫున బలవంతపెట్టడం గాని, వాటికి ఏవో ప్రయోజనాలు చూపెట్టడం గానీ, జరిగి ఉండక పోవచ్చు. కాని, అటువంటి ఆరోపణలకు కాంగ్రెసు ఎందుకు అవకాశమివ్వవలె ననేదే ప్రశ్న.

లోకసభలోని ప్రతిపక్షాలన్నీ ఈ సవరణను వ్యతిరేకించాయి. కంపెనీలు రాజకీయ పక్షాలకు విరాళాలివ్వడాన్ని పూర్తిగా నిషేధించాలన్నదే వారి కోరిక. రాజకీయ పక్షంలో తాముకూడా చేరివున్నవి గనుక, కంపెనీల వలన తాముకూడా విరాళాలు పొందవచ్చుననే ధైర్యం వాటికి లేదు. అధికారస్థానంలో ఉన్న పార్టీ కాంగ్రెసు. పలురకాల కంట్రోళ్ళతో వాటిపై అది అధికారాలు చలాయించడం ఇదివరకే ఉంటూ ఉన్నది గనుక, ఈ విరాళాలు చాలవరకు కాంగ్రెసే తన్నుకొని పోతుంది గాని, తమకు దక్కేవి ఏమంతగా ఉండవని వాటికి అపనమ్మకమే.

వ్యాపార స్వేచ్ఛ ఉండాలంటూ, ప్రయివేటు పరిశ్రమల తరఫున జోడుగా నిలబడ్డ స్వతంత్రపార్టీ కూడా ఈ విరాళాలపై నిషేధాన్నే అభిలషిస్తున్నది. అధికార స్థానంలో ఉన్న కాంగ్రెసుకు జడిసి కంపెనీలు తనకు విరాళాలు ఇవ్వడానికి వెరుస్తాయని దాని నిశ్చయం. స్వతంత్రపార్టీపై ఎంతఅభిమానమున్నా, ఏ కంపెనీ కూడా ప్రభుత్వాన్ని ధిక్కరించి సద్యః ప్రయోజనాలు విడనాడుకోనేరదనే దృష్టి దానిది.

రాజకీయ పక్షాలకు కంపెనీలిచ్చే విరాళాలు ప్రకటించే ఏర్పాటొకటి చెయ్యబడింది. కాని, అందువలన ఇతర రాజకీయ పక్షాలకు నిండింది ఏమీ లేదు. ఎంతెంత విరాళం ఇచ్చిందీ వెల్లడిచేసే ఏర్పాటు తమకు మరింత ప్రతిబంధకంగా తయారవుతుందని వాటి భయం.

రాజకీయపక్షాలకు విరాళాలిచ్చే స్వేచ్ఛ వ్యక్తులకుంటూ ఉన్నప్పుడు, కంపెనీలకు మాత్రం ఏల ఉండరాదనే ధోరణిలోనే కేంద్ర ప్రభుత్వం ఆలోచించినట్టుంది. ముఖ్యంగా ఇంత విశాల దేశంలో, ఎన్నికలు అత్యంత వ్యయభరితంగా తయారవుతున్నప్పుడు, రాజకీయపక్షాలకు విరాళాలు విరివిగా కావలసి ఉంటాయనే దృష్టి దానికున్నది. ఇదంతా నిజమేకావచ్చు. కాని, ఈ ఏర్పాటువలన కాంగ్రెసుకున్న అధికారస్థానాన్ని బట్టి ఇతర పార్టీలకంటె తానే ఎక్కువ ధనాన్ని ఏదోఒకవిధంగా సంపాదించి, ఇతరపార్టీలకు లేని సౌకర్యాలతో ఎన్నికలలో పోటీ చెయ్యగోరుతున్నదనే అపనిందకు గురిఅవుతున్నది. ఇలాంటి అపనిందలకు తావివ్వడం కాంగ్రెసుకు ఎంతమాత్రం క్షేమకరం కాదు.

కాంగ్రెసుకు తాను నీతిబద్ధంగా వ్యవహరించగలనన్న ధైర్యమే ఉండవచ్చు. కంపెనీల చట్టంలోని నిబంధనలు తనవలన దుర్వినియోగం కాబోవనే నమ్మకమే తనకుండవచ్చు. కాని అది కాదు ఇక్కడ ప్రమాణం. అవినీతికి, అపనిందలకు అవకాశమిచ్చే పద్ధతులను తెగువతో పరిహరించడమే శ్రేయస్కరం. కాని, కేంద్ర ప్రభుత్వం ఈ పరమార్థానికి ఏమంత ప్రాధాన్యమివ్వక, కేవలం వ్యావహారికధర్మాన్నే ముఖ్యంగా భావించి ఈ చట్టాన్ని ఈ విధంగా సవరించ బూనినట్టు తోస్తున్నది.

కెన్నెడీచే మరొక మంత్రి నియామకం

ఆరోగ్యమంత్రిగా శ్రీ రిబికాఫ్

న్యూయార్కు, డిసెంబరు 1:—
అమెరికా కొత్త ప్రెసిడెంటు శ్రీ జాన్ కెన్నెడీ ఆరోగ్య, విద్యా, సంక్షేమశాఖామంత్రిగా గవర్నర్ అబ్రహాం రిబికాఫ్‌ను నియమించారు.
షుమారు 20 నిమిషాలసేపు ఏకాంతంగా చర్చలు జరిపిన పిదప శ్రీ కెన్నెడీ తన భవనం వెలుపలకు వచ్చి ఈ ప్రకటన చేశారు.

ద్విసభ నియోజకవర్గం రద్దు సమస్య

లోకసభలో చర్చకు అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:—
ద్విసభ్య నియోజకవర్గాల రద్దు సమస్యపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించిన వెంటనే సభవారికి ఆవిషయంపై చర్చ జరపడానికి అవకాశం ఇస్తానని స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు లోకసభలో హామీ ఇచ్చారు.
ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వాజపాయ్, శ్రీ బ్రిజ్ రాజ్ సింగు ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించడంలో జరుగుతున్న ఆలస్యాన్ని గూర్చి ప్రశ్నించిన సందర్భంలో స్పీకర్ పైవిధంగా హామీ ఇచ్చారు.

సాలూరు తాలూకాకు ప్రత్యేక భూమితనఖా బ్యాంకు

హైదరాబాద్, డిసెంబరు 2:—
శ్రీకాకుళం జిల్లాలో సాలూరు తాలూకాకు ప్రత్యేక భూమి తనఖా బ్యాంకును ఏర్పాటు చేయవలసినదిగా శ్రీయుతులు ఎ. యెరుకు నాయ్డు, టి. సన్యాసినాయ్డు, జి. పైడాపు నాయ్డుగార్లు సహకార సంఘాల రిజిస్ట్రారును కలిసి నివేదించారు. వారు బొబ్బిలి, సాలూరు తాలూకాలకు కలిపి సంయుక్తంగా బ్యాంకును ఏర్పాటుచేసినందువల్ల ఉత్పన్నమయిన రైతుల కష్టాలను వివరించారు. సాలూరు తాలూకా స్థానిక అవసరాలకు వేరే బ్యాంకునుస్థాపించవలసిన అవసరమైన పెట్టుబడి ధనాన్ని సమకూర్చగలమని రిజిస్ట్రారుకు తెలిపారు.

అసెంబ్లీ విశేషాలు

హైదరాబాద్, డిసెంబర్ 2:—
ఈనెల మూడవతేదీ నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభా విశేషాలు తెలుగు సమీక్షను ప్రతి శనివారంనాడు రాత్రి 7—15కు హైదరాబాద్ "బి", విజయవాడ ఆకాశవాణి కేంద్రాలు ప్రసారంచేస్తాయి.

జంటనగరాలలో 'పెద్దరోగ' వ్యాధి నిరోధక చర్యలు

హైదరాబాద్, డిసెంబరు 2:—
హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో పెద్దరోగ నిరోధక కార్యక్రమం ప్రారంభమైంది.
రాష్ట్ర పశు సంక్షేమ శాఖవారు ఒక ప్రకటన చేస్తూ ప్రజలు తమపశువులకు టీకాలువేయించుకోవలసిందిగా కోరారు.

హైదరాబాద్, డిసెంబర్ 2:—
నెల్లూరు జిల్లాలో వరదల పరిస్థితినిగురించి నిన్న శాసనసభలో జరిగిన చర్చలో మాట్లాడిన రెండవ వ్యక్తి శ్రీ కోదండరామరెడ్డి (కాం — కావలి) అని, శ్రీ కోదండరామయ్య కాదని ఇప్పుడు తెలియజేయబడింది.

ఉన్మత్తుని ఉగ్రనృత్యం

కెటిహ్లా, డిసెంబరు 1:—
నిన్నరాత్రి లక్నోనుంచి ఢిల్లీ వెళ్ళే ప్యాసెంజర్‌లో ప్రయాణిస్తున్న ఒక నేపాల్ జాతీయునికి హఠాత్తుగా పిచ్చెక్కి తోటి ప్రయాణీకులపై కత్తిప్రయోగించి తిరగబడిన సందర్భంలో 18 మందికి గాయాలు తగిలాయి.
మొదట్లో ఇతడు మామూలుగానే ఉన్నాడు. ట్రెయిన్ రహిమాబాద్ స్టేషన్ సమీపించేసరికి హఠాత్తుగా పిచ్చెక్కి ప్రయాణీకులను కొట్టడం ప్రారంభించాడు. వెంట ఉన్న మిత్రులు అతన్ని లొంగదీయడానికి ప్రయత్నించగా మొలలో ఉన్న కత్తితీసి మరింత కోపంతో ప్రయాణీకులపై తిరగబడ్డాడు. ఇంతలో ఒక స్టేషన్‌దగ్గర ట్రెయిన్ ఆగింది. ఉన్మత్తుడు ట్రెయిన్ దిగి పారిపోయాడు.

సరిహద్దు రోడ్ల నిర్మాణం

కుంటుపడలేదని ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 2:—
సరిహద్దుల్లో రోడ్ల నిర్మాణ కార్యక్రమం కుంటుపడలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు శ్రీ నాథ్‌పాయ్ అడిగిన ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు.
రోడ్ల నిర్మాణానికి అవసరమైన సాధన సంపత్తి అందనందున కొంత విలంబన జరిగిన మాట నిజమేనని రెండుతరహాల రోడ్లలోను మొదటి తరహా రోడ్లనిర్మాణ కార్యక్రమంలో కొంతసవరణ జరిగిందని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

స్త్రీల పారిశ్రామిక శిక్షణ పాఠశాలలు

బీహార్‌లో మూడు నెలకొల్పడానికి నిర్ణయం

పాట్నా, డిసెంబరు 2:—
1961 జనవరినుండి భాగల్పూర్, ఆరా, ధర్భాంగాలలో స్త్రీలనిమిత్తం మూడు పారిశ్రామిక శిక్షణ పాఠశాలలను నెలకొల్పడానికి బీహార్ ప్రభుత్వం నిశ్చయించింది — ప్రతి పాఠశాలలోను 60 మంది బాలికలకు ప్రవేశం ఉంటుంది.
కుట్టుపని, ఎంబ్రాయిడరీ, తోలు వస్తువుల తయారీ మొదలైన పనులలో శిక్షణ యిస్తారు.

జపాన్ రాకుమారునిచే అశ్వికప్రదర్శన తిలకింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 2:—
జపాన్ రాకుమారుడు అకిహిటో ఆయన సతీమణి మిచికో, ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్‌లు నిన్న ప్రెసిడెంట్ అంగరక్షకులు కావించిన గుర్రపుస్వారీని తిలకించారు.
గుర్రపుదళముల పరుగును వేలాది పౌరులు వీక్షించారు. ప్రదర్శనకు ముందు జపాన్, భారత దేశాల జాతీయ గీతాలు పాడబడ్డాయి. జనరల్ తిమ్మయ్య కూడా ప్రదర్శనకు హాజరయారు.

నిరాడంబర జీవితం, నిజమైన ప్రజాసేవ

రాష్ట్ర శ్రేయోభివృద్ధికై కృషి చేస్తానని శ్రీ చంద్రభాను గుప్త ప్రకటన

లక్నో, డిసెంబర్ 2—
తనపై ఉంచబడిన గురుతర బాధ్యతలను నిర్వహించడంలో 'ఏకాకితనాన్ని' ఆశ్రయించకుండా అవసరం వచ్చినప్పుడు అందరి సలహాలను గైకొంటూ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి, లెజిస్లేచర్ పార్టీకి మధ్య హార్దిక సంబంధాలను నెలకొల్పడానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానని ఉత్తరప్రదేశ్ శాసనసభా పక్ష నాయకుడుగా ఎన్నికైన శ్రీ చంద్రభాను గుప్త నిన్నరాత్రి ఒక ప్రకటనలో ఉద్ఘాటించారు.

ప్రజల అభీష్టాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సహకార, విశ్వాసపూరిత సంబంధాలను నెలకొల్పడానికి కూడా దీక్షవహించి కృషిచేస్తానని ఆయన అన్నారు.

"నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతూ మనం ప్రబోధించే లక్ష్యాలకు అనుగుణ్యంగా ప్రజలకు నిజమైనసేవ చెయ్యడం మనధ్యేయం కావాలి. కాంగ్రెస్‌వాదులకు ప్రజాసేవ ఒక్కటే పరమలక్ష్యం. ప్రజలకు సేవచెయ్యడంలో కాంగ్రెస్‌వాదులు ఒక సాధనంలాంటివారు. మనం ఎవరికోసమయితే పనిచేస్తామో ఆ ప్రజలు ఈ విషయాన్ని గుర్తించేటట్టు కృషి చేసి మన సేవానిరతిని నిరూపించుకోవాలి" అని అన్నారు శ్రీ గుప్త.

"కొత్త బాధ్యతలను స్వీకరించవలసినదిగా ప్రధాని నెహ్రూనుంచి ఆదేశం వచ్చినప్పుడు దాన్ని శిరసావహించడంలో గల సాధక బాధకాలను నేను గుర్తించకపోలేదు. అయితే కష్టాలు మనదారిని అడ్డగించజాలవు. వాటికి జడిసే మనిషిని కాదు నేను. క్రమశిక్షణతో మెలిగే దీక్షాపరుడైన సేవకుడుగా ప్రధాని నెహ్రూ ఆదేశాన్ని పాటించి నాపై ఉంచబడిన గురుతర బాధ్యతలను స్వీకరించడానికి అంగీకరించాను."

శ్రీ గుప్త తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

"డాక్టర్ సంపూర్ణానంద నాకు జ్యేష్ఠ సోదరునివంటివాడు. ఆయన ఆశీర్వాదంతోను, నా మిత్రులు, సహచరులు, ప్రజల సహకారంతోను నా విద్యుక్తధర్మాన్ని విజయవంతంగా నెరవేర్చగలనని నాకు పూర్తి విశ్వాసం ఉన్నది.

"గడిచిన మూడేళ్లలోను అధికార రాజకీయరంగానికి నేను దూరంగా ఉండిపోయాను. ప్రజలనుంచి విరాళాలు పోగుచేసి ఇక్కడా అక్కడా భవనాలు కట్టించడం, తదితర నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొంటూ నాకాలాన్నంతటిని ఇంచుమించు వాటికే వినియోగిస్తూ వచ్చాను. కాని ఇప్పుడు నన్ను బలవంతంగా తిరిగి అధికార రాజకీయ రంగంలోకి లాక్కువచ్చారు. పెద్ద పెద్ద బాధ్యతలు ఇప్పుడు నెత్తిమీద పడ్డాయి. అయితే ఒక విషయాన్ని మాట్టుకు నిర్మొహమాటంగా చెప్తున్నాను. నేను మామూలు మనిషిని. ఒక సైనికుడికి అనువు బాధ్యతలు అప్పగించినట్టుగా కాంగ్రెసు సేవకుడనైన నాకు కొన్ని కొత్త బాధ్యతలు అప్పగించారు. పెద్దల ఆదేశాన్ని పాటించి శక్తివంచనలేకుండా వాటిని నిర్వర్తించడానికి కృషిచేస్తాను. అయితే గడిచిన మూడేళ్లలో ప్రజలలోకివెళ్ళి నేను గడిపిన జీవితాన్ని మాట్టుకు ఎప్పటికీ మరచిపోలేను. ప్రస్తుతబాధ్యతలతో పోల్చిచూస్తే ఆ ప్రపంచం చిన్నదే కావచ్చు. అయితే నా కార్యక్రమాలలో అది ఇప్పటికీ ఒక భాగంగా నిలిచివుంటుంది.

"నాకు పూర్వం ఈ స్థానాన్ని ఆక్రమించిన ఇద్దరు పెద్దలను గూర్చి ఈ సందర్భంలో ఒక మాట చెప్పాలి. వారిద్దరూ గొప్ప పండితులు, విద్యావేత్తలు, రాజకీయ సర్వజ్ఞులు. కాని నాలో అట్టి సర్వజ్ఞత్వం ఏమీ లేదు. నేను మామూలు

(మిగతా 1 వ కాలంలో)

మిత్రరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనాకు స్థానం

త్వరలోనే లభ్యంకాగలదని కృశ్చేవ్ ఆశాభావం

మాస్కో, డిసెంబరు 2—
మిత్రరాజ్యసమితిలో తనకు న్యాయంగా చెందవలసిన స్థానాన్ని చైనా ప్రజారిపబ్లిక్ పొందగలదని ఆశిస్తున్నానని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న యిక్కడ ప్రకటించారు.

కంబోడియా రాకుమారుడు నరోదమ్ సిహనాక్ గౌరవార్థం క్రెమ్లిన్‌లో ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ చైనా లేనిదే, నిరాయుధీకరణ సమస్యకాని, మరే యితర ప్రపంచ సమస్యకాని పరిష్కారం కాదని శ్రీ కృశ్చేవ్ స్పష్టంచేశారు. సంపూర్ణ నిరాయుధీకరణకు ఎన్నో ఆటంకాలున్నవని, ముఖ్యంగా పాశ్చాత్య రాజ్యాల వ్యతిరేకత ఫలితంగానే ఒడంబడిక కుదుర్చుకోవడం సాధ్యం కాలేదని ఆయన అన్నారు.

ఆయుధ విసర్జన ఆపులు జరపడానికి సత్వరమే అమెరికా సమ్మతించని పక్షంలో ప్రపంచ ప్రజల ఆదరాభిమానాలను అది పూర్తిగా కోల్పోగలదని కృశ్చేవ్ హెచ్చరిక చేశారు.

ఈ సందర్భంలో కృశ్చేవ్ యింకా యిలా అన్నారు:

"మరొక యుద్ధాన్ని నివారించడం సాధ్యమేనని సోవియట్ యూనియన్ విశ్వాసం. అంతేకాదు. ఈ యుద్ధం రాకుండా నిలిపివేయడం అవసరంకూడా. ప్రజలు ఇందుకు సిద్ధంగా ఉన్నారు. సామ్రాజ్యవాదుల శక్తుల ఆటలు కట్టించడానికి ప్రజలందరు సంసిద్ధంగా ఉన్నారు. సమగ్ర సంపూర్ణ నిరాయుధీకరణ ఒక్కటే మరొక యుద్ధం రాకుండా నివారించడానికి సరియైన మార్గం".

తటస్థ విధానాన్ని అనుసరించడంద్వారా మరో యుద్ధం రాకుండా జరిగే కృషికి కంబోడియా దేశం తోడ్పడుతున్నదని కృశ్చేవ్ పేర్కొన్నారు.

అటొకరు ఇటొకరు

నీ నీడలో మేడ

చదువుకొన్న భార్యా భర్తలు, చెరో వూళ్లో ఉద్యోగం చెయ్యడ మనే ఉపద్రవం కూడా జరుగుతూ వుంటుం దొక్కొక్కప్పుడు.

సంపాదనరీత్యా అది చాలా లాభదాయకం కావచ్చు. కాని విసిరివేసినట్టు ఒకళ్ళు పూర్వార్ధగోళంలో, ఒకరు పశ్చిమార్ధగోళంలో పడి వుండటం — దాంపత్యధర్మానికి కొంచెం విరుద్ధంగా వుంటుందేమో.

"నీ నీడలోనే
మేడ కడతా నాయుడు బావా"

అంటుం దొక నాయకురాలు. నీ సన్నిధే నాకు స్వర్గ మంటుంది మరో నాయకురాలు.

"నిను విడిచి మనజాలరా!
ఘడియైన మనజాలరా!"

అంటుంది సినిమా నాయిక.

"ఎడబాటు కోర్వజాల!
ఏకాకిగ మనగజాల!". అంటుంది మరో జావళీనృత్య నాయిక.

"నీ ననిరలందు వెన్నెలన్
జీవితమ తావులో, నిలిచి నవ్వవ"

నంటుంది భావకవిత్వపుగాలి సోకిన ఆధునిక నాయిక.

ఇలా ఎంత కిందరో ఎన్నెన్ని విధాలో అనుకుంటూ వుంటారుగదా — అలాటిది కావాలని వేరు కావడం (అదే సొమ్ముకోసం అనుకోండి) ఏమంత మంచిదిగా అనిపించ దిది!

ఏతావునరా నిలకడ నీకూ!

స్త్రీ ప్రతి వుదయం నిద్రలేచి పతిపాదాలకు నమస్కరించాలి అనే ఆచారం మాట అలా వుంచండి . . . అసలు ఒక ఇల్లంటూ వుండాలి గదా, సంసారమంటూ సాగిపోవాలిగదా — అలాటి సమయంలో వేరుపడి, చెరోచోట తపస్సుకాని తపస్సు చేస్తూవుండటం చెప్పరాని బాధే అవుతుంది.

ఆయన్ని పై అధికారులు ఒకచోటనుంచి ఒక చోటికి తరుముతూ వుంటారు. పాప మావిడ విషయం అంతే! కాని మగవాళ్లను మరీ తరుముతూ వుంటారు అధికారులు. పాపమావిడకు భర్త బదిలీ అయినట్లు ఉత్తరం రాగానే —

"ఏతావునరా నిలకడ నీకు ?" అని పాడుకొంటూ కూర్చోవలసిందేనాని, వేరే ఏం ప్రయోజనం వుంది?

ఇకపోతే కొంత శిలా చెప్పుకొని సంతృప్తి చెందుతూ వుంటారు:

"ఇదివరకటికంటె కొంచెం నయం. అరు వందలమైళ్లలో వాళ్ళు నాలుగొందల్లోకి వచ్చారు. రావాలంటే ఒక్కరాత్రీ ఒక్క పగలూ ప్రయాణం— అంతే."

పాపం వీరు ఏదో పండగలకూ, పబ్బాలకూ కలుసుకోవడానికి ప్రయత్నిస్తూ వుంటారు. కాని ఆయనకు సెలవిచ్చినప్పుడు ఈవిడకు సెలవు దొరకదు. ఆవిడకు దొరికితే ఈయనకు దొరకదు.

బదిలీ అంటే ఫుట్‌బాల్‌కిక్కు

అందువల్ల దసరానుంచి దీపావళికి, దీపావళి నుంచి సంక్రాంతికి వాయిదాపడుతూవుంటారు. పాపం అలా సెలవుఖాళీలలో పడి వారు గిజగిజలాడుతూ వుంటారు.

చక్రపాణి సినిమాలో డాక్టరు శివరామకృష్ణయ్యగా రొక పశువులడాక్టరు వేషం వేస్తారు. బదిలీ వచ్చిం దని ఆయన బావమరిది ఎంతో బాధపడుతుంటే ఆయన అంటాడు "బదిలీకే అంత బాధపడతా వెందుకోయ్ ? అక్కడికి వేసినవాళ్ళు మళ్ళీ ఇక్కడికి వెయ్యరు! బదిలీ అంటే ఏమిటి? 'ఫుట్‌బాల్ కిక్కు' — అంతే!—."

నిజానికి పాపం ఉద్యోగస్థులపని అలానే వుంటుంది. ఎప్పుడు ఫుట్‌బాల్‌కిక్కు కొడతారో తెలియదు. ఆ 'కిక్కు'తో వారంరోజుల కల్లా సామాను సంసారంతోసహా ఉద్యోగి వెళ్ళి మరో పూరిసత్రంలో పడాలి — (ఇల్లు దొరికేదాకా!)

పిల్లలు చదువుకొంటున్నా, భార్య కడుపుతో వున్నా వూరినిండా అప్పులు ఉన్నా, ఏమీ మాట్లాడడానికి వీలుండదు. సినిమాలో సెట్టు మారిపోయినట్టు సంసారం మరోచోట వెళ్ళి వెలియవలసిందే.

అందువల్ల పాపం వారు ఫలానా వూళ్లో వుంటారనుకునేటందుకు కూడా వీల్లేదు. ఉత్తరం వ్రాస్తే సరికిమరోవూళ్లోవుండటంకూడా తటస్థపడుతూ వుండొచ్చు.

అబ్బాయిని పంపుతా— అమ్మాయిని పంపు

వీరికితోడు పిల్లలు కూడా వుంటే ఇక వారి తిప్పలు చెప్పడానికి వీల్లేదు. నాన్నదగ్గరవున్న వాళ్ళు అమ్మ కావాలని ఏడవటం, అమ్మదగ్గర వున్నవాళ్ళు నాన్న కావాలి అని ఏడవటంజరుగుతూ వుంటుంది.

పాపం భర్త వ్రాస్తూ వుంటాడు: 'ఇక్కడనుంచి ఎవరో అటువైపువస్తారుట పై నెలలో. అప్పుడు అబ్బాయిని పంపుతాను. మళ్ళీ అక్కడనుంచి ఎవరైనా యిటు వస్తూంటే నువ్వు పెద్దమ్మాయిని పంపించు. చూడాలని వుంది' అని జాబు వ్రాస్తూ వుంటారు.

అలా పిల్లల్ని కార్డులూ, కవర్లూ పోస్టులో వేసినట్లు, సామానులు పాక్‌చేసి పంపినట్లు పంపుతూ కొంచెం సంతృప్తి చెందుతూ వుంటారు.

మొగదిక్కు—ఆడదిక్కు

బంధువులు వారిని చూడాలంటే అసలు వీలు కుదరదు. 'ఆయన వున్నచోటికి వెడదామంటే పాపం వంటరి కాపురం ఎలా వెళ్లేది' అని ఆగిపోతారు. ఆవిడ విషయం వస్తే 'పాపం మొగదిక్కులేని కాపురం' అని జాలిపడి వూరుకుంటారు.

ఈయనగారి కో వంటమనిషి, ఆవిడగారి కో వంటమనిషి—మిస్టరిదగ్గర కూడా ఉండాలనే ఒకరికొకరు జ్ఞాపకం రావటం, వంట సరిగ్గా చెయ్యలేదని ఆ వంటవాళ్ళమీద విరుచుకు పడటం తటస్థిస్తూ వుంటుంది.

ఆ తర్వాత "ఈ రోజు నా రాయుడే రాలేదో" అన్న పాట పాడుకుంటూ వుండవలసిందే ఆవిడ. "దూరాన దూరాన" అన్నట్లు ఆయన తలుచుకుంటూ ఊరోపోవలసిందే.

నీళ్ళు పడుతున్నాయా ?

ఇద్దరూ పెద్ద పెద్ద హోదాల్లో వున్నప్పుడయితే, ప్రతిరోజూ కాకపోయినా, రెండుమూడు రోజుల కొకసారి టెలిఫోనులో మాట్లాడుకుని సంతృప్తి పడుతూ వుంటారు.

"ఏం కులాసాగా వుందా ?"
"ఆ .... ఆ ...."
"నీళ్ళు పడుతున్నాయా !"
"లేదు, లేదు, గటి ఢాబే ..."
"ఆ నీళ్ళు కాదోయ్ ... ఆ వూరి నీళ్ళు "
"వూరినీళ్ళు పరమ చెత్తగా వున్నాయి. బదిలీ అయ్యేవరకూ శుభ్రంగా పడతాయి. పడవని మనకంటే పై అధికారులకు ముందు తెలుస్తుంది. అప్పుడే వాళ్ళు ఆర్డరు పంపుతారు."
"అంతే ... అంతే ! ఉద్యోగ మెలా వుంది ?"
"ఎలా వుంటుంది ? కాలెండర్లు తిరగెయ్య మంటుంది. ఒకటోతారీఖున మాత్రం దణ్ణం పెట్ట మంటుంది."
"క్రిస్మస్ కు కలుసుకుందాం."
"ఇది ఆగస్టు"
"అవు నవును ."
"ఆరునెలలనాటికల యిప్పు డెందుకు ? ..."

ఇద్దర్నీ ఒక్క చోట చేర్చండి

ముఖ్యంగా పల్లెటూళ్ళ పంతుళ్ళు కొందరిలా బాధపడుతూ వుంటారు చెరోవూళ్లో నూ వుండి.

"మా యిద్దర్నీ ఒక వూళ్లో వేయించండి! మీ కెంతో పుణ్య ముంటుంది." అని వీరు చాలామంది ఎం. ఎల్. ఏ. ల చుట్టూ తిరుగుతూ వుంటారు.

పాపం ఒక సంసారమనీ, సంతానంతో కలసిమెలసి కలకలలాడుతూ కాలం గడపడమనీ, బంధువులూ, మిత్రులూ వచ్చిపోవడమనీ ఇలాంటి వాతావరణ మేమీ వుండదు వారికి.

"గుమ్మానికి బొట్టు పెట్టి పోండి" అన్నట్లుంటుం దాయన సంసారం. 'నీటిబల్లమీద పెట్టి పోండి" అన్నట్లుంటుం దామె సంసారం. అదే వారి జీవితాలలో గల సారం.

—రావూరు



"అక్కడ నీళ్ళు పడుతున్నాయా?"—"ఢాబాలోనే వుంటున్నా"

లేఖలు:

తెలుగు పండితుల సమస్యల పరిశీలనకు కమిటీ అవసరం

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్‌లో తదితర జిల్లా పరిషత్తులలోను, మునిసిపాలిటీలలోను, ప్రయివేటు పాఠశాలలలోను కూడా తెలుగుపండితులకొరత అధికంగానే వుంది. టెక్నికల్ విషయాలు తెలిసిన అభ్యర్థులతోపాటు తెలుగు పండితులు గూడా తక్కువగానే వున్నారన్న సంగతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించియున్నది. కాని తెలుగుపండితులకొరతకు గల కారణాలను పరిషత్తుఅధ్యక్షులు గాని, ప్రభుత్వం గాని ఇంతవరకును గుర్తించలేదు. ఒకవేళ గుర్తించినను ఈ విషయంలో తమ కేమీ సంబంధం లేదన్నట్లు మిన్నకున్నారనపిస్తున్నది.

తెలుగుపండితులకొరతకు గల కారణాలను విశదీకరించదలిస్తే ఒక ఉద్గ్రంథం తయారవుతుంది.

బ్రిటిషు గవర్నమెంటు కాలంలో డిగ్రీలు లేని ప్రాచీన పండితులను వారి అర్హతనుగుర్తించి పాఠశాలలోను, కళాశాలలలోను తెలుగు, సంస్కృతం పండితులనుగా నియమించేవారు. అట్టిపండితులలో ఒకరుగా పాఠశాలలో పనిచేసినవారే కీర్తిశేషులు ఆస్థానకవి చెళ్ళపిళ్ల వెంకటశాస్త్రిగారు. తరువాత మదరాసు విశ్వవిద్యాలయంవారు సంస్కృతంలోను, తెలుగులోను, హిందీలోను శిరోమణి, విద్వాన్ పరీక్షలను, ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు భాషాప్రవీణ, విద్యాప్రవీణ పరీక్షలున్ను—ఏర్పాటుచేశారు. ఈ పరీక్షలు చదవటానికి ముందుదశలో ఇప్పటి ప్రీ—యూనివర్శిటీ పరీక్షస్థాయికి తగిన ఎంట్రన్సు పరీక్షనుగూడా ఒకటి ఏర్పరిచారు. ఈ ఎంట్రన్సును ప్రభుత్వం కూడా వేరే నడుపుతున్నది. ఈ ఎంట్రన్సు పరీక్ష ప్యాసవ్వాలంటే అంతకుపూర్వం నాలుగైదు సంవత్సరాలు పూర్తిగా సంస్కృత ఆంధ్ర భాషాభ్యాసం విధిగా చెయ్యాలి. ఎంట్రన్సు ప్యాసయినతరువాత ప్రిలిమినరీ, ఫైనలు పరీక్షలు నాలుగు సంవత్సరాలు చదవాలి. అప్పుడు బి. ఏ తో సమానమైన ప్రాచ్యభాషాపట్టాన్ని విద్యార్థికి విశ్వవిద్యాలయమువారు ఇస్తారు.

తెలుగు, సంస్కృతం పండితుడు కావాలంటే ఇంత పరిశ్రమ చెయ్యాలి.

మనదేశానికి స్వతంత్రం వచ్చాక అప్పటి మదరాసు ప్రభుత్వం పండితుల అభివృద్ధికి కొన్ని కృత్రిమ అవరోధాలు కల్పించింది. ఆ అవరోధాలలో పండితులను సీనియరు — జూనియరు అను పేర్లతో విభజించడం మొదటిది. పై తరగతులకు బోధించడానికి, సీనియరు గ్రేడు పుచ్చుకోవడానికి స్కూలుఫైనలు పరీక్ష ప్యాసు కావాలన్నది రెండవది. ప్రాచ్యపట్టభద్రుడు జీతంలో ఈ సీనియరు — జూనియరు భేదకారణంగా సుమారు నలుబది రూపాయలు తేడా కనిపిస్తుంది. ఒకవేళ పైతరగతులకు కేవల ప్రాచ్య పట్టభద్రుడు తెలుగు బోధించినా, అతడు ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసుకాలేదనే కారణంగా ఆ పండితునికి సీనియరుస్కేలుగాక జూనియరు జీతం నలుబదిరూపాయలుమాత్రమే అన్ని రకాల పాఠశాలలలోను ఇస్తున్నారు. ఉపాధ్యాయవృత్తి స్వీకరించిన పండితునకు ఒకవేళ ట్రైనింగు అవసరమని భావించినా ప్రాచ్యభాషలో ఒక విశ్వవిద్యాలయం చేతను పట్టభద్రుడుగా నిర్ణయింపబడిన పండితులకు పైతరగతులకు బోధించడానికి ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసుకావాలని—అది లేకపోతే తక్కువ పట్టభద్రులతో సమానవేతన మియ్యబడదని నిర్బంధం విధించడం పండితుల కొరతకు తీరని కారణ మయ్యిందనవచ్చు.

తెలుగులో పరిపాలన జరగాలనే తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదించింది. వేతన నిర్ణాయక సంఘం కూడా ఏర్పడి తదితర ఉపాధ్యాయులతో బాటు సీనియరు పండితులకు కూడా 90—200 స్కేలును నిర్ణయించింది. ఈ వేతన నిర్ణాయక సంఘం దృష్టికి జూనియరు పండితులు మాత్రం రాలేదు. ఈ కారణంగా 1958 సెప్టెంబరు నుండి ఇంతవరకు రావలసిన మూతన వేతనాన్ని జూనియరు పేరు కారణంగా పండితులలో సగం మంది ఇంకా పొందనేలేదు.

ఈ విషయం ఇలావుండగా నిజాం పరిపాలన నుండి విడిపోయిన తరువాత తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదు ప్రభుత్వంవారు మాత్రం పండితుల విషయంలో కొన్ని ప్రయోజనకరమైన నిర్ణయాలుచేసింది. అప్పటి ప్రతి ప్రాచ్య పట్టభద్రుడు 1 వ ఫారంనుండి హెచ్. ఎస్. సి (ఎస్. ఎస్. ఎల్. సి.) క్లాసువరకు తెలుగు బోధించడానికి అర్హుడే! సీనియరు — జూనియరు భేదాలు లేవు. ఎస్. ఎస్. యల్. సి. ప్యాసుకావాలనే నిబంధన లేదు. ఇంతేగాక తక్కువ పట్టభద్రులతో ప్రాచ్యపట్టభద్రులకు కూడా సమాన వేతనాలు ఏర్పాటు చేశారు. ఈ నిర్ణయాలు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి పరిపాలనా కాలంలో రూపొందించడం వల్లనే తెలంగాణాలో ఆంధ్రభాషాభివృద్ధికి, సారస్వత ప్రచారానికి చాలవరకు దోహదమైంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణములో పండితు లనుభవించుచున్న సౌకర్యములు కూడా కొరవడి ఆంధ్ర ప్రాంతపు అసౌకర్యములు వారి నావరించినవి. తెలంగాణవారి సౌకర్యములు మాత్రము ఆంధ్ర ప్రాంతములోనివారికి రాలేదు.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలందలి పండితుల వివిధ సమస్యలు, అర్హతలు, తెలుగు అధికార భాషయైన కారణంగా పాఠశాలలలోను, కళాశాలలలోను దానికిగల బోధనపద్ధతులను విశదీకరించి పరిష్కరించుటకును అధికార—అనధికార సభ్యులతో ఒక కమిటీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించవలసిందిగా విన్నవిస్తున్నాను.

ఇట్లు,
తాతోట్ల భానుమూర్తి,
సంయుక్త కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్తు, విజయవాడ.

సాహిత్య అకాడమీలో రాష్ట్రేతరాంధ్రులకు ప్రాతినిధ్యం

ఆర్యా,

ఆంధ్రసాహిత్య అకాడమీకి కొందరు రాష్ట్రేతరాంధ్ర కవిపండితులను వేయమని ఆ సంస్థ పుట్టిన రోజునుండి మనవిచేసుకుంటున్నారు.

శ్రీ దేవులపల్లి రామానుజరావు గారికి జాబు వ్రాస్తూ కనీసం శ్రీయుతులు దేవరాజు వేంకటకృష్ణారావు (బరంపురం) కాంచనపల్లి రంగారావుగార్ల పేర్లను సూచిస్తూ అకాడమీ సభ్యులుగా "నామినేట్" చేయమని మనవి చేశాను.

1941 వ సంవత్సరంనుండి ఎక్కువగా ప్రవాసాంధ్రుల సాంఘికవిద్యావిషయాల్లో పనిచేస్తున్న నేను వరుసగా 3 సంవత్సరాలుగా మనవి చేసుకుంటున్నాను.

ఇట్లు
బి. సదానందమూర్తి,
రాష్ట్రేతరాంధ్రమహాసభ కార్యకర్త.

సినిమాహాలులో పొగత్రాగుడు నిషేధం

ఆర్యా,

ప్రభుత్వంవారు సినిమా హాలులలో పొగత్రాగటాన్ని నిషేధించారు. కాని జి.ఓ. అమలులోనికి వచ్చి సంవత్సరం పైగా ఐనప్పటికీ, ఈ నిషేధాన్ని అన్ని సినిమా హాలులలో అమలులోనికి తీసికొనిరాలేదు. ఈ నిషేధాన్ని పెద్దపెద్ద పట్టణాల్లో కొన్ని సినిమాహాలులలో మాత్రమే అమలులోపెట్టారు.

ఈ నిషేధాన్ని ప్రతి సినిమాహాలులోను తప్పనిసరిగా అమలులోనికి తీసికొని వచ్చినప్పుడే ప్రభుత్వంవారు జారీచేసిన జి. ఓ. సత్ఫలితాన్ని యిచ్చిందని భావించవచ్చు. ప్రభుత్వం మరొక్కసారి ఈ విషయమై గట్టి చర్య తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు,
అక్కల బాబూరావు, గూడూరు. కృష్ణా.

వత్ని

చౌక ధరతో లోకప్రసిద్ధయివున్న సబ్బులలో పుష్పమువలె తాజాగావుండే వత్ని కంటె మంచిసబ్బు మరొకటి మీకు దొరుకదు. నిలవుండే దాని మల్లెల సువాసన మీకు మనోల్లాసము గలిగించును. చివరి రేకు వరకూ తాజాగా సువాసనతో కూడి వుంటుంది. వత్ని 'బేబీ' కూడ 16 నయాపైసలు (పన్నులు అదనము)

వత్ని గోద్రెజ్ ఉత్పత్తి

బెంగుళూరులో మంచి స్థలముల అమ్మకం.

బసవన్‌గుడి — తాతా సిల్కుఫారంలో బహిరంగ వేలము.

11–12–60 ఆదివారం

4905 సుబ్బారావుకు ఫోన్ చేయుండి. లేదా మమ్ము కలుసుకోనండి

సిటీ ఆక్షనీరింగ్ కంపెనీ.

కెంపెగౌడరోడ్డు, బెంగుళూరు — 9.

టెండరు నోటీసు

కాకినాడ గవర్నమెంటు జనరల్ ఆసుపత్రికి ది 1–4–'61 మొదలు 31–3–1962 వరకు ఆహార పదార్థములు యితర ఆసుపత్రి సామానులు సప్లయి చేసే నిమిత్తము సీలు వేసిన టెండర్లు ఆసుపత్రి సూపరింటెండెంటు వారిచే ది. 2–1–1961 సోమవారం మధ్యాహ్నము 2 గంటల వరకు తీసుకొన బడును.

టెండరు షరతుల కాపీలు 8 గ్రూపులు కలిగిన సామానుల షెడ్యూలు, టెండరు ఫారములు ఒక్క గ్రూపునకు రెండు ఫారములు చొప్పున ఒక్కొక్క సెట్టు ఖరీదు క్రింద రు. 2 (రెండు రూపాయలు మాత్రం) కట్టి ఫారములను పొందవచ్చును. ప్రతి సెట్టు నిమిత్తము రు. 2 లు చొప్పున ఏ స్టేటుబ్యాంకు బ్రాంచిలో నైనను లేక ఏ గవర్నమెంటు ట్రెజరీలలో నైనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముపద్దు క్రింద "XXVII మెడికల్—మిసిలేనియస్" హెడ్ క్రింద జమకట్టి వదరు చలానులు పై ఫారములు పొందుటకు ఆసుపత్రిలో దాఖలు చేయవలెను. అమ్మకము నప్పు రెండుఫారములు కలిగిన ఒక్కొక్క సెట్టుకు రు. 0–04 నయా పైసలు చొప్పున యీ ఆఫీసులో ఫారములు సప్లయి చేయునప్పుడు నగదు రూపమున వసూలు చేయబడును.

ది. 1–10–1960 తేది కాపీ, దరిమిలా కాని సేకరించి, తహసీలు దారుచే సంతకము చేయబడిన సాల్వెన్సి సర్టిఫికేట్టుకాని పదరు కాపీ ఒక గజిటెడ్ ఆఫీసరుచే సర్టిఫై చేయించికానీ, మరియు విర్దీత ఫారములలో ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్లున్నూ టెండరుతో జతపరచి పంపవలెను.

పి. ఎన్. రావు,
సూపరింటెండెంట్,
గవర్నమెంటు జనరల్‌హాస్పిటల్, కాకినాడ.

ఇండియా గవర్నమెంటు
ఆహారవ్యవసాయ మంత్రిత్వశాఖ

నం. 2 (27) 60— ఎస్ టి ఐ (పి అండ్ డి) — ఏ — హైదరాబాదులో ఇండియా గవర్నమెంటు గోడవున్ములో వున్న సుమారు 300 మణుగుల బియ్యం 16–12–60 ఉ. 11 గం కు హైదరాబాద్, సైఫాబాద్, "గ్రీన్‌గేట్" డిప్యూటీ డైరెక్టరు (ఆహారశాఖ) ఆఫీసులో, మద్రాసు, పదరన్ రీజియన్, రీజినల్ డైరెక్టరు (ఆహారశాఖ) వారిచే వేలములో అమ్మబడును. వేలం షరతులు నిబంధనలు దరఖాస్తు మీద ఉచితంగా మద్రాసు—4, నం. 64 లజ్ చర్చి రోడ్డు, రీజినల్ డైరెక్టర్ (ఆహారశాఖ) నుండి హైదరాబాద్, డిప్యూటీ డైరెక్టరు (ఆహారశాఖ) నుండి పొందవచ్చును.

DA-540(23)/60.

పెట్టర్ — కిర్లోస్కర్ — లిస్టర్ ఆరంస్ట్రాంగు సిడ్లీ — సెంట్రల్ కూపర్ — రస్టన్ — నేషనల్ స్లేవియా — విట్టె — యాన్మార్ తదితర యింజన్లకు

హెపొలైట్ పిస్టన్ రింగులు

స్టాకునుండి లభించును:

ఏగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.

పి. బి. 1961, మద్రాసు — 1.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6, ఎలెక్ట్రికల్ భాగము రు. 6, స్టీమ్ ఇంజన్ (డ్రైవింగు రు. 5, ఆయిలు ఇంజన్ (డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5. అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ, ఎం. ఇ. చింతగుంటపాలెం, బందరు పోస్టు (కృష్ణాజిల్లా).

కావలెను

సి. యు. ఆర్. ఓరియంటల్ మిడిల్‌స్కూలు, పెదపూడిలో పనిచేయుటకు ఒక సి. యు. టి. కావలయును. 10–12–60 తేదీలోపల ఓరియంటల్ స్కూల్సు ఇన్స్పెక్టరు, విజయవాడ వారికి ఒక కాపీ సంపుటు దిగువవారికి అప్లైచేసుకొనవలసినది. హయ్యర్ గ్రేడు వారికి ప్రిఫరెన్సు ఇవ్వబడును. కరస్పాండెంటు.

బెరుబారీస్థానే మరొక ప్రాంతం బదలాయింపు

: x :

పాకిస్తాన్‌తో రాయబారా లేవీ జరగడం లేదని ప్రధాని శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 2:— బెరుబారి స్థానే మరొకప్రాంతాన్ని దేనినైనా బదలాయింపు చెయ్యడాన్ని గురించి పాకిస్తాన్‌తో లోగడ ఎట్టిరాయబారాలు జరిగి వుండలేదని, యిప్పుడు జరగడంలేదని భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

బెరుబారికి సంబంధించి ప్రతిపాదించబడిన రెండు వాయిదా తీర్మానాలపై ప్రసంగిస్తూ తాను బెరుబారీ విషయం చాలామట్టుకు ఆలోచించా నన్నారు.

బెరుబారి విషయంలో న్యాయసూత్రాల మాట ఎలా వున్నప్పటికీ, అక్కడి ప్రజలమాట ముఖ్యమైనది కనక సాధ్యమైనంత ఎక్కువ స్నేహపూర్వాలతోనే ఈ సమస్యను పరిశీలించవలసివుందని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఈ సమస్యను అన్ని కోణాలనుంచి మనలో మనమే పరిశీలించుకొన్నాము. ఇంతవరకు దీనిపై ఎట్టి రాయబారాలు జరిగివుండలేదు" అని ప్రధాని వక్కాణించారు.

కేంద్రానికి, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికీ మధ్య దురదృష్టవశాత్తు ఏర్పడిన వాదోపవాదాలపై తాను సోమవారంనాడు ఒక ప్రకటన చెయ్యగలనని శ్రీ నెహ్రూ అన్నారు.

బెరుబారి బదలాయింపు విషయంలో సుప్రీంకోర్టు సలహాకు అనుగుణంగా వ్యవహరించడానికే కేంద్రం యత్నిస్తున్నదనీ, భారత రాష్ట్రపతి బెరుబారి బదలాయింపుపై ఏ సమయంలోను నోటిమాటగాగాని, లిఖితపూర్వకంగాగాని ఒక్కమాట అయినా అనలేదనీ శ్రీ నెహ్రూ విశదం చేశారు.

శ్రీ ఏ. బి. వాజపాయీ (జనసంఘ్) ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ భారత ప్రధాని, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి విభిన్న ప్రకటనలు చెయ్యడంతో ఉత్పన్నమవుతున్న అగమ్యపరిస్థితినిగురించి చర్చించా లన్నారు.

శ్రీ టి. కె. చౌధురి (ఆర్. ఎస్. పి. పశ్చిమ బెంగాల్) మరొక సవరణను ప్రతిపాదిస్తూ అన్యప్రాంతాల సేకరణబిల్లుకు సంబంధించి రాజ్యాంగంలోని మూడవ సూత్రానికి అనుగుణంగా కేంద్రం వ్యవహరించలేకపోయిందని ప్రకటించవలసినదిగా కోరుతూ ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

స్పీకర్ శ్రీ చౌధురి ప్రతిపాదనను త్రోసివేస్తూ, శ్రీ వాజపాయీ ప్రతిపాదనపై సోమవారంనాడు చర్చకు అనుమతించారు.

ఏ ప్రాంతాన్నైనా సంపాదించడానికి, మార్చడానికి పార్లమెంటు అనుమతి అవసరమనీ, ఈ విషయంలో తన అభిప్రాయాన్ని వివరించే అధికారం పార్లమెంటుకు కలదనీ కూడా స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అన్నారు.

బెరుబారికి సంబంధించిన న్యాయశాస్త్రాంశాలపైనైనా సభ చర్చించడానికి తనకు అభ్యంతరం లేదని న్యాయశాస్త్రరీత్యా ఈ సమస్య సాధకబాధకాలను తాను సోమవారంనాడు చర్చించడానికి సిద్ధంగా ఉన్నాననికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

జాతీయ అభివృద్ధి మండలి సమావేశం

నెలరోజులు వాయిదా

(మన విలేకరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 1:— డిసెంబరు 10, 11 తేదీలలో జరుగవలసిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశం వాయిదా వెయ్యబడింది.

తృతీయ ప్రణాళిక పెట్టుబడిలో రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను [illegible] ప్రధాన కారణాల దృష్ట్యా సమావేశం వాయిదా వెయ్యబడినట్లు తెలుస్తున్నది. సమావేశం జనవరి భావనగర్ కాంగ్రెస్ సభలు ముగిసిన తర్వాత జనవరి 13, 14 తేదీలలో జరుగుతుంది.

తృతీయ ప్రణాళికా పెట్టుబడిలో వాటాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలతో జరిపిన చర్చలు పునస్సమీక్షించి అభివృద్ధి మండలికి తగు సిఫార్సులు చెయ్యడానికి ప్లానింగ్ కమిషన్ కొంత గడువు కోరింది. ఇది ఇలా ఉండగా ఇటు గుజరాత్ ముఖ్యమంత్రి, అటు మహారాష్ట్ర మంత్రులు భావనగర్ కాంగ్రెస్ మహాసభల ఏర్పాట్లలో మునిగివుండడంవల్ల, ఈ రెండు కారణాలదృష్ట్యా సమావేశాన్ని వాయిదా వెయ్యడానికి నిర్ణయం జరిగినట్టు తెలుస్తున్నది.

ఏది ఎలా వున్నప్పటికీ తృతీయ ప్రణాళిక పెట్టుబడిలో రాష్ట్ర ప్రభుత్వాల వాటా మరొక 120 కోట్ల రూపాయలకు పెంచడం తథ్యం అని ఇప్పుడు స్పష్టంగా చెప్పుకోవచ్చు. అయా రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన పరిమితుల ప్రకారం లెక్కచూసినట్లైతే కేటాయింపుల మొత్తం సొమ్ము 3769 కోట్ల రూపాయలవరకు ఉండవచ్చు. ఇందులో రు. 1385 కోట్లు రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చితే మిగతా సొమ్మును కేంద్రం భర్తీ చెయ్యాలి.

రాయబారుల నియామకం

వాయిదా వేయవలసినదిగా లండన్‌కు కయిరో సూచన

లండన్, డిసెంబరు 1:— బ్రిటన్ యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్‌లు రాయబారులను నియమించుకొనడాన్ని ఒక పక్షం రోజులపాటు వాయిదా వేయవలసిందని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరినట్లు 'అల్‌అహ్రాం' పత్రికను పేర్కొంటూ, కయిరో రేడియో నేడు ప్రకటించింది.

బ్రిటిష్ ప్రొటెక్టొరేట్‌లో కాన్సలేట్‌లు ఏర్పాటు చేయవలసిందన్న యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ కోరికకు బ్రిటన్ జవాబివ్వకపోవడమే యిందుకు కారణమనికూడా కయిరో రేడియో అన్నది.

కాంగో స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా కుట్ర

: x :

కలోనియల్ రాజ్యాలు సాగిస్తున్నవని ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా పునరుద్ఘాటన

అక్రా, డిసెంబర్ 2— కాంగో స్వాతంత్ర్యానికి, దాని ప్రాదేశికభద్రతకు వ్యతిరేకంగా కలోనియలిస్టు రాజ్యాలు కుట్రపన్నుతున్నవనే తన ఆరోపణను ఘనా ప్రెసిడెంట్ క్వామే ఎన్‌క్రుమా నేడు పునరుద్ఘాటించారు.

కలోనియల్ రాజ్యాలు తమ విత్తనెరవేర్చడానికి మిత్రరాజ్యసమితిని, దాని పతాకాన్నికూడా వినియోగించుకొంటున్నవని ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా అన్నారు.

కాంగోలో ఏర్పడివున్న అత్యంత విషమ పరిస్థితుల దృష్ట్యా ఆఫ్రికన్ రాజ్యాలన్నీ ఏకమై సమిష్టి విధానాన్ని అనుసరించడం అవశ్య కర్తవ్యమని శ్రీ ఎన్‌క్రుమా అన్నారు.

ఇథియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీ సెలాసీ గౌరవార్థం తానుచేసిన విందులో ప్రసంగిస్తూ కాంగో పరిస్థితి స్వతంత్ర ఆఫ్రికన్ రాజ్యాలన్నిటికీ ఆందోళన కలిగిస్తున్నదనీ అక్కడ ప్రతిరోజూ సంభవిస్తున్న తీవ్ర పరిణామాలు మొత్తం ఆఫ్రికాకు ప్రమాదకరమైనవనీ ఆయన అన్నారు.

కాంగోనుంచి ఘనా ఛార్జి—డి—ఎఫైయిర్స్ శ్రీ నాథానియల్ వెల్‌బెక్‌ను క్రిందటివారం కాంగో అధికారులు బహిష్కరించిన తర్వాత డాక్టర్ ఎన్‌క్రుమా చేస్తున్న తొలి ప్రధాన ప్రసంగం యిదే.

అయితే ఈ ప్రసంగంలో గత ఆదివారంనాడు సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌కు తాను ఒక ఆఫ్రికన్ సైనిక ప్రధానకార్యాలయం ఏర్పాటుకు సూచించిన పథకాన్ని గురించి పేర్కొనలేదు.

శ్రీ సెలాసీ రాక

అయిదారు రోజులపాటు ఘనా సందర్శనకై తన కుమార్తె, బిరాడెస్తా రాకుమారితోకూడా వచ్చిన ఇథియోపియా చక్రవర్తికి ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా విమానాశ్రయానికి వెళ్లి స్వాగతమిచ్చారు. ఆఫ్రికన్ సమస్యలను గురించి, ప్రపంచసమస్యలను గురించి ఉభయులు చర్చించగలరనుకొంటున్నారు.

పాట్రిక్ సెద్దో పునరాగమనం

కాంగో అధికారులచే అవాంఛితుడుగా ప్రకటించబడిన శ్రీ పాట్రిక్ సెద్దో నేడు యిక్కడకు తిరిగి వచ్చారు. ఘనా ఎంబసీలో ఈయన ప్రథమ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

చైనాతో ఇండియా వర్తకం

కొన్ని వివరాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 1:— 1960 లో మొదటి అర్ధసంవత్సరంవరకు ఇండియానుండి చైనాకు జరిగిన ఎగుమతుల విలువ 440 లక్షల రూపాయలని, కాగా చైనానుండి ఇండియాకు వచ్చిన దిగుమతులు 197 లక్షల రూపాయలు మాత్రమేనని లోక్‌సభలో వాణిజ్య పరిశ్రమలశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సతీశ్‌చంద్ర ప్రకటించారు.

శ్రీ ఇంద్రజిత్‌గుప్త అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చైనాతో కుదుర్చుకొన్న ఒడంబడికను హెచ్చించే ప్రతిపాదన లేదని శ్రీ సతీశ్‌చంద్ర స్పష్టం చేశారు.

జయప్రకాశ్ ఎదుట నిరసన ప్రదర్శన

బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు అప్పగించా లన్నందుకు అసమ్మతి

కలకత్తా, డిసెంబరు 2:— బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు అప్పగించడం సముచితమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇటీవల ప్రకటించినందుకు నిరసనగా డమ్‌డమ్ విమానాశ్రయంలో ఆయన ఎదుట కొందరు నిరసనప్రదర్శనలు జరిపారు. "పాకిస్తాన్‌కు వెళ్లిపో", "జయప్రకాశ్ — అయూబ్‌ఖాన్ ఏజెంటు" అని వీరు నినాదాలిచ్చారు. నిరసన ప్రదర్శనలో పాల్గొన్న వారందరు యువకులు.

అదృశ్యమైన ఇన్స్యూర్డ్ కవరు

ఢిల్లీపోలీసుల దర్యాప్తు

న్యూఢిల్లీ, డిసెంబరు 1:— ఢిల్లీ పోస్టాఫీసునుంచి అదృశ్యమైన ఒక ఇన్స్యూర్డ్ కవరు [illegible] పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

[illegible]

సికింద్రాబాద్ జైల్లో ముగ్గురి ఉరి

హైదరాబాద్, డిసెంబరు 2:— [illegible] నవంబరు 17 న సికింద్రాబాదు జిల్లా జైలులో ఉరితీశారు.

హైదరాబాద్, డిసెంబరు 2:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం [illegible] భారత రోగరక్షణ [illegible] జాబితా [illegible].

కయిరోలోని బెల్జియం సంస్థల జాతీయకరణ

: x :

ప్రెసిడెంట్ నాసర్ ఉత్తరువు

కయిరో, డిసెంబరు 2— యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ నిన్న ఇక్కడి బెల్జియం బ్యాంకును, యితర వాణిజ్య సంస్థలను జాతీయం చేసినట్లు కయిరో రేడియో నేడు ప్రకటించింది.

లియోపోల్డ్‌విల్లిలోని తమ ఎంబసీ సిబ్బందిని పూర్తిగా ఉపసంహరించవలసినదిగా ప్రెసిడెంట్ కసావుబూ కోరిన కొన్ని గంటలకు పిమ్మటనే ప్రెసిడెంట్ నాసర్ ఈ చర్య తీసుకొన్నాడు.

దీనికిముందు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ మంత్రి శ్రీ అబ్దుల్ కాదెర్ హాతిం ఒక ప్రకటన చేస్తూ, కాంగో స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా ఇంపీరియలిస్టులుచేస్తున్న కుట్రలుభగ్నంచెయ్యడానికి తీసుకోదగు చర్యల విషయమై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ యితర ఇంపీరియలిస్టు వ్యతిరేక రాజ్యాలతో సంప్రతిస్తున్న దన్నారు.

ప్రెసిడెంట్ నాసర్ బెల్జియన్ అండ్ ఇంటర్నేషనల్ బ్యాంకిని, కయిరోలోని ఎలెక్ట్రిక్ శ్యేస్, ఒయాసెస్ కంపెని (హెలియోపోలిస్) కయిరో ట్రామ్వేస్ యుటిలిటీస్‌ను జాతీయం చేస్తూ కొన్ని ఉత్తరువులు చేశారు. ఇవి అన్నీ బెల్జియం సంస్థలే.

కాంగోలోని అరబ్ రిపబ్లిక్ రాయబారి మురాద్ ఘలీబ్‌ను ఇతర ఉద్యోగులను తక్షణమే తిరిగి పిలిపించివేసుకోవలసినదిగా కాంగో ప్రెసిడెంట్ జోసెఫ్ కసావుబూ కోరిన వెంటనే అరబ్ రిపబ్లిక్ దేశీయ వ్యవహారాల మంత్రి అబ్దుల్ కాదెర్‌హాతిం ఒక ప్రకటన చేస్తూ కాంగో రిపబ్లిక్ "ఇంపీరియలిజం చేతిలోని కీలుబొమ్మ" అన్నారు.

ఇంపీరియలిస్టుల కుట్రలను భగ్నం చెయ్యడానికై ఆఫ్రికన్ రాజ్యాలు సమిష్టి చర్య తీసుకొనడాన్ని గురించి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ యితర రాజ్యాలతో సంప్రతిస్తున్నదని శ్రీ హాతిం అన్నారు.

పదవీచ్యుతుడు కావించబడిన శ్రీ పాట్రిస్ లుముంబా కాంగోకు సమితి సేవలను ఆహ్వానించినపుడు అది కాంగో స్వాతంత్ర్య సమైక్యతలకు వ్యతిరేకంగా ఇంపీరియలిస్టులచేతి కీలుబొమ్మ కాగలదని భావించి వుండజాలదని కూడా శ్రీ హాతిం అన్నారు.

"కాంగోలో పరిస్థితి చక్కబడుతున్నట్లే"

: x :

హామర్‌షెల్డ్ ఆక్షేపణ, కసావుబూపై ఒత్తిడి ఫలించినవని శ్రీ నెహ్రూ వివరణ

(మన పార్లమెంటరీ కార్యదర్శి) ఢిల్లీ, డిసెంబర్ 1:— కాంగోలోని భారతీయసైనికోద్యోగులపై దాడిసహా పెక్కుసంఘటనలు జరిగిన పిమ్మట నవంబర్ 23వ తేదీనుంచి అక్కడ కొత్త సంఘటనలు ఏవీ జరగలేదనీ, పరిస్థితి చాలామటుకు చక్కబడిందనీ భారత ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న లోక్‌సభలో పేర్కొన్నారు.

మిత్రరాజ్యసమితి బలాలు తీవ్రంగా గస్తీ చర్యలు సాగిస్తూ వుండడం—సమితి సిబ్బంది కదలికలపై కొన్ని పరిమితుల విధింపు—కర్నల్ మొబుటూపై సమితిఅధికారుల ఒత్తిడి—ప్రెసిడెంట్ కసావుబూ న్యూయార్క్‌లో వున్నప్పుడు సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ లిఖితపూర్వకంగాను, స్వయంగాను ఆక్షేపణ చెప్పడం — వీటి ఫలితంగానే అక్కడి పరిస్థితిలో మార్పువచ్చిందని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగోకు సాయుధబలాలను పంపిన సహాయసంఘంలోని దేశాలతోపాటు ఇండియా కాంగో ప్రెసిడెంట్‌కు, సమితి సెక్రెటరీజనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌కు విజ్ఞాపనలను అందజేసిందన్నారు.

వేర్వేరు దేశాల ఉద్యోగులపై కాంగోలీస్ సైనికులు సాగించిన దౌర్జన్యాలను వివరిస్తూ శ్రీ లుముంబా యిప్పుడు లియోపోల్డ్‌విల్లినుంచి తప్పించుకుపోయారనీ, అంతర్యుద్ధం సంభవించే ప్రమాదం వున్నట్లు కొందరు భావిస్తున్నారనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రెసిడెంట్ కసావుబూను సమితి గుర్తించినందున ఒకవిధమైన గౌరవప్రతిపత్తి ఆయనకు లభించిం దన్నారు.

కాంగోలోని 770 మంది భారతీయుల రక్షణ విషయంలో ప్రత్యేకమైన హామీలు కోరవలసిన పనిలేదనీ, అంతర్యుద్ధం సంభవించినా, ఏ యితర పరిస్థితిలోనైనా వారు తమ జాగ్రత్త తాము పడగలరనీ శ్రీ నెహ్రూ వక్కాణించారు.

కాంగోలోని పరిస్థితి చక్కబడినందునఇటీవల భారతీయ సైనికోద్యోగులపై జరిగిన దాడులను గురించి చర్చించి ప్రయోజనం వుండబోదని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రతిపక్షం సభ్యులు చర్చ జరగాలని పట్టుపట్టగా కాంగోలోని క్షణక్షణంమారుతున్నపరిస్థితి దృష్ట్యాచర్చకు ప్రస్తుతం ఆవశ్యకత ఏదీలేదనీ, కొత్తపరిణామాలు ఏవైనా వుంటే చర్చకు తాను అనుమతించగలననీ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అన్నారు.

భారతీయోద్యోగుల రక్షణ బాధ్యత

ఆహ్వానించిన ప్రభుత్వానిదేనని ప్రధాని శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 2:— భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు కాంగోలోని ఇండియా దౌత్య ప్రతినిధుల రక్షణ విషయమై అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, 'వారికి యేం దేమి సంభవించనున్నదో ఎవరూ చెప్పి పూనీపడలేరని అన్నారు.

సాధారణంగా వారి రక్షణ బాధ్యత ఆ దేశం ప్రభుత్వానిదే ననీ, కాంగోలో పరిస్థితిని ప్రభుత్వం యిప్పుడు అదుపులో పెట్టుకున్నట్లు కనుపిస్తున్నదనీ ప్రధాని వక్కాణించారు.

దీనికి ముందు విదేశాంగ ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ కాంగోలోనిఇండియా ఛార్జి—డి—ఎఫైయిర్స్ భార్య కారులో వెడుతూండగా, కొందరు కాంగోలీస్ సైనికులు కారు ఆపుచేసి వెనుకకు తిరిగి పొమ్మని చెప్పారనీ, కార్యనిర్వహణ ఏమీ చెయ్యలేదనీ అన్నారు.

తమ భార్యలను, బిడ్డలను, తమతోకూడా తీసుకుపోవాలని దౌత్యమంత్రి కార్యాలయం సిబ్బందికి ఆదేశించలేకపోయారా అని ప్రశ్నించగా, 'వారుమాత్రం ఎందుకు తమభర్తలతోపాటు అన్ని పరిస్థితులను ఎదుర్కొనరాదు'? అని శ్రీ నెహ్రూ ప్రశ్నించారు.

ఇండో పాక్ ఆర్థిక సమస్యలు

న్యూఢిల్లీ, డిసెంబరు 2:— భారత, పాకిస్తాన్ దేశాలమధ్య ఉన్న ఆర్థిక వివాదాలపై ప్రస్తుతం విభేదాలు ఉన్నప్పటికీ, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవాలని, తాము కోరుతున్నట్లు పాకిస్తాన్ ఆర్థికమంత్రి షోయిబ్, ఇండియాఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌తో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఇటీవలనే ఉభయదేశాల ఆర్థికమంత్రులసమావేశం ఢిల్లీలో జరిగింది. మరొక సమావేశం ఎప్పుడు జరుగుతుందో యింకా నిర్ణయం కాలేదు. బహుశా బడ్జెట్టు సమావేశం ముందుగానే ఈ సమావేశం జరుగవచ్చు.

డిటెన్షన్ చట్ట పరిశీలనకు లా కమిషన్

ప్రతిపక్షసభ్యుల సూచన పరిశీలిస్తానని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 2:— ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం నిబంధనలను పరిశీలించడానికి ఒక న్యాయశాస్త్ర నిపుణుల సంఘాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ ఆచార్య కృపలానీ, ఇతర పలుగురు ప్రతిపక్ష సభ్యులు చేసిన సూచనను పరిశీలిస్తానని ప్రధాని నెహ్రూ తెలియజేశారు. ప్రధాని నెహ్రూ ఉత్తరం [illegible].

శ్రీ కృపలానీ, శ్రీ అశోక్‌మెహతా, శ్రీ హెచ్. ఎన్. ముకర్జీ, శ్రీ నాదిగ్వార్, శ్రీ వి. బి. వాజపేయి వీరందరు కలసి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని పరిశీలించడానికి ఒక న్యాయశాస్త్ర సంఘాన్ని నియమించాలని కోరారు.

ఉత్తరప్రదేశ్ సరిహద్దు పరిస్థితి

ప్రధాని నెహ్రూతో శ్రీ గోరేచర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 2:— టిబెట్‌ను ఆనుకొని ఉన్న ఉత్తరప్రదేశ్ సరిహద్దు ప్రాంతం పరిస్థితిని గురించి ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యన్. జి. గోరే ప్రధాని నెహ్రూను కలుసుకొని చర్చించారు. ఇటీవలనే శ్రీ గోరే సరిహద్దు ప్రాంతాన్ని దర్శించి వచ్చారు.

సరిహద్దు ప్రాంతంలో కమ్యూనిస్టు చర్యలను అరికట్టడానికి రక్షణ చర్యలను తీవ్రతరం చేయడానికి కొన్ని సూచనలు చేస్తూ ప్రధాని నెహ్రూకు త్వరలోనే శ్రీ గోరే ఉత్తరం వ్రాయనున్నారు.

కాంగోలో తిరిగి బెల్జియం అధికారం

ఘనా ఆరోపణలపై అమెరికాఖండన

వాషింగ్టన్, డిసెంబరు 1:— కాంగోలో బెల్జియం అధికారాన్ని పునఃప్రతిష్ఠించడానికి అమెరికా కుట్ర చేస్తున్నదంటూ ఘనా ప్రసిడెంట్ క్వామే ఎన్‌క్రుమా తమపై చేసిన ఆరోపణలు నిజంకావని అమెరికన్ విదేశాంగశాఖ ప్రకటించింది.

ప్రసిడెంట్ ఎన్‌క్రుమా ఆరోపణలకు తగు ఆధారాలు ఏమీ లేవనీ, అవి అమెరికా విధానాన్ని ప్రతిఫలించవనీ, అక్రాలోని తమ రాయబారి కార్యాలయం ఘనా విదేశాంగ కార్యాలయానికి తెలియచేసిందని అమెరికన్‌విదేశాంగశాఖ వివరించింది.

ప్రసిడెంట్ ఎన్‌క్రుమా నవంబరు 27 వ తేదీన సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌కు ఒక లేఖ వ్రాస్తూ, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు కాంగోలో బెల్జియం తన అధికారాన్ని పునఃప్రతిష్ఠించుకొనడానికి మద్దతు నిస్తున్నవని ఆరోపించారు.

దక్షిణ అమెరికా రాజ్యాల ప్రతినిధులు

మావో, చౌఎన్-లైల సంప్రతింపు

పెకింగు, డిసెంబర్ 1:— పన్నెండు దక్షిణ అమెరికన్ రాజ్యాలనుండి వచ్చిన ప్రతినిధులతో చైనీస్ నాయకుడు శ్రీ మావ్‌సె—టుంగ్, ప్రధాని శ్రీ చౌఎన్ లైలు నేటి మధ్యాహ్నం సంప్రదించారని న్యూచైనా న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది.

ఈ ప్రతినిధి వర్గంలో రాజకీయ పక్షాలకు ట్రేడ్ యూనియనులకూ, పత్రికా రచయితలకు సంబంధించినవారు బ్రాజిల్‌క్యూబా, అర్జెంటీనా, కొలంబియా, బొలీవియా, డొమినికన్ రిపబ్లిక్ బ్రిటిష్ గయానా, మెక్సికో, ఎల్‌సాల్వడార్, ఈక్వెడార్‌లనుంచి వచ్చినవారు కలరట.

బెంగాల్ అసెంబ్లీలో గందరగోళ పరిస్థితి

కలకత్తా, డిసెంబరు 2:— స్పీకర్ తిరస్కరించిన అడ్జర్న్‌మెంటు తీర్మానంపై ప్రసంగించడానికి ఒకసభ్యునకు అనుమతి యివ్వటం సముచితమా? కాదా? అనే విషయంపై పశ్చిమబెంగాలుశాసనసభలో సభ్యులమధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులమధ్య కేకలతో పెద్ద గల్లంతు జరిగింది.

బెరుబారీ ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు అప్పగించే విషయమై జరిగిన సంప్రదింపులలో బెంగాల్‌ను ఎన్నడూ సంప్రదించలేదు అని బి. సి. రాయ్ చేసిన ప్రకటనను ఖండిస్తూ, ప్రధాని నెహ్రూ లోక్‌సభలో చేసిన ప్రకటనపై చర్చ జరగాలని రెండు అడ్జర్న్‌మెంటు తీర్మానాలను ప్రతిపాదించారు. రెండు తీర్మానాలనూ స్పీకర్ అనుమతించలేదు. ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు. తీర్మానంపై ఆయన ప్రసంగించడానికి లేవగా ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్, డిప్యూటీ స్పీకర్ అభ్యంతరం తెలిపారు. దీనితో సభలో గందరగోళం బయలుదేరింది.

పాలకొల్లు హోటల్ యజమానుల సంఘం

పాలకొల్లు, నవబరు 30:— పాలకొల్లు హోటల్ యజమానుల సంఘం స్థాపించారు.

అధ్యక్షులు శ్రీ కూరపాటి వెంకటరావు, ఉపాధ్యక్షులు శ్రీ కొంజేటి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శ్రీ కె. ఆర్. గోపాలరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ బి. యస్. ఆనంతరావు..

ఢిల్లీలో బెరుబారి ప్రాంత ప్రతినిధులు

పాకిస్తాన్‌కు అప్పగింతపట్ల వ్యతిరేకత తెలుపడానికి రాక

కలకత్తా, డిసెంబరు 2:— పాకిస్తాన్‌కు అప్పగించనున్న బెరుబారి ప్రాంతంనుండి 33 మంది సభ్యులతో కూడిన ఒక ప్రతినిధివర్గం ఢిల్లీకి వచ్చింది. ప్రధాని నెహ్రూ, ప్రెసిడెంట్ ప్రసాద్, హోమంత్రిని వీరు కలుసుకొని బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు అప్పగించడం పట్ల వీరు తమ వ్యతిరేకతను తెలియజేశారు.

ఢిల్లీ స్టేషన్‌లో దిగిన తరువాత వీరందరూ పూరేగింపుగా నినాదా లిచ్చుకుంటూ వెళ్లారు.

బెరుబారి అప్పగింతపై బెంగాల్ వ్యతిరేకత

అభ్యంతరాలను స్పష్టంగా తెలియపరచాలని కేంద్రం అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెంబరు 2 — బెరుబారి తదితర ప్రాంతాలు ఇచ్చిపుచ్చుకోడానికి అనుమతిస్తూ రూపొందించిన బిల్లుపట్ల రాజ్యాంగసంబంధమైన అభ్యంతరాలేమిటో స్పష్టంగా వివరించవలసిందని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కేంద్రం కోరింది. రెండురోజుల క్రితం బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు అప్పగించడం తగదని బెంగాల్ శాసనసభ తీర్మానించిన విషయం తెలిసినదే.

ఈ బిల్లుపట్ల పశ్చిమ బెంగాల్ వ్యతిరేకత తెల్పడం న్యాయశాస్త్ర వేత్తలకు దిగ్భ్రాంతి కలిగించింది. ఏమైనప్పటికి దీనితో బెరుబారి ప్రాంతం మార్పిడి ఆలస్యమవుతుంది. ఉభయ దేశాలమధ్య బెరుబారి తదితర ప్రాంతాల మార్పిడి అనుమతిస్తూ రాజ్యాంగానికి త్వరలోనే తొమ్మిదవ సవరణ ప్రవేశపెడతారు

న్యూఢిల్లీ, డిసెంబర్ 30 — ఈ సంవత్సరం అక్టోబరువరకు కేంద్ర సెన్సార్ బోర్డువారు 250 పైగా కథా చిత్రాలను ఎగుమతి చేయడానికై అనుమతించారని రేడియో సమాచారశాఖామంత్రి డాక్టర్ బి వి. కేస్కర్ నిన్న లోక్‌సభలో తెలియజేశారు

వీటిలో హిందీ చిత్రాలు 93, తమిళ చిత్రాలు 53, తెలుగు చిత్రాలు 30, మరాటీ చిత్రాలు 12, కన్నడ చిత్రాలు 8 ఉన్నాయి ఇంకా మళయాళ చిత్రాలు 4, ఒరియా చిత్రాలు 4, పంజాబీ చిత్రాలు 2, గుజరాతీ, ఉర్దూ, సింధి చిత్రాలు ఒక్కొక్కటికూడా ఎగుమతికి అనుమతించబడినాయి.

పేరొందిన రష్యన్ మోడల్
6 మరియు 50 తోటాల
రివాల్వర్లు
No Licence Needed

ఒరిజినల్ ఆకారం — ఆటోమాటిక్ ఆక్షన్ — పెద్దధ్వని — రవ్వలు— 25 తోటాలు ఉచితం.
బందిపోటు దొంగలను, అల్లరిమూకలను, అడవి జంతువులను భయపెట్టి పారద్రోలుటకు నాటకాలకు, స్వయం రక్షణకు పనికొచ్చే ఉపయోగమైనది
నెం. 101 రు. 7/—, నెం. 102 రు. 9/—, నెం. 103 రు 14/—, (50 ఆటోమాటిక్ తోటాలు) అదనపు తోటాలు 100 కి రు. 5/—, సుపీరియర్ లెదర్ కేసు రు 6/— ప్యాకింగు, పోస్టేజి రు 2/— అదనం.
నోబుల్ ట్రేడింగ్ కార్పొరేషన్
26 ఏ, భారత్ నగర్, బొంబాయి—7

SISTA'S SM 35 TEL


ది స్టాండర్డ్ మిల్స్ కంపెని లిమిటెడ్, న్యూ ప్రభాదేవి రోడ్, బొంబాయి 25.


రోడ్‌ఫైండర్
సైకల్
ట్యూబ్‌లు టైర్లు
నేషనల్ రబ్బర్ మాన్యుఫ్యాక్చరర్స్ లి
కలకత్తా ఢిల్లీ బొంబాయి మద్రాసు కాన్పూర్ కొట్టాయం

1951 నది జలాల ఒప్పందంపై అసెంబ్లీ చర్చ:

రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి అన్నివర్గాల ఆమోదం

ఒప్పందం సవరింపుకు ఆమోదించబోమని కేంద్ర అధికారులు హామీ ఇచ్చినట్లు వివరణ

ఈ సమస్యపై కాంగ్రెసు అధ్యక్షుని అభిప్రాయంపట్ల ఆశ్చర్యం

హైదరాబాద్, డిసెంబర్ 2:—

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కమిటీ రాయబారపక్షం ఒకటి అక్టోబర్ ప్రాంతంలో కేంద్ర నీటిపారుదల మంత్రినీ, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ సి.ఎమ్. త్రివేదీనీ, కేంద్రజలవిద్యుత్ కమిషన్ ఇంజినీర్లనూ, నిపుణులను కలుసుకున్నప్పుడు కృష్ణా, గోదావరీ నదీజలాల పంపకం విషయంలో 1951 లో చేసుకున్న ఒడంబడికను సవరించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించబోదని విస్పష్టంగా హామీ ఇచ్చారన్న కొత్త అంశం ఒకటి నేడు శాసనసభలో నదీజలాల వివాదానికి సంబంధించిన తీర్మానంపై జరిగిన చర్చలో బయటపడింది.

కృష్ణా—గోదావరి నదీజలాల పంపకానికి సంబంధించిన అధికార తీర్మానంపై రెండవరోజు చర్చ ప్రారంభమయింది.

ఇటీవల ఢిల్లీకివెళ్ళి, ప్లానింగు కమిషన్‌ను కలుసుకున్న ఏడుగురు కమిటీలోని సభ్యులలో ఒకరైన తెలంగాణా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బద్దం యల్లారెడ్డి మాట్లాడుతూ రాయబారవర్గం ప్లానింగు కమిషన్‌ను కలుసుకున్నప్పుడు పోచంపాడు ప్రాజెక్టుకు కేటాయించిన నీటికి బొంబాయిరాష్ట్రం ఆక్షేపణ చెప్పడమంటే 1951 ఒప్పందానికి విరుద్ధంగా వ్యవహరించడమే కాగలదని సూచించడం జరిగిందన్నారు.

ఒప్పందంలో పేర్కొన్న నిర్ణీత కాలపరిమితి ఇరవై అయిదేళ్ళు పూర్తి అయేవరకూ, ఒప్పందాన్ని సవరించే ప్రసక్తే తలెత్తదని శ్రీ త్రివేదీ ప్రభృతులు రాయబార వర్గానికి చెప్పారన్నారు.

శ్రీ యల్లారెడ్డి మాట్లాడుతూ ఒడంబడికలోని కాలపరిమితి ఇరవై అయిదేళ్ళు పూర్తి అయే వరకూ, 1951 ఒడంబడికను సవరించడానికి కేంద్రప్రభుత్వం అనుమతించదని కేంద్ర నీటిపారుదల మంత్రి, ప్లానింగు కమిషన్ సభ్యుడు శ్రీ త్రివేది, కేంద్ర జలవిద్యుత్ కమిషన్ ఇంజనీర్లు, నిపుణులు విస్పష్టంగా హామీ ఇచ్చారన్నారు.

ఈవిషయాన్ని మధ్యవర్తిత్వానికి వదలాలని గతవారంలో కాంగ్రెసు అధ్యక్షుడు ఢిల్లీలో చెప్పినట్లు వెలువడిన వార్తపట్ల సభ్యులు ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని ముక్కోటి ఆంధ్రులకు ఈసూచన అంగీకారం కాదన్నారు. శ్రీ సంజీవరెడ్డి చెప్పినట్లు పడినవార్తలో వారు చెప్పిఉండరని విశ్వసిస్తూ, ఆవార్తను ఖండించవలసిందిగా శ్రీ సంజీవరెడ్డిని సభ్యులు కోరడం జరిగింది.

శాసన సభ్యులతో కూడిన సంఘం

పదిమంది శాసన సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలనీ, నదీజలాల వివాదంలో ప్రభుత్వానికి ఈ సంఘం సలహా ఇస్తూ ఉండాలనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య చర్చను నేడు తిరిగి ప్రారంభిస్తూ సూచించారు. శాసనమండలి సభ్యులు ముగ్గురు, శాసనసభ సభ్యులు ఏడుగురితోనూ ఈ సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

దేశంలోని ప్రతినదికీ, నిపుణులతోనూ, ఇంజినీర్లతోను కూడిన ఒక బోర్డును నెలకొల్పాలని కూడా శ్రీ సుందరయ్య సూచించారు.

1951 ఒడంబడికను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ సుందరయ్య ఇలా చెప్పారు: ఈ ఒప్పందం 25 సంవత్సరాలకు ఏర్పడింది. ఈ కాలమంతా జలాలను వినియోగించుకోడానికి ఆంధ్రప్రదేశ్‌కు హక్కు ఉంది. ఒప్పందం సవరించాలి, లేనిచో శ్రీశైలం, నాగార్జునసాగర్, తుంగభద్రా ప్రాజెక్టుల పనిని ఆపుదల చేయాలనడం సమంజసంగా లేదు. ఎగువ కృష్ణా, భీమా ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్‌కు నీరు చాలా అవసరంకూడాను. మహారాష్ట్ర మైసూరు ప్రభుత్వాలు ఒడంబడికను సవరించాలని వింతగా కోరుతున్నాయి. ఇటువంటి కోరిక ఇంతవరకు మనకు ఎక్కడా కనుపించదు. ఆంధ్రప్రభుత్వం పరీక్ష జరిపి కొన్ని ప్రాజెక్టులను అమలుపరచడానికి పూనుకున్నప్పుడు మైసూరు, మహారాష్ట్రలు అసలు ప్రాజెక్టుల ప్రసక్తే ఎత్తలేదు.

కోయినా జలాలు

"కరువు నివారణకు ఆంధ్రప్రదేశ్‌కు కోయినా జలాలు అవసరమయినప్పుడు ఈ జలాలు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి మహారాష్ట్రకు అవసరమయినాయి. మైసూరు మహారాష్ట్రలలో జల విద్యుత్ పథకాలకు ఎక్కువ అవకాశాలున్నాయి. పడమటి కనుమలలో కురిసే వర్షాన్ని ఆధారం చేసుకుని ఎన్నో సౌకర్యాలను వారు ఏర్పాటు చేసుకోవచ్చు.

"ఒడంబడికలో ఏవైనా స్వల్ప మార్పులు చేసుకోవచ్చు. అంతేకాని కొత్త మార్పులు ఏవీ తలపెట్టడానికి వీలులేదు. అసలు ఈ సందర్భంలో వివాదమే లేదు. అదిగాక తగిన మధ్యవర్తి దొరకడంకూడా కష్టమే. ఈ విషయానికి సంబంధించిన రాష్ట్రాలన్నీ సమకూడి సమస్యను పరిష్కరించుకోవచ్చు. ఈ సంవత్సరం సెప్టెంబరు నెలవరకు ఏరాష్ట్రం 1951 ఒడంబడికపట్ల అభ్యంతరాన్ని తెలపలేదు. అన్నివర్గాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఈ విషయంలో బలపరుస్తున్నాయి."

గోదావరి జలాన్ని కృష్ణానదికి తరలించడం ఆచరణ యోగ్యం కాదన్నారు. దీనికి రు. 300 కోట్లు ఖర్చవుతుందనీ, ఈ ఖర్చు కేంద్రప్రభుత్వం భరిస్తే అభ్యంతరం లేదనీ శ్రీ సుందరయ్య చెప్పారు. అయినా గోదావరిలో వచ్చే నీరు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం మారుతుందనీ, దీనిమీద ఆధారపడడం తగదనీ అన్నారు.

శ్రీ సుందరయ్యగారి ఉపన్యాసం మధ్యలో పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు జోక్యం కలిగించుకుని 1951 లోనే కోయినా విద్యుచ్ఛక్తి కేంద్రానికి నీటినితరలించటం పట్ల మద్రాసు, హైదరాబాద్ రాష్ట్రాలు అసమ్మతిని తెలియజేశాయని వెల్లడి చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ, 1951 ఒడంబడికను ఏకగ్రీవంగా కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ ఒడంబడికతో మైసూరు రాష్ట్రానికి సంబంధంలేని పక్షంలో అదే ఒడంబడికనే మైసూరుప్రభుత్వం 1951లో ఎలా ఆమోదించిందని శ్రీ గోపాలకృష్ణయ్యగారు ప్రశ్నించారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రమాదం

కోయినా ప్రాజెక్టుకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి నిమిత్తం నీటిని తరలించటం వృథా అని ఆయన అన్నారు. 1951 ఒడంబడికనుసవరించి మైసూరు మహారాష్ట్ర కోర్కెల ననుసరించి ఆ రాష్ట్రాలకు నీటిని కేటాయిస్తే, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం నిలిపివేయవలసి వుంటుందని శ్రీ గోపాలకృష్ణయ్యగారు హెచ్చరించారు.

1951 ఒడంబడికను అనుసరించి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటి మొత్తం సరిపోయినదేనని ఇరిగేషను ప్రాజెక్టులను పరిశీలించిన నిపుణుల సంఘం నివేదికనుండి శ్రీ గోపాలకృష్ణయ్యగారు అనేక వివరాలను పేర్కొన్నారు. ఖోస్లా కమిటీ నివేదికను ఆధారంగా చేసుకుని అన్నిప్రాంతాల ప్రయోజనాలనూ దృష్టిలో పెట్టుకుని 1951 ఒడంబడిక రూపొందించడం జరిగిందన్నారు.

బొంబాయి, మైసూరు రాష్ట్రాలు పదేపదే కోరడం వల్లనే 1951 లో జరిగిన సమావేశంలో బొంబాయి వాటా నాలుగు వంతులు పెంచడానికి అంగీకరించారని శ్రీ గోపాలకృష్ణయ్యగారు వెల్లడి చేశారు. బొంబాయి వాటాకు అదనంగా కేటాయించిన నాలుగు వంతులు నీటిని అప్పట్లో మద్రాసు, హైదరాబాదు రాష్ట్రాలు సమానంగా వదులుకున్నవని పేర్కొన్నారు.

నదీజలాల వివాదంపై, ఆంధ్రప్రభుత్వం అవలంబిస్తున్న దృఢవైఖరిని శ్రీ గోపాలకృష్ణయ్యగారు ప్రశంసించారు.

'వివాదాస్పదమైన' కృష్ణానదిపై కొత్తగా ప్రాజెక్టులు ప్రారంభించరాదని మహారాష్ట్ర ప్రభుత్వం అన్నట్లు వెలువడిన వార్తకు శ్రీ గోపాలకృష్ణయ్య ఆశ్చర్యం ప్రకటించారు. దానివలన నాగార్జునసాగర్ ద్వితీయదశ, తుంగభద్ర ఎగువకాల్వపని, శ్రీశైలంప్రాజెక్టు, పులిచింతల ప్రాజెక్టు మొదలైనవి ఆగిపోవలసి వస్తుందని ఆయన అన్నారు.

ఈ వివాదంపై మద్రాసు ప్రభుత్వం తీసికొన్న వైఖరిని ఆయన అభినందించారు.

ఈ సమస్యను మధ్యవర్తి పరిష్కారానికి నివేదించాలని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నట్లు వచ్చిన వార్తపై శ్రీ గోపాలకృష్ణయ్య ఆశ్చర్యం ప్రకటించారు. వివాదమే లేనప్పుడు పైగా అందరు ఆమోదించిన ఒడంబడిక ఉన్నప్పుడు మధ్యవర్తి పరిష్కారానికి ఏ ఆంధ్రుడూ అంగీకరించడనీ, శ్రీ సంజీవరెడ్డి పత్రికలో వెలువడిన వార్తను ఖండిస్తారనే తానుఆశిస్తున్నాననీ కూడ ఆయన అన్నారు.

ఈసమస్యపై కేంద్ర ప్రభుత్వము ప్లానింగు కమిషన్ మెదలకుండ ఉంటున్నందుకు ఆయన ఆశ్చర్యం వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రు. 250 కోట్లు విలువైన ఆహారధాన్యాలను దేశమంతటికి సప్లయిచేసి విదేశమారకద్రవ్యాన్ని కాపాడుతున్నదనీ, అలాంటి రాష్ట్రానికి పరిశ్రమలు కావాలని అడిగితే మీది ప్రధానంగా వ్యవసాయిక రాష్ట్రంఅని సమాధానం చెప్పటమేతప్ప కొత్త ప్రాజెక్టులేవీ మంజూరు కావటం లేదనీ ఇరుగు పొరుగు రాష్ట్రాలు మాత్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నవనీ, ఆంధ్రకు న్యాయం జరగటం లేదనీ శ్రీ గోపాలకృష్ణయ్య అన్నారు.

1951 ఒప్పందాన్ని మార్చితే జాతీయైక్యతకు భంగం వాటిల్లుతుందని ఆయన హెచ్చరించారు.

శ్రీ సి. రాజగోపాలనాయుడు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తమ పార్టీ పూర్తిగా బలపరచగలదని చెప్పారు.

1951 ఒప్పందం అందరు కలసి ఏకగ్రీవంగా చేసికొన్న ఒడంబడిక అనీ, అందుచేత దానిలో మధ్యవర్తిత్వానికి సంప్రదించవలసినదేమీ లేదని శ్రీ సంజీవరెడ్డి తన పేరుతో వచ్చిన ప్రకటనను ఖండిస్తారనే ఆశిస్తున్నానని కూడ శ్రీ రాజగోపాలనాయుడు అన్నారు.

ఈసమస్యను చర్చించటానికి దానితో సంబంధమున్న రాష్ట్రాల రౌండ్‌టేబిల్ సమావేశం త్వరలో జరగగలదని ఆరోగ్యమంత్రి చెప్పినట్లు కొన్నిపత్రికలలో వెలువడిన వార్తలను శ్రీ రాజగోపాలనాయుడు ఈ సందర్భంలో పేర్కొన్నారు. ఈవిషయమై ముఖ్యమంత్రి నారే చర్యలు తీసుకొంటున్నట్లు అవార్తలో ఉన్నదనీ, ఈ వార్తను ఎవరూ ఖండించలేదు కనుక ఇది వాస్తవమే అని తాను భావించక తప్పటంలేదనీ చెప్పుతూ ఈ విషయాన్ని స్పష్టీకరించ వలసిందిగా ఆయన పబ్లిక్‌వర్క్సు మంత్రిని కోరారు. 1951 ఒప్పందాన్ని సవరించే ప్రాతిపదికపై ఎలాంటి సంభాషణలు ప్రభుత్వం అంగీకరించదని మరొకమారు స్పష్టం చేయవలసిందిగా కూడ ఆయన కోరారు.

ముఖ్యమైన అన్ని విషయాలలోను వాటికి సంబంధించిన మంత్రి మాత్రమే ప్రభుత్వ విధానాన్నివివరించి ప్రకటనచేయుటానికి అనువుగా ఉండే విధానం అవలంబించటం మంచిదనీ, వివిధ మంత్రులు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేయటంవలన ప్రజలు గందరగోళపడుతున్నారనికూడా శ్రీరాజగోపాలనాయుడుఅన్నారు.

1951 ఒప్పందం అన్ని రాష్ట్రాల సమ్మతిమీదనే జరిగినదనీ, అది జరిగిన పది సంవత్సరాలకు మైసూరు రాష్ట్రం యిప్పుడు దానితో తనకు సంబంధం లేదనటం చెల్లనేరదని కూడా శ్రీ రాజగోపాలనాయుడు అన్నారు. ఆ ఒప్పందం అన్యాయమంటూ ఎవరికైనా జరిగితే ఆంధ్రులకే జరిగినదని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రలో వర్షాభావ పరిస్థితిని, కరువులను ఎదుర్కొనే ప్రాంతాలు ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ ఇతర తరుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేస్తున్నదని, అలాంటి ఆంధ్రకు సహాయం చేసే బదులు దానికి న్యాయంగా లభించవలసిన నీటిని కూడా అందకుండా చేయటానికి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.

శ్రీమతి వై. సీతాకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ తీర్మానాన్ని బలపరచారు. మైసూరు, మహారాష్ట్రల వైఖరిని నిరసించారు.

శ్రీ మాధవరావు (కాంగ్రెస్) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యీ విషయంలో మౌనం వహించటం పట్ల ఆశ్చర్యం ప్రకటించారు.

ఒకసారి అన్ని రాష్ట్రాలు కలసి అంగీకరించి చేసికొన్న ఒప్పందాలను యిలా తిరస్కరించబూనితే ఒప్పందాలకు గల విలువ, పవిత్రత్వం అంతరిస్తాయని, యిలాంటి దానిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించరాదని శ్రీమతి అమ్మన్న రాజా అన్నారు. కేంద్రం, ప్లానింగ్ కమిషన్ మౌనం దాల్చటం పట్ల ఆమె ఆశ్చర్యం ప్రకటించారు.

1951 ఒప్పందానికి తాము భాగస్వాములు కాదని మైసూరు యిప్పుడు అనటంపై ఆమె విచారం ప్రకటించగా మంత్రి శ్రీ అల్లూరి కల్పించుకొని మైసూరు ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని తాము ధృవపరచ లేదని చెప్పినదే కాని, ఆ ఒప్పందానికి తాము భాగస్వాములం కాదని అనలేదని చెప్పారు.

శ్రీ బద్దం ఎల్లారెడ్డి ప్రసంగిస్తూ పోచంపాడు ప్రాజెక్టు ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషినీ యీ ప్రాజెక్టు మంజూరు చేసే విషయంలో ప్లానింగు కమిషన్ చేస్తున్న జాగును వివరించారు. యీ ప్రాజెక్టు వెనుకబడివున్న తెలంగాణా ప్రాంతానికి అత్యావశ్యకమని ఆయన నొక్కిచెప్పారు.

యీ ప్రాజెక్టు నిర్మాణానికి చిరకాలంగా మాజీ నిజాం నవాబు హయాం నుంచి జరుగుతున్న ప్రయత్నాల చరిత్రను శ్రీ యల్లారెడ్డి యీ సందర్భంలో వివరించారు.

పోచంపాడు ప్రాజెక్టు విషయాన్ని ప్లానింగు కమిషన్‌తో చర్చించడానికి ఏడుగురు సభ్యుల ప్రతినిధి వర్గాన్ని పంపాలని ప్రాంతీయ సంఘం నిర్ణయించినదని, డాక్టరు ఎం. చెన్నారెడ్డి ఆ బృందం నాయకులనీ, వీరు ప్లానింగు కమిషన్‌తో చర్చలు జరిపినారని శ్రీ యల్లారెడ్డి చెప్పారు. ఆ చర్చలలో యీ బృందం బొంబాయి వైఖరి ఎంత అసమంజసమో వివరించినదనీ, అభ్యంతరాలు 1951 ఒప్పందాన్ని ఉల్లంఘించుతున్నవనికూడా శ్రీ యల్లారెడ్డి చెప్పారు. ఆ సందర్భంలో ప్లానింగు కమిషన్‌లోని నీటిపారుదల సభ్యుడు శ్రీ సి. ఎం. త్రివేది, నీటిపారుదల మంత్రి, కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ ఇంజనీరు 1951 ఒప్పందాన్ని మార్చటానికి గాని, ఉల్లంఘించడానికి గాని, కేంద్ర ప్రభుత్వం ఆమోదించదని, స్పష్టంగా చెప్పారని కూడా శ్రీ యల్లారెడ్డి వెల్లడించారు.

ఎగువ గోదావరి ప్రాజెక్టుకు 1951 ఒప్పందంలో కేటాయించిన నీటి మొత్తాన్ని తగ్గించటం జరగదని కూడా ఆ సభ్యులు హామీ యిచ్చారని, ఆమొత్తం ఎంతో స్పష్టంచేయమని కోరగా, వివిధ రాష్ట్రాల ఇంజనీర్లతో తాము ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఆ సమావేశంలో యీ మొత్తం నిర్ణయించబడగలదని కూడా వారు చెప్పినట్లు శ్రీ యల్లారెడ్డి ప్రకటించారు.

ఆ సభ్యులందరు యిప్పుడు మౌనం వహించటం తనకు అర్థం కాకుండా ఉన్నదని, దానిలో ఏదో ఉన్నట్లు తాను అనుకుంటున్నానని ఆయన అన్నారు.

శాసన సభ తిరిగి రేపు ఉదయం 9 గంటలకు సమావేశమై యీ విషయంపై చర్చలను కొనసాగిస్తుంది.

చెదలువలన 13 వేల టన్నుల గోధుమ నష్టం

మధ్యప్రదేశ్‌ప్రభుత్వ గిడ్డంగుల్లోనిల్వలపరిస్థితి

భోపాల్, డిసెంబరు 2:—

మధ్య ప్రదేశ్ లోని వివిధప్రభుత్వ గిడ్డంగులలో చెదలు తినటంవలన దాదాపు పదమూడువేల టన్నుల గోధుమలు మనుష్యులు తినటానికి పనికిరాకుండ పాడైపోయినాయని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

దాదాపు తొమ్మిది నెలలుగా ప్రభుత్వం యీ గోధుమ నిల్వలు పంపిణీ చేయజాలక పోయిన కారణంగా అవి చెడిపోయినాయని ఆ ప్రతినిధి అన్నారు.

యీ పాడైపోయిన గోధుమ నిల్వలు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ గిడ్డంగులలో వున్న 1.13 లక్షల టన్నులలో దాదాపు నూటికి 11 వంతులు వుంటుందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ధరలను నిలకడ చేసే తన పథకాన్ని అమలు జరపటం కోసం గాను యీ గోధుమలను నిల్వ చేసింది. తన నిల్వలను అమ్మేందుకు గాను కేంద్ర ప్రభుత్వం తోను తదితర యిరుగు పొరుగు రాష్ట్రాల తోను సంప్రదింపులు జరిపింది గాని అయితే ఆ సంప్రదింపులు సఫలం కాలేదు.

సమితిలో మారిటానియా సభ్యత్వావకాశాలు

పరిశీలనకై భద్రతాసంఘసభ శనివారంరాత్రి ఏర్పాటు

మిత్రరాజ్యసమితి(న్యూయార్క్),డిశంబరు1:—

కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన మారిటానియా, మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికై పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించడానికి గాను భద్రతా సంఘం శనివారం రాత్రి సమావేశమవుతుందని నేటి రాత్రి ప్రకటన వెలువడింది. సమితి ఆమోదిస్తే మారిటానియా నూరవ సభ్యత్వదేశం కాగలదు.

ఈమాసంలో భద్రతాసంఘానికి అధ్యక్షుడైన సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి శ్రీవలేరియన్ జోరిన్, మరి పదిమంది సభ్యులతో సంప్రదించిన మీదట, ఈసమావేశం శనివారం సాయంత్రం ఏడుమిమిషాలకు (భారతీయకాలమానం ప్రకారం ఆదివారం నాడు ఉదయం ఏడు గంటలకు) జరగాలని నిర్ణయించారు.

రష్యాప్రధానితో లీ షాచీ సమావేశం

మాస్కో, డిసెంబరు 1:—

ప్రస్తుతం మాస్కోలో వున్న చైనీస్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ లీషాచీ నేడు సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్‌ను సోవియట్ కమ్యూనిస్ట్‌పార్టీ కేంద్ర సంఘ కార్యాలయంలో కలుసుకొని, సామరస్యపూర్వక వాతావరణంలో సంభాషించారని టాస్‌వార్తాసంస్థ ప్రకటించింది.

శ్రీ కృశ్చేవ్‌తోపాటు ఈ చర్చలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం కార్యదర్శులు శ్రీ కోజ్లోవ్, శ్రీ మిఖయల్‌సుసోలోవ్ ఉన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపై రాజ్యసభ చర్చ

ఢిల్లీ, డిశంబరు 2:—

అంతర్జాతీయ పరిస్థితిపై రాజ్యసభ డిసెంబర్ రెండవతేదీని చర్చ జరపగలదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు ప్రకటించారు.

మాస్కోలో కమ్యూనిస్టు శిఖరాగ్ర సభ

అంతర్జాతీయ సమస్యలపై చర్చ జరిపినట్లు ప్రకటన

మాస్కో, డిసెంబర్ 1:—

81 కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీల ప్రతినిధుల ప్రస్తుత సమస్యలను గురించి అంతర్జాతీయ పరిణామాలను గురించి చర్చించినట్లు సమావేశానంతరం వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

చర్చలు మార్క్సిజం, లెనినిజం, అంతర్జాతీయ కార్మికత్వం సూత్రాలకు అనుగుణంగా అతి సామరస్యపూర్వక వాతావరణంలో సాగినవని యీ ప్రకటన తెలియజేస్తున్నది.

ఇన్సూరెన్సు ఉద్యోగుల కోరికలదినం

డిశంబరు 5 న పాటింపు

బొంబాయి, డిశంబరు 2:—

జీవిత భీమా కార్పొరేషన్ ఉద్యోగులు డిశంబరు 5 వ తేదీన దేశ వ్యాప్తంగా "అఖిల భారత కోరికల దినం" పాటిస్తారని అఖిల భారత ఇన్సూరెన్సు ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ పి. పి. పాటిల్ యివ్వాళ పత్రికల వారికి తెలియ జేసారు.

ఇన్సూరెన్సు ఉద్యోగుల ప్రస్తుత వేతనాలను సవరించి వారి స్థితిగతులను మెరుగుపరచేందుకు కార్పొరేషన్ ఇన్సూరెన్సు ఉద్యోగుల సంఘంతో సంప్రదింపులు సాగించాలని దానిపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు గాను యీ "కోరికల దినం" పాటించబడుతోంది.

1957 లో కార్పొరేషన్ కు యీ సంఘానికి జరిగిన తాత్కాలిక ఒప్పందాన్ని అనుసరించి వేతనాలు మూడు సంవత్సరాల కొకసారి అధికారులు సవరించవలసి వుంది. కాని సంప్రదింపుల కోసం యింతవరకు యీ సంఘం చేసిన ప్రయత్నాల్ని విఫలమైనాయని ఆయన తెలియజేశారు.

లావోస్‌లోప్రభుత్వబలాలపై కొత్త ముట్టడి

ఏకాడింగ్ ప్రాంతంలో

వియంటియేన్, డిసెంబరు 1:—

వియంటియేన్‌కు ఆగ్నేయంగా 120 మైళ్ళ దూరంలోని ఏకాడింగ్ ప్రాంతములో మితవాది సవన్నఖెట్ విప్లవసంఘం నాయకుడు ఉపజనరల్ పుమినోసవన్ బలాలు నేటి అర్ధరాత్రి కొత్త ముట్టడి ప్రారంభించినవని యిక్కడి సైనికోద్యోగులు నేడు అన్నారు.

ఏకాడింగ్‌కు సుమారు 12 మైళ్ళ దూరంలోని థాక్‌పాట్ దగ్గర నే యీ దాడి జరిగిందట.

విప్లవపక్షంలో సననికోన్‌చేరిక

పాశ్చాత్య రాజ్యాల పట్ల అభిమానం కల మాజీ లావోషియన్ ప్రధాని సననికోన్ శ్రీ సవన్నపుమా ప్రభుత్వంచే పారిస్‌లో రాయబారిగా నియమించబడిన పిదప, జనరల్ ఫుమీ పక్షంలో చేరినట్లు లావోస్ విప్లవకారుల రేడియో నేడు ప్రకటించింది.

చర్చిల్ 86 వ జన్మదినోత్సవం

లండన్, డిసెంబర్ 1:—

మాజీ బ్రిటిష్‌ప్రధాని సర్ విన్‌స్టన్‌చర్చిల్ నవంబర్ 30 న తేదీని తన 86వ జన్మదినోత్సవం జరుపుకొన్నారు.

లుముంబా అరెస్టు

[1 వ పేజీ తరువాయి]

వేశారు, మరికొంత మందిని గాయ పరిచారు. అయితే వీరిదాడి తిరుగ గొట్ట బడింది.

ఈ పనిలో ల్యూనాలోని మిత్రరాజ్య సమితి మొరాకన్ సైనికులు సుమారు 35 మంది కాటంగా పోలీసులతో కలిసి పనిచేశారని ఒక ప్రతినిధి తెలియజేశారు.

పరిస్థితి విషమించే పక్షంలో ఇక్కడి బొగ్గు గనులలో పనిచేస్తున్న 15 మంది యూరపియన్లను ఖాళీచేయించడం జరుగుతుందని కూడా ఈ ప్రతినిధి అన్నారు.

మూడువేలమంది బాలుబా తెగవారు ప్రోగవుతున్నారంటూ స్థానిక సేనానులు చేసిన ప్రకటన అతిశయోక్తి కావచ్చునని కూడా ఈ ప్రతినిధి సూచించారు.

బల్లెములు, విల్లు, అంబులు, సైకిలు గొలుసులు ఆయుధాలుగా గలిగి చెట్టు పుట్టలమాటున దాగొంటూ దోపిడులు, హత్యలు జరుపుతూవుండే బాలుబాజాతివారిని ఖచ్చితంగా లెక్కపెట్టడం కష్టమని ఆయన అన్నారు.

కేంద్ర కాంగో ప్రభుత్వంనుంచి కాటంగా రాష్ట్రాన్ని విడగొట్టిన షోంబే ప్రభుత్వాన్ని బాలుబా జాతివారు వ్యతిరేకిస్తున్నారు. అనేక నెలలుగా కాటంగాలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాలపైన నానాటికీ అధిక సంఖ్యలో వారు దాడి వెడలి దోపిడులు, హత్యలు సాగిస్తున్నారు.

ఎప్పుడుపుల సరఫరా, ముఖ్యంగా ఆహార పదార్థాల సరఫరా, మళ్ళీ మామూలుగా అందేటట్లు చేసుకొనడానికిగాను ల్యూనా వద్ద ఏలాగైనా విజయాన్ని సాధించాలని వీరు ఇప్పుడు యత్నిస్తున్నారు.

భిక్షాందేహి

బొంబాయి, డిసెంబర్ 1:—

భిక్షకులకు ధర్మంక్రింద బొంబాయి పురజనులు ప్రతియేటా 37 లక్షల రూపాయలు ఖర్చుపెడతారట. బొంబాయిలో (సివారు ప్రాంతాలను చేర్చకుండా) ఉన్న మొత్తం భిక్షకుల సంఖ్య రమారమి 15 వేలు.

భిక్షుకసమస్యసలహాసంఘానికి సంబంధించినదర్యాప్తు సమితి అధ్యక్షుడు శ్రీ జె. సి. జయిన్ పత్రికావిలేఖరులకు నేడు ఈ విషయాలను తెలియజేశారు. ఈ యేడాది జరిపిన పరిశీలనను బట్టి నగరంలోని మొత్తం భిక్షుకులలో నూటికి 40 వంతులమంది శారీరకంగా మంచి దార్ఢ్యం కలిగి కాయకష్టాలు చేయగల వారని తేలిందని కూడ ఆయన అన్నారు.

ప్రణాళిక

(1 వ పేజీ తరువాయి)

బేళ్ళకు పెరుగుతుంది. నూనె గింజలు4.5 లక్షల టన్నులకు పెరుగుతవి.

వర్తమాన సంవత్సరాంతానికి రాష్ట్రంలోని గ్రామాలన్నీ సహకార సంఘాల క్రిందికి రావాలి. తృతీయ ప్రణాళికా కాలంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మధ్య రకపు అప్పుల మొత్తం ఏటా రు.60కోట్ల వరకు పంచి పెట్టాలని ప్రణాళిక అంచనా. ప్రస్తుతం ఏటా రు 32.30 కోట్లు మాత్రమే పంచ బడు తున్నది.

మొత్తం రాష్ట్రమంతా 1963 అక్టోబరు నాటికి సమాజాభి వృద్ధి పథకాల క్రిందికి రావలసి ఉన్నది. దీనికి ప్రణాళికలో ధనం కేటాయింపు జరిగింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాక తృతీయ ప్రణాళికలో ప్రారంభించదలచిన వివిధమైన చిన్న పెద్ద ప్రాజెక్టులు 5.21 లక్షల ఎకరాల భూమిని సాగుచేయగలవని భావించబడుతున్నది.

రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉండటం చేత తృతీయ ప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు తగినంత అవకాశం కల్పించబడింది. విద్యుత్తుత్పాదన శక్తిని 4,60,800కిలోవాట్ల వరకు పెంచాలని, తలసరి వాడకాన్ని15 యూనిట్లనుంచి ప్రణాళికాంతానికి 40యూనిట్ల వరకు పెంచాలని ఈ కార్యక్రమం ఉద్దేశిస్తున్నది.

కొన్ని తక్షణావసరాల ఆధారంతో, పరిశ్రమల ప్రణాళిక రూపొందించ బడింది. వాటి వాడకం, ఉత్పత్తి స్వభావం కూడ ప్రణాళికలో స్పష్టంగా స్థాపించటం జరిగింది.

మొత్తం పరిశ్రమలకు కేటాయించిన రు. 19. 32 కోట్లలో భారీ, మధ్యరకం పరిశ్రమలకు రు 6.65 కోట్లు ప్రత్యేకించ బడినవి.

తృతీయ ప్రణాళికా కాలంలో రాజమండ్రిలోని కాగితాలమిల్లు ఉత్పత్తి శక్తి రోజుకు 50 టన్నులకు పెరుగుతుంది.

గాజు పరిశ్రమను అభివృద్ధి చేయటంకోసం సనత్‌నగర్‌లోని తాజ్ గాజు ఫ్యాక్టరిని తీసికొనటానికి ప్రణాళికలో ధనం కేటాయించ బడింది.

చేనేత, చర్మకారక పరిశ్రమలతోసహా గ్రామీణ లఘు పరిశ్రమలకు రు12.67కోట్లు కేటాయించ బడినవి.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సాధనకుగాను పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుకు యీ ప్రణాళికలో ధనం కేటాయించబడింది.

రాష్ట్రంలో అభివృద్ధి చెందని ప్రాంతాలలో పరిశ్రమలను పెంపొందించే ఉద్దేశంతో రాష్ట్రములో మూడు పారిశ్రామికాభివృద్ధి ప్రాంతాలు ఏర్పాటు చేయటానికి కూడా దీనిలో అవకాశం కల్పించబడింది.

సహకార రంగంలో రెండు సహకార చక్కెర ఫ్యాక్టరీలు స్థాపించాలని ప్రతిపాదించబడింది. రాష్ట్రంలో ఖనిజ సంపదల అభివృద్ధికి రు. 0.11 కోట్లు ప్రత్యేకించడం జరిగింది.

రు. 482 కోట్లు పెట్టుబడితో రాష్ట్ర ప్రభుత్వం ఆదిలో తయారు చేసిన చిత్తుప్రణాళికలో హైదరాబాద్‌లో ఒక కోటి రూపాయల ఖర్చుతో 'గాజు పలకల ఫ్యాక్టరీ' నిర్మించడానికి, మరొక కోటి రూపాయల ఖర్చుతో ఉక్కు రీ—రోలింగు మిల్లు ఏర్పాటుకు రు. 7 కోట్ల ఖర్చుతో కొత్తగూడెం వద్ద చిన్నతరహా ఉక్కు కర్మాగారం స్థాపించడానికి కేటాయింపులు జరిగినవి. సవరించబడిన ప్రణాళికలో యివి లేవు.

రాష్ట్రమంతటా ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టడానికి మూడవ ప్రణాళికలో కేటాయింపు వున్నది. యీ పథకంక్రింద నూటికి 95 మంది బాలురకు నూటికి 70 మంది బాలికలకు (6—11సంవత్సరాల మధ్య వయస్సు కలవారికి) ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య గరపబడుతుంది.

ప్రజారోగ్యం, వైద్యం, రోడ్లు అభివృద్ధి మొదలైన వాటికి తగినంత ధనం కేటాయించబడింది.

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలఅభివృద్ధికి యీ ప్రణాళికలో చాలా జాగ్రత్త తీసుకొనబడింది.

ప్రణాళికను రూపొందించడంలో తెలంగాణా ప్రత్యేకావసరాలనే కాక, రాయలసీమ, కోస్తా జిల్లాలలోని శ్రీకాకుళం, విశాఖపట్టణం మొదలైన వెనుకబడిన జిల్లాల అవసరాలు ముఖ్యంగా దృష్టిలో వుంచుకొనబడినవి.

మొత్తం రు. 305 కోట్లు పెట్టుబడిలో తెలంగాణా ప్రాంతానికి రు. 116.06 కోట్లు కేటాయించబడినవి. అనగా జనాభా నిష్పత్తి ప్రకారం తెలంగాణాకు 34 శాతం మాత్రమే కేటాయించవలసి వున్నప్పటికీ 38 శాతం కేటాయించడం జరిగింది.

అలాగే రాయలసీమ, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల ప్రత్యేకావసరాలు కూడా పథకాలను రూపొందించడంలో గుర్తుంచుకొనబడినవి.

విద్యార్థి యూనియన్ కార్యదర్శి అరెస్టు

భీమవరం, డిసెంబరు 2 :—

స్థానిక కళాశాల యూనియన్ కార్యదర్శి శ్రీ సోమయ్యను సర్కిల్‌ఇన్‌స్పెక్టరు శ్రీ సి. వి. నాయుడు షష్ఠి ఉత్సవ సంఘటనల సందర్భంగా నిన్న అరెస్టు చేశారు.

రాజ్య సభ:

పౌరవ్యయం "పెరుగుదల" పరిశీలనకు సంఘం

ఏర్పాటు చేయాలని కోరే సూచనకు ప్రభుత్వ నిరాకరణ

ఢిల్లీ, డిసెంబరు 2 -

పౌరవ్యయం "పెరుగుదల"ను విచారించి, పొదుపుచేయడానికై తీసుకొనతగ్గచర్యలను సూచించడానికిగాను ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలంటూ ఇవాళ రాజ్యసభలో ఒక కాంగ్రెస్ సభ్యుడు చేసిన సూచనను ప్రభుత్వం తిరస్కరించింది.

ఈసూచనగల తీర్మానంపై మూడు గంటలపాటు చర్చ జరిగినమీదట, తీర్మాన ప్రతిపాదకుడైన శ్రీ జగల్ కిశోర్(కాంగ్రెసు—పంజాబు) తన తీర్మానాన్ని ఉపసంహరించు కున్నారు. చర్చ సందర్భాన చాలా మంది ఈతీర్మానాన్ని బలపరిచారు.

శ్రీ జె. ఎస్. బిష్ట్ (కాంగ్రెసు—యు.పి) మినహాగా మిగిలిన వారందరూ ప్రభుత్వ వ్యయంలో పొదుపు చేయడానికి, మానవశక్తిని ఇప్పటి కంటె బాగా వినియోగించుకోడానికి చాలా అవకాశం వున్నదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇలా అభిప్రాయ పడిన వారిలో పదిమంది కాంగ్రెసు సభ్యులు, ఒక పి. ఎస్. పి. సభ్యుడూ వున్నారు. శ్రీ జె. ఎస్. బిష్ట్ మాత్రం ఇటువంటి సంఘాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రయోజనమేమీ వుండబోదని అన్నారు.

రెవెన్యూ, పౌరవ్యయ శాఖా మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి చర్చలో జోక్యంకలిగించుకొని, తీర్మాన లక్ష్యంపట్ల తనకు పూర్తి సానుభూతి వున్నదనీ, అయినప్పటికీ, ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటుచేయడం అవసరమనిగానీ, దానివల్ల అట్టే ఉపయోగం వుండగలదనికానీ తాను భావించడం లేదని అన్నారు— ప్రభుత్వపు వివిధ శాఖలు, ప్రణాళికా సంఘం పొదుపు సమస్యను ఎప్పుడూ పరిశీలిస్తూనే వున్నవనీ, ఇవి అంచనాలను పరిశీలించడానికి ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసినవనీ ఆయన అన్నారు.

శ్రీ జగల్‌కిశోర్ తన తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, అత్యవసర వస్తువుల ధరలు పెరిగి పోతూవుండడం వల్లనూ, పన్నుల భారం పెరిగి పోతూవుండడం వల్లనూ ప్రజలు రెండింటాల బాధపడుతున్నారని అన్నారు. పౌర వ్యయంలో పొదుపు సాధించడమే దీనికి పరిష్కారమని కూడా ఆయన అన్నారు.

శ్రీమతి సావిత్రీ నిగమ్(కాంగ్రెసు.యు.పి.) మాట్లాడుతూ, ప్రణాళిక క్రింద అభివృద్ధి పథకాలపై చాలా ధన వ్యయ పరచిన కారణంగా పౌర వ్యయం పెరిగిందని అన్నారు. విదేశ ప్రముఖులకు ఆతిథ్యమిచ్చేటప్పుడు, జాతీయోత్సవాలపు సందర్భాన దీపాలంకరణ విషయంలోను పొదుపు చేయాలని ఆమె సూచించారు.

శ్రీ జె. ఎస్. బిష్ట్ మాట్లాడుతూ, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి జరిగేటప్పుడు ప్రభుత్వసిబ్బంది తప్పక పెరుగుతుందని అన్నారు.

శ్రీ రోహిత్‌దావ్ (పి. ఎస్. పి. గుజరాత్) మాట్లాడుతూ, ప్రభుత్వ తర వ్యయాన్ని సమంజసమైన పరిమాణానికి తగ్గించడానికి వీలవుతుందేమో చూడడానికి గానుఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. అయితే, ప్రజలపైన మితిమీరిన పన్ను విధించ బడిన దంటూ శ్రీజగల్ కిశోర్ అన్న మాటలతో తాను ఏకీభవించడం లేదని కూడా ఆయన అన్నారు.

తీర్మానానికి అనుకూలంగా శ్రీ టి. ఎస్‌అవినాశలింగం చెట్టియార్ (కాం. మద్రాసు), శ్రీ బి. ఎన్. భార్గవ (కాం. యు.పి), శ్రీ టి. ఆర్. దేవగిరికర్ (కాం.మహారాష్ట్ర) శ్రీరామ్ సహాయ్(కాం. యు.పి.) శ్రీ సింగు (నేషనల్ కాన్ఫరెన్స్—కాశ్మీర్) శ్రీ ఎస్. వెం. లింగం(కాం. మద్రాస్) శ్రీ షే మహమ్మద్ (కాం.. బీహార్) మాట్లాడారు.

తాజావార్తలు

షిలాంగు, డిశంబరు 2:—

తీవ్రమైన అంటువ్యాధులు ప్రబలిన కారణంగా మాక్‌మోహన్ రేఖకు దక్షిణాన నేఫాలోని లకింగ్యూ భారత గస్తీ కేంద్రాన్ని చైనావారు ఖాళీ చేశారని నేటిరాత్రి విశ్వసనీయంగా తెలియవచ్చింది.

గత సంవత్సరం ఆగస్టు 26 వ తేదీన ఆ గస్తీ కేంద్రం వద్దగల భారత సైనికదళాన్ని దెబ్బతీసి చైనావారు దానిని ఆక్రమించు కున్నారు.

అక్కడవున్న దాదాపు 80 లేక 100 మంది చైనావారిలో గతనెలలో అంటువ్యాధుల వలన వారిలో 30 మంది మరణించారని ఈ వర్గాలవారు తెలియజేస్తున్నారు. అయితే ఈ అంటువ్యాధి స్వభావం తెలియరావటంలేదు.

ఈ అంటువ్యాధివలన నలుగురు చైనా ఆఫీసర్లు కూడా ఈ గస్తీ కేంద్రంవద్ద మరణించారనీ, వారి శవాలుతీసుకొని వెడుతుండటం గమనించబడిందని కూడా ఈ వర్గాలు తెలుపుతున్నాయి.

గత సంవత్సరం శీతాకాలంలో చైనావారు ఈ గస్తీ కేంద్రాన్ని ఖాళీచేసి వెళ్ళనందున, వారు ఇప్పుడు తీవ్రమైన చలిమూలంగా ఈ స్థావరం విడిచిపెట్టి వెళ్ళటంలేదని కూడా ఈ వర్గాలవారన్నారు.

* * *

లియోపోల్డ్‌విల్లే, డిశంబరు 2 :—

పోర్టుఫ్రాంక్వీలో కాంగోలీస్ సైనికులు అరెస్టు చేసిన శ్రీ పాట్రిస్ లుముంబాను స్థానిక కాలమానం ప్రకారం యివాళ సాయంత్రం అయిదు గంటలకు లియోపోల్డ్‌విల్లే విమానాశ్రయానికి తీసుకువచ్చారు. ఆయనను తేవడానికి గాను ఒక విమానం పంపబడింది. పోర్టు ఫ్రాంక్వీ లులువాబర్గ్‌కు వాయువ్యంగా ఉన్నది.

* * *

కైరో, డిశంబరు 2 :—

కాంగో, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ దౌత్య సంబంధాలు తెగిపోయి నందున అరబ్ రిపబ్లిక్ వ్యవహారాలను చూడ వలసిందిగా భారత దేశాన్ని కోర వచ్చునని నేటి రాత్రి 'అల్‌మసాలా' పత్రిక ప్రకటించింది.

'నోవాస్ ఆర్క్' ఏమయింది

పశ్చిమ శాస్త్రజ్ఞుల ఊహాగానాలు

లండన్, డిశంబరు 2:—

రెండు కుక్కలతో రష్యా ప్రయోగించిన ఉపగ్రహం "నోవాస్ ఆర్క్" సంకేతాలను పంపడం మానివేసినట్లు కనుపిస్తున్నది. అదితన కక్ష్యను దాటి వెళ్ళడంగాని, భూమికి తిరిగిరావడంగాని జరిగి వుండాలని పశ్చిమ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

రష్యా నిన్న ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించిన అనంతరం ఇది రోదసీలో అట్టే కాలం వుండదని సోవియట్ ఖగోళ శాస్త్రజ్ఞుడొకరు నిన్న రాత్రి అన్నారు. యీ ఉపగ్రహంనుంచి సంకేతాలు కట్టకడపటిసారిగా యీ ఉదయం వినిపించినవి.

బెడ్‌ఫోర్డు (మెసాచుసెట్స్)లోనున్న రోదసీ పర్యవేక్షణ కేంద్రపు ప్రతినిధి ఒకరు యీ ఉపగ్రహం విషయం మాట్లాడుతూ, ఇది 17వసారి భూప్రదక్షిణం చేస్తూ సోవియట్ యూనియన్ పైకి వచ్చినపుడు దానిని భూమిపైకి తిరిగి తీసుకు రావడానికై రష్యావారు యత్నించి వుంటారని వూహించడం సబబు అని అన్నారు.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 2:—

పచ్చబియ్యం	62.00	నుండి	74.00
ముతకబియ్యం	49.00	,,	52.00
అక్కుళ్ళు	52.00	,,	60.00
నె 19 రు	52.50	,,	57.00
కునుము	59.00	,,	60.50
కట్ వెల్	60 50	,,	61.00
యస్. కె. కె.	62.50	,,	64.50
నె 24 రు.	65.00	,,	67 00
బన్సీ గోధుమ	55 00	నుండి	66.00
గోధుమ ఎరుపు	47.00		48.00
జవార్ గుండు	37.50	నుండి	47.50
జవార్ బద్ద	36.00	నుండి	37.00
జవార్ పసుపు	32.50	నుండి	33.00
పెసలు	45.00	,,	46.00
పెసరపప్పు	59.00	నుండి	60.50
కందిపప్పు పెద్దది	63.00	నుండి	71.00
కందిపప్పు చిన్నది	53.00	నుండి	59.00
మినుములు	45.00	నుండి	48.00
మినపపప్పు	63.50	నుండి	64.00
శనగలు	43.00	నుండి	47.50
శనగపప్పు	54.50	నుండి	55.30
బెల్లం	33.00	నుండి	50.00

రెడీ బులియన్ మార్కెట్

వెండి	ఓపెనింగ్	226.00
	క్లోజింగ్	225.50
బంగారం	ఓపెనింగ్	134.75
	క్లోజింగ్	134.62

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబరు 2:—

నేటి ఓపెనింగ్	32.15
నేటి క్లోజింగ్	32.17

కొట్టాయం మాజీ డి.ఇ.ఓ.కు శిక్ష

ద్రవ్యాపహరణనేరం ఋజువైన కోర్టు తీర్పు

త్రివేండ్రం, డిశంబరు 2:—

ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ పి. డి. నంద మీనన్ మాజీకొట్టాయం జిల్లా విద్యా శాఖాధికారిణి శ్రీమతి కల్యాణి కుట్టి అమ్మను ప్రభుత్వ ధనాపహరణ నేరానికి ఒక సంవత్సరం వెడి ఖయిదు శిక్ష విధించారు.

ఆమెను 1960 ఏప్రిల్ లోఅరెస్టుచేసి కోర్టు ఎదుట హాజరు పరిచారు.

ఆమె కొట్టాయం జిల్లా విద్యా శాఖాధికారిగా వుంటూ తన పాలన క్రింద వున్న రెండు స్కూళ్ళలో విక్రయించ బడినప్రభుత్వం నిర్ణయించిన పాఠ్య గ్రంథాల తాలూకు సొమ్ము రు. 1758 లు ప్రభుత్వానికి జమకట్టకుండా ఆమె స్వంతానికి వినియోగించుకోవటం ద్వారా ప్రభుత్వ ధనాపహరణ నేరం చేసిందని ఆమెపై ఆరోపించబడింది.

ప్రాసిక్యూషన్ వారు ముద్దాయిపై ఆరోపణను ఋజువు పరచారని పేర్కొంటూ న్యాయమూర్తి పై విధంగా శిక్ష విధించారు.

[illegible], డిశంబర్ 2:—

[illegible] ధర్మశాల జైలులో ఉపవాసంలోవున్న అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్‌ను, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కలుసుకున్నారు. ఈఇద్దరు నాయకుల మధ్య సంభాషణలు 105 నిముషాలపాటు జరిగాయి.

గరీబ్ — **నీవు కోరిందేగా!**



సోమరి మిత్రులతో ఉత్తకబుర్లతో నీ కాలం వ్యర్థంచేసుకోకు. | అయితే. యిక కాలంగడిపేది ఎట్లా? | ఈ ఆధ్యాత్మిక గ్రంథాలు నీకు మంచి [illegible] కలుగుతాయి. | సరే— అయితే నువ్వు ఇక్కడే కూర్చుని వాటిని చదివి వినిపించు.

రేడియో

ఆదివారం, డిశంబరు 4
శక. 1882 మార్గశిర 13

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరం, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 'అమరవాణి' సంస్కృతి కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 7—30 ఫిలాసఫి మ్యూజిక్: ఖయాల్ అహిర్ భైరవ్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 మహద్వ సంగీత్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 'వ్యర్థం కేతియే' పిల్లలకు, మధ్యాహ్నం 12—35 చిత్రజగత్, 1—00 రంగవల్లి, 1—45 వీణాసంగీతం, 1—50 తెలుగులో వార్తలు, 2—00 ప్రాదేశిక్ సంగీత్, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 దాం ఫినోసం, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 'సంఘవాణి', ఋక్కు, వాని నీతులు, నాటిక, 7—00 తెలుగులో వార్తలు, 7—15 కన్నడ శ్రోతలకు, ఆబ్ సంగీత్, 7—30 వాని నాటిక (ఉర్దూ), 8—00 చిత్రకేసం, 8—30 ప్రభావతి, మ్యూజిక్: ఖయాల్ యమన్ కల్యాణ్, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 ఢిల్లీనుండి రిలే, 9—45 షేక్ దావూద్: తబ్లా, 10—00 ప్రభావతి మ్యూజిక్: ఖయాల్ కేదార్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—45 వి. ఆర్. ధనం, ఎస్. శ్రీరామశర్మ: వయొలిన్, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం, మధ్యాహ్నం 10—25 హైదరాబాద్ ఎ వలె, 12—35 హైదరాబాద్ ఎ వలె, 2—10 శాస్త్రీయ సంగీతం, ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, 2—20 హైదరాబాద్ ఎ వలె, 3—20 వాతావరణ సూచన, 3—35 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వి. ఆర్. ధనం, 8—00 హైదరాబాద్ ఎ వలె, 9—15 ప్రసంగము, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని, శ్రీకృష్ణ కర్ణామృత శ్లోకాలు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 అమరవాణి, 7—30 త్యాగరాజ కృతిసమామ్నాయం: ఎం. బాలమురళీకృష్ణ, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 పాలవెల్లి, మధ్యాహ్నము 12—30 రేవతీ రత్నస్వామి, 1—00 నాగస్వర సంగీత్, 1—30 లలిత సంగీతం, 1—50 తెలుగులో వార్తలు, 3—00 పంచ రుద్రీయం నాటిక, రచన: కన్నస్వామి, సాయంత్రము 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, ఆదివాసుల జీవిత విశేషాలను చిత్రించే రూపకం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, జానపద గేయాలు సమర్పణ: పి. విశ్వనాథం, 7—30 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష: జి. ఆలకదాస్, 7—40 లలిత సంజీతం: పి. విక్టర్. 8—00 షేక్ హుస్సేన్: క్లారినెట్, అన్నవరపు రామస్వామి: వయొలిన్, కొమ్మిడి హనుమంతరావు: మృదంగం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 లలిత సంగీతం: పి. విక్టర్, 10—00 రేవతీ రత్నస్వామి, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 6—55 మంగళగానం, 7—15 తమిళములో వార్తలు, 7—30 టి. రత్నవేలు: వయొలిన్, 8—00 మధురగీతం, 8—15 పలనార్ కృష్ణన్, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, మద్రాస్ ఎ. కణ్ణన్: మృదంగం, మధ్యాహ్నం 12—35 కీర్తనమాల, 1—00 ఆలీ హుస్సేన్, బృందం: షహనాయ్, 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళములో వార్తలు, 3—20 వాద్యసంగీతం, 5—15 వాతావరణ సూచన, సాయంత్రం 5—30 సి. ఎస్. రాజరత్నం, 7—15 తమిళములో వార్తలు, 7—30 రంగనాయకీ పార్థసారథి: వీణ, పార్థసారథి: వయొలిన్, 8—00 వి. ఆర్. గజలక్ష్మి, 8—30 జి. శ్రీనివాసన్, ఎస్. కోమలవల్లి, : వయొలిన్ యుగళం, 9—00 మొగళ్ళాల్ ఎస్. నటరాజ అయ్యర్, 9—30 తమిళనాడు జానపదగేయాలు, 9—50 మధుర సంగీతం, 10—00 సంగీతామృతం, మున్నార్ గుడి సావిత్రి అమ్మాళ్: గోటువాద్యం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం 10—45 ఆటవిడుపు, 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆంగ్లమున వార్తలు, 1—40 గీతమంజరి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధురగీతం, 3—00 కమలా కృష్ణమూర్తి, పి. ఎల్. వేదగిరి: వయొలిన్, తంజావూర్ ఆర్., నారాయణస్వామిపిళ్లై: మృదంగం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లములో వార్తలు, 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 కదంబం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 వాద్య గోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 మద్రాస్ ఎ వలె, 8—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—45 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

సభలు-సమావేశాలు

భీమవరం కళాశాల పూర్వవిద్యార్థి సంఘ వార్షికోత్సవం 8—12—'60 గురువారం కళాశాల ఆవరణలో జరుగునని సంఘ కార్యదర్శి శ్రీ సోగి సత్యనారాయణరాజు తెలియ పరుస్తున్నారు.

ఉస్మానియా బి. ఎస్‌సి (వ్యవ) పరీక్ష ఫలితాలు

HYDERABAD. Dec. 1
Following is the provisional list of successful candidates at the B.Sc. (Agriculture) — I, II and III examinations held by the Osmania University in September, 1960 :

Completed the examination : 8 to 11 14 to 40.

Passed only in the subject(s) mentioned against their roll numbers : 2 (I, II, III, IV & VI): 3 (I & IV); 4 (I, II, III IV & V); 5 (I & IV); 6 (I, II, III & IV); 7 (I, IV & VI); 13 (I & II).

I — Agronomy; II — Agricultural Botony; III — Agricultural Chemistry; IV — Agricultural Zoology; V — Agricultural Engineering and VI — Agricultural Economics.

II EXAM.

Completed the examination : 46 to 50 53 to 59 61 63 to 74 76.

Passed only in the subject(s) mentioned against their roll numbers : 42 (I, III, IV & VI); 45 (I & IV); 51 (I only); 52 (V only).

I — Agronomy; II — Agricultural Botany; III — Agricultural Chemistry; IV — Entomology; V — Plant Pathology; VI — Agricultural Engineering.

III EXAM.

Pass Class : 77 to 84.

ఎదురు మొండి పంపింగు ప్రాజెక్టుకై అభ్యర్థన

అవనిగడ్డ, నవంబరు 27:— ఎదురుమొండిలో 4 700 ఎకరాలు సాగు చేయుటకు 6½ లక్షల ఖర్చుకు ఎత్తిపోతల్లు చేయబడిన స్కీము (ప్రాజెక్టును) ప్రభుత్వమువారు వెంటనే ఆమోదించి అమలుపరచవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిని కోరుతూ పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారి అధ్యక్షతను జరిగిన ఎదురుమొండి ప్రాజెక్టు ప్రాంతీయ మహాజనసభ తీర్మానించింది.

సభను మత్స్య పరిశ్రమ సలహా సంఘసభ్యులు శ్రీ ఫైదసింగు లక్ష్మణరావు ప్రారంభించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ కృష్ణారావు ప్రాజెక్టు కొరకు జరుగుతున్న కృషిని వివరించారు.

పంచాయతీబోర్డు ప్రెసిడెంటు శ్రీ సైకం తాతయ్య ఆమోఘకార్యాలు వివరించారు.

దివిసీమ కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ పప్పుపట్ల బాబూరావు, దివి సీమ రైతుకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కోట శేషవ పెరుమాళ్ళు, కృష్ణాజిల్లా మత్స్య పారిశ్రామిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వాడపల్లి వెంకటరత్నం, శ్రీ కనకయ్యగారలు అంతా సమైక్యంగా ఉండి ఈ ప్రాజెక్టు సాధించుకోవాలన్నారు. (ప. వి.)

సాహిత్య కళాశాల ప్రారంభోత్సవం

గుంటూరు, నవంబరు 27:— గుంటూరు యువ రచయితల సమితి కార్యాలయంలో సాహిత్య కళాశాల ప్రారంభోత్సవసభ జరిగింది. శ్రీ నన్నపనేని, శ్రీ పిల్లలమర్రి వారిని అధ్యక్షులుగాను, శ్రీ 'అమరేంద్ర'ను ప్రారంభోపన్యాసకులుగాను వేదిక అలంకరించుమని కార్యదర్శి తరఫున ఆహ్వానించారు. శ్రీ నినాతి శేషగిరిరావు ప్రార్థనతో సభను అధ్యక్షులు ప్రారంభించారు.

అధ్యక్షులు తన ఉపన్యాసాన్ని ప్రారంభించే ముందు కొన్ని సంవత్సరాలక్రితం పెదపూడిలో శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు నడిపిన సాహిత్య కళాశాలను జ్ఞప్తికితెచ్చి ప్రారంభించారు. శ్రీ అమరేంద్ర కథాసాహిత్యంమీద మాట్లాడారు.

సభానంతరం యువకవులు శ్రీ రంగబాబు, శ్రీ శేషగిరిరావు తమ కవితల మృదు మధురంగా గానం చేశారు.

కార్యదర్శి తరఫున శ్రీ విజయభాస్కరరెడ్డి సభికులకు అభినందనలు తెలిపారు. జనగణ మనతో సభ జయప్రదంగా ముగిసింది.

ఒంగోలులో ఘాట్‌రోడ్డు

ఒంగోలు, నవంబరు 29:— ఒంగోలు మునిసిపల్ కౌన్సిల్ తీర్మానమునుసరించి జయరాంటాకీసు సమీపము నుండి కొండమీదుగా కాలేజీరోడ్డును కలుపుచూ నిర్మించే ఘాట్‌రోడ్డుకు శ్రీ ఆదిపూడి వెంకట సుబ్బారావు (కౌన్సిలర్) గతఆదివారం ప్రారంభోత్సవము గావించారు.

సుమారు 60మంది మునిసిపల్ హైస్కూలు యన్. సి. సి. విద్యార్థులు యీ కార్యక్రమములో పాల్గొన్నారు.

శ్రీ వరదానారాయణరావు (ఛైర్మన్) శ్రీ వెన్నెలగంటి సూర్యనారాయణ (మునిసిపల్ హైస్కూలు హెడ్‌మాస్టరు) శ్రీ యన్. సుదర్శనం (యన్. సి. సి. ఆఫీసరు), శ్రీ యన్. రామశాస్త్రి నాయ్డు (కమిషనరు) యింకా తదితరులు పాల్గొనిరి. (మ. వి.)

మోతే ద్వీపానికి విద్యార్థుల యాత్ర

బూర్గంపహాడ్, నవంబరు 29:— బూర్గంపహాడ్ తాలూకా నాగినేనిప్రోలు జూనియర్ బేసిక్ పాఠశాల విద్యార్థులు తమ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సేవక్ కృష్ణస్వామి వెంటరాగా మోతేగడ్డ యందలి చారిత్రాత్మకమైన వీరభద్ర దేవాలయం సందర్శించిరి. గోదావరిలోగల "మోతే" ద్వీపము, అచ్చటగలవృక్షజాలమును పరిశీలించిరి.

భద్రాచలంవద్ద నిర్మాణంలోగల గోదావరి బ్రిడ్జి సందర్శించిరి. నిర్మాణపు ఇంజనీర్లు బాలబాలికలకు సేతు నిర్మాణము గూర్చి విశదపర్చిరి.



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

శ్రీ మండవల్లి వెంకటనారాయణ, తాటిపాక	16—05
హెడ్‌మాస్టరు అండ్ ది స్టాఫ్, మునాగ్ హైస్కూలు	15—00
శ్రీ కంఠంపాటి రామయ్య, వరంగల్	10—00
శ్రీ పోలం మునిమంతారెడ్డి, హైయంపల్లి	10—00
శ్రీ మానెంపాటి నారయ్య, మద్దిరాల	10—00
శ్రీ ఇ. నారాయణచెట్టి, వేటనోచే	5—00
శ్రీ వి. రంగారెడ్డి, చిలకుర్తి	5—00
శ్రీమతి ఆలెట్ల నరసిలక్ష్మమ్మ, హైదరాబాద్	5—00
శ్రీమతి ఆకెళ్ళ మాణిక్యాంబ, హైదరాబాద్	5—00
శ్రీ వాముకూరి వెంకటరావు, వీరవాసరం	5—00
శ్రీ పి. రాజు, కాకినాడ	5—00
శ్రీ మాతం శంకరరావు, వరంగల్లు	5—00
శ్రీ ముళ్ళపూడి వెంకటనారాయణ, రావులపాలెం	5—00
శ్రీ వై. నరసింహమూర్తి, జగ్గంపేట	5—00
శ్రీ దొమ్మా శ్రీరామమూర్తి, లింగంపర్తి	5—00
కృష్ణా కాఫీ కంపెనీ పా: చిత్తజల్లు కృష్ణారావు కాకినాడ	5—00
శ్రీ బోం జగన్నాథరావు, ఈదుల పలస	5—00
శ్రీ నీలాంబరపు గోవిందు, పురుషోత్తపట్నం	5—00
శ్రీ కొంపెల్లపాటూరు రామమూర్తి, ఇంటూరు	5—00

రూ. 2—00 లు విరాళ మిచ్చినవారు :— వి.కృష్ణారెడ్డి, గాదెపల్లి సూర్యనారాయణమూర్తి, శ్రీ ఎ. సింహాద్రాచారి గార్లు

రూ. 1—00 లు విరాళ మిచ్చినవారు :— రాచి నారాయణమూర్తి, బంగారు దొరయ్యగారి రాజు, బంగారు సత్యం, కుప్పాల వెంకటరాజు, సరసారపెట్టి నాగాయుగాప వి., పెదసుబ్బ రావు నమ్మ. గార్లు.

జలసవెల్లి వెంకట నరసయ్య	1—16
కొంపన రామారావు	0—25
కె. వి. అప్పారావు	2—02
శ్రీ పర్వారు మస్తానరావు	0—50
నిన్నటివరకు వసూలయిన మొత్తం :	1,26,875—94
మొత్తం	1,27,025—92

పెనమకూరులో హైస్కూలు భవనం
శ్రీ శివరామప్రసాద్ చే శంకుస్థాపన

పెనమకూరు, డిశంబరు 1:— కృష్ణాజిల్లా పెనమకూరు గ్రామములో నిర్మింప సంకల్పించిన 'శ్రీరాజా యార్లగడ్డ రామకృష్ణ ప్రసాద్ హైస్కూలు' భవనమునకు కృష్ణాజిల్లా పరిషదధ్యక్షులు శ్రీ శివరామప్రసాద్ గత నెల 28న శంకుస్థాపన చేశారు. యీ గ్రామములోనే ప్రభుత్వ అర్థ గ్రాంటుతో గ్రామపంచాయతి వారిచే నిర్మింపబడిన ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవనమును శ్రీ రాజా యార్లగడ్డ రామకృష్ణ ప్రసాద్ ప్రారంభోత్సవముచేశారు. స్థానిక సంస్థల రీజియనల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. రంగారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సభను కృష్ణా విద్యాశాఖాధికారిణి శ్రీమతి ఎస్. శీతారామమ్మ జాతీయ పతాకావిష్కరణ చేశారు. విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీయార్లగడ్డ బాలవీరరాఘవయ్య, శ్రీ ముక్కామల రాజా, శ్రీ గుత్తా రాజారావు, శ్రీ చెరుకూరి వియ్యన్నగార్లు మొదలగు ప్రముఖులు విచ్చేసిరి.

శ్రీయార్లగడ్డ రత్తయ్య మాజీ గ్రామమునసబు శ్రీ కనకమేడల అంజయ్య పంచాయితీఅధ్యక్షులు శ్రీ కోనే వెంకయ్య, హైస్కూలుకమిటీ అధ్యక్షులు శ్రీ పెద్ది వెంకట సూర్యనారాయణ గార్లు యితర ప్రముఖులు కలిసి, రాజాసాదరులను, నాయకులను ఆహ్వానించి పురవీధులలో వూరేగించిరి. పంచాయితీ ఉపాధ్యక్షులు శ్రీకనకమేడల రామప్రసాదరావు స్వాగత పత్రము సమర్పించిరి. హైస్కూలు కమిటీ జాయింటు కార్యదర్శి శ్రీ అబ్బూరు లక్ష్మీ సత్యనారాయణ నాయకులకు సన్మానములు సమర్పించి హైస్కూలు భవననిర్మాణ నివేదికను పఠించిరి.

శంకుస్థాపన చేసిన శ్రీ చల్లపల్లిరాజా తమ ప్రసంగములో ప్రజలందరుకలసికట్టుగ చేసేత్వరలో భవన నిర్మాణమును పూర్తి చేయవలసినదిగా ఉద్బోధించిరి.

శ్రీరాజా రామకృష్ణ ప్రసాద్ గ్రామస్థుల సహృదయతను మెచ్చుకొనిరి.

హైస్కూలు కమిటీ కార్యదర్శి శ్రీమండవ వెంకట నారాయణ వందన సమర్పణ గావించిరి.

గీతపనివారల తీర్మానాలు

రాజమండ్రి, డిశంబరు 1:— ఆంధ్రప్రదేశ్ మాజీ గీతపనివారలకాంగ్రెసు సాధారణ సమావేశం గతనెల 28వ తేదీని ఆ సంఘాధ్యక్షులు శ్రీ కాసాని అప్పారావు అధ్యక్షతను జరిగింది.

శ్రీయుతులు సరాలగాంధి(కాకినాడ) వాసంశెట్టిరాములు (పిఠాపురం) వాసంశెట్టిసత్తిరాజు (శ్రీమద్దికోట) పెండె సుందరేశ్వరరావు(కాకినాడ) గార్లు రాష్ట్రంలోని 36 లక్షల మంది మాజీ గీత పనివారలు అనుభవిస్తున్న అనేక కష్టాలను గురించి ప్రసంగించారు. అనంతరం నీరాషాపులకై లకులైసెన్సుల నిచ్చే అధికారం ఎక్సైజ్ శాఖకు కాక సహకార సంఘానికే ఇయ్యాలనీ అప్పటికి బెల్లం సంఘాలను నీరా సంఘాలుగా మార్చుకొని వాటిని అజమాయిషీ చేసే హక్కు క్రొత్తగా ప్రొహిబిషన్ డిపార్టుమెంటుకు ఇయ్యాలని పోలీసు శాఖకు ఆహక్కు ఉంచకూడదనీ సహకారతాటిబెల్లం, నీరా సంఘాలను ఆయా ప్రదేశాల్లోని సెంట్రల్ బ్యాంకుల అనుబంధంగా చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మల్లేపల్లి చౌకదుకాణంలో అపహరణ
కేసు పోలీసులచే దర్యాప్తు

హైదరాబాద్, డిశంబరు 1:— మల్లేపల్లి ప్రాంతంలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నడుపుతున్న చవక ధరల దుకాణంలో రు. 7521 లు అపహరించారనీ, ఈ కేసును ఇప్పుడు పోలీసులకు అప్పగించగా, వారు విచారణ చేస్తున్నారనీ తెలిసింది.

నిన్న సాయంకాలం జరిగిన మెహబారీ కార్పొరేషన్ సమావేశంలో శ్రీ బి. ఆర్. గుప్తా వేసిన ప్రశ్నకు కార్పొరేషన్ కార్యదర్శి శ్రీ మహేంద్ర సమాధాన మిస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు.

మల్లేపల్లి దుకాణాన్ని తనిఖీ చేయగా కొన్ని సరుకులు తగ్గాయనీ, తగ్గిన సరుకుల విలువను వసూలుచేశారనీ, ఈ విషయాన్ని ఆడిట్ సెక్షను తెలియజేయగా, లెక్కాలతనిఖీతో రు.7521 అపహరించినట్లుల తేలిందనీ, దీనిని ఆధారం చేసుకుని పోలీసులకు ఫిర్యాదుచేశారని కార్యదర్శి వివరించారు.

ఒంగోలులో నేత్ర చికిత్సకు శిబిరం
డిశంబరు 17 నుంచి ఒక నెలరోజులు పాటు నిర్వహణ

హైదరాబాద్, డిశంబరు 1:— ఒంగోలులోని నేత్ర చికిత్సా శిబిర సంఘం కార్యదర్శి శ్రీ తాళ్ళూరి తిరుపతయ్య ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, దేవాదాయ మంత్రి శ్రీ కె. చంద్రమౌళిగార్లను కలుసుకొని అక్కడ ఇంతవరకూ జరిగిన పనిని నివేదించారు.

ఈ చికిత్సా శిబిరానికి డిశంబరు 17 వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతుందనీ, ముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తారనీ, దేవాదాయ మంత్రి ప్రారంభోత్సవం చేస్తారనీ చెప్పారు. ఈ నేత్ర చికిత్సా శిబిరం డిశంబరు 17 నుంచి జనవరి 17 వరకు పనిచేస్తుంది. ఈ సమయంలో శస్త్రచికిత్సకూడా రోగులు పొందవచ్చును. వైద్య సదుపాయం, నివాసం ఆంధ్రప్రభుత్వం ఉచితంగా ఏర్పాటుచేసింది. ప్రఖ్యాతి చెందిన నేత్ర వైద్యులైన సరోజినీదేవి కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీ పి. రామచందర్, ప్రొఫెసర్ శివారెడ్డి, డాక్టరు యనాదగిరిరావు, (హైదరాబాదు)డాక్టరు రాఘవాచారి(గుంటూరు) డాక్టరు రామలింగయ్య (మద్రాసు) గార్లు రోగులను పరీక్షింపగలరు.

ఈశిబిరంలో చికిత్సను గోరుతూ అప్పుడే చాలామంది తమపేర్లను నమోదు చేయించుకున్నారని, చాలా ఉత్సాహవంతమైన ప్రోత్సాహం లభించిందని శ్రీ జీయ్యరుదాసు అన్నారు.

అక్కడ చికిత్సకు వచ్చే రోగులకు రైల్వే సదుపాయాలు ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర రైల్వేమంత్రిని శ్రీ దాసు కోరారు.

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

(మన విలేఖరి)

నెల్లూరు, డిసెంబర్ 1:— నెల్లూరు మునిసిపల్ ఆఫీసు ఆవరణలు ఆవుకొని ఉన్న 68 సెంట్ల స్థలాన్ని స్వాధీనం చేసుకోడానికి ఉద్దేశించిన తీర్మానంపై నవంబర్ 28 రాత్రి మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. నాలుగు గంటల సేపు ఒకంటలరం, ఈ అంశాన్ని వచ్చే సమావేశానికి వాయిదా వేశారు. న్యాయశాస్త్రం సలహా తీసుకుంటారు. తీర్మానానికి ప్రతిపక్షం ప్రతిపాదించిన సవరణలను ఛైర్మన్ శ్రీ ఎస్. మహబూబ్ ఖాన్ అనుమతించలేదు.

1959—60 పరిపాలనా నివేదికను ఆమోదించారు.

శ్రీ పి. వి. సుబ్బారెడ్డి ప్రతిపాదించిన తీర్మానాలు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

మునిసిపల్ కార్యాలయంలోని ఒక గుమాస్తాను బదిలీ చేయడానికి సంబంధించిన అధికార తీర్మానం వీగిపోయింది. అధికార వర్గంలోని కొందరు ప్రతిపక్షంతో కలిసి ఓటు చేయడం జరిగింది.

గుంటూరు జిల్లా గ్రంథాలయ కార్యవర్గ సమావేశం

రేపల్లె, నవంబరు 28:— గుంటూరు జిల్లా గ్రంథాలయ కార్యవర్గ సమావేశం గుంటూరులో గుంటూరు న్యూస్ పత్రికా కార్యాలయమందు శ్రీ శరణు రామస్వామి చౌదరిగారి అధ్యక్షతను జరిగినది. ప్రత్యేకాహ్వానితులు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం గారు హాజరైనారు. ప్రారంభంలో జిల్లా లోకల్ లైబ్రరీకి ఎన్నికకావలసిన ఇద్దరు సభ్యులకు ప్రదేశ్ గ్రంథాలయ సంఘంవారి ఆదేశమును అనుసరించి సూచన చేయవలసిన సభ్యుల విషయంలో సంప్రదింపులు జరిగినమీదట ఈ క్రిందివారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీ శరణు రామస్వామి చౌదరి, శ్రీ అడుసుమిల్లి శ్రీనివాసరావు, శ్రీ కాండూరి సీతారామయ్య, శ్రీ తాళ్ళూరి రాఘవయ్యగార్లు జిల్లా గ్రంథాలయ సభను తెనాలిలో జరుపుటకు జిల్లాలోకల్ లైబ్రరీ అథారిటీ ఛైర్మన్ శ్రీ కె. ఉమామహేశ్వరరావుగారు ఆహ్వానించగా అంగీకరించినారు. (మ. వి.)

మచిలీపట్టణం కౌన్సిల్ పరిపాలన

మచిలీపట్నం, నవంబరు 28:— మచిలీపట్నం పురపాలకసంఘం, 1958—59 నిర్వహణపై కలెక్టరు అభిప్రాయాలతో అందిన నివేదికను, నవంబరు 11న చర్చించి, రికార్డు చేసింది.

రోడ్లు దుమ్ము, ధూళితో ఉన్నాయని కలెక్టరు నివేదికలో ఉదహరించారు.

కలెక్టరు సమీక్షలో ఉదహరించిన అంశాలను జాగరూకతతో అమలుపరచాలని డాక్టర్ కె. వెంకట్రామశాస్త్రి అధికారంలోనున్న పక్షాన్ని కోరారు.

పన్నులు సరిగా జరగడంలేదనీ, 1947 మొదలు 1958 వరకు బకాయి పన్నులు బాకుండాఉందనీ, కమిషనర్ పన్నులు విషయంలో శ్రద్ధతీసుకోవాలనీ కలెక్టరు సూచించారు.

ప్రజారోగ్యం విషయంలో పురపాలక సంఘం చేసిన కృషికి కలెక్టరు సంతృప్తిపడ్డారు. యస్. యస్. యల్. సి. ఫలితాలు సరిగాలేవనీ, పాఠశాలలో ఉపాధ్యాయబృందం ఎక్కువ శ్రద్ధ తీసుకునేటట్లుల చూడాలనీ సూచించారు.

బాలల ఉత్సవాలు

బాలలదినోత్సవం ఈక్రింది పూర్వులోకూడా జరుపు కున్నారు. పంచాయితీ సమితి పాఠశాల పాలమూరు, అనూలాపురంతాలూకా దొంతికుర్రు ప్రాథమిక పాఠశాల, ముదునూరు, తాళ్ళరేవు, విస్సాకోడేరు, కలపాడు, చేటుప్పుల, వీరవల్లి హైస్కూలులో, కొమరటిలు, కొల్లిపర, పంచనగిరి, రంగాపురం జగ్గంపేట, బూర్గంపహాడ్, కావూరు, వినయాశ్రమం, చెరుకుపల్లిపాఠశాలలు వేల్పూరు, కొత్తపేట జిల్లా పరిషత్తు, హయ్యర్ సెకండరీస్కూలు,వెంకటాయపాలెంలో, సదాశివపేట, ఉనికిలి, కారంచేడు, ఉండి,ముమ్మిడివరం, జిల్లాపరిషత్తు హైస్కూలు కాశీబుగ్గ లక్కవరం, లింగంపర్తి, స్వర్ణ, తిరుమలాయపాలెం, అడ్డాడ, జిల్లాపరిషత్ హైస్కూలులో కాటేనికోన, బాలానందకేంద్రం, గుంటూరు, కిర్లంపూడి, యాదగండి, కోటనందూరు, మొయిద, యాదవటలు, వైరా పంచాయితీసమితి, చల్లపేట, చెరుకూరు, బొబ్బిలి, ఆముదాలవలస, పెదరాయవరం, చిట్టివలస, సంగంజాగర్లమూడి, రాజాపేట, గార, ముష్టికుంట్ల, వేలూరుజిల్లా పరిషత్‌హైస్కూలులో, అమరావతిలో,రాజాగారితోటలో, తాడికొండలో, కంభంపాడులో బొబ్బిలిమునిసిపల్ హయ్యర్ సెకండరీస్కూలు, రోలుగుంట పంచాయితీ సమితి పెదపాడుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సీపట్నంలో, మైలవరం, కామవరపుకోట, కేశాన పల్లి,జిల్లా పరిషత్‌ప్రాథమికపాఠశాల మాగం, కనిగిరి పంచాయితీ సమితిలో, వేట్లపాలెం,కొల్లూరు శృంగవరపుకోట, పేరమ్మపేట, ఆలేరు, తాళ్ళరేవు, ఏలేశ్వరం, గోరిపట్నం, కొండపల్లి, రత్నవరం, విజయవాడ, ఇందిరాగాంధీ హైకూలో,జంటుమిల్లి, మండపల్లి పంచాయితీ సమితిలో, ఏర్పేడు, కోనపిళా, సదపంద్ర, వెంద్ర, అన్నవి, బాదేపల్లి.

తెలుగునాడు

ఒంగోలు

ఒంగోలు బంగారు, వెండి, రత్న వ్యాపారులు సమావేశమై "సువర్ణ, రజిత, రత్న వర్తక సంఘము" ను స్థాపించిరి. ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

అధ్యక్షులు: శ్రీ దాసరి నారాయణరావు, ఉపాధ్యక్షులు: శ్రీ యలీంద్ర చినతాయారశెట్టి, కార్యదర్శి: శ్రీ నల్లమల్లి సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు కొమరవోలు పాలకొండయ్య, వేమూరి లక్ష్మణ, పుట్టవర్తి లక్ష్మీకాంతం. కోశాధికారి: శ్రీ కొల్లిపల్లి హనుమంతరావు. కార్యవర్గ సభ్యులు: శ్రీ కందేపి సత్యనారాయణ, బొమ్మిశెట్టి మల్లికార్జునరావు, కొలిపర్తి రాములు, యండ్లూరి బలరామసింగు, నల్లమల్లి శ్రీ రంగనాయకులుగార్లు.

తణుకు తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము తణుకు కార్యాలయములో శ్రీ చేకూరి వెంకట్రామరాజుగారి అధ్యక్షతను సమావేశమై కాంగ్రెసు కార్యాలయ నిర్వహణకు, ఆర్గనైజేషను కార్యక్రమము నిర్వహించుటకు ఈ దిగువ వారితో కమిటీని నియమించిరి. చేకూరి వెంకట్రామరాజు, దాట్ల నరసింహరాజు పంతెబెద్దు సుబ్బారావు, యర్రమిల్లి నరసింహారావు, కల్దిండి సత్యనారాయణరాజు, ఉప్పలపాటి స్వామి, మేడపాటి వెంకటరెడ్డి, చిట్టూరి శేషగిరిరావుగార్లు. ప్రభుత్వమువారు పేకేజీస్కీము ననుసరించి బ్లాక్ ఏరియాలో ఎరువులు పంచే సదుపాయాలు నాన్‌బ్లాక్ ఏరియాలోని రైతులకు కూడా కలుగచేయవలసినదిగా ఆంధ్రప్రభుత్వమును కోరుతూ, కృష్ణా గోదావరి నదీజలాల విషయములో ఆంధ్ర ప్రభుత్వ వాదనను బలపరుస్తూ తీర్మానించారు. తాలూకా కేంద్రమైన తణుకు పట్టణమునుండు ఆర్. టి. సి. బస్సులు రాకముందు సుమారు 25 బస్సులు నైటుహాల్టు ఉంటూ ఉన్నందున యిచ్చటినుండియే వివిధ మార్గములకు బస్సులు బయలుదేరుచుండుట వలన ప్రజలకు సదుపాయముగా ఉంటూ ఉండేది. ప్రస్తుతము తణుకులో ఆర్. టి. సి. బస్సులకు డిపో లేనందున చాల యిబ్బందిగా నున్నదిగనుక తణుకులో డిపో ఏర్పాటుచేయవలసినదిగా తీర్మానించడమైనది.

తణుకు

తణుకు పట్టణ యువజన మహాసభ పంచాయితీ సత్రంలో శ్రీ చింతకాయల చంద్రరావు గారి అధ్యక్షతను జరిగింది. జిల్లా యువజన నాయకులు తిరుమలశెట్టి సూర్యారావు, మలకలపల్లి రామకృష్ణ, అల్లి సుబ్బారావు, బొద్దాని కృష్ణగార్లు మాట్లాడారు. సోషలిస్టుబ్లాకు లైసెన్సులు ఇచ్చే పద్ధతిని విరమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. వెంటనే లిగ్ రాజ్యాలు యువజనుల నాయింపేంటుకు నిలాయుధీ కరణను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ యువజన సంఘమునకు అల్లి సుబ్బారావు అధ్యక్షులుగను, మలకలపల్లి రామకృష్ణ ఉపాధ్యక్షులుగను, నాదగం పోతరాజు కార్యదర్శిగను, బొద్దాని కృష్ణ సహాయ కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

డి. కుముదపల్లిలో

అత్తిలి బ్లాకులోని దాసుల్లా కుముదపల్లి గ్రామములో పంచాయతీరాజ్ దినోత్సవము జరుపబడినది. దాసం వెంకట్రావు పంచాయితీ బోర్డు అధ్యక్షులు పుపన్యసించిరి. ప్రశమదానంతో పంచాయతీ అధ్యక్షుడు దాసరి వెంకట్రావుగారి ఆధ్వర్యమున ఆది ఆంధ్రపేటలో ఒకవీధికి మట్టిరోడ్డును నిర్మించిరి.

నల్గొండ

నల్గొండ జిల్లా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో సహకార సప్తాహం జయప్రదంగా జరిగింది. జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ డబ్ల్యు. సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. వెంకట రామారావు సహకార పతాకం ఎగురవేశారు. కలెక్టరు శ్రీ అల్లాయార్‌ఖాన్ ఉత్సవం ప్రారంభించారు.

వేస్తవారపేట

వేస్తవారపేట పంచాయితీ యాజమాన్యమున గోసంవర్ధన వారోత్సవం జయప్రదంగా జరిగింది. పశుప్రదర్శనకు జిల్లా పశువైద్యశాఖ అధికారి శ్రీ ఎస్. వెంకట్రామయ్య ప్రారంభోత్సవం జరిపారు.

గుడివాడ

గుడివాడ తాలూకా మోటూరు బ్లాకు బొమ్ములూరు గ్రామములో గ్రామ సహాయక శిక్షణ శిబిరం గత నెలలో నిర్వహించబడినది. శ్రీ బి. రామచంద్రరావు మొదటి రోజు సభకు అధ్యక్షత వహించారు. ఎస్. ఇ. ఓ. శ్రీ పిరాసింగ్ శిబిర ఉద్దేశ్యాలు వివరించారు.

బి. డి. ఓ. ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ వాడపల్లి శ్యామసుందరరావు, శ్రీమతి కోటేశ్వరమ్మ, శ్రీ తుమ్మల గోవర్ధన రావుగార్లు ప్రసంగించారు. మర్నాడు శ్రీ వాడపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో లైవ్‌స్టాకు ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వి. రఘునాథరావు, ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ బేగ్, ఫర్రిశకశాఖ అధికారి శ్రీ శేషగిరిరావుగార్లు ఉపన్యసించారు. మూడవరోజున కేంద్రప్రభుత్వ ఫీల్డుఆసిస్టెంట్ శ్రీ కె. పి. సింగ్ బ్లాకు కార్యక్రమాన్ని పరిశీలించారు. శ్రీ గుత్తా అప్పయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ఉపన్యసించారు.

కొడంగల్

ఆర్యసమాజ పక్షమున గీతాప్రవచన సప్తాహం ఇక్కడ శ్రీ గోపదేవశాస్త్రిగారి ఆధ్వర్యమున జరిగినది.

మహబూబాబాద్

మహబూబాబాద్ క్లబ్ సభ్యులు శ్రీ ఆర్. జనార్దనరెడ్డి అధ్యక్షతన సమావేశమై శ్రీ ఆర్. దామోదరరెడ్డి మరణానికి సంతాపం ప్రకటించారు. శ్రీ దామోదరరెడ్డి క్లబ్ యొక్క యావజ్జీవ సభ్యులు.

నాగర్ కర్నూల్

పట్టణం, తాలూకా నగర్ కర్నూలులో జిల్లా కలక్టరు శ్రీ డి. శంకర గురుస్వామి సహకార పారిశ్రామిక సహకార సంఘ భవన ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పాగా పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు శిద్దిలింగప్ప, పి. మహేంద్రనాద్ ప్రభృతులు ఉపన్యసించారు.

శ్రీ పి. సుదర్శన్ అభినందనలు తెల్పారు.

ఏలేశ్వరం

విశాఖపట్నం టెలిగ్రాఫ్ డివిజనల్ ఇంజనీయరు శ్రీ ఏ.వి. రాయుడు గతవారంలో ఇచ్చటకు వచ్చిన సందర్భంగా స్థానిక సబ్ పోస్టు ఆఫీసులో పోస్టుమాస్టర్ శ్రీ కమూజ రామమోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు పురప్రముఖులు ఈ పట్టణంలో పబ్లిక్ కాల్ ఆఫీసును, టెలిఫోన్ ఎక్చేంజినీ నెలకొల్పవలసిన ఆవశ్యకతను గురించి చర్చించారు.

ఈ సందర్భంగా శ్రీ ఏ. వి. రాయుడు ప్రసంగిస్తూ మొదట ఇచ్చట పబ్లిక్ కాల్ ఆఫీసును ప్రారంభించి, తరువాత టెలిఫోను ఎక్చేంజిని నెలకొల్పవలెనామని అన్నారు. టెలిఫోన్ ఎక్చేంజిని వినియోగానికి అప్పుడే 25 మంది వరకు తమ పేర్లను తెలియజేసినట్లు తెలుస్తున్నది. ఇదే జరిగితే తూర్పుగోదావరి జిల్లాలోని సత్తిపాడు, ఎల్లవరం తాలూకాలలో పై సౌకర్యాలను పొందుతున్న మొట్టమొదటి పట్టణం ఇదే అవుతుంది.

పర్లాకిమిడి (ఒరిస్సా)

శ్రీ విరాట్ సేనా సమితి యాజమాన్యమున శ్రీ పీఠ బ్రహ్మోత్సవములు జరిగాయి. యీ సందర్భంలో ఏమారు వాస్తవ్యులు వెలగలేటి వెంకటాచార్యుల వారిచే సీతాబ్రహ్మ పురాణ కాలక్షేపము జరిగింది. ఆచార్యులవారిని ముసర్ల ఘంటాకంకణముతో రు. 116లతో సత్కరించిరి. పురవీధులలో శ్రీ స్వాములవారి తిరువీధి జరిగింది. సుమారు 800 కి సాధు సమారాధన, బీద ప్రజానీకమునకు అన్నసంతర్పణ జరుపబడెను.

గుంటూరు

గుంటూరు జిల్లా నర్సారావుపేట తాలూకా దింటనపాడు గ్రామ హరిజనవాడలో శ్రీ తుమ్మలకుంట సామియేలు అధ్యక్షత క్రింద హరిజన, హరిజన క్రైస్తవ మెనుకబడిన జాతుల మహాసభ జరుపబడినది. సభాప్రారంభము కనిరాజ సర్దార్ బొల్లాపల్లి రాములాదు ఆంధ్రప్రదేశ్ హరిజన నాయకులు కాంగ్రెసు ప్రచారకులు ప్రారంభించిరి. గుంటూరుజిల్లా హరిజన, హరిజన క్రైస్తవ మహాసభ జరిపించుటకు ఈ సభలో ఒక కమిటీని ఎన్నుకున్నారు.

భీమవరం

ఇచ్చటకు సమీపమునున్న పాలకోడేరులో ఒక ఉపాధ్యాయ సంఘం స్థాపింపబడెను. (సెంట్రల్ క్లాసు) దీనికి జిల్లా విద్యా శాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరీదేవి ప్రారంభోత్సవంచేశారు. పిదప శ్రీ కొత్తపల్లి సూరపరాజుగారు స్వాగత పత్రం సమర్పించారు. శ్రీయుతులు ఆర్. సత్యనారాయణ, యన్. సర్వేశ్వరరావు, జి. బ్రహ్మయ్య శాస్త్రి, కొత్తపల్లి నరసరాజు, వేమూరి వెంకట్రామయ్య మాట్లాడారు.

* * *

భీమవరం మహిళా సంఘం ఆధ్వర్యమున ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం వైభవంగా జరిపారు. శ్రీమతి తాడిమళ్ళ వెంకట రమణాదేవి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీమతులు పాలూరి రంగనాయకమ్మ, పోలాప్రగడ కామేశ్వరి, మహిళా సంఘాధ్యక్షురాలు శ్రీమతి పోచర్ల సుబ్బలక్ష్మి మాట్లాడారు. చిరంజీవి పాలూరి మాణిక్యాంబ 'తెలుగుతల్లి' నృత్యం చేశారు. పిల్లలకు మిఠాయి పంచి పెట్టారు.



తెనాలి హోటల్ యజమానుల సంఘ సమావేశంలో శ్రీ మాధవపెద్ది నాగభూషణం ప్రసంగిస్తున్నారు.



చిరంజీవి బులుసు రాధాకృష్ణమూర్తి, ఎస్. ఎస్. ఎల్. సి., వయస్సు 13సం. శ్రీ రామకృష్ణ మఠంవారు నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతినందుకొన్న బాలుడు.

స్థానిక వార్తలు

శ్రీ ఏజళ్ల శ్రీరాములు సంతాప సభ

విజయవాడ, నవంబరు 29: ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యాలయమున శ్రీ ఏజళ్ళ శ్రీరాములు చౌదరిగారి అకాలమృతికి సంతాపసభ డాక్టరు కె. వి యస్. అవధానులుగారి అధ్యక్షతన జరుపబడింది సభలో ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి శ్రీ కవిరాజమోహన్ గారు మాట్లాడుతూ, శ్రీరాములు చౌదరిగారి అకాలమరణము వలన ఆంధ్రలో దేశీయ పశు వైద్య ఉద్యమమును విద్యాప్రబోధములకు తీరని నష్టము వాటిల్లినదని విచారింపుచు, శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీయుతులు ఎ. నాగభూషణం, యం యస్ చక్రవర్తి, కె. కొండలరావు, ఇ. అప్పారావు పాత్రుడు, కె. వీరరాజు, మండవ శ్రీశైలపు మొదలయినవారు, అధ్యక్షులు ప్రసంగించిన తర్వాత ఈ క్రింది తీర్మానము శ్రీ కవిరాజ మోహన్ చదివారు.

ఆంధ్రలో నాల్గు దశాబ్దములుగా ఆయుర్వేద రీత్యా పశువైద్య సేవ, విద్యా ప్రబోధము నొనరించిన 'అభినవసహదేవ' శ్రీ ఏజెళ్ళ శ్రీరాములు చౌదరిగారి అకాలమరణమునకు విచారించుచు శ్రీరాములు గారిచే స్థాపింపబడిన ఆంధ్ర జాతీయ పశువైద్య కళాశాల నిర్వహించుటకు, సూరాలికాపనములు అభివృద్ధికి వారి ఆశయముల సిద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రద్ధ వహించుట అవసరమనియు, ఇట్టి కార్యక్రమము అమలుకు ' వచ్చుటకై, ఇటీవల వారి షష్టిపూర్తి మహోత్సవము జరుపుటకు పూనిక వహించిన ఆహ్వానసంఘము, ఆంధ్రలైతు లోకమువారి శిష్యులు, మిత్రులు ఒక కార్యాచరణ సంఘమును ఏర్పడుట అవసరమని విజ్ఞప్తి చేయుచు, వారికుటుంబమునకుసభవారిగాఢ సంతాపమును తెలియజేయు చున్నారు.

సంతాప ప్రకటన

రేపల్లె, డిశంబరు 1:— గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ ఒక ప్రకటనచేస్తూ, అభినవ సహదేవ శ్రీ యేజెళ్ల శ్రీరాములు అకాల మరణానికి సంతాపం ప్రకటించారు.

విజయవాడలో నాటక ప్రదర్శన

విజయవాడ, డిశంబరు 1:— గతనెల 20వ తేదీన శ్రీగౌతమీ ఆర్టిస్ట్ థియేటర్స్ వారిచే శ్రీ ఎస్. ఎస్.వారిబాబు వ్రాసిన "హంతకులు—ఎవరు?" అనేనాటకం షహెన్‌షా మహల్లో ప్రదర్శించ బడింది. శ్రీయుతులు ఎం. శివరావు, కె.కుమార్, ఎ. నిర్మలకుమార్, పి. రమణ, కె. రెడ్డి, కుసూదిరము, మొదలగువారు ఈనాటకంలో నటించారు. దర్శకత్వం ఎం. శివరావు నిర్వహించారు.

త్యాగరాజ కృతి సమామ్నాయం

విజయవాడ, డిశంబర్ 1:— ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి ప్రతివారం ప్రసారం చేస్తున్న త్యాగరాజ కృతి సమామ్నాయ కార్యక్రమంలో డిశంబరు, 4 ఆదివారం ఉదయం 7—30 కు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన నేనారుంచన సింహవాహిని — ఆది, వ్యద్ధుభాషణ, పంతువరాళి ఆది, సుధామాధుర్య భాషణ — సింధు రామక్రియ—ఆది అనే అపూర్వకీర్తనలు వినిపిస్తారు.

ధ్యానము—దాని సాధన

విజయవాడ, నవంబర్ 30 :— వివేకానంద గురుకుల విద్యాపీఠ ఆచార్యులు శ్రీ కె. నంజుండయ్య మొన్న ఆదివారం నాడు దివ్యజ్ఞాన సమాజంలో యోగసమాజంతో అధ్యక్షతన జరిగిన సభలో ధ్యానము—దానిసాధన పాధ్యములు అనే విషయంమీద ప్రసంగించారు.

శ్రీ నంజుండయ్య ధ్యానము యొక్క ప్రథమ కాలము చాల కష్టసాధ్యముగా కనుపించినను, తదుపరి బ్రహ్మానందానుభవం కలుగునదనియూ ఆ అనుభవం అనుభవనీయమేగాని వర్ణించ సాధ్యము కాదనియూ చెప్పిరి.

శ్రీ ఎం. మల్లికార్జునరావు అభినందనలు సమర్పించిరి.

ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ స్కూళ్ళ మేనేజర్ల సమావేశం

గుంటూరు, నవంబరు 27:— ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలల మేనేజర్ల సర్వసభ్య సమావేశం హిందూ కళాశాలలో శ్రీ జి. శేషగిరిరావు అధ్యక్షతన గత ఆదివారంనాడు జరిగింది. సంఘనిధులను, నిబంధనలను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. సంఘాన్ని రిజిష్టరు చేయడానికి తీర్మానించారు. ప్రైవేటు మేనేజిమెంట్లనుండి ప్రభుత్వం స్కూళ్ళను స్వాధీనం చేసుకోవడం మొదలైన సమస్యలు చర్చించి తీర్మానాలు చేశారు. ప్రాథమిక పాఠశాలలలో పనిచేసేవారికి ప్రావిడెంటుఫండు, ఇన్సూరెన్సు పథకాలను ఏర్పాటు చేయాలనీ, ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొనక ముందు పోస్టుమాస్టర్లు గాను, స్టాంపు వెండర్లు గాను, ఇన్సూరెన్సు ఏజెంట్లుగాను పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఆ పనులను చేసుకోనివ్వాలనీ మొదలైన తీర్మానాలు చేశారు.

శ్రీయుతులు టి. కృష్ణమ్మ, టి. శ్రీకంఠం, పి. కోటేశ్వరరావు, డి. ఏ. స్వామి, డి. బెంజమన్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ కె. సుబ్బారావు అభినందనలు తెల్పారు.

క్రీడాలోకం

ఇండియా, పాకిస్తాన్ టెస్టుపోటీ ప్రారంభం

—: x :—

మొదటిరోజు ఆటపూర్తి అయేవేళకు పాక్‌జట్టుచే 1 వికెట్ నష్టానికి 241 పరుగులు

బొంబాయి, డిసెంబరు 2 —

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య మొదటి టెస్టుపోటీలో మొదటి రోజు ఆటపూర్తి అయేవేళకు, పాకిస్తాన్ జట్టు తమ మొదటి ఇన్నింగ్సులో ఒకవికెట్ నష్టానికి 241 పరుగులు సాధించింది. హనీఫ్, సయీద్‌లు ఇంకా ఆడుతూనేవున్నారు. (హనీఫ్ 128 పరుగులుచేసి ఔట్‌కాలేదు. సయీద్ 94 పరుగులుచేసి ఔట్‌కాలేదు.)

'టాస్' గెలిచి పాకిస్తాన్ ఆటగాళ్ళు మొదట బ్యాటింగ్ సాగించారు. ఆరంభంలో తీవ్రమైన వేగంతో ఆడి 43 నిమిషాలో 55 పరుగులు సాధించారు గాని లంచ్‌వేళకు 86 పరుగులకు మించి స్కోర్ పెంచలేకపోయారు. ఒక వికెట్ నష్టమయింది కూడా. ఇమితాజ్ అహమ్మద్ ఔటైపోయాడు.

మొట్టమొదట బ్యాటింగు ప్రారంభించిన హనీఫ్ మహమ్మద్‌ను వికెట్‌కీపర్ జోషీ పడగొట్టి ఉంటే పాకిస్తాన్ పరిస్థితి ఇంకా మరీ అధ్వాన్నంగా ఉండేది. స్కోర్ 12—14 మధ్య ఉన్న సమయంలో హనీఫ్‌ను పడగొట్టడానికి వికెట్‌కీపర్‌కు నిజంగా మంచి అవకాశం చిక్కింది. కాని హనీఫ్ అదృష్టవశాత్తు తప్పించుకొన్నాడు.

అయితే పాకిస్తాన్ స్కోర్ 55 జేరుకునేసరికి ఒక వికెట్ నష్టపోక తప్పలేదు. ఇండియాజట్టు ఆటగాడు బ్రహ్మాండంగా బౌలింగుచేసి ఇమితాజ్ మహమ్మద్‌ను పడగొట్టాడు. ఇమితాజ్ చేసిన పరుగులు అప్పటికి 19. వాటిలో మూడు ఫోర్లు.

లంచ్‌సమయానికి స్కోర్ వివరాలు : పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు : హనీఫ్ మహమ్మద్ 47, ఇమితాజ్ అహమ్మద్ (అవుట్) 19, సయీద్ అహమ్మద్ 20. ఎక్స్‌ట్రాస్—0. మొత్తం 86.

వికెట్ల పతనం 1—55.

బౌలింగు వివరాలు : ఆర్. బి. దేశాయి 8—0—38—1, ఆర్. ఎస్. సురీ 4—0—19—0, పి. ఆర్. ఉమ్రిగర్ 5—1—15—0, ఆర్. జి. నద్‌కర్ణి 9—5—7—0, ఎస్. ఓ. గుప్త 8—3—7—0.

పోలీసు బందోబస్తు

టెస్ట్‌పోటీ సందర్భంలో అవాంఛనీయమైన సంఘటనలేవీ జరుగకుండా స్టేడియమ్ దగ్గర ఇదివరకు ఎన్నడూ లేనంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడినది.

ఇటీవల జలోడాలో హనీఫ్ మహమ్మద్ ఒక ఆగంతకునితో కరచాలనంచేసి కుడిచేతి వేలిని గాయపర్చుకున్న విషయం పాఠకులకు విదితమే. ఈ సంఘటన దృష్ట్యా పట్టణ పోలీసు అధికార్లు తీవ్రమైన బందోబస్తు ఏర్పాట్లుచేసి స్టేడియమ్‌చుట్టూరా ఉక్కుటోపీలు ధరించిన పోలీసులను కాపలా నిలబెట్టారు. క్రికెట్‌పోటీల సందర్భంగా బొంబాయిలో ఇంత భారీయెత్తున బందోబస్తు ఏర్పాట్లు జరగడం ఇదే ప్రథమం. స్టేడియమ్‌లోపల తూటాలు ప్రేల్చడం, లేక ప్రేక్షకులు గుంపులు గుంపులుగా ఫీల్డ్‌లోకి చొచ్చుకొని వెళ్ళడం మొదలైన సంఘటనలు జరగకుండా చూడడానికిగాను వివిధ కీలకస్థలాలలో పోలీసులు, పోలీసు అధికారులు అనేకమంది కాపలా నిలబడ్డారు.

టీ స్కోర్

తేనీటి విరామ సమయానికి పాకిస్తాన్‌జట్టు ఒక వికెట్ నష్టానికి 208 పరుగులు చేసింది. హనీఫ్ 113, సయీద్ 76 పరుగులు చేశారు. ఇద్దరూ ఔట్‌కాలేదు.

ఆట ఆఖరికి స్కోరు

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు: హనీఫ్ మహమ్మద్ (ఔట్ కాలేదు) 128, ఇంతియాజ్ అహమ్మద్ 19, సయీద్ అహమ్మద్ (ఔట్ కాలేదు) 94, ఎక్స్‌ట్రాస్—0.

మొత్తం — 241.

వికెట్ల పతనం: 1—55.

బౌలింగు వివరాలు: ఆర్. బి. దేశాయి 19—3—81—1, ఆర్. ఎస్. సురీ 4—0—19—0, పి. ఆర్. ఉమ్రిగర్ 16—2—42—0, ఆర్. జి. నద్‌కర్ణి 23—11—42—0, ఎస్. పి. గుప్తే 15—4—31—0. సి. జి. బోర్డే 6—1—26—0, ఎస్. ఎ. కంట్రాక్టర్ 1—1—0—0.

భావనగర్ కాంగ్రెస్‌మహాసభ ఏర్పాట్లు

ప్రధాని నెహ్రూతో శ్రీ బల్వంతరాయ్ మెహతా చర్చ

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 2:—

భావనగర్‌లో కాంగ్రెసు మహాసభ ఏర్పాట్లను చూస్తున్న శ్రీ బల్వంతరాయ్ మెహతా ప్రధాని నెహ్రూను నేడు కలుసుకున్నారు. కాంగ్రెసు మహాసభ కార్యక్రమాన్ని గురించి శ్రీ మెహతా ప్రధాని నెహ్రూను కలుసుకొని చర్చించారని తెలుస్తున్నది.

జనవరి మూడవతేదీన కాంగ్రెసు విషయ నిర్ణయ సభ సమావేశమై మహాసభలో ప్రవేశపెట్టనున్న తీర్మానాలను పరిశీలించ గలదని తెలుస్తున్నది. ప్రధాని నెహ్రూ జనవరి మూడవతేదీనాటికి భావనగర్‌కు రాగలరు.

Printed and Published by S. V SWAMY, B.A., at the Andhra Prabha Press, Gandhinagar, Vijayawada-2 Editor: NEELAMRAJU VENKATA SESHAIAH.

లక్నో విద్యార్థుల ప్రదర్శనలు

శ్రీ భానుగుప్తా ఖండన

లక్నో, డిసెంబరు 2:—

డాక్టర్ సంపూర్ణానంద్ పండిట్ కమలాపతి త్రిపాఠీ గార్లకు వ్యతిరేకంగా లక్నో యూనివర్శిటీ విద్యార్థులు నేడు కౌన్సిలు భవనం ముందు సాగించిన ప్రదర్శనాలను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. బి. గుప్తా తీవ్రంగా ఖండించారు.

ఇటువంటి బాధ్యతా రహితమయిన చర్యలలో పాల్గొన్నవారికి ప్రజల సానుభూతి ఎన్నటికీ లభించదు'' అని అన్నారు ఆయన.

ఇటువంటి చర్యలను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తానని, నేటి ప్రదర్శనలకు కారకులైనవారు తమ తప్పు దిద్దుకుంటారని ఆశిస్తున్నాననీ, ఆయన అన్నారు.

గడ్డిబొమ్మల దహనం

గుంపులు గుంపులుగా బయలుదేరి విద్యార్థులు నేటి ఉదయం నగరంలోని ప్రధాన వీధులగుండా పూరేగింపు జరిపారు. తర్వాత ఒక బహిరంగసభ జరిపి, జైలులో నిర్బంధించబడిన ఏడుగురు హాజీ విద్యార్థులను వెంటనే విడుదలచెయ్యాలని కోరారు.

తర్వాత తిరిగి మరొకసారి పెద్ద పూరేగింపు సాగించి, డాక్టర్ సంపూర్ణానంద్, కమలాపతి త్రిపాఠీగార్ల గడ్డిబొమ్మలను నడివీధిలో తగులబెట్టారు. యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ, ఆయన యింటిముందరే ఆయన గడ్డిబొమ్మను కూడా తగులబెట్టారు.

బళ్లారివద్ద ఉక్కు కర్మాగారం

మైసూర్ ప్రభుత్వం ఆలోచన

బెంగుళూరు, డిసెంబరు 2:—

బళ్లారివద్ద కాని, సొండూరు తాలూకాలో కాని మరొక ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని మైసూరు ప్రభుత్వం ఆలోచిస్తూ ఉంది. ప్రస్తుతం మైసూరులో భద్రావతివద్ద ఒక ఉక్కు కర్మాగారం ఉన్నవిషయం తెలిసినదే.

శాసనసభలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జెట్టి ఈవిషయాన్ని తెలియజేశారు. ఈఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికి ప్రైవేట్ సంస్థలు ముందుకు రావాలని, ప్రభుత్వం అందుకు తగిన సహాయాన్ని చేయగలదని శ్రీ జెట్టి హామీ యిచ్చారు. బళ్లారిజిల్లాలో ముడిఇనుము కొల్లలుగా లభిస్తున్నందున మరొక ఉక్కుకర్మాగారం అక్కడ నెలకొల్పడానికి అవకాశాలున్నవని పేర్కొన్నారు.

ఒంగోలు కమిషనర్ బదిలీ సమస్య

కౌన్సిలర దావానుకోర్టు త్రోసివేత

(మన విలేఖరి)

ఒంగోలు, డిసెంబర్ 2:—

ఒంగోలు మునిసిపల్ కవున్సిలరు శ్రీ యన్. సీతారామయ్యనాయుడు ఒంగోలుమునిసిపాలిటీపై వేసిన దావాలో రెండవ అడిషనల్ డిస్ట్రిక్ట్ మునిసిఫ్ శ్రీ వి.వి.యస్. కృష్ణమూర్తి తీర్పు చెబుతూ, ఒంగోలు మునిసిపల్ ఛైర్మన్ దర్యాప్తు కమిషనరుగా నిర్ణయం... దావాను త్రోసివేశారు.

శ్రీ సీతారామయ్యనాయుడుగారు తమ దావాలో 13—8—60న ఆమోదించబడిన తీర్మానం 309 ప్రకారం ఒంగోలు మునిసిపల్ కమిషనరును వెంటనే బదిలీ చేయవలెనని, ఆకమిషనరుగారి చర్యలు బహిరంగ విచారణ జరుపవలెనని, ప్రభుత్వం వారిని కోరబడినదని, యీతీర్మానం సక్రమంగాదని, చెల్లనేరదని, యీతీర్మానం ప్రభుత్వంవారికి పంపకుండా, యింజక్షన్ యివ్వవలసిందిగా కోరారు.

మునిసిపాలిటీవారు, యీదావాను ప్రతిఘటిస్తూ, ఛైర్మన్‌గారు రూల్సుకు లోబడి వ్యవహరించిరని, తీర్మానం మెజారిటీ వోటులో ఆమోదించబడినదని, వాదికి యీదావా తెచ్చుటకు ఏవిధమైన హక్కు లేదని, వాది యీవిషయంలో రాష్ట్రప్రభుత్వంతో వ్యవహరించవలసియున్నదే గాని, యీకోర్టులో దావా తెచ్చుటకు హక్కు లేదని వాదించారు.

శ్రీ నాయని సత్యనారాయణగారు వాది తరపున, శ్రీ పెద్దిభొట్ల రామసుబ్రహ్మణ్యంగారు మునిసిపాలిటీ తరపున వాదించారు.

ఓమపరంలో బెంచికోర్టుకు ప్రారంభోత్సవం

ఓమపరం, డిసెంబరు 2 :—

ఓమపరంలో బెంచి కోర్టును జిల్లా అడిషనల్ జడ్జి శ్రీ ఏలపాటిరావు నిన్న ప్రారంభోత్సవం చేశారు. జిల్లాజడ్జి శ్రీ ...మూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ పి. ఎ. రావు ...మాట్లాడారు.

ఈ కోర్టు వారానికి రెండుసార్లు పనిచేస్తుంది.



ఆంధ్రనాటక సాహిత్యసంఘం (జంషెడ్‌పూర్) ఆధ్వర్యాన జరిగిన నాటక పోటీలలో చలన సమితి వారు ప్రదర్శించిన 'పంజరం' (రచన : అవసరాల సూర్యారావు) నాటకానికి ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ రంగాలంకరణకు ప్రథమ బహుమతులు లభించాయి. పంజరం నాటకాన్ని ప్రదర్శించిన చలనసమితి నటీనటులు యిందులో కలరు.

అభివృద్ధి పథకాలకు అమెరికా సహాయం

—: x :—

ఢిల్లీ సంప్రదింపుల ఫలితంగా హెచ్చుగా లభించే అవకాశం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 2—

భారతదేశంలో విద్యుచ్ఛక్తి, రైల్వేలు ఉక్కు కర్మాగారాలు, రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికై అమెరికా అభివృద్ధి ఋణ సహాయక నిధినుంచి హెచ్చు ద్రవ్య సహాయం తప్పక లభించనున్నది. ఈ విషయంలో అమెరికా ఋణనిధిసంస్థ డైరెక్టర్ వాన్స్‌బ్రాండ్, భారత ప్రభుత్వోద్యోగుల మధ్య కొనసాగుతున్న చర్చలు ఫలించినవని తెలియజేస్తున్నది.

ఈ ఏడాది అమెరికా అభివృద్ధి ఋణనిధి నుంచి భారతదేశానికి 187 మిలియన్ల డాలర్లు ఋణంవచ్చినట్లయినది. ఇదిగాక ఇంకొంచెమ్ముక్కు తగిన మొత్తం లభిస్తుంది. అమెరికా అభివృద్ధి ఋణనిధి సంస్థ డైరెక్టరుకు, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు మధ్య జరిగిన చర్చలు మంగళవారంవరకు పొడిగింపబడ్డాయి. చర్చలు చాల సుహృద్భావపూర్వకంగా జరిగాయి. నిధి డైరెక్టరు, నేడు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీతో చర్చలు సాగించారు. వారితోకలసి విందారగించారు.

అమెరికా అభివృద్ధి ఋణనిధి సంస్థ, భారతదేశంలో ఐదింటి ప్రాజెక్టు నిర్మాణానికై 33 మిలియన్ డాలర్లు అప్పు యివ్వనున్నది.

తృతీయ ప్రణాళికలో ప్రాముఖ్యము వహించనున్న అయిదు ప్రాజెక్టులకు అమెరికా అభివృద్ధి ఋణనిధినుంచి కేంద్ర ప్రభుత్వం సహాయం అర్థించింది. వీటికి మొత్తం 85 కోట్లు అవసరం. విదేశమారక ద్రవ్యం 45 కోట్లవరకు కావలసి వుంటుంది. ఈ అయిదు ప్రాజెక్టులకు అయే ఖర్చులు ఈవిధంగా వుంటాయి. : మైసూర్‌లోవున్న శరావతినది ప్రాజెక్టుకు 10 కోట్లు, కేరళలోని పంబ ప్రాజెక్టుకై 20 కోట్లు, పశ్చిమ బెంగాల్‌లోని ఇందర్ ప్రాజెక్టుకు 20 కోట్లు, ఒరిస్సాలోని తల్చేర్ ప్రాజెక్టుకు 15 కోట్లు, గుజరాత్‌లోని ప్రాజెక్టుకు 20 కోట్లు.

అమెరికా యిచ్చే ఋణాన్ని ఎలా చెల్లించవలసి వుంటుందో, సంస్థ డైరెక్టర్, పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్ అధ్యక్షునితో చర్చించారు.

పారిశ్రామిక కార్పొరేషన్ 20 మిలియన్ల డాలర్ల అప్పు కోరినట్లు తెలియవస్తున్నది. అమెరికా ఋణనిధిసంస్థ డైరెక్టరు, ఉక్కు, పెరుగుదలశాఖ కార్యదర్శులను రేపు కలుసుకొంటారు.

శ్రీకాకుళంజిల్లాలో చెరకుప్రాంతం

రోడ్లకు రు 2.45లక్షలుమంజూరు

హైదరాబాద్, డిసెంబర్ 2 :—

శ్రీకాకుళం జిల్లాలో సీతానగరం, బొబ్బిలి పంచదార ఫ్యాక్టరీలకు, చెరకు పండించే ప్రాంతాలనుంచి చెరుకు సరఫరా తేలికగా జరిగేందుకు రోడ్లు వేయించడానికి రు. 2—45 లక్షలు క్రిందటి సంవత్సరం ప్రభుత్వం మంజూరు చేసిందని వ్యవసాయమంత్రి శాసనసభలో నిన్న ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ తెలియజేశారు.

అదే ప్రాంతంలో ఈ సంవత్సరం ఒకటిన్నర లక్షల రూపాయలు ఖర్చుచేసి రోడ్లు వేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి తెలియజేశారు.

దీనికి వాడే సొనకుల్లో మూడు మంచి రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, శ్రీకాకుళం, విజయనగరం తాలూకాలలో ప్రదర్శనార్థమైనగా ఈ విత్తనాలు వాడాలని రైతులకు సూచిస్తూ ప్రభుత్వం ఆలోచించిందని మంత్రి మరొక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

పరిషత్, సమితి అధ్యక్షుల గౌరవ వేతనం

జిల్లా పరిషత్ అధ్యక్షులకు, పంచాయతీ సమితి అధ్యక్షులకు గౌరవవేతనాలు ఇవ్వవలెను, పంచాయతీ సమితులు, పంచాయతీల సిబ్బంది యిటీవల ఉండవలెనని ప్రతిపాదనను ప్రభుత్వం ఆలోచించడంలేదని ప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

పంచాయతీ సమితి అధ్యక్షులకు నెలకు నూరు రూపాయలు, జిల్లా పరిషత్ అధ్యక్షులకు నెలకు మూడువందల రూపాయలు గౌరవవేతనం ఇవ్వాలని ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వు జారీ చేయనున్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు చాలామంది శాసన సభ్యులు గనుక, శాసన సభ్యులుగానూ, పరిషత్ అధ్యక్షులుగానూ రెండు జీతాలు పుచ్చుకోరాదని శ్రీ ...కోటయ్య వేసిన ప్రశ్నకు శ్రీ రంగారెడ్డి సమాధాన మిచ్చారు.

తిరుపతిలో పశువైద్య కళాశాల

వచ్చే సంవత్సరంనుంచీ పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థ

హైదరాబాదు, డిసెంబరు 2:—

తిరుపతిలోని పశువైద్య కళాశాలను వచ్చే విద్యాసంవత్సరంనుండీ పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థగా ఆ కళాశాలస్థాయిని పెంచుతారని నిన్న శాసనసభలో పశుగణసంరక్షణ శాఖామంత్రి శ్రీ పళ్ళంరాజు ప్రకటించారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ పళ్ళంరాజు తృతీయ ప్రణాళికలో భాగంగా ఈ పథకాన్ని అమలు పరుస్తారన్నారు.

పశువైద్యంలో రైతులకు శిక్షణనిచ్చే కార్యక్రమం ఏదీ ప్రస్తుతం లేదని మరొక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

రసాయనిక పరిశ్రమల ఉత్పత్తుల లక్ష్యం

—: x :—

హెచ్చించడానికై ప్రణాళికా సంఘంచే పథకం పునఃపరిశీలన

న్యూ ఢిల్లీ, డిసెంబరు 2:—

తృతీయ ప్రణాళికా కాలంలో ఉద్దేశించిన రసాయనిక పరిశ్రమల ఉత్పత్తి పరిమితులను హెచ్చించడానికై, ప్రణాళికాసంఘం నిర్ణయించుకున్నట్లు నేడిక్కడ తెలియవస్తున్నది.

పంచదార పరిశ్రమలో ఉత్పత్తులను మొదట అనుకున్నట్లు 3 మిలియను టన్నులు కాక, మూడున్నర మిలియను టన్నుల పంచదార ఉత్పత్తులను పెంచాలని ప్రణాళికాసంఘం సూచించింది. అయితే, మిల్లుబట్టల ఉత్పత్తులు పెరిగే అవకాశం అరుదుగా ఉన్నది. అందుకే 58 వేల మిలియన్ గజాలకంటే ఎక్కువ ఉత్పత్తి చేయాలని పరిశ్రమ భావిస్తున్నది. మిల్లు బట్టల ఉత్పత్తి పెంచడానికి చేసే తతంగం వ్యతిరేకతను ప్రకటిస్తున్నది.

ద్వితీయ ప్రణాళికా కాలం చివర ఎంత నూలు ఉత్పత్తి అయినదో అంతమటుకే అది తృతీయ ప్రణాళికా కాలంలో వుండాలని, అంతకంటే హెచ్చించరాదని చేనేతరంగం వాదిస్తున్నది. ద్వితీయ ప్రణాళికా కాలం చివర సంవత్సరం 5 వేల మిలియనుల గజాలమిల్లుబట్ట ఉత్పత్తి కాగలదని అంచనా వేయబడింది.

మిల్లుబట్టల ధరలను నిర్ణయించే సమస్యను పరిశీలించవలసినదిగా టారిఫ్ కమిషనును ప్రభుత్వం ఈలోపునే కోరగలదు. ధరలవిషయమై ఒక తాత్కాలికనివేదికను రూపొందించవలసినదిగా టారిఫ్ కమిషనును ప్రభుత్వం అడుగదలుచుకున్నది కానీ, ఇదివరకు కావించుకున్న ఈ నిర్ణయాన్ని అది యిప్పుడు మార్చుకున్నది.

మిల్లుబట్టల ధరలను నిర్ణయించవలసినదిగా ప్రభుత్వం టారిఫ్ కమిషనుకు ఆదేశించనున్నది. ముమ్ముందర ధరలవిషయంలో పరిశ్రమకూ ప్రభుత్వానికీ అభిప్రాయభేదాలు వచ్చినట్లయితే, ఆ సమస్యను తిరిగి టారిఫ్ కమిషనుకు పంపించవలసిన అవసరంలేకుండా ఒకసూత్రాన్ని రూపొందించవలసినదిగా టారిఫ్ కమిషనును ప్రభుత్వం కోరుతున్నది.

అరండేల్ జన్మదినం

విజయవాడ, డిసెంబరు 2:—

డాక్టరు జి. ఎస్. అరండేల్ జన్మదినోత్సవం నిన్న సాయంత్రం స్థానిక దివ్యజ్ఞాన సమాజంలో శ్రీ పి. ఆర్. పోగారావు అధ్యక్షత క్రింద జరిగింది. శ్రీ సి. శ్రీరాములు, శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగార్లు అరండేల్ జీవితవిశేషాలపై ప్రసంగించారు.

బస్తర్ మహారాజాపై ప్రభుత్వ చర్య

రంగా, మసానీల నిరసన

న్యూఢిల్లీ, డిసెంబరు 2 :—

బస్తర్ మహారాజాపై ప్రివెంటివ్ డిటెన్షన్ పట్టాన్ని కానీ, మరే యితర చర్యలు కానీ తీసుకోడానికి ప్రయత్నిస్తే, ప్రజలలో తీవ్ర అసమ్మతి బయలుదేరగలదని మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ ఎన్. జి. రంగా, శ్రీ మసానీ హెచ్చరిక చేశారు.

బస్తర్ మహారాజా తనస్వస్థలాన్ని వదలిపెట్టి మరొక ప్రాంతములో నివసించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం యిటీవల ఉత్తరువులు చేసిన విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్ ఉత్తరువు ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమని స్వతంత్రపార్టీ నాయకులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవాడ-ఖాజీపేట మధ్య జంటరైలుమార్గం

—: x :—

తృతీయ ప్రణాళికలో వేయనున్నట్లు వార్త

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఖమ్మంమెట్టు, డిసెంబర్ 2—

విజయవాడనుండి ఖాజీపేట వరకు మూడవ పంచవర్ష ప్రణాళికలో జంటరైలు మార్గం వేయుటకు సెంట్రల్ రైల్వేవారు నిర్ణయించినట్లు, ఇందులో మొదటి దశపని 1961 నుండి ప్రారంభించి, విజయవాడ నుండి యెర్రుపాలెం రైల్వేస్టేషన్ వరకు గల 25 మైళ్ళు వేయనున్నట్లు, ఒకటవ జనవరి నుండి పని ప్రారంభింపబడనున్నట్లు అధికారరీత్యా తెలియవచ్చింది.

విజయవాడ డోర్నకల్ జంక్షన్‌ల మధ్యగల అన్ని రైల్వేస్టేషన్‌లలో గూడ్సుబండ్ల రద్దీని తగ్గించుటకు లైను వేయు ఏర్పాటు... సాగుచున్నది. ఇదిగాక ప్రతిస్టేషన్‌లో కాలిన్ టోకెన్, ఆటోమాటిక్ ఇంటర్ లాకింగు సిగ్నల్ పద్ధతి అమర్చుచున్నారు. దీనివలన స్టేషన్‌లో ఇరువైపులనుండి ఒకేసారి రైలుబండ్లను తీసుకొనుటకు, బయలుదేరుటకు అవకాశం ఏర్పడి రైలుబండ్ల క్రాసింగులో కాలహరణ నివారించడం జరుగుతుంది.

కె. కె. శ్రీమతి ఎస్. ప్రియంవదాంబ

సామర్లకోట, నవంబరు 29 :—

శ్రీ సరస్వతీపవర్ ప్రెస్ విశాఖపట్నం ప్రొప్రయిటరు అయిన శ్రీ రాజావాసిరెడ్డి వెంకటసత్యనారాయణ ప్రసాద్ బహద్దూర్‌గారి జ్యేష్ఠపుత్రికయును, శ్రీ ఎస్. ఆర్. వై. రామలింగ ప్రసాద్‌గారి భార్యయును అయిన శ్రీమతి ప్రియంవదాంబగారు, వయసు 28 సం.లు, కొద్ది రోజులు సుస్తీగా ఉండి ఈనెల 24వ తేదీన కాలధర్మము పొందిరి. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు.

లోహపరిశ్రమల నిపుణుల ఆవశ్యకత

భారతీయ లోహపరిశ్రమ శిక్షణ కేంద్రం అధ్యక్షుని సూచన

భిలాయ్, డిసెంబరు 2 :—

దేశంలో వివిధ పరిశ్రమల నిర్వహణకు లోహపరిశ్రమ నిపుణులు చాలమంది అవసరమని భారతీయ లోహపరిశ్రమ శిక్షణకేంద్రం అధ్యక్షుడు శ్రీ జి. కె. బగెలె యిక్కడ నిన్న ప్రకటించారు. లోహ పరిశ్రమ శిక్షణ సంస్థ 14 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ పంచవర్ష ప్రణాళికలను జయప్రదంగా అమలుజరపడానికి వీలుగా వివిధప్రాంతాలలో లోహపరిశ్రమ నిపుణులను తయారుచేయుటకు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశంలో 200 మంది ఇంజనీర్లు పాల్గొన్నారు. దేశంనలుమూలలనుంచి వచ్చినవారు వీరిలో ఉన్నారు. భిలాయ్ ఉక్కు కర్మాగారం జనరల్ మేనేజర్ శ్రీ యన్. సి. శ్రీ వాత్సవ ప్రారంభంలో స్వాగతం చెప్పుతూ ప్రసంగించారు.

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిసెంబరు 2 :—

కాటన్ ఆర్డినరీ—	రు. 141.0
ఇండియన్ ఐరన్—	రు. 23.6
వెండి పుష్య)—	రు. 198.3
బంగారం (పుష్య)	రు. 115 8
వేరుశెనగ (ఫిబ్రవరి)	209.0
ఆముదాలు (మే)	179.1
పత్తి జరిల్లా (ఏప్రిల్)	589.7
లిన్	రు. 33.7

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిసెంబరు 2:—

వేరుశనగపప్పు 240 x 6కిలో గ్రాములు కాం	
నువ్వులు	195 00 నుంచి 200.0
వేరుశెనగ నూనె 226.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లంగారెడ్డి	415.0
తిరువత్తూరు ఆముదాలు	335.0
16.5 కిలో గ్రాముల తవ్వా కీలక్	
	ఎం. జి. 48 2
రాజా ఆరోన్	47 2
వేరుశనగకాకు	27 5

మద్రాసు బులియన్ మార్కెట్

సవరన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.5
న్.ఎం.బంగారంరెడి 10 గ్రాములు	117.2
మూసాబంగారంరెడి 10 గ్రాములు	115.2
వెండికడ్డీ రెడి (1 కిలోగ్రాము)	198.7
,, చిల్లర (10 గ్రాములు)	2.0

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 2:—

మధ్యాహ్నం 2 గంటకు

బంగారం మూసా	134.50
సావరిన్	91.00
వెండి 100 తు.	222 00
వెండి 1 తు	2.25

విజయవాడ మార్కెట్ ధరలు

(మాగాణి) పెసలు బస్తా)		46—00
(మెట్ట) పెసలు		45—00
నల్లపెసలు పీలాలు	45.00	46—00
మినుములు		48—00
కందులు		42—00



Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR.
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య
ANDHRA PRABHA, VIJAYAWADA
సంపుటి: 25 సంచిక: 334 ★ విజయవాడ 4-12-1960 ఆదివారం ★ 10 పేజీలు వెల: 13 నయాపైసలు

మీ అందం, ఆనందం ఇనుమడింపచేయు అన్ని రకములయిన వస్త్రములకు
మాజేటి రామమోహనరావు,
వస్త్ర వ్యాపారులు, మెయిన్ బజారు,
ఫోన్: 322. విజయవాడ-1.

గ్రహాలపైజీవరాసులుకలవా?

సోవియట్ శాస్త్రజ్ఞులు ... గ్రహాలపై కూడా జరుగబోతున్నదని సోవియట్ సూక్ష్మక్రిమి శాస్త్రజ్ఞుడు ఎ. ఇమ్‌షెనెత్‌స్కి 'ప్రావ్దా' పత్రికలో వ్రాశారు. రోదసిలోనూ, ఇతర గ్రహాలలోనూ, ముఖ్యంగా చంద్ర, అంగారక గ్రహాలలోనూ సూక్ష్మక్రిమి ఉన్నదీ లేనిదీ యిప్పుడు నిర్ధారణచేయబోతున్నారు. ఈ నాడు మందులూ, పెన్సిలిన్లు, ఎరువులకు బదులుగా ఉపయోగించే పదార్థాలు తయారుచేయడానికీ, చీడలనూ, కీటకాలనూ చంపడానికి ఉపయోగిస్తున్నాము.

కమతాల బిల్లుపై త్వరలోనే రాష్ట్రంతో ప్లానింగ్‌కమిషన్ చర్చలు

బిల్లులోని కొన్ని అంశాలు సవరించే ఉద్దేశంతో జరగనున్నవని అధికారప్రతినిధి ప్రకటన

—:x:—

బినామీ బదిలీలు బిల్లు ప్రకటించిన నాటి నుంచి చెల్లరాదని ప్రణాళికా సంఘం అభిప్రాయం

—:x:—

తెలంగాణాలోని బినామీ బదిలీల విషయంలో కూడా భిన్నాభిప్రాయం కలదని వివరణ

ఢిల్లీ, డిశెంబర్ 3:— ప్రెసిడెంట్ ఆమోదంకోసం వేచిఉన్న రాష్ట్రీ భూసంస్కరణల శాసనంలోని కొన్ని అంశాలను సవరించటంకోసం చర్చలు జరిపేనిమిత్తం ప్లానింగ్ కమీషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులను త్వరలో ఢిల్లీకి ఆహ్వానించబోతున్నది.

ఈ బిల్లుకు ప్రెసిడెంట్ ఆమోదముద్ర వేయటానికి అంగీకరించవలెనో లేదో ఇది జరిగిన తరువాతనే ప్లానింగ్ కమీషన్ తుది నిర్ణయం తీసికొనగలదని తెలిసింది.

ఈశాసనంపై ప్రెసిడెంట్ ఇంతవరకూ ఎలాంటి నిర్ణయం తీసికొన లేదనీ, బిల్లుకు ఆమోదం నిలిపివేయటం కూడ జరగలేదనీ ఇక్కడ అధికార వర్గాలవారు స్పష్టం చేశారు.

రాష్ట్రాలలోని భూసంస్కరణలకు సంబంధించిన శాసనాలను ప్రెసిడెంట్ ఆమోదానికి పంపేముందు హోంశాఖ వాటిని ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖకు, ప్లానింగ్ కమిషన్‌కుపంపి వాటి అభిప్రాయాలను కనుగొనటం మామూలుగా జరుగుతుంటుంది.

ఈ శాసనం అమలులోనికి వచ్చే తేదీ వరకు ఈ బిల్లు భూకమతాల బినామీ బదిలీలను రద్దు చేయటంలేదు కనుక ప్లానింగ్ కమీషన్‌కు ఇది అభ్యంతర కరంగా ఉన్నది. బిల్లు ప్రకటనఅయిన తరువాత జరిగిన బినామీ బదిలీలన్నీ చెల్లరాదని ప్లానింగ్‌కమీషన్ అభిప్రాయపడుతున్నది. మిగిలిన రాష్ట్రాల భూసంస్కరణల శాసనాలలో ఈ విబంధన ఇలాగే ఉన్నదని కూడ ఈ సందర్భంలో పేర్కొన బడుతున్నది.

ఈ బినామీ బదిలీలరద్దు విషయంలోతెలంగాణాకు సంబంధించి ఈ గడువు అధికమనీ,దీనిని ఇంకా ముందుకు పొడిగించాలనీ ప్లానింగ్ కమీషన్ భావిస్తున్నది. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో భూసంస్కరణల శాసనం 1954 లోనే జరిగినది కనుక ఈబినామీ బదిలీలరద్దుకు ఇంత ఎక్కువ కాలపరిమితి పెట్టరాదని ప్లానింగు కమిషన్ అభిప్రాయపుట. అందు చేత అప్పటి నుంచి జరిగిన బినామీ బదిలీలనున్నప్పు తపుబిల్లు ప్రకటించేటంత వరకూ లేక అమలు పరచే టంత వరకూ చెల్లేటట్లు చేయటంతప్ప దని ప్లానింగ్ కమీషన్ అభిప్రాయ పడుతున్నది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అబూ యూసఫ్

పోటీలేకుండా శాసన మండలికి ఎన్నిక

హైదరాబాద్, డిశెంబరు 3:— అసెంబ్లీ నియోజకవర్గం నుండి రాష్ట్రీ శాసనమండలికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అబూ యూసఫ్ ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు.

ఈ ఖాళీస్థలానికి నామినేషన్ దాఖలుచేసిన రెండవ అభ్యర్థి శ్రీ పి. సూర్యచంద్రరావు నేడు తమ నామినేషన్ను ఉపసంహరించుకున్నారు నామినేషను ఉపసంహరణకు నేడే ఆఖరురోజు.

లావోస్‌యుద్ధప్రజ్వలన

వియాంటియేన్, డిశంబరు 3— లావోస్ రాజధాని వియాంటియేన్‌కు తూర్పున 150మైళ్ల దూరంలో పెరాఘాట్ దళ నాయకుడు కెప్టెన్ కాంగలీ బలాలకు, జనరల్ ఫూమీ నోసన్ బలాలకు మధ్య పైకడిక్ ప్రాంతంలో పోర్లు జరుగుతున్నట్లు నేడు తెలియవచ్చింది.

(బ్రస్సెల్స్, డిసెంబర్ 2:— యూరోప్‌లోని తమ బ్యాంకులను, యితర సంస్థలను యునై టెడ్ అరబ్ రిపబ్లిక్‌జాతీయం చెయ్యడానికి వెంబడినే ఈచర్యపట్ల యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు తీవ్రమైన అక్షేపణను అందజేసి, సంప్రదింపులకు తిరిగి రావలసినదిగా బెల్జియం ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ జాతీయం చేసిన బెల్జియం సంస్థల విలువ రెండుకోట్ల అమెరికన్ డాలర్లు వుండగలదట.

పాకిస్తాన్ క్రికెట్ జట్టుతో మహారాష్ట్ర గవర్నరు శ్రీప్రకాశ

రాష్ట్రపతి ప్రసాద్ 76 వ జన్మదినోత్సవం

—:x:—

నెహ్రూ, రాధాకృష్ణన్‌ప్రభృతుల శుభాకాంక్షలు

ఢిల్లీ, డిసెంబరు 3:— రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు 76 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు. ప్రధాని నెహ్రూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు. పార్లమెంటు సభ్యులు. తదితర పెద్దలు నేటి ఉదయం రాష్ట్రపతి భవనానికి వెళ్లి డాక్టర్ ప్రసాద్‌కు తమ శుభాకాంక్షలను అందజేశారు.

రాజధాని నగరంలోని ప్రముఖులు, విద్యార్థులు, వివిధ సంస్థల ప్రతినిధులు రాష్ట్రపతిని మొఘల్ గార్డెన్స్‌లో సందర్శించారు. పుష్పమాలలను సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి జన్మదినోత్సవం సందర్భంగా అధికార పూర్వక ఉత్సవాలను చేటినీ రాష్ట్రపతి కోరి కన్నై జరపడంలేదు.

ఉదయం మామూలుగా భగవద్గీతతో కొన్ని శ్లోకాలను పఠించారు. గాంధి మహాత్ముని జీవిత చరిత్రతో ఒక అధ్యాయాన్ని చదివారు. బదరీనాథ్ దేవాలయ ప్రధానార్చకుడు స్వామి బాలానంద్, వారి ముగ్గురు పిల్లలు చేసిన ప్రార్థనలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఖాదీతో తయారు చేసిన కుసుమాంతో స్వామిని పూజించారు.

ఆతరువాత రాష్ట్రపతిని వారిసిబ్బంది సందర్శించారు.



లుముంబాకు ఉరిశిక్ష తప్పదా?

సమితి వర్గాల ఆందోళన

ఐక్యరాజ్య సమితి కార్యాలయం, న్యూయార్క్, డిసెంబరు 3— సమితిలోని ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా సహా పెక్కుమంది ఆఫ్రేషియన్ రాజ్యాల ప్రతినిధులు సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌ను కలుసుకొని కాంగో తొలి ప్రధానికి ఉరిశిక్ష విధించడానికి జరిగే ఏ ప్రయత్నాన్ని అయినా వారించవలసిందని కోరారు.

గత 48 గంటలలోను కాంగోలో సంభవించిన పరిణామాలపట్ల ఆందోళన వెలిబుచ్చారనీ, తిరిగి కొత్తగా పోర్పన్యాలు ప్రజ్వలించి రక్తపాతం సంభవించకుండా వారించడానికి తన చేతనైనదంతా చెయ్యవలసినదని వీరు శ్రీ హామర్ షెల్డ్‌ను కోరారు.

ఇండియాతోపాటు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, గినియా, ఘనా, మొరాకో, ఇండోనీషియా, కామెరూన్, లైబీరియాల ప్రతినిధులు శ్రీ హామర్‌షెల్డ్‌ను కలుసుకొన్నారని ఆయన కార్యాలయం ప్రకటించింది.

శ్రీ హామర్‌షెల్డ్ వెన్వెంటనే ప్రెసిడెంట్ కసావుబూకు తంతినిచ్చారని తెలుస్తున్నది.

పార్లమెంటు సభ్యత్వాన్ని పురస్కరించుకొని శ్రీ లుముంబాపై ఎట్టి కార్యక్రమం జరపరాదనే యింతవరకు సమితి అభిప్రాయపడుతూ వచ్చినందున ఆయన కేదైనా కీడు మూడినపక్షంలో కాంగోలో అంతర్యుద్ధం ప్రజ్వరిలడమేగాక అంతర్జాతీయంగా అతి విషమపరిణామాలు ఏర్పడగలవని లాబీవర్గాలవారు అన్నారు.

కర్నల్ మొబుటూ తొందరపాటు చర్య కాంగోలో సమితి కర్తవ్య నిర్వహణకేగాక దాని

(మిగతా 8 వ కాలంలో)

థిస్విల్లీలో పాట్రిస్ లుముంబా నిర్బంధం

—:x:—

విచారణవిషయం అప్పుడే మాట్లాడ తగదు: కర్నల్ మొబుటూ ప్రకటన

లియోపాల్డ్‌విల్లీ, డిశెంబరు 3:— పదవీభ్రష్టుడైన కాంగోప్రధాని పాట్రిస్ లుముంబాను సైనికుల కాపలాలో థిస్విల్లీలోని ఒక నూతన నిర్బంధకేంద్రానికి మార్చినట్లు ఈ ఉదయం ఇక్కడ ప్రకటించబడింది. థిస్విల్లీ. లియోపాల్డ్‌విల్లీకి 150 కిలోమీటర్ల దూరాన వున్నది.

ఈ వారంలో ఇంతకుపూర్వం "తప్పించుకుపోయిన" శ్రీ లుముంబాను కాంగోలీస్ సేనాని కర్నల్ మొబుటూ సైనికులు కాస్సై రాష్ట్రంలోని పోర్ట్ ఫ్రాంక్వీ వద్ద పట్టుకుని నిన్నను లియోపాల్డ్‌విల్లీకి విమానంలో తిప్పి తీసుకు వచ్చారు.

థిస్విల్లీలోని "హార్డీ" సైనిక శిబిరానికి ఆయనను గత రాత్రి మార్చారు. ఆయనకు కాపుదలగా వెళ్లినవాటిలో చాలా సాయుధ శకటాలు, బాగా ఆయుధ సన్నద్ధులైన కాంగోలీస్ సైనికులు వున్నారు.

కర్నల్ మొబుటూ ప్రకటన

కర్నల్ మొబుటూ ఇవాళ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, స్టాన్‌విల్లీలోని లుముంబా అనుయాయులు తాము ఇంతకుపూర్వం అరెస్టుచేసిన కాంగోలీస్ పార్లమెంటు సభ్యులను విముక్తి చేయడం జరిగేవరకు లుముంబాకు "న్యాయశాస్త్ర సంబంధమైన హామీలు" ఇవ్వలేమని అందువల్ల విచారణను గురించి అప్పుడే మాట్లాడ తగదనీ అన్నారు.

శ్రీ లుముంబాను అరెస్టు చేసినప్పుడే వ నలుగురిని కూడా అరెస్టు చేశారు.

ఆ నలుగురు వీరు: శ్రీ లుముంబా ప్రథమ భార్య, లుముంబా మంత్రివర్గంలో దేశీయాంగ మంత్రి జార్జెస్ గ్రెన్‌ఫెల్, ఒక ప్రతినిధిసభ్యుడు, ఒక సెనెటర్.

లుముంబా రెండవ భార్య లియోపాల్డ్‌విల్లీ నుంచి కాంగో నదిలో ఒక పడవలో బయలుదేరి స్టాన్‌విల్లీకి వెళ్లిందని కర్నల్ మొబుటూ తెలిపారు. ఆమెను అన్వేషించ వలసిందని కాంగో సైనికులకు ఉత్తర్వు లివ్వబడినట్లు ఇంతకు పూర్వం ప్రకటన వెలువడింది.

ఇది ఇలా వుండగా, లుముంబా మంత్రివర్గంలో సాంస్కృతిక, సమాచార శాఖా మంత్రి పనిచేసిన ఆనిసెట్ కషమురా జాడ ఇప్పటికీ తెలియకుండా వున్నదని కర్నల్ మొబుటూ వెల్లడించారు.

స్టాన్లీవిల్లీలో గత కొన్నిరోజులుగా మిత్రరాజ్యసమితి సైనికులపైన, యితర యూరోపియనులపైన కాంగోలీస్ 'జండార్మెరీ' చేస్తున్న హింసాకాండ దారుణమైనదని మిత్రరాజ్యసమితి ఆధికారులు నేడు ప్రకటించారు.

100 మంది యూరోపియనులు అరెస్టు చేశారనీ, పెక్కుమందిని కొట్టారని 70 మందిని గారి, నీరు,ఆహారం కరువైన ఒక చిన్న గదిలో ఏడుగంటలుపాటు నిర్బంధించారనీ, ఇంకా ఏ గురు యూరోపియనులు నిర్బంధంలో వున్నారని ఘనా సైనికోద్యోగి శ్రీ బొగెడియర్ ఓటో వం నివేదిక తెలుపుతూవుంది.

(6 వ కాలం తరువాయి)

మునుగడకే ప్రమాదాన్ని తెచ్చిపెట్టగలదని వర్గాలవారు అన్నారు.

విచారణ చేసిన తర్వాతగాని, చెయ్యకుండగాని శ్రీ లుముంబాకు మరణ దండన విధించబడగలదని యిక్కడకు వార్తలు వచ్చాయి.

శ్రీ లుముంబా క్షేమానికి సమితి సైనికాధికారులు తీసుకొన్న చర్యలను శ్రీ హామర్ షెల్డ్ సమగ్రంగా వివరించాలని సోవియట్ యూనియన్ కోరింది.

మైసూరు కాంగ్రెసు వివాదం

కాంగ్రెసు అధ్యక్షునితో శ్రీ నిజలింగప్ప చర్చలు

న్యూఢిల్లీ, డిశంబరు 3:— మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. నిజలింగప్ప నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. సంజీవరెడ్డిని కలుసుకుని శ్రీజెట్టిస్థానే కొత్తముఖ్యమంత్రి నియమింపబడా లనే ప్రదేశ్ కాంగ్రెసు ప్రతిపాదనదృష్ట్యా మైసూరు కాంగ్రెసు వివాదాన్ని గూర్చి చర్చించారు.

మైసూరు వివాదంలో మధ్యవర్తిత్వంవహించవలసినదిగా పార్లమెంటరీ బోర్డుచే ఆదేశించబడిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి రేపు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జెట్టీతో చర్చలు జరుపుతారు.

శ్రీ నిజలింగప్ప, శ్రీ జెట్టి తాము భారత రాజధానిలో వుండే రెండు రోజులలో ప్రధాన మంత్రి నెహ్రూను, హోం మంత్రి పంత్‌ను కూడా కలుసుకో గలరని భావించబడుతోంది.

అమెరికా కొత్త ప్రెసిడెంట్ కెన్నెడీ

పామ్‌బీచ్, ఫ్లారిడా, డిసెంబర్ 2:— అమెరికా కొత్త ప్రెసిడెంట్ శ్రీ జాన్ ఎఫ్. కెన్నెడీ, ఆయన కుమార్తె కెరోలైన్ నిన్న సాయంకాలం వాషింగ్టన్ నుంచి తమ కుటుంబ విమానం 'కెరోలైన్'లో వారంరోజులపాటు విశ్రాంతికి పామ్‌బీచ్‌కి నిన్న సాయంకాలం చేరుకొన్నారు.

మార్గ మధ్యంలోనే రోదసీ నౌక విధ్వంసం

—:x:—

మాస్కో రేడియో ప్రకటన: రాకెట్‌వాహనం మాత్రంయథారీతినిభూప్రదక్షిణంచేస్తున్నదట

లండన్, డిశంబర్ 3:— భూమిమీద నిర్దేశిత ప్రాంతంలో దిగిపోవడానికి వీలుగా మూడవ రోదసీనౌకకు ఆదేశాలు పంపడం జరిగిందనీ, కాని వాతావరణం దట్టపుపొరలలో ప్రవేశించిన అనంతరం అవి ధ్వంసం చేయబడిందనీ మాస్కో రేడియో గతరాత్రి ప్రకటించింది.

అయిదున్నర టన్నుల బరువుగల మూడవ రోదసీ నౌకను గురువారం నాడు రష్యన్ శాస్త్రజ్ఞులు ప్రయోగించారు. ఈ రోదసీనౌకలోని రెండు కుక్కలు పరిభ్రమణవేగాన్ని తట్టుకుని ఆరోగ్యంగాఉన్నట్లు నిన్ననే టాస్ ప్రకటించింది.

మాస్కో గ్రహవేధశాల డైరెక్టర్ విక్టర్ బజికిన్ నిన్నసాయంత్రం 3—30 గంటలకు (భారత కాలమానం), మాట్లాడుతూ, మూడవ రోదసీ నౌకనుండి సంకేతాలు వినిపించటంలేదనీ, బహుశః ఏదో జరిగి వుండవచ్చుననీ అన్నారు.

రోదసీనౌకను పరిభ్రమణ కక్ష్యలో ప్రవేశపెట్టిన రాకెట్‌వాహనంమాత్రం యథాప్రకారంగా భూమిచుట్టూ ప్రదక్షిణం చేస్తూ ఉన్నదని మాస్కో రేడియో వెల్లడిచేసింది.

పారిస్‌దగ్గర మ్యూడన్ అబ్జర్వేటరీ శాస్త్రజ్ఞులు సాయంత్రం 5—10 గంటలనుండి (భారతకాలమానం), రోదసీనౌకనుంచి సంకేతాలు వినిపించలేదనీ, బహుశా రష్యనులు భూమిమీదకు దానిని రప్పించి ఉండవచ్చునని అన్నారు.

బాబూజీ

"ఇక వయస్సు దాచుకోనవసరం లేదు — టెంపరరీ గుమాస్తాలకు కూడా పెన్షన్ ఇస్తారు."

ఆగ్రాకు జపాన్ యువరాజు రాక

ఆగ్రా, డిసెంబరు 3:— జపాన్ యువరాజు అకిహిటో సతీసమేతంగా నేడిక్కడకు ఢిల్లీనుండి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద వారికి డివిజనల్ కమీషనర్, తదితర ఉన్నతోద్యోగులు స్వాగత మిచ్చారు. న్యూఢిల్లీలో విమానాశ్రయం వద్ద వారికి ప్రెసిడెంట్ ప్రసాద్, ప్రధాని నెహ్రూ ప్రభృతులు వీడ్కో లిచ్చారు.

జపాన్ యువరాజు ఆయన సతీమణి ఆగ్రాలో రెండురోజులు ఉంటారు.

తృతీయ ప్రణాళికలో వైద్య పరిశోధనలు

—:x:—

రు. 4.50 కోట్లు ప్రత్యేకించినట్లు కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. కర్మార్కర్ ప్రకటన

హైదరాబాద్, డిశంబరు 3:— తృతీయప్రణాళికలో దేశంమొత్తంమీద వైద్య పరిశోధనకై 450 లక్షల రూపాయలు ప్రత్యేకించబడినట్లు కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేటి సాయంత్రం యిక్కడ తెలియజేశారు.

భారతీయ వైద్య పరిశోధక మండలికిచెందిన వివిధ సలహాసంఘాల వార్షిక సమావేశాలను ఇక్కడ జ్యూబిలీహాలులో ప్రారంభిస్తూ ఆయన పై విషయం తెలియ జేశారు. రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

కొన్ని జాతీయ సమస్యలపై వైద్య పరిశోధనలను సాగించడానికి ఆయా ప్రాంతీయ వ్యాధుల వివరాల పట్టికతోపాటు జాతీయ వ్యాధుల వివరాల పట్టికను కూడా ఏర్పాటు చేయడానికి దేశంలోని కొన్ని ముఖ్యమైన వైద్య కళాశాలలలో పరిశోధన విభాగాలను ఏర్పాటు చేయడానికి యీ 450 లక్షల రూపాయలు సరిపోతుందని శ్రీ కర్మార్కర్ అభిప్రాయం ప్రకటించారు.

గత కొద్ది సంవత్సరాలలో వైద్య పరిశోధనా రంగంలో మంచి అభివృద్ధి దేశం సాధించిందనీ, దేశంలోని కొత్త గొప్ప వైద్య శాస్త్రప్రవీణులు ఉద్యోగ విరమణ గావించగానే వారిని వెంటనే ఆహ్వానించి తీసుకొని పోవడానికి ఘానా, ప్రపంచ ఆరోగ్య సంఘంతో సహా అనేక ప్రపంచ సంస్థలు ఎదురు చూస్తున్నాయనీ ఆయన తెలియ జేశారు.

అణ్వస్త్ర రహిత మండలంగా ఆఫ్రికా

ప్రతిపాదనను ఇండియా బలపరుస్తుందని శ్రీ మీనన్ ప్రకటన

న్యూయార్క్, డిశంబరు 3.— మిత్రరాజ్యసమితితో భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్,న్యూఢిల్లీ నుంచి నేడు తిరిగి ఇక్కడకు వచ్చారు

తన ప్రతినిధి వర్గ నాయకుడుగా తాను అనుసరించే కార్యక్రమాన్ని గూర్చి పత్రికా విలేఖరులకు తెలియ జేసేందుకు శ్రీ మీనన్ నిరాకరించారు.

ఆఫ్రికాను అణ్వస్త్రరహిత మండలంగాచేసే ప్రతిపాదన ఆవిధమైన ఇతర ప్రతిపాదనల పట్ల భారత దేశం ఎల్లప్పుడు తన ఆమోదాన్ని వెల్లడిస్తూనేవున్నదని శ్రీ మీనన్ పత్రికా విలేఖరులడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ తెలియ జేశారు. "అమెరికానుంచి అణ్వస్త్రావరాలు తొలగించాలని ఎవరైనా ప్రతిపాదిస్తే దానిని కూడామేము బలపరుస్తాము" అనికూడా భారత రక్షణ మంత్రి చిరునవ్వుతో అన్నారు.

తాజా వార్తలు

[4 వ పేజీలో]

ఇండియా నిరసనకు చైనా సమాధానం

—:x:—

ఔషధ మూలికలకోసం మాత్రమే చిన్నదళం సిక్కిం భూభాగంలో ప్రవేశించిందట

న్యూ ఢిల్లీ, డిసెంబరు 3:— గత సెప్టెంబరు 22వ తేదీన సిక్కింభూభాగంపై చైనా సాయుధ దళాలు జరిపిన దాడికి నిరసన తెలియజేస్తూ భారతప్రభుత్వం పంపినలేఖకు చైనాప్రభుత్వం తన సమాధానాన్ని పంపింది.

చైనా ప్రభుత్వం, తన సమాధానంలో, అదేమంత తీవ్ర విషయంకాదనీ, ఒక చిన్నదళం ఔషధమూలికల కోసం సిక్కిం భూభాగంలో ప్రవేశించటం జరిగిందనీ ఆ సంఘటనను చాలా స్వల్పమైనదిగా వివరించిందనీ తెలుస్తున్నది.

భారతప్రభుత్వానికి ఈ సమాధానం సంతృప్తి కలిగించనందున ఈ సంఘటన విషయమై ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
ఉగాది నవలల పోటీ

మొదటి బహుమతి రూ 500/- రెండవ బహుమతి రూ 300/- మూడవ బహుమతి రూ 200/-

నవలలు పావుటావు సైజు 400 పుటలకు మించి వుండరాదు. చరిత్రాత్మక, సాంఘిక, పౌరాణికములకు చెందిన ఏ ఇతివృత్తమైనా ఎన్నుకొనవచ్చును.

నవలలు మాకు ఫిబ్రవరి 28 వ తేదీ నాటికి అందవలెను. అనువాదములు, స్వీకరింపబడవు. బహుమతులందిన నవలలు ఉగాదినుంచి వరుసగా వారపత్రికలో ప్రచురింపబడును.

— ఎడిటర్

వాన్‌గార్డు ఇన్సూ్యరెన్సు కంపెనీ లిమిటెడ్,

11—12 సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు—1.

ఉత్తర ఆర్కాటు, చిత్తూరు జిల్లాలనుంచి మోటార్ ఇన్సూ్యరెన్సు వ్యాపారం క్యాన్వాసుచేసే నిమిత్తం ఏజంట్లుగాను, ఇన్‌స్పెక్టర్లుగాను పని చేయడానికి సమర్థులగల యువకులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వివరములకు: జనరల్ మేనేజరుకు వ్రాయండి.

సంగ్రహ ప్రకటనలు

ప్రింటింగ్ ప్రెస్ అమ్మకమునకు

మంచి కండిషనులోవున్న సింగిల్‌డెమ్మీ సిలండర్ మిషన్, క్రౌన్‌ఫోలియో ప్రెడలు, 24" కటింగ్ మిషన్, తెలుగు, ఇంగ్లీషు, హిందీ, సంస్కృత భాషలలో టైపులు. చేసుకొనుటకు సరిపోవు నన్ని మంచి టైపులలో, ప్రెస్సుకు తగిన జాబు కేసులు, ఫర్నిచర్ వగైరాలతో — ఏ పార్టుకు ఆపార్టు విడివిడిగాకూడా అమ్మబడును.

వివరములకు: బాక్స్ నెంబరు 1046 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—2.

కావలెను

పేరొందిన మా జంపకానాలకు, దుప్పట్లకు కమీషను మీద ఏజంట్లు కావలెను

జాలన్ టెక్స్‌టైల్స్, జాంబాయ్ పోస్టు, వయా, ఖవానీ — ద ఇం

జ్యోతిష్యము

పేలు చేసిన కవరులో 5 ప్రశ్నలను పంపిన ఆకవరును విప్పకనే దేవీ ఉపాసనతో సరియైన జవాబులు పంపబడును. వి. పి. రు. 2. శ్రీ గాయత్రీ మంత్రాలయం, పి. బి. నం. 808. గుంటూరు—2.

కోడెదూడ పోయినది

14 నెలలు వయస్సు, ఆప్పతెలుపు, మెట్టమీద సింగారు మచ్చ, మూపురమువద్ద సుడి, కుడి తొడకు పెండికాడ. ఈనెల 1 వ రాత్రి ఎవరో దొంగిలించారు ఆచూకీ తెల్పిన తగిన బహుమతి.

తోమ్మేపూడి సుబ్రహ్మణ్యం, నైనవరం, అలకాపురం పోస్టు, గన్నవరంతాలూకా, కృష్ణా జిల్లా.

కుటీర పరిశ్రమలు

క్రొత్త కాటేజ్ ఇండస్ట్రీ బుక్‌లో ముడిసరుకుల పొందు సంపత్తి, మెషినరీలు సహా వివిధ లాభసాటి పరిశ్రమల వివరములు కలవు. ధర రు 8—50 పోస్టేజి రు. 1—. వివరములకు.

COTTAGE INDUSTRY (AVE-136)
P.B. No. 1262, Angoori Bagh, Delhi

ప్రకటన

పెద్దాపురం ది మున్సుబువారి కోర్టులో.
ఒ. ఎస్. 75/1960

వాది :— పిఠాపురం మ్యునిసిపాల్టీ.

ప్రతివాది :— దేవత మంగపతీశ్వర చంద్రశేఖరాయణమూర్తి, సా. ప్రస్తుతం హైదరాబాద్

పదరు పైనెంబరు దావా వాయిదా అయ్యు తే. 15—12—60 వ తేదీని కోర్టువారిపిలుపు పుటదయం 11 గంటలకు ప్రతివాది హాజరు కావలెను తెల్పుకోవలెను. లేనియెడల యక్స్ పార్టీగా తీర్మానించబడును.

పావలి కృష్ణారావు, బి. ఏ. బి.ఎల్., వాది తరుపు అడ్వకేటు

టెండర్లు

గోవాడ పంచాయతి

గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా, గోవాడ పంచాయితీ ఏరియాలో గల ఈ దిగువ రోడ్లకు తారు వేయుటకు గాను ది 20—12—1960 మంగళవారము మధ్యాహ్నము 2 గంటల వరకు ఈ దిగువ సంతకము చేసినవారిచేగానీ, వారి అధికారము పొందినవారిచేగానీ సీలువేయబడిన టెండర్లు గోవాడ పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడి ఆదేరోజు సాయంత్రము 2—30 గం. లకు సదరు టెండరుదార్ల ఎదుట టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1 మెయిన్‌బజారు తారు వేయుట:
ఎస్టిమేటు మొత్తం: రూ. 6,300—00
డిపాజిట్టు రు. 315—00
2 గాంధీ బజారు తారువేయుట:
ఎస్టిమేటు మొత్తం: రూ. 2,750—00
ధరావతు రూ. 140—00
3 ఆనందయ్య బజారు తారువేయుట:
ఎస్టిమేటు రూ. 6,650—00
ధరావతు రూ. 335—00

(సం) జి. వి. ఎస్. రామేశ్వరరావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తూనవరం—వెంకటాపురం వాగులపై వంతెనలు

భద్రాచలం, డిశంబరు 1:— "ఈసంవత్సరంపు అభివృద్ధి కార్యక్రమముల నుండి మిగిల్చిన సొమ్ముతో 60—61 సంవత్సరాంతంలోగా తూనవరం— వెంకటాపురం100 మైళ్ళు రోడ్డునందుగల వాగులపై ఒకటిగాని రెండుగాని, వంతెనలు కట్ట నిశ్చయించినాము" (శ్రీ బి. యస్. జయసింహ (జిల్లాకలెక్టరు) ఆంధ్రప్రభ ప్రతినిధితో ముచ్చటించుచూ వెల్లడించిరి

లోగడ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ ప్రాంతములకు వచ్చిన సందర్భములో అప్పటి తూర్పు గోదావరి జిల్లా కలెక్టరునకు మూడు సంవత్సరముల కాలంలో ఈనూరు మైళ్ళు రహదారి యందుగల కొంత వాగులపై వంతెనలు నిర్మించ వలసినదన్న విషయం పాఠకులకు విదితమే.

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర బహుళ పాడ్యమి
1960 డిశంబర్ 4, ఆదివారం
బహుళపాడ్యమి పగలు 11—40 వరకు
పుబ్బ రా. తె 11—20 వరకు
వర్జ్యం లేదు

ఆంధ్రప్రభ

1960 డిశంబరు 4, ఆదివారం

రాష్ట్ర ప్రణాళిక

సవరించి మరల తయారుచేసిన ముసాయిదా ప్రకారం, మన రాష్ట్రపు తృతీయ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి మొత్తం రు. 305 కోట్లు. ఇందులో రు. 200 కోట్లు కేంద్రప్రభుత్వం అందించే సహాయంవల్ల చేకూరగా, తక్కినది రాష్ట్రప్రభుత్వం స్వశక్తిచేత సాధించుకోవలసి ఉన్నది. ఇప్పుడున్న సాధన సంపత్తివల్ల దీనిలో దాదాపు రు.90 కోట్లవరకూ సమకూరే అవకాశం ఉన్నది గనుక, క్రొత్తగా పన్నుల రూపంలోగానీ, అప్పుల రూపంలోగానీ సంపాదించుకోవలసి ఉండేది రు. 15 కోట్లని అంచనా.

ప్రస్తుత పరిస్థితులలో ప్రణాళిక పరిమితిని ఇంతకంటె పెంచడానికి అవకాశంలేదు కనుక, దీనితో తృప్తిపడక తప్పదు. ఉన్న అవకాశంలో రాష్ట్రం సర్వాంగీణంగా అభివృద్ధిచెందేటట్లు ముందు వెనుకలు నిర్ణయించుకొని తగు అభివృద్ధి ప్రణాళికలను పొదుపుతోనూ శ్రద్ధతోనూ నిర్వహించుకోడమే కావలసింది. వృథా వ్యయాలు నివారించుకోగలిగితే, పెట్టుబడులకు ఇబ్బడిగా ఫలితాలు సాధించుకోవచ్చు.

అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో, వెనుకబడి ఉన్న తెలంగాణా, రాయలసీమ, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలవంటి ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపడం సముచితంగా వుంది. తెలంగాణా జనాభా ఆంధ్రప్రదేశ్ మొత్తం జన సంఖ్యలో నూటికి 34 వంతులే అయినా, ప్రణాళిక మొత్తంలో నూటికి 38 వంతులు ఆ ప్రాంతానికి కేటాయించడం ప్రశంసాపాత్రం. ఇట్లే తక్కిన వెనుకబడ్డ ప్రాంతాలుకూడా ప్రత్యేక శ్రద్ధకు పాత్రమైనాయి.

ప్రణాళిక పెట్టుబడి మొత్తంలో దాదాపు సగం పెట్టుబడి వ్యవసాయ కార్యక్రమాలకూ, నీటి పారుదల పథకాలకూ కేటాయించబడ్డది. మనది వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంకనుక, ఇలా చెయ్యడం సముచితమే. నాగార్జునసాగరం వంటి ప్రాజెక్టుల నిర్మాణం మనం ఎంత త్వరితంగా పూర్తి చేసుకుంటే అంత మంచిది. తృతీయ ప్రణాళికలో నాగార్జునసాగరం ప్రాజెక్టుక్రింద ఖర్చుపెట్టేది రు. 45 కోట్లుగా అంచనా వెయ్యబడ్డది. పోచంపాడు ప్రాజెక్టును ఎలాగైనా ప్రారంభించితీరాలన్న సంకల్పంతో దానికొరకు రు. 4 కోట్లు ప్రత్యేకించారు.

ప్రణాళిక పూర్తి అయ్యే నాటికి రాష్ట్రంలో ఆహారోత్పత్తి 24 లక్షల టన్నులు పెరగగలదని అంచనా వెయ్యబడింది. నాగార్జునసాగరం ప్రాజెక్టును మినహాయించి తక్కిన చిన్న, పెద్ద ఇరిగేషను ప్రాజెక్టులవల్ల అదనంగా 5 లక్షల ఎకరాలు సాగులోకి రాగలవని లెక్క వేశారు. సాలీనా ఉత్పత్తి చెరకు 73 లక్షల టన్నులు, ప్రత్తి 35 వేల బేళ్ళు, నూనె గింజలు 4½ లక్షల టన్నులు పెరుగుతుంది.

ప్రణాళికలో తరువాతి ప్రాముఖ్యం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు లభించింది. రాష్ట్రం పారిశ్రామికంగా త్వరితగతిని అభివృద్ధి చెందడానికి ఈ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరగడం అత్యంతావశ్యకమని ఎల్ల రెరిగినదే. ప్రస్తుతం మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వాడకం తలకు 15 యూనిట్లు మాత్రమే. తృతీయ ప్రణాళికలో నిర్వహించబోయే ప్రాజెక్టులవల్ల ఇది 40 యూనిట్లకు పెరగబోతుందంటే సంతోషించనివారుండరు. దీనికితోడు, ప్రయివేటు పారిశ్రామికులకు తగిన ప్రోత్సాహమిచ్చి కావలసిన సహాయసంపత్తు లందిస్తే, రాష్ట్రం త్వరితంగానే పారిశ్రామికంగా అభివృద్ధిచెందకపోదు.

పరిశ్రమాభివృద్ధికి ప్రణాళికలో కేటాయించింది రు. 19¼ కోట్లే నన్నమాట నిజం. కాని, ఇది కేవలం రాష్ట్రప్రభుత్వానికి సంబంధించింది మాత్రమే. కొన్ని పరిశ్రమలను ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వంచేత ఇచట స్థాపింపజేయడంవల్లనేమి, అట్లే ప్రయివేటు పారిశ్రామికులచే క్రొత్తపరిశ్రమలు నెలకొల్పజేయడంవల్లనేమి పారిశ్రామికాభివృద్ధి వింకా హెచ్చుగానే సాధించవచ్చు. రు. 25 కోట్ల పెట్టుబడితో దక్షిణదేశంలో కేంద్రప్రభుత్వం స్థాపింపదలపెట్టిన భారీవిద్యుత్పరికరాల ఫ్యాక్టరీని ఎలాగైనా మనరాష్ట్రానికి దక్కించుకునే ప్రయత్నం గట్టిగా రాష్ట్రప్రభుత్వం చెయ్యవలసి ఉన్నది.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ కథ గందరగోళంగా తయారయింది. తుదకది నిర్మింపబడుతుందో లేదో నన్న అనుమానాలుకూడా కలిగాయి. ప్రయివేటు పెట్టుబడుల తోడ్పాటు ఉన్నా సరే లేకపోయినాసరే, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగించి తీరుతామని మొన్న ముఖ్యమంత్రి హామీ యివ్వడం ముదావహం. ప్రయివేటు పారిశ్రామికుల కవకాశమిస్తే విశాఖపట్టణంలో కూడా మరొక ఎరువుల ఫ్యాక్టరీ వెలిసే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. 'అధికస్య అధికమ్ ఫలమ్.' రెండు ఎరువుల ఫ్యాక్టరీలు మన రాష్ట్రంలో ఏర్పడినందువల్ల ఎరువుల పంపిణీలో చీకటి వ్యాపారం చాలవరకుఅంతరించి, రైతులు సుఖపడేందుకూ, పంటలు పెరిగేందుకూ అవకాశం విశేషంగా ఉంది.

రాజమండ్రి కాగితంమిల్లు మొదలైనవి బాగా విస్తృతి చెందబోతున్న వనేది సంతోషకరమైన వార్త. అయితే, రాష్ట్రంలో మధ్యరకం ఉక్కు కర్మాగార మొకటి వెలయగల సూచనలు తిరిగి అడుగున బడిపోవడం విషాదకరం. ఇక ఇది చతుర్థ ప్రణాళికకు వాయిదా పడవలసినదేనా?

విద్య, ఆరోగ్యం మొదలైన సేవాకార్యక్రమాలు ఈ కేటాయింపుల పోటీలో రు. 55 కోట్లు మాత్రమే సంపాదించుకో గలిగాయి. అయితే, ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల నాటి పరిస్థితితో పోల్చిచూస్తే ఇది కొంతమెరుగే. తృతీయ పంచవర్షప్రణాళిక ఆఖరయ్యే నాటికి 6-11 ఏండ్ల వయస్సుగల బాలురలో నూటికి 95 మంది, బాలికలలో నూటికి 70 మంది నిర్బంధ ప్రాథమికవిద్యా సౌకర్యం పొందబోతున్నారు.

శుభాకాంక్షలు

76 వసంతాలను గడిపి, నేటితో 77 వ వసంతంలో అడుగిడుతున్న భారతాధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాదుకు మనఃపూర్వకమైన మా అభినందనలను అందజేస్తున్నాము.

ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ, అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూర్య చంద్రులతో పోల్చదగిన వారు. ఈ మహాపురుష లిరువురూ కేంద్ర ప్రభుత్వంలో రెండు ప్రధాన పదవుల నాక్రమించడం భారత జాతి తపఃఫలం.

విశేషించి, బాబు రాజేంద్రప్రసాద్ రాజర్షి సత్తముడు. గాంధిమహాత్ముని అహింసాతత్వాన్ని అణుఅణువునా జీర్ణించుకొన్నవాడు. నిరాడంబరతకు నిదర్శనమైనవాడు. 'సత్యంవద, ధర్మంచర' న్యాయాన్ని మనోవాక్కాయాల పాలించేవాడు. అజాతశత్రువు. బహుభాషా విశారదుడు.

అన్నిటినీ మించి, భారత సంస్కృతికి నిక్కమైన ప్రతినిధి. చిరకాల మిట్టి మహనీయుని నాయకత్వాన్ని పొందగల్గి వుండడం ముమ్మాటికీ భారత ప్రజల భాగ్యవిశేషమే.

"కాశ్మీర్ ప్రభుత్వంలో మార్పులు ఉండవు"

ప్రధాని ఘులాంమహమ్మద్ ప్రకటన

శ్రీనగర్, డిసెంబరు 3:— కాశ్మీర్ పాలకపక్షమైన జాతీయ మహాసభ' ప్రతిపక్షపార్టీ అయిన డెమాక్రటిక్ నేషనల్ కాన్ఫరెన్సులు రెండూ విలీనమయినప్పటికీ, ప్రభుత్వంలో ఎలాంటి మార్పులూ ఉండవని కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాంమహమ్మద్ నిన్న ప్రకటించారు.

జాతీయ మహాసభ సభ్యుల, కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, రెండు పార్టీల మధ్య విలీనం గురించి వివరించారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు శ్రీ సాదిక్ కూడా ప్రభుత్వంలో మార్పులు అనవసరమని సలహా యిచ్చారని బక్షీ ఘులాం మహమ్మద్ వెల్లడించేశారు. శ్రీ సాదిక్ బేషరతుగా సహకార మిస్తున్నందుకు ఆయన అభినందించారు.

రెండవ ప్రణాళికలో టెలిఫోన్ల ఏర్పాటు

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 3:— రెండవ పంచవర్ష ప్రణాళికలో నిర్దేశించబడిన 1,80,000 అదనపు టెలిఫోన్ల ఏర్పాటు చేసే పథకం త్వరలో పూర్తికాగలదని కేంద్ర రవాణా శాఖమంత్రి శ్రీ పి. సుబ్బరాయన్ నిన్న పార్లమెంటరీ సంప్రదింపుల సంఘంలో మాట్లాడుతూ అన్నారు. ఆయన గత నాలుగు సంవత్సరాలలోనూ 1,41,000 క్రొత్త టెలిఫోన్లు ఏర్పాటయినవనీ నూరు క్రొత్త ఎక్స్చేంజిలు ప్రారంభంచేశామనీ కూడా చెప్పారు.

మంగోలియాకు ప్రిన్స్ సిహనౌక్ పయనం

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 2— కంబోడియా ప్రభుత్వాధిపతి ప్రిన్స్ సిహనౌక నిన్నరాత్రి మంగోలియా రిపబ్లిక్ సందర్శనకు బయలుదేరి వెళ్ళినట్లు న్యూచైనాన్యూస్ ఏజన్సీ నేడు ప్రకటించింది.

హైదరాబాద్ లేఖ

నదీ జలాల తగాదా ★★★ ప్రాథమిక విద్యా బిల్లు ★★★ ఉన్నితన్ కమిటీ నివేదిక ★★★ నవ్యసాహితీ బహుమతి ప్రదానం ★★★ సాహిత్య సంస్థలోనూ ముఠా రాజకీయాలా? ★★★ నీళ్లు కారుతున్న కౌలుదారీ బిల్లు ★★★ ఎలెక్షన్ కమిటీలో సంరంభం.

రాష్ట్ర శాసనసభ చలికాలపు సమావేశాలు యీవారం నిరాడంబరంగా ప్రారంభం అయాయి. 'రొటీన్'గా వచ్చేకొన్ని ప్రభుత్వపుబిల్లులూ, నిర్బంధ ప్రాథమిక విద్య బిల్లూ, చెరుకు బిల్లూ, మొదలైన సాదాబిల్లులు కొన్ని ప్రవేశపెట్టబడ్డాయి. అన్నట్లు గిడ్డంగుల బిల్లు ఒకటి. ఇవేవీ అసాధారణమైన అసక్తిని చూరగొనలేదు. చర్చలకు లోనుగాలేదు. చెరుకు బిల్లు సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించబడింది. ప్రాథమిక విద్య బిల్లు ప్రాంతీయసంఘానికి పంపించబడింది. నదీజలాల పంపకం విషయమై మనకూ పొరుగు రాష్ట్రాలకూ మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనపై నాలుగురోజుల చర్చ జరిగింది.

నదీజలాల తగాదా

నదీజలాల తగాయిదాను మధ్యవర్తి పరిష్కారానికి వదలి వేయడం యుక్తమని కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ సంజీవరెడ్డి గారు చేసిన ప్రకటన యిక్కడ అన్ని వర్గాల వారినీ ఆశ్చర్యచకితులను చేసింది. ఒక ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు "యీ ప్రెసిడెంటుగారు గమ్మున వూరుకున్నా సరిపోయేదే! యీ ప్రకటన అంతర్యం ఏమైవుంటుందో? యిది శ్రీ అల్లూరి కృషిని యిరుకులో పెడుతుందిగాని యింకేమైనా సత్ఫలితాన్నిస్తుందా? పిడుగుకీ, బియ్యానికీ ఒకే మంత్రం అన్నట్లు! ప్రతిదానికీ మధ్యవర్తి పరిష్కారం అనే మనస్తత్వం ఏర్పడితే యింక ఏ వ్యవహారానికీ న్యాయం జరుగదు. ఏదీ ఒక్క అడుగు ముందుకు పోదు"— అని నిట్టూర్చారు.

నిట్టూర్పారేగాని, అనంతర కర్తవ్యం ఏమిటనేసరికి ఏమీ పాలుపోవడం లేదు. అర్థంపర్థంలేని తెలతెల్లంగా కనబడుతున్న న్యాయాన్ని విస్మరించి, 'మధ్యవర్తి పరిష్కారం' అంటే—అన్ని విషయాలలోను 'ఆంధ్రరాష్ట్రం జాతకమే అంత'అని సరిపెట్టుకోవలసి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులమండి కేంద్రంలో మంత్రివర్గంలోను, ప్రభుత్వంలోను న్యాయమైన నిష్పత్తిలో మన ప్రాతినిధ్యంనుండి భారీ పరిశ్రమల ప్రాతినిధ్యంనుండి, మూడవ ప్రణాళిక కోసం డబ్బు కేటాయింపునుండి ఏ ఒక్క అంశంలో మనకు న్యాయంజరిగింది కనుక? 'జరగదు' అని ముందే అనుకుంటే — కనీసం మనశ్శాంతైనా దక్కుతుంది.

'అరటిపళ్లగెలోత్సాలు అమ్మవారికీ పళ్లెంలోని చెత్తంతా పూజారికీ—' అని చిన్న పిల్లల పాట ఒకటుంది. సరిషి కుటుంబంలో ఆంధ్రులు నోచుకున్నది అంతకంటే ఎక్కువకాదు. పోనీ, మన రాజకీయసంరంభం ఏమైనా తక్కువదా అంటే—కాదు, బ్రహ్మాండమైనది. మూడు అఖిల భారత పార్టీలకు ప్రెసిడెంటులు మన ఆంధ్రులు. కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ సంజీవరెడ్డి గారు, ఆలిండియా స్వతంత్ర పార్టీ ప్రెసిడెంటు శ్రీ ఎన్. జి. రంగా గారు, జనసంఘం ప్రెసిడెంటు శ్రీ అవసరాల రామారావుగారు. అందువల్ల హోదాకు ఏమీ తక్కువ లేదు.

ప్రాథమిక విద్యా బిల్లు

యథాలాపంగా చిన్నచిన్న కుశల ప్రశ్నలు తప్ప, లాబీలలో ఏసమస్య గురించీ అంతగా ఆందోళన వ్యక్తంకాలేదు. సభలోకూడా ఒక్క ప్రాథమికవిద్య బిల్లుపై మినహాయిస్తే తక్కిన బిల్లులపై చర్చలుకూడా అంతంతమాత్రంగానే జరిగాయి. విద్యాబిల్లుపై ప్రసంగించిన వారుకూడా బిల్లులోని అసలులోపాలను వెలికితీసి స్పష్టంచేయలేకపోయారు. కొంతలో కొంత ఆ పని చేసినది ఒక్క శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు మాత్రమే. బిల్లులో 'ప్రాథమిక విద్య' అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం లేదు. ఈ సూత్రం రాజ్యాంగంలోనే నిర్దేశింపబడింది. పదేళ్ల తరువాత కూడా ఎక్కడ వున్నవాళ్లం అక్కడే వున్నాము. ప్రాథమిక విద్య నిర్బంధం చేసే పిల్లల వయస్సెంతో నిర్వచింపబడలేదు. ఈ విధానాన్ని ఏ 'ఏజన్సీ' ద్వారా అమలు జరుపుతారో అదీ బిల్లులో సందిగ్ధంగానే వుంది. బిల్లులోని ముఖ్యాంశాలన్నీ "రూలు మేకింగు బాడీ"కి వదలి వేశారు. కాగా యిప్పుడున్న రూపంలో బిల్లు ప్రయోజనమేమి టనేదే ప్రశ్న. ఆ సందేహాలనే శ్రీ భాట్టం వెలిబుచ్చారు.

ఉన్నితన్ కమిటీ రిపోర్టు

పరిపాలనా సంస్కరణల కమిటీ వారి నివేదిక కూడా యీ వారంలోనే వెలువడింది. ఆ రిపోర్టు కోసం అందరూ వెయ్యికళ్లతో ఎదురు చూశారు. సుమారు 112 పేజీలు ఉన్న ఆ రిపోర్టును శ్రద్ధగా పరిశీలిస్తే కొండను తవ్వి ఎలకను పట్టినంత పనైందిగదా అనే నిరుత్సాహం తప్పకుండా కలుగుతుంది. చౌకగా పదివేల రూపాయల ఖర్చుతో రిపోర్టు తయారైంది గదా అని ప్రభుత్వం సంతృప్తిపడవచ్చుగాని ఆ పదివేల రూపాయలు 'శుద్ధ దండుగే' నని విషయజ్ఞులు బాధపడ్డారు. గుమాస్తాలసంఖ్య తగ్గించి అసిస్టెంటు సెక్రటరీల సంఖ్య పెంచవలసిందని ఒక సూచన. అలాంటివే అనేకసూచనలు. ఈ నివేదికను ప్రభుత్వం ఆమోదించి ఆచరణలో పెడితే ప్రభుత్వ యంత్రాంగం యింకా తామరతంపరగా వృద్ధి చెందుతుంది. ఖర్చు పెరుగుతుంది. పోనీ, అప్పుడైనా పనులు త్వరగా జరిగి యంత్రాంగం చురుగ్గా తిరుగుతుందా అంటే ఏమో అంతా దైవాధీనం. ఈ రిపోర్టు చదివిన తరువాత ఒక్క టనిపిస్తుంది: 'నార్త్‌కోట్ పార్కిన్‌సన్' అనే బుద్ధిమంతుడు ఆ మధ్య కనిపెట్టి ప్రచురించిన 'పార్కిన్‌సన్‌సూత్రాలు' అక్షరాలా సత్యమైనవి. అలా అనంతంగా పెరుగుతూండడం ప్రభుత్వయంత్రాంగం అనేదానిసహజగుణమని ఒకరు చేసే పనికి పదిమందిని నియోగిస్తారని, ఆ పదిమంది యిరవైమంది అవుతారని, ఆ నిష్పత్తిలో సిబ్బంది పెరుగుతుందిగాని దానితో పని నిష్పత్తికి సంబంధం వుండదనీ, పార్కిన్‌సన్ చాలా సంవత్సరాలుకృషి చేసి గణాంక వివరాలు సేకరించి సూత్రీకరించాడు. మన రాష్ట్ర ప్రభుత్వపు ఆఫీసర్లకు కూడా ఆ గ్రంథం సుపరిచితం. సెక్రటేరియట్ లైబ్రరీలో ఆ గ్రంథం వుంది.

కౌలుదారీ బిల్లు

క్రిందటివారం యీ లేఖలో సూచించినట్లుగానే కౌలుదారీ బిల్లు నీరుకారిపోయేటట్లు ఉంది. ఈ సమావేశంలో ఆ బిల్లువచ్చే ఆస్కారంలేదు. అసలు 1961 పూర్తి అయ్యే లోపల యీ కౌలుదారీ చట్టం అనేది ఏదో ఒక రూపంలో వస్తుందా అంటే, అది సందేహాస్పదమే. వేర్వేరుకారణాలవల్ల అన్ని వర్గాలవారు బిల్లు వాయిదాను వాంఛిస్తున్నారు. భూస్వామి వర్గాల కారణాలు వేరు. ప్రస్తుతానికి వాయిదా పడితే—1962లో కొత్తమంత్రివర్గం వచ్చాక చూసుకోవచ్చునని వారి అంచనా. బిల్లును వాంఛించే వర్గాలు కూడా ప్రస్తుతానికి వాయిదా పడడమే శ్రేయస్కరమనే నిర్ణయానికివచ్చేశాయి. అతుకుల బొంతగా ఉండి కౌలుదార్లకు ఏమాత్రమూ ఉపకారం చేయని యీ బిల్లు యీ రూపంలో చట్టంకావడం కంటే— 1962 వరకూ వేచి ఉండడం మేలని వీరిభావన. అనగా ప్రస్తుతానికి విజయం భూస్వామి వర్గాలది. రేపటి సంగతి ఏమో?

కాంగ్రెస్ ఆర్గనైజేషన్ వ్యవహారాలు కూడా ప్రస్తుతానికి స్తబ్దుగా ఉన్నాయి. డిసెంబరు 4వ తారీకున శ్రీ పళ్ళంరాజుగారి ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుందని అందరికీ తెలుసు గనక "ఇంటరెస్ట్" ఎవరికీ లేదు. తరువాత ఏం జరుగుతుందనేది కూడా ఎవరూ ఆలోచించడం లేదు. సర్వత్రా ఒక అలసట ఏర్పడింది. యూనిటీఫ్రంటు యికలేదు అని మంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు యీమధ్య ఒక ప్రకటన చేశారు. అది ఫ్రంటువారికే ఆశ్చర్యం కలిగించింది.

ఎలెక్షన్ కమిటీలో సంరంభం

పోగా—ఎలక్షన్ కమిటీలో మాత్రం సంరంభం గోచరిస్తున్నది. శాసనమండలిలో ఏర్పడిన ఖాళీకి శ్రీ పసల సూర్యచంద్రరావు గారిని అభ్యర్థిగా పి. సి. సి. ఎలక్షన్ కమిటీ నిర్ణయిస్తే, కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆ నిర్ణయాన్ని కాదని శ్రీ ఆబూ యూసఫ్ గారిని నిర్ణయించింది. శ్రీ ఆబూ యూసఫ్ వెనుక 'సిటింగు' మెంబరు. లోగడ జరిగిన ఎన్నికలో ఆయనను తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టింది గానీ, కాంగ్రెస్ సభ్యులే ఓటు యివ్వనందువ ఓడిపోయారు. అందువల్ల తిరిగి ఆయనకు కొక్క అవకాశం యివ్వడం అవసరమని కేంద్రబోర్డు అభిప్రాయపడింది. శ్రీ యూసఫ్, శ్రీ సూర్యచంద్ర రావు గారల కిద్దరికీ అవకాశం యివ్వడం సముచితమేననీ, ఉభయులూ అర్హులే నని—ఐనాయిప్పటి అవకాశాన్నియూసఫ్‌గారికిచ్చి, యింకొకసారెప్పుడైనా శ్రీ పసలవారికి యివ్వవచ్చునని సూచిస్తూ కాంగ్రెస్ సెక్రెటరీ శ్రీ సాదిక్ అలీ ప్రదేశ్‌కమిటీకి విపులమైన ఉత్తరం వ్రాసారు. అవునా—కేంద్రబోర్డు తమ నిర్ణయాన్ని మార్చుకోబోవడంలేదనిస్పష్టం అవుతున్నది. ఐనా— బుధవారంనాడు హుటాహుటిగా శ్రీ పి. వి. జి. రాజుగారూ, శ్రీ పళ్ళంరాజుగారూ బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

ఒక ఎం. ఎల్. సి. అభ్యర్థిత్వం కోసం యిన్ని మంతనాలు, నిర్ణయాలు, పునర్నిర్ణయాలు, రాయబారాలు, చీటికీ మాటికీ దూరబారపు ఢిల్లీ ప్రయాణాలు.

ముందున్నది ముసళ్ళ పండగ అన్నట్లు, '61 డిసెంబరునాటికి యీ అభ్యర్థిత్వపు సంరంభం ఎంత తారాస్థాయిని అందుకుంటుంది! కాని, లోకులకు ఎంత విడ్డూరంగా కనబడుతున్నా, ఎన్నికలు, సీట్లు, అభ్యర్థిత్వాలూ, అవే కాక కాంగ్రెస్‌వారికి ఏకైకలక్ష్యంగా, వాటికోసం తాపత్రయపడడమే ఏకైకకృషిగా పరిణమించింది. విమర్శలు వ్యర్థం, నిట్టూర్పులు దండుగ.

బహుమతి ప్రదానం

క్రిందటి ఆదివారం సాయంత్రం హైదరాబాదులోని సరోజినీదేవి హాలులో ఒక కార్యక్రమం జరిగింది. జరిపించినది నవ్యసాహితీసమితి 1959లో వెలువడిన ఉత్తమ పద్య కావ్యానికీ కథల సంపుటికీ, నాటకానికీ, నవలకూ నవ్యసాహితీ సమితి బహుమతులు యిచ్చింది. ఇచ్చిందంటే ఇతరులచేత యిప్పించడానికి నిమిత్తమాత్రమయినది. 1959 లో శ్రీ బోయి భీమన్న, శ్రీ పోతుకూచి సాంబశివరావు, అధ్యక్ష కార్యదర్శులుగా ఉన్నారు. వారొకపథకం ఆలోచించి, స్థిరపరచారు. పైన చెప్పినట్లు నాలుగు ఉత్తమ గ్రంథాలకు బహుమతులు యిప్పించాలని. ఉత్తమ గ్రంథాలను ఎన్నిక చేసినది నవ్య సాహిత్య సమితి. ఒక్కొక్క గ్రంథానికి బహుమతి నూట పదహారు రూపాయలు. ఆ బహుమతులను సమితిద్వారా యివ్వడానికి శ్రీమతి దువ్వూరి ప్రసన్నకుమారి, డాక్టర్ శ్రీమతి పి. శ్రీదేవి, ఆచార్య మామిడిపూడివెంకట రంగయ్య, శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యంగారలు అంగీకరించి తలొక 116 రూపాయలూ విరాళం యిచ్చారు. మొన్న ఆదివారంనాడు జరిగినది ఆబహుమతి ప్రదానోత్సవం. రాష్ట్ర ప్రభుత్వంలో సెక్రటరీగా ఉన్న శ్రీ ఎల్. ఎన్. గుప్త గారు ఆనాడు అధ్యక్షత వహించారు. శ్రీ బొడ్డపాటి కుటుంబరాయశర్మగారు రచయితలను, వారి గ్రంథాల విశిష్టతను వివరించారు. శ్రీ అబ్బూరి రామకృష్ణారావు గారు బహుమతులు అందించారు. ఉత్తమ రచయితలుగా ఎన్నికైనవారు శ్రీయుతులు సి. నారాయణ రెడ్డి (కవిత), పింగళి నాగేంద్రరావు (నాటకం), కొమ్మూరి వేణుగోపాలరావు రావు (నవల) చక్రవర్తి రంగస్వామి (కథలు), వారిలో పింగళి వారుతప్ప తక్కినముగ్గురూ సభకు వచ్చి బహుమతులు స్వయంగా అందుకున్నారు. విరాళం యిచ్చినవారిలో శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యం, శ్రీమతి పి. శ్రీదేవి మాత్రమే సభకు హాజరైనారు. శ్రీమతి ప్రసన్నకుమారిగారు, ఆచార్య మామిడిపూడి వారు సభకు రాలేదు.

ఆహూతులకు స్వాగతం చెప్తూ, శ్రీ పోతుకూచి సాంబశివరావుగారు అనర్గళంగా ఇంగ్లీషులో ఉపన్యసించారు. కారణం? అధ్యక్షులు గుప్తగారికి తెలుగురాదు కనక — అప్పారు అధ్యక్షులు కూడా ఇంగ్లీషులోనే ఉపన్యసించారు తనకు తెలుగుసాహిత్యంగురించి ఏమీ తెలియదన్నారు. ఐనా తమకు తెలుగుసాహిత్యం అంటే వల్లమాలిన అభిమానం ఉందన్నారు క్రమంగాఇంగ్లీషుభాష ఇండియాలోంచి పోవాలనీ దేశభాషలు వృద్ధిచెందాలని అన్నారు. బహుమతి పొందిన రచయితలను అభినందించారు. అటు తరువాత శ్రీ కుటుంబరాయ శర్మగారు అబ్బూరివారూ, రచయితల తరఫున కృతజ్ఞత చెప్తూ శ్రీ నారాయణరెడ్డి ప్రసంగించారు.

అబ్బూరివారు చెప్పిన నాలుగు వాక్యాలు ఖరారుగాచెప్పారు. ఇంగ్లీషుపోవాలని శ్రీ గుప్తాగారు కుస్తీంతపట్టు దలతమకులేదన్నారు. తనకుఇంగ్లీషు భాష అన్నా మెండైన అభిమానం ఉందన్నారు. శ్రీ నారాయణరెడ్డిగారి ప్రసంగం కూడా ఆకర్షణీయంగా ఉంది. 'కవి సమ్మేళన నిధి' అని ఒకటి ఏర్పాటు చేయాలని శ్రీ రెడ్డిగారు సూచించారు. అదేమిటోమాత్రం అస్మదాదులకు అర్థంకాలేదు.

అనంతరం రెండు వినోద కార్యక్రమాలు జరిగాయి. 'పద్మరాగం' అనే నృత్య నాటిక ఒకటి. 'శాంతి' అనే వచన ఏకాంకిక ఒకటి. లోగడ మేనెలలో జరిగిన అఖిల భారత తెలుగురచయితల సమావేశంలో 'పద్మరాగం' ప్రదర్శింపబడింది. అదే మళ్ళీ 'రిపీట్ పెర్ఫార్మెన్సు'. ఈ నృత్య నాటిక అసలు నారాయణ రెడ్డిగారి "వెన్నెలవాడ"కు బంధీకృతమైన అనుసరణ. వెన్నెలవాడలో కలవలూ, చంద్రుడూ అందులో యిందులో పద్మాలూ, సూర్యుడూ. అంతే తేడా. రెడ్డిగారి కవితలో ఉన్న నిసర్గమాధుర్యం యిందులో కొరవడింది. అభినయించిన కుమారికలలో 'పద్మరాజ' ప్రేమను చిరంజీవి రాణువు వేసిన చిరంజీవికి తప్ప, తక్కినవారి నృత్యంలో ప్రాథమిక పాఠాలకూడా పరిచయం ఉన్నట్లు తోచదు. లేవ్‌రికార్డు చేసిన నేపథ్యగానం అంతంత మాత్రంగా ఉంది. నాటిక ముగిసిన తరవాత రంగస్థలంమీదకు గాయనీ గాయకులనూ, నర్తకబాలలనూ, ఆర్కెస్ట్రా నిర్వహించిన వారినీ, ప్రొడ్యూసర్లనూ, డైరెక్టర్లనూ అమ్మా బాబూ అందరినీ కవిగారు తీసుకువచ్చి వారివారి ప్రశంసలతోసహా ప్రేక్షకులకు పరిచయం చేశారు— చాలా హుషారుగా మధ్యలో తనను కూడా పరిచయం చేసుకుంటూ, "నాపేరు 'ఏసూవా' లెండి. నాటిక వ్రాసింది నేనే" అన్నారు. పదిహేడువేలఅడుగుల తెలుగు సినిమాకు కూడా అంతమంది పర్యవేక్షక, దర్శకత్వక, నటనట బృందం ఉండరేమో ననిపించింది.

'శాంతి' నాటిక ఆకర్షణీయంగా ఉంది. రచనా, నటనా, రెండూ బాగున్నాయి. ప్రేక్షకులు శ్రద్ధగా, ఆసక్తిగా చూశారు.

అఖిలభారత తెలుగురచయితల మహాసభలనంత సమర్థవంతంగా నడిపించిన సంస్థయేనా యీ కార్యక్రమాన్ని నడిపించింది అంటే చూసినవారికి ఆశ్చర్యమే కలిగింది. నేడు కార్యకర్తలు మారిపోయారు. సంస్థలో రకరకాల చీలికలు వచ్చాయి. సంస్థకి యిప్పుడు ప్రెసిడెంటు ఎవరో తెలియదు. సాహిత్య సంస్థలో కూడా ముఠా రాజకీయాలు రావడం శోచనీయం. ఆదివారంనాటి సభకు నగరంలోని ప్రముఖ సాహితీపరు లటుంచి, సంస్థలోని ప్రముఖులు కూడా ఎవరూ హాజరుకాకపోవడం గమనార్హం.

ఇండియాతో దౌత్య సంబంధాలు

దక్షిణకొరియా ప్రయత్నం

సోల్, డిసెంబరు 2 — దక్షిణ కొరియాలోని డాక్టర్ ఎం. ఛాంగ్ ప్రభుత్వం ఇండియాతో దౌత్య సంబంధాలను పెట్టుకొనడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నదని యిక్కడ విదేశాంగశాఖాధికారులు అన్నారు. నాన్ కమ్యూనిస్టు దేశాలతోను, ముఖ్యంగా తటస్థ రాజ్యాలతోను, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికన్ రాజ్యాలతోను సంబంధాలు దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకోడానికి, ఇండియా, యితర తటస్థ రాజ్యాల తోడ్పాటుతో మిత్రరాజ్యసమితి సభ్యత్వం పొందడానికిదక్షిణకొరియన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్రభుత్వోద్యోగులు అన్నారు.

ఆషామాషీ

తోచక తిప్పలు

పనిలేని మంగలి .... అనే సామెత వుంది. అంటే కాలాన్ని ఏదోవిధంగా గడపడానికి ప్రయత్నించడ మని అర్థం. ఆ గడపటంలో ప్రయోజనం ఎంతమాత్రం వుండదు.

కాలం సరిపోవడంలేదని కొంతమంది బాధపడుతుంటే — కాలం గడవడంలేదని కొంతమంది బాధపడుతూ వుంటారు.

"అబ్బబ్బా! ఏమీ తోచందే! ఎంతసేపు చూసినా ప్రొద్దుపోదు. అక్కడికీ రేడియో పెట్టాను. ఒక గంట నిద్రపోయాను. ఒక అరగంట నా ఆవిడతో అక్కరలేని వాగుడంతా వాగాను! అక్కడికీ ప్రొద్దుపోకపోతే ఏం చెయ్యను". అని విసుక్కొంటూ వుంటాడొక వ్యక్తి.

"విలువైనకాలం ఇలా దొర్లిపోతుంటే, ఇక విజ్ఞానం సంపాదించేదెట్లా, పేరు నిలుపుకొనేదెట్లా! రోజుకి 48 గంటలున్నా లేందే ఏం చాలుతుంది" అని వాపోయేవారు కొంద రుంటారు.

తోచక పాచికలు

ఒకసారి నారదుడు శ్రీ విష్ణువు దర్శించాలని వైకుంఠానికి వెడతాడు. . ఆయన వెళ్ళేసరికి, ఆ నీలవర్ణుడు, లక్ష్మీదేవితోకూడి పాచికలాడుతున్నాడు. నారదుడు ఆశ్చర్యపోయి — "మహానుభావా! ఏమిటింత తీరుబడిగా లక్ష్మీదేవితో కాలం గడుపుతున్నారు ? అన్నాడు."

"తోచక పాచికలు నారదమునీంద్రా!" అన్నాడా రమాలోలుడు.

"ఆఁ! తోచక పాచికలా! పంకజాక్షా! ముల్లోకాలు నీ దర్శనంకోసం తహతహలాడుతుంటే, ఒకసారి దర్శన మీయరాదా! జగత్తులో రాక్షసత్వం ప్రబలిపోతోంది — చక్రం చేతబట్టి వారిని సంహరించరాదా ?. . ." అన్నాడు నారదుడు.

"అదంతా తమ్మ్రభమ మునీంద్రా! ఏ యే సమయంలో ఏ యే కార్యాలు నెరవేరాలో అవి అలా నెరవేరుతూనే వుంటాయి.. ఈ లోపల నాకు రవంత తీరిక లభిస్తుంది. . ఆ తీరిక ఈ నారీమణితో గడపడం నా అభీష్టం'' అన్నాడా పురాణపురుషుడు.

కనుక ఎంతపని వున్నవారికైనా, ఎంత కార్యభారం వహించే వారికైనా కొంత తోచనితనం వుంటుంది.

విష్ణుమూర్తి ఆ సమయంలో పాచికలాడుతూ వుంటాడు. అంటే తన చేయుబోయే పనులను సూర్చి పాచికలువేస్తూ వుంటా డన్నమాట.

లేక, సకలచరాచరసృష్టి కోటిని పరిరక్షిస్తూ, కోటానుకోట్ల జీవుల్ని చదరంగంలో పావులలాగా కదిలించే ఆ కళాధురీణునికి, పదరంగమాడుట మొక లెక్కా ?

సంఘంలో డెడ్‌వెయిట్లు

కాని తోచనిస్థితి అంటూ ఒకటి ఏర్పడితే, ఆ సమయంలో ఆలోచనల కెక్కువ అవకాశం ఏర్పడుతుంది. అలా ఆ సమయాన్ని వినియోగించుకోగలిగినవారు, లోకానికి ఉపకారం చెయ్యగలుగుతారు. లేదా పట్టి సోమరిపోతులై, దేశానికి, సంసారానికి 'డెడ్‌వెయిట్లు'లాగా తయారవుతారు.

అసలు కొంచెం 'విశ్రాంతి' అనేది ప్రతిజీవికీ అవసరమే. అందులో ఇది 'రైలు పెట్టాల యుగం', 'గజిబిజి జగత్తు' అయిపోతుంది. చాలామంది ఇవ్వాళ ఎలా తెల్లారుతుందో, రేపు ఆదేరీతిగా తెల్లారుతుంది. ఇవ్వాళ ఎక్కడ వుండగా పొద్దుకూకుతుందో రేపూ అంతే!. . .

సబ్బుమొహంతో సంభాషణ

ఎనిమిది గంటలకల్లా రాత్రిళ్లు భోజనం చెయ్యాలి. తొమ్మిదింటికల్లా నిద్రపోవాలి. ఆరుగంటలకల్లా లేవాలి. ఎనిమిదింటికల్లా స్నానంగులో నిమగ్నులై వుండాలి. ఇదంతా 'ఏమిటంటే ?' — 'అంతకు ఒక ఆర్డర్‌లో నడవాలి. . . లేకపోతే హోదావుండదు. .' అనిచెప్తుతూ వుంటారు.

ఎవడైనా చుట్టం చూడటానికి వెళ్లినా, తల్లిదండ్రులో అస్వస్థములో ఏదైనా ముఖ్యవిషయం ఆలోచించడానికి వెళ్లినా రాత్రి తొమ్మిదిలోపలే. . బడిపిల్లవాడు ఆనందవాచకంలో పాఠం అప్పగించినట్లు అప్పగించాలి. లేదా తెల్లవారిన తర్వాత గడ్డంచేసుకొంటుండగాచెప్పాలి. గడ్డం చేసుకోవడం 'రెగ్యులర్ హేబిట్' అయిపోతుంది — వచ్చినవారితోమాట్లాడటం 'ఇర్రెగ్యులర్ హేబిట్' అయి కూర్చుంటుంది. ఉద్యోగస్తులు 'రెగ్యులర్ హేబిట్సు' కోవకు చెందినవారు. . వారితో వుస్తుంటేసేపు— ఇతరులు 'లూప్‌లైనుమీద బండి నిలిచినట్లు నిలిచి తర్వాత మామూలు పట్టాలెక్కడకురావాలి.

మెదడు గుంటపడేట్లు....

ఇలాటి వారిని చూర్చి చర్చిలు చెప్పిన వాక్యాలు వినండి. . "మార్పు అనేది ఆనందానికి తాళంచెవి వంటిది. తను ధరించిన కోటును మోసేతీ వద్దవేసి బల్లకు రుద్ది చిరుగుపట్టించినట్లుగానే —కొందరు తమబుర్రను ఒకేచోట రుద్ది, గుంటపడేట్టు చేస్తూవుంటారు. కనుక అగాడిలో నుంచి తప్పించే 'హాబీ' ఒకటి ఎంతో అవసరమిలాటి వ్యక్తులకు."—

నిజమే చర్చిల్ చెప్పింది. కాని అంత తీరిక ఎలా సంపాదించడం, కాలక్షేపానికి దిగేటంత స్థిమిత మెక్కడనుంచివస్తుంది ? ఈ ప్రశ్నలు ముందుకు వచ్చి నిలుస్తాయి ?

తను చేస్తున్న పనిలోనుంచి కొంచెం తప్పించుకోగలిగితే — ఆ వ్యక్తికి స్థిమితం దొరకుతుంది అదే లభిస్తుంది. అలా కాకుండా నేను 'బిజీ'గా వున్నాననుకొనే వ్యక్తికి హృదయం కుదించుకొని, కుదించుకొని కుంకుడుకాయలాగా మారిపోతుంది.

ఎక్కడ కదిపితే నురుగు చిందికంట్లో పడుతుందోనని ఎదుటవాళ్లు తప్పుకు తిరుగుతూ వుంటారు. .

స్టాలిన్ పట్టిన బూట్లు

ఈ విస్తృజీవితంలో కొంత మార్పు తేవడమనేది పెద్దల జీవితాల్లో కూడా కనిపిస్తుంది. రష్యానంతా పరిపాలించిన, ప్రపంచ దండయాత్రకు బయలుదేరిన స్టాలిన్ కూడా రాజకీయాల్లోనుంచి తప్పించుకొని, కొంచెంసేపు ఇతర వృత్తిలో దిగేవాడట.

ఆదేమిటో తెలుసా! అర్ధరాత్రి లేచి ఒకమారు మూలగదిలోకి పోయి— అక్కడకూర్చుని బూట్లు కుడుతూ వుండేవాడు. తెల్లారేసరికి చక్కని జోడు తయారు చేసేవాడుట.

కాని ఈ సంగతి బైటికి తెలియనిచ్చేవారు కాదు. అయితే ఇది స్టాలిన్‌కు క్రొత్తగా వచ్చిన హాబీమాత్రం కాదు. అతని తండ్రి జార్జియాలో చెప్పులు కుట్టుకునే జీవించేవాడు. స్టాలిన్ హాబీని దాచివుంచడం — అతని కులవృత్తిని బైటపడుతుందనేమో — అనుకొన్నారు చాలామంది. అరికాదుట. ఆ దేశంలో చెప్పులు కుట్టేవాడంటే మంచి 'గ్రాగుహోరు' అని చెప్పుకోంటూ వుంటారట.

అందువల్ల స్టాలిన్ తన హాబీ బైటపడనియ్యకుండా, అర్ధరాత్రివేళ ఆ పనికి దిగేవాడని వ్రాశారు.

అట్లీ వ్యాసంగం

ఇలాటి హాబీ వల్ల కాలం గడవడం, తన నిత్యజీవిత భారాన్ని మరచిపోవడం మాత్రమేకాక — కొంత లాభదాయకమైన పనిని కూడా పరిణమిస్తూ వుంటుంది.

అట్లీకి 'తోటపని'గా వుండటుమంటే ఎంతో సరదా!. అంతేకాదు ఒకొక్కప్పుడు వ్యాసంగం కూడా చేస్తూవుండేవాడు. ఈ రెండిటివల్ల అతడు కొంతలాభం గడించేవాడు. ఒకొక్కప్పుడు రాజకీయవేత్తల'హాబీలు' వారు నిర్వహిస్తున్న మంత్రిత్వాలకంటె కూడా లాభదాయకంగా వుండొచ్చు.

ట్రూమెన్ గాలం—ఫ్రాంకోవల!

అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రూమెన్‌కు అవకాశం దొరికినప్పుడల్లా గాలం, బుట్టా పెట్టుకొని చేపలు పట్టడానికి పరుగెత్తేవాడట. ఆ కళలో అతని కంటె ఆపేక్ష వుండబట్టే రాజకీయాల్లో కూడా రాణించాడేమో.

ఈ చేపలు పట్టడం అనే వెర్రి ఫ్రాంకోక్కూడా ఎక్కువగావుంది. కాకపోతే ఈయనకు పెద్దపెద్ద సొరచేపల్ని పట్టాలనే సంతోషం ఎక్కువవడంవల్ల — గాలానికి బదులు, వలలు ఖుజాన వేసుకొని పరుగెత్తుతూ వుండేవాడట.

ఈహాబీలు చాలామందిజీవితాల్లో వుంటాయి. అవన్నీ చిత్రవిచిత్రాలుగా వుంటాయి కూడా. వాటని మరోసారి.

—రావూరు

రాష్ట్ర తృతీయ ప్రణాళికలో వ్యవసాయ పథకాలకు రు. 1088 లక్షలు

—: x :—

ఆంధ్రప్రాంతానికి రు. 772.3 లక్షలు, తెలంగాణాకు రు. 315.5 లక్షలు కేటాయింపు

(మన విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 3:—

ఆంధ్ర ప్రాంతంలో 772.30 లక్షల వ్యయంతో 118 వ్యవసాయ పథకాలు, తెలంగాణా ప్రాంతంలో 315.52 లక్షల ఖర్చుతో 104 పథకాలు అమలుజరపడానికి తృతీయప్రణాళికలో ప్రతిపాదనలు కావించబడినవి. ఆంధ్రప్రదేశ్ అంతటా అమలుజరుగనున్న 222 వ్యవసాయ పథకాలకు మొత్తం 1,087.82 లక్షలు ఖర్చు చేయదలిచారు. ఇందులో 188.80 లక్షలు 1961—62 సంవత్సరంలో వినియోగించడానికి ఉద్దేశించబడింది.

ఈ వ్యవసాయ పథకాలను సరఫరా స్కీములు, వాణిజ్య పంటల అభివృద్ధి, వ్యవసాయ పరిశోధన, విద్యా, శిక్షణస్కీములూ, వ్యవసాయ విస్తరణ శిక్షణ స్కీములు, పండ్లు,కూరగాయలనిల్వ, వ్యవసాయ,ఆర్థిక పరిశోధనా వివరాలు, భూమి వినియోగ ప్లానింగు స్కీములు, తదితర స్కీములుగా స్థూలంగా విభజించవచ్చు.

సప్లయి స్కీములు

రెండవ ప్రణాళికాంతానికి, రాష్ట్రంలో ఆహార ఉత్పత్తి 70.64 లక్షల టన్నులు దాకా ఉండగలదని భావించారు. తృతీయ ప్రణాళికలో అదనంగా మరి 24.04 లక్షల టన్నులు పెంచడానికి ఉద్దేశించ బడింది. అంటే మొత్తం 94.68 లక్షల టన్నులు ఉత్పత్తిని సాధించ దలిచారు. అదనపు ఆహార ఉత్పత్తిని కార్యక్రమాలు క్రింద విధంగా విభజించారు:

(1) పెద్ద, మధ్యరకం నీటివనరుల ద్వారా 238.8 వేల టన్నులు, (2) చిన్ననీటివనరుల ద్వారా 445. 6 వేల టన్నులు, (3) భూమి అభివృద్ధి ద్వారా 144.2 వేల టన్నులు, (4) ఎరువులు, రసాయనిక ఎరువుల వాడకంద్వారా 988 వేల టన్నులు, (5) మేలురకం విత్తనాలు ద్వారా 64. 9 వేల టన్నులు (6) సస్యరక్షణ ద్వారా 200 వేల టన్నులు, (7) ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా 322.9 వేల టన్నులు.

రైతులకు అవసరమైన వ్యవసాయ సామగ్రి సరఫరా చేయడంమీదా, వాటిని వారికి సులువుగా అందజేయడానికి తగు ఏర్పాట్లు చేయడంమీదా ఎక్కువ పంట పండించాలన్న ఉద్యమ విజయం ఆధారపడి ఉంటుంది. అందువల్ల, విత్తనాల క్షేత్రాల స్థాపన, విత్తనాల నిల్వచేసే స్టోర్సు నిర్మాణం తృతీయప్రణాళికా కాలంలో ఇతోధికంగా కొనసాగించడానికి ఉద్దేశించబడింది. అందుకుగాను విత్తనాల క్షేత్రాలు స్థాపనకు ప్రతి బ్లాక్‌లో మరిఒక విత్తనాల స్టోర్సు నెలకొల్పడానికి సంకల్పించారు. డిపార్టుమెంటు విత్తనాల క్షేత్రాలకు భూమిని సంపాదించే ప్రతిపాదన కూడా ఉంది.

వీటికి ప్రణాళికలో రు 200 లక్షలు కేటాయించారు. పట్టణాలలో కంపోస్టు ఉత్పత్తికిగాను స్థానికసంస్థలను ప్రోత్సహించేందుకు పట్టణం కంపోస్టు స్కీముకు రు 11 లక్షలు ఖర్చు చేయదలిచారు. అందులో ఆంధ్రకు రు 10 లక్షలు తెలంగాణాకు ఒకలక్ష కేటాయించారు. వాటికి తోడు ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో స్థానిక ఎరువులను పెంపొందించడానికి ఆంధ్రకు పదిలక్షల రూపాయలు, తెలంగాణాకు అయిదులక్షల రూపాయలు—మొత్తం పదిహేను లక్షలు ఖర్చు చేయదలిచారు. గ్రామాలలో కంపోస్టు ఉత్పత్తి స్కీముకు పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టదలిచారు. తృతీయ ప్రణాళికలో 1.87 లక్షల టన్నుల కంపోస్టు ఉత్పత్తిని సాధించ దలిచారు. సామూహ్య పర్వాలు కురిసే ప్రాంతాలలో, ప్రధానంగా ఏజన్సీ ప్రాంతాలలో భాస్వరాన్ని పచ్చి ఎరువుల పంటలను పెంచడం ద్వారా పెంచవలసి ఉంటుంది. ఇందుకుగాను సబ్సిడీ పద్ధతిని రైతులకు విత్తనాలు సరఫరా చేసి తోడ్పడవలసిన అవసరం ఉంది. ఇందుకు రు 0. 60 లక్షలు ఖర్చు చేయదలిచారు. మేలురకం విత్తనాల పంపిణీ మీద సబ్సిడీకి రు. 40. 50 లక్షలు కేటాయిస్తారు.

సస్యసంరక్షణ

సస్య సంరక్షణ చాలా ప్రధానమైంది. అందువల్ల తృతీయ ప్రణాళికలో సస్య సంరక్షణ చర్యలు ఇతోధికంగా పెంచదలిచారు. ఇందుకుగాను రు 82.50 లక్షలు ఖర్చుపెడతారు. ఆంధ్రకు ఆరు లక్షలు, తెలంగాణాకు మూడులక్షలు మొత్తం తొమ్మిది లక్షల రూపాయల ఖర్చుతో ఖరీఫ్, రాబీ ఉద్యమాలను కొనసాగించ దలిచారు.

ప్యాకేజి కార్యక్రమం

తృతీయ ప్రణాళికలో "ప్యాకేజీ కార్యక్రమం" ను పశ్చిమ గోదావరి జిల్లాలోని ఇరవై బ్లాకులలో అమలు పర్చడానికి రు 140 లక్షలు ఖర్చు పెట్టదలిచారు. ఈ కార్యక్రమం క్రింద చేర్చదలచిన వాటిలో చేతి స్ప్రేయర్సు, డస్టర్లు సబ్సిడీ పద్ధతిని పంచడం, ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద ఆయకట్టుల అభివృద్ధి, మురుగు పనర్ల అభివృద్ధి, ఆధునిక వ్యవసాయ పనిముట్లు వాయిదా పద్ధతిని సరఫరా చేయడం వంటి స్కీములు ఉన్నవి.

వాణిజ్య పంటల అభివృద్ధి

పరిశ్రమలకు ముడిపదార్థాలు సరఫరా చేయడం ద్వారా వాణిజ్య పంటలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. చెరకు అభివృద్ధి స్కీములకు రు 33.35 లక్షలు, నూనె విత్తనాల అభివృద్ధికి రు 54.64 లక్షలు, కొబ్బరి విస్తరణకు రు 12.18 లక్షలు, ప్రత్తిపంట విస్తరణకు రు 22.53 లక్షలు, జీడితోటలకు రు 8 లక్షలు కేటాయించదలిచారు.

వాణిజ్య పంటల అభివృద్ధి స్కీములను రూపొందిస్తూ, తృతీయ ప్రణాళికలో 0.35 లక్షల బేళ్ల ప్రత్తి, 1.26 లక్షల టన్నుల ముడి చక్కెర, 4.50 లక్షల టన్నుల నూనె విత్తనాలు అదనంగా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు.

పండ్ల అభివృద్ధి పథకానికి ఆంధ్రకు రు 27 లక్షలు, తెలంగాణాకు రు 13 లక్షలు మొత్తం రు 40 లక్షలు కేటాయించదలిచారు. పొగపంట అభివృద్ధి స్కీములకు రు 0.95 లక్షలు కేటాయించదలిచారు.

పొగాకు ఉత్పత్తిలో దాదాపు మూటికి నలభై వంతులు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుంది.

(మిగతా 6 వ కాలంలో)

అమ్మకము

ప్లాట్‌లాక్, సూయింగ్, సాక్సు, రిబ్బు, లింకింక్, హాండ్ సాక్సు, టాంప్‌కిన్, ఎడ్‌మాన్, సుప్రీం, కాల్పినిటింగ్ మెషిన్లు మొదలైన హొజైరీ మెషినరీ, రాచెల్, కాలెండర్ మెషిన్లు వగైరా మా వద్ద దొరకును. కావలసినవారు మేనేజింగుడైరెక్టరుకు వ్రాయండి:

మోడి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు కంపెనీ., లిమిటెడ్.

మోడినగర్ (యు. పి.)

మీగుండె కాపాడుకొనండి

లబ్-డప్-నిజమైన హృదయ స్పందనము

- విలకడలేని నాడి.
- మూర్ఛవచ్చేట్టు ఉండడం
- బరువుగా ఉండడం
- ఊపిరి ఆడకపోవడం
- పాలిపోయిన ముఖం
- ఎడమచేయి నొప్పి
- కాళ్ల వాపు
- గుండె దడ

మొదలైనవి గుండెజబ్బు లక్షణాలు

మంచిఆరోగ్యంతిరిగిపొందటానికి వ్యయంగాగాని పోస్టుద్వారాగాని వీరిని సంప్రదించండి



కవిరాజ్ పండిత్ ఋగ్వేదత్తశర్మ, వైద్యవాచస్పతిని

NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India). 67

వెల్‌కం బనియనులు ఇంటర్‌లాక్ అండ్ ప్లెయిన్

వెల్‌కం నిటింగ్ కంపెనీ, తిరుపూరు.

పారమౌంట్ - శక్తి

హారిజంటల్ క్రూడ్ ఆయిల్ ఇంజన్లు



- తగావికి ఆమోదింపబడినవి
- తక్కువ సూ ఖర్చు.
- పట్టిలోపాలు లేకుండ పని చేసేట్టు ఒక సంవత్సరం గ్యారంటీ.

5/7, 8/9, & 10/11 H.P.

వివరములకు:

పారమౌంట్ ఇండస్ట్రియల్ స్టోర్స్,

16 కోవెనాక్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి—1.

Phone: 252194 Grams 'PREFACTORS'

ఏజంట్లు: శ్రీ కుసుమహరనాథ్ యింజనీరింగ్ కంపెనీ, మునిసిపల్ ఆఫీసురోడ్డు, విజయవాడ.

Advance

జనరల్ ఫుమీ కి సౌవన్నఫౌమా తంతి

—: x :—

యుద్ధవిరమణ చర్చలకు వెంటనే ప్రతినిధులను పంపవలసిందని సూచన

వియంటియేన్, డిసెంబర్ 3:—

యుద్ధవిరమణనుగురించి, జాతీయసమైక్యప్రభుత్వ స్థాపనను గురించి చర్చించేనిమిత్తం ఒకప్రతినిధివర్గాన్ని వియంటియేన్‌కు పంపవలసిందని సౌవన్న ఫౌమాలోని మితవాద విప్లవసంఘానికి తాను ఒక తంతి నిచ్చినట్లు లావోస్ ప్రధాని ప్రిన్స్‌సౌవన్న ఫౌమా నిన్న నిక్కడ అసమ్మతి ప్రదర్శనం జరిపిన నాయకులతో పేర్కొన్నారు.

జనరల్ ఫుమీ నాయకత్వంలోని మితవాద విప్లవ సంఘముతో సమాధానపడడానికి ప్రిన్స్ సౌవన్నఫౌమా చేస్తున్న ప్రయత్నాలపట్ల ఆక్షేపణ చెప్పిన వీరు తమకు జనరల్ ఫుమీ నోసవన్ గానీ, ప్రిన్స్ బౌనోమ్‌గానీ కొత్త మంత్రివర్గంలో ఉండబోరనీ హామీ యిచ్చేవరకు తాము కదలబోమనీ, ప్రదర్శకులు అన్నారు.

నేషనల్ అసెంబ్లీ సమావేశాన్ని లువాంగ్ ప్రబాంగులో జరుపవలదని, సభన్న ఫేట్‌కు పయనం కానున్న 22 మంది పార్లమెంటేరియనుల అధికారాలను తొలగించవలసిందనీ కూడా వీరు కోరారు.

ప్రధాని సౌవన్నఫౌమా ప్రకటనకు పిమ్మట వారు శాంతంగా వెళ్ళిపోయారు.

అంతకుముందు ఈ ప్రదర్శకులు 30 మంది పార్లమెంటుసభ్యులను కొట్టి, పార్లమెంటుభవనం నుంచి వెళ్ళడానికి నిరాకరించారు.

జనరల్ ఫుమీ బలాలు వియంటియేన్‌కు ఆగ్నేయంగా 135 మైళ్ళ దూరంలోని ఏరాడింగ్ పై యిప్పటికీ ముట్టడి సాగిస్తూనే వున్నవని పైనికవర్గాలవారు అన్నారు.

మార్షల్ ఆండ్రీ గ్రెచికో

రష్యా తాత్కాలికరక్షణమంత్రిగా వ్యవహరిస్తున్నారట

మాస్కో, డిసెంబర్ 1:—

మార్షల్ ఆండ్రి గ్రెచికో తాత్కాలిక రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్నారని సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' నేడు అన్నది.

ఈవార్తతోరక్షణమంత్రి మార్షల్ రోడియన్ మలినోవ్‌స్కీ ప్రస్తావన చెయ్యలేదు. శ్రీ గ్రెచికో యింతవరకు రక్షణశాఖ ప్రథమ ఉపమంత్రిగానే పేర్కొనబడుతూవచ్చాడు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంట్ మార్షల్ అబ్దుల్ హకీం అమర్‌ను కలుసుకొన్నప్పుడు తాత్కాలికరక్షణమంత్రి మార్షల్ గ్రెచికోయే స్వాగతమిచ్చారని టాస్‌వార్తాసంస్థ అన్నది.

డిటెన్షన్ చట్టం పొడిగింపు బిల్లు

తిరిగి ప్రతిపక్షసభ్యుల నిశిత విమర్శలు

ఢిల్లీ, డిసెంబరు 2:—

డిటెన్షన్ చట్టాన్ని పొడిగించే బిల్లును లోక్‌సభ సభ్యులు నేడు తిరిగి దానిపై జరిగిన చర్చ సందర్భంలో తీవ్రంగా విమర్శించారు.

సీనియర్ కాంగ్రెసు సభ్యుడు డాక్టర్ ఎం. ఎస్. ఆనే కూడ నేడు ప్రతిపక్షాలలో కలసి ఈ బిల్లును నిశితంగా విమర్శించారు.

డిటెన్షన్ చట్టం పోలీసుపరిపాలనకు, భయభ్రాంతమైన పరిపాలనకు దారితీయగలదని, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకోసం పోరాడిన కాంగ్రెసు ఈనాడు తనకు వ్యతిరేకంగా జరిగే ఆందోళనలను అణచటానికి ఇలాంటి బిల్లులు తీసికొని రావటం చాల విచారకరమని కూడ డాక్టర్ ఆనే అన్నారు.

ఆదిలో ఒక్క సంవత్సరం మాత్రమే అమలులో వుండటానికి ఉద్దేశించిన యీ చట్టం 10 సంవత్సరాలుగా అలానే వున్నదని, 1950 లో దీనిని ప్రవేశపెట్టడానికి గల పరిస్థితులు యీనాడు దేశంలో లేవు కనుక దానిని మరికొంత కాలం పొడిగించడానికి కారణమే లేదని ప్రతిపక్ష సభ్యులు నేడు విమర్శించారు.

ఈ చట్టం ప్రతిపక్షాలను అణచడానికి ఉపయోగించబడినదనికూడా వారు విమర్శించారు.

హోంమంత్రి శ్రీ పంత్ యీ బిల్లుపై చర్చకు సోమవారంనాడు సమాధానం యిస్తారు.

ఆచార్య కృపలానీ నేడు బిల్లును విమర్శిస్తూ, ఎన్నో బాధలు, ఇబ్బందులు పడి, నియంతృత్వంక్రింద నలిగిన వ్యక్తులు, జాతులు దేశాలు తమకు అధికారం రాగానే ఇతరులమీద, అదే నియంతృత్వాన్ని, అక్రమ పద్ధతులను విధించ చూడటం చాల విచిత్రంగా వుంటున్నదని అన్నారు.

మన రాజకీయాలు, కులం, మతం ప్రాంతం వర్గం మొదలైన వాటిమీద నడచినంత కాలం, ప్రజలలో పౌరభావం, దేశభక్తి లేనంతకాలం ఏ శాసనం చేసినా దుష్టులు తగ్గిపోరని ఆయన అన్నారు.

అసమర్థమైన పరిపాలనా యంత్రాంగం శాంతి భద్రతల రక్షణకు యీ చట్టాన్ని దగ్గర మార్గంగా వినియోగిస్తున్నదని శ్రీ ఎస్. ఎన్ మహంతి (గణతంత్ర పరిషత్తు) విమర్శించారు.

డిటెన్షన్ చట్టాన్ని తమ పార్టీ సభ్యులపై విచక్షణా రహితంగా ప్రయోగించారని శ్రీ ఎ.బి. వాజ్‌పేయి (జనసంఘ) విమర్శించారు.

శ్రీ కె.సి. శర్మ, శ్రీ రఘువీర్‌సహాయ్ (కాంగ్రెసు) బిల్లును సమర్థించారు.

స్వతంత్ర సభ్యుడు డాక్టర్ ఎ. కృష్ణస్వామి బిల్లును వ్యతిరేకిస్తూ, డిటెన్షన్‌చట్టాన్నిమూడు సంవత్సరాలు పొడిగించాలని ఈ బిల్లు విధిస్తున్నదనీ, జనరల్ ఎన్నికలలో ఈ చట్టాన్ని ప్రతిపక్షాలను బలహీనంచేయటానికి వినియోగించే ప్రమాదమున్నదనీ, అందుచేత దానివలనఎన్నికలు స్వేచ్ఛగా జరగకపోవచ్చుననీ అన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎస్. సి. బరువా మాటాడుతూ డిటెన్షన్ చట్టంకంటె రౌలట్ చట్టం పదిరెట్లు నయమనీ, ఆది దానిపైల దేశానికంతకు పర్తించదని అన్నారు.

రిపబ్లికన్‌పార్టీ సభ్యుడు శ్రీ డి. ఎ. కుట్టి కూడ బిల్లును విమర్శించారు.

శ్రీ లాలాఅచింతరావ్, విజయనగరం మహారాజకుమార్‌లు బిల్లును సమర్థించారు.

రైల్వేస్టేషన్లో మాంసాహార శాల

విజయవాడ, డిసెంబరు 3:—

విజయవాడ రైల్వేస్టేషనులోవున్న మాంసాహారశాల దక్షిణరైల్వే యాజమాన్యం క్రిందకు ఈ నెల ఒకటవ తేదీనుండి తీసుకోబడింది. గత డెబ్బై ఏండ్లుగా వుంటున్న 'స్పెన్సర్స్' సర్వీసు మానివేశారు.

శాకాహారశాలను ఇదివరకే రైల్వే యాజమాన్యంక్రిందన నడుపుతున్నారు.

ఆహార వి యాలు చూసే డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ కె. శంకరయ్య పత్రికలవారితో మాట్లాడుతూ రైల్వేవారు 41 రెస్టారెంట్లు నడుపుతున్నారనీ, అందులో నాలుగు మాంసాహారశాల లనీ అన్నారు.

మందులపరిశ్రమపట్ల ప్రభుత్వవిధానం

రూపొందించడానికి త్వరలోనే ఉన్నతాధికార సంఘాన్ని నియమించనున్నట్లు వార్త

న్యూఢిల్లీ, డిసెంబరు 3:—

దేశములోని ప్రభుత్వరంగంలోనెలకొల్పనున్న మందుల పరిశ్రమ సంస్థల అభివృద్ధిని సమన్వయపరచడానికి, భవిష్యత్తులో మందుల పరిశ్రమపట్ల ప్రభుత్వం అవలంబించే విధానాన్ని రూపొందించడానికై త్వరలోనే ఒక ఉన్నతాధికార సంఘాన్ని కేంద్రప్రభుత్వం నియమించనున్నది. ఈ సంఘంలో సాంకేతిక నిపుణులు సభ్యులుగా ఉంటారు.

ఇదివరకే ప్రభుత్వం నెలకొల్పిన ఏనాలుగు మందు పరిశ్రమ సంస్థల అధ్యక్షులు ఈసంఘంలో సభ్యులుగా ఉంటారు. సోవియట్ రష్యా సహాయంతో నాలుగు మందు పరిశ్రమలనుదేశంలో స్థాపిస్తారు. నాలుగింటినీ ఒక ప్రభుత్వసంస్థ నిర్వహిస్తుంది. మరి కొన్ని సంస్థలను పశ్చిమ జర్మనీకి చెందిన బేయర్ కంపెనీ సహాయంతో నెలకొల్పుతారు. పింప్రీ పెన్సిలిన్ ఫ్యాక్టరీని విస్తృతపరుస్తారు.

జయప్రకాశ్—తారాసింగ్‌ల సంభాషణలు

అకాలీలకు ప్రభుత్వానికి రాజీ కుదరగలదని ఆశాభావం

ఛండీఘర్, డిసెంబరు 3:—

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, నిన్న మధ్యాహ్నం రెండున్నర గంటలకు అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగును, కలుసుకొన్నారు.

ఇరువురు ఏకాంతంగా గంట ఏభై నిమిషాలసేపు సంభాషించుకొన్నారు. అకాలీ నాయకునికి ప్రభుత్వానికీ మధ్య రాజీ కుదర్చడంలో శ్రీ జయప్రకాశ్ సఫలీకృతుడు కావచ్చునని పోష్‌లిస్టు, అకాలీ వర్గాలవారు ఆశిస్తున్నారు.

సమితి సంఘాల విస్తరణ చర్చ వాయిదా

—: x :—

24 గంటలపాటు అంతరంగిక చర్చకై పై చర్చతీసుకున్నట్టు రాజకీయసంఘ ప్రకటన

ఐక్యరాజ్యసమితి న్యూయార్కు, డిసెంబరు 2:—

భద్రతాసంఘం, ఆర్థిక సాంఘిక సంఘాల సభ్యత్వ విస్తరణ విషయంలో తీవ్రమైన అభిప్రాయ భేదాలున్న కారణంగా, ఈ సమస్యపైన చర్చను ప్రత్యేక రాజకీయసంఘం నిన్నను 24 గంటలపాటు వాయిదా వేసింది. ప్రయివేటు సంభాషణలద్వారా పరిష్కారాన్ని సాధించడానికి గాను ఇలా వాయిదా వేయడం జరిగింది.

భద్రతా సంఘ సభ్యత్వాన్ని 11 నుంచి 13కు పెంచాలని, ఆర్థిక సాంఘిక సంఘ సభ్యత్వాన్ని 18 నుంచి 24కు పెంచాలని సూచిస్తున్న రెండు తీర్మానాలు పభనారి ఎదుట వున్నవి.

రెండు సంఘాలలోను భౌగోళికంగా మరింత న్యాయ బద్ధమైన రీతిని ప్రాతినిధ్యం లభించే టందుకుగాను ఇప్పుడున్న స్థానాలను తిరిగి పంపిణీ జరపడానికి చర్యలు తీసుకొన వలసిందని కోరుతూ పదకొండు ఆఫ్రికా ఆసియాదేశాలు సవరణలు ప్రతిపాదించినవి. ప్రాతినిధ్య సమస్య పునపరిశీలించడానికి గాను ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలనిమూడవ తీర్మానం సూచిస్తున్నది.

"పెకింగ్‌కు సభ్యత్వమిస్తేనే భద్రతాసంఘ విస్తరణ"

మిత్రరాజ్య సమితిలో పెకింగ్ ప్రభుత్వానికి సభ్యత్వం యిచ్చేవరకు, భద్రతా సంఘ సభ్యత్వ విస్తరణకు అవసరమైన సవరణలు సమితి ప్రణాళికలో చేయడానికి తాను సమ్మతించబోవని సోవియట్ యూనియన్ ప్రకటించింది.

గత మాసంలో మూడువారాలపాటు ప్రయివేటు సంభాషణలు జరిగినప్పటికీ రాజీతీర్మానాన్ని రూపొందించడం సాధ్యం కాక పోయింది.

బెరుబారి బదలాయింపు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సంప్రదింపులు

న్యూఢిల్లీ, డిసెంబరు 3:—

బెరుబారి బదలాయింపు చట్టం ఏ ఆధారాలను పురస్కరించుకొని న్యాయవిరుద్ధమంటున్నదో తెలియజేయవలసిందిగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం టెలిఫోన్‌ద్వారా అడిగినట్లు తెలుస్తున్నది.

ఈ విషయంలో ప్రధానమంత్రి సోమవారం నాడు లోక్‌సభలో చేయనున్న ప్రకటనలో ఈ వివాదానికి సంబంధించిన అన్ని సమస్యలను నివృత్తిచేయగలరని ఆశించబడుతున్నది.

పాకిస్తాన్ అధ్యక్షులు ఈ సమస్య విషయంలో జరిగిన ఒప్పందాన్ని తిరిగి పరిశీలించడానికి ఏమాత్రం ఒప్పుకోబోమని పదేపదే చెప్పున్నందున ఇప్పుడు పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికీ, కేంద్ర ప్రభుత్వానికీ మధ్య వచ్చిన అభిప్రాయ భేదాలు తొలగించడమే సమస్య.

ఉత్తరప్రదేశ్ నూతన మంత్రిమండలి

బుధవారం పదవి స్వీకరించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 3:—

శ్రీ చంద్రభానుగుప్త నాయకత్వాన కొత్తగా ఏర్పడే ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం వచ్చే మంగళవారంగాని, బుధవారంగాని, అధికారం స్వీకరించవలెనని అధిష్ఠాన వర్గం ద్వారా తెలుస్తున్నది.

ప్రస్తుతం సెక్రటేరియేటులో వున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు సోమవారంనాడు లక్నోకు తిరిగివెళ్తారు. ఆయన సంపూర్ణానంద్ ఇచ్చిన రాజీనామాను ఆమోదించిన మర్నాడు శ్రీ గుప్తా తన మంత్రిమండలి సభ్యుల పేర్లను సమర్పించుతారు. శ్రీ గుప్తా నేడిక్కడ నెహ్రూతో మంత్రిమండలిలో వుండవలసిన సభ్యుల పేర్లు విషయమై సంప్రదించారు. ప్రస్తుత మంత్రివర్గంలోని పదహారుమంది సభ్యుల కొత్త మంత్రివర్గంలో చేరనున్నట్లు తెలియవచ్చింది. కొత్త మంత్రివర్గంలో చేరే కొద్ది మంది కొత్తవారు ఉంటారు. అయితే ఆయన మంత్రివర్గం మొత్తం సంఖ్యను పెంచుతారని అనుకుంటున్నారు.

హుబ్లీలో విమానాశ్రయం నిర్మాణ సమస్య

మంత్రి సుబ్బరాయన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 3:—

భారతదేశంలో క్రొత్తగా విమానాశ్రయాలను ఏర్పాటు చేసే విషయం తృతీయ ప్రణాళిక అంచనాలు ఖరారుచేసిన తరువాతనే నిర్ణయించబడును.

ఈ విషయం నేడు కేంద్ర రవాణాశాఖ యొక్క పార్లమెంటు సంప్రదింపుల సంఘ సమావేశంలో వెల్లడించారు.

కేంద్ర రవాణా శాఖమంత్రి శ్రీ పి. సుబ్బరాయన్ మైసూరు రాష్ట్రంలో గల హుబ్లీలో సుమారెండు నుంచి పదిహేను లక్షల ఖర్చుతో విమానాశ్రయం నిర్మించే విషయం తృతీయ ప్రణాళిక కాలంలో పునర్విమర్శ చేయగలమన్నారు.

జపాన్, ఇండియాల మధ్య సహకారాభివృద్ధికి అవకాశాలు

—: x :—

కలవని యువరాజు అకిహిటో ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 3:—

ఇండియా, జపాన్ దేశాలమధ్య అన్ని రంగాలలో సహకారాభివృద్ధికి చాలా అవకాశాలున్నట్టు భారతదేశంలో పర్యటన అనంతరం తనకు అభిప్రాయం కలిగిందని జపాన్ యువరాజు అకిహిటో నిన్న అన్నారు.

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ గౌరవార్థం అశోక హోటల్‌లో ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ దేశాభివృద్ధికి భారత ప్రజలు, నాయకులు సాగిస్తున్న అవిరళ కృషిని తానిప్పుడు అర్థంచేసుకో గలుగుతున్నానని జపాన్ యువరాజు అన్నారు.

జపాన్ యువరాజు ఏర్పాటుచేసిన విందుకు 200 మంది అతిథులు హాజరయ్యారు. వీరిలో ప్రధాని నెహ్రూ, ఉపాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్, మంత్రులు, విదేశ రాయబారులు హాజరయ్యారు.

భారతదేశంలో ఏప్రాంతానికి తాము వెళ్లినప్పటికీ ప్రజలు అపూర్వాభిమానాలను ప్రదర్శించారని, స్వదేశంలో ఉన్నట్టే తాము భావించామని జపాన్ యువరాజు అన్నారు.

జపాన్ యువరాజు ప్రసంగానికి సమాధానమిస్తూ జపాన్, ఇండియాల మధ్య ఇతోధిక సహకారానికి అవకాశం ఉందని తానుగూడా విశ్వసిస్తున్నానని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు. దేశంలో జపాన్ యువరాజ దంపతుల పర్యటన ప్రస్తావించి, భారత ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారని డాక్టర్ ప్రసాద్ ప్రశంసించారు.

జపాన్ యువరాజ దంపతుల గౌరవార్థం ప్రెసిడెంట్ ప్రసాద్ రాష్ట్రపతి భవనంలో ప్రెసిడెంట్ ప్రసాద్ విందు ఏర్పాటుచేశారు. ఈ విందుకు ప్రధాని నెహ్రూ, రాధాకృష్ణన్ ప్రభృతులు చాలమంది హాజరయ్యారు.

యువరాజు అకిహిటో నిన్న ఢిల్లీలోని జాతీయ భౌతికశాస్త్ర పరిశోధ నాలయాన్ని, వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని దర్శించారు.

జయపూర్‌లో పంచాయతీ ఎన్నికలు

కొన్నిచోట్ల అల్లరులు

జైపూర్, డిసెంబరు 3:—

జయపూర్‌లో 6 పంచాయతీ సమితులకు నిన్న ఎన్నికలు జరిగాయి. ఒక్కకొరా, ఫరీద్‌పుర, భారిభాజ్‌లలో మాత్రం అల్లరులు జరగడంవల్ల ఎన్నికలు ఆపివేయబడ్డాయి. ఇక్కడ అల్లరులవల్ల కొద్దిమందికి గాయాలు తగిలాయి.

(3 వ కాలం తరువాయి)

పొగాకు అభివృద్ధి పథకాలకు ఆంధ్రకు రు. 10.78 లక్షలు, తెలంగాణాకు రు. 1.76 లక్షలు మొత్తం రు 12.54 లక్షలు కేటాయించ దలిచారు.

తినటానికి వీలైన వేరుసెనగ పెంపిపంటి సహాయక ఆహార పదార్థాల ఉత్పత్తి స్కీములకు రు 14.88 లక్షలు, ద్రాక్షతోటల అభివృద్ధికి రు 4.50 లక్షలు కేటాయించ సంకల్పించారు. ఈ కార్యక్రమం క్రింద ఉద్యాన అభివృద్ధి, తోటమాలల శిక్షణ, ఉద్యాన కాలనీల స్థాపన—వంటి ప్రముఖ స్కీములు అమలు పర్చనున్నారు.

పరిశోధన సంస్థలు

వ్యవసాయరంగ విస్తృత కృషి జయప్రదం కావడానికై, నూత్న పరిశోధనలు ఎంతైనా జరగవలసి వుంటుందని ఇటీవలి కొన్ని సంవత్సరాల అనుభవం తెలియ చెప్పింది. ఇదివరకటి, ఇప్పటి సమస్యలను వెనువెంటనే పరిష్కరించవలెననే తహతహ ప్రబలంగా పొడకట్టింది. కాగా ఈ సమస్యల పరిష్కారానికై, వ్యవసాయశాఖ, పరిశోధన సంస్థలు తగువిధంగా సన్నాయత్తమైనాయి. తత్ఫలితంగా, తృతీయ ప్రణాళికలో, అనేకానేకపరిశోధక కార్యక్రమాలు పొందుపరచబడినాయి.

ఈ కార్యక్రమాలను అనుసరించి అనేకవిధాలైన ప్రయత్నాలు కొనసాగించాలని నిర్ణయించడమైనది. మెట్ట వ్యవసాయం, మేలురకం పలువిధాలైన పంటలు పండించే పద్ధతులను అనుసరించాలని, పంటలకు వచ్చే వ్యాధులను నివారించాలని, రసాయనిక ఎరువులను వాడాలని అందుకు తగువిధంగా ప్రత్యేక పథకాలు తయారైనాయి.

కోడూరులో కూరగాయలను, పండ్లను నిల్వచేయుడానికై ఒక ఫ్యాక్టరీ భారీ ప్రాతిపదికపై నెలకొల్పబడింది. చెరుకు పంటల పరిశోధనకు వసతి ఏర్పడింది. తోటల కాలనీలు ఏర్పడ్డాయి. ఈ సందర్భంలో ఖవి ప్రత్యేకంగా పేర్కొనదగినవి.

"అణ్వాస్త్ర పరీక్షల విరమణపై ఒప్పందానికి మేము సిద్ధమే"

—: x :—

కాని సోవియెట్ వైఖరిలో మార్పు ముఖ్యమని రాజకీయ సంఘంలో బ్రిటిష్ ప్రతినిధి ప్రకటన

సమితి, న్యూయార్కు, డిసెంబరు 2—

అణ్వస్త్ర పాటవ పరీక్షలకుస్వస్తి చెప్పుతూ సాధ్యమయినంత త్వరలో ఒప్పందం కుదుర్చుకోడానికి బ్రిటన్ కృతనిశ్చయమై ఉందని, కాని ఈ లక్ష్యాన్ని సాధించడానికి వీలుగా సోవియెట్ వైఖరిలో మార్పులు అవసరమని సమితి రాజకీయ సంఘంలో ప్రసంగిస్తూ బ్రిటిష్ ప్రతినిధి దేవిడ్ ఆరమ్స్‌బీ గోరె ప్రకటించారు.

ఖచ్చితమయిన అజమాయిషీ ఏర్పాట్లతో అణ్వాస్త్ర పాటవ పరీక్షలను విరమిస్తూ, ఒప్పందం కుదుర్చుకోవాలనే బ్రిటన్ అభిలషిస్తూ వుందని ఈ విషయంలో అంగీకారం కుదుర్చుకోవటం ఇప్పటికే సాధ్యమేననీ, తాము విశ్వసిస్తున్నామని బ్రిటిష్ ప్రతినిధి అన్నారు.

అణ్వాస్త్ర పరీక్షలను విరమిస్తూ, ఒడంబడిక కుదుర్చుకోవడానికై గత రెండు సంవత్సరాలుగా జెనీవాలో అమెరికా, బ్రిటన్, రష్యా, ప్రతినిధులు సంప్రదింపులు సాగిస్తూనే ఉన్నారు.

అణ్వాస్త్ర పరీక్షల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ముందుగా అనేక సమస్యలను పరిష్కరించవలసి వుంటుందని, బ్రిటిష్ ప్రతినిధి స్పష్టం చేశాడు. ప్రధానంగా సోవియెట్ వైఖరిలో మార్పులు వచ్చినప్పుడే ఇది సాధ్యం కాగల దన్నారు.

ఐర్లండు ప్రతినిధి ఫాంక్ ఐకిన్ మాట్లాడుతూ అణ్వాస్త్రాల ఉత్పత్తికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర దేశాలకుకూడా అందజేయకుండా అన్ని దేశాలూ సహకరించాలని కోరుతూ, మొరాకో, మెక్సికో, ఘనా, జపాన్, దేశాలతో కలసి తాము ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరచవలసిందని విజ్ఞప్తి చేశాయి. అణ్వాస్త్రాల ఉత్పత్తి ఇతరదేశాలకుకూడా విస్తరించటంజరిగితే ముందుతరాలవారికి తీవ్ర ప్రమాదం వాటిల్లగలదని ఆయన హెచ్చరించాడు.

సహారాపరీక్షలు విరమించాలి

సహారా ఎడారిలో ఫ్రెంచి అణ్వాస్త్ర పరీక్షలు నిర్వహించకుండా సమితి తగు చర్యలు తీసుకోవలసిందని కోరుతూ రాజకీయ సంఘంలో ఘనా, గినియా ఎథియోపియా, మాలీ, మొరాకో దేశాలు తీర్మానాన్ని ప్రతిపాదించాయి. జనరల్ అసెంబ్లీ ఈ విషయాన్ని చర్చించాలని తీర్మానంలో ఈ దేశాలు విజ్ఞప్తి చేశాయి.

ఆఫ్రికాఖండాన్ని అణ్వాస్త్రరహిత మండలంగా అన్ని దేశాలూ గౌరవించాలని ఈ రాజ్యాలు తమ తీర్మానంలో కోరాయి.

ఇపుడే వెలువడినది

టుబాకో డైరెక్టరి

హోల్‌సేల్ డీలర్లు, కమీషను ఏజంట్లు, ప్రధానముయిన గ్రోయర్సు, రీడ్రయర్సు, మాన్యుఫాక్చరర్లు, వివిధరకాల యిండియన్ టుబాకో ఎగుమతి దారులు, వివిధ దేశాలలోని ఇండియన్ టుబాకో దిగుమతి దారులు, ముఖ్యగువారిపేర్లు, అడ్రసులు, పర్చకులకు, ఉత్పత్తిదారులకూ, ప్రయోజనకరముయిన అనేక యితర వివరములు కలిగియుండును.

ఒక్కొక్క స్టేటు టుబాకో పటములతో, స్టేటువారీగానూ, తరగతివారీగానూ, అక్షరక్రమముంగానూ పేర్లు ఏర్పాటుచేయబడినవి.

ధర: రు 15/- (రు 2/- ప్యాకింగు, రిజిస్టరు పోస్టేజీ అదనం)

ఇండియన్ టుబాకో - మోనోగ్రాఫ్.

ఇండియాలోని పొగాకు స్థితిగతుల దృష్ట్యా, పొగాకు పైరునుగురించి యింతవరకు పరిశోధనల మూలకంగా సాధించిన ఫలితములు, సేకరించిన పరిజ్ఞానము, ఇంకను మార్కెటింగుమీద ఒక అధ్యాయము దీనిలో కలవు. ఫోటోగ్రాఫులతో సమగ్రంగా సచిత్రమైనది.

ధర: రు 36/- (రిజిస్టరు పోస్టేజి రు 2-50 అదనం)

బుక్ సెల్లర్సుకు, భారీగా ఆర్డర్లు యిచ్చేవారికి సౌకర్యములు చూపబడును.

కాపీలు దొరుకు స్థలములు:

సెక్రటరీ, ఇండియన్ సెంట్రల్ టుబాకో కమిటీ, 122, మౌంట్ రోడ్, మద్రాసు—6.

బిజినెస్ మేనేజరు, ఇండియన్‌కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసర్చి, డా. రాజేంద్రప్రసాద్ రోడ్ న్యూఢిల్లీ—2.

DA. 60/547

శ్రీ రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజి కాకినాడ.

శ్రీ రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజి హాస్పటల్ భవన నిర్మాణము నిమిత్తము, ఈదిగువ సంతకము చేసినవారిచే, ఆంధ్ర యూనివర్సిటీ, ఆంధ్ర డి. పి. డబ్ల్యు., కేంద్ర డి. పి. డబ్ల్యు. వారిచే ఆమోదింపబడిన కంట్రాక్టర్లవద్దనుండి 27—12—1960 సాయంకాలము 4 గంటలవరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వివరములు.

1. కంట్రాక్టు ఫారము:	లంప్‌సమ్ కంట్రాక్ట్.
2. ధరావత్తు సొమ్ము:	రు. 10,000—00 (పదివేల రూపాయలు)
3. అదనపు ధరావత్తు సొమ్ము లేక సెక్యూరిటీ డిపాజిట్టు:	రు. 10,000—00 (పదివేల రూపాయలు)
4. టెండర్లు తెరువబడు కాలము:	తేది 27—12—60 సాయంకాలము 5 గం.లకు.
5. కట్టడము యొక్క దాదాపు విలువ:	రు. 4,00,000—00(నాల్గులక్షలరూపాయలు)
6. పనిపూర్తి కాలపరిమితి:	ఆరునెలలు

టెండరు ఫారము, షెడ్యూలు డాక్యుమెంట్లు వగైరా పరిభాషలు శ్రీ రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజి డైరెక్టరు వారికి, పది రూపాయలు మనియార్డరు ద్వారాగాని, డిమాండు డ్రాఫ్టుద్వారాగాని, 24—12—1960 తేదిలోగా పంపవలయును. పదిరు పదిరూపాయలు వాపసు ఇవ్వబడవు.

(సం) పుల్లపరపు వెంకట కృష్ణారావు,

మెడికల్ యెడ్యుకేషన్ సొసైటీ, మరియు శ్రీ రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజి,కాకినాడ.

అందానికి — చక్కటి శరీర ఛాయకు

రాజా స్నో

MANYAM & CO., BANGALORE-20

నదీజలాల వివాదంపై అసెంబ్లీలో మూడవరోజు చర్చ

—: x :—

కేంద్ర వైఖరిపట్ల అన్నిపక్షాల సభ్యుల నిరసన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 3 —

1951 ఒడంబడికను సవరించాలన్న మహారాష్ట్ర, మైసూరుల ప్రయత్నాలపట్ల ఆందోళన వెలుపుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తీర్మానంపై నేడు మూడవరోజుకూడా అసెంబ్లీలో చర్చ జరిగింది. అసెంబ్లీలోని అన్నిపక్షాల సభ్యులు ప్రభుత్వ వైఖరిని సమర్థించారు.

నదీజలాల ఒడంబడికను సవరించాలని పొరుగు రాష్ట్రాలు చేస్తున్న ప్రయత్నాలపట్ల, కేంద్ర ప్రభుత్వం చూపుతున్నమౌనంపట్ల సభ్యులు ఆశ్చర్యాన్ని ప్రకటించారు. ఈ రాష్ట్రాలప్రయత్నాలను ఖండిస్తూ, కేంద్రప్రభుత్వం ప్రకటన చేయాలని వీరందరూ కోరారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారు ప్రసంగిస్తూ, ఈ వివాదం యితర అంతర్రాష్ట్రీయ వివాదాలవంటిది కాదని అనవసరంగా గోరంతలు కొండంతలుగా చిత్రించటం తగదన్నారు.

నదీజలాల వివాదం కేవలం రాష్ట్రాలమధ్య వివాదం మాత్రమేననీ, కొంత పరిశీలన అనంతరం ఈ విషయాన్ని పరిష్కరించవచ్చునీ శ్రీ రామచంద్రరావుగారు అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. ఆర్. బి. రామకృష్ణరావుగారు ప్రసంగిస్తూ, నదీజలాల సమస్య ఆంధ్రప్రదేశ్‌కు జీవన్మరణ సమస్య అని అన్నారు. వెనుకటి ఒప్పందాన్ని సవరించడానికి వీలులేదనీ, అవసరమయితే సుప్రీం కోర్టులకు ఆంధ్రప్రదేశ్ పోయి తేల్చుకోగలదనీ అన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రసంగిస్తూ, ప్రభుత్వ వైఖరిని సమర్థించారు. 1951 ఒడంబడికను 25 సంవత్సరాలవరకు సవరించడానికి వీలులేదని ఆయన అన్నారు.

కోయినా ప్రాజెక్టుకు అదనంగా నీరు కావాలని మహారాష్ట్ర ప్రభుత్వం కోరడం దురదృష్టకరమని శ్రీ పిల్లలమర్రి అన్నారు. ఇరిగేషను పథకాల నిమిత్తం, ఆంధ్రప్రదేశ్ నీరు కోరుతుండగా, వృధాగా అరేబియాసముద్రం పాలుచేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నదని ఆయన అన్నారు.

నీటి పారుదల అభివృద్ధి, నీటి వినియోగం పై ప్రభుత్వం తయారు చేసిన అధికార పత్రాల నుండి అనేకవివాదాలనుపేర్కొంటూ మహారాష్ట్ర వైఖరి పూర్తిగా అసమంజసమని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అన్నారు.

రాష్ట్రంనుంచి బళ్లారి, బర్హంపూరులను విడదీయడం వలన ఆంధ్రులకు ఎంతో అన్యాయం జరిగిందని శ్రీ పప్పు రామాచార్యులు (కాంగ్రెసు) అన్నారు. "ఈ నిర్ణయం జరిగినప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం చెప్పలేదు. కాని యిప్పుడు, ఒక ఒప్పందం కూడా కుదిరిన పిమ్మట కొన్ని రాష్ట్రాలు సమస్యను మళ్లీ మొదటికి తీసుకురావాలని కోరడం దురదృష్టకరం. పెన్నార్‌నది నుంచి అనంతపురం జిల్లాలోని కొన్ని తాలూకాలకు నీటిని సరఫరా చేయడానికి ఒప్పందం కుదిరింది. కాని వాగ్దానం ప్రకారం మైసూరు నీటిని సరఫరా చేయడంలేదు. ప్రభుత్వం యీ విషయంలో దర్యాప్తు చేయాలి" అని ఆయన అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి యిలా అన్నారు: "తృతీయ ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టును చేర్చవలసిందిగా కోరుతూ, యీ సంవత్సరం జూలైలో ప్రణాళికా సంఘం, కేంద్ర ప్రభుత్వాలకు ప్రాంతీయ సంఘం తరపున ఒక ప్రతినిధివర్గాన్ని రాయబారం పంపడం జరిగింది. పోచంపాడును తృతీయ ప్రణాళికలో చేర్చడానికి ప్రణాళికా సంఘం సభ్యులలో ఒకరైన శ్రీ సి. యం. త్రివేది హామీ యిచ్చారు. తెలంగాణా ప్రాంతానికి కల్పతరువు వంటి దైన యీ ప్రాజెక్టుపట్ల మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలు చెప్పడం దురదృష్టకరం. గోదావరి జలాలలో సుమారు మూటికి 8 వంతులు వృధా అవుతున్నాయి. ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలి. పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రారంభించాలి.

కోయనా జలాలను మళ్లించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ 15 కోట్ల రూపాయల విలువగల ఆహార ధాన్యాలు నష్టపడవలసి వస్తుందని, కేంద్ర ప్రభుత్వం గానీ తదితరులు గానీ చేసే పత్తిళ్లకు ఆంధ్రప్రభుత్వం లొంగి పోరాదనీ, ఆంధ్రప్రజల హక్కులను పరిరక్షించాలని శ్రీ వాగిరెడ్డి వెంకయ్య (స్వతంత్రుడు) సూచించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తగినంతగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కూడా ఆయన అన్నారు.

ఈ ఒప్పందం కేంద్ర ప్రభుత్వం సమక్షంలోనే జరిగింది కనుక, అది సక్రమంగా అమలు జరిగేలాగు చూడడం కేంద్రం బాధ్యత అని శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెస్) అన్నారు. ఈసమస్యను మధ్యవర్తిత్వానికిఅప్పగించాలన్న ప్రతిపాదనను ఆమె విమర్శించారు. ఈ సమస్యను తిరిగి పరిశీలించ వచ్చునని కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డి అన్నారన్న వార్త ప్రస్తావించి, ఆయన యీ వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకొనడం విచారించదగ్గ విషయమని ఆమె అన్నారు. పోచంపాడు ప్రాజెక్టు పనిని సాగించ వలసిందిగా ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈవిషయమై కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న మౌనంపట్ల శ్రీ ప్రగడ కోటయ్య(కాంగ్రెస్) విచారాన్ని వ్యక్తం చేశారు. మైసూరు, మహారాష్ట్రలు "దురాక్రమణపరులు" గా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.

ఆంధ్రరాష్ట్రానికి నీటివనరులు సమృద్ధంగా వున్నాయనీ, వాటిని వారు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని శ్రీ రాజగోపాలాచారి 1953 లో ఆంధ్రరాష్ట్రావతరణ సందర్భంలో అన్నారు. ఇప్పుడు ఆంధ్రులు వాటిని వినియోగించుకోవడానికి సిద్ధంకాగా, పొరుగురాష్ట్రాలవారు ఏదో ఒక వంకతో అభ్యంతరాలు లేవతీస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం యీవిషయంలో పక్షపాత వైఖరిని అవలంబించరాదు.'' అని శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు.

కోయనా ప్రాజెక్టుకు కేటాయించిన జలాలను యింకా అధికం చేయాలన్న మహారాష్ట్ర ప్రభుత్వం కోరికను శ్రీ ఎ. సత్యనారాయణ (కాంగ్రెస్) విమర్శించారు. ఎన్నోదశాబ్దాలుగా ఆంధ్రప్రాంతం ఆహారధాన్యాలను అత్యధికంగా పండిస్తున్నదనీ, ఆంధ్రలో డాములను, ఆనకట్టలను నిర్మించాలని సర్ ఆర్థర్ కాటన్‌కూడా సూచించారనీ, యీ ప్రాజెక్టులు కొత్తవని వాదించడం సత్యదూరమనీ ఆయన అన్నారు.

అసలు యీ నదీజలాల 'వివాదా'న్ని కేంద్ర ప్రభుత్వమే సృష్టించినట్లు కనుపిస్తున్నదనీ, యింకా ఎంతోముఖ్యమైన సమస్యలనుంచి ప్రజల దృష్టిని మరల్చడం కోసమే యీ వివాదం సృష్టించ బడినట్టు కూడా తనకు అనుమానంగా వున్నదనీ స్వతంత్రపక్షం నాయకుడు శ్రీ జి. లచ్చన్న అన్నారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న మౌనాన్ని విమర్శిస్తూ, యీ ఒప్పందం 25 సంవత్సరాలపాటు కొనసాగి తీరవలసిందేననీ, యిక వివాదం ప్రస్తావన లేదనీ, మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం ఖచ్చితంగా తేల్చి చెప్పాలని ఆయన అన్నారు.

ప్రతియేటా ఆంధ్రప్రదేశ్‌లో ఏదో ఒక ప్రాంతానికి క్షామం ఏర్పడుతునే ఉంటున్నదనీ, యీ దృష్టితోనే రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టును తలపెట్టిందనీ, యిప్పుడు 1951 ఒప్పందాన్ని తిరిగి సవరించడం అంటూ జరిగితే నెల్లూరు ప్రజలకు అపారనష్టం వాటిల్లుతుందనీ శ్రీ కాశిరెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం యీ విషయంలో స్థిర నిశ్చయంతో వున్నదనీ, 1951 ఒప్పందాన్ని సవరించాలని ఎవరూ బలవంతం చేయజాలరనీ శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం (ప్రజా) అన్నారు. మైసూరు ప్రభుత్వం సంతకం చేయలేదు

మిగతా 8 వ కాలంలో

భద్రాద్రిలో ధనుర్మాస-అధ్యయనఉత్సవాలు

భద్రాచలం, డిసెంబరు 3:—

శ్రీ భద్రాచలము దివ్యలోక ప్రసిద్ధమైన [illegible] క్షేత్రము. [illegible] శ్రీరామలక్ష్మణులు, [illegible] దివ్య [illegible] ఈ మహాక్షేత్రమునందు [illegible] అనాదిగా మహాతపస్వి [illegible] భద్రగిరిగా రూపొంది [illegible] "శ్రీరామపక్ష" నొసంగినది. ఈ దివ్యాను భవము, మనకు ప్రసన్నహితముగా అందించిన మహాభక్తాగ్రణి, శబరీ యువతార మనదగి భద్రాచల క్షేత్ర విధాతయైన సతీమతల్లి శ్రీ పోకల దమ్మక్క. ఆయమ్మ ప్రబోధముచే, తన పవిత్ర సంస్కారము ఉద్బుద్ధమై, మహాభక్తితో శ్రీరాముని ఉపాసించి, స్వామివారికి ఆలయ ప్రాకార గోపుర మంటపాదులను నిర్మించి, పరవశుడై శ్రీరామ భక్తి పరీక్షలో ముక్కాకలు తీరిన మహనీయుడు, "రామదాసు" అనెడి శాశ్వత ఖ్యాతి గాంచినవారు శ్రీ కంచర్ల గోపన్నగారు.

వారికి అనుయాయులై, రామ మంత్రోపాసకులై తమ మధుర సంకీర్తనముతో శ్రీ సీతారాములకు, ప్రభు మర్యాదలతో నిత్యము ప్రబోధోత్సవము మొదలు దర్బారు — ఏకాంతసేవ ఉత్సవములవరకును సంప్రదాయ సిద్ధములైన కైంకర్యములను ఏర్పాటుచేసి, నిత్యము భక్తజనులకు ప్రాతస్స్మరణీయులైనవారు శ్రీ తూము నరసింహదాసు, శ్రీ వరద రామదాసు గారలు. ప్రాచీనార్వాచీను లింకెందరో ఈ క్షేత్ర విధాయకులైన మహాభక్తులు కలరు. ఇట్టి మహనీయుల ఉపచార మర్యాదలతో ఆసంప్రదాయమునా భక్తరక్షణా తత్పరులైన శ్రీ సీతారామ లక్ష్మణులు ఆరణ్యక జనప్రియులై భద్రగిరి ధాములై యున్నారు.

గంగాభవాని అనుగు తోబుట్టువు, సప్తర్షి సంతతికి అమృత పయస్సు నించి, తపస్సిద్ధి ననుగ్రహించి పోషించిన కన్నతల్లి, గౌతమ తపః ఫలసారమైన గౌతమి ఈ మహాక్షేత్రోపకంఠమున ముత్యాల హారమై విలసిల్లుట కేవల దైవిక శోభ తాండవించు చున్నది.

ఈ తీరమందలి దివ్యాశ్రమములు, పర్ణశాలలు, శ్రీరామునికి, సీతమ్మతల్లికిని శాశ్వత నిధానములు. శ్రీరాముని దివ్యాస్థానమే చరాచర భూతకోటికి పరమాశ్రయము.

ఈ సంవత్సరం: 1. శ్రీ పోకల దమ్మక్క ఉత్సవము, 2. శ్రీ రామదాసోత్సవము, 3. శ్రీ తూము నరసింహదాస శ్రీ వరద రామదాసుల ఉత్సవములు సూచనా ప్రాయముగా జరుపవలెనని భావించితిమి.

శ్రీ త్యాగరాజోత్సవం

శ్రీరామ తారకనామమును, తంత్రీలయ సమన్వితముగా కీర్తించి, శ్రీరాముని కన్నులార దర్శించిన ధన్యమూర్తి శ్రీ త్యాగరాజస్వామి. ఈ ఉత్సవములు దక్షిణ భారతము దంతటను ప్రతి సంవత్సరము పుష్యబహుళ పాడ్యమినుండి జరుగుట ఆచారము. శ్రీ త్యాగరాజస్వామి తన గేయములలో "గిరిపై నెలకొన్న రాముని గురితప్పక గంటి" అనియు — "ధీరుడవు రామదాసుని బంధము దీర్చినది విన్నానురా" యనియు కీర్తించి, శ్రీ భద్రాచలముతో తనకుగల హృదయానుబంధమును వెల్లడించు కొన్నారు. సర్వాధిష్ఠానమైన శ్రీ భద్రాచల సీతారాముల దివ్యసన్నిధికి దేశీయులైన సంగీత సాహిత్య విద్వాంసు లందరు, తమంత, తాముగా విచ్చేసి, ఈ యుత్సవము లందు పాల్గొని ఈ మహదానందమును తమదిగా భావించుకొని యావత్ప్రజానీకమునకు సన్మార్గ దర్శకులై, దైవ ప్రబోధమును కల్గింతురని మా ప్రార్థనాశయము.

ఈ యుత్సవ సందర్భమున మేము సూచనా మాత్రముగా, కోరినంతనే కేవల శ్రీరామ భక్తి తాత్పర్యముతో మా ఆహూతులైన వారికి అమృతాతిథ్య మిచ్చుటకు ఉత్సాహులై అంగీకరించిన ఉదారులు, శ్రీ సీతారామ భక్తులు రాజమండ్రి వాస్తవ్యులైన శ్రీ జి. వరదరావుగారు మిక్కిలి ప్రశంసార్హులు.

ఈమహోత్సవ ప్రణాళికను తొలుత మాకు ప్రబోధించి కార్యనిర్వహణమందును సహభాగులై, తగినసలహాల నిచ్చుచున్న పండితులు శ్రీకల్లూరి వీరభద్రశాస్త్రిగారు అభినందనీయులని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ మాధవరావు వ్రాస్తున్నారు.

కార్యక్రమ వివరాలు

ది 15—12—1960 గురువారం ధనుర్మాస ప్రారంభము. సాయంత్రము 5 గంటలకు మంగళవాద్య స్వస్తివాచనములతో గోదావరినుండి శ్రీస్వామివారికి పూర్ణకుంభముతో— తీర్థానయనము— మహాభిషేకము (తొళక్కావ్).నిత్యము వేకువ 4 గంటలు మొదలు 5. 30 వరకు— ప్రబోధోత్సవము— సుప్రభాత కీర్తనము.ఉదయం గం. 5. 30 మొదలు గం. 6ల వరకు బాలభోగము. ఉదయం గం.6. 30లు మొదలు గం. 10ల వరకు— వేదపారాయణము,శ్రీమద్రామాయణ పారాయణము. సాయంత్రం గం.5.30 లమొదలు గం. 7 వరకు—శ్రీమద్రామాయణమునుండి ప్రధానఘట్టముల పురాణోపన్యాసము. సాయంత్రం గం. 7లు మొదలు గం.9. 30 వరకు— సంగీతసభలు, పండిత ప్రసంగములు, హరికథలు, తరంగ—అష్టపది— రామదాస కీర్తనాగానము. రాత్రి గం. 10లకు శ్రీ స్వామివారికి ఏకాంతసేవ.

సన్మాన సభ

ది22—12—1960 గురువారం సాయంత్రం 4 గంటలకు 'ఆంధ్రప్రభ' పత్రికాసంపాదకులు, శ్రీ భద్రాచల శ్రీ సీతారామాలయ సముద్ధరణసంఘ నిధి సేకరణయందు తమ పత్రికాముఖమున సముత్సాహము చూపి తోడ్పడిన నీలంరాజు వేంకటశేషయ్యగారికి శ్రీ భద్రాచల సీతారామాలయ సముద్ధరణ సంఘ సభ్యమున తదిధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిచే వేదస్వస్తి పురస్సరముగా "సన్మాన ప్రదానం" సభాధ్యక్షులు: మద్రాసు ప్రభుత్వ దేవాదాయశాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ యం. భక్తవత్సలంగారు, స్వాగత వక్తలు: శ్రీ భద్రాచల సీతారామస్వామివారి దేవస్థాన సంఘము సన్మానపత్రం: సముద్ధరణ సంఘ సభ్యులు శ్రీమాన్ వరదా చార్యులుగారు.

విద్వద్బృందం

వేదపారాయణము:(1). బ్రహ్మశ్రీ [illegible] [illegible] అవధానులుగారు, [illegible] (2) [illegible] ఘనపాఠిగారు, [illegible] శ్రీమద్రామాయణ పారాయణ—ప్రవచనములు: శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రిగారు గుంటూరు. ఉపన్యాసకులు: (1). శ్రీమాన్ పండిత వేదాంతం జగన్నాథాచార్యులుగారు(2)శ్రీ తిరుపతి దేవస్థాన ఆస్థాన పండితులు,శ్రీమాన్ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు, తిరుపతి.(3) శ్రీ పండిత గోపదేవ్ శాస్త్రిగారు,హైదరాబాద్, (4). శ్రీ కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులుగారు, విజయవాడ. గాయకులు: (1) శ్రీమాన్ వింజమూరి వరదరాజయ్యంగారు (ఆలిండియా రేడియో సంగీత విద్వాంసులు) హైదరాబాద్. (2).శ్రీమంగళంపల్లి బాలమురళీకృష్ణగారు, (ప్రిన్సిపాల్—ప్రభుత్వ సంగీత కళాశాల)విజయవాడ. (3). శ్రీమహావాది వెంకటప్పయ్యశాస్త్రిగారు, గుంటూరు. (4). కుమారి శ్రీ శ్రీరంగం గోపాల రత్నంగారు(ఆలిండియా రేడియో గాయకులు) విజయవాడ, హరికథలు: (1). శ్రీమాన్ పంచాంగం వెంకటాచార్యులుగారు, ముక్తిపల్లి అగ్రహారం,(2). శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రిగారు. తెనాలి.(3). శ్రీ అమ్ముల విశ్వనాథం భాగవతార్‌గారు, బందరు. (4). శ్రీ లంకా వెంకట సుబ్బయ్యశాస్త్రి భాగవతులుగారు, గుంటూరు, నాయులీసం విద్వాంసులు: (1). నోరి నాగభూషణంగారు(ప్రభుత్వ సంగీత కళాశాలాధ్యాపకులు) హైదరాబాద్.(2). శ్రీ అంబడిపూడి శ్రీరామమూర్తిగారు, గుంటూరు. (3). కుమారి అల్లు సత్యవతిగారు, రాజమండ్రి, మృదంగం విద్వాంసులు:(1). శ్రీ మహదేవు రాధాకృష్ణరాజుగారు, (ప్రభుత్వ సంగీతకళాశాల మృదంగాధ్యాపకులు) విజయవాడ. (2). శ్రీ జి. కమలాకర్‌గారు, రాజమండ్రి. (3). శ్రీమతి బి. రత్నమాలగారు, విజయవాడ. (4). శ్రీ బూర్గుల రామనాధంగారు. తెనాలి., సంకీర్తనాపరులు: (1). శ్రీ కాశిభట్ల సీతారామయ్యగారు. ఒబ్బిపల్లి. (2). శ్రీ హరి సీతారామయ్యగారు. కైకలూరు. (3).శ్రీ హేలం రాజు సీతారామయ్యగారు, ఒంగోలు.(4). కుమారి శ్రీ ఒల్లాడ సీతామణిగారు, తంపూరా.

ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక

7-12-60 వెల 25 న.పై.

ప్రేమ మధువు - ప్రేమపాత్ర — రావూరుగేయం

అహింసాభారతానికి వ్యాసుడు డా॥ పట్టాభి

ప్రయోజనంలేని ప్రశ్నలు — ప్రవీణ్

కథలు

త్రిల్లింగ్ లవ్; విచలిత; అభోగి; కృష్ణవేణీ; అంతాగమ్మత్తు

వివిధ విషయాలు

పాఠకుల ఉత్తరాలు, లోకాలోకనం, ప్రాతస్స్మరణస్తోత్రమ్, తెలుగుకళలు, ఊహాగానం, ఖజురాహో, వారఫలాలు,సాముద్రికం

చిత్రప్రభ

సినీమా రంగంలో నా అనుభవాలు — శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు

చిత్రలోకంలో వార్తలు .... కొత్త చిత్రాలు

ప్రమదావనం

తెల్మా, జవాబులు, వియ్యం అప్పడాలు-పిడియాపం

వేంకటేశ ప్రపత్తి — సామవేదం జానకిరామశర్మ

వచ్చేవారం: "ప్రభ గళ్ళనుడికట్టు" పై ఏమిరు చూడండి.

మానవ వ్యక్తిత్వ నిర్మాణమే విద్యకు కర్తవ్యం

—: x :—

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి అభిభాషణ

వాల్తేరు, డిసెంబరు 3:—

మానవ వ్యక్తిత్వ నిర్మాణానికి విద్య కృషిచేస్తూపోతే మానవుని అభివృద్ధిని పరిమితంచేస్తున్న చరిత్ర, సంస్కృతి, మతం మొదలైన సరిహద్దులను మానవుడు అధిగమించటం అసాధ్యం కాజాలదనీ, మానవజాతి మనుగడకు కనిపిస్తున్న ఆశాజ్యోతి అదిమాత్రమేననీ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నేడిక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయం 34వ స్నాతకోత్సవోపన్యాసమిస్తూ అభిభాషించారు.



నవ ప్రపంచ పునఃసృష్టికిదిగి, దానితో ప్రభావితులు కావటంకంటె భారత యువతీ యువకులకు మరొక మహోత్తమ కృషి ఉండగలదనితాను భావించ జాలనని డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి అన్నారు.

యుద్ధానికి అస్కారంలేని ప్రపంచ వ్యవస్థా నిర్మాణ కృషిని భవిష్యత్‌తరాలవారు మనయుగంలోని అతి ప్రధాన కృషిగా పరిగణించగలరని ఆయన అభిభాషించారు. శాంతి సాధన అగ్రరాజ్యాలకు సంబంధించిన విషయం మాత్రమే అన్న భావం ప్రజలలో కలదనీ, ఇదివాలా దోషభూయిష్టమైన దృక్పథమనీ, ప్రపంచంలోని మానవులందరు—పెద్దా చిన్న అనే తారతమ్యం లేకుండా శాంతిపై ఆసక్తి కలిగి ఉన్నారని డాక్టర్ శ్రీమాలి వక్కాణించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"మనది అగ్రరాజ్యం కాక పోవచ్చు.అయినా మానవ నాగరికత భవిష్యత్తులో మనకు భాగస్వామ్యమున్నది. అందుచేత సహనం, పరస్పర అవగాహనలపై ఆధారపడే నవ ప్రపంచ వ్యవస్థ వేళ్లు పాతుకునే విధంగా ప్రజాభిప్రాయాన్ని తీర్చి దిద్దటం మన కర్తవ్యం"

ప్రపంచ శాంతికోసం మనం నిష్పక్షికంగా, నిస్వార్థంగా కృషి చేస్తే దాని వలన ఒక నైతిక శక్తి ఉత్పన్నమై ప్రపంచ ఉద్రిక్తతగ్గి,అందరిలో ఒకే దృక్పథం విలసిల్లి తీరగలదనిఆయన అన్నారు.

మానవజాతిలోగల చెడుగుల నన్నింటిని క్షాళనం చేయగల పరమ సత్యం తమకే తెలుసునని అహంకరించేవారు భారతదేశవాణిని ప్రస్తుతం "పెడ చెవినిపెడితేపెట్టవచ్చుననీ,అయినప్పటికీ గత సంస్కృతిచరిత్రల లోతులనుంచి,అనుభవాలనుంచి వ్యక్తమౌతున్న మనవాణి ఒకరోజున ప్రపంచాన్ని మేల్కొల్పి తీరగలదని డాక్టర్ శ్రీమాలి ఉద్ఘాటించారు.

"మనం ఈకృషిని సాధించ గలిగితే బుద్ధుడు, గాంధీ మొదలైన ఆధ్యాత్మిక నాయకులు మనకిచ్చి పోయిన గొప్ప వారసత్వానికి మనం అర్హులం కాగలం" అని ఆయన ఉద్బోధించారు.

విద్యార్థులు విశ్వవిద్యాలయ ఆవరణను వదిలి జీవితంలో అడుగిడబోయే సమయంలో వారికి ఎన్నో ఆశలు, తమను ఎదుర్కొన బోతున్న అనిశ్చిత భవితవ్యాన్ని గురించిన భయసంకోచాలు ఎన్నో ఉంటాయనీ, అయితే,వారి ఆశలన్నీ నిజమై, భయా నిరాధారమైనవని నిరూపణ కాగలదనే తాను ఆశిస్తున్నానని డాక్టర్ శ్రీమాలి అన్నారు. విద్యార్థులు తమఆకాంక్షితాలను సిద్ధింపచేసి కొనటంకోసం మన యుగంలో జరుగుతున్న విప్లవ స్వభావాన్ని వారు అవగాహన చేసి చూపటం అవసరమని ఆయన సలహా ఇచ్చారు.

1957లో రష్యనులు మొదటి స్పుత్నిక్‌ను ప్రయోగించిన సంఘటనను నూతన విప్లవ ప్రారంభంగా పరిగణించాలనీ, దానిని ఆదిలో అగ్నిని కనుగొన్న సంఘటనతో ఇనుము ఉపయోగాన్ని నేర్చుకొన్న సందర్భంలో ఆవిరి యంత్రావిర్భావంతో అణుశక్తిని కనుగొన్న సంఘటనతో పోల్చవచ్చునని కేంద్ర విద్యామంత్రి అన్నారు. మానవుడు ఈనాడు రోదసిని జయించాడనీ, చంద్రునివద్దకు, శుక్ర అంగారక గ్రహాలవద్దకు గ్రహాంతరయానం చేయటానికి సిద్ధమవుతున్నాడనీ కూడా ఆయన అన్నారు.

రానున్న 40 సంవత్సరాలలో అనేకవిజ్ఞానశాస్త్ర రంగాలలో ఎంతో అభివృద్ధి జరగగలదనీ, మానవుడు విశ్వ రహస్యాలను తరచి తరచి కనుగొనగలడనటం నిస్సందేహమని డాక్టర్ శ్రీమాలి అన్నారు. అంతేకాక, అనేక వ్యాధులను జయించటం ద్వారా మానవజీవన పరిమితి ఇప్పుడు ఇదివరకటికంటే చాల పెరిగినదనీ, ఘఖుంగాని వ్యాధులుగ యిప్పుడు పరిగణించబడుతున్నవాటినికూడ జయించటంతో ఇక ముందు మానవుని ఆయుఃప్రమాణం ఇంక పెరగగలదని ఆయన పేర్కొన్నారు.

వారసత్వ లక్షణాల అవగాహనకు ప్రయత్నాలు జరుగుతున్నవని, అనతికాలంలోనే మానవుడు, జీవస్వభావంపై ఆధిపత్యం సంపాదించి వారసత్వ లక్షణాలు అనుశ్రుతం కాకుండా నిరోధించే శక్తికూడా సంపాదించవచ్చునని ఆయన అన్నారు.

రసాయనికవిధానాలద్వారా ఆహారాన్ని తయారుచేయటమేకాక రసాయనిక ఎరువులు మొదలైనవి పంటల తెగుళ్లను హతమార్చి అధికోత్పత్తిని సాధిస్తున్నవి కనుక జనాభా పెరుగుదలను చూచి ఆర్థిక ప్రణాళికా కారులు ఆందోళన చెందనవసరం లేదనికూడా ఆయన అన్నారు.

శాస్త్రీయ విషయాలలో ఇంజనీరింగ్ జరుగుతున్న పరిశోధనల విషయం ప్రస్తావించి నిన్నటిరోజున కట్టు కథగ కనిపించిన అనేక అత్యద్భుత విషయాలు ఈనాడు వాస్తవంగా కంటిముందు కనిపిస్తున్నాయని డాక్టర్ శ్రీమాలి ప్రశంసించారు.

అయితే, మానవుడు ప్రకృతిపై ఒకవంక ఇంత ఆధిపత్యం సంపాదించగా ఈ పరిశోధనలు అనేక విధ్వంసక శక్తులను బంధాలనుంచి విముక్తి చేసినవని తత్ఫలితంగా మానవ నాగరికత సంపూర్ణంగా విధ్వంసమై అదృశ్యమై పోగల ప్రమాదం దాపురించినదని ఆయన హెచ్చరించారు.

అటం, హైడ్రోజన్ ఆయుధాల విషయం ప్రస్తావించి భూగోళంనుంచి యావజ్జీవరాసులను తుడిచివేయగలన్ని మారణాయుధాలకు ఈనాడు కొదవలేదనీ, మానవుడు ఈ విధ్వంసకాయుధాలను కేవలం యాదృచ్ఛికంగా కాక ఎంతో శ్రమపడి పరిశోధించిన మీదటనే కనుగొన్నాడని ఆయన పేర్కొన్నారు.

మారణ శక్తుల విస్తృతికి మానవజాతి ఎంతగానో ప్రయత్నిస్తున్నది గాని దానిని శాంతి ప్రయోజనాల వినియోగానికి ఉపయోగించుకొనగం నైతిక, రాజకీయ యంత్రాంగ నిర్మాణానికి మాత్రం మానవజాతి ఆలోచించటమే లేదనీ, ఇదే ఈనాటి విషాదకర పరిస్థితి అని కేంద్ర మంత్రి అన్నారు.

మానవుడు ప్రకృతి నిర్బంధాలనుంచి చాల వరకు విముక్తుడైనాడు కాని, తనవాసనలకు తానే దాసుడవుతున్నాడనీ, తత్ఫలితంగా సిరిసంపదలు ఉదయించినుండగా ఆతడు మాత్రం ఆత్మవిధ్వంసక కృషిలో లీనమై ఉన్నాడని ఆయన అన్నారు.

మారణాయుధాలు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుండటం చేత మానవజాతి అంత్యదశకు చేరుకొన్నది అనే భయాందోళనలకు అస్కారం కలుగుతున్నదనీ, ఇది చాల భయంకరమైన విషయమే అయినప్పటికీమానవజాతి సర్వ విధ్వంసం కావటం సాధ్యం కాదని ఎవరూ అనలేరని కూడ డాక్టర్ శ్రీమాలి వివరించారు.

ప్రపంచాన్ని ఈ ప్రమాదంనుంచి కాపాడటానికి అణ్వాయుధాల సంపూర్ణ నిషేధం తక్షణావశ్యకత అనీ, గత కొద్ది సంవత్సరాలుగా మిత్రరాజ్యసమితి ఈ కృషిలో నిమగ్నమై ఉన్నా ఇంతవరకు పరిష్కారం మాత్రం కనుచూపు మేరలో కనిపించటం లేదని విద్యామంత్రి చెప్పారు.

ఇది ఇలా ఉండగా ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రతర మవుతున్నదనీ, ఇది ఎప్పుడు ప్రత్యక్ష యుద్ధం కాగలదో తెలియదనీ, వివిధ దేశాలమధ్య పరస్పర సందేహానుమానాలున్నంత వరకు ఏ పక్షమూ నిరాయుధీకరణకు సాహసించ జాలదని కూడ మంత్రి అన్నారు.

ఏదో ఒకపక్షం తనకు తాను నిరాయుధీకరణ చేయాలన్న ప్రతిపాదన చాల అసహజమైన ప్రతిపాదన అనీ, ప్రాచ్య పాశ్చాత్య పక్షాలలో ఏదీకూడా ఇందుకు అంగీకరించదని ఆయన అన్నారు.

పరులను నాశనం చేయటానికి ఈ ఆయుధాలను ప్రయోగిస్తే ఇరుపురూ అంతరించి పోగలరని మాత్రం ఇరుపక్షాలు గ్రహించటం అవసరమనికూడ ఆయన అన్నారు.

ప్రపంచాన్ని అంతా ఒకే మహాసేనలో పోయవచ్చునన్న పూహను అగ్రరాజ్యాలన్నీ వదలాలనీ, ప్రతి దేశానికి తన ప్రజలకు సరిపోయే తగిన రాజకీయ వ్యవస్థను నిర్మించుకొనటానికి అవకాశమియ్యాలనీ ఆయన వక్కాణించారు.

తమ జీవిత సాధనం తమకే లేదని, ప్రపంచంలోని సర్వజాతులకు సర్వ అధికారాలు [illegible] నైనదన్న భావాన్ని [illegible] [illegible] ద్విజన సంతతికి [illegible]

(మిగతా 8 వ కాలంలో)

టి. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు

HYDERABAD, Dec. 2

Following is the provisional list of Register Numbers of candidates who have passed the T.S.L.C. Examinations (both Basic and Non-Basic) for Andhra area held by the Commissioner for Government Examinations, Andhra Pradesh, in September, 1960:

SECONDARY GRADE (REGULAR)

1 2 5 7 17 19 20 21 26 to 34 36 38 39 41 42 44 45 47 to 49 51 54 to 60 62 to 65 67 to 69 71 to 73 75 78 79 80 81A 92 to 95 100 02 06 08 10 14 18 20 25 26 28 31 33 37 39 41 44 to 53 55 to 59 61 63 64 66 69 72 74 to 77 83 to 85 87 95 97 99 201 12 14 22 27 28 29 31 32 34A 36 37 42 43 50 54 to 56 58 60 62 64 to 68 70 73 83 to 86 89 90 93 95 97 300 01 04 05 07 08 11 13 to 15 19 20 23 25 to 28 30 34 36 38 to 44 46 47 49 to 51 53 to 56 56A 68 69 75 84 86 92 97 99 400 02 04 to 07 09 to 12 14 15 19 23 29 31 to 33 36 37 39 41 42 48 49 to 52 57 68 69 72 79 81 92 500 02 11 to 14 17 to 24 26 to 28 30 32 to 35 38 43 48 51 56 59 to 62 65 72 76 78 80 85 87 92 93 94 95 612 19 20 22 27 31 32 34 to 38 41 42 49 61 64 66 67 69 72 to 74 78 83 88 93 95 96 704 05 06 07 09 10 14 to 16 18 19 and 25.

ELEMENTARY GRADE

735 36 42 43 56 57 to 61 63 65 to 69 72 73 to 75 85 86 87 93 to 95 97 98A 803 07 15 16 24 39 40 43 44 46 49 to 51 53 to 57 59 62 63 65 66 75 to 77 88 901 02 08 13 26 28 to 31 33 to 36 37 40 43 49 61 65 77 84 90 to 92 93 1002 04 13 14 16 17 21 23 24 26A 26C 26D 26F 26G 26H 26I 26J 26K 26L 26M 26N 26O 26Q 27 28 1030 33 35 37 39 41 to 44 48 51 53 57 59 60 65 66 67D 68 73 76 84 85 to 87 91 92 95 96 97 99 1102 05 06 08 09 12 12A 15 to 17 20 21 23 to 25 29 32 35 to 37 49 50 52 63 65 66 67 72 74 75 78 80 84 86 93 96 to 98 1201 03 11 13 14 19 21 24 to 29 44 45 47 to 49 50 51 55 60 61 65 to 67 72 73 75 80 81 87 88 97 1300 01 02 05 07 to 10 12 to 14 22 24 26 27 29 and 37.

SENIOR GRADE (BASIC)

1341 to 44 46 48 to 55 57 58 60 to 65 67 69 74 76 78 80 83 86 94 97 98 1401 04 07 08 15 to 18 20 22 25 27 28 31 35 37 40 41A 42 45 48 50 51 55 58 63 72 74 75 77 78 80 90 94 96 97 1504 17 24 28 29 31 33 37 40 41 44 to 48 51 53 61 62 64 66 68 69 71 73 75 77 to 79 81 82 84 to 86 88 90 91 98 1604 06 07 11 13 to 17 24 25 27 30 to 34 38 to 42 45 to 48 50 to 52 53A 54 to 58 60 to 62 64 to 67 68 70 to 72 75 to 77 79 84 85 89 95 96 1707 09 10 12 18 19 23 30 32 36 37 42 43 47 53 56 58 59 61 62 64 to 66 68 to 72 77 80 82 89 90 98 1802 03 05 06 08 11 to 14 18 20 22 24 25 to 27 29 31 32 35 36 38 to 40 41 42 45 46 48 49 51 53 55 56 57 to 62 64 65 67 68 71 72 73 75 77 79 to 82 86 88 to 90 1900 21 24 & 33.

JUNIOR GRADE (BASIC)

1951 54 56 57 58 64 66A 71 74 79 84 88 & 93.

SECONDARY GRADE (TEACHER PRIVATE)

2000C 00F 05 06 08 to 11 12C 12D 12F 12G 18 24 26 27 40 43 47 53 54 56 62 67 71 72 75 78 80 85 89 2103 10 15 19 24 27 34 51 59 61 74 75 79 81 82 92 2200 02 05 06 14 28 & 30.

BASIC SENIOR GRADE (TEACHER PRIVATE)

2239 40 41A 48 51 54 58 to 60 66 77 80 86 & 90.

Following is the provisional list of Register Numbers of candidates who have still to pass in groups mentioned against their numbers for securing a complete pass:

SECONDARY (REGULAR)

3b 4bd 6b 8b 9b 10bcd 11ac 12b 13ab 14b 15A-b 16b 18ab 22b 23abc 24a 25b 35b 37bc 40bc 43b 46b 50bc 52b 53abd 61b 66b 70b 74b 76b 77b 81abc 82bc 83abd 84b 85b 86b 87b 88b 89a 90b 91abc 96bcd 97b 98b 99d 101ab 03b 05abd 07bc 09ab 11b 12b 13b 15ab 16b 17b 19bc 22abc 23b 24b 27b 29b 30b 32b 34b 35b 36c 38b 40b 42b 43bd 54ab 60ab 62b 65bc 67abc 68ac 70bc 71b 73abc 78c 79ab 80a 81ab 82bc 86ab 89a 90ab 91ab 92b 93b 94b 96b 98ad 200b 02abd 03b 04bc 06b 07abc 09b 10abc 11abc 13b 15b 16b 17ab 18abd 19b 20bcd 21a 24b 25b 30b 33b 34b 35b 38b 39b 40b 41b 44b 45ad 46b 47bc 48bd 49b 51ac 52b 53b 57b 59bc 61b 63bc 69b 71b 72b 74bc 75b 76c 78bcd 79b 80a 81cd 82c 87abc 88b 91b 94b 96b 98b 99bc 302b 03c 06b 09bd 10bc 12b 16b 17b 18b 21bc 22bc 24b 29b 31b 32a 33b 35c 37b 45b 48bd 52b 57abd 58b 59ab 60b 61b 62acd 63c 64abc 65bcd 67b 70bd 71b 72ab 73ac 74b 76b 77b 78bc 79b 80b 81b 82b 83b 85b 87b 88b 89b 90bc 91c 94b 95c 98b 401b 03b 08b 13b 16bc 17bcd 18b 20b 21bc 22b 24bc 25b 26abc 27b 28b 30bcd 34b 35ad 38b 40ab 43b 44bc 45b 46b 47b 53bc 54abc 55c 56bc 58b 60b 461abc 62bc 63c 64abc 65b 66bc 67b 70b 71bd 73b 74ab 75b 76b 77b 78abd 80b 83b 84ab 85bc 86bc 87c 88b 89abc 90bc 91c 93bcd 94b 96b 97bcd 98ab 501b 03b 04b 05b 06b 07b 08b 09bd 10b 15b 16b 25b 29b 31ab 36bcd 37b 39c 40b 41b 42b 44b 45b 46b 47b 49b 50b 52b 53b 54b 55b 57b 58b 63abc 64abc 66b 67c 68A-b 69b 70c 71b 73b 74b 77b 79bcd 82bc 83b 84abd 86b 88b 89bc 90ab 91c 96b 97b 98d 99b 600b 01b 02bd 03bc 04b 05a 06ac 07abc 08b 09ab 10abd 11b 13b 14b 15b 16bc 17abd 18abc 21b 23bc 24ac 25bcd 26b 28b 29bc 30b 33b 39b 40b 43b 44b 45b 46bc 47b 48bc 50b 51b 53b 54b 55b 56bcd 57b 58b 59ab 60c 62bd 63b 65b 68b 70B-c 71b 75b 76ab 77ac 79acd 80b 81b 82b 84c 85a 86ac 87ab 89ab 91abc 92bc 94ab 97b 98bcd 99bc 700bc 01bc 02b 03b 08ab 11b 12b 13b 21b 22d 23b 24d and 1986bc.

ELEMENTARY GRADE

726b 27c 28b 29cd 30b 31bd 33abc 34a 38ab 40abd 41b 44abd 49acd 53d 55ad 62c 64c 76a 77a 79c 79A-ab 83c 84ac 88ac 89b 91c 92bc 96ac 99abc 801ab 04ac 05b 06bcd 08bc 09c 10c 11b 14c 18d 19c 21bd 22c 23c 25acd 26a 27a 28ab 29bcd 30bd 32d 33b 34c 34A-d 35c 36a 37c 38abd 42acd 48abc 58bd 60bcd 64acd 67bcd 69ac 70abc 73bc 74bcd 78d 79d 81bc 85a 86bc 89a 90b 91bc 92c 93c 95bcd 96acd 97cd 99b 900ab 03abd 04d 05c 07d 09acd 10c 11b 14ac 15ac 16abd 17c 19b 20cd 21c 22acd 23acd 24c 27b 32bd 38b 39b 42b 44ab 45c 46ac 47a 48d 52acd 53c 54acd 55b 56bc 58acd 59b 60bc 62abd 63b 64d 66ab 67cd 68bd 69b 70ab 71ac 72c 73abc 74ab 75ac 76acd 78bcd 79c 80cd 81c 82c 83bc 85cd 87c 94a 95a 96bd 97ac 98c 99bcd 1000b 01ac 03ab 05acd 07d 08b 09d 11bc 12bcd 15b 18c 20cd 22bc 25bcd 26ad 26B-ab 26E-a 26P-a 26R-a 26S-abc 27A-a 27B-b 27E-bc 27F-ac 27G-cd 27H-abc 29a 36A-acd 38ac 40d 45bc 46b 47acd 49b 52b 55ad 58ac 61c 62a 63ad 64cd 67A-acd 69c 70d 71c 72ad 74abd 75d 77ab 78c 79bc 80c 81c 82c 83c 88c 89ac 90bd 93acd 94c 98a 1100acd 01bd 03c 04cd 07abd 11ab 12B-c 13ac 14abc 18ac 19ad 26c 27c 28ac 30acd 31c 33b 38c 39c 40d 41c 42ac 43c 44bc 46cd 47bcd 51c 55b 56bc 57cd 58abd 59ac 60b 61c 62c 64ab 68acd 69b 70d 71d 73a 76ac 77c 79abc 81b 82bc 83bc 87abc 88ac 90bcd 91ad 92c 94b 99cd 1202d 04cd 05c 06cd 07c 08acd 09bc 10cd 12ac 16bd 17cd 18c 20ad 22b 23cd 30ab 31a 33b 34bd 35bc 36b 37abd 38bcd 40d 41d 43cd 43a 46ab 56abc 57ab 59a 62c 63bc 64cd 68c 69b 70a 71b 74a 76b 77acd 78bc 79a 82abc 83a 85ac 86c 89ab 90cd 91d 93c 94c 96b 98c 99c 1303cd 04a 06ad 11a 15bd 17d 18c 19a 19A-a 20a 21b 23b 25d 1328d 30acd 31d 32c 34bc 35abc 36b 38ad 39A-abd.

SENIOR BASIC

1345d 47ad 56d 59d 66d 68d 70d 71d 72d 73d 75d 77d 79d 81ad 82bd 84d 85ad 88a 89ad 90acd 91d 92a 93ad 95abd 96ad 99d 1400ad 02d 03d 05d 06d 09acd 10d 11d 12d 13d 14d 19ad 21d 23d 24d 26d 29d 30ad 42d 33d 34d 36d 38d 39ad 41ad 43d 44a 46d 49d 53d 54d 56d 57d 59d 60d 61d 64d 65d 66d 67d 68d 69d 71d 73d 76d 79d 81d 82d 84d 85d 86d 87d 88ad 91d 92d 93d 95d 98d 99d 1500cd 01d 02d 03cd 05d 06d 07ad 08d 09d 10d 11d 12ad 13d 14d 15ad 16d 18bd 19d 20d 21d 22cd 23d 25bd 26d 27d 30d 32d 34d 35d 36bcd 38d 39d 42d 43ad 49d 50b 52a 54d 55ad 56a 57d 58d 59d 63d 65d 67d 70d 72d 74d 76d 80abd 83d 87d 89b 92d 93ad 94bcd 95d 96bd 97d 99d 1600d 01d 02a 03d 05a 08a 09ad 10d 12d 18d 19b 20a 21cd 22a 23ad 26d 28d 29d 29A-d 35d 36d 37d 43d 44d 49d 53cd 59d 63d 69d 73d 74d 78d 80d 81d 82d 83d 86cd 87d 88d 90d 91ad 92d 94d 97ad 98d 99d 1700d 01cd 02d 03d 04d 05d 06d 08ad 11d 13cd 14d 15d 16d 17d 20ad 1721ad 22d 24d 25d 26d 27d 28d 29d 31d 33d 34cd 38d 39d 40d 41ad 44d 45d 46d 48d 49d 50d 51bd 52d 54ad 55d 57d 60d 63d 67d 73d 74d 75d 76d 81ad 83d 84d 86d 87d 88d 91d 92d 93d 94d 95d 96ad 97d 99acd 1800ad 01d 04d 07d 09d 10d 15ad 16d 17ad 21ad 23ad 28d 30d 33d 37d 41ad 43cd 44ad 47ad 50d 52d 54bd 63d 66d 69acd 70d 74d 76d 78d 83d 84d 85d 87d 1889A-bcd. 91d 93d 93a 94d 95d 96d 97d 98adb 99d 1902d 03d 05d 06ad 07d 08d 09ad 11d 12d 13d 14d 15d 16d 17d 18d 19a 20d 22d 23d 25d 26d 26A-ad 27d 28ad 29d 30acd 31ad 32d 34d 35d 36bd 37d 38ad 39ad 41d 42d 42A-d 43d 44ad 45d 46ad 47d 48d.

JUNIOR GRADE

1949ac 50c 52bc 53bc 55ac 61abc 62ab 63c 68c 69ac 70c 73bc 75ac 76ac 78c 81bc 87ab 91bc 92bc.

SECONDARY GRADE (TEACHER PRIVATE)

1994b 95abd 97b 98bcd 99b 2000bcd 2000B-bc 2000D-ab 2000E-abd 02bc 03bc 04b 07b 12b 12A-ab 12B-b 12E-b 12H-b 13b 14b 15bc 16b 17ad 19a 20b 21b 22b 23b 25b 28b 29b 30b 31b 32b 33b 34bd 35bcd 36b 37bd 38bc 39bcd 41b 42bc 44bc 45b 46b 48bc 49b 50b 51b 52b 55b 57b 58b 59b 60b 61b 63b 65b 66b 68c 69b 70b 73ab 74b 76b 77b 79a 81b 82b 82A-b 83b 84b 86b 87b 88b 90bcd 91abd 91A-b 92b 93b 94b 95b 96b 97b 98b 99b 2100b 01b 02ab 04b 05b 06b 07b 08b 09bc 11bd 12bc 13ac 16bd 17b 18b 20b 21b 22b 23bc 25b 26b 28b 29acd 30b 31b 32b 33bc 35bcd 36b 37b 38ab 39bc 41bc 42bc 43c 44bc 45bc 46b 47b 48b 49b 50b 52b 53b 54bc 55b 56bc 57bcd 58b 60b 62bc 63bc 64bd 65b 66bd 67b 68bc 69abc 70 bcd 71abc 72b 73b 76b 76A-b 77bc 78bd 80b 83bd 85bc 86abo 87b 88acd 89bcd 90ab 91bd 93b 94b 95A-a 95B-b 95D-bd 96b 97c 98b 99ab 2201ab 03b 04bcd 07bc 08bc 09bc 10b 12b 13abc 15abc 16abc 17b 18b 19b 20b 20A-b 21abc 22bc 23bd 24b 26b 27bc 29b 31b 32b 33b 34 34A-ab 34B-b 35ad 36acd 37a 38d 41d 41B-d 42ad 44ad 45ad 46ad 47d 49ad 50ad 52ad 53ad 55d 56ad 57ad 62ad 63ad 64ad 65a 67d 68d 69d 70ad 71ad 72ad 73acd 74d 75d 76ad 78d 79ad 81d 82ad 83ad 84ad 85ad 87d 88ad & 2289d.

Results of the following candidates are withheld due to certain objections: 15 482 575 690 717 747 750 770 771 778 798 880 884 1019 1025A 10271 1031 1036 1050 1056 1067B 1110 1253 1316 1387 1396A 1447 1735 1819 1965 2001 2108A 2184 & 2243.

Candidates whose register numbers do not appear in the above list have failed completely in the examination and have to appear for all the subjects when they come up again. Candidates who intend to appear for the T.S.L.C. Public Examination to be held in March, 1961, may remit the fees before Dec. 15, 1960, without penal fee, and December 26, with a penal fee of Re. 1/- and send their applications through the proper channel to reach the Commissioner before Jan. 5, 1961.

తాజా వార్తలు

పారిస్, డిశంబర్ 3:—

ఇవ్వాళ ఇక్కడ పోలీసులకు, అల్జీరియన్ తిరుగుబాటుదారులకు జరిగిన సంఘర్షణలో తుపాకి కాల్పుల వలన ఒక ముస్లిం పోలీసుతో సహా ముగ్గురు మరణించారు.

• • •

కర్నూలు, డిశంబరు 3:—

ఇవ్వాళ కర్నూలు సబ్‌జడ్జి కోర్టులో ఒక కేసులో వాదిస్తూవున్న సమయంలో శ్రీ డి. వి. హనుమంత మూర్తి (57) హృద్రోగంవల్ల మరణించారు. ఆసుపత్రికి తీసుకొని వెడుతూవుండగా మార్గంలోనే ఆయన మరణించారు.

• • •

భారహ్ (బీహార్), డిసెంబరు 3:—

పది సంవత్సరాల తరువాత భారత దేశానికి అభివృద్ధి ప్రణాళికలకు విదేశీ ఋణాలు అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ చెప్పారు.

ఇప్పుడు పెద్దపెద్ద యంత్రాలు, కర్మాగారాలునెలకొల్పటానికి విదేశీ ఋణాలు అవసరమవుతున్నాయనీ, ఇవన్నీ ఉత్పత్తి ప్రారంభించిన తరువాత భారత దేశానికి విదేశీ ఋణాల అవసరం ఉండదని ఆయన వివరించారు.

ఢిల్లీకి గుప్తా పయనం

లక్నో, డిశంబరు 3:—

ఉత్తరప్రదేశ్ శాసనసభలో కాంగ్రెసు పార్టీ నాయకుడుగా నూతనంగా ఎన్నుకోబడిన శ్రీ చంద్రభానుగుప్త ఇవ్వాళ రాత్రి బయలుదేరి న్యూఢిల్లీ వెళ్లారు. ఆయన అక్కడ ప్రధాన మంత్రి నెహ్రూను, హోంమంత్రి శ్రీ పంత్‌ను, కాంగ్రెసు అధిష్ఠానవర్గంలోని తదితర నాయకులను కలుసుకుంటారు.

డిశంబరు 5 వ తేదీన ఆయన ఇక్కడకు తిరిగి వస్తారు. ఆయన నాయకత్వాన నూతన మంత్రివర్గం డిశంబరు 6 వ తేదీ మంగళవారంనాడు పదవీ స్వీకారం చేస్తుంది.

ప్రస్తుతం హైదరాబాదులో వున్న ఉత్తరప్రదేశ్ గవర్నరు డా. బి. రామకృష్ణారావు, ముఖ్యమంత్రిపదవికి డా. సంపూర్ణానంద్ రాజినామాను ఆమోదిస్తూ, డిశంబరు 6 వ తేదీవరకు పదవిని కొనసాగించవలసినదిగా కోరుతూ తంతి మూలకంగా తెలియజేశారు. శ్రీ గుప్తాను, నూతన మంత్రివర్గాన్ని నిర్మాణం చేయవలసిందిగా తాను కోరినట్లు కూడా గవర్నరు డా. రామకృష్ణారావు డా. సంపూర్ణానంద్‌కు తెలియజేశారు.

శ్రీ గుప్తా తాను ఢిల్లీకి బయలుదేర బోయే ముందు నేడు ప్రస్తుత ప్రభుత్వంలోని కొందరు సభ్యులను కలుసుకున్నారు. శ్రీయుతులు గిరిధరలాల్, శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీ విచిత్రనారాయణ శర్మ, శ్రీ జగమోహన్ సింగ్‌లను ఆయన నేడు కలుసుకున్నారు. వారిని కలుసుకున్న అనంతరం, మంత్రివర్గం నిర్మాణంలో తాను వారి సహకారాన్ని కోరానని, ఆయన ప్రభ ఆంధ్రప్రభ విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ గుప్తా నిన్న డా. సంపూర్ణానంద్‌ను కలుసుకుని దాదాపు ఒక అరగంటసేపు చర్చించారు.

———

[illegible], డిసెంబరు 3:—

[illegible] విజయా ప్రాం[illegible] [illegible] [illegible] [illegible] [illegible] 4 గంటలలోపు [illegible] [illegible] ప్రశాంతంగా వున్నది.

[5వ కాలం తరువాయి]

దనీ, నాగరికత విలసిల్ల జాలదనీ డాక్టర్ శ్రీమాలి ఉద్ఘాటించారు.

మానవుని ప్రగతికే ప్రమాదం సంభవించ చేయగల ఈనాటి సవాలును ఎదుర్కొనటానికి, తగిన నైతిక శక్తిని నిర్మించటానికి ప్రయత్నాలు జరగాలని ఆయన ఉద్బోధించారు.

కేంద్ర విద్యామంత్రి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"మానవుడు ప్రకృతి నిర్బంధాలనుంచి తనను తాను విముక్తి చేసికొన్నాడు. కాని, అతని వాసనలను జయించగల మానవ లక్షణాలను మాత్రం ఆమేరకు పెంపొందించుకొన జాలక పోయాడు. మానవుడుగా జీవించ గలగటమే ఈనాటికీ అతని ప్రధాన సమస్య. అందుచేత ప్రకృతి శక్తులపై విజయానికి, ఆత్మ విజయానికి మధ్యగల వ్యత్యాసాన్ని తొలగించటమే ఈనాటి ప్రధాన సమస్య. దానికోసం మన విద్య పూర్తిగా పునర్నిర్మాణమై పునర్వికాసం చెందాలి. గతంలో విద్య మానవునికి ఏదో ఒక ప్రత్యేక సంస్కృతినో సిద్ధాంతాన్నో బోధిస్తుండేది. అతనిని ఏదో ఒక వృత్తికి ఆయత్తం చేస్తుండేది. జీవరాసులలో మానవునికి ఒక హోదాను సమకూర్చగల నైతిక గుణాల అభివృద్ధిని మాత్రం నిర్లక్ష్యం చేసింది. సమగ్ర వ్యక్తిత్వాభివృద్ధి మన లక్ష్యమై భౌతిక వాదాన్ని ఆధ్యాత్మిక వాదాభివృద్ధితో ఎదుర్కోవాలి. హేతువాదాన్ని విశ్వాసంతో అదుపు చేయాలి. యాంత్రికతను సృజన శక్తితో నిరోధించాలి. మానవుడు ఆధునిక నాగరికతా ప్రయోజనాలను తిరస్కరించ నవసరంలేదు. మానవ వ్యక్తిత్వం లో సృజన శక్తికూడ భాగం. దాని అభివ్యక్తి కరణ అవకాశ మున్నంత వరకు మానవుడు శాస్త్రీయ పరిశోధనలను యాంత్రిక ప్రయోగాలను తన వ్యక్తిత్వానికి దెబ్బ తగలకుండానే వినియోగించుకొన గలడు. కొన్ని ఉత్పత్తులు గానీ, ఉత్పత్తి విధానాలు గానీ మానవ వ్యక్తిత్వాభి వృద్ధికి హానికరమైతే వాటిని విసర్జించ వచ్చు. పారిశ్రామికోత్పత్తి లక్ష్యం భౌతిక వస్తు జాలాన్నీ, యుద్ధ పరికరాలను తయారుచేయుటం కాదు. మానవుని విశ్రాంతిని పెంచితద్వారా మానవుడు మానవత్వ వృద్ధికి మార్గం వేసే సృజనాత్మక కార్యకలాపాలలో పాల్గొనేటట్లు చేయటమే దాని లక్ష్యం. జీవిత విషయాల విస్తృతి పెరగాలి. ప్రమాణాలు అభివృద్ధి చెందాలి. మానవ స్వభావ పరిణామ కృషిగా దాన్ని పరిగణించాలి. ఇది జరిగినప్పుడు ఆధ్యాత్మిక శక్తి, ప్రేమ, సహవాసభావం విమూర్త వికాసంతో ప్రకాశిస్తాయి. మానవుడు తన భవిష్యత్తును గురించి విచారచెంద నవసరం లేదు. అతడు చేయవలసినదల్లా తన జీవిత విధానాన్ని మానవ మార్గంలో పెట్టుకొనటమే. అలా చేస్తే యంత్రాలను సృష్టించిన మానవుడు ఆయుధాలకు లొంగి వెనుకబడి విస్మృతుడు కావనవసరంలేదు. మానవుడు సాధించిన విజయాన్ని యాంత్రిక సామర్థ్యాన్ని బట్టి కాక సృజనాత్మక శక్తి పెరుగుదలనుబట్టి కొలవాలి. విద్య ఒక్కటే మానవునికున్న ఆశాకిరణం. దానిద్వారానే మానవుడు తన స్నేహ సౌహార్దాలను, ప్రేమాదరాలను సమష్టి కుటుంబం విలసిల్లగల మేరకు విస్తృతం చేసికొనగలడు. విద్య మానవుని వ్యక్తిత్వ పునర్నిర్మాణానికి పూనుకొంటే మానవుడు ఈనాడు తన అభివృద్ధికి పరిమితులనువిధిస్తున్న చరిత్ర,సంస్కృతి, మతం మొదలైన సరిహద్దులను ఛేదించుకొనటం అసాధ్యం కాబోదు. ఇది చాల దీర్ఘకాలంమీదట జరిగేపని. అయినప్పటికీ మానవ జీవితానికీ మానవజాతి మనుగడకు ఇంతకుమించి మార్గం లేదు."

(2 వ కాలం తరువాయి)

కాబట్టే, ఒప్పందాన్ని పునః పరిశీలించ వచ్చునని కేంద్ర మంత్రి ఒకరు చేసిన ప్రకటనపట్ల శ్రీ సి. సుబ్బారాయుడు (కాం) విస్మయాన్ని వ్యక్తం చేశారు.

దీజలాల సమస్య ఆంధ్ర ప్రజలకు జీవన్మరణ సమస్య అనీ, అందుచేత దీనిని అఖిల భారత స్థాయిన పరిశీలించాలనీ శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (కాం) అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి న్యాయ సమ్మతమైనదనే విషయం అందరికీ తెలిసినదే గనుక ఆంధ్రకు అన్యాయం జరగదనే తాను భావిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

ఇంకా శ్రీయుతులు బసవమానయ్య (స్వ) బి. సత్యనారాయణ (కాం) మౌలాసాహెబ్ (కాం) ప్రభృతులు కూడా చర్చలో పాల్గొన్నారు.

బొంబాయికెర్బు రేట్లు

బొంబాయి, డిసెంబరు 3:—

బొంబాయిలో శుక్రవారం రాత్రి10 గంటలకు వున్న కెర్బు రేట్లు :—

టాటా స్టీల్ (ఆర్డి)	140.75
ఇండియన్ ఐరన్	23.68
సెంచరీ	463.00
నేషనల్ రేయాన్	486.00
బాంబే డైయ్యా	583.00
కాలికో	300.00
హింద్ మోటార్	19.68
వెండి :—	
వార్ని శిరం	196.20
పుష్యం	197.90
బంగారం :—	
వార్ని శిరం	114.65
పుష్యం	116.00
ఆముదం విత్తులు	33.81
ప్రతి జరిల్లా వి.పక్	589.00
అముదాలు పే	179.00
వేరుశనగ ఫి.జబరి	210.00
డిసెంబర్ జనవరి	116.00

వివిధవ్యాసానుబంధం

శాసనసభ్యులకు ఉండదగిన అర్హతలు

అర్హతలేనివాడు ఒకపనిలో ప్రవేశించినప్పుడు వానిమూలంగా ఇతరులకు సంఘానికీ కలిగే నష్టం ఇంతాఅంతా కాదు. బట్టలు ఉతకడం చక్కగా తెలియని చాకలి బట్టలను చింపుతాడు; వైద్యశాస్త్రంతెలియని వైద్యుడు రోగులను చంపుతాడు; తాపీపని చక్కగా తెలియనివాడు కట్టిన ఇండ్లు కూలిపోతవి - ఇదేవిధంగా శాసనసభ్యత్వానికి అర్హతలేనివారు శాసనసభాసభ్యులుగా పని చేయడంమూలాన శాసనసభలు చేయవలసిన పనులు చక్కగా జరగకపోవడం, పరిపాలనావిధానం వెనుకబడిపోవడం, సంఘం అంతా తారుమారుకావడం జరుగుతుంది. అందుచేత వీరికికూడ ప్రత్యేక అర్హతలు ఉండడం అవసరమని ఏర్పడుతూ ఉంది.

రచన: **ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య**

కొన్నివారాల క్రిందట మనరాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ అలహాబాదు హైకోర్టున్యాయవాదుల సభలో ప్రసంగిస్తూ, "శాసనాలను అర్థం చేసుకొని వాటికి సమ్మతంగా వివాదాలను పరిష్కరించవలసిన న్యాయాధీశులకూ, ఈ బాధ్యతను నిర్వహించడంలో వారికి సహాయంగాఉండే న్యాయవాదులకూ ప్రత్యేక అర్హతలు ఉండవలసినట్లు రాజ్యాంగం నిర్ణయించడం, శాసనాలను చేసే శాసనసభాసభ్యులకు ప్రత్యేక అర్హతలు ఏవీ ఉండవలసినట్లు రాజ్యాంగం నిర్ణయించకపోవడం విపరీతంగా ఉన్నది" అని, అలాటి ప్రత్యేక అర్హతలు ఉండడం చాలా అవసరమని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. నిజంగా ఇది ఒక విపరీతమే.

ప్రస్తుతం కేంద్రశాసనసభ అయిన పార్లమెంటుకుగాని, రాష్ట్రాల శాసనసభలకుగాని పోటీచేసే అభ్యర్థులకు ఏలాటి ప్రత్యేక అర్హతలు ఉండవలసిందిలేదు. భారతీయ పౌరుడైవుండి నిర్ణీత కొన్ని సంవత్సరాల వయస్సుకు తక్కువకాని వారు వాటికి ఎన్నుకోబడుటకు అర్హులు. లోక్‌సభా రాష్ట్రాలలోని దిగువ సభలకూ అభ్యర్థిగా ఉండేవారి వయస్సు 25 సంవత్సరములున్నూ, రాజ్యసభకు రాష్ట్రములలోని ఎగువసభలకు అభ్యర్థులుగా ఉండేవారి వయస్సు 30 సంవత్సరములున్నూ, లోబడకుండా ఉండవలెను. రాజ్యాంగం మరేలాటి అర్హతలనూ నిర్ణయించిఉండలేదు. ఈలాటి నిర్ణయం ఒకటి ఉండడం అవసరం అని రాజ్యాంగ నిర్మాణం జరుగుతూ ఉన్నప్పుడు రాజ్యాంగ పరిషత్తులో డాక్టరు రాజేంద్రప్రసాద్ కాకుండా, కె.టి. షా, దివాకర్ మొదలైన ప్రముఖులు కొందరు వాక్రుచ్చెప్పారు. అధమం అక్షరజ్ఞానమన్నా ఉండడము అవసరమని కే.టి. షా, శాసనాలనుచేయడానికి పరిజ్ఞానం, వివేకంఉండడం అవసరం అని దివాకర్, నిజాయితీ యోగ్యత ఉండడం అవసరమని రాజేంద్ర ప్రసాద్ సూచించారు. కాని శాసనసభ్యులకు ఉండవలసిన ప్రత్యేక అర్హతలను క్రోడీకరించడం సాధ్యంకాదని, ఇతర దేశాల రాజ్యాంగాలలో దేనిలోకూడా అవి క్రోడీకరించబడలేదనీ, ఏదేశంలోకూడా లేని విధానాన్ని క్రొత్తగా మనం మన రాజ్యాంగంలో ప్రవేశపెట్టడంఉచితంకాదనీ, ఒకవేళ ఈలాటినిర్ణయం అవసరమైతే ఆ అవసరాన్ని కాలక్రమాన పార్లమెంటు చేయగలదనీ డాక్టరు అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రముఖులు మరికొందరు అభిప్రాయపడడంచేత, ఆ సూచన సూచనగానే ఉండిపోయింది. రాజ్యాంగం అమలులోకివచ్చి పది సంవత్సరాలైనా, ఇప్పటివరకూ, పార్లమెంటు అభ్యర్థుల విషయంలో ప్రత్యేక అర్హతలు వేటినీ విధించలేదు. ఈలాటి పరిస్థితి వాంఛనీయంకాదనీ, ప్రత్యేక అర్హతలు శాసనం ద్వారా విధించడం అవసరమని గత పదిసంవత్సరాల అనుభవాన్నిబట్టి డాక్టరు రాజేంద్రప్రసాద్ అలహాబాదు సభలో చెప్పడం జరిగింది.

ప్రత్యేక అర్హతలను రాజ్యాంగం నిర్ణయించక పోయినా, అలాటి అర్హతలు ఉన్నవారినే రాజకీయ పక్షాలవారు అభ్యర్థులుగా నిలబెట్టడమూ, అలాటివారినే వోటర్లు ఎన్నుకొనడం జరిగితే, మనం విచారించవలసినది ఏదీఉండదు. కాని ఈలాగు గత పదిసంవత్సరాలలో జరగలేదు, ఇక మీదట జరుగుతుందని అనుకొనడానికి కారణాలు లేవు.

రాజకీయపక్షాల బాధ్యత

ఇందులో ప్రజల బాధ్యతకంటే రాజకీయ పక్షాల బాధ్యత ఎక్కువని గ్రహించడం అవసరం. ఎన్నుకొనడం అంటే ఏపరినంటే వారిని వోటర్లు ఎన్నుకొనడానికి వీలులేదు. అభ్యర్థులుగా ఉన్నవారిలో ఎవరినో ఒకరిని ఎన్నుకొనడమే వారు చేసేపని, వారికి సాధ్యమైనపని. ఎవరుఅభ్యర్థులుగా ఉండవలెనో నిర్ణయించే అవకాశం రాజకీయ పక్షాలది. కాంగ్రెసు, సోషలిస్టు, కమ్యూనిస్టు మొదలైన ఒక్కొక్క రాజకీయపక్షంలో ఒకఎన్నిక సంఘం ఉంది. ఈసంఘంలోని వారు ఏ నియోజకవర్గానికి ఎవరు అభ్యర్థులుగా ఉండవలసిందీ నిర్ణయిస్తారు. అలాటివారే అభ్యర్థులుగా నిలబడతారు. (ఏపక్షానికి చెందని వారు స్వతంత్రులుగా నిలబడడం చట్టవిరుద్ధం కాదు. కాని అలాగు నిలబడేవారి సంఖ్య చాలాతక్కువ) వోటర్లుగా ఉండే ప్రజలు అలాటి అభ్యర్థులను నుండి ఎవరినో ఒకరిని ఎన్నుకొనవలసివున్నది.

నేటిపరిస్థితి

అర్హత గలవారినే రాజకీయ పక్షాల వారు నిర్ణయిస్తే ఏలాటి చిక్కూ ఉండదు. కాని అలాటిది జరగడంలేదు. వారు నిలబెట్టినఅభ్యర్థులలో సంతకంకూడా చేయలేని నిరక్షరాస్యులు కొందరు ఉండడం, వారిని ఎన్నుకొనడం, వారు సభ్యులు కావడం జరిగింది.వారివారి పక్షాలకు చెందిన నాయకులు చెప్పినట్లు తూచాలు తప్పకుండా ప్రవర్తిస్తూ, శాసనసభలలో వోటింగు చేయవలసివచ్చినప్పుడు వారు చెప్పినట్లు చేతులెత్తేవారు సభ్యులు కావడం జరుగుతూవుంది. వీరు చేసేపని చేతులెత్తడంతప్ప ఇంకొకటి లేదు. సభ్యత్వాన్ని ఏదో ఒకవిధమైన స్వలాభానికిగాను వినియోగించు కొనడమంటే ఆసక్తిగలసభ్యులు ఎందరో ఉన్నారు. తమ విద్యుక్తధర్మాలు ఏవో తెలియనివారు, తెలిసినా వాటిని అనుసరించుటకు మనస్థైర్యంలేనివారు సభ్యులు కావడం పరిపాటి అయింది. ఏదోవిధంగా కాంగ్రెస్ అధిష్ఠానవర్గం యొక్క అభిమానాన్ని సంపాదించినవారు,డబ్బు బాగాఖర్చుపెట్టి ఎన్నికలలో గెలవగలవారు అభ్యర్థులుగాను సభ్యులుగాను అవుతున్నారు.

ఈ కారణాలచేత అభ్యర్థులకు ఉండతగ్గ ప్రత్యేక అర్హతలను చట్టంద్వారా విధించడం అవసరమనే వాదానికి ప్రాబల్యం ఏర్పడుతూఉంది. ఈ వాదంలోని గుణదోషాలను వివరించడానికి పూర్వం, అభ్యర్థులకు ప్రత్యేక అర్హతలు ఏవైనా ఉండవలెనా, ఉండవలసి ఉంటే అవి ఏలాటివి అనే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసి ఉంది.

అర్హతలు: అవసరం

వారికి ప్రత్యేక అర్హతలు ఉండడం అవసరమనేదే సరియైన అభిప్రాయం. ఈ అభిప్రాయాన్ని సమర్థిస్తూ ఎక్కువగా చెప్పవలసింది ఏదీలేదు. ఎందుకంటే ఒక సామాన్యసూత్రాన్ని మనం అందరం అంగీకరిస్తున్నాం. సంఘంలో ఒకడు చేయవలసిన పని స్వల్పమైనది అయినా గొప్పది అయినా సులభమైనది అయినా కష్టమైనది అయినా ఆయాపనులను చేయడానికి కావలసిన ప్రత్యేక అర్హత ఒకటి ఉన్నదనిన్నీ, ఆ అర్హతఉన్నవాడే దానిని చేయవలెననిన్నీ మనం చెప్పుతున్నాం. వడ్రంగంపనిచేసేవానికి వడ్రంగంలో జ్ఞానం, నేర్పు, అనుభవం,శ్రద్ధ ఉండడం అవసరం. అలాగే కమ్మరం, కుమ్మరిపని, నేత, మొదలైన పనుల విషయంలోకూడా. వైద్యశాస్త్రం తెలిసినవాడే వైద్యుడుగా పనిచేయవలెననే, న్యాయశాస్త్రం చదివినవాడే న్యాయవాదిగా ఉండవలెననే, పాండిత్యంసంపాదించినవాడే ఉపాధ్యాయుడుగా పనిచేయవలెనని మనం అంగీకరిస్తున్నాం. ఈలాటిసందర్భంలో శాసనసభలలో చేయవలసిన పనులను చేయడానికి అర్హతగలవాడే శాసనసభా సభ్యత్వానికి అభ్యర్థిగా పోటీచేయడం, సభ్యుడుగా ఎన్నుకోబడడం సబబైన విధానం. ఏపనిచేయడానికి ఏలాటి అర్హతఉండవలెనో అలాటివాడే ఆపనిలో ప్రవేశించడం(కను మార్గం అనే సామాన్య సూత్రానికి ఇది అనుగుణంగా ఉండే విధానం.

శాసనసభ్యుల విధులు

ఈ అర్హతలు ఏలాటివి అనేది రెండవప్రశ్న. శాసనసభలు చేయవలసినపనులు ఏలాటివో తెలిస్తే ఈప్రశ్నకు జవాబు తెలిసినట్లే.

ప్రస్తుత కాలంలో శాసనసభలు చేయవలసిన పనులు అనేకరకాలుగా ఉన్నాయి.(1) వాటిలో మొదటిది కొత్తశాసనాలను చేయడం.ప్రజల ఆశయాలు, మంచిచెడ్డలను గురించిన ప్రజల అభిప్రాయాలు మారుతూ ఉండడంచేత కొత్త శాసనాలను చేయడం అవసరం.అవుతూ ఉంది. (2)వాటిలో రెండవది మంత్రులూ,ప్రభుత్వోద్యోగులూ వారివారి కార్యకలాపాలను చక్కగా నిర్వహిస్తున్నారో లేదో పర్యవేక్షించడం. ఆనిర్వహణలో ఏవైనా లోపాలుఉంటే వాటిని మంత్రుల దృష్టికి తేవడం. సాధారణంగా ప్రశ్నల ద్వారాను, బడ్జెట్ విషయమై జరిగే ప్రత్యేకచర్చల ద్వారాను, విరామ తీర్మానాల ద్వారాను, మరికొన్ని చర్చలద్వారాను శాసనసభలు ఈపర్యవేక్షణను, జరుపవలసిఉంది. (3) వాటిలో మూడవది ప్రజల కష్టసుఖాలను మంత్రుల యొక్కదృష్టిలోకి తేవడం, సభ్యులుగా ఉండేవారు వారివారి నియోజక ప్రాంతాలలో పర్యటిస్తూ, ప్రజలతో సంప్రతిస్తూ, వార్తాపత్రికలను చదువుతూ కష్టసుఖాలను తెలుసుకొని, శాసనసభ సమావేశమైనప్పుడు, తదితర సమయాలలోను ముఖాముఖిగానో, ఉత్తరాలద్వారాగానో వీటిని ప్రభుత్వం దృష్టికి తేవడం సభ్యులయొక్క పని. ఈ మూడు రకాలపనులను శాసనసభలు చేయవలసిఉంది. వీటిని చక్కగా చేయగలవారేవాటిలో సభ్యులు కావడం జరగవలసిఉంది.

ప్రతిపనికీ నాలుగు విధాలైన అర్హతలు ఉండవలెను. ఆ పనినిగురించినశాస్త్రజ్ఞానం,జ్ఞానాన్ని ఉపయోగించడంలో కౌశలం(నేర్పు), ఆ పని చేయడంలో శ్రద్ధ, కొంతయోగ్యత లేక నిజాయితీ—ఇవి ఆఅర్హతలు.

ఉండవలసిన అర్హతలు

శాసనసభల సభ్యులకు ఉండవలసిన అర్హతలను నిర్ణయించడంలోకూడా ఈ సూత్రమే మనకు మార్గదర్శి. వారికి శాసనసభల గురించి, వాటిలో చేయవలసిన పనులను గురించి, వాటిని చేయడంలో వారు అనుసరించవలసిన కార్యక్రమ నియమావళిని గురించి సంపూర్ణజ్ఞానం ఉండడం అవసరం. ప్రతి శాసనసభ్యునికి రాజ్యాంగమూలశాసనాన్ని, శాసనసభల కార్యక్రమాలను వివరించే గ్రంథాలను, చిత్తుబిల్లులను వాటిపై ప్రచురించబడే నివేదికలను, ప్రభుత్వం పరిపాలనా వ్యవహారాల గురించి ప్రచురించే ఇతర నివేదికలను చదివి అర్థంచేసుకోగల శక్తి ఉండవలసిఉంది. ఈ శక్తి ఉంటేనేగాని సభ్యులకు వారి పనులను గురించి ఉండతగ్గ కనీసజ్ఞానం ఉండదు. ప్రస్తుతం ఈలాటి జ్ఞానంలేనివారు ఎందరో సభ్యులుగా ఉన్నారు. బి.ఏ. పరీక్షలో కృతార్థులైనవారికీ, అంతకు సమానమైన విద్యను సంపాదించిన వారికీ ఈలాటిజ్ఞానం ఉంటుంది. తక్కినవారికి సామాన్యంగా ఉండదు. రాజకీయపక్షాలు అభ్యర్థులనునిర్ణయించేటప్పుడు వారికి ఈలాటి విద్య ఉండేదీ లేనిదీ తెలుసుకొని, ఉన్నవారినే అభ్యర్థులుగా నిలబెట్టడం న్యాయం. ప్రస్తుతం సభలలో అత్యధిక సంఖ్యాకులు శాసనసభలలో ఏలాటి పనులు చేయకపోవడానికి వారికి ఈలాటి విద్యలేకపోవడమే. కారణం. వారు ప్రశ్నలు వేయరు, చర్చలలో పాల్గొనరు, మంత్రులకు ఉత్తరాలు కూడా వ్రాయరు, కమిటీలలో పనిచేయరు. శాసనసభ సమావేశాలకు రావడం, జీతభత్యాలను పుచ్చుకొనడం, వోటింగు సమయాలలో చేతులెత్తడం, రాజధానిలో కులాసాగా కాలంగడపడం—ఇదీ వారు చేసేపని, చేయగలపని. ఉన్నతవిద్య అంటే పరీక్షలో కృతార్థులు కావడంకాదు, ఏదో ఒకవిధంగా ఆలాటి విద్యను సంపాదించి ఉండడం. అయితే సాధారణంగా మనదేశంలో విద్యాలయాల ద్వారా తప్ప ఇంకొక విధంగా అలాటి విద్యను సంపాదించడం సాధ్యంకాదు. ప్రతి అభ్యర్థి విషయంలో నింతచదువు చదివాడు అన్నవిషయాన్ని బట్టి అర్హతను నిర్ణయించడం అవసరం. ఇతర ప్రజాస్వామ్యాలలో ఈలాటి నిర్ణయానికి ఎక్కువ అవసరంలేదు. ఆదేశాలలో ప్రాథమికవిద్య (అంటే 15—16 సంవత్సరాల వయస్సు వరకూవిద్య) నిర్బంధంగాఉంది. కొన్ని దేశాలలో మాధ్యమిక విద్యకూడా ఉచితంగాఉండడంచేత విద్యలేని వారెవ్వరు అభ్యర్థులుగా ఉండడమనేది జరగదు. అందుచేత ఆదేశాలలో చట్టరీత్యా విద్య ఉండవలెననే అర్హతను విధించవలసిన అవసరంలేదు. మనదేశ పరిస్థితులు వేరు.

ప్రతి శాసనసభ్యుడు సంవత్సరానికి ఒక పర్యాయం—తాను శాసనసభలో చేసిన పనులను గురించిన నివేదికను ప్రచురించవలసిన ఏర్పాటు ఒకటి ఉండడం అవసరం. ఎవరెవరు ఎంతపని చేసిందీ, ఏలాటిపని చేసిందీ తెలుసుకోవడానికి అప్పుడు సాధ్యం అవుతుంది.

చదువు, అనుభవం

జ్ఞానం—చదువు—ఉన్నా, కొందరు శాసనసభలో దానిని వినియోగించలేనివారుగా ఉంటారు. సభాకంపం వారికి మెండు. నోరువిప్పి మాట్లాడలేరు. సభలో మాటిగాను సందర్భోచితంగాను మాట్లాడేశక్తి ఉండడం ప్రతి సభ్యునికీ అవసరం. ప్రతిసభ్యుడు ప్రతి విషయాన్ని గురించి మాట్లాడడం అవసరం కాదు. అలాగు అందరూ మాట్లాడడం మొదలుపెడితే ఏపనీ జరగదు. కాని అవసరం వచ్చినప్పుడు ప్రతిసభ్యుడు వానివాని అభిప్రాయాలను వ్యక్తపరచేవాడుగా ఉండవలెను. లేనిపక్షంలో ఏ, ఇరవైముప్పైమందో ప్రతి విషయంలోనూ మాట్లాడడం, వినేవారికి విసుగెత్తడం, వినేవారెవరూ లేకపోవడం జరుగుతుంది. గనుక సభ్యులకు ఉండవలసిన రెండవ అర్హత సందర్భోచితంగాను క్లుప్తంగాను మాట్లాడగల శక్తి.

ప్రతిసభ్యుడికి ప్రజాకార్యాలలో కొంత అనుభవం ఉండడం అవసరం. జిల్లాబోర్డు, మునిసిపల్ సంఘాలు, పంచాయతీసమితులు మొదలైన వాటిలో సభ్యత్వం వహించి ఈ అనుభవాన్ని గడించవచ్చు. విద్యాసంస్థలు, సాంఘికసేవాసంస్థలు, సహకారసంస్థలు, కార్మికసంఘాలు, మొదలైన వాటితో పనిచేసి దీనిని గడించవచ్చు. అభ్యర్థులను నిర్ణయించడంలో ఈలాటి అనుభవం ఉన్నవారికి రాజకీయ పక్షాలు ఎక్కువ అవకాశం ఇవ్వడం అవసరం. ఒక్కొకప్పుడు ఉన్నత విద్య గడించనివారు ఈలాటి అనుభవంద్వారా శాసనసభలలో చక్కగా పనిచేయగల వారవుతున్నారు. ఈ అనుభవం అర్హతలలో మూడవది.

నీతి, శీలం, నిజాయితీలు

విద్య, అభిప్రాయాలను వ్యక్తంచేయడంలో కౌశలం, అనుభవం—వీటితోపాటు ప్రతి సభ్యుడికి కొంత నిజాయితీ, శీలం ఉండడం అవసరం. ఎవరి పనిని వారే చేసుకొనేటప్పుడు, వీటి యొక్క ప్రసక్తి ఉండదు. కాని ఒకడు ఇంకొకని తరఫునగాని, ఇంకొకనికి ప్రతినిధిగాగాని పని చేస్తున్నప్పుడూ, ఒకని పనియొక్క ఫలితాలను ఇతరులు అనుభవించవలసి వచ్చినప్పుడూ ఇవి ఎంతైనా అవసరం. సంఘంలో జరిగే పనులలో చాలాభాగం ఈ రెండవ రకంలో చేరినవి. కల్తీ చేసి వస్తువులను అమ్మేవర్తకులు, వాది తరఫున వకాల్తా పుచ్చుకొని రహస్యంగా ప్రతివాదికి సహాయంచేసే న్యాయవాది, విద్యార్థులకు బోధించని ఉపాధ్యాయుడు, శీలంలేనివారు, స్వలాభాన్ని స్వసుఖాన్ని కోరి వీరు ఈ లాగుచేస్తారు. వీరి మూలంగా వీరిని నమ్మిన ఇతరులు నష్టపడుతున్నారు. ఇదే అవినీతి.

శాసనసభల సభ్యులు ప్రజల ప్రతినిధులు. ప్రజల తరఫున పనిచేయవలసినవారు. తాము ఆ విధంగా పనిచేసేటట్లు ఎన్నికల సమయంలో ప్రజలకు వాగ్దానం చేసినవారు. వారివాగ్దానాలను నమ్మి ప్రజలు వారిని ఎన్నుకొన్నారు. ప్రజలయెడ నమ్మక ద్రోహం చేయకుండాను, తాము చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనేటట్లు ప్రవర్తించడము వారికి కర్తవ్యం. ఈ కర్తవ్య నిర్వహణమే నిజాయితీ, నీతి, శీలం, తాముపడే శ్రమకు ప్రతిఫలంగా శాసనసభల సభ్యులకు నెలజీతాలు, దిన బత్యాలు లభిస్తూన్నాయి. వారికి ప్రస్తుతం ఈ రూపంగా లభించే ప్రతిఫలం తక్కువైనది కాదు,వారిలో అనేకులు ఇతరవృత్తులలో ప్రవేశిస్తే ఇంతకంటే ఎక్కువ సంపాదించే గలవారు కారు. ద్రవ్యరూపంలో ఉండే ఈ ప్రతిఫలంతోపాటు వారికి ప్రయాణ సౌకర్యాలు, వసతి సౌకర్యాలు కల్పించబడిఉన్నాయి.పేరు ప్రతిష్ఠలు వారికి సులభసాధ్యాలు. వారి మాటయందు ఉద్యోగస్థులకు గౌరవం. ఈ లాటిస్థితిలో వారు ఏలాటి అవినీతికి లోనుగావలసిన అవసరంలేదు—కాని వారు కూడా వారి సభ్యత్వాన్ని స్వలాభానికి స్వకీయులలాభానికి వినియోగించుకొంటూ ఎవరితరఫున తాము ప్రాతినిధ్యం వహించారో వారి కష్టసుఖాలను గమనించకుండా ప్రవర్తించడం జరుగుతూవుంది. లాభంగడించడానికి వర్తక, వ్యాపారాలు సాధనాలైనట్లే శాసనసభా సభ్యత్వం కూడా ఒక సాధనంగా పరిణమించిందనే అభిప్రాయం సర్వత్రా వ్యాపించి ఉంది.

ఉండరాని గుణాలు

శాసన సభాసభ్యులలో ఈలాటి దోషం ఉండరాదు. ప్రతిఫలాపేక్ష లేకుండా వారు పనిచేయవలసినట్లు ఎవరూ చెప్పడంలేదు. కాని వారి శ్రమకుతగిన ప్రతిఫలం వారికి లభిస్తూఉన్నప్పుడు స్వలాభం ఒక్కదానినే ప్రధానోద్దేశ్యంగా పెట్టుకొని వారు ప్రవర్తించ కూడదు. అభ్యర్థులను

[మిగతా 7 వ పేజిలో]

సజీవ శిల్పం   ఫొటో: సి. భోజరాజు

ఆంధ్రుల మహారాజ్యాల చరిత్ర; స్వర్ణయుగము:

విష్ణుకుండిన రాజవంశము

రచన: **శ్రీ తల్లావజ్ఝల కృత్తివాసతీర్థులు**

ఆంధ్రేక్ష్వాక సామ్రాజ్య పతనానంతరం క్రీ.శ. 5, 6 శతాబ్దాలలో యావదాంధ్రదేశాన్నీ, కళింగాన్నీ విష్ణుకుండినులు సౌష్టవంగా పరిపాలించినారు. కె. వి. లక్ష్మణరావుగారు డాక్టర్ కీల్‌హార్న్, డాక్టర్ హుల్ట్‌ష్ పండితులు విష్ణుకుండినుల శాసనాలు ప్రచురించినారు.

విష్ణుకుండిన వంశీయుల తొలినివాసము గుంటూరు మండలములోని వినుకొండ. విష్ణుకుండిన శబ్దము వంశ నామమే కాని, గోత్రనామము కాదు. క్రీ. శ. 420—455 లో మొదటి మాధవవర్మ విష్ణుకుండిన రాజ్యస్థాపకుడయ్యే సరికి వాకాటక సింహాసనమును నరేంద్రసేనుడనే చిన్నవాడు అధిష్ఠించినాడు. మాధవవర్మ వైదికధర్మకర్మదీక్షా పరతంత్రుడు. చక్రవర్తిగా ఆయన రాజసూయాది మహాయాగాలు చేసినాడు. ఆంధ్రదేశములో పల్లవులను నాశనం చేసి, సాలంకాయన వంశ నిర్మూలనం కావించి, ఆంధ్ర కళింగ రాజ్యాలలో బలవంతు లయిన సామంతులను వశం చేసుకుని, రాజకీయంగా ఏకప్రభుత్వ స్థాపించినవాడు కనుకనే రాజసూయం ఆచరించినాడు. ("ఊర్జితశ్రీ విష్ణుకుండి పార్థివోదితాన్వయ తిలక సముద్భూత ఏకాదశ అశ్వమేధ ఆహవ భృతావభృథ జగత్కల్మషస్య, సహస్ర క్రతుయాజినః — రామతీర్థ శాసనము.)

స్వర్ణయుగ కారకుడు :—

విష్ణుకుండినుల కాలములో ప్రథమ మాధవవర్మ స్వర్ణయుగకారకుడని చెప్పక తప్పదు. దక్షిణాపథాన ఆయన ఏకచ్ఛత్రాధిపత్యం వహించి, ధర్మసంస్థాపన చేసిన మహాపురుషుడు. అతని కాలంలో ఆతడే చక్రవర్తి. మహోన్నతుడున్నూ. వాకాటకరాజులతో వైవాహికసంబంధాలు చేసుకొనడం వల్ల ఆంధ్రదేశానికి ఉత్తరాపథ రాజవంశాలతోనూ పొత్తు కుదిరింది. అనగా, వాకాటక, విష్ణుకుండిన, కదంబగుప్త రాజవంశాలు కలిసి పంచమ శతాబ్ద మధ్యంలో హూణధాటిని నిరోధించగలిగినవి.

మాధవవర్మ పరిపాలనా కాలంలో పల్లవశైలి వాస్తు శిల్పంలో ఏర్పడింది. నిజానికి యిది విష్ణుకుండిన శైలి అని అనడం మంచిది. ఉండవల్లిలో గుహాదేవళాలు,మొగల్ రాజపురంలోగుహాలయాలు, నెల్లూరు మండలములోని భైరవుని కొండలో వాస్తునిర్మాణాలలో విష్ణుకుండినశైలి గోచరిస్తున్నది. ఈ శిల్పశైలినే పల్లవులు అనుకరించినారు.

మాధవవర్మ అనంతరం క్రీ. శ. 455 — 458 లో దేవవర్మ విష్ణుకుండినరాజైనాడు. అప్పుడు పల్లవరాజైన మూడవ నరసింహవర్మ విష్ణుకుండినులమీద కసితీర్చుకోవలెనని దక్షిణాంధ్రంమీద దండయాత్ర చేసినాడు. దేవవర్మ యుద్ధంలో జితుడై, హతు డైనాడు. కృష్ణాతీరం వరకు దక్షిణాంధ్రం పల్లవ హస్తగతమైంది. త్రిలోచన పల్లవుడు దక్షిణాంధ్ర పాలకుడుగా నియుక్తుడైనాడు. అతడు అమరావతీ, ధాన్యకటకములు ఆక్రమించినాడు. క్రీ. శ. 458 నుంచి పల్లవ రాజ్య స్థాపనకు ఆంధ్రదేశములో మహాప్రయత్నము జరిగినది.

ద్వితీయ మాధవవర్మ
క్రీ. శ. 458 — 488 —

పల్లవులు ఆంధ్రదేశ మాక్రమించి, విష్ణుకుండినులను హతమార్చ దలచినప్పుడు మాధవవర్మ రాజై, శక్తిని కూడదీసుకున్నాడు. ఆకస్మికంగా పల్లవరాజు చనిపోగానే ఆదే సమయము చూచి, పూర్వ కళింగములో (దేవరాష్ట్రములో యలమంచిలి) సామంతులుగా వున్న మాఠరులు స్వతంత్రులైనారు. మాధవవర్మ తన పరిపాలనాంతములో మాఠరరాజును అనంతవర్మను ఓడించినాడు. క్రీ. శ. 470 — 485 లో వాకాట విష్ణుకుండిన ప్రభుకూటము ఏర్పడి శత్రువులను ఎదుర్కొన్నారు. ఆదే సమయములో మాధవవర్మ దక్షిణాంధ్రములో పల్లవ ప్రభావమునుపూర్తిగా పోగొట్టినాడు. పల్లవులకూ, కదంబులకూ, మధ్య యుద్ధాన్ని ప్రజ్వరిల్లిన కారణాన విష్ణుకుండినులు దక్షిణాంధ్రం తిరిగి జయించి, సుప్రతిష్ఠితం చేసుకోగలిగారు.

క్రీ. శ. 488 — 493 లో ద్వితీయ మాధవవర్మ జనకుని సవతిసోదరుడైన ప్రథమ విక్రమేంద్రవర్మకు విష్ణుకుండినరాజ్యం సంక్రమించింది. అనగా ప్రథమ మాధవవర్మ భార్య వాకాటక వంశ సంజాత. వారి పుత్రుడు విక్రమేంద్రుడు. ఇతని అవసానంవల్ల, వాకాటక, విష్ణుకుండిన రాజవంశాలమధ్య ఘర్షణ వచ్చింది. వాకాటక హరిషేనుడు యువకుడూ, శక్తిమంతుడూ, కనుక, మధ్యరాష్ట్రంలో కొంత, లాట కుంతల, కళింగ, ఆంధ్రదేశాలలో వాకాటకాధిపత్యము క్రీ. శ. 492 — 502 మధ్యకాలంలో స్థాపించినాడు.

వాకాటకరాజ్య క్షీణదశ— విష్ణుకుండిన ప్రాభవం

క్రీ. శ. 500 — 530 అనగా ఆరవ శతాబ్దారంభంలో హరిసేనుని వాకాటకరాజ్యం క్షీణం కావచ్చింది. ప్రథమ విక్రమేంద్రుని కుమారుడు ఇంద్రభట్టారకవర్మ మహాశక్తిమంతుడై, ఆంధ్రదేశాన ఆధిపత్యం చెలాయించిన వాకాటక హరిసేనున్ని హతమువేసి, విష్ణుకుండిన సింహాసనం అధిష్ఠించాడు. చిక్కుళ్ళ శాసనాలవల్ల ఈ విషయం తెలుస్తున్నది. ఇంద్రభట్టారకవర్మ అవక్రవిక్రముండై,శత్రుహస్తగతమయిన విష్ణుకుండిన రాజ్యభాగము శౌర్యమువల్ల సముపార్జించినాడు. ఆయన అనేక సమరములు సాగించిన వీరుడు. అందుకే శాసనము చెబుతున్నది. "అనేక చతుర్దంత సమరసంఘట్ట, ద్విరదగణ విపుల విజయస్య, చతురుదధి నృపతి మకుట మణిమయూఖ విచ్ఛురిత పాదాంబురుహః" ఆయన పరమ మహేశ్వరుడు.ఆయన గొప్పతనము తెలుసుకోవడానికి పృథ్వీమూలుని గోదావరీ శాసనం ఉపకరిస్తుంది.

కళింగరాజైన ఇంద్రవర్మ రాజకూటాన్ని ఆయత్తపరచి, విష్ణుకుండినులతో పోరాటము చేసినాడు. ఇంద్రభట్టారకుడు పరాజితు డైనాడు. క్రీ. శ. 530 — 540 లో ఇంద్ర భట్టారకుని జ్యేష్ఠ కుమారుడు విక్రమేంద్రుడు రాజ్యస్వీకారం చేసిన వెంటనే గాంగరాజైన ఇంద్రవర్మనూ, తనకు సామంతుడయిన శ్రీతవకూటంలో చేరిన పృథ్వీమూలున్నీ సమరంలో సంహరించినాడు. కళింగదేశంలో తూర్పుగాంగవంశం కూలిపోయింది. చిక్కుళ్ళశాసనాన్నిబట్టి విక్రమేంద్రుడు చిన్నతనంలోనే రాజ్యభారము వహించి, సక్రమముగా పాలించినాడు.

'గోవిందవర్మ' విక్రమాశ్రయు (క్రీ.శ.540—546) విక్రమేంద్రుని తరువాత గోవిందవర్మ కాలంలో విష్ణుకుండిన రాజ్యము శాంతిసమృద్ధిగా వుండేది. ఈపూరు శాసనాలవల్ల ఆయన శ్రీపర్వత స్వామి పాదానుధ్యాతుడు పరమధార్మికుడు అని తెలుస్తున్నది. గో హిరణ్య దానాలు, భూదానాలు విరివిగా చేసిన కీ తెరగని చెయ్యి గోవిందునిది. పొలమూరు శాసనం లోనూ, ఇతని గుణకీర్తనం కనబడుతుంది.

క్రీ. శ. 6వ శతాబ్దిలో ఉత్తరాపథమునహూణుల వల్లసంక్షోభిస్తున్నప్పుడు మౌఖరులుఉత్తర భారతంలోనూ, దక్షిణ పథంలో విష్ణుకుండినులు విజృంభించినారు. విష్ణుకుండినులు తమ స్వారాజ్య స్థైర్యం కూర్చుకుని, వ్యక్తిత్వమును నిలుపుకోవడానికి మౌఖరులతో ఘర్షణ పడవలసి వచ్చింది. క్రీ. శ. 544 లో మౌఖర రాజైన ఈశ్వరవర్మ గతించినాడు. జాన్‌పూర్ శాసనంలో మౌఖరులకూ, ఆంధ్ర ప్రభువుకూ జరిగిన సమరం ఉల్లేఖింపబడింది.

హరాహా, జాన్‌పూర్ - శాసనాలు విశేషాలు

ఆంధ్రప్రభువు, అతని మిత్రులు అయిన శూలికరాజు గౌడరాజు, ఒక ప్రబల కూటంగా చేరి, కాబోయే మౌఖరరాజును ఈశానవర్మను ఎదిరించినాడు.ఈశానవర్మ జయించిన ఆంధ్రపతి గోవిందవర్మయే. గోవిందుడు హతుడు కాలేదు. ఆకస్మికంగా మరణించినాడు.

తృతీయ మాధవవర్మ. "జనాశ్రయ" (క్రీ. శ. 546—611)

పితృమరణానంతరం విష్ణుకుండిన సింహాసనారోహణము చేసినాడు. పొలమూరు దానశాసనం వల్ల యిలా తెలుస్తున్నది:--పశ్చిమ చాళుక్య, ద్వితీయ పులకేశి, ఆంధ్రరాజ్యం హస్తగతం చేసుకునే పర్యంతం తృతీయ మాధవవర్మ ఏలికగా ఉన్నాడు. ఇంత దీర్ఘకాలం పరిపాలన సాగించిన విష్ణుకుండిన ప్రభువు యితడే.

గొప్పదనము :— క్రీ. శ. 6 వ శతాబ్దములో తృతీయ మాధవవర్మ సాటిలేని మేటి ప్రభువు దక్షిణాపథంలో. సమకాలికులలో సర్వశక్తిమంతుడు, ప్రజ్ఞాశాలి, విద్వాంసుడు, విశేష ధీమంతుడు, రాజతంత్రజ్ఞుడు, పొలమూరు తామ్ర శాసనంలో చెప్పినట్లు ఉశన సమాన రాజనీతివేత్త, పండిత బ్రాహ్మణ సర్వ గురు యోగి, జనాశ్రయుడు! ఆంధ్రదేశంలోనే కాక, ఉత్తరాపథంలోనూ అతనిని ఎదిరించగల ఏలిక లేడు. మహాకోసలరాజైన చంద్రగుప్తుడు తన కుమార్తెను మాధవవర్మ కిచ్చి వివాహముచేసి, తమ్మూలంగా కోసలాంధ్ర సంబంధము దృఢము చేసుకున్నాడు.

కళింగ యుద్ధము :— క్రీ. శ. 538 నాటి ఈపూరు శాసనాలను బట్టి, క్రీ. శ. 594 లోని పొలమూరు దానశాసనాన్ని బట్టి తృతీయ మాధవవర్మ కళింగయుద్ధంచేసి, సమరాలలో విముగ్నుడైనట్లు తెలుస్తున్నది. గాంగవంశ రాజులు ఎప్పటి కప్పుడు విష్ణుకుండిన రాజ్య శాసనము చేయాలని ప్రబలప్రయత్నము చేస్తూనే వచ్చారు. ఆంధ్రసామ్రాజ్య విస్తరణం చూచి సహించలేకపోయినారు, కళింగగాంగులు. ఇంద్రవర్మ నాటి నుండీ విష్ణుకుండిన, గాంగరాజులమధ్య వైరానలము జ్వలిస్తూనే వచ్చింది. యువ త్రికలింగాన్ని మాధవవర్మ హస్తగతం చేసుకో దలచినాడు. ఇదే తరుణంలో శైలోద్భవరాజుకూడా కళింగము మీద కత్తులు దూసేసరికి మాధవవర్మ కళింగాక్రమణకై యుద్ధసన్నద్ధు డైనాడు. క్రీ. శ. 611 లో మాధవవర్మ తూర్పు గాంగరాజును రూపుమాపినాడు. కళింగదేశం ఆంధ్రుల వశమైంది.

మాధవవర్మకీర్తి ఆంధ్రసాహిత్యములో గోచరిస్తున్నది.దూబగుంట నారాయణకవి, దుగ్గుపల్లి దుగ్గనల ప్రబంధావతారికల్లో మాధవుని కీర్తి తళతళ లాడింది. పంచతంత్రావతారికలో నారాయణకవి : "మును బెజవాడ దుర్గమును ముద్దుతనంబున మెచ్చవేసి, బెంపున రథదంతి వాజి భట భూరి బలంబులచే గళింగభూజనపతి ద్రుంచి, వేదశతిసంతతికై మహింబాది నిల్పి, గ్రమ్మన జరకీర్తుఅం గనిన మాధవవర్మ విజాన్వయంబునన్."

నాసికేతోపాఖ్యాన ప్రబంధావతారికలో దుగ్గుపల్లి దుగ్గన చెప్పినాడు : "చతురంగ బలములు విజయవాడ దుర్గాంబవరమున బడసి, దుర్వారలీల జగతిస్థ లంబెల్ల సాధించి, జయశాసనములు దిగ్దంతి దంతముల నిలిపి, పేదబాలునకుగా శ్రీయుసుతమోహంబు పట్టక బెజవాడ బాది నిలిపి, కలయుంగ బురమున గాంచనవర్షంబు గురియించి దేవతాకోటి పొగడ, వసుధ నెగడిన మాధవవర్మ వంశవర్ధనుడగుచు, తమ్ముభూవరుని బనవపార్థుని కాప్పుడై, కృపాపాత్రు డగుచు ఘనత మెరసిన అనంత గాంగ్య విభుడు."

విష్ణుకుండిన రాజ్యపతనం :—క్రీ. శ. 624 లో కుబ్జ విష్ణువర్ధన చాళుక్యుని పాలనతో విష్ణుకుండిన రాజ్యం అంతరించింది. కుండినులలో చివరివాడు మంచన్న భట్టారకుడు. విష్ణుకుండినుల పతనం చాళుక్యుల సార్వభౌమత్వం, యలమంచిలి తామ్రశాసనంలో విశద మవుతున్నది. ఆంధ్రుల చరిత్రలో గుప్తులకు సాటి అయిన విష్ణుకుండిన ప్రభువుల సముజ్వలఘట్టం ఇది

మహారచయితల స్త్రీసృష్టి:

నండూరివారి 'ఎంకి'

పచ్చన్ని సేలోకి — పంట చేన్లలో — నీలిసీరాగట్టి నీటుగోస్తావుంటె—వయ్యారమొలికించు నాయెంకి వసలచ్చి మనిపించు నా యెంకి.

ఇవి ఉత్త పాటలుమాత్రమే కాదు — ఉత్త భావాలు మాత్రమే కాదు — ఇవి రసపిపాసులకు షాంపేన్ సీసాలు — రమణీ రమణీయ హృదయానికి రమ్యమైన దర్పణాలు. ఇవి ఎంకిపాటలు.

అప్పుడెప్పుడో 1917 వ సంవత్సరంలో మద్రాసు ట్రాంబండిలో ప్రయాణం చేస్తున్న ఒక యువకుడి గొంతులో తారాడితారాడి వెలికి వాగేరిన ఒక పాడురీనవార్తి ఎంకి. ఆ యువకుడు నండూరి సుబ్బారావుగారు.

ఈ ఎంకి — ఎప్పుడు చూసినా ఎప్పుడువిన్నా ఎన్నాలో కన్నుండే అలంకరించుకొన్న వయ్యారి? ఎవరీ సినాగత తరుణి?ఓహొ ఎంకి? అని విస్తుపోయేట్టుచేసే శుభ్ర సుందరమూర్తి ఈ ఎంకి.

ఇందులో వాడిన భాష వ్యావహారిక గ్రామ్యం. ఎంకి అచ్చమైన పల్లెటూరిపిల్ల. ఆమె ప్రేమలూ వూహాలూ అతి స్వచ్ఛమైన పల్లెటూరి పైరుగాలి వంటివి — నీ నీడలో నే మేడగడతా బావా అంటుంది.. నీడలోనే మేడగట్టటం ... ఎంత అందమైన వూహ...తన ప్రియుడి నీడలోనే తనమేడ ఉండటంకన్న ఏస్త్రీ మాత్రం మరింకేం కావాలనుకొంటుంది గనుక!

నన్నిడిసిపెట్టెల్లినాడు — మొన్న తిరిగొస్తన్నాడు — నీలుతేటోతుంటె నీతోడే ఓ లమ్మి. నాయెనక యెవరోను నడిసినట్టుంటాది — నిజంగా ఎంకి ఒక యువతే అయితే. అమెను చూడలేక పోయానే అనేబాధ నాకెప్పుడూ ఉంటుంది.

అంతేకాదు — అద్దములో సూత్తుంటె అదియేటో సిగ్గమ్మి — నాయెనక యెవరోను నవ్వినట్లుంటాది — అద్దములో అందాలు చూసుకుంటున్నప్పుడు — స్త్రీ విగతా ప్రపంచాన్ని మర్చి పోవటం సర్వసామాన్యం — ఎంకి అలాటప్పుడుకూడా అతన్ని మర్చిపోలేకపోయింది... అవునుమరి ఎలా సాధ్యం.

సీతైన ఓడే... నా రాతెట్ట గుంటాదొ!— అని కొంచెం అనుమాయ ... మరికొంచెం సందేహం వెలిబుచ్చి వెంటనే మళ్ళీ — కళ్ళల్లో సత్తైముగ కట్టినట్టుంటాడే — అంటుంది — ఆడపిల్ల అంతర్యాన్ని ఇంత అద్దంలోలా చూపించటం నండూరివారికే తగును.

ఇంత ప్రేమించటం ... సరే బాగానే ఉంది... ఇంత ప్రేమింప బడటం అదెంత అదృష్టం ... ఆమెను గురించి నాయుడు ఎంత వ్యథపడతాడని— పొద్దత్తమానాలు కాదే ... నీవూసు వొద్దన్నమా పరుసుపురాదే — అని నిట్టూరుస్తాడు.

స్వచ్ఛత అంటే ఏమిటో మనం పూర్తిగా మర్చి పోయినాం — స్వచ్ఛంగా ప్రేమించటం గాని స్వచ్ఛంగా—వాంఛించటంగాని కనీసం స్వచ్ఛంగా దుఃఖించటం గాని మనకు తెలియదు. మనకు ఎండమావులైపోయిన ఆ స్వచ్ఛత ఎంకి ప్రత్యేకత అనిపిస్తుంది.

నిదురలో నిను సూసి సెదిరెనేమో మనసు — పారుగువోరంట నా సరసకురికొరంట.

కలలో కూడా మరొకర్ని తలచని ఉత్తమా ఇల్లాలు ఎంకి కాని, అదికూడా నిషిద్ధ ప్రేమే కావటంవలన అందరూ ఎక్కిరించారు ఆమెను.

అతను కనిపించక పోతే — సీనుసిటుకుంటె సెదిరిపోతది మనసు—కళ్ళకి ఏదో మబ్బు గమ్మినట్లుంటాది ... ఎంత సేలపం స్త్రీ హృదయం? ఎంత ఉన్నతం స్త్రీ హృదయం?—కోరినదొర పూరికిపోతే — కోరరాని కోరికలు గోరువంకలైతే.. కోమలి మనసు ఎన్ని శంకిస్తుందని?

ఏమైనాడు? ఎక్కడికి వెళ్ళాడు మరో వయ్యారికోసం వేటకుపోయి వంటో ఏడెనేమో ఈ వెర్రివాడు.

ఇన్ని అనుమానాలు ... ఇన్ని భయాలు.

కంపెదర నాకాడ — కనుపాపలో నీడ ... సూసుకొంటూ నొసట సుక్కెట్టు కుంటాది — అద్దమేలంటాది అందాలు తెలుపు — ముద్దు మాటల కెంకిదే ముందు నడక.

ఇంత మధురంగా ఉన్నతంగా వూహించ గలిగిన స్త్రీని ఏ పురుషుడు ప్రేమించకుండా ఉండగలడు? అలాటి మనోహర మూర్తిని ఏ రస హృదయుడు ఆరాధించకుండా బ్రతకగలడు?

ఒకతడవ వారి సంభాషణ ... బహుశా ఎంకికి ఎవరో ముత్యాలపేరు ఇచ్చారు కాబోలు ... లేకపోతే ఆమె కంటిలోఉన్న బింబాన్నే ముత్యం అన్నారో మరి — నేననుకోటం కంటిలో బింబాన్నే ముత్యంతో పోల్చారు నండూరివారని. దీనికి నాకు ఆధారం లేదు. వాదించనూ వాదించను ... కాని కవి హృదయం అదే.. నాకు బాగా తెలుసు.

ఎంకి అంటుంది ... అద్దములో నారాజ అంత సిరూపు ఇంత ముత్తెములోన ఇరికె నేలాగు? అని అప్పుడు అతను చెప్పిన సమాధానం ఎంత చక్కనిదో అంత చమత్కార మైనది— ఇన్ని పొంకాలున్న ఎంకినే నీవు ... ఇంత నా గుండెలో ఇమిడి పోలేదా ... అని — ఆ ప్రశ్న వేయటం ఎంత అపురూపమో ఆ సమాధానం అంత అమూల్యం! స్త్రీ పురుషుల లెప్పటికయినా ఎంకినాయుడు బావ లవక పోతారా అనేదే ప్రస్తుతపు నా ఆశ.

మొదల వీరీ యేటి మొగనె కలిశారంటి — మెరుపల్లె సాటితి మురిపించినాడంటి ...

నాయుడు బావలో అన్నీ అందాలే ... కలుసుకున్న ఏడాదికి ఆరోజున పాడిన పాట ... తనని మురిపించిన ... మురిపిస్తున్న పాట ... అతడు జ్ఞాపకం చేయటం ఆమె మురిసి పోవటం వారికే తగును.

లేపకే ఎంకి లేపకే నిదరా ... ఈపాటె సుకమునే నింతవర కెరగనే ... తెలవెరిసేయకే కలకరిగి పోతాది ... అని గిలగిలలాడతాడు అతను — నవప్రేమికులకు శాంతి ఉండదు, తోచదు ... కొన్ని దినాలు గడిచి ఆ వరదతగ్గి గట్లమధ్య ఒదిగి ప్రవహిస్తున్న మహానదిగా మారిన తరువాత ... ఆ మొదటి వాంఛ అణిగి ప్రశాంత స్థితికి చేరుకున్న తరువాత ప్రేమ మరింత మధురం అవుతుంది — ఆదుగో అప్పుడే కన్నాడు ఆ కల అతను—ఆమె వేదన చూడండి ... ఆరేయి అతను ఒల్ల లేదని.

ఈ రేయి సన్నొల్ల నేరవా? ఎన్నెలల సొగసంత ఏటిపాలేసటరా? కలవరపు నా బ్రతుకు కలతనిదరయ్యింది.—అని బాధపడుతుంది, కలలో కూడా తనరూపే మెదిలెనని గ్రహించలేని అమాయకపు ఎంకి.

నెలవంక పలవలో సిరూపె గీతురా — తల్పంచి సెలయేట ఆ రూపె సూతురా — ఈ విధంగా అనగలిగిన స్త్రీ ప్రేమని పొందే అదృష్టం అందరికీ లభించదు — నూరు సంవత్సరాల కొక్కసారి అలాటి అదృష్టం ఎవరికైనా పడితే, అదీ అబ్బురమే ... అయితే, దాని విలువ గ్రహించగలాలి?

అలా గ్రహించిన నాయుడు — నీవు నే నైతె? నిను నీలోనె కందు: నేను నేనుగ నుంటె! నీలోనె యుందు — అంటాడు. చాలు అమాటతో వేయిజన్మలు పులకించి పోతుంది,ఎంకి ఆ పులకలు అణగకముందే అంటుంది.

ఏమి యుడుగకె—గుడిని సామి కడనే నిలిచి హారతియగ వెలిగె మూర్తి నీదేరా — అని ... అసలు ఏ ప్రేమకైనా చివరి గమ్యం అదే — తన ప్రియుడిలో భగవంతుడినీ ... భగవంతుడిలో తన ప్రియుడినీ సామాన్య స్త్రీ చూడలేదు — అలా చూడగలిగిన స్త్రీ మహా వ్యక్తి అయివుంటుంది ... ఆ ప్రేమని పొందగలిగిన పురుషుడు అజేయుడూ అదృష్టవంతుడైన కావ్య నాయకుడూ అవుతాడు.

అందుకే ఇలా అన్నాడు ... ఒక్క నేనే నీకు పెక్కు నీవులు నాకు — అని.

పాటకీ ప్రణయానికీ ఏదో సంబంధం ఉంది. ఎంకి ఎంత భావుకురాలో నాయుడంత గాయకుడు. వారి ప్రేమ అపూర్వం.

పదినుందిలో అతను పాట పాడుతుంటే గోడసాటున నిలబడి తొంగిసూసే యెంకి ... అతని రాగానికి లయ.

నాపాటి పాటంట ... అని తల్చుకుని నాయుడు గర్వపడేటట్లు చేయగలదు ఎంకి.

ఆ గర్వంలో సర్వ జగతినీ రాగమయం చేయగలడు ఎంకి.

తెలుగుపిల్ల ఎంకి ... నండూరివారి అపూర్వ సృష్టి ... ఆమెకి ఆమే సాటి ... ప్రతిస్త్రీ ఎంకి కాగలిగినరోజు ఏనాటి కయినా వస్తే బ్రతుకంతా నందనవనమయి. — ఈలోకం స్వర్గమే అవుతుంది.

వ్యాసకర్తలకు విజ్ఞప్తి

వివిధ వ్యాసానుబంధంలో ప్రచురణకు పంపే వ్యాసాలు సాధారణంగా 3 కాలములకు మించకుండా వుండేటట్లు చూడవలసిందని రచయితలను కోరుతున్నాము.

— ఎడిటర్



మెరుపుల మరకలు

శ్రీ త్రిపురనేని గోపీచంద్

(గతసంచిక తరువాయి)

శ్రీ రాత్రి చక్రవర్తికి నిద్ర పట్టలేదు. ఉంటలిద్దనీ ఉయ్యాలలో పడుకోబెట్టి చక్రవర్తి మంచం ప్రక్కన చాప పరుచుకొని పడుకొని నిద్రపోతూ వుంది అతని భార్య. ఆమెను చూస్తే చక్రవర్తికి జాలివేసింది. తాను ఆమెకు చాలా అన్యాయం చేశా ననిపించింది. తనుతప్ప ఆమెకు ఎవ్వరున్నా రిక్కడ? తనవాళ్లైన తల్లిదండ్రులను, సహోదరులను అందరినీ విడిచిపెట్టి తన దగ్గరకు వచ్చింది. తాను నిలకడగా చూస్తే వంటరితనం తెలుస్తోంది. … అంత వంటరి ఏమీ లేదు. తాను ఎన్ని కష్టాలు పెట్టినా ఏమీ … ఎంత నిష్ట … !! అతని కన్నులవెంట రెండు కన్నీటి బొట్లు రాలినై. … ఆదే ధ్యానంతో పడుకొని, ఏ ఒక్క చింతా లేకుండా నిద్రపోతూవుంది. నెమ్మదిగా లేచి లోపలికి వెళ్ళాడు. … మరుక్షణం వెలుగోట్లో … చీకటిలావుంది.

పెళ్ళి పెళ్ళి ప్రక్కమీద పడుకున్నాడు. … తీసివేశాడు, అలాగైనా నిద్ర వస్తుందేమో అని. ఎన్నో విషయాలు జ్ఞాపకానికి వచ్చినై. ఉషారాణి అనని భోజనానికి పిలిచిన మొదటిరోజు, తాను వెళ్ళిపోయేటప్పుడు ఆమె, రామానుజం గుమ్మదాకా వచ్చి సాగనంపారు. రామానుజం ముందున్నాడు. అతని వెనుక వున్నది ఆమె. నెమ్మదిగా ముందుకు వచ్చి నిలబడింది. తను వీధిమలుపు తిరిగేవరకూ అక్కడే నిలబడి చూస్తూ వుంది. తాను వెళ్ళబోయేముందు రామానుజంగారితో "రేపు ఆఫీసునుంచి ఇంటికి భోజనానికి వస్తారుగదూ?" అన్నది.

"వీలుపడదు. భోజనం ఆఫీసుకే పంపు" అన్నాడు రామానుజం.

రేపు తను వంటరిగా వుంటాననే సమాచారం తనకు అందజేస్తూవుందని అర్థంచేసుకున్నాడు చక్రవర్తి. ఆమె తెలివికి సంతోషించాడు. కాని శ్రీకాంత్ భోజనానికి వచ్చిన మొదటి రోజుకూడా అలాగే చేసింది. అలాగే గడపలో నిలబడింది. అతను వెళ్ళబోయేముందు, "రేపు నీతో కొంచెంపనివుంది. ఇదే సమయానికి వచ్చి వెళ్లు" అన్నది అతనితో.

"రేపు నాకు తీరని పని వుంది."

"పదినిమిషాల్లో వెళ్లిపోదువుగాని."

"ప్రయత్నిస్తాను."

తను ఎప్పుడు వంటరిగా వుండేదీ శ్రీకాంత్‌కి తెలియజెయ్యడానికే ఈ ప్రశ్నలు వేసిం దని అప్పుడు చక్రవర్తికి తట్టలేదు. ఆ విషయం ఇప్పుడు స్ఫురణకువచ్చి ఆమె తన్నేదో మోసం చేసినట్లు కంపరం పుట్టింది. ఆ నొక విషవలయంలో చిక్కుకొని తిరుగుతున్నట్లు అనిపించింది.

తా నింతవరకు ఇటువంటి సంబంధాలు ఎవ్వరితోనూ పెట్టుకున్నవాడు కాదు. పెట్టుకోవాలనే ఆకాంక్షకూడా ఎక్కువ వున్నవాడు కాదు. ఆమె రకరకాలుగా కవ్వించి, ఉద్రేకపరచి తనను ఆకర్షించింది. తనమీద ఘృణంలేకుండానే ఈ పని అన్నీ చేసిందా? ఎందుకు చేసినట్లు? కన్నీటితో అతనిరెక్కలన్ని తడిసినై. తలవున్న చోట పక్కంతా తడిసింది. ఎప్పుడో … తెలియకుండానే కన్నుకునుకు పట్టింది.

ఒక పెద్ద ఉద్యానవనం. ఆ వుద్యానవనంలో అన్ని రకాల పూలచెట్లూ వున్నాయి. రక్తవర్ణంగల ఎర్రటిపువ్వులు గుత్తులుగుత్తులుగా వ్రేళ్ళాడుతున్నాయి. ఆ ఉద్యానవనం మధ్య రెండు పెద్ద అశోకవృక్షా లున్నాయి. అవి కాళ్ళి విరిచిన అవ్వాయిచువ్వలకుమల్లే ఆకాశంలోకి చొచ్చుకుపోయినయి. ఇంకా చొచ్చుకుపోతూనే వున్నాయి. తలఅంటి పోసుకుని శిరోజాలను వ్రేళ్లతో చిక్కు తీసుకుంటూ ఆర్చుకుంటూ గడపలో నిలబడివున్న స్త్రీలకువలేవున్నాయి. అయితే ఆ స్త్రీల పెదవులమీద నవ్వులులేవు. వెన్నెలకాంతులులేవు. పెదలు సాచి బాధాసూచకమైన నేత్రాలతో ప్రియులకోసం తెన్నులు చూస్తున్నట్లుగా నిలబడి వున్నారు. వసంతాగమనాన్ని సూచిస్తూ కోకిలలు గానంచేస్తున్నాయి. గుత్తులుగుత్తులుగా విరియకాసిన గున్నచెట్టుపై వ్రాలి తనివి తీరనిపళాలచే చిలుకలు కలస్వనం చేస్తున్నాయి. వాటి ఎర్రని ఎందువులు రక్తారుణాలైన స్త్రీ అధరాలను భ్రమింపజేస్తున్నాయి. తుమ్మెదలు బారులు తీర్చి యౌవనవతుల ఒంటిమీది నూగారులను స్ఫురింపజేస్తున్నాయి. పారిజాతాలూ, నాగమల్లూ, గోరింటలూ కాముకుల కౌగిలింతల సుఖాన్ని ఇనుమడింపజేసే పరిమళాలను ఎగజిమ్ముతున్నాయి.

మలయ మారుతం వీచింది. ఆ గాడ్పుకు … హస్తాలవంటి చిగురు టాకులు … లేతకుచములవంటి పూగుత్తులను కప్పినయి. లతయొక్క ఈ చర్య భయంతో కంపించి తను లేతచన్నుగవలను చేతులతో కప్పుకుంటున్న లతాంగులను జ్ఞప్తికి తెచ్చింది, చక్రవర్తికి. వనలక్ష్మి అశోకాలమీదికి వసంతాన్ని పిలిచింది. అంతవరకూ నవ్వు ఎరగని ఆ అశోకాలు … దిగి, తనచెంత తిరుగుతున్న తుమ్మెద మీదకు పూతేనెను చిలకరించింది. ఆ తుమ్మెద తేనియ గిలిగింతలను తట్టుకో లేక గురివెందతీగె చిగురు టాకులతో తుడుచుకుంది. గురివెంద పులకరించి కోకిలలమీదకు పుప్పొడులను విదిలించింది. కోకిలలు మత్తెక్కి జీర లేకుండా పాడ దొడగినై. చిలుకలు ముక్కులను … పూలతలు తల ఊచినై. అంతా కాముకులు చేసుకునే వసంతోత్సవంగా కన్నులపండుగగా వున్నది.

అంతలో తెమ్మెర తేరిమీద, పూ విల్లు కాల్చి, తియ్యని వాయువులను విరజిమ్ముతూ ఒక పురుష శ్రేష్ఠుడు ఆ ఉద్యానవనం ప్రవేశించాడు. అతడు ప్రియురాలి ముంగురులను తొలగ ద్రోసినట్లు లతల చిగురు టాకులను తొలగించాడు. అలసిన ప్రియురాలి ముఖపద్మముపై నిలిచిన స్వేద బిందువులను తుడిచినట్లు లతలఆకులను ఆశ్రయించివున్న హిమబిందువులను తుడిచాడు. ప్రియురాలి … విడిచినట్లు తుమ్మెద బారును విడిచాడు. సిగ్గుపడుతున్న ప్రియురాలి మేలి ముసుగును తొలగించినట్లు, మంచు తెరలను తొలగదీశాడు. పూగుత్తుల భారంతో క్రుంగుతున్న ఆ లతలను స్తనభారంతో వంగి నిలబడిన ప్రియురాలిని చూచినట్లు చూచి సమ్మోహితు డయ్యాడు. అనుకంపంతో జలదరించి పూగుత్తులను … చేస్తున్న లతల చిగురుటాకులను, ప్రియుని … భరించలేక వనిలో సర్దుకుంటూ కంపించి పోతున్న ప్రియురాలిని చూచినట్లు చూచి చిరునవ్వు నవ్వాడు.

ఆ చిరునవ్వుతో వన లక్ష్మి ఉబ్బిపోయింది. … భాగం నుంచి పుర స్త్రీలు దోసిళ్లలో జల్లినట్లుగా, లతలు క్రొవ్విరులను అతనిమీదకు విసిరినై. ఫలాలను పళ్లెంలో పోసితెచ్చి నైవేద్యం పెట్టినై. వనలక్ష్మి పులకరించింది. జలదరించింది. పువ్వుల నెపంతో స్వేద బిందువులను రాల్చింది. సిగ్గుపడింది. చూపులు … కొండలు పైకి పుటకినై.

అప్పుడు వనపాలకులు విరిసిన విరులనూ, రాలిన పుప్పొడులనూ, … ఊరిన ఫలాలనూ, ఆ పురుష పుంగవుని ముందుపెట్టి, "ఇవి పైకి కోపుబంగ కనుపిస్తున్నా, కాముకులు స్వామీ! స్వామీ! చిగురుటాకులు రక్తిమనుపూనినై. పుష్పములు వికసించినై. మొటిమలు పొడచూపినై. లేతపిందెలకు బంగారు ఛాయ అలిరింది. క్రొత్తకాయలు బలిష్టములైనయి. మీ రాకకోసం ఎదురు చూస్తున్నాం స్వామీ!

వెంటనే దూరంగా ఉలికిన ఆకొండలమధ్య అగాధమైన నలోయ ఒకటి ఏర్పడింది. ఆలోయ నుంచి, దిగువనున్న అమ్మవారు బావిదగ్గరకు సన్నని కాలిబాట వున్నది. దాని అవతల బంగారాన్ని పండించే మైదానం, ఆమైదానం దాటగానే ఉత్తుంగ తరంగాఘీలమైన ఒక మహాసముద్రం.

ఆ కొండలను అకాశంకంటే నిర్మలమైన, మల్లెపువ్వుకంటె స్వచ్ఛమైన ఉల్లిపొర మంచుతెర కప్పి ఉన్నది. ఆ తెరలోనుంచి ఆనల్లని కొండల నిగనిగ శ్యామసుందరుడు గోపికలను ఆకర్షిస్తున్నట్లు ప్రకృతిలోని సమస్త జీవరాసులనూ ఆకర్షిస్తూ వుంది. ఆరెండు కొండలమీధా రెండు చిన్న చిన్నని దేవళాలు వున్నాయి. ఆదేవాలాలనుంచి గంటలు వినిపిస్తున్నాయి.

ఉన్నట్టు వుండి ఒక భీకర రాక్షసుడు ఆకొండలపైకి వురికాడు. చేతులోవున్న పెనుగదతో ముందాదేవళాలను చితక గొట్టాడు. పిదప కొండలనే పిండిపిండి చెయ్యటానికి పూనుకున్నాడు. కొండలు చిట్లి రక్తాలించింది. కొండలనుంచి ఒక పెద్ద ఆర్తనాదం వినబడింది.

చక్రవర్తి నిద్రలోనే పెద్దగా కలవరించాడు. అతనిభార్య ఉలిక్కిపడి నిద్రలేచింది. "ఏమండీ? ఏమ్మన్లే — ఏమిటి కలవరిస్తున్నారు?" అని అడిగింది.

"ఏమీలేదు," అన్నాడు చక్రవర్తి కన్ను తెరచి.

"నిద్ర పట్టటం లేదా?"

"అదే పడుతుంది."

"నిద్రపొండి. వేడిచేస్తుంది. తెల్లవారినప్పటి నుంచీ పొద్దస్తమానం మళ్లీ ఆఫీసుపని వుండనే వుంటుంది. పోనీ కాసేపు కాళ్లు పిసకనా?"

"వద్దు."

కాని ఆమె చక్రవర్తిమాట వినలేదు. మంచంమీద కూర్చొని కాళ్ళు పిసుకుతూవుంది. అతికోమలంగా మృదువుగా వున్న ఆమెచేతుల శీతల స్పర్శవల్ల అతనిమనస్సు కొంతవరకు శాంత పడింది. చక్రవర్తికి నిద్రపట్టింది.

మరునాడు ఇక ఉషారాణితో ఎటువంటి సంబంధమూ పెట్టుకోకూడదని నిశ్చయించుకొని ఆఫీసుకు వెళ్ళాడు చక్రవర్తి. అందరికంటే ముందే వెళ్లి పనిచూచుకుంటూ వున్నాడు. కాసేపటికి రంగస్వామి విశ్వనాథం వచ్చారు.

"ఏంరా బ్రదర్, అప్పుడే వొచ్చావు?" అని అడిగాడు రంగస్వామి.

"నిన్న చాలా పని మిగిలిపోయింది."

"ఇదొక జబ్బురా బ్రదర్. ఎంతలోతు త్రవ్వితే అంత ఎక్కువవిసిరు వస్తుంది. అందుకని పని వున్నదే, దాన్ని ఎప్పటి కప్పుడు మిగులుస్తూ వుండటమే మంచిది. మనం మిగల్చకపోతే అది అందిస్తుంది."

చక్రవర్తి మాట్లాడలేదు. పని చేసుకుంటూ కూర్చున్నాడు.

"నామీదకోపం వచ్చిందా బ్రదర్" అని అడిగాడు రంగస్వామి.

"కోపం దేనికి?"

"పెద్దవాళ్ళే! అనుభవం వున్నవాళ్ళనీ కొక మాట చెపుదాం అనుకుంటున్నారా బ్రదర్" అని ప్రారంభించాడు రంగస్వామి. "అసలే మన బ్రతుకులు కత్తిమీద సాముగా, తుమ్మితే వూడే ముక్కుగా వున్నాయి. మనం నలిగిన దారుల్లో నుంచి పోకుండా కొంచెం తొలిగామోకత్తి కాటు వేస్తుంది. ముక్కు వూడుతుంది. వూడినముక్కు మోహాన్ని పట్టుకొని వ్రేళ్లాడుతూవుండగా ఎలా బ్రతుకుతామురా బ్రదర్! ఎన్నాళ్ళు బ్రతకగలం? అందుకని నలిగినదారిన పో. మన కెట్లాగా ఈ జీవితంలో సుఖంలేదు. అది బ్రహ్మ మన నుదుటన వ్రాసే పెట్టాడు. మనపెళ్లాలూ పిల్లలయినా సుఖంగా బ్రతుకుతారు!" అన్నాడు.

"థ్యాంక్స్" అన్నాడు చక్రవర్తి సీరియస్‌గా. ఈ సంభాషణ వింటూ తన డస్కు ముందు కూర్చొని వున్న విశ్వనాథం, "రంగస్వామీ నీకే మన్నా పిచ్చా?" అని అడిగాడు.

"నాకు పిచ్చెందుకురా బ్రదర్?" అని రంగస్వామి అడిగాడు.

"కాకపోతే నీసలహా ఏమిటోయ్ చక్రవర్తికి? అతనికి నీమాత్రం తెలియదనా? ప్రపంచంలో ఇంకొకరినలహా విని ఎవ్వరూ బాగుపడరు. ఎవ్వరి బ్రతుక్కి వాళ్లే బాటలువేసుకోవాలి."

"వేసిన బాటలు లక్షోపలక్షలు ఉపయోగింప బడక పడి ఏడుస్తుంటే, మళ్లీ కొత్తబాటలు ఎందుకురా విశ్వనాథం?" అని అడిగాడు రంగస్వామి.

"వేసినబాటలు సరిపడక అని అనుకోవచ్చునా"

"వెయ్యబోయేబాట సరిపోతుందనే నమ్మకం ఏముందిరా? కొత్తబాటలు వేసినవాళ్ళకి శరీర కష్టాలు మిగులుతున్నై. బాటలు వెయ్యటం … పోవటం అనేది బుద్ధినిబట్టి వుంటుందిరా బ్రదర్! బుద్ధి వుంటేనే గదా ఏబాటైనా వెయ్యటానికి. మంచిది కానప్పుడు ఏబాటా వెయ్యడు?" అని తేల్చాడు రంగస్వామి.

"నీ వాదం ఏడ్చినట్టున్నది" అని పనిలో మునిగాడు విశ్వనాథం.

రంగస్వామి బోధ చక్రవర్తికి ఏమాత్రం హితవుగాలేదు. ఏదో ఒక నెపంతో ఆసంభాషణ విశ్వనాథం సాగదియ్యటం అంతకంటే హితవుగా లేదు. నిజానికి వాళ్లల్లో ఎవ్వరూ చక్రవర్తికి హితవు చెప్పటానికి అర్హులు కారు. వాళ్లకంటే అనేక విషయాలు తెలిసినవాడు చక్రవర్తి. … మూలాలుగా అయితే అతన్ని అడిగి ఎన్నో విషయాలు నేర్చుకుంటూవుండేవారు. కాని మనిషి చిక్కుల్లో వున్నాడంటే ప్రతివాడికీ లోకువ. సలహాలు చెప్పటానికి సిద్ధపడతారు. ముసురుకుంటారు. ఈ ప్రపంచంలో ఎవ్వరికి తెలియని సలహాలు ఎవ్వరివ్వగలరు? వినేవాడికి తెలిసిన విషయాలే చెప్పే వాళ్ళు మళ్లీ మళ్లీ చెపుతుంటారు. ఏవో గొప్ప విషయాలు చెప్పుతున్నాం, అనుకుంటారు. వినే వాడి ఉద్ధరణే తమ సలహాలకు కారణం అనుకుంటారు. అంతేగాని సలహాలివ్వటంలో అనిర్వచనీయమైన ఆనందం ఒకటివుంటుందనీ, ఆ ఆనందం అనుభవించటానికి ఎవ్వరికి వారు సలహాలిచ్చే అవకాశంకోసం ఎదురుచూస్తూ వుంటారనీ వాళ్ళకు తట్టదు.

ఇలా ఆలోచించుకుంటూ బాధపడుతూ కూర్చున్నాడు చక్రవర్తి, వాళ్ల సంభాషణజరుగుతున్నంతసేపూ. సమాధానం చెపితే ఇంకేయే విషయాలు బయటకు వస్తవో, తనకు తెలియకుండా ఏయే విషయాలు బయట పెట్టి వలసి వస్తుందో అని భయపడి తలవంచుకొని పనిలో నిమగ్నుడైనట్లు నటిస్తూ మెదలకుండా కూర్చున్నాడు.

అంతలో ఎడిటర్ వచ్చాడు.

"మిగిలినవాళ్లు ఇంకా రాలేదా?" అని అడిగాడు, గడియారం వంకచూస్తూ. గడియారం లెక్కప్రకారం సబ్ ఎడిటర్లు ఆఫీసుకు రావటానికి ఇంకా పదిహేను నిముషాలు టైము వుంది.

"వస్తూ వుంటారండీ," అన్నాడు రంగస్వామి.

"టైముకు ముందురారు కాబోలు దొరలు. పత్రికలో సబ్ ఎడిటర్లుగా పని చేసేవాళ్ళు— టైము చూసుకుంటేఎట్లా? నేను ఈపత్రికలో మొదట కంపోజిటర్‌గా చేరాను. తరువాత సబ్‌ఎడిటర్నయ్యాను. ఇప్పుడు ఎడిటర్నయినానే సంగతి మీఅందరికీ తెలిసిందే. నేనూ మీకు మల్లే టైము చూసుకుంటూ కూర్చుంటే ఈఉన్నత పదవిలోకి వొచ్చేవాడినా? నేనువచ్చినప్పుడు ఈ పత్రిక సర్క్యులేషన్ పదివేలు. ఇప్పుడు… …?

"డెబ్బై వేలవుంది చందాదార్లూ, అంతకు పదిరెట్లు చదువరులూ," అన్నాడు రంగస్వామి.

"మరి ఇంత సర్క్యులేషన్ వొచ్చిందంటే వూరికేనే వొచ్చిందా? నిరంతరకృషివల్ల వచ్చింది. పత్రికానిర్వహణ అంటే సామాన్యమైన పనికాదు. అతిబాధ్యతతో కూడుకున్నపని. ఇవ్వాళ ముఖ్యమైన వార్త వచ్చిందను కోండి. అది ఇవ్వాళ వెళ్ళ లేదనుకోండి. రేపటికి పనికిరాకుండా పోతుంది. అంటే వార్త మురిగి పోవటానికి ఆ సబ్ ఎడిటర్ బాధ్యుడయ్యాడన్నమాట. వార్త మురగటం ప్రాణం మురగటంకంటె ప్రమాదమైంది. ఏమంటావ్ విశ్వనాథం? అని విశ్వనాథంవైపుకి తిరిగి అడిగాడు.

"ఈరోజుల్లో ప్రాణాల దేముందండీ! వస్తున్నాయి, పోతున్నాయి. అంతగా తీరకపోతే పునర్జన్మమన్నా ఎత్తవచ్చు. వార్త అట్లా కాదే! పోతే ఇక తిరిగిరాదు" అన్నాడు విశ్వనాథం.

"పత్రికల్లో పనిచేసే వాళ్లందరికీ ఆ స్పృహ వుండాలని నా ఉద్దేశం. అప్పుడే రాణించగలుగుతారు. మీ పని చూసుకోండి", అనిచెప్పి తనగదిలోకి వెళ్లాడు ఎడిటర్.

అతను వెళ్లగానే "స్పృహ అంటాడేమిటిరా బ్రదర్", అని అడిగాడు రంగస్వామి.

"ప్రాణంకంటే వార్తముఖ్యం అనేస్పృహ".

"ఓహో, ఇది డబుల్‌కాలం హెడ్‌లైనుకి పనికివస్తుందిరా బ్రదర్. ఎక్కడో ఒకచోట పెట్టేవేస్తే", అని చెప్పి, "ప్రాణంకంటే వార్తముఖ్యం" "ప్రాణంకంటె వార్తముఖ్యం", అని తనలో తానే గొణుగుకున్నాడు రంగస్వామి.

"ఉరుకోవోయ్ వింటాడూ," అని మందలించాడు విశ్వనాథం. "మనవాడికి తనమీద చెప్పుకునే మాటలు వినేస్పృహ ఎక్కువగావుంది" అన్నాడు.

"ఆ స్పృహతోనే గదా బ్రదర్, ఎడిటర్ అయింది," అన్నాడు రంగస్వామి.

అంతలోకి మిగిలిన సబ్‌ఎడిటర్లు కూడా వచ్చారు. ఒక సబ్‌ఎడిటర్ టెలిప్రింటర్ అందిస్తున్న వార్తల కాగితాలను తీసుకువచ్చి టేబిల్‌మీద కుప్పగా పోశాడు. అంతా పనిలో నిమగ్నులయ్యారు.

చక్రవర్తి తలవంచుకొని చకచక పనిచేసుకొని పోతున్నాడు. ఎంత తొలగించుకుందామన్నా తొలగకుండా ఉషారాణిని గురించిన ఆలోచనలు అతని మనస్సును ఒకప్రక్క కలవరపెడుతున్నాయి. ఏమైనాసరే ఇక ఆమెను చూడగూడదని అనుకున్నాడు. మామూలుగా ఒంటిగంటకు విశ్రాంతి సమయం. ఆ సమయంలో అందరూ కాఫీ తాగి కాసేపు కబుర్లు చెప్పుకోవటం ఆచారం. ఉషారాణితో పరిచయం అయినప్పటినుంచీ ఒంటిగంట అనగానే మిగిలినవారితో కలవక ఆమె ఇంటికి వెళ్తుండేవాడు చక్రవర్తి. అక్కడే కాఫీ త్రాగి, గంటారెండుగంటలువుండిఒస్తుండేవాడు. ఇక ఇప్పుడు ఆమెను చూడగూడదని నిశ్చయించుకోవడంవల్ల, అందరితో కలిసి కాఫీత్రాగి మళ్ళీ పనిలోకి వచ్చేవరకూ కాలక్షేపం చేద్దామని నిశ్చయించుకున్నాడు.

కాని క్రమక్రమేణా ఆమెను ఆఖరిసారిగా చూడడమే మంచిదనే భావం అతని మనస్సులో బలపడజొచ్చింది. వేరే ఉద్దేశంతో కాదు. తనను విజయవంతంగా మోసపుచ్చాననీ, తానేమీ గ్రహించలేదనీ గదా ఆమె అనుకుంటూ వుంది. ఆమెను ఆవుద్దేశంతో విడిచి పెట్టకూడదు అనుకున్నాడు. తను అన్ని విషయాలూ గ్రహించానని ఆమెకు తెలియజెప్పి, తన కసిని వెళ్ళబోసుకొని తిరిగి రావాలనుకుంటాడు. ఆమె చేసిన పనికి అవమాత్రం శిక్షణనైనా విధించకపోతే అతని ఆత్మకు శాంతిదొరికేటట్లు లేదు.

పన్నెండున్నర అయింది. పని త్వరగాముగించుకొని లేచాడు చక్రవర్తి.

"ఎక్కడికిరా బ్రదర్?" అని అడిగాడు రంగస్వామి.

"కాఫీ త్రాగివస్తాను"

"ఇంకొక అరగంటవుంటే మేముకూడా వస్తాంగదోయ్. అంతాకలిసే త్రాగవచ్చు."

"నేను వచ్చేటప్పుడు కూడా కాఫీతాగిరాలేదు"

"దానిదుంప తెగిరి. అరగంట ఓర్చుకోలేవటరా బ్రదర్? కాఫీ అరగంట పోస్టుపోన్ చెయ్యలేనివాడివి పెళ్లాంబిడ్డలను ఎట్లా పోషిస్తావోయ్?" అన్నాడు రంగస్వామి.

(సశేషం)

భద్రాద్రి రామ ప్రభూ!

—:x:—

శ్రీవామాంకమునందు, గోతి మెడుటన్, జిన్నారితమ్ముల్ సదా సేవాయత్తత రెండుప్రక్కల, సురశ్రేష్ఠుల్ మునిశ్రేష్ఠులున్ ప్రోవై చుట్టును గొల్వ నా యెదుట బుంబోహనాకారతో భావిన్యాసము సేయు నీ కెలుంగెదన్ భద్రాద్రిరామప్రభూ!

రామా: యన్న తెనుంగువానియెదలో రాణింతు వత్యద్భుత ప్రేమస్ఫూర్తిని రాణివోలె నగుచున్ శ్రీమాతృరూపాన. రామా: మాతండ్రివిగాగ దోచె దపుడే మా తప్పు సైరింపగా స్వామీ: నీ వెపు డంచు నిశ్చయముగా: భద్రాద్రిరామప్రభూ:

కౌసల్యాసతి మేలుకొల్పి నిను. జక్కన్ బోచుకాడించి. తా నాసన్ గన్నులనిండ గాచుకిడి. యాస్యమ్మందు గస్తూరి రేఖాసౌందర్యము దిద్ది. ముక్కుయిడి బుగ్గన్, బంగరుయ్యాల నా వాసంపించియు నూచి పాడెనటగా భద్రాద్రిరామప్రభూ:

ఆశీతావల సేతుసీమల విశాలాంధ్రాన మాముక్మల సుల్లాస మ్మయ్యెన టే మహాప్రభుని కుల్లమ్మందు; భద్రుండు కొండై సేవింపగ వానిపై గొలువు సేయన్ నీ కయోధ్యాపురీ వ్యాసంగమ్మునకంటె ముచ్చటగునే: భద్రాద్రిరామప్రభూ:

అప్పా: ఎందులకోయి యీ తెలుగు రాజ్యాంతర్యసాంతమున్ సందిప్పన్ బెన్నుడు లెంపలున్ ముదిరి యాత్రిన్‌గొవ్వుగా. జెంపటుల్ తిప్పల్ చాలబయల్వడన్ బడలి యాతీరాన గోదావరిన్ బప్పున్నాలకె యుండు వే రఘుపతీ: భద్రాద్రిరామప్రభూ:

సీవున్ క్షత్రియుడై ధరామనుల కన్ వేల్పైతి. నీ పేరులో శైవంబున్ మతి వైష్ణవ మ్మొకటిగా జాల్కొన్న వాంధ్రాన. నీ తీపిన్ హిందుముసల్మనైక్యమును జాటింపంబడెన్, ప్రాభవ ప్రావీణ్యాలను నీకు నీవ సరిరా భద్రాద్రిరామప్రభూ!

హేలన్ గానలపాల. నేసితివి నీ యిల్లాలి హా: నిండుమూలాలిన్ జూచిన వజ్రకర్కశ; మహల్యారక్ష జాల్కొన్న నీ జాలిన్ జూచిన పుష్పపేశలము నీస్వాంతమ్ము నీలోని లో పాలే ఆంధ్రుల కబ్బెరా గుణములై భద్రాద్రిరామప్రభూ:

—విద్వాన్ కల్లూరి వేంకటసుబ్రహ్మణ్య దీక్షితులు

ప్రసిద్ధ వీణా విద్వాంసులు శ్రీ వాసా కృష్ణమూర్తి

ప్రసిద్ధవైణికులు శ్రీ వాసా కృష్ణమూర్తిగారిపేరు కర్నాటక సంగీత అభిమానులలో విననివారు చాలా అరుదుగా వుంటారు. సంగీతం వాసా వంశంవారి స్థిరాస్తి. ఈ ఆస్తి వంశపారంపర్యగా శ్రీ కృష్ణమూర్తిగారికి లభించింది. తండ్రినే గురువుగా పూజించి సంగీత విద్యాభ్యాసం గావించడం వారి సంప్రదాయం. తమ పుత్రులకేకాక యితర సంగీత విద్యార్థులను కూడా చేరదీసి, వారిని తామే పోషించుతూ సంగీతభిక్ష పెట్టిన గొప్ప ఉదారులు వారి పూర్వులు-తమ పూర్వుల ప్రతిభను పుణికి పుచ్చుకున్న శ్రీ కృష్ణమూర్తిగారి పరిచయాన్ని ప్రశ్నోత్తరాల రూపంలో యీ క్రింద పొందుపరుస్తున్నాము.

ప్రశ్న: కర్నాటక సంగీతంలో వాసావారు చాలా ప్రసిద్ధులని విన్నాను. మీరు ఆ కుటుంబానికి చెందినవారేనా?

జవాబు: అవునండీ. మా పూర్వులు అనేక తరాలుగా వైణికులుగా ప్రసిద్ధి కెక్కారు. మా తాతగారు, ఆయన సోదరులు వీణ విద్వాంసులలో పంచపాండవులని పేరుపొందారు.

ప్రశ్న: వారు అందరూ వైణికులేనా లేక ఒక్కొక్కరూ ఒక్కొక్క వాద్యంలో ప్రత్యేక ప్రావీణ్యం సాధించారా?

జవాబు: అందరూ వైణికులేనండి. బొబ్బిలి సంస్థానంలో వారు ఆస్థాన విద్వాంసులుగా వుంటూ వుండేవారు.

ప్రశ్న: అయితే మరి వారు కేవలం వైణికులేనా లేక వాగ్గేయకారులుకూడానా?

జవాబు: వరదయ్యగారు, కామయ్యగారు, అప్పయ్యగారు, సాంబయ్యగారు, కృష్ణమూర్తిగారు అని అసలు వాసా సోదరులు ఐదుగురు. వీరిలో కామయ్యగారు, అప్పయ్యగారు వాగ్గేయకారులు కూడా.

ప్రశ్న: వీరి కాలం సుమారుగా చెప్పగలరా?

జవాబు: వాసా కృష్ణమూర్తిగారు మా తాతగారు. సాంబయ్యగారు కూడా నాకు బాగా జ్ఞాపకమే. నా వయస్సు యిప్పుడు 37 సంవత్సరాలు. నేను 1923 ఆగస్టులో పుట్టాను.

ప్రశ్న: మీ పూర్వులు వ్రాసిన కృతులేమైనా వినిపించగలరా? లోగడ మీరు ఎప్పుడూ వాటిని వాయించినట్లు కూడా లేదు. అవునా?

జవాబు: ఆ కీర్తనలపట్ల శ్రోతలు ఆసక్తి చూపితే చాలా సంతోషంగా వాయిస్తాను. వాద్యంమీద కంటే పాడితే అవి మరీ బావుంటాయి.

ప్రశ్న: ఎందుకని?

జవాబు: వీటిలో ఎక్కువ భాగం స్వరపల్లవులు. కొన్నిజక్కిందరువులు. ఇవిసంగీతవిద్యార్థులకు చాల సహాయకారిగా వుంటాయి. సులభంగా లయ పడుతుంది. వీటిలో సాహిత్యం వుండదు. ఎక్కువభాగం స్వరాలు వుంటాయి. అక్కడక్కడ జతులు వుంటాయి.

ప్రశ్న: అవును. హిందోళంలో ఒక స్వరపల్లవి విన్నట్లు జ్ఞాపకం వుంది.

జవాబు: ఇంకా యితర రాగాలలో కూడా వున్నాయి. కాని అవి అంత ప్రచారంలో వున్న రాగాలు కావు. ఈ స్వర పల్లవులు యీ ప్రాంతాలలో చాలా ప్రచారంలో వున్నాయి.

ప్రశ్న: జక్కిందరువులు అంటున్నారే, వాటిని గురించి కాస్త చెబుతారా?

జవాబు: ఇవి నృత్యాలకు చాలా చక్కగా సరిపోతాయి. నృత్యం చేసేటప్పుడు దరువులు వేసేందుకు యీ జక్కులు చాల సొంపుగా వుంటాయి.

ప్రశ్న: అయితే మరి నర్తకులు వాటిని వాడుకుంటున్నారా?

జవాబు: జక్కుల నర్తకులు వాటిని పూర్తిగా వుపయోగిస్తున్నారు. అయితే యితర నృత్యాల మాదిరే వాటిని బృంద గానాలుగా పాడుతున్నారు. కాకుంటే మృదంగంమీద వాటిని ప్రయోగిస్తున్నారు. ప్రసిద్ధ మృదంగం విద్వాంసుడు శ్రీ బుగత గోపన్నగారు యీ దరువులను పూర్తిగా వినియోగించుకున్నారు. అయితే ఆయన సిద్ధహస్తుడు.

ప్రశ్న: ఈకీర్తనలన్నీ ఎవరైనా దేవుణ్ణిస్తుతిస్తూ రచించినవా అండీ?

జవాబు: మా పూర్వీకులు, యితర వంశాలకు చెందిన విద్వాంసులు, ప్రతియేడూ రాజాలు, జమీందార్ల ఆస్థానాలకు వెళ్తూ బిరుదులు, ప్రశంసలు పొందుతూ వుండేవారు. అందుచేత ఆ పోషకులను స్తుతిస్తూ గీతాలను రచించడం వారికి అలవాటు అయింది. వీటిలో చాలభాగం జగన్నాథ రాజమణి దేవవర్మ, బొబ్బిలి, మందస, విజయనగర సంస్థానాధిపతులను స్తుతిస్తూ రచించినవి.

ప్రశ్న: మీరు ఎవరిదగ్గర సంగీతం నేర్చుకున్నారు?

జవాబు: తండ్రివద్దనే సంగీతం అభ్యసించడం మాకు సంప్రదాయంగా వస్తున్నది. మా తండ్రిగారు కీర్తిశేషులు వైణిక విద్యాభూషణ వాసా వెంకటరావుగారే నాకు గురువులు.

ప్రశ్న: అయితే మీ తండ్రిగారుకూడా వీణా విద్వాంసులేనన్నమాట.

జవాబు: విజయనగరం గాన కళాశాలలో ఆయన వీణ అధ్యాపకులుగా వుండేవారు. విజయనగరం సంస్థానంలో ఆయన ఆస్థాన విద్వాంసుడు. వేద విజ్ఞానవర్ధని పరిషత్తు ఆయనకు ఆ బిరుదు యిచ్చింది. విజయనగరం మహారాజా కీర్తిశేషులు విజయరామ గజపతిగారు ఆ పరిషత్తుకు అధ్యక్షులు.

ప్రశ్న: మీ పూర్వులు ఏదైనా ఒక ప్రత్యేకశాఖలో కృషి చేశారా అండి?

జవాబు: మానాన్నగారు తమ పూర్వీకులవలెనే షట్కాల పల్లవిలో ప్రత్యేక కృషి చేశారు. మా తాతగార్లలో ఒకరైన సాంబయ్యగారు 108 అధ్యాత్మ రామాయణ కీర్తనలను గానం చేయడంలో ప్రసిద్ధులు.

ప్రశ్న: మీ కుటుంబంలోని వారికికాకయితరులకు మీ వా రెవరూ సంగీతం బోధించలేదా?

జవాబు: అదేమీలేదు. వారు యితరులకు కూడా సంగీతం బోధిస్తూ వుండేవారు. శిష్యులకు భోజనం, దుస్తులుకూడా యిచ్చి, తమ వద్దనే వుంచుకొని సంగీతం నేర్పేవారు. కొంతమంది శిష్యులకు వారు వివాహ కార్యాలు కూడా జరిపించారు.

ప్రశ్న: వాసావారివద్ద సంగీతం నేర్చుకొన్న విద్వాంసుల పేర్లు మీకేమైనా జ్ఞాపకంవుంటే చెబుతారా?

జవాబు: నందిగామ వెంకన్నగారు అప్పయ్యగారికి శిష్యులు. ఇక యీతరంవారిలో రామవరపు సుబ్బారావుగారు, ఆయ్యగారి సోమేశ్వరరావుగారు, చెంబోలు వెంకటశాస్త్రిగారు మా నాన్నగారి శిష్యులే.

ప్రశ్న: మీ పూర్వీకుల కీర్తనలను ప్రచారంలోనికి తీసుకురావాలని మీరు అనుకోవడంలేదా?

జవాబు: మా పూర్వులు తమ కీర్తనలను శిష్యులకు నేర్పడం ద్వారానే వీటిని ప్రచారం చేయాలనుకొనేవారు. సంగీతాన్ని అధ్యయనం చేయడం, శిష్యులకు బోధించడం లోనే వారు నిమగ్నులై వుండేవారు. వారికి కీర్తికాంక్ష అంతగా వుండేదికాదు.

ప్రశ్న: సంగీత విద్వాంసులలో — ముఖ్యంగా వైణికులలో యింకా మీ అభిమానులు ఎవరండి?

జవాబు: కీ. శే. కరైక్కుడి సాంబశివ అయ్యరుగారన్నా, మైసూరు వెంకటగిరియప్పగారన్నా నాకు విపరీతమైన గౌరవం. ఈమని శంకర శాస్త్రిగారు, తంజావూరు కె. పి. శివానందంగారు నాకు అభిమానులు. నిక్కు, వాసా వంశంలవలెనే ఈమని శంకరశాస్త్రి వారి పూర్వులుకూడా సంగీతంలో ప్రసిద్ధులు.

ప్రశ్న: ఇతర సంప్రదాయ సంగీతాలలో మీకు వేటిమైన ఎక్కువ ఆసక్తి?

జవాబు: హిందూస్తానీ సంగీతమంటే నాకు విపరీతమైన అభిమానం. బడే గులాం అలీఖాన్, అమీర్‌ఖాన్, నిసార్ హుస్సేన్‌ఖాన్, యింకా ఆకోవకు చెందిన విద్వాంసుల గానాన్ని రేడియోలోనూ, రికార్డులలోనూ విని తృప్తిపడుతున్నాను. నేను తరచుగా మద్రాసు వెళ్తూవుంటాను. గొప్పవారితో పరిచయాలను ఎక్కువ చేసుకోవాలని చూస్తున్నాను.

ఆంధ్ర శిల్పకళా పరిషత్తు

రచన: శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

ఆంధ్ర శిల్పకళాభ్యుదయ సంపాదనకోసమై ఆంధ్రులకు ఒక శిల్పకళా పరిషత్తు వుండవలెనని 1944 వ సంవత్సరంలో కొందరు శిల్పాభిమానులు సంకల్పించుకొన్నారు. ఆ సంకల్పాన్ని పెక్కురు శిల్పకారులు, శిల్ప సిద్ధాంతులు ఆమోదించినారు. ఆ సంకల్ప ఫలితంగా 1945 వ సంవత్సరంలో బ్రహ్మక్షేత్రమని ప్రసిద్ధి పొందిన కందిమల్లాయ పల్లెలోని బ్రహ్మంగారి మఠమునందు ఈ పరిషత్తు, మఠాధ్యక్షులగు శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాస స్వాములవారి ఆశీస్సులతో అవతరించినది. నాటి సమావేశములో అరుణోదయ పత్రికాధిపతులగు శ్రీ జిల్లెళ్ల వీరబ్రహ్మాచార్యులుగారు ప్రస్తుతము ఆపోని డి. ఇ. ఓ. గా నున్న మహాకవి శ్రీ పులివర్తి శరభాచార్యులుగారు. గణితబ్రహ్మ అక్కోజు సంజీవరాయ శర్మగారు, శిల్పకళావతంస శ్రీ భాగ్యవరపు వీరశేఖర శాస్త్రిగారు, శ్రీ ఏలేశ్వరాచార్యులుగారు మున్నగు ప్రముఖులు పాల్గొనినారు. తరువాత రెండవ సమావేశము గుంటూరు జిల్లా చేబ్రోలులో జరిగినది. ఆ సందర్భమున శిల్పవస్తు ప్రదర్శనముగూడ గణనీయముగా జరిగినది. మూడవ సమావేశము మరల కంది మల్లాయ పల్లెలోను, తరువాత రెండు సమావేశములు కోటప్ప కొండయందును జరిగినవి. ఈ ఐదు సమావేశముల ఫలితముగా పరిషత్తు ప్రముఖుల దృష్టిని ఆకర్షింప జాలినది. శ్రీ దీవి కోటేశ్వరరావు, విద్యార్కాచార్య శ్రీ స్వర్ణ సుబ్రహ్మణ్య కవి, శ్రీ వి. వి. ఎల్. నరసింహారావు, శ్రీ కొండూరు వీరరాఘవా చార్యులు మున్నగు వారు పరిషత్తు అభ్యుదయమునకు తీవ్ర కృషి చేసినారు. శిల్పకళాభ్యుదయము కొరకే పరిషత్తు అవతరించి నప్పటికీ దాని కనుబంధముగా వైదికసభ, కవితాగోష్ఠి, వేదాంతసభ, జ్యోతిర్వాస్తు వేత్తల గోష్ఠి మున్నగునవి ఏర్పాటు చేయబడినవి. కడపటి సమావేశము పిడుగురాళ్లలో నాటికళాశాల ఆంధ్ర శాఖాధ్యక్షులు శ్రీ శ్రీరాం భుజంగరాయ శర్మగారి అధిపత్యమున జరిగినది. సమావేశములోనే నన్ను కార్యదర్శిగా ఎన్నుకొనినారు. శ్రీ గుర్రం మల్లయ్య, శ్రీ వోలేటి చిరంజీవి శర్మగారలు సహాయ కార్యదర్శులైనారు.

ఈ ఆంధ్ర శిల్పకళా పరిషత్తు సర్వ కర్మకారులకు ప్రాతినిధ్యము వహించుటకు చాలదను తలంపుతో శ్రీ జిల్లెళ్లవారు ఆంధ్రరాష్ట్ర శిల్ప పారిశ్రామిక మహాసభను దీని కనుబంధ సంస్థగా నేర్పరచినారు. వారి అమోఘ కృషి ఫలితముగా జిల్లా, తాలూకా, గ్రామ సంఘము లవతరించి శిల్ప పారిశ్రామికులలో క్రొత్త చైతన్యము పూరించినవి. శిల్ప పారిశ్రామిక సభలు గూడ ఏడునిమిది సమావేశములు జరిగినవి. ఈ శిల్ప పారిశ్రామిక సభలలో పాల్గొని సేవచేసిన ప్రముఖులు పెక్కురున్నారు. వారి నందరిని ఈ చిన్ని వ్యాసములో పరిచయము చేయజాలను. ఈ శిల్పకళా పరిషత్తు — శిల్ప పారిశ్రామిక సభల కార్యస్థానము చాలకాలము కడపజిల్లా దువ్వూరు గ్రామములోని అరుణోదయ పత్రికా కార్యాలయమున శ్రీ వీరబ్రహ్మాచార్యులవారి పర్యవేక్షణమున నున్నది. అరుణోదయ పత్రిక, శ్రీ వీరబ్రహ్మాచార్యులుగారు ఈ పరిషత్సభలకు చేసిన సేవలు చరిత్రకెక్కదగినవి. పరిషత్తు దిగువ పేర్కొన్న లక్ష్యములను సాధించుటకు నెలకొల్పబడినది.

ఉద్దేశ్యాలు

అతి పురాతనములు ప్రమాణములు నైన శిల్ప వాస్తు గ్రంథములను సంపాదించి తగిన వ్యాఖ్యాన వివరణాదులతో ముద్రించుట. ప్రాచీన శిల్ప వాస్తు విషయములను ఆధునికశిల్పశాస్త్రము (ఇంజినీరింగు) తో సమన్వయించి రెంటి కలయికతో సుందరము ఉపయోగకరమునగు శిల్ప వాస్తు సంప్రదాయమును సృజించుట. అట్టి శాస్త్రాంశములను సంస్కృతాంధ్ర ములలో రచింపజేయుట. శిల్ప వాస్తు శాస్త్ర పండితులను కవులను తగురీతి ప్రోత్సహించి వారి గ్రంథముల ముద్రణమునకు తోడ్పడుట. ఆంధ్ర విశ్వవిద్యాలయమున శిల్ప వాస్తు కళా విషయములు పఠనీయములు చేయుటకై ఆచార్యస్థానము నేర్పాటు చేయించుట. ప్రభుత్వ పక్షమున ఒక ప్రభుత్వాస్థాన శిల్పాచార్యుని నియమింప జేయుట. శిల్ప వాస్తు చిత్రకళల యభ్యుదయమునకు ఒక ఎం. ఎల్. ఏ. ను, ఎం. ఎల్. సి. ని ప్రభుత్వముచే నామినేటు చేయించుట. ఆంధ్ర దేశములోగల శిల్పశాలలకు తగు గ్రాంటు నేర్పాటు చేసి శిల్పులను శిల్పకర్మలను ప్రోత్సహించుట. వృద్ధులగు శిల్ప శ్రేష్ఠులకు ఉపకార వేతనములను ఇప్పించుట. శిల్ప గ్రంథ భాండాగారములు నిర్మించుట. ప్రతి దేవాలయమునకును ఒక్కొక్క శిల్పాచార్యుని నియమించి వారి పర్యవేక్షణములోనే శిల్ప వాస్తు కళాకార్యములు చేయించుట. ప్రారంభదశలో శిల్పము చేయువారి బాలురకు ఇంజనీరింగు విద్యనిప్పించుటకు, అర్హులైన అట్టివారిని విదేశములకు పంపి తగిన శిక్షణ గరపించుటకు అవకాశము కల్పించుట మొదలగు మహా కార్యములను సాధించి ఆంధ్రదేశమున శిల్ప వాస్తు కళా కార్యముల వికాసమును సాధింపవలయునని పరిషత్తు మహా సంకల్పము చేసుకొన్నది. ఈ పరిషత్కార్య విధానములను ప్రచురించుటకు పరిషత్తు పుట్టినప్పటినుండియు ఆంధ్ర పత్రిక — ఆంధ్ర ప్రభలు తగిన సహాయమును చేయుచునే యున్నవి. వారికి పరిషత్కార్యకర్త లెంతయు కృతజ్ఞులై యున్నారు.

సేవలు

1945 లో పరిషత్తు జన్మించినప్పటినుండి నేటివరకు చేసిన కృషి ఫలితముగా ఆంధ్రదేశము లోను, శిల్పకళాకారుల లోను నవచైతన్యము జాగృతమైనది. పలు శిల్పక్షేత్రములను గూర్చియు, శిల్పాచార్యులను గూర్చియు, శిల్పశాలలను గూర్చియు శిల్ప మహిమను గూర్చియు గ్రహించుటచేత ప్రజానీకమున శైల్పిక విజ్ఞానాభిమానములు ఇనుమడించినవి. శిల్పకళ యందును, శిల్పులయందును ప్రేమాదర భావములు కలిగి తత్ప్రోత్సాహమునకు జనులు ముందంజ వేయుచున్నారు.

పరిషదుద్దేశ్యములలో శిల్ప వాస్తు వేదాంతాది సాహిత్య గ్రంథ సృష్టి ఒకటి కాబట్టి పరిషత్తు కొన్ని గ్రంథములను ప్రకటించినది. నా "అమరావతి — మూడు కావ్యాలు" శ్రీ స్వర్ణ సుబ్రహ్మణ్య కవిగారి "సాంకేతిక పాత్మాన వ్యాఖ్యానము", శ్రీ కోలవెన్ను … తీర్థులవారి "జగచ్ఛిల్పము" మొదలగు బృహద్గ్రంథములను పరిషత్తే ప్రకటించి శిల్ప వేదాంత సాహిత్య సేవ చేసినది. శ్రీ శరభాచార్యులవారి "కర్మభూమి" వంటి ఉత్తమ కావ్యములు వెలువడుటకు పరిషత్తు ప్రోత్సాహమే హేతువు. ఎందరు రచయితలనో శిల్ప సాహిత్య సృష్టికై పరిషత్తు ప్రోత్సహించి కృషి చేయించుచున్నది. శిల్పకళా కోవిదులు శ్రీ స్వర్ణ సుబ్రహ్మణ్య కవిగారు "శిల్ప మధనామృతము" "వాస్తు మధనామృతము" అను పరిశోధనాత్మక గ్రంథములను బహు కృషిచేసి వ్రాసి అచ్చునకు సిద్ధము చేసినారు. "భారతీయ శిల్పము" అను సచిత్రగ్రంథముగూడ శ్రీ వారిదే ముద్రణను నోచుకొంచుచున్నది. ఈ గ్రంథముల ప్రకటనకు పరిషత్తు ప్రయత్నించుచున్నది.

నాగార్జునుని కొండ శిల్పాలు ఢిల్లీకి తరలింపబడినపుడు పరిషత్తు గొప్ప ఆందోళనము చేసినది. సుప్రసిద్ధ శిల్పరాజ్యమగు పెంవోట ప్రదేశమును త్రవ్వి పరిశోధింప వలసిన ఆవశ్యకతను గూర్చి పరిషత్తు కేంద్ర ప్రభుత్వములో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపినది. ఆర్థికలోపము కారణముగా ఇప్పుడాపని చేయజాలమని కేంద్ర ప్రభుత్వము వారు నిరస సమాధానమును పొసంగినారు. పరిషత్తు శిల్పబ్రహ్మజయంతి, జక్కనాచార్యాది మహా శిల్పులయ జయంతి వర్ధంత్యుత్సవములను జరుపుచున్నది. "శిల్పదర్శనము" అను ఉద్గ్రంథమును ప్రకటించుట పరిషత్తు చేసిన అమోఘ సేవలలో ఒకటి. పెక్కురు శిల్పాచార్యులను గుర్తించి యథాశక్తి వారిని పరిషత్తు సన్మానించినది. ఇట్టెన్నియైనా లక్ష్యముల సిద్ధికి పరిషత్తు కృషి చేయుచున్నదిగాని ప్రభుత్వ విధాయపలసిన తోడ్పాటు ఇవ్వదగినంత ఇవ్వలేదని చెప్పక తప్పుటలేదు. ఈ కృషికి ఫలితముగా ప్రభుత్వమువారు చేయగలిగినది క్రిందటి సంవత్సరము ఏర్పరచిన "దేవాలయ శిల్ప పరిశీలక సంఘము" లో నీ రాఘవాచార్యులు గారిని సభ్యులుగా తీసికొనుట మాత్రమే. ఆపనిగూడ ప్రాంతముగా కొనసాగ పూర్వమే ఆసంఘము రద్దుచేయబడుట విచారకరము.

ప్రభుత్వము చేయవలసినది

ప్రభుత్వమువారు "లలితకళా అకాడెమి"ని ఏర్పాటు చేసెద మనుచున్నారు. దానిలో నైనా శిల్పకళా పరిషత్ప్రభృతులకు తగు ప్రాతినిధ్యము నీయవలయునని, పరిషత్తు విద్యామంత్రిగారికి ప్రధాన మంత్రిగారికి విజ్ఞప్తులను పంపియున్నది. ప్రభుత్వము చేయవలసినది అమాత్రమే కాదు. ప్రభుత్వాస్థాన శిల్పాచార్యపదవి నేర్పాటు చేసి అందు అర్హుని ఆస్థాన శిల్పాచార్యుడుగా నియమింపవలయును. తిరుపతివంటి ప్రముఖ దేవస్థానములందు ఆస్థాన శిల్పులను నియమింపవలయును. ప్రతిదేవాలయమునందును ఒక్కొక్క శిల్పాచార్యుని ఏర్పాటు చేయవలయును. ఇప్పుడు జరుగుచున్న భద్రాద్రి దేవాలయ మండప నిర్మాణములో శిల్పకళా పరిషత్తువారి సలహాలను గూడ పాటించి వారి పర్యవేక్షణలో కార్యము కొనసాగింప వలయును. ప్రభుత్వ మేర్పాటు చేయదలచుకొన్న శిల్పకళాశాల నిర్వాహణ గూడ పరిషత్తువారి సలహాలను పాటింప వలయును. శిల్ప చిత్ర విద్యలలో సమర్థులగువారి తత్కళాభ్యుదయము కోసమై శాసనసభా సభ్యులనుగా నామినేటు చేయవలయును. శిల్ప కళాశాలలకు గ్రాంటు నేర్పాటుచేసి శిల్పకర్మలు ప్రోత్సహింప వలయును. శిల్పకళా పరిషత్తును గుర్తించి చేయవలసిన సాయమునంతయు ప్రభుత్వము చేయవలయునని పరిషత్తు ప్రభుత్వమును సవినయముగా అర్థించుచున్నది.

రాబోవు సమావేశము

రాయల సీమలో పుట్టి రాయలసీమలో పెద్దయై తెలుగుదేశ మంతటను వెలుగులు వెదజల్లిన పరిషత్తును చిరకాలమునకు మరల సమావేశ పరచుటకు ఆళ్లగడ్డ కౌరదా శిల్పకళా మందిర సభ్యులు, ఆళ్లగడ్డ పౌరులు ఉత్సాహపడుచున్నారు. నేటివరకు ఆళ్లగడ్డలోని శిల్పకళా మందిరమును సందర్శించినపుడు వారు తమ ఉత్సాహమును తెలియజేసిరి. రాబోవు సమావేశమునకు మాననీయ మంత్రివర్యులగు శ్రీ చంద్రమవులిగారిని, శ్రీ సంజీవయ్య గారిని, శ్రీవట్కూరి రామారావుగారిని, శ్రీపైడి లక్ష్మయ్య గారిని గూడ ఆహ్వానించి పరిషదాశయములను నివేదించి తగిన సహాయమును పొందవలయునని నేను సూచించి యుంటిని. అందుకు తగు ప్రయత్నములు ఆళ్లగడ్డ పౌరులు చురుకుగా చేయుచున్నారు. యావదాంధ్ర ప్రదేశములోని శిల్పకళాకారులు, శిల్పాభిమానులు ఈ సమావేశము జయప్రద మగుటకు యథాశక్తి ప్రోత్సహించి ఆర్థికాది వసతులు కల్పించి ఆంధ్ర శిల్పకళావిజయపతాకలు ఎత్తగలరని ఆశించుచున్నాను.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, దురద, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసేవారు:—
ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ—కేరళస్టేట్.

సౌఖ్యానికి వాడండి
ఛాంపియన్
బనియన్‌లు

వ్యావహారిక భాషా వ్యాప్తికి మాండలిక భేదాలు అడ్డురావు

(గత సంచిక తరువాయి)

వచ్చిందు— కొట్టేస్తు — వస్తేసిందంటే ప్రాంతీయ రూపాలుశిష్టుల్లో బహుళ వ్యవహారాలు కావడంఅందువల్లఅటువంటి క్రియారూపాలుశిష్ట వ్యావహారిక రచనలో ఉపేక్షణీయాలని నేను వ్రాసినందుకు సంపత్కుమార్‌గారు ఆక్షేపించారేగాని ఆ క్రియారూపాలపై అంత సానుభూతి కలవారు వాటినే వినియోగించి రచన కొనసాగించలేపోయా రంటే సానుభూతిలేనివారినంగతి ఏం చెప్పాలి? విద్యావంతులైన తెలంగాణావారు కానివ్వండి ఇతర ప్రాంతీయులు కానివ్వండి వది మందిలోనూ తమప్రాంతీయాన్నే మాట్లాడక సర్కారుజిల్లాలశిష్టభాషను ఎప్పుడు మాట్లాడడం మొదలు పెట్టారో అప్పుడే ఆయా ప్రాంతీయ క్రియలుశబ్దాలు అశిష్టములైపోయా యున్నమాట. పెద్ద పెద్ద చదువులు చదవకపోయినా దినపత్రికచదవడం నేర్చిన ప్రతివాడూ ఆ పత్రికల భాషనే ఆసర్కారు జిల్లాల శిష్టభాషనే మాట్లాడుతుంటే ప్రాంతీయాశైవ క్రియాదిరూపాలు శిష్టుల్లో బహుళవ్యవహారా లెలా అవుతాయండీ? ఆయాప్రాంతీయులకే ఆయాప్రాంతక్రియాదులు శిష్టసంభాషణల్లోను రచనల్లోను ఉపేక్షణీయాలై పోగా ఇంక ఆపేక్షణీయా లెలా అవుతాయండీ?

శిష్టవ్యావహారిక భాషా విషయంకంగా కృష్ణాగుంటూరుజిల్లాల ఇంపీరియలిజం పోవాలని ప్రాంతీయాభిమాన ద్వేషాలను వెల్లడించే మహానుభావులకు అసలు గ్రాంథిక మనబడేవారు అదే కావ్యభాషనే ఆ కావ్యభాష యెలా పనికివచ్చిందో మరి. ఎందుకంటే దీర్ఘాలమీద పూర్ణబిందువు ఉచ్చారణలో తేలిపోయింది మొట్టమొదట సర్కారు జిల్లాలలోనే. ముఖ్యంగా కృష్ణా గోదావరి ప్రాంతాలలోనే కదండీ మరి. శిష్టాశిష్టభేదాలు "ప్రామాణికత్వ—అప్రామాణికత్వాలు" అన్న అరవవ్యాసంలో పేర్కొన్నట్లు నన్నయ్య శిష్టుడు తన భారతంలో యెక్కడా పూర్ణార్ధబిందు ప్రాస ప్రయోగించలేదు. అంటే వాండు వీండు—లోంగువంటి ప్రయోగాలు నన్నయ్య చెయ్యలేదు. అంటే అనాటి శిష్టసంఘంలో అంటే కృష్ణాగోదావరీ తీర శిష్టజనసంఘం ఉచ్చారణలో దీర్ఘంమీదిపూర్ణం భ్రష్టమైపోయిం దన్నమాట. అందుకె నన్నయ గంగ—లోంగు—హుండు—వండు వంటివాటికి ప్రాసపడకుండా నట్టేవట్టే లోగు, వాడు వంటి అర్థబిందురూపాలే వాడ డవడం మనస్సం. అంటే వెయ్యేళ్ళనాటి శిష్టసంఘంలో దీర్ఘంమీదిపూర్ణం కృష్ణాగోదావరీతీరంలో నశించిందంటే దాదాపు అయి దారువందల సంవత్సరాలు పూర్వమే దీర్ఘంమీదిపూర్ణం వివరుల్లో కైతం నశించిందని చెప్పవచ్చు. ఇప్పుడు బ్రతికున్న సర్కారు జిల్లాల ప్రజల ఉచ్చారణలో దీర్ఘంమీది సున్నా ఉచ్చరించడం యెరగరుగదా! మరి రాయలసీమలో ఈ నాటి వరకూ వాండు వీండువంటి దీర్ఘంమీదపూర్ణబిందు ప్రాసాలువాడే తాతలు అవ్వలు బ్రతికేవున్నారు. మరికొందరు తల్లులుతండ్రులు ఉన్నారు. తెలంగాణాలో "పెండ"వంటి రూపాలు ఇప్పటికీవ్యవహారంలో ఉన్నాయి.సర్కారుజిల్లాల్లో ఒక్క పిటరుడుకూడా వాండు వీండు అనే మాటలు వాడడు సరికదా "పెండ" వంటి (హ్రస్వంమీద తేలిపోయిన బిందువు కలవి) రూపాలు కూడా ప్రయోగించడు. పెండలో బిందువు లోపించడం పూర్వస్వరానికి దీర్ఘం రావడం "పేడ" అవ్వడం యెప్పుడో జరిగింది. అంతకూ నేరేచ్చేదేమిటంటే దీర్ఘంమీదిపూర్ణం మరిక్కొన్ని హ్రస్వంమీది పూర్ణం మొదట కృష్ణాగోదావరి తీరాల్లోనే భ్రష్టంకాగా, ఆభ్రష్టమే తెలంగాణా రాయలసీమలకు వ్యాపించింది. ఈవ్యాప్తిని ఎవరూ అరికట్టాలని ప్రయత్నించలేదు. పైగా సంఘంలో వచ్చేమార్పును కాలానుగుణంగా శిరసావహించారు. అందుకే "దీర్ఘాచ్చేత్ సఖండపిద" అనీ, "దీర్ఘంబుమీది సార్ధపూర్ణము లేదు" అని సూత్రీకరించి ప్రమాణీకరించుకున్నారు. మరి గ్రాంథికంలో కూడా కృష్ణాగోదావరి తీరాల ఇంపీరియలిజం తప్పలేదు. కృష్ణాగోదావరి తీర శిష్టజన వ్యావహారికం పక్షాన మహానుభావులు గ్రాంథికంలో దీర్ఘంమీది బిందు సున్న పోయి అరసున్న నిలవడం ఆరిలవంలిందే సంక్రమించిందని యిప్పటికైనా తెలుసుకుని ఆ గ్రాంథికన్నికూడా విడిచిపెట్టేసి "కృష్ణాగోదావరి ప్రాంత గ్రాంథికం మాకువద్దు—వాండు—వీండు—లేండు—వంటి రూపాలే అసలు గ్రాంథికంగా ఆమోదిస్తాం—అవే వ్రాసేస్తాం" అని ప్రతిజ్ఞలుకట్టి కంకణాలుకట్టుకోరుగదా కొంప తీసి—శిష్టవ్యావహారిక భాషావిషయంకంగా ప్రాంతీయ దురభిమాన ద్వేషాలు వెళ్లగక్కేవా రెవరైనా గ్రాంథికభాషలోకూడా తమ ప్రాంతీయాభిమానాభినివేశం చూపదలిస్తే—కష్టమో నిష్ఠూరమో—ఒక సంవత్సరం వరి శ్రమ చేసైనా గ్రాంథికంలో నన్నయ నాటినుంచి శతాబ్దం చివరి వరకూ ఏయే ప్రాంతాలనుంచి యేయే ప్రాంతాలకు ఏయే శబ్దాలు పయనించి వ్యాప్తిచెందినదీ, విడదీసి ఎవరిమీద ఎవరిభాష యెలాపెత్తనం చేస్తున్నదీ వివరించగలను, ఏదో

వాఙ్మయ మహోద్యక్ష శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

ఓపిక వట్టాలిగాని కృష్ణాగోదావరి తీరంభావవాడిన (నన్నయది అసలు తణుకు ప్రాంత మంటారు. పూర్వం అంటే 19వ శతాబ్దంలో కూడా గోదావరి ఒడ్డువరకూ కృష్ణాజిల్లా క్రిందే లెక్కలెండి) నన్నయ ప్రభావం తిక్కనవారిపై యెంత ఉన్నదో తెల్సుకోవడం కష్టమేటండీ! గుంటూరు పుట్టినిల్లుగా, నెల్లూరు మెట్టినిల్లుగా సంచరించిన తిక్కన తెలుగుప్రాంతీయతను గుర్తించి తర్వాతకవులపై దాని ప్రభావం గమనించవేలేమా? ఇట్లా గ్రాంథికంలో కూడా ప్రాంతీయతలు ఎత్తిచూపితే అప్పే! అది ఫలానా ప్రాంత గ్రాంథికం, అది మనకు పనికిరాదు అని అటు గ్రాంథికమూ పనికిరాక ఇటు వ్యావహారికమూ పనికిరాక యేదీ మాకొద్దు, మాది మాకు చాలని నోరుమూసుకొనికూర్చుంటే యే రగడా ఉండదు గదండీ! దినపత్రికలలో మాతెలంగాణా వ్యావహారికం యెందుకు వాడకూడదు? మారాయలసీమ వ్యావహారికం యెందుకు వాడకూడదు? అని ప్రశ్నించే మహానుభావులు అంతా యేకమవ్వండి. ముందు తమ రచనలన్నీ ఆప్రాంతీయాల్లో వ్రాసే అలవాటుచేసుకోండి. భాషావిషయంకంగా కృష్ణాగుంటూరు జిల్లాల ఇంపీరియలిజం పోవాలని కోరుకొనే శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి వంటి విద్యాధనిక ప్రముఖుల సహాయం పొందండి. ఒక దినపత్రిక పెట్టండి. ఆపత్రికలో కేవలం మీ ప్రాంతీయభాషనే వాడుతూ ఆ పత్రికలను దేశంమీద—ప్రజ లుకొన్నా కొనకపోయినా, చదివినా చదవకపోయినా విరజిమ్మండి. ఆ పత్రిక అనన్యమైన ప్రచారంపొంది ఆంధ్రప్రజల చేతుల్లో బ్రతికితే మీప్రాంతీయ భాష బ్రతుకుతుంది. నేటి శిష్టవ్యావహారికభాషకు భిన్నమైన ప్రాంతీయభాషను ఆంధ్రప్రజ ఆదరించలేకపోతే మహానదిలో జలంతో మూలపడుతుంది. అప్పుడుగాని యీప్రాంతీయాభిమాన విద్వేష రామాయణం ప్రత్యక్షరామాయణం వలె రక్తి కట్టదు.

వాస్తవానికి నేటి శిష్ట వ్యావహారిక భాష మొట్టమొదట కేవలం కృష్ణా గోదావరీ తీరవాసుల భాషే అయినా అది సర్వాంధ్ర ప్రజాభాషగా రూపం తాల్చి దశాబ్దాలు గడిచాయి. ప్రాంతీయతత్వంతో యేకొందరో మూలగడం తప్ప సమస్త శిష్టసంఘం యీ భాషను ఆదరిస్తున్నది. శిష్టసంఘం పెరుగుతున్నకొలది శిష్టభాష వ్యాపిస్తున్నది.

ఉన్నమాట చెప్పాలంటే-ఒక భాషాప్రభావంతో మరోభాష నశించడం కొత్తదేమీకాదు. ఇటువంటి కుంపు పెంపులు ఏర్పడుతున్నప్పుడు మాది పోతున్నది మాది పోతున్నది అని గుండెలు బాదుకొనేవారు యెల్లప్పుడూ ఉంటారు. వెయ్యి సంవత్సరాల గ్రాంథిక భాష చరిత్రలో సంస్కృతప్రభ విరగబాటుతో తెలుగువెలుగు మరుగుబాటు పొందలేదా? "పెళ్లాం" అనే తెలుగుమాట అనడం రోతకాగా "భార్య" అనే సంస్కృతపుమాట అనడం "మోత" కాలేదా?

తెలుగుభాషకు నన్నయ భారత రచనతో సంస్కృత భాషాప్రభావం గట్టిగానే తగిలింది. నిజానికి ఈనాడు వ్యావహారిక భాషలో ఉన్న సంస్కృతపదాలు నన్నయ్యనాటి ప్రజలభాషలో ఉండేవి కావు. కాని నాటి శిష్టసంఘం వైదిక మతాభిమానంకలది కావడంవల్ల సంస్కృతంపై మక్కువ చూపేది. కాగా దేశీయమైన పదజాలమన్నా దేశీయమైన రాగాలన్నా ఛందో రీతులన్నా చులకనభావం నాటి శిష్టసంఘంలో ఏర్పడింది. అందువల్ల శిష్టజనుల నిత్యవ్యవహార భాషలోనుంచి క్రమంగా తెలుగుపలుకులు జారిపోజొచ్చాయి. నన్నయ తర్వాత విజృంభించిన శివకవుల్లో సోమన దేశికవిత్వం దేశకవిత్వం జాను తెనుగు జానుతెనుగు అని గంతులు వేసినా దేశిచ్ఛందస్సుపట్ల చూపిన అభిమానాన్ని శబ్దజాలం పట్ల చూపలేకపోయాడు. నన్నయ్యకంటే సోమన తెలుగుదేశిపదజాలాన్ని అత్యధికంగా ప్రయోగించే ఉండవచ్చును. కాని తా నటు శిష్టజన పండితాదరంపైతం పొందాలన్న కాంక్ష, కేవలం తెలుగుభాషే ప్రయోగించితే తనరచనలు కావ్యాలు కాకుండా పోతాయేమోనన్న భయమూ కలిగి ఉన్నవా డవ్వడంచేత నన్నయ్యకంటే యెక్కువగానే సంస్కృతభాషను ఉపయోగించాడు. నన్నయ్య కేవలం తత్సమ పదాలనే వాడగా సోమన తన పండితారాధ్యచరిత్రలో పెంకోలదిగా సంస్కృతవాక్యాలకు వాక్యాలనే ప్రయోగించాడు. దేశితెలుగు అంటే విరసన, దేశిచ్ఛందస్సంటే సిరాదరం అనాడు అత్యధికంగానే ఉండేది. అందుకే పాల్కురికి సోమన

• • •

తెలుగుమాట లనంగ వలదు వేదముల
కొలదియ కాజాడు డిల వెట్టునని
చాటితానునకును బాటియౌనేని
బాటింప సొలయు బాటియకాదె
అని యిట్టి వ్రాతలలో భాష నరిమింది
ఒప్పును ద్విపద కవ్యర్థ నాయకుడు,
....
.... వనికవనుత్తికా ద్విపద
మాట వినుట ద్విపద నాగ బరగు
ద్విపదయంబురుహాము అత్మిపీఠమూమ్మ

అని పండితారాధ్యచరిత్రలోనూ సమర్ధించుకొన్నాడు. నన్నయ్య భారతరచనసేవలుమీద శిష్టసంఘంలో బాగా వ్యాపించిన సంస్కృతభాష నన్నయ్య తిక్కనల నడిమి 200 సంవత్సరాలకాలంలోనే కొంతతెలుగుభాషపై దెబ్బతీసింది. కాగా తిక్కనకాలానికే చాలా తెలుగుపదాలు మరుగున పడిపోయినాయి. అంటే నాటి గోదావరీ తీర శిష్టసంఘంలో నిలవరించు సంస్కృతభాష కృష్ణదాటి నెల్లూరుదాటి వ్యాపించి (నన్నయ భారతాధ్యయనంద్వారా కానివ్వండి, యితరరూపాల కానివ్వండి) కొంత తెలుగును రూపుమాపింది. శిష్టసంఘంలో తెలుగంటే ఆదరంలేకపోయినా ప్రజాభాషగా తెలుక్కిస్థానం ఉండబట్టి దేశీతెలుగంటే ప్రజల కభిమానం హెచ్చుగా ఉంటుంది. కాబట్టి తిక్కన తనరచనలో యెక్కువతెలుగుపదాలు వాడాడు. అవికూడా నిత్యం ప్రజలవ్యవహారంల్లో ఉన్న పదాలుమాత్రమే తిక్కన వాడా డని, సంస్కృతప్రభావంతో అప్పటికే మరుగునవడ్డ తెలుగుపదాలజోలికి పోలేదని యీ క్రింది పద్యభాగం స్పష్టంగా చెపుతుంది.

పలుకుల పొందులేక రస
భంగము సేయుచు ప్రాతవడ్డ మా
టల తమ నేర్పుజూపి యొక
టన్ హృదయం బలరింపలేక

ఇది కుకవినిందగా తిక్కన నిర్వచనోత్తర రామాయణంలో వ్రాసిన పద్యభాగం. ఇందులో తిక్కన పాతపడిపోయిన మాటలకే ప్రయోగార్హాలు కావు అని చెప్పడం చూస్తే తిక్కననాటికే యెంత తెలుగు మరుగున పడిపోయిందో నవిపిస్తుంది. తిక్కనకాలంనాటికే మరుగు పడింది పడగా ఆ మిగిలినదాంట్లో కొంత తిక్కన ధర్మమా అని భారతరచనరూపంగా దక్కింది. అంతటితోనైనా యీతెలుగంటే నిరసన సంస్కృతమంటే పిచ్చి అభిమానం శిష్టసంఘంలో నశించలేదు సరిగదా మరింత వెర్రితలలు వేసింది. ఆ వెర్రితలలు వెయ్యడం యెంతగా వేసినవంటే

విలసద్భావ రసా ద్యలంకృతులచే
వెప్పారి గీర్వాణభా
షల కబ్బంబులకెన్ని మంచితనముల్
సంధిల్లు నాచందమై
వలియుం బ్రాసము నంత కగ్గలముకై
వర్తిల్లు సత్కావ్యమున్
దెలుగుం గంచున్ జెవి బెట్టలేమి యుడునం
దే గల్గు నేమం దిలన్.

సంస్కృతకావ్యాలలో ఏన్నివిధాలైన గుణాలంటూ వాన్నింటిని సంధించి అంతకంటే యెక్కువగా సంస్కృతకావ్యాల్లోలేని వలి ప్రాస అనేఅందచందాలతో సహాకావ్యాన్ని తీర్చిదిద్దితే ఇన్ని గుణాలా "ఉన్నా అది తెలుగులో వ్రాయబడ్డ కావ్యం బాబోయ్! మేం అది వినలేము" అనేంత వరకూ వేసినట్లు కావ్యాలంకారసంగ్రహంలో విన్నకోటపెద్దన చెప్పుతున్నాడు. తెలుగంటే యెంత నిరసనభావం యేర్పడబట్టే కాబోలు తెలుగంటే అభిమానం ఉన్నవారెవరో మా దుమ్ములు మా కిచ్చి మీ సంస్కృత సమాసాలు మీరు తీసుకో "మన్నారు శ్రీనాథుణ్ణి అనికథకల్పించేంతగా సంస్కృతాన్ని గుప్పించాడు శ్రీనాథుడు. క్రమంగా తర్వాతి కావ్యాలన్నీ దాదాపు (ఏఆముక్తమాల్యద వంటివొత్తప్ప) సంస్కృత సమభాషనే గుప్పించాయి. కాగా తెలుగంతా దాదాపు తెరమరుగుకే పోయినతర్వాత అయ్యయ్యో తెలుగు నశించిపోతోందే అని బాధపడ్డ కవులు కొందరు అచ్చ తెలుగులో కావ్యాలు వ్రాద్దామని ప్రారంభించి కావ్యాలమాట దేవు డెరుగుసుకాని పిచ్చితెలుగును సృష్టించిపెట్టారు. ఈ పిచ్చితెలుగును చూచే సరికి కొద్దోగొప్పో తెలుగంటే అభిమానంఉన్న వారికికూడా తెలుగంటేనే అసహ్యం పుట్టింది. ఈ రూపంగాను, సంస్కృతపద ప్రయోగాపూర్ణాలై ఉన్న కావ్యాల అధ్యయనం చేసిన శిష్టులవల్ల సంస్కృతం బాగా విస్తృతప్రచారం పొంది యీనాటికి ప్రజాభాషలోకి చొచ్చుకొని వచ్చింది. చివ్వరికి అభిమానం "అక్షరం తెలుగు చదవకపోయినా సంపూర్ణసంస్కృతాధ్యయనంతో తెలుగుపండితుడైపోతా"డన్న నిర్ణయించేసి పట్టి సంస్కృతపండితుల్ని తెలుగుపండితులుగా నియమించడాని కనుగుణంగా ప్రభుత్వనియమాలనే మార్పించింది గోపాలరెడ్డిగారి ముఖ్య విద్యామంత్రిత్వకాలంలో—కాగా వ్యాఖ్యానా లంటేనే గానీ ఆముక్తమాల్యాదులు పండితులకే కొరుకుడు పడని స్థితి వచ్చింది. తిక్కననాటికి పాతపడినమాటలన్నిటైనా వాడని తిక్కన తెలుగు మనకు బాగా పాతవడి నిఘంటువులు చూస్తేనే గాని అర్థంకాకుండా పెట్టింది. ఏ శుకసప్తతిలోనో, హంసవింశతిలోనో వివిధ జాతీయాలైన తెలుగుపదాలు అనేకం ప్రయోగింపబడ్డాయి. వాటి ద్వారా మనసంస్కృతి యిది మన తాతముత్తాతలిల్లాంటివారు అనిచెప్పుకుందామాఅంటే ఆతెలుగుపదాలకు పెద్దలంటికె అర్థనిర్ణయం చెయ్యలేక బుర్రలు పగిలిపోయే దుర్గతి పట్టిందితెలుగుకి. "నిజానికి యిప్పుడు దేశంలో తెలుగు పండితులు లేరు. తెలుగుపండితు లనబడేవారి కెవ్వరికీ అసలు తెలుగురాదు. సంస్కృత భాషా ప్రభావంలో తెలుగు నాశనమైపోయింది" అని శ్రీ వారేపల్లి రామచంద్రశాస్త్రిగారు, శ్రీ గొబ్బూరు వెంకటానంద రాఘవరావుగారు మొదలయినవారు నోరూ వాయీ కొట్టుకొని గోల పెట్టారేగాని అలిరుకు లేని సంస్కృత ప్రభ విరగబాటును (అదే తెలుగంటే యిప్పటికే కేవలం సంస్కృతసమభాషంటే యిష్టమున్నవారి దృష్టిలో ఇది ఆంధ్రభాష పురోగమనం లెండి) తెలుగు పలుకుల జీవన వెలుగుల మరుగుబాటును ఆపగలిగినవా రున్నారా? తెలుగుభాష వ్యక్తిత్వం అంతా రూపుమాసిపోతోందో రూపుమాసిపోతోందో అని జాతీయాభిమానంతో భాధపడేవారున్నా వా రేం చెయ్యగలరు? వెయ్యి సంవత్సరాలసాహిత్యచరిత్రలో నన్నయ్యనాటినుంచి జరిగిన సంస్కృతప్రభ విరగబాటును పొని పురోగమనాన్ని తెలుగువెలుగు మరుగుబాటును లేదా అదే సమన్నాన్ని ఏమానుసమన్వయిస్తుంటూ ఏమిటా అంతేనమ్మో అంటున్నట్టే తేమ, వ్యావహారికభాష (అదే సర్కారుజిల్లాల భాష— అదే వివిధవిలసిత భాష) పురోగమిస్తున్నా — కొందరు ద్వేశం విరుగుబాటును—యితరప్రాంతీయ భాషల, శిష్టమాండలికాల మరుగుబాటును, (అరోగమనాన్ని) నైతం ఆపలేడు.సంస్కృతభాష విస్తృతవ్యవహారాన్ని పొంది దేశితెలుగుస్థానాన్ని ఆక్రమించి తెలుగును రూపుమాపినట్లే శిష్ట వ్యావహారికభాష సర్వాంధ్రశిష్టజనభాషగా రూపొంది ప్రాంతీయాలను, మాండలికాలను ఇంతకుముందే కొంతవరకు రూపు మాపింది. ఇప్పటికే రూపుమాపుతున్నది. ఇకముందుకూడా రూపుమాపితీరుతుంది.

భాషాచరిత్ర నిరూపించిన,నిరూపిస్తున్న యీ సత్యసత్యాన్ని కళ్ళుతెరిచి యిప్పటికైనా గుర్తించి ప్రాంతీయదురభిమాన విద్వేషాలను, తత్సంబంధమైన వట్టి వట్టి నినాదాలను యిప్పటికైనా కట్టిపెటతారని విశ్వసించవచ్చునా? కాదు, కూడదు, మాకు శిష్టాశిష్ట భేదాలు ఆవాంఛనీయాలు. సర్వాంధ్ర ప్రాతీయాలూ, మాండలికాలూ పరిగ్రాహ్యాలే" నంటారా యిక ముందు శిష్ట వ్యావహారిక మనబడుతున్న రచనా సరమైన ఉన్న ఒక ప్రాంతీయభాషను విడిచి పెట్టండి. కార్యాచరణ కుసుమ్ముఖులై భాషావిషయక మైన అవ్యవస్థను స్వీకరించండి. శిష్టాశిష్ట భేదంలేని ప్రాంతీయభేదాలు లేని వ్యావహారికభాషకు యీ కొంగా అ... సంబంధిస్తున్నారు ఒకవిల్లాలోని ఉన్నారమనే మనిరి ఏమిటాంగా యెంతటి ఏంచెప్పాడ? "వచ్చుండు" అని నే నెందుకు వ్రాస్తాను? "వచ్చిండు" అని రాసేవాడు. మాప్రాంతంలో మాట్లాడే పట్టు వ్రాసినానుగందరా వ్యావహారికభాషకు ప్రమాణ భూతులై నోళ్ళు యెక్కిరిత్తరేమబ్బ! వోరు జిల్లాల బాసను తెనుగు వారి అందరి నెత్తిని రుద్దడం ముందుబతుకు అవుద్దా? అందరి బాసను రాస్తిహా? తలకొక్కాదం టుండ్రిగదమరి. అందరిబాస వెట్ల గ్రహిస్తారు! మాగుంటడు ఏందో రాసేసిండు. సెప్పరా బాబా అంటిని. వాకే తెసవరనిండు. నే నేం చేస్తు? బిడ్డప్పుడొమ్మరా అన్నా మినపబేడలు బొక్కినా....డు. తలమందగిద్దుండాలి నాయాలె."—

ఇత్యాది భాషాస్వరూపాన్ని ఆరాధించండి. అఖండంగా రసాస్వాదన చెయ్యండి.

ఈ శీర్షికక్రింద శ్రీ గోపాలకృష్ణయ్యగారు వ్రాసిన వ్యాసాలు మరికొన్ని వున్నా. స్థలాభావంచేత వాటిని ప్రచురించడానికి వీలులేక, ఇంతటితోనే ఈ వివాదాన్ని ముగిస్తున్నాము. — ఎడిటర్

మెట్టూరు
మల్లులు
లాంగ్ క్లాత్
మెట్టూరు మల్లులు
శ్రేష్ఠమైన మల్లులు
తయారుచేయువారు
మెట్టూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
మెట్టూరు డామ్ ఆర్. యస్. సేలం జిల్లా
మ్యానేజింగ్ ఏజెంట్లు
దివ్యా. ఏ. బియర్డ్సెల్ & కంపెనీ
(ప్రైవేటు) లిమిటెడ్, మద్రాసు-1

రెడ్డి అండ్ కో. స్థాపితము 1920 రిజిష్టర్డు
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం,H.O. తూర్పుగోదావరిజిల్లా
బొల్లి, మేహపాడ, చర్మ,సుఖ,వ్యాధులకు,గ్యారంటీ చికిత్స
కేటలాగుసలహా ఉచితం
ఆయుర్వేద ఔషధములు

తారాబలం-చంద్రబలం

4—12—1960 మొదలు 10—12—1960 వరకు

గ్రహస్థితి

మిధునంలో అంగారకుడు, సింహంలో రాహువు, వృశ్చికంలో రవి బుధులు, ధనస్సులో గురు శనులు, మకరంలో శుక్రుడు, కుంభంలో కేతువు, మిధున కర్కాటక సింహాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు: — బంగారము—మందము, వెండి—తేజీ, నూలు వస్త్రములు—నిలుకడ, విత్తనములు, నూనె— తేజీ, పసుపు—మందము.

మేషం

[అశ్వ, భర, కృత్తి 1 పా.]

గ్రహపాటు పొరపాట్లను చేయిస్తుంది. మాటల్లో చేతల్లో జాగ్రత ఉండాలి. నిర్లక్ష్యము తగదు. పేచీలొస్తుంటాయి. పని చేసేది కావు. అనారోగ్యములతో అదనపు ఖర్చులతో కుటుంబ విషయాలు మనశ్శాంతికి భంగము కలిగిస్తాయి. బిడ్డల అభివృద్ధిని గూర్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి వస్తుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అవసరాలను తీర్చుకోనేవారు తప్ప అక్కరకురాగల స్నేహితులు ఒక్కరూ కనిపించరు. నమ్మి భారంగల పనులు తలపెట్టకండి. ఉద్యోగాలలో మీ దక్షతను పై అధికారులు గుర్తిస్తారు. గౌరవిస్తారు. సహుద్యోగుల ...... ఎక్కువవుతుంది. తప్పులు వెదుకుటమే పనిగా పెట్టుకొంటారు. మీశక్తి సామర్థ్యముల ఉపయోగించి విరివిగా వ్యాపారం చేయగలుగుతారు. స్పెక్యులేషన్ ఫలిస్తుంది. మధ్య మధ్య అధికారులతో పేచీలు వస్తుంటాయి. ప్రయాణాలు అవసరమవుతాయి. విపరీత ఖర్చులతో వచ్చేలాభం తగ్గుతుంది. కచేరీ వ్యవహారాలు అనుకూలం. పబ్లిక్ కార్య కలాపాలలో స్వార్థ రహితంగా పడిన శ్రమ, ఫలితాన్ని కొచ్చి సంతోషాన్ని గౌరవాన్ని సమకూరుస్తుంది. ఆరోగ్యాన్ని గూర్చి శ్రద్ధ తీసుకోవాలి.

వృషభం

[కృత్తి.2,3,4పా. రోహి, మృగ.1,2 పా.]

చేతనున్న పనులను, చేతైన పనులనే చేయుడం పడదు. అభివృద్ధికి పోతగు మార్గాలున్నా పోగల అవకాశాలు తక్కువ. అనారోగ్యాలతో అదనపు ఖర్చులతో కుటుంబ విషయాలు ఎక్కువగా చికాకు పరుస్తుంటాయి. ఆదాయం చాలక ఎప్పటి కప్పుడు ఇతరుల సహాయం ఎదురుచూడవలసి వస్తుంది. ప్రయత్నించి ఫలితం చిక్కక నిరుత్సాహపడే సమయంలో దైవంవలె ఒకరడ్డ పడటం ఆదరించి అభీష్టముల నెరవేర్చడం సంభవిస్తుంది. ఈ విధంగా ప్రతిపనీ ఆరంభంలో కొంత శ్రమను కల్పించినా చివరకు సంతృప్తి ఫలితాన్ని ఇస్తుంది. మర్యాద మన్ననలు బాగుంటాయి. ఇతరుల సహాయంలో మీ వ్యాపారం ముందుకు సాగుతుంది. ఇదివరకన్నా రాబడి పెరుగుతుంది. ఇతర వ్యాపార సంస్థలతో అనుకూల వర్తక ఒప్పందములు జరుగుతాయి. తీవ్రమగు పోటీని సహితం ఎదుర్కొనవలసివస్తుంది. ఉద్యోగములలో శ్రమ అధికంగా కన్పించినా ఫలితం బావుంటుంది. ధన సంబంధంగా బంధుమిత్రులతో అభిప్రాయ భేదాలు వస్తాయి—సాధ్యమైనంత వరకు ప్రయాణాలను వాయిదా వేయడం మంచిది.

మిథునం

[మృగ. 3, 4 పా. ఆరు, పున. 1,2,3 పా.]

ప్రతిపనిలోను కొంత పోటీతప్పదు. శ్రమపడి అభివృద్ధిని సాధించుకో గలుగుతారు. ఏదో ఒక సందర్భంగా చిన్న చిన్న పేచీలు పట్టుదలలు వస్తుంటాయి. ఆరంభించిన పనులకు ఆటంకం కలిగే సూచనలున్నాయి. కాని మీ బుద్ధి బలంతో ప్రతిబంధకముల తొలగించుకొని, ఆగిపోకుండా మీకార్య కలాపాలను కొనసాగిస్తారు. వ్యవహార రంగంలో విజయం సాధిస్తారు. అధికారుల ఆదరణ లభిస్తుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఈ వారంలో తలపెట్టిన ప్రతిపనీ ముందు ముందు లాభించుటకు మార్గదర్శక మవుతుంది. ప్రయాణములెక్కువవుతాయి. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం. ఆర్థికపరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. ఆదాయం పెరుగుతుంది. నూతన వ్యక్తుల స్నేహం, సహాయం లభిస్తుంది. ఉద్యోగములలో హోదా, అధికారం పెరుగుతుంది. సహ ఉద్యోగులకు లభించిన అవకాశములు మీకు చిక్కుతాయి. స్వంత వ్యాపారాలకన్న భాగస్తులతో కలసి చేయు వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. స్థిర వసతులనుండి కొందరికి ఆదాయంవస్తుంది. ప్రయాణాలలో అధికంగా ధనవ్యయమవుతుంది. కళత్రమునకు స్వల్ప అనారోగ్యం. 7వ తేదీ మంచిది కాదు. కారణం లేకుండానే కలహం సంభవిస్తుంది.

కర్కాటకం

[పున. 4 పా. పుష్య. ఆశ్రే.]

తీర్చిన కష్టాలను, చేర్చిన సుఖాలను మరచిపోయి కొందరు మీ మాటను తిరస్కరిస్తారు. గౌరవానికి భంగము కావించుటకు సిద్ధపడతారు. అసభ్యంగా ప్రవర్తించి ఆగ్రహం తెప్పిస్తారు. నిగ్రహంతో మీ కార్యాలను చక్కబెట్టుకోవాలి. మీ ధర్మ ప్రబోధాలు ప్రస్తుతంలో వారికి రుచింపవు. సూటి మార్గాలలోనే అట్టివారికి జబాబివ్వవలసి వుంటుంది. చిక్కులు వచ్చేటట్లు తోచినా దక్షతతో అన్ని విషయములను సమర్థించుకొని ముందుకు నడుస్తారు. ఎవరెన్ని అవరోధములు కల్పింప నెంచినా దైవానుగ్రహం వల్ల ఆగిపోకుండా మీ అభివృద్ధి ముందుకు సాగుచునే ఉంటుంది. ఉద్యోగాలలో మీ మాటకు విలువ లభిస్తుంది. వ్యాపారములలో అనుకూల మార్పులు వచ్చి లాభదాయకంగా ముందుకు నడుస్తాయి. భారాన్ని పెంచవద్దు ఆదాయం బాగానే ఉంటుంది. అందుకు తగినట్లుగా ఖర్చులు కూడా పెరుగుతాయి. కుటుంబ విషయాలు సుఖంగా గడుస్తాయి. శుభకార్యముల గూర్చి చేయు యోచనలు కలసి వస్తాయి. సాధ్యమైనంతవరకు ప్రయాణాలు విరమించడం మంచిది. 7వ తేదీ మంచిది కాదు. అశుభవార్తలు వింటారు.

సింహం

(మఘ, పూస ఉఫ. 1 పా.)

అన్నివిధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. అనుకొన్న ప్రకారం అన్నిపనులు సకాలంలో జరుగుచుంటాయి. మీ శక్తి సామర్థ్యముల ఉపయోగించుకొని వృత్తిలో ముందుకు పోగలుగుతారు. లలితకళా పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. సంఘములో పలుకుబడి, పరపతి పెరుగుతుంది. ప్రేమిస్తున్నట్లు నటిస్తూ మార్గం తప్పిస్తారు. జాగ్రత్త అవసరం. ఉద్యోగాలలో ఎదురులేకుండా మీమాట సాగుతుంది. అధికారుల ఆదరణ లభిస్తుంది. లాభదాయకంగా మీ వ్యాపారాలు ముందుకునడుస్తాయి పెట్టుబడులు పెంచి భారీ పరిశ్రమలలో పాల్గొనే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వ్యాపారం నడుపుటకు గవర్నమెంటుచే పొందవలసిన అధికారాలు లభిస్తాయి. ఎదురు చూస్తున్న ధనసహాయం ఆలస్యంగా చేతికి అందుతుంది. ఇతరులకిచ్చిన ధనం తొందరగా తిరిగి చేతికిరాదు. మోహమాటము లెక్కువవుతాయి. విలాస వినోదఖర్చులు పెరుగుతాయి. శత్రుబలం తగ్గుతుంది. మీతో రాజీ పడుటకు ప్రయత్నిస్తారు. ధన సంబంధంగా మిత్రులతో అభిప్రాయ భేదాలు వస్తాయి. గృహస్థ జీవితం సుఖంగా గడుస్తుంది.

కన్య

(ఉఫ. 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా)

మీరు ఎంత జాగ్రత్తగా ఉండాలనుకున్నా తప్పనిసరిగా ఇతరుల కార్యభారం పైన వేసుకోవలసివస్తుంది. ప్రతిపనీ దూరదృష్టితోనిర్వహించి గౌరవం పొందకలుగుతారు. గొప్పవారి ఆదరాభిమానాలు లభిస్తవి. మీ ఆర్థిక పరిస్థితులు ఇదివరకన్నా మెరుగ్గా ఉంటాయి. ఎదురు చూస్తున్న ధనసహాయం సమయంలో లభించి అవసరములు తీరుతాయి. ఇతరులకిచ్చిన మాటను చెల్లించుకొని గౌరవం నిలబెట్టుకుంటారు. మీ వ్యాపారాన్ని పెట్టుబడులు పెంచి అభివృద్ధికి తేగలుగుతారు. స్థిరవసతులనుండి కొందరికి ఆదాయం సమకూరుతుంది. ఉద్యోగములలో చెప్పుకోతగ్గ మార్పు కనుపించదు. అధికారులతో వాదోపవాదములు తగవు. తలవని తలంపుగా స్థానచలనం కాగల సూచనలున్నవి. సంగీత సాహిత్య పరిశ్రమలకు అనుకూలం. తరచు ప్రయాణములు సంభవిస్తాయి. వ్యావహారికంగా శత్రువులు ఇబ్బంది పెట్ట జూస్తారు. ముందుగా తగు జాగ్రత్త తీసుకోవడం మంచిది. బంధుమిత్రులతో సుఖంగాకాలంగడుస్తుంది. సౌకర్యముల కొరకు విలువగల వస్తువులు కొంటారు.

తుల

(చిత్త 3, 4, పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

అభివృద్ధి కొరకు చేయు ప్రయత్నములు కలసిరావు. ఫలితం కనిపించే సమయంలో ఎదురు చూడని మార్పులొస్తూ ముందుకు జరిగిన పనులు మొదటికి వస్తాయి. ప్రతిపనీ శ్రమపడి సాధించుకోవలసి వస్తుంది. విశ్రాంతిలేక ఆరోగ్యం లోపిస్తుంది. అసంతృప్తి బాధిస్తుంది. వృత్తి ఉద్యమాలలో తీవ్రమగు పోటీని ఎదుర్కొనవలసి వస్తుంది. మీ బుద్ధిబలంతో అన్ని విషయాలు సమర్థించుకో గలుగుతారు. మీ ఓర్పు, ధార్మిక బుద్ధిమీవిజయానికితోడ్పడుతాయి. నిరాటంకంగా మీ ఉద్యోగాలు ముందుకు సాగుతాయి. పై అధికారులు మీపై ఏర్పడిన భేదాభిప్రాయం తొలగుతుంది. తగినంతంగా పెట్టుబడులు పెంచని కారణాన మీ వ్యాపారాలు ఉత్సాహంగా ముందుకు సాగవు. జరిగినంతవరకు లాభమేకాని నష్టము సంభవించదు. ఆదాయం వచ్చినా అందువల్ల అనుభవించగల ప్రత్యేక సుఖం కన్పించదు. స్నేహితుల గూర్చి దాన ధర్మాలకు విస్తారంగా ధనవ్యయం అవుతుంది. పరస్పర భేదాభిప్రాయాలతో కుటుంబ సౌఖ్యముతక్కువ.

వృశ్చికం

(విశా. 4పా. అనూరాధ, జ్యేష్ఠ)

సమయ సందర్భాలనుబట్టి ముందడుగు వేయాలి. ఆవేశం,తీవ్రత పనికిరాదు.ఇతరులనమ్మి సాహస కార్యాలలో తలదూర్చ తగదు. మంచిమాటలు చెప్పుచునే మార్గాన్ని తప్పిస్తారు. సంఘ కార్యాలలో మీరెంత శ్రమపడ్డా చివరకు నిస్పృహలు రాకతప్పవు. వ్యవహారికవిషయాలలో ప్రతిభను జూపి పంతం నెగ్గించు కొంటారు. మీపట్టుదల, ఓర్పు విజయానికి కారణమవుతాయి. ఉద్యోగములలో అనుకూలమార్పులు వస్తాయి. అధికారుల ఆదరణ లభిస్తుంది. గౌరవముతో బాటు ఆదాయం లభిస్తుంది. మీ ఆలోచనల కందుబాటుగా వ్యాపారములుకొనసాగి అధికలాభములను సమకూరుస్తాయి. శక్తికి మించి పోతగదు. స్పెక్యులేషను ఫలించదు. ప్రయాణములు సాధ్యమైనంత వరకు విరమించడం మంచిది. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ తగదు. పిన్నలకో పెద్దలకో స్వల్ప అనారోగ్యములు సంభవిస్తు కుటుంబ విషయాలు సుఖమునివ్వవు.

ధనుస్సు

(మూల, పూషా, ఉషా. 1 పా.)

అన్నిహంగులు ఉంటాయి. అనుభవించే సౌఖ్యంమాత్రం కనిపించదు. ప్రయత్నములు వ్యతిరేకములా? కావు. అనుకూలమా? కన్పించదు. మధ్యస్థంగా ఉండి వేధిస్తుంటాయి. ఉపేక్షించిన కొలదీ శత్రుప్రాబల్యం ఎక్కువవుతుంది. ఉద్రేకం వస్తుంది. నిగ్రహాన్ని కోల్పోవద్దు. త్వరలోనే మీ ఆశయాలు ఫలిస్తాయి. పంతం నెగ్గుతుంది. ఇంతవరకు చూపెట్టిన మీ సహనమే మీ విజయానికి కారణమవుతుంది. అంతేగాక అధికారులు కూడా మీ అభివృద్ధి తోడ్పడుతారు. నూతన వ్యాపారములేవీ తలపెట్టకండి. ఉన్న వ్యాపారాలను పటిష్టం చేయండి. శ్రమకు తగినఫలితం లభిస్తుంది. సాటిఉద్యోగస్తుల వలన పేచీలొస్తుంటాయి. వారి అసూయ ఏదోవిధంగా బయటపడుచునే ఉంటుంది. సామాజిక పరిస్థితులు పూర్తిగా నమ్మతగ్గవికావు. మంచిమాటలు చెప్పుచునే మోసం చేయచూస్తారు. తిప్పటతో కూడిన కార్యక్రమాలు ఎక్కువవుతాయి. ఆరోగ్యం లోపిస్తుంది. ఆదాయమెంత వచ్చినా ఖర్చులకు చాలదు. శుభపుణ్యకార్యాలనుగూర్చి స్నేహితులను గూర్చి విస్తారంగా ధనవ్యయమవుతుంది. విలువగల వస్తువులు విక్రయించే ఆలోచనలు ప్రస్తుతానికి విరమించండి. 7,8 తేదీలు మంచివి కావు. ప్రయాణాలలో జాగ్రత అవసరం.

మకరం

[ఉషా. 2,3,4 పా. శ్రవణం, ధని 1,2.పా]

ప్రస్తుతంలో పైకొచ్చి బాధించే చిక్కులు లేకపోయినా ఉన్నట్లుగా భావిస్తు అసంతృప్తి పడుచుంటారు. జన్మరాశియందు శుక్రుని శుభచలనం వలన ఇంతటినుండి మీవృత్తి ఉద్యమాల్లో మంచిమార్పు రాతగిన సమయం. సంగీత సాహిత్య మార్గములలో కృషిచేయువారికి అభివృద్ధికి పోగల అవకాశములు ఎక్కువగా కనిపిస్తాయి. ఉద్యోగములలో శ్రమ అధికం. కాని గౌరవం, ధనాదాయం బావుంటుంది. సాటి ఉద్యోగులు సఖ్యత చూపుచునే పరోక్షంగా మీ మార్గాన్ని అవరోధించే ప్రయత్నాలు చేస్తారు. వేతనాభివృద్ధితో కొందరికి స్థానచలనం కాగల సూచనలున్నాయి. మీఆలోచనలకు అందుబాటుగా మీవ్యాపారములు కొనసాగి అధికలాభముల చేకూరుస్తాయి. ఏవిధంగాను స్పెక్యులేషన్ ఫలించదు. సంఘంలో మీ మాటకు విలువ హెచ్చుతుంది. నూతన వ్యక్తుల స్నేహం సహాయం లభిస్తుంది. శుభకార్యముల గూర్చి ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్యవిషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. కుటుంబ విషయాలు సుఖంగా గడుస్తాయి. సంతతివలన సౌఖ్యం లభిస్తుంది.

కుంభం

(ధని 3 4 పా శత పూభా 1 2 3 పా)

ఈ వారంనుండి క్రమక్రమంగా మీవృత్తి ఉద్యమాల్లో అనుకూలమార్పులు వస్తాయి. అభివృద్ధికి పోగల అవకాశములు లభిస్తవి. సామాజికంగా ఇంతకు ముందున్నటువంటి పేచీలు తొలగి మనశ్శాంతి లభిస్తుంది. ఉన్నతవర్గంతో స్నేహంసహాయం లభిస్తుంది. మీబుద్ధిబలంతో ప్రతివిషయంలోను చొరవచేసుకొని ముందుకు పోగలుగుతారు. ఉద్యోగములలో హోదా అధికారాలు పెరుగుతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వ్యాపారములలో నిదానం అవసరం. ఇతరుల నమ్మి భారాన్ని పెంచుకోవద్దు. స్పెక్యులేషన్ ఫలించదు. కంట్రాక్టుపనులు లాకీక వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. శుభకార్యముల గూర్చి ధనవ్యయ మధికం. గృహనిర్మాణాది ప్రయత్నములు అనుకూలిస్తాయి. వ్యవహార రంగంలో మీఆలోచనలు కార్యరూపం చెందుతాయి. బంధుమిత్రుల రాకపోకలతో, విందు వినోదాలతో గృహస్థ జీవితం సుఖంగా గడుస్తుంది. పండితులతో కలసి శాస్త్రవిషయాలను చర్చిస్తారు—

మీనం

(పూ భా. 4 పా. ఉ భా, రేవతి)

శ్రమపడుచు అభివృద్ధిని సాధించగలుగుతారు. ప్రతి పనీ ప్రారంభంలో వ్యతిరేకంగా కనిపించినా దైవానుగ్రహం వల్ల తుదిక్షణంలో అనుకూలంగా పరిణమించి సంతృప్తిని కలిగిస్తుంది. వ్యవహారికంగా రానున్న చిక్కులను మీబుద్ధి బలంలో తొలగించుకోగలుగుతారు. ధనసముపార్జనకై చేయు ప్రయత్నములు కలసివస్తాయి. ఇదివరలోకాదు, లేదన్నవారే తిరిగి ఇచ్చుటకు సిద్ధపడుతారు. చేతికి వచ్చుటకు కొంత ఆలస్యంకాక తప్పదు. మీవ్యాపారములు లాభదాయకంగా ముందుకు నడుస్తాయి. ఆదాయం బావుంటుంది. ధనలోపంవల్ల ఆగిపోయిన మీకార్యకలాపాలు తిరిగి ముందుకు సాగుతాయి. ఉద్యోగములు ఉత్సాహంగా ముందుకు నడుస్తాయి. ఆదాయంతో బాటు గౌరవము లభిస్తుంది. భూమి, గృహం ఇత్యాది వసతుల నుండి ఆదాయం లభిస్తుంది. సామాజికంగా మీమాటకు విలువ హెచ్చుతుంది. గొప్పవారితో స్నేహం సహాయం లభిస్తుంది. కుటుంబ విషయాలు సుఖంగా జరిగిపోతాయి. నమ్ముకున్న వారివల్లనే ప్రతికూల ఫలితం సంభవించుటచే ఉద్రేకం వస్తుంది. ఓర్పు అవసరం. 7వ తేదీ మంచిదికాదు. అశుభవార్తలువింటారు.

వ్యాసపీఠం

"ప్రగతి"

(జాతీయ వార పత్రిక)

"ప్రగతి" వారపత్రిక తృతీయ జన్మదిన సంచిక శ్రీ వీరమాచనేని రామకోటయ్య సంపాదకత్వాన వెలువడింది. కార్యాలయ్యం: ఏలూరు రోడ్, విజయవాడ—2. వెల 12 నయా పైసలు. ప్రజా స్వామ్యంలో ప్రజా జీవితాన్ని చక్కదిద్ది, సవ్యమైన మార్గాలలో ప్రగతిని సాధించడానికి ప్రధానంగా వారపత్రికలు ప్రముఖ పాత్రను వహించగల శక్తిసామర్థ్యాలను కలిగి ఉంటవి. అయితే వీటి నిర్వహణ కడుంగడు కష్టతరమైనదనే కావచ్చు. ఏమైనా పట్టుదలలతో కార్యసాధనకు పూనుకొన్నవారి కృషి అభినందనీయమైనది. పత్రిక రెండేళ్ళ జీవితం అంత చెప్పుకోదగ్గది కానట్లు కనిపించినా, అత్యంత క్లిష్టతమమైన గడ్డు కాలాన్నిదాటి మూడవ సంవత్సరంలో అడుగుపెట్టడం హర్షించదగ్గ విషయం. సంపాదకులు నిర్విరామ కృషిద్వారా ప్రగతి ప్రధానపత్రిక పురోగమించగలదని విశ్వసిదాం.

"సంఘం" పత్రిక

"సంఘం" పత్రిక శ్రీ గోరా సంపాదకత్వాన 1949లో ప్రారంభించారు. కొన్ని కారణాలవల్ల 1953లో ఆగిపోయింది. తిరిగి ఇప్పుడు కడప జిల్లా ప్రొద్దుటూరునుండి శ్రీ లవణం సంపాదకత్వాన వెలువడుతున్నది. నవంబర్ ఒకటిన ప్రథమ సంచిక వెలువడింది. విడి ప్రతి 25 నయాపైసలు. ఈ సంచికలో శ్రీయుతులు జాషువా,ఆవుల గోపాలకృష్ణమూర్తి, జొన్నలగడ్డ రామలింగయ్య ప్రభృతుల రచనలు ఉన్నాయి. సాలుచందా: ఆరు రూపాయలు. ఆరు నెలలచందా మూడు రూపాయలు. త్వరలోనే వారపత్రిక కాగలదనే ఆశను సంపాదకులు వ్యక్తీకరించారు.

ఈ పత్రిక ప్రధానంగా ఈ క్రింది ఆశయ సాధనకు కృషి చేస్తుందనే భావాన్ని కూడా సంపాదకులు వెలిబుచ్చారు. "ప్రజా స్వామ్యాన్ని ఆర్థిక సమానత్వాన్ని, నాస్తికత్వాన్ని పెంపొందించ్చ ఆచరణనూ, విధానాలను ప్రోత్సహించవలసి ఉంది'

బమ్మెర పోతనామాత్యుడు

(బుర్రకథ)

రచయిత: శ్రీ చింతా హనుమంతరావు. వీరు హరికథలు, బుర్రకథలు చెప్పగలరు. అనేక వరుసలతో, అక్కడక్కడా సినిమావరుసలతో ఈ కథను రచించారు. ఏరూపంలో రచించినా మహాత్ముల గాథలు మనోరంజకములేకదా.

రాష్ట్రంలో అన్ని గ్రంథాలయాలలోను ఉంచదగు గ్రంథముగా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా డైరెక్టరు ఆమోదిస్తూ ఉత్తర్వుజారీ చేశారు.

వెల 0—37న.పై.

ప్రాప్తిస్థానం:చింతా హనుమంతరావు,గోకవరం, తాళ్ళపాలెంపోస్టు, బందరుతాలూకా, కృష్ణాజిల్లా.

స్వీకారం

కేనోపనిషత్తు-ఆంధ్రానువాదం
అనువాదకులు:శ్రీ పండిత సత్యనారాయణ నాగనార్య.

దృగ్దృశ్యవివేకము
అనువాదకులు: శ్రీ కైవశేషయ్యగారు

శ్రీ దేవీనవరాత్రి
రచన: శ్రీ టి. యమ్. పి. మహదేవన్ (ఫిలాసఫీ ప్రొఫెసర్, మద్రాసు విశ్వవిద్యాలయం)

గీతాతత్త్వ రహస్యము
శ్రీ నిత్యానంద స్వాములవారు.

శ్రీ మద్భగవద్గీతాసారబోధినీ
రచన: శ్రీ నిత్యానంద స్వాములవారు.

శ్రీ శివతాండవసంకీర్తనమ్
రచన: శ్రీ నిత్యానంద స్వాములవారు.

పై పుస్తకాలన్నిటి ప్రాప్తిస్థానం : శ్రీ నిత్యానంద స్వాములవారు, శ్రీకైలాసాశ్రమం కాళహస్తి(ఆంధ్ర. ...)

శాసనసభ్యులకు ఉండదగిన అర్హతలు

[రివవేజీ తరువాయి]

నిర్ణయించడంలో రాజకీయ పక్షాల శీలానికి నీతికి ఏలాటి విలువను ప్రస్తుతం ఇవ్వకుండా ఉన్నారు. సహకార సంఘాలు మొదలగు వాటిలో పనిచేసి ద్రవ్యహరణ చేసినారనే నిందలకు పాత్రులైనవారు అభ్యర్థులలో ఉంటున్నారు.. ఈ లాటిది జరుగరాదు.

ఈ వివరణనుబట్టి (1) తక్కిన పనులను చేసేవారికి ప్రత్యేక అర్హతలు ఉన్నట్లే శాసన సభల సభ్యులకు ప్రత్యేకఅర్హతలు ఉండడం వాంఛనీయమనిన్ని: (2)విద్య, అభిప్రాయాలను వ్యక్తం చేయగల శక్తి, ప్రజాసేవలో కొంత అనుభవం, శీలం (నిజాయితీ), ఈ అర్హతలలో ప్రధానములనిన్నీ స్పష్టం అవుతూ ఉంది.

వీటిని చట్టబద్ధం చేయుడం సాధ్యమా అనేది మూడవప్రశ్న.

పూర్తిగా బుజావుచేయగల విషయాలను చట్టబద్ధం చేయుడం సాధ్యంఅవుతుందిగాని సాక్ష్యం ద్వారా బుజావు చేయ వీలులేని విషయాలను చట్ట బద్ధం చేయుడం సాధ్యంకాదు.

చట్టబద్ధంచేయటం సాధ్యమా?

బి. ఏ. పరీక్షలో కృతార్థుడగుటకు కావలసినంత విద్య ప్రతి సభ్యునికి ఉండడం అవసరం అని అందరూ అంగీకరించినా ఆలాటి విద్య ప్రతి అభ్యర్థికి ఉన్నదీ లేనిదీ బుజావుచేయడం సాధ్యంకాదు. అది సాధ్యం కావడానికి కళాశాలలద్వారా విద్యను సంపాదించని అభ్యర్థులందరికీ ప్రత్యేక పరీక్షలు పెట్టవలసివస్తుంది. ఇది ఆయ్యే పనికాదు.వక్తృత్వ కౌశలం విషయంలో కూడా ఇంతే. ప్రజా సేవలో కొంత అనుభవం సంపాదించడం అవసరమని అంగీకరించినా ఏది ప్రజాసేవ, ఏదికాదు, ఎంతటి అనుభవం ఉండవలెను ? అనేవిషయాలను గురించి అంగీకారం కుదరదు.వీటిని చట్టబద్ధం చేయడానికి వీలులేదు. అభ్యర్థులు నీతిపరులా కారా అని రుజువు చేయడంకూడా ఈ లాటిదే. అందుచేత అభ్యర్థులకు ఎలాటి అర్హతలు ఉండవలెనో చెప్పగలిగినా వాటిని చట్టబద్ధం చేయడం సాధ్యంకాదని చెప్పడం తప్పదు. మనం ఎంత వరకు వెళ్ళ గచ్చునం టే 'అక్షరజ్ఞానం లేని వారెవ్వరూ అభ్యర్థులుగా ఉండరాదు.', అన్నంతవరకే.

కాని ఇది చట్టబద్ధంకానం తమాత్రాన ఆచరణ యోగ్యం కావని అనుకోరాదు. రాజకీయ పక్షాలవారు ఇష్టపడితే వాటిని ఆచరణలో పెట్టవచ్చు.

ఈ సందర్భంలో రాజకీయ పక్షాలు ఒక నియమానికి లోబడి అభ్యర్థులను నిర్ణయిస్తే కొంత వరకు అర్హులైనవారే అభ్యర్థులు కావడం జరుగుతుంది.

ఏయే నియోజకవర్గాలకు ఎవరెవరు అభ్యర్థులుగా ఉండుటకు ఎన్నిక సంఘాలకు దరఖాస్తులు పెట్టుకున్నారో వారిపేర్లను ఎన్నికలకు మూడు మాసాలకు ముందే రాజకీయపక్షాలు ప్రకటిస్తూ వారిని గురించి ఏమైనా ఆక్షేపణలు ఉంటే ఓటర్లు ఎవరైనా ఎన్నిక సంఘాలకు తెలియపరచవచ్చునని కోరవచ్చు. అప్పుడు ఓటర్లు వారి ఆక్షేపణలను తెలియజేయవచ్చు. వాటిని పరిశీలించి ఎన్నిక సంఘాలు అభ్యర్థులను నిర్ణయిస్తే అర్హతలను బట్టి అభ్యర్థులను నిర్ణయించడం కొంత వరకు సులభం అవుతుంది. అభ్యర్థులను నిర్ణయించడంలో రాజకీయపక్షాలకేగాక ప్రజలకు కూడా కొంత హక్కు, బాధ్యత ఉన్నదనే విషయాన్ని రాజకీయ పక్షాలు గుర్తిస్తే ఈ విధానం సాధ్యం అవుతుంది. అభ్యర్థిత్వానికై దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి తన విద్యా సంపద, అనుభవం, మొదలైన విషయాలనుగురించిన వివరాలను తెలియజేయడం అవసరం. ఈ వివరాలలో ఎంతటి సత్యం ఉండేది ఓటర్లు వారి ఆక్షేపణల ద్వారా తెలియ పరచవచ్చు.

ఎగ్జిమాకు
మొటిమలకు
కోతలకు
గాయములకు
బొబ్బలకు
దీనినే అడగండి


లిటిల్సు ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు—2.

తెలుగు చిత్రాల ప్రచారంలో నూతన పద్ధతులు

కాలం మారుతున్న కొద్దీ, అవకాశాలు పెరుగుతున్నకొద్దీ తెలుగు చిత్రాల ప్రచారంలో ఎన్నెన్నో మార్పులు వస్తున్నాయి. యింకా రావలసిన అవసరం వున్నది - డబ్బు గుప్పించివేసి, వేలంవెర్రిగా, ప్రచారం సాగించితే ప్రయోజనంలేదు. చిత్రం స్వభావాన్ని, దానిని ఆదరించగల ప్రేక్షక వర్గాల స్వభావాన్ని నిశితంగా పరిశీలించి మరీ ప్రచారం చేయాలి. ఒకింత విచక్షణాజ్ఞానం - మరింత సమర్థత యిందుకు అవసరం. తెలుగుచిత్రాల ప్రచారానికి సంబంధించి కొన్ని అతి ముఖ్యమైన విషయాలను రచయిత యీ వ్యాసంలో వివరించారు.

తెలుగు చిత్రాల ప్రచారానికి సంబంధించి 1958 సంవత్సరంలో వున్న పరిస్థితులకు యీనాటి పరిస్థితులకు ఎంతో తేడా వున్నది. అప్పట్లో తెలుగుదినపత్రికలు మద్రాసునుంచి వెలువడేవి. కాని ప్రస్తుతం విజయవాడలో రోజుకు లక్ష ప్రతులకు పైగా వివిధ దినపత్రికలు ముద్రితమవుతున్నాయి. ఇవికాక యింకా కొన్ని పత్రికలు మద్రాసు, చిత్తూరు, హైదరాబాదులనుంచి వెలువడుతున్నాయి.

రచన:
శ్రీ కె. నరసయ్య

వివిధ దినపత్రికల మొత్తం సర్క్యులేషన్ 1958లో సుమారు లక్షప్రతులు కాగా యీనాడు వివిధపట్టణాలనుంచి వెలువడుతున్న దినపత్రికల మొత్తంసర్క్యులేషన్ 2 లక్షల ప్రతులవరకు వున్నది. ఫిలింపరిశ్రమదృష్ట్యా లెక్కవేసుకుంటే చిత్రాలకు దినపత్రికల ప్రచారం రెట్టింపు అయిందని తెలుస్తుంది. 1958లో 31 చిత్రాలు విడుదలకాగా 1960లో 54 చిత్రాలు విడుదల కానున్నాయి. కనుక అప్పటి పద్ధతిలో చిత్రాలకు ప్రచారం చేస్తే యిప్పుడు సరిపోదు.

స్థానిక సంస్థల ప్రచారం వన్ను, ప్రదర్శకుల ఉదాసీనత, వెలువడుతున్న చిత్రాల సంఖ్య— వీటిని దృష్టిలోవుంచుకుని ప్రచారంలో మార్పులు తీసుకురావలసిన అవసరం ఎంతైనా వున్నది. పోస్టర్లు, కరపత్రాలు, ట్రాలీలు, డప్పులు, వూరేగింపులు మొదలయినవాటి స్థాయి కూడా మారాలి.

ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణమైన ప్రచారం

ప్రేక్షకుల అభిరుచులను ప్రశ్నోత్తర పద్ధతిలో సర్వేచేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. కొన్ని పత్రికలు ఫిలిం బ్యాలెట్‌లను నిర్వహించడంద్వారా యిట్టి ప్రయోగాలను చేశాయి.

కాని పరిశ్రమలోని వారే స్వయంగా యిట్టి పరిశీలనకు పూనుకోకపోవడానికి ముఖ్యంగా యీ క్రిందికారణాలు కానవస్తున్నాయి.

(1) ఆంధ్ర ప్రదేశ్ అవతరణతో మార్కెట్టు విస్తృతం కావడం

(2) పెద్దసంస్థలకు సంతృప్తికరమైన ఆదాయాలు రావడం

(3) చిత్రాల విజయానికి తమ ప్రయోజకత్వమే కారణమనీ, ప్రేక్షకుల అభిరుచులను తెలుసుకోవడం తమకు తెలుసునన్న నమ్మకంతో ప్రేక్షకులను ముఖాముఖీ పరిశీలించక పోవడం

(4) పరిశీలన చేస్తే వ్యాపారరహస్యాలు తెలిసిపోతాయన్న భయం.

ప్రేక్షకులపై ప్రచార ప్రభావం

ప్రచార ప్రభావం ప్రేక్షకులపై ఎలా వుంటుందో తెలుసుకోవడానికి యీ మధ్య హాలీవుడ్‌లో ఒక సర్వే జరిపారు. అది సరియైనదని రూఢిగాచెప్పడం కష్టం. అమెరికాలో ఏ రకం ప్రచారంవలన నూటికి ఎంతమంది పురుషులు, స్త్రీలు ప్రభావితు లవుతున్నారో యీ క్రింది పట్టిక తెలియ జేస్తుంది.

	పురుషులు	స్త్రీలు
సమీక్షలు, వ్యాసాలు	16	12
పత్రికలవార్తలు	5	4
పత్రికా ప్రకటనలు	11	8
హాలుముందు బ్యానర్లు	3	3
ట్రెయిలర్లు	16	13
ఇతర చిత్రాల సినిమాల సమయంలో 'రాబోవుచిత్రంగా' చేసే ప్రచారం	1	4
మ్యాగజైనులు	1	1
ప్రజాభిప్రాయం	28	36
రేడియో	3	3
పోస్టర్లు, బోర్డులు	1	1
ఇతర హాలులో పోస్టర	1	1
ఇతరములు	2	2
ఏమీలేకుండా వచ్చే ప్రచారం	12	12
	100	100

ఆంధ్రుల విద్యాస్థాయినిబట్టి పై సంఖ్యలు మారుతాయి. ముఖ్యంగా ట్రెయిలరు, మ్యాగజైన్, రేడియో ప్రచారాలకు సంబంధించిన సంఖ్యలు మనకు వర్తించవు. జీవితవేగం తక్కువ కనుక వూరేగింపులు, పోస్టర్లు ప్రచారం మన పరిస్థితులలో ఎక్కువ వుపయోగం.

సమీక్షలకు తప్పకుండా కొంత ప్రాముఖ్యత వున్నది. అందువల్లనే యీ మధ్య విడుదలయిన చిత్రాలలో సమీక్షలు ప్రచురించబడినవాటికీ, లేనివాటికీ తేడావుంటున్నది. పత్రికలకు విజయవాడ కేంద్రమయినా మద్రాసులోనే నిర్మాతలు ప్రచారం చేస్తున్నారు. వాళ్ళకు ఆగుపడిందే వాళ్ళకు తృప్తినిస్తున్నది కాని, అసలు ప్రచారం ఎలావుండేదీ వారు చూచుకోవడం లేదు.

ప్రజాభిప్రాయం

చిత్రాలను మొదటిరోజే చూసి, తోటివారికి సలహాయిచ్చే ప్రేక్షకవర్గం 'ప్రజాభిప్రాయం' అనే దాన్ని సృష్టిస్తారు. ప్రజలు ఎప్పుడూ ఎవరో పైవారు చెప్పారనికాక, తమతోటిస్థాయి వారు చెప్పిన అభిప్రాయాన్నే నమ్ముతారు. ఫలానా చిత్రాన్ని చూడమని పిన్నవారు పెద్దవారికి చెబుతారు. యువతీయువకులు పెద్దవారికి సిఫారసు చేస్తారు. కొన్నిప్రాంతాలలో దుకాణదారులు, తమ కొట్లో కుర్రవాళ్ళసలహాలను పాటించి సినిమా చూసే ఆచారం వున్నది.

పత్రికలలో ప్రచారం

పత్రికలలో ఒకే పద్ధతిలో ప్రచారం చేస్తే లాభంలేదు. వైవిధ్యం వుండాలి. చిత్రం స్వభావాన్నిబట్టి, దాన్ని ఆదరించగల ప్రేక్షకవర్గం స్వభావాన్నిబట్టి ప్రచారం చేయాలి. స్టంటు చిత్రానికీ, సాంఘిక చిత్రానికీ ఒకేవిధమైన ప్రచారం పనికిరాదు. స్త్రీలను ఆకర్షించే పౌరాణికచిత్రాలకు, సాంఘిక సమస్యలతో కూడిన చిత్రాలకు ఒకేవిధమైన ప్రచారం చేయకూడదు.

ప్రచారానికి ముందుగా ప్రేక్షకుల అభిరుచులను గురించి ఖచ్చితంగా నిర్ణయించుకోవాలి. అవసరమయితే స్థానికంగా సర్వే జరపాలి. ప్రచారం ఒకేసారిగాకాక, క్రమక్రమంగా దశలవారిగా చేయాలి. ప్రచారంలోని వివిధదశలను నిర్మాతలు గుర్తించాలి. విడుదల తేదీ తెలిసినతర్వాత పత్రికా ప్రకటనలకు విలువపెరుగుతుంది. ఆ విలువ విడుదల తేదీవరకు ఉన్నత స్థాయిన వుంటుంది. విడుదల తేదీ ప్రకటించిన తర్వాత చిత్రానికి ప్రచారం తక్కువగా వుంటే ప్రతిరోజూ చిన్న ప్రకటనలు పత్రికలలో యిస్తే మంచిది.

ప్రేక్షకులలో వివిధవర్గాలు

తెలుగు చిత్రాల ప్రేక్షకులను స్థూలంగా యీ క్రింది వర్గాలుగా విభజించవచ్చును.— స్త్రీలు, పురుషులు, విద్యావంతులు, విద్యలేనివారు, పేదవారు, ధనవంతులు, తరుచుగా చూసేవారు, అరుదుగా చూసేవారు, వృద్ధులు, యువజనులు, వినోదంకోరేవారు, విజ్ఞానంకోరేవారు, వివాహితులు, అవివాహితులు, విద్యార్థులు.

ఫలానాచిత్రం స్వభావాన్నిబట్టి ఆచిత్రం ఏవర్గం ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షిస్తుందో గ్రహించి, ఆవర్గం ప్రేక్షకులతో యీ చిత్రాన్ని గురించి ప్రచారం చేయాలి. కొన్ని ఉదాహరణలు —విజయవాడలో [illegible] ప్రదర్శించారు. [illegible] యిచ్చారు. ఫలితాలు లోగడకంటె బాగున్నాయి. ఈమధ్య 'దేసింగురాజుకథ' చిత్రం విడుదల సందర్భంగా సామాన్యజనాన్ని ఆకర్షించేందుకు దేసింగురాజు బుర్రకథ చెప్పించారు. ఆశించిన ఫలితాలు వచ్చాయి. శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం, కనకదుర్గపూజామహిమ, పాండురంగమహాత్మ్యం, విప్రనారాయణ వంటి చిత్రాలకు హాలువద్ద ఆయాదేవుళ్ళ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఇదివరకు 'ప్రేమలేఖలు' చిత్రం విడుదలయినప్పుడు విద్యార్థులను ఆకర్షించేందుకు టైమ్‌టేబిల్‌కార్డులను, క్యాలెండర్లను అచ్చువేయించి పంచిపెట్టారు.

విద్యార్థులను ఆకర్షించే చిత్రాలు

విద్యార్థులనే ఆకర్షించగలిగే కొన్ని చిత్రాలకు ఎక్కువగా పత్రికాప్రచారం వుపయోగిస్తుంది. అటువంటి చిత్రాలు వచ్చినప్పుడు పత్రికలవారు తాము చూడటమే కాకుండా విద్యార్థులను చూసేటట్లు చేస్తారు. విద్యావంతులకు ఆలోచన పుట్టించే చిత్రాలు, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన చిత్రాలు వస్తే, ఆదాయంకోసం చూడకుండా వాటిప్రదర్శనలు ఏర్పాటుచేస్తే, వారివలన పరిశ్రమకు ఎంతో సహాయకారిగా వుంటుంది. అలాచేస్తే విద్యార్థులకు చిత్రాలపట్ల విరక్తి కలుగకుండా చేయవచ్చును. వారి వలన పరిశ్రమ నిర్మాణస్థాయిని పెంచడానికి వుపకరిస్తుంది.

పత్రికా కేంద్రమయిన విజయవాడలో ఫిలిం లైబ్రరీ, రీడింగురూము పరిశ్రమలోని వారు ఏర్పాటుచేయాలి. ఉత్తమచిత్రాలను ప్రదర్శించాలి. పుస్తకాలు అందుబాటులో వుండాలి. విద్యార్థులను [illegible] పరిగణించకపోయినా, వారి అభిప్రాయాలను గౌరవించాలి. లేకుంటే నిష్పక్షపాతమైన విమర్శలు రావు. వారిని గౌరవించడం కూడా ఒకవిధమైన ప్రచారమే.

ఊరేగింపుల పద్ధతి సామాన్యజనానికి చాలా ఆకర్షణీయంగానే వుంటుంది. వేషాలువేయించి రోడ్డుమీద సాగించే వూరేగింపు ప్రచారంలో [illegible] ఎక్కువగా అగుపడుతున్నది అని చాలామంది అంటున్నారు. పరిశ్రమలోని వారు దీనిని గుర్తించి తగు చర్య తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఆలివర్ ట్విస్ట్

లోగడ 'గంగా గౌరీ సంవాదం' నిర్మించిన విజయగోపాల్ ప్రొడక్షన్స్‌వారు యిప్పుడు చార్లెస్ డికెన్స్ ఆలివర్‌ట్విస్ట్ నవల ఆధారంగా ఒక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దర్శకుడు తిలక్, జగ్గయ్య, దేవిక, రాజసులోచన, కాంతారావు, రమణారెడ్డి, రాజనాల, సి. యస్. ఆర్. ప్రభృతులు నటిస్తున్నారు. సంగీతం పెండ్యాల. ఈ చిత్రం సగం తయారయింది.

జబక్

రామభక్త హనుమాన్, వీరఘటోత్కచ చిత్రాలను నిర్మించిన బసంత్ పిక్చర్సువారు యిప్పుడు అరేబియన్ నైట్స్ కథ ఒకటి ఆధారంగా—'జబక్' అనేచిత్రాన్నినిర్మిస్తున్నారు.


'వారంట్' హిందీ చిత్రంలో షకీలా, అశోక్‌కుమార్

దేసింగురాజు కథ

నిర్మాత: పి. ఎస్. రెడ్డి.
దర్శకుడు. టి. ఆర్.రఘునాథ్.
డైలాగ్‌డైరెక్షన్:ఎస్. శ్రీనివాసరావు.
మాటలు, పాటలు: శ్రీ శ్రీ
సంగీతం: పామర్తి.
ఛాయాగ్రహణం: రెహమాన్.
తారాగణం: భానుమతి, పద్మిని,ఎం.జి. రామచంద్రన్, రాజేంద్రన్,తంగవేలు, ఎం. ఎన్. రాజం, రాగిణి, ఎస్. ఎస్. కృష్ణన్, టి.ఎ. మధురం వగైరా.....

ఒక రాజుగారికి పబ్లిక్‌గా ఒకరాణి, ప్రైవేటుగా మరొక రాణి వుంటారు. మొదటి ఆవిడ హిందూస్త్రీ, పట్టమహిషి. రెండో ఆవిడ ముస్లిం స్త్రీ. ఇద్దరూ చెరొక మగపిల్లాణ్ణి కంటారు. ముస్లిం ఆవిడకి కొంచెంముందు పుడతాడు. అతని పేరు దావూద్‌ఖాన్. పట్టమహిషి కొడుకుపేరు దేసింగు. రాజుగారు ముస్లిం భార్యను, బిడ్డ తోసహా దొడ్డిదారిని అడవికి పంపేస్తాడు. దేసింగు, దావూద్ పెరిగిపెద్దవార్లై యం. జి.రామచంద్ర నంతటి పరాక్రమవంతులవుతారు. అనేకపాటులు, యుద్ధాలు, కుట్రలతోకథ [illegible] గడిచిన తర్వాత దావూద్ జన్మరహస్యం తెలుస్తుంది. తమ్ముడిమీద పగబడతాడు. దేసింగునుపంపనీ, అతనికికను అన్న అనే విషయం చెప్పనీ ఒట్టు వేయించుకుని— దావూద్‌తల్లి చనిపోతుంది. అక్కడ రాజుగారు కూడా కాలం చేయడంతో దేసింగు రాజుఅవుతాడు. దనస్థానాన్ని ఆక్రమించుకొన్న తమ్ముణ్ణి జయించడానికి దావూద్ బయలుదేరుతాడు. చివరికి కళ్లుమూసుకొనేలాగా ఘోరమైన యుద్ధం జరిగి దావూద్ చనిపోతాడు. కయ్యాలు అన్నిటికీ కారకుడైన దివానుడు వచ్చి 'దావూద్ నీఅన్నే సుమా' అనిచెప్పి, దేసింగుచేత కత్తిపోటు తిని మరణిస్తాడు. భరతమాతను, రాజ్యాన్ని, చనిపోయిన సైనికులనూ, ప్రేక్షకులను, ఉద్దేశించి బారెడు స్వగతోపన్యాసంచేసి తనుకూడా పొడుచుకుని చనిపోతాడు దేసింగు.

యం. జి.ఆర్ యిందులో దేసింగు, దావూద్ పాత్రలు నిర్వహించాడు. ఆయన నటన కత్తియుద్ధంలావుంది. ఆయనపట్ల ప్రత్యేక అభిమానంగల ప్రేక్షకులు యీచిత్రాన్ని తప్పక చూడాలి. యం. జి. ఆర్— భానుమతిజంట వేడుకగావుంది.

[illegible] శౌర్యశక్తులా వెలసిపోయ్యారు. కథ నిక్షేపం లాంటిది. తమిళంనుంచి అనువదించకుండా సరాసరి తెలుగులోనే నిర్మిస్తే ఎంత బాగుండిపోను అనిపిస్తుంది.

శ్రీశ్రీగారి రచన చిత్రానికి తగ్గట్టుగానే వున్నది. సంగీతం యితో వితంగావుంది.

ఈచిత్రాన్ని విడుదల చేసిన శ్రీఫిలింస్‌వారు [illegible] పరిక్రొత్త ప్రయోగం చేశారు. ఆయన యీకథ బుర్రకథగా ప్రసిద్ధి పొందినది కావడం వలన వారు విజయవాడలో కొన్ని చోట్లయీబుర్రకథను చెప్పించారు. సినిమా కంటె బుర్రకథ చాలా బాగుందని క్వారు. విన్నవారు విశేషంగా మెచ్చుకొన్నారు.

'దేసింగురాజుకథ' లో భానుమతి, యం. జి. రామచంద్రన్

కుమారి పొన్నపల్లి రాజేశ్వరి
శ్రీ నెహ్రూ జన్మదినోత్సవనాడు భారతీయ కళాసమితి జరిపిన లలితసంగీతంలో మొదటి బహుమతి పొందిన బాల

బాలవిహారం

పింకీ పూనా ప్రయాణం

పింకీ చిన్న కుక్కపిల్ల. అది ఏప్రిల్ రెండవ తేదీన పుట్టింది. ఏప్రిల్ ఒకటో తేదీన పుట్టి వుంటే ఏప్రిల్ ఫూల్ అని పిలిచి వుండేవాళ్లం. ఒకనాడు వాళ్ల అమ్మను చూడ్డానికి మరొక కుక్క వచ్చింది. ఆ కుక్క రాగానే యీ చిన్ని కుక్కపిల్ల భౌంయ్ మని మొరిగింది.

"పెంకిదిరా వుందే నీబిడ్డ" అంది ఆ చూడ వచ్చిన పెద్ద కుక్క.

అంతా దానికి 'పెంకి' అని పేరు పెట్టారు. 'పెంకి' అని పిలిచినా దానికి కోపం వచ్చేది కాదు. తోక ఆడించేది.

అది టీ దుకాణం దగ్గర పుట్టింది. ఆ టీ దుకాణం రైల్వే ప్లాట్‌ఫారం మీద వుండేది. టీ దుకాణం యజమాని ఆ కుక్కపిల్లని దాని రంగును బట్టి 'పింకీ' అని పిలిచేవాడు.

టీ దుకాణంలోకి వచ్చే ఎంగిళ్ళు తరిమివేసేది. పింకీతోపాటుమరి మూడు కుక్కపిల్లలుండేవి. అవి దాని అన్నలు. ఆ టీ దుకాణం యజమాని చెప్పులుపోయేదాకా కొరికి వేస్తూ వుండేవి. అలా కొరికివేయడంతో ఆ యజమాని వాటిని భరించడానికి వీలులేకుండా పోయింది. అందుకే కోపం వచ్చింది. పోలీసు కానిస్టేబుల్‌ను పిలిచాడు. ఆ కుక్కపిల్లల్ని దూరంగా తీసుకుపోయి ఎక్కడో వదిలివేయమన్నాడు.

అతడు అలాగే చేశాడు. పింకీ టీ దుకాణం లోపల ఒక బల్ల అడుగున నక్కిందేమో పోలీసు దానిని చూడలేదు. తల్లి వూరంతా తిరిగి సాయంత్రం వచ్చింది. అన్నల్ని పోలీసు తీసుకుపోయాడని చెప్పింది. ఆ తల్లి ఎంతో విచారించింది.

"నిన్ను కూడా ఆ పోలీసు కానిస్టేబుల్ తీసుకుపోతాడేమో. రా ఇక్కణ్ణుంచి వెళ్లిపోదాం" అంది. పింకీని మరొకచోటుకు తీసుకుపోయింది.

అయితే అలవాటుప్రకారం తల్లి రోజూ ప్లాట్‌ఫారంమీదికి వచ్చి అక్కడక్కడ పడి వున్న ఆహారపదార్థాలను కొన్నిటిని తాను తిని, కొన్నిటిని పింకీకి తీసుకువెళ్ళి యిచ్చేది. రైల్వే స్టేషన్ దగ్గరనే బాబు అనే కుర్రవాడు జోళ్ళకు పాలిష్‌చేస్తూ వుండేవాడు. బాబు పింకీని చూశాడు. తనదగ్గరకు పిలిచాడు. బిస్కట్లు, పాలు యిచ్చాడు. ఆరోజు మొదలు అది రోజూ బాబుతో కూడా స్టేషన్‌దగ్గరకు వెళ్లేది. తను జోళ్లు పాలిష్ చేయించుకోడానికి వచ్చేవారంతా ఓ బిస్కట్ ముక్కో, రొట్టెముక్కో, గిరవా వేస్తూ వుంటే తింటూ వుండేది.

ప్లాట్‌ఫారం మీదికి వెళ్లి షికారు చేస్తూ వుండేది. రైళ్లు రావడం, వెళ్లడం, జనంవాటిలో ఎక్కడం దిగడం, అంతా చూసి పింకీ ఆశ్చర్య పడేది.

ఇలా వుండగా 'బూట్‌పాలిష్' బాబుకు అకస్మాత్తుగా జబ్బు చేసింది. పాపం, చనిపోయాడు. పింకీకి ఆ సంగతి తెలియదు. రోజూ స్టేషనుకు వెళ్లేది. బాబు జోళ్లు పాలిష్ చేసే చోట కూర్చునేది. ఆకలివేసినప్పుడు ప్లాట్‌ఫారంమీద హోటల్‌దగ్గరకి, టీ స్టాల్ దగ్గరికి వెళ్లి దొరికింది తింటూ వుండేది.

ఒకనాడు అది ప్లాట్‌ఫారం మీదికి వెళ్లినప్పుడు ఒక సూట్‌కేసుమీద కూర్చున్న ఒక కుక్కపిల్లను చూసింది. ఆ కుక్కపిల్ల ప్రక్కనే ఒక అమ్మాయి వుంది. పింకీ ఆ కుక్కపిల్లకి దగ్గరగా వెళ్లింది.

"అట్టే దగ్గరకు రాకు" అంది ఆకుక్కపిల్ల.

"ఏం? సూట్‌కేసు మీద కూర్చున్నానని కులుకా?" అని అడిగింది పింకీ.

"నేను స్పెషల్ కుక్కపిల్లని. నాకు పెడిగ్రీవుంది"

"పెడిగ్రీ ఏమిటి? ఏదేన్నైనా జబ్బా, వ్యాధినా, డిగ్రీ పుచ్చుకోవాలసి?" అంది పింకీ.

"పెడిగ్రీ జాతిగొప్పతనాన్ని సూచిస్తుంది. నా తండ్రి, తాత, ముత్తాత కూడా జాతికుక్కలు. నీకు మల్లే 'వూరకుక్కలం' కాము" అంది.

"అబ్బో! మాటలు బాగా నేర్చావే? గుణంలో నువ్వు, నేను సమానమే కదా? రూపంలో కొంచెం తేడా వుంటేనేం?" అంది పింకీ.

"నేను పూనా డాగ్ షో"కి వెడుతున్నా. అక్కడ కుక్కల ప్రదర్శనం జరుగుతుంది. అందులో పాల్గొంటాను. నేను ఎన్ని ప్రైజులు తెస్తానో తెలుసునా?" అంది ఆ కుక్క.

ఇంతలోనే ఒక పెద్ద మనిషి, భార్య వచ్చారు. "అమ్మాయ్ బే. విజ్జీని ఎత్తుకో" అన్నా డాయన.

"విజ్జీ"ట. అది కాబోలు ఆ కుక్క పేరు అనుకుంటూ పింకీ ప్లాట్‌ఫారానికి చివరగా వెళ్లింది. అక్కడ ఒక వేగన్‌లోనికి గుర్రాన్ని ఎక్కిస్తున్నారు. గుర్రాన్ని ఎక్కించిన తరువాత వాళ్ళు ఆ తలుపు యింకా అలా తెరిచే వుంచారు. అదే తగినసమయం అనుకొని పింకీ ఆ వేగన్‌లోకి దూకింది.

వెంటనే దానికి తలుపు మూసివేశారు. వ్యాగను బండి కదిలింది. ఆ వ్యాగన్ పూనా వెడుతున్నాదనే పింకీ అనుకొంది.

బండి [illegible] బయలు దేరడం అన్నీ పింకీకి కొత్తగా వున్నాయి. గుర్రానికి వేసిన గడ్డిలో ఒక మూల పడుకొంది. ఆకలి వేసింది. కాని ఆహారం ఎక్కడిది. గుర్రంకోసం పెట్టిన [illegible] తిన్నది. నిద్రపోయింది.

మరునాటి ఉదయం రైలు పూనాస్టేషన్‌లో ఆగింది. వేగన్ తలుపులు తెరుస్తున్నారు. గుర్రాన్ని దింపుతున్న సమయంలోనే పింకీ తటాలున ప్లాట్‌ఫారంమీదికి దూకింది.

"అరే! గుర్రం లాగ కుక్కను కూడా తీసుకొచ్చారా?" అనుకున్నాడు ఒక పెద్ద మనిషి.

ఆయన ప్రక్కనే ఒక అమ్మాయి నిలబడి "నాన్నా ఎంత బాగుందో కుక్కపిల్ల" అంటూ దానిని పిలిచింది. పింకీ ఆ అమ్మాయి దగ్గరకువెళ్లి తోక ఆడించింది.

"మంచికుక్క కాదమ్మా! నీకు ఆతరువాతమంచి కుక్కపిల్లను తెప్పించిస్తానులే" అన్నాడాయన.

"పాపం! అలా అనకు నాయనా! చూడు నాచెయ్యి ఎలా నాకుతూ వుందో. అరే! షేక్ హాండు యిస్తోంది. నాన్నా! దీన్ని తీసుకుపోదాం అంది." 'సరే' నన్నా డాయన.

ఆ పందెపు గుర్రాన్ని రేస్ కోర్సుకు తీసుకు వెళ్లమని చెప్పి, ఆ పెద్దమనిషి అమ్మాయితోను పింకీతోను తమ స్టేషన్‌వాగన్‌లో ఇంటికి వెళ్లిపోయారు.

పింకీ పూనా వెళ్లడమే కాదు. మంచి ఆశ్రయం కూడా సంపాదించుకొంది.



"అట్టే దగ్గరగా రాకు" అంటుంది విజ్జీ పింకీనిచూసి

కుమారి పాలాల శ్రీ లక్ష్మి
భారతీయ కళాసమితి సంగీతపుపోటీలో రెండవ బహుమతి పొందిన బాల

'నెప్ట్యూన్' ఓ బాలలనౌకలో ఒకరోజు

శ్రీ ఎర్నెస్ట్ థాంప్సన్

పిల్లల నౌకాశిక్షణ కేంద్రం 'నెప్ట్యూన్'లో ఇటీవల ఓ రోజల్లా గడిపాను. నౌకాశిక్షణ కేంద్రాలను నౌకలనే అంటారు. "నెప్ట్యూన్" ఓ చిన్న దీవి. పొడవు 540 అడుగులు- వెడల్పు 120 అడుగులు. [illegible] ఉన్నది—లండన్‌కు దగ్గర.

ప్రతివారం అన్ని ప్రాంతాలనుంచీ బాలబాలికలు ఈ నౌకాశిక్షణ కేంద్రానికి వస్తారు. "ఏమి చేయటమో నేర్చుకుంటాం...ఆనందం అనుభవిస్తాం, రోజూ కావలసినన్ని సాహసాలు." అన్నాడు ఓ పిల్లవాడు.

నేను వెళ్లగానే కమాండర్ ఫ్రాంక్ హాపర్ స్వాగతం చెప్పాడు—రెండవ ప్రపంచయుద్ధంలో పనిచేశాడు. చాలా ఉత్సాహంగా ఉంటాడు.

కమాండర్ హాపర్ ఇట్లా చెప్పారు: "నెప్ట్యూన్ జాతీయకేంద్రం. అంటే, నౌకాదళంలో పనిచేయదలిచే వారు మాత్రమే కాక బాలభటులూ, బాలికల గైడ్సువంటి రకరకాల యువజన సంఘాల కార్యకర్తలూ ఇక్కడకువచ్చి శిక్షణ పొందుతూంటారు. 13—18 సంవత్సరాల వయసు బాలబాలికలు వస్తూంటారు. మామూలుగా శుక్రవారం-రాత్రినుంచీ ఆదివారం రాత్రి దాకా అంటే 48 గంటలు ఇక్కడ కాలక్షేపం చేస్తారు"

సూక్తులు

రణగొణధ్వనిలో నిద్రపోవడానికి అలవాటుపడ్డవాడు నిశ్శబ్దత ఏర్పడగానే మేల్కొంటాడు. —డబ్ల్యు. డి. హోవెల్స్.

అహంకారి: సూర్యుడు ఉదయించినది తాను 'కొక్కొరొకో' అని అరవడాన్ని వినడానికే అని భావించే కోడి వంటివాడు. — జార్జి ఇలియట్.

సీరియల్ కథ:
హంసవల్లి, కమలాకరులు

ఇంతకుముందు జరిగినది : కోసలదేశపు రాకొమారుడు కమలాకరుడు తన చెలికాడు మనోరథునిద్వారా విదిశానగరగే రాకుమారి అందాన్ని గురించి విని, ఆమెను ప్రేమించాడు. అలాగే హంసవల్లి అతని చిత్తరువును చూసి ప్రేమించింది. శత్రువైపు అంగరాజు నోడించి కమలాకరుడు విదిశానగరాధిపతి మేఘనాథునకు తనకు హంసవల్లినిచ్చి పెండ్లి చెయ్యమని కబురంపాడు. మేఘనాథుడు అందుకు సమ్మతించాడు. ఇకచదవండి :

మనోరథుడు తన తండ్రివద్దకు కబురంపడం రావడం తన తండ్రి కమలాకరుని చూసి రావడం సంగతి హంసవల్లికి తెలియదు.

"పేరు కమలాకరుడని వినే తన తండ్రి యీ పెళ్లికి ఒప్పుకున్నాడో, మనోరథుడు అంతఃపురకుడ్యంపై చిత్రించిన కమలాకరుడితడేనో, లేక మరొకడో" అనిహంసవల్లి సందేహించింది.

తన చెలికత్తె కనకమంజరికి తన సందేహాన్ని తెలియ జేసింది.

"అమ్మా! నీ కెందుకంత భయం ? నేను చూసివస్తానుగా" అంది కనకమంజరి.

సన్యాసిని వేషం ధరించింది. కమలాకరుడు నగరం వెలుపల ఏర్పాటుచేసుకొన్న డేరావద్దకు వెళ్లింది. తాను గొప్పయోగినిని చెప్పింది. కమలాకరుని కలుసుకొంది. అతని రూపం ఆమె నాకర్షించింది.

"ఇంత అందగాణ్ణి పెళ్లి చేసుకొనకపోతే నాబ్రతుకే వ్యర్థం!" అనుకొంది. ఎలాగైనా తానే అతనిని పెళ్లాడాలనుకొంది.

"ఓ యువరాజా! ఇదిగో ఈ ఉంగరాన్ని నీకిస్తున్నాను. ఇది దగ్గరవుంటే ఏ శత్రువులూ నిన్ను ఓడించలేరు" అని దీవించి చక్కాపోయింది.

కమలాకరునికి కనకమంజరి ఉంగరం యిస్తున్నది.

అంతఃపురానికి తిరిగి రాగానే హంసవల్లి ఆత్రంగా 'మనసెగోడమీద చిత్తరువులో వున్న కమలాకరుడేనా ? ఎలావున్నాడే ?" అని ఆదుర్దాగా అడిగింది.

"నువ్వు ప్రేమించిన కమలాకరుడు కానేకాడు. అతని రూపమే భయంకరంగావుంది!... పైగా పిచ్చివాడేమో మరి, నలుగురు భటులు అతని కాళ్లకూ చేతులకుగొలుసులువేసి కాపలావున్నారు! నేను ఏంచెయ్యను తల్లీ? నాకు చాలావిచారంగా వుంది" అంది కనకమంజరి.

హంసవల్లి విచారించింది. "ఇది నాదురదృష్టం. నేను యిక యిక్కడ వుండను! ఎక్కడికో వెళ్లిపోతాను. ఏ అడవికైనా పోయి జీవితం శాంతంగా గడుపుతాను. ఇప్పుడు పెళ్లి సమయం. నాకు బదులుగా నువ్వు నా నగలు అన్నీ పెట్టుకో! నాచీర ధరించు. ముఖానికున్న మేలి ముసుగులో నిన్ను ఎవరూ అంతగా గుర్తుపట్టరు. నామాట విను. మనం యిద్దరం ఒకటే పొడుగు. ఒకేలాగుంటాము." అంది హంసవల్లి.

"సరేకాని, ముందుగా నువ్వు ఆ నగలన్నీ తీసివేయి. మాసిన పాత చీర కట్టుకో. జుట్టు విరబోసుకో. అంతఃపురం పడమటి వైపున తోటలోనికి రహస్య ద్వారం వున్నది. ఆ ద్వారంలోంచి తోటలోకి వెళ్లు. తోటదాటి ఎడమచేతి వైపుగా వెడితే వూరు వెలుపల ఒక పెద్ద మర్రి చెట్టు కనిపిస్తుంది. దాని తొర్రలో దాగి వుండు. నేను యిక్కడ యీ పెళ్లితంతు పూర్తి కాగానే వచ్చేస్తాను. నేనూ నువ్వూ కలిసి ఎక్కడికైనా పోదాము." అంది కనకమంజరి.

హంసవల్లి ఆమాటలు నమ్మింది. తిన్నగా కనకమంజరి చెప్పిన ఆనవాళ్లను చూసుకుంటూ నగరం వెలుపల వున్న మర్రిచెట్టు వద్దకు వెళ్లింది. చెట్టుతొర్రలో పాములు కాని తేళ్లు జెర్రులు వంటి యితర విషజంతువులు కాని వుండవచ్చునని భయపడింది. ఆ ప్రాంతం అతినిర్మానుష్యంగా వుంది. ఆ నిస్సహాయత భయం కలిగిస్తున్నది. హంసవల్లి చెట్టు తొర్రలో ప్రవేశించడానికి జంకింది. మర్రిచెట్టు ప్రక్కనే గున్నమామిడి చెట్టు వున్నది. దాని కొమ్మలు నేలను తాకుతూ వున్నవి. ఆ చెట్టుకొమ్మపైకి ఎక్కి కూర్చుని కనకమంజరి ఎప్పుడు వస్తుందా అని కనిపెట్టుకొని వుంది.

దురాలోచన

కనకమంజరి ఆభరణాలన్నిటినీ ధరించి ముసుగుమాలాడే పూలదండలతో అలంకరించుకున్నది. అత్తరు, పన్నీరు అలదు కొన్నది.

అవతల సుముహూర్తం దగ్గరపడ్డదని పురోహితుడు హెచ్చరించడంతో రాజమాతవచ్చి హంసవల్లిని పిలిచింది. దొంగ హంసవల్లి అంతకు ముందే తోట పరిచారిక మాలతిని పిలిచింది.

"ఈరహస్యం ఎక్కడైనా వెల్లడిస్తే నీ ప్రాణం నీది కాదు. రహస్యం కాపాడితే మటుకు రాజకుమారి హంసవల్లి యిచ్చిన నగలలో సగం నీవి" అని చెప్పింది. దానికి ఆమె అంగీకరించింది. రాజమాత పిలవగానే మాలతి — దొంగ హంసవల్లిని చెయ్యిపట్టుకుని మెల్లగా పెండ్లిపందిరివద్ద కొనిపోయింది.

ముఖంపై వున్న ముసుగులో—ఆ పూలదండల చాటునవున్న ఆమె ముఖాన్ని ఆసందడిగోళంలో—ఆ పెళ్లి కోలాహలంలో ఎవరూ గమనించలేదు.

పెళ్లి తంతు పూర్తికాగానే కమలాకరుడు తన భార్యతో పల్లకీలో శిబిరానికి బయలుదేరి వెళ్లాడు. పల్లకీ మర్రిచెట్టు దగ్గరకు రాగానే దొంగ హంసవల్లి భయపడ్డట్టు 'అమ్మో' అని కేకవేసింది. కేకవేసి కమలాకరుని దగ్గరగా జరిగింది.

"ఏమి? ఏమైంది?" అని అతను ఆదుర్దాగా అడిగాడు పల్లకీ ఆపించి.

"నిన్నరాత్రి నిద్రలో పీడకల వచ్చింది. ఎవరో బ్రహ్మరాక్షసి ఈమర్రిచెట్టు తొర్రదగ్గరకు నన్ను లాక్కొని వచ్చి చంపివేస్తానని కేకలువేసింది. అంతలోనే ఒక యోగివచ్చి నన్ను రక్షించాడు. ఆరాక్షసిని చంపివేయించకపోతే నీకు చాలా కీడు జరుగుతుంది అని చెప్పాడు కూడా", అన్నది కనకమంజరి భయంనటిస్తూ.

ఆమె మాటలు నిజమేననుకొన్నాడు కమలాకరుడు, అతని బుద్ధికుశలత ఏమైపోయిందో?.. తన భటులను పిలిచాడు. వెంటనే ఆచెట్టుపై చమురుపోసి నిప్పుపెట్టమన్నాడు. తొర్రలో వుండే రాక్షసిని సరికివేయమన్నాడు. బోయీలు తిరిగి పల్లకీ ఎత్తుకొన్నారు. వెళ్లిపోయారు. భటులు కొందరు నగరంలోనికివెళ్లి చమురు, గడ్డి గాదర తెచ్చారు. చెట్టుపై పోసి అగ్గిపెట్టారు.

[మిగిలినది వచ్చే సంచికలో]

తనది కాని వస్తువును అమ్మేవాడు తిరిగి తానే దానిని కొనుక్కోవాలి. లేదా జైలుకు వెళ్లాలి. —డేనియల్ డ్రూ.

విజ్ఞానవీధి

బాలలూ! ఈ ప్రశ్నలకి జవాబులు చెప్పగలరేమో ప్రయత్నించి చూడండి.

1. పూర్వార్ధగోళంలో అన్నిటికన్న పెద్ద సముద్రం ఏది ?
2. మెట్రోనోమ్ అంటే ఏమిటి ?
3. పెంపుడు జంతువులలో దేనికి పిల్లలు పుట్టరు ?
4. ఏ జంతువు పరుగెడుతున్నప్పుడు దాని ముందు కాళ్లు భూమిని తాకవు?
5. ఆంగ్ల కవిత్వానికి "పితామహు"డని ఎవరి నంటారు ?

(వీటి జవాబులు మీరు చెప్పలేకపోతే చివరి కాలం చూడండి.)

బాల మేధావులు :
విలియం హెన్రీ వెస్ట్‌బెట్టీ

విలియం హెన్రీ వెస్ట్ బెట్టీ 1791లో జన్మించాడు. 1874 వరకు జీవించాడు బాలనటుడుగా అపూర్వమైన ప్రఖ్యాతి నార్జించాడు. ప్రసిద్ధి చెందిన రోమన్ నటుడు క్వింటస్ రోసియస్ అభినయప్రతిభను యీ బాలనటుని అభినయ కౌశలాన్ని చూసినవారు 'బాలరోసియస్' అని యితణ్ణి పిలిచేవారు.

11 వ ఏటనే షేక్స్‌పియర్ నాటకాలలో ప్రధాన పాత్రలన్నీ ధరించేవాడు. ఎడింబర్గ్, గ్లాస్గో, బెల్‌ఫాస్ట్, డబ్లిన్‌లలో నాటకప్రదర్శన లిచ్చిన పిదప తన 13 వ ఏట 1804 లో కొవెంట్ గార్డన్స్ థియేటరులో నాటక ప్రదర్శన మిచ్చాడు.

ఇతనిని చూడవచ్చిన జనాన్ని అదుపులో పెట్టడానికి సైనికులను పిలిపించవలసివచ్చిందట.

ఇతడు 'హామ్లెట్' నాటకాన్ని ప్రదర్శించగా ఆ ప్రదర్శనకు 17,210 పౌనులు రాబడి వచ్చింది. వరుసను 28 రోజులు యీ నాటకప్రదర్శనం జరిగింది. అప్పట్లో యితని నాటకానికి 75 గినీలు ప్రతిఫలం ముట్టేది.

విలియం పిట్ యీ బాలనటుని ప్రదర్శన చూడటం కోసం కామన్సుసభను వాయిదా వేశాడనీ, మూడవ జార్జి రాజు యీ బాలుణ్ణి స్వయంగా చార్లొటి రాణికి పరిచయంచేశాడనీ చెబుతారు.

విజ్ఞానవీధిలోని ప్రశ్నలకు జవాబులు

1. హిందూ మహా సముద్రం.
2. సంగీతంలో సరియైన కాలాన్ని చేయడానికి ఉపయోగించే సాధనం.
3. కంచర గాడిద.
4. కంగారూ.
5. ఛాసర్ (1340—1400 సం.)

దీపాలంకరణ
కుమారి పి. నాగమణి, హైదరాబాద్
వయస్సు : 14 సం.

శ్రీమదాంధ్ర మహాభాగవతం

రచన
శ్రీ యామిజాల పద్మనాభస్వామి...

పంచమ స్కంధం

శ్రీ రాజు ప్రార్థన మన్నించి ఆ బ్రాహ్మణుడు పరతత్త్వ విద్యను గూర్చి ఇలా చెప్ప నారంభించాడు:

రాజా!

తత్త్వయోగం అంత సులభంగా పట్టుపడేది కాదు. కర్మవాసనలు ఫలరూపంగా సంసారాన్ని సృష్టిస్తాయి. మనస్సు సంసారంమీద పని చేస్తున్నంతకాలం తత్త్వదృష్టి దూరమై పోతుంది.

భూమిమీదైని ఆనుకుని నిలిచే పాదాలకంటె పిక్కలు, పిక్కలకంటె మోకాళ్ళు, మోకాళ్లకన్న తొడలు, తొడలకన్న పైభాగం నడుము, దాని కంటె గుండెభాగం, ఆపైన కంఠం, దానికంటె మూపు, మూపుపైన దండె, దండెతో ఉన్న తేడాలు ఒకదానికంటె ఒకటి ఎక్కువ అయి ఆ శిబికలో రాజాభిమానంతో కూర్చున్నావు నీవు. ప్రజలో నీలాటి దురభిమాని పరిపాలనలో దుఃఖాలతో పోరాడుతూ బ్రతుకును బరువుగా ఈడ్చుకుంటూ కాలం వెళ్లిస్తున్నారు. వారికి నేనే దిక్కు అనే దుర్గర్వంతో ఉంటున్న నీవు మావంటివారికి పూజ్యుడవెలా అవుతావు? అయినా ఆ మెట్టుమీంచి దిగి మాటాడుతున్నావు కనక నీతో మాటాడాలని అనుకుని చెప్తున్నాను విను.

చరాచరాత్మకమైన ప్రాణికోటికి భూమి నివాసస్థానం. అలాగే వ్యక్తియంచేత జగత్తుకి కారణమైన తత్త్వం తెలుసుకోవలసి ఉన్నది. దాని తత్త్వం చెప్తున్నాను.

పరమాణువుల సముదాయమే యీ భూమి. అలాగే అవిద్యచేతనూ, మనస్సు చేతనూ కృశ న్యూనమూ, బృహదణువూ, సదసజ్జీవ ద్రవ్య స్వభావమూ, ఆశయ కాలనామ బుద్ధిరూపమూ అయిన మాయచే కల్పితమే జగత్తు రెండవ సృష్టి అవుతూంది.

లోపలా, పైనా ఉంటూ, తనంత తాను వెలిగేదై, భగవంతుడు అనే శబ్దముతో చెప్ప దగినదై, పరిశుద్ధమై, తానే పరమార్థమై, జ్ఞానమే రూపముగా కలదైన బ్రహ్మము ఒక్కటే సత్యము మాయా కల్పితమైన జగత్తు అన్యము.

జపతపాలు, దానధర్మాలు, జలాగ్ని సోమ సూర్యారాధనలు, వేదాధ్యయనాలు బ్రహ్మమును పొందింపేవి కావు. భగవతోత్తముల పాదసేవ ఒక్కటే బ్రహ్మపదార్థాన్ని సుగమం చేస్తుంది. ఇది జ్ఞానుల వాక్కు.

మునులను సేవించడం, బాహ్య సౌఖ్యాలకు పరాఙ్ముఖులైన పుణ్యాత్ముల స్నేహం చేయడం, హరికథలతో ఆనందంగా ప్రొద్దుగడపే బుద్ధిమంతులను పూజించడం అనేవి అలవడితే మోక్ష మార్గం గోచరమవుతుంది. బుద్ధి ప్రసన్నమై, సుస్థిరమై, భక్తిభరితమై పద్మాక్షునిమీంచి మరి మెలుతురుక పరంధామప్రాప్తికిపరుగులుతీస్తుంది.

రాజా!

రాజును అనే అహంకారం ఎందుకయ్యా నీకు! నేనుకూడా పూర్వజన్మలో రాజునే. నాపేరు భరతు డంటారు. సర్వసంగ పరిత్యాగం చేసి వాసుదేవారాధనతో పవిత్రజీవితం గడపుతూ ఉండేవాణ్ణి. అలా ఉండగా ఒక జింకను చేరదీసి పెంచడంమూలాన ఆజన్మలో నా కామితం తీర్చడానికి నేను జింకనై పుట్టవలసివచ్చింది. అయినా మనస్సు హరిపదసేవపైనే ఉండడం వల్ల యీ మానవజన్మ నెత్తాను. మానవ సంపర్కం పరిత్యజించి ఏకాకినై యిలా తిరుగుతున్నాను. ఒక రహస్యం విను.

జ్ఞానవృద్ధులను సేవించడంవల్లనూ, సంసార మోహం తెంచుకోడం మూలానా, హరిధ్యాన కథారతివల్లనూ మానవుడు జ్ఞాని అవుతాడు. అప్పుడు ఏ యితర చింతా లేక శ్రీహరిని ఆరాధిస్తూ ఉంటే హరిప్రసన్నుడౌతాడు. శ్రీహరి అనుగ్రహం లభించాక ముక్తి కైవసం అవుతుంది....

ఈ జీవుణ్ణి మాయ దాట శక్యంగాని చోట బంధిస్తుంది జీవుడు మాయాబలానికి చిక్కుకుని గుణకర్మల సాలై లాభంకోసం తిరిగే వ్యాపారిలాగు ఫలప్రాప్తికై సంసారారణ్యంలో తిరుగుతూ ఉంటాడు. ఆ అడవిలో కామ క్రోధాలు దొంగలు ఇంద్రియవశుడైన మానవుణ్ణి పట్టుకొని ధర్మమహాసంపదను బలవంతంగా అపహరిస్తారు. కనక సంసారమోహం ఎవడూ పెట్టుకోరాదు.

సంసారారణ్యంలో భార్య, సంతానం, స్నేహితులు మొదలైన వారందరూ నక్కలలాగు కాచుకొని మానవుడనే మేకని పట్టుకొని పీక్కుని తినేస్తారు.

ఇంకా విను.

ఈ సంసార ఘోరారణ్యంలో దుర్మార్గులనే తోడేళ్లు ఉంటాయి. సమయం చూసుకొని అవి చుట్టూముసురుకొని మానవుని తెగపొడుస్తాయి. అంద లో చుట్టుకున్న మానవుడు ఆ లంగాలు కాట్లు తిని ఏడవవలసిందే కాని, సామాన్యంగా తప్పించుకొనే తెలివిగలవాడై ఉండడు. ఆ సంసార వ్యామోహం అలాటిది.

రాజా!

వింటే మబ్బులకూ, యీ సంసారానికీ భేద మేముంది? బుద్ధిమంతు డెవడూ సంసార బంధాన్ని సుఖకరమని నమ్మడు.

అడవిలో కొరవిదయ్యాన్ని చూసి అగ్గికోసం వెళ్లినవాడిలాగే ధనాశతో మానవుడు సంపన్నుల గుమ్మాలు తొక్కి దేవుళ్లాడుతాడు. వారి సంపన్నత ఎంత? వాడి దేవిరిగొట్టుతనానికి సాఫల్యం ఎంత? ఏమని చెప్పేది మానవ స్వభావం?

కుటుంబజీవనానికి అలవాటుపడి, కుటుంబమే కొండో, గోపురమో అనుకొని, కుటుంబ పోషణమే పరమార్థంగా నిశ్చయించుకొని నరుడు ఎండమావులను నీళ్లని వెళ్లిన మృగంలా భ్రమతో అక్కడా ఇక్కడా తిరుగుతూవుంటాడు. ఫలితం శూన్యం. మిగిలేది శ్రమ ఒక్కటే.

గాలి కెగిరే ధూళి కళ్లలో పడి రెప్పలు కొట్టుకుంటూ కళ్లున్నా తెలియనివాడిలాగే అజ్ఞానపరాగానికి బుద్ధి చెడి మానవుడు అంగలారుస్తూ ఉంటాడు. గమ్యస్థానం తెలియక ఎండ్రతో పోతాడు కాని లాభం గాల్యం.

ఒకచోట గుడ్లగూబల్లా ఉరిమిచూస్తూ, కటువుగా అరుస్తూ అదలించే శత్రువుల అవమానానికి గురి అయి దుఃఖపడుతూ, మరో చోట ఆకలికి నకనకలాడి గొడ్డు చెట్లనుచేరినట్టు దరిద్రులు, పాపకర్ములు అయిన వారి నాశ్రయించి వాళ్లవల్ల తేదనిపించుకొని తప్పు తాము తిట్టుకుంటూ, దప్పిపడినవాడు ఎండిపోయిన ఏటికి వెళ్లినట్లు — ఖపరదారూలైన పాషండులను సేవిస్తూ, ఒక్కొక్కచోట నిప్పు తొక్కి బాధపడినవాడు తప్పించుకోవాలని దావాగ్నిలో పడినట్లు అన్నంకోసం జ్ఞాతులయింటికి వెళ్లి ధిక్కార తిరస్కారాలకు లోనై, రాజ్యాభిలాషతో ప్రాణస్నేహితులనూ, అన్నదమ్ములనూ, కన్న తండ్రినీ కూడా తెగనరికి రాజ్యం వశంచేసుకుని, బలవంతులైనవారిచే తన్నులు తిని, రిక్తులై పోయి దేశభ్రమణంతో రోదిస్తూ, మాయామయమైన సంసారంలో పడి సుఖం అనుభవిస్తున్నా ననే తృప్తితో దుఃఖాల పాలవుతూ ఉంటాడు మానవుడు.

కొండెక్కుతూన్నవాడు ముళ్లవల్లా, రాళ్లవల్లా అడుగులు నొచ్చి బాధపడేట్టు, మానవుడు సంసారంలో పడి గృహస్థజీవితానికి ఉచితము లైనవని కర్మకలాపంలో పడి నానాదుఃఖాలూ అనుభవిస్తూ పైకి చెప్పలేక లోలోపల ఏడుస్తూ ఉంటాడు.

ఒకొక్కప్పుడు ఆకలిబాధ భరించలేక ఇల్లాలినీ, పిల్లలనూ తిట్టి, ఎక్కడికో పోయి అడవిలో కొండచిలువనోటిలో పడి జీర్ణమై పోయిన వాడిలా రాత్రికి యింటికి చేరి నిద్రాపరవశుడై ఒళ్లు తెలియక పడి ఉంటాడు.

తోటలో గడ్డికప్పిన నూతిలో పడి పాము కాటు తిన్నవాడిలాగు సంసారంలో పడి మానవుడు దుర్జనులవల్ల బాధ లనుభవిస్తూ ఉంటాడు. కాని తెలివితెచ్చుకొని బయటపడే మార్గం చూసుకోడు.

తేనెకోసం తేనెటీగల బాధ అనుభవించేట్టు సంసార కాంక్షతో పర దార ద్రవ్యాలు ఆశిస్తూ రాజదండన, గృహపతితాడనా అనుభవించి నరకాని పోతాడేగాని సంసారి తరణోపాయం అన్వేషించడు.

యౌవనంలో సంపాదించిన ధనం దొంగలెత్తుకొని పోగానే యేడుస్తూన్నవాడిలాఅనేకశ్రమలు పడి సంపాదించిన ధనం నశించగానే ముదిమితో చింతాక్రాంతుడై పోయి అజ్ఞాని అయిపోతాడు.

వేటకాండ్రు అడవిలో దొరికిన స్వల్పపదార్థానికి(మాంసానికి) వంతుపడక కాట్లాడుకున్నట్లు సంసారి అల్పలాభానికి సాటివారితో పోరాడుతూ లేనిపోని చీకాకులు పడుతూ ప్రొద్దు గడపుతాడు.

రాజా!

సంసార జీవితం ఇలా ఉంటుంది.

ఈ సంసారజీవితానికి సంబంధించిన విషయాలు ఎలా ఉంటాయో వింటున్నావా?

అమాత్రం ఈమాత్రం ధనమున్నవాడు ఉన్న దానితో తృప్తి పొందక పరధనంకోసం తంటాలు పడి వాళ్లచేతుల్లో చిక్కుకొని మొట్టికాయలూ, తాపులూ తింటాడు.

మరి కొందరు వాళ్లవస్తువు పిల్లింటికి వచ్చిందనీ, పిల్ల చెంబు వాళ్లింటికి వెళ్లిందనీ లేనిపోని జగడాలు కల్పించుకుంటూ చివరకి రణగుణ ధ్వనితో సికపట్ల గోత్రందాకా వెళ్లి తన్నుకు చస్తారు. వాళ్లకి ఆత్మజ్ఞానం ఎలా వస్తుంది? అది అంత తేలికగా ఉన్నదా?

కొందరు చిక్కుల కన్నిటికీ దిక్కైన ధనం కోసం సంసారంలో పలురకాల కర్మలు చేస్తూ ఐహిక సుఖమే జీవిత పరమార్థమనే బుద్ధితో ప్రవర్తిస్తూ ఉంటారు. ఎవరైనా మోక్షప్రస్తావన తెస్తే యింతకంటె మోక్షమేమున్నదని హేళన చేస్తారు. అదే వాళ్లకి అధఃపతనం.

మానాభిమానాలతో శౌర్య సాహసాలతో శత్రుత్వం పెంచుకునికొందరు కొట్టుకుచస్తారు. వాళ్లకి మోక్షం అనేమాట చెవికి పట్టదు. —

అని ఆ ఆత్మవేత్త సంసారసంబంధమైన ప్రవృత్తిని రాజుకి వివరించి చెప్పి ఇంకా ఇలా అంటున్నాడు:

రాజా!

బ్రాహ్మణుడుకూడా యిలాగే చెడిపోతాడు. కులాచారాలు పట్టుకుని ప్రాకులాడుతూ శ్రౌత స్మార్త కర్మ పరాయణుడై వాటివల్ల వచ్చే ఐహిక సుఖాలతో తృప్తుడై పోతాడు. విష్ణుసేవ అంటే వాడికి విసుపాయం. శరీరసుఖంకోసం పెళ్లి, పెళ్లాము — అంతతో వాడికి పరమార్థం పరిసమయినట్టే సంతృప్తి. ఆ సంసార చక్రంలో గిర్రున తిరుగుతూ ఉంటాడు. దారిలో పోతూన్న వాడు ఎదురుగా వస్తూన్న ఏనుగుని చూసి భయపడి ప్రక్కనున్న నూతిలో పడిపోయినట్టు సంసార మృత్యుగజానికి భయపడి కొండగుహాలంటి అజ్ఞానాంధకారంలో పడి గిలగిలకొట్టుకుంటాడు.

కనక మాయాకల్పితమైన సంసారంలో నేను రాజును అనే మమకారం విడిచిపెట్టి, సమస్త ప్రాణులనూ నీలాగే చూసుకుంటూ ఇంద్రియ విజేతవై జ్ఞానఖడ్గం చేబట్టి అవతలి త్రోవలో ఉండే ముండ్లపొదలను తెగగొట్టుకో. శ్రీహరి ధ్యానం, పదసేవ, కథాశ్రవణం — ఇవి నిన్ను సత్పథానికి తీసుకుపోతాయి. ఇంతకంటె నీకు చెప్పవలసేదీ, నీవు చెప్పించుకోవలసేదీ లేదు—

అని చెప్పగా ఆరాజు ఆమందానందభరితుడై ఆ అవధూతకి సాష్టాంగవందనం చేసి లేచి—

మహాత్మా!

సమబుద్ధులైన యోగుల దర్శనభాగ్యం లభిస్తే మానవజన్మ ఎంతో ఉత్తమమవుతుందని విని ఉన్నాను. ఇన్నాళ్లకు నాకు అలాటిఅదృష్టం పట్టింది. నీ పాదపద్మపరాగం నాతలను సోకి నా పాపాలను పరిహరించింది. నీ సదుపదేశంవల్ల నాలో ఉన్న హరిభక్తి వికసించింది. బ్రాహ్మణులలో యోగేశ్వరులు అవధూతవేషంతో తిరుగుతూ ఉంటారని పెద్దలన్నమాట సార్థకం అయింది. కనక చిన్న, పెద్ద అనే వివక్ష లేక బ్రాహ్మణులు సర్వులకూ వంద్యులు. అదే భావంతో నీకు మళ్లీ నమస్కరిస్తున్నాను. అని పునః ప్రణామం చేశాడు.

ఆయోగి రాజుభక్తికీ, వినయసంపన్నతకు తృప్తుడై తత్త్వోపదేశం చేసి వెళ్లిపోయాడు.

రహూగణుడు పూర్వసుధ్యమండే స్వాభీష్ట సిద్ధిపొంది,దేహాత్మభ్రమ పోయి సిద్ధిపొందాడు.

అని శ్రీ శుకుడు చెప్పగా విని పరీక్షిత్తు సంతుష్టుడై

యోగీంద్రా!

ఈగలు ఎంత ఎగిరినా గరుత్మంతుణ్ణి చేరలే నట్లు భరతుని చరిత్ర ప్రస్తుతించడానికి రాజులందరూ ఏకమయినా చాలరు. సామాన్యుణ్ణే నేను ఆ మహానుభావుని మహిమను పొగడగలనా? నీ దయవల్ల ఉత్తమ రాజర్షి చరిత్ర వీనుల విందుగా విన్నాను. ధన్యుడను —

అని అన్నాడు. తరువాత శ్రీ శుకుడు

రాజా!

భరతుడు పూర్వజన్మలోనే భార్యాపుత్రులను రాజ్యమును విడిచి, భగవత్పరుడై, యజ్ఞరూపము ధర్మస్వరూపము, సాంఖ్యయోగము, ప్రకృతి పురుష స్వరూపము అయిన నారాయణ పరబ్రహ్మమునకు నమస్కారం అని అంటూనే మృగరూపం విడిచిపెట్టాడు. అలాటి పావన మనస్కుడు ఇంకొకడు లేడు.

ఈ భరతుని ఉపాఖ్యానం చెప్పేవారినీ, వినే వారినీ వాసుదేవుడు సర్వదా కాపాడుతూ దీర్ఘాయురారోగ్యాలు , ధనధాన్యాభివృద్ధి ప్రసాదిస్తాడు. చివర ముక్తిని అనుగ్రహిస్తాడు —

అని చెప్పడని సూతుడు తరువాతి కథ ఇలా చెప్ప నారంభించాడు:

భరతుని కొడుకు సుమతి రాజై ప్రజాపరిపాలన ధర్మబద్ధంగా చేస్తున్నాడు. కాని ఆరాజ్యంలో పాషండమతంవారి ఆర్భాటం ఎక్కువయింది. సుమతి అమాయకుడు. కొంచెం మెత్తని మనిషి. ఆ అలుసుమాసి పాషండులు మంచిమాటలుగా తమమతం గొప్పతనం ఆ రాజుకి నూరిపోశారు.

మహారాజా!

నీవు సామాన్యుడవు కావు. మాకు తెలుసును. బుద్ధునికి మారురూపు నీవు. నీవే బుద్ధుడన్నా సరిపోతుంది. తప్పుకాదు. నిన్ను బుద్ధుడుగా భావించి సేవిస్తూ ఉంటాము. కనక మామతాన్ని నీవు సమ్మతించు — అని వాళ్లచేసిన బోధ సుమతికి తలకెక్కింది. చెడ్డ ఒంటపట్టినట్టు మంచి పట్టదు. మానవస్వభావం అది.

సుమతి విపరీతనామధేయుడైపోయాడు. పాషండమతం అవలంబించి అనుశ్రుతంగా వచ్చే కులాచారధర్మాలకు తిలోదకా లిచ్చాడు. పాషండుడై పోయాడు.

ఆ సుమతికి ధ్రువసేన అనే భార్యయందు దేవతాజిత్తు అనే కొడుకు పుట్టాడు. దేవతాజిత్తు భార్య ఆసురి. ఆ దంపతుల కొడుకు దేవద్యుమ్నుడు. దేవద్యుమ్నుడు బుద్ధిమంతుడు. వాడు వైదికధర్మాలను అభిమానించి వివేకంతో ప్రవర్తించాడు. ఆ పుణ్యాత్మునకు ధేనుమతి అనే భార్యయందు బ్రహ్మాంశతో కొడుకు జన్మించాడు. వాని భార్య సువర్చల. ఆ దంపతులకు పుట్టిన కొడుకు ప్రతీహుడు.

ప్రతీహుడు హరిభక్తులలో ఉత్తముడుగా పేరు పొందిన బుద్ధిమంతుడు. ఆశ్రయించిన వారిని పరమదయార్ద్రబుద్ధితో పోషించే జ్ఞాని. హరిభక్తిగల సచ్చరిత్రుడు. అందరకూ బ్రహ్మోపదేశం చేస్తూ పరిశుద్ధాత్ముడై జీవితం వెళ్లించినవాడు. వానికి ముగ్గురు కొడుకులు పుట్టారు.

ప్రతిహర్త, ప్రస్తోత, ఉద్గాత అని ఆ ముగ్గురి పేర్లు. వారు యజ్ఞాలు చేయడం, చేయించడంలో బహుసమర్థులుగా వాసి కెక్కారు.

వారిలో ప్రతిహర్త భార్యపేరు స్తుతి. ఆ దంపతులకు వ్యోముడు, భూముడు అనే యిద్దరు సుతు లుద్భవించారు.

భూమునకు భార్య బుషికుల్య. వారికొడుకు ఉద్గీథుడు. ఉద్గీథునకు దేవకుల్య అనే భార్య యందు ఒక కొడుకు పుట్టాడు. వాని పేరు ప్రస్తోత.

ప్రస్తోతకు వరరుత్స అనే ధర్మపత్నియందు విభుడు అనే తనయుడు జన్మించాడు. విభుని భార్య భారతి. ఆ దంపతులకు జన్మించినవాడు పృథుషేణుడు. పృథుషేణుని యిల్లాలు ఆకూతి. ఆ దంపతుల సుతుడు నక్తుడు. నక్తుని కొడుకు గయుడు.

గయుడు నాటి రాజులలో బుషి అని గొప్ప పేరు గడించాడు. ఆ గయునిరూపంతో హరి లోకాలను ఆత్మజ్ఞానబోధతో పవిత్రంపచేయా అని అనుకున్నాడు. అంటే గయమహారాజు శ్రీహరి కళవల్ల జన్మించా డని తెలుసుకో.

పూర్వరాజులలో మంచివా రని పేరుగడించిన మహారాజులకు ఉన్న మంచిగుణాలన్నీ ఆ రాజుగా మూర్తీభవించాయనీ, సత్యగుణం మేనొందిం దనీ, ఆత్మజ్ఞానానికి ఆ గయ మహారాజు రూపాంతరం అనీ జగత్తు ప్రస్తుతించింది. సుగుణ రత్నాకరుడైన ఆ గయుని జీవితగాధను ప్రాచీను లైన పెద్దలు వర్ణించినవిధం నీకు వివరిస్తాన్నాను. సావధానంగా ఆలించు —

ప్రజలను తన ప్రజలనుగా వాత్సల్యంతో పాలించిన మహారాజు గయుడు. పెడదారులు తొక్కనీక, ధర్మమార్గం తప్పనీక, కులాచారాలకు లోపం రానీక ప్రజలను ధర్మపరులను చేసి, నయం, భయం, హరిభక్తి, వినయ విధేయతలు ప్రజలకు కలిగేట్టు లాలనతో పాలన చేసిన వారిలో గయమహారాజు అగ్రగణ్యుడు. తప్పు చేసినవారిని ఒప్పుగా శిక్షించడంలో తన—పెర అనే భిన్నబుద్ధి లేక సమదర్శనుడై శాసనం చేసేవాడు. ఆపన్నులను కాపాడడం, ఆశ్రితులను పోషించడం, శరణుచొచ్చిన వారికి శత్రువులకైనా అభయమిచ్చి ఆదుకోడం, భూతదయ ఆరాజుకి పుట్టు తొడవులు. యజ్ఞములు, యజ్ఞఫలం, యజమాని శ్రీహరియే అనే సద్భావంతో యజ్ఞపురుషుణ్ణి సదా సేవించడం గయునకు ఎంతో ఇష్టం. యజ్ఞారాధన స్వర్గఫలంకోసంకాదనీ, శ్రీహరిపదం పొందడానికి లనీ సంభావించి చేసినవారిలో గయుడు ప్రథము డన్నా అతిశయోక్తి కాదు. నిరంతర యజ్ఞాచరణబుద్ధియై సర్వాంతర్యామి అయిన శ్రీహరిని తనలో తనివితీరా భజించి దర్శించిన ఆనంద పురుషుడు గయుడు. స్వాభిమానం లేని దొడ్డ రాజు. సత్యవ్రతపరిపాలన, సాధుసేవ ఆరాజుకి దృఢవ్రతాలు.

ఎదిరించే రాజులను సమూలంగా అణచివేయడంలో గయుడు నిర్దయుడు. కనక ఎదిరించే దుర్బుద్ధి మాని రాజులు స గౌ ర వం గా పన్ను కట్టుకునేవారు. ఆ స్వర్ధనా వ్ని లయి వసుధ గయునకు సర్వసంపదలను పొంగించేది. బ్రాహ్మణులు తాము గడించే ధర్మఫలంలో ఆరవవంతు అడగకుండానే తమ రాజుకి ఆయురారోగ్యాభివృద్ధి కోరుతూ ధార నోసేవారు. గయుడు చేసే యజ్ఞాలలో ఇంద్రాది దేవతలు నాలుకలతుప్పు దులుపుకొని సోమపానం చేసి, హవిర్భాగాలు అందుకొని గర్రున త్రేన్చి ఇష్టఫలాలు తుష్టిగా కురిపించేవారు. అటు దేవతలను, ఇటు భూదేవతలను ఇష్టకర్మ ధర్మక్రియా కలాపంతో తృప్తులను చేయడమే గయుని నిత్యకృత్యం. పిపీలికాది బ్రహ్మపర్యంతం గయుణ్ణి అభినందించేవారేగాని ఏ ఒక్కదోషమూ వేలెత్తి చూపేవారు లేరు. తృప్తిపొంది పంతోషించిన ప్రాణి యీశ్వరుడే అని సానందంగా చూసి సంతోషించేవాడు గయుడు.

మహాపురుషుల కుండే గుణాలన్నీ గయునిలో స్థానం సంపాదించుకొన్నాయి. ఆ మహాపురుషుణ్ణి దక్షకన్యకలు శ్రద్ధ, మైత్రి, దయ మొదలైనవారు స్వయంగా వచ్చి వరించారు. అవిధంగా గయుడు ధర్మపరుడై చాలాకాలం రాజ్యం చేశాడు.

గయ మహారాజు భార్య జయంతి. జయంతి అన్నివిధాలా గయునకు నచ్చిన యిల్లాలై సంప్రదాయాన్ని కాపాడిన గృహిణీమణి అని కులాంగనల మేలుబంతి అని దిగంత విశ్రాంతమైన యశస్సు సంపాదించింది.

ఆదంపతులకు చిత్రరథుడు, స్వాతి, అవరోధనుడు అనే కొడుకులు ముగ్గురు పుట్టారు. వారిలో చిత్రరథునకు పూర్ణ అనే భార్యయందు సమ్రాట్టు అనే కొడుకు జన్మించాడు. సమ్రాట్టుకి ఉత్కళ అనే ఉవిదకు జన్మించినవాడు మరీచి. మరీచిక బిందుమతి అనే సుందరియందు బిందుమంతుడు, బిందుమంతునకు సరఘ అనే జలజాక్షియందు మధువు, మధువునకు సుమనస అనే సుమగాత్రియందు వీరవ్రతుడు, వీరవ్రతునకు భోజ అనే అంభోజాక్షియందు మన్యువు ప్రమన్యువు అనే కొడుకులూ పుట్టారు.

మన్యువు భార్య సత్య. ఆ దంపతుల కొడుకు భువనుడు. భువనునకు దోష అనే యోష యందు త్వష్ట జన్మించాడు. త్వష్ట యిల్లాలు విరోచన. వారికొడుకు విరజుడు. విరజుని భార్య విషూచి. ఆ దంపతులకు నూర్గురు కొడుకులు, కడసారి సంతానముగా ఒక ఆడుబిడ్డ పుట్టారు.

ప్రియవ్రతుని వంశానికి విరజుడే చివరి వాడు. రాజవంశాన్ని పాలసముద్రమునా పొంగించిన మహారాజు విరజుడు. విరజుని పేరుమీద ప్రియవ్రతుని వంశం సుప్రసిద్ధమైంది.

అని శుకుడు చెప్పగా విని పరీక్షిత్తు సంతోషించి ఇలా అడిగాడు.

మునిచంద్రా!

సూర్యకిరణాలు వ్యాపించినంతమేర, చంద్రజ్యోత్స్న ప్రసరించినంతవరకూ ప్రియవ్రతుని రథం సంచరించిందనీ, ఆ రథనేమి ఘట్టనలవల్ల సప్తద్వీపాలూ, సప్త సముద్రాలూ, ఏర్పడ్డాయనీ చెప్పావు. ఆ ద్వీప సముద్రాల పరిమాణం ఎంతో అని వినడానికి కుతూహలం కలుగుతుంది. అది విస్తరించి చెప్పవలసింది' — అని అడగగా శుకుడు అన్నాడు.

రాజా!

ఆ ద్వీపాలూ, సముద్రాలూ శ్రీహరి మాయా గుణ కల్పితాలుగానే భావించు. వాటిని వివేచించి చెప్పడం అసాధ్యం. అయినా, నాదృష్టికి అందినంతవరకూ చెప్తాను. అదీ సంగ్రహ కథనమే. హరి మాయావిభూతిని తెలిసి చెప్పడం ఎవరి తరం! — అని శ్రీహరిని స్మరించి భూగోళదికం చెప్పనారంభించాడు శుకుడు.

శ్రీ శుకుడు భూగోళ చరిత్ర తెల్పుట

రాజా!

సప్తద్వీపాలలో మొదటిది జంబూద్వీపం. అది భూమికి నడుమ ఉంటుంది. లక్షయోజనాల వెడల్పు, అంత నిడివి కలది. తామరాకులా గుండ్రంగా ఉంటుంది. తొమ్మిదివేల యోజనాల విస్తీర్ణంగల తొమ్మిది వర్షాలు, ఎనిమిది పరిహద్దు కొండలుగలదై ఉంటుంది. తొమ్మిది వర్షాలలో మధ్యనుండేది ఇలావృతవర్షం. దాని మధ్యభాగం అంతా బంగారు మయం.

భూమి ఒక పద్మం అనుకో! దానికి మేరువు కర్ణిక (తామరదుద్దు) కొండలలో మేరువు వేల్పులకు ఆశ్రయమై హారంలో మేరువు పంటిదని ప్రసిద్ధమైంది.

మేరువు లక్షయోజనాల ఔన్నత్యం, నడుము భాగం పదహారువేల యోజనాల పరిమాణం, క్రిందికి కూడా అంత ఉంటుంది. దాని విస్తీర్ణం ముప్పై రెండు వేల యోజనాలు.

మేరువుకి ఉత్తరభాగాన నీలశ్వేత శిఖరాలు కల కొండలు ఆకాశమంటుతూ రెండువేలయోజనాల వెడల్పు కలదై తూర్పు పడమరలకు, ఉత్తర దక్షిణాలకు సరిపడిన విస్తీర్ణం కలిగి ఉంటాయి.

తూర్పు పడమరలకు లవణ సాగర పర్యంతం వ్యాపించి ఉండే సరిహద్దు కొండలలో నీలశ్వేత శిఖర పర్వతాలు నిడివిలో యథాక్రమంగా పదవ వంతు తక్కువ పరిమాణం కలిగి ఉంటాయి. ఆ కొండలకు మధ్యభాగంలో రమ్యకము, హిరణ్మయము, కురువర్షము అనే మూడు వర్షము లుంటాయి.

ఆ మూడు వర్షముల విస్తీర్ణం తొమ్మిదివేల యోజనాలు. అవి లవణ సముద్రం వరకూ వ్యాపించి ఉంటాయి. వాటి పరిమాణం నీలాది పర్వతాలకు సరిపోతుంది.

ఇలా వృతవర్షానికి దక్షిణదిక్కుకి నిషధ, హేమకూట, హిమవత్పర్వతాలు సరిహద్దు కొండలు. అవి తూర్పు పడమర దిక్కులవ్యాపించి దక్షిణోత్తరాల వైశాల్యం కలిగి నీలాది పర్వతాల వలెనే ఉంటాయి.

ఆ కొండల నడుమ హరివర్ష, కింపురుషవర్ష, భారతవర్షము లుంటాయి.

ఆ యిలావృతవర్షానికి పడమటగా మాల్యవత్పర్వతము, తూర్పుగా గంధమాదన పర్వతము సరిహద్దుకొండలు. అవి తూర్పు పడమరలకు సరిపడే నిడివి, దక్షిణోత్తరాలకు సరిగా విస్తీర్ణం కలిగి ఉంటాయి. వాటి విస్తీర్ణం రెండువేల యోజనాలు. అవి నీలపర్వత నిషధ పర్వతాలను కలిసి ఉంటాయి.

మాల్యవత్పర్వతం పడమటి సముద్రం హద్దుగా కేతుమాల వర్షమూ, గంధమాదన పర్వతానికి తూర్పుభాగాన సముద్రం హద్దుగా భద్రాశ్వ వర్షమూ ఉంటాయి.

మేరువుకి తూర్పున మందర పర్వతము దక్షిణాన మేరుమందర పర్వతాలు, పడమటను ఉత్తరాన కుముద పర్వతాలు పదివేల యోజనాల యెత్తుగలవై ఉంటాయి. అవి మేరువుకి నాలుగు వైపులా గుజ్జులలా ఉంటాయి. ఆ నాలింటిమీదా చూత జంబూ కదంబన్య గ్రోధ వృక్షాలు దట్టంగా పెరిగి ఉంటాయి. అవి ఒకొక్కటి పదకొండు వందల యోజనాల పొడవు, నూరు యోజనాల విస్తీర్ణం కలవి.

ఆ కుముద పర్వతాల శిఖరాలమీద వరసగా పాలతో, తేనెతో, చెరకు పానకంతో నిండి ఉండే సరస్సు లుంటాయి. అవి ఒకొక్కటి నూరు యోజనాల విస్తీర్ణం కలవి. వాటిలో స్నానం చేసేవారికి యోగైశ్వర్యాలు వశమవుతాయి. ఆ కొండ శిఖరాలమీదనే నందనము, చైత్రరథము, వైభ్రాజికము, సర్వతోభద్రము అనే పేర్లుగల దేవతల ఉపవనా లుంటాయి. వాటిలో దేవతలు ప్రియురాండ్రతోకూడి స్వేచ్ఛగా విహరిస్తూ గంధర్వుల ఆటపాటలు చూస్తూ ఆనందిస్తూ ఉంటారు.

మందర పర్వతంమీద మామిడి చెట్లు అమితంగా పండుతాయి. ఆ పండ్లరసం అమృత సమానం, ఒకొక్క పండు ఆ కొండ శిఖరమంత ఉంటుంది. ఆ పళ్లరసం, మాకందఫల రసం కలిసి కొండ చరియల మీంచి ప్రవాహంగా జారి అరుణోదమనే పేరుతో ప్రసిద్ధమై ఉంటూ ఉంటుంది.

చూడడానికి ఆ నది ఎర్రగా ఉంటుంది. దాని నుంచి వచ్చే పరిమళం మనస్తర్పణం చేస్తుంది. అది మందర పర్వతంలోయలలోంచి క్రిందికి వచ్చి ఇలావృతవర్షాన్ని రాసుకుంటూ తూర్పు దిక్కుగా ప్రవహిస్తుంది.

ఆ అరుణోద ప్రవాహంలో పార్వతీదేవి చెలికత్తెలు స్నానం చేస్తూ ఉంటారు. వాయువు వారి శరీరం మీంచి వచ్చే సుగంధాన్ని చుట్టుపట్ల పదియోజనాలమేర పంచిపెడుతూ ఉంటాడు.

మేరు మందర పర్వతాలమీద పండే నేరడపళ్లు ఏనుగ తలకాయలంతలేసి ఉంటాయి. అవి పండి కొండచరియలమీద పడగానే చితికి పోతాయి. వాటిలోంచి వచ్చేరసం పెనువరదయై క్రిందికి ప్రవహిస్తూ ఉంటుంది. అదే జంబూనది అనే పేరుతో ప్రసిద్ధమైంది. అది కూడా ఇలావృతవర్షంలోంచే ప్రవహిస్తూ ఉంటుంది.

ఆ జంబూనది నీటితో తడిసి, నానిన మన్ను గాలికి ఇగిరి, సూర్యకాంతికి ఎండి పరిశుద్ధమైన బంగారమయింది. అందుకే బంగారానికి జాంబూనదమని పేరు వచ్చింది. అదే మేలిమి బంగారం. దేవతలు ఆ జాంబూనదంతో చేసిన నగలుధరిస్తూ ఉంటారు.

సుపార్శ్వ పర్వతం శిఖరంమీంచి ఐదుధారల వైశాల్యం కలిగి ఐదు చిన్న నదులు పుట్టాయి. ఆ నదుల జలాలు అమృతోపమానాలు. అవి ఇలావృతవర్షం పడమటివైపు నుంచి ప్రవహిస్తూ ఉంటాయి. ఆ నదుల జలం తాగినవాళ్ల నోళ్లలోంచి వచ్చే సువాసనలు నూరు యోజనాల మేర వ్యాపిస్తాయి.

కుముద పర్వతం శిఖరంమీద ఒక పెద్ద మర్రిచెట్టు ఉంటుంది. దాని కొమ్మల్లోంచి అప్పటికప్పుడు పాలు, పెరుగు, నెయ్యి, బెల్లం పుట్టి వాటిలో అన్నం ఏర్పడుతుంది. ఆచెట్టు కోరకుండానే సన్నని వస్త్రాలు, సుఖకరమైన పాన్పు, మంచి ఆసనాలు, కొత్త కొత్త నగలు, ఇంకేమి అవసరమో అవన్నీ వర్షం కురిపిస్తూ ఉంటుంది.

కుముద పర్వత ప్రాంతంలో ఇలావృతవర్షంలో నివసించే ప్రజలకి భోగభాగ్యాలకు కొదువ ఉండదు. తల నెరిసిన వాళ్లు, ముడతలు పడిన వాళ్లు ఆదేశంలో ఉండరు. దుర్గంధం అంటే ఆదేశానికి దూరం. ముసలితనం వాళ్ల దగ్గరకే రాదు. ఎండా, చలీ వాళ్లకి తెలియనే తెలియదు. చావంటే ఏమిటో వాళ్లకి ఆశ్చర్యం వేస్తుంది. ఎప్పుడూ నవయువనంతో ఆనందంగా కాలం గడుపుతూ నవనవలాడుతూ ఉంటారు.

కుముద పర్వతం పాదభాగమీద దేవతలు, దానవులు, దివ్యమునులు, గంధర్వులూ నివసిస్తూ ఉంటారు. వారిలో వారికి ఏలాటి వైర పొచ్చెములూ ఉండవు. అందరూ కలిసి మెలిసి ఆనందపూర్ణులై విహరిస్తూ ఉంటారు.

మేరుపర్వతాన్ని కలిసికొన్న కొండలుంటాయి. అవి కురంగ, కురర, కుసుంభ, వైకంకత, త్రికూట, శిశిర, పతంగ, రుచక, నిషధ, శినీవాస, కపిల, శంఖ నామకములు. ఇవి మేరు పర్వతం అనే తామరదుద్దుకి చుట్టూ కేసరాల లాగా ఉంటాయి.

మేరు పర్వతానికి తూర్పుగా జఠరము, దేవకూటము, పడమటగా పవనము, పారియాత్రము అనే పేర్లుగల నాలుగు కొండ లుంటాయి. అవి ఒక దానికి ఒకటి దక్షిణోత్తరాలకు పద్దెనిమిదివేల యోజనాల నిడుపు, తూర్పు పడమరలకు రెండువేల యోజనాల వెడల్పు కలిగి ఉంటాయి. ఆలాగే దక్షిణానికి కైలాసము, కరవీరము, ఉత్తరానికి త్రిశృంగము, మకరము అనే నాలుగు కొండలుంటాయి. అవి తూర్పు పడమరలకు పద్దెనిమిదివేల యోజనాల నిడుపు, దక్షిణోత్తరాలకు రెండువేల యోజనాల వెడల్పు కలిగి ఉంటాయి. ఇలా ఎనిమిది పర్వతాలు మేరు పర్వతానికి ప్రదక్షిణంగా ఉంటాయి.

మేరువు శిఖరముమీద పదివేల యోజనాల నిడుపు, అంత విస్తీర్ణం కలదై సువర్ణవికారమై బ్రహ్మపురం ప్రకాశిస్తూ ఉంటుంది. ఆ పట్టణానికి ఎనిమిది దిక్కులా లోకపాలుర పురా లుంటాయి.

మునుపు వామనావతారంలో శ్రీహరి సత్యలోకంలో చూపిన త్రివిక్రమ పద్ధతికి ఆదేవుని కాలిగోటికి తగులుకొని ఊర్ధ్వాండం విట్టింది. దాని రంధ్రంలోంచి లోపలికివచ్చే బాహ్యజలధార శ్రీహరి పాదస్పర్శతో వచ్చి సమస్తలోకాలను పాపపంక ప్రక్షాళనచేసి పునీతములను చేస్తుంది. భగవంతుని పాదాలకు తగిలి వచ్చింది కనక ఆ వరద భగవత్పాది అనే పేరుతో ప్రసిద్ధమైంది.

ఆ నది చాలకాలం స్వర్గంలో ఉంటూవచ్చింది. శ్రీహరి అనుగ్రహంవల్ల ధ్రువపదంలో విరాజిల్లే ధ్రువుడు ఆ నదిలో స్నానం చేస్తూ ఉంటాడు.

ధ్రువమండలానికి క్రిందనున్న సప్తర్షులు ఆ ఆకాశ గంగను శిరస్సున ధరిస్తూ ఆ గంగాజల స్నానమే తమ తపస్సుకి పరమ ఫలం అని భక్తి తత్పరులై శ్రీహరి ధ్యాననిమగ్నులౌతూఉంటారు.

తరువాత ఆ నది దేవమార్గంలో దిగివచ్చి చంద్రమండలాన్ని ప్రవేశించి మేరు శిఖరం మీద ఉన్న బ్రహ్మపురం చొచ్చి, అక్కడ నాలుగు పాయలుగా ప్రవహించింది. తరువాత లవణ సముద్రం వరకూ వెళ్లి అందులో కలిసింది.

ఆ నదిపేరు సీత అని తరువాత వచ్చిన పేరు. దానిని చూసినవారు, దానిలో మునిగినవారు పరమ పావనులౌతారు.

బ్రహ్మపురంలో తూర్పు ద్వారంలోంచి వచ్చిన ప్రవాహం గంధమాదన పర్వతానికి చేరుకుని భద్రాశ్వ వర్షంలోంచి ప్రవహించి లవణ సముద్రగామిని అయింది.

పశ్చిమ ద్వారంలోంచి వచ్చిన నదికి చక్షువని పేరు. అది మాల్యవత్పర్వతంమీంచి కేతుమాల వర్షాన్ని చేరి పశ్చిమ లవణ సముద్రంలో కలుస్తూ ఉంటుంది.

ఉత్తర ద్వారంలోంచి వచ్చిన పాయకి భద్ర అని పేరు. అది కుముద నీల శ్వేత పర్వతాల లోంచి కిందికి దిగి, శృంగనగరం ప్రక్కనించి వెళ్లి మానససరోవరానికి ఉత్తరంగా ఉండే కురుభూములమీంచి ప్రవహించి ఉత్తర లవణ సముద్రాన్ని చేరుకున్నది.

దక్షిణ ద్వారంలోంచి ప్రవహించిన నది అలకనంద అనే పేరుతో అసమ్యములైన కొండలమీంచి దిగివచ్చి హేమకూట హిమకూటాలను దాటి మహావేగంతో కర్మభూమి అయిన భారతవర్షం చేరుకుని దక్షిణ లవణ సముద్రగామిని అయింది.

మేరువు మొదలైన మహాపర్వతాలలో పుట్టిన తీర్థాలు వేలమీదుగా ఉన్నాయి. అవి పరమ పావనములైన జీవనములతో ప్రవహిస్తూఉంటాయి.

జంబూ ద్వీపంలో భారత వర్షం కర్మభూమి, అని సుప్రసిద్ధమయింది.

స్వర్గంలో ఉండవలసినంతకాలం ఉండి భూమికివచ్చి ఆయా వర్షాలలో ఉండే వారందరూ పుణ్యఫలం అవిచ్ఛిన్నంగా అనుభవిస్తూఉంటారు.

ఈ వర్షములన్నీ భూలోక స్వర్గమని పేరు పొందాయి. వాటిలో నివసించేవారు చిరకాలం జీవిస్తారు. గజబలులు, దేవతా సమానులు వజ్రదేహులు, నిర్భరానందంతో, అప్రమత్తులై, బుద్ధిమంతులై, పుణ్యులై ఉంటారు. త్రేతాయుగంలో అనుభవించే సుఖాలన్నీ అనుభవిస్తూ ఉంటారు. మోక్షం కూడా లక్ష్యపెట్టక కామోపభోగాలతో కాలం వెళ్లిస్తూ ఉంటారు.

దేవతలు కూడా యీ వర్షాలలో కుల పర్వతాలపై పేరకుల నేరుకుంటూ రమ్యములైన సరోవరాలలో, దర్పణములైన చెట్లనీడలలో, చిక్కని, చక్కని పూపొదలలో అనురాగలైన తమ కాంతలతో కూడి ఆనందంతో, విలాస విహారాలతో ఇష్టభోగా లనుభవిస్తూ కాలం వెళ్లిస్తూ ఉంటారు.

సర్వేశ్వరుడు హరిలోక క్షేమం కలిగించే కౌతుకతతో ఆయా వర్షములలో అవతరిస్తూ ఉంటాడు. ఆయా వర్షాలలో ఉండేవారికి విజ్ఞాన బోధ చేస్తూ, తన భక్తులచే చేయిస్తూ ఉంటాడు.

ఇలావృతవర్షానికి ప్రభువు శివుడు. శివుడు అంబికతో కలిసి తోటలలో విహరిస్తూ ఉంటాడు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన మగవాళ్ళు ఆడవాళ్లై పోతారు. అంబిక శాపం పెట్టింది అలాగా.

ఆ తోటలో పార్వతి ప్రతిదినమూ బుద్ధిమంతులైన చెలికత్తెలతోకూడ పరమశివుణ్ణి పరమ భక్తితో ఆరాధిస్తూ ఆనందింప చేస్తూ ఉంటుంది.

ఇలావృత వర్ష వాసులైన జనులు శివారాధన కోసం శివమంత్రం జపిస్తూ ఇష్ట కామ్య సిద్ధి పొందుతూ ఉంటారు. వారందరూ శివభక్తిపరాయణులై ప్రమథగణాలకు సాటి వచ్చేవారౌతారు. వారికి శివుడే పరమదైవం—వారి విశ్వాసం అలాటిది.

భద్రాశ్వ వర్షాన్ని పాలించేవాడు పేరు భద్రశ్రవుడు. ఆ రాజు ధైర్యానికి మేరువు, గాంభీర్యానికి సింధువు. సముద్రాంతపర్యంతమూ భద్రశ్రవుని శాసనం అప్రతిహతంగా వెళ్లుబడి అవుతూ ఉంటుంది.

భద్రాశ్వుని ఇష్టదైవం హయగ్రీవుడు. కనక ప్రజలందరూ హయగ్రీవ స్తోత్ర జప తపాలన్నీ హయగ్రీవాది దైవతంగా భక్తియుక్తులై చేస్తూ రాజుకీ, దైవానికీ కూడా అనుగ్రహపాత్రులై ఇష్టకామ్యార్థసిద్ధిని పొందుతూ ఉంటారు.

జపించే మంత్రం, జరిపే తంత్రం అంతా హయగ్రీవుని పరంగాచేసి ఆ ప్రజలు తరించారు పూర్వులు. మొత్తం మీద భద్రాశ్వవర్షీయులకు నేటికీ ఇష్టదైవం హయగ్రీవుడే.

హరివర్షంలో నివసించే వారికి ఇష్టదైవం నరసింహస్వామి. ఉత్తమ జీవనులైన దైత్య దానవులు ప్రహ్లాదాది వృద్ధులతోకూడి పావన నదీజలాలలో స్నానంచేసి, పట్టువస్త్రాలుధరించి పరమ భక్తిభావంతో నరసింహస్వామిని పూజిస్తూ ఉంటారు.

నరసింహప్రీతిగా మంత్రతంత్రాలు, జపం, స్తోత్రం చేస్తూ ధ్యానయోగులై, ఆ స్వామిని ఆరాధిస్తూ ఐహికాముష్మికాలను సాధించుకుంటూ ఉంటారు.

కేతుమాల వర్షంలో భగవానుడు హరి శ్రీదేవికి ఆనందంగా కామదేవుడనే పేరుతో అవతరించాడు. ఆ మహానుభావుని అస్త్ర తేజోమహిమవల్ల ప్రజాపతి పుత్రికలైన రాత్ర్యధి దేవతల గర్భాలు సంవత్సరం ముగియగానే నిస్సారములై జారిపోతాయి.

ఆ దేవుడు తన సుందర రూప విభ్రమ విలాసాలతో, మందహాసాలతో, శ్రీదేవిని ఆనందింప చేస్తూ విహరిస్తూ ఉంటాడు. భగవంతుని మాయా రూపిణి శ్రీదేవి ప్రజాపతి పుత్రికను రాత్రులను చేటికలుగా, పుత్రులైన పగళ్లను పరిచారకులుగా చేసుకుని స్తోత్ర పఠనాలు చేస్తూ, కామదేవుణ్ణి ఆరాధిస్తూ ఉంటుంది.

రమ్యకవర్షానికి అధిదేవత మత్స్యావతారుడైన శ్రీహరి. పరిపాలకుడు మనువు. మనువు నిత్యమూ భక్తియుక్తుడై పుత్ర పౌత్ర మంత్రి పురోహిత ప్రధానులతోకూడి మత్స్యావతారుడైన సర్వేశ్వరుణ్ణి షోడశోపచార విధానాలతో పూజిస్తూ ఉంటాడు.

ప్రజలందరూ ఆదేవిధంగా మత్స్యరూపుడైన హరిని స్తోత్రం చేస్తూ, మంత్ర తంత్ర జప హోమానుష్ఠానాలతో ఆరాధిస్తూ ఐహికాముష్మిక ఫలం అవలీలగా పొందుతూ ఉంటారు.

హిరణ్మయ వర్షానికి అధిదేవత కూర్మావతారుడైన హరి. ఆ వర్షానికి అధిపతి అర్యముడు.

అర్యముడు స్వజనముతోకూడ కూర్మావతారుణ్ణి కొలిచి ఇష్టసిద్ధి పొందుతూ ఉంటాడు.

ఉత్తర కురుభూములకు అధిదేవత వరాహరూపుడైన విష్ణువు. ఆ దేశాధిపతి, ప్రజలు వరాహావతారుణ్ణి పరమభక్తితో సేవిస్తూ ఉంటారు.

కింపురుష వర్షానికి అధిదేవత శ్రీరామచంద్రుడు. ఆంజనేయుడు సీతాలక్ష్మణ సమేతుడై వెలసిన శ్రీరామచంద్రుణ్ణి కింపురుషులతో కలిసి సేవిస్తూ ఉంటాడు.

భారత వర్షానికి అధిదేవత నారాయణుడై అవతరించి బదరికాశ్రమంలో ఉంటున్న శ్రీహరి.

నారదాది మహామునులు వచ్చి బదరికాశ్రమంలో ఉంటూన్న నారాయణున్ని, స్తోత్రపాఠాలతో ఉపాసిస్తూ ఉంటారు. ఆయనవల్ల సాంఖ్యయోగం ఉపదేశం పొంది ఆరాధిస్తూ ఉంటారు.

భారతవర్షంలో ఉండేవారికి నారాయణుడే అధిదైవం. వారు నారాయణుణ్ణి మంత్రతంత్రాలతో సంప్రీతుణ్ణి చేసి హరి అనుగ్రహానికి పాత్రులై భుక్తికి కొదువలేక ముక్తిని పొందుతూ ఉంటారు.

భారత వర్షం అన్నిటికన్నా మిన్న. దానిలో పవిత్రములైన కొండలు, భువన పావనములైన నదులు చాలా ఉన్నాయి. వాటిని వరసగా చెప్తాన్నాను విను.

భారతవర్షంలో ఉన్న పుణ్య శైలాలు

మలయ పర్వతం, మంగళ ప్రస్థం, మైనాకం, త్రికూటం, బుషభపర్వతం, కూటకం, గొల్లము, సహ్య పర్వతం, వేదగిరి, బుష్యమూకం, శ్రీశైలం, వేంకటాచలం, మహేంద్రగిరి, వారిధరం, వింధ్యపర్వతం, శుక్తిమత్పర్వతం, బుక్షగిరి, పారియాత్రం, ద్రోణపర్వతం, చిత్రకూట పర్వతం, గోవర్ధనగిరి దైవతకాద్రి, కుకుంభగిరి, నీలగిరి, కాకముఖం, ఇంద్రకీలాద్రి, రామగిరి అనేవి ప్రముఖములూ దర్శనీయములూ అయిన కొండలు —

ఈ పర్వతాలలో పుట్టిన మహానదులు చెప్తాన్ను విను.

పుణ్యశైలాల పుత్రికలైన నదులు

చంద్రవట, తామ్రపర్ణి, సవటోద, కృతమాల, వైహాయసి, కావేరి, వేణి, పయస్విని, పయోద, శర్కరావర్త, తుంగభద్ర, కృష్ణవేణి, భీమరథి, గోదావరి, నిర్వింధ్య, పయోష్ణి, తాపి, రేవ, శిలానది, సురనది, చర్మణ్వతి, వేదస్మృతి, బుషికుల్య, త్రిసమ, మందాకిని యమున, సరస్వతి, దృషద్వతి, గోమతి, సరయువు, భోగవతి, శతద్రువు, చంద్రభాగ, సుషమ, మరుద్వృధ, వితస్త, ఆసిక్ని, విశ్వ — అనేవి ఆ పుణ్య పర్వతాలలో పుట్టిన మహానదులు.

సింధు శోణము అనేవి నదములు.

భారత వర్షంలో ఈ మహాప్రవాహాలు ప్రవహిస్తూ ఉంటాయి. ఈ పుణ్యనదీ నదాలలో మునిగి వచ్చేవారు ముక్తులౌతారు.

భారతవర్షంలోని జనులు శుక్ల, లోహిత, కృష్ణరూపములైన త్రివిధకర్మలు చేసిక్రమంగా దేవ మనుష్య నరకములనే మూడు గతులు పొందుతారు.

రాగద్వేషాలు లేనివాడు, అనాఙ్మానుగోచరుడు, అనాథారుడు అయిన శ్రీహరిని స్థిరంగా మనఃపీఠాన నిల్పుకొని భక్తియోగంతో ఆరాధించే మహానుభావులు అవిద్యను జయించి భాగవతోత్తములు పొందే ఉత్తమగతికి వెళ్తారు. కనక భారతవర్షం అన్నింటా ఉత్తమం అని పెద్దలు స్తుతిస్తారు.

(సశేషం)



దొంగలనుండి అడవిమృగాలనుండి మిమ్ము మీరు కాపాడు కొనండి. విందులకు, ప్రయాణాలకు, డ్రామాలకు, ఉపయోగకారి. ఆటోమాటిక్ ఆరు తోటాలు. తేలికబరువు, కండ్లు మిరుమిట్లు కొలిపే రవ్వలు, ఆపాయము నుండి మిమ్ము కాపాడును.

నం. 777 888 999
వెల రు. 8/- రు. 10/- రు 15/-
25 తోటాలు ఉచితం — అదనంగా 100 తోటాలు రు. 5/— తోలుకేసు రు. 6/—
లైసెన్సు అవసరంలేదు. పోస్టేజి రు. 2/—

ASHIAN WATCH HOUSE
Bombay-26.

జమ్మివారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



క్రమం తప్పకుండ నెలసరి మకాములు.

మా కాతాదారుల సౌకర్యార్థం మా డాక్టరు దిగువహోట్ల ఆయా నిర్ణీత తేదీలలో ప్రతినెలా సంప్రదింపులకు లభించును.

స్థలము	తేదీ	వేళ	అడ్రసు
నెల్లూరు	6	ఉ. 9గం. 12	అజంతా హోటల్, ట్రంక్ రోడ్డు
సికింద్రాబాద్	8	డిటో	టాజుమహల్‌హోటల్, సరోజినీదేవిరోడ్డు
		మ. 3 గం. 5	
హైదరాబాదు	9	ఉ. 9 గం. 12	న్యూ టాజుమహల్ హోటల్ (లాడ్జింగు
	26	మ. 3 గం. 5	సెక్షన్) పాత ఇండియా కాఫీహవుస్, రెసిడెన్సి రోడ్డు.
తెనాలి	12	ఉ 9 గం. 11	కన్యకాపరమేశ్వరీ సత్రం
చీరాల	13	మ. 3 గం. 6	రాజమహల్ లాడ్జి, రైల్వేస్టేషన్ వద్ద.
గుంటూరు	14	ఉ 9 గం. 12	మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
గుడివాడ	15	ఉ 9 గం. 11	ప్రభాత్ మెడికల్ స్టోర్సు.
మచిలీపట్టణం	16	ఉ 9 గం. 12	ఆనంద ఫార్మసీ, మెయిన్ రోడ్డు
భీమవరం	18	మ. 1 గం. 3	ప్రసాద్ సన్స్ అండ్ కంపెనీ, కెమిస్ట్సు.
రాజమండ్రి	19	ఉ 9 గం. 12	ఈశ్వరదాస్ అండ్ కంపెనీ,జాండు కంపెనీ ఏజెంట్లు, 3—101 ఇన్నీస్‌పేట
కాకినాడ	20	ఉ 9 గం. 11	వి.ఎల్.మూర్తి అండ్ సన్,మార్కెట్‌రోడ్
విశాఖపట్టణం	21	డిటో	శాంతిభవన్, లాడ్జింగ్‌హౌస్,మెయిన్‌రోడ్
మదనపల్లి	28	డిటో	హయగ్రీవా షాప్
చిత్తూరు	30	డిటో	ఓరియంటల్ లాడ్జి, హైరోడ్.
తిరుపతి	30	మ. 3 గం. 5	డాక్టర్ ఆర్.గోపీనాథ్, 333 నేతాజీరోడ్

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్,
మద్రాసు - 4.

బ్రాంచిలు:
17/283 హిందీ వీధి, గాంధినగర్, బకింగుహాంపేట పి. ఒ. విజయవాడ — 2. | ఓరుగంటి వారి వీధి, విజయనగరం సిటీ.

కుటికురా టాల్కం పౌడరు శరీర మంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

దేహమంతా, రోజంతా తాజాదనము పొందుటకు పట్టువలె మెత్తనిది, మృదువైనది, సౌమ్యమైన ఔషధములు చేర్పబడినది మరియు తేలికైన సువాసనగల దగు కుటికురా టాల్కం పౌడరు రాసుకోండి.



కుటికురా
సౌమ్యమైన ఔషధములుగల
టాల్కం పౌడరు

పాట్టర్ డ్రగ్ & కెమికల్ కార్పొరేషన్ యు.ఎస్.ఏ. వారి అసలైన ఫార్ములాకు తగినట్లు
భారతదేశములో తయారు చేసి పంపకము చేయువారు ముల్లర్ & ఫిప్స్ (ఇండియా) ప్రైవేట్ లి.,

NATIONAL

ఇండియా గవర్నమెంటు
ఆహార,వ్యవసాయ మంత్రిత్వశాఖ
(ఆహారశాఖ)
టెండరు నోటీసు నెం. సి. 37/3/60
(ఏపిఒ)

లక్నో సైడింగు మిలిటరీ (గెయిన్‌షిప్) ఎస్. ఒ. ఆర్. కు (నమ్యస్థానానికి ప్యాసు పద్ధతి విధా) దిగుమతి విసర్జించిన ప్రకారం ఆయా ఏ. ఎస్. సి. స్పెసిఫికేషనులకు అనుగుణంగా పప్పులు, ధాన్యములు సప్లయిచేసే నిమిత్తం టెండర్లు ఇండియా ప్రెసిడెంటు తరఫున చీఫ్ డైరెక్టర్ ఆఫ్ పర్చేజ్, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ (ఆహారశాఖ) క్రిషిభవన్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ రోడ్డు, న్యూఢిల్లీ వారిచే కోరబడుచున్నవి.

మెట్రిక్కు టన్నులు
డాల్‌చానా : — 747
డాల్ అర్హర్ — 427
డాల్ మూంగు — 327
డాల్ ఉర్ద్ — 326
హోల్‌మూంగు — 115
హోల్ ఉర్ద్ — 107
డాల్ మసూర్ — 53
హోల్‌మసూర్ — 63
గ్రాం హోల్ — 711
బార్లీ — 1220

టెండర్లు ఆయనకు 16—12—60 సా. 3 గం. లోగా చేరులాగున టెండరు ఫారములలో పంపవలెను. టెండరు ఫారముల ఖరీదు క్రింద టెండరు నోటీసు నెంబరు, పంపేవారి పూర్తి పేరు, పోస్టలు అడ్రసు తెలుపుతూ, సెట్టు 1కి రు. 10 (వాపసు చేయబడదు) నగదుగాగానీ, మణి యార్డరుద్వారాగానీ చెల్లించి, (చెక్కులు అంగీకరించబడవు) ఆయన ఆఫీసునుండి టెండరు ఫారములు పొందవచ్చును. టెండర్లు ఒకరివి మరియొకరు మార్చుకొనకూడదు. ఆహార శాఖలో రిజిస్టరు చేసుకున్న సప్లయిదారులు, కొత్తవారూ టెండర్లు పెట్టుకొనవచ్చును. కొత్తవారు కాంట్రాక్టు విలువలో 10 శాతం సొమ్ము సెక్యూరిటీగా డిపాజిటు చేయవలెను. దాల్సు, ధాన్యములలో ఒక్కొక్క రకానికి పూర్తి మొత్తమునకుగానీ, కొంత భాగమునకుగానీ, టెండరు దారులు టెండర్లు పంపుకొన వచ్చును. ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖలో (ఆహారశాఖ) అప్రూవుడు కాంట్రాక్టర్ల జాబితాలో మునుపరకేలేని దరఖాస్తుదారులు టెండరు ఫారములు అడిగేప్పుడు తమ బ్యాంకర్ల పేర్లుకూడా తెలుపవలెను. లేనియెడల టెండరు ఫారములు సప్లయి చేయబడవు.
డి. ఎ —548 (6) 60.

LEARN RADIO ENGINEERING BY POST
20 సం.ల అనుభవమున్న దక్షిణ ఇండియాలోని సుప్రసిద్ధ సంస్థచే మంచి ప్రాక్టికల్ ట్రెయినింగుతో సమర్థమైన పోస్టల్ కోర్సు ఇవ్వబడును.
వి. ఎస్. రాజగోపాలన్
టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్
స్మిత్‌లేన్, మౌంట్ రోడ్డు, మద్రాసు2

సుప్రసిద్ధ ఆయుర్వేద ఔషధములు 250 లభించును
మహాపాడ, బొళ్ళి
జి.వి.రెడ్డి&కో
గోపాలపురం, తూ.గో.జిల్లా.
సమస్త వ్యాధులకు ప్రత్యేక చికిత్స
కేటలాగు,సలహా ఉచితం.

నాకాన్!
...సుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడుచున్నారంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగా 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి, పరవహింపు క్రియాంశ మూలికలతో తయారైన ఆయుర్వేదఔషధం. ఎంత మొండివ్యాధికైనను లక్షణమే బాధ నివారించి జేయుటయేగాక కొంత కాలము సేవించిన తిరిగి రానివ్వదు.
8 ఔ సీసా రు 3—75 పోస్టేజి ప్రత్యేకము
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ—2.



డిస్ట్రిబ్యూటర్లు :
ఆంధ్రప్రదేశ్‌కు షా ప్రతాప్‌మల్ అమోలక్‌చంద్ కంపెనీ, విజయవాడ.
మద్రాసుకు. కె ఆర్. అండ్ కంపెనీ, మద్రాస్.

రేడియో

సోమవారం, డిశంబరు 5
శక. 1882 మార్గశిర 14

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, 6—40 భక్తి రంజని, 7—00 తె. వా., 7—15 పన్నాలాల్‌ఘోష్, బాన్సురీ, 7—45 సంగీత శిక్షణ 8—00 ఆం.వా., 8—15 హిం.వా., 8—30 హిందూస్థానీ సంగీతశిక్షణ, రాగ్‌కామోద్, మధ్యాహ్నం: 12—30కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1—00 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి, 1—45 విరామ సంగీతం, 1—50 తె. వా., 2—00 బడేగులాం అలీఖా : ఠుమ్రీ., 2—10 ఉ. వా., 2—20 మాధ్యమిక్ పాఠశాలలకు, (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 హిందీలో కదంబ కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 ఘజలే, 7—30 విజయవాడవలే., 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 పన్నాలాల్ ఘోష్ : బాన్సురీ, 9—45 రసమయి, (విజయవాడనుండి రిలే), 10—00 విజయవాడ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం : 6—30 హైదరాబాద్ ఏ వలె, మధ్యాహ్నం : 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వేణువు : నిలయ విద్వాంసుడు, 2—20 ఎం. ఎస్. సుబ్రహ్మణ్యం, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రము : 6—00 హైదరాబాద్ ఏ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా 9—15 ఎంకిపాటలు, ఎం. బాలమురళీకృష్ణ, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—40 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ ఎ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 కె. శ్రీనివాసులు : వీణ, 1—50 తె. వా., 3—30 శ్రోతలు కోరిన పాటలు, 4—15 వాతావరణ సూచన, సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 మంగళంపల్లి బాలమురళీకృష్ణ, టి. కేశవులు : వయొలిన్ యెల్లా సోమన్న : మృదంగం, అన్నవరపు గోపాలం ఘటం, 9—00 ఆం. వా., 9—15 కె. శ్రీనివాసులు: వీణ, 9—30 లలిత సంగీతం: ఆర్. కనకవల్లి, 9—45 రసమయి: సాహిత్య కార్యక్రమం, 10—00 భక్తిరంజని : త్యాగరాజ దివ్యనామ కీర్తనలు, ఎం. బాలమురళీకృష్ణ బృందం. 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం : 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 చిత్తూర్ సుబ్బులక్ష్మి, 8—0 మధురగీతం, మధ్యాహ్నం : 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—40 వాతావరణ సూచన, సాయంత్రము : 5—30 వి. స్వర్ణం : వీణ, 7—15 త. వా., 7—50 వాద్యసంగీతం, 8—00 శ్రీరంగం ఆర్. రంగనాథన్, 8—30 ఎం. కల్పకం, 9—00 కదంబం, 9—15 తిరుచ్చివలె, 9—30 వి. సేతురామయ్య : వయొలిన్, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం : 6—55 మద్రాసు ఎ వలె, 7—00 తె. వా, 7—15వాద్యగోష్టి, 7—30 మద్రాసు ఎ వలె, 8—00ఆం.వా., మధ్యాహ్నం: 12—30 మద్రాసు ఎ వలె, 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాసు ఎ వలె, సాయంత్రం : 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, (అంగ్లము), 6—00 అం. వా., 6—05 మద్రాసు ఎ వలె, 6—35 ఏ. రావు ద్యర్, 7—00 తె. వా., 7—15 జ్ఞానం సంతానం, : పాపనాశం శివన్ పాటలు, 7—50 శ్రోతల పరిచయము. 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 మద్రాసు ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 తత్త్వబోధ నాటిక, రచన జి. ఎస్. సంకరం, పాల్గొనువారు : ఎం. సావిత్రి, కె. ఉమాశంకరరావు, వి. సుబ్రహ్మణ్యం, ఎ. రామనాథశాస్త్రి, నిర్వహణ : ఉమ., 9—30 రేడియో నాటక గీతాలు, 9—45 రసమయి సాహిత్య కార్యక్రమము: (విజయవాడనుండి రిలే), 10—00 భక్తి రంజని : (విజయవాడ నుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

అఖిలభారత యువజన కాంగ్రెసు

డిసెంబర్ 23 న జయపూర్‌లో సమావేశం

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 2:— జయపూర్‌లో డిసెంబరు 23 వ తేదీన అఖిలభారత యువజన కాంగ్రెసు సమావేశం జరుగుతుంది. దేశం నలుమూలలనుండి 3,500 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ సాదిక్ అలీ తదితరులు ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

తృతీయ ప్రణాళిక అమలు జరపడంలో యువజనుల పాత్ర, దేశ సమైక్యతను, జాతీయ భావాన్ని పెంపొందించుటలో యువజనులు చేయవలసిన కృషి, సోషలిస్టు సమాజ నిర్మాణానికి జరిగే కృషిలో యువజనులు నిర్వహించవలసిన పాత్ర గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.



భద్రాద్రిరామాలయసముద్ధరణ ఆంధ్రప్రభ నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలు దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

శ్రీ ఎ. బాలకృష్ణారావు, భద్రాచలం రోడ్డు	10—00
శ్రీ ఎస్. శ్రీరామమూర్తి, భీమవరం	7—81
శ్రీ ఎం. రామచంద్రారెడ్డి, నాగరివదుగు	6—00
శ్రీమతి ఆలూరి నాగరత్నమ్మ, ఒంగోలు	5—00
శ్రీ తుమ్మల లరుణ శ్రీ, తెనాలి	5—00
శ్రీ కోదండరావు చేనేత వస్త్రాలయం, మంగళగిరి	5—00
శ్రీ చెరమలశెట్టి రామచంద్రరావు, కొత్తమూరవరం	5—00
శ్రీ టి. సి. పాండురంగం, హైదరాబాద్	5—00
శ్రీ తణుకు బుల్లి వెంకన్న, రామచంద్రపురం	5—00
శ్రీ యస్. కె. శర్మ, బొబ్బిలి	5—00
శ్రీమతి చేకూరి సత్యవతమ్మ, ఆచంట	5—00
శ్రీ రాయుడు గంగరాజు, పందలపాక	5—00
శ్రీ కన్నెగండి పుల్లయ్య, విజయవాడ	5—00
శ్రీ మద్దిరెడ్డి దుర్గారావు, విజయవాడ	5—00

రూ. 2—00 లు విరాళ మిచ్చినవారు :— కాశీబుగ్గ తెలుగుపాటశాల హిందూ ఉపాధ్యాయులు ఐ. వి. కృష్ణారావు, యరసింగు చినరామయ్య, సత్యరాజు సుబ్బరాజు, మాజేటి సాంబయ్య గార్లు.

రూ. 1—00 లు విరాళ మిచ్చినవారు :— శ్రీ కె. పట్టాభి సీతారామయ్య, గేదెల నరసింహులు, గేదెల మల్లేశం, నిమ్మల శ్రీరామమూర్తి, బైరెడ్డి వెంకటయ్య, అల్ల పిచ్చయ్య, సూరి, జి. అన్నపూర్ణమ్మ గార్లు.

మునవర్తి రామారావు	1—02
నెలకుర్తి పుల్లయ్య	1—50
గుర్రం నాగయ్య	0—50
వేమూరి వెంకటామయ్య	0—50
రావెళ్ళ మహాలక్ష్మి	0—50
దంత అప్పలస్వామి	0—50
బేతా సూర్యనారాయణ	0—50
పిల్లా బుల్లెయ్య	0—50
యరసింగు పెదరామయ్య	0—50
కాలారి ముసలయ్య	0—50
కుక్కల నరసింహమూర్తి	0—50
రావెళ్ళ నాగయ్య	0—50
ధర్మడబ్బీద్వారా వసూలైనది	4—50
మైనంపూడి శివఆంజనేయులు	2—50
శ్రీమతి మైనంపూడి నాగేంద్రమ్మ	2—50
నిన్నటివరకు వసూలైన మొత్తం :	1,27,025—92
వెరశి :	1,27,139—75

ఆంధ్రప్రభ భద్రాద్రి రామాలయ సముద్ధరణ నిధి విరాళముల వివరాలు సోమవారం ప్రభలో వెలువడవు, తిరిగి మంగళవారం ప్రకటించబడును. —ఎడిటర్.

చంద్రభానుగుప్తా ఆదర్శం

లక్నో, డిసెంబరు 2 :— ఉత్తర ప్రదేశ్ శాసనసభ పక్ష నాయకుడుగా ఎన్నికైన శ్రీ చంద్రభానుగుప్తా ముఖ్యమంత్రి హోదాలో లక్నోలోని అధికారభవనంలోనికి మారడానికి బదులు తన స్వగృహంలోనే ఉండిపోతారట.

ఈ విషయాన్ని గూర్చి పత్రికా విలేఖరులతో ఆయన ఇలా అన్నారు: "పూర్వం మంత్రిగా ఉన్నప్పుడుకూడ నేను స్వగృహంలోనే ఉండేవాడిని. ఆసంప్రదాయాన్ని ఇప్పుడు మాత్రం ఎందుకు మార్చుకోవాలి?"

ప్రధాని నెహ్రూ, పండిట్ పంత్ మొదలైన పెద్ద లెవరైనా అతిథులుగా వస్తే వారు ఎక్కడ ఉంటారని ప్రశ్నించగా శ్రీ గుప్తా ఇలా అన్నారు: "ఒక బికారిని ముఖ్యమంత్రిగా చేశారు కనుక, అతనితోపాటే వారుకూడ ఉండాలి."

రాష్ట్ర ఖనిజ సంపత్తి వివరాల అన్వేషణ

తృతీయ ప్రణాళికా కాలంలో పెద్ద పెట్టున జరగగలదని శ్రీ రంగారెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 2— తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలోని ఖనిజ సంపత్తి వివరాలను గూర్చి ఎక్కువగా అన్వేషణ జరుగుతుందని ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి హైదరాబాద్ రేడియో స్టేషన్‌లో ప్రసంగిస్తూ నిన్న రాత్రి ప్రకటించారు.

బంగారపు గనులు, వజ్రాల గనులు ఇనుము తదితర ఖనిజాలు ఏ ఏ ప్రాంతములందున్నాయో తెలుసుకోవడానికి ఒక పథకాన్ని ప్రభుత్వం తయారుచేసిం దన్నారు.

ఖమ్మం దగ్గర ఒక కొత్త బరైటీస్ ప్రాంతాన్ని కనిపెట్టారనీ, తవ్వకం అప్పుడే అక్కడ ప్రారంభించారనీ శ్రీ రంగారెడ్డి తెలియజేశారు.

కడపలో దొరికే బరైటీస్‌లో అయిదవవంతు మాత్రం మంచి రకానికి చెందినదనీ, అక్కడ 'కస్టం మిల్లు'ను స్థాపించవలసిన అవసరం ఎంతైనా కలదనీ శ్రీ రంగారెడ్డిగారు సూచించారు. లేనిచో మేలు రకానికి చెందని బరైటీస్ నిలవ ఎక్కువయిపోతుం దన్నారు.

"కస్టం" మిల్లును నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్‌లో అనుకూలపరిస్థితి కలదనీ, శ్రీకాకుళం జిల్లాలో ఆదర్శప్రాయ సౌకర్యా లున్నాయనీ, ఈ విషయంలో కేంద్రం ఆంధ్రప్రదేశ్‌ను విస్మరించిందని భావిస్తున్నాననీ శ్రీ రంగారెడ్డి తెలియచేశారు.

ప్రఖ్యాత భూగర్భ శాస్త్రజ్ఞుడైన డాక్టర్ ఎం. ఎస్. కృష్ణన్ అధ్యక్షతను కేంద్రప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని నియమించిందనీ, ఆ యా ప్రాంత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని "కస్టం మిల్లు" దేశంలో ఎక్కడ నెలకొల్పాలనే విషయాన్ని గూర్చి ఈ సంఘం పరిశీలిస్తున్నదని శ్రీ రంగారెడ్డిగారు ఈ సందర్భంలో చెప్పారు.

1956 లో పారిశ్రామికవిధానానికి సంబంధించిన తీర్మానాన్ని ప్రకటించడంతో ఇనుము, మాంగనీస్, బంగారం, వజ్రాలు, సున్నం మొదలైన ఖనిజాలు రాష్ట్ర అధికారం క్రిందికి వచ్చాయనీ, అవసరాన్నిబట్టి ప్రయివేటు వ్యక్తులు కూడా ఈ రంగంలో పాల్గొనవచ్చుననీ శ్రీ రంగారెడ్డి వివరించారు.

రాష్ట్రంలోని బొగ్గుగనులను గూర్చి మంత్రి ప్రస్తావించారు. ఈ పరిశ్రమలో రోజుకు 17 వేలకు పైగా పనిచేస్తున్నారని చెప్పారు. బొగ్గు, సున్నం, సిమెంటు, పరిశ్రమలను గూర్చి శ్రీ రంగారెడ్డి తమ ప్రసంగంలో వివరించారు.

కోయంబత్తూరు దొంగనోట్ల కేసు

మరికొందరి సాక్ష్యం

మద్రాసు, డిశంబరు 2:— బొంబాయిలోని జి. శాంతిలాల్ రవాణాల కంపెనీకి చెందిన శ్రీ డి. కె. సర్వే కోయంబత్తూరు దొంగనోట్ల కేసు విచారణలో నిన్న సాక్ష్యం చెపుతూ 1959 జనవరి 23 న ఆరు కాగితాల కట్టలను తన కంపెనీ లారీలో బెంగుళూరుకు పంపించారనీ, బెంగుళూరు నుంచి కంపెనీ ఏజెంటు వాటిని ఎర్నాకులం ఇంకో లారీ సర్వీస్‌తో మాట్లాడి పంపాడనీ కోర్టులో చెప్పారు.

మద్రాసు ఈస్టు ఏషియాటిక్ కంపెనీలో పనిచేసే టెక్నీషియన్ శ్రీ లారెన్సు డి. కోర్టులో సాక్ష్యం చెపుతూ తిరుచెంగోడ్‌లో పుల్లికార్ మిల్లులవద్ద ఒక బంగాళాలో యంత్రాన్ని స్థాపించే పనిని తాను పూర్తిచేశా నన్నారు. యంత్రం పక్కన ఉన్న "పేపర్ కట్టింగ్" మెషిన్‌ను తాను స్థాపించలేదని క్రాస్ పరీక్షలో చెప్పారు. తిరుచెంగోడ్‌కు వెళ్ళిన రోజునే తాను "ప్రింటింగ్ ప్రెస్" నెలకొల్పాలని పోలీసులకు చెప్పలేదన్నారు.

పుల్లికార్ మిల్లుల అతిథి గృహంలో పనిచేసిన ఒక వంటమనిషి, ఒక పిల్లవాడు సాక్ష్యంచెప్పారు. పోలీసులు వచ్చి విచారణ జరిపిన పిమ్మట ఇద్దరూ అక్కడ పనిమానుకున్నామని క్రాస్ పరీక్షలో చెప్పారు. పోలీసులు చేసిన విచారణలో భయపడి అక్కడ పని మానుకున్నామని కుర్రవాడు చెప్పాడు. వంటమనిషి టి. పి. కృష్ణన్‌నాయర్ కోర్టులో ఇచ్చిన సాక్ష్యంలో దొంగనోట్లు ముద్రిస్తున్నారని మిల్లులో చెప్పుకుంటున్నారని వాచ్‌మన్ తనకు ఒకరోజున చెప్పాడనీ, ఈ వార్తను వెంటనే పెరియసామికి తెలియజేశాననీ చెప్పాడు. అంతట కోయంబత్తూరు నుంచి కృష్ణన్ వచ్చి అతిథి గృహంలో ఉన్నవారినీ, కాగితాల కట్టలను తీసుకుపోయాడన్నాడు. పొంగల్ పండుగ సమయంలో మద్రాసునుంచి ఒక మెకానిక్ వచ్చి, ప్రెస్ పూడదీసి, తంబు, పద్మనాభన్ తెచ్చిన లారీలో తీసుకువెళ్ళారన్నాడు.

తిరుచెంగోడ్ వదిలినప్పటినుండీ మద్రాసులో పోలీసు ఉద్యోగులకు గంట చేస్తున్నావా అని క్రాస్ పరీక్షలో వేసిన ప్రశ్నకు లేదని సమాధానమిచ్చాడు. అతిథిగృహంలోకి అతిథులు పొంగల్ పండుగ ముందు వచ్చారో, వెనక వచ్చారో చెప్పలేనన్నాడు.

సహకార పంచదార ఫ్యాక్టరీల ఫెడరేషన్

న్యూఢిల్లీ, డిసెంబరు 3 :— కేంద్ర సహకార మంత్రి శ్రీ యస్. కె. డే, నిన్న యిచ్చట సహకార పంచదార కర్మాగార ఫెడరేషన్‌కు ప్రారంభోత్సవం కావించారు. దేశానికి కావలసివున్న పంచదారలో నూటికి 20 వంతులు ఈ ఫెడరేషన్ ఉత్పత్తి చేస్తున్నది.

ఫెడరేషన్ కావిస్తున్న కృషిని, మంత్రి అభినందించారు. సహకార ప్రాతిపదికపై దేశంలో ఈ విధంగా నెలకొల్పబడి ప్రయత్నాలు సాగించడం యిదే తొలిసారి అని, దీనికి ప్రభుత్వం ధనరూపేణా మాత్రమేకాక అన్నివిధాల సహాయం చేయగలదని మంత్రి వాగ్దానం చేశారు.

పోలీస్ కస్టడీలో పంచాయతీసభ్యుడు

మహబూబాబాద్, డిసెంబరు 1:— ఒక దేవాలయంలోని ఒక ఇత్తడి "ఆకాశదీపం" దొంగతనం జరిగిందని చెప్పబడే ఆరోపణ సందర్భంగా వెన్నారం పంచాయతీ కమిటీసభ్యుడు ఏ. అర్జున్ ఇప్పుడు పోలీసుకస్టడీలో ఉన్నారు. ఆ "దీపం" అమ్మడానికి ప్రయత్నిస్తూ ఉండగా కొత్తగూడెంలో వీరిని అరెస్టు చేసినట్లు చెబుతున్నారు. (ఫ. ఏ.)

సి. బి. గుప్త ఎన్నికపై ప్రజాసోషలిస్టుల ఆక్షేపణ

అలహాబాదు, డిసెంబరు 3 :— ఉత్తరప్రదేశ్ శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకుడుగా శ్రీ చంద్రభానుగుప్తను ఎన్నుకోవడం పట్ల ప్రజా—సోషలిస్టుపార్టీ శాసనసభ్యులు ఆక్షేపణ తెలియజేశారు. శాసనసభ్యుడు కాని ఒక వ్యక్తిని లెజిస్లేచర్‌పార్టీ నాయకునిగా ఎన్నుకోవడం అపూర్వమని ఉత్తరప్రదేశ్ గవర్నర్‌కు వ్రాసిన లేఖలో ప్రజా—సోషలిస్టు సభ్యులు తన అభ్యంతరాలను తెలియజేశారు. ప్రధాని నెహ్రూకు కూడా వీరు తమ ఆక్షేపణలను తెలియజేశారు.

"సాంఖ్యకారికలు" ఆవిష్కరణ సభ

విజయవాడ, డిశంబరు 3 :— 'సరస్వతీ సామ్రాజ్యం' అధ్వర్యాన శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిచే రచింపబడి 'సాంఖ్యకారికలు' అనే గ్రంథం యొక్క ఆవిష్కరణ సోమవారం సాయంత్రం 5—30 గంటలకు గవర్నరుపేట దివ్యజ్ఞాన సమాజ భవనంలో జరుగు సభలో శ్రీ పింగళి లక్ష్మీకాంతం ఆవిష్కరిస్తారు. మహోపాధ్యాయ శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ ఉపన్యసిస్తారు.

మంగళగిరి వస్త్ర వ్యాపారుల సమావేశం

మంగళగిరి, నవంబరు 28:— మంగళగిరి క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం మొన్న విజయవాడ క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ వూటూరి రామచంద్రరావు సంఘ కార్యాలయ భవన ప్రారంభోత్సవం చేశారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ వనమా చంద్రశేఖరరావు, కాండ్రు ఆదిశేషుగార్లు సంఘాశయాలు వివరించారు. సభాధ్యక్షులు శ్రీ పి. వి. సుబ్బారావుగారు వ్యాపారుల యిబ్బందులు వివరించారు.

శ్రీ కాండ్రు ఆదిశేషుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

నెల్లూరు వరదలపై ఆంధ్రప్రదేశ్‌అసెంబ్లీ చర్చలకు సంబంధించిన వార్తలో శ్రీ వి. కోదండరామిరెడ్డి పేరు శ్రీ కోదండరామయ్య అని పొరపాటుగా ప్రకటించబడింది.

అనుబంధ శాసన వ్యవహారాల శాఖ

ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వానికి సిఫారసు

(మన ప్రత్యేక విలేఖరి) హైదరాబాద్, డిశెంబర్ 3:— అనుబంధశాసన నిర్మాణ వ్యవహారాల నిర్వహణకై శాసనసభా వ్యవహారాల ప్రత్యేకశాఖను ఏర్పాటుచేయవలసినదిగా, అనుబంధ శాసనాల ఆంధ్రప్రదేశ్ శాసనసభా సంఘం, సిఫారసు చేసింది.

శ్రీ ఆర్. లక్ష్మీనరసింహముదొర అధ్యక్షతను ఏర్పడిన ఈసంఘం, నిన్న తన నివేదికను శాసనసభకు అందజేసింది. ఈసంఘంలో 12 మంది సభ్యులు కలరు.

శాసనంలోని ఏదైనా ఒక నిబంధనకు ఒక సవరణ ప్రతిపాదింపబడినపుడు, ఆ సవరణను, దాన్ని ఎందుకుచేర్చవలసివచ్చినదో వివరాన్ని తెలియచేసే పత్రాన్ని శాసనసభ ఎదుట వుంచాలని, ఈ సంఘం తన నివేదికలో పేర్కొన్నది.

అనుబంధ శాసననిర్మాణ వ్యవహారాలకు చెందిన పని, ఈమధ్య విపరీతంగా పెరిగిపోతున్నదనీ, ఆయాశాఖలు వీటికి సంబంధించిన భోగట్టాను శాసనసభ ఎదుట సకాలంలో వుంచలేకపోతున్నవనీ, కమిటీ తన నివేదికలో అభిప్రాయపడింది. కనుక దీనికొక ప్రత్యేక శాఖవుండడం అవసరమని కమిటీ, సిఫారసు చేసింది.

ఈ ప్రత్యేక శాఖకు ఒక అసిస్టెంటు కార్యదర్శి, తగినంతమంది ఉద్యోగులు వుండాలని, అలా అయితే అనుబంధ శాసనానికి చెందిన నియమాలను ఎప్పటికప్పుడు జాగు చేయకుండా, సకాలంలో శాసనసభ ఎదుట వుండడానికివీలుకలుగుతుందని కమిటీ పేర్కొన్నది.

కమిటీ ఈఏడు రెండుసార్లు సమావేశమయింది.

క్రీడాలోకం:

మొదటి టెస్టు పోటీలో హనీఫ్, సయీద్‌ల ప్రతిభ

చెరిఒక సెంచరీ సాధన: భోజన సమయానికి పాక్ జట్టుకు 318 పరుగులు

బొంబాయి, డిశంబరు 3 :— భారత పాకిస్తాన్‌లమధ్య జరుగుచున్న మొదటి క్రికెట్ టెస్టు పోటీ రెండవరోజున భోజన విరామసమయానికి అయిదువికెట్ల నష్టానికి పాకిస్తాన్‌జట్టు 318 పరుగులు సాధించగలిగింది.

నిన్నటి రోజున బ్యాటింగు ప్రారంభించిన హనీఫ్ మహమ్మద్ సయీద్‌లు ఇరువురు నేడు కూడా 80 నిముషాల వరకు బ్యాటింగు చేశారు. వీ రిద్దరు మొత్తం 380 నిముషాల పాటు బ్యాటింగుచేసి, 240 పరుగులు సాధించారు. ఇద్దరు సెంచరీ సాధించటం విశేషమని చెప్పాలి. హనీఫ్ 120పరుగులు, సయీద్ 121పరుగులు చేశారు. హనీఫ్ ఔట్ కావడానికి మంజ్రేకర్ బౌలింగు కారణం. పాక్ జట్టులలోకల్లా మేటిఅయిన హనీఫ్ 380 నిముషాల బ్యాటింగులోనూ 17 బౌండరీలు కొట్టాడు.

హనీఫ్ ఔట్ కాగానే సయీద్ సుభాస్‌గుప్త బౌలింగుముందు అప్రతిభుడై ఔట్ అయ్యాడు. హనీఫ్, సయీద్‌లు ఇరువురు ఒకరితరువాత మరొకరు నిముషాలవిధా ఔట్ కావడం మరొక విశేషం. వికెట్‌కీపర్ జోషిని యిందుకు ప్రత్యేకంగా అభినందించవలసి వుంటుంది. కానీ జోషీ చేతుల్లో నిన్ననే హనీఫ్ ఔట్ కావలసి వుండేది.

హనీఫ్ ఔట్ అయిన అరగంటలో పాకిస్తాన్ రెండు వికెట్లను కోల్పోయింది. మాథియాస్‌లు కూడా ఔట్ అయ్యారు. ఇద్దరు ఒక్క పరుగును కూడా సాధించలేదు.

భోజన సమయానికి స్కోర్ వివరాలు :

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు: హనీఫ్ అహమ్మద్ 16, ఇమితాజ్ 19, సయీద్ 121, ముంతాజ్ మహమ్మద్ 5, మాథియాస్ ఏమీలేదు, బోర్కి 7, ఎక్స్‌ట్రాస్ 6, మొత్తం 318 పరుగులు.

వికెట్లు పతనమయిన దశలో 1—55, 2—301, 3—303, 4—303, 5—318.

బౌలింగు వివరాలు :

ఆర్. బి. దేశాయ్ 28—5—100—2, ఆర్. ఎస్. సుర్తీ 9—0—37—0, ఉమ్రిగర్ 17—2—46—0, నాదకర్ణి 35—14—71—0, గుప్తె 20—8—32—2, బోర్డె 6—1—26—0, కంట్రాక్టర్ 1—1—0—0.

రోవర్స్ కప్ ఫైనల్స్ 'డ్రా'

బొంబాయి, డిశంబరు 3 :— తూర్పు బెంగాల్, కలకత్తా, ఆంధ్రప్రదేశ్ పోలీసు (హైదరాబాదు) జట్లులమధ్య రోవర్స్ కప్ ఫైనల్స్‌పోటీ ఈసాయంత్రం గోల్‌లేనిడ్రా అయింది. మళ్లా రేపు ఆడుతారు.

వాతావరణం

కోస్తాప్రాంతంలో భారీవర్షాలు పడే సూచన

మద్రాసు, డిసెంబరు 3:— బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలం తగ్గింది. కానీ వచ్చే 24 గంటలలో ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతాలలో భారీ వర్షాలు స్థానికంగా పడవచ్చు.

ఆసియా టేబుల్ టెన్నిస్ పోటీలు

డిసెంబరు 10 న ప్రారంభం

బొంబాయి, డిసెంబరు 3:— ఆసియా టేబులు టెన్నిసు పోటీలు డిసెంబరు 10 నుండి 18 వ తేదీ వరకు బొంబాయిలో నిర్వహిస్తారు. వియత్నాం, థాయిలెండ్, ఫిలిప్పీన్సు బర్మా, సింహళం, పాకిస్తాన్, నేపాల్, దక్షిణ కొరియా, ఇండియా, దేశాలజట్లు ఈ పోటీలో పాల్గొంటాయి. గత సంవత్సరం ఛాంపియన్‌షిప్పు వియత్నాం దేశం సాధించింది.

టేబిల్ టెన్నిస్ ప్రదర్శనకేంద్రం దగ్ధం

హైదరాబాద్, డిసెంబరు 3:— జాతీయ టేబులు టెన్నిసు ఛాంపియన్‌షిప్పు పోటీలను నిర్వహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరి నిన్న ఉదయం రెండుగంటలకుపూర్తిగా దగ్ధమైపోయింది. దీనితో ఈ పోటీ నిర్వహణకు అంతరాయం కలిగింది.

ఎవరో దుండగులు ఈ ఘోరకృత్యానికి పూనుకున్నారని తెలుస్తున్నది. వెంటనే ఎగ్జిబిషన్ హాలులో పోటీలు ఏర్పాటు చేశారు.

జాతీయ బాస్కెట్ ఛాంపియన్ షిప్ పోటీలు

జయపూర్, డిసెంబరు 3:— జాతీయ బాస్కట్‌బాల్ ఛాంపియను షిప్పు పోటీలలో ఆంధ్ర, పంజాబు జట్టులు ఫైనల్సుకు చేరుకున్నాయి. ఈ రెండు జట్టులు తమ తమ మండలాలలో మూడుసార్లు వరుసగా విజయం సాధించినందున ఫైనల్సుకు చేరుకున్నాయి.

స్త్రీల పోటీలలో ఆంధ్ర జట్టును బెంగాల్ జట్టు ఓడించి, ఫైనల్సుకు చేరుకుంది.

విపణివీధి

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 3:—

వేరుశనగపప్పు 240.86కిలోగ్రాములు కాండి	
కొత్తరకం	195.00 నుంచి 200.00
వేరుశనగనూనె 226.86 కిలోగ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగారెడీ	415.00
తిరువత్తూరు ఆముదాలు	335.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్యూరన్	ఎం. ఎస్. 48.25
రాజా ఆరోస్	47 25
వేరుశనగకేకు	27 50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంరెడీ 10గ్రాములు	117.25
మూసాబంగారంరెడీ 10 గ్రాములు	115.25
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	198.75
,, చిల్లరధర (10 గ్రాములు)	2.03

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిశంబరు 3 — మధ్యాహ్నం 2 గంటకు

బంగారం మూసా	135.00
సావరిన్	91 25
వెండి 100 తు.	222 00
వెండి 1 తు.	2.25

విజయవాడ మార్కెట్ ధరలు

(మాగాణి) పెసలు బస్తా)	46—00
(మెట్ట) పెసలు	45—00
నల్ల పెసలు పీలాలు) 45.00	46—00
మినుములు	48—00
కందులు	42—00

క్రికెట్ తాజా స్కోర్

బొంబాయి, డిసెంబరు 3:— తేనీటి విరామ సమయానికి ముందుగానే పాకిస్తాన్ జట్టు 350 పరుగులుచేసి ఆల్‌అవుట్ అయింది. విరామ సమయానికి ఒక వికెట్ నష్టం లేకుండా భారతజట్టు 13 పరుగులు చేసింది.

తిరుమల తిరుపతి దేవస్థానం - తిరుపతి
టెండరు నోటీసు

ఈ క్రింది పనులను చేయడానికి 1960 డిసెంబరు 15 సాయంత్రం 4 గంటలలోగా సీల్డు టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు పంపవలెను. ఇతర వివరాలను దేవస్థానం చీఫ్ ఇంజనీరునుంచి పొందవచ్చును.

సంఖ్య	పని	అంచనా	ఎర్నెస్టు ధనం	పనిముగింపు గడువు	టెండరు పత్రాలధర
1.	తిరుపతి ఎస్. పి. స్త్రీల కళాశాలలో మనస్తత్వ శాస్త్ర పరిశీలన శాలకు టేకు కలప సామగ్రి సరఫరా.	రు. 20 వేలు	రు. 1000	2 నెలలు	రు. 2
2.	తిరుపతి డెయిరీ ఫారంవద్ద ట్రాన్స్‌ఫార్మర్ సబ్ స్టేషన్‌నుంచి వ్యవసాయ పంపు సెట్లకు ఎల్. టి. ఓవర్ హెడ్‌లైన్సు.	రు. 24 వేలు.	రు. 1200	2 నెలు	రు 2
3.	తిరుపతి ఎస్. పి. స్త్రీల కళాశాలకు, హాస్టల్‌కు, ట్రాన్స్ ఫార్మర్ సబ్ స్టేషన్‌నుంచి ఎల్. టి. ఓవర్ హెడ్ డిస్ట్రిబ్యూషన్ లైన్సు.	రు. 23 వేలు	రు. 1150	2 నెలలు	రు. 2
4.	తిరుపతి ఎస్. వి. డెయిరీ ఫారం వద్దకు ట్రాన్స్ ఫార్మర్ సబ్ స్టేషన్‌నుంచి ఎల్. టి. ఓవర్‌హెడ్ డిస్ట్రిబ్యూషన్ లైన్సు.	రు. 24 వేలు	రు. 1200	2 నెలలు	రు. 2
5.	తిరుపతి ఎస్. వి. డెయిరీ ఫారంవద్ద 200 కె. వి. ఏ. ట్రాన్స్‌ఫార్మర్ సబ్‌స్టేషన్—సరఫరా, నిర్మాణం.	రు. 27 వేలు	రు. 1350	2 నెలలు	రు 2

తిరుపతి,
23—11—60.
సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

"యుద్ధం సర్వాన్ని నాశనం చేస్తుంది!"
— కళకళలాడే ప్రేమజీవుల్ని నాశనంచేస్తుంది.

కృష్ణా పిక్చర్స్‌వారి
దేసింగురాజు కథ


నేడే చూడండి!
భానుమతి, పద్మిని, రాగిణి, యం.జి.రామచంద్రన్
యస్. యస్. రాజేంద్రన్, తంగవేలు
—శ్రీ ఫిలింస్ రిలీజ్.

తల్లిలేని బిడ్డ.... సవతి తల్లి పోరుపడలేక ప్రాణత్యాగానికి పాల్పడిన పసిపాప గాధ.
పుష్ప పిక్చరువారి మహత్తర సామాజిక చిత్రం

నయా-మా
డైరెక్షన్: సంతోష్. మ్యూజిక్: రవి.
బలరాజ్‌సహానీ, శ్యామ, మారుతీ, డైసీఇరానీ.
నేడే చూడండి
మ్యాటినీతో ప్రారంభం.
సత్యగౌరి - కాకినాడ
నాజ్ - గుంటూరు
—భారత్ రిలీజ్.

Printed and Published by S. V SWAMY. B.A., at the Andhra Prabha Press. Gandhinagar, Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATA SESHAIAH.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808389

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

[illegible]	[illegible]	[illegible]
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

సంపుటి: 25 సంచిక: 335 ★ విజయవాడ 5-12-1960 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

బిచ్చగాండ్రకు రు. 37 లక్షలు

బొంబాయి, డిసెంబర్ 4 — బిచ్చగాండ్రకు దాన ధర్మాలు చేయడం ద్వారా బొంబాయి నగర పౌరులు ఏటా 37 లక్షల రూపాయలకు పైగా దానాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ నగరంలో సుమారు 15,000 మంది బిచ్చగాండ్రు ఉన్నారు. [illegible] సమస్యను తాను పూర్తిగా పరిష్కరించ గలనని బొంబాయి బిచ్చగాండ్ర చట్టం సలహా సంఘం ప్రకటించింది.

పి. సి. సి. అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా శ్రీ పళ్లంరాజు ఎన్నిక

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించగా, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు బలపరచినట్టు ప్రకటన

విభేదాలను విస్మరించి అన్ని వర్గాలవారు తనతో సహకరించాలని నూతన అధ్యక్షుని విజ్ఞప్తి

జనరల్ ఎన్నికలు దగ్గరపడుతున్నందున కాంగ్రెసువాదు లందరు కలిసికట్టుగా పనిచేయడం ఎంతైనా అవసరమని ఉద్బోధ



(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 4:— ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా రాష్ట్ర అటవీశాఖామంత్రి శ్రీ పళ్లంరాజుగారు నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు జరిగిన ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సర్వసభ్యసమావేశంలో శ్రీ పళ్లంరాజుగారి పేరును ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించగా పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు బలపరిచారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు శ్రీ పళ్లంరాజుగారు పి. సి. సి. సమావేశానికి హాజరయిన కాంగ్రెసు ప్రతినిధులకు తన కృతజ్ఞతను తెలియజేశారు. భవిష్యత్తులో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవి బాధ్యతలను సక్రమంగా నిర్వహించడానికి తగిన సహకారాన్ని అందరూ అందజేయగలరని తా నాశిస్తున్నానని ఆయన అన్నారు.

1962 ఎన్నికలు సమీపిస్తున్నందున ఆంధ్ర కాంగ్రెసులోని అన్ని వర్గాలవారు తమ విభేదాలను విస్మరించి, కలిసికట్టుగా పనిచేయ గలరని తాను విశ్వసిస్తున్నానని, ఇదే తన ప్రధానమయిన కోరిక అని, ఆయన అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షు డు తదితర హైకమాండు సభ్యులు తనకు సహాయం చేయగలమని హామీ యిచ్చారని ఇది తన కెంతో సంతోషాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తున్నదనీ, శ్రీ పళ్లంరాజు గారు పేర్కొన్నారు. దీనితోపాటు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ బ్రహ్మానందరెడ్డి గార్లు [illegible] సహాయాన్ని అందజేయగలరని తెలుసుకున్నప్పుడు తన కెంతో సంతోషం కలిగిందని ఆయన చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించడానికి తానుసంసిద్ధుడనే అని, కాని తనశరీరం మాత్రం అనారోగ్యంగా ఉన్నదని కాంగ్రెసు అధ్యక్షునకు తెలియజేసినట్లు శ్రీ పళ్లంరాజు వివరించారు. కాని ఈ బాధ్యతను స్వీకరించ వలసిందని కోరినందున తాను సమ్మతించానని, కాంగ్రెసు వాదులలో విభేదాల పరిష్కారానికి తాను సాధ్యమైనంత కృషి చేస్తానని శ్రీ పళ్లంరాజు అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవికి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నంత మాత్రాన అందరి బాధ్యత తీరిపోదని శ్రీ పళ్లంరాజు హెచ్చరించారు. కాంగ్రెసు వాదులలో ఐకమత్యం అవసరమని కాని ప్రధానంగా 'హృదయాలలో మార్పు' చాలా ముఖ్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ సంస్థలో అందరూ విశ్వాసాన్ని పెంపొందించు కోవాలని కోరారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎదుర్కొంటున్న అన్నిసమస్యలపైనే నిష్పక్షపాత బుద్ధితో వ్యవహరించగలనని శ్రీ పళ్లంరాజు హామీ యిచ్చారు. నిర్మొహమాటంగా కుండబద్దలు కొట్టినట్లు ఉన్న మాట చెప్పడం తన అలవాటు అని యిది బలహీనత అయినప్పటికీ అదే తనకెంతో బలాన్ని చేకూర్చగలదన్నారు. కాంగ్రెస్‌వాదులు మిత్రులు అందరు తనతో సహకరించాలని 1937 లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో సంపూర్ణ విజయాన్ని సాధించినట్లే 1962 లో బ్రహ్మాండమైన విజయాన్ని సాధించగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ పళ్లంరాజు అన్నారు.

గత ముప్పది సంవత్సరాల నుంచి శ్రీ సుబ్బారెడ్డిని తాను ఎరుగుదునని చెప్పారు. వారితో ఇంత క్రితం కలిసి పనిచేసే భాగ్యం అబ్బిందని తాను అధ్యక్షుడుగా వ్యవహరించబోయే కాలంలో శ్రీ సుబ్బారెడ్డి తనతో సహకరిస్తారని విశ్వసిస్తున్నానని శ్రీ పళ్లంరాజు తెలియజేశారు.

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మాట్లాడారు. ఏకగ్రీవ ఎన్నికను హర్షిస్తూ, కాంగ్రెస్ చరిత్రలో యీ ఎన్నిక ఒక అపూర్వమైన ఎన్నిక అన్నారు.

"పది నెలల క్రితం ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ సరోత్తమరెడ్డి స్థానే కొత్త అధ్యక్షుడుగా శ్రీ పళ్లంరాజుగారిని ఇప్పుడు ఏకగ్రీవంగా ఎన్ను కొనాలి. ఈ విషయం అందరికీ తెలిసిందే. పూర్వాచారాలలోకి వెళ్లదల్చుకోలేదు" అని అన్నారు శ్రీ సంజీవయ్య.

ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"రాష్ట్రంలోని సీనియర్ కాంగ్రెస్ వాదులలో శ్రీ పళ్లంరాజుగారు ఒకరు. గత పలభై యేళ్లుగా ఆయన కాంగ్రెస్‌లో పనిచేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తలపెట్టిన ప్రతి ఉద్యమంతో ఆయనకు సంబంధం ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి ఒక హోదాగాని, పరిగణనగాని, అధికారంలోకి రాగలదన్న ఆశలుగాని లేనిరోజుల్లో కేవలం ప్రజలకు సేవచేసే ఉద్దేశంతో ఆయన కాంగ్రెస్‌లో ప్రవేశించారు. ఈ రోజుల్లో కాంగ్రెస్‌లో చేరటం ఒక ఘనతకాదు. స్వాతంత్ర్య సాధనకై పోరాటం సాగిస్తూ, దారితెన్నూ తెలియక అనేక కష్టాలను ఎదుర్కొంటున్న రోజులలో త్యాగధనులైన కొందరు దేశభక్తులు కాంగ్రెస్ పార్టీలో ప్రవేశించి నడుంకట్టి పనిచేశారు. శ్రీ

[మిగతా 2 వ పేజీలో]

మత, భాషా వివాదాలు
—నెహ్రూ తీవ్ర ఖండన

రాజ్‌పుర, (పంజాబ్) డిసెంబర్ 4 — ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ భాషా, మత విషయికమైన వివాదాలు దేశానికి అనర్థ దాయకమైనవని తీవ్రంగా ఖండించారు.

లక్షమందికి పైగా ప్రజలు హాజరైన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాని ఇంకా ఇలా అన్నారు: "భాషా విషయకమైన, మతపరమయినట్టి వివాదాలు దేశానికి అత్యంత అనర్థకరమైనవి. భారత రాజ్యాంగంలో 14 ప్రాంతీయ భాషలకు మాత్రమే అధికారికంగా ఆమోదించబడినప్పటికీ, దేశభాషలన్నిటినీ ఎల్లవేళలా సుఖంగా అభివృద్ధి కావింపవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. భారతదేశంలో ఎన్ని మతాలున్నప్పటికీ, మతాలన్నీ భారతదేశానికి సంబంధించినవే. అందువల్ల ప్రతిమతాన్నీ గౌరవించవలసిన బాధ్యత మనపైన ఉన్నది.

"నేను ఇక్కడికి ఒకరిని నిందించడానికి కాని శిక్ష విధించడానికి కాని రాలేదు. ఈ ఆధునిక యుగంలో స్వల్ప విషయాలను పురస్కరించుకుని తగాదాలు లేవదీయడం కేవలం వివేకహీనమైన పని. పంజాబీయులు భారతదేశ సరిహద్దు లను కాపాడే రక్షకభటుల వంటివారు. జాతిసమైక్యతను పరిరక్షించవలసిన బాధ్యత తమ భుజాలపై ఉన్నదన్న విషయం వారికి తెలుసు."

ప్రధాని నెహ్రూ తన ఉపన్యాసాన్ని ప్రారంభించడానికి ముందు, [illegible] సిక్కులు పంజాబీసుబా నినాదాలు చేయగా పోలీసులు వారిని పట్టుకుని జైలుకి తీసుకు వెళ్లారు.

వేలమంది దృఢకాయులైన పంజాబీ రైతులు ఆయనకు స్వాగతమిచ్చారు. అంబాలానుంచి రాజపురానికిగల 17 మైళ్ళమార్గం స్వాగత తోరణాలతో అలంకరించబడింది. పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగుకైరాన్, కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, గార్లతో కలిసి ప్రధాని టాపు తెరిచి ఉంచబడిన కారులో రాజపురానికి వచ్చారు.

పంజాబీసుబా ఆందోళనకు కేంద్రంగా ఉన్న మణి సాహెబ్ గురుద్వార్ భవనంపై పలుచోట్ల నల్లజెండాలు ఎగురవేయబడినవి. కాని, గురుద్వార్ నుంచి సిక్కులు చేసిన నినాదాలు, మార్గానికి ఇరువైపులా నిలిచిన ప్రజలు చేసిన 'చాచా నెహ్రూ జిందాబాద్', అన్న నినాదాలలో మాటు మణిగి పోయినాయి.

మత భాషా వివాదాలను పురస్కరించుకొని ప్రజలలో ఉద్రేకాలను సంఘర్షణలను రేపే గొప్పే యత్నాలను ప్రధాని తీవ్రంగా ఖండించారు.

పంజాబ్‌లో పంచాయతీరాజ్యం

ఆంధ్ర, రాజస్థాన్ రాష్ట్రాల తరవాత, వచ్చే ఏప్రిల్ కొంటినాటికి పంజాబ్‌లో పంచాయతీ రాజ్యం ప్రవేశపెట్టబడగలదని, ప్రధాని నెహ్రూ సభలో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. దేశంలో అధికారవికేంద్రీకరణన్ని సాధించడానికి పంచాయతీరాజ్యం ఒక విప్లవాత్మకమైన సోపానం వంటిదని ప్రధాని నెహ్రూ అన్నారు. పంచాయతీ స్థాపనవల్ల ప్రజలలో ఆత్మవిశ్వాసమూ, తమపై తాము ఆధారపడగల శక్తి కలుగుతుందని శ్రీ నెహ్రూ చెప్పారు. ప్రధాని ఇంకా ఇలా అన్నారు: "పంజాబీలు పంచాయతీ వ్యవస్థను గట్టివారు కాపాడవల్ల, పంచాయతీరాజ్య ఫలితాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాను.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విషయంలో సహకార సంఘాలను పంచాయతీలతో జోడించాడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది. సహకారసంఘాలను పంచాయతీలతో జోడించడంవల్ల గ్రామ పంచాయతీలు దృఢతరం కాగలవు."

చిన్న పరిశ్రమల అభివృద్ధిలో పంజాబ్ ఎంతో ముందంజవేసిందని ప్రధాని తన ఉపన్యాసంలో అనగా సభలో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

ప్రధాని గ్రామీణ వ్యవస్థ అభివృద్ధిని గూర్చి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు: "ఒకదేశం సర్వతో ముఖాభివృద్ధికి కొలబద్ద ఆదేశంలోని గ్రామాల అభివృద్ధియే. విద్యా విజ్ఞానాలను వ్యాప్తి చేయడం ద్వారా మాత్రమే ఆర్థిక, సాంఘికరంగాలలో విప్లవాన్ని తీసుకొని రాగలము కాని, ఆందోళనలను రేపుగొట్టడంవల్లను, నినాదాలు చేయడంవల్లను ఆర్థిక సాంఘిక విప్లవాన్ని సాధించలేము.

భాక్రా - నంగల్ పథకం

భాక్రానంగల్ బహుళార్థ సాధకపథకం ఒక బ్రహ్మాండమైన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టులలో ప్రజలు పొందుతున్న లాభాలు అందరికీ మనవిదితమైనవే.

కస్తూరిబా సేవాసంస్థ సందర్శనం

ప్రధాని నెహ్రూ నేడిక్కడ కస్తూరిబా సేవా సంస్థను సందర్శించడానికి వెళ్లిన సందర్భంలో

బొబ్బూజీ



"ఇవ్వాళ ఇంటివద్ద వుండటంలో అర్థంలేదు—ఆ బిల్లు కలెక్టర్లు మనకు మనశ్శాంతి వుండనీయరు!"

లఘు పరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇటీవల వరంగల్‌లో సహకార ముద్రణాలయాన్ని ప్రారంభించినప్పటి చిత్రం.

ఆంధ్ర మంత్రివర్గ విస్తరణ సమస్య

ఉభయపక్షాల నాయకుల చర్చలు

హైదరాబాద్, డిసెంబర్ 4 — ఆంధ్ర మంత్రివర్గాన్ని విస్తరించే సమస్యను అధికారపక్షం నాయకులు, యూనిటీఫ్రంట్ నాయకులు నేడిక్కడ చర్చించినట్లు తెలియవస్తున్నది. శ్రీ పళ్లంరాజుగారు పి. సి. సి. అధ్యక్షపదవిని స్వీకరించిన ఫలితంగా ప్రదేశ్ ఎన్నికలసంఘంలో ఏర్పడే ఖాళీ వెంటనే భర్తీ చేయబడదని, రెండునెలల పిదప ఈ విషయం యోచించబడగలదనీకూడా తెలుస్తున్నది.

మంత్రివర్గంలో కొత్త మంత్రులను చేర్చుకునే విషయాన్ని, మంత్రివర్గ సంఖ్యను పెంచే విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య గారు నిర్ణయించగలరు.

శ్రీ పళ్లంరాజుగారు మంత్రి పదవికి రాజీనామా చేసే విషయాన్ని విలేఖరులు ప్రశ్నించగా తాను ఈ విషయంలో ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని ఆయన చెప్పారు. ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులూ, కార్యదర్శులూ, ఇప్పుడున్నవారే ఉండగలరని కూడా శ్రీ పళ్లంరాజుగారు చెప్పారు. ప్రస్తుతం యూనిటీఫ్రంటు నాయకులూ, అధికార పక్షం నాయకులు జరుపుచున్న చర్చలలో శ్రీ పళ్లంరాజుగారు మంత్రి పదవికి రాజీనామా నిచ్చే విషయంకూడా చర్చకు రావచ్చునని, శ్రీ పళ్లంరాజుగారు ఎప్పుడు మంత్రి పదవికి రాజీనామా నివ్వాలన్న విషయం [illegible] ఆయనకే వదిలివేయబడిందనీ తెలుస్తున్నది. శ్రీ పళ్లంరాజుగారిని మంత్రివర్గానికి రాజీనామా ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇంతవరకు కోరలేదని కూడా తెలియవస్తున్నది.

పంచాయతీసమితులు, జిల్లా పరిషత్తుల సవరణబిల్లు

అసాధారణ గెజెట్‌లో ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 4:— రాష్ట్రంలో హైకోర్టు యాజమాన్యంలో పనిచేసే కోర్టుల చట్టాలను విలీనంచేసే సవరణ బిల్లును నేడు అసాధారణగ గెజెట్‌లో ప్రకటించారు.

1959వ సం. పంచాయతీసమితులు, జిల్లా పరిషత్తుల చట్టం అమలుపరచుటలో నిత్యం త్వరగా అనుభవపూర్వకంగా పరిపాలనలో కలిగిన ఇబ్బందులను తొలగించే ఉద్దేశంతో మరొక సవరణ బిల్లును కూడా ప్రకటించింది. ఈ సవరణ బిల్లు ముఖ్యంగా పంచాయతీసమితులలోను, జిల్లాపరిషత్తులలోను వనితల సంక్షేమానికి, శిశు సంక్షేమానికి, సాంఘిక సంక్షేమానికి సంబంధించి స్థాయీ సంఘాలను నిర్మించే అధికారం ప్రభుత్వానికి సంక్రమిస్తుంది.

పంచాయతీ సమితిలో ఏర్పాటుచేయబడే మహిళలు, శిశుసంక్షేమస్థాయీసంఘంలో ఏడుగురుగాని అంతకు మించిగాని సభ్యులు వుంటారు. దీనికి సమితి అధ్యక్షుడే ఎక్స్—అఫిషియో సభకుడుగా ఛైర్మన్‌గా వుంటాడు. సభ్యులలో ఆరో సంఖ్యాకులు మహిళలు వుంటారు. ఈసంఘంలో సభ్యులు, సమితిసభ్యులనుండి, ఆ ప్రాంతంల్లో నివసించే వారినుంచి నియమింపబడతారు. జిల్లా పరిషత్తులలో నియమింపబడే మహిళాశాఖ, శిశు సంక్షేమ స్థాయీసంఘంలో తొమ్మిదిమందిగాని అంతకుమించిగాని సభ్యులు వుంటారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, జిల్లా కలెక్టరు ఈసంఘంలో ఎక్స్—అఫిషియో సభ్యులుగా వుంటారు. స్థాయీ సంఘంలోకూడా అధిక సంఖ్యాకులు మహిళలే వుంటారు. జిల్లాపరిషత్తులోని సభ్యులను, పరిషత్తులో సభ్యులుకాని జిల్లాలో నివసించే ఇతరులను ఈ స్థాయీసంఘానికి నియమిస్తారు.

పంచాయతీ సమితులలో నియమింపబడే సాంఘిక సంక్షేమ స్థాయీసంఘంలో కనీసం ఏడుగురు సభ్యులు వుంటారు. దీనికికూడా పంచాయతీసమితి అధ్యక్షుడు ఎక్స్—అఫిషియో సభ్యుడుగాను, ఛైర్మన్‌గాను వుంటాడు. ఈస్థాయీ సంఘంలో అధిక సంఖ్యాక సభ్యులు షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులకు చెందినవారు వుంటారు.

జిల్లా పరిషత్తులలో నియమింపబడే సాంఘిక సంక్షేమ స్థాయీసంఘంలో కనీసం తొమ్మిది మంది సభ్యులు వుంటారు. పరిషత్తు అధ్యక్షుడు, జిల్లాకలెక్టరు ఎక్స్—అఫిషియో సభ్యులుగా వుంటారు ఈసంఘంలో అధికసంఖ్యాక సభ్యులు షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులవారు వుంటారు.

సమితిలో మారిటేనియా సభ్యత్వంపై రష్యా వీటో

మిత్రరాజ్యసమితి, న్యూయార్కు డిసెంబరు 4:— మిత్రరాజ్యసమితిలో 100 వ సభ్యరాజ్యంగా మారిటేనియా రిపబ్లిక్‌ను చేర్చుకొనడాన్ని వ్యతిరేకిస్తూ రష్యా నేడు వీటో హక్కును ప్రయోగించింది. ఔటర్ మంగోలియా సభ్యత్వ దరఖాస్తుపై కార్యక్రమంలో ముందుగా చర్య జరపాలన్న సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్‌కు ఇతరసభ్యులకూ తీవ్ర వాదోపవాదాలు జగిన పిమ్మట మారిటేనియా దరఖాస్తును భద్రతాసంఘంలో వోటింగ్‌కు పెట్టగా, రష్యా తన వీటో అధికారాన్ని ప్రయోగించింది.

భద్రతాసంఘంలో రష్యా వీటో అధికారాన్ని ప్రయోగించడం ఇది 91వ పర్యాయం.

మారిటేనియా దరఖాస్తుపై జరిగిన వోటింగులో, పోలింగుకు వ్యతిరేకంగా వోటుచేసింది. సింహళం వోటింగులో పాల్గొనలేదు. ఇతర 8 రాజ్యాలవారు మారిటేనియా దరఖాస్తుకు అనుకూలంగా వోటుచేశారు.

పాశ్చాత్యరాజ్యాలు ఔటర్ మంగోలియా దరఖాస్తును యోచించడానికి అంగీకరిస్తే, తప్ప మారిటేనియా దరఖాస్తును తాను సమర్థించబోనని సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ ప్రామిస్సు ప్రతినిధి కిచ్చిన అల్టిమేటంను పాశ్చాత్యరాజ్యాలు తిరస్కరించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలియవస్తున్నది.

మారిటేనియా జనసంఖ్య సుమారు 6,23,800. వీరిలో హెచ్చుమంది దేశదిమ్మరులు. ఆరబ్, బర్బర జాతులకు చెందినవారు. గత సోమవారంనాడే మారిటేనియా స్వతంత్ర రిపబ్లిక్ అవతరించింది.

తీహారీ సెంట్రల్ జైలులో అకాలీ ఖైదీల తిరుగుబాటు

పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ, డిసెంబరు 4:— ఉద్రేక పూరితులయిన అకాలీ ఖైదీలను అదుపులోనికి తీసుకొని రావడానికై యిక్కడకు 15 మైళ్ళ దూరంలోగల తీహార్ సెంట్రల్ జైలులో పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

పోలీసు బృందంపై అకాలీలు రాళ్ళు రువ్వడం ప్రారంభించే సరికి యీచర్య తీసుకోవలసి వచ్చినట్లు అధికార పూర్వకంగా తెలియవచ్చింది. క్షమాపణ చెప్పుకొన్న 13 గురు అకాలీలను విడుదల చేసేందుకై అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎం. డబ్ల్యు. కె. యూసుఫ్‌జాయ్, పోలీసు సూపరింటెండెంటు శ్రీ డి. పి. శర్మ పోలీసు బృందాన్ని వెంటబెట్టుకుని జైలుకు వెళ్లారు.

శ్రీ లుముంబాకు తీవ్ర గాయాలు

రెడ్‌క్రాస్ సహాయాన్ని సమకూర్చడానికి సమితి చేస్తున్న ప్రయత్నాల వైఫల్యం

'న్యాయశాస్త్ర సమ్మతంగా' వ్యవహరించవలసిందని కసావుబూకు హామర్‌షెల్డ్ నుండి రెండు టెలిగ్రాములు

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబర్ 4 — ఇక్కడకు 150 కిలోమీటర్లు (షుమారు 95 మైళ్లు) దూరంలో గల తిస్విల్లీలో కర్నల్ మొబుటూ చే నిర్బంధంలో వుంచబడిన శ్రీ పాట్రిస్ లుముంబా తీవ్రమైన గాయాలతో బాధ పడుతున్నారనీ, ఆయనకు ముఖంమీదను ఒక కాలికి గాయాలు కలిగాయనీ, చేతి వ్రేళ్ళలో ఒక వేలు నలిగిపోయిందనీ నిన్న ఇక్కడ మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

ఆయనకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా సహాయం సమకూర్చేందుకు మిత్రరాజ్య సమితి చేస్తున్న ప్రయత్నాలు ఇంకా ఫలించలేదు.

మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్, సమితి సైనిక సలహాదారు శ్రీ ఇంద్రజిత్ రిఖీలు, శ్రీ లుముంబాకు తగు సంరక్షణ కలిగించవలసిందిగా కర్నల్ మొబుటూను కోరారు గాని, లుముంబాను కాపలా కాస్తున్న సైనికులు మొబుటూ ఆదేశాలు పాటిస్తున్న సూచనలు కాన్పించటంలేదు.

"న్యాయశాస్త్రాన్ని అనుసరించి" శ్రీ లుముంబాతో వ్యవహరించవలసిందిగా కోరుతూ సమితి సెక్రటరీ జనరల్ 'హామర్‌షెల్డ్,' కాంగో అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ కసావుబూకు నిన్న రెండు అర్జంటు టెలిగ్రాములు పంపారు. కాని ఇక్కడ సమితి అధికారులు అధ్యక్షుని కలుసుకునే అవకాశం ఇంతవరకు కలుగలేదు. పదిరోజుల క్రితం ఈవాదాత్య కార్యాలయ ప్రాంతంలో కాంగో సైనికులకు, సమితి సేనలకు మధ్య జరిగిన పోరాటంలో మరణించిన కర్నల్ కోకోలో స్వీయనగరంలో పర్యటించేందుకై వెళ్లారు.

శ్రీ లుముంబాను ప్రత్యక్షంగా చూచివచ్చిన ఒకరు చెప్పిన దానినిబట్టి, ఆయన పట్ల ఎంత ముష్కరంగా ప్రవర్తిస్తున్నప్పటికీ, ఆయన దృఢ సంకల్పంతోనూ, వారికి లొంగకుండానూ వున్నాడని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా భారత ప్రభుత్వ కామన్వెల్తు సంబంధాలశాఖ కార్యదర్శి శ్రీ యం. జె. దేశాయ్, మధ్య ఆఫ్రికా రిపబ్లిక్ స్వాతంత్ర్యోత్సవాలకు హాజరై నిన్న ఇక్కడకు వచ్చి, శ్రీ రాజేశ్వర దయాళ్‌తోను, కాంగోలో భారత రాయబారి శ్రీ ఏ. రహమాన్‌తోను సమావేశం జరిపారు.

తాజా వార్తలు

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 4 — లియోపాల్డ్‌విల్లీలోని భారత రాయబార కార్యాలయం పేరిట ఒక వౌకద్వారా వచ్చిన అయిదు పెట్టెలను మొబుటూ సైనికులు నేడు విమానాశ్రయంవద్ద పట్టుకుని తమవశం చేసుకున్నారు.

ఈ పెట్టెలలో భారత ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లతోపాటు ఎంబసీకి సంబంధించిన కొన్ని స్టేషనరీ వస్తువులు, భారత రాయబారి శ్రీ అతావుర్ రెహమాన్, ఆయన భార్య తాలూకు కొన్ని వ్యక్తిగత వస్తువులు ఉన్నాయట.

మొబుటూ సైనికులు వాటిని వశపరుచుకొన్నందుకు భారత రాయబారి శ్రీ రెహమాన్ విదేశాంగ కార్యాలయానికి ఆక్షేపణ తెలియజేశాడు. మొబుటూ సైనికులు ఒక పెట్టెను బద్దలుకొట్టినట్టుకూడా వార్తలు వచ్చాయి. అయితే, అందులో ఉన్న వస్తువులు ఏమిటో తెలియలేదు.

ఇక్కడ ఉన్న అనిశ్చిత పరిస్థితుల దృష్ట్యా ఈ అయిదు పెట్టెలను తిరిగి బొంబాయికి తీసుకువెళ్లవలసినదిగా శ్రీ రాయబారి షిప్పింగ్ కంపెనీవారిని కోరారుగాని, సిందియా ఓడ ఏజెంట్లు సరుకు దింపివేయటంతో ఈ అపూర్వ్యత్యం జరిగినది.

కాంగోలోని సమితి పరఫరాశాఖవారు తెప్పించుకొన్న సిగరెట్లతో నిండిన ఒక పెట్టెనుకూడా మొబుటూ సైనికులు వశపర్చుకున్నారట.

భారతరాయబార కార్యాలయానికి చెందిన ఈ పెట్టెలో వశపర్చుకున్నందుకు, వాటిలో ఒకదానిని బద్దలుకొట్టినందుకు సమితి అధికార్లు పదే పదే ఆక్షేపణలు తెలియజేశారుగాని వాటివల్ల ఏమీ లాభం కలుగలేదు.

క్రీడాలోకం:

ఆంధ్ర పోలీస్ జట్టుకు రోవర్స్ ఫుట్‌బాల్ ట్రోఫీ

—తూర్పు బెంగాల్‌పై అఖండ విజయం

బొంబాయి, డిసెంబరు 4 — రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌జట్టు (హైదరాబాద్) నేటిసాయంత్రం తూర్పుబెంగాల్‌జట్టును ఒకేఒక గోలుతో ఓడించి ట్రోఫీ గెల్చుకొన్నది.

ఇంతకు ముందు జరిగిన పోటీ 'డ్రా' కావడం వల్ల ఫైనల్స్ నేటి సాయంత్రం తిరిగి నిర్వహించారు.

మొదటి రెండు అరగంటలలో యే ఒక జట్టుకూ గోలు లభించలేదు. ఆంధ్ర ప్రదేశ్ లెఫ్ట్ ఇన్ ఆటగాడు జుల్ఫికర్ అందించిన బ్రెయిన్‌లో ఒక గోలు కొట్టి తన జట్టుకు విజయం సాధించిపెట్టాడు.

హైదరాబాద్ పోలీసు జట్టు పేరు క్రింద ఆంధ్ర పోలీసులు యీ ట్రోఫీని లోగడ ఆరుసార్లు గెల్చుకున్నారు. ఇది ఏడవసారి.

హైద్రాబాద్ జట్టుకు ఛాంపియన్ షిప్

దక్షిణమండల స్కూల్ క్రికెట్

బెంగుళూరు, డిసెంబరు 4:— దక్షిణమండల పాఠశాలల క్రికెట్‌పోటీలలో హైదరాబాద్ జట్టు నేడు ఒక ఇన్నింగ్స్, 56 పరుగులతేడాతో మైసూరుజట్టును ఓడించి ఛాంపియన్‌షిప్ గెల్చుకొన్నది.

ఫైనల్ స్కోర్ వివరాలు: హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్: 403, మైసూరు మొదటి ఇన్నింగ్స్: 123, రెండవ ఇన్నింగ్స్ 244.

మొదటి ఇన్నింగ్స్‌లో నిన్నటి దినం 9 వికెట్లకు 128 పరుగులు చేసిన మైసూరుజట్టు నేటి ఉదయం రెండవ ఇన్నింగ్సు ప్రారంభించి 244 పరుగులతో అంతా అవుటయిపోయారు.

మైసూరుపై సర్వీసెస్ జట్టు విజయం

జాతీయ బాస్కెట్‌బాల్ ఫైనల్స్

జయపూర్, డిసెంబర్ 4:— 11 వ జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలలో సర్వీసెస్ జట్టు నేడు మైసూరు జట్టును ఫైనల్స్‌లో ఓడించి ఛాంపియన్‌షిప్ నిలబెట్టుకున్నది.

రెండు జట్లమధ్య పోటీ తీవ్రస్థాయిలో జరిగి సర్వీసెస్ ఆటగాళ్లు 80—66 పాయింట్లతో మైసూరు జట్టును ఓడించారు.

స్త్రీల విభాగంలో మైసూరు జట్టు పశ్చిమ బెంగాల్‌ను ఓడించి ఛాంపియన్‌షిప్ గెల్చుకొన్నది.

జిల్లా పరిషత్తుల అధ్యక్షుల సమావేశం

డిశంబరు 7 న హైదరాబాదులో ఏర్పాటు

హైదరాబాదు, డిశంబరు 4 — కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. వై. శివరామప్రసాద్ (చల్లపల్లిరాజా), రాష్ట్రంలోని జిల్లాపరిషత్తుల అధ్యక్షుల సమావేశాన్ని డిశంబరు 7వ తేదీన హైదరాబాదులో ఏర్పాటుచేశారు.

ఈసమావేశం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని గూర్చి, ఇటీవల జారిచేయబడిన కొన్ని ప్రభుత్వ ఉత్తర్వులను గూర్చి చర్చించగలదని తెలుస్తున్నది. జిల్లా పరిషత్తుల అధ్యక్షుల మండలిని నిర్మాణంచేసే విషయంకూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

శ్రీ థాకర్సేకు పురుషుల టైటిల్

టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు

హైదరాబాద్, డిసెంబర్ 4:— 23 వ జాతీయ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బొంబాయి ఆటగాడు ఎస్. కె. థాకర్సే నేడు రైల్వేస్ ఆటగాడైన పి. పి. హల్దాంకర్‌ను వరుసగా మూడు ఆటలలో (21—18, 21—18, 21—15,) ఓడించి పురుషుల టైటిల్ గెల్చుకున్నాడు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య డిసెంబరు 8న చాగల్, తాడికొండ వెళ్ళి రాత్రికి తిరిగి హైదరాబాదుకు వస్తారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం. విజయవాడ.

ఈ స్థానికి దేవస్థానమునకు రు. 1000—లు విలువగల సుమారు 7 పవునుల ఎత్తు, సరి, 5అ, పొడవు, 4 అ. వెడల్పుగల అర్థనా మండపముగల ఉత్సవపు రేకుతో శివవాహనము దేవస్థానములో తయారు చేయబడిన ప్లాను ప్రకారము వాహనమునున్న అందున్ను తీసి ఓకు క్షేమముల్ల ఉయ్యాల తయారు చేయుటకుగాను సీల్డు టెండర్లు రు. 50—లు ఎర్నెస్టు డిపాజిట్టుతో డి. 20—12—60 తేదీలోగా దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగార్కి పంపుకొనవలెను. వివరములు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవలెను. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4 గం. లకు తెరువబడును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
విజయవాడ, డి. 2—12—60.

టెండరు

దర్శిపర్రు పంచాయతీ

దర్శిపర్రు పంచాయితీ వారిచే క్రొత్తగా కట్టబడిన ఆఫీసు బిల్డింగునకు, వైరింగు చేయుటకుగాను డి. 15—12—1960 తారీకున పంచాయితీ ఆఫీసువద్ద సాయంకాలము 4—00 గంటలకు శ్రీ ప్రెసిడెంటు గారిచే టెండర్లు తీసుకొనబడును. టెండరుదారు రు. 25—లు ధరావతు కట్టవలయును. యితర వివరములు ఆఫీసువని వేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం.) పాలూరి వెంకట్రావు, ప్రెసిడెంటు.

టెండర్లు

పెంటపాడు ఎస్. టి. వి. ఎస్. హెచ్. హెచ్. స్కూలుకు, ముందు వరండాతో 2 బ్లాకులతో 4 గదులు 18'×25' సైజులో కట్టుటకు టెండర్లు 15—12—60 వరకు కోరబడుచున్నవి. అప్రూవు కాబడిన ఖరీదు రు. 34,500— స్పెసిఫికేషనులు, యితర వివరములు, పెంటపాడు (ప. గో. జిల్లా) ఎస్. టి. వి. ఎస్. హెచ్. హెచ్. స్కూలు అధికారులవద్ద మండి పొందవచ్చును.

కృతజ్ఞత

డి. 30—10—60 తేదీని శ్రీ శ్రీశైల క్షేత్రమందు నాచే లక్ష బిల్వార్చన జరిపించుటకు మాపునవితో ఆర్థ్యము స్వీకరించిన పెంపాచల దేవస్థాన ఆగమ పండిట్ శ్రీ అయిలూరి నీలకంఠ శాస్త్రిగార్కిన్ని శ్రీ వేదాగమ పాఠశాల (లక్ష్మీపాలెం) ఆగమపండిట్ శ్రీ యలమంచిలి విశ్వనాథావధాన్లు గార్కిన్ని మాశిష్యులు అగు శ్రీ కూచి సత్యనారాయణమూర్తి గార్కిన్ని, శ్రీ వేదాగమ పాఠశాలా కార్యదర్శిగారైన శ్రీ యలమంచిలి సత్యనారాయణమూర్తి గార్కి, శ్రీ దేవస్థానం ఆఫీసరు గారైన పి. రాజ గోపాలరాజుగార్కిన్ని శ్రీ లింగారాధ్యులు వారికిన్నీ మా అన్నదానమును దయతో స్వీకరించిన ఆ గ్రామ నివాసులకున్ను, మా పండిత సత్కారములను దయతో స్వీకరించి మమ్ము ఆశీర్వదించిన ఆగమ పండితులకున్ను మా కృతజ్ఞతాభివందనములు.

ఇట్లు, రాజా సూర్య ప్రకాశరావు,
తాడేపల్లి గూడెం, ప. గో. జిల్లా.

టెండరు నోటీసు

యాపూరుపాలెం పంచాయతీ

బాపట్ల తాలూకా, యాపూరుపాలెం పంచాయితీ ఏరియాలో యీ దిగువ చూపిన పనులకుగాను సీలుచేయబడిన టెండర్లు డి 19—12—60 తేదీ మధ్యాహ్నము గం. 4—00 గం. వరకు యీ దిగువ సంతకము చేసినవారిచేకాని, లేక వారి అధికారము పొందినవారిచేకాని, పంచాయితీ ఆఫీసులో తీసుకొన బడును.

1. పబ్లిక్ వెయిటింగు షెడ్డు కట్టుట:3—దొడ్లు ఎస్టిమేటు ఒక్కొక్కటి : రూ. 1,000 డిపాజిట్టు ఒక్కొక్కదానికి : రు. 50
2. గ్రామమునసబుగారి యింటివద్ద నుండి హరిజనవాడమీదుగా బోయవారి పాలెం, రోడ్డును కలుపుతూ మట్టిరోడ్డు వేయుట. ఎస్టిమేటు రు. 1800 డిపాజిట్టు రు. 90

షరా : టెండరు ప్రతిపనికీ విడివిడిగా పంపుకొనవలెను. యితర వివరములు ఆఫీసులో పనివేళలయందు తెలుసుకొన వచ్చును.

కె. ఎ. ప్రసాద్., ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

కావలెను

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

యూనివర్సిటీ వర్కుషాపులో ఒక ఆటో మొబైలు మెకానిక్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము రు. 80—3—110 యిన్ని కంపెన్సేటరీ మరియు డియర్‌నెస్ అలవెన్సులు గవర్నమెంటు రేట్లు ప్రకారం యివ్వబడును. అభ్యర్థులు డీసెల్ లేదా పెట్రోలు హెవీ ట్రాన్సుపోర్టు బండ్ల మెయింటెనెన్సులో ప్రాక్టికల్ అనుభవం కలిగిఉండి, హెవీ ట్రాన్సుపోర్టు వెహికిల్ డ్రయివింగు లైసెన్సు పొంది వుండవలెను. పేరొందిన ఏవర్కుషాపులోనైనా ఆటోమొబైల్సు మెకానిక్కుగా కనీసము 3 సంవత్సరముల ప్రాక్టికల్ అనుభవము కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత యివ్వబడును. యిదివరకే సర్వీసులో వున్నవారు తమ దరఖాస్తులను ఆయా అధికారుల ద్వారా పంపవలెను.

యోగ్యతా పత్రముల కాపీలుపంపి, వయస్సు, అర్హతలు, అనుభవము మొదలైన వివరములను తెలుపుతూ దరఖాస్తులు విశాఖపట్నం—3, వాల్తేరులోని ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రారుకు 15—12—60 లోగా చేరులాగున పంపవలెను.

పిలిచినప్పుడు వాల్తేరులో ఇంటర్వ్యూకు, పరీక్షకు తమ ఖర్చులమీద వచ్చుటకు దరఖాస్తుదారులు సిద్ధపడి వుండవలెను.

(సం.) వి. సింహాద్రిరావు,
డిప్యూటీ రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్సిటీ.

సహకార వ్యవసాయ క్షేత్రాలు: వాటిసాధక బాధకాలు

రచన: **శ్రీ కొడాలి ఆంజనేయులు**

మన గ్రామాలలో వివిధరకముల సహకార సంఘాలతో ఎంతో కొంత అనుభవం వుందని క్రిందటి వ్యాసంలో వ్రాశాను. వారికి వాటిలోకలిగిన అనుభవంవల్లనూ, సహకార వ్యవసాయంలో అనుభవం లేనందువలననూ కూడా సహకారవ్యవసాయమునకు వారు విముఖులుగానున్నారు.అయితే వ్యవసాయ కూలీ సహకార సంఘాల నిర్మాణం సమిష్టి వ్యవసాయ ప్రాతిపదికపైననే జరుగుతూ వచ్చింది. అందులో భూములులేని వ్యవసాయ కూలీలు మాత్రమే సభ్యులుగా ఉంటారు. ప్రభుత్వబంజరుభూమిని ఆ సంఘాలకు ఒక నామమాత్రమైన మొత్తానికి కౌలుకిచ్చుబడుతూ వుంటారు. కాని వా రెవరూ సమిష్టి వ్యవసాయమునకు పూనుకొనక, ఆ బంజరుభూములను విభజించుకొని వ్యక్తివ్యవసాయమునే సాగిస్తూండడం అందరికీ తెలిసినవిషయమే. కొన్నిసందర్భాలలో ఈ వ్యవసాయకూలీలు తామా పొలమును సాగు చేసుకోవడానికి తగిన పెట్టుబడి, పరికరములూ లేక, గ్రామంలోని పెద్ద రైతుకు ఆభూమిని కట్టబెట్టి వారిచ్చే యేకొద్ది మొత్తంతోనో సంతృప్తిపడుతూండడంకూడా కలదు. రెవిన్యూ శాఖవారు సంఘాలకు బంజరుభూములను కౌలు కీయడం, సహకారశాఖవారు సంఘాలను రిజిస్టరుచేయడం ఎరకేగాని తరువాత వారికి కావలసిన వసతి, పరికరములు, ఎరువులు వగైరా సరఫరాను గూర్చి యెవ్వరూ అంతగా శ్రద్ధవహించక పోవడం, అసలు సమిష్టి వ్యవసాయానికి వ్యవసాయకూలీలు సన్నద్ధులు కాకపోవడం, వ్యక్తిగత వ్యవసాయం సాగించుకోవలెననే ఆశతో భూమిని పంచుకొని గట్లు పెట్టుకొన్నప్పటికీ అందుకు కావలసిన పెట్టుబడి, ఎరువులు, పరికరాలు సంపాదించుకోలేకపోవడం ఈకారణాల వలన దాదాపు ఆసంఘాలు యేవీ పనిచేయకుండా నిరుపయోగములైపోయినవి.

ప్రభుత్వ వ్యవసాయసహకారక్షేత్రాలు

అందులో చిక్కులు ఇప్పుడు ప్రభుత్వబంజరు భూములను సహకారవ్యవసాయక్షేత్రములుగా నిర్మించి, ఆసంఘాలలో భూములులేని వ్యవసాయకూలీలను, తమభూములను కూడా ప్రభుత్వబంజర్ల సహకారక్షేత్రములలో లీనం చేయదలచుకొన్న మిక్కిలి చిన్నరైతులను సభ్యులుగా చేర్చుకొని, ఆసంఘాలను సహకారవ్యవసాయమునకు ప్రయోగాత్మకంగాను, ప్రాతిపదికలు గానూ నడిపింప వలయునని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నారు. కనీసపువిస్తీర్ణము కంటె తక్కువ భూమిగల, మిక్కిలి చిన్నరైతులు ఈ ప్రభుత్వబంజరు సహకారవ్యవసాయ సంఘాలలో చేరడానికి గల చిక్కులను క్రిందటి వ్యాసంలో ప్రస్తావించాను. అటువంటి చిక్కులను తొలగించడానికే బహుశా భూముల "యేకీకరణ చట్టం" (కన్సాలిడేషన్ ఆఫ్ హోల్డింగ్సుబిల్) ఒకటి మన ఆంధ్రప్రదేశ్ శాసన సభలో త్వరలోనే ప్రతిపాదింపబడి సెలెక్టుకమిటీకి పంపబడనున్నట్లు నివ్వమొన్నటిపత్రికలలో ప్రకటించ బడినది. ఆబిల్లు యొక్క స్వరూపం మెట్టిదో ప్రస్తుతం తెలియదు కాని, ఆయారైతులకు వేరువేరు ప్రదేశాలలో నున్న భూములను విక్రయించి ఒకేచోట అంతవిస్తీర్ణంగల భూమిని కొనిపించడంవల్లనైనా లేక, ఆయా ప్రదేశాలలో గల రైతుల పరస్పరాంగీకారంతో తమకు వివిధ ప్రదేశములలోగల భూములకు పరస్పరంమార్పిడి చేసుకోవడం మూలముననైనా, మరొక విధంగానైనా ఒక రైతుకు ఉన్నభూమిఅంతా ఒకేచోట ఉండేటట్లుగా యేర్పాటుచేయడం జరుగవచ్చును. అలా ఒకరైతుకుగల భూమియావత్తూ పలుచోట్లకాక ఒకేచోట ఉండడంవలన వ్యవసాయం సుకరంగానూ లాభ ప్రదంగానూ జరుగవచ్చునని, ఈవిధమైన భూముల కేంద్రీకరణవిధానంవలన సహకారవ్యవసాయం తేలికగా అమలులోకి తీసుకొని రావచ్చునని ప్రభుత్వం వారి అభిప్రాయం కావచ్చును. ఇటువంటిచట్టమే అన్నిరాష్ట్రాలలోనూకూడా ఆమోదింపబడవచ్చును. కాని ఈ చట్టం ఆమోదింపబడినతరువాత ఆచరణలో పెట్టడానికి కొన్నియేళ్లు పడుతుందనేమాట వాస్తవం. ఈలోగా ప్రభుత్వం బంజర్లసహకార క్షేత్రాలలో సభ్యులుగా నుండవలసినవారు కేవలం వ్యవసాయకూలీలు మాత్రమే. ఈ వ్యవసాయ కూలీలకు, పెట్టుబడి, వ్యవసాయ పరికరములు విత్తనాలు, ఎరువులు, నిపుణుల సలహా అన్నీ ప్రభుత్వంవారిద్వారా రావలసినదే. ఆసంఘ పరిపాలనావ్యయమంతా ప్రభుత్వంవారి పెట్టుబడిగా జరగవలసిందే. వ్యవసాయకూలీలు భూములమీదపై మాత్రం చేయగలరు. అయితే ప్రభుత్వబంజరు భూములకూ, గ్రామాలలోని ఇతరరైతులభూములకూ వ్యవసాయ తరుణం ఒక్కసారే వస్తుంది. గ్రామంలోని వ్యవసాయకూలీలు అందరూగాని, లేక ఎక్కువమంది గాని ప్రభుత్వబంజరు సహకార క్షేత్రాలలో సభ్యులుగా నున్నప్పుడు వారాతరుణంలో, ప్రభుత్వ బంజరుపొలములలో పనిచేయవలసి ఉంటుంది. అందువలన ఇతరరైతులకు ఇంతకుపూర్వంనుండీ వస్తూఉండే స్థానికకూలీలు ఇప్పుడు రారు. కాబట్టివారు ఇతరగ్రామాలనుండి కూలిజనాన్ని రప్పించుకోవలసివస్తుంది. సొంత గ్రామాలలోనే వారికి కూలి దొరకుతుండగా ఇతర గ్రామాలకు ఎక్కువ కూలి యిస్తేనే గాని వారు రారు. అందువలన ప్రభుత్వ బంజరు సహకార సంఘాలు ఉన్న గ్రామాలలో వ్యవసాయకూలీరేటు పెరగడం సహజం. చిక్కుగా ఉన్న రైతులు వ్యవసాయకూలీలకు ఎక్కువకూలి యిస్తుంటే, తాము తక్కువ కూలితో పనిచేయడానికి ప్రభుత్వబంజరు సహకార సంఘాలసభ్యులుకూడా ఒప్పుకోరు. అందువలన వారి కూలిరేటు కూడా పెంచవలసి వస్తుంది. లేదా వారు ప్రైవేటురైతులవద్దకే పోతారు. అప్పుడు సహకారక్షేత్రాలపని కుంటుపడుతుంది. ఇదిగా ఇలాగే జరిగిందని ఒకానొక సహకారోద్యోగినాతోవ్యక్తిగతసంభాషణలో అన్నారు.

ఇదంతా ఇలా ఉండగా ప్రభుత్వబంజరులలో వ్యక్తిగతహక్కు లేవీ కల్పించబడకపోవడంవలన కదా ప్రభుత్వంవారి సహాయం. అటువంటి సందర్భంలో ఆసంఘాలలో పనిచేసే వ్యవసాయకూలీ సభ్యులు తాము కూలీలుగానే భావించుకొంటారు కాని, అధికారికి యజమానులుగా భావించుకోరు. అందువలన యెంతవరకూ వారిచిత్తశుద్ధితో యెక్కువప్రయోజనం పొందవలయునని ఉంటుంది. పైన సూచించినవిధంగా కూలి పెరిగిపోవడంవల్లనూ సహకారసంఘాలకు తప్పనిసరిగా కావలసిన పరిపాలనావ్యయంవల్లనూ మామూలు రైతుకయ్యే ఖర్చుకంటె కూడా సహకారసంఘాలకు వ్యవసాయపు ఖర్చులు ఎక్కువ కావడం సహజం. అందులో ప్రభుత్వోద్యోగుల పరిపాలనక్రింద ఉంటే ఖర్చులింకా ఎక్కువవుతవి. ఆకారణంగా ధాన్యంధరలు పెరుగవచ్చును కూడా. ప్రభుత్వ బంజరు సహకార వ్యవసాయ సంఘాల నిర్మాణం విషయంలోకూడా ఈసంగతులన్నీ జాగ్రత్తగా పరిశీలించవలసియున్నది.

ప్రభుత్వ బంజరు భూములు మన రాష్ట్రంలోనే కాకుండా ఇంకా కొన్ని రాష్ట్రాలలో కూడా భూములు లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు పంచిపెట్టనున్నట్లు వార్తలు వినవస్తున్నవి. అవే నిజమైతే ప్రభుత్వం వారి యిష్టానుసారం, ప్రయోగాత్మకంగా కూడా సహకార వ్యవసాయ క్షేత్రాలను నిర్మించడం దుస్సాధ్యమవుతుంది.

ఇష్టమైతేనే సహకార వ్యవసాయ క్షేత్రాలలో చేరవచ్చు

'రైతులకు ఇష్టమైయితేనే సహకార వ్యవసాయ క్షేత్రాల నిర్మాణం జరుగుతుంది. ఇష్టమైనవారే వాటిలో చేరవచ్చు. బలవంతం పనికిరాదు'' అని ప్రభుత్వంవారు పదేపదే ప్రకటిస్తున్నారు. కాని వారు చేసే ప్రతిపనీ తప్పనిసరిగా రైతులు సహకార క్షేత్రాల నిర్మాణం కోసం ప్రతిష్టించేటందుకే దారితీస్తున్నది. భూసంస్కరణ అనే పేరుతో ఒక్కొక్క భూకమతంకు కుండవలసిన నిర్దిష్ట భూమి నిర్ణయం జరుగుతుందని తెలియగానే అనేకమంది భూములను అమ్మివేసికోవడంగాని, అమ్ముకోవడంగాని జరిగింది. కాబట్టి పెద్దభూఖండాలేమైనా ఉంటే ఇప్పటికే చిన్న చిన్న భూఖండాలుగా మారిపోయినవి. ఒకటి రెండు తరాలలో, సమిష్టి కుటుంబాలలోని సోదరులు పంచుకొన్నప్పుడు భూములు మరీ చిన్న చిన్న చీలికలై వ్యవసాయానికి గిట్టుబాటుకాకుండా పోయేస్థితి వస్తుంది. అందువలన రైతులు ఉమ్మడివ్యవసాయానికి గాని, సహకారవ్యవసాయానికిగాని తల ఒగ్గకరిరు. అయితే ఒక్కొక్క రైతుకు సంబంధించిన ఈ చిన్న చిన్న భూఖండాలు ఒక్కచోట ఉండకపోయినట్లయితే సహకార క్షేత్రాలలో లీనంకావడానికి వీలుకాకపోతుందేమోననే అభిప్రాయంతో 'భూముల ఏకీకరణ చట్టం' (కన్సాలిడేషన్ ఆఫ్ హోల్డింగ్సు బిల్లులు) చేయబోతున్నారు.ఇది కూడా సహకార వ్యవసాయానికి దారితీసే కార్యక్రమమే. ఈ సందర్భంలో కొంతబలవంతం కూడా ఉండవచ్చును.

ఈబిల్లుయొక్క నిజస్వరూపం తెలుసుకొనేటందుకు సెలెక్టుకమిటీ విచారణ జరిగి బిల్లు ప్రచురింపబడేటంతవరకూ వేచియుండవలసి ఉంది.

ఇక సహకార వ్యవసాయక్షేత్రాలలో సభ్యులుగా చేరినందున ప్రత్యేక సౌకర్యములు చేకూరగలవని ప్లానింగు కమిటీ వారు చెబుతున్నారు. సహకార వ్యవసాయ క్షేత్రాల పరిపాలనా నిర్వహణమునకు ప్రత్యేక ప్రభుత్వ గ్రాంటులు,వాటికి అదనంగా తక్కువ వడ్డీలకు అప్పులు, భూముల ఏకీకరణవిషయంలో వాటికి ప్రత్యేక సదుపాయాలు, ప్రత్యేక నిపుణుల సహకారం, మంచి విత్తనాల సరఫరా,మంచి ఎరువుల సరఫరా, భవననిర్మాణమునకు కావలసిన పరికరాలు సరఫరా,ముందుగా జరుగగలవనీ, ఫల వృక్షాలపెంపకం, చేపల పెంపకం, కోళ్ళ పెంపకం, గృహపరిశ్రమలు మొదలయిన ఉపవృత్తుల అభివృద్ధికి కావలసినఆర్థిక సహాయము, నిపుణుల సహాయము ప్రత్యేకంగా వాటికి లభించగలవని ప్లానింగుకమిటీవారు సూచించారు. ఈసదుపాయాలన్నీ కూడా సహకార క్షేత్రాలలో చేరడానికి రైతులను ప్రోత్సహించగలవు. అంతేకాక యిష్టంలేనిరైతులకు లభించని కారణంచేతకూడా ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగానైనా వారిని సహకార క్షేత్రాలలో చేరడానికి బలవంతపెట్టడమే కాగలదు.

ఈవిధంగా సహకారక్షేత్రాలనిర్మాణం జరిపి తీరవలయుననీ, జరిగితీరుతుందనీ నమ్మకంతోనే ప్రభుత్వంవారు మూడవపంచవర్షప్రణాళికలో నిర్మించవలసిన ట్రాక్టర్ల సంఖ్యను చాలా ఎక్కువ చేశారు. సహకారక్షేత్రాల పరిపాలనకు కావలసిన పరిపాలకులకు శిక్షణ కేంద్రములను, యేర్పాటు చేస్తున్నారు.

సాధారణంగా ఆయా వృత్తుల వారు సహకార సంఘాలను యేర్పాటు చేసుకోవడం వారికంగా తమ ప్రయోజనంకోసం జరుగవలసినవని. కాని ప్రభుత్వం వారిప్పుడు డేర్పాటు చేయ నున్న సహకారక్షేత్రాలు విధిగా నిర్మింప బడవలయునని చెబుతున్నప్పటికీ, పరోక్షంగా బలవంతంమీద నిర్మింపబడు పరిస్థితులు కల్పింపబడుతున్నవని పైన పేర్కొన్న సందర్భాలనుబట్టి గ్రహించవచ్చును.

సహకార క్షేత్రాలు జయప్రదం కావనే సందేహం చాలామందికి ఉంది. 'సహకార వ్యవసాయం'జరగాలి అని చెప్పే రాజకీయనాయకులకుకూడా చాలామందికి ఇందులోనమ్మకంలేదు నిజంగా అటువంటివిశ్వాసం వారికి ఉంటే, నేడు పార్లమెంటులోను, శాసనసభలలోనూ కూడా చాలామంది రాజకీయబాధితులుగా ప్రభుత్వం నుండి భూములు సంపాదించినవారున్నారు. వారిలో చాలామందికి ప్రభుత్వబంజరులు ఒక్కచోటనే ఈయబడినవి. వారందరూ ముందు సహకార వ్యవసాయంచేసుకోవడానికి అంగీకరిస్తారా? కొందరికి వారి అర్జునన్న మేలురకపు భూములు లభించినవి. వారు తమ పర్యనున్న రైతుల భూములతో కలుపుకొని సహకారవ్యవసాయం ప్రారంభించేటందుకు తయారుగా ఉన్నారా? ప్రభుత్వం వారు సూచించిన ప్రత్యేక సౌకర్యాలన్నీ వారు పొందవచ్చును గదా? వారు సహకార వ్యవసాయ సంఘాలు స్థాపించి జయప్రదంగా నడిపి, ఉత్పత్తి యెక్కువ చేసినట్లయితే ప్రభుత్వంవారి ప్రయోగాత్మక సంఘాలకంటేకూడా ఎక్కువ ఆదర్శప్రాయములై ఇతరులకు మార్గ దర్శకములుగా నుండగలవు.

ఒక్క కాంగ్రెసు నాయకులకే కాదు, కమ్యూనిష్టు నాయకులకు కూడా ఈవిషయంలో అంతగా నమ్మకం లేదని తోస్తుంది. అందువల్లనే వారు కూడా ప్రభుత్వబంజర్లను భూములులేని వ్యవసాయకూలీలకు పంచి పెట్ట వలసిందని ఆందోళనచేస్తున్నారే కాని, సహకారవ్యవసాయ క్షేత్రాలను ప్రభుత్వంవారు ముందుగా తమ బంజరుభూములకు సంబంధించి స్థాపించవలయునని చెప్పడంలేదు. శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాదు కేరళ ముఖ్యమంత్రిగా నుండగా ఆయనను సహకార వ్యవసాయమును గూర్చి ప్రశ్నించగా ఆయన చెప్పిన జవాబిది:—

''మంచి విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు వగైరాలు సరఫరాచేసేటందుకు మన రాష్ట్రంలో సేవాసహకార సంఘాలు కావలసిందే. కాని, వ్యవసాయమునకు కావలసిన ఆన్నిపనులు సమిష్టిగా నిర్వర్తించేటందుకు ఉద్దేశింపబడిన సమిష్టి వ్యవసాయ సహకార సంఘాలు ప్రస్తుతం సాధ్యంకావు.'' అని అన్నారు. (ఈవార్త 1957 సెప్టెంబరు 17వ తారీకు ప్రకటితమైన ''నేషనల్ హెరాల్డ్'' పత్రికలో చూడ వగును.)

శ్రీనంబూద్రిపాదు ప్రస్తుతం సాధ్యం కాదన డంలో చాలాఅర్థం యిమిడివుంది. ఈ ప్రజాస్వామిక విధానంలో సాధ్యం కాదు. కమ్యూనిస్టు నిరంకుశ ప్రభుత్వం వచ్చినప్పుడు అసంగతి అతో విర్ధామని అర్థం.

క్రిందటి వ్యాసంలో ఇతరదేశాలలో ఈసమిష్టి వ్యవసాయక్షేత్రాలు ఎలా పని చేస్తున్నదీ ముందు వ్రాస్తానని వ్రాశాను. కాని ఇప్పటికే ఈవ్యాసం దీర్ఘమయినందున వచ్చేవారం ఆవిషయాన్ని గూర్చి ప్రస్తావించగలను.

లండన్ లేఖ:

టాగూర్ జయంత్యుత్సవ సన్నాహాలు: సౌత్ పాడింగ్టన్‌లో తిలక్ స్మారక ఫలకం: ప్రభువుల సభకు ఆంథోనీ వెడ్జివుడ్‌బెన్ బదిలీ

గురుదేవుడు శ్రీ రవీంద్రనాథ టాగూరు శత జయంత్యుత్సవాన్ని లండనులో వచ్చేఏడాదిలో మహా వైభవంగా జరుపుకొనడానికి మనం సన్నాహాలు చేస్తున్నాము.

ఈ సన్నాహాల సందర్భంగా ఇండియా భవనంలో ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బ్రిటిష్ పార్లమెంటులోని లేబర్ సభ్యుడు శ్రీ రెజినాల్డ్ సోరెన్సన్ అధ్యక్షత వహించారు. లండనులోని ఇండియా హైకమిషనరు శ్రీమతి విజయలక్ష్మీపండిట్ సుమారు నూరుమందికి హృదయపూర్వకమైన స్వాగత మిచ్చారు. వీ రందరూ ఉత్సవ నిర్వాహకసంఘంలో సభ్యులుగా పనిచెయ్యడానికి అంగీకరించారు.

వీరిలో డేమ్‌సిబిల్ థారన్‌డైక్, లేడీ హేర్‌వుడ్, లార్డ్ మవుంట్‌బాటన్, లార్డ్ హైలిషాం, లార్డ్ పెథిక్‌లారెన్స్, పాల్‌రోబ్సన్, సర్ జాన్ రాదెన్‌స్టైన్, లార్డ్‌ఎస్టోవెల్, సర్ మాల్కం సార్జెంట్, సర్ హెర్బర్ట్‌రీడ్, శ్రీ ఆర్నాల్డ్ హాస్కెల్, ఎహూదీ మెనుహిన్, మిస్ జెన్నీలీ, శ్రీ కింగ్స్లీ మార్టిన్, శ్రీ జూలియన్ హక్స్లీ మొదలైనవారు ఈ ఉత్సవ నిర్వాహక సంఘంలో ఉండి యితర భారతీయ సభ్యులతోపాటు సహకరించడానికి అంగీకరించారు.

ఇదే సమయంలో లండనులోని ప్రాచ్యభాషా విద్యాపీఠం, రాయల్ ఇండియా, పాకిస్తాన్, సిలోన్ సొసైటీ, రాయల్ కామన్వెల్త్ సొసైటీ ఈ ఉత్సవాలు జయప్రదంగా జరుగడానికి సహకరిస్తున్నాయి.

టాగూర్ నాటకాల ప్రదర్శనకు ఉత్తమ నటీనటులను సమకూర్చుకొనడానికి డేమ్ థారన్‌డైక్ ప్రయత్నిస్తూఉంటే, శ్రీ ఎహూదీ మెనుహిన్‌తో పాటు సంగీత ప్రదర్శనలు ఏర్పాటు చెయ్యడానికి లేడీ హేర్‌వుడ్ కృషిచేస్తూ వుంది. టాగూర్ రచనల ప్రదర్శనను ఏర్పాటు చేయుటంలో సౌత్ కెన్సింగ్టన్‌లోని కామన్వెల్త్ ఇన్‌స్టిట్యూట్ సర్ జాన్ రాదెన్‌స్టీన్‌సలహాలు తీసుకుంటున్నది. టాగూరు జీవితంపై శ్రీ సత్యజిత్‌రాయ్ తయారు చేస్తున్న డాక్యుమెంటరీ చిత్రం లండన్ ఉత్సవాలనాటికి తయారు కాగలదనే తాను ఆశిస్తున్నానని శ్రీమతి విజయలక్ష్మీపండిట్ అన్నారు.

ఈ డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించడానికి 50 నిమిషాలు పట్టుతుంది.

టాగూరు రచనలను ఈ తరంవారు చదివి ఆనందించడానికి వీలుగా ఆధునిక పాశ్చాత్య రీతిలో భాషాంతరీకరింపచేయడం అవసరమని లండన్ ప్రాచ్యభాషా విద్యాపీఠాధికారి ప్రొఫెసర్ ఏ. ఎల్. బాషం అన్నారు. దీనికి సమర్థుడైన ఒక బెంగాలీ—రచయిత తోడ్పాటును తీసుకోవటం కూడా అవసరమని. ఇప్పుడున్న టాగూరు రచనల తర్జుమాలు పాతఫక్కీలో ఉన్నవని ఆయ అన్నారు.

లండనులోని బెంగాలీ విద్యార్థులు ఈమధ్యనే టాగూరు రచించిన 'విసర్జన' నాటకాన్ని భారత ప్రభుత్వం సాంస్కృతిక వ్యవహారాలమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ సమక్షంలో ప్రదర్శించారు.

''రక్తపాతానికి, దౌర్జన్యానికి అవశ్యకత లేదు. ఒకరు ఇతరులను బాధించ నవసరం లేదు.' అనే సందేశాన్నిచ్చే ఈ నాటకాన్ని సెయింట్ పాంక్రియాస్ టవునుహాలులో ప్రదర్శింపగా చూచి, అనేకులు ఆనందించారు.

తిలక్ స్మారకఫలకం

ఈ వారంలోనే లండను కవుంటీకవున్సిలులోని కొందరు కన్సర్వేటివ్ సభ్యులు వితండవాదంతో భారతీయులకు సంభ్రమాశ్చర్యాలను కలిగించారు. లోకమాన్య బాలగంగాధరతిలక్ కీర్తిశేషుడైన సర్ వేలెంటైన్ చిరోల్ కేసువిచారణసందర్భంగా వాదించడానికి వచ్చి బసచేసిన యింటివద్ద ఒక స్మారక ఫలకాన్ని ఏర్పాటు చెయ్యడానికి కవున్సిలు తీర్మానించింది. కన్సర్వేటివ్ సభ్యులు కొందరు ఆ యింటి యజమానిని అందుకు అంగీకరించవద్దని ప్రేరేపించారు. ఒకరు'తిలక్ ఎవరు?' అని ప్రశ్నించారు. మరొకరు కామన్వెల్త్ సంబంధాలు కొనసాగడానికి అటువంటి మహాపురుషుల స్మారక చిహ్నాలు అవసరమని ఆయన ఎవరో తెలుసుకోవడానికి ప్రయత్నించటం మంచిదనిసలహాయిచ్చారు. తిలక్ స్మారక చిహ్నాన్ని అక్కడ కాకపోతే ఆయన బసచేసిన మరొకఇంటికి (సౌత్‌పాడింగ్టన్‌లో 60 టాల్బట్ రోడ్) అమర్చడం యుక్తమని శ్రీ ఫెన్నార్ బ్రాక్వే సూచించారు. 35 పౌనులు (రు. 468) ఖర్చుపై ఈ ఫలకాన్ని అమర్చడానికి కవున్సిలు నిర్ణయించింది.

స్మారక ఫలకాన్ని అమర్చడానికి ఆలోచించిన ప్రముఖుల ప్రతినిధి లోకమాన్య బాలగంగాధర తిలక్ విద్యావేత్త, మనం విద్యావేత్తలను గౌరవిస్తున్నాము. ఆయన మహా పండితుడు. మనం పండితులను గౌరవిస్తున్నాం. ఆయనగాంధీజీకి, గాంధీ, జిన్నా, వంటివారిలాగే దేశభక్తుడు. గాంధీజీ, జిన్నాలకు మనం ఫలకాలను ఏర్పాటు చేశాం. ప్రతిపక్షం సభ్యులు అతి శోచనీయంగా ప్రవర్తిస్తున్నారు'' అన్నారు.

దీనితో తుఫాను ప్రారంభమయింది. చివరికిది టీ కప్పులో తుఫాను అయిం దనుకోండి! ఈ ప్రతిపాదనను కవున్సిలుచర్చను ఓటుకు పెట్టే కన్సర్వేటివులు నోడిపోయారని ప్రకటించేసరికి ఆ సభ్యులు సభనుంచి నిర్గమించారు.

'గాంధీ, నెహ్రూలవలెనే తనదేశ స్వాతంత్ర్యానికై పోరాడిన మహాపురుషుని మనం గౌరవించగలిగినందుకు గర్విస్తున్నాము. కన్సర్వేటివ్‌ల ఆక్షేపణ నెగ్గివుంటే లండనుకే అవయశం పట్టేది' అని కవున్సిలు సభ్యుడు రెవరెండ్ డోనాల్ సోపర్ అన్నారు.

ప్రభువుగా మారిన కామన్సు సభ్యుడు

లార్డ్ స్టాన్స్‌గేట్ మరణంతో ఆయనస్థానే ఆ బిరుదు పొంది కామన్సు సభనుంచి ప్రభువుల సభకు మారవలసి వచ్చిన కుమారుడు శ్రీ ఆంథోనీ వెడ్జ్‌వుడ్‌బెన్ తనకు ఈ కొత్త బిరుదు తలనొప్పి తెచ్చిందన్నారు. ఆయనభార్య అమెరికన్ మహిళ. తను వైకవుంటెస్ గాక మిసెస్ బెన్ అని పిలువబడేయిష్టమని ఆమె అన్నది.

ఆమె శ్రీ ఆంథోనీ వెడ్జ్‌వుడ్‌బెన్‌ను 1949 లో పెళ్లి చేసుకుంది. వీరికి నలుగురు బిడ్డలు. ఆమె అమెరికన్ పౌరసత్వం, యిటు బ్రిటిష్ పౌరసత్వం కూడా వున్నాయి.

''పదే సంవత్సరాలు ఉద్యోగం చేశాను. వారం రోజుల నోటీసైనా యివ్వకుండా పొమ్మన్నారు. 'హన్సార్డ్'కాపీ ప్రతిరోజూ తెల్లవారేసరికి పోస్టులో వచ్చేది నిలిచిపోయింది. బ్రిస్టల్ వెళ్ళిరావాలంటే రైల్వే వారంట్లు లేవు. చేతిసంచి వదులుకోవాలి. నా తండ్రి మరణించిన క్షణంలోనే ఒక పెద్ద యినుపగేటు నా ముందు పడ్డది.'' అన్నారు శ్రీ బెన్.

ఎవరో శ్రీ బెన్‌కు టెలిఫోనుచేస్తే, 'ఆయన యిప్పుడు కామన్సు సభ సభ్యుడు కారు. ఆయనకు సందేశాలు అందుకోము'అని ఆపరేటర్ చెప్పింది.

శ్రీ వెడ్జ్వుడ్ బెన్ వలెనే ఇష్టంలేకున్నా కామన్సుసభనుంచి ప్రభువులసభకు బదిలీ చెయ్యబడిన మరొక సభ్యుడు లార్డ్ హెయిల్‌షాం.

వీరు ప్రభువుల సభకు తమను మార్చడానికి విముఖులైతే సర్ స్టాన్లీ పరిల్ జ్ఞాతి— 30 సంవత్సరాలపాటు అమెరికాలో సినీకథా రచయితగా పత్రికా రచయితగా, వైన్ విక్రేతగా, నటుడుగా నడిపి, బ్రిటన్‌కు తిరిగి వచ్చిన వైకవుంట్ తన బ్రిటిష్ పౌరసత్వాన్ని, ప్రభువుల సభలో తన స్థానాన్ని నిలుపుకొన గోరుతున్నారు.

ఆయన అమెరికాలో ఉన్నప్పుడు డెమోక్రాట్‌గా వుండేవారు. శ్రీ కెన్నడీకి ఓటు వేశారు. ఇప్పుడు ప్రభువుల సభలో సభ్యత్వంతోపాటు వెస్ట్‌ఎండ్‌లో ఒక ఫలహారశాల యాజమాన్యం కూడా నిర్వహిస్తారు.

గోవానుంచి బుడతకీచులు వైదొలగాలి

బొంబాయి సదస్సు తీర్మానం

బొంబాయి, డిసెంబరు 4:—

ఆసియా— ఆఫ్రికా సమైక్యతకు చెందిన భారతీయ సంఘ తృతీయ జాతీయ మహాసభ, మొన్న యిక్కడ సమావేశమైంది. నిన్నటి సమావేశంలో మహాసభ ఒక తీర్మానం కావిస్తూ ''పోర్చుగీసు ప్రభుత్వం వలసదేశాలలో కావిస్తున్నపైశాచిక కృత్యాలను'' ఖండిస్తూ, గోవా నుంచి ఆది వెన్వెంటనే తమపరిపాలనను ఉపసంహరించుకోవాలని ఉద్బోధించింది.

అన్యతమభావితో గోవా సమస్యను పరిష్కరించడానికై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన దృఢమైన విధానాన్ని అవలంబించాలని మరొక తీర్మానం కావించింది.

బొంబాయిమేయర్ శ్రీ దేశాయ్ మహాసభలో ప్రసంగిస్తూ ప్రపంచ ప్రజల అభిప్రాయాన్ని శిరసావహించి, పోర్చుగీసు ప్రభుత్వం శీఘ్రంగా గోవానుంచి, వైదొలగాలని వక్కాణించారు.ఆఫ్రో ఆసియన్ ఉద్యమ నాయకులలో శ్రీమతి అరుణ ఆసఫాలీ, మహాసభకు అధ్యక్షత వహించారు.

శ్రీ హామర్ షెల్డ్‌తో భారత రక్షణ మంత్రి దీర్ఘ చర్చ

: x :

ముఖ్యంగా కాంగో పరిస్థితిపైనే సంభాషణ జరిగివుండవచ్చునట

ఐక్యరాజ్యసమితి కార్యాలయం న్యూయార్కు, డిసెంబరు 4:—

మిత్రరాజ్యసమితిలో భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డుతో నిన్న చాలా సేపు సంభాషించారు.

ఈ సంభాషణ ముఖ్యంగా కాంగో పరిస్థితిపైనే జరిగి వుండవచ్చునని తెలుస్తున్నది.

కాంగోలో యిటీవల సంభవిస్తున్న పరిణామాల పరిశీలన మార్పుడానికి ప్రయత్నించి, విఫలులైన పెక్కుమంది ప్రతినిధులు కాంగోలో శ్రీ హామర్ షెల్డ్ తీవ్రమైన చర్య తీసుకోవడం ద్వారానే అక్కడ అరాచకాన్ని నివారించవచ్చునని అభిప్రాయ పడుతున్నట్లు తోస్తుంది.

ప్రస్తుతంమంది స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికన్ రాజ్యాలు ప్రెసిడెంట్ కసావుబూ ఎడ్ల అభిమాన విశ్వాసాలు కలిగివున్నందువల్లను, యితర ఆఫ్రేషియన్ ప్రతినిధులు త్వరలో కాంగో పార్లమెంటు సమావేశం కావాలని వాంఛించడం వల్లను, ఆఫ్రేషియన్‌కూటం ఈ విషయంలో ఏమీ చెయ్యలేకున్నది.

ఈ ఆఫ్రేషియన్ రాజ్యాలమధ్య యిప్పుడు ఏర్పడిన విభేదాలు ఒక్క కాంగోసమస్యకే పరిమితమై వుండక, ఈ వారంలో రాజకీయసంఘం చర్చించనున్న అల్జీరియాకు కూడా విస్తరించవచ్చునని కొన్ని వర్గాలవారు భావిస్తున్నారు.

విచారణ జరిగేవరకు లుముంబా నిర్బంధం

తప్పదని కర్నల్ మొబుటూ ప్రకటన

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 3:—

కాంగోసేనాని కర్నల్ జోసెఫ్ మొబుటూ నేడు ఒక ప్రకటన చేస్తూ, కాంగోలీస్ బలాలు అరెస్టుచేసి, లియోపాల్డ్‌విల్లీకి నిన్నతీసుకువచ్చిన శ్రీ పాట్రిస్ లుముంబా విచారణ జరిగేవరకూ థిస్విల్లీలో వుంటాడని అన్నట్లు బెల్గా న్యూస్ ఏజెన్సీ తెలుపుతున్నది.

దేశంలో ఏర్పడివున్న ప్రతిష్టంభనను అమ్యపరిస్థితిని తొలగించడానికి యిదే మార్గమని మొబుటూ అన్నారు.

శ్రీ లుముంబా భార్యకూడా ఆయన అరెస్టు యినసమయంలోనే పోర్ట్‌ఫ్రాంక్విల్లీలు అరెస్టయినదనికూడా శ్రీ మొబుటూ వెల్లడించారు.

కాశ్మీర్‌లో మన ఆకాశ సరిహద్దుల ఉల్లంఘన

లోక్‌సభలో దేశరక్షణ ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 3:—

దేశరక్షణశాఖ ఉపమంత్రి సర్దార్ సుర్జిత్ సింగ్, నిన్న లోక్‌సభలో ఒకప్రశ్నకు సమాధానం చెపుతూ, సెప్టెంబరు మొదటితేదీ నుండి ఇంతవరకు కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దు రేఖను దాటి మన ఆకాశమార్గంలోనికి రెండుసార్లు యితరుల విమానాలు ఎగిరివచ్చినవని, జమ్మూ కాశ్మీర్‌లలోవున్న మిత్రరాజ్యసమితి యుద్ధపర్యవేక్షకులకు ఈవిషయం తెలియచేయబడినదని, కాని రెండవసారి జరిగిన సరిహద్దుల ఉల్లంఘన విషయంలో వివరాలు తెలియనందున దానిని గురించి వారిని అడగలేదని తెలియచేశారు.

ప్రపంచబ్యాంక్, అమెరికా అభివృద్ధి ఋణ నిధులనుంచి లభించే అప్పులపై వడ్డీ రేటును తగ్గించవలసినదిగా భారతప్రభుత్వం అడగదల్చుకోలేదని ఆర్థిక ఉపమంత్రి శ్రీ భగత్ నిన్న లోక్‌సభలో తెలియజేశారు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్‌పరీక్షలలో తగ్గిపోతున్నందుకు విద్యార్థుల స్థాయిని అభివృద్ధి చేయడానికి కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాల గ్రాంట్సుకమిషన్ సంప్రదించి, అనేక మార్గాలను అన్వేషిస్తున్నవని హోంమంత్రి శ్రీ పంత్ ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ బోనస్‌లు

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ తన పాలసీదారులకు 1961 మధ్యదశలో రానున్న బోనస్‌లను త్వరలోనే ప్రకటించగలదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, నిన్న లోక్‌సభలో ప్రాతమూలకంగా ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఇండియన్ బ్యాంక్ ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వున్నదని రిజర్వు బ్యాంక్‌కు చెందిన సమాచారంవల్ల తెలియవస్తున్నదని ఆర్థిక ఉపమంత్రి శ్రీ భగత్, మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఉత్తరప్రదేశ్ తూర్పుప్రాంతాల గనులలో పెట్రోల్ దొరుకుతుందో లేదో ఇప్పుడప్పుడే చెప్పడం కష్టమని కేంద్రమంత్రి స్వరణ్‌సింగ్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

చంద్రమండల పదార్థం

మాస్కో, డిసెంబరు4:—

ఒకప్పుడు పసిఫిక్ మహాసముద్రప్రాంతంలో భూమిపై ఉన్న పదార్థంతో చంద్రమండలం ఏర్పడిందని సోవియట్ శాస్త్రజ్ఞుడు నికొలై గోరోస్కీ 'రెడ్‌స్టార్' పత్రికలో వ్రాసిన వ్యాసంలో పేర్కొన్నాడు. చంద్రమండలం దరిదాపుల వరకు ప్రయోగించిన 'లూనిక్'రాకెట్ల అందజేసిన సమాచారాన్ని బట్టి తాను ఈ అభిప్రాయానికి వచ్చినట్లు గోరోస్కీ వివరించారు.

భూమిలోనిపెద్ద ఉపరితలంలో లోహ పదార్థాలు లేనందున, చంద్రమండలానికి ఆకర్షణ తక్కువని ఈయన సిద్ధాంతీకరించారు.

తృతీయ ప్రణాళిక పెట్టుబడి

[1 వ పేజీ తరువాయి]

యించింది. ఈలక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్రాల పథకాలకు ఎక్కువ కేటాయించాలని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయపడుతున్నది. కానిఇప్పుడున్న ఏర్పాట్లు పరిశీలించిచూడగా తృతీయ ప్రణాళికలో ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమని కొంతమంది అభిప్రాయ పడుతున్నారు.

తృతీయ ప్రణాళిక నాటికి ఏవిధంగానైనా ఆహార ధాన్యాలను స్వయం సమృద్ధిని సాధించాలని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించింది. ఈలక్ష్యాన్ని సాధించడానికి సాధ్యమయినంత వరకు కృషిసాగించాలని ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నది. ఈఉద్దేశ్యంతో వ్యవసాయ కార్యక్రమాలకు బాధ్యులైన వివిధరాష్ట్ర ప్రభుత్వోద్యోగులతోను, మంత్రులతోను ప్లానింగ్ కమిషన్ చర్చలు సాగించ వానికి నిర్ణయించింది. డిసెంబరు 10వతేదీన,ఆతరువాత 31వ తేదీనఈచర్చలు జరుగుతాయి.

ఈ చర్చల సందర్భంలో ప్రధానంగా వెంటనే ఫలితాలను యిచ్చే పథకాలను తృతీయ ప్రణాళికలో చేర్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి.

అవసరం వున్నట్లు, ఋణాలద్వారా రాష్ట్రాలు తమ నిశ్చిత కోటాలకంటే ఎక్కువగానే సేకరించే మొత్తాలలో చాలాభాగాన్ని వ్యవసాయాభివృద్ధికి వినియోగించే అవకాశంఉంది. కాబట్టి తృతీయ ప్రణాళికపైతుది నిర్ణయం జరిగిన అనంతరం వ్యవసాయాభివృద్ధికి, సమాజాభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కువ మొత్తాన్ని కేటాయించినట్లు తేలిపోగలదు. ప్రస్తుతం ఈరెండింటికి 1025 కోట్ల రూపాయలను కేటాయించారు.

ఆహారధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారం

ఆహారధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారాన్ని కొనసాగించాలనే ప్లానింగ్‌కమిషన్ అభిప్రాయ పడుతున్నది. ధరల స్థిరీకరణకు, ఆహార ధాన్యాల సేకరణకు ప్రభుత్వ వ్యాపారం బాగా ఉపయోగపడగలదని ప్లానింగ్ కమిషన్ విశ్వసిస్తున్నది.

ప్రణాళికలో చేర్చిన వివిధ ప్రాజెక్టులు, పథకాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను క్రమబద్ధం చేయడానికై రూపొందించిన కొన్ని సూచనలను తృతీయ ప్రణాళికలో చేర్చడం జరుగుతుంది. ఈ విషయమై చర్చించడానికి కేంద్రమంత్రులు, ఇతర ఉద్యోగులతో సంప్రదించడానికి ప్లానింగ్ కమిషన్ నిశ్చయించింది. పరిపాలనలో ఆలస్యాన్ని తగ్గించడానికి, క్రమశిక్షణ పెంపొందించడానికి, ప్రభుత్వ నిబంధనలను సడలించడానికి తగిన సూచనలను రూపొందిస్తారు. వివిధ పథకాలను అమలు జరపడానికి జరిగే కృషికి అనుగుణంగా తగిన ఫలితాలను సాధించే లక్ష్యంతోనే ఈ సూచనలను తయారుచేస్తారు. జిల్లాలు, బ్లాకుల స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగాన్ని అభివృద్ధి పరచడానికి తగు సలహాలను యివ్వవలసిందని శ్రీ వి.టి. కృష్ణమాచారిని ప్లానింగ్‌కమిషన్ ఆహ్వానించింది. శ్రీ వి.టి. కృష్ణమాచారి మొన్న మొన్నటివరకు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడుగా ఉన్న విషయం తెలిసినదే.

"ఇన్నాళ్లకు మాకోరిక ఈడేరింది"

తాజమహల్‌ను చూసిన తరువాత జపాన్ యువరాజదంపతుల ప్రకటన

ఆగ్రా, డిసెంబరు 4:—

"తాజమహల్‌ను దర్శించాలని చాల కాలంగా మాకు కోరికవుండేది. ఆ కోరిక ఈనాడు నెరవేరింది. తాజమహల్‌లోని శిల్పసౌందర్యం మమ్ము ముగ్ధుల్ని చేసింది" అని జపాన్ యువరాజదంపతులు నిన్న యిక్కడ అన్నారు.

నాలుగు రోజులపాటు ఢిల్లీలో గడిపిన అనంతరం జపాన్ యువరాజదంపతులు నిన్నటి ఆగ్రాకు వచ్చారు.

విమానాశ్రయంనుంచి సర్క్యూట్‌హవుస్‌కు దారులలోవున్న వేలాది ప్రజలు నిలుచుని హర్షధ్వానాలుచేశారు. భోజనానంతరం తాజ్‌మహల్‌ను సందర్శించడానికి వెళ్ళారు.

యువరాజ దంపతులు ఇద్దరు తాజ్‌మహల్ ఫోటోలను తీసికొన్నారు. తాజ్‌మహల్‌ను చంద్రకాంత శిలా ఫలకాన్ని శిల్పులు చెక్కుతున్న దృశ్యాన్ని చూశారు.

ఆమదాలవలసలో బ్యాంక్ ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, డిసెంబర్ 2:—

ఆమదాలవలసలో కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ రెండవ బ్రాంచికినిన్న శ్రీ బి. రాజగోపాలరావు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ పి. చిన్నకృష్ణనాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ కె. సూర్యనారాయణ జాతీయజెండా ఎగురవేశారు. శ్రీ ఎమ్. గోపీనాథ్‌రావు మాట్లాడారు. మూడవ బ్రాంచి త్వరలో సోమ్‌పేటలో ప్రారంభిస్తున్నారు. శ్రీ రాజగోపాలరావు కృషిని ప్రశంసించారు.

బ్రాంచి మేనేజర్ శ్రీ కె. కృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు. (ఏ. పి.)

భారతీయ వంటకాలపట్ల జపాన్‌యువరాజు మోజు

ఆగ్రా, డిసెంబరు 4:—

భారతీయ వంటకాలు, ముఖ్యంగా కూరలు అంటే జపాన్ యువరాజు అకిహిటోకు ఎంతోఇష్టమనీ, వాటినితయారుచేయడం తామెప్పుడు నేర్చుకోవాలనుకొన్నానని జపాన్ యువరాణి మిచికో నేడిక్కడ పత్రికావిలేఖరులకు వివరించారు. తన కుమారుడు (ప్రిన్స్ హిరో) (వయస్సు 9మాసాలు) కోసంభారతీయ పక్క వున్న ఒకదానిని కొన్నామని కూడా ఆమె తెలియజేశారు.

భారత దేశంలో తమ ప్రస్తుతపర్యటన ఆనందప్రదంగా వున్నదని, భారతీయ కళలు, వాస్తుశిల్ప వైభవం హృదయంగమంగా వున్నవని యువరాజు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళిక

మరికొన్ని వ్యవసాయ పథకాల వివరాలు

హైదరాబాద్, డిసెంబరు 4:—

తృతీయ ప్రణాళికలో పొందుపరచబడిన వ్యవసాయ పథకం బృహత్తరమైనది కనుక వ్యవసాయ రంగంలో విజయాన్ని సాధించడానికి సుశిక్షితులైన సాంకేతిక నిపుణులు పెక్కుమంది అవసరం. ఆయా శాఖలలో, ప్రత్యేకంగా శిక్షణ గరపడానికి వ్యవసాయిక విద్యాసంస్థలను, శిక్షణాలయాలను నెలకొల్పడానికి తృతీయ ప్రణాళిక ఉద్దేశించింది. తిరుపతిలో 25 లక్షల వ్యయంతో మూడవ వ్యవసాయ కళాశాల ఏర్పడనున్నది. బాపట్ల రాజేంద్రనగర్ కళాశాలలలో శిక్షణ సౌకర్యాలను కలిగించడానికి $2\frac{1}{2}$ లక్షలు ప్రత్యేకింపబడ్డాయి. బాపట్ల కళాశాలలో హెచ్చుమంది విద్యార్థులను చేర్చుకోడానికై పాతిక లక్షలు కేటాయింపబడ్డాయి. తృతీయ ప్రణాళికా కాలంలో బాపట్ల కళాశాలలో 720 మంది విద్యార్థులు అదనంగా విద్యనభ్యసించనున్నారు. 50 మంది వ్యవసాయిక పట్టభద్రులు భారతదేశంలోను, విదేశాలలోను ప్రత్యేకంగా శిక్షణ పొందుతారు. యంత్రాలతో భూములను దున్నే పద్ధతులను, ఆధునాతన సాధనాలను ఉపయోగించే విధానాలను రైతులకు నేర్పడానికి తగు ప్రయత్నాలు కానింపబడతాయి.

తిరుపతిలో నెలకొల్పబడనున్న మూడవ వ్యవసాయ కళాశాలలో తృతీయప్రణాళికాకాలంలో మొత్తం 720 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేయగల్గుతారు. ఇతర శిక్షణ పథకాలవల్ల 1200 మంది రైతులు 890 మంది ఫీల్డ్‌మెన్స్ 500 మంది డిమాన్‌స్ట్రేషన్‌మేస్త్రీలు 110 మంది ఆటెండర్లు శిక్షణ పొందగల్గుతారు.

నలఘర్ కమిటీ సిఫారసులు

వ్యవసాయ రంగఅభివృద్ధికై నలఘర్ కమిటీ పెక్కు సిఫారసులను చేసింది. వీటిని అమలు జరపడానికి ప్రభుత్వం సంకల్పించుకున్నది. ఈ సిఫారసులను అమలుచేయడానికి తృతీయ ప్రణాళికా కాలంలో తెలంగాణా ప్రాంతానికి 5 లక్షలు, ఆంధ్ర ప్రాంతానికి ఆరున్నర లక్షలు, మొత్తం పదమూడున్నర లక్షలు మంజూరు అయినవి.

పండ్లనిల్వలకై ఫ్యాక్టరీలు

పండ్లను, కూరగాయలను నిలువచేయడానికై కొడార్‌లో 10 లక్షల పెట్టుబడితో ఒక ఫ్యాక్టరీ 5 లక్షల పెట్టుబడితో తెలంగాణాలో యింకొక ఫ్యాక్టరీ ఏర్పడినాయి. ఇదికాక, పండ్లను, కూరగాయలనూ నిల్వచేసే కేంద్రాలను నెలకొల్పడానికై లక్ష రూపాయలు అప్పులు యివ్వబడతాయి.

అదనపు సిబ్బంది

దేశంలో ఎంత విస్తీర్ణం వరకు భూమి పండుతున్నదో ఎంతమేర బీడుపడివున్నదో, క్రింది ఉద్యోగులు సంపించే సమాచారాన్ని పరిశీలించడానికి ఆ యా హోద్దాలకు స్వయంగా వెళ్ళి తగు కార్యక్రమాలను నిర్వహించడానికి పరిశోధనా సంస్థలలో పనిచేయడానికి ఎక్కువమంది ఉద్యోగులు కావలసివుంది. ప్రతి తహశీల్‌లోను ప్రస్తుత నిర్మాణ యంత్రాంగాన్ని పటిష్ఠవంతం చేయడానికై 10.80 లక్షలతో ఒక పథకం రూపొందినది.

వ్యవసాయ క్షేత్ర పథకం అభివృద్ధి అయిన వ్యవసాయంవల్ల సాగుఅయ్యే భూముల, పండే పంటల అంచనాల పథకం రూపొందింది.

అదనంగా ఉద్యోగులను నియమించడానికి 30 లక్షలు అవసరం. జీపులు, తదితర వాహనాలు కొనడానికి 5 లక్షలు మార్కెట్లు, నిర్మాణశాఖ అభివృద్ధికి ఏడున్నర లక్షలు కేటాయించబడ్డాయి.

తృతీయ ప్రణాళికలో ఉన్నవ్యవసాయ పథకాలు 223, వీటి అమలుకు అయ్యేఖర్చు 1087.8 లక్షలు. వీటిలో 118 పథకాలకు 772.3 లక్షలు ఖర్చు అవుతాయి. ఇవి ఆంధ్రప్రాంతంలో అమలు జరుగుతాయి. ఇక మిగిలిన 20 పథకాలు 315.52 లక్షలు ఖర్చుతో తెలంగాణ ప్రాంతములో అమలుజరుగుతాయి.

సిక్కింకు భారతదేశ సహాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 4:—

జనవరి 26 వ తేదీన రిపబ్లిక్ దినోత్సవం నాడు భారతదేశానికి విచ్చేయవలసిందిగా సిక్కిం ప్రభువు ప్రతినిధులను కేంద్రం ఆహ్వానించింది.

సిక్కిం అభివృద్ధి పట్ల భారతదేశం మిక్కిలి ఆసక్తి చూపిస్తున్నది. ఏటా సిక్కిం రివిన్యూ ఆదాయం 46 లక్షలు. భారతదేశం సిక్కిం ఆర్థికాభివృద్ధికి 3.5 కోట్లు యిచ్చింది. రోడ్ల నిర్మాణానికి 15 కోట్లు యిస్తానని మాట యిచ్చింది. అంతేకాక, ప్రతిఏటా 3 లక్షలు సహాయం చేయడానికి అంగీకరించింది.

శ్రీ శార్వరినామ సంవత్సరం

మార్గశిర బహుళ విదియ

1960 డిశంబర్ 5, సోమవారం

బహుళవిదియ పగలు 1—48 వరకు

ఆర్ద్రా రా. 2—02 వరకు

వర్జ్యం ఉ 8—41 నుండి 10—28 వరకు

టెండరు నోటీసు

కర్నూలు సెంట్రల్ జైలు యందలి ఖైదీలకు కావలసిన పదార్థములు 1—4—1961 నుండి 31—3—'62 వరకు సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు 1961 వ సంవత్సరము జనవరి 25 తేదీ సోమవారము మధ్యాహ్నము 2 గంటలవరకు తీసుకొనబడును. వివరములకు ఈ క్రింది ఆఫీసుకు వ్రాసి తెలిసికొనవలెను.

డి. రాఘవేంద్రరావు, ఐ.పి.ఎస్.

సూపరింటెండెంటు,

గవర్నమెంటు సెంట్రల్ జైలు,

కర్నూలు. తేది 29—11—1960.

ప్రకటన

ఆధునిక పద్ధతులలో యంత్రపు నావలతో సముద్రపు వేట సాగించే నిమిత్తము కాకినాడ ఫిషరీసు ట్రెయినింగు ఇన్స్టిట్యూట్‌లో 25—1—1961 తేదీనుండి ఆరు నెలలవరకు శిక్షణపొందుటకు ఈ దిగువ నుదహరించిన అర్హతలుగల వ్యక్తులు ధృవపత్రములతో సహా దరఖాస్తులను 31—12—1960 తేదీలోగా పంపవలయును.

దరఖాస్తులన్నియు నిర్ణీత ఫారములపై వ్రాసి పంపుకోవలెను. 15 నయాపైసలు పోస్టు బిళ్ళలను జతచేసి స్వంత అడ్రసు వ్రాసుకొనిన కవరును, సదరు ఫారమును కోరుచూ వ్రాసిన ఉత్తరముతో జతచేసి పంపినయెడల ప్రిన్సిపాలు, ఫిషరీసు ట్రెయినింగు ఇన్స్టిట్యూట్, జగన్నాథపురము, కాకినాడవారు దరఖాస్తు ఫారములను ఉచితముగా పంపెదరు. లేదా యీ క్రింద వివరించబడిన ఫారములో దరఖాస్తు పంపించవలయును.

ఇంటర్వ్యూ కాకినాడలో జరుగును. ఇంటర్వ్యూకి పిలువబడిన అభ్యర్థులు రానుపోను ఖర్చులు వారే భరించుకోవలయును. ఇంటర్వ్యూ అయిన వెంటనే శిక్షణకొరకు ఎన్నుకోబడిన విద్యార్థుల పేర్లు ప్రకటించబడును. వారు తక్షణమే ట్రెయినింగు ఇన్స్టిట్యూట్‌లో చేరుటకు సిద్ధముగా యుండవలయును.

అర్హతలు;

1. విద్య:— తెలుగు వ్రాయగలిగి, చదువ గలిగి యుండవలెను.
2. అనుభవము:— సముద్రపు చేపలు వేటాడుట యందు కనీసము అయిదు సంవత్సరముల అనుభవము కలిగి యుండవలయును.
(ఈ విషయమును ధృవపరచుటకై వారి గ్రామాధికారినుండిగానీ, ఫిషరీసు అధికారి (కనీసము అసిస్టెంట్ ఇనస్పెక్టరు) నుండిగానీ సర్టిఫికేటు ఉండవలయును.)
3. వయస్సు:— 18—35 సంవత్సరముల మధ్య నుండవలయును.
ఈ విషయమును బుజువు చేయుటకు గ్రామాధికారి సర్టిఫికేటుగాని, విద్యా సంస్థ సర్టిఫికేటుగానీ పొందవలయును.
4. ఆరోగ్యము:— మంచి ఆరోగ్యవంతులై యుండవలయును.
ఈ విషయమును బుజువు చేయుటకు రిజిస్టర్డు డాక్టరు సర్టిఫికేటు అవసరము.

ఈ శిక్షణకాలములో ఒక్కొక్క అభ్యర్థికి నెం 1కి రూ. 50 ల స్టయిఫండు ఇవ్వబడును. శిక్షణకాలములో జరుగు ఏవిధమైన ప్రమాదములకు ప్రభుత్వమువారు బాధ్యులుకారు. భోజన వసతి ఏర్పాట్లు అభ్యర్థులే ఏర్పాటు చేసుకోవలయును.

ఈ శిక్షణానంతరము సముద్రపు చేపల వేటనే వృత్తిగా అవలంబించెదననీ, అవసరమైనప్పుడు ప్రభుత్వమువారిచే నడపబడుచున్న యంత్రపు నావలపై ఉద్యోగము చేయుదునని ప్రతి అభ్యర్థి లిఖితపూర్వకమైన పత్రమును వ్రాసి ఇవ్వవలయును.

అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రిన్సిపాల్, ఫిషరీస్ ట్రెయినింగు ఇన్స్టిట్యూట్, జగన్నాథపురం, కాకినాడవారికి రిజిష్టర్డు పోస్టుద్వారా పంపుకోవలెను.

ప్రిన్సిపాల్,

ఫిషరీస్ ట్రెయినింగు ఇన్స్టిట్యూట్,

కాకినాడ.

ఫిషరీసు ట్రెయినింగ్ ఇన్స్టిట్యూట్‌లో ప్రవేశించుటకు దరఖాస్తు ఫారము

1. అభ్యర్థి పేరు.—
2. తండ్రి పేరు.—
3. తండ్రిలేనిచో సంరక్షకుని పేరు.—
4. జన్మస్థలము.—
(గ్రామము, తాలూకా, జిల్లా)
5. స్థిరనివాసముండే విలాసము (అడ్రసు).—
6. వయస్సు (గ్రామాధికారి సర్టిఫికేటు జత పరుచవలయును).—
7. తండ్రిలేక సంరక్షకునియొక్క వృత్తి.—
8. విద్యార్హతలు (చదివిన క్లాసులు,క్లాసులు సర్టిఫికేటు జతపరచవలెను).—
9. సముద్రపు చేపల వేట అనుభవం (ఏరకపు నావలతో, ఏరకమైన వలలు, గాలములతోనో వ్రాయవలయును—ఎన్నిసంవత్సరములు వేటాడినారో వ్రాయవలయును. ఈ విషయంలో గ్రామాధికారినుండిగాని, ఫిషరీసు డిపార్టుమెంటువారి ఉద్యోగినుండిగాని (కనీసము ఫిషరీసు అసిస్టెంటు ఇనస్పెక్టరు) సర్టిఫికేటు పొంది జతపరచవలయును).—
10. ఆరోగ్యము.— (డాక్టరునుండి పొందిన సర్టిఫికేటు శిక్షణకు ఎన్నుకోబడిన యెడల చూపవలయును).—
11. మాతృ భాష.—
12. ఏదేశస్థుడు.—

అభ్యర్థి సంతకము.

వాన్‌గార్డుఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

11—12 సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు—1.

ఉత్తర ఆర్కాటు, చిత్తూరు జిల్లాలందు మోటార్ ఇన్స్యూరెన్సు వ్యాపారం నిర్వహించుటకు విస్తృతం ఏజంట్లుగాను, ఇన్స్పెక్టర్లుగాను పని చేయుటకు తగిన అర్హతగల యువకులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వివరములకు : జనరల్ మేనేజరుగార్ని వ్రాయండి.

కమ్యూనిస్టు 'శిఖరాగ్ర' సమావేశం సమాప్తం

—: x :—

సిద్ధాంతాలపై చర్చ జరిగినట్లు ప్రకటన

మాస్కో, డిసంబర్ 3:—

నవంబరు 10 వ తేదీన మాస్కోలో ప్రారంభమైన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధుల సమావేశం నిన్నటి రోజుతో సమాప్తమైంది.

అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యలుగురించి సమావేశంలో చర్చించినట్లు సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో పేర్కొనబడింది.

మాస్కోలో జరిగిన సమావేశంలో 81 కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. పార్టీ ప్రతినిధులు తమ అనుభవాలను పరస్పరం నివేదించుకున్నారని ఈ ప్రకటనలో స్పష్టం చేయబడింది. ప్రపంచ ప్రజలకు ఒక విజ్ఞప్తిని కూడా ఈ సమావేశంలో రూపొందించారు.

ఈ ప్రకటనలోని యితర వివరాలివి:

"మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాల పునాదిపై ఏర్పడిన స్నేహపూర్వక వాతావరణంలో ప్రపంచ కమ్యూనిస్టుపార్టీ ఎదుర్కొంటున్న వివిధసమస్యలపై చర్చలు జరిగాయి.

జాతీయ స్వాతంత్ర్యం, శాంతి, ప్రజాస్వామ్యం, సోషలిజం మొదలైన సమిష్టి లక్ష్యాల సాధనకోసం జరుగుతున్న పోరాటం యొక్క లక్ష్యాలు, ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాయి."

20 రోజులుగా సమావేశం జరుగుతున్నప్పటికీ విస్పష్టమయిన ప్రకటన వెలువడకపోవటం బట్టి చూడగా, సిద్ధాంత సమస్యలపై రష్యా, చైనా మధ్య ఏర్పడిన విభేదాలు ఈ సమావేశంలో పరిష్కారం కాలేదని తెలుస్తున్నదని అమెరికన్ పరిశీలకులు భావిస్తున్నారు. కానీ సమావేశంఫలితాలపై ఆశాభావంతో పెట్టుకోరాదని వీరు భావిస్తున్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులలో చాలమంది శ్రీ కృశ్చేవ్ వైఖరిని బలపరిచారనీ, కాగా, తాత్కాలికంగా సిద్ధాంత సమస్యలపై ఏదో ఒక ఒడంబడికకు వచ్చారనీ పరిశీలకులు వూహాగానాలు చేస్తున్నారు.

మరో యుద్ధం ఆగత్యం లేకుండానే పెట్టుబడిదారీవిధానంపై కమ్యూనిస్టు వ్యవస్థ సంపూర్ణ విజయం సాధించగలదనే సోవియెట్ రష్యా సిద్ధాంతాన్ని సమావేశంలో చాలామంది బలపరిచినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదశక్తులతో యుద్ధం అనివార్యమని చైనా విశ్వసిస్తూ వుంది.

కంబోడియా రాజు నరోదమ్ సిహనౌక్ గారు వార్తం రెండురోజుల క్రిందట క్రెమ్లిన్‌లో జరిగిన విందులో సహజీవనంపట్ల తమ నమ్మకాన్ని మరొకసారి కృశ్చేవ్ ఉద్ఘాటించారు. దీన్ని బట్టి చూడగా సోవియట్ వైఖరినే సమావేశంలో బలపరచినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

బెరుబారి సమస్యపై శ్వేత పత్రం

రాష్ట్రప్రభుత్వం ప్రకటించాలని ప్రతిపక్ష సభ్యుల పట్టుదల

కలకత్తా, డిసెంబరు 3:—

నిన్న పశ్చిమ బెంగాల్ శాసనసభ సమావేశంలో బెరుబారి బదలాయింపు సమస్య అధికతర ప్రాముఖ్యం వహించింది. ఈ సమస్యపట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసినదీ, యికముందు ఏమి చేయనున్నదీ పూర్తి వివరాలను తమకు తెలియజేయవలసినదిగా ప్రతిపక్ష సభ్యులు, పట్టుపట్టారు.

సోమవారంనాడు పార్లమెంటులో ఈ సమస్యను పురస్కరించుకొని ఒక శ్వేత పత్రం వెలువడనున్నదని ప్రధాని నెహ్రూ ప్రకటించారు. ఈ లోపునే, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక శ్వేత పత్రాన్ని రాష్ట్ర శాసనసభకు అందచేయాలని సభ్యులు కోరారు.

సమావేశంలో చర్చలు జరుగుతున్నపుడు ముఖ్యమంత్రి లేనందున, ఆయనతో చర్చించి సమాచారం తెలుసుకోడానికి వీలుగా స్పీకర్ సమావేశాన్ని ఒక అరగంటసేపు వాయిదా వేశారు. ఆహారమంత్రి శ్రీ పి. సి. సేన్, ముఖ్యమంత్రితో చర్చించి వచ్చిన పిమ్మట తిరిగి శాసనసభ సమావేశమైంది.

తాను ముఖ్యమంత్రితో ఈ విషయం చర్చించానని, పార్లమెంటులో చర్చ ముగిసిన పిమ్మట తామొక శ్వేతపత్రం ప్రకటించ గలమని ముఖ్యమంత్రి చెప్పారని ఆహారమంత్రి శ్రీ అశుతోష్ శాసనసభ్యులకు తెలియజేశారు.

బెరుబరి సమస్యపై శాసనసభ ఈనెల 7, 8 తేదీలలో చర్చించగలదు.

సామర్లకోట, డిశంబరు 3:—

శ్రీ పెనుపోతుల సూర్యనారాయణరావు సామర్లకోట పట్టణ కాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. (వ. వి.)

ఆఫ్రికా - ఆసియా దేశాల సమైక్యత

బొంబాయిలో తృతీయ వార్షికోత్సవం

బొంబాయి, డిశంబరు 3:—

ఆఫ్రికా — ఆసియా దేశాల సమైక్యతకు, సంపూర్ణ స్వాతంత్ర్య ప్రాతిపదికపై అంతర్జాతీయ సహకారాన్ని పూర్తి నిరాయుధీ కరణను, సాధించాలని శుక్రవారంనాడు బొంబాయిలో జరిగిన ఆఫ్రికా — ఆసియా దేశాల సమైక్యతా తృతీయ జాతీయ సమావేశంలో మాట్లాడుతూ పలువురు వక్తలు ప్రసంగించారు.

ఈ సభలో వివిధ దేశాల ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు. వారు సామ్రాజ్యతత్వాన్నీ, వలస విధానాన్నీ తీవ్రంగా విమర్శిస్తూ గోవా, డయ్యూ, డామన్ల స్వాతంత్ర్యసిద్ధికై తీవ్ర కృషి జరగవలసివుందన్నారు. ఈ సమావేశాన్ని బొంబాయి మేయరు శ్రీ వి. యన్. దేశాయ్ ప్రారంభిస్తూ ప్రపంచప్రజలు ఈ శతాబ్దిలో జాగ్రుతితో వున్నారనీ, సామ్రాజ్యవాదానికీ, వలస విధానాలకూ చోటులేదనీ అన్నారు.

మహారాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీప్రకాశ్ మాట్లాడుతూ ఆసియా — ఆఫ్రికా రాజ్యాల సమైక్యతాభావంవల్ల ప్రపంచంలో ఏవిధంగానూ ఇతరదేశాలకు అపకారం జరగదనీ, భంగం వాటిల్లదనీ చెప్పారు. ఇది కేవలం ప్రజాక్షేమం కోరే శాంతిని ప్రేమించే దేశాలన్నీ ఒక కుటుంబంగా ఏర్పడాలనే కృషిలో భాగమే నన్నారు.

ఈ సమావేశానికి శ్రీమతి రాజేశ్వరీ నెహ్రూ అధ్యక్షత వహిస్తూ పోర్చుగీసు వారివలస విధానానికి క్రుంగిపోతున్న మన దేశీయులైన గోవాప్రజల స్వాతంత్ర్యసిద్ధికై కృషిచేయుటకు దేశవ్యాప్తంగా ఉద్యమం నడిపే కార్యక్రమం ఒకటే మహాసభ ముందు వున్నదన్నారు. భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ప్రభృతులు ఈ సభకు సందేశాలు పంపారు. సభలో ప్రసంగించిన విదేశీయ ప్రతినిధులంతా భారతదేశ శాంతివిధానాలను ప్రశంసించారు. గోవా ప్రజల విముక్తిని సమర్థించారు.

ఈ సమావేశంలో అరుణాఅసఫాలీ ప్రవేశపెట్టిన "స్వప్రయోజనపరులైన కొన్ని పార్టీలు, వ్యక్తులు భారతదేశాన్ని సైనిక సంధులలోకి లాగుటకుచేస్తున్న ప్రయత్నా"లను ఖండిస్తూ తీర్మానించారు.

పొన్నూరు రేంజి ఉపాధ్యాయుల జీతాలు సమస్య

పొన్నూరు, డిశంబరు 2:—

పొన్నూరు కేంద్రిక ఉన్నత జాతీయం చేయబడి పొన్నూరు సమితి పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు గత అయిదు నెలలుగా జీతాలు లేనందున ... ఉపాధ్యాయులు సమితి ... ప్రెసిడెంటు శ్రీ కొలను లక్ష్మణరావు గారిని కలిసి ఒకవిజ్ఞప్తిని దాఖలుచేశారు. ఆయన త్వరలోనే ఈవిషయంలో చేయగలనని అన్నారు. (వ. వి.)

నాట్యాచార్య కోరాడ నరసింహారావుకు ఇటీవల అంతర్జాతీయ ఉత్తమ నర్తకుడుగా ఎవార్డు డిప్లొమాను కేంద్ర సాంస్కృతికశాఖామంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ఢిల్లీలో అందజేస్తున్నప్పటి చిత్రం

హంగరీపై సమితి తీర్మానాల అమలు

—: x :—

తాను చేసిన ప్రయత్నం ఫలించలేదని సమితి ప్రత్యేక ప్రతినిధి ప్రకటన

మి. రా. స. కార్యాలయం, న్యూయార్కు, డిసెంబర్ 3:—

హంగరీ సమస్యపై మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లోగడ ఆమోదించిన తీర్మానాలను హంగరీ, సోవియెట్‌యూనియన్‌లచే అమలు జరిపించడానికి తానుచేసిన ప్రయత్నాలు ఫలించలేదని జనరల్ అసెంబ్లీ ప్రత్యేకప్రతినిధి సర్‌లెస్లిమన్రో నిన్న పేర్కొన్నారు.

హంగరీ విదేశాధిపత్యం క్రిందవున్నదనీ అక్కడ సోవియెట్ సైన్యాల ఉనికి ఫలితంగా ప్రజలకు తమ కిష్టమైన ప్రభుత్వాన్ని స్వేచ్ఛగా ఎన్నుకొనే అధికారంలేకపోయినదని సర్‌లెస్లిమన్రో అన్నారు.

సర్‌లెస్లిమన్రో (న్యూజిలాండ్) 1957—58లో జనరల్ అసెంబ్లీకి ప్రెసిడెంట్‌గా వున్నారు.

జనరల్ అసెంబ్లీగాని, భద్రతాసంఘంగాని చేసిన తీర్మానాలను పెక్కుదేశాలు మన్నించగా హంగరీ మన్నించకపోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు.

బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయిల్‌లను దృష్టిలో పెట్టుకొనే సర్‌లెస్లీమన్రో ఈమాట అన్నారని, 1958లో — హంగరీలో తిరుగుబాటు జరిపిన సంవత్సరంలోనే జనరల్ అసెంబ్లీ కోరినమేరకు సూయజ్ నుంచి తమ బలాలను ఉపసంహరించు కొన్నవని, రష్యన్‌లు హంగరీనుంచి తమసేనల ఉపసంహరణకు నిరాకరించారని పరిశీలకులు తలపోస్తున్నారు.

శ్రీ మన్రోకు జవాబీయడం సాధ్యంకాదని, హంగరీ సర్వసత్తాకప్రతిపత్తి విషయమై జోక్యం పెట్టుకొనే ప్రయత్నాలకు వెంటనే స్వస్తి చెప్పవలసిందని కోరుతూ యిక్కడి హంగరియన్ ప్రతినిధులు శ్రీ హామర్‌షెల్డ్‌కు ఒక లేఖను అందజేశారు.

'సామర్లకోట పంచదార ఫ్యాక్టరీ అమ్మకం యత్నం చెల్లదు'

—: x :—

వాటాదార్ల దావాలో మద్రాస్ హైకోర్టు తీర్పు

మద్రాసు, డిశంబరు 3:—

సామర్లకోటలోని పంచదార ఫ్యాక్టరీని కంపెనీ వాటాదారునకు ఒకనికి అమ్మాలని దక్కన్ సుగర్ అండ్ అబ్కారీ లిమిటెడ్ కంపెనీ సర్వసభ్య సమావేశం ఆమోదించిన తీర్మానాలు చెల్లనేరవని కొంతమంది కంపెనీ వాటాదార్లు దాఖలుచేసిన దావాలో ఖర్చులు ఇప్పిస్తూ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గణపతయ్యా పిళ్ళె మొన్న మంగళవారం తీర్పుచెప్పారు.

దక్కన్ సుగర్, అబ్కారీ లిమిటెడ్ కంపెనీ మేనేజింగు ఏజెంట్లు పారీ అండ్ కంపెనీ లిమిటెడ్, కంపెనీ డైరెక్టర్లు శ్రీ సి.ఆర్. శ్రీనివాసన్ (అధ్యక్షుడు), శ్రీ జి.యన్. టాడ్, శ్రీ పి. హడ్‌ఫీల్డ్, శ్రీ వి. రామకృష్ణ, ఐ.సి.యస్. (రిటైర్డ్), కుమార రాజా యం.ఏ.ముత్తయ్య చెట్టియార్, సర్ టి.ఎస్. వెంకటరామన్, శ్రీ పి. సూర్యనారాయణ, ఒకవాటాదారు, తదితరులపైనా శ్రీ యస్. సాంబశివన్, మరో ముగ్గురు వాటాదార్లు ఈదావా దాఖలుచేశారు. దావా వివరాలు:— దక్కన్ సుగర్ అండ్ అబ్కారీ లిమిటెడ్ కంపెనీ (మొదటి ప్రతివాది)కి సామర్లకోటలో ఒక పంచదార ఫ్యాక్టరీ ఉంది. 1960 జులై 28 న కంపెనీ సర్వసభ్య సమావేశంలో రెండు తీర్మానాలను ఆమోదించారు. ఎనిమిదవ ప్రతివాది, కంపెనీలో ఒక వాటాదారు అయిన శ్రీ పి. సూర్యనారాయణకు, లెఖలలో విలువకు రు 5 లక్షలు కలిపి, అమ్మాలని ఈతీర్మానాలలో నిర్ణయించారు. ఈరెండు తీర్మానాలను ఆమోదించిన సమావేశంలో మొదటివాది శ్రీ యస్. సాంబశివన్ మొదటితీర్మానానికి ఈక్రింద సుదహరించిన సవరణను ప్రతిపాదించ తలపెట్టారు:— "పత్రికలలో అమ్ముతామని సక్రమ ప్రకటన చేసి, టెండర్లను పిలిచిన పిమ్మట, ఎక్కువ ధర పెడతాననే టెండరుదారు ఆర్థిక స్థితిగతులను ఆలోచించిన పిమ్మట"

రెండవ ప్రతివాది, కంపెనీ అధ్యక్షుడు అయిన శ్రీ సి.ఆర్. శ్రీనివాసన్ ఈసవరణ ప్రతిపాదన క్రమపద్ధతిలో లేదని త్రోసిపుచ్చారు. అసలు తీర్మానాన్ని ఓటుకుపెట్టారు. అధిక సంఖ్యాకుల ఆమోదాన్ని పొందిందని ప్రకటించారు.

సమావేశంలో జరిపిన కార్యక్రమం అక్రమం గాను, నిబంధనలకు విరుద్ధంగాను ఉందనీ, ఆమోదింపబడిన రెండు తీర్మానాలు చెల్లనేరవని వాదులు దావాలో ఉదహరించారు. ఎనిమిదవ ప్రతివాది రెండవ ప్రతివాది మిత్రుడని ఆరోపించారు. తక్కువ ధరకు స్నేహితునకు కివ్వాలని రెండవ ప్రతివాది ఆ తురుపడ్డాడనీ, ఇతర డైరెక్టర్లు వీరితో కలిశారనీ ఆరోపించారు.

సమావేశం జరిగిన రోజునే మద్రాసు వ్యాపారస్థు డొకరు ఎక్కువ ధరకు కొంటామన్నారనీ, అయితే ఈవిషయాన్ని రెండవ ప్రతివాది సమావేశంలో తెలుపలేదనీ ఆరోపించారు.

ఈదిగువ సుదహరించిన నివారణలను వాదులు కోరారు:— జులై 28న సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు చెల్లనేరవనీ, ప్రతివాదుల కంపెనీగాని, కంపెనీ వాటాదార్లుగాని ఈ తీర్మానాలకు బాధ్యులుకారనీ కోర్టు ప్రకటించాలి. ఈతీర్మానాన్ని మొదటి ఎనిమిదిమంది ప్రతివాదులు అమలుపరచకుండా ఉత్తర్వు జారీ చేయాలి. ఈదావా ఖర్చులు ఇప్పించాలి. ఈ సందర్భంలో సముచితమనీ, క్రమమనీ కోర్టు భావించిన ఉత్తర్వులను జారీచేయాలి. (దావాలో 22వ పేరా).

ఆరోపణల ఖండన

దావాలోని దాదాపు అన్ని ఆరోపణలు యథార్థంకావని ప్రతివాది కంపెనీ ఒక స్టేట్‌మెంట్ దాఖలుచేసింది. శ్రీయుతులు సి.ఆర్. శ్రీనివాసన్, జి.యస్. టాడ్, పి. హడ్‌ఫీల్డ్, సర్. టి.యస్. వెంకట్రామన్, 2,3,4,7 ప్రతివాదులు, ఆరోపణలు నిజమైనవి కావని స్టేట్‌మెంట్లు దాఖలుచేశారు. పంచనవేశారనే ఆరోపణ సత్యదూరమని మాత్రం శ్రీ వి. రామకృష్ణ స్టేట్‌మెంట్ దాఖలుచేశారు. ఇదేవిధంగా ఆరవప్రతివాది కుమార్‌రాజా ముత్తయ్య చెట్టియార్‌కూడా వంచనచేయలేదని స్టేట్‌మెంట్ దాఖలుచేశారు. దావాలో సుదహరించిన ప్రధాన ఆరోపణలను కాదన్నారు. ఎనిమిదవ ప్రతివాది శ్రీ సూర్యనారాయణ కంపెనీ దాదాపువాటిసన్నింటిని స్టేట్‌మెంట్‌లో కాదన్నారు.

1960 అక్టోబరు 17న ఎనిమిదవ ప్రతివాది ఒక అఫిడవిట్ దాఖలు చేశారు. తరువాత వాటిల్లిన దావా, మొదలగు సంఘటనల దృష్ట్యా ఫ్యాక్టరీ కొనుగోలు వ్యవహారాన్ని ఉపసంహరించుకుంటున్నానని కంపెనీకి తెలియజేశాననీ, కంట్రాక్టు ఉపసంహరించుకోడానికి అనుమతి ఇవ్వవలసిందనీ అఫిడవిట్‌లో ఉదహరించారు.

కంపెనీ స్టేటుమెంటు

అటుపిమ్మట కంపెనీ అదనంగా ఒక వ్రాతమూలక స్టేట్‌మెంట్ దాఖలుచేసింది. మొదటి తీర్మానం ప్రకారం ఎనిమిదవ ప్రతివాదికి అమ్మకవ్యవహారం జరుపడానికి హైకోర్టు ఇచ్చినఉత్తర్వు ప్రకారం నిలుపుదలచేసుందునను, ఎనిమిదవ ప్రతివాది అక్టోబరు 8న లేఖ వ్రాసినందునను, కంట్రాక్టు ప్రకారం అక్టోబరు 28 తోపల అమ్మకం జరగాలిగనుకనూ, ఆకాలం గడిచిపోయింది గనుకనూ, అక్టోబరు 17న డైరెక్టర్లబోర్డు కంట్రాక్టు ఉపసంహరణను ఆమోదిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది గనుకనూ, రెండు తీర్మానాలు చెల్లనేరవని ప్రకటిస్తే కంపెనీకి ఎట్టి అభ్యంతరం లేదని స్టేట్‌మెంట్‌లో కంపెనీ ఉదహరించింది.

న్యాయమూర్తి తీర్పులో ఇలా ఉదహరించారు:

"దావాలో పేర్కొన్న కారణాలే కాకపోయినా ఒకటవ ముద్దాయి దాఖలుచేసిన వ్రాత మూలక స్టేట్‌మెంట్‌లో రెండు తీర్మానాలు చెల్లనేరవని మరికొన్ని కారణాలవల్ల అంగీకరించినట్లు స్పష్టపడుతున్నది."

ఏకారణంతో రెండు తీర్మానాలు చెల్లనేరవని మొదటి ప్రతివాది అంగీకరించినా దావాలో పేర్కొన్న కారణాలే అంగీకారానికి ఆధారభూతమని కోర్టువారు తీసుకోవచ్చునని వాదితరపు న్యాయవాది తెలియజేశారు. అంగీకారానికి కారణాలను తదితరకారణాలతో పార్టీ కలపవచ్చునన్నారు. దీనిని కోర్టు అంగీకరించనిచో మొదటి స్టేట్‌మెంట్‌లో ఉదహరించిన కారణాలను రుజాచేయుడానికి యత్నించేఅవకాశం కలదన్నారు.

డైరెక్టర్లు వంచించారనే ఆరోపణలను గూర్చి న్యాయమూర్తి ఎట్టితీర్పు ఇవ్వడం లేదని ఈ సందర్భంలో అర్థంచేసుకోవాలని తీర్పులో న్యాయమూర్తి ఉదహరించారు. దావాలోని 22 (ఎ) పేరాలో సూచించిన నివారణలకే ఈ తీర్పు వర్తిస్తుందని స్పష్టంగా న్యాయమూర్తి తెలియజేశారు.

"ఈ దావాలో ఆయా పార్టీల మధ్య జరిగిన వ్యవహారాన్నిబట్టి చూస్తే ప్రస్తుతం ఉన్న డైరెక్టర్లను ఆమోదించని వాటాదార్లు చాలామంది కలరని నిస్సందేహంగా స్పష్టపడుతున్నది. ఈ దృష్ట్యా రెండు తీర్మానాలను అమలులో డైరెక్టర్లు పెట్టరని వాదులు అనుకుంటా రనుకోటం సముచితం కాదు. అయినా "ఇన్‌జన్‌క్షన్" సహాయకారిమాత్రం కాగలదు. ప్రధాన విషయానికి కవచంగామాత్రం ఉండగలదు. కాబట్టి దావా 22 వ పేరాలో (బి) సబ్ పేరాగ్రాఫ్‌లో అర్థించిన విషయానికి "ఇంజన్‌క్షన్" ఉత్తర్వు జారీచేస్తున్నాను" అని న్యాయమూర్తి తీర్పుచెప్పారు.

ఈ దావాను వాదులు దాఖలుచేయుడంలో ఉన్న ఉద్దేశాన్ని సందేహించేది ఏదీలేదు గనుకను, కంపెనీకి లాభదాయకంగా పరిణమించింది గనుకను వాదులకయిన ఖర్చులను 2,3, 4, 7 ప్రతివాదులు భరించాలని న్యాయమూర్తి తీర్పుచెప్పారు.

వాదుల తరఫున శ్రీ వి. సి. గోపాలరత్నం, శ్రీ కె. ఆర్. వేపా, ప్రతివాదుల తరఫున శ్రీ వి. త్యాగరాజన్, శ్రీ సి. వేణుగోపాలాచారి కోర్టులో వాదించారు.

అవినీతి నిర్మూలనకు బెంగాల్ ప్రభుత్వ చర్యలు

ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం

కలకత్తా, డిసెంబరు 3:—

పరిపాలనలో అవినీతి నిర్మూలనకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసికొన్న చర్యలను ఆమోదిస్తూ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించింది. ఇంతవరకు ప్రభుత్వం తీసికొన్న చర్యలను విరమించ రాదని కోరుతున్న అనధికార తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. వి. ఫరూక్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. తీర్మానానికి కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్. డే సవరణ ప్రతిపాదించారు. చివరకు తీర్మానానికి 100 మంది అనుకూలంగా, 69 మంది వ్యతిరేకంగా ఓటుచేశారు.

కాంగోలో ఘనా ఎంబసీ మూసివేత పూర్తి

అక్రా, డిసెంబరు 3:—

కాంగోలోని తన దౌత్య సిబ్బంది ఉపసంహరణను ఘనా ఇవాళ పూర్తి చేసింది.

శ్రీమతి పాట్రిక్ సెడ్జోతోపాటు ముగ్గురు దౌత్యోద్యోగులు ఇక్కడికి విమానంలో వచ్చారు.

శ్రీ సెడ్జో, కాంగోలోని ఘనా రాయబార కార్యలయంలో ప్రథమకార్యదర్శిగా పనిచేస్తూ వుండేవారు. ఆయన ఉనికిని గుర్తించబోమని కాంగో అధికారులు ప్రకటించి, దేశం వదలివెళ్ళి పోవడానికిగాను 30 నిమిషాలు గడు విచ్చారు. సెడ్జో గురువారంనాడు ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఆయన తన భార్యకు వీడ్కోలు చెప్పడానికి క్కడా వీలులేక పోయిందని ఇక్కడికి అభిజ్ఞులు అంటున్నారు.

ఆహారధాన్యాల వ్యాపారం

పంజాబ్ ప్రభుత్వ-ఉపసంఘం చర్చలు

ఛండీఘర్, డిశంబరు 3:—

పంజాబ్ ప్రభుత్వ ఆహార ధాన్యాల వ్యాపార విధానాన్ని పునః పరిశీలించడానికై, ప్రభుత్వ ఆహార సంఘం నిన్న యిచ్చట సమావేశమైంది. ఆహార ధాన్యాల వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించడం ప్రస్తుతం అనవసరమని పంజాబ్ ప్రభుత్వం తనవ్యాపారాన్ని విరమించుకోగలదని తాము ఆశిస్తున్నామని, కేంద్ర ఆహార మంత్రి లోక్‌సభలో గావించిన ప్రకటన దృష్ట్యా పంజాబ్ ప్రభుత్వ ఆహార ఉపసంఘం నిన్న సమావేశమై, ఈసమస్యను చర్చించాయి. సంఘ నిర్ణయాన్ని కేంద్ర ఆహారమంత్రికి తెలియచేసి చర్చించడానికై, రాష్ట్ర ఆహార మంత్రికి సంఘం అధికారాన్ని యిచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వ ఆహార ధాన్యాల వ్యాపారంవల్ల ఉత్పత్తిదారునకు, కొనగోలుదారునకు సరసమైన ధరలకు ఆహారధాన్యాలు లభించడమేకాక, ఆహారధాన్యాలను అక్రమంగా నిలవ చేయుడానికి ఆస్కారంలేకుండా పోయినదని, రాష్ట్రమంత్రి శ్రీ మోహనలాల్ పత్రికా విలేఖరులకు తెలియచేశారు. ఆయన, కేంద్ర ఆహార మంత్రి శ్రీపాటిల్‌ని, ఈనెల 9వతేదీలోపున కలుసుకొంటారు.

ప్రకటన

ఇంజను వ్యాపారములో దనుభవముగలిగి ఐదు లక్షల రూపాయలకు మించి ఆర్థికస్థోమతు కల వ్యాపారస్థులనుండి ఈక్రింద సుదహరించబడిన కేంద్రములలో కంట్రోల్డు స్టాక్ హోల్డర్లుగా నియమించుటకు ధరఖాస్తులు కోరబడుచున్నవి.

1) రాజమండ్రి
2) కడప
3) గుంతకల్లు (అనంతపురం జిల్లా)
4) గుంటూరు

దరఖాస్తుఫారములు తదితర విషయములు డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డు కమాడిటీస్, ఆబిడ్ రోడ్డు, హైదరాబాదు వారి వద్దనుండిగానీ, లేక పై కనుపరచిన చోట్లనుండు అసిస్టెంటు డైరెక్టరు ఇండస్ట్రీస్ అండ్ కామర్సు వారివద్దనుండిగానీ దరఖాస్తుకు రూ. 2. (రెండురూపాయలు చొప్పున) యిచ్చి పుచ్చుకొనవచ్చును: గుంతకల్‌కుసంబంధించినదరఖాస్తులుఅసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, అనంతపురం వారి దగ్గర దొరుక గలవు.

దరఖాస్తులు 1960 డిసెంబరు 19 వ తేదీలోపల డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డ్ కమాడిటీస్ వారి కార్యాలయమునకు జేరవలయును. ఆ తేదీకి తరువాత వచ్చిన ధరఖాస్తులు అంగీకరింపబడవు.

(సం) డి. నెల్లి,

ఫర్ డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డ్ కమాడిటీస్.

హైవేసు డిపార్టుమెంటు చిట్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు ఈక్రింద కనబరచిన వస్తువుల సప్లయికి డివిజనల్ ఇంజనీరు, గౌతమీ బ్రిడ్జి డివిజను, ఆలమూరు గారిచే 22.12.60 తేదీన 4 గం. వరకు తీసుకొనబడును.

పనియొక్క వివరములు: — గౌతమీనది మీద ఆలమూరువద్ద నేషనల్ హైవే క్రాస్ పై కట్టబడున్న గోదావరి బ్రిడ్జి పనికొరకు కాతేరు క్వారి, గ్రానైటు మెటలు 3/4" సైజు ఎస్. ఎస్. 5 నప్లయిచేసి స్టేకుచేసి ఇచ్చుటకు.

ధరావత్తు సొమ్ము:— రూ 3,100—

టెండరు ఫారముల ఖరీదు:— రూ 10.20 నయాపైసలు.

టెండరు ఫారములు పనిదినాల్లో ఆఫీసుయందు చేయు కాలంలో 5—12—60 తేదీనుండి 21—12—60 తేదీవరకు పైనుదహరింపబడినట్లు టెండరుఫారముల ఖరీదు అమ్మకంపన్ను తోసహా హైవేసు III other remittances కు డివిజనల్ ఇంజనీరు, గౌతమీబ్రిడ్జి డివిజను, వారివద్దకు జమ కట్టిన చలానా పంపినవారు డివిజనల్ ఇంజనీరువారివద్దనుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడదు.

ప్రతి టెండరుతో పైనుదహరించిన ధరావత్తు సొమ్ము జమకట్టిన చలానా జతపర్చవలెను.

డివిజనల్ ఇంజనీరు (హైవేసు),

గౌతమీబ్రిడ్జి డివిజను, ఆలమూరు.



డిప్కో

డీసెల్ ఇంజన్

6. బి. హెచ్. పి వర్టికల్ కోల్డు స్టార్టు

ఆర్. పి. ఎం. 1500

వివరములకు:

సిగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.

2/17 లింగిచెట్టివీధి, మద్రాసు-1.

Tel: "WIPAC." Phone: 85906.

కనురెప్పలు కంటిని కాపాడేమాదిరి

GEM STARTERS & SWITCHES

ఎలెక్ట్రిక్ మోటార్లను కాపాడును



PHONE-3024, 3830 Grams-PORCELAIN

గణపతి ఇంజనీరింగ్ మాన్యుఫాక్చరర్స్

ప్రైవేట్ లిమిటెడ్

గణపతి - కోయంబత్తూరు-6.

నగరపు నీటి సరఫరా సంరక్షణ

1959 అక్టోబరు ఒకటో తేదీ. పెద్ద వర్షమూ, తుఫాను విజృంభించడంవల్ల జంషెడ్‌పూర్ అతలాకుతలమైపోతోంది. సువర్ణ రేఖానదీ తీరాన వున్న రిజర్వాయర్ వల్ల నగరానికే ఉపద్రవం వచ్చేట్టుంది. ఆ సమయంలో టాటా స్టీల్ పనివారు కొద్దిమంది అక్కడికి పరిగెత్తారు.

తుఫాను దాటికి ఒట్టు వెంతుకుని కొట్టుకువచ్చిన ఒక పెద్ద చెట్టు నదికి రిజర్వాయర్‌కి మధ్య వున్న డాము అంచుమీద ... ఉధృతంగా తోసుకొస్తూన్న ప్రవాహానికి ఏ క్షణమైనా ముందుకు ఒరిగి పడేలాగు నిలచి వుంది. అది పడితే నదిమీది వంతెన వెంబడే వున్న ముఖ్యమైన నీటి సరఫరా పంపు ధ్వంసమవడం తప్పదు.

అలా ఉపద్రవం విరుచుకుపడబోతున్న క్షణంలో 27 ఏళ్ల షంసుద్దీన్ ఖాన్ సుళ్లు తిరుగుతూన్న ఆ నీటిలోకి దూకాడు. ప్రవాహబలాన్ని తట్టుకుంటూ ఆ కర్రమీద ఆ చెట్టును చేతుకుని దానిని అక్కడనుంచి లాగివేశాడు. కోటి పనివారంతా అతనికి వీరోచితమైన స్వాగతమిచ్చారు. టాటా స్టీల్ వంస్థవారు రు. 500/- బహుమతి, వర్క్సులో ఉద్యోగం ఇచ్చి సత్కరించారు. షంసుద్దీన్ తండ్రి కూడా ఒకప్పుడు టీ సంస్థలో పనిచేసివవాడే.

విధ్యుక్త ధర్మపాలనలో ప్రాణ త్యాగానికైనా వెరువక సాహసంతో ముందుకు సాగడం టాటా స్టీల్ సంస్థలోని షంసుద్దీన్‌వంటి కార్మిక వీరుల వెంకొల్పి నిలబెడుతున్న సత్సంప్రదాయం. జంషెడ్‌పూర్‌లో పారిశ్రామిక సంస్థ జీవనాధారమే కాదు — జీవనవిధానంకూడా.



జంషెడ్పురము

ఉక్కు నగరం

The Tata Iron and Steel Company Limited

మైనర్ ఇరిగేషన్ పథకాలకై 18 కోట్ల 26 లక్షలు కేటాయింపు

: x :

తృతీయప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 26 స్కీములు అమలుజరిగే అవకాశం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 4:— ఆంధ్రప్రదేశ్‌లో ఇరవై ఆరు మైనర్ ఇరిగేషన్ పథకాలను 1826.00 లక్షల వ్యయంతో అమలు జరపడానికై తృతీయ ప్రణాళికలో ప్రతిపాదనలు పొందుపరచబడినవి. ఇందులో ఆంధ్ర ప్రాంతంలో 1141.00 లక్షల ఖర్చుతో 12 పథకాలు, 685.00 లక్షల ఖర్చుతో తెలంగాణప్రాంతంలో 14 పథకాలు అమలుజరగడమేగాక, 1961-62 లో 273.20 లక్షలు వినియోగించడానికై అవకాశం కల్పించబడింది.

తృతీయ ప్రణాళికా కాలంలో ప్రాజెక్టుల పరిశీలనకు,చెరువులకుకొత్త చిన్న నీటి పారుదలల పథకాలకు,ఆనకట్టలకు, కాలువలకు, మురికి నీటి పారుదలలకు, నదులమధ్య కట్టడాలకు, 12000 లక్షలుకేటాయింపు జరిగింది. దీనిని పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు నిర్వహిస్తుంది.

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు నిర్వహిస్తున్న ఈ పథకాల ఫలితంగా 5.61 లక్షల ఎకరాలభూమి కొత్తగా సాగుకు వస్తుంది. 1500 ఇండియన్ పంపు సెట్లులను 1167 ఎలక్ట్రిక్ మోటార్లను కొనడానికి 62 లక్షలన్నర రూపాయలు అప్పులు యిస్తారు.

ట్యూబ్ బావులను త్రవ్వడానికి ఏడున్నర లక్షలు, తెలంగాణా ప్రాంతములో బోరింగు బావులు త్రవ్వడానికి 5 లక్షలు ఖర్చుకానున్నది. లిఫ్టింగు ఇరిగేషనుకై ఏడున్నర లక్షలు వెచ్చింపబడుతుంది. చెరువుల మరమ్మత్తుకు చిన్న నీటి వనరులను బాగుచేయడానికి రివిన్యూశాఖ 165 లక్షలుఖర్చుచేస్తుంది.వీటివల్ల 45143ఎకరాల భూమి సస్యశ్యామల మవుతుంది. కొత్తగా 1000 బావులు, త్రవ్వడానికై 25 లక్షలు కేటాయించబడ్డాయి. 666 పాత బావులను బాగుచేస్తారు. 333333 నూతులను వ్యవసాయాభివృద్ధికై త్రవ్వడానికి 250 లక్షలు సబ్సిడీ లు యిస్తారు. వీటివల్ల 66666 ఎకరాలలో కొత్తగాపంటలు పండుతాయి.

ద్వితీయ ప్రణాళికా కాలంలో బుల్‌డోజర్లను కొనడానికై ఆంధ్రప్రాంతానికి ఏడున్నర లక్షలు తెలంగాణా ప్రాంతానికి ఆరు లక్షలు కేటాయించారు. అద్దె — కొనుగోలు పద్ధతిపై రైతులు ట్రాక్టర్లను కొనుక్కోవడానికై 25 లక్షలు మంజూ రయ్యాయి. 1961—62 లో బుల్‌డోజర్ల కొనుగోలుకు 25 లక్షలు కేటాయించారు. కానీ మొదటి నాలుగు సంవత్సరాలలో విదేశ మారకద్రవ్య ఇబ్బందులవల్ల బుల్‌డోజర్లు కొనుక్కుందుకు అవకాశం చిక్కలేదు. 1960 61 లో 24.02 లక్షలు విలువగల విదేశ మారక ద్రవ్యం లభించింది. దీనితో 30 బుల్‌డోజర్లు మోటారు గ్రేడర్లు కొనుక్కో గలుగుతాము. ద్వితీయ ప్రణాళిక మొదటి నాలుగు సంవత్సరాల కాలంలో 159 ట్రాక్టరులను రైతులకు అద్దె, కొనుగోలు పద్ధతిపై సప్లయి చేశారు. 3 లక్షల వరకు సబ్సిడీలు యిచ్చారు. 26267 టన్నుల ఆహార ధాన్యాలు ద్వితీయ ప్రణాళిక ఆఖరుకు అదనంగా పండగలవని అంచనా వేస్తున్నారు.

ప్రభుత్వ వ్యవసాయశాఖ వద్ద వున్న విద్యుచ్ఛక్తి యంత్రాలలో 18 నుండి 30 వరకు ద్వితీయ ప్రణాళికాకాలం ముగిసేసరికి పనికిరాకుండా పోతాయి. కనుక తృతీయ ప్రణాళిక కాలంలో 30 బుల్‌డోజర్లు కొంటారు. 2.39 లక్షల ఎకరాల భూమి వీటివల్ల సాగకాగలదు. ఇందుకు 30 లక్షలు అవసరం. 133 ట్రాక్టర్లను వాటికి సంబంధించిన పనిముట్లతో సహా రైతులకు సప్లయి చేయడానికి 20 లక్షలు వ్యయమవుతుంది. ఈ ట్రాక్టర్ల వల్ల 53,200 ఎకరాల భూమి సాగు అవుతుంది. ద్వితీయ ప్రణాళికా కాలం ముగిసే సరికి నీటిపారుదల పథకాలవల్ల 7.04 ఎకరాలభూమి సాగుకు వస్తుంది.

తగరంతో చేసిన బంగారుపతకాలు

సోల్, డిసెంబరు 4:— దక్షిణకొరియా రాజధానిలో ఇటీవల జరిగిన ఆసియా ఫుట్‌బాల్ పోటీలలో గెలిచినవారికి ఇచ్చిన స్వర్ణ పతకాలు అన్నీ తగరంతో తయారు చేయబడినట్లు నేడు వెల్లడయింది. సోల్‌నగరంలోని ఒక కంపెనీ పతకానికి 18 డాలర్లుపుచ్చుకొని తగరంపై పూతపూసి ఈపతకాలను తయారు చేసి యిచ్చారు. అప్పుడేకొత్తు ఈ పోటీలలో అన్ని పతకాలను దక్షిణ కొరియా జట్టు గెలుచు కోవడంతో విదేశాలలో అప్రతిష్ఠ రాకుండా తప్పిపోయింది.

డార్జిలింగ్ జిల్లాలో బ్రాడ్కాస్టింగ్ స్టేషన్

నెలకొల్పడానికి కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 4:— హిమాలయ ప్రాంత జనుల ఉపయోగార్థం డార్జిలింగ్ జిల్లాలో ఒక రేడియో బ్రాడ్కాస్టింగ్ స్టేషనును నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించుకున్నది.

జాతీయ సమైక్యతకు రచయితల సహకారం

: x :

ఎంతైనా అవసరమని రాష్ట్రపతి ఉద్బోధ

ఢిల్లీ, డిసెంబరు 4:— ప్రజలలో సమైక్యతా భావాన్ని పెంపొందింప జేయడానికి సంఘంలో సాహిత్యవేత్తలు, రచయితలు ప్రముఖపాత్ర వహించాలని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నిన్న ఇక్కడ భారతిసంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ నొక్కివక్కాణించారు.

భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక కారణాల వల్ల "అందరూ ఒకటే" అనే భావం ప్రజలలో కలుగుతుందనీ, కానీ ఈ భావాన్ని బలిష్ఠమైన దానినిగా చేయడం అవసరమనీ, గాలికి వదలి పూరుకోకూడదనీ రాష్ట్రపతి వివరించారు.

రాజ్యాంగం అంగీకరించిన పదునాల్గు భాషలలో సాహిత్య వేత్తలు, రచయితలు, ఈ సంఘాన్ని యిటీవల ఏర్పాటు చేశారు. సారస్వతం ద్వారా ప్రజలలో సమైక్యతను సాధించడం ఈ సంఘం ఆశయంగా పెట్టుకున్నది.

దేశంలో వివిధ ప్రాంతాలనుండి సాహిత్య వేత్తలు, రచయితలు ఈ సమావేశానికి హాజరయారు. వీరుగాక పార్లమెంటు సభ్యులు కూడా వచ్చారు. రాష్ట్రపతి భవనంలోని అశోక హాలులో ఈ సమావేశం జరిగింది.

సేట్ గోవిందదాస్, డాక్టరు గోపాలరెడ్డి గార్లు ఉభయులు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. సంఘ ఆశయాలను గూర్చి వివరించారు.

ప్రాంతీయ భాషల ప్రాముఖ్యం

జాతీయ భాషకు ఎంత ప్రాముఖ్యం కలదో ప్రాంతీయ భాషలకు అంత ప్రాముఖ్యం కలదని, రాష్ట్రపతిఉద్ఘాటించారు. ప్రతిభావకు, ప్రతిసారస్వతానికి ప్రత్యేక ఆధిక్యత ఉందన్నారు. దేశాభివృద్ధికి ఈ భాష లన్నింటిఅభివృద్ధి అవసరమే నన్నారు.

సాహిత్య, సాంస్కృతిక రంగాలలో కృషి ఫలితంగా మాత్రమే సామాన్య మానవుని భావాలు, ఆవేశాలు, ఆదర్శప్రాయమైన రూపాన్ని పొందగలవని రాష్ట్రపతి వక్కాణించారు.

భిన్నత్వంలో ఏకత్వం

డాక్టర్ గోపాలరెడ్డి ఉపన్యసిస్తూ, భిన్నత్వంలో ఏకత్వం సాధించడానికే భారతదేశం ఎప్పుడూ ప్రయత్నించిం దన్నారు. "మన విభిన్న జీవితం మన ఉన్నతమైన సారస్వతం, ఈ రెండూసంపూర్ణమైన అనుభవం గడించడానికి అనుకూలించాయి. జాతీయ సమైక్యతకు గానీ, జాతీయాభివృద్ధికిగానీ, ఇవి ఎన్నడూ అంతరాయాలుగా మాత్రం ఉండలేదు." అని డాక్టర్ గోపాలరెడ్డి వక్కాణించారు.

యువక రచయితలకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ రచనలు ఎక్కువ సహాయకారి కాగలవని సేట్ గోవిందదాస్ సూచించారు.

ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ అభినందనలు తెలిపారు. రాజకీయాలు మాత్రమే జాతీయ సమైక్యతను సాధించలేవనీ, సమైక్యతా సాధనకు సాహిత్యం మొదలగు యితర సాధనాలు అవసరమనీ శ్రీ శ్రీమన్నారాయణ తెలియజేశారు.

భారత రోగలక్షణ శాస్త్రజ్ఞుల సభ

మంత్రిణి శ్రీ మసూమాబేగంచే ప్రారంభం

హైదరాబాద్, డిసెంబరు 3:— "అఖిల భారతంగా వైద్యవిద్యలో పోస్టు గ్రాడ్యుయేట్ ట్రైనింగు కోర్సులలో ఒకవిధమయిన ప్రమాణాలను దేశమంతటా నెలకొల్పవలసిన ఆవశ్యకతను గురించి వెల్లూరు మెడికల్ కళాశాల వైద్యుడు ప్రొఫెసర్ ఎడ్వర్డ్ గార్లు విన్న భారత రోగ లక్షణ శాస్త్రజ్ఞుల సాంవత్సరిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ నొక్కిచెప్పారు.

ఆయన తన ప్రసంగములో ఈ విధానం త్వరలోనే భారతదేశమంతటా అమలు జరుగుతుందనటానికిసూచనలుకనబడుతున్నవనీసుదూరంలోనే అది సాధించబడగలదనీ అన్నారు.

అనుభవాన్నీ, ఉత్సాహాన్నీ, యువకులతో మేళవింపు చేయవలసినఆవశ్యకత ఈకాలంలో అవసరం అని ఆయన అన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి మసూమాబేగం ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత వైద్య విద్యకు రాష్ట్రంలోనూతన ప్రోద్బలం ఎంతగానో లభించిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అమలు పరచదలచిన పథకాలు అమలు జరిగినచో ఇతర రాష్ట్రాలకు ఈ విషయాలలో ఆంధ్రప్రదేశ్ తలమానికం కాగల దన్నారు. ఆమె ఎక్కువ డాక్టర్ల కావలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

ఆహ్వానసంఘం అధ్యక్షులు మేజర్ కె. ఎస్. రావు తన స్వాగతోపన్యాసములో విజ్ఞానశాస్త్రవేత్తల వైద్యుల జాతీయ కౌన్సిలు ఏర్పాటు చేయవలసినతరుణంఆసన్నమైనదనీ,విజ్ఞానశాస్త్ర పరిశోధనలనువైద్యంతోజోడించవలెననీ, దేశంలో వైద్య ప్రమాణాలు పెంచాలనీ, అన్నారు.1957, 58 సంవత్సరంలో విజ్ఞాన శాస్త్ర వేత్తలకు ఏర్పాటైన పార్లమెంటు శాసనం వైద్యులకు కూడా విస్తరింపచేయాలని అన్నారు. ప్రథమంగా హైదరాబాదులో వైద్యశాస్త్ర అకాడమీ ప్రారంభించాలనీ, ప్రతిపారూ దాన్ని బలపర్చగలరనీ కూడా ఆయన ఆశించారు.

ఇండూరు గాంధీ వైద్యకళాశాల ప్రొఫెసరు డాక్టరు సి. మోహనరంగం అభినందనలుతెలిపారు.

లావోస్‌లో విషమ పరిస్థితి

12 రాష్ట్రాలలోను నాలుగింటిలో యుద్ధం

వియంటియాన్, డిసెంబరు 3:— లావోస్‌లోని 12 రాష్ట్రాలలోనూ నాలుగింటిలో యుద్ధం ప్రజ్వరిల్లడంతో లావోస్‌లోని పరిస్థితి నేడు మరింతగా క్షీణించింది.

ఉత్తరాన ఫాంగ్సాలీ, క్సేంగ్క్వాంగులలోను వాయువ్యాన లువాంగ్ ప్రబాంగ్‌లోనూ లావోస్ మధ్యభాగంలోని థాకెక్‌లలో యుద్ధం ప్రజ్వరిల్లుతోంది.

లువాంగ్ ప్రబాంగ్‌పై చక్రబంధం ప్రయోగించిన పథెట్‌లావో బలాలకు ప్రభుత్వ సైన్యాలు సహకరిస్తున్నవనేమాట నిజంకాదని లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫౌమా అన్నారు.

నవంబరు 10 వ తేదీనుంచి లావోస్ రాజరికం రాజధాని అయిన లువాంగ్‌ప్రబాంగ్ జనరల్ ఫుమినోసవన్ విప్లవ బలాల ఆధీనంలో ఉంది. ఇప్పుడు ఈ బలాలపైనే పథెట్‌లావో బలాలు ఎదురు ముట్టడి సాగిస్తున్నవి.

ప్రభుత్వ బలాలు లువాంగ్ ప్రబాంగ్‌కు దక్షిణంగా 40 మైళ్ళ దూరంలో ఉన్నవన్నారు.

పథెట్‌లావో బలాలు లువాంగ్ ప్రబాంగ్‌ను చుట్టుముట్టి నగరం శివార్లను చేరుకున్న వంటున్నవి.

పథెట్‌లావో ప్రతినిధులతో సహా ఒక మిశ్రమ మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసే అభిప్రాయంతో తన ప్రతినిధి శ్రీ ఫన్యాఫెనోను ఫాన్సామికి పంపించారట.

ఇదే సమయంలో 5,000 టన్నుల పెట్రోలును లావోస్‌కు సహాయంచేసే నిమిత్తం, ఒక సోవియట్ ఇల్యుషిన్ విమానం నేడు యిక్కడి విమానాశ్రయంలో దిగింది.

హనోయ్‌నుంచి అయిదు యిల్యూషిన్ విమానాలు ఈ 5,000 టన్నుల పెట్రోలును వియంటియేన్‌కు చేర్చగలవని సోవియట్ రాయబారి శ్రీ అలెగ్జాండర్ అబ్రమోవ్ అన్నారు.

తృతీయ ప్రణాళిక పెట్టుబడి మొత్తాన్ని పెంచే అవకాశం

: x :

జనవరిలో జాతీయాభివృద్ధి మండలి సమావేశానంతరం తుదినిర్ణయం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 2:— నవంబరు నెలలో రాష్ట్ర ప్రభుత్వాలతో ప్లానింగ్ కమిషన్ సాగించిన చర్చల ఫలితంగా తృతీయ ప్రణాళిక పెట్టుబడి మొత్తాన్ని 190 కోట్ల రూపాయల మేరకు పెంచే అవకాశం కలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కానివచ్చే నెలలో జరిగే జాతీయాభి వృద్ధి మండలి సమావేశానంతరమే తృతీయ ప్రణాళిక స్వరూపం స్పష్టంగా తెలియవచ్చేని తెలుస్తున్నది.

ప్లానింగుకమిషన్‌తో రాష్ట్ర ప్రభుత్వాలు పోయినసమావేశంతోటా తమ ప్రణాళికల గురించి చర్చలు జరిపారు. తృతీయప్రణాళిక చిత్తుప్రతిలో రాష్ట్రాలకు కేటాయించిన మొత్తం మించిపెక్కువ కేటాయించాలని ప్రతిరాష్ట్ర ప్రభుత్వం ఈ చర్చల సందర్భంలో కోరింది. తృతీయ ప్రణాళికా కాలంలో ప్రణాళికకు నిర్ణయించిన మొత్తం కంటె ఎక్కువ తాము సేకరించగలమని ప్రతి రాష్ట్ర ప్రభుత్వం హామీ యిచ్చింది.

సెప్టెంబరు నెలలో జరిగిన జాతీయాభివృద్ధిమండలి సమావేశంలో ప్లానింగు కమిషన్ ఒక నివేదికను సమర్పించింది.

తృతీయ ప్రణాళికలో రాష్ట్రాలకు కేటాయించిన మొత్తం 3525 కోట్లరూపాయలు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలు ఋణాలు,కొత్త పన్నులు, ఇతరవిధాలా సేకరించే మొత్తం1200 కోట్ల రూపాయల వరకు ఉంటుంది.ఈమొత్తంలోకూడా అదనపు పన్నుల ద్వారా రాష్ట్రాలు సేకరించే మొత్తం 550 కోట్ల రూపాయలుమాత్రమేనని ప్లానింగ కమిషన్ తననివేదికలో వివరించింది. మిగిలిన 650 కోట్ల రూపాయలు కూడా ఋణాలు, చిన్నమొత్తాలపొదుపు, తదితరవిధానాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించగలుగుతాయి.

రాష్ట్రాల వాటా

కాని నవంబరులో జరిగిన చర్చల అనంతరం రాష్ట్రాలవాటాపెరిగే అవకాశంఉంది. ఋణాలు, అదనపు పన్నులు, తదితర పద్ధతులద్వారా తృతీయ ప్రణాళికకు రాష్ట్రప్రభుత్వాలు సేకరించే మొత్తం ఇదివరకు నిర్ణయించిన 1200కోట్ల రూపాయలు కాకుండా 1390 కోట్ల రూపాయలు వరకు పెంచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అదనపు పన్నుల ద్వారా ను. చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ద్వారాను ప్రభుత్వ పరిశ్రమలనుండి లభించే లాభాలనుండి ఈమొత్తాన్ని సేకరించగలవని రాష్ట్ర ప్రభుత్వాలు అభిప్రాయ పడుతున్నాయి.

తృతీయప్రణాళికలో ఇదివరకే నిర్ణయించిన కోటానుమించి రాష్ట్ర ప్రభుత్వాలు 190కోట్ల రూపాయలవరకు అధికంగా సేకరించగలమని హామీ యిచ్చినందున, దీనికనుగుణంగా కేంద్ర ప్రభుత్వంనుండి 80 కోట్ల రూపాయలవరకు అదనంగా సహాయం లభించగలదని ప్లానింగుకమిషన్ హామీయిచ్చిందట. కేంద్ర ప్రభుత్వం నిర్వహించేకొన్ని పథకాలను రాష్ట్రాలకు కేటాయించడం ద్వారానే ఈసహాయం లభించవచ్చు.

దీనితో రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వ సహాయాన్ని 2500 కోట్ల నుండి2580 కోట్ల రూపాయలకు పెంచడం జరుగుతుంది.అయితే కేంద్ర సహాయాన్ని ఎక్కువ చేసి నప్పటికీమొత్తం తృతీయ ప్రణాళిక పెట్టుబడి మొత్తాన్ని 10,200 కోట్ల రూపాయలకుమాత్రమే పరిమితం అవుతుంది. ఇది కేవలం ప్రణాళిక మొత్తంలోని సరు బాటకు సంబంధించినదే.

రాష్ట్ర ప్రణాళికల మొత్తాలు

రాష్ట్ర ప్రణాళికలకు 3525 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారు. కాని ఈమొత్తాన్ని 270 కోట్ల రూపాయల మేరకు పెంచే అవకాశంఉంది. అదనపు పన్నులు,ఋణాలు ద్వారా రాష్ట్రాలు సేకరించే మొత్తం పెంచడం వల్ల, కేంద్ర సహాయాన్ని ఎక్కువ చేయడంవల్ల రాష్ట్ర ప్రణాళికల మొత్తం పెరుగుతుంది.. దీనితో రాష్ట్రాల ప్రణాళికల పెట్టుబడి మొత్తం 3525 కోట్ల రూపాయలనుండి 3795 కోట్ల వరకు పెంచడం జరుగుతుంది.

కాబట్టిమొత్తం మీద తృతీయ ప్రణాళిక పెట్టుబడి మొత్తం10,200 కోట్ల రూపాయల నుండి 190 కోట్ల రూపాయల మేరకు అనగా 10,390 కోట్ల రూపాయలకు పెరుగుతుంది.

వ్యవసాయానికి ఎక్కువ సహాయం

తృతీయప్రణాళికా పెట్టుబడి మొత్తాన్ని పెంచడంవల్ల ఇతర రంగాల కంటె వ్యవసాయానికి ఎక్కువ డబ్బు లభిస్తుంది. ముఖ్యంగా ఆహార ధాన్యాలఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని ప్లానింగ్ కమిషన్ పట్టుదలతోఉంది. తృతీయ ప్రణాళికలో 10½ కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలని ప్లానింగ్ కమిషన్ నిర్ణ

(మిగతా 2 వ పేజీలో)

పళ్ళంరాజు ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

పళ్ళంరాజుగారు ఆ కోవకు చెందిన మహనీయులలో ఒకరు.

"ఇటు త్యాగంలోను, ప్రజాసేవలోను, రాజకీయ అంతస్తులోను, అనుభవంలోను తనకంటె ఎంతో చిన్నవారైన వారు మంత్రి పదవులను అలంకరింపడం ఆయన ఎన్నోసార్లు చూశారు. అయినప్పటికీ మాత్రు సంస్థపట్ల ఆయన విశ్వాసం కించిత్తు కూడ సడలేదు. అచంచల దీక్షతో కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికై ఆయన కృషిచేశారు. ఆతర్వాత మార్పువచ్చి పార్టీ నాయకత్వబాధ్యతలు యువకులకు అప్పగించబడ్డాయి.

ఆంతరంగిక విభేదాలే మన ప్రబల శత్రువులు

అధ్యక్ష పదవిని స్వీకరించడం ప్రత్యేకించి 1962 జనరల్ ఎన్నికలు ఇంచుమించు సమీపాన మేరలో ఉన్న ప్రస్తుత పరిస్థితులలో చాలా కష్టంతో కూడిన పని. ఎన్నికలలో దెబ్బతింటే వివరకు మిగిలేది ఏమీ ఉండదు. కాంగ్రెస్‌పార్టీలోని ఆంతరంగిక బలహీనతయే ఈనాటి మన ప్రబల శత్రువు. ఇతరపార్టీలు బలంగా ఉండడం ఏదో మనలో ఆంతరంగిక విభేదాలు కాంగ్రెస్ పార్టీని దెబ్బతీస్తున్నాయి. కాంగ్రెస్ వాదులు ఈ విషయాన్ని గుర్తించి ఒకరికొకరు అండగా నిలబడకపోయినట్లైతే వచ్చేఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆశించినంత ఘనవిజయాన్ని సాధించలేకపోవచ్చు. ఏదైనప్పటికీ ఎన్నికలలో గెలిచిన తర్వాతనేకదా, మంత్రిపదవులు మొదలైనవన్నీ. కాబట్టి పార్టీని మనం అన్నివిధాలా సుసంఘటితం చేసుకోవాలి. దీన్ని సాధించడంతో కాంగ్రెస్ వాదులు యావన్మంది శ్రీ పళ్ళంరాజుగారికి తమ సహకారాన్ని అందజేస్తారనే నాదృఢ విశ్వాసం"

బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు కొత్త అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ ఇలా అన్నారు:

"శ్రీ పళ్ళంరాజుగారు అగ్రశ్రేణి కాంగ్రెస్ వాదుల కోవకు చెందినవారు. ఆంధ్రప్రదేశ్‌లో స్వర్గీయ శ్రీ ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్యగార్లు మొదటి తరగతికి చెందిన వారు. వారితర్వాత ఇటు త్యాగంలోగాని, పెద్దరికంలోగాని, రాజకీయ అనుభవంలోగాని శ్రీ పళ్ళంరాజు, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు రెండవ తరగతి క్రిందికి వస్తారు. శ్రీ పళ్ళంరాజుగారిపేరు ప్రతిపాదించ బడినప్పుడు సంతోషంతో నేను అంగీకరించాను. ఉన్నవారిలో పెద్దవాడు కావడమేగాక, కాంగ్రెస్ సంస్థతో గత మూడు దశాబ్దాలుగా ఆయనకు గల సంబంధాలు పార్టీలో ఆయనకు ఒక ఉన్నతస్థానాన్ని, సంపాదించిపెట్టాయి. పరిపాలనా విషయాలలోను, పార్టీ నిర్మాణంలోను ఆయన ఎంతో అనుభవజ్ఞులు. కాబట్టి ఆయన అభ్యర్థిత్వాన్ని సంతోష పూర్వకంగా నేను అంగీకరించాను.

"వయస్సులో నేను చిన్నవాడిని. నాకంటె పెద్దవారైన వారికి నీతి ప్రబోధం చెయ్యడంగాని, సలహాలు ఇవ్వాలన్న ఉద్దేశంగాని నాకులేదు. కాకపోతే, ముందు జాగ్రత్త కోసం ఒక ముఖ్య విషయాన్ని మనవి చెయ్యదల్చుకొన్నాను. ప్రదేశ్ కాంగ్రెస్‌లో ఇటీవల జరిగిన సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ వాదులందరిలో అవి సృష్టించిన సంచలనాన్ని కొత్త అధ్యక్షుడు దృష్టిలో ఉంచుకొని పార్టీ కార్యకర్తలలో తిరిగి విశ్వాసం నెలకొనేటట్టుగాను, సంస్థను మరింత బలం చేకూర్చేటట్టుగాను పార్టీ వ్యవహారాలను నిర్వహించాలని మనవిచేస్తున్నాను.

"ఆరోగ్యం సరిగ్గా లేనప్పటికీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి శ్రీ పళ్ళంరాజుగారు అంగీకరించారు. ఇందుకు నేను అనేకవిధాల సంతోషిస్తున్నాను. విధినిర్వహణంలో రాష్ట్ర కాంగ్రెస్ వాదులందరి నుంచి పరిపూర్ణమైన సహకారం ఆయనకు లభించ గలదనే గట్టిగా నమ్ముతున్నాను. ఇటు వయస్సులోను, అటు అనుభవంలోనుపార్టీని ఆయన భద్రంగా ఒక ఒడ్డుకు చేర్చగల రనటంలో సందేహం లేదు.

"జనరల్ ఎన్నికలు సమీపిస్తున్నాయి కనుక కాంగ్రెస్ వాదులంతా ఐక్యంకావాలని అంటున్నారు. నిజమే, తప్పనిసరిగా అలా జరుగవలసిందే! ప్రజాస్వామ్యానికి ఎన్నికలు వెన్నెముక లాంటివి. వాటిని తప్పనిసరిగా మనం ఎదుర్కోవాలి.అయితే, ఒక పార్టీకి కేవలం ఎన్నికలు ఒక్కటే ప్రధానం కాదు. దేశంలో దీనికి గల స్థానం, బలం, ప్రాముఖ్యత మున్నగు వాటిని కూడా ప్రధానమైనవిగా పరిగణించాలి. పార్టీ అధిష్ఠాన వర్గం నుండి క్రింది స్థాయివరకు ప్రతి వ్యక్తి ఆఖరికి ప్రధాని నెహ్రూకూడా యీ విషయాన్ని అత్యంత ప్రధానమైనదిగా పరిగణించాలి. కాంగ్రెస్ పార్టీ రోజువారీ వ్యవహారాలు, నాయకులు చేసే ప్రసంగాలు రాష్ట్రకాంగ్రెసుకు ప్రజలలో ఆదరంచలమైన గౌరవాన్ని సంపాదించిపెట్టాయి. ఇది అనునిత్యం గుర్తుంచుకొనవలసిన విషయం. "అయితే కేవలంప్రసంగాలు చెయ్యనాలవల్ల ప్రయోజనం లేదు. వాటిని ఆచరణలో పెట్టి చూపించాలి. ఒక విధమైన హృదయుపరివర్తనాన్ని మనం ప్రదర్శింప జెయ్యాలి. సహకారం కావాలనేవారు ముందు తమ సహకారాన్ని అందజెయ్యాలి. నీతి ప్రబోధాలవల్ల గాని, యుక్తి, కుయుక్తులవల్ల ప్రయోజనం లేదు. మనలో సమర్థులైన నాయకులు ఉన్నారు. మన ఆశ్యాలు కూడా చాలా గొప్పవి. వాటిని సాధించడంలో పెద్దల అండదండలు కూడా వున్నాయి. నిజానికివుండ లేనివి ఏవీలేవు. అన్నీ వున్నాయి. కాకపోతే ఒక్కటే కొరత. మనలో ఒకరికి విశ్వాసంలేదు. ఇక శాశ్వతంగా అంతరించాలి. "ఆంధ్ర కాంగ్రెస్ చరిత్రలో యిప్పుడు కొత్త అధ్యాయం ప్రారంభమైంది. మంచి సత్ఫలితాలు సాధించగలమని వెయ్యి విధాలా ఆశిస్తున్నాను."

అల్లూరి అభినందనలు

శ్రీ పళ్ళంరాజుగారిని అభినందిస్తూ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు యిలా అన్నారు. "కొత్త అధ్యక్షుని ఎన్నికతో ఇంత వరకు జరిగిన సంఘటనలన్నీ నిజంగా ఒక కొత్త మలుపు త్రొక్కాయి. శ్రీ నరోత్తమరెడ్డి రాజీనామా చేశారు. పి. సి. సి. దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినది. ఆయన స్థానే శ్రీ పళ్ళంరాజుగారు ఏకగ్రీవంగా కొత్త అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు. కాంగ్రెస్‌లో నేను ఎలాటి దశాబ్దాలుగా చూస్తున్నాను పళ్ళంరాజుగారు త్యాగధనులు. రాజకీయంగా మంచి అనుభవజ్ఞులు. కాంగ్రెస్ కురువృద్ధులలో ఒకరు. ఆయనతో కలసి పనిచేసే అదృష్టం యిప్పుడేదురు గత మువ్వైఏండ్లుగా నాకు లభించినందుకు నేను ఎంతో గర్విస్తున్నాను."

శ్రీ అల్లూరి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ యింకా యిలా అన్నారు:

"శ్రీ నరోత్తమరెడ్డిగారు తన పదవికి రాజీనామా యివ్వడానికి నిశ్చయించుకొన్నట్లు కొన్ని రోజుల క్రిందట తమ అభిమతాన్ని వెల్లడించారు. అయితే, కొన్నాళ్ళ ఆగవలసినదిగా మిత్రులు సలహా యిచ్చిన మీదట ఆయన ఆ విధంగా చేయలేదు. యిలాగా శ్రీ పళ్ళంరాజుగారిని అధ్యక్ష బాధ్యతలు స్వీకరించవలసినదిగా కోరడం జరిగినది. శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు ఆయన అభ్యర్థిత్వాన్ని అంగీకరించారు. ఇది చాలా సంతోషించవలసిన విషయం. శ్రీ పళ్ళంరాజుగారి పేరు ప్రతిపాదన అన్ని విధాలా సముచితమైనది.

"జీవితంలో చాలాభాగం గడచిపోయాక శ్రీ పళ్ళంరాజుగారు మంత్రివర్గంలో ప్రవేశించారు. మంత్రివర్గంలో ప్రవేశానికి ఆయనకుగల అర్హతను గతంలో గుర్తించడం జరుగలేదు. ఏదైతేనేం చాలాకాలం గడచిపోయాక రాష్ట్ర మంత్రివర్గంలో ఆయనకు స్థానం లభించడం సంతోష కారణమే. పార్టీ కార్యకర్తలు ఆయనతో సన్నిహిత సంబంధాలుగల కాంగ్రెస్ వాదులు అది తమకు జరిగిన గౌరవంగా భావించి హర్షం వెల్లడించారు. శ్రీ పళ్ళంరాజు గారు యిప్పుడు మంత్రి పదవికి రాజీనామా యిచ్చి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొత్త బాధ్యతను స్వీకరించబోతున్నారు. ఇది కూడా అనేక విధాల సంతోష కారణమే.

షరతులులేని సహకారం

"శ్రీ పళ్ళంరాజుగారికి ఎటువంటి షరతులు కాని లేకుండా పరిపూర్ణమైన సహకారం అందజేయగలనని నేను హామీ యిచ్చాను. పార్టీని ఆయన యిష్టం వచ్చినట్టు నడుపుకోవచ్చు. యీ విషయంలో కొత్త అధ్యక్షుడికి నేను అక్షరాలా 'బ్యాంకు చెక్కును' అందజేశాను. తన అనుభవాన్ని, పెద్దరికాన్ని బట్టి సంస్థ పట్ల తనకుగల అభిమానానికి మరింత నన్నే చిహ్నాలు దిద్దుకొనగలరని నేను విశ్వసిస్తున్నాను.

"ఆంధ్రులకు కొన్ని ప్రత్యేకమైన వింత లక్షణాలు ఉన్నాయి. పట్టుబడితే ఒకపట్టాన విడువరు. పట్టు విడుపు అన్నది వారి శబ్దార్థ చంద్రికలో లేదు. ఇదే కనుక అబ్బి ఉన్నట్టయితే యిటీవల జరిగిన అనేక సంఘటనలు తప్పనిసరిగా తప్పిపోయి వుండేవి. శ్రీ పళ్ళంరాజుగారు యిప్పుడు అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు కనుక కాంగ్రెస్ పార్టీ తన ముందు కర్తవ్యాన్ని నిరాఘాటంగా నెరవేర్చుకు పోగలదని విశ్వసిస్తున్నాను. శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు పరిపూర్ణమైన సహకారం అందజేస్తారనిఅన్నారు. ఇందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఇతర కాంగ్రెసువాదులు కూడా అవిధంగా చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

"తూర్పుగోదావరిజిల్లాకు మకుటంలేని మహారాజ"

మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు మాట్లాడుతూ శ్రీ పళ్ళంరాజుగారిని తూర్పు గోదావరి జిల్లాకు మకుటంలేని మహారాజుగా వర్ణించారు. కాంగ్రెస్‌లో యిలాటి పెద్ద పెద్ద స్థానాలలో ఉన్నవారెవరూ శ్రీ పళ్ళంరాజుగారికి సరితూగరు. కాంగ్రెస్ పార్టీతో గత నలభై ఏళ్ళనా ఆయనకు గల అనుబంధాలు ఆటువంటి విశిష్ట స్థానాన్ని ఆయనకు సంపాదించిపెట్టాయి. డబ్బు, పలుకుబడిగల వారంతా జస్టిస్ పార్టీలో చేరి ప్రచండంగా ముందుకు విజృంభిస్తున్న రోజులలో శ్రీ పళ్ళంరాజుగారు ఒంటరిగా నిలబడి ఎన్నికలలో వారందరినీ ఎదురుదెబ్బతీశారు. జస్టిస్ పార్టీని దెబ్బతీసిన ఘనత నిజంగా ఆయనకు దక్కింది. మంత్రి పదవిని వదులుకొని పార్టీ శ్రేయస్సుకోసం అధ్యక్ష పదవిని స్వీకరించడానికి ఆయన అంగీకరించడం తనకెంతో సంతోషం కలిగిస్తున్నదని శ్రీ కూర్మయ్యగారు హర్షం వెల్లడించారు."

'గతాన్ని విస్మరించండి'

దీనికి ముందు శ్రీ నరోత్తమరెడ్డి గారు మాట్లాడుతూ జరిగిన పాత విషయాలను ఇప్పుడు పైకి త్రవ్వదలచుకొనలేదని, తనలాగే మిగతావారు కూడా జరిగిన విషయాలన్నిటినీ మరచిపోవాలని వివరించారు. ఆ తరువాత మినిట్స్ పుస్తకంలోని సమావేశ వివరాలను చదివి వినిపించవలసినదిగా కార్యదర్శి శ్రీ వి. బి. రాజుగారిని ఆయన కోరారు.

శ్రీ వి. బి. రాజుగారు శ్రీ నరోత్తమరెడ్డి గారి రాజీనామా లేఖను చదివి వినిపించారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నేను రాజీనామా నివ్వడానికి నిశ్చయించుకున్నాను. సభ్యులు దీన్ని అంగీకరించవలసినదిగా కోరుతున్నానని రెండే రెండు వాక్యాలు ఉన్నాయి ఆ లేఖలో.

శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు అప్పుడు కొత్త అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజుగారి పేరును ప్రతిపాదించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారు బలపరచారు. హర్షధ్వానాల మధ్య శ్రీ పళ్ళంరాజుగారు ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినారు. కాంగ్రెస్ ప్రతినిధులు అనేక మంది పూలమాలలతో సత్కరించారు. ప్రదేశ్ ... శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారు తెల్లని ఖద్దరు టోపీని అధ్యక్షుని శిరస్సు మీద అలంకరించారు. యీ దృశ్యాన్ని చూసి ప్రతినిధులు ఆనందంతో పెద్దపెట్టున కరతాళధ్వనులు చేశారు. తను అధ్యక్షుడుగా వున్న కాలంలో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి శ్రీ నరోత్తమరెడ్డిగారుచేసిన సేవను అభినందిస్తూ ఒక తీర్మానం చేయబడినది.

హైద్రాబాదులో మనూభాయ్ షా

హైదరాబాద్, డిసెంబరు 4:— కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి సమావేశానికి అధ్యక్షత వహించారు. కేంద్రమంత్రి పెద్ద పరిశ్రమల కార్పొరేషనును సాయంత్రం చెప్పి చూశారు. తర్వాత ఢిల్లీ వెళ్ళారు.

ఈశాన్య సరిహద్దుల అభివృద్ధికై 7.15 కోట్లు

: x :

తృతీయ ప్రణాళికలో కేటాయింపు

షిల్లాంగ్, డిసెంబరు 4:— వచ్చే ఏప్రియల్‌నుంచి ప్రారంభంకానున్న తృతీయప్రణాళికా కాలంలో, ఈశాన్యసరిహద్దు ప్రాంతాల అభివృద్ధికై, ప్రణాళికా సంఘం, 7.15 కోట్లు కేటాయించినది.

ఈశాన్య సరిహద్దుల ప్రాంత పరిపాలకసంస్థ తమకు తృతీయ ప్రణాళికలో 7. 38 కోట్లు కేటాయించ వలసినదిగా అభ్యర్థించినది. ఈశాన్య సరిహద్దు ప్రాంతకమిషనర్ శ్రీ జి. యస్.సూరి, ఢిల్లీలో ప్రణాళికా సంఘసభ్యులతో చర్చించి-ఇక్కడకు తిరిగి వచ్చారు.తృతీయ ప్రణాళికలో ఈతగ్గింపువల్ల, భవన నిర్మాణాలకు వ్యవసాయానికి కొంత ఇబ్బంది కలుగుతుందని తెలియచేశారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో ఖర్చు కాగల మొత్తంనాలుగు కోట్లు..

తృతీయ ప్రణాళికా కాలంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో రాకపోకల ఏర్పాట్లు, సమాచారసేతకై ఏర్పాట్లు, చేయబడగలవని, ఇంజనీరింగ్ పనులు అభివృద్ధి కాగలవని, నీటికోసం 2. 48 కోట్లు ఖర్చు అవుతాయనిఆయన వివరించారు.

వైద్య ఆరోగ్య సౌకర్యాలపై 1.44కోట్లు, వ్యవసాయాభివృద్ధికై 76. 44లక్షలు, జాతీయ సంక్షేమ కేంద్రాలకై 93 లక్షలు, విద్యాభివృద్ధికై 87. 85 లక్షలు, అడవులకై 42.80 లక్షలు ఖర్చుకాగలవని ఆయన వివరించారు.

గిరిజనుల జీవన ప్రమాణాన్ని హెచ్చించడానికై తృతీయప్రణాళికా కాలంలో శతథా ప్రయత్నించగలమని, ఆయన ఎరుకపరిచారు.

"నేటి పరిస్థితులలో యుద్ధం అనివార్యం కాదు"

: x :

మాస్కో 'కమ్యూనిస్టు శిఖరాగ్ర' సభలో పాల్గొని వచ్చిన అనంతరం గోముల్కా ప్రకటన

వార్సా, డిసెంబర్ 3.— ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో యుద్ధం అనివార్యం కాదనేసంగతిని మాస్కోలో ఇటీవల సమావేశమైన ప్రపంచపుకమ్యూనిస్టుపార్టీలు గట్టిగా ధ్రువపరిచాయని పోలిష్ కమ్యూనిస్టుపార్టి నాయకుడు శ్రీ వ్లాడిస్లావ్ గోముల్కా నేడు యిక్కడ పేర్కొన్నారు.

సోషలిజానికీ, కేపిటలిజానికీ మధ్యను, పాతమయిన రెండు సాంఘిక వ్యవస్థల మధ్య శాంతి కొత్త ప్రపంచాల మధ్యను గల వివాదం భిన్నయుతమైన పోటీద్వారా పరిష్కరించాలనే మొత్తం ప్రపంచంలోని కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీలో దృఢంగా విశ్వసిస్తున్నవి. " అనికూడా శ్రీ గోముల్కా అన్నారు.

అమెరికా స్థావరంలో టిటాక్ రాకెట్ పేలుడు

వాడెన్‌బర్గ్, డిసెంబరు 4:— వాడెన్‌బర్గ్ రాకెట్ స్థావరంలో ఒక టిటాక్ ఖండాంతర రాకెట్ పేలిపోయింది. నేలమీది గిడ్డంగిలో ఈ ప్రేలుడు సంభవించింది. ప్రేలుడు వల్ల ఎవరికీ ప్రాణాపాయం కలుగలేదనీ, రాకెట్ స్థావరానికిమాత్రం తీవ్ర నష్టం కలిగిందనీ అమెరికా విమానశాఖ ప్రకటించింది.

క్రీడాలోకం:

ఆట ముగిసే సమయానికి ఇండియాచే 205 పరుగులు

: x :

20 నిముషాలలోరాయ్, బేగ్‌ల నిష్క్రమణ: మూడవ రోజు టెస్టు పోటీ వివరాలు

బొంబాయి, డిసెంబరు 4:— మొదటి క్రికెట్ టెస్టుపోటీ మూడవరోజున ఆట ముగిసే సమయానికి ఇండియా జట్టు మూడు వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది.

నిన్నటిరోజున తేనేటి విరామసమయానికి ముందుగానే పాకిస్తాన్‌జట్టు 350 పరుగులు చేసి అవుట్ అయింది.

నిన్న సాయంత్రమే యిండియా బ్యాటింగు ప్రారంభించి, ఒక్క వికెట్ నష్టపోకుండా 50 పరుగులు సాధించింది.కాని బ్యాటింగు ప్రారంభంలోనే రాయ్, బేగ్‌లు యిరువురు 20 నిముషాలలో అవుట్ అయ్యారు. మహమ్మద్ ఫరూకీ ముందు వీ రిద్దరూ రంగంనుండి తప్పుకోవలసి వచ్చింది.

దీనితో స్కిప్పర్ కాంట్రాక్టర్, మంజ్రేకర్‌ల, ఇరువురి పరిస్థితి అదుపులోకి తీసుకొని, భోజన సమయానికి 43 పరుగులు చేశారు. మొత్తం 100 నిముషాలలో 43 పరుగులు చేశారు. ఇది చాలా తక్కువేనని చెప్పాలి.

నిన్నటి రోజున హనీఫ్‌మహమ్మద్ అవుట్ అయినవెంటనే పాకిస్తాన్ జట్టులోని వారంతావెంటవెంటనే అవుట్ అయ్యారు. వికెట్లన్నీ నిముషాలమీద పడిపోయాయి. మొత్తం ఇండియన్ క్రీడాకారుల బౌలింగు చిన్న ఆధ్వాన్నం రాణించిందనే చెప్పాలి.

స్కోరు వివరాలు :

పాకిస్తాన్ (మొదటి ఇన్నింగ్సు) 350 పరుగులు.

ఇండియా : మొదటి ఇన్నింగ్సు రాయ్ 23 పరుగులు, కంట్రాక్టర్ 62 పరుగులు, బేగ్ 1, మంజ్రేకర్ 72, పరుగులుచేశారు. పి. ఆర్. ఉమ్రిగర్ 33, ఎక్స్ట్రాస్ 14 మొత్తం 205 పరుగులు.

మంజ్రేకర్, ఉమ్రిగర్‌లు అవుట్ కాలేదు. వికెట్ల పతనం: 1 — 56, 2 — 58, 3 — 121.

బవులింగ్ వివరాలు : ఎమ్. హుసేన్ 25—6—54—0, ఎ. మహమ్మద్ 6—2—5—0, ఎమ్. ఫరూక్ 22—0—12—3, ఎస్. ఘనీ 22—14—26—0, హెచ్. ఆషిక్ 19—1—34—0.

సర్వీసెస్ వాలీబాల్

కొచ్చిన్, డిసెంబర్ 4 :— 1960 సర్వీసెస్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌ను ఎయిర్‌ఫోర్స్ జట్టు నేడు గెల్చుకున్నది. ఫైనల్సులో ఎయిర్‌ఫోర్స్ ఆటగాళ్లు 15—6, 8—15, 11—15 పాయింట్లతో సదర్ కమాండ్ జట్టును ఓడించారు.

మంగళపోటీలో వాకాదళం జట్టు సదరన్ కమాండ్ జట్టును 15—6, 12—15, 15—13 పాయింట్లతో ఓడించింది.

గరీబ్

నాకూ విశ్రాంతి కావాలి!

ముసలాయన ఎలా వున్నాడు?

మెరుగ్గానే వుంది- కొంచెం విశ్రాంతి కోసం నగరంనుంచి పంపిస్తున్నాను.

నగరంనుంచి పంపిచేయట మెందుకు.ఆయన ఇక్కడే బాగా విశ్రాంతి పుచ్చుకోవచ్చు

నాకు కూడా కొంచెం విశ్రాంతి కావాలి.

శ్రీ డి. లక్ష్మీనారాయణ మరణం

గుంటూరు సుప్రసిద్ధ న్యాయవాది

(మన విలేఖరి)

గుంటూరు, డిసెంబర్ 2:

సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ దివాకరుని లక్ష్మీనారాయణ నిన్నరాత్రి ఇక్కడ హృద్రోగంవల్ల మరణించారు.

1892లో కొల్లూరులో జన్మించారు. మచిలీపట్టణం, మద్రాసులో చదివారు. 1916లో న్యాయవాదవృత్తిని ప్రారంభించారు. నిన్నటి వరకూ కోర్టుపనికి హాజరవుతూనే ఉన్నారు. ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

వీరు విద్యార్థులకు సహాయపడ్డారు. వేద సాహిత్యాభివృద్ధికి, అనేక సంస్థలకు సహాయపడ్డారు. హిందూ కాలేజీ, హైస్కూలు కమిటీ సభ్యులు.

జిల్లాకోర్టులో వీరి గౌరవార్థం జరిగిన సంతాప సమావేశంలో శ్రీయుతులు జె.వై. నారాయణ, వి.జి. కృష్ణమూర్తి, దేసరాజు హనుమంతరావు, శ్రీ పి.ఎస్.టి. సాయి మాట్లాడారు. జిల్లా జడ్జి శ్రీ మహమ్మద్ జబ్బార్ కూడా వారిని కొనియాడారు.

శ్రీ నారాయణగారి గౌరవార్థం అన్నికోర్టులు మధ్యాహ్నం ఫలహారాల సమయంవరకూ మూసివేశారు. హిందూకాలేజీ, హైస్కూలు కూడా మూసివేశారు. న్యాయవాదులు, జుడిషియల్ ఆఫీసరులు, మిత్రులు వారి ఇంటికివెళ్ళి పరామర్శించి, దహన సంస్కారాలకు కూడా హాజరైనారు.

ఏటికొప్పాక సహకార పంచదార ఫ్యాక్టరీ

యలమంచిలి, డిశంబరు 1:—

యలమంచిలి తాలూకా ఏటికొప్పాక సహకార పంచదార ఫ్యాక్టరీ మహాజనసభ తే 27 దీ మధ్యాహ్నం 1 ఘ.లకు ఫ్యాక్టరీ ఆవరణలో సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఎల్. ఎస్. రాజు అధ్యక్షతను జరిగెను.

1959—60 సంవత్సరపు నివేదిక ఆమోదింపబడెను. సదరు నివేదిక ప్రకారము సభ్యులకు వ్యవసాయ పెట్టుబడికిగాను రు.6,66,035లు బుణములు య్యబడెను. ఈ సం.రం ఫ్యాక్టరీలో 85,686 టన్నుల చెరకు ఆడబడి 83,939 బస్తాలు పంచదార ఉత్పత్తి గావించబడెను. పొదుపు ఉద్యమముక్రింద యీ సంవత్సరం 2 లక్షల 30 వేలు రు.లు స్మాలు సేవింగ్సు, 76 వేలు డిపోజిట్లు సంఘము చేకూర్చినది. ఇంతవరకూ రోజు 1 కి 600 టన్నులు చెరకు ఆడుచుండుటచే మరి 400 టన్నులు అదనముగా రోజు 1 కి ఆడుటకు ఫ్యాక్టరీ యంత్రసామగ్రిని కొనుటకు జర్మనీ 12 లక్షలు ఆర్డరు యిచ్చియున్నది.

నల్లులు మొదలగు గృహ కీటకముల నివారణకొరకు



బగ్మార్

కొరకు వ్రాయు :

ఖారత్ పల్వరైజింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్.

589, తిరువత్తియూరు హైరోడ్డు, మద్రాసు—19

ప్రకటన

వ్యాపారానుభవము, ముఖ్యముగా ఇనుము, ఉక్కు వ్యాపారమునందు అనుభవము గలిగిన వారి నుండి కర్నూల్ జిల్లాలో కంట్రోల్డ్ స్టాకిస్ట్సుగా నియమింపబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తు ఫారములు ఫారము ఒకటింటికి రూ. 2 లు చొప్పున చెల్లించి డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డ్ కమాడిటీస్, అబిడ్‌రోడ్డు, హైదరాబాదు వారి ఆఫీసునుండి గాని లేక అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు కర్నూలువారి కార్యాలయమునుండిగాని పొందవచ్చును. పంపించవలసిన సర్టిఫికేట్లు తదితర వివరములు దరఖాస్తు ఫారమునందే యుండును. దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డ్ కమాడిటీస్ వారి కార్యాలయమునకు 1960 డిసెంబరు 12వ తేదీలోపల చేరవలెను. తదుపరి వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు.

(సం) డి. నెల్లి,

డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డ్ కమాడిటీస్

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ప్యూర్ కింగు సైకిల్సు నెలసరి వాయిదాల మీద కొనుక్కోండి. ఆర్డరుతో రు. 50— చెల్లించి మిగతా సొమ్ము నెలకు రు. 15 లు. చొప్పున 8 నెలలు చెల్లించండి. మీ ఆర్డరు ఇంగ్లీషులో పంపవలెను.

UNITED INDUSTRIES, Bombay-54.

బస్సు అమ్మకం

1958 మోడలు టాటా మెర్సిడీస్ బెంజ, రిజిస్ట్రేషను సెప్టెంబరు 190 వీల్ బేసెస్ సిడన్ బాడీ 47 సీటరు మంచి కండిషనులోను, టైర్లు మంచిస్థితిలోను వున్నవి.

పెన్మెత్స రామరాజు,
బస్సు ఓనరు, నర్సాపురం, (ప. గో. జి.)

బుషులకోవకు చెందిన మహాకవి గురజాడ

—:x:—

ఉస్మానియా న్యాయకళాశాలలో అప్పారాయవర్థంతిసభలోగోపీచంద్ ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెంబర్ 3:—

మహాకవి గురజాడ వర్థంతి, నవంబర్ 28 వ తేదీన ఉస్మానియా న్యాయ కళాశాలలో వైభవోపేతంగా జరిగింది. సభకు సుప్రసిద్ధ రచయిత శ్రీ త్రిపురనేని గోపీచంద్ అధ్యక్షత వహిస్తూ "మహా బుషులు మనకు అనుభవంలోలేని లోకాలనుగురించి ఆలోచించి జాతిని ముందుకు నడిపిస్తారని, అట్టి మహర్షులకోవకు చెందిన కవియే గురజాడ" అని ఉద్ఘాటించారు.

ఉస్మానియా న్యాయ కళాశాలలో నవంబరు 28వ తేదీన గురజాడ వర్ధంతి జరిగింది. సభకు శ్రీ త్రిపురనేని గోపీచంద్ అధ్యక్షత వహించారు. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి.సి.వి. సుబ్బారావు గురజాడ, కందుకూరి కవితావిశేషములను గూర్చి ప్రసంగించారు.

సాంస్కృతిక శాఖా కార్యదర్శి శ్రీ యం. నారాయణరావు అతిథులను పరిచయం చేశారు.

శ్రీ గోపీచంద్ తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు: "రాజకీయవాదులు దైనందిన సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తారు. మహాబుషులు మనకు అనుభవంలో లేని లోకాలను గురించి, ఆ అనుభూతులనుగురించి ఆలోచిస్తారు. మహాకవులు సమాజాన్ని గురించి ఆలోచించి జాతిని ముందుకు నడిపిస్తారు. ఈకోవకు చెందినవారే మన గురజాడ, కందుకూరి."

శ్రీ కృష్ణశాస్త్రి తమ అనుభవాలను చెబుతూ ఇలా అన్నారు: "గురజాడ, కందుకూరి యిద్దరు మాడటానికి ఆకర్షణలేని అర్భకులు. వీరేశలింగంగారు కార్యవాది. జీవితాన్ని సంఘసేవకు వినియోగించాలని ఆహర్నిశలు కృషిచేశారు. గురజాడవారి సాహిత్యకృషి మెచ్చదగినది. మనకళ్ళ ముందు తారాడే మనుష్యులను నాటకంలో పాత్రలుగా చిత్రించి సహజత్వాన్ని పొదిగారు. కన్యాశుల్కం పూర్తిగా పరిష్కరించి గిరీశంపాత్ర మనమధ్య తిరుగాడుతూనే వుంది. డైడెన్‌కు, పోపుకు తేడావున్నట్లే అప్పారావుగారి షెల్లీకు, వీరేశలింగంగారి షెల్లీకు తేడావుంది. అప్పారావుగారు షెల్లీను సెటైరిక్‌గా చిత్రీకరించారు, వీరేశలింగంగారు వ్యక్తుల్ని సెటైరిక్‌గా చిత్రించారు."

న్యాయకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుబ్బారావు మాట్లాడుతూ గురజాడవారు పెక్కుగ్రంథాలు వ్రాయకపోయినా, వ్రాసినవానిలోనే చక్కని కవిత్వం కలదని, దేశభక్తి గేయములో కవిత ప్రస్ఫుటమవుతున్న దన్నారు. శ్రీమతి నాయని కృష్ణకుమారి కూడా సభలో ప్రసంగించారు.

సభానంతరం కళాశాల విద్యార్థి విద్యార్థినులు "పూర్ణమ్మ", "దేశభక్తి" గేయాలను గానం చేశారు.

కార్యక్రమం వందనసమర్పణతో సమావేశం జయప్రదంగా ముగిసినది.

సూత్రప్రామాణీకరణంలో (విష్కంభం, ప్రవేశం సూత్రధారుడు—మొ) ఒక పుస్తకాన్ని దాని మానవతావిలువలను దృష్టిలో నుంచుకొని చూడాలి. మానవుణ్ణిబట్టి, మనసునుబట్టి దేశ కాలపాత్రలనుబట్టి కళ మారుతూంటుంది. వారి పాత్రలన్నీ వైవిధ్యం కలిగి ప్రత్యేక విశిష్టతతో భాసిస్తున్నవి. మన మహాకవి మానవతా లోతుల్ని చూశారు" అని అన్నారు.

శ్రీ వావిలాల సోమయాజులు ప్రసంగిస్తూ మహాకవి అత్యుత్తమపాత్రలనిర్మాత అనీ, మధురవాణి గిరీశం, బుచ్చమ్మ, రామప్ప పంతులుసంస్కరణవాదియైనప్పటికీ పాత్రలై తెలుగు సాహిత్యంలో వెలుగొందుతూవున్నవనీ, వారు సాంఘికసంస్కరణకి విప్లవమార్గాన్ని అనుసరించారనీ, అత్యుత్తమమనోభావాలతో 'ఎల్లలోకం ఒక్క ఇల్లై' అని అంతర్జాతీయతాభావాన్ని పెంపొందించారనీ ప్రశంసించారు.

అధ్యాపకులు శ్రీ అమరేంద్ర ఉపన్యసిస్తూ గురజాడవారి వ్యావహారికం నేడు సర్వాంగీకారమైనదనీ, ఆరుబున్నాలు బండిరాలభాష, విశ్వవిద్యాలయాల్లో పోవాలనీ, ఈసంస్కరణసభలో వాడే వ్యావహారికభాష యూనివర్సిటీలలో గూడ అవలంబింపజేయడం విద్యార్థుల కర్తవ్యమనీ చెప్పారు.

శ్రీ వి. రవీంద్రనాథ్ గురజాడ దేశభక్తి గేయాన్ని, గురజాడపై శ్రీ దేవులపల్లిగారు వ్రాసిన గేయాన్ని మధురంగా గానం చేశారు.

కరుణశ్రీగారి "ఏం బుషో నవ్యసాహిత్య వైతాళికులు" అన్న గేయాన్ని శ్రీశర్మ గానం చేశారు.

యువరచయితల సమితి సభ్యుడు శ్రీ "రంగబాబు" తాము గురజాడపై వ్రాసిన గేయం "సింహావలోకనం" గానంచేశారు.

కాకినాడలో

కాకినాడ, డిశంబరు 2:—

కాకినాడ హిందూపురంవారు శ్రీ గురజాడ వర్ధంతి సందర్భంగా చిత్రలేఖన పోటీలు జరిపారు. అనేకమంది చిత్రకారులు, చిత్రకారిణులు పాల్గొనిరి. వివిధ చిత్రకారులు గీసిన చిత్రములు స్థానిక సూర్యారావు మందిరంలో ప్రదర్శింపబడినవి. శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి చిత్రములుపరీక్షించుటకు న్యాయనిర్ణేతగా నియమింపబడిరి. హిందూ పురం కార్యదర్శి శ్రీ పన్నాడ సుబ్బారావు ఫలితాలు ప్రకటించిరి. శ్రీ వై. జనార్దనరావు దేవ్‌కు ప్రథమ బహుమతి (మోడరన్ ఆర్టు), శ్రీమతి డి. సుమతికి ద్వితీయ బహుమతి (గ్రామీణస్త్రీలు చిత్రం), శ్రీ వి. సత్యానందం ప్రత్యేక బహుమతి (పెద్దపులిచిత్రం)— ఇవిగాక ఎ. శ్రీరాములు, జి. సాయిబాబా, కుమారి పి. చిట్టెమ్మణి, పి. భారతీదేవి, చావలి సుబ్బలక్ష్మి గార్లకు మెరిట్ పత్రాలు ప్రకటించిరి.

మంగళవారం సాయంకాలం స్థానిక పుర మందిరంలో శ్రీ సామవేదం జానకిరామశాస్త్రి అధ్యక్షతన "సినిమాలు పిల్లలకుహానికరము" అను విషయముపై జూనియర్ల వాగ్వివాదపోటీలు నిర్వహింపబడినవి. ఈపోటీలలో సుమారు 30మంది విద్యార్థులు పాల్గొనిరి. పోటీల ఫలితాలను యీ క్రింది విధముగా కార్యదర్శి శ్రీ పన్నాడ సుబ్బారావు ప్రకటించిరి. శ్రీ ద్వారి సింహాద్రిరావుకు ప్రథమ బహుమతి, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యంకు ద్వితీయ బహుమతి. ఇవిగాక కొంతమందికి మెరిట్ సర్టిఫికేట్లు ప్రకటింపబడినవి. ఈ వాగ్వివాద పోటీ ఫలితాలను నిర్ణయించుటకు శ్రీయుతులు వై. శేషగిరిరావు, నేమాని వెంకటావు, పద్మనాభని సూర్యనారాయణగార్లు న్యాయనిర్ణేతలుగా నియమింపబడిరి. వందన సమర్పణతో నాటి కార్యక్రమం ముగిసింది.

గుంటూరులో

యువ రచయితల సమితి ఆధ్వర్యాన నవంబరు 30వ తేదీన గుంటూరు హిందూకాలేజీ ఏకా దండయ్యపంతులు హాలులో మహాకవి గురజాడ వర్ధంతి జరిగింది.

శ్రీ అమరేంద్ర సభకు అధ్యక్షత వహించారు. శ్రీ అక్కిరాజు వెంకటేశ్వరశర్మ గురజాడ ఆదని అభ్యుదయవాదని ఖండిస్తూ నిజంగా మైన రచనలో రసస్ఫూర్తిలేదంటూ ఆపాత్రల కావ్యం అవకుండా వుండ దన్నారు. వారి రచనలో సహజత్వం నూటికి నూరుపాళ్ళు వున్నదన్నారు. ధ్వని ప్రధానమైన కవిత్వాన్ని శ్రీ అప్పారాయకవి సృష్టించారని వారు సోదాహరణంగా వివరించారు.

పిమ్మట శ్రీ కప్పగంతు శ్రీ మధురవాణి పాత్రా చిత్రాన్నిగూర్చి వివరిస్తూ మనకున్న పాత్రల్లో మధురవాణి ఒక అపురూపమైన సృష్టి, ఒక సమస్యయదృష్టిగల సజీవమైన పాత్ర అన్నారు.

శ్రీ రో. వా. తమ రసవిద్యలో మహాకవి రచనల్లోని కరుణరసానికి కొన్ని ఉదాహరణ లిచ్చారు.

తర్వాత శ్రీ పి. హనుమయ్య గురజాడవారి కన్యాశుల్కముఒక్కటే ఉత్తమనాటకమని చెప్తూ అటువంటి నాటకం ఇంతవరకు తెలుగులో రాలేదన్నారు.

మనకు దర్శనీయ మార్గాలు రెండువున్నాయి: ఒకటి బాహ్యసృష్టి, రెండవది అంతర్దృష్టి. బాహ్యరూపాన్ని చూసి ఏమీ నిర్ణయించలేము,

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమ్‌సేన్‌సచార్ ఇటీవల దక్షిణప్రాంతీయ చార్టర్డ్ అక్కౌంటెంట్ల సంస్థ సమావేశంలో ప్రసంగించారు

పురాతన పట్టణాల అభివృద్ధి ఆవశ్యకత

—:x:—

రాజమండ్రి పౌర సన్మానంలో శ్రీ మాడపాటి హనుమంతరావు సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) రాజమండ్రి, డిశెంబర్ 4:—

రాజమండ్రి, విజయవాడ, గుంటూరువంటి పట్టణాలు త్వరలో మునిసిపల్ కార్పొరేషన్‌లుగా రూపొందించబడాలని ఆకాంక్షిస్తున్నామనీ, ఇటువంటి పురాతన పట్టణాలకు సమగ్ర మురుగునీటి పథకం, మంచినీటి సరఫరా అభివృద్ధికి ప్రభుత్వం ఉదారంగా సహాయ పడతారని ఆశిస్తున్నామనీ శ్రీ మాడపాటి హనుమంతరావు గారు ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు రాజమండ్రిలో నవంబర్ 30 న చాలా సంస్థలను సందర్శించి ప్రసంగించారు. ఆంధ్రదేశంలో కల్లా పురాతనమైన గౌతమీ గ్రంథాలయాన్ని సందర్శించారు. అందులో జాగ్రత్త చేసిన బుగ్వేద తెలుగు పద్య కావ్యం వ్రాతప్రతిని, కొన్ని తామ్రశాసనాలను, తాళపత్ర గ్రంథాలను, ఆంగ్ల ఆంధ్ర సంస్కృత గ్రంథ సముదాయాన్ని చూచి అమితానందాన్ని వెలిబుచ్చారు. గ్రంథాలయ ఉపాధ్యక్షులు శ్రీ కందుకూర్తి పార్థసారథి, కార్యదర్శులు శ్రీ తెన్నేటి రామశంకరం, శ్రీ యాసంరెడ్డి వెంకటావు ప్రభృతులు వారికి స్వాగతం యిచ్చారు.

రాజమండ్రిలో పౌరసన్మానం

రాజమండ్రి పురపాలక సంఘం శ్రీ హనుమంతరావుగారికి పౌరసన్మానం చేశారు. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సిద్ధమూర్తి వెంకటనరసింహంగారు సన్మానపత్రాన్ని సమర్పించారు. హనుమంతరావుగారు హైదరాబాదు మేయరుగా చేసిన నగరాభివృద్ధిని అందులో ప్రస్తుతించారు. తమ ప్రత్యుత్తరంలో శ్రీ హనుమంతరావు ఆంధ్రప్రదేశ్‌కు అంతకీ హైదరాబాదు ఒక్కటే మునిసిపల్ కార్పొరేషన్‌గా వుందన్నారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పి. యల్. యస్. వెంకటావుమయ్య వందనసమర్పణ గావించారు.

తరువాత కాస్మాపాలిటన్ క్లబ్బులో జరిగిన తేనేటి విందులో ప్రసంగిస్తూ యే ప్రజా సంస్థలోగాని, సంఘ సంక్షేమ సంస్థలలోగాని, శాసన సభలలోగాని, పుత్సాహ పుద్రేక ఆవేశాలకు వశం తప్పి పోకుండా స్థిరచిత్తంతో సంగతిని పరిశీలించి యుక్తమరిగా ప్రసంగిస్తే తప్పక సభా గణ్యత పొందగలరని తమ విశ్వాస మన్నారు.

కార్యదర్శి శ్రీ వెల్లా వెంకటాజు ధన్యవాదాలు అర్పించారు.

రోటరీక్లబ్బులో ప్రసంగిస్తూ శ్రీ హనుమంతరావుగారు 1323 సంవత్సరంలో విడిపోయిన తెలుగుజాతి తిరిగి 1957 లో విశాలాంధ్రగా కలుసుకొన్నామనీ, అక్కడక్కడ తెలంగాణా ఆంధ్ర భేదాలు యింకా పొడసూపుచున్నా, త్వరలోనే ఆ విభేదాలన్నీ సమసి అందరమూ ఆంధ్రులమే అనే యేకతాభావము త్వరలోనే కలుగగలదనీ చెప్పారు.

శ్రీ మాడపాటి హనుమంతరావుగారు సతీసమేతంగా మురలస్వామికవి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారిని సందర్శించి వారియోగక్షేమాలను తెలుసుకొన్నారు.

తర్వాత రామకృష్ణ మఠానికి వెళ్ళారు. అస్వాట స్వామి నిర్వికల్పానంద మిషన్ కార్యక్రమాలను వివరించి తీర్థప్రసాదాలను యిచ్చారు.

జీవకారుణ్య సంఘ వ్యవస్థాపకులు స్వామి కారుణ్యానంద, హనుమంతరావు దంపతులకు తమ సంఘం ఆధ్వర్యాన నిర్వహింపబడుచున్న అనాథాశ్రమం, కుష్ఠురోగ నివారణ కేంద్రం, ఆసుపత్రి మొదలైన సంస్థలను చూపించారు.

కళ - దాని ప్రయోజనం

రోటరీక్లబ్‌లో శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 2:—

"కళ కేవలం వినోదంకోసమే కాదు. అది భక్తితో ఉపాసింపతగినది. శ్రద్ధతో అభ్యసింపతగినది" అని ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య నిన్నరాత్రి స్థానిక రోటరీ క్లబ్ సభ్యుల సమావేశంలో 'కళ — దాని ప్రయోజనం' అనే విషయంమీద మాట్లాడుతూ అన్నారు. అధ్యక్షులు శ్రీ మంతెన సత్యనారాయణ అధ్యక్షత వహించారు. క్లబ్ కార్యదర్శి డాక్టరు కల్యాణి శ్రీరామమూర్తి నెలవారీ కార్యక్రమాలను వివరించారు.

శ్రీ శేషయ్య ఇంకా ఇలా చెప్పారు:—

"మన కళలు మతపరిత్రకంటె కూడా పూర్వమైనవి. అనాదినుండి వున్నవి. గ్రీకు కళనుంచి మనం ఏరువు తెచ్చుకున్నా మనే భావంకల్ల. మన దేవాలయాల్లో మన కళలన్నీ గూడుకట్టుకొని వున్నవి. దేవాలయాలు ఆధ్యాత్మికచింతనకే గాక కళలను పోషించడానికి కేంద్రస్థానాలుగా వుంటూవచ్చినవి. జీవితానికీ మతానికీ విభిన్నత లేదు. మతం లేకపోతే జీవితం లేదు. కళజీవితంలో అంతర్భాగం.

"కళయొక్క ఉద్దేశ్యం ద్వివిధాలు. ఒకటి వికాసం వినోదం — రెండు ఉపదేశం. కళవల్ల ఉపదేశము, ఆనందమూ రెండూ సిద్ధించాలి. ఇదే ఉత్తమకళవల్ల ప్రయోజనం.

శ్రీ శేషయ్య సభ్యులు అడిగిన కొన్ని ప్రశ్నలకు జవాబు చెప్పారు.

శ్రీ మాజేటి రామమోహనరావు అభినందనలు తెల్పారు.

కాకినాడలోని గాంధీ తత్వ ప్రచారక కేంద్రములో నవంబరు 29 న శ్రీ టి. కె. బి. శాస్త్రి అధ్యక్షతన గీతాజయంతి జరిగింది.

చంపావతీనది రిజర్వాయర్ ప్రాజెక్టు

వచ్చే సంవత్సరం అమలు జరపాలని విజ్ఞాపన

హైదరాబాద్, డిశంబరు 3:—

చంపావతీనదీ ప్రాంతంలో జలాశయాన్ని నిర్మించే పథకాన్ని తృతీయ ప్రణాళికలో చేర్చి, వచ్చే సంవత్సరం అమలుపరచాలని నీటి పారుదల శాఖామంత్రికి ఒక విజ్ఞాపనపత్రాన్ని విన్న శ్రీయుతులు ఎరుకనాయుడు, టి. సన్యాసి నాయుడు, జి. పైడప్ప నాయుడు సమర్పించారు.

ఈ ప్రాజెక్టు వివరాలను పరిశీలించి, రు. 35 లక్షలు ఖర్చవుతాయని అంచనావేశారని కూడా విజ్ఞాపనపత్రంలో ఉదహరించారు.

సాలూరు తాలూకాలోని ఆంధ్ర ఫిర్కాకు కనీసం వచ్చే సంవత్సరం విద్యుత్ సౌకర్యం కలుగజేయాలనీ, గజపతినగరంవద్ద చంపావతి నదిపైన బ్రిడ్జి ఏర్పాటు చేయాలనీ సూచించారు.

సహకారవేత్త మరణం

కాకినాడ, డిశంబరు 3:—

రావు బహదూర్ శ్రీ కావలి సీతారామయ్య (73) గతనెల 29న మరణించారు. ఆయన ఏజన్సీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గానూ, జిల్లా సహకార సంఘ అధ్యక్షులుగానూ పని చేశారు. వీరికిముగ్గురు మగ పిల్లలు, ముగ్గురు ఆడ పిల్లలు గలరు.

(7 వ కాలం తరువాయి)

సాయంత్రము : 5—30 దిండిగల్ ఎస్. పి. రత్నం, త్యాగరాజ అపురూప కీర్తనలు, 7—15 త. వా., 7—30 చిత్రగానం, 7—45 తిరుచ్చి వళె, 9—00 సంగీతమాల, 9—15 హిందీ పాఠం, పి. నలపతిరావు, 9—30 తిరుచ్చి వళె, 9—50 తిరుచ్చివళె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం : 6—55 మద్రాసు ఎ వళె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాసు ఎ వళె, 8—00 ఆం. వా., మధ్యాహ్నం : 12—35 మద్రాసు ఎ వళె, 1—00 మద్రాసు ఎ వళె, 1—30 ఆం. వా., 1—40 గానమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంత్రము : 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాసు ఎ వళె, 6—20 వి. విజయలక్ష్మి, 7—00 తె. వా., 7—15 గోటువాద్యం, నిలయ విద్వాంసుడు, 7—30 తిరుచ్చివళె, 7—45 మద్రాసు ఎ వళే, 9—00 ఆం. వా., 9—15 విశిక్కోట వారాయో పద్యనాటిక (తమిళము), 10—15 వాద్యసంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

శ్రీ మాడపాటి హనుమంతరావుకు పౌర సన్మానం

కాకినాడ, డిసెంబర్ 3—

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు ఆంధ్ర పితామహుడు శ్రీ మాడపాటి హనుమంతరావుకు నిన్న కాకినాడ పురపాలకసంఘ కార్యాలయంలో పౌరసన్మానం జరిగింది.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సుంకర అప్పారావు స్వాగతం చెప్పి పుష్పమాలవేసి సన్మానపత్రం సమర్పించారు. దీనికి ముందు శ్రీ హనుమంతరావుగార్కి పురపాలక సంఘ సభ్యులను తదితరులను చైర్మన్ పరిచయం చేశారు.

శ్రీ హనుమంతరావు ఉపన్యసిస్తూ స్వాతంత్ర్య సిద్ధికి పూర్వం తెలంగాణాను అక్కడి ప్రజల పరిస్థితులను వివరించి తమ జీవిత సంగ్రహం తెలిపారు. ఆనాడు తెలంగాణాలో మహారాష్ట్రుల వైఖరి, ఉర్దూభాషా ప్రాబల్యం చెప్పి, వారిని తెలుగుభాష విషయమై ఉత్తేజపరచవలసిన ఆవశ్యకత వివరించారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర నిలయమునకు సేవచేయు భాగ్యం కలిగినందుకు తమ సంతసం వెలిబుచ్చారు. బ్రిటిషువారి హయాంలో బహిరంగసభలను ఏర్పాటుచేయుటయే కష్టతరమైన నాటి పరిస్థితుల్లో కార్యదీక్ష, సేవానిరతి ఎంతకష్టమైనదో వివరించారు.

శ్రీ తల్లాప్రగడ జగన్నాథరావు వందనసమర్పణ గావించారు.

తాడేపల్లిగూడెం నీటిసప్లయి, మురుగు పారుదల స్కీములు

—:x:—

అప్పుకైప్రభుత్వానికిమున్సిపల్‌కౌన్సిల్‌విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 3—

రక్షిత నీటిసరఫరా స్కీమును అమలు పరచుటకు రు.12.81 లక్షలు పెట్టుబడి ఖర్చులకు, రు. 33,000 సాలీనా నిర్వహణ ఖర్చులకు, రు. 4.500 అదనంగా దర్యాప్తు ఖర్చులకు — మొత్తం యావత్తు మునిసిపాలిటీయే భరించవలసియున్నందున, పట్టణ నీటి సరఫరా, మురుగునీరు పారుదల ప్రణాళికకుగాను మూడు సంవత్సరాలలో తీర్చుకునే షరతుమీద అప్పు యిప్పించాలని, స్కీమును వెంటనే అమలు జరిపించుటకు ఏర్పాటుచేయాలని, ఆంధ్రప్రభుత్వాన్ని కోరుతూ గతనెల ఆఖరున డాక్టరు కోడే వెంకటావు (ఛైర్మన్) గారి అధ్యక్షతను జరిగిన మునిసిపల్ సమావేశంలో తీర్మానించడం జరిగింది.

(ప్రాథమిక దర్యాప్తు నిమిత్తం రు 500 లు 1957 సంవత్సరంలోనే పంచాయతీగా వున్నపుడే చెల్లించడం జరిగింది).

మరో తీర్మానంలో మునిసిపల్ ప్రాంతీయ రసాయనిక ఎరువుల పంపిణీని, మునిసిపల్ ఏజన్సీ ద్వారానే జరుపుటకు అనుమతిస్తూ ఉత్తరువులు యిప్పించాలని, అందుకు అవసరమయిన కేటాయింపులు చేయాలని కోరటం జరిగింది.

జిల్లాగ్రంథాలయాలలో హిందీ పుస్తకాలు

వరంగల్ హిందీపరిషత్తు తీర్మానం

వరంగల్లు, నవంబరు 29:—

ఆంధ్రప్రదేశ్ హిందీ సాహిత్యక పరిషత్తు కార్యవర్గ సమావేశం స్థానిక హైస్కూలు భవనంలో ఈనెల 27న శ్రీ డి. లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ డి.వి. సుబ్బారావు, ఇంతవరకుజరిగిన కృషిని తమ నివేదికలో సమీక్షించారు. శ్రీయుతులు జి. పాండురంగాచార్య, హసనూన్‌భారతి హిందీ అధ్యాపకుల సమస్యలపై ప్రసంగించారు.

హిందీ ప్రచార, హిందీ అధ్యాపకుల సమస్యలపై ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి సమర్పించడానికి కార్యవర్గం నిశ్చయించింది.

ఆతరువాత ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినాయి. తెలుగులోని ఉత్తమ రచనలను ప్రభుత్వం సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో హిందీలోనికి అనువదింపచేయాలి. వ్యక్తిగతంగా అనువాదం చేస్తున్నవారికి ప్రోత్సాహమివ్వాలి. ఆంధ్రప్రదేశ్‌లో హిందీ షార్ట్‌హాండ్ టైపురైటింగు శిక్షణాలయం ఏర్పాటుచేయాలి. అందులో శిక్షణ పొందగోరువారికి ఉపకారవేతనాలు ఇవ్వాలి. ప్రతిజిల్లా కేంద్రగ్రంథాలయములో మన తగినన్ని హిందీ గ్రంథాలు వుండే ఏరుకు ప్రభుత్వం తగు ఏర్పాట్లు చెయ్యాలి.

రేడియో

మంగళవారం, డిశంబరు 6
శక. 1882 మార్గశిర 15

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 భక్తి రంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడవళె, 7—45 సంగీతశిక్షణ 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఉత్తంరావ్‌పాటిల్ : ఖయాల్ భూపాల్ తోడి, మధ్యాహ్నము: 12—30 కార్మికుల కార్యక్రమం, మబ్బుతెరలు : నాటిక, రచన ఆర్. భరద్వాజ, సంతలు, విశేషాలు, సినీగీతి., 1—00 భవానీసింగ్ బృందం : భజన్, 1—15 ఉత్తంరావ్ పాటిల్ : ఖయాల్, 1—30 వాద్యగోష్ఠి, నిలయ విద్వాంసులు, 1—50 తె. వా., 2—00 భవానీసింగ్ బృందం : భజన్, 2—10 ఉ. వా., 2—20 ఉన్నత పాఠశాలలకు, (ఉర్దూ), 3—20 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాలలకు సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కన్నడ శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 మరాఠీ శ్రోతలకు, 7—30 సాహిత్య సందిని, (విజయవాడ నుండి రిలే), 7—45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, (ఉర్దూ), 7—50 ప్రసంగము 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఉత్తంరావ్ పాటిల్ : ఖయాల్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 త్యాగరాజ నౌకాచరిత్ర కీర్తనలు, ఉపద్రష్ట కృష్ణమూర్తి, 10—00 శ్రీధర్ పర్సేకర్ : వయోలిన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం : 6—30 హైదరాబాద్ ఎ వళె, మధ్యాహ్నము : 10—25 హైదరాబాద్ ఎ వళె, 12—30 హైదరాబాద్ ఎ వళె, 2—10 వయోలిన్ : నిలయ విద్వాంసుడు, 2—20 వాగేశ్వరీ నారాయణ్, 2—50 హైదరాబాద్ ఎ వళె, 3—20 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వళె, 4—15 హైదరాబాద్ ఎ వళె, సాయంత్రము : 6—00 హైదరాబాద్ ఎ వళె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హైదరాబాద్ ఎ వళె, 7—45 వయోలిన్ : నిలయ విద్వాంసుడు, 8—00 హైదరాబాద్ ఎ వళె, 9—15 వాగీశ్వరి నారాయణ్, 9—30 హరికథ (విజయవాడనుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—40 భక్తి రంజని, బొమ్మరాజు సీతారామదాసు కీర్తనలు ఎం. వి. రమణమూర్తి పి. సూర్యారావు 7—00 తె. వా. 7—15 కోటిపల్లి ప్రకాశరావు, వయోలిన్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1—00 పేరంటము, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 3—30 టి. ఎస్. నాదస్వామి పిళ్లె, వేణువు : ఎన్. కేశి : వేణువు, 3—45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 4—15 వాతావరణ సూచన, సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్య సందిని, మాడభూషి వెంకటాచార్యుల ప్రతిభ, ప్రసంగము, పి. వెంకట సత్యనారాయణమూర్తి, 7—45 బొమ్మరిల్లు పాటలు, 8—00 కోటిపల్లి ప్రకాశరావు : వయోలిన్, 8—30 కల్పలత : శ్రోతలు కోరిన పాటలు 9—00 ఆం. వా., 9—15 పునశ్చరణ: సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు, 9—30 హరికథా కాలక్షేపం : అక్కిపెద్ది శ్రీరామశర్మ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం : 6—55 మంగళగానం, 7—15 త. వా. 7—30 రత్నా సూర్యనారాయణ వయోలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం : 1—00 భజన కీర్తనలు, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 3—20 వాద్యసంగీతం, 5—15 వాతావరణ సూచన,

(మిగతా 6 వ కాలంలో)

వేరుశెనగ వెలలకు రెడీ రెకనర్

వేరుశెనగ, నువ్వులు-80 కిలో గ్రామ్సు (మెట్రిక్ తూకము) వున్న బస్తాలకు రెడీ రెకనర్

వెల రు. 2/-

ఎం.ఎస్. శంకరనారాయణపిళ్లై, గ్రౌండ్‌నట్ మర్చంటు, కడలూరు ఓ. టి.

సైకిల్సుకు, సైకిల్ రిక్షాలకు.

గట్టికి నర్వీసుకు మీరు వాటిమీద ఆధారపడి ఉండవచ్చును

జూబిలీ సైకిల్ రిమ్

అవి నిరంతరం ఎగుమతి చేయబడి విదేశ మార్కెట్లలో మెచ్చు కొనబడుతున్నవి.

రీజనల్ యింజనీరింగ్ కాలేజి వరంగల్ (ఆంధ్రప్రదేశ్)

టెండరునోటీసు నం. ఆర్ ఇ సి డబ్ల్యు/ఎక్విప్/1960—తేది 1—12—60.

ఈ కాలేజి లేబరేటరీస్, వర్కుషాప్సు, ఆఫీసు, హాస్టల్సు వగైరాలకు ఎక్విప్‌మెంటు సప్లయి చేసే నిమిత్తం ట్రిప్లికేటులో సీల్డు టెండర్లు 20—1—61 సా. 5 గం—వరకు కోరబడుచున్నవి. టెండర్లమీద "రీజనల్ యింజనీరింగుకాలేజి ఎక్విప్‌మెంటుకు టెండరు" అని సూపర్‌స్క్రయిబు చేయవలెను. కాలేజి 1959 సెప్టెంబరులో ప్రారంభింప బడింది. దాదాపు రు. 30 లక్షలు విలువగల యావత్తు ఎక్విప్‌మెంట్ మూడు దశలలో కొనడానికి ఉద్దేశింప బడింది.

షరతులు, నిబంధనలతో ఎక్విప్‌మెంటు లిస్టులు, వాటి ఖరీదుక్రింద రు. 5— వరంగల్ పోస్టాఫీసులో, "ప్రిన్సిపాల్, రీజనల్ యింజనీరింగు కాలేజి, వరంగల్లు"కు చెల్లింప బడేట్లు క్రాసు చేసిన పోస్టలు ఆర్డరుద్వారా చెల్లించి (వాపసు చేయబడదు) దిగువ సంతకందారు నుండి 20—12—60 వరకు పొందవచ్చును. తక్కువ టెండరుగాని ఏ టెండరుగానీ అంగీకరించవలసిన భాద్యత కాలేజీకి లేదు. టెండర్లను విభజించి జాబితాలోని ఎక్విప్‌మెంట్లకు ఒకరికి గాని, ఒకరికంటే ఎక్కువమంది టెండరుదార్లకుగాని ఆర్డరు యివ్వడానికి కాలేజీకి హక్కు కలదు.

పి. గోవిందకృష్ణయ్య.
ప్రిన్సిపాల్,
రీజనల్ యింజనీరింగు కాలేజి,
వరంగల్లు (ఆంధ్ర ప్రదేశ్).

టెండరు నోటీసు

ఈ దిగువ సంతకము చేసినవారిచేత పబ్లిక్‌వర్క్సు, హైవేసు శాఖలలో రిజిస్టరు కాబడిన కంట్రాక్టరులనుండియు, మరియు ముఖ్యమైన కంపెనీలనుండియు వేరువేరుగా సీలువేసిన టెండర్లు ఈ దిగువ వివరించిన పనులకుకోరబడుచున్నవి.

నెం	పని పేరు	కంట్రాక్టు పని యొక్క షుమారు విలువ:	కంట్రాక్టు ఫారము	ధరావతు రుసుము:	టెండరుఫారము విలువ	పని పూర్తిచేయ వలసిన కాలము
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1.	మైలవరం (కృష్ణాజిల్లా) బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గృహనిర్మాణము :	రూ 8,450/—	కె—2 పీస్‌వర్కు	రూ 425/—	రూ. నపై 5—10	మూడుమాసములు
2.	ఇంజనీరింగు సూపర్‌వైజరు వ్యవసాయ విస్తరణాధికార్ల సంయుక్త గృహనిర్మాణము.	12,150/—	కె—2 పీస్ వర్కు	610/—	5—10	మూడుమాసములు
3.	సహకార, పశు సంవర్ధకశాఖల విస్తరణాధికార్ల సంయుక్త గృహనిర్మాణము :	12,150/—	కె—2 పీస్‌వర్కు	610/—	5—10	మూడుమాసములు
4.	సాంఘిక విద్యా విస్తరణాధికారి ముఖ్యసేవికల సంయుక్త గృహనిర్మాణము :	12,150/—	కె—2 పీస్‌వర్కు	610/—	5—10	మూడుమాసములు
5.	పరిశ్రమ, పంచాయితీల విస్తరణాధికార్ల సంయుక్త గృహ నిర్మాణము :	12,150/—	కె—2 పీస్ వర్కు	610/—	5—10	మూడుమాసములు

నోట్ :—(1) ది. 18—12—60 సాయంకాలం గం. 3—30 ని. వరకు టెండర్లు తీసుకొనబడును. ఆదేరోజున సాయంకాలం గం. 4 లకు టెండర్లు తెరువబడును.

(2) ది. 5—12—60 నుండి 14—12—60 తేదీ వరకు పనిచేయు రోజులలో సాయంకాలము గం. 5 వరకూ దరఖాస్తుమీద టెండరు ఫారములు సప్లయి చేయబడును. పై పట్టికలో వివరించిన విధముగా టెండరు ఫారము రుసుము ప్రభుత్వపు ఖజానాలో మైలవరం పంచాయితీ సమితి జనరల్ నిధులకు జమకట్టి సదరు చలాను దరఖాస్తుకు జత పర్చవలెను.

(3) పై పట్టికలో వివరించినట్లు ప్రతిపనియు ఆ యా నిర్ణీత కాలములలో అగ్రిమెంటుబాండు వ్రాసిన తేదీనుండి పూర్తిచేయవలెను.

(4) నిర్ణయింపబడిన ధరావతు మొత్తమునుప్రభుత్వ ఖజానాలో మైలవరం పంచాయితీ సమితి జనరల్ నిధులకు జమకట్టి, సదరు చలానును టెండరుతో జత పర్చవలెను.

(5) యం. డి. యస్. యస్. ప్రకారము పై పనులన్నియు పూర్తి చేయవలెను.

(6) రాబడిపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లు దాఖలుచేయు కంట్రాక్టర్ల వద్దనుండి మాత్రమే టెండర్లు స్వీకరించబడును.

(ఎ. సత్యనారాయణ)
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు., మైలవరం, కృష్ణాజిల్లా.

మెరిసేదంతా బంగారంకాదు
అల్లినవన్నీ బనియనులు కావు
పనామా Panama బనియనులు
ఇతరవాటికంటె శ్రేష్ఠమైనది. ఎక్కువ మన్నిక
Banians
BETTER THAN THE BEST
పనామా హొజైరీన్, తిరుపూర్

భద్రాచల రామాలయ అభివృద్ధి సంఘంవారి విజయవాడ శాఖకు శ్రీ చుండూరు వెంకటరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం

పంచాయతీ అధికారిపై దౌర్జన్యం నేరం

ముద్దాయికి శిక్ష

తెనాలి, డిసెంబరు 2:— తెనాలి అడిషనల్ జిల్లా మున్సిఫు మేజిస్ట్రేటు శ్రీ బుచ్చిరాజుగారు శిక్షాస్మృతి సెక్షను 332 క్రింద దగ్గుపాటి వెంకటేశ్వర్లుకు 4 నెలల కఠిన శిక్ష, రు 200ల జరిమానా, జరిమానా చెల్లించనిచో ఇంకొకనెల కఠినశిక్ష విధించారు.

ఏరుబ్బారు పోలీసువారు బాపట్ల కోర్టులో దాఖలుచేసిన ఈ కేసు, జిల్లా కోర్టు ఆజ్ఞానుసారం తెనాలికి బదిలీ చేయబడింది.

పోలీసు వారి కథనం ప్రకారం ముద్దాయి, తిమ్మరాజుపాలెం పంచాయతీ గ్రామ్ అసిస్టెంటు కె. రామిరెడ్డిని, అతను 14 జూలై 1959న పన్ను చెల్లించమంటే దుర్భాషలాడాడని, రామిరెడ్డి మర్యాదగా ప్రవర్తించమంటే అతనిని పిడుగుద్దులతోనూ, చెప్పులతోనూ కొట్టాడని ఆరోపించబడింది.

పోలీసువారి తరఫున రెండవ గ్రేడు ప్రాసిక్యూటరు శ్రీ మాణిక్యాలరావుగారు, ముద్దాయి తరఫున జెట్టి పాండురంగరావుగారు వాదించారు.

అదేరోజున ముద్దాయి కె. రామిరెడ్డిపై ద 339, 504, 506 సెక్షనుల క్రింద పెట్టిన కేసును మేజిస్ట్రేటుగారు కొట్టివేశారు.

ఈరెండవ కేసులో వెంకటేశ్వర్లు తరఫు జెట్టి పాండురంగారావుగారు, రామిరెడ్డి తరఫు టి.పి. శాస్త్రిగారు వాదించారు.

టాటావారి
5 0 1
బార్ సబ్బు

ఉత్తమ
భారత నిర్మాణం
కొరకు
1966 సం॥ నాటికి
6,48,00,000
మంది బడికిపోవు పిల్లలు ఉంటారు. ఇది సాధ్యంకావాలంటే
మూడవ పంచవర్ష ప్రణాళిక చొప్పున
● 5,00,000 ప్రాథమిక పాఠశాలలు
● 45,000 మధ్యతరగతి పాఠశాలలు
● 18,000 హైస్కూళ్లు


మా గురి —
1966 నాటికి 10,00,000
సీషోర్ ఫౌంటన్ పేనాలు!
లీక్ అవదు ●మొన్నలోహపు మొనగల పాళిలు.
సీషోర్ ఉంచే పని
తయారుచేయువారు: సీషోర్ ట్రేడర్స్
20, కాశిచెట్టి వీధి, మదరాసు-1

నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజి, నాగపూరు.

ఈ కాలేజీలో 2—1—61 నుండి జరుపబడు స్టేషను ఆఫీసర్సు—స్టేషను ఆఫీసర్సు అండ్ ఇన్‌స్ట్రక్టర్సు కోర్సు మరియు 23—1—61 నుండి జరుపబడు జనరల్ ఫైర్ ప్రివెన్షన్ కోర్సుకు ప్రవేశం నిమిత్తం నిర్ణీతఫారములో (కాలేజి నుండి పొందవచ్చును) దరఖాస్తులు కోరబడుచున్నవి.

స్టేషన్ ఆఫీసర్సు—స్టేషన్ ఆఫీసర్సు అండ్ ఇన్‌స్ట్రక్టర్సు కోర్సు

అర్హతలు:— విద్య: అభ్యర్థులు కనీసము మెట్రిక్యులేట్లు అయివుండి, ఇంగ్లీషులో ఇన్‌స్ట్రక్షన్సు అర్థం చేసుకోగలిగి ఉండవలెను.

సాంకేతికము:— అభ్యర్థులు రీజనల్ ఫైర్ (యూనియను సెంటరు/స్టేట్ ఫైరు సర్వీసులలో తృప్తికరంగా జనరల్ ఫైర్ కోర్సు పూర్తిచేసి, సదరు కోర్సులు ప్యాసైన తరువాత ఒక ఇండస్ట్రియల్ సిటీలో సుస్థాపితమైన ఫైర్ సర్వీస్ ఆర్గనైజేషన్‌లో ఒకసంవత్సరం పనిచేసి వుండవలెను. లేదా—నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజీలో సబ్ ఆఫీసర్సుకోర్సు ప్యాసై ఒక ఇండస్ట్రియల్ సిటీలో సుస్థాపితమైన ఒక ఫైర్‌సర్వీస్ ఆర్గనైజేషనులో ఒక సంవత్సరం పనిచేసి ఉండవలెను. లేదా నేషనల్ ఫైర్‌సర్వీస్ కాలేజీలో డిస్టిన్‌క్షన్‌తో లేదా 'ఆనర్సు' తో ప్యాసై వుండవలెను. లేదా మూడు సంవత్సరములకు తక్కువకాకుండా సుస్థాపితమైన ఒక ఫైర్ సర్వీస్ ఆర్గనైజేషనులో పనిచేసి దరఖాస్తు చేసే సమయమునకు కనీసము సబ్ ఆఫీసర్సు లేదా దానికి సమానమైన హోదా కలిగి ఉండవలెను.

వయస్సు:— 1—1—61 తేదీనాటికి 20 నుంచి 45 సంవత్సరముల మధ్య వయస్సు కలిగి ఉండవలెను.

కోర్సు కాలపరిమితి:— కోర్సు కాలపరిమితి 19 వారములు (ముఖ్యమైన పారిశ్రామిక నగరములకు సుమారు 10 రోజులు సందర్శనముతో సహా)

దరఖాస్తులు తీసుకొను కడపటి తేదీ 20-12-60

జనరల్ ఫైర్ ప్రివెన్షన్ కోర్సు

ఈ కోర్సు ఫైర్ ప్రివెన్షన్ వర్కులో అర్హత సంపాదించ దలచిన సీనియర్ స్టేషన్ ఆఫీసర్లకు సూపరింటెండెంట్లకు, ఫైర్ ప్రొటెక్షన్ లేదా ఫైర్ సెక్యూరిటీ సర్వీసులలోను వాటికి సమానమైన హోదాలు కలిగివున్నవారికి ఉద్దేశింపబడింది.

అర్హత:— అభ్యర్థులు ఇంగ్లీషు, ఫిజిక్సు, కెమిస్ట్రీ వంటి సబ్జెక్టులలో 2వ డివిజన్ మార్కులతో మెట్రిక్యులేట్లు అయివుండి, స్టేషన్ ఆఫీసరుగాగాని దానికి సమానమైన హోదాలో గాని 5 సంవత్సరములు రెగ్యులర్ ఫైర్ సర్వీసులలోగాని, లేదా ఫైర్ ప్రొటెక్షన్, ఫైర్ సెక్యూరిటీ సర్వీసెస్‌లోగాని పనిచేసి ఉండవలెను.

వయస్సు:— 1—1—1961 తేదీ నాటికి 23 నుండి 45 సంవత్సరముల మధ్య వయస్సు కలిగి ఉండవలెను.

కోర్సు కాలపరిమితి:— సుమారు 16 వారములు (ఫైర్ ప్రికాషనరీ వర్కులు పరిశీలించే నిమిత్తం ఇండస్ట్రియల్/పోర్టు టౌనుకు 2 వారముల సందర్శనం కలుపుకుని)

దరఖాస్తులు తీసుకొను కడపటి తేదీ 9-1-61

అన్యథా తగినవారిని భావింపబడిన పక్షంలో, అభ్యర్థులకు నిర్ణీతమైన అర్హతల విషయంలో ఇండియా గవర్నమెంటు సడలింపు చేయవచ్చును. స్టేటు గవర్నమెంటు/అడ్మినిస్ట్రేషను/సెంట్రల్ మినిస్ట్రీస్ వారిచే పంపబడు అభ్యర్థులకు ప్రాధాన్యత ఇయ్యబడును. సెలెక్టు అయిన అభ్యర్థులు కాలేజీకి సంబంధించిన హాస్టలులో నివసించవలెను. ప్రయాణ ఖర్చులు, ట్యూషన్ రుసుము, హాస్టల్సులో బోర్డింగు, లాడ్జింగు చార్జీలు, అభ్యర్థులుగాని, వారి యజమానులు గాని భరించవలెను. సదరు చార్జీలను ముందుగా చెల్లించవలెను.

సక్రమంగా పూర్తిచేసిన దరఖాస్తులు కమాండెంట్, నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజి, నాగపూర్‌కు నిర్ణీత తేదీలలోగా చేరులాగున పంపవలెను. డి. ఎ. 624(7)60.

జీవితంలో అన్ని విధాల క్రమశిక్షణ అవసరం

: x :

హైద్రాబాద్ జాతీయ విద్యార్థిసైనికదళ దినోత్సవంలో ముఖ్యమంత్రి అభిభాషణ

హైదరాబాద్, డిసెంబరు 4 —

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడిచ్చట ఉస్మానియా పోలీస్‌స్టేడియం వద్ద జరిగిన జాతీయ విద్యార్థి సైనికదళ దినోత్సవసందర్భంలో ప్రసంగిస్తూ సాయుధదళాలు, తమ క్రమబద్ధ జీవితంవల్ల దేశీయుల సహకార సానుభూతులను చూరగొనవలెనని, జీవిత వివిధమార్గాలలో క్రమశిక్షణ అత్యావశ్యకమని ఉద్బోధించారు.

సైనిక ప్రదర్శనలో మూడువేల ఏనిమిది వందలమంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనికి సికింద్రాబాద్‌ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాల్ నాయకత్వం వహించారు. ప్రవుల్ల వదనాలతో ఉత్సాహ భరితులైవున్న విద్యార్థి సైనికుల వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. విద్యార్థి విద్యార్థినులు కావించిన కవాతు భిన్న నృత్యము చూపరులను ఆకర్షించాయి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉపన్యసిస్తూ దేశ సరిహద్దులను సంరక్షించడంలో మన రక్షణసైన్యాలు శాయశక్తులా కృషిచేస్తున్నవని వాటికి అన్నివిధాలా మనం బలాన్ని చేకూర్చాలనీ, జాతీయ విద్యార్థి సైనికుల సంఖ్య ఇతోధికంగా పెరగాలని ఉద్బోధించారు.

దేశ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వర్తించడానికి విద్యార్థులు ఉత్సాహంతో ముందుకు రావాలనీ, అలాంటి సేవానిరతివల్ల వారిదేశభక్తి, దీక్ష, ఇనుమడించగలవని అయన అన్నారు. క్రమశిక్షణకు లోబడి సైనిక శిక్షణ పొందుతున్నందుకు విద్యార్థులను ముఖ్యమంత్రి అభినందించారు.

జాతీయ విద్యార్థి సైనికుల 12వ దళ కమాండర్ శ్రీ జె. సి. వర్మ ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 44విద్యార్థి సైనికదళాలున్నా నీ వీటిలో 60వేల మంది విద్యార్థులు 2వేలమంది విద్యార్థినులు శిక్షణపొందుతున్నారనీ తెలియచేశారు.

కొత్తగా ఈ ఏడు ఒక రైఫిల్‌దళం ప్రారంభమైందని ఇందులో 1140 మంది తర్ఫీదు పొందుతున్నారని రిపబ్లిక్ దినోత్సవ పోటీలో అన్ని రాష్ట్రాలలోను ఆంధ్రప్రదేశ్‌కు ద్వితీయ స్థానం లభించినదని, ఆయన ఎరుకపరిచారు. ఈ పోటీలలో మిస్ సుమిత్రాలక్ష్మణ్ దళం (ఆంధ్ర మెడికల్‌కాలేజి, యస్. సి. విశాఖపట్టణం) అఖిలభారత దళాల్లో కల్లా ప్రథమ స్థానం పొంద గలిగినదని, జూనియర్ శ్రీ లోపిస్ థన్‌పెస్ట్లీ దళానికి ప్రథమ స్థానం లభించిందని ఆయన చెప్పారు.

ఉత్సాహంతో ఉప ముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ జగదీశ్వరన్, జె. పి. యల్జ్నాన్, విద్యా కార్యదర్శి కూడా హాజరయ్యారు.

హైకోర్టు ఉద్యోగుల నిరశనదినం

విజయవాడ, డిసెంబరు 4:— ఆంధ్రప్రదేశ్ హైకోర్టుఉద్యోగుల కృష్ణా డివిజన్ ఏసోసియేషన్ వారి ఆదేశానుసారంగా హైకోర్టు సిబ్బంది కార్మికులు నిన్న నిరశనదినం జరిపారు. వారు బాడ్జీలను ధరించి తమ అసమ్మతిని తెలియజేశారు.

నర్సాపురం నాటకకళా పరిషత్తు

తృతీయ నాటకకళా పరిషత్తు ప్రదర్శక పోటీలు నర్సాపురంలో 1961 ఫిబ్రవరి ఆ ప్రాంతమున జరుగనున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లోని నాటక సంఘములేకాక, రాష్ట్రేతర నాటక సంఘములు కూడా ఈ పోటీలలో పాల్గొనవచ్చును.

ఇతివృత్తము సాంఘికము కావలెను, 1958 జనవరి తరువాత వ్రాసినట్టిగానీ, ప్రచురించినట్టికానీ, నాటకములు పోటీకి తీసుకొనబడును. పోటీచేయు ప్రతి నాటకసంఘం వారు తాము ప్రదర్శించబోవు నాటకము పేరు, గ్రంథకర్త పేరూ, నటీనటుల పేర్లూ, దరఖాస్తులో తెలుపవలెను.

నాటకమునకు రు 20, ఒక నాటికకు రు. 10 రుసుముతో 20—12—60 తేదీ నాటికి జాయింటు సెక్రటరిగార్కి చేరులాగున పంపవలెను. నిబంధనలు దరఖాస్తు దారులకు పంపబడును.

నర్సాపురం 21—11—60

జి. కృష్ణమూర్తి, బి.ఎ.బి.ఎల్. జాయింటు సెక్రటరి

పటేల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

త్రివేండ్రంలో ప్రారంభం

త్రివేండ్రమ్, డిసెంబరు 4 — జాతీయ, అంతర రాష్ట్ర పటేల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్పోటీలు నిన్న యిక్కడ ప్రారంభమయ్యాయి. కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంథానుపిళ్లై ఈ పోటీలకు ప్రారంభోత్సవం జరిపారు.

మూడు జట్లుమాత్రం నాలుగు ఆటలు ఆడవలసి వచ్చింది. మిగిలిన జట్లన్నీ మూడు ఆటలలోనే వారి జయాపజయాలు తేలిపోయింది ఉత్తర ప్రదేశ్, మద్రాసు, అస్సాం జట్లును ఓడించింది. గత సంవత్సరం ఛాంపియన్సు అయిన బొంబాయిజట్టు మధ్యభారత్‌ను సునాయాసంగా ఓడించింది.రైల్వేజట్టు పూనానుఓడించగలిగింది ఇండియానంబరు 1 బాడ్మింటను ఆటగాడు అయిన నడేకర్, రెండవ వాడయిన టి ఎన్ సేట్‌లు యిరువురూ మధ్యప్రదేశ్, పూనా, ఆటగాళ్ళను ఓడించారు. బెంగాలీ జట్టు ఆంధ్రను ఓడించింది.

ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్

కార్యవర్గం ఎన్నికలు

హైదరాబాద్, డిసెంబరు 4 — ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషను సర్వసభ్య సమావేశం శ్రీ శివకుమార్‌లాల్ అధ్యక్షతను జరిగింది: సమావేశంలో ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ శివకుమార్ లాల్! (అధ్యక్షుడు), ఉపాధ్యక్షులు శ్రీ బి. ఎస్. కల్యాణ్‌రావు,(పోలీసు కమీషనర్), శ్రీ పి. వీరరాఘవులు, శ్రీ హెచ్.కె జెన్రీ, కార్యదర్శి, కోశాధికారి: శ్రీ ఎస్. ఎ. రహీం, సంయుక్త కార్యదర్శులు శ్రీ యాకూబ్‌అలీ ఖాన్, శ్రీ వి. ఎస్. నారాయణరావు, శ్రీ అప్పారావు.

దక్షిణ మండలం పాఠశాలల క్రికెట్ పోటీలు

హైదరాబాదుకు ఇన్నింగ్స్ విజయం లభించే అవకాశం

బెంగుళూరు, డిసెంబరు 4 - దక్షిణమండలం పాఠశాలల క్రికెట్‌పోటీలలో హైదరాబాదుజట్టు ఇన్నింగ్సు విజయాన్నిసాధించే అవకాశంఉంది. హైదరాబాదుజట్టు 403 పరుగులుచేసి నిన్న అవుటు అయింది. ఆ తరువాత మైసూరుజట్టు బ్యాటింగు ప్రారంభించి 123 పరుగులకే పూర్తిగా అవుట్ అయింది. రెండవ హైదరాబాదు బ్యాటింగు ప్రారంభించి 1.8 పరుగులుచేసింది.

పిల్లలకు ప్రీతి...
క్యాడ్‌బరీ'స్
డ్రింకింగ్ చాక్‌లెట్
...దయంగాని, సాయంకాలంగాని, రోజూ
రుచికరమైన క్యాడ్‌బరీ'స్ 'డ్రింకింగ్ చాక్‌లెట్" త్రాగండి
తయారు చేయుట సులభం, త్వరితం
గ్రహించ వచ్చును.
క్యాడ్‌బరీస్ అంటే శ్రేష్ఠమైనది



దీనిని తయారుచేయు విధం;
3 టీ చెంచాల నిండుగా చాక్‌లెట్ పిండిని
ఒక కప్పు వేడి పాలలో (లేక
పాలు నీళ్లు కలిపినదానిలో)
వేసి కలపండి
క్యాడ్‌బరీస్ డ్రింకింగ్ చాక్‌లెట్
పుడ్డింగులకు మరియు కేకులకు కూడా

తేయాకు ఎగుమతి అవుతుంది
...విదేశీ ద్రవ్యము లభిస్తుంది
దానికి టాటా-మెర్సిడీస్-బెంజ్ ట్రక్కులు సహాయపడతాయి.

అదృష్టమునకు చిహ్నమైన తార

భారతదేశమునకు తేయాకు ఎగుమతుల ద్వారా సాలీనా రు. 125 కోట్లకు పైగా విదేశీ ద్రవ్యము లభిస్తోంది. దీనిని సాధ్యము చేయుటకు యీ ముఖ్యమైన సరకును రేవులకు చేర్చుటకు అస్సాము మరియు నీలగిరి ప్రాంతముల విచిత్రమైన పచ్చని పీటవాలు ప్రదేశములలోగల పొడవైన రోడ్లమీద ఏ యితర ట్రక్కులకంటె ఎక్కువగా టాటా-మెర్సిడీస్-బెంజ్ ట్రక్కులనే చూస్తారు.

ప్రపంచములో పండే తేయాకులో సగమును ప్రపంచములో సగము కుటుంబములకు సరఫరాచేయటము విధివిరామము లేని పని. అందువలననే తేయాకు ఎగుమతిదారులు టాటా-మెర్సిడీస్-బెంజ్ ట్రక్కులను ఎంచుకొంటారు.

టాటా-మెర్సిడీస్-బెంజ్
టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీ లిమిటెడ్
అమ్మకము విభాగము: 148 మహాత్మా గాంధి రోడ్డు, బొంబాయి-1
T-478 TEL

Printed and Published by S V SWAMY B A., at the Andhra Prabha Press, Gandhinagar, Vijayawada-2. Editor. NEELAMRAJU VENKATA SESHAIAH.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR

ఉపయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

808390

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులను ఏజంట్లను ద్వారా రు. పై.		పోస్టు ద్వారా రు. పై.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

రోదసిలో 'మృతప్రాయ' స్థితి

న్యూయార్కు, డిసెంబర్ 5:— భూగోళాన్ని ఆవరించివున్న రేడియో ధార్మికశక్తిపూరితమైన రోదసీ ప్రాంతం లోనికి రాకెట్లలో పంపబడిన కొన్నిరకాల 'జీవులు' భూమికి తిరిగి వచ్చేటికి మృతప్రాయమై వున్నవని, అయితే అవి తగు దోహదాలు చేయడంతోనే తిరిగి చైతన్యవంతమౌతున్నవని, దీనినిబట్టి రోదసిలో మనకు ఇంకా తెలియని వినాశ ప్రభావాలు ఏవో వున్నవని అర్థంచేసుకోవలసివున్నదని ఫ్లారిడా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ డిబన్స్ వివరించినట్లు "న్యూయార్కు టైమ్స్" పత్రిక నిన్న ప్రకటించింది.

సంపుటి: 25 సంచిక: 336 ★ విజయవాడ 6-12-1960 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

నదీజలాల సమస్యపై ప్రభుత్వ తీర్మానానికి అసెంబ్లీ ఆమోదముద్ర

ప్రభుత్వ ప్రస్తుత వైఖరిలో అణుమాత్రంకూడా మార్పు ఉండబోదని మంత్రి శ్రీ అల్లూరి ఉద్ఘాటన

అవసరమనుకొన్నప్పుడు అన్నిపక్షాల నాయకులతో సంప్రదించగలనని హామీ

హైదరాబాద్ డిసెంబర్ 5 — కృష్ణా గోదావరి నదీజలాలను తిరిగి కొత్తగా కేటాయించడానికి ఇరుగుపొరుగు రాష్ట్రాలు చేస్తున్న ప్రయత్నాలపట్ల తీవ్రతంగో శనను వ్యక్తంచేస్తూ, 1951 ఒప్పందం మార్పురావని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరిని పూర్తిగా సమర్థిస్తున్న ఒక అధికార తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

1951 ఒప్పందాన్ని మార్పురాదని రాష్ట్ర ప్రభుత్వం తాను తీసికొన్న దృఢనిశ్చయం నుంచి ఒక్క అంగుళంకూడ వెనుకకు తగ్గరాదని తీర్మానంపై జరిగిన మూడురోజుల చర్చలో వివిధ పక్షాల సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణరాజు చర్చకు సమాధానమిస్తూ, నదీజలాల సమస్యపై ప్రభుత్వం ప్రస్తుత వైఖరినుంచి అణుమాత్రం కూడ చలించదని ఉద్ఘాటించారు.

ఈ సమస్యపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సలహా లియ్యటానికి శాసనసభా సలహా సంఘం ఒకదానిని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష నాయకుడు చేసిన సూచన విషయం ప్రస్తావించి ఈ సమస్యపై ప్రభుత్వ దృక్పథం ఎల్లరికీ తెలిసినదే కనుక అలాంటి సంఘంతో అవసరం లేదని, ఏదైనా సమస్య వచ్చినప్పుడల్లా తాను ప్రతిపక్షనాయకుణ్ణి, స్వతంత్రపార్టీ పక్షం నాయకుణ్ణి, సీనియర్ సభ్యులైన శ్రీ వావిలాల, శ్రీ కృష్ణావతారం, డాక్టర్ చెన్నారెడ్డి వంటివారితో సంప్రదింపులు జరపగలనని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు హామీ ఇచ్చారు.

నదీజలాల పంపిణీ సమస్యను మధ్యవర్తిత్వ పరిష్కారానికో, ట్రిబ్యునల్‌కో పంపాలన్న సూచనను మంత్రి నేడు తిరిగి తిరస్కరించారు. అలాంటిదానికి అవసరమే లేదనికూడా ఆయన అన్నారు. అంతేకాక మధ్యవర్తిత్వం జరపటానికి అసలు దానిలో వివాదమే లేదని ఆయన వక్కాణించారు.

ఢిల్లీలో జరిగిన అంతర్—రాష్ట్ర సమావేశంలో రాష్ట్రప్రభుత్వం మొండి వైఖరి నవలంబించినదనీ, సమస్య సుహృదంగా పరిష్కారం కావటానికి చేసిన అనేక సూచనలను తిరస్కరించినదని కొన్ని వర్గాలలో వినవడుతున్న పదంతులను ఆయన ఖండించారు. ఆ సమావేశంలో వచ్చిన సూచనల నన్నింటిని మంత్రి ఆసక్తో దేక్షతో తిరస్కరించారని కూడ కొన్నిచోట్ల వినవస్తున్నదనీ, ఇవి నిజం కాదనీ, ఒకరాష్ట్ర ప్రజలకు న్యాయంగా గల హక్కులరక్షణకు గట్టిగా నిలబడటం ఆవేశం కాజాలదని శ్రీ అల్లూరి ఉద్ఘాటించారు.

ఏమాత్రం ఆవేశంలేని దృక్పథం ఒకొక్కసారి ప్రజలన్యాయబద్ధమైన హక్కును కూడ నిలబెట్టలేకపోవచ్చునని కూడ ఆయన అన్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణం దృష్ట్యా నదీజలాల పంపకంలో కొద్దిపాటి సర్దుబాట్లకు తాము సిద్ధమే అని పబ్లిక్‌వర్క్సు మంత్రి తిరిగి నేడు చెప్పారు.

అఖిల భారత దృష్టితో ఈ సమస్యను పరిశీలించాలని శ్రీ అల్లూరి అన్నారు. ఆహార ధాన్యాల దిగుమతికి కోట్లాది రూపాయలు విదేశీ మారకాన్ని వెచ్చిస్తున్న ఈ అదునులో, అదనపు ఆహార ధాన్యాల ఉత్పత్తిద్వారా దేశానికి కలిగే ప్రయోజనాన్ని దృష్టిలో నిడుకోవా లన్నారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారు సూచనను గుర్తుకు తెస్తూ, ఈ సమస్య "చిన్నది, లేదా అల్పమైనది" అని చెప్పడం పొరపా టన్నారు. మూడుకోట్ల ఆంధ్రప్రజల జీవితంతో ఈ సమస్య అంకెవడి ఉన్నదనీ, వారి న్యాయమైన హక్కులు త్రోసిరాజనడానికి పూనుకొంటూ ఉంటే వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉండలేరని చెప్పారు. ఆంధ్రప్రజలకే కాకుండా, యావద్భారత ప్రజలకు దీనివల్ల నష్టం వాటిల్ల గలదనీ, తద్వారా భారత సమైక్యతకే దెబ్బ తగలగలదనీ అన్నారు.

ఈ సమస్యను పార్టీ, లేదా ఆంధ్రప్రదేశ్

(మిగతా 2 వ పేజీలో)

సమితి సేనల దిగ్బంధం

మొబుటూ ఎత్తుగడ

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబర్ 5:— మిత్రరాజ్యసమితి సైనిక దళాలకు సంబంధించిన కిరక మిలిటరీ సామగ్రిని చేర్చి రవాణా చెయ్యడానికి వీల్లేదని బెల్జియన్ల యాజమాన్యం క్రింద నడుపబడుతున్న లియోపాల్డ్‌విల్లీలోని ఒటార్కో రైల్వే కంపెనీ వారికి కర్నల్ మొబుటూ నేడు ఉత్తర్వులు జారీచేసినట్లు అధికార వర్గాలవారు అన్నారు.

మందులు, ఆహార వస్తువులు తప్పించి సైనిక సిబ్బందితో సహా, మిలిటరీ సామగ్రి, తదితర కీలక వస్తువులన్నిటికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని వారు అన్నారు.

అవసర పరిస్థితుల్లో మిత్రరాజ్యసమితి తన సేనలను కంగోలో ఒక చోటనుంచి మరొకచోటికి తరలించడానికి వీలులేకుండా చెయ్యడమే ఈ ఉత్తర్వుల ఉద్దేశ్యం అని కూడా వారు అన్నారు.

తాజా వార్తలు
[3 వ పేజీలో]

విశాఖపట్నంలో ఎరువుల ఫ్యాక్టరీ

కేంద్రం ప్రతిపాదనలు కోరిందని శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్ డిసెంబర్ 5 — తృతీయ ప్రణాళికా కాలంలో ప్రయివేటు రంగంలో ఎరువుల ఫ్యాక్టరీ ఒకటి విశాఖపట్నంలో నిర్మించడానికి పారిశ్రామిక వేత్తల ప్రతిపాదనలను పంపవలసినదిగా కేంద్రప్రభుత్వం కోరిందని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు శాసనసభలో తెలియజేశారు.

ఇంతవరకు ఏడు ప్రతిపాదనలు అందాయన్నారు అమెరికాపరం ఒకటి—బిర్లాస్ ఇంకొకటి—శ్రీ హరిశ్చంద్రప్రసాద్, శేషశాయి (బదర్స్), లాలా శ్రీరామ్, వీరి ఉమ్మడి ప్రతిపాదన ఒకొకటి అన్నారు.

కొత్తగూడెంలో రాష్ట్రం తలపెట్టిన ఎరువుల ఫ్యాక్టరీ ... దానికికూడా ఈమూడు పార్టీల అభిప్రాయాన్ని వెలిబుచ్చాయనిఆ సంబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

ప్రయివేటు పార్టీలు ఎవ్వరూ రానిచో రాష్ట్రప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని నడుపుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

1957 నుండి 1960 వరకు ఆంధ్రప్రదేశ్‌లో 14 పడవప్రమాదాలు సంభవించాయనీ, నాలుగు వందల ఏడుగురు ఈ ప్రమాదాలలో మరణించారనీ నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య శాసనసభలో ప్రకటించారు.

భద్రాచలం పడవ ప్రమాదం 1957లో జరిగిన పిమ్మట 1960లో తంగెడ ప్రమాదం జరిగిన పిమ్మట రాష్ట్రప్రభుత్వం కమిటీని నియమించిందనీ, ఈ రెండు కమిటీలు చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిందనీ, వాటిని ఇప్పుడు అమలు పరుస్తున్నారనీ ముఖ్యమంత్రి వివరించారు.

తూటిసింట మెయిల్‌బోటు ప్రమాదం ప్రభుత్వోద్యోగుల నిర్లక్ష్యంవల్ల జరగలేదని, ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ ప్రమాదం ఎలా సంభవించిందీ ప్రభుత్వం విచారణ జరిపించిందనీ, ఆ ప్రాంతంలో కొండల వల్ల సుడిగుండం ఏర్పడిందనీ ముఖ్యమంత్రి తెలియజేశారు. ఇది సహజంగా జరిగిన ప్రమాదమే నన్నారు. ఆ ప్రాంతంలో కొండలను కొట్టించి వేయడానికి ఒకపథకాన్ని తయారు చేశారనీ, దీనికి రు. 20 లక్షలు ఖర్చవుతాయని అంచనా వేశారనీ, పబ్లిక్‌వర్క్సుశాఖ దీనిని పరిశీలిస్తున్నదనీ ముఖ్యమంత్రి వివరించారు.

మించి జనాన్ని ఎక్కించుకోవడంతో ప్రమాదం జరిగిందనే ఒకసూచనను శ్రీ సంజీవయ్య త్రోసిపుచ్చారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, సుడి గుండాలను లేకుండాచేయడానికై తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వం సూపరింటెండింగు ఇంజనీరును కోరిందనీ, నదిలో వున్న కొన్ని కొండ గుట్టలను తొలగింపితే సుడిగుండాలు లేకుండా చేయవచ్చునని సూపరింటెండింగు ఇంజనీరు చెప్పారనీ, శ్రీ సంజీవయ్య తెలియజేశారు. ఇందుకు సంబంధించి సుమారు 8 లక్షల రూపాయలు ఖర్చు

(మిగతా 3 వ పేజీలో)

బాబూజీ



"ఇవ్వాళ ఒక్కరోజు క్రికెట్ టెస్ట్ మాచ్ సంగతి మరిచిపోయి శ్రద్ధగా ఫైల్సు చూడండి!"

చిట్టచివరకు పట్టాభిషిక్తుడు!

'బెరుబారి విషయంలో సుప్రీంకోర్టు సలహాను పూర్తిగా పాటించాము'

ఇండో–పాక్ సరిహద్దు ఒడంబడికను అమలు జరపాలని లోకసభకు నెహ్రూ విజ్ఞప్తి

ఢిల్లీ, డిసెంబర్ 5— బెరుబారి విషయంలో కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన సలహాను అక్షరాలా పాటించి వ్యవహరించినదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోకసభలో వివరించారు.

పాకిస్తాన్‌తో చేసికొన్న ఒడంబడికను రెండు బిల్లుల ద్వారా అమలుచేసే పద్ధతి ఆక్షేపణ కరమని పశ్చిమ బెంగాల్ శాసనసభ ప్రకటించిన అభిప్రాయం గురించి చెపుతూ తనకు చెందిన ఒక ప్రాంతాన్ని మరొకరికి ఇచ్చివేయటంలో తన అభిప్రాయం వెల్లడించటానికి పశ్చిమ బెంగాల్‌కు అవకాశం లేకపోయినదని ఆ శాసనసభ అన్నదనీ, అయితే రాజ్యాంగంలోని అంశాలరీత్యానే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతున్నదనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

దేశంలోని ఏదైనా ప్రాంతాన్ని మరొకరికియ్యటంలో రాష్ట్ర శాసనసభలు తమ అభిప్రాయాన్ని ప్రకటించటానికి భారత రాజ్యాంగం అవకాశ మియ్యటం లేదని పేర్కొని సుప్రీంకోర్టు ఇలా చెప్పినదని శ్రీ నెహ్రూ వివరించారు: "ప్రతిసభలోను మొత్తం సభ్యులలో మెజారిటీ సభ్యులు హాజరై వోటుచేసినవారిలో మూడింట రెండు వంతుల సభ్యులు బిల్లును ఆమోదించటం అవసరం."

దీనికి సంబంధించిన పూర్తి వివరాలు పశ్చిమ బెంగాల్ శాసనసభ తెలిసికొనటానికి వీలుగా రాజ్యాంగం 8 వ సవరణ బిల్లు ప్రతులు అవసరమైనంతవరకు ఆరాష్ట్ర ప్రభుత్వానికి పంపబడినవని, అయితే ఆ ప్రతులు శాసన సభ్యులకు సర్క్యులేట్ చేశారో లేదో తెలియదని శ్రీ నెహ్రూ చెప్పారు. స్వాధీన ప్రాంతాల లీనీకరణ బిల్లు, సుప్రీంకోర్టు అభిప్రాయానుసారంగానే తయారు చేయబడినదని, అది చెల్లబోదని గానీ, రాజ్యాంగ విరుద్ధమని గానీ భావించరాదని కూడ ఆయన వక్కాణించారు.

ఒకేబిల్లు ఉండాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం చేస్తున్న వాదనను ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా చెప్పారు: "నా కిచ్చిన సలహా ప్రకారమైతే ఇలా చేయటానికి వీలులేదు. అలా చేయాలని మనం ప్రయత్నిస్తే అది ఈవిషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన సలహాకు అనుగుణంగా ఉండదు. ఈవిషయమై ఇండియా అటార్నీ జనరల్‌ను కూడ సంప్రదించటం జరిగింది. ఆయనకూడ విడివిడిగా రెండు బిల్లులు అవసరమే అని చెప్పారు."

ఇండియా పాకిస్తాన్‌ల ప్రధానులు చేసికొన్న ఒప్పందాన్ని గౌరవించవలసిందే అనీ, ఏదో కారణంతో ఆ ఒడంబడికకు మనం ఈనాడు కట్టుబడి ఉండలేమని ఈదశలో మనం ఎలా చెప్పగలమో తనకు అర్థం కావటంలేదని కూడ శ్రీ నెహ్రూ అన్నారు.

ఆ ఒప్పందాన్ని ఏర్పాటుకై సబ్బు ఏకైక మార్గం తిరిగి కొత్త ఒడంబడికచేసికొనటమే అని, అయితే అది సాధ్యమో కాదో తాను చెప్పజాలనని ప్రధాని అన్నారు.

పాకిస్తాన్‌తో సంప్రదింపులు జరిగినంతకాలం ఆదినుంచి అంతంవరకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వోద్యోగులు అన్నీ తెలిసికొంటూనే ఉన్నారనీ, దీనికి వారి ఆమోదం లేకపోయినా సమ్మతి లభించినదని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు.

బెరుబారి యూనియన్ విభజన ప్రత్యేక సమస్యగా పరిశీలించలేదనీ, మొత్తం పరిష్కారంలో ఒక భాగంగానే దానినికూడ పరిగణించామని ఆయన చెప్పారు. మొత్తంమీద ఈ ఒడంబడిక పశ్చిమ బెంగాల్‌కు, భారతదేశానికి ప్రయోజనకరమని పరిగణింపబడినదని కూడ శ్రీ నెహ్రూ అన్నారు.

స్వాధీన ప్రాంతాల లీనీకరణ బిల్లును ప్రవేశ పెట్టటానికి ముందు రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెట్టటానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి పంపటాన్ని ఆక్షేపిస్తూ... పెంచే వీలులేదనీ, ప్రత్యక్షంగా, పరోక్షంగా కాక అది ఇంతవరకు అనుసరిస్తున్న పద్ధతికూడా సమర్థనీయమే అని శ్రీ నెహ్రూ వివరించారు.

బెరుబారి యూనియన్‌లో సగభాగాన్ని పాకిస్తాన్‌కు ఇచ్చివేయటంతో సహా ఇండియా పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికను అమలుపరచవలసిందిగా శ్రీ నెహ్రూ లోకసభకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేసే వాగ్దానాలు, చేసికొనే ఒడంబడికలకు ఒకవిధమైన పవిత్రత ఉంటుందని కూడ ఆయన చెప్పారు.

భారతదేశం ఇచ్చిన మాట నిలుపుకొనజాలదని ఎవరూ అనటానికి అవకాశ ముండరాదని ఆయన స్పష్టం చేశారు.

ఆఫ్రికా రాజ్యాల అధిష్ఠాన మండలి

స్థాపించే ప్రతిపాదనపై ఘనా, ఇథియోపియాల అంగీకారం

అక్రా, డిసెంబరు 5:— ఆఫ్రికారాజ్యాల అధిష్ఠాన మండలిని ఏర్పాటుచేయాలని ఘనా ప్రెసిడెంట్ శ్రీ నుక్రుమా చేసిన సూచనను అత్యావసరంగా సమాలోచింపడానికి ఇథియోపియా చక్రవర్తి శ్రీ హైలేసిలాసీ అంగీకరించారు.

ఇథియోపియా చక్రవర్తి, ఘనా ప్రెసిడెంటు జరిపిన చర్చల తదనంతరం వారు పై విషయాన్ని ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ఇథియోపియా చక్రవర్తి ఆయిదురోజులు ఘనాలో ప్రభుత్వ అతిథిగా ఉండి, నేడు లైబీరియాకు ప్రయాణమై వెళ్ళారు.

స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాలన్నీ కలిసి కేంద్ర బ్యాంకుగల ఒక ఆఫ్రికా ఆర్థిక మండలాన్ని ఏర్పాటు చేసుకోవలెననే విషయంపై కూడా శ్రీ నుక్రుమా, ఇథియోపియా చక్రవర్తి ఒక అంగీకారానికి వచ్చారు.

ఇరువురు ప్రభుత్వాధినేతలు, ప్రపంచ సమస్యలను, ముఖ్యంగా ఆఫ్రికా సమస్యలను చర్చించారు.

వారు యింకా ఈ క్రింది విషయాలపై ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

ఆఫ్రికా సమైక్యతకు దోహదం చేయగల ఆఫ్రికా రాజ్యాల సమాఖ్యను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని గుర్తించి, అందు కొరకు తీవ్రకృషి చేయుడానికి ప్రభుత్వాధినేత లిరువురు అంగీకరించారు. కాంగోలో పరిణామాల దృష్ట్యా స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి యితోధిక కృషి చేయా లనికూడా వారు నిర్ణయించారు.

స్వదేశానికి ఇండియా ఉద్యోగుల ప్రయాణం వాయిదా

రంగూన్, డిసెంబర్ 5— ఇక్కడ సరిహద్దు వివాదంపై చర్చలలో పాల్గొంటున్న ఇండియా ఉద్యోగులు డిసెంబర్ 7 న నిర్ణయించుకున్న స్వదేశానికి ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తున్నది. సరిహద్దు వివాదంపై చైనా ఉద్యోగులతో చర్చలు జరుపడానికై వారు నవంబర్ 4 న ఇక్కడికి వచ్చారు.

బస్తీ ప్రాంతాలలో చౌకడిపోలు

329 వరకు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, డిసెంబరు 5 — విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, చీరాల, నెల్లూరు పట్టణాలలోను, ఇతర బస్తీ ప్రాంతాల్లో 329 చౌకడిపోలను స్థాపించడానికి రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. మొత్తం రాష్ట్రంలో 2000 చౌకడిపోలను స్థాపించడానికి ప్రభుత్వం మంజూరు చేసింది.

జిల్లాలలోని కొనుగోలుదార్లకు ప్రతి చౌకడిపోలను, ఇవ్వబడే దినసరి రేషను 2 శేర్ల బియ్యం, జంటనగరాలలో మాత్రం ఒకరూపాయి విలువగల బియ్యం ఇవ్వబడగలవు. బస్తీ ప్రాంతాలలో కుటుంబానికి 2 శేర్ల చొప్పున బియ్యాన్ని ఇవ్వడం కుటుంబ అవసరాలకు సరిపోదని భావిస్తూ ఆయా బస్తీ ప్రాంతాలలోని పరిస్థితులను ప్రభుత్వంవద్ద గల బియ్యపు నిల్వలను దృష్టిలో ఉంచుకుని కుటుంబానికి ఎంత బియ్యాన్ని ఇవ్వడం సముచితంగా ఉండగలదో నిర్ణయించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూబోర్డుకు ఇచ్చింది.

లోకసభ:

డిటెన్షన్ చట్టం పొడిగింపుకు ఆమోదం

సోషలిస్టు కమ్యూనిస్టు సభ్యుల 'వాకౌట్'

(మన విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబరు 5:— ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం (పొడిగింపు) బిల్లును లోకసభ నేడు ఆమోదించింది. దీనికి నిరసనగా సోషలిస్టు, కమ్యూనిస్టు సభ్యులు సభనుండి 'వాకౌట్' చేశారు.

బిల్లుకు అనుకూలంగా 165 వోట్లు, ప్రతికూలంగా 33 వోట్లు వచ్చాయి.

సోషలిస్టు సభ్యుడు శ్రీ జగదీష్ అవస్తీ సభనుంచి వెళ్ళిపోతూ ప్రజాస్వామ్యం ఖూనీ చెయ్యబడిందని కేకలు వేశారు.

బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ దేశ భద్రతను, ప్రజల పౌరసత్వ హక్కులను పరిరక్షించడానికి చట్టాన్ని పొడిగించడం చాలా అవసరమని హోమ్ మంత్రి పండిట్ పంత్ ఎలుగెత్తి ఉద్ఘాటించారు.

"బిల్లును విమర్శించిన ప్రతిపక్షాలవారు పరిస్థితిని సరియైన దృక్కోణం నుంచి చూసి, దేశంలో గడిచిన పదేళ్లలో జరిగిన సంఘటనలను గుర్తుకు తెచ్చుకొని ఉంటే అవిధంగా చేసి ఉండేవారుకాదు. చట్టాన్ని ఆచరించడంలో మంచి కట్టుదిట్టాలు గైకొనబడ్డాయి. ముందు వెనుకలు ఆలోచించకుండా తొందరపడి దాన్ని ప్రయోగించడం జరగడంలేదు. చట్టం అమలులోకి వచ్చిన తొలి సంవత్సరంలో డిటైన్ చెయ్యబడిన వారి సంఖ్యను (106 వేలు) ఈ యేడాది సెప్టెంబర్ నెలాఖరు నాటికి జైళ్ళలో డిటెన్యూలుగా ఉన్నవారిసంఖ్యను (10మాత్రమే) పోల్చిచూస్తే ఆవిషయం స్పష్టం కాగలదు" అని అన్నారు పండిట్‌పంత్.

నేటి చర్చలో హోమ్‌మంత్రి పండిట్ పంత్ ఎంత అద్భుతమైన వాక్పటిమ ప్రదర్శించారంటే బిల్లును విమర్శించిన ఏసభ్యుడు కూడా ఆయన ధాటికి తట్టుకొని చివరివరకు నిలబడలేకపోయాడు వాగ్యుద్ధంలో తన ప్రతిపక్షులందర్నీ పండిట్ పంత్ నేడు పూర్తిగా చిత్తుచేసేశారు.

మొదట ఆచార్య కృపలానీ గావించిన విమర్శను ఎత్తుకుంటూ శ్రీ పండిట్ పంత్ ఇలా అన్నారు:

"సర్వోదయ సిద్ధాంతాల ప్రకారం చూస్తే క్రిమినల్ చట్టాలన్నవి అన్నీ అవాంఛనీయమైనవే. నైతిక ప్రబోధం ద్వారా సమాజంలోని చెడునంతనీ తుడిచి పెట్టగలిగితే సంతోషించనివారు ఎవరూ ఉండరు. కాకపోతే ఒక్కటే ఒక్క దురదృష్టం అది ఆచరణలో సాధ్యం కాదు."

శ్రీ అశోక్ మెహతాకు సమాధానంగా శ్రీ పండిట్ పంత్ ఇలా అన్నారు:

"ప్రతివ్యక్తి యొక్క పౌరస్వత్వ హక్కు కాపాడటం మన విధిఅని శ్రీ అశోక్‌మెహతా అన్నారు. ఆయన అభిప్రాయంతో తప్పనిసరిగా ఏకీభవిస్తున్నాను. అయితే, శ్రీ మెహతా ఈ సందర్భంలో ఒక ముఖ్యవిషయాన్ని గుర్తించాలని నామనవి. కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంథానుపిళ్లే ఆయన పార్టీకి చెందినవాడే. మరి ఆయనేమో డిటెన్షన్ చట్టాన్ని పొడిగించాలని కోరుతునాడు. ఒకేపార్టీకి చెందిన ఇద్దరు నాయకులలో ఈవ్యత్యాసం నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. శ్రీ మెహతాకూడా పట్టంథానుపిళ్లే మాదిరి ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉంటే బాగుండిపోయేదని అనుకుంటున్నాను."

ప్రభుత్వాన్ని కూలద్రోయడం ఇతరుల హక్కులని అంటూ శ్రీ మెహతా లేవనెత్తిన వాదాన్ని ప్రస్తావించి ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి, దేశాన్ని కూలద్రోయడానికీ తేడా ఏమిటో తనకు బోధపడడం లేదని పండిట్ పంత్ ఆశ్చర్యం వెల్లడించారు.

సోషలిస్టు సభ్యులు శ్రీ బ్రజ్‌రాజ్‌సింగు ప్రభునారాయణసింగు, ప్రభుత్వలుతమకీ చెడ్డవిగా తోచిన చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు లేవనెత్తటంలో తప్పులేదని అన్నమాటలకు తీవ్రంగా సమాధానంగా చెబుతూ పండిట్ పంత్ యిలా అన్నారు. "ఇక్కడ శాసనాలుచేసే బైటకు వెళ్లి వాటిని విధ్వంసం చేస్తే ఏమిటి కావాలి? ప్రజాస్వామ్యం అన్నది అట్టే పరిస్థితుల్లో ఎన్నటికీ పనిచేయజాలదు చట్టోల్లంఘనం శ్రుతిమించి రాగాన పడితే చివరికి అది హింసకు దారి తీస్తుంది"

పత్రికల పుటలు ధరల షెడ్యూల్

సుప్రీంకోర్టుచే తాత్కాలికంగా నిలుపుదల

ఢిల్లీ, డిసెంబర్ 5:— 1956 సంవత్సరపు వార్తాపత్రికల(పుటలు ధరలు) చట్టం, 1960 సంవత్సరపు దైనిక వార్తాపత్రికల (పుటలు — ధరలు) చట్టం అమలును తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ సుప్రీం కోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచి నేడు ఇంటరిమ్ స్టే యిచ్చింది.

సకల్ పేపర్స్ (ప్రైవేట్ లిమిటెడ్ వారు పెట్టిన దరఖాస్తు తేలేవరకు యీ స్టే ఉత్తరువు 4 వారాలు వుంటుంది.

ప్రభుత్వ చట్టం డిసెంబర్ 12 వ తేదీని అమలులోకి రావలసి వున్నది.

రాజమండ్రి టౌనులో

సెల్లింగ్ ఏజంటు కావలెను

మా ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, ఆంధ్రప్రభ వారపత్రిక, స్క్రీన్ తదితర పబ్లికేషన్లు తన స్వంత బాధ్యతమీద రాజమండ్రి టౌనులో అమ్మటానికి సెల్లింగ్ ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
విజయవాడ.

పాన్ తేక కిళ్లీలకు
రూచి RUCH
విలువగల సుగంధ ద్రవ్య సముదాయము. ప్రతి కిళ్లీ షాపులో దొరకును.
వానా కాస్మొటిక్సు, విజయవాడ—2.

సంగ్రహ ప్రకటనలు

టెండర్లు

పెంటపాడు ఎస్. టి. వి. ఎస్. హెచ్. హెచ్. స్కూలుకు, ముందు వరాండాలో 2 బ్లాకులలో 4 గదులు 18'×25' సైజులలో కట్టుటకు టెండర్లు 15—12—60 వరకు కోరబడుచున్నవి. అంచనాలు కాబడిన ఖరీదు రు. 34,500— స్పెసిఫికేషనులు, యితర వివరములు, పెంటపాడు (ప. గో. జిల్లా) ఎస్. టి. వి. ఎస్. హెచ్. హెచ్. స్కూలు అధికారులవద్ద నుండి పొందవచ్చును.

ప్రకటన

గుంటూరు జిల్లా పరిషత్

రావోపు కోటప్పకొండ మహాశివరాత్రి ఉత్సవ సంవత్సరములో తే. 12—2—61 నుండి 14—2—61 వరకు నర్సరావుపేట — ముసునూరు స్టేషనులనుండి కురిచేడు—గుంటూరు రైలుస్టేషనులకు బీసీపై స్టేషనులకు వెడలు ప్రయాణీకులపై ఈ దిగువ సుదహరించిన రేట్ల ప్రకారము గుంటూరుజిల్లా పరిషత్‌వారు యాత్రికుల పన్ను విధించుచున్నారని యిందు మూలముగా ప్రకటించబడినది.

మొదటి తరగతి టిక్కెట్టుపై పన్ను 0—50
రెండవ తరగతి టిక్కెట్టుపై పన్ను 0—25
మూడవ తరగతి టిక్కెట్టుపై పన్ను 0—12

(సం.) యస్. సుబ్బారాయుడు,
కార్యదర్శి, జిల్లాపరిషత్, గుంటూరు.

నోటీసు

శ్రీ శ్రీ శ్రీ విజయనగరం మహారాజావారి విశాఖపట్నంజిల్లా కొత్తవలస గ్రామంలో (కొత్తవలస ఆర్. ఎస్.) యున్నటువంటి ఒక్కొంటి తే. 15—12—1960 ది మధ్యాహ్నం 3 గంటలనుండి సదరు బంగళాలో శ్రీ దివాంజీ సాహేబువారిపల్ల బహిరంగంగా యాలం వేయబడును. గాన కావలసినవారు వచ్చి పాడుకొన కోరను.

1. బంగళా కాంపౌండుతో సహా.
2. పాత పోలీసులైను గదులు.

విజయనగరం, 19—11—1960.
(సం) జి. యస్. ఎస్. రామమూర్తి,
విజయనగరం, రాజాసాహేబువారి దివాను.

షరా:— (1) యాలంపాట పాడదలచిన ప్రతివారు యాలంపాటకు ముందుగా రూ.500లు ధరావతు చెల్లించి పాడవలెను.
2. యాలంపాట పూర్తిఅయినతక్షణం పాట మొత్తములో పావు వంతు సొమ్ము ఆఖరుపాటదారు తాము చెల్లించిన ధరావతు పయికంతో కలిపి తక్షణమే చెల్లించవలెను.
(3) సదరు యాలంపాట శ్రీ మహారాజావారి మంజూరు పుత్తరవులకు లోబడియుండును.
(4) సదరు యాలంపాట ఖాయపడినట్లు శ్రీ రాజావారి ఆర్డర్లు జారీచేయబడిన మూడు దినములలో సదరుమొత్తంలో శేషించిన మున్పావువంతు సొమ్ము చెల్లించవలెను.
(5) సదరు ఆస్తికి క్రియవీటికి స్టాంపు ఇత్యాదీ ఖర్చులు ఆఖరు పాటదారే భరించవలెను. శ్రీ రాజావారికి సంబంధం లేదు.
(6) మరియు యాలం కాలమందు తెలియపరచే యితర షరతులకు లోబడి యాలం జరుపబడును.

నోటిఫికేషన్

అమ్మకముసకుదొరకు దిగువ మెషినరీ మరియు విభాగములు కొనడానికి అఫరులు 31.12.60 లోగా హైదరాబాదు, సైఫాబాద్ పబ్లిక్ గార్డెన్సులోవుండు, హైదరాబాద్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్‌చే కోరబడుతున్నవి. వివరములుగల జాబితా యీ ఆఫీసు నోటీసు బోర్డుమీద అంటించ బడినది. పనివేళలో ఈ ఆఫీసులో మెషినరీ తనిఖీ చూచుకొనవచ్చును.

(1) ట్రాక్టర్లు, (2) బుల్డోజర్లు, (3) కల్టివేటర్లు, (4) డిస్క్ హారోస్, (5) డిస్క్‌నాగళ్ళు, (6) సీడ్‌డ్రిల్లు, (7) బక్ రేకర్లు (8) సబ్ సాయిలర్, (9) కాటన్ ప్లాంటర్లు, (10) గ్రాస్ మూవర్, (11) ఫ్లర్, (12) రెయిజర్లు, (13) స్టీల్ చక్రములు, (14) లారీలు, (15) జీప్ కారు, (16) ఆటోరిక్షాలు, (17) మోటారు సైకిళ్ళు, (18) టైర్లు, ట్యూబులు, (19) ఫెర్టిలైజర్ యూనిట్ (20) డీసెల్ యింజన్లు, (21) సెంట్రిఫ్యూగల్ పంపులు, (22) ఎద్దులుగే నాగళ్ళు, (23) షుగర్—కేన్ క్రషర్లు, (24) జి. ఐ. మరియు డబ్ల్యు. ఐ. పైపులు; (25) జి. ఐ. అండ్ డబ్ల్యు. ఐ. పైపు ఫిట్టింగులు (26) హోస్‌పైపులు (27) బెల్టింగులు (28) యింజన్ విడిభాగములు (29) ట్రాక్టర్ విడిభాగములు (30) అగ్నిమాపక యంత్రములు (31) ఇంప్లిమెంట్లు (32) హార్సు వేరు (33) టైర్లు, ట్యూబులు (34) పనిముట్లు, ఆఫీసు ఫర్నిచర్ వగైరా.

ఏ అఫరైనను ఎట్టి అఫర్లయినను ఎట్టి కారణములు తెలుపకుండానే అంగీకరించుటకు, తిరస్కరించుటకు స్పెషల్ ఆఫీసరుకు అధికారము కలదు.

ఎస్. వి. సుబ్బారావు, స్పెషల్ ఆఫీసరు.

హైదరాబాద్, డిసెంబరు 4:— జూబ్లీహిల్ పురపాలక సంఘ వైస్ ఛైర్మన్ శ్రీ ఎ. అప్పలస్వామి ఆపదవినుంచి తొలగింపబడ్డాడని ప్రభుత్వం ప్రకటించింది.

ఈసంవత్సరం అక్టోబరు ఏడోదవ తేదీని జరిగిన కౌన్సిల్ సమావేశంలో శ్రీ అప్పలస్వామి పట్ల విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదింపబడింది.

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర బహుళ తదియ
1960 డిశంబర్ 7, మంగళవారం
బహుళ తదియ సాయంత్రం 4—14 వరకు
పునర్వసు 5—2 వరకు
వర్జ్యం పగలు 3—2 నుండి 4—46 వరకు

ఆంధ్రప్రభ

1960 డిశంబరు 6, మంగళవారం

మాస్కో కమ్యూనిస్టు మహాసభ

మాస్కోలో క్రిందటి నెల 10 వ తేదీ లగాయతు మూడు వారాలపాటు అవిచ్ఛిన్నంగా కొనసాగిన ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ పర్యవసానం ఏమయిందనే విషయమై ఊహాగానాలింకా సాగుతూనే ఉన్నాయి.

వివిధప్రాంతాలనుంచి వచ్చిన 81 కమ్యూనిస్టుపార్టీలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి. ప్రపంచ ప్రజకొరక విజ్ఞప్తితోపాటు, కమ్యూనిస్టుపార్టీ లన్నిటి పక్షానా ఒక ప్రకటన ఏకగ్రీవంగా రూపొందించబడ్డట్టు మహాసభానంతరం వెలువడ్డ ఒక చిన్న ప్రకటనలో ఉంది. కాని, అవి ఏవీ ఇంతవరకు వెల్లడి చేయబడలేదు. అందువల్లనే ఈ ఊహాగానాలు.

వారాల తరబడిగా చర్చ దీర్ఘకాలం సాగడాన్నిబట్టే, ఘర్షణ చాలా జరిగిఉంటుందని ఊహించుకోవచ్చు. కమ్యూనిస్టు ఉద్యమం భవితవ్యాన్ని గురించి ముఖ్యంగా రష్యా, చైనాల మధ్య ఇటీవల పొడచూపిన విభిన్నాభిప్రాయాలు ఈ ఘర్షణకు మూలం. తుదకు పైచెయ్యి ఎవరి దయిందని ప్రశ్న.

ఈ వివాదంలో చైనాది ఒక విధంగా అతివాదపక్ష మనీ, రష్యాది మితవాదపక్ష మనీ చెప్పవచ్చు. మరల నింకొక మహా ప్రపంచయుద్ధానికి సిద్ధపడిఅయినా సరే, ప్రపంచ మంతటా వర్గసమరం నిర్వహించి వర్గరహితమైన కమ్యూనిస్టు వ్యవస్థాస్థాపనకు దోహదం చెయ్యాలనే వాదం చైనాది. ప్రపంచంలో సర్వత్రా కమ్యూనిజం విజయంపొందాలనే ఆశయం రష్యాకుకూడా ఉన్నా, అది యుద్ధపద్ధతిద్వారా కాక శాంతిమార్గాన సాధించడం అవసరమని దానివాదం. ఈ అణుశక్తియుగంలో యుద్ధపద్ధతి సర్వవినాశహేతువని దాని నిశ్చయం.

దీనినసుసరించే, రష్యా కేపిటలిస్టురాజ్యలతో సహజీవనానికి సిద్ధపడి తదనుగుణంగా తన వైదేశికవిధానాన్ని రూపొందించుకుంటూ వస్తున్నది. కృశ్చేవ్ దీనికి అధినేత. కేపిటలిస్టురాజ్యాలతో సహజీవనం అతడు కోరుతున్నాడంటే కేపిటలిజంతో రాజీపడి కమ్యూనిజంలో తనకున్న విశ్వాసాన్ని సంకుచితపరుచుకున్నాడని కాదు. యుద్ధపద్ధతితో నిమిత్తంలేకుండానే కమ్యూనిజం వివిధదేశాలలో విజయవంతమయ్యే పరిణతికి రాగలదని అతడు నమ్ముతున్నాడు. కేపిటలిస్టు రాజ్యాలతో సహజీవనం ఆ పరిణామానికి ప్రతిబంధకం కాదని అతని తలపోత. అట్లుకాదని,ఘర్షణయే ప్రధానంగా పెట్టుకుంటే, తత్పర్యవసానంగా ఘటిల్లగల ప్రపంచయుద్ధంవల్ల చేకూరేది సర్వవినాశంకాక, మరి యేమున్నది?

తృతీయ ప్రపంచ మహాసంగ్రామపు యథార్థ స్వరూపాన్ని ఈ రీతిగా ముందుగనే ఊహించి, దానిని నివారించడానికై ఈ విధంగా సహజీవన సిద్ధాంతాన్ని పట్టుదలతో అభిమానిస్తున్న కృశ్చేవ్ నిజానికి ప్రశంసాపాత్రుడే అవుతాడు. అణ్వాయుధశక్తి సంపన్నతలో రష్యా ప్రస్తుతం అమెరికాను సైతం మించి ఉన్న కారణం చేతకూడా, కేపిటలిస్టు రాజ్యాల వలన తమ కమ్యూనిస్టు రాజ్యాలకిక ఎట్టి భయం ఉండనేరదనే ధైర్యం అతనికుండవచ్చు. తమ కమ్యూనిస్టు ఉద్యమం ఈనాడు సహజీవన సిద్ధాంతాన్ని నిరుపద్రవంగా అనుసరించదగిన స్థితిలో ఉన్నదని అతడు విశ్వసిస్తున్నట్టు కనిపిస్తుంది.

కాని, మధ్య నైషవానికి నామా లెక్కవని, చైనా వీర కమ్యూనిస్టు నినాదంతో సిపమెత్తి గంతులువేయ నారంభించింది. ఈ విషయంలో రష్యాతో 'డీ' అంటే 'డీ' అనడానికి సిద్ధపడింది, చైనా రష్యాల సిద్ధాంత విభేదాలు తీవ్రరూపం దాల్చి, తుద కెలా పరిణమించగలవో నన్న విభ్రమం కలిగించాయి. ఎవరికి వారు ప్రపంచంలోని కమ్యూనిస్టుపార్టీలను తమ పక్షాన కూడగట్టుకోవాలని వాంఛించారు. మొన్న మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు మహాసభ ఈ తర్జన భర్జనల పర్యవసానమే.

పైనపేర్కొన్న ఊహాగానాలను విమర్శించిచూస్తే, విభేదాలు విభేదాలుగానే ఉండిపోయాయని ఒకప్రక్క అనుకోవలసి వస్తున్నా, ఒక విధంగా రష్యా వాదానిదే పైచెయ్యి అయినట్టు భావించుకోక తప్పదు. మహాసభ జరుగుతూఉన్న కాలంలోనే కృశ్చేవ్ తన సహజీవన సిద్ధాంతాన్ని స్థలాంతర ప్రసంగాల్లో గట్టిగా పునరుద్ఘాటించడం జరిగింది. మహాసభానంతరం పోలిషు నాయకుడు గోముల్కా ప్రభృతులు చేసిన ప్రకటనలు కృశ్చేవ్ విజయాన్నే సూచన చేస్తున్నవి. ఏకగ్రీవంగా రూపొందించబడ్డట్టు చెప్పబడుతున్న మహాసభ ప్రకటన పూర్తిగా బయటపడే పర్యంతమూ ఇంతకంటె విశేషించి ఏమీ చెప్పకోడానికి వీలులేదు.

ఏది ఎలా వున్నప్పటికీ, రష్యా చైనాను తన వాదానికి అనుగుణంగా త్రిప్పుకొని రాగలుగుతుందా అనేది అనుమానాస్పదంగానే ఉన్నది. ఎవరేమి అనుకున్నా చైనా తనదారి తనదే అనుకోవచ్చు. నేటి ప్రపంచ రాజకీయాల్లో రష్యా అమెరికాల మధ్య చెలరేగుతున్న ప్రచ్ఛన్న యుద్ధానికి తోడు, చైనాది మరొక విషమసమస్య.

ఆశావహం

రాష్ట్ర అటవీశాఖామంత్రి శ్రీ మల్లిపూడి పళ్లంరాజుగారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షస్థానానికి ఏకగ్రీవంగా ఎన్నుకొనబడడం అత్యంత ముదావహం.

సహాయ నిరాకరణోద్యమారంభంనుంచి నేటివరకు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెసునే అంటిపెట్టుకుని, శాసనోల్లంఘనాది కార్యక్రమా లన్నిటిలో అహమహమికతో పాల్గొని, పిలుపు వచ్చినపుడల్లా జైలు కరిగి, కడవరకు స్వాతంత్ర్యమే పరమావధిగా పాటుబడిన దేశభక్తులలో శ్రీ పళ్లంరాజు పేర్కొనదగిన వ్యక్తి.

విరామంలేని దేశసేవవలనే కాక, సౌజన్య, సచ్ఛీల, సౌభ్రాత్రాది సుగుణపుంజంచేతకూడా శ్రీ పళ్లంరాజు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవికి సర్వథా తగినవాడని ఏకగ్రీవంగా జరిగిన నిన్నటి ఎన్నికవల్లనేమి, అదే సందర్భంలో ఆయననుగురించి ఇరువర్గాలకు చెందిన కాంగ్రెసు నాయకులు కావించిన ప్రశంసలవల్లనేమి ధ్రువపడింది.

రెండుముఖాలకింద విభజింపబడిన రాష్ట్ర కాంగ్రెసు వాయలలో ఐక్యతను సమకూర్చడానికి, చితికిపోనున్న కాంగ్రెసు ప్రతిష్ఠను సముద్ధరించడానికి ఇప్పట్టున శ్రీ పళ్లంరాజుగారికి మహత్తరమైన అవకాశం లభించింది.

ఉభయవర్గాల విశ్వాసాన్ని సమధికంగా చూరగొన్న శ్రీ పళ్లంరాజుగారి నిష్పాక్షిక నాయకత్వంకింద ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాలలో ముఠా రాజకీయాలు సమూలంగా అంతరించగలవనీ, నాయకుల అనైక్యతచే కలుషితమైన రాష్ట్ర ప్రజాజీవితం తిరిగి సుప్రతిష్ఠితం కాగలదనీ మనసారా ఆశిస్తున్నాము.

వచ్చే వారాంతానికి మంత్రుల నియామకం

అమెరికా కొత్త ప్రెసిడెంట్ శ్రీ కెన్నెడీ సూచన

వాషింగ్టన్, డిసెంబర్ 4:— వచ్చే వారాంతానికి లేదా ఆతర్వాత బహుకొద్ది రోజులకు తన మంత్రుల నియామకాన్ని పూర్తి చెయ్యగలననే తాను విశ్వసిస్తున్నానని అమెరికా కొత్త ప్రెసిడెంట్ సెనేటర్ జాన్ కెన్నెడీ నిన్న పామ్‌బీచ్ (ఫ్లారిడా)లో నేడు సూచించారు. శ్రీ కెన్నెడీ యిప్పటికి ఇద్దరు మంత్రులను, యిద్దరు ముఖ్యోద్యోగులను మాత్రమే నియమించారు.

ఇంకా ఎనమండుగురు మంత్రులు 70మంది ఉన్నతోద్యోగులను, కొన్ని వందలమంది ముఖ్యోద్యోగులను జనవరి 20వ తేదీని అధికారం స్వీకరించేలోపుగా నియమించవలసి వున్నది.

మొకాసామిడిపల్లి ప్రాజెక్టుల నిర్మాణం

హైదరాబాద్, డిశంబరు 5:— శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కూనిశెట్టి వెంకటనారాయణ దొర, నిన్న యిక్కడ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజును కలుసుకొని శ్రీకాకుళం జిల్లా సాలూరు తాలూకాలోని మొకాసా మిడివల్లి ప్రాజెక్టు, బంటుముక్కువు ప్రాజెక్టులను త్వరలో పూర్తిచేయించాలనికోరుతూ ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు.

ప్రపంచ శిశు సంక్షేమ నిధి దినోత్సవం

ప్రత్యేక తపాలబిళ్ళ జారీ

న్యూఢిల్లీ, డిసెంబరు 5:— ప్రపంచ శిశు సంక్షేమ నిధి దినోత్సవ సందర్భంలో 1960 డిసెంబరు 11న తంతి తపాలాశాఖవారు ఒక ప్రత్యేక తపాలాబిళ్ళను జారీ చేస్తున్నారు. ఈ తపాలాబిళ్ళ విలువ 15 నయాపైసలు. అది రెండురంగులలోవుంటుంది. ఒక బాలల బృందం ఐక్యరాజ్య సమితి చిహ్నం వైపుకు పరుగెడుతున్న బొమ్మ వుంటుంది. ఆ తపాలాబిళ్ళ హైదరాబాదు, కర్నూలు, మద్రాసు నగరాలతో సహా 29 నగరాలలోని తపాలా కార్యాలయాలలోనూ, తపాలాబిళ్ళల కేంద్రాలలోనూ విక్రయిస్తారు.

అఖిలభారత చేతిపనుల వారోత్సవం

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంనుంచి ప్రత్యేకకార్యక్రమాలు

హైదరాబాదు, డిసెంబరు 5:— ఈ నెల 5వ తేదీనుంచి 12వ తేదీ వరకూ జరిగే ఆరవ అఖిలభారత చేతిపనుల వారోత్సవం సందర్భంగా ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ప్రత్యేక కార్యక్రమాల నేర్పాటు చేసింది.

ఈనెల 5 వ తేదీన సాయంత్రం 6గం. 15 ని. లకు శ్రీ రామకృష్ణధాల్ "ఆంధ్రకి దాస్త కారియా" అన్న విషయాన్నిగురించి ప్రసంగిస్తారు. 7వ తేదీన సాయంత్రం 7 గం. 15 ని. లకు గ్రామీణకార్యక్రమంలో చేతి వృత్తులను గురించిన సంభాషణాకార్యక్రమాన్ని వినవచ్చును. 10వ తేదీసాయంత్రం 6గం. 15 ని.లకు శ్రీ ఆర్. సి. వి. రెడ్డి బృందం 'కళ్యాణపుణ్యం' అన్న విషయమై శారద రామాయణ పద్ధతిలో చెప్పే బుర్రకథ ప్రసారితమవుతుంది. ఆరోజునే సాయంత్రం 7గం. 15 ని. లకు ఉర్దూలో "దాస్తిమన్సోతో" అన్న విషయాన్ని గురించి ఒక ప్రసంగం ప్రసారం చేయబడుతుంది. డిసెంబరు 11వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకు మహిళల కార్యక్రమంలో హైదరాబాదులోని ప్రాంతీయ చేతివృత్తుల శిక్షణ సంస్థ శిక్షణార్థులతో గోష్ఠి వుంటుంది. ఆతరువాత మధ్యాహ్నం 2 గం. 20 ని. లకు బాలల కార్యక్రమంలో చేతి తయారీ వస్తువులను గురించిన గేయాలు ప్రసారితమవుతాయి. రాత్రి 8గం. 45 ని. లకు శ్రీమతి ఐ. సరస్వతీదేవి రచించిన "సౌందర్యమూ, ప్రయోజనమూ" అన్న తెలుగు రూపకం ప్రసారితమవుతుంది.

డిసెంబరు 12వ తేదీ రాత్రి 9 గం. 15 ని. లకు శ్రీ పోరంకి దక్షిణామూర్తి రచించిన 'వనితనము' అన్న రూపకం ప్రసారం చేయబడుతుంది. హైదరాబాదు 'బి' మీటర్లపై ఆ కార్యక్రమాన్ని వినవచ్చును.

అసెంబ్లీ ఆమోదముద్ర

(1 వ పేజీ తరువాయి)

దృష్టితో కాకుండా, జాతీయ దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని హామీ ఇచ్చారు.

శ్రీ వెల్లోడీతో చర్చలు

ఇక్కడకు వచ్చిన పూర్వపు హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ వెల్లోడీతో ఈ సమస్యను గురించి గతరాత్రే తాము మాట్లాడామని శ్రీ సత్యనారాయణరాజు తెలియజేశారు. 1951లో ఒప్పందం జరిగినప్పుడు అప్పటి హైదరాబాద్ రాష్ట్రానికి శ్రీ వెల్లోడీ ముఖ్యమంత్రిగా ఉండేవారు.

శ్రీ వెల్లోడీతో ఈ సమస్యను గురించి రెండు గంటలకుపైగా చర్చించామనీ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో తీసుకున్న విధానం న్యాయమైనదే కాకుండా, ఇదే సవ్యమైన విధానమని శ్రీ వెల్లోడీ అన్నారనీ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవిధానాన్ని బలపరచిన మద్రాసు పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ భక్తవత్సలాన్ని అభినందించారు. 1951 ఒప్పంద సమావేశంలో శ్రీ భక్తవత్సలం పాల్గొన్నారనీ, వారికి ఈ వ్యవహారం తెలుసుననీ అన్నారు.

నదీజలాల సమస్యను పరిశీలించడానికి ఒక రౌండ్ టేబుల్ సభ త్వరలో జరగగలదని శ్రీ పి. వి. జి. రాజు చెప్పినట్లు ఒక స్థానిక ఆంగ్ల దినపత్రికలో పడిన వార్తను గురించి ప్రస్తావిస్తూ ఈ విషయమై తాము శ్రీ పి. వి. జి. రాజును అడిగామనీ, వారు ఆవార్తను విస్పష్టంగా నిరాకరించారనీ చెప్పారు. అవసరంకలిగినప్పుడు శాసనసభలోని సీనియర్ సభ్యులతో సమాలోచనలు జరుపుతామని శ్రీ అల్లూరి చెప్పారు.

ఈ సమస్యపై జరిగిన చర్చలలో పాల్గొన్న సభ్యుల అభిప్రాయాలను తాము శ్రద్ధగా విన్నామనీ, ఈసమస్యపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఏకగ్రీవంగా అందరూ బలపరుస్తున్నారని తెలుసుకుని చాలా సంతృప్తి చెందామనీ అన్నారు. ప్రధానంగా ప్రతిపక్షనాయకుడు ఈ సమస్యగురించి సమగ్రంగానూ, సవివరంగానూ సింహావలోకనం చేశారు. 1951 ఒప్పంద సమావేశంలో పాల్గొన్న భక్తవత్సలం, శ్రీ నవాబ్ జెయిన్ యార్‌జంగ్‌లు కూడా ఈ విషయాన్ని వివరిస్తూ ప్రకటనలు చేయడం జరిగినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు.

సభ్యులు చేసిన అనేక సూచనలు తమకు సహాయపడగల వన్నారు.

ఇండియాలో నదీజలాలు ఆయాప్రాంతాలకు పూర్తిగా సద్వినియోగపడడమే ప్రధానమైన విషయమని పునరుద్ఘాటించారు. ఈసిద్ధాంత ప్రాతిపదికగానే కృష్ణానదీ జలాల విషయంలో మద్రాసురాష్ట్రం కోరికలు సహేతుకమైనవనీ, నీరు లభ్యమయేదానిని బట్టి, ఇతర రాష్ట్రాల కోరికలతోపాటు దాదాపు 50 వంతులు పంపకోడానికి అంగీకరించడం జరిగిందనీ వివరించారు. ఇప్పుడు మహారాష్ట్ర అడిగినట్లే జరిగేపక్షంలో ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు కృష్ణానదీ జలాలు అవసరమని అంచనా వేసినవాటిలో నాలుగోవంతుకూడా లభ్యంకావన్నారు.

1951లో జరిగిన నదీజలాల కేటాయింపులు పరిశీలనాంగానే జరిగాయనీ, అన్ని ప్రాంతాలూ ఈవిషయంలో నిదానంగా త్యాగంచేయడం జరగడమే ఇందుకు కారణమనీ అన్నారు.

ఈవివాదం విషయంలో కేంద్రప్రభుత్వ పాత్రను గురించి కొందరుసభ్యులు చేసిన విమర్శలకు సమాధానంగా 1951 ఒప్పందం ప్లానింగ్ కమిషన్ ఆధ్వర్యాన జరిగినమాట వాస్తవమేనని, అయితే ప్లానింగు కమిషన్‌గానీ, కేంద్ర ప్రభుత్వంగానీ ఎప్పుడూకూడా ఈ ఒప్పందంతో ఏమైనా వివాదాలుజరిగాలనే సూచనలు ఏమీచేయలేదనీ, పైపెచ్చు, 1976 వరకూ ఈ ఒప్పందం అమలులో ఉంటుందని వారు హామీ ఇచ్చారని శ్రీ రాజా అన్నారు.

మధ్యవర్తిత్వం అనవసరం

"కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్, రాష్ట్ర పునర్విభజనానంతరం, 1951 వ సంవత్సరపు ఒడంబడికకు సంబంధించిన సర్దుబాటులను గురించిన తాత్కాలిక ప్రతిపాదనలను, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించగా, అవి, తమ అభిప్రాయాలను తెలియచేశాయి. ఇక ఈ విషయంలో ముందు ఏమి చేయవలెనో కేంద్ర ప్రభుత్వం పరిశీలించవలసి వుంటుంది.

నదీజలాలు ఎవరికి ఎంతెంత చొప్పున కేటాయించాలో, ఇదివరకే ఒక ఒప్పందం కుదిరింది. ఇది చెల్లుబడి అవుతున్న ఒప్పందం. కనుక ఈ విషయాన్ని తిరగతోడడానికి, మధ్యవర్తిత్వ తీర్పుకు ఒడ్డవలసివుండాలని చెప్పడానికి అవసరం లేదని మనసిక్తాభిప్రాయం. కేంద్ర ప్రభుత్వం దృఢతరమైన వైఖరిని అవలంబించి, 1951 వ సంవత్సరపు ఒడంబడికకు కట్టుబడి వుండేటట్లుగా మైసూర్ మహారాష్ట్ర ప్రభుత్వాలకు సలహాయిచ్చి వాటిని ఒప్పించగలదని మనం ఆశిస్తున్నాము. ఇది జరగకపోయినట్లయితే, మనం అతి విచిత్రమైన విషాదకర పరిస్థితులలో పడిపోతాము. ఒక ఒడంబడిక జరిగి, దాని కాలపరిమితి పూర్తిగా చెల్లకుండానే, ఈలోపునే, దానిని మార్చివేసే—దాన్ని చిత్తు చేసే—పరిస్థితి తలఎత్తనీయడం సబబుకాదు.

వెస్టరన్ ఘాట్స్‌మీదుగా కోయ్నా ప్రాజెక్టుకు జలాలను సప్లయిచేసే విషయంలో సుదీర్ఘమైన సంప్రదింపులు జరిగాయి. తత్ఫలితంగా ఈ జలాలసప్లయి 67.5 టి. యమ్. సి. అడుగులకు పరిమితి చేయబడింది. ఇప్పుడు దీనిని 56 టి. ఎమ్. సి. అడుగులు అదనంగా మార్పుచేయాలని మైసూర్‌ప్రభుత్వం అడుగుతున్నది.

మహారాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ లోటును రాబట్టుకోగలనన్న దీమాతో మైసూర్‌ప్రభుత్వ ప్రతిపాదనలకు సమ్మతిస్తున్నది. కాని వ్యావసాయిక రాష్ట్రమైన మన ఆంధ్రప్రదేశ్ దీనికి సమ్మతించజాలదు. కోయ్నా నుంచి ఈ నదీజలాలను పెద్దగా తరలించినట్లయితే, ఆంధ్రప్రదేశ్‌కు నష్టం వాటిల్లుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో అపార ధాన్యం ఉత్పత్తి మూడురెట్లు ఎక్కువకావలసివున్న తరుణంలో, ఈవిధంగా నదీజలాల తరలింపు ఎన్నటికీ పొసగదు. నదీజలాలను వ్యక్తంగా వినియోగించుకొని బంజరుభూములను పండించవలసిన ఆవశ్యకత నేడు ఎంతైనా వున్నది.

ఒరిస్సారాష్ట్రంతో ఒప్పందం

ఎగువ సీలేరేస్కీముపై, గత ఏడాది ఒరిస్సా ప్రభుత్వంతో కావించుకొన్న ఒప్పందాన్నిగురించి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వివరిస్తూ యిలా అన్నారు: "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గున్త్వాడావద్ద ఒక ప్రాజెక్టును ప్రతిపాదించగా, ఒరిస్సా ప్రభుత్వం బలిమెల చెంత ఒక ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ రెండు ప్రతిపాదనలలోను ఏది ఆర్థికంగా భౌగోళికంగా అనువుగా సుకరంగా వుంటుందో ఆలోచించుకోవలసి వుంటుంది."

ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య, శ్రీ లచ్చన్న గారలు, ఈవిషయాన్ని విపులీకరించవలసినదని కోరగా, మంత్రి యిలా వివరించారు: "గున్త్వాడా వద్ద డామ్‌ను నిర్మించాలని ఆంధ్రప్రభుత్వం తన వాంఛను వ్యక్తపరిచింది. ఒరిస్సా ప్రభుత్వం ఇది బలిమెల చెంత నిర్మించాలని పట్టుపట్టింది. ఈ సమస్యను కేంద్రప్రభుత్వం కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషనుకు పరిశీలిమ్మన్నాయి. కేంద్రం ఏస్థలాన్ని నిర్దేశిస్తుందో దానిని ఆమోదించడం జరుగుతుంది. ఇటీవలనే, కేంద్ర నీటి పారుదలల ఉపమంత్రి శ్రీ మత్తయ్, ఒరిస్సాలోని ఈ రెండు స్థలాలను చూచివెళ్లారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని త్వరలోనే ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేస్తుందని నా విశ్వాసం.

ఒరిస్సా ప్రభుత్వవాదం

కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్, ఒరిస్సాకు 30 టి. యమ్. సి. అడుగుల గోదావరి నీటిని కేటాయించడానికై తాత్కాలిక ప్రతిపాదనలు కావించింది. కాని దీనికి భిన్నంగా ఒరిస్సా ప్రభుత్వం తనకు 224 టి. యమ్. సి. అడుగుల నీరు కావాలని వాదిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయబద్ధంగా పరిశీలించి ఒరిస్సాకు ఎంత నీరు యివ్వాలో నిర్ణయించడానికి సంసిద్ధంగా వున్నది. సంప్రదింపులు జరిగిన అనంతరం ఇది ఎంతమేరకు కేటాయించాలో నిర్ణయం జరుగుతుంది.

రామపాదసాగర్ ప్రాజెక్టును మనం ఒదులుకోలేదు

నాటి మద్రాస్ రాష్ట్రంలో రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం అసంభవమని మహారాష్ట్ర ప్రభుత్వం సందేహం వెలిబుచ్చినదని, తనకు 1035 టి. యమ్. సి. అడుగుల నీరు కావాలని అడిగినదని చెప్పబడుతున్న వార్తలు నిజంకావని మంత్రి తెలియచేశారు.

"రామపాదసాగర్ ప్రాజెక్టు పథకాన్ని తయారు చేయడానికి ఒకకోటిరూపాయలు ఖర్చుఅయాయి. దాని సాంకేతిక స్వరూపం, నిర్మాణ పద్ధతులు, దేశంలో పెక్కు ప్రాజెక్టుల పథకాలను తయారు చేయడానికి ఉపకరించాయి. అయితే విపరీతమైన ధనం కావలసివున్నందువల్ల, అప్పటి అననుకూల పరిస్థితులవల్ల రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రయత్నం ఆగిపోయింది. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం వదులుకోలేదు. ప్రాజెక్టు స్థలం మారిపోయింది కాని ప్రభుత్వ నిర్ణయం మాత్రం మారిపోలేదు. గోదావరిమీద ఒక బృహత్తర ప్రాజెక్టును నిర్మించాలనే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వంవద్ద కలదు.

పిమ్మట శ్రీ అల్లూరి సత్యనారాయణరాజా సమాధానం చెప్పిన పిమ్మట డిప్యూటీ స్పీకర్ శ్రీమతి సదాలక్ష్మి తీర్మానాన్ని వోటుకు పెట్టగా దానిని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

కాలికట్ వద్ద లారీ ప్రమాదం

కాలికట్, డిసెంబరు 4:— ఫెరోక్‌నదీ బ్రిడ్జివద్ద రోడ్డుప్రక్కన నిలుచున్న ఒక వ్యక్తి నిన్న రాత్రి ఒక లారీ,బస్సుతో ఢీకొనటంలో మరణించాడు.

కాలికట్ నుండి ఒక బస్సు వెడుతుండగా, పక్కరోడ్డుపై నుండి ఒక లారీ ఎక్కువ వేగంతో వచ్చి బస్సుకు కొట్టుకుంది. ఈ సంఘటనలో బస్సు ఎడమవైపుకు వెళ్ళి ఒక ఎలక్ట్రిక్ స్తంభాన్ని ఢీకొంది. ఆ ప్రక్కన నిలుచున్న వ్యక్తి కిందపడి వెంటనే మరణించాడు.

బస్సులో ప్రయాణీకు లందరూ క్షేమంగా ఉన్నారు.

నూనెగనుల త్రవ్వకానికి ఇటలీ కంపెనీ సహాయం

లాభదాయకమైన షరతులు

న్యూఢిల్లీ, డిసెంబరు 4:— ఇటలీ ప్రభుత్వం అజమాయిషీలో ఉన్న ఇ. ఎస్. ఐ. అనే నూనె కంపెనీ భారతదేశంలో నూనె గనుల త్రవ్వకానికి ఇతోధికంగా సహాయపడగలదని మాట యిచ్చింది. ఈ కంపెనీ విధించిన షరతులు భారతదేశానికి చాలా సుముఖంగా లాభదాయకంగా ఉన్నాయి.

లాభాలలో సగంవరకు భారతప్రభుత్వానికి యివ్వటమే కాక, భారతప్రభుత్వం సగంవరకు పెట్టుబడులు పెట్టడానికి ఇ. ఎస్. ఐ. కంపెనీ అంగీకరించింది.

ఈ షరతుల ప్రకారం కంపెనీ ఆర్జించే లాభాల లో నూటికి 75 వంతులు భారతదేశానికి వస్తాయి. ఇ. ఎస్. ఐ. కంపెనీ ప్రధానోద్యోగి ఎన్రికోమటై ఈ నెల 12 వ తేదీన ఢిల్లీ చేరుకుంటారు. కేంద్ర ప్రభుత్వోద్యోగులతో 15 వ తేదీ వరకు సంప్రదింపులు సాగిస్తారు.

నూనెనుమరిశుద్ధిచేయడానికి మార్కెటింగుకు ముందుగానే షరతులను ఇటలీకంపెనీ మన్నల్ని అడగక పోవడం ఒక విశేషం.

అష్టావధాని

తిడితే బలం....

ఇటీవల ఒకావిణ్ణి "మీవారి కేమైనా 'హాబీ' వుందా?" అని స్నేహితురాలు ప్రశ్నిస్తే 'ఆ! లేకేం?' అంది వెంటనే!

"ఏమి టది?" అంది స్నేహితురాలు.

"ఎప్పుడూ నన్ను తిట్టిపొయ్యడం... తన గొప్పతనం బైటపెట్టుకోవడం.. దీంట్లో ఆయన కొచ్చేబలం, మరెందులోనూ లేదు.

"కాసేపు నన్ను తిట్టి, ఎక్కిరించి, తన గొప్పతనం చెప్పుకొనిపోతావుంటే — ఆయనకు కాయకల్పచికిత్స పొందినంత బలం ఎస్తూ వుంటుంది" అన్నదట ఆమె.

"అదేమిటి నిన్ను తిట్టడం హాబీ ఏమిటి! ఈ ఆధునికయుగంలోకూడా అలా తిట్టడాలుంటున్నాయా?" అని స్నేహితురాలు విస్తుపోతూ ముక్కునవేలువేసుకొంది.

"ఏ రోజుల్లోనైనా తత్వాలు ఒకటే.. ఇదివరలో అయితే అంగవస్త్రం పైన వేసుకొని తిరిగేవారు.. ఇప్పుడు ఇస్త్రీచొక్కాలతో తిరుగుతున్నారు. సిల్కులో మూట కడితేమాత్రం ఉమ్మెత్తకాయ బత్తాయికాయ అవుతుందా?" అన్నదా ఇల్లాలు —

ఇదంతా విన్నతర్వాత ఆ స్నేహితురాలు అంది "ఆయన కది హాబీ అయితే, నువ్వెందుకు ఒక హాబీ కుదుర్చుకో కూడదా" అని.

బ్రతుకు రాధారి పడవ....

"నాకా? నా కేం హాబీ అర్థి! ఈ కాస్త జీవిత మనే కాల్వలో, ఈ బాధలతో నిండిన రాధారి పడవ నిలా ఈదుకుపోతే అంతేచాలు" అని నిట్టూర్చిం దా ఇల్లాలు.

"అది కాదమ్మా! నీ కో మంచి ఉపాయం చెపుతా విను. ప్రతిరోజూ కాకపోయినా, వారాని కో రెండు రోజులు — ఆయన ఇంటికి వచ్చేవేళకు 'తలనొప్పి' అని ముసుగుపెట్టుకుపడుకో... వంట మానెయ్యి — దాంతో ఆయనకు నిన్ను తిట్టడం హాబీ పోయి, వంట 'హాబీ' అయిపూరుకొంటుంది. ఇలా ఒక్కవారం చేసిచూడు, పై ఆదివారం నే వస్తా, మళ్లీ" అని చెప్పి వెళ్లిపోయిందిట...

ఆ ఇల్లాలు అలాగే వారానికి రెండు రోజులు అలా మూలగడం ప్రారంభించింది. ఆయన వచ్చినట్లు వచ్చి వంటచేసుకోవలసి వచ్చింది. అప్పటినుంచి సాయంత్రం ఆఫీసునుంచి వాకిట్లోకి రాగానే "జానకీ! ఇవ్వాళ తలనొప్పి రాలేదుగదా" అంటూనేప్రవేశించడంసాగించేవాడు.

'లేదులెండి. కులాసాగానే వుంది' అంటే— "అమ్మయ్య బ్రతికించావు? ఈ పూట వెయ్యి కాళ్ళకో అక్కర్లేదుగదా! ఇదుగో చూడు, అతిగా ఆలోచించకు... తలనొప్పి వస్తుంది. మనస్సు సరిగా వుంచుకో.. సంతోషంగా కాలం గడుపు" అన్నాడట ఒకరోజున.

వెంటనే ఆవిడ "నా మనస్సు నా చేతిలో వుందా! మీరు కోప్పడకుండా వుంటే, నాకు వింతేం వుంది? మీరు చీటికి మాటికి తిడుతుంటే, 'ఛీ, ఈ జీవిత మెందుకా?' అనిపిస్తుంది. ఇక్క కంకరాలు అయిపోయి ఆలా తలనొప్పి వస్తుంది" అన్న దామె.

"అయితే తిట్టనులే ఇక..." అని అతడు వాగ్దానం చేశాడట. అప్పటినుంచీ ఆయన హాబీ ఆవిణ్ణి పొగడటంగా మారింది. మధ్యలోవచ్చిన 'వంట హాబీ'అంతటితో తప్పుకొని పారిపోయింది.

మా బామ్మ మంచిది....

ఆడవారిక్కూడా చిత్రవిచిత్రమైన హాబీలున్నాయి. అవి అంత లాభదాయకంగా వుండకపోయినా, వాటినిమాత్రం వదలేరు. మా పూళ్లో ఒక ముసలమ్మ వుండేది. ఆవిడకు పిల్లలందర్నీ ప్రోగుచేసి ఏమైనా తినుబండారాలు పంచిపెట్టి వాళ్లచేత "బామ్మ మంచిది! బామ్మ మంచిది" అనిపించుకోవడం హాబీ..

సాయంత్రం నాలుగు గంటలయ్యేసరికి దుకాణానికిపోయి, శనగపప్పు, పకోడీలో, జీడీలో, వేరుశనక్కాయలో ఒక పావలావి కొనితెచ్చి అరుగుమీద కూర్చునేది.

పిల్లలంతా పోగయ్యేవాళ్లు. తలా కాసినీ పెట్టి అక్కడే సుంచోమనేది. అందరూ వచ్చి తినడం అయిన తర్వాత ఇక కానివ్వండి అనేది. ఏదో పాటో, భజనో మొదలు పెడుతున్నట్లుగా, వాళ్లు వెంటనే "బామ్మ మంచిది — బామ్మ మంచిది" అని గంతులు వేసేవారు. ఆవిడ పకపకా నవ్వుకొంటూ కూర్చునేది.

ఒక్కొక్క రోజున చేతులో డబ్బులు లేకపోతే, ఎవరింటికైనా వెళ్లి, గూళ్లాన్ని అని చూచి ఒక పావలో, అర్థో ఎత్తుకు వచ్చావచ్చి మళ్లీ వేరుశనక్కాయల దానం ప్రారంభించేది. ఆ ఎత్తుకురావడం చూచి ఒక రోజున ఎవరో అడిగారుట "ఇదేం ఖర్మం? ఇప్పేల్లొచ్చీ దొంగతనం చేస్తున్నావు" అని.

అంటే—ఆవిడ నవ్వి "నాకోస మేమిటి! ఆపని వాళ్లకోసం. వాళ్లు తని గంతులు వేస్తుంటే నా కెంతో సంతోషంగా వుంటుంది. పావలాకోసం చేసిన పనిలో పాప మెక్కడ వుంటుంది?" అనేది.

మీ ఇంట్లో కూరేమిటి....

మా బంధువుల్లో ఒక ముసలమ్మ వుండేది... ఆవిడ మధ్యాహ్నం మూడుగంటలవేళ బయలుదేరి ఒక్కొక్క ఇంటికే వెళ్లి "భోజనాలయ్యాయా! ఏంకూర?" అని ప్రశ్నవేయడం ప్రారంభించేది. ఒక రెవరైనా 'అరటికాయ' అంటే— 'పులుసుపెట్టి వండారా? వేపుడా?' అని ప్రశ్న. 'తోటకూర' అంటే "పొడికూరా? ముద్దకూరా" అని ప్రశ్న.

ఆలా ఈ పూళ్లోవున్న ముప్పయి ఇళ్లకూ వెళ్లి అడిగివచ్చేది. ఏ ఇంట్లోవాళ్లయినా నిద్రపోతుంటే కాసేపు కూర్చునేది. మధ్య మధ్య "ఆ ఒక్క ముక్కా అడిగిపోదామంటే ఈవిడ లేవడం లేదే" అనుకొంటూ వుండేది. ఇలా అన్ని ఇళ్లల్లో అడిగివచ్చేసరికి ప్రొద్దు పూర్తిగా వాలిపోయేది.

ఈవిడ ఎలాగూ మధ్యాహ్నంపూట వస్తుందని అడగడానికని తెలుసు గనుక — ఉదయంపూట నాతి నుంచి నీళ్లు తీసుకు వెళ్లేటప్పుడే చాలామంది "అత్తా! ఇవ్వాళ మా ఇంట్లో పెండలం" అని చెప్పేవారు.

ఆవిడ విని "ఏమో! ఏమవుతుందో, నేవస్తాగా మధ్యాహ్నం.. పెండలం ఉడక్కపోతే పెసరపప్పువండుకోవలసివస్తుందేమో" ముందుగా ఎందుకు చెప్పడం" అనేదేగాని, వారి ఇంటికి వెళ్లడంమాత్రం మానుకొనేది కాదు.

ఇంకో ఆవిడ కో విచిత్రమైన "హాబీ"వుండేది. ఎవరింటికైనా వెళ్లినప్పుడు వెతికి వెతికి, వాళ్ల చీపురులో నుంచి రెండు పుల్లలు తెచ్చేది. అలా తెచ్చి వాటితో ఒక చీపురు చేసేది. దాంట్లో గ్రామంలో అందరి తాలూకు పూచికపుల్లలుండేవి. అలా కట్టిన చీపుళ్ళు వంద కావాలని ఆవిడ కోరికట...

"ఎన్నాళ్లు బ్రతుకుతానో ఏమో! ఇంకా పాతిక చీపుళ్లు కావాలి. తడవకు రెండు పుల్లలకంటె ఎక్కువ తేకూడదని ఒక నియమం పెట్టుకొన్నానాయె" అనుకొంటూ వుండేది.

ఇంకా పాతిక చీపుర్లు కట్టాలి! అందాకా బ్రతుకుతానో లేదో!

పల్లెటూళ్లలో చాలామందికి గవ్వలాడటం హాబీ.. రెండు మెతుకులు నోట్లో వేసుకోగానే కూర్చుంటారు ఆటకు. పిల్లలు అన్నం పెట్టమన్నా లేవరు.. బిచ్చగాడొచ్చి అరిచినా కదలరు... భర్తవచ్చి రంకెలు పెట్టినా జంకరు...

"ఇంకొక్క రెండు పచ్చీసుల్లో వుంది నాఆట.. రెండు పచ్చీసులు" అనుకొంటూ వుంటుందొకొక్క ఇల్లాలు.. భర్త అది విని "పట్టి పచ్చీసులేమిటే 'పైలా' కూడా కలుపుతే సరిపోతుంది. ఒక పైలాపచ్చీసు అయిపోయింది. గదా.. ఇంకా రెండు కావాలన్న మాట" అంటూ వినుక్కొంటూ వుంటాడు.

మొన్న ఒక వూరు వెళ్లాను. ఆ ప్రక్కభాగంలో ఒక ముసలమ్మ వుంది. మిట్ట మధ్యాహ్నమప్పుడు ఆవిడ పెనసలు పుస్తకం పుచ్చుకొని కూర్చుంది. ఇంకో ఆవిడ అదే సమయానికి తయారైంది. ఆవిడ పాట చెప్పటం, ఈవిడ వ్రాసుకోవడం.. ఆవిడ చెపుతోంది...

"అప్పుడూ పలికేను
ఆహవనిజాతా!

ఆవిడ: ఆగు! ఆగు! యవనిజాతా! హావనిజాతా!
ఈవిడ: హావనమ్మా.. హావని.. హావని అంటే భూమి.
ఆవిడ: సరే, హావనిజాతా!
"ఇంతపని చేసేనా
ఇను కులోద్భవుడు.
ఈవిడ: ఇనకు.
ఆవిడ: లోద్భవుడు.
ఈవిడ: లోద్భవుడంటే.
ఆవిడ: ఆవిడ భర్తమ్మా.. శ్రీరామచంద్రుడు.
ఈవిడ: లోద్భవుడు..
ఆవిడ: వేల్పులందరి దొరా! వేదాల పందితా.
ఈవిడ: పంది దంటే.
ఆవిడ: అంటే వేదాలు ఆయన మనస్సులో పాట్లపాటులు, తిరపాములూ ప్రాకిపట్లు ప్రాకాయట.
ఈవిడ: ఆ! అలాగా..
ఆవిడ: ఇక్ష్వాకు తిలకుండు.
ఈవిడ: దాని కింకో చిన్నమా టేదైనా లేదు.
ఆవిడ: ఇంకా చిన్నమాటేమిటి, పోనీ ఇలా వ్రాసుకో — ఇక్ష్వాక తిలకుండు.
ఈవిడ: అంత గుణింతందాదు.
ఆవిడ: పోనీ పక్షివాహను డని వ్రాసుకో.
ఈవిడ: గరుడ వాహను డంటే.
ఆవిడ: అవును.. ఏదైనా ఆ పరమాత్మే...
అయ స్వపేరుతోపెట్టి పిలిస్తే, యేం, మన కొక్కపేరుగాని —

ఇలా నడిచింది వారి సంభాషణ. నాకు నిద్ర రాక వింటూ పడున్నాను. తర్వాత తెలిసింది, ఆ ఇంట్లో అవ్వకు అలా రోజూ పాటలు వ్రాసుకోవడం 'హాబీ'ట. తర్వాత ఆ పుస్తకం విప్పదుట — చదవదుట. అలాటి పేమీ జరగవనీ, అసలు పెన్సలుతో వ్రాసినవి, ఏ రోజు కారోజు కనపడకుండా పోయాయనీ చెప్పారు.

'నా బేబీయే నా హాబీ'

ఆవి డక్కువ్రాయడంవరకేహాబీ! పెనుకజన్మలో ఏ రిజిస్ట్రార్ ఆఫీసులోనోపనిచేసి వుంటుం దనుకొన్నా.

ఇలా చాలామందికి చాలారకాల హాబీ లుంటాయి. వాటినన్నిటినీ వివరిస్తే చాలా వ్యాస అవుతాయి. బాగా చదువుకొన్న ఒక అమ్మాయి దగ్గిర కొక స్నేహితురాలు వెళ్లి "నీ హాబీ ఏమిటి?" అని అడిగిందిట.

వెంటనే ఆమె "నా బేబీయే నా హాబీ"అందిట. ఇరుసరాలు రెండిటినీ కలిపి ముడివేసి, కల్యాణగీతిక లాలపించే హాబీ ఇది—

—రావూరు

విశాఖపట్నంలో ఎరువుల ఫ్యాక్టరీ

[1 వ పేజీ తరువాయి]

అంజనాలో ఒక ప్రతిపాదన పరిశీలనలో వున్నట్లు కూడా ఆయన చెప్పారు.

వరద నిరోధం

తృతీయ ప్రణాళికలో చేర్చబడేందుకు కోసంగా, సుమారు 3.47 కోట్ల రూపాయలు ఖర్చుకాగల వరద నిరోధక పథకాలు కొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. సమాధానం కోసం ఎదురుచూస్తున్నామని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ద్వితీయ ప్రణాళికాకాలంలో వరద నిరోధక పథకాల కొరకై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన 3 కోట్ల రూపాయలలోనూ, కేంద్ర ప్రభుత్వం 1.77 కోట్ల రూపాయలు మాత్రమే మంజూరుచేసిందని ఆయన కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు.

చిన్న నీటివనరులు

ఒక్కొక్కదానికి 200 ఎకరాల చొప్పున ఆయకట్టుగల చిన్ననీటి వనరుల నిర్వహణ విషయంలో ప్రస్తుతం ఆంధ్ర జిల్లాలలో అనుసరిస్తున్న పద్ధతిని సాధ్యమైనంత త్వరలో తెలంగాణ ప్రాంతానికి విస్తరింపజేయాలని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

100 ఎకరాలకంటె తక్కువ ఆయకట్టు గలిగి, పబ్లిక్‌వర్క్సు శాఖచే పునరుద్ధరింపబడిన చిన్ననీటి వనరుల నిర్వహణ ప్రథమ దశగా 1958 నవంబరు 1 నుంచి కలెక్టర్లకు అప్పగించడం జరిగిందని ఆయన చెప్పారు.

గొర్రెల పెంపకం

క్రిందటి సంవత్సరం రాష్ట్రంలో 11 కీలక గ్రామ కేంద్రాలు స్థాపించబడినాయనీ, ప్రస్తుత సంవత్సరం మరి కొన్నింటిని స్థాపించే వుద్దేశం ప్రభుత్వానికి లేదనీ పశుపోషణ శాఖామంత్రి శ్రీ పళ్ళంరాజు శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

ఆదే సభ్యుడు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రస్తుత సంవత్సరం తెలంగాణాలో గొర్రెల పెంపకం కేంద్రాన్ని ఒకదాన్ని స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు.

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో పశుపోషణ కేంద్రాన్ని యీ సంవత్సరం అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదనీ, యీ కేంద్రానికి లభించిన 1500 ఎకరాల భూమిలో సుమారు 700 ఎకరాలను యిప్పటికే బాగుచేశారనీ, యీ కేంద్రంలోని పశువుల సంఖ్యను యిప్పుడు వున్న 350 నుంచి 1000కి పెంచాలని ప్రభుత్వం నిశ్చయించిందనీ శ్రీ పళ్ళంరాజు శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఆదే సభ్యుడు అడిగిన మరొక ప్రశ్నకు వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ, క్రిందటిసంవత్సరం రాష్ట్రంలో 428 మేలురకపు విత్తనాల క్షేత్రాలు ప్రారంభింపబడినాయనీ, వీటికై 23.97 లక్షల రూపాయలు ఖర్చు అయిందనీ తెలియజేశారు. ఈ క్షేత్రాలలో 2609 టన్నుల విత్తనాలు ఉత్పత్తి అయినాయనీ, వీటివలన 11.77 లక్షల రూపాయలు లభించిందనీ కూడా ఆయన తెలియజేశారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ప్రభుత్వం అనేక ప్రదేశాలలో భూమిని కొని, బోలెడు ఖర్చుతో వాటిని బాగుచేయవలసి రావడంచేత, యీ క్షేత్రాలకు యింత అధికంగా ఖర్చు అయిందని ఆయన చెప్పారు.

విద్య, నీటిపారుదల, స్థానిక సంస్థల సెస్సును అధికం చేయాలన్న ప్రతిపాదనను యింకా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ వేమయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నీరానుంచి తెల్ల పంచదార ఉత్పత్తి

నీరానుంచి తెల్లపంచదారను ఉత్పత్తి చేసేందుకుగాను రెండు ఫ్యాక్టరీలను స్థాపించడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరు చేసినట్లు ఖాదీపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ శ్రీ ఎస్. నారాయణప్ప ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నీరానుంచి పంచదారను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీ ఒకటి యిప్పటికే నిడదవోలులో పని చేస్తున్నదనీ, యీ ప్రయోగం విజయవంతం గానే కనుపిస్తున్నదనీ ఆయన చెప్పారు. నూజివీడులో ఒక ఫ్యాక్టరీని, రేపల్లెలో మరొక ఫ్యాక్టరీని స్థాపించాలని ప్రభుత్వం నిశ్చయించిందనీ, వీటి ఉత్పాదకశక్తి ఒక టన్ను చొప్పున వుంటుందనీ కూడా ఆయన తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీలకు అవసరమయే యంత్రాలను కావ్వారా అని ప్రశ్నించగా, మొదట వీటిని జపాను నుంచి దిగుమతి చేసుకోవాలని నిర్ణయించారనీ, కానీ అంతకంటె ఒకాను వర్షంగల అఖిల భారత ఖద్దర్ సహకారి మహాసంఘం వారు తయారుచేసే యంత్రాలు చౌకగా లభిస్తాయని తెలుస్తున్నదనీ ఆయన చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే యీ యంత్రాలను అమర్చడం జరుగుతుందని తాను ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

తారాసింగ్ రిట్ పిటీషన్ కొట్టివేత

చండీఘర్, డిశంబర్ 5 :— ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంలోని నిబంధనల ప్రకారం ఆయనను నిర్బంధంలో ఉంచడం చెల్లనేరదని అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగు దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటీషన్‌ను పంజాబు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆర్. పి. ఖోస్లా నేడు కొట్టివేశారు. 1960 మే 24-నుంచి మాస్టర్ తారాసింగు ధర్మశాల జైలులో నిర్బంధంలో వున్నారు.

డిటెన్షన్ కారణాలు పిటీషనర్‌కు సమాచార వివరాలు సుస్పష్టంగా వున్నాయని పిటీషన్ కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు.

స్ట్రాస్‌బర్గ్ (ఫ్రాన్స్), డిసెంబర్ 5:— కెనడా జెట్ విమానం ఒకటినేడే డిక్కడ ఒక గ్రామంపడ్డ నేలపై కూలిపోయింది. పైలట్, మరి ఇద్దరు ప్రయాణికులు మరణించారు.

రాజమండ్రి పేపర్ మిల్లు

హైదరాబాద్, డిశంబర్ 5:— ప్రస్తుతం ప్రభుత్వం నడుపుతున్న రాజమండ్రి పేపర్ మిల్లును జాయింట్ స్టాక్ కంపెనీగా మార్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

పేపరు మిల్లు విస్తరణ పథకాలపై కేంద్రం సహాయం తీసుకునే అవకాశాన్ని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం యీ నిర్ణయం చేసింది.

ఇండియా కంపెనీ చట్టంలోని ఏదో ఒక సారథ్యంక్రిందకు వస్తే తప్ప, 25 లక్షల రూపాయలకు మించిన పెట్టుబడి గలిగి ప్రభుత్వ ఆజమాయిషీలో వున్న పరిశ్రమలకు ధన సహాయం చేయనని కేంద్రం యిటీవల రాష్ట్రాల ప్రభుత్వాలకు తెలియ జేసింది.

ప్రస్తుతం రాజమండ్రి పేపరు మిల్లులో కాగితం ఉత్పత్తిని 50 లేక 60 టన్నులకు పెంచే నిమిత్తం 4 కోట్ల రూపాయల ఖర్చును భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

విస్తరణానంతరం పేపర్ మిల్లును సమర్థవంతంగా నిర్వహించే అవకాశాన్ని కలిగించడం కోసం మిల్లు యాజమాన్యాన్ని కంపెనీయాజమాన్యంగా మార్చడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. యీ విషయాలన్నిటినీ పరిశీలించిన మీదట రాజమండ్రికాగితం మిల్లును లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వం ఉత్తరువులిచ్చింది.

"కాంగోలో పరిస్థితి అసాధారణం; విపరీతం"

- ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 5:— కాంగోలో పరిస్థితులు అసాధారణంగా వుండడమే గాక, కొంత వరకు "చోద్యంగా తలక్రిందులు ధోరణిలో" వున్నవని ప్రధానమంత్రి నెహ్రూ అన్నారు.

ఇండియాలోని దౌత్య కార్యాలయోద్యోగికార్య ఇటీవల కారులో వెడుతూ వుండగా ఆ కారును కాంగోలీస్ సైనికులు అడ్డగించిన విషయంపైన ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ ప్రస్తుతం అక్కడి మిత్రరాజ్యసమితి సేన బాగా శక్తిసంపన్నంగా ఉన్నట్లు కనుపించడంలేదని అన్నారు.

శ్రీ లుముంబా వేలు తెగి పోయినట్లు ఇటీవల పత్రికలలో వెలువడినవార్తలను ప్రధానమంత్రి ఈ సందర్భాన ప్రస్తావించి, "ఇటువంటి పరిస్థితిని గురించి మామూలు భాషలో మాట్లాడడం కష్టం" అని అన్నారు.

కాంగోలోని ఇండియా రాయబార కార్యాలయోద్యోగి భార్యపట్ల దురుసుగా ప్రవర్తించలేదని విదేశ వ్యవహారాల శాఖ పార్లమెంటరీకార్యదర్శి శ్రీ సాదత్‌అలీఖాన్ శ్రీమతి ఎహీదాలహమ్మద్ ఇంతకు పూర్వం తెలియ జేశారు. ఆమె కారులో వెడుతుండగా, ఆకారును కాంగోలీస్ సైనికులు కొందరు ఆపివేసి, వెనుకకు పంపించారనీ, ఆమెను గాయపరచడం వంటివేమీ జరగలేదని ఆయన అన్నారు.

కాంగోలో ఇండియా సిబ్బంది జీవిత, గౌరవాల రక్షణకు ఎవరు బాధ్యులని శ్రీమతి ఎహీదా అహమ్మద్ అడిగింది.

శ్రీ నెహ్రూ ఇందుకు సమాధానమిస్తూ ఆయాదేశ ప్రభుత్వాలది ప్రధాన బాధ్యత అని ఎవరైనా భావిస్తారనీ, అయితే కాంగో విషయంలో మాత్రం మిత్రరాజ్య సమితిదికూడా ఈ బాధ్యత అనీ అన్నారు.

అయితే ప్రస్తుతం ఎవరు బాధ్యులో చెప్పలేను. ఎందువల్లనంటే, కాంగోలీస్ ప్రభుత్వం అసాధారణ పద్ధతి ప్రభుత్వం. కాంగోలీస్ సైన్యం కూడా అంత అసాధారణ మైనదే. అక్కడి మిత్రరాజ్య సమితి సైన్యం ప్రస్తుతం అట్టే శక్తిమంతంగా వున్నట్లు కనుపించడం లేదు.

శ్రీ హిరేన్ ముఖర్జీ మాట్లాడుతూ, "ఇటువంటిది జరిగే పరిస్థితిని పశ్చిమదేశాలు తెచ్చిపెట్టినట్లు స్పష్టమయింది గనుక" ఈ పరిస్థితిని తట్టుకునేటందుకు ఏమి చేయాలో విచారించేటందుకు ప్రభుత్వం ఆఫ్రికా — ఆసియా దేశాలతో సహకరిస్తున్నదేమో తాను తెలుసుకొనగోరుతున్నానని అన్నారు.

శ్రీ నెహ్రూ ఇందుకు సమాధానమిస్తూ, ఈవిషయాన్ని, ముఖ్యంగా, ఏరోజు కారోజు న్యూయార్కులో మిత్రరాజ్యసమితి, ఆఫ్రికా — ఆసియా బృందం, కాంగో పరిస్థితిని గురించిన సలహాసంఘం, మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ విచారిస్తున్నారని అన్నారు.

ఈవిషయం చాలా తీవ్రమైనదనీ, అందువల్ల ఇది ఎలా పరిణమించవచ్చునో తెలియదనీ ఆయన అన్నారు. "ఇది చాలా ప్రమాదకరం"గా పరిణమించవచ్చు. "వారితో ఈవిషయమై సంప్రదింపులు జరుపుతున్నాం. ఈవిషయం పట్ల మన తీవ్ర ఆందోళనను ప్రకటించాం."

ప్రధాన మంత్రి శ్రీ రఘునాథ్ సింగ్‌కు సమాధానమిస్తూ, కాంగోలోని ఇండియా రాయబారి స్వంత వస్తువులు కొన్నిటిని, కొన్ని పత్రాలను కాంగోలీస్ అధికారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న కొందరు వశపరచుకొన్నారని తెలియజేశారు. మామూలుగా, ఇందుకు ఆక్షేపణ తెలియజేయడం జరిగింది. భారత రాయబార కార్యాలయంవారు ఆ వస్తువులను తిరిగి పొందడానికై ప్రయత్నం జరుపుతున్నారు.

భారతరాయబారికి, ఆయన భార్యకు చెందిన వస్తువులను రాబట్టుకొనడానికి ఏమి చర్యలు తీసుకున్నారని శ్రీ తంగమణి అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, వాటిని రాబట్టడానికి ప్రయత్నం జరుగుతున్నదనీ, కాని, ఈఉదయం పత్రికలలో వార్తలనుబట్టి చూస్తే ఏమీ చెప్పడానికి వీలులేదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఇండియా సిబ్బందిపైన జరిగిన దాడులకు తెలిపిన ఆక్షేపణపట్ల మిత్రరాజ్య సమితిఅధికారుల వైఖరి ఏమిటని శ్రీ హేమ్ బారువా అడిగారు.

శ్రీ నెహ్రూ ఇందుకు సమాధానమిస్తూ, కాంగోలీస్ సైనికులపైన జరిగిన దాడుల జాబితాను తాను రెండుమూడురోజుల క్రిందట ఇచ్చాననీ, ఈ జాబితాలో ఇండియా సిబ్బందిపైన జరిగిన దాడుల వివరాలేగాక ఇతరులపైన జరిగిన దాడులు కూడా వున్నవనీ అన్నారు.

"వారు (కాంగోలీస్ సైనికులు) ఎవరు ఎప్పుడు నచ్చకపోతే వారిమీద దాడిచేస్తారు. వారికి విచక్షణాజ్ఞానం లేదు. ఇది చాలా అసాధారణ పరిస్థితి. స్థానికప్రజలపైనే గాక, ఇటువంటి వాటిని ప్రేరేపించేవారిపైనకూడా గురుతర బాధ్యత వున్న"దని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అన్నారు.

లుముంబాను ఆదరించిన పదముగ్గురి వధ

కర్నల్ మొబుటూ సైనికుల దురాగతం

లియోపాల్డ్‌విల్లీ, డిశంబర్ 5:— లియోపాల్డ్‌విల్లీ నుంచి పారిపోతున్న శ్రీ పాట్రిస్ లుముంబాకు స్వాగతమిచ్చినందుకుగాను ఇక్కడికి తూర్పున సుమారు 250 మైళ్ల దూరానవున్న కిక్విట్‌లో పదమూడుమందిని కాంగోలీస్ సైనికులు చంపివేశారు.

లియోపాల్డ్‌విల్లీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ క్లియోఫస్ కమిటాటు ఈవిషయాన్ని వెల్లడిస్తూ, కాంగోలీస్ సైనికులు మరి 22 మందిని గాయపరిచారనీ, వీరిలో 12 మందికి తీవ్రంగాగాయాలు తగిలినవనీ అన్నారు.

పౌరులు సమీపాన వున్న అడవులలోనికి పారిపోయారనీ, సైన్యం రాష్ట్ర పోలీసులను నిరాయుధం చేసిందనీ తెలుస్తున్నది.

"నిరాయుధులైన పౌరులపైన ఈ దాడిని" ఆపించవలసిందిగా కాంగోలీస్ సేనాని కర్నల్ జోసెప్ మొబుటూకు శ్రీ కమిటాటు విజ్ఞప్తి చేశారు. ఈయన గృహం కిక్విట్ ప్రాంతంలోనే వున్నది.

ఒక జూనియర్ సైనికాధికారితో సహా పదమూడుమంది మరణించారని ఆయన అన్నారు.

వీరిని తీసుకుపోవడానికిగాను వస్తున్న అంబ్యులెన్సు కార్లపైన సైనికులు కాల్పులు జరిపిన కారణంగా మృతదేహాలు వీధులలో పడివున్నవని కూడా ఆయన తెలియజేశారు.

పరిస్థితి "ఉద్రిక్తంగా" వున్నదని ఆయన అన్నారు.

శ్రీ కమిటాటు, లుముంబా అనుయాయుడని చాలాకాలంగా భావిస్తూ వుండేవారు. కాని, తాను రాజకీయవాదిని కాననీ, రాష్ట్ర అధ్యక్షుడుగా తన పని కేవలం పరిపాలనానిర్వహణ అనీ గతవారంలో ఆయన ప్రకటించారు.

బ్రసెల్స్‌కు కటాంగా ప్రెసిడెంట్ షోంబే ప్రయాణం

ఎలిజబెత్‌విల్లీ, డిశంబరు 5:— కటాంగా ప్రెసిడెంట్ మోయిస్ షోంబే నేటి సాయంత్రం ఇక్కడినుంచి విమానంలో బయలుదేరి బ్రసెల్స్‌కు వెళ్లారు. కాంగో రిపబ్లిక్‌నుంచి కటాంగా విడిపోయినట్లు ప్రకటించిన తరువాత ఆయన బెల్జియం వెళ్లడం ఇదే మొదటిసారి.

ఈ పర్యటనను గురించి పత్రికా విలేఖరులు అడుగగా, బౌదోయిన్‌రాజునుకలుసుకుని, కటాంగా తరఫున పెండ్లి బహుమానాన్ని స్వయంగా అందజేయడం ఈ పర్యటనలక్ష్యమని ఆయన అన్నారు.

'కాంగో రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వం'

కర్నల్ మొబుటూ ఏర్పరుస్తాడట

బ్రజ్జవిల్లి, డిసెంబరు 5:— "కాంగో రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వం" ఏర్పాటు చేయాలని తాను భావిస్తున్నట్లు కర్నల్ జోసెప్ మొబుటూ నిన్నను ప్రకటించారు.

ఈ ప్రభుత్వంలో, తాను నియమించిన పాలకమండలి సభ్యులు వుంటారని ఆయన తెలియజేశారు.

ఇక్కడి ఫ్రెంచి రేడియోతో ఇంటర్వ్యూలో ఆయన ఈవిధంగా తెలియజేశారు.

ప్రస్తుత పరిస్థితులలో "ఫలప్రదంగా, నిజ ప్రాతినిధ్య పార్లమెంటు సమావేశాన్ని ఏర్పాటు చేయడం అసాధ్యం" అని ఆయన అన్నారు.

"తాత్కాలిక ప్రభుత్వం" లో ఇప్పటివారే ఇప్పటి ఆధిపత్యానే పనిచేస్తారా అని అడుగగా "అంతే" అని ఆయన సమాధానం చెప్పారు.

పాట్రిస్ లుముంబాను తన సైనికులు అరెస్టు చేయడంతో తూర్పురాష్ట్ర తిరుగుబాటు సమస్య "కొంతవరకు పరిష్కారమయింది" అని ఆయన అన్నారు.

"కార్లు వారేతులో వున్నవి. రవాణా విషయంలో నాకేమీ దిగులులేదు" అని ఆయన ప్రకటించారు.

లుముంబా "పని అయిపోయింది" దనికూడా కర్నల్ మొబుటూ అన్నారు.

ప్రెసిడెంట్ కసావుబూ ఏర్పాటు చేయాలనుకుంటున్న రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారా అని అడుగగా ఆయన ఇలా సమాధానం చెప్పారు: "అన్నిటినీ మించి నేను సైనికుడిని. పరిస్థితి ఇప్పుడు చక్కబడుతున్నందున రాజకీయ వ్యవహారాలలో పాల్గొనడం నాపనిగాదు. రాజకీయ నాయకులు వారిపనులు వారు చూసుకోవాలి."

కర్నల్ జోసెఫ్ కొకోలో సమాధివద్ద కసావుబూ

ఇటీవల ఇక్కడి ఘనా రాయబార కార్యాలయం బయట జరిగిన పోరాటంలో మరణించిన కాంగో సహాయ సైన్యాధ్యక్షుడైన లెఫ్టినెంట్ కర్నల్ జోసెఫ్ కొకోలో సమాధివద్ద ప్రెసిడెంట్ కసావుబూ ప్రస్తుతం వున్నారు. ఈ సమాధి లియోపాల్డ్‌విల్లి రాష్ట్రంలోని తూర్పు ప్రాంతంలో వున్నది.

శ్రీ దయాళ్‌కు హామర్‌షెల్డ్ ఆదేశం

న్యూయార్కు, డిసెంబర్ 5 :— కాంగోలో తాజాపరిణామాలను గూర్చి వివరిస్తూ వెంటనే ఒక నివేదికను పంపవలసిందిగా మిత్రరాజ్యసమితి కార్యదర్శి హామర్‌షెల్డ్ నేడు కాంగోలోని తన ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్‌ను కోరారు.

కాంగో సంఘటనలను గూర్చి "ఆవేశంతో పక్షపాతంగా ఏర్పడిన ప్రభుత్వం పరిస్థితిని" గూర్చి వీలైనంత త్వరలో పూర్తి సమాచారాన్ని అందజేయాలని సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ వెలెరియన్ జోరిన్ నేటి ఉదయం తనని అభ్యర్థించడాన్ని పురస్కరించుకొని హామర్‌షెల్డ్ ఈ చర్య తీసుకొన్నాడు.

ప్రైవేటురంగంలో పంచదార ఫ్యాక్టరీలు

స్థాపనకై 17 దరఖాస్తులు ప్రభుత్వానికి చేరినవట

హైదరాబాద్, డిసెంబరు 5:— ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రైవేటు రంగంలో పంచదార ఫ్యాక్టరీలను స్థాపించడానికై 17 దరఖాస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి చేరినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు శాసన మండలిలో శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈ దరఖాస్తు లన్నింటినీ భారత ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగిందనీ, వీటిలో తూర్పు గోదావరి జిల్లాలో రెండు ఫ్యాక్టరీల స్థాపనకు మాత్రం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందనీ ఆయన చెప్పారు. ఈ రెండు ఫ్యాక్టరీలలో ఒకదాని ఉత్పాదన శక్తి రోజుకు 150 టన్నులు, రెండవదాని ఉత్పాదన శక్తి రోజుకు 150 నుంచి 500 టన్నులవరకు వుంటుందని కూడా ఆయన తెలియజేశారు.

7 దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదనీ, దరఖాస్తులు యింకావిచారణలోనే వున్నాయనీ, 5 దరఖాస్తులు యీ యేడాది ఏప్రియల్‌లో జరిగిన లైసెన్సుల సంఘం సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయనీ, నాటికి లైసెన్సులు యివ్వడానికి ఆ సంఘం సిఫార్సు చేసిందనీ శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, డిసెంబరు 5:—

నేటి ఓపెనింగ్	32.14
నేటి క్లోజింగ్	32.32

తాజా వార్తలు

నైల్‌నది ఉపశాఖలు అడ్డగిస్తానని మొబుటూ ప్రకటన

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబర్ 5 :— ఈజిప్టు, సుడాన్ దేశాలు స్టాన్లీవిల్లీలోని పాలక యంత్రాంగానికి సహాయాన్ని పంపేమాటైతే తాను నైలునదికి ప్రధాన ఉపశాఖలుగా వున్న రెండింటినీ అడ్డగించగలనని కర్నల్ మొబుటూ నేడు ప్రకటించాడు.

"ఆఖరికి నా సైన్యాన్ని నైలు నదిలోకి చుక్కనీరయినా చేరకుండా చేసేందుకు కార్మికులుగా మార్చేందుకు సంసిద్ధంగా వున్నాను" అని మొబుటూ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఫియోఫే లావోస్ తటస్థప్రభుత్వ స్వాధీనం

వియెంటైన్, డిశంబరు 5 :— లావోస్ తటస్థ ప్రభుత్వంతో భాగస్వాములు అయిన వామపక్ష పథేట్ లావోస్ గెరిల్లాలు దక్షిణ ప్రాంతంలోని కీలకనగరమైన 'ఫియోఫే'ను స్వాధీనం చేసుకొన్నట్లు ఇక్కడి ప్రభుత్వ వర్గాల వారు తెలియజేశారు.

రష్యా మ్యాపులలో భారత సరిహద్దులు

లోక్‌సభలో నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5 :— రష్యా మ్యాపులలో కొన్ని భారతభూభాగాలను చైనా భూభాగాలుగా, చూపిన విషయాన్ని రష్యాప్రభుత్వదృష్టికి ఉత్తరాల ద్వారా, సంభాషణల ద్వారాను భారతప్రభుత్వం తెచ్చిందనీ, ఆ విషయం చూస్తామని మాత్రం రష్యా ప్రభుత్వం ఎప్పుడూ సమాధాన మిస్తున్నదనీ ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

"ఇటువంటి విషయాలలో విదేశప్రభుత్వం పైన అదేపనిగా ఒత్తిడి తీసుకు రాలేము," అని శ్రీ నెహ్రూ కొన్నిప్రశ్నలకు సమాధాన మిచ్చారు.

చైనా భారతదేశాల మధ్య సరిహద్దు వివాదం పరిష్కార మయేవరకు ఆ ప్రాంతాలను కనీసం వివాదప్రాంతాలుగా చూపవలసి రష్యా ప్రభుత్వాన్ని కోరరాదా అని శ్రీ వి. సి. శుక్లా ప్రధానిని ప్రశ్నించారు.

రష్యా ప్రభుత్వానికి ఒక రిమైండర్ వ్రాశామని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ యస్. ఎ. ఖాన్ అంతకుముందు లోక్‌సభలో చెప్పారు.

ఇంతవరకు సమాధానం ఇవ్వక పోవడంలో రష్యా ప్రభుత్వపు ఉద్దేశ మేమిటని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ శుక్లా మరొక ప్రశ్నవేశారు.

భారతదేశంలో మ్యాపులు ప్రకటించినటువంటి యూరప్‌లో చాలా దేశాలు వాటి మ్యాపులలో భారతదేశ సరిహద్దులను చూపలేదని శ్రీ నెహ్రూ సమాధాన మిచ్చారు. ఈ విషయంలో ఆ దేశాలకు ఆదేశాలుపంపడం చాలా కష్టమన్నారు.

ఆ విషయాన్ని చూస్తామని ఒకసారి, ఆయా దేశాలలో మ్యాపులను ప్రయివేటు కంపెనీలు ప్రచురించాయని మరొకసారి సమాధానాలు వస్తున్నాయనీ, ఆ విషయాన్ని చూస్తామని మాత్రం రష్యాప్రభుత్వం ఇప్పటివరకు తెలుపుతున్నదనీ ప్రధాని సమాధానమిచ్చారు.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ నిర్మాణం :

పంత్, లాల్‌బహదూర్, నెహ్రూలతో గుప్త చర్చ

మంగళవారం ప్రమాణస్వీకారం చేసే మంత్రివర్గంలో కొన్నిస్థానాలు ఖాళీగా ఉండగలవట

ఢిల్లీ, డిసెంబర్ 5:— మంగళవారం నాడు పదవీ స్వీకారం చేయవలసి ఉన్న ఉత్తర ప్రదేశ్ నూతన మంత్రివర్గంలో ఉండవలసిన సభ్యులను గురించి చర్చించి నిర్ణయానికి రావటం కోసం యు. పి. ప్రధాన నాయకులైన ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ పంత్, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ సి. బి. గుప్తా గతరాత్రి మూడుగంటలసేపు జనాంతిరంగా సంభాషణలు జరిపారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ వెళ్లిన తరువాత మిగిలిన మువ్వురు మరొక రెండు గంటలసేపు సంభాషణలు జరిపారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఈ చర్చలలో పాల్గొనలేదు. కాని ఈ చర్చలు జరుగుతుండగానే శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వాటి వివరాలను శ్రీ సంజీవరెడ్డికి రెండుసార్లు తెలియచేశారు.

కొత్త మంత్రివర్గంతో తాము ఎలాంటి సంబంధం పెట్టుకొనదలచలేదని ప్రకటించిన 19 మంది మంత్రులు ఉపమంత్రులు కొంతకాలంవరకు కొత్త మంత్రివర్గంలోచేరే అవకాశం లేకపోయినప్పటికీ నూతన మంత్రివర్గాన్ని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యమిచ్చే రీతిలో తయారు చేయవలసిందిగా శ్రీ గుప్తాకు కాంగ్రెసు హైకమాండు సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

మంత్రివర్గంలో మొత్తం 30 మంది ఉండవచ్చునని భావిస్తున్నారు. 11 మంది కేబినెట్ మంత్రులు, 6 గురు స్టేట్ మంత్రులు, 8 మంది ఉపమంత్రులు, 5 గురు పార్లమెంటరీ కార్యదర్శులు ఉండవచ్చు.

డిసెంబరు 6 వ తేదీన మంత్రివర్గ సభ్యుల పేర్లన్నీ ప్రకటించబడకపోవచ్చుననీ, పదవీవిరమణ చేస్తున్న మంత్రివర్గంలోనివారు కొందరు చేరటానికి వీలుగా కొన్ని స్థానాలు ఖాళీగా ఉంచవచ్చుననీ భావిస్తున్నారు.

రెండు సంవత్సరాలక్రితం డాక్టర్ సంపూర్ణానంద్ మంత్రివర్గం నుంచి రాజీనామా చేసిన వారందరూ రేపు ప్రమాణ స్వీకారంచేసే మంత్రివర్గంలో ఉండగలరనికూడా తెలుస్తున్నది.

ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న మంత్రివర్గ సభ్యుడు శ్రీ హుకుంసింగుకు కేబినెట్ మంత్రిపదవిని ఇస్తానని శ్రీ గుప్తా ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

రేపు ప్రమాణ స్వీకారం చేసేవారిలో ఈ క్రిందివారు ఐదుగురు ఉంటారని అనుకొంటున్నారు. శ్రీ చరణసింగ్, ఆచార్య జుగుల్‌కిశోర్, మంగ్లా ప్రసాద్, శ్యామ్‌ధర్ మిశ్రా, శ్రీమతి సుచేత కృపలానీ.

రాజ్యాంగ సవరణ బిల్లు :

కేంద్రం ప్రతులు పంపినా సభ్యులకు బెంగాల్ ప్రభుత్వం అందజేయనిస్థితి

రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి డా. బి. సి. రాయ్ విచార ప్రకటన

కలకత్తా, డిసెంబర్ 5:— శాసన సభ్యులకు పంచే నిమిత్తం రాజ్యాంగం (సవరణ) బిల్లు ప్రతులు 400 తమకు కేంద్రంనుంచి అంది ఉన్నప్పటికీ ఆ ప్రతులను పంచడం జరుగనందుకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేడు రాష్ట్ర అసెంబ్లీలో తన విచారాన్ని తెలిపారు.

రాజ్యాంగ సవరణ బిల్లు ప్రతులను శాసనసభ్యులకు పంచకపోవడం శాసనసభ హక్కులకు భంగం కలగజేస్తున్నదని ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ జితిన్ చక్రవర్తి ప్రవేశపెట్టిన ఒక ప్రివిలేజి తీర్మానానికి సమాధాన మిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ పైవిధంగా తన విచారాన్ని తెలియపరిచారు.

నవంబర్ 29 వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో బేరుబారి సమస్యపై చర్చ జరిగిన సందర్భంలో, కేంద్రంపంపిన రాజ్యాంగసవరణబిల్లు తాలూకు ప్రతి తమకేదీ అందలేదనీ, అందిన ఒక్క ప్రతీ తన ద్వారానే అందినదనీ, ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పిన విషయాన్ని శ్రీ జితిన్ చక్రవర్తి స్పీకర్‌కు గుర్తుకు తెచ్చారు.

శాసనసభ్యులకు పంచడానికై ఈ బిల్లు తాలూకు అనేక ప్రతులు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి పంపినట్లు ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో తెలియజేసారని అంటూ, శ్రీ జితిన్ చక్రవర్తి, "మంత్రులు, కనీసం ముఖ్యమంత్రి అయినా శాసనసభలో సత్యం చెబుతారని మేము ఆశిస్తున్నాము' అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ చర్య శాసన సభ హక్కుకు భంగం కలిగించే విధంగా లేదని స్పీకర్ శ్రీ బంకింకర్ అనగా, శ్రీ జ్యోతిబాసుతో సహా అనేకమంది ప్రతిపక్ష సభ్యులు శాసనసభలో లేచి నిల్చుని నిజానికి బిల్లు తాలూకు అనేక ప్రతులు ముఖ్యమంత్రికి అంది ఉన్నప్పటికీ, ఆయన తనకు కేంద్రం నుంచి ఒక్క ప్రతికూడా అందలేదని అసెంబ్లీలో చెప్పారని పునరుద్ఘాటించారు.

ఈసమయంలో శ్రీ బి.సి. రాయ్ అసెంబ్లీలో లేనందువల్ల, ఆయనవరాగానే ఈ విషయాన్ని మాట్లాడగలనని స్పీకర్ ప్రతిపక్ష సభ్యులకు చెప్పారు.

విశ్రాంతి సమయం తరువాత ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ క్రింది విధంగా ప్రకటించారు: "పార్లమెంటులో ప్రధాని ప్రకటనను నేను పరిశీలించాను. కేంద్రం నుంచి బిల్లు తాలూకు ప్రతులు400 అందినవి. వీటిని సభ్యులకు పంచడానికి కార్యదర్శికిచ్చాను. ఈ విధంగా యీ సంఘటన జరిగినందుక నేను విచారిస్తున్నాను.

విదేశ దురాక్రమణ - భారత కమ్యూనిస్టు వైఖరి

రాయపూర్, డిశంబర్ 5:— చైనాతోసహా ఏ విదేశం జరిపే దురాక్రమణనైనాసరే, ఎదుర్కొనుటలో కమ్యూనిస్టుపార్టీ నెహ్రూ ప్రభుత్వాన్ని దృఢంగా బలపరుస్తుందని శ్రీ పి. సి. జోషి నేడిక్కడ ప్రకటించారు.

భారతప్రభుత్వం ఆమోదించే సరిహద్దును, కమ్యూనిస్టుపార్టీ బలపరచగలదనికూడా ఆయన అన్నారు.

శ్రీ జోషి భారత కమ్యూనిస్టుపార్టీ మాజీ కార్యదర్శి, ప్రస్తుతం కార్యవర్గ సభ్యుడు.

ఆంధ్రప్రదేశ్ శాసన సంగ్రహం

హైదరాబాద్, డిసెంబరు 5 :— ఆంధ్రప్రదేశ్ చట్టాలను అన్నింటినీ క్రోడీకరించి శాసన సంగ్రహాన్ని గ్రంథ రూపంలో వెలువరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిందనీ, యిప్పటికి 1900 పుటల భాగం ముద్రణ పూర్తి అయిందని ఆర్థిక, న్యాయశాఖామంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో తెలియజేశారు.

రాష్ట్రంలో అమలులో వున్న కొన్ని చట్టాల పేర్లను సవరించడానికై ప్రతిపాదింపబడిన బిల్లుపై జరిగిన చర్చలో ఆయన పై విషయాన్ని వెల్లడించారు.

శాసనాలను సంఘటిత పరచడమున్నది క్రమేణా జరుగవలసినదేకాని, ఒక్కసారిగా సాధ్యంకాదనీ, యీలోగా ముఖ్యమైన వాటిని సంఘటిత పరచడం జరుగుతున్నదనీ ఆయన చెప్పారు.

ఒక లా కమిషన్ నియమించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో వున్న శాసనాలు — మద్రాసు శాసనాలు, ఆంధ్ర శాసనాలు, హైదరాబాదు శాసనాలు అనే విభిన్న పేర్లతో పిలువబడుతూవుండడం వివాదాలకు వీలిస్తున్నందున, వీటిని సంఘటితపరిచే వుద్దేశంతో యీ బిల్లును ఆర్థికమంత్రి ప్రతిపాదించారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీమతి సదాలక్ష్మి స్పీకర్ స్థానే సభాకార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ బిల్లును శాసనసభ ఆమోదించింది.

శ్రీయుతులు జి. యమునందారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, ఎస్. వి. కృష్ణావతారం యీ బిల్లుపై ప్రసంగించారు.

సమితి లుముంబాకు స్వేచ్ఛ కలిగించాలి

ఆక్రా, డిశంబర్ 5 :— కాంగో సైన్యాల స్వాధీనంలో వున్న శ్రీ పాట్రిస్ లుముంబాకు స్వేచ్ఛ కలిగించేందుకు మిత్రరాజ్య సమితి వెంటనే జోక్యం కల్పించుకోవాలని అఖిల ఆఫ్రికా రాజ్యాల మహాసభ సెక్రెటరీ జనరల్ శ్రీ అబ్దులాయే దయాలో యీనాడ యిక్కడ విజ్ఞప్తి చేశారు. అరెస్టు చేయబడిన లుముంబా మంత్రులను, పార్లమెంటు సభ్యులను విడుదల చేయాలని కూడా ఆయన యీ ప్రకటనలో పేర్కొన్నారు. ఆఫ్రికా రాజ్యాల వారందరూ ట్రేడ్ యూనియన్లు, యువజన సంస్థలతో సహా లుముంబా అరెస్టుకు తమ నిరసనను తెలియజేయాలని అన్నారు.

బెల్జియంతో ఘనా తెగతెంపులు

ఆక్రా, డిసెంబరు 5 :— కాంగోలో ఇటీవలి పరిణామాలకు బాధ్యత బెల్జియందేనని భావించి, ఆదేశంతో దౌత్య సంబంధాలను ఘనా తెగతెంపులు చేసుకున్నట్లు నేడిక్కడ అధికార ప్రకటన జరిగింది.

కల్లూరు, డిశంబరు 5:— కల్లూరు బ్లాక్ ప్రాంతంలో 1956—57 సంవత్సరంలో జపాను వరిసాగు పద్ధతిని ఒక్క ఎకరం కూడా సాగు కాలేదనీ, అయితే ఆ సంవత్సరంలో 500 అయినట్లు అధికారరీత్యా తెలియచేయబడిందని తాము గత నెలలో మధిరసమితి ప్రారంభోత్సవంలో అన్నామనీ, 1959 లో అలా జరిగినట్లు అన్న సంగతి సరికాదనీ, కల్లూరు సమితి అధ్యక్షులు శ్రీ ఎల్. నరసయ్య వ్రాస్తున్నారు.

పాలకొల్లులో గీతా ఉపన్యాసాలు

పాలకొల్లు, డిశంబరు 5: — పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వరాలయంలో శ్రీ శంకరానంద స్వాములవారి భగవద్గీతోపన్యాసాలు మొన్న ప్రారంభమైనవి. వీరి హిందీ భాషణాన్ని 'గీతావాణి' పత్రికా సంపాదకులు శ్రీ రామకృష్ణానంద స్వామివారు తెనిగించినారు.

పుర ప్రముఖులు శ్రీ బొళ్ల వెంకట సుబ్బారావుగారు సభను ప్రారంభించారు. శ్రీ స్వాములవారు భగవద్గీతలోని ఏడవ అధ్యాయాన్ని ప్రారంభించారు.

శ్రీ స్వాములవార్లను దేవాలయ పర్యవేక్షలో మేనేజింగు ట్రస్టీ శ్రీ బొళ్ళ వెంకట సుబ్బారావు, ట్రస్టీ శ్రీ మామిడి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వడిపల్లి తిరుపతిరాజు, వైస్‌ప్రెసిడెంటు, వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ కొండేటి వెంకటరాజగుప్త, మునిసిపల్ కమిషనర్ శ్రీ ఆర్. రామానుజులునాయుడు, శ్రీ సత్యనారాజు వెంకట గోపాలకృష్ణ (వస్తాదు) రాజు, శ్రీ వి. బంగారరాజు, శ్రీ నందివాడ శ్రీరాములు ప్రభృతులు స్వాగతమిచ్చారు.

స్వామీజీ రాక సందర్భంలో మాజీ వైస్ చైర్మన్ శ్రీ నందివాడ వెంకట రంగయ్య స్వామివారి పరివారమునకు భిక్ష, భోజన సత్కారమిచ్చినారు. శ్రీ బ్రహ్మానంద స్వాములవారి గీతాభవనంలో ఆతిథ్యభిక్షా స్వీకారం జరిగినది.

శ్రీ స్వాములవారు ఉపన్యాసప్రథమంలో గీతాప్రాశస్త్యాన్ని తెలిపి గీతలోని మొదటి ఆరధ్యాయాంసాలాన్ని ప్రవచించినారు.

భగవద్గీత ధర్మశబ్దంతో ప్రారంభమైంది. ధర్మ మనగా ధారణచేసే వస్తువు. సమస్తమును ధరించేవాడు భగవంతుడే కాబట్టి, ధర్మశబ్దం భగవంతునికే చెల్లుతుంది. ధర్మశబ్దంతో అనగా మంగళాచరణంతోనే భగవద్గీత ప్రారంభమైనదన్నమాట. శ్రవణంచేయుట ఒకకళ. అర్జునుడు శ్రవణంచేసినట్లు చేయాలె. ఆయన ఒక్కొపర్యాయం విన్నాడు. ఉత్తమప్రయోజనం పొందినాడు. చపలచిత్తు లెన్నిమార్లు విన్నా ప్రయోజనం సున్న. చెప్పే విషయంపై విశ్వాస లేదనే కారణంతో శ్రీరామకృష్ణ పరమహంస రాణి రాసమణిని చెంపపై కొట్టాడు. ఏకాగ్రచిత్తంతో విన్నవాడు తక్షణమే అర్జునుడు లాగా స్వానుభవాన్ని సంపాదిస్తాడు.

సింహావలోకన న్యాయంతో గడచిన ఆరధ్యాయాలను చర్చించి శ్రీ స్వామివారు క్రమాగతంగా ఏడో అధ్యాయప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ ఉపన్యాసాలు 15 రోజులు యిరువూటలా జరుగుతవి.

న్యూఢిల్లీ, డిశంబర్ 5 :— అమెరికా ఎగుమతి దిగుమతుల బ్యాంకునుంచి కొత్తగా 50 మిలియన్ల డాలర్ల ఋణాన్ని తీసుకోడానికి ఇండియా ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నది. యీ విషయంలో ఉభయ దేశాలకు జరిగే ఒప్పందంపై సంతకం చేయడానికి ఇండియా రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లాకు భారత ప్రభుత్వం అధికారం యిచ్చింది.

డీలర్లు కావలెను

రాకెట్ బ్రాండ్

మైదా, సూజి, అట్టా, పొట్టు, బ్రాన్‌ఫ్లేకులు వగైరాలకు
ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, మద్రాసు స్టేట్సులో
డీలర్లు కావలెను
దరఖాస్తులు మాకు 10-12-60 లోగా చేరవలెను.
హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్సు కంపెనీ లిమిటెడ్,
మూసెరెట్ మంజిల్, అబిడ్ రోడ్, హైదరాబాద్.
Tel. Nos: 4774 & 4675 Telegram: ROLLFLOUR
SABA

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
64 పేజీలు 14-12-60 25 న. పై.
విశేషాలు
కాలువలమలుపులో కోయిలల పిలుపు — రావూరు
సత్తెయ్యోదంతం — పురాణ కృష్ణమోహనరావు
పలుదేశాల పోర్చుగీసు తీరు — లోకాలోకనం
కథలు
కృష్ణవేణి, తాత్త్విక సంగీతం, మూగవోయిన మురళి,
అసలు మినహా (నాటకం), అంతాగమ్మత్తు
వివిధ విషయాలు
లండన్ పరిసరాల్లో పార్కులు, పట్టణాలు — శ్రీ కె. నరసయ్య
పాఠకుల ఉత్తరాలు, వెంకటేశ ప్రపత్తి, నాటకదర్శిని,
సాముద్రికం, వారఫలాలు, ప్రభసుడికట్టు
చిత్రప్రభ
రాజశ్రీ పరిచయం, చిత్రలోకం వార్తలు, పెండేకోట ప్రతిభ
ప్రమదావనం
కర్టెన్లు — జవాబులు



ఈనాడు మనం క్షయ వ్యాధిని నివారించి అదుపులోపెట్టవచ్చు. అయినా ఈ దేశంలో అనేకమంది క్షయవ్యాధితో ప్రతిరోజు మరణిస్తున్నారు. ప్రతివారు సహాయంచేస్తే, ఈ వ్యాధిని పూర్తిగా రూపుమాపవచ్చు. అందులో ఒక ఏర్పాటే టి. బి. సీల్సు కొనుటే.

ఈ సీల్సుకొని మీ ఉత్తరాలకు అంటించండి. మీ గ్రీటింగు కార్డులపైన, బహుమతి పార్శిల్సుపైన అంటించండి.



టి. బి. సీల్సు ... టి. బి. అసోసియేషన్‌తోను ఏజన్సీలవద్ద దొరుకును.

ఎనిమిదవ టి బి సీలు విక్రయ ఉద్యమం, (న్యూ ఢిల్లీ, టి బి అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారిచే ఏర్పాటు చేయబడింది.)

ప్రకటన: ఇండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా.

వాన్‌గార్డు ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
11—12 సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు—1.

ఉత్తర ఆర్కాటు, చిత్తూరు జిల్లాలనుండి మోటార్ ఇన్స్యూరెన్సు వ్యాపారం కన్వాసుచేసే నిమిత్తం ఏజంట్లుగాను, ఇన్‌స్పెక్టర్లుగాను పని చేయడానికి సమర్థతగల యువకులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

వివరములకు జనరల్ మేనేజరుకు వ్రాయండి.

విద్యాలయ నిర్వహణకై ప్రత్యేక శిక్షణ కేంద్రం

ప్రపంచ విజ్ఞాన సమితి సహాయంతో న్యూఢిల్లీలో వచ్చే జులైలో ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 4 — ఉపాధ్యాయులను విద్యావంతులను కావించడానికై ఆసియా దేశాల ప్రాంతీయకేంద్ర శిక్షణాలయం ఈ సంవత్సరమే భారతదేశంలో నెలకొననున్నది. దీనికి ప్రపంచ విజ్ఞానసమితి సర్వవిధాలతోడ్పడానికి వాగ్దానం కావించింది.

హిందూమహాసముద్రంలో ఇంతవరకు తెలియరాని అద్భుత రహస్యాలను పరిశోధించడానికై, సముద్రగర్భ పరిశోధనకున్నూ కూడా భారతదేశంలో ఏర్పాటు కానున్నది. భారతదేశం తలపెట్టిన ప్రాథమిక నిర్బంధ విద్య ప్రణాళికను పూర్తి కావించడానికై ప్రపంచ విజ్ఞాన సమితి హెచ్చుగా సహాయం చేయగలదని ఆశించబడుతున్నది.

పారిస్‌లో జరిగిన ప్రపంచ విజ్ఞాన సమితి మహాసభకు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి నాయకత్వాన భారత ప్రతినిధివర్గం హాజరై ఇటీవలనే స్వదేశానికి తిరిగి వచ్చింది. భారత ప్రతినిధి వర్గం కావించిన సూచనలు ఫలించినవనీ, ఈ ప్రణాళికలను ప్రపంచ విజ్ఞాన సమితి ఆమోదించడమేకాక, తన సహాయం చేయడానికి తన సంసిద్ధత ప్రకటించినదని తెలియవస్తున్నది.

వ్యక్తులకు విద్యాసంస్థల నిర్వహణ కార్యక్రమాలలో తగు తర్ఫీదు ఇవ్వడానికై న్యూఢిల్లీలో ఈ ఏడే ఒక శిక్షణకేంద్రం ఏర్పడుతుంది. ఈ కేంద్రం వచ్చే జులై నాటికి ప్రారంభం కాగలదని అనుకుంటున్నారు.

హైదరాబాద్, డిసెంబరు 4:— మెదక్ జిల్లా తృతీయ పశు ప్రదర్శన డిశంబరు 6, 7, తేదీలలో రామాయంపేటలో జరుగుతుంది.

వైద్య కళాశాలల పరీక్షా ప్రణాళికలు

చక్కదిద్దడానికి కమిటీని నియమించాలని శ్రీ కర్మార్కర్ సూచన

హైదరాబాదు, డిసెంబరు 4:— దేశంలో వైద్య పరీక్షల పాఠ్య ప్రణాళికను పరీక్షించి తగిన సిఫార్సులు చేయడానికి కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఒక కమిటీని నియమించాలని నేడు ఇక్కడ సూచించారు.

వైద్యవిద్యాభివృద్ధికి ఏర్పడిన భారతీయ సంఘానికి జూబిలీ హాలులో ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ కర్మార్కర్ ప్రస్తుత వైద్య విద్యావిధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

విద్యార్థులు సమర్పించిన విజ్ఞానాన్ని పరీక్షించడానికి పరీక్షలు జరగనున్నట్లుగా కనిపిస్తున్నాయనీ, విద్యార్థులను క్రాస్ పరీక్షచేసి వారిలోటు కనుక్కోడానికి పరీక్షాపత్రాలు ఉద్దేశింపబడినటుల ఉంటున్నాయనీ శ్రీ కర్మార్కర్ విమర్శించారు.

విద్యార్థులు పాఠ్యపుస్తకాలను కంఠతో వల్లె వేయడం కూడదనీ, వైద్యవృత్తిని సామాన్య విజ్ఞానంతో జయప్రదంగా సాగించగల్గినవారుగా ఉండాలనీ శ్రీ కర్మార్కర్ తెలియజేశారు.

దేశంలో వైద్యవిద్యను పెంపొందించజేయడానికి యీసంఘం విజయవంతంగా కృషిచేయాలని తాను కాంక్షిస్తున్నట్లు శ్రీ కర్మార్కర్ తెలియజేశారు. వైద్య విద్యకు సంబంధించి పరస్పరం అభిప్రాయాలు వ్యక్తం చేసుకోడానికి అనువైనసంస్థగా యీ సంఘం కృషి చేయగలదని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన చెప్పారు.

భారతీయ వైద్య పరిశోధన మండలి యీ సంఘాన్ని స్థాపించడం తమకు సంతృప్తి కలిగిస్తుందని మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, యీసంఘం అధ్యక్షుడు అయిన డాక్టర్ ఏ. లక్ష్మణస్వామిమొదలియార్ తమ అధ్యక్షోపన్యాసంలో అన్నారు.

"వైద్య పరిశోధకమండలి ద్వారా లభించే సౌకర్యాలను వైద్యకళాశాలలలోని కొందరు అధ్యాపకులు వినియోగించుకొంటున్నప్పటికీ, వైద్యవిద్య, వైద్యపరిశోధన పరస్పర సమన్వయంతో కొనసాగటంఅనేది యింకా అంతగా జరగడంలేదని, అండర్—గ్రాడ్యుయేట్, పోస్ట్—గ్రాడ్యుయేట్ దశలు రెండింటిలోనూ, వైద్యవిద్యను అభివృద్ధి చేయడం, వైద్య పరిశోధనలను ప్రోత్సహించడం యీసంఘం ఏకైకలక్ష్యమనీ ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కె.ఎన్. రావు సభ్యులకు స్వాగతం చెప్పారు.

లూధియానా క్రిస్టియన్ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ మెల్విన్‌ఆల్వెన్‌కావ్‌బర్గ్, రాక్‌ఫెల్లర్ సంస్థకు చెందిన డాక్టర్ లిరాయ్ ప్రభృతులు కూడా యీ సందర్భంలో ప్రసంగించారు.

ఢిల్లీలోని మౌలానా ఆజాద్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎల్. తానేజా సమావేశ కర్త నివేదికను సమర్పించారు.

వరంగల్ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. లక్ష్మీనారాయణ వందనసమర్పణ చేశారు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ పరిస్థితిని గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ పరిస్థితిని వివరాలున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహాలు లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు చూచి పూర్తి పైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల సొమ్ము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించిచూడుడు. నీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City

సైకిళ్లలో మొదటగా చెప్పదగ్గ



75 ఏళ్లుగా ప్రసిద్ధి

రాలె

సెన్-రాలె

SAC-72 TEL

క్రమంతప్పక వాడండి

నీమ్ టూత్ పేస్ట్

చిగుళ్లు ఆరోగ్యవంతంగా పళ్లు గట్టిగా వుండాలంటే బాల్యంనుంచి వాడండి.

ఉత్పత్తిదారులు: కలకత్తా కెమికల్

NIP 190 TE

చార్మిస్ స్నో

మీ సౌందర్యమును పెంపొందించుటే గాక..

అన్ని ఋతువులలోను.... కాపాడును

ప్రత్యేకమైన సువాసనతో కూడినది



CS O 5 TEL.

వోటర్ల జాబితా నిబంధనలు

సవరిస్తూ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 4:— భారత ప్రభుత్వం, ఎన్నికలసంఘం సలహాను పురస్కరించుకొని వోటర్ల జాబితాలను తయారు చేయడంలోను, పునఃపరిశీలించడంలోను, ప్రస్తుతం అనుసరించబడుతున్న పద్ధతిని మార్పు చేస్తూ కొత్త నిబంధనలను జారీచేసింది.

1961 జనవరి 1 నుంచి అమలులోకి రాగల ఈ కొత్త నిబంధనలను అనుసరించి, రిజిస్ట్రేషన్ ఆఫీసరు నిర్ణయానికి వ్యతిరేకంగా ఎవరైనా అపీలు చేసుకోదలిస్తే, ఆ అపీలును ఎన్నికల సంఘం నియమించిన ఒక ఉద్యోగికి చేసుకోవలసి ఉంటుంది. అయితే, అపీలుచేసే వ్యక్తి తన ఫిర్యాదును ముందుగా రిజిస్ట్రేషన్ ఆఫీసరుకుకూడా తెలుపవలసివస్తుంది. జరుగగల ప్రధానమైన మార్పును అనుసరించి వోటర్ల జాబితాలలో పేర్లు చేర్చే విషయానికి, చేర్చబడిన పేర్లపైన యున్న అభ్యంతరాలకు సంబంధించిన ఫిర్యాదులను, వివాదాలను లోగడ పరిష్కరిస్తూ వచ్చిన ప్రత్యేక పునఃపరిశీలనాధికారికాకుండా, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు పరిష్కరించగలడు.

వోటర్ల పేర్ల జాబితాలో తమపేర్లు చేర్చలేదని ఎవరైనా ఫిర్యాదు చేయదలచినట్లయితే, వారి ఫిర్యాదుపత్రంపై అంతకుపూర్వమే జాబితాలో పేరు నమోదు చేయించుకొన్న ఆ ప్రాంతపు ఒక వోటరు సంతకంకూడా ఉండాలి.

తెలంగాణాలో స్వతంత్ర పార్టీ

రాజకీయపాఠశాలల నిర్వహించుటకు కార్యకర్తల నిర్ణయం

హైదరాబాదు, డిశంబరు 5:— తెలంగాణా ప్రాంతానికి చెందిన స్వతంత్రపార్టీ శాఖ నిజామాబాదులో వచ్చే జనవరిలో ఒక రాజకీయ పాఠశాలను నిర్వహించాలని నిశ్చయించింది.

రంగా భవనంలో మున్సిపల్ శ్రీ బి. రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీల కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పింఛను తీసుకుంటున్న మాజీ రెవెన్యూ బోర్డు సభ్యుడు నవాబ్ ముస్తఫా అలీఖాన్, మాజీ జిల్లాజడ్జి ఎస్. సుబ్బారాజు [illegible] స్వతంత్రపార్టీలో చేరినట్లు ప్రకటించబడింది.

తెలంగాణాలో పార్టీ పరిస్థితిని ఈ సమావేశంలో చర్చించి ఇంకా బలపడేందుకు కృషి చేయుటకు నిశ్చయించారు.

బొబ్బిలి కౌన్సిల్ ఉపాధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, డిసెంబరు 4:— బొబ్బిలి పురపాలక సంఘం ఉపాధ్యక్షులుగా వున్న శ్రీ పలవల అప్పలస్వామిని ఆ పదవినుంచి తొలగిస్తూ, ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. గత అక్టోబరు 8 న ఆయనపై పురపాలకసంఘం విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదించింది.

లాంగ్జూనుండి చైనా సేనల ఉపసంహరణ

అంటు వ్యాధుల కారణంగా జరిగిందట: తమకీవార్త తెలియదని భారత ప్రభుత్వ ప్రకటన

షిల్లాంగు, డిసెంబర్ 4:— అంటువ్యాధుల ఫలితంగా ఈశాన్య సరిహద్దులోని భారతీయ గస్తీ కేంద్రమైన లాంగ్జూనుండి చైనావారు ఉపసంహరించుకొన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కాని లాంగ్జూనుండి చైనావారు ఉపసంహరించుకున్నట్లు తమకు తెలియదని భారతప్రభుత్వం ప్రకటించింది. గత సంవత్సరం ఆగస్టు 26 వ తేదీన లాంగ్జూ ప్రాంతాన్ని చైనావారు ఆక్రమించుకున్నారు. లాంగ్జూవద్ద వున్న భారతీయ సైనికులను తరిమివేసి, ఆ ప్రాంతాన్ని చైనా సైనికులు వశపరుచుకున్నారు.

లాంగ్జూలో చైనా సైనికులు 80 నుండి 100 మందిదాకా ఉన్నారు. నెలక్రిందటనే అకస్మాత్తుగా వీరికిఅంటువ్యాధిసోకి 30మంది చనిపోయారట. అయితే, ఈ అంటువ్యాధి ఏమిటో తెలియడం లేదు.

అంటువ్యాధికి గురియై నలుగురు చైనా ఆఫీసర్లు మరణించారనీ, వీరి శవపేటికలను కొనిపోతుండగా చూశామనీ కొందరు చెపుతున్నారు.

లాంగ్జూ చాలా ఎత్తయిన ప్రదేశంలో ఉన్నందున డిసెంబరు, జనవరి మాసాలలో చలి తీవ్రత వల్ల అక్కడినుండి తరలిపోవడం మామూలు. కాని ఈ సారి ఒక నెల ముందుగానే చైనావారు వెళ్ళిపోయారు.

కాని గత సంవత్సరం చలి ఎంత ఎక్కువగా ఉన్నప్పటికీ డిసెంబరు, జనవరి మాసాలలో లాంగ్జూ లోనే చైనావారు తిష్ట వేసుకుని ఉండిపోయిన విషయం గమనార్హం.

చైనావారి ఉపసంహరణవార్త గురించి తమకేమీ తెలియదని ఇప్పటికీ భారతప్రభుత్వం ప్రకటిస్తూనే వుంది. కాని ప్రభుత్వం ఈ ప్రకటన చేసినప్పటికీ, సైనికాధికారులకు ఈ విషయం తెలిసేవుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

బహుశా ఏదోఎత్తువేసి, చైనావారు లాంగ్జూనుండి తరలిపోయి వుండవచ్చుని, మొత్తం మీద, చైనావారు సరిహద్దు ప్రాంతంలోఅవలంబిస్తున్నవిధానంలో ఇది మార్పును సూచించదని పరిశీలకులు వూహిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో మొత్తం సరిహద్దు సమస్యపై, రెండు దేశాలమధ్య ఉన్నతస్థాయిలో చర్చలు జరుగుతూ ఉండగా, చైనావారి ఉపసంహరణను అవకాశంగా తీసుకుని లాంగ్జూను తిరిగి వశపరుచుకోవడానికి ప్రయత్నించడం మంచిది కాదు.

కాని సైనికశాఖలకు చెందిన రహస్య సమాచారశాఖ వారికి ఇంతవరకు సరిహద్దు ప్రాంతాలలో ఏమి జరుగుతున్నదీ తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉంది. లాంగ్జూనుండి చైనావారు ఉపసంహరించుకునే ముందు అక్కడ తాము తాత్కాలికంగా నెలకొల్పిన నివాస కేంద్రాలను కాల్చివేశారని తెలుస్తోంది.

టిబెట్‌నుంచి వచ్చిన కాశ్మీర్ ముస్లిములు

మహిళల కన్నీటి గాథ

గాంగ్‌టాక్, డిసెంబరు 5:— టిబెట్‌నుండి నూరు మంది కాశ్మీరు ముస్లిములు ఈ వారంలో భారతదేశానికి రానున్నారు. ఇంతకు ముందు భారతదేశానికి చేరిన కాశ్మీరు ముస్లిములు కాలింపాంగ్‌కు చేరుకున్నారు. వీరిలో 30 మంది బాలబాలికలు కూడా వున్నారు.

కాశ్మీరు ముస్లిముల నాయకుని కుమార్తె అగిలశ్యాము తన 5 గురు బిడ్డలతో యిక్కడకు చేరుకున్నది. ఆమెతండ్రి ప్రస్తుతం డిటెన్షన్‌లో వున్నాడు.

తాను టిబెట్‌ను విడిచిపెట్టి వెళ్ళేముందు డిటెన్షన్‌లో వున్న తన తండ్రిని చూడనిస్తామని చైనా అధికారులు మొదట వాగ్దానం చేశారనీ, కానీ, పెకింగ్‌కు వచ్చిన ఉత్తర్వుల ఫలితంగా తరువాత తమ వాగ్దానాన్ని భంగపర్చారనీ, ఆమె కన్నీళ్ళు పెట్టుకుంటూ 'ఆంధ్రప్రభ' విలేఖరికి తెలియజేసింది.

తన తండ్రిని తిరిగి తాను చూడగలిగే ఆశ లేదని ఆమె కన్నీరు మున్నీరుగా దుఃఖించింది.

జపాను యువరాజ దంపతులకు ఉత్తరప్రదేశ్ కానుకలు

ఆగ్రా, డిసెంబర్ 4:— జపాను యువరాజు అకిహిటో, యువరాణి మిచికోలకు నేడిక్కడ రెండు పరుపు గలీబులను, రెండు ఉత్తరీయాలను, దంతంతోచేసిన టేబుల్ లైట్‌నూ ఉత్తరప్రదేశ్ గవర్నరు, ప్రజల తరపున బహూకరించారు. ఆగ్రా డివిజన్ కమీషనర్ శ్రీ బి.డి. సల్వాన్ వీటిని అందజేశారు. బుద్ధ భగవానుని ప్రేమా హింసల బోధనలతో పునీతమయిన కాశీక్షేత్రంలో యీపరుపు గలీబులు తయారయినాయని శ్రీ సల్వాన్ వాటిని యువరాజ దంపతులకు బహూకరిస్తూ చెప్పారు. విశ్వ మానవ ప్రేమకు చిహ్నమైన ధర్మచక్రం యీ గలీబులపైన వున్నది.

వాటిపైగల అల్లికం పనిని యువరాజు అకిహిటో మెచ్చుకున్నారు.

బస్తర్ మహారాజాపై బహిష్కరణ ఉత్తర్వు

ముఖ్యమంత్రిచే పుకార్ల ఖండన

భోపాల్, డిసెంబరు 4 — ఇదివరకటి బస్తర్ పరిపాలకుడు మహారాజా ప్రవీణ్‌చందర్‌పై రాష్ట్రాన్ని విడిచిపెట్టి యింకొక చోటుకు పోవలెననే ఉత్తర్వు జారీచేసినట్లు వెలువడిన వార్తలు నిజంకావని, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కట్జూ నిన్న ఇక్కడ తెలియజేశారు.

రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, ఆ [illegible] జిల్లాను విడిచిపెట్టి వెళ్ళకపోతే [illegible] బాగుంటుందని తాను మహారాజాకు [illegible] ముఖ్యమంత్రి శ్రీ కట్జూ ప్రకటించారు. భోపాల్‌వచ్చి తనను కలుసుకొని [illegible] ఎక్కడ నివసిస్తే బాగుంటుందో [illegible] చుకోవచ్చునని, తాను మహారాజాకు [illegible] నట్లు శ్రీ కట్జూ వివరించారు.

రాష్ట్రప్రణాళికాసంఘ సమావేశం

హైదరాబాదు, డిసెంబరు 4 — పునర్నిర్మించబడిన రాష్ట్ర ప్రణాళికా సలహా సంఘం తృతీయ సమావేశం డిసెంబరు 21 కమిటీ హాలులో సాయంత్రం 3 గంటలకు జరుగుతుంది.

పశ్చిమ జర్మనీకి శ్రీమతి ఇందిరాగాంధి ప్రయాణం

పారిస్, డిసెంబర్ 4:— ప్రపంచ విజ్ఞాన సమితి భారత ప్రతినిధివర్గ సభ్యురాలైన శ్రీమతి ఇందిరాగాంధి, పశ్చిమ జర్మనీలో నాలుగురోజులు పర్యటించడంకోసం రేపు ఇక్కడినుంచి బయలుదేరి ఫ్రాంక్ ఫోర్ట్‌కు వెళ్ళనున్నది. ఫ్రాంక్ ఫోర్టులో ఆమె శిశు ప్రదర్శనం ప్రారంభోత్సవానికి హాజరు కాగలరు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకై ప్రత్యేక న్యాయవాదుల శాఖ

న్యూఢిల్లీ, డిసెంబరు 4 :— సుప్రీంకోర్టులోకి వాదాలువచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల తరుపున వాదించడానికి ప్రత్యేక న్యాయవాదులతో కూడిన ఒక సమన్వయ పథకం రూపొందించబడింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, మైసూరు, ఒరిస్సా, మద్రాసు, పంజాబ్, రాజస్థాన్, జమ్మూ, కాశ్మీరులు సభ్యులుగా చేరాయి. కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ దీనికోసం ప్రత్యేకంగా ఒక ఉపశాఖను ఏర్పాటు చేసింది.

రేడియో

బుధవారం, డిశంబరు 7
శక. 1882 మార్గశిర 16

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 7—00 తెలుగులో వార్తలు, 7—15 హైదరాబాద్ ఎ వెళె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలోవార్తలు, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1—30 డి. పార్వతి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 వాతావరణ సూచన, 3—30 క్లారినెట్: ఎ. కె. సి. నటరాజన్, 3—45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 4—15 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులోవార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే), 7—40 లలిత సంగీతం కె. ప్రియంవద, 8—00 మద్రాస్ బి వెళె, 8—30 వాద్య సమ్మేళనం, 8—45 సన్నిహిత సంగీత సంప్రదాయములు, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 లలిత సంగీతం. కె. ప్రియంవద, 9—50 డి. పార్వతి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని: శివస్తోత్రం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 డి. శేషగిరిరావు వయొలిన్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కామోద్, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1—00 మహిళా సమాజం, 1—30 వై. సత్యనారాయణ్ సితార్, 1—50 తెలుగులో వార్తలు, 2—00 వై. సత్యనారాయణ సితార్, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 3—20 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో వినోద కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 అదాన్ ప్రవాన్, ఆధునిక్ మలయాళ సాహిత్య: నాటక్, ప్రసంగము (హిందీ), 7—30 రేడియో వార్తావాహిని, 7—40 విరామ సంగీతము, 7—55 విరామ సంగీతం, 8—00 మద్రాస్ బి వెళె, 8—30 అంబాదాస్ ఆప్టే: ఖయాల్ భాగేశ్రీ, 8—45 వై. సత్యనారాయణ్: సితార్, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—50 శాంతా సక్సేనా: గీత్, 10—00 వై. సత్యనారాయణ్: సితార్, 10—15 అంబాదాస్ ఆప్టే: ఖయాల్ శంకరా, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వెళె, మధ్యాహ్నం: 10—25 హైదరాబాద్ ఎ వెళె, 12—30 హైదరాబాద్ ఎ వెళె, 2—10 వీణ నిలయ విద్వాంసుడు, 2—20 డి. శేషగిరిరావు, 2—50 హైదరాబాద్ ఎ వెళె, 3—20 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వెళె, 4—15 హైదరాబాద్ ఎ వెళె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వెళె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వెళె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 సంగీత నాటక గీతాలు, 9—30 హైదరాబాద్ ఎ వెళె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 తమిళమున వార్తలు, 7—30 పాలఘాట్

(మిగతా 3 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

కె. వి. నారాయణస్వామి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, 3—20 వాద్య సంగీతం, 5—15 వాతావరణ సూచన, సాయంత్రము: 5—30 తంజావూర్ జి. లక్ష్మణన్: వీణ, 7—15 తమిళమున వార్తలు, 7—30 కేళ్వి అరంగం, శ్రోతల ప్రశ్నలకు సమాధానాలు, 7—45 తిరుప్పి ఎళె, 8—00 శిక్షా: వి. ఆర్. సుబ్రహ్మణ్యం, 8—30 సి. ఎస్. రాజలక్ష్మి, 9—00 ఇ. రామచంద్ర చెట్టియార్, 9—30 ఇళ్లైకోలం: ప్రత్యేక వాద్యసమ్మేళన కార్యక్రమము, నిర్వహణ: ఆర్. వైద్యనాథన్, 9—45 కె. ఎస్. సుబ్రహ్మణ్యం: నాదస్వరం, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వెళె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 వాద్య గోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వెళె, 8—00 ఆంగ్లమున వార్తలు, మధ్యాహ్నం: 12—30 మద్రాస్ ఎ వెళె, 1—00 కదంబం, 1—30 ఆంగ్లమున వార్తలు, 1—40 గీతమంజరి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లమున వార్తలు, 6—05 మద్రాస్ ఎ వెళె, 6—20 కదంబం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 బృందగానం, 7—30 సంగీతమాల, 7—45 మన నాట్యాచార్యులు: ప్రసంగము—వెంపటి సత్యం, 8—00 వాన వెలిసింది—నాటిక, రచన: ఎన్. ఆర్. నంది, పాల్గొనువారు: కె. ఎస్. ప్రకాశరావు, వంగర, ఎ. పుండరీకాక్షయ్య, నిర్వహణ: శుభ, 8—30 మద్రాస్ ఎ వెళె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—25 వాద్య సంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

పరుగెత్తు! త్వరగా పరుగెత్తు!

జె. బి. మంఘారామ్స్

ఎనర్జీ ఫుడ్ బిస్కట్స్

ఎక్కువ పరుగులు చేయడానికి కావలసినంత శక్తి! మాల్ట్ మరియు గ్లూకోజ్ చేర్చి చేయబడిన ఎనర్జీ-ఫుడ్ బిస్కట్టులు ప్రతిసారి ఎక్కువ పరుగులు చేయుటలో వానికి సహాయపడుతాయి!

దేశమందలి బాల జనాభాకు పుష్టికరమైనవి

జె. బి. మంఘారాం అండ్ కం. గ్వాలియర్

మీ కెల్లప్పుడు సంతోషాన్నిచ్చే శాశ్వత పెట్టుబడి



భారతదేశమునుండి 40 దేశములకు పైగా ప్రపంచమంతటా ఎగుమతి చేయబడెడు ఉషా జనరంజకమగుటకు కారణములైన అద్వితీయమగు నాణ్యతయున్నూ, ప్రత్యేక లక్షణములున్నూ, మీరే ఉషా కుట్టు మెషీనును ఎందు కొన్నప్పటికీ పొందగలరు.

ఉషా కుట్టుమెషీన్లు మీకు ఏ చిక్కులు లేకుండా శాశ్వతంగా పనిచేసి, సమయమును డబ్బును గూడా ఆదాచేసి, అనేక గంటల తరబడి కుట్టుటలోని ఆనందాన్ని చేకూర్చునవి

ఉషావారి నాలుగు ప్రఖ్యాత మోడళ్లు

*డొమెస్టిక్ *టెయిలర్ *లింక్ *ఇండస్ట్రియల్ — ప్రతిది దానిమాదిరిలో ప్రధానమైనది

ఆకర్షణీయమగు వాయిదాలమీదగూడా కొనవచ్చును

ఉషా కుట్టు మెషీను

జె ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31

ఏజంట్

నాత్రో లాల్‌జీ, 67, ఎ. రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్-ఎ. పి

గులాబీ పూల వర్షం

ఒక పౌను గులాబీల నూనె తయారు చేయుటకు సుమారు 4000 పౌనుల గులాబీ పువ్వులు కావాలి.... కాని మనోల్లాస కరమైన గులాబీ పూల వర్షం వలె హాయి గొలుపుటకు మీకు కావలసిందల్లా ఒక గోద్రెజ్ నం. 1. సబ్బు బిళ్ల. గులాబీల మనోహరమైన కమ్మని పరిమళము దివ్యముగా తిరిగి వశపర్చు కొంటివి సబ్బులలో రాజా యనదగు ఈ సబ్బు యందు యంత్ర మూలమున ఇముడ్చ బడినది.

నూతన పరిశోధనలు, పద్ధతులున్ను, ఆధునిక యంత్రములు మరియు సంవత్సరాల తరబడిగా పొందిన అధికానుభవమున్ను, ఇతర గోద్రెజ్ సబ్బులతో పాటు ఈ మొదటి కూరగాయల నూనె టాయిలెట్ సబ్బు యందలి సాంప్రదాయంగా పరిశుభ్రపర్చునట్టిన్ని మార్దవకర మైనట్టిన్ని పదార్థములను ఇంకా ఎక్కువగా వృద్ధిపొందింపజేసినవి.





గోద్రెజ్ నం. 1. టాయిలెట్ సబ్బు

పెద్ద — సైజు

అతి శ్రేష్ఠమైనది మరియు స్వదేశీ

గోద్రెజ్ సబ్బులకు అత్యుత్తమ నామచిహ్నము

టెండరు

మచిలీపట్టణంలో ఆంధ్ర బ్యాంకు బిల్డింగులు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు 15—1—1961 సా. 3 గం. వరకు మచిలీపట్టణం ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, జనరల్ మేనేజరుచే ఆయన ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లు పెట్టుకొనదలచినవారు నగదుగాని బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని రు 3,300/— ధరావతు సొమ్ము డిపాజిటు చేయవలెను. టెండరు వివరములు, నిర్ణీత ఫారం, ప్లానులు, స్పెసిఫికేషనులు నగదుగాని పోస్టలు ఆర్డరు ద్వారాగాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని, (వాపసు చేయబడదు) రు 5/- చెల్లించిన పిదప 15—12—60 నుండి మచిలీపట్టణం, ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, జనరల్ మేనేజరుచే జారీ చేయబడును. జనరల్ మేనేజరు

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణం.

Chari.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
టెండరు నోటీసు

నెం. 11 / ఎస్. ఇ. సి. / ఎక్విజెన్ 60—61.

దిగువ సామగ్రి సప్లయిచేసేనిమిత్తం పిడిటీనా సీలువేసిన టెండర్లు దిగువ సంతకం దారుచే 28—12—60 ప. 12 గం. వరకు కోరబడుచున్నవి. సప్లయిలు 3 నుండి 4 వారములలో చేయవలెను.

వరుస నెం	స్పెసిఫికేషన్ నెం	సామగ్రి పేరు		టెండరు ఫారం ఖరీదు
1.	29/60	డిస్ట్రిబ్యూషన్ బాక్సులు 'ఎ' టైపు	ఒక్కొక్కటి	1—02
2.	30/60	స్ట్రీట్‌లైట్ ఫిక్చర్ 'ఎ' టైపు	,,	1—02
3.	31/60	ఎం. ఎస్. స్టేసెట్స్	,,	1—02
4.	32/60	ఎం. ఎస్. బోల్టులు నట్లు 5/8"×2"	,,	1—02
5.	33/60	డిటో 5/8"×2½"	,,	1—02
6.	34/60	డిటో 5/8" × 3"	,,	1—02
7.	35/60	డిటో 5/8" × 4"	,,	1—02
8.	36/60	డిటో 5/8"×6"	,,	1—02
9.	37/60	డిటో 5/8"×7"	,,	1—02
10.	38/60	రెడ్‌లెడ్ పెయింటు	,,	1—02
11.	39/60	అల్యూమినియం పెయింటు	,,	1—02

టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1 గం.కు తెరువబడును. టెండరుసెట్లు కాపీలు ఒక్కొక్కటి ఒక్కొక్క సెట్టుకు రు. 1—02 (వాపసు చేయబడదు) ఆంధ్రప్రదేశ్‌లోని ట్రెజరీలలో గాని, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, దాని బ్రాంచీలలోగాని, "డిపాజిట్లు, అడ్వాన్సులు పార్టు 2 వడ్డీలేని డిపాజిట్లు — 'సి' ఇతర డిపాజిట్ అకవుంట్లు 3 విశాఖపట్టణం, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు కాతాలో యితర డిపాజిట్లు" అకవుంటు హెడ్ క్రింద జమకట్టి దిగువసంతకందారు ఆఫీసునుండి పొందవచ్చును. ఆంధ్రప్రదేశ్ స్టేట్ పెలుపల వున్నవారు విశాఖపట్టణం—4, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ పేర అకవుంటు పెయీపేర సదరు సొమ్ము మనియార్డరుచేసి టెండర్లు తెప్పించుకొనవచ్చును. టెండరు ఫారములకు రిక్విజిషన్ యీ ఆఫీసుకు 26—12—60 లోగా చేరవలెను.

టి. నారాయణరావు,
సూపరింటెండింగు ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్‌సర్కిల్,
విశాఖపట్టణం, టెలిఫోన్: 307,
Grams: "CONSENGER"
5/110. దాబా గార్డెన్సు, విశాఖపట్టణం.

L. 832 TL



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలు, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రపత్రికలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

ఆంధ్ర కో ఆపరేటివ్ సెంట్రల్ లాండ్ మార్టిగేజ్ బ్యాంకు యంప్లాయీస్ అసోసియేషన్, హైదరాబాద్ 26—31
శ్రీ పోలిసెట్టి సూర్యంగారి మిల్లుపెద్ద భక్తులద్వారా వసూలయిన విరాళములు, పొందూరు 17—05
శ్రీ బులుసు వీరవెంకట సుబ్బారావు, అంగర 10—00
శ్రీ కంచర్ల సుబ్బారావు, పెద్దాపురం 5—00
శ్రీ పోలిసెట్టి సూర్యం, పొందూరు 5—00
శ్రీ సత్యనారాయణ గ్రౌండ్‌నట్ ఆయిల్ మిల్లు, పొందూరు 5—00
శ్రీ మాడుగుల అప్పారావు, పొందూరు 5—00
శ్రీ టంకాల అక్కలనాయుడు అండ్ కోరుకుండ రమణారావు, పొందూరు 5—00
శ్రీ పూరెళ్ల వీరన్న అండ్ సన్సు, తాడేపల్లిగూడెం 5—00
రామభక్తుడు, పేట్లపాలెం 5—00
శ్రీ ముత్తే దశరథరామయ్య, పేరకలపూడి 5—00
శ్రీ కనగర్ల నరసింహులు అండ్ సన్సు, సీతానగరం 5—00
శ్రీ పెద్దెటి బుల్లెయ్య, శిరిపల్లి 5—00
శ్రీమతి చలసాని సులోచనదేవి, శిరీ కల్లపూడి 5—00
శ్రీ యెనుముల వెంకటస్వామి, శ్రీరుక్మిణీపురం 5—00
శ్రీ కనమర్లపూడి సింహెంగం, చిలకలూరిపేట 5—00
శ్రీ పి. వి. రామవరావు, హైదరాబాదు 5—00
శ్రీ జి. తిరుమలరావు, గుంటూరు 5—00

రూ. 3—00 విరాళమిచ్చినవారు:—
గుంటు స్వామిబాబు సన్సు, యిప్పిలి తవిటయ్య, టొంపల అప్పయ్య.

రూ. 2—00 విరాళమిచ్చినవారు:—
మాడుగుల దేశన్న, పూండ్రు యర్రప్పడు, కొంతాపిక్చర్ ప్యాలస్ ఆపరేటర్, పొందూరు, శ్రీ కొచ్చర్లపాటి సూర్యనారాయణరాజు అండ్ బ్రదర్సు, ఆచంట రాజాలు, ఆచంట సాంబశివరావు, హనుమంతు వీరన్న, యర్రబోతు రాధాకృష్ణమూర్తి, పల్లె అప్పారావు, డి. మల్లికార్జునరావు, జి. మల్లేశం.

రూ. 1—00 విరాళమిచ్చినవారు:—
బందారు వెంకటేశ్వర్లు, దున్నా సత్యనారాయణ, పూండ్రు వెంకటేశ్వర్లు, మేకా అప్పలసూరన్న, ఆట్ల వాసుదేవరావు, లోపెంట సత్యం, పొట్నూరు చంద్రరావు, బాలబొమ్మ చినసూర్యం, దున్నా సూర్యం, కోరుకొండ మల్లిబాబు, కాపల సూర్యం, నమ్మి చిన్నోడు, కోరుకొండ లింగరాజు, గుంట్కు లింగరాజు, కోరాడ రామయ్య, కోరాడ తాత, కూనపురి చిన సూర్యనారాయణ, షేక్ మదీనా, నాహారి వెంకటేశ్వర్లు, కూనపురి భాస్కరరావు, మాడుగుల రమణ, తమ్మినేని అప్పన్న, దబ్బాడ సత్యం, దండా సత్యం, కె. జగన్నాథరావు, సొన్నైటి అప్పారావు, వడగా వెంకన్న, పుండ్రర్ల అప్పలరాజు, కోరుకుండ సూర్యం, యినుపల్లి లక్ష్మయ్య, ఎర్నింటి తాతమ్మ, మన్ని అప్పన్నదొర, పేడాడ కృష్ణమూర్తి, మేదరమెట్ల లక్ష్మినారాయణ, పెంటయ్యగారి సత్యం, గుడ్ల వెంకటసత్యం, రాంబిల్లి అసిరయ్య, ముత్యాల రాజారావు, జల్లేపల్లి అప్పన్న, దార పైడియ్య, సొన్నైటి కూర్మయ్య, కొబ్బరిపుండల చంద్రి, గుంట్కు మొఖలింగం, యిసపర్తి సత్యం, గుంట్కు లక్ష్మణమూర్తి, కుప్పిలి సన్యాసిరావు, మల్లిక అప్పారావు, సర్పిపురం ప్రకాశరావు, మలిపెద్ది అప్పలనర్సయ్య, డాలువప్పు మల్లిబాబు, అల్లంసెట్టి జగ్గయ్య, బలివాడ రామారావు, పాలకొండ అప్పారావు, అనకాపల్లి చిన అప్పలనాయుడు, బందారు లక్ష్మన్న, ఆకుల సూర్యనారాయణ, చిత్రి అప్పలనాయుడు, బాసా కూర్మయ్య, పి. హెచ్. రామస్వామి అయ్యర్, గుంట్కు సన్యాసి, బాలాజీ సూర్యారావు, ఉప్పు వీరభద్రుడు, సీదెల లక్ష్మినాయుడు, కోరుకొండ వెంకటేశ్వర్లు, కూనపురి సన్యాసి, హెంపు పాపినాయుడు, సైకిల్ సూర్యంగారి స్వాంబాబు, చెల్లూరి పైడినాయుడు, వడిగి మల్లిబాబు, జానియర్ రామారావు, అల్లంసెట్టి సీతారామస్వామి, తూతిక మల్లిబాబు, పి. వెంకటేశ్వర్లు, కోల పరశయ్య, పంచాయతీబోర్డు గుమాస్తా శాస్త్రి, పొందూరు, ముండూరు సూర్యనారాయణ, చిలకలపల్లి సన్యాసి, కొత్తపల్లి సూర్యనారాయణ, మాడుగుల జగన్నాథరావు, యం. యస్. బాబు, బస్వ నారాయణ, వడగా ప్రసాదరావు, వడగా అమ్మన్న, గుంట్కు నారాయణమ్మ, అల్లంసెట్టి అన్నపూర్ణమ్మ, గుంట్కు అమ్మన్న, వడగా చిన్నప్ప, యం. లక్ష్మి, మాడుగుల కొంతమ్మ, వడిగి అన్నపూర్ణమ్మ, వడిగి అచ్చియ్యమ్మ, పమ్మిన రత్నాలు, మలిపెద్ది లక్ష్మమ్మ, అట్ల చిన్నమ్మడు, మాడుగుల సూరెమ్మ, చదువుల పాపమ్మ, లక్ష్మినారాయణగారి పాపమ్మ, గుంట్కు అప్పలసూరమ్మ, గుంట్కు సీతయ్యమ్మ, గుంట్కు పాపమ్మ, పోలిసెట్టి సుబ్బమ్మ, పులుసు సత్యవతిదేవి, పోతునూరి పుల్లయ్య.

0—50 న. పై. విరాళమిచ్చినవారు:—
యీదాం రామస్వామి, బాశన్నగారి యర్రయ్య, ఇసుపల్లి బుచ్చన్న, హెంపు రామస్వామి, దున్నా పెంట్రాజు, మాడుగుల పార్వతమ్మ, దండా సూరమ్మ, దున్నా పైడితల్లి, కోరుకొండ పాపమ్మ, గుంట్కు శీతయ్యమ్మ, మాడుగుల చిన్నమ్మన్న.

0—25 న. పై. విరాళమిచ్చినవారు:—
మాడుగుల లక్ష్మి, మలిపెద్ది సూరమ్మ, అల్లంసెట్టి జగ్గమ్మకు కుకుంద లక్ష్మమ్మ,

గుంటూరు అమ్మడు, గుంటూరు గోదావరి.

కోనూరు సుబ్బయ్య 1—16, అల్లంసెట్టి సూర్యం 1—05, అల్లంసెట్టి నరసింహులు 1—05, కోరుకుండ అప్పన్న 1—05, నాగ్రంగి సుదర్శనరావు 1—05, వడగా పెద్దయ్యగారి సత్యం 1—05, గుంట్కు వెంకటేశ్వర్లు 1—03, దండా అప్పారావు 1—03, పేరేపు అప్పాజీరావు 1—03, గమిడి వెంకట్రావు 1—01, గమిడి అప్పపూర్ణ 1—01.

లోగడ వసూలయినమొత్తం 1,27,139—75

వెరశి 1,27,420—63

నాటక అకాడమీ బహుమతులు

డిశంబరు 14 న ప్రదానం

హైదరాబాదు, డిశంబరు 4:— హైదరాబాదులోని ఎగ్జిబిషన్ థియేటరులో నాలుగురోజులపాటు నాటకరంగంపై ఏర్పాటు చేసిన సదస్సు సందర్భంలో డిశంబరు 14న విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు యీ క్రింద పేర్కొనబడిన వివిధ రంగాలలోని ప్రముఖులకు సంగీత నాటక అకాడమీ బహూకరించేందుకు నిర్ణయించిన ఫెలోషిప్ అవార్డులను అందజేస్తారు.

సంగీతం: శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీ చిత్తూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ బాపూరావు

సితార: శ్రీ చింతలపల్లి వెంకటరావు, శ్రీ శ్రీ మెల్లంపలి అనంతకృష్ణ శర్మ.

నాట్యం: కీ. శే. భరతశాస్త్రం లక్ష్మీనారాయణ శాస్త్రిగారి తరపున వారి వారసులు శ్రీ, మటూరి సూర్యనారాయణ (వయస్సు 65) శ్రీమతి చిత్తజల్లు చినవెంకటరత్నం (వయస్సు 70).

నాటకాలు: శ్రీ స్థానం నరసింహారావు, (ఆంధ్రప్రదేశ్ సంగీతనాటకఅకాడమీ), నందయుక్త కార్యదర్శి శ్రీ బందా కనకలింగేశ్వరరావు (విజయవాడ ఆకాశవాణి) శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి, శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు.

సినిమా: శ్రీ బి. యన్. రెడ్డి (దర్శక నిర్మాత), శ్రీమతి పి.కన్నాంబ, శ్రీ రేలంగి వెంకట్రామయ్య, శ్రీ వి. నాగయ్య గారలు.

గుంటూరుజిల్లా యువజన కాంగ్రెసుసంఘ ప్రథమ సర్వసభ్య సమావేశం ప్రధానకార్యదర్శి శ్రీ గాదె వెంకటరెడ్డిగారి అధ్యక్షతన 14—12—60 మధ్యాహ్నము గం 2—00 లకు గుంటూరు పట్టణ కాంగ్రెసు కార్యాలయమునందు జరుగును.

ఆంధ్రాయూనివర్‌సిటీలో కొత్త కోర్సుల భవిష్యత్

వైస్‌ఛాన్సలర్ ఆందోళన

వాల్తేరు, డిసెంబరు 3:— ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రవేశపెట్టిన శాఖల భవిష్యత్తును గూర్చి ఆంధ్రవిశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ వి. యస్. కృష్ణ, ముప్పది నాల్గవ స్నాతకోత్సవంలో నివేదికను సమర్పిస్తూ ఆందోళన వ్యక్తపరిచారు.

విద్యాభివృద్ధి పథకాల అమలుకుగాను విశ్వవిద్యాలయం ఎక్కువగా ఖర్చుచేయవలసి ఉందన్నారు. ఈ కార్యక్రమాలలో విశ్వవిద్యాలయ గ్రాంటుల కమిషన్ విశ్వకళాపరిషత్ కు ఇంతవరకు సహాయం చేస్తున్నదనీ, అమలులోవున్న పథకాలు పూర్తి అవడానికి రాష్ట్ర ప్రభుత్వ సహాయాన్ని కోరవలసిన సమయం ఆసన్న మయిందన్నారు. ద్వితీయ ప్రణాళికలో రూపొందించిన పథకాలకు రాష్ట్రప్రభుత్వాలుసహాయపడవలసిఉంటుందని విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ సూచిస్తూనే ఉందని ఉపాధ్యక్షుడు వివరించారు. ఈ పథకాల అమలు, వాటిభవిష్యత్ ఎలా ఉంటుందో, అని విశ్వ విద్యాలయం ఆందోళన పడుతున్న దన్నారు. వీటి ఉపయోగంకూడా పూర్తిగా నిర్ణయింపలేమనీ, అయితే ఈ కొద్ది కాలంలోనే అవి బాగా ఉపయోగపడగలవనేలక్షణాలు కనిపిస్తున్నాయని డాక్టర్ కృష్ణ వివరించారు.

ఈ సంవత్సరంతో అంతమయిన పదిసంవత్సరాల కాలం నిర్మాణాత్మక కృషికి సంబంధించినదని అభి వర్ణించారు. గత అయిదు సంవత్సరాలలోను విశ్వ విద్యాలయం అనుకోనంతగా పురోగమించిందన్నారు.

సిల్వర్ జ్యూబిలీ ఆడిటోరియం, ఇంజనీరింగు టెక్‌నాలజీ బ్లాకులు, పరిశోధనాలయాలు, కర్మాగారాలు, హాస్టళ్లు మొదలగునవి భవనాలు నిర్మింపబడ్డాయన్నారు.

పదిహేనువందలమందివిద్యార్థులు ఈహాస్టళ్లలో ఉండవచ్చుననీ, నూరు కుటుంబాలు నివసించేందుకు సిబ్బందికి గృహాలు నిర్మింపబడ్డాయనీ, ఇది తర బ్లాకులు నెలకొల్పారని శ్రీ కృష్ణ తెలియజేశారు.

విద్యా విషయంలో కొత్తకోర్సులు పూర్తి మార్పులు తీసుకువచ్చాయన్నారు.

రోగ పరిశోధనకేంద్రాన్ని, రేడియోఐసోటోప్ పరిశోధనాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పాలని ఆలోచిస్తున్నదని ఉపాధ్యక్షుడు తెలియ జేశారు.

గ్రామీణ విషయాలకు సంబంధించిన యం ఎ. కోర్సును విశ్వవిద్యాలయు ఏర్పాటు చేసిందన్నారు. రు. 195 లక్షలు ఖర్చయే పథకాలను విశ్వవిద్యాలయం తయారు చేసిందన్నారు. పరిశోధనలు జరిపే విద్యార్థులు మంచి కృషిచేశారన్నారు.

అఖిల భారత చేతి పరిశ్రమల వారోత్సవం

—: x :—

విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సందేశం

హైదరాబాద్, డిసెంబర్ 5— ఇంచుమించు రాష్ట్రంలోని ప్రధానమైన చేతిపరిశ్రమలన్నీ సహకార ప్రాతిపదికపై నిర్వహించ బడుతున్నవనీ, అవి అన్నీ అభివృద్ధి కార్యక్రమంక్రిందకి కొనిరాబడినవనీ లఘు, కుటీర పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేటినుంచి ప్రారంభమౌతున్న 6 వ అఖిలభారత చేతి పరిశ్రమల వస్తుప్రదర్శన వారోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఇచ్చిన సందేశంలో తెలియచేశారు.

ఈ వారోత్సవాలలో దేశంలో తయారైన చేతి పరిశ్రమల వస్తువుల ప్రాధాన్యాన్ని, జాతీయ ఆర్థిక వ్యవస్థలో కళాకారులకుగల స్థానాన్ని వివరించి ప్రచారం చేస్తారు.

చేతిపరిశ్రమలపేరు, వాటి వస్తువులపేరు ప్రజలకు మక్కువ కలిగించే ఉద్దేశంతో ఈ వారోత్సవం జరుపబడుతున్నది.

హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురంలలోగల ప్రభుత్వ చేతిపరిశ్రమల వస్తువిక్రయశాలలలోగానీ, లేక వాణిజ్య పరిశ్రమలశాఖ కేంద్రా లున్నచోట్లలోగానీ ఈ వారంలో చేతి పరిశ్రమల వస్తువులు రూపాయకు 6 నయాపైసల రిబేటుతో ప్రజలు కొనుక్కోవచ్చునని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.

చేతిపరిశ్రమలు అతిప్రాచీనకాలంనుంచి మనకు వారసత్వంగా లభించినవనీ, అవి ఈనాడు మన ఆర్థిక సాంస్కృతిక జీవితంలో ఒక ముఖ్యభాగమనీ శ్రీ కొండా లక్ష్మణ్ తమ సందేశంలో అన్నారు.

దేశీయ పరికరాలతో దేశీయ విధానాలలో ప్రశాంత వాతావరణంలో నిరాడంబరంగా చేతివృత్తుల కళాకారులు సాధించిన విజయాలను అందరకు విదితంచేయుటచే ఈ వారోత్సవం ఆశయమని కూడ ఆయన అన్నారు.

ఈ యాంత్రికయుగంలోకూడ చేతిపరిశ్రమలు ప్రశంసార్హంగా కొనసాగగలగటం సంతోషకరమనీ, పెట్టుబడి అవకాశాలుతక్కువగా ఉండి మానవశక్తి విస్తారంగా లభించే అభివృద్ధి చెందని ఆర్థిక వ్యవస్థలో చేతిపరిశ్రమలు ప్రజలకు పనులు చూపటంలో ముఖ్యపాత్ర వహించవలసి ఉన్నదనీ కూడ మంత్రి అన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో చేతిపరిశ్రమలకుగల ముఖ్యస్థానాన్ని అఖిల భారత చేతి పరిశ్రమల మండలి గుర్తించినదనీ అవి పరిశ్రమల అభివృద్ధికి పంచవర్షప్రణాళికలు ఉపయోగపడ్డాయని శ్రీ లక్ష్మణ్ ఈ సందర్భంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అఖిలభారత చేతిపరిశ్రమ మండలి కలసి చేస్తున్న కృషిఫలితంగా రాష్ట్రంలో చేతిపరిశ్రమలకు గట్టి పునాది పడినదనీ, ఇంచుమించు అన్ని చేతిపరిశ్రమలు అభివృద్ధి కార్యక్రమాలక్రిందికితీసికొనిరాబడినవనీమంత్రిచెప్పారు.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం

పార్టీసభ్యత్వం పెంచాలని తీర్మానం

హైదరాబాదు, డిశంబరు 5:— ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై పార్టీ సభ్యులను చేర్పించే కార్యక్రమాన్ని ద్విగుణీకృతం చేయాలని తీర్మానించింది. అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రస్తుత కార్యవర్గం పునర్నిర్మించబడిన అడ్‌హాక్‌కమిటీగా వ్యవహరించాలని తీర్మానించారు.

పార్టీ కార్యకలాపాలు, నిధివసూళ్లు మొదలైన విషయాలు చర్చించారు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు వేరువేరు కమిటీలు ఏర్పాటుచేశారు. జిల్లాకమిటీలనిర్మాణం జనవరిలో పూర్తిగావూర్తి కావాలని నిశ్చయించారు. శ్రీయుతులు గౌతు లచ్చన్న, నాయుకంటి శంకరరెడ్డి, ఎస్. ఎస్. రెడ్డి, పీకటి పరశురామనాయుడు, ఎం. వి. శాస్త్రి, పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి, పి. రాజగోపాలనాయుడు ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతికి మూలకందం గీత

—: x :—

వరంగల్‌సభలో మంత్రినర్సింగరావుఉద్ఘాటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) వరంగల్, డిసెంబర్ 3:— గీతా పారాయణంవల్ల మానవులలో నైతిక సంపత్తి, సంస్కృతి పెంపొందగలవనీ, భారతీయసంస్కృతికి మూలకందమైన భగవద్గీతా పఠనం - అభ్యాసం ఈ నాడు చాలా అవసరమై ఉన్నదనీ హోంశాఖామంత్రి శ్రీ మందుముల నర్సింగరావు ఉద్ఘాటించారు.

వరంగల్లులో నాలుగురోజుల గీతాజయంత్యుత్సవ మహాసభలు నవంబరు 29 తో పరిసమాప్తి చెందినవి. ఈ మహాసభలను శ్రీ విద్యాశంకర భారతీస్వాములవారు శనివారంరోజు ప్రారంభించారు. ఈ నాలుగురోజుల కార్యక్రమంలో గీతా గ్రంథాల పూరేగింపు, గ్రంథారాధన, శ్రీకృష్ణ గోపూజ, సమష్టి ప్రార్థన, గీతాపఠనం—మొదలగునవి ఇతర సాంస్కృతిక విషయాలపై చర్చలు జరుపబడినవి.

గీతాభ్యాసం పరీక్షలో నెగ్గినవారికి బహుమతులను హోంశాఖామంత్రి శ్రీ మందుముల నర్సింగరావుగారు 29 న పంచిపెట్టారు.

ఈ సమావేశానికి ప్రఖ్యాత న్యాయవాదవృద్ధులు శ్రీ ఆరాముద్ ఉయ్యంగార్ అధ్యక్షత వహించారు.

పండిత శ్రీ ప్రసాదాంజీగారు సమావేశంలో భగవద్గీతా విశిష్టతను గురించి, దాని అభ్యాసావశ్యకతను గురించి ప్రసంగించారు. ముమ్ముందు గీతాపరిషత్తులను స్థాపించిన శ్రీమన్నారాయణదాస్, వివిధ భారతీయ మహాపురుషులతో కూడిన శ్రీ మహావిష్ణు చిత్రపటాలను శ్రీ అయ్యంగార్, శ్రీ నర్సింగరావుగారలు ఆవిష్కరించారు. శ్రీ ముడుంబై రామానుజాచార్యులు గారు ధన్యవాదాలను సమర్పించారు.

భగవద్గీతా పఠనాభ్యాసంలో ప్రథములుగా ఉత్తీర్ణులైన కుమారి మంచాల శకుంతలకు బంగారు పతకం, కుమారి ఉప్పల జీవనమాలకు (ద్వితీయ) రజిత పతకం బహూకరించబడింది. పూలమాల నిర్మాణంలో శ్రీమతి యాదా వరలక్ష్మీదేవిగారు ప్రథములుగా వచ్చినందులకు రజిత పతకం బహూకరించబడింది.

ఈ పోటీలను శ్రీయుతులు వై. కె. శాస్త్రి, తిరుకమ్మరి రామానుజాచార్యులు, ఆమంచ వెంకటరావు, జె. లక్ష్మీనారాయణగార్లు నిర్వహించారు. సమావేశానికి శ్రీయుతులు టి. హయగ్రీవాచార్యులు, యం. యల్. ఎ., యాదా నారాయణ, కుక్కడపు లక్ష్మీనారాయణ, వర్తక ప్రముఖులు డా. టి. యస్. మూర్తి, వరంగల్లు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఆరెల్లి బుచ్చయ్య, వరంగల్లు పురపాలక సంఘాధ్యక్షులు, విశ్వనాథ వెంకటేశ్వర్లు, హిరి రాధాకృష్ణమూర్తి ప్రభృతులు హాజరైనారు.

కాకినాడ విద్యార్థులకు వైద్యపరీక్ష

కాకినాడ, డిశంబరు 3:— విద్యార్థులకు రోటరీక్లబ్ వైద్యులచే జరుపబడుతున్న వైద్య పరీక్షకు పురపాలక సంఘమాధ్యమిక పాఠశాల (జగన్నాథపురం) లో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ సి. వివేకానందమూర్తిచే ప్రారంభింప బడింది.

దీర్ఘకాలమన్నికకు
ఉషా
బనియనులు
వాడండి
USHA KNITTING COMPANY TIRUPUR

అమ్మకము

ఫ్లాట్‌లాక్, మాయింగ్, సాక్సు, రిబ్బు, లింకింగ్, హాండ్‌సాక్సు, టాంప్‌కిన్, ఎడ్‌మాన్, సుప్రీం, కాల్రినిటింగ్ మెషిన్లు మొదలైన హొజైరీ మెషినరీ, రాచెల్, కాలెండర్ మెషిన్లు వగైరా మా వద్ద దొరకును. కావలసినవారు మేనేజింగుడైరెక్టరుకు వ్రాయండి:

మోడి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు కంపెనీ., లిమిటెడ్.
మోడినగర్ (యు. పి.)



మీరే ఋజువు చూసుకోండి
గుణవంతమైన క్లోరొఫిల్ గూడియున్న
గ్రీన్ కోలినోస్
టూత్ పేస్టు మీ పళ్లను బాగుగా శుభ్రపరచును

గ్రీన్ 'కోలినోస్' టూత్‌పేస్టును వాడిన తరువాత, మీ పళ్లను మీ నాలుక కొనతో తడిమి చూడుకోండి అవి ఎంత నునుపుగాను పరిశుభ్రంగాను వున్నవో మీకు తోచును. దీనిలో రహస్యమేమనగా, గ్రీన్ 'కోలినోస్' యందలి మృదువైన నురగయున్న సృష్టియొక్క అత్యద్భుత చమత్కారమగు గుణవంతమైన క్లోరొఫిల్‌యున్న అతి చిన్న సందులలోకి చొచ్చుకు పోవును. గ్రీన్ కోలినోస్ నోటి దుర్గంధమును పూర్తిగా నిర్మూలించి, దంతక్షయమును గుణవంతంగా అరికట్టును. గ్రీన్ 'కోలినోస్' యొక్క ఆందరించే-తాజామైన రుచి, మీ పను చిగుళ్లను బలపర్చి వాటిని మరింత ఆరోగ్యవంతముగా చేసే నిమిత్తం సృష్టించబడినది. మెరిసే తెల్లని గట్టి పళ్లకోసం—గ్రీన్ 'కోలినోస్'.

Registered User. GEOFFREY MANNERS & COMPANY PRIVATE LIMITED

P. 32

ఇప్పుడు
మీకు ప్రియమైన
ఆరోగ్యముచేకూర్చే
విటమినులు కలిసిన
వాటర్‌బరీస్ కాంపౌండ్
తీసుకోండి

భారతదేశమందు మిక్కిలి ప్రియమగు, అమూల్యమైన విటమినులతో కూడిన టానిక్కును మీరు యిప్పుడు కొనగలరు ప్రఖ్యాతి గాంచిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఫార్ములాలో ఆరోగ్యమును, పుష్టిని కలిగించెడు అనేక విటమినులు చేర్చబడినవి. వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్ మీకు అనేక విధములుగా మేలు కలుగజేయును. ఇది రక్తమును వృద్ధిచేసి, కోల్పోయిన శక్తిని మరల చేకూర్చి, మీకు ఉత్సాహము నిచ్చును. ఇది నరములకు సత్తువ కలుగజేసి కండరముల అభివృద్ధికి తోడ్పడుటయేగాక వ్యాధులను కూడా నిరోధించును. జబ్బు చేసిన తరువాత త్వరగా స్వస్థత పొందుటకు యిది చాలా సహాయపడును.



వాటర్‌బరీస్
విటమిన్
కాంపౌండ్
మీ ఆహార పోషణను పూర్తిచేయును.

దగ్గు, జలుబులకు క్రియోసోట్ మరియు గ్వైకాల్‌తో కూడిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎఱ్ఱ లేబిల్ గల సీసాలో కూడా లభించుచున్నది.

డా. బూర్గుల మనుమరాలి వివాహం

హైదరాబాదు, డిసెంబరు 3:— ఉత్తరప్రదేశ్ గవర్నరు డా. బి. రామకృష్ణారావు నేడు తన మనుమరాలు సౌ. జయాదేవిని, వి. రామచంద్రరావు కిచ్చి వివాహం చేశారు.

వివాహ మహోత్సవానికి ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, ఉన్నతోద్యోగులు, ప్రముఖులనేకులు హాజరైనారు.

సి. పి. డబ్లియు. డి. మద్రాసు.

హైదరాబాదు, వరంగల్ నగరాలలో ఆకు పాటు నీటి గొట్టాలు, అస్బెస్టాస్ టిల్లింగులకు ఇంటర్నల్ ఇ. ఐ. ఏర్పాటు చేసే నిమిత్తం ఎస్టిమేట్ నాట్యమెంటరీ సాక్ష్యాధారము ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్‌తో సి. పి. డబ్లియు. డి. అప్రూవుడు కంట్రాక్టర్లనుండి, అప్రూవుడు అటుతి రైల్వేలు ఎం. ఇ. ఎస్. లేదా లోకల్ పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లనుండి, సీల్డు టెండర్లు, ఇండియా ప్రెసిడెంటు తరఫున మద్రాసు—10 సి. పి. డబ్లియు. డి. సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (ఎలక్ట్రికల్) గారిచే 15—12—60 వరకు కోరబడుతున్నవి.

ఎస్టిమేటు ఖరీదు రు. 43,727— ధరావతు సొమ్ము రు. 1093— (గెజిటీ ఏలాసులో చెల్లించవలెను.

టెండరు ఫారములు, పని స్పెసిఫికేషన్లు, కంట్రాక్టు యితర షరతులు పై ఆఫీసునుండి పనివేళలలో 13—12—60 వరకు పనిదినాలలో రు. 10—25 చెల్లించి పొందవచ్చును.

డి ఎ—928 (13) 60.

ప్రకటన

గవర్నమెంటు అనాథ స్త్రీల ప్రత్యేక ట్రయినింగు పాఠశాలలు, పిట్టలవారిపాలెం—బాపట్ల తాలూకా, గుంటూరుజిల్లా మరియు గన్నవరం, గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా చేరు అభ్యర్థుల దరఖాస్తులు కోరబడుచున్నవి.

పై పాఠశాలలో చేరుటకు 18—35 సంవత్సరములలోపల వయస్సుగల బీద, అనాథ స్త్రీలు అర్జీలు 15వ డిశంబరు 1960 తారీకులోగా పంపుకొనవలయును.

యోగ్యతలు :— 5వ తరగతి ప్యాసు అయిన వారిగాని లేక 6, 7, 8 తరగతులు వరకు చదివి తప్పి యుండినవారినిగాని తీసుకొనబడును. గర్భిణీ స్త్రీలను చేర్చుకొనరు. 1—1—61 నాటికి 18 సంవత్సరములు పూర్తి అయి వుండవలయును. 35 సంవత్సరములు నిండరాదు.

స్టయిపెండు :— నెలకు రూ. 30 — చొప్పున 3 సంవత్సరములు యివ్వబడును. హాస్టలు వసతు లుండును. అందరు హాస్టలులో నిర్బంధముగా చేరవలయును.

ట్రయినింగు కాలము:— 3 సంవత్సరములు. ఆందులో 2 సంవత్సరములు 8 వ తరగతికి సరిపడు విద్యను, ఒక సంవత్సరము వాయ్యరు గేడు ట్రయినింగు నేర్పబడును.

గుంటూరు, కృష్ణా జిల్లాల అభ్యర్థులు గుంటూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరెస్ ఆఫ్ గరల్సు స్కూల్సుకు మరియు తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాల అభ్యర్థులు రాజమండ్రి సర్కిల్ ఇన్‌స్పెక్టరెస్ ఆఫ్ గరల్సు స్కూల్సుకు దరఖాస్తులు 15—12—60 తేదికి లోపుగా చేరునట్లు పంపుకొనవలయును. దరఖాస్తులు మామూలు ట్రెయినింగు దరఖాస్తు ఫారములలో పంపవలయును.

యీ పై పాఠశాలలకు కోస్తా ఆంధ్ర ప్రాంతముమండి మాత్రము అభ్యర్థులను చేర్చుకొనబడును.

ఇన్‌స్పెక్టరెస్ ఆఫ్ గరల్సు స్కూల్సు,
గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు టెండరు నోటీసు

సింహాచలము (విశాఖ పట్టణము) మరియు బొమ్మూరు (రాజమండ్రి) లలో 1961 సంవత్సరమునకు స్టోర్సు సామగ్రి హేండిల్ చేసే నిమిత్తము రేటు వేసిన టెండర్లు 28—12—60 సా. 3 గం.వరకు విశాఖపట్టణము ఆపరేషన్ సూపరింటెండింగు ఇంజనీరు గారిచే తీసుకొనబడును. కవరు పైన పని పేరు వ్రాయవలెను. టెండరుసింహాచలమునస్టోర్సుకును, బొమ్మూరు స్టోర్సుకును విడివిడిగా పంపవలెను.

టెండర్లు, విశాఖపట్టణము ఆపరేషన్ సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసులో 28—12—60 సా. 4 గంటలకు అచట హాజరైన టెండరుదారుల లేక వారి అధికారము పొందిన ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

పనికి టెండరు షెడ్యూల్సు, షరతులు వగైరా, విశాఖపట్టణము ఆపరేషన్ సూపరింటెండింగు ఇంజనీరువారిఆఫీసునుండి23—12—60 తేదీ సా. 5 గం.వరకు పొందవచ్చును. ఇందుకు గాను "లోకల్ ఫండు డిపాజిట్లు, యితర డిపాజిట్లు—స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు వర్కింగు ఫండు—3 ఇతర రెమిటెన్సులు, విశాఖపట్టణం ఆపరేషన్ సూపరింటెండింగు ఇంజనీరు వారి కాతాలో జమలు" అకవుంటు హెడ్ క్రింద అమ్మకము పన్నుతో సహా రు. 2—04 (రెండు రూపాయల నాలుగు నయా పైసలు) చెల్లించి, సదరు చలానును జతపరచవలెను. టెండరు షెడ్యూళ్ళు సింహాచలము స్టోర్సుకు వేరుగాను, బొమ్మూరు స్టోర్సుకు వేరుగాను ఇవ్వబడును. ప్రతిదాని క్రయము రు. 2—04.

డిపార్టుమెంటు ఫారములలో పంపని టెండర్లు నిరాకరింపబడును.

ఏ టెండరునైనా, అన్ని టెండర్లనైనా ఎట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు విశాఖపట్టణము ఆపరేషన్ సూపరింటెండింగు ఇంజనీరుకు అధికారము గలదు.

(సం) టి. యస్. చొక్కనాథం,
సూపరింటెండింగు ఇంజనీరు,
ఆపరేషన్—విశాఖపట్టణము.

Printed and Published by S. V. SWAMY, B.A., at the Andhra Prabha Press, Gandhinagar, Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATA SESHAIAH.

మైసూరు కాంగ్రెసు వివాదం :

కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు సమర్పణ

శ్రీ జెట్టి, శ్రీ నిజలింగప్పలతో చర్చలు జరిపిన అనంతరం శ్రీ సంజీవరెడ్డి నిర్ణయం

ఢిల్లీ, డిసెంబరు 3:— జెట్టి మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి 6 మాసాలుగా సాగుతున్న వివాదాన్ని కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు సమర్పించబోతున్నానని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నిన్న మైసూరు పి.సి.సి. అధ్యక్షునితోను, ముఖ్యమంత్రితోను సంభాషణలు పూర్తి అయిన పిమ్మట వారికి తెలియచేశారు.

మైసూరు కాంగ్రెసు వివాదాన్ని పరిశీలించటానికి పార్లమెంటరీ బోర్డు రెండుమూడు రోజులలో సమావేశం జరుగగలదని తెలుస్తున్నది.

మైసూరు కాంగ్రెసు వివాద పరిష్కారానికి ఏర్పాట్లు జరిపే నిమిత్తం ఢిల్లీకి పిలిపించబడిన శ్రీ నిజలింగప్ప, శ్రీ జెట్టిలతో కాంగ్రెసు అధ్యక్షుడు మొత్తం నాలుగు ప్రత్యామ్నాయ మార్గాలను గురించి చర్చించారని విశ్వసించబడుతున్నది. ప్రస్తుతస్థితిని యథాతథంగా ఉంచాలనీ, లేక మంత్రివర్గాన్ని విస్తరించాలని చేసిన మొదటి రెండు ప్రతిపాదనలు పి. సి. సి. అధ్యక్షునికి మాజీ అధ్యక్షుడు శ్రీ వీరప్పనాడ్‌కు సమ్మతం కాలేదు.

ముఖ్యమంత్రి శ్రీ జెట్టి తనపై విశ్వాసం కోరాలని శ్రీ నిజలింగప్ప పట్టుపడుతుండగా రువర్గాలకు సమంజసంగా ఉండే ఒక ప్రతిపాదన ద్వారా ఈ పరిస్థితిని కాపాడాలని శ్రీ సంజీవరెడ్డి వాల ప్రయత్నిస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జెట్టి కాంగ్రెసు శాసనసభాపక్షం నాయకుడుగా ఉంటూనే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చి గవర్నర్ మంత్రివర్గాన్ని రద్దుచేయటానికి అవకాశం కలిగించాలనీ, తిరిగి ఆయన నాయకత్వానే కొత్త మంత్రివర్గాన్ని హైకమాండుతో సంప్రదించి రాష్ట్ర కాంగ్రెసులోని అన్నివర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఇస్తూ ఏర్పాటుచేయాలనీ సూచించటం జరిగిందట.

ఈ సూచనకు తమ పక్షాన్ని ఆమోదింపచేయటం కష్టమే అయినా పి. సి. సి. నాయకులు దీనికి ఆమోదించగల సూచనలు ఉన్నవి. అయితే ఈ సూచనకు ముఖ్యమంత్రి శ్రీ జెట్టి ఏమంటారో ఇంకా తెలియరాలేదు.

శ్రీ సంజీవరెడ్డి మైసూరు నాయకులతో నిన్న రాత్రి ప్రొద్దుపోయేవరకు సంభాషణలు జరుపుతూనే ఉన్నారు.

హైకమాండు విశ్వాసం కోల్పోయిన ఒక వ్యక్తి ప్రస్తావనతో ఈ సంభాషణలు స్తంభించిపోయినవని తెలుస్తున్నది. ఆ వ్యక్తి తిరిగి ముఖ్యమంత్రి కావటం తమ కే మాత్రం ఇష్టంలేదని అగ్రనాయకులు స్పష్టంగా చెప్పారట. ఆవ్యక్తిని శాసనసభా పక్షం నాయకుడుగా ఎన్నుకోవాలని తాముకూడ ఆతృత చెందటంలేదని శ్రీ నిజలింగప్ప, శ్రీ గౌడ చెప్పారని కూడ తెలుస్తున్నది

మైసూరు నాయకులు ఢిల్లీనుంచి నేడే బయలుదేరి వెళ్ళవలసి ఉన్నది

వరకట్నాలను తల్లులు నిషేధించాలి

శ్రీమతి అనసూయాబాయ్ గాడ్గిల్ హితోపదేశం

జలంధర్, డిసెంబరు 4 :— స్త్రీలు తమ పుత్రుల వివాహానికి వరకట్నాలు పుచ్చుకోవద్దనీ, పుత్రికల వివాహానికి వరకట్నం ఇవ్వవద్దనీ పంజాబు గవర్నరు సతీమణి శ్రీమతి అనసూయాబాయ్ గాడ్గిళ్ నిన్న మహిళలకు హితోపదేశం చేశారు.

అఖిల భారత మహిళా సంఘం పంజాబుశాఖ ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీమతి అనసూయాబాయ్ ఆధ్యక్షత వహిస్తూ వివిధ వృత్తులలోనున్న మహిళల సమస్యలను తెలుసుకోడానికి అఖిల భారత సంస్థ ఒక సంఘాన్ని నియమించాలని సూచించారు.

లేబర్ కాలనీ టెనెంట్సు అసోసియేషన్

విజయవాడ, డిసెంబర్ 5:— విజయవాడ, విద్యాధరపురంలోని సబ్సిడైజ్డు ఇండస్ట్రియల్ హౌసింగు కాలనీ వాస్తవ్యులు నిన్న శ్రీ యస్. ఆనందరావుగారి అధ్యక్షతను సమావేశమై కాలనీ టెనెంట్సు అసోసియేషన్ ఏర్పరిచారు. క్రింది కార్యవర్గాన్ని యేకగ్రీవంగా యెన్నుకున్నారు.

అధ్యక్షులు : శ్రీ పి. కోదండపాణి రెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ టి.రామచంద్రరావు,కార్యదర్శి: శ్రీ కె. శ్రీమన్నారాయణ, కోశాధికారి : యస్. శ్రీరాములు. సభ్యులుగా శ్రీయుతులు యం. సత్యనారాయణశాస్త్రి, టి. బాబూరావు, బి. హెచ్. వి. శర్మ, జి. సుబ్బరాజు, పి. కె. వరదరాజన్.

అసోసియేషన్ నిబంధనావళిని తయారు చేయవలసిందిగా కమిటీని కోరారు. ఒక్కొక్కరు అర్థరూపాయి చొప్పున విరాళం యివ్వాలని యేకగ్రీవంగా తీర్మానించారు.

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిశంబరు 3:— మధ్యాహ్నం 2 గంటకు

బంగారం మేలిమి	135.25
సావరిన్	91.25
వెండి 100 తు.	222.50
వెండి 1 తు.	2.25

విజయవాడ మార్కెట్ ధరలు

(మాగాణి) పెసలు బస్తా		46—00
(మెట్ట) పెసలు		45—00
పల్లపెసలు సీతాలు	45.00)	46—00
మినుములు	"	48—00
కందులు		42—00

రవీంద్ర శత జయంతి

దేశ, విదేశాలలో విపుల సన్నాహాలు

ఢిల్లీ, డిసెంబరు 5:— రవీంద్రుని శత జయంతి వచ్చే సంవత్సరంలో జరుగవలసి వున్నప్పటికీ, మే నుంచి నవంబరువరకు ఆ ఉత్సవాలు జరపడానికిగాను ఢిల్లీలోను, అన్ని రాష్ట్ర రాజధానులలోను, ప్రపంచ విజ్ఞాన సంస్థలోను, విదేశాలు ఇరవై ఎనిమిదింటిలోను విస్తృతమైన ఏర్పాటులు ఇప్పటికే జరిగినవి.

ప్రత్యేకమైన కూపన్‌లను అమ్మగా ఇంతవరకు వచ్చిన విరాళాలు 14,70,000 రూపాయలదాకా వున్నవి. ఇందులో సగానికి పైగా రొక్కం ఇప్పటికే వసూలయింది.

ఢిల్లీలో నిర్మింపబడుతున్న రవీంద్ర భవనానికి మే 7న ప్రారంభోత్సవం జరుగుతుంది. జోర్సాంకోలో టాగూర్ మ్యూజియం ప్రారంభోత్సవం అదేరువాడు జరుగుతుంది.

జాతీయ అకాడమీలు రవీంద్రుని రచనలను ప్రధాన భాషలన్నిటిలోను ప్రచురిస్తున్నవి.

ప్రపంచ విజ్ఞాన సమితి, వచ్చే సంవత్సరంలో జరుగనున్న అంతర్జాతీయ సాహిత్య సభలలో పాల్గొననున్న ప్రముఖ విదేశరచయితల ప్రయాణం ఖర్చులకుగాను వెయ్యి డాలర్లు కేటాయించింది. వచ్చే నవంబరులో జరుగనున్న రవీంద్ర వారోత్సవ సందర్భాన దేశమంతటా టాగూరు నాటకాలు, నృత్యనాటకాలు ప్రదర్శిస్తారు.

టాగూరు ప్రొఫెసర్ పదవులను ఏర్పాటు చేయడానికిగాను బరోడా, కలకత్తా, మద్రాసు, పంజాబు విశ్వకళాపరిషత్తులకు యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ మూడేసి లక్షల రూపాయల గ్రాంటు ఇవ్వడానికి సమ్మతించింది. ఆ విశ్వకళాపరిషత్తులు ఒక్కొక్కు లక్షరూపాయల చొప్పున విరాళమిచ్చే షరతుమీద యూనివర్సిటీ గ్రాంట్లకమిషన్ ఈవిధంగా ఇస్తున్నది. ఈ పథకాన్ని అమలు జరపడానికి సాగర్, పాట్నా విశ్వకళా పరిషత్తులు కూడా ఆమోదించినవి. టాగూరును గురించి ప్రత్యేక ఉపన్యాసాలను ఏర్పాటు చేయించడానికి ఢిల్లీ, రాజస్థాన్, పూనా విశ్వకళా పరిషత్తులు ఆమోదించినవి.

ఆలిండియా రేడియో కూడా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించింది. రవీంద్రుని జీవితాన్ని, ఆయన వ్రాసిన కొన్ని నాటకాలను, యక్షగానాలను, సంగీత నాటకాలను, టాగూరు కవితను ఈ సందర్భాన ప్రసారం చేస్తారు. టాగూరును గురించిన ఫిలిం నిర్మాణం జరుగుతున్నది. ఇది ఫిబ్రవరినాటికి పూర్తి కాగలదు.

విదేశ వ్యవహారాలశాఖ, విదేశాలలోని ఇండియా రాయబార కార్యాలయాలను శతవార్షిక జయంత్యుత్సవాలు ఏర్పాటుచేయడానికిగాను స్థానిక సంఘాల ఏర్పాటుకు తోడ్పడవలసిందని కోరడమేగాక విదేశాలలో సంచార ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తున్నది.

ఈ ఉత్సవ సందర్భాన ఒక పతకాన్ని ముద్రింపడానికి కేంద్ర ఆర్థికశాఖ సిద్ధాంతరీత్యా ఆమోదించింది.

1941 జూలై 25 న రవీంద్రుడు కడసారి ప్రయాణం చేసిన రైలుపెట్టెను భద్రపరచాలని రైల్వేమంత్రిత్వశాఖ నిర్ణయించింది.

రవీంద్రుని స్మారకార్థం నాటకశాలలు నిర్మించే కార్యక్రమం ఒకదానిని సాంస్కృతిక వ్యవహారాలశాఖ రూపొందించింది. ఈ కార్యక్రమం ప్రకారం టాగూరు నాటకశాలలు నిర్మించడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సమ్మతించినవి. శతవార్షిక జయంత్యుత్సవాలలో ఒక భాగంగా ఢిల్లీలో ఒక పెద్ద ఆరుబయలు నాటకశాల నిర్మాణం జరుగనున్నది. నాటకశాలల నిర్మాణానికి సహాయాన్ని పొందేవారు శతవార్షిక జయంతి సందర్భాన భారతీయభాష ఒకదానిలో టాగూరునాటకం కనీసం ఒకదానిని ప్రదర్శించాలనేది ఆ సహాయాన్ని పొందడానికిగాను విధింపబడిన షరతులలో ఒకటి. ఒక్కొక్క నాటకశాల ప్రదర్శనకుఇచ్చే గ్రాంటు 7,500 రూపాయలదాకా వున్నది.

రవాణా, కమ్యూనికేషన్‌లశాఖ రెండు ప్రత్యేకమైన తపాలాబిళ్లలను ప్రచురించబోతున్నది. వీటి డిజైనుల తుదినిర్ణయం జరుగుతున్నది.

టాగూరు నివసించిన ఇంటివద్ద, ఆయన జీవితంతో సంబంధమున్న ఇతరచోట్ల సముచిత ఫలకాలను ఏర్పాటుచేయడానికి ఏర్పాటులు జరుగుతున్నవి.

చినరమణయ్యపేటలో బ్రాంచి పోస్టాఫీసు

నిడదవోలు, డిశంబర్ 2 :— ఏజన్సీ ప్రాంతంలోని "చినరమణయ్యపేట"లో నిడదవోలు సబ్‌డివిజను ఇన్‌స్పెక్టరు శ్రీ జె. రామచంద్రరావుగారు క్రొత్తగా బ్రాంచి పోస్టాఫీసుకు ప్రారంభోత్సవం చేశారు. దీనికి అగ్రాముకరణమైన కొవ్వాక సూర్యనారాయణమూర్తిగారిని పోస్టుమాస్టరుగా నియమించారు.



పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సులో గుపే విసిరిన బంతిని పట్టుకొని వికెట్ కీపర్ జోషి ఎంతో యుక్తిగా ఫజుల్ అహ్మద్‌ను అవుట్ చేసిన దృశ్యం. ఉద్రిక్తంగా సాగిన చిత్రంలో చూడవచ్చు.

పళ్లంరాజు, సంజీవయ్యలతో ఫ్రంట్ ఉపసంఘం చర్చలు

భవిష్యత్ కార్యవిధానాలపై సామరస్య ధోరణిలో కొనసాగినట్లు విశ్వసనీయవార్త

హైదరాబాద్, డిశంబర్ 3:— శ్రీ పళ్లంరాజు నిన్న ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత యూనిటీఫ్రంట్ ఉన్నతాధికార సంఘం శ్రీ పళ్లంరాజును, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను కలిసికొని భవిష్యత్ కార్యక్రమాలనుగురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

ఇదే సామరస్య వాతావరణం శాసనసభా పక్షంలో కూడ అవసరమనీ, ప్రస్తుతం ప్రదర్శించిన సహకారంతో, చిత్తశుద్ధితో మంత్రివర్గ విస్తరణకు కూడ అనుమతించటం మంచిదని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించటం కోసం యూనిటీఫ్రంట్ అరుగురితో ఒక సంఘాన్ని ఏర్పాటుచేసినవిషయం మా పాఠకులకు తెలిసినదే. ఈసంఘం ఈవారంలో సమావేశమై పి. సి. సి. అధ్యక్షుని, ముఖ్యమంత్రిని కలిసి సంభాషణలు జరపటానికి శ్రీ వి. బి. రాజుకు, డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి అధికారమిస్తూ తీర్మానించింది.నిన్నటిసంభాషణలుసామరస్యపూర్వకవాతావరణంలో జరిగినవనీ, 'హృదయపరివర్తన'కు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి సంభాషణలు జరిపారని తెలుస్తున్నది. సంభాషణల ఫలితాలకు రాజకీయ వర్గాలవారు ఆశావహంగా ఎదురుచూస్తున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

ఆంధ్రప్రభకార్యాలయ సందర్శన

విజయవాడ, డిసెంబరు 5:— ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్నరాత్రి విశాఖపట్నంనుంచి ఇక్కడకు వచ్చారు. వారు నేడు ఉదయం ఆంధ్రప్రభ కార్యాలయం సందర్శించారు. ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య వారికి స్వాగతం చెప్పారు.

శ్రీ విశ్వనాథం నేటిరాత్రి హైదరాబాదు వెళ్తున్నారు.

శ్రీ ఆర్. ఎస్. భట్

న్యూఢిల్లీ, డిసెంబరు 4 :— ప్రస్తుతం టారిఫ్ కమీషను సభ్యుడుగా ఉంటున్న శ్రీ ఆర్.ఎస్. భట్ త్వరలోనే న్యూఢిల్లీ కేంద్రస్థానంగా ఏర్పాటయ్యే భారతీయ పెట్టుబడిసంస్థ కార్యనిర్వాహక డైరెక్టరు పదవిని స్వీకరిస్తారు.

కొత్తగా మరొక యంత్ర పరికరాల ఫ్యాక్టరీ

కోటిరూపాయల పెట్టుబడితో హైద్రాబాద్‌లో స్థాపించడానికి సన్నాహాలు

హైదరాబాద్, డిశంబరు 5:— ప్రాగా టూల్స్ కార్పొరేషన్ యాజమాన్యాన హైద్రాబాద్‌లో కొత్తగా యింకొక యంత్రపరికరాల ఫ్యాక్టరీ నెలకొననున్నది.

హైద్రాబాద్‌లో నెలకొననున్న ఈ ఫ్యాక్టరీ స్థాపనకు కోటి రూపాయలు ఖర్చుకాగలదు. ఈ మొత్తాన్ని పోలెండు భారతదేశానికి ఇస్తుంది. భారతదేశానికి పోలెండు 14.3 కోట్లు ఆర్థిక సహాయంగా యిస్తున్నది. ఈ మొత్తంలో నుంచి కోటిరూపాయలు, హైద్రాబాద్‌లో ఈ ఫ్యాక్టరీ స్థాపనకై వెచ్చింపబడతాయి.

ఫ్యాక్టరీ ఏవిధంగా వుండాలో పోలెండు ఇంజనీర్లు ఒక పథకం తయారు చేస్తున్నారు. భారతదేశంలోవున్న పోలిష్ రాయబార కార్యాలయం ప్రస్తుతం ఈ పనిలో నిమగ్నమై వుంది.

కాకినాడ దివ్యజ్ఞాన సమాజ భవనంలో ఇటీవల శ్రీ ఎవ్వారి రామచంద్రరావు "మా ... " అనే విషయంపై ఉపన్యసించారు.

గవర్నర్ ప్రభృతులకు గౌరవ పట్టప్రదానం

వాల్తేరు, డిసెంబరు 3:— ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ ఎ. కాళేశ్వరరావు, విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ శ్రీ డి. నదా శివరెడ్డి, వీరికి డాక్టర్ ఆఫ్‌లెటర్స్ డిగ్రీని, కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్‌సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణరావుకు డాక్టర్ ఆఫ్‌సైన్సు డిగ్రీని ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రదానించింది

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 5:—

కాటన్ సెల్ ఆర్కినరీ—	రు. 141.00
ఇండియన్ ఐరన్—	రు. 23.60
వెండి (పుష్య)—	రు. 197.60
బంగారం (పుష్య)	రు. 115 80
పత్తి ఆఖిల్ (ఏ పేక్)	588.25
వేరుసెనగ (పుష్య)	209.37
ఆముదాలు (పే)	177.62

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 4:—

వేరుశనగపప్పు 240.36కిలో గ్రాములు కాండి	
కొత్తపంట	195.00 నుంచి 200.00
వేరుశనగ నూనె 223.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లంగారికి	412.00
తిరువత్తూరు ఆముదాలు	335.00
16.5 కిలో గ్రాముల డబ్బా క్యాన్	
ఎం. ఎస్.	48 25
రాజా ఆనోనే	47 26
వేరుశనగకేకు	27 50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంకి 10 గ్రాములు	117.25
మామూలుబంగారంకి 10 గ్రాములు	115.25
వెండికడ్డీ కేజీ (1 కిలో గ్రాము)	198.75
,, చిల్లర ధర (10 గ్రాములు)	2. 3



లక్షలాది జనులకు వస్త్రధారణం...
గత 50 ఏళ్లనుంచి మీకు దినచర్య అయివున్నది

పాప్లిన్‌లు, మల్లులు, చీరెలు-మధ్యమ్మశేణి-పంచెలు ఉత్తమశ్రేణి

ఆనాటి గుర్తు

సాయాజి మిల్స్ నం. 1,
పాత రైలుస్టేషనుకు ఎదురుగా, బరోడా.

"నా ధనమేనా?

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యందు భద్రంగా ఉంది. అవసరమైనప్పుడు తీసుకొనగలను వడ్డీనికూడ ఆర్జిస్తోంది!"

అతడు ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యందు సొమ్ము జమకట్టి ఉన్నాడు — ఆలాగుననే ... వ్యక్తిగతావసరములకు సేవింగ్స్ బ్యాంక్ కాతాను, వ్యాపార కార్యములకు కరెంట్ కాతాను ప్రారంభించేయెడల ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ భారతదేశమందును, సముద్రాల అవలనున్న విదేశాలయందును గల ఈమ వివిధ బ్రాంచీలద్వారా పూర్తిగా అన్నివిధములైన బ్యాంకింగ్ సేవలను సమకూర్చును.

ప్రత్యేక సదుపాయములు—

సేవింగ్స్ బ్యాంక్ కాతాలు
ముందుగా తెలుపనక్కర్లేకుండా మీరు ఎప్పుడైనా ఎంత సొమ్మునైనా చెక్కులలో తీసుకొనవచ్చును. (వారముకు 50 చెక్కులు మాత్రమే.)

"మీ సేవకై" అనే మా ఉచిత చిన్న పుస్తకమును దయచేసి అడిగండి

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్



Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉపయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808391

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఆదివార నియుక్తులు ఏజంట్ల ద్వారా	రు. పై.	పోస్టుద్వారా రు. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

సర్వోదయనగర్‌గా వారణాసి

వారణాసి, డిసెంబర్ 5:—
ఆచార్య వినోబాభావే డిసెంబర్ 10 నుంచి 19వ తేదీ వరకు వారణాసిని సందర్శించే సందర్భాన గాంధీ స్మారకనిధి ఉత్తర ప్రదేశ్ శాఖ ప్రజలలో పరిశుభ్రతను ఉద్బోధించడానికి 'భంగీముక్తి' శిబిర నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నారు. వారణాసిని సర్వోదయ నగర్‌గా రూపొందించడమే శ్రీ వినోబాజీ ఆశయం.

సంపుటి: 25 సంచిక: 337 ★ విజయవాడ 7-12-1960 బుధవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

కొత్తగూడెం ఫ్యాక్టరీ, సింగరేణి గనులకు కేంద్రంచే రు. 24 కోట్లు

రు.305 కోట్ల తృతీయప్రణాళికముసాయిదా అసెంబ్లీలో ప్రతిపాదిస్తూ ప్రణాళికామంత్రి ప్రకటన

నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్ర నిర్వహణ క్రిందికి తీసుకువచ్చేందుకు చేసినప్రయత్నాలన్నీ విఫలమైనాయని వివరణ

ప్రణాళికపెట్టుబడి మొత్తం రాష్ట్ర అవసరాలకు తగినట్టుగాలేదని తీవ్ర అసంతృప్తి

హైదరాబాద్, డిసెంబర్ 6:—
ఆంధ్ర ప్రదేశ్ తృతీయ ప్రణాళికకై కేటాయించిన 305 కోట్ల రూపాయలు మాత్రమే కాక, కొత్తగూడెం రసాయనిక ఎరువులఫ్యాక్టరీ, సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధులకు, చెరి 12 కోట్లను కేంద్రం నుంచి లభించగలదని తాము ఆశిస్తున్నట్లు నేడు రాష్ట్ర శాసనసభలో ప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలియచేశారు. నాగార్జునసాగర్ నిర్మాణ బాధ్యతను కేంద్రమే స్వీకరించాలని తామెంత ప్రయత్నించినను సాధ్యంకాలేదని ఆయన అన్నారు.

శాసనసభ పరిశీలనకై, తృతీయ ప్రణాళిక ముసాయిదాను ప్రవేశపెడుతూ శ్రీ రంగారెడ్డి కేంద్రీకృత పథకాల నిర్వహణకై కేంద్ర ప్రభుత్వం 13 కోట్ల రూపాయలను మంజూరు చేసి సహాయపడగలదని తాము విశ్వసిస్తున్నట్లుగా వెల్లడించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో చిన్న రేవుల అభివృద్ధికి 45 లక్షలు, ఒడల రాకపోకలకై 10 లక్షలు కేంద్ర ప్రభుత్వం భరించగలదని ఆయన తెలియజేశారు.

రాష్ట్రానికి ఉన్న ఆర్థిక వనరుల దృష్ట్యా తృతీయ ప్రణాళికకు 482 కోట్లు కేటాయించాలని కోరినప్పటికీ ప్లానింగ్ కమిషన్ 290 కోట్ల రూపాయలకు అనుమతించిందని చెబుతూ శ్రీ రంగారెడ్డిగారు యిలా అన్నారు:

"కాని తమవాటా 200 కోట్ల రూపాయలకు పరిమితం చేసుకొని, రాష్ట్రం తనకున్న ప్రణాళికను రూపొందించుకోవడానికి ప్లానింగ్ కమిషన్ అంగీకరించింది. దీనికనుగుణంగా రాష్ట్రప్రభుత్వం 305 కోట్ల రూపాయల పెట్టుబడితో తృతీయ ప్రణాళికను రూపొందించింది. ప్లానింగ్ కమిషన్ కూడా అందుకు అంగీకరించింది"

"1960 జనాభా లెక్కలు అనుసరించి చూడగా ఆంధ్రప్రదేశ్‌కు 320 కోట్ల రూపాయలు కేటాయించవల్సి ఉండేది. అయినా మనకు కేటాయించిది 290 కోట్ల రూపాయలే. "మద్రాసు రాష్ట్ర ప్రణాళికకు 296 కోట్ల రూపాయలు కేటాయించడానికి ప్లానింగ్ కమిషన్ సమ్మతించింది. కాని జనాభా రీత్యాచూడగా మద్రాసుకు 309 కోట్ల రూపాయలు రావలసి ఉంది. కేరళ రాష్ట్రానికి జనాభా అనుసరించి చూడగా 147 కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉండేది. కాని 170 కోట్ల రూపాయలు ఆ రాష్ట్రానికి కేటాయించారు. ఇకపోతే మైసూరు రాష్ట్రానికి జనాభా అనుసరించి 207 కోట్ల రూపాయలు రావలసి ఉండగా 240 కోట్ల రూపాయలు కేటాయించారు"

"దేశంలోని అన్ని రాష్ట్రాలలోను ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు, బీహార్ రాష్ట్రాలకు మాత్రమే జనాభా అనుసరించి తగినంత వాటారాలేదు"

"అయితే ఒక్క జనాభా ప్రాతిపదికపైనే ప్రణాళికా మొత్తాన్ని నిర్ణయించరాదు. రాష్ట్రం వెనుకబడిన స్థితిని, గతరెండు ప్రణాళికలలోని పెట్టుబడులు — వీటిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి"

కేంద్రసహాయంలోకూడా పక్షపాతం

"ఆంధ్ర, కేరళ, మద్రాసు రాష్ట్ర ప్రణాళికలలో కేంద్ర సహాయం వాటా 50 శాతం మాత్రమే. ఇదే మైసూరు విషయంలో నూటికి 51 వంతులు ఉంది. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు కేంద్ర సహాయం ఎక్కువగా లభిస్తూ ఉంది. మధ్యప్రదేశ్ ప్రణాళికలో 69 వంతులు, ఉత్తరప్రదేశ్ ప్రణాళికలో 70వంతులు,ఒరిస్సాప్రణాళికలో 85వంతులు కేంద్రం నుండి సహాయం రూపంలో లభిస్తూ వున్నది."

రెండవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి మొత్తంతో పోల్చినప్పుడు తృతీయ ప్రణాళికా మొత్తం ఎంతవరకు పెరిగిందో పరిశీలించడం అవసరమని చెపుతూ శ్రీ రంగారెడ్డి యింకా యిలా అన్నారు:

"ద్వితీయ ప్రణాళికా పెట్టుబడి మొత్తం కంటే రాష్ట్ర తృతీయ ప్రణాళికా మొత్తం నూటికి 73 వంతులు మాత్రం ఎక్కువచేశారు. మద్రాసు ప్రణాళిక మొత్తం 75 వంతులు ఎక్కువ చేశారు. కాని మైసూరు ప్రణాళిక మొత్తం ద్వితీయ ప్రణాళికతో పోల్చినప్పుడు 79 వంతులు పెరిగింది. కేరళ ప్రణాళిక 112 వంతులు ఎక్కువ"

రాష్ట్ర ఆర్థికవనరులు: ప్రణాళిక

తృతీయ ప్రణాళికా మొత్తాన్ని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగు కమిషన్‌కు ఎన్ని విధాలో నచ్చ చెప్ప చూసిందని, రాష్ట్ర ఆర్థిక వనరులకు ప్రణాళికా మొత్తాన్ని నిర్ణయించడానికి ముడి పెట్టినందున ప్లానింగు కమిషన్ 305 కోట్ల రూపాయల ప్రణాళికకు మా తమే అంగీకరించిందని శ్రీరంగారెడ్డిగారు పేర్కొన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు.

"తృతీయ ప్రణాళిక పథకాలను అమలుజరిపే దశలో మన ఆర్థిక వనరులు అభివృద్ధి అయ్యే పక్షంలో మన ప్రణాళిక మొత్తం కొంతవరకు పెరుగుతుంది. ద్వితీయ ప్రణాళికను అమలు జరిపేటప్పుడు మనకు కలిగిన అనుభవము యిదే చెప్పుతున్నది. రాష్ట్ర ద్వితీయ ప్రణాళికా మొత్తం 175 కోట్ల రూపాయలకు నిర్ణయించగా చివరకు 180 కోట్ల రూపాయలకు సవరించారు."

"దీన్ని దృష్టిలో పెట్టుకొని మన ఆర్థిక వనరులను వృద్ధి చేయడానికి పట్టుదలతో కృషి చేద్దాము. చిన్నమొత్తాల పొదుపుద్వారా, ఋణాలు, విరాళాల ద్వారా మన ఆర్థిక వనరులను వృద్ధి చేయడానికి ప్రయత్నం చేద్దాం."

పారిశ్రామికాభివృద్ధిలో తరతమ తేడాలు

ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడిన విషయం తెలిసినదేనని దేశమంతటా పరిశ్రమల విషయంలో యీ తేడాలు స్పష్టంగా కనిపిస్తూ ఉన్నవని చెబుతూ శ్రీ రంగారెడ్డి యింకా యిలా అన్నారు:

"భారతీయ ప్రజాభిప్రాయ మండలికి చెందిన ఆర్థిక సమాచార సంస్థవారు సేకరించిన వివరాలు మనకు ఆశ్చర్యం కలిగించేవిగా ఉన్నాయి. దేశమంతటాజాతీయాదాయం86.38 ఎక్కువకాగా దక్షిణాది రాష్ట్రాలలో యిది చాలా తక్కువగా వుంది. ఆంధ్రలో 76.43 వంతులు, మద్రాసులో 69.95 వంతులు కేరళలో 76.43 వంతులు మాత్రమే జాతీయాదాయం పెరిగింది. ఇలాగే తలసరి ఆదాయంలో కూడా దక్షిణాది రాష్ట్రాలు వెనుకబడి వున్నాయి. దేశమంతటా తలసరి ఆదాయంలో 40.39 వంతులు, ఎక్కువకాగా ఆంధ్రలో 28.86 వంతులు మద్రాసులో 26.29 వంతులు, కేరళలో 21.58 వంతులు, మైసూరులో 30.82 వంతులు పెరిగింది.

"కొంతవరకు కొత్త పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం లైసెన్సులు యిచ్చే విధానం కూడా

(మిగతా 3 వ పేజీలో)

రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ డిశంబర్ 2 వ తేదీన జపాను యువరాజ దంపతులకు విందుచేసినప్పటి చిత్రం. ఈ చిత్రంలో (కుడి నుంచి ఎడమకు) రాష్ట్రపతి, జపాను యువరాజు, యువరాణి ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రులు వున్నారు

ఈక్వెటార్‌లో ప్రత్యర్థి కాంగో దళాలమధ్య తీవ్రపోరాటం

స్వాతంత్ర్య ప్రకటనకు సన్నాహకంగా ఓరియంటల్ రాష్ట్రం సరిహద్దులు మూసివేత

లియోపోల్డ్‌విల్లి, డిసెంబర్ 6—
ఈక్వెటార్ రాష్ట్రంలోని లుముంబా అన్న ప్రాంతంలో పదచ్యుతుడైన ప్రాటిస్ లుముంబాను బలపర్చే కాంగోలీస్ సైనికులకు, ఆయనను వ్యతిరేకించే సైనికదళాలకు తీవ్రమైన పోరు ప్రారంభమైనట్లు నేడు ఇక్కడ మిత్రరాజ్యసమితి కేంద్ర కార్యాలయానికి చేరిన వార్తలు తెలుపుతున్నవి.

లుముంబాను బలపరచే ఓరియంటల్ రాష్ట్రం కేంద్రం నుంచి విడిపోయి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోడానికి సన్నాహకంగా తన సరిహద్దులను మూసి వేసిన మరుక్షణంలో ఇరువర్గాల మధ్య పోరు ప్రారంభమైంది.

లుముంబా వ్యతిరేక దళాలకు చెందిన సైనికులు యిప్పటికి ఇద్దరి వరకు చనిపోయారు.

కర్నల్ మొబుటునాకు, యీ వర్తమానం చేరగానే హుటాహుటి ఆతడు లియోపాల్డ్‌విల్లి నుంచి 50 మంది పారాట్రూపు సైనికులను తనవర్గంవారికి సహాయకంగా అక్కడికి తరలించాడు.

ఇది ఇలా ఉండగా కాంగోలో ప్రస్తుతం ఏర్పడిన కల్లోలిత పరిస్థితి దృష్ట్యా ఓరియంటల్, ఈక్వెటార్, కాసై రాష్ట్రాల అధ్యక్షులు గత మూడురోజులుగా స్టాన్లీ విల్లీలో సమావేశాలు జరిపి ఒక ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించుకొనే విషయంపై చర్చలు సాగించారు.

ప్రాటిస్ లుముంబా కుడి భుజంలాంటివాడైన శ్రీ ఆంటోనీ గీజెంగా అధ్యక్షత క్రింద ఈ సమావేశాలు జరిగాయి.

ఓరియంటల్ రాష్ట్రం స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోవడానికి దాదాపు నిర్ణయించుకొన్నట్లే. కాసై, ఈక్వెటార్ రాష్ట్రాలుకూడా ఈ విధంగా చెయ్యబోయేదీ లేనిదీ ఇదమిద్దంగా ఇంకా తెలియడంలేదు. కాంగో ఉత్తర మధ్య ప్రాంతాలలో ఉన్న ఈ మూడు రాష్ట్రాలు ఎక్కువ భాగం లుముంబాను బలపరుస్తున్నాయి.

సరిహద్దులను మూసివేయడంతో ఓరియంటల్ రాష్ట్రం పరిస్థితి ఇంచుమించు కటంగావలె పూరాపోయినట్లేనని, సమితి కార్యదర్శి హేమర్షెల్డ్ నిర్ణయాన్ని తీసుకొనిగాని కర్నల్ మొబుటూ అక్కడికి తనసేనలను పంపడానికివీలుపడదని సమితిఅధికారులవారు నేడు ఈ విషయంపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

ఇది ఇలా ఉండగా సమితి అధికారులు నేడు లియోపాల్డ్‌విల్లిలో ప్రెసిడెంట్ కసావుబూ, కర్నల్ మొబుటూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ యోసేఫ్ కిమొంగో లో, మాజీ కాంగోలీస్ నాయకులందరి ఇళ్ళవద్దనుంచి కాపలా దళాలను తొలగించి వేశారు.

బెల్జియన్ల తోటలకు, పరిశ్రమలు మొదలైన వాటి కాపలా నిమిత్తం కాంగో గ్రామీణ ప్రాంతాలలో ఉంచిన సైనిక దళాలను కూడ (సమితి మొత్తం బలాలలో మూడవ భాగం) అక్కడినుంచి తొలగించడానికి సమితి అధికారులు నిర్ణయించారు.

తెలియున్న సాగిస్తున్న చర్చలు కాంగోలో

రాష్ట్రావసరాలకు తగిన ఎరువులు

వచ్చే ఏడాదినుంచీ సరఫరాచేస్తామని కేంద్రం హామీ నిచ్చిందని వ్యవసాయమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 6:—
వచ్చే ఏడాది నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైనంత రసాయనిక ఎరువుల కోటాను కేటాయించగలమని కేంద్ర ఆహార మంత్రి హామీనిచ్చారని, అప్పుడు రాష్ట్రంలోని రసాయనిక ఎరువుల పరిస్థితి ప్రస్తుతంకంటె అభివృద్ధి చెందగలదని తాను ఆశిస్తున్నానని, వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

కమ్యూనిస్ట్ సభ్యుడు శ్రీ వి. విశ్వేశ్వరరావు ప్రవేశపెట్టిన ఒకరోజు అజెండా తీర్మానానికి సమాధానమిస్తూ వ్యవసాయ మంత్రి పై విషయాన్ని ప్రకటించారు. అవసరమైనన్ని రసాయనిక ఎరువులను సరఫరా చేయనందువల్లను, అమోనియా సల్ఫేటు సమయంలో సప్లయి కానందువల్లను రైతులు అనేక ఇబ్బందులకు లోనుకావలసి వస్తున్నదని, కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ విశ్వేశ్వరరావుగారు అన్నారు. రసాయనిక ఎరువుల కోటాల పంపకంనిర్వహణబాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిల్లా పరిషత్తులకిచ్చినప్పటికీ, మార్కెటింగు సొసైటీలకు, స్వయంసంపాలకు సొంతిన సరిగా కుదరకపోవడంవల్ల ఈ పథకం తగినంత తృప్తికరంగా నిర్వహింపబడకంలేదని ఆయన అన్నారు. రసాయనిక ఎరువులను బ్లాక్ మార్కెట్ చేయడంకూడా జరుగుతున్నదని, శ్రీ విశ్వేశ్వరరావుగారు విమర్శించారు.

శ్రీ విశ్వేశ్వరరావుగారి విమర్శకు సమాధానమిస్తూ, మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి ఇలా అన్నారు:

"భారత ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్‌కు తగినంత రసాయనిక ఎరువుల కోటాను మంజూరు చేయనందువల్ల రైతుల అవసరాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం తీర్చలేకపోతున్నది. రాష్ట్రంలో ఎరువుల అవసరాలలో నూటికి 45 వంతుల అవసరాలకు సరిపడే ఎరువులనైనా కేంద్రం మంజూరు చేయలేదు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో అనేక పర్యాయాలు రాయబారాలు సాగించింది కూడా.

సింద్రీ ఫెర్టిలైజర్ ఫాక్టరీలో కొన్ని వారాలపాటు ఉత్పత్తి ఆగిపోవడంవల్ల దేశంలో రసాయనిక ఎరువుల కొరత ఏర్పడినదని, శ్రీ యస్. కె. పాటిల్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. వచ్చే ఏడాదిలో అవసరమైనంత కోటాను మంజూరు చేయగలమని కూడా ఆయన హామీ నిచ్చారు.

రసాయనిక ఎరువుల సరఫరా సంతృప్తికరంగా లేకపోవడానికి మరికొన్ని కారణాలు కూడా ఉన్నవి. రవాణా ఇబ్బందులవల్ల కేటాయించబడిన కోటా కూడా సకాలంలో అందకపోవడం జరుగుతున్నది. సింద్రీ ఫ్యాక్టరీనుంచి ఫెర్టిలైజర్ల రవాణా సకాలంలో జరిపించడానికై ఇటీవల ఒక ఉద్యోగిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఫెర్టిలైజర్ల సమస్యను పరిశీలించడానికై, ప్లానింగు, సహకార, వ్యవసాయ మంత్రులతో కూడిన ఒక ఉపసంఘాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మరి మూడునెలల్లో పరిస్థితి బాగుపడవచ్చునని నేను ఆశిస్తున్నాను."

కాంగో పరిస్థితి:

భద్రతా సంఘ అత్యవసరసభ ఏర్పాటుకు రష్యా యత్నం

శ్రీ లుముంబా పరిస్థితిపై సమితికి శ్రీ దయాళ్ నివేదిక సమర్పణ

మిత్రరాజ్యసమితి, న్యూయార్కు, డిసెంబరు 4:—
పదవీభ్రష్టుడైన శ్రీ లుముంబా ప్రస్తుతం ఉన్న దురదృష్టకర పరిస్థితిపై నిన్న రాత్రి మిత్రరాజ్యసమితి చేసిన అధికార పూర్వకమైన ప్రకటన దృష్ట్యా, కాంగో పరిస్థితిని చర్చించడానికై భద్రతా సంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి రష్యా నేడు సన్నాహాలు ప్రారంభించింది.

నిన్న రాత్రి మాస్కో నుంచి చేసిన ఒక అధికార ప్రకటనలో ప్రస్తుతం కర్నల్ మొబుటూ నిర్బంధంలో ఉన్న శ్రీ లుముంబాను వెనువెంటనే విడుదల చేయవలసిందిగా రష్యా అభ్యర్థించింది.

కాంగో పరిస్థితిని చర్చించడానికి భద్రతా సంఘం జనరల్ అసెంబ్లీ అత్యవసరంగా సమావేశం కావలెనని కూడా యీ విజ్ఞప్తిలో రష్యా పేర్కొన్నది

సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హేమర్‌షెల్డ్ 18 మంది సభ్యులుగల ప్రత్యేక సలహా సంఘముతో రహస్య సమావేశాన్ని జరుపుతున్నపుడు, రష్యా ప్రకటన తాలూకు వార్తలు ఆయనకు జరూరుగా అందజేయ బడినవి. యీ ప్రత్యేక సలహా సంఘం బుధవారం నాడు తిరిగి సమావేశం కాగలదు.

తిస్విల్లీ సైనిక శిబిరంలో ఖయిదీగావున్న శ్రీ లుముంబాను కర్నల్ మొబుటూ సైనికులు తీవ్రంగా గాయ పరచారని అధ్వాన్న పరిస్థితుల మధ్య ఆయన నివసిస్తున్నాడని సమితి శ్రీ లుముంబాపరిస్థితిపై చేసిన ప్రకటనలో తెలియ జేసింది.

సమితి సెక్రటరీ జనరల్ ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్ రెడ్ క్రాస్ సొసైటీ వారిని పిలిపించే ఏర్పాట్లకు యత్నిస్తున్నారు.

శ్రీ లుముంబా పరిస్థితిపై సమితి చేసిన ప్రకటనలో యిలా వున్నది.

శ్రీ లుముంబా శిరస్సు ముండనం చేయబడింది. ఆయన చేతులను సంకెలలతో బంధించారు. ఆరోగ్య దృష్ట్యా మానవుడెవరూ నివసించలేని సెల్‌లో లుముంబాను వుంచారు.

అక్టోబర్ 11 వ తేదీన మొబుటూ సేనలు శ్రీ లుముంబాను అరెస్టు చేయడానికి చేసిన యత్నం సమితి సేనలు విఫలం కావించబడింది. ఆ తరువాత సమితి సేనలు లుముంబా భవనానికి చుట్టూ కాపలా వుండి భవనంనుంచి వచ్చేవారిపైన భవనంలోకి వెళ్ళేవారిపైన గట్టి నిఘా వేసి వుంచారు. కాని లుముంబా తన భవనం దాటి రాకూడదనే బాధ్యతను సమితి ఏ సందర్భంలో కూడా స్వీకరించలేదు. అయితే శ్రీ లుముంబాకు తన స్వంత బాధ్యతపై బైటికి వెళ్లే స్వేచ్ఛ వున్నది. ఆయన ఏయోపాల్డ్ విల్లీ నగరంలో అనేక వ్యాయామాలు కనుపించడం వల్లను అక్టోబర్ నెలలో ఒకసారి రెజినా హోటల్‌లో విలేఖరుల గోష్టిలో ప్రసంగించడం వల్లను యీ విషయం ఋజువవుతున్నది కూడా. తనకు నూతనంగా కలిగిన

(మిగతా 3 వ పేజీలో)

మిత్రరాజ్య సమితి కార్యక్రమాలను ఇంకా మించు విధ్వంసం చేసేవిగా పరిణమిస్తున్నాయి కనుక వారికి ఎటువంటి రక్షణ గాని యివ్వవలసిన అవసరం లేదని భావించి యీ నిర్ణయం గైకొనడం జరిగినది. రెడ్‌క్రాస్ మొదలైన సేవ సహాయకార్య క్రమాలన్నీ ఇకనుంచి కేవలం సమితి సిబ్బంది కొరకు ఆ పనిచేసే ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయబడతాయని కూడా తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా కర్నల్ మొబుటూ ప్రెసిడెంటు కసావుబూ మధ్య భేదాభిప్రాయాలు మరింత ఎక్కువైనట్లు రాజకీయ వర్గాలవారి నుండి వార్తలు వినవస్తున్నాయి. కర్నల్ మొబుటూ బెల్జియన్ సాంకేతికులను విశేషసంఖ్యలో ఎక్కువకాలం రప్పించాలని అంటుంటే అటువంటి దానికి అంగీకరించరాదని తన పార్టీవారు (ఎం.సి. ఎన్.పి.) ప్రెసిడెంటు కసావుబూపై ఒత్తిడి తెస్తున్నారట. ఇంతేగాక సైనికాధికారుల ప్రమోషన్ల విషయంలోనూ ఉభయుల మధ్య అభిప్రాయ బేధాలకు దారితీసినట్లు తెలుస్తున్నది.

లియోపాల్డ్‌విల్లి, డిసెంబర్ 6:—
నిర్బంధంలోవున్న తన భర్తను చూడడానికి అనుమతి నివ్వవలసినదిగాను లుముంబా భార్య నిన్నటి దినం కర్నల్ మొబుటూను కోరడానికి రాగా ఆమెను చూడడానికి ఆతడు నిరాకరించినట్లు తెలుస్తున్నది.

ఐక్ - కెన్నెడీ సమావేశం

వాషింగ్టన్, డిసెంబర్ 6:—
ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ నేడు సెనేటర్ జాన్ కెన్నడీని సాదరంగా ఆహ్వానించి అధికారాల బదిలీకై సంబంధించిన విషయాలపై వైట్ హౌస్‌లో ఆయనతో చర్చలు జరిపారు. ప్రెసిడెంటు పదవికి ఎన్నికైన శ్రీ కెన్నడీకి సకల సైనిక లాంఛనాలతో స్వాగతం యివ్వబడినది.

తాజా వార్తలు
[3 వ పేజీలో]

లుముంబాను ఎవరూ చూడరాదు

— మొబుటూ ప్రకటన

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబర్ 6:—
ప్రస్తుతం పదవీభ్రష్టుడైన తిస్విల్లీ జైలులో ఖైదీగాఉన్న శ్రీ లుముంబాను సందర్శించడానికి సమితికి చెందిన ఉద్యోగుల నెవరినీ తాను అనుమతించబోనని కర్నల్ మొబుటూ నేడు పత్రికా విలేఖరులతో ప్రకటించారు.

ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇంకా ఇలా అన్నారు: "శ్రీ లుముంబా ఆరోగ్యాన్ని గురించి, ఆయన ఆరోగ్యాన్ని గురించి, సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హేమర్‌షెల్డ్ ఎంతో ఆందోళన చెందుతున్నట్లు కనుపిస్తున్నాడు. కాని ఆయన శ్రీ లుముంబా ప్రధాన కార్యాలయమైన స్టాన్లీవిల్లీలో నిర్బంధంలో ఉంచబడిన పార్లమెంటు సభ్యులను గూర్చిన సమాచారాన్ని తెలిపే తంతివార్తనేదీ పంపలేదు.

గత ఆరువారాలలోను, లుముంబా ప్రభుత్వాధికారులు స్టాన్లీవిల్లీలో నిర్బంధించిన పార్లమెంటు సభ్యులలో ఒకడైన ఆల్ఫోంజ్‌సోంగోలోను లుముంబా అనుచరులు చిత్రహింసకు గురిచేయడంవల్ల ఆయన ఒక కన్నును పోగొట్టుకున్నాడు కూడా. కాని సోంగోలో కన్నుపోయినా శ్రీ హేమర్‌షెల్డ్‌కు చీమ కుట్టినట్లయినా లేదు. నా అభిప్రాయంలో సోంగోలోకు, శ్రీలుముంబాకు భేదమేమీ లేదు."

పదవీభ్రష్టుడైన ప్రధాని లుముంబాను చూడడానికి అనుమతించవలసిందిగా సమితి ఉద్యోగులెవ్వరూ ఇంతవరకు కోరడం జరగలేదనీ, ఒకవేళ సమితి లుముంబాను చూడాలని కోరడం జరిగినప్పటికీ, తాను అందుకు అనుమతించబోనని కర్నల్ మొబుటూ అన్నాడు. తన శిబిరానికి వెలుపల కర్నల్ మొబుటూ ఒక కారులో కూచుని విలేఖరులతో ముచ్చటిస్తూ ఇంకా ఇలా అన్నారు: "ఖయిదు చేయబడిన శ్రీ లుముంబా, ఆయన సహచరుల విషయంలో ఆరోగ్యస్థితి సంతృప్తికరంగా ఉన్నది. శిబిరం

(మిగతా 3 వ పేజీలో)

బాబూజీ



"వాళ్ళు బెరుబారి పొందవచ్చును గాని - క్రికెట్‌లో దెబ్బతినకుండా మాత్రం సాధ్యం కాదు."

రాజమండ్రి టౌనులో

సెల్లింగ్ ఏజంటు కావలెను

మా ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, ఆంధ్రప్రభ వారపత్రిక, స్క్రీన్ తదితర పబ్లికేషన్లు తన సొంత బాధ్యతమీద రాజమండ్రి టౌనులో అమ్మటానికి సెల్లింగ్ ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, విజయవాడ.

ఎదురు రొమ్మును ఎక్సురే తీయించుకోవడం ఎందుకు?

ఎదురురొమ్మును ఎక్సురేతీయించుకుంటే మీకు క్షయవ్యాధి ఉన్నదీ లేనిదీ శీఘ్రంగా ధృవపరుచుకోవచ్చు.

ఎదురురొమ్ము ఎక్సురేలో దిగువ వాటిలో ఏదైనా కనపడుతుంది:

1. క్లియర్‌లంగ్సు: అంటే మీ ఎదురురొమ్ము ఆరోగ్యంగాఉందని అర్థం.

2. కాల్సిఫైడ్ స్పాట్సు: పీడిన్స, మీరు టి. బి. ని జయించారని ద్యోతక మవుతుంది.

3. లంగ్సులో షాడోస్: అంటే మీకు వ్యాధిఉందనీ, దానిని నిర్మూలించడానికి మీ శక్తినంతా వినియోగించాలనీ తెలుపుతుంది. అయితే ఒకటి జ్ఞాపకం ఉంచుకొనండి. అన్ని షాడోస్ క్షయవల్లనేర్పడినవి కావు. ఇతర వ్యాధులవల్ల కూడ షాడోస్ అనేకరకాలు రావచ్చు. ఈవిషయం మీ డాక్టరు నిర్ణయిస్తాడు. మీ డాక్టరును సంప్రదించండి. లేదా మీ సమీపంలో టి. బి. క్లినిక్కులలో పరీక్ష చేయించుకోండి.



ఇపుడు జరుగుతున్న టి. బి. సీలు అమ్మకం ప్రచారం, ఈ వ్యాధిని నిర్మూలించడానికి శక్తి వంచన లేకుండ కృషి చేసేనిమిత్తం ఉద్దేశింపబడింది. ఈ ఉద్యమంలో వసూలైన ధనం స్టేట్సులో టి. బి. అసోసియేషనులకు సహాయకారిగా ఉంటుంది.

టి బి సీల్సు కొని వాటిని మీ ఉత్తరాలకు అంటించండి.

సీల్సు దిగువచోట్ల లభించును:
ఎక్సు అఫిషియో సెక్రటరి, ట్యుబర్ క్యులోసిస్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్, వి.సి.జి. సెంటర్, బర్కట్‌పుర, హైదరాబాద్ (దక్కన్) ఏ. పి. మరియు హెల్త్ ఆఫీసర్లు, మెడికల్ ఇన్‌స్టిట్యూషన్లు, విద్యాసంస్థలు, జిల్లాకలెక్టర్లు, తహశిల్దార్లు.

పదకొండవ టి. బి. సీలు అమ్మకం ఉద్యమం (న్యూఢిల్లీ) టి. బి. అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారిచే ఏర్పాటు చేయబడింది.

స్థలదాత:
Golden Tobacco Company (P) Limited, Bombay-57.

డాక్టరుగా వుండండి !

ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE, (APV) Jullundur City.

సంగ్రహ ప్రకటనలు

వేలం నోటీసు

ఒక 5 బి. హెచ్. పి. పాత పెట్టర్ కెరోసిన్ ఆయిల్ ఇంజను పంపుసెట్టుపైజు 3"×3"తో మరియు ఒక నం. 4 వీల్ ఇంపురన్ (టాలీ, బహిరంగవేలములో వల్లచెరువు హెడ్ వాటరువర్క్సు). ఆదోనివద్ద 20—12—60 న. 10 గం. లకు అమ్మబడును. పాటపెట్ట దలచినవారు మునిసిపలు ట్రెజరీలో రు. 50 లు ధరావతు సొమ్ము డిపాజిటు చేయవలెను.

(సం). కె. నరసింహమూర్తి, కమీషనరు, ఆదోని, మున్సిపలు ఆఫీసు

ప్రకటన

ఇచ్ఛాపురం అథ్లెటిక్ అసోసియేషన్

ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా (ఏ. పి.)

ఆలిండియా వాలీబాల్ టోర్నమెంటు

పై అసోసియేషను 1961 జనవరి మొదటి వారం ఇచ్ఛాపురంలో రెండవ సంవత్సరం ఆల్ ఇండియా వాలీబాల్ టూర్నమెంటు జరుపుతున్నది. వైలాలు, యితర సమాచారములుకలిగిన కరపత్రములు దరఖాస్తుమీద 10—11—60 నుండి సెక్రటరీనుండి పొందవచ్చును. సెక్రటరీ

ప్రకటన

సోంపేట పంచాయితి సమితి

సోంపేట పంచాయితి సమితి ఏరియాలోని గ్రామములలో ఋజువీనీరింగు పనులను నిర్వహించుటకు కాంట్రాక్టరుగా, కోరువారు అనుభవశీయులుగ వుండి వారిపేర్లను రిజిస్టరు చేసుకొనుటకు దరఖాస్తుదారు రూ. 25—00 (ఇరువది అయిదు రూపాయిలు) సోంపేట సబ్ ట్రెజరీలో "సోంపేట పంచాయితి నిధికి" చెల్లించి చెలానా అర్జీతో జతపరచి పంపవలెను. ఈ డబ్బు తిరిగి ఎట్టి పరిస్థితులలోను వాపసు చెయ్యబడదు. దరఖాస్తుదార్లు లోగడ పి. డబ్ల్యు.డి., హైవేజుడిపార్టుమెంటులో కాంట్రాక్టరుగా నమోదు అయివున్నయెడల ఎంత మొత్తమువరకు నమోదు చేయబడినది సర్టిఫికేటు దాఖలు చేయవలెను. దీనితో తాలూకా తహసీల్దారు వారివద్ద పొందిన ఆస్తి వివరములు తెలుపు సాల్వెన్సీ సర్టిఫికేటు జతపరచవలెను. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

చిట్ టెండరు నోటీసు

సోంపేట పంచాయితీ సమితి ఆఫీసు

దిగువ పనులకు సీల్డు టెండర్లు సమితి రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండిమాత్రమే శ్రీకాకుళం జిల్లా, సోంపేట బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారికి 20—12—60 సా. 4. గం. వరకు తీసుకొనబడి, ఆయనచే ఆఫీసులో ఆదేరోజు సా. 4—30 గం. కు తెరువబడును.

దిగువచోట్ల విలేజి లెవెల్ వర్కర్ క్వార్టర్సు నిర్మాణము.

1. బైరిపురం, 2. ఘటంపాడియువల్లి, 3. జాడుపూడి, 4. బేసిరామచంద్రపురం, 5 సోమనం, 6 ఇన్నార్లువ.

ఒక్కొక్కదానికి ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 88.

పూర్తి చేయవలసిన కాలము : ఒక్కొక్క దానికి మూడు మాసములు.

వివరములు గల టెండరు షెడ్యూల్సు 19—12—60 సాయంత్రము 4 గం. లోగా ఆఫీసు రోజులలో, అమ్మకం పన్నుతోసహా రు. 2.04 చెల్లించి, లిఖితపూర్వకంగా పంచాయితీ సమితి ఆఫీసు 'బి' క్లార్కుకు దరఖాస్తుమీద పొందవచ్చును.

సమితిలో కాంట్రాక్టరుగా రిజిస్టరుచేసుకొనుటకు పంచాయితీ సమితి ఫండ్సులో రు. 25 లు జమకట్టవలెను. మిగతా వివరములు ఆఫీసునుండి పొందవచ్చును.

ఆ యా, అయిటములకు నిర్ణయించిన ధరావతు సొమ్ము సోంపేట పంచాయితీ సమితి ఫండ్సులో జమకట్టి సదరు ట్రెజరీ చలాను ప్రతి టెండరుతో జత పరచి పంపవలెను.

ధరావతు సొమ్ము డిపాజిట్టు చేయకుండాను, సమితి వారి రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుండిగాని చేరు టెండర్లు నిరాకరింపబడును.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

నోటీసు

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జుడికేచరు

ఎ. ఎస్. నెం. 278 ఆఫ్ 58

అప్పిలెంటు కాటిచెర్ల గురునాథం,

రెస్పాండెంట్లు, మద్రాసు స్టేటు (ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తరపున డిస్ట్రిక్టుకలెక్టరు, గుంటూరు తదితరులు).

కొత్తపల్లి నరసయ్యకు యిందుమూలమున తెలియపరుచునదేమనగా, గుంటూరు సబార్డినేట్ జడ్జి పైలునందున్న ఒ. ఎస్. నెం. 86—53 లోని తీర్పుమీద పై అప్పీలు దాఖలు చేయబడింది. నీవు స్వయంగాగానీ, అడ్వకేటుద్వారాగానీ, హాజరుకానిచో అప్పీలు నీ పరోక్షమున విచారింపబడును. ఎస్. వి. రంగనాథం.,

అపిలెంటు తరపున కౌన్సెల్,
3—6—717, హిమయత్‌నగర్, హైదరాబాద్

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర బహుళ చవితి
1960 డిశంబర్ 7, బుధవారం
బహుళ చవితి రాత్రి 6—54 వరకు
పుష్యమి పూర్తి
వర్జ్యం పగలు 2—5 నుండి 3—53 వరకు

ఆంధ్రప్రభ

1960 డిసెంబరు 7, బుధవారం

కేంద్ర ప్రభుత్వమే తగవు తీర్చాలి

నదీజలాల పంపిణీ సమస్యపై ఆంధ్ర శాసనసభలో మూడు రోజులు జరిగిన చర్చల్లో, అన్ని పార్టీల వారూ ఏకగ్రీవంగా ప్రభుత్వ వాదాన్ని సమర్థించి పోటు చేయడం ముదావహం.

మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వ వాదాలను గనుక అంగీకరించి, ఆ ప్రకారంగా 1951 ఒడంబడికను తిరగదోడడం సంభవించేటట్లయితే, మనం పోచంపాడు ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు, తుంగభద్ర ప్రాజెక్టు ఎగువకాల్వ పథకం వదులుకోవలసి వుంటుంది. నాగార్జునసాగరం ప్రాజెక్టును ప్రథమదశతోనే ఉద్వాసన చెప్పవలసి వుంటుంది. ఎన్ని దశాబ్దాల ఆలోచన ఫలితంగానో రూపొంది ఆచరణలోకిరానున్న ఈ పథకాలు ఆకస్మికంగా ఈనాడు రదయిపోవాలనే వాదన ఎంత విడ్డూరమైనదో వేరుగా వివరింపవలసిన పనిలేదు.

1951 ఒడంబడిక రాజకీయ వేత్తలు గూడుపుఠాణీ చేసి తయారుచేసినది కాదు. ప్రసిద్ధులైన ఇంజనీర్ల సలహాసంప్రదింపులతో సాధకబాధకాలన్నిటినీ సమగ్రంగా విచారణచేసి న్యాయమైన పద్ధతిలో రూపొందించి నట్టిది. పదేండ్ల తర్వాత ఇప్పుడు దానిని చిత్తుకాగితంగా చించి పారవెయ్యబూనడం హాస్యాస్పదం.

శ్రీ సత్యనారాయణరాజుగారు చెప్పినట్టు, 1951 ఒడంబడిక మనకు కేటాయించిన నీటిని మనం పూర్తిగా వినియోగించుకోగలిగేటట్లయితే, ఏటా 500 కోట్ల రూపాయల విలువగల 35 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను అదనంగా పండించగలుగుతాము. ప్రతి సంవత్సరం దాదాపు 100 కోట్ల రూపాయల విలువచేసే ఆహార ధాన్యాలను పరాయి దేశాలనుండి దిగుమతి చేసుకోవలసిన దుస్థితిలో ఉన్న మన భారతదేశానికి ఈ అధనపుపంట ఎంతగా అవసరమో తెలుసుకోలేనివా రుండరు.

వ్యవసాయానికి ఉపయోగపడే నీటిని విద్యుచ్ఛక్తి పథకాలకు మళ్ళించుకోగోరి మహారాష్ట్ర ప్రభుత్వం, తన కోయినా ప్రాజెక్టుకు అదివరకు కేటాయించిన నీటినిగాక ఇంకా విస్తారమైన నీటిని ప్రత్యేకించాలని పట్టు పట్టుతున్నది. నిజానికి, మైసూరు, మహారాష్ట్రలకు అదనంగా విద్యుచ్ఛక్తి కావాలంటే, పడమటి కనుమలనుంచి పడమటికి ప్రవహించే నదులను మళ్ళించుకోడం ద్వారా అది సాధించుకోవచ్చు. మైసూరులో 1,700 శత కోటి ఘనపుటడుగుల నీటిని, మహారాష్ట్రంలో 2,700 శ. కో. ఘ. అ. నీటిని ఈ రీతిగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి వినియోగించుకునే అవకాశ ముందని అంచనా. కాని, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల ఆలోచన ఆ ధోరణిలో పడక, మన ఆంధ్రరాష్ట్రానికి ఉపయోగించే నీటిని హరించడానికే పరుగులెత్తడం శోచనీయం.

పోచంపాడు ప్రాజెక్టు ఇప్పుడు మనం క్రొత్తగా తల పెట్టింది కాదు. ఉత్తర గోదావరీ ప్రాజెక్టులో ఒక ముఖ్యభాగంగా వెనుకటి హైదరాబాదు ప్రభుత్వం ఇరవై సంవత్సరాలనాడు సంకల్పించి రూపొందించినదే. ప్రథమ దశలో, గోదావరికి ఉపనదియైన రదం నదికి ఆనకట్టకట్టి, రెండవ దశలో ఈ పోచంపాడు ఆనకట్ట కడదామని సంకల్పం. పెక్కు కారణాలవల్ల రదం ప్రాజెక్టు నిర్మాణం మాత్రమే జరిగి పోచంపాడు ప్రాజెక్టు వెనుకబడి పోయింది. కాని అప్పట్లో హైదరాబాదు ప్రభుత్వం దీని పనిగూడా ప్రారంభించి ఉంటే, నేటి మహారాష్ట్ర ప్రభుత్వం చెప్పే అభ్యంతరానికి తావే ఉండేదికాదు.

కేంద్ర ప్రభుత్వానికి ఈ సంగతులన్నీ బాగా తెలిసినవే. మరి యెందుచేత అది మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలకు తగిన హితబోధ చేసి, వాటిని ఈ ఆందోళననుండి విరమింపజెయ్యకుండా ఉన్నదో అర్థం కావడం లేదు. పోచంపాడు ప్రాజెక్టు సందర్భంలో తెలంగాణా ప్రాంతీయ సంఘం తరపున శ్రీ చెన్నారెడ్డి ప్రభృతులు ప్లానింగు కమిషన్ వద్దకు రాయబారం వెళ్ళినపుడు, 1951 ఒడంబడికను తిరగతోడ వీయమని అచటి పెద్దలు స్పష్టంగా హామీ ఇచ్చినట్లు రాయబారవర్గంలో ఒకరైన శ్రీ యెల్లారెడ్డిగారు వెల్లడి చేశారు. ఇది నిజమైతే, ఇక జాగుచెయ్యకుండా ప్లానింగుకమిషన్‌గాని, కేంద్రప్రభుత్వంగాని, వెంటనే జోక్యం కల్పించుకొని ఈ తగాదాను త్రుంచివెయ్యడం శ్రేయస్కరం. వాదప్రతివాదాలను అనవసరంగా పెరగనిస్తే అది పెక్కు విషపరిణామాలకు దారితీయవచ్చు.

స్వతంత్ర సభ్యులు శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారన్నట్టు ఈ వివాదం అంతర్జాతీయ వివాదం మాదిరిగా పెరగడం ఎంతమాత్రం వాంఛనీయం కాదు. ఏమైనా మనమంతా భారతీయులం. ఆంధ్ర, మైసూరు,మహారాష్ట్రాలు భారతదేశంలోఅంతర్భాగాలు. కృష్ణా గోదావరులు అవి ప్రవహించే ప్రాంతాలవారి సొత్తుగాని, ఏ ఒక్కరో గుత్తగొనేవి కావు. సమష్టి శ్రేయానికి అనుగుణమైన జలాలపంపిణీయే కావలసినది. 1951 ఒడంబడిక ఈ ప్రమాణానికి ఎంతమాత్రమూ విరుద్ధమైనది కాదు. కేంద్ర ప్రభుత్వపు జోక్యం ఫలితంగా ఈ తగాదా త్వరితగతిని సమసిపోవాలని ఆశిస్తున్నాము. ఇది ప్రభుత్వస్థాయిలో పరిష్కారం కావలసిన సమస్యగాని, ప్రజానీకంలో రాష్ట్రాభిమానోద్రేకాలు రెచ్చగొట్టి మరింత చిక్కుల పాలు చేయవలసింది కాదు.

యు. పి. మంత్రివర్గ నిర్మాణం

ప్రమాణ స్వీకారోత్సవం బుధవారంనాటికి వాయిదా

లక్నో, డిసెంబరు 6:— శ్రీ సి. బి. గుప్త, ముఖ్యమంత్రిగ, మరి నలుగురు మంత్రులతో ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం రేపు ఏర్పడనున్నది. మంత్రుల ప్రమాణ స్వీకార మహోత్సవం, మంగళవారంనాడే జరుగుతుందని మొదట అనుకొన్నారుకాని, అది బుధవారం మధ్యాహ్నం పదకొండున్నర గంటలకు వాయిదాపడింది. అనివార్యమైన కారణాలవల్ల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారంనాడు జరుగవలసి వచ్చిందని తెలియవస్తున్నది.

తన మంత్రివర్గంలో ఇతరులకు స్థాన మియ్యడానికై ఒక నెలలోపున అది విస్తృతం కాగలదని శ్రీ గుప్త, 'ఆంధ్రప్రభ'విలేఖరికి తెలియజేశారు.

బొంబాయి, డిసెంబరు 6:— వ్యాధులతో పోరాడి విజయాన్ని సాధించడానికి మానవులకు అణుశక్తి ఒక వరప్రసాదం వంటిదని రేడియో—ఐసోటోపులవల్ల, పంటలకు పట్టే చీడలను పురుగులను నాశనం చేసుకుందుకు ప్రయత్నించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్, నిన్న యిక్కడ జరిగిన అంతర్జాతీయ రేడియో ఐసోటోపుల నిపుణుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

హైకోర్టు న్యాయమూర్తుల నియామకం సమస్య

దేశస్థాయిలో జాబితా తయారుచేయరాదని రాష్ట్రాల ప్రధాన న్యాయమూర్తులు సిఫారసు చేసినట్లు శ్రీ పంత్ ప్రకటన

ఢిల్లీ, డిశంబరు 5:— హైకోర్టులకు న్యాయమూర్తులను నియమించటంకోసం దేశస్థాయిలో కొన్ని పేరులతో ఒక జాబితా తయారుచేసి ఉంచరాదని రాష్ట్రాల ప్రధాన న్యాయమూర్తులు ఏకగ్రీవంగా సిఫారసు చేశారని హోం మంత్రి శ్రీ పంత్ నేడు రాజ్యసభలో అనేక ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం సిఫారసుల అమలుపై వచ్చిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తూ, ప్రతి రాష్ట్రం హైకోర్టుకు కొంత మంది బయటివారిని న్యాయమూర్తులుగా నియమించాలని ఆ సంఘం సిఫారసు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు,నాటి ప్రధాన న్యాయమూర్తులు దానికి వ్యతిరేకించటంచేత కేంద్ర ప్రభుత్వం ఎక్కువమంది బయటివారిని నియమించలేకపోతున్నదని హోంమంత్రి తెలియచేశారు.

భారతదేశ ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తులుగా నియమించటానికి అర్హులైన ఇతర రాష్ట్రాల వ్యక్తులతో తయారు చేసిన పేరులు ఆ యా రాష్ట్రాల ప్రధాన న్యాయమూర్తులకు అంగీకారం కాలేదని కూడ ఆయన చెప్పారు.

1959 అక్టోబరు నుంచి నియమించిన 40 మంది హైకోర్టు న్యాయమూర్తులలో ముగ్గురు మాత్రమే బయటివారని, ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియపరచారు.

రాజ్యాంగం ప్రకారం ఒక హైకోర్టులో ఖాళీలువస్తే ఆ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వాటికి తగిన పేరులను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఆ తర్వాత గవర్నరుకు ప్రతిపాదించాలనీ, ఆ తరువాతనే ఆ విషయం భారత ప్రధాన న్యాయమూర్తికి పంపబడుతుందని, ఆయన ఆ ప్రతిపాదనలపై తన అభిప్రాయాలు తెలుపుతూ వాటిని కేంద్ర ప్రభుత్వానికి పంపుతారని శ్రీ పంత్ వివరించారు. ఆ తరువాతనే కేంద్ర ప్రభుత్వం న్యాయమూర్తులను నియమిస్తుందని, అందుచేత కేంద్రం తనకు నచ్చిన వారిని రాష్ట్రాలచేత అంగీకరింప చేయటం కష్టమవుతున్నదని కూడ ఆయన అన్నారు.

ఈ విషయం భారత ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసికొనిపోగా ఆయన రాష్ట్రాల ప్రధాన న్యాయమూర్తుల సమావేశం ఏర్పాటు చేశారనీ, న్యాయమూర్తులను ఎన్నిక చేసికొనటానికి దేశస్థాయిలో ప్యానెల్ (జాబితా) కూడ తయారు చేయరాదని ఆ సమావేశం తీర్మానించినదని పండిట్ పంత్ చెప్పారు.

దానివలన రాష్ట్రాలు తమకు తామైనాసొయి దేశ ఐక్యతకు భంగం కలగటంలేదా అని శ్రీ ఎస్. ఎం. లింగం ప్రశ్నించగా చైర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు :

"ఇది హానికరమని తాను గుర్తించానని హోం మంత్రి చెప్పుతున్నారు. అయితే ఆయన ఇతరులను కూడ ఒప్పించవలసి ఉన్నదికదా."

రైల్వేదొంగల అరెస్టు

ఖమ్మం, డిశంబరు 6:— మద్రాసు—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ (బ్రేక్ వాన్)నుండీ, ఇతర గూడ్సు బళ్ళనుండీ వస్తువులు దొంగిలించిన నేరంకుగాను నలుగురు వ్యక్తులను పోలీసులు స్వాధీనంలోనికి తీసుకున్నారు.

"నేను మధ్యవర్తిత్వం నెరపబోలేదు"

తన ఇండియా పర్యటనపై బర్మా ప్రధాని స్పష్టీకరణ

రంగూన్, డిసెంబరు 6 :— బర్మా ప్రధానమంత్రి నిన్నను పార్లమెంటులో మాట్లాడుతూ, తాను యిటీవల ఇండియా వెళ్ళింది, చైనా—ఇండియా సరిహద్దు వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి కాదని తెలియచేశారు. ఇండియా — చైనాల మధ్య తాను మధ్యవర్తిత్వాన్ని నెరపడానికిగాను ఢిల్లీ వెళ్ళినట్లు వూహాగానాలు బయలు దేరినవని ఆయన అన్నారు. ఒకవేళ తాను మధ్యవర్తిత్వాన్ని నెరపా లనుకున్నప్పటికీ ఉభయపక్షాలు కోరితేతప్ప, తాను అలా చేయనజాలనీ, ఇంతవరకూ ఆ పక్షాలలో ఏ ఒక్కటీకూడా తనను ఆ విధంగా కోరలేదనీ ఆయన తెలియజేశారు.

చైనా — బర్మా సరిహద్దు పరిస్థితి ఆ రెండు దేశాలకేకాక, ఇండియాకుకూడా ముఖ్యమైనదేననీ, తన ఇండియా పర్యటన సందర్భాన ఈ సరిహద్దు పరిస్థితిని గురించి ప్రధానమంత్రి నెహ్రూకు తెలియచేసేనానికికూడా ఆయన అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు :

"చైనా—బర్మా సరిహద్దులో మూడు అంతర్జాతీయ సరిహద్దులు (బర్మా—చైనా సరిహద్దు), బర్మా — ఇండియా సరిహద్దు — కలిసేచోటు చైనా — బర్మా సరిహద్దులో ఒకటి వుండి వుండాలి. చైనా, బర్మాలమధ్య సరిహద్దు ఒక ఒప్పందంద్వారా పరిష్కార మయింది. బర్మా, ఇండియాలమధ్య సరిహద్దుకూడా యిప్పటికే పరిష్కార మయింది.

"ఇంకా వివాదాస్పదంగా ఉన్నది చైనా — ఇండియాల మధ్య సరిహద్దు మాత్రమే. ఈ వివాదాన్ని పరిష్కరించుకొనవలసినది చైనా, ఇండియాలు. అవి ఈ వివాదాన్ని త్వరలో శాంతియుతంగా పరిష్కరించుకుంటాయని మనసారా ఆశిస్తున్నాను. అయితే, ఈ ఉభయదేశాలు తమ ఉమ్మడి సరిహద్దు విషయంలో ఒక ఒప్పందానికి వచ్చేవరకు చైనా—ఇండియా సరిహద్దు, బర్మా సరిహద్దుతో కలిసేచోటు అనిశ్చితంగానే ఉండక తప్పదు." అని శ్రీ ఉను అన్నారు.

పంజాబీసుబా ఆందోళనలో ముస్లిములు అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 5:— పంజాబీసుబా ఆందోళనోద్యమంలో పాల్గొన్న 11 మంది మురదాబాద్ ముస్లిములు క్రిందటి నెల 21వ తేదీన అరెస్టయారు.

రైల్వే మంత్రిత్వశాఖ గ్రాంట్లు ఆమోదం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 6:— రైల్వే మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన గ్రాంట్లను, నిన్న లోకసభ కొంతసేపు చర్చించి ఆమోదించింది. ఈ గ్రాంట్లు 60 వేల రూపాయల వరకు వున్నాయి. రిహాండ్ ప్రాజెక్టు చేరువను థర్మల్ స్టేషన్‌కు రైలుమార్గాలను వేయుటకై ప్రాథమిక సర్వేకు, ఈ ధనం ఖర్చు కాగలదు.

మోడరన్ ఎట్రగామ్ లోని మూడు బొగ్గు గనుల డిపోలను స్వాధీనం చేసికొన్న కార్మికులను అదుపులో పెట్టడానికై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తగుచర్యలు తీసుకొంటున్నదని లోకసభలో నిన్న కార్మికఉపమంత్రి శ్రీ అబిద్ ఆలీ, ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ ఎరుకపరిచారు.

రెండేండ్లలో 333 జీపులు

రాష్ట్ర ప్రభుత్వంచే కొనుగోలు

హైదరాబాదు, డిశంబరు 6:— ప్రభుత్వంలోని వివిధ శాఖల ఉపయోగార్థం 203 జీపులను, 13,28,413.26 రూపాయల ఖర్చుతో 1958 — 59 సంవత్సరంలోనూ తిరిగి 130 జీపులు, 17,30,919.01 రూపాయలఖర్చుతో 1959—60 సంవత్సరములోనూ కొన్నట్లుగా ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో నిన్న వెల్లడించారు.

ఏటా రు. 60 కోట్ల విలువగల యంత్రపరికరాలు

తృతీయప్రణాళికాకాలంలో తయారుకావాలని కేంద్రమంత్రి మనూభాయ్‌షా వివరణ

హైదరాబాద్, డిశంబరు 6.— కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షా గత శనివారంనాడు ఇక్కడ భారతీయ యంత్ర పరికరాల ఉత్పత్తిదారుల సంఘం కార్యవర్గసమావేశంలో ప్రసంగిస్తూ ఈ పరిశ్రమలో పరికరాల నాణ్యంపై కంట్రోలు ఆవశ్యకతను గురించి నొక్కిచెప్పారు.

ఇలాంటి కంట్రోలు అనుసరించిన చోట్లలో సత్ఫలితాలు సిద్ధించినవి కనుక యంత్రపరికరాల రంగంలో కూడ అది అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు.

ఈ పరిశ్రమ ఉత్పత్తి మనస్తత్వాన్ని అధికం చేసికోవాలని, ఎగుమతుల విషయంలో మంచి కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

జనవరిలో యంత్రపరికరాల ఉత్పత్తిదారుల సదస్సు జరగగలదని సూచిస్తూ ఆ సదస్సు తృతీయ ప్రణాళికలో ఈ పరిశ్రమకు కావలసిన ముడి సరకులు, విదేశ సాంకేతిక సహాయం, ధనస్తువుల నాణ్యంపై కంట్రోలు మొదలైనవాటిని పర్చించ గలదని ఆయన చెప్పారు. ఉత్పత్తిని అధికంచేయుటమే పరిశ్రమముందున్న ప్రధాన సమస్య అని కూడ మంత్రి అన్నారు.

1951 నుంచి యంత్ర పరికరాల పరిశ్రమ చాల అభివృద్ధి చెందిన దనీ, అయితే ఇప్పటికీ అది తయారుచేసే పరికరాలు దేశావసరాలకు చాలటంలేదనీ శ్రీ మనూభాయ్ షా చెప్పారు. ప్రస్తుతం దేశానికి ఏటా రు 35 కోట్ల విలువగల యంత్ర పరికరాలు అవసర మవుతుండగా ఈ పరిశ్రమ రు 11 కోట్ల విలువగల పరికరాలను మాత్రమేతయారుచేస్తున్నదని ఆయన చెప్పారు. సంవత్సరానికి యంత్ర పరికరాలు రు 60 కోట్ల విలువగలవి తయారుకావాలని తృతీయ ప్రణాళిక ప్రమాణమనీ, అందుచేత ఈ పరిశ్రమ ఇంకా చాల అభివృద్ధి చెందటానికి అవకాశ మున్నదని ఆయన చెప్పారు.

కొత్తవారిని పరిశ్రమలోనికి తీసికొని రావటానికి , విదేశ సాంకేతిక సహాయం సంపాదించటానికి ఈసంఘం ప్రయత్నించాలని ఆయన సలహా ఇచ్చారు.

యంత్ర పరికరాల పరిశ్రమ విస్తృతం కావటమే కాక ఈ పరిశ్రమలోని ఉత్పత్తిదారులు తమ ఇష్టమైన పరికరాలను, యంత్రాలను తయారు చేసికొనటానికి పూర్తి స్వేచ్ఛ ఉండాలనీ, ఈ పరిశ్రమలో పోటీవలన నష్టాలు వస్తాయని తాను అనుకోవటం లేదనీ శ్రీ షా అన్నారు.

ముడిసరకుల విషయం చెపుతూ అవి సమృద్ధిగా లభించటంలేదని మంత్రి చెప్పారు. ఉదాహరణకు దుక్క ఇనుముకూడ కావలసినంత లభించటంలేదనీ, దేశంలో దుక్క ఇనుము అధికంగానే తయారవుతున్నప్పటికీ యంత్రపరికరాలకు పనికి వచ్చేది మాత్రం బాగా లభ్యం కావటంలేదని ఆయన చెప్పారు. అందుచేత యంత్రపరికరాల పరిశ్రమే లఘుపరిశ్రమగా దుక్క ఇనుము ప్లాంటును ఏర్పాటుచేసికోవాలని మంత్రి సూచించారు. ఈ ప్లాంటు యంత్రపరికరాల పరిశ్రమ శక్తికి మించినదని తాను భావించటంలేదనికూడా శ్రీ షా అన్నారు.

అల్జీరియాపై రెఫరెండం

మిత్రరాజ్యసమితి కూడా పాల్గొనాలని టునీసియా ప్రతినిధి సూచన

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, డిసెంబర్ 5:— అల్జీరియా సమస్యపై మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘ సమావేశంలో నేడు చర్చ ప్రారంభమైనపుడు అల్జీరియా స్వయం నిర్ణయాధికారానికి సంబంధించి జరగదగు రెఫరెండంలో మిత్రరాజ్యసమితి కూడా పాల్గొనాలని టునిసియన్ ప్రతినిధి శ్రీ మోంగీ స్లిమ్ పేర్కొన్నారు.

అల్జీరియా విషయంలో ప్రెసిడెంట్ ఛార్లెస్ డిగోల్ యిటీవల తీసుకొన్న కొన్ని చర్యలను విమర్శిస్తూ, టునిస్‌లోవున్న అల్జీరియన్ తాత్కాలిక ప్రభుత్వం వైఖరులను కొన్నిటిని సమర్థించారు.

అయితే, అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం కోరినట్లుగా అల్జీరియాలో రెఫరెండాన్ని పూర్తిగా సమితి కంట్రోల్ చెయ్యాలని శ్రీ స్లిమ్ సూచించలేదు.

అల్జీరియా సమస్యపైన, అక్కడ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించి తాను రూపొందించిన పథకంపైన రెఫరెండం జరిపించడానికి ప్రెసిడెంట్ డిగోల్ తలపెట్టిన చర్యలతో తాను ఏకీభవింపజాలననీ శ్రీ స్లిమ్ అన్నారు.

అల్జీరియా సమస్యపై చర్చ ప్రారంభమైనపుడు ఫ్రెంచి ప్రతినిధులు కూర్చునే బల్లలు ఖాళీగా వున్నాయి.

ఫ్రెంచి ప్రతినిధివర్గం గైరుహాజర్ కావడం పట్ల శ్రీ స్లిమ్ విచారం వెలిబుచ్చి వారు హాజరైవుంటే అల్జీరియాలో ఫ్రాన్సు లక్ష్యాలను స్పష్టీకరించగలిగి వుండేవారన్నారు.

అల్జీరియన్ విప్లవకారులపై ఫ్రెంచిబలాల దాడి

మొరాకోనుంచి అల్జీరియాలో ప్రవేశించిన 80 మంది విప్లవకారుల ముఠాను అది సరిహద్దు దాటి వచ్చిన కొన్ని గంటలకే పరిమార్చడమో, ఖయిదు చెయ్యడమో జరిగిందని ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి అన్నాడు.

63 మంది విప్లవకారులు నిహతులైనారనీ, 217 మంది పట్టుబడ్డారనీ కూడా ఈ ప్రతినిధి అన్నాడు. అయితే, యిది ఎప్పుడు జరిగినదీ ఆయన వివరించలేదు.

ఖట్మండూలో జపాన్ యువరాజదంపతులు

విమానాశ్రయంలో ఘనస్వాగతం

ఖట్మండూ, డిసెంబరు 6 — జపాను యువరాజు అకిహిటో, యువరాణి మిచికోలు నేటిఉదయం యిక్కడకు రాగానే మహేంద్రరాజు, రాణీ రత్నాదేవి, రాజకుటుంబానికి చెందిన యితర సభ్యులు, ప్రధాని శ్రీ కోయిరాలా, సీనియర్ ప్రభుత్వ ఉద్యోగులు ఘనమైన స్వాగతమిచ్చారు.

వేలాది నేపాలీస్ ప్రజలు జపానీస్, నేపాలీ పతాకాలను ఎగురవేస్తూ, జపాన్ యువరాజదంపతులను చూసి హర్షధ్వానాలు చేశారు.

శ్రీ అకిహిటో మిచికోల గౌరవార్థం 21 సార్లు ఫిరంగులు ప్రేల్చబడ్డాయి.

ఆరు గుర్రా లమర్చిన బగ్గీలో నేపాలురాజదంపతులతో కలసి యువరాజదంపతులు విమానాశ్రయంనుండి నగరంలోనికి వెళ్ళిన ఆరుమైళ్ళ మార్గంలోను ప్రజలు రోడ్డుకు ఇరువైపులా నిలబడి జయధ్వానాలు చేశారు.

నేపాలు రాజు, ప్రిన్స్ అకిహిటోలు ఒక బగ్గీలోనూ, నేపాలురాణి, యువరాణి మిచికో ఇంకో బగ్గీలోనూ కూర్చున్నారు.

వీరు ప్రభుత్వ అతిథిగృహం సీతానివాస్‌కు వెళ్ళారు. ఆ తరువాత మహేంద్రరాజు సోదరుడు హిమాలయ రాకుమారుడు యువరాజదంపతులను రాజభవనం నారాయణహితికి గొనిపోయారు. మహేంద్రరాజు వీరికి 'ఓజస్వ రాజన్య తిరుణ'తో సత్కరించారు.

రాజభవనంలోనే వీరు విందారగించారు.

ఢిల్లీనుంచి వీడ్కోలు

ఢిల్లీ, డిసెంబర్ 6:— జపాను యువరాజు ప్రిన్స్ అకిహిటో సతీ సమేతంగా యిక్కడనుండి బయలుదేరి వెళ్ళినప్పుడు తనకు భారతరాజధానిలోనేగాక, ఇతర ప్రదేశాలలోనేగాక లభించిన స్వాగతానికి, ప్రజల ఆదరణకు కృతజ్ఞత తెలుపుతూ ఒక సందేశ మిచ్చారు.

ప్రిన్స్ అకిహిటో సతీసమేతంగా గయా, పాట్నా సందర్శించి, ఖట్మండూకు బయలుదేరి వెళ్ళారు.

ప్రిన్స్ అకిహిటో సతీసమేతంగా ఆగ్రా నుంచి గయకు విమానంలో వచ్చినప్పుడు మహాబోధి సొసైటీవారు యిచ్చినస్వాగతానికి సమాధానమిస్తూ జపాన్, భారతదేశ ప్రజలమధ్య చిరకాలంగా నెలకొనివున్న సాన్నిహిత్యం, బుద్ధునిపైన ఒక రాజ్యం, మరొక రాజ్యంపై ఆధారపడివుండక తప్పని నేటి పరిస్థితులలో ఇంకా దృఢతరం కాగల దనే తాను విశ్వసిస్తున్నానన్నారు.

ఆహారోత్పత్తి కార్యక్రమ సమన్వయం

ఢిల్లీలో సమావేశం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 6 — రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంకేతమశాఖ మంత్రుల సమావేశం ఈ నెల 8వ తేదీన ఇక్కడ జరుగుతుంది. సమావేశంలో ప్రధాని నెహ్రూ పాల్గొంటారు. ఆహారధాన్యాల ఉత్పత్తి కార్యక్రమ సమన్వయాన్ని గురించి ఈ సమావేశం ప్రధానంగా చర్చిస్తుంది.

ఆంధ్రా యూనివర్సిటీ పరిశోధన డిగ్రీలు

వాల్తేరు, డిసెంబరు 4 — శ్రీ యం. యస్. వి. గోపాలరావుకు ఫిజిక్సులో డి. యస్. సి., పరిశోధన డిగ్రీని, శ్రీ యం. ఒ. మాధ్యాకు కామర్సులో పి. హెచ్. డి. పరిశోధన డిగ్రీని ఆంధ్రా యూనివర్సిటీ ప్రసాదించింది.

శ్రీమతి ఇందిరాగాంధీ

ఫ్రాంక్‌ఫర్టు, (పశ్చిమజర్మనీ) డిసెంబరు6 — పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఆహ్వానంపైన నాలుగు రోజులపాటు ఉండిపోవడానికిగాను, శ్రీమతి ఇందిరాగాంధీ నిన్నను పారిస్‌నుండి ఇక్కడికి విమానంలో వచ్చారు.

ఎ. ఎల్. టి. డి. కంపెనీ ఉద్యోగుల మహాసభ సమావేశం డిశంబరు 31 వ విజయవాడలో జరుగుతుంది.

ఆషామాషీ

కర్మబొట్టి పడింది

"ఇవ్వాళ రైలు గంటన్నర లేటు" అన్నాడు కుర్రవాడు....

"అదీ మన కర్మేరా అబ్బాయ్!... కర్మ కాకపోతే యివ్వాళే లేటుకావాలి?...కొండగుట్టంత ఇంజనుంది....అది ఆలస్యంగా రావడ మేమిటి?" అని చతికిలబడ్డాడు బల్లమీద తండ్రి.

"అదేమిటి నాన్నా ప్రతిదానికీ కర్మలంటావు, ఎందుకు ఆలస్యమైందో ఏమో!"

"నీ కేం తెలుసురా....కర్మసిద్ధాంతం... చిన్నప్పటినుంచి చూస్తున్నా. కర్మ కర్ర చేత పట్టుకొని వెంటబడి తరుముతూనే వస్తుంది. తప్పించుకునే దిక్కులేదు" అని ఆ కూర్చున్నాయన మెల్లగా పడుకొన్నాడా బల్లమీద.

ఆ కుర్రాడు కొంచెం సేపు అటూ ఇటూ తిరిగివచ్చి తండ్రిని లేపి 'నాన్నా! నీకర్మ కొంచెం బొట్టి పడింది' అన్నాడు.

'కర్మ బొట్టిపడటంఏమిట్రా! నీ బుద్ధి ఏమన్నా తొట్రు పడిందేమో?' అని తండ్రి గదమాయించాడు.

'అది కాదు నాన్నా!రైలుగంటే లేటుట. అర గంట తగ్గిందట..... దాంతో పాటు నీకర్మకూడా తగ్గలా మరి' అన్నాడుట.

"ఎందుకు తగ్గిందో తెలుసా!" అని తండ్రి మిత్రిమిత్రి చూశాడా కుర్రవాడి వంక.

"అంత కోప మెందుకు నాన్నా.... నా కేం తెలుసు? ఎందుకు తగ్గిందో, నువ్వు చెప్పకూడ దేమిటి?"

"ఒరేయ్ పడుకొని నేను దేవుణ్ణి ప్రార్థించారా..... అందువల్ల కర్మలోవున్న ఉద్ధృతం కొంత తగ్గింది."

"ఎన్నిడిగ్రీలు తగ్గి వుంటుందంటావు నాన్నా?"

"డిగ్రీలేమిట్రా నీమొహం.సుమారు సగం తగ్గి వుంటుంది."

అన్నింటికీ కర్మేనా నాన్నా ?

అంటుండగా రైలు వచ్చింది. "ఇదేమి రైలు వచ్చింది! మన దేనా" అంటూ లేచా డా ముసలాయన.

"మనదే నాన్నా! అసలు నీకు కర్మలేదు...లే, ఎక్కుదాం"అన్నాడా కుర్రాడు. తర్వాత చెప్పాడు "ఏమంటావోనని లేటు అన్నాను. నువ్వు దాని క్కూడా కర్మఅంటూ కూర్చున్నావాయె!" అని.

"ఇంతసేపు నువ్విలా అబద్ధమాడి బాధపెట్టడం కూడా ఒకరకం కర్మేరా... లేకపోతే హాయిగా పచార్లుచేసి బండి రాగానే ఎక్కి కూర్చునేవాణ్ణి" అంటూ తండ్రిరైల్లోచేరాడు.

ఇలాంటి ప్రతివిషయాన్ని కర్మసిద్ధాంతంలోకి లాక్కుపోయేవాళ్ళు అనేకమంది వుంటారు. తలుపు మోస్తే ఘడియసరిగ్గా పడకపోతే 'ఇదేం ఖర్మే!తలుపు సరిగ్గా పడటం లేదు?' అనికేకలేస్తూ వుంటాడు ఇంటి యజమాని.....

"ఇదేంఖర్మ యివ్వాళ పొయ్యి మండి చావడం లేదు" అనుకొంటూ వుంటుంది యిల్లాలు.

పిల్లవాడు సాయంత్రంపూట బడినుంచి ఇంటికి రావడం ఆలస్యమైతే "ఇంకా అబ్బాయి రాలేదేం" అంటాడు తండ్రి. 'రాలేదేం అంటే ఏం చెప్పను..... మన కర్మ అలా వుంది.... లేకపోతే ఎందుకు రాడు?" అంటుం దామె..

పనిచేసే మనిషికి ఏ దగ్గో పడిశమో పట్టి ఆ పూట రాకపోతే "ఇదీ ఒక కర్మే" అంటాడు భర్త....... "వేరే చెప్పాలా ఏమిటి, చీపురు చేతి కొస్తే తెలియడంలా?" అంటూ ఆవిడ బయలు దేరుతుంది పూడ్చుకు.

నాకర్మకొద్దీ దొరికారు

ఒక చిత్రంలో భార్యవేషం వేసిన ఆవిడ మాటిమాటికీ తన భర్తపాత్ర ధరించిన వ్యక్తి వంక చూచి "నాకర్మకొద్దీ దొరికారండీ, మీరు" అంటూ వుంటుంది.

ఆయన కాస్త కాఫీఇమ్మన్నా సరే—'నా ఖర్మకొద్దీ దొరికారండీ మీరు....'అనందే పైమాట చెప్పదు. నిజానికి ఈ వాక్యం ఎంతమంది స్త్రీల పెదవులవరకు వచ్చి ఆగిపోతున్నాయో చెప్పలేం. భర్త అనే వ్యక్తికి అవతలవాళ్ళ ఆత్మను గ్రహించే శక్తి వుంటే రోజుకి ఎన్నిసార్లు 'నా ఖర్మకొద్దీ దొరికారు మీరు' అనే వాక్యం వినిపిస్తుందో!.......

"మనకర్మం కాకపోతే కళ్ళఎదుట పిల్లి అలా వెన్న తింటుందిటే!"

అసలు శాస్త్రం చెబుతూనే వుంది. కర్మల వల్లనే దాంపత్యాలు ఏర్పడుతాయి. ఇంకే కర్మ అయినా తప్పించుకోడానికి అవకాశం వుంటుంది. ఈ కర్మ యింటిమనిషిను 'పర్మనెంటు'గా వుండిపోతుంది.

కర్మకాకపోతే వాడే కావాలి ?

ఇక ఉద్యోగాలు చేసేవారు కూడా పైఉద్యోగి కొంచెం ముఖం చిట్లించుకోగానే "నాకర్మ. కాకపోతే ఆయన నిక్కడికి ఎందుకు బదిలీ అవుతాడు..... మలబారునుంచి నా ప్రాణం తియ్యడానికి వచ్చాడు... నే ఒరిస్సావెళ్ళేస్తే రనుకొన్న. నే నిక్కడ పడివున్నాను"అనుకొంటూ వుంటారు.

ఒకావిడ కొంచెం గడసరితనం గలది. ఒక రోజున భర్త 'ఏమే ఇంత ప్రొద్దెక్కినా అన్నం వుడకలేదు' అన్నాడు. వెంటనే ఆవిడ "నీకర్మ అలావుంటే నే నేం చెయ్యను? అక్కడికీ రెక్కలు విరిగేటట్లు విసురుతున్నా... పొయ్యిమండి చావదే... అసలు నీపేరు చెబితే ఏదీ కాదు. పుట్టిన ఘడియ అలాటిది...వచ్చి పడ్డి నే నిక్కడ పడ్డా"అని గిన్నె తిరక్కుండా తెక్కిరు చేసింది.

నీకర్మ నన్ను చుట్టుకొంది.

'వుడక్కపోవడం నాకర్మ అయితే రెక్కలు పడిపోవడం నీకర్మ కాదూ' అన్నా డాయన ఏవో చమత్కారం వెలిగిద్దామని.

'ఇంకా అడగాలా! నీకర్మ వచ్చి నన్ను చుట్టుకొంది. సూత్రం ఎప్పుడు కట్టావో అప్పుడే చుట్టుకుంది. మా పుట్టింట్లో వుంటే పట్టెకుంపట్లోనే అన్నం వుడికేది. ఇక్కడ అడుగు పెట్టిన తరువాత యీ బాధంతా' అంది.

ఆవిడ చెప్పిందిమాత్రం నిజం. అలా ఒకళ్ళ కర్మలొచ్చి ఇంకోళ్లకు చుట్టుకొని జీవితాలను శూన్యాలలోకి లాక్కుపోతుంటాయి.వాటిని కత్తిరించే కత్తెర లెక్కడా దొరకడం లేదు. దొరికినా వాడేవాళ్ళు అరుదు....

ఇదంతా మనకర్మే!

దాంపత్యంలో కొంచెం పుఖ్యత కలవాళ్ళు ఏలోపం వచ్చినా "మన యిద్దరి ఖర్మ యిలా వుంది. ఏం చేస్తాం చెప్పు?" అని ఒకరి వంక ఒకరు చూచుకుంటూ నిలబడతారేగాని, ఆ విషయాన్ని గురించి రవ్వంతైనా ఆలోచించరు.

చిట్టచివరికి ఉట్టిమీద వెన్న వాళ్ళ కళ్ళ ఎదుట పిల్లి తినిపోతున్నా దాన్ని కొట్టరు. 'మన కర్మ అలావుంది...మరి. పిల్లి వెన్న తినదేం చేస్తుంది?'అని ఆశ్చర్యంగా చూస్తూ వుంటారు ముఖ్యముక్కల్లాగా.

—రావూరి.

త్వరలోనే రాష్ట్రంలో అధికారభాషగా తెలుగు

: x :

ప్రభుత్వం ఈ విషయంలో చాలా ఆసక్తి చూపిస్తున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

: x :

పరిపాలనా సంబంధమైన శబ్దాలకు తెలుగుపదాల పట్టిక సిద్ధమైనదని కూడా శాసనసభలో వివరణ

హైదరాబాద్, డిశంబర్ 5:—

తెలుగును అధికారభాషగా ప్రవేశపెట్టే విషయంలో ప్రభుత్వం చాల ఆసక్తితో ఉన్నదనీ, ఈ పని సాధ్యమైనంత త్వరలో జరగగలదనీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు శాసనసభలో హామీ యిచ్చారు.

తెలుగు సాంకేతిక శబ్దాల పట్టిక ఒకటి తయారైనదనీ, అది త్వరలోనే అచ్చుకు పంపబడగలదనికూడ ఆయన చెప్పారు. దాని ముద్రణ పూర్తి అయిన తరువాత అన్ని నియమ నిబంధనలను, శాసనాలను, కోడ్‌లను తెలుగులోకి అనువదించటం జరుగుతుందని శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

తెలుగు టైపురైటర్‌కు ఇటీవలనే ఒక కీబోర్డు తయారు చేయబడినదనీ, ఈ కీబోర్డుతో టైపుమిషన్లు తయారు చేయటం గురించి ఆలోచించటానికి అక్టోబరులో హైదరాబాద్‌లో టైపురైటర్ల ఉత్పత్తిదారుల సమావేశంకూడ ఒకటి జరిగినదని ఆయన చెప్పారు. టైపురైటర్ల తయారుకు అయ్యే ఖర్చు మొదలైన వాటిని పంపవలసిందిగా వారిని కోరటం జరిగినదని వారి నివేదికలకోసం ప్రభుత్వం వేచిఉన్నదని కూడ ముఖ్యమంత్రి తెలియచేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టటానికి ఇంతవరకు జరిగిన కృషిని ఆయన సమీక్షించారు.

శాసనసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ దృష్ట్యా ప్రభుత్వం తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టే పనికి శ్రీ పి. పి. జేమ్సును స్పెషల్ ఆఫీసర్‌గా నియమించినదని శ్రీ సంజీవయ్యగారు చెప్పారు.

తెలుగు టైపురైటర్‌కు స్టాండర్డ్ కీబోర్డు తయారు చేయటానికి గతంలో తీసికొన్న చర్యలను, తెలుగు షార్ట్‌హాండ్ మాన్యువల్ సంస్కరణకు తీసికొన్న చర్యను, 1948 లో అధికార ఉత్తర ప్రత్యుత్తరాలలో తెలుగును ప్రవేశపెట్టిన తూర్పు గోదావరిజిల్లాలో అది ఎంతవరకు ఉపయోగించబడుతున్నదో తెలిసికొనటం, పరిపాలనా సంబంధమైన శబ్దాలకు తెలుగు పదాల పట్టిక తయారుచేసే పనిని చూడటం చేయవలసినదిగా ఈ ప్రత్యేకోద్యోగిని ప్రభుత్వం ఆదేశించినదని ఆయన చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలో తమిళాన్ని అధికార భాషగా ప్రవేశపెట్టటంలో ఆ రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలు, వాటిని పరిష్కరించుకొన్న తీరులు, మొదలైనవి పరిశీలించటానికి మద్రాసు వెళ్లవలసిందిగా కూడ ఆ ఉద్యోగికి ప్రభుత్వం చెప్పినదని ముఖ్యమంత్రి తెలియచేశారు.

తెలుగు టైపురైటర్ కీబోర్డును ఒక దానిని సూచించవలసిందిగా ప్రభుత్వం 1957 లో ఒక సంఘాన్ని నియమించినదని, ఆ సంఘం సిఫారసులపై ఎలాంటి తుది నిర్ణయం తీసికొనబడలేదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ప్రస్తుతం ఉన్న కీబోర్డు ఏమాత్రం చాలదు కనుక తెలుగు టైపురైటర్‌కు స్వతంత్రంగా ఒక కీబోర్డు అవసరమని ప్రత్యేకోద్యోగి ప్రభుత్వానికి సూచించారని, ప్రభుత్వం ఈ సూచనను ఆమోదించి శాసనసభ ప్రధాన రిపోర్టర్ శ్రీ కె. బ్రహ్మానందంగారిని ఒక కీబోర్డు తయారు చేయవలసిందిగా అడిగినదని ఆయన చెప్పారు. శ్రీ బ్రహ్మానందం ఒక కీబోర్డును ప్రభుత్వానికి సమర్పించారని దానిపై ఆలోచించటానికే అక్టోబరు 5వ తేదీని టైపురైటర్ ఉత్పత్తిదారుల సమావేశం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయటం జరిగినదని శ్రీ సంజీవయ్య వివరించారు.

తెలుగు షార్ట్‌హాండ్ మాన్యువల్ విషయం చెపుతూ శ్రీ ఎ. నారాయణమూర్తి అధ్యక్షతన గల సంఘం షార్ట్‌హాండ్ మాన్యువల్‌ని ప్రస్తుతావసరాలకు తగినట్లు సవరించాలని సూచించినదని, ఇందుకోసం అనుభవజ్ఞులైన స్టెనోగ్రాఫర్లతో ఒక సంపాదక వర్గాన్ని ఏర్పాటు చేయాలని కూడ ఆ సంఘం సూచించినదని, ఆ సంఘం సిఫారసులమీద ఇంక తుది నిర్ణయమేదీ జరగలేదని కూడ ముఖ్యమంత్రి చెప్పారు.

ఆ సంఘం సిఫారసులను పరిశీలించినమీదట, కే. శే. ఎం. శ్రీనివాసరావు వ్రాసిన తెలుగు షార్ట్‌హాండ్ మాన్యువల్‌ను యిద్దరు అనుభవజ్ఞులైన స్టెనోగ్రాఫర్ల సహాయంతో సవరించాలని ప్రభుత్వం సాంకేతిక విద్య డైరెక్టరును సూచించిందనీ, దరిమిలా యిందుకు అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందనీ ముఖ్యమంత్రి చెప్పారు. ఆ పుస్తకం తాలూకు మూడు అధ్యాయాలు యింతవరకు తయారయినట్లు సాంకేతిక విద్య డైరెక్టరు అందజేసిన చిట్టచివరి నివేదికవలన తెలుస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి యింకా యీ క్రింది విధంగా తెలియజేశారు:

"ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగును ప్రవేశపెట్టాలంటే, శాసనాలకు, న్యాయశాస్త్రానికి పరిపాలనకు సంబంధించిన పారిభాషిక పదకోశం తెలుగులో లేకపోవడం అనేది పెద్ద యిబ్బందిగా వున్నది. ఈ పారిభాషిక పదకోశాన్ని తయారు చేయడానికి స్పీకర్ అధ్యక్షతన ఒక సంఘం పూనుకొన్నది. ఈ సంఘంలో సభ్యునిగా ఒక ప్రత్యేక అధికారిని కూడా కో-ఆప్టు చేసుకొన్నారు. "ఏ" నుంచి "జడ్" వరకు అన్ని అక్షరాలతో ఆరంభమయే ఇంగ్లీషు పదాలకు సరియైన తెలుగు పదాలను యీ సంఘం సిద్ధం చేసింది. టైపుచేయడంలో దొర్లే పొరపాట్లుగానీ, యితర పొరపాట్లుగానీ ఏవైనా వుంటాయేమో పరిశీలించేందుకు యీ ఉపసంఘాన్ని నియమించారు. ఈ పారిభాషిక పదకోశాన్ని ముద్రించేందుకు ఇప్పుడు ఏర్పాట్లుచేస్తున్నారు.

మన రాష్ట్రంలోనూ, మద్రాసు రాష్ట్రంలోనూ యిందుకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించినమీదట ప్రారంభదశలో తాలూకా స్థాయిలోనూ, యింకా తక్కువ స్థాయిలోనూ ప్రభుత్వ కార్యాలయాలలో ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగు జరపడం మొదలుపెట్టవచ్చునని ప్రత్యేక అధికారి సూచించారు. ఆంధ్రప్రాంతంలోని అన్ని జిల్లాలలోనూ, తెలంగాణాలోని వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలలోనూ కొన్ని శాఖలలో యీవిధంగా ప్రవేశ పెట్టాలని ఆయన సూచించారు.

తెలంగాణా ప్రాంతంలోని మిగతా ఆరు జిల్లాలలో ప్రత్యేక అధికారి పర్యటించి, ఆ జిల్లాలలోని ఉద్యోగులు యీవిషయమై చర్చించారు. తర్వాత ఆయన, యీ పథకాన్ని తెలంగాణాలోని మిగిలిన ఆరు జిల్లాలకు కూడా విస్తరింపచేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించి, ఆరుజిల్లాలకుకూడా యీ పథకాన్ని విస్తరింపజేసింది.

సెక్రటేరియట్ మినహా, జిల్లా పరిపాలనకు సంబంధించిన కార్యాలయాల నిబంధనలన్నింటినీ తెలుగులోనికి అనువదించవలసిందిగా ప్రభుత్వం ప్రత్యేక అధికారి సిఫార్సులను పురస్కరించుకొని ఉత్తర్వులు జారీచేసింది. తెలుగు భాషలో సిద్ధహస్తుడు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టరు అయిన జి. భీమశంకరంగారికి యీపనిని అప్పగించాలని రివిన్యూబోర్డు సిఫార్సుచేసింది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించింది. శ్రీ భీమశంకరం యిప్పుడు యీ అనువాదం వ్యవహారాన్ని చూస్తున్నారు. రాష్ట్రంలోని జిల్లాలన్నింటిలోనూ పర్యటించి, ఆయా కార్యాలయాలలోని ఉద్యోగులు తెలుగును వుపయోగించడంలో ఎదుర్కొంటున్న యిబ్బందులను పరిశీలించి, పరిష్కరించవలసిందిగా ప్రభుత్వం ప్రత్యేక అధికారికి ఆదేశించింది.

ప్రత్యేక అధికారి వివిధ జిల్లాలలో పర్యటించడం వలన, కార్యాలయ వ్యవహారాలలో తెలుగును వుపయోగించాలన్న ఉత్సాహం ఉద్యోగులలో కలిగింది. ఈ ప్రయోగానికి ఆదరణ లభించింది. తెలుగు వుపయోగాన్ని అధికం చేయగల అనేక సూచనలపై ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఆయా కార్యాలయాలలో పాత బోర్డులను, సీళ్ళనూ, బ్యాడ్జీలను మార్చి కొత్తవి తయారు చేయించే సందర్భాలలో, వాటిపై తెలుగులోనూ ఇంగ్లీషులోనూ కూడా పేర్లు వ్రాయించవలెనని ప్రభుత్వం అన్నిశాఖల ప్రధానాధికారులకూ ఉత్తర్వులు జారీచేసింది. ఉర్దూభాష వాడకంలో వున్న ప్రదేశాలలో తెలుగు, ఇంగ్లీషులతోపాటు ఉర్దూనుకూడా బోర్డులు, బ్యాడ్జీలు మొదలయినవాటిపై వ్రాయించవచ్చునని ఆదేశించడం జరిగింది.

ఉత్తర ప్రత్యుత్తరాలకు తెలుగు ప్రవేశపెట్ట

[మిగతా 6 వ పేజీలో]

తృతీయ ప్రణాళిక

(1 వ పేజీ తరువాయి)

యీ లేదాలకు కారణమనే చెప్పవలసి వుంటుంది. ఇలాగే వివిధరాష్ట్రాలలో కేంద్రప్రభుత్వం పెట్టే పెట్టుబడులు కూడా కారణమనే చెప్పవలసి వుంటుంది. 1952 నుండి 1959 వరకు కొత్త పరిశ్రమలకు యిచ్చిన లైసెన్సులలో బొంబాయి రాష్ట్రానికి 33 వంతులు, బెంగాల్‌కు 15 వంతులు లభించాయి. ఆంధ్రకు మాత్రం నాలుగు వంతులు లభించాయి. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులలో కూడా యీ ధోరణి కనిపిస్తూ వుంది. మొదటి రెండు ప్రణాళికల కాలంలోను బెంగాల్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్ మద్రాసు రాష్ట్రాలలో వరుసగా 187 కోట్లు 230 కోట్లు 194.85 కోట్లు 78.6 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి పెట్టింది. ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రం చాలా తక్కువ ఖర్చు పెట్టింది."

పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థాలు, ఖనిజాలు, నేల బొగ్గు, విద్యుచ్ఛక్తి బాగా లభ్యమయ్యే అభివృద్ధిపొందిన రాష్ట్రాలలో పరిశ్రమలకు ఎక్కువ అవకాశం వున్నమాట నిజమేనని శ్రీ రంగారెడ్డి గారు అంగీకరించారు. కాని అభివృద్ధి పొందిన రాష్ట్రాలలో అవకాశాలున్నంత మాత్రాన ఆ రాష్ట్రాలలో కొత్త పరిశ్రమలను స్థాపించాలనే నియమం లేదని, ప్రభుత్వం యీ పద్ధతినే అనుసరిస్తే వెనుకబడిన రాష్ట్రాలు ముందు ముందు యిప్పటిలాగే వెనుకబడి ఉండగలదని శ్రీ రంగారెడ్డి గారు స్పష్టం చేశారు.

దీన్ని దృష్టిలో పెట్టుకొని దేశమంతా ఒకే విధంగా పరిశ్రమలు నెలకొల్పేటట్టు చూడవలసిన అవసరం వుందని కేంద్ర ప్రభుత్వానికి పదేపదే నచ్చ చెప్పడం జరిగిందన్నారు. కనీసం భవిష్యత్తులో నయినా రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని పరిశ్రమలను నెలకొల్పడానికి ముందుకు రాగలదని ఆశిస్తున్నామని శ్రీ రంగారెడ్డి అన్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రణాళికలో చేర్చడం వల్ల ప్రభుత్వానికి భారం ఎక్కువైనదని డబ్బును ఎక్కువగా యీ ప్రాజెక్టుకే వినియోగించవలసి వస్తున్నదని శ్రీ రంగారెడ్డి అన్నారు. నాగార్జున సాగర్‌కు ఎక్కువ డబ్బు వెచ్చిస్తున్నందువలన యితర పథకాలకు ఖర్చు పెట్టడానికి వీలులేకుండా వున్నదని పేర్కొన్నారు.

ప్రణాళిక పెట్టుబడి మొత్తం నిర్ణయించడం, ఏయే పరిశ్రమలకు ప్రాధాన్యం యివ్వాలన్న తర్జన భర్జనలకంటే ప్రణాళికను అమలు జరుపడానికి ప్రజల కార్య దీక్ష చాలా అవసరమని మంత్రి రంగారెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రణాళికా మొత్తం 305 కోట్ల రూపాయలలోను వ్యవసాయ పథకాలకు 73 కోట్లు, మధ్యరకం మేజర్ ఇరిగేషన్ పథకాలకు 76 కోట్లు విద్యుచ్ఛక్తి పథకాలకు 65 కోట్లు కేటాయించబడినవని, పరిశ్రమలకు మాత్రం 18 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగిందని శ్రీ రంగారెడ్డి వివరించారు. 305 కోట్ల రూపాయలలోను కేంద్రం 200 కోట్ల రూపాయలు సహాయం చేయగలదన్నారు. మిగిలిన 105 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చవలసి ఉంటుందన్నారు.

రాష్ట్రంలో పశుగణాభివృద్ధికి త్వరలో సమగ్ర శాసనం

: x :

కౌన్సిల్‌లో మంత్రి శ్రీ పళ్లంరాజు ప్రకటన

హైదరాబాద్, డిశెంబర్ 6:—

రాష్ట్రంలో పశుగణాభివృద్ధికి సంబంధించి త్వరలోనే ఒక సమగ్రమైన శాసనాన్ని తీసికొనిరావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని అటవీ, పశుసంక్షేమశాఖల మంత్రి శ్రీ పళ్లంరాజు గతరాత్రి కౌన్సిల్‌లో ప్రకటించారు.

అసెంబ్లీ ఆమోదించిన మద్రాసు పశుగణాభివృద్ధి (ఆంధ్రప్రదేశ్ విస్తరణ) బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ, కేంద్ర ప్రభుత్వం యిస్తున్న రు. 50 లక్షలతో వచ్చే సంవత్సరం ఏర్పాటు చేయబోతున్న ఒక క్షేత్రానికి నిరుపయోగమైన ఎద్దులన్నీ పంపబడగలవని ఆయన చెప్పారు.

పశుసంపద అభివృద్ధికి సంబంధించి, ఒక సమగ్రశాసనం అవసరమని బిల్లుపై చర్చ సందర్భంలో శ్రీ కోలా వెంకయ్య అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో పశువైద్య వసతుల ఆవశ్యకతను గురించి శ్రీ సి. హెచ్. పరశురామానాయుడు చెప్పారు.

గోవధను నిషేధిస్తూ రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు శాసనం ప్రవేశపెట్టనందుకు శ్రీ అవసరాల రామారావు విచారం వెలిబుచ్చారు.

మనకు వివిధ మతాల ప్రజ ఉన్నప్పుడు, మనది మతాతీతరాజ్యమయినప్పుడు ప్రభుత్వం గోవధను నిషేధించే శాసనం తేవటం ఎంతవరకు సమంజసమో తనకు ఆశ్చర్యంగా ఉన్నదని శ్రీ పళ్ళంరాజు తన సమాధానంలో అన్నారు.

(1 వ పేజీ తరువాయి)

డాక్టరూ, నాప్రైవేటు డాక్టరూ వారిని పరీక్షించారు. శ్రీ లుముంబా ఎడమకన్ను, ఎడమకాలు కొంచెం వాచిఉన్నవి. ప్రతి ఖయిదీకి ఒక ప్రత్యేకమైన సెల్‌ను, మంచాన్ని, ప్రక్కనూ ఇచ్చాము. వీరి ఆహారం కొరకు ప్రతిరోజూ (రూ సుమారు 93) 1000 ఫ్రాంకులు ఖర్చు చేయబడుతున్నది." శ్రీలుముంబా తనభవనం నుంచి తప్పించుకొని పోవడంలో సమితికి కూడా జోక్యం ఉన్నదని శ్రీ మొబుటూ అన్నారు.

శ్రీ లుముంబాకు జైలులో సరియైన ఆదరణ ఇచ్చి, సక్రమంగా న్యాయవిచారణ జరుగగలదని ఆశిస్తున్నామని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

• • •

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, కాంగో సహాయ సంఘం నుంచి నేడు వైదొలగుతూ దాని ప్రవర్తనను విమర్శించింది.

"డాక్టర్ ఆఫ్ లెటర్సు" డిగ్రీ పొందిన శ్రీ కాళేశ్వరరావు

: x :

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రభృతుల ప్రశంస

హైదరాబాద్, డిసెంబర్ 4:—

ఆంధ్ర యూనివర్సిటీ వారి "డాక్టర్ ఆఫ్ లెటర్సు" గౌరవ డిగ్రీని పొందిన అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నేడు అసెంబ్లీలోనికి రాగానే అన్నివర్గాలవారు అమితోత్సాహాన్ని వ్యక్తపరిచారు.

ఈ ఉదయం అసెంబ్లీ సమావేశం ప్రారంభం కాగానే ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య దేశసేవ, త్యాగనిరతిని గుర్తించి ఆంధ్ర యూనివర్సిటీ వారు శ్రీ కాళేశ్వరరావుకు డాక్టరేట్‌ను ఇవ్వడం సంతోషకరమైన విషయ మన్నారు. స్పీకర్ వంటి ప్రముఖవ్యక్తులకు అట్టి గౌరవడిగ్రీలు ఇవ్వడంద్వారా యూనివర్సిటీ తననే గౌరవించుకున్న దన్నారు.

శ్రీ కాళేశ్వరరావు పూర్వపు తరానికి చెందిన వారేకాకుండా ప్రముఖ పార్లమెంటరీ వేత్త, సాహితీపరుడు, సంఘసంస్కర్త అన్నారు.

యూనివర్సిటీ స్నాతకోత్సవంలో అటువంటి గౌరవడిగ్రీని పొందిన విద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావును కూడా ప్రశంసించారు. గత ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలుగా విద్యామంత్రిగా ఉంటూ వారు విద్యాపద్ధతిలో ఎన్నో మార్పులు తెచ్చా రన్నారు. ప్రస్తుతం ఉచిత, నిర్బంధ ప్రాథమికవిద్య ప్రవేశం విషయం శ్రద్ధవహిస్తున్నారని శ్రీ సంజీవయ్య అన్నారు.

శ్రీ సుందరయ్య ప్రశంస

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య మాట్లాడుతూ శ్రీ కాళేశ్వరరావుసేవ ఇప్పటికైనా గుర్తించబడినందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు. వారికి గౌరవడిగ్రీని ఇవ్వడంద్వారా, యూనివర్సిటీ తననే గౌరవించుకున్న దన్నారు.

శ్రీ కాళేశ్వరరావు దేశ స్వాతంత్ర్య పోరాటంలో వహించిన పాత్రనూ, తెలుగు మాట్లాడేవారిని అందరనూ ఒక రాష్ట్రంలోకి తేవడానికి చేసిన కృషిని పేర్కొన్నారు.

సాహిత్యరంగంలో కూడా అపారమైన సేవ చేశారు. ఫ్రెంచి విప్లవం, టర్కీ, రిపబ్లిక్ చైనా జాతీయత చరిత్ర, ఈజిప్టు చరిత్ర మంచి గ్రంథా లన్నారు. అంతవయస్సులో కూడా, స్పీకర్‌గా తమపనిని నిర్వహించడంలో, సత్సాంప్రదాయాలు నెలకొల్పడంలో ఎంతగానో శ్రమిస్తున్నా రన్నారు. తెలుగుపదకోశాన్ని రూపొందించే పనిని ప్రస్తుతం నిర్వహిస్తున్నా రన్నారు.

శ్రీ అల్లూరి ప్రశంస

పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇటీవలనే "పద్మభూషణ్" బిరుదు ఇవ్వడం ద్వారా భారత ప్రభుత్వం శ్రీ కాళేశ్వరరావు సేవను గుర్తించిం దన్నారు. ఇప్పుడు ఆంధ్ర యూనివర్సిటీ గౌరవించిం దన్నారు.

తెలుగు సాహిత్యానికి శ్రీ కాళేశ్వరరావు సేవ అమోఘమైన దన్నారు. ఫ్రెంచి విప్లవం, చైనా జాతీయతా చరిత్ర, ఈజిప్టు చరిత్ర వంటి గ్రంథాలు తెలుగు సాహిత్యంలో నిక్షేపా లన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో శ్రీ కాళేశ్వరరావుగారి పాత్రను మంత్రి వివరించారు. బాగా గిట్టుబాటయే న్యాయవాదివృత్తిని వదిలి, జాతీయోద్యమంలోకి దుమికా రన్నారు. అనేక సత్యాగ్రహాలలో పాల్గొని, అనేకసార్లు జైళ్లకు వెళ్లా రన్నారు.

శ్రీ కాళేశ్వరరావుతో జైలులో ఉండే మహద్భాగ్యం తనకు కలిగిందనీ, కష్టమైన జైలు జీవితం గడిపేటప్పుడు వారు నైతికబలాన్ని ఇచ్చే వ్యక్తిగా ఉండేవా రన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి, విశాలాంధ్ర ఏర్పాటుకూ వారు చేసిన అవిరళకృషి ఈనాటి తరంవారందరికీ తెలిసిందే. శ్రీ కాళేశ్వరరావు అనేక సంవత్సరాలు జీవించాలని కాంక్షిస్తున్నామనీ, శతజయంతి జరుపుకునే దినానికి ఎదురు చూస్తున్నామనీ శ్రీ అల్లూరి అన్నారు.

అటవీశాఖామంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎమ్. పళ్లంరాజు కొన్నేళ్ల క్రితమే శ్రీ కాళేశ్వరరావుకు డాక్టరేట్ డిగ్రీ ఇవ్వవలసిం దన్నారు. 1934 లోనే డాక్టర్ సి. ఆర్. రెడ్డిగారు శ్రీ కాళేశ్వరరావుకు డాక్టరేట్ డిగ్రీ ఇచ్చుటకు నిర్ణయించారనీ, కాని ఏకారణం వల్లనైతేనేమి, అది జరగలే దన్నారు. శ్రీ కాళేశ్వరరావు ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరన్నారు. అస్పృశ్యతానిర్మూలనకు ఎంతో శ్రద్ధ వహించారు.

శ్రీ కాళేశ్వరరావుగారి వంటఇంట్లో, తామూ శ్రీ కూర్మయ్య కలిసి భోజనం చేసిన రోజులను గుర్తుకు తెచ్చారు. సమాజవిమర్శకు గురికావలసి వచ్చినా, ఆయన చెక్కుచెదరలే దన్నారు.

శ్రీ కాళేశ్వరరావు విశాలాంధ్ర నిర్మాణానికి చేసిన కృషిని వివరిస్తూ ఆ ఆశయాలు జీవితకాలంలో ఈడేరగలవనే విషయాన్ని బహు కొద్దిమంది మాత్రమే వూహించి ఉంటారని శ్రీ పళ్లంరాజు అన్నారు.

ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి రాజు ఎనభై ఏళ్ల శ్రీ కాళేశ్వరరావు డాక్టరేట్ డిగ్రీ పొందటం చాలా ప్రముఖ విషయ మన్నారు. శ్రీ కాళేశ్వరరావు సేవను గుర్తించడానికి యాభై ఏళ్లు పట్టిందన్న విషయాన్ని శాసనసభలోని యువకసభ్యులు గుర్తించా లన్నారు.

ప్రస్తుత తరానికి చెందిన రాజకీయ, సంఘసేవకులు తమ ఆశయాలను సాధ్యమైనంత త్వరలో సాధించుకోవాలని వాంఛిస్తున్నట్లు కనిపిస్తుం దన్నారు. లెజిస్లేచర్‌లో, లేదా ఒక రాజకీయ పార్టీలో, లేదా ఒక ప్రజాఉద్యమంలో ప్రవేశించినది మొదలుగా తమ స్వవిషయం, తమ ఆశయాలు సాధనకే కృషిచేయడం జరుగుతుందిగానీ, పార్టీ లేదా ఉద్యమ ఆశయాలకు కృషిచేయడం జరగ దన్నారు. ఈ నాటి ప్రజాజీవితంలో కనిపించే దురదృష్టకరమైన సంఘటనలు ఇవి అన్నారు.

శ్రీ కాళేశ్వరరావువంటి మహావ్యక్తిని గౌరవించటంద్వారా ఆంధ్ర యూనివర్సిటీ తన్ను తాను గౌరవించుకున్నదని శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

స్వతంత్రపక్ష ఉపనాయకుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు మహిళల హక్కుల విషయంలో శ్రీ కాళేశ్వరరావు కృషిని పేర్కొన్నారు. వారు మచిలీపట్టణంలో ప్రప్రథమ మహిళాసంఘాన్ని నెలకొల్పా రన్నారు. వారు కట్నాల నిషేధంబిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టా రన్నారు.

ఒకప్పుడు బ్రిటన్‌లో వనితలు తమ హక్కులకై పోరాడుతున్న రోజులలో, శ్రీ కాళేశ్వరరావు నాయకత్వాన మహిళల హక్కులకు పోరాటం జరిగిం దన్నారు.

సహకారశాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు శ్రీ కాళేశ్వరరావు ఒక గొప్ప సాహితీవేత్త, సంఘ సంస్కర్త అన్నారు. న్యాయానికీ, ధర్మానికీ ఎప్పుడూ వారు పోరాడేవా రన్నారు. తెలుగు సాహిత్యానికి వారి సేవ అందరికీ తెలిసిందే నన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ శ్రీ కాళేశ్వరరావుకు యూనివర్సిటీ ఈ డిగ్రీని ఇచ్చే నిర్ణయాన్ని తీసుకునే సమయంలో సెనేట్ సభ్యుడుగాఉండే అదృష్టం కలిగిం దన్నారు.

శ్రీ కాళేశ్వరరావు గ్రంథాలను పేర్కొంటూ, ఒక్కొక్కటి అలమానిక్యాలవంటి వన్నారు.

శ్రీమతి అమ్మన్నరాజా మహిళల విషయంలోనే కాకుండా, వెనుకబడినవారి విషయంలో కూడా శ్రీ కాళేశ్వరరావు అపారసేవ చేశా రన్నారు. భారత ప్రభుత్వం వారిసేవను గుర్తించి "పద్మభూషణ్" ఇచ్చిందనీ, ఆంధ్ర యూనివర్సిటీ ఇప్పుడు గౌరవించిందనీ అన్నారు.

శ్రీ బసవపున్నయ్య కూడా అభినందించారు.

శ్రీ కాళేశ్వరరావు కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ పట్టాభిరామారావును అభినందిస్తూ వారు విద్యారంగంలో చేసిన సేవను శ్రీ కాళేశ్వరరావు పేర్కొన్నారు.

సహకార సంస్థలచే రష్యన్ నూనె పంపిణీ

: x :

ప్రభుత్వం ప్రోత్సహించగలదని రాజ్యసభలో నూనెగనుల మంత్రి మాలవీయా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 6—

ప్రభుత్వం స్థాపించిన ఇండియన్ ఆయిల్ కంపెనీ దిగుమతి చేసుకొనే పెట్రోలియమ్ పదార్థాలను సహకారసంఘాలు పంపిణీ చేయడాన్ని భారత ప్రభుత్వం ప్రోత్సహించగలదని కేంద్ర నూనె, గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయా నేడు ప్రకటించారు.

రాజ్యసభలో శ్రీ రాజభోజ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మేలురకం కిరోసిన్ డీసెల్ నూనె పంపిణీ బాధ్యతను స్వీకరించాలని మహారాష్ట్ర ప్రభుత్వం అభిలషిస్తూ వుందని శ్రీ మాలవీయా వెల్లడి చేశారు. యీ విషయమై ఏర్పాట్లు జరుగుతున్నవని ఆయన పేర్కొన్నారు.

సోవియెట్ రష్యానుండి నూనె దిగుమతికి అవకాశాలున్నాయని, ముందే గుర్తించి యీ నూనె పంపిణీ బాధ్యతను స్టాన్‌వాక్ కంపెనీకి అప్పగిస్తూ కేరళ ప్రభుత్వం ఒడంబడిక కుదుర్చుకొన్న మాట నిజమేనా అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నించాడు. శ్రీ మాలవీయ వీనికి సమాధానమిస్తూ తనకీ విషయం తెలియదని బహుశా యిలాంటి ఒడంబడిక జరిగి వుండవచ్చునని అన్నారు.

కేరళ ముఖ్యమంత్రి కుమారుడు స్టాన్‌వాక్ కంపెనీలో ఉద్యోగి కాబట్టి యీ ఒడంబడిక కేరళలో అనుమానాలకు దారితీసిన మాట నిజమేనా అని శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నించగా తనకు తెలియదని శ్రీ మాలవీయా అన్నారు.

శ్రీ బాబూభాయ్ చినాయ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రష్యన్ నూనె పంపకంలో రాష్ట్రాలకు కోటాలునిర్ణయించబడవన్నారు. అవసరమైన ప్రాంతాలలో లాభదాయకమైన ప్రాంతాలలోనే ఇండియన్ ఆయిల్ కంపెనీ నూనెను విక్రయించగలదన్నారు.

అమెరికాతో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అనుసరించి నవంబర్ నెలలో 792,000 టన్నులు గోధుమ, 64000 టన్నుల బియ్యం దిగుమతి అయినవని లోక్ సభలో ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ వెల్లడి చేశారు.

తాజావార్తలు

మిత్రరాజ్యసమితి, డిశంబరు 6:—

డిశంబరు నెలకు భద్రతా సంఘం అధ్యక్ష పదవి వహిస్తున్న సోవియట్ ప్రతినిధి శ్రీ వేలెరియన్ జోరిన్, కాంగో పరిస్థితిని చర్చించేందుకు నేటిరాత్రి గం 8—30 లకు భద్రతాసంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

సోవియెట్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ వేలెరియన్ జోరిన్, కాంగో పరిస్థితిని గూర్చి సమితి సెక్రటరీ జెనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌తో చర్చించారు.

• • •

సోవియట్ డిప్యూటీ విదేశాంగమంత్రి జోరిన్ నిబంధనలను పాటించకుండా భద్రతా సంఘ సమావేశాన్ని ఏర్పాటుచేశారని పాశ్చాత్య రాజ్యాల వారు పట్టిడగానిరాగా నేటిరాత్రి ఏర్పాటు చేయబడిన భద్రతా సంఘ సమావేశం జరిగేందుకు వీలుకాకుండా చేయబడింది. కాగా పాశ్చాత్య రాజ్యాలవారు కాంగో పరిస్థితిని పరిశీలించిన తరువాత రేపు మధ్యాహ్నం సమావేశ మయేందుకు సిద్ధంగా వున్నారని తెలియజేయబడింది.

• • •

వలసతత్వాన్ని అన్ని స్వరూపాలలోనూ నిర్మూలించేందుకు కాంగో ప్రజానీకం జరుపుతున్న పోరాటాన్ని బలపరచేందుకు కేవలం ఆఫ్రికా రాజ్యాల అవధులలో తగు చర్యలు గైకొనవలసిందిగా తన ప్రభుత్వం కోరవచ్చునని గినియా అధ్యక్షుడు సికే టూరే మిత్రరాజ్యసమితికి సందేశం పంపారు.

తెలంగాణా రాజకీయ బాధితులకు భూములు

: x :

ప్రభుత్వంపెట్టిన షరతుపై అసెంబ్లీలో విమర్శ

హైద్రాబాద్, డిసెంబర్ 6.—

తెలంగాణాలోని రాజకీయ బాధితులకు భూములను కేటాయించడానికి ప్రభుత్వం పెట్టిన షరతు ఈ రోజున అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తీవ్ర విమర్శకు గురయింది.

శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన ఒక ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి సమాధానమిస్తూ తెలంగాణాలో రాజకీయ బాధితులకు భూములు కేటాయించడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

శ్రీ కె. ఎల్. నరసింహరావు ప్రశ్నకు సమాధానంగా దేశభక్తి కలిగి ఉండడమే కాకుండా, దరఖాస్తుదారు కాంగ్రెసుపార్టీ పట్ల భక్తిప్రపత్తులు కలిగిఉండడం అవసరమన్నారు.

అటువంటి షరతు పెట్టడమంటే రాజకీయ విచక్షణను చూపడం కాదా అని సభ్యులు అడగ్గా, దేశంలోని ఇతర ప్రాంతాలలో అమలులో ఉన్న నిబంధనల కనుగుణ్యంగానే ఈ రూల్సు రూపొందించడం జరిగిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

దేశంపట్ల భక్తి కలిగి ఉన్నందుకా లేదా కాంగ్రెసుపార్టీపట్ల భక్తి కలిగి ఉన్నందుకా భూములిచ్చేదని శ్రీ కొండయ్య చౌదరిఅడిగిన ప్రశ్నకు సమాధానంగా ఉపముఖ్యమంత్రి "రెంటిపట్ల భక్తికలిగి ఉన్నందుకు" అని చెప్పారు.

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి "రాజకీయ బాధితుడు" అనే మాటకు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన నిర్వచనం సరికాద న్నారు. ఇతర రాష్ట్రాలలో అమలులోఉన్నవి గనుక అటువంటి రూల్సే ఇక్కడా అమలు పరుస్తున్నామనటం సరికాదన్నారు. బీహార్ ప్రభుత్వం ఇటీవల సవరించిన నిబంధనలను పేర్కొన్నారు. బీహార్ ప్రభుత్వం సవరించిన నిబంధనల దృష్ట్యా ఈ రాష్ట్ర ప్రభుత్వం రూల్సును సవరిస్తుందా అని తెలుసుకోదలచామన్నారు.

శ్రీ రంగారెడ్డి ప్రస్తుతం అమలులో ఉన్న రూల్సు గత పదకొండేళ్ళుగా అమలులో వున్నాయని వీటిని సవరించడమంటే అనేక ఇబ్బందులు రాగలవనీ అన్నారు. సవరింపుకు అవసరం ఏమీకనిపించడం లేదన్నారు.

శ్రీ పి. నరసింగరావు రాజకీయ బాధితులకు అడవి భూములు కేటాయిస్తారా అని అడగ్గా, ఉపముఖ్యమంత్రి అది సాధ్యపడదన్నారు.

శ్రీ యల్లమందారెడ్డి జాతీయ సంపదను ఒక ప్రత్యేక పార్టీకి చెందిన వ్యక్తులకు మాత్రమే పంచడమంటే రాజకీయ విచక్షణను పాటించినట్లే కాకుండా, రాజ్యాంగ విరుద్ధం కూడా అన్నారు.

ఈ సందర్భంలో స్పీకర్ డాక్టర్ ఎ. కాళేశ్వరరావు ప్రభుత్వ విధానం ఏమిటో, ఈ విషయమై సభ్యుల అభిప్రాయాలు బాగా వ్యక్తీకరించడం జరిగిందన్నారు.

సభ్యులు కావాలనుకుంటే ఈ విషయంలో చర్చ జరుపవచ్చన్నారు. ఎక్కువగా అనుబంధ ప్రశ్నలవల్ల ప్రయోజనం ఉండకపోవచ్చు. తర్వాత ప్రశ్నకు వెళ్ళమన్నారు.

కాంగో పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

కుమార్తె మరణానంతరం ఆ శిశువు శవపేటికను భూస్థాపితం చేసేందుకై స్టాన్లీవిల్లీకి తీసుకొని వెళ్లడానికి సమితి ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేయవలసిందిగా నవంబర్ మాసంలో శ్రీ లుముంబా ఒకటి రెండు సార్లు అభ్యర్థించాడు. ఇందుకు సమితి మొదట్లో నిరాకరించినప్పటికీ, శవపేటికనూ ఒక బంధువుకూ మాత్రం విమానం తీసుకొని వెళ్లడానికి సమితి ఆ తరువాత అంగీకరించడం జరిగింది. సమితి విమానాన్ని యివ్వడానికి సిద్ధమైనప్పటికి శ్రీ లుముంబా ఇందుకు నిరాకరించి కేవలంగా తన స్వంత బాధ్యతపైనే స్టాన్లీవిల్లీకి ప్రయాణం చేయాలని వాంఛిస్తున్నానని అన్నాడు. రెండు మూడు రోజుల తరువాత శ్రీ లుముంబా తన కుమార్తె శవపేటికను ఒక విమానంలో తన పితృ పితామహుల స్థానమైన లూలాబర్గ్‌కు పంపించి మరుసటి రోజు వుదయం తన భార్యతోను మరొక బంధువుతోను కలిసి కాంగో విమానంలో తాను కూడా లులాబర్గ్‌కు వెళ్లడానికి యత్నించాడు. శవపేటిక భూస్థాపితం చేసే యత్నాలకై ఆయన యీ ప్రయాణ సన్నాహం చేసుకుని ఉండవచ్చు.

కాని కాంగోలీ పోలీసులు ఆయన భార్యను ప్రయాణం కాకుండా నిర్బంధించి వెంటనే వదలి పెట్టారు. ఆవిడ సహచరుణ్నీకూడా అరెస్టు చేసి సమితి సహాయపడినందువల్ల వెంటనే విడుదల చేశారు.

నవంబర్ 28 వ తేదీన శ్రీ లుముంబా భవనం నుంచి ఒక కారు బైటికి వెళ్లినట్లు తెలియవస్తున్నది. కాని ఆకారులో ఎవరూ ఉన్నారన్న విషయం మటుకు తెలియడం లేదు. భవనం నుంచి కారు బైటికి వెళ్లడానికి మూడు నాలుగు నిమిషాల ముందు భవన పరిరక్షకులు శ్రీలుముంబాను గృహంలో చూచారు.

శ్రీ లుముంబా పరారీ విషయమై నిజానిజాలను తెలుసుకోడానికై నవంబర్ 28 వ తేదీ మధ్యాహ్నం ఒక సమితి ఉద్యోగి కాంగో కమిషనర్ జనరల్‌వద్దకు వెళ్ళగా, ఆయన లుముంబా భవనానికి వెళ్ళి చూడటం తటస్థించింది.

తన భవనంనుంచి పరారీ అయిన శ్రీలుముంబా కిక్‌విట్‌కు ఉత్తర ప్రాంతంలో ఉన్న ఒక స్థలానికి చేరుకున్నట్లు, ఒకరోజు తరువాత వార్తలు అందాయి. ఈ వార్తలు అందిన వెంటనే కాంగో భద్రతా సేనాధిపతికిక్‌విట్‌కు విమానంలో వెళ్ళి, శ్రీ లుముంబాను అరెస్టుచేసి తీసుకొని రావడానికి సమితి విమానం ఇవ్వమని అడిగారు. సమితి ఆయన కోరికను నిరాకరించింది. శ్రీ లుముంబా తన స్వంత బాధ్యతపైనే భవనం నుంచి బైటికి వెళ్ళడంవల్లను, శ్రీ లుముంబా రాకపోకలపై జోక్యం కలగజేసుకోరాదని, సమితి దళాలకు ఆదేశాలివ్వబడి ఉండడంవల్లను, సమితి కాంగో భద్రతా సేనాధిని విజ్ఞప్తిని నిరాకరించింది. నవంబర్ 30 వ తేదీన, శ్రీలుముంబా తిష్కపాకు చేరినట్లు వార్తలు రావడంవల్ల భద్రతా సేనాని అక్కడికి వెళ్ళారు. కాని శ్రీ లుముంబా అక్కడ కనుపించకపోవడంవల్ల డిసెంబర్ 1 వ తిరిగి లియోపోల్డ్‌విల్లీకి వచ్చారు. ఆనాటి రాత్రి శ్రీ లుముంబా ప్రాంకాయ్ రేవుకు చేరినాడన్న వార్తలు వచ్చాయి. ప్రాంకాయ్ రేవులో కాంగోలీ అధికారులు ఆయన్ని అరెస్టు చేయడానికి యత్నించారనీ, సమితికి చెందిన ఘనా సేనలు జోక్యం కలగజేసుకోవడంవల్ల ఆయన తప్పించుకోగలిగాడనీ వార్తలు అందాయి. కాని సమితి వెంటనే ఈ విషయాన్ని విచారించగా కాంగోలీల ఆరోపణ సత్యదూరమైందని బుజువైంది.

చివరకు కాంగోలీ భద్రతా సేనల ప్రధానాధికారి, శ్రీ లుముంబాను ప్రాంకాయ్ రేవువద్ద అరెస్టుచేసి డిసెంబర్ 2 లియోపోల్డ్‌విల్లీకి తీసుకుని వచ్చారు.

శ్రీ లుముంబాను బలవంతంగా నెట్టుకుని ఒక సైనిక లారీలో కూర్చుండబెట్టి తీసుకుని వెళ్ళారు.

ఆ మరుసటిరోజు ఉదయం శ్రీ లుముంబాను సాయుధ సైనికులతో కూడిన శకటాల రక్షణతో థిస్విల్లీ నగరానికి చేర్చారు. ఆయనను థిస్విల్లీ శిబిరానికి తీసుకుని వెడుతూ ఉండగా, ఆ దృశ్యాన్ని చూచిన పత్రికా ప్రతినిధులు, శ్రీ లుముంబా లారీవద్దకు నడకలేక నడకలేక నడిచివెళ్ళాడనీ, ఆయన బాగా తీసిపోయినట్లుగా ఉన్నాడనీ, ముఖంపై అంతకుముందే సైనికులు తీవ్రంగా కొట్టిన దెబ్బల తాలూకు చిహ్నాలు కనుపిస్తున్నవని చెప్పారు.

శ్రీ లుముంబాను విచారించి శిక్ష విధించగలరని తెలుస్తున్నది. కాని ఆయనను ఏనేరంపై విచారిస్తారో, ఏ చట్టం ప్రకారం విచారిస్తారో, విచారణను ఏ కోర్టు జరుపుతుందో తెలియజేయబడలేదు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబరు 6:—

నేటి ఓపెనింగ్	32.37
నేటి క్లోజింగ్	32.47

గరీబ్ — స్వయంసహాయాన్ని మించింది లేదు



ఇదిగో చూశావా! ఇక్కడ ఎంత మురికి పేరుకుపోయిందో!

కార్పొరేషన్‌కి ఎన్నో ఫిర్యాదులు పంపాను—కాని ఫలితం శూన్యం

సరే-బయటికివెళ్ళి కొందరు సంఘసేవా కార్యకర్తలను తీసుకొనిరా—

ఇక్కడ పారిశుద్ధ్యఉద్యమం ప్రారంభించటమంటే వారికి ఉత్సాహంగానే ఉంటుంది!..

ఇండియా అంతటా ప్రసిద్ధిపొందినది



మతం శతాబ్దాల పర్యంతం ప్రకాశిస్తుంటుంది
"సాంచి"లో మహత్తరమైన యీ కట్టడం బౌద్ధమతాన్ని ప్రతిబింబిస్తూ దానివలె శాశ్వతంగా నిలిచిఉంది.
చక్రముల అభివృద్ధిలో అటువంటి కృషిచేసే ప్రయత్నంలో కెనరా స్ప్రింగులు రవాణా ఎక్కువ సుకరంగాను, హాయిగాను, భద్రంగాను చేయటానికి రూపొందించబడుతున్నవి.

కెనరా స్ప్రింగులు
కెనరా వర్క్‌షాప్సు లిమిటెడ్, మంగుళూరు-3.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: దక్షిణ ఇండియాకు (కొచ్చిన్ మినహా) టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్., మధురై అండ్ బ్రాంచీలు: సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్., మద్రాసు—6, మద్రాసు ఆటోసర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు అండ్ బెంగుళూరు., (కేరళకు: పాపులర్ ఆటోమొబైల్స్)

CW-3218

పశుసంపదకై రు. 385 లక్షలు కేటాయింపు

: x :

ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రత్యేక పథకాలు అమలు జరిగే అవకాశాలు

హైదరాబాద్, డిసెంబర్ 6:—

తృతీయ ప్రణాళికాకాలంలో పశుగణాభివృద్ధికై ఆంధ్రప్రాంతంలో 237.78 లక్షలు, తెలంగాణా ప్రాంతంలో 147.22 లక్షలు పెట్టుబడితో కొన్ని ప్రత్యేక పథకాలు అమలు జరపడానికై ప్రతిపాదనలు రూపొందింపబడినవి. 1961-62 లో 64.07 లక్షలు ఇందుకోసం కేటాయించారు.

ఆధునికపద్ధతులలో పశువులనుపెంచిపోషించడానికై ప్రజలకు ఈ పద్ధతులను బోధించడానికై కొన్ని ప్రదర్శన కేంద్రాలు తృతీయ ప్రణాళికా కాలంలో ఏర్పడనున్నవి. ఇవి గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పబడతాయి. ఈ కేంద్రాలపై ప్రభుత్వం యాజమాన్యం వహిస్తుంది.

వెటర్నరీ కళాశాల, పాఠశాలల విద్యార్థులకు వసతి గృహాలను ఏర్పాటు చేయడం అవసరం. తృతీయ ప్రణాళికలో, అన్ని అవసరాలను తీర్చగల వివిధ పథకాల క్రింద మొత్తం 31.03 లక్షలు ఖర్చుకానున్నవి.

తృతీయ ప్రణాళికాకాలంలో మొత్తంలయిదు పథకాలకు ఈదిగువ పేర్కొన్న విధంగా ఖర్చు పెట్టడానికి ప్రతిపాదనలు పొందు పరచ బడ్డాయి.

(అ) ఆబోతుల పెంపక క్షేత్రాలకి 3 లక్షలు.

(ఆ) పశు పోషకక్షేత్రాల వసతిగృహాలకు—2 లక్షలు.

(ఇ) కోళ్ల పెంపక క్షేత్రాలకు 6 లక్షలు.

(ఈ) గొర్రెల, మేకలపెంపకపు కేంద్రాలకు 3.03 లక్షలు. (ఉ) పశు పోషక క్షేత్రాలను నెలకొల్పడానికి 17 లక్షలు: మొత్తం 31.03 లక్షలు ఈ పథకాలకోసం కేటాయించడమైనది.

పందుల పెంపకంపట్ల ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ఆసక్తి జనించినది.

గత అయిదేళ్లలో ఇది చాల అభివృద్ధి పొందింది. యార్క్‌షైర్ నుంచి ప్రత్యేకంగా మేలి రకపు పందులను తీసికొని వచ్చి యిక్కడి జాతుల సంపర్కముతో వీటినిపెంపొందించడానికి ప్రయత్నాలు జరుగుతాయి. వరాహ అభివృద్ధి కేంద్రం నెలకొల్ప బడుతుంది. దీనికోసం 9 లక్షలు తృతీయ ప్రణాళిక కాలంలో కేటాయించారు.

పశుపోషణ సంరక్షణలలో ప్రథమ ద్వితీయ ప్రణాళికలు సాధించిన అభివృద్ధిని ప్రాతి పదికగా చేసికొని, యింతకన్న హెచ్చు ఫలితాలను సాధించడానికి తృతీయ ప్రణాళిక ఉపలక్షించినది. వివిధ రకాల పశువులను పెంచి పోషించడమే కాక వాటి సంతతిని పెంపొందించడానికి తగు పథకాలు రూపొందినవి.

కోళ్ల పెంపకంలో ఆంధ్రప్రదేశ్, భారత దేశంలో, ప్రప్రథమ స్థానాన్ని పొందుతున్నది. రాష్ట్రంలో పెంచబడుతున్న కుక్కుటముల సంఖ్య 150 లక్షలు. అయినప్పటికీ కోడిగ్రుడ్ల వాడకంలో, అభివృద్ధిపొందిన దేశాలకంటె ఆంధ్రప్రదేశ్ వెనకబడివుంది. సగటున రోజుకుఒక్కొక్క మనిషికి 5 గ్రుడ్లు వాడు తున్నాడు. కోడి గ్రుడ్ల కంటె యిక్కడ పప్పు దినుసులను ఎక్కువగా వాడు కుంటున్నారు. ఈలోపాన్ని భర్తీచేయడానికి ప్రజలకు సమృద్ధిగా కోడిగ్రుడ్లు లభించటానికి, కోళ్ల పెంపకం తృతీయ ప్రణాళికలో ప్రాధాన్యంవహించనున్నది. తాము మూడ సంపదాభివృద్ధికై తృతీయ ప్రణాళిక, 42.63 లక్షల పెట్టుబడిగం పథకాన్ని రూపొందించినది.

గొర్రెల పెంపకం

గొర్రెల పెంపకంలో కూడా, ఆంధ్రప్రదేశ్ భారత దేశంలో అగ్రస్థానాన్ని వహిస్తున్నది. భారత దేశంలోని గొర్రెలలో 5 వంతులు ఇక్కడే వున్నాయి. వీటిని పెంచడానికి, గ్రాస భూములను ప్రత్యేకం ఏర్పాటుచేయడానికి తృతీయ ప్రణాళికా కాలంలో ప్రత్యేక శ్రద్ధ తీసి కొంటారు. మేలిమి రకాల గొర్రెలు మేకలు జన్మించడానికి ఆధునిక శాస్త్రీయ పద్ధతులు అవలంబిస్తారు. గొర్రెల పెంపకానికి ఉన్ని తయారీకి 52.57 లక్షల వ్యయంతో ఒక పథకం రూపొందింది.

పశుగణాభి వృద్ధికై కొన్ని కీలక గ్రామాలలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పడనున్నవి. ఉత్తమ పశు సంతతి అభివృద్ధికై ఆబోతులను పెంచుతారు. ఈపథకం క్రింద 46.06 లక్షలు ఖర్చుకాగలవు.

పాడిపరిశ్రమకు 2 లక్షలు

పాలను సరఫరా చేయాడానికి, ఉత్తమ జాతి పశువులను పెంచడానికి 10 గోశాలలు రెండు లక్షల రూపాయల వ్యయంతో నెలకొననున్నవి. ఒట్టిపోయినవై పనికిరాని పశువులను వేరే యింకొకచోట వుంచడానికై గోసదనాలు అవసరం. వీటికి రు. 0.50 లక్షలు కేటాయించారు. తృతీయ ప్రణాళికా కాలంలో 330 పశు ప్రదర్శనాలు నిర్వహిస్తారు. ఇందులో రాష్ట్రస్థాయిపై 10 జిల్లాలస్థాయిపై 100 జరుగుతాయి. 'ఒకరోజు ప్రదర్శన'లో 220 వరకు వుంటాయి.

పశువుల చర్మాన్ని యితరదేశాలకు ఎగుమతి చేయడంవల్ల విదేశమారకద్రవ్యం లభిస్తుంది. ఈ వ్యాపారములో ఆధునిక శాస్త్రీయపద్ధతులు అనుసరించడానికై లక్ష కేటాయించారు.

వ్యాధులవల్ల నేటికి60వంతులవరకు పశుగణం క్షీణిస్తున్నది. కనుక రెండర్‌పెస్ట్ వ్యాధినివారణకు 5 లక్షలు ప్రత్యేకించారు. పందులు, గొర్రెలు, కోళ్ళు పెంపకానికై రైతులకు లక్ష రూపాయలు అప్పు యిస్తారు. వెటర్నరీ కాంపొండర్ల శిక్షణకు గ్రామాలలో పశువైద్యకేంద్రాలకు 0.15 లక్షలు ఖర్చుపెడతారు.

నిపుణులకు శిక్షణ

మనదేశంలోనూ, విదేశాలలోనూ పరిశోధనలో శిక్షణకై అభ్యర్థులకు, పశుక్షేత్రాలలో ప్రాథమిక వైద్యచికిత్స ఏర్పాటులకు, ఉద్యోగులకు 4 లక్షలు కేటాయించారు.

వ్యవసాయశాఖా విస్తరణకు అదనంగా కొందరు ఉద్యోగులు అవసరం. అందుకు ఈ క్రింది విధంగా ఖర్చులు కేటాయించారు. (అ) పశుపోషణ కేంద్రాల డైరెక్టరేట్‌లో సాంకేతిక నిపుణుల ఉద్యోగబృందానికి రెండున్నరలక్షలు, (ఆ) మంత్రివర్గ శాఖకు చెందిన ఉపాధ్యాయులకు 2 లక్షలు, (ఇ) ముఖ్యనగరాలలో ఇంజనీరింగు డివిజన్ల ఏర్పాటుకు 3 లక్షలూ, (ఈ) ప్లానింగుకై జిల్లాలలో అదనపు సాంకేతిక సిబ్బందిపై 5.21 లక్షలు, (ఉ) జిల్లాలలో-క్షేత్రాలలో మంత్రివర్గ శాఖ ఉద్యోగులకు 5 లక్షలు—మొత్తం 17.71 లక్షలు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో పూర్తికాకుండా నిలిచిపోయిన పథకాలను నిర్వహించడానికై 30 లక్షలు కేటాయించారు.

మొత్తం తృతీయ ప్రణాళికలో కేటాయించిన 385 లక్షలు ఇందులో ఆంధ్ర ప్రాంతములో 237.78 లక్షలు, తెలంగాణా ప్రాంతములో 147.22 లక్షలు వ్యయమవుతాయి. 1961—62 సంవత్సరంలో 64.07 లక్షలు వినియోగపడతాయి.

ఇండియాకు పాకిస్తాన్ పత్తి అమ్మకం

ఢిల్లీ, డిసెంబరు 5:—

పాకిస్తాన్ ఇండియా ఉక్కు, సిమెంటు సరఫరాలు అనుకున్న ప్రకారం 1961 మార్చి నాటికి పూర్తిచేసే పక్షంలో, రూపాయలలో చెల్లింపు పద్ధతిని ఇండియాకు ఇంకా పత్తి అమ్మడానికి పాకిస్తాన్ సిద్ధంగా వున్నది.

తపాలా బిళ్లల ఖజాంచి

మాస్కో, డిసెంబర్ 4:—

"శ్రీ నికొలాయ్ ఎస్. బెలౌజెరొవ్, 95 పోక్ర్యాబ్స్కియా, పెట్రోపావ్‌లొస్క్ ఖజకస్థ్" అన్ని దేశాల తపాలా బిళ్ళలను సంతరిస్తూ ఉంటాడు. నంది దేశాలకు చెందిన పదహారువేల తపాలా బిళ్ళలు ఉన్నాయి. వాటిలో కొన్ని అపురూపమైనవి ఉన్నాయి. వాటిలో 1841 సంవత్సరానికి చెందిన ఇంగ్లండు తపాలాబిళ్ళ ఒకటి. రష్యా, సోవియట్ నేలలో విడుదల చేయబడిన మొట్ట మొదటి తపాలా బిళ్లలు ఉన్నాయి.

ఎగుమతుల నాణ్యం కంట్రోలు సంఘం

భారత ప్రభుత్వంచే ఏర్పాటు

ఢిల్లీ, డిసెంబరు 6:—

ఇండియానుంచి ఎగుమతి అయ్యే సరుకుల నాణ్యాన్ని కంట్రోలుచేసే విషయాన్ని పరిశీలించి, మేలురకం వస్తువులు ఎగుమతి విదేశీ కొనుగోలుదారులతో చిరకాల వ్యాపార సంబంధాలు ఏర్పరచుకుంటూ చేయించుకునేందుకుగాను ఒక సంఘాన్ని ఇండియా ప్రభుత్వం నియమించింది.

భారతీయ ప్రమాణాల సంస్థ డైరెక్టరైన డాక్టర్ లాల్ సి. వర్మన్ ఈ సంఘాధ్యక్షుడుగా పనిచేస్తారు.

ఈసంఘం 1961 మార్చి ఆఖరుకు తన నివేదికను అందజేయవచ్చునని అధికార ప్రకటన తెలియ జేస్తున్నది.

భారత వ్యవసాయ మార్కెటింగ్ సలహాదారు, కేంద్ర ఆరోగ్య శాఖ డ్రగ్ కంట్రోలర్, టెక్స్‌టైల్స్ చీఫ్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్, వాణిజ్య పరిశ్రమల శాఖ సరఫరాల డైరెక్టర్ జనరల్, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ ఇందులో సభ్యులుగావుంటారు. ఎగుమతుల జాయింట్‌డైరెక్టర్‌సభ్యత్వకార్యదర్శిగా పనిచేస్తారు.

డమ్‌డమ్ విమానాశ్రయ విస్తరణ

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాజ్యసభలో ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 5:—

డండం విమానాశ్రయంలో నూతన భవనాలను నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పౌర వైమానిక శాఖ ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహిద్దీన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు. మొదటి దశ నిర్మాణానికి రు. 108 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారని ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

'ప్యాకేజి పథకానికి రైతులే ఆధారం'

: x :

వారి సంతృప్తి, సహకారం సాధించనిదే ఆశించిన ఫలితాలు సిద్ధించవేమని శ్రీ పాటిల్ ప్రబోధం

ఢిల్లీ, డిసెంబర్ 6:—

భూమినుంచి రైతు అధికంగా సంపదను సృష్టించటంలో ప్యాకేజి కార్యక్రమం అతనికి చేయగల సహాయాన్ని గురించి, దాని ఆవశ్యకతను గురించి కేంద్ర ఆహార వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు నొక్కివక్కాణించారు.

ఈ కార్యక్రమంలోని కీలకోద్యోగులకు మొదటి శిక్షణ కోర్సును నీలోఖేరిలో ప్రారంభిస్తూ తృతీయ ప్రణాళిక విజయవంతం కావటానికి వ్యవసాయోత్పత్తిని అధికంచేసే ఉద్యమం అవసరమని ఆయన చెప్పారు.

అధికోత్పత్తికి సంబంధించిన వివిధ చర్యలు ఒకే సమయంలో అమలు చేయటమే ఈ ప్యాకేజి కార్యక్రమంలోని ప్రధానాంశమని, మామూలుగా కొద్దిమంది రైతులకు లభించే సౌకర్యాలను ఈ కార్యక్రమం ప్రవేశపెట్టిన జిల్లాలో రైతులందరకు అందించటం దీని లక్ష్యమని శ్రీ పాటిల్ వివరించారు.

ఈ ప్యాకేజి కార్యక్రమానికి ఇతర ఉత్పత్తి పథకాలకు భేదమున్నదనీ, నీటిపారుదల సౌకర్యాలు సమృద్ధిగా ఉన్న కొన్ని జిల్లాలలోమాత్రమే ఇది ప్రవేశపెట్టబడినదని ఆయన చెప్పారు. వ్యవసాయోత్పత్తిని అధికం చేయటానికి రసాయనిక ఎరువులు, మంచి విత్తనాలు, వ్యవసాయక ఋణాలు, సాంకేతిక సహాయం, అదనపు గిడ్డంగులు, రవాణ సౌకర్యాలు, శిక్షితులైన సిబ్బంది మొదలైనవన్నీ ఈ కార్యక్రమం క్రింద సమకూర్చబడగలవని కూడ మంత్రి చెప్పారు.

ఈ పథకంలో ఇలాంటివాటి కన్నిటికి తగినంత కేటాయింపులున్నాయనీ, దీనిని అమలు చేసే యంత్రాంగం ఈ కేటాయింపులను పూర్తిగా వినియోగించి అవసరమైన సమయంలో రైతుకు సహాయం చేయటమే దీనిలో ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు.

ఈ పథకంలోని ప్రతి అంశం ఏకకాలంలో పూర్తిగా, సమర్థవంతంగా అమలు అయ్యేటట్లు చూడవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఈ పథకం క్రింద కేవలం పరికరాలు సప్లయ్ చేయటమేకాక రైతుల క్షేత్రాలలో శాస్త్రీయ ప్రయోగ ప్రదర్శనలు కూడ జరగవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

ఎన్ని చేసినా ఉత్పత్తి అంతా జరగవలసినది వ్యక్తికమైన రైతుద్వారానే అనీ, అందుచేత ఈ మొత్తం పథకంలో తానే ముఖ్యమైన వ్యక్తి అని రైతు భావించుకొనగలగాలనీ, అలాంటి తత్వానికి స్థానమిచ్చి ఈ పథకంలో అతనికి గర్వించదగ్గ స్థానం లభింపజేయకపోతే ఈ పథకం ఆశించిన ఫలితాలను సాధింపజాలదని శ్రీ పాటిల్ వక్కాణించారు.

ఈ పథకం త్వరలోనే 15 జిల్లాలలో 130 లక్షల ఎకరాలకు విస్తృతం కాగలదనీ, ఈ ప్రయోగం సఫలమైతే అనుకూల పరిస్థితులు గల మరికొన్ని జిల్లాలకుకూడ ఇది విస్తరించి 7 నుంచి 8 కోట్ల ఎకరాలవరకు దీనిక్రిందికి రాగలవని శ్రీ పాటిల్ చెప్పారు.

మన వ్యవసాయక ఆర్థిక వ్యవస్థా నిర్మాణానికి ఎంతో సహాయంచేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభింపజేసిన ఫోర్డ్ ఫౌండేషన్ సంస్థకు శ్రీ పాటిల్ ఈ సందర్భంలో కృతజ్ఞత చెప్పారు.

ప్రభుత్వ వ్యాపారసంస్థ కార్యకలాపాలు

రాజ్యసభలో నిశిత విమర్శలు

ఢిల్లీ, డిసెంబరు 6:—

ప్రభుత్వ వ్యాపార సంస్థల కొన్ని విషయాలపై నేడు రాజ్యసభ సభ్యులు నిశితంగా విమర్శించారు. ప్రభుత్వ వ్యాపారసంస్థ 1958—59 సంవత్సరం నివేదికపై రాజ్యసభ నేడు చర్చ జరిపింది.

సిబ్బందిపై విపరీతంగా వ్యయం చేశారనీ, విదేశాలకు పంపే ప్రతి నిధివర్గాలకు అయ్యే ఖర్చులకు పరిమితి లేకుండా ఉన్నదనీ, సంస్థ తీసికొన్న వస్తువులపై అధికధరలు చెల్లించటం జరిగినదని, డైరెక్టరేట్‌లో వ్యాపారులు ఎక్కువగాలేరనీ, మేనేజిమెంట్ పద్ధతి బాగుండలేదని సభ్యులు విమర్శించారు.

9 మంది కాంగ్రెసువారు ఒక పి. ఎస్. పి. సభ్యుడు చర్చలో పాల్గొన్నారు. ప్రభుత్వ వ్యాపార సంస్థను పార్లమెంటు చట్టంలో చెప్పినప్రకారం చట్టబద్ధమైన సంస్థను చేయాలని శ్రీ పి. ఎన్. సప్రూ కోరారు. ప్రభుత్వ వ్యాపార పరిశ్రమలను కనిపెట్టి చూస్తుండటానికి పార్లమెంటు సభ్యులతో ఒక స్థాయీ సంఘం ఉండాలని శ్రీ జస్వంత్‌రాయ్‌కపూర్ సూచించారు.

ప్రభుత్వ వ్యాపారం ప్రభుత్వానికి కొత్త విషయమనీ, అది ఎలా జరగాలో నిర్ణయించేముందు ప్రభుత్వానికి మరికొంత అనుభవం కావాలని వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కానుంగో చెప్పారు. మూడు సంవత్సరాలలో దాని వ్యాపారాన్ని రు. 35 లక్షల నుంచి రు. 3.69 కోట్లవరకు పెంచగలిగిన మేనేజిమెంటును ఆయన కొనియాడారు. ప్రభుత్వ వ్యాపారసంస్థలో సిబ్బంది అదనంగా ఉన్నదన్న విమర్శను ఆయన ఖండించారు.

జాతీయ రహదార్లప్రక్క పాకల నిర్మాణం

నిరోధించాలని కౌన్సిల్‌లో పబ్లిక్ వర్క్సుమంత్రి తీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 6:—

జాతీయరహదారుల ప్రక్కన పాకలు మొదలైనవి వేయడాన్ని నిరోధించటంకోసం జాతీయ రహదారుల ప్రక్కలలో వుండే స్థలాలు కంట్రోలుకు సంబంధించిన రాష్ట్ర మంత్రిత్వశాఖ అమలులో ఉండాలని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు కౌన్సిలులో ఒక తీర్మానం ప్రతిపాదించారు.

దానిపై చర్చకు ఒక తేదీని నిర్ణయించగలనని చైర్మన్ ఆ తర్వాత ప్రకటించారు.

టెండరు నోటీసు

కర్నూలు జిల్లాలోని నంద్యాల, బనగానిపల్లె, మార్కాపురం, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, ద్రోణాచలం, పత్తికొండ మరియు కోయిలకుంట లో వుండే గవర్నమెంటు ఆసుపత్రులకు కావలసిన ఆహార వగైరా పదార్థములు 1—4—1961 మొదలు 31—3—62 వరకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 1961వ సంవత్సరము జనవరినెల 2వ తేదీ సోమవారము మధ్యాహ్నము 2 గంటలవరకు సదరు ఆస్పత్రుల మెడికల్ ఆఫీసర్లచే తీసుకొనబడును.

టెండరు ఫారములకు ఇతర వివరములకు సదరు ఆసుపత్రుల మెడికల్ ఆఫీసర్లకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

పి. జగన్నాథం,
జిల్లా మెడికల్‌ఆఫీసరు, కర్నూలు.

ప్రకటన

ది. 10—11—60 గల హెం—(ధర్మాదాయాలు) శాఖ జి. ఒ. (ఎం.ఎస్.) నెం. 2320 కు అనుబంధం.

1951వ సం. పు. మద్రాసు హిందూ మత, ధర్మాదాయాల చట్టం (1951లో 19వ మద్రాసు చట్టం) 3వ సెక్షనులోని (1) వ సబ్ సెక్షనుద్వారా సంక్రమిస్తున్న అధికారాలు పురస్కరించుకుని ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు సదరు చట్టం నిబంధనలన్నింటినీ, వాని క్రింద చేసిన నియమావళు లన్నింటినీ, తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి పట్టణం, వీరభద్రపురంలోని "దువ్వూరి వెంకటమ్మగారి సత్రం"నకు వర్తింపజేయడానికి ఇందుమూలంగా ఆదేశించారు.

జి. వి. భట్,
ప్రభుత్వ ఉపకార్యదర్శి.

కాఫీబోర్డు - బెంగుళూరు

డిసెంబరు నెలకు చికోరీ అలాటుమెంటు

1960 అక్టోబరునుండి 1961 మార్చి వరకు చికోరీ దిగుమతులు కాఫీ బోర్డుద్వారా పంపిణీ చెయ్యుటకు ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. అందువలన, చికోరీ దిగుమతి చేసి, గ్రౌండ్ కాఫీ వ్యాపారస్తులకు పంపిణీ చెయ్యడానికి బోర్డు ఏర్పాట్లు చేస్తున్నది.

దిగుమతి చేయబడ్డ చికోరీ అలాటుమెంట్లు కావలసిన పెద్దపెద్ద గ్రౌండ్‌కాఫీవ్యాపారస్తులు (వాడుక దారులు) గ్రౌండ్ కాఫీ ఏజంటు దారులు తమ దరఖాస్తులను (డూప్లికేటులో) చికోరీ అలాటుమెంటుకు 26—12—60 మించకుండా చేరునట్లు దిగువ సంతకముదారుకు పంపవలెను.

దరఖాస్తులు నిర్ణీత ఫారములో పంపవలెను. సదరు ఫారములు 9"×4" సైజు కవరుమీద స్వంత అడ్రసు వ్రాసి, 25 న. పై. పోస్టేజీ స్టాంపు అంటించి, పంపుతూ, దిగువ సంతకదారునుండి గాని, బట్లగుండు, చిక్‌మగలూరు, కోయంబత్తూరు, కొట్టాయం, కోజికోడు, మద్రాసు, మంగుళూరు, మైసూరు, అసిస్టెంటు కాఫీ మార్కెటింగు ఆఫీసర్ల నుండిగాని పొందవచ్చును.

26—12—60 తరువాత చేరు దరఖాస్తులు నిరాకరించబడును.

జి. ఎస్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగు ఆఫీసరు

సంగ్రహ ప్రకటన

నోటీసు

అమలాపురం తాలూకా ముమ్మిడివరం పంచాయితి సమితి ఏరియాలోని గ్రామంలోని ఇతర వీరింగు పనులను నిర్వహించుటకు కంట్రాక్టరుగా నుండకోరువారు అనుభవీయులుగా యుండి వారి పేర్లను రిజిస్టరు చేసికొనుటకు దరఖాస్తుదారు రూ. 25—లు యిరువది అయిదు రూపాయలు అమలాపురం సబ్‌ట్రెజరీలో ముమ్మిడివరం పంచాయితి సమితి నిధికి చెల్లించి చలానా దరఖాస్తుతో జతపర్చి పంపవలెను. ఈ సొమ్ము తిరిగి ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. దరఖాస్తుదార్లు లోగడ పి. డబ్ల్యు. డి. హైవేసు డిపార్టుమెంట్లలో కంట్రాక్టర్లుగా నమోదు అయి ఉన్నయెడల ఎంత మొత్తమువరకూ నమోదు చేయబడినదీ, సర్టిఫికేటు దాఖలు చేయవలెను. లేనిచో తాలూకా తహశీలుదారువారి వద్ద పొందిన ఆస్తి వివరములు తెలుపు మోతుబరీ సర్టిఫికేట్టు జతపరచవలెను.

(సం.) కూచిమంచి కామేశ్వరరావు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, ముమ్మిడివరం.

సిక్కిం అభివృద్ధిపట్ల ఇండియా ప్రత్యేక శ్రద్ధ

: x :

ఒప్పందాన్ని తు. చ. తప్పక పాటించడానికై సిక్కిం ప్రభుత్వం సంసిద్ధత

న్యూఢిల్లీ, డిశంబర్ 4:—

సిక్కిం భారత దేశాలు కుదుర్చుకొనివున్న ఒడంబడికను మార్చవలసినదిగా సిక్కిం ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరలేదని, ఒడంబడిక షరతులను తు.చ. తప్పక పాటించడానికి సుముఖంగా వున్నదని నే డిక్కడ అధికారరీత్యా తెలియవచ్చింది.

గతవారం ఢిల్లీలో సుదీర్ఘ చర్చలు జరిపిన సిక్కిమ్ మహారాజకుమార్, ఈ విషయాన్ని తను చర్చలలో పునరుద్ఘాటించారు.

ఉభయదేశాల సంధిషరతుల ప్రకారం సిక్కిమ్ రక్షణకు ప్రాంతీయ సమైక్యతను కాపాడడానికి భారతదేశం బాధ్యత వహిస్తున్నది. సిక్కిం ఆంతరంగిక పరిపాలనలో, సిక్కిం ప్రభుత్వానికి పూర్తిస్వేచ్ఛ వుంటున్నది.

భూటాన్ సిక్కింలతో కావించుకొన్న ఒడంబడికల ప్రకారం, ఈ రెండు దేశాల విదేశ వ్యవహారాలకు భారతదేశం బాధ్యత వహించగలదని భారత ప్రభుత్వం, చైనా ప్రభుత్వానికి తెలియ చేసింది. సిక్కిం భూటాన్‌ల ఉత్తర సరిహద్దులకు చెందిన సమస్యనైనా, ఇండియా—చైనా సరిహద్దు సమస్యలవలెనే, పరిగణించి పరిశీలించవలసి వుంటుందని, ఇండియా ప్రభుత్వం చైనాకు స్పష్టపరిచింది.

సిక్కిం మహారాజా, 1956 లో ఢిల్లీ సందర్శించినపుడు, ఉభయదేశాల మధ్య తరుచు సంప్రదింపులు కొనసాగుతూ వుండవలసిన ఆగత్యాన్ని గుర్తించారు. ఆయన సంప్రదింపులకు గాను, ప్రతిఏటా భారతదేశానికి వస్తూనే వున్నారు.

సిక్కిం అభివృద్ధిపట్ల భారతదేశం అత్యంత ఆసక్తిని కనబరుస్తున్నది. ప్రస్తుత పంచవర్ష ప్రణాళికను అమలు జరపడానికై ఇండియా, సిక్కిం ప్రభుత్వానికి 3¼ కోట్లు యిచ్చింది. సిక్కిం తన పంచవర్ష ప్రణాళికకై మరికొంత సాయం చేయడానికి సంకల్పించుకొన్నది. భారత ప్రభుత్వంతో, ప్రణాళికాసంఘంతో సంప్రదించి సిక్కిం తన పంచవర్ష ప్రణాళికను రూపొందించుకొంటున్నది. ప్రతిఏటా భారతప్రభుత్వం సిక్కింకు 5 లక్షలు సబ్సిడీ యిస్తున్నది. సిక్కిం రెవిన్యూ ఆదాయం ఏటా 45 లక్షలు మాత్రమే. పరిపాలన సాగడానికి ఈ మొత్తం ఎటూ చాలదు.

సిక్కింలోని గనుల త్రవ్వకానికి, వనరుల వినియోగానికి కోటిరూపాయల ఖర్చుతో ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పడానికి ఇండియా తన సంసిద్ధతను ప్రకటించింది. రోడ్లను రాకపోకల సౌకర్యాలను సిక్కిం అభివృద్ధిచేసుకోవాలని భారతదేశం హృదయపూర్వకంగా వాంఛిస్తున్నది. ప్రజల జీవనస్థాయి అభివృద్ధి కావాలని తహతహలాడుతున్నది.

ద్రవ్య సహాయమేకాక సాంకేతికసహాయాన్ని అందించి సిక్కిమ్ అభివృద్ధికి పాటుపడడానికి భారత ప్రభుత్వం సంకల్పించుకొన్నది. ఇండో—సిక్కిం ఒడంబడిక ప్రకారం సిక్కిం రాజ్యాన్ని రక్షించవలసినభారం భారతదేశం వహించింది. పొరుగు దేశరక్షణ దళాలలోనికి సమీకరించడానికై ఇండియాకు చాలాద్రవ్యం ఖర్చుకాగలదు.

సిక్కిం పరిపాలన కొక కార్యనిర్వాహక మండలి వున్నది. ఇందులో 26 గురు సభ్యు లున్నారు. సిక్కిం ప్రజలలో నూటికి 70 మంది నేపాలీలు.

మోటారురవాణాకార్మికులబిల్లు అన్ని రాష్ట్రాలకు వర్తింపు

: x :

అయిదుగురు సిబ్బందిగల ప్రతి సంస్థ అమలు జరపాలని సెలక్ట్ కమిటీ సవరణ

న్యూ ఢిల్లీ, డిసెంబరు 5:—

మోటారు రవాణా కార్మికుల బిల్లును అయిదుగురు లేక అంత కంటె ఎక్కువ సిబ్బందిగల ప్రతి మోటారు రవాణాసంస్థకు వర్తింపజేస్తూ పార్లమెంటు ఉభయసభల కమిటీ తగువిధంగా దానిని సవరించింది. 1961 డిసెంబర్ 31 వ తేదీలోగా బిల్లును అన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టాలని సూచిస్తూ ఒక నిర్దిష్టమైన గడువునుకూడా కమిటీ నిర్ణయించింది.

బిల్లు మూల స్వరూపంలో పది లేక అంత కంటె ఎక్కువ సిబ్బంది గల సంస్థలకుమాత్రమే అది వర్తించబడేటట్లు సంకల్పించబడింది. అంతేకాక, బిల్లును అమలు పరచే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల యిష్టాయిష్టాలకు వదిలి పెట్టడం కూడా జరిగింది. సెలెక్టు కమిటీ వారు ఇప్పుడు యీ అంశాలను సవరించారు.

మోటారు రవాణా కార్మికులను మూడు తరగతులుగా— సిటీ సర్వీస్, లాంగ్ డిస్టెన్సు ప్యాసింజర్ సర్వీస్, లాంగ్ డిస్టెన్సు ఫ్రైట్ సర్వీస్—విభజిస్తున్న క్లాజును సెలెక్టు కమిటీ వారు బిల్లునుంచి తొలగించారు. వేరు వేరు సర్వీసులకు చెందివున్నప్పటికీ కార్మికుల పని వేళలల్లో గాని, యితర ఉద్యోగ పరిస్థితులలోని వ్యత్యాసం లేదు గనుక యీ క్లాజు అనవసరమని కమిటీ వారు భావించారు.

ఒక యజమాని నేరం చేసిన సందర్భంలో అతని తాలూకు మోటారు వాహనాన్ని ఎంతకాలం అవసరమని తోస్తే అంతకాలం నిలిపి వేసి వుంచడానికి, కంపెనీ ఆవరణాన్ని సోదాచేసి అవసరమైన పత్రాలు, రిజిష్టర్లను స్వాధీనం చేసుకొనడానికి ఇన్‌స్పెక్టర్లకు బిల్లులోకల్పించబడిన అధికారాలను సెలెక్టు కమిటీమరింత విస్తృతం చేసింది కూడా.

ప్రచార కార్యక్రమాన నిమిత్తం ఉద్దేశించబడి విదేశాల నుంచి వస్తున్న పత్రికలు, పుస్తకాలు, మొదలైన వాటిని భారత దేశంలో ప్రవేశించనివ్వకుండా భారత ప్రభుత్వం తన ప్రయత్నాలు సాగిస్తూనే వున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎ. ఎం. తారిక్ 'పియర్స్ ఎన్‌సైక్లోపీడియా' తదితర గ్రంథాలను గూర్చి ప్రస్తావించిన సందర్భంలో శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు. పియర్స్ ఎన్‌సైక్లోపీడియాలో కాశ్మీర్‌ను వివాదగ్రస్త ప్రాంతంగా చూపుతున్న పటాలు కొన్ని వున్నాయి.

అయితే, ఒక పటంలో ఏవో తప్పులున్నాయి కదా అని అటువంటి పుస్తకాలపై చర్యలుగైకొనడం భావ్యం కాదు. ప్రపంచం అంతటినుంచి రకరకాల పుస్తకాలు వస్తున్నాయి. ప్రతి పుస్తకం మీద మనం విరుచుకుపడలేము. అలా చెయ్యడం మంచిది కాదు కూడా. అయితే, ప్రచార కార్యక్రమాల కోసం ఉద్దేశించబడిన పుస్తకాలను పట్టుకు నిరోధించడానికి ప్రయత్నిస్తాము" అని అన్నారు శ్రీ నెహ్రూ.

దీనికి ముందు విదేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ భారత సరిహద్దులను, తప్పుడుగా చిత్రించిన, లేక తప్పుడు అభిప్రాయాలకు దారితీసేవ్రాతలు కలిగిన పుస్తకాలు, పత్రికలు, కరపత్రాల జాబితాను సభవంక చదివి వినిపించి, భారత దేశంలో ప్రవేశించకుండా ప్రభుత్వం వాటిని నిలిపి వేయించిందని వివరించారు.

భిలాయి ఫ్యాక్టరీలో రిట్రెంచ్‌మెంట్ వాయిదా తీర్మానం నిరాకరణ

భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలో రేపటి నుంచి 16 వేల మంది కార్మికులను ఉద్యోగం నుంచి తొలగిస్తున్న విషయాన్ని గూర్చి సభవారు చర్చించాలని కోరుతూ ఇండిపెండెంటు సభ్యుడు ఎస్. ఎమ్. బెనర్జీ ప్రతిపాదించదలచిన ఒక వాయిదా తీర్మానాన్ని లోకసభ స్పీకర్ నేడు త్రోసివేశారు.

గనులు, ఇంధన శాఖామంత్రి సర్దార్ స్వర్ణసింగ్ మాట్లాడుతూ పై కార్మికులు కేవలం ఫ్యాక్టరీ నిర్మాణపు పనుల కోసం నియమించబడ్డారని, ఆపని పూర్తి అయింది కనుక వారి అవసరం యిక వుండదని అన్నారు. అయితే, ఆ కార్మికులకు రిట్రెంచ్‌మెంటు సందర్భంలో యివ్వవలసిన పరిహారం తదితర సదుపాయాలన్నీ సమకూర్చబడతాయనీ, యితర సంస్థల వారికి కొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవసరమైన చర్యలు కూడా గైకొనబడినాయని ఆయన అన్నారు.

పాక్ ప్రభుత్వపు ఫిర్యాదు

ఆగ్నేయ 'ఉరి' ప్రాంతానికి 11 మైళ్ల దూరంలో ఈ నవంబర్ 18 తేదీన పాకిస్తాన్ సైనికులు కాశ్మీరు సరిహద్దులలోకి చొచ్చుకు వచ్చి భారత గస్తీ దళాలకు వారికి ఆ సందర్భంలో జరిగిన సంఘర్షణ విషయంపై యుద్ధ విరమణరేఖ ఉల్లంఘన క్రింద పాక్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగిందని విదేశ వ్యవహారాల శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ నేడు లోక్‌సభలో శ్రీ ఎం. ఎం. తారిక్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు. ఆ సంఘర్షణలో భారత పక్షాలకు ఎట్టి నష్టంగాని వాటిల్లలేదని ఆయన అన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీరు ప్రాంతం నుంచి సెప్టెంబర్ నెలలో అతిక్రమణల సంఖ్య కొంత పెరిగినప్పటికీ ఒక నెలకు మరొక నెలకు మధ్య వాటి సంఖ్యలో హెచ్చుతగ్గులు వున్నాయనే వున్నాయి కనుక, అని అంత పెద్దదిగా కొనదగిన విషయం కాదని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ అయూబ్

జకార్తాలో ఘనస్వాగతం

జకార్తా, డిసెంబరు 5:—

పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఇండొనీసియాలో వారంరోజులపాటు పర్యటించడానికై నిన్నను జకార్తా వచ్చినప్పుడు నగర వీధులలో అనేకమంది ఆయనకు ఘన స్వాగత మిచ్చారు.

రంగూన్‌లో సంయుక్తప్రకటన

పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ బర్మా పర్యటన ముగించుకుని, బర్మా ప్రెసిడెంట్ యువిన్ మాంగ్‌తోను, బర్మా ప్రధాని ఉ ను తోను సమావేశాలు జరిపిన అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఇలా ఉన్నది:

"ఈ పర్యటనావకాశాన్ని వినియోగించుకుని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, ప్రధాని ఉనులు పాకిస్తాన్, బర్మాలు శ్రద్ధవహించే విషయాలనే గాక, కొన్ని అంతర్జాతీయ సమస్యలను కూడా చర్చించారు."

ఈ సంభాషణలు అత్యంత సద్భావ వాతావరణంలో, పరస్పరావగాహనపూర్వకంగా జరిగినవి.

ప్రపంచ విజ్ఞాన సమితి

కాంగోకు ప్రాతినిధ్యం

పారిస్, డిసెంబరు 5:—

ప్రపంచ విజ్ఞానసమితిలో కాంగో ప్రాతినిధ్యాన్ని గురించి తీవ్రమైన తర్జన భర్జనలు సాగిన పిదప ప్రెసిడెంటు కసావుబూ ప్రతినిధికి స్థానమీయబడింది.

సోవియట్ కూటమిరాజ్యాల ప్రతినిధులు ప్రెసిడెంటు కసావుబూ ప్రాతినిధ్యంపట్లను ముఖ్యంగా అమెరికన్ ప్రతినిధి శ్రీ థాయర్ సమర్థన పట్లను ఆక్షేపణ సూచనగా తమ బల్లలను గుద్ది అల్లరి చేశారు. లోగడ జనరల్ అసెంబ్లీలో శ్రీ క్రుశ్చేవ్ తన పాదరక్షతో బల్లపూద దబదబబాదినట్లే అమెరికన్ ప్రతినిధి ఎప్పటి... విద్య ఆగకపోవడంతో తన వ్రేలును జోడుకి మడమపైనుపెట్టి తన అసమ్మతిని సూచించారు.

జపాన్ యువరాణిచే నూర్జహాన్ తండ్రి సమాధి సందర్శన

(మన విలేఖరి)

ఆగ్రా, డిసెంబరు 5:—

జపాన్ యువరాణి మిచికో విస్మయాయత్తంతో నూర్జహాన్ తండ్రి ఇత్మాదుద్దౌలా గోరీని చూచినారు. ఈ గోరి యమునా నది కుడిఒడ్డున వున్నది.

ఈ శిల్పఖండపు సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ ఆమె ఆనందపరవశురాలైంది. పర్షియన్ శిల్పసంప్రదాయ ప్రభావం ఈగోరీ నిర్మాణంలో ప్రస్ఫుటంగా కనిపిస్తూవుంటుంది.

ఈగోరీ ఒక "ఆభరణపేటిక" వలె వున్నదని, దీని నిర్మాణంలో శైలి కంటె అలంకరణకు ప్రాధాన్యమిచ్చారని ఆమె అన్నారు.

నిన్నాటి జానీనుంచి గోరీవద్దకు ఆమె వెడుతూ వుండగా దారివెంట అనేక మంది జయధ్వానాలు చేశారు.



రేడియో

బుధవారం, డిశంబరు 7
శక. 1882 మార్గశిర 16

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 కె. ఖుర్షీద్‌సాహెబ్ : నాదస్వరం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 కె. ఖుర్షీద్ సాహెబ్ : నాదస్వరం, 1—30 రేడియో కళాశాల: విశ్వవిద్యాలయాలకు, 1—50 తెలుగులో వార్తలు, 3—30 మైనర్ టి. పొన్నుస్వామి : ఎకోలిన్, 3—45 మాధ్యమిక పాఠశాలలకు, 4—15 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8—40 లలిత సంగీతం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఫిల్మ్ సంగీతం, 9—30 ఆసియా సంగీతోత్సవం (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ; 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 ఇండియన్ మార్కెట్స్, 8—35 సంగీత పరిచయము, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1—30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1—50 తెలుగులో వార్తలు 2—00 వి. ఆర్. శేడ్కర్: ఖయాల్—సారంగ్, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, సాయంత్రం 3—45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 మహిళలకు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఉర్దూ కవితా పఠనం, 7—30 జ్ఞానవంతులైన ఇప్పటికీ కథవు చెక్కుతోంది : మేము తీరువాళ్ళకు బండిలో వెళ్ళడం: ప్రసంగం—ఎన్. ఇందిరాదేవి, 7—40 వివిధ సంగీతం, 7—45 రాగం, తానం, పల్లవి, 8—40 వివిధ సంగీతం, 8—45 వి.ఆర్. శేడ్కర్: ఖయాల్ (శి. 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 ఆసియా సంగీతోత్సవం (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 వాల్మ పర్యటిన్న సమ్మేళనం : వివిధ విద్వాంసులు, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వి. ఆర్. శేడ్కర్ : ఖయాల్, 2—20 వాల్మ పర్యటిన్న సమ్మేళనం : వివిధ విద్వాంసులు, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 లలిత సంగీత్—బృందగానం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 6—55 మంగళగానం, 7—15 తమిళములో వార్తలు, 7—30 ఎస్. వి. అభిలి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 మహిళా మండలి, 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 కె. ఎల్. జగన్నాథన్ : నాదస్వరం, 7—15 తమిళమున వార్తలు, 7—40 వాద్య సంగీతం, 7—45 రాగం, తానం, పల్లవి, తంజావూర్ కె. పి. శివానందం : వీణ, సి. ఆర్. శారద : వీణ, డి. కృష్ణ అయ్యంగార్ : మృదంగం, 8—40 వాద్య సంగీతము, 8—45 సంగీతమాల, 9—00 తురయూర్ ఎస్. రాజగోపాలశర్మ, 9—30 ఆసియా సంగీతోత్సవం (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, మధ్యాహ్నం : 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—30 ఆంగ్లమున వార్తలు, 1—40 గానమంజరి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రం5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, 6—00 ఆంగ్లమున వార్తలు, 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 ఎస్. జయలక్ష్మి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 వేణువు, క్లారినెట్ : సలయవిద్వాంసులు, 7—45 మద్రాస్ ఎ వలె, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—25 వాద్య సంగీతం, 9—30 సంగీతామృతం, డి. కె. పట్టమ్మాళ్, 10—30 ప్రసార సమాప్తి.

వివాహ మహోత్సవం

భీమవరం, డిసెంబరు 3:— ప్రముఖస్థానిక వ్యాపారస్థులు శ్రీ మానేపల్లి సూర్యమాణిక్యంగారు తనజ్యేష్ఠ కుమారుడు నాగేశ్వరరావు జ్యేష్ఠ పుత్రిక చి సౌ నాగకనక మహాలక్ష్మిని చి. మార్కండేయస్వామి కిచ్చినేడు వారి స్వగృహమందు అతివైభవంగా వివాహంజరిపించారు. ఈ వివాహమునకు బంధుమిత్రులు పెక్కుమంది విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. (మ. వి)

'మహాకవి ఆశయాలను మనం అనుసరించాలి'

హైద్రాబాద్‌లో గురజాడ వర్ధంత్యుత్సవసభలో పెక్కుమంది ప్రముఖుల ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబర్ 5:— అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యాన ఆంధ్ర యువతీమండలి హాలులో మహాకవి అప్పారావు వర్ధంత్యుత్సవం అతివైభవంగా జరిగింది. సభలో శ్రీ లబ్బూరి రామకృష్ణారావు, దాశరథి కృష్ణమాచార్య, వానిలాల సోమయాజులు, ప్రభృతులు మహాకవి కవితాప్రాశస్త్యమును ఉగ్గడిస్తూ ప్రసంగించారు.

ఉత్సవమునకు శ్రీ గిడుగు సీతాపతి అధ్యక్షత వహించినారు. "దేశమును ప్రేమించుమన్నా" ప్రార్థనగానంతో ఉత్సవము ఆరంభమైనది. శ్రీ గిడుగు సీతాపతి తమ అధ్యక్షోపన్యాసములో మహాకవి గురజాడకు, శ్రీ గిడుగు రామమూర్తిగారికి గల స్నేహవిశేషాలనూ, అనాటిజ్ఞాపకాలనూ వివరిస్తూ "అప్పారావుగారికీ నేనాగ్రస ఎక్కువ సెప్పుడూ ఆయునతో సాన్నిహిత్యానికి ఎంతోమంది వచ్చేవారు. ఆనందగజపతికి క్షణక్షణానికీ ఆయునతో పని కలిగేది. సంస్థానవ్యవహారాల బాధ్యత ఆయునదే. కౌసాల సరిశోధనకు సరిశమించేవారు; ఆయన రచనావ్యాసంగంలో ఉన్నప్పుడుకూడా ఇంట్లో పిల్లలు ఆయుపటిష్టూ సమికూడేవారు. ఇల్లిపిసులో ఇరుకున్నికూడా ఆయన కావ్యరచన చేసినారు. అప్పారావుగారి కన్యాశుల్కాన్నీ, ఇతర నాటకాలనూ సృష్టించినారు.ఆయునకు కావ్యరచనలంటే అంత మక్కువ. ఆయున తన రచనలపైన వచ్చే విమర్శలన్నీ సహృదయంతో స్వీకరించి చక్కగా సమాధానం చెప్పేవారు. నే నొకసారి కన్యాశుల్కాన్ని గురించి చెప్పి బుచ్చిన సందేహాలకు ఆయన సవ్వుతూ సమాధానమిచ్చి నన్ను సంతృప్తి పరచినారు. అప్పారావుగారిని నేను తండ్రితో సమానునిగా భావించేవాణ్ణి. మానాన్న రామమూర్తిగారు అప్పారావుగారు ఒకటవ్వందంటేనుకొని భాషను సేవించినారు. ఆ ఒప్పందం ప్రకారం మానాన్న భాషా వ్యాకరణ విషయాలు తను రంగంగా చూసుకొన్నారు. అప్పారావుగారు కవిత్వము, రచన, రసం విషయాలు చూసుకొన్నారు. ఈ విధంగా వారిద్దరూ వ్యావహారికభాషౌన్నత్యాన్ని పునాదిపరచినారు" అన్నారు.

కన్యాశుల్కం నాటకాన్ని గురజాడ శత జయంతి ఉత్సవాల సందర్భంలో పూర్తిగా ప్రదర్శిస్తే, అందులో తాను ఒక్కపాత్రను ధరించి పాత్ర వెయ్యడానికి సిద్ధంగానని శ్రీ సీతాపతి సభికుల హర్షధ్వానాలమధ్య ప్రకటించినారు. తరువాత శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ "ఆరోజుల్లో అన్నీ పద్యనాటకాలే. నాటకాన్నే ఎక్కువ మోజుపడేవాళ్లు. ఆయుసమయసందర్భంలో అప్పారావుగారు సాంఘిక కొత్త సమస్యలను ఇతివృత్తముగా తెలుగు సుడికారంతో పద్యాలు లేని పూర్తి వచన నాటకాన్ని ప్రప్రథమంగా తెలుగుభాషలో రచించినారు. మనలో ప్రతిఒక్కరి బ్రతుకు 'గిరీశం' పాత్రలో అగుపిస్తున్నది. అప్పారావుగారి ఆశయ ఆదర్శాలను మనం ఆచరణలో చూపాలి. నట బాలలో యువకులు పల్లెలకు వెళ్ళి,వల్లె పదాలను తెలుగు నుడికారాలను సేకరించి తెలుగుభాషకు పరిపుష్టిని చేకూర్చాలి" అని ఉద్బోధించినారు.

శ్రీ ఆంధ్ర సభకు హాజరు కాలేకపోయినందువ తమ ఉపన్యాసాన్ని పంపించినారు. ఆ ఉపన్యాసం సభలో చదువబడినది. "నన్నయ్యకు రాజరాజనరేంద్రునితో, పెద్దనకు కృష్ణరాయలతో గల సాన్నిహిత్యం ఏలాంటిదో వివరంగా తెలియదు. అప్పారాయలరచనల్లో ఆయునకు ఆనందగజపతికి గల సన్నిహితసంబంధం మనకు విశదమవుతుందిగా ఆనందగజపతిగారితో అంతటిసాహచర్యం లేకపోతే మధురవాణిపాత్ర అంతమహోదాత్తంప్ప. మలచబడేదికాదేమో! కన్యాశుల్కం రెండు కూర్పులోని మధురవాణి శూద్రకుని వసంతసేనకు సాటివచ్చేపాత్ర. గురజాడ ఆనందగజపతియెడ అకుంఠిత భక్తిని ప్రదర్శించారు. అప్పరాయలకు ఆయన ఆరాధ్య దైవము. మహాకవి అప్పారావుగారు నన్నయ్యకు అన్నయ్య, పెద్దనకు పెద్దన్న".

పిదప లబ్బూరి రామకృష్ణారావు గారు మాట్లాడుతూ సోదాహరణంగా కన్యాశుల్కం ప్రాశస్త్యాన్ని ఉద్ఘాటించినారు. "అప్పారావుగారు కవికాదు—నాటకరచయితమాత్రమేననే వాదనను కొందరు లేవదీశారు. "కావ్యేషు నాటకం రమ్యం" అన్నారు లాక్షణికులు. తెందుపల్లి అప్పరాయలు మహాకవి. అప్పారావుగారిది పిక్కిలి విశాలదృష్టి. "సమస్త జనాసుఖినోభవంతు" అనే మన వేదవాక్కు ప్రకారంగా ఆయన దేశమును ప్రేమించుమన్నా గీతం వ్రాశారు. అన్ని జాతీయ గీతాలకంటే అప్పారావుగారి దేశభక్తిగీతమే సరియైన జాతీయ గీతం. వివిధా గీతాలలోవలె అప్పారావుగారు మాతృభూమిని గురించి చెప్పలేదు. మాతృభూమిని గూర్చి చెప్పడం విజాతీయం. ఇది అప్పారావుగారి ప్రత్యేకత. కన్యాశుల్కంవంటి అపూర్వమైన నాటకాన్ని వచ్చే శత జయంతి ఉత్సవం నాటికైనా పూర్తిగా ప్రదర్శింపడానికి ఈ సభా నిర్వాహకులు కృషి చేయాలి".

శ్రీ ఎ. బి. కె. ప్రసాద్ అప్పారావుగారి వివిధ రచనల్ని చక్కగా సమీక్షిస్తూ వ్రాసిన ఉపన్యాసాన్ని చదివినారు. పిమ్మట శ్రీ దాశరథి గారు ఉత్తేజకరముగా ఉపన్యసిస్తూ "అప్పారావుగారు వేలకొద్ది పుటలు వ్రాయలేదు. ఆయున వ్రాసిందికొద్దిఅయినా శాశ్వతంగా నిలిచి వెలుగుబాటలు చూపే శక్తికలది. అప్పారావుగారు ఆడంబరము, ఆర్భాటము, భేషజం లేనివారు. మనం ఈనాడు అప్పారాయల స్మృతి చిహ్నంగా మందిరాలను కట్టించలేక పోయినా మన హృదయాల్లో ఆయన వెలిగించిన జ్యోతి నింపుకుంటేచాలు. ఆయునను కవికాదనడం సూర్యునిలో వెలుతురు లేదనడంవంటిది. ఆయున రచనల్ని ప్రతిఒక్కరం చదవాలి. వాటికి ప్రాచుర్యం కలిగించాలి. అవి మనకు అనిర్వచనీయమైన ఆనందాన్ని మానసిక శాంతిని కర్తవ్య పరాయణత్వాన్ని కలిగిస్తాయి. ప్రచారం లేక అప్పారావుగారి ప్రతిభ సృజనాత్మక సృష్టి దిగంతాలకు వ్యాపించలేదు. అంతేకాని ఆయన అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ఎవరికి తీసిపోడు. రవీంద్ర కవీంద్రునితో సమ ఉజ్జీగా నిలువకలిగినవాడు. కొత్తదారిని నడువ భయపడువారికి ఆయునంటే ద్వేషము. చెక్కుడము లేనట్టి వజ్రపుముక్క అప్పారాయలు.

ఆయునను ఎతాసికాగా కొని అందరూ నడిచి వెళ్ళాలి. అప్పారాయులకు ఆంధ్ర దేశము అప్పుపడినది" అన్నారు.

మహాకవి గురజాడ జయంతి సందర్భంగా జరిపిన వ్యాసరచన, వక్తృత్వము, కథానిక, గేయరచన, పాటలపోటీలలో గెలుపొందిన కళాశాల మరియు పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ కార్మికశాఖామాత్యులైన శ్రీ గొరవసీయు పూలకల రామచంద్రారెడ్డిగారిచే బహుమతి ప్రదానము జరుపబడినది. తరువాతనరసింహామూర్తి చేదాళరధి రచించిన "అప్పారాయు గీతా" మంత్యాలపరము, పూర్ణమృత్తిక గానము చేయబడినది. కుమారి సావిత్రి అప్పారావుగారి గీతాలను మధురంగా పాడినారు. కార్యదర్శి కృతజ్ఞతలతో మహాకవి గురజాడ జయంతిసభ ముగిసినది.

విశాఖపట్టణంలో

విశాఖ కవయిత్రుల సంఘం ,గురజాడ కళాకేంద్రము ఆధ్వర్యాన నవంబరు 30వ తేదీసాయంకాలం గురజాడ అప్పారావువర్ధంతిసభ జరిగింది.

శ్రీ యన్. టి. బాబు 'దేశభక్తిగీతం' ప్రార్థన చేసిన తరువాత సభాధ్యక్షులు శ్రీయం.వి.నరసింహస్వామిగారు (తెలుగు భాషాసమితి వాల్తేరు శాఖ ప్రధాన సంపాదకులు) గురజాడవారు రచించిన కన్యాశుల్కం ప్రదర్శనా, ఆనంద గజపతి ప్రోత్సాహమూ, ఆకాలపుతీరూ వివరిస్తూ ప్రసంగించేరు.

అనంతరం ఆంధ్రవిశ్వకళా పరిషత్ ఆంధ్ర శాఖ ప్రధానోపన్యాసకులు డాక్టర్ కె. వి.ఆర్. నరసింహంగారు గురజాడవారు తమరచనలద్వారా శాశ్వతమగుకీర్తి నార్జించుటకు మూలకారణము లను వివరించినారు. అప్పారావుగారి రచనలలోని విశ్వజనీనభావము, సార్వకాలికమైన గుణమే వారిని మహాకవిగా వినుతికి తెచ్చిందని తెలిపేరు.

విజయనగరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వసంతరావు వెంకటరావు శ్రీ గురజాడవారి రచనలలోని మనతను పేర్కొంటూ మాట్లాడేరు.

విశాఖకవయిత్రులసంఘకార్యదర్శి శ్రీ మనునా దేశంలో గురజాడవారికిపట్ల పలువురికి కలభక్తి గౌరవాలనుప్రదర్శించే తరుణము శతజయంత్యుత్సవం 1961 నవంబరులో వస్తున్నదికనుక ఒక సన్మాహసంఘం ఏర్పాటును ప్రధాన నగరపట్టణాలలో గురజాడశత జయంత్యుత్సవాలువైభవంగా జరిపేందుకు కార్యక్రమం రూపొందించాలని సభవారిని కోరేరు.

శ్రీ ఆకెళ్ల కృష్ణమూర్తిగారు కృతజ్ఞత తెలిపిన పిమ్మట సభ ముగిసింది.

బహుముఖ ప్రజ్ఞాశాలి

కాకినాడలో ఫ్రెండ్సు పొరంవారు శ్రీ గురజాడ సంస్మరణోత్సవాలు జరిపారు. స్థానిక సూర్యకళామందిరంలో సభజరిపి చెందాయి. ఫ్రెండ్సుపొరం అధ్యక్షులు డా. సి.వి. ఎస్. రామ ఆభరులోజు సభకు అధ్యక్షత వహించారు. ప్రార్థనానంతరం కార్యదర్శి శ్రీ పెన్నాడ సుబ్బారావు అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ సామవేదం జానకిరామశాస్త్రి ఉపన్యసిస్తూ సంఘ సంస్కరణోద్యమం, స్వాతంత్ర్యోద్యమం, వ్యావహారికభాషోద్యమంలో శ్రీ గురజాడ వారి పాత్ర, ప్రాముఖ్యతను శ్లాఘించిరి. శ్రీ గురజాడ నాటక రచయిత, గేయ రచయితగానే గాక కథానికలకు మూలపురుషు డనిరి. వారి గేయములు దేశభక్తి ప్రపూరితములని వారి రచనలలో వ్యంగ్యం, హాస్యం ఉన్నదని వారి కన్యాశుల్కములోని ప్రత్యేకతకు వారి సజీవపాత్ర సృష్టియే కారణమని వక్కాణించారు. వంగసాహిత్యంలో టాగూర్‌వలె ఆంధ్రసాహిత్యంలో శ్రీ గురజాడవారు నిక్కాణ దృక్పథముతో కావ్యసృష్టి చేశారని, ఆయున బహుముఖ ప్రజ్ఞాశాలి అని ప్రశంసించారు.

శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి చిత్రలేఖనం గూర్చి విపులముగా ఉపన్యసించిరి. చిత్రకారుడు రేఖలు రంగులు ద్వారా తన భావములను వ్యక్తీకరిస్తాడనిరి.

శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి ఉపన్యసిస్తూ శ్రీ గురజాడ నాటి కాలపరిస్థితిని గురించి కన్యాశుల్కము నాటకాన్ని గూర్చి ప్రత్యేకపాత్రల విశిష్టతగూర్చి ప్రసంగించిరి. కథానుస్తున్న నిత్యజీవితంలో నుంచి తీసికొనుట లోనే శ్రీ గురజాడవారి ప్రతిభ యిమిడిఉన్నదన్నారు.

నిర్వాహకులు నిర్వహించిన లలితసంగీత పోటీలు, వ్యాసగేయ రచనపోటీలు, సీనియర్ల జూనియర్ల, వాగ్వివాదపోటీలు, చిత్రలేఖన పోటీలలోని విజేతలకు శ్రీ డి.ఎస్. ప్రకాశరావు బహుమతులను పంచిపెట్టారు.

ఫ్రెండ్సుఫోరం ఉపాధ్యక్షులు శ్రీ అంజనేయులు వందనసమర్పణ గావించిరి.

మహాకవి పేరిట తపాళ బిళ్ళలు

నిడదవోలు, డిశంబరు 5:— నిడదవోలు పత్రికా రచయితల సంఘం ఆధ్వర్యమున స్థానిక స్వతంత్ర భవనంలో మహాకవి గురజాడవర్ధంతి జరిగింది. సభకు పత్రికా రచయితల సంఘాధ్యక్షులు శ్రీ గోవరాజు వెంకటానందం అధ్యక్షత వహిస్తూ, గురజాడ సాంఘికరంగంలోను, భాషారంగంలోను ఏవిధంగా విప్లవ భావాలను కలిగించినదీ వివరించారు. పిమ్మట శ్రీ చర్ల గణపతిశాస్త్రి గారు మాట్లాడుతూ గురజాడ ఆశయాలను మనం ఆచరించ గలిగిన నాడే, ఆయున వర్ధంతిని చేయుడానికి అర్హులమన్నారు. శ్రీపామర్తి యన్నేశ్వరుడు మాట్లాడిన పిమ్మట శ్రీ టి. వి.రత్నం గారి వందనసములతో సభ ముగిసింది. "శ్రీగురజాడ శతజయంత్యుత్సవములకు గురజాడ తపాలా బిళ్లను ముద్రించ వలెసింది" భారత ప్రభుత్వమును కోరుతూ తీర్మానింప బడింది.



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలు దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

నర్సాపురం పంచాయితీ సమితి సభ్యులు, నర్సాపురం	140—00
శ్రీ బెల్లంకొండ శ్రీరాములు (బాబూరావు) నర్సాపురం	58—00
శ్రీ బోడిశెట్టి వెంకయ్య, పాలకొల్లు	11—00
శ్రీ మామిడి వెంకట సత్య సూర్యనారాయణరావు, పాలకొల్లు	10—00
శ్రీ రేపాక శ్రీరాములు, పాలకొల్లు	5—05
శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు, పాలకొల్లు	5—00
శ్రీ ఎర్రా శేషావతారం, పాలకొల్లు	5—00
శ్రీ అర్జం శ్రీరంగయ్య, పాలకొల్లు	5—00
శ్రీ దేవత వెంకటరావు, పాలకొల్లు	5—00
శ్రీ యన్నమూరి వెంకయ్య, పాలకొల్లు	5—00
శ్రీ మతి రేపాక లక్ష్మీబాయి, పాలకొల్లు	5—00
శ్రీ పెంపన రాఘవులు, కొంతేరు	5—00
శ్రీ రుద్రరాజు సత్య సూర్యనారాయణ రాజు, గుమ్ములూరు	5—00
శ్రీ ఇనగవరపు రామకృష్ణమాచార్యులు, పాలకొల్లు	5—00
శ్రీ చిలుకూరి సూర్యనారాయణ, ఆగర్రు	5—00
శ్రీ కముజ్జూడి ఆదెయ్య, దొడ్డిపట్ల	5—00
శ్రీ రాజులపాటి నరసింహమూర్తి, పాలకొల్లు	5—00
శ్రీ ముసునూరి వెంకటశాస్త్రి, పాలకొల్లు	5—00

రూ. 2—00 విరాళమిచ్చినవారు.

ఘంటా మంగతాయారమ్మ, ఏనామిల్లపల్లి వెంకట నరసింహం, కొయ్యాని రామాంజనేయులు.

రూ. 1—00 విరాళమిచ్చినవారు.

జెట్టి అప్పుస్వామి, శిష్ట్లా సత్యనారాయణ, సూరగన నరశింహారావు, అనంతపల్లి ఫకీరురావు, కారుమూరి సోమరాజు, మానేపల్లి నరశింహమూర్తి, పువ్వాడ వెంకటేశ్వరరావు.

కాకరపర్తి కృష్ణారావు 3—02, నాగళ్ల సత్యం 2—03, మండెల నరశింహమూర్తి 1—09, కారుమూరి అప్పారావు 0—50, కారుమూరి పెదముత్యాలరావు 0—50.

నిన్నటివరకు వసూలయిన

మొత్తం 1,27,420—63

వెరశి 1,27,729—82

పాలకొల్లు ఏజెంటు బంగార్రాజుగారి ద్వారా పైమొత్తాలు వసూలైనవి. రేపటి వివరాలు (?) ఈరోజున ప్రకటింపబడెను.

చేతిపరిశ్రమల ప్రాముఖ్యం

డా. అచ్చమాంబ అభిభాషణ

విజయవాడ, డిసెంబరు 5 :— మన పరిశ్రమలు అభివృద్ధి పొందినా మన చేతిపనులకు పెంచిపోషించి వాటి యొక్క ప్రాధాన్యతలను డాక్టరు కొమర్రాజు అచ్చమాంబ నేడు సాయంత్రము మ్యూజియం ఆవరణలో ఆరవ అఖిల భారత చేతి పరిశ్రమల వారోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ అన్నారు. చేతి పనులపై దేశంలో కోట్లాది ప్రజలు ఆధారపడి వున్నందున జాతీయ ఆర్థిక విధానంలో దీని ప్రాముఖ్యత చాలా వుందని కూడా ఆమె అన్నారు.

కృష్ణాజిల్లా కలక్టరు శ్రీ బి. సి. గంగోపాధ్యాయ వస్తు ప్రదర్శనలను ప్రారంభిస్తూ ప్రజల ఆదరణ అతికొండంగా లభించడంతో కుటీర పరిశ్రమ ద్వారా తయారైన వస్తువులు చౌకగా లభించగలవన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాలు ఫాదర్ గార్డెన్ ప్రసంగిస్తూ ఆర్థికంగా కుటీర పరిశ్రమలు అవశ్యకతను వివరిస్తూ అవి కళా స్వరూపాలుగా విలసిల్లగలవన్నారు. అమెరికా వంటి ధనిక దేశాలలో ఘన వైదేశ వస్తువులకు గల గిరాకీ చేతి పరిశ్రమల ప్రాశస్త్యాన్ని చాటుతున్నదనీ, భారత ప్రభుత్వం దీని ప్రోత్సాహానికి తీసుకుంటున్న చర్యలను అభినందించుచు వివిధ హస్త కళల ప్రదర్శనశాలలనుండి తెచ్చిన చాలా వస్తువులను ఈ ప్రదర్శనలో వుంచారు.

తాలూకా సహకారసంఘం ఎన్నికలు

నర్సాపురం, డిసెంబరు 5:— నర్సాపురంతాలూకా కో ఆపరేటివ్ యూనియన్ మహాసభ శ్రీ చాగంటి సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ చాగంటి సత్యనారాయణ, శ్రీ అధికారి ముత్యాలు, శ్రీ అడ్డాల కృష్ణమూర్తి, శ్రీ అడ్డగళ్ళ వైకుంఠం, శ్రీ పోలిశెట్టి శేషావతారం, శ్రీగురు వీరాస్వామి, శ్రీ కందుల వీర్రాజుగార్లు యూనియన్ పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైరి.

శ్రీ గురుజు వీరాస్వామి ఏలూరు సెంట్రల్ కో ఆపరేటివ్ ప్రతినిధిగాను, పాలకవర్గ సభ్యునిగాను ఎన్నికైరి.

ఏలూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచి నర్సాపురంలో ఏర్పాటు చేయుపలసిందిగా తీర్మానించారు.

నర్సాపురంలో అభినందనసభ

నర్సాపురం, డిసెంబరు6:— అంతర్వేది శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానమునకు ట్రస్టీగా నియమింపబడిన అంతర్వేది వాస్తవ్యులు శ్రీ బెల్లంకొండ బాబూరావు అనే శ్రీ రాములుగారికి నర్సాపురం, బందరు బిల్డింగులలో శ్రీ బండారు వెంకట స్వామి నాయుడుగారి అధ్యక్షతన సన్మానం జరిగింది.

పలువురు శ్రీబాబూరావుగారిని కొనియాడుతూ ప్రసంగించారు. శ్రీ బాబూరావు తనకు చేసిన సన్మానమునకు కృతజ్ఞతవెల్లడించిరి.

నర్సాపురం నుండి అంతర్వేదికి లాంచిఏర్పాటు చేయుటకు కృషిచేయుగలనని వాగ్దానం చేశారు.

ఈ సందర్భంలో శ్రీ బెల్లంకొండ బాబూరావు(శ్రీరాములు) "ఆంధ్రప్రభ" భద్రాద్రి నిధికి గాను యూభై ఎనిమిది రూపాయలు చెక్కును ఇచ్చారు.

శ్రీ కంచన సీతారామానుజం అభినందనాలతో సభ ముగిసింది. (మ. వి)

చిలకలూరిపేట పంచాయితీ అధ్యక్ష ఎన్నిక

నర్సారావుపేట, డిసెంబర్ 1:— చిలకలూరిపేట పంచాయితీ అధ్యక్షులుగా 27వ తేదీన శ్రీ గట్టు సూర్యనారాయణగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. సూర్యనారాయణ గారి పేరును శ్రీ బచ్చు రామలింగంగారు ప్రతిపాదించగా శ్రీ మురికి సత్యనారాయణచార్యులు గారు బలపరిచారు. పంచాయితీ సభ్యులుగాయున్న పదముగ్గురు సభ్యులు హాజరయ్యారు.

పంచాయితీలోని మహిళా స్థానానికి శ్రీమతి అన్నం పార్వతీదేవిగారిని తోగడనే కోఆప్ చేసుకున్నారు.

స్థానిక వార్తలు

విజయవాడలో చిన్మయమిషన్‌వారి శాఖ

విజయవాడ,డిశంబరు 5:— మద్రాసులోని చిన్మయ మిషన్ శాఖ కార్యదర్శి శ్రీ ఎ. పార్థసారథి ఇక్కడకువచ్చి స్థానిక చిన్మయానంద భక్త బృంద సమావేశంలో ప్రసంగించారు. ఈసమావేశం ఇటీవల శ్రీ చిన్మయానంద స్వామి ఇక్కడ గీతోపన్యాసాలు చేసిన చల్లపల్లి బంగళాలో జరిగింది. శ్రీ యండమూరి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ పార్థసారథితన ప్రసంగంలో సత్సంగం ద్వారా చిన్మయానందస్వామి బోధనలు ఆచరించుకొనడం సులభ సాధ్యం అన్నారు.

స్థానికశాఖకార్యదర్శి శ్రీ గోకరాజు సుబ్బరాజు స్వాగతం చెప్పారు.

విజయవాడ శాఖకు శ్రీ వాసిరెడ్డి రామగోపాల కృష్ణ ప్రసాద్ పోషకులుగా ఎన్నికైనారు.

• • •

విజయవాడ, డిశంబరు 5:— ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ ఉద్యోగుల, కార్మికుల యూనియన్ ప్రథమ వార్షికోత్సవం శ్రీ కొడాలి ఆంజనేయులు అధ్యక్షతన ఇక్కడ జరిగింది. డాక్టరు కోనేరు మధుసూదనరావు ప్రారంభంలో ఆర్. టి. సి. కార్మికుల సమస్యలను గురించి ప్రసంగించిరి. శాసనమండలి సభ్యులు శ్రీ గుత్తా రామారావు కార్మికోద్యమం జాతీయతా భావాలతో కూడుకొని పనిచేయాలన్నారు. శ్రీ ఆంజనేయులు తన ప్రసంగంలో రోడ్డు రవాణా జాతీయం చేయుబడినతర్వాత ఉత్పన్నమైన సమస్యలకు ఈ మహాసభ పరిష్కారమార్గం చూపాలన్నారు. సభ ప్రారంభంలో శాసన సభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం పతాకప్రతిష్ఠ చేశారు. నూతన వేతనాల స్కేళ్లను అనుసరించి ఆర్. టి. సి. కార్మికులకు కేంద్ర వేతనాలు ఇవ్వాలని తీర్మానించారు. కాజువల్ లేబరుగా పనిచేస్తున్న మెకానిక్కులను పర్మనెంటు చేయాలని కోరారు. మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు. నూతన కార్యవర్గం ఎన్నికలలో శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షులుగానూ, శ్రీ పి. రామకృష్ణారెడ్డి కార్యదర్శిగానూ, శ్రీ కొల్లి పూర్ణచంద్రరావు ఆర్గనైజింగు కార్యదర్శిగాను, శ్రీ కె. శ్రీనివాసరావు, సరసా రామనాథాపుగార్లు సహాయ కార్యదర్శులుగాను, మరో 15 మంది కార్యవర్గంగానూ ఎన్నుకోబడ్డారు.

శ్రీ మురారి వెంకటేశ్వరరావు వందనసమర్పణతో సభ ముగిసింది.

• • •

విజయవాడ,డిసెంబరు 5:— కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ఫుల్బ్రైట్ పండితుడుగా వుంటున్న సుప్రసిద్ధ వేణు విద్వాంసులు శ్రీ టి.విశ్వనాథన్,ఇటీవల ఇక్కడకు విచ్చేసిన సందర్భంలో, పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ కర్ణాటక సంగీతంపట్ల అమెరికనులకు ఆసక్తిమెండుగా కలదని చెప్పారు.

శ్రీ టి. విశ్వనాథన్, శ్రీమతి వీణాధనం, మనుమడు, శ్రీమతి బాలసరస్వతికి సోదరుడు, అమెరికా విశ్వవిద్యాలయంలో కర్నాటక సంగీతం ఈయున వల్లనే తొలిసారిగా పరిచయం చేయబడింది. త్యాగరాజుపట్ల తనవిశ్వవిద్యాలయపువిద్యార్థులకు ఎంతో భక్తి గౌరవాలు కలవని, వారు త్యాగయ్య ఉత్సవాలకు నిధిని పంపించారని ఆయున తెలియజేశారు.

శ్రీ విశ్వనాథన్ "ఎవరిబోధ శివశివ అనరాదా" అనే కృతులను మధురంగా పాడి వినిపించారు. వీటిని ఆయన అమెరికన్ విద్యార్థులకు 8 నెలలో బోధించారు.

భీమవరంలో బస్సు ప్రయాణాలు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

భీమవరం, డిసెంబర్ 5:— భీమవరం తాలూకా బస్సు ప్రయాణీకుల సంఘం అధ్యక్షులు శ్రీ దివ్వి వెంకటరెడ్డి అధ్యక్షతను వర్తకసంఘ భవనములో సమావేశమైన ఆర్. టి. సి. బస్సు చార్జీలను మైలుకి అయిదు నయాపైసలనుంచి నాలుగు నయాపైసలకు తగ్గించవలెనని, పీజను టిక్కెట్టు ఇవ్వడానికి అనుమతి ఇవ్వవలసిందిగాను, సామానులు దింపుటకు, వేయుటకు ఒక అసిస్టెంటు కండక్టరును నియమించ వలసిందిగా కోరుతూ తీర్మానించారు.

భీమవరంనుంచి ఆకివీడుకు, ఉండీనుంచి వీరవాసరంకు ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వుండుటవలన "ఇంటర్ సర్వీసు" బస్సులను ఏర్పాటు చేయవలసిందిగాను, వీరవాసరంలో పెట్టిన "స్టేజి" ప్రయాణీకులకు అందుబాటులో లేకుండా దూరంగా వున్నందున దానిని వీరవాసరం పోలీసు స్టేషన్‌వద్దకు మార్చ వలసిందిగాను కోరారు. మత్స్యపురినుంచి భీమవరం మీదుగా నేండ్రకు కొత్త సర్వీసు ఇవ్వవలసిందిగాను, భీమవరం జువ్వలపాలెం రూటులోని, స్టేజీలను ఐదువరకు తగ్గించ వలసిందిగాను కోరుతూ, చిల్లరలేనిదే ప్రయాణీకులను బస్సు ఎక్కించడములేదు కాబటి కండక్టరుకు అడ్వాన్సుగా పదిరూపాయలు చిల్లర ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ క్రింది సభ్యులను కార్యవర్గ సభ్యులుగా చేర్చుకొన్నారు. శ్రీయుతులు గోకరాజు శ్రీరామరాజు, ముప్పన జగపతిరావు, మామిడెన్న సోమేశ్వరరావు.

విజయవాడలో ఆటోమాటిక్ టెలిఫోనులు

తపాలా శాఖ డైరెక్టర్ వివరణ

విజయవాడ, డిశంబరు 5:— విజయవాడకు ఇంకో మూడేండ్లవరకూ ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్చేంజి ఏర్పాటు చేసే అవకాశం లేదనీ తగిన భవనం, అవసరమైన సామగ్రి సరఫరా లేకపోవడమే దానికి కారణమని ఆంధ్ర సర్కిల్ తంతితపాలాశాఖ డైరెక్టరు శ్రీ కె. వి. శ్రీనివాసన్ నిన్న పత్రికా విలేఖరులతో అన్నారు. ఈ సాధన సామగ్రి బెంగుళూరులోని హిందూస్థాన్ టెలిఫోన్ ఉత్పత్తి సంస్థనుంచి రావలసి వుంది. సిబ్బందికి విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం మొదలైన నగరాలలో క్రమంగా నివాసవసతి సౌకర్యం ఏర్పాటుచేయగలమనీ స్థలాలసేకరణయే ఈ విషయంలో ముఖ్య అడ్డంకిగా వుందనీ ఆయున అన్నారు. విజయవాడలోగల టెలిఫోన్ వాడకందార్ల సౌకర్యంనిమిత్తం గుంటూరు టెలిఫోన్ చందాదార్ల పేర్లను కూడా విశాఖపట్టణం డివిజన్ డైరెక్టరీలో చేర్చగలమని ఆయున అన్నారు.

విద్యార్థులకు ప్రాంతీయ నాటక ఉత్సవ పోటీలు

ఏలూరు, డిశంబరు 3:— కాకినాడలో జరుగు ప్రాంతీయ నాటకోత్సవం పోటీలలో పాల్గొనుటకు పాలకొల్లు హైస్కూలు నాటకదళాన్ని పశ్చిమగోదావరి జిల్లానుండి ఎన్నుకొన్నారు. ఈ హైస్కూలు విద్యార్థులు 'ప్రగతి' అనే నాటకం ఇటీవల జరిగిన జిల్లా నాటక పోటీలలో ప్రథమ బహుమతి సంపాదించారు. నాటపురు హైస్కూలు ద్వితీయ బహుమతి పొందింది. పశ్చిమ గోదావరి సాంగ్ అండ్ డ్రామా సెమినార్ గతనెలలో ఇక్కడ జరిగింది. జిల్లాకలక్టరు శ్రీ వై. ఎమ్. సర్వార్‌ఖాన్ అధ్యక్షత వహించారు.

శ్రీ గోకరాజు రామరాజు బహుమతులుపంచారు. జిల్లాకలక్టరు సాంగ్ అండ్ డ్రామా సెమినార్ యొక్క ప్రాధాన్యతను వివరించారు.

ఆస్తిపన్నుపై అప్పీళ్లు

విశాఖ పురపాలకసంఘతీర్మానాలు

విశాఖపట్టణం, డిసెంబరు 4:— ఆస్తిపన్నుల సవరణలపై వచ్చిన అప్పీళ్ళ పునర్విచారణ సందర్భంలో మద్రాసు పురపాలక సంఘాల భవనాల అద్దె లీజు చట్టం(1949)ను ఆంధ్రచట్టం(1960)గా సవరించబడిన రీతిని క్రోడీకరించబడిన సిద్ధాంతాలనుసరించి పరిష్కరించాలని విశాఖపట్టణంపురపాలకసంఘం ఇటీవల జరిపిన ప్రత్యేక సమావేశంలో నిర్ణయించింది.

బీదరికం వల్లగాని ఇతరత్రాగాని అప్పీళ్ళు వేసుకోలేనివారి విషయంలో కౌన్సిలునుగాని, కార్యనిర్వాహకోద్యోగిగాని ఆ సవరణలను పరిశీలించేయడానికి అనుమతించవలసిందిగా పురపాలక సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

జిల్లా మునిసిపాలిటీ చట్టంలోని 83 (5) సెక్షన్ అనుసరించి సంవత్సరానికి 18 రూపాయల లోపు అద్దెవచ్చే భూములపైన, ఇండ్లపైన పన్ను మినహాయించాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించారు.

భారీ ఎలెక్ట్రికల్ పరికరాల ఫ్యాక్టరీ

విశాఖలో నెలకొల్పాలని సూచన

విశాఖపట్టణం, డిసెంబరు 5:— మొదటి భారీ ఎలెక్ట్రికల్ పరికరాల ఫ్యాక్టరీ ప్రారంభంలో ఇక్కడ పెట్టదలిచారనీ, అయితే దానిని ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో నెలకొల్పడానికి నిర్ణయం జరిగిందనీ సిటీఅభివృద్ధిబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎస్. సూర్యారావు ఒక ప్రకటనచేస్తూ న్నారు.

రెండవ భారీ ఎలెక్ట్రికల్ ఫ్యాక్టరీని దక్షిణాదిని నెలకొల్పాలనే ఒక ప్రతిపాదన ఉన్నదనీ, విశాఖపట్టణంలో నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కృషిచేయాలనీ ఈప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శరీరాన్ని మరియు పరిమళముతో తాజాగా ఉంచును

దేహమంతా, రోజంతా తాజాదనము పొందుటకు పట్టుకొనే మెత్తనిది. మృదువైనది. సౌమ్యమైన ఔషధములు చేర్చబడినది మరియు తేలికైన మనోహర సువాసనగల కుటికురా టాల్కం ? కొరకు అడుగుకోండి.

కుటికురా
శ్రేష్ఠమైన ఔషధములుగల టాల్కం పౌడరు



మేము తయారు చేయునవి.
• సి. ఐ. డొమెస్టిక్ హాట్‌వాటర్ బాయిలర్సు
• సి. ఐ. మాయర్ ఫ్లషింగు సైఫోన్స్
• సి. ఐ. రివాల్వింగు డిస్ట్రిబ్యూటర్సు — మాయొటి డిస్పోజలుకు
• సి. ఐ. టరనర్సిస్టర్స
• సి. ఐ. లాకింగు స్టైక్ మాక్ హోల్‌కవర్సు

జె. బి. నార్టన్ అండ్ సన్స్ లిమిటెడ్
కలకత్తా - 1.
Phone : 23-5181

డీలర్లు కావలెను

రాకెట్  బ్రాండ్

మైదా, సూజి, అట్టా, పొట్టు, బ్రాన్‌ఫ్లేకులు వగైరాలకు ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, మద్రాసు స్టేట్సులో డీలర్లు కావలెను

దరఖాస్తులు మాకు 10-12-60 లోగా చేరవలెను.

హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్సు కంపెనీ లిమిటెడ్,
మాసెరెట్ మంజిల్, అబిడ్ రోడ్, హైదరాబాద్.
Tel Nos. 4774 & 4675 Telegram: ROLLFLOUR
SABA

దగ్గు!

కాస్ఫో దగ్గును అక్షణమే నివారింపజేసి, గొంతు బొంగురు శీఘ్రముగాను, శక్తివంతముగాను పోగొట్టును. కాస్ఫో దగ్గు బిళ్ళలు తగ్గు రాకుండా కాపాడును. మేలైనవి. పిల్లలు పెద్దలు ఎల్లప్పుడు 12 కాస్ఫో దగ్గుబిళ్లలు తీసుకోవలెను.



కాస్ఫో
ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ లి.,
స్టేషను రోడ్డు, అహ్మద్‌నగర్

స్టాకిస్టులు : శ్రీ దుర్గా డ్రగ్ స్టోర్స్, గాంధీనగర్, విజయవాడ—2. ఫోన్ : (1063)

టెండరు నోటీసు

ఈ దిగువ పనులను చేసినవారిచేత పబ్లిక్ వర్క్సు, హైవేసు శాఖలలో రిజిష్టరు కాబడిన కంట్రాక్టరులనుండియు, ఇతరము ముఖ్యమైన కంపెనీలనుండియు వేరువేరుగా సీలువేసిన టెండర్లు ఈ దిగువ నమోదు చేసిన పనులకుకోరబడుచున్నవి.

నెం	పని పేరు	కంట్రాక్టు పని యొక్క షుమారు విలువ	కంట్రాక్టు ఫారము	ధరావతు రుసుము	టెండరుఫారము విలువ	పనిపూర్తిచేయ వలసిన కాలము
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1.	మైలవరం (కృష్ణాజిల్లా) బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరు గృహనిర్మాణము :	రూ 8,450/—	కె—2 పీస్‌వర్కు	రూ 425/—	రూ. నపై 5—10	మూడుమాసములు
2.	ఇంజనీరింగు సూపర్వైజరు వ్యవసాయ విస్తరణాధికార్ల సంయుక్త గృహనిర్మాణము.	12,150/—	కె—2 పీస్ వర్కు	610/—	5—10	మూడుమాసములు
3.	సహకార, పశు సంవర్ధక శాఖల విస్తరణాధికార్ల సంయుక్త గృహనిర్మాణము :	12,150/—	కె—2 పీస్‌వర్కు	610/—	5—10	మూడుమాసములు
4.	సాంఘిక విద్యా విస్తరణాధికారి ముఖ్యసేవికల సంయుక్త గృహనిర్మాణము :	12,150/—	కె—2 పీస్‌వర్కు	610/—	5—10	మూడుమాసములు
5.	పరిశ్రమల, పంచాయితీల విస్తరణాధికార్ల సంయుక్త గృహ నిర్మాణము :	12,150/—	కె—2 పీస్ వర్కు	610/—	5—10	మూడుమాసములు

నోట్ :—(1) ది. 18—12—60 సాయంకాలం గం. 3—30 ని. వరకు టెండర్లు తీసుకొనబడును. అదేరోజున సాయంకాలం గం. 4 లకు టెండర్లు తెరువబడును.

(2) ది. 5—12—60 నుండి 14—12—60 తేది వరకు పనిచేయు రోజులలో సాయంకాలము గం. 5 వరకూ దరఖాస్తుమీద టెండరు ఫారములు సప్లయి చేయుబడును. పై పట్టికలో వివరించిన విధముగా టెండరు ఫారము రుసుము ప్రభుత్వ ఖజానాలో మైలవరం పంచాయితీ సమితి జనరల్ నిధులకు జమకట్టి నదరు చలాను దరఖాస్తుకు జత పర్చవలెను.

(3) పై పట్టికలో వివరించినట్లు ప్రతిపనియు ఆ యా నిర్ణీత కాలములో అగ్రిమెంటుబాండు వ్రాసిన తేదీనుండి పూర్తి చేయవలెను.

(4) నిర్ణయింపబడిన ధరావతు మొత్తమును ప్రభుత్వ ఖజానాలో మైలవరం పంచాయితీ సమితి జనరల్ నిధులకు జమకట్టి నదరు చలానును టెండరుతో జత పర్చవలెను.

(5) యం. డి. యస్. యస్. ప్రకారము పై పనులన్నియు పూర్తి చేయవలెను.

(6) ఆదాయపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్టు దాఖలుచేయు కంట్రాక్టర్ల వద్దనుండి మాత్రమే టెండర్లు స్వీకరింపబడును.

(ఏ. సత్యనారాయణ)
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు., మైలవరం, కృష్ణాజిల్లా.

100% వాటర్ ప్రూఫ్
టార్పాలిన్సు
DAISY TRADING CORPN.,
40, Commercial Chambers,
Masjid Bunder Road,
Bombay-3.
Gram: 'PROOFTALP'.

రెడ్డి అండ్ కో. స్థాపితము 1920 రిజిష్టర్డు
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం H.O. తూర్పుగోదావరిజిల్లా
బొల్లి, మేహపొడ, చర్మ, సుఖ వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
కేష్లాగు సలహా ఉచితం
ఆయుర్వేద ఔషధములు

పెట్టర్ - కిర్లోస్కార్ - లిస్టర్
మరియు ఇతర డీసెల్ ఇంజన్ భాగములకు
సిగిల్ (ఇండియా) సర్వీసెస్
ప్రైవేట్ లిమిటెడ్.
పి. బి. 1961 మద్రాస్—1.

జర్మన్
బ్లూ డైమండ్
CRUCIBLES
సరసమైన ధరలకు
సైజు 10 నుంచి 500 వరకు
రెడీ స్టాకునుండి దొరకును.
వివరములకు:
జే. డి. కార్పొరేషన్
64 పాత కస్టంహౌస్ రోడ్డు,
బొంబాయి-1.

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిశంబరు 6—
మధ్యాహ్నం 2 గంటకు

బంగారం మేలిమి	135.00
సావరిన్	91.25
వెండి 100 తు.	222.50
వెండి 1 తు.	2.25

విజయవాడ మార్కెట్ ధరలు

(మాగాణి) పెసలు బస్తా		46—00
(మెట్ట) పెసలు		45—00
నల్లపెసలు నీలాలు	45.00	46—00
మినుములు		48—00
కందులు		42—00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 6:—

వేరుశనగనూనె 240.86 కిలోగ్రాములు కాండి	
కొత్త పంట	205.06
వేరుశనగనూనె 226.86 కిలోగ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లంగారెడీ	412.00
తిరువత్తూరు ఆముదాలు	135.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్లీనెన్	
ఎం. ఎస్.	48.35
రాజా ఆరోస్	47.25
వేరుశనగకేకు	27.50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంరెడీ 10 గ్రాములు	117.00
మూసాబంగారంరెడీ 10 గ్రాములు	114.50
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	198.50
„ చిల్లర (10 గ్రాములు)	2.03

అరబ్ రిపబ్లిక్ బియ్యం

ఇండియాకు ఈ ఏడాదిలో మరికొంత సరఫరా

న్యూఢిల్లీ, డిసెంబరు 5:— యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఈ ఏడాదిలో ఇండియాకు మరికొంత బియ్యాన్ని సరఫరా చేయగల అవకాశాలున్నట్లు తెలుస్తున్నది.

ఇండియాకు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఎంతబియ్యాన్ని సరఫరాచేయగలదన్న విషయాన్ని నిర్ణయించడానికి ఒక ప్రభుత్వం ప్రతినిధి త్వరలోనే ఇక్కడికి రావచ్చునని కూడా తెలుస్తున్నది.

థాయ్‌లాండ్ బియ్యం

థాయ్‌లాండ్ బియ్యాన్ని ఇండియా ప్రభుత్వం కొనే అవకాశాలు ప్రస్తుతం లేనట్లు కూడా తెలియవస్తున్నది.

రాజభవన్ వార్తలు

హైదరాబాదు, డిశంబరు 6:— డాక్టరు తులసీదాస్ (చండీఘర్) రాజభవనానికి వచ్చారు. మధ్యాహ్నం శ్రీమతి లలితాపవార్ విశాఖపట్నం నుంచి విమానంలో తిరిగివచ్చారు.

బెంగుళూరు సిటీ కార్పొరేషన్
(పబ్లిక్ డిపార్టుమెంటు)
టెండరు నోటీసు
బెంగుళూరు సిటీ నం. 17 డివిజను చామరాజపేటలో కార్పొరేషన్ హైస్కూలు నిర్మించే నిమిత్తం, సీల్డు టెండర్లు కార్పొరేషన్ యింజనీరు ఆఫీసులో 22—12—60 సా. 4 గం. వరకు తీసుకోబడును.
ధరావతు సొమ్ము రు. 4,300— కార్పొరేషన్ రివెన్యూ డిపార్టుమెంటుకు సిటీలోగాని పిఎల్ ఏరియాలోగాని చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచి పంపవలెను.
ఇతర వివరములు ఆఫీసులో పనిరోజులలో తెలుసుకోవచ్చును.
1960—61 షెడ్యూలు రేట్లుమీద పర్సెంటేజి పద్ధతిలో మీరేట్లు తెలియపరచండి.
ఎస్టిమేటు మొత్తము రు. 86,150—
(సం.) బి. వి. విట్టల్‌మూర్తి,
కార్పొరేషన్ యింజనీరు,
బెంగుళూరు సిటీ కార్పొరేషన్.

హైదరాబాద్, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు మరియు నెల్లూరు పిలుపు.
మీ వ్యాధులను
కవిరాజ్
పండిత్
దురాదత్తశర్మ,
వైద్యవాచస్పతిని
దిగువచోట్ల
సంప్రదించండి.



1. హైదరాబాద్: ప్రతినెల 10వ తేదీ (ఉ. 10—00 గం. నుండి మ. 1—00 సా. 4—00 నుండి రా. 7—00 వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, ఫోన్: 5591.
2. మచిలీపట్నం: ప్రతినెల 11 వ తేదీ (ఉ. 9—00 గం. నుండి మ.12—30 వరకు) ఇంద్రభవన్ హోటల్, ఫోన్: 16.
3. ఏలూరు: ప్రతినెల 11 వ తేదీ (మ. 3—00 గం. నుంచి సా. 6—00 గం. వరకు) వసంతమహల్ లాడ్జి, ఫోన్: 90 ఎ.
4. రాజమండ్రి: ప్రతినెల 12 వ తేదీ (ఉ. 7—30 నుండి సా. 3—00 గం. వరకు శాంతినివాస్, ఫోన్: 22 ఎ.
5. బెజవాడ: ప్రతి నెల 13 వ తేదీ ఉ. 7—30 గం. నుండి మ. 3 గం. వరకు వెల్‌కంహోటల్, సుమతి బిల్డింగ్సు, గాంధీనగర్, ఫోన్: 286.
6. గుంటూరు: ప్రతి నెల 13 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—00 గం. వరకు) ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్: 181.
7. నెల్లూరు: ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 గం.నుండి మ.12—30గం. వరకు) అజంతా హోటల్, ట్రంక్‌రోడ్డు, ఫోన్: 100.
వీరు పేషకు సరిగా హాజరయేందుకు వివానంలో ప్రయాణం చేస్తారు.
పై షెడ్యూలు గురించి, ఈ దిగువ జబ్బులకు ఆరిగిరిన వీరి సలహా పొందండి.
గుండె జబ్బు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతి మూత్ర వ్యాధి, ఉబ్బసము హిస్టీరియా, బొల్లి, సైనస్, బోదవ్యాధి, పిస్టులా, మూలవ్యాధి, రక్తం విషమెక్కుట తదితర క్లిష్ట వ్యాధులకు.
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City (India).
10



"పసిడి పలుకులు" కృతికర్త శ్రీ నేదునూరి గంగాధరంకు గత నెలాఖరున సన్మానం మద్రాసులో జరిగినప్పటి చిత్రం. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ అధ్యక్షత వహించారు. కృతిభర్త శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు చౌదరి, శ్రీ మాగంటిబాపినీడు, శ్రీ మల్లికార్జునరావుగారలు ఉన్నారు.

క్రీడాలోకం:

మొదటి ఇన్నింగ్సులో పాక్ జట్టుపై ఇండియా అధిగమనం

:x:

8 వికెట్లకు 396 పరుగులు

:x:

జోషి, దేశాయి జంట అద్భుత నైపుణ్యం

బొంబాయి, డిసెంబర్ 6—

ఇండియా-పాకిస్తాన్ మొదటి టెస్ట్ పోటీ నాల్గవరోజున ఇండియా జట్టు నేడు ఆట ముగిసే సమయానికి 8 వికెట్లకు 396 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకంటె 46 పరుగులపై స్థాయిని అందుకున్నది. జోషి అవుటు కాలేదు. దేశాయి కూడా అవుటు కాలేదు. ఇండియా జట్టుకు ఇంకా రెండు వికెట్లు మిగిలివున్నాయికూడా.

సెలవుదినం కనుక నిన్నటిరోజు ఆటజరుగలేదు. మొన్నటిదినం ఆటముగిసే సమయానికి ఇండియాజట్టు 3 వికెట్లతో 205 పరుగులు చేసిన విషయం పాఠకులకు విదితమే..

ఇండియా ఆటగాళ్ళు నేటి ఉదయం మొదటి ఇన్నింగ్సును తిరిగి కొనసాగించారు. మొదట్లో తొందరతొందరగా వికెట్లు పడిపోయినప్పటికీ (లంచ్ తర్వాతకూడా ఇంచుమించు అదేపరిస్థితి) 9 వికెట్ దగ్గరికి వచ్చేసరికి ఇండియాజట్టు చెక్కుచెదరకుండా నిలద్రొక్కుకొని తరవేసంతో పరుగులు సాధించటమేగాక మొదటి ఇన్నింగ్సులో ప్రత్యర్థి జట్టు స్కోరును అధిగమించి తన ప్రావీణ్యాన్ని అక్షరాలా నిరూపించుకొన్నది. 9వ వికెట్ కాంబినేషన్ జోషి, దేశాయి బ్రహ్మాండంగాఆడి ఆట చివరివరకు అవుట్ కాకుండా నిలబడ్డారు.

ఉదయంపూట ఇండియాజట్టు ఆట ఎంతమాత్రం బాగుండలేదు. నాల్గవ వికెట్ జంట మంజ్రేకర్, ఉమ్రిగర్‌లు 2 పరుగులు మాత్రమే చేసి 20 నిమిషాల్లో పడిపోయారు. మహమ్మద్ హుస్సేన్ రెండు ఓవర్లుచేసి ఇద్దర్నీ బైటికి పంపించేశాడు.

తర్వాత బోర్డే, నడకర్ని రంగంలో ప్రవేశించారు. ఇండియా జట్టుకు అప్పటికి 143 పరుగులు తక్కువవున్నాయి. వారిద్దరు మొత్తం 110 నిమిషాలపాటు ఆట సాగించి ఇండియా స్కోరును 82 పరుగులు పెంచారు. టెస్ట్ పోటీలలో పాల్గొనటం కొత్త కావడం వల్ల బోర్డే అతనితోపాటు నడకర్ని మొదట్లో కొంత గాభరా పడ్డారుగాని తర్వాత క్రమేణా పుంజుకొని ధైర్యంగా ఆట సాగించారు. వారి వికెట్ పూర్తయేసరికి ఇండియా స్కోర్ మరో 80 వరకు పెరిగి ఇక భర్తీకావలసిన పరుగులు 60 మాత్రమే మిగిలాయి.

రెండుజట్ల మధ్య ఇంతవరకు జరిగిన ఆటను బట్టి పోటీ డ్రా కావడం తప్ప మరోమార్గం లేదుకనుక, మొదటి ఇన్నింగ్సులో ఎవరిది పైచెయ్యి అవుతుందన్నదే ప్రస్తుతానికి రక్తి కట్టించే విషయం. అయితే లంచ్ తర్వాత 30 నిమిషాల్లో ఇండియా జట్టు 18 పరుగులు మాత్రమే చేసి వరుసగా 3 వికెట్లు పోగొట్టుకోవడంతో స్టేడియంలో కోలాహలం బైల్దేరి అంతట ఉద్రిక్త వాయువులు వీచాయి. బోర్డే, నడకర్ని తర్వాత రంగంలో ప్రవేశించిన కొత్త టెస్ట్ ఆటగాడు సురీ 11 పరుగులు మాత్రమే చేసి అవుట్ అయిపోయాడు. ఇండియా జట్టుకు ఇంకా అప్పటికి 50 పరుగులు భర్తీ కావాలి.

కాని ఇంతలో తలవని తలంపుగా వికెట్ కీపర్ జోషి, ఫాస్ట్ బౌలర్ దేశాయి 9వ వికెట్‌లో అద్భుతమైన ప్రావీణ్యాన్ని ప్రదర్శించి ఆట ముగిసేవరకు అవుట్ కాకుండా 146 నిమిషాల్లో విడివడగా 96 పరుగులు సాధించారు. దీనితో పరిస్థితి పూర్తిగా మారిపోయి ఇండియా జట్టు బ్రతికి బైటపడడమేగాక ప్రత్యర్థి జట్టుపై 46 పరుగులు అదనంగా లభించాయి. టెస్ట్ పోటీలలో ఇండియా ఇంతవరకు 9 వికెట్‌లో ఇన్ని పరుగులు సాధించడం జరుగలేదు. లోగడ 1952 లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్‌లో రామ్‌చంద్, శ్రీ ఎస్. జి. షిండే 54 పరుగులు సాధించారు. ఇంతవరకు గల పెద్ద రికార్డు అదే.

స్కోర్ వివరాలు

ఆట ముగిసే సమయానికి స్కోర్ వివరాలు ఇవి: పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు: 350 పరుగులు, ఇండియా మొదటి ఇన్నింగ్సు: పి. రాయ్ 23, ఎన్.జి. కంట్రాక్టర్ 62, ఎ.ఎ. బేగ్ 1, వి.ఎల్. మంజ్రేకర్, పి.ఆర్. ఉమ్రిగర్ 33, సి.జి. బోర్డే 41, ఆర్.సి. నడకర్ని 34, ఆర్. ఎస్. సురీ 11, పి.జి. జోషి (అవుట్‌కాలేదు) 29, ఆర్.బి. దేశాయి (అవుట్‌కాలేదు) 60, ఎక్‌స్ట్రాస్ 29, మొత్తం 8 వికెట్లకు 396 పరుగులు.

వికెట్ల పతనం: 1—56, 2—58, 3—121, 5—206, 5—207, 6—289 7—296, 8—300.

బౌలింగు వివరాలు: మహమ్మద్ హుస్సేన్ 45—8—106—4, ఫజల్ మహమ్మద్ 6—2—5—0, మహమ్మద్ ఫరూక్ 42—6—121—4, ఇంతిఖాబ్ 39—19—72—0, హసీబ్ అహసాన్ 30—10—63—0 ముస్తాక్ మహమ్మద్ 1—1—0—0.

శాస్త్ర గ్రంథాల తర్జుమాలు ప్రస్తుతం అత్యావసరం

:x:

'సాంఖ్య కారికలు' అనువాద గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతం ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) విజయవాడ, డిశంబరు 6:—

"ప్రస్తుత విద్యాకాలంలో "సాంఖ్యకారికలు" వంటి అనువాదగ్రంథాలు ఎన్నైనా కావాలి. మన విజ్ఞానం ఇది అని తెలియజేయడానికి ఇట్టిగ్రంథాలు ఉపకరిస్తాయి. సాంఖ్యయోగానికి మూలపురుషుడైన కపిలమహర్షి ప్రప్రథమ ప్రకృతిశాస్త్రవేత్త. భారతీయ తత్వశాస్త్రమునకు సాంఖ్యకారికలు ప్రాతిపదికవంటివి" అని ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతం నిన్నసాయంత్రం దివ్యజ్ఞాన సమాజమందిరంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం రచించిన 'సాంఖ్యకారికలు' అనే గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ ఉద్ఘాటించారు.

సరస్వతీసామ్రాజ్యం ఆధ్వర్యాన జరిగిన ఈ ఆవిష్కరణ సభకు నగరంలోని పలువురు విద్యావేత్తలు, అధికారులు పండితులు హాజరైనారు.

శ్రీమతి భీమరాజు శకుంతలాదేవి ప్రార్థనతో సభ ప్రారంభమైంది.

శ్రీ ఆయ్యంకి వెంకట రమణయ్య స్వాగతం చెప్పారు. శ్రీ కాకాని నరసింహారావు అధ్యక్షులకు, వక్తలకు, సభికులకు స్వాగతాంజలి సమర్పించారు. శ్రీ పింగళి లక్ష్మీకాంతం తమ అధ్యక్షోపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు: శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు రచించిన ఈ గ్రంథంతోసహా, గ్రంథంలోని విషయంతో నా పరిచయం యాభై నిమిషాల క్రిందటనే ప్రారంభమైంది. శాస్త్రములలోనితత్వాన్ని విలాంటి దుస్తేవాటిని జీవితమంతా చదివినా అపూటలన తిరిగి చెప్పగలిగేమేకాని అర్థమును విశదీకరించలేము. తాత్విక విషయాలు వచ్చినప్పుడు మనం ఆయా మూలగ్రంథాలను పరిశీలించడం చాలా అవసరం. మన భారతీయవిజ్ఞానం అంతా వ్యాసమహర్షి సంస్కృతభాషలో రచించి తయారు చేశాడు. భగవద్గీత తత్వశాస్త్రమునకు హృదయం వంటిది. భారతం శరీరం వంటిది. అందుకనె భారతకావ్యం ఆది కావ్యాలన్నిటికీ మిన్న అయినది. రామాయణం రచించిన వాల్మీకి కేవలం కవి మాత్రమే? వ్యాసుడు తాత్వికుడు. దేశభాషల్లో ముందుగా భారతమే అనువదించబడింది. అందులోనే మన విజ్ఞానంఅంతా నిబిడీకృతమైవుంది. ఈ భారతంలోనే అన్ని తత్వశాస్త్రాలు సమయోచితంగా చొప్పించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారితో నాకు 35 సంవత్సరాలుగా స్నేహం. ఆయన రాజకీయవేత్తలలో పండితుడు, పండితులలో రాజకీయవేత్త. వేదములను ఉపనిషత్తులను ఈయన అధ్యయనం చేశాడు. సాంఖ్యకారికలు అనువదించడం ద్వారా ఆంధ్రదేశానికి మహోపకారం చేశాడు. వీరి కృషిని దేశం ఆదరిస్తుందని నేను ఆశిస్తున్నాను. మహర్షులు వీరిని ఆశీర్వదించాలని కోరుతున్నాను.

శ్రీ జటావల్లభుల పురుషోత్తం ప్రసంగిస్తూ సాంఖ్యయోగప్రాశస్త్యాన్ని వివరించారు.

అనంతరం శ్రీ తెన్నేటి విశ్వనాథం కృతజ్ఞత చెప్తూ ఈ గ్రంథాన్ని 1955 లో రచించానని, 1957 లో ముద్రించి 1960 లో ఆవిష్కరింపజేసినామని అన్నారు. శ్రీ లక్ష్మీకాంతంగారు నేటి సభకు అధ్యక్షత వహించి ఈ మహా కార్యాన్ని కొనసాగించడం తమ అదృష్టం అన్నారు. తమ ఈ కృషి విద్యార్థులకు ఉపయోగకరమైతే తమకదే పదివేలు అన్నారు.

శ్రీ విశ్వనాథంగారు ఇంకా ఇలా అన్నారు: నేను ఉపోద్ఘాతపూర్వకంగా హిందూ తత్వశాస్త్ర చరిత్రను వ్రాయబూనుకోలేదు. తెలిసినవారు అనేకులు ఇదివరకే వ్రాశారు. తత్వగ్రంథములు చదువుటకొంత మేథాప్రయాసము. కాని సాంఖ్యకారికలు చదువుతున్నప్పుడు నాకు ఒక విధమైన ఆనందం కలిగింది. ఆరంభంలో గల క్లిష్టత, లేకుండునదే దానికి కారణము. సంస్కృతములోని మాతృక చదువుటకు వీలుగాని తెలుగువారందరూ నాకు కలిగిన ఆనందం వంటిదె పొందాలనే ఊహతో ఈ తెలుగు అనువాదం చేశాను. సాంఖ్యశాస్త్రానికి తత్వసమాసము ప్రమాణ గ్రంథము. ఇది బహుళ పురుష ప్రతిపాదితమై యున్నది. భగవద్గీతలో శ్రీకృష్ణుడు

సాంఖ్య యోగౌ పృథ
గ్బాలాః ప్రవదంతి న పండితాః

అన్నారు. నేను వాదముగా, వ్యాఖ్యగా వదిలిపెట్టి అర్థము సరిగా తెలియుటకు అవసరమైనంతవరకు కారికలకు టీకామాత్రము వ్రాశాను. తత్వశాస్త్రం గనుక శాస్త్ర పరిభాష అవసరం. అయినా సరళమైన శైలికోసం కృషిచేశాను. ఎంతవరకు సఫలుడనైతినో చదువరులే నిర్ణయించాలి.

శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య అభినందనలు తెల్పారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ఆంధ్ర అమెచ్యూర్ సంఘం ఆధ్వర్యాన

ఆంధ్ర అమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యమున 16 వ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు వచ్చే జనవరినెలలో జరుపబడును. స్థలము, తేది మొదలైనవి వివరముగా తదుపరి ప్రకటనలో తెలుపబడును. ఈపోటీలలో మొదటి రెండవ స్థానము పొందినవారు కేరళలో ఫిబ్రవరిలో జరుగనున్న అఖిలభారత పోటీలకు పంపబడుదురు.

ఆటబొమ్మల తయారీకి ప్రత్యేక సంఘం

న్యూఢిల్లీ, డిసెంబరు 5:— వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన ఆట బొమ్మల సంఘం యిక్కడ మూడు రోజులపాటు సమావేశమై ఆటవస్తువుల తయారీకి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. దేశమంతటి నుంచి అనుభవజ్ఞులయిన ఆటబొమ్మలు ఉత్పత్తిదారులు సుమారు 60 మంది యీ సమావేశానికి హాజరయారు.

త్వరలో అధికార భాషగా తెలుగు

[3 వ పేజీ తరువాయి]

బడిన కార్యాలయాలలో తెలుగురాని వారిస్థానే తెలుగు తెలిసినవారిని నియమించాలని సూచించడం జరిగింది. ఈసూచనను ప్రభుత్వం పరిశీలించి, తెలుగురానివారు తక్కువగాగల కార్యాలయాలలో సాధ్యమైనంతవరకు బదిలీలు లేకుండా చేయవలసిందని ఉత్తర్వులు జారీ చేసింది.

తెలుగును ఉపయోగించాలని ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను కొంతమంది అధికారులు, సిబ్బంది అంతగా పట్టించుకోవడంలేదని ప్రత్యేక అధికారి తమ పర్యటనలో గమనించారు. అందుచేత ప్రభుత్వ ఉత్తర్వులలోని అంశాలను సిబ్బందికి వివరించడానికి, తెలుగులో కార్యాలయ వ్యవహారాలను సాగించడానికి అవసరమయిన పాఠాలను నేర్పడానికి, తమ క్రింది అధికారులు కొన్ని తరగతులను నిర్వహించేటట్లు చూడవలసిందిగా అన్ని కార్యాలయాల ప్రధానాధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

తెలుగులో పెట్టుకున్న దరఖాస్తులను అధికారులు నిరాకరిస్తున్నట్లు కూడా ప్రత్యేక అధికారి గమనించారు. అందుచేత తెలుగు దరఖాస్తులను కూడా తీసుకోవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది.

ఉత్తర ప్రత్యుత్తరాలలో తెలుగు ప్రవేశపెట్టబడిన కార్యాలయాలలో సిబ్బంది సౌకర్యార్థం నమూనా పుత్తరాలను, నమూనా విజ్ఞప్తులను యితరములను సరఫరా చేయడం జరిగింది.

ఆంధ్రులని యితర శాఖలకు కూడా ప్రమంగా విస్తరింపజేయడం ప్రభుత్వ ఉద్దేశంకనుక యీ ప్రయోగం విజయవంతం కావాలంటే ప్రభుత్వోద్యోగులు పాతవారు, కొత్తవారుకూడా తెలుగులో వ్యవహారాలను సాగించగల పరిజ్ఞానం కలిగివుండాలి.

తెలుగురాని ఉద్యోగులు తెలుగు నేర్చుకొనేందుకు కొంతకాలం గడువుయిచ్చే దృష్టితో, వివిధ కార్యాలయాలలో ఎంతమంది తెలుగు రానివారు వున్నారో మొదలయిన వివరాలను ప్రత్యేకాధికారి సేకరిస్తున్నారు.

తమతమ కార్యాలయాలలో తెలుగువాడకం ఎలా అభివృద్ధి చెందిందీ తెలియజేస్తూ రెండు నెలల కొకసారు నివేదికలను సమర్పించవలసిందిగా సౌకాధికారులకు ఆదేశించడం జరిగింది."

Printed and Published by S. V SWAMY, B.A., at the Andhra Prabha Press, Gandhinagar. Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATA SESHAIAH.

"అజీత్" ఇంజనును కొంటే మీరు పెట్టుబడి పెడుతున్నారన్నమాట



ప్రతి అజీత్ ఇంజను ఫ్యాక్టరీనుండి వచ్చే ముందు పూర్తిగా పరీక్షింపబడినది. దృఢముగా ఉండేలా నిర్మింపబడిన యీ ఇంజను అరుగుదల తక్కువగా ఉండేలా డిజైను చేయబడినది. అజీత్ తేలికైన డీసెల్ ఆయిలుతో పని చేయగలదు.
సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
బాట్లిబాయ్ అండ్ కంపెని,
ప్రొప్రయిటర్లు: భోగిలాల్ లెహెర్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్,
ఫోర్‌బ్స్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి—1.
బ్రాంచీలు: రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్. 12/20, కాన్వెంటు వీధి, విజయవాడ.
BATLIBOI
SISTA'S-B-199

రెక్సోనా సబ్బు మీ చర్మమును అతి సొగసుగానుంచును
RP 164 X52 TL ఆస్ట్రేలియాలోని రెక్సోనా ప్రొ. లి., తరఫున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి భారతదేశంలో తయారు చేయబడినది.

నవభారత నిర్మాతలు
విద్యావ్యాప్తికి అంకితమైన వ్యక్తి



ప్రశంసనీయమైన సేవకు 1959లో జాతీయ బహుకృతి నందుకున్న వారిలో, మద్రాసు రాష్ట్రంలోని దక్షిణ ఆర్కాడు జిల్లా పర్కలపట్టి గ్రామ బోర్డు బేసిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ ఎ. అంబలవానన్ ఒకరు.

ముప్పది సంవత్సరాల శ్లాఘనీయమైన సేవా కాలంలో ఆయన ఎన్నో ఏకోపాధ్యాయ పాఠశాలలను బహుళోపాధ్యాయ పాఠశాలలుగా మార్చారు. స్థానికుల సహకారాన్ని ఊతగా చేసికొనే ఆయన ఈ విజయాన్ని సాధించగలిగారు.

విద్యావ్యాప్తికై తన జీవితాన్నే అంకితం చేసిన వీరు తన పాఠశాలలో మధ్యాహ్న భోజనశాలను కూడా ఏర్పాటుచేశారు.

శ్రీ అంబలవానన్ వంటి ఉత్సాహవంతులే మన జాతి పురోభివృద్ధికి బలమైన పునాదులు వేస్తున్నారని చెప్పవచ్చును. ఇటువంటివారే నవభారత నిర్మాణానికి ఎంతో దోహదం చేస్తున్నారు.

ప్రణాళిక ద్వారానే
సంపద, శ్రేయస్సు
ప్రణాళిక కోసం కృషి చేయండి.
ప్రణాళిక కోసం పొదుపు చేయండి
DA 60/285

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార విజయవాడలు ఏజంటులు (విలేకరులు)	రూ. న.	పోస్టుద్వారా రూ. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య 808392

ANDHRA PRABHA, VIJAYAWADA.

లోభికి మూటనష్టి

హైదరాబాద్, డిసెంబరు 7:—

1960 ఆడిట్ రిపోర్టును నిన్న ఆర్థికమంత్రి శాసనసభకు సమర్పించారు. అందులో వింతగొలిపే కొన్ని సంగతులు:— రాష్ట్రాల పునర్విభజనసందర్భంలో రికార్డుల ప్రతికోసం, 1956 నవంబరు ఒకటవ తేదీని 41 టైప్‌రైటర్లను ప్రభుత్వం అద్దెకుతీసుకుంది. ముందుగా వీటిని 6 నెలలకు తీసుకుని తరువాత 1957 ఏప్రిల్ 1 నుండి అద్దెకాలాన్ని 13 నెలలు పెంచింది. అద్దెక్రింద రు. 35,255 లు చెల్లించారు. ఈ అద్దెకు చెల్లించిన సొమ్ము 45 టైపురైటర్ల ధరకు సరిపోతుంది. కొన్నిశాఖలలో సిబ్బందికి ఉపయోగపడ్డారా సౌకర్యం కల్పించినప్పటికీ కూడా "హౌస్—రెంట్ ఎలవెన్స్" లిస్తూనే ఉన్నారు.

సంపుటి: 25 సంచిక: 338 ★ విజయవాడ 8-12-1960 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

మంత్రివర్గ విస్తరణపై శ్రీ సంజీవరెడ్డితో ఫ్రంట్ నాయకుల చర్చలు

శాసనసభలో తమకుగల మెజారిటీ బలానికి తగినట్టుగా ప్రాతినిధ్యం ఉండాలని విజ్ఞప్తి

—: x :—

ఆంధ్ర కాంగ్రెసులో ఐకమత్యం నెలకొనే వరకు ఫ్రంట్ రద్దు కాబోదని స్పష్టీకరణ

—: x :—

కాంగ్రెస్ అధ్యక్షునితో సంజీవయ్య సంభాషణలు

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 7:—

రాష్ట్ర మంత్రివర్గంలో యూనిటీ ఫ్రంట్‌కు తగు ప్రాతినిధ్యం కల్పించే విషయమై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిని యూనిటీ ఫ్రంట్ నాయకులు కలుసుకొని నేడు చర్చలు సాగించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కూడా నేడు కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకుని మంత్రివర్గ విస్తరణపై చర్చలు జరిపారు.

శాసన సభ కాంగ్రెస్ పార్టీలో యూనిటీ ఫ్రంటుకు మెజారిటీ వున్నందున ముఖ్యమంత్రి అన్ని వర్గాలకు తగు ప్రాతినిధ్యం యిస్తూ, విశాల ప్రాతిపదికపై మంత్రి వర్గాన్ని పునర్నిర్మాణం చేయాలని యూనిటీ ఫ్రంటు నాయకులు కోరుతున్నారు. అయితే, మంత్రులను ఎన్నుకునే హక్కు ముఖ్యమంత్రికే కలదని వీరంగీకరిస్తున్నారు. కాని, శాసన సభలో ముఖ్యమంత్రి పట్ల విశ్వాసాన్ని ప్రకటించే సభ్యులలో యూనిటీ ఫ్రంటుకు చెందిన వారే ఎక్కువ వున్నందున ముఖ్యమంత్రి యీ వాస్తవ విషయాన్ని గుర్తించాలని ఫ్రంటు నాయకులు స్పష్టం చేస్తున్నారు.

మంత్రి వర్గంలో ఎవరిని చేర్చుకోవాలో యూనిటీ ఫ్రంటు నాయకులు పేర్కొనక పోవడం విశేషమని చెప్పాలి. మంత్రివర్గంలో తమకు తగిన ప్రాతినిధ్యం వుండాలని మాత్రమే వీరు కోరుతున్నారు.

ఆంధ్ర కాంగ్రెస్‌లో ఐకమత్యాన్ని నెలకొల్పే వరకు యూనిటీ ఫ్రంటు రద్దుకాదని ఫ్రంట్ ప్రతినిధి ఒకరు నేడు స్పష్టం చేశారు. మంత్రివర్గంలో చేరే షరతునా శ్రీ జె. వి. నరసింగరావు, సుబ్బారెడ్డి గార్లు చేసేపోవడానికి అంగీకరించారని కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను (ఆంధ్రప్రభలో కాదు) ఫ్రంటు ప్రతినిధి ఖండించారు. ఇప్పటివరకు శ్రీ సుబ్బారెడ్డి, నరసింగరావులను మంత్రివర్గంలో చేర్చుకొనే ప్రతిపాదన అందలేదని ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక పూర్తి కావడంతో యూనిటీ ఫ్రంట్ ఆశయం నెరవేరినందున, ఇక ఫ్రంటుకు దూరంగా ఉండదానికే ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిశ్చయించినట్లు వెలువడిన వార్తలను ఫ్రంట్ ప్రతినిధి ఖండించారు. "శ్రీ రాజుగారు యూనిటీ ఫ్రంటు సభ్యులు. ఆయన ఫ్రంటు నుండి వైదొలగి పోలేదు." అని ఫ్రంటు ప్రతినిధి స్పష్టం చేశారు.

మంత్రివర్గంలో స్థానాలను సంపాదించు కోవడమే యూనిటీ ఫ్రంటు లక్ష్యమనే ఆరోపణ నిజం కాదని, మంత్రివర్గం పట్లం వారిలో హృదయ పరివర్తనం కావాలని మాత్రమే యూనిటీ ఫ్రంటు కోరుతున్నదని ఆయన అన్నారు.

మంత్రివర్గం పక్షం పట్ల తమ వైఖరిని యూనిటీ ఫ్రంటు నాయకులు శ్రీ సంజీవరెడ్డి గారికి వివరించారని తెలుస్తున్నది. మంత్రివర్గ విస్తరణపై యూనిటీ ఫ్రంటు మంత్రివర్గ పక్షం వారి మధ్య ఒడంబడిక కుదిరి వున్న పక్షంలో దానిని తాను ఆమోదించగలనని శ్రీ సంజీవరెడ్డి గారు వీరితో అన్నట్లు తెలుస్తున్నది.

భారత రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ డిశంబరు 9 న బొంబాయిలోని ప్రీమియర్ ఆటోమొబైల్సు ఫ్యాక్టరీని సందర్శిస్తారు. వారు ఆ సంస్థ స్థాపకుడైన వాల్‌చంద్ హీరాచంద్ 'చిత్రపటా'న్ని ఆవిష్కరిస్తారు.



రంగం మీదికి

1962 ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాద్, డిశంబర్ 7:—

1962 జనరల్ ఎన్నికలకు వివిధ నియోజకవర్గాలనుండి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాకు వచ్చే సంవత్సరం జూన్—జూలైనాటికి పార్లమెంటరీ బోర్డు తుది మెరుగులు దిద్దుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి యిక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన నియోజక వర్గాలలో అభ్యర్థులను ఎంచడం ముందుగానే జరుగుతుందన్నారు.

ఈసారి ఎన్నికల ప్రణాళిక మునుపటి వాటికి భిన్నంగా వుంటుందన్నారు.

కసావుబూ భవనంపై మొబుటూ సైనిక దళాల దాడి

లియోపాల్డ్‌విల్లి, డిసెంబరు 7:—

కాంగో నాయకుల రక్షణ బాధ్యతనుండి సమితి సైనికులు ఉపసంహరించుకొన్న కొద్దిసేపటిలోనే కర్నల్ మొబుటూ సైనికులు ప్రెసిడెంట్ కసావుబూ భవనంపై దాడి జరిపారు. ఈదాడి నిన్ననే జరిగింది.

కసావుబూ భవనంలో రహస్యంగా దాచిపెట్టిన ఆయుధాలకోసం కర్నల్ మొబుటూ సైనికులు గాలించారని తెలుస్తున్నది. లియోపాల్డ్‌విల్లికి 300 కిలోమీటర్ల దూరంలోఉన్న తన స్వగ్రామానికి పోయిన కసావుబూ తిరిగి యింకా రాలేదు. కసావుబూ, కర్నల్ మొబుటూలమధ్య తీవ్రమైన విభేదాలు పొడసూపినవని లియోపాల్డ్‌విల్లి నగరమంతటా వదంతులు వ్యాపించాయి.

కర్నల్ మొబుటూ నేడు స్వయంగా ఫ్రెంచి కాంగో రాజధాని బ్రాజావిల్లీ నగరానికిపోయి అక్కడ బెల్జియమ్ అధికారులతో మంతనాలు సాగించారు.

అంతకుముందు కర్నల్ మొబుటూ సమితి అధికారులతో ప్రసంగిస్తూ ప్యాట్రిస్‌లుముంబాను చూడడానికి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ అధికారులకు అనుమతి యివ్వనని ఖండితంగా చెప్పివేశారు.

సింహళం, అరబ్‌రిపబ్లిక్‌లచే సేనల ఉపసంహరణ

కాంగోనుండి తమ సైనికులను ఉపసంహరించుకోడానికి సింహళ ప్రభుత్వం నిశ్చయించింది. వెంటనే సింహళప్రభుత్వం తమ నిర్ణయాన్ని మిత్రరాజ్యసమితిలోని తమ ప్రతినిధికి తెలియజేశారు. కాంగోలో మిత్రరాజ్యసమితి ప్రవర్తనకు అసమ్మతిసూచకంగా సింహళప్రభుత్వం ఈనిర్ణయాన్ని తీసికొన్నదని తెలుస్తున్నది.

అరబ్‌రిపబ్లిక్ కూడా తన సైన్యాన్ని కాంగోనుండి ఉపసంహరించుకోడానికి నిర్ణయించింది. కైరోనుండి వెలువడే 'అల్‌అహ్రామ్' పత్రిక ఈ విషయాన్ని ప్రకటించింది. ఈ వార్తను ప్రభుత్వ వర్గాలు ధృవపరిచాయి.

భద్రతాసంఘంలో కాంగోపై చర్చ

ఐ. రా. స. న్యూయార్క్, డిసెంబరు 7:—

కాంగోలో విషమ పరిస్థితిని గురించి చర్చించాలని సోవియట్ రష్యా చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని భద్రతా సంఘం నేటి సాయంత్రం 9—31 గంటలకు (భారత కాలమానం) సమావేశమయింది.

భద్రతా సంఘం సమావేశం కావాలని సోవియట్ రష్యా కోరినందున అధ్యక్ష పదవినుండి సోవియట్ ప్రతినిధి జోరిన్ తప్పుకోవాలని అమెరికా ప్రతినిధి జేమ్సు వాడ్స్‌వర్తు కోరాడు. డిసెంబర్ నెలలో భద్రతా సంఘానికి సోవియట్ ప్రతినిధి జోరిన్ అధ్యక్షుడుగా వున్నారు.

కాంగోనుండి యుగోస్లేవియా ప్రతినిధుల ఉపసంహరణ

బెల్‌గ్రేడ్, డిసెంబరు 7:—

కాంగో రాజధాని లియోపాల్డ్‌విల్లి నుండి తమ దౌత్య ప్రతినిధులను ఉపసంహరించుకోడానికి యుగోస్లేవియా ప్రభుత్వం నిశ్చయించింది. సమితి కార్యదర్శికి యుగోస్లేవియా ప్రభుత్వం ఈ విషయాన్ని తెలియజేసింది.



తమకుపట్టుబడిన పదవీచ్యుతుడైన కాంగోప్రధాని లుముంబా (కుడివైపు)ను మొబుటూ సైనికులు చేతులు వెనుకకు విరిచికట్టి లియోపాల్డ్‌విల్లి విమానాశ్రయంనుంచి కారులో తీసుకు వెళ్ళనున్నప్పటి చిత్రం

ధాన్యంధరతోపాటు ఇతర వస్తువుల ధరలుకూడా అదుపుచేయాలి

—: x :—

పెరిగిపోతున్న ధరలను అరికట్టడానికి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సూచనలు

హైదరాబాద్, డిసెంబర్ 7:—

ధరలను పెరగకుండా అదుపు చేయడానికి వాటిపై గట్టిగా కంట్రోల్లు విధించాలనీ, కేంద్రాన్ని సంప్రదించకుండా ఏ రాష్ట్రంకూడ తన సిబ్బంది వేతనాలను పెంచరాదనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి సూచించినదని వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో తెలియచేశారు.

శ్రీ ఎస్. కాశిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, బియ్యం, ధాన్యం, మొదలైనవాటి ధరలను అదుపుచేయడానికి గత ఏప్రిలులో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశములో ప్లానింగు కమీషనుకు ఆంధ్రప్రదేశ్ అనేక సూచనలు చేసిందని ఆయన వివరించారు.

ప్లానింగు కమీషనుకు రాష్ట్రప్రభుత్వం చేసిన సూచనలలో ఈ క్రిందివి కలవని ఆయన చెప్పారు.

1. బియ్యం, ధాన్యం, మొదలైన వాటి ధరలను అదుపు చేయటమే కాక, రైతులకు కావలసిన ఇతర వస్తువుల ధరలు వాణిజ్యపు పంటల ధరలు కూడా అదుపు చేయటం అవసరం.

2. ఆంధ్రప్రదేశ్‌లో రెండవరకం ధాన్యం రెండు మణుగుల బస్తాకు (గోతం ఖరీదు కాక) కళ్ళంలో ధర రు. 22 ఉండాలి. బియ్యంధరను ధాన్యంధర ఆధారంగా నిర్ణయించాలి.

3. ఇలా నిర్ణయించిన ధాన్యం, బియ్యం ధరలను మొత్తంమీద ధరలసూచిక పెరిగితే పెంచాలి. అంటే మొత్తంమీద ధరల నూటికలో 10 శాతం పెరుగుదల ఉంటే ధాన్యంధర, బియ్యం ధరకూడా దాని కనుగుణంగా పెంచాలి.

4. పెద్ద పెద్ద నగరాలకు ఆహార ధాన్యాలు సప్లయి చేయగల విధంగా ఆహారధాన్యాలను నిలువచేయాలి.

5. మిల్లరులు కానీ, టోకు వర్తకులు కానీ, ఉత్పత్తిదారులు కానీ, ధాన్యం, బియ్యం దాచి వేయకుండా చర్యలు గైకొనాలి.

6. ధరల కంట్రోళ్ళు రాష్ట్రమంతటికీ వర్తింప చేయాలి. కంట్రోలు ధరలకు మించి అమ్మువారిపై ప్రాసిక్యూషను చర్యలు తీసికోవాలి.

లైసెన్సులు పొంది ఉన్న మిల్లర్లు యజమానులందరు అమ్మకం, కొనుగోళ్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలను అనుసరించాలి. అలా అనుసరించనివారి లైసెన్సులు రద్దుచేయాలి.

ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు, ఈ రాష్ట్రంలో కొనే ఇతర రాష్ట్రాలవారు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలచేత నామినేట్ చేయబడాలి. వీరు సరకు కొనటానికి ఎగుమతిచేయటానికి ఈ రాష్ట్ర ప్రభుత్వంవద్ద లైసెన్సు పొందాలి.

ఉత్పత్తిదారులను దోచుకొనే అవకాశం లేకుండా చేయటంకోసం పెద్దపెద్ద మిల్లులను ప్రభుత్వానికి ఏజంట్లుగా నియమించాలి. కంట్రోలు ధరకు ప్రభుత్వఖాతాకు ధాన్యం అమ్మటానికి ఏ రైతు అయినా సిద్ధంగా ఉంటే ఆ విక్రయాలను కొనవలసిందిగా ఈ మిల్లులకు ఉత్తర్వులియ్యాలి.

మిల్లరులు, టోకువర్తకులకు మాత్రమేకాక ఉత్పత్తిదారులకూడ ఒక పరిమితికి మించి ధాన్యం నిల్వచేసికొనకుండ ఎంటే లైసెన్సు పొందాలి. ఈ పరిమితిని ఆతడు సాగుచేసే భూమి నుంచి వచ్చేవంటను లెక్కకట్టి నిర్ణయించాలి. (ఎకరానికి 5 బస్తాలనుంచి 10 బస్తాల వరకు పంట ఉంటుందని తాత్కాలికంగా నిర్ణయించుకొనవచ్చు).

కంట్రోలు ధరలు సంవత్సర మంతటా ఒకే విధంగా ఉండాలి.

7. బియ్యంధరల ఆధారంతో ధరల కంట్రోళ్లను ప్రత్తి, ఆముదపు గింజలు, వేరుసెనగ మొదలైనవాటికి కూడ విధించాలి.

8. ఇనుము, ఉక్కు, సిమెంటు, ఎరువులు మొదలైన వ్యవసాయావసరపరికరాలను సకాలానికి సరిపడేటంతగా సప్లయి చేయటానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసికోవాలి.

(మిగతా 2 వ పేజీలో)

తాజా వార్తలు

భద్రతాసంఘంలో బ్రిటన్ అమెరికాల తీర్మానం

ఐ. రా. స. న్యూయార్కు, డిసెంబరు 7:—

కాంగో అంతటా నిర్బంధంలో ఉన్నవారిని అందరినీ కలుసుకొనడానికి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం సభ్యులకు అవకాశం కల్పించగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చుతున్న తీర్మానాన్ని భద్రతా సంఘం సమావేశంలో అమెరికా, బ్రిటన్, ఇటలీ, అర్జెంటీనా దేశాలు కలసి ప్రతిపాదించాయి.

నెహ్రూకు టిటో లేఖ

బెల్‌గ్రేడ్, డిసెంబరు 7:—

కాంగోలో పరిస్థితి నానాటికి విషమించడం పట్ల ఆందోళన వెలిబుచ్చుతూ యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ప్రధాని నెహ్రూ, ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో, ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రుమా తదితర మిత్రరాజ్యాధినేతలకు ఉత్తరాలు వ్రాశారని తెలుస్తున్నది.

కాంగోలో శాంతిసాధనకు కృషి:

నెహ్రూకు కృశ్చేవ్, నాసర్‌ల లేఖలు

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూ ఢిల్లీ, డిసెంబర్ 7—

సంక్షుభితమైన కాంగోలో సుస్థిర శాంతిస్థాపనకు తగిన మార్గాలు, పద్ధతులు గురించి భారత ప్రధాని నెహ్రూతో అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారని రూఢిగా తెలుస్తున్నది.

కాంగోలో సమిష్టి చర్య తీసుకొనడానికి ఆఫ్రికా రాజ్యాలు యింతవరకు ఎలాంటి పథకాన్ని రూపొందించుకోలేదు. పైగా ఒక వైపు కాంగో సమస్యపై ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రరూపం ధరించడంతోపాటు కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన ఆఫ్రికన్ దేశాలలో చీలికలు ఏర్పడ్డాయి. కాంగోపై యీ రాజ్యాల వైఖరి ఎంతో తేడాగా వుండే యిలాంటి పరిస్థితులలో ఇండియా వంటి తటస్థ దేశం జోక్యం కలిగించుకోవడం చాలా కష్టం. కాని తటస్థ రాజ్యాన్నిన ఘనా ప్రాంతం కాంగోపై ఖచ్చితమైన తటస్థులేని వైఖరిని అవలంబిస్తూ వుంది. కాంగో సహాయార్థం ఆఫ్రికాలో సమిష్టి సైనిక నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. యీ సందర్భంలో కాంగో సంక్షోభాన్ని నివారించడానికి కొందరు మరికొన్ని మార్గాలను సూచించారు.

కాంగోలో సమితి ఆధిపత్యాన్ని బలపరచాలని ఇండియా భావిస్తున్నది. సమితి సేనల బలం పెరిగితే ఇప్పుడున్న ఉద్రిక్త పరిస్థితి

(మిగతా 3 వ పేజీలో)

ఆర్డినెన్సు అనంతరం అదే సమస్యపై బిల్లు

—: x :—

స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు రూలింగ్

హైదరాబాద్, డిసెంబర్ 7:—

ఒక ఆర్డినెన్సు జారీచేసిన తరువాత ఆ విషయంపై శాసనసభలో ఉన్న బిల్లులు మురిగిపోతాయనీ, ఆ ఆర్డినెన్సు స్థానే ఏదైనా బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం తిరిగి సభ అనుమతి పొందాలని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు నేడు నిర్ణయించారు.

ప్రైవేటు అడవుల రక్షణకు సంబంధించిన ఆంధ్ర బిల్లును నేడు ఉపముఖ్యమంత్రి ప్రతిపాదించినమీదట ప్రతిపక్షనాయకుడు శ్రీసుందరయ్య తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై స్పీకర్ ఈ రూలింగ్ ఇచ్చారు.

ఈ బిల్లు వివరాలు ఇవి: ఈ బిల్లు ప్రభుత్వం ఆగస్టు 18 వ తేదిని అధికారిక అసాధారణ గజెట్‌లో ప్రకటించింది. ఈ ప్రచురణ స్పీకర్ అనుమతితో జరిగినది కనుక బిల్లు శాసనసభలో ప్రతిపాదించినట్లే అయింది. సెప్టెంబరు 26వ తేదిని శాసనసభ సమావేశాలను గవర్నర్ వాయిదా వేశారు.

డిసెంబర్ 2 వ తేదీతో మద్రాసు అడవుల కాపుదల చట్టం కాలపరిమితి పూర్తికానుండగా దానికాలపరిమితిని పొడిగిస్తూ గవర్నర్ నవంబరు 26 వ తేదీని ఒక ఆర్డినెన్సు జారీ చేశారు. ఈ ఆర్డినెన్సు ప్రతి ఒకటి డిసెంబరు 5 వ తేదీని సభ్యులకు పంచబడింది. ఆగస్టులో ప్రచురించిన బిల్లును ఉపముఖ్యమంత్రి ఇప్పుడు సభలో ప్రతిపాదించగా ఈ రూలింగు ఇయ్యటం జరిగింది.

ఆదే విషయంపై గవర్నర్ ఒకసారి ఆర్డినెన్సు జారీ చేయటంతో ఈ బిల్లు చెల్లకుండా పోయినదని, ఇప్పుడు ప్రభుత్వం చేయదలిస్తే ఆ ఆర్డినెన్సుకు బదులు మరొకబిల్లును ప్రకటించవచ్చునని ప్రతిపక్ష నాయకుడు వాదించారు.

లుముంబాకు అపాయ స్థితి

న్యూఢిల్లీ, డిశంబర్ 7:—

కాంగో ప్రధాని ప్యాట్రిస్ లుముంబా అతి ప్రమాద పరిస్థితిలో ఉన్నారని భారత విదేశాంగ శాఖకు అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది. కర్నల్ మొబుటూసైనికులచేతు ల్లోచిత్ర హింసలకు గురియైనలుముంబా అసలు బ్రతక గలడా అనే అనుమానం చాలామందికి గలుగుతున్నది.

ప్రధాని నెహ్రూ తన సహచరులతో శ్రీ లుముంబా పరిస్థితిపై ఆందోళన ప్రకటించారని తెలుస్తున్నది. మొఖం మీద తీవ్రమైన గాయాలున్న శ్రీ లుముంబా ఫోటో కూడా భారత ప్రభుత్వానికి అందినది.

లుముంబా విడుదలకు కృషి

న్యూఢిల్లీ, డిసెంబరు 7:—

కాంగో ప్రధాని ప్యాట్రిస్ లుముంబాను నిర్బంధంనుండి విడిపించడానికి కొందరు ఆసియా ఆఫ్రికా దేశాల ప్రతినిధులు కాంగోకు ప్రయాణమై పోగలరని తెలుస్తున్నది. లైబీరియా, మలయా, ఎథియోపియా, తదితర దేశాల ప్రతినిధులు ప్రయాణ సన్నాహాలలో ఉన్నారు. 18 రాజ్యాల ప్రతినిధులతో ఏర్పడినసామరస్య సంఘం వీరి ప్రయత్నాలను ఆమోదించింది.

గ్రామోద్యోగులకు వారసత్వపు హక్కు

—: x :—

రాజ్యాంగరీత్యా చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు

ఢిల్లీ, డిశంబరు 7:—

గ్రామోద్యోగానికి వారసత్వపుహక్కు చట్టప్రకారం ఉన్నా, ప్రభుత్వోద్యోగాలకు పౌరులందరూ అర్హులనే హక్కును రాజ్యాంగం ప్రసాదిస్తున్నది గనుక గ్రామోద్యోగులకు వారసత్వపు పద్ధతి చెల్లనేరదని సుప్రీమ్ కోర్టు నేడు తీర్పుయిచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో తెనాలి ప్రక్కనున్న పెరవలిపాలెం గ్రామ మునసబు నియామకాన్ని నిన్న సుప్రీంకోర్టు రద్దుచేస్తూ, 1895 మద్రాసు హెరిడిటరీ గ్రామ ఉద్యోగాల చట్టంలోని 6 (1) సెక్షన్ రాజ్యాంగవిరుద్ధమనీ, చెల్లనేరదనీ తీర్పు ఇచ్చింది.

పెరవలిపాలెం గ్రామ మునసబ్ కుటుంబానికి చెందినవాడనీ, అందువల్ల ఆ ఉద్యోగానికి వారసత్వపుహక్కు కలదనీ విస్సుమొలకల చంద్రశేఖరేశ్వరరావును గ్రామమునసబ్‌గానియమించారు. గాజుల దశరథరామారావు అనే మరొకరు పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. కె. దాస్ అంగీకరించారు. రాజ్యాంగంలోని 16 వ సూత్రం ప్రభుత్వోద్యోగాలలో పౌరులందరికీ సమాన హక్కును, అవకాశాన్ని కలుగజేస్తున్నదని గనుకను, ఈ సందర్భంలో మత, జాతి, కుల మొదలగు విచక్షణలను తావీయకూడదని నిషేధిస్తున్నది గనుకను గ్రామమునసబ్ ఉద్యోగానికి అభ్యర్థుల యోగ్యతనుబట్టే నిర్ణయించాలని తీర్పు ఇచ్చారు.

సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తిచే ప్రెసిడెంట్ అధికారాల పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 7:—

భారత రాజ్యాంగం క్రింద ప్రెసిడెంటుకున్న అధికారాలను పరిశీలించి నివేదికను సమర్పించవలసిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కేంద్రప్రభుత్వం కోరినదని తెలుస్తున్నది. ఈ నివేదికను ఆరు నెలలలో తయారుచేస్తారని కూడా తెలుస్తున్నది.

బాబూజీ



"కుటీర పరిశ్రమల సప్తాహాన్ని విజయవంతం చేయడానికి వాళ్లి శాయశక్తులా పాటుపడుతున్నారు."

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఆర్టు సిల్కు, కాటన్ జంపకానాలకు, గట్టి చాయ దుప్పట్లకు ఆర్డర్లు తీసుక రావడానికి కమిషన్‌మీద ట్రావెలింగు ఏజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. ముత్తునేలు ఇండస్ట్రీయల్సు, భవాని ద. ఇం.

టెండరు నోటీసు

కుంకలగుంట బాపూజీ వీవర్సు కో ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్ నెం. 1305 రు.

నర్సరావుపేట తాలూకా గుంటూరుజిల్లా.

ఈ క్రింది సెడ్యూలు దాఖలా వర్కు నిమిత్తం సీల్డు టెండర్లు 14—12—60 సాయంత్రం 5 గం. లకు కోరబడుచున్నవి.

సంఘము తరపున 32 వసతి గృహములు నిర్మించుటకును గృహము వక్కొకటింటికి రు.3,400—00 చొప్పన నిర్మించుటకు మొత్తం గృహములు ఒక్కటిగా గాని, లేక విడివిడిగా గాని టెండర్లు కోరబడుచున్నవి. సదరు గృహములు సంఘము తీసుకొన్నటువంటి స్థలములో సంఘముయొక్క నిర్ణీత ప్లాను ప్రకారము నిర్మించవలయును. ప్రతి టెండరు అప్లికేషను ఇంటి ఒకటింటికి రు 100—00 వంతున ధరావత్తుతో సంఘమునకు చేరవలయును. అప్రూవు చేయని టెండర్ల ధరావత్తు వాపసు చేయబడును. టెండర్లు అప్రూవు చేయుటకు రిజెక్టు చేయుటకు సంఘముయొక్క పాలక వర్గమునకు సంపూర్ణ అధికారములు గలవు. ఇందుపై టెండర్లు వేయువారితో దరిమిలా ఉత్తర ప్రత్యుత్తరములు మాత్రము జరుపబడును.

నిర్ణీత ప్లాన్లు ఎస్టిమేటు అవసరమగుచో సంఘము ఆఫీసునందు సంఘము పనిచేయు సంటములతో చూచుకొనవచ్చును. ప్రతి టెండరు అప్లికేషను ధరావత్తు సొమ్మేగాక అప్లికేషను ఫీజ్ క్రింద రు 5—00 లు చెల్లించవలెను. అప్లికేషను ఫీజు ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు చేయబడదు. టెండరు అప్రూవ్ చేయు తేదీ తరువాత నిర్ణయించి టెండర్లు పంపినవారికి తెలియజేయబడును.

(సం.) మంకర యంగయ్య, ప్రసిడెంటు.

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర బహుళ పంచమి
1960 డిశంబర్ 8, గురువారం
బహుళ పంచమి రాత్రి 9—36 వరకు
పుష్యమి ఉదయమే 8—10
వర్జ్యం:రాత్రి 10—36నుండి 12—24వరకు

ఆంధ్రప్రభ

1960 డిసెంబరు 8, గురువారం

విషమ సమస్య

కాంగో పరిస్థితులు మరింత అయోమయావస్థలో పడిపోయాయి. మిత్రరాజ్య సమితి జోక్యం కల్పించుకొని ఇంతవరకేమి సాధించిందో అర్థం కావడం లేదు.

బెల్జియం కొనసాగించిన కుట్రలకు తోడు, లుముంబా స్వయంకృతాపరాధం కూడా ఈ విషాద పరిణామానికి కొంత కారణమయిందని చెప్పక తప్పదు. ఆదినుంచీ అతడు కొంచెం చాకచక్యంతోనూ, నిగ్రహంతోనూ వ్యవహారాలు నడిపిఉంటే కాంగో ఇంత అధోగతి పాలయ్యేది కాదు.

కాంగో నాయకులలో మొట్టమొదటివాడుగా లెక్కకు రాదగిన మాజీ ప్రధాని శ్రీ లుముంబా దుస్థితి నిజంగా విషాదకరం. చేతులకు బేడీలు వేసి, తీవ్రంగా గాయపరచి, అనేక అవమానాలపాలుజేసి, దయాలేశమైన లేకుండా కర్నల్ మొబుటూ సైనికులతన్ని అత్యంత హీనపరిస్థితుల్లో బందీచేసి ఉంచారు. ప్రాణాలైనా దక్కనిస్తారో లేదో చెప్పడం కష్టం.

కాంగో రాజధాని లియోపాల్డు విల్లీలో తనగృహంలో ఉన్నంత వరకూ అతనికి మిత్రరాజ్య సమితి సైన్యాల రక్షణ ఉండేది. కాని, అతడటనుండి తప్పించుకొని పారిపోయి తనకు స్థానిక బలమున్న ఉత్తరకాంగోనుంచి ధ్వజమెత్తే ప్రయత్నం చెయ్యాలని ఆశించాడు. కాని, అతని ప్రయత్నం సాగిరాలేదు. సైనికుల చేతులలో పట్టుబడి తుదకి దురవస్థపాలయ్యాడు.

లియోపాల్డ్ విల్లీలో ఇప్పుడు మొబుటూ సేనానిదే పైచేయి అన్నట్లు కనిపిస్తుంది. అతడు కాంగో పార్లమెంటును సమావేశం కానివ్వలేదు. అది సమావేశమై వుంటే, కాంగో రాజకీయ సమస్యా పరిష్కారానికి ఒక దారి దొరికి ఉండేది. కాని, మొబుటూ సేనానికి ఆ దారి వెంట పోవడం ఇష్టం లేదు, కాంగో అధ్యక్షుడు కసావుబూ కూడా అందుకు సుముఖంగా లేడు. ఏమైతేనేమి, బలవంతుడైన మొబుటూ సేనాని విచ్చలవిడిగా లియోపాల్డ్ విల్లీలో విజృంభించాడు. కేవలం నియంత అయిపోకుండా మిత్రరాజ్య సైన్యం కొంతవరకు అడ్డుకో గలిగినా, అంతకుమించి ఏమీ చెయ్యలేకపోయిందనే చెప్పాలి.

ఈ మొబుటూ సేనానితో ఇంకొక చిక్కు కూడా ఉంది. ఇతనికి తన సైనికులపైన పెత్తనంకూడా అంతంత మాత్రమే. రౌడీమూకవలె చెలరేగి వారేమిచేసినా అతడు వారినేమీ చెయ్యలేడు. చెయ్య నిచ్చగించడనికూడా చెప్పవచ్చు. ఇట్టి సేనానివల్ల నేమి, అతని సైనికులవల్లనేమి, ఎట్టి దుస్సంఘటనలైనా జరగవచ్చుగదా! ఈ మధ్య సమితి సైనికోద్యోగులపై వీరు జరిపిన అత్యాచారాలే ఇందుకు నిదర్శనం.

ఇక ముందైనప్పటికీ ఇటువంటి దుర్ఘటనలు జరగబోవని కాంగోలీసైనికుల పక్షాన హామీ ఇవ్వగలవారింతవరకెవ్వరూ కనిపించలేదు. సమితి ప్రతిష్ఠకు ఇది ఎంత భంగకరమో వేరే వివరించవలసిన పనిలేదు. మొబుటూ సేనాని సేనలను నిరాయుధం చేస్తేతప్ప, నిజానికి కాంగోలో సమితిసేనలు శాంతి పరిస్థితులను నెలకొల్పే అవకాశం లేదు. కాని, సమితి సేనలకు అట్టి అధికారాన్ని ఇవ్వగల స్థితిలో సమితి ఈనాడు ఎంతమాత్రం లేదు.

సమితిలోని కొన్ని రాజ్యాలవారు మొబుటూ సేనానికి మద్దతు ఇస్తున్నట్టు కనిపిస్తున్నదని ప్రధాని నెహ్రూ మొన్న లోక్‌సభలో వ్రాక్రుచ్చారు. దీనికి తోడు, కాంగోలో వివిధ రాజకీయ నాయకులమధ్య సామరస్యం సాధించే నిమిత్తం ఒక సామరస్య సంఘాన్ని పంపే ప్రయత్నం చేస్తూనే, లుముంబా ప్రతికక్షియైన కసావుబూకు సమితివేదికపై స్థానం ఇవ్వడంతో, కాంగో వ్యవహారం మరింత చిక్కునబడిందేకాని దారికి రాలేదు. ముందు ముందింకా ఎట్టి విషపరిణామాలు ఘటిల్లుతవో చెప్పలేము.

లోగడ కాటంగా, కసై రాష్ట్రాలు మాత్రమే కాంగోనుంచి విడిపోయే ప్రయత్నంలో ఉంటూ వచ్చాయి. ఇప్పుడు, తక్కిన రాష్ట్రాలు కూడా అదే దారి పట్టేటట్టు తోస్తున్నది. లుముంబా పట్ల అభిమానం కలిగిన ఓరియంటల్ రాష్ట్రం స్వతంత్రరాజ్యం కావడానికి నిశ్చయించుకుంది. అట్లే ఈక్వేటార్, కివూ రాష్ట్రాలుకూడా స్వతంత్రం కానిచ్చగించవచ్చు. ప్రస్తుతం అంతటా అంతర్యుద్ధ పరిస్థితులు త్రోసుకొని వచ్చేటట్టున్నాయి. ఈ సందర్భంలో సమితి చేయగల నిర్వాహకం ఏమిటి?

నూత్న పరిణామాలు చర్చించడానికి రష్యా భద్రతాసంఘాన్నీ, జనరల్ అసెంబ్లీనీ సమావేశం చేయించడానికి పూనుకుంది. లుముంబా ప్రభృతులు వెంటనే విడుదల కావాలనీ, సమితి సేనలు 'మొబుటూ మూక'లను నిరాయుధం చెయ్యాలనీ, కాంగోనుంచి బెల్జియన్ సైన్యాలకూ, ఉద్యోగులకూ పూర్తిగా ఉద్వాసనం చెప్పాలనీ, నిగ్గదీసి అడగబోతున్నది. సమితి ప్రతిష్ఠనిలిచేటట్లుగా కాంగోసమస్యను ఎలా పరిష్కరించడమనేది ఇప్పు డొక విషమ సమస్య.

విద్యార్థులు సంకుచిత మనస్తత్వాన్ని విడనాడాలి

అలిఘర్ యూనివర్శిటీలో అజాద్ లైబ్రరీని ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ ఉద్బోధ

అలిఘర్. డిసెంబర్ 7— విద్యార్థులు "సంకుచిత మనస్తత్వాన్ని" విడనాడాలని ప్రధాన మంత్రి నెహ్రూ ఇవాళ విజ్ఞప్తి చేశారు. ఇది వారికీ, దేశాభివృద్ధికీకూడా హానికరమని ఆయన అన్నారు.

ఇక్కడి అలిఘర్ విశ్వవిద్యాలయంలో మౌలానా అజాద్ గ్రంథాలయ ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

"ఈ సంకుచిత మనస్తత్వాన్ని గురించి మన యువకులు ఆలోచించాలి. శీఘ్రగతిని పరిణామం పొందుతున్న ఈ ప్రపంచంలో—మతం,విషయంలో కానివ్వండి, రాష్ట్రాభిమానంవిషయంలో కానివ్వండి—ఇటువంటి మనస్తత్వానికి తావులేదు. ఈ మనస్తత్వం ప్రజలమధ్య అడ్డుగోడలనుసృష్టించి, దేశాభివృద్ధికి అంతరాయం కలిగిస్తుంది."

దేశ చరిత్రనుండి యువకులు గుణపాఠాలు నేర్చుకోవాలని శ్రీ నెహ్రూ అన్నారు.

"బయటి ప్రపంచంతో సంబంధంలేకుండా తమ మనస్సులనుసంకుచితంచేసివేసుకున్నప్పుడల్లా దేశప్రజలు పతన మయినారు. సంకుచిత మనస్తత్వాన్ని విడనాడినప్పుడల్లా భారతీయులు దూరతీరాలకు వెళ్ళారు, దేశం అద్భుతమయిన అభ్యుదయాన్ని సాధించింది."

మన ప్రాచీన సాంప్రదాయానికి అర్వాచీన శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలకు మధ్య మధ్య సమన్వయసాధనజరుగవలసివున్నదని నెహ్రూ అన్నారు.

"ఇటువంటి సమన్వయానికై యత్నించిన మౌలానా అజాద్ పేరును ఈ గ్రంథాలయానికి పెట్టడం సముచితం. విప్లవాత్మక స్వాతంత్ర్యోద్యమ కాలంలో మౌలానా అజాద్ రాజకీయ భావాలు విశేష ప్రధాన్యం వహించినవి. అందువల్ల ఆయన స్మారకార్థం ఈ గ్రంథాలయ నిర్మాణం జరుగటం మంచిదని" అని శ్రీ నెహ్రూ అన్నారు.

అనంతరం ఆ గ్రంథాలయంలో మౌలానా అజాద్ చిత్రపటాన్ని ప్రధాని నెహ్రూ ఆవిష్కరించారు.

ఆ పటాన్ని చూస్తూ ఆయన కొద్ది నిముషాలసేపు నిలబడి అనంతరం గ్రంథాలయ భవనమంతా తిరిగి వచ్చారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ఇంకా యిలా తెలియచేశారు:

"ప్రపంచం శీఘ్రగతిని పరిణామం చెందుతున్నది. ఇటువంటి పరిణామాలు జరుగుతున్న కాలంతోపాటు ఇండియాకూడా పురోగమించాలి కానీ, వెనుకబడి పోరాదు. ఆధునిక యుగాన్ని అవగతం చేసుకోనకుండా మనం ఎలాజీవించగలం? వెనుకబడిపోయేవారిపట్ల ఏ విధమయిన దాక్షిణ్యాన్నీ చూపనటువంటి కాల మిది. ప్రపంచానికి అవధులు అంతరిస్తున్నవి. ఒకవిధంగా చూస్తే, అన్ని దేశాలు ఒకదానికి మరొకటి ఇరుగుపొరుగుగా తయారయినవి."

ఇంతకు పూర్వం అలిఘర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరు కర్నల్ బి. ఐ. జైదీ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నెహ్రూ, మౌలానా అజాద్ గ్రంథాలయ ప్రారంభోత్సవాన్ని జరుపటం విశ్వవిద్యాలయ చరిత్రలో మహత్తరఘట్టంగా వుండపోతుందనీ, ఇది "ఎంతోకాలంగా కంటున్న కలలు నిజం కావడ"మనీ అన్నారు.

ఇండియాలోని అతి పెద్ద గ్రంథాలయాలలో ఒకటైన దీని నిర్మాణం యూనివర్శిటీ గ్రాంట్ల కమీషను ఔదార్యంవల్ల జరిగిందనీ కర్నల్ జైదీ అన్నారు. కనీసం, ఐదు లక్షల గ్రంథాలను ఇందులో ఏర్పాటు చేయవచ్చు. కొన్ని అమూల్యాలయిన వ్రాతప్రతులు, పాతరికార్డులు లభించటం విశ్వకళా పరిషత్తు అదృష్టమని ఆయన అన్నారు.

ప్రో - వైస్‌ఛాన్సలర్ ప్రసంగం

అలిఘర్ విశ్వవిద్యాలయ వ్యవహారాలపట్ల ప్రధానమంత్రి విశేష శ్రద్ధ వహిస్తున్నందుకు ప్రో—వైస్‌ఛాన్సలరు కృతజ్ఞతను ప్రకటించారు. "ఉదారంగా మాకిచ్చిన గ్రాంటులకుగాను మీకూ, ఇండియా ప్రభుత్వానికీ మేము కృతజ్ఞులం. బ్రిటిష్ పరిపాలనా కాలంలో అలిఘర్ విశ్వవిద్యాలయానికి సాలీనా ఐదు లక్షల రూపాయల గ్రాంటు మాత్రమే వచ్చేది. ఇప్పుడు సాలీనా 43 లక్షల రూపాయల గ్రాంటు లభిస్తున్నది. ఇతర గ్రాంటులను కూడా కలిపి చూస్తే అది దాదాపు 80 లక్షల రూపాయలదాకా వుంటుంది."

వైద్యకళాశాల సమస్య

అలిఘర్ విశ్వవిద్యాలయంలో త్వరలో వైద్య కళాశాల ఏర్పాటు కాగలదనే ఆశాభావాన్ని ప్రధానమంత్రి నెహ్రూ వెలిబుచ్చారు.

అలిఘర్ విద్యార్థిసంఘ సమావేశంలో మాట్లాడుతూ, ఆయన యిలా అన్నారు:

"వైద్యకళాశాల యింకా ఎందుకు ఏర్పాటు కాలేదని విద్యార్థిసంఘాధ్యక్షుడు అడిగారు. అది ఇంకాఎందుకు ఏర్పాటుకాలేదో నామటుకు నాకు తెలియదు. ఎందువల్లనంటే, దానిని ఏర్పాటు చేయవలసిందని గత రెండు సంవత్సరాలుగా నేను వ్రాస్తూ వచ్చారు. దీనిని ఏర్పాటు చేయాలని నేను పూర్తిగా ఒప్పుకుంటున్నాను."

అస్సాంరాష్ట్రంలో పరిస్థితి

ఇప్పుడు బాగానయమని పండిట్ పంత్ సూచన

ఢిల్లీ, డిసెంబరు 7:— అస్సాం రాష్ట్రంలో పరిస్థితి యిప్పుడు విశేషంగా చక్కబడిందనీ, జూలై సంఘర్షణంలో చిక్కువడ్డ వారు యిప్పుడు భయపడవలసిన పనిలేదని శ్రీ పంత్ అన్నారు.

శ్రీ రఘునాథసింగ్, తదితరులు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ అస్సాంలో సహాయక శిబిరాలలో ఒకప్పుడువున్న ప్రజల సంఖ్య 79,000 అనీ, యిప్పుడు 331 మంది రోగగ్రస్తులు తప్పితే మిగిలినవారంతా తమ తమ నెలవులకు తిరిగి వెళ్లారనీ, అక్కడజరిగిన అల్లరులకు గల కారణాల దర్యాప్తుకు తగిన సమయంలో విచారణసంఘం ఏర్పాటు కాగలదనికూడా శ్రీ పంత్ అన్నారు.

కాంగో మధ్యవర్తి సంఘం

న్యూయార్క్, డిసెంబరు 6:— కాంగో మధ్యవర్తి సంఘం నుండి యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ ఉపసంహరింపు కొన్నదని యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ పేల్కొన్నారు.

యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ ఆశించిన కార్యభారాన్ని సంఘం నిర్వర్తించపోవడమే తమ ఉప సంహరణకు కారణమని ఈ ప్రతినిధి అన్నారు.

దీనితో 15 ఆఫ్రేషియన్ రాజ్యాలతో ఆదిలో ఏర్పాటైన ఈ మధ్యవర్తి సంఘం సభ్యత్వం యిప్పుడు 12కే తగ్గిపోయింది.

"ప్రణాళిక ప్రమాణం పెరగడం కల్ల"

ఆర్థికమంత్రి మొరార్జీదేశాయ్ సూచన

ఢిల్లీ, డిశంబర్ 7:— బ్యాంకు వడ్డీరేటులో ఎలాంటి పెరుగుదల ఉండబోదని దాని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ పార్లమెంటు ఆర్థిక సంప్రతింపుల సంఘానికి సూచించినట్లు తెలుస్తున్నది.

వడ్డీరేటును పెంచటం, బ్యాంకుల ఏకీకరణ, డిపాజిట్ల భీమా పథకం, చిన్నమొత్తాల పొదుపు, తృతీయ ప్రణాళిక పెట్టుబడి విస్తృతి మొదలైనవి ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది.

రిజర్వు బ్యాంకు తీసికొన్న చర్యలు దేశంలో ఉత్పత్తిని మందగింప చేయటానికి కాదనీ, ధరల పెరుగుదలను నిరోధించటమే వాటి ఉద్దేశమని శ్రీ దేశాయ్ చెప్పారట. ఉత్పత్తికి సంబంధించిన అప్పులను నిరాకరించిన సందర్భాలేవైనా తన దృష్టికి తీసికొనివస్తే వాటిని గురించి తాను ఆలోచించ గలననికూడ ఆయన చెప్పినట్టు తెలిసింది.

లైసెన్సు ఉన్న బ్యాంకుల పేర్లు, లైసెన్సు లేని బ్యాంకులు పేర్లు ప్రభుత్వం విడివిడిగా ప్రకటించాలని ఒక సభ్యుడు చేసిన సూచనను ఆయన తిరస్కరించారు. దీనివలన ఎవరికీ ఎలాంటి ప్రయోజనం ఉండదనీ, పైగా లైసెన్సు బ్యాంకులు కొన్ని కష్టాలు ఎదుర్కొనవలసి రావచ్చునని శ్రీ దేశాయ్ ఈ సందర్భంలో సమాధాన మిచ్చారు.

దక్షిణాదిని కొన్ని బ్యాంకులు లీనీకరణను కోరుతూ దరఖాస్తులు పెట్టిన వని శ్రీ దేశాయ్ సూచించినట్లు తెలుస్తున్నది. దీనికి సంబంధించి తగిన ప్రతిపాదనలు వస్తే వాటిని రిజర్వు బ్యాంకు పరిశీలిస్తుందని కూడ ఆయన చెప్పారు.

డిపాజిట్ల భీమా పథకాన్ని చాల జాగ్రత్తగా పరిశీలించి ప్రవేశ పెట్టాలనీ, దానిని ఏవో కొన్ని బ్యాంకులలో ప్రవేశపెడితే ఆ బ్యాంకుల సొమ్ము తప్పే ప్రజలకు అనుమానం ఏర్పడవచ్చునని ఆయన హెచ్చరిక చేశారట.

తృతీయ ప్రణాళిక పెట్టుబడి ప్రమాణం పెరుగునట్లుగా రాష్ట్రాలు అదనపు ఆదాయాలు సంపాదించి తమతమ ప్రణాళికల పెట్టుబడి మొత్తాన్ని పెంచటానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కేంద్రానికి ఈ ప్రతిపాదన సమ్మతం కాదని ఆర్థికమంత్రి స్పష్టం చేసినట్లు తెలిసింది. రాష్ట్రాల ప్రణాళికలలో స్వల్పమైన మార్పులకు తాను వ్యతిరేకి కాననీ, ప్రధాన మార్పులు చేయనిస్తే రాష్ట్రాలు ముందుగా అప్రధానమైన పథకాలు చేపట్టటానికి దారితీయ వచ్చునని ఆయన సూచించారట. మొత్తంమీద తృతీయ ప్రణాళిక పెట్టుబడిలో పెద్దగా పెరిగేదేమీ ఉండదని ఆయన సూచించారట.

చిన్న మొత్తాల పొదుపు పత్రాల కాలపరిమితి 12 సంవత్సరాలు కనుక ఆలోగా తమ పత్రాలను సొమ్ము చేసికొనకుండా డబ్బు ప్రభుత్వంవద్దనే ఉంచేవారికి కొంత బోనస్ ఇయ్యవచ్చునని ఒక సభ్యుడు సూచించగా ఇది పరిశీలించదగినసూచనే అని ఆర్థికమంత్రి అన్నారట.

పొదుపు పత్రాల కాలపరిమితి 5 సంవత్సరాలుగానే ఉండాలనీ, ఆలోగా వాటిని సొమ్ము చేసికొనే వీలు ఉండకూడదని చేసిన సూచనను శ్రీ దేశాయ్ తిరస్కరించారు. 5 సంవత్సరాల కాలంలో వాటిని అవసరమైనప్పుడు సొమ్ము చేసికొనే అవకాశం లేకపోతే ప్రజలు వాటిని కొననే కొనరని ఆయన సమాధానం చెప్పారట.

ప్రభుత్వానికి, రిజర్వు బ్యాంకుకు మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, పూర్తి సహకారమున్నదని ఆర్థికమంత్రి ఈ సమావేశంలో స్పష్టంగా వక్కాణించారట. అప్పుడు, ధనవిధానాల మొదలైనవాటిలో ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకుకు భేదాభిప్రాయా లున్నవన్న వదంతులను ఆయన ఖండించినట్లు తెలుస్తున్నది.

శ్రీ నీలం సంజీవరెడ్డి హైదరాబాద్‌కు రాక

—ముఖ్యమంత్రి ప్రభృతుల స్వాగతం

హైదరాబాద్, డిసెంబర్ 7:— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఇక్కడకు విమానంలో వచ్చారు. విమానాశ్రయంవద్ద ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎమ్. పళ్లంరాజు ప్రభృతులు వారికి స్వాగతమిచ్చారు.

అక్కడకు వచ్చినవారిలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డి, పి. తిమ్మారెడ్డి, జె. వి. నర్సింగరావు, డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి, శాసనసభ్యులు, కార్పొరేషన్ సభ్యులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, ఇతరులు ఉన్నారు.

శ్రీ పళ్లంరాజు, శ్రీ సంజీవయ్య కాంగ్రెసు అధ్యక్షునికి పూలమాలలు వేశారు. అక్కడనుండి "లేక్‌వ్యూ" అతిథి గృహానికి మోటారులో వెళ్లారు.

ఉదయం శ్రీ సంజీవరెడ్డి శాసనసభా సమావేశానికి హాజరైనారు. అనేకమంది మిత్రులను కలుసుకుని కుశల ప్రశ్నలు వేశారు.

మధ్యాహ్నం శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు నాయకులనూ, కాంగ్రెసు శాసనసభాపక్ష సభ్యులనూ కలుసుకున్నారు.

కాంగోలో అంతర్యుద్ధ ప్రమాదం

(వ పేజీ తరువాయి)

కాంగోలోని అమెరికన్ రాయబారి శ్రీ క్లేర్ టింబర్లేక్ ఈనెల నాలుగవ తేదీని ప్రెసిడెంట్ జోసెఫ్ కసావుబూను, కర్నల్ మొబుటూను కలుసుకొని శ్రీ లుముంబాను ఒక రెడ్‌క్రాస్ వైద్యుడు కలుసుకొనే ఏర్పాటు చెయ్యవలసిందని కోరినట్లు వాషింగ్టన్‌లో వైట్‌హౌస్ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ అన్నారు.

'లుముంబా పరిస్థితి తృప్తికరంగావుంది' అని తప్పితే తమకు ఎట్టి వార్తలు రాలేదని అమెరికన్ విదేశాంగశాఖ ఉద్యోగులు అన్నారు.

స్టాన్లివిల్లీలో నిర్బంధానవున్న పార్లమెంటు సభ్యులకు జరిగే మర్యాదలు శ్రీ లుముంబాకు జరగగలవనే తాము ఆశిస్తున్నా మన్నారు. అయితే ఆ పార్లమెంటు సభ్యులకు ఎట్టి మర్యాదలు జరుగుతున్నదీ తమకు తెలియదని విదేశాంగ శాఖ ఉద్యోగులు అన్నారు.

ఆరువారాలక్రితం కాంగో రవాణాశాఖామంత్రి శ్రీ ఆల్ఫోంగే సాంగోలో లుముంబావర్గంతో సమాధానం కుదుర్చుకోడానికై అక్కడకు వెళ్ళినపుడు ఆతనిని కొట్టి జైలులో నిర్బంధించారు. ఒక కన్ను పోయినట్లు తెలుస్తున్నదని వారు అన్నారు.

శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

న్యూయార్క్, డిసెంబరు 6:— సమితిలోని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఒక టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొంటూ కాంగోలోని పరిస్థితులు దక్కబడనిపక్షంలో తాము జనరల్ అసెంబ్లీ దృష్టికి గొనిరాగల మన్నారు.

కాంగోలోని సైనికోద్యోగులు పలువిధములైన అనుమానాలకు హింసలకు గురి అవుతున్నారనీ, గత రెండు రోజులలోనూ కాంగోలోని ప్రజలు, సైనికులు, పోలీసులు కూడా సమితి ఉద్యోగులపై అత్యాచారాలు జరుపుతున్నారనీ, తాము యింతవరకు సహనంతోనే వాటిని గమనిస్తున్నామనీ అన్నారు.

మరొక ప్రశ్నకుజవాబిస్తూ ప్రధానినిగానీ, మాజీ ప్రధానినిగానీ రాజకీయప్రత్యర్థిని గాని హింసించరాదని శ్రీ లుముంబాపట్ల అనుసరించబడుతున్న వైఖరికి ఇండియాయేగాక యితర ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలుకూడా ఆక్షేపణ తెలిపినవని శ్రీ మీనన్ అన్నారు.

ప్రస్తుతానికి తాము భయపడి తమ ఉద్యోగులను అక్కడనుంచి ఉపసంహరించుకొనే అభిప్రాయమేదీ లేదనికూడా శ్రీ మీనన్ అన్నారు.

బ్రస్సెల్స్‌లో షోంబీ

కాటంగా ప్రెసిడెంట్ నేడు బ్రస్సెల్స్‌లో బెల్జియంరాజును కలుసుకొని వివాహపు కానుకలను సమర్పించారు.

వైట్‌హౌస్‌లో ఐక్—కెన్నెడీ

అధికారాల బదిలీవిషయమై చర్చ

వాషింగ్టన్, డిసెంబరు 7:— ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్, అమెరికా ప్రెసిడెంట్‌గా కొత్తగా ఎన్నికైన జాన్ కెన్నెడీ నిన్న నిక్కడ సమావేశమైనప్పుడు ప్రపంచంలో శాంతిభద్రతలకు, స్వాతంత్ర్యానికి సంబంధించిన ముఖ్యసమస్యలను చర్చించినట్లు సమావేశానంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటన తెలియజేస్తున్నది.

ఒక గంట యాభై మూడు నిమిషాలపాటు జరిగిన సమావేశానంతరం విడుదల చేసిన ఆ ప్రకటనలో, అమెరికాకు ప్రాదేశిక వాంఛలేవీ లేవనీ, ఏదేశంపైనా పెత్తనాన్ని చెలాయించాలని కూడా అది కోరడంలేదనీ వారు మరొకసారి నొక్కి చెప్పారు.సమస్త ప్రజలకు న్యాయం, స్వాతంత్ర్యం లభించడం ప్రాతిపదికగాశాంతిపరిరక్షణకుఅమెరికా ప్రభుత్వం ఎల్లప్పుడు కృషిచేస్తూ వచ్చిందనీ, ఇకమీదట కూడా కృషి చేస్తుందనీ ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఘనస్వాగతం

శ్రీ కెన్నెడీ నిన్నను వైట్‌హౌస్‌కు వచ్చినప్పుడు సకల సైనిక లాంఛనాలతోను స్వాగతమివ్వబడింది.

ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ ఆయనను సాదరంగా ఆహ్వానించి అధికారాల బదిలీకి సంబంధించిన విషయాలపైన ఆయనతో చర్చలు జరిపారు.

అనంతరం వారు మంత్రివర్గ సమావేశ మందిరంలోనికి వెళ్లి విదేశాంగమంత్రి శ్రీ క్రిష్టియన్ హెర్టర్, రక్షణమంత్రి శ్రీ థామస్ గేట్స్, కోశాగమంత్రి శ్రీ రాబర్ట్ ఆండర్సన్ లను కలుసుకున్నారు.

శ్రీ కెన్నెడీరాక సమయాన, వైట్‌హౌస్ సిబ్బందిలో కొందరిని ఆయనకు పరిచయం చేశారు. వైట్‌హౌస్‌లో మొదటి అంతస్తు అంతటా ఆయన తిరిగివచ్చారు. అక్కడ ఆయన వైద్యుడు శస్త్రచికిత్స చేసేగదిని, సిబ్బంది భోజనంచేసే గదులను, స్విమింగ్‌పూల్‌ను చూచారు.

అణ్వస్త్ర వినియోగం

మాక్మిలన్ స్పష్టీకరణ

లండన్, డిసెంబరు 7:— అణ్వస్త్రాలను ప్రయోగించవలసిన అవసరం వచ్చినప్పుడు ఆవిషయమై తన మిత్రరాజ్యాలతో సంప్రదిస్తానని బ్రిటన్ మాటఇవ్వలేదని ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఇవాళ కామన్స్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

అయితే ఇటువంటి సంప్రదింపులు వాంఛనీయమని ఆయన అన్నారు.

సులేఖా వర్క్సు లిమిటెడ్

సులేఖా వర్క్సు లిమిటెడ్ ఫౌండర్సు డే ఉత్సవం నవంబరు 5 వ జదావ్‌పూర్, సులేఖా పార్కులో రామకృష్ణ మిషన్ స్వామి విశ్వాశ్రయానంద మహరాజ్ అధ్యక్షతన జరిగింది. అధ్యక్షుడు కంపెనీ సంస్థాపకుడైన శేటు అంబికాచరణ్ మైత్రాను, కంపెనీ సర్వతోముఖంగా ఇతోధిక వృద్ధి గాంచుటకు కారకులైన శ్రీ నాని గోపాల్ మైత్రాను, శ్రీ శంకరాచార్య మైత్రాను ప్రశంసించారు.

కొంతమంది పనివారికి బ్లాంకెట్లు పంచబడినవి.

సులేఖా వర్క్సు లిమిటెడ్ రజతోత్సవం కలకత్తా మేయరు అధ్యక్షత క్రింద జయప్రదంగా జరిగింది. వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు ఇవ్వబడ్డాయి.

ద్విసభ్య నియోజక వర్గాల విభజన బిల్లు

తయారై సిద్ధంగా ఉన్నదట

ఢిల్లీ, డిసెంబరు 6:— ద్విసభ్య నియోజక వర్గాల విభజన బిల్లు సిద్ధంగా ఉన్నదని, వాటిని విభజించాలన్న నిర్ణయం బిల్లులో ప్రతిపాదించిన మార్గాలకు అనుగుణంగా జరిగితే దానిని ఈ సమావేశంలోనే లోక్‌సభలో ప్రవేశపెట్టవచ్చునని హోం మంత్రి శ్రీ పంత్ నేటి సాయంకాలం తమ శాఖ పార్లమెంటు సంప్రదింపుల సంఘ సమావేశంలో తెలియచేశారని తెలుస్తున్నది.

ఈ సమస్యపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఈనెల 8 వ తేదీని వోటింగు తీసికొనబోతున్నది.

కాంగోలో మిశ్రమ మంత్రివర్గం

చర్చలు జరుగుతున్నట్లు జోసెఫ్ఇలియో ప్రకటన

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 7:— కాంగోలో కర్నల్ మొబుటూ ఏర్పాటు చేసిన కమీషనర్ల కౌన్సిల్ సభ్యులతోను, జోసెఫ్ ఇలియో మంత్రివర్గం సభ్యులతోను కాంగోలో ఒక మిశ్రమ మంత్రివర్గం స్థాపనకు చర్చలు కొనసాగుతున్నవని ఒక అభిజ్ఞవర్గంవారు నేడు అన్నారు.

కమిషనర్ల కౌన్సిల్ జనవరి మొదటితేదీని మంత్రివర్గం మార్పివేయబడగలదంటూ కాంగో సేనాని కర్నల్ మొబుటూ చేసిన ప్రకటన ఫలితంగా ఏర్పడదగు చిక్కులను వారించడానికే ఈ చర్చలు ఉద్దేశించబడ్డాయి.

టెల్‌అవీవ్, డిసెంబరు 5:— యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ తరఫున గూఢచారి చర్యలు జరుపుతున్నవనే ఆరోపణపైన ముగ్గురు ఆరబ్ యువకులకు టెల్‌అవీవ్ జిల్లా కోర్టు మొన్నను నాలుగు సంవత్సరాల మొదలు ఆరు సంవత్సరాల వరకు కైదుశిక్ష విధించింది.

భీమా ఉద్యోగుల కోర్కెలదినం

విజయవాడ, డిశంబరు 6:— జీవితభీమా కార్పొరేషన్ విజయవాడశాఖోద్యోగులు నిన్న అఖిలభారత కోర్కెలదినోత్సవం జరిపారు.

ఆత్మసాక్షి

మనది కర్మభూమి

అసలు మనదేశాన్ని 'కర్మభూమి' అన్నారు.

ఒకనాడీ సీమలో క్రతువులు, వ్రతాలు, యాగాలు, యోగాలు, త్యాగాలు, భోగాలు... తులతూగాయి.

ధర్మవ్రతాచరణ కోసం, ప్రతి జీవీ తాపత్రయపడుతూ వచ్చినకాల మది. కనుక ఆనాడు ఎదురైనవన్నీ సత్కర్మలు. . ఈనాడు మనకెదురవుతున్నవన్నీ దుష్కర్మలు. . .

అన్నిటికీ మూలకారణం అప్పుడూ, ఇప్పుడూ ఎప్పుడూ ఒక మూలశక్తే. ఆమె కాదంటే గాలి కదలదు. . వెలుగు మెదలదు. అందువల్ల సత్కర్మలతో ఆ పంచభూతాల్ని ఆరికట్టేందుకు ప్రయత్నించేవా రందరూ. . .

ఇప్పు డారాధించేది ఆ పంచభూతాల్ని కాదు ... వాటిస్థానంలో రకరకాలభూతాలు వచ్చి నిలిచాయి. వాటిని ఆరాధించడంలో, అరికట్టడంలో వుంది ఈనాటి జీవితమై భవమంతా.

వర్షాలు కురిపించు వరిచేలలోన

జలాన్ని మనకు అందించేది వర్షదేవుడని పూర్వం నమ్మి కొలిచేవారు. ఆయన్ని గూర్చి ప్రార్థనలు చేసేవారు. . పూజలు చేసేవారు. ఆనాటి జానపదుల పాటలు వినండి.

"వానదేవుడు నీకు
వరుణ చెల్లెళ్ళి
వర్షాలు కురిపించు
వరిచేల లోనా ! . . .
పండంటి మా చేలు
పండాలి పంట.
మార్పించి తెచ్చేరు
మూరు గరిసెల్లో.
పండించి తెచ్చేరు
పంటకాపుల్లూ. —

ఇలాటి కోరికలతో వర్షదేవుణ్ణి ప్రార్థించేవా రాబాలగోపాలం. ఆంతేనే కాదు పసిపిల్లల నోటి వెంట కూడా ఇలాటి స్తోత్రాలే వినిపించేవి—

"వానలు కురవాలి
వరిచేలు పండాలి
బుడుగో! బుడుగో.
మా గాదె నిండాలి
మా దాసి దంచాలి
బుడుగో. . బుడుగో.
మా అమ్మ వండాలి
మా బొజ్జ నిండాలి
బుడుగో! బుడుగో!

ఈ రోజుల్లో ఈ పాట లెవరిక్కావాలి. పల్లెల్లో పట్నాల్లో ఒకేరీతిగా సినిమా పాటలు పాడబడుతున్నాయి. . ఏడేళ్ల దాటని పిల్లలు కూడా. .

"ఊగెనే నా మన సూగెనే
ఉయ్యాల లూగెనే —'

అంటూ పాడుతూ కూర్చోవడం అలవాటైపోయింది. ధర్మాపారం కుర్రవాడు కూడా, మేష్టరు వచ్చేదాకా బల్లమీద దరువులేస్తూ...

"చిన్నారి చేతులకు
చిరుగాజా మోతలకు."

—అని పాడుకొంటూ వుంటాడు. పై స్థాయిలోకి పోతూవుంటాడు. ఇలాటిస్థితిలోకి దేశం మారడం ఎలాటికర్మమో చెప్పడ మేలా!...

ఓవర్సీయరు బాబూ !

ఇంతకూ చెప్పవచ్చిం దేమంటే ప్రజలు పంచభూతాల్ని ఆరాధించడం పూర్తిగా విస్మరించారు. పొలాలకు నీళ్లు కావాలంటే ఆరాధించేది వోవర్సీయర్‌ని. ఆయన తలుపెత్తితేగాని మాగాణిలోకి చారెడునీళ్లు రావు.

"వోర్సీలు బాబూ!
వో ఒర్సీలు బాబూ!
ఒక్కపూట తలుపెత్తు
వోర్సీలు బాబూ. . .
మాగాణి తడవాలి. .
మా ప్రాణం నిలవాలి. .
వోర్సీలు బాబూ. . .
వో ఒర్సీలు బాబూ. . . ."

ఇలాటి పాట ఈ రోజుల్లో ఎక్కువగా ప్రచారంలోకి రావల్సివుంది. ఎన్ని కాలువలు త్రవ్వినా, ఎన్నిసార్లు తలుపు లెత్తినా — పైన మెరుపు లేందే పంటలు పండడంకష్టం. . .

మెట్టపైర్లు ఈ వత్సరం వర్షాలు సరిగ్గా లేక నెరలు కొట్టుకుపోయాయి. రైతుల గుండెలు తల్లడిల్లి పోయాయి. వేరుశనగపంట పండింది. నేలలో పదును లేదు దున్నడానికి ! కుదుళ్లలో కుండెడు కుండెడు నీళ్లు పోసి మొక్కలు లాగుతున్నారు రైతులు.

చేటంత మబ్బులేక

చేటంత మబ్బుపట్టి, ఒక చిన్న జల్లు కురిస్తే రైతుల కీతిప్ప లుండవుగదా. . . నేల పదునై, పంట అదునై రైతుమనస్సు ఎంతో కుదుటపడేది. . నిజానికి వర్షదేవుడు మాటిమాటికీ — క్రొత్త అల్లుడిలాగా— అలిగి, కూర్చుంటున్నాడు. ఆయన దయతప్పితే రైతు కెన్నో తిప్పలున్నాయి. . రైతు తిప్పలు దేశానికి తీరని ముప్పు అనేది చెప్పక్కర్లేదుగదా!. .

నెగళ్లే యజ్ఞగుండాలు

'కర్మభూమి' అనే వాక్యాన్ని ఒక్క రైతులే సార్థకం చేస్తున్నారేమో ననిపిస్తుంది. కాయకష్టం చేసేది వారు. కడుపు కట్టుకొని ఇతరులకు దానంచేసేది వారు. ఎండలకూ, వానలకూ వోర్చేదివారు.. కండలుకరిగేలాగా పనిచేసేదివారు.

చలిలో పాపం వారు నెగళ్లు వేసుకొని పొలాలకు కాపలాలు కాస్తూవుంటారు. ఆ నెగళ్ళు ఈ కాలాన్ని అనుసరించి, పూర్వకాలపు యజ్ఞగుండాలకంటె గొప్పవి. ఆ రైతులు మన మునులకంటె ఋషులకంటె గొప్పవారు.

రైతు గొప్పదనం లోకం అక్షరాలా గుర్తించింది. వారికి కావలసిన సౌకర్యాలకోసం ప్రభుత్వం అనేకరకాల దోహదం కల్పిస్తోంది.

అపర భగీరథుడు

నెహ్రూజీ పంచవర్ష ప్రణాళికలద్వారా — అన్ని ప్రాంతాలకూ జలాన్ని అందించేందుకు, అనేక ఆనకట్టలు కడుతున్నారు... కాలువలు త్రవ్వుతున్నారు. . ఈ పూనికలో నెహ్రూజీ అపర భగీరథుడుగా అవతరించారు.

పూర్వం యాగాలు చేస్తుంటే, రాక్షసులు వచ్చి పాడుచెయ్యకుండా వాటిని కాపాడుతూ వుండేవారు దేవతలు. ఈ రోజుల్లో రైతులు సాగించబోయే 'సుభిక్ష'మనే మహాయజ్ఞాన్ని కాపాడడానికి నెహ్రూ ప్రభుత్వం వచ్చి అండను నిలిచింది.

రైతే రాజైతే

రైతే రాజైతే. .
ధాత్రే స్వర్గము కాదా!'

—అన్న వాక్యాలు సార్థకమయ్యే తరుణమిది. గాంధీజీ స్వప్నం కూడా అదే! ఈనాటి మన రాష్ట్రపతి రైతుకుటుంబానికి చెందినవాడు. మన కాంగ్రెసు అధ్యక్షుడు రైతు కుటుంబానికి చెందినవాడు.

ఇలాగే చాలామంది మంత్రులు రైతుకోవకు చెందినవారు. ఈవిధంగా ఆలోచిస్తే మనకు రైతురాజ్యం ప్రాప్తించింది.. అంతే కాకుండా పంచాయతీలకు స్వయంపరిపాలనాధికారాలిచ్చారు. .

రైతులోకం, ధైర్యంతో ముందంజ వేయడానికి అవకాశాలొచ్చాయి.. గ్రామజీవనం పువ్వుల పొలవెల్లిగా మారే సమయం వచ్చింది.

కనుక తక్కిన వారంతా రైతులకు దోహదం కల్పించడంలో తోడ్పడాలి. . వారితోపాటు దేశాభివృద్ధికార్యక్రమాన్ని అమలు చేయడంలో నిమగ్నులై వుండాలి.

ఆలా జరిగిన పక్షంలో దేశంలో, శాంతి, ధర్మం నెలకొంటాయి. పంచభూతాలు సైతం, మానవులలోగల నీతిని, నియమాన్ని అంచనా వేసి చూచుకొని వంచనమాని, సహకరించడానికి పూనుకొంటాయి. .

తన విధ్యుక్తధర్మాన్ని తాను నెరవేర్చే రైతు చేత పూజించబడే పవిత్రక్షేత్రాన్ని మించిన కర్మభూమి ఏం వుంటుంది! కనుక 'కర్మభూమి' అనే వాక్యాన్ని రైతులే నిలబెట్టాలి.

ప్రతియకరం ఒక యజ్ఞశాల

ప్రతి ఎకరం మాగాణి ఒక పవిత్ర యజ్ఞశాల. ఆ గట్టుపై నిలబడి, పంటవంక చూచి క్షణమాలోచిస్తే అందులోనుంచి ఎన్ని వందల అన్నం పళ్లాలో పైకివస్తున్న దృశ్యం మనకు కనిపిస్తుంది. ఎన్ని వందల ఆకలి ప్రాణాలో వాటి నందుకొని తిని, సంతోషపడుతూ,రైతుకు నమస్కరిస్తున్న దృశ్యం కనిపిస్తుంది.

ఈ అన్నదానంకోసం రైతు ఎంత శ్రమ పడుతున్నాడు? — ఎన్ని శ్రమల నెదుర్కొంటున్నాడు. అది అతని తపస్సు. . అతడు ఋషి. .

రామరాజ్యం—ప్రేమరాజ్యం

ఈ ఋషికి పంచభూతాలు మామూలుగా తోడ్పడితే — రైతురాజ్యం, రామరాజ్యం, — వీటితోపాటు ప్రేమరాజ్యం మనకు దర్శనమిస్తాయి. అందరి మనస్సులు శాంతిస్తాయి.

—రావూరు

ఒక్కరోజు తలుపెత్తు ఓర్సీలు బాబూ!

దరల అదుపుకు కంట్రోల్

(1 వ పేజీ తరువాయి)

ధరల విధానం సమస్యను పూర్తిగా పరిశీలించి తగిన సిఫారసులు చేయటానికి జాతీయాభివృద్ధి మండలి ఒక సంఘాన్ని నియమించిన దని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ఈ సంఘం సిఫారసులకోసం, వాటిపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకోసం ఎదురు చూస్తున్నామనికూడ వ్యవసాయమంత్రి చెప్పారు.

13 మందితో యు. పి. నూతన మంత్రివర్గం

రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం

లక్నో, డిసెంబర్ 7:—

ఉత్తరప్రదేశ్ కొత్తమంత్రి వర్గం శ్రీ చంద్రభానుగుప్త ముఖ్యమంత్రిగా నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేసింది.

రాజాభవన్‌లో గవర్నర్ డాక్టర్ బి. రామకృష్ణారావు ఈ పదవీ ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకారోత్సవం నిరాడంబరంగా 30 నిమిషాలలో పూర్తి అయింది. హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ కార్యదర్శులు, విధానసభ స్పీకర్ శ్రీ ఎ. జి. ఖేర్, కొందరు శాసన సభ్యులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ గుప్తకాక నేడు ముగ్గురు కేబినెట్ మంత్రులు, 5 గురు స్టేట్ మంత్రులు, 4గురు ఉపమంత్రులు మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు.

మరొక కేబినెట్ మంత్రిగా నియమించబడిన పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సుచేతా కృపలానీ ఒకటి రెండు రోజులలో ప్రమాణ స్వీకారం చేస్తారట.

మంత్రుల శాఖలు నేటి మధ్యాహ్నం ప్రకటిస్తానని శ్రీ గుప్త చెప్పారు. నేడు ఉదయం ప్రమాణ స్వీకారం చేసిన 14 మంది మంత్రుల పేర్లు ఇవి: ముఖ్యమంత్రి: శ్రీ సి. బి. గుప్త, మంత్రులు: శ్రీయుతులు హుకుంసింగ్ విసేన్, చరణ్‌సింగ్, ఆచార్య జుగల్‌కిశోర్, ముంగ్లాప్రసాద్, ముజాఫర్ హుసేన్, రామమూర్తి, డాక్టర్ సీతారామ్, కైలాస్ ప్రకాశ్. ఉపమంత్రులు: డాక్టర్ జవహర్‌లాల్ రోహతగి, శ్రీ రఫీజ్రీ, శ్రీ శాంతిప్రపన్నశర్మ, శ్రీమతి ప్రకాశవతిసర్.

వ్యయకర్తనకు శ్రీ గుప్త చర్యలు

తమ మంత్రివర్గం ఖర్చులు తగ్గించటానికి తీవ్రచర్యలు ప్రవేశపెట్టగలదని శ్రీ గుప్త నిన్న ప్రకటించారు.

మంత్రులు చిన్నకారులను మాత్రమే వాడుతారనీ, చిన్న చిన్న ఇండ్లలోనే నివాసముంటారనీ ఆయన చెప్పారు. ప్రస్తుతం మంత్రులుంటున్న పెద్ద పెద్ద భవనాలు ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చివేయబడగలవని ఆయన చెప్పారు.

మంత్రుల జీతాలు నెలకు 200 తగ్గిస్తామని, మంత్రుల వేతనంమీదకూడ కొన్ని విధిస్తారనీ, మంత్రుల పి.ఏ. ల ఖర్చులు కూడ తగ్గించబడగలవని ఆయన చెప్పారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి నివాసగృహంవద్ద ఉంటున్న పోలీసు సిబ్బంది ఇకముందు అలా ఉంచబడదని, రహస్య పోలీసులు మాత్రమే ఉంటారని ఆయన వివరించారు.

బాధ్యత ఎవరిది?

హైదరాబాద్, డిశంబరు 7:—

1960 ఆడిట్ రిపోర్టులో మరో విశేషం:—

1953 లో రు 35,233ల. విలువ గల గాల్వనైజ్ చేసిన ఇనపరేకులను పబ్లిక్‌వర్క్సుశాఖలో ఒక స్టోర్సుగుమాస్తా దొంగతనంగా అమ్ముకుని కంపెనీ బిల్లులను లెక్కలలో చూపించకుండా 1954 అక్టోబరు వరకు దాచిపెట్టాడు. 1954 నవంబరులో రేకులు పోయాయని ఆఫీసు అధికారికి తెలిసింది. స్టోర్సులో వస్తువులు అన్నీ సరిగా ఉన్నాయని ఇంజినీరు సర్టిఫై చేసిన పిమ్మట కంపెనీ బిల్లులను 1954 నవంబరు 1 న చెల్లించారు. 1954 నవంబరు 12 న గుమాస్తా విదేశానికి పారిపోయాడు. 1955 లో గుమాస్తాపై దాఖలుచేసిన కేసును 1957 జులై 11 న ఉపసంహరించుకున్నారు. స్టోర్సుకు రాని సొత్తుకు సొమ్ము చెల్లించడానికి బాధ్యులైన ఇద్దరిలో ఒకరు పెన్షన్ పుచ్చుకున్నాడు. రెండో వ్యక్తి పారిపోయాడు. ఉదార భావంతో 1959 జనవరిలో ఈ మొత్తాన్ని పారుపద్దుగా నిర్ణయించారు.

భద్రతా సంఘం సభ్యత్వం పెంపు

వి. రా. స. కార్యాలయం

న్యూయార్కు, డిసెంబరు 6:—

ఆఫ్రికా రాజ్యాలలో ఎర్పాటు ప్రాతినిధ్యం లభించడానికి వీలుగా భద్రతా సంఘం సభ్యత్వాన్ని హెచ్చించాలన్న ప్రతిపాదనలు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘం నేటిరాత్రి తిరస్కరించింది.

వస్త్రాలకు ధరలు నిర్ణయించమని టారిఫ్ కమిషన్‌కు ఉత్తర్వు

వస్త్రపరిశ్రమ ఖర్చులు మున్నగువానిపై పరిశీలన జరపవలసిందిగా కేంద్రం వివరణ

ఢిల్లీ, డిశెంబర్ 7:—

వస్త్రాలకు, నూలుకు మిల్లువద్ద చెల్లించవలసిన సరసమైన ధరలు నిర్ణయించవలసిందిగాను. ఈ ధరలలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి వ్యయాన్ని ఆధారంగా తీసికొని మార్పులుచేసే ఒక సూత్రాన్ని సూచించవలసిందిగాను కేంద్ర ప్రభుత్వం టారిఫ్ కమీషన్‌ను అడిగింది.

వివిధ రకాల వస్త్రాలూ, నూలు తయారుచేయడానికి అయ్యే ఖర్చులు వాటికి కావలసిన పెట్టుబడులు, ఆ పెట్టుబడులమీద వడ్డీలు, ఆ పెట్టుబడికి రావలసిన సమంజసమయిన లాభాలూ, మొదలైనవాటి నన్నింటినీ కమిషను పరిశీలించాలని ప్రభుత్వం కోరింది. ప్రభుత్వం పంపిన ఈ తీర్మానం నేడు ఇండియా అసాధారణ గజెట్‌లో ప్రచురించారు.

ఉత్పత్తి వ్యయంమీద వస్త్ర పరిశ్రమకు రావలసిన సరసమయిన లాభాలు ను నిర్ణయించే సందర్భంలో ఈ పరిశ్రమను ఆధునికీకరణచేసే ఖర్చులు మొదలైనవి కూడా దృష్టిలో ఉంచుకొనవలసిందిగా టారిఫ్ కమిషనుకు ప్రభుత్వం సూచించింది.

ఈ కమిషను పరిశీలన పూర్తిచేసి, తన నిర్ణయాలను ప్రభుత్వానికి అందజేయడానికి కొన్ని మాసాలు పడుతుందని ప్రభుత్వంకూడా అంగీకరిస్తుంది. అయినప్పటికీ ప్రత్తి సప్లయి పరిస్థితి సంతృప్తికరంగా ఉండటం చేత, ఈ లోగా ధరలు పెరిగే అవకాశం లేదని ప్రభుత్వం భావిస్తున్నది.

వస్త్రాల ధరలలోని పెరుగుదల న్యాయసమ్మతమైనదని వస్త్ర పరిశ్రమ భావిస్తూవుండగా, ఈ ధరల పెరుగుదల మూలంగా వినియోగదారులకు చేనేత పరిశ్రమలోని అసంఖ్యాక ప్రజలకు, చాలా యిబ్బందిగా ఉన్నదని ప్రభుత్వం భావిస్తున్నదనీ, అందుచే ఈ ధరల విషయాన్ని టారిఫ్ కమిషనుకు పంపవలసిన అవసరం ఏర్పడినదని ఈ తీర్మానం తెలుపుతున్నది.

ప్రత్తి ధరలు పెరగటంచేత, వస్త్ర పరిశ్రమ వేజ్‌బోర్డు నిర్ణయాలప్రకారం వేతనాలు పెరగటంచేత ధరల పెరుగుదల చాలాభాగం అనివార్యమని, పైగా లోగడ కలిగిననష్టాలను పూడ్చుకొనడానికి పరిశ్రమకు కొంత అవకాశం కూడా ఉండాలనీ వస్త్ర పరిశ్రమ వాదిస్తున్నదనీ, ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

వస్త్రాలు, నూలు, దేశంలోని అమ్మకం డిపోలకు పంపటంలో ఆ యా సంస్థలు అనుసరిస్తున్న పద్ధతులను, వాటికి అయ్యే ఖర్చులను కూడా టారిఫ్ కమిషను పరిశీలించి, సరసమయిన చిల్లర ధరలను కూడా నిర్ణయించాలని ప్రభుత్వ తీర్మానం విశదం చేస్తున్నది.

ఒక సంవత్సరం నుండి, ప్రత్తి, నూలు వస్త్రాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవని, నూలు ధరలు, వస్త్ర పరిశ్రమకు సంబంధించిన ఇతర ఖర్చులు పెరిగినవి, అమోదించి, వాటిని లెక్కకట్టి చూచినప్పటికి వస్త్రాల ధరలు ఇంతగా పెరుగవలసిన అవసరం లేదని, ప్రభుత్వం భావిస్తున్నదని ఈ తీర్మానంలో విశదం చేశారు.

అణ్వస్త్ర సైన్యం ఏర్పాటుచేసుకోవాలని ఫ్రాన్సు నిర్ణయం

పారిస్, డిసెంబరు 7:—

అణ్వస్త్ర సన్నద్ధ సైన్యాన్ని తనకు ప్రత్యేకంగా నిర్మించుకోవాలని ఫ్రాన్సు నిర్ణయించుకున్నది.

ఇందుకు సంబంధించిన బడ్జెట్ల కార్యక్రమానికి ధనాన్ని సమకూర్చే ప్రత్యేకమయిన బిల్లును జాతీయ అసెంబ్లీ ఇవాళ ఆమోదించింది.

ఆ బిల్లు యిప్పుడు శాసనమయింది.

పూర్వవిద్యార్థిసంఘం సమావేశం

భీమవరం, డిసెంబరు 6:—

భీమవరం కళాశాల ప్రాంతంలో యిటీవల జరిగిన సంఘటనదృష్ట్యా యీ నెల ఎనిమిదవ తేదీని జరుగ వలసిన పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం కాలం నిర్ణయంలేకుండా వాయిదా వేయబడిందని సంఘ కార్యదర్శి శ్రీ సాగి సత్యనారాయణరాజు తెలియజేస్తున్నారు.

కాంగోలో అంతర్యుద్ధ ప్రమాద పరిస్థితి

ఈక్వెటార్ రాష్ట్రానికి మొబుటూ బలాలు వెళ్లడంతో హెచ్చినట్లు పరిశీలకుల సూచన

లియోపోల్డ్‌విల్లీ, డిశెంబర్ 6:—

ఈక్వెటార్ రాష్ట్రానికి కర్నల్ మొబుటూ అదనపు బలాలను నేడు పంపడంతో అక్కడ అంతర్యుద్ధం రేగే ప్రమాదం హెచ్చినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఈక్వెటార్ రాష్ట్రం ఉత్తరభాగంలో కర్నల్ మొబుటూపట్ల విశ్వాసంకల సైనికులకు, శ్రీ పాట్రిస్ లుముంబాపట్ల విశ్వాసంకల సైనికులకు మధ్య సంఘర్షణ జరిగిందనీ, ఆ రాష్ట్రంలోని కోక్విల్‌హాత్‌విల్లీకి సుమారు 150 కమాండోలు వెళ్లారనీ మిత్రరాజసమితి వర్గాలవారు అన్నారు.

హోరియంటల్ రాష్ట్రం సరిహద్దులు మూసివేసినందున యిప్పుడు ఎవరైనా అక్కడనుంచి వెళ్లదలచినవారు స్టాన్లీవిల్లీ జిల్లా కమిషనర్ నుంచి అనుమతి తీసుకోవలసి వుంది.

మొబుటూ ప్రకటన

హోరియంటల్, ఈక్వెటార్ రాష్ట్రాల మధ్య గల సరిహద్దు ప్రాంతంలోని తమ సైనికులు జండార్మెరీ, లుముంబాపట్ల అభిమానంగల యువకులు జరిపిన ముట్టడులను చెదరగొట్టివేశారని కర్నల్ మొబుటూ అన్నారు.

శ్రీ లుముంబా యిప్పటికీ థీస్విల్లీ శిబిరంలోనే వున్నారనీ, ఆయనపట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారన్న వదంతులు పూర్తిగా అసంబద్ధమనీ కర్నల్ మొబుటూ అన్నారు.

"శ్రీ లుముంబా సైనికుల అదుపులో వున్నారు. ఆయనకు ఏమి జరుగుతుందని మీరు అనుకుంటారు?" అని కర్నల్ మొబుటూ ప్రశ్నించారు.

కిక్విట్ ప్రాంతంలో సైనికులకు, పౌరులకు మధ్య సాగుతున్న పోరాటంలో యుద్ధవిరమణ ఏర్పాటు జరిగిందని యిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

గత కొలది రోజులలోను 20 మంది పౌరులు నిహతులైనారనీ, కిక్విట్ పట్టణ ప్రాంతంలోని 20,000 మంది ప్రజలు లియోపోల్డ్‌విల్లీకి వచ్చారనీ ఒక వార్త తెలుపుతూవుంది.

లియోపోల్డ్‌విల్లీలో ప్రెసిడెంట్ జోసెఫ్ కసావుబూ ఇంటివద్ద కాపలావుంటున్న సైనికులను సమితి సైన్యాధికారులు ఉపసంహరించుకొన్నారు.

అమెరికా కొత్త ప్రెసిడెంట్ శ్రీ కెన్నెడీ సోదరుడు శ్రీ ఎడ్వర్డ్ కెన్నెడీ, మరి ముగ్గురు అమెరికన్ సెనెటర్లు శ్రీ ఫ్రాంక్‌చర్చి, గేల్ మెక్‌గీ, ఫ్రాంక్‌మోస్‌లు ఆఫ్రికాకు సహాయం చేయగల అవకాశాల పరిశీలనపై పర్యటన సందర్భంగా నేడు లియోపోల్డ్‌విల్లీకి వచ్చారు.

నిర్బంధానవున్న శ్రీ లుముంబా విషయంలో

(మిగతా 2 వ పేజీలో)

భాషా, భావ సమైక్యతలు భారతజాతికి అవసరం

భారతీయ భాష లన్నిటిపై సంస్కృత వాణి ప్రభావం

సాహిత్య ప్రాతిపదికను గురించి ఢిల్లీ విద్వద్గోష్ఠిలో కాకా కలేల్కర్, పణిక్కర్, ప్రభృతుల ప్రసంగాలు

ఢిల్లీ, డిసెంబర్ 7—

భారతీయ సాహిత్యము యొక్క ప్రాతిపదిక ఐక్యత అన్న విషయంపై ఈ నెల 4వ తేదీన న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో భారతీయ సంఘంవారి ఆధ్వర్యాన విద్వద్గోష్ఠి జరిగింది. ప్రముఖ గాంధేయ వ్యాఖ్యాత శ్రీ కాకాసాహెబ్ కలేల్కర్ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు సేట్ గోవిందదాస్, బెజవాడ గోపాలరెడ్డి, దేవులపల్లి రామానుజరావు, ప్రముఖ ఉర్దూకవి సాగర్‌నిజామీ, ఇంకా నగరంలోని అనేక భాషలకవులు, రచయితలు గోష్ఠికి విచ్చేశారు.

మొదట ఢిల్లీ విశ్వవిద్యాలయం హిందీ ప్రొఫెసర్ డా. నగేంద్ర, గోష్ఠిని ప్రారంభిస్తూ, భారతదేశంలో అనేక భాషా సాహిత్యాలు ఉన్నప్పటికిని, ప్రతి భాషలోను ఉత్తమ సాహిత్యమున్నప్పటికిని, భారతీయ సాహిత్యమంతా ఒకటేననీ, దానికి మూలమైన ఐక్యత ఒకటి కలదనీ అన్నారు. ఈ దేశంలో ఎన్నో మతాలున్నప్పటికీ సంస్కృతి మాత్రం ఒకటే. అందుచేత భారతీయ సాహిత్యంలో అంతర్గతమై వుండే మూలాంశములను కనుగొనడం కష్టమేమీకాదని అన్నారు. దక్షిణంలో తమిళం, ఉత్తరాన ఉర్దూ భాషలు తప్ప, మిగిలిన ఆధునిక భారతీయ భాషల సాహిత్యములన్నీ చారిత్రకంగా ఒకేకాలంలో ప్రాదుర్భవించాయి. అన్నీ వెయ్యి సంవత్సరముల చరిత్ర కలిగివున్నాయి. పైగా, అన్నింటిలో సమానాంతరమైన అభివృద్ధి కన్పిస్తుంది. అన్ని సాహిత్యాలూ ఈ దేశంలో వచ్చిన మతోద్యమాలకు వినియోగింపబడ్డాయి. అన్నిటిమీదా పాశ్చాత్య ప్రభావం ఏకకాలంలో పడింది. అసలు ప్రాచ్య పాశ్చాత్య సమ్మేళనం వల్లనే నేటి నవభారతం ఆవిర్భవించింది. అంతేకాక, ఈ సాహిత్యాల కన్నిటికీ సర్వసామాన్యమైన సాహితీ సంప్రదాయం ఒకటి వుంది. వాల్మీకి, వ్యాస, కాళిదాసాదుల రచనలు వీటికి శాశ్వత ప్రేరణలు. కాబట్టి, అనేక భాషలలో వ్రాయబడినప్పటికిని భారతీయ సాహిత్యమంతా ఒకటేనని శ్రీ నగేంద్ర అన్నారు.

రాజనీతిజ్ఞులు, సంస్కృత, మలయాళ భాషలలో పండితులగు శ్రీ కె. యం. పణిక్కర్ ప్రసంగిస్తూ సంస్కృతికి ప్రాతిపదిక మతమేనని అన్నారు. యూరపు సంస్కృతి క్రైస్తవమతంపై దాని భావాలపై ఆధారపడివుంది. అందుచేత మతము సంస్కృతి అవలంబనములుగా భావసమైక్యత కలుగుతుంది. ఉర్దూభాషకు ఇస్లాం మతము, పారసీభాష ముఖ్య ప్రేరకాలు. కనుకనే ఉర్దూ సాహిత్య సంప్రదాయం ఇతర భారతీయ సారస్వతములకంటె భిన్నంగావుంటుంది. భారతీయ సాహిత్య ఐక్యమునకు సంస్కృతము పట్టుగొమ్మ. పందొమ్మిదవ శతాబ్దంలో సంస్కృత వాఙ్మయము అనేకము భారతీయ భాషలలోకి అనువదింపబడ్డవి. ఆ తరువాత బ్రిటిషువారి కాలంలో దేశంరాజకీయంగా ఐక్యతపొందింది.

ఆ కాలంలోనే సార్వజనీనమైన విద్యా విధానంవల్ల కూడా ఆధునికుల భావాలు, ఆలోచనలు వారేప్రాంతం వారైనా ఒకే విధంగా రూపొందాయి. ఇంగ్లీషు ప్రపంచ భాష. మన సాహిత్యంపై ఆంగ్ల ప్రభావం వుంది. ఆంగ్లము మనకు కొత్త సాహితీరూపాలు ఇచ్చింది. ముఖ్యంగా మన వచన సాహిత్యం ఆంగ్ల రచనలు ఆదర్శంగానే పెంపొందింది. కాబట్టి ఆంగ్ల భాషా సాహిత్యములకు ఇకముందుకూడా స్థానం వుంటుంది. హిందీ జాతీయ భాష అయినప్పటికీ అది యితర భారతీయ సాహిత్యములపై ఎన్నటికీ ప్రభావం చేయజాలదు. కారణమేమంటే, ఇతర భారతీయ భాషా సాహిత్యాలన్నీ బాగా అభివృద్ధి చెందినట్టివి. ఒక్కసంస్కృతానికి మాత్రమే భారతీయ భాషా సాహిత్యములను ప్రభావితం చేసే శక్తి వుంది. ఆధునిక కాలంలో ఆంగ్ల భాషయొక్క ఆధికారం కాక, దానితో సహవాసము, భారతీయ భాషా సాహిత్యాలు సుసంపన్నమగుటకు తోడ్పడ గలదని శ్రీ పణిక్కర్ అన్నారు. లిపి విషయం ప్రస్తావిస్తూ ఒక్క తమిళం తప్ప యితర భాషలకు అక్షరమాల ఒకటేనని, హిందీ అక్షరమాలను కొద్దిగా సంస్కరించే విషయాన్ని ప్రాజ్ఞులు పరిశీలించాలని అంటూ, భారతీయ భాష లన్నిటిలో దేవనాగరి లిపిలో ఒకే రకం ప్రచురణలు వెలువడినట్లయితే ఐక్యతకు దోహదము కలుగ గలదని అన్నారు.

అస్సామీ రచయిత శ్రీ నీలమణి ఫూకన్ భారతీయ సంస్కృతికి ఇతర సంస్కృతులను తనలో ఉదారంగా లీనం చేసుకొనే స్వభావం కలదన్నారు. అందుచేత భారతీయ సాహిత్యానికి కూడా ఒక విశిష్టత ఉంది. అది ఇవ్వవలసిన సందేశం ఉంది. గాంధీ తత్త్వము పెట్టుబడిదారీ విధానానికీ, మార్క్సిజానికీ మధ్య సామరస్యం సమకూర్చ గలదు. నేటి ప్రపంచానికి కావలసింది సహజీవనం అని ఉద్ఘాటించారు.

శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు మాట్లాడుతూ భారతీయ సాహిత్యముల ఐక్యత విషయంలో సందేహ మక్కరలేదంటూ, మన సాహిత్యం మతదృక్పథం రీత్యాగాక సృజనాత్మకంగా గొప్పదన్నారు. తాము ప్రతిపాదించిన అమలిన శృంగార సిద్ధాంతాన్ని వివరించారు. శృంగారమంటే ఏమిటి అని ప్రశ్నించి, సుదీర్ఘంగా సోపపత్తికంగా వివరించారు.

ఆ పిమ్మట ప్రసిద్ధ హిందీ నవలా రచయిత శ్రీ జైనేంద్ర కుమార్ ప్రసంగిస్తూ శ్రీ కె. యం. పణిక్కర్ ప్రస్తావించిన కొన్ని అంశాలకు పరోక్షంగా సమాధానాలు చెప్పారు. భారతదేశం పూర్వం రాజకీయంగా అనేకముంది రాజుల పరిపాలనక్రింద వున్నప్పటికీ సాహిత్యకంగా ఐక్యత కలిగి వుండన్నారు. ఈ ఐక్యతకు ఏడు కారణాలు చూపించారు. 1. సంస్కృత భాష, 2. రామాయణ భారతాది మహా కావ్యములు, 3. ప్రసిద్ధ పుణ్యక్షేత్రములు, 4. ధర్మోన్ముఖమైన దృక్పథము, 5. పారలౌకిక చింతన, 6. దర్శనములు, 7. సంస్కారము, మన దేశంనుంచి ఇతర దేశాలకు విజేతలు పోలేదు. ధర్మసందేశకులు పొయ్యారు. కథలు గాథలద్వారా ఒకే ధర్మం అభివ్యక్తీకరింపబడింది. వెనుక కేంద్ర ప్రభుత్వమనేది ఎప్పుడూ లేనందువల్ల దేశమంతటికీ ఒకే జాతీయభాష అవసరం లేకపోయింది. సంస్కృతము లాక్షణికులకు, ప్రాకృతము పామరులకు భాషలుగా వుండేవి. అవి రాజకీయ వ్యవస్థలు కావు. బ్రిటిషువారి కాలంలో ఏర్పడ్డ జాతీయత సరుక్రొత్తది కాదు. అందుకే కొన్ని మినహాయింపులున్నాయి. భారతదేశ ఐక్యతకు మహాపురుషుడు గాంధిజీ. ఆయన ప్రారంభించిన 'జాతీయోద్యమం' వల్ల దేశమంతా ఏకోన్ముఖమైంది. పరాధీన భారతంలో వివిధ భాషలు ఆంగ్లేయ ప్రభావంతో దేని

(మిగతా 6 వ కాలంలో)

(4 వ కాలం తరువాయి)

దారిని అది అభివృద్ధి చెందాయి. సాహిత్య విషయకంగా దేశ ఐక్యతరాలేదు. కాని నేడు మనది స్వతంత్ర భారతము. ఇప్పుడు మనకు సాహిత్య సమైక్యము ముఖ్యమైన సమస్య. విశ్వప్రగతి మారుతూవుంది. అందుకు అనుగుణంగా మనం భాషాసమైక్యత, భావసమైక్యత సిద్ధింప జేసుకోవాలి అని శ్రీ జైనేంద్రకుమార్ అన్న మాటలతో సదస్యులంతా ఏకీభవించారు.

గోష్ఠికి అధ్యక్షత వహించిన శ్రీ కాకాసాహెబ్ కలేల్కర్ తమ ముగింపు ప్రసంగంలో సంస్కృతికి ప్రాతిపదిక మతమని శ్రీ పణిక్కర్ అన్నమాట ఇలియట్ సూక్తి అన్నారు. మరి భారతీయ మతము, ధర్మము కేటాగావుండేవి కావు. హైందవ ధర్మం సమన్వయ స్వభావం కలది. అసలు హిందూ మతము అనేకమతముల కుటుంబము. మనం ఎంతసనాతనులమో అంత సమన్వయకారులముకూడా. ధర్మభేదము, భాషాభేదము వున్నప్పటికీ మన సంస్కృతికి ఒక వైశిష్ట్యం వుంది. ఏదేశంనుంచి మంచి వచ్చినా మనం స్వీకరిస్తాము. ఇరాన్ సంస్కృతిని స్వీకరించి లీనం చేసుకున్నాము. మనల నందరినీ ఏకంచేసేది సంస్కృతము. ఇది సంస్కృత కుటుంబము. అయితే కేవలం సంస్కృతంవల్లనే ఈ దేశ ఐక్యత నిలువజాలదు. ఇతర భాషలూ పెంపొందాలి. అన్ని భాషలకు సామరస్యము, ఐక్యము ఏర్పడాలి. ఇంగ్లీషు వల్ల లాభం పొందవలసిందే. కాని మన పంథా మనకుండాలి. ఇప్పుడు కావలసింది విశ్వరక్షణ. చింతన కావాలి. సంఘీభావం కావాలి. భారతదేశానికి భాషైక్యత, సాహిత్య ఐక్యత ముఖ్యం అని ప్రబోధించారు.

కొత్తగూడెం నుంచి విశాఖపట్నానికి బ్రాడ్ గేజి రైలుమార్గం

భద్రాచలం మీదుగా నిర్మించాలని కేంద్రానికి రాష్ట్రం సిఫారసు

హైదరాబాద్, డిసెంబర్ 7:—

కొత్తగూడెంనుంచి భద్రాచలం మీదుగా విశాఖపట్నానికి బ్రాడ్‌గేజిరైలు మార్గం నిర్మించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం భారత ప్రభుత్వానికి సిఫారసుచేసిందని విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీ ఎం. సత్యనారాయణరాజు అడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి తరఫున సమాధానమిస్తూ ఆయన ఈ విషయం తెలియజేశారు.

భద్రాచలానికి బస్తరు జిల్లాలోని బైలదిల్లకు మధ్య ఒక లింక్ ఏర్పాటు చేయవలసిందిగా కూడ రాష్ట్రప్రభుత్వం సూచించినదని శ్రీ పట్టాభిరామారావు చెప్పారు.

బైలదిల్ల కొత్తవలస మార్గంమీద రైల్వే శాఖ యిప్పుడు ఒక సర్వే జరుపుతున్నదనీ, ఈ మార్గం ఏ యే ముఖ్యమయిన పట్టణాలగుండా, వ్యాపార కేంద్రాల మీదుగా వెళ్ళగలదో ఇప్పుడే చెప్పటం సాధ్యం కాదనీ, కూడా మంత్రి చెప్పారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సముద్రతీర ప్రాంతాలలో అధికంగా ఉప్పు తయారు చేయడానికి ప్రభుత్వంముందు పథకం ఏదీ లేదని ఆయన చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, రాష్ట్రములో ఉక్కు, రోలింగు మిల్లు ఏర్పాటుచేసే విషయం కేంద్రప్రభుత్వం మంజూరు చేయవలసిన ప్రాథమిక దశలోనే ఉన్నదని శ్రీ పట్టాభిరామారావు చెప్పారు.

గత సంవత్సరం రాష్ట్రంలో మిగులు బియ్యం 6,76,400 టన్నులని అంచనా వేయబడినదని వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ విశ్వేశ్వరరావుకు తెలియచేశారు.

1959 నవంబరు, డిసెంబరులలోనూ, ఈ సంవత్సరం జనవరిలోనూ పశ్చిమ బెంగాలు, బొంబాయి, మద్రాసు, కేరళ రాష్ట్రాలుకూడా కేంద్రంఖాతాలో 4,287 టన్నులబియ్యం పంపబడినవనికూడా ఆయన చెప్పారు.

బియ్యం దిగుమతులు

అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ బర్మా, పంజాబ్ ప్రాంతాల నుంచి ఆంధ్రప్రదేశానికి కొంత బియ్యం దిగుమతి అయినమాట వాస్తవమే అని మంత్రిగారు అన్నారు.

రాష్ట్రంలో 6 లక్షల టన్నుల బియ్యం అదనంగా మిగిలిఉండికూడా ఇతర ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకోవడం ఎందువల్ల జరిగిందని ప్రశ్నించగా, కనీసాదాయ కుటుంబాల వారికి చౌకరేట్లపై సరఫరా చేయడానికిగాను ఈదిగుమతులు జరిగాయని శ్రీ రామచంద్రారెడ్డి సమాధానం చెప్పారు. స్థానికంగా లభించే బియ్యం ధర హెచ్చుగా ఉంటున్నది కనుక, బర్మానుంచి దిగుమతి చేసుకున్న సరుకును కేంద్రప్రభుత్వ సబ్సిడీతో చౌకడిపోల ద్వారా కొరత ప్రాంతాలలోని ప్రజలకు తక్కువ రేట్లకు అందజేయడం జరుగుతున్నదని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఎగుమతిచేసే బియ్యానికి ఎంతరేటు నిర్ణయింప బడిందని ప్రశ్నించగా, భారత ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠధర చెల్లింప బడుతున్నదని శ్రీ రామచంద్రారెడ్డి సమాధానం చెప్పారు.

ఎయిర్‌కండిషన్డ్ గిడ్డంగులు

అదే సభ్యుడు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆంధ్ర ప్రాంతంలో, ఎయిర్ కండిషన్డ్ గిడ్డంగులను నిర్మించే ప్రతిపాదన యేదీ ప్రభుత్వ దృష్టిలో లేదని మంత్రిగారు అన్నారు.

అయితే, కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ వారుపుట్టుకకు పొగాకు నిల్వచేసే నిమిత్తం గుంటూరులోను పళ్లు, కూరగాయల నిమిత్తం హైదరాబాద్‌లోను రెండు 'ఎయిర్ కండిషన్డ్' గిడ్డంగులను నిర్మించడానికి సంకల్పించారని ఆయన తెలియజేశారు.

భూసారపరిశీలన

శ్రీ విశ్వేశ్వరయ్యగారు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో భూసార పరిశీలన కార్యక్రమం కొనసాగింప బడుతున్నదనీ, కృష్ణా జిల్లాలో 3 గొట్టపు బావులు పశ్చిమ గోదావరి జిల్లాలో 4 గొట్టపు బావులు (బోర్‌హోల్ వెల్స్) త్రవ్వబడ్డాయనీ, వీటిలో ఆరింటి నీరుపడిందనీ శ్రీ రామచంద్రారెడ్డిగారు తెలియజేశారు.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 7:—

సన్నబియ్యం	62.00	నుండి	74.00
నూతకబియ్యం	50.00	,,	52.00
అక్కుళ్ళు	51.00	,,	60.00
నెం 19	53.00	,,	55.00
నెం 24	65.00	,,	67.00
కుసుమ	59.00	,,	60.00
కట్‌వెల్	60.50	,,	61.00
డి. బి.	62.00	,,	63.00
యస్. కె. కె.	62.50	,,	64.50
గోధుమ ఎరుపు	48.00		50.00
జవార్ గుండు	37.50	నుండి	47.50
జవార్ బద్ద	35.00	నుండి	36.75
జవార్ పసుపు	31.00	నుండి	33.00
పెసలు	46.00	,,	47.00
పెసరపప్పు	65.00	నుండి	66.00
కందిపప్పు పెద్దది	60.00	నుండి	60.00
కందిపప్పు చిన్నది	53.50	నుండి	58.00
మినుములు	46.50	నుండి	47.50
మినపప్పు	62.50	నుండి	64.30
శనగలు	44.50	నుండి	47.50
శనగపప్పు	56.25	నుండి	57.15
బెల్లం	38.00	నుండి	50.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 7:—

బంగారం:	
ఓపెనింగ్	134.25
క్లోజింగ్	134.00
వెండి	
నాణెపురేటు	225.50

హైదరాబాద్ స్టాక్ ఎక్స్‌చేంజి

హైదరాబాద్, డిసెంబర్ 7:—

అజాంజాహి	70.00
యం. ఎస్. కె. మిల్స్	2.50
డి. బి. ఆర్. మిల్స్	90.00
ఉస్మాన్‌షాహి	48.00
నిజాం షుగర్	66.00

విజయవాడ హైవేస్ పనివారల సమ్మె సమస్య

అసెంబ్లీలో మంత్రి శ్రీ అల్లూరి వివరణ

హైదరాబాదు, డిశంబరు 6:—

విజయవాడలో గల హైవేస్ పనివారలు ఈనెల 12 నుంచి సమ్మె చేస్తామని ఇచ్చిన నోటీసు సందర్భంగా నేడు శాసనసభలో ప్రవేశపెట్టబడిన "కాల్ అటెన్షన్" తీర్మానం ప్రధాన విషయమైంది. ఈ తీర్మానాన్ని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రతిపాదించారు. తన ప్రసంగంలో హైవేసు పనివారల జీతాల సమస్య, ఇతర కోర్కెలూ చాలాకాలంగా ప్రభుత్వంముందు అపరిష్కృతంగా వున్నాయి అన్నారు.

పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఒక ప్రకటన చేస్తూ హైవేస్ శాఖ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి ప్రభుత్వానికి ఈనెల 12 నుంచి సమ్మెచేస్తామని తెలియజేశారన్నారు. పనివారలు ముఖ్యమైన కోర్కెలు— (1) జీతాలు సవరింపు, క్రొత్తస్కేళ్ల అమలు, నిర్మాణశాఖ, విద్యుచ్ఛక్తి శాఖల పనివారితో బాటు ఇవ్వాలని (2) పనివారలను రాష్ట్రీయం చేయాలనీ (3) సర్వీసు నిబంధనలు (4) టి. ఎ. మొదలైనవాటితో బకాయిలు అలాగే కృష్ణా డివిజన్ ఉద్యోగుల కోర్కెలు కూడా ఇలా వున్నాయి. (1) పే కమిటీ రిపోర్టును అమలు చేయాలి. (2) సర్వీసు నిబంధనలు, పనివారలను రాష్ట్రీయం చేయడం (3) బకాయిలు (4) డెప్యుటేషన్ అలవెన్సు, మొదలగు. ఇందులో మొదటి మూడు కోర్కెలను గురించిన కొన్ని ప్రతిపాదనలు చీఫ్ ఇంజనీరువద్ద నుండి ప్రభుత్వానికి వచ్చినవనీ, అవి ప్రభుత్వం వారి పరిశీలనలో వున్నవనీ మంత్రి అన్నారు. పనివారల వర్గీకరణ కొత్త జీతాలతో జరిగినతర్వాత తక్కిన సమస్యలు విచారింపబడగలవని మంత్రి అన్నారు.

హైవేస్ పనివారలకోర్కెలనుగురించి మంత్రి ప్రసంగిస్తూ 'పేకమిటీ'కి 'వర్కర్ల'తో సంబంధం లేదన్నారు. రోడ్డుల నిర్మాణం, మెయింటెనెన్సు మొదలగు విషయాలు చూసే పనివారల జీతాల సమస్యలు ప్రభుత్వం నియమించిన కనీస వేతనాలసంఘ సిఫార్సుల దృష్ట్యా ఆలోచనలో గలవన్నారు.

హైవేస్ శాఖ చీఫ్ ఇంజనీరునుండి గ్యాంగు పనివారలను రాష్ట్రీయం చేసే విషయంలో సవరించబడిన ప్రతిపాదనలువచ్చినవనీ, పరిశీలిస్తున్నామనీ కూడా అన్నారు.

ఇతర కోర్కెల విషయంలో తాము కోరిన కొన్ని వివరణలు రాగానే పరిశీలన జరుగగలదని ఆయన హామీ ఇచ్చారు.

తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో ప్రశాంతి

ప్రధాని శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 7:—

ఇండియా, తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో శాంతి భద్రతల పరిస్థితి తృప్తికరంగానే వున్నదని యిటీవల సిల్హెట్ దగ్గర జరిగిన సంఘటన బందిపోటు దొంగతనం అయివుండాల్నని, ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

ఒక ఆడపిల్ల నిహతురాలైన ఈ సంఘటన వివరాలు యింకా ప్రభుత్వానికి అందలేదనీ, అందగనే తాను సభకుతెలియచేయగలనని శ్రీ నెహ్రూ అన్నారు. సరిహద్దులో భద్రతకలదనీ, అయితే ఏదో ఒక మూల జరిగే దొంగతనాల విషయంలో తాను పూచీ యివ్వజాలనని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

నెహ్రూకు కృశ్చేవ్ లేఖ

(1 వ పేజీ తరువాయి)

పడల గలదని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

"కాంగోలో శాంతి స్థాపనపట్ల అందరూ ఆందోళన చెందుతున్నమాట నిజమే. కాని ప్రాక్ పశ్చిమ రాజ్యకూటాల మధ్య చెలరేగిన ప్రచ్ఛన్న యుద్ధఫలితంగా మొదటినుండి సమితి విషమ పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. కాంగోలో శాంతిస్థాపనపైనే ఆఫ్రికాలో క్రమబద్ధమైన అభివృద్ధి ఆధారపడి ఉంది.

లియోపోల్డ్ విల్లీలోని భారత కార్యాలయానికి పంపిన కొన్ని పెట్టెలను కర్నల్ మొబుటూ సైనికులు స్వాధీనం చేసుకోవడంపట్ల భారత ప్రభుత్వం అందజేసిన అసమ్మతిని సమితి అధికారులనుండి సమాధానం వచ్చింది. ఒక భారత కార్యాలయానికి చెందినవి మాత్రమే కాకుండా, ఇతరదేశాల రాయబారుల విషయంలో కూడా కర్నల్ మొబుటూ సైనికులు ఇలాగే ప్రవర్తిస్తున్నారని ఈ సమాధానంలో ఉంది.

లుముంబా పట్ల కర్నల్ మొబుటూ సైనికుల అమానుష ప్రవర్తనపట్ల ఆఫ్రికా రాజ్యాలలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ఈ సందర్భంలో ఇండియాకూడా చాల ఆందోళన చెందుతున్నది.

షోంబేకు బెల్జియమ్ ప్రభుత్వ బిరుదం

బ్రస్సెల్స్, డిసెంబరు 7:—

కాంగోనుండి వేరుపడిపోయి కటాంగా రాష్ట్రానికి స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన షోంబేకు బ్రస్సెల్స్‌లో బెల్జియమ్ ప్రభుత్వం సన్మానం చేసింది. 'గ్రాండ్ కార్డర్ ఆఫ్ ఆర్డర్' అనే బిరుదాన్ని షోంబే యిచ్చారు. షోంబే "ధైర్య సాహసాలకు" బెల్జియమ్ ఇచ్చిన గౌరవ ఇది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబరు 7:—

నేటి ఓపెనింగ్	32.50
నేటి క్లోజింగ్	32.57

ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక

సంక్రాంతి ప్రత్యేక సంచిక

128 పేజీలు 50న.పై.

రంగు రంగుల చిత్రాలతో, రమ్యమైన దృశ్యాలతో, విలువైనవ్యాసాలతో వెలువడనున్నది

రు. 250, 150, 100 లు బహుమతులు పొందిన గొప్పకథలీ సంచికలో ప్రచురింపబడుచున్నవి.

ఇవిగాక ఉత్తమోత్తమమైన చిత్రాలతో, ఉజ్జ్వలమైన గేయములతో, ఆకర్షణీయమైన వ్యాసములతో, సంక్రాంతిశోభను వెల్లివిరియించు రంగుల చిత్రాలతో అతి సుందరముగా వెలువడనున్నది

చక్కని ముగ్గులతో, సంక్రాంతి వ్యాసాలతో, బొమ్మల కొలువులతో నిండిన ప్రమదావనం ఈ సంచికకొక ప్రత్యేక ఆకర్షణ.

తారామణుల వ్యాసాలతో, ఫొటోలతో వెలుగొందే చిత్రప్రభ మరి ఒక ఆకర్షణ

ఇవిగాక నృత్య, శిల్పశాఖలకు చెందిన వ్యాసాలు, చిత్రాలు ఈ సంచికలో ఎన్నిటినో కన్నులపండువుగా చూడవచ్చు.

పాఠక లోకానికిది ఒక అపూర్వ అవకాశం. ఏజెంట్లకు మహదవకాశం.

మీ కాపీలకు నేడే త్వరపడుడు.

ఏజెంట్లు తమ ఇండెంట్లను 13 తారీఖులోగా అందచేయవలెను. లేనిఎడల కోరినన్ని కాపీలు పంపజాలము.

సర్క్యులేషన్ మేనేజర్,
'ఆంధ్రప్రభ', విజయవాడ

గరీబ్

అపాయానికి ఉపాయమే విరుగుడు



"15 రోజులలోగా యీ స్థలాన్ని ఖాళీచేయుమని కామందు నోటీసు పంపాడు." "మూడు నెలలలో ఖాళీ చేస్తామని మనకు ఆయనతో చెప్పు" "ఆయన మనమీద దావా వేస్తే" "ఆయన అలాంటిపని ఎన్నడూ చెయ్యడు అలాచేస్తే యింకా ఎక్కువ ఆలస్యమవుతుంది!"

సుఖాంత చలన చిత్రము

దగ్గు నివారించబడును

నా దగ్గు భరించ లేనంత ఎక్కువైంది నేను నరియైన పని చేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ సీసా కోసం సరాసరి నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లితిని. ఈ మంచియైన పెప్స్ బిళ్లలను చప్పరింపుచుండగా, నా బాధ మాయమైంది.

అందలి శమనకర ఆవిరులు క్రిములను నిర్మూలించివేసినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్ళలైన పెప్సును ఎల్లప్పుడూ దగ్గర ఉంచుకొంటున్నాను.

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

పి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి,

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ. 86, వైవియప్ప నాయక్‌వీధి, మద్రాసు—3.

ఇండియాకు అమెరికాచే కొత్తగా రు. 54 కోట్ల ఋణం

—: x :—

ఒప్పందాలపైన సంతకాలు

ఢిల్లీ, డిసెంబరు 6:—

అమెరికా అభివృద్ధి ఋణనిధినుంచి 54.3 కోట్ల రూపాయలు (11 కోట్ల 41 లక్షల డాలర్లు) ఇండియా కిచ్చే ఒప్పందంపైన ఇండియా, అమెరికాలు నిన్నను సంతకాలు చేసినవి.

ఈ ఋణాలను రూపాయలలో తిరిగి చెల్లించవచ్చు.

అభివృద్ధి ఋణనిధినుంచి ఇంత పెద్ద మొత్తం ఏదేశానికీ ఇంతవరకు లభించలేదు.

అభివృద్ధి ఋణనిధి ఆమోదం పొందిన మరి మూడు ఋణాలు (ఇంకా వీటన్నైన సంతకాలు జరగలేదు) కూడా కలిపి చూస్తే, ఇండియాకు మొత్తం 201.5కోట్ల రూపాయలు (42కోట్ల 33 లక్షల డాలర్లు) లభిస్తవి.

కేంద్ర ఆర్థికమంత్రి కార్యాలయంలో ఈ ఒప్పందంపైన సంతకాలు జరిగినవి. ఈ సమావేశానికి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి అధ్యక్షత వహించారు.

కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా ఇండియా తరపున, అభివృద్ధి ఋణనిధి మానేజింగు డైరెక్టర్ శ్రీ వాన్స్‌బ్రాండ్ తన సంస్థ తరపున ఈ ఒప్పందంపైన సంతకాలు చేశారు.

ఆదే సమయంలో, పారిశ్రామిక పెట్టుబడి సంస్థకు పదికోట్ల డాలర్ల ఋణమివ్వడానికి గాను ఇండియా, అమెరికాలమధ్య వేరొక ఒప్పందంపైన సంతకాలకు వాషింగ్టన్‌లో ఏర్పాటులు జరిగినవి.

టిబెట్‌లో కాశ్మీర్ ముస్లిముల అరెస్టు

పదకొండు మందిలో ముగ్గురి విడుదల

ఢిల్లీ, డిశంబరు 5 :—

టిబెట్ అల్లర్లలో పదకొండుమంది కాశ్మీర్ ముస్లిములను చైనావారు అరెస్టుచేశారనీ, వారిలో ముగ్గురిని విడిచిపెట్టారనీ, నేడు లోకసభలో విదేశ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ యస్. ఏ. ఖాన్ తెలియజేశారు.

మిగతావారిలో నలుగురు నిర్బంధంలో ఉన్నారనీ, నలుగురు ఖైదు అనుభవిస్తున్నారనీ చెప్పారు. ఈ అరెస్టుల తరువాత టిబెట్‌లో కాశ్మీర్ ముస్లిముల నెవ్వరినీ అరెస్టు చేయలేదని మరొక ప్రశ్నకు సమాధాన మిస్తూ చెప్పారు.

ఏ నేరాలకు వీరిని అరెస్టు చేశారని శ్రీ రఘునాథ్‌సింగ్ ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా సమాధాన మిచ్చారు:—"చైనా అధికారులకు అయిష్టమైన పద్ధతిలో వారు నడిచి ఉంటారని నా భావం."

ఇండియాలో వ్యవసాయ శిక్షణ కేంద్రాలు

ఏర్పాటుకు జపాన్ ఆర్థిక సాంకేతిక సహాయ వాగ్దానం

టోకియో, డిసెంబరు 6 :—

వ్యవసాయ శిక్షణ, నిర్వహణకేంద్రాల ఏర్పాటు విషయంలో ఇండియాతో ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని నెరపడానికి జపాన్‌ప్రభుత్వం సమ్మతించిందని, జపాను విదేశాంగశాఖ నిన్నను ప్రకటించింది.

ఈ విషయాన్ని టోకియోలోని ఇండియా రాయబారకార్యాలయంద్వారా ఇండియా ప్రభుత్వానికి గతవారం తెలియచేసినట్లుకూడా ఆ శాఖ వెల్లడించింది.

జపాను ఈ కేంద్రాలకు అవసరమయిన యంత్ర పరికరాలను సరఫరా చేస్తుంది. శిక్షకులను, ముఖ్యంగా వరిపంట నిపుణులను పంపిస్తుంది. ఈ కేంద్రాలను 5 జిల్లాలలో ఏర్పాటుచేయడానికి అమెరికా ఆర్థిక నిపుణుల సహాయంతో ఇండియా ఒక కార్యక్రమాన్ని రూపొందించుకున్నది. ఈ కేంద్రాలలో ప్రతిదానికీ ఆదర్శవ్యవసాయ క్షేత్రా లుంటవి.

ఉభయ దేశాలమధ్య వ్యాపారాన్ని విస్తరింపచేయడానికిగాను ఇండియాకు రుణాన్ని ఇంకాఎక్కువగా యివ్వాలని నిశ్చయించుకున్నట్లు కూడా జపాను ప్రభుత్వం తెలియజేసింది.

పశ్చిమ బెంగాలులో చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి శిక్షణ కేంద్రాన్ని ఒకదానిని గత సంవత్సరంలో జపాన్ అక్కడ ఏర్పాటుచేసింది.

పారిస్‌లో హొటల్‌పై దాడి

ఇరువురి మరణం

పారిస్, డిసెంబరు 4:—

నేడిక్కడ ఒక హొటల్‌లో నివసిస్తున్న వారిపై అజ్ఞాత వ్యక్తులు కొందరు దాడిజరిపి తుపాకులు పేల్చగా, ఇరువురు మరణించారు. మరి ఆరుగురికి తీవ్రమైన గాయాలు తగిలినవి. ఈ సంఘటన జరగడానికి కారణాన్ని ఇంత తొందరలో వూహించగల అవకాశంలేదని పోలీసులు చెబుతున్నారు. సంఘటనలో గాయపడినవారు, మరణించినవారు, అందరూ యూరోపియన్లే.

లియు షావో-చి

హాంకాంగు, డిసెంబరు 5 :—

చైనా ప్రభుత్వాధినేత శ్రీ లియు షావో-చి నిన్నను మిన్‌స్క్ (బైలో రష్యా) చేరినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది. చైనా-రష్యా మైత్రి కలకాలం వర్ధిల్లాలి అని ఆయన ఆ సందర్భాన అన్నారు. ఈ మహామైత్రీసమైక్యతలను ఏదో ఒక విధంగా విచ్ఛిన్నం చేయాలని సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారనికూడా ఆయన ఆరోపించారు.

మాజీ ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ క్వయూం

ట్రిబ్యునల్ ఆదేశానుసారం ప్రజాజీవితంనుంచి నిష్క్రమణ

రావల్పిండి, డిసెంబరు 6:—

వాయువ్య సరిహద్దురాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రద్దు అయిన ముస్లింలీగ్ మాజీ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ క్వయూంఖాన్, ప్రజా జీవితంనుంచి నిష్క్రమించడానికి అంగీకరించారని తెలియవస్తున్నది.

అవినీతికి పాల్పడిన రాజకీయవాదిగా, శ్రీ క్వయూం ఖాన్‌ను, పాకిస్థాన్ ప్రత్యేక ట్రిబ్యునల్ విచారణచేయనున్న సందర్భంలో, తనపై మోపబడిన ఆరోపణలకు తాను సమాధానం యివ్వజాలననీ, దీనికిమారుగా కోర్టు ఆదేశాన్నను సరించి, తాను ప్రజాజీవితంనుంచి వైదొలగగలననీ శ్రీ క్వయూం తెలియచేశారు. శ్రీ క్వయూం ప్రస్తుతం మార్షల్ లా ప్రకారం 3 సంవత్సరాల కఠిన పరకాన్నిఅనుభవిస్తున్నారు. తాను కోర్టులో వాదించడంవల్ల కేవలం అది న్యాయశాస్త్రానికి సంబంధించిన అంశాలపట్ల నామమాత్రమైన ఉత్సాహం చూపిస్తుందే తప్ప, దానివల్ల ఫలితం ఏమాత్రం కలుగదని ఆయన అన్నారు.

తనపై మోపబడిన ఈ నేరారోపణలను 1954లో అప్పటి గవర్నర్ జనరల్ విచారణచేసి, అవి కేవలం నిరాధారమైనవని తీర్పు యిచ్చారని, కాగా, వాటిని ట్రిబ్యునల్ విచారణ చేయక త్రోసిపుచ్చాలని శ్రీ క్వయూం దాఖలు చేసుకొన్న దరఖాస్తును ట్రిబ్యునల్ త్రోసిపుచ్చింది.

మధ్య ఆఫ్రికా ఫెడరేషన్ చర్చ

సులభ పరిష్కార మేదీ లేదని శ్రీ మాక్మిలన్ ప్రకటన

లండను, డిసెంబరు 6 :—

మధ్య ఆఫ్రికా ఫెడరేషను ఏర్పాటుకుగాను యిక్కడ సమావేశ మవుతున్న ఐదు దేశాల ప్రతినిధుల సమావేశంలో బ్రిటన్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నిన్న మాట్లాడుతూ, వారి నేడు ఎదుర్కొంటున్న జటిల సమస్యలకు సులభ పరిష్కారమేదీ ? బ్రిటిష్ ప్రభుత్వం వద్ద లేదని అన్నారు.

ఉత్తర, దక్షిణ రొడీషియాలు న్యాసాలాండులు ఫెడరేషను భవిష్యత్తును ఆఫ్రికా యావత్తును దృష్టిలో ఉంచుకుని పరిశీలించాలని, ఇది స్వేచ్ఛా ప్రపంచం యావత్తూ శ్రద్ధ వహిస్తున్న విషయమనీ, ఆయన అన్నారు.

శ్రీ మాక్మిలన్ వచ్చే సందర్భాన సమావేశ భవనం వద్ద పోలీసు సైనికులు గట్టి బందోబస్తు జరిపారు.

చైనాలో మూడుకోట్ల మందిని వధించారట

కోమింటాంగ్ పత్రిక కథనం

తైపే, (ఫార్మోజా,) డిసెంబరు 6 :—

1950 నుండి యింతవరకు చైనాలో కమ్యూనిస్టులు మూడు కోట్లమంది ప్రజలను చంపివేశారనీ, మరి తొమ్మిది కోట్లమందిని కార్మిక శిబిరాలకు పంపించారనీ, కోమింగ్‌టాగ్ ప్రభుత్వ అధికార పత్రిక సెంట్రల్ డైలీ న్యూస్ ప్రకటించింది.

1950—52 మధ్యకాలంలో 24,740,000 మందిని కమ్యూనిస్టులు చంపివేశారనీ, వారిలో చాలామంది గ్రామీణ ప్రాంతాలవారనీ, ఆ పత్రిక వ్రాసింది.

'పాశ్చాత్యులను అనుకరించకండి'

మహిళలకు శ్రీమతి లక్ష్మీమీనన్ హితవు

అంబాలా, డిశంబరు 5 :—

విదేశాంగశాఖ ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్, నిన్న యిచ్చట మహిళల సమావేశంలో ప్రసంగిస్తూ భారతనారీమణులు పాశ్చాత్యస్త్రీలను అనుకరించరాదని, హితవు చెప్పారు. స్త్రీలు రాజకీయాలలో పాల్గొనరాదనే అభిప్రాయం సరియైనదికాదని, స్వాతంత్ర్యానంతరం, ప్రజాస్వామిక వ్యవస్థలో స్త్రీలు నెరవేర్చవలసిన బాధ్యతలు ఎన్నైనా కలవని వక్కాణించారు.

అణ్వస్త్రయుద్ధం వస్తే రక్షణమంత్రి తక్షణాధిపత్యం

పాంబీచ్, (ఫ్లారిడా), డిసెంబరు 6:—

రక్షణశాఖ పునర్వ్యవస్థీకరణను గురించిన నివేదిక ఒకటి అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జాన్ కెన్నెడీకి నిన్నను చేరింది. పదాతి, నౌకా, వైమానిక శాఖలలో సివిలియన్ కార్యదర్శుల పదవులను రద్దుచేయవలసినదని ఈ నివేదిక సిఫారసు చేస్తున్నది.

అణ్వస్త్రయుద్ధం ప్రారంభమయేపక్షంలో రక్షణమంత్రికి తక్షణాధిపత్యాన్ని లభించేటట్లు చేయడం ఈ సిఫారసు లక్ష్యం.

ఖండాంతరాలలో పర్యటించి కూచిపూడి నాట్యకళకు కీర్తి ఘటింపజేసిన శ్రీ కోరాడ నరసింహారావుకు ఏలూరు పౌరుల ఘన స్వాగతం. నిలుచున్నవారు శ్రీ కోరాడ

"కమ్యూనిస్టు, కేపిటలిస్టు సహజీవనం సుసాధ్యం"

—: x :—

యుద్ధం అనివార్యంకాదని కమ్యూనిస్టు 'శిఖరాగ్ర' సమావేశ కర్తల ప్రకటన

బెర్లిన్. డిసెంబర్ 6:—

ప్రపంచంలోని కొంత భాగంలో పెట్టుబడిదారీ విధానం ఇంకా వున్నప్పటికీ ప్రపంచాన్నుంచి యుద్ధాన్ని పరిహరించడం సాధ్యమే నని మాస్కో "శిఖరాగ్ర" సమావేశానికి హాజరైన 81 కమ్యూనిస్టు పార్టీల నాయకులు ప్రకటించారు. గతవారంలో ముగిసిన ఈ సమావేశకర్తల ప్రకటన నేటి రాత్రి జరిగింది. 20 వేల మాటలతో కూడిన ప్రకటన ఇది. తాము శాంతికై కృషిచేస్తామని ఈ ప్రకటనలో వీరు హామీనిచ్చారు.

సోషలిస్టు శక్తుల బలాధిక్యత తథ్యమనీ, ఈ కారణంగా "సోషలిజం ఈ భూమిపై సంపూర్ణ విజయాన్ని సాధించడానికి పూర్వమే, ప్రపంచంలోని కొంతమేర పెట్టుబడిదారీ విధానం ఇంకా అమలులో వుండగానే యుద్ధాన్ని సామాజిక జీవనాన్నుంచి పరిహరించడానికి" నిజంగా అవకాశ మున్నదని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

కమ్యూనిస్టు, పెట్టుబడిదారీ దేశాల మధ్య యుద్ధం అనివార్యం అవునా, కాదా అనే విషయంలో రష్యా, చైనాలమధ్యగల సిద్ధాంత సంబంధమైన వివాదం, మాస్కో సమావేశం చర్చించిన ముఖ్యప్రధానవిషయాలలో ఒకటి అని అంటున్నారు.

బడుగు దేశాలకు అమెరికా సహాయం

హెచ్చుగా లభించగలదని అమెరికా రాయబారి వాగ్దానం

అహమ్మదాబాద్, డిసెంబరు 6:—

నూతనంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు అమెరికా తన శాయశక్తుల సహాయపడగలదని దారిద్ర్యం, అవిద్య, నిరుద్యోగాలను నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్న ఇండియావంటి దేశాలకు ముఖ్యంగా సహాయం చేసి, వాటి ఆర్థిక స్వాతంత్ర్యానికై అమెరికా పాటుబడగలదని, భారత దేశంలోవున్న అమెరికా రాయబారి బంకర్, నిన్న యిక్కడ జరిగిన ఒక సమావేశంలో ఉద్ఘాటించారు.

ఈ సహాయానికై రెండు ముఖ్య సూత్రాలు ప్రాతిపదికగా వున్నవని చెపుతూ ఆయన ఇలా వివరించారు. మొత్తం ప్రపంచ క్షేమం మీదనే మా క్షేమం ఆధారపడి వుంది. మాదేశ చరిత్రను పరిశీలించినట్లయితే మేము ఇతర దేశాలకు తోడ్పడడానికి అలవాటు పడ్డవాళ్లమన్న విషయం తెలుస్తుంది. నిరుద్యోగంతో క్షుద్బాధతో దారిద్ర్యంతో వ్యాధులతో ప్రపంచంలో ఏదేశం బాధపడుతున్నప్పటికీ, దానిని ఆదుకోకుండా కూర్చోవడం మాకు చేతకాదు. అందుకు మా జాతీయ చైతన్యం అంగీకరించదు.

అంతర్జాతీయ వణిక్ప్రముఖుల సభ

డిసెంబరు 5 - 9 మధ్య కరాచీలో ఏర్పాటు

కరాచీ, డిసెంబరు 5:—

అంతర్జాతీయ వాణిజ్యమండలి చెందిన ఆసియా, దూరప్రాచ్య వ్యవహారాల సంఘం, ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వ్యాపారుల మహాసభకు 64 దేశాలనుంచి సుమారు 800 వందల మంది ప్రతినిధులు—వీరిలో చాలామంది ప్రముఖ వ్యాపారులు— హాజరు కాగల రనుకుంటున్నారు. ఈమహాసభ డిసెంబరు 5—9 తేదీల మధ్య కరాచీలో జరుగుతుంది.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ, జపాన్, ఇండియాలతోసహా కొన్నిదేశాలు ఈ మహాసభకు ప్రత్యేక ప్రాధాన్యాన్నిస్తున్నవి. ప్రముఖవ్యాపారులతోకూడిన ఉన్నతాధికార ప్రతినిధి వర్గాలను ఈమహాసభకు పంపినవి.

శ్రీ అలన్‌పేటన్

జోహాన్‌బర్గ్, డిసెంబరు 6 :—

దక్షిణ ఆఫ్రికా లిబరల్‌పార్టీ జాతీయాధ్యక్షుడు, ప్రఖ్యాత రచయిత అయిన శ్రీ అలన్ పేటన్ నిన్నను లండన్‌నుంచి విమానంలో ఇక్కడకు రాగా, ఆయన పాస్‌పోర్టును ఉపసంహరిస్తున్న ఉత్తర్వు జారీచేయబడింది.

ఢిల్లీ పాడికేంద్రానికి ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిశంబర్ 6 :—

ఢిల్లీ పాలసరఫరా పథకంలో ఒక విభాగమైన కేంద్ర పాడి కేంద్రానికి ప్రెసిడెంటు రాజేంద్ర ప్రసాద్ నేడు యిక్కడ లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు.

ఢిల్లీ శివార్లలో వున్న పశ్చిమ పటేల్ నగర్‌లో 33 ఎకరాల స్థలంలో యీపాడి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆధునికసదుపాయాలన్నీ కలిగే ప్రపంచంలో విస్తృతమైన ఆత్యంత అధునాతనమైన భారీ పాడికేంద్రాలలో ఇది ఒకటి అని" ప్రారంభోత్సవానికి వచ్చిన పెద్దలు దీన్ని గూర్చి వర్ణించారు. ప్రారంభోత్సవానికి ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రులు ఢిల్లీలోని విదేశ రాయబారులు అనేంమంది రైతులు వచ్చారు.

ఢిల్లీ పాలసరఫరా పథకం 3.37కోట్ల రూపాయల ఖర్చుతో తలపెట్టబడినది. యీపాడి కేంద్రంయీ పథకంలో ఒక భాగం.

ప్రధాని నెహ్రూతో జయప్రకాశ్ సమావేశం

రాష్ట్రపతితో సంభాషణలు

న్యూఢిల్లీ, డిసెంబరు 5:—

అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్‌తో ఇటీవల ఇంటర్వ్యూ జరిపి వచ్చిన శ్రీ జయప్రకాశ్‌నారాయణ భాంత ప్రధాని నెహ్రూను కలుసుకునే అవకాశం కలదు.

ఆయన, శ్రీ తారాసింగ్‌తో ఏమి మాట్లాడినదీ చెప్పడానికి నిరాకరించారు.

నిన్న సాయంకాలం ఆయన ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్‌ను కలుసుకొని వారితో సంభాషించారు.

అణ్వస్త్ర పరీక్షా నిషేధసభ వాయిదా

ఫిబ్రవరి 7 వరకు

జెనీవా, డిసెంబరు 6:—

గత మూడేండ్లుగా ప్రతిష్టంభన నేదుర్కొంటున్న అణ్వస్త్ర పరీక్షా నిషేధ సమావేశం నేడిక్కడ రెండునెలలపాటు వాయిదా పడింది.

ఫిబ్రవరి ఏడవతేదీవరకు సంప్రదింపులను వాయిదా వేయడానికి బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్ ప్రతినిధులు సమ్మతించారు.

యాటంబాంబు ఉన్మత్తుడు

వాకో, (టెక్సాస్), డిసెంబరు 6:—

1945 లో హిరోషిమా, నాగసాకి నగరాలపైన రెండు యాటం బాంబులను ప్రయోగించిన అమెరికన్ వైమానికుడు మేజర్ క్లాడ్ ఈథర్లీ ఆ కారణంగా మనోవైకల్యానికి లోనై ఇంతకాలంగాను పిచ్చి ఆసుపత్రిలో వుంటూ, నవంబరు 22 న తప్పించుకుపోయినట్లు ఆసుపత్రి అధికారులు మొన్న నిక్కడ బయట పెట్టారు.

తాను పడవేసిన బాంబుల కారణంగా ఒకలక్షా యాభైవేలమందికిపైగా మరణించారన్న మనోవైకల్యాన్నుంచి ఈథర్లీ ఇంతవరకు కోలుకోనేలేదు.

సరిహద్దు సమస్యపై రంగూన్‌లో సంభాషణలు

భారత ప్రతినిధుల తిరుగుప్రయాణం కొన్నిరోజులు వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:—

ఇండియా, చైనా సరిహద్దు సమస్యపై ప్రస్తుతం రంగూన్‌లో చైనా ప్రతినిధివర్గంతో చర్చలు సాగిస్తున్న భారతప్రతినిధులు తమ తిరుగు ప్రయాణాన్ని కొద్దిరోజులు వాయిదా వేశారు.

సరిహద్దు సమాచారానికి సంబంధించి తాము సాగించిన సంభాషణల ఫలితాలను వివరిస్తూ ఉభయప్రతినిధివర్గాలవారు ప్రస్తుతం ఇండియా, చైనా ప్రధానులకు సమర్పించవలసిన అంతిమ నివేదికను రూపొందించడంలో నిమగ్నమై ఉన్నారు. లోగడ జరిగిన సంభాషణల ప్రాతిపదికన్నై అంతిమ నివేదికను రూపొందించడం జరుగుతున్నది.

గడువు పొడిగించాలని కోరుతూ ఉభయ ప్రతినిధివర్గాలవారు సమిష్టిగా ఉభయ ప్రధానులకు లేఖలు వ్రాశారు. మొదట డిసెంబర్ 1 వ తేదీ వరకు గడువు మంజూరు చేయబడి తర్వాత డిసెంబర్ 10 వ తేదీవరకు పొడిగించబడింది. ఆ ప్రకారం భారత ప్రతినిధివర్గం డిసెంబర్ 10 వ తేదినాటికి రంగూన్‌నుంచి బైల్దేరి రావాలి. అయితే నివేదిక తయారు చేయడం ఇంకా పూర్తి కాలేదని, మరి కొంత గడువు అవసరమని ఉభయ ప్రతినిధి వర్గాలవారు తిరిగి కోరినట్లు తెలుస్తున్నది.

దీన్ని పురస్కరించుకొని భారత ప్రతినిధివర్గం ప్రయాణం మరి కొంతకాలం వాయిదా వెయ్యబడింది. ఎప్పుడు బైల్దేరేదీ ఖచ్చితమైన తేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

సరిహద్దుల రక్షణపై జాతీయ సైన్యం

ఏర్పాటుచేయాలని శ్రీ గోరే సూచన

న్యూ ఢిల్లీ, డిసెంబరు 6:—

సరిహద్దు ప్రాంతాల రక్షణకై లాంఛనప్రాయమైన జాతీయ సైన్యాన్ని ఏర్పాటుచేసే విషయాన్ని ఆలోచించవలసినదిగా, ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గోరే, ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ గోరే పశ్చిమబెంగాల్ ప్రాంత భారతసరిహద్దులలో ప్రస్తుతం పర్యటిస్తున్నారు. యు. పి. ప్రాంత సరిహద్దులను ఆయన చూచివచ్చారు.

భైరవ్‌నగర్‌పై పాక్ దుండగీండ్ర దాడి

గ్రామస్థులపై కాల్పులు

సిల్చార్, డిసెంబరు 6:—

పాకిస్థాన్ సాయుధ దుండగీండ్రు, భైరవ్‌నగర్ భారత యూనియన్‌లో వున్న గ్రామంపై గత వారం దాడివెడలి, తుపాకులు కాల్చారని, కాల్పుల ఫలితంగా నలుగురు గాయపడ్డారని, వీరిలో ఒక ఆడపిల్ల ఆస్పత్రిలో మరణించినదని అధికారులకు అందిన సమాచారాన్నిబట్టి తెలియవస్తున్నది.

గ్రామంలో ధనికుడైన శ్యామబరగ్‌నార్ ఇంట పాకిస్థాన్ దుండగీండ్రు చొరబడి, ఆస్తి సంతటిని దోచుకుపోతూవుండగా, గ్రామస్థులు వారిని ఆటకాయించారు. అంతట దోపిడీగాండ్రు, తుపాకులు పేల్చారు. ఈ సమాచారం అందిన వెంటనే భారతప్రభుత్వపు పోలీసులు హుటాహుటిన అక్కడకు వెళ్లారు.

సింహళభాషలో బిల్లు

కొలంబో, డిసెంబరు 6 :—

సింహళ పార్లమెంటు చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక బిల్లును సింహళ భాషలో అచ్చువేసి, సభ్యులకు నిన్నను పంచిపెట్టారు.

ప్రతినిధులసభానిర్ణయానుసారంగా ఇలా జరిగింది.

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 :—

ప్రధాని నెహ్రూ నేడిక్కడ విదేశాంగ వ్యవహారాల పార్లమెంటరీ సలహా సంఘం ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రసంగిస్తూ కాంగోలో ఇటీవలి పరిణామాలపై తీవ్ర విచారాన్ని వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది. ఏక్షణంలో ఏమి జరుగుతుందో తెలియనంత విపరీతంగాను విపత్కరంగాను కాంగో పరిస్థితి ఉన్నదని, ఈ పరిణామాలవల్ల కాంగో భవితవ్యానికే కాక సమితి భవితవ్యానికి కూడా ప్రమాదం వాటిల్లే సూచనలున్నవని ఆయన అన్నట్లుకూడా తెలుస్తున్నది.

కాశ్మీర్ జాతీయ మహాసభ విలీనీకరణ

కార్యవర్గంచే తీర్మానం

శ్రీనగర్, డిసెంబరు 6:—

జమ్మూ కాశ్మీర్ డెమొక్రాటిక్ నేషనల్‌కాన్ఫరెన్స్ కార్యనిర్వాహకవర్గం, నిన్న యిచ్చట సమావేశ మైనది. డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్సును రద్దుచేసి అధికార నేషనల్ కాన్ఫరెన్సులో విలీనం కావడానికొక తీర్మానం కావించినది. 15 మంది కార్యవర్గ సభ్యులలో 9 గురు ఈ తీర్మానానికి అనుకూలురు, 5 గురు వ్యతిరేకులు, ఒకరు తటస్థులు.

బడుగు దేశాలకు సహాయం

అత్యవసరమని పాకిస్తాన్ తాత్కాలిక ప్రెసిడెంటు విజ్ఞప్తి

కరాచీ, డిసెంబరు 6:—

అభివృద్ధి పొందిన దేశాలు, బడుగుదేశాలకు సహాయం చేయాలని, ఆసియా దూరప్రాచ్య దేశాలు అభివృద్ధిని సాధించడానికై యిక ఆట్టే కాలం వేచివుండలేవని, పాకిస్తాన్ తాత్కాలిక ప్రెసిడెంటు శ్రీ బుర్కీ, నిన్న యిక్కడ జరిగిన అంతర్జాతీయ వ్యాపారుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

అఖిలభారత సర్వోదయ మహాసభలు

ఏప్రిల్‌లో పశ్చిమగోదావరిజిల్లాలో

హైదరాబాదు, డిసెంబరు 6:—

అఖిలభారత సర్వోదయ సమావేశం పశ్చిమగోదావరి జిల్లాలో 1961 ఏప్రిల్ 11 నుంచి 18 వరకూ జరుగును. భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాద్, ప్రధానమంత్రి నెహ్రూ, జయప్రకాష్ నారాయణ్ ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొంటారు. దాదాపు పదివేలమంది ప్రతినిధులు హాజరవగలరు.

శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షతన ఆహ్వానసంఘం ఏర్పాటైంది.

దక్షిణ కొరియాలో 1500 మందికి పౌరహక్కుల రద్దు

సోల్, డిసెంబరు 6 :—

మాజీ ప్రెసిడెంట్ సింగ్మన్ రీ ప్రభుత్వంలోను ఆయన లిబరల్ పార్టీలోను గతమార్చి 15 న ప్రెసిడెంట్ పదవికి ఎన్నికలు జరిగినప్పుడు పనిచేసిన 1,500 మంది అధికారులకు పౌరహక్కులను ఏడేళ్లపాటు రద్దుచేస్తున్న ప్రత్యేక బిల్లును దక్షిణ కొరియా ప్రతినిధుల సభ నిన్నను ఆమోదించింది.

గ్రామంమధ్యలో జెట్ విమానపతనం

స్ట్రాస్‌బర్గ్, డిసెంబరు 6 :—

రాయల్ కెనేడియన్ విమాన బలానికి చెందిన జెట్ విమానం ఒకటి ఇక్కడికి సమీపానగల లిక్టెన్‌బర్గ్ గ్రామం (జనాభా 600) మధ్య ప్రాంతంలో కూలగా ఒక వృద్ధురాలు, ఎనిమిదేళ్ల బాలుడు మరణించారు.

వైమానికుడు మాత్రం ఆ విమానంలోనుంచి సురక్షితంగా బయటపడ్డాడు.

రెండు ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనవి.

అమెరికా ఉపగ్రహ ప్రయాణ వైఫల్యం

వాలప్స్ ఐలెండ్,(వర్జీనియా) డిసెంబర్ 5:—

తేలికగావుండి వ్యాకోచం పొందేటటువంటి బెలూన్ ఉపగ్రహాన్ని భూమికక్ష్యలో ప్రవేశపెట్టడానికి గాను ఇవాళ అమెరికా జరిపిన యత్నం విఫల మయింది.

భారతీయ కర్షకులు, పారిశ్రామికవేత్తలు

టోకియో, డిసెంబరు 6 :—

జపాను వ్యవసాయ, పారిశ్రామిక పద్ధతులను రెండు వారాలపాటు పరిశీలించడానికి గాను భారతీయ కర్షకులు పారిశ్రామికులు రెండు జట్లుగా నిన్నను యిక్కడికి విమానంలో వచ్చారు.

జగదల్పూర్‌కు పటాస్కర్ రాక

విమానాశ్రయంవద్ద మహారాజా స్వాగతం

జబల్‌పూర్, డిసెంబరు 6:—

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ పటాస్కర్, నిన్న యిక్కడకు భూపాల్‌నుంచి విమానంలో వచ్చారు. ఆయనకు విమానాశ్రయం వద్దకు మహారాజా ప్రవీర్‌చంద్ర స్వాగత మిచ్చారు. గవర్నర్, చిత్రకోటకు బయలుదేరి వెళ్లారు.

బస్తర్ పరిస్థితులను గురించి ఆయన, అధికారులతో చర్చించినట్లు తెలియవస్తున్నది

అంబాలాలో ముగ్గురి అరెస్టు

ప్రధాని ఆగమనసందర్భంలో అల్లరిచేయ ప్రయత్నించినందుకు

అంబాలా, డిసెంబరు 6 :—

నిన్న ప్రధాని నెహ్రూ అంబాలా విమానాశ్రయానికిచేరుకున్న సందర్భంలో అల్లరులు కావించ ప్రయత్నించినందుకై కాసెంగ్ చక్రవర్తి, మరి యిద్దరు సిక్కులను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. వారిఉనికి పోలీసులకు తెలుపడానికి నిరాకరించారు.

తిరుగుబాటుదారులకు ఆయుధాలసరఫరా ఆపండి

అమెరికాకు లావోస్ ప్రధాని విజ్ఞప్తి

వియంటియేన్, డిసెంబరు 5:—

తిరుగుబాటు జరుపుతున్న మితవాద పక్షపు జనరల్ ఫౌమీనోసవాన్ సైనికులకు ఆయుధాల సరఫరాను పూర్తిగా ఆపుచేయవలసిందని లావోస్ తటస్థవాద ప్రభుత్వ ప్రధాని ఆయిన సౌవన్న ఫౌమా రాకుమారుడు అమెరికాను యివ్వాళ అధికారపూర్వకంగా కోరారు.

లావోస్‌లోని అమెరికా రాయబారికి ఈ అభ్యర్థనను వ్రాతపూర్వకంగా అందజేశారు.

సౌవన్నఫౌమా రాకుమారుని కేంద్రప్రభుత్వానికి అమెరికాఅనుకూలుడు, కమ్యూనిస్టువ్యతిరేకీ అయిన జనరల్‌ఫౌమీనోసవాన్ సైన్యాలకుకూడా అమెరికా ఆయుధాలు సరఫరా చేస్తున్నట్లు ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయం గతవారంలో ప్రకటించింది.

ప్రధాని సౌవన్నఫౌమా, ఈఏర్పాటుకు అంగీకరించినట్లుకూడా ఆ రాయబార కార్యాలయం అప్పుడు ప్రకటించింది.

ఫైఫే ఆక్రమణ

లావోస్ తటస్థవాద ప్రభుత్వంతో మైత్రి నెరపుతున్న వామపక్షపు పాథెట్‌లావో గెరిల్లాలు దక్షిణ ప్రాంతములోని కీలక పట్టణముయిన ఫైఫే‌ను స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వవర్గాలవారు నిన్నను ప్రకటించారు.

ఫైఫే పట్టణం వద్ద విజయుత ప్రభుత్వపక్షంతో పాక్సే నగరం కోసమే యుద్ధం చెలరేగవచ్చునని సైనిక పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

పాక్సే పడిపోవటమంటే దక్షిణ ప్రాంతమయిన మూడు రాష్ట్రాలపైన జనరల్ ఫౌమీ తన ఆధిపత్యాన్ని కోల్పోవడమే. ఈ ప్రాంతములో పాథెట్ లావోలు విస్తారంగా ఉన్నారు.

శంబల్‌పూర్ జిల్లాలో పేపరు మిల్లు

శంబల్‌పూర్, డిసెంబరు 6:—

బ్రజ్‌రాజ్‌నగర్ పోలీసుస్టేషన్ ప్రాంతంలో రోజుకు పదిటన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేయగల పేపరు మిల్లు త్వరలోనే నెలకొననున్నదని ఒరిస్సా పరిశ్రమల మంత్రి నేడు తెలియజేశారు.

పాలైబ్యాంకు మూసివేతకు కేరళ హైకోర్టు ఉత్తర్వు

ఎర్నాకుళం, డిసెంబరు 5:—

రిజర్వు బ్యాంకు కోరినరీతిగా, బ్యాంకింగు కంపెనీల చట్టం 38 వ సెక్షన్‌క్రింద పాలై సెంట్రల్ బ్యాంకును మూసివేయాలని కేరళ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. టి. రామన్ నాయర్ నేడు ఉత్తరువు చేశారు. పాలై బ్యాంకు మేనేజిమెంట్‌తోసహా, రిజర్వుబ్యాంకు దరఖాస్తును వ్యతిరేకించిన పిటీషనర్లు అందరూ కోర్టుఖర్చులను భరించాలనీ, లేదా పాలై బ్యాంకు ఆస్తులనుంచే వాటిని భరించాలనీ ఆయన ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు

టెండరు నోటీసు

సింహాచలము (విశాఖ పట్టణము) మరియు బొమ్మూరు (రాజమండ్రి) లలో 1961 సంవత్సరమునకు స్టోర్సు సామగ్రి హేండిల్ చేసే నిమిత్తము సీలు వేసిన టెండర్లు 28—12—60 సా. 3 గం.వరకు విశాఖపట్టణము ఆపరేషన్ సూపరింటెండింగు ఇంజనీరు గారిచే తీసుకొనబడును. కవరు మీద పని పేరు వ్రాయవలెను. టెండరుసింహాచలముస్టోర్సుకును, బొమ్మూరు స్టోర్సుకును విడివిడిగా పంపవలెను.

టెండర్లు, విశాఖపట్టణము ఆపరేషన్ సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసులో 28—12—60 సా. 4 గంటలకు అచట హాజరైన టెండరుదారుల లేక వారి అధికారము పొందిన ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

పనికి టెండరు షెడ్యూళ్లు, షరతులు వగైరా, విశాఖపట్టణము ఆపరేషన్ సూపరింటెండింగుఇంజనీరువారిఆఫీసునుండి23—12—60 తేదీ సా. 5 గం.వరకు పొందవచ్చును. ఇందుకుగాను "లోకల్ ఫండు డిపాజిట్లు, యితర డిపాజిట్లు—స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు వర్కింగు ఫండు—3 ఇతర రెవిన్యూలు, విశాఖపట్టణం ఆపరేషన్ సూపరింటెండింగు ఇంజనీరు వారి కాతాలో జమలు" అకవుంటు హెడ్ క్రింద అమ్మకపు పన్నుతో సహా రు. 2—04 (రెండు రూపాయల నాలుగు నయా పైసలు) చెల్లించి, [illegible] టెండరు షెడ్యూలు సింహాచలము స్టోర్సుకు వేరుగాను, బొమ్మూరు స్టోర్సుకు వేరుగాను ఇవ్వబడును. [illegible] రు. 2—04.

డిపార్టుమెంటు ఫారములలో పంపని టెండర్లు నిరాకరించబడును.

ఏ టెండరునైనా, అన్ని టెండర్లనైనా ఎట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు విశాఖపట్టణము ఆపరేషన్ సూపరింటెండింగు ఇంజనీరుకు అధికారము గలదు.

(సం) టి. యస్. చొక్కనాథం,
సూపరింటెండింగు ఇంజనీరు,
ఆపరేషన్—విశాఖపట్టణము.

సంగ్రహ ప్రకటన

టెండరు నోటీసు

విజయవాడ మునిసిపాలిటి.

దిగువ సామానులు సప్లయి చేయుటకు సీల్డు టెండరులు నిర్ణీతఫారములతో 15—12—60 సాయంత్రము 3 గం. లోగా చేరులాగున విజయవాడ కమిషనర్, అండ్ స్పెషలాఫీసరుచే కోరబడుచున్నవి. టెండరు ఫారములు మునిసిపలు ప్రెజెరీలో రు. 3 నగదు చెల్లించి 13-12-60 సా. 3 గం.వరకు విజయవాడ మున్సిపలు ఇంజనీరు నుండి పొందవచ్చును.

పెన్సిలునకు 9"×3" సైజు ఇండ్ల నంబరింగు ప్లేట్లు సప్లయిచేసి డెలివరీ చేయుట

2. పై ప్లేట్లను ఇండ్లకు అమర్చుట

ఎస్టిమేటు మొత్తం రు. 12,500

కమిషనరు.

స్ట్రా కవర్లు కావలెను

క్వార్టు బాటిల్సుమీద వాడటానికి క్రమం తప్పకుండా స్ట్రా కవర్లు సప్లయి చేసేందుకు కంట్రాక్టు చేసుకునే నిమిత్తం స్ట్రా కవర్ల మాన్యుఫాక్చరర్ల నుండి ఆఫర్లు బెంగుళూరు-1, 32 గ్రాంట్ రోడ్డు, యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ వారిచే కోరబడుతున్నవి. సప్లయి చేయదలచినవారు వెంటనే పై అడ్రెసుకు వ్రాయవలసిందిగా కోరబడుతున్నారు.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, చుండు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:—

ఎస్. వి. ప్రొడక్టు ఇరింజాలకూడ—కేరళస్టేట్.

సంగ్రహ ప్రకటనలు

వేలము

పాకాలలో "ధనలక్ష్మి రైసుమిల్లు" వేలం

చిత్తూరు జిల్లా జడ్జినారి కోర్టు

అసలు నెం. 18/1957 ఐ. ఏ. 384/60

మునుపువారు : రాయు వెంగమ్మ వగైరా.

రెస్పాండెంట్లు: దాతాల క్ష్మియ్యనాయుడువగైరా. కోర్టువారి ఉత్తరువు మేరకు పాకాల గ్రామ ఖలులోయుండు "ధనలక్ష్మిరైసుమిల్లు"సొత్తులు అనగా, మిట్టా ఖాళీజాగా, యిండ్లు, పరంపాలు, మిషను, 20 హెచ్. పి. ఎన్జనుమిషను, శీతాయు మిషను, డిపార్టిమెంటు వీటికి సంబంధమయిన తూనికల్లుపుహా పాకాలలో ఏదరు మిల్లు స్థలంలో 19—12—60 ఏ తేదీన మధ్యాహ్నం 2—00 లకు బహిరంగ వేలము వేయబడును. ఏలం కండీషనులు, యితర వివరములు వావచ్చి తెలుసుకొనవచ్చును.

చిత్తూరు, 2—12—60 — కె. నరసింహాచార్యులు., కమీషనరు అడ్వకేటు.

టెండర్లు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్.

దిగువ స్థలములలో ఒక బస్సుడిపో నిర్మించుటకు అనుకూలంగా యిప్పటి బస్సుస్టాండుకు ఆరు ఫర్లాంగుల దూరంలో రోడ్డుపైవున్న భూమి అమ్మకానికి రఫ్ స్కెచ్‌తో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

1. కృష్ణాజిల్లా :
 ఏ) గుడివాడ—సుమారు 3 ఎకరముల భూమి
 బి) జగ్గయ్యపేట : సుమారు 3 ఎకరముల భూమి.
2) గుంటూరు జిల్లా :
 ఏ) నరసరావుపేట: సుమారు 5 ఎకరముల భూమి.
 బి) ఒంగోలు : సుమారు 4—5 ఎకరముల భూమి.
 సి) చీరాల: సుమారు 3 ఎకరముల భూమి.
 డి) వినుకొండ : సుమారు 2 ఎకరముల భూమి.
 ఇ) మాచర్ల : సుమారు 2 ఎకరముల భూమి
 ఎఫ్. రేపల్లె : సుమారు ఒకటిన్నర ఎకరముల భూమి.

ప్రతి టెండరుకు రు. 100 ధరావతుసొమ్ము విజయవాడ బస్‌స్టాండు, చీఫ్ యినస్పెక్టరువద్ద చెల్లించి, సదరు రసీదు టెండరుతో జత పరుప వలెను. టెండర్లు విజయవాడలో డివిజనలు కంట్రోలరుచే 28—12—60 సా. 3 గం. కు తెరువ బడును.

ఎట్టి కారణములు తెలుపకుండగనే ఏ టెండరునైనా అంగీకరించుటకు, నిరాకరించుటకు కార్పొరేషనుకు అధికారము కలదు. తక్కువ టెండరు కానీ, ఏ ఒక్క ప్రత్యేక ఆఫరుగానీ, అంగీకరింపవలసిన బాధ్యత కార్పొరేషనుకు లేదు.

గురుప్రసాద్,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు

పాలకొల్లు మునిసిపాలిటి

దిగువ పనులకు సీల్డు టెండర్లు పాలకొల్లు మునిసిపల్ కమీషనరుచే ఆయన ఆఫీసులో 20—12—60 సా. 4 గం. వరకు తీసుకొన బడును. పనుల వివరములు దరఖాస్తు మీద పొందవచ్చును. వివరములుగల టెండరు నోటీసు, షెడ్యూల్సు వగైరా ఒక్కొక్కపనికి రు. 1/— చెల్లించి 19—12—60 సా. 4—30 గం. వరకు పొందవచ్చును.

1. రోడ్ల బ్లాక్ టాపింగు, సిమెంటు కాంక్రీటింగు.
 పనుల సంఖ్య 16
 మొత్తం ఎస్టిమేటు రు. 72,500
2. స్పెసిఫికేషన్ ప్రకారం ట్యూబ్యులర్ కుషన్ కుర్చీల పప్లయి.
 సంఖ్య 23
 ఎస్టిమేటు మొత్తం రు. 3,000—

(సం.) ఆర్. రామానుజులునాయుడు,
కమీషనరు.

టెండరు నోటీసు

కుంకలగుంట వీవర్స్ కోఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్‌సొసైటీ లిమిటెడ్‌నం. 116 రు నర్సరావుపేట తాలూకా, గుంటూరు జిల్లా.

ఈ క్రింది షెడ్యూలుదాఖలావర్కు నిమిత్తం సీలు టెండర్లు 14—12—60 సాయంత్రం 5 గం. లకు కోరబడుతున్నవి.

సంఘము తరఫున 35 వసతి గృహములు నిర్మించుటకునుగృహముఒక్కింటికి రు. 3400 ల చొ. న నిర్మించుటకు మొత్తం గృహములు ఒక్క లాటుగా కానీ, లేక విడివిడిగాగానీ, నిర్మించుటకు టెండర్లు కోరబడుతున్నవి. సదరు గృహములు సంఘము తీసుకున్నటువంటి స్థలములో సంఘముయొక్క విర్మితప్లాను ప్రకారము నిర్మించవలయును. ప్రతి టెండరు అప్లికేషను ఇంటి ఒకటింటికి రు. 100—00 వంతునధరావతుతో సంఘమునకు చేరవలయును. ఆప్రూవు చేయని టెండర్లకు ధరావతు వాపసు చేయబడును. టెండర్లు ఆప్రూవు చేయుటకు, రిజక్టు చేయుటకు సంఘముయొక్క పాలకవర్గమునకు సంపూర్ణ అధికారముకు కలవు. యిందుపై టెండర్లు పంపువారితో దరిమిలా ఉత్తర ప్రత్యుత్తరములు మాత్రము జరుపబడును.

నిర్మితప్లాన్లు ఎస్టిమేటు అవసరముగుచో, సంఘము ఆఫీసునందు సంఘము పనిచేయుగం టలలో చూచుకొనవచ్చును. ప్రతి టెండరు అప్లికేషను ధరావతు సొమ్ముగాక అప్లికేషను ఫీజ క్రింద రు. 5—00 లు చెల్లించవలెను. అప్లికేషను ఫీజ ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి వాపసు చేయబడదు. టెండర్లు ఆప్రూవుచేయు తేదీ తరువాత నిర్ణయించి టెండర్లు పంపినవారికి తెలియచేయబడును.

(సం) భీమళ్ల అక్కులు, ప్రెసిడెంట్.

రేడియో

శుక్రవారం, డిశంబరు 9
శక. 1882 మార్గశిర 18

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని : దేవస్తుతి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఎస్. పంకజం, 7—40 గాంధీ కథ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ : రాగ్‌కామోద్, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1—00 స్త్రీ సంసార్ (హిందీ), 1—30 జేస్ ఆఖ్బార్, రసూల్‌బాయ్‌నిర్మలా దేవి : తుమ్రీ, ఘజల్, 1—50 తెలుగులో వార్తలు, 2—00 శాస్త్రీయ సంగీత్,2—10 ఉర్దూలో వార్తలు, 2—20 హైదరాబాద్ బి వలె, 2—50 వాతావరణ సూచన, 3—45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 ఉర్దూలో కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 నాంధీకథ (హిందీ), 7—30 కర్నాటక సంగీత కచేరీ, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 విజయవాడ వలె, 9—45 సుగమ్ సంగీత్ : ఆశాలతా కులకర్ణి కె. బి. కె. మోహన్‌రాజు, 10—00 నిఖిల్ బెనర్జీ : సితార్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె 1—00 ఎస్. పంకజం, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వీణ : సిలయ విద్యాం నుడు, 2—20 సంగీత గోష్ఠి : వి. పి. రామమూర్తి, జయలక్ష్మి నారాయణ్, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్, ఎ వలె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 భక్తిమకరంద్ : భద్రాచల ముద్ర సంకీర్తనలు, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 7—00 తెలుగులో వార్తలు, 7—15 హైదరాబాద్ వలె, 7—40 గాంధీ కథ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నము 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 పి. భువనేశ్వరరావు : వీణ, 1—30 లలిత సంగీతం, 1—50 తెలుగులో వార్తలు 3—30 శ్రోతలు కోరిన పాటలు, 3—45, మాధ్యమిక పాఠశాలలకు, 4—15 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 మద్రాస్ వలె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 త్యాగరాజ కృతి సమారాధ్యం, ఎమ్. బాలమురళీకృష్ణ, 9—30 వాగ్దానము, ద్రుపదీ మానసంరక్షణం, రంగస్థల నాటకమునుండి ఒక ఘట్టం, రచన : పూటుకూరి సత్యనారాయణరావు, 9—45 పి. భువనేశ్వరరావు : వీణ, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 6—55 మంగళగానం, 7—15 తమిళమున వార్తలు, 7—30 తిరుచ్చి వలె 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, సాయంత్రం 5—30 వయొలిన్, నిలయవిద్వాంసుడు, 6—00 భజన్, 7—15 తమిళమున వార్తలు, 7—30 వైంజై వైద్యనాథ భాగవతర్, మైసూర్ టి. చౌడయ్య : వయొలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి : మృదంగం, ఉమయాళ్‌పురం ఎస్. కోదండరామ అయ్యర్ : ఘటం, 9—00 కదంబం, 9—15 వాద్య గోష్ఠి, 9—30 మెల్లిశై : శూలమంగళం, ఆర్. రాజలక్ష్మి, శూలమంగళం ఆర్. జయలక్ష్మి, 9—45 సంగీతామృతం, వి. దొరస్వామి అయ్యంగార్ : వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, మధ్యాహ్నం 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—30 ఆంగ్లమున వార్తలు, 1—40 గానమంజరి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లమున వార్తలు, 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 ఎ. లక్ష్మి, 7—00 తెలుగులో వార్తలు,7—15 సంగీతమాల, 7—30 మద్రాస్ ఎ వలె,9—00 ఆంగ్లమున వార్తలు, 9—30 పాశ్చాత్య సంగీతం 10—30 ప్రసార సమాప్తి.

రాజధానిలో అంధులకు ఆశ్రమం

హైదరాబాద్, డిశంబర్ 5 :—

రాజధానిలో అంధులకు ఒక ఆశ్రమంఏర్పాటు చేయుటకు నిధి వసూలు చేసేందుకు గాంధి భవన్ ఆడిటోరియంలో నిన్నరాత్రి ఒక వినోద ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహించారు. ఆయన తన ప్రసంగంలో అంధులకు చేతిపనులు, సంగీతం, లలిత కళలు మొదలైన విషయాలు నేర్పేందుకై ఆశ్రమం నెలకొల్పాలనే సంకల్పాన్ని అభినందించారు. అది ముఖ్యంగా ప్రభుత్వ విధి అన్నారు. ఆశ్రమ నిర్వాహకుడు శ్రీ జి. బాలయ్య అభినందనలు తెల్పారు.

మహబూబాబాద్ నీటిసప్లయి పథకం

మున్సిపాలిటీ అధ్యక్షుని అభ్యర్థన

(మన విలేఖరి)

మహబూబాబాద్, డిసెంబరు 5:—

మహబూబాబాద్‌లో రక్షిత నీటి సరఫరా స్కీముకు రు 871700 ఖర్చు కాగలదని అంచనావేశారని, ఈ స్కీమును తృతీయ ప్రణాళిక తొలి సంవత్సరంలో అమలు జరిపాలని ప్రభుత్వాన్ని కోరామని ఇక్కడ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీ కె. గోపాలరావు చెప్పారు. దర్మిలా మొదటగా నీటి నిమిత్తం మున్సిపాలిటీ రు. 4000 ఇదివరకే డిపాజిట్ చేసిందన్నారు.

రు 2, 50,000 ఖర్చుకాగల మురుగునీరు వల పథకాన్ని కూడా తృతీయ ప్రణాళిక తొలి సంవత్సరంలో ప్రారంభించాలని కోరారు.

ఇదే విధంగా పట్టణ కాంగ్రెసు కమిటీకూడా ఈరెండు పథకాలను తృతీయ ప్రణాళిక తొలి సంవత్సరంలో ప్రారంభించేటట్లు చూడాలని రాష్ట్ర ప్రణాళిక శాఖా మంత్రికి వ్రాసినట్లు భావిస్తున్నారు.

సోవియెట్ యువజన ప్రతినిధి వర్గం

విజయవాడకు ఈనెల 13 న రాక

విజయవాడ, డిశంబర్ 7:—

భారత యువజనులతో స్నేహసౌహార్దాలను పెంపొందింపచుకొని సాన్నిహిత్యం సంపాదించుకొనడానికి, భారతీయ సంస్కృతిని అవగాహన చేసుకోడానికీ సోవియెట్ యువజన ప్రతినిధి వర్గం వారు నవంబరు 25 నుంచి అయిదు వారాలపాటు మన దేశంలో పర్యటిస్తున్నారు. ఆ యువజన ప్రతినిధివర్గంలో ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాకారులు, క్రీడాకారులు మొత్తం 15 మంది ఉన్నారు.

వీరు మన ఆంధ్రదేశములోకూడ పర్యటించదలచి ఈనెల 13 వ తేదీన విజయవాడకు రానున్నారు. సోవియెట్ సంస్కృతిని మనకు పరిచయం చేయడం కోసం వారు 13 వ తేదీ సాయంత్రం వైజ్ఞానిక ప్రదర్శనలుకూడా ఇవ్వనున్నారు.

ఈ మహత్కార్యం జయప్రదంగా జరగాలంటే విజయవాడ పౌరుల సంపూర్ణ సానుభూతి సహకారాలు ఎంతైనా ఆవశ్యకం. ఈకార్యక్రమాన్ని ప్రతివారూ ఆదరించి అన్నివిధాలా సహకరించవలసినదిగా ఆహ్వాన సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

శ్రీ జి. యస్. రాజు (అధ్యక్షులు ఆహ్వాన సంఘం), ఉపాధ్యక్షులు: కొసన పుండలీ, డా. జంధ్యాల దక్షిణామూర్తి: ఉపాధ్యక్షులు: ఆహ్వాన సంఘం, శ్రీమతి కోకా రత్నమాలా కృష్ణారావు, ఉపాధ్యక్షులు: ఆహ్వాన సంఘం (ఆనరరీ మేజిస్ట్రేట్), శ్రీ మాజేటి రామమోహనరావు ఉపాధ్యక్షులు: ఆహ్వాన సంఘం (ఆనరరీ మేజిస్ట్రేట్).

శ్రీయుతులు గుత్తా రాజారావు, పి. శ్రీరామమూర్తి, కె. రాజగోపాలరావు సంపాదకులు: 'విశాలాంధ్ర', వి. ఆర్. నార్ల యమ్. పి. (సంపాదకులు: 'ఆంధ్రజ్యోతి'), సిఐంరాజు వెంకటశేషయ్య సంపాదకులు: 'ఆంధ్రప్రభ', నర్రా వెంకటేశ్వరరావు కార్యదర్శి: జింఖానా క్లబ్, ఎ. ఎస్. రామారావు కార్యదర్శి : బార్ కౌన్సిల్, కె. వి. పద్మనాభరావు కార్యదర్శి: స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, యం. సాంబశివరావు కార్యదర్శి: ఆహ్వాన సంఘం, సి. హెచ్. జనార్దనరావు కార్యదర్శి: జిల్లా యువజన సంఘం, కె. నాగేశ్వరరావు కార్యదర్శి: రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్, శీరపు అప్పారావు అధ్యక్షులు: పట్టణ యువజన సంఘం, ఆర్. వి. సుబ్బయ్య అధ్యక్షులు: పట్టణ విద్యార్థి ఫెడరేషన్, డా. టి. వి. యస్. చలపతిరావు ప్రెసిడెంటు: బెజవాడ మెడికల్ అసోసియేషన్, కాట్రగడ్డ నరసయ్య, మేనేజరు: నవయుగ ఫిలిమ్సు, కాకరపర్తి భావన్నారాయణ శ్రేష్ఠి, యస్. ఆంజనేయులు పంతులు కార్యదర్శి: విజయవాడ ఛాంబర్స్ ఆఫ్ కామర్సు, డా. కల్లూరి శ్రీరామమూర్తి కార్యదర్శి: రోటరీ క్లబ్, డా. యస్. యస్. చారి ప్రెసిడెంటు: లయన్సు క్లబ్, బయన బీమయ్య, డా. యస్. సత్యనారాయణ కార్యదర్శి: ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కనగాల కుటుంబరావు కార్యదర్శి : ఇండో సోవియెట్ మిత్రమండలి.

వైరాలో సురభి సమాజానికి సన్మానం

ఖమ్మం, డిశంబరు 7:—

గత డెబ్బై ఏండ్లుగా ఆంధ్ర నాటకకళా రంగానికి అపూర్వసేవ చేస్తూవున్న "సురభి శ్రీ విజయ నాట్యమండలి"వారు 'వైరా'లో మాస పూర రోజులనుండీ తమ నాటక ప్రదర్శనలు జయప్రదంగా నిర్వహిస్తూవున్న సందర్భంలో, ప్రాంతీయ నాట్యకళా సంఘాలూ, కళాభిమానుల పక్షాన, సురభి సమాజం వారికి అఖండమైన సన్మానం జరిగింది.

వైరా శ్రీ భారతీ నాట్యమండలి, గండగలపాడు భాస్కర్ ప్రజానాట్యమండలి, ఆర్ట్సు అసోసియేషన్‌క్లబ్, వైరా గ్రామ పంచాయతీ మొదలైన సంస్థలు యీ సన్మానానికి ఆధ్వర్యం వహించినవి.

విజయ నాట్యమండలి సజ్జితరంగస్థలంపై జరిగిన యీ సన్మానసభకు వైరా బ్లాక్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చింతనిప్పు నరసయ్య అధ్యక్షత వహించారు. శ్రీ భారతీ నాట్యమండలి, తదితర సంస్థల పక్షాన సురభి సమాజాధిపతిగారికి శ్రీ యం. యల్. నరసింహారావు సన్మానపత్రం సమర్పించారు. వైరా పంచాయతీ కమిటీపక్షాన శ్రీ కె. నరసరాజు పద్య పంచరత్నాలు సమర్పించారు. శ్రీ సంపత్కుమార్ ఒక వెండికప్పును బహూకరించారు.

శ్రీయుతులు సంపత్కుమార్, కె. నరసరాజు, పెన్నా సత్యనారాయణగార్లు, మధిర తాలూకా కాంగ్రెసు ప్రముఖులు శ్రీ కాజా నాగభూషణంగార్లు ప్రసంగించారు.

శ్రీ భాస్కర్ నాట్యమండలి అధిపతి శ్రీ శొభమూరి సీతారామయ్య సురభి కళావైభవాన్ని హృదయపూర్వకంగా అభినందించారు.

విజయ నాట్యమండలి అధిపతి శ్రీ ఆర్. కోటేశ్వరరావు సముచితరీతిని కృతజ్ఞత అర్పించారు. తేనీటివిందు జరిగింది. (మ. వి)



పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

శ్రీ గొట్టిముక్కల వెంకటకృష్ణారావు, నందిగామ	40—00
స్టాఫ్ ఆఫ్ ది బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్, సికింద్రాబాద్	35—01
శ్రీ చింతపెంట శ్రీరామమూర్తి, బొల్లెద్దుపాలెం	11—00
శ్రీమతి జి. సుందరమ్మ, త్రాడు డాక్టరు పి. పాండురంగారావు, కాకినాడ	10—00
	10—00
శ్రీ పొదిల్ల వెంకటసుబ్బయ్య, పొదిల్ల వెంకటాపురం	5—00
శ్రీ మామిడిపల్లి రామకృష్ణమూర్తి, ఖమ్మంమెట్టు	5—00
శ్రీ గాదిరాజు వెంకట్రామరాజు, ఖమ్మంమెట్టు	5—00
శ్రీ యస్. పి. ఆంజనేయులు, తిమ్మనచెర్ల	5—00
శ్రీ పాముర్తి రామచంద్రరావు, ఏలూరు	5—00
శ్రీ ఆర్. వి. సుబ్బారావు, గోకవరం	5—00
శ్రీ మద్రి వెంకటేశ్వర్లు, తిక్కిరెడ్డిపాలెం	5—00
శ్రీ సమ్మ రామచంద్రరావు, విశాఖపట్నం	5—00
శ్రీ అగిర సూర్యనారాయణ అండ్ సన్సు, హైదరాబాద్	5—00
శ్రీ టి. నారాయణ, హైదరాబాద్	5—00
శ్రీ యల్. టి. యస్. వి. అయ్యర్, విశాఖపట్నం	5—00
ఒక భక్తుడు, విశాఖపట్నం	5—00
సి. యం. మెలిసిరండ్ అండ్ సైం. బి. కేలపేరి, గడగ్	5—00
రూ. 4—00 విరాళ మిచ్చినవారు: చీకుమళ్ళ నాగరాజు.	
రూ. 3—00 విరాళ మిచ్చినవారు : పుట్టా హనుమంతు.	
రూ. 2—00 విరాళ మిచ్చినవారు : యస్. అప్పారావు, ఎ. కుటుంబశాస్త్రి, చలిమిచ వెంకటేశ్వర్లు, యం. బి. యస్. చారి, కంభంపాటి రామకృష్ణశాస్త్రి, రాగిరెడ్డి నాగభూషణం.	
రూ. 1—00 విరాళ మిచ్చినవారు : గాదిరెడ్డి పుల్లంరాజు, జె. బలరామస్వామి, కోడుగంటి కృష్ణమూర్తి, శ్రీ యస్. కృష్ణమూర్తి,చామర్తి కృష్ణారావు, సీతారామ హనుమంతప్ప, పుట్టా రామకృష్ణమూర్తి, గునుపూడి జగ్గయ్య,కంబల వెంకటప్పయ్య.	
గూడవల్లి రామారావు	1—05
వెలిగట్ల బాబూరావు	1—05
శ్రీమతి కొలచన జానకిరామ	0—25
నిన్నటివరకు వసూలయిన మొత్తం :	1,27,729—82
	వెరశి : 1,27,931—18

వరంగల్‌లో సాంస్కృతిక సభలు

వరంగల్, డిసెంబర్ 6:—

వరంగల్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ సాంస్కృతిక మహాసభలకు ప్రారంభోత్సవం చేస్తూ సుప్రసిద్ధ కవులు శ్రీ మోచర్ల రామకృష్ణయ్య వరంగల్లు నగరం చరిత్ర ప్రసిద్ధి గలదనీ, సుమారు 8—9 శతాబ్దాల క్రితం ఇక్కడ సారస్వతం చాలా అభివృద్ధిలో యుండేదని అన్నారు. మహాకవులైన పోతనామాత్యుడు ఈ ఒంటిమిట్టలోనే తన కావ్యమైన మహా భాగవతమును రచించాడని పేర్కొన్నారు. భారతమును రచించిన కవిత్రయంలో ఒకరగు నెల్లూరు తిక్కన మనుమసిద్ధి రాజు శత్రువులతో పోరాడలేని సమయంలో వరంగల్లుకు వచ్చి కాకతీయరాజుల ఆదరణ సంపాదించి తనరాజును రాజ్యమును రక్షించుకొన్నాడని కూడా తెల్పినారు.

శిల్పకళలలో—సంగీత—నాట్య ఇతర కళారంగాలలో ఈ నగరం చాలా పురాతనమైనదనీ కాబట్టి ఇదే ప్రజలకు యాత్రాస్థలం వంటిదని చెబుతూ సాహిత్యరంగంలో, సారస్వతరంగంలో తిరిగి పూర్వపుటున్నత్యము పొందాలని అన్నారు. దానికి ముఖ్యంగా మీరంతా కృషిచేయాలని కోరారు.

ముమ్మందు శ్రీ జెబలరావు, శ్రీ రామకృష్ణయ్యగారిని సభికులకు పరిచయం చేశారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ యం. వెంకటేశ్వర్లుగారు స్వాగతంచెప్పి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ కె. యాకిరెడ్డిగారు ధన్యవాదాలు సమర్పణ చేశారు.

వరంగల్ పరిషత్ స్థాయిసంఘ సమావేశం

వరంగల్, డిసెంబర్ 6:—

వరంగల్లు జిల్లాపరిషత్ ప్రథమ స్థాయీ సంఘ సమావేశం గత 24వ తేదీన జరిగిన మహబూబాబాద్ తాలూకాలో మేచరాజుపల్లి గ్రామం నుండి బూర్గమడ్ల గ్రామానికి రోడ్డువేయుటకు రు. 1,51,700— రూపాయలను మంజూరు చేసింది. రోడ్ల నిర్మాణములో అధికమైన శ్రద్ధ చూపాలని కూడా నిశ్చయం జరిగింది. సీతారాంపురం గ్రామంలో కేంద్రం చేత నిర్మాణమయ్యే వెనుకబడిన జాతుల గృహ నిర్మాణమునకు గాను రు 30 వేలుకూడా జిల్లాపరిషత్‌చే మంజూరు చేయబడినది.

గుంటూరుజిల్లా యువజన కాంగ్రెసు

(మన విలేఖరి)

గుంటూరు, డిశంబరు 6:—

గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం గుంటూరులో శ్రీ ఎమిడి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగినది. సభకు ప్రత్యేక ఆహ్వానంపై ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ రాజగోపాలాచారి హాజరైనారు. ప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలను సింహావలోకనం చేశారు. శ్రీ పెమ్మరాజు వెంకట్రావుగారు పంపిన సర్క్యులరును అభినందించారు. ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ వారు ఏ నిర్ణయం చేసినా తాము బద్ధులమై యుంటామని హామీ యిచ్చారు. తాము గుంటూరులో ఏర్పాటు చేయనున్న ప్రదేశ్ కాంగ్రెసు మహాసభలను ప్రదేశ్ కాంగ్రెసు నాయకులతో చర్చించిన అనంతరం, సముచిత నిర్ణయం తీసికొంటామన్నారు.

శ్రీ పి. ఆర్. యస్. ప్రసాద్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

నరసంపేట - భూపతిపేట రోడ్డు

(మన విలేఖరి)

మహబూబాబాద్, డిశంబరు 5:—

ఆంధ్రప్రదేశ్ నిర్మాణశాఖవారు నర్సంపేట తాలూకాలోని నర్సంపేట— భూపతి పేటల మధ్యనగల పదకొండుమైళ్ల రోడ్డు నిర్మాణాన్ని ఆమోదించారని తెలుస్తోంది. ఈరోడ్డునిర్మాణ వ్యయం 8.5 లక్షల రూపాయలని అంచనా వేశారు.

కాకినాడమీదుగా రైల్వే మెయిన్‌లైన్ సమస్య

(మన విలేఖరి)

కాకినాడ, డిసెంబర్ 6:—

కాకినాడ మీదుగా రైల్వే మెయిన్ లైనును మళ్లించే విషయంలో మీరంతా సమైక్యంగా కృషి చేస్తున్నందుకు సంతోషిస్తున్నాను. ప్రజాస్వామిక ప్రభుత్వం రోజులలో సాధించలేనిదేమీ ఉండదు. అయితే, అందుకు కార్యదీక్ష, విశ్వాసం, నిరంతర కృషి అవసరం. మీ భావాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి తెలియజేయడానికి ప్రయత్నిస్తాను. ఈసమస్యను వారు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లేటట్లు కూడా ప్రయత్నిస్తాను" అని శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు మొన్న ఇక్కడ అన్నారు.

ఇక్కడ తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ పట్టణ ప్రయాణీకుల సంఘం ఆధ్వర్యాన చైర్మన్ శ్రీ ముంకర అప్పారావు అధ్యక్షతన ఒక సభ జరిగింది.

కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. కృష్ణాజీ సంఘ ఆశయాలను వివరించారు. కాకినాడ మీదుగా మెయిన్ రైల్వేలైనును మళ్లించే సమస్యను కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫార్సు చేయునందుకు విచారాన్ని వెలిబుచ్చూ, తృతీయ ప్రణాళికలో చేర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైల్వేబోర్డుకు సిఫార్సు చేసేందుకు వీలుగా పలుకుబడిని వినియోగించాలని శ్రీ హనుమంతరావుగారిని కోరారు.

శ్రీయుతులు సి. వివేకానందమూర్తి, ఎస్. సుబ్రహ్మణ్యం, జె.వి. కృష్ణారావు, ఎమ్.వి. సోమయాజులు, ఎస్. గనేశ్, పి.బి. రామాచార్, టి.డి. ప్రసాదరావు ఎస్.వి. యోగానందరావు, తారకం, పి. కృష్ణమూర్తి, సి. వీరభద్రరావు, కె. సత్యనారాయణ, టి.కె. శాస్త్రి, వై.ఎస్. మూర్తి, సి. అనంతరావు, ఎమ్. శ్రీరామమూర్తి, పి. చలమయ్య, శ్రీమతి పి. పాపాయమ్మ, బి. సరోజిని, తదితరులు హాజరైనారు.

శ్రీ పి. వీరభద్రరాజు వందనసమర్పణచేశారు.

విశ్వవిద్యాలయంలో గ్రంథాలయ భవనం

కేంద్ర విద్యామంత్రిచే ప్రారంభం

విశాఖపట్నం, డిశంబరు 6:—

ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రంథాలయాన్ని నెలకొల్పనున్న నాలుగు అంతస్తుల భవనానికి కేంద్ర విద్యామంత్రి డాక్టరు శ్రీమాలి ప్రారంభిస్తూ, విద్యార్థులకు గొప్పవారి రచనలను చదివి వారి మనోభావాలను తెలుసుకునే అవకాశాన్ని గ్రంథాలయాలు లభింపజేయగల వన్నారు.

ఈ భవన నిర్మాణానికి 9,64,000 రూపాయలు ఖర్చయింది. ఉపాధ్యక్షులు డాక్టరు వి. ఎస్. కృష్ణ "అమెరికా, ఐరోపా దేశాలలోని పాత పుస్తకాల షాపులనుండి సేకరింపబడిన అమూల్య గ్రంథాలు ఎన్నోకలవ"ని తమ స్వాగతోపన్యాసంలో అన్నారు.

ఈ భవనంలో సమావేశాలు జరుపుకునే అవకాశం కూడా వుంది. విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమీషన్ ఇచ్చిన అయిదులక్షల రూపాయల సొమ్ముతో పుస్తకాలు కొన్నారు.

సంతాప సభ

తెనాలి, డిసెంబరు 6:—

ఈరోజు తెనాలి క్రిమినల్ న్యాయవాదుల సమావేశమై, గుంటూరు ప్రముఖ క్రిమినల్ న్యాయవాది శ్రీ డి. ఎల్. నారాయణగారి హఠాన్మరణానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

జ్యుడిషియల్ సెకండుక్లాసు మేజిస్ట్రేటు కోర్టులో తెనాలి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎస్. వీరరాజుగారు ఈవిషయాన్ని ప్రస్తావించారు. మేజిస్ట్రేటు శ్రీ సత్యనారాయణగారు కూడా సానుభూతి తెలిపారు.

పంచాయతీ రాజ్ పరిశీలన బృందం

హైదరాబాద్, డిశంబరు 6:—

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ పంచాయతీరాజ్ పరిశీలన బృందం నాయకుడు శ్రీ రఘుబీర్ సహాయ్, తదితర సభ్యులు ముగ్గురు నిన్న ఇక్కడికి వచ్చారు. వీరు ఆంధ్రప్రదేశ్‌లో పది రోజులపాటు పర్యటిస్తారు.

ఈ బృందం రాజస్థాన్‌లో పర్యటనముగించి ఆ రాష్ట్రంలో పంచాయతీ రాజ్యం ఎలా సాగుతున్నది వివరిస్తూ నివేదికను అందజేసింది.

గ్రామం, బ్లాకు, జిల్లా—ఈ మూడుస్థాయిలలో పంచాయతీరాజ్యం ఎలా నడుస్తున్నదీ తెలుసుకోడానికి ఈ బృందాన్ని నియమించారు.

అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, ఏలూరులను ఈ బృందం సభ్యులు పదకొండు రోజుల పర్యటనలోను సందర్శిస్తారు.

అల్యూమినియం ఫ్యాక్టరీ

హైదరాబాద్, డిసెంబరు 5:—

అల్యూమినియం ఫ్యాక్టరీని రాష్ట్రంలో నెలకొల్పాలని ప్రభుత్వం అనుకోడంలేదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు శాసనసభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వేసిన ప్రశ్నకు సమాధాన మిస్తూ చెప్పారు.

రాష్ట్రగనుల, ఖనిజాల సలహాసంఘం

హైదరాబాద్, డిశంబర్ 5:—

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఖనిజాల సలహాల సంఘాన్ని పునర్నిర్మాణం చేసింది. యీ సలహా సంఘానికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి అధ్యక్షుడుగా వుంటారు. పదిహేను మంది సభ్యులుగల యీ సలహాసంఘం ప్రధాన కర్తవ్యాలలో ఖనిజాల ఉత్పత్తి, యోగం, విక్రయం, మొదలైన విషయాల పరిశీలనతోపాటు గనుల పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై ప్రభుత్వం సలహా యిస్తూంటుంది. యీ సంఘంలో తొమ్మిది మంది అధికార సభ్యులు, ఆరుగురు అనధికార సభ్యులు వుంటారు. అనధికార సభ్యులు మూడు సంవత్సరాలు యీ పదవిలో వుంటారు. గనులూ, భూగర్భ పరిశోధనల డిప్యూటీ డైరెక్టరు యీ సంఘానికి కార్యదర్శిగా వుంటారు.

పరిశ్రమల మంత్రి పరిశ్రమల శాఖ కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, గనుల డైరెక్టరు వాణిజ్య పరిశ్రమల డైరెక్టరు, భారతభూగర్భ పరిశోధన సంస్థకు చెందిన ఆంధ్ర శాఖ సూపరింటెండెంటు, రహదారుల చీఫ్ ఇంజనీరు, సాంకేతిక విద్యా డైరెక్టరు విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు, వీరు అధికార సభ్యులు.

శ్రీయుతులు డి. జయరామరెడ్డి, (దక్షిణ భారత మైకా గనుల యజమానుల సంఘ ఉపాధ్యక్షుడు) ఎస్. కె. వారుండేకర్ (సింగరేణి కాలరీల జనరల్ మేనేజరు) ఎస్. కె. స్వరాజ్ (మాంగనీసు గనుల యజమానుల సంఘ ప్రతినిధి) మహమ్మద్ రహంతుల్లా) బరైట్ గనుల యజమానుల సంఘం ప్రతినిధి) డాక్టర్ ఎం. ఎస్. కృష్ణన్ (ఆంధ్ర యూనివర్శిటీ ప్రొఫెసర్) సి. ఆర్. ఎం. కాశీవిశ్వనాథన్ (దక్షిణ భారత ఖనిజాల సంఘ అధ్యక్షుడు) వీరు అనధికార సభ్యులు.

భద్రాచలం కో ఆపరేటివ్ అర్బనుబ్యాంకు ఎన్నికలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భద్రాచలం, డిసెంబర్ 6:—

నేడు భద్రాచలం కోఆపరేటివ్ అర్బను బ్యాంకుయొక్క సర్వసభ్య సమావేశం శ్రీ గౌరిసెట్టి సుబ్బారావు అధ్యక్షతన జరిగినది.

రానున్న సంవత్సరమునకు ఎన్నికలు జరుపబడినవి. ఓట్ల లెక్కింపులో శ్రీ టి.వి.ఆర్. చంద్రం 84, బి. భూపతి 84, ఆకుల సూర్యనారాయణ 84, పతివాడ లక్ష్మయ్య 82, బోరా అప్పలరెడ్డి 79 (కమ్యూనిస్టుపార్టీ సభ్యులు) రాగా ఎన్నికైరి. శ్రీ వనమా వెంకటేశ్వరరావు (తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు) 20, చారుగుళ్ళ లక్ష్మీనరసింహమూర్తి 12, వజ్జల రామచంద్రయ్య 22, యిలిసెట్టి నాగభూషణం 20 ఓట్లు వచ్చిన కారణంగా ఓడిపోయిరి.

మొదటి 5 గురు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కాన బ్యాంకు పరిపాలక వర్గము పూర్తిగా పార్టీ వారికే చెందినది.

స్థానిక సంస్థలకు గవర్నర్ సలహా

(మన విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబరు 5:—

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ జిల్లాపరిషత్తు, మునిసిపల్ కౌన్సిల్ సభ్యుల సంయుక్త సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థలు ప్రజారోగ్యానికి ప్రాముఖ్యమిచ్చి, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలకు ప్రజలు సహాయపడాలన్నారు.

మునిసిపాలిటీ వైస్—చైర్మన్ శ్రీ బి. ఎస్. శాస్త్రి, శ్రీ సూర్యనారాయణ నగరాభివృద్ధికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహాయానికై విజ్ఞప్తి చేశారు. జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ సాగి సూర్యనారాయణరాజు పరిషత్తు సభ్యులను గవర్నర్‌కు ఎరుకపరిచారు.

హెడ్మాస్టర్ ఆత్మహత్యా ప్రయత్నం

మహబూబాబాద్, డిసెంబరు 5.—

ప్రభుత్వ మిడిల్‌స్కూలు హెడ్మాస్టర్ శ్రీ బి. రాఘవరావును నిన్న ఇక్కడ కత్తి గాయాలతో ఆసుపత్రిలో చేర్పడం జరిగింది.

వాగ్మూలంలో తానే ఆ గాయాలు చేసుకున్నట్లు తెలియజేశారు.

తాజాగాను, సువాసనగాను ఉండును

పంకజ్ శాండల్

టాయిలెట్ సోపు

శరీరమును కోమలముగాను, అందంగాను, పరిమళంగాను ఉంచును



పంకజ్ సోప్స్ & ఆయిల్ మిల్స్, కొచ్చిన్.

ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు: కే. వి. నారాయణరావు & సన్సు. పోస్టు బాక్సు నెం. 16, విజయవాడ-1.



ఆరోగ్య కరమైన కోడి పిల్లలు కావాలన్నా. ఎక్కువ గుడ్లులు కావాలన్నా... ...మిండిఫ్ రెండింటికీ ముఖ్యమైనది.

ఇది 'బూట్స్'వారి తయారు

అన్ని దుకాణములలోను, మందుల షాపులలోను లభించును.

NATIONAL BM 160 TEL.

మేలైన సిగరెట్టు

ఒక సిగరెట్టు తృప్తిని, కమ్మదనమును ఇవ్వాలంటే, ఒక సిగరెట్టు ఆహ్లాదమైన వాసనను, రుచిని కలిగివుండాలంటే ఒక సిగరెట్టు ధారాళమైన పొగ యిచ్చేదిగా వుండాలంటే, ఆ సిగరెట్టులోని పొగాకు సమమైన పదును కలిగి వుండాలి. అటువంటి సిగరెట్టు విల్స్ బర్కిలీ.



[10 సిగరెట్లు 30 న.పై మాత్రమే]

మోతీలాల్ నెహ్రూ శతవార్షిక జయంతి

అలహాబాదు, డిశంబరు 6:— స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ పండితుని శతవార్షిక జయంత్యుత్సవాన్ని జరుపుటకొక్క ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షతను ఒక సంఘం ఏర్పడింది. ఈ జయంత్యుత్సవ ఏర్పాటుల సంఘానికి పార్లమెంటు సభ్యులు శ్రీ కె. డి. మాల్వియా కార్యదర్శి, శ్రీ హఫీజ్ మహమ్మద్, శ్రీ యస్.పి. గోపాదేవ్‌లు సంయుక్త కోశాధికారులు.

హైదరాబాదు హౌసింగ్ బోర్డు కార్యాలయం, బషీర్‌బాగ్, హైదరాబాదు-1.

ప్రకటన

హైదరాబాదు హౌసింగుబోర్డులో జూనియరు హౌసింగ్ ఇంజనీర్ల ఉద్యోగాలకై దరఖాస్తులు కావలెను. విద్యా యోగ్యతలు, అనుభవం, వయస్సుకు సంబంధించి, అభ్యర్థులు దిగువ షరతులు పూర్తి చేయాలి.

విద్యా యోగ్యతలు :—

1. ఆంధ్రప్రదేశ్‌లోని ఏదైనా విశ్వవిద్యాలయం, లేదా ప్రభుత్వముచే గుర్తింపబడిన మరే ఇతర విశ్వవిద్యాలయం యొక్క సివిల్ ఇంజనీరింగు డిగ్రీని పొందివుండాలి.
2. ఆంధ్రప్రదేశ్‌లోని ఏదైనా గుర్తింపబడిన ఇంజనీరింగు కళాశాల యొక్క సివిల్ ఇంజనీరింగు డిగ్రీ, లేదా, డిప్లమాను పొందివుండాలి, లేదా
3. ఆంధ్రప్రదేశ్‌లోని ఏదైనా గుర్తింపబడిన ఇంజనీరింగు కళాశాల, లేదా, పాలిటెక్నిక్, సివిల్ ఇంజనీరింగు లైసెన్సియేట్లు యింకాని, లేదా, దీనికి సమానమయిన మరేదైనా విద్యార్హత గలవారై గాని ఆయివుండి కనీసం 5 సం. లు. అనుభవం పొందియుండాలి.

వయస్సు :—

అభ్యర్థి వయస్సు 1960 డిసెంబరు 31 వ తేదీనాటికి 25 సంవత్సరాలకు మించి వుండకూడదు. (అభ్యర్థులు తమ వయస్సును నిరూపించు పత్రాలు దాఖలు చేయాలి).

వేతనం :—

1. డిగ్రీవున్నవారికి రూ. 200—10—300
2. డిప్లమా ఉన్నవారికి, లైసెన్సియేట్లకు రూ. 120—5—150—7½—210—10—300

అభ్యర్థులు తమ దరఖాస్తులను స్వయముగా వ్రాసి, డిగ్రీ, డిప్లమా సర్టిఫికేట్లు, మెట్రిక్యులేషను సర్టిఫికేట్లు, అనుభవాలు తెలుపు సర్టిఫికేట్లను వాటితో జతపరచి, హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని హైదరాబాదు హౌసింగు బోర్డు అధ్యక్షునికి 1960 డిసెంబరు 26 వ తేదీన గాని, అంతకు పూర్వముగాని, అందునట్లు దాఖలు చేయాలి. ఇదివరకే ఉద్యోగం చేస్తున్న అభ్యర్థుల దరఖాస్తులను తమ శాఖాధిపతిద్వారాపంపాల్సి వుంటుంది.

ఎట్టి సిఫార్సు తెచ్చినా అభ్యర్థి అనర్హుడవుతాడు.

ఈ నియామకాలుపూర్తిగాతాత్కాలికముయినవి. అభ్యర్థులు స్వంతఖర్చుపై యింటర్వ్యూకు హాజరు కావల్సి వుంటుంది.

ఎ. రాఘవరెడ్డి,
అధ్యక్షుడు, హైదరాబాద్ హౌసింగు బోర్డు

వైద్యుల రిజిస్ట్రేషన్

ఆంధ్ర ఆయుర్వేద హోమియోపతి బోర్డులు

మోతీగల్లీ, హైదరాబాదు.

ఆయుర్వేద, యునాని, ప్రకృతి, హోమియోపతి వైద్యులను ఈ వైద్య విధానములకు చెందిన ఔషధ నిర్మాణశాలలు, వైద్య వ్యాపార సంస్థలు, మూలికా వనములు, మూలికల వ్యాపార సంస్థలు, వీటియొక్క రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తులు పంపుకొనవచ్చును. ఇతర ప్రాంతములలో రిజిస్టరైనవారు కూడా ఇందు రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తులు పంపుకొన వచ్చును.

వైద్యుల రిజిస్ట్రేషను రెండు తరగతులు

1. ఏ తరగతి : దీనిలో జి. సి. ఐ. ఎం., ఎల్. ఐ. ఎం. మరియు గుర్తింపబడిన యితర డిప్లమాలు గలవారు రిజిస్టరు కాగలరు.
2. "బి" తరగతి : ఈ క్రింద వివరీకరించిన వారు దీనిలో రిజిస్టరు కాగలరు.

1. విలేజీ వైద్యశిక్షణ పొందినవారు.
2. గుర్తింపబడిన అర్హతలు లేకుండా 10 సంవత్సరములు వైద్యవృత్తి అనుభవము కలిగి, తాత్కాలికముగా రిజిస్టరై, అట్లు రిజిస్టరైన మూడేండ్ల లోపున ప్రభుత్వము జరుపు పరీక్షలో ఉత్తీర్ణులైనవారు (18—10—56 నాటికి 40 సంవత్సరముల వయస్సు కలవారు ఈ పరీక్ష (వ్రాయనవసరములేదు.)
3. గుర్తించిన విద్యాశిక్షణపొంది, డిప్లమా సంపాదించక, 18—10—1956 నాటికి 2 సంవత్సరములు వైద్యవృత్తిలో వుండి, యోగ్యత నిర్ణయ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు.

రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించు విధము:—

1. ఆంధ్రఆయుర్వేద, లేక హోమియోపతిబోర్డు తరపున రిజిస్ట్రారు గారికి మనియార్డరు ద్వారాపంపవచ్చును. లేక,
2. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు (బాంబే)లో గలబోర్డు ఫర్ ఆయుర్వేద, (లేక బోర్డ్ ఫర్ హోమియోపతి) అకౌంటుకు ట్రాన్సఫరుద్వారా అని వివరించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాశాఖలలో దేనిలోనైనా చెల్లింపవచ్చును.

రిజిస్ట్రేషను కాలము :

17—10—1961 తరువాత రిజిస్ట్రేషను పొందక, ఆయుర్వేద, యునాని, సిద్ధ (ప్రకృతితోసహా) లేక హోమియోపతి వైద్యవృత్తి నిర్వహించువారు శిక్షార్హులు అగుదురు. దరఖాస్తు ఫారములు, నిబంధనలు, వివరములకు తగినవైన తపాలా బిళ్ళలు పంపిన దరఖాస్తుదారుని పై విలాసము గల కవరును రిజిస్ట్రారుకు పంపి పొందగలరు.

టి. శ్రీనివాసరావు,
రిజిస్ట్రారు.

తాడేపల్లిగూడెంలో వాగన్ల కొరత

తాడేపల్లిగూడెం, డిసెంబరు 6:— రెంటుచేల్లకు పోవు ఉత్తర స్టేషన్లలో కొరటిల్, కేరళ, ఇ. ఎ. ఆర్. మార్గం నుండి వ్యాగన్లు యివ్వబడినవి. కాని తాడేపల్లి గూడెం స్టేషనులో మాత్రం అయిదురోజులనుండి వ్యాగన్లు ఇవ్వటంలేదు. వ్యాగన్లు కావాలని 1240 దరఖాస్తులు రిజిష్టరు చేయబడివున్నవి.

కేరళలో పౌరసరఫరాలద్వారా బియ్యం సరఫరా ఎక్కువ చేయటంవల్ల, లారీలద్వారా, రైళ్ళద్వారా తమిళనాడు నుండి ఉప్పుడు బియ్యం సరఫరా కావడంవల్ల కేరళ వర్తకులు అంత ముమ్మరంగా వ్యాపారం జరిగించడం లేదు. ఇక్కడ మిల్లల ఏర్పాటు అగ్గడంవల్ల ఉప్పుడుబియ్యం తయారీకి ఏమీ అభ్యంతరంలేకపోయినా కూడ కారణంగానే భావిస్తున్నారు.

కొత్త జనుములపచ్చిబియ్యంకు మద్రాసునుండి గిరాకీ తగిలింది. వ్యవసాయదార్లవద్ద 70 శాతం వరకు ధాన్యం అయిపోయింది. కొత్త అపరాలు కొద్దికొద్దిగా మాత్రమే మార్కెటుకు వస్తున్నవి. పచ్చి బియ్యం స్థానికంగా పాతవాటికి బేరాలు లేవు. ఎగుమతి కూడ లేదు.

బెల్లం సుమారు 20,000 బుట్టలు యీవారం మార్కెటుకు వచ్చాయి. సరకులేక పునాసమువ్వులు, జనుములు గతవారంకన్నా బస్తా 1కి 2రు లు రు 12నుండి 18లు వరకు పెరిగింది. లారీ కిరాయిలు హెచ్చుగా తక్కువగారావడంవల్ల ఉల్లిపాయల రేటు గతవారం కన్నా 2.50 తగ్గింది.

ధాన్యం: అక్కుళ్ళు (కొత్తవి స్థానికంగా) రు. 22.75 నుండి 23, పాతవి రు 27, కృష్ణకాటుకలు కొత్తవి, రు 24.75, పాతవి రు 28, బంగారు తీగలు రు 28.50, బసంగి రు 22.75 (ఎగుమతిరేట్లు) బసంగి 26.25, అక్కుళ్ళు (కొత్తవి) రు 26.50, సన్న బసంగి రు 27.50.

పచ్చిబియ్యం: (స్థానికంగా) అక్కుళ్ళు రు. 35.50 (కొత్తవి) పాతవి రు 41.50, సన్న కృష్ణకాటుకలు (పాతవి) రు 44.50, బసంగి రు. 34.50 నుండి 35, (ఎగుమతి) అక్కుళ్ళు రు39.50 నుండి రు 40 (కొత్తవి), బసంగి రు. 39.50 నుండి రు40, అక్కుళ్ళు పాతవి రు. 43.50 సన్న కృష్ణ కాటుకలు (పాతవి) రు. 46.70, కిచిలీసాంబాలు (పాతవి) రు 48, బంగారుతీగలు రు 45, సన్న బసంగి రు 42.

ఉప్పుడు బియ్యం: బసంగి రు 39.50నుండి 40, అక్కుళ్ళు రు 40, సన్న బసంగి రు41.50

అపరాలు: కందులు (200 కుంచములు) రు300నుండి 340, పులవలు రు 360 నుండి 380, శనగలు రు 410, కుంకుళ్ళు రు250 నుండి 280, ధనియాలు రు 350 నుండి 370, మినుములు (24 కుంచములు)రు46 నుండి 48, పెసలు రు 44.50, శనగపప్పు (202 పౌన్లు)రు 49.

బెల్లం(3 మణ్ళు)రు 12.50 నుండి15.25 ఎండుమిర్చి (మణుగు) రు16 నుండి 20, చింతపండు రు 5 నుండి 5.50, వేరుశనగ నూనె 21.56, వేరుశనగ పిండి(మిల్లులో స్థానికంగా తయారు సంచి కాక 160 పౌనులు)రు25.50, యితరచోట్లనుండి దిగుమతి కాబడినది సంచితో రు 22.25, తెలకపిండి (500 పౌనులు) రు110నుండి 115, జనుములు (21కుంచములు) రు 68నుండి 70, ఉల్లిపాయలు(పెద్దవి) రు 52.50 (20మణ్ళు), చిన్నవి రు 47.50.

భగవద్గీతా ప్రచారానికి 30 వేల రూపాయల భవనాన్ని ఇచ్చిన శ్రీ బలభద్ర వెంకట్రాజుగారికి సన్మాన సందర్భంలో తీసిన ఫొటో. శ్రీ రంప శంకరశాస్త్రి, శ్రీ బలభద్ర వెంకట్రాజు, శ్రీ పలివెల విశ్వనాథంగార్లను ఈ చిత్రంలో చూడవచ్చు.

జనాభా లెక్కలలో మాతృభాష వివరాలు

: x :

తప్పక నమోదు చేయవలసిందిగా ఉత్తర్వు ఇచ్చినట్లు హోంమంత్రి శ్రీ పంత్ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 7:— త్వరలో ప్రారంభంకానున్న జనాభాలెక్కల సేకరణ సందర్భంలో వారి వారి మాతృభాషను, వారికి తెలిసిన ఇతర భాషలను నమోదు చేయటానికి ఉద్యోగాలకు నిర్దుష్టంగా స్పష్టంగా ఉత్తరువులు జారీచేయబడినవని హోంమంత్రి శ్రీ పంత్ పార్లమెంటు సభ్యుల హోంశాఖ సంప్రతింపుల సంఘంలో నేడు సూచించినట్లు తెలిసింది.

"భాషా సమస్య చాల చికాకు కలిగిస్తున్నది. ఎక్కడ ఎలాంటి కొట్లాటలు జరగరాదనే నా ఉద్దేశం." అని కూడ ఆయన అన్నారట.

ప్రజల మాతృభాషను, మాండలిక భేదంతో సహా ఈ లెక్కలలో నమోదు చేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు లిచ్చినదని శ్రీ పంత్ తెలియపరచారు. ఒక వ్యక్తి బాల్యంలో ఉండగా అతని తల్లి మాట్లాడేభాష మాతృభాషగాను, తల్లి మరణిస్తే ఆ వ్యక్తి బాల్యంలో ఉండగా ఆ యింట్లో మాట్లాడేభాషను మాతృభాషగాను నమోదు చేయవలసిందిగా ఈ ఉత్తరువులో సూచింపబడినదట. చిన్నపిల్లలు, మూగవారు మొదలైనవారి విషయంలో వారి వారి తల్లులు మాట్లాడేభాషను మాతృభాషగా నమోదు చేస్తారు.

మాతృభాషతోపాటు, ఆ యా వ్యక్తులకు వచ్చిన ఇతర భాషలను కూడ ఈ లెక్కలలో నమోదు చేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది.

మాతృభాషను గురించిన ప్రశ్నలకు ప్రజలు

(మిగతా 5 వ కాలంలో)

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 7.—

కాటన్ కోర్ ఆర్డినరీ—	రు. 142.00
ఇండియన్ ఐరన్—	రు. 23.56
వెండి (పుష్య)—	రు. 197.80
బంగారం (పుష్య)	రు. 115.75
ప్రత్తి జులై (ఏప్రిల్)	596.00
వేరుశెనగ (ఫిబ్రవరి)	209.75
ఆముదాలు (మే)	177.12

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 7.—

వేరుశనగపప్పు 240.86కిలో గ్రాములు కాండీ	
కొత్తపంట	205—210
వేరుశనగనూనె 226.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగారెడి	410.00
తిరువత్తూరు ఆముదాలు	335.00
16.5 కిలో గ్రాముల డబ్బా క్యాన్	
ఎ. ఎస్.	48 25
రాజా ఆరోస్	47 25
వేరుశనగకేకు	27.50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంరెడి 10 గ్రాములు	117.00
మూసాబంగారంరెడి 10 గ్రాములు	114.50
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	198.50
,, చిల్లరధర (10 గ్రాములు)	2.03

క్రీడాలోకం:

ఇండియా, పాకిస్తాన్ మొదటి టెస్ట్ 'డ్రా'

: x :

బౌలింగ్‌లో దేశాయి అపూర్వ ప్రజ్ఞా ప్రదర్శనం

: x :

ఒక్క పరుగు కూడా సాధించకుండా హనీఫ్ మహమ్మద్ ఆదిలోనే ఔట్

బొంబాయి, డిశంబరు 7:— అనుకున్న ప్రకారం ఇండియా - పాకిస్తాన్ జట్లమధ్య మొదటి టెస్ట్ నేడు 'డ్రా' అయింది. 9 వికెట్లకు ఇండియా మొత్తం 449 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. తర్వాత పాకిస్తాన్ ఆటగాళ్లు రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి ఆట ముగిసే సమయానికి 4 వికెట్లకు 166 పరుగులు చేశారు.

'ఆట' డ్రా అయినప్పటికి చివరి రోజున ఆసక్తి దాయకమ్మైన సన్నివేశాలు కొన్ని ప్రేక్షకులకు ఆనందం కలిగించక లేకపోలేదు. బ్రబోర్న్ స్టేడియంలో జరిగిన యీపోటీని అయిదు రోజులలోను మొత్తం 40 వేలమంది ప్రేక్షకులు ఆసక్తితో తిలకించారు.

ఇండియా 9వ వికెట్ జంట జోషీ, దేశాయ్ ఉదయంపూట తిరిగి తమ ఇన్నింగ్సును కొనసాగించి ఒక గంటలో అదనంగా మరి 53 పరుగులు సాధించారు. ఇంతలో హుస్సేన్ బౌల్ చేయగా దేశాయి ఔట్ అయాడు. అప్పటికి దేశాయి సాధించిన పరుగులు 85. ఇండియా మొత్తం స్కోరు 449. దేశాయ్ వికెట్ పడిపోవడంతో ఇండియా జట్టు తనమొదటి ఇన్నింగ్సును ముగించినట్లు ప్రకటించింది. పాకిస్తాన్ జట్టు కంటె ఇండియా అప్పటికి 99 పరుగులు ముందడుగులో వున్నది.

తర్వాత, పాకిస్తాన్ ఆటగాళ్లు తమ రెండవ ఇన్నింగ్సు ప్రారంభించారు. ఆటవ్యవధియింక 3 గంటల 50 నిమిషాలు మాత్రమే. పాకిస్తాన్ అగ్రశ్రేణి బ్యాట్స్‌మెన్ హనీఫ్ మహమ్మద్ మొదట బ్యాటింగు ప్రారంభించాడు. కాని, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఒక్క పరుగు కూడా చెయ్యకుండా హనీఫ్ మహమ్మద్ ఆదిలోనే ఓడిపోయాడు. అయితే, ఇమితాజ్, సయీద్ ఆ తరువాత ఆదుకొని తమ జట్టుకు ఓటమి సంభవించకుండా మధ్యాహ్నం భోజన వేళకు 34 పరుగులు చేసి కొంతలో కొంత ప్రమాదాన్ని తప్పించారు. సయీద్ పడిపోయిన తరువాత ఇమితాజ్, ముస్తాక్ కలిసి మరికొన్ని పరుగులు చేసి ఎట్టకేలకు ఆట 'డ్రా' అయేటట్లు చేశారు.

హనీఫ్‌ను పడగొట్టిన ఘనత దేశాయ్‌కి దక్కింది. బౌలింగు ప్రారంభించిన మరుక్షణంలో రెండవ బాల్‌లో అతడు హనీఫ్‌ను పడగొట్టాడు. దేశాయ్ వేసిన బంతిని ఉమ్రిగర్ ఎంతో నిపుణంగా పట్టుకున్నాడు.

ఆదిలోనే హనీఫ్ యిలా కూలిపోవడం పాకిస్తాన్ జట్టులో బోలెడంత కలవరం కలుగజేసింది. బ్యాటింగులో పాకిస్తాన్ జట్టు వెన్ను విరిగిపోయి నట్టే అని అంతాభావించారు. కాని సయీద్ రంగంలో ప్రవేశించి ఆటువంటి అభిప్రాయాలన్నీ పూర్తిగా వమ్ము చేశాడు. జంకు గొంకు లేకుండా ఎంతో గుండె నిబ్బరంతో నేర్పుతో స్వేచ్ఛగా, లాఘవంగా అతడు నలువైపులా బంతుల వర్షం కురిపించి ప్రేక్షకుల ఆశ్చర్య చకితుల్ని చేశాడు. (డ్రైవ్స్, హుక్స్) ఒకటేమిటి బ్యాటింగులో అతడు ఇంత మించు ఒక అపూర్వం లాంటిదాన్ని ప్రదర్శించాడు. 4 బౌండరీలు కొట్టాడు. ఒక సిక్సర్. తనమట్టుకు తాను 41 పరుగులు చేసి 83 నిమిషాల్లో తన జట్టు స్కోర్‌ను 80 పరుగుల వరకు తీసుకు వెళ్ళాడు.

భోజనాల వేళ తరువాత ఇమ్తియాజ్‌తో ముస్తాక్ కూడా మంచి లాఘవాన్ని ప్రదర్శించి ప్రేక్షకులకు ఆనందం కలిగించాడు. ప్రత్యేకించి అతడు ప్రదర్శించిన డ్రైవ్సు, చెక్కుచెదరని ఏకాగ్రత ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేశాయి.

స్కోర్ వివరాలు

అయిదవరోజు ఆట ముగిసే సమయానికి స్కోర్ వివరాలు యివి :

పాకిస్తాన్‌మొదటి ఇన్నింగ్సు: 350, ఇండియా మొదటి ఇన్నింగ్సు : 9 వికెట్లకు 449 (డిక్లేర్ చేశారు) పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్సు : హనీఫ్ 0, ఇమితాజ్ 69, సయీద్ 41, ముస్తాక్ 19, సయీద్ (నాట్ ఔట్) 6, బర్కీ (నాట్ ఔట్) 13, ఎక్స్‌ట్రాస్ 18, మొత్తం 166.

వికెట్ల పతనం : 1—0, 2—80, 3—142, 4—147.

బౌలింగు వివరాలు: దేశాయ్ 8—2—27—1, సుర్తి 8—1—21—0, గుప్తే 25—10—46—1, బోర్డే 16—4—25—0, నడకర్ణి 15—10—9—2, కంట్రాక్టర్ 7—2—16—0, రాయ్ 1—0—4—0

చక్కెర పరిశ్రమ పనివారల వేతనాలు

వేతన నిర్ణాయకసంఘసిఫార్సులు

ఢిల్లీ, డిసెంబర్ 7:— దేశమంతటా చక్కెర పరిశ్రమలో పనిచేసే నిపుణులుకానిపనివారల కనీస వేతనం రు. 60—1—65 ఉండాలని చక్కెర పరిశ్రమ కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సిఫార్సు చేసింది.

ఇతర తరగతుల ఉద్యోగుల కనీస వేతనాల స్కేళ్లను కూడా నిర్ణయించింది. ఈ నిర్ణయాలు 1960 నవంబర్ ఒకటి నుండి అమలులోకి రావలసి ఉంటుంది.

వేతన నిర్ణాయక సంఘ నివేదికను రాజ్యసభకు నేడు కార్మికశాఖా డిప్యూటీమంత్రి శ్రీ అబిద్ అలి సమర్పించారు.

వేతనాల నిర్ణయానికి పరిశ్రమను నాలుగు ప్రాంతాలుగా విభజించారు. (ఏ) ఉత్తరప్రాంతం—పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, అస్సామ్ (బి) మధ్యప్రాంతం—గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒరిస్సా. (సి) మహారాష్ట్ర ప్రాంతం, (డి) దక్షిణ ప్రాంతం—మద్రాసు, ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు.

ఆ యా ప్రాంతాలలోని నిపుణులుకానిపనివారల కనీస వేతనాలు ఇలా సిఫార్సు చేశారు :—

మధ్యప్రాంతం	రు. 66—1—71
ఉత్తరప్రాంతం	రు. 76—1—81
మహారాష్ట్ర	రు. 87—1—92
దక్షిణ	రు. 81—1—86

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిశంబరు 7:— మధ్యాహ్నం 2 గంటకు

బంగారం మేలిమి	135.00
సావరిన్	91.00
వెండి 100 తు.	222.00
వెండి 1 తు.	2.25

విజయవాడ మార్కెట్ ధరలు

(మాగాణి) పెసలు బస్తా	46—00
(మెట్ట) పెసలు	45—00
నల్లపెసలు నీలాలు 45.00	46—00
మినుములు	48—00
కందులు	42—00

(7 వ కాలం తరువాయి)

ఇచ్చే సమాధానాన్ని నిష్పక్షికంగా నమోదు చేయవలసిన ఆవశ్యకతను గురించి సభ్యులు నొక్కి వక్కాణించారు. లెక్కల సేకరణ ఉద్యోగి నిజాయితీమీద ఆధారపడటంతప్ప దీనికి మరొక మార్గంలేదని శ్రీ పంత్ చెప్పారట.

ఇందుకోసం సభ్యులు పలుసూచనలు చేసినట్లు, వాటి నన్నిటిని పరిశీలిస్తామని హోంమంత్రి మాట ఇచ్చినట్లు తెలుస్తున్నది. భాషా అల్పసంఖ్యాకవర్గాలవారు నివసిస్తున్న ప్రాంతాలలో జనాభా లెక్కల సేకరణ ఇతర రాష్ట్రాలవారిచేత జరిపించటమో లేక బయటి వారు కనీసం ఒక వ్యక్తి అయినా రాష్ట్ర ఉద్యోగుల వెంట ఉండటమో అవసరమని కొందరు సభ్యులు సూచించారట.

త్వరలోనే రైతులకు గిట్టుబాటు ధరలు

: x :

నిర్దిష్టమైన ప్రతిపాదనలను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు శ్రీ పాటిల్ ప్రకటన

ఢిల్లీ, డిసెంబర్ 7:— రైతులకు గిట్టుబాటుధరలు అందించటానికి తగిన ప్రతిపాదనలను తాను త్వరలోనే సభలో ప్రవేశ పెట్టగలనని ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ నిన్న లోకసభలో ప్రకటించారు.

వ్యవసాయోత్పత్తి మిగులుగా ఉన్నా, లోటుగా ఉన్నా ప్రపంచంలోని ప్రతిదేశం ఉత్పత్తి దారులకు గిట్టుబాటు ధరలను అందిస్తూనే ఉన్నదని ఒక్క భారత దేశంలో మాత్రం ఇంతవరకు వాడకందారుల ప్రయోజనాలే ప్రబలంగా ఉన్నవిగాని రైతుల విషయం ఆలోచించబడలేదని శ్రీ పాటిల్ ఈ సందర్భంలో వక్కాణించారు.

ఈ విషయం ప్రభుత్వానికి చాల ఆందోళన కలిగిస్తున్నదని, అన్ని కులాలకు ఉపయోగించగల ఒక పరిష్కారమార్గం కనుగొనటంగురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ప్రభుత్వ వ్యాపారం, కంట్రోళ్ల తాత్కాలికోపశమనం మాత్రమే అని ఆయన అన్నారు. భారతదేశంవంటి విశాల దేశంలో మొత్తం సంఘప్రయోజనం దృష్ట్యా వ్యవసాయం స్థిరంగా నిలబడాలని కూడ ఆయన వక్కాణించారు.

ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో ఇంక తనకు నిర్దిష్టమార్గం కనిపించలేదని, వ్యవసాయ సంఘాలు, సహకార సంఘాలు, వ్యవసాయ కమిషన్ నియమించాలన్న సూచనలు కొన్ని ఉన్నవని ఆయన చెప్పారు. ఈ సమస్య చాల తీవ్రమౌతున్నదిగాని దీనిని పరిష్కరించాలని తనవలె ఎవరు దానిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలన్న ఆత్రత చూపటంలేదని కూడ ఆయన అన్నారు.

శ్రీ బ్రజ్‌రాజ్‌సింగ్ ప్రత్యేకంగా ప్రారంభించిన అరగంట చర్చకు సమాధానమిస్తూ మిగులుగా ఏడువున్న 5 లక్షల టన్నుల చక్కెర ఏమి చేయాలో తనకు తెలియటంలేదని శ్రీ పాటిల్ అన్నారు. విదేశాలలో చక్కెరధర మన దేశంలోని ఉత్పత్తి ఖర్చులో సగం మాత్రమే ఉండటంచేత దానిని ఎగుమతి చేయటం చాల కష్టమని, చక్కెర ఉత్పత్తి ఖర్చులు చెరకుధరమీద ఆధారపడి ఉంటున్నవని కూడ మంత్రి వివరించారు.

చెరకుధర తగ్గించటం తన ఉద్దేశం కాదని, అంతర్జాతీయ ధరకు కొంత పెంచటానికి ప్రయత్నించాలని ఆయన చెప్పారు. చక్కెర ఉత్పత్తి వ్యయాన్ని ఇతర ఉత్పత్తుల ఖర్చులకు వలెనే తగ్గించటం అవసరమనేది అందరు అంగీకరించే విషయమే అనికూడ ఆహార వ్యవసాయ మంత్రి చెప్పారు.

శ్రీ బ్రజ్‌రాజ్‌సింగు శ్రీ జగదీశ్‌అవస్తి, శ్రీ రాధాలాల్‌వ్యాస్, ఆచార్యరంగా ప్రభృతులు తమ ప్రసంగాలలో సూచించిన విషయాలకు సమాధానమిస్తూ ఇది విశ్వవ్యాప్తమైన సమస్య అనీ, ఇటీవల ధరలలో వచ్చిన పెరుగుదల తాత్కాలికమైనదే అని, ఈ ధరలు పడిపోకుండా చూడటం ప్రభుత్వవిధ్యుక్తమని శ్రీ పాటిల్ అన్నారు.

ఆధునిక పద్ధతుల ద్వారా సాంకేతికజ్ఞానం ద్వారా వ్యవసాయోత్పత్తిని అధికం చేయుగలదశకు చేరుకొన్నామనీ, ప్రస్తుతం వ్యవసాయోత్పత్తి 7.5 కోట్ల టన్నులు ఉండవచ్చుననీ, ముందు ముందు ఇది మరింత హెచ్చునని కూడ శ్రీ పాటిల్ అన్నారు.

అమెరికా, జపాన్, ఫ్రాన్సు వంటి దేశాలలో రైతులకు తగిన ధరలు ఇవ్వటానికి ప్రభుత్వాలు పూనిక వహిస్తున్నవి. ఉదాహరణకు బ్రిటన్‌లో పండేపంట ఆదేశ అవసరాలకు చాలకపోయినప్పటికి వ్యవసాయోత్పత్తుల ధరలు నిలబెట్టటానికి రు 30 లేక రు 40 కోట్లు వెచ్చించ బడుతున్నవని శ్రీ పాటిల్ వివరించారు. ఈ సహాయం చేతనే రైతులకు వ్యవసాయం గిట్టుబాటుగా ఉండి వారు అభ్యాసాన్ని ఉత్సాహంగా కొనసాగించగలుగుతున్నారని కూడ మంత్రి చెప్పారు. ఇలా సబ్సిడీ ఇవ్వాలంటే భారతదేశంలో ఆ వ్యయం కొన్ని వందల కోట్ల రూపాయలలో ఉంటుందని, పంటల ధరల సమస్యను పరిష్కరించే ముందు ఈ విషయాలన్నీ ఆలోచించవలసివున్నదని శ్రీ పాటిల్ వక్కాణించారు.

వ్యవసాయోత్పత్తుల ఖర్చులు నిర్ణయించటం తేలికకాదని, రైతు వేసే కృషికి అర్థికంగా ఎంత ప్రతిఫలం ఉండాలో నిర్ణయించటమే కష్టమని ఆయన అన్నారు. ఉత్పత్తికారకులు, కృషికి, ఇద్దా సమస్యలకు అర్థికంగా ప్రతిఫలం రావలెనని రైతులు గుర్తించుకోనకపోవటం శోచనీయమైన విషయమని, ఈ విషయంలో రైతుల ప్రతిఫలం నిర్ణయించటానికి ఒక యంత్రాంగం అవసరమని కూడ శ్రీ పాటిల్ అన్నారు.

Printed and Published by S. V SWAMY, B.A., at the Andhra Prabha Press, Gandhinagar, Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATA SESHAIAH.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808393

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్ల ద్వారా	రు. ని.	పోస్టుద్వారా రు. ని.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

'యతి' శిరశ్చర్మం

ఖాట్మండూ, డిసెంబరు 7:— మంచు మనిషికోసం అన్వేషణ జరుపుతున్న సర్ ఎడ్మండ్ హిల్లరీ. నేడు. తన సహచరులలోసహా. నేపాల్ రాజదంపతులను కలుసుకుని. వారికి 'యతి' నెత్తిపైనచర్మాన్ని చూపించారు. ఎవరెస్టు శిఖరప్రాంతంలోని ఖూజంగ్ గ్రామంలో దొరికిన ఈ చర్మాన్ని. శ్రీ హిల్లరీ. నిపుణులచే పరీక్షార్థం బ్రిటన్‌కు అమెరికాకు తీసుకుని పోతున్నారు. నేపాల్ రాజు ఈ చర్మాన్ని ఎంతో శ్రద్ధతో పరిశీలించిన పిదప. రాజభవనోద్యోగులు దానిని రాణికి కూడా చూపారు.

సంపుటి: 25 సంచిక: 339 ★ విజయవాడ 9-12-1960 శుక్రవారం ★ 8 పేజీలు వెల : 7 నయాపైసలు

రు. 305 కోట్ల ప్రణాళిక ముసాయిదాకు శాసనసభ ఆమోదం

కేంద్రప్రణాళికలో నుంచి మరికొంత మొత్తం ఇయ్యవలసిందిగా ప్రత్యేక అభ్యర్థన

పదవీచ్యుతుడైన కాంగో ప్రధాని లుముంబాను మొబుటూ సైనికులు హింసిస్తున్న దృశ్యం: ఒక సైనికుడు ఆయన జుట్టును పీకుతుండగా. తక్కినవారు ఆయన చేతులను వెనుకకు విరిచి కట్టిన త్రాడును నిర్దాక్షిణ్యంగా బిగిస్తున్నారు.

కొత్తగూడెంవద్ద ఎరువుల ఫ్యాక్టరీ తప్పక నెలకొనగలదని ప్లానింగ్ మంత్రి హామీ

హైదరాబాద్, డిసెంబరు 8:—

రాష్ట్ర రంగానికి రు 305 కోట్లతోపాటు కేంద్ర ప్రభుత్వ రంగం నుంచి, ప్రైవేటు రంగంనుంచి కనీసం ఆంధ్రప్రదేశ్ జనాభా నిష్పత్తితోనైనా మరికొంత కోటాను కేటాయించవలసిందిగా కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర శాసనసభ నేడు రాష్ట్ర తృతీయ ప్రణాళిక ముసాయిదాను ఆమోదించింది.

మొదటి రెండు ప్రణాళికలలో రాష్ట్రానికి చాలా కొద్ది మొత్తం మాత్రమే కేటాయించటం చేత ఈసారి అయినా ఈ కోటాను ఇవ్వవలసిందిగా శాసనసభ కేంద్రాన్ని ప్రత్యేకంగా కోరింది.

అధికార తీర్మానానికి ఈ సవరణను ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య ప్రతిపాదించగా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య బలపరిచారు. సవరణను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ముసాయిదాపై మూడు రోజుల చర్చలో సభ్యులునూచించిన విషయాలన్నింటికీ ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు తన రెండు గంటల సమాధానములోజవాబుయిచ్చారు. రాష్ట్ర ప్రణాళికకు ఇంకా ఎక్కువ పెట్టుబడిని సాధించడానికి అన్ని ప్రయత్నాలు చేసిన తరువాతనే ఈ రు305కోట్లనుఆమోదించడం జరిగిందనిఆయన చెప్పారు. ఈ రు. 305 కోట్లలో కూడా కేంద్ర సహాయం రు. 200 కోట్లకు మించదని, ప్లానింగ్ కమీషను స్పష్టంచేసినదని, రు. 290 కోట్ల ప్రణాళిక మాత్రమే రూపొందించుకొనవలసిందిగా కూడా సలహా యిచ్చినదని ఆయన చెప్పారు.

ఆదనంగా రు. 15 కోట్లు సంపాదించుకొనగలమని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసమున్నదని అందుచేతనే రు. 385 కోట్ల ప్రణాళికను చేపట్టినదనికూడా మంత్రి తెలియచేశారు.

బోధన్‌లో ప్యాన్‌ప్రింటు ఫ్యాక్టరీ ప్రతిపాదన విశాఖపట్నంలో మెరైన్ యింజను ఫ్యాక్టరీ ప్రతిపాదన, హైదరాబాదులో భారీ విద్యుత్పరికరాల కర్మాగారం ప్రతిపాదన కేంద్రం ఆమోదం పొందజాలకపోయినవని ఆయన అంగీకరించారు. రాష్ట్రప్రభుత్వానికి ఈ పరిస్థితి తెలుసుననీ, ఈ విషయం కేంద్రంతో చర్చిస్తూందనీ, ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడి వుండడాన్ని గమనించి, రాష్ట్రంలో కేంద్రప్రభుత్వం కనీసం తృతీయ ప్రణాళికా కాలంలో నైనా కొన్ని పరిశ్రమలు స్థాపించగలదని ఆశించటం కంటే నిర్దిష్టంగా ప్రస్తుతం చెప్పగలిగిన దేదీ లేదనీ, ప్లానింగు మంత్రి అన్నారు.

ఎరువులఫ్యాక్టరీని కేంద్రరంగంలో చేర్చినట్లు వచ్చిన తీవ్రతను కూడా చూశామనీ, భారతదేశ తృతీయ ప్రణాళిక తయారు చేసినప్పుడు అదిలో ఇలా వ్రాసివున్నదనీ, ఆయన వివరించారు.

కొత్తగూడెంవద్ద ఎరువులఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వపథకంగా నెలకొల్పాలన్నదృష్టి ఉన్నప్పటికీ దానికి సంబంధించిన కేటాయింపు ప్రస్తుతానికి

(మిగతా 8వ పేజీలో)

కాంగో స్థితి శీఘ్రగతిని దిగజారుతున్నది

ప్రధాని నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 8:— కాంగోలో శీఘ్రగతిని దిగజారుతున్న పరిస్థితిని గురించి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తన మంత్రివర్గ సభ్యులకు వివరించినట్లు తెలుస్తున్నది. శ్రీ లుముంబా ముఖమంతా చితకకొట్టబడిందనీ, ఆయనదేహంపైన కూడా ప్రమాదకరమైన గాయాలు వాలాతగిలినవనీ ఇక్కడకు చేరిన కొన్ని వార్తలవల్ల తెలుస్తున్నది.

మిత్రరాజ్య సమితి కేవలం శక్తివిహీనంగా యూరయింది. లుముంబాను బలపరిచే రాష్ట్రాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొనడానికి సిద్ధపడుతున్నవి. కాంగోలోని పరిణామాల కారణంగాను, ముఖ్యంగా పశ్చిమ దేశాలు కసావుబూను, కర్నల్ మొబుటూను బలపరచడంతోను పరిస్థితి దుస్సహంగా వున్నట్లు, ముఖ్యమైన ఆఫ్రికన్ దేశాలు భావిస్తున్నవి. ఈవిధంగా తీవ్ర పరిణామాలు ఏర్పడినవి. అయితే, కాంగోనుంచి భారతీయ సిబ్బందిని ఉపసంహరించే యత్నమేదీ ఇంతవరకు లేదు.

తాజా వార్తలు [3వ పేజీలో]

తాజా వార్తలు [3 వ పేజీలో]

పుటలనుపట్టి పత్రికల ధరలు

సుప్రీమ్‌కోర్టు తీర్పు వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8 — పుటలనుపట్టి పత్రికల ధరలను నిర్ణయిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ సుప్రీమ్‌కోర్టు యిచ్చిన తీర్పు పూనాలోని సకల్ పత్రికల సంస్థకు మాత్రమే వర్తిస్తుందని తెలుస్తున్నది. సకల్ పత్రికల సంస్థ యజమానులు ప్రభుత్వ ఉత్తరువు చెల్లనేరదని సుప్రీమ్‌కోర్టులో పిటీషన్ దాఖలుచేశారు కాబట్టి ముందు నిర్ణయించిన రీతిని డిసెంబరు 12న ప్రభుత్వ ఉత్తరువు అమలులోకి వస్తుంది.

ఉపగ్రహంలో కంటిరెప్పలు

వాండెన్‌బర్గ్ వైమానికస్థావరం (కాలిఫోర్నియా), డిసెంబర్ 8:— అమెరికన్ వైమానికశాఖ నిన్న రాత్రి రోదసిలోనికి ప్రయోగించిన కొత్త "డిస్కవరర్" ఉపగ్రహం ఇప్పుడు భూగోళపు ఉత్తర, దక్షిణ ధ్రువాల చుట్టూ 94 నిమిషాల కొకసారి చొప్పున ప్రదక్షిణాలు చేస్తున్నది.

మానవ శరీరంలోని జీవకణాలతో కూడిన వివిధ భాగాలను (కంటిరెప్పల అడుగు భాగం, ఎముకలోవుండే మూలుగ, చెమట గ్రంధులు మున్నగునవి) వుంచి పంపిన ఈ ఉపగ్రహం ఈవారాంతంలో హవాయి ప్రాంతంలో భూమికి సురక్షితంగా దిగి రాగలదట. భావి రోదసీ యాత్రికులపై రోదసిలోని రేడియో ధార్మిక శక్తి ప్రభావాన్ని గురించి తెలుసుకోడానికి ఈ ప్రయోగం ఉద్దిష్టమైనదట.

ఇండియాకు ప్రపంచం బ్యాంకు ఋణాలు

వాషింగ్టన్, డిశంబర్ 8:— 1948 నుంచి యిప్పటి వరకు ప్రపంచ బ్యాంకు భారత దేశానికి 66,21,00,000 డాలర్ల ఋణాలను యిచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే మండలం

పొరుగు ప్రాంతాలతో కలిపి ఏర్పరచాలని కేంద్రాన్ని కోరినట్లు శ్రీ అల్లూరి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిశంబర్ 8 —

ఆంధ్రప్రదేశ్, ఇతర పొరుగు ప్రాంతాలకు కలిపి ఒక ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పరచాలని, దీనికి సికింద్రాబాదు నగరంలో ప్రధాన కార్యాలయాన్ని నెలకొల్పాలని కేంద్రప్రభుత్వాన్ని అర్థించినట్లు పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారు నేడు వెల్లడిచేశారు.

నేటి శాసన మండలి సమావేశంలో శ్రీ ఎస్. రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మాత్రం పరిమితమైన రైల్వే మండలాని ఏర్పాటు చేయడానికి కేంద్రం విముఖంగా వున్నందున ఇతర పొరుగు ప్రాంతాలను కలిపి ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయాలని తాము కోరినట్లు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు వివరించారు. బ్రాడ్‌గేజి మార్గంలో మద్రాసు వరకు మీటర్‌గేజి లైనులో బెంగుళూరు వరకు ఉత్తర దిశ విశాఖ పట్నంనం, వాల్తా వరకు ఉన్న ప్రాంతాలను యీ రైల్వే మండలంలో చేర్చాలని కోరామని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి యింతవరకు కేంద్రం నుండి సమాధానం రాలేదని శ్రీ అల్లూరి వెల్లడి చేశారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య అడిగిన మరో

(మిగతా 8వ కాలంలో)

నదీజలాల వివాదం:

"ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదు"

మధ్యవర్తి పరిష్కారానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించమని శ్రీ అల్లూరి స్పష్టీకరణ

ప్రభుత్వ తీర్మానానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 8:—

కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదానికి సంబంధించి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నిన్నటి దినం చేసిన సూచన ఏ విధంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో మట్టుకు ఎటువంటి మార్పు లేదని, 1951 ఒడంబడికను తిరగదోడడానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించమని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు నేడు లెజిస్లేటివ్ కౌన్సిలులో ప్రకటించారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను పురస్కరించుకొని ఒప్పందంలో ఏవో కొన్ని సర్దుబాట్లు చేయడానికి అంగీకరించడం మినహా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో ఎవరి ఒత్తిడికిగాని తలవొగ్గదని సభవారికి ఆయన హామీ ఇచ్చారు.

"కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నిన్నటి దినం చేసిన ప్రమాదకరమైన ప్రకటన దృష్ట్యా" రాష్ట్రప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవడం అవసరమేదైనా జరిగిందా అని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ పరశురామనాయుడు ప్రశ్నించిన సందర్భంలో శ్రీ అల్లూరి పై విధంగా ప్రభుత్వ విధానాన్ని పునరుద్ఘాటించారు.

నదీజలాల వివాదంపై రెండురోజులుగా జరిగిన చర్చకుసమాధానంచెబుతూ కేంద్రప్రభుత్వం ఈ విషయంలో మూకీభావానికి స్వస్తిచెప్పి 1951 ఒప్పందాన్ని గౌరవించాలనీ, దాన్ని మార్పులుచేయడం ఎంతమాత్రం సవ్యమైన విషయం కాదనీ మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టంగా చెప్పాలని శ్రీ అల్లూరి అన్నారు.

నదీజలాల వివాదంపై రాష్ట్రప్రభుత్వ విధానాన్ని వివరిస్తున్న తీర్మానాన్ని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ వివాదం విషయంలో మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరిపట్ల ఆందోళన వెల్లడిస్తూ ఇటువంటిదే ఒక తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఇంతకు ముందే ఆమోదించింది. కృష్ణా, గోదావరి జలాల కేటాయింపు విషయంలో ఎటువంటి మార్పు జరిగినా ఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైన చట్టబద్ధమైన హక్కులకు అది తీవ్రమైన విఘాతం కలిగిస్తుందని రాష్ట్ర అసెంబ్లీ ఆ తీర్మానంలో తన అభిప్రాయాన్ని స్పష్టంచేసిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ అల్లూరి ప్రసంగిస్తూ నదీజలాల సమస్యను మధ్యవర్తి పరిష్కారానికి పంపడానికిగాని ట్రిబ్యునల్, లేక సుప్రీమ్‌కోర్టుకు నివేదించడానికిగాని రాష్ట్రప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించదని స్పష్టంచేశారు. 1951 ఒప్పందం చట్టసంగా జరిగిన ఒప్పందం ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర (అప్పటికి బొంబాయి) ప్రతినిధులంతా నాటి సమావేశంలో పాల్గొని అందరి అంగీకారంపై ఆ ఒప్పందం జరిగినది. దాన్ని ఇప్పుడు తిరగ దోడాలనడం ఎంత అసంబద్ధమైనదో నేనే వివరించవలసిన అవసరంలేదనీ, దానిపై తిరిగి ఒక ప్రకటన చేయటంకూడా అనవసరమని శ్రీ అల్లూరి అన్నారు.

తీర్మానంపై చర్చ సందర్భంలో కాంగ్రెస్

(మిగతా 3వ పేజీలో)

బాబూజీ



"1963 నాటికి చౌకరకం చిన్న కారులు తయారుచేస్తే చాలదు. వాటిని కొనుక్కునేందుకు ప్రభుత్వం మనకు ఋణాలు కూడా మంజూరు చేయాలి!"

ఇళ్లస్థలాల సేకరణకు ప్రత్యేకాధికారాలు

గృహనిర్మాణ వ్యవహారాల బోర్డుకు యివ్వాలని కేంద్రాన్ని కోరినట్లు బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాదు, డిశంబరు 8:—

రాష్ట్రంలో ఇళ్లస్థలాల సేకరణకు గృహనిర్మాణ వ్యవహారాల బోర్డుకు ప్రత్యేకాధికారాలను యివ్వాలని సూచిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదనను అందజేశామని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నేడు ప్రకటించారు.

1960—61 సంవత్సరంలోని ప్రభుత్వ పరిపాలనా వ్యయం అనుబంధ అంచనాలపై చర్చకు శాసన మండలి సమావేశంలో సమాధానమిస్తూ తెలంగాణాలో ప్రస్తుతం అమలులో ఉన్న గృహ నిర్మాణాల బోర్డు చట్టాన్ని ఆంధ్రకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని ఆర్థిక మంత్రి వెల్లడిచేశారు. రాష్ట్రమంతటా గృహ నిర్మాణ కార్యకలాపాలను సమన్వయం పరచే అధికారం యీ సంస్థకు ఉండాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాలలోను మంచినీటి సరఫరా ఏర్పాట్లను తృతీయ ప్రణాళిక నాటికి పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆర్థికమంత్రి వివరించారు.

అంతకు ముందు చర్చను ప్రారంభిస్తూ గృహ నిర్మాణాల బోర్డు చట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికి కూడా వర్తింపజేయాలని ప్రతిపక్షనాయకుడు ముఖ్దూమ్ మొహియుద్దీన్ కోరాడు. రాష్ట్రమంతటా గృహ నిర్మాణం కార్యక్రమాలకు త్వరితగతిని పూర్తి చేయడానికి అవసరమైన అప్పులను, సబ్సిడీలను యివ్వాలన్నారు. ఇళ్ల స్థలాల ధరలను అదుపులో పెట్టాలని ఆయన సూచించారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ హరూన్ ఖాన్ షేర్వాని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ రాఘవదాస్, చర్చలో పాల్గొన్నారు.

(8వ కాలం తరువాయి)

ప్రశ్నకు అటవీ శాఖామంత్రి తరపున విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు సమాధానమిస్తూ రాష్ట్రంలో పశువుల భీమా పథకాన్ని ప్రవేశపెట్టే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తూ వున్నదని వెల్లడి చేశారు.

శ్రీ కొల్లా వెంకయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పరిపాలనా సంస్కరణల కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తూ వున్నదని శ్రీ పట్టాభి రామారావు పేర్కొన్నారు.

క్రుశ్చేవ్‌కు ఇన్‌ఫ్లుయంజా

మాస్కో, డిసెంబరు 8:— సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ ఇన్‌ఫ్లుయంజా జ్వరంతో బాధపడుతున్నందున ఆయనను నేటిరాత్రి చైనీస్ ప్రసిడెంట్ లియోషావోచీ గౌరవార్థం క్రెమ్లిన్‌లో జరుగుతున్న విందుకు హాజరుకావలదని వైద్యులు సలహా యిచ్చినట్లు సోవియట్ ఉపప్రధాని శ్రీ అనస్టాస్ మికోయాన్ నిన్నరాత్రి అధికారపూర్వకంగా ప్రకటించారు.

సంగ్రహ ప్రకటనలు

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

కెమిస్ట్రీ డిపార్టుమెంటుకు ఒకకొత్త బిల్డింగు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు 30—12—60 సా. 4గం. వరకు వాల్తేరులోని ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారుచే తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు 200 లు చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు)
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

పాలిసీ పోయినది

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్టణం డివిజనల్ ఆఫీసు.వి. హెచ్.ఒ., యూనిట్, ఆంధ్ర.

నెల్లూరులోని యేజర్ల వెంకట నరసింహులు జీవితముపై ఆంధ్ర ఇన్స్యూరెన్సు కంపెనీచే జారీ చేయబడిన 39614 నంబరు పాలిసీ పోయినదని తెలుపబడినందున యీ తేదీనుంచి నెలలోగా మాకెట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేటు పాలిసీ జారీచేయ బడును.

(సం) ఆర్. శామన్న, డివిజనల్ మేనేజరు.
మచిలీపట్టణం—6—12—60.

టెండరు

ఆంధ్రవిశ్వవిద్యాలయము, వాల్తేరు.

కొత్త లైబ్రరీ బిల్డింగుకు బయట శానిటరీ ఏర్పాట్లు చేసే నిమిత్తం సీల్డు టెండర్లు 20—12—60 శుక్రవారము సా. 4 గం.వరకు వాల్తేరులోని ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 6 లు చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారునుండి పొంద వచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు),
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

నోటీసు

మహబూబ్‌నగర్ డి. జడ్జికోర్టు
ఒ. పి.నం. 13 ఆఫ్ 1960
కొండా జగదీశ్వర్—
ఎదిరి— కొండా అంపన్న
క్లెయిము. గార్డియన్ నియామకము.

ఇందుకు సంబంధించినవారందరికి తెలియ పరచునదేమనగా పిటీషనరు వనపర్తి తాలూకా, పెద్దకల్ గ్రామములో తన తండ్రి మహాదేవప్ప వదలి పోయిన తన ఆస్తికి శ్రీరామచంద్రయ్యను గార్డియన్‌గా నియమింపవలెనని తనతల్లి ద్వారా పిటీషను దాఖలు చేసినందున ఎవరికైనా ఆక్షేపణలున్నయెడల కోర్టులో 17—12—60 తేదీన తెలుపుకోవలెను.

వి. రామచంద్రారెడ్డి, బి. ఏ., ఎల్. ఎల్. బి., అడ్వకేటు.

టెండరు

ఆంధ్రవిశ్వవిద్యాలయము, వాల్తేరు.

న్యూ ఆర్ట్సు కాలేజిబిల్డింగులో 2 గ్యాలరీలు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు 19—12—60 సోమవారము సా. 4 గం.వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే తీసుకొనబడును. షెడ్యూల్సు స్పెసిఫికేషన్లు వాటిఖరీదు క్రింద రు 6— చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారు నుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు),
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

కావలెను

తెలుగు, కన్నడం తెలిసిన కంపోజిటరు కావలెను. వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి.
వాదన్ అండ్ కంపెనీ,
ట్రిచీ—8.

టెండరు నోటీసు

శృంగవరపుకోట పంచాయతి
విశాఖజిల్లా.

ఈ క్రింద నుదహరింపబడిన రోడ్డుపనులు చేయుటకున్నూ, వస్తువులు సప్లయి చేయుటకున్నూ, తే 15—12—60దీ మధ్యాహ్నం 3 గంటల వరకు శృంగవరపుకోట పంచాయతీ ఆఫీసులో సదరు పంచాయతీ కార్యనిర్వాహక అధికారిచేగాని, వారిచే అనుమతి పొందబడినవారిచే గాని సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడి అదే రోజు 4 గంటలకు తెరువబడును. షరతులు వగైరా వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. వేములవీధికి సిమెంటు కాంక్రీట్ పేవుమెంటు — యెస్టిమేటు రు. 2,000— ధరావత్తు రు. 100—
2. వేములవీధికి కల్వర్టు — యెస్టిమేటు రు. 260— ధరావత్తు రు. 13—
3. ముస్లిం వీధికి డ్రెయినులు. — యెస్టిమేటు రు. 1900— ధరావత్తు రు. 95—
4. పెద్దవీధిలో కల్వర్టులు రిపేరు చేయుట. — యెస్టిమేటు రు. 2000— ధరావత్తు రు. 100—
5. చెత్తబండి రిపేరుచేయుటకు రేటు. — ధరావత్తు రు. 10—
6. పుణ్యగిరిలోడ్డు పని నిమిత్తం రఫ్‌స్టోన్ సప్లయి చేయుటకు రేటు.
7. ఒక టేబులు ఫాను సప్లయిచేయుటకు రేటు. — ధరావత్తు రు. 10—
8. 150 కొలల మన్నం సప్లయి చేయుటకు రేటు.
9. నమూనా ఫారములు ప్రింటుచేసి సప్లయి చేయుటకు రేటు.

డి. అప్పలనాయ్డు. కార్యనిర్వాహక అధికారి.

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర బహుళ షష్ఠి
1960 డిశంబర్ 9, శుక్రవారం
బహుళ షష్ఠి రాత్రి 12—09 వరకు
ఆశ్లేషపగలు 11—14 వరకు
వర్జ్యం:రాత్రి 12—37 నుండి 2—24 వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 9, శుక్రవారం

అధికార భాషగా తెలుగు

ఆంధ్ర ప్రదేశ్‌లో అధికార భాషగా తెలుగును ప్రవేశ పెట్టే విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకూ గైకొన్న చర్యలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు మొన్న అసెంబ్లీలో సమీక్షించారు. ఈ నిమిత్తంగా నియమింపబడ్డ ప్రత్యేకోద్యోగిసిఫారసు ననుసరించి, గ్రామస్థాయి నుండి తాలూకా స్థాయివరకూ రాష్ట్రమంతటా ప్రస్తుతము ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తరప్రత్యుత్తరాలు తెలుగులో నడిపించడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉండడం ముదావహమే.

పైన చెప్పిన ప్రత్యేకోద్యోగి సిఫారసు ప్రకారమే, జిల్లా పరిపాలనకు సంబంధించిన కార్యాలయాల నిబంధనలను తెలుగు లోనికి అనువదించే పనిని ఆంధ్ర భాషాభిజ్ఞుడైన రిటైర్డు డిప్యూటీ కలెక్టరు శ్రీ జి. భీమశంకరంగారికి అప్పగించారు. త్వరలోనే ఈ అనువాదం పూర్తి కావచ్చు.

శాసనాలకు, న్యాయశాస్త్రానికి, పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన పారిభాషిక పదకోశం అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ కాశీశ్వరరావుగారి అధ్యక్షతను నియోగించబడ్డ కమిటీ సిద్ధం చేసింది. దీనిని ముద్రించడానికి ఇప్పుడు ఏర్పాట్లు చేస్తున్నారు. ముద్రణ పూర్తికావడంతోటే అన్ని చట్టాలను, కోడ్లులను, నియమ నిబంధనలను తెలుగులోకి అనువదింపజేయడం జరుగుతుంది. అయితే, ఈ పని అంతా మందకొడిగాగాక, చురుకుగా జరిగేటట్టు ప్రభుత్వం శ్రద్ధ వహించడం అవసరం.

తెలుగు టైపురైటరుకు ఒక కీబోర్డు తయారయిందనీ, దీని ప్రకారం టైపురైటర్లు తయారు చేయించే నిమిత్తం టైపురైటర్ల ఉత్పత్తిదారులతో సంప్రతింపులు జరుగుతున్నాయనీ ముఖ్యమంత్రి చెప్పారు. లిపి సంస్కరణతో ముడిపెట్టకుండా సాధ్యమైనంత త్వరలో, ఈ టైపురైటర్లను తయారుచేయించే పనినిగూడా ప్రభుత్వం పట్టుదలతో పూర్తిచేయించడం అవసరం.

తెలుగుటైపురైటర్ల తయారీని ఏలిపిసంస్కరణ ప్రయత్నం కోసం నిలిపి ఉంచవలసిన పని లేదు. ముఖ్యంగా తెలుగు కన్నడ లిపులను ఏకంచేసే ఆలోచనను పురస్కరించుకొని దీనికి వాయిదా వెయ్యడం ఎంత మాత్రమూ తగదు. తెలుగు కన్నడ లిపులను ఏకం చెయ్యడంవల్ల ఆ యీ భాషల వారికి ప్రత్యేకంగా కలిగే ప్రయోజనమూ ఏమంత కనిపించదు.

అఖిలభారతోపయోగం నిమిత్తం భారతీయ భాషలన్నిటికీ దేవనాగరి లిపిని వాడుకోవలసిన అవసరం ఒక ప్రక్క ఎలాగూ ఉండనే ఉన్నది. కొద్దిపాటి సంస్కరణతో దేవనాగరి ఇందుకెంతైనా ఉపయోగపడగలదని శ్రీ కె. యం. పణిక్కర్ మొన్న ఢిల్లీలో జరిగిన విద్వద్గోష్ఠిలో వక్కాణించారు. ఈ పని త్వరలోనే జరగగలదనడానికి సందేహం లేదు. అయినప్పుడు, ప్రత్యేకించి, తెలుగు కన్నడ లిపుల ఏకీకరణకు విశేషప్రాముఖ్యం ఇవ్వవలసిన అగత్యం లేదు.

తెలుగు సంక్షిప్త లేఖనం విషయమై ఇంతవరకు జరిగిన పని ఏమంత సంతృప్తికరంగా లేదు. ఎప్పుడో 40 సంవత్సరాలకు పూర్వం సి. ఐ. డి. శాఖలో పనిచేసిన కీర్తిశేషులు ఎం. శ్రీనివాసరావుగారు పిట్‌మన్ విధానాన్ని అనుసరించి తెలుగు సంక్షిప్త లేఖనానికి తొలి పాఠ్యగ్రంథాన్ని తయారు చేశారు.

మొట్టమొదటి పాఠ్య పుస్తకాన్ని రచించిన ఘనత పై గ్రంథకర్తకు చెందడం న్యాయమే. అయినా, ఆ పుస్తకం నిర్దుష్టమనిగానీ, సమగ్రమనిగానీ చెప్ప వీలులేదు. గత 40 సంవత్సరాలలో తెలుగు సంక్షిప్తలిపిని అభ్యసించిన వారిలో చాలామంది ఎవరికి వారు ప్రత్యేక సాంకేతికాలను ఏర్పాటు చేసుకుని తమ స్వంత ప్రయోగాలను ఉపయోగించుకుంటూ వచ్చారు.

శ్రీ ఎం. శ్రీనివాసరావుగారి పాఠ్యగ్రంథం తరువాత తెలుగు సంక్షిప్తలేఖనాన్ని గురించి వెలువడిన గ్రంథం, మాకు తెలిసినంతలో, కాకినాడవాస్తవ్యులు శ్రీ పారుపూడి సత్యనారాయణగారు రచించిన దొక్కటే.

ఇంకా, అముద్రితంగాపుండే పాఠ్యపుస్తకాలేమైనా ఉన్నట్లయితే వాటి నన్నిటినీ సమీకరించి, ఈ నలభై ఏండ్ల లోపల నూతనంగా వచ్చిన పదజాలాన్ని కూడా చేర్చి, ప్రామాణికంగానూ, సౌలభ్యంగానూ ఉండగల పాఠ్యగ్రంథాన్ని తయారు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో సూచించిన అనుభవజ్ఞుల సంఘం ఈ సందర్భంలో తగిన కృషిచేసి, సమగ్రమైన పాఠ్యగ్రంథాన్ని వెలువరచగలదనే ఆశిస్తున్నాము.

ఇంతకూ, అన్ని ఏర్పాట్లు నిర్దుష్టంగా పూర్తి చేసుకొని గాని, అధికారభాషగా తెలుగును ప్రవేశపెట్ట వీలులేదనడం పొసగదు. లోపాలు కొన్ని ఉన్నప్పటికీ దృఢసంకల్పంతో పనిలోనికి చొరబడడమే ముఖ్య కర్తవ్యం. లోపాలు క్రమేణా అనుభవంమీద సర్దుబాటవుతాయి. అలాకాక, అన్నీ కుదిరితేనే పనిలోకి దిగుతామనడం ఈత నేర్చిగాని నీటిలోకి దిగమనడం వంటిదిగా తయారవుతుంది. వృథాకాలయాపన చెయ్యకుండా త్వరితగతిని రాష్ట్రప్రభుత్వం ఈ మహదాశయానికి కార్యరూప మీయగలదని ఆశిస్తున్నాము.

భోపాల్ సంస్థానం వారసత్వ సమస్య

రాజ్యసభలో శ్రీ పంత్ వివరణ

న్యూ ఢిల్లీ, డిశంబరు 8:— భోపాల్ సంస్థాన గద్దెకు వారసుల సమస్య యావత్తూ పరిశీలనలో వున్నదనీ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మాజీ సంస్థానాధీశుల వారసులను గుర్తించాలనే విషయంలో నిబంధనలేదనీ, కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ నేడు రాజ్యసభలో వచ్చిన ప్రశ్నలకు జవాబు ఇస్తూ అన్నారు.

శ్రీ పంత్ కొన్ని సంస్థానాల విషయంలో మాత్రం వారసుల గుర్తింపు కొంతవరకు నిర్బద్ధం అని కూడా అన్నారు. భోపాల్ నవాబు వారసుని నిర్ణయం జరిగిన తర్వాత వారికిచ్చే 'ప్రీవిపర్సు' కొంతవరకు తగ్గింప బడవచ్చునన్నారు. అది సగంవరకు తగ్గిస్తారనటంలో నిజంలేదన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా ప్రభుత్వం వారు ప్రీవిపర్సు అక్కర్లేదనే అభ్యర్థిని భోపాల్ నవాబుగా గుర్తిస్తుందా? అని అడిగారుగాని జవాబు రాలేదు. ఇప్పుడు ఈ వారసత్వం కోసం ముగ్గురు వాదులాడు తున్నారు. ఇందులో భోపాల్ నవాబు పెద్ద కుమార్తె అయిన పాకిస్తాన్ దేశీయురాలు ఒకరు.

వార్తా వాహక సాధనాలు ప్రపంచానికి నాడి వంటివి

—: x :—

అంతర్జాతీయ టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంఘం సమావేశాన్ని ప్రారంభిస్తూ నెహ్రూ అభిభాషణ

ఢిల్లీ, డిశంబరు 8:—

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ అంతర్జాతీయ టెలిగ్రాఫ్, టెలిఫోన్ సంప్రతింపుల సంఘం ద్వితీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ రాజకీయస్థాయి శాస్త్ర విజ్ఞానస్థాయిని అందుకొన్న తర్వాత మనం బాగా అభివృద్ధిచెందటమేకాక శాంతి, సహకారాలతో సమన్వితమైన అభివృద్ధి సాధ్యంకాగలదన్న ఆశాభావాన్ని ప్రకటించారు.

ప్రస్తుతం మానవుని మనోస్థాయి ప్రపంచ శాస్త్ర విజ్ఞానస్థాయికంటే చాలా తక్కువగా ఉన్నదనీ, ఈ నాటి సంఘర్షణలకు ప్రమాదకారణం అదేనని తాను భావిస్తున్నానని శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో అన్నారు.

56 దేశాలనుంచి వచ్చిన 360 మంది ప్రతినిధులు ఈ సమావేశములో పాల్గొన్నారు. సమావేశం విజ్ఞాన భవనంలో జరిగింది.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగములో ఇంకా యిలా అన్నారు :

"ఇక్కడ మిమ్ములను చూస్తూవుంటే తగవులతో నిండిన ప్రపంచానికి దూరంగా ఉన్నానని అనిపిస్తున్నది. భవిష్యత్తులోకి తొంగిచూస్తున్నానని అనిపిస్తున్నది. ఈ భవిష్యత్తు యిప్పటికంటే శాంతియుతంగా సహకార పూరితంగా ఉంటుందనే నేను ఆశిస్తున్నాను.

కమ్యూనికేషన్ల విధానంఈనాడు ప్రపంచానికినాడి వంటిదని,మానవ జీవితంలోమానవునిఅభివృద్ధిలో అది అత్యవసరమయిన భాగమనీ, అది ఎల్లప్పుడు విశ్వదృష్టితోనే సాగిపోతుంటుందనికూడా శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

రాజకీయ నాయకులు, మొదలైనవారు తరుచు తగవులాడుకుంటున్నప్పటికీ ఏదో విపరీతమయిన ప్రమాదం సంభవిస్తేతప్ప ఈకమ్యూనికేషన్ల విధానం మాత్రం నిరంతరం సాగిపోతూనే వుంటుందని కూడా ప్రధాని వక్కాణించారు.

కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి డా. సుబ్బరాయన్ అంతర్జాతీయ టెలి కమ్యూనికేషన్ల సంఘం ప్రధాన కార్యదర్శి, శ్రీ గెరాల్డ్ సి. గ్రాస్, అంతర్జాతీయ టెలిగ్రాఫ్, టెలిఫోను సంప్రతింపులసంఘం డైరెక్టరు శ్రీ ఎం. జె. రోవిరీలు అంతకు ముందు ప్రసంగిస్తూ, ఈ సమావేశం మొట్టమొదట సారిగా ఆసియాలో జరుగుతున్నదని చెప్పి, దాని ప్రాధాన్యాన్ని వివరించారు.

తంతి, తపాలా శాఖ ప్రధాన యింజనీర్ శ్రీ ఆర్. సి. వ్యాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రపంచం ఈనాడు ప్రజలకు అత్యంత నవీనమయిన కమ్యూనికేషన్లను అందించనుండగా భారతదేశం మాత్రం యీ విషయంలో ఇంకా చేయవలసింది చాలా ఉన్నదనీ, ఆయన తన అధ్యక్షోపన్యాసములో అన్నారు. లక్నో, కాన్పూర్లుల మధ్య ఇటీవలనే ప్రవేశపెట్టిన నేరుగా డయలింగ్ చేసుకునే పద్ధతిని ప్రస్తావించి, అది యితర ప్రాంతాలకు కూడా విస్తరించబడనున్నదని శ్రీ వ్యాస్ చెప్పారు.

కమ్యూనికేషన్ల చరిత్ర అద్భుతమయిన కథ వంటిదనీ, ఈ రంగంలో జరిగిన అభివృద్ధి చాలా వేగంగా నడిచిపోతూ, ప్రపంచాన్ని, వివిధ దేశాల ప్రజలను చాలా సన్నిహితం చేస్తున్నదనీ, శ్రీ నెహ్రూ తమ ప్రసంగములో అన్నారు. దానితో కొంతవరకు సంఘర్షణలు కూడా వస్తున్నవని అయితే, మొత్తంమీద ఇది ప్రపంచాన్ని ఏకం చేసినదనీ, ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో ఏక ప్రపంచం ఏర్పడగలదనీ, చాలామంది అంటున్నారనీ, టెలిఫోను, టెలిగ్రాఫ్ విధానాలకు సంబంధించినంతవరకు ఈ ఏక ప్రపంచభావం అత్యంత సన్నిహిత మయినదనీ, ప్రధాని అన్నారు.

"భవిష్యత్తు ఏమి తేనున్నదో నాకు తెలియదు. చాల అభివృద్ధిని, మార్పులను తీసుకుని రాగలదని మాత్రం నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈ మార్పులు నా జీవిత కాలంలోనే అనేకం చూశాను. నేను బాలుడనుగా ఉన్నప్పుడు ప్రజల వూహలకు కూడా అందని అనేక విషయాలను ఈనాడు మనం అతి సాధారణంగా భావిస్తున్నాము. ఈ కొత్త వాటికి మనం అలవాటు పడిపోయి, వాటిలోని ఆశ్చర్యకర విషయాలను విస్మరిస్తున్నాము" అని శ్రీ నెహ్రూ అభిభాషించారు.

నిరంతరం అభివృద్ధి చెందుతున్న కమ్యూనికేషన్లను జాగ్రత్తగా పరిశీలించే వ్యక్తి ఆశ్చర్యచకితుడు కాగలడని తాను అనుకుంటున్నాననీ, ఈరంగంలో కొత్తగాకనుగొనబడుతున్న వాటితో కొత్తకొత్త కమ్యూనికేషన్లతో మానవ జీవితమే మారిపోనున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. మానవ జీవన పరిసరాలు పరిస్థితులు జీవితం మారినప్పుడు మానవుని ఆలోచనకూడా సహజంగామారుతుందని, అయితే,ఈ ఆలోచన అంత బాగా మారలేదనీ చెపుతూ, ఆయన యిలా వివరించారు:

'మానవుని మేధస్సు సాధించిన వాటికంటే ఈ ఆలోచన తరచు వెనుకబడి వుండటమే చాలా విచిత్రమయిన విషయం. విజ్ఞానశాస్త్రం కమ్యూనికేషన్ల ఈ మొదలైనవాటిలో మానవుని మనస్సు విశేషమయిన అభివృద్ధిని సాధించింది కానీ, అది మాత్రం ఈ ప్రపంచానికి అనుగుణంగా మారి ఆలోచించటం లేదు. మానవుని రాజకీయ మనోస్థాయి ఈ నాటి విజ్ఞానశాస్త్ర స్థాయికి చాలా తక్కువగా ఉన్నది."

వీధి మన్మథులపై పోలీసు గస్తీ

హైదరాబాద్, డిసెంబరు 8:— అమ్మాయిలకోసం వీధులలో వేట సాగించే మజ్నూల బెడదనుండి అమ్మాయిలను రక్షించేబాధ్యతను నిర్వర్తించవలసిందిగా జంటనగరాల పోలీసు సబిన్స్పెక్టర్లను సర్కిల్ ఇన్స్పెక్టర్లను రాష్ట్రప్రభుత్వంఆదేశించింది. వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఈ విషయాన్ని ప్రకటించారు. స్త్రీల కాలేజీలవద్ద, స్కూళ్ళ వద్ద ఉదయం 9—00 నుండి 10.30 వరకు,మధ్యాహ్నం 3—30 నుండి 5.0 వరకు పోలీసు గస్తీ ఉంచాలనికూడా ప్రభుత్వం ఉత్తరువులిచ్చిందని ఆయన అన్నారు. అమ్మాయిలను బాధించే పోకిర్లను అరెస్టు చేయుమనికూడా ప్రభుత్వం ఉత్తరువులిచ్చిందని మంత్రి చెప్పారు.

కామన్వెల్త్‌లో దక్షిణాఫ్రికా సభ్యత్వం

ఎట్టి దరఖాస్తు ఇంకా అందలేదని శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 8:— రిపబ్లిక్‌గా అవతరించడంపై దక్షిణాఫ్రికాలో వోటు తీసుకోవడం జరిగి నప్పటికీ అధికారరీత్యా యితర చర్యలు ఏవీ గైకొనబడలేదని, రిపబ్లిక్‌గా వుంటూనే కామన్వెల్త్‌లో తమ ఉనికికి అనుమతించవలసిందని కోరుతూ దక్షిణాఫ్రికా కామన్వెల్త్ దేశాలను కోరినట్లైనా ఏదీ తనకు యింతవరకూ తెలియదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

కాంగోపట్ల భద్రతా సంఘం వైఖరి

—: x :—

ఆఫ్రికా, ఆసియా వర్గాల నైరాశ్యం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్ 8:—

భద్రతాసంఘ సమావేశం కాంగో పరిస్థితిని చర్చించినమీదట ఏ నిర్ణయానికీరాకుండా నిస్సను వాయిదాపడడంతో ఆఫ్రికా - ఆసియా ప్రతినిధులలో భయాందోళనలు, నిస్పృహ వ్యాపించినవి.

సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ కోరిన కోర్కెకు సమ్మతించడంపైన కాంగోలో మిత్రరాజ్య సమితి చర్యల భవిష్యత్తు ఆధారపడి వున్నదని ఆఫ్రికా—ఆసియా ప్రతినిధులలో చాలామంది భావిస్తున్నారు. కాంగోలీస్ సైన్యం "రాజకీయాలలో పాల్గొనడం రాజ్యాంగ విరుద్ధ" మనీ, ఇలా పాల్గొనడంవల్ల "ప్రజాస్వామ్య ప్రభుత్వ సిద్ధాంతాలు" విచ్ఛిన్నమైనవనీ, అందువల్ల కాంగోలీస్ సైన్యాన్ని రాజకీయాలలో పాల్గొనకుండా తటస్థంగా వుండేటట్లు చేసేటందుకు కాంగోలోని సమితి సైన్యానికి కొత్త ఆదేశాన్ని ఇవ్వాలనీ శ్రీ హామర్‌షెల్డ్ కోరారు.

కాంగోనుంచి తమ తమ దళాలను ఉపసంహరించుకుంటున్నట్లు యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్, యుగోస్లేవియా, సింహళాలనుంచి అధికార వర్తమానాలు శ్రీ హామర్‌షెల్డ్‌కు చేరినవి.

ఇటీవలి అంచనాల ప్రకారం కాంగోలోని సమితి సేనలలో యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ సైనికులు 520 మంది వున్నట్లు తెలుస్తున్నది. సాంకేతిక సహాయ దళాలను పంపిన దేశాలలో సింహళం ఒకటి. ఆ దేశ సైనికులు కాంగోలో 11 మంది మాత్రమే వున్నారు. యుగోస్లేవియా తరఫున ఒక వైమానికుడు, మరికొంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు.

భద్రతాసంఘ చర్చ సరళి

సోవియట్ యూనియన్ అభ్యర్థనను పురస్కరించుకుని జరుగుతున్న భద్రతా సంఘ సమావేశం బ్రిటిష్, అమెరికా ప్రతినిధులకు, భద్రతా సంఘాధ్యక్షుడైన సోవియట్ ప్రతినిధి శ్రీ వలేరియన్ జోరిన్‌కు మధ్య సభా నిర్వహణ విషయమై తీవ్ర వాదోపవాదాలతో ప్రారంభమయింది.

శ్రీ పాట్రిస్ లుముంబాను సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ "తక్షణం విడుదల" చేయించాలని కోరుతున్న తీర్మానాన్ని ఒకదానిని సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది.

కర్నల్ మొబుటూ "టెరరిస్ట్ ముఠాల్ని" కాంగోలోని సమితి సైన్యాలు "తక్షణం నిరాయుధం చేయా"లని కూడా ఈ తీర్మానం కోరుతున్నది.

కాంగోనుంచి బెల్జియం తన సైనిక సిబ్బందిని, సివిలియన్ సిబ్బందిని ఉపసంహరించవలసిందని భద్రతా సంఘం కోరాలని కూడా సోవియట్ తీర్మానం సూచిస్తున్నది.

నిర్బంధంలోవున్న కాంగోలీస్ సెనేట్ సభ్యులను, ప్రతినిధి సభాసభ్యులను విడుదల చేయించడానికై శ్రీ హామర్‌షెల్డ్ జోక్యం కలిగించుకోవాలని కూడా ఈ తీర్మానం కోరుతున్నది.

"కాంగో చట్టసమ్మత ప్రభుత్వం, పార్లమెంటు" తిరిగి ఖాయంగా పనిచేయడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకోవాలని కూడా ఈ తీర్మానం కోరుతున్నది.

ఇంతకుపూర్వం బ్రిటన్, అమెరికాలు, ఇటలీ, అర్జెంటీనాలతో కలిసి వేరొక తీర్మానాన్ని ప్రతిపాదించినవి. "కాంగోఅంతట" నిర్బంధంలో నున్నవారిని పరీక్షించడానికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంఘానికి అనుమతి లభిస్తుందనే ఆశాభావాన్ని ఈ తీర్మానం ప్రకటిస్తున్నది.

కాంగోలో మానవ హక్కుల ఉల్లంఘనను ఈ తీర్మానం ఖండిస్తున్నది. నిర్బంధంలో నున్నవారిని శాంతిభద్రతల దృష్ట్యా విచారించాలనీ, కాంగోలో శ్రీ హామర్‌షెల్డ్ తన కృషిని ఇంకా కొనసాగించాలనీ ఈ తీర్మానం కోరుతున్నది.

భద్రతా సంఘ సమావేశం ప్రారంభం కాగానే అమెరికా ప్రతినిధి శ్రీ జె. జె. వార్స్‌వర్త్ లేచి, సమావేశాధ్యక్షస్థానాన్నుంచి సోవియట్ ప్రతినిధి శ్రీ వలేరియన్ జోరిన్ దిగాలని వాదించారు. ఏదైనా ఒక వివాదంపట్ల శ్రద్ధగలవారు ఆ వివాదాన్ని గురించిన చర్చకు అధ్యక్షత వహించరాదనే నియమం ప్రకారం ఇలా జరగవలసి వున్నదని ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్ ఒక ప్రకటనలో కాంగో ప్రెసిడెంట్ దేశద్రోహి అనీ, కాంగో పార్లమెంటును రద్దు చేయించి, ఆ దేశ స్వాతంత్ర్యాన్ని నాశనం చేయడానికి అమెరికా బహిరంగంగా యత్నాలు జరుపుతున్నదనీ ఆరోపించినట్లు శ్రీ వాడ్స్‌వర్త్ తెలియజేశారు.

శ్రీ హామర్‌షెల్డ్ "చిరకాల నిరంకుశుల సేవకుడు" అనీ, ఆయన, కాంగోలోని మిత్రరాజ్య సమితి సైన్యం "దురాక్రమణదారుల చేతులలో సాధనాలు"గా ఉపయోగపడుతున్నట్లు రష్యన్లు ఆరోపించారని కూడా ఆయన తెలియజేశారు.

సోవియట్ ప్రతినిధి, ఈ నెలలో భద్రతా సంఘాధ్యక్షుడు అయిన శ్రీ వలేరియన్ జోరిన్ ఇందుకు సమాధానమిస్తూ, ఏదైనా ఒక విషయాన్ని భద్రతా సంఘంలో చర్చకు తేకుండా కాని, ఏదైనా ఒక పత్రాన్ని భద్రతాసంఘచర్చకు సంపకుండాకాని సభ్యత్వ దేశాన్ని అడ్డగించడానికి వీలులేదని ప్రకటించారు.

సభాధ్యక్షుడుగా వ్యవహరించాలో లేదో నిర్ణయించవలసింది సభాధ్యక్షుడేనని ఆయన అన్నారు.

కాంగో పరిస్థితితో సోవియట్ యూనియన్‌కు ప్రత్యక్షసంబంధమేమీ లేదనీ, విజానికి అమెరికాతోసహా అన్నిదేశాల ప్రభుత్వాలకు ఏపాటి శ్రద్ధవున్నదో రష్యాకుకూడా అటువంటి శ్రద్ధ వున్నదనీ శ్రీ జోరిన్ అన్నారు.

1956 లో సూయజ్‌లో జోక్యం వ్యవహారాన్ని భద్రతా సంఘం చర్చిస్తున్నప్పుడు ఆ సమావేశానికి అధ్యక్షతవహించే అర్హత ఫ్రాన్సు ప్రతినిధికి లేదని అమెరికా ప్రతినిధి వాదించలేదేమని ఆయన అడిగారు. అప్పటి సూయజ్ చర్య ఫ్రెంచి ప్రభుత్వానికి ప్రత్యక్షసంబంధ మున్నట్టిదని కూడా ఆయన అన్నారు.

చివరకు, భద్రతా సంఘం ఏ నిర్ణయానికీ రాకుండానే నిన్న గ్రీన్విచ్ కాలమానం ప్రకారం రాత్రి 12 గంటల 39 నిమిషాలకు (భారతీయ కాలమానం ప్రకారం ఇవాళ ఉదయం 6 గంటల 9 నిమిషాలకు) వాయిదా పడింది. మళ్లీ సమావేశం గ్రీన్విచ్ కాలమానం ప్రకారం ఇవాళ (డిసెంబరు 8) రాత్రి పది గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం డిసెంబరు 9 వ తేదీ ఉదయం ఒంటి గంటన్నరకు) జరుగుతుంది.

హామర్‌షెల్డ్ హెచ్చరిక

కాంగోనుంచి మిత్రరాజ్య సమితి సైన్యాన్ని ఉపసంహరిస్తే ప్రాక్‌పశ్చిమ దేశాలు రెండిటి నుంచీ కూడా జోక్యం కలిగించుకొనడం జరుగుతుందని శ్రీ హామర్‌షెల్డ్ నేటి రాత్రి భద్రతా సంఘాన్ని హెచ్చరించారు.

భద్రతా సంఘ సమావేశం జరగబోయే సమయాన ఆయన ఈ హెచ్చరికను చేశారు.

సోవియెట్ విమర్శకు జవాబిస్తూ కాంగో విషయంలో తాను, తన కార్యవర్గం నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నామని అన్నారు.

తాము ఎవరి "బంటులమూ" కామనీ, ఏదో ఒకరి ప్రత్యేక ప్రయోజనాలకోసమూ పాటుపడే వారమూ కామనీ ఆయన అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

'దేశ సమైక్యతకు ప్రజలంతా కృషిచేయాలి'

—: x :—

ఇండోర్‌లో రాష్ట్రపతి ఉద్ఘాటన

ఇండోర్, డిసెంబర్ 8:—

జాతి సమైక్యతను కాపాడే విషయంలో, ప్రభుత్వానికి సహాయపడే నిమిత్తం దేశప్రజలంతా శాయశక్తులా కృషిచేయాలని, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ వారిచ్చిన స్వాగతానికి సమాధానమిస్తూ, రాష్ట్రపతి పై విధంగా ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్యసముపార్జనానంతరం దేశం అనేక రంగాలలో శీఘ్రతర ప్రగతిని సాధించిందనీ, ఈప్రగతి ఫలితాలను ప్రజలు అనుభవించగలరనీ, ఆయన అన్నారు.

దేశానికి సంబంధించిన ప్రతివిషయంలోను స్వయంసమృద్ధిని సాధించడానికి పంచవర్ష ప్రణాళికలద్వారా ప్రభుత్వం యత్నిస్తున్నదని ఆయన అన్నారు.

కేవలంగా ప్రభుత్వంపై ఆధారపడడంవల్ల మాత్రమే దేశంఅభివృద్ధి నొందదనీ,ప్రజలుకూడా దేశాభివృద్ధి కొరకుకృషిచేయాలనీరాష్ట్రపతిచెప్పారు

ఆషామాషీ

దుర్మార్గులైనా వందమంది

ప్రస్తుతం మన మాలోచిస్తున్న ముఖ్య సమస్యలలో సంతానం తగ్గడ మనేది ఒక్కటి.

ఈ ఇబ్బందిని అరికట్టే విషయాలు అనేకం ఆలోచించబడ్డాయి. ఆచరణలో పెట్టబడుతున్నాయి కూడా.

ఇదంతా మనకు సంతానంమీద ప్రేమ లేకనా ? కాదు, కాదు ... దుర్మార్గులైనా దీవిస్తూ కూర్చోగల దేశమిది. కానివాళ్ళు పెట్టిపోతల విషయంలో కొంచెం చిక్కు వచ్చింది.

పోనీ, అది ఏ సంసారి కా సంసారి పడేవిక్కా అంటే, ఆలాకూడా కాదు. ప్రభుత్వాన్ని కూడా వచ్చి చుట్టుకుందంది. 'దేశం సుభిక్షంగా ఉండాలి' అనేది ముఖ్య సూత్రంగా తీసుకున్నాం.

భిక్షాటనకు బయలుదేరకుండా ఎవరికి వారు కుక్షి నింపుకో కలిగినప్పుడు దేశం సుభిక్షంగా వుందని చెప్పుకోవచ్చు. అలాంటి స్థితి యిప్పట్లో వచ్చేటట్లు లేదు కనుక, సంతానాన్ని అరికట్టవలసిన అవసరం కొంచెం ఏర్పడింది.

ఇద్దరైతే ఎగరేసి పట్టొచ్చు

కుచేల సంతానాలతో సంసారం కుదించుకు పోవడం కన్నా, ఒక రిద్దరు పిల్లలతో తల్లిదండ్రులు జీవించటం ఎంతో హాయిగా ఉంటుంది కదూ! ఇద్దరు పిల్లలే అయితే, భార్యా, భర్త చిద్దరూ వారిని పావురాలలాగా ఎగురవేసి పట్టుకుని, ఎంతో ఆనందంగా కాలం గడుపవచ్చు కూడా.

ఒకవేళ అవసరం వచ్చి రైళ్ళల్లో బస్సుల్లో ప్రయాణం చేయాల్సివచ్చినా, చెరొకర్ని వొళ్ళో కూర్చోపెట్టుకుని, కులాసాగా ప్రయాణం చెయ్యవచ్చు. దానివల్ల, ప్రక్కవాళ్ళకుకూడా కొంత దిలాసా చిక్కవచ్చు.

అందువల్ల పాత సాంప్రదాయాలకు కొంతవరకు అడ్డుకట్ట వేసి, నవభారతికి తగ్గట్టుగా నడుచుకోవలసిన అవసరం వచ్చింది. లేకపోతే నారద సంసారాలు ఈనా డెక్కడ నడుస్తాయి ?

అన తీ ప్రణాళికను అమలులో పెట్టడానికి పెద్దఎత్తున ప్రచార ప్రబోధ అక్కర్లా, బస్తా ఎవళ్లై దాటింది, అంటేనే ప్రతివాడికీ బతుకంటే భయమూ, ... సంతానమంటే ఒణుకూ, ప్రాప్తించాయి.

అసలు మానవ జీవితం ఈ రోజుల్లో జీతాల కోసం, పదవులకోసం, వినియోగ పడుతున్న— 'లోకకల్యాణం కోసం' అని పెద్దలు నిర్వచించారెప్పుడో.

కనుక, జనాభా తగ్గింపు విషయంలో పంటల అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనటమే ఈ నాటి దేశసేవ—అదే లోక కల్యాణం కూడా అవుతుంది.

వీరమాతలు కావవచ్చు....

అన తీ రోజుల్లో యుద్ధాలు లేవు. (అంటే వెనుకటి మాదిరి యుద్ధాలు). అందువల్ల 'వీరు' లనిపించుకునే అవకాశం ఎవరికీ ఉండదు కదా ? ఆదే లేనప్పుడు 'వీరమాత' అని ఓరుదు పొందే అవకాశం లేదు కదా ?

దీనికి బదులుగా 'మంత్రి మాతలు' ఎం. ఎల్. ఏ మాతలు, గవర్నరు మాతలు'అనిపించుకునే మహాద్భాగ్యం కొందరికి లభించినమాట నిజమే.

పోతే, 'పద్మభూషణ, పద్మశ్రీ' వగైరా బిరుదులు దేశంలో ఏ కొద్దిమందికో లభ్యమవుతున్నాయిగా మరి. పూర్వపు 'వీరమాతలవంటి' గౌరవ బిరుదులు సంపాదించే అవకాశంకూడా స్త్రీలకు లభించవచ్చు. అదీ ఫ్యామిలీ ప్లానింగు ద్వారానే.

యు. పి. అసెంబ్లీలో శివరాజవతీ నెహ్రూ అనే కాంగ్రెసు అభ్యర్థిని ఈ విషయంలో ఒక తీర్మానం ప్రవేశపెట్టింది. సంతాననిరోధ ఉద్యమానికి తోడ్పడే దంపతులకు గౌరవబిరుదులివ్వా లనేదే ఈ తీర్మాన పాఠం. ఆమె చేసిన సూచనలివి :

ఇస్తోకులకు పుష్ప్రైజు.

అసలు సంతానమే లేకుండా ఇస్తోకు ఇస్తోకుగానే మిగిలిపోయిన దంపతులకు "దేశభక్తులు" అనే బిరుదులిచ్చి గౌరవించాలి.

ఆలా కాకుండా కడుపున ఒక్క నలుసుమాత్రం పుట్టిన దంపతులకు వారి సేవను ప్రశంసిస్తూ ఒక సర్టిఫికేట్ యివ్వాలి.

పోతే, యిద్దరు కూనలు కలిగిన వాళ్ళను మూడోరకంగా ఎన్నుకుని వారందరికీ ఒక 'డిప్లమా' యిచ్చి సత్కరించాలి.

ప్రజల్లో సంతృప్తి కలగడమే కాకుండా, 'బిరుదుల'పైన ఆశకూడా కలిగే అవకాశా లున్నాయి.

సంతాన నిరోధక ప్రయత్నం విజయవంతం కాకపోతే, ప్రభుత్వం తలపెట్టిన డెవలప్‌మెంటు కార్యక్రమాలు సరిగ్గా నెరవేరే అవకాశాలే వుండవు — అంటుంది శివరాజ్‌వతి నెహ్రూ !

స్త్రీలకే బిరుదులన్నీ....

శివనారాయణ్ అనే మరో కాంగ్రెసు అభ్యర్థి పై తీర్మానాన్ని బలపరుస్తూ — ఒక ఎమెండ్‌మెంటు పెట్టాడు. 'సంతాన నిరోధ కార్యక్రమ బాధ్యత ఎక్కువగా స్త్రీలమీదే వుంటుందిగనుక, బిరుదులు వగైరాలు వారికే ఇవ్వాలి' అనేది ఆయన వాదం.

ఈ విధంగా స్త్రీలకు బిరుదులిచ్చి గౌరవించడం, పద్ధతి అమలులోకి వస్తే — వారిలో అన్యాయ ప్రవర్తన తగ్గుతుంది. వెన్ను ముదిరిన పెళ్లిళ్ళు అమలులోకి వస్తాయి. ఈ రెండు పాయింట్లు అమలు పెట్టాలంటే — కలగలుపు విద్యా విధానం అమలులో లేకుండాపోతుంది — అంటా డీయన.

నిజమే మరి, ఇలాటి నిర్బంధనలవల్ల ప్రజల్లో చాలా నియమం, నిబంధనా ఏర్పడుతుంది. వాటిలోనుంచి ఒక్క దేశభక్తే కాకుండా నిగ్రహ శక్తి ఏర్పడుతుంది. అది ఆధ్యాత్మికచింతనకు దారితీస్తుంది. అంతేకాకుండా అలాటివారంతా నవభారతికి నవనీరాజనా లందించే పూజారిణులుగా మారతారు.

ముచ్చటగా ముగ్గురు

అయితే సంతానం అసలు వద్దనడం లేదు. 'ముచ్చటగా ముగ్గురితో ముగించ' మనేది ప్రభుత్వం చేసే హెచ్చరిక కూడా. . వంశ ప్రతిష్ఠ నిలిపేందు కొకడు, తండ్రిగుణాల్ని తరతరాలా లొక్కుపోయేందు కొకడు — తల్లి సౌశీల్యాన్ని ముందు యుగాని కందించేందు కొకరూ. . ఇంతకన్నా సంతానం చేసే మేలుమాత్ర మేం వుంది?..

ఈ ఆర్థిక సంక్షోభంలో. . ఈ పంటల కరువు రోజుల్లో, పదిమందీ, పన్నెండుమందీ వున్న ఇళ్లు ఎలాటి భీకరదృశ్యాన్ని కల్పిస్తుందో వర్ణించలేం. ఆ తండ్రి అనేవాని హృదయంలో 'వీరందరినీ ఎలా పోషించడ'మనే చింత ఎంత వంత సమకూరుస్తుందో వర్ణించలేం.

'నా జీతంతో గోతాం బియ్యంకూడా రావు. అయినా మాకు సాసిరూనీగా సరిపోతాయి. . తక్కిన వాటి మాట ఆ దైవ మెరుగు' అని బాధపడుతూ వుంటా డొక గృహస్థు.

'వెయ్యాలని చేతులోవేస్తే, పీకెడు నెయ్యి, మూడురోజులు చేతులమీదకు రాదు. నే నేం చెయ్యాలి?' అని విస్తుపోతుం దొక ఇల్లాలు.

'మూరెడు సొరకాయ కొని కూర వండితేగాని, తలో మూడు ముక్కలూ రావు పిల్లలకు' అని గుడ్లనీళ్ళు కుక్కుకుంటూ డొక ముసలి తాత.

తానుతెస్తే తలో చొక్కా

'తానుకు తాను తెచ్చి చించితేగాని తలో చొక్కా రాదు పిల్లలకు. కుట్టుకూలికి మళ్లీ పదిరూపాయలు కావాలి, ఎలా తెచ్చేది' అని దిగులుపడుతూ వుంటా డొక జీతగాడు.

'ఇలాటి పరిస్థితులలోనుంచి తప్పించుకోవాలంటే — సంతానభారం తప్పించుకోవడం ఒక్కటే ఉపాయం' అని పెద్దలు నిర్ణయించారు. దానికోసమే ప్రయత్నిస్తున్నా రనేకవిధాల!

ఒక్క భారతదేశంలోనే కా దీ సమస్య. . . చీనాతప్ప తక్కిన అన్నిదేశాలు ఈ బాధ అనుభవిస్తూనే వున్నాయి. ఈ మహాప్రవాహాన్ని అరికట్టడానికి మంతనాలు జరుపుతూనే వున్నారు.

బ్రహ్మదేవుడు సృష్టిని కుదించనూ కుదించడు, లక్ష్మీదేవి వచ్చి అందరి ఇళ్లల్లో నృత్యం చెయ్యనూ చెయ్యదు.

తక్కువ సంతానం.... ఎక్కువ ఆనందం.

ఇలాటి తరుణంలో — కొన్ని పద్ధతులు అవలంబించి, విజయం సంపాదించవలసిన అవసరం కోసం దేశంలో ప్రజలందరూ ప్రయత్నిస్తున్నారు. . .

తక్కువ సంతానం
ఎక్కువ ఆనందం. .
దుక్కల్లే బలిసేందుకు
చుక్కల్లే మెరిసేందుకు.
తక్కువ సంతానం కావాలి. . .
ఎక్కువ ఆనందం కలగాలి. —రావూరు


మాకు పిల్లలు లేరు
—దేశ భక్తులు


మా కొక్కడే నలుసు
—సర్టిఫికెట్


మా కిద్దరు కూనలు
—డిప్లమా

కాంగో పట్ల భద్రతాసంఘం వైఖరి

(1 వ పేజీ తరువాయి)

శ్రీ హామర్‌షెల్డ్, కాంగో విషయంలో భద్రతా సమితి ఎదుట ఆయనతో మూడుగంటలసేపు సంభాషణలు జరిపారు. సామ్యవాద సంఘం లియోపోల్డ్‌విల్లీకి ఏతేదీన బయలుదేరి వెళ్ళాలో నిర్ణయించ లేదన్నట్లు, అనంతరం ఒక ప్రతినిధి తెలియజేశారు. అయితే, ఈ తేదీని అనంతరం ప్రకటిస్తారని కూడా ఆయన అన్నారు.

సింహళ ప్రధాని లేఖ

కాంగో ప్రధానమంత్రి శ్రీ పాట్రిస్ లుముంబా అరెస్టు చేసినట్లు వినగానే సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే మిత్రరాజ్య సమితిలో సింహళ ప్రతినిధి సర్ క్లాడ్‌కోరియాకు ఒక లేఖ వ్రాశారు. శ్రీ హామర్‌షెల్డ్‌ను కలుసుకుని కాంగోలీస్ ప్రధాని రక్షణపట్ల సింహళం పొందుతున్న "భయాందోళనలను," "అక్రమంగా ఆయనను అరెస్టు చేయడానికి, నిర్బంధించడానికి దారితీసిన పరిస్థితులపట్ల ఆందోళనను" తెలియజేయ వలసిందని తనదేశ ప్రతినిధిని ఆమె కోరారు.

శ్రీ లుముంబాకు హాని ఏదైనా జరిగితే ప్రపంచ ఉద్రిక్తత పెరగడమేగాక, మిత్రరాజ్య సమితి పరువు ప్రతిష్ఠలు సన్నగిలుతవని కూడా శ్రీ హామర్‌షెల్డ్‌కు తెలియజేయవలసిందని ఆమె అన్నారు.

"శ్రీ కసావుబూ ప్రతినిధివర్గానికి స్థానమివ్వాలని మిత్రరాజ్య సమితి చేసిన నిర్ణయం కాంగో ఆంతరంగిక వ్యవహారాలలో మిత్రరాజ్య సమితి అనవసరంగా జోక్యం కలిగించుకొనడమేనని నేను భావిస్తున్నా"నని కూడా ఆమె తెలియజేశారు.

యుగోస్లావియా ప్రకటన

కాంగో రాజధాని అయిన తన దౌత్యప్రతినిధివర్గాన్ని "తక్షణం" ఉపసంహరిస్తున్నట్లు యుగోస్లావియా మిత్రరాజ్య సమితికి నిన్న తెలియ చేసింది.

"కాంగో కేంద్ర ప్రభుత్వ నాయకుడైన శ్రీ పాట్రిస్ లుముంబాను, ఇతర మంత్రివర్గ సభ్యులను, పార్లమెంటు సభ్యులను, రాజకీయ నాయకులను, తదితరులను విడుదల చేయడానికి సమితి తక్షణం అత్యంత శక్తివంతమైన చర్యలు తీసుకోవా"లని కూడా ఈ ప్రకటన కోరుతున్నది.

యుగోస్లావియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ డాబ్రివోజీవ్ విడిక్ నిన్నను శ్రీ హామర్‌షెల్డ్‌ను కలుసుకుని ఈ విజ్ఞప్తిని అందజేశారు.

కాంగోలో మిత్రరాజ్య సమితి సైనికుల చర్యలు, తదితర సిబ్బంది చర్యలు జనరల్ అసెంబ్లీ, భద్రతా సంఘం లిచ్చిన ఆదేశాలకు "పూర్తిగా భిన్నంగా" తయారైనవని యుగోస్లావియా భావిస్తున్నది.

మిత్రరాజ్య సమితి ఆదేశాలలో ఒక్కటి కూడా అమలు జరగలేదని, విదేశీ జోక్యం ఇప్పటికీ కొనసాగుతూనే వున్నదని, ఆ ప్రకటన సూచిస్తున్నది.

శ్రీ లుముంబాపట్ల "అమానుషంగా ప్రవర్తించడం" జరుగుతున్నదని, అన్యబలాల జోక్యం, ఆయుధాలు, వాహనాలు, తదితర సాధనాల సరఫరా నిర్విరామంగా జరుగుతున్నదని ఈ ప్రకటన తెలియ జేస్తున్నది.

"ఇదంతాకూడా మిత్రరాజ్య సమితి ప్రతినిధులు, సైనికుల సమక్షంలోనే జరిగింది. ఈ పరిణామాలను వీరు ఆపలేకపోయారు. అంతేగాక భద్రతా సంఘ నిర్ణయాలు, జనరల్‌అసెంబ్లీ నిర్ణయాలు ఖాయంగా అమలు జరిగేటట్లు వారు చేయలేకపోయారు.

"కాంగోలో ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలకు బాధ్యత వహించడం యుగోస్లావియాకు ఇష్టంలేదు.

"కాంగోలోని మిత్రరాజ్య సమితి సైన్యాలకు నాయకత్వం వహిస్తున్నవారి ఆదేశాలను పురస్కరించుకుని, విదేశీ జోక్యానికి వ్యతిరేకంగా పోరాటం జరుపుతున్న ప్రజలను ఆయుధబలాన్ని ప్రయోగించిన సందర్భాలున్నా"యని ఆ ప్రకటన వెల్లడించింది.

సమితి నాయకులపట్ల కాంగోలో విద్వేషకారణం

కాంగో ప్రెసిడెంట్ కసావుబూ నిన్నను శ్రీ హామర్‌షెల్డ్‌కు ఒక వర్తమానం పంపుతూ, శ్రీ లుముంబా అరెస్టుపట్ల సమితి వహించిన వైఖరి కారణంగా సమితి నాయకులపట్ల దేశమంతట విద్వేషం ప్రబలిందని తెలియ జేశారు.

కాంగో అధికారుల దృక్పథాన్ని అర్థం చేసుకోవాలనేయత్నం సమితి వైఖరిలో కనుపించడం లేదని ఆయన అన్నారు.

ఓరియంటల్ రాష్ట్రంలో సైనిక శాసనం

ప్రెసిడెంట్ కసావుబూ ప్రకటన

లియోపోల్డ్‌విల్లీ, డిసెంబరు 8:— మాజీ ప్రధాని పాట్రిస్ లుముంబాకు ప్రబల స్థావరమైన ఓరియంటల్ రాష్ట్రంలో సైనిక శాసనాన్ని ప్రవేశపెట్టినట్లు ప్రెసిడెంట్ కసావుబూ నిన్నను ప్రకటించారు.

శ్రీ లుముంబా అరెస్టును ఆపాలని మిత్రరాజ్య సమితి యత్నించిందని ఆరోపించారు. "కాసై రాష్ట్రంలో లుముంబా అరెస్టు కావడంతో ఒక అధ్యాయం అంతమయిందని నేను ఆశిస్తున్నాను. ఇందులో మిత్రరాజ్య సమితి నిర్వహించినపాత్ర కాంగో రిపబ్లిక్‌లో శాంతి భద్రతల పునరుద్ధరణకు ఎంతమాత్రం తోడ్పడదే"దని ఆయన అన్నారు.

ప్రణాళిక ముసాయిదాకు అసెంబ్లీ ఆమోదం

[1 వ పేజీ తరువాయి]

కేంద్రప్రభుత్వ రంగములోనే చేయుటకు జరిగిందని దినిలో ఉన్నది.

ఈ ఫ్యాక్టరీ పెట్టుబడి ఖర్చును రాష్ట్ర ప్రణాళికా పెట్టుబడిలో చేర్చకుండా ఈ పథకాన్ని రాష్ట్ర ప్రణాళికలోనే ఉంచవచ్చునని పరిశ్రమల వర్కింగ్ గ్రూపు ఢిల్లీలో సూచించినదని మంత్రి చెప్పారు. ఈ ఫ్యాక్టరీ విషయం చూడడానికి నియమించబడిన ప్రత్యేకోద్యోగి కేంద్ర ఉద్యోగులతో సంభాషణలు జరిపే నిమిత్తం ఢిల్లీ వెళ్ళారనికూడా శ్రీ రంగారెడ్డి తెలియచేశారు.

దీనికి సహాయం లభించినా, లభించకపోయినా, ఈఫ్యాక్టరీమాత్రం కొత్తగూడెం వద్దనే ఏర్పాటు చేయబడుతుందని ఆయన హామీ యిచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని చూస్తే ఈ ఫ్యాక్టరీ రాష్ట్ర రంగంలో నిర్మించినా కేంద్ర రంగంలో నిర్మించినా, లేక ప్రయివేటు రంగంలో నిర్మించినా, పెద్ద వ్యత్యాసముండదని కేంద్రం కొంత సహాయం చేస్తే, రాష్ట్రప్రభుత్వం భారం తగ్గేమాట నిజమేనని ఆయన అన్నారు. ప్లానింగ్ కమీషనునుండి రు. 12 కోట్లు లభించగలవన్న సూచన కూడా ఉన్నదని మంత్రి వెల్లడించారు.

వివిధ రాష్ట్రాల తలసరి ఆదాయం లంకెలను శ్రీ సుందరయ్య చెప్పారనీ, రాష్ట్రప్రభుత్వం అంచనాల ప్రకారంగా ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ప్రణాళిక ప్రారంభంలో తలసరి సగటు ఆదాయం రు. 231 ఉన్నదనీ, మొదటి ప్రణాళికాంతానికి అది రు. 278 కి పెరిగినదనీ, మంత్రి చెప్పారు. రెండవ ప్రణాళికాంతానికి యిది రు. 302 వరకు పెరుగవచ్చుననికూడా ఆయన చెప్పారు.

ఈ లెక్కల ప్రకారం తలసరి ఆదాయం శాతం పెరిగినదనీ, ఏమైనా ప్రధానంగా వ్యవసాయక ప్రాంతమయిన ఆంధ్రప్రదేశ్ లో తలసరిఆదాయం అంత అధికంగా పెరుగజాలదనీ, సభ్యులు గుర్తుంచుకోవాలని శ్రీ రంగారెడ్డి అన్నారు.

బెంగాల్, మహారాష్ట్రలలోకూడా మొత్తం ఆదాయంలో వ్యవసాయిక ఆదాయం కొద్దిమాత్రమే నని ఈ సందర్భంలో ఆయనసోదాహరణగా వివరించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రథమ ప్రణాళికనాటికే తలసరి ఆదాయం 231 రూపాయలు కాగా ఇందులో వ్యవసాయం నుండి 118 రూపాయలు లభించినదని మొత్తం తలసరి ఆదాయంలో యిది నూటికి 49 వంతులని శ్రీరంగారెడ్డి గారు వివరించారు. వ్యవసాయోత్పత్తుల కంటె పారిశ్రామిక వస్తువుల ధరలు చాలా తక్కువగా ఉండడం సహజం కాబట్టి పరిశ్రమలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల ఆదాయం ఎక్కువగా ఉన్నట్లు కనిపించగలదని అంతమాత్రం చేత, ఆంధ్ర ప్రదేశ్ అధ్వాన్న స్థితిలో వున్నదని వూహించుకోరాదని ఆయన అన్నారు.

తలసరి ఆదాయాన్ని పెంచవలసిన అవసరం ఉన్నా, ఆందోళన చెందవలసిన పరిస్థితిమాత్రం లేదన్నారు. జాతీయాదాయాన్ని మదింపు చేసే పద్ధతులు కూడా శాస్త్రీయమయినవికావని అందుచేత యీ అంచనాలు అన్నీ ఉజ్జాయింపు మదింపులు మాత్రమేనని శ్రీ రంగారెడ్డిగారు స్పష్టం చేశారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి

తృతీయ ప్రణాళిక నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 94.68 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడం సాధ్యం కాకపోవచ్చునని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య చేసినవిమర్శ సరికాదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయిక రాష్ట్రమైనందున యీ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం సులభమేనన్నారు.

1957—58 లో ఆంధ్ర ప్రదేశ్ అంతటా జాయింటు స్టాక్ కంపెనీల పెట్టుబడులు విలువ 23 కోట్లరూపాయలు మాత్రమేనన్నారు. కాని రాష్ట్రంలోని ధనికులైన భూస్వాములు పరిశ్రమలను నెలకొల్పగల స్థితిలో ఉన్నప్పటికీ సాంప్రదాయ రీత్యా ఉన్న కొన్ని అలవాట్లవల్ల వీరు ముందుకు రాలేరని, కాని ఒకసారి అలవాటు పడిన అనంతరం పరిశ్రమల అభివృద్ధి వాటంతట అవి జరిగి పోగలదన్నారు.

దక్షిణ భారత విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థకు నాలుగు కోట్ల రూపాయలను తమ వాటాగా ఆంధ్ర ప్రభుత్వం చెల్లించడం సక్రమమేనని రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లకు యీ మొత్తం ఖర్చు పెట్టబడగలదని శ్రీ రంగారెడ్డి వివరించారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రథమ దశను తృతీయ ప్రణాళికా కాలంలోనే పూర్తి చేయాలని శ్రీ సుందరయ్య గారు చేసిన సూచన ఆచరణ సాధ్యం కాదని శ్రీ రంగారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులను త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రయత్నించగలమన్నారు.

రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల సంఖ్య ఎక్కువ పెరగలేదని శ్రీ సుందరయ్య చేసిన విమర్శను ప్రస్తావించితెలంగాణాలో విద్యావకాశాలు తక్కువగా వున్నవని శ్రీ రంగారెడ్డి అన్నారు. తృతీయ ప్రణాళికలో ప్రాథమిక విద్యావ్యాప్తికై 10 కోట్ల రూపాయలుమాత్రం కేటాయించబడిందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో సుశిక్షితులైన వైద్యుల కొరత వున్నదని అయినప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లను విధిగా నియమిస్తున్నదని యీ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి కొంతవరకు నెరవేరిందన్నారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ పి. రాజగోపాల నాయుడు చేసిన విమర్శకు శ్రీ రంగారెడ్డి తన ప్రసంగంలో సమాధానమిచ్చారు. — ప్లానింగు పద్ధతికి స్వతంత్ర పార్టీ వ్యతిరేకం కాదని శ్రీ రాజగోపాల నాయుడు స్పష్టం చేసినందుకు తానెంతో సంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

దేశంలో సక్రమ పద్ధతిలో ప్రణాళికా పద్ధతిని కొనసాగించడం లేదన్న విమర్శ సరికాదన్నారు. తృతీయ ప్రణాళిక అన్ని విషయాలను సాకల్యంగా పరిశీలించినఅనంతరమే తయారు చేయబడిందని ప్లానింగు మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో అమలు జరిపే ప్రతి పథకాన్ని జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం చేపట్టడం జరిగిందన్నారు.

చిన్న చెరువులకు మరమ్మత్తు పనులు చేయకుండా పెద్ద పెద్ద ప్రాజెక్టుల రిపేర్ల నిమిత్తం ఎక్కువ మొత్తాలను కేటాయించడం తగదని కొందరు సభ్యులు చేసిన విమర్శను ప్రస్తావించి చిన్న నీటి ప్రాజెక్టులను కూడా అభివృద్ధి పరచవలసిన అవసరం వుందన్నారు.

అభివృద్ధి పథకాలను అమలు జరుపడానికి అయ్యే ఖర్చులో సిబ్బంది ఖర్చు రానురాను పెరుగుతున్నదని మొత్తం ప్రతిపథకం ఖర్చులోను 60 వంతులు సిబ్బంది నిమిత్తమే జరుగుతున్నదని శ్రీ రంగారెడ్డి వెల్లడి చేశారు. ఋణగ్రస్త ఆర్థిక విధానం గురించి ప్రస్తావిస్తూ ఇండియా వంటి వెనుకబడిన దేశంలో శీఘ్రగతిని ఆర్థికాభివృద్ధిని సాధించడానికి విదేశీ సహాయం ఋణగ్రస్త ఆర్థిక విధానం అవసరమన్నారు.

తృతీయప్రణాళికలో అదనపు పన్నులు

తృతీయ ప్రణాళికా కాలంలో 38 కోట్ల రూపాయల మేరకు మాత్రమే అదనపు పన్నులు ఉండగలవని యీ మొత్తంలోను ఇప్పటివరకు అమలులో ఉన్న పన్నులలో సర్దుబాట్లవల్లనే 23 కోట్లవరకు లభించగలదని శ్రీ రంగారెడ్డి వివరించారు. అదనపు పన్నుల అవసరం లేకుండానే రాష్ట్ర ఆర్థిక వనరులు అభివృద్ధి కాగలవని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

అయిదు ఎకరాల పైబడి భూములున్నవారందరిపై ఆదాయాన్ని అనుసరించి పన్ను ఎక్కువ చేయాలన్న సూచన సక్రమమైనది కాదన్నారు. రాష్ట్రంలో అయిదు ఎకరాల కంటే తక్కువ భూములున్న రైతులు నూటికి 55 వంతులున్నారని అందుచేత యిలాంటి పన్నుల విధానం ఆచరణయుక్తం కాదన్నారు. రాష్ట్రంలోని భూమిలేని వ్యవసాయ కూలీలందరకు కనీసం తల ఒక్కింటికి ఒక ఎకరా భూమి యివ్వాలన్న సూచన ప్రస్తావించి రాష్ట్రంలో ఇంతభూమి ఎక్కడ నుండి సేకరించడం సాధ్యం కాగలదో తనకు అర్థం కావడం లేదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బదులు అభివృద్ధి పథకాల నిర్వహణకు ప్రత్యేకంగా ఒక కమీషనరును నియమించాలన్న సూచన మంచిది కాదన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్రంలోని ఉద్యోగులు అందరిలోను ప్రధానమైన వ్యక్తి అని, అన్ని కార్యక్రమాలను అతడే సమన్వయ పరచ గలడన్నారు.

తృతీయ ప్రణాళిక పెట్టుబడి మొత్తాన్ని పెంచాలనిసభ్యులు వెలిబుచ్చిన కోర్కె సమంజసమైనదేనని, యీ సందర్భంలో సభ్యులు చేసిన సూచనలు నిర్మాణాత్మకంగా వున్నవని శ్రీ రంగారెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రణాళిక సలహా మండలి సమావేశాన్ని త్వరలో ప్రభుత్వం ఏర్పాటు చేయగలదని శ్రీ రంగారెడ్డి వెల్లడి చేశారు.

చర్చ వివరాలు

నేడు జరిగిన చర్చలో శ్రీ కోటిరెడ్డి ప్రసంగిస్తూ నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు జరుపడానికి వీలుగా ప్రాథమిక పాఠశాలలో రెండు పూటలా తరగతులు నిర్వహించాలని సూచించారు.

శ్రీమతి రోడామిస్త్రీ (కాంగ్రెస్) మాట్లాడుతూ తృతీయ ప్రణాళికలో సాంఘిక సంక్షేమ పథకాలకు ఎక్కువ మొత్తాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ పి. ఎస్. అప్పారావు (కాంగ్రెస్) ప్రసంగిస్తూ విశాఖ పట్టణం శ్రీకాకుళం జిల్లాలు వెనుకబడినవని, రాష్ట్ర ప్రభుత్వం యీ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ 500 కోట్ల రూపాయలతో రాష్ట్ర తృతీయ ప్రణాళికను రూపొందించాలన్నారు. జనాభా రీత్యా ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయంగా రావలసిన వాటా రాలేదన్నారు. నదిజలాల వివాదంపై శ్రీ సంజీవరెడ్డి చేసిన సూచనను శ్రీ గోపాల కృష్ణయ్య గారు విమర్శించారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు (కాంగ్రెస్) ప్రసంగిస్తూ వంశధార ప్రాజెక్టునిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరలో ప్రారంభించాలనికోరాడు. శ్రీ పి. గోపాలరెడ్డి (కాంగ్రెస్) ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఒక ఉక్కు ఫ్యాక్టరీ, భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీని నెలకొల్పవలసిన అవసరం ఉందన్నారు.

ప్రజా పార్టీ సభ్యుడు శ్రీ కృష్ణావతారం మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి సంస్థను నెలకొల్పడానికి నిర్ణయించడం మంచిదన్నారు. శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెస్) ప్రసంగిస్తూ రాష్ట్రంలో లఘుపరిశ్రమలకు, మధ్య రకం పరిశ్రమలకుఎక్కువ స్థానం యివ్వాలని సూచించారు.

శ్రీ మాధవరావు, శ్రీ బాగారెడ్డి, శ్రీ ఎన్. శె. లింగం, శ్రీ ఆంథోనీ, రెడ్డి గార్లు (కాంగ్రెస్) సభ్యులు చర్చలో పాల్గొన్నారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ శంకరయ్యగారు ప్రసంగిస్తూ 1951 ఒడంబడికను మధ్యవర్తి పరిశీలనకు నివేదించాలన్న శ్రీ సంజీవరెడ్డి సూచనను వ్యతిరేకించారు.

సరిహద్దు రక్షణకు తీవ్రచర్యలతో బిల్లు

పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:— సరిహద్దుల సమైక్యతను ప్రశ్నించి, దేశభద్రతకు భంగం కలిగించడానికి యత్నించే ఏవ్యక్తికైనా, మూడు సంవత్సరాలు ఖైదు శిక్ష విధించగల ఒక బిల్లును ప్రభుత్వం ప్రస్తుతం పార్లమెంటు సమావేశంలో ప్రవేశ పెట్టగలదని తెలుస్తున్నది.

ఈ శాసనాన్ని అనుసరించి వ్రాతలద్వారాకానీ, మాటలద్వారాకానీ, సరిహద్దుల సమైక్యతను ప్రశ్నించే ఏ వ్యక్తి కయినా మూడు సంవత్సరాలు ఖైదుశిక్ష విధించగల అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.

ఈ బిల్లులోని అంశాలను భారత ప్రభుత్వము, రాష్ట్రాల ప్రభుత్వాలూ ఆమోదించినవి. త్వరలోనే ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశ మున్నది.

ఈ బిల్లును అనుసరించి, దేశసరిహద్దుల సమైక్యతలను ప్రశ్నించే పత్రాలు ఎవరివద్ద ఉన్నప్పటికీవాటినిస్వాధీనం చేసుకోగల అధికారంరాష్ట్ర ప్రభుత్వానికి వుంటుంది.

భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న ఈ బిల్లులో ఇంకా యీ అంశాలు పేర్కొన బడినవి.

మాటల ద్వారాకానీ, వ్రాతల ద్వారాకానీ, లేక మరి ఏ దృశ్య రీతులవల్లను కానీ, సరిహద్దు సమైక్యతకు భంగం కలుగజేసే ఏ వ్యక్తికైనా మూడు సంవత్సరాల వరకు ఖైదు శిక్షను విధించవచ్చు.

సరిహద్దు ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించిన స్థలాలలో ఏ వ్యక్తి అయినా ఆ ప్రాంతపు శాంతి పరిస్థితులకు భంగం కలుగజేసే ప్రసంగాలను కానీ, ప్రకటనలను కానీ, వదంతులనుకానీ, ప్రచారం చేసిన పక్షంలో అట్టివ్యక్తికికూడా మూడు సంవత్సరాలు కారాగారశిక్ష విధించబడుతుంది.

ఇట్టి నేరాలకు సంబంధించిన పత్రాలను స్వాధీన పరచుకునే అధికారంకూడా ప్రభుత్వానికి కున్నది.

విదేశాలనుండి దిగుమతి చేయబడిన పత్రాలను స్వాధీన పరచుకునే అధికారం సముద్రపుసుంకాల చట్టం ప్రకారం ప్రస్తుతం ప్రభుత్వానికి కున్నది. ఇప్పుడు ఈ కొత్త బిల్లు ప్రకారం దేశంలోని పత్రాలను స్వాధీనం చేసుకునే అధికారంకూడా ప్రభుత్వానికి ఉండగలదు.

మొదటి ఇండియా గడియారం

న్యూఢిల్లీ, డిసెంబరు 8:— ఇండియాలో తయారయిన మొట్టమొదటి గడియారం 1961అక్టోబరులో మార్కెట్టులో విడుదల అవుతుంది. ఈ గడియారాన్ని హిందూస్తాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీవారు తయారుచేస్తున్నారు. పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్‌షా ఈ విషయాన్ని నేడు రాజ్యసభలో తెలియజేశారు. గడియారాలు తయారుచేయడానికి మరొక ప్రయివేటు ఫ్యాక్టరీ కూడ యత్నిస్తున్నదని ఆయన అన్నారు.

తిరువాన్కూరు పట్టు ప్లానింగ్ బిల్లు

రాష్ట్రపతి ఆమోదముద్ర

న్యూఢిల్లీ, డిసెంబరు 7:— తిరువాన్కూరు పట్టు ప్లానింగ్ సవరణ బిల్లు (1960)ను రాష్ట్రపతి ఆమోదించారు. కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ ప్రాంతానికి కూడా ఈ బిల్లు వర్తించబడుతుంది.

తపాలాశాఖలో మెట్రిక్‌తూకాల అమలు

లోకసభచే బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 8 :— తపాలా వ్యవహారాలలో మెట్రిక్ తూకాలను, కొలతలను ప్రవేశపెట్టడానికి సంబంధించిన ఒక బిల్లుపై పదినిమిషాలపాటు చర్చించిన మీదట లోకసభ నేడు ఆబిల్లును ఆమోదించింది. ఈ విధంగా తూకాలను, కొలతలను మార్చడం వలన ప్రభుత్వానికి అదనంగా 40 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది.

ఈ మార్పిడికై ఒక తులాన్ని 10 గ్రాములకు సమంచేయడం జరుగుతుందని రవాణా శాఖామంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ తెలియజేశారు. అసలు నిజానికి ఒక తులం 11.66 గ్రాములకు సమానమనీ, అయితే యీ బిల్లు క్రింద తులాన్ని 10 గ్రాములకు సమానంగా చేయడం జరుగుతున్నదనీ, యీ మార్పు ప్రజలకు అంతగా పట్టింపు వుండదనీ ఆయనచెప్పారు.

ఈ బిల్లును అనుసరించి దేశంలో తపాలా రేట్లు యీ క్రింది విధంగా వుంటాయి:

15 గ్రాముల బరువుకు మించని ఉత్తరాలకు 15 నయాపైసలు. ఆపైన ప్రతి 15 గ్రాములకు 10 నయాపైసలు చొప్పున చెల్లించాలి.

ఇన్‌లాండు కవరు ధర 10 నయాపైసలు. పోస్టుకార్డు ధర 5 నయాపైసలు, రిప్లై కార్డు ధర 10 నయాపైసలు. రిజిస్టర్డ్ వార్తాపత్రికలకు 2 నయాపైసలు, 100 గ్రాముల బరువుదాటి 200 గ్రాములకు మించని వార్తాపత్రికలకు 3 నయాపైసలు.

400 గ్రాములకు మించని పార్సిళ్ళకు 50 నయాపైసలు.

'ఫిజోను అప్పగించుమని కోరడం అనవసరం

పార్లమెంటులో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8:— బ్రిటన్‌లో శరణార్థిగా ఉన్న నాగా తిరుగుబాటుదారు ఫిజోను తిరిగి అప్పగించవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరడం అవసరమని కాని, సముచితమనికాని భారతప్రభుత్వం భావించడంలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాలసమయంలో చెప్పారు.

ప్రస్తుతం బ్రిటన్‌లో నివసిస్తున్న ఫిజోకు బ్రిటిష్ ప్రభుత్వం బ్రిటిష్ పౌరసత్వ హక్కులు నివ్వలేదని, ఫిజో ఇండియా పౌరుడనే ప్రాతిపదికపై బ్రిటిష్‌దేశవాసిగా మాత్రమే గుర్తించినదని శ్రీ నెహ్రూ చెప్పారు. ఇందువల్ల శ్రీ ఫిజో, తనకు ప్యాస్‌పోర్టు అవసరమైతే, ఇండియా ప్రభుత్వానికే దరఖాస్తు పెట్టుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఫిజో అప్పగింత సమస్యనుగూర్చి ప్రస్తావిస్తూ, శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు :

"ప్రస్తుత నిబంధనలనుబట్టి బ్రిటిష్ ప్రభుత్వం కామన్వెల్త్ దేశాలకు చెందిన ఏ పౌరుణ్ణి కాని దేశంనుంచి బహిష్కరించే వీలులేదు. అప్పగింత విషయంలో ఒక సంధి జరిగితేనే అలాంటి శరణార్థిని తిరిగి అతని దేశానికి అప్పగించే అవకాశం ఉంటుంది. ఈ విధమైన ఒడంబడిక ఇంతవరకు ఇండియాకు బ్రిటన్‌కు జరిగి ఉండలేదు."

బేగంమఫీదా బ్రిటన్‌లో ఇండియాకు వ్యతిరేకంగా సాగిస్తున్న ప్రచారాన్ని అరికట్టడానికి భారత ప్రభుత్వం ఎట్టిచర్యలు గైకొన్నదో తెలుపవలసిందని కోరగా, అందుకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ పై వివరాలు చెప్పారు.

'నాగా ప్రజల భవిష్యం' అన్న పేరుతో ఒక కరపత్రాన్ని ఫిజో బ్రిటన్‌లో పంచిపెట్టాడని కూడా బేగం మఫీదా అహమద్ అన్నది.

ఫిజో ఇండియాకు వ్యతిరేకంగా బ్రిటన్‌లో దుష్ప్రచారం సాగిస్తున్న విషయాన్ని భారత ప్రభుత్వం, బ్రిటిష్ ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరాగా, తమదేశచట్టాన్ని అతిక్రమించే వరకు ఇట్టి ప్రచారాలపై చర్య తీసుకోడానికి చట్టరీత్యా వీలులేదని బ్రిటిష్ ప్రభుత్వం తెలిపిందని, శ్రీ నెహ్రూ బేగం మఫీదా అహమద్‌కు సమాధానమిస్తూ అన్నారు.

శ్రీ ఫిజో తన అనుచరులతో ప్రస్తుతం ప్రత్యక్ష సంబంధాలను సాగించడాన్ని గురించిన సమాచారమేదైనా ప్రభుత్వానికి తెలియవచ్చిందా అని శ్రీ యస్. సి. బారువా ప్రశ్నించగా, ఈ విషయమై ప్రభుత్వానికి కొత్తగా సమాచారమేదీ అందలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ ఫిజో, లోగనే, తన అనుచరులతో అనేక పద్ధతులద్వారా సంబంధాలు పెట్టుకొన్నారనీ, ప్రత్యక్షంగా వారితో సంబంధాలు పెట్టుకొనే అవకాశాలు లేకపోవచ్చునని శ్రీ నెహ్రూ అన్నారు.

బ్రిటన్‌లో ఫిజో పౌరసత్వవమన్నను బ్రిటిష్ అధికారులు ఇండియా హైకమిషన్ ఉద్యోగులతో చర్చించారని, శ్రీమతి లక్ష్మీమీనన్, ప్రధాని పై విషయాలను వివరించడానికిపూర్వం లోకసభలో తెలియజేశారు.

ఫిజో చెప్పిన సాక్ష్య బలాన్ని పురస్కరించుకుని, ఆతన్ని మాజీ బ్రిటిష్ ఇండియా నివాసిగా మాత్రమే గుర్తించడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించిందని ఆమె అన్నది.

జపాన్ యువరాజదంపతులు

స్వదేశానికి తిరిగి ప్రయాణం

కలకత్తా, డిసెంబర్ 8:— జపాన్ యువరాజా అకిహిటో, యువరాణి మిచికోలు పర్షియా, ఇథియోపియా, ఇండియా, నేపాల్‌ల సందర్శనకు పిమ్మట జపాన్‌కు తిరిగి బయలుదేరే నిమిత్తం నేడు డమ్‌డమ్ విమానాశ్రయానికి వచ్చారు.

ఖట్మండూనుంచి బయలుదేరినప్పుడు మహేంద్రరాజా, రాణీ రాజ్యరత్నలక్ష్మీదేవి, రాజకుటుంబానికి చెందిన యితర సభ్యులు, ఉద్యోగులు వేలాది ప్రజలు ఘనమైన వీడ్కోలు నిచ్చారు.

ప్రత్యేక మునిసిపల్ ఇంజనీరింగ్ సర్వీస్

ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 8:— ప్రజారోగ్య, పురపాలక శాఖకు ఒక ప్రత్యేక, స్వతంత్ర ఇంజనీరింగ సర్వీస్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య పురపాలక ఇంజనీరింగ సర్వీస్ అని, ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య పురపాలక ఇంజనీరింగ సబ్ ఆర్డినేట్ సర్వీస్ అని దీనిని పిలుస్తారు.

ఆంధ్రా ఇంజనీరింగ్ సర్విస్ (బ్రాంచి—శానిటరీ అండ్ పబ్లిక్‌హెల్త్), ఆంధ్రా మునిసిపల్ ఇంజనీరింగ్ సర్వీస్, ఆంధ్రా మునిసిపల్ ఇంజనీరింగ్ సబ్ ఆర్డినేట్ సర్విస్, హైదరాబాద్ స్థానిక ప్రభుత్వ ఇంజనీరింగ్ సర్వీస్ వీటన్నిటిని కలిపి ఒక శాఖగా ఏర్పాటు చేసారు.

తాజా వార్తలు

ద్విసభ్య నియోజకవర్గాల రద్దు: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 8 :— ద్విసభ్య నియోజకవర్గాల రద్దుకు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ అత్యధిక మెజారిటీతో ఆమోదించిందని తెలుస్తున్నది. వోటింగు వివరాలు స్పష్టంగా బయటకు వెల్లడికాలేదు కాని 229 మంది సభ్యులలోను 130 మంది ద్విసభ్య నియోజకవర్గాల రద్దుకు అనుకూలంగా ఓటు చేశారని రూఢిగా తెలుస్తున్నది.

కాంగోనుంచి పి. టి. ఐ విలేఖరి బహిష్కరణ

లియోపోల్డ్‌విల్లీ, డిసెంబర్ 8 :— ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి శ్రీ విల్‌ఫ్రెడ్ లాజరస్‌ను కాంగో విడిచి వెళ్ళిపోవలసినదిగా కాంగోలీస్ అధికారులు నేడు ఉత్తర్వు చేశారు.

భారత ప్రభుత్వం యిప్పటికీ పాట్రిస్ లుముంబా ప్రభుత్వాన్ని సమర్థిస్తూ వుండడమే యీ చర్యకు కారణమట. కాంగోలీస్ అధికారులు నేడు లియోపోల్డ్‌విల్లీలోని భద్రతా దళ కేంద్ర కార్యాలయానికి శ్రీ లాజరస్‌ను పిలిపించి అతనికి యీ విషయం తెలియ జేశారు.

హైకమాండు జోక్యానికి మైసూరుసభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 8 :— యూనియన్ హోం మంత్రి పంత్‌ను మైసూరుకు చెందిన నలుగురు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు కలుసుకొని మైసూరు మంత్రివర్గ వివాదాన్ని పరిష్కరించడానికై వెంటనే హైకమాండు జోక్యం కలిగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ పోస్టాఫీసులో నాలుగులక్షల చోరీ

న్యూఢిల్లీ, డిసెంబరు 8 :— ఢిల్లీలోని విదేశ తపాలా కార్యాలయంలో మూడు ముఖ్యమైన ఫైళ్ళు, నాలుగులక్షల రూపాయలు దొంగిలించ బడినాయి. పోలీసులు ఈ విషయమై దర్యాప్తు చేస్తున్నారు. ఇంత వరకు ఎవరిని అరెస్టు చేయలేదు.

ఆసియా దేశాలలో అధికంగా వరిపంట

కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 7:— ఆసియాలోను దూరప్రాచ్యంలోను బియ్యం పండించే దేశాలలో చాలదేశాలు ఈ సంవత్సరం మిగులుపంట వచ్చినట్లు వివరించినవని సైగాన్‌లో అంతర్జాతీయ బియ్యం కమిషన్ సమావేశంలో పాల్గొని తిరిగివచ్చిన కేంద్రవ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నేడిక్కడ చెప్పారు.

సమితి ఆహార వ్యవసాయ సంఘం ప్రాంతీయ సమావేశంకూడ సైగాన్‌లో నవంబరు 21 వ తేదీ 30 వ తేదీల మధ్య జరిగింది. ఈ రెండు సమావేశాలలోను డాక్టర్ దేశ్‌ముఖ్ ముగ్గురు సభ్యుల ప్రతినిధివర్గంతో పాల్గొన్నారు.

జాతీయ బియ్యం కమిషన్లను ఏర్పాటు చేయాలని లోగడ ఒక సమావేశంలో భారతదేశం చేసిన సూచనకు చాలదేశాలు అనుకూలంగా ఉన్నవని ఆయన చెప్పారు. కొన్ని దేశాలు ఇప్పటికే అలాంటి కమిషన్లను ఏర్పాటు చేసినవి, మిగిలినవి కూడ కాలక్రమేణ ఏర్పాటు చేయగలవని డాక్టర్ దేశ్‌ముక్ తెలియచేశారు. భారతదేశంలో జాతీయస్థాయిలో ఏక సంఘం వ్యవహరిస్తున్నదని, బియ్యం పండించే దేశాల సమస్యలను పరిష్కరించుకొనటంలో అంతర్జాతీయస్థాయిలో సహకారం సాధించటమే ఈ జాతీయ కమిషన్ల ఏర్పాటు ఉద్దేశమని మంత్రి చెప్పారు.

వ్యవసాయ ఉత్పత్తులలో ఆసియా దేశాలమధ్య అవాంఛనీయమైన పోటీని పరిహరించటంకోసం వ్యవసాయోత్పత్తులలో ప్రాంతీయ సహకారాన్ని అధికం చేయటం గురించి ఈ సమావేశం చర్చించినదని కూడ ఆయన చెప్పారు. వివిధ దేశాల సౌభాగ్యాభివృద్ధుల పెంపుదలకు అంతర్జాతీయ సహకారం సాధించటానికి భారతదేశం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని భారత ప్రతినిధివర్గం ఈ సందర్భంలో స్పష్టం చేసినదని కూడ మంత్రి చెప్పారు.

కొన్ని దేశాలు ఎదుర్కొంటున్న రసాయనిక ఎరువుల కొరతను గురించి కూడ ఈ సమావేశం చర్చించినదని, దిగుమతుల మూలంగా విదేశ మారక ద్రవ్యపరిస్థితిలో ఏర్పడుతున్న ఇబ్బందిని కూడ చర్చించినదని ఆయన చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించటానికి సాధ్యమైన సర్వ ప్రయత్నాలు చేస్తామని సమితి ఆహార వ్యవసాయ సంఘం హామీ ఇచ్చినదని కూడ డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ చెప్పారు.

నదీ జలాల సమస్య

(1 వ పేజీ తరువాయి)

అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నిన్నటి దినం చేసిన ప్రకటనను సభ్యులు విమర్శించారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ టి. రాఘవదాస్ గారు మాట్లాడుతూ "ఒకప్పుడు ఆంధ్ర పబ్లిక్ వర్క్సు మంత్రిగా పనిచేసిన శ్రీ సంజీవరెడ్డిగారు అటువంటి ప్రకటన చెయ్యడం చాలా దురదృష్టకరమైన విషయమని" అన్నారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. సుబ్బారావుగారు కూడా సంజీవరెడ్డి ప్రకటనకు విచారం వెల్లడించారు. బహుశా అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమైతే కావచ్చు. ఆంధ్ర ప్రజలు మట్టుకు ఆయన సూచనను అంగీకరించరని, శ్రీ సంజీవరెడ్డిగారు ఆంధ్రుల ప్రయోజనాలకు నష్టం కలిగించే అటువంటి ప్రకటనలు చెయ్యకుండా ఉంటే బాగుంటుందని ఆయన అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వి. పురుషోత్తమ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు అటువంటి ప్రకటన చెయ్యడాన్నిబట్టి చూస్తే వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి నివేదించడానికి, నిర్ణయం జరిగిందేమో అని అనుమానిస్తున్నాననీ కేంద్రం అవలంబిస్తున్న మార్గం ఒక విధంగా అర్ధాంగీకారంగా తోస్తున్నదని అనుమానాలు వెల్లడించారు. ఒకవేళ ఇదే నిజమైతే రాష్ట్రప్రభుత్వం అట్టి ప్రయత్నాన్ని పూర్తిగా వ్యతిరేకించాలని ఆయన అన్నారు.

కాంగోలో సమితి సిబ్బంది తరలింపుపై నిషేధాలు

జనరల్ రిఖ్యే ఖండన

లియోపోల్డ్‌విల్లీ, డిసెంబర్ 8 :— సైనిక సిబ్బంది కీలక వస్తువుల తరలింపుపై నిషేధాలు విధించడం ద్వారా కాంగోలో సమితి కార్యకలాపాలను స్తంభింప జేయడానికి కాంగోలీస్ అధికారులు ప్రత్యేకంగా పూనుకొన్నారని కాంగోలీస్ అధికారులకు మిత్రరాజ్య సమితికి లోగడ జరిగిన ఒప్పందానికి ఇది పూర్తి విరుద్ధం కనుక యీ చర్యను మేము ఎంతమాత్రం అంగీకరించజాలమని మిత్రరాజ్య సమితి సైనిక సలహాదారుడు జనరల్ ఇంద్రజిత్‌రిఖ్యే నేడు యిక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.

మందులు, ఆహార వస్తువులు మినహా మిత్రరాజ్య సమితికి సంబంధించిన యితర సామగ్రిని దేన్నీ అనుమతి లేకుండా రవాణా చెయ్యరాదని కాంగో భద్రతా శాఖ అధిపతి బీటాకో రవాణా కంపెనీకి ఉత్తరువులు జారీ చేసినట్లు శ్రీ రిఖ్యే వెల్లడించారు.

సమితి సామగ్రులన్నీ ఎక్కువ భాగం యీ రవాణా సంస్థ ద్వారానే జరుగుతున్నాయి.

యీ నిషేధం ఫలితంగా కాంగోలోని తమ సేనలను ఒకచోట నుంచి మరొక చోటుకు తరలించాలంటే సమితి అధికారులు పూర్తిగా కాంగోలీస్ అధికారుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడవలసి వుంటుందని కాంగో వ్యవహారాలకు సంబంధించి భద్రతా మండలి చేసిన తీర్మానాలకు యిది కేవలం విరుద్ధమైన విషయమని ఆయన అన్నారు.

విదేశీయులు వెంట తెచ్చే సామానులు

రు. 75 విలువకు మించితే యికముందు సుంకం చెల్లించాలట

న్యూఢిల్లీ, డిసెంబరు 8 :— విదేశాలనుంచి వచ్చేవారు తమవెంట తీసుకొని వచ్చే సామానులకు సంబంధించి కేంద్ర రివిన్యూ బోర్డు కొన్ని నిబంధనలు రూపొందించింది. ఇవి 1961 జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయి. ఈ నిబంధనల ననుసరించి విలాస యాత్రకు కాక యితర పనులకై విదేశాలనుంచి యీదేశానికి వచ్చేవారు 75 రూపాయల విలువకు మించిన వస్తువు లేవీ సుంకం చెల్లించకుండా తమవెంట తీసుకురావడానికి వీలుండదు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబరు 8:—

నేటి ఓపెనింగ్	32.55
నేటి క్లోజింగ్	32.43

హైదరాబాద్ స్టాక్ ఎక్స్‌ఛేంజి

హైదరాబాద్, డిసెంబర్ 8:—

అజాంజాహి	70.00
యం. ఎస్. కె. మిల్స్	2.50
డి. బి. ఆర్. మిల్స్	90.00
ఉస్మాన్‌షాహి	48.00
నిజాం షుగర్	66.00
సిర్‌సిల్కు	9.44
ఆల్విన్ మెటల్స్	11.25
హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్	42.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫెర్టి	17.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్	18.00
హైదరాబాదు ఎస్‌బెస్టాస్ అండ్ సిమెంట్	4.00
యన్. యస్. రైల్వే 6%	221.00
యస్. యస్. రైల్వే 5%	250.00
సిర్‌పూర్ పేపరు 6%	92.00
సిర్‌సిల్కు 6%	91.75
[illegible] సుల్తాన్ 7%	101.50
యస్. జి. పి. 3%	84.25
యస్. పి. పి 2½%	81.50

హైదరాబాద్ ఫార్వర్డ్ మార్కెట్

వేరుసెనగనూనె	
డి. బరు (వ్యాపారం లేదు)	
ఫిబ్రవరి ఓపెనింగ్	18.26
క్లోజింగ్	18.26
రెడీ రేట్లు:	
ఆముదాలు	67.00
ఆముదం	14.75
వేరుసెనగ బోల్డ్	63.00
వేరుసెనగ క్వాలిటీ	72.00
వేరుసెనగ మిడాను	68.00
వేరుసెనగనూనె	18.12
వేరుసెనగ పిండి	22.00
అవిశె గింజలు	55.00
ప్రత్తిగింజలు	41.00
,, చెక్క	39.00

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 8:—

సన్నబియ్యం	62.00		
ముతకబియ్యం	50.00	నుండి	56.00
అక్కుళ్ళు	50.00	,,	60.00
కెం 19	53.00	,,	55.00
కెం 24	65.00	,,	67.00
కుసుమ	59.00	,,	60.00
కన్‌వెర్ట్	60.50	,,	61.00
హెచ్. బి.	62.00	,,	63.00
యస్. కె. జె.	62.50	,,	64.50
గోధుమ ఎర్రవి	43.00	,,	50.00
గోధుమ తెల్లవి	58.00	,,	64.00
జవార్ గుండు	37.50	నుండి	47.50
జవార్ ఒళ్ళ	35.50	నుండి	36.50
జవార్ పచ్చవి	32.50	నుండి	34.50
పెసలు	44.50	,,	45.50
పెసరపప్పు	60.00	నుండి	73.00
కందిపప్పు పెద్దది	60.00	నుండి	66.00
కందిపప్పు చిన్నది	53.50	నుండి	58.00
మినుములు	45.50	నుండి	47.50
మినపపప్పు	62.50	నుండి	64.30
శనగలు	44.00	నుండి	48.50
శనగపప్పు	56.25	నుండి	57.15
బెల్లం	38.00	నుండి	50.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 8:—

బంగారం:	
ఓపెనింగ్	133.75
క్లోజింగ్	133.75
వెండి	
నాన్ నల్ రెడీ	225.00

కుష్ఠు సమస్త మహావ్యాధులకు బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్రిసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామగుప్త
అమరశక్తి పాడక్ట్స్

గరీబ్ — పరస్పర సహకారం



"మా యింటి కామందు మమ్మల్ని యిల్లు ఖాళీచేయమంటున్నాడు. మాకు కొత్త ఏదైనా యిల్లు చూపెద్దురూ"

"తొందరగావెళ్ళి మా ఇంటి కామందును కలుసుకోండి. ఆయన యీఇంటిని ఖాళీచేయిస్తున్నాడు"

"అయితే పాపం మీరెక్కడకు వెళ్తారు ?"

"మీ యింటి కామందు చిరునామా యివ్వండి. మీరు ఖాళీచేసినయిల్లు మాకు యిస్తాడేమో కనుక్కుంటాం."

రేడియో

శనివారం, డిశంబరు 10
శక. 1882 మార్గశిర 19

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 బాలానందం, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1—30 లలిత సంగీత్ : వి. సరళ, 1—50 హిందీలో వార్తలు, 2—00 అబ్దుల్ కరీమ్ ఖాన్, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 పొన్నుతిల్లై (విజయవాడనుండి రిలే), 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు 6—15 'నగరవాణి', 7—00 తెలుగులో వార్తలు, 7—15 ప్రసంగము (ఉర్దూ), ఫీచర్, 7—30 విజయవాడ వలె, 7—40 విజ్ఞాన రేఖ (ప్రగతి ప్రసంగము) హిందీ), ఎస్. డి. ఖబుర్కర్, 7—50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—10 విరామ సంగీతం, 8—15 తాగెటూపాలి, శంకరరావు, ఎల్. రాయన్న : వేణువు, క్లారినెట్, 8—40 విరామ సంగీతం, 8—45 నేటి ప్రసంగము, 8—55 విరామ సంగీతం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, పన్నాలాల్ ఘోష్ :వేణువు (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వయొలిన్ : నిలయ విద్వాంసుడు, 2—20 హైదరాబాద్ ఎ వలె, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, కొళాయి పుణ్యాం చేతిపనులను గూర్చి ప్రత్యేక కార్యక్రమము, ఆర్. సి. వి. రెడ్డి, మార్కెట్ సమీక్ష, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషేమిటి ? చేయుంగల కృషిఫలం, 7—30 హైదరాబాద్ ఎ వలె, 7—40 ప్రైవేట్ నుగన్ సంగీత్, 7—50 హైదరాబాద్ ఎ వలె, 9—15 విన్నాపులకేంది బాటిల్,9—30 హైదరాబాద్ ఎ వలె,11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని : సంప్రదాయ సంకీర్తనలు, వి. సుప్రభాత్, బృందం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 అల్లు సత్యవతి : వయొలిన్ 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నము 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 'వనితావాణి', 1—30 లలిత సంగీతం, 1—50 తెలుగులో వార్తలు, 2—00 సంగీత శిక్షణ,2—20 పొన్నుతిల్లై, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 మానవ సత్యాలు ప్రసంగము, డా. టి. ఎస్. రావ్, 7—40 ఫిల్మ్ సంగీతం, 8—00 అల్లు సత్యవతి : వయొలిన్, 8—40 లలిత సంగీతం, 9—00 ఆంగ్లమున వార్తలు,9—15 హైదరాబాద్ బి వలె, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, పన్నాలాల్‌ఘోష్ : వేణువు (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 6—55 మంగళగానం, 7—15 భక్తిగీతముల వార్తలు, 7—30 వి. ఎస్. కృష్ణమూర్తి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 12—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, 2—10 వీణ, గోటువాద్యం : నిలయ విద్వాంసులు, 2—30 ఎస్. ఎస్. కత్యం, 3—00 వాతావరణ సూచన, సాయంత్రము 5—30 ఎ. కౌసల్య, ఎ. మయూరవల్లి, 6—13 తిరుచ్చి వలె 7—15 తమిళమున వార్తలు, 7—30 ఎస్. ఉష, 8—00 ఎస్. సీత : వీణ, 8—40 వాద్యసంగీతం, 8—45 పాట్యగోష్ఠి, 9—00 సంగీతామృతం, కె. ఆర్. గణపతి : వేణువు, 9—15 మధురగీతం,9—30 అఖిల భారత సంగీతకార్యక్రమము, పన్నాలాల్ ఘోష్ : వేణువు (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 'సుప్రభాతమ్', 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, మధ్యాహ్నం 1—00 కుటుంబం, 1—30 ఆంగ్లమున వార్తలు, 1—40 గీతమంజరి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 లలిత సంగీతం, 2—10 'ముత్తుస్వామి దీక్షితర్' సీనియర్ కార్యక్రమము (తమిళము), సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లమున వార్తలు, 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 పీఠాపురం సత్యనారాయణ : క్లారినెట్, 7—00 తెలుగులో వార్తలు,7—15 సంగీతకూటమి, 7—30 తిరుచ్చి వలె, 8—30 బ్రహ్మశ్రీ వెంకటరామ అయ్యర్, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

రాష్ట్ర ఉద్యోగ సాధకసంఘం

హైదరాబాదు, డిసెంబరు 5:—

రాష్ట్ర ఉద్యోగ సాధక సంఘంలో శ్రీ ఎస్. శివకుమార్ (అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కాంగ్రెసు) పనివారల ప్రతినిధిగాను, శ్రీ ఐ. మురళి మనోహరం (గుంటూరు ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్సు, అధ్యక్షులు) యజమాని ప్రతినిధిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామినేట్ చేసింది.

అంచెలవారీ పద్ధతిని పన్నుల విధింపు

—: x :—

రాష్ట్ర అసెంబ్లీలో శ్రీ సుందరయ్యా సూచన

(మన విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 7:—

ప్రణాళికకు ఆర్థిక స్తోమతను సమకూర్చడానికిగాను, తక్కువ ఆదాయంగల వర్గాలపై అదనపు పన్నులు విధించరాదనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య నేడు వాదించారు. అంచెలవారీ పద్ధతిని పన్నులు విధించడం వాంఛనీయ మన్నారు.

రాష్ట్ర శాసనసభలో ఇక్కడ నేడు తృతీయ ప్రణాళికమీద తిరిగి ప్రసంగిస్తూ శ్రీ సుందరయ్య ప్లానింగ్‌వాస్తవికంగా ఉండాలనీ అవులు పర్చేఆశ లేకుండా కాగితంమీదమాత్రం పెద్దగా ఉండరా దన్నారు.

ప్రాథమిక విద్యను గురించి పేర్కొంటూ 1965—66 వరకూ ముప్పైనాల్గు లక్షల అదనపు విద్యార్థులకు ప్రాథమిక విద్యను తొమ్మిది కోట్ల రూపాయలతో సమకూర్చడం సాధ్యం కాదన్నారు.

కావలసినన్ని పాఠశాలలను తెరవడానికి వీలు కానప్పుడు, మెట్రిక్యులేషన్ పరీక్షకు ప్రయివేటుగా చదవడానికి ప్రభుత్వం అనుమతించాలన్నారు. ఈ సందర్భంగా విద్యావిధానంలో మార్పు జరగవలసి ఉందన్నారు.

వైద్యశాస్త్రంలో డిప్లొమా కోర్సులు

రాష్ట్రంలో వైద్యుల కొరతను గూర్చి మాట్లాడుతూ వైద్య శాస్త్రంలో స్వల్పకాలిక డిప్లొమా కోర్సులు ప్రారంభించాలనీ, వాటిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు తరువాత ఎం. బి. బి. ఎస్. చదవడానికి అర్హత కల్పించబడాలని శ్రీ సుందరయ్యగారు సూచించారు. ఇటువంటి కోర్సులు ప్రారంభించడం పట్ల ప్లానింగ్ కమిషన్ సుముఖంగా వున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయంలో యింతవరకు ఎట్టి ఏర్పాట్లు గాని కల్పించకపోవడం శోచనీయం అని అన్నారు.

వైద్య, ప్రజారోగ్య శాఖలను వెంటనే విలీనం చేసి, రెండు శాఖల నిర్వహణ నిమిత్తం అయ్యే అదనపు ఖర్చు భారాన్ని తగ్గించాలనికూడా శ్రీ సుందరయ్యగారు సూచించారు. భూ సంస్కరణలను వెంటనే అమలులోకి తీసుకువచ్చి పేద వారికిభూములు పంచిపెట్టవలసిన అవసరం గూర్చి కూడా శ్రీ సుందరయ్య గారు తమ ప్రసంగంలో పదేపదే పేర్కొన్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర) మాట్లాడుతూ ప్రణాళికా బద్ధమైన [illegible] రాష్ట్రాన్ని అభివృద్ధి చేయుడానికి ప్రజల అవసరాలేమో ముందు తెలుసుకోవడం చాలా అవసరమనీ, అందుకుగానురాష్ట్ర వ్యాప్తంగా సర్వే జరిపి గణాంక వివరాలను సేకరించాలని సూచించారు.

ఉదాహరణకు ఎరువుల విషయానికి సంబంధించి వ్యవసాయదారుల అవసరాలను గూర్చిగాని, అన్నిటికంటే ప్రధాన సమస్య అయిన నిరుద్యోగ పరిస్థితి గూర్చిగాని ప్రభుత్వం యింత వరకు సర్వే జరపక పోవడంచాలా విచారకరమైన విషయమని ఆయన అన్నారు.

ప్రణాళిక కాని ప్రణాళిక

తృతీయ ప్రణాళిక ముసాయిదాను గూర్చి మాట్లాడుతూ నిజానికి అది ఒక ప్రణాళిక కాదని ప్రణాళిక లాంటిదే అందులోలేదని ఆయన వర్ణించారు. తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, ఇవి నేటి ప్రజల ముఖ్యావసరాలు. రాష్ట్ర తృతీయ ప్రణాళిక వాటిలో ఏ ఒక్కదాన్నికూడా పరిష్కరించలేని సితిలోఉన్నదని ఆయన అన్నారు.

''సమానాభివృద్ధి కేంద్రాలలో ప్రభుత్వం గ్రామీణ గృహ నిర్మాణ పథకాన్ని తలపెట్టి నప్పుడు గృహ సమస్య కొంతవరకు తీరగలదేమో అని ప్రజలు ఆశించారు. కాని చివరకు జరిగినదేమిటంటే అధికారులకు మాత్రం పక్కాని ఇళ్ళు నిర్మించబడి పథకం నిలిపివేయబడింది'' అని అన్నారు ఆయన. నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి వీలుగా రాష్ట్రంలో పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి మైతం ప్రణాళికలో తగిన అవకాశాలు కల్పించబడలేదని, మొదటి రెండు ప్రణాళికల మాదిరిగానే ఇందులోకూడా పరిశ్రమలపై అలక్ష్యం చేయుడం జరిగినదనీ శ్రీ రాజగోపాలనాయుడు అన్నారు.

నదీజలాల సమస్య విషయంలో ఇటు ప్రభుత్వం,సభలోనిఅన్నివర్గాలవారు ప్రదర్శించిన పట్టుదలను, ఏకగ్రీవ వైఖరిని ప్రస్తావించి ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలను అభివృద్ధి చేసుకొనే విషయంలో కూడా కేంద్రంతో గట్టిగా పట్టుదలతో వ్యవహరించాలనీ, అయితే వచ్చే కొద్ది సంవత్సరాలలోను రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు నెలకొల్పబడే ఆశలేవీ తనకు కనుపడడంలేదనీ ఆయన అన్నారు.

శ్రీ కె. కోటిరెడ్డిగారు (కాంగ్రెస్) మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యంవచ్చి పదమూడు సంవత్సరాలు గడిచినప్పటికీ విదేశాలనుంచి ఇంకా ఇప్పటికీ మనం భారీయెత్తున ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడం సిగ్గుచేటైన విషయమని అన్నారు. దీన్నిబట్టి అత్యంత ప్రధానమైన ఈ సమస్యపట్ల కేంద్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ కనపర్చడంలేదని భావించవలసి వస్తున్నది. ప్రధానమైన నదులన్నిటిమీద ఆనకట్టలు కట్టి, ఇరిగేషన్ అవకాశాలన్నిటినీ వినియోగించుకోవడానికి ప్రభుత్వం పథకాలు వేసి ఉంటే ఈ పరిస్థితి తప్పిపోయి వుండేదని ఆయన అన్నారు.

తుంగభద్ర ప్రాజెక్టును గూర్చి మాట్లాడుతూ 1908 లో ఈ ప్రాజెక్టు క్రింద మొత్తం 18 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకు రావడానికి పథకం వేస్తే అది సిద్ధించలేదనీ, ప్రస్తుత ప్రాజెక్టు ఫలితంగా 6 లక్షలకంటె తక్కువ ఎకరాలు ఇంతవరకు సాగులోకి తీసుకు రావడం జరిగిందనీ ఆయన అన్నారు. ఆ తర్వాత సమావేశం మధ్యాహ్నానికి వాయిదా వేయబడింది.

దేశమంతటికి ఒకే పోలీస్ మాన్యువల్

కేంద్ర ప్రతిపాదనకు రాష్ట్రాల వ్యతిరేకత

ఢిల్లీ, డిసెంబరు 6:—

దేశమంతటికి ఒకేవిధమైన పోలీస్ మాన్యువల్ ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను చాల రాష్ట్రాలు వ్యతిరేకించినవని హోం మంత్రి తమ శాఖకు సంబంధించిన పార్లమెంటు సంప్రదింపుల సంఘ సభ్యులకు చెప్పినట్లు తెలిసింది.

శాంతి భద్రతలు రాష్ట్రాలకు సంబంధించిన విషయం కనుక అవి తమ సొంత మాన్యువల్‌లు తయారు చేసుకోవాలనే కోరినవట. ప్రస్తుతమున్న మాన్యువల్‌ల సారాంశాన్ని తయారుచేసి దానిమీదట మసూరీ ఆబూలోని పోలీస్ శిక్షణ కేంద్రం కమాండెంట్‌ను సంప్రతించి, తమ అభిప్రాయాలను రాష్ట్రాలకు పంపాలని కేంద్రం ఇప్పుడు భావిస్తున్నదట.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె అనంతర పరిస్థితి కూడ ఈ సమావేశంలో చర్చకు వచ్చినదట. సమ్మెదారులపట్ల ప్రభుత్వం ఉదార వైఖరి అవలంబించినదని, ఉద్యోగుల సమస్యలను చూడటానికి ఏర్పాటు చేయదలచిన యంత్రాంగము మూడు దశలుగా ఉంటుందని హోంమంత్రి తెలియ చేశారట. ఆయా వివాదాల పరిష్కారానికి వీటిలో తీవ్రప్రయత్నాలు జరగగలవనీ, అంగీకారం కుదరని విషయాలమీద మధ్యవర్తి తీర్పుకు అవకాశముంటుందని కూడ ఆయన చెప్పారట.

సమ్మెదారులపట్ల ప్రభుత్వం ఉదార వైఖరి అవలంబించటమే హర్షదాయకమే అయినా కొన్ని శాఖలు సమ్మెదారులను బాధలు పెడుతున్నవనీ, హోంశాఖ అలాంటి సందర్భాలలో జోక్యం కలిగించుకోవాలని సభ్యులు సూచించారట.

వెనుకబడిన తరగతులను నిర్ణయించటంలో అనుసరించవలసిన ప్రమాణాల విషయం కూడ ఈ సమావేశంలో పరిశీలనకు వచ్చినదట. కులాన్ని ప్రాతిపదికగా తీసుకొనటానికి కేంద్రానికి ఇష్టం లేకపోయినా చాల రాష్ట్రాలు ఆ పద్ధతినే కోరుతున్నవని, ఆ విషయంలో అంతకుమించి నిర్ణయ మేమీలేదని హోంమంత్రి విశదం చేశారు.

తేయాకు పరిశ్రమ కార్మికుల వేతనాలు

ప్రభుత్వంచే కేంద్ర వేతన నిర్ణాయకసంఘం ఏర్పాటు

ఢిల్లీ, డిసెంబరు 7 :—

తేయాకు తోటలలోని పనివారికి న్యాయసమ్మతమయిన వేతనాలుగా అందుకు నియమించబడిన కమిటీ సూచించిన సూత్రాలు ప్రాతిపదికగా వేతనాలను నిర్ణయించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక కేంద్ర వేతన నిర్ణయక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

కేంద్ర డిప్యూటీ కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆబిద్‌ఆలీ వేతననిర్ణాయక సంఘం ఏర్పాటుకు సంబంధించిన ప్రభుత్వ తీర్మానం ప్రతిని సభముందుంచారు.

ఈ వేతన నిర్ణాయక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. పి. దవే, సభ్యులు:శ్రీ టి. సిహనాయన్ (పార్లమెంటు సభ్యుడు),డాక్టర్ ఆర్. బాలకృష్ణ (స్వతంత్ర సభ్యుడు) శ్రీ ఎల్. టి. కర్మాయికల్ శ్రీ జె. బి. గేటాక్, (యజమానుల ప్రతినిధులు),శ్రీ జి. రామానుజయ్య, శ్రీ బి. భగవతి (పార్లమెంటు సభ్యులు) పనివారి ప్రతినిధులు.

వీరు తేయాకు పరిశ్రమలో పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, తగు సిఫారసులు చేస్తారు. వీరి ప్రధానకార్యాలయం కలకత్తాలో వుంటుంది.

ప్రభుత్వానికి రైల్వేల డివిడెండు

పెంచాలన్న సూచనకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 :—

ప్రభుత్వానికి రైల్వేలు చెల్లించే డివిడెండును పెంచాలని రైల్వే కన్వెన్షన్ కమిటీ చేసిన సూచనను లోక్‌సభ నేడు ఆమోదించింది. యీ సూచనతోపాటు ఇతర సూచనలనుకూడా లోక్‌సభ అంగీకరించింది. మొత్తం యీ సూచనలన్నింటిని పునఃపరిశీలించే నిమిత్తం రైల్వే కన్వెన్షన్ కమిటీకే అప్పగించాలన్న శ్రీ ఎన్. సి. చౌరుజా సూచనను లోక్‌సభ తిరస్కరించింది.

1961 మొదలుకొని ఇప్పటివలె నాలుగు శాతం కాకుండా 4½ శాతం డివిడెండును రైల్వేలు ప్రభుత్వానికి యివ్వాలని కమిటీ సూచించింది.

గోబిఎడారిలో భూకంపం

పూనా, డిసెంబరు 8 :—

సుమారు 2,520 మైళ్ళు (4056 కిలో మీటర్లు) దూరాన మంగోలియాలోని గోబిఎడారిలో భూమి చాలా తీవ్రంగా కంపించినట్లు పూనాలోని పరిశోధనాలయంలోని యంత్రాలు డిసెంబరు 3 వ తేదీన భారతీయ కాలమానం ప్రకారం పదిగంటల ఒక నిముషానికి చూపించినవి.

శ్రీనగర్, డిశంబర్ 5 :—

జమ్మూ కాశ్మీరు డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్సు కార్యవర్గం పాలక పక్షమైన నేషనల్ కాన్ఫరెన్సులో విలీనం కావడానికి నేడు ఏకగ్రీవంగా నిర్ణయించింది.



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

శ్రీమతి మేకా శిరిలక్ష్మమ్మ, ఏలవరం	116—00
ప్రెసిడెంట్, వీవర్సు కో ఆపరేటివ్ సొసైటీ, గూడేరు, శ్రీకాకుళం జిల్లా.	114—20
శ్రీ నాగిశెట్టి నారాయణ, పొట్లదుర్తి	25—00
శ్రీ కాకులపాటి ఆదినారాయణ, వడాలి	11—00
శ్రీనివాస ఎలక్ట్రిక్ ఫోటోస్టూడియో, చిలకలూరిపేట	10—00
శ్రీ కె. యల్. గోపాలశెట్టి, హిందూపూర్	10—00
శ్రీ టి. పి. బ్రహ్మశాస్త్రి, తెనాలి	10—00
శ్రీ ఎ. నరశింహారెడ్డి, కాకినాడ	10—00
శ్రీ పాటిబండ్ల వేణుగోపాలరావు, అనకాపల్లి	10—00
శ్రీ జి. రామచంద్రమూర్తి, చీదికొండ	10—00
శ్రీ చాదల్ల వెంకటేశ్వరరావు, రాజమండ్రి	10—00
శ్రీమతి పెన్మెత్స లక్ష్మీనర్సమ్మ, భీమవరం	10—00
శ్రీ యం. సుబ్బారావు, విజయనగరం	10—00
శ్రీ గంధి సూర్యనారాయణ, మండపేట	6—55
శ్రీ ఎ. సుందరావు, హైదరాబాద్	6—00
శ్రీ వెలివేటి కోటేశ్వరరావు, నూజివీడు	5—16
శ్రీ సుంకు అశ్వత్థపయ్యాశెట్టి, చాగలమర్రి	5—00
శ్రీ ఐ. కుమారం, హాంపీనవర్‌హౌస్	5—00
శ్రీ యస్. డి. మాల్లాడు అండ్ (బదర్సు), గడగు	5—00
శ్రీ బి. గోపాలరావు, జట్ని	5—00
శ్రీ టి. శివనారాయణ (బదర్సు), గణపవరం	5—00
శ్రీ ఆర్. సి. వెంకటరావు, అన్నవరం	5—00
శ్రీ కె. కృష్ణాచార్యులు, అమలాపురం	5—00
శ్రీ పి. శ్రీనాథరావు, పాదలకూర్	5—00
శ్రీమతి పి. లక్ష్మీనరసమ్మ, గోపన్నపాలెం	5—00
శ్రీ కె. యస్. మూర్తి, రాజమండ్రి	5—00
శ్రీ టి. వి. కృష్ణయ్య, నక్కబొక్కలపాడు	5—00
శ్రీ వై. వి. శ్రీనివాసరావు, నన్నవరం	5—00
శ్రీ అమరా వీర్రాజు, ముక్తేశ్వరం	5—00
శ్రీ పురాలశెట్టి సిద్ధిరాజు, మంచిలి	5—00
శ్రీ పురాలశెట్టి వెంకటేశ్వరరావు, మంచిలి	5—00
శ్రీ పురాలశెట్టి పురుషోత్తరావు, మంచిలి	5—00
శ్రీ చెంగల్వల సత్యనారాయణమూర్తి, బలుసుమూడి	5—00
శ్రీ పురాలశెట్టి వెంకట రామకృష్ణ మోహనరావు, మంచిలి	5—00
శ్రీమతి పురాలశెట్టి వెంకట ధనలక్ష్మీ, మంచిలి	5—00

రూ. 2—00 విరాళ మిచ్చినవారు :—జి. ఆంజనయ్య, వనముల లలితమ్మ, జె. వీరభద్రరావు, కొడూరు వెంకటేశ్వరరావు, యం. వెంకట్రామయ్య, వి. పూర్ణచంద్రరావు, బుద్ధరాజు రామచంద్రరాజు, డి. సాంబమూర్తి, సి. శ్రీనివాసన్, వెలివేటి సీతాపతిరావు, గోలకోటి వెంకటరావు.

రూ. 1—00 విరాళ మిచ్చినవారు : యస్. టి. బేళి, యం. యస్. వారిన బసరి, వి. డి. మల్లాడు అండ్ (బదర్సు), కె. శరణప్ప, మలపాక రామసూర్యనారాయణమూర్తి, మలపాక భాస్కరమ్మ,. యస్. అప్పారావు, యం. ముత్యాలరావు, వి. యస్. రాజు, వి. డి. వాస్, సి. హెచ్. శ్రీరాములు, పి. శ్రీరామమూర్తి, పి. నాగభూషణరావు, జి. నాగభూషణం, అల్లాడ రామమూర్తి నాయుడు, డి. రంగారెడ్డి.

బి. కేశవులు	0—50
డి. ఎ. బేళి	0—50
పి. జి. అమరగోళమఠ	0—50
యస్. మహాబలేశప్ప	0—50
బి. యలేవి	0—50
జనపశింగు బేళ	0—50
సి. హెచ్. వెంకటేశ్వరరావు	0—50
కంకటాల సత్యనారాయణ	2—50
డి. హెచ్. సూర్యనారాయణ	0—85
నిన్నటివరకు వసూలైయిన మొత్తం	1,27,931—18
వెరశి	1,28,448—94

భద్రాద్రిరామాలయనిధికి వివిధజిల్లాల విరాళాలు

రాష్ట్ర శాసనమండలిలో దేవాదాయ మంత్రి శ్రీ చంద్రమౌళి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 7:—

వివిధ జిల్లాలలోని దేవాలయాలు, యితర సంస్థలు భద్రాద్రి రామాలయ నిధికి సమర్పించిన విరాళాలను దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ కె. చంద్రమౌళి నేడు శాసన మండలిలో శ్రీ కొల్లా వెంకయ్య ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

గత ఆగస్టు 1 నాటికి విరాళాల వివరాలు యీ క్రిందివిధంగా వున్నట్లు ఆయన తెలియజేశారు.

శ్రీకాకుళం 4,400 రూపాయలు, విశాఖపట్నం 19,250 రూపాయలు, తూర్పు గోదావరి 1,78,090 రూపాయలు, పశ్చిమ గోదావరి 1,15,096 రూపాయలు, కృష్ణా 59,648రూపాయలు,గుంటూరు 2,01,675 రూపాయలు, నెల్లూరు 4,416 రూపాయలు, కర్నూలు 3,006 రూపాయలు, కడప 216 రూపాయలు, కరీంనగర్ 50,000 రూపాయలు.

'శ్రీ భద్రాచల సీతారామాలయ ఉద్ధరణ సంఘం' అనే పేరిట ప్రభుత్వం ఒక సంఘాన్ని స్థాపించిన పిమ్మట భద్రాద్రి రామాలయ సముద్ధరణకు విరాళాలను సమర్పించవలసిందిగా ఆ సంఘం అధ్యక్షుడు ప్రజలకు, రాష్ట్రంలోని వివిధ సంస్థలకు విజ్ఞప్తి చేశారనీ, దీనిఫలితంగాను, శ్రీరామునియందు భక్తిచేతనూ వివిధ దేవాలయాలు, సంస్థల నిర్వాహకులు ఇచ్ఛికంగా ముందుకువచ్చి తమ నిధులనుంచి 1951 మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయచట్టం 31 వ సెక్షను క్రింద విరాళాలను సమర్పించారని శ్రీ చంద్రమౌళి తెలియజేశారు.

రాష్ట్ర మంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబరు 8:—

ప్రణాళికామంత్రి శ్రీ సిదతల రంగారెడ్డి నేడు విమానంలో ఢిల్లీకి వెడతారు. సమాజాభివృద్ధి శాఖ రాష్ట్రమంత్రులసమావేశానికిహాజరవుతారు. డిసెంబరు 11 కి తిరిగి వీరు హైదరాబాదుకు వస్తారు.

ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి డిసెంబరు 13 న విజయవాడకు బయలుదేరుతారు. అక్కడినుండి చీరాలకువెళ్ళి డిసెంబరు 15 కు తిరిగి హైదరాబాదుకు వస్తారు.

వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి డిసెంబరు 16 న సూర్యాపేటకు బయలుదేరుతారు. బలిపులసందర్శించి, రాత్రికితిరిగి హైదరాబాదుకు వస్తారు.

విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు డిసెంబరు 11 న గుంటూరు వెడతారు. పాలిటెక్నిక్‌సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. డిసెంబరు 12 న తిరిగి హైదరాబాదుకు వస్తారు.

శ్రీ యూసఫ్ ప్రమాణ స్వీకారం

హైదరాబాదు, డిసెంబరు 7:—

రావు అప్పయ్యారావు పిఠాపురంపల్లి రాష్ట్ర శాసనమండలిలో ఏర్పడిన ఖాళీలో [illegible] నుండి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన శ్రీ యూసఫ్ నిన్న ప్రమాణం స్వీకరించారు.

విశాఖ-హైదరాబాద్ డకోటా సర్వీస్

పెట్రోలుపై అమ్మకంపన్ను తగ్గించమని కార్పొరేషన్‌సూచన

హైదరాబాద్, డిసెంబరు 7:—

హైదరాబాద్, విశాఖపట్నం డకోటా సర్వీసు నడుపుడంలో ఇండియన్ ఎయిర్‌లైన్సు కార్పొరేషనుకువచ్చిన నష్టాన్ని కొంతవరకు భర్తీ చేయడానికి విమానాలకు వాడే పెట్రోలుపై అమ్మకపు పన్నును గాలన్‌కు 90 న. పై. నుంచి, 80 న. పై. తగ్గించమని కార్పొరేషను రాష్ట్రప్రభుత్వానికి సూచించిందనీ, ప్రభుత్వం ఆ విషయాన్ని ఆలోచిస్తున్నదనీ, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్న శాసనసభలో తెలియచేశారు.

శ్రీ నావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన తీర్మానంపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఢిల్లీ,హైదరాబాదు వైకౌంటు సర్వీసు విమానాల శీతాకాలపు రాకపోకల మార్పులు అందరికీ అనుకూలంగా ఉన్నాయనీ, వీటితో మార్పు అవసరం లేదనీ చెప్పారు.

హైదరాబాదునుండి విశాఖపట్టణానికి ఎయిర్ సర్వీసు రద్దు చేశారనీ, ఢిల్లీ, హైదరాబాద్ వైకౌంటు సర్వీసు విమానాల శీతాకాలపు టైంటేబుల్ ప్రయాణీకులకు అనుకూలంగా మార్చాలనీ, బేగంపేట విమానాశ్రయంతో కర్మాగారాన్ని రద్దు చేయాలనే ప్రతిపాదన అమలు పరిస్తే రాష్ట్రంలో అసౌకర్యం, నిరుద్యోగం ఏర్పడుతుందనీ, శ్రీ గోపాలకృష్ణయ్య ఆ తీర్మానంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.

''1960 ఫిబ్రవరిలో ఎయిర్ లైన్స్ కార్పొరేషను విశాఖపట్నం, హైదరాబాద్ రోజువారీ సర్వీసును రద్దు చేసింది. కార్పొరేషను 1¼ రిటర్న్ కన్సెషన్ యిచ్చింది. అయినా రవాణా పెరుగలేదు. రోజుకు 6.6 సీట్లు సగటున బుక్ చేసేవారు. కనీసం రోజుకు 11 సీట్లు బుక్ అవాలని, లేనిచో, సాలుకు ఏనబదివేల రూపాయలు నష్టం వస్తుందనీ, కార్పొరేషను తెలిపింది. రాష్ట్రప్రభుత్వం రద్దు విషయాన్ని కార్పొరేషను దృష్టికి తీసుకురాగా, అమ్మకం పన్ను గ్యాలనుకు 10 న. పై. తగ్గించమని కోరింది. అప్పుడు నష్టం లో రు. 74 వేలు తగ్గవచ్చునన్నారు. ఈ సూచనను ప్రభుత్వం ఆలోచిస్తున్నది'' అని శ్రీ సంజీవయ్య వివరించారు.

బేగంపేట కర్మాగారాన్ని మార్చే విషయాన్ని కార్మికులు ప్రభుత్వానికి తెలిపారనీ, దీనిని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.

ప్రైవేటు అడవుల రక్షణకు బిల్లు

అసెంబ్లీ చర్చ వివరాలు

హైదరాబాద్, డిసెంబర్ 8:—

ప్రైవేటు అడవుల రక్షణకు సంబంధించిన ఆంధ్ర బిల్లు సందర్భంగా నిన్న జరిగిన చర్చలో కొంత భాగం నిన్ననే ప్రచురించాం. మిగతా వివరాలు ఇక్కడ ప్రచురిస్తున్నాం.
—ఎడిటర్.

సరిగా శాసనసభ సమావేశం కాబోతున్న సమయంలోనే యీ ఆర్డినెన్సును జారీచేయడంలోగల ఔచిత్యమేమిటని కూడా ప్రతిపక్ష నాయకుడు ప్రశ్నించారు. ఇంకా రెండురోజులకు సభ సమావేశం జరుగుతుందనగా నవంబరు 26వ తేదీన యీ ఆర్డినెన్సును జారీచేయమని గవర్నరును అడగడంలో ప్రభుత్వవైఖరి పార్లమెంటరీ ప్రజాస్వామ్యపద్ధతికి విరుద్ధంగావున్నదని ఆయన వాదించారు. ఆర్డినెన్సుపై సంతకంచేసిన తేదీనిగురించి, దానిని ప్రచురించిన తేదీనిగురించి కూడా తనకు అనుమానంగా వుందని ఆయన అన్నారు.

అప్పుడు స్పీకర్ స్థానంలో సభా కార్యక్రమాన్ని జరిపించిన డిప్యూటీ స్పీకరు రూలింగ్ తర్వాత యిస్తామని అన్నారు.

నేడు ప్రశ్నోత్తర సమయం తర్వాత స్పీకర్ శ్రీ కాశీశ్వరరావు ఈ వివాదంలోని అంశాలను యీ విధంగా వివరించారు:

బిల్లును స్పీకర్ అనుమతితోనే గజిట్‌లో ప్రకటించారు. అయితే, యీలోగా సమావేశం వాయిదాపడి, అదే సమస్యపై నవంబరు 26వ తేదీన ఆర్డినెన్సు జారీచేయబడింది. ఆ తేదీనే ఆర్డినెన్సుఅసాధారణగజిట్‌లో ప్రకటించబడింది. ఈ ఆర్డినెన్సుపై గవర్నరు ఎప్పుడు సంతకం చేశారో, ఎక్కడ సంతకంచేశారో స్పీకర్‌కు తెలియదు.

''ఆ ఆర్డినెన్సు ప్రకటన విషయమే ముఖ్యం కాని దాని సంతకం విషయంకాదు'' అని స్పీకరు అన్నారు.

అసెంబ్లీ సమావేశం ప్రారంభమయిన తర్వాత యింత ఆలస్యంగా యీఆర్డినెన్సుసభయెదుట వుంచడంపట్ల సభ్యులు లేవదీసిన అభ్యంతరాన్ని ప్రస్తావించి, అసెంబ్లీనిబంధనలను, రాజ్యాంగాన్ని అనుసరించి, సమావేశం ప్రారంభమయిన తర్వాతనేవీలైనంతత్వరలో ఆర్డినెన్సును ప్రవేశపెట్ట వలసివుందనీ, శాసనసభ సమావేశం ప్రారంభమయి కొద్ది రోజులే అయింది గనుక యిప్పుడు యీ ఆర్డినెన్సును సభలో ప్రవేశపెట్టడంలో ఆలస్యంగాని, అభ్యంతరం గాని లేదని స్పీకరు చెప్పారు.

ప్రస్తుతం చర్చలో వున్న యీ బిల్లుపై ఆర్డినెన్సు ప్రభావం ఎలా వుంటుందనే విషయాన్ని యిప్పుడు తాను ఆలోచించవలసివుందనీ, రూలింగ్ యిచ్చే ముందుగా యీ విషయమై సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోగోరుతున్నాననీ స్పీకరు తెలియజేశారు.

బిల్లు ప్రకటించబడిన తర్వాత సభ వాయిదాపడిందనీ, తర్వాత అదే విషయమై గవర్నరు ఆర్డినెన్సును జారీచేశారనీ, బిల్లు యింకా చర్చలో వుండగానే గవర్నరు యీవిధంగా జోక్యం చేసుకోవడం వలన బిల్లు మురిగిపోయిందనీ, ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య అన్నారు. ప్రభుత్వం ఆర్డినెన్సును శాసనం చేయదలుచుకుంటే కొత్తబిల్లును ప్రకటించి, సభలో ప్రవేశపెట్టాలనీ, కానీ మురిగిపోయిన పాత బిల్లునే ఉపముఖ్యమంత్రి ప్రతిపాదించారనీ, యిది రాజ్యాంగ సమ్మతం కాదనీ కూడా శ్రీ సుందరయ్య అన్నారు.

అంతేకాక,సభను సమావేశ పరచిన తర్వాత ప్రభుత్వం ఆర్డినెన్సును జారీచేయడం కూడా ఉచితంకాదని ఆయన అన్నారు. సెప్టెంబరు 21 న సభ వాయిదా పడగా, సభను సమావేశ పరచే నోటీసును అక్టోబరులో జారీచేశారనీ, పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం సభను సమావేశ పరచడానికి ఉత్తర్వులు జారీ అయినసాటినుంచీ కూడా సభ సమావేశంలో వున్నట్లే పరిగణించబడుతుందనీ ఆయనచెప్పారు. తన వాదాన్ని సమర్థించుకొనేందుకై, సుమారు 40 సంవత్సరాల క్రితం శ్రీ వల్లభాయ్ పటేల్ కేంద్ర పార్లమెంటులోయిచ్చిన ఒక రూలింగ్‌ను శ్రీ సుందరయ్య పేర్కొన్నారు. సభను సమావేశ పరచడానికి నోటీసు జారీచేసిన నాటినుంచి, సమావేశం జరిగేవరకూ యీ మధ్యకాలంలో ప్రభుత్వం ఎట్టి ఆర్డినెన్సునూ జారీచేయరాదని ఆయన అన్నారు.

బిల్లు ప్రకటించబడిన తర్వాత ఆర్డినెన్సు జారీ అయినంతమాత్రాన బిల్లు మురిగిపోదనీ, అసెంబ్లీ నిబంధనలలోని 36 వ నిబంధనక్రింద, శాసనసభ సమావేశం వాయిదా పడినపుడు ఇంకా చర్చకు రావలసిన ప్రతిపాదనలు మురిగి పోతాయికాని. బిల్లులు కాదని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిఅన్నారు. శాసనసభ యీ బిల్లుపై చర్చ సాగించవచ్చునని, యిలా చేయుడం అసాధారణమేమీ కాదని ఆయన అన్నారు.

సెప్టెంబరులో సమావేశం వాయిదా పడిన వెంటనే గవర్నరు యీ ఆర్డినెన్సును జారీ చేసి వుండవలసిందని, అయితే అది నవంబర్ నెలాఖరు వరకు ఆలస్యమైందని స్పీకర్ అన్నారు. ''డిశంబర్ 2 వ తేదీతో యీ చట్టం ఆయుర్దాయం తీరిపోతుందన్న విషయం నిజమే. యీ విషయాన్ని ప్రభుత్వం చాలా ఆలస్యంగా గుర్తించి వుంటుంది. సభను సమావేశపరచేందుకు నోటీసు జారీ అయి, నవంబర్ 28 న సభ సమావేశం కానుండగా ప్రభుత్వం యీ బిల్లును సమావేశం మొదటి రోజునే ప్రవేశపెట్టి వుండవచ్చును. అలా అయితే ఆర్డినెన్సు అవసరమే వుండకుండా పోయేది'' అని స్పీకర్ తెలియజేశారు.

అంతలో న్యాయ శాఖామంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కల్పించుకొని శాసన సభ నవంబర్ 28 వ తేదీన సమావేశం కానున్నప్పటికీ, శాసన మండలి డిశంబర్ 5 న గాని, సమావేశంకాదనీ, ఉభయ సభల ఆమోదం లేనిదే బిల్లు చట్టరూపం దాల్చదుకనుకను, యీ వ్యవహారమంతా డిశంబరు 2 నాటికి కాదు గనుకను, ప్రభుత్వం ఆర్డినెన్సును జారీచేయవలసి వచ్చిందని వివరించారు.

ఆర్డినెన్సు జారీచేయడానికి గల కారణాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారని, యికపోతే అంతకుముందే ప్రకటించబడిన బిల్లుగతి ఏమిటో కూడా ఆయనే నిర్ణయించాలని స్పీకర్ అన్నారు.

మాజీ బస్తర్ మహారాజా సమస్య

సంప్రదింపులకై మధ్యప్రదేశ్ గవర్నర్ పయనం

భోపాల్, డిసెంబరు 8:—

ఇదివరకటి బస్తర్ పరిపాలకుడు ప్రవీన్ చంద్ర భంజిదేవ్‌ను కలుసుకోవడనికై నిన్న మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ పటాస్కర్, జగదల్‌పూర్ వెళ్లారు.

బస్తర్‌మహారాజాను బస్తర్‌జిల్లానువిడిచిపెట్టి కొంతకాలం మరెక్కడైనా వుండమని, తనతో సంప్రదింపులకుగాను భోపాల్ రావలసినదని ముఖ్యమంత్రి శ్రీ కట్జూ సలహా యివ్వగా, అనరాకపోకల ఖర్చులకై 26 వేల రూపాయలు ఇవ్వమని మహారాజా అడిగారు.

బస్తర్ జిల్లాలో బాధ్యతారహితమైన, అత్యంత అభ్యంతరకరమైన చర్యలకు బాధ్యుడు మహారాజాయేనని మధ్యప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నది. కనుక ఆయన బస్తర్ జిల్లాలో వుండడం ప్రజాక్షేమదృష్ట్యా వాంఛనీయం కాదని మహారాజాకు ముఖ్యమంత్రి సలహా యిచ్చారు. మధ్యప్రదేశ్ గవర్నర్, మహారాజాను కలుసుకుందుకు బయలుదేరే ముందు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కామత్, గవర్నర్‌ను కలుసుకొని, పరిస్థితులను ఎరుకపరిచారు.

ఈలోపున దేబర్ నాయకత్వాన వెనుకబడిన ప్రాంతాల , జాతుల కమిషన్, ఒక్క బస్తర్‌జిల్లా తప్ప, మిగిలిన గిరిజనుల ప్రాంతాలలో పర్యటించింది. బస్తర్ జిల్లాలో ఆదివాసులు వ్యతిరేక ప్రదర్శనలు చేయుగలరని తెలియవచ్చినందున, కమిషన్ తన పర్యటనను రద్దుచేసుకొన్నది.

భూదానోద్యమానికి పత్రికల సహాయం

ఆచార్య వినోబాభావే విజ్ఞాపన

ఢిల్లీ, డిశంబరు 8:—

భూదాన ఉద్యమాన్ని గూర్చి ప్రజలకు తెలియజేయడానికి పత్రికలు కొంత స్థలాన్ని నియమంగా కేటాయించాలని ఆచార్యవినోబాభావే పత్రికలకు విజ్ఞాపన చేశారు.

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఆరునెలల పాదయాత్ర ప్రారంభించబోయేముందు రేవా జిల్లాలో మొన్న ఆదివారం శ్రీ భావే పత్రికా విలేఖరులతో మాట్లాడారు. పత్రికలు ఈ ఉద్యమానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించి ప్రచారానికి సహాయపడాలన్నారు.

మత, ప్రాంతీయ విభేదాలు తొలిగిపోతేనే గాని దేశం బాగుపడదని అంతకుముందు శ్రీ భావే బహిరంగసభలో మాట్లాడారు.

రూర్కెలాలో ప్రాంతీయ ఇంజినీరింగ్ కాలేజి

ఢిల్లీ, డిశంబర్ 8:—

తృతీయ ప్రణాళికా కాలంలో రూర్కెలా వద్ద ఒక ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. ఏడాదికి 250 మంది విద్యార్థులను చేర్చుకో వీలవుతుంది.

ఈ విషయాన్ని నేడు లోకసభలో శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల శాఖఉపమంత్రి డాక్టర్ ఎం. ఎం. దాస్ చెప్పారు.

రాయపూర్, డిశంబరు 5:—

చైనాతోసహా ఏ విదేశం జరిపే దురాక్రమణనైనాసరే, ఎదుర్కొనుటలో కమ్యూనిస్టుపార్టీ నెహ్రూ ప్రభుత్వాన్ని దృఢంగా బలపరుస్తుందని శ్రీ పి. సి. జోషి నేడిక్కడ ప్రకటించారు. భారత ప్రభుత్వం ఆమోదించే సరిహద్దును, కమ్యూనిస్టుపార్టీ బలపరచగలదనికూడా ఆయన అన్నారు.

రు. 6 లక్షల ఖర్చుతో సిటీ సివిల్ కోర్టు

నిర్మాణానికి ప్రభుత్వం ఆలోచన

హైదరాబాద్, డిసెంబరు 8:—

సిటీసివిల్‌కోర్టు భవనం రు. 6 లక్షలఖర్చుతో నిర్మించడానికి ప్రభుత్వంఆలోచిస్తున్నదని ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న శాసన మండలి సమావేశంలో ప్రకటించారు.

కాగజ్‌నగర్ పేపర్‌మిల్లులలో అర్ధరాత్రి ఈ సంవత్సరం వాటిల్లిన అగ్నిప్రమాదంలోదాదాపు రు. 67 వేలు నష్టం వచ్చిందనీ, దానిని గూర్చి విచారణ జరిగిందనీ,ఇన్సూరెన్సు కంపెనీ నష్టాన్ని ఇచ్చిందనీ, అగ్నిప్రమాదానికి కారణం తెలియలేదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ చెప్పారు.

శ్రీకాకుళం, డిసెంబర్ 7 :—

శ్రీకాకుళం అనాథనిలయంలో వారికి బహుమతులు ఇచ్చే సమావేశాన్ని గిల్డుఆఫ్ సర్వీస్ ఏర్పాటు చేసింది. కలెక్టర్ శ్రీ వి. పి. రామారావు అధ్యక్షత వహించారు. శ్రీమతి గాయత్రి రామారావు బహుమతులు పంచిపెట్టారు.(మ.వి.)

ఏలము నోటీసు

లారీ ఏ. పి. టి.2347 ఫోర్డు ట్రక్కు ఏ. పి. టి 2008 స్టూడిబేకరు 1948మాడలు కడప డిస్ట్రిక్టుపోలీసుఆఫీసులో15—12—60 తేదీన ఉదయం 11—00 గంటలకు ఏలము వేయబడును. వివరములు కడప పోలీసు ఆఫీసులో సెలవు దినములుతప్ప ఇతర రోజులలో తెలుసుకొన వచ్చును..

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,
కడప.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవాశాఖ

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సర్వీసులో స్టేషన్‌ఆఫీసర్లుగా నియమింప బడేందుకు యోగ్యులైన అభ్యర్థులనుంచి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీలద్వారా దరఖాస్తులుకోరబడుతున్నాయి.

2. నియామకానికి షరతులు, ఉండవలసిన యోగ్యతలు, ఇతర వివరాలు 10—11—60 తేదీ ఆంధ్రప్రదేశ్ గజెటు 2 వ భాగంలో ప్రకటన రూపంలో వెలువడినవి.

3. దరఖాస్తు ఫారమ్, ఇంకా అదనంగా ఏమైనా సమాచారం కావలిస్తే, 25 న.పై.ల తపాలా బిళ్లలు అంటించి, స్వవిరునామా వ్రాసిన కవరును జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీలకు పంపి, అవి పొందవచ్చును.

4. దరఖాస్తులు నిర్ణీతఫారంలో ఆయా ఎంప్లాయ్‌మెంట్‌ఎక్స్చేంజీలకు 31—12—60 నాటికి అందేటట్లు పంపాలి. ఆతర్వాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు.

5. దిగువ యోగ్యతలు నిర్ణయించారు.

ఎత్తు: 5 అ. 6 అం. తక్కువగాకుండా ఛాతి: కనీసం 34 అం. బాగా పీల్చితే 2 అం. తక్కువగాకుండా పెరగాలి.

వయస్సు: 1961 జులై 1 వ తేదీకి 21 సంవత్సరాలు ముగిసి 25 పూర్తవరాదు. ఆంధ్ర మినిస్టీరియల్ లేక జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసునుండి బదిలీమూలకంగా వచ్చే అభ్యర్థులకు అయితే 30 ఏండ్లు దాటకూడదు.

విద్య : ఏదైనా పరిగణింపబడిన విశ్వవిద్యాలయంనుంచి బి. ఏ., లేక బి. ఎస్‌సి., బి. కాం., డిగ్రీ పొందిఉండాలి. నిమ్న జాతులు, గిరిజన తెగలు, ఇతర వెనుకబడినతరగతుల అభ్యర్థులైతే ఇంటర్ పాసయి వుండవలెను.

6. నాగపూర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కళాశాలలో స్టేషన్ ఆఫీసర్స్— స్టేషన్ ఆఫీసర్ ఇన్‌స్ట్రక్టర్స్ కోర్సులో డిప్లొమా పొందివుండి, యీ పదవికి నిర్ణయించిన ఇతర షరతులు (వయస్సు, ఆరోగ్యం, విద్య) సంతృప్తిపరచిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుంది.

7. జీతం: రు. 75 — 3 — 105 4 — 125 — 5 — 150. అములులో వున్న ఉత్తర్వుల కనుగుణంగా కరువు భత్యాలు, క్వార్టర్సుకు బదులు ఇంటిఅద్దె అదనం. శిక్షణాకాలంలో నెలకు రు. 55 లు మాత్రం.

8. ఎన్నుకున్న అభ్యర్థులు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా శిక్షణా పాఠశాలలో శిక్షణనిమిత్తమై తర్వాత ప్రకటించబడే తేదీన చేరవలసి ఉంటుంది.

శివకుమార్‌లాల్,
ఫైర్ సర్వీసుల డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

రోలింగ్ షట్టర్సులో 16" గేజి స్టీలు వాడటానికి
స్వస్తిక్ ప్రప్రథమ ప్రముఖ మాన్యుఫాక్చరర్లు



Insects can't destroy them!
SWASTIK
STEEL ROLLING SHUTTERS

Manufacturers of:—All Steel Rolling Shutters
Vertical Rolling Shutters, Airy Ventilated Rolling Grills
Gear & Electrically Operated Rolling Shutters,
Collapsible Gates New Type of Shutter Gates, Etc.

Pioneer Manufacturers of 2¼" width steel lathes in India

SWASTIK ROLLING SHUTTERS
& ENGINEERING WORKS
Opp. C. Rly. Parel Station, Bombay-12.
Phones: 62041, Res.: 61821 Grams: "SWASTIKROL"



ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

★ పశు సంపద ★

(1) పశువులకు పేలుపడినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వ్రాయుమన్నారు?

పరిసరాలు శుభ్రంగా వుంచాలి. పశువులుండే స్థలంలో దెమ్మ పీన్వాత్రం వుండరాదు. వేపనూనె, సొపుగింజలు, హారంరత్రాయం కలిపి నూరి, కొబ్బరినూనె చెర్చి పేలున్న చోట్ల వ్రాస్తూ వుండాలండి.

(2) ఆవుదూడకు పుట్టుకతోనే ఆకలి పెడుటలేదని నివారణోపాయాలు వ్రాయుమన్నారు?

కాల్షియం వగైరాలపొడి ఒకటుంబం బెల్లంలో కలిపి, తినిపించాలి. ఆరుచుక్కల వేపనూనె నాలుగు గురిగింజల ఎత్తు సల్ఫానిలమైడుపొడిని కలిపి ప్రతిరోజూ కంటిలో వేస్తూవుండాలి. అప్పుడు మీదూడకు కళ్లు కనబడవచ్చు.

(3) మీ దున్నపోతుకు దండిపడి, పురుగులు పడినాయని నివారణోపాయాలు తెల్పుమని ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

ఫినాయిల్ లోషన్‌తో కడిగి, కర్పూరతైలం చుక్కలు పుండుమీద వేయాలి. లేక సీతాఫలం ఆకురసంపుండుమీదపిండితర్వాత హారతికర్పూరం, వేపనూనె, కొబ్బరినూనె కలిపి దూదిలో ముంచి పుండుమీదవుంచి కట్టుకట్టినా సరే. మీదున్నపోతుకు వ్యాధి నయమవచ్చు.

(4) గొర్రెలకు వచ్చే పడిసెపు వ్యాధి నివారణోపాయం చెప్పమని ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు, సమాధానం:

ఈజబ్బు ఈగలగుడ్లు పగిలి ఈగలు గొర్రెల ముక్కుల్లో దూరి, అక్కడ స్థావరం ఏర్పరచుకొని, ఈజబ్బును కలుగచేస్తాయి. పరిశుభ్రమైన స్థలంలోవుంచి, ముక్కుమీద సద్ద పుల్లని గోరువెచ్చని వుప్పునీటితో శుభ్రంగా కడిగి కర్పూరంతో కలిసిన కొబ్బరినూనె, వేపనూనె, కూడాచేర్చి పుల్లకు రాయాలండి. అప్పుడు మీ గొర్రెల పడిసెపువ్యాధి నయముకావచ్చు.

(5) కుక్కలకువచ్చే గజ్జి నివారణోపాయాలు వ్రాయుమని చెప్పారు?

గంధకం ఒకపాలు, జింకాక్సైడు రెండుపాళ్లు కొబ్బరినూనెలో కలిపి రోజుకు ఒకసారి చొప్పున తోమ్తూ వుండాలండి.

(6) కుక్కలకు చిడుము వున్నప్పుడు ఏమి చేయాలని ఒక శ్రోత అడిగారు?

ఒక శౌన్సు మవ్వులనూనెలో చిన్నచెంచా గంధకం కలిపి, వంటినిండా పట్టించి, మరుచటిరోజు స్నానం చేయించాలి. వారానికి మూడుసార్లు ఇలాచేస్తే కుక్కలకు వున్న చిడుము నశించి కుక్కలు ఆరోగ్యంగా వుండగలవు.

(7) పశువుకు రక్తవిరోచనాలు వచ్చినప్పుడు ఏమి చేయాలని ఒక శ్రోత అడిగారు?

ఈ జబ్బు క్రిములవల్ల వస్తుంది. చెటాకు ఆముదంలో మూటపెనభై చుక్కలు కర్పూరతైలం, ఒకతులం అల్లంరసం, కలిపి వెచ్చచేసి త్రాగించాలండి. రెండురోజుల తర్వాత ఒకతులం వుప్పు అరతులం అగ్నిభేధి, పదిహేను గురిగింజల ఎత్తు హారతికర్పూరం కలిపి, ముద్దచేసి తినిపించాలండి. ఈసమయంలో రాగినూక జావ కూడా త్రాగించడం చాల మంచిదండి.

(8) మీ ఎద్దు గిట్ట పైభాగం వాచిందని, నివారణోపాయాలు చెప్పమని ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

పెటికినప్పుడు సర్వసాధారణంగా గిట్టపై భాగం వాపు చూపుతుంది. ఉప్పువేసిననీటిలో దూదిముంచి వాపుమీదవుంచి తడిగుడ్డతో చుట్టాలి. పాతవైనైతే ఈ చికిత్స అంతగా పనిచేయదు. పశువుల ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించడం మంచిది. కాలి ఏవరిస్థితిలో వుందో మనం తెలుసుకోవడం చాలమంచిదండి.

(9) కోళ్లు తోలుగుడ్లు ఎందుకు పెడతాయని, కొన్ని గుడ్లలో మధ్య రంధ్రాలు వుంటున్నాయి కారణమేమిటి అని ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

సున్నం తినే ఆహారంలో పెంచడంవల్ల తోలులా గుడ్లు పెట్టడంకాని, రంధ్రాలు వుండటం గాని, సంభవించే అవకాశం వుందండి. అందుకని గుడ్డుకు మూలాధారం సున్నంకాబట్టి కోళ్లకు ఇచ్చే ఆహారంలో మూడు భాగాలు మినరల్ మిక్చరు వాడుతూ వుండాలండి. మినరల్‌మిక్చరు దొరకనప్పుడు, నున్నపురాళ్ల పొడిగాని, ఆలిచిప్పల పొడిగాని, పలుగురాళ్ల పొడిగాని, ఆహారంలో ఇవ్వవచ్చు. కోళ్లపేనుల్లో పురుగులు వున్నప్పుడు కూడా కోళ్లు గ్రుడ్లు పెట్టడం మానేస్తాయి. అందుకని కార్బన్ టెట్రాక్లరైడుగాని, పైపరుజైను అనే మందుగాని, వాడాలి. ముఖ్యంగా సున్నం లోపించకుండా చూడాలండి. కోళ్లకు మంచిగ్రాసమైన ఆహారం, ఇవ్వడం ఎంతో అవసరం. సమతులాహారం ఇవ్వకపోతే కోళ్లపెళ్ల ఆస్తిలాభం వుండదు.

(10) పశువులకు వచ్చే ఈగండి లేక వాపు అనే జబ్బును నివారణోపాయం చెప్పమని ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

ఈ జబ్బు, నాటుపొన్న మొక్కలు, నీరుప ఆకులు, ఆ కు ప పా కు లు తి న్న ప్పు డు వస్తుంది. వీటిలో ఒకవిధమైన విషపదార్థం వుంటుందండి. ఈజబ్బు సోకిన తక్షణం ఆవ నాయువులుపి తినిపించాలండి. అదీ దొరకకపోతే ఎండు మిరపకాయలను నూరి, నీళ్లల్లో కలిపి గొట్టందాద్వారా పొరపొరకుండా పట్టించాలి. సొడియంథయోసల్ఫేటు, ఇంజక్షను ఇస్తేస్తే వెంటనే తగ్గిపోతుంది. లేదా పనాశేరు బెల్లం, సాపుశేరు చింతపండు, రసం పట్టించాలి. లేదా 30 పన్ల గింజలఎత్తు పొటాషియం పర్మాంగనేటు, పనాశేరు బెల్లంతోగాని చింతపండు రసంతోగాని పట్టించాలి. ఇలాచేస్తే పశువులకు వచ్చే ఉబ్బరంపోగం తగ్గి పశువులు ఆరోగ్యంగా వుంటాయండి.

(11) దూడ నూనె త్రాగింది. దానికి నివారణోపాయాలు తెలుపమని ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

ఒకటిన్నర తులం సోడాపుప్పు, తులం సొంటి బెల్లంతోకలిపి తినిపించాలండి. ఇలాచేసిచూడండి. మీదూడ ఆరోగ్యంగా వుండగలదు.

(12) కోడిపిల్లలకు టీకాలు వేయించిన తర్వాత తెల్లగా పారుతూ వుందని, దానికి నివారణోపాయాలు చెప్పమన్నారు?

సల్ఫామెడిసిన్ పదహారుశాతం రెండుచెంచాలు మంచిలో శేరునీళ్లు కలిపి త్రాగించాలండి. ఇలా చేస్తే మీకోళ్లు పారుకోవడం తగ్గుతుంది.

(1) కోడికి పొదుగు పోవాలంటే ఏంచేయాలో చెప్పమని ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

నీళ్లలో ముంచి వదలాలి. వెలుతురులో వుండేటట్లు చేస్తూ పిల్లల్ని, పుంజును వెంట తిరిగేటట్లు చేస్తూ వుండాలి. ఇలాచేసి చూడండి. మీకోడి పొదుగు పోగలదు.

(14) కోడికి ఎక్కిళ్లు వస్తున్నాయని దానికి నివారణోపాయాలు చెప్పమని ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

ఆరుచుక్కల నీళ్లలో నాలుగుచుక్కల అయోడిన్‌వేసి, త్రాగించాలండి. మీకోడికి వస్తున్న ఎక్కిళ్లు తగ్గవచ్చు.

(15) బాతులు మెడలు తెలవేసి తన్నుకొని చచ్చిపోతున్నాయని, చికిత్స చెప్పమని ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

ఎక్కువచలివల్ల, శీతలప్రదేశంలో వుంచడంవల్ల, ఇలాంటి జబ్బువస్తుంది. నెల గడిచేవరకు బాతుపిల్లల్ని నీళ్లలోనికి వదలకూడదు. చలిగాలి తగలకుండా చూచుకోవాలండి. ఇలాచేస్తే మీ బాతులు ఆరోగ్యంగా వుండగలవు.

(16) సీమపందుల పెంపకాన్ని గురించి ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

వీటికి ఇవ్వాల్సిన ఆహారం వాటి తూకాన్ని బట్టి నిర్ణయించాలండి. నాలుగు వందలపౌనుల బరువుగల సీమపందులకు ఒక్కొక్క దానికి రేరు శనగపిండిగాని, చింతగింజల జావగాని, 1½ శేరు బియ్యపు తవుడుగాని, గోధుమపొట్టుగాని, 1½ శేరు జొన్న మడ్డికూడుగాని, రాగి మడ్డికూడ, గాని, 1½ శేరు, చేపలపొడి మూడుతులాలు ఖనిజ మిశ్రమాలపొడి మూడుతులాలు, గడ్డి తుంగ, తోటకూర, దుంపలు చెట్లుఆకులు మొదలైనవి రెండు పాళ్లు, ఇవన్ని సమభాగంగా భాగించి, ఉదయం సాయంత్రం ఇవ్వాలి. వెన్న తీసినపాలు గాని, మజ్జిగగాని, ఒకశేరు దాణాలో కలిపి, ఇవ్వటం మంచిది. ఈ పాళ్లలో ఆహారంఇస్తూ ఎప్పటికప్పుడు రోగనిరోధక



టీకాలు ఇప్పిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోడం చాలామంచిది. ఇలాచేస్తే సీమపందులు ఆరోగ్యంగా వుంటాయి. మరియు సీమపందులవల్ల మంచి లాభాలు వుంటాయండి. తగిన ఆహారం ఇవ్వలేక, తగిన జాగ్రత్తలు తీసుకోలేనివారికి సీమపందుల పెంపకం లో ఆశ్లేలాభం కనపడదు.

ఆరోగ్య భాగ్యాలు

మలేరియాను గురించి వ్రాయుమని చాలమంది అడిగారు?

ఈ జ్వరం ముఖ్యంగా దోమకాటువల్లవస్తుంది. అందులో ఆడదోమ కాటువల్ల 'ఎనాఫిలిస్' ఈ ఆడదోమ మలేరియా రోగినికుట్టి, ఆరోగ్యవంతుని రక్తాన్ని తాగుతుండంతో పీల్చి, ఆరోగ్యవంతుని కుట్టడంద్వారా, ఆరోగ్యవంతుని శరీరంలోకి ప్రవేశపెడుతుంది. అలా ప్రవేశపెట్టబడిన మలేరియా క్రిములు, ఆరోగ్యవంతుని రక్తంలో వృద్ధిచెంది, జ్వరానికి కారణం అవుతుంది.

ఈ జ్వరం విపరీతమైన చలితో ఆరంభం అవుతుంది. ఎన్ని దుప్పట్లు కప్పినా రోగి గజగజ వణికిపోతూవుంటాడు. ఒకటిరెండు గంటల తర్వాత శరీరానికి, చెమటలు పట్టి జ్వరం దిగజారిపోతుంది. రెండు రోజులకు ఒకసారిగాని,



మూడురోజులకు ఒకసారిగాని, నాలుగు రోజులకు ఒకసారిగాని, ఆయా మలేరియా క్రిములను బట్టిరావచ్చు.

నోరు చేదు, ఆకలి లేకపోవటం, మొదలైన లక్షణాలువుండి, రోగిని నీళ్లు పిప్పిచేస్తాయి. అందువల్ల శరీరం పాలిపోయి, బలహీనమైపోతుంది. ఈవిధంగా రక్తబలం తగ్గటంవల్ల అనేక ఇతరవ్యాధులు సులభంగా వచ్చే అవకాశం వుంటుంది. కాబట్టి మలేరియాయేగదా అని ఉపేక్ష చేయరాదు.

ఈవ్యాధిని నివారించుటకు చాల మంచి మందులున్నాయి. క్వినైను సంగతి అందరికి తెలిసినదే వుంటుంది. చాలాకాలంనుంచి అది వాడుకలో వుంటుంది. ఇటీవల ఔషధశాస్త్రజ్ఞులు చాలా మంచిమందులు కనిపెట్టారు. నివాక్విన్, కామోక్విన్, పాలుడ్రిన్‌మొదలైన మందులు ఇందులో ముఖ్యమైనవి. ఇవి మాత్రలరూపంలో గుండ్రటి రూపంలో దొరుకుతాయి. డాక్టర్ల సలహాతీసుకొని సరైన మోతాదులో వాడితే మూడు నాలుగుల్లోనే తగ్గిపోవచ్చు.

ఈమలేరియా దోమకాటువల్ల వస్తుంది కనుక! అందుచేత దోమలను నిర్మూలించటం ద్వారా దోమలు కుట్టకుండా వుండటం ద్వారా ఈ వ్యాధిని నిరోధించవచ్చును. ఇందుకు అనేక పద్ధతులున్నాయి. దోమలు మురికికాల్వలు, నూతు, చెరువు, నిలువవుండే ప్రదేశాలు పుట్టినిల్లు! కాబట్టి ఇటువంటి ప్రదేశాలున్న ఇళ్లవద్ద వుండకుండా చేసుకోవాలి. ఇంట్లోకి గాలివెలుతురు బాగా వచ్చేటట్లు చూసుకోవాలి. వారానికి రెండుమూడుసార్లు డి.డి.టి ఫ్లిట్ కొట్టటం మంచిది. నిద్రపోయే ముందు దోమతెరలు పెడితే వాటిబారినుంచి తేలికగా తప్పించుకోవచ్చును. ఇంట్లో పెరట్లోగాని చుట్టు ప్రక్కల ప్రాంతములలో గాని నీరు నిలిచియుండుట పెంటనే మందు చల్లవలెను. చెరువులు, బావులు మొదలయిన నాటిల్లో, పాచి, నాచు మొదలయినవి నిలువ వుండకుండా చేయవలెను. వాటిల్లో కొన్ని రకముల చేపలను వదలటం చాలామంచిది. అవేమిటి దోమగ్రుడ్లను తినివేస్తాయి. ఇటువంటి జాగ్రత్తలు మీరు తీసుకొగలిగితే మలేరియానుంచి భయపడవలసిన అవసరం వుండదు.

రైతు రాజ్యం



★ పాడి పంటలు ★

మహాభారత ప్రసిద్ధుడైన కర్ణుడు ప్రాచీనకాలంలో కర్నాల్ నగరాన్ని స్థాపించినప్పుడు 20 వ శతాబ్దిలో ఆ నగరంలో ఒక పురాతనకళ కొంగ్రొత్త రూపంలో వికసిల్లబోతోందని వూహించి ఉండరు. ఢిల్లీనుంచి అంబాలాకు వెళ్లే గ్రాండుట్రంకు రోడ్డుపై 76మైళ్లలో కర్నాల్ నగరం ఉంది. కర్నాల్ ఈనాడు పాడి పరిశ్రమకు గొప్పకేంద్రం. అయితే పాడిపరిశోధన, అందుకు సంబంధించిన శాస్త్రవిద్యపై ఈ పాడిపరిశ్రమ ఆధారపడిఉంది.

మంచిపాలు, పాలపదార్థాలు

ప్రపంచంలో పాలను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న దేశాలలో భారతదేశం నాలుగోది. అయినా టారి పాడికేంద్రాలు భారతదేశంలో చాలా తక్కువగా ఉన్నాయి. మామూలుగా పాలను శాస్త్రీయపద్ధతులలో విక్రయం చేయడంగాని, వినియోగం చేయడంగాని జరగడంలేదు. అయితే ఢిల్లీ, బొంబాయి, కలకత్తాలలో మాత్రం ప్రభుత్వ పాలపథకాలు అమలుజరుగుతున్నాయి. మొత్తంవిూదచూస్తే, పాడిపరిశ్రమ గ్రామాలకు పరిమితమై ఇంకా కుటీర పరిశ్రమగానే చెలామణి అవుతోంది. ఇది రైతులకు ఒకవిధమైన ఉపవృత్తి. పట్టణాలలో చిన్న చిన్న పాడి కేంద్రాలు ఉన్నప్పటికీ, వాటినిర్వహణలో శాస్త్రీయపద్ధతులను ఇంకా అవలంబించడం లేదు.

జాతీయ పాడి పరిశోధనా సంస్థ

1923 లో బెంగుళూరులో ప్రారంభమైన ఇంపీరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆనిమల్ హజ్బెండ్రీ అండ్ డయిరీయింగ్ తాలూకు ప్రధాన

కృషికి తోడ్పడే వృషభ సంతతి

సంస్థను 1955 లో కర్నాల్‌కు బదిలీచేశారు. కర్నాల్‌లో ఒక విశాలమైన వ్యవసాయ క్షేత్రం, ఇంకా ఇతర సౌకర్యాలు యీ కేంద్రానికి సమకూర్చబడ్డాయి. ఈ కేంద్రానికి జాతీయ పాడి పరిశోధనా సంస్థ అనిదరిమిలాను పేరుపెట్టారు. బెంగుళూరులోని సంస్థ దక్షిణ ప్రాంతీయ సంస్థగా ఇంకా అక్కడ పనిచేస్తూనే ఉంది. బొంబాయిలో ఒకటి, పశ్చిమ బెంగాలులో ఒకటి, మరోరెండు ప్రాంతీయ సంస్థలను నెలకొల్పాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. గ్రాడ్యుయేటు క్రింది తరగతులకు చదువుచెప్పే బోధనా సంస గా ప్రారంభమైన జాతీయ పాడిపరిశోధనా సంస్థ గ్రాడ్యుయేట్లకు, పోస్టుగ్రాడ్యుయేట్లకు శిక్షణ ఇచ్చే కేంద్రంగాను, పాడిపరిశ్రమకు సంబంధించిన విజ్ఞానంలోని వివిధ శాఖలలో పరిశోధన సాగించడానికి అనువైన కేంద్రంగాను ఇప్పుడు రూపొందింది. ఇక్కడ పాడిపరిశ్రమలో 2 ఏళ్ల డిప్లొమా తరగతి, 3½ ఏళ్ల బి. ఎస్‌సి. డిగ్రీ తరగతి నిర్వహించడమేగాక, ఎమ్. ఎస్‌సి. పి హెచ్. డి. డిగ్రీలకు విద్యార్థులను తర్ఫీదుచేసే శిక్షణ పరిశోధనా సౌకర్యాలు కూడా ఉన్నాయి. పాడిపరిశ్రమలో పనిచేస్తున్న వారికోసం కొన్ని స్వల్ప కాలిక శిక్షణ తరగతులు కూడా నిర్వహించబడుతున్నాయి. జాతీయ పాడి పరిశోధనా సంస్థ 2, 154 ఎకరాల విస్తీర్ణంగల క్షేత్రంలో నిర్మించారు. ఇందులో 1451 ఎకరాలను సాగుచేస్తున్నారు. జాతీయ పాడిపరిశోధనా సంస్థ ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద 1076 ఎకరాలు, భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఉపకేంద్రం ఆధ్వర్యాన 292 ఎకరాలు సాగుబడి అవుతున్నాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి చెరుకుసాగు ఉపకేంద్రం అధీనంలో 80 ఎకరాలు ఉన్నాయి. రు. 100 లక్షలపైగా ఖర్చుతో సంస్థకు కొత్తభవనాలను నిర్మించడానికి ప్లాన్లు తయారుచేసి వాటిని వికరపరిచారు. పాడి ఇంజనీరింగువిభాగంతాలూకు ప్రయోగాత్మకపాడిక్షేత్రాన్ని ఏర్పాటుచేయడానికి ఒక భవనాన్ని నిర్మించారు. పాలను శుద్ధి చేసి వివిధ రకాల పాడిపదార్థాలను తయారుచేయడానికి ఒక నమూనా యంత్రాగారాన్ని అమరుస్తున్నారు.

బహుమతులు గెల్చిన పశుగణం

ఈ సంస్థలో దాదాపు 1,100 పశువులను పోషిస్తున్నారు. ఏ కాలంలో చూసినా సగటున వీటిలో సుమారు 225 పశువులు పాలు ఇస్తూ ఉంటాయి. ఇవి మొత్తం రోజుకు సుమారు 3,500 పౌన్ల పాలు ఇస్తాయి. ఈ సంస్థలో సేరిజాతి, ఎర్రసింధి, సాహివాల్, థర్పార్కర్ పశువులను పెంచుతున్నారు. వీటిలో చాలావాటికి అఖిల భారత పశుప్రదర్శనాలలో బహుమతులు వచ్చాయి. ఇక్కడి సింధిజాతి ఆవులు ఏడాదిలో 3,075 పౌన్ల పాలు, సాహివాల్‌జాతి ఆవులు 4,630 సేర్లపాలు, థర్పార్కర్ జాతి ఆవులు 5,196 సేర్లపాలు ఇస్తాయి. ఒక్కొక్క ఈతకు థర్పార్కర్ జాతి ఆవులు దాదాపు 11,000 పౌన్లకూడా ఇవ్వడం కద్దు. ఢిల్లీ పాలపథకం ప్రారంభమైన తర్వాత జాతీయ పాడి పరిశోధనా సంస్థ వారు సగటున రోజుకు 2,000 పౌన్ల పాలను ఢిల్లీలోని కేంద్ర డైరీకి సరఫరా చేస్తున్నారు. ఇటీవల ముర్రాజాతి గేదెలనుకూడా తెచ్చారు. సగటున అవి ఎంతపాలు ఇచ్చేదీ పరిశీలిస్తున్నారు. బెంగుళూరులోని ప్రాంతీయ సంస్థలో ఒకపశుశుక్ర పంపకంకేంద్రం పనిచేస్తుంది. ఒరిస్సాదాకా వున్న వివిధ రాష్ట్రాలకు అక్కడనుంచి కృత్రిమ గర్భధారణ నిమిత్తం విమానంలో పశువుల శుక్రాన్ని పంపుతూ ఉంటారు. కర్నాల్ వద్దను, బెంగుళూరు వద్దను వున్న కీలక గ్రామ కేంద్రాలలో రైతులు తమ పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించి, మేలిజాతి పశువులను సృష్టిస్తున్నారు. సంస్థద్వారా అవసరమైన సాంకేతిక శాస్త్రీయ సహాయాన్ని పొందుతున్నారు.

సమస్యల పరిశీలన

పాల ఉత్పత్తి, పాలరవాణాకు సంబంధించిన సమస్యలను జాతీయ పాడి పరిశోధనా సంస్థలో క్రమబద్ధంగా పరిశీలన చేసి, వాటికి పరిష్కార మార్గాలను కనిపెట్టారు. పాలను శీతలీకరించి, పరిశుభ్రపరచడానికి అనువైన పద్ధతులను రూపొందించారు. పాలను ఉత్పత్తిచేసి, సేకరించి రవాణా చేయడానికి గ్రామీణ సహకార సంఘాలను ఏర్పాటుచేయడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.

వివిధ జాతుల ఆవులూ, గేదెలూ, ఏయే ఋతువులలో ఏఏ ఆహారం పుచ్చుకుంటే ఎంత పాలు ఇచ్చేదీ, ఆ పాలలో ఏయే రకాలపదార్థాలు ఉండేదీ, పరిశీలించారు. పాలప్రమాణాలను నిర్ణయించడానికి, పశువులకు ఏయేగ్రాసంపెట్టాలో నిర్ధరింపడానికి యీ పరిశీలనలు తోడ్పడుతున్నాయి. అశాస్త్రీయంగా పాలను మరగబెడితే పాలలోని పోషక పదార్థాలలో సుమారు 5 శాతం నష్టమై పోగలదని తేలింది.

గృహిణి ఎదుర్కొనవలసిన చిక్కులు

పాలను మరగబెట్టడం, కాచడం మొదలైన ప్రక్రియలవల్ల పాలలోని పోషకశక్తి ఎంత హరించేదీ ఇక్కడ పరిశోధన చేశారు. మన పట్టణాలలోను పల్లెలలోను గృహిణులు కల్తీలేని పాలు, వెన్న, పెరుగు సంపాదించాలని తాపత్రయపడడం సహజం. పాలు కల్తీచేసిందీ లేనిదీ తెలుసుకోవడానికి ఇక్కడ కట్టుదిట్టమైన పద్ధతులు కనిపెట్టారు. 3 శాతం నీళ్ళు, లేదా మేకపాలు లేదా పంచదార కలిపినా యీ పరీక్షతో ఇట్టే కనిపెట్టవచ్చును.

పాలను బాగా కాచి, వెన్న చేసి దానిని కడిగి తాజాగా ఉండగానే నెయ్యి తయారుచేసుకుంటే, దానిలోని పోషక పదార్థాలు చాలా కాలం నిలిచి వుంటాయని తేలింది. వెన్నను కలగకుండా నిల్వవుంచితే, దానిలోని విటమిను — ఎ, దాదాపు 40 శాతం నశిస్తుంది. కొవ్వు ఆమ్లాలుగా విచ్ఛిన్నమై పోతుంది. సున్నంతో యీ ఆమ్లాలను నేతిలోంచి తొలగించడానికి ఒకతేలిక పద్ధతిని కూడా ఇక్కడ కనిపెట్టారు.

వెన్న, జున్ను

జాతీయ పాడి పరిశోధనా సంస్థ బోధనా కార్యక్రమంలో భాగంగా అనేక సంవత్సరాలనుంచి ఇక్కడ రకరకాల జున్ను తయారుచేస్తున్నారు. గేదెపాల నుంచి జున్ను తయారుచేయడానికిగాను ఒక పద్ధతి కనిపెట్టారు. ''అక్రి'' పళ్లనుంచి తీసిన ఒక పదార్థం ఉపయోగించి పాలనుంచి చక్కని జున్ను తయారుచేయవచ్చునని కనిపెట్టారు. కోవా మొదలైన వివిధ రకాల పాల పదార్థాలను తయారుచేసి నిలవ చేసే పద్ధతులను ప్రమాణీకరించారు.

ప్రస్తుతం ఢిల్లీ ప్రాంతంలో వ్యాపారరీత్యా అమ్ముతున్న ఐస్‌క్రీం నాణ్యాన్ని గురించి పరిశీలనలు జరుగుతున్నాయి. ఈ పరిశీలన పూర్తి అయిన తర్వాత వ్యాపారరీత్యా అమ్మదగిన ఐస్‌క్రీమ్ ప్రమాణాలను రూపొందిస్తారు.

పశుపోషణకు సుపోషకమైన గ్రాసం చాలా అవసరం గనుక, జాతీయ పాడిపరిశోధన సంస్థవారు స్వదేశంలోను, విదేశాలలోను దొరికే వివిధ మూలగ్రాసాలను ఏయే ప్రాంతాలలో ఎలా పెంచాలో ప్రయోగాలద్వారా పరిశోధించారు. గ్రాసాన్ని నిలవ చేయడానికి అనువైన పద్ధతులు కూడా అక్కడ కనిపెట్టారు. తగు జాగ్రత్తలు వహిస్తే గాలిపారని గోతులలో గ్రాసాన్ని ఎక్కువ కాలం నిలవచేయవచ్చునని ప్రయోగాలవల్ల తేలింది.

జాతీయ పాడి పరిశోధనా సంస్థ పశుగ్రాసం విషయంలో ఇంచుమించు స్వయంపోషకత్వాన్ని సాధించింది.

పాలకోడేరు వాస్తవ్యులు శ్రీ కె. సూర్యనారాయణరాజుగారి కోడి దూడలు

కాబోయే రైతును నేను కలికాలపు దాతను నేను

జిల్లా పరిషత్తు చైర్మన్‌ల మండలి

: x :

శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 8:— జిల్లాపరిషత్తు చైర్మనుల అడ్‌హాక్ మండలిని ఒకదానిని కృష్ణా జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ వై. శివరామప్రసాద్ అధ్యక్షతన నేడు ఇక్కడ ముగిసి జిల్లాపరిషత్తు చైర్మనులసభ ఏర్పాటుచేసింది.

ఈ అడ్‌హాక్ మండలి కమిటీలో శ్రీయుతులు కె. విజయభాస్కరరెడ్డి (కర్నూలు), శ్రీ వెంగళరావు (ఖమ్మం), డాక్టర్ లక్ష్మి నరసయ్య (హైదరాబాద్), శ్రీ పి. నరసారెడ్డి (ఆదిలాబాద్) ఉన్నారు.

ఈ మండలి నియమ నిబంధనలను రూపొందించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు.

సభ శ్రీ శివరామప్రసాద్ బసలో జరిగింది. శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ శివరామప్రసాద్ స్వాగతం చెబుతూ అధికార వికేంద్రీకరణ దృష్టితో సమితులు, జిల్లా పరిషత్తులు నిర్మించామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఈ సంస్థలకు వాస్తవమైన అధికారం లభించలేదన్నారు. ఈనాటి పరిషత్తు చైర్మన్‌కన్నా లోగడ జిల్లాబోర్డు అధ్యక్షునికే ఎక్కువ అధికారాలు ఉండేవని అన్నారు.

ఈ స్థానికసంస్థల పరిపాలనలోని అన్ని దశలలో ప్రభుత్వం, ప్రభుత్వ శాఖాధిపతులు అనవసరంగా కలుగజేసుకునే పద్ధతిని ఖండించారు. ప్రభుత్వం రోజువారీగా జారీచేసే పరస్పర విరుద్ధమైన వివిధ ఉత్తరువుల ఫలితంగా సంస్థల కార్యకలాపాలు స్తంభించడం అధికార, అనధికార వర్గాల వివాదాలకు దారితీస్తున్నదని అన్నారు. ఈస్థితి ఏమంతగా బాగాలేదన్నారు. పరిషత్తు చైర్మన్ సాధక బాధకాలను, అభిమతాలను

(మిగతా 8 వ కాలంలో)

మన పంచాయితీలు

పెట్రుపాలెంలో గ్రామ సహాయక శిక్షణాశిబిరం

కంతమాగులూరు పంచాయతీ సమితి ఆధ్వర్యాన పెట్రుపాలెంలో 28—11—'60 మొదలు 30—11—'60 వరకు ఒక గ్రామ సహాయక శిక్షణ శిబిరం జరుపబడింది. శిక్షణ శిబిరానికి సమితి అధ్యక్షులు శ్రీ చింతా వీరయ్యగారు ప్రారంభోత్సవము చేశారు. ప్రజాస్వామ్య వికేంద్రీకరణను గురించియు, ప్రజల బాధ్యతలను గురించియు, ప్రజా సహకారముయొక్క ఆవశ్యకతను గురించియు సమితి అధ్యక్షులు గ్రామ సహాయకులకు విపులంగా తెల్పారు. బ్లాకు డెవలప్ ఆఫీసరుగారైన శ్రీ బి. ప్రకాశం, బి. ఏ. గారు శిక్షణ శిబిర ముఖ్యోద్దేశ్యాలను గురించి ఉపన్యసించారు. వ్యవసాయ విస్తరణాధికారిగారు మేలురకపు వ్యవసాయ పద్ధతులను గురించి గ్రామ సహాయకులకు తెలియచెప్పి చర్చించారు. గ్రామ సహాయకులకు కల్గిన సందేహాలను తీర్చారు. ఆనాటి రాత్రి ఒక వీధినాటకము సమితి ఆధ్వర్యాన ప్రదర్శింపబడింది.

29—11—'60 వ తేదీన పశుపోషణ విస్తరణాధికారిగారు, సహకార విస్తరణాధికారిగారు ఎస్. ఇ. ఒ. గారు తమ తమ రంగములను గురించి గ్రామసహాయకులకు తెలియచెప్పి విపులముగా చర్చించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ కటికినేని వెంకటరమణ సుబ్బారావుగారి అధ్యక్షతన సాయంత్రము ఏర్పరచబడిన సభకు గ్రామస్థులు చాలమంది వచ్చారు. సమితి అధ్యక్షులు అధికార వికేంద్రీకరణను గురించి ఉపన్యసిస్తూ గ్రామసీమలు బాగుపడాలంటే పంచాయతీ సమితుల ద్వారానే అది సాధ్యమవుతుందనీ, సమితులు విజయవంతంగా పనిచేయాలంటే ప్రజా సహకారం చాల అవసరమనీ, అందువలన ప్రజ అంతా సహకరించాలనీ వక్కాణించారు. బి. డి. ఒ. గారు ప్రసంగిస్తూ పంచాయతీ సమితియొక్క సిబ్బంది కార్యక్రమాలను ఒక కుటుంబముతోను దాని కార్యక్రమంతోను పోల్చవచ్చన్నారు. బాలచంద్రుడు మల్లమాంబ మొదలైన వీరులకు, వీరవనితలకు, బ్రహ్మన్నలాంటి సంఘ సంస్కర్తలకు పుట్టినిల్లైన తెలుగుదేశంలో పంచాయతిసమితులు ప్రజాపరిపాలనలో దిగ్విజయం అవుతాయన్న మాటలో సందేహంలేదనియు స్వార్థాన్ని విడచి ప్రజలందరూ సమాజశ్రేయస్సు కొరకు సమాజదృక్పథంతో కృషిచేయాలనియు ఉద్బోధించారు.

30—11—'60 వ తేదీన పంచాయతీ విస్తరణాధికారిగారు, పశుపోషణ విస్తరణాధికారిగారు, గ్రామీణ పరిశ్రమల విస్తరణాధికారిగారు ఆరోగ్యశాఖ విస్తరణాధికారిగారు, సూపర్వైజరుగారు, ముఖ్యసేవికగారు తమ తమ రంగములను గురించి గ్రామసహాయకులకు తెల్పారు. సాయంత్రం శిక్షణ శిబిర కార్యక్రమాన్ని గురించి సింహావలోకనం చేయబడింది.

జాతీయగీతంతో శిబిర కార్యక్రమం ముగించబడింది.

మండవల్లి పంచాయతీ సమితి

పెదతుమ్మిడి-పశువైద్య ప్రథమ చికిత్సాకేంద్ర ప్రారంభోత్సవము

దైవప్రార్థనలనంతరము ది 25—11—60 సాయంకాలమున 2 గం. లకు పెదతుమ్మిడిలో పశువైద్య ప్రథమ చికిత్సా కేంద్రమును డాక్టరు ఐ. విజయరాజు, జి. యమ్. వి. సాసి. పి. జి. జిల్లా పశువైద్య శాఖాధికారిగారు ప్రారంభోత్సవము జేసిరి. శ్రీ పి. వెంకటేశ్వరరావుగారు పశువైద్య విస్తరణాధికారి పశువుల ప్రథమచికిత్సకుగాను పంచాయతీ ఫండుతోను, సమితి ఫండుతోను కొనినమందులనుగూర్చి తెలియజేశారు.

బహిరంగసభ ఏర్పాటుచేయబడినది. సమితి అధ్యక్షులు శ్రీ బొప్పన జోగేశ్వరరావుగారు సభకు అధ్యక్షత వహించిరి.

శ్రీ ఐ. విజయరాజా జి. యమ్. వి.సి.పి.జి. జిల్లా పశువైద్యశాఖాధికారిగారు పశువైద్యము పశుగణాభివృద్ధిని గూర్చి తెలియజేసిరి. పశువును తాటిచెట్టుతో పోల్చి ఆదాయము ఎలా పెంపొందించుకొనవలెనో తెలియజేసిరి.

శ్రీ జె. వి. నరసింహం, బి. ఏ., బి.డి. ఒ. గారు పశు చికిత్సాకేంద్ర ప్రారంభోత్సవముతో గ్రామములో రామరాజ్యములోని ఒక అంశము ఏర్పరచుకొని త్యాగబుద్ధిని తెలియజేసిరని గ్రామస్థులను కొనియాడిరి. చికిత్సాకేంద్రమును నానాటికి అభివృద్ధి పరచుటకు అందరు కలసి రావలెనని తెలియజేసిరి.

శ్రీ ఎ. పూర్ణచలపతిరావుగారు మాట్లాడుతూ పశువులకు ప్రత్యేకవిలువ భారతదేశములో అనాదినుండీ కలదని తెలియజేస్తూ ఒకప్పుడు మానవుడు బ్రతకడంకోసం పశువులనే ఉపయోగించెడివారని తెలియజేసిరి. గోదానము చాలగొప్పదని,పూర్వము గోవులే మారకవస్తువులుగా వున్నాయని తెలియజేస్తూ పశువుల ప్రాముఖ్యతను గూర్చి, వాటియెడల తీసికొనవలసిన జాగ్రత్తను గూర్చి వివరించిరి.

శ్రీ తేతలి సుబ్బారావు డాక్టరుగారు, పశురోగములు, ముఖ్యముగా అంటువ్యాధులు వాటి నిర్మూలనమును గూర్చి విశదీకరించారు.

శ్రీ కె. అప్పారావు యమ్. యల్. ఎ. గారు నోరులేని పశువులకుగాను ఏర్పాటుచేయబడిన చికిత్సాకేంద్రమునకు సంతోషాన్ని వెలిబుచ్చిరి. ప్రజల కృషి చాలా ప్రశంసనీయమైన దని తెలియజేసిరి.

శ్రీ బొప్పన జోగేశ్వరరావు సమితిఅధ్యక్షులు గ్రామ సీమలు సౌభాగ్య వంతములుగాను శోభాయమానంగాను విలసిల్లాలంటే గ్రామప్రజలంతా కలసి ముందుకువచ్చి సమితిసలహాలను, సహాయమును పొందుడని తెలియజేసిరి.

శ్రీ గొలం వీరయ్య పంచాయతీ ప్రెసిడెంటు వందన సమర్పణానంతరము జనగణమనతో కార్యక్రమము ముగిసినది.

కృష్ణాజిల్లా గూడూరు సమితివారిచే నిర్వహింపబడిర అంతర్యమితి ఆట పోటీలలో బహుమతులు పంచిపెట్టిన మంత్రి పిడతల రంగారెడ్డిగారు. ఆహ్వానసంఘాధ్యక్షులు బూరగడ్డ నిరంజనరావుగారు. సభాధ్యక్షులు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్‌గారు ఈచిత్రంలోవున్నారు

సమితుల చట్టాన్ని వర్తింపజేసే బిల్లు

శాసనమండలి ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 8:— 1959 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల చట్టాన్ని, పటాస్కర్ తీర్పు ననుసరించి రాష్ట్రానికి సంక్రమించిన భూభాగాలకు వర్తింప జేసే బిల్లును ఆంధ్రప్రదేశ్ శాసన మండలి నిన్న ఆమోదించింది.

గ్రంథ స్వీకారము

శ్రీ హనుమన్నీతిశతకము: రచయిత: మాపాక రామసూర్యనారాయణమూర్తి, సహాయోపాధ్యాయుడు మద్దాల రామకృష్ణమ్మ బోర్డు హైస్కూలు. వీరవాసరం—ప గో జిల్లా— వెల 0—4—0.

సభలు—సమావేశాలు: రచయిత గాడిచర్ల హరిసర్వోత్తమరావు, వెల: రు. 1 50. ప్రకాశకులు: ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘము, పటమట, కృష్ణాజిల్లా.

మాతృహృదయం: (గేయకథలు) రచయిత: వి. నాగమల్లారెడ్డి, మూల్యం: రు 1—0—0 ప్రకాశకులు: భారతీసమితి, చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.

సత్కథామంజరి: రచయిత పురాణపండ రాధాకృష్ణమూర్తి, మూల్యము ఒకరూపాయి ప్రకాశకులు: ఆధ్యాత్మ ప్రచారక సంఘము, విక్రమహాలు, రాజమండ్రి.

యథార్థ మానవత్వము: రచయిత కలుకుంట కృష్ణమాచార్య , వెల. 60 నయాపైసలు, ప్రతులకు: కలవకుంట పురుషోత్తమాచార్యులుగారు, రామానుజ ఆయుర్వేద నిలయము, పోస్టు: పూడూరు, కరీంనగరముజిల్లా

మన రాజకీయాలు: రచన మామిడిపూడి వెంకటరంగయ్య, మూల్యం: 75 న పై ప్రతులకు: తెలుగు విద్యార్థి ప్రచురణలు, మచిలీపట్నము.

శ్రీ వెంకటేశ్వరభక్తిమాల కృతికర్త వడ్డాది అచ్యుతరామయ్య, కొవ్వూరు, (వయా) కొయ్యలగూడెం, పశ్చిమగోదావరి మూల్యం: అమూల్యం.

శ్రీ వెంకటేశ్వరశతకము: వెంకటేశ్వరదండకము: రచయిత: ఆకెళ్ల సుబ్రహ్మణ్యకవి, వెల: 25 న.పై, ప్రతులకు: రచయిత, అనాతవరం పోస్టు, అమలాపురంతాలూకా, తూ.గో. జిల్లా

ధార్మికవాణి: కృతికర్త: పేడిడి విశ్వనాథం, ప్రతులకు: శ్రీ పాండురంగారావు, బాలకృష్ణ సమాజము, శ్రీరామమందిరం, సదాశివపేట, మెదక్‌జిల్లా.

ఉద్యాలకుడు: రచయిత: కాశీభొట్ల కామేశ్వరరావు, వెల: 0—8—0, ప్రతులకు: కాశీభొట్ల సుబ్రహ్మణ్యశర్మ, ఇందుపల్లి, అమలాపురం.

శ్రీ భ్రమరాంబ స్తోత్రమంజరి: గ్రంథకర్త: శ్రీరావ్‌వీరబ్రహ్మకవి, వెల: 25 న.పై, ప్రతులకు: యం. శేషాచలం అండ్ కంపెనీ, మచిలీపట్టణము.

హృదయశ్రుతి: రచయిత: కె. వినాయకరావు, మూల్యం: రు 1—0—0, ప్రతులకు: రచయిత, దుర్గా అగ్రహారం, బకింహామ్‌పేట, విజయవాడ—2.

కర్షకప్రబోధము: రచయిత: కవివర్మ, వెల: రు 50 న.పై. ప్రతులకు: కవివర్మ, బ్యాంకు పేట, కలవపాముల పోస్టు, వయా ఇందుపల్లి (కృష్ణాజిల్లా).

శ్రీ తులసీహృదయము: కృతికర్త: బందా రామయ్య, ప్రచురణ: సారస్వతనికేతనము, వేటపాలెము.

శ్రీమద్భగవద్గీతా పూజాకల్పము: గ్రంథకర్త—ప్రకాశకులు: శ్రీ కవికొండల పురుషోత్తమయోగి, వానప్రస్థయతి, శ్రీ రాధాకృష్ణ ఆనందాశ్రమము, గవర్నరుపేట, విజయవాడ.2. అమూల్యము.

శంకరస్తవము మరియు ఉమాస్తవము: రచయిత: ఆంధ్ర శేషగిరిరావు, వెల: 1—0—0 ప్రతులకు శ్రీవత్స ప్రకాశకులు, లజపతిరాయపేట, పాలకొల్లు.

విష్ణు స్తోత్రమంజరి: గ్రంథకర్త: జంజనం భాస్కరరావు, తాడేపల్లి, గుంటూరుజిల్లా, మూల్యం: 75 నయాపైసలు.

(7 వ కాలం తరువాయి)

వెల్లడించడానికి ఒక శక్తివంతమైన సంస్థ అవసరమనీ, అందుకై జిల్లా పరిషత్తు చైర్మనుల మండలి స్థాపించాలని సూచించారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ సమితులు, పరిషత్తులు మంచి ఆశయాలతో సృష్టించినప్పటికీ, ఆచరణలో విరుద్ధంగా తయారైందన్నారు. జిల్లా క్షామనివారణ కమిటీలో పరిషత్తు చైర్మన్ అయిన తమను సభ్యునిగా కూడా వేయలేదంటే, పరిషత్తు చైర్మన్‌లలో ప్రభుత్వానికి విశ్వాసం లేదనవలసి వస్తున్నదన్నారు మైనర్ ఇరిగేషన్ పనులు అప్పగించ నందుకు విమర్శించారు. పరిషత్తుల పరిపాలనలో అనవసర ప్రభుత్వ జోక్యాన్ని ఖండించారు. ఈ సంస్థలలో ముఠాతత్వాలు ప్రవేశించడానికి, రాష్ట్ర వ్యవహారాలను నిర్వహిస్తున్న పెద్ద నాయకులే అనుమతించడం దురదృష్టకరమనే భావాన్ని వ్యక్తపరిచారు.

ఎజెండాలోని అన్ని అంశాలపై చర్చలలో అందరూ పాల్గొన్నారు.

శ్రీ జె. వెంగలరావు చిన్నవిషయాల నుండి కూడా ప్రభుత్వం జోక్యం చేసుకుంటున్నదని ఆరోపించారు. సెలెక్షన్ కమిటీకి ఇద్దరు వంతున సభ్యులను నియమించడాన్ని వివరించారు

శ్రీ అల్లూరి బాపినీడు ఉంచమని ఎన్నిసార్లో నాలు చేసినా తమ పరిషత్తు కార్యదర్శిని బదిలీ చేసినందుకు ప్రభుత్వ చర్యను ఖండించారు.

దీర్ఘకాల మన్నికకు వీనస్ బనియనులు వాడండి
VENUS KNITTING COMPANY TIRUPUR

[అవి అంతరిక్షములు...

...రుచిలోను సత్తువలోను కూడా మార్టన్స్ క్రీము టాఫీలు
మీగడతో నున్న పాలు, పంచదార, గ్లూకోస్ లాంటి అత్యున్నత పదార్థములు మార్టనువారి క్రీము టాఫీలను మహోరుచిగా చేస్తాయి— ఆటముప్పోవాలిగా కూడా, పిల్లలకు మంచి శక్తినిచ్చి, పెద్దలకు సంతోషాన్నిస్తాయి.



జె. & ఈ. మార్టన్ (ఇండియా) లిమిటెడ్
గిర్నేకు శాశ్వతమైన మిఠాయిలను చేయువారు

"1951 ఒడంబడిక మధ్యవర్తి పరిశీలనకు నివేదించాలి"

—శ్రీ సంజీవరెడ్డి సూచన

(ఆంధ్రప్రభ విలేకరి) హైదరాబాద్, డిసెంబర్ 7:—

కృష్ణా, గోదావరి జలాల పంపిణీపై 1951 లో కుదుర్చుకొన్న ఒడంబడిక ఎంతవరకు సక్రమమైనదో పరిశీలించడానికి నిష్పాక్షికుడైన ఒక మధ్యవర్తికి నివేదించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి గారు నేడు సూచించారు.

పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ 1951 ఒడంబడిక ఎంతవరకు సక్రమమైనదో తేలిన పిమ్మట, మొత్తం నదీజలాల వివాదాన్ని పరిష్కరించుకోవడం సులభం కాగలదన్నారు.

కేంద్రప్రభుత్వం న్యాయశాఖకుగాని, అటార్నీ జనరల్‌కు కాని, లేదా సుప్రీంకోర్టు జడ్జీకిగాని ఈ ఒడంబడికను నివేదించడం అవసరమన్నారు. అవసరమైతే మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ సంఘంలో ఉండవచ్చునని శ్రీసంజీవరెడ్డిగారు సూచించారు.

ఈ మధ్యవర్తిత్వ సంఘానికి మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మూడు కలసి నదీజలాల వివాదానికి సంబంధించిన సమాచారాన్ని అందజేయాలని ఆయన అన్నారు.

నదీజలాల వివాదం వంటి అంతర రాష్ట్ర సమస్యలపట్ల ప్రజలలో ఆవేశాలను రగుల్కొల్పే విధానాన్ని అనుసరించడం తగదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ వివాదంపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమతో సంప్రతింపులు జరుపుకోవచ్చుని, లేదా శాసనసభలలో చర్చించడం ఉత్తమ మన్నారు. ప్రజలలో అనవసరంగా ఉద్రేకాలను రెచ్చగొట్టవలసిన అవసరం ఏమాత్రం లేదన్నారు.

1951 ఒడంబడిక సక్రమమైనదేనని, అందుచేత ఇతర రాష్ట్రాలు ఈ ఒడంబడికను పాటించి తీరాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నదని, కాని మైసూరు ప్రభుత్వం మాత్రం ఈ ఒడంబడిక వివిధంగాను చెల్లనేరదని స్పష్టం చేస్తున్నదని శ్రీ సంజీవరెడ్డి వివరించారు. ఇలాంటి పరిస్థితులలో 1951 ఒడంబడిక ఎంతవరకు సక్రమమైనదో పరిశీలించడానికి మధ్యవర్తికి నివేదించడం అవసరమని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

వివిధ రాష్ట్రాల మధ్య తల ఎత్తే వివాదాలను స్నేహపూర్వక సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవాలని, ఇవి అంతర్జాతీయ వివాదాల వంటివి కావని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ప్రతి రాష్ట్రానికి న్యాయంగా ఉన్న హక్కులను కాదనడానికి వీలులేదన్నారు.

1951 ఒడంబడికను మధ్యవర్తికి నివేదించడానికి ఆంధ్ర ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ప్రయత్నించగలరా అని ప్రశ్నించగా, మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రభుత్వాలు మూడింటి చేత దీనికి ఒప్పించడానికి తాను ప్రయత్నిస్తానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. కాని, ప్రధాని నెహ్రూ వంటి పెద్దలు ఈ సమస్యను పరిశీలిస్తున్నారని, చివరకు నదీజలాల వివాదం పరిష్కారం కాగలదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ సంస్థ అధ్యక్షుని బాధ్యతలు

రెండుపదవులను ఒకేసారి నిర్వహించడం కష్టమని సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిశంబర్ 7 :—

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా వున్న వ్యక్తి మరొక పదవిని కలిగి వున్నప్పుడు సాధ్యమైనంత త్వరలో ఆ పదవికి రాజీనామా యివ్వడం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ అన్నారు. కాని, రాజీనామాకు ఒక నిర్ణీత వ్యవధిలో యివ్వాలన్న నిబంధన అంటూ లేదన్నారు.

ఆంధ్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా శ్రీ పల్లంరాజు ఎన్నిక గురించి వ్యాఖ్యానిస్తూ ఒకే వ్యక్తి రెండు పదవులను నిర్వహించడం చాలా కష్టమన్నారు. మద్రాసు రాష్ట్రమంత్రిగా తాను ఉన్నప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలలో పోటీ చేయడానికి తాను ప్రయత్నించగా మంత్రి పదవికి రాజీనామా యివ్వాలని హైకమాండ్ కోరిందని శ్రీ సంజీవరెడ్డి వెల్లడి చేశారు.

ప్రైవేటు అడవుల సంరక్షణ ఆర్డినెన్సు

ఉపముఖ్యమంత్రిచే అసెంబ్లీలో సమర్పణ

హైదరాబాద్, డిసెంబర్ 5 :—

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు ఆంధ్రలోని ప్రైవేటు అడవుల పరిరక్షణ (ఆంధ్రప్రదేశ్ సవరణ) ఆర్డినెన్సు ప్రతిని అసెంబ్లీ ముందుంచారు. ఉపముఖ్యమంత్రి ఈ ఆర్డినెన్సును అసెంబ్లీ ముందుంచిన సందర్భంలో ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను తీసుకునివచ్చి, శాసనసభ రెండురోజులలో సమావేశం కానున్నదనగా ఆర్డినెన్సును జారీ చేసినందుకు తన విచారాన్ని తెలుపుతూ, ఆవిషయం ఆలా ఉన్నప్పటికీ ఆర్డినెన్సును ప్రథమ సమావేశంలోనే శాసనసభ ముందుంచడం పార్లమెంటరీ సాంప్రదాయమనీ, ప్రస్తుతచర్య రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నదనీ విమర్శించారు. ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇందుకు సమాధాన మిస్తూ డిసెంబర్ 2 వ గడువు చెల్లిపోగల బిల్లుకు గడువు పొడిగించడానికి అవసరంగా ఈ ఆర్డినెన్సు జారీ చేయబడిందని అన్నారు. అంతేకాక ఈ ఆర్డినెన్సుబిల్లులోని ఒక్కక్లాజుకు మాత్రమే సంబంధించినదని కూడా అన్నారు.

తెలంగాణాలో చెరువులు

సమితులకు బదలాయింపు

హైదరాబాద్, డిసెంబరు 7:—

చేపలుపట్టే హక్కు సందర్భంగా 22 వేల చెరువులు తెలంగాణాలోని పంచాయతీ సమితులకు బదలాయించడం జరిగిందని నిన్న ఇక్కడ మత్స్యశాఖా మంత్రి శ్రీ ఎమ్. పల్లంరాజు చెప్పారు.

భారతీయ మత్స్య (ఆంధ్రప్రదేశ్ విస్తరణ సవరణ) బిల్లు, హైదరాబాద్ అబ్‌నన్ ఆకుల (సవరణ) బిల్లుపై శాసన మండలిలో చర్చకు సమాధాన మిస్తూ ఈవిషయాన్ని వెల్లడించారు.

ఈ రెండు బిల్లులను శాసనసభ ఆమోదించిన ప్రకారం శాసన మండలి ఆమోదించింది.

ఈ బిల్లులమీద శ్రీయుతులు జి. బాపనయ్య, ఏ. గురువారెడ్డి, బి. గంగారావ్ మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ చెరకు (సప్లయి, కొనుగోలు క్రమబద్ధం) బిల్లు సంయుక్త సెలెక్టు కమిటీకి పంపాలన్న అంశంతో శాసన మండలి ఏకీభవించింది. ఈ బిల్లును వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రతిపాదించారు.

ఈబిల్లు చర్చలో శ్రీ కె. వెంకయ్య, మరి ఒకరు ప్రతి జోన్ చెరకు అభివృద్ధి కౌన్సిల్‌లో ప్రాతినిధ్యం ఎన్నికల ద్వారా జరగా లన్నారు.

శ్రీ సి. పరశురామనాయుడు ఆ కౌన్సిల్‌లో రైతులకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలంటూ, బిల్లు నిబంధనలు ఉల్లంఘించినందుకు అయిదువేల రూపాయల పెనాల్టీ విధింపు వాలదన్నారు.

శ్రీ ఎ. రామారావు సెస్సు రేటు ఎక్కువగా ఉండరా దన్నారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఎన్నికలవల్ల ఖర్చు కావడమే కాకుండా, ఇబ్బందులకు దారితీయగలవన్నారు.

కోరం ఏర్పడనందున శాసనసభ వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 7:—

సభలో కోరం ఏర్పడనందున రాష్ట్ర శాసనసభ సాయంత్రంపు సమావేశం నేడు అరగంట గడిచిన తర్వాత వాయిదా పడింది.

రాష్ట్ర తృతీయ ప్రణాళికను చర్చించేందుకై శాసనసభ తిరిగి సాయంత్రం 3—30 గంటలకు సమావేశ మవుతుందని ఉదయం స్పీకరు ప్రకటించారు. 3—30 గంటలనుంచి 4 గంటల వరకుమూడుసార్లు గంట మ్రోగించబడింది. ఈ సమయంలో సభలో 19 మంది సభ్యులుమాత్రం వున్నారు. 4 గంటలకు కోరం ఏర్పడనందున సభను రేపు ఉదయానికి వాయిదా వేసినట్లు స్పీకరు ప్రకటించారు.

గోవధ నిషేధం బిల్లుపై సెలెక్ట్ కమిటీ నివేదిక

కాలన్ని 1961 మార్చివరకు పొడిగించడానికి అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 6:—

గోవధను పాడి బర్రెల వధను నిషేధించే బిల్లుపై (1956) సెలెక్ట్ కమిటీ తన నివేదికను సమర్పించవలసిన కాలాన్ని 1961 మార్చి 30 వ తేదీవరకు పొడిగిస్తూ వ్యవసాయమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ నేడు ఆమోదించింది.

సెలెక్ట్ కమిటీ ఈ బిల్లుపై ఇంకా పని ప్రారంభించవలసి ఉన్నది కాబట్టి బిల్లుపై నివేదికను సమర్పించవలసిన కాలాన్ని పొడిగించవలసిందిగా శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు కోరారు.

గత నాలుగు సంవత్సరాలనుంచి ఈ బిల్లు నిలుపు చేయబడి ఉన్నది కాన, ప్రభుత్వం త్వరలోనే ఈ బిల్లుపై సెలెక్ట్ కమిటీ నివేదికను తయారు చేయించి జనవరి అసెంబ్లీ సమావేశంలోనైనా చట్టంగా ఆమోదించబడేటట్లు యత్నించాలని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు కోరారు.

కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా రాష్ట్రంలో 1158 అరెస్టులు

శాసనమండలిలో శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాద్, డిసెంబరు 6—

ఇటీవల జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా రాష్ట్రంలో 1,158మందిని అరెస్టు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేటి సాయంత్రం శాసన మండలిలో శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

అరెస్టు అయినవారిలో 406 గురిని వెంటనే విడుదల చేశారనీ, క్షమాపణ చెప్పుకొన్నమీదట 230 మందిని విడుదల చేశారనీ ఆయన చెప్పారు.

అదే సభ్యుడు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, సమ్మెలో పాల్గొన్నవారిలో యింతవరకు 334 మంది ప్రభుత్వోద్యోగులకు శిక్ష విధించడం జరిగిందనీ, వీరిలో 225మందికి అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సు 4 వ సెక్షను క్రిందనూ, 9 మందికి ఆర్డినెన్సులోని 4, 5 సెక్షనుల క్రిందనూ శిక్ష విధించారనీ ఆయన తెలియజేశారు.

ఈ క్రింది వివరాలనుకూడా ముఖ్యమంత్రి తెలియజేశారు:

"శిక్ష విధించబడిన వారిలో 100 మందికి 3 నెలల జైలుశిక్ష, 100 రూపాయలు జరిమానా విధించారు. 5 గురిని మందలించి వదిలివేశారు. మిగిలినవారికి ఒకవారంనుంచి 5నెలల వరకు జైలుశిక్ష, లేక 10 రూపాయల నుంచి 50 రూపాయల వరకు జరిమానా విధించారు. 47 మందితో కూడిన 2 కేసులు యింకా విచారణలో వున్నాయి."

నేరాలను పరిశోధించేందుకై కొన్ని కుక్కలను కొని, వాటికి తర్ఫీదు యివ్వాలన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని హోం మంత్రి శ్రీ ఎం. నర్సింగరావు శ్రీ ఎన్. రామకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

రాష్ట్రంలో దుక్క ఇనుము తయారీకి అవకాశాలు

జంషెడ్‌పూర్ ప్రయోగశాలలో త్వరలోనే ప్రయోగాలు

హైదరాబాద్, డిసెంబరు 6:—

ఆంధ్రప్రదేశ్‌లో లభ్యమయ్యే ముడిసరుకుల భారీ ప్రయోగాత్మక కర్మాగారం ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను గురించి జంషెడ్‌పూరులోని జాతీయ లోహ పరిశోధనాగారం ప్రయోగం చెయ్యబోతున్నది.

ఇందుకోసం రాష్ట్రంలోలభించే ఇనుప ఖనిజం, బొగ్గు, కార్బనైజ్ చేయబడిన కొల్ ఒక్కొక్కటి ఒక వెయ్యి టన్నుల చొప్పున ఆ ప్రయోగశాలకు పంపనున్నారు. వీటి మొత్తం ఖరీదు రు. 4.50 లక్షలు.

ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఉక్కు కర్మాగారం ఏర్పాటుచేసేవిషయంలో రాష్ట్రప్రభుత్వం తనకు అందజేసిన ఖనిజాన్ని పరీక్షించడానికి కేంద్రం నియమించిన సంఘం అక్టోబరులో ఇక్కడ సమావేశమై, ప్రాథమిక చర్చలు పూర్తిచేసింది.

స్పాంజి, ఇనుము పద్ధతిపై ఆధారపడిఖిలాయ్ స్పెషల్ ఉక్కులో తయారు చేయడానికి లోగడ రాష్ట్రప్రభుత్వం చేసినప్రతిపాదనను ఈ సంఘం పరిశీలించింది. అయితే, ఈ విషయంపై ఇప్పటికి లభించిన అనుగ్రమయిన వివరాలతో ఈ పద్ధతి ఎంతవరకు లాభదాయకమో నిర్ణయించే వీలులేదని ఈ సంఘం అభిప్రాయపడింది.

రాష్ట్రప్రభుత్వం ఆదిలో చేసిన పై ప్రతిపాదనకు బదులు రాష్ట్రంలో లభించే ఇనుప ఖనిజం మొదలైన వాటితో దుక్కఇనుము తయారు చేయడం సాధ్యమేమో పరిశీలించాలని ఈ సంఘం అభిప్రాయపడి చర్చించింది. ఇందుకోసం జంషెడ్‌పూర్‌లోని జాతీయప్రయోగశాలలో ముందు ప్రయోగాలు జరుగటం అవసరమని ఆ చర్చలలో ఈ సంఘం ఒక నిర్ణయానికి వచ్చింది.

కీర్తిశేషుడు అచ్చయారావు

శాసనమండలి సంతాపం

హైదరాబాదు, డిశంబరు 6:—

శాసన మండలి సభ్యులు శ్రీ రావు అచ్చయారావు మరణానికి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి నిన్న గాఢ సంతాపం ప్రకటించింది. ఆయన పట్ల గౌరవ సూచనగా ఒక అర్ధగంటసేపు సమావేశం వాయిదా వేయబడింది.

శాసనమండలిలో సభానాయకుడైన ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరెడ్డి ప్రతిపాదించిన సంతాప తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

శ్రీ రావు అచ్చయారావు ప్రతిభా విశేషాలను గురించి ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్, శ్రీమతి కడప రామసుబ్బమ్మ, శ్రీ చీకటి పరశురామనాయుడు, శ్రీ ఆర్. రామలింగరాజు, శ్రీ దామెర్ల రమాకాంతరావు, విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగార్లు ప్రసంగించారు.

వంశధారలో పడవ ప్రమాదం

నవంబర్ 7 న నలుగురు మరణించినట్లు వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, డిశంబర్ 6 :—

శ్రీకాకుళం జిల్లాలోని వంశధార నదిలో నవంబర్ 7 వ తేదీన పడవ ప్రమాదంలో నలుగురు మరణించారని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గారు నేడు వెల్లడి చేశారు. ఈ ప్రమాదానికి కారణం ఎవరి అజాగ్రత్త కాదని ఆయన అన్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర పార్టీ) ప్రవేశపెట్టిన ప్రతిపాదనకు సమాధానంగా ముఖ్యమంత్రి పై విషయాన్నివెల్లడి చేశారు.

'గైడ్ టు ది బడ్జెట్' పునః ప్రచురణ సంకల్పం

హైదరాబాద్, డిసెంబరు 6:—

బడ్జెటుకు సూచికగా ఇదివరకు ప్రచురించబడే 'గైడ్ టు'ది బడ్జెట్, అనేకరత్రాన్ని తిరిగి ప్రచురించి, శాసనసభ్యులకు పంచిపెట్టుటకు రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది. ఈ విషయం శాసనమండలి ప్రశ్నోత్తరాలసమయంలో శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానం చెప్తుతూ, ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న వెల్లడించారు.

లేఖలు :

కంచె పుల్లరి వసూలు పద్ధతి రద్దు చేయడం అవసరం

అయ్యా,

పూర్వం జమిందారుల హయాంలో గ్రామ అనాదీన ప్రదేశాలనుపశువులమేత కంచెలని నామకరణమిడిపుల్లరివసూలు చేయుచుండిరి.యీకంచె పుల్లరిపద్ధతిఎన్నోతగాదాలకుదారితీసినను జమిందారీ రద్దు పుద్యమంలో ప్రముఖ పాత్ర వహించినది. జమిందారీలు రద్దు అయి ప్రభుత్వంస్వాధీనం చేసుకున్న తర్వాత యీకంచెలని లోగడనుండి నామకరణ మివ్వబడిన ప్రదేశాలకు కంచెపుల్లరి వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినది. మేమంతా దీనిని వ్యతిరేకించి మంత్రులకు విజ్ఞప్తి చేశి యిలాటి కంచెపుల్లరి పద్ధతి రైత్వారి ప్రాంతాల్లో అమలు లేదనియూ, రైత్వారి ప్రాంతాలుగా మారిన మాపై యీపూర్వపు అనాచార పద్ధతి యగు కంచెపుల్లరుల రుద్దుట అన్యాయమని ఆందోళన సాగించితిమి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇదిగో రద్దు అంటూ వాయిదావేస్తూ వచ్చింది. మరలా యీసంవత్సరం యీ గ్రామ కంచెలను నవి రివిన్యూ శాఖవారికి ధఖలు పరచబడిన వాటిని ఫారెస్టు శాఖవారికి యిచ్చి వారి ద్వారా పుల్లరి లిస్టులు తయారు చేయించుచున్నారు.యిది చాలా అన్యాయం. సంవత్సరం దాఖా ఉన్నదీ లేనిదీ పి. డబ్లియు.డి. అధికారులు ఇంతవరకు ప్రకటించలేదు. కాబట్టి పి. డబ్లియు. డి. అధికారులు, రివెన్యూ అధికారులు ఈ విషయం పత్రికలద్వారా వివరాలు సత్వరమే ప్రకటించగోర్తున్నాను.

ఇట్లు,
గానుగుల సాంబశివరావు, పూటుకూరు.

కనీస సౌకర్యాలు అవసరం

అయ్యా,

విజయవాడ పట్టణమున సుమారు మూడు సంవత్సరాల క్రిందట ప్రారంభించిన అండర్ గ్రౌండు డ్రెయినేజి స్కీము నిమిత్తం త్రవ్వబడిన రోడ్లు, గోతులు మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుగారి ధర్మమాయని వారి హయాంలో యీ మధ్యనే పూడ్చబడి రబ్బీషు, కంకర వేయబడి కొంతవరకు బాగుచేయబడినవి. రోడ్లు మెరక చేయబడినవి. ఈ స్పెషల్ ఆఫీసరుగారే మరికొన్ని సంవత్సరాలు వున్నచో విజయవాడ పట్టణం సుందర తరం గాను, ఆరోగ్య వంతంగాను, వాసయోగ్యంగాను రూపొందగలదని ప్రజానీక మనుకొనుటలో అతిశయోక్తి లేదు.

సత్యనారాయణపురం, గాంధినగరం, ముత్యాలమ్మపాడు నందుగల సందులు, గొందులు రోడ్లు అన్నీ చాలావరకు మెరకచేయబడి రోడ్లు వేయడినవి. కాని, సత్యనారాయణపురం నందలి, వ్యాకర్ణంవారివీధి మాత్రం దురదృష్టవశాత్తూ అధికారుల దృష్టిలో పడలేదు. డ్రయినేజి నిమిత్తం త్రవ్వబడిన గోతులు సరిగా పూడ్చనందున యేర్పడిన ఎత్తుపల్లములు సరిచేయబడక పోవుటచే రోడ్డు చాలా పల్లముగా నుండుట వలనను ప్రఖ్యాతి గాంచిన కొల్లేటి దోమలను, స్మైజలోను, సంఖ్యలోను బాధను కలిగించుటలోను పోటాపోటీలలో అధిగమించుచున్న అత్యధిక దోమల బాధలోను, రాత్రింబవళ్లు యీవీధి ప్రజలు అమితబాధల నొందుచున్నారు.

సత్యనారాయణపురం చివరనున్న రైల్వే కాలనీకి ఉత్తరమున వున్న శ్రీనగరు ప్రజలకడగండ్లు దినదినాభివృద్ధి నొందుచున్నవి. అక్కడ స్థలములను కొనుక్కొని చిన్నచిన్న పూరియిళ్లు వేసుకొని కాపురమున్న వారందరును, మధ్యతరగతికి చెందిన వారైయున్నారు. ఈపేట నుంచి యితర ప్రదేశాలకు వెళ్ళుటకు ఒక్క రోడ్డు కూడా వేయబడలేదు. వర్షాకాలంలో వారి అవస్థ అనుభవైక వేద్యమేగాని వ్రాయనలవిగాదు. ఆ ప్రదేశ మంతయును జలమయమగును.

గాన, మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుగారు పై విషయాలను స్వయంగా పరిశీలించి ఇక్కట్లు బాపుటకు తప్పక పూనుకొందురని ఆశించుచున్నాను.

ఇట్లు,
గోనెల్ల వెంకటేశ్వర్లు,
విజయవాడ.

మారంపల్లి రైల్వేస్టేషన్‌కు విద్యుచ్ఛక్తి అవసరం

అయ్యా,

మారంపల్లి రైల్వేస్టేషను పోల్టు వ్యవస్థ నుంచి క్రాసింగుస్టేషనుగా మార్పువేయుచున్నందుకు సంతోషిస్తూ, స్టేషను ప్రారంభోత్సవము నాటికి స్టేషనుకు కూస్ విద్యుచ్ఛక్తిని దించి ప్రయాణికులకు సదుపాయం కలిగించవలెను. రెండవది ప్రస్తుతమున్న లెవెల్ క్రాసింగును కొత్తగా నిర్మించిన వంతెనవద్దకు మార్చి, రైలుకట్టకు అటువైపున వున్న జగన్నాథపురం, మాధవరం, అప్పారావుపేట, దంకగర్ర గ్రామాలనుంచి వచ్చువారి సౌకర్యము నిమిత్తం జగన్నాథపురం పంచాయతీ వారు నిర్మించిన రోడ్డును పూర్తి వినియోగమునకు తీసుకు రావలసిందని కోరుతున్నాము.

ఇట్లు
యర్రమసుపూడి సూర్యనారాయణమూర్తి,
తాడేపల్లిగూడెం.

సంగీత నాటకఅకాడమీ ప్రాతినిధ్యం

అయ్యా,

ఇటీవల ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యుల జాబితా ప్రకటించారు.వారిలో ఇటీవల అంతర్జాతీయ విఖ్యాతిని పొందిన కూచిపూడి నాట్యాచార్యులు శ్రీకోరాడ నరసింహారావు గారికి సభ్యత్వం కల్పించక పోవడం శోచనీయం. ఈమధ్యనే పారిస్‌లో నిర్వహింపబడిన అంతర్జాతీయ నృత్యసమ్మేళనములో ఉత్తమ నృత్య కళాకారుడుగా పరిగణింపబడ్డాడు. ప్రతి భారతీయుడు ప్రత్యేకంగా ప్రతి ఆంధ్రుడు గర్వించదగ్గ మహత్తర విషయం. అతడు సాధించిన ఈ అఖండ గౌరవాన్ని భారతీయ నాట్యరంగం సువర్ణాక్షరాలతో లిఖించుకోవలసిన శుభసమయమిది.

'ఆశ' విజయనగరం

విజయవాడ ప్రభుత్వ సంగీత కళాశాల హాస్టలు వసతి

అయ్యా,

ప్రభుత్వము విజయవాడలో స్థాపించిన సంగీత కళాశాల జూచే అదృష్టం యిటీవల నాకు సంభవించింది. పెక్కుమంది కళాకారులు యీ కళాశాలలో విద్య అభ్యసించి దేశమునకు ఖ్యాతి ఆర్జించగల రనుటకు సందేహంలేదు.

కళాశాలయందు నృత్యగాత్ర, వాయిద్యకళల యందు శిక్షణ పొందుతున్న కళాకారులనుజూచి తన్మయత్వం పొందాను.

కళాశాలకు ప్రశాంతమైన ప్రదేశమందు భవనము, యితర ప్రదేశములనుండి వచ్చు ఔత్సాహిక కళాకారులకు భోజన, వసతి సౌకర్యములు కూడ కలుగజేసి ఆంధ్రుల కళాభివృద్ధికి పునరుద్ధరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

ఇట్లు, గోటేటి బాబూరావు

హైద్రాబాద్ కొత్త లా-కాలేజి విద్యార్థుల ఇబ్బందులు

అయ్యా,

ఉస్మానియా విశ్వవిద్యాలయ కాంపసు, జమాయి ఉస్మానియాలో 1960—61 నుండి కొత్త లా—కాలేజీ తెరుచుటచేత చదర్‌ఘాట్ పాత లా—కాలేజీలో తమ కోర్సులను పూర్తిచేసుకొనుచున్న సీనియర్ విద్యార్థులకు మిక్కిలి ఇబ్బంది కలిగింది. ఎందుకనగా లా—కాలేజీ లైబ్రరీ చదర్‌ఘాట్ నుండి, జమాయి ఉస్మానియా కొత్త కాలేజీకి మార్చివేయబడినది. అందుచేత పాతలా—కాలేజీలో చదువుకొనుచున్నవారికి చదువుకు ఆటంకం కలిగినది. వారికి కావలసిన పుస్తకములు దొరకుటలేదు. రిఫరెన్సు పుస్తకము లన్నిటిని నూతన లా—కాలేజీవారు తీసుకొనిపోవుటచేత, సీనియర్ విద్యార్థులు — అనగా ఉద్యోగంలో ఉండి చదువుకొనువారి చదువుకు సదుపాయాలు లేవు.

కొత్తగాకొన్న పుస్తకములను ప్రతియొక్కటి ఒక్కొక్క కాపీని చదర్‌ఘాట్ లా—కాలేజీలో పెట్టించవలెను. మరియు మేగజిన్స్, లా—రిపోర్ట్సు, జర్నల్స్‌ను ఆ సంవత్సరపు సీనియర్ విద్యార్థుల నిమిత్తం చదర్‌ఘాట్ కాలేజీకి తిరిగి పంపివేయవలెను. దీనివల్ల విద్యార్థులకు తగిన సదుపాయములు కలుగుటయేగాక వారియొక్క కష్టములు తొలగును.

ఇట్లు,
ఆరణి శ్రీనివాసరావు,
హైదరాబాద్.

కైకలూరు తాలూకాలో దాహ్యా సమస్య

అయ్యా,

కైకలూరు తాలూకా తుమ్మిడి, వాడపల్లి, పెనుమర్రు, పూటుకూరు గ్రామాలకు ఈ

కాంగ్రెసువాదులలో విభేదాలు

కొద్దిమాసాలలో సమసిపోగలవని సంజీవరెడ్డి విశ్వాసం

హైదరాబాద్, డిసెంబరు 7:—

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు వాదుల మధ్య ఏర్పడిన విభేదాలు త్వరలోనే కొన్ని మాసాలలో సమసిపోగలవని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ అన్నారు. 1962 జనరల్ ఎన్నికలు కనుచూపుమేరలో ఉన్న ఈ పరిస్థితులలో కాంగ్రెసు సంస్థలో చీలికలు ఉండడం తగదన్నారు.

ఒరిస్సా కాంగ్రెసు పార్టీలో ఉన్న తీవ్ర విభేదాలు అన్నీపరిష్కారమయ్యాయని, ఆంధ్రలో కూడా కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక కూడా ఏకగ్రీవంగా జరిగిందని ఆయన అన్నారు.

కొండపాలెం పంచాయతీ

పన్నువసూలు స్టేఆర్డరుపై శాసనసభలో తీవ్రచర్చ

హైదరాబాద్, డిశంబరు 7:—

శ్రీకాకుళం దగ్గర ఫెర్రో ఎల్లాయిస్ కార్పొరేషన్ భవనాలపై కొండపాలెం పంచాయతీ విధించిన పన్ను వసూలు నిలుపుదల చేయవలసిందిగా ప్రభుత్వం ఇచ్చిన "స్టేఆర్డరు"ను నేడు లోకసభలో తీవ్రంగా విమర్శించారు.

అనుబంధ ప్రశ్నల పరంపరకు ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రభుత్వం తీసుకున్న చర్యలో క్రమవిరుద్ధంగా ఏదీ జరగలేదనీ, సభ్యులు కోరే పక్షంలో స్టేఆర్డరు రద్దుచేయబడుతుందనీ సమాధానమిచ్చారు.

విధించిన పన్ను హెచ్చుగా ఉందని కంపెనీ ప్రభుత్వాన్ని అభ్యర్థించినదనీ, ఈ అభ్యర్థనను పంచాయతీకి ప్రభుత్వం పంపి, స్టేఆర్డరు జారీ చేసిం దన్నారు.

డాక్టర్ సి. గోపాలన్‌కు అమీర్‌చంద్ బహుమతి

డాక్టర్ సి. జి. పండిట్ ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు4:—

వాసంతి దేవి అమీర్‌చంద్ బహుమతిని ఈ సంవత్సరం డాక్టర్ సి. గోపాలన్‌కు ఇచ్చారు. హైదరాబాద్ పోషణ పదార్థాల పరిశోధనాలయంలో వీరు డిప్యూటీ డైరెక్టరు. ఆహార సంబంధమైన వ్యాధులను గూర్చి వీరు రచించిన గ్రంథానికి ఈబహుమతి ఇచ్చారు. డాక్టర్ గోపాలన్ ఇప్పుడు అమెరికాలో ఉన్నారు.

వైజ్ఞానిక సలహాబోర్డు కమిటీలు నిన్నఇక్కడ సమావేశమయాయి. ఈసమావేశంలో భారత వైద్య పరిశోధన సంఘ డైరెక్టర్ డాక్టర్ సి. జి. పండిట్ ఈ విషయాన్ని ప్రకటించారు.

కలకత్తాలో పోస్టు గ్రాడ్యుయేట్, వైద్యవిద్య, పరిశోధన సంస్థ డైరెక్టరు డాక్టర్‌బాసుకు 1961 వాసంతిదేవి బహుమతి ఇచ్చారని డాక్టర్ పండిట్ ప్రకటించారు.

డాక్టర్ ఎ. సెయికియా, డాక్టర్ యస్.రావు, డాక్టర్ పి. సి. దాండియా, డాక్టర్ గుల్‌జార్ సింగచిన్నా, ఈనలుగురికి శకుంతల అమీర్‌చంద్ బహుమతులు వచ్చాయి. ఒకొకరికి మూడువేల రూపాయలు బహుమతి కింద వస్తాయి.

వర్ధన్నపేటలో గ్రామసహాయకుల శిక్షణ శిబిరం

హైదరాబాదు, డిశంబరు 5.—

వర్ధన్నపేట సమితిబ్లాక్ కేంద్ర స్థానంలో నిర్వహించబడిన మూడురోజుల గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం గురువారంనాడు ముగింపబడింది. ఈ శిబిరంలో చుట్టుపట్లగల ఎనిమిది గ్రామాలనుండి వచ్చిన యాభైమంది శిక్షణ పొందారు.

సిరా సులభంగా కారుతుంది

వేదవ్యాస మహర్షి మహాభారతం రచించిన తరువాత తన మహాకావ్యాన్ని వ్రాయగల సమర్థుడైన లేఖకునికోసం అన్వేషించాడు. ఇంతటి బృహత్కార్యాన్ని నిర్వహించేందుకు ఎవరూ ముందుకు సాహసించలేదు. చివరకు పార్వతి తనయుడు గణేశుడు తాను వ్రాస్తా నన్నాడు. అయితే, తన ఘంటం ఒక్క రెప్పపాటు కాలంకూడా ఆగకుండా నిరాఘాటంగా సాగిపోయేట్లు ఉండాలని ఆయన ఒక షరతు విధించాడు.

నేటి లేఖకులుకూడ తమ కలాల వేగానికి ఏమాత్రం అంతరాయం కలుగకూడదని కోరుతారు. సులేఖసిరా అవిచ్ఛిన్నంగా కారుతుందికనకనే అది విశిష్టస్థానము ఆక్రమించుకొని సర్వజనాదరణ పొందింది.

సులేఖవర్క్సు లిమిటెడ్
కలకత్తా - ఢిల్లీ - బొంబాయి - మద్రాసు.

జలజల్లాడుతూండాలని అభిమానించే పురుషులకు...

అందంతో ఆనందంగా బిన్నీవారి నూలు సూటింగుతో శోభిస్తారు. మేలురకమైన ప్రత్తితో తయారైన బిన్నీవారి డ్రిల్‌లు—బిన్నారులు తొడుగుకుంటే తేలికగా సుఖంగా ఉండి చాలాకాలం మన్నుతాయి.

బిన్నీవారి బట్టలు 80 ఏళ్ల తరబడి వివేకవంతమైన కాతాదారుల మన్ననలను పొందుతూంది.

ఫైన్ టస్సూర్

సున్నితమైన ప్రత్తితో నేయబడినది.

డ్రిల్సు

పలుపచేసినవి రంగు వేసినవి రకరకాలు లభిస్తాయి.

ఈ రెండు గుడ్డల పొడవునా తరుచుగా పూర్తిగా ప్రింటుచేయబడిన "సాన్‌ఫొరైజ్" అనే రెజిష్టర్ ట్రేడ్‌మార్క్ వేయబడి ఉంటుంది.

"సాన్‌ఫొరైజ్" అనేది మెస్సర్స్ క్లూయెట్ పీబాడీ అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిష్టర్డ్ ట్రేడ్‌మార్కు. దానిని మేము ఉపయోగించుటకు రిజిష్టర్డ్ కావించబడితిమి.

JWTBMTD7909

బిన్నీ బట్ట ధరించండి

జలజల్లాడుతూండండి—

ది బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
అగ్రహారం రోడ్డు — బెంగుళూరు - 2
మ్యానేజింగ్ ఏజెంట్లు : బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

హైదరాబాద్, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు మరియు నెల్లూరు పిలుపు.

ఏ వ్యాధులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ, వైద్యవాచస్పతిని దిగువచోట్ల సంప్రదించండి.



1. హైదరాబాద్: ప్రతినెల 10వ తేది (ఉ. 10—00 గం. నుండి మ. 1—00 సా. 4—00 నుండి రా. 7—00 వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, ఫోన్: 5591.
2. మచిలీపట్నం: ప్రతినెల 11 వ తేదీ (ఉ. 9—00 గం. నుండి మ.12—30 వరకు) ఇంద్రభవన్ హోటల్, ఫోన్: 16.
3. ఏలూరు: ప్రతినెల 11 వ తేదీ (మ. 3—00 గం. నుంచి సా. 6—00 గం. వరకు) వసంతమహల్ లాడ్జి, ఫోన్: 90 ఎ.
4. రాజమండ్రి: ప్రతినెల 12 వ తేదీ. (ఉ. 7—30 నుండి సా. 3—00 గం. వరకు శాంతినివాస్, ఫోన్: 22 ఎ.
5. బెజవాడ: ప్రతి నెల 13 వ తేదీ ఉ. 7—30 గం. నుండి మ. 3 గం. వరకు వెల్‌కంహోటల్, సుమతి బిల్డింగ్సు, గాంధీనగర్, ఫోన్ : 286.
6. గుంటూరు: ప్రతి నెల 13 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—00 గం. వరకు) ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్ : 181.
7. నెల్లూరు : ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 గం.నుండి మ.12—30గం. వరకు) అజంతా హోటల్, (ట్రంక్‌రోడ్డు), ఫోన్ : 100.

వీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి.

గుండె జబ్బు, నరముల బలహీనత, జీర్ణవ్యవస్థకు సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్ర వ్యాధి, ఉబ్బసము హిస్టీరియా, బొల్లి, పైల్స్, బోదవ్యాధి, ఫిస్టులా, మూలవ్యాధి, రక్తం విషమెక్కుట ఇతర క్లిష్ట వ్యాధులకు.

NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India).

10

నవయుగ వైతాళికుడు శ్రీ గురజాడ అప్పారావు

—: x :—

కాకినాడ ఉత్సవాలలో ప్రముఖుల ప్రశంస

కాకినాడ, డిసెంబరు 7:—

"శ్రీ గురజాడ అప్పారాయకవి నవయుగాంధ్ర వైతాళికుడు. వారి ప్రముఖ రచన కన్యాశుల్కం నేటి సమస్య కాక పోయినా అందులోని ప్రబోధం చిరస్థాయి అయినది. అందులోని యితివృత్తం, విశిష్టత వల్లనే శ్రీ గురజాడ వైతాళికుడుగా పరిగణింప బడుతున్నాడు. కన్యాశుల్కంలోనేగాక, వారి యితర రచనలు ముత్యాల సరాలు, కొండుభట్టీయం, మాటామంతీ-వగైరా అన్నిటి లోను కొత్తదనం పెల్లుబికి చిందులుత్రొక్కింది."

అని శ్రీ గురజాడ సంస్మరణోత్సవాల సందర్భంగా స్థానిక సూర్యకళామందిరంలో శ్రీ సామవేదం జానకిరామశాస్త్రి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ వి. రామచంద్రకీర్తి అన్నారు.

ఈ సంస్మరణోత్సవాల సందర్భంగా లలిత సంగీత పోటీలు జరిగాయి. సుమారు 30 మంది బాలబాలికలు, యువకులు పాల్గొన్నారు. పోటీలలో బహుమతుల నిచ్చుటకు న్యాయనిర్ణేతలుగా శ్రీయుతులు వి. వి. హనుమంతరావు, ఎ. ఎల్. ఎన్. శాస్త్రి, జి. సన్యాసిరాజు నియమింపబడిరి. పోటీలలో శ్రీ ఎన్. ఎస్. ఆర్. ఆంజనేయులుకు ప్రథమ బహుమతి, కుమారి వేములకొండ విజయలక్ష్మికి ద్వితీయబహుమతి, మరి నలుగురికి మెరిట్ సర్టిఫికేట్లు, మెరిట్ మెడల్సు లభించాయి. ఫ్రెండ్సు ఫోరం కార్యదర్శి శ్రీ పొన్నాడ సుబ్బారావు పోటీల ఫలితాలను ప్రకటించారు. గేయరచన పోటీలో శ్రీ ఆర్. వి. రామారావు (గోకివేపల్లి) కు ప్రథమ బహుమతి, శ్రీ ఎం. రంగాచార్యులు (దూబచర్ల) కు ద్వితీయ బహుమతి, శ్రీ వోలేటి శేషాచార్యులు (రామగిరి) కు మెరిట్ సర్టిఫికేట్ ప్రకటింపబడినవి. వ్యాసరచన పోటీలో శ్రీయుతులు ఆర్. భరద్వాజ, కే. జి. కృష్ణ సమానముగ మార్కులు తెచ్చుకున్నందున ప్రథమ ద్వితీయ బహుమతులు కలిపి వుద్దరికి సమముగ పంచబడునని, శ్రీ పి. సీతారావుకు మెరిట్ సర్టిఫికేట్ అని ప్రకటింపబడినది. వందన సమర్పణతో నాటికార్యక్రమం ముగిసింది.

వాగ్వివాద పోటీలు

కాకినాడ ఫ్రెండ్సుఫోరం వారు నిర్వహించిన శ్రీ గురజాడ సంస్మరణోత్సవముల సందర్భంగా స్థానిక పురమందిరంలో శ్రీ సామవేదం జానకిరామశాస్త్రి అధ్యక్షతన "విద్యార్థులలో క్రమశిక్షణ లోపించింది" అను విషయంపై సీనియర్ల వాగ్వివాద పోటీలు నిర్వహింపబడినవి. ఈ పోటీలలో సుమారు 25 మంది విద్యార్థులు విద్యార్థినులు పాల్గొనిరి. శ్రీ చేబోలు శరభయ్య ప్రథమ బహుమతి, శ్రీ కొంపెల్ల గోపాలకృష్ణమూర్తికి ద్వితీయ బహుమతి, శ్రీయుతులు ఎ. కామేశ్వరరావు, కె. శేషగిరిరావు, వి. బి. శాస్త్రిగార్లకు మెరిట్ సర్టిఫికేట్లు లభించాయి. ఈ వాగ్వాద పోటీ ఫలితాలను నిర్ణయించుటకు శ్రీయుతులు వై. శేషగిరిరావు, శంకరభాను, శ్రీమతి చూడామణిగార్లు నియమింపబడిరి. వందన సమర్పణతో నాటి కార్యక్రమం ముగిసింది.

రాజమండ్రిలో

స్వర్గీయ గురుజాడ అప్పరాయ కవీంద్రుని 99 వ జయంతి, 45 వ వర్ధంత్యుత్సవం గత 30 వ తేదీన ఫ్రెండ్స్ కల్చరల్ యూనియన్‌వారి ఆధ్వర్యాన ఆంధ్ర మహిళా గాన సభ ఆవరణలో సుప్రసిద్ధ కథారచయిత శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి తమ ప్రసంగంలో కన్యాశుల్కం,ప్రదర్శన దృష్టితో కాక సంస్కార దృష్టితో వ్రాయబడిందనీ శుద్ధ గ్రాంథిక భాషావాదులుకూడా కన్యాశుల్కం వ్యావహారిక భాషలో వ్రాసినందుకు వివాదించినా, విషయాన్ని గొప్పగా మెచ్చుకున్నా రన్నారు.

శ్రీయుతులు కవికొండల వెంకటరావు, భమిడిపాటి రాధాకృష్ణ, రాణావాగార్లు కూడా ప్రసంగిస్తూ ప్రస్తుత నాటక రంగంలోని అసహజత్వాన్ని గురించి చెప్పారు.

శ్రీ పి. బి. వీరాచారి వందనసమర్పణగావించారు.

ఖమ్మం వార్తలు

ఖమ్మం, డిసెంబర్ 7:—

ఇల్లెందు తాలూకా యువజన కాంగ్రెస్ కార్యాలయాన్ని ఇటీవల తాలూకా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ చేపూరి వెంకన్న ప్రారంభోత్సవం చేశారు. కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యర్రా రాములు సమైక్య కృషి చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

• • •

ఖమ్మం పట్టణ ప్రభుత్వోపాధ్యాయ సంఘ నూతన ఎన్నికలు ఇటీవల జరిగినవి. ఎన్నికలలో అధ్యక్షులుగ ప్రభుత్వ సకలార్థసాధక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ యస్. పి. శర్మ గారు, ఉపాధ్యక్షులుగ శ్రీ యల్. వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగ శ్రీయుతులు బి. రంగయ్య, టి. శ్యామలరావుగారలు, కోశాధికారిగ శ్రీ డి. వెంకటరత్నంగారలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ ఆర్. కృష్ణమూర్తి వార్షిక నివేదికను చదివి సభ్యులకు వినిపించారు.

• • •

ఖమ్మంతాలూకా అనంతారం గ్రామానికి చెందిన ఈ దిగువ కొందరు వ్యక్తులు లోగడ కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులుగ వుంటూ నేడు వారు ఆపార్టీయందుగలవిశ్వాసాన్ని నిరసిస్తూ తాము కాంగ్రెస్ సభ్యులుగ వుండగలమనీ, తమకు సభ్యత్వం యిప్పించవలసినదిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు లేఖ వ్రాశారు.

వారిలో శ్రీయుతులు రాయుల లింగయ్య, చేతుల పుల్లయ్య, వెల్లూరి అచ్చయ్య, చేతుల మోతె వీరయ్య, ఆలశ్యం భద్రయ్య, తెల్లాకుల సుబ్బయ్య, నెల్లూరి వెంకటనారాయణ, ప్రొద్దుటూరి మల్లయ్య, మేకపోతుల నరసింహం, వడ్డాణపు పెదవెంకయ్య, సంగెపు వెంకయ్య, ఆక్కినపల్లి రాములు, గొర్రెపాటి చినముత్తయ, రాయుల వెంకయ్య, సంగెపు చినహుస్సేను, పోటె వెంకయ్య, ఆలశ్యం చంద్రయ్య, వినుకొండ పిచ్చయ్య, పొన్నం కోటయ్య, సంగెపు సర్వయ్య వున్నారు.

భారతదేశంలోని సాంస్కృతిక సమైక్యత

గుంటూరు, డిసెంబరు 5:—

ఇతర విభేదాలు ఎన్నిఉన్నా దేశంలో సాంస్కృతిక సమైక్యత కలదని శ్రీ యన్.వి.యల్. నరసింహారావు ఇక్కడ సాంస్కృతిక ఉత్సవాలకు ప్రారంభోత్సవం జరుపుతూ తెలియజేశారు. ఈ ఉత్సవాలను ఆంధ్ర సంసత్‌వారు హరి ప్రసాద్ సంస్కృతిసదనంలో ఏర్పాటుచేశారు. ఇవి మూడు రోజులపాటు జరిగాయి. జాతీయ సమైక్యతకు సాంస్కృతిక సమైక్యత అవసరమనీ, దీనిని కాపాడాలనీ శ్రీ నరసింహారావు సూచించారు.

శ్రీ జె.యన్. శాస్త్రి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు క్రొవ్వి వెంకటరంగయ్య, సి.హెచ్. శ్రీరాములు, యం. సత్యనారాయణ శ్రీ నారాయణతీర్థుల తరంగాల కాలక్షేపం చేశారు.

రెండవరోజు కవితోత్సవం జరిగింది. శ్రీయుతులు పి.వి.యల్. నరసింహారావు, ఎ. నరసింహశాస్త్రి, వి. కోటేశ్వరరావు, ఎ. సత్యనారాయణ మాట్లాడారు.

మూడవరోజు గీతాజయంతి ఉత్సవాన్ని ఏర్పాటుచేశారు. శ్రీ కె. కృష్ణసోమయాజీ మాట్లాడారు. "గీతోపదేశం" అనే నాటికను ప్రదర్శించారు.

శ్రీ జె.యస్. శాస్త్రి అభినందనలు తెలిపారు.

గిడ్డంగిప్రారంభోత్సవం

(మన విలేఖరి)

ఏలూరు, డిసెంబరు 5 :—

కామవరపుకోట విశాల సహకార సంఘం ఒక గిడ్డంగి నిర్మాణాన్ని ఇటీవల పూర్తి చేసింది. ఈ గిడ్డంగికి 2 వ తేదీన జిల్లాకలెక్టరు శ్రీ వై. ఎమ్. సర్దార్ ఖాన్ ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీయుతులు జవ్వాది లక్ష్మయ్య నాయుడు, మహమ్మద్ కాసిం, డి. సత్యనారాయణ, జి. భగవన్నారాయణ, పి. సూర్యనారాయణ ప్రభృతులు హాజరైనారు.

శ్రీ సర్దార్‌ఖాన్ జిల్లాలో "ప్యాకేజీ స్కీము" వల్ల కలిగే సదుపాయాలను వివరించారు.

సొసైటీ డైరెక్టరులనూ, అధ్యక్షుడు శ్రీ జి. లింగయ్య కృషినీ కొనియాడారు.

శ్రీ జె. లక్ష్మయ్య నాయుడు గిడ్డంగి నిర్మాణానికిపూనుకున్నసొసైటీ అధ్యక్ష డైరెక్టరులను ప్రశంసించారు. శ్రీ లింగయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

శ్రీ కాసిం, శ్రీ ఎమ్. సీతారామాంజనేయ చౌదరి మాట్లాడారు.

కలెక్టర్ శ్రీ ఖాన్ సభ్యులకు డివిడెండ్లు పంచి, సాముదాయక పనికిగాను సొసైటీకి డివిడెండు ఇవ్వాలని కోరారు. ఈ సూచనను సభ్యులు అంగీకరించారు.

శ్రీశైలం బస్సుల వేళలు

శ్రీశైలం, డిసెంబరు 6 :—

కర్నూలు, శ్రీశైలం మధ్య బస్సు వేళలు, ఈ క్రింది విధంగా వున్నాయి:—

కర్నూలు	పోక	ఉదయం	5—30
శ్రీశైలం	రాక	ఓటో	11—30
శ్రీశైలం	పోక	సాయంత్రం	1—30
కర్నూలు	రాక	ఓటో	7—45

మహానంది—శ్రీశైలం మార్గంలో బస్సుల వేళలు ఇలా వున్నాయి.

మహానంది	పోక	ఉదయం	5—00
శ్రీశైలం	రాక	మధ్యాహ్నం	12—00
ఓటో	పోక	సాయంత్రం	1—0
మహానంది	రాక	సాయంత్రం	7—45

గుంటూరు - శ్రీశైలం

గుంటూరు	పోక	ఉదయం	9—00
శ్రీశైలం	రాక	సాయంత్రం	4—30
జబబస్సు			
శ్రీశైలం	పోక	ఉదయం	7—00
గుంటూరు	రాక	సాయంత్రం	2—30

గుంతకల్ - శ్రీశైలం

కర్నూలు మీదుగా రెండు బస్సులు.

గుంతకల్	పోక	ఉదయం	6—00
శ్రీశైలం	రాక	సాయంత్రం	4—30
శ్రీశైలం	పోక	ఉదయం	6—00
గుంతకల్	రాక	సాయంత్రం	4—45

ఒంగోల్ — శ్రీశైలం.

మార్కాపురం మీదుగా

ఒంగోలు	పోక	ఉదయం	5—15
శ్రీశైలం	రాక	ఉదయం	11—45
శ్రీశైలం	పోక	సాయంత్రం	1—15
ఒంగోలు	రాక	సాయంత్రం	7—30

తాలూకా కాంగ్రెసు ఎన్నికలు

రాజమండ్రి, డిసెంబరు 6:—

తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ ఎన్నికోద్యోగి శ్రీ కాశీచైనుల సూర్యనారాయణ అధ్యక్షతను కాంగ్రెసు భవనంలో రాజమండ్రి తాలూకా కాంగ్రెసు సంఘానికి ఎన్నికలు జరిగాయి.

అందులో శ్రీ వెలుగుబంటి వరహాలయ్య (వేమగిరి) తాలూకా కాంగ్రెసు కమిటీకి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నికయారు. కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేసుకునే అధికారాన్ని అధ్యక్షునికి ఇస్తూకూడా తీర్మానించారు. శ్రీయుతులు చెరుకువాడ వెంకటరత్నం, తవ్వల వీరాస్వామి, రావిపాటి సీతారామస్వామిగార్లు ప్రసంగించారు.

కేంద్ర రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి గౌ॥ శ్రీ షానవాజ్ ఖాన్‌గారికి రాజమండ్రి పురపాలక సంఘం వారు సన్మానం చేసినప్పుడు తీయబడిన ఛాయా చిత్రం — ఎడమ నుండి: కమిషనర్ బషీర్ అహమ్మద్, మాజీ మంత్రి శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు, వైస్ చైర్మెన్ శ్రీటి ఎస్. బాలాజీదాస్, చైర్మెన్ శ్రీ ఎస్. వి. నరసింహం, రైల్వే డిప్యూటీశాఖా మాత్యులు శ్రీ షానవాజ్ ఖాన్, పార్లమెంటు సభ్యులు కల్నల్ డి. యస్. రాజు, కె. యల్. నరసింహారావు గార్లు, కౌన్సిలు సభ్యులూ.

స్థానిక వార్తలు

జాతీయ విద్యార్థి సైనికదళ వార్షికోత్సవం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 6:—

జాతీయ విద్యార్థి సైనికదళ పంద్రెండవ వార్షికోత్సవం నిన్న గాంధీజీ పురపాలక సంఘోన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. పురపాలకసంఘ ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్‌సింగ్ సైనికవ్యూహం తిలకించి గౌరవ సైనికవందనం తీసుకున్నారు. ఎన్. సి. సి. ఆఫీసరు లెఫ్టినెంటు శ్రీ వి. వి. జి. కె. భాస్కరరావు పెరేడుకు నాయకత్వం వహించారు.

ఈ ఉత్సవంలో నావికాదళంలో జూనియర్ బాలురు 30, ఎన్. సి. సి. బాలికలు 60, వైమానిక విభాగంలకి సీనియర్ బాలురు 85, జూనియర్ బాలురు 50, సైనిక విభాగంలో బాలురు 220, రైఫిల్స్ దళంలకి 400 మంది కాడెట్లు పాల్గొన్నారు. పట్టణంలోగల రెండు కళాశాలల నుంచీ, సి. వి. ఆర్. జి. ఎమ్. హెచ్. స్కూలు, పి. ఎస్. ఎమ్. జి. హెచ్. స్కూలు, ఎస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్ పంపిన సందేశాన్ని స్క్వాడ్రన్ లీడర్ శ్రీ ఎస్. కె. రామన్ చదివారు. కెప్టెన్ ఎ. ఎస్. రెడ్డి కూడా ఈ ఉత్సవానికి హాజరైనారు.

శ్రీమతి అజిత్‌సింగ్ బహుమతులు పంచారు. ఉత్తమకేడెట్‌గా 'ఎ' కంపెనీలోని శ్రీ ఎ. నరసింహారెడ్డికీ, 'బి' కంపెనీలో శ్రీ కె. రామమోహనరావుకూ, ఎన్. సి. సి. ఆంధ్ర బాలికల విభాగంలోని జూనియర్ సైనిక. విభాగంలో (ట్రూప్ సార్జంట్) టి. లలితాకుమారికీ, బి. సరోజినికీ బహుమతులు లభించినవి. విచిత్ర వేషధారణ కూడా జరిగింది.

వైమానిక విభాగంవారు నమూనా విమానాలను ప్రదర్శించారు.

కలపవర్తకుల సంఘ వార్షికోత్సవం

విజయవాడ, డిసెంబరు 6:—

విజయవాడ కలప వ్యాపారస్థుల సంఘము యొక్క 17 వ వార్షికోత్సవం స్వంత భవనంలో ఈ నెల నాల్గవ తేదీని జరిగింది. శ్రీ సి. వి. రామమోహనరావు (గోదావరీ వ్యాపారస్థుల సంఘం అధ్యక్షులు) అధ్యక్షత వహించారు.

శ్రీ తమ్మిన గోపాలరావు, కార్యదర్శి నివేదిక చదివారు. అధ్యక్షులు తమప్రసంగములో వ్యాపారస్థుల ఐక్యతను గురించి శ్రద్ధ చూపాలనీ, పరస్పరంగా అభిప్రాయాలను వెల్లడించుకుంటూ అభివృద్ధిని సాధించాలనీ అన్నారు.

శ్రీయుతులు గోపు వెంకటకృష్ణ మురళీ, కొండిసెట్టి సూర్యనారాయణ, దిగవల్లి శేషగిరిరావు ప్రభృతులు ప్రసంగించారు.

నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ కొల్లిపర సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ కొల్లిపర సూర్యనారాయణమూర్తి, కార్యదర్శిగా శ్రీ తమ్మిన గోపాలరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ గబ్బిట గురునాథం, కోశాధికారిగా శ్రీ భోగవల్లి అప్పారావు, సభ్యులుగా శ్రీయుతులు జొన్నలగడ్డ ఆదిశేషయ్య, ఎ. వి. ఆర్. ఆచార్యులు, గంగరాజు గోపాలకృష్ణమూర్తి, కొండిసెట్టి సూర్యనారాయణ, సి. హెచ్. ఆగమరావు, గోపు వెంకటకృష్ణ మురళీ ఆర్యా గార్లు ఎన్నికైనారు.

విజయవాడ ఛేంబర్ ఎన్నికలు

విజయవాడ, డిసెంబరు 6:—

విజయవాడ వాణిజ్యపరిశ్రమల మండలి అధ్యక్షులుగా శ్రీ బన్ను వెంకటేశ్వర్లు నిన్న సాయంత్రం జరిగిన సమావేశంలో ఎన్నికైనారు. కార్యదర్శిగా శ్రీ సోమరాజు ఆంజనేయులు పంతులు— ఉపాధ్యక్షులుగా శ్రీ చెరుకూరి ఆంజయ్య, శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు— సహాయ కార్యదర్శిగా శ్రీ యద్దనపూడి రామబ్రహ్మం—కోశాధికారిగా శ్రీ మాలేటి రామమోహనరావుగార్లు ఎన్నికైనారు.

హెడ్మాష్టర్ ఆత్మహత్యా ప్రయత్న సంఘటన

(మన విలేఖరి)

మహబూబాబాద్, డిసెంబరు 6:—

ప్రభుత్వ మల్టి పర్పస్ హైస్కూలు హెడ్ మాస్టర్ ఆత్మహత్యా ప్రయత్నానికి గడంగినట్లు తెలియజేయబడిన సంఘటన, స్కూలు ఉపాధ్యాయులలో భయాందోళనకు కారణమైంది.

ఇక్కడ ఉన్న విద్యాశాఖ రీజినల్ డెప్యూటీ డైరెక్టర్‌నూ, డి. ఇ. ఒ. నూ ఒక పక్షం రోజులపాటు పాఠశాలను మూసివేయాలని వారు కోరినట్లు తెలుస్తున్నది.

కొందరు విద్యార్థులు లేదా ఇతరులు బెదరింపుల ఫలితంగా హెడ్మాస్టర్ అట్టి చర్యకు పూనుకొని ఉంటారని కొందరు ఉపాధ్యాయులు భావిస్తున్నారు.

నౌకా దినోత్సవం: ఆంధ్రుల కర్తవ్యం

—: x :—

ఆంధ్ర మహాజనసభ కార్యదర్శి శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య విజ్ఞప్తి

రాజమండ్రి, డిసెంబర్ 7:—

ఆంధ్ర మహాజనసభ కార్యదర్శి శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య ఇలా వ్రాస్తున్నారు: "భారత ప్రభుత్వము 15—12—1960 తేదీ నౌకా దినోత్సవముగా ఏర్పాటుచేసిరి. భారతదేశములో అతిప్రాచీనకాలములో అనగా ఇప్పటికి అయిదువేల సంవత్సరాలకు పూర్వమే నౌకాయానం, నౌకల నిర్మాణం, సాగరవికాసం, సాగరసాంప్రదాయం, వర్ధిల్లినట్లు అనేక నిదర్శనాలు కలవు. ప్రాచీన కాలంలో భారతీయులు సముద్రయానం విరివిగా చేసి అనేకదేశాలతో వర్తకవాణిజ్యాలు, సరుకుల ఎగుమతులు, దిగుమతులు చేయుటయే గాక భారతవిజ్ఞానం, శిల్పకళ, మతం విదేశాలకు అందజేసినట్లు స్థిరమైన చిహ్నములు యిప్పటికిని పలు దేశముల గలవు.

బ్రిటిష్ యీస్టిండియా మొదలగు పాశ్చాత్య సంస్థలు మనదేశముతోవర్తకవ్యాపారములు చేసిన కాలములో భారతదేశములో తయారుచేయబడినట్టియు, భారతీయులచే నడుపబడినట్టియు హోడలపై విరివిగా సరుకులరవాణా జరుగుచుండెడిది. అట్టి భారతీయ నౌకాపరిశ్రమ 19వ శతాబ్దములో ఆంగ్లప్రభుత్వానాదరణ, నిరోధములవల్ల క్రమేణా క్షీణించినది. ప్రథమ యిరోపా సంగ్రామాంతము వరకు భారతనౌకా పరిశ్రమ ఇట్టి క్షీణదశలోనే వుండెను. ప్రథమ యిరోపా సంగ్రామానంతరము కొందరు దూరదృష్టిగల దేశాభిమానులు నిరంతర కృషిఫలితముగా తిరిగి భారతదేశములో నౌకాపరిశ్రమ, నౌకావ్యాపారము ప్రారంభమైనది. భారతదేశమునకు స్వాతంత్ర్యము లభించిన తర్వాత నెహ్రూ ప్రభుత్వ యాజమాన్యముక్రింద భారతనౌకా పరిశ్రమ దినదినాభివృద్ధి పొందుచున్నది.

సింధియా స్టీము నేవిగేషను కంపెనీవారు విశాఖపట్టణములో హోడల నిర్మాణము ప్రారంభించుటతో భారత నౌకా పరిశ్రమ చరిత్రలో ఒక నూతన అధ్యాయము ప్రారంభమయినది.

ఈ నౌకా నిర్మాణ కేంద్రము 1952 సం.ర ములో ప్రభుత్వమువారు తమదిగా స్వీకరించి నవీన నౌకల నిర్మాణము జాతీయపరిశ్రమలగా చేయుట ఎంతయుస్తవనీయము.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించునాటికి 3,72,000 టన్నులహోడలు మాత్రమే భారతీయులకు ఉండెను. ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలము పూర్తి అగుసరికి భారతదేశమునకు ఆరులక్షల టన్నుల హోడలు చేకూర్చబడినవి. రెండవ పంచవర్ష ప్రణాళికాంతమునకు భారతదేశమునకు తొమ్మిదిలక్షల టన్నుల హోడలు వుండాలని అంచనా వేయబడినది. ఈ అవధి తప్పక మీరుననియిప్పటివరకు జరిగిన కృషివలనను, ఫలితములవలనను ఆశ కలుగుచున్నది.

భారతదేశముయొక్క మొత్తపు ఎగుమతి, దిగుమతి వ్యాపారములో సుమారు పదవవంతు మాత్రమే మన జాతీయహోడలమీద జరుగుచున్నది. దేశము సౌభాగ్యవంతమని ఎంచుటకు ఈ వ్యాపారములో సగమైననూ మనహోడలమీదనే జరుగుట అవసరము. గత శతాబ్దములో కరిగిన అభివృద్ధి ముదావహమైనప్పటికి మన అవసరములకు తగినట్లు మన నౌకాపరిశ్రమ అభివృద్ధి చెందవలెనంటే ప్రభుత్వము, పరిశ్రమాధినేతలు ప్రజలు ఈరంగములో యింకా విస్తారమయిన, కృషిచేయవలసివున్నది. అట్లు చేస్తేరని విశ్వసించుటకు తగిన సూచనలు కనబడుచున్నవి.

భారతదేశమునకు మొత్తము 3,500 మైళ్ళ పొడవుగల సముద్రతీరము గలదు. అందు 6 వ వంతుకు పైగా ఆంధ్ర సముద్రతీరము గలదు. భారతదేశములోని అతిముఖ్యమయిన రేవు పట్టణములలో నౌకటగు విశాఖపట్టణము హార్బరు మనకు గలదు. ఒక్కగోదావరిజిల్లాలోనే ఆరుచిన్న సముద్రపు రేవులు 17, 18 శతాబ్దములలో నుండెడివని, వానిగుండా ఈదేశములో వుత్పత్తిఅయిన వస్తువులు ఎగుమతి అయ్యేవనిన్ని, మనచరిత్ర చెప్పుచున్నది. హిందూమహాసముద్రము సర్వే వచ్చే రెండు సంవత్సరములలో విరివిగా చేయుటకు అనేక దేశములు కలసి కృషిచేయనై యున్నవి. ఈ పరిశోధనలో మన ఆంధ్ర యూనివర్సిటీ యథోచిత పాత్ర వహించనుండుట ఆంధ్రులకు గర్వకారణము. నౌకాపరిశ్రమలో ఆనేకవేలమంది యువకులకు ప్రతి సంవత్సరము ప్రవేశముకలుగుటకు అవకాశమున్నది. ఆంధ్రులు ఈ అవకాశమును విరివిగా ఉత్సాహముతో సద్వినియోగము చేసుకోవలసిన అవసర మెంతైనా కలదు. 15-12-60 తేదీని భారత ప్రభుత్వమువారు తలపెట్టిన నౌకా దినోత్సవములో ఆంధ్రులు తగు శ్రద్ధ, ఉత్సాహము వ్యక్తపరచుటయు, ఆంధ్రదేశమందలి కాలేజీలలోను, హైస్కూళ్లలోను ఈనౌకాదినోత్సవము పుత్సాహముతో జరుపుటయు మన పూర్వ సముద్రయాన సాంప్రదాయములను తెలుసుకొనుటయు భావిలో సముచితస్థానము పొందుటకు ప్రయత్నించుటయు ఆవసరము.

నౌకాదినోత్సవం

అమలాపురం, డిసెంబర్ 6:—

శ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావు ఇలా వ్రాస్తున్నారు: "డిసెంబరు 15 నాడు యావద్భారతమునందును నౌకాదినోత్సవంజరిపించవలసినదిగా భారతప్రభుత్వ మాదేశించెను. దేశాభివృద్ధికిని, రాజ్యరక్షణకు, యీనౌకాభివృద్ధి చాల యవసరము. ఇందితర దేశీయులతో పాటు ఆంధ్రుల బాధ్యత గురుతరమైనది. కాని విదేశీయులలోగాని, మన రాష్ట్రీయులలో గాని, యీ సాగర వికాసము తగినంత కలుగుట లేదు. చిన్న రేవుల యభివృద్ధికై మనరాష్ట్ర ప్రభుత్వమొక రేవుల అభివృద్ధి సంఘము నిటీవల నెలకొల్పెను. ఆంధ్రులెల్లరు, అందు ముఖ్యముగ మన విద్యార్థులు ఆనాడీ యుత్సవమును ఊరూర జరిపించి ఆంధ్రులలో నిద్రాణమైయున్న సాగరశక్తులను మేల్కొల్పుటకు తోడ్పడెదరుగాక యని కోరుచున్నాను. గౌతమీపుత్ర యజ్ఞశ్రీశాతకర్ణి మన ఆంధ్రుడని మనం మరువకుందుముగాక!"

మద్దూరి అన్నపూర్ణయ్య భవనం

రాజోలు, డిసెంబరు 4:—

"శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య భవనం" పేరుతో రాజోలు తాలూకా రామేశ్వరం గ్రామపంచాయితీ అధ్యక్షుడు శ్రీ బళ్ళ శ్రీరాములు తన స్వగ్రామంలో స్వంత ఖర్చుతో రమారమి పాతిక వేలవేలుఖర్చుతో స్వస్థలంలో నిర్మించిన ఒక క్రొత్త బిల్డింగునకు తూర్పుగోదావరి కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగ రాజు గత నెలలో ప్రవేశ వుత్సవం జరిపారు.

రాజోలు తాలూకా నలు మూలలనుండి విచ్చేసిన ప్రముఖులకు శ్రీ బళ్లరాములు స్వాగతం చెప్పారు.

సమావేశానికి వాస్—బ్లాక్ పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ మంగెన వేణుగోపాలం అధ్యక్షత వహించారు. రాజోలు మేజర్ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ వేదు సూరి గౌరీపతిరావు తన ప్రసంగంలో శ్రీ రాములఆశయాన్ని ప్రశంసించారు. శ్రీ కొండా సుబ్బారావు మాట్లాడుతూ, శ్రీ అన్నపూర్ణయ్యకు ఆంధ్ర జాతి ఎంతో ఋణపడి ఉన్నదని, శ్రీ రాములుగారి కృషి అందరికీఒరవడి కావాలని కోరారు. శ్రీ ముప్పర్తి వెంకటరత్నంభవనంలోనెలకొల్పబడి ఉన్న వీరుల చిత్రపటాలు శ్రీ అన్నపూర్ణయ్య ధైర్యస్థైర్యాలను స్పష్టపరుస్తున్నాయని ప్రశంసించారు.

శ్రమదానంతో మట్టిరోడ్డు

రాజోలు, డిసెంబరు 4:—

రాజోలుతాలూకా రామేశ్వరంలో గ్రామపంచాయితీఆధిపత్యమున పౌరులుశ్రమదానంచేసి పోసిన మట్టి రోడ్డుకి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రారంభోత్సవంచేశారు.

పొడవున యీరోడ్డు మేడకొండుగుబ్బలవారి మెరక నుండి ప్రారంభింప బడింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంచైర్మన్ శ్రీ ముప్పర్తి వెంకటరత్నం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు:రుద్రరాజు, రామలింగరాజు, మంగెన వేణుగోపాలరావు, తదితరులు ప్రసంగించారు. శ్రీ బళ్ళ శ్రీరాములు కృతజ్ఞత తెలిపారు. (మ. వి.)

జిల్లా గిరిజన సలహా సంఘం

భద్రాచలం, డిసెంబరు 7:—

జిల్లా గిరిజన సలహా సంఘం నేడు శ్రీబి.ఎస్. జయసింహ ఐ. ఎ. ఎస్. జిల్లా కలెక్టరు అధ్యక్షతన జరిగినది.

జిల్లాలోని అన్నిశాఖాధికార్లు యీసమావేశమునకు హాజరయిరి.

"గిరిజన ప్రాంతములందు జాతీయాభివృద్ధి కార్యక్రమముల అమలు జరుపుటలో ఇచ్చట గిరిజనుల యొక్క ఆర్థికదుస్థితిని దృష్టి లో వుంచుకొని, వారినుండి రావలసినవాటాను తగ్గించ వలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరుచూ" ఒక తీర్మానమును చేసిరి.

వేళంగిలో పశు వైద్యశాల

మంత్రి శ్రీ పళ్ళంరాజుచే ప్రారంభోత్సవం

కాకినాడ, డిసెంబర్ 7:—

డి.సి.సి. కార్యదర్శి శ్రీ గొల్లకోట నరసింహమూర్తి అధ్యక్షతన ఇటీవల వేళంగిలో మంత్రి శ్రీ ఎం. పళ్లంరాజు పశు వైద్యశాలకు ప్రారంభోత్సవం జరిపారు. గ్రామస్థుల తరఫున శ్రీ కూరపాటి వెంకట్రావు స్వాగతం చెప్పారు. డిస్ట్రిక్టు వెటరినరీ ఆఫీసర్ శ్రీ టి. రామమోహనరావు యీవైద్యశాల ప్రథమంలో యిక్కడ ప్రారంభించుట, దానిని వేట్లపాలెంకు మార్చుట, తిరిగి దానిని యిక్కడకు తీసుకొని వచ్చుట మొదలగు విషయాలు తెలిపారు. శ్రీ పళ్లంరాజుగారు ఉపన్యసిస్తూ పశుసంపదకు వేళంగి గ్రామం ప్రముఖమైనదిగా పరిగణింపబడ తున్నదని, యీ గ్రామస్థులు ఎప్పుడూ కాంగ్రెస్‌ను బలపరుస్తూనేవచ్చారని చెప్పారు. ఇక ముందుకూడా వారు కాంగ్రెస్‌కు అండదండలుగా నుండవలసినదని విజ్ఞప్తి చేశారు. శ్రీ కూరపాటి వెంకట్రావు వందనసమర్పణ చేసిరి. (మ. వి)

కాకినాడ వార్తలు

(మన విలేఖరి)

కాకినాడ, డిసెంబర్ 6:—

మాజీ పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మండలీక సత్యనారాయణ క్రిందటినెల 25వ తేదీని తన పెద్దకుమార్తె చి.సౌ. అన్నపూర్ణను చి. ఆర్. శ్రీరామమూర్తి (బి.ఎస్‌సి. అగ్రికల్చరల్)తో వివాహముచేసిరి. ఆటవీశాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ మల్లిపూడి పళ్లంరాజు, శ్రీ సి. వివేకానందమూర్తి, శ్రీ చావలి రామసోమయాజులు మొదలగు ప్రముఖులు అనేకులు ముహూర్త సమయమున హాజరైరి.

• • •

సంగీత విద్వత్సభ (రిజిష్టర్డు) కాకినాడవారు సంక్రాంతి గానసభలను 1961 జనవరి 6నుంచి 15 వరకు పెద్దఎత్తున నిర్వహించుటకు జోరుగా సన్నాహములు గావిస్తున్నారు. సంప్రదాయ సంగీతాన్ని ప్రజల కందివ్వడమే ప్రధానాశయంగా పెట్టుకున్న వీరు ప్రముఖవిద్వాంసుల నెందరినో ఆహ్వానించుచున్నారు.

సోవియెట్ మిత్రమండలి ఎన్నికలు

రాజమండ్రి, డిసెంబరు 7:—

విజ్ఞాన ట్యుటోరియల్ కాలేజీలో నవభారతి గురుకులం సంచాలకులు శ్రీ తన్నీరు బుల్లయ్య అధ్యక్షతను సమావేశమయిన సోవియెట్ మిత్రబృందము, సోవియెట్ మిత్రమండలి రాజమండ్రి శాఖకు ఈక్రింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ రవణం శ్రీరాములు అధ్యక్షులు, శ్రీ చింతల పైడిరాజు ఉపాధ్యక్షులు, శ్రీకాకి ప్రభాకరరావు కోశాధికారి,.

శ్రీయుతులు రావులపర్తి సూర్యనారాయణమూర్తి, పైడి వెంకట్రావు, ఏలూరి సూర్యారావుగార్లు కార్యదర్శులు.

శ్రీయుతులు తన్నీరు బుల్లయ్య, సి. ఎస్. ఆచార్య, డాక్టర్, సి. హెచ్. హనుమంతరావు (బాలంఫిలిం క్లబ్బుకార్యదర్శి)గార్లు సలహాదార్లు. (మ.వి.)

'ధర్మనిరత' బిరుదు ప్రదానం

రాజమండ్రి, డిసెంబరు 7:—

రాజమండ్రిలోని వివిధ ప్రజాహితసంస్థలకు అనేక దాన ధర్మములు చేయుటేగాక ఇటీవల భగవద్గీతా ప్రచారంద్వారా హిందూమత,భారతీయ సంస్కృతుల ప్రచారానికి ఉపయోగపడేందుకు 30 వేల రూపాయల భవనాన్ని కొని గీతా ప్రచారక సంఘానికి దానం చేసిన శ్రీబలభద్ర వెంకట్రాజుగారినిఅభినందించుటకై క్రిందటినెల 27 వ తేదీన శ్రీరామ బాలభక్త గ్రంథాలయంలో రిటైర్డ్‌జడ్జి శ్రీయలమర్తి సుబ్బారావు అధ్యక్షతను ప్రముఖ పౌరులు ఒక సభ జరిపారు.

సాయిభక్త ప్రచార మండలి అధ్యక్షులు శ్రీ పలివెల విశ్వనాథం సన్మాన పత్రాన్ని చదివి సమర్పించారు.

భారత సంస్కృతి సభల కార్యదర్శి శ్రీ రంప శంకరశాస్త్రి శ్రీవెంకట్రాజు గారికి పౌరులతరపున సదస్యుల అనుమతితో 'ధర్మనిరత' అనే బిరుదాన్ని ఇచ్చారు.

శ్రీయుతులు ఎన్. టి. పి. కోనప్పాచార్యులు, కారుమూరి పర్వేశలింగం, స్వామి నిర్వికల్పానంద, స్వామి కారుణ్యానంద, చల్లా గోపాలం, డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు ఎం. ఎల్. ఏ. చెన్నా వీరరాజు, రంప శంకరశాస్త్రి, శ్రీమతిపాళం సుశీలమ్మగార్లు భారతీయ సంస్కృతి ప్రచారానికి శ్రీ వెంకట్రాజుగారు చేస్తోన్న సేవను ప్రశంసించారు. (మ. వి)

ఆదర్శ సమష్టి జీవన పద్ధతి

కంకిపాడు, డిసెంబరు 7:—

విజయవాడ తాలూకా కంకిపాడు గ్రామ కాంగ్రెస్ సేవకులు 80 మంది సమష్టిగా పరికోత, కట్టేవేతల కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించి, అందువలనగా సేకరించిన సొమ్మును, గ్రామ కాంగ్రెసు కమిటీకి సమర్పించడమైనది.

శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రంలో శ్రీ కాసరనేని జనార్ధనరావుగారి అధ్యక్షతను కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో శ్రీ అక్కినేని భాస్కరరావు మొదలగు ప్రముఖులు ఉపన్యసించారు.

ఆంధ్ర యూనివర్సిటీ సెనెట్

శ్రీ పి.వి.జి. రాజుకు జీవిత సభ్యత్వం

(మన విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబర్ 5:—

ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ శాశ్వత సభ్యుడుగా సెనేట్ సమావేశం నిర్ణయించింది. రెండవ తేదీన జరిగిన సెనేట్ సమావేశానికి వైస్—ఛాన్సలర్ శ్రీ వి. ఎస్. కృష్ణ అధ్యక్షత వహించారు.

కళాశాలలలో సాయంకాలం తరగతులు తెరిచే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని తెలియజేయబడింది.

తృతీయ ప్రణాళికకు ఒక సమగ్ర స్కీము రూపొందించబడి, యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్‌కు పంపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రతి పంపారు.

గ్రూప్ ఇన్సూరెన్సు పద్ధతి ప్రవేశ పెట్టడానికి యూనివర్శిటీ నిర్ణయించింది.

ఆకడమిక్ కౌన్సిల్ ఉదయం సమావేశమై మహిళా కళాశాలలో పెయింటింగు, శిల్పం ప్రవేశపెట్టే విషయమై ప్రత్యేక కమిటీసిఫార్సులను పరిశీలించి, పాఠ్య విషయాన్ని ప్రీ—యూనివర్సిటీ, బి. ఏ. పరీక్షలకు ప్రవేశపెట్టడానికి ఆమోదించారు.

ప్రస్తుత వైద్య ప్రీ—ప్రొఫెషనల్ కోర్సును ప్రస్తుత ఎమ్. బి. బి. ఎస్. కోర్సుతో సమన్వయించి, ఫస్టు ఎమ్. బి. బి. ఎస్. పరీక్ష పార్టు ఒకటిగా చేయడానికి కమిటీ చేసిన సిఫార్సులను ఆమోదించారు.

పదమూడు కాలేజీలకు కొన్ని షరతులకు లోబడి శాశ్వత అఫిలియేషన్, కొత్త కోర్సులను ప్రారంభించడానికి అనేక కాలేజీలకు షరతులమీద అఫిలియేషన్ మంజూరైనది.

గీతా జయంతి మహోత్సవం

శ్రీకాకుళం, డిసెంబరు 7:—

శ్రీకాకుళం శ్రీ కోదండరామస్వామివారిఆలయములో శ్రీ గీతా జయంతిమహోత్సవం జరుపబడినది. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణంతో తిరువీధ్యుత్సవం జరుపబడినది.

పిమ్మట ఒకానొక భక్తురాలు సమర్పించిన 100 భగవద్గీతలకు స్వామివారి సన్నిధిని సహస్రనామార్చన జరిపిన పిమ్మట సుమారు వంద మంది భక్తులు (స్త్రీలు, బాలురు, వృద్ధులు) భగవద్గీత 18 అధ్యాయములు పారాయణం చేశారు.

శ్రీ శ్రీ యానందనాథుల అధ్యక్షతను సభ ప్రారంభమైనది. శ్రీ పుల్లెల సీతారామయ్యప్రభృతులు గారు స్వాగతం చెప్పారు. శ్రీ దువ్వూరి నరసింహమూర్తిగారు మాట్లాడారు. శ్రీమాన్ ఆరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులు వందన సమర్పణ చేశారు.

శ్రీ ఆరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులవారి పర్యవేక్షణలో, కోదండ రామస్వామివారిఆలయ ధర్మకర్తలు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎన్. వెంకటేశ్వరరావుగార్ల సహకారంతోజరిగినది.

కాకినాడలో

కాకినాడ, డిసెంబరు 6:—

శ్రీబులుసు వెంకటేశ్వర్లు అధ్యక్షతన పి. ఆర్. కళాశాలలో భగవద్గీతా జయంతి జరిగింది. శ్రీ బులుసు అప్పన్న శాస్త్రి 'గీత—విద్యార్థులు' అనేవిషయంమీద ప్రసంగించారు. ఆయన గీతా పఠనం ద్వారా క్రమ శిక్షణ ఏర్పడుతుందన్నారు. శ్రీ పి. బాపిరాజు ఉపన్యాసకుని పండిత శాలువతో సత్కరించారు.

చిలకలూరిపేటలో

చిలకలూరిపేట, డిసెంబరు 6:—

భగవద్గీతా జయంతి కన్నయ్య హాస్టలులో శ్రీ జాస్తి వెంకటనరసయ్య అధ్వర్యమున జరుపబడింది. ఉదయం శ్రీ కృష్ణపూజ, వేదవ్యాస పూజ, ప్రార్థనలు జరుపబడినవి. గీత18అధ్యాయాలు పారాయణముచేయబడినవి. తరువాత జరిగిన సభలో పండిత జి. యల్. నారాయణ శాస్త్రి వేదవ్యాసుని స్తుతించి శ్లోకభావములను వివరించి చెప్పిరి. శ్రీ జాస్తి "గీత" సర్వమానవులకు ఆదరణీయమైన గ్రంథమని అన్ని మతములవారూ గీతలోని భావములను ఆచరించుటకు ప్రయత్నింపవచ్చునని, ఎన్నకోట వేంకట రత్నశర్మగారు 'భగవద్గీత', బైబిలు, ఖురాను" అను పేరుతో మత సమన్వయమును జూపుగ్రంథమును రచించిరని, శంకర రామానుజ, మధ్వాచార్యులు తమ అద్వైత, విశిష్టాద్వైత, ద్వైతమతములకనుకూలముగా గీతాభాష్యములను రచించిరనియు, తిలకు, గాంధి మహాత్ములు రచించినగీతారహస్యం మహోన్నతము లని నుడివిరి.

శ్రీ గుంటూరు వెంకటేశ్వరరావు ప్రసంగించిరి. శ్రీ కొప్పోలు వెంకటేశ్వర్లు గీతా ప్రబోధం అను గేయం చదివారు.

గ్రామసహాయకుల శిక్షణశిబిరం

చౌటుప్పల, డిసెంబరు 4:—

చౌటుప్పల బ్లాకు పంచాయితీ సమితి జైకేసారం గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణశిబిరము జరిగినది. 60 మంది శిక్షణ పొందినారు. ఈ శిబిరమును ప్రారంభోత్సవము శ్రీ గుమ్మి అనంత రెడ్డి చేశారు.

దీర్ఘకాల మన్నికకు ఉషా బనియనులు వాడండి
USHA KNITTING COMPANY TIRUPUR



అమర్ చంద్ శోభాచంద్
పో. బా. నెం. 518
93 నైనియప్పనాయక్‌వీధి, మద్రాసు—1.



ప్రభుత్వోద్యోగుల సంఘాల గుర్తింపు సమస్య

: x :

కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు లోకసభలో పంత్ ప్రకటన

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 7—

భవిష్యత్తులో ప్రభుత్వం ఉద్యోగులమధ్య ఉండవలసిన సంబంధాలు గురించి. ప్రభుత్వోద్యోగుల సంఘాలను గుర్తించే విషయంగురించి కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని హోం మంత్రి పంత్ నేడు లోక్ సభలో ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాలను ప్రభుత్వం గుర్తించే విషయమై లోక్‌సభలో నేడు శరపరంపరగా సభ్యులు ప్రశ్నలు కురిపించారు. ఈ ప్రశ్నలకు సమాధానమిస్తూ హోంమంత్రి పై విధంగా అన్నారు.

సభ్యులు ఒకరిపై ఒకరు పోటీలుపడి ప్రశ్నలు అడిగారు. మధ్య మధ్య అడ్డు సవాళ్ళు వేస్తూ స్పీకర్‌ను ధిక్కరించినందుకు స్వతంత్ర సభ్యుడు శ్రీ రాజా మహేంద్ర ప్రతాప్‌ను స్పీకర్ మందలించారు.

ప్రభుత్వోద్యోగుల సంఘాలను గుర్తించే విషయమై పరిశీలిస్తున్నామని, ప్రభుత్వ నిర్ణయంలో ఆలస్యం ఉండబోదని హోంమంత్రి అన్నారు. జులై నెలలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను పడిపించిన ప్రతిపక్ష సభ్యులు నేడు ఎక్కువగా ప్రశ్నలు అడిగారు.

విశాఖ టెలిగ్రాఫ్ డివిజన్ ఆటలపోటీలు

ఫలితాల వివరణ

విజయవాడ, డిసెంబరు 5:—

విశాఖపట్నం టెలిగ్రాఫ్ ఇంజినీరింగ్ డివిజన్‌కు సంబంధించిన ఆటల పోటీలు సాంస్కృతిక పోటీలు నిన్నటి దినం ఇక్కడ విజయవాడ కేంద్రంలో నిర్వహించ బడినవి. వివిధ పోటీలలో గెలుపొందిన వారి వివరాలు ఇవి:

బాడ్మింటన్: ఎస్. డి. ఒ. పి. (ఎ) జట్టు: విజేతలు: జి. ఎ. నరసింహారావు, కె. వి. శర్మ, టి. కనకారావు, ఎస్. ఎస్. శంకరరావు, ఎ. ఎ. శర్మ, రన్నర్స్: సి. టి. ఒ. జట్టు: పి. వెంకయ్య, వై. కె. రామయ్య, జాన్ మేరియో, ఎమ్. ఎ. రాఘవరావు, మహమ్మద్ జిలానీ.

రింగ్ టెన్నిస్ డబుల్స్: విజేతలు: బి. అప్పారావు, జి. శ్రీహరిరావు, రన్నర్స్: ఎస్. ఎస్. శంకరరావు, ఎ. క్లైజర్.

టేబిల్ టెన్నిస్ సింగిల్స్: విజేత: బి. ఎస్. పార్కర్ (సి. టి. ఒ) రన్నర్: ఎస్. జి. జాన్‌స్టోన్

కబాడీ: విజేతలు: ఎస్. డి. ఒ. టి (బి) జట్టు గుడివాడ: షామ్యుయల్, జేసుదాస్, ఎ. హనుమంతరావు, ఎమ్. బసవయ్య, బి. బసవయ్య, కె. దయానంద్, వి. వెంకటస్వామి, రన్నర్స్: విజె. పి. టి. ఎక్స్ జట్టు: బి. రామమూర్తి, టి. కనకారావు, పాండురంగాచారి, ఎస్. పన్నయ్య, పి. మీరాఖాన్, కె. కృష్ణయ్య, టి. జి. కె. మూర్తి

వాలీబాల్: విజేతలు: సి. టి. ఎక్స్ (ఎ): వి. వెంకటేశ్వరరావు, బి. రామమూర్తి, శర్మాచార్, పి. వెంకటేశ్వర్లు, ఎస్. పన్నయ్య, ఎస్. రంగారెడ్డి, రన్నర్స్: కె ఎస్. రెడ్డి, కె. బెరిజమిన్, ఎమ్. మయ్యూమ్, సి. హెచ్. జానకిరామయ్య, వై. అర్జునరావు, చలపతి.

చతురంగం: విజేత: ఆర్. రామనాథయ్య, సి. టి. ఒ. (విజయవాడ) రన్నర్: జి. శ్రీహరిరావు ఇ. ఎఫ్. ఫోన్స్ (విజయవాడ)

100 మీటర్ల పరుగుపందెం: ప్రథమ స్థానం పి. ఆదినారాయణ, ద్వితీయ స్థానం: బి. రామమూర్తి టి. ఒ. (విజయవాడ)

200 మీటర్లు: ప్రథమస్థానం: బి. రామమూర్తి, టి. ఒ.)విజయవాడ), ద్వితీయస్థానం: వై. అర్జునరావు, ఐ. ఎఫ్.

400 మీటర్లు: ప్రథమ: వి. యస్. చౌదరి కె. టి. ఒ. (విజయవాడ), ద్వితీయ: వి. ఆదినారాయణ, ఎల్. ఎస్. ప్రెంయిసీ.

800 మీటర్లు: ప్రథమ: ఎస్. ఎ. సుబ్బారావు, బంట్రోతు, ద్వితీయ: వై. అర్జునరావు, ఎల్. ఎస్.

షాట్‌పుట్. ప్రథమ: పి. వెంకయ్య, ద్వితీయ: కె. వి. శర్మ, ఫోన్ ఇన్‌స్పెక్టర్

డిస్కస్: ప్రథమ: పి. వెంకయ్య, టి. ఎస్., ద్వితీయ: పి. వి. శర్మ పి. ఐ.

లాంగ్‌జంప్: ప్రథమ: వి. ఎస్. చౌదరి, టెలిగ్రాఫిస్ట్, ద్వితీయ: వి. ఆదినారాయణ ఎల్. ఎస్. ప్రెంయిసీ.

సాంస్కృతిక పోటీలు: కర్నాటక శాస్త్రీయ సంగీతం: ప్రథమ: కుమారి పి. సావిత్రి, కర్నాటక లలిత సంగీతం: ప్రథమ: ఆర్. వి. వి. ఎల్. నరసింహారావు, ద్వితీయ: కె. ఆర్. కె. మోహన్,

కర్నాటక జానపద సంగీతం: ప్రథమ: ఆర్. వి. ఎల్. నరసింహారావు, ద్వితీయ: కె. ఆర్. కె. మోహన్.

హిందూస్తానీ లలిత సంగీతం: ప్రథమ: పి. సావిత్రి, ద్వితీయ: కె. ఆర్. కె. మోహన్.

ఏకపాత్రాభినయం: ప్రథమ బహుమతి: టి. కనకారావు, ద్వితీయ: వై. అర్జునరావు, కె. కృష్ణయ్య,

ఫ్యాన్సీ డ్రెస్: ప్రథమ: కె. దయానంద్, ద్వితీయ: టి. కనకారావు.

నాటకం: ప్రథమ: పి. వెంకటేశ్వర్లు, ద్వితీయ: పి. ధర్మాచారి.

సీతానగరం విద్యార్థుల విజయ పరంపర

శ్రీకాకుళం, డిసెంబర్ 5:—

శ్రీకాకుళంజిల్లా సీతానగరం ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులుబొబ్బిలిలో 26,27,28 తేదీలలో జరిగిన ఆటలపోటీలలో పెక్కు విజయములు సంపాదించినారు. బాలికలు రింగు టెన్నిసులో ప్రథమస్థానము, బాలుర (ఇంటర్మీడియేట్సు) కోకో, కబాడీలలో ప్రథమస్థానము, బాలికల పరుగు పందెములో ప్రథమస్థానము, బాలుర రిలే పందెములో ద్వితీయస్థానము గెల్చుకొనిరి.

క్రిందటి సంవత్సరం గెల్చుకొన్న కోకో ట్రోఫీని నిలుపుకొనుచు అదనముగా బాలికల, రింగుటెన్నిసు ట్రోఫీని బాలుర కబాడీ ట్రోఫీని సంపాదించుకున్న బాలబాలికల క్రీడా నైపుణ్యమును, తగిన శిక్షణనిచ్చిన వ్యాయామోపాధ్యాయులు శ్రీ బుచ్చయ్యాయిగారి కృషిని పలువురు ప్రశంసించినారు.

నిజాం మనుమనిరాక

కొత్తగూడెం, డిసెంబరు 6 :—

ప్రిన్సు ముకర్రంజా నిజాం మనుమడు యిటీవల కొత్తగూడెం విచ్చేసి, సింగరేణి బొగ్గుగనులను పరిశీలించిరి. శ్రీ ఎల్. ఆర్. శర్మ డిప్యూటీ జనరలు మేనేజరు ప్రిన్సుకు బొగ్గుగనులను చూపించిరి.

చికిత్సాలయం, విద్యుచ్ఛక్తి కేంద్రము, బాలల పార్కు, సి. యి.ఆర్. క్లబ్బు, స్క్రీనింగుప్లాంటు మొదలగునవి చూచిరి.

నాగాప్రాంత పాలనకు తాత్కాలిక సభ

ప్రారంభోత్సవానికి శ్రీ నెహ్రూకు ఆహ్వానం

ఢిల్లీ, డిసెంబరు 8 :—

ప్రధానమంత్రి నెహ్రూ ఇవాళ రాజ్యసభలో మాట్లాడుతూ, నాగా రాష్ట్రం ఏర్పాటు పూర్తి అయ్యేవరకు తాత్కాలికంగా పరిపాలనను నిర్వహించే సభను ప్రారంభోత్సవం జరుపవలసిందిగా తనను ఆహ్వానించారనీ, అయితే, తాను డిసెంబరులోగా వెళ్ళబోవటం లేదనీ, తెలియజేశారు.

ఈ సభా ప్రతినిధులకై ఎన్నికలు జరుపడానికి అన్ని ఏర్పాటులు దాదాపు పూర్తి అయినవని ఉపమంత్రిణి శ్రీమతిలక్ష్మీమీనన్ ఇంతకుపూర్వం శ్రీ ఎం. ఎం. లింగంకు తెలియజేశారు. తాత్కాలికమయిన ఏర్పాటు అమలులోనికి తెచ్చే నిబంధనలు రూపొందించటం జరుగుతున్నది. నూతన రాష్ట్రం ఏర్పాటు చేయాలంటే పార్లమెంటు శాసనంచేయటం, రాజ్యాంగాన్ని సవరించటం అవసరం.ఇందుకు అవసరమయిన చర్యలు తీసుకొనటం జరుగుతున్నది.

కొత్త ఏర్పాట్లకు రాజకీయంగానూ, శాంతి భద్రతల దృష్ట్యానూ, పరిస్థితి అనుకూలంగా ఉన్నట్లు ప్రభుత్వం భావిస్తున్నదని అడుగగా, అక్కడి పరిస్థితులవల్ల కొత్త ఏర్పాటులు అవసరమయినవని, శ్రీమతి మీనన్ సమాధానం చెప్పారు.

నదీజలాల సమస్య :

'రౌండ్ టేబుల్ సభ ప్రసక్తికే చోటులేదు

: x :

కౌన్సిల్‌లో శ్రీ అల్లూరి స్పష్టీకరణ

హైదరాబాద్, డిసెంబర్ 8:—

నదీజలాల సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశానికి ఆమోదిస్తే దానిలో వివాదం ఉన్నదని అంగీకరించినట్లే అవుతుందనీ, నదీజలాల పంపిణీ ఒక ఒప్పందంద్వారా జరిగినదికనుక దానిలో ఇక వివాదమే లేదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది కనుక అలాంటి సమావేశానికి అంగీకరించటం తగదని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న కౌన్సిల్‌లో స్పష్టం చేశారు.

1951 ఒప్పందాన్నిసవరించి క్రొత్తఒప్పందం చేసికోవాలని కొన్ని రాష్ట్రాలు చేస్తున్న ప్రయత్నాలకు ఆందోళన వెల్లడిస్తున్న అధికార తీర్మానంపై చర్చలో అఖిల భారత జనసంఘ అధ్యక్షుడు శ్రీ అవసరాల రామారావు చేసిన సూచనకు సమాధానమిస్తూ శ్రీ అల్లూరి పై విషయం స్పష్టం చేశారు.

కృష్ణా గోదావరి నదీజలాల సమస్య పరిష్కారానికి ఒక రౌండ్ టేబుల్ సమావేశం జరగాలని శ్రీ రామారావు సూచించారు. మంత్రి ఈ సూచనను తిరస్కరిస్తూ ఈ విషయంలో వివాదమున్నదని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తే ఇంక కొన్ని వివరాలు సేకరించటానికి సాంకేతిక సంఘాన్ని నియమించాలని అంతర్—రాష్ట్ర సమావేశంలో చేయబడిన సూచనకే సమ్మతించి ఉండేదని చెప్పారు.

సభ సమావేశం వాయిదాపడేవేళకు ఈ తీర్మానంపై చర్చ పూర్తికాలేదు. తిరిగి నేడుఉదయం చర్చిస్తుంది.

గతరాత్రి చర్చలో పాల్గొన్న కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీల సభ్యులు ఈ విషయంలో ప్రభుత్వదృక్పథాన్ని పూర్తిగా సమర్థిస్తున్నామన్నారు.

కమ్యూనిస్టు పక్షం ఉపనాయకుడు శ్రీ కొల్లా వెంకయ్య ప్రసంగిస్తూ ఇంత ప్రధాన విషయంపై కేంద్రం మౌనం వహిస్తున్నందుకు విచారం వెలిబుచ్చారు.

స్వతంత్రపక్షం ఉపనాయకుడు శ్రీ పరశురామానాయుడు ప్రసంగిస్తూ మైసూరు, మహారాష్ట్రల కోర్కె జాతి వ్యతిరేకము, దేశభక్తి రహితము అని విమర్శించారు. కేంద్రం బలహీనంగా మౌనం వహించటంచేత దేశంలో సరిహద్దులు, భాషలు మొదలైనవాటిలో ఇప్పటికే ఎన్నో తగవులు ప్రబలినవని, ఇది మరొక తగవు కాగలదని కూడ ఆయన అన్నారు.

పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణ రాజు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ 1951 ఒప్పందంచరిత్రను, మైసూరు మహారాష్ట్రలు ఇప్పుడు చేస్తున్న వాదనలను పూర్తిగా వివరించారు. ఒకసారి ఒప్పందం జరిగిన తరువాత దానికి ఇష్టమున్నా లేకపోయినా ఆ ఒప్పందం కాలపరిమితి పూర్తి అయ్యేవరకు దానిని ఆమోదించవలసిందే అని, లేనిపక్షంలో దేశంలో సామరస్యానికే దెబ్బ తగులుతుందని కూడ ఆయన చెప్పారు.

తృతీయ ప్రణాళికలో పుగాకు అభివృద్ధి

: x :

భారత, కేంద్ర పుగాకు సంఘం సిఫార్సులు

హైదరాబాద్, డిసెంబర్ 7:—

భారత ప్రభుత్వం వ్యవసాయ కమీషనర్ డాక్టర్ జె. యస్. పటేల్ అధ్యక్షతన నేడిక్కడ సమావేశమైన కేంద్ర పుగాకు సంఘం, తృతీయ ప్రణాళికాకాలంలో పుగాకు అభివృద్ధికి సంబంధించిన అనేక సిఫార్సులను చేసింది.

ఎమ్మిగనూరులో పుగాకుపంట అవకాశాలను అన్వేషించే ఒక కేంద్రాన్ని బోర్గంపాడులో వర్జీనియా పుగాకు పరిశోధక కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు పుగాకు అభివృద్ధి కేంద్రాలను స్థాపించడము, ఒంగోలులో ఒక పుగాకు విస్తరణ పథకాన్ని, పుగాకు ఉత్పత్తికి ఎరువుల, విత్తనాల ఉచిత సరఫరాకు సంబంధించిన పథకాన్ని అమలుగేయడం ఈ సంఘం చేసిన సిఫారసులో అత్యంత ప్రధాన మయినవి.

భారతకేంద్ర పుగాకు సంఘం ఇంకా ఈ క్రింది విషయాలను ఆమోదించింది.

పుగాకు సహకార సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యాలి. పుగాకు పండించబడే రాష్ట్రాలలో పుగాకు సలహా సంఘాలను ఏర్పాటు చేయాలి. పుగాకు ఎగుమతుల అభివృద్ధి మండలి ఏర్పాటు చేసిన ప్రతినిధి వర్గంలో పుగాకు ఉత్పత్తిదారుల తరుపున ఒక సభ్యునికి స్థానమివ్వాలి.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం స్థాపించదానికి తలపెట్టిన పుగాకు అభివృద్ధి కేంద్రాల కార్యకలాపాలను క్రమబద్ధంచేసి సమన్వయించడానికి ఒక పుగాకు అభివృద్ధి ఉద్యోగిని నియమించాలి.

పుగాకు పరిశోధక కేంద్రాలలో తయారయ్యే సృష్టమయిన మేలిరకం పుగాకు విత్తనాలను రైతులకు సరసమైన ధరలకు అందివ్వాలి. పుగాకుపంటదారులకుపుగాకువిత్తనాలను,నారును, ఎరువులను, తదితర సాధన సంపత్తిని సరఫరాచేసి, వారికి తగిన సాంకేతిక సలహాల నివ్వడం కోసం ప్రభుత్వం విస్తరణ సేవా సంఘాలను స్థాపించాలి.

పుగాకు పంటలో అభివృద్ధి చేందిన పద్ధతులలో శిక్షణ పొందడానికై యువకులయిన పుగాకు ఉత్పత్తి దారులను విదేశాలకు పంపించాలి.

1961—62 సంవత్సరానికి కూడా శ్రీ టి. వెంకటప్పయ్యగారు కేంద్ర పుగాకు సంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ గోపాలరావ్ ఎక్బోటే కమిటీ పెంటపాడుకు రాక

తాడేపల్లిగూడెం, డిశంబర్ 7:—

బేసిక్ విద్యావిధానం అభివృద్ధికి తగిన సూచనలు చేసేనిమిత్తం ప్రభుత్వంచే ఏర్పాటుచేయబడిన, హైదరాబాదు వాజీమంత్రి గోపాలరావ్ ఎక్బోటే కమిటీ, యిటీవల పెంటపాడు గ్రామం వచ్చారు.

ముందుగా యిచటికి యిరువది మైళ్ల దూరంలోవున్న చిననిండ్రకొలను, తోకలపల్లి గ్రామాలను చూచి వచ్చారు. రాగానే పోస్టు గ్రాడ్యుయేటు బేసిక్ ట్రైనింగు కళాశాల యిన్‌ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీ ఐ. వసంతకుమార్‌గారు, తమ విద్యాశాల బృందంతో కమిటీకి స్వాగతం యిచ్చారు. అదే కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. వెంకటస్వామిగారు యీకమిటీలో ఒక సభ్యులవడం గుర్తించదగింది. కళాశాల అనుబంధ సంస్థల నన్నింటిని కమిటీవారు సందర్శించటం జరిగింది.

కుట్టుపని విభాగంలో జరుగుతూవున్న కృషి కమిటీ చైర్మెన్‌గారి ప్రశంసలకు పాత్రమైంది. పిల్లలచే ఏర్పాటు చేయబడిన కళానైపుణి ప్రదర్శన యింకా ఎన్నెన్నో విన్యాసములు తిలకించడం జరిగింది.

శ్రీ సి. యస్. పట్నాయక్‌గారిచే నిర్వహించబడిన 'ఒకేవ్యక్తి కళాప్రదర్శన' తిలకించడం మిక్కిలి మన్ననలను పొందటం జరిగింది.

రాజాజీ జన్మదినోత్సవం

ఆచార్యరంగా విజ్ఞప్తి

ఢిల్లీ, డిసెంబరు 8:—

డిసెంబరు 9 వ తేదీని స్వతంత్రోద్యమ సంస్థాపకదినంగా పరిగణించి దేశమంతట ఉత్సవాలు జరపవలసిందిగా స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య రంగా భారత ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

డిసెంబరు 9వ తేదీ శ్రీ సి. రాజగోపాలాచారి పుట్టినరోజు. ఆ రోజున ఆయన బోధనలను గురించి, నైతిక జీవన విధానం గురించి ప్రజలు పర్యాలోచనం చేసికొని రాజాజీ మరొక రెండు దశాబ్దాలు ఆరోగ్యానందాలతో విలసిల్లేటట్లు దీవించవలసిందిగా భగవంతుని ప్రార్థించాలని ఆచార్య రంగా ఈ ప్రకటనలో అన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 7:—

17.92 కోట్ల రూపాయల మేరకు అనుబంధపు పద్దులను లోకసభ నేడు ఆమోదించింది.

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిశంబరు :8—

మధ్యాహ్నం 2 గంటలకు

బంగారం మూసా	135.00
సావరిన్	91.00
వెండి 100 తు.	222.00
వెండి 1 తు.	2.25

విజయవాడ మార్కెట్ ధరలు

(మాగాణి) పెసలు బస్తా	44.50—45.00
(మెట్ట) పెసలు	45—00
నల్లపెసలు నీలాలు	46—00
మినుములు	50—00
కందులు	40—00
శనగలు	43—00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంరెడీ 10 గ్రాములు	116.80
మూసాబంగారంరెడీ 10 గ్రాములు	114.00
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	198.25
,, చిల్లర ధర (10 గ్రాములు)	2.03

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 8:—

వేరుశనగపప్పు 240.86కిలో గ్రాములు కాండీ	
కొత్తపంట	200 నుండి 210
వేరుశనగమూని 225.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లంగారెడీ	410.00
తిరువత్తూరు ఆముదాలు	335.00
16.5 కిలోగ్రాముల డబ్బా [illegible] ఎం. ఎస్.	48 25
రాజా ఆరోస్	47.25
వేరుశనగకేకు	27.50

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 8:—

కాటాస్కే ఆర్పెరి—	రు. 141.25
ఇండియన్ జరస్—	రు. 23.52
వెండి (పుష్య)—	రు. 197.10
బంగారం (పుష్య)	రు. 115.65
ప్రత్తి జరిల్లా (ప్రెస్)	596.75
వేరుసెనగ (ఫిబ్రవరి)	210.37
ఆముదాలు (మే)	179.87

టాటావారి 501 బార్ సబ్బు

సాటిలేని శ్రేష్ఠతకు అద్భుతమైన పనితనమునకు రెండు దివ్యమైన నేషనల్ ఎక్కో మోడలులు!

ఇవిగో, మీరు రేడియో ప్రసారములను విని ఆనందించుటకు చక్కగా పనిచేసే, అత్యంత శ్రేష్ఠమైన రెండు నేషనల్-ఎక్కో మోడలులు! అవి 'మాన్‌సూనైజ్' చేయబడినవి మరియు వాటితో ఒక సంవత్సరము గ్యారంటీ యివ్వబడుతుంది. మీ దగ్గరలోనున్న నేషనల్ ఎక్కో వ్యాపారిని వాటిని పెట్టమని నేడే వినండి!

మోడలు 717:
యు-717: 8 విధములుగా పనిచేసే 5 వాల్వులు, 3 బ్యాండులు. బి-717: 8 విధములుగా పనిచేసే 4 వాల్వులు, 3 బ్యాండులు. డ్రై బ్యాటరీ సెట్. అందమైన క్యాబినెట్.
రు. 250.00
పన్నులు అదనము

నా అధికారము పొందిన నేషనల్-ఎక్కో డీలరు వద్దనే కొనండి.

మోడలు ఎ.744:
8 విధములుగా పనిచేసే 6 వాల్వులు, 4 బ్యాండులు. పియానో కీ బ్యాండ్ సెలెక్షన్. అందమైన క్యాబినెట్.
రు. 415.00
పన్నులు అదనము

నేషనల్-ఎక్కో రేడియోలు! శ్రేష్ఠమైనవి — అవి మాన్‌సూనైజ్ చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • పాట్నా • మద్రాసు • బెంగుళూరు • ఢిల్లీ • సికింద్రాబాదు

లావణ్య

క్రొత్త దైన టొయిలెట్ సబ్బు

మిక్కిలి అందమైన మిక్కిలి సౌందర్యమైన దేహ కాంతికి

లావణ్యయొక్క సౌమ్యమైన మురుగు గొలిపె సువాసనలు మిమ్ములను రోజంతా యౌవనవంతముగను, తాజాగను నుంచును.

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, బొంబాయి.

S.O.M. 21 TEL

6 వ చేతిపనుల సప్తాహము

5-12 డిశంబరు 1960

స్పెషల్ రిబేటు

రూపాయకు 10 న పై.

మీ సిటిలో హేండి క్రాఫ్ట్సు ఎంపోరియా లన్నిటిలోను

ఆల్ ఇండియా హేండి క్రాఫ్ట్సు బోర్డు
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

DA-60/548

Printed and Published by S. V SWAMY, B.A., at the Andhra Prabha Press, Gandhinagar, Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATA SESHAIAH.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఆదివార సంచికతో	ఏజంట్ల ద్వారా రూ. న.	పోస్టుద్వారా రూ. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

ఉపయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య 80కి394

ANDHRA PRABHA, VIJAYAWADA.

మంత్రివర్గంలో బ్రహ్మచారి!

షాహాజహాన్, డిసెంబరు 8:— ఉత్తరప్రదేశ్ బ్రహ్మచారుల సంఘం వారు మంత్రివర్గంలో ఒక బ్రహ్మచారికి స్థానం కల్పించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాను అభ్యర్థించారని బ్రహ్మచారుల సంఘం ప్రతినిధి ఒకరు తెలుపుతున్నారు. శ్రీ సి. బి. గుప్తా కూడా బ్రహ్మచారి. ఇండ్లు అద్దెలకు దొరికే విషయం ఎలాగూ... వివాహితులకంటే ఎక్కువగా ఇన్‌కంటాక్సు చెల్లించవలసి రావడంతో కాక, బ్రహ్మచారులు ఎదుర్కొనవలసి వస్తున్న అనేక ఇబ్బందులను తొలగించడానికై మంత్రివర్గంలో ఒక బ్రహ్మచారికి స్థానం ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఈ ప్రతినిధి అన్నారు.

సంపుటి: 25 సంచిక: 340 ★ విజయవాడ 10-12-1960 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

శాసనసభా కాంగ్రెసు పక్షంలో సమైక్యతకు ఫ్రంట్ ప్రయత్నాలు

పి. సి. సి. అధ్యక్షునితో సంప్రతింపులు జరపటానికి శ్రీ చెన్నారెడ్డి, శ్రీ బ్రహ్మయ్యలకు అధికారం

—x—

అధ్యక్ష ఎన్నిక అనంతర పరిస్థితిపై శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రభృతుల సమీక్ష

—x—

కొన్ని విషయాలపై ఇరువర్గాలకు స్థూలంగా అంగీకారం కుదిరిన సూచనలు

హైదరాబాద్, డిసెంబర్ 9:—

కాంగ్రెస్ యూనిటీ ఫ్రంట్ గత రాత్రి ఇక్కడ సమావేశమై యూనిటీ ఫ్రంట్ సభ్యుల అభిప్రాయాలన్ని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజుకు తెలియజేసి శాసనసభా పక్షానికి సంబంధించిన సమస్యకు పరిష్కార మార్గాన్ని అన్వేషించటానికి శ్రీ జి. బ్రహ్మయ్య, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి గారలకు అధికారమిస్తూ తీర్మానించింది.

హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో 70 మంది శాసన సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, 30 మంది పి. సి. సి. సభ్యులు ఇతర కాంగ్రెసు వాదులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో మంత్రులెవరు పాల్గొనలేదు. డిసెంబరు 4 వ తేదీని పి. సి. సి. అధ్యక్షుని ఎన్నిక అనంతరం తాను శ్రీ పళ్లంరాజును కలిసికొన్న తరువాత ఇప్పటివరకు జరిగిన విషయాలను డాక్టర్ చెన్నారెడ్డి ఈ సమావేశంలో సమీక్షించారని తెలుస్తున్నది. ఈ క్రింది విషయాలపై యూనిటీ ఫ్రంట్‌కు, మంత్రివర్గ పక్షానికి ఒక ఒప్పందం కుదిరినదని తెలుస్తున్నది.

(1) ఎన్నికల సంఘంలోని ఖాళీని రెండు మాసాల అనంతరం భర్తీ చేయాలి.

(2) మంత్రివర్గం పక్షికంగా వర్గతత్త్వంలో జారీ చేసినట్లు చెప్పబడుతున్న ఉత్తరువులను ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగల త్రిసభ్య సంఘానికి పంపాలి. ఆ సంఘంలో కూడ భిన్నాభిప్రాయాలు వస్తే వాటినితుది నిర్ణయానికి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజుకు పంపాలి.

(3) మంత్రివర్గాన్ని విస్తరింపచేయాలి.

శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్‌లో ఉండగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మంత్రివర్గ విస్తరణ విషయం ఆయనతో చర్చించి సలహా తీసికొని ఉండాలని భావించబడుతున్నది.

శ్రీ సంజీవరెడ్డిని ముఖ్యమంత్రి కలిసికొని మంత్రివర్గాన్నివిస్తరించగోరుతున్నారని మాటమాటలుగా చెప్పారని డాక్టర్ చెన్నారెడ్డి అన్నట్లు తెలిసింది.

ఈ రెండు వర్గాలవారు మంత్రులు కాదగిన వ్యక్తుల పేర్లపై ఒక అంగీకారానికి వస్తే దానికి తనకు అభ్యంతరమేమీ లేదని శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రికి చెప్పారట. రానున్న జనరల్ ఎన్నికల దృష్ట్యా విభేదాలను విస్మరించి కాంగ్రెసు చరిత్రలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడ కాంగ్రెసు అధ్యక్షుడు ముఖ్యమంత్రికి చెప్పారట.

మంత్రివర్గ విస్తరణను గురించి తన అభిప్రాయాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డికి కూడ తెలియ చేయటానికి ముఖ్యమంత్రి అంగీకరించారని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు. ఐతే ముఖ్యమంత్రి ఇంతవరకు శ్రీ బ్రహ్మానందరెడ్డితో ఈ విషయం సంప్రతించలేదని కూడ ఆయన చెప్పారు.

ఆ తరువాత [illegible] సమావేశంలోవారిని తమ తమ అభి[illegible]లు వివరించవలసిందిగా కోరారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ, కాంగ్రెస్ వాదులలో ఐకమత్యాన్ని సాధించి పార్టీని బలపరచటమే యూనిటీ ఫ్రంట్ ఆశయమని అన్నారు. ఇతరులు అంటున్నట్లు ఫ్రంట్ కొన్ని మంత్రి పదవుల కోసం పోరాడటంలేదని, పదవులు ఫ్రంట్ ఆశయం కాదని కూడ ఆయన అన్నారు. పరిపాలనలోని లోపాలు ఆందోళన కలిగిస్తున్నవని, ఇలాంటివి కొనసాగటానికి అనుమతిస్తే కాలం గడచినకొద్దీ కాంగ్రెసు దెబ్బతింటుందని అందుచేత పరిపాలనను నిష్పక్షపాతంగా ఉంచి వర్గధోరణులను పరిహరింప చేయటం ప్రతి కాంగ్రెసువాదికి కర్తవ్యమని కూడ శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. కాంగ్రెసులో తగవుల మూలంగా ఇదివరకు పార్టీ దెబ్బతిని ఫలితాలు తుడిచిపెట్టుకొని పోగలవని కూడ ఆయన అన్నారు.

ఆ తరువాత ఆయన యూనిటీ ప్రారంభించిన సంప్రతింపులను, మంత్రివర్గ పక్షంలో వ్యాపించు పరివర్తనం తీసికొనిరావటానికి చేసిన ప్రయత్నాలను ప్రస్తావించారు. తాము మంత్రివర్గ పక్షం వారివద్దకు ఎప్పుడు వెళ్లినా ఆ వర్గంవారు ఉత్సాహం చూపక ఫ్రంట్ ... లాడుతున్నారని విమర్శించారని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. ఒకరిద్దరికి మంత్రి పదవులు కావాలని ఇక్కడ ఎవరూ కోరుకుంటలేదని, తాము ఇష్టం చేస్తున్న కోర్కెలు నష్టంటని పదవులకోసం ప్రాకులాడుతున్నారన్న పంతతో మంత్రివర్గ పక్షం తిరస్కరింపటం అధర్మమని కూడ శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. బాధ్యతగల కాంగ్రెసువాదులుగా తాము పరిపాలనాస్థాయిని అభివృద్ధి చేయు విధానాన్ని అమలుపరచటానికి, ప్రజాశ్రేయస్సును, పార్టీ క్షేమానికి అనుగుణంగా వ్యవహరించవలసి ఉన్నదని కూడ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

హామర్‌షెల్డ్ హుటాహుటీ చర్చలు

ఐ. రా. స. న్యూయార్క్, డిసెంబరు 9:— పాట్రిస్ లుముంబాను తక్షణం విడుదల చెయ్యకపోయినట్లయితే బెల్జియన్లను చంపివేస్తామన్న బెదిరింపు వార్తలు ఇక్కడికి అందగానే మిత్రరాజ్యసమితి కార్యదర్శి హామర్‌షెల్డ్ కాంగో సలహా సంఘం సభ్యులందర్నీ సమావేశపరచి వారితో హుటాహుటి చర్చలుజరిపారు. కాంగోలోని మిత్రరాజ్య సమితి సేనలకు సైన్యాన్ని పంపిన 18 రాజ్యాలవారు ఈ సలహా సంఘంలో సభ్యులు. భద్రతా మండలి సమావేశం ముగిసినకొద్ది గంటలలో సమావేశంజరిగినది.

హేస్టింగ్స్ బండా వాకౌట్

లండన్, డిసెంబరు 9:— రొడీషియా, న్యాసాలాండుల మధ్య ఆఫ్రికా ఫెడరేషన్ భవిష్యత్తుపై లండన్‌లో జరుగుతున్న సమావేశంనుండి న్యాసాలాండు ఆఫ్రికన్‌జాతీయ నాయకుడు డాక్టర్ హేస్టింగ్సు బండా, ఆయన అనుచరులు వాకౌట్ చేశారు.

సాయుధబలాల పతాక దినోత్సవంనాడు ఎయిర్ కమొడోర్ హెచ్. ఎస్. ఛటర్జీ సతీమణికి ప్రధాని నెహ్రూ ఇస్తున్న విరాళాన్ని అందుకొంటున్న దృశ్యం

"కాంగోలో ఏర్పడ్డ కొత్త పరిస్థితి మహాపద్రవకరం"

—: x :—

లోకసభలో వాయిదాతీర్మానంపై ప్రధాని నెహ్రూ ప్రకటన

—: x :—

సమితి బలాలను ఉపసంహరిస్తే కాంగోలో అంతర్యుద్ధం అనివార్యమని హెచ్చరిక

ఢిల్లీ, డిసెంబర్ 9:—

కాంగోలో కొత్తగా ఏర్పడిన పరిణామాలు అతి తీవ్రమైనవి. మహా ప్రమాదకరమైనవి. ఇవి మనకొక్కరకే కాదు. అందరకు, ముఖ్యంగా కాంగోకే అసాధారణమైన పరిస్థితిని తెచ్చిపెట్టినవి" అని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో పేర్కొన్నారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్త (కమ్యూనిస్టు) ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ కాంగో పరిస్థితిపై తాను సోమవారంనాడు సవివరమైన ప్రకటన చేస్తానని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"కాంగోలో తమ కార్యక్రమాన్ని కొనసాగించడమా, మానడమా అన్న బృహత్తర సమస్యనే మిత్రరాజ్య సమితి ఇప్పుడు ఎదుర్కొంటున్నది. ఒకవేళ సమితి కాంగోనుంచి ఉపసంహరించుకొంటే అక్కడ పూర్తిగా అరాచకం నెలకొన గలదు. అతి దారుణమైన అంతర్యుద్ధం ప్రజ్వరిల్ల గలదు. విదేశాలు జోక్యం పెట్టుకొనే అవకాశం కూడా ఏర్పడగలదు. అలాగాక సమితి అక్కడనే వుండదలిస్తే చాలా ఎక్కువ కట్టుదిట్టంగా వ్యవహరించగల పరిస్థితిలోనే అది సాధ్యపడ గలదు. ఇప్పుడు కాంగో ఎదుర్కొంటున్న మహా సందిగ్ధావస్థ యిదే."

సమితి బలంనుంచి తమ సేనలను ఉపసంహరించుకొనడానికి కొన్ని దేశాలు నిర్ణయించుకొనడం ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని గురించి పేర్కొంటున్న శ్రీ ఇంద్రజిత్ గుప్త వాయిదా తీర్మానానికి స్పీకర్ అంగీకరించలేదు.

గత రెండురోజులలోను ఇంతకు ముందువున్నదానికన్నా ఏర్పడివుండని పరిస్థితి కాంగోలో ఏర్పడ్డదని, జనరల్ రిఖీ అక్కడి పరిస్థితులను వివరిస్తూ ప్రకటన చేసినప్పటికీ కర్నల్ మొబుటూ ప్రభుత్వం (ఏకాభిప్రాయాన్ని) ధిక్కరిస్తూ, లుముంబా విషయంలో తొందరపడి ప్రవర్తిస్తున్నాడని శ్రీ ఇంద్రజిత్‌గుప్త అన్నారు.

"కాంగో పరిస్థితిని ఇప్పుడు భద్రతాసంఘం చర్చిస్తున్నందున అది ఏమంటుందో చూడడం మంచిది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

సరిహద్దు వివాదం

రంగూన్ చర్చలు సమాప్తమైనవని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 9:

సరిహద్దు సమస్యపై ఇండియా, చైనా ఉద్యోగులు రంగూన్‌లో సాగిస్తున్న చర్చలు పరిసమాప్తమైనవని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

మూడునాలుగు రోజులలో ఇండియా ఉద్యోగులు తిరిగి స్వదేశానికి రాగలరని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆల్జీరియాకు డీగోల్ రాక

అయిన్ టెమూచెంట్, డిసెంబర్ 9:— ఆల్జీరియాకు ఫ్రాన్సు అధ్యక్షుడు జనరల్ డీగోల్ చేరుకున్నారు. ఆరురోజులపాటు డీగోల్ ఆల్జీరియాలో పర్యటిస్తారు.

తాజా వార్తలు
[3 వ పేజీలో]

మంత్రివర్గ విస్తరణపై శ్రీ సంజీవయ్య వైఖరి

—: x :—

భావనగర్ కాంగ్రెస్ మహాసభ అనంతరమే చర్య తీసికొనగల అవకాశం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాదు, డిసెంబరు 9—

భావనగర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో ప్రధాని నెహ్రూ అభిప్రాయాలను తెలుసుకొన్న పిమ్మట రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రి పూనుకోగలరని, ప్రస్తుత పరిస్థితులలో తొందరపాటు తగదని ఆయన భావిస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రి సుముఖంగానే ఉన్నారని, కాని మంత్రివర్గ సమైక్యత, స్నేహ సంబంధాలు వీటిని మంత్రివర్గ విస్తరణ సందర్భంలో దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుందని శ్రీ సంజీవయ్యగారు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. యూనిటీ ఫ్రంట్ ప్రతినిధులుగా కొందరిని మంత్రివర్గంలో చేర్చుకోవాలని కోరితే శ్రీ సంజీవయ్య అంగీకరించకపోవచ్చు. మంత్రివర్గ విస్తరణపై యూనిటీ ఫ్రంట్ చేసిన సూచనను ఆమోదిస్తే తీవ్రపరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పుడే మంత్రివర్గంలో ముగ్గురు యూనిటీ ఫ్రంట్ సభ్యులున్నారు. వీరే ఒక సమస్యగా తయారయ్యారు. అలాంటప్పుడు ఈ ముగ్గురితోపాటు మరి కొందరు ఫ్రంట్ సభ్యులను చేర్చుకోడానికి శ్రీ సంజీవయ్య అంగీకరించకపోవచ్చు.

మంత్రివర్గంలో అదనంగా కొందరిని చేర్చుకోవలసిందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రికి సూచించలేదని రూఢిగా తెలుస్తున్నది. ఆంధ్ర కాంగ్రెసు వాదులలో మంత్రివర్గ విస్తరణపై ఏకాభిప్రాయం ఉన్న పక్షంలో ఇందుకు అంగీకరించగలనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు స్పష్టం చేశారట.

మంత్రివర్గంలో చేర్చుకోవాలికి ఇద్దరిపేర్లను సూచించవలసిందని యూనిటీ ఫ్రంట్ నాయకులను శ్రీ సంజీవరెడ్డిగారు కోరారని, ఈ పేర్లను స్వయంగా తాను ముఖ్యమంత్రికి అందజేయగలనని చెప్పినట్లు మరికొన్నివర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్రీ సంజీవయ్య వైఖరి

కాని మంత్రివర్గ విస్తరణలో తొందరపాటు తగదని శ్రీ సంజీవయ్య అభిప్రాయపడుతున్నారని తెలుస్తున్నది. భావనగర్ కాంగ్రెసు మహాసభ సందర్భంలో ప్రధాని నెహ్రూ అభిప్రాయాలను స్వయంగా అడిగితెలుసుకొన్న పిమ్మట మంత్రివర్గ విస్తరణకు పూనుకోవాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారట.

దీన్నిబట్టి చూడగా ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ జరుగబోదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

కొన్నాళ్లపాటు ఆంధ్ర కాంగ్రెసులో ఈ విభేదాలు ఉండిపోతాయి. ముఖ్యమంత్రి సంజీవయ్యగారు యూనిటీ ఫ్రంట్‌పట్ల అసమంజసంగా ఉందని ఫ్రంట్ నాయకులు విమర్శిస్తున్నారు. అనవసరంగా కాలహరణం చేస్తున్నారని భావనగర్ కాంగ్రెసు మహాసభ వరకు మంత్రివర్గవిస్తరణసమస్యను వాయిదా వేస్తే జనరల్ ఎన్నికలు సమీపిస్తున్నందున కాంగ్రెసు హైకమాండు సహజంగా మంత్రివర్గ విస్తరణకు సమ్మతించకపోవచ్చని ఫ్రంట్ నాయకులు చెప్పుతున్నారు. ఈ పరిస్థితులలో శాసనసభలో తమకున్న మెజారిటీ బలాన్ని ప్రదర్శించి ముఖ్యమంత్రి వైఖరిపట్ల తమ అసమ్మతిని తెలియజేయడానికి యూనిటీ ఫ్రంట్ వారు నిశ్చయించారు.

భద్రతాసంఘంతో టర్కీకి సభ్యత్వం

ఐ. రా. స. కార్యాలయం, డిసెంబరు 9 — భద్రతా సంఘంలో ఒక స్థానానికి నేడు టర్కీ ఎన్నుకోబడింది.

చిలీ, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లకూడా రెండేసి ఏళ్ళపాటు సభ్యత్వం వేరేవే పద్ధతిని నేడు భద్రతా సంఘానికి ఎన్నిక అయినవి.

లుముంబాను తక్షణం విడుదల చెయ్యాలి'

—x—

లేకపోతే బెల్జియన్లను చంపివేస్తామని మొబుటూ, కసావుబూలకు అల్టిమేటం

లియోపాల్డ్‌విల్లి, డిసెంబర్ 9—

నిర్బంధంలో ఉన్న పాట్రిస్ లుముంబాను 24 గంటలలో విడుదల చేయకపోయినట్లయితే స్టాన్లీ విల్లిలోని యూరపియన్ల నందర్నీ బందీలుగా పట్టుకొని, ఇష్టంవచ్చినంత మందిని చంపివేస్తామని బెదిరిస్తూ ఓరియంటల్ రాష్ట్ర అధికారులు నేడు కాంగో అధ్యక్షుడు కసావుబూకు, కర్నల్ మొబుటూకు వర్తమానాలు పంపారు.

స్టాన్లీవిల్లిలో యూరపియన్లు దాదాపు వెయ్యిమంది వరకు ఉన్నారు. వారిలో ఎక్కువ భాగం అంతా బెల్జియన్లు. వర్తమానాలు కేబుల్‌ద్వారా అందజేయబడ్డాయి.

లుముంబాను విడుదల చెయ్యడానికి కేబిల్సులో 48 గంటలు వ్యవధి పేర్కొనబడినప్పటికీ అగడువు నేటిరాత్రితో ముగియనున్నదని తెలుస్తున్నది.

స్టాన్లీవిల్లిలోని మిత్రరాజ్యసమితి ప్రతినిధికి కూడా హోరియంటల్ అధికారులు ఇదేవిధమైన అల్టిమేటమ్‌ను నిన్ననే అందజేశారు.

లుముంబాను బలవంతంగా ... ఓరియంటల్ రాష్ట్రం ... లుముంబాకు అండగా ఇక్కడ ... బలగం ఉన్నది. స్టాన్లీవిల్లి జిల్లా కమిషనరు బర్నార్డ్ సలామూ పదిరోజుల క్రిందట గుర్తుకార్బుల తనిఖీ సందర్భంలో అనేకమంది బెల్జియన్లను అరెస్టు చేశాడు. ఐయితే మిత్రరాజ్యసమితి జోక్యం కొన్నపిదట వారందర్నీ తర్వాత విడుదల చెయ్యడం జరిగింది.

... బెల్జియన్లు ... స్టాన్లీవిల్లి జిల్లాకమిషనర్ సలామూ నిన్నటి దినం సమితి అధికారులకు తెలియజేశాడు.

స్టాన్లీవిల్లిలోని విదేశ పరిశ్రమలు, వాణిజ్య సంస్థలను జాతీయం చేస్తున్నట్లు నిన్నటిదినం అతడు ఒక డిక్రీకూడా జారీచేశాడు.

"ఉత్తరప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి శ్రీ గుప్త తనమంత్రుల జీతాలను తగ్గించి వేస్తున్నారు—శ్రీ గుప్త ముఖ్యమంత్రి కాకుండాపట్ల మంత్రివర్గ పక్షం ఎందుకు ప్రాతికూల్యం ప్రదర్శించిందో ఇప్పుడు తెలుస్తోందా?

గుంటూరులో
శ్రీమతి మద్ది కాలాత్రిపురసుందరమ్మ గవర్నమెంట్ పాలిటెక్నిక్
ప్రారంభోత్సవం ... ఆవరణలో
11—12—60 ఆదివారం సా. గం. 5 లకు జరుగును.
ప్రారంభకులు: డాక్టర్ బి. గోపాలరెడ్డి
(కేంద్ర ... మంత్రి)
అధ్యక్షులు: శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు
(ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు విద్యాశాఖామంత్రి)
అతిథులు: అందరు విద్యార్థులు ప్రార్థితులు.
పాలిటెక్నిక్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు.

నిద్రాణ శక్తులను మేలు కొల్పిన పంచాయతీరాజ్

—: x :—

రాష్ట్ర సమాజాభివృద్ధి శాఖా మంత్రుల సభలో ప్రధాని నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:—

దేశంలో ప్రస్తుతం సంభవిస్తున్న మార్పులన్నింటిలో పంచాయతీ రాజ్ అత్యంత విప్లవాత్మకమైన సంఘటన అని ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు.

పంచాయతీ రాజ్ అమలు జరుపడంతో ఇన్నాళ్లుగా నిద్రాణమై ఉన్న సృజనాత్మక శక్తులన్నీ ఒక్కసారి విజృంభించి దేశం మొత్తం స్వరూపాన్నే మార్చివేస్తున్నాయని ఆయన అన్నారు.

రాష్ట్ర సమాజాభివృద్ధి శాఖల మంత్రుల సమావేశంలో మొదటిసారిగా ప్రసంగిస్తూ పంచాయతీ రాజ్ ప్రాముఖ్యాన్ని ... శ్రీ నెహ్రూ విశ్లేషించారు.

మొత్తం భారతదేశం రూపురేఖలను పంచాయతీరాజ్ పద్ధతి మార్చివేయగలదని ప్రధాని నెహ్రూ యిలా అన్నారు:

"భారతదేశంలోని లక్షలాది ప్రజల మనస్సులను మార్చడమే సమాజాభివృద్ధి కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. గ్రామీణులలోను, ప్రభుత్వోద్యోగులలోను పంచాయతీరాజ్ పెద్ద మార్పుతీసికొని వచ్చింది."

దేశంలో ప్రస్తుతం అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల సందర్భంలో యంత్రాలకంటె పరిపక్వదశనొందిన మానవులు చాల అవసరమన్నారు. యంత్రాలవల్లనే అభివృద్ధి జరగదని, మానవ నైజంలోని మార్పువల్లనే అభివృద్ధి జరుగగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

మనుష్యుడు క్రమాను గతంగా ఉపయోగించే కొత్త కొత్త పరికరాలవల్లనే పరిశ్రమలు మారుతూ వచ్చినవని, అందుచేత పాతపద్ధతుల యంత్ర పరికరాలను, సాధనాలకు విడనాడాలని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని సామాన్య రైతులు అవకాశాలు కల్పిస్తే, వారు కొత్తవారికంటె ముందుకే రాగలరని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే వారందరు గ్రామీణప్రజల మనస్తత్త్వాన్ని మార్చడమే తమ ధ్యేయంగా భావించాలని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

టోక్యో, డిసెంబరు 9:— 28 రోజులపాటు ఇరాన్, ఎథియోపియా, ఇండియా, నేపాల్ దేశాలలో పర్యటించిన అనంతరం జపాన్ యువరాజు అకిహిటో, రాకుమారి మిచికో నేడు టోక్యో నగరాన్ని చేరుకొన్నారు.

'వర్జినియా పొగాకు విదేశ సరుకు, విదేశాల నుంచి భారతదేశంలోకి దిగుమతి చేయబడుతున్నది అని పొరపాటుగా నమ్మకం. వర్జినియా దిగుమతి చేయబడుతున్న పొగాకు కాదు. అనుకూల శీతోష్ణ స్థితియున్న గుంటూరుప్రాంతములో పండించబడే పేరే రకపు పొగాకు, విదేశ సిగరెట్ నిర్మాతల వల్ల భారతీయ వర్జినియా పొగాకు అపారంగా ఎగుమతి చేయబడుతుండు అని ఇట్టి భారతదేశం అత్యుత్తమ రకమును ... ఎగుమతి చేయుచున్నది.

పొగాకు గాధ...



పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

గుంటూరు-57
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT. 706 TEL
Greens' Advtg.

వెకో విరోచన చాక్లెట్
మెం పెట్టును.
తియ్యగా వుండును. అన్ని కొట్లలో దొరకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2.

క్యాస్టోఫిన్
క్యాస్టర్ ఆయిల్ యొక్క చాక్లెట్
రుచికరమైన చాక్లెట్ భేదిమందు

వత్ని

చౌక ధరతో లోకప్రసిద్ధియున్న సబ్బు అలో పుష్పములవలె తాజాగావుండే వత్ని కంటె మంచిసబ్బు మరొకటి మీకు దొరకదు. నిలవుండే దాని మల్లెల సువాసన మీకు మనోల్లాసము గలిగించును. చివరి రేకు వరకూ తాజాగా సువాసనతో కూడి వుంటుంది. వత్ని 'బేబీ' కూడ 18 నయాపైసలు (పన్నులు అదనము)

వత్ని గోద్రెజ్ ఉత్పత్తి

సంగ్రహ ప్రకటనలు

కావలెను

టి ఆర్ ఐ (ప్రొఫెషనల్‌వారు) పవరుమోటార్లు 3 ఫేజ్ మోటార్లు, పంపు సెట్లు వగైరాలకు ప్రతిజిల్లాలో డిస్ట్రిబ్యూటర్లు కావలెను. వివరములకు: పేప్ ఫీల్డ్ ఏజెన్సీస్, కోయంబత్తూరు 9.

టెండరు

రాజమండ్రి మునిసిపాలిటి

ఆలోపతిక్ ఔషధములు వగైరా సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు రాజమండ్రి మునిసిపల్ కమీషనరుగారిచే 26—12—60 సా. 3 గం. వరకు కోరబడుచున్నవి. మిగతా వివరములు పనిరోజులలో ఆఫీసు నుండి పొందవచ్చును.

మహమ్మద్ బషీర్ అహ్మద్, కమీషనర్.

అమ్మకము

సినిమా హాలుకు, బ్యాంకు బిల్డింగుకు **తగిన భూమి సికింద్రాబాదు** జేమ్సు స్ట్రీటుమీద, **మూడు** మెయిన్‌రోడ్ల జంక్షనులో ఏరియా **సుమారుగా 7000** మరియు 4000 చ. గ. అమ్మబడును. చ. గ. 1 కి సుమారు రు 60 — **వివరములకు:** బర్మన్ బ్రదర్సు, గన్ ఫౌండ్రి, హైదరాబాద్—టెలిఫోన్: 35032.

టెండరు నోటీసు

పెనుగొండ పంచాయతీ

పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ పంచాయతీ **సెక్షనుకు** 1961—62 సం.రమునకు కావలసిన **పేపర్**, వానా వగైరాలు సప్లయిచేయుటకు సదరు **పంచాయతీ** కార్యనిర్వాహకోద్యోగిగారిచే సీల్డు **చేయబడిన** టెండర్లు పంచాయతీ కార్యాలయములో ది 23—12—'60 తేదీ సాయంత్రము గం. 4—00 ల వరకు తీసుకొనబడును. సదరు **టెండర్లు** అదేరోజున సాయంత్రము 4—30 **గంటలకు** హాజరయిన టెండరుదార్ల సమక్షమున **తెరువబడును.** టెండరు వేయదలచినవారు, **రు 150—లు** ధరావతు చెల్లించి సదరు రశీదు **టెండరుతో** జతపరచవలెను. ధరావతులేని **టెండర్లు** అంగీకరింపబడవు. టెండరు షరతులు తదితర సమాచారములు యీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం.) కె. నాగేశ్వరరావు, కార్యనిర్వాహకోద్యోగి.

గూడూరు పట్టణ వరదబాధితులకు సహాయం

గూడూరు, డిశంబరు 6:—

గూడూరు పట్టణంలో ఇటీవల వరదలకు దెబ్బతిన్న ప్రజలకు సహాయంగా 9,250 రూపాయలు మంజూరు అయినట్లు కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణ పత్రికలవారితో చెప్పారు. కలెక్టరువెంట అసిస్టెంటు కలెక్టరు కుమారి ఎస్. ఎస్. రమేష్, తహసిల్దార్ శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం, శాసనమండలి సభ్యులు శ్రీ పి. వి. కృష్ణారెడ్డి ప్రభృతులు వున్నారు. వారు దెబ్బతిన్న పంటలు పరిశీలించారు.

కలెక్టరుగార్కి ఇప్పు రెవిన్యూ వగైరాలు కోరుతూ విజ్ఞప్తులు సమర్పించబడినాయి. గూడూరువద్ద దెబ్బతిన్న జాతీయ రహదారిని పునర్నిర్మించవలెనని కోరారు.

పంపా నదిపై రిజర్వాయరు

తుని, డిసెంబర్ 8:—

పంపాప్రాజెక్టు కమిటీ ప్రసిడెంట్ శ్రీ ముప్పన రామారావుగారున్ను ప్రాంతీయ రైతులున్ను ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఆటవిశాఖ మంత్రి శ్రీ పెల్లిపూడి పల్లంరాజుగార్ని తేటగుంట గ్రామంలో కలుసుకొన్నారు. తుని తాలూకా తూర్పుగోదావరిజిల్లాలోని దైన్యపుటేకన్నీ కేవలం వర్షాధారప్రాంతమై తరుచు కరువు కాటకములకు ఆలవాలమై నిత్యంతానుభవించు కష్టములను విన్నవించుకున్నారు. ఈ పంపానదికి ఎప్పటి కెటుకాబడినిద్ధంగాయున్న రిజర్వాయర్ వెంటనే యీ సంవత్సరంలోనే మంజూరుచేయించి యీ ప్రాంతమును సుభిక్షంచేయించగోరుచూ ఒక విజ్ఞప్తి సమర్పించిరి. మంత్రివర్యులు ఉచితరీతిని తగు సమాధానమిచ్చారు.

శ్రీ శార్వరినామ సంవత్సర మార్గశిర బహుళ సప్తమి
1960 డిశంబర్ 10, శనివారం
బహుళ సప్తమి రాత్రి 3—18 వరకు
పుబ్బ పగలు 2—1 వరకు
వర్జ్యం:రా 10—48నుండి 12—33వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 10, శనివారం

భారత జాతీయత

స్వాతంత్ర్య సంపాదనానంతరం భారతదేశం ప్రజాస్వామ్య విధానానుగుణంగా ఆర్థికాది వివిధ రంగాలలో అనుదినాభివృద్ధిని సాధించగల్గినా, కుల, మత, భాషా దురభిమాన ప్రకోపాలచే ఇటీవల దేశంలో పలుతావులందు జాతీయైక్యభావ భంజకమైన విషవ శక్తులు విజృంభించడం శోచనీయం. ఈ కారణంచేతనే రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ ప్రభృతి అగ్రనాయకులు పదేపదే జాతీయ సమైక్యావశ్యకతను గురించి ప్రజల నుద్బోధించవలసిన అవసరం ఏర్పడుతున్నది.

'వందేమాతరం' ఉద్యమం మొదలు 'సత్యాగ్రహ' సమర పర్యంతం నడిచిన స్వాతంత్ర్య మహాక్రతువుకు పర్యవసానంగా దాస్య విముక్తిపొంది స్వతంత్ర భారత పునర్నిర్మాణానికై పంచవర్ష ప్రణాళికలు రూపొందించుకుంటూ ఉన్న మనం, ఈనాడు జాతీయైక్యావశ్యకతను గురించి పదే పదే హెచ్చరింప చేసుకోవలసిన దుస్థితిలోనే ఇంకా వుండడం నిజంగా విషాదకరమే.

జాతీయైక్యభావం లోపించి నందువల్లనే గత చరిత్రలో భారతదేశం అనేక పర్యాయాలు చిన్నాభిన్నమై దాస్యక్లేశాల పాలుగావడం జరుగుతూ వచ్చింది. అట్టి చరిత్ర పునరావృత్తం కావడం ఏ భారతీయుడూ కలలోకూడా కోరుకోడు. కాని, కోరకున్నా, భారతీయులు తమ జాతీయతను విస్మరించేటట్టయితే, అలాంటి దుష్ఫలితాలు సంప్రాప్తించవన్న హామీ యేమున్నది?

వైవిధ్యంలో సమైక్య సిద్ధిని లక్ష్యంగా ఉపాసించే మనకు నిజానికి, ఏ కుల, మత, భాషా విభేదాలూ ప్రతిబంధకాలుగా పరిణమించరాదు. పైపెచ్చు అవి సాధన భూతాలు కావలసిఉంది. కాని, ఇటీవల దేశంలో చెలరేగే ప్రతీపశక్తులను చూచినప్పుడు, వైవిధ్యమే మనకుప్రధానమై, సమైక్యమన్నది బొత్తుగా మరుగున పడిపోతున్నట్లు తోస్తుంది. పరిస్థితులు మరింత విషమించకముందే ఈ మహా ప్రమాదం నుండి మనం తప్పించుకోడం అవసరం.

మన రాజ్యాంగచట్టం లక్షించిన 'లౌకిక రాజ్యం' ఈప్రమాద నివారణకై ఉద్దేశించబడినట్టిదే. కుల, మత, భాషా విభేదాలకు అతీతులం కావలసిందని ఆ లక్ష్యం మనకు ఉద్బోధిస్తున్నది. అయితే, వాటిని రద్దుచెయ్యడానికి, రాజ్యాంగచట్టం పూనుకోలేదు. వాటికి అతీతంగా వ్యవహరించే తీరు తెన్నులను నిర్దేశించి చూపింది. కాని, మనం ఆ దారుల ననుసరిస్తున్న జాడ కనిపించడం లేదు.

మతాల నతిక్రమించే మతాభిమానం, భాషల నతిక్రమించే భాషాభిమానం మనం అలవరచుకోవాలి. అవి దురభిమానంగా పరిణమించినప్పుడే ప్రమాదం. రాజస, తామసాహంకార ప్రేరితం రాకుండా, సంపూర్ణ సత్వశుద్ధిగల మతాభిమానం గాని, భాషాభిమానంగాని, మన లక్ష్య ప్రాప్తికి సాధన భూతములు కూడా అవుతాయి. కాని, దురదృష్టవశాత్తూ, ఆ సత్త్వనిష్ఠ మనలో లోపించిపోతున్నది.

ప్రస్తుతః మతంలోగాని భాషలో గాని ఎట్టి కాలుష్యమూ లేదనడానికి గాంధి మహాత్మునివంటి దేశభక్తుల జీవితాచరణలే సాక్ష్యం. గాంధిజీ తాను హిందువునని సగర్వంగా చెప్పుకున్నాడు. తన అహింసా సాధనకు ఆస్తిక్యం, దైవభక్తి ఆధారంగా చేసుకున్నాడు. మత విశ్వాసం ఆయన జీవిత సాధనకంతకూ ఏడుగడ అయింది. కాని, ఆయన విశ్వసించిన మతం మత విభేదాల కతీతమైనది.

మహాత్ముని భాషాభిమానం కూడా అట్టిదే. ప్రాంతీయభాషల నభిమానించి, తన మాతృభాష యైన గుజరాతీభాషా వికాసానికి ఎంతగానో కృషి చేశాడు. అయినా, భారత జాతీయైక్య భావ ప్రేరితుడై హిందీ ప్రచారానికి తన సర్వశక్తులూ ధారపోశాడు. ఆయన మాతృ భాషాభిమానం జాతీయ భాషాభిమానంలో అంతర్లీనమై పోయింది. ప్రాంతీయ భాషలతో ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం అపేక్షించిందికూడా ఆయనే.

భాషా రాష్ట్రాలు భారతీయతకు ఏ విధంగా విరుద్ధాలు కావో దీనివలన స్పష్టం. శ్రీ అరవింద యోగి వంటి మహనీయులు కూడా భాషారాష్ట్ర నిర్మాణాన్ని ఆసించి ఆశీర్వదించారు. వెనుక, ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను సమ్మానించిన సందర్భంలో — అప్పటికి ఆంధ్ర రాష్ట్రం సిద్ధించలేదు.— రాష్ట్ర నిర్మాణావశ్యకతను గురించి ఆనాడు ఆయన చేసిన హెచ్చరిక ఎన్నటికీ మరపురానిది. అదే సందర్భంలో ఆయన భారత జాతీయైక్యాన్ని గురించి కూడా ప్రస్తావిస్తూ, భారత జాతీయైక్య భావాని కొక విధమైన స్థిరత్వం ఏర్పడ్డదని కూడా ఉద్ఘాటించారు.

వారి వాక్యాలు నమ్మ కావడానికి వీలులేదు కనుక, భారత జాతీయతకు ఇక విచ్ఛిత్తి ఉండబోదనే విశ్వసించవచ్చు. మరి యీ విక్షేపాలు? అవి మన అప్రమత్తతను బోధపర్చడానికి హెచ్చరికలు. భారత జాతీయత మనలో మరింతగా సుప్రతిష్ఠితం చెయ్యడానికి నిర్దేశించబడ్డ ప్రేరణలు. వీటిని మనం సద్వినియోగం చేసుకుని, విక్షేపాలు తొలగ ద్రోసుకుంటూ, భరత మాతృ చరణ ధ్యానైక తత్పరులం కావడమే కావలసినది.

భారత సైన్యాధ్యక్షుడు జనరల్ తిమ్మయ్య ఈ మధ్య ఒక సందర్భంలో ప్రసంగిస్తూ, తమ సైన్యంలో ప్రాంతీయ తత్వాలకు అవకాశం లేదనీ, ప్రతి సైనికుని లక్ష్యమూ భారత జాతీయతే అనీ అన్నారు. ఈ విశాల దృష్టిని ప్రతి భారతీయుడూ అలవరచుకొని భారత జాతీయతను తన మానస సింహ పీఠిపై పట్టాభిషిక్తం చెయ్యడం అవసరం.

సోవియెట్ యువజన ప్రతినిధివర్గం

కలకత్తాకు రాక

కలకత్తా, డిసెంబరు 8:—

ప్రస్తుతం ఇండియాలో పర్యటన జరుపుతున్న సోవియెట్ యువజన ప్రతినిధి వర్గం సభ్యులు నిన్న ఇక్కడికి వచ్చారు.

ఇక్కడి, విద్యార్థి సంఘం వారు, భారత సోవియెట్ సాంస్కృతిక సంఘం, తదితర సంస్థల వారు వీరికి స్వాగత మిచ్చారు.

అమెరికానుంచి గోధుమ

విశాఖపట్నం, డిసెంబర్ 8:—

అమెరికానుండి 11,000 టన్నుల గోధుమలతో ఒక ఓడ నిన్న కొచ్చిన్ రేవుకు వచ్చింది. ఈ గోధుమ కేంద్ర ఆహారధాన్యాల గిడ్డంగి భద్రం చేసింది.

సభలు: సమావేశాలు

11—12—60 ఉదయం గం. 9 లకు ఆంధ్రభాష్య (గోపాలపురం) పంచాయతీ కార్యాలయ సమావేశం ఆవరణలో (శ్రీకాకుళంలో) వ్యాసాలతో జరుపబడును.

తెలంగాణా కౌలుదార్ల హక్కులకు రక్షణ

—:x:—

శరణార్థుల ఆస్తులచట్టం మూలంగా కేంద్రాన్ని ప్రత్యేక హామీ కోరినట్లు మంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 9:—

1960 వ సంవత్సరపు శరణార్థుల ఆస్తుల చట్టంవలన హైదరాబాద్ కౌలుదారి చట్టంలోని కౌలుదారుల హక్కులకు, రక్షిత కౌలుదారుల హక్కులకు భంగం కలుగకుండా హామీ ఇయ్యవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరినదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభలో తెలియచేశారు.

శరణార్థుల ఆస్తుల ఆంధ్రప్రదేశ్ సవరణ బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ, రాష్ట్రంలోని అలాంటి కౌలుదారుల హక్కులకు ముప్పు వాటిల్లితే కేంద్ర శాసనానికి ఒక సవరణ చేయాలని కేంద్రానికి సూచించామని, కేంద్ర ప్రభుత్వ సమాధానం కోసం ఎదురు చూస్తున్నామని ఆయన చెప్పారు.

అంతకుముందు శ్రీ బ్రహ్మానందరెడ్డి బిల్లును ప్రవేశపెడుతూ 1951 వ సంవత్సరపు శరణార్థుల ఆస్తుల చట్టం ఒకేఆస్తిపై శరణార్థులకు, శరణార్థులు కానివారికి హక్కుఉంటే అలాంటి సందర్భాలను చక్కచేయటం కోసం పార్లమెంటు చేయబడినదని; శరణార్థులు కానివారు తమ ఆస్తిని విభజించుకొని తీసికొనుటానికి శాసనంలో కాలపరిమితి విధించబడలేదు కనుక అలాంటి ఫిర్యాదులు ఇప్పటికీ సమోదు చేయబడుతున్నవని చెప్పారు.

ఈ పనిని త్వరగా ముగించివేసే ఉద్దేశంతో 1960 వ సంవత్సరపు సవరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించినదనీ, ఈ చట్టం ప్రారంభమైన తర్వాత సంవత్సరం దాటితే ఈ ఫిర్యాదులు నమోదుచేసేవీలు లేదని కూడ ఆయన చెప్పారు.

శరణార్థులు కానివారి ఫిర్యాదులతో కొన్ని రాష్ట్రాల జాబితాలోని విషయాలకు సంబంధించినవిగా ఉండవచ్చును కనుక పార్లమెంటు సవరణ అమలు కావటం కోసం రాష్ట్రాలు కూడ 1960 సెప్టెంబరులో ఇలాంటి శాసనం చేయాలని కేంద్ర ప్రభుత్వం వాంఛించినదని మంత్రి వివరించారు.

సెప్టెంబరులో శాసనసభ సమావేశం లేదు కనుక 1960 అక్టోబరు 15 నుంచి ఇది అమలులో ఉండటం కోసం గవర్నర్ ఒక ఆర్డినెన్సు జారీచేశారనీ, ప్రస్తుతం ఆ ఆర్డినెన్సు అమలులో ఉన్నదని కూడ శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

1950 వ సంవత్సరపు హైదరాబాద్ కౌలుదారీచట్టంలోని కౌలుదారుల హక్కులకు దానివలన ఎలాంటి భంగం రాకుండా ఉండాలని శ్రీ కె. ఎల్. నరసింహారావు (సి. డి. ఎల్. ఎఫ్.) ఒక సవరణ ప్రతిపాదించారు.

ఈ సవరణను శ్రీ జి. యల్లమందారెడ్డి (సి.డి. ఎల్. ఎఫ్.) శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్రపార్టీ) బలపరచారు.

ఈ విషయంలో స్పష్టీకరణ ఇయ్యవలసిందిగా కేంద్రాన్ని కోరిఉన్నామని, అందుచేత ఈ సవరణకు 'బిల్లులో చేర్చవలసిన అవసరం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తన సమాధానంలో చెప్పారు.

ఆర్థికమంత్రి హామీపై శ్రీ నరసింహారావు తన సవరణను ఉపసంహరించుకొనగా సభ బిల్లును ఆమోదించింది.

అంతకుముందు శాసనసభ అదనపు గ్రాంట్లకు సంబంధించిన సప్లిమెంటరీ డిమాండ్లను ఆమోదించింది.

ఆదిలాబాద్, హైదరాబాద్, మహబూబ్ నగర్, మెదక్‌ల జిల్లాబోర్డుల సభ్యుల పదవీకాలాన్ని పెంచే ఒక బిల్లు ప్రాంతీయ సంఘానికి పంపబడింది.

హామర్‌షెల్డ్‌పై కయిరో నిశిత విమర్శ

కాంగోలో సామ్రాజ్యవాదుల కోసం సమితి సేన పనిచేసిందని ప్రకటన

కైరో, డిసెంబరు 8:—

కాంగోలో మిత్రరాజ్య సమితి సైన్యంతో పని చేస్తున్న తన ఏజెంట్లను ఉపసంహరించుకోవడానికి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నిర్ణయించుకున్నట్లు అధికార ప్రకటన కైరో రేడియో నిన్న రాత్రి ప్రసారంచేసింది.

ఈ ప్రకటన ప్రసారానికి 25 నిమిషాలు ముందు కాంగోలో శ్రీ హామర్‌షెల్డ్ కన్పుడుట్ల విధానాన్ని అవలంబించారనీ, ఈవిధాన సామ్రాజ్యవాదుల విధానాన్ని అమలు జరిపిందనీ, కాంగోలో మిత్రరాజ్య సమితి సేనలు వారి చేతులలో పెట్టారనీ ఈ ప్రకటన ఆరోపించింది.

"మిత్రరాజ్య సమితి సైనిక నాయకత్వం పక్షపాతబుద్ధితో వ్యవహరించకుండటంవల్ల సామ్రాజ్యవాదం, కాంగోలోని దాని ఏజెంట్లు బలపడడం జరిగింది. ఈవిధంగా అంతర్యుద్ధ ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రమాదానికి మొట్టమొదట బలి ఆయేది కాంగోలీస్ ప్రజలే", అని ఆ ప్రకటన తెలియజేస్తున్నది.

కాంగోలీస్ జాతీయ వాదులపట్ల, ముఖ్యంగా ఇప్పుడు అరెస్టు అయిఉన్న శ్రీ పాట్రిస్ లుముంబాపట్ల అక్రమపరిస్థితిని సాగనిస్తావుంటే సమితి ప్రతినిధులు చూస్తూ వూరుకున్నారని కూడా ఈ ప్రకటన ఆరోపిస్తున్నది.

'రాజాజీ ప్రసంగం అసెంబ్లీ హక్కులకు భంగకరం కాదు'

—:x:—

రాష్ట్ర శాసనసభకు హక్కులసంఘం సిఫార్సు

హైదరాబాద్, డిసెంబర్ 9—

శ్రీ సి. రాజగోపాలాచారి శాసన సభ హక్కులను తిరస్కరించారని అనడానికి ఆస్కారమేమీ కనుపించడం లేదని, అందుచేత ఈ వ్యవహారాన్ని శాసన సభలో ఇక నిలుపు చేయవచ్చుననీ శాసనసభ హక్కుల సంఘం సిఫార్సు చేసింది.

శాసనసభ హక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీ గోపాల్‌రావ్ ఎక్‌బోటే నేడు తమ నివేదికను అసెంబ్లీకి సమర్పించారు. శ్రీ సి. రాజగోపాలాచారి శాసనసభ హక్కులను తిరస్కరించాడని అనడానికి ఆస్కారం కనపించడం లేదని హక్కుల సంఘం సభ్యులంతా ఏకగ్రీవంగా అభిప్రాయపడినారని ఆయన అన్నారు.

శ్రీ సి. రాజగోపాలాచారి చండీఘర్‌లో ఇచ్చిన ఒక ఉపన్యాసాన్ని పురస్కరించుకుని శాసనసభ హక్కులకు ఈ ఉపన్యాసం భంగకరంగా ఉన్నదనే తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభలో నలుగురు సభ్యులు ప్రతిపాదించడం జరిగింది. శ్రీ సి. రాజగోపాలాచారి ఆ ప్రసంగంలో ఈ క్రింది మాటలు అన్నట్లు తెలుస్తున్నది. "శాసన సభలో కాంగ్రెస్ ప్రతినిధులుగా ఉన్న సభ్యులు ఏ ఫస్ట్‌క్లాస్ మాజిస్ట్రేటైనా అరెస్టు చేయుడానికి వీలున్నవ్యక్తులు, వీరు తగినంత జీవనోపాధిలేని వ్యక్తులుకూడా."

ఈ ప్రసంగాన్ని పురస్కరించుకుని నలుగురు శాసనసభ్యులు శాసనసభలో ప్రివిలేజి తీర్మానాన్ని తీసుకుని వచ్చారు.

ఈ తీర్మానంపై శాసనసభలో రెండు పర్యాయాలు చర్చ జరిపిన తరువాత, ఈవిషయం హక్కుల కమిటీకి పరిశీలనార్థం సమర్పించబడింది. నేడు హక్కులకమిటీ శాసనసభకు సమర్పించిన నివేదికపై శాసనసభ రేపు చర్చ జరుపగలదు.

ఈవిషయంపై హక్కులసంఘం ఇంకా ఈ క్రింది నిర్ణయాలకు వచ్చింది.

1. శ్రీ సి. రాజగోపాలాచారి మదరాసునివాసి అయినప్పటికీ ఆయన తన ప్రసంగం పంజాబ్ రాష్ట్రానికి చెందిన చండీఘర్‌లో చేసి ఉన్నప్పటికీ, ఆయన ప్రసంగం శాసనసభా హక్కులకు భంగం కలిగించేదిగా ఉన్నదనే ఫిర్యాదును విచారించే అధికారం ఆంధ్ర శాసనసభ కున్నది.

2. 1960, ఏప్రిల్, 20 వ తేదీన శ్రీ ఖాడిల్కర్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన హక్కుల తీర్మానంపై స్పీకర్ ఇచ్చిన రూలింగుమ రాష్ట్రాల శాసనసభలు పాటించి తీరాలనే నిబంధన లేదు.

3. 1960 మార్చి 26 వ తేదీన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో ప్రకటించబడిన శ్రీ రాజాజీ ప్రసంగం, ఆ ప్రసంగంలో శాసనసభ్యులపై ఆయన చేసిన వ్యాఖ్యలు రాజాజీ చేసినట్లు బుజువు కాలేదు.

సరిహద్దుపై ఇండియా చైనా ఉద్యోగుల చర్చ

బారాహోతీ ప్రసక్తి రాలేదని ప్రధాని శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 8:—

ఇండియా, చైనాల ఉద్యోగుల మధ్య యిటీవల సరిహద్దు సమస్యపై జరిగిన చర్చలలో బారాహోతీపై ప్రత్యేకచర్చ ఏదీ జరగలేదనీ, అది మొత్తంమీద సమస్యలో భాగంగానే చర్చించబడి వుండవచ్చుననీ భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

డాక్టర్ రాం సుభాగ్‌సింగ్ ప్రశ్నకు జవాబిస్తూ చైనాతో సరిహద్దుపై పెద్దఎత్తున వివాదం సంభవించడానికి పూర్వమే బారాహోతీ విషయంలో వివాదం పెక్కు సంవత్సరాలుగా కొనసాగుతున్నదనీ, ఈ ప్రాంతంలోకి సాయుధులైన చైనీస్ గాని, భారతీయులు గాని పోరాదనే నిర్ణయం జరిగిందనీ, నిరాయుధులైన పోలీసులు మాత్రం అక్కడకు పోవచ్చుననీ శ్రీ నెహ్రూ అన్నారు. భారతప్రభుత్వపు రెవెన్యూ ఉద్యోగులు అక్కడకు వెళ్లి కొన్ని మాసాలు మకాం వేస్తూ వుంటారని కూడా ఆయన అన్నారు.

పత్రికలలో ముందుగా నివేదికల ప్రకటన

సక్రమపద్ధతి కాదని అసెంబ్లీ స్పీకరు సూచన

హైదరాబాద్, డిశంబర్ 8:—

ముఖ్యమైన కమిటీ రిపోర్టులను తదితర విషయాలను శాసనసభకు ముందు సమర్పించకుండానే పత్రికలలో ప్రకటించడం సక్రమమైన పద్ధతి కాదని సభాపతి శ్రీ కాశీశ్వరరావు ప్రభుత్వానికి నిన్న తెలియ జేశారు.

అయితే, శాసన సభ్యులకు, పత్రికలకు, వాటిని ఏకకాలమందు విడుదల చేయవచ్చునన్నారు.

పరిపాలన సంస్కరణల సంఘం చేసిన సిఫార్సులు, సభ్యులకు తెలియజేయకముందే పత్రికలలో ప్రకటింపబడ్డాయని ప్రతిపక్ష సభ్యుడు సభాపతికి తెలియజేయగా పైవిధంగా ఉదహరించిన సూచన చేశారు.

నంద్యాలలో వాతావరణ పరిశోధన కేంద్రం

—:x:—

తృతీయ ప్రణాళికాకాలంలో నెలకొల్పబడుతుందని వ్యవసాయమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 9:—

తృతీయ ప్రణాళికా కాలంలో నంద్యాల వ్యవసాయ పరిశోధన స్టేషన్‌లో వాతావరణ పరిశోధన కేంద్రం నెలకొల్పబడుతుందని వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి ఇవాళ శాసన సభలో ప్రకటించారు.

ఈ పరిశోధన కేంద్రం పత్తి, జొన్న పంటలకు ఉపకరిస్తుంది.

వరంగల్, రాజేంద్రనగర్ పరిశోధనస్టేషన్‌లలో ఇటువంటి వాతావరణ పరిశోధనలు ఇప్పుడు జరుగుతున్నాయని శ్రీ పి. రాజగోపాలనాయుడు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయ మంత్రి వివరించారు.

గుంటూరు జిల్లాలో లామ్, వ్యవసాయ పరిశోధన స్టేషన్‌తో మేలురకపు జొన్నవిత్తనాల పరిశోధనలు జరుగుతున్నాయని ఈ సభ్యుడు వేసిన మరొక ప్రశ్నకు సమాధాన మిస్తూ, మంత్రి తెలియజేశారు.

ద్వితీయ ప్రణాళికలో చేనేత పరిశ్రమకు కేటాయించిన రు. 429—25 లక్షలలో రు. 362—78 లు ఇంతవరకు ఖర్చు చేశారని శ్రీ వి. విశ్వేశ్వరరావు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ తెలియజేశారు.

సహకార సంఘాలలో చేరని చేనేత పనివారలను సంఘాలలో సభ్యులుగా చేర్చుకుని సంఘ నిధివల్ల కలిగే లాభాలను వారికి కూడా కలుగజేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో మొదటి నాలుగు సంవత్సరాలలో 25,982 మంది చేనేత పనివారలను సహకార సంఘాలలో సభ్యులుగా చేర్చుకున్నారనీ, రు. 7.95 లక్షలు వీరికి వాటాధనంగా అప్పులు ఇవ్వడానికి ప్రభుత్వం ఖర్చు చేసిందనీ శ్రీ లక్ష్మణ్ చెప్పారు.

[illegible]

మనువు - సద్రూప

నిన్న సంతాన నిరోధకోద్యమాన్ని గురించి కొంత వ్రాశాను.

అసలు మానవజాతి పుట్టుక, అభివృద్ధి మొదలైన విషయాలు కొన్నింటిని వివరిస్తాం. అసలు మానవజాతి ఎలా ఉద్భవించిందనే విషయాన్ని గూర్చి యిలా చెపుతారు:

ఇంగ్లీషువాళ్ళకు ఆడం, ఎంక్ ఆవ్ లాగానే మనకు సృష్ట్యాదిలో మనువు, సద్రూపఅనేవారు. ఉండేవారట! కానీ అప్పుడిలాలేదు భూమండలం. అంతా జలమయం. దానిలో ఒక చిన్న దీవి. ఆ దీవిలో కొంతవరకు అరణ్యం, అందులో ఉండేవారట! మనువు, సద్రూపా! వారి కానాడు స్త్రీ పురుష భేదాలు లేవు. కోర్కెలేవీ వారిగుండెల్లో గుత్తులుగుత్తులుగా పూయలేదు. ఐరినిఉన్నా వారిమధ్య దూరమే ఉండేది.

ఎటు చూచినా, పైన విశాలాకాశం కనుపించేది. చుట్టుప్రక్కల అంతాజలమయం. అలాంటి చోట నివసించేవారు. వారికి భావాలు మెదిలేవి కావు. చూపులు మాత్రం చుట్టుపట్ల గ్రుమ్మరించుకుంటూ వుండేవారు.

భయంతో దగ్గరకు

కానీ, వారలా శాంతంగా ఉండడానికి వీలులేకపోయింది. క్రూరమృగాలు చెదరి బెదిరి వారివైపు వస్తూవుండేవి. పారిపోయేందుకు వారికి దారి దొరికేది కాదు. అందువల్ల ఆ భయోత్పాతంతో వారొకరిదగ్గరకు ఒకరు రావటం తటస్థించింది.

బహుశా, ఆ సమయంలో స్త్రీయే ఎక్కువ భయపడి పురుషునివద్దకు వచ్చిందేమో. అతని ఎదపైన వ్రాలిందేమో, అతడు అభయ మిచ్చాడేమో, అలాంటి పరిస్థితినుంచే ఈనాటి నాగరికత — స్త్రీ పురుషుని ఆశ్రయం కోరుతుంది— వేరే దిక్కులేదు. . త్రోవలేదు...అనే నానుడులు బయలుదేరాయేమో!

అలా భయంతో దరిచేరిన ఆ ఇరువురు వ్యక్తులకు, ఏదో ఒక సంతృప్తి, ఆనందం లభించి వుంటాయి. అప్పటినుంచే శరీరాలు పరస్పరాటం మరచిపోయి ఒకరికొకరు తోడుగా, నీడగా వుండటం ప్రారంభించారట.

ఇప్పటి దాంపత్యమనే ధర్మసంస్థ కానాటి క్రూరమృగాల భయమే నాందిగీతమైంది. అటు పిమ్మట వారితో పరస్పర ఆకర్షణ ఏర్పడింది. మాత్రం సెప్పను, సెప్పం మొట్టమొదటి అనురాగదాంపత్యమనుభవించారు వారు — అటుపిమ్మట సంతాన ప్రాప్తి కలిగింది — అని ప్రాకారు అంబాలాల్ శాస్త్రిగారు.

సమూహ శక్తి

ఏ రెంకో సత్యంకూడాచెప్పారు. ఆనాడు కొద్దిమంది మాత్రమే మానవు లుండేవారు. . వారికి తగినంత స్థిమితం, బలం కావాలంటే, వన్యమృగాలబాధలు వగైరాలనుంచి తప్పించుకోవాలంటే 'సమూహశక్తి' అవసరమనే విషయాన్ని వా రానాడు గ్రహించారు.

కాని, సంఘనిబంధనలు, మర్యాదలు కొన్నివందల సంవత్సరాల వరకూ వారికి తెలియవు. తండ్రి ఎవరో, తల్లి ఎవరో, సహోదరు లెవరో, ఇలాటి వివరా లేమీ వారికి తెలియవు. 'అధిక సంతానం' అనే కోర్కె ఒక్కటే వారిమనస్సుల్లో వుండేది — అని రాహుల సాంకృత్యాయనగారు వ్రాశారు.

అప్పటికీ ఇప్పటికీ ఎంతో తేడా వచ్చింది. ఆనాటి 'అధిక సంతాన వాంఛ' ఈనా డిలాటి పరిణామాలకు దారితీసి వుంటుంది. 'స్వల్ప సంతానం' అనే సూత్రాన్ని మనం పల్లించాల్సి వచ్చింది.

ఏడుగురు బిడ్డల తండ్రి

పూర్వం మరి ఎంతమంది సంతానం వుంటే— తల్లితండ్రు లంత పూజనీయులని ప్రస్తుతింపబడేవారు. 'ఏడుగురు కొడుకు లున్న తండ్రి' అంటే ఎంతో పేరు వుండేదిట. అత డెంత బీద వాడైనా — సంతానాన్ని చూచి ఎంతో మురుసుకుపోయేవాడుట. అసలు 'ఏడుగురు కొడుకుల తండ్రి' అనేది ఒక సామెత క్రింద మారిపోయింది.

కాని ఈ రోజుల్లో 'ఏడుగురు కొడుకులున్న తండ్రి పడేపాట్లు ఎవరు వర్ణించగలరు ? ఆదో కాశీమజిలీ కథో, ఆకాశరామన్న కథో అయి పూరుకొంటుంది. ఈనాటి భాషలో చెప్పాలంటే ఒక స్టంటు పిక్చరుకు సరిపోయే కథ అయితీరుతుంది.

ఆ రోజుల్లో 'అనగా అనగా' కథల్లో కూడా 'ఒక రాజుకి ఏడుగురు కొడుకులు' అనే చెపుతూ వచ్చారు.

అధిక సంతానం-మిత సంతానం

అయితే ఇక్క డింకొక్క విచిత్రమైన కథ కూడా వుంది. పూర్వం 'మనువు'కూడా సంతానం కోసం తాపత్రయపడి పడి — చివరకు 'ఇంత సంతానమైతే ఎలాగురా స్వామీ' అనుకొని — తన కుమారులకు మాత్రం సంయమనం (నిగ్రహం) బోధించాడట.

అధిక సంతానం ప్రాప్తిస్తే — వారికి తగినంత దార్ఢ్యం, మనోబలం వుండవని ఆయన వుద్దేశ్యమట. కనుక 'అధిక సంతాన' వాంఛతో పాటే "మిత సంతాన"సిద్ధాంతంకూడా అమలులోకి వచ్చింది.

దీనిప్రకారం ఆలోచిస్తే ఈనాటి మితసంతానోద్యమానికి ఆనాడు "మనువే" నాంది గీతం పాడాడన్న సత్యం తెలుస్తున్నది.

కనుక, 'మిత సంతానాన్ని' గూర్చిన చికిత్సలు వగైరాలుకూడా ఆనాటినుంచీ వర్ధించబడుతూ వచ్చాయి. వాటిని ఆయుర్వేదపండితులు గ్రంథాల్లో వ్రాశారు కూడా.

చరకుడు-నాగార్జునుడు

అయిదువేల సంవత్సరాలకు పూర్వమే చరకుడు చికిత్సాస్థానంలో సంతాననిరోధానికిగాను ఒక యోగాన్ని వర్ణించాడు. నాగార్జునుడు యోగరత్నాకరంలో సంతాననిరోధాన్ని గురించిన చికిత్సావిధానాన్ని వర్ణించాడు.

ఇలాగే అనేక ఆయుర్వేద గ్రంథాల్లో సంతాన నిరోధానికి సంబంధించిన సమస్యలు చర్చించి చికిత్సలు పేర్కొనబడ్డాయి.

మెడలో ఒక మూలిక

ఈ కథ వినండి ఎంత ఆశ్చర్యంగా వుంటుందో —కృష్ణపక్ష చతుర్దశినాడు ఒక మూలిక పైకి వస్తుందిట.

(దానిపేరు తెలియదు — ఎక్కడుందో తెలియదు—ఉంటే ఎంతో ఉపయోగపడే దీ నాటి సంఘానికి)

ఇంతకీ చెప్పవచ్చిందేమంటే — ఆ మూలిక స్త్రీ తన మెడలో ధరిస్తే ఆమెకు సంతాన ప్రాప్తి వుండదట. . ఈనాడు సంతాన నిరోధానికి వినియోగించే సాధనలు, వైద్యాలు ఎన్నో వచ్చాయి. కాని ఆనా డొక మూలికవల్లనే ఆటువంటి ఫలితాలు అందుకో కలిగేవారంటే ఎంత ఆశ్చర్యం ?

ఇదిగాక ఎన్నో మందులు పేరు కనిపెట్టారు. వీటి ఫలితాలు ఆశ్చర్యకరంగా వుంటాయి. శ్రీ జగన్నాథశుక్లా ప్రాణాచారిగా ఈ సందర్భంలో వ్రాసిన ఒక చికిత్స ఎంతో విచిత్రమైన కథగా వుంటుంది. అది వినండి.

శివదండ-శివదండి

వ్యాసానదీ తీరంలో రెండురకాల మూలికలుంటాయి. ఒకదానిపేరు శివదండ —రెండోది శివదండి. ఈ పొద అరడుగుల ఎత్తున వుంటుంది.ఆకులు కొంచెం పసుపుపచ్చగావుంటాయి. కొద్దిగా ముళ్లుంటాయి.

వీటిని తెచ్చి వాటిపైన ఒక తెల్లటి క్రొత్త బట్ట కప్పి ఒకరాత్రి వుంచాలి. తెల్లవారిన తర్వాత వాటిని తీయవచ్చు. నాలుగు గురివింద గింజల ఎత్తు శివదండిని నూరి పాలతో కలిపి పుచ్చుకొంటే— ఇక వారికి సంతాన ప్రాప్తి వుండదు. అలాగే శివదండిని సేవిస్తే వారు బహుళసంతానవంతు లవుతారు.'

ఇలాటి వెన్నో చికిత్సలు ఆయుర్వేదంలో పేర్కొనబడి వున్నాయి. కనుక సంతాననిరోధమనేది — మనకు చాలాకాలంగా ఎస్తున్న ఆచారమే. కాని ఆనాడు వాటి నే కోరికతో ఆరాధించేవారో తెలియదు. ఈనాడు, ఆహార సమస్య, గృహసమస్య ఇత్యాది లెన్నో కారణాలైనాయి.

ఈ సమస్యలగూర్చి ఎంతో ప్రచారంచేస్తున్న ఈ కాలంలో వెనుకటి ఆయుర్వేద చికిత్సలను మననం చేసుకోవడం — వీలైతే ఆచరణలో పెట్టడం ఎంతో అవసరం.

జనాభా సమస్య ఆదిలో ఎలా వుండేదో వర్ణించాం. రాబోయే ఏ మే మార్పులు పొందిందో మనంతెలుసుకోవాలి.

—రావూరు

మృగాల భయంలోనుంచి "అభయం"

త్రిపురలోని జాలాయ్‌ప్రాంతం

భారత, పాకిస్తాన్ల మధ్య వివాద గ్రస్తంగావున్నట్లు శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబర్ 8 :—

అమర్‌పూర్, త్రిపుర సబ్ డివిజన్‌లో గల జాలాయ ప్రాంతం భారత పాకిస్తాన్ దేశాల మధ్య వివాదగ్రస్తంగా వున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభలో తెలియ జేశారు. యీ ప్రాంతంలో నివసించే గిరిజనులను పాకిస్తాన్ అధికారులు ఖాళీ చేయించారన్న విషయమై శ్రీ దశరథదేవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన యీ విషయం చెప్పారు.

యీ వివాదానికి సంబంధించి త్రిపుర తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రతినిధులు యింకా రికార్డులను పరిశీలించలేదని తెలుస్తున్నట్లు శ్రీ నెహ్రూ చెప్పారు. గిరిజనులను పాకిస్తాన్ అధికారులు ఖాళీ చేయించారని అనడం సరికాదని, తుఫాను బెడద భరించలేకవారే అక్కడనుంచి వచ్చి వేసుకొని వుండవచ్చునని ఆయన చెప్పారు.

బొంబాయికి రాష్ట్రపతి ఆగమనం

బొంబాయి, డిసెంబరు 9:—

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఇండోర్‌నుంచి ఒక ప్రత్యేక రైలులో బొంబాయి సెంట్రల్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆయన రాష్ట్రంలో ఏడు రోజులపాటు పర్యటించనున్నారు.

మహబూబాబాద్ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

మహబూబాబాద్, డిశంబరు 9:—

శ్రీ ఇన్నారెడ్డి జితేందర్ రెడ్డి ఏకగ్రీవంగా తాలూకా కాంగ్రెసుకు కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

బొంబాయి, డిసెంబరు 8 :—

ఆఫ్రికాలోని పరిణామాలు కారణంగా ఇండియాకు, ఆఫ్రికాకు మధ్య నడుస్తున్న ఎగుమతి వ్యాపారం దెబ్బతినట్లు బట్టలమిల్లు వర్తకుల వర్గాలవారి ద్వారా తెలుస్తున్నది. ముఖ్యంగా ఆఫ్రికాకు ఇండియా ఎగుమతిచేసే బట్టల వ్యాపారం దెబ్బతిందట. ఇండియా తన బట్టలనెగుమతులలో అంతరించిపోయే రెండు వంతులు సూడాన్, ఇథియోపియా, మొరాకో, లిబ్యా, తదితర ఆఫ్రికా రాజ్యాలకు ఎగుమతి చేస్తున్నది.

లాంగ్జూనుంచి చైనీస్ బలాల నిర్గమనం

—: x :—

ఆ ప్రాంతంలో అంటు జాడ్యాల వ్యాప్తివల్లనే యిది జరిగినట్లు ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 9:—

లాంగ్జూ వద్ద చైనీస్ సైనికులు ఏర్పాటు చేసుకొన్న స్థావరాన్ని వదిలివేసి ఉత్తర దిశగా సుమారు మూడు మైళ్లవరకు ఉపసంహరించు కున్నట్లు ప్రభుత్వానికి చేరిన వార్తలు తెలుపుతున్నవని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

శ్రీ హేం బారువా అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నలకు జవాబిస్తూ, ఆ ప్రాంతాలలో అంటువ్యాధుల వ్యాపకం వల్ల నే ఈ ఉపసంహరణ అవసరమైనట్లు తెలియ వస్తున్న దనికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

దీనివల్ల యిది ఏలుకోసం జరిగిన చర్యగా కనుపిస్తోం దన్నారు.

చైనా బలాలు అంతర్జాతీయ న్యాయసూత్రాలకు సాంప్రదాయాలకు విరుద్ధంగా బలవంతంగా స్వాధీనం చేసుకున్న ఈ ప్రాంతాన్ని పునరాక్రమించుకోడానికి ఇండియా ఆలోచిస్తున్నదా అని ప్రశ్నించగా, శ్రీ నెహ్రూ జవాబిస్తూ, అక్కడ అంటువ్యాధి వ్యాపకం మూలంగా ఖాళీ చేసిన సందర్భంలో దానిని మనం ఆక్రమించుకొనడం అంతహితమైన సూచనగా తోచటంలేదు అన్నారు.

లాంగ్జూను చైనా తిరిగి ఆక్రమించుకోకుండా ఇండియా ఏమైనా చర్యలను తీసుకుంటున్నదా అని శ్రీ వి. సి. శుక్లా ప్రశ్నించగా, అక్కడి భౌగోళిక పరిస్థితి ని వివరించటం కొంచెం కష్టమనీ, శ్రీ నెహ్రూ అన్నారు.

ఏపక్షం ఆక్రమించుకోరాదన్న యిప్పటి చిహ్నాల ఏర్పాటుకు యిది భిన్నమైన చర్య కాగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఏ పక్షమూ ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకొనరాదని ఇండియా సూచించినప్పటికీ, చైనా అందుకు సమ్మతించక, లాంగ్జూ ఆక్రమణ కొనసాగించిందని స్నేహ సద్భావాలకు సూచనగానే ఈ పని చేశారనీ, చైనీస్‌ను అడగటం అనభిలషణీయమని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

విజయవాడలో శ్రీ శారదాదేవి జన్మదినోత్సవం

విజయవాడ, డిసెంబరు 9 :—

విజయవాడ శ్రీ రామకృష్ణ సమితివారు రేపు, ఎల్లుండి పున్నమ్మతోటలో మాతృశ్రీ శారదాదేవి 108 వ జన్మదినోత్సవం జరుపుతున్నారు.

కార్యక్రమం :— శనివారం ఉదయం 7—0 గంటలకు సంకీర్తనం, పూజ, వేదపారాయణం, హారతి. సాయంత్రం: 6—0 గంటలకు భజనం — శ్రీ శారదా ప్రసంగములు, ప్రార్థనలు.

ఆదివారం: ఉదయం 8—0 గంటలకు సంకీర్తనం, గీతాపఠనం—ఉత్తమ బాల పాఠకులకు బహుమతి ప్రదానం, సాయంత్రం: 4—0 గంటలకు సభ — సంభాషణలు: "మాతృదేవి జీవిత సందేశం", హారతి.

సింహళం సందర్శనకు నాసర్ కుతూహలం

కొలంబో, డిసెంబరు 9:—

సాధ్యమయినంత త్వరలో సింహళాన్ని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ దర్శించగలరని "సిలోన్ అబ్జర్వర్" పత్రిక నేడు వెల్లడిచేసింది. సింహళ విద్యామంత్రి బదిరుద్దీన్ మహమ్మద్ కైరోను ఇటీవల దర్శించినప్పుడు నాసర్ ఆ యంగా చెప్పినట్లు ఈపత్రిక వివరించింది.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 9:—

వడ్లబియ్యం	62.00	నుండి	74.00
ముతకబియ్యం	50.00	నుండి	51.00
[illegible]	48.50	,,	60.00
[illegible] 19	51.00	,,	55.00
[illegible]ం 24	65.00	,,	67.00
కుసుమ	59.00	,,	60.00
[illegible]	60.50	,,	61.00
[illegible]	62.00	,,	63.00
[illegible]	62.50	,,	64.50
గోధుమ ఎరుపు	43.00	,,	50.00
గోధుమ బన్సీ	62.00	,,	65.00
జొవార్ గుండు	37.50	నుండి	47.50
జొవార్ ఒడ్డ	35.00	నుంచి	36.00
జొవార్ మసు	32.00	నుండి	34.50
[illegible]	46.00	,,	47.50
పెసరపప్పు	60.00	నుండి	65.00
కందిపప్పు పెద్దది	60.00	నుండి	66.00
కందిపప్పు చిన్నది	53.50	నుండి	58.00
మినుములు	45.00	నుండి	48.00
మినపప్పు	62.50	నుండి	64.30
శనగలు	44.00	నుండి	47.50
శనగపప్పు	56.25	నుండి	57.15
బెల్లం	35.00	నుండి	50.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 9:—

బంగారం:	
ఓపెనింగ్	133.50
క్లోజింగ్	133.25
వెండి	
ఓపెనింగ్	225.50
క్లోజింగ్	224.62

శాసనసభలో ప్రశ్నలు

ఉద్యోగాలుపోయే వాక్సినేటర్ల సమస్య

హైదరాబాద్, డిసెంబరు 9:—

పశువుల పారుడువ్యాధి నిరోధక కార్యక్రమం పూర్తి అయిన తరువాత జనవరి 1,1961 నుండి ఉద్యోగాలు పోయే 300 మంది వెటర్నరీ వాక్సినేటర్లను తిరిగి సర్వీసులోకి తీసుకుంటామని వ్యవసాయమంత్రి శ్రీ ఎం. పల్లంరాజు నేడు శాసనసభలో చెప్పారు. శ్రీ జి. ఎల్లమందారెడ్డి తెచ్చిన "ఒక కాల్ అటెన్షన్ మోషన్ పై మంత్రి పై ప్రకటన చేశారు. మంత్రి తన ప్రకటనలో 129 మంది వాక్సినేటర్లకు ఆరోజునే ఉద్యోగాలు యిస్తారనీ, మిగిలిన 65 మందికీ ఫిబ్రవరి 1 నా, తతిమ్మా 106 గురికీ ఏప్రియలు 1 నా ఉద్యోగాలు లభించగలవనికూడా అన్నారు. ఈ విషయంలో ప్రతిపక్ష నాయకునితో చర్చలు జరిపామనీ, హామీ యిచ్చామనికూడా శ్రీ పల్లంరాజు అన్నారు.

ఎన్నికల డిపాజిట్లు వాపసు జరగలేదా!

మహబూబాబాద్, డిసెంబర్ 8:—

గత సంవత్సరం గ్రామ పంచాయితీ ఎన్నికలలో నామినేషనులు దాఖలు చేసిన అభ్యర్థుల తాలూకు డిపాజిట్లు ఇంతవరకు ఇవ్వలేదని విశ్వసనీయంగా తెలుస్తున్నది. (మ. వి.)

మహబూబాబాద్ నీటిసప్లయి డ్రయినేజీ పథకాలు

—: x :—

1962 ఏప్రిల్‌లో ప్రారంభించే సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) మహబూబాబాద్ డిసెంబరు 9:—

మహబూబాబాద్ రక్షిత నీటి సప్లయి, డ్రయినేజీ పథకాల పనులు 1962 ఏప్రిల్‌లో ప్రారంభం కాగలవని నిన్న ఇక్కడ తెలియ వచ్చింది.

రాష్ట్ర ప్రణాళికా శాఖా మంత్రితో సంప్రదించిన మీదట వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఇక్కడనుండి వెళ్ళ

రాయబార వర్గానికి ఈ సమాచారం తెలియచేసినట్లు భావిస్తున్నారు.



భారతీయ వైద్య పరిశోధకమండలి శాస్త్రీయ సలహాబోర్డుకు చెందిన సలహాసంఘాల సమావేశాన్ని హైదరాబాద్‌లో ఈ నెల 3 వ తేదీ కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ ప్రారంభించినప్పటి చిత్రం

"కాంగోలో పొరపాటులు జరిగినమాట నిజమే"

—: x :—

కాని అవి సమితి విధానంలో మార్పును సూచించవని శ్రీ హామర్‌షెల్డ్ ప్రకటన

మిత్రరాజ్యసమితి, డిసెంబర్ 8:—

కాంగో కల్లోలాన్ని గురించి చర్చించడానికిగాను భద్రతా సంఘ సమావేశం నేటిరాత్రి ఇక్కడ తిరిగి ప్రారంభమైనప్పుడు, సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ మాట్లాడుతూ, పొరపాటులు జరగలేదనితాను అనడం లేదనీ. పొరపాటులు జరిగినవనీ, అయితే ఈ పొరపాటులు విధానంలో మార్పువచ్చినట్లు సూచించవనీ అన్నారు.

భద్రతాసంఘ సమావేశం గ్రీన్విచ్ కాలమానం ప్రకారం ఇవాళ 8 గంటల 32 నిమిషాలకు (భారతీయ కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం రెండుగంటల రెండు నిమిషాలకు) ప్రారంభమయింది.

పదకొండు దేశాల ప్రతినిధులుగల ఈ సమావేశం ఎదుట పశ్చిమ దేశాలు ప్రతిపాదించిన తీర్మానం ఒకటి, సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన తీర్మానం మరొకటి వున్నవి. కాంగోకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధులను పంపాలని పశ్చిమ దేశాల తీర్మానం కోరుతున్నది. సోవియెట్ తీర్మానం శ్రీ పాట్రిస్ లుముంబాను ఆయనతోపాటు అరెస్టు చేసిన ఇతర రాజకీయ నాయకులను తక్షణం విడుదల చేయాలనీ, మొబుటూ "టెరరిస్ట్ ముఠాల్ని" నిరాయుధం చేయాలనీ, బెల్జియం తన సైనిక సిబ్బంది సివిలియన్ సిబ్బందిని కూడా తక్షణం ఉపసంహరించాలనీ కోరుతున్నది.

సోవియెట్ ప్రతినిధి శ్రీ వలేరియన్ జోరిన్ నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు. మొదటి వక్త కూడా ఆయనే.

పూర్వపు బెల్జియన్ కాంగో, మాలీ, గినియా, కామెరూన్, ఇండొనేసియా, యుగోస్లావియాలను వోటింగుహక్కు లేకుండా చర్చలో పాల్గొనవలసిందని అధ్యక్షుడు జోరిన్ ఆహ్వానించారు

అంతేగాక, చర్చలో పాల్గొనవలసిందని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రతినిధులు ఇవాళ కోరగా వారిని కూడా ఆయన ఆహ్వానించారు.

చర్చలో దరిమిలా తానుకూడా పాల్గొంటానని బెల్జియం విదేశాంగమంత్రి పియరీ విగ్నీ అభ్యర్థించగా అందుకు కూడా సభాధ్యక్షులు ఆమోదించారు.

సోవియెట్ ప్రతినిధి ప్రసంగం

సోవియెట్ ప్రతినిధి మాట్లాడుతూ, శ్రీ హామర్‌షెల్డ్‌ను మరొకసారి విమర్శించారు. సామ్రాజ్యవాద చర్యలకు మిత్రరాజ్య సమితి ముసుగు కప్పాలని ఆయన యత్నిస్తున్నారని శ్రీ జోరిన్ అన్నారు.

కాంగోలీస్ స్వాతంత్ర్యాన్ని వలసవాదులు నాశనం చేయకుండా వెంటనే ఆపవలసిందని ఆయన కోరారు. సోవియెట్ యూనియన్ నిన్నను ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు ఆమోదించి, అది అమలు జరగడం "కనీసం" జరగవలసిన పని అని ఆయన అన్నారు.

పశ్చిమదేశాల తీర్మానాన్ని ప్రస్తావించి, దాని పైన దరిమిలా వ్యాఖ్యానించే హక్కు తనకు వుంచుకుంటున్నాననీ, అయితే, కాంగో కల్లోలాన్ని ఆపడానికి అవసరమైన తీవ్ర చర్యలను భద్రతా సంఘం తీసుకొనకుండా దానిని పెడదారి పట్టించడం ఈ తీర్మానోద్దేశమని ప్రస్తుతం తాను భావిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

కాంగోలో "వలసత్వకుట్రకు" నిజంగా బాధ్యత వహిస్తున్నది మిత్రరాజ్య సమితేననీ, ఈ కుట్రకు లియోపాల్డ్‌విల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం కేంద్రమనీ శ్రీ జోరిన్ అన్నారు.

కసావుబూ ప్రతినిధి వర్గానికి మిత్రరాజ్య సమితిలో స్థానమివ్వడం 'సిగ్గుమాలిన ప్రహసనం' అని సోవియెట్ ప్రతినిధి వర్ణించారు.

కాంగోలో మిత్రరాజ్యసమితి సేనకు 'లక్షల కొద్దీడాలర్లు ఇస్తున్నప్పటికీ' అధ్యక్ష శ్రీ లుముంబా ఆయన కుటుంబం వారికోసం ఒక్క విమానాన్ని ఏర్పాటు చేయలేకపోవటం అత్యంత విషాదకరమని శ్రీ జోరిన్ అన్నారు.

హామర్‌షెల్డ్ ప్రసంగం

శ్రీ హామర్‌షెల్డ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, సోవియెట్ యూనియన్ తనను విమర్శించిన రోజునే, మిత్రరాజ్య సమితి ఎవరికి దాస్యం చేస్తున్నదని సోవియెట్ యూనియన్ ఆరోపిస్తున్నదో వారుకూడా అంతగాను విమర్శలు సాగించారనీ, ఇది విచారించ వలసిన విషయమనీ అన్నారు.

బుద్ధిపూర్వకంగా చేస్తున్న ఈ తప్పుడు వ్యాఖ్యానాలను ఒక రాజకీయ క్రీడలో అంతర్భాగంగా భావించాలనీ, ఈ క్రీడాకారులు ఈ ప్రకటనలను తమ ఎత్తుగడలుగా భావిస్తారనీ, ఈ ప్రకటనల వల్ల సంస్థకు ఎటువంటి హాని చేకూరబోతున్నదనే విచక్షణ వారికి లేదనీ ఆయన అన్నారు.

కాంగోలో మిత్రరాజ్య సమితి చర్యలను విజయవంతం చేయడానికి అన్నిందాల కృషి చేయడం సమాజాభివృద్ధికి అత్యవసరమని కూడా శ్రీ హామర్‌షెల్డ్ ప్రకటించారు.

నియమాల పాటింపు విషయం వచ్చినప్పుడు సెక్రెటరీ జనరల్ పదవి విచ్ఛిన్నం కావడానికైనా తాను ఇష్టపడతాను కాని ఆ నియమాల ఉల్లంఘనకు తాను ఇష్టపడనని ఆయన మరొకసారి అన్నారు.

కాంగోకు బెల్జియం స్వాతంత్ర్యాన్నిచ్చిన అనంతరం అల్లరులు ప్రారంభమైన తరువాత అక్కడ మిత్రరాజ్యసమితి చర్యలను సమీక్షిస్తూ, కాంగో రాజకీయ వ్యవస్థలో మిత్రరాజ్య సంస్థకు సంబంధమేమీ లేదనీ ప్రజల జీవితాలను, ఆస్తిని రక్షించే పోలీసు పనిమాత్రమే అది చేయవలసి వున్నదనీ ఆయన అన్నారు.

రాజకీయ వివాదంలో బలవంతంగా జోక్యం కలిగించుకొనడం సమితి ప్రణాళికకు విరుద్ధమని కూడా ఆయన అన్నారు.

అయితే ఇది చాలా క్లిష్టమైన పని అనీ, ఇది ఎల్లప్పుడూ సాధ్యం కాకపోయిందనీ శ్రీ హామర్‌షెల్డ్ ఒప్పుకున్నారు. కాంగోలో తన ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ నివేదిక ఈవిషయంలోగల కష్టాలను విపులంగా తెలియజేస్తున్నదని కూడా ఆయన అన్నారు.

ఫ్రాన్స్‌విల్లీలోను, వోరియంటల్ రాష్ట్రంలోను "చాలా ఆందోళనకర పరిణామాలు" ఏర్పడినవని శ్రీ హామర్‌షెల్డ్ వెల్లడించారు.

భద్రతాసంఘం కాంగోచర్చ గ్రీన్విచ్ కాలమానం ప్రకారం ఇవాళ ఉదయం 6 గంటల 13 నిముషములకు (భారతీయ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 11 గం. 43 నిముషములకు) వాయిదా పడింది. మళ్ళీ చర్చ శుక్రవారం నాటి రాత్రి పన్నెండున్నరకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు) ప్రారంభమౌతుంది.

గుంటూరు—పరుచూరు మధ్యబస్సురూట్ల జాతీయం

ప్రభుత్వ ఉత్తర్వునుసవాల్ చేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్

హైదరాబాద్, డిసెంబరు 9:—

గుంటూరు జిల్లాలో గుంటూరు పట్టణం నుండి పరుచూరువరకు ఉన్న బస్సురూట్లను జాతీయం చేస్తూ గత సెప్టెంబరు నెలలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఉత్తరువును సవాల్ చేస్తూ శ్రీ టి. వెంకటసుబ్బారెడ్డి, మరి తొమ్మండుగురు కలసి దాఖల్ చేసిన రిట్‌పిటిషన్‌కు ఆంధ్ర హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ బసిరెడ్డి అనుమతి యిచ్చారు.

కాంగోకు ఎథియోపియా మలయా, నైజీరియా ప్రతిధునిలు

సమితి న్యూయార్కు, డిసెంబర్ 9:—

వచ్చే మంగళవారనాడు నైజీరియా, మలయా, ఎథియోపియా దేశాలకు చెందిన ప్రతినిధులు కాంగోకు బయలుదేరి పోతున్నారు. జనరల్ అసెంబ్లి ఏర్పాటుచేసిన కాంగో సామరస్య సంఘం సమ్మతి అనుసరించే వీరు ప్రయాణమై పోతున్నారు.

విజయవాడ పాడి కేంద్రానికి శిశుసంక్షేమ నిధి సహాయం

—: x :—

తృతీయ ప్రణాళికా కాలంలో దేశంలో కొత్త మిగడ ఫ్యాక్టరీలు

వియంటియేన్, డిసెంబర్ 9:—

జనరల్ ఫుమినోసవన్ విప్లవబలాలు నేడు తలవనితలంపుగా వియంటియేన్‌కు తూర్పున తొమ్మిదిమైళ్ల దూరంలో పెరాషూట్లలో దిగాయి.

వియంటియేన్‌లో ప్రభుత్వబలాలు ఈ పెరాషూట్‌దళాలను తీవ్రంగా ప్రతిఘటించకపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

రెండు విమానాలలో ఒక పటాలం మెకాంగ్ నదీ తీరంలో పెరాచూట్లలో దిగినదని తెలియవస్తున్నది.

లావోస్ రాజధానిలో యింతకు ముందు ప్రభుత్వ బలాల విన్యాసం జరగడానికి, జనరల్ ఫుమీ పెరాచూట్ సైనికులు దిగడానికి సంబంధం వుండవచ్చు ననుకొంటున్నారు.

ఇదే సమయంలో జనరల్ ఫుమీ నోసవన్‌కు యితర మితవాద నాయకులకు గర్భశత్రువైన కెప్టెన్ కాంగ్‌లీ లావోస్ రాజధానినుంచి అదృశ్యమైనాడు.

మంత్రివర్గం అత్యవసర సమావేశం జరిపిన పిదప జనరల్ ఫుమీ బలాలతో తక్షణ యుద్ధ విరమణ సాధనకు ప్రయత్నించడానికి సిద్ధంగా వున్నట్లు వియంటియేన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఇది జరిగిన కొన్ని నిమిషాలకే ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమా ఒక ప్రకటన చేస్తూ కెప్టెన్ కాంగులీకి వియంటియేన్ సేనాని హోదా యిప్పటికీ, వియంటియేన్‌జిల్లా కర్నల్ కౌప్రసిత్ అనే ఉద్యోగి నాయకత్వంలోనే వున్నదని అన్నారు.

కర్నల్ కౌపుసిత్, ఆభినుంచి ఫెరాచూట్ దళ నాయకుడు క్రిపెన్‌కాంగులీ తిరిగి సైన్యాధిపత్యం స్వాధీనం చేసుకున్నాడని వియంటియేన్ రేడియో ప్రకటించింది.

సమితిలో అమెరికా ప్రతినిధిగా స్టీవెన్సన్

కెన్నడీ ఆలోచన

వాషింగ్టన్, డిసెంబరు 9:—

మిత్రరాజ్యసమితిలో అమెరికా ప్రతినిధిగా ఆడ్లాయ్ స్టీవెన్సన్‌ను నియమించాలని అధ్యక్షుడుగా ఎన్నికయిన జాన్ కెన్నడీ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. ఆడ్లాయ్ స్టీవెన్సన్ అభిప్రాయాన్ని కెన్నడీ కోరారని తెలుస్తున్నది. కాని స్టీవెన్సన్ ఇంతవరకు తన అభిప్రాయాన్ని తెలియజేయలేదు.

ఆంధ్రనుంచి ఆహార ధాన్యాల ఎగుమతి

హైదరాబాద్, డిసెంబరు 9:—

ఆంధ్రప్రదేశ్‌నుండి ఆహార ధాన్యాల ఎగుమతిని ఎక్కువ చేయడానికి అనుమతించవలసిందని రాష్ట్రప్రభుత్వం చేసిన అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని.

నేడు జరిగిన శాసనమండలి సమావేశంలో శ్రీ యస్. రామకృష్ణ అడిగిన ప్రశ్నకు సమాధానంగా వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పైవిషయాన్ని వెల్లడి చేశారు. (మ. వి)

ఇండియా పాకిస్తాన్‌లమధ్య వాణిజ్యం

రూపాయల చెల్లింపుఒడంబడికక్రింద వీలయినన్ని వస్తువులను చేర్చడానికి అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబరు 9:—

రూపాయల చెల్లింపు ఒడంబడిక క్రింద ఉభయదేశాల మధ్య జరిగే ఎగుమతి, దిగుమతులలో సాధ్యమయినన్ని వస్తువులను చేర్చడానికి భారత, పాకిస్తాన్ దేశాలు అంగీకరించాయి. వాణిజ్యపరిశ్రమల శాఖ డిప్యూటీమంత్రి శ్రీ సతీశ్‌చంద్ర లోక్‌సభలో ఈవిషయాన్ని వెల్లడి చేశారు.

ఇటీవల భారతపాకిస్తాన్ దేశాల వాణిజ్య ఒడంబడికకు కరాచీలో జరిగిన సమావేశంలో పరిశీలించినప్పుడు ఉభయదేశాల ప్రభుత్వాలు ఇందుకు అంగీకరించాయన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 8:—

ఈ ఏడాది నవంబరు 30 వరకు, పాక్ విమానాలు 15 సార్లు భారత వియత్తలాన్ని అతిక్రమించినవని రక్షణశాఖ ఉపమంత్రి సర్దార్ శూర్‌జిత్‌సింగు నేడు రాజ్యసభలో తెలియజేశారు. 1959 లో పాక్ విమానాలు 8 పర్యాయాలు భారత వియత్తలాన్ని అతిక్రమించినవని కూడా ఆయన తెలిపారు.

మెట్టప్రాంతాలరైతులకు రెండవ పంట సౌకర్యం

—: x :—

మార్చి మాసానికి ముందుగానే నీటి వనరుల మరమ్మతులు పూర్తి చెయ్యాలని కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్, డిసెంబర్ 9—

మొదటి పంట కోల్పోయిన రైతులకు రెండవ పంట పండించుకోవడానికి వీలుగా రాష్ట్రంలో ఈ యేడాది మెట్టపైర్లు దెబ్బతిన్న ప్రాంతాలలో మార్చి మాసానికి ముందు చెరువులు తదితర నీటివనరుల మరమ్మతులను పూర్తిచెయ్యవలసినదిగా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చెయ్యబడ్డాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో వెల్లడించారు.

రాష్ట్రంలో వరదలు, క్షామ పరిస్థితిపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన పనులేవైనా ఉంటే వాటిని పూర్తిచెయ్యకుండా వదిలిపెట్టవద్దని కూడా కలెక్టర్లకు ఉత్తర్వులు ఇవ్వబడ్డాయని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ప్రత్యేకించి రాయలసీమ ప్రాంతంలో—కరువు ప్రమాదాలు సంభవించకుండా శాశ్వత నివారణచర్యలు గైకొనడం ఎంతైనా అవసరమనీ, ఈఅవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందనీ కూడా శ్రీ రంగారెడ్డిగారు అన్నారు.

"అయితే ఇది చాలా ధనవ్యయంతో కూడిన పని. ఆచరణరీత్యా ఎదురయే ఇబ్బందులుకూడా ఎన్నో ఉంటాయి." అని అన్నారు ఆయన.

శ్రీ రంగారెడ్డిగారు తమ ప్రసంగంలో ఇంకా ఈవిషయాలు వెల్లడించారు.

"రాష్ట్ర ప్రస్తుతాదాయాన్నిబట్టి చూస్తే వ్యవసాయపు పనులకుగాను రాష్ట్రంలోని ప్రతి ఒక్క గ్రామానికి విద్యుచ్ఛక్తిని అందచేయడం సాధ్యపడదు. దాదాపు 9.3 లక్షల రూపాయలు దీనికే ఖర్చు అవుతాయి. అయినప్పటికీ ఈ కార్యక్రమాన్ని దశలవారీగా సాగించడానికి ప్రభుత్వం తగుచర్యలు గైకొంటున్నది."

క్షామనివారణ చర్యలు

రాష్ట్రంలో వరదలు, క్షామపరిస్థితిని ఎదుర్కొనడానికి గైకొన్న చర్యలను గూర్చి వివరిస్తూ శ్రీ రంగారెడ్డిగారు ఇలా అన్నారు:

"క్షామ నివారణ కార్యక్రమాలను అమలు పర్చడానికిగాను ప్రతిజిల్లాకు తగినన్ని మొత్తాలు కేటాయించబడినవి. శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, నిజామాబాద్ జిల్లాలలో మినహా మిగతా అన్ని జిల్లాలలో 1400 చౌకబియ్యం డిపోలు నెలకొల్పబడ్డాయి. అనావృష్టి ఫలితంగా ఏర్పడిన లోటు పరిస్థితిని ఎదుర్కొనడానికి అవసరమైన బియ్యం,గోధుమ కోటాలను సప్లయిచేయడానికి భారతప్రభుత్వం అంగీకరించినది. ప్రధాని జాతీయ సహాయనిధి నుండి 25 వేలరూపాయలు, భారతప్రజల ట్రస్ట్ ఫండ్‌నుంచి 15 వేలరూపాయలు విరాళం యివ్వబడ్డాయి."

వరద నష్టాలు

వరదల మూలంగా సంభవించిన నష్టాలను వివరిస్తూ నెల్లూరు జిల్లాలో కేవలం ప్రధాన నీటి వనరులు దెబ్బతినడం వలన కలిగిన నష్టం దాదాపు 5 లక్షల రూపాయల వరకు ఉంటుందని శ్రీ రంగారెడ్డి గారుఅన్నారు. రహదారులు దెబ్బతినడం వల్ల కలిగిన నష్టం 6.50 లక్షల రూపాయలు., పంచాయితులు, జిల్లా పరిషత్తులకు సంబంధించిన రోడ్ల నష్టం 3.80 లక్షల రూపాయలు.

ఇది ఇలా వుంచి 30 వేల ఎకరాల పైనపైరు నీళ్లలో మునిగిపోయింది. 100 పశువులు చనిపోయాయి. ప్రాణ నష్టం మటుకు సంభవించలేదు. గూడూరు సమీపంలో వున్న ట్రంకు రోడ్డులో ఒక్క మొత్తం 28 రోడ్లు దెబ్బతిన్నాయి. ఎనిమిది పెద్ద నీటివనరులు, 200 చెరువులకు గండ్లు పడ్డాయి.

చెరువుల మరమ్మత్తులకు, పొలాలలో నీటి నిలువలను రాగివేయుడానికి నెల్లూరు జిల్లాకు 8.45 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయని శ్రీ రంగారెడ్డిగారు తెలియజేశారు. చిన్న నీటివనరుల మరమ్మత్తులకు 1.95 లక్షల రూపాయలు, అదనపు మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు చేపట్టడానికి గాను 30 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి. ఇదిగాక మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాల నిర్వహణకు భారత ప్రభుత్వం 20 లక్షల రూపాయలు మంజూరు చేసినది. రైతులకు తక్కావీ ఋణాల నిమిత్తం మరొక 30లక్షల.రూపాయలు కూడా మంజూరు చేయబడ్డాయి.

రోడ్లు పనులకుగాను 96 లక్షల రూపాయలు కేటాయించబడెను. రాష్ట్రం మొత్తంపై మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలకు, తక్కావీ ఋణాల మంజూరుకు 74 లక్షల రూపాయలు సిద్ధం చేయబడినవి. ఇదిగాక బావుల సబ్సిడీ పథకం క్రింద 75 లక్షల రూపాయలు నియుక్తం చేయబడ్డాయి.

సహాయ కార్యక్రమాలకు కేటాయించబడిన యీ మొత్తాలు సక్రమంగా వినియోగించబడడం లేదన్న అభిప్రాయంతో తాను ఏకీభవించజాలనని శ్రీ రంగారెడ్డి గారు అన్నారు. సహాయక కార్యక్రమాలు ఏటిపోట్ల ప్రారంభించబడ్డాయి. వరదలు వచ్చిన వెంటనే అప్పుడు తప్పించుకో లేదు. దుర్భిక్షయోగం అన్నది ఎక్కడా జరగడం లేదని సభ వారికి ఆయన హామీ యిచ్చారు.

రెవిన్యూ ఉద్యోగులలో అవినీతి

బావుల సబ్సిడీ పథకం క్రింద రైతులకు సహాయంగా యిచ్చే డబ్బును (రు 750) అందచేయడంలో క్రింది తరగతి రెవిన్యూ ఉద్యోగులు అవినీతికరంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణను గూర్చి ప్రస్తావించి యీ విషయం తన దృష్టికికూడా వచ్చిందనీ, ఇటువంటి విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం శాసనసభ్యుల బాధ్యత అని శ్రీ రంగారెడ్డిగా రన్నారు.

"ప్రజలు, శాసన సభ్యులు సహకరిస్తే తప్ప అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వానికి సాధ్యపడదు" అని అన్నారు ఆయన.

శ్రీ రంగారెడ్డిగారు తమ ప్రసంగంలో యింకో యీదిగువ విషయాలు వెల్లడించారు:

"చిన్న నీటివనరులమరమ్మత్తు కార్యక్రమాలు మరుకునా సాగుతున్నాయి. నీటి నిర్వహణకు సంబంధించిన అధికారాలు జిల్లా పంచాయితులకు, పంచాయితీ సమితులకు బదిలీ చేయబడ్డాయి. ఈ సంస్థలలో అన్ని రాజకీయ పార్టీలకు స్థానం వున్నది కనుక ఎటువంటి ఫిర్యాదులు లేకుండా పని సజావుగా సాగిపోతుందని ఆశిస్తున్నాను."

తాజావార్తలు

లావోస్ ప్రధాని పలాయనం

వియంటైన్, డిసెంబరు 9:—

లావోస్ ప్రధాని సౌవన్న ఫౌమా నేడు విమానంలో కంబోడియాకు బయలుదేరి వెళ్లారని తెలుస్తున్నది. ఇదే సమయంలో సమాచారశాఖమంత్రి క్వినిమ్‌ఫోల్సేనాఉత్తరవియత్నాం రాజధాని హానోయ్‌కి వెళ్లిపోయారు.

వియంటైన్ నగరంలో ఒకరకమైన శ్మశాన ప్రశాంతి వ్యాపించింది. నగరంపై ఎప్పుడైన దాడిజరిగే ప్రమాదం ఉంది. విమానాశ్రయంలోని బాంబర్ విమానాలను తరలించివేశారు.

టిటోకు నెహ్రూ సమాధానం

బెల్‌గ్రేడ్, డిసెంబరు 9:—

కాంగో పరిస్థితిపై ఆందోళన వ్యక్తంచేస్తూ మార్షల్ టిటో పంపిన సందేశానికి ప్రధాని నెహ్రూ సమాధానాన్ని అందజేశారు. నేడే బెల్‌గ్రేడ్‌లోని భారతరాయబారి ఈ ఉత్తరాన్ని అందజేశారు.

హైదరాబాద్ గృహనిర్మాణ బోర్డుల విస్తరణ బిల్లు

—: x :—

ముఖ్యమంత్రి తీర్మానంపై శాసనసభచే ప్రాంతీయ సంఘానికి సమర్పణ

హైదరాబాద్, డిసెంబర్ 9—

హైదరాబాద్ హౌసింగ్‌బోర్డు ఆంధ్రప్రదేశ్ విస్తరణసవరణ బిల్లును రాష్ట్ర శాసనసభ నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రతిపాదించిన ఒక తీర్మానంపై ప్రాంతీయ సంఘానికి పంపింది.

హైదరాబాద్ చట్టం ప్రస్తుతం తెలంగాణా 9 జిల్లాలలో మాత్రమే అమలులో ఉన్నదని గృహస్థలాల సమస్యలు పరిశీలించి, గృహసమస్యను సంతృప్తికరంగా పరిష్కరించడానికి ఇందుకోసం ఒక బోర్డు ఏర్పాటుకు ఈ చట్టం అవకాశం ఇస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఇలాంటి చట్టం ఆంధ్రప్రాంతములో ఏదీ లేదనికూడా ఆయన తెలియచేశారు.

గృహ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం ద్వితీయ ప్రణాళికలో కొంత ధనం కేటాయించినదనీ, ఈ సమస్యా పరిష్కారానికి కొన్ని సంస్థలు అవసరమనికూడా భావించినదని కూడ ఆయన చెప్పారు.

అందుచేత హైదరాబాదు చట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికికూడా విస్తరించదలచినట్లు శ్రీ సంజీవయ్య వివరించారు.

ఈ సవరణ బిల్లులో కొన్ని కొత్త అంశాలు కూడా చేర్చబడినవనీ, వాటిలో ముఖ్యమయినది ట్రిబ్యూనలు ఏర్పాటుకు సంబంధించిన అంశమనీ ఆయన చెప్పారు.

స్థలాల ఎక్విజేషను పాత చట్టాలక్రింద చాలా ఆలస్యమవుతున్నందున ఈ మార్పు అవసరమయినదని ఆయన వివరించారు. ఈ ట్రిబ్యూనలు నిర్ణయం ఒక్క న్యాయశాస్త్రం విషయాలకు సంబంధించి తప్ప, మిగతా విషయాలలో తుది నిర్ణయం కాగలదని కూడా ముఖ్యమంత్రి తెలియపరిచారు.

దానిలో చేసిన మరొక ముఖ్యమయిన సవరణ ప్రభుత్వం తన క్రిందవున్న భూమిని ఈ బోర్డుకు బదిలీచేయడానికి అవకాశ మిస్తున్నదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

హౌసింగు బోర్డు అధ్యక్షునిపై కలెక్టరు ఆ జిల్లాలో ఖాళీగావున్న ప్రభుత్వ భూముల వివరాలు బోర్డుకు అందచేయాలి.

హౌసింగు బోర్డు ఒక గృహనిర్మాణ పథకం రూపొందించి, దానికి కేటాయించినట్లు గజెట్‌లో ప్రచురించిన స్థలాలలో భవనాలు నిర్మించు కోడానికి వీలు లేకుండా నిరోధించడానికి ఈబిల్లు హౌసింగ బోర్డుకు అధికార మిస్తున్నదని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి ఈ బిల్లుపై ప్రసంగిస్తూ, హౌసింగు బోర్డుపై తగిన అదుపు వుండాలని కోరారు.

ఈ బోర్డులో అన్నివర్గాల ప్రాతినిధ్యం ఉండాలనీ, కనీసం యిద్దరు శాసనసభ్యులు ఒక శాసనమండలి సభ్యుడు ఒక అనుభవజ్ఞుడైన ఇంజనీరు, ప్లానింగు, స్థానిక పరిపాలనాశాఖ ప్రతినిధి ఒకరు దీనిలో ఉండాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

ఈ బోర్డు నిర్మించే గృహాలు ఎక్కువకాలం నిలిచేవిగా ఉండాలనీ, పురపాలక సంఘాలు స్వల్ప ఆదాయాలవారికి నిర్మించిన యిళ్ళు ఆరు నెలలలో కూలిపోతున్నవనీ శ్రీ బసవమనయ్య అన్నారు.

ఈ బోర్డులో అనధికార సభ్యులకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని శ్రీ నాగినేని వెంకయ్య కోరారు.

ఫ్రంట్ ప్రయత్నాలు

(1 వ పేజీ తరువాయి)

సమావేశంలో శ్రీ అల్లూరి బాపినీడు, శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ టి. వి. రాఘవులు, శ్రీ మంతెన సుబ్బరాజు, శ్రీ రామభద్రరాజు తదితరులు ప్రసంగించారు.

మంత్రివర్గం పక్షంవారు యునైటెడ్‌ఫ్రంట్ పట్ల పక్షపాతవైఖరిని ప్రదర్శిస్తున్నారని, ఫ్రంట్ ప్రతినిధులకు స్థానం లేకుండా ప్రయత్నిస్తున్నారని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే జనరల్ ఎన్నికలలో ప్రజలముందు నిలబడడం చాల కష్టం కాగలదని వీరందరు తమ ఉపన్యాసాలలో పేర్కొన్నారు. యునైటెడ్ ఫ్రంట్ అభ్యుదయనిరోధకసంస్థక్రింద మంత్రివర్గపక్షం వారు జమకట్టి దూరంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నారని వీరు ఆరోపించారు.

ఆ తరువాత ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పల్లంరాజును కలుసుకోడానికి శ్రీ చెన్నారెడ్డి, శ్రీ బ్రహ్మయ్యగార్లకు అధికారమిస్తూ సమావేశం తీర్మానించింది. యునైటెడ్‌ఫ్రంట్ ప్రదర్శించిన స్నేహపూర్వక వైఖరికి అనుగుణంగా ముఖ్యమంత్రి, ఆయన అనుచరులు ప్రవర్తించని పక్షంలో అసమ్మతిని తెలియజేయడానికి యునైటెడ్ ఫ్రంట్ తగు చర్య తీసికోగలదని తీర్మానంలో స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రికి రిక్విజిషన్‌నోటీసు

శాసనసభ కాంగ్రెసు పార్టీని సమావేశపరచవలసిందని యునైటెడ్ ఫ్రంట్ సభ్యులు రిక్విజిషన్ నోటీసును ముఖ్యమంత్రికి అందజేయగలరని తెలుస్తున్నది. యునైటెడ్‌ఫ్రంట్ సభ్యులు లేకుండా శాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మాణం చేసినందుకు ముఖ్యమంత్రికి అసమ్మతి తెలియజేస్తారని తెలుస్తున్నది. రిక్విజిషన్ నోటీసుపై సంతకాలు సేకరణకు యునైటెడ్ ఫ్రంట్‌నాయకులు త్వరలో ప్రయత్నాలుచేస్తారు.

న్యూయార్కు ప్రత్తి

వచ్చే వాయిదా

న్యూయార్కు, నవంబరు 9:—

నేటి ఓపెనింగ్	32.38
నేటి క్లోజింగ్	32.40

గరీబ్

స్థలంపట్ల మోజుకు కారణం



"మీరు షాపుపెట్టుకోడానికి నగర మధ్యంలో మంచికొట్టు సంపాదించి పెట్టమంటారా ?"

"అంతకంటె ఈ పరిసరాల్లో ఏదైనా కొట్టు చూపించండి"

"ఈ ప్రాంతంలోనే ఉండాలని మీరు మోజుపడుతున్నా రెందుకు ?"

"ఇక్కడ మాకొట్టుకువచ్చే వారిలో చాలామంది ఆరువులు పెట్టేశారు !"

దేశంలో మూసివేయబడివున్న వస్త్రాల మిల్లులు

న్యూఢిల్లీ, డిశంబర్ 8 :— దేశంలో యింకా యిప్పటికీ మూసివేయబడివున్న వస్త్రాల మిల్లులు 27 అని వాణిజ్య మంత్రి శ్రీ కనుంగో నేడు లోక్ సభలో తెలియజేశారు.

క్యాస్ట్రోఫిన్
క్యాస్టర్ ఆయిల్ యుక్త చాక్ లెట్
స్వాదిష్టమైన చాక్ లెట్ భేదిమందు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసుకమీషన్

నోటిఫికేషన్

కొండుమూలయిన తెలియపరచినదేమనగా మినిస్టీరియల్ సర్వీసులకు రిక్రూటు మెంటు నిమిత్తం దరఖాస్తులు యిదివరకే చేసిన సంపుటంలో పరీక్ష 1960 డిసెంబరు 14, 15 తేదీలలో దిగువ సెంటర్లలో ఆయా జిల్లాలఅభ్యర్థులకు జరుగును.

జిల్లాలు	పరీక్షా కేంద్రము.
1. ఆదిలాబాద్	ఆదిలాబాద్.
2. అనంతపూర్	అనంతపూర్.
3. చిత్తూరు.	చిత్తూరు.
4. కడప	కడప
5. తూ. గోదావరి.	రాజమండ్రి.
6. గుంటూరు	గుంటూరు—తెనాలి
7 హైదరాబాద్	హైదరాబాద్
8 కరీంనగర్	కరీంనగర్
9 ఖమ్మం	ఖమ్మం
10 కృష్ణా	మచిలీపట్నం
11 కర్నూలు	కర్నూలు
12 మహబూబ్ నగర్	మహబూబ్ నగర్
13 మెదక్	సంగారెడ్డి
14 నల్లగొండ	నల్లగొండ
15 నెల్లూరు	నెల్లూరు
16 నిజామాబాద్	నిజామాబాద్
17 శ్రీకాకుళం	శ్రీకాకుళం
18 విశాఖపట్నం	విశాఖపట్నం
19 వరంగల్	వరంగల్
20 ప. గోదావరి	ఏలూరు

పై కేంద్రములలో పరీక్షలు ఎక్కడ జరిగేదీ, అభ్యర్థులకు పంపిన అడ్మిషన్ మెమొరాండములో యిదివరకే తెలుపబడినది.

ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ

ఉదకమండలం (ఎస్. ఐ.) సాయిల్ కన్సర్వేషన్, రీసర్చి, ట్రెయినింగు సెంటరులో ఇద్దరు సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంటుల (వాస్ గజిటెడ్) ఉద్యోగములకు ఇండియన్ నేషనల్సులో తగిన షెడ్యూల్డు కులాల నుండి, జాతులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వయస్సు: 1—1—61 నాటికి 28 సం.లు. మంత్రిత్వశాఖ ఇష్టానుసారము తగిన సందర్భములో సడలింపు చేయబడును. 1—1—61 నాటికి 28 సం.ల వయస్సుగల అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును. అర్హతలు : అగ్రికల్చర్—బాటనీ — కెమిస్ట్రీ — ఫిజిక్సు — అగ్రగామిలో బి. ఎస్. సి., లేదా సివిల్ యింజనీరింగులో డిప్లమో. జీతము రు. 150—5—160—8—240—ఇబి—8—280—10—300. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ 1960 రివైజ్డు రూల్సు ప్రకారం డియర్ నెస్ ఆదితర అలవెన్సులు. ఉద్యోగం 1961 ఫిబ్రవరి వరకు కేవలం తాత్కాలికం — అయితే నిరవధికంగా కొనసాగవచ్చును. వయస్సు, అర్హతలు, అనుభవము, కులము, తండ్రిపేరు, (ప్రస్తుతపు) అడ్రెసు మొదలైన వివరములతో దరఖాస్తులు 25—12—60 లోగా సాయిల్ కన్సర్వేషన్ ఆఫీసరు, సాయిల్ కన్సర్వేషన్ రీసర్చి, డిమాన్ స్ట్రేషన్, ట్రెయినింగు సెంటరు, పోస్టాఫీసు, ఉదకమండలం (నీలగిరిజిల్లాలు) ద.ఇం.చేరునట్లు పంపవలెను. దరఖాస్తుతో కులం గురించి తగిన అధికారినుండి ఒక సర్టిఫికెటు, సదరు అధికారి ఆఫీసు సీలుతో, దరఖాస్తుకు జతపరచి పంపవలెను. పిలిచినప్పుడు ఉదకమండలంలో ఇంటర్వ్యూకు అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతోహాజరు కావలెను. డి. ఎ. : 591 (1) 60.

సి. పి. డబ్లియు. డి. మద్రాసు

దిగువ పనులకు సి. పి. డబ్లియుడి. అప్రూవుడు, ఎలిజిబుల్ కంట్రాక్టర్లనుండి, స్టేట్ పి. డబ్లియు. డి. ఎం. ఇ. ఎస్. రైల్వేల అప్రూవుడు తరగతికి చెందిన కంట్రాక్టర్లనుండి సీల్డు అయిటం రేటు టెండర్లు ఇండియా ప్రెసిడెంటు తరఫున మద్రాసు 10, కీల్ పాక్, సి. పి. డబ్లియు. డి. మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్తు) ఎగ్జిక్యూటివ్ యింజనీరుచే 29—12—60 సా. 3 గం. వరకు కోరబడుచున్నవి.

1. భీమవరం గోడవున్ బిల్డింగు పోర్షను వద్ద ఆహార ధాన్యముల గోడవున్స్ అనుబంధ కట్టడముల నిర్మాణము. ఎస్టిమేటు ఖరీదు రు. 3, 58, 919— ధరావతు సొమ్ము రు. 8973—

2. రాజమండ్రి సి. టి. ఆర్. ఐ. స్టోరింగు షెడ్డు విస్తరణ. ఎస్టిమేటు ఖరీదు రు. 74750 ధరావతుసొమ్ము రు. 1869— టెండర్లు అదే రోజు సా. 3—15 గం. కు. తెరవబడును. ధరావతు సొమ్ము మద్రాసు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, ట్రెజరీలలోగాని చెల్లించి సదరు చలాను టెండరుతో జతపరచి పంపవలెను. టెండరు ఫారములు కంట్రాక్టు యితర షరతులు ఆయన ఆఫీసువద్ద ఉ. 10 గం. నుంచి సా. 5 గం. వరకు పనిరోజులలో 27.12.60 వరకు ఎస్టాబ్లిష్ మెంట్ సాక్ష్యాధారము, క్రమమైన ఇన్ కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపించి, నం. 1 అయిటంకు రు. 15—లు, నం. 2 అయిటముకు రు. 5— చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును. పై నిబంధనలుగా ధరావతుసొమ్ము లేకుండ పంపే టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

డి. ఎ. : 926 (63) 60.

ద్విసభ్య నియోజక వర్గాలు రద్దుచేసే ప్రతిపాదన

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ వోటింగులో గెలుపు

(మా విలేఖరి) న్యూ ఢిల్లీ, డిసెంబర్ 8:— ద్విసభ్య నియోజకవర్గాలను రద్దుచేయాలనే ప్రతిపాదనను నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో వోటింగుకుపెట్టగా, ఈ ప్రతిపాదన స్వల్ప మెజారిటీతో గెలుపొందింది.

ఓటింగు వివరాలు రహస్యంగా ఉంచ బడినప్పటికీ వోటింగులో పాల్గొన్న 229 మంది సభ్యులలోనూ 100 మంది ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఓటు చేసినట్టు తెలుస్తున్నది.

ద్విసభ్య నియోజక వర్గాలను రద్దుపరచాలనే ప్రతిపాదనకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నదని తెలిసికూడా పార్లమెంటరీ పార్టీ సభ్యులలో నానాటికి తక్కువమంది మాత్రమే వోటింగులో పాల్గొనడం విచారకరమైన విషయమని చెప్పవలసి వస్తున్నది.

ఓటింగు ముందు జరిగిన సమావేశంలో శ్రీ పంత్, శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ జగజీవన్ రామ్, ద్విసభ్య నియోజక వర్గాలను రద్దుచేసే ప్రతిపాదనకు అనుకూలంగా ప్రసంగించారు.

ద్విసభ్య నియోజక వర్గాలను రద్దు పరచే ప్రతిపాదన విషయంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం లోగడే మొదలయ్యే ఉన్నదికాబట్టి ఈ ప్రతిపాదనపై కాంగ్రెసుపార్టీ తయారు చేసిన బిల్లు ఈ పార్లమెంటు సమావేశంలోనే ఆమోదించ బడవచ్చునని తెలుస్తున్నది.

1962 ఎన్నికలలోగా ద్విసభ్య నియోజక వర్గాలను రద్దు పరచాలంటే, ఈ ప్రతిపాదనకు సంబంధించిన బిల్లు, డిసెంబర్ నెలలోపునే శాసనంగా ఆమోదించ బడవలెననీ, ఎన్నికల సంఘం సూచించింది.

కోయంబత్తూరు దొంగనోట్ల కేసు

లారీసర్వీస్ గుమాస్తా షేక్ హుస్సేన్ ప్రభృతుల సాక్ష్యం

మద్రాసు, డిశంబరు 8 :— కోయంబత్తూరు దొంగనోట్ల కేసు విచారణ నిన్న శ్రీ షేక్ హుస్సేన్ స్పెషల్ కోర్టులో సాక్ష్యం చెప్పారు. తిరుపూరులోని రాజా అండ్ మన్నార్ లారీ సర్వీస్ లో 1957 నుంచి మూడు నెలల క్రితం వరకు ఈయన గుమాస్తా.

"బెంగుళూరునుంచి ఏ. కంపెనీ లారీ ఆరు కాగితాల కట్టలను తీసుకు వచ్చింది. బొంబాయిలోని జి. కాంతిలాల్ రవాణాల కంపెనీ మా కంపెనీకి వీటిని అప్పగించింది. మా కంపెనీ బొంబాయి కంపెనీకి ఏజెంటుగా వ్యవహరించింది. అంతకుముందు హమీద్ వచ్చాడు. ఆయన ఆదేశాను సారంగా కాగితాల కట్టలు రావడంతోనే కొట్టాయంలో నున్న హమీద్ కు తెలియజేశాను. వీటిని ఎర్నాకులంలో హమీద్ కు మా కంపెనీ అప్పగించాలి. హమీద్ ఇంకో ఇరువురితో తిరుచూర్ వచ్చాడు. (ఆరవ ముద్దాయి ఆంథోనీ, పదకొండవ ముద్దాయి పి. పి. జార్జి హమీద్ తో వచ్చిన ఇరువురూ అని సాక్షి గుర్తుపట్టాడు) నాకు ఒక ఉత్తరం ఇచ్చాడు. ఆరు కట్టలను మూడు పెట్టెలలో పాక్ చేశాడు. వాటిని కోయం కోయంబత్తూరులోని వాహబ్ కంపెనీ పేర తిరిగి బుక్ చేశాడు," అని శ్రీ షేక్ హుస్సేన్ సాక్ష్యంలో చెప్పారు.

1959 లో తిరుపూర్ ఆఫీసుకు హమీద్ రెండుసార్లు వచ్చినప్పుడే ఆయనను చూచానని క్రాస్ పరీక్షలో సాక్షి సమాధాన మిచ్చారు.

ఆర్. కమ్మాల్ వార్ సాక్ష్యం

శ్రీ ఆర్. కమ్మాల్ వార్ కోయంబత్తూరులోని రాధాకృష్ణా ఎలెక్ట్రికల్సు యజమాని. 1958 లో 1. 5 హెచ్. పి. మోటారును ఒకటవ ముద్దాయి జి. కృష్ణన్ కు మరొక కంపెనీ ద్వారా సప్లయి చేశామని శ్రీ ఆల్వార్ సాక్ష్య మిచ్చారు. కోరిన మోటారు తన దుకాణంలో లేనందున ఈ ఏర్పాటు చేశామన్నారు. మోటారును తెప్పించి శ్రీ కె. యస్. బి. మణికి తన దుకాణంలోనే దానిని అప్పగించా మన్నారు. ఇది ఏతేదీని జరిగిందీ తనకు జ్ఞాపకంలేదని క్రాస్ పరీక్షలో చెప్పారు. మోటారు కావాలని కృష్ణన్ స్వయంగా అడగలేదనీ, దుకాణంలో ఉండగా ఈ సంగతిఎవరో తనతో చెప్పారని క్రాస్ పరీక్షలో సాక్షి చెప్పారు. కృష్ణన్ మోటారుకు డబ్బు చెల్లించినప్పుడు దుకాణంలో తాను లేనన్నానని క్రాస్ లో సాక్షి చెప్పారు. మోటారును మరొక కంపెనీ నుంచి కృష్ణన్ పేర తెప్పించి నందున దీనికి సంబంధించిన రికార్డు తనవద్ద లేదన్నారు.

శివశంకరన్ సాక్ష్యం

కోయంబత్తూరులో ఎలక్ట్రీషియన్ శ్రీ టి. ఎస్. శివశంకరన్ సాక్ష్యమిస్తూ, కోయంబత్తూరులో మెట్టుపాళయం రోడ్డు పక్కనున్న ఒక యింట్లో ప్రింటింగు ప్రెస్ మోటారుకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకు రెండు సంవత్సరాల క్రిందట వైరింగు వేశానని చెప్పారు. ఆవరణలో ప్రింటింగు ప్రెస్సును ఒక మలయాళీవ్యక్తిని చూచానన్నారు. ఆ వ్యక్తి ఆంథోని అని సాక్షి గుర్తుపట్టారు.

వైరింగు చేసినప్పుడు సర్వీస్ కనెక్షన్ ఇవ్వలేదని క్రాస్ పరీక్షలో చెప్పారు.

హైడెల్ బర్గ్ యంత్రం

మద్రాసు ఈస్టు ఏషియాటిక్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీ సి. ఎస్. పిళ్లై 1958 జులై వరహారున కోయంబత్తూరు వెళ్లానని కోయంబత్తూరులోని పుల్లికార్ మిల్లులకు ఒక హైడెల్ బర్గ్ ప్రింటింగు యంత్రాన్ని సరఫరా చేయవలసిందిగా జి. కృష్ణన్ ఆర్డరు యిచ్చాడని వారంలోపల తరువాత కంపెనీ యంత్రాన్ని పంపిందనీ కోర్టులో నిన్న సాక్ష్యమిచ్చారు.

పోస్ట్ మన్ సాక్ష్యం

కోయంబత్తూరు పోస్ట్ మన్ శ్రీ అచ్యుతన్ నాయర్ కోర్టులో సాక్ష్యమిస్తూ లాలేరోడ్డు పక్కను "యూనియన్ ప్రెస్" గాని, ప్రింటింగ్ ప్రెస్ గాని లేదన్నారు.

కోయంబత్తూరులోని స్టేట్ బ్యాంకిలో గుమాస్తా శ్రీ మరుదాచలం సాక్ష్యంచెప్పారు. అయిదవ ముద్దాయి జి. పద్మనాభన్ తనకు స్నేహితుడనీ, ఆయనకు బ్యాంకిలో సేవింగ్ ఎక్కౌంటు ఉందనీ, రెండువేల రూపాయలు బ్యాంకి తెరవక ముందెవ్వరిపద్మనాభన్ "డ్రాపు" ఇమ్మన్నాడనీ, బ్యాంకి తెరిచిన పిమ్మట డ్రాపు తీసుకున్నాడనీ చెప్పారు. ఈయన సాక్ష్యం పూర్తి కాకముందే కోర్టు నిన్నటి విచారణ ముగిసింది.

బాల నేరస్థుల బిల్లు

రాజ్యసభచే ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 8 :— బాలనేరస్థులు, నిర్లక్ష్యంగా వదిలివేయబడిన పిల్లల పట్ల—జాయింటు కమిటీ నివేదించిన రీతిగా—తగు శ్రద్ధ తీసుకోవడం, సంరక్షించడం, విద్య, పునరావాసం కల్పించడం వంటి విషయాలకు సంబంధించిన బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రభుత్వం తీసుకొన్న పురోభివృద్ధి చర్యలను యీ బిల్లు ఒకటి అని విద్యా మంత్రి శ్రీమాలి అన్నారు.

200 మంది సోషలిస్టు ఖైదీల విడుదల

ఉత్తరప్రదేశ్ నూతన మంత్రివర్గం ఉత్తర్వులు

లక్నో, డిసెంబరు 8 :— గత మేనెల 1 వ తేదీన సోషలిస్టుపార్టీ శాసనోల్లంఘన ఉద్యమ సందర్భంగా అరెస్టు అయి యింకా జైలులో వున్న సుమారు 200 మంది సోషలిస్టులను విడుదల చేయవలసిందిగా, శ్రీ సి. బి. గుప్త నాయకుడుగా ఏర్పడిన ఉత్తరప్రదేశ్ నూతన మంత్రివర్గం సుహృద్భావ చిహ్నంగా ఉత్తర్వులు జారీచేసింది.

సోవియెట్ సహాయంతో ఔషధ కర్మాగారాల స్థాపన

ప్రత్యేక కంపెనీ స్థాపించడానికి నిర్ణయించినట్లు శ్రీ మనూభాయ్ షా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 8 :— సోవియట్ సహాయంతో ఋషికేశంలో క్రిమిసంహారక ఔషధాల కర్మాగారాన్ని హైదరాబాదులోని సనత్ నగర్ వద్ద కృత్రిమ ఔషధాల కర్మాగారాన్ని మద్రాసులో శస్త్రచికిత్స పరికరాల కర్మాగారాన్ని, హానూర్ (కేరళ) లో ఫోటో—కెమికల్ కర్మాగారాన్ని స్థాపించే విషయమై ఒక ప్రత్యేక కంపెనీని స్థాపించడానికి నిర్ణయ మయిందని పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానం చెప్పారు.

సప్లిమెంటరీ డిమాండ్లపై లోక్ సభలో చర్చ

న్యూఢిల్లీ, డిశంబర్ 8:— కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖలు, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, ఉక్కు గనులు, మూనె రవాణా, వార్తా సౌకర్యాలకు సంబంధించిన సప్లిమెంటరీ డిమాండ్లపై లోక్ సభలో అసమగ్రచర్చ జరిగింది.

చట్టా వ్యాపారాన్ని పూర్తిగా నిషేధించాలి

చటా వ్యాపారం నిబంధనల బిల్లుపై లోక్ సభలో ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థన

ఢిల్లీ, డిశంబరు 9:— జనుపనార, నూనె గింజలు మొదలైనవాటిలో చట్టా వ్యాపారంవలన ధరలు అస్తవ్యస్తమై ఎగుమతివ్యాపారం దెబ్బతినే అవకాశం ఉండటంచేత చట్టా వ్యాపార నిబంధనల సవరణబిల్లును వెంటనే ప్రవేశపెట్టవలసిన అవసరం ఏర్పడినదని వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కానుంగో నిన్న లోక్ సభలో ఈ బిల్లుపై జరిగిన అసంపూర్తి చర్చలో విశదం చేశారు.

దేశంలో చట్టా వ్యాపారాన్ని పూర్తిగా నిషేధించాలని నేడు లోక్ సభలో కమ్యూనిస్టు సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

చట్టా వ్యాపారం కంట్రాక్టు రెగ్యులేషన్ల సవరణ బిల్లుపై అసంపూర్తిగా జరిగిన చర్చలో పాల్గొంటూ ఈ చట్టా వ్యాపారం క్రమబద్ధమైన ఆర్థిక వ్యవస్థకు, ధరల స్థిరీకరణకు పూర్తిగా వ్యతిరేకం కావటమేకాక వాటిని తలక్రిందులు చేస్తుందని శ్రీ వి. పి. నాయర్, శ్రీ కె. కె. వారియర్లు విమర్శించారు. చట్టా వ్యాపారాన్ని రద్దుచేయగల కాలం మన ఆర్థిక వ్యవస్థలో ఇంక చాలదూరానసే ఉన్నదని మంత్రి శ్రీ నిత్యానంద కానుంగో చెప్పిన తరువాత కూడ సభ్యులు ఈ విమర్శలను కొనసాగించారు.

బిల్లును ఆమోదించవలసిందిగా సభ్యులను కోరుతూ ప్రభుత్వానికి, ఫార్వర్డ్ మార్కెట్ కమీషన్ కు ఈ బిల్లుతో అనేక అధికారాలు అదనంగా లభిస్తున్నవని, వీటితో దేశంలో చట్టా వ్యాపారం క్రమబద్ధంకాగలదనే తాను ఆశిస్తున్నానని మంత్రి చెప్పారు. అయితే కాంగ్రెసుసభ్యులు శ్రీ ఎస్. ఆర్. ఎం. స్వామి, శ్రీ ఏ. సి. గుహ ఈ ఆశాభావంతో తాము ఏకీభవించజాల మన్నారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు ఈ బిల్లును ఒక పరిశీలకసంఘానికి పంపాలని సూచించారు.

చట్టావ్యాపారం సక్రమంగా జరిగితే దానిలో దోషమేమీలేదని శ్రీ ఎస్. సి. బరూవా, శ్రీ ఆర్. ఆర్. మొరార్కా అన్నారు. రెండవసారి తప్పు చేసినవారికి జైలుశిక్ష విధించితీరాలని బిల్లులో ఉన్న శిక్షను శ్రీ మొరార్కా విమర్శించారు.

చట్టా వ్యాపార కార్యకలాపాలపై గట్టి కంట్రోలు విధించటానికి ఈ బిల్లు కేంద్ర ప్రభుత్వానికి, ఫార్వర్డ్ మార్కెట్ల కమీషన్ కు అధికారాలిస్తున్నది. టారిఫ్ కమీషన్ కున్న అధికారాలవంటి అధికారాలను ఈ బిల్లు ఫార్వర్డ్ మార్కెట్ల కమీషన్ కు ఇస్తున్నది.

ఈ చట్టాన్ని ఉల్లంఘించిన ఏనేరానికైనా కనీసం వెయ్యి రూపాయలు జరిమానా విధించటానికి తిరిగి నేరం చేసినా లేక పెద్దనేరంచేసినా జైలుశిక్ష విధించటానికి ఈ బిల్లు అధికారమిస్తున్నది. అంతేకాక ఈ చట్టాన్ని ఉల్లంఘించి సంపాదించిన లాభాన్ని వశపరచుకొనటానికి కూడ ఇది న్యాయస్థానాలకు అధికారమిస్తున్నది.

నేతి పరీక్షకు లేబరేటరీస్

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 8:— "ఆగ్ మార్కు" లేని నేతి దిగుమతిని నిషేధిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేడు అసెంబ్లీలో అనేక ప్రశ్నలకు దారి తీసింది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి వర్తమానసంవత్సరంలో నేతిని "పరీక్ష" చేసే లేబరేటరీస్ ను ప్రభుత్వ యాజమాన్యాన నెలకొల్పే ప్రతిపాదన ఏమీ లేదన్నారు.

గుంటూరు జిల్లానుండి కలకత్తాకూ పశ్చిమ బెంగాల్ లోని ఇతరప్రాంతాలకూ ఏటా దాదాపు మూడు కోట్ల రూపాయల విలువగల సుమారు రెండు లక్షల మణుగుల నెయ్యి ఎగుమతి అవుతున్నదని, ఇటీవల పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం "ఆగ్ మార్కు" లేని నేతిని దిగుమతి చేసుకోరాదని తెలియ జేసిందని సభ్యులు పేర్కొన్నారు. దీనివల్ల గుంటూరు జిల్లా వాసులకు చెప్పుకోతగ్గ నష్టం వాటిల్లగల దన్నారు. ప్రస్తుతం దాదాపు 60వేల మణుగుల నేతిని మాత్రమే "పరీక్ష" చేసే అవకాశం ఉన్నదనీ, సాలీనా సుమారురెండు లక్షల మణుగుల నేతిని "పరీక్ష" చేసే లేబరేటరీస్ ను తెరవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలను తీసుకోవాలనీ సభ్యులు కోరారు.

మంత్రి శ్రీరామచంద్రారెడ్డి ఆటువంటి లేబరేటరీస్ ను తృతీయప్రణాళికలో నెలకొల్పే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుం దన్నారు.

మద్రాసుకు శ్రీ సంజీవరెడ్డి రాక

మద్రాస్, డిశంబర్ 8 :— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి హైదరాబాదు నుంచి తిరుపతి వెడుతూ నేడు విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఆయన రేపు తిరుపతిలో గడిపి, అక్కడనుంచి ఎల్లుండి అనంతపురం జిల్లాలోని గ్రామానికి బయలుదేరి వెడతారు.

శ్రీ సంజీవరెడ్డి డిశంబర్ 15 వ తేదీ ఢిల్లీకి తిరిగి వెడతారు.

ఆంధ్రరాష్ట్ర ఇనాం రైతు మహాసభ 11—12—60 ఆదివారం మధ్యాహ్నం 1 గం. నెల్లూరు టవును హాలులో జరుగును. శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. రివిన్యూ శాఖామాత్యులు శ్రీ కె.వి. రంగారెడ్డిగారు పాల్గొంటారు. రాష్ట్ర ఇనాం రైతు సంఘాధ్యక్షులు శ్రీ ఆరెకపూడిరామనాథంచౌదరి శ్రీ రావిపాటి మహానంద, ఆంధ్ర రాష్ట్ర కిసాన్ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగార్లు ఉపన్యసిస్తారు.

బాలాంబగారి అన్నసత్రం

మంగళగిరి, డిసెంబరు 6 :— మంగళగిరిలో బాలాంబగారి అన్నసత్రం నిర్వాహకులైన శ్రీ కైవారం సుబ్రహ్మణ్యం ఇలా తెలియచేస్తున్నారు:

మంగళగిరి గ్రామంలో బాలాంబగారి సత్రం అనే అన్నపూర్ణ సత్రము, స్వస్తి శ్రీ శార్వరినామ సంవత్సర పుష్య శుద్ధ 11 బుధవారం (28 వ) వైకుంఠ ఏకాదశిని వచ్చు యాత్రికులకు లోగడ మాదిరిగా యథావిధిగా అన్నసంతర్పణ జరుపబడునని, అన్నదానమునకు ఇచ్చు చందాలు భక్తులు సత్రంపేరుతో సున్న ఆద్భురసిదులు తీసుకుని యివ్వవలెననియు కోరుచున్నారు.

నదీ జలాల సమస్య :

శ్రీ సంజీవరెడ్డి ప్రకటనపై ప్రతిపక్ష సభ్యుల విమర్శ

ఆ ప్రకటనలో అభ్యంతరకరమైనదేమీ లేదని శాసనసభలో ఆర్థికమంత్రి సమాధానం

హైదరాబాద్, డిసెంబరు 8:— 1951 నదీజలాల ఒప్పందాన్ని దానితో సంబంధంలేని మధ్యవర్తి పరిష్కారానికి వదిలివేయాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి చేసిన సూచనను రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు నేడు తీవ్రంగా విమర్శించారు.

సప్లిమెంటరీ గ్రాంట్లపై చర్చ సందర్భంలో ఈ విమర్శలు చేయబడినవి.

శ్రీ జి. యల్లమందారెడ్డి ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి ప్రకటన దురదృష్టకరమైనదని పర్కొంచారు. తమపార్టీ ఈ ప్రకటనను ఖండిస్తుందని కూడ ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి చేసిన ప్రకటన శాసనసభ చేసిన తీర్మానవధోరణికి పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నదని ఆయన అన్నారు.

ఆంధ్రుడైన శ్రీ సంజీవరెడ్డి ఆంధ్ర ప్రజలకు మేలుచేస్తారని ప్రతివారు ఆశిస్తున్నారని, ఆయన ప్రకటన మేలు చేయకపోగా ఆంధ్రుల ప్రయోజనాలకు భిన్నంగా ఉన్నదని కూడ శ్రీ యల్లమందారెడ్డి విమర్శించారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి ప్రకటనకు వివారం వెలిబుచ్చారు.

సభ్యులు శ్రీ స. జీవరెడ్డి ప్రకటనను గోరంతలు కొండంతలు చేస్తున్నారని, శ్రీ సంజీవరెడ్డి ప్రకటనను ఈ దృష్టితో చూడరాదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. జాలయ్య అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చకు సమాధానమిస్తూ 1951 ఒప్పందం, దానిపై శాసనసభ చేసిన తీర్మానం స్పష్టంగా ఉన్నవని, ఆ ఒప్పందాన్ని అంగీకరిస్తే ఈ వివాద పరిష్కారం తేలిక అవుతుందని మాత్రమే శ్రీ సంజీవరెడ్డి తన ప్రకటనలో అన్నారని చెప్పారు.

ఈ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి ప్రకటనను ఆయన ఒక పత్రికనుంచి చదివి వినిపించారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు మరొక పత్రికాభాగాన్ని చదివి వినిపించగోరగా స్పీకర్ కలగచేసికొని ఈ విషయంపై ఇక చర్చలను అనుమతించనని అన్నారు. శ్రీ సంజీవరెడ్డి బాధ్యతగలిగిన అఖిల భారత నాయకుడని, ఆయన ఒక ప్రకటన చేశారనీ, దానిలో తప్పు ఏమీలేదని స్పీకర్ పేర్కొన్నారు.

చిత్తూరు జిల్లాలోని సత్యవేడు తాలూకా అభివృద్ధికి ప్రత్యేకమైన గ్రాంటు ఇచ్చినందుకు శ్రీ పి. గోపాలరెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు.

శ్రీయుతులు కె. పున్నయ్య, జి. సూర్యనారాయణ, జి. నాగేశ్వరరావు, పి. బాపయ్య, శ్రీమతి వై. సీతాకుమారి కూడ చర్చలో పాల్గొన్నారు.

దొంగ వందరూపాయి నోట్లు మార్చిన నేరాలు

ఈ సంవత్సరం కేసులు లేవని అసెంబ్లీలో వివరణ

హైదరాబాద్, డిసెంబరు8:— దొంగ వందరూపాయి నోట్లను మార్చి నందుకు రాష్ట్రంలో ఈ సంవత్సరం ఎవరిపైనా కేసుపెట్టలేదని ఆర్థిక మంత్రికి బదులుగా విద్యా మంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు నిన్న రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

గత రెండు సంవత్సరాలలో ఈ నేరానికి తొమ్మిదిమందిపైన కేసులు పెట్టారనీ, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన రహస్య ఆదేశాలనను సరించి దొంగ నోట్లు మార్చడాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారనీ, మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ వివరించారు.

కొవ్వాడ వాగు ఆనకట్ట నిర్మాణం

ఎంతైనా అవసరమని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 8:— పశ్చిమ గోదావరిజిల్లా పోలవరం తాలూకాలో తగిన చోట కొవ్వాడ వాగుకు ఆనకట్ట నిర్మించి, జలాశయాన్ని ఏర్పాటు చేయడం చాలా అవసరమని ముఖ్యమంత్రికి మొన్న ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు. ఈ వాగు పాపికొండలలోపుట్టింది.

శ్రీయుతులు ఎ. బాపినీడు పి. కొండరామయ్య, శ్రీ హెచ్. వి. యస్. శివరామశాస్త్రి ముఖ్యమంత్రికి ఈ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఈవాగు ప్రతిసంవత్సరం పంటలను గ్రామాలను వరద నీటితో ముంచి అపారమైననష్టాన్ని కలిగిస్తున్నదనీ, ఈ కాలవకు ఆనకట్ట కడితే ముప్పది వేల ఎకరాలు అదనంగా సాగు చేయవచ్చునని విజ్ఞాపన పత్రంలో ఉదహరించారు.

నీటి పారుదల, ఆర్థిక, ప్రణాళికాశాఖల మంత్రులకు కూడా విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఆంధ్ర ప్రదేశ్ శాసనాలు

శాసనమండలిచే బిల్లు ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 8 :— ఆంధ్ర శాసనాలు, హైదరాబాద్ శాసనాలు, మద్రాసు శాసనాలు అనేపేర్లతో రాష్ట్రంలో అమలులోవున్న శాసనాలన్నింటినీ ఆంధ్రప్రదేశ్ శాసనాలు అని ఒకే పేరుతో వ్యవహరించడానికై రూపొందించబడిన బిల్లును రాష్ట్రశాసనమండలి నేడు ఆమోదించింది.

జాతీయ రహదార్లప్రక్క భవనాలు

కంట్రోలుచేసేసమస్యపై అధికార తీర్మానానికి కౌన్సిల్ ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 8:— జాతీయ రహదార్ల ప్రక్కలలో పాకలు ఇళ్లు మొదలైనవి అక్రమంగా నిర్మాణం కాకుండా కంట్రోలు చేయటానికి దేశమంతట ఒకే శాసనం అమలుచేయాలని ప్రవేశ పెట్టిన ఒక అధికార తీర్మానాన్ని కౌన్సిల్ నేటి సాయంకాలం ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని పబ్లిక్ వర్క్సు మంత్రి సోమవారంనాడు సభలో ప్రతిపాదించారు.

జాతీయ రహదార్ల ప్రక్కన ఇప్పటికే నిర్మాణమై ఉన్న ఇళ్లమీద అభివృద్ధిపన్ను వేసే సమస్య లేదని ఆర్థికమంత్రి ఈ తీర్మానంపై చర్చ సందర్భంలో చెప్పారు.

ఆలాంటివాటిపై పన్ను నిర్ణయించే సందర్భంలో ఇతర విషయాలను గూడ ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర రహదారులవెంబడి అభివృద్ధి కూడ ఇలాంటి పన్ను విధించే విషయాన్ని పరిశీలించాలని ఆర్థికమంత్రి అభిప్రాయ పడ్డారు.

ప్రాంతీయభాషలో విద్యాబోధ

లోక్ సభలో విద్యామంత్రి వివరణ

ఢిల్లీ, డిసెంబరు 7.— విశ్వవిద్యాలయాలు తుదకు ప్రాంతీయ భాషలో బోధించాలనే విషయంలో ప్రభుత్వానికి విశ్వ విద్యాలయ గ్రాంటుల కమిషన్ కు మధ్య ఎట్టి భేదాభిప్రాయం లేదని విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి నేడు లోక్ సభలో ప్రకటించారు.

స్వేచ్ఛావ్యాపార మండలం ఏర్పాటు

చర్చలకై కాండ్లాకు శ్రీ మనూభాయ్ షా ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబరు 8 :— స్వేచ్ఛావ్యాపారం మండలాన్ని సృష్టించే విషయమై వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధులతో చర్చలు జరిపే నిమిత్తం కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా, రవాణాశాఖ స్టేట్ మంత్రి శ్రీ రాజబహదూర్ రేపు కాండ్లాకు విమానంలో బయలుదేరి వెళ్తారు.

ఎగుమతులకు ఎక్కువ ప్రాధాన్యం యిచ్చే పరిశ్రమలను, చిన్న పరిశ్రమలను స్వేచ్ఛావ్యాపార మండలంలో ప్రోత్సహించాలని ప్రభుత్వం కోరుతున్నది. రవాణాశాఖ తాత్కాలికంగా నిర్ణయించిన ప్రకారం యీ వ్యాపార మండలం 1961 జనవరి 26 నుంచి ప్రారంభం కావచ్చును.

రాజాజీ 83 వ జన్మదినోత్సవం

ప్రముఖుల సందేశాలు

మద్రాసు, డిసెంబర్ 8 :— స్వతంత్రపార్టీ ప్రముఖులు శ్రీమాన్ రాజగోపాలాచారి 83 వ జన్మదినో, త్సవ సందర్భంగా ఆయనకు తమ శుభాకాంక్షలు తెలియజేస్తూ బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ్, శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ కె. ఎమ్. మున్షీ, శ్రీ జి. బి. కృపలానీ ప్రభృతులు సందేశాలు పంపారు.

శ్రీ రాజగోపాలాచారికి నేటితో 82 సంవత్సరాలునిండి 83 వ సంవత్సరం ప్రవేశిస్తుంది. దేశం అంతటా స్వతంత్రపార్టీ శాఖలన్నీ రేపు రాజాజీ జన్మదినోత్సవాన్ని జరుపుతాయి. శ్రీ ప్రకాశ్ ప్రభృతులు తమ సందేశాలలో రాజకీయంగా రాజాజీ గొప్పతనాన్ని కీర్తిస్తూ జోహార్లు సమర్పించారు.

పేరొందిన రష్యన్ మోడల్
No Licence Needed
6 మరియు 50 తోటాల
రివాల్వర్లు

ఒరిజినల్ ఆకారం — ఆటోమాటిక్
ఆక్షన్ — పెద్దధ్వని — రవ్వలు—
25 తోటాలు ఉచితం.
బందిపోటు దొంగలను, ఆల్లరిమూకలను, అడవి జంతువులను భయపెట్టి పారద్రోలును.
నాటకాలకు, స్వయం రక్షణకు ఎంతైనాలకు ఉపయోగపడినది.
నెం. 101 రు. 7/—, నెం. 102 రు. 9/—, నెం. 103 రు. 14/—,
(50 ఆటోమాటిక్ తోటాలు) అదనపు తోటాలు 100 కి రు. 5/—,
సుపీరియర్ లెదర్ కేసు రు. 6/— ప్యాకింగు, పోస్టేజి రు. 2/— అదనం.
నేబుల్ ట్రేడింగ్ కార్పొరేషన్
26 ఏ, భారత్ నగర్, బొంబాయి—7.

ఆధునికమైన
ఈ వాటరు సప్లయి సిస్టమును
మీ బంగళాలో అమర్చుకోండి
Myers or Wasp
మైయర్సు లేదా వాస్పు
ఆటోమాటిక్ ఎలెక్ట్రిక్ పంపులు

పైనటవర్ హెడ్ టాంకు అవసరములేదు
అమ్మకములు, విడిభాగములు
నిపుణుల సర్వీసుకు
వాటర్ సప్లయి
స్పెషలిస్టు
ప్రైవేట్ లిమిటెడ్.
45 తంబుశెట్టి వీధి,
మద్రాసు.
80 ఏండ్లపైగా కంపెనీలు.



క్యాస్టోఫిన్
క్యాస్టర్ ఆయిల్ యుక్తచాక్లెట్
ప్రతి ప్యాకెట్టు ప్రతి ప్యాకెట్టు
స్వాదిష్టమైన చాక్లెట్ భేదిమందు

విడి భాగములు
జాప్ * విల్లియర్స్ * విస్‌కాన్సిన్
బ్రిగ్స్ స్ట్రాటన్
ఇతర పెట్రోల్ ఇంజన్లు
మావద్ద లభించును.
సిగిల్ (ఇండియా) సర్వీసెస్
ప్రైవేట్ లిమిటెడ్.
పో. బా. 1961 మద్రాసు-1.



పెర్‌టూసిన్
కాఫ్‌సిరప్
కోరింతదగ్గు, తదితర అన్ని దగ్గులకు
పిల్లలు, పెద్దలు అందరూ వాడవచ్చును.
కొత్త ప్యాకు
ప్రతిచోట దొరకును.
ఫ్రాంక్ రాస్ అండ్ కం.
లిమిటెడ్. కలకత్తా
ఏజంట్లు: విజయ మెడికల్ సిండికేట్, మెయిన్ రోడ్డు, విజయనగరం.

HEMADIL
శ్రేష్ఠమైన రకం
టెక్స్‌టోన్ బ్లూ
షాపులందు సీలువేసిన టిన్నులలో దొరుకును.
తయారు చేయువారు.
HEMADIL & COMPANY
110, Hornimam Circle, Bombay-1.

డాక్టరుగా వుండండి!
ఇంటివద్ద వున్నపుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు,
ఆంధ్రప్రదేశ్

సీలువేయబడిన టెండర్లు యీ దిగువ ఉదహరించిన పనికి శ్రీకాకుళం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో తే. 28—12—60 సాయంకాలం 3 గంటల వరకు తీసుకొనబడును.

వంశధారాము ప్రాజెక్టు కాలువ మై. 0/5 నుండి 1/6 వరకు త్రవ్వుటకు

టెండరు-డిపాజిట్టు రు. 4,300 —
అగ్రిమెంటునమూనా క. 2.

టెండరు ఫారములు ది 10—12—60 నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారి ఆఫీసునందు దొరుకును.

టెండరు ఫారము ఖరీదు అమ్మకపుపన్నుతో సహా రు. 5—10 న. పై. (వాపసు కాబడనిది)

(సం.) బి. వెంకటనారాయణ,
సూపరింటెండింగు ఇంజనీరు,
వాల్తేర్ సర్కిల్, విశాఖపట్టణం—2.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ యొక్కరుమాలముగా అందరికి ముఖ్యముగా ఏలూరు విద్యుచ్ఛక్తి సరఫరా కార్పొరేషన్ వారి ద్వారా విద్యుచ్ఛక్తి ఉపయోగించు వారికి తెలియ పరుచునది యేమనగా సదరు విద్యుచ్ఛక్తి శాఖను 10—12—'60 నుండి ప్రభుత్వ ఉత్తరువు నందు నెం. 1755 ది 14—7—'60 మేరకు ప్రభుత్వము స్వాధీన పరచుకోగలదు.

10—12—'60 తేది నుండి ఏలూరు విద్యుచ్ఛక్తి సరఫరా కార్పొరేషను శాఖ, సూపరింటెండింగు ఇంజనీయరు ఆపరేషను, ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు విజయవాడ వారి స్వాధీనములో యుండును.

విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించిన అన్ని విషయములను డివిజనల్ ఇంజనీయరు ఆపరేషను ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు ఏలూరు వారి ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

విద్యుచ్ఛక్తి బిల్లులు; మరియూ సదరు విద్యుచ్ఛక్తి శాఖకు చెందిన తదితర బకాయిలూ విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు తరఫున పనిచేయు బిల్లు కలెక్టర్లకుగాని విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు కార్యాలయము ఏలూరు వద్దగాని చెల్లించవలయును.

(సం.) సి. ఎస్. అవధాని,
సూపరింటెండింగు ఇంజనీయరు,
ఆపరేషను, విజయవాడ.

రేడియో

శనివారం, డిశంబరు 10
శక. 1882 మార్గశిర 19

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం 6—30 హైదరాబాద్, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు 7—15 అమరవాణి, 7—30 హిరా భగవను పర్: ఖయాల్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీ వార్తలు, 8—30 బుద్ధ సంగీత్, 8—45 పిల్లలకు కొత్తపాటలు, 9—00 'బన్నొంతే కియో' పిల్లలకు (ఉర్దూ), మధ్యాహ్నం 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి, 1—45 వీణాను సంగీతం, 1—50 తెలుగులో వార్తలు, 2—00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్: ఆర్. రాధ, ఎల్. వాసలక్ష్మి, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 బాలవినోదం, 3—00 తరుణభారతి యువజనుల కార్యక్రమము (విజయవాడనుంచి రిలే), 4—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 వివిధవాణి, లావణ్యవతి నాటిక, లలిత సంగీతం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 కన్నడ శ్రోతలకు, లలిత్ సంగీత్, 7—30 అమర్‌సింగ్ రాథోర్ సంగీత నాటిక (హిందీ), రచన: నేషురామ్ ముకుల్, 8—00 చిత్రపటం, 8—30 హీరా ఉదయపూర్: ఖయాల్, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—45 భజన్, 10—00 హీరా ఉదయపూర్: ఖయాల్, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—45 నోరి నాగభూషణం: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 శాస్త్రీయ సంగీతం, కె. వి. నారాయణస్వామి, ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, 2—20 హైదరాబాద్ ఎ వలె, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, పద్మనాథ యుద్ధం బుర్రకథ, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, నేటి మేటికైతు, 7—30 నోరి నాగభూషణం: వయొలిన్, 8—00 హైదరాబాద్ ఎ వలె, 9—15 ప్రసంగము, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని: 7—00 తెలుగులో వార్తలు, 7—15 'అమరవాణి', 7—30 త్యాగరాజ కృతి సమారాధనం: ఎస్. గోపాలరత్నం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 స్వరవల్లి, మధ్యాహ్నం 12—30 వెల్లిది సుబ్బారావు: వేణువు, 1—30 వాద్య సంగీతం, 1—50 తెలుగులో వార్తలు, 3—00 తరుణభారతి, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ఉభయకుశలోపరి, శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 7—45 లలిత సంగీతం: మాధవపెద్ది రామస్వామి, 8—00 అన్నవరపు రామస్వామి: వయొలిన్, దండమూడి రామమోహనరావు: మృదంగం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 లలిత సంగీతం: మాధవపెద్ది రామస్వామి, 9—45 శాస్త్రీయ సంగీతం, ఎస్. ఎస్. సుబ్బులక్ష్మి, 10—00 వెల్లిది సుబ్బారావు: వేణువు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 6—55 మంగళగానం, 7—15 తమిళములో వార్తలు, 7—30 పి. విశ్వనాథరావు: వేణువు, 8—00 మధురగీతం, 8—15 పళని విజయలక్ష్మి; ఎమ్. ఎస్. అనంతరామన్: వయొలిన్, కె. ఎ. మహదేవన్: మృదంగం టి. ఎన్. విశ్వాద్రి అయ్యర్: ఘటం, మధ్యాహ్నం 12—30 కీర్తనమాల, 1—00 హిందుస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, 2—10 వీణ, వయొలిన్: నిలయవిద్వాంసులు, 2—30 టి. ఇ. విజయలక్ష్మి, 3—00 డి. పశుపతి, ఆర్. కె. వెంకటరామశాస్త్రి: వయొలిన్, ఎస్. శంకరన్: మృదంగం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం 5—30 టి. వి. సుందరరాజన్, 7—15 తమిళములో వార్తలు, 7—30 వి. రాఘవన్: వీణ, 8—00 కోవూర్ జానకి, 8—30 టి. త్యాగరాజన్: వయొలిన్, 9—00 ఎ. ఎస్. సంపాపకేశన్, 9—30 భక్తిగీతావళి, 10—00 సంగీతామృతం, మధురమణి అయ్యర్, కొలువ మరెగద—తోడి (ఆది), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీత మంజరి, ఎస్. కళ్యాణరామన్, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం 10—45 ఆటవిడుపు, 12—30 'సూర్యకాంతి' (తిరుచ్చి నుండి రిలే), 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆంగ్లమున వార్తలు, 1—40 తిరుప్పుగళ్, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధురగీతం, 3—00 మద్రాస్ ఎ వలె, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లమున వార్తలు, 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 కదంబం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 వాద్యగోష్ఠి, 7—30 కథాకాలక్షేపం, సుశీల అచ్యుతరామన్, 8—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

శ్రీ ఎ. సూర్యారావు (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టాఫీసెస్) నవంబరు 24వ తేదీని సమాపమున గల నరసాపురం గ్రామంలో ఒక బ్రాంచి పోస్టాఫీసును ప్రారంభించిరి. (మ. వి)



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రపత్రికలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

పై నెల సంపత్సరము సివిల్ సెక్షన్, పాలిటెక్నిక్ విద్యార్థులు, తణుకు	28—00
శ్రీ పెట్ల నరసింగరావు, వరపాపూర్	20—50
శ్రీ చింతలపాటి లక్ష్మీరాజా, రౌతులపూడి	20—00
శ్రీ మంతెన వెంకట్రామరాజు, వెలువల్లి	15—00
శ్రీ వెలిగళ్ళ సుబ్బారావు, ప్యాన్ట్రరు	10—00
శ్రీ గిరికిపాటి వెంకట్రావు, కాకుల మల్లిందపల్లి	10—00
శ్రీ బూదరాజు వెంకటనరసింహారావు, స్వర్ణ	10—00
శ్రీ జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ ఫణము, సింగరాయ	10—00
శ్రీ తాటిపాముల వెంకటస్వామి, గుంటూరు	10—00
శ్రీ ఎ. కృష్ణమూర్తి, సికింద్రాబాద్	9—00
శ్రీ కల్లపల్లి చినతల్లి, ఏలూరు	7—00
శ్రీ మహలక్ష్మీ కంపెనీ, కూరగాయలు, పండ్లు అండ్ కమీషను ఏజెంట్లు, తాడేపల్లిగూడెం	5—09
డాక్టరు నాయుడు వీర్రాజు, మండపేట	5—00
శ్రీ కె. వల్లభనారాయణ, అముదాలవలస	5—00
శ్రీ వి. రామారావు, సజ్జపురం	5—00
శ్రీ వి. బి. ఆర్. సుబ్బారావు, నరసాపట్నం	5—00
శ్రీ కర్రి ధర్మకృష్ణారెడ్డి, సామర్లకోట	5—00
శ్రీ బాసరి రాజయ్య, ఖాజీపేట	5—00
శ్రీ చలవాది హనుమంతరావు, గంగవరం	5—00
శ్రీ రూపాకుల కమలమ్మ, గుంటూరు	5—00
గ్రామ సహకార పరపతి సంఘం, హుజూర్‌నగర్	5—00
సవిత్రు ఇంజనీరింగు వర్క్సు, రాజమండ్రి	5—00
శ్రీ కొవకళ్ళ గంగాచలం, తాడేపల్లిగూడెం	5—00
శ్రీ శియ్యాద్రి జోగినాయుడుగారి కుమార్తె అప్పారావు, ఏలూరు	5—00
శ్రీ పిళ్ళా బుచ్చిలునాయుడు, ఏలూరు	5—00
శ్రీ శియ్యాద్రి జోగినాయుడు, ఏలూరు	5—00
శ్రీ శియ్యాద్రి ధర్మారావు, ఏలూరు	5—00
శ్రీ అగ్గాల నూకరాజు, ఏలూరు	5—00
శ్రీ కోటిన కోటేశ్వరరావు, ఏలూరు	5—00
శ్రీ రామిశెట్టి సూర్యనారాయణ, మొండూరు	5—00
శ్రీ బొండా రామారావు, ఏలూరు	5—00
శ్రీ డి. వి. రామారావు, మాచవరం (మచిలీపట్నం)	5—00
శ్రీ బి. రామచంద్రరావు, కలకత్తా	5—00
శ్రీ కె. కొండయ్య, నెల్లూరు	5—00

రూ. 3—00 చొప్పున విరాళాలు ఇచ్చినవారు: ఆనపు ఉమామహేశ్వరరావు, యం. లక్ష్మీనరసన్న.

రూ. 2—00 చొప్పున విరాళాలు ఇచ్చినవారు: డి. సుబ్బారావు, వై. యస్. ప్రకాశరావు, జి. వి. యస్. సోమయాజులు, బాసరి ధారమ్మ, యు. రాధాకృష్ణమూర్తి, పి. శ్రీరాములు, రామిశెట్టి కాళిదాసు, కూనిశెట్టి యశోదమ్మ, శియ్యాద్రి వెంకటేశ్వరరావు, అగ్గాల ఆదినారాయణ, కరణం అప్పారావు, శియ్యాద్రి గంగరాజు.

రూ. 1—00 చొప్పున విరాళాలు ఇచ్చినవారు: రుద్రు కరియావులరాజు, పూళ్ళగంటి రామమూర్తి, కొత్తమాసు శ్రీరామమూర్తి, గోవిందరాజుల సోమేశ్వరరావు, యల్. చక్రధరరావు, మైలవరపు అప్పయ్య, ఆళ్వారి గురవయ్య, ఆళ్వారి మాల కొండయ్య, పెద్దాడ అప్పలనాయుడు, పిడుగు శ్రీరాములు, కర్రి సన్యాసిరావు, గట్టా కొండయ్య సగ్గుర్తి అచ్చియ్య, తులసీపాటి అప్పారావు, సుంకర శ్రీరామమూర్తి, రాజవాల వెంకటేశ్వరరావు, పుప్పు కృష్ణారావు, కరణం వెంకటరమణ, జలిబి ధర్మారావు, గంటా సీతారామయ్య, నాగులపల్లి అప్పలనరసయ్య, పుప్పులూరి లక్ష్మయ్య, అగ్గాల సన్యాసిరావు, జంగా సుబ్బమ్మ, కొటారి అప్పారావు, పత్తి వెంకటసుబ్బారావు, బొండా వెంకటేశ్వర్లు, కోరుకొండ గంగరాజు, అగ్గాల అప్పలస్వామి, బొండా రామారావు, శింగులూరి హనుమంతరావు, తూంపాటి హాల్యక్ష్మి, శింగులూరి కృష్ణారావు, సి. వెంకటస్వామి, అద్దేపల్లి వెంకటరమణ, మామిడిపల్లి సన్యాసి, ధనంరెడ్డి చిన్నయ్య, అక్కింతల సుబ్బయ్య, పత్తి పోతురాజు, శింగులూరి మాణిక్యం, వాకాడ శీతయ్య, కాళెపు నర్సమ్మ, సాడి కృష్ణమూర్తి, కోట సంజీవరావు, మరియాదల రత్నమ్మ, రామిసెడు వీరవెంకయ్య, పెద్దాడ రామనాయుడు.

0—50 న. పై. విరాళం ఇచ్చినవారు: పిళ్ళా సన్యాసిరావు, శియ్యాద్రి చినకొండయ్య, జనపరెడ్డి అప్పలస్వామి, బొల్లిన సౌదరయ్య, రంగ ప్రసాదరావు, గంపా చెల్లయ్య, పత్తి వీర్రాజు, పొన్నపల్లి పర్వేశ్వరరావు, కాళెపు పోతురాజు, పిట్టా మల్లయ్య, కల్లపల్లి సూర్యనారాయణ, కాళెపు గౌరయ్య, శియ్యాద్రి మహలక్ష్మి, అక్కింతల రాములు, కందుకూరి సత్యనారాయణమూర్తి, పల్లెల సోములు, తూనుగుంట్ల దానమ్మ, తుంగా ధర్మారావు, అద్దేపల్లి గోవిందు, అద్దేపల్లి అప్పలనాయుడు, కర్రి అప్పలనరసమ్మ, ఆర్. వెంకట్రాజు, కొత్తూరి హరిస్వామి, శింగులూరి ధర్మారావు, గుర్రం కృష్ణారావు, తుంపాల అప్పారావు, అక్కరాజు మారియ్య, భాను సాంబమూర్తి, సామర్ల సూర్యనారాయణ, ఒక భక్తుడు.

0—25 న. పై. విరాళం ఇచ్చినవారు: పి. రామలింగేశ్వరరావు, మంత్రిప్రగడ రాధాకృష్ణమూర్తి, శియ్యాద్రి పెదకొండయ్య, జనపరెడ్డి దుర్గాంబ, అయినంపూడి కృష్ణ, రామయ్య, కాసాని తిరుమలయ్య, పుప్పు పిచ్చయ్య, కందుల ఆంజనేయులు, కందుల సుబ్బారావు, బొండా రాజయ్య, పిట్టా కొండయ్య, మంత్రిప్రగడ సత్యనారాయణ, అద్దేపల్లి అప్పన్న, పత్తి సూర్యనారాయణ, మునుసూరి రామారావు, మలసాల లక్ష్మి, జలిబి రాములు, ఒక భక్తురాలు, మానుకొండ అప్పారావు, బూసిద పీరమ్మ, కాసాని తిరుమలయ్య.

కూనిశెట్టి కొండయ్య	1—01
పెమ్మాల కొండయ్య	1—01
కల్లపల్లి చినకోటేశ్వరరావు	2—02
అద్దేపల్లి చెల్లెమ్మ	1—01
మాచిరాజు వెంకటసుబ్బారావు	0—12
కోరుకొండ అప్పారావు	1—12
గంటా జాన్	0—12
గంటా కటాక్షమ్మ	0—12
కర్రి అప్పారావు	0—12
వాటకాల సింహాచలం	0—18
పారుపల్లి సత్యమ్మ	0—12
కనిగొళ్ళ రామచంద్రరావు	0—12
పవాలు	0—12
మారిశెట్టి అప్పయ్యమ్మ	0—12
కాళెపు రాములు	0—12
కూనూరి సత్యం	1—40
బవిరిశెట్టి వీర్రాజు	1—40
వెలగల సత్యనారాయణరెడ్డి	1—40
గొలుగూరి సత్యనారాయణరెడ్డి	1—40
రాజేంద్రనాథ్‌పతి	1—40

నిన్నటివరకు వసూలైనది
మొత్తం : 1,28,448—94

మొత్తం : 1,28,825—46

కేంద్ర విద్యామంత్రి శ్రీ శ్రీమాలి ప్రసంగం

(మన విలేఖరి)

విశాఖపట్టణం, డిసెంబర్ 7:— ఆంధ్రయూనివర్సిటీ గ్రామీణ విద్యాశాఖను కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కే. ఎల్. శ్రీమాలి నిన్న శుక్రవారం సందర్శించారు. అక్కడ విద్యార్థుల సమావేశంలో ప్రసంగించారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి. ఎస్. కృష్ణ అధ్యక్షత వహించారు.

సహకారశాఖ ప్రొఫెసర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు స్వాగతం చెప్పారు. ఈ కొత్త శాఖకు ఉదారంగా ఆర్థిక సహాయం యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ చేయాలని కోరారు.

కొత్త బాధ్యతలను శక్తివంతంగా నిర్వహించేందుకు వీలుగా యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం సహాయ పడుగలదని ఆశిస్తున్నామని వైస్‌ఛాన్సలర్ అన్నారు.

డాక్టర్ శ్రీమాలి గ్రామీణ ఇన్‌స్టిట్యూట్ల ఆశయాలను వివరించారు.

భగవద్గీత ప్రయోజనం

పాలకొల్లు, డిసెంబరు 6:— సుప్రసిద్ధ గీతోపన్యాసకులు శ్రీ శంకరానంద స్వాములవారు శ్రీ క్షీరారామలింగేశ్వరాలయంలో గీతలోని ఏడవ అధ్యాయాన్ని గురించి నిన్న ఇలా ఉపన్యసించారు: "మన నిత్య జీవితానికి భగవద్గీతతో ఏమి ప్రయోజనం? ఈ ప్రశ్న పలువురు వేస్తూంటారు. ప్రతివాడూ దుఃఖం పోవాలనీ సుఖం కావాలనీ అభిలషిస్తాడు. ఆ అభిలాష లౌకికోపాయాలతో తాత్కాలికంగా సిద్ధిస్తుందే కాని సంపూర్ణంగా సిద్ధించదు. "తరతి శోకమాత్మవిత్" — ఆత్మవేత్త ఒక్కడే శోకమును తరించగల్గుతాడంటూ ఉపనిషత్తు అన్నది. తత్వసాక్షాత్కారం కల్గిననాడే దుఃఖనివృత్తి సంపూర్ణంగా సిద్ధించేవీలుంది. భగవద్గీత భవ దృష్టిని తొలగించి బ్రహ్మదృష్టిని ప్రసాదిస్తుంది. దృష్టి మారిందా సృష్టే మారిపోయింది.

జడచేతన రూపంగా ఉండే పరాపరప్రకృతులు భగవంతుని ఆధీనాలు. సాంఖ్యులు ప్రకృతిని స్వతంత్రతత్వంగా పేర్కొంటారు. భగవద్గీత ఆమాటను ఒప్పుకోదు. ఈ రెండు రూపాలతో ఉండే ప్రకృతి భగవంతుని సొత్తు".

మానవులలో విషయాసక్తులని, వివేకాసక్తులని రెండు వర్గాలున్నాయి. విషయాసక్తుల కంటే వివేకాసక్తుల సంఖ్య చాలాతక్కువ. స్థావరజంగమాత్మక పదార్థాలలో స్థావర వర్గానికి జ్ఞానాధికారం లేదు. జంగమవర్గంలోను పశుపక్షి క్రిమికీటకాదులకును జ్ఞానాధికారం లేదు. మానవులకు మాత్రమే జ్ఞానం పొందే అధికారం వుంది. అధికారం వుండికూడా ఆసక్తిలేనివారు అనేకులున్నారు. అధికారమూ ఆసక్తి కలవారు చాలావిరళం. అట్టివారిలోను విపరీతరకూ సాధించి సిద్ధి పొందేవారు మరీ విరళం. సముద్రం దాటేందుకు ఒక ఆంజనేయుడే సమర్థుడైనాడు. ఎవరెస్టు శిఖరం ఎక్కుటకు ఎందరెందరో ప్రయత్నించినా ఒక్క టేన్‌సింగు మాత్రమే సఫలుడైనాడు. అలాగే యీ ప్రయత్నంలోనూ వెన్నో మహానుభావులు చాలా విరళం. నూటికి కోటికి యేఒక్కడో నా యదార్థ తత్వాన్ని తెలిసికోగల్గుతాడంటూ భగవంతుడాదేశించినాడు.

ఇల్లెందుప్రాంతంలో పంటల పరిస్థితులు

ఖమ్మం, డిసెంబర్ 6:— ఇల్లెందు తాలూకా యువజనకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యర్రా శ్రీరాములు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"ఇల్లెందు తాలూకాలో వర్షాభావంవల్ల అన్ని పంటలు తీవ్రమైన నష్టానికి గురిఅయినవి. రైతులు, బీదప్రజలు ఈ దారుణమైన నష్టానికి గురిఅయి ఎన్నో యిబ్బందులు పడుతూన్నారు. ధాన్యం ధరలు పెరిగిపోయినవి."

కావున ప్రభుత్వాధికారులు తక్షణం యీ తాలూకాలోని వివిధ ప్రాంతాల పంటల స్థితిని, యదార్థ స్థితిని పూర్తిగా విచారించి తగుసహాయం జరిపించవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా పౌశధాన్యం కేంద్రాలు ఈ తాలూకా రొంపేడు, కొమురారం, మిర్యాలపెంట, కాచనపల్లి, బోడు రాంచందర్‌పేట, ఆళ్ళపల్లి, ఆచంటపల్లి, కారేపల్లి, సీతారాంపురం గ్రామ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన యెడల సహాయకారి కాగలదు.

శనగపాడు యువకమండలి

శనగపాడు, డిసెంబరు 7:— నందిగామ పంచాయితీ సమితి ఆధ్వర్యమున శనగపాడు గ్రామములో యువక మండలి సభ్యుల ప్రథమ సమావేశం జరిగింది. 27 గురు సభ్యులు హాజరైరి. సభకు నందిగామ సమితి సాంఘిక విద్యా ప్రచారకులు శ్రీ పేట వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. యువక మండలి కార్యక్రమములను గురించి చర్చలు కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరిగెను. శ్రీ కరివెద భాస్కరరావుగారు యువకమండలి అధ్యక్షులుగను, శ్రీ పారుపల్లి లక్ష్మీనారాయణగారు కార్యదర్శిగను ఎన్నికయిరి.

పాలిటెక్నిక్ ప్రారంభోత్సవం

గుంటూరు, డిసెంబరు 8:— శ్రీమతి మద్ది బాలత్రిపుర సుందరమ్మగవర్నమెంటు పాలిటెక్నిక్ ప్రారంభోత్సవం డిసెంబరు 11న సాయంత్రం 5 గంటలకు కేంద్ర ఆదాయ పౌర వ్యయాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి చేస్తారు.

ఆంధ్ర విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు అధ్యక్షత వహిస్తారు.

తెనాలిలో సిటీబస్సులు సమస్య

తెనాలి, డిసెంబరు 8:— తెనాలి మండల భారతీయ జనసంఘ సమావేశము తెనాలి ముఖర్జీ హాలునందు ఇటీవల శ్రీ పి. వి. వి. గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో గుంటూరు జిల్లా జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు, కె. వి. సుబ్బారావు, యెస్. కె. వి. నాగయ్య, పి. రామారావు ప్రభృతులు స్థానిక సమస్యలు, లక్నోలో జరుగు అఖిలభారత జనసంఘ మహాసభలకు ఎక్కువమంది హాజరు కావలసిన ఆవశ్యకతను గురించి ప్రసంగించిన పిమ్మట ఈ క్రింది తీర్మానములను ఆమోదించిరి.

తెనాలి పురప్రముఖులు, ప్రసిద్ధ ఆయుర్వేద పశువైద్యులు శ్రీ యేజండ్ల శ్రీరాములుచౌదరి, భారత వైమానికదళాధిపతి శ్రీ యస్. ముఖర్జీ గారల ఆకస్మికమరణమునకు సంతాపమును తెల్పిరి.

పట్టణంలో వెంటనే "సిటీబస్ సర్వీస్" ఏర్పాటు చేయవలయుననియు, తెనాలినుండి నిజాంపట్నమునకు బస్సుసర్వీస్ ఏర్పాటు చేయవలయుననియు ప్రభుత్వమువారిని కోరిరి.

మండలజనసంఘ సహాయకార్యదర్శి డాక్టర్ ఆర్. శ్రీనివాసాచార్య అభినందనతో సమావేశము ముగిసినది.

తేనె పరిశ్రమ

తెనాలి, డిసెంబరు 8:— తణుకు తేనెపరిశ్రమ పథకంలో ఫీల్డుమెన్‌గా నియమింపబడిన తేనెపరిశ్రమ, వ్యవసాయ నిపుణుని గౌరవార్థం తేనెపరిశ్రమ, రైతుసంఘం వారు ఒక సమావేశం ఏర్పాటు చేశారు.

సంఘ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి వినాయ్య స్వాగతం చెప్పారు.

శ్రీ రెడ్డి బత్తులరామిరెడ్డి అధ్యక్షత వహిస్తూ గత పండెండేళ్ళుగా శ్రీ కాపూరి వెంకటేశ్వరరావు తేనె పరిశ్రమకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. సంఘంయొక్క ప్రస్తుతపుస్థితికి ఆయన కృషికారణమని అన్నారు.

శ్రీ రామిరెడ్డి శ్రీ వెంకటేశ్వరరావు కోరికపై అందమైన తేనెటీగలపెట్టెలు, రేడియో ఆకృతి కలిగినవి, ఫలువయంత్రం కల్గినవి రైతులు తయారు చేసి ఢిల్లీలో జరిగిన ప్రపంచవ్యవసాయ ప్రదర్శనలో ప్రదర్శించి మెప్పుపొందినవన్నారు.

శ్రీ ఈదర రాఘవయ్య తన అనుభవాలు చెప్పారు.

శ్రీ కె. భాస్కరరావు (వ్యవసాయడిమాన్‌స్ట్రేటరు) ప్రసంగిస్తూ, తెనాలిలో ఈ సంఘమువారు రాష్ట్ర తేనె పరిశ్రమ ప్రదర్శనను ఏర్పాటుచేయాలనే సంకల్పించారు. శ్రీ వెంకటేశ్వరరావు అనుభవాలు వెల్లడించే ఒక పుస్తకాన్ని ప్రచురించాలని కూడా ఆయన చెప్పారు. ఆయన తేనె యొక్క ఉపయోగాలను వివరించి తేనెటీగలమల్లకూడా ఔషధవిలువలు కలిగి యున్నవి దన్నారు.

శ్రీ యుతులు జి. వెంకటప్పయ్యశాస్త్రి, ఎస్. మాధవరావు, వంగా రామిరెడ్డిగార్లు ప్రసంగించారు.

శ్రీ వినాయ్య అభినందనలు తెలుపుతూ ఇలాంటి సభమరొకటి శ్రీ ఆర్. రామిరెడ్డి నవంబరు 29న శ్రీ ఎ. గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. శ్రీ గోపాలకృష్ణమూర్తి తన ప్రసంగంలో మొట్టమొదటిసారిగా డబ్బై అయిదు రూపాయల జీతం వచ్చే ఉద్యోగిని పొరులు సన్మానించడం విశేషమన్నారు.

హైదరాబాద్, డిసెంబరు 7:— కొత్తగూడెం నుంచి ప్రతిపాదిత ఎరువుల ఫ్యాక్టరీ స్థలం దాటి ఒకమైలువరకు, ఎల్లందు—భద్రాచలం రోడ్డువరకు 7 మైళ్ళ రోడ్డును నిర్మించేందుకు ప్రభుత్వం 23.36 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

మహాకవి గురజాడ శతజయంత్యుత్సవం

—: x :—

భారీగా జరపాలని శ్రీ జగన్నాథదాసు సూచన

ఢిల్లీ, డిసెంబర్ 8:— మహాకవి గురజాడ శతజయంత్యుత్సవం రాబోవు సంవత్సరం పెద్దఎత్తున జరపడానికి మనం కృషిచేయాలనీ, ఇందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూనుకోవాలనీ శ్రీ బచ్చు జగన్నాథ దాసు ఇక్కడ సూచించారు.

నార్త్ ఎవెన్యూ పార్లమెంటు సభ్యుల క్లబ్ హాలులో మహాకవి గురజాడ అప్పారావుగారి 99 వ జన్మదినోత్సవము, 45 వ వర్ధంతి దక్షిణ భారత నటనటసమాఖ్య, తెలుగు రచయితల సంస్థ, ద. భా. న. న. సంయుక్త యాజమాన్యమున ఇటీవల జరుపబడినాయి. ఈ సభకు బచ్చు జగన్నాథదాసుగారు అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యురాలు కుమారి మోతే వేదకుమారిగారు 'దేశమును ప్రేమించుమన్నా' అనే గురజాడవారి దేశభక్తి గేయాన్ని పాడారు.

పార్లమెంటుసభ్యులు శ్రీ ఉద్దరాజు రామం, శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు అప్పారాయకవి, కవిత—సాంఘికసేవ లనుగురించి మాట్లాడారు. ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారు కవితా రీతులనుగురించి విపులంగాచర్చిస్తూ, అప్పారాయ కవిని 'మహాకవి' అని ఎందుకు అంటున్నామో సోదాహరణంగా వివరించారు.

అధ్యక్షులు శ్రీ బచ్చు జగన్నాథదాసు మాట్లాడుతూ—కన్యాశుల్కం నాటకంతో ఆనాటి సమాజపు కుళ్ళు బయటపడిందనీ, ఆ నాడొక పెద్ద విప్లవం తీసుకువచ్చిందనీ, అప్పటికే కాదు, ఇప్పటికి ప్రతివారూ మననం చేసుకొనదగినది కన్యాశుల్కమనీ, అట్టి నాటకాన్ని, ముత్యాల సరాలను మన కందించిన కవిశేఖరు డన్నారు. శ్రీ రెంటాల రాఘవరావుగారు గురజాడవారి దేశభక్తి గేయాన్ని హిందీలోనికి అనువదించి చదివారు.

వచ్చే సంవత్సరం మహాకవి గురజాడ శత జయంత్యుత్సవాన్ని ఢిల్లీలో చక్కగా జరుపడానికిగాను ఈ సభలో శ్రీ టి. రామచంద్రరావుగారు కన్వీనరుగా, ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో పార్లమెంటు సభ్యుడు ఆచార్య ఎన్. జి. రంగా, శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య, శ్రీ ఉద్దరాజు రామం, శ్రీ మొసలికంటి తిరుమలరావు, కుమారి మోతే వేదకుమారి, ప్రభృతులు నేషనల్ హెరాల్డ్ పత్రికా సంపాదకులు శ్రీ ఎం. చలపతిరావు, సప్తాహికహిందూస్థాన్ సంపాదకులు శ్రీ బంకే బిహారీ భట్నాగర్, ప్రఖ్యాత హిందీరచయిత పార్లమెంటు సభ్యులు అయిన శ్రీ బనారసీ దాసు చతుర్వేది, శ్రీయుతులు బచ్చు జగన్నాథదాసు, ఆకెళ్ళ అచ్యుతరామం, సెట్టి ఈశ్వరరావు, అబ్బూరి వరదరాజేశ్వరరావు, క్రొవ్విడి లక్ష్మన్న, రెంటాల రాఘవరావు, పి. వి. రాఘవరావు, డాక్టరు అయ్యగారి వీరభద్రరావు, డాక్టర్ కె. వీరభద్రరావు ప్రభృతులు సభ్యులు.

అద్యతనభావిలో ఈ కమిటీవారు ఢిల్లీలోని సాంస్కృతిక సారస్వత సంఘాలవారినీ పార్లమెంటు సభ్యులనూ మంత్రులనూ, కలుసుకుని, వారితో కలిసి ఒక విస్తృతకమిటీని ఏర్పాటుచేసి, అందుతగు కార్యక్రమాన్ని నిర్ణయించుకొనున్నారని కన్వీనరు తెలిపారు.

డాక్టరు అయ్యగారి వీరభద్రరావుగారి దర్శకత్వం క్రింద ద. భా. న. న. సమాఖ్య సభ్యులు శ్రీమతి సి. శేషుబాయమ్మ, శ్రీయుతులు అచ్యుతరామం, ఎ. విశ్వేశ్వరరావులు, ఎన్. రంగారావుశర్మ, ప్రసాదరావు, జి. సత్యారావుగారలు కన్యాశుల్కం నాటకంలో 'వేంకటేశం చదువు' అనే భాగాన్ని ప్రదర్శించారు. శ్రీ టి. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

హోమియోకు ప్రత్యేకాధికారిని వేయాలని విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 8:— తూర్పుగోదావరిజిల్లా హోమియోవైద్యుల సంఘ కార్యాచరణ, సర్వసభ్య సమావేశాలు మండపేటలో డా. సి. హెచ్. సాంబయ్యగారధ్యక్షతను జరిగెను.

డా. తల్లాప్రగడ సూర్యారావు (జిల్లాసంఘ ప్రధానకార్యదర్శి) గారు తమ ఉపన్యాసములో ప్రదేశసంఘ వ్యవహారములు గురించి సభ్యుల కెరుకపరచిరి. హోమియోపతికి ప్రత్యేక డైరెక్టరేటును నెలకొల్పవలసిందిగా ఆంధ్ర, కేంద్ర ప్రభుత్వములవారిని కోరిరి. ఆంధ్రలో హోమియో వైద్యవృత్తికి ఒక ప్రత్యేకాధికారిని నియమించాలని డా. రావుగారుపన్యసించారు. డా. సి. హెచ్. సాంబయ్యగారు హోమియో వైద్యవ్యాప్తికి ప్రయత్నించవలసిందిగా కోరిరి. డా. చాగంటి గోపాలరావుగారు తమ ఉపన్యాసములో జిల్లాలోగల హోమియో వైద్యులందరూ సమైక్యతలో జిల్లాసంఘమును పటిష్ఠ పరచవలసిందిగా కోరిరి.

సభలో దిగువ వ్రాసిన తీర్మానములు కావించబడెను.

ఆంధ్రరాష్ట్రములో హోమియో వైద్యవ్యాప్తికొరకు వెంటనే నొక ప్రసిద్ధ హోమియో వైద్యుని 'ప్రత్యేకాధికారిగా' నియమించవలసిందిగా ఆంధ్ర గవర్నమెంటువారిని కోరారు. ఆంధ్రలోనూ, కేంద్రములోనూ హోమియోపతికొరకు 'ప్రత్యేక డైరెక్టరేట్లను' నెలకొల్పవలసిందిగా ఆంధ్ర, కేంద్ర గవర్నమెంటువారలను కోరారు. ఆంధ్రలో ప్రతి 'సమితి' ప్రాంతములో నెలకొల్పే హోమియో ఆసుపత్రులలోనూ, ఆరోగ్య కేంద్రములలోనూ రిజిష్టర్డు హోమియో వైద్యులను నియమించుటకు ఆదేశించవలసిందిగా ఆంధ్ర గవర్నమెంటు వారిని కోరారు.

డా. టి. సూర్యారావుగారు 'పాంగు' అనే వ్యాధి, దాని ముఖ్యలక్షణములు, చికిత్స గురించి విపులముగా మాట్లాడిరి. డా. చాగంటి గోపాలరావు, డా. సి. హెచ్. సాంబయ్యగార్లు పాంగు వ్యాధిలో వచ్చే ప్రమాదములు, కొన్ని కేసులలో తమ అనుభవములను విపులపరిచిరి.

డా. టి. సూర్యారావుగారి వందన సమర్పణతో సభ ముగిసెను. డా. కె.వి. సుబ్బారావు సభ్యుల కల్పాహార విందొసంగిరి.

కొత్తవలస సమితిలో గవర్నర్ ప్రసంగం

విశాఖపట్టణం, డిసెంబర్ 7:— గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ కొత్తవలస పంచాయతీ సమితిలో మాట్లాడారు. ప్రతి గ్రామం తగిన చేతివృత్తులు నెలకొల్పుకుని, గ్రామావసరాలు తీర్చుకోనే టట్లు చూడాలన్నారు. ప్రారంభంలో శ్రీ ఎస్. సూర్యనారాయణ పాత్రుడు స్వాగత మిచ్చారు. (మన విలేఖరి)

"పంచాయతీ రాజ్" పరిశీలక బృందం

విజయవాడకు ఆగమనం

విజయవాడ, డిశంబర్ 8:— "పంచాయతీ రాజ్య" కార్యకలాపాల పరిశీలనకు ఏర్పాటైన పార్లమెంటరీ బృందం శ్రీ రఘువీర్ సహాయ్ నాయకత్వాన వేడు యిక్కడకు వచ్చింది. యీ బృందంలో మరి ఆరుగురు పార్లమెంటు సభ్యులు కూడా వున్నారు.

కృష్ణా జిల్లా పరిషత్తు ఇన్స్టాగోష్ఠి సమావేశాన్ని యీ సందర్భంగా యిక్కడ పబ్లిక్ వర్క్సు ఆఫీసులో ఏర్పాటు చేశారు. రాష్ట్ర జాయింట్ డెవలప్‌మెంటు కమిషనర్ శ్రీ కె. బి. లాల్ యీ బృందం వెంట వున్నారు.

జిల్లా పరిషత్తు సభ్యులు జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్తు కార్యదర్శి, జిల్లా ఉద్యోగులు అందరితోను పరిషత్తులు సమితులు పనిచేస్తున్న విధానాన్ని గురించి పరిశీలక బృందం చర్చలు జరిపారు. నూజివీడుసమితి అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు అభినందనలు తెలిపారు.

కృష్ణా బరాజ్‌ను యీ బృందం సందర్శించారు.

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి
రోజంతా
నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!

ఎందు చేతనంటే: ఒకసారి తోముకుంటే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 వంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి దుర్వాసన పోగొడుతుంది.

కాల్గేట్‌తో విన్నప్పుడు పళ్ళ తోముకొంటే,
✔ దంతక్షయం కాదు
✔ దుర్వాసన ఉండదు
✔ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి

COLGATE TOOTH POWDER
COLGATE DENTAL CREAM

తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం... ప్రపంచంలో మరే టూత్‌పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.



మీ టార్చిలో
ఎస్ట్రెలా
బ్యాటరీ
వేయండి....)
మీ
చేతిలోకి
సూర్యకాంతి
వచ్చినట్లే
ఎస్ట్రెలా
ఫ్లాష్‌లైట్ బ్యాటరీలు
ఎస్ట్రెలా బ్యాటరీస్ లిమిటెడ్. బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, కలకత్తా, కాన్పూర్.

నాణ్యతకు

ప్రెషన్



ప్రెషన్ ఇండస్ట్రీస్

40 సావేకరోడ్డు విక్రోలి, బొంబాయి—77

దక్షిణ రైల్వే

విజయవాడ స్టేషన్‌లో టీ స్టాలును, లోకోయిట్ అన్‌లోడింగుకు, తదితర సరుకుల పనుల నిర్వహణకు—టెండరు నోటీసు

2—11—60 తేదీనాటి టెండరు నోటీసు సందర్భంలో సీల్డు టెండర్లు తీసుకొను తేదీ, తేదీ 23—12—60 మ. 3 గం. కు పొడిగించబడింది. అవి అదేరోజు మ. 4 గం. కు తెరువబడును. టెండరు ఫారములు ఒక్కొక్కదానికి రు. 10— చెల్లించి డివిజినల్ సూపరింటెండెంటు ఆఫీసు నుండి పొందవచ్చును. ఈసొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

ప్రతి టెండరుతో రు. 3000— ధరావతు సొమ్ము చెల్లించవలెను.

చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంటు,

మద్రాసు—3, 6—12—60.

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిసెంబరు 9.—

కాటన్ బెంగాల్ ఆర్డినరీ—	రు. 141.25
ఇండియన్ ఐరన్—	రు. 23.56
వెండి (పుష్కర)—	రు. 196.30
బంగారం (పుష్కర)	రు. 115.30
ప్రత్తి జిల్లా (ఏప్రిల్)	602.25
వేరుసెనగ (ఫిబ్రవరి)	211.50
ఆముదాలు (మే)	180.25

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 9:—

(మాగాణి) పెసలు బస్తా	44.50—45.00
(మెట్ట) పెసలు	45—00
తెల్లపెసలు మినుములు	46—00
మినుములు	50—00
పెసలు	
కందులు	40—00

విజయవాడ బులియన్ మార్కెట్

మధ్యాహ్నం 2 గంటకు

బంగారం మేలిమి	135.25
సావరిన్	91.00
వెండి 100 తు.	222.00
వెండి 1 తు.	2.25

కుటుంబ నియంత్రణ చతుర్థ సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 7:— అఖిల భారత కుటుంబ నియంత్రణ నాలుగవ సమావేశానికి 1961 జనవరి 29 న కేంద్ర మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ఇక్కడ ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ సమావేశానికి ప్రతినిధులుగా రాదలచినవారు డిసెంబరు 20లోపుగా దరఖాస్తులు పంపాలని ఆంధ్ర ప్రదేశ్ సంఘ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

క్రీడాలోకం:

క్రీడల అభివృద్ధికి జాతీయ విధానం

రూపొందించడం అవసరమని లోక్‌సభలో శ్రీ హిరేన్ ముఖర్జీ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:— దేశంలోని ఆటలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఒక జాతీయ విధానాన్ని రూపొందించవలెనని, కమ్యూనిస్టు సభ్యుడు ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ నేడు లోకసభలో విజ్ఞప్తి చేశారు.

దేశంలోని ప్రస్తుత క్రీడారంగం పరిస్థితిపై రెండుగంటలసేపు జరిగిన చర్చను ప్రారంభిస్తూ, శ్రీ హిరేన్ ముఖర్జీ పై విజ్ఞప్తి చేశారు.

రోమ్‌లో జరిగిన ఒలింపిక్ ఆటల పోటీలలో హాకీలో ఇండియా ఓటమిని గూర్చి ప్రస్తావిస్తూ, ఒలింపిక్ హాకీ జట్టును ఎన్నుకోవడంలో జరిగిన పొరబాట్లను ఆయన విమర్శించారు. ఇండియా ఒలింపిక్ సంఘంఅధ్యక్షుడు రాజా బల్‌ఇంద్రసింగ్ రోమ్‌లో జరిగిన ఒలింపిక్ పోటీలకు హాజరుకానందుకు కారణ మేమిటని కూడా శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రశ్నించారు.

పాకిస్తాన్ - సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీ

పాక్ జట్టుకు 73 పరుగులకు ఎనిమిది వికెట్లు నష్టం

నాగపూరు, డిసెంబరు 9:— పాకిస్తాన్ 11 జట్టుకు, సెంట్రల్ జోన్ జట్టుకు నేడిక్కడ క్రికెట్ పోటీ ప్రారంభమైనప్పుడు పాకిస్తాన్ జట్టు మొదటి బ్యాటింగు ప్రారంభించి, భోజనాలవేళ అయేసరికి 73 పరుగులకు ఎనిమిది వికెట్లను కోల్పోయింది.

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు: అలీముద్దీన్ 4, ఇజాజ్ బట్—7, జావెద్ బుర్కీ—2, వాల్లిస్ మాతియాస్—31, ముస్తాక్ మహమ్మద్—0, జాఫర్ అల్తాఫ్—10, సుజాఉద్దీన్—8, మహమ్మద్ మునాఫ్—0, ఇంతెకాబ్ ఆలమ్—5, ఎస్‌మాల్ ఫనీ—3, ఎక్స్‌ట్రాస్—3. మొత్తం 8 వికెట్ల నష్టానికి 73 పరుగులు.

వికెట్ల పతనం: 1—11, 2—13, 3—16, 4—17, 5—39, 6—56, 7—56, 8—66.

బౌలింగు వివరాలు: సుర్తి 9—2—22—3, రాజ్‌సింగ్ 7—4—9—1, ముష్తాక్ అహమ్మద్ 4—1—10—0, దురానీ 7—1—21—2, భగవాన్‌దాస్ 4—1—8—2.

కైలాస, మానసరోవరాలకు భారత యాత్రికులు

లోకసభలో శ్రీ నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 8:— పశ్చిమ టిబెట్‌లోని పుణ్యక్షేత్రాలను సందర్శించడానికి వెళ్ళే భారత యాత్రికులకు తామెవిధంగానూ రక్షణ కల్పించవని చైనా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆ క్షేత్రాలను సందర్శించడానికి భారతీయయాత్రికులు వెళ్ళడాన్ని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తీవ్రంగా నిరసించారు.

తమంతతామై విదేశాలలో ప్రయాణించే హక్కు ఎవరికీ లేదని ఆయన అన్నారు.

కైలాస, మానసరోవరాలవంటి క్షేత్రాలకు భారత యాత్రికులు వెళ్ళకుండా చైనా అవరోధించడానికికారణా లేమిటని శ్రీ హేం బారువా ప్రశ్నించగా, అందుకు సమాధానమిస్తూ నెహ్రూ యిలా అన్నారు:

"చైనా భారత యాత్రికులకు రక్షణ యివ్వక పోవడానికి అనేక కారణాలు ఉండవచ్చు. కాని ఆ ప్రాంతాలలో కల్లోలాలు ఉన్నవని, తాము రక్షణ యివ్వలేమనీ, చైనావారు చెప్పినప్పుడు ఆ విషయాన్ని అంగీకరించి తీరాలి.

కృష్ణాజిల్లా ఆటల పోటీలు

ఎంట్రీలకు గడువు పొడిగింపు

విజయవాడ, డిశంబర్ 8:— కృష్ణాజిల్లా కలెక్టర్ కృష్ణాజిల్లా గేమ్సు స్పోర్ట్సు కమిటీ అధ్యక్షులు శ్రీ బి. పి. సింగ్ హీద్యాయు ఒక ప్రకటనలో యీవిధంగా తెలియజేస్తున్నారు.

"కృష్ణా జిల్లా ఆటల పోటీలు విజయవాడలో వచ్చే జనవరి మొదటి వారంలో నిర్వహింపబడతాయి. ఎక్కువ జట్లు పాల్గొనడానికి వీలుగా 'ఎంట్రీలు' పంపే గడువు డిశంబర్ 20 వ తేదీవరకు పొడిగించ బడినది. జిల్లాలోని ఆటగాళ్లంతా యీ అవకాశాన్ని వినియోగించుకొని పోటీలలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము. వివరాలు, దరఖాస్తు ఫారములు, కావలసినవారు 'డిస్ట్రిక్టు గేమ్సు స్పోర్ట్సు మీట్' కార్యదర్శి లెఫ్టినెంటు శ్రీ వి. ఎస్. ప్రకాశరావు గారికి వ్రాసి (చిరునామా ఆంధ్ర లయోలా కళాశాల గుణదల పోస్టు) పొందవచ్చును. విజయవాడలోని కలెక్టర్ క్యాంపు ఆఫీసులో డిశంబర్ 28 వ తేదీ సాయంత్రం 5—30 గంటలకు లాట్లు తీయబడుతాయి.

అత్తిలిలో చెడుగుడు పోటీలు

అత్తిలి, డిశంబర్ 8:— బొప్పన వెంకటరెడ్డి మెమోరియల్ చెడుగుడు ఆటల పోటీలు అత్తిలి గ్రామములో సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంలో శ్రీ బండి విశ్వేశ్వరరావుగారి ఆధ్వర్యమున జరుపబడినవి. పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 40టీములు పాల్గొనినవి. ప్రతి రోజూ రెండు వేల ప్రజలు ఆటలు చూచేందుకు హాజరయే వారు. శీతంపేట బెనర్జీ టీము విన్నర్సుగాను, కంచుమర్రు టీము రన్నర్సుగాను గెలుపొందిరి. అత్తిలి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీపురం సత్యనారాయణగారు గెలుపొందిన వారికి వెండి కప్పులు బహూకరించిరి. ఆర్గనైజరు అల్లంపల్లి చంద్రరావుగారు అభినందనములర్పించిరి.

బాపట్లతాలూకా సెకండరీ పాఠశాలల పోటీల ఫలితాలు

రావినూతల జోన్

రావినూతల, డిశంబర్ 8:— గత 24,25,26 తేదీలలో బాపట్లతాలూకా అంతర సెకండరీ పాఠశాలల పోటీలు యిచ్చట జరిగినవి. పదిహేను సెకండరీ పాఠశాలల విద్యార్థులు అందు పాల్గొనిరి. వాని ఫలితములిందు ప్రకటింపబడినవి.

సీనియర్సు:

బేస్ బాల్: (విన్నర్సు) ఎం. హెచ్. స్కూలు, ఒంగోలు. (రన్నర్సు) ఎ. బి. ఎం. సెకండరీ హైస్కూలు, ఒంగోలు.

వాలీబాల్: (విన్నర్సు) జడ్. పి. హైస్కూలు అమ్మనబ్రోలు. (రన్నర్సు) జడ్. పి. హైస్కూలు టంగుటూరు.

కబాడీ: (విన్నర్సు) జడ్. పి. హైస్కూల్ కొత్తపట్నము, (రన్నర్సు) పి. వి. ఆర్. ఎం. హెచ్. ఒంగోలు.

కోకో: (విన్నర్సు) జడ్. పి. హైస్కూల్ టంగుటూరు, (రన్నర్సు) పి. వి. ఆర్. ఎం. హెచ్. ఎస్. ఒంగోలు.

బాడ్‌మింటన్: (విన్నర్సు) జడ్. పి. హైస్కూలు, టంగుటూరు, (రన్నర్సు) జడ్. పి. హైస్కూలు, మద్దిపాడు.

(ఇంటర్సు)

బేస్‌బాల్: (విన్నర్సు) ఎం. హెచ్. స్కూలు ఒంగోలు, (రన్నర్సు) జడ్. పి. హైస్కూలు రావినూతల.

వాలీబాల్ (విన్నర్సు) ఎం. హెచ్. ఎస్. ఒంగోలు, (రన్నర్సు) జడ్. పి. హైస్కూలు రావినూతల

కోకో (విన్నర్సు) ఎం. హెచ్. ఎస్. ఒంగోలు (రన్నర్సు) జడ్. పి. హెచ్. స్కూలు మద్దిపాడు.

కబాడీ (విన్నర్సు) పి. వి. ఆర్. హైస్కూల్ ఒంగోలు, (రన్నర్సు) జడ్. పి. హైస్కూలు, మద్దిపాడు.

బాడ్‌మింటన్ (విన్నర్సు) జడ్. పి. హైస్కూలు, రావినూతల, (రన్నర్సు) జడ్. పి. హైస్కూలు మద్దిపాడు.

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

కేంద్ర పొగాకు సంఘం కృషి

డాక్టర్ పటేల్ వివరణ

హైదరాబాద్, డిసెంబరు 8:— ఎగుమతులలోనూ పెంపకం, ఎవరాకకి నాణ్యత ఇనుమ క్రమంగా పొడకం, వీడిలరువాడే పొగాకు మపిని నేవలిరాలలో తోరుగా తప్పదం, మొదలగు వాటిని భారత కేంద్ర పొగాకు సంఘం సాధించిందని కేంద్ర వ్యవసాయ కమిషనర్ డాక్టర్ శ్రీ. యస్. పటేల్ తెలియజేశారు.

జ్యావిలి హోటలులో నిన్నటినుంచి జరుగుతున్న 23వ వార్షిక సమావేశానికి శ్రీ పటేల్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రామసుంద్రారెడ్డి ఈ సమావేశాన్ని ప్రారంభించారు.

మందిరకప్పు రిత్తనాలను సంఘం అందజేస్తుందని శ్రీ పటేల్ అన్నారు. మేలు పొగాకు పండించాలన్నారు.

సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటప్పయ్య కృతజ్ఞత తెలిపారు.

సహకార సేద్య సంఘాలు

మంత్రి శ్రీ చంద్రమౌళి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 8:— వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా పది సహకార వ్యవసాయ రంగాలను ప్రభుత్వం నెలకొల్పదలచిందని సహకారశాఖ మంత్రి శ్రీ కె. చంద్రమౌళి నేడు అసెంబ్లీలో చెప్పారు.

శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయాన్ని చెప్పారు. సిద్దిపల్లి, క్రిష్ణమూర్తిపల్లి సహకార వ్యవసాయ సంఘం— వర్షపల్లి గాంధీగ్రామ సహకార సమితి వ్యవసాయ సంఘం, నిర్మల రిజిస్టరయినవని, కృష్ణాజిల్లా పైవాటిలో ఒకటి, కర్నూలు జిల్లా అనంతపురం నాలుగు, ఆదిలాబాద్‌జిల్లా నిర్మలాపూరులో ఒకాడు ఏర్పడవలసివున్నవనీ, ప్రతిపాదనలు పరిశీలనలు జరిగినప్పుడు ఈ సంఘాలు నెలకొల్పే స్థలాల విషయమై, నిర్ణయాలు జరుగుతాయని మంత్రి చెప్పారు.

పరిషత్ పరిపాలనలో ప్రభుత్వ జోక్యం తగదు

చైర్మన్‌ల మండలి తీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 9:— జిల్లాపరిషత్తుల పరిపాలనలో ప్రభుత్వ అనవసరజోక్యం పనికిరాదని జిల్లాపరిషత్ చైర్మన్‌ల మండలి నిన్న తీర్మానించింది.

(ఈసభ కార్యక్రమాన్ని కొంతవరకు నిన్ననే ప్రకటించాము. —ఎడిటర్.)

సమితుల వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాపరిషత్, లేక స్థాయీ సంఘం, లేక పరిషత్ అధ్యక్షుడు అజమాయిషీ చేసేందుకు వీలుగా తగిన క్లాజును చట్టంలో ప్రవేశపెట్టాలనీ, ఇప్పుడు కలెక్టర్లకు ఇచ్చిన అత్యవసర అధికారాలను పరిషత్ అధ్యక్షులకు కలుగజేస్తూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల చట్టాన్ని సవరించాలనీ, స్థాయీ సంఘ అధ్యక్షునిగా జిల్లాపరిషత్ అధ్యక్షుని చేయాలనీ మండలి నిర్ణయించింది.

పరిషత్ అధ్యక్షులతో జిల్లా అధికారులు సహకరింపడంలేదని శ్రీ పి. నరసారెడ్డి (ఆదిలాబాద్) చెప్పారు. నియామకాల విషయంలో కూడా విద్యాశాఖ డైరెక్టరు జోక్యం కలిగించుకుంటున్నారని అన్నారు.

శ్రీ జె. చొక్కారావు (కరీంనగర్) మాట్లాడుతూ పరిషత్ అధ్యక్షులు ఇంతక్రితం చేసిన వివిధ సూచనలపై ప్రభుత్వం ఎట్టిచర్యా తీసుకోలేదనీ, ఏవో ఒకటి రెండు స్వల్పవిషయాలపై మాత్రం చర్య తీసుకుందనీ చెప్పారు.

శ్రీ హనుమంతరెడ్డి (నిజామాబాద్) మాట్లాడుతూ పరిషత్ కార్యకలాపాలలో కలెక్టరు అనవసర జోక్యం కలుగజేసు కుంటున్నారని చెప్పారు.

పరిషత్ అధ్యక్షుడే పరిషత్ స్థాయీ సంఘ అధ్యక్షుడుగా ఉండాలని డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య (హైదరాబాద్) సూచించారు.

ఒక సంవత్సరం గడచిన పిమ్మట అధ్యక్షుల సాధక బాధకాలను ఆలోచిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ, ఇప్పుడు సంవత్సరం గడిచింది గనుక ఆలోచించవలసిన సమయం వచ్చిందనీ శ్రీ యం. నాగేశ్వరరావు (గుంటూరు) మాట్లాడుతూ సూచించారు.

శ్రీ యన్. చెంచురామనాయుడు (నెల్లూరు) ఈ సమావేశంలో మాట్లాడారు. వెనకటి జిల్లా బోర్డు అధ్యక్షుడుగా తనకు అనుభవం కలదనీ, ఆ అనుభవాన్ని బట్టిచూస్తే పరిషత్తులలోను, సమితులలోను అధికార వికేంద్రీకరణం కనుపించడం లేదనీ చెప్పారు.

మెదక్‌జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగుసిబ్బందిపై అధికారం పరిషత్‌కు లేనిచో ప్రణాళిక పథకాలు సక్రమంగా నెరవేరవని తెలియజేశారు.

వరంగల్లు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వెంకటరామ నరసయ్య మాట్లాడుతూ పరిషత్తు పరిపాలనలో వర్గాల ప్రభావం కనుపిస్తున్నదన్నారు.

ఈ సంస్థలు సక్రమంగా పనిచేయుటం లేదనే విషయంలో అభిప్రాయభేదం లేదని శ్రీ జి. ఎస్. రెడ్డి (నల్లగొండ) తెలియ బరిచారు.

సాంఘిక సంక్షేమ పథకాలలో పరిషత్తు అధ్యక్షునకు అధికారాలు లేవని విశాఖజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ సాగి సూర్యనారాయణరాజు సభలో చెప్పారు. విశాఖ జిల్లా కలెక్టరు తనతో సహకరిస్తున్నారని చెప్పారు.

చిత్తూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎ. బలరామరెడ్డి మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఒక గ్రామంలో స్థాపించాలని ఒకసమితి ఏకగ్రీవంగా తీర్మానిస్తే, జిల్లా మెడికల్ ఆఫీసరు మరొక గ్రామాన్ని సిఫారసు చేశారని చెప్పారు.

లలితకళల కళాశాల తెలుగు విద్యార్థి సమితి ఎన్నికలు

హైదరాబాదు, డిసెంబరు 8:— స్థానిక ప్రభుత్వ లలితకళల కళాశాల తెలుగు విద్యార్థి సమితికి ఎన్నికలు జరుప బడ్డాయి. శ్రీ. చలసాని ప్రసాదరావు అధ్యక్షులుగా, కుసుమ కుమారి ఉపాధ్యక్షులుగా, శ్రీ బి. రావు చంద్రరావు కార్యదర్శిగా, శ్రీ రాజన్‌బాబు సహాయ కార్యదర్శిగా, శ్రీ అట్లూరి కృష్ణబ్రహ్మం కోశాధికారిగా ఎన్నికయ్యారు.

బ్రిటన్‌లో బ్యాంకు వడ్డీ రేటు తగ్గింపు

లండన్, డిసెంబరు 8:— బ్రిటిష్ ప్రభుత్వం నేడు బ్యాంకు వడ్డీ రేటును 5½ శాతంనుండి ఐదు శాతానికి తగ్గించి వేసింది. బ్యాంకు వడ్డీరేటును ఇది వరకే రెండుసార్లు బ్రిటిష్ ప్రభుత్వం తగ్గించింది. గత సంవత్సరం వడ్డీరేటు నాలుగుశాతం ఉండగా అకస్మాత్తుగా జనవరి 21 వ తేదీన ఐదు శాతానికి పెంచారు. ఆతరువాత జూన్‌లో ఆరు శాతానికి పెంచడం జరిగింది. కాని అక్టోబరులో మరల 5½శాతానికి తగ్గించివేశారు.

ప్రెసిడెంట్ ప్రసాద్

ఇండోర్, డిసెంబరు 8:— ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేటి సాయంత్రం ఇక్కడ నుండి స్పెషల్ ట్రెయిన్‌లో పూనా బయలుదేరి వెళ్ళారు. ప్రెసిడెంట్ ప్రసాద్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

శుభవార్త!

'మనోరమ' చేసే గర్వించతగిన ప్రకటన

1960 డిసెంబరు 11 వ తేదీ ఆదివారము నుంచి యాత్రికులకు హైదరాబాదునగరం చుట్టుపట్లు చూపటానికి వారానికి మూడుసార్లు - ఆదివారాలు, మంగళవారాలు గురువారాలు నడువగలదు.

ఛార్జీ నాలుగు రూపాయలు మాత్రమే.

ఈ బస్సు హైదరాబాదు రైలుస్టేషన్‌కి సమీపంలోగల సమాచార, పౌరసంబంధాల శాఖకు చెందిన రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రం నుంచి బయలుదేరుతుంది. ఈ కేంద్రంలోనే యిందుకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చు. టిక్కెట్లను రిజర్వు చేసుకోవచ్చు.

వయసు మళ్ళినా - తల్లిలేని బిడ్డకోసం మళ్ళీ పెళ్ళిచేసుకుంటే - కుటుంబంలో కలిగే పరిణామాలు - సవతితల్లి పోరు. భరించలేని పసిపాప హృదయం. ఎలా ఉంటుందో చూడండి!

పుష్ప పిక్చర్సువారి

నయా - దౌర్

బలరాజ్ సహానీ, శ్యామా, మారుతీ, డైసీ ఇరానీ

10-12-60 నుండి మ్యాట్నీతో

శేష్‌మహల్ - విజయవాడ

విజయ - రాజమండ్రి

— భారత్ రిలీజ్

డైరెక్టర్: సంతోషి మ్యూజిక్: రవి

టెండరు నోటీసు

కలిదిండి పంచాయతీ

కైకలూరు తాలూకా కలిదిండి గ్రామ పంచాయతీ యేరియాలో యీ క్రింద సూచించిన పనులకు సీలువేసిన టెండర్లు ది. 22—12—60 తేది సాయంత్రము 3—30 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసికొనబడి అదే రోజున సాయంత్రము 4 గంటలకు హాజరయిన టెండరుదార్లు లేక వారి అనుమతిపొందిన ఏజెంట్ల యెదుట తెరువబడును. సకాలములో లాని టెండర్లు ధరావతు కట్టనివి, నిరాకరించబడును. ఇతర విషయములు ఆఫీసు పనివేళలలో తెలిసికొనవచ్చును.

నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన ధరావతు
1.	పల్లావారి పాలెంలో నల్లావారి రోడ్డు నుండి క్యాంబెల్ కాలువ వరకు వున్న రోడ్డు మెటలు వేయుట.	4500—00	225—00
2.	స్టేట కలిదిండిలో కాపా వెంకన్నా గారి ఇంటినుండి పండు బాపయ్య యింటి వరకు వున్న రోడ్డుకు మెటలు వేయుట.	7000—00	350—00
3.	స్కూలు కలిదిండిలో జిల్లాబోర్డు రోడ్డునుండి క్యాంబెల్ కాలువ వరకు వున్న రోడ్డుకు మెటలు వేయుట.	8100—00	405—00
4.	గురవాంపాలెములో పోసిన పీరీసు యింటి నుండి క్యాంబెల్ కాలువవరకు వున్న రోడ్డుకు మెటలు వేయుట.	3350—00	170—00
5.	పడమటి పాలెములో జిల్లా బోర్డు రోడ్డు నుండి క్యాంబెల్ కాలువ వరకు వున్నరోడ్డుకు మెటలు వేయుట.	5600—00	280—00

(సం) యన్. సుబ్బయ్య,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మీకు క్యాడ్‌బరీస్‌తోగల సంబంధం

క్యాడ్‌బరీ అసగా శ్రేష్ఠమైనది

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR.

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808395

ANDHRA PRABHA, VIJAYAWADA.

శుభవార్త! నాణ్యతకు, చిరకాలం మన్నికకు



ఫ్యాక్టరీ: డి. 5. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, విజయవాడ.
సేల్సు, సర్విస్: డీలక్స్ బ్యాటరీ కార్పొరేషన్, కాంగ్రెస్ ఆఫీసురోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ—2.

జంతువుల గుండెలకు కొత్త ప్రాణం

మాస్కో, డిసెంబర్ 9:— జంతువుల ఆగిపోయిన గుండెలనుకూడా పునరుజ్జీవింపజేయవచ్చునని, తాను కుక్కలపై 250 శస్త్ర చికిత్సలు చేసిచూశానని మాస్కోలో పునరుజ్జీవనసమస్యలపై జరిగిన సభలో ప్రొఫెసర్ నికోలై సినిత్సిన్ పేర్కొన్నారు. చచ్చిపోయినవాటి గుండెల భాగాలు కోసివేసి ఇతర జంతువుల చర్మపుముక్కలను అతికి అమర్చవచ్చునని ఆయన చెప్పారు.

సంపుటి: 25 సంచిక: 341 ★ విజయవాడ 11-12-1960 ఆదివారం ★ 10 పేజీలు వెల: 13 నయాపైసలు

పి. సి. సి. అధ్యక్షునితో యూనిటీ ఫ్రంట్ నాయకుల సంభాషణలు

లెజిస్లేచర్ పార్టీ వ్యవహారాలపై తమ వర్గంవారి అభిప్రాయాలను వివరించినట్టు వార్త

శాసనసభ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా రిక్విజిషన్ నోటీసు యివ్వడానికి ఫ్రంట్ నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 10:— ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజును యూనిటీఫ్రంట్ నాయకులు శ్రీ జి. బ్రహ్మయ్య, డాక్టర్ చెన్నారెడ్డి కలుసుకొని లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీలో ప్రస్తుతం ఉన్న విభేదాలపై యూనిటీఫ్రంట్ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను నిన్నరాత్రి నివేదించారు.

లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సర్వసభ్యసమావేశం ఏర్పాటు చేయవలసిందని కోరుతూ ముఖ్యమంత్రికి రిక్విజిషన్ నోటీసును అందజేయడానికి యూనిటీ ఫ్రంట్ నిశ్చయించిందని ఫ్రంట్ ప్రతినిధి నేడు ప్రకటించారు. పార్టీ కార్యవర్గానికి జరిగిన నామినేషన్ల గురించి చర్చించడానికి, ఈ కార్యవర్గాన్ని రద్దుపరచడానికి లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సమావేశం కావాలని యూనిటీ ఫ్రంట్ కోరుతూ ఉన్నది.

కాని బెదిరింపులకు జడిసి యూనిటీఫ్రంట్‌తో సంప్రదింపులకు దిగబోమని మంత్రివర్గ పక్షం వారు స్పష్టం చేస్తున్నారు. శాసన సభ్యులలో కొందరు యూనిటీ ఫ్రంట్‌కు చెందినవారమని బాహాటంగా చెప్పుకోవడం పార్టీ నియమాలకే విరుద్ధమని, ఈ పద్ధతిలో విభేదాలు పరిష్కరించుకోడానికి ప్రయత్నిస్తే, అవాంఛనీయమైన పరిణామాలు ఏర్పడగలవని అధికారపక్షంవారు వాదిస్తున్నారు.

మంత్రివర్గంలో అధిక స్థానాలను సంపాదించే లక్ష్యంతోనే అనవసరంగా శాసనసభ పార్టీలో సంక్షోభాన్ని సృష్టించడానికి యూనిటీ ఫ్రంట్ నాయకులు ప్రయత్నిస్తున్నారని అధికారపక్షం వారు ఆరోపిస్తున్నారు.

యూనిటీ ఫ్రంట్ నాయకులు నేడు తిరిగి తమ సానుభూతి పరులతో మరొక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 100 మంది శాసన సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులు, ఇతర కాంగ్రెసు వారలు సమావేశానికి హాజరయ్యారు. ఆంధ్ర కాంగ్రెసులోని ప్రస్తుత పరిస్థితిని సింహావలోకనం చేయడానికే ఈ సమావేశాన్ని యూనిటీ ఫ్రంట్ నాయకులు ఏర్పాటు చేశారు.

లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ కార్యవర్గం ఇటీవలనే పునర్నిర్మాణం చేయబడింది. శ్రీ సంజీవయ్యను ముఖ్యమంత్రిగా ఎన్నుకొన్న సమయంలో పార్టీ కార్యవర్గాన్ని ఏర్పాటుచేసే అధికారాన్నిస్తూ అప్పట్లో తీర్మానించారు. కాని అప్పుడే కార్యవర్గాన్ని ఏర్పరచడానికి శ్రీ సంజీవయ్య పూనుకోలేదు. ఆతరువాత ఆరునెలలకు కార్యవర్గాన్ని ఏర్పరచారు. ఈ కార్యవర్గంలో తమ ప్రతినిధులు లేరని యూనిటీ ఫ్రంట్ నాయకులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వం నియమించిన అనేక సంఘాలలో యూనిటీ ఫ్రంట్ ప్రతినిధులకు స్థానం లేకుండా చేస్తున్నారని యూనిటీ ఫ్రంట్ ఆరోపిస్తున్నది. రాష్ట్రంలో శాంతి భద్రతలు కొరవడుతున్నాయని, పరిస్థితులు నానాటికి క్షీణిస్తున్నాయని, ఫ్రంట్ నాయకులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. పరిపాలనలో గ్రూపు పక్షపాతం లేకుండా చేయడానికి తీవ్రచర్యలు తీసికోవాలని ఫ్రంట్ నాయకులు కోరుతున్నారు.

ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాల పరిశీలనకు త్వరలోనే ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని శ్రీ పళ్ళంరాజును యూనిటీ ఫ్రంట్ నాయకులు కోరే అవకాశం ఉంది. ప్రతి జిల్లాలోను కాంగ్రెస్ సంస్థలో అధికారవర్గంవారు అనేక సమస్యలను సృష్టించారని వీరు ఆరోపిస్తున్నారు.

స్టాన్లీవిల్లీలో ప్రశాంతపరిస్థితి

యూరోపియన్లపై ఏటి అత్యాచారాలు జరగలేదట

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 10:— పదవీచ్యుతుడైన కాంగో ప్రధాని లుముంబా అనుచరుడైన ... విడుదల చేయకపోతే స్టాన్లీవిల్లీలోని యూరోపియన్లను ఖైదుచేసి వారిలో చాలామందిని చంపివేస్తామంటూ తాము ... లుముంబా ఏలుబడిలోని ఒరియంటల్ రాష్ట్రం అధికారులు కార్యరూపం పొందించలేదని ఇచ్చటి ఐక్యరాజ్య సమితి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

'వసుధైకప్రభుత్వ లక్ష్యం కార్యరూపం పొందక తప్పదు'

- ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

ఢిల్లీ, డిసెంబర్ 10:— మనం కలలు కంటున్న వసుధైక ప్రభుత్వ లక్ష్యం దరిదాపులకు ఇంతవరకు మనం చేరనిమాట నిజమే అయినప్పటికీ, నేడు కాకపోతే రేపైనా అది సిద్ధించితీరవలసిందేనని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అభిభాషించారు.

ప్రపంచంలో కొన్ని ప్రాంతాలు వెనుకబడిపోవడం చిరకాలం ఆర్థికాభ్యుదయ సాధనకు పెద్ద గుదిబండగా పరిణమిస్తూ సంతత సంఘర్షణకు మూలకందమవుతూ బాధాకరమవునని, మన మిప్పుడు సంకుచితంగా ఏవో కొన్ని ప్రాంతాల ఆర్థికాభివృద్ధిని గురించి మాత్రమేకాక, మొత్తం ప్రపంచపు ఆర్థికాభివృద్ధిని గురించి సమగ్రదృష్టితో ఆలోచించవలసిన ఘట్టాన్ని చేరుకున్నామని ఆయన వివరించారు.

ఇక్కడ మద్రాసీ విద్యాభివృద్ధి సంఘం వారి పాఠశాలా భవనానికి శంకుస్థాపనోత్సవం సందర్భంగా శ్రీ నెహ్రూ ఇంకా ఇలా వివరించారు:

"ఏదేశ ప్రాబల్య ప్రాభవాలుకల ఒక దేశం బడుగుదేశాలతో చేరి వాటిని పీల్చి పిప్పి చేయడం కలోనియలిజం అనిపించుకుంటుంది. ప్రబలమైన ఒక రాజ్యంకోసం బడుగుదేశాలు దోచుకోబడడం సిద్ధాంతరీత్యా ఎంతమాత్రం మంచిది కాదు. ఇట్టి దోపిడిపద్ధతి క్రమక్రమేణ ప్రబలమైన రాజ్యానికే కీడు తెచ్చిపెడుతుంది.

"అభివృద్ధి విషయంలో వెనుకబడిపున్న దేశాలకు, వాటి ఆర్థికాభివృద్ధికై సహాయం అందజేయబడకపోతే, అవి తమకంటె ఎక్కువ అభివృద్ధిలోవున్న దేశాలకు సమస్యలను కల్పిస్తూ పుండకమానవు. ఈ దృష్టితోనే, మనం కలలు కంటున్న వసుధైక ప్రభుత్వ లక్ష్యం, ఇంకా మనకు చేరువలో లేకపోయినప్పటికీ ఎప్పటికైనా సిద్ధించవలసిందేనని నేను స్పష్టం చేయదలచుకున్నాను."

తాజా వార్తలు

[3 వ పేజీలో]

మాజీ హైదరాబాద్ ప్రభుత్వంలోని వాటాల అమ్మకంపై దర్యాప్తు

రాష్ట్ర పోలీసులు, కేంద్ర హోంశాఖ పోలీసులు కొనసాగిస్తున్నారని ఆర్థిక మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 10:— మాజీ హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రభుత్వ కంపెనీల వాటాలను షేర్‌మార్కెట్ ధరలకంటె తక్కువ వెలకు అమ్మివేసిన విషయంపై నేడు శాసనసభలో సభ్యులు ఆగ్రహంతో అడిగిన అనేక ప్రశ్నలకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ ఈ విషయాన్ని రాష్ట్ర పోలీసులు, కేంద్ర హోంశాఖ రహస్య పోలీసులు పూర్తిగా దర్యాప్తు చేశారని, ఆ దర్యాప్తు ఫలితం కోసం ఎదురుచూస్తున్నామని, ఇందుకు బాధ్యులైన ఆఫీసర్లను ప్రభుత్వం కాపాడబోదని స్పష్టం చేశారు.

శ్రీ జి. యల్లమందారెడ్డి ఇలా ప్రశ్నించారు: "1955లో తెలంగాణా సెక్యూరిటీలను అమ్మివేయటంవలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతనష్టం సంభవించింది?"

ఆర్థిక మంత్రి: 1955 లో ప్రభుత్వ సెక్యూరిటీల అమ్మకం వలన మాజీ హైదరాబాద్ రాష్ట్రానికి ఏమీ నష్టం రాలేదు. అయితే, సిరిపూర్ కాగితాలమిల్లు రైట్—షేర్ల అమ్మకంలో మాత్రం ప్రభుత్వానికి కొంత నష్టం వచ్చింది.

శ్రీ యల్లమందారెడ్డి: ఎంతనష్టం జరిగిందో, దానికి బాధ్యులెవరో తెలిసికొనడానికి విచారణ జరిపారా? జరిపి ఉంటే ఆ దర్యాప్తు ఫలితమేమిటి? ప్రభుత్వం ఏమి చర్యలు తీసికొన్నది?

ఆర్థిక మంత్రి: "ఈవిషయం విచారణలో వున్నది, ఇంకా పూర్తికాలేదు. విచారణ పూర్తి అయిన తర్వాత చర్యలు తీసికొంటాము."

ఈ విచారణ నివేదికను బహిరంగం చేయటం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా మంచిదని ప్రభుత్వం భావిస్తే, ఆ నివేదికను సభముందుంచుతామని కూడ శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

1955 లో సర్‌సిల్క్ ఫ్యాక్టరీకి చెందిన 38148 కొత్త వాటాలకు షేర్ మార్కెట్‌లో రు 10 లక్షలు ఇస్తామనగా హైదరాబాద్‌లోని ఒక బ్రోకర్‌కు ఒక్క లక్షకే ఇచ్చివేసిన మాట నిజమేనా అనీ, దీనికి బాధ్యులెవరు? అని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రశ్నించారు.

ఆర్థికమంత్రి: అలాంటిదేమీలేదు. సిరిపూర్ కాగితాల మిల్లు వాటాల విషయంలో మాత్రమే ఒక అభియోగం ఉన్నది. అది ఇంకా దర్యాప్తులోనే ఉన్నది.

శ్రీ యల్లమందారెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు సమాధాన మిస్తూ ఒక కంపెనీకి చెందిన 38,145 వాటాలను మొత్తం లక్ష రూపాయలకు ఒక స్టాక్ బ్రోకర్‌కు అమ్మటానికి ప్రభుత్వం 1955 నవంబరు 5 వ తేదీని అంగీకరించిన దని ఆర్థిక మంత్రి చెప్పారు.

శ్రీ యల్లమందారెడ్డి: ఈ వాటాలను స్టాక్ ఎక్స్ఛేంజీలో రు 8.66 లక్షలకు అమ్మే వీలున్న దనటం నిజమేనా?

ఆర్థిక మంత్రి: అది అక్కౌంటెంట్ జనరల్ అభిప్రాయం. ఈవిషయం దర్యాప్తులో ఉన్నది.

1956 జూలై 30 వ తేదీని వాటా 50 రూపాయల చొప్పున అమ్మిన 13519 కొత్త వాటాలు కొనటానికి హైదరాబాద్ ప్రభుత్వానికి హక్కు ఉన్నమాట నిజమేనా అని శ్రీ విశ్వేశ్వరరావు అడుగగా నిజమే అని ఆర్థిక మంత్రిచెప్పారు.

వాటాలను స్టాక్ బ్రోకర్‌కు అమ్మేముందు ప్రభుత్వం బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిని సంప్రదించినదా అని ప్రశ్నించగా సంప్రదించలేదని మంత్రి చెప్పారు.

ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి రు 7 లక్షలు నష్టం వచ్చినదని, ఇది 1955 లో జరగగా దీని విచారణకు ఇంత ఆలస్యం ఎందుకు జరుగుతున్నదని ప్రశ్నించగా ఆర్థికమంత్రి ఇలా సమాధానమిచ్చారు. "ఈ వ్యవహారంలో కొంత నష్టం వచ్చినమాట నిజమే. హాతే ఇది మాజీ హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో జరిగినదని సభ్యులు గుర్తుంచుకోవాలి. 1957 లోనే ఇది మాదృష్టికి వచ్చింది. అప్పుడే విచారణ ప్రారంభమైంది."

(మిగతా 2 వ పేజీలో)

బాబూజీ

"నావైపు అలా చూస్తావేం? ఈసారివచ్చే నీ పుట్టినరోజుకు మన దేశంలో తయారైన వాచీ కొని పెడతా నన్నానుగా!"

శాసనసభ సమావేశం వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 10:— ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశం ఇవాళ మధ్యాహ్నం కాలనిర్ణయం లేకుండా వాయిదా పడింది.

ఫిబ్రవరిలో బహుశా బడ్జెట్ సమావేశం జరుగుతుందని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ స్పీకరు తెలియజేశారు.

అల్జీర్స్ నగరంలో అశాంతి ప్రజ్వలన

డీగోల్ విధానానికి నిరసనగా ప్రదర్శనలు; పోలీసులతో ప్రదర్శకుల సంఘర్షణ

అల్జీర్స్, డిసెంబరు 10:— జనరల్ డీగోల్ విధానానికి నిరసనగా అల్జీరియా ప్రధాన నగరాలలో దౌర్జన్యచర్యలు చెలరేగాయి. అల్జీర్స్ నగరంలో నిన్నటి రోజునుంచి జనరల్‌సమ్మె సాగుతూ ఉంది.

అల్జీర్స్ నగరంలో కోపోద్రిక్తులైన యూరోపియన్ ప్రదర్శకులు పోలీసులతో హోరాహోరి తలపడ్డారు. నగరం మధ్యప్రాంతంలో పెద్ద పెద్ద ప్రేలుడులు జరిగాయి.

జనరల్ డీగోల్ పారిస్‌నుండి నిన్ననే అల్జీరియాకు వచ్చారు. ఆరురోజులపాటు పర్యటించడానికై డీగోల్ యిక్కడకు వచ్చారు. అల్జీరియాలో స్వయంనిర్ణయస్వాతంత్ర్యవిధానాన్ని అమలు జరుపగలనని జనరల్ డీగోల్ నాలుగయిదు మాసాల క్రితం ప్రకటించారు.

అప్పటినుండి ఫ్రాన్సులోను, ఇటు అల్జీరియాలోను ఫ్రెంచి ఛితవాద వర్గాలు జనరల్ డీగోల్ విధానాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. అల్జీరియా భూభాగం ఫ్రాన్సు అంతర్భాగమని వీరు వాదిస్తున్నారు.

జనరల్ సమ్మె ఫలితంగా అల్జీర్స్ నగర జీవితం దాదాపు స్తంభించిపోయింది. నగరంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆహార పదార్థాలను విక్రయించే దుకాణాలు మాత్రమే తెరచి ఉంచడానికి సమ్మె నాయకులు అనుమతిచ్చారు.

నగరంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి వేలాది పోలీసులు సైనికులు ప్రదర్శకులతో తలపడవలసి వచ్చింది — చాల సందర్భాలలో పోలీసులపై ప్రదర్శకులు రాళ్లవర్షం కురిపించారు. పశ్చిమ అల్జీరియా ప్రాంతంలో ఉన్న ఒరాన్ నగరంలో ప్రదర్శకులపై పోలీసులు బాష్పవాయుప్రయోగం చేయవలసివచ్చింది.

అల్జీర్స్ నగరంలో నాలుగువేలమంది ప్రదర్శకులు పోలీసువలయాన్ని ఛేదించుకొని నగర మధ్యభాగంలో ఉన్న ప్రభుత్వభవనంవైపు సాగిపోయారు. వెంటనే ప్రదర్శకులవైపు ప్రభుత్వ సాయుధ శకటాలు ఎదురుగా వచ్చి అటకాయించాయి. కాని ఈ శకటాలలో కొన్నింటిని ప్రదర్శకులు వీధులలోకి లాక్కొనిపోయారు.

ప్రదర్శకులను అటకాయించడానికి వచ్చిన సాయుధ శకటాలు ముందుకు పోవడానికి వీలు లేకుండా ఏడుకార్లను రోడ్డుకు అడ్డంగా ప్రదర్శకులు నిలబెట్టారు. దీనితో ప్రభుత్వ సాయుధ శకటాలు వెనక్కు మళ్లిపోవలసివచ్చింది.

వెంటనే ప్రదర్శకులనుండి రాళ్లవర్షం కురిసింది.

కొన్నిచోట్ల పోలీసులు ప్రదర్శకులు చితకబాది వదిలిపెట్టారు. కాని తుట్టతుదకు పోలీసులు ప్రభుత్వభవనానికి అంగుళాలు దూరంలోనే ప్రదర్శకులను ముందుకు రాకుండా అటకాయించగలిగారు.

తొలివార్తలు

పారిస్‌నుంచి విమానంలో వచ్చిన డీగోల్ నిన్న ఐన్ టెమూషెంట్ అనే చిన్న పట్టణంలోని అధికారులతో సంభాషణలు జరిపారు. పట్టణంలో పౌరులు హేళనపూర్వకంగా ప్రారంభించిన అరుపులను ఆయన లెక్క చేయలేదు.

(మిగతా 3 వ పేజీలో)

రెడ్డి అండ్ కో. (స్థాపితము 1920) రిజిష్టర్డు
బొల్లి, మేహ పొడ, చర్మ, సుఖ, వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం P.O. కృష్ణాజిల్లా
కేటలాగు పంపెదము ఉచితం
ఆయుర్వేద ఔషధములు

సంగ్రహ ప్రకటనలు

కావలెను

తెలుగు, కన్నడం తెలిసిన కంపోజిటరు కావలెను. వివరములకు దిగువవారికి వ్రాయండి.
వాదన్ అండ్ కంపెనీ,
టపీ—8.

వైద్యము

దీర్ఘరోగములకు నమ్మకమైన చికిత్సకులు: శాస్త్రీ (ప్రొద్దుటూరు), పాతూరి వారి తోట, గుంటూరు—1. వీరు పరికరముల సహాయం లేకుండానే నాడి పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. క్యాటలాగుఉచితము. వైద్యులకు దీర్ఘరోగ చికిత్స ఉచితం.

అమ్మకము

బాగా అభివృద్ధి పరచబడిన 160 ఎకరముల ప్రాపర్టీ — పంపులు వగైరాలతో కె. జి. ఎఫ్. (మైసూరు స్టేట్) వద్ద ఒకే ఖండంలో అమ్మబడును. వివరములకు: బాక్సు నెం. 8 కేరాఫ్ ఆంధ్రప్రభ, చిత్తూరు.

కుటీర పరిశ్రమలు

కొత్త కాటేజి ఇండస్ట్రీ బుక్‌లో ముడిసరుకుల పొదుపు సంపత్తి, మెషీనరీలు నహా వివిధ లాభసాటి పరిశ్రమల వివరములు కలవు. ధర రు. 8—50 పోస్టేజి రు. 1—. వివరములకు:
COTTAGE INDUSTRY (AVE-137)
P.B. No. 1362, Angoori Bagh, Delhi

కావలెను

మాకు లాండుమాస్టర్, అంబాసడర్, ఫియట్ వాక్సుహాల్ ఏదైనా ఒక చిన్న కారు కావలెను. వివరములతో వ్రాయండి.
శ్రీ రామా కాపిటరీ స్టోర్సు,
శివాలయము వీధి, విజయవాడ.

వైద్య గ్రంథములు

డాక్టర్ లక్ష్మీపతి ఆయుర్వేద అనుభూత యోగములు
32 యోగములు గల ఈ పుస్తకము రు. 0—62 న.పై. పోస్టుబిళ్ళలు పంపినవారికి తిరుగు టపాలో పంపగలము.
కవిరాజమోహన్,
గాంధీనగరం, విజయవాడ.

ప్రకటన

పంచాయతీ సమితి, మైలవరం

మైలవరం పంచాయితీ సమితి ఏరియాలోని గ్రామాలలో ఇంజనీరింగు పనులు నిర్వహించుటకు గాను కంట్రాక్టరుగ కోరువారు అనుభవసీయులు గానుండి వారి పేర్లను రిజిష్టరు చేసుకొనుటకు రు. 25—00 (ఇరువది అయిదు రూపాయలు) విజయవాడ సబ్ట్రెజరీలో మైలవరం పంచాయితీ సమితి జనరల్ నిధికి చెల్లించి, చలానా అర్జీతో జతపరచి పంపవలెను. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు. ఈ సమితి వారు మైలవరం గ్రామాలలో కట్టబడు ఆఫీసర్ల నివాసగృహములకు 5—12—60మరియు 7—12—60 తేదీలలో టెండరు నోటీసు ప్రకటించి యున్నారు. పదరు నోటీసు ప్రకారం టెండర్లు పెట్టువారు కూడా పై నుదహరించిన సొమ్ము చెల్లించి, వారి పేర్లను రిజిష్టరు చేసుకొనవలెను. దరఖాస్తుదార్లు లోగడ పి. డబ్ల్యు. డి. హైవేస్ డిపార్టుమెంటులలో కంట్రాక్టరుగా నమోదు అయివున్న యెడల ఎంత మొత్తమునకు నమోదు చేయబడినదీ సర్టిఫికేట్లు దాఖలు చేయవలెను. లేనిచో తాలూకా తహశీల్దారు వారివద్ద పొందిన ఆస్తి వివరములు తెలుపుతూ సాల్వెన్సీ సర్టిఫికేట్లు జతపరచవలెను.
ఎ. సత్యనారాయణ,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్.

మంత్రివర్గ వివాదం త్వరగా పరిష్కరించండి

శ్రీ పంత్‌కు మైసూరు కాంగ్రెసు పార్లమెంటుసభ్యుల విజ్ఞప్తి

ఢిల్లీ, డిసెంబరు 9:— మైసూరుకు చెందిన నలుగురు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నేడు హోంమంత్రి శ్రీ పంత్‌ను కలుసుకుని, మైసూరు మంత్రివర్గ వివాదాన్ని వెంటనే పరిష్కరించి వేయవలసిందిగా కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ జెట్టిని సభ్యుల విశ్వాసం కోరవలసిందిగానూ, లేక ఆయన మంత్రివర్గంలోని కొందరు మంత్రులను తొలగించవలసిందిగానూ, ఉత్తరువు చేయాలని వారు హోంమంత్రిని కోరారు.

మంత్రివర్గాన్ని పునర్నిర్మించడానికి బదులు విస్తృతం చేస్తే, తాము సంతృప్తి పడబోమని కూడా వారు స్పష్టంచేశారని తెలుస్తున్నది. ఈ నలుగురి పేర్లూ యివి:

శ్రీయుతులు కె. ఆర్. ఆచారి, సి. ఆర్. బసప్ప, దొడ్డా తిమ్మయ్య, ఎం. కె. శివనంజప్ప.

రాష్ట్రాల సమాజాభివృద్ధి మంత్రుల సమావేశములో పాల్గొనే నిమిత్తం, నేటి సాయంకాలం యిక్కడకు వచ్చిన శ్రీ జెట్టి నేడో, రేపో హోంమంత్రిని కలుసుకోగలరని భావిస్తున్నారు.

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర బహుళ అష్టమి
1960 డిశంబర్ 11, ఆదివారం
బహుళ అష్టమి రాత్రి 3—48 వరకు
పుబ్బ. సా 4—21 వరకు
వర్జ్యం:రాత్రి 12—10నుండి 1—43 వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 11, ఆదివారం

రైల్వే మండలం

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా రైల్వే మండలం నిర్మించాలన్న కోర్కె కేవలం రాష్ట్రీయతత్వావేశంతో కోరింది కాదు; రైల్వే పరిపాలనను మరింత పటిష్ఠంగా, జనోపయోగకరంగా నిర్వహింప జేసే నిమిత్తమై కాంక్షించింది. కేంద్ర ప్రభుత్వం గాని, ఇతరులుగాని, దీనిని గ్రహించడం అవసరం.

ఇప్పుడున్న దక్షిణ రైల్వే మండలం అలవిమాలిన దై పోయింది. ఆ కారణాన రైల్వేల నిర్వహణలో పెక్కు లొసుగులు ఏర్పడుతున్నాయి. రైల్వేమండలాల పునర్నిర్మాణంతో గాని ఈ లోపం సర్దుబాటు కాదు. ఆంధ్రప్రదేశమంతా దాదాపు ఒక్క మండలంలోకి వచ్చేటట్టు పునర్నిర్మాణం జరిగేట్ట యితే, పై లక్ష్యం నెరవేరడానికి ఎక్కువ వీలేర్పడుతుంది. అందు కోసమే ఈ కోరిక.

ఇప్పటి మండల విభజన పద్ధతి మూలంగా ఆంధ్రప్రదేశ్ మూడు మండలాల్లో విభక్తమై ఉన్నది. ఇందువల్ల అనేక అసౌకర్యాలేర్పడుతున్నాయి. భారత దేశంలో మరే రాష్ట్రానికీ ఈ మాదిరి చిక్కు లేదు. ఇది తొలగిపోయేటట్టు మండల పునర్విభజన చెయ్యమని కోరడం సంకుచిత రాష్ట్రీయతత్వం కాజాలదు.

ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలం కావాలంటే సరిగ్గా ఆంధ్ర సరిహద్దులతో అంతమయ్యేటట్టుగా ఈ మండల నిర్మాణం జరగాలని ఉద్దేశ్యం కాదు. అది కేవలం అసంభవమనీ, అనుచితమనీ ఎల్లరికీ తెలిసినదే. పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తగువిధంగా ఈ మండల విభజన జరిగించడమే కావలసింది.

ఇది ఏ విధంగా ఉంటే బాగుంటుందో ఆంధ్రప్రభుత్వం కేంద్రానికి సూచించి ఉన్నట్టు పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణరాజుగారు మొన్న అసెంబ్లీలో వెల్లడి చేశారు. సికింద్రాబాదు ముఖ్యకేంద్రంగా, దక్షిణాన మీటరుగేజిపై బెంగుళూరువరకు, బ్రాడు గేజిపై మద్రాసువరకు, పడమట వాడీ వరకు, ఉత్తరాన వార్ధా, లేక బల్లార్షా వరకు, ఈశాన్యాన వాల్తేరు.—లేక ఖుర్దా రోడ్డు వరకు, ఈ సరిహద్దులమధ్య నూతన మండల నిర్మాణం జరుగదగునని ఆంధ్రప్రభుత్వ సూచన.

ఇది సమంజసమైన సూచన అనడానికి సందేహం లేదు. ఇందువల్ల ఈ మండలం ఇతర రాష్ట్రాలలోనికి చొచ్చుకొని పోవడం లేదా, అది మాత్రం ఏమయిందని ఆక్షేపించేవారుండ వచ్చు. కాని, ఇందుచేత ఏ ఇతర రాష్ట్రమూ ఇప్పుడు ఆంధ్రరాష్ట్రం మాదిరిగా తునాతునకలై అసౌకర్యాలపాలు కానేరదని నిశ్చయంగా చెప్ప వచ్చు. రాష్ట్ర సరిహద్దును కొంచెం దాటి ఇతర మండలపు శాఖ ఏ ఒక్కటో లోనికి చొచ్చుకొని వచ్చినంత మాత్రాన ఏమంత అసౌకర్యం ఉండదు.

ఇది పరిపాలన సౌష్ఠవం దృష్ట్యా రైల్వే మండలాల విభజనను మరింత మెరుగు పరచడమౌతుంది గాని, సంకుచిత తత్వాలపై అధికారముద్ర వేయడం కానేరదు. తా పట్టిన కుందేటికి మూడే కాళ్ళని వాదించే ధోరణిలో పడకుండా కేంద్రప్రభుత్వం ఇందలి సామంజస్యం గుర్తించి తదనుగుణమైన చర్యతీసుకోగలదని ఆశిస్తున్నాము.

కొత్తగూడెంనుంచి భద్రాచలం మీదుగా విశాఖపట్టణానికి బ్రాడ్‌గేజి లైను వెయ్యవలసిందని రాష్ట్రప్రభుత్వం కోరినట్టుకూడా అసెంబ్లీలో విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు గారిచ్చిన జవాబువలన తెలుస్తున్నది. సహజ సంపదకు నిలయమైన ఆంధ్రప్రదేశ్ అంతర్భాగంలోనికి విశాఖపట్టణంనుండి ఈ అడ్డదారి రాష్ట్రాభివృద్ధి కెంతైనా అవసరం. కేంద్రప్రభుత్వం త్వరలో ఈ నిర్మాణాన్ని ఉపక్రమించగలదని ఆశిస్తున్నాము.

రాష్ట్రాభివృద్ధి దృష్ట్యా ఒంగోలు—ఖాజీపేట లైనువంటి మార్గాలు నిర్మించ వలసినవి అనేకం ఉన్నాయి. అయినా, వానికంటె ముందు విశాఖపట్నం కొత్తగూడెం లైను నిర్మాణానికి వెంటనే పూనుకుంటే ఆంధ్రప్రజ ఎంతో సంతోషిస్తుంది.

దాదాపు పాత టైంటేబులు అమలులోకివచ్చి రైళ్ళ ఆలస్యాలు ఇప్పుడు కొంతవరకు తగ్గుదలకు రావడం సంతోషించ దగ్గదే. అయితే మెయిలు, జెనతా రైలుబండ్లను చీరాల, బాపట్ల, నిడుబ్రోలు, దుగ్గిరాల, నూజివీడు, కొవ్వూరు, ఎలమంచిలి, పిఠాపురం, సూళ్లూరుపేటలలో పూర్వంవలె తిరిగి ఆగేటట్టు చేయడం జరగలేదు. అదనపు రైళ్ల నడపడానికి తగిన శాహతు లైనుకు లేదని ఒకప్రక్క అంటూ, ప్రత్యామ్నాయ సౌకర్యాలు చూపించ లేకుండా, ఉన్న సదుపాయాలు కూడా ఊడపెరికి ప్రజల గోడు పట్టించుకోకపోవడం ప్రజా ప్రభుత్వ లక్షణం కాదు.

ప్రభుత్వం వాటాల అమ్మకం దర్యాప్తు

(1 వ పేజీ తరువాయి)

ఇంత ఆలస్యం దేనికని సభ్యులు నొక్కినొక్కి ప్రశ్నించగా ఈ విషయాన్ని మన పోలీసులే కాక కేంద్ర హోంశాఖ రహస్య పోలీసులు కూడ దర్యాప్తు చేస్తున్నారని, ఈవిషయంపై ప్రధాన మంత్రి నుంచి ఏదైనా లేఖ వచ్చినట్లు తనకు తెలియదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

దీనిలో రు 7 లక్షల నష్టం ఇమిడిఉన్నది కనుక ముంద్రా వ్యవహారంలోవలె దీనిపై నకూడ ప్రభుత్వం బహిరంగ విచారణ జరుపుతుందా అని శ్రీ యల్లమందారెడ్డి ప్రశ్నించగా ఆయన ఇలా చెప్పారు: దర్యాప్తు ఇంకా జరుగు తూనే ఉన్నది. ఈదశలో దానిని ఆపివేయవలసిన అవసరం లేదు. దీనికి సంబంధించిన ప్రభుత్వోద్యోగులను కాపాడాలని ప్రభుత్వం భావించటం లేదు. ఈ ఫైలును చూచిన ఆఫీసర్లు, మంత్రులు అందరు కూడ ఈవిషయంలో పట్టుదలగానే ఉన్నారు. ప్రభుత్వం ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయుటం లేదు.''

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి: ఆ అమ్మకం అంత హడావుడిగా ఎందుకు చేశారు.

ఆర్థికమంత్రి: ''అనిషయం దర్యాప్తులో ఉన్నది.

శ్రీ శ్రీరామమూర్తి: ఈ వ్యవహార మంతా ఒక్కరోజులో జరిగినమాట నిజమేనా?''

ఆర్థికమంత్రి: నిజమే.

శ్రీ విశ్వేశ్వరరావు: దీనికి సంబంధించిన ఆఫీసర్‌ను ఇటీవల ప్రమోట్ చేసినట్లు తెలిసింది. అలా ఎందుకు చేశారు?

ఆర్థికమంత్రి: ''ఆ ఆఫీసర్‌ను ఇటీవలనే ప్రమోట్ చేశారనటం సరికాదు. అంతకుముందే అతనికి ఆగ్రేడ్ ఉన్నది. అతనిని ఎక్కడ నియమించినా ఆగ్రేడ్ వేతనమే వస్తుంటుంది.''

శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్: ఇది జరిగి ఇప్పటికే 5 ఏళ్ళు అయింది. దర్యాప్తు ఎప్పుడు పూర్తి అవుతుంది? దీని బాధ్యత ఎవరిదో మాకు ఎప్పుడు తెలుస్తుంది?

ఆర్థిక మంత్రి: ఈవిషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటినుంచి దర్యాప్తు జరుపుతూనే ఉన్నాము.

శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్: ఆ ఆఫీసర్‌ను ఇప్పుడు సింగరేణి కాలరీలలో ఆపరేటివ్ డైరెక్టర్‌గా నియమించారు. అతనిని పరిశ్రమలతో సంబంధంలేని ఉద్యోగంలో ఉంచటం మంచిది కాదా?''

ఆర్థిక మంత్రి: ఇది ముఖ్యమంత్రి ఆలోచించవలసిన విషయం.

శ్రీ పి. సుందరయ్య: ఈ వ్యవహారంపై నిర్ణయం అప్పటి మంత్రివర్గం తీసికొన్నదో లేక ఆఫీసర్లు తీసికొన్నారో తెలిసికొన గోరుతున్నాము. మంత్రివర్గానికి కూడ దీనిలో బాధ్యత ఉంటే దీనికి సంబంధించిన మంత్రిపై చర్య తీసికొనటం గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

ఆర్థిక మంత్రి: దీనికి సంబంధించిన కాగితా

(మిగతా 8 వ కాలంలో)



హైదరాబాద్ లేఖ

రెడ్డిరాకతో రాజకీయ సంచలనం ★★★ నాటకంలోమరొక అంకం ★★★ అందరి కళ్లూ మంత్రివర్గంపైనే ★★★ అదృష్ట దేవత అనుగ్రహం ఎవరిపైనో? ★★★ కోరంలేని శాసనసభ సమావేశం ★★★ రాజధానిలో డిసెంబరు కోలాహలం ★★★

చైనా తత్వవేత్త లూసిన్ "లోగడ అధికారంలో ఉన్నవాళ్ళు కాలం వెనక్కి వెళ్ళాలంటారు. నేడు అధికారంలో వున్నవాళ్ళు అంతా యథాతథంగా ఉండాలంటారు. ఇంకా అధికారం దొరకనివాళ్ళు వర్తమాన పరిస్థితులు పూర్తిగా మారి విప్లవం రావాలంటారు." అన్నారు.

శిలాక్షరాలవంటి వాక్కులని అనిపిస్తుంది. అధికార రాజకీయాలు సర్వదా, సర్వదా అలాగే నడుస్తూండడము మనం చూస్తున్నాం. ఆంధ్ర రాజకీయాలు సైతం పైసూత్రానికి అనుగుణంగానే నడుస్తున్నాయనడానికి ఈ వారంలో ఎన్నో నిదర్శనలు కనిపించాయి.

పి. సి. సి. అధ్యక్షుడుగా శ్రీ పళ్ళంరాజుగారి ఎన్నిక క్రిందటి ఆదివారం ఏకగ్రీవంగా జరిగిపోయింది. అంతా ముందే చేసుకున్న ఏర్పాటు కనుక సత్యనారాయణ వ్రతం వలె చకచకా లాంఛనప్రాయంగా ముక్తసరిగా సాగిపోయింది. ఉత్సుకతలేదు, ఉద్రేకాలు లేవు, ఆశ్చర్యాలు అంతకన్నా లేవు.

ఎన్నిక జరిగి నాలుగు రోజులు గడిచాక కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ సంజీవరెడ్డిగారు రాజధాని నగరం వచ్చారు. శ్రీ రెడ్డిగారి యీసారి రాక ఘనమైన జైత్రయాత్రగా పోల్చినా అతిశయోక్తి కానేరదు. ప్రముఖులందరూ విమానాశ్రయానికి తరలి వెళ్ళి ఆయనకు స్వాగతం పలికారు. రాజ్య లాంఛనాలు, పతాకలు ధరించిన కారులు హైదరాబాద్ నుండి సికింద్రాబాద్‌మీదుగా బేగంపేట విమానాశ్రయానికి వెళ్లి అతిథిని తోడ్కొని తిరిగి "లేక్‌వ్యూ" అతిథి గృహానికి తరలి వెళుతూంటే, ఆ కారుల తోరణాన్ని తిలకించిన పౌరులకు అదొక ప్రముఖ నాయకుని రాక అని చెప్పకనే చెప్పినట్లయింది.

శ్రీ సంజీవరెడ్డి గారు ఇంకా రాష్ట్ర విధానసభ సభ్యులే కనుక అసెంబ్లీకి వచ్చి కాసేపు సమావేశంలో కూర్చుని ప్రసంగాలను విన్నారు. ఆ కొద్ది ఘడియలలో లాబీలకు ఎక్కడలేని చైతన్యమూ వచ్చింది.

ఆ రోజల్లా శ్రీ రెడ్డిగారు క్షణం విశ్రాంతి లేకుండా గడిపారు. పత్రికా ప్రతినిధులతో జరిపిన గోష్ఠి, నదిజలాల సమస్య, పి. సి. సి. అధ్యక్షుడు మంత్రి పదవిని కూడా నిర్వహించవచ్చునా లేదా అనే అంశం, మొదలైన వాటిపై వెలిబుచ్చిన అభిప్రాయాలు యథావరకే ప్రకటించడం అయినాయి.

'అంకం తర్వాత అంకం'

అవి ముఖ్యమైనవే. కాని అంతకన్నా ముఖ్యమైనవి ఆయనతో వివిధ వర్గాలవారు నేపథ్యంలో జరిపిన సమాలోచనలు, సంప్రదింపులు. అనాటి గ్రీకు తత్వవేత్త డెమొస్తనీస్ "అంకం తరువాత అంకం ఆవిష్కరణ జరిగే నాటకం వంటివి రాజకీయాలు. అందులో ఏ అంకమూ సర్వసిద్ధమైన ఒక పథకం ప్రకారం నడవదు. కాని, పూర్వాంకంలోని పరిణామాలను అనుసరించిమాత్రం ఉత్తరాంకం సాగుతుంది"— అన్నాడు. ప్రస్తుతం శ్రీ నరోత్తమ రెడ్డిగారి నిష్క్రమణతో ఒక అంకం ముగిసింది. తర్వాత ఏమిటి? పాలక వర్గ రాజకీయాలలో "అధికార పక్షం" అనీ, యూనిటీ ఫ్రంటు అనీ రెండు వర్గాలున్నాయనేది ఆంధ్ర మహాజనులందరికీ యీ పాటికి కంఠస్థంగా తెలుసు. 'అధికార పక్షం' అనేది సరియైన నిర్వచనం కాదు. ఎందుచేతనంటే అధికారంలో వున్నవాళ్ళు యిరుపక్షాలలోను ఉన్నారు. ఎటొచ్చీ 'యూనిటీఫ్రంటు' అనబడేదానిలో మంత్రుల సంఖ్య తక్కువ. చాలా పరిణామాలు జరిగి, మంత్రివర్గ విస్తరణ ఘట్టం దగ్గర సమస్య ఉంది.

మంత్రివర్గ విస్తరణ

రానున్నది ఎన్నికల కాలం. కాంగ్రెస్ అభ్యర్థుల పట్టిక వచ్చే జూలైనాటికే తయారవుతుందని సంజీవరెడ్డిగారు అంటున్నారు. అందువల్ల అందరూ యిప్పటినుండే మేల్కొని, రాజకీయంగా తమ తమ యిళ్ళు సర్దుకుని బలాలను సమీకరించుకోవలసి ఉంది. తమ తమ కార్యకర్తలనూ, అనుయాయులనూ కూడగట్టాలంటే అధికారబలం అవసరం. అందుకొరకే మంత్రివర్గవిస్తరణ అందరూ వాంఛిస్తున్నారు. ఏర్పాటుకు ఒక కొలిక్కి రావడానికి శ్రీ సంజీవరెడ్డిగారి తోడ్పాటు అవసరం. శ్రీ పళ్లంరాజుగారి ఎన్నికతో తగాయిదాలు ముగిసి, ఐక్యత ఏర్పడిందా అంటే, శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయం గమనించ దగినది. "పి. సి. సి. ప్రెసిడెంటు నిష్పాక్షికంగా వ్యవహరించడం పైన మా సహకారం ఆధారపడి వుంటుంది." అన్నారాయన. శ్రీ పి. వి. జి. రాజుగారు ఫ్రంటులో వున్నట్లా లేనట్లా అంటే ఆయన వర్గాలకు అతీతంగా వ్యవహరిస్తున్నారు అని ఒక పత్రిక ప్రకటించింది. "లేదు, ఆయన ఫ్రంటులోనే వున్నారు" అని ఫ్రంటు ప్రతినిధి ఒకరు ప్రకటించారు. పి. సి. సి. ప్రెసిడెంటు అయాక "మంత్రి పదవికి రాజీనామా యివ్వడం గురించి నేనింకా ఏమీ ఆలోచించలేదు" అన్నారు పళ్లంరాజు గారు. ప్రెసిడెంటుగా వుంటూ మంత్రి పదవిలో వుండడం సబబు కాదని శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టంగా అన్నారు. లోగడ తాను మంత్రి పదవికి ముందు రాజీనామా ఇచ్చిన తరువాతనే పి. సి. సి. ప్రెసిడెంటు పదవికి పోటీ చేశారని సోపపత్తికంగా వివరించారు. అనగా శ్రీ పళ్లంరాజు గారు త్వరగా మంత్రిత్వానికి రాజీనామా యిచ్చి మంత్రిమండలి విస్తరణకు సదుపాయం కలిగించాలని అన్యాపదేశంగా శ్రీ సంజీవ రెడ్డిగారు సలహా యిస్తున్నట్లే గదా! ఏతా వాతా తేలేదేమంటే కొత్తమంత్రుల నియామకం ఖాయం. పోగా అదృష్టదేవత ఎవరెవరిని వరిస్తుందనేదే ప్రశ్న.అభిజ్ఞవర్గాలలో చాలామంది పేర్లు వినవస్తున్నాయి. తెలంగాణానుండి శ్రీ జె.వి. నరసింగరావుగారు తిరిగి మంత్రి అవడం యించుమించు ఖాయమనే చెప్పవచ్చును.అలాగే శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డిగారు తిరిగి మంత్రి అవడం కూడా సంభవమే. ఇంకో యిద్దరు కొత్తవారికి కూడా అవకాశం రావచ్చు. వారెవరు అంటే శ్రీయుతులు బసిరెడ్డి, పి. వి. నరసింహారావు, పి. నరసింగరావు, శ్రీమతి అమ్మన్నరాజా. శ్రీ పి. తిమ్మారెడ్డి, యిలా ఎన్నో పేరులు వినవస్తున్నాయి. అంతిమ నిర్ణయాలు యింకా జరుగలేదు. శాసనసభ సమావేశాలు ముగిసి అందరూ తమ తమ ఇండ్లకు తరలి వెళ్ళిన తరువాత ప్రశాంత వాతావరణంలో కొత్త నియామకాలు జరుగవచ్చును.

శ్రీ సంజీవరెడ్డిగారి రాకవల్ల అంతర్గీనమైన కొన్ని విషయాలు ప్రస్ఫుటమైనాయి. అధికారపక్షం, యూనిటీఫ్రంటు అనే భేదం లేకుండా అందరూ ఆయన అనుగ్రహానికి పాత్రులవడానికి ప్రయత్నించారు. ఆయనను కలుసుకుని మాట్లాడడానికి తహతహలాడారు. బుధవారం రాత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి గృహంలో సంజీవరెడ్డిగారి గౌరవార్థం పెద్ద విందు జరిగింది. విందుకు మంత్రులూ, శాసన సభ్యులు యించుమించు అందరూ హాజరైనారు. సౌహార్దం వెల్లివిరిసింది. రానున్న ఎన్నికలకు అందరిలోనూ ఒకవిధమయిన మానసిక పరివర్తనం తీసుకువచ్చాయి. అభ్యర్థుల పట్టికను పైనలుగా భాయపరిచేది కేంద్ర పార్లమెంటరీ బోర్డు. శ్రీ సంజీవరెడ్డిగారు కాంగ్రెసు ప్రెసిడెంటుగా ఉన్నారు. పి. సి. సి. ఎలక్షను కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిన అభ్యర్థినికూడా కేంద్రబోర్డు తిరస్కరించవచ్చుని మొన్న శ్రీ ఆబూయాసఫ్ ఉదంతంతో రుజువయింది. అందువల్ల పి. సి. సి. ఎలక్షను కమిటీ సభ్యత్వం కోసం అంతగా, పెనుగులాడకుండా సామరస్యంతో సర్దుకు పోవడమే మంచిదని ఉభయ వర్గాలవారు అనుకుంటున్నారు.

కోరంలేని శాసనసభ

ఈ నేపథ్యవాతావరణం మధ్య శాసనసభలో మూడవ పంచవర్ష ప్రణాళికను గురించి మూడు రోజులపాటు చర్చ జరిగింది. మొదటిరోజున మంత్రిగారి ప్రసంగం తరువాత ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు చర్చ ప్రారంభించారు. ఆయన ప్రసంగం పూర్తి కాకుండానే సభ ముగిసింది. మరునాడు ఆయన ప్రసంగము పూర్తి చేశాక, శ్రీ కోటిరెడ్డిగారూ, రాజగోపాలనాయుడు గారూ, మాత్రమే మాట్లాడారు. ఆ మధ్యాహ్నం కూడా సమావేశం జరపడానికి ప్రయత్నం జరిగిందని కోరమ్‌లేకపోవటంవల్లవాయిదాపడింది. మూడుసార్లు కోరం గంట మోగించినా లాభం లేకపోయింది. ఇంచుమించు ఇరువై మంది సభ్యులు మాత్రమే సభకు వచ్చారు.

చర్చలో ఉన్నది, మూడవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ నాటి ముఖ్యాతి ముఖ్యమయిన సమస్య, రానున్న అయిదేండ్లలో మనకు రాష్ట్ర ఆంధ్రుల భవితవ్య సమస్య! దీని మొత్తం రూ. 305 కోట్ల రూపాయలు. మొత్తం శాసన సభ సభ్యులసంఖ్య మూడ్వాల అంటే 300 మందిపై చిలుకు.పైగా చాలా కాంగ్రెస్ ప్రెసిడెంటు ఆ రోజు రాజధానిలో ఉన్నారు. కాని మధ్యాహ్నం సమావేశం 'కోరమ్'కు నోచుకోలేక పోయింది. ప్రతిపక్ష సభ్యులు పూర్తిగా హాజరయినా కోరమ్ లభించదు. కాని ఎవరికీ ఆసక్తి లేకపోయింది. ఈ సంఘటనపై ఏమని వ్యాఖ్యానించడం ?

మూడవనాడు (గురువారం) మాత్రం సభలో పది, పదిహేనుమంది ప్రసంగించారు. సభలో ఆనాడు ఏ ఘడియలో చూచినా, యాభై, అరవై మంది కంటే ఎక్కువ సభ్యులు లేరు. ప్రసంగాలు కూడా అంతంతమాత్రం గానే ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌కు మూడవప్రణాళికా వాటాలో కేంద్రం అన్యాయం చేసిందన్నది నిజమే. మనకు భారీపరిశ్రమలేవీ కేటాయించకపోవడం అన్యాయమే. కాని, యిన్ని తెలిసిన మనం మనకు మనమైనా న్యాయం చేసుకుంటున్నామా ? ముక్తసరిగా మూడు రోజులలో ముగిసిన చర్చలో మొదటిరోజున ఒకరు, రెండవరోజున ముగ్గురు, మూడవ రోజున పది, పదిహేనుమంది మాట్లాడారు. రెండవరోజునసమావేశసమయం పొడిగించాలంటే కోరమ్‌కే నోచుకోలేక పోయింది. మనం చూపుతున్న శ్రద్ధే అంతంతమాత్రంగా ఉంటే కేంద్రం ఉదాసీనంచూపడంలో ఆశ్చర్యమేముంది!

అసలు ప్రణాళికలనేవి దేనికి ? ప్రజల జీవన ప్రమాణం పెరుగుటానికీ,నిరుద్యోగ సమస్య తీరడానికీ, ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ సమస్య స్థాలీపులాక న్యాయంగా పరిశీలిద్దాము.

నిరుద్యోగ సమస్య

మూడు కోట్ల జనాభాగల రాష్ట్రం మనది. నూటికి 70 శాతం గ్రామాలలో నివసిస్తున్నారు. గ్రామీణ వ్యవసాయ రంగంలో నిరుద్యోగం గురించిగానీ,నిర్వ్యాపారంగురించిగానీ, ఎక్కడా సరి అయిన లెక్కలు లేవు. ఆ రంగంలో శాస్త్రీయ పద్ధతులపై గణాంక సేకరణ జరుగలేదు. పోతే పట్టణప్రాంతాలనబడే వాటిని గురించి కొన్ని లెక్కలు అందాజేనా వున్నాయి. రెండవ ప్రణాళిక ప్రారంభ సమయానికి 1956 సం నాటికి పట్టణములో నిరుద్యోగుల సంఖ్య 4.62 లక్షలు. 1956 నుండి 1960 వరకు అయిదు సంవత్సరాలలో కొత్తగా చేరినవారి సంఖ్య 8.68 లక్షలు. అనగా రెండవ ప్రణాళికా కాలంలో వృత్తి, ఉద్యోగాలు కల్పించవలసిన వారిసంఖ్య పదమూడున్నర లక్షలు. అందులో 5.84 లక్షలమందికి రెండవ ప్రణాళిక పెట్టుబడులవల్ల వృత్తి, ఉద్యోగాలు లభించాయి.

మూడవ ప్రణాళిక ప్రారంభసమయానికి (1961 ఏప్రిలు నాటికి) ఎనిమిది లక్షలమంది నిరుద్యోగులుంటారు. వారికి మరి పదకొండు లక్షలమంది వచ్చి 1961,66 లో చేరుతారు. అనగా, మూడవ ప్రణాళిక సుమారు 19 లక్షల మంది నిరుద్యోగుల సమస్య తీర్చవలసి వుంటుంది. 200 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడితే 5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించవచ్చును. లేబరు కాపిటల్ నిష్పత్తి సూత్రం ప్రకారం ఒక మనిషికి ఉద్యోగం కల్పించడానికి 4 వేల రూపాయల పెట్టుబడి అవసరం అవుతుంది.

పై అంకెలను బట్టి మన రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రమయినదో అర్థం చేసుకో వచ్చును. ఇవి కేవలం అర్బన్ ప్రాంతాల అంకెలు. వ్యవసాయ రంగానికి చెందిన అంకెలు లభ్యమయితే, పరిస్థితి యింకా ఘోరంగా ఉంటుంది. పైగా జనాభాపెరుగుదల మనం అనుకున్న నిష్పత్తితో కాక, యింకా ఎక్కువ పెరిగితే అంకెలన్నీ తారుమారు అయి అర్థవిహీనం అవుతాయి. ఈ దృష్ట్యా 305 కోట్ల రూపాయల ముఖమని చెప్పుకుని కాలం గడుపుతున్నా. అంత విశ్వాసం యింకొకళ్ళమీదకు వెళ్ళాలంటే చాలా కష్టం పడుతుందికూడా'' అంటాము.

"పెట్టుబడి మన సమస్యలకు ఎంతవరకు పరిష్కారం? కేవలం ఆ మొత్తానికి కూడా ... లేదు. అందులో కొంత రాష్ట్రప్రభుత్వం సేకరించాలి. ప్రజలనుండి రుణం, పన్నులు, చిన్నమొత్తాల పొదుపు, కొత్త పన్నులు, యివి సేకరణ మార్గాలు. కొత్త పన్నులవల్ల వాటిని ప్రజలు భరించే ... ఉండాలి. అధిక ధరలుండే సమస్య ఉత్పన్నం ... వుండాలి. అంతా కలిసి ఒక విస్తృత ...

శాసనసభ వర్గంతో యథార్థ దృష్టి ... యీ సమస్యలు తీవ్రత లేవీ ప్రతిఫలించలేదు.

నేటితో శాసనసభ సమావేశాలు ముగిశాయి. మధ్య ఫిబ్రవరి లోపుగా సమావేశాలు జరుగుతాయి. భూసామ్యం, కౌలుదారీ బిల్లులు అలాగే స్తంభించి పోయాయి. లాండు సీలింగు బిల్లుకు ప్రెసిడెంటు అనుమతి రాలేదని అభిజ్ఞవర్గాలనుండి వినవస్తున్నది. స్థానిక ... అభీష్టానికి ఆ చట్టం అనుకూలంగా లేదని స్థూలదృష్టికి కనిపిస్తున్నది. కౌలుదారీబిల్లు పరిశీలన అలా ఎడతెగని వాయిదాలు పడుతున్నది.

అందువల్ల వచ్చే జనరలు ఎన్నికల వరకు ఎన్నికలయిలు యథాతథంగానుండాలన్నవారిఅభిప్రాయమే నెరవేరేటట్టున్నది. పాలకవర్గంవారి దృష్టి చూడబోతే ఎన్నికలపైననే కేంద్రీకరించి ఉంది. ఏది ఏమైనప్పటికీ దృష్ట్యా కాకపోతే, యీ సమావేశాలు ప్రేక్షకుల గ్యాలరీలు పలచ పలచగానే వున్నాయి. రాబోయే కాలంలో కూడా సమర్థనం కానరాలేదు.

సాంస్కృతిక సమావేశాలు

రాజకీయాలు క్షణమాత్రం విస్మరిస్తే, డిసెంబరు మాసంలో రాజధానీ నగరంలో కావలసినంత ఆటవిడుపు, అనేక రకాల క్రీడాకలాపాలకు నెమ్మది వార్షికాలకు, సాంస్కృతిక ప్రదర్శనలకు, సాహిత్య సభలకు, డిసెంబరు మాసం ముమ్మరముగ సాగును. సాయంత్రం ఎక్కడకు వెళ్ళినా ఏవో ఆటలు, పాటలు, నృత్య ప్రదర్శనలు, సాహిత్య సభలు జరుగుతూనే వుంటాయి. ఇంకొక ప్రత్యేకత ఏమిటంటే గాయనీ గాయకులు, నృత్యప్రదర్శకులు, బొంబాయినుండి ఇతోధికంగా రావడం, ఇటీవల శ్రీమతి వహీదా రహమాన్ యిచ్చిన నృత్యప్రదర్శనం పలువురను ఆకర్షించింది.త్వరలో సినిమా తార ఉషాకిరణ్ బృందం వచ్చి మరాఠీ నాటకం ప్రదర్శించ నున్నది. రేపు 13 వ తేదీన శ్రీ గౌతు అచ్యన్నగారి ఆధ్వర్యమున పెనుగొండలో శ్రీరేలంగి వెంకట్రామయ్యకు సన్మానం జరుగనున్నది. సెక్రటేరియట్ కల్చరల్ అసోసియేషను వారు యీ వారంలోనే తమ వార్షిక సాంస్కృతిక కార్యక్రమాలేర్పాటు చేసుకుని, నాటకపోటీలు జరుపుకొన్నారు.

మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన ఈ నాలుగేళ్ళలోనూ అటిటే కాయేదు నగరంలో సాంస్కృతిక కార్యక్రమాలు వృద్ధి చెందటం ఆశాజనకమయిన పరిణామం. అలాగే విద్యావంతులూ, మేధావి వర్గాలవారు ఇతోధికంగా సాహిత్య సంస్థలు కల్చరల్ అసోసియేషన్లు, స్థాపిస్తున్నారు.

అందులో అత్యధికభాగం కొంతమంది జేబు సంస్థలే అవుగాక, ఆ సంరంభం, ఆసక్తి హర్షించి ఆహ్వానించదగినవి. వివిధ వృత్తులకు చెందిన మేధావి వర్గాలవారు యువక విద్యార్థి వర్గాలవారు వీరిని రాజకీయాలు ఆకర్షించటం లేదు. వీరికి వృత్తి రాజకీయ వర్గాలవారికీ మధ్య అగాధం రానురాను ఎక్కువ అవుతున్నది. రాజకీయాలే జీవిత సమస్తంకానక్కరలేదని నవసమాజ నిర్మాణానికి సాంస్కృతిక కార్యకలాపాలు చాలాఅవసరమనీ, యువకతరం వారు క్రమంగా గ్రహిస్తున్నారు. పాపం—ఆ సంగతి మన పాలకవర్గంవారూ, 'వృత్తి రాజకీయ' వాదులూ గ్రహించే సుదినం ఎప్పుడు ?

(3 వ కాలం తరువాయి)

లిస్టెప్పటి ఆర్థికమంత్రి సంతకం, ఆర్థిక శాఖ కార్యదర్శి సంతకం మాత్రమే నాకు కనిపించినవి.

ఇది పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ ముందుకు కూడ వచ్చినది కనుక దీనికి సంబంధించిన కాగితాలన్నిటిని ప్రభుత్వం ఆ సంఘానికి ఇచ్చినదా అని శ్రీ సుందరయ్య లిలిగి ప్రశ్నించారు.

ఆ సంఘం అడిగిన కాగితాలు రాష్ట్ర ప్రభుత్వంవద్ద ఉన్నవో లేక కేంద్రంవద్ద ఉన్నవో తనకు తెలియదని, అది తమవద్ద ఉంటే ఇచ్చి ఉండేవారమే అని ఆర్థికమంత్రి సమాధానమిచ్చారు.

శ్రీ సుందరయ్య: పబ్లిక్ అకవుంట్సు కమిటీ బాధ్యతాయుతమైన అత్యంత అధికారాలు గల సంఘం దానికి కావలసిన కాగితాలు ఎక్కడున్నా ప్రభుత్వం అందించి ఉండవలసింది. అలాచేయక పోవటం సభా హక్కులను తిరస్కరించటం కాదా?

ఆర్థికమంత్రి: ఈ విషయాన్ని కేంద్రం నెలరోజులనుంచి దర్యాప్తు చేస్తున్నది. అక్కడినుంచి కాగితాలు రాగానే సంఘానికి కావలసిన సమాచారం అందిస్తాము''.

శ్రీ సుందరయ్య: 8నెలలనుంచి దర్యాప్తు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈ కాగితాలను రెండు రోజులు పబ్లిక్ అక్కవుంట్స్ కమిటీకి ఇయ్యలేదా?

ఈ దశలో స్పీకర్ శ్రీ కాశేశ్వరరావు జోక్యం కలిగించుకొని ఈ కాగితాల విషయం తాను ప్రభుత్వానికి వ్రాశానని చెప్పారు. ఈ కాగితాలు రహస్య స్వభావం కలిగినవనీ, వీటిని ... ముందుంచటం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదని ప్రధానకార్యదర్శి తనకు వ్రాసారని కూడా స్పీకర్ చెప్పారు. ఈవిషయంతో నిర్ణయించవలసింది స్పీకరే అని తాను తిరిగి వ్రాశానని, ఆ కాగితాలను తనముందుంచటానికి ఆర్థికమంత్రి కూడా అంగీకరించారని శ్రీ కాశేశ్వరరావుచెప్పారు.

శ్రీ సుందరయ్య: ఇది చాలా తీవ్రమైన విషయం. పరిపాలనా యంత్రాంగం చేసే ఖర్చులపై తుది అధికారం శాసనసభ, పబ్లిక్ అక్కౌంట్సు కమిటీదే. ప్రభుత్వ రహస్యాలు ఎన్నింటిని కాపాడవలసిన బాధ్యత ఆ సంఘానికి ఉన్నది. ప్రధానకార్యదర్శి ఎంత పెద్దవాడైనా స్పీకర్‌కు సమాచారం అందించకుండా తిరస్కరించే అధికారం అతనికి లేదు. ఇది తీవ్రమైన విషయం. సభా హక్కులకు, స్పీకర్ హక్కులకు, రాజ్యాంగ హక్కులకు కూడా భంగం కలిగించే విషయం.

స్పీకర్: ఆసమాధానం పంపించింది ప్రధానకార్యదర్శి కాదు. ఒక డిప్యూటీ సెక్రెటరీ. ఆకాగితాలను నాముందుంచటానికి ఆర్థికమంత్రి అంగీకరించారు కనుక ఆవిషయం ఇంతటితో ఆపివేద్దాం.

ముఖ్యమంత్రి: అన్ని కాగితాలు స్పీకర్ ముందుంచటానికి మేము ప్రయత్నిస్తున్నాము. ఇక ఈవిషయం ఇంతటితో ఆపివేద్దాం. పబ్లిక్ అకౌంట్సుకమిటీకి మాకుపూర్తి విశ్వాస పూర్తి విశ్వాసం ఉన్నది. అది సాపాంతకసంఘమే. ఆకాగితాల రహస్యాన్ని వారు కాపాడగలరనే నా విశ్వాసం. స్పీకర్ ఇంతటితో ఈ విషయాన్ని ముగ్గిస్తుంచేస్తున్నట్లు ప్రకటించారు.

గుర్రాలు తగ్గుతున్నాయి

ఇటీవల గుర్రాల వ్యాధి ఒకటి వ్యాపించి చాలా ప్రాణాలు హరిస్తూంది.

దీనికి ఆఫ్రికను గుర్రాల వ్యాధి అని పేరు పెట్టారు. అది ఆ దేశాన్ని దాటి యితర దేశాలమీదకూడా పడి, వేలాది ప్రాణాలను విరుచుకు తింటూంది.

మహా సంగ్రామాలలో, ప్రణయ గాథలలో అటు భగవానుని వద్దనుంచీ ఇటు భటునివరకూ వినియోగపడుతూ, విశేషంగా సేవచేస్తూ వచ్చిన అశ్వరాజాలు క్షీణించిపోవటం ఏదో చెప్పరాని బాధగానే వుంటూంది.

కాలం మారింది, గుర్రాలకు బదులు మోటార్లు, జీపులు వచ్చివద్దా యనుకోండి ! ఏ సర్కసుల్లోనో, ఫిల్ముల్లోనో తప్ప ఎక్కువ ఉపయోగపడకుండా పోయాయి గుర్రాలు. పాపమని అసలే అవి దిగులుతో బాధపడుతూంటే పైగా ఈ ఆఫ్రికన్ జబ్బు ఒకటి వెంటపడింది.

వీరులతోపాటు రణరంగంలో వీరోచిత మరణమంది, స్వర్గపథానికి చేరే అశ్వాలు ఇలా జబ్బుతో కుప్పకూలిపోవటం చూస్తూంటే, ఆ జాతి కేదో చెప్పరాని తిప్పలు సంప్రాప్తించినట్లు తోస్తూంది.

అశ్వారూఢులు–రథారూఢులు

మరి పూర్వకాలంలో ఏ మహారాజన్నా బయలుదేరాలంటే అశ్వం వచ్చి సిద్ధంగా ఉండేది. లేదా వాటిని రథానికి పూన్చి తెచ్చేవారు. కథలు, గాథలు వర్ణించేటప్పుడు అత డశ్వారూఢుడై చనియె అనీ, అతడు మేలుజాతి అశ్వములు గట్టినరథంబుపై నెక్కి రయంబునన్ చనియె అనీ వర్ణిస్తూ, వుండేవారు.

ఇప్పుడా రాజులూ లేరు, తురగాలూ లేవు. తక్కినవారంతా మోటారు రూఢులై విమానారూఢులై చనుచున్నారు. వారి కింక అశ్వములతో పనేమిటి ? వాటిని ఎక్కి కళ్లెం పడటం ఏంత మంది చేతనవుతుంది—పడగొడితే పదవీభంగం ప్రాణభంగం కూడా....

అందువల్లనే ఆలోచించివుంటారు, ఆ అమూల్యమైన ప్రాణాలు ఆ నోరులేని జీవానికి అప్పగించట మేమిటి—నోరున్న డ్రయివర్లకే అప్పగించటం శ్రేయస్కరమని.

పాపం గుర్రాలు ఎంతమందికి సేవచేసినాయి.. ఎలాంటి చరిత్ర సృష్టించాయి ? ఎవరిమాటో ఎందుకు ? శ్రీ రుక్మిణీదేవిని ఎత్తుకుపోయి పారిపోయి రావడంలో ఆ రథాని కట్టిన పంచకల్యాణి జంట ఎంత ఉపకారం చేశాయి ? గాలికంటే వడిగా పరుగెత్తుకు వచ్చి ఆ కాబోయే దంపతులను ద్వారకలో పడేసినాయి.

కారు ప్రయాణమైతే....

విదర్భ రాజధానినుంచి ద్వారకవరకూ ఆరోజు కృష్ణుడు ఏ మోటారులోనో రుక్మిణిని ఎక్కించుకుని రావటం తటస్థించివుంటే త్రోవలో ఎన్ని మాట్లు టైర్లు బద్దలయ్యేవో ! స్టీరింగు ఎన్ని సార్లు చెయ్యి జారిపోయేదో ! పెట్రోలు అయిపోయి ఎక్కడెక్కడఆగేదో ఎవరు చెప్పగలరు?

ఆ గుర్రాలు కనుక ఎంత ఆయాసం వచ్చినా ఐంకకుండా పోనీ ఒక శుభకార్యానికి (అదే లోకకల్యాణ మనుకోండి) తోడ్పడుతున్నాం కదా అని ఎంతో సంతోషంతో పరుగెత్తుకు రా గలిగాయి.

పరాయి అమ్మాయిని తీసుకుని పారిపోయి రావటంలో ఎంతస్పీడుతోరథంతోలవలసి వచ్చిందా నల్లనయ్యకు. అప్పటినుండే ఆయనకు రథసారథ్యం బాగా అలవాటై వుంటూంది. ప్రపంచంలో ఏన్సుక్లాసు సర్టిఫికేట్లు పొందివుంటాడు.

అశ్వాల సహాయం వల్లకదా రుక్మిణీదేవి అర్ధాంగి అయ్యింది. అనే భావంతో ఆయన అశ్వాలనెక్కువ ప్రేమించటం మొదలుపెట్టాడు. పైగా రథం తోలడం ఆయనకో హాబీ క్రిందతయారయింది. జొన్నచేనువద్ద సాగను కత్తెను చూచి, హృదయ మర్పించటంలో జానపదవీరునికి జొన్నచేను నందనవనంకన్నా, బృందావనం కన్నా, గొప్పదిగా కనుపించటంలో తప్పేంవుంది ?

అశ్వాలమీద విశ్వాసం—

అలాగే అశ్వాలు కృష్ణయ్యకు ప్రణయ జీవితాన్ని జ్ఞప్తికి తెస్తూ వుండేవి. అందువల్ల అశ్వాలపైన అంతులేని విశ్వాసం పెరిగింది. లేకపోతే రథంతోలేవారు లేకనా, కురుక్షేత్రంలో అర్జునుని రథచోదకుడుగా మారి, కళ్ళాలు చేతపట్టి కదనభీభత్సమంతా చూస్తూ కూర్చోవలసిన అవసరం ఆ యదునందనుని కెందుకు తటస్థిస్తుంది.

ఒకసారి విశ్వాసమంటూ కుదిరిన తరువాత ఇక వాళ్ళమీద మంచి మనస్సు మారడం కష్టం. అందువల్లనే పని చేతకాకపోయినా, పట్టి ఉంచుని గుండిగలని తెలిసినా, చాలా ఆఫీసులలో కొందర్ని వదలకుండా అట్టిపెట్టుకుని వారికి జీతాలిస్తూ పోషిస్తూ వుంటారు.

"ఏమండీ ! ఆయనగారు ఏ పని చెయ్యలేక పోతున్నారుగదా, మీరే చాలాసార్లు చెప్పారుగదా, పట్టి దండగ అని. మరి ఇంకా లట్టిపెట్టుకున్నారేం ? అని ఎవరన్నా అడిగితే ఏం చెయ్యమన్నారు, చూడగనే ఆయనమీద నాకేదో విశ్వాసంకలిగింది. ఏ విద్యా లేకపోయినా ఆయనవద్ద విధేయత వుందని నాకు తోచింది.

విద్యకేం....వినయం కావాలి

పైగా ఈ రోజులలో తెలివిగలవాళ్ళా, నేర్పరులు చాలామంది దొరుకుతున్నారు. వినే యతకలవాళ్ళు అరుదై పోతున్నారు. వాళ్ళ వినయత, నా పాలిటి విసనకర్రగా మారుతుంది. అందుకని చవట సుఖమని తెలిసినా, కేవలాకు

విశ్వాసంతోపాటు ప్రయోజనం కూడా వుంటే ఇక వాటిని మానవులు కానివ్వండి, జంతువులు కానివ్వండి, విడవడమనేది చాలా దుస్సాధ్యం కదా! అశ్వాలు అలాంటి విశ్వాసాన్నీ, ప్రయోజనాన్నీ కూడా కలిగించినాయి. విశ్వపురుషుని వెన్నెల హృదయంలో.

సత్యభామ అలిగిందని తెలియగానే కృష్ణుడు రథమెక్కి ఆవిడ కోపంతో అట్టే రూపాలు మార్చకముందే అక్కడకు వెళ్ళి వ్రాలుతూ వుండేవాడు.

మూగ జీవంలో అనురాగం

రామావతారంలో కూడా మరి అశ్వం ఎంతో మేలు చేసిందా అవతారమూర్తికి. మరి ఆయన అశ్వమేధయాగమే చేయకపోతే తిరిగి జానకీదేవి దర్శనం కావడం, అంతవరకు చూడని తనయుల్ని చూడటం ఎలా సంభవించేది !

ఆ అశ్వానికికూడా చాలాతెలివేటలు, విజ్ఞానం వుంటాయని చెప్పుతారు. మూగజీవాలైనా నాటి హృదయంలో రాగరంజితంగానే వుంటాయి, లేకపోతే ఆ యజ్ఞాశ్వం ఏ మనోహరు లున్నారని వాల్మీకి ఆశ్రమ ప్రాంతానికి వెళ్ళింది ?

సీత లేకుండా యజ్ఞం తలపెట్టిన శ్రీరామచంద్రుడు అశ్వాన్ని వదిలే సమయంలో దాని జాలు నిండిన సమయంలో వెళ్ళటవల్ల ... ఎన్ని రాలినవో ! దానివల్లనే అక్కడితో నాని మనస్సు కరిగి జానకీదేవి అన్వేషణకు బయలుదేరి వుంటుంది. ఆ విరహాతీనితాలు తెలిపిందనుమధ్య వెన్నెల ఎంతటనా మారిందా స్వేచ్ఛాశ్వం.

బుద్ధుడు – అశ్వాలు

పోతే, బుద్ధుని అవతారంలోకూడా అశ్వం గొప్పస్థాన మాక్రమించింది. అగ్ని సాక్షిగా వంశోద్ధారకుడైన పసికూనను విడిచిరాగలిగిన గౌతముడు రథానికి పూన్చివున్న తురగాన్ని చోదకుడయిన ఛన్నుణ్ణి విడవలేక ఎంతో బాధపడటం ఎంత ఆశ్చర్యకరమయిన విషయం.

అన్ని అవతారాలలో తనవెంట నున్న అశ్వమని ఆయనకు తెలుసు కాబోలు ! అలా పదలలేక బాధపడ్డాడు.

కల్కి – అశ్వం

రానున్న కల్కి అవతారంలోకూడా అశ్వం అతిప్రముఖమైన స్థానం ఆక్రమిస్తూందట. కల్కి హిమాలయాలకు తపస్సు నిమిత్తం వెడతాడు. అక్కడ పరశురాముడు ప్రత్యక్షమై ఒక చిలుకను, ఒక కత్తిని, ఒక అశ్వాన్నీ బహూకరిస్తాడు.

ఆ అశ్వమెక్కి, కరవాల చేతపట్టి కల్కి వినాశాయ దుష్కృతాం అంటూ బయలుదేరి ధర్మ సంస్థాపన చేస్తాడట. అలాటి యజ్ఞంలో అశ్వమూ అవతారమూర్తికి ఎంతో తోడ్పడుతుంది. అశ్వాల చరిత్రలో ఎన్ని వింతఘట్టాలు యున్నాయి. వీలైతే మరోసారి!

గొట్టవద్ద వంశధార ప్రాజెక్టు నిర్మాణం

: x :

ఆంధ్ర, ఒరిస్సాల ఒడంబడికలో నిర్ణయం జరిగినట్లు అసెంబ్లీలో శ్రీ అల్లూరి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 10:—

ఇటీవల ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాలు చేసుకున్న ఒడంబడికను అనుసరించి వంశధార ప్రాజెక్టును గొట్టవద్ద నిర్మించడానికి నిర్ణయం జరిగిందని, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు రాష్ట్రీ అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ యస్. వి. కె. ప్రసాద్ అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు ఇంకా ఈక్రింది విషయాలను తెలియజేశారు.

"గొట్టవద్ద వంశధార ప్రాజెక్టును నిర్మించడంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో 13,593 ఎకరాలు మాగాణీ భూములు 79 గ్రామాలు, ఒరిస్సాలో 334 ఎకరాలు సాగు క్రిందఉన్న భూములులెండు గ్రామాలు నీటిలో మునిగిపోగలవు."

వంశధారప్రాజెక్టును గుడారివద్ద నిర్మించవలసిందిగా కేంద్ర, జల, విద్యుచ్ఛక్తి సంఘం చేసిన సూచనను రాష్ట్రప్రభుత్వం ఎందుచేత నిరాకరించిందని సభ్యుడు ప్రశ్నించగా శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇలా అన్నారు.

వంశధారడామును గొట్టవద్ద నిర్మించడానికి తోగడ ఒరిస్సా ప్రభుత్వం అంగీకరించింది.

ఇందువల్ల ఒరిస్సాలోని భూములు 380 ఎకరాలు, ఆంధ్రలో 25,000 ఎకరాలు నీటిలో మునిగిపోగలవు.

అధికంగా పంట పొలాలుగల ప్రాంతంలో, మునిగి పోకుండాఉండే నిమిత్తం, వంశధార పైభాగాన ప్రాజెక్టు నిర్మాణానికి అవకాశ మెంత వరకున్నదో అన్వేషింప బడినవి. ఒరిస్సా లోని గుడారివద్ద డామును నిర్మిస్తే పంట పొలాలను నీట ముంపు ప్రమాదం ఎక్కువగా ఉండబోదని సూచింపబడింది.

ఈ సూచనను ఒరిస్సా ప్రభుత్వానికి తెలుపగా, వారు తోగడే డాము నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభించామని అన్నారు.

"అందుచేత గొట్టవద్దనే డాము నిర్మించవలసిన అవసరం ఏర్పడింది."

"మనోరమ" సిటీయాత్రల సర్వీసులు ఆదివారాలు, మంగళ వారాలు, గురువారాలు, అంటే వారానికి మూడు రోజులు నడుపుతారు.

పరీక్షలు సమీపించుచున్నవి

గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలలోని హైస్కూలు విద్యార్థులకు మంచి అవకాశము

యస్. ఆర్. గైడు

1వ ఫారము అన్ని సబ్జక్టులకు రు. 2—8—0

యస్. ఆర్. గైడు

4వ ఫారము అన్ని సబ్జక్టులకు రు. 2—8—0

యస్. ఆర్. గైడు

5వ ఫారము అన్ని సబ్జక్టులకు రు. 4—8—0

నేడే మీ ఫారము గైడు కొని చదవండి

విజయము గ్యారంటీ

శ్రీ రామా అండ్ కో, చీరాల.

టింబర్ సమాచార్

(తెలుగు మాస పత్రిక)

అడవులు, అటవీ సంపద, కలప, గృహ నిర్మాణము అలంకరణము మొదలైన వివిధ విషయములతో ప్రకటింపబడు ఏకైక మాసపత్రిక నెల 25 వ. పై. సం. చందా రు. 3 లు.

సంపాదకులు: దిగపల్లి శేషగిరిరావు

వివరములకు: టింబర్ సమాచార్

పి. ఒ. బకింగుహామ్‌పేట, విజయవాడ—2.

తొలిసంచిక 1961 జనవరిలో వెలువడును.

సుప్రసిద్ధ ఆయుర్వేద ఔషధములు 250 లభించును

మహాపాడ, భొల్లి

జి. వి. రెడ్డి & కో. సవామహా వ్యాధులకు ప్రత్యేక చికిత్స

గోపాలపురం, తూ. గో. జిల్లా.

కేటలాగు సలహా ఉచితం.



దొంగలనుండి అడవిమృగాలనుండి మిమ్ము మీరు కాపాడు కొనండి. పెండ్లిలకు, ప్రయాణాలకు, డ్రామాలకు, ఉపయోగకారి. ఆటోమాటిక్ ఆరు తోటాలు. తెలికబరువు, కండ్లు మిరుమిట్లు గొలిపే రవ్వలు, ఆపాయము నుండి మిమ్ము కాపాడును.

నం. 777 888 999

ధరరు. 8/- రు. 10/- రు. 15/-

25 తోటాలు ఉచితం — అదనంగా 100 తోటాలు రు. 5/— తోలుకేసు రు. 6/—

లైసెన్సు అవసరంలేదు. పోస్టేజి రు. 2/—.

ASHIAN WATCH HOUSE

Bombay-26.

లావోస్ సైన్యానికి పౌర, సైనికాధికారాలు

ప్రధాని సౌవన్నఫౌమా అప్పగించినట్లు ప్రకటన

బాంగ్‌కాక్, డిసెంబరు 10:—

లావోస్ సైన్యానికి పౌర, సైనికాధికారాలను ప్రధాని సౌవన్న ఫౌమా అప్పగించినట్లు లావోస్ రాజధాని వియంటైన్ రేడియో నేడు ప్రకటించింది. దేశంలో కల్లోల పరిస్థితి వ్యాప్తి ప్రధాని సౌవన్నఫౌమా ఈ నిర్ణయానికి వచ్చినట్లు వియంటైన్ రేడియో వివరించింది.

లావోస్ దేశ పరిపాలన బాధ్యతలను స్వీకరించడానికి ఒక జాతీయ సంఘాన్ని ఏర్పాటుచేశారు. బ్రిగేడియర్ జనరల్ సన్‌ధాంక్‌సౌధవ్వాంగ్ ఈ సంఘానికి అధ్యక్షుడు. గత ఆగస్టులో వియంటైన్ నగరాన్ని వశపరచుకొన్న పారా ట్రూపర్ల నాయకుడు కెప్టెన్ కాంగ్‌లీ ఈ సంఘానికి ఉపాధ్యక్షుడు.

జాతీయ సంఘం ఏర్పాటయినవెంటనే పౌర పరిపాలనాశాఖ అధికారులను సమావేశ పరచడానికి సన్నాహాలు జరుగుతున్నాయని వియంటైన్ రేడియో వివరించింది.

కంబోడియాకు సౌవన్నఫౌమా రాక

ప్నాంపెన్, డిసెంబరు 9:—

జనరల్ ఫుమీ బలాలనే చుట్టుముట్టబడే ప్రమాదం ఏర్పడివున్న లావోస్ రాజధాని వియంటియన్‌నుండి కంబోడియా రాజధాని ప్నాంపెన్‌కు తన అంగరక్షకులతో కూడా లావోస్ ప్రధాని సౌవన్నఫౌమా వచ్చారనీ, ఇదే సమయంలో సమాచార శాఖామంత్రి క్వినింపాల్సేనావియంటియన్ నుంచి ఉత్తర వియత్‌నాం రాజధాని హనోయ్‌కు వెళ్ళిపోయారని తెలుస్తున్నది.

సవరణ

డిసెంబరు పదవతేదీ ఆంధ్రప్రభ మూడవ పేజీలో "విజయవాడ పాడి కేంద్రానికి శిశుసంక్షేమనిధి సహాయం" అనే శీర్షిక క్రింద 'వియంటియన్ వార్త' పొరపాటున పడింది. పాడి కేంద్రానికి సంబంధించినవార్త ఈ రోజున ప్రచురిస్తున్నాం. —ఎడిటర్

రాష్ట్రంలో కరువు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక సంఘం

: x :

ఏర్పరచే విషయమై పరిశీలించగలమని వ్యవసాయ మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిశంబర్ 10:—

రాష్ట్రంలో తరచు కరవులకు లోనయ్యేప్రాంతాల అభివృద్ధికై ఉన్నతాధికారులతో కూడిన ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తూ ఉన్నదని వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

రాయలసీమ అభివృద్ధి వ్యవహారాల బోర్డు పద్ధతిలో ఈ ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయాలని, మంత్రివర్గముముందు తా నీ సూచన నివేదించగలనని వ్యవసాయమంత్రి హామీ యిచ్చారు.

ఆసెంబ్లీలో వరదలు, కరువు పరిస్థితిపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పైవిధంగా అన్నారు.

ఆసెంబ్లీలో జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు అందరు రాష్ట్రంలో తరచు కరవులకు లోనయే ప్రాంతాలలో శాశ్వతంగా కరువులు రాకుండా ప్రభుత్వం తగుచర్యలు తీసికోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం కరువు నివారణకు తాత్కాలిక చర్యలు అవలు జరిపేబదులు శాశ్వతంగా కరువు నివారణకు ప్రభుత్వం పూనుకోవాలని వీరు సూచించారు.

వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు చర్చకు సమాధానమిస్తూ ఈ సంవత్సరం వర్షాభావంవల్ల 66 లక్షల ఎకరాలలోను 39 లక్షల ఎకరాలలో సాగు వీలయిందన్నారు. రాష్ట్రంలో చెరువులలో చాలభాగం ఎండిపోయాయని, అనేక ప్రాంతాలలో త్రాగుటకు మంచినీరు కూడా లభ్యంకాని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.

అనావృష్టిప్రాంతాలలో బావుల త్రవ్వకం పథకం క్రింద 75 లక్షల రూపాయలను, మైనర్ ఇరిగేషన్ పథకాల నిమిత్తం 25 లక్షల రూపాయలను కేంద్రసబ్సిడీలరూపంలో ఇవ్వడానికి అంగీకరించిం దన్నారు. ఈ మొత్తాలతోపాటు అనావృష్టి ప్రాంతాల అభివృద్ధికి అదనంగా 50 లక్షల రూపాయలను మంజూరుచేయవలసిందని కేంద్రాన్ని కోరినట్లు ఆయన వెల్లడి చేశారు.

అంతకుముందు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. ఎల్లమందారెడ్డి చర్చను ప్రారంభిస్తూ ప్రభుత్వం తీసికొన్న చర్యలు చాలినంతగా లేవన్నారు. తక్కావీ అప్పుల వసూళ్లను వాయిదా వేయాలని, శిస్తు రిమిషన్ యివ్వాలని అర్థించారు. శ్రీ యన్.వి.చెంగల్వరాయనాయుడు ప్రసంగిస్తూ కరువుపరిస్థితులకు ప్రతి సంవత్సరం గురి అయ్యే ప్రాంతాల ప్రజలకు సహాయం చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసికొనలేదని విమర్శించారు. శ్రీ విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో శాశ్వత కరువు నివారణ పథకాలను ప్రవేశపెట్టాలని అర్థించారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అధికవృష్టి, అనావృష్టికి గురికాగా, గుంటూరుజిల్లా ఈ రెండింటితోపాటు అదనంగా మిడుతల దండయాత్రకు గురిఅయినదని పేర్కొన్నారు.

భారతీయ విలేఖరిపై బహిష్కరణాజ్ఞ ఉపసంహరణ

లియోపాల్డ్‌విల్లి, డిసెంబరు 9:—

లియోపాల్డ్‌విల్లిలోని భారతీయ విలేఖరి విక్రెడెల జారస్‌ను బహిష్కరిస్తూ కర్నల్ మొబుటూ జారీచేసిన ఉత్తరువును కాంగో అధికారులు నేడు ఉపసంహరించుకున్నారు. కర్నల్ మొబుటూ ఏర్పాటుచేసిన ప్రభుత్వంలోని దేశీయ వ్యవహారాల కమిషనర్ స్వయంగా జరిగినదానికి క్షమాపణ తెలియజేశాడు.

అంతకుముందు భారతీయ విలేఖరిపై కర్నల్ మొబుటూ జారీచేసిన బహిష్కరణాజ్ఞ పట్ల ఇతర పత్రికా విలేఖరులు తమ నిరసన తెలియజేశారు.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 10:—

వడ్లబియ్యం	62.00	నుండి	74.00
సుతకబియ్యం	50.00	నుండి	51.00
అక్కుళ్ళు	50.50	,,	52.00
నెం 19	51.00	,,	55.00
నెం 24	65.00	,,	67.00
కుసుమ	59.00	,,	60.00
కట్‌వెల్	60.50	,,	61.00
డి. బి.	62.00	,,	63.00
యస్. కె. కె.	62.50	,,	64.50
గోధుమ ఎరుపు	40.00	,,	50.00
గోధుమ బన్సీ	62.00	,,	65.00
జవార్ గుండు	37.50	నుండి	47.50
జవార్ బద్ద	33.00	నుంచి	36.00
జవార్ పసుపు	31.00	నుండి	34.50
పెసలు	46.00	,,	46.50
పెసరపప్పు	60.00	నుండి	65.70
కందిపప్పు పెద్దది	60.00	నుండి	66.00
కందిపప్పు చిన్నది	53.50	నుండి	58.00
మినుములు	46.00	నుండి	48.00
మినపప్పు	62.50	నుండి	64.30
శనగలు	44.00	నుండి	47.50
శనగపప్పు	56.25	నుండి	57.15
బెల్లం	36.00	నుండి	50.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 10:—

బంగారం:	
ఓపెనింగ్	133.25
క్లోజింగ్	133.00
వెండి	
వామినల్‌రేటు	225.00

స్టాన్లీవిల్లిలో తెల్లవారికి సమితిబలాల రక్షణ

: x :

స్థానిక అధికారులకు స్పష్టీకరణ

స్టాన్లీవిల్లి, డిసెంబరు 9:—

శ్వేతజాతీయుల రక్షణకోరినవారిపై దౌర్జన్యం జరిగితే ప్రతిఘటించవలసినదిగా సమితి సేనలకు ఉత్తరువు చెయ్యబడినదని స్టాన్లీవిల్లిలోని మిత్రరాజ్యసమితి ప్రతినిధినేడు అక్కడి అధికారులకు తెలియ జేశారు.

శ్రీ లుముంబా విడుదల విషయంలో ప్రతీకారచర్యల బెదిరింపు పట్లకూడా ఈ ప్రతినిధి శ్రీ హామర్‌షెల్డ్‌పేర తీవ్రమైన ఆక్షేపణ నంద జేశారు.

సాధారణంగా ప్రజ లందరితోపాటు రక్షణ పొందవలసి వున్న వారికి వ్యతిరేకంగా ప్రతీకార చర్యలు సాగించ బూనడం పట్లనే ఈ ఆక్షేపణ అందజేయ బడింది.

48 గంటలలో శ్రీ పాట్రిస్ లుముంబాను వదలిపెట్టకపోతే స్టాన్లీవిల్లిలోని యూరపియనులను చంపివేయగలమని అక్కడి అధికారులు బెదిరించారు.

ఈ బెదిరింపు సంగతి మిత్రరాజ్య సమితికి తెలియజేయబడిన పద్ధతి పట్ల కూడా శ్రీ హామర్‌షెల్డ్ ఆక్షేపణ చెప్పారు.

కసీసంలో స్టాన్లీవిల్లిలోని బెల్జియనులు 75 మంది సమితి రక్షణ కోరారని, పెక్కుమంది యూరోపియనులు సమితి బలాలు కాపాడుతున్న ఒక పాఠశాలలో నివసించే సన్నాహాలు చేసుకొంటున్నారని ఈ ప్రతినిధి అన్నారు.

వ్యక్తిగతంగా యూరోపియను అందరకు రక్షణ సమకూర్చడం అసంభవమనీ, కాంగో అధికారుల అనుమతి లేనిదే సమితి వస్తుసామగ్రిని రవాణా చెయ్యవలదని రవాణా సంస్థలకు ఉత్తరువు చెయ్యడం ఫలితంగా వేర్వేరు ప్రాంతాలకు పోవలసిన 30 శకటాలు మార్గ మధ్యంలోనే నిలిచి పోయివున్నవనీ ఈ ప్రతినిధి అన్నారు.

స్టాన్లీవిల్లీ నగరంలో పెక్కు దుకాణాలు మూసివేయబడి, వీధులు నిర్జనంగా వున్నవని అక్కడనుంచి వచ్చిన వార్త తెలుపుతున్నది.

స్టాన్లీవిల్లిలోని యూరపియనులను విమానాల ద్వారా రప్పించడం విషయం కూడా ఆలోచనలో వున్నదని ఈ ప్రతినిధి పేర్కొన్నారు.

తుదిప్రయత్నం లేదా ఉపసంహరణ

కాంగో పరిస్థితిపై భద్రతా సంఘంలో నిన్న జరిగిన చర్చకు పిమ్మట పెక్కుమంది యుక్త అక్కడ త్వరలో పార్లమెంటు సమావేశం జరిపించడానికి తుది ప్రయత్నం చెయ్యడమో, శకవై దొలగడమో తప్ప మరో గౌరవప్రదమైన మార్గం లేదని, అంతరంగికంగాను, లాబీలలోను చెప్పుకొంటున్నారు.

యుగోస్లావియా హెచ్చరిక

అక్కడి పరిస్థితి చక్కబడడానికి తుదిక్షణంలో నైనా ప్రయత్నించే తగు చర్యలు తీసుకోని పక్షంలో సమితి రాజకీయంగాను, నైతికంగాను ఘోరమైన పరాజయాన్ని ఎదుర్కొనవలసి వుంటుందని యుగోస్లావియా ప్రతినిధి శ్రీ పావిసెవిచ్ హెచ్చరించారు.

అయితే లుముంబాను న్యాయంగా విచారణకు పెట్టడం, ఆయనకు, ఆయన అభిమానుల నిర్బంధించిన వారికి మర్యాద జరిగేటట్లు చూడడం యివే ప్రస్తుత సమస్యలని అర్జెంటీనా, బ్రిటన్‌ల ప్రతినిధులు అన్నారు.

ప్రభుత్వాన్ని కాదని సైన్యం వ్యవహరిస్తున్నపుడు సమితి చెయ్యగలిగినది స్వల్పమని శ్రీ హామర్ షెల్డ్ అన్నారు.

కాంగో అంతరంగిక వ్యవహారాలలో జోక్యం సహించబోమనీ, కాంగో ప్రభుత్వ ప్రతినిధి చెప్పినదే నమ్మవలెననీ కాంగోలీస్ ప్రతినిధి శ్రీ మారియో కార్డోసో అన్నారు.

జోరిన్‌పై వాడ్స్‌వర్త్ విమర్శ

శ్రీ లుముంబాను అరెస్టు చెయ్యడానికి కాంగోలీస్ అధికారులకు గల హక్కును గురించి వాదించవలసినదేమీ లేదనీ, ఆయనపట్ల మానవ సహజమైన కారుణ్యం, మర్యాద చూపడం ఒక్కటే ప్రస్తుత సమస్య అని అమెరికన్ ప్రతినిధి శ్రీ జేమ్స్ వాడ్స్‌వర్త్ అన్నారు.

కాంగోలో మానవత, కారుణ్యం సాకున అక్కడ ప్రాబల్యం సాధించడానికే రష్యా యుత్నిస్తున్నదని కూడా శ్రీ వాడ్స్‌వర్త్ అన్నారు.

సోవియెట్ యువజన ప్రతినిధివర్గం

13 వ తేదీన విజయవాడకు రాక

విజయవాడ, డిసెంబరు 10:—

సోవియట్ యువజన ప్రతినిధివర్గంవారు భారతదేశ పర్యటన సందర్భంగా ఈనెల 13 వ తేదీని విజయవాడకు వస్తున్నారు.

సోవియట్ యువజన సంఘ అధ్యక్ష వర్గ సభ్యుడు శ్రీ ఏ. ఆర్. వెజలోవ్ నాయకత్వం క్రింద వస్తున్న ఈప్రతినిధివర్గంలో ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, కళాకారులు, విద్యార్థులూ 15 మంది సభ్యులు వున్నారు.

వీరు 13 వ తేదీ ఉదయం మంగళగిరి, కృష్ణా బ్యారేజ్, స్థానిక కళాశాలలు, దుర్గాగ్రహార యువజన గ్రంథాలయం మున్నగువాటిని సందర్శిస్తారు. సాయంత్రం 'జింఖానా గ్రౌండ్స్'లో వీరి గౌరవార్థం సన్మానసభ జరుగుతుంది. తరవాత సోవియట్‌కళాకారులు వైజ్ఞానిక ప్రదర్శనాలిస్తారు.

చేనేతవస్త్రాలకు ప్రత్యేకంగా రిబేటు

న్యూ ఢిల్లీ, డిసెంబరు 10:—

1961 ఫిబ్రవరి ఆయిదు నుండి ప్రారంభమయ్యే అఖిల భారత చేనేత వస్త్రాల సప్తాహం రోజులలో చేనేత వస్త్రాలను కొన్నవారికి అదనంగా ప్రతి రూపాయకు ఆయిదు నయాపైసలు రిబేటు యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ప్రస్తుతం ప్రతి రూపాయకు ఆయిదు నయాపైసలు రిబేటు యిస్తున్నారు.

తాజా వార్తలు

లావోస్‌కు దేశవిభజన ప్రమాదం

వియంటైన్, డిసెంబరు 10:—

లావోస్ రాజధాని వియంటైన్‌కు దగ్గరలోనే మితవాదపక్ష తిరుగుబాటు నాయకుడు జనరల్ నోసవాన్ సైనికులు రెండువేలమంది సమీకరించబడ్డారు. ఈ సైన్యానికి భారీ ఫిరంగులు, టాంకులు కూడా ఉన్నాయి.

లావోస్ శాసన సభ్యులు 20 మంది నోసవాన్ వైపు తిరిగిపోయారని తెలుస్తున్నది. లావోస్ శాసనసభ ఏర్పరచడానికి ఈ 20 మంది చాలు. వీరిని సమావేశపరచి ఇప్పుడున్న ప్రభుత్వం స్థానే కొత్త ప్రభుత్వాన్ని జనరల్ నోసవాన్ నెలకొల్పే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇదే జరిగితే కమ్యూనిస్టుల ఆధ్వర్యాన ఉన్న పథెట్‌లావోస్ సైన్యం మరొక పోటీ ప్రభుత్వాన్ని ఏర్పరచే అవకాశం ఉంది. లావోస్ దక్షిణాది రాష్ట్రమైన శాంపస్సాక్, పథెట్ లావోస్ దళాల స్వాధీనంలో ఉంది. రెండు పోటీ ప్రభుత్వాలు ఏర్పాటయితే లావోస్ రెండుగా చీలిపోవడం తథ్యం.

స్టాన్లీవిల్లిలో బెల్జియన్ల రక్షణకు హామర్‌షెల్డ్‌కు విజ్ఞప్తి

బ్రస్సెల్స్, డిసెంబరు 10:—

స్టాన్లీవిల్లిలో బెల్జియన్ పౌరులకు, ఆస్తిపాస్తులకు ఏర్పడిన తీవ్రప్రమాదం గురించి సమితి కార్యదర్శి హామర్‌షెల్డుకు బెల్జియన్ ప్రభుత్వం తన ఆందోళన తెలియ జేసింది. బెల్జియన్ పౌరుల రక్షణకు సమితి తగు రక్షణ చర్యలు తీసికోవాలని బెల్జియన్ ప్రభుత్వం కోరింది.

మైసూరు కాంగ్రెసు విభేదాల పరిష్కారానికి సంజీవరెడ్డి కృషి

న్యూ ఢిల్లీ, డిసెంబరు 10:—

మైసూరు మంత్రివర్గం వివాదాన్ని పరిష్కరించడానికి డిసెంబరు 15 వ తేదీన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి మరొకసారి ప్రయత్నిస్తారని తెలుస్తున్నది. డిసెంబరు 15 వ తేదీన శ్రీ సంజీవరెడ్డి బెంగుళూరుకు వస్తారు.

తారాసింగ్ విడుదలకు శ్రీ జయప్రకాశ్ కృషి

న్యూ ఢిల్లీ, డిసెంబరు 10:—

అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్ విడుదలకై ప్రయత్నాలు జరుగుతున్నాయి. సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రధాని నెహ్రూను నేడు కలుసుకొన్నారు. బహుశా మాస్టర్ తారాసింగ్ విడుదలను శ్రీ జయప్రకాశ్ కోరి ఉండవచ్చు. ఇటీవలనే ధర్మశాల జైలులో ఉన్న తారాసింగ్‌ను శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ కలుసుకొన్నారు.

విజయవాడ పాడి కేంద్రానికి శిశుసంక్షేమ నిధి సహాయం

: x :

తృతీయ ప్రణాళికా కాలంలో దేశంలో కొత్త మీగడ ఫ్యాక్టరీలు

ఢిల్లీ, డిసెంబర్ 9—

విజయవాడ - హైదరాబాద్ పాల సరఫరా పథకం నిర్వహణకు గాను ప్రపంచ శిశుసంక్షేమనిధివారు కేటాయించిన 1.6 మిలియన్ల డాలర్ల విరాళాన్ని భారతప్రభుత్వం అంగీకరించిందనీ, ఆ మొత్తంలో 1.075 మిలియన్ల డాలర్లు విజయవాడలో నిర్మించే పాడి కేంద్రానికి వినియోగించబడతాయనీ కేంద్ర ఆహారశాఖ ఉప మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప నేడు లోకసభలో శ్రీ రామిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

శ్రీ ఆర్. సి. మాఫీ అడిగిన ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానం యిస్తూ తృతీయ ప్రణాళికా కాలంలో పదకొండు పాలమీగడ పరిశ్రమ కేంద్రాలను నెలకొల్పడానికి ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ కృష్ణప్ప తెలియజేశారు.

ప్రస్తుతం బరౌనీ సమీపంలో సొగ్గిహో వద్ద నిర్మించబడుతున్న మీగడ ఫ్యాక్టరీ 1961 మేనెల నాటికి పూర్తి అవుతుందని శ్రీ కృష్ణప్ప తెలియ జేశారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సామగ్రిలో హెచ్చుభాగం ఇండియా చేరిందనీ, మిగిలిన సామగ్రి కూడా వచ్చిన తరవాత త్వరలోనే ప్లాంటును నెలకొల్పడం జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రణాళికా కాలంలో గుజరాత్‌లో జనాఘడ్‌వద్ద, ఉత్తరప్రదేశ్‌లో అలీఘర్‌వద్ద మరొక రెండు మీగడ ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి కూడా ప్రభుత్వం సంకల్పించిందని ఆయన తెలియజేశారు.

మంత్రి శ్రీ పి. వి. జి. రాజు

హైదరాబాదు, డిశంబరు 10—

ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు డిశంబరు 12 వ న్యూఢిల్లీ వెళ్తారు. అక్కడ ఆయన కేంద్రీయ ఆరోగ్యసంస్థ అష్టమ సమావేశంయొక్క ఉపసంఘ సమావేశంలో పాల్గొని 19 వ తేదీకి తిరిగి వస్తారు.

"తరుణ భారతి"

యువజనులకు రేడియో ప్రత్యేక కార్యక్రమం

విజయవాడ, డిసెంబరు 10:—

ఆకాశవాణి విజయవాడ కేంద్రంవారు యువజనులకు ఉద్దేశించబడిన "తరుణ భారతి" శీర్షిక క్రింద ఈనెల 11 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3—0 గంటలకు ఈ క్రింది ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నారు:

అన్నమాచార్యుల శృంగారపదం — ఎస్. గోపాలరత్నం, వోలేటి వెంకటేశ్వర్లుగార్లు పాడతారు. శకుంతలా రామన్ (ఆంధ్ర యూనివర్సిటీ), పేరి శాస్త్రి (ఎమ్. ఆర్. కళాశాల, విజయనగరం) గార్ల నాయకత్వం క్రింద బృంద గీతాలు, న్యాయమూర్తి పి. వి. రాజమన్నార్ గారు రచించిన "వృథాయాసం" అనే నాటికను రాజమండ్రి లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌వారు ప్రదర్శిస్తారు. "ఉద్యోగపర్వం" ఎస్. పి. హెచ్. కృష్ణమాచార్యులుగారిచే పద్యపఠనం కొండముది హనుమంతరావుగారు రచించిన "ఎస్. ఎస్. విజయం" అనే నాటికా ప్రదర్శనం.

శ్రీపతి సుభద్రా శ్రీనివాసన్‌గారు సమర్పించే ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కేంద్రం కూడా 'రిలే' చేస్తుంది.

కౌలుదారీ బిల్లుపై సెలెక్టుకమిటీ నివేదిక

సమర్పణకు గడువు పొడిగింపు

హైదరాబాద్, డిశంబరు 10:—

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లుపై జాయింట్ సెలెక్టు కమిటీ నివేదికను అందజేయవలసిన వ్యవధిని 1961 జూలై 31 వరకూ నేడు రాష్ట్రశాసనసభ పొడిగించింది.

వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గడువు పొడిగింపుకు సభ అంగీకారాన్ని కోరారు. శ్రీ ఎం. నాగిరెడ్డి ఈ విషయమై ప్రభుత్వం విప్పటించే పరిష్కరించక జాప్యం చేస్తున్నదని ఆరోపించారు.

కౌలుదారీబిల్లు ముఖ్యమయినది గనుక, హడావిడిగా దీనిని పరిష్కరించటం తగదని శ్రీ రామచంద్రారెడ్డి సమాధానమిచ్చారు.

గడువు పొడిగింపు తీర్మానానికి అనుకూలంగా ఎనభై తొమ్మిదిమంది సభ్యులూ, వ్యతిరేకంగా ఇరవై నాలుగు మంది సభ్యులు, వోటు చేశారు.

స్వతంత్రపార్టీ సభ్యులు అయిదుగురు తటస్థంగా ఉన్నారు.

విజయవాడ, డిశంబరు 7:—

విజయవాడ ప్రాచీన గ్రంథ మండలి గౌరవ అధ్యక్షులుగా పుండుటకు శ్రీ నిడుదవోలు వెంకటరావు అంగీకరించారని గ్రంథమండలి కార్యదర్శి తెలియజేస్తున్నారు.

క్రీడాలోకం:

149 పరుగులకు సెంట్రల్ జోన్ అవుట్

: x :

రెండవ ఇన్నింగ్సులో పాక్ జట్టుచే 192 పరుగులు సాధన

నాగపూర్, డిసెంబర్ 10—

పాకిస్తాన్, సెంట్రల్ జోన్ జట్టులమధ్య జరుగుతున్న క్రికెట్ పోటీ రెండవరోజున విరామ సమయం తరువాత 149 పరుగులుచేసి సెంట్రల్ జోన్ జట్టు అవుట్ అయింది.

తరువాత పాకిస్తాన్ జట్టు బ్యాటింగ్ ప్రారంభించి ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్లు నష్టానికి 192 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్సులో పాకిస్తాన్‌జట్టు 133 పరుగులు మాత్రమేచేసింది. సాయంత్రం ఆటపూర్తి అయ్యేసరికి పాకిస్తాన్ జట్టు సెంట్రల్ జోన్ జట్టు కంటె 176 పరుగులు అధికంగా చేసింది.

స్కోరు వివరాలు: పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు: 133 పరుగులు. సెంట్రల్ జోన్ మొదటి ఇన్నింగ్సు 149.

వి. మన్జూర్ 29 పరుగులు, సూర్యవీర్ సింగ్—10, చతుర్వేది—4, దురాని—11, హనుమంత్‌సింగ్—28, ముష్తాక్ అలీ—2, నరసింహన్—22, ఫజల్‌దాస్—2, ఎక్స్. ఎ. రహీమ్—7, రామసింగ్—2.

వికెట్లు పతనమయిన దశలు: 1—25, 2—61, 3—69, 4—69, 5—102, 6—112, 7—112, 8—121.

సాయంకాలానికి పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్సులో నాలుగు వికెట్లకు 192 పరుగులు చేసింది.

తూర్పుమండలం రంజీ పోటీలు

బెంగాల్ చే రెండువికెట్లకు 292 పరుగులు

గౌహతి, డిసెంబరు 10—

బెంగాల్, అస్సాంల మధ్య ప్రారంభమైన తూర్పుమండలం రంజీ క్రికెట్ పోటీలో బెంగాల్ జట్టు నేటి సాయంకాలానికి రెండు వికెట్ల నష్టానికి 292 పరుగులు చేసింది. మూడు రోజులపాటు ఈ పోటీ జరుగుతుంది. బెంగాల్ జట్టు రేపు కూడా బ్యాటింగు నైపుణ్యాన్ని ప్రదర్శించే పక్షంలో ఇన్నింగ్సు విజయాన్ని సాధించే అవకాశం ఉంది.

యు. జి. సి. వేతనాలపై త్వరలోనే నిర్ణయం

: x :

కౌన్సిల్‌లో మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 10:—

రాష్ట్రంలోని కళాశాలలలో విశ్వవిద్యాలయాల గ్రాంట్లసంఘం సిఫారసు చేసిన వేతనాలను ప్రవేశపెట్టే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని. త్వరలోనే ఒక నిర్ణయం తీసికొనబడగలదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గతరాత్రి కౌన్సిల్‌లో చెప్పారు.

సప్లిమెంటరీ గ్రాంట్ల ఆంధ్రప్రదేశ్ అప్రోప్రియేషను బిల్లుల పై చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విషయం చెప్పారు. కొద్ది చర్చల అనంతరంకవుల్సిలు ఈ బిల్లులనుఆమోదించింది.

పాల సరఫరాకు ఒక బోర్డును ఏర్పాటుచేసే విషయంకూడా ప్రభుత్వంపరిశీలించగలదని ఆయన చెప్పారు.

వైద్య పట్టభద్రులు ప్రభుత్వ సేవలో నిర్బంధం గాసర్వీసు చేయటంగురించి,ప్రసంగిస్తూ ఈచర్య ఆనవసరమని, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.వైద్య పట్టభద్రులలోనూటికి 80మంది ప్రభుత్వ సర్వీసులో చేరినారనీ, మిగిలినవారు సొంతంగా ప్రాక్టీసు చేస్తున్నారనీ, ఆయన చెప్పారు.

పథకాల అమలుకు ఆర్థిక శాఖ అభ్యంతరం కలిగిస్తున్నదని కొందరు చేసిన విమర్శ సరికాదని ఆయన చెప్పారు.పథకాలు త్వరగా అమలుకావడానికే ఆర్థికశాఖ ప్రయత్నిస్తున్నదనీ, కేటాయించిన ధనం సక్రమంగా ఖర్చు కావడానికి కూడా కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

బిల్లుపై చర్చలో ప్రసంగిస్తూ, పాలసరఫరాకు ఒక బోర్డు ఏర్పరచాలని శ్రీ జె. రఘూత్తమరెడ్డి సూచించారు.

రాష్ట్రంలోని కళాశాలలలో విశ్వవిద్యాలయాల గ్రాంట్లసంఘం వేతనాలను అమలు పరచాలని శ్రీ డి.వి. సుబ్బారావు శాస్త్రి శ్రీ సి. శ్రీరామమూర్తి డాక్టర్ ఎ. ఎల్. నారాయణ కోరారు.

ఎరువులు సక్రమంగా పంపిణీ కావాలని, గుంటూరుజిల్లాలో దగ్గుబాడు కాల్వపథకాన్ని అమలు చేయాలని శ్రీ కొల్లా వెంకయ్య అన్నారు.

అల్జీరియాలో సమితి ఆధ్వర్యాన రిఫరెండం

సమితిలో ఆఫ్రికా-ఆసియా దేశాలు పెట్టనున్న తీర్మానం

మిత్రరాజ్య సమితి, డిసెంబరు 9:—

మిత్రరాజ్య సమితి ఆధ్వర్యాన అల్జీరియాలో రెఫరెండం జరుగాలనే తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘంలో ఆఫ్రికా, ఆసియా దేశాలు కొన్ని ప్రతిపాదించనున్నట్లు విశ్వసనీయ వారాలవారు వెల్లడించారు.

అల్జీర్సులో అశాంతి

[1 వ పేజీ తరువాయి]

సైనికాధికారుల ... ... జనం క్రిక్కిరిసివున్న చౌకులోకి ఆయన నడిచి వెళ్ళి ముస్లింలతోనూ, యూరోపియనులతోను కరచాలనం చేశారు.

"అల్జీరియా, ఫ్రాన్సుదే" అనే నినాదాలు "డిగోల్ చిరకాలం వర్ధిల్లాలి" "అల్జీరియన్ అల్జీరియా చిరకాలం వర్ధిల్లాలి" అనే నినాదాలు కూడా ఒకేసారి వినవచ్చాయి.

బిన్నీవారి హనావా సూటులో ఎంత అందంగా ఉన్నాడతను! అది పెళ్లికని కుట్టించినా ఏళ్లతరబడి మన్నుతుంది

బిన్నీవారి హనావా వేసుకుంటే ఒక హోదా అబ్బుతుంది. అది కంటికి పదరుగా ఉంటుంది. దృఢంగా ఉండి చాలాకాలం మన్నుతుంది. బిట్ట నలగకుండా ఉండడంకోసం ఏళ్లతరబడి బిన్నీవారు చేసి సాధించిన ప్రయోగాల ఫలితంగా ఇది మడతలు పడకుండా వుంటుంది. ఎన్నిసార్లు ఉతికినా చెక్కు చెదరకుండా వుంటుంది. ఎన్నాళ్లయినా పీటుగా కనిపిస్తుంది.

బిన్నీవారి హనావా మీకు అన్నివిధాలా తగిన సూటింగు

QUALITY FABRICS

BINNY & CO (MADRAS) LTD.

గుర్తుంచుకోండి, మీకు కావలసిన బిన్నీ వస్త్రాలన్నీ అనుమతిపొంది ఈ బోర్డును ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తులవద్ద కంట్రోలు రేటుకు కొనవచ్చు.

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్

మేనేజింగ్ ఏజంట్లు: బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

IWT BC 1212

శరీర మంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

దేహమంతా, రోజంతా తాజా దనము పొందుటకు పటువైన మెత్తనిది, మృదువైనది, సౌమ్యమైన ఔషధములు చేర్చబడినది మరియు శీతలమైన సువాసనగలదగు కుటికురా టాల్కం పౌడరు వాడుకోండి.

కుటికురా

సౌమ్యమైన ఔషధములుగల

టాల్కం పౌడరు

డాక్టర్ గోపాలరెడ్డి పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, డిసెంబరు 10:—

కేంద్ర ప్రభుత్వ ఆదాయ పౌర వ్యయాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి విమానంలో బయలుదేరి హైదరాబాదుకు ఆదివారం ఉదయము 9—25 గంటలకు చేర్తారు. అక్కడ నుంచి కారులో బయలుదేరి గుంటూరుకు సాయంత్రము 4 గంటలకు వస్తారు. సోమవారం నాడు ఉదయం 6 గంటలకు కారులో బయలుదేరి నర్సారావుపేట వెళ్తారు. అక్కడనుంచి బయలుదేరి నాగార్జునసాగర్‌కు 10 గంటలకు వస్తారు. అక్కడ పురావస్తు విశేషాలను, డామ్‌ను చూసి హైదరాబాదుకు 4 గంటలకు చేర్తారు. అక్కడ విమానంలో సాయంత్రం 5—15 గంటలకు బయలుదేరి ఢిల్లీ వెళ్తారు.

స్ట్రా కవర్లు కావలెను

క్వార్టు బాటిల్సుమీద వాడటానికి క్రమం తప్పకుండా స్ట్రా కవర్లు సప్లయి చేసేందుకు కంట్రాక్టు చేసుకునే నిమిత్తం స్ట్రా కవర్ల మాన్యు ఫాక్చరర్ల నుండి ఆఫర్లు బెంగుళూరు-1, 32 గ్రాంట్ రోడ్డు, యునైటెడ్ బ్రూవెరీస్ లిమిటెడ్ వారిచే కోరబడుతున్నవి. సప్లయి చేయదలచినవారు వెంటనే పై అడ్రెసుకు వ్రాయవలసిందిగా కోరబడుతున్నారు.

జెకోస్లొవికియా దేశంలో తయారయి, ప్రఖ్యాతిగాంచిన

జెటార్ 25 A

డీజల్ ట్రాక్టర్లు

మా వద్ద రెడీస్టాకులో దొరుకును.

నాణ్యతలోను, పనితనములోను, మన్నికలోను అన్ని యితర ట్రాక్టర్లలో ఉత్తమమైనదిగా ఎంచబడె. మన ఆంధ్ర జిల్లాలలో చాలా ప్రశస్తముగా పనిచేయుచున్నవి.

26 H. P. హైడ్రాలిక్ లిఫ్ట్‌తోసహా ధరరు 8,500/-

(డెలివరి చార్జీలు, పన్నులు అదనం)

సర్వీసు మా ప్రత్యేకత: స్పేరుపార్టులు మావద్ద ఎల్లప్పుడు దొరకును.

Distributors for Andhra

పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్

ఫోన్: 498 గ్రామ్సు: TRACTORS

గాంధీనగరం - విజయవాడ 2.

(బ్రాంచి) కొత్తపేట - గుంటూరు.

NVKR's

దక్షిణ రైల్వే

అసిస్టెంటు యింజనీరు ఆఫీసు బెజవాడ / సౌత్

వేలం నోటీసు

విజయవాడ స్టేషనులో నిలవవున్న శ్లీ" తోపు బొగ్గు కణికలు, బూడిద—సుమారు 98,000 ఘ. అ. లు బహిరంగ వేలములో దిగువ తెలిపినచోట తయా వేళలో బెజవాడ, సదరన్ రైల్వే, అసిస్టెంటు యింజనీరుచే అమ్మబడును.

స్టేషన్	స్లాట్ నం.	బూడిద సుమారు మొత్తం ఘ.అ.	వేలం తేది.	వేళ	స్థలం	ఎవరివల్ల
1	2	3	4	5	6	7
విజయవాడ	1 నుంచి 8	98,000	15-12-60	ఉ. 10 గం.	విజయవాడలో సదరు స్థలంవద్ద	అసిస్టెంటు యింజనీరు (సౌత్) విజయవాడ

వేలం షరతులు

1. పాటపెట్టదలచినవారు రు. 200/— డిపాజిట్‌చేసి వేలంలో పాల్గొనవలెను. వేలం పూర్తి అయిన వెంటనే గెలుపొందని పాటదారులకు డిపాజిట్ మొత్తము వాపసు చేయబడును. హెచ్చు పాటదారుని డిపాజిట్ మొత్తము అతడు చెల్లించవలసిన పాట మొత్తములో 25% సొమ్ము క్రింద సర్దుబాటు చేయబడును.
2. వేలం అయిన వెంటనే హెచ్చు పాటదారు పాట మొత్తంలో 25% సొమ్ము డిపాజిటు చేయవలెను. పాట అంగీకారం కాబడిన తరువాత మిగతా పైకము చెల్లించవలెను.
3. బొగ్గు యావత్తు తీసుకపోవలెను. రైల్వే ఆవరణలో వాటిని జల్లెడపట్టకూడదు.
4. నిల్వవున్న బొగ్గు యావత్తు, విజయవాడ డి. ఎస్. వేలం ఆమోదించిన తేదీ లగాయతు 30 రోజులలో పూర్తిగా తీసుకపోయి, చోటు ఖాళీచేయువలెను.
5. హెచ్చు పాటదారు వేలం తేదీ తరువాత చేరు బొగ్గును తీసుకపోగూడదు.
6. ఈ సందర్భంలో ఉత్తర ప్రత్యుత్తరము అన్నియు విజయవాడ పి. డబ్లియు. ఐకు పంపవలెను.
7. అన్నిషరతులు నెరవేర్చకపోయినచో, హెచ్చు పాటదారుని పాట నిరాకరించుటకు రైల్వేవారికి హక్కుకలదు.
8. పాట అంగీకారంకాబడిన 3 రోజులలో హెచ్చు పాటదారు పూర్తి సొమ్ము చెల్లించనియెడల, అతని డిపాజిటు మొత్తము, ఆదివరకే చెల్లించిన పాట మొత్తములోని 25% సొమ్ము అతడు కోల్పోవలసి వచ్చును.
9. గడువు తేదీ తరువాత విడిచిపెట్టిపోయిన బొగ్గు రైల్వేకు స్వాధీనపరచుకొనబడును.
10. అసాధారణమైన హేతువులవల్ల అత్యవసర పరిస్థితిలో తప్ప కాలపరిమితి ఎటువంటి స్థితిలోను పొడిగించబడదు.
11. హెచ్చుపాటను విజయవాడ డి. ఎస్. ఆమోదింపవలెను.

అసిస్టెంటు యింజనీరు,
దక్షిణ రైల్వే, విజయవాడ (సౌత్)

భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

శ్రీ కె. గోవిందరాజులు, ఖర్గపూర్	40—00
శ్రీ పలడా సత్యనారాయణ, తాడేపల్లి గూడెం	29—11
శ్రీ బందరు శ్రీనివాసులు శెట్టి, నెల్లూరు	25—00
శ్రీ కె. గోవిందరెడ్డి, నకిరికల్లు	15—00
శ్రీ ధనలక్ష్మి రైసుమిల్లు, అత్తిలి	11—11
శ్రీ రామా రైస్‌మిల్, పెనుమంట్ర	11—11
సుబేదార్ టి. శేషయ్య, మద్రాసు	10—00
శ్రీ రామా విశాల సహకార పరపతిసంఘం లిమిటెడ్, తంటికొండ	10—00
శ్రీ జి. సుబ్రహ్మణ్యం, నరసరావుపేట	10—00
శ్రీ పెమ్మరాజుభాస్కరరావు, సాలూరు	10—00
శ్రీ శ్రీ భగవన్నామ సంకీర్తన సమాజము, ప్యాపర్రు	8—00
శ్రీ సి.వి.నరసింహారావు, విజయలక్ష్మీపురం	5—06
శ్రీ వి. మాధవరావు, పోతంగల	5—05
శ్రీ వెంకటేశ్వరా అండ్ కంపెనీ, మారుటేరు	5—05
శ్రీ పి. వెంగయ్యశెట్టి, వల్లూరు	5—00
శ్రీ పెనుగంటి నరసింహారావు, వాల్తేరు	5—00
శ్రీ సేగు సుబ్బారాయుడు చెట్టి, నంద్యాల	5—00

రు. 4—00 లు విరాళ మిచ్చినవారు :— జాగుపిల్ల రాజారాం.

రూ. 3—00 లు విరాళ మిచ్చినవారు :— తెలుగుంట్ల సుందర సత్యనారాయణరావు.

రూ. 2—00 లు విరాళ మిచ్చినవారు :— వి. వి. నరసింహమూర్తి, డి. వి. ఎల్. నరసింహారావు, కవిపురవు సూర్యభాస్కరరావు గార్లు.

రూ. 1—00 లు విరాళ మిచ్చినవారు :— వై. వెంకటనారాయణ, చుండూరి వెంకట సూర్యనారాయణ వుడత రాజారావు, ముద్దన సత్యనారాయణ, భాగవతుల సుబ్రహ్మణ్యంగార్లు.

బి. యం. ఆయు	2—31
చిగురుపాటి మన్మథరావు	1—11
ముప్పాల వెంకట సత్య వరప్రసాదరావు	2—25
నిన్నటి వరకు వసూలయిన మొత్తం :	1,28,825—46
వెరశి	1,29,058—62

ఆంధ్రప్రభ భద్రాద్రి రామాలయనిధి విరాళాల వివరములు సోమవారం ప్రభలో వెలువడవు. తిరిగి మంగళవారం ప్రకటించబడును.

—ఎడిటర్

దేశంలో బొగ్గు రవాణా

రైల్వేబోర్డుచే అసత్యవార్తఖండన

న్యూఢిల్లీ, డిసెంబరు 9:—

బొగ్గు రవాణా విషయంలో వివిధ మంత్రిత్వ శాఖలమధ్య సహకారం ఉండటం లేదని వార్తా పత్రికలు యిటీవల ప్రకటించిన వార్తలు సత్య దూరమైనవని రైల్వేబోర్డు నేడు ఖండించింది.

రైల్వేబోర్డు నేడు పత్రికా ముఖంగా చేసిన ఒక ప్రకటనలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నది. "వాస్తవానికి బొగ్గురవాణా విషయంలో ఇందుకు సంబంధించిన వివిధ మంత్రిత్వ శాఖలు అత్యంత సన్నిహిత సహకారంతో పనిచేస్తున్నవి."

గ్రామసీమలకు విద్యుచ్ఛక్తి సరఫరా

: x :

పరిశీలించడానికి ఒక సంఘం ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ బి. యస్. మూర్తి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 9—

గ్రామాలలో విద్యుచ్ఛక్తి ఏర్పాటు చేసేవిషయం పరిశీలించడానికై, ప్లానింగ్ కమిషన్ సభ్యులతోను కేంద్ర మంత్రులతోను కూడిన ఒక సంఘాన్ని ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయనున్నది.

సమాజాభి వృద్ధి, సహకార శాఖల డిప్యూటీ మంత్రి శ్రీ బి. యస్. మూర్తి నేడు లోక్‌సభలో పై విషయాన్ని శ్రీ యం. యల్. ద్వివేదికి తెలియజేశారు.

ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఈ సంఘం గ్రామాలలో విద్యుచ్ఛక్తి ఏర్పాట్లను పరిశీలించే సందర్భంలో ఇందుకు ప్రభుత్వం చేయగల ధన సహాయాన్ని గూర్చి కూడా ప్రధానంగా ఆలోచించగలదని ఆయన అన్నారు.

శ్రీ బి. యస్. మూర్తి లోక్‌సభలో మరి కొన్ని ప్రశ్నలకు సమాధాన మిస్తూ ఇలా అన్నారు. "1961 మార్చి చివరనాటికి దేశంలోని 23,000 గ్రామాలలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడగలదు. ప్రస్తుత ప్రణాళికా కాలం ఆఖరయ్యే నరికి మరి 15000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదు."

విద్యుచ్ఛక్తి యూనిట్ల రేట్లలో గ్రామ ప్రాంతాలలోని రేట్లకు, బస్తీ ప్రాంతాల రేట్లకు తేడా ఉండడానికి కారణ మేమిటని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించారు. కొన్ని గ్రామాలలో విద్యుచ్ఛక్తి యూనిట్‌కు 8 అణాల చొప్పున రేటు ఉన్నదని కూడా ఆయన అన్నారు.

ఇరిగేషన్ డిప్యూటీ మంత్రి శ్రీ జె. యల్. హాతీ జోక్యం చేసుకుని చిన్న పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరారేట్లు యూనిట్ 9 నయాపైసలకంటె ఎక్కువ వసూలు చేయబడడం లేదనీ, అంతకన్న ఎక్కువ వసూలుచేస్తే ఆ మొత్తాన్ని కేంద్రం, రాష్ట్రాలు సరిసమంగా పంచుకుంటూ ఉన్నవని చెప్పారు. హైడల్ పవర్ స్టేషన్లద్వారా విద్యుచ్ఛక్తి సరఫరా జరిగే గ్రామ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి రేట్లు చౌకగా ఉంటవనీ, డీసెల్ పవర్ స్టేషన్లనుంచి విద్యుచ్ఛక్తి సరఫరా జరిగే గ్రామాలలో మాత్రం రేట్లు ఎక్కువగా ఉంటవనీ శ్రీ హాతీ అన్నారు.

హల్దియా రేవు అభివృద్ధి

కేంద్రం సమాలోచిస్తున్నదని డాక్టర్ సుబ్బరాయన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 9:—

పశ్చిమ బెంగాల్‌లోని హల్దియా రేవును అభివృద్ధి చేసే విషయాన్ని కేంద్ర రవాణామంత్రిత్వశాఖ సమాలోచిస్తున్నదని రవాణామంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ నేడు రవాణా కమ్యూనికేషన్లపై పార్లమెంటు సలహాసంఘానికి తెలిపారు. ఈ పథకం కోసం 7 కోట్ల రూపాయలు కేటాయించబడినవని కూడా ఆయన అన్నారు.

చేవూరు - తెట్టు మధ్య ట్రాలి ప్రమాదం

(మా విలేఖరి)

ఒంగోలు, డిశంబరు 8:—

చేవూరు—తెట్టు రైల్వే స్టేషన్లమధ్య చిన్న ట్రాలీ వెళ్ళుచుండగా ఒక పోర్టర్ లు పట్టాలకు అకస్మాత్తుగా అడ్డంవచ్చినందున ట్రాలీ బోల్తాకొందని తెలియజేయబడింది.

శ్రీ ఆర్. యల్. ఆనంద్ (రైల్వే అసిస్టెంటు ఇంజనీరు) గారికి ట్రాలీ డ్రైవరుకు గాయాలు తగిలాయి. వీరినివెంటనే దిబ్బగుంట ఆసుపత్రిలో చేర్చి పెరంబూరు ఆసుపత్రికి మార్పినట్లు తెలియుచున్నది.

పరిస్థితి ప్రమాదంగా వున్నట్లు సూడా తెలియుచున్నది.

'ఆదర్శంతో కృషి చేయండి'

విద్యార్థులకు శ్రీ సంజీవరెడ్డిసలహా

మద్రాసు, డిసెంబరు 9:—

ఒక ఆదర్శాన్ని పెట్టుకొని ఆ ఆదర్శ సాధనకు కృషి చేయాలనీ, ఆదర్శంలేని జీవితం శూన్యమవుతుందనీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నిన్నినిక్కడ విద్యార్థులకు సలహా ఇచ్చారు.

న్యాయ కళాశాల ఆంధ్ర సంఘంలో ప్రసంగిస్తూ విద్యార్థులు నిరాడంబరంగా, మంచిగా జీవించాలనీ, భవుతిక సుఖాలకు మితిమీరిన ప్రాధాన్య మీయరాదని శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధించారు.

భాషా దురభిమానాలను ఆయన నిరసించారు. మాతృభాషపై ప్రతివారికి గౌరవాదరాలు ఉండవలసినదే అని, దీనితోపాటు ఇతర భాషలను గౌరవించి వాటిలోని మంచిని స్వీకరించటంకూడా నేర్చుకోవాలని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లా సంగీతనాటక పోటీలు

చిలకలపూడి, డిసెంబరు 7:—

"మన దేశంలో జీవన ప్రమాణాన్ని పెంపొందించు కొనవలసిన ఆవశ్యకతను గ్రామీణ ప్రజలకు తెలియజేయవలసిన సమయం అసన్నమైంది. అలాగే జీవితపు విలువలకూడా గుర్తింపబడాలి. ఈ విషయాన్ని విశేషంగా ప్రచారంచేయవచ్చును." అంటూ కృష్ణాజిల్లా సంగీత—నాటక గోష్ఠిని బందరులో ప్రారంభిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ బి. సి. గంగోపాధ్యాయగారు ఉద్బోధించారు. పంచవర్ష ప్రణాళికలు, సమాజాభివృద్ధి కార్యక్రమాలు ఇతి వృత్తంగా జిల్లా స్థాయి సంగీత—నాటక పోటీలు 3, 4, తేదీలలో బందరు బుట్టయ్యపేట హాలులో నిర్వహింపబడ్డాయి. మొదటిరోజు సభా కార్యక్రమానికి కృష్ణాజిల్లా పరిషత్తు ఆధ్యక్షులు శ్రీ యస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ అధ్యక్షత వహించారు.

కృష్ణాజిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ బి. రామలింగస్వామి స్వాగతోపన్యాసం చేశారు.

సభాధ్యక్షులు శ్రీ శివరామ ప్రసాద్ ఉపన్యసిస్తూ లలిత కళలకు ఆదరణ తగ్గిపోతున్న ఈ తరుణంలో ప్రభుత్వ మగుర్తించి కేంద్రంలోను, రాష్ట్రాలలోను సంగీత— నాటక ఎకాడమీలను నెలకొల్పడం శుభ సూచకమన్నారు. సంగీత—నాటక కళలను రాజకీయాల కతీతంగా సాధన చెయ్యాలని సలహా నిచ్చారు. పోటీలలో పాల్గొన్న విద్యా సంస్థలను అభినందించారు.

కలెక్టరు శ్రీ బి. సి. గంగోపాధ్యాయ ప్రారంభోపన్యాసంలో సంగీత—నాటక కార్యక్రమాల పట్ల ప్రభుత్వం తీసికొంటున్న చర్యలను వివరించారు.

బందరు జాతీయ కళాశాల తెలుగుశాఖ అధ్యాపకులు శ్రీ భాగవతుల కుటుంబరావుగారు సమాజ నిర్మాణంలో నాటకాల పాత్రను వివరించారు. బందరు న్యాయవాది శ్రీ విస్సకోట ఉదయభిమరాజు గారు మాట్లాడారు.

పోటీలలో విజేతలుగా నిర్ణయింపబడిన యీ క్రింది నాటకాలకు విద్యార్థులకు జిల్లా కలెక్టరు బహుమతులు పంచి పెట్టారు. మొదటి బహుమతి: "బడిసంతులు" ఆంధ్ర జాతీయ కళాశాల, బందరు, రెండవ బహుమతి 'ప్రణాళికారోహణ' యస్. ఆర్. ఆర్. మల్టీ పర్పస్ హైస్కూలు, నూజివీడు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ యోగ్యతా పత్రాలు పొందినవారు:— 1. "మేలుకొలుపు" ఆంధ్ర లయోలా కళాశాల, విజయువాడ. 2. "నేటి స్వర్గం" జిల్లా పరిషత్తు హైస్కూలు అంగలూరు.

ఉత్తమ నటుడు: శ్రీ పి. వి. చలం, ఆంధ్ర జాతీయ కళాశాల,బందరు. ఉత్తమ గాయకుడు శ్రీ బాబు రాజేంద్ర ప్రసాద్ ఆంధ్ర లయోలా కళాశాల, విజయవాడ ఉత్తమ నిర్వాహకులు:— శ్రీ ఎ. ఎస్. అవధాని, ఎం. ఏ.బి. ఎల్., ఆంధ్ర జాతీయకళాశాల, ఆర్థిక శాఖప్రధానాధ్యాపకులు.

కృష్ణాజిల్లా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ కె. ఏ. భాస్కరరావుగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

(6 వ కాలం తరువాయి)

వెన్నెల, నాటిక, రచన: మల్లాది సత్యనారాయణ, 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు, (విజయవాడనుండి రిలే) 9—45 రసమయి (హైదరాబాద్‌నుండి రిలే) 10—00 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 10—30 ప్రసార సమాప్తి.



కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వై. శివరామ ప్రసాద్ బందరులో జరిగిన సంగీత నాటక గోష్ఠిలో అధ్యక్షోపన్యాసం చేస్తున్నప్పటి చిత్రం. జిల్లా కలెక్టర్ శ్రీ బి. సి. గంగోపాధ్యాయ్ ప్రారంభోత్సవం జరిపారు

రేడియో

సోమవారం, డిశంబరు 12
శక. 1882 మార్గశిర 21

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉ: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా. 7—15 డి. వి. పలూస్కర్: ఖయాల్‌తోడి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8—30 హిందుస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కామోద్, మ: 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1—00 పి. వెల్లప్ప, 1—30 విశ్వవిద్యాలయాలకు, భావకవిత్వము — పుట్టుపూర్వోత్తరాలు, ప్రసంగము, పి. మాధవశర్మ, 1—45 విరామ సంగీతం, 1—50 తె.వా. 2—00 ఫైయాజ్‌ఖా: ఖయాల్, 2—10 ఉ. వా.2—20 పాఠశాలలకు (ఉర్దూ) 2—50 వాతావరణ సూచన, సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 హిందీలో కదంబ కార్యక్రమము, 7—00 తె.వా. 7—15 కథానిక (ఉర్దూ) 7—30 టి. టి. సీత, ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయొలిన్, ఆట్లూరి వెంకటేశ్వరరావు: మృదంగం, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 సుబద్ధసంగీతం, మంచాల జగన్నాధరావు: వీణ, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, 9—45 రసమయి, గేయనాటికలు, ప్రసంగము, పి. ఎస్. ఆర్. అప్పారావు, 10—00 విజయవాడవలె, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉ: 6—30 హైదరాబాద్ ఎ వలె, మ: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వేణువు: నిలయ విద్వాంసుడు, 2—20 పి.వెల్లప్ప 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సా: 6—00 హైదరాబాద్ ఎవలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 లలిత్ సంగీత్: వి. బి. కనకదుర్గ, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన.

విజయవాడ 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 7—00 తె. వా. 7—15 హైదరాబాద్ ఎ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. మ: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 రామవరపు సుబ్బారావు: వీణ, 1—30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్‌నుండి రిలే) 1—50 తె. వా. 3—30 శ్రోతలు కోరిన పాటలు, 4—15 వాతావరణ సూచన, సా: 6—00 స్థానిక ప్రకటనలు,6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీత కచేరీ (హైదరాబాద్ నుండి రిలే) 9—00 ఆం. వా. 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు (హైదరాబాద్‌నుండి రిలే) 9—45 రసమయి (హైదరాబాద్‌నుండి రిలే)10—00 భక్తిరంజని: అదిభట్ల నారాయణదాసు కీర్తనలు, 10—30 వాతావరణ సూచన.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉ: 6—55 మంగళగానం, 7—15 త.వా. 7—30 సి. గిరిజ, 8—00 మధుర గీతం, మ: 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—00 త. వా. 2—10 వాతావరణ సూచన, సా: 5—30 టి. రంగమ్మాళ్: వీణ, 7—15 తమిళమున వార్తలు, 7—30 మద్రాస్ బి వలె, 7—50 వాద్య సంగీతము, మాస్టర్ ఇబ్రహీం: క్లారినెట్, 8—00 సి. ఎస్. రాఘవరావు, 8—30 రాజలక్ష్మి నారాయణన్, 9—00 కదంబం, 9—15 హిందీ నావలిన్ సత్యోరి, 9—30 ఎన్. రమణి: వేణువు, చిత్తూర్ గోపాలకృష్ణన్: వయొలిన్, మద్రాస్ ఎ. కన్నన్: మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉ: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా. 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా. మ: 1—00 కదంబం 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సా: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము) 6—00 ఆం. వా. 6—05 మద్రాస్ ఎ వలె, 6—35 వి. ఎన్. శ్యామారావు, 7—00 తె. వా. 7—15 సంగీతమాల, 7—30 తాళవాద్య కచేరీ: సంకీర్ణ త్రిపుటతాళం, ఎస్. వి. ఎస్. నారాయణన్, మృదంగం, పాలఘాట్ వి. ఎ. సుందరం: ఘటం, 7—50 'నవుడు తపాల్ పెట్టి' 8—00 శ్రోతలుకోరిన పాటలు 8—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా. [illegible]—15 ఆడవినికావిన

(మిగతా 4 వ కాలంలో)

కర్నాటక వెజిటబుల్ ఆయిల్స్ అండ్ రిఫైనరీస్ లిమిటెడ్

హగరి బొమ్మనహల్లి,

బళ్ళారిజిల్లా, మైసూరు స్టేట్,

ఇదివరకుతెలియ పరచిన ప్రకారం, రిఫైండ్ ఆయిల్ ఉత్పత్తి ప్రారంభమైనది. మా "ఎలిఫెంట్ బ్రాండ్' రిఫైండ్ ఆయిల్ (పూర్తిగా విశ్లేషణ చేయబడిన లేబరేటరీలో సమగ్రంగా పరీక్షింప బడటంవల్ల) మన ఏరియాలోని శ్రేష్ఠమైన ఉత్పత్తులలో ఒకటిగా పరిగణింపబడింది.

సెల్లింగ్ ఏజంట్లు కావలెను

ఇండియా అన్ని భాగములలో వ్యాపారస్తుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

వివరములకు
జనరల్ మేనేజరు

నోటిఫికేషన్

దార్మురాం అసిస్టెంటుల కోర్సులో శిక్షణ పొందదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు 20—12—60వరకు కోరబడుతున్నవి. (బెంగుళూరు, విశాఖపట్నం, కింగుజార్జి ఆస్పత్రిలో 1—1—61 నుంచి ప్రారంభ మగును. ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తి చేసిన అభ్యర్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేయటానికి అర్హులు.

వివరములు, నిర్ణీతమైన దరఖాస్తు ఫారం, విశాఖపట్నం, కింగుజార్జి హాస్పిటల్ సూపరింటెండెంటు ఆఫీసునుండి పొందవచ్చును. నిర్ణీత దరఖాస్తు ఫారములకు యితర వివరములకు దరఖాస్తు లన్నిటితో స్వంత అడ్రెసు (వ్రాసి, స్టాంపు అంటించిన కవరున్ను, ఏ సబ్ ట్రెజరీలోగాని, ట్రెజరీలోగాని "ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు— XXVII- మెడికల్ — జె. మిస్ లేనియస్" ఖాతాలో 50 న. పై. జమకట్టి సదరు చలానున్ను జతపరిచి పంపవలెను. నగదు అంగీకరింప బడదు.

ఉత్తర ప్రత్యుత్తరములన్నియు సూపరింటెండెంటు, కింగుజార్జి హాస్పిటల్, విశాఖపట్నం అడ్రసుకు పంపవలెను. వ్యక్తులపేర పంపకూడదు.

సూపరింటెండెంటు,
కింగుజార్జి హాస్పిటల్, విశాఖపట్నం

సంగ్రహ ప్రకటనలు

వేలం ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా గంగవరం గ్రామములో వున్న లక్ష్మీ విలాస రైసుమిల్లు, సదరు రైసు మిల్లు వున్న స్థలము, బిల్డింగులు, అందున్న సంబంధించిన గోడవునులు డి.18—12—60నవగలు 12 గంటలలగాయతు సదరు మిల్లు ఆవరణలో యీ దిగువ సంతకము చేసినవారి వలన వేలము వేయబడును. వివరములు కావలసినవారు యీదిగువ సంతకము చేసిన వారిని అడిగి తెలుసు కొనవచ్చును.

పాలకోడేటి సాంబశివరావు,
అడ్వకేటు, మరియు రాజమండ్రి ఎజుకోర్టు,
ఓ. ఎస్.31 ఎస్. 60లో అపాయింటుకాబడిన రిశీవరు
యిన్నీసుపేట, రాజమండ్రి, ది 5—12—60.

ప్రకటన

అవనిగడ్డ డి. ము. కోర్టులో

ఐ. ఏ. 1/60 ఓ. ఎస్. 20/60

చిరువెళ్ల సరస్వతి—వాది. పిటీషనరు.

1. చిరువెళ్ల వెంకట సుబ్బయ్య.
2. యీ వెంకటరత్నం.
3. యీగోపాల కృష్ణయ్య. రెస్పాండెంట్లు. ఎల్. ఆర్. ఎస్. ఆఫ్—డి—2.

యీనెంబరు దావాలో చనిపోయిన 2వ ప్రతివాది స్థానే రెస్పాండెంట్లువగైరాలను వారసులుగా చేర్చమని దాఖలుచేస్తి. పిటీషన్ వివాద1,2,3. రెస్పాండెంట్లుకు జారీ కావలసి నోటీసులు పబ్లికేషన్ నిమిత్తం, 20—12—60 తేదీకి వాయిదా వేశినారు ఆక్షేపణలు వున్న యెడల హాయిదారోజ్జు 11 ఘంటలకు కోర్టుకు హాజరు ఆయి చెప్పుకోవలెను గనుక తెలియ పరచడమైనది. కె. ఎం. రామయ్య, వాది తరపు అడ్వకేటు.

శ్రీ పద్మావతి స్త్రీల కళాశాల

తిరుపతి శ్రీ పద్మావతీ స్త్రీల కళాశాల బీద విద్యార్థినుల సహాయార్థం 11—12—60 వ తేది, ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ ఘంటశాల వెంకటేశ్వరరావు గానకచ్చేరీ తిరుపతి శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆవరణలో చేయుదురు. ప్రిన్సిపాల్.

'కుట్టుపని' గ్రంథములు

కుట్టుపని కత్తిరింపులు రు. 1—00 కుట్టుపని రహస్య బోధిని రు. 0—62. బెతాయింపు ఎంబ్రాయిడరింగు రు. 3—50. గుడ్డ వేస్టుపోకుండా కత్తిరించుట, బొమ్మలతో మంచి ఆదాయము కలిగించును. దర్జీలకే గాక ప్రతి యింట యీమూడు నుండ దగినవి. రచయిత. గొగినేని పున్నారావుచౌదరి, మోసప్రు, తెనాలి తా.

జ్యోతిష్యము

సీలు వేసిన కవరులో 5 ప్రశ్నలను పంపిన ఆకవరును విప్పకనే దేవీ ఉపాసనతో సరియైన జవాబులు పంపబడును. వి. పి. రు. 2. శ్రీ గాయత్రి మంత్రాలయము, పి. బి. నం. 806. బెంగుళూరు—2.

మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు మరియు నెల్లూరు పిలుపు.

మీ వ్యాధులకు కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ, వైద్యవాచస్పతిని దిగువపోట్ల సంప్రదించండి.

1. మచిలీపట్నం: ప్రతినెల 11 వ తేదీ (ఉ. 9—00 గం. నుండి మ.12—30 వరకు) ఇంద్రభవన్ హోటల్, ఫోన్: 16.
2. ఏలూరు: ప్రతినెల 11 వ తేదీ (మ. 3—00 గం. నుంచి సా. 6—00 గం. వరకు) వసంతమహల్‌లాడ్జి, ఫోన్: 90 ఎ.
3. రాజమండ్రి: ప్రతినెల 12 వ తేదీ. (ఉ. 7—30 నుండి సా. 3—00 గం. వరకు) శాంతినివాస్, ఫోన్: 22 ఎ.
4. బెజవాడ: ప్రతి నెల 13 వ తేదీ ఉ. 7—30 గం. నుండి మ. 3 గం. వరకు) వెల్‌కంహోటల్, సుమతి బిల్డింగ్సు, గాంధినగర్, ఫోన్ : 286.
5. గుంటూరు: ప్రతి నెల 13 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—00 గం. వరకు) ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్ : 181.
6. నెల్లూరు : ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 గం.నుండి మ.12—30గం. వరకు) అజంతా హోటల్, (ట్రంకురోడ్డు, ఫోన్ : 100.

వీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై పెద్యాలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆదిశేరిన వీరి సలహా పొందండి.

గుండె జబ్బు, నరముల బలహీనత, శీఘ్ర సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్ర వ్యాధి, ఉబ్బసము హిస్టీరియా, బొల్లి, సైనస్, బోదవ్యాధి, ఫిస్ట్యులా, మూల వ్యాధి, రక్తం విషమెక్కుట తదితర క్లిష్ట వ్యాధులకు.

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City (India).

10

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖ యిందుమూలముగా అందరికీ ముఖ్యముగా ఏలూరు విద్యుచ్ఛక్తి సరఫరా కార్పొరేషన్ వారిద్వారా విద్యుచ్ఛక్తి ఉపయోగించు వారికి తెలియపరుచునది యేమనగా సదరు విద్యుచ్ఛక్తిశాఖ 10—12—'60 నుండి ప్రభుత్వ ఉత్తరువు నందు నెం. 1755 డి 14—7—'60 మేరకు ప్రభుత్వము స్వాధీన పరచుకోగలదు.

10—12—'60 తేదీ నుండి ఏలూరు విద్యుచ్ఛక్తి సరఫరా కార్పొరేషను శాఖ, సూపరింటెండింగు ఇంజనీయరు ఆపరేషను, ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు విజయవాడ వారి స్వాధీనములో యుండును.

విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించిన అన్ని విషయములను డివిజనల్ ఇంజనీయరు ఆపరేషను ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు ఏలూరు వారి ఆఫీసు నుండి తెలుసుకోవచ్చును.

విద్యుచ్ఛక్తి బిల్లులు, మరియూ నీదరు విద్యుచ్ఛక్తి శాఖకు చెందిన తదితర బకాయిలూ విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు తరపున వసిచేయు బిల్లు కలెక్టర్లకుగాని విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు కార్యాలయము ఏలూరు వద్దగాని చెల్లింతవలయును.

(సం.) సి. ఎస్. అవధాని,
సూపరింటెండింగు ఇంజనీయరు,
ఆపరేషను, విజయవాడ.

సి. పి. డబ్లియు. డి. మద్రాసు

మద్రాసులో పైల్ ఫౌండేషన్—సెంట్రల్ ఎక్సైజు ఆఫీసు బిల్డింగు నిర్మింపు నిమిత్తం సి. పి. డబ్లియుడి. అప్రూవుడు, ఎలిజిబుల్ కంట్రాక్టర్ల నుండి, స్టేట్ పి. డబ్లియు. డి. ఎం. ఇ. ఎస్. రైల్వేల అప్రూవుడు యేటు తరగతికి చెందిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు ఆయిటం రేటు టెండర్లు ఇండియా ప్రెసిడెంటు తరపున మద్రాసు 10, కిల్‌పాక్, సి. పి. డబ్లియు. డి. మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్తు) ఎగ్జిక్యూటివ్ యింజనీరుచే 29—12—60 సా. 3 గం. వరకు కోరబడుతున్నవి. ఎస్టిమేటుఖరీదు రు. 1,80,336/— ధరావతు సొమ్ము రు. 4508/— టెండర్లు ఆదే రోజు సా. 3—15 గం. ఒ. తెరవబడును. ధరావతు సొమ్ము మద్రాసు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో చెల్లించి పడుచలాను టెండరులో జతపరిచి పంపవలెను. టెండరు పారములు కంట్రాక్టు యితర షరతులు ఆయన ఆఫీసువద్ద సా. 5 గం. వరకు పనిరోజులలో 27—12—60 వరకు ఎస్టాబ్లిష్‌మెంట్ సర్టిఫికెట్ సాక్ష్యాధారము, క్రమమైన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపించి, రు. 10/—లు, చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును. పైవిధముగా ధరావతు సొమ్ము లేకుండ పంపే టెండర్లు వెంటనే నిరాకరించబడును. డి. ఎ. : 926 (64) 60.

నాకాన్స్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగా 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి, పరమహంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదపుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింప జేయుటయేగాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ.సీసా రు 3—75 పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్‌హౌస్,
విజయవాడ—2.

వివిధవ్యాసానుబంధం

నుడికారం-చమత్కారం

రచన:
శ్రీ యామిజాల పద్మనాభస్వామి

‘కుందనపు బొజ్జయ్యగారు’—
‘హిరణ్యగర్భుడు’—

చూడండి! యీ రెండు పదాలలో ఏది ‘చమత్కారంగా ఉందో! ఏది నిండుగా ఉందో!—

‘హిరణ్యగర్భుడు’ అనేది నిండైనపదంఅనీ, ‘కుందనపు బొజ్జయ్యగారు’ అనేది చమత్కారంగా ఉందనీ అంటారు చదువుకున్నవాళ్ళు. హిరణ్యగర్భుడు అన్నా, ‘కుందనపు బొజ్జయ్యగారు’ అన్నా చదువుకోని వాళ్ళకితెలియకపోయినా ‘బొజ్జయ్యగారు’ అనేసరికి ఏదో ‘గమ్మత్తుగా ఉంది యీపేరు’ అని అనుకుంటారు. రెంటికీ ‘బ్రహ్మ’ అనే అర్థం.

మళ్లీ ‘కుందనపు బొజ్జయ’ అంటే అదేమిటో వెల్తిగా వినిపిస్తుంది, చదువుకోని వాళ్లకి కూడా. ఆ పదానికి పొందుపరింపింది ‘గారు’—ఏమంటారు ?

‘గారు’ మన్ననకోసం వాడుతూ వస్తున్నారు. కవి గ్రంథాలలో ‘గారు’ తగిలించి మిటా వాడినట్టు కనిపించదు. ఎంతవ్యక్తికేనా ఏకవచనాంతంగా ప్రయోగించడమే చూడ వొతుంది.

‘కుంతి’ అనేదానికి బదులుగా ‘కుంతిగారు’ అనీ, ‘ధర్మరాజు’ అనడానికి మారుగా ‘ధర్మరాజుగారు’ అని ‘గారు’ తగిలించి వాడితే అదేదో గాభరా పుట్టుకొస్తుంది కదుపులోంచి, వినడానికి రాళ్ల తోకొట్టినట్టో, ముళ్లలో పడినట్టో అనిపిస్తుంది.

హిరణ్యగర్భుడుగారు అంటేకూడా తద్వత్తే. మరి ఆ బ్రహ్మకి అర్థంచెప్పే—

‘కుందనపు బొజ్జయ’ కి ‘గారు’ తగిలించకుండా వాడినా కష్టంగానే వినిపిస్తుంది. ‘గారు’ చేర్చితే ఎక్కడలేని నిండూ వస్తుంది. ఒక నిండైన విగ్రహం సజీవంగా ఎదుట ప్రత్యక్షమైనట్లు ఒక పవిత్రానుభూతి కలుగుతుంది. పమీర కుమార విజయంలో అనుకుంటాను యీ ప్రయోగం ఉంది. తిమ్మన (పుష్పగిరి) ప్రయోగించాడు.

ఇలాటి నిండుతనం అనడానికీ, వినడానికీ కల్గించేదే ‘నుడికారం’ అని అనుకుంటాను. ఈ నుడికారం తెలుగు కైతకన్నెకి సహజ రూపలావణ్యమైన అలంకారం. దానిలో చమత్కారం మురిసిస్తూ ఉండడం ఒక ప్రత్యేకత.

శ్రీనాథ మహాకవి యీలాటి నుడికారాలు తన గ్రంథాలలో చాలా వాడాడు.

‘హరవిలాసం’లో బాల్తెంతరాలి వేషంతో వచ్చిన పార్వతి చిరుతొండనంబి భార్యతో:

‘కానరుడుగాక, కన్నులు
గానేమిటివాడు చిరుతనయుని జంపన్
మానవతీ! మగవాడో ?
మ్రానో ? అనుమాట వేటి మాటయె ఘూమా’— అని అంటుంది.

ఎక్కడి మగవాడు వీడు. కళ్లు కనిపించక పోతే ఏగానేగాని మనోనేత్రం లేదా.వాడికి ? అది కాక చవామాటలా మోసి కన్న తల్లిని మప్పు. నీ కొడుకు బాగోగులా, బాధ్యతా నీది! వాడెవడు చంపడానికి ? వీడు మనిషా ? మానా ? — అక్కడా, అధికార ప్రకటన — రెండూ స్ఫురిస్తున్నాయి దానిలో—మంచీ, చెడ్డా తెలుసుకోలేని మనిషివల్ల సంఘానికి అపకారమేగాని ఉపకారం లేదు. ఆలాటి వాడికంటె మానే నయం—ఎందుకేనా ఉపయోగిస్తుంది. వీడు మాను కంటె నిక్కృష్టుడు. యీలాటి వాడిమాటలు లక్ష్యపెట్టకుమా ?. అని హెచ్చరిక.

మగవాడు మగువకు పురుషార్థాల సాధనలో ఆలంబం. తానెంత అధికారి అయినా మగువ సలహా కూడా తీసుకోవాలి. అందుకే—

‘ధర్మేణ, అర్థేన, కామేన నాతిచరామి’ అని పెండ్లినాడు అగ్నిసాక్షిగా ప్రమాణంచేసి చెప్తాడు. ఇల్లాలు పురుషార్థ సాధనలో చేయూత. కాని, మార్గదర్శి పురుషుడు. కనుకనే యింటికి పురుషుడు ‘యజమాని’ అవుతున్నాడు. సాధించవలసే పురుషార్థం గృహ జీవితానికి ఆపత్తిని కలిగించేదా ? శ్రేయస్కరమా ? అని వివేచించి మరీ కంకణం కట్టుకోవాలి. అదే ఆలోచనా లేకుండా ముందుకి మోరతోపుగా పోతే అనర్థానికి గురికావలసి వస్తుంది. యింతకీ ‘బాధ్యుడు’ తానవుతాడు. కనుక చేసేపనిలో జ్ఞానలవదుర్విదగ్ధుడుకాక వివేకం కలిగి ప్రవర్తించాలి. ఆ వివేకం లేకపోతే వాడు మగవాడా ? మానా ? అని అంటారు పెద్దలు. ఇంతకంటే విశిష్టమైన అర్థం ఉండవచ్చు. కాని యీ మాత్రం దీనికి వ్యాఖ్యానించాలనుకుంటాను. ఆదేస్ఫురించేట్టు—

‘నీ కొడుకుని చంపడానికి ప్రోత్సహిస్తున్న యీ మగవాడు మగవాడిలా కనిపించడు. మానుగాబోలు’— అని పార్వతి అంటుంది.

‘హరవిలాసం’లోనే ఇంకో కథలో—

నారదుడు మేనకా హిమవంతులతో అంటాడు, గౌరీ కల్యాణ సందర్భంలో,—

‘అత్తయును మామయును లేనిరిత్తయింట
మనువు మనిపెడు నీయింతి మగనితోడ’—

పార్వతి శివుణ్ణి పెండ్లాడి వెళ్లేయిల్లు ‘రిత్త యిల్లు’ అత్త దండనా, మామదండనా లేని యిల్లు. లోకంలో ఏ మహారాజు కూతురికైనా అత్తవారియింట అత్త, మామల సేవా విశేషాలు ఉండి ఉంటాయి. సీతాదేవి శ్రీరాముణ్ణి పెండ్లాడి వెళ్లాక కౌసల్యా దశరథులు చాలా కాలం జీవించి ఉన్నారు. అత్తామామా యిద్దరూ ఉండక పోయినా ఒకరయినా ఉంటారు. ఎవరూ లేకపోయినా అది అత్త వారి యిల్లే. అత్తా మామా లేకుండా తన మగడు ఆకాశం మీంచి అవతరించాడా ? తను వెళ్లేసరికి వారు పరమ్ పదించేనా ఉండాలి.

‘మీ పిల్ల పండుగకి అత్త వారింటినుండి వస్తుందో ?’

‘ఏమి వదినా ? పిల్లని అత్తవారు యీమధ్యనే తీసుకు వెళతారట.’

‘ఏమో! మీ అమ్మాయి అత్తవారింట సుఖపాగ ఉందా ?

‘ఏం లక్ష్మీ! అత్త వారింటినుంచి ఎప్పుడు వచ్చావే?’—యిలా అంటూ ఉండడం లోకంలో ఉన్నదే—

కానీ, పార్వతీదేవికి యీ ఆనవాయితీ పట్టలేదు. ఆ మహాదేవి శివుణ్ణి పెండ్లాడుతుందేగాని వెళ్లేయిల్లు అత్తవారిల్లు కాదు.

ఆ యిల్లు ‘అత్తా మామా లేని రిత్తయిల్లు’ అంటే అత్తమామలేనిది అనే గాని సర్వశూన్యం అని అర్థంకాదు.

శివుడు సృష్టికర్తలలో ఒకడు. సృష్టించిన సందర్భంలో రుద్రాక్ష్యుడు. తల్లీ, తండ్రీ అని ప్రత్యేకంగా లేనివాడు. కనక ఆ మహాదేవుని యింట పార్వతికి మాట వాసికేనా అత్తామామా లేరు. ఆ యింటికి వెళ్లాక సంసారం అంతా తానే దిద్దుకోవాలి. కావలసే దంతా తానే సర్దుకోవాలి, సమకూర్చుకోవాలి. ఆ యింటికి తానే పెద్ద. తన మనువుకి సర్వమూ శివుడే. ఆయన మహారాజు! తాను మహారాజ్ఞి. తన మాట వేద వాక్యం. ఆ యింటికి సర్వాధికారిణి తానే అవుతుంది. యీ అదృష్టం అందరికీ పట్టుతుందా ?

కాని యిక్కడ నారదుడు కొంటెతనంగా కూడా యీ మాట అన్నాడా ? అని అనుకుంటాను.

ఏ యింటికి వెళ్ళినా వయస్సు మళ్లిన అత్తగారు కోడలిని ఏదో అంటూ బుగ్గలు నొక్కుతూ ఉంటుంది, ఏమీ తోచక పోతే.

‘ఎందుకలా గోళ్లు గిల్లుకుంటూ కూర్చుంటావూ ? రెండు విస్తరంటలేనా కుట్టకూడదూ ?’— అని ఆజ్ఞాపిస్తుంది. ఇంకోరకం అత్తగారయితే పొరుగున ఉన్న ఆమెను గోడ దగ్గరికి పిలిచి—

‘అదేమిటోనమ్మా! యిప్పటి కోడళ్లు వచ్చారన్న మాటేగాని పొయ్యిలో నిప్పేనా చెయ్యలేరు. మానెడు బియ్యం ఉడికే గిన్నె పొయ్యి మీంచి దింపలేరు. ఆదేమి సుకుమారి తనమో తల్లీ!.. నడుస్తూ నడుస్తూ ఎక్కడ పడిపోతారో అనే భయం వేస్తుంది. అవేం వడకలో! మాటరానే రాదు నోటంట’ — అని ఏవేవో ఎల్లించుకుపోతుంది. ఎంత పనిచేసినా ఏదో తప్పుపట్టడం, కోడల్ని ధుమధుమ లాడుతూ చూడడం, విసవిసలూ, రొసరొసలూ — ఇవన్నీ సామాన్యంగా సంసారుల యిళ్లల్లో ఆ నాటి నించీ ఉండేవే ఏమోమరి. అయితే,తాను కోడలుగా బ్రతుకు బండి యెలా యీడిచిందో అనేది మరిచిపోతుంది, అత్తగారయే సరికి. తాను వయస్సు మళ్లి కొడుక్కి పెళ్లికాగానే అత్తగారై కూర్చుంటుంది. అత్తగారి పాఠాలన్నీ తాను కోడలిమీద ప్రయోగిస్తుంది. నారదుడు త్రిలోక సంచారి. ఇలాటి అనూహ్యత్వాలు అక్కడక్కడ చూసి ఉంటాడు. ‘మీ పిల్ల అత్తవారింట యెంత పోరు పడవలసి వస్తుందో అని విచారించకండి! అలాటి బాధలేమీ ఉండవు’—అని

‘అత్తయునూ, మామయునులేని
రిత్తయింట’—మీ అమ్మాయి హాయిగా మగనితో మనువు వెళ్ళిస్తుంది అనిఉద్దేశించి ఉంటాడు.

అయితే, యిదంతా చమత్కారం అనిపాదు నేననేది. కాని, యీ మాట మాత్రం వివరించి అర్థంచేసుకుంటే కాస్త నోటి పడితనం ఉండే అత్త అనిపించుకున్న వారికి ఎత్తిపొడుపు అవుతుందనేది సుస్పష్టం!. . . నారదుడు అన్నాడు మనమేమి చెయ్యగలం!

‘తరుణీ! ఆత్మప్రతాప సంతప్తుజేసి
వుప్పు వారాశుడగ్నికి బుద్ధిసెప్పె—
ఆత్మవత్సర్వభూతాని అనెడి నీతి
సన్యతాపంబు శిఖి మానునట్లుగాక’

—ఇది‘శృంగార నైషధం’లోనిది. నలుడు దమయంతితో అంటున్నాడు. దానిలో ‘బుద్ధిసెప్పె’ అనేది చురుకైన నుడికారం—

ఎవరైనా లోకంలో కాని పనిచేస్తే వారికి తగిన శిక్ష చేసేప్పుడు యిలా అనడంలోక ధర్మం.

‘నీకు ఒకమారు గట్టిగా బుద్ధిచెప్తేగాని యీ తెగులు కట్టదు—

‘బాగా బుద్ధిచెప్పవురా వాడికి’—

‘నీకెంతని బుద్ధిచెప్పాలిరా’ — యిలా అంటాము.

మంచిని మరచిపోయి పెడమార్గాన పడ్డ వాణ్ణి మంచిదారికి తెచ్చే విధానం అవలంబించడం ‘బుద్ధిచెప్పడం’ మంచిని బోధించడం అని సారం.

అగ్ని అందరినీ తన సెగలో బాధిస్తాడు. అలాటి అగ్నికి మన్మథుడు తన ప్రతాపం మూలంగా తాపంకలిగించి బుద్ధిచెప్పాడు.ఏమిటా బుద్ధి ?

‘ఆత్మవత్సర్వభూతాని’— అన్ని జీవులూ తనవంటివే అనుకో—ఎవరినీ బాధపెట్టకు. నీ శరీరంమీద నీకుండే అభిమానం ఎదటివాళ్లకీ ఉంటుంది ఒకడు తిట్టితే నీకెంతబాధగా ఉంటుందో నువ్వు తిట్టితే వాళ్లకీ అంత బాధగానే ఉంటుంది. నా మీద నీకెంత గౌరవమో ఆభావం ఎదటివాళ్లకీ అంతే అనుకో!

‘నీ మంటలతో ఎదటివాళ్లని తపింపచేస్తూ నువ్వు సంతోషిస్తావా? చూడు నా ప్రతాపం! ఇప్పుడు నువ్వు ఏమైనట్టయ్యా ఓ అగ్నీ! అబ్బ! అంత బాధగాఉందేం? నీవల్ల యితరులు బాధ పడినప్పుడో?— జాగ్రత్త ? ఇటుపై ఎప్పుడూ ఎవ్వరినీ తపింపచెయ్యకు.’

‘తాడితన్నినవాణ్ణి తలదన్నినవాడు ఉంటాడు’—అన్నట్టుగా అగ్నిని మన్మథుడు తాపసంతప్తుణ్ణి చేశాడు. అంతవాడికి కూడా తపించే దురవస్థ పట్టింది. అదీ బుద్ధి చెప్పడం!—

ఇక యిటుపై అగ్ని యితరులను తపింపచెయ్యడం మానుతాడో, లేదో అనవసరం గాని యీ నీతిమాత్రం మన్మథుడు పాఠం చెప్పాడు. బుద్ధిమంతుడైతే మానాలి.

ఇలా ఉంటాయి యీనుడికారాలు. వివరిస్తే విశేషమో, అవిశేషమో, చమత్కారమో ఏదో వస్తుంది. కాని అంతా చెప్పుకునే, ఆనందించే సత్తా పాఠకుడికి ఉండాలి.

పుస్తకం చదవడం ‘గుడ్డెద్దు చేలోపడ్డట్టు’ పుటలు తిప్పడంకాదు. మన పూర్వులు యీనాటి వరకూ నిల్చున్న పుస్తకాలు వ్రాసి మనకోసం విడిచిపెట్టి వెళ్లిపోయారు. వాటిలో కొన్ని భాగాలు అప్పటి అప్పటి పాఠశాలల్లో చదువుకుంటూన్న విద్యార్థులకు పాఠ్యగ్రంథాల్లో వేస్తున్నారు. కాని యేంలాభం? ఆ నిధులను పెల్లగించి ‘మా పూర్వులు మాకోసం యిలాటి అమూల్య రత్నాలు విడిచిపెట్టి వెళ్లిపోయారే!’ అని కృతజ్ఞతతో ఆ భాగాలు చదివిఅర్థంచేసుకుంటూన్న విద్యార్థి కనుపించడు. నేననుకుంటాను, పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు అలసతగా ‘నోట్సు’ మీద ఆధారపడి ‘మార్కు’లకోసం పుటలు తిప్పేస్తూ కాలం వెళ్లించే వారవుతున్నారేమో అని.సంస్థలు ఏవో అవిర్భవిస్తూనే ఉన్నాయి. అవి ఏమి చేస్తున్నాయో తెలియదు. ఒకటి మాత్రం తెలుస్తోంది. అంధపరంపరాన్యాయంగా వస్తూన్న పుస్తకాలకి ఉత్తమ గ్రంథాలుగా నిర్ణయించే ‘తీర్పు’ల మీద ఆధారపడి వేలకి వేల రూపాయలు బహుమతిగా యిచ్చేస్తున్నాయి. అలాటి అనిష్ట వ్యవహారానికి సంబంధించి యిటీవల ఒకపుస్తకం రెండువేల రూపాయల బహుమతి పొందింది. దాని ఉత్కృష్టత ఏపాటిదో త్వరలో తెలియచేస్తాను. చదువరులు ఓపిక పట్టవలసిందని కోరుతూ దీన్ని ముగిస్తున్నాను.

తిరువణ్ణామలై దేవాలయంలోని ఒక విగ్రహం
—ఫొటో: హేరీమిల్లర్

మధురగాయని కుమారి గోపాలరత్నం

కుమారి శ్రీరంగం గోపాలరత్నం గానమాధురి ఆకాశవాణి తెలుగు శ్రోతలకు సుపరిచితమే. భక్తిరంజని కార్యక్రమంలో దాదాపు ప్రతి ఉదయమూ ఆమె గీతాలు ప్రసారమవుతూనే వుంటాయి. భగవత్కటాక్షంవలన లభించిన సంగీతాన్ని భగవన్నుతికే ఆమె అంకితంచేసింది. లలితసంగీతంలోవలె, శాస్త్రీయ సంగీతంలోకూడా పాండిత్యంతోపాటు మాధుర్యాన్ని, లాలిత్యాన్ని పోషించడం యీమె విశిష్టలక్షణం. ఈమె కచేరీలు విన్నవారికే విషయం సువిశదం. గాత్రసంగీతంలోనే కాక, వీణావాదనలో కూడా ఆమెకు అరుదైన ప్రతిభావ్యుత్పత్తులున్నాయి. ఆమెతో పరిచయాన్ని ప్రశ్నోత్తరాలరూపంలో యీ దిగువ పొందుపరుస్తున్నాము.

ప్రశ్న: రత్నంగారూ మీ వయస్సు ఎంతండీ ?

జవాబు : నాకు యిప్పుడు 22 సంవత్సరా లండి.

ప్రశ్న : సంగీతవిద్య మీకు వంశానుగతంగానే వచ్చిందా ?

జవాబు : మా నాన్నగారి తాతగారు గాయకుడు. అంటే వృత్తిరీత్యా గాయకుడని కాదు కాని తరంగాలన్నా, యితర భక్తిగీతాలన్నా ఆయనకు విపరీతమైన అభిమానం, అభిలాష. మా నాయనమ్మ చాలచక్కగా పాడేది. ఆవిడ పేరు కూడా గోపాలరత్నమే. మా నాన్నగారు గొప్ప సంగీతాభిమాని. అనేక వాద్యాలను

ఆయన అభ్యసించారు.నేను చిన్నతనం నుండి అన్నిరకాల సంగీతాలను ఎంతో ఆసక్తితో వింటూవుండేదాన్ని. అన్నిరకాల పాటలనూ, ముఖ్యంగా భక్తి గీతాలను పాడటానికి మా పెద్దమ్మ నన్ను ప్రోత్సహిస్తూవుండేది.

ప్రశ్న : మీరు మొదటినుంచి శాస్త్రీయ సంగీతం ఎవరిదగ్గర అభ్యసించారు. ?

జవాబు : గాత్ర సంగీతం, వీణ కూడా నేను శ్రీ కవిరాయుని జోగారావుగారివద్ద నేర్చుకున్నాను. ఆయన విజయనగరం సంగీత కళాశాలలో అభ్యసించారు. వారి పూర్వీకులు విజయనగర సంస్థానంలో ఆస్థాన విద్వాంసులుగా వుండేవారు. ఆయన యిప్పుడు విజయవాడలోని ప్రభుత్వ సంగీత కళాశాలలో వీణ అధ్యాపకులుగా వుంటున్నారు. నేను 1952 నుంచి సంగీతాభ్యాసం ప్రారంభించాను. 1956 లో డిప్లొమా తీసుకున్నాను.

ప్రశ్న : మొట్టమొదటగా మీరు ఎక్కడ కచేరి జరిపారు. ?

జవాబు : 1952 నుంచి కూడా సభలలో పాడటం నాకు అలవాటే. అప్పట్లో నేను చదువుకుంటూ వుండేదాన్ని. 1953 నుంచి రేడియో లలిత సంగీత కార్యక్రమాలలో పాల్గొంటున్నాను. 1957 లో నేనుఆకాశవాణి నిలయ విద్వాంసురాలుగా చేరాను.

ప్రశ్న : మీ గురువుగారుకాక, యింకా మిమ్మల్ని ప్రోత్సహించినవా రెవరు ?

జవాబు : డాక్టర్ పినాకపాణిగారు నాకు ప్రోత్సాహమిచ్చారు.ఎం. ఎల్. వసంతకుమారి, సెమ్మన్ గుడిగార్ల సంగీతమంటే నాకు ఎంతో గౌరవాభిమానా లున్నాయి. 1954 లో విశాఖపట్నంలో అరియక్కుడి రామానుజం అయ్యంగార్ జరిపినపాటకచేరీని నేను ఎప్పటికీ మరిచిపోలేను.

ప్రశ్న : మీరు జరిపిన పాటకచ్చేరీలలో ముఖ్యమైనవాటిని కొన్నింటిని చెబుతారా ?

జవాబు : మద్రాసు సంగీత అకాడమీ, మైసూరు పత్స, శ్రీరామ మందిరం, ‘సేతూరు’లలో నేనుజరిపిన కచేరీలు నా స్మృతిపథంలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ప్రసిద్ధ వాయులీన విద్వాంసులు శ్రీ చౌడయ్యగారు నన్ను ప్రోత్సహించారు. దక్షిణభారతంలోని అనేక మంది ప్రసిద్ధసంగీతవిద్వాంసులు ‘సేతూర్’ను సందర్శిస్తూ వుంటారు. దేవదాసం దేవస్థానంలో కచేరి జరపడానికై ‘సేతూరు జమీందారు’గారు నన్ను ఆహ్వానించడం నిజంగా నాభాగ్యం. చిత్తూరులో పాటకచేరి జరిపేందుకుకూడా నన్ను ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు నన్నెంతో ప్రోత్సహించారు. తిరువయ్యారు త్యాగరాజారాధనలో పాల్గొనడం నా జీవితంలో మరొక గొప్పసంఘటన.

ప్రశ్న : కూచిపూడి సంగీత సంప్రదాయాన్ని మీరు ఎక్కువగా ప్రచారం చేస్తున్నారటకదూ ?

జవాబు : శ్రీ ఓలేటి వెంకటేశ్వర్లుగారు ప్రచారంలోనికి తెచ్చిన కూచిపూడి బాణీ అంటే నాకు చాలా అభిమానం. ఆంధ్రలో నేను ఎక్కడ ఏ సందర్భంలో పాటకచేరీ జరిపినా కూచిపూడిబాణీలో కనీసం ఒక్కపాటనైనా తప్పకుండా పాడతాను. ఆ పాటలు పాడకుండా కచేరీ రక్తికట్టదు. ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు యీ విషయంలో నన్ను ఎంతో ప్రోత్సహిస్తూ వుంటారు. ఆకాశవాణిద్వారా యీ పాటలను ప్రచారంచేసే అవకాశం లభించడం నా అదృష్టం. మద్రాసు సంగీత అకాడమీ సమావేశం సందర్భంగా శ్రీ విస్సా అప్పారావుగారు, డాక్టర్ వి. రాఘవన్‌గారు నన్ను మద్రాసు శ్రోతలకు పరిచయం చేశారు.

ప్రశ్న : మీరు హరికథలు కూడా చాలా చక్కగా చెబుతారట నిజమేనా ?

జవాబు : అవునండీ. నేను యీ విద్యను నా చిన్నతనంలోనే నేర్చుకున్నాను. మా తాతగారి తమ్ముడు ‘కృష్ణలీలలు’ హరికథ వ్రాశారు. ఆ హరికథను సభలలో గానం చేసేదాన్ని. అప్పట్నుంచే నాకు సభాకార్యక్రమాలతో, కచేరీలతో సంబంధం ఏర్పడింది.

ప్రశ్న : మీరు మీ సంగీతాన్ని ఎలా పెంపొందించుకుంటున్నారు.

జవాబు : నేను చేస్తున్న వుద్యోగమే నాకు ఎన్నో అవకాశాలను కల్పిస్తుంది. అనేక రకాల సంగీతాన్ని, కీర్తనలను నేర్చుకునేందుకు యీ వుద్యోగంలో నాకు అవకాశం వుంది. ఈ యేడు రేడియోసప్తాహం సందర్భంలో నేను ఒక ప్రత్యేక నృత్య సంగీత కార్యక్రమాన్ని కూడా యిచ్చాను. తమ నృత్యప్రదర్శనలలో ప్రధానగాయనిగా నన్ను క్రిందటి సంవత్సరం పద్మభూషణ ఆహ్వానించారు. మొన్న అక్టోబరునెలలో ముఖ్యంగా రాజాగారి కుమార్తెలు మద్రాసులో ప్రప్రథమంగా నృత్యప్రదర్శన యిచ్చినప్పుడు పాడేందుకు నన్ను ఆహ్వానించారు. కాని పరిస్థితులు కలిసి రాకపోవడంవలన నేను యీ రెండు అవకాశాలను జారవిడుచుకోవలసివచ్చింది. తెలుగులోనేకాక యితర భాషలలో కూడా — ముఖ్యంగా పదాలను,జావళీలను నేను నేర్చుకోగలిగాను. నేను ఆకాశవాణిలో కచేరీ జరుపుతూవుండగా ఒకసారి కె. ఎస్. వెంకటరామయ్యగారు కూడా విన్నేశారు. ఆయన ఆశీర్వాదంవలన పదాలు, జావళీలపట్ల నా అభిమానం మరింత పెరిగింది. నేను నా కార్యశీల నిలపగలిగేందుకై నాకు మొదటినుంచీ ఎంతో ప్రోత్సాహం యిచ్చిన నా స్నేహితురాలు కె.రేణుకకు నేను ఎంతో ఋణపడివుంటాను. ఆమెకు యీ సందర్భంలో నా కృతజ్ఞతను తెలుపుకోవలసి వున్నది.

ప్రశ్న: ఇప్పట్లో మీరు ఏదైనా ముఖ్య కచేరీ జరప బోతున్నారా ?

జవాబు: ఆండాల్ రచించిన తిరుప్పావైకు తెలుగు అనువాదమైన ‘సప్తపది’ని ధనుర్మాసంలో గానం చేయడానికై నన్ను ఆహ్వానించారు. ఈ సప్తపదులకు నేను న్యాయం చేకూర్చగలనే ఆశిస్తున్నాను.

మన విదేశాంగ విధానంలో మార్పు అవసరమా?

రచన:
శ్రీ బులుసు వెంకట సుబ్బారావు

నియంతృత్వం, దురాక్రమణ, విస్తరణవాదం ప్రబలమై,ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితి నానాటికి విషమిస్తున్న నేటిపరిస్థితుల్లో భారతదేశపు శాంతిసంధాయక మైన వైదేశిక రాజనీతి విధానానికి పరీక్షాసమయం వచ్చిందని చెప్పవచ్చు. చైనా దురాక్రమణ సంఘటననాటినుండి అనేకమంది సామాన్యులు, అసామాన్యులుకూడా మనవిధానాన్ని తీవ్రంగా విమర్శించి, ఇప్పుడైనా మేలుకొని ఈ పద్ధతిని విడచి ఇతరదేశాలమార్గాన్ని అవలంబించాలని హెచ్చరిస్తున్నారు. అయితే భారతదేశ తత్త్వానికి అనుగుణమైన మహత్తరశాంతియుత విధానంలో విశ్వాసాన్నుంచి, అచంచలదీక్షతో కృషిచేస్తే మనప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సకలదేశశుభంకరమైన సత్ఫలితాల నొసగి అంతర్జాతీయరంగంలో శాంతిని పెంపొందింపచేయగలదని దూరదృష్టితో చూస్తే తెలుస్తుంది. ఈ కఠిన పరీక్షాసమయంలో ప్రపంచానికి ఏకైక ఆశాకిరణంగా భావింపబడుతూన్న మన శాంతివిధానంలో మనకే విశ్వాసం నశించి, వేరొక విధానం కొరకు అన్వేషణ ప్రారంభిస్తే, తత్పరిణామాలు అభిలషణీయమైనవిగా ఉండలేవు. మన విదేశాంగవిధానంలో తప్పటడుగు వేస్తే దేశంలో ప్రణాళికలద్వారా ప్రారంభింపబడిన మహత్తరనిర్మాణ కార్యక్రమాలన్నీ నాశన మవడమే కాక అంతర్జాతీయరంగంలో నేడు ఉన్న ఒకే ఒక వెలుగురేఖను ఆర్పివేసినవార మవుతాము. ఏవిధానాన్ననుసరించి ఇంతకాలం గర్వించి ఇతరుల విధానాలలోని దోషాలను సరిదిద్ది సర్వదేశాలకు ఆదర్శప్రాయంగా వెలిగేమో ఆవిధానాన్నే క్షణికోద్రేకాలతో విడనాడినట్లయితే మన కార్యదీక్ష, శాంతిప్రియత్వం, అహింసా తత్త్వం, అన్నీ ఇతరులచే హేళనచేయబడే ప్రమాదం ఉంది. అనేకమంది ఈ విధానాన్ని విమర్శించినమాట నిజమే! ఈ విమర్శలందు కొన్నిమాత్రం హృదయపూర్వకమైనవి. అనేకం, అనేకరాజకీయప్రయోజనాలను సాధించడానికి ఉద్భవించినవి. కొన్ని మాత్రం, నిర్మాణాత్మకమైనవి, తక్కినవి కేవల విమర్శనాత్మకమైనవి. ప్రపంచచరిత్రను సునిశితంగా పరిశీలించి, తదనుభవంతో చేసినవి చాలా తక్కువ. మిగతావన్నీ చరిత్ర పాఠాలను నేర్వనివారు క్షణికోద్రేకాలు, రాజకీయపక్షప్రచారాలకు సృష్టించినవి. ఏంచినవిమర్శలు సూక్ష్మదృష్టితో పరిశీలించి, సమయోచితంగా మనం మెలగాలి. ఎటువంటివైనా ఈ విమర్శలన్నీ కేవలం రాజకీయ [illegible] దేశ ప్రజలందరికి సంబంధించినవి కనుక వాటిని జాగ్రత్తగా పరిశీలించి, వానిలో [illegible] మనం నేడు అనుసరిస్తున్న విధానంలో సరిదిద్దాలి, [illegible] ఒక స్థిరమైన అభిప్రాయానికి రావాలి. సంగ్రహంగా ఈ విమర్శలందలిముఖ్యాంశాలను,విమర్శకులసూచించిన ఇతర మార్గాలను పరిశీలించి, మన వైదేశిక రాజనీతివిధానాన్ని మననంచేసుకొని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, మనవిధానాన్ని మార్పు చేయడం ఎంతవరకు అవసరమో పరిశీలిద్దాం.

సూక్ష్మంగా పరిశీలిస్తే శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచార్యులు మొదలైనవారు చేస్తున్న విమర్శ కేవలం మన వైదేశికరాజనీతికే సంబంధించినది కాదు, అని తెలుస్తుంది. వారి విమర్శ దేశీయ, విదేశీయ విధానాలకు, ఆర్థిక రాజకీయ విధానాలకు కూడా అన్వయిస్తుంది. మహానుభావుల భావాలు సాధారణంగా మనకు అర్థమయేవి కాకపోయినా, ఈ విషయంలో మాత్రం అసాధారణమైన స్పష్టత కనబరచి, తమ సూచనలను అందచేసిన శ్రీ రాజాజీ అభినందనీయులు. నేడు అధికారంలో ఉన్న రాజకీయపక్షం, దాని ప్రధాన నాయకుడైన నెహ్రూ కూడ, మన దేశానికి ఏవిధంగాను సరిపడని సామ్యవాదాన్ని ఆదర్శంగా పెట్టుకొని, ఆర్థిక రాజకీయ రంగాలలో కమ్యూనిస్టు దేశాలవైఖరులనుఅవలంబించేందుకు ప్రయత్నిస్తున్నారని వీరి వర్గంవారి విమర్శ. దేశీయార్థిక రంగంలో సామ్యవాదానికి అత్యధిక ప్రాధాన్యత ఈయబడింది. రాజాజీగారి అభిప్రాయాల ప్రకారం సోషలిజానికి, కమ్యూనిజానికి ఏమీ వ్యత్యాసం లేదు. ఆశయాలలో గొప్ప వ్యత్యాసం లేనిమాట కొంతవరకు వాస్తవమే కావచ్చు. ఆ ఆశయాలను సఫలంచేసుకొనడానికి వాటి మార్గాల నడుమ గల వ్యత్యాసం అస్వల్పమైనది. కమ్యూనిజానికి, సోషలిజానికి నడుమ గల తారతమ్యాన్నే కాక, సోషలిజానికి, మనఆర్థిక విధానంలో లక్ష్యప్రాయంగా రూపొందించుకొన్న ‘‘సోషలిస్టిక్ పేటరన్ ఆఫ్ సొసైటీ’’కి (సామ్యవాద సమాజానురూపమైన సమాజము) నడుమనున్న తారతమ్యాన్ని కూడా ఈ విమర్శకులు గుర్తింప నిరాకరించడం దురదృష్టకరం. ఈ సిద్ధాంతాలు, తారతమ్యాలు వారికి తెలియ వనను కాని, ప్రజలు వాటిని గురించి తెలుసుకొనకుండా వుండాలని తాపత్రయపడుతున్నారు. ఈ విధంగా సోషలిస్టిక్ పేటరన్‌కు, సోషలిజానికి తేడాలేదని, సోషలిజానికి కమ్యూనిజానికి తేడాలేదని, అందువలన మన ప్రభుత్వ విధానం కమ్యూనిజానికి అనుగుణమైనదని ప్రజలకు బోధించడం సమంజసం కాదు. కమ్యూనిజం విప్లవాత్మకమైనది, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనది, సోషలిజం శాంతియుతమైనది. ఉత్పత్తి కార్యక్రమమంతా ప్రభుత్వాధ్వర్యాన ప్రజా సంక్షేమం అత్యధికంగా సాధింపబడే రీతిగా కొనసాగాలని సోషలిజం మూల సిద్ధాంతము. నిర్ణీత ప్రణాళికా పథంలో ఆర్థికపురోగమనాన్ని సాధించి, సమత్వ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడం ఆధునిక సోషలిస్టుల ఆశయం. అయితే మనవిధానంలో సంపూర్ణంగా సోషలిజానికి అనుకరణకూడా గోచరింపదు. వ్యక్తిత్వమునకు, వ్యక్తుల కృషికి, వ్యక్తి స్వాతంత్ర్యానికి వ్యక్తి హక్కులకు, మనదేశంలో స్థానం కలదు. ఆర్థిక రంగాన్నంతా ప్రభుత్వమే ఆవరించేస్తోందన్న ఆరోపణ సత్యదూరం. ప్రభుత్వము ప్రజలుకూడ పరస్పరసహకారంతో దేశాభ్యుదయానికి కృషిచేయడమే మనప్రణాళికల ఆశయం. అందుకే, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలుగా, ఆర్థిక పురోగమన కృషికి పథకాలు రూపొందింపబడినాయి. ఏ రంగంలో వ్యక్తిత్వకృషికంటె ప్రభుత్వకృషి అధిక ఫలదాయకమో, అధిక ప్రజాసంక్షేమకరమో ఆ రంగమందుమాత్రం ప్రభుత్వ ప్రయత్నం జరుగుతుంది. అదేవిధంగా ఏ రంగాలలో వ్యక్తిగతకృషి దేశాభ్యుదయకరమో ఆ రంగాలలో వ్యక్తిగతప్రయత్నం జరుగుతుంది. ఈవిధమైన అపూర్వమైన సమన్వయతత్త్వం మన ఆర్థిక విధానానికి ఆధారభూతంగా ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి సంపూర్ణంగా అనుగుణమైనది. నియంతృత్వంతో కాని ఏకపక్ష ప్రభుత్వంతోకాని సంబంధం లేనిది. శాంతియుతమైనది సత్వర పురోగమనానికి దోహదకరమైనది. ఈవిధంగా వాస్తవికపరిస్థితులను గమనించినట్లయితే ప్రభుత్వం కమ్యూనిజాన్ని అవలంబిస్తోందని విమర్శించడంలోని ఔచిత్యం అతిసులభంగా తెలియగలదు.

ఈ విధంగా యిటువంటి విమర్శయొక్క తత్వాన్ని పరిశీలించిన మీదట మనప్రభుత్వ విధానం కమ్యూనిజాన్ని ప్రోత్సహిస్తున్నదనడంలో ఎంత సత్యముందో మన వైదేశికరాజనీతి విధానంలో కమ్యూనిస్టు దేశాలను ప్రతిఘటించి [illegible] గోచర మవుతుంది. ఈ విమర్శకుల దేశంలో ప్రభుత్వం, ప్రజలు [illegible] ప్రతిఘటించాలంటున్నారు. వైదేశిక రాజనీతిలో [illegible] ‘అమెరికా’ రాజ్యాల [illegible] సహకరించి, ఒక [illegible] ప్రతిఘటించి, [illegible] దేశాన్ని ఎదిరించి, దురాక్రమణనుండి మరల్చి [illegible] రాజనీతి. ఈ సూచన చేసేవారు ప్రస్తుతం జగద్భీతిమైన రెండు మహాసంగ్రామాలను చూసి, ప్రచ్ఛన్న యుద్ధం వలన జనించిన కల్లోల పరిస్థితిలో శాంతికోసం పరితపించే ప్రపంచప్రజలకు భారతదేశంచేయగలిగినమహోపకారాన్ని మరచిపోయారనడానికి నేనుసందేహించను.మనదేశం ఎటువంటిది? భారతీయతత్వం ఏమిటి ? ప్రపంచంలో భారతదేశపు పాత్ర ఎటువంటిది ? అని తర్కిస్తే, ఈ సూచనలోని అనౌచిత్యం సులభంగా గోచరమవుతుంది. ప్రస్తుతప్రపంచంలో భారతదేశంయొక్క కర్తవ్యాన్ని సంగ్రహంగాపరిశీలిద్దాం.

ప్రథమ ప్రపంచ మహాసంగ్రామంపూర్తి అయిన తరువాత అంతటి యుద్ధప్రమాదాన్ని చూచి కూడా, తిరిగి ఆయుధబలంపైననే ఆధారపడి విదేశాంగ విధానాలను కేంద్రీకరించటం వలన పశ్చిమరాజ్యాల శాంతిప్రయత్నాలన్నీ సంపూర్ణంగా విఫలమై, ఘోరమైన రెండవ సంగ్రామం సంభవించింది. ఈ అనుభవం ప్రపంచరాజకీయవేత్తలకు ఉపయుక్తం కాకపోయింది. శాంతి, అహింస అనేవి వేదాంతులమూఢభావాలనిప్రపంచంలో వాటికి తావులేదని నిరూపించేందుకే అన్నట్లుసాగింది, రెండవ మహాసంగ్రామం. దేశాల నడుమ అభిప్రాయభేదాలు, వివాదాలు సంభవమయితే, సంగ్రామమే ఏకైకశరణ్యమని ఇంకొక మార్గమేమీలేదనీ, వేరొకవిధానాన్ని కనిపెట్టేందుకు మానవులు అసమర్థులనీ, ప్రాక్ పశ్చిమ రాజ్యాలు ఈ యుద్ధంద్వారా ఋజువు పరిచాయి. అయితే, ఏ యుద్ధం వలన సమస్యపరిష్కారమై, శాంతి నెలకొనగలదని, ప్రపంచంలో యింక యుద్ధాలే వుండవని అనుకున్నారో ఆ కలుగా నప్పగిల్లు జొచ్చింది. యుద్ధం పరిసమాప్త మయినతరువాతశాంతిసమాలోచనలసమావేశంలోనే ముఖ్యదేశాల నడుమ అభిప్రాయభేదాలు సాక్షాత్కరించాయి.ఏ భేదాలను పరిష్కారం చేసుకోవడం కొరకు లక్షలప్రజలను, దేశాలను, మహానగరాలను, పట్టణాలను, పల్లెలను విధ్వంసం చేసి, మానవతత్వానికే తలవంపులు తెచ్చే ఘోర సంగ్రామానికి సిద్ధపడ్డారో, ఆ భేదాలే యుద్ధానంతరం ఇంకా తీవ్రరూపంలో భయానకంగా తిరిగి సాక్షాత్కరించేసరికి నిర్వేదం, ఆవేదన, శాంతికోసం తపన, భయం, మానవమానసాలను పంకిష్ఠింపచేశాయి. ఈ యుద్ధమయితే, యింక యుద్ధాలు ఉండవు అన్న ఆశతో రెండవ యుద్ధానికిసిద్ధమయ్యారు వివిధ దేశాల నాయకులు. ఈ యుద్ధం సంభవిస్తే, యింక యుద్ధాలే ఉండబోవు అన్న మహాభయం—నిరాశ—ఈప్రచ్ఛన్న యుద్ధకాలంలో ప్రజలనుభీతావహులనుచేస్తున్నది ఎందువలన ? నేడు కనిపెట్టబడిన అత్యాధునిక మారణాస్త్రాలు ప్రపంచాన్నంతాతుడిచిపెట్టడానికి సమర్థమయినవి. ఒక మీట నొక్కితే ఒక మహాస్త్రం మనోవేగంతో వెళ్లి కోట్లకొలదీమందిని నాశనంచేయగలదు. మానవజాతి అనేది భూమండలంపై ఉండకుండా చెయగల మహాయుధాలను తయారుచేసి వాటినిర్మాణములో కోట్లకొలది ద్రవ్యాన్ని వ్యయంచేస్తున్నారు మానవులు. తృతీయ ప్రపంచ సంగ్రామం సంభవిస్తే, దాని తరువాత మరోయుద్ధం సంభవించేందుకు అసలు మానవులే వుండకపోవచ్చును.

అహింసా, శాంతియుత విధానాలద్వారా అజేయమయిన బ్రిటిషు సామ్రాజ్యాన్ని ఎదిరించి, స్వాతంత్ర్యాన్ని సంపాదించిన భారతదేశం ఈ కల్లోలిత ప్రపంచానికి వెలుగురేఖ అయి వెలసింది. రెండు దేశాల నడుమ విభేదాలు యుద్ధావసరం లేకుండా శాంతియుతంగా పరిష్కృతంకాగలవని భారత స్వాతంత్ర్య సమరం నిరూపించింది. విదేశాంగ రాజనీతిలో దీని కనుగుణమయిన విధానాన్నే అనుసరిస్తే, శాంతికోసం పరితపిస్తున్న ప్రపంచ ప్రజలకు భారతదేశం త్వరలోనే శాశ్వతశాంతిని సమకూర్చగలదని అందరూ ఆశించజొచ్చారు. రెండు పక్షాలుగా చీలిన ప్రముఖ దేశాలనడుమ ఏర్పడిన

(మిగతా 7 వ పేజీలో)

వ్యాసకర్తలకు విజ్ఞప్తి

వివిధ వ్యాసానుబంధంలో ప్రచురణకు పంపే వ్యాసాలు సాధారణంగా 3 కాలములకు మించకుండా వుండేటట్టు చూడవలసిందని రచయితలను కోరుతున్నాము.

— ఎడిటర్

ప్రకటన
లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
మచిలీపట్టణం డివిజన్
సంతోషపూర్వకముగా తెలియపరచున దేమన
అనకాపల్లి, నర్సీపట్నం, యలమంచిలి, చోడవరం, చింతపల్లి
తాలూకాలలోని ప్రజల భీమా అవసరములను తీర్చుటకు
అనకాపల్లిలో సబ్ ఆఫీసు
(శ్రీ రామా నివాస్, మల్లవరపువారి వీధి)
నెలకొల్పబడును. ఈ ఆఫీసు
14-12-60 నుంచి పనిచేయనారంభించును.
మచిలీపట్నం. 6-12-60. ఆర్. శామన్న డివిజనల్ మేనేజర్.

లిటిల్స్
ఓరియంటల్
బామ్

LOB-509

సౌఖ్యానికి వాడండి
ఛాంపియన్
బనియన్‌లు

మెరుపుల మరకలు

శ్రీ త్రిపురనేని గోపీచంద్

(గత సంచిక తరువాయి)

ఇక సంభాషణలోకి దిగి ప్రయోజనంలేదని మాట్లాడకుండా బయటకు నడిచాడు చక్రవర్తి.

''మమ్మల్ని విడిచి వెళ్ళిపోతున్నావా (బదర్?'' అని వెనకనుంచి కేకవేశాడు రంగస్వామి. చక్రవర్తి వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు.

''అక్కడికే అనుకుంటా?'' అన్నాడు విశ్వనాథం.

''పొయ్యిలో పడుకున్నంత సేపేరా (బదర్ వేదాంతం. పొయ్యిదాటితే యథాప్రకారమే. వెనకటికి ఒక భిక్షువు,

జ్యోత్స్నచేముకాడ సొగసుకత్తెను చూచి
నిష్కటాలమంచి నిదురలేదు,
దాన్ని వన్నెకూర్చి దయచేయు మాధవా
పొన్నపూలు తెచ్చి పూజచేతు

అని ప్రార్థించాడుట. కుక్కతోకవుంది చూశావ్ దానిని సాఫీగా ఉండేటట్లు చెయ్యాలంటే వీలవుతుంది. కాని విడిచిపెట్టగానే మళ్ళీ వంకర తిరుగుతుంది. అటువంటిదిరా ఈ మనస్సనేది'' అన్నాడు రంగస్వామి.

''ఇక ఆపవోయ్, ఎడిటర్ వింటున్నట్లున్నాడు.'' అని హెచ్చరించాడు సబ్ ఎడిటరు.

''మనస్సుకి ఎడిటరనీ, సబ్ ఎడిటరనీ, కంపోజిటరనీ భేదం వుందటురా (బదర్. దానికి అందరూ ఒకటే,'' అన్నాడు రంగస్వామి కొంచం స్థాయి తగ్గించి.

• • •

చక్రవర్తి వెళ్ళేటప్పటికి ఉషారాణి తలఅంటుకొని కుర్చీలో ఏదో పుస్తకం తిరగవేస్తూవుంది. అతనిని చూడగానే, ఎప్పుడూ ఆహ్వానించినట్లుగానే, ''రా కూర్చో'', అన్నది.

ఆమె మామూలుగా తెల్లని వాయిల్ చీరమాత్రమే ధరిస్తూ వుండేది. కాని ఆనాడు జరీఅంచు వున్న ఎర్రరంగు జాకెట్ తొడిగి, లేత పసుపు రంగుచీరె కట్టుకొని వుంది. ఆ చీర, జాకెట్ అంటే చక్రవర్తికి ఇష్టం. అతనికి ఇష్టమని ఉషారాణికి కూడా తెలుసు. ఈవిషయం జ్ఞాపకం వచ్చేటప్పటికి, నిన్న తానుపొందిన అవమానం, పడినబాధ గ్రహించికూడా ఈవాడు తిరిగివస్తానని నిర్ధారణ చేసుకొని తనను సంతోషపెట్టటానికి ఆమె పూనుకున్నదని ఊహించాడు చక్రవర్తి. అలా ఆమె ఊహించినందుకు అతనికి కోపం వచ్చింది. ఏంచేసినా తనను విడిచిపెట్టలేనని ఆమె అనుకుంటుందా? తను అనుకున్నట్లే వచ్చినందుకు లోలోపల సంతోషిస్తూ ఉండివుంటుంది. గర్వపడుతూకూడా వుండి వుండవచ్చు. తాను వచ్చింది ఆమె ఆకర్షణను తప్పుకోలేకకాదని, కోపంపట్టలేకనీ, కోపం తీర్చుకుని శాశ్వతంగా విడిచిపెట్టి పోవటానికని ఆమెకేం తెలుసు?

''శ్రీకాంత్‌కి కూడా ఈచీర జాకెట్టు ఇష్టమా?'' అని అడిగాడు కోపాన్ని ప్రకటిస్తూ.

''ఏ చీరా జాకెట్టు?''

''నువ్విప్పుడు కట్టుకున్నది.''

''అతనికి నేను ఏంకట్టుకున్నా ఇష్టమే,'' అన్నది అమాయికంగా. చక్రవర్తి ఎందుకు అడుగుతున్నాడో గ్రహించనట్లుగా, నిన్న జరిగిన దానికి అతనికి కోపంవచ్చిందనే విషయం గమనించనట్లుగా మాట్లాడటం మొదలుపెట్టింది ఉషారాణి. దానితో మరీ కోపంఎక్కువైంది చక్రవర్తికి.

''తెలివిగా మాట్లాడుతున్నాననుకుంటున్నావా?'' అని అడిగాడు.

''తెలివేముంది? మామూలుగానే మాట్లాడుతున్నానే''.

''నేను గ్రహించలేననుకున్నావా?''

''ఏసంగతో చెప్పకుండా నువ్విట్లా మాట్లాడితే నాకేం తెలుస్తుంది?''

''నిన్న జరిగిన సంగతి''.

''నిన్నా? నిన్న ఏంజరిగిందబ్బా!'' అని ఆలోచించి ''శ్రీకాంత్ వచ్చాడు. అతను మాట్లాడుతూవుండగా నువ్వువచ్చావు. కాసేపు కూర్చొని నువ్వు వెళ్ళిపోయావు. ఇంకొంచంసేపు కూర్చొని అతను వెళ్ళిపోయాడు.''

''అంతేనా?''

''ఇంతకంటే ఏముంది? ఇంకేమున్నా జరిగిందేమో నాకు జ్ఞాపకంలేదు. ఎందుకట్లా వేధిస్తావు? ఏదివ్వాజరిగివుంటే నువ్వే చెప్పవచ్చుగా.''

''అంతే వచ్చినవాణ్ణి అంత తొందరగా ఎందుకు వెళ్ళానంటావు?''

''ఆఫీసునుంచి పనిపడ్డ వచ్చివుంటావు. ఆలస్యం అయితే ఎడిటర్ వూరుకుంటాడా? అందులో అతను మంచివాడు కాదాయె. అందుకని వెళ్ళివుంటావు'' అని ''ఇంతకీ ఏమిటి గొడవంతా? ఇవ్వాళ ఇట్లా మొదలుపెట్టావు?'' అని అడిగింది.

సంభాషణ పెరిగిన కొద్దీ, తనకోపం చల్లారిపోతూవుందనీ, కోపం ప్రకటించే అవకాశం సన్నగిల్లుతూ వుందనీ గ్రహించాడు చక్రవర్తి. జారిపోతున్న కోపాన్ని ప్రబల ప్రయత్నంతో నిలబెట్టుకొని, ''నువ్విట్లా ప్రవర్తిస్తావని కలలోకూడా అనుకోలేదు. నేను నిన్ను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాను. నీవూ నన్ను అట్లాగే ప్రేమిస్తున్నావని అనుకున్నాను. నిన్ను నాలుగురోజులు విడిచిపెట్టి వెళ్ళటానికి నేను ఎంత బాధపడ్డానో నీకు తెలుసు. నన్ను విడిచి వుండటానికి నాకంటే నీవు ఎక్కువ బాధపడతావని మరీ తపించిపోయాను. తిరుపతిలోవున్న మూడురోజులూ నాకు మూడు యుగాలుగా గడిచినై. ప్రతి నిత్యమూ నీవే జ్ఞాపకం వచ్చేదానివి. అక్కడ వుండలేక మూడవరోజే పరుగెత్తుకొనివచ్చాను. ఇక్కడకు వచ్చి నేను చూచిందేమిటి? నేను వరుసకుగాదనివానని వూహించుకొని నీవు శ్రీకాంత్‌తో పరసల్లాపాలు ఆడుతున్నావ్? కులుకుతున్నావ్'', అన్నాడు.

ఆమెకు కోపంరాలేదు. ఒక్కనిట్టూర్పు విడిచి, ''నిన్నటికి నువ్విట్లా అర్థంచేసుకున్నావన్నమాట!'' అన్నది.

ఆమెకు కోపం రానందుకు అతనికోపం ఎక్కువైంది. తనకు జరిగిన పరాభవం కళ్ళముందు కట్టినట్లయి శరీరం మంటలను వెలార్చింది. ''ఇక ఈ టక్కులు నా దగ్గర కట్టిపెట్టు. నేను నాలుగురోజులుఅయినా రానన్నప్పుడు, పని పూర్తిచేసుకుని రమ్మని లేఖ వ్రాయవలసి రావచ్చనీ నీవు అన్నావు. నా ప్రయాణముకోరే నీవమాటలు అంటున్నావనుకున్నాను. నేను ఎన్నిరోజులు ఆలస్యమైతే అన్నిరోజులూ శ్రీకాంత్‌తో నిశ్చింతగా సుఖంగా ప్రేమకలాపం జరుపుకున్న ఆ నీవు నాకా పలుకులు చెప్పావని నేనప్పుడు గ్రహించలేకపోయాను. నేను వెళ్ళిపోగానే నన్ను పిలిచినవేసి పంపావని నీవు మనస్సులో సంతోషించుకొని వుంటావు. నేను పని ముగించుకున్నానని కులికివుంటావు. కాని ఎప్పటికైనా పాపం పండకపోదు. ఇటువంటి నీచ హృదయాలు ఎన్నాళ్ళకాలం దాగవు,'' అని కడుపులో వున్నదంతా వెళ్ళగ్రక్కాడు.

ఆమె మాట్లాడకుండా తలవంచుకొని కూర్చునివుంది. చెదరిన జుట్టులోనుంచి ఒక పాయ ముఖంమీదుగా ముందుకు పడివుంది. కదలికలేదు. మూర్తీభవించిన శోకదేవతకు మళ్ళే కనిపించింది చక్రవర్తికి. ఆ సొట్టముఖంగా తెలుసుకున్నందుకు శ్రీకాంత్‌తోవున్న దనుకున్నాడు. అనుభవించిన పనికి పశ్చాత్తాప పడుతూవుండవనుకున్నాడు. ఒకవిధమైన సంతృప్తి అతనిని ఆవహించింది. ఇయ్యాన్ని రుచి చూచిన పిరుగువలె విజృంభించాడు.

''నువ్వు వున్నత కుటుంబంలో పుట్టావు. నీ తల్లిదండ్రులకు నీ పేరుటే అపారమైన అనురాగం. నీ పిల్ల కుటుంబం పరువుప్రతిష్టలు చెదరవని వారి విశ్వాసం. నీ భర్త రామానుజం గారికి నీ ఏంటే అపరిమిత నమ్మకం. వీ రందరికీ నీ ప్రవర్తన తెలిస్తే ఏమవుతుంది? నిన్ను ప్రజలు నిష్టూరా? నీవుచేసిన పనికివారు సొంటసంఘంలో తలెత్తుకు తిరగ గలుగుతారా? నీ సుఖమే గాని ఈవిషయాలు నీవు ఎప్పుడైనా ఆలోచించావా? నువ్వుచేసే పనులన్నీ ఒకవేళ నీ భర్తకు తెలిసిననుకో! అతను నిన్ను విడిచిపెట్టాడనుకో. అప్పుడు నీవు ఏమవుతావు. జీవితంలోని ఆధారం పోగొట్టుకొని, ఏటుగాలివీస్తే అటువెళ్ళి, ఏమూలకి కూపంలోనో జీవితం అంతం చేసుకోవటమేగదా జరిగేది? ఈవిధంగా పాడైన జీవితాలను మనం ఎన్నిటిని చూడటంలేదు. వ్యభిచార గృహాలలో కుళ్ళికృశించే వారిని ఎంతమందిని చూడటం లేదు,'' అన్నాడు.

ఉషారాణి కదిలింది. ఆమెశరీరం ఒక్కసారి జలదరించింది. నెమ్మదిగా తలపైకెత్తి, ''నిన్ను ఏమని ఏం ప్రయోజనం? తప్పునాది'' అన్నది.

''నిన్ను ప్రేమించి నీకు లోబడటం వల్లనేగదా, నేను నీకింత లోకువ అయింది? నీకీవిధంగా ఆలోచించే అవకాశం దొరికింది? భర్తవున్న స్త్రీ మరొకర్ని ప్రేమించినప్పుడు అది అంతటితో ఆగదని నీకున్నైకం. నవ్వాదృష్టితో చూస్తున్నావు అంతేగదూ?'' అని అతని కండ్లలోకి చూస్తూ ప్రశ్నించింది.

ఆమెకండ్లు ఎర్రబడి వున్నాయి. కోపంతో పెదవి వణుకుతున్నట్లనిపించింది చక్రవర్తికి. ముంగురులుచెదిరి జీరాడుతున్నయి. ఆమె చూపు అనుభరించడం కష్టమయింది. ఆక్షణం ఆమెను గురించి ఊహించిన ఊహలన్నీ తప్పేమో అనిపించింది. ఆమెకాలు జారితే, అందుకు తనబాధ్యత ఒక్కపెట్టున తలపుకువచ్చి తడబడిపోయాడు.

''అదికాదు ఉషారాణీ'', అని ఏమో చెప్పబోయాడు.

ఆమె అతనిస్థితి కనిపెట్టింది. ఆ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంది.

''కాక ఇంకేమిటి? నా మీద నీ కున్న సదభిప్రాయం ఇప్పటికైనా తెలిసింది, అదీ ఒకందుకు మంచిదే!'' అన్నది కోపంతో తడబడుతున్నట్లు నటిస్తూ.

ఆమెకండ్లవెంట అశ్రుధారలు జలజలారాలుతున్నయి. శరీరం జలదరించిపోతూ వుంది. ఆవేశంలో పమిటె తొలగిపోయిన సంగతికూడా ఆమె గమనించలేదు. ఆమె వక్షోజాలు బాధతో గిజగిజలాడటం చూశాడు చక్రవర్తి. ఒణుకుతున్న వ్రేళ్లతో పమిటెచెంగుని వెలికెడుతూ కూర్చుంది ఉషారాణి. ఆమె నూగారు రెండు పూగుత్తులను ధరించిన, సన్నని లతవలె ప్రకాశించింది. ఆమె కడుపు మడతలు సముద్రవు ఆటూ పోటుకు లోనైన అలలవలె తికమక పడుతున్నయి, లేస్తున్నయి, విరుగుతున్నయి. ఆ కదలికల ప్రభావం ఆమె శరీరానికంతటికీ చిటితరంగాలవలె వ్యాపించినై.

ఆవేశంతో, శోకంతో జాలువారిపోతున్న ఆమె శరీరాన్ని చూసేటప్పటికి, ఎక్కడనుంచి పుట్టుకొని వచ్చిందో జాలి, పెళ్లగించుకొనివచ్చి అతనిని కూకటివ్రేళ్లతో కుదించివేసింది. తాను కరిగి ఒక్క కరుణావాహినిగా మారుతున్నట్లనిపించింది. నెమ్మదిగా ఉషారాణి చెంతకుచేరి, ఆమె నడుమును చేతితోచుట్టి దగ్గరకు తీసుకున్నాడు.

''వొదులు'' అని అతని చేతిని తీసివెయ్యటానికి ప్రయత్నించింది ఉషారాణి.

''ఇటు తిరుగు''

''దూరంగా వుండు'' అని పెడమొహం పెట్టింది ఉషారాణి.

ఆమెను తనవైపుకి త్రిప్పుకోటానికి ప్రయత్నించాడు చక్రవర్తి. ఆమె చేతులతో నెట్టివెయ్యటానికి ప్రయత్నించింది. అతను ఆమె బాహుమూలలనుంచి తన చేతులను పోనిచ్చి బలవంతంగా దగ్గరకు తీసుకుని తన హృదయానికి హత్తుకున్నాడు.

''నేను వ్యభిచారిణిని. నన్ను ముట్టుకోకు,'' అన్నది అతని గుండెలకు తలనుఆన్చి భోరున ఏడుస్తూ.

'వ్యభిచారిణి' అనే మాట అతని హృదయంలో కత్తిమొన గ్రుచ్చుకున్నట్లు గుచ్చుకుంది. ఆమెతో ఆమాట అనిపించే పరిస్థితి కల్పించినందుకు తనమీద తనకే అసహ్యంవేసింది చక్రవర్తికి.

''నేనా మాటలు అనాలని అనలేదు. నవ్వుతూ అన్నాను,'' అని ఓదార్చాడు. ఆక్షణం నిజంగానే తానామాటలు అన్నందుకు పశ్చాత్తాప పడ్డాడు. తనా మాటలు ఎలా అనగలిగాడో అతనికే అర్థం కాలేదు. ఇంత దారుణంగా తన అభిప్రాయాలను వెలిబుచ్చాలని తను సంకల్పించుకోలేదు.

''ఇంకెప్పుడూ అటువంటి మాటలు అనవద్దు'' అన్నది ఉషారాణి.

''అనను'' అన్నాడు చక్రవర్తి.

నెమ్మదిగా గడ్డం స్పృశించి ముఖంపైకెత్తి కన్నీరు తుడిచాడు. ఎంతటి చెడిపోద్దీరు! చిక్కిరి కాదు. ఆమె శరీరమంతా చేతిలో ఒదిగిపోతున్నట్లనిపించింది. ఇంకా దగ్గరకు లాక్కొని నెన్నుదురుమీద ముద్దుపెట్టుకున్నాడు. చెక్కిళ్లమీద ముద్దుపెట్టుకున్నాడు. కంఠంమీద ముద్దుపెట్టుకున్నాడు. శరీరమంతా ముద్దుపెట్టుకున్నాడు. అకస్మాత్తుగా ఆమెకు శ్రీకాంత్ జ్ఞాపకం వచ్చాడు. శ్రీకాంత్ అంత మోటుగాటూ ప్రవర్తిస్తున్నాడు ఈనాడు చక్రవర్తి. ఆమె నవ్వు ఆపుకోలేకపోయింది. చిరునవ్వు నవ్వింది. అతని చేతుల్లో కరిగిపోయింది. ఆనందంలో తేలిపోయాడు చక్రవర్తి. ఆమెవల్ల ఇంత ఆనందం ఇంతకుముందు అతనెనాడూ పొందలేదు.

ఆ వ్యామోహ జలధినుంచి మెలకువగా తెప్పరిల్లింది చక్రవర్తే. తరువాత ఉషారాణి నెమ్మదిగాలేచి అద్దంముందు నిలబడి జుట్టులోకొప్పు సవరించుకొని ఇటుచెంగులకెళ్ళి గ్లాసుడు మంచి నీళ్లు తెచ్చి చక్రవర్తికి ఇచ్చింది. అటువంటి సందర్భంలో మంచినీళ్లు త్రాగటం చక్రవర్తికి అలవాటు.

''మరచిపోలేదన్నమాట'', అన్నాడు చక్రవర్తి.

''నిత్యం ఎప్పుట్లు అనుకో'', అన్నది ఉషారాణి.

అతనికి తెలియకుండానే చక్రవర్తికి మళ్ళీ కంపరం ప్రారంభించింది.

''శ్రీకాంత్‌కి కూడా ఇలాగే ఇస్తున్నావా?''

''ఇస్తే ఇస్తాను తప్పా?'', అన్నది ఉషారాణి.

ఈమాట సగంహాస్యంగా, సగం సీరియస్‌గా అన్నది. అందుకని ఏమాలనలేకపోయాడు చక్రవర్తి. ''ఈరోజు మొదలుకొని శ్రీకాంత్ ఎప్పుడయినా సరే ఈ ఇంటికి వచ్చాడంటే నేను రాను'', అన్నాడు.

''నిన్ను రమ్మని బలవంతపెట్టేవారు ఇక్కడెవ్వరూ లేరు'' అన్నది ఉషారాణి.

''ఏమిటి?''

''రమ్మని బలవంతపెట్టేవాళ్ళు యిక్కడ ఎవ్వరూ లేరంటున్నాను'' అన్నది రెట్టిస్తూ.

''అంటే నేను రావాలని లేదా?''

''ఉంది!'' అన్నది. అని అతనిని ఓరకంటితో చూచింది. అతనికోపం ఎక్కువ అవుతూవుందని గ్రహించి, దగ్గరకువెళ్లి కూర్చొని, అతనిమొహం తనవైపుకి త్రిప్పుకొని, ''ఎందుకట్లా పసిపిల్లవాడికి మళ్ళే మాట్లాడతావ్? ఎవ్వరోవస్తే నువ్వురాకపోవటం ఏమిటి? శ్రీకాంత్ నాకు ఎవ్వరు? ఏదో వస్తుంటాడు. పిల్లవాడు ఆడుకున్నట్లు నాతో కాసేపు ఆడుకుంటాడు. వెళ్తుంటాడు. దానివల్ల నువ్వు బాధపడటం ఎందుకుచెప్పు. నీవు పొట్టి ఈర్ష్యాళువుడవు. నీది వట్టి అనుమానపు మనస్సు,'' అన్నది.

''నేను ఈర్ష్యాళువుడనే. నాది అనుమానపు మనస్సే,'' అన్నాడు చక్రవర్తి.

''అయితే ఒకమాట అడుగుతాను.''

''అడుగు''

''నీవు కోపం తెచ్చుకోనంటే అడుగుతాను''

''తెచ్చుకోను''

''నిజమే గదూ?''

''నిజం''

''శ్రీకాంత్ నాతో స్నేహంగా వుంటున్నాడని నువ్వింత బాధపడుతున్నావే, మరి రామానుజంగారి సంగతి నీవెప్పుడైనా ఆలోచించావా? సైగా ఆయన నా భర్త. నీతో స్నేహంగా వుంటున్నందుకు ఆయన ఎంత బాధపడాలి? నాతోస్నేహం చెయ్యదలచినప్పుడు ఆయన సంగతి ఎప్పుడైనా ఆలోచించావా? ఇంత ఈర్ష్యాపరుడవు, ఆయన సంగతికూడా ఆలోచించి వుండవలసింది.''

ఆమె మాట్లాడుతున్నంతసేపూ ఆమెవంకకు చూడలేకపోయాడు చక్రవర్తి. ఈసంగతి అతనికి అప్పుడప్పుడూ జ్ఞాపకం వస్తూనేవుంది. ఉషారాణి ప్రవర్తనను గురించి ఆలోచించినప్పుడు, శ్రీకాంత్‌తో ఆమె చనువుగా ఉండడం మంచిదికాదని ఆమెను దూషించినప్పుడూ మనిషి నీతిగా బ్రతకాలనే ఉపదేశానికి తాను పూనుకొన్నప్పుడూ, ఈవిషయం తన హృదయంలోని ఏమారలనుంచో నిక్కిచూచి తన్ను వెక్కిరిస్తూనే వుంది. ఉషారాణిని విమర్శించే అర్హతగానీ, నిందించే అర్హతగానీ, తనకు లేదని గద్దిస్తూనే వుంది. తను తన భార్యకు చేసిన అన్యాయంకంటే, ఉషారాణి రామానుజంగారికి గానీ, శ్రీకాంత్‌ని దగ్గరకు తీసి తనకు గానీ పెద్దఅన్యాయం ఏంచేసింది? ఈవిషయం ఉషారాణి ఎప్పుడో ప్రస్తావించకపోదనే అనుమానం కూడా అతనికి అప్పుడప్పుడూ కలుగుతూనే వుంది. కాని తీరా ఆమె ఈవిషయం ఎత్తేటప్పటికి, అసలే తన ప్రవర్తనకు తానులోలోప కాగిపోతున్నాడేమో భగ్గుమన్నాడు.

''మన విషయంవేరు,'' అన్నాడు.

''ఎట్లా?''

ఎట్లాగో వెంటనే చెప్పలేక గబుక్కునలేచి ''ఏ పరిస్థితుల్లోనూ నన్ను శ్రీకాంత్‌తోపోల్చకు'' అన్నాడు.

''ఎందుకని?''

''ఎందుకో నీకు తెలియదా?''

''తెలియకనే అడుగుతున్నాను''

అతను తన్నుతాను తమాయించుకొని ఒకచోట నిలబడివుండలేక, హాల్లో ముందుకూ వెనక్కూ తిరుగ నారంభించాడు. ఆవేశం వచ్చినప్పుడు అలా తిరుగుతూ మాట్లాడ్డం అతనికి అలవాటు.

''చెప్పుచక్రీ,'' అన్నది ఉషారాణి. ''నాకుసంబంధించినంతవరకూ నీకూ శ్రీకాంత్‌కీ వున్నతారతమ్యం ఏమిటి?''

ఆమె తరిమితరిమి అడుగుతున్నందుకు మళ్లీ కోపం వచ్చింది చక్రవర్తికి. ఆమెముందుఆగి ఆమెముఖంలోకి తీక్షణంగా చూస్తూ, ''మన ప్రేమ మామూలు స్త్రీపురుషుల ప్రేమ వంటిదని నేను ఏనాడూ అనుకోలేదు. నేను నిన్ను మామూలు స్త్రీని ప్రేమించినట్లు ప్రేమించటంలేదు. స్త్రీలలో వుండే అందాలనన్నిటినీ సుగుణాలనన్నిటినీ నీలోచూస్తున్నాను. నీవునాకు ప్రియురాలివికాదు. ఆరాధ్యదేవతవు. నిన్నుచూచిన తరువాత ఈప్రపంచంలో మరిదేనినీ నాకుచూడ బుద్ధి అవటంలేదు. నిన్ను తలచి మరిదేనినీ తలచ బుద్ధి అవటంలేదు నీపట్లనాకున్న ప్రేమను అతి పవిత్రమైన దానినిగా నేను భావిస్తున్నాను. తుచ్ఛకామంగా పరిగణించటంలేదు,'' అన్నాడు.

ఉషారాణి అతను చెప్పినదంతా నింపాదిగా విని, చిరునవ్వునవ్వి, ''బాగానేవుంది చక్రీ, కాని శ్రీకాంత్‌కూడా నన్ను నీకుమల్లేనే ప్రేమిస్తున్నాడని ఎందుకనుకోవు?'' అన్నది.

''అసంభవం,'' అన్నాడు చక్రవర్తి. ఇంత ఎత్తున లేచి.

''ఇందులో అసంభవం ఏముంది? నీకుసంభవం అయింది, ''అతనికి ఎందుకు కాదు?''

''అతనికేకాదు ఎవ్వరికీకాదు,'' అన్నాడు చక్రవర్తి.

''ఎందుకని అనినేను అడుగుతున్నాను.నువ్వు ప్రవర్తించినట్లే అతనూ ప్రవర్తిస్తాడు.ఇప్పుడు నువ్వు వెలిబుచ్చిన అభిప్రాయాలే అతనూ వెలిబుచ్చుతాడు.''

''అభిప్రాయాలు వెలిబుచ్చటానికేం, ఎన్నయినా వెలిబుచ్చవచ్చు''

''మరింకేమి టంటావు ?''

ఈప్రశ్నకు ఎలా సమాధానం చెప్పాలో చక్రవర్తికి బోధ పడలేదు. ''నన్ను అడగటంఎందుకు? నీమనస్సుకి తెలియదా, మాఇద్దరికీవున్న తారతమ్యం ?'' అన్నాడు.

''నాకు తెలియటంలేదు,''అన్నది ఉషారాణి పెదవివిరుస్తూ.

చక్రవర్తి తలమీద పిడుగుపడి నట్లయింది. ఏపరిస్థితుల్లోనూ ఉషారాణి ఇలా అంటుందని అతను వూహించలేదు. ''తెలియటంలేదా !''అని సంభ్రమాశ్చర్యాలతో స్తంభీభూతుడై ఆమెను తేరిపార జూస్తూ అడిగాడు.

''నీతో అబద్ధం చెపుతానా చక్రీ? నాకు నిజంగానే తెలియటంలేదు,''అన్నది ఉషారాణి.

అంతకోపంలోనూ అతని మనస్సులో ఒక భావం తటుకున మెరిసింది. అతను కోపం దిగమింగి ''అయితే శ్రీకాంత్‌తో నీకున్న పరిచయం మన పరిచయంలాంటిదేననినీవు ఒప్పుకున్నట్లేనా?'' అనిఅడిగాడు.

''పోనీ ఒప్పుకున్నట్లే అనుకో,'' అన్నది.

''ఇన్నాళ్లూ అటువంటిది కాదని నాతో ఎందుకు బొంకావు ?''

''నీవు బాధ పడతావని బొంకాననుకో.''

''నీవు ఆడదానివికావు,'' అంటూ ఉవ్వెత్తున లేచాడు చక్రవర్తి. ''ఆడదానివైతే ఇటువంటి మాటలు నాతో అనివుండేదానివికావు.''

''నేను ఆడదానినికానని నీకెప్పుడు తెలిసింది?'' అతనికికోపం ఎక్కువవుతున్నకొద్దీ స్థిమిత పడుతూ అడిగింది.

(సశేషం)

కబీర్ గీతాలు

:x:

నాలోననే చంద్రు డుదయించు కాని
గ్రుడ్డిపై నా కనులు కాంచలే వెపుడు
నాలోనగలవాడు నవనిధుడె కాదు
దినకరుడుసగాడ నాహృదయాన గనఁడు,

ఎవరు మోయించకయె యావిశ్వభేరి
ఇటు లనాదిగ మ్రోగు నాయెడద కాని
శ్రవణేంద్రియముల కా జ్ఞానమే లేదు.

నాది యని నే ననే భ్రాంతిలో మునుగ
నశ్వరము యీ జగతి నరునివ ర్తనము
నాది యని నే ననే భ్రాంతి పీడంగ
నరలోకమున నవాలోకమ్ము వొడమ.

ఫలసిద్ధికై పూపు ప్రసవమ్ము నంది
పిందె పుట్టినయంతనే నేల రాలు
గడ్డికై మాత్రమే వెదుకాడు హరిణి
కనలేదు తనలోని కస్తూరిసౌరు ;

నాసఖా: యీ మేను అతగాని వీణ!
జీవతంత్రులు బ్రహ్మనాదమ్ము చిలుకు!

తీగె తెగిపోయినా శృతులు దిగజారినా
బుగ్గి యీ నా వీణ బుగ్గిలోనే కలియు!

బ్రహ్మ కౌకనికి దక్కు పలుక దీ వీణ యని
పాడును కబీరు బ్రహ్మానందమున మునిగి!

— శశాంక

పార్లమెంటులో ప్రముఖులు:

సర్దార్ ఫణిక్కర్

రచన: ప్రజాపతి

ఒకసారి మంత్రి చేసినవాడు ఓడకుండా ఒట్టు పెట్టినప్పను కాని, ఒకసారి రాయబారి పదవి చేసినవాడు దాదాపుగా జీవితాంతం రాయబారి పదవిలో ఉంటూనే ఉంటాడు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన గత పుష్కరంగా, మధ్యలో రెండేళ్ల విరామం తప్ప, శ్రీ పణిక్కర్ ఏదో ఒక దేశంలో మనదేశానికి రాయబారిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభ సభ్యునిగా ఉన్నారంటే, కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకోడానికేగాని, ఆ పదవి వదిలిపెట్టా రవడానికి వీళ్ళేదు. రాయబారిగా ఆయున్ను మరో దేశానికి ఎక్కడికో పంపడం తథ్యం.

'తన దేశంగురించి ఇతరదేశాలలో మహా ఘనంగా బొంకనేర్చినవాడే సరైన రాయబారి అన్నాడు ఒకాయన. శ్రీ పణిక్కర్‌కు బొంకడం, బుకాయించడం చేతలవునో కాదో మనకు తెలియదు కాని మనదేశం తరఫున ఆయన ఎక్కడకు వెళ్లినా, ఉభయులచేతనూ సెభా సనిపించుకున్నారు. ఏదేశం వెళ్లినా, అక్కడి చారిత్రక పరిస్థితులు, రాజకీయ వాతావరణం, సామాన్య జన జీవనం కూలంకషంగా పరిశీలించి, ఒక్కొక్క గ్రంథం వ్రాశారు. ఆయా దేశాలను, భారతీయ దృక్పథంతో పరిశీలించిన ఏకైక గ్రంథాలని అని చెప్పుకోవచ్చును.

ఆయన చరిత్ర చదివారు. చరిత్ర బోధించారు (ఆలీఘర్ విశ్వవిద్యాలయంలో), చరిత్ర వ్రాశారు. కొంతవరకు చరిత్ర నిర్మించారు కూడా. మళయాళ భాషలో ప్రసిద్ధ కవిగా, ఇంగ్లీషులో పండితునిగా, పత్రికా రచయితగా, సంపాదకునిగా, స్వదేశసంస్థానాధీశుల సలహాదారునిగా, వక్తగా, ఒక్క మాటలో బహుముఖంగా ఆయన కీర్తిప్రతిష్ఠలు సంపాదించుకున్నారు.

మళయాళ భాషలో చారిత్రక నవలారచనకు శ్రీ కారం చుట్టి, మృదు మధుర భావ బంధురమైన కావ్యసృష్టికి నాంది పల్కి, సమకాలీన స్వభాషా కవి, రచయితలకు ఆదర్శమయ్యారు. మళయాళ సాహిత్య అకాడమీ అధ్యక్షులయారు. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యత్వం పొందారు. శుద్ధఖద్దరు ధోవతి, టోపీ ధరించిన శ్రీ పణిక్కర్ స్వర్గీయ ప్రకాశం పంతులు ప్రారంభించిన 'స్వరాజ్య' దినపత్రికకు మొదట సంపాదకునిగా పనిచేశారు. అటునుంచి, ఉత్తరాదికి ప్రయాణం కట్టి, ఈనాడు దేశంలోని ప్రముఖ దినపత్రికలలో ఒకటయిన 'హిందూస్థాన్ టైమ్స్' (ఢిల్లీ)కు ప్రథమ సంపాదకత్వ బాధ్యతలు నిర్వర్తించారు.

చరిత్రకారునిగా ఆయన నిశిత పరిశీలనాశక్తి, కాశ్మీరు, పాటియాలా, బికనీరు సంస్థానాలలో దీవానుగా, మంత్రిగా ప్రధాన మంత్రిగా ఆయన గడించిన అపారమైన అనుభవం 'స్టేట్స్ రీ ఆర్గనైజేషన్ కమిషన్ సభ్యునిగా—ఆయన నిర్వర్తించవలసిన బాధ్యతలకు చక్కగా సహకరించాయి. మనదేశంలో లాగానే, బహు భాషా వర్గాలసమస్యలను ఎదుర్కోవలసివచ్చిన చైనాలో సుమారు నాలుగు సంవత్సరాలు రాయబారిగా గడించిన అనుభవం ఆయనకు బాగా అక్కరకు వచ్చింది. కమిషన్ సిఫారసులను వ్రాయడంలో ఆయన చూపిన నైశిత్యం, విశిష్టత మనకు ఆశ్చర్యం కలిగిస్తాయి. కాంగ్రెసు ఆధిష్ఠానవర్గంలో వున్న ఉత్తరప్రదేశ్ నాయకులకు బొత్తిగా రుచించక పోయినా, ఆ రాష్ట్రంలోని ఉత్తర జిల్లాలను విడదీసి, ప్రత్యేక ఆగ్రా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవలసింగని సూచించిన చిత్తస్థైర్యం కల. ర. నిజాన్ని నిర్భయంగా చెప్పుకోవలసివస్తే ఈ నాన్చుడువల్ల వ్యవహారం చెడిపోతే, ఆయన పదవికి కొంత ఉత్తరోత్తరా హాని జరిగిందనే చెప్పాలి.

జాతీయ భాషా సమస్యపై శ్రీ పణిక్కర్ సమాధానపడడమంటే ఏమిటో ఎరుగరు. ఇంగ్లీషు దాదాపుగా మన జాతీయ భాష అయిపోయింది. రెండు వందల సంవత్సరాలుగా ఆ భాషను నేర్చుకుని ఆ భాష ద్వారానే సర్వవిద్యలూ నేరుస్తున్నాం. సర్వ వ్యవహారాలూ నిర్వర్తించుకుంటున్నాం. ఇప్పుడు అది కాదని బొత్తిగా వెనకబడిన హిందీని జాతీయభాషగా చేయ ప్రయత్నించడం ఆయనకు సాహసంగా కనబడుతుంది. మనదేశభాషలలో దాదాపుగా అన్నీ కనీసం వెయ్యేళ్లగా వర్ధిల్లుతూ వస్తున్నాయి. ప్రతి భాషలోనూ బ్రహ్మాండమైన సారస్వతం ఉంది. కాని హిందీభాష కేవలం ఇటీవల పుట్టిన భాష. ఆ భాషలో తగిన పదజాలం దొరకదు. చక్కని సాహిత్యం లేదు. ''నా అభిప్రాయంలో హిందీ భాషలో రెండే రెండు ఉద్గ్రంథాలున్నాయి. ఒకటి—తులసీదాసు రామాయణం రెండు—ఆల్ ఇండియా రైల్వే టైమ్‌టేబిల్'' అన్నారాయన ఢిల్లీలో ఒక సమావేశంలో మాట్లాడుతూ.

పార్లమెంటులో ఆయన అతి తక్కువ ప్రసంగిస్తారు. కాని ప్రసంగించినప్పుడల్లా, సర్వులనూ ఆకర్షిస్తారు. ఆ మాట్లాడేది చైనాతో మన వివాదం గూర్చి అయితే ఇసుక వేస్తే రాలకపోయినా, సూది విడిస్తే వినబడి తీరుతుంది.

మన పార్లమెంటులోని మహా మేధావులలో ఈ 'కేరళపుత్ర', ఈ 'కేరళ సింహం' ఒకరు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈయన అనుభవం వల్ల మనం లబ్ధి పొందవలసిన దింకా ఎంతో వుంది.

ప్రణాళికా లక్ష్యసాధనకు ధరల స్థిరీకరణ అవసరం

నిరంతరం పెరుగుతున్న ధరలతో నిత్యావసర ప్రజల ఆర్థికస్థితి నానాటికి దిగజారుతున్నది. బృహత్తర తృతీయ ప్రణాళికా లక్ష్యాల సాధనకు ధరలస్థిరీకరణ అవసరము.

యుద్ధపరిణామంకారణంవలన పారిశ్రామిక వస్తువుల ధరలు, అతివృష్టి, అనావృష్టి కారణాలవలన వ్యవసాయోత్పత్తుల ధరలు అప్పుడప్పుడు పెరుగుతూవుంటాయి. అలా తాత్కాలిక కారణాలవలన సరుకులధరలు పెరిగితే దానిని ద్రవ్యోల్బణ మని అనము. ప్రతిసంవత్సరము ఉత్పత్తులపరిమాణముతో నిమిత్తములేకుండా ధరలుపెరుగుతూవుంటే దానిని ద్రవ్యోల్బణమని పిలుస్తాము.

దేశములో ఉత్పత్తి అయిన సరుకులు చేతులు మారటానికి ద్రవ్యము అవసరమవుతున్నది. సరుకులపరిమాణము పెరిగినప్పుడు చెలామణిలోనున్న ద్రవ్యముకూడా అదేమోతాదులో పెరిగితే ధరలు స్థిరంగా వుంటాయి.

సరుకులఉత్పత్తి స్థిరముగావుండి, ద్రవ్య చెలామణి పెరిగినా, సరుకుల ఉత్పత్తి పెరుగుదలకంటె ద్రవ్యపరిమాణం పెరుగుదల ఎక్కువగా వున్నా ద్రవ్యోల్బణ పరిస్థితి ఏర్పడుతుంది. ద్రవ్యపరిమాణము ఎందుకు పెరుగుతుంది? ప్రభుత్వము పన్నుల, అప్పులరూపాలలోవసూలు చేసినదానికంటె ప్రభుత్వవ్యయం ఎక్కువ అయితే ఆ లోటును పూర్తిచేయటానికి అదనపు నోట్లు జారీచేయబడతాయి. ఈలోటుభర్తీలో కొంతభాగము డిపాజిట్ల రూపములో బ్యాంకులందు జేరుతాయి. ఆ 'డిపాజిట్ల'కు 5, 6 రెట్లు ఋణాలిచ్చేందుకు అవకాశం కల్పిస్తాయి బ్యాంకులు. 1955 నుంచి భారత ప్రభుత్వం లోటుభర్తీ ఆర్థిక విధానం అవలంబించటంచే అటుపైగా సృష్టింపబడిన ధనము రు.347 కోట్లు. బ్యాంకులు సృష్టించిన ధనము రూ.505 కోట్లు.

ప్రథమ ప్రణాళిక చివరి మూడు సంవత్సరాలు మినహాయించినచో 1939 నుండి మన ఆర్థికవ్యవస్థ ద్రవ్యోల్బణ ఒత్తిడులకు గురి అవుతూనే వుంది. సెప్టెంబరు,1960లోవున్న టోకు ధరలు, 1939లోవున్న ధరలతో పోల్చుకుంటే 4.8 రెట్లు పెరిగాయి. నిత్యావసర వస్తువుల ధరలు రెండురెట్లుమొదలు ఏడు రెట్లవరకుపెరిగాయి.1939లో రు 50లు ఆదాయమువచ్చే వ్యక్తికి ఈరోజు రు240 వస్తే అదే విధంగా జీవించగల్గుతాడు. కరువు భత్యము, ముట్టినా, కూలిరేటు పెరిగినా, జీతాలు, వేతనాలపై ఆధారపడినవారి ఆదాయాలు అంతగా పెరుగలేదని చెప్పొచ్చు.

గత అయిదు సంవత్సరాల నుంచి ధరలు సంవత్సరానికి 6.4 శాతం చొప్పున పెరుగుతున్నాయి. ఈ సంవత్సరం మొదటి ఆరుమాసాలలో ఆరేటు రెట్టింపయింది.(14.2శాతం).

ధరలు పెరగటానికి మరికొన్ని కారణా లున్నవి. ఏదైనా ఒకపరిశ్రమలోగాని, వ్యాపారములోగాని కొంతమంది గుత్తాధికారము కల్గియున్నయెడల సరుకుల ధరలు, ఉత్పత్తి ఖర్చులతో నిమిత్తములేకుండా పెంచటానికి అవకాశమున్నది.

ప్రభుత్వము 'కంట్రోలు' విధానము అవలంబించుటవలన ధరలుపెరుగుతున్నాయనే వాదన సరియైనది కాదు. ప్రభుత్వ కంట్రోలు అములులోవున్న పంచదారధరతోబాటు, పాలు, పప్పుపదార్థములు, కూరగాయలు, పండ్లు ధరలు ప్రభుత్వకంట్రోలు లేకపోయినా పెరుగుతున్నాయి. కంట్రోలు విధించబడిన వస్తువులు ప్రభుత్వసంస్థలద్వారాగాని, సహకారసంస్థలద్వారాగాని పంపిణీ అయ్యే యేర్పాటుచేస్తే నల్లబజారు వ్యాపారస్థుల ఆట కట్టించవచ్చు. ఎరువులు, వ్యవసాయపు పనిముట్లు, పంచదార మొదలైన వస్తువులు, అసలు ధరలకంటె 50 శాతం ఎక్కువ ధరలతో నల్లబజారులో కొనుక్కోవలసిన దుస్థితి ఏర్పడింది.

ప్రభుత్వం విక్రయించే ''సెక్యూరిటీలు'' బ్యాంకులకు చేరినప్పుడు;అవిరిజర్వుబ్యాంకుదగ్గర సెక్యూరిటీలను తనఖాగా పెట్టి అప్పులు తెచ్చుకుంటాయి. చెలామణిలోనున్న ద్రవ్యము పెరుగుతుంది. సెక్యూరిటీలు వ్యక్తులచేతుల్లోవుంటే ద్రవ్యోల్బణ ఒత్తిడి వుండదు?

ప్రభుత్వం అవలంబించే పన్నులవిధానంకూడా ధరలపై ప్రభావం కల్గియుంటుంది. మన రాష్ట్రాలకు అమ్మకపుపన్ను, కేంద్రానికి ఎక్సయిజ్ పన్ను కామధేనువులు.ఆదాయాల్లోఎక్కువ భాగం వాటిద్వారా లభిస్తోంది. నిత్యావసరవస్తువులపై పన్నులు పెరిగితే ధరలు పెరుగుతాయి. ఈ పరోక్షపన్నులభారము నానాటికి పెరుగుతోంది. అగ్గిపెట్టెలధరల్లో నూటికి 61.6 వంతులు, పంచదారలో నూటికి 25.9, బట్టలలో 40, కిరోసినుధరల్లో నూటికి 23 వంతులు పరోక్షపు పన్నులు. 2 నయాపైసల విలువగల్గిన అగ్గిపెట్టెకు, పరోక్షపు పన్నులకు 6 నయాపైసలు మనము చెల్లించవలసివస్తోందన్నమాట. మూడో ప్రణాళికా కాలములో అదనపు పన్నులద్వారా 1650 కోట్లు వసూలు చేయాలని అంచనా. ప్రత్యక్షపన్నుల రేటు పెంచదలచుకోలేదు. ఆమొత్తం పరోక్షపన్నుల ద్వారా వసూలు కావలసినదే! దీనివలన వస్తువుల ధరలుపెరిగి ద్రవ్యోల్బణంఒత్తిడి పెరుగుతుంది.

ద్రవ్యోల్బణ ఎన్నో విషపరిణామాలకు దారితీస్తుంది. ద్వితీయ, తృతీయ ప్రణాళికల ముఖ్య ఆశయాలలో ఒకటి ''ఆదాయములోను, ఐశ్వర్యములోను ఇప్పుడున్న అసమానత్వమును తగ్గించి ఆర్థికసంపత్తిని ఇంతకంటె ఎక్కువ సమంగా పంపిణీచేయుట. ద్రవ్యోల్బణ పరిస్థితులలో ఈ ఆశయం నెరవేరుట అసాధ్యం. ఆర్థికసంపత్తి కొంతమందిచేతుల్లో పోగవటం, బీదవాళ్ళు మరింత బీద లవటం జరుగుతుంది. పేదలదగ్గర వుండే ధనముకంటె భాగ్యవంతులదగ్గర ఎక్కువ ధనము వుంటుంది గదా!

రచన: ''తాళ్లూరి''

ద్రవ్యోల్బణమువలన రూపాయి విలువ తగ్గితే భాగ్యవంతులే ఎక్కువ నష్టపడాలి. కాని వ్యాపారస్థులు, పెట్టుబడిదారుల దగ్గరవుండే ధనము విలువ తగ్గినా, వారువిక్రయించే సరుకులధరలు పెరుగుటతో, ఆ నష్టం పూడవడమే గాక విపరీతంగా లాభాలు వస్తాయి. గ్రామాల్లో నివసించే భూకామందులు, డబ్బును ఇప్పుడు బ్యాంకులలో పెట్టి పూజించేవాళ్లు ఎక్కువగా నష్టపడతారు. వారుకూడా విక్రయించటానికి ఏదో ఒక సరుకు వుంటుందిగాబట్టి ఆనష్టాన్ని కొంతమేరకైనా పూడ్చుకోగల్గుతారు. కార్మికులు, వ్యవసాయకూలీలు, శ్రమను అమ్ముకొని జీవించాలి. మన దేశములో 'శ్రమ' గిరాకీలేని సరకే! ద్రవ్యోల్బణమువలన కలిగే నష్టాన్ని వారు ఎన్నాళ్ళకూ పూడ్చలేరు.

ద్రవ్యోల్బణంతో ప్రజాస్వామ్య మనుగడకు, రాజకీయ సుస్థిరతకు దోహదంచేసే మధ్యతరగతి నశించి విరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు, సర్వీసు, వ్యాపార రంగాలలో పనిచేయువారల ఆదాయాలు స్థిరంగా వుంటాయి. ధరలు పెరగటంవలన వారి జీవన ప్రమాణాలు కుంచించుకపోతాయి. పరోక్షపన్నుల భారంతోనే క్రుంగిపోతున్నారు. ద్రవ్యోల్బణంతో వారిసహనాన్ని పరీక్షకు పెట్టడం దేశానికి క్షేమంకాదు.

ధరలను నిరాఘాటంగా పెరగనిస్తే ప్రణాళిక అంచనాలు తల్లక్రిందులవుతాయి. లక్ష్యాలను అనుకున్న మేరకు సాధించలేము. 1952—53 ధరలతో పోల్చుకున్నప్పుడు ద్వితీయ ప్రణాళికా లక్ష్యాలు ఈ క్రిందివిధంగా కోతలు పడ్డాయి. జాతీయాదాయంలో 15 శాతం, తలసరి ఆదాయంలో 20 శాతం, పెట్టుబడిలో 10 శాతం, జాతీయ ఆదాయములో పొదుపుచేసే భాగంలో 19 శాతం తగ్గాయి. ద్వితీయ తృతీయ ప్రణాళికల కాలములో జాతీయఆదాయం సంవత్సరానికి 5 శాతం చొప్పున పెరగాలంటే తృతీయప్రణాళిక పెట్టుబడి ప్రస్తుత ధరల్లో రు 14,000 కోట్లు (తృతీయ ప్రణాళికా ముసాయిదా ప్రకారం పెట్టుబడి 10,200 కోట్లు మాత్రమే) వుండాలని ప్రణాళికాసంఘ సలహాదారు డా. బలజిత్ సింగ్‌గారు అభిప్రాయ పడుతున్నారు.

గత శతాబ్దములో రూపాయి విలువ 29 శాతం పడిపోయిందని రిజర్వుబ్యాంకు గవర్నరు ప్రకటించారు. రూపాయివిలువ తరుగుతూ వుంటే ప్రజలకు దానిపై విశ్వాసము సన్నగిల్లుతుంది. దేశ ఆర్థికాభివృద్ధి దృష్ట్యా తక్కువ ప్రాముఖ్యత కల్గిన పట్టణాల్లో స్థిరాస్తులు, బంగారము మొదలైనవి కొనటానికి, ధనవంతులు డబ్బు ఖర్చుపెడతారు. స్థిరమైన కరెన్సీలు కల్గిన విదేశములలో పెట్టుబడి పెట్టటానికి ధనం రహస్యముగా చేరవేస్తారు. లక్షల విలువ గల్గిన బంగారము వజ్రాలు రహస్యముగా దిగుమతి అవుతూంటే మన కస్టమ్సు అధికారులు పట్టుకున్నారు.

ఆర్థికరంగములో ఒడుదుడుకులు లేకుండా వుండాలంటే పెట్టుబడులతోబాటు పొదుపు ద్రవ్యము పెరగాలి. మూడోప్రణాళికా కాలములో పొదుపు ద్రవ్యము జాతీయ ఆదాయములో 8 శాతం నుంచి 11 శాతం వరకు పెరగాలని అంచనా. ప్రథమ ప్రణాళికా కాలములో ఆదాయములో పొదుపు ద్రవ్యశాతము సంవత్సరానికి 0.5 శాతము చొప్పున పెరిగింది. ద్రవ్యోల్బణ ఒత్తిడులవలన ద్వితీయప్రణాళికా కాలములో ఆ సాంవత్సరిక అభివృద్ధి రేటు 0.1 శాతముకు పడిపోయింది (1954—55లో 6.6 శాతం, 1957—58లో 6.9 శాతం). పొదుపు ద్రవ్యం మొత్తంలో 40 శాతం వ్యక్తుల ఆదాయాల్లోంచి పొదుపుచేయబడినదే! ద్రవ్యోల్బణంవల్ల వ్యక్తుల ఆదాయాల్లో మార్పులు వస్తాయి. ఆదాయాలు తగ్గినవారు పొదుపు చేయలేరు. ఆదాయము పెరిగినవారు పొదుపు చేసి, ఆ ధనమును పెట్టుబడిగా మారుస్తారని నమ్మకం లేదు. ద్రవ్యోల్బణ పరిస్థితుల వలన సంవత్సరానికి, రూపాయి విలువలో 6 లేక 7 శాతము తగ్గుతూంటే, దేశ ఆర్థికాభివృద్ధికి ఉత్సాహంగా సాయపడుతున్న సామాన్యప్రజలు విపరీతంగా నష్టపోతారు. ప్రజలు వినియోగం తగ్గించుకొని దాచుకొనే ధనము విలువ తగ్గటం ఘోర అన్యాయం.

విదేశ వ్యాపారంలో లోటులేకుండా చేయాలన్నా, విదేశీఋణాలను సకాలములో చెల్లించగల్గాలన్నా ఎగుమతులవలన వచ్చే ఆదాయం బాగా పెరగాలి. దేశములో సరకులధరలు హెచ్చితే విదేశసరుకులతో పోటీచేయలేక ఎగుమతులు తగ్గుతాయి. ప్రభుత్వ సబ్సిడీలద్వారా ఎగుమతులను ప్రోత్సహించదలుచుకుంటే, అవి అంతర్జాతీయ వ్యాపార సూత్రాలకు విరుద్ధము.

ఆర్థిక పురోగమనవేళలో ధరలు కొంత పెరగటం సహజమే. భారీపరిశ్రమల అభివృద్ధికి అత్యధికప్రాధాన్యం ఇవ్వటంవలన, వాడకపు వస్తువుల అభివృద్ధి రేటు తక్కువగా వుంటుంది. ప్రణాళికలు అమలుజరపటంవలన ప్రజల కొనుగోలుశక్తి పెరిగి, ధరలు పెరగటానికి దారితీస్తుంది. ఆ కొనుగోలుశక్తి వాడకపు వస్తువుల విక్రయానికి ఉపయోగపడకుండా ప్రభుత్వం తన ద్రవ్య, పన్నుల విధానాలద్వారా చూడాలి. ఉత్పత్తి పెరిగితే ధరలు తగ్గుతాయనే భావముతో ప్రభుత్వము నిర్దిష్టమైన చర్యలు తీసికొనకపోతే ఎన్నో అవాంఛనీయ పరిణామాలు ఏర్పడుతాయి.

ధరలస్థిరీకరణ అంటే ప్రభుత్వము సరుకుల ధరలను నిర్ణయించటమని గాదు, ధరల పెరుగుదలకు తోడ్పడే పరిస్థితులను తొలగించాలి.

ప్రభుత్వము కరెన్సీ పెంపకం తగ్గించాలి. తృతీయ ప్రణాళికా కాలములో కరెన్సీ పెంపకం రూ 50 కోట్లకు పరిమితం చేయడం ప్రణాళికా సంఘము ద్రవ్యోల్బణ ప్రమాదమును గుర్తించినదనటానికి నిదర్శనం.

స్టేట్‌బ్యాంకు, షెడ్యూలు బ్యాంకులు సరకుల నిల్వచేసే వ్యాపారస్థులకు విరివిగా ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాలు, అప్పులు, అడ్వాన్సులు మంజూరుచేస్తున్నాయి. బ్యాంకురేటు, బ్యాంకు డిపాజిట్లలో రిజర్వుబ్యాంకు దగ్గర నిల్వచేసే భాగం పెంచటం ద్వారా బ్యాంకు అప్పులను పరిమితము చేయలేమని గతానుభవం. బ్యాంకులను జాతీయం చేయటం ప్రభుత్వవిధానమునకు విరుద్ధమనుకుంటే, బ్యాంకుల డిపాజిట్లలో కొంతభాగము ప్రభుత్వరంగములో పెట్టుబడిగా గ్రహించాలి.

దేశములోని పొదుపు ద్రవ్యములో 46.8 శాతము పారిశ్రామిక, వ్యాపార రంగములనుంచి లభిస్తోంది. ప్రణాళికలు అమలుజరపటంవలన ఎక్కువ లాభపడింది, సుసంపన్నమైనదీ ఈరంగమే! పెరుగుతున్న ఆదాయాల్లో ఎక్కువ భాగము పొదుపుచేసి, ఆర్థికాభివృద్ధికి పెట్టుబడిగా ఆద్రవ్యము ఉపయోగపడేట్లు చూడాలి. దేశములో ముఖ్యమైన 750 జాయింట్ స్టాక్ కంపెనీల ఆర్థికస్థితిగతులు పరిశీలిస్తే తెలిసే విషయం: లాభాలు 1952లో రు 85 కోట్లు, 1957లో 104 కోట్లు. ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలములో ఈకంపెనీల లాభాల్లో 60 శాతము డివిడెండ్లరూపములో వాటాదార్లకు పంచడమైనది. ద్వితీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల్లో డివిడెండ్ల శాతం 70కి పెరిగింది. ఒక ప్రక్క లాభాలలో ఎక్కువభాగము వాటాదార్లకు పంచిపెడుతూ, వాటి అభివృద్ధికి కావలసిన పెట్టుబడి కోసము ప్రభుత్వంపై బ్యాంకులపై ఆధారపడుతున్నాయి. లాభాల్లో కొంత శాతమునకు మించి డివిడెండ్లు పంచకూడదని ప్రభుత్వము ప్రకటించాలి.

వ్యయముపై, బహుమానములపై పన్నులు విధించి కలవారి అనవసర, ఆడంబర వస్తువుల వినియోగాన్ని తగ్గించాలి.

వ్యవసాయోత్పత్తుల ధరలు పెరిగితే అన్ని సరకులధరలు పెరుగుతాయి. వ్యవసాయోత్పత్తుల ధరలు మాత్రమే కంట్రోలుచేస్తే రైతులకు

[మిగతా 7 వ పేజీలో]

YOU WILL ENJOY EVERY PAGE

UNIQUE GIFTS TO ANNUAL SUBSCRIBERS

A beautiful multicoloured pictorial calendar of 1961 for every annual subscribe for each magazine, sent directly from Moscow with the first issue.

Reduced subscription rates for every two-year subscriber and pictorial calendars of 1961 and 1962 sent with first issues of each year.

send your subscription's to ;



pictorial monthlies

Soviet Union (in English, Hindi & Urdu)
Annual Rs. 6.75 2 years Rs. 10.00

Soviet Woman (in English & Hindi)
Annual Rs. 4.25 2 years Rs. 6.00

మీ చందాలను దిగువ అడ్రసుకు పంపండి :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, బకింగ్‌హాంపేట పి. ఓ., విజయవాడ-2., పీపుల్సు బుక్‌హౌస్, హైదరాబాద్-2., ఎన్ పి బి హెచ్ ప్రైవేట్ లిమిటెడ్, 6 నల్లతంబిచెట్టివీధి, మద్రాసు-2.

పుస్తక సమీక్ష:

ఉషఃకిరణాలు

గ్రంథకర్త:

శ్రీ యండమూరి సత్యనారాయణ

రచన: శ్రీ యండమూరి సత్యనారాయణరావు, ప్రకాశకులు: 'ఉత్తమ సాహితి', పబ్లిషర్సు, విజయవాడ. వెల: ఆరు రూపాయలు. ప్రతులకు: ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ.

"ఉత్తమ సాహితి" వారి ఈ మొదటి పుస్తకము చూడ బాగున్నది, ఆకారమూ బాగున్నది. 350 పేజీల సమీక్షలో మనము తెలుసుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి.

"ఘన వెలపోటు నెత్తమ్ముల చందమున్
మరుగ్విల్లోల కాం
త సకురువింద చందనసాల ప్రబుద్ధ
సమీర గోష్ఠి
ఘనతర కాయమానములు కప్పు
దిష్ఠియులన్ లతాంతమే
తనువుల సంచరింపుడు నరుండు
పరాత్పర చింతనంబునన్".

ఇంతటి సరళమైన సాహిత్యాను ఉపయోగించిన 19వ శతాబ్దాన్ని మన తెలుగు సాహిత్య చరిత్రలో "అంధయుగము" అనే పేర వర్ణించారు, కొందరు విమర్శకులు. ఈ విమర్శల ఆధారంగా, విశ్లేషిస్తూ విమర్శించి విశదీకరిస్తూ, పదనిరూపణంతో విషయాలను వివరిస్తూ, ఆ పేరు మోపబడదగినది కాదని నిరూపించారు. నిజానికి, ఆ యుగారంభము ఒక సంధియుగమని నిరూపిస్తూ, సంధియుగమేగాక, సాహిత్యరీత్యా ఒక మహోజ్జ్వల చైతన్యము ప్రతిబింబించిన సమయమని అనేక నిదర్శనములద్వారా వ్యక్తపరచారు, రచయిత. ఈ విధంగా "ఉషఃకిరణాలు" అనే పేరును సార్థకం జేశారు, ఈ రచనకు.

"అంధ యుగమా? సంధియుగమా?" అనే ప్రకరణలో, "ఎవరెన్ని రీతుల విమర్శించినను, ఎందరెవిధముగా నిరసించినను, 19వ శతాబ్ది సారస్వతము కొన్ని అద్భుత విజయములు సాధించిన విషయము అంగీకరించక" తప్పదు అంటూ తాము ఇంతటి నిశ్చితాభిప్రాయానికి రావడానికి ఒక పదిహేను ప్రబల కారణాలను వివరించారు. అందుముఖ్యమైనవి, ఈ కాలములో అంతవరకూ పరిమితవ్యాప్తమైన కవిత పండితుల వ్యాప్తమై సభాగౌరవమునకు పొందినను, సారస్వతము తాటాకు ఎర్రతాలనుండి భూర్జపత్రములకూ, కాగితములకూ వ్యాపించింది. పుస్తకాలను చదివిగా అచ్చుపోసే సౌకర్యము కలిగి వేలాది జనులు చదువగానికి వీలైంది. కావ్యాలలో దక్షిణ పశ్చిమాంత ఖక్కునరచే ఒక ప్రామాణిక భాష వాడుకలోకి వచ్చి అది కావ్యభాషగానూ వ్యావహారిక భాషగానూ రాణించింది. ఈకాలములోనే అనేక సంగీత రచనలు ఉదయించి, యక్షగానాలతోటీ, పద కవితలతోటీ గొప్ప గొప్ప సంకీర్తనలతోటే, తెలుగువారిని అలంకరించారు, మహోన్నత వాగ్గేయకారులు. గద్యరచనలో వాఙ్మయము కోసం అద్భుత నవచైతన్యము కలిగింది.

ఆ నాటి పద్య వాఙ్మయమును గురించి వివరిస్తూ రచయిత అంటారు: "వాలుగు చెరగుల తెలుగువన్నె సాహిత్య రంగములో ఒక్కటియై ఒక్కకంఠముతో పలికినట్లు పలుకరించుచున్నది. ఈ భాషలో, ఈ పాటల పొందికలో ఈ నుడులలో ఈ పలుకుబడులలో ఒకడనవు, ఒక కులపుగోరుతనము, ఒక చేతురనము ఒక తెలుగుతనము ప్రతిధ్వనించు చున్నది", అని ఈ ప్రతిపాదనను సహేతుకంగానూ అనేక దృష్టాంతాలతోటే నిరూపిస్తారు తరువాతి పుటలలో రచయిత.

19వ శతాబ్దములో మన భాషలో ఎన్నో శతకాలు అవతరించాయి. వీనినిగురించి వివరంగా తెలుసుకుంటాము మనము, ఈ సమీక్షలో. రాజకీయంగానూ, ఆర్థికంగానూ వచ్చిన ఎన్నో సంక్షోభాలు సంస్కరణలు ఈ శతకాలలో ప్రతిబింబిస్తాయనీ, అంతేగాక, పత్రికలు అంతగా ప్రచారములేని ఆకాలంలో ఈశతకాలు ప్రభువుల చర్యలనూ, అధికారుల చర్యలనూ తీవ్రంగా విమర్శించే ప్రజాభిప్రాయ వేదికలైనట్టు చూపించారు, రచయిత.

ఈనాటి నవోదయానికి వైతాళికులుగా తిరుపతి వేంకటకవులనూ, కందుకూరి వీరేశలింగమూ, గిడుగురామమూర్తి, గురజాడఅప్పారావు, వంటి ప్రభృతుల విశేషకృషిని వివరిస్తూ ఇంకా ఇలా ఎందరో రచయితలు సమాకూర్చిన దోహదాన్ని వర్ణించి, ఈనాటికి మన భాష ఇంతటి సర్వాంగ సుందరంగా ఉండడానికి హేతువు 19వ శతాబ్దములో జరిగిన అప్రతిమానమైన సారస్వతోద్యాన కృషేనని వ్యక్తపరచారు, శ్రీ సత్యనారాయణరావు.

గేయ వాఙ్మయాన్ని గురించీ, నాటకాలను గురించీ వచన వాఙ్మయాన్ని గురించీగల ప్రకరణలలో అనేకవిషయాలనుతెలుసుకోవచ్చును మనము. గేయవాఙ్మయమును గురించి చదువుతూన్నప్పుడు కుమారుకు పెన్నిధిదంటే దైవ జానపద వాఙ్మయాన్ని గురించీ తెలుసుకుంటాము. ఈ జానపద సాహిత్య సేకరణలో బ్రౌను, బౌల్, మెకంజీ వంటి విదేశీయులు ఎంతో శ్రద్ధతో కృషిచేసినట్లు గ్రహిస్తాము. వారుచేసిన సేవ అమూల్యమైనది.

ఉత్తమ సాహిత్య రీతులను నిర్దేశిస్తున్నపుడు, మన అంతరాత్మలకు నచ్చిన మన అభిరుచిని బట్టి లలితములోని అంది వందాలను బట్టి విలువ కట్టడములో కొంత అభిప్రాయ భేదము ఉండకతప్పదు. ఉదాహరణకు తిరుపతి వేంకట కవుల "శ్రవణానందము" ను గురించి ప్రస్తావిస్తూ రచయిత, "శ్రవణానందము పేరుకు తగిన రసగుళికలవంటివి" అన్నారు. ఈ అభిప్రాయంతో అందరూ ఏకీభవించకపోవచ్చును. కొంత చమత్కారమున్నా, సాహిత్య రీత్యా శ్రవణానందము పేలవమైన రచన అనక తప్పదు. అల్లాగే రచయిత, చాలాచాలా మెచ్చుకునే కొన్ని నాటకాలున్నూ, కొంత వచన రచనా అల్లే అంత ఉత్తమ శ్రేణికి చెందినవి కావు, అని ఒప్పుకోవాలి మనము.

కాని, అంతమాత్రం చేత ఈ గొప్ప సమీక్షకు విలువ తగ్గ లేదు. ఇంతవరకు ఎన్నడూ మన సాహిత్యచరిత్రలోని 19వ శతాబ్దాన్ని గురించిన యిన్ని వివరాలు ఇంతటి ఆకర్షణీయంగా ప్రదర్శించి ఉండలేదు ఎవరూను. పుస్తకము చదువుతుం ప్రారంభిస్తే చివరకంటా చదివి తీరుతాము, మనము. ఇట్టే కనిపిస్తాయి మనకు "ఉపసంహారము"లోవిరచయిత మాటలు:

"ఆంధ్ర దేశమంతయును ఒక ఏలుబడి లోనికివచ్చి..... ఒకనలుకు, ఒకతలపు, ఒక నెనరుతో తెనుగు పాఠకులును రచయితలును పనిచేసిరి..... పల్లకీమీదిలో ప్రబంధ రచనము చేసినను, తిరువయ్యారులో దివ్య సంకీర్తనము చేసినను, తంజావూరు నాయకుల దర్బారులో ఒకతరలాక్షి నృత్యము చేసినను, విజయనగర వీధులలో ఒక విరహవియోగ గీతిక పాడినను— ఆపాటలో, ఆమాటలో ఆయాటలో ఒక తెనుగుతేట పూట లూరించినది. ఆపలుకులో ఒక తెలుగుతనము ప్రతిరజ్జాని వ్యాపయమును స్పందింప జేసినది. తొలిసారి విభిన్న రాజ్యములలో విభిన్న పరిపాలనావర్గముల క్రింద చెదరిపోయిన తెలుగువారికి భాష మూలముగాను, సాహిత్య మూలముగానూ అభిప్రాయ సామరస్యము కుదుర్చుకొనుటకు ఒక ప్రాతిపదిక లభించినది".

నిజంగానే, 19వ శతాబ్దము, మన భాషచరిత్రలో స్వర్ణయుగమేమో అనిపించక తప్పదు, 'ఉషఃకిరణాలు' చదువుతూంటే. భాషాప్రియులందరూ తప్పకఆదరింప తగినది ఈ సమీక్ష. అందుకే ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ' వారు బహుమతిని ప్రసాదించి బహూకరించారు, రచయితకు. ఇదిసముచితీ సమంజసము.

—ఆచంట జానకిరామ్

వాస్తువిద్యామహోదధి

గ్రంథకర్త: దైవజ్ఞ పోతుకూచి వెంకటేశ్వర శాస్త్రి, నాజరుపేట, తెనాలి. వెల: 10 రూపాయలు.

శాస్త్రగ్రంథాలు తెలుగులో వున్నవి బహుకొద్ది. ఉన్నవాటిని వేళ్ళమీద లెక్కించవచ్చు. ఈనాడు వెలువడుతున్న గ్రంథాలలో అల్ప సంఖ్యాకం శాస్త్రీయ గ్రంథాలు. అవైనా విదేశీశాస్త్రగ్రంథాలకు అనువాదాలు. విజ్ఞానశాస్త్రం, వాటి అభివృద్ధికి సంబంధించినవే పెక్కులు. కాకుంటే ప్రాథమిక పరిజ్ఞానాన్ని కల్పించే యితర గ్రంథాలు. ప్రాచీన భారతీయ శాస్త్రాలు మరుగుపడిపోయేమానంగా వున్నవి అనేకం వున్నాయి. అనేక విషయాలలో భారతీయ గ్రంథాలు ప్రమాణంగా వున్నసంగతి ఈ నాటి విజ్ఞులకు విదితమే.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేటి కాలంలో ఇంజనీరింగ్‌కున్న అవకాశం చాలా ఎక్కువ. పాశ్చాత్య ప్రమాణాల ననుసరించి, నాగరికలోకంలో ఇంజనీరింగ్ స్థానం గొప్పది. మన పూర్వీకులు ఇంజనీరింగ్ అనే శాస్త్రాన్నే 'వాస్తు' శాస్త్రంగా వ్యవహరించారు. గృహానికి, లేదా ఒక భవనానికి వలసిన ఆధునిక సదుపాయాలను మాత్రమే ఇంజనీరింగ్‌లో, 'ఓర్నింగ్ ప్లానింగ్' విభాగంలో మనకు కనిపిస్తుంది.

వాస్తుశాస్త్రాన్నిబట్టి చూస్తే ప్రతి యింటికి, ప్రతి నిర్మాణానికి జాతకం వున్నట్లు తెలుస్తుంది. ఒక్కొక్క నిర్మాణానికి జీవితం వున్నది. అంటే మానవ జీవితానికి తాదృశమైనదే "గృహ" జీవితం కూడా. వాస్తుశాస్త్రము అంటే 'గృహా'నికి, లేదా ఒక రాజభవనానికి, ఒక దేవాలయానికి, మరో ఆలయానికి సంబంధించిన జ్యోతిషశాస్త్రం.

విశ్వకర్మ ప్రకాశిక, వాస్తురత్నావళి, వాస్తువిద్య, మనుష్యాలయ చంద్రిక, వాస్తురాజ వల్లభ అనే గ్రంథాలు సంస్కృతంలో ప్రామాణికములుగావున్నవి. ఇన్ని గ్రంథాలు ఒకే సూత్రాన్ని అనుసరించవు. అందులో మతభేదాలు అవుపిస్తున్నవి. ఈ గ్రంథకర్త శ్రీ వెంకటేశ్వరశాస్త్రి గారు విరుద్ధ ధర్మాన్ని విసర్జించి, అనుభవ పూర్వకంగా ఆచారణీయాంశాలనే ఉల్లేఖించడం జరిగింది. ఒక గృహము మంచిగా వుండాలంటే కర్త, ప్రదేశము, నిర్మాణవిధానము, కాలము అనే నాలుగు అంశాలను పరిశీలించవలసి వున్నది. అందుకే శాస్త్రిగారు గ్రంథాన్ని ముఖ్యంగా నాలుగు అధ్యాయాలుగా విభాగించి 'కో గృహం కుర్యాత్, కుత్రగృహం కుర్యాత్, కథం గృహం కుర్యాత్, కదా గృహం కుర్యాత్' అని వేర్వేరు అధ్యాయాలలో ఆయా విషయాలను చర్చించారు.

"భిత్తి ద్వార విశాలాచ్ఛాదనైర్గృహం" అని గృహాన్ని సూత్రీకరించారు చక్కగా.

"కథం దేవాలయం కుర్యాత్" అనే అధ్యాయంలో దేవాలయ నిర్మాణాన్ని గురించి సమగ్రంగా వ్యాఖ్యానించారు. మనకు దేవాలయాలు పరమ పవిత్రమైనవి గదా! దేవాలయ నిర్మాణంలో గృహనిర్మాణంలో వుండే భేదం తెలుసుకోవడం మంచిదిగదా! "వాస్తువిద్యామహోదధి" సంపూర్ణ వాస్తు గ్రంథము.

పూర్వ ప్రచారాలైన మయమతము, సమరాంగణము, వాస్తురాజ వల్లభము, శిల్పరత్నము, వసిష్ఠ సంహిత మొదలగు మూలగ్రంథముల సారాంశము లిందు నిక్షిప్తములు.

సంస్కృతభాషలోని శ్లోకాలకు చక్కని వ్యాఖ్యానము వ్రాసి, సామాన్య పాఠకునికైనా తం అందుబాటులో వుండేటట్లు వ్రాశారు, శాస్త్రిగారు. గృహస్థు అయిన ప్రతివ్యక్తి తెలుసుకోవలసిన అనేకానేకవిషయాలు ఈ వాస్తువిద్యామహోదధిలో నిక్షిప్తమై వుండటం, ఇది సర్వే సర్వత్రా సర్వులకు ఉపయోగకారి కాగలదని భావన.

బహుముఖ ప్రజ్ఞావంతులు, దైవజ్ఞులు, జ్యోతిష చక్రవర్తులు అయిన శ్రీ పోతుకూచి వెంకటేశ్వరశాస్త్రిగారు, ఇలాంటి ప్రాచీన భారతీయ సంస్కృత గ్రంథాలు అనేకం, తెలుగు లోకానికి అందించా లని అభిలషిద్దాం.

— శార్వరి

"యం. వి."

[డాక్టర్ యం. విశ్వేశ్వరయ్య]

(శ్రీ విశ్వేశ్వరయ్య శతవార్షిక జయంతి సందర్భాన ప్రచురించిన సంకలనం)

ఫలాభిరతి లేక కర్మాచరణము చేసిన వారిని ఉత్తమ యోగిగా గీతలో శ్రీకృష్ణుడు చెప్పినాడు.

జనకాదు లట్టివారు.

శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇట్టి ఉత్తమ శ్రేణికి చెందిన యోగి.

ఆయన జీవితము ఒక మహాసముద్రము వంటిది. ఉత్తుంగ శిఖరారోహణముతో పొల్చదగినది.

శ్రీ విశ్వేశ్వరయ్య భారతావనిలోని ఇంజనీర్లకు తాతవంటివారు. ప్రణాళికలకు శ్రీకారము చుట్టిన పారిశ్రామిక వేత్త. మైసూరుకు దివానుగిరీ చేసి రాష్ట్రాన్ని కొత్త జీవితపు పొంగుతో కలకలలాడించిన రాజనీతివేత్త. అనేక పథకాలను ప్రణాళికలను రూపొందించిన అఖండ ప్రజ్ఞానిధి.

శ్రీ విశ్వేశ్వరయ్య నిండుగా జీవించారు. వంద వసంతాల కాంతి ఈనాడు ఆయన కండ్లలో తొంగిచూస్తున్నది.

శ్రీ విశ్వేశ్వరయ్య శతవార్షిక జయంతిని సెప్టెంబర్ 15న బెంగుళూరులో జరుపుకున్నారు. ప్రధాని, రాష్ట్రపతి, తదితర మహామహులు ఆయనకు భక్తి నీరాజన మిచ్చారు.

శ్రీ విశ్వేశ్వరయ్య శతవార్షిక జయంత్యుత్సవ సందర్భాన, ఆయన జయంత్యుత్సవ సంఘంవారు, ప్రచురించిన ఈ గ్రంథ సంకలనములో, ఆయన జీవిత విశేషములు, అనల్పమైన సేవ, ఇంజనీరుగా పారిశ్రామికవేత్తగా, రాజనీతిజ్ఞుడుగా ఆయన కావించిన కృషి, ఆయనపై శ్రీ సి. రాజగోపాలాచారి, శ్రీ సి.పి. రామస్వామి అయ్యర్ మొదలైన ప్రముఖుల పరిశీలనలో పేర్కొనబడినవి.

ప్రగతిపథంలో అనుదినాభివృద్ధి చెందుతున్న భారతదేశ భవితవ్యాన్ని రూపొందించిన పితామహులలో ఒకరైన శ్రీ విశ్వేశ్వరయ్యగారి జీవిత విశేషాలు. ఆయన కృషి, ప్రతి భారతీయుడూ తెలుసుకోదగినవి. మననం చేయదగినవి. స్మరించదగినవి. అనుసరించదగినవి. ఈ ఉత్తమగ్రంథం అవశ్య పఠనీయం.

గ్రంథ ప్రచురణకర్తలు: విశ్వేశ్వరయ్య సెంటినరీ సెలబ్రేషన్ కమిటీ, బెంగుళూరు.

విశ్వ మీమాంస

"శ్లో: వికృతిః సర్వభూతాని
ప్రకృతి ర్దేవతా పరా!
పతిః పాద స్త్రయోరాధ్యా
త్రిపాదీ ప్రకృతిర్మతేత్:

పరిణమించిన భూతములన్నియు వికృతులే యగుచు పరదేవత ప్రకృతి యగుచున్నది. ఈ రెండింటిలో మొదటిది(అనగా వికారాంశ)సత్తులో నొకపాదమై(భాగమై) రెండవది మూడు పాదములుగా నున్నది."

ఈ గ్రంథరాజం కావ్యకంఠ, శ్రీ వాసిష్ఠ గణపతిముని విరచితం.

తెలుగు తాత్పర్యాలు శ్రీ గుంటూరు లక్ష్మీకాంతం రచించారు.

జిజ్ఞాసువుల కీ గ్రంథం పెన్నిధి వంటిది. సదధికరణం, మూలాధికరణం, త్రిపాదధికారశాక్తి కరణం, మాతరిశ్వాధికరణం, తేజోబన్నాధికరణం, బ్రహ్మాండాధికరణం, సప్తలోకాధికరణం, మొదలగు విభాగాలలో రచింపబడినది. 192 పుటలు.

వెల మూడు రూపాయలు. ప్రచురణ శ్రీ జి. యల్. కాంతం, యలమంచిలి, విశాఖజిల్లా.

ఆర్య కథామాల

"రోగార్తుడైన భర్తకు భార్య ఔషధం లాంటిది. భార్యకు సాటిమైన బంధువు, భార్య వంటి గతి వేరే లేనే లేదు. పతివ్రత, ప్రియభాషిణి అయిన భార్యలేనిఇల్లు కీకారణ్యంతో సమానం" అని వ్యాధ కపోత వృత్తాంతంలో మొగుపక్షి వాపోత.

సంస్కృత పురాణాలలోని శ్రీ శుక చరిత్ర, గురుభక్తి మహిమ, జడభరతోపాఖ్యానం మొదలగు పదిహేను ప్రశస్తగాథలు ఈ గ్రంథంలో ఉన్నాయి.

సంకలనం: శ్రీ కె. చంద్రశేఖరన్, అనువాదం: శ్రీ రెంటాల గోపాలకృష్ణ. శైలి సరళంగా నడిచింది. దక్షిణ భాషా పుస్తక సంస్థ సహకారంతో ప్రకటించబడింది. 251 పుటలు.

వెల రు. 2.25నయా పైసలు. ప్రచురణ: ఉషాపబ్లికేషన్సు, విజయవాడ.



పాలరాతి పద్మం —ఫొటో: పి. యస్. రావు

అమ్మకపు రహస్యాలు

"మంచి స్నేహభావం, నిజాయితీ, అభివృద్ధియందు నమ్మకం, బాధ్యతలు తీసుకోవటం,పరిమితులకు లోనై ఉండటం, మంచి నిశ్చయాలు, కష్టపడగలిగే శక్తి, విశ్వాసం, నమ్మకం, ఇవన్నీ మంచి వ్యక్తిత్వానికి చాలా అవసరమైనవి.

మంచి స్నేహభావంగా ఉండటంవల్ల కాతాదారుల అభిమానాన్ని మర్యాదను, మెప్పుదలను పొంది, తన ఆఫీసువారితోను, తనతో పనిచేసే వారితోను, పోటీదార్లతోను, తన పై వారితోను, అందరిలోను మన్ననలను పొందవచ్చు.వ్యాపారంలో ప్రతివారు అలాంటివారిని నమ్ముతారు."

ఏ వ్యాపారం చేసే వర్తకులైనాసరే, తెలుసుకోవలసిన అమూల్యరహస్యాలు ఇందులో చాలా ఉన్నాయి.

రచన: శ్రీ ఎ. యస్. మూర్తి, యం. ఎ., బి.యల్. 302 పుటలు. వెల ఆరు రూపాయలు. దేశసేవ ప్రచురణ, ఏలూరు,ఆంధ్రప్రదేశ్.

పూర్వ భారత కార్మికులు

"క్రీ.శ. 900 నాటి ప్రఖ్యాత న్యాయవేత్త శుక్రాచార్యుడు కార్మికులను బద్ధకస్తుడు, సామాన్యుడు, చురుకైనవాడు అని మూడు రకాలుగా విభజించి వీరివేతనాలనిర్ణయం ఇదే క్రమంలో జరగాలన్నాడు. జీవితపు కనీస అవసరాలకు సరిపోయేదైతే సామాన్య వేతనమని, కావలసినంత తిండి, బట్టకు వచ్చేదైతే ఉన్నతవేతనమనీ, కడుపు నిండుటకు గూడ సరిపోనిదైతే అల్పవేతనమనీ వేతనాలను విభజించాడు. కార్మికుని యోగ్యతల ననుసరించి ఈవేతనాలు ఏర్పడాలి."

ప్రాచీన భారతదేశంలో కార్మికుల స్థితిగతులను ఈ గ్రంథం చదివి తెలుసుకోవచ్చు.

ఈ గ్రంథం డాక్టర్ కృష్ణకుమార్ శరణ్ ఎం. కాం., డి. ఫిల్., ఆంగ్లరచనకు శ్రీ వే. విశ్వనాథశాస్త్రి బి. ఏ., తెలుగు తర్జుమా.

132 పుటలు. వెల సభ్యులకు రు 1.75 నయాపైసలు: ఇతరులకు రు 2లు. ప్రచురణ, దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు.

తత్త్వ ఘంటాశతకము

"శ్లో: ప్రకాశమానా భూతేషు
సర్వావస్థాసు సర్వదా
సర్వోత్తమా విజయతే
చిదేకా సర్వమంగళా.

తా. భూతములం దన్ని యవస్థలలో నిత్య ప్రకాశమానమైనది, సర్వోత్తమమైనది, సర్వమంగళప్రదమైనది యగు నొకానొకచిత్తు భాసించు చున్నది."

రచన: కావ్యకంఠ శ్రీ వాసిష్ఠగణపతిముని. తెలుగుతాత్పర్యము: శ్రీ గుంటూరు లక్ష్మీకాంతం. వెల 50 నయాపైసలు. ప్రచురణ, శ్రీ జి.యల్ కాంతం, యలమంచిలి, విశాఖజిల్లా.

ప్లవనామ సంవత్సర గంటల పంచాంగం

దైవ ప్రార్థనా శ్లోకాలు, దినచర్య, రాశి మాసఫలాలు, సరుకుల ధరలు, వర్షించుతేదీలు, అష్ట గ్రహకూటమి, శుభముహూర్తాలు,గ్రహణఫలితాలు మొదలగు వివరాలు ఇందు పొందుపరిచారు.

రచన: శ్రీ నల్లా వేంకట చలపతి సిద్ధాంతి వెల 75 న.పై. మాచవరం, విజయవాడ—2.

జేబులో పెట్టుకోటానికి వీలైన చిన్న సైజులో కూడా ఈ పంచాంగం ప్రచురించారు. దీంట్లో ఆదిత్య హృదయం, నవగ్రహస్తోత్రాలు కలవు.

ఏమిజీవితాలు

(నాటిక)

రచన: గన్నిశెట్టి వెంకటేశ్వరరావు. ప్రచురణ: ఉదయసాహితి పబ్లికేషన్స్, విజయవాడ—1. వెల: 75 న. పై.

స్త్రీ పాత్రలులేవు. నాటకానికి అదేలక్ష్యమేమో మరి. వాక్యాలు పేలికవి బాగున్నాయి. మునుగోటి అయ్యర్ పాత్ర వెకిలిగావుంది. మిగతా పాత్రలు సరదాగావే వుంది. చిన్ననాటిక. ఇందులో రెండు పాటలుకూడా ఉన్నాయి.

గ్రంథ స్వీకారాలు

సదానందభజనమాల: గ్రంథకర్త: సదానంద అవధూత వెల: రు 1.50 ప్రతులకు: కన్నా రాజేశం మెయిన్‌రోడ్డు పెద్దపల్లి, కరీంనగర్ జిల్లా.

శ్రీరామచంద్ర శతకము: రచయిత: మలపాక రామసూర్యనారాయణమూర్తి సహోపాధ్యాయుడు మద్దాల రామకృష్ణమ్మ బోర్డుహైస్కూలు వీరవాసరం—ప. గోదావరిజిల్లా.

ప్రేమికదంపతులు: (కథానిక): రచయిత: కే.శే. ఆకుండి వ్యాసప్రభాకరశాస్త్రి, ప్రకటనకర్త: ఆకుండి వెంకటశాస్త్రి, "కీర్తిసదనము" కాకరపర్రు (వి.ఒ) తణుకు (పి.ఒ) పశ్చిమ గోదావరిజిల్లా.

శ్రీహరి యోగప్రకాశిక: గ్రంథకర్తలు శ్రీరంగం సుబ్బారావు, రామమూర్తి సోదరులు. వెల: 3—50 నయాపైసలు. ప్రతులకు: శ్రీరంగం సుబ్బారావు, రిజిస్టర్డ్ ఆయుర్వేదిక్ మెడికల్ ప్రాక్టీషనర్, సికింద్రాబాద్.

శ్రీహరి శతకము: రచయిత: చల్లా చంద్రమౌళిశాస్త్రి, అమూల్యము. ప్రతులకు: యద్దనపూడి యాజ్ఞవల్క్యశర్మ, జగ్గయ్యపేట.

శ్రీ రాచమల్లు కన్నయ్య సన్మానసంచిక: సంపాదకుడు: జొస్తి వెంకటనరసయ్య, ప్రకాశకులు: భారతీసమితి, పామర్రు, కృష్ణాజిల్లా.

బాలవిజ్ఞానకథామంజరి: రచన: కీ.శే. చల్లా పిచ్చయ్యశాస్త్రి, మూల్యం: ఆరవైయొనిమిది నయాపైసలు, ప్రచురణ: "రాజశ్రీ" కల్చరల్ బుక్‌సెల్లర్సు అండ్ పబ్లిషర్స్, పొన్నూరు.

తారాబలం-చంద్రబలం

11—12—1960 మొదలు 17—12—1960 వరకు

గ్రహస్థితి

మిథునంలో అంగారకుడు, సింహంలో రాహువు, వృశ్చికంలో బుధుడు, వృశ్చిక ధనస్సులలో రవి, ధనస్సులో గురు శనులు, మకరంలో శుక్రుడు, కుంభంలో కేతువు, సింహ కన్య తుల వృశ్చికాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:— బంగారము—తేజీ, వెండి—నిలుకడ, నూలువస్త్రములు—నిలుకడ. విత్తనములు నూనె—స్వల్పతేజీ, ఏనుపు—మందము.

మేషం

[అశ్వ, భర, కృత్తి 1 పా.]

దైవానుగ్రహంవల్ల ఇటీవల కలిగిన చిక్కుల తొలగించుకొనిబయటపడుతారు.ఆందోళనతొలగి స్వస్థత సమకూరుతుంది. ఈసమయంలోనైనా ఆసమర్థుల నమ్మడం, ఆశలు పెంచడం, అవసరపడటం పనికిరావు. పట్టుదలవదాని కార్యసాధనకు ప్రయత్నించండి. కాని పని అంటూ ఉండదు. మీరా యెడల పై అధికారులకు కలిగిన భేదాభిప్రాయాలు తొలగుతాయి. మీ ప్రతిభను గుర్తిస్తారు. మేలుచేయు తలంపులు కలుగుతాయి. వేతనాభివృద్ధితో కొందరికి స్థానచలనం కాగలయోగముంది. నూతనోద్యోగ ప్రయత్నములు ఆరుకూలిస్తాయి. వ్యాపారములలో పొరపాట్లను సవరించుకొని ముందుకు పోగలుగుతారు, క్రమ క్రమంగా కలిసివస్తూ నష్టములు పూడుతాయి. ఆర్థిక యిబ్బందులు తీరుతాయి. గొప్పవారి పరిచయం కలుగుతుంది. సామాజికంగా గౌరవం పెరుగుతుంది. అనారోగ్యములు తొలగి కుటుంబ పరిస్థితులు సుఖంగా గడుస్తాయి. ఆధ్యాత్మిక దృష్టితో పుణ్యకార్యాలు చేస్తారు. విద్యార్థులకు విజయం చేకూరుతుంది. వ్యవహారిక సమస్యలు ఎటూతేలక ఇబ్బంది పెడుచుంటాయి.

వృషభం

[కృత్తి.2,3,4పా. రోహి, మృగ.1,2 పా.]

పైనబడి బాధించే ప్రమాదాలా! లేవు. అనుభవించే సుఖాలా అంతకుముందే లేవు. ఆందోళన తొలగదు. ప్రయాస తప్పదు. ముందుకు పోగల సామర్థ్యమున్నా అవకాశము చిక్కదు. ఆదాయం వస్తున్నా అవసరములు తీరవు. లౌకికరు, బెస కరు. భగవానుడు మీపాలిట కలడనేగా మీధైర్యం. అలాగే మీనమ్మకాన్ని మరికొంతకాలం పొడిగించండి. మీఓర్పు, సహనశక్తి అన్నివిధాలా తోడ్పడుతుంది. ఈవారంలో తలవని తలంపుగా కొన్ని శుభఫలితములు జరుగుతాయి. పురాతన స్నేహితులు ఆగంతుకంగా కలుస్తారు. ఆదరించి మీఆలోచనలకు చేయూతనిస్తారు. ఆర్థిక యిబ్బందులు తొలగుతాయి. ఎందులోనూ మీ గౌరవ ప్రతిష్ఠలకు లోటుండదు. మిత్రబంధువులు మీయనినమాటంతో సంతృప్తి పరుస్తుంటారు. ఉద్యోగ, వ్యాపారములలో శ్రమ తొలగి మార్గం సుముఖంగా ఉంటుంది. ఆదాయంకూడా ఇదివరకన్నా మెరుగ్గా ఉంటుంది. స్వల్ప అనారోగ్యములతో కుటుంబపరిస్థితులు మనశ్శాంతి భంగం కలిగిస్తుంటాయి. స్థానచలనం సూచిస్తుంది.

మిథునం

[మృగ. 3, 4 పా. ఆరు, పున. 1,2,3 పా.]

ప్రయత్నములోక నిధమైతే, ఫలితం మరొక విధంగా ఉంటుంది. ఎదురు నాడని మార్పులతో ఏ పనీ సవ్యంగా ముందుకు సాగదు. ప్రతిసమయంలోను, పోటీ,వ్యతిరేకం కనిపిస్తుంది. శ్రమపడుదు ముందుకు పోవలసిన సమయం. కలహ ప్రసంగాలకు సంఘ కార్యాలకు సాధ్యమైనంత దూరంగా ఉండుటమంచిది. వ్యావహారిక జూదంలో వ్యయ ప్రయాస అధికం. భయ సందేహాలతో, మీవ్యాపారములను తృప్తికరంగా ముందుకు నడుపజాలక పోతారు. భాగస్థుల సహకారంతో కొంత లాభాన్ని పొందగలుగుతారు. వ్యాపారనిమిత్తం ఇతర ప్రదేశాలకు ప్రయాణాలు అవసరమవుతాయి. ఉద్యోగములలో కార్య నిర్వహణ భారం అధికమవుతుంది. పొరపాట్లు రాకుండా మాత్రం చూచుకోండి. నూతన ఉద్యోగము వేసే తలపెట్టకండి. ఉన్న వ్యాపారాలను పటిష్ఠం చేసుకోండి. ఆశించినంతగా ఆదాయంరాదు. వచ్చినా నిలువదు. ధన సంబంధంగా మిత్రులతో అభిప్రాయభేదాలు రాకుండా చూచుకోవాలి. తరచు ప్రయాణాలతో ఆరోగ్యం లోపిస్తుంది. కుటుంబ సౌఖ్యము తక్కువ. భార్యా భర్తలమధ్య వాదోపవాదములు తగ్గవు.

కర్కాటకం

[పున. 4 పా. పుష్య. ఆశ్రే.]

ఎటు జూచినా శత్రు ప్రాబల్యం ఎక్కువగా కనిపిస్తుంది. ఎదిరించడమే వారి ప్రధానలక్ష్యమైనట్లు తోస్తుంది. ఉద్రేకం పెంచుకొన్న కొలది సమస్యలు మరింత బిగుస్తాయేకాని వదలవు. ఈవారంలో, మీబుద్ధి-బలంతో అన్ని రంగాలలోను విజయం సాధించ కలుగుతారు. ముఖ్య సమస్యలు పరిష్కరించు కొన్నందువల్ల ముందుకు పోదలచిన మార్గం సులభమవుతుంది. నూతన మార్గములలో ఆదాయం లభిస్తుంది. ఆర్థిక ఇబ్బందులు తీరుతాయి. కుటుంబ విషయాలలో ఎప్పటికప్పుడు క్రొత్త సమస్యలు బయలు దేరుచు మనశ్శాంతికి భంగం కలిగిస్తుంటాయి. అనారోగ్యములు ఔషధ చికిత్సలు ఎక్కువవుతాయి. ఖర్చులు పెరుగుతవి. బంధువిరోధము సంభవిస్తుంది. ఉద్యోగములలో అనుకూల మార్పులు వస్తాయి. పై అధికారుల ఆదరణ లభిస్తుంది. సాటివారిలో గౌరవము సమకూరుతుంది. అవరోధములు తొలగి మీవ్యాపారములు లాభసాటిగా ముందుకు జరుగుతాయి. నమ్మకంగా ముందడుగు వేయవచ్చు. పెట్టుబడులు పెంచి భారీ పరిశ్రమలలో పాల్గొనే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రయాణములలో జాగ్రత్త అవసరం.

సింహం

(మఘ, పూర్వ ఉఫ. 1 పా.)

గ్రహబలం బావుంది. వృత్తి ఉద్యమాల్లో ఇంతకుముందున్న ప్రతిబంధకములు తొలగుతాయి. మార్గంసుముఖంగా ఉంటుంది. ఆలోచన కలిసివస్తాయి. ఆరోగ్యము సమకూరుతుంది. యత్నకార్యములన్నిటిలోనూమిత్రుల ప్రోత్సాహం లభిస్తుంది. అనేక సందర్భాలలో మీశక్తి సామర్థ్యముల నుపయోగించుకొని ,ముందుకు పోగలుగుతారు. నూతన మార్గములలో ఆదాయం లభిస్తుంది. ధనసంబంధమైన చిక్కులు తొలగుతాయి. మీ విలాసాలకు ఖులాసాలకు ధనవ్యయమధికం. ఉద్యోగములలో భయ సందేహాలు తొలగి స్వస్థత చిక్కుతుంది. అధికారము పెరిగే సూచన లున్నవి.మీకు ఆంచనాలకు అందుబాటుగా వ్యాపారములు నడచి లాభములను చేకూరుస్తాయి. ఇతరుల సహాయంమీద ఆధారపడి నూతనవ్యాపారములకు దిగవద్దు. శక్తికి మించిన వ్యాపారాలు తగవు. విద్యార్థులకు విజయం చేకూరుతుంది. సంతతివలన సుఖ సంతోషములు లభిస్తాయి. సామాజిక వ్యవహారంలో మీస్థానానికి కవిలువ హెచ్చుతుంది.

కన్య

(ఉఫ. 2, 3, 4 పా. హస్త, చిత్త, 1, 2పా.)

బాహ్య విషయాలన్నీ మిగుల ఉత్సాహంగా ఉంటాయి. సాంఘికంగా మీస్థానానికి విలువ హెచ్చుతుంది. వీటితోబాటు బాధ్యతలు ఖర్చులు పెరగటంవలన మీమనస్సుకు చీకాకు ఎక్కువవుతుంది. తప్పనిసరిగా పరుల కార్యభారము పైన వేసుకోవలసి వస్తుంది. బాధ్యత వహించినందుకు కార్యాన్ని సాధించి గౌరవాన్ని కాపాడు కొంటారు. ఇతరులకొరకు మీరెంత కష్టపడా చివరకు ఏదోవిధంగా నిష్ఠురములు వస్తూనే ఉంటాయి. శ్రమతో సాధించినఫలితంఇతరులకే దక్కుతుంది. స్వంత కార్యాలను చక్కబెట్టకొనుటకు చేయు ప్రయత్నములు సవ్యంగా కలిసిరావు. ఉద్యోగ వ్యాపారములు తృప్తికరంగా ముందుకు సాగవు. ప్రయాసతో అభివృద్ధి సాధించుకో గలుగుతారు. ఆర్థిక పరిస్థితులు ఇదివరకన్నామెరుగ్గా ఉంటాయి. కొందరికి స్థిరవసతులనుండి ఆదాయము సమకూరుతుంది. సౌకర్యములకొరకు విలువగల వస్తువులు కొంటారు. సాహితీమార్గములలో కృషి చేయువారికి మాత్రం కాలం కలిసివస్తుంది.

తుల

(చిత్త 3, 4, పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.

గ్రహబలం బావుంది. అన్నివిధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రయత్నము శ్రమ లేకుండానే శుభ ఫలితాలు సమకూరు చుంటాయి. మీయోగ్యత, ధార్మికబుద్ధి, న్యాయవర్తన అన్నివిధాలా ముందుకు నడిపిస్తుంది. సాంఘికంగా మీస్థానానికి విలువ హెచ్చుతుంది. గౌరవం, పదవి పెరుగుతుంది. గొప్పవారి పరిచయం సహాయము లభిస్తుంది. ఉద్యోగములలో మీ ఉన్నతి పెరుగుతుంది. ఏది చెప్పినా సాగుతుంది. ఎదురులేకుండా నడుస్తుంది. శత్రువులు చెప్పినట్లు వింటామంటూ చేతిక్రిందికి వస్తారు. మీ పెట్టుబడులు పెంచి మీ వ్యాపారాలలో ధైర్యంగా ముందుకు నడువండి. త్వరలోనే మీపెట్టుబడులు లాభదాయకంగా తిరిగి వస్తాయి. సంఘ కార్యాలలో తరచు పాల్గొంటారు. మీ ఇబ్బందుల మాట ఎట్లా ఉన్నా ఇతరులకు ధన సహాయం చేయగలుగుతారు. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. కుటుంబములో సుఖ సౌఖ్యములు లభిస్తవి. సాహితీ మార్గములలో కృషిచేయువారికి మాత్రం చక్కగా కాలం కలిసి వస్తుంది.

వృశ్చికం

(విశా. 4 పా. అనూరాధ, జ్యేష్ట)

శ్రమపడుదు అభివృద్ధిని సాధించుకో గలుగుతారు. ప్రతి పనిలోను కొంత వ్యతిరేకం తప్పదు. బుద్ధిబలంతో నిగ్రహించుకో గలుగుతారు. ఇతరులనమ్మి భారమైన పనులు పైబెట్టుకోవద్దు. ముఖస్తుతి చేస్తు మీవల్ల వారి ప్రయోజనం నెరవేర్చుకొనే మనుష్యులను కనిపెట్టి ఉండాలి. పగ సాధించాలనే ప్రయత్నాలు కూడవు. నిందలు వస్తున్నా నిగ్రహించడమే మంచిది. సామాజిక వ్యవహారములలో జోక్యం కల్పించుకోవద్దు. మాటలలో, వ్రాతలలో పొరపాట్లు రాకుండా చూచుకోవాలి. తొందరపడి ముందుగా ఎట్టి వాగ్దానాలను చేయకూడదు. ఎన్ని చిక్కులువచ్చినా మీ ఉద్యోగ వ్యాపారాలు ఉత్సాహంగా ముందుకు సాగుచునే ఉంటాయి. శ్రమకుతగిన ఫలితం లభిస్తుంది. ఆదాయానికి కూడా లోపం కనుపించదు. కుటుంబ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవుచు మనస్సుకు చీకాకు కలిగిస్తాయి. సంతతికి స్వల్ప అనారోగ్యం. డబ్బు ఇచ్చి పుచ్చుకోవటంలో పేచీలు రాకుండా చూచుకోవాలి. పండితులతో కలసి శాస్త్ర ప్రసంగాలు చేస్తారు. ఆరోగ్యాన్ని శ్రద్ధగా చూచుకోవాలి.

ధనుస్సు

(మూల, పూషా, ఉషా. 1 పా.)

గృహస్థితి కొద్ది అనుకూలంగా ఉన్నది. వృత్తి ఉద్యమాలలో మీ ఆలోచనలు చాలావరకు కార్యరూపంలోకి తేగలుగుతారు. భయ సందేహాలు తొలగి ముందుకు పోగల ధైర్యం చిక్కుతుంది. వ్యవహారములలో మీపట్టుదల జయిస్తుంది.సాటివారిలో గౌరవము సమకూరుతుంది. ఇదివరలో వ్యతిరేకంగా ఉన్నవారే మీసఖ్యతకు తిరిగి ప్రయత్నిస్తుంటారు. ఉద్యోగములలో ఆందోళన తొలగి స్వస్థత చిక్కుతుంది. పదవులు పెరుగుతాయి. మీ అభివృద్ధికి గొప్పవారి సహాయం లభిస్తుంది. వ్యాపారములలో నిదానం అవసరం. పెట్టుబడులు పెంచడం శక్తికిమించినవ్యాపారమును పై బెట్టు కొనడం తగదు. స్పెక్యులేషన్ ఫలించదు. ఆర్థిక పరిస్థితులు ఇదివరకన్నా మెరుగ్గా ఉంటాయి. నూతన మార్గములలో ఆదాయం లభిస్తుంది. అవసరములకు మిత్రులు తోడ్పడుతారు.కుటుంబంలో సుఖసంతోషములు లభిస్తాయి. శుభకార్యములగూర్చి ధనవ్యయమధికం. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం

[ఉషా. 2,3,4 పా. శ్రవణం, ధని 1,2.పా]

ప్రతిపనిలోను పోటీకనుపిస్తుంది. బుద్ధిబలంతో నిగ్రహించుకోగలుగుతారు. ఆత్మీయులనుకొనుచున్నవారే పరోక్షంగా మీమార్గాన్ని అవరోధించుటకు కొందరు ప్రయత్నిస్తుంటారు. మీరు ముందుగా తీసుకునే జాగ్రత్తవలన వారి ప్రయత్నములు నెరవేరవు. అట్టి వారిని కొంచెం కనిపెట్టి ఉండాలి. కార్యరూపం చెందువరకు మీ పనులను గుట్టుగా చేసుకొనడమే మేలు. మీవృత్తి ఉద్యోగాలలో అభివృద్ధికి పోగల అవకాశములు లభిస్తాయి. కార్యరూపం చెందుటకు కొంత ఆలస్యమవుతుంది. మీకార్య దక్షతను పై అధికారులు గుర్తించి మేలుచేయు తలంపుతో నుంటారు. వ్యాపారములలో పరిస్థితుల మార్పును గమనిస్తూ ముందడుగు వేయాలి. పెట్టుబడులు పెంచేసమయంకాదు. వచ్చిన లాభములను ఖండించుకొని నూతన వ్యాపారం సాగించడం మంచిది. ఆదాయం బాగున్నా ఖర్చులకు చాలక అప్పులు చేయవలసి వస్తుంది. కుటుంబ పరిస్థితులు సుఖంగా గడుస్తాయి. సంతతివలన సౌఖ్యము లభిస్తుంది.

కుంభం

(ధని 3 4 పా. శత, పూభా 1 2 3 పా)

యోగప్రదమగు కాలం. నూతనోద్యమములలో ఉత్సాహంగా పురోగమిస్తారు. మీశక్తి సామర్థ్యములకు తగిన అవకాశములు లభిస్తవి. సర్వప్రయత్నములందును, మిత్రుల ప్రోత్సాహ సహకారాలుంటాయి. సంఘములో మీయెడల ఆదరాభిమానాలు ఎక్కువవుతాయి. విద్యావ్యాసంగములలో పనిచేయువారికి మంచికాలం. ఉద్యోగములు గౌరవప్రదంగా సాగిపోతుంటాయి. శ్రమకుతగిన ఫలితం లభిస్తుంది. లాభదాయకంగా మీ వ్యాపారములు ముందుకు నడుస్తాయి. ధైర్యంగా మరొకఅడుగు ముందుకు వేయవచ్చు. లాభదాయకమగు ప్రయాణాలు కలుగుతాయి. నూతన వ్యక్తులతో స్నేహం సహాయం లభిస్తుంది. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఆదాయం అభివృద్ధి చెందుతుంది. గృహస్థ జీవితం సుఖముగా గడుస్తుంది.

మీనం

(పూ భా. 4 పా. ఉ భా, రేవతి)

వృత్తి ఉద్యమాలలో ప్రతిబంధకములు తొలగి మార్గం సుముఖంగా ఉంటుంది. యత్నకార్యములుసకాలంలో నెరవేరుచుంటాయి. స్నేహితుల ప్రోత్సాహం లభిస్తుంది. అధికారులతో కాగల పనులు అనుకూలంగా నెరవేరుతాయి. ఉద్యోగములలో హోదాఅధికారాలుపెరుగుతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. మీఆలోచనల కందుబాటుగా వ్యాపారములు కొనసాగి అధిక లాభములు సమకూరుతాయి. ఒకవ్యాపారములో వచ్చిన లాభము మరొకవ్యాపారములో పెట్టుబడులకు సరిపోతుంటుంది. ఆదాయం బాగున్నా ఖర్చులు అధికంకావడంవల్ల మనస్సుకు ఆందోళన తప్పదు. మీబుద్ధిబలంవల్ల ఇబ్బందులకు లోను గాకుండా గౌరవమునకు హానిలేకుండా జరుపుకు పోగలుగుతారు. వ్యవహారములలో జయం సమకూరుతుంది. కుటుంబంలో సుఖ సంతోషములు లభిస్తవి.

మన విదేశాంగ విధానం

(5 వ పేజీ తరువాయి)

సౌహార్ద్రభావాన్ని పెంపొందించి, మూడవ యుద్ధాన్ని నివారించడానికి అన్ని దేశాలు సమ్మతించవు కావు. అనేక ప్రముఖ దేశాలు రెండు పక్షాలలో ఏదో ఒక పక్షానికి సంబంధించినవై వుండటంవలన వారివిమాటలను మరొకపక్షంవారు విశ్వసించరు. ఈవిధంగా సమితి శిఖరాగ్ర సమావేశాలలో అగ్రరాజ్యాధినేతలు ఒకరిమాట నొకరు వినిపించుకోక, తొందరపడుతూన్న విషయం మనకు తెలిసినదే?. ఇక ఏదో ఒక పక్షంతో అభిమానం చూపుతూనే తాము తటస్థులమని ఈ ఐక్య అనేక దేశాల నాయకులు చెబుతున్నారు. ఈ విధమైన పాక్షికాభిప్రాయంకంవారు కూడా ఏమీ చేయలేరు. ఇక తక్కినవి పెద్ద దేశాలపై ఆధారపడి, ప్రక్కనుండే భాగా చిన్న దేశాలు. ఇవి కూడా ఈ మహత్తరకృషికి ఏకైకంగా ఏమీ చేయజాలవు. కాబట్టి యుద్ధప్రమాదాన్నుంచి ప్రపంచాన్ని రక్షించేందుకు సమర్థమయిన దేశం భారతదేశం ఒక్కటే. ఈ సత్యాన్ని వివిధదేశాలు అనేకమంది సుప్రసిద్ధ రాజనీతిజ్ఞులు గుర్తించారు. ప్రారంభంలో ఈ మహత్తర విధానాన్ని సరిగ్గా అర్థంచేసుకొనలేక, అనేకమంది అనేక విధాలుగా భావించినప్పటికీ, క్రమంగా అనేక సందర్భాలలో ఈ విధానపు నిజాన్ని తెలుసుకుని, దాన్ని ప్రస్తుతించారు. గోవాను అన్యాయంగాఆక్రమించి సత్యాగ్రహం చేసిన దేశభక్తులను కాల్చి చంపినప్పటికీ కూడా భారతప్రభుత్వం గాంభీర్యత వహించి శాంతియుతంగా ఈ సంఘటనలోని నీచత్వాన్ని తెలియచెప్పి, పోర్చుగీసు నాయకుల హృదయాన్ని శాంతివంక మరలించడానికి చూసింది. సకల దేశాలవారూ మన విధానాన్ని మెచ్చుకున్నారు. తలచుకుంటే పోర్చుగల్లు దేశాన్ని రూపుమాపడానికి సమర్థవంత మయివుండికూడా శాంతియుతవిధానంలో తన ప్రబల విశ్వాసాన్ని నిరూపించింది. అదేవిధంగా పాకిస్తాన్ కాశ్మీరును అన్యాయంగా ఆక్రమించుకున్నప్పుడు కూడా పాకిస్తాన్‌ను శిక్షించడానికి సమర్థవంతమయిన ప్పటికీ ఎంతమాత్రం ఉద్రేకం చూపించక ప్రవర్తించింది. ఈ ఆత్మవిశ్వాసంతోనే ఈ కాంపనీటి అగాధా సరిష్కృలమై మెండటి విజయం సంప్రాప్తమైంది.

(సశేషం)

ప్రణాళికా లక్ష్యసాధన

(6 వ పేజీ తరువాయి)

అన్యాయం జరుగుతుంది. పారిశ్రామిక వస్తువుల వినియోగదారులుగా గ్రామీణప్రజలు నష్టపడతారు. వ్యవసాయోత్పత్తుల కనీసధరలు నిర్ణయించాల్సిన అవసరమును ప్రణాళికా సంఘము గుర్తించినది. ప్రభుత్వము ధరలునిర్ణయించి, అవి అమలుజరిపే బాధ్యత వ్యాపారస్థులకు ఒదిలితే ఉపయోగముండదు. మధ్య దళారులు, వ్యాపారస్థులు మాత్రమే బాగుపడతారు. చిన్నకారు రైతులు నలిగిపోతారు. అమెరికానుండి దిగుమతయ్యే ఆహారధాన్యాలను బఫరుస్టాకుగా అట్టేపెట్టినంతమాత్రాన ధరలకు స్థిరత్వము చేకూరుతుందని అనుకోవటం పొరపాటు. ప్రభుత్వము ఆహారధాన్య వ్యాపార రంగములో ప్రవేశించి ధరలను అదుపులో పెట్టాలి.

ప్రభుత్వం నిర్వహించే పరిశ్రమలు, వ్యాపారం ద్వారా మూడవప్రణాళికా కాలములో రు. 440 కోట్లు సంపాదించాలని అంటునా. ప్రభుత్వరంగ ఉత్పత్తుల (బొగ్గు, ఉక్కు, విద్యుచ్ఛక్తి మొదలైనవి) ధరలు పెంచితే, పారిశ్రామిక, వ్యవసాయక ధరలు పెరుగుతాయి. రైల్వే ఆదాయం 150 కోట్లు పెంచాలని సంకల్పం. దానితో రవాణా ఖర్చులు పెరిగి సరుకులధరలు పెరుగుతాయి. ధరలు పెంచకుండా ప్రభుత్వానికి కావలసిన ధనము సేకరించే మార్గాలు లేకపోలేదు. ఇనప్పెట్టెలలోను, భూగర్భంలోను రహస్యముగా వుంచబడే వెండి, బంగారములను ప్రభుత్వము స్వాధీనము చేసికొని, దేశ ఆర్థికాభివృద్ధికి పెట్టుబడిగా ఉపయోగించుకోవాలి. విదేశ వ్యాపారము ప్రభుత్వమే నిర్వహించుటవలన లాభాలు రావటమేగాక, ఆశ్రితపక్షపాతము, అవినీతికి కారణమైన లైసెన్సుల బెడద తప్పుతుంది. ఆదాయపు పన్ను ఎగవేతలేకుండా చూడాలి.

బ్యాంకురేటు పెంచడంతోపాటు చిన్న మొత్తాల పొదుపు ద్రవ్యపు వడ్డీరేటు పెంచాలి. నిర్బంధ పొదుపు పథకాలను అమలుపర్చాలి. ద్రవ్యోల్బణంవలన అసలు ఆదాయాలు తగ్గటం కంటే రాబోయే తరాలవారికి ధనం దాచిపెట్టటానికి ఎవరైనా ఇష్టపడతారు.



పాపట్ జమాల్ & సన్సు.,
182, బ్రాడ్వే, మద్రాస్.1 & 36-B. మౌంట్ రోడ్, మద్రాస్-2.
బ్రాంచెస్:- ఎర్నాకుళము, హైదరాబాద్, బాంబే & విజయవాడ.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని వ్రుదువుగానుంచి నానా తంగులు, ఎగ్జిమా, దురద, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:—
ఎస్. వి. ప్రొడక్టు ఇరింజలకూడ—కేరళస్టేట్.



రూపవాణి

ఢిల్లీలో స్వీడిష్ చిత్రోత్సవం

డిసెంబరు 14, 15 తేదీలలో ఢిల్లీలో—స్వీడిష్ చలన చిత్రోత్సవం జరుగుతుంది. ప్రసిద్ధ నిర్మాత ఇంగ్మార్ బెర్గ్‌మన్ నిర్మించిన 'ది సెవెన్త్ సీల్' చిత్రం యీసందర్భంగా ప్రదర్శితమయే చిత్రాలలో ఒకటి.

స్వీడన్ నృత్య రంగం, సాంఘికసేవ, పరిశ్రమలకు సంబంధించిన అనేక డాక్యుమెంటరీలు కూడా ప్రదర్శిత మౌతాయి.

మధ్యప్రదేశ్‌లోని గిరిజనుల జీవితాన్ని చిత్రించే ఒక పూర్తినిడివి డాక్యుమెంటరీని కూడా యీ సందర్భంగా ప్రదర్శిస్తారు.

సోదరుని చిత్రంలో నర్గీస్

ఈమధ్య కొంత కాలంగా సినిమాలలో నటించడంమానివేసిన నర్గీస్, యిప్పుడు తన సోదరుడు అక్తర్ హుస్సేన్ నిర్మించ బోతున్న చిత్రంలో నటిస్తుందట. ఈ చిత్రానికి సెబాస్టియన్ దర్శకత్వం వహిస్తాడు. ఆయనే ప్రసిద్ధ [illegible] వ్రాస్తాడు. శంకర్ జైకిషన్ సంగీతం సమకూర్చుతారు. రెండు సంవత్సరాల తర్వాత తిరిగి యిప్పుడు నర్గీస్ యీ అగ్రిమెంటుపై సంతకం చేసింది.

సంపూర్ణ రామాయణం

వసంత్‌పిక్చర్స్‌వారు 'సంపూర్ణ రామాయణం' నిర్మిస్తున్నారు. సీతా రాముల పుట్టుక నుంచి లవకుశుల కథవరకు యిందులో వుంటుంది. నిర్మాత హోమివాడియా, దర్శకుడు బాబూభాయ్ మిస్త్రీ, సంగీతం వసంత్‌దేశాయ్, కళాదర్శకుడు కనూ దేశాయ్. ఈ చిత్రం నిడివి 18 వేల అడుగులు వుంటుంది.

హిందీచిత్రాలు

షకీలా, షమ్మీకపూర్‌లు నాయికా నాయకులుగా సుబోధ్ ముఖర్జీ నిర్మిస్తున్న 'జంగ్లీ' చిత్రాన్ని, సునీల్‌దత్, జాయ్‌ముఖర్జీ, ఆశాపరేఖ్ తారాగణంతో ఫిల్మాలయావారు ఉష్ట్‌చిత్‌కబర్ నిర్మిస్తున్న 'హమ్ హిందూస్తానీ' చిత్రాన్ని, కిశోర్, మాలా జోడీతో నరంగ్ నిర్మిస్తున్న 'బొంబాయ్ కా చోర్' చిత్రాన్ని ఆంధ్ర ప్రాంతంలో పూర్ణాపిక్చర్సువారు విడుదల చేయబోతున్నారు.



'స్వోర్డ్ అండ్ ది డ్రాగన్' సోవియట్ చిత్రంలో కొలువుతీరిన ముఖ్య నాయకుడు

సోవియట్ చిత్రం:

స్వోర్డ్ అండ్ ది డ్రాగన్

'పాతాళాన్ని భయంకర పిశాచి', 'ప్రళయ కల్పాంతక సర్పరాజి', 'పిడుగు పిడికిలులు గల రాక్షసులు' అనే యీలాంటి పేర్లతో దేశంలోకి వినూత్న అపూర్వ అనేక బీభత్సరస ప్రధాన చిత్రాల కోవలోకి వస్తుంది సోవియట్ చిత్రం 'స్వోర్డ్ అండ్ ది డ్రాగన్' (అద్భుత కరవాలము మరియు భయంకర అగ్నిపిశాచము).

ఈచిత్రం ఇటీవలనే ఇండియాకు దిగుమతి అయింది. విజయవాడ అలంకార్ థియేటర్‌కు శరవేగంలో వస్తున్నది. ఈనెల 2వ తేదీన యీ చిత్రాన్ని ఫిల్మింస్‌వారు పత్రికా విలేఖరులకు ప్రత్యేకంగా చూపించారు.

సాంకేతికంగా యీచిత్రం 'సెటలేనిమేటి చిత్రం' కాకపోయినా అద్భుతంగా వుందనిమాత్రం నిస్సందేహంగా చెప్పవచ్చును. "ఏవిషయంలో నైనాసరే అమెరికాకంటే రష్యాదే పై చెయ్యి. ఆఖరికి సినిమారంగంలో కూడా" అన్న ఘోష యీచిత్రానికి నేపథ్యంలో శీలగా వినిపిస్తూ వుంటుంది. నిర్మాణపాటవంలో, నిష్పక్షపాతంగా చెప్పుకోవాలంటే యీచిత్రం హాలీవుడ్ చిత్రాలతో పరితూగగల స్థాయిలో వున్నది.

సాధారణంగా యీమాదిరి చిత్రాలన్నింటి వలెనే యీచిత్రంకూడా అద్భుత, బీభత్స, భయానక, వీరరసప్రధానంగా రూపొందింది. సోవియట్ బామ్మలూ, తాతయ్యలూ వాళ్ళ మనుమలకూ మనుమరాళ్ళకూ చెప్పుకొనే వీరోచిత జానపదగాథ యిది. ఈమాదిరి కథలను తరతరాలుగా పసిపిల్లలూ కొల్లలుగా వింటూనే వున్నారు. కాని వెండితెరమీద యింత అద్భుతంగా పసిపిల్లలెవరూ భారతీయులు చూసివుండరు. వినోదంకోసం పిల్లలూ, పెద్దలూ అందరూ తప్పక చూడవలసిన చిత్రం యిది.

ఈచిత్రంలో లక్షమందికి పైగా నటించారట. ఇందులో కథానాయకుడు (బోరిస్ అంద్రియేవ్) ఇద్దరు క్లార్క్‌గేబుళ్ళు, ముగ్గురు గ్రెగరీపెక్కులా కలిసినంత పైజులో వుంటాడు. ఒక రాక్షసుడు యీలవేసి తుపాను సృష్టిస్తాడు. ఆ తుపానుకు బల్లలూ, కుర్చీలూ, సింహాసనాలూ, మనుషులూ కూడా ఎగిరిపోతారు. చాలా వేడుకగా వుంటుంది. మూడుతలల అగ్నిపిశాచం నోటినుంచి మంటలు కక్కుతూ అతిభయంకరంగా వుంటుంది. అద్భుత కరవాలం ఒదుటకు 10 మందిని చంపుతుంది. లక్షలాది సైనికులు ఒకరిమీద మరొకరు మిడతలదండులా కుప్పగా పడి ఒక కొండలా తయారవుతారు. ముఖ్య నాయకుడు ఆ సైనికుల గుట్టమీదనుంచి గుర్రంపై స్వారీచేసి పైకెక్కుతాడు—మనుషుల్ని వంగోపెట్టి, వాళ్ళమీద ఒకపెద్ద బల్ల వేసి దానిమీద ముఖ్యనాయకుడు కూర్చుంటాడు. అదే అతని సింహాసనం. ఇవన్నీ యీ చిత్రంలోని వింతలూ, విశేషాలు.

ఈ చిత్రం సోవ్‌కలర్, సోవ్‌స్కోప్‌లో నిర్మించబడింది. ఛాయాగ్రహణం నేత్రపర్వంగా, సంగీతం కర్ణపేయంగా వున్నాయి. హాలీవుడ్ చిత్రాలకంటే చాలా తక్కువ వ్యయంతో యీచిత్రాన్ని నిర్మించారట. ఇదే కాదు, అసలు అమెరికాలో కంటే రష్యాలో చిత్రాల సరాసరి నిర్మాణ వ్యయం చాలా తక్కువట. సాంకేతిక పరిజ్ఞానానికంటే ముందు యీవిషయానికి రష్యావారిని అభినందించవలసి వుంటుంది.

చూసిన తర్వాత ఆట్టే కాలం జ్ఞాపకంవుండకపోయినా, చూస్తున్నంతసేపు చాలా వినోదాన్నిస్తుంది యీ చిత్రం. ఆ ఆశ్చర్యంతోనే యీ చిత్రాన్ని నిర్మించారు.

విక్రం ప్రొడక్షన్స్‌వారి కొత్త చిత్రం 'పెళ్లి తాంబూలాలు'లో జమున, రమణమూర్తి నాయికా నాయకులుగా నటిస్తున్నారు. దర్శకుడు: బి. ఎస్. రంగా, రచన: అనిసెట్టి, సంగీతం: విశ్వనాథం, రామమూర్తి.

'అల్లూరి సీతారామరాజు' నాటక ప్రదర్శన

సోషల్ అండ్ కల్చరల్ క్లబ్బు నాటకమందిర నిర్మాణార్థం ప్రజానాట్యమండలి సెంట్రల్ స్క్వాడ్‌వారు యీనెల 3 వతేదీరాత్రి మద్రాసు టి.నగర్‌లోని వాణీమహల్‌లో 'అల్లూరి సీతారామరాజు' నాటకాన్ని ప్రదర్శించారు. డాక్టర్ రాజారావు దర్శకత్వం వహించారు. పలువురు నరసింహారావు, పద్మనాభం, రామకోటి, రాజారావు, కొప్పరపు సరోజని, కుమారి రాణి, కుమారి ఇంద్రాణి మున్నగువారు నటించారు.

ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ నాగిరెడ్డి అధ్యక్షత వహించారు—హిందీనటుడు బల్‌రాజ్ సాహ్ని, చక్రపాణి, యార్లగడ్డ వెంకన్నచౌదరి, ఎస్.ఎ. ప్రసాద్, బి.ఎన్. రెడ్డి, కె.వి. రెడ్డి, [illegible], తాపీ ధర్మారావునాయుడు, [illegible] సినీప్రముఖులు నాటకప్రదర్శనను తిలకించారు.

ప్రసిద్ధ హాలీవుడ్ తార మేరిలిన్‌మన్రో తన భర్త ఆర్థర్ మిల్లర్‌కు విడాకులు యివ్వనున్నట్లు ఆ దంపతుల ప్రతినిధి ఇటీవలే తెలియజేశారు. వారిద్దరూ భార్యా భర్తలుగానే [illegible] ఆతను ప్రసిద్ధరచయిత కూడా. మేరిలిన్‌మన్రో భర్త పేరు గడించిన నాటక రచయిత.

'కోహినూర్' హిందీ చిత్రంలో కుంకుం, దిలీప్‌కుమార్

యం. జీ. యం. చిత్రం 'ప్లీజ్ డోన్ట్ ఈట్ ది డెయ్‌సీస్'

మెట్రో గోల్డ్విన్ మేయర్ పంపిణీ చిత్రం 'ప్లీజ్ డోన్ట్ ఈట్ ది డెయిసీస్' మద్రాసు అమెరికన్ మహిళామండలి ఆధ్వర్యాన డిసెంబరు 8వ తేదీ సాయంత్రం 9 గంటలకు మద్రాసు 'ఓడియన్'లో తొలిసారిగా ప్రదర్శింపబడింది. జీన్‌కెర్ రచించిన ప్రఖ్యాత నవల ఆధారంగా నిర్మింపబడిన ఈచిత్రంలో డోరిస్‌డే డేవిడ్‌నివెన్ ప్రధానపాత్రలు నిర్వహించారు. ఈ ప్రదర్శనానికి వచ్చిన వసూళ్లను స్థానిక ధార్మిక సంస్థలకు విరాళంగా ఇస్తారు.

వెలుగు నీడలు

అన్నపూర్ణావారి ఆరవ చిత్రానికి 'వెలుగు నీడలు' అని యిటీవలనే నామకరణం చేశారు. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, ఎస్.వి. రంగారావు, సూర్యకాంతం, ఇ. వి. సరోజ, రాజసులోచన మున్నగువారు నటిస్తున్నారు. దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు, సంగీతం: పెండ్యాల, రచన: ఆత్రేయ. జనవరి 12 వ తేదీన యీ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

బాటసారి

భరణీవారి 'బాటసారి' దాదాపు పూర్తి అయినట్లే. ఇటీవల అమరావతిలో యీ చిత్రం తాలూకు కొన్ని దృశ్యాలను చిత్రీకరించారు. 'ఓ బాటసారీ ...' అనే రెండుమూడు పాదాలుగల ఒక పాటను కూడా యీ సందర్భంలో చిత్రీకరించారు. ఈ భాగం అంతా కలిసి చిత్రంలో 6 నిమిషాలు వుంటుంది. ఈ చిత్రం ఏప్రిల్‌లో విడుదల కాగలదని తెలుస్తున్నది. భానుమతి, నాగేశ్వరరావు, బి. ఆర్. పంతులు, రామస్వామి, జానకి, దేవిక, రమణమూర్తి మున్నగువారు నటిస్తున్నారు. సంగీతం: వేణు, రచన: సముద్రాల, దర్శకుడు: రామకృష్ణ. హాస్య నటులు అసలు లేకుండా నిర్మించిన బహు కొద్ది చిత్రాలలో యిదీ ఒకటి.



'జిస్ దేశ్‌మే గంగా బహతీహై' లో పద్మిని, రాజ్‌కపూర్

గురుదక్షిణ

రఘురాం ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్‌వారి నూతన సాంఘికచిత్రం 'గురుదక్షిణ' యీనెల చివరివారంలో సెట్స్‌మీదికి వెళ్తుంది. ఈ చిత్రం తాలూకు తొలిపాటను మద్రాసు అరుణాచలం స్టూడియోలో యిటీవల రికార్డు చేశారు. కె. హేమాంబరధరరావు దర్శకత్వం వహిస్తారు. కథ, సంభాషణలు ప్రత్యగాత్మ వ్రాశారు. సంగీతం టి. చలపతిరావు, కెమెరా సి. నాగేశ్వరావు—కృష్ణకుమారి, గుమ్మడి, చలం మున్నగువారు యిందులో నటించనున్నారు. [illegible] జీవితం యీచిత్రానికి యితివృత్తం.

ప్రసాద్ ఆర్ట్‌ప్రొడక్షన్స్

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి మూడవ చిత్రం 11 రీళ్ల వరకు తయారయింది. జనవరి నెలలో నిర్మాణం పూర్తి కాగలదని తెలుస్తున్నది. మార్చిలో విడుదల కావచ్చును. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి మున్నగువారు నటిస్తున్నారు. ప్రత్యగాత్మ దర్శకత్వం వహించిన తొలి చిత్రం యిది. సంగీతం: రాజేశ్వరరావు, రచన: పిచ్చేశ్వరరావు, శ్రీ శ్రీ.

కలసివుంటే కలదుసుఖం

'భాగప్పిరివినై' తమిళ రజతోత్సవ చిత్రం ఆధారంగా సారథీ స్టూడియోస్‌వారు నిర్మిస్తున్న 'కలసివుంటే కలదు సుఖం' సుమారు 5 రీళ్ల వరకూ తయారయింది. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, హేమలత, పెరుమాళ్లు మున్నగువారు నటిస్తున్నారు. దర్శకుడు: తాపీ చాణక్య, సంగీతం: వేణు, రచన: ఆత్రేయ. 'రోజులు మారాయి' తర్వాత మళ్లీ అంత భారీఎత్తున అగ్రశ్రేణి తారాగణంతో సారథీవారు నిర్మిస్తున్న యీ చిత్రంలో సాంకేతికంగా కూడా అంత స్థాయిని సాధిస్తారని ఆశించవచ్చును.

అన్నపూర్ణా వారి 'వెలుగు నీడలు' చిత్రంలో నాగేశ్వరరావు, రేలంగి, రంగారావు

బాలచిత్రకళ

రచన: శ్రీ ఎం. రాజా.

ఇటీవల మన భారతదేశంలో బాల సంక్షేమ శాఖలు—బాల సంఘాలు — బాల్యాంజీవారి మొదలైన సంస్థలు బాలల శ్రేయస్సుకు — వారిపురోభివృద్ధికి, పోషణకు, వారివారి అభిరుచులకనుగుణంగా అనేక ఉత్సవ అవకాశములను కల్పిస్తూ కృషి చేస్తుండటం జరుగుతూవుంది. ప్రభుత్వం— ప్రజలుకూడా యథోచితంగా ముందుకొచ్చి పాలుపంచుకుంటుండటము శ్లాఘనీయం. ముఖ్యముగా లలితకళలలో బాలుర ఆసక్తి పెంపొందింపుటకు దోహదకారియైన, అంతర్జాతీయ బాల చిత్రకళ — వ్యాసరచన పోటీలు ఏర్పరచి కొన్ని ఏళ్ళుగా మహత్తరసేవ జేస్తున్నారు శ్రీ శంకర్ పిళ్లే. ఈ సంవత్సరం ప్రప్రథమంగా రాజమండ్రిలోని దామెర్ల రామారావు ఆర్ట్స్ సొసైటీ అఖిలాంధ్ర బాల చిత్రకళా ప్రదర్శనం నిర్వహిస్తున్నది.

అసలు బాలచిత్రకళ అనగా నేమి? అందలి విశిష్టత ఏమిటి? సాంకేతిక పరిజ్ఞానము — క్రమశిక్షణ తో పొందిన పిల్లల చిత్రములలో [illegible] చాలమంది అభిప్రాయపడుతుంటారు. కాని రసమయజగత్తులో క్రమశిక్షణ కన్న — భావప్రకటనకు — కళాసృష్టికన్న — కళాభివ్యక్తికే ప్రథమ స్థానం. ఒక చిన్నప్పుడు మనం చూసినప్పుడు — ఒక అనుభూతి పొందింది — అది మన స్మృతిపథంలో చెరిగిపోకుండా వెంటనే దానికొక రూపాన్నిచ్చి వివిధ వర్ణముల ఒకవిధంగా చిత్రించటం [illegible]. ప్రాచీన కళ [illegible] పురాతన మానవుని మనకు తెలుసు. ఆదిమానవులు తాము చూసినది — వస్తువో యేది సులభంగా — సౌలభ్యంగా బొమ్మల ద్వారానే చూపించేవారని కూడా మనకు తెలుసు. అది సాంకేతికంగా విశిష్టమైనది కాకపోవచ్చు. అయినా — కేవలము [illegible] రేఖలతో ప్రకృతిలోని ప్రతివస్తువును — ఒక రూపాన్నిచ్చి తమ భావాల్ని వెల్లడిస్తున్నట్లయిన ఆ చిత్రాలతోనే చెప్పవచ్చును. అదే బాలచిత్రకళలోనూ ఉన్న విశిష్టత. ఈ సారూప్యమును మనం ఈ శతాబ్దపు ప్రారంభములోనే కనుక్కున్నాము.

జగద్విఖ్యాత చిత్రకారుడు — శ్రీ పాబ్లో పికాసో — "నేను 14 వ ఏటనే కళలో నిష్ణాతుడనైనా నని అంతా అనేవారు. కాని, తిరిగి పసిపిల్లలవలె చిత్రించడం నేర్చుకోవడానికి నాకు 30 ఏండ్లు పట్టింది" అన్నాడు. దీనిబట్టి ఆయనకు చిత్రకళపై బాలచిత్రకళ ప్రభావ మెట్టిదో తెలుసుకోగలం. కేవలం పికాసో చిత్రాలపైనే గాదు — ఈ 60 ఏండ్లలోనూ యూరోప్‌లో జరిగిన అపూర్వ కళాసృష్టి — ప్రపంచంలో అపూర్వకళా సంపద అని కీర్తింపబడి, ఈనాడు అనేక ప్రముఖ ఆర్ట్ గ్యాలరీలలోనున్న మెటిస్సీ — క్లీ — పికాసో మొదలైన ప్రముఖచిత్రకారుల చిత్రములు పై బాలచిత్రకళ ప్రభావం గాఢంగా ముద్రింపబడి— కళాచరిత్రలో వారి కొక విశిష్ట స్థానమును గడించిపెట్టినదనుట నిస్సందేహం.

అయినా — దురదృష్టవశాత్తు — మన దేశంలో బాలచిత్రకళకు చాలినంత ప్రోత్సాహము లభించుట లేదు. కారణం కొంతవరకు తల్లిదండ్రులు — ఉపాధ్యాయుల ఉపేక్ష.

పిల్లలు సహజంగా స్వేచ్ఛాజీవులు. వారి స్వేచ్ఛకు ప్రతిబంధకము గాని విధంగా— వారి వారి అభిరుచుల కనుగుణంగా దోహదమివ్వాలి, తల్లిదండ్రులు. ఉపాధ్యాయులుకూడా దీనిని గుర్తించాలి.

బాలలు తాము చూసినదానిని మాటిగా — స్వేచ్ఛగా — నిరాడంబరముగా — మర్మ రహితంగా చిత్రించడం ముఖ్యమైనది. రేఖల్లో సహజమైన మన్నికతత్వం, రంగుల్లో కాంతి — సాంద్రత గోచరిస్తుంటవి వారిచిత్రాల్లో. వారి మనస్తత్వాల కనుగుణంగా ఆనందం వెల్లివిరుస్తూ సంతోషసంభ్రమాలతో ఆకర్షణీయములై వుంటవి.

బాల చిత్రకళా ప్రదర్శనమును చూస్తుంటే మన కొక వింత ప్రపంచం గోచరిస్తుంటుంది. విరియబూసిన పుష్పాలతో శోభాయమానమై విరాజిల్లే నందనోద్యానవనంలా వారి చిత్రాలు గుబాళిస్తూ—మనకొక అనిర్వచనీయమైన అనుభూతిని — ఆనందాన్ని ప్రసాదిస్తవి.

వాస్తవమునకు — పిల్లల ప్రపంచమే వేరు. వారిలో ఈర్ష్య — రాగద్వేషాలు ఉండవు. నిష్కల్మష మైనది వారిహృదయం. వారి దొక వసుధైక కుటుంబం.

వారి అభిరుచుల కనుగుణంగా వారి స్వేచ్ఛకు అడ్డుగాకుండా మనం చూడాలి.

బాలచిత్రకళాప్రదర్శన లేర్పరచి [illegible] కృషిచేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

బాలమేధావులు:

ట్రూమన్ శాఫర్డ్

ట్రూమన్ శాఫర్డ్ అమెరికాలో గత శతాబ్దంలో జీవించిన బాలమేధావి. ఇతనికి గణితశాస్త్రంలో కల ప్రజ్ఞ నిరుపమానం.

ఒకసారి అతను తన ఏదో ఏట 365, 365, 365, 365, 365, 365, లను, 365, 365, 365, 365, 365చే గుణించమని అడుగగా ఆ గదిచుట్టూ [illegible] తానే ఏదో గొణుక్కుంటూ ఒక్క నిమిషంలో 133,491,850,208,566,925,016, 658,299,941,583,225 అని జవాబు చెప్పాడు.

16, 17 సంవత్సరాలు వచ్చే వరకు అతడు గణితంలో గొప్ప నేర్పు ప్రదర్శించాడు. ఆ తరువాత ఆ నేర్పు ప్రదర్శించిన వివరాలు తెలియవు.

విజ్ఞానవీధి

బాలలూ! యీ ప్రశ్నలకు జవాబు లివ్వగలరేమో ప్రయత్నించి చూడండి.

1. టెలిఫోన్ కనిపెట్టిన దెవరు ?
2. ఆహార పదార్థాలు రుచిగా వుండడానికి తప్పని సరిగా వాడే పదార్థం ఏమిటి ?
3. మోటారు కారును తొలుత కనిపెట్టిన దెవరు ?
4. వ్యాపారంలోని మూడు ముఖ్య విభాగాలు ఏమిటి ?
5. టెలిస్కోప్ కనిపెట్టిన దెవరు ? ఎప్పుడు ?

బాలవిహారం

★ నిద్రమత్తు ★

విహారానికి ఎందరెందరో వస్తారు? బాల ప్రపంచ [illegible] తర్వాత తేస్తారా? మీకు [illegible] ఎందరెందరో [illegible] తెలుసుకోవాలని కుతూహలం పడతారు. అవునా ?

అనగా అనగా ఒక తారిక. అది [illegible] ఉదయం బాగా ప్రొద్దెక్కిన తరువాత నిద్ర నుంచి మేల్కొంది. [illegible] ఇంతలోనే [illegible] గంటలు [illegible]. అమ్మో! ఎంత ఆలస్యంగా లేచాను! [illegible] అని భయపడింది.

[illegible] దగ్గరకు వెళ్లింది [illegible]. ఆ రోజు [illegible] బయటికి వచ్చింది.

"ఇంత ఆలస్యంగానా [illegible] లేచేది? [illegible] ఏమయింది?" [illegible] అన్నాయి [illegible].

తారిక "నాకు చాలా నిద్రగా వుంది. [illegible]" అంది.

అలా అంటూ [illegible] కన్నులు [illegible].

"[illegible] ఎంత ఆలస్యమైంది? [illegible]" అన్నాయి [illegible].

[illegible] తేనె [illegible] అవకాశం [illegible].

[illegible] చేరింది. సీతాకోక చిలుక [illegible] వచ్చింది.

[illegible] "[illegible] లేదు" అంది.

"దీనికి ఏదో కారణం వుండాలి. నీ [illegible] నేను కొంచెం ధర్మమా చేస్తాను" అంది సీతాకోకచిలుక.

ఆరోజు సీతాకోక చిలుక తన విహారానికి తీసుకువెళ్లింది. పెద్ద రాతిగోడ ప్రక్కనున్న తన [illegible] తీసుకు వెళ్లింది.

"అమ్మా! [illegible] చాలా అందంగా [illegible] వుందే. ఇవిగో, ఇవి చూడు, [illegible]. ఇవే, [illegible] ఆలస్యంగా లేవడానికి కారణం" అంది సీతాకోకచిలుక.

"ఓ! అలాగా! అయితే యిక్కడ [illegible]" అంది తారిక.

ఒక చెట్టుకొమ్మ మీద గూడు కట్టుకొంది. ఆ తరువాత రోజూ ఎందరికో [illegible] మేల్కొలుపుతూ వుండేది.

తెల్లవారేసరికి తోటలోని గులాబీలు, మల్లెలు, మందారాలు, అన్నీ విచ్చి చూడ్డానికి ఎంతో అందంగా ఆనందంగా వుండేది.

సీతాకోక చిలుక తారిగను ఓదారుస్తోంది

సీరియల్ కథ:

హంసవల్లి, కమలాకరులు

ఇంతకుముందు జరిగిన కథ: విదిశాదేశపు రాకుమారి హంసవల్లిని కోసల రాకుమారుడు ప్రేమించి, పెళ్లిచేసుకొనడానికి ఏర్పాట్లు జరిగాయి. కాని హంసవల్లి చెలికత్తె కనకమంజరి కుట పన్నింది. హంసవల్లిని నగరం వెలుపలి మర్రిచెట్టు తొర్రలో దాగొనివుండవలసిందని చెప్పి, తానే హంసవల్లిగా నటిస్తూ, పెళ్లి చేసుకొని ఆ మర్రిచెట్టులో బ్రహ్మరాక్షసి వుందని కమలాకరునితో చెప్పి దానిని తగులబెట్టించింది. ఇక చదవండి.

ఇది అంతా గుప్పుమామిడి చెట్టు కొమ్మమీద కూర్చొనివున్న హంసవల్లి చూస్తూనేవుంది. అన్నీ విన్నది. తన చెలికత్తె దుర్మార్గాన్ని గ్రహించి హంసవల్లి తెల్లబోయింది. "దుర్మార్గురాలా! నేను ప్రేమించిన రాజకుమారుణ్ణి పెళ్లిచేసుకొనడానికి ఎంతకుట చేసింది? ఛీ" అనుకొంది. ఇకతాను బ్రతకడం దేనికి అనుకొంది. మర్రిచెట్టును దహిస్తున్న అగ్నిజ్వాలల్లో పడి మరణించడమే మేలని తలపోసింది.

కాని ఒక్కక్షణం ఆలోచించింది—"ఓ! నేనెందుకు ప్రాణం తీసుకోవాలి? కనకమంజరి దుర్మార్గాన్ని బయటపెట్టాలి. నేను ప్రేమించినరాకుమారుడు కమలాకరుని తిరిగి కలుసుకోవాలి! దీని దుర్బుద్ధి బయటపెట్టాలి" అని నిశ్చయించుకొంది.

ఆసమయంలో ఒకప్పుడు తనతండ్రితో ఒక జ్యోతిష్కుడు చెప్పిన మాటలు జ్ఞాపకంవచ్చాయి. "నీకుమార్తెకు పెళ్లిసమయంలో కొన్నికష్టాలు ఎదురవుతాయి. కాని ఆతర్వాత అవి ఎండకు మంచు కరిగినట్లుగా మాయమౌతాయి. నీకుమార్తెకు దైవాంశ వున్నది. ఆమెకు మంత్రశక్తులున్నాయి. ఎవరికైనా జబ్బుచేస్తే, ఆమె తాకితేచాలు. ఆజబ్బు తగ్గిపోతుంది" అని ఆ జ్యోతిష్కుడు చెప్పాడు.

ఆయన చెప్పినట్లుగానే తాను యిప్పుడు చిక్కుల్లోపడుతున్నాననుకొంది హంసవల్లి.

కమలాకరుడు తనభార్యనుతీసుకొనికోసలదేశానికి వెళ్లాడు కనకమంజరికూడా అందంగా వున్నందున ఆమెయే హంసవల్లి అని అతడు భ్రమపడ్డాడు.

ఒకనాడు అతనికి ఉన్నట్లుండి జ్వరం వచ్చింది. తన భార్యకు మంత్రశక్తి కలదని మామగారు మేఘనాథుడు పెండ్లిసమయంలో చెప్పినసంగతి జ్ఞాపకానికి వచ్చింది.

కమలాకరుడు భార్యను పిలిచి, తన మంత్రశక్తితో జ్వరంపోయేటట్లు చేయమని చెప్పాడు. 'ఇదేంఖర్మరా భగవంతుడా'అని ఆమెభయపడింది. తాను హంసవల్లి కాదనే సంగతి బయటపడితే తన ప్రాణానికి మోసం తప్పదనుకొంది.

వెంటనే ఒకసాధువు ఆమెకు ఒక మంత్రం ఉపదేశించాడు. అది శక్తిపూజకు సంబంధించినది. దానికి నరబలి అవసరం. ఆసంగతి జ్ఞాపకానికి వచ్చింది. తనతోకూడా వచ్చిన తోటిపరిచారిక మాలతినిబలియివ్వవచ్చుననుకొంది,

కోసలదేశం రాజధానికి వెలుపల అమ్మవారి గుడివుంది. అక్కడకు వెళ్లి తనభర్త ఆరోగ్యంకోసం పూజచెయ్యాలని చెప్పింది. ఇద్దరూ రహస్యంగా ఆ అమ్మవారి గుడికి వెళ్లారు. హంసవల్లిగా నటిస్తున్న కనకమంజరి అమ్మవారికిపూజచేసింది. తాను సాష్టాంగపడి నమస్కరించింది. 'మాలతీ! [illegible] సాష్టాంగనమస్కారం చెయ్యవే'అంది.



కనకమంజరి మాలతిని చంపడానికి యత్నించింది

మాలతి అలాగే నమస్కరిస్తున్నప్పుడు కత్తి తీసి ఆమెను చంపబోయింది. కాని [illegible] ఆకత్తిదెబ్బ మాలతి మెడకు తగలడానికి బదులు భుజానికి తగిలింది. మాలతి లేచి "ఓసీ! కనకమంజరీ! ఇదేనా నీఆలోచన?" అంటూ బయటికి పరుగెత్తింది. 'అమ్మో! రక్షించండి!.. రక్షించండి' అని కేకలు వేసింది.

ఆకేకలు విని రాజభటులు పరుగున ముందుకు వచ్చారు. కత్తిచేతబట్టి మాలతిని తరుముకొస్తున్న కనకమంజరిని చూశారు. ఒక రాజభటుడు తన కత్తిని విసిరి, ఆమె చేతిలోని కత్తి క్రిందపడి పోయేటట్లు చేశాడు.

తర్వాతఇద్దరినీ వారు కమలాకరుని వద్దకు గొనిపోయారు.

"ప్రభూ! ఈమె రాజకుమారి హంసవల్లి కాదు, నాతోటి పరిచారిక కనకమంజరి. హంసవల్లిని మోసంచేసింది. [illegible]" అని చెప్పి గొలుగొలునఏడ్చింది. కమలాకరునకు కోపం,ఆశ్చర్యంకూడాకలిగాయి.

"ఇది నిజమా?" అని అడిగాడు. నిజమేనని కనకమంజరి ఒప్పుకొంది. ఆమెను ఖైదులో పెట్టవలసిందని కమలాకరుడు ఉత్తరువుచేశాడు.

హంసవల్లిని నిష్కారణంగా చంపించివేశానే అని విచారించాడు.

తను చేసిన తప్పునకు ఎంతో [illegible]కొన్నాడు. తనమిత్రుడు మనోరథునికి జరిగినదంతా చెప్పాడు.

మనోరథుడు కమలాకరుని ఓదార్చాడు. హంసవల్లి బతికేవుంటుందన్నాడు.

తెల్లవారగానే విదిశా నగరానికి బయలుదేరివెళ్లాడు. దారిలోవున్న ఒక అడవిలో ఒకయోగిని రావిచెట్టు దగ్గర కూర్చొని వున్నదని బాటసార్లు చెప్పగా విన్నాడు. ఆమె హంసవల్లి.

తిరిగి కోసలదేశానికి వెళ్లి, కమలాకరుని తీసుకువచ్చాడు. [illegible] చిక్కిపోయి వున్న కమలాకరుని, మనోరథుని హంసవల్లి చూసింది. ఆమెకు దుఃఖం, జాలి కూడా కలిగినవి. ఆవిచారాన్ని ఆపుకోలేక ఆమె వెక్కివెక్కిఏడ్చింది.

కమలాకరుడు ఆమెను ఓదార్చాడు. తన నగరానికి తీసుకువెళ్లాడు.

హంసవల్లి కమలాకరులకు మహావైభవంగా వివాహం జరిగింది. కమలాకరుడు రాజైనాడు. రాణి హంసవల్లితో సుఖంగా జీవించసాగాడు.

ముందు మైనారిటీ వర్గమే. కాని మెజారిటీ సంపాదించుకొంటుంది. అధికారం కైవసం చేసుకుంటుంది. అప్పటికి మైనారిటీలో వున్న వర్గాన్ని ద్వేషిస్తుంది. —ఎల్. హెచ్. రాబిన్స్

విజ్ఞానవీధిలోని ప్రశ్నలకు జవాబులు

1. అలెగ్జాండర్ గ్రాహంబెల్.
2. ఉప్పు.
3. ని. కోల్‌మన్ సెల్లర్స్
4. అమ్మకం, ఎకౌంట్స్, ఉత్పత్తి.
5. లిప్పర్షే, జాన్సెన్‌మెటియస్ అనేవారు, 1608 లో.

"ఫకీర్"

చి. నందికె అప్పారావు వయస్సు 10 సం. రామారావు ఆర్ట్స్ సొసైటీ, రాజమండ్రి

శ్రీమదాంధ్ర మహాభాగవతం

రచన
శ్రీ యామిజాల పద్మనాభస్వామి...

పంచమ స్కంధం

(గత సంచిక తరువాయి)

రాజా!

భారతవర్షంలో సర్వేశ్వరుడు లక్ష్మీపతి అనేక వర్ణాయోగాలు వివిధాకారాలెత్తి భారత వర్షీయులకు ఉపదేశం చేస్తూ ఉంటాడు. ఆర్తబంధువుగా, ప్రాణస్నేహితుడుగా వ్యవహరిస్తూ ఉంటాడు. ఆ విధంగా భారతీయులు పావన జీవనం గడిపి చరితార్థులౌతూ ఉంటారు. భారతీయుల అదృష్టం ఏమని చెప్పేది! తన పుట్టు పూర్వోత్తరాలను పూర్తిగా తెల్సుకుంటూ భారతీయులు ఆనంద పరవశులౌతూ ఉంటారని వారిని కృష్ణుడు ఆప్యాయంగా చూస్తాడు. వారి కోరికలన్నీ ఫలించేట్లు అనుగ్రహిస్తాడు. చివరకు మోక్షం కూడా ప్రసాదిస్తాడు. కనక కృష్ణానుగ్రహం పొందే అదృష్టవంతులు భారతీయులే. వారికి అసాధ్యమేదీ ఉండదు.

శ్రీమన్నారాయణుని స్మరణవల్ల సకల పాపాలూ నశిస్తాయి. శ్రీమన్నారాయణస్మరణతో సంబంధంలేని యజ్ఞాలూ, దానాదులు ఎన్ని చేసినా పాపహరణ కానేరవు. ఇంకో చోట బ్రహ్మకల్పాంతరకూ బతికి, సుఖించి, మళ్లీ పుట్టే భయం ఉంటుంది. భారత వర్షంలో క్షణకాలం అయినాసరే సర్వసంగముక్తుడైన శ్రీహరి భక్తి కలిగే అవకాశం ఉంది కనక అలాటి భక్తులకు మళ్లీ పుట్టటమనే ఉపద్రవం ఉండదు. కనక అందరూ శ్రీహరి కథలలో భుజించి పావనమైన ఉండే భారత వర్షంలో జన్మించాలని కోరుకుంటూ ఉంటారు.

పరీక్షిన్నరేంద్రా!

మహావిష్ణువు కథలు వినరాక, విష్ణుభక్తులు లేక, విష్ణుదేవుని ఉత్సవాలు జరగక ఉండేది స్వర్గభోగమైనాసరే నివాసయోగ్యంకాదు.

ఎంత పుణ్యమో చేస్తేగాని మానవ జన్మ రాదు. మానవుడై జన్మించినందుకు చేయవలసేది విష్ణుసేవ. అదిలేనప్పుడు ఆ మానవుడి కంటె మృగం గొప్పది. అడవి మృగం మేత కోసం ఆశపడి ఉరిలో చిక్కుకున్నట్లు వివేకం లేక మానవుడు విషయ సుఖాలకోసం సంసార కుండంలో పడి అధఃపతితుడవుతాడు. వాడి బతుకు తప్పించుకోడానికి తాళ్లు తానే తెచ్చుకున్నట్లు అవుతుంది.

భారతవర్షంలో పుట్టినవారు భక్తిశ్రద్ధలతో శ్రీహరి ధ్యానంలో, హవ్యం అనేక నామాలతో శ్రీహరి అందుకుంటాడు. అమాయకమూ, నిష్కామమూ అయిన భక్తిని వారికి ప్రసాదిస్తాడు. ఆ భక్తిని అవలంబనం చేసుకుని తన మనసులో కాంక్షించేసే ఆ భక్తులకై దయ పెట్టి భూమిలో సర్వసుఖాలూ కలిగించి తుదిని తన దగ్గరకు తీసుకుంటాడు. కనక అన్నివిధాలా శ్రీహరి కరుణకు పాత్రమయిన భారత వర్షం ఉత్తమం అని యింకోమారు చెప్తున్నాను.

జంబూద్వీపంలో ఎనిమిది ఉపద్వీపాలు ఏర్పడ్డాయి. వాటి పేర్లు:—

స్వర్ణప్రస్థము, చంద్రశుక్లము, ఆవర్తనము, రమణకము, మందహారిణము, పాంచజన్యము, సింహళము, లంక — అని. అవి సగరుని కుమారులు తమ తండ్రి చేస్తున్న అశ్వమేధానికి సంబంధించిన గుర్రాన్ని వెతకవలసి వచ్చి భూమిని త్రవ్వడంవల్ల ఏర్పడ్డాయి.

ఇక ప్లక్షద్వీప చరిత్ర చెప్తున్నాను విను.

జంబూ ద్వీపం లవణ సముద్రాన్ని చుట్టి ఉంటుంది. దాని విస్తీర్ణం లక్ష యోజనాలు.

ప్లక్షద్వీపం రెండు లక్షల యోజనాల విస్తీర్ణం. లవణ సముద్రాన్ని చుట్టి ఉంటుంది. ప్లక్షద్వీపంలో ఉండే దేవం అగ్నిదేవుడు. ప్రియవ్రతుని కొడుకు ఇధ్మజిహ్వుడు ఆ ద్వీపాధిపతి.

ఇధ్మజిహ్వుడు ప్లక్షద్వీపాన్ని ఏడువర్షాలుగా విభజించాడు. వానికి ఏడుగురు కొడుకులు. వారి పేర్లతోనే ఆ వర్షాలకు ఆ పేర్లు వచ్చాయి.

శివ, యవస్య, సుభద్ర, శాంత, క్షేమ, అమృత, అభయులు ఆ యేడుగురున్నూ. ఆ యేడు వర్షాలకూ అవే పేర్లు. ఇధ్మజిహ్వుడు తన కొడుకులకు ఆ వర్షాల పరిపాలన భారం అప్పగించి తాను తపస్సుకై వెళ్లిపోయాడు.

ఆ యేడు వర్షాలలో ప్రసిద్ధములైన ఏడు పెద్ద కొండలున్నాయి. అవి

మణికూటము, వజ్రకూటము, ఇంద్రసేనము, జ్యోతిష్మంతము, ధూమ్రవర్ణము, హిరణ్యగ్రీవము, మేఘమాల, అనే పేర్లు గల కులాచలాలు.

అలాగే ఆ వర్షాలలో ఏడు మహానదులున్నాయి. అవి

అరుణ, నృమ్ణ, ఆంగిరసి, సావిత్రి, సుప్రభాత, బుతంభర, సత్యంభర — అనే పేర్లతో ఉన్నాయి.

ఆ నదులలో స్నానం చేస్తూ సర్వపాప విముక్తులై హంస, పతంగ, ఊర్ధ్వాయన, సత్యాంగ అనే పేర్లుగలవారై నాలుగు వర్ణాలవారూ ఉంటారు. వారిలో పురుషుల ఆయుస్సు వెయ్యేసి సంవత్సరాలు. ఆయుఃపరిమితి గలవారై దేవతల్లా ఉంటారు. వారు దేవతలతోసమానులుగా ఉంటారు. వారు చూస్తే చాలు సౌందర్యం కలుగుతుంది.

వేదత్రయాత్మకుడు, స్వర్గానికి దారిచూపేవాడు, భగవత్స్వరూపి అయిన సూర్యుణ్ని వేద త్రయీ పద్ధతిలో వారు ఆరాధిస్తూ ఉంటారు.

ప్లక్షద్వీపం మొదలుకొని పైనున్న అయిదు ద్వీపాలలో నివసించే పురుషుల కందరికూ దీర్ఘాయువు, ఇంద్రియ పటుత్వం, బలసత్వాలు, దివ్యతేజస్సు పుట్టుకతోనే సంక్రమిస్తాయి.

ఈ విధంగా ప్లక్షద్వీపం రెండు లక్షలయోజనాలమేరగా ఉంటుంది.

ప్లక్షద్వీపంతో సమానమైన శాల్మలీద్వీపం ఇక్షురస సముద్రాన్ని చుట్టి ఉంటుంది.

శాల్మలీ ద్వీపంలో శాల్మలీవృక్షం ప్లక్షమంత విస్తీర్ణం కలిగి ఉంటుంది. ఆ మహావృక్షానికి కింది భాగాన పక్షిరాజైన గరుత్మంతుడు నివసిస్తూ ఉంటాడు. ఆశాల్మలి వృక్షం అంత పెద్దది కనక ఆ ద్వీపానికి శాల్మలీ ద్వీపం అని పేరు వచ్చింది.

శాల్మలీ ద్వీపానికి ప్రభువు ప్రియవ్రతుని కొడుకు యజ్ఞబాహువు. యజ్ఞబాహువు తన ద్వీపాన్ని ఏడు వర్షాలుగా విభాగించి తన కొడుకులను ఏడుగురినీ ఆ వర్షాలకు ప్రభువులను చేశాడు.

సురోచనుడు, సౌమనస్యుడు, రమణకుడు, దేవబర్హుడు, పారిభద్రుడు, ఆప్యాయనుడు, అభిజ్ఞాతుడు అని వారి పేర్లు. వారి పాలించే వర్షాలకూ అవే పేర్లు ప్రసిద్ధములయ్యాయి.

ఆ యేడు వర్షాలలో పేరొందిన కొండలున్నాయి.

స్వరసము, శతశృంగము, వామదేవము, కుందము, ముకుందము, పుష్పవర్షము, శతశ్రుతి అని ఆ సప్త పర్వతాల పేర్లు.

అనుమతి, సినీవాలి, సరస్వతి, కుహూ, రజని, నంద, రాక — అని ఏడు పుణ్యనదులూ ఆ ఏడు వర్షాలలో ప్రవహిస్తూ ఉంటాయి.

ఆ వర్షాలలో నివసించేవారు శ్రుతధర, వీర్యధర, వసుంధర, ఇష్ంధరులు అనే పేర్లలో ప్రసిద్ధులైనారు. వారు భగవత్స్వరూపుడు, వేదమయుడు, ఆత్మస్వరూపుడు అయిన సోముణ్ణి (చంద్రుణ్ణి) తన కిరణాలతో పితృదేవతలకు శుక్ల కృష్ణ పక్షాలలో ఆహారం ఇస్తూ ప్రజల కంటికి రక్షకుడవైన నీవే మాకు సంరక్షకుడవు అని వేద మంత్రాలతో ప్రార్థిస్తూ ఆరాధిస్తారు.

తరువాతిది కుశద్వీపం. అది సురాబ్ధికి చుట్టూ ఉంటుంది. దాని విస్తీర్ణం ఎనిమిది యోజనాలు. దానిలో ఒక పెద్ద కుశ స్తంభం ఉంటుంది. అది దివ్యతేజస్సుతో ఆ ద్వీపాన్ని వెలిగిస్తూ ఉంటుంది. కనక ఆ ద్వీపానికి కుశద్వీపం అని పేరు వచ్చింది.

కుశద్వీపం రాజు ప్రియవ్రతుని కొడుకు హిరణ్యరేతసుడనేవాడు. హిరణ్యరేతసునికి వసుదానుడు, దృఢరుచి, నాభి, గుప్తుడు, సత్యవ్రతుడు, విప్రుడు, వామదేవుడు అని ఏడుగురు కొడుకులు. ఆ కొడుకులకు తన రాజ్యం పంచి ఏడువర్షాలుగా చేశాడు. ఆ వర్షాలకూ వారి వారిపేర్లే.

ఆ ఏడు వర్షాలలో

బభ్రు, చతుశ్శృంగ, కపిల, చిత్రకూట, దేవానీక, ఊర్ధ్వరోమ, ద్రవిణములనే ఏడుకొండలు, రసకుల్య, మధుకుల్య, శ్రుతవింద, మిత్రవింద, దేవగర్భ, ఘృతచ్యుత, మంత్రమాల అనే ఏడు మహానదులూ ఉన్నాయి.

ఆ వర్షాలలో ఉండేవారికి కుశల, కోవిద, అభియుక్త కులకులనే సంజ్ఞలు వచ్చాయి. వారు ఆ పుణ్యనదులలో స్నానం చేస్తూ జాతవేదుడైన అగ్నిని ఆరాధిస్తూ ఉంటాడు.

ఆ కుశద్వీపానికి అవల ఉండేది ఘృతాబ్ధి. దాని విస్తీర్ణం ఎనిమిదిలక్షల యోజనాలు. ఆ ఘృత సముద్రాన్ని ఆనుకుని పదహారులక్షల యోజనాల పరిమితిగల క్రౌంచద్వీపం ఉంటుంది.

క్రౌంచద్వీపం నడుమ క్రౌంచాద్రి అనే కొండ ఉంది. మున్ను గౌరీ కుమారుడు కుమారస్వామి ఆ కొండను ఒక్క బాణంతో భేదించాడు. దానిని ఇప్పటికీ పాలసముద్రం తడుపుతూ ఉంటుంది ఓదారుస్తున్నట్లు. వరుణుడు ఆ కొండని కాపాడుతూ ఉంటాడు.

క్రౌంచద్వీప పాలకుడు ఘృతపృష్ఠుడు. ఆ రాజుకు ఏడుగురు కుమారులు. ఆమోదుడు, మధువహుడు, మేఘపృష్ఠుడు, సుధాముడు, బుషిజ్యుడు, లోహితార్ణుడు, వనస్పతి అని వారి పేర్లు. ఘృతపృష్ఠుడు కొడుకుల పేర్లతో ఏడు వర్షాలుగా క్రౌంచద్వీపాన్ని విభజించి, ఒక్కొక్క కొడుకుకు ఒక్కొక్క వర్షం అప్పగించి, తాను శ్రీహరిభక్తి పరుడై, వనవాసం వెళ్లిపోయాడు.

ఆ ఏడు వర్షాలలోనూ—

శుక్ల, వర్ధమాన, భోజన, ఉపబర్హణ, ఆనంద, నందన, సర్వతోభద్రములు అనేపేర్లుగల ఏడు గొప్ప కొండలుంటాయి.

అలాగే,

అభయ, అమృతౌఘ, ఆర్యక, తీర్థవతి, తృప్తిరూప, పవిత్రవతి, శుక్ల అనే ఏడు పుణ్యనదులున్నాయి.

ఆ నదులలో స్నానం చేస్తూ పావన జీవనులై ఆ యా వర్షీయులు గురు, బుషభ, ద్రవిణక, దేవకసంజ్ఞలతో ఒప్పుతూ నాలుగు వర్ణాలవారు ఉండేవారు. వారు జలాధిపతి అయిన వరుణ్ణి ఉదకాంజలులతో ఆరాధిస్తూ వుంటారు.

క్రౌంచద్వీపానికి చుట్టూ పాల సముద్రం ఉంటుంది. దాని పరిమితి పదహారు లక్షల యోజనాలు. దానికి ప్రక్క నుండేది శాకద్వీపం. దానివిస్తీర్ణం ముప్పయి రెండు లక్షల యోజనాలు. ఆ ద్వీపంలో శాకవృక్షాల పరిమళం సుమధురంగా వ్యాపిస్తూ వుంటుంది. కనుక ఆ ద్వీపానికి శాకద్వీపం అని పేరు వచ్చింది.

ఆ ద్వీపానికి ప్రియవ్రతుని కొడుకు మేధాతిథి అనేవాడు రాజు. వాడికి ఏడుగురు కొడుకులు.

పురోజవ, మనోజవ, పవమాన, ధూమ్రానీక, చిత్రరేఫ, బహురూప, విశ్వధారులని వారి పేర్లు. మేధాతిథి వారి పేర్లతో శాకద్వీపాన్ని ఏడు వర్షాలుగా పంచి, వాటికి వారిని పాలకులుగా నిర్ణయించి విష్ణుసేవా పరాయణుడై, తపోదీక్షితుడై పోయాడు.

శాకద్వీపంలో

ఈశాన, ఉరుశృంగ, బలభద్ర, శతకేసర, సహస్రస్రోత, దేవపాల, మహానస నామాలతో ఏడు [illegible] కొండ లున్నాయి.

మరిన్నీ,

అనఘ, ఆయుర్ద, ఉభయస్పృష్టి, అపరాజిత, పంచపది, సహస్రస్రుతి, నిజధృతి అనే సప్త నదులున్నాయి.

ఆ ద్వీపవాసులు ఆ పుణ్యనదులలో స్నానం చేస్తూ, నిధూతపాపులై రజోగుణ వర్జితులై, దివ్య సమాధిలో వాయుదేవుణ్ని ఆరాధిస్తూ వుంటారు.

బుతవ్రతులు, సత్యవ్రతులు, దానవ్రతులు, అనువ్రతులు అని ఆ ద్వీప చాతుర్వర్ణ్యం వారికిపేర్లు.

ఆ శాకద్వీపాన్ని ఆనుకుని అంత పరిమాణంతో దధిసముద్రం ఉంటుంది. దానికి అవతల పుష్కరద్వీపమున్నది. ఆ ద్వీప విస్తీర్ణం అరవై నాలుగు లక్షల యోజనాలు.

పుష్కరద్వీపంలో బ్రహ్మకు ఆసనమయిన మహాపద్మం ఉంటుంది. దానికి బంగారు మయమైన రేకులు పదివేలు ఉంటాయి.

ఆ ద్వీపం నడుమ మానసోత్తరం అనే గొప్ప కొండ వుంది. ఆ కొండ పుష్కరద్వీపానికి అటూ, ఇటూవుండే వర్షాలకు సరిహద్దుకొండా అన్నట్లుంటుంది. ఆ కొండ విస్తీర్ణం పదివేల యోజనాలు. ఎత్తూ అంతఉంటుంది. మానసోత్తరానికి నాలుగు వైపులా నాలుగు లోకపాలుర పట్టణాలుంటాయి. దాని చివర సూర్యరథచక్రం సంతతమూ తిరుగుతున్న సంవత్సరరూపమయిన రేయింబవళ్ళ, మేరుప్రదక్షిణం చేస్తూ వుంటుంది.

పుష్కరద్వీపానికి రాజు వీతిహోత్రుడు. వాడూ ప్రియవ్రతుని కొడుకే. వీతిహోత్రునికి రమణకుడు, ధాతకుడు, అని యిద్దరు కొడుకులు. పుష్కరద్వీపాన్ని రెండువిభాగాలుచేసి, వారిని వాటికి పరిపాలకులుగా నియమించి, వీతిహోత్రుడు అన్నలాగా హరిభక్తి పరాయణుడై తపస్సుకి పోయాడు.

ఆ యిద్దరు కుమారులు పరిపాలించే రెండు భాగాలలో నివసించేవారు సుస్థిర భక్తి తాత్పర్యాలతో బ్రహ్మను సేవిస్తూ వుంటారు. వారందరూ అద్వైతులు. బ్రహ్మ అంటే భగవానుడే అని వారి నిశ్చయబుద్ధి.

ఆ ద్వీపంలో చాతుర్వర్ణ్య విభేదమే లేదు. అందరూ సమానులే. అంతటి పరములు యింకెక్కడా వుండరు. వారందరూ కర్మ పరులు. ఆ కర్మఫలం అంతా బ్రహ్మ రూపుడయిన సర్వేశ్వరునికి ప్రీతిగా సమర్పిస్తూ వుంటారు.

పుష్కర ద్వీపాన్ని అనుకుని, అరవై నాలుగు లక్షల యోజనాల విస్తీర్ణంకల శుద్ధ జలసముద్రం ఉంటుంది. ఆ సముద్రానికి అవతల లోకాలోకం అనే గొప్పకొండ వుంది. ఆ ఉదక సముద్రానికీ, లోకాలోక పర్వతానికీ, మధ్య రెండుకోట్ల యోజనాలు విస్తీర్ణం కల భూమి ఉన్నది. అది ఉత్త నిర్జలభూమి. అద్దంలా నిర్మలంగా ఉంటుంది. దేవతలకు మాత్రమే అది సంచారయోగ్యం. అక్కడకు చేరిన వస్తువు మరి లభ్యంకాదు.

లోకాలోక పర్వతానికి అవతల భూమి అంతా బంగారు మయం. దాని విస్తీర్ణం ఎనిమిది కోట్ల యోజనములు.

పైన సూర్యుడు మొదలు ధ్రువుడు వరకు ఉండే జ్యోతిర్గణం వుంటుంది. ఆ సువర్ణభూమి జ్యోతిర్గణం మధ్య వుండటంవల్లనే ఆ కొండకు లోకాలోక పర్వతం అనేపేరు సార్థకం అయింది. [illegible] కోట్ల పన్నెండున్నర యోజనాల విస్తీర్ణానికి వస్తుంది. లోకాలోక పర్వతం దగ్గర నాలుగోవంతు. దానిమీద నాలుగు వైపులా సృష్టికర్త బ్రహ్మ లోకసంరక్షణకోసం నాలుగు ఏనుగులను ఉంచాడు.

బుషభము, పుష్కరచూడము, వామనము, అపరాజితము, అని ఆ దిగ్గజాల పేర్లు.

ఈశ్వరుని తేజఃపదార్థం వల్ల పుట్టినవారు దేవతలు. ఆ దేవతల స్థితిగతులను కాపాడటం కోసం, జగద్గురు వయిన విష్ణువు విష్వక్సేనుడు, మొదలైన పార్షదులతో ఆ పర్వతంమీద కల్పాంతం వరకు వెంచేసి వుంటాడు. కనుక లోకాలోక పర్వతం సామాన్యులకు గమ్యం కాదు. మంత్రాల శక్తులన్నీ ఆ కొండలో ఉన్నాయి. వాటిని సర్వేశ్వరుడు ప్రభువై, సంరక్షిస్తూ వుంటాడు. ఆ దేవదేవుడు తప్ప, మరెవ్వరూ లోకాలోక పర్వతాన్ని దాటి అవతలకు పోలేరు.

ఈ బ్రహ్మాండానికి సూర్యుడు మధ్యగా వుంటాడు. సూర్యునికు రెండువైపులా ఇరువై అయిదుకోట్ల యోజనాలపరిమాణంలో బ్రహ్మాండ భాండం ఉంటుంది. సూర్యుని వల్లనే ఆకాశము దిక్కులు, స్వర్గాపవర్గాలు, నరకాలు నిర్ణయింపబడుతూ వుంటాయి. దేవతలకు, పశు పక్షులకు మనుష్యులకు, సర్పాలకు, తృణ గుల్మ లతలకు సమస్త జీవులకు సూర్యుడు ఆత్మ.

రాజా!

భూ పరిమాణం,దానికి సంబంధించిన నదీనద పర్వత, ద్వీప వర్షాల చరిత్ర చెప్పాను. ఇక దీని మండల చరిత్ర చెప్తాను విను.

ఖగోళ చరిత్ర

బ్రహ్మాండానికి మధ్యగా ఉంటూ [illegible] లోకాలకూ [illegible] దేదీప్యమానంగా చేస్తూ ఉంటాడు. సూర్యుని గతులు మాంద్య తీవ్ర సమానములని మూడు. వాటికి క్రమంగా ఉత్తరాయణ, దక్షిణాయన, విషువులని సంజ్ఞలు. ఆ గతులతో ఆరోహణ, అవరోహణ స్థానాలలో నిడుపు, పొట్టి, సమము ఏర్పడుతూ ఉంటాయి.

మేష తులా రాసులలో సూర్యుడు పగలూ, రాత్రీ సమంగా సంచరిస్తాడు. వృషభ మిథున కర్కాటక సింహ కన్యారాసులలో సూర్య గమనంలో రాత్రి ఒక్కొక్క గడియ తక్కువగా జరుగుతుంది. వృశ్చిక ధనుర్మకర కుంభ మీన రాసులలో సూర్య గమనం రాత్రులలో ఒక్కొక్క గడియ ఎక్కువవుతుంది. ఈవిధంగా ఉత్తరాయణ, దక్షిణాయనాలలో దివసాలకు వృద్ధి, క్షయం వస్తూ ఉంటుంది. ఆ గమనంలో ఒక్క పగలు, ఒక్క రాత్రి కలిసి తొమ్మిదికోట్ల ఏభై ఒక్క లక్ష యోజనాల పరిమాణంగల మానసోత్తరపర్వతం మీద సూర్యరథం తిరుగుతూ ఉంటుంది.

మానసోత్తరపర్వతానికి తూర్పున దేవధాని అనే ఇంద్రుని నగరం, దక్షిణాన సంయమని అనే యముని పట్టణం, పడమటను నిమ్లోచని అనే వరుణపురం, ఉత్తరాన విభావరి అనే చంద్రుని పట్టణం ఉంటాయి.

ఆ పట్టణాలలో ఉదయ, మధ్యాహ్న, అస్తమయ నిశీథములనే కాలభేదాలతో ఆయా పుర వాసుల జీవిత వ్యాపారాల నిమిత్తం సంచరిస్తూ ఉంటుంది సూర్యరథం.

సూర్యుడు ఇంద్ర పట్టణంలో బయలుదేరి నది మొదలు పదిహేను గడియలకి రెండుకోట్ల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఐదు యోజనాల ప్రయాణం సాగుతుంది.

ఈవిధంగా యింద్ర యమ వరుణ నగరాలలో చంద్రాది గ్రహ నక్షత్రాలతో కూడి సంక్రమించు అంచులు, ఆరు కమ్ములు, మూడు దోవలు కలిగి సంవత్సరాత్మకమై ఏకచక్రమైన సూర్యుని రథం ముహూర్తకాలంలో ముప్పై ఏడులక్షల ఎనిమిది వందల యోజనాలమేర ప్రయాణం సాగిస్తుంది.

సూర్యుని రథానికున్న ఇరుసు ఒక్కటే మేరు శిఖరంమీదనే ఉంటుంది. చక్రం మానసోత్తర పర్వతాన్ని వ్యాపించి ఉంటుంది. దానిమీద తిరిగే రథం ఇరుసు, దానికి వ్యాపిగా ఉన్న ఇంకో కమ్మీ పవనపాశాలతో కట్టబడి ఉంటాయి. అది ధ్రువమండలాన్ని అంటి తిరుగుతూ ఉంటుంది. ఆ సూర్యరథం విస్తీర్ణం ముప్పై ఆరు లక్షల యోజనాలు. దాని కాడికూడా అంత పరిమాణం కలిగి ఉంటుంది. అంత కాడినీ (పూజ) సూర్యాశ్వాలు హేలగా మోస్తూ ఉంటాయి.

సూర్యరథానికి గాయత్రీ ఛందం మొదలుగా ఏడు ఛందాలూ ఏడుగుర్రాలై ఉన్నాయి. సూర్యుడికిముందు మొత్తంఅవిగాద అరుణుడు ఉండి రథాన్ని తోలుతూ ఉంటాడు.

సూర్యునిముందు సౌరసూక్తాలు పఠిస్తూ వాలఖిల్యులు అనే పేరిట బుషులు సంచరిస్తూ ఉంటారు. వారందరూ బొటనవ్రేలికనుపంత ప్రమాణం కలిగి ఉంటారు.

గంధర్వులు, కిన్నరులు, కింపురుషులు, అచ్చరలు, పతంగులున్నూ నెలనెలా క్రమం అనుసరించి సూర్యుణ్ని స్తుతిస్తూ వెనక వస్తూ ఉంటారు.

ఆ విధంగా సూర్యుడు దివ్యరథారూఢుడై తొమ్మిదికోట్ల ఏభై ఒక్కలక్ష యోజనాల పరిమాణంగల భూమండలంలో ఒక్క క్షణానికి రెండువేల యేభై యోజనాలమేర తిరుగుతూ ఒక అహోరాత్ర కాలానికి భూమండలం అంతా తిరిగి వేస్తాడు—

అని చెప్పగా పరీక్షిత్తు విని

యోగీంద్రా!

మేరు పర్వతాన్నీ, ధ్రువ మండలాన్నీ ప్రదక్షిణ విధంగా తిరుగుతున్న సూర్యుడు రాసులలో సంచారం చేసే అవకాశం ఎలా వస్తుందో వివరించి చెప్పవలసింది — అని అడిగాడు. ఆమాటకి విష్ణుచరణసేవా పూర్వంగా శ్రీ శుకుడు ఇలా చెప్పాడు:

రాజా!

కుమ్మరిసారె అతివేగంగా తిరుగుతూండగా దాని వేగాన్ని అనుసరిస్తూనే ఒకదానివెంట ఒకటిగా బారులు తీరిగే చీమలలాగా నక్షత్రరాసులతో కూడిఉన్న కాలచక్రం ధ్రువ మేరువులను ప్రదక్షిణంగా తిరుగుతూవున్నప్పుడు ఆచక్రం నెంబడినే తిరుగుతున్న సూర్యాదిగ్రహాలు నక్షత్రాలనడుమ రాసులమధ్య ఉంటూఉండడంవల్ల ఆయా గ్రహాలకుకూడా చక్రగతి ననుసరించి గతిభేదం కలుగుతూ ఉంటుంది.

సూర్యుడు కాలాన్ని ఏర్పాటుచేసే నారాయణ స్వరూపుడు. లోకక్షేమంకోసం వేదత్రయాత్మకమూ, కర్మఫల సాధకమూ, దేవబుషిగణ సంస్తూయమానమూ అయిన తన స్వరూపాన్ని పన్నెండు భాగాలుచేసి వసంతాది బుతువులలో ఆయా కాలవిభాగం కలిగిస్తూ ఉంటాడు.

కాలకర్త అయిన సూర్యుణ్ణి మహాత్ములు తమతమ వర్ణాశ్రమాచార పద్ధతి ప్రకారం వేదోక్తవిధానంగా భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తూ ఆదేవుని అనుగ్రహానికి పాత్రులై మేలు పొందుతూ ఉంటారు.

సూర్యుడు జ్యోతిర్మండలమధ్యవర్తియై జ్యోతిర్గణాన్ని తనతేజస్సుతో సందీపింపచేస్తూ పన్నెండు రాసులలో సంచరిస్తూ ఒక సంవత్సరం ముగిసేట్లు చేస్తూ ఉంటాడు.

సూర్యగమనాన్ని లోకులు అయనము, బుతువు, మాసము, పక్షము, తిథీ యీ మొదలైన పేర్లలో వ్యవహరిస్తూ ఉంటారు.

ఆ దివ్యపురుషుడు ఆయా రాసులలో ఆరో భాగం సంచారం ముగించగా దానిని బుతువుగా పేర్కొన్నారు. అదేవిధంగా ఆయారాసులలో సూర్యసంచారం ఆరురాసులలో సగభాగం ముగించిన ఆ కాలాన్ని అయనం అని అన్నారు. సూర్యుడు పన్నెండురాసులలో సంచారాన్ని పూర్తిచేసిన కాలాన్ని ఒక సంవత్సరం అని వాడుతున్నారు. సూర్యుడు సంపూర్ణంగా పన్నెండు రాసులలో సంచరించిన కాలంలో శీఘ్ర, మంద, సమ గతులను మూడుగతుల విశేషాలు కలుగుతున్నాయి. ఆయా గతులవల్ల వచ్చే సంవత్సరాన్ని సంవత్సరము, పరివత్సరము, ఇడావత్సరము, అనువత్సరము, ఇద్వత్సరము అని వత్సరపంచకంగా వ్యవహరిస్తున్నారు.

అలాగే చంద్రగమనం గురించి తెలుసుకోవాలి. చంద్రుడు సూర్యమండలం మీద లక్ష యోజనాల మేరకు ఉండి సంవత్సర పక్ష, రాశి, నక్షత్ర భుక్తుల్ని అనుసరిస్తూ ముందుగా శీఘ్ర గమనంతో సంచరిస్తాడు. అవిధంగా చంద్రుని వృద్ధిక్షయాల ననుసరించి పితృగణానికి పూర్వపక్ష, అపరపక్షాలతో అహోరాత్రాల కాలం ఏర్పడుతుంది.

చంద్రుడు ఒక నక్షత్రంతో అరవై గడియలు ఉంటాడు. చంద్రుని కళలు పదహారు. చంద్రునిమహిమ మనోమయము, అన్నమయము, అమృతమయముగా ఉంటూ దేవతలకు, పితృదేవతలకు, మానవులకు, భూతగణానికి, పశుపక్షి పన్నగ తృణౌషధులకు జీవాతువై సర్వమయుడై ఉంటాడు చంద్రుడు.

చంద్రుడికి పైన లక్షయోజనాల దూరంలో నక్షత్రగణం అభిజిన్నక్షత్రంతో కూడుకుని మేరువును చుట్టి తిరుగుతూ ఉంటుంది.

నక్షత్రగణానికి పైన రెండులక్షల యోజనాలదూరంలో ఉంటాడు శుక్రుడు. శుక్రుడు సూర్యుడికి ముందూ వెనకా నడుస్తూ ఉంటాడు. శుక్రునకుకూడా సూర్యునిగతుల్లాగే మూడు విధాల గతులు ఉన్నాయి—అవి సమగతి, మందగతి, శీఘ్రగతిన్నీ.

సామాన్యంగా శుక్రుడు ఎల్లవారికీ శుభమునే కలిగిస్తూ, వర్షాలు కలిగించేవాడై ఉంటాడు. అనావృష్టి కలిగేప్పుడు శుక్రగ్రహ ప్రీతిగా శాంతిచేయిస్తే అనుకూలంగా వర్షాలు కురుస్తాయి.

శుక్రుడికి పైన రెండులక్షల యోజనాల దూరంలో ఉంటాడు బుధుడు. సూర్యమండలానికి అంతదూరంలో ఉన్నా దేశోపద్రవాలు వచ్చేయుంటే వాటికి కారకుడు బుధుడే అని చెప్పాలి.

బుధుడికిపైన రెండులక్షల యోజనాల దూరంలో ఉంటాడు కుజుడు. కుజుడు ఒక్కొక్క రాశిలో మూడేసి పక్షాల కాలం సంచరిస్తాడు. ఆవిధంగానే పన్నెండురాసులలో సంచారం చేస్తూ ఉంటాడు.

కుజుడికి వక్రగమనం, బుజుగమనంకూడా ఉన్నాయి. వక్రగతిలోనూ, బుజుగతిలోనూ కూడా కుజుడు సామాన్యంగా ప్రజలకు బాధ కరుడే.

కుజుడికిపైన రెండులక్షల యోజనాల దూరంలో ఉంటాడు గురుడు. గురుడు ఒకొక్క రాశిలో ఒకసంవత్సరం ఉంటాడు. వక్రగమనం కూడా ఉన్నది గురునికి. అయినా వక్రసంచారంలో గురుడు బ్రాహ్మణులకు శుభఫలం ఇస్తూ ఉంటాడు.

గురునకు పైన రెండులక్షల యోజనాల దూరంలో ఉంటాడు శని. శని ఒకొక్క రాశిలో ముప్పై మాసా లుంటాడు. సామాన్యంగా శని లోకులకు బాధలనే కలిగిస్తూ ఉంటాడు.

శనికి పదకొండు లక్షల యోజనాల దూరంలో ఉంటారు సప్త బుషులు. వారు ఎప్పుడూ లోకాలకు క్షేమం కోరుతూ ఉంటారు.

సప్తర్షులకుపైన ముప్పై లక్షల యోజనాల దూరంలో ఉంటుంది శింశుమారచక్రం.

ఆ శింశుమారచక్రంలో ఉంటాడు పరమ భాగవతుడైన ధ్రువుడు. ఇంద్ర వరుణ కశ్యప ప్రముఖాదులు కూడిరాగా విష్ణుపదాన్ని ప్రదక్షిణం చేస్తూ ఉంటాడు ధ్రువుడు. ధ్రువుడు ఆ కల్పాంతజీవి. ఆ భాగవత శేఖరుని మహిమ వర్ణించటానికి నలుమోముల వేల్పునకు కూడా శక్యంకాదు. నాకు తెలిసినంతవరకూ నీకు ఇంతకు ముందు చెప్పివున్నాను.

జ్యోతిర్గ్రహ నక్షత్రాలన్నీ పశువుల కట్టు కొయ్యచుట్టూ తిరుగుతూన్నట్లు ధ్రువుణ్ని ప్రదక్షిణంగా తిరుగుతూ వుంటాయి. అలా తిరుగుతూ ఉండాలని యీశ్వరుడు ఆయాగ్రహాలకు ఆదేశించాడు. ధ్రువుడే జ్యోతిశ్చక్రానికి పూజ్యుడైన మహాత్ముడు.

ఆకాశంమీద మేఘాలూ, పక్షులూ వాయుబలం ఆధారంగా తిరుగుతున్నట్లే జ్యోతిర్గణాలు ప్రకృతి పురుషసంయోగబలం ఆధారంగా పైన తిరుగుతూ ఉంటాయేగాని భూమిపై పడవు.

శింశుమారచక్రంలోనే జ్యోతిర్గణాలుఉంటూ ఉంటాయని ఒకపక్షవాదం ఉంది. అది వివరిస్తాను విను—

శింశుమారచక్రానికి తోకకొనను నిలిచి ఉంటాడు ధ్రువుడు. దాని తోకమీద ప్రజాపతి, అగ్ని, ఇంద్రుడు, ధర్మరాజు, తోకమొదట ధాత, విధాత, కటిప్రదేశంలో సప్తర్షులు, కుడివైపు తిరిగేచుట్టలో ఉత్తర దిక్సంచారంచేసే చుక్కలు, దక్షిణభాగంలో దక్షిణదిక్సంచారం చేసేచుక్కలు, పృష్ఠభాగాన దేవమార్గం, ఆకాశగంగ, ఉత్తర భాగాన పునర్వసు, పుష్యమి, దక్షిణ భాగాన ఆర్ద్ర, ఆశ్లేష, దక్షిణపాదంలో అభిజిన్నక్షత్రం, యెడమపాదాన ఉత్తరాషాఢ, కుడిముక్కు రంధ్రంలో శ్రవణం, ఎడమముక్కు రంధ్రంలో పూర్వాషాఢ, కుడికంట ధనిష్ఠ, ఎడమకంట మూల, కుడిచెవిలో మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, ఎడమచెవిలో చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, ఎడమభాగాన దక్షిణాయనం, దక్షిణభాగాన కృత్తిక,రోహిణి, మృగశిర, ఉత్తరాయణమునూ, ఎడమ మూపుపై శతభిషం,కుడిమూపున జ్యేష్ఠ, కుడి దౌడపై అగస్త్యుడు, ఎడమదౌడపై యముడు, ముఖంపై అంగారకుడు, గుహ్యప్రదేశంమీద శని, ఆ వ్రక్కనే బృహస్పతి, వక్షోభాగాన సూర్యుడు, బొడ్డున శుక్రుడు, మనస్సులో చంద్రుడు, స్తనములపై అశ్వినీకుమారులు(దేవవైద్యులు),ప్రాణాపానాలలో బుధుడు, గళమున రాహువు, సర్వావయవములా కేతువు, రోమాలలో తారలు ఉంటాయి.

ఈవిధంగా ఉండేదే శింశుమారచక్రం. ఇదే సర్వదేవమయుడైన శ్రీమన్నారాయణుని దివ్య శరీరం. దీనినే విష్ణుపద మనీ, ఇదే ధ్రువుడనీ తెలుసుకో—

శ్రీమన్నారాయణుని దివ్యశరీరమైన యీ శింశుమారచక్రాన్ని ప్రతిదినమూ సంధ్యాకాలం శుచియై, నియమనిష్ఠలతో మనసులో ప్రతిష్ఠించుకొని భక్తిశ్రద్ధలతో [illegible] యీ స్వరూపాన్ని మనస్సులో చూస్తూ ధ్యానించాలి. ప్రకృష్టమూ, మునిసంసేవ్యమూ, జ్యోతిర్మయరూపంతో భాసించేదీ అయిన దివ్య శింశుమారచక్రానికి నమోనమః అని నిలిచి నమస్కారాలర్పించాలి. అలాచేసేవారు సర్వశుభములూ పొందుతారు. వారి అభీష్టాలు నెరవేరుతాయి. జన్మాంతమందు పునర్జన్మరహితులై విష్ణుపదం పొందుతారు.

సూర్యమండలానికి దిగువగా పదివేల యోజనాల దూరంలో రాహుగ్రహం ఉంటుంది. అది అసవ్యంగా తిరుగుతూ వుంటుంది. అంటే సూర్యాది గ్రహాలకు భ చక్రంలో ఎదురుగా తిరుగుతూ ఉంటుందన్నమాట.

బ్రహ్మవరంవల్ల రాక్షసాధముడైన రాహువు అమరత్వముతోపాటు సూర్యాది గ్రహమండలంలో ఒక గ్రహమై సంచరించే యోగ్యత పొందాడు. ఆ రాహువుపుట్టుకను, వాని పనులు ముందు ముందు వచ్చే కథలో చెప్తాను.

పదివేల యోజనాల విస్తీర్ణంకల సూర్యమండలాన్నీ, పన్నెండువేల యోజనాల విస్తీర్ణంకల చంద్రమండలాన్నీ రాహువు పదమూడువేల యోజనాలమేర ఆక్రమిస్తాడు. అది చూచి అందరూ స్వధర్మపరాయణులై గ్రహణం పట్టిందని అంటారు. ఆ సమయంలో సూర్య, చంద్ర మండలాలను కాపాడటానికి దయాపరతంత్రుడైన శ్రీహరి చక్రాన్ని పంపుతాడేమోనని ఆ యా మండలాలను పట్టుకున్నది మొదలు అయిదారు ఘడియలకాలం అయ్యేసరికి రాహువు భయపడి విడిచిపెడతాడు.

రాహుగ్రహానికి దిగువన పదివేల యోజనాల దూరంలో సిద్ధ చారణ విద్యాధరులు తిరుగుతూ వుంటారు.

వారికి పదివేల యోజనాల దూరంలో క్రింద యక్షులు, భూత ప్రేత గణాలు, పిశాచ రాక్షసులు కలిసి సంచరిస్తూ ఉంటారు.

విద్యాధర గణాలకు దిగువగానూ, భూమండలానికి మీదుగానూ ఉంటుంది మేఘమండలం. అది గాలివల్ల తిరుగుతూ వుంటుంది. దాని బ్రతుకంతా వాయువుపై ఆధారపడి వుంటుంది.

భూమండలానికి క్రింద పదివేల యోజనాల దూరంలో అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళము అనే ఏడు లోకాలు ఒక దానికి ఒకటి దిగువగా ఉంటాయి. అది ఒక్కొక్కటీ బ్రహ్మాండమంతవిశాలమయినది. వాటిని బిలస్వర్గము అంటారు. వాటిలో పైదాని యందు దైత్యులూ, దానవులు, కద్రూ సంతతి (నాగులు) మొదలైనవారు ఉంటారు. వారు ఎల్లప్పుడూ కామోపభోగాలపై ఆశక్తితో కళత్ర, పుత్ర, మిత్ర, బంధు, దాస, దాసీ, పరిజనాలతో కూడుకుని ఆనందంగా జీవిస్తూ ఉంటారు. వారికి కావలసిన సదుపాయాలు మాయాబలంవల్ల వారే కల్పించుకుంటారు. చక్కనిపూదోటలు, వింత వింత కృతకాద్రులు, రత్నస్థగిత దివ్యభవనాలూ, రమణీయమండపాలూ, పద్మాకరాలూ ఒకటేమిటి? ఏమి కావాలంటే అవి వారి మాయతో అప్పటి కప్పుడు కల్పించుకుని స్వేచ్ఛగా జీవిస్తూ వుంటారు. ఆటపాటలు, స్వైరవిహారాలూ తప్పవారికి ఇంకేమీ అక్కర లేదు.

ఆ లోకాలన్నీ మయుడు కల్పించిన పట్టణాలతో, చిత్రవిచిత్రములైన అంగళ్ళతో, ముత్యాల ముగ్గుల ముంగిళ్ళతో, పక్షుల కల కూజితాలతో ముఖరితములైన సరోవరాలతో, అంతంతఎత్తున వుండే దివ్యప్రాసాదాలతో, గోపురాలతో, మనోజ్ఞములైనసభాభవనాలతో, కృతకాద్రులతో, కేళీ మందిరాలతో, విశాలములైన వీధులతో, వీధులలో స్వేచ్ఛగావిహరించే అసురదంపతులతో, కనక పంజరాలలో కిలకిలలాడే చిలుకలతో, గోరువంకలతో, ప్రాంగణాల వయ్యారంగానడిచే పెంపుడు రాయంచలతో, ఉద్యానవనాలలో ఆనందంగా పురివిప్పి ఆడే నెమళ్ళతో, కళ్ళ వేడుకగా, సిరిసంపదలతో సమృద్ధిగా ఆనందమయంగా ఉంటాయి. పువ్వుల తోటలలో అంతంత ఎత్తున దిబ్బలుగా పడివుండే పువ్వులు కమ్మని వాసనలను వెదజల్లుతూ ఉంటాయి. తోటలలో ఆరపండిన పళ్ళు రసాలధారలతో తేనెలవాకలను పొంగిస్తూ ఉంటాయి.

ఉద్యానవనాలలో కుసుమించిన లతలు ప్రక్కనున్న వృక్షరాజాలను అల్లిబిల్లిగా అల్లుకుని నవదంపతుల విలాసాలను ప్రకటిస్తూ ఉంటాయి.

సరస్సులు పలురకాల జలపక్షుల జంటలతో ఉండిఉండి తుప్పున నీళ్ళాడికి మిట్టిపడే గండు మీల దండితనానికి ఇటూ అటూ భయపడినట్లు కదులుతూ, ఉండే కెందామరలతో చెంగలువలతో నేత్రపర్వంగా ఉంటాయి.

అలాటి లోకాలలో వారు స్వర్గసౌఖ్యాన్నీ, వైభవాన్నీ మించిన సుఖం, వైభవం కలవారై పగలూ, రాత్రీ అనే కాలవిభాగభయం లేనివారై ఉంటారు.

సర్పరాజులైన శేష, వాసుక్యాదుల శిరోరత్నాల నూత్న కాంతులకు భయపడి, చీకట్లు ఆ లోకాన్ని ఏనాడో విడిచి పారిపోయాయి. ఏ అవస్థలోనైనా ఆ లోకం పగలుగానే వుంటుంది. ఆ లోకాలవారికి దివ్యౌషధ రసాయనమే అన్నపానాలు. వాటిని సేవించటంవల్ల వ్యాధులూ, మనోవ్యాధులూ వారికి దూరమైపోయాయి. శరీరం ముడతలు పడటం, జుట్టు పండటం, ముసలితనం, శరీరం రంగు మారటం, చెమట పట్టడం, దుర్వాసన కొట్టడం,యీలాంటివి ఆ లోకంవా రెరుగరు. నిత్యనూతనవసంతమూర్తుల్లా భాసిస్తూ వుంటారు. సుదర్శనచక్రభయంతప్ప వారికిమృత్యు భయం లేదు.

పాతాళలోకంలో విష్ణుచక్రం ప్రవేశించిందంటే దైత్యాంగనల గర్భాలు దానివేడికి చప్పున కరిగిపోతాయి.

అతలలోకంలో మయుని కొడుకు బలుడు అనేవాడు ఉంటాడు. వాడి మాయలు అనంతాలు. వాడికి పట్టుపడి, వాడు చెప్పినట్లు వినే రకాలు తొంభైఆరు. అవివాడికి అంగరక్షణగాలు. వాటితో బలుడు అతలంలో స్వైరవిహారం చేస్తూ, వినోదిస్తూ ఉంటాడు. కొందరు భూలోకంలో అలాంటి మాయలు వశపరచుకుని, సంచరిస్తూ ఉంటారు,అక్కడక్కడ. అవి బలునికి సంబంధించిన విద్యలలో కొన్ని. వానిని సేవించి వచ్చినవారి పరంపరగా ఆ మాయావిద్యలు భూలోకంలో ప్రవేశించాయి.

బలాసురుడు ఆవులించాడు ఒకమారు. ఆ ఆవులింతవల్ల స్వైరిణులు,కామినులు,పుంశ్చలులు అనే మూడుతెగల ఆడవాళ్ళు పుట్టారు. వాళ్ళు ఒకమారు పాతాళానికి వచ్చిన ఒకమగవాణ్ని పట్టుకుని హాటకరసం అనే ఒక సిద్ధరసఘుటికయిచ్చి మింగించారు. వాళ్ళ హావభావవిలాసాలకు ముగ్ధుడైన ఆ పురుషుడు గుప్‌చిప్‌గా వాళ్ళు చెప్పినట్లు ఆ ఘుటిక మింగేశాడు. అంతలో వాడు దేదీప్యమాన శరీరుడై, మహాబలుడైపోయాడు. ఆ కామినులు వాణ్ని వరించి 'నీవే మాకుపతివి, ఏలుకోవలసింది' అని వేడుకున్నారు. వాడు నాకంటే సుందరుడు, బలిష్ఠుడు ఎవ డున్నా డనే అహంకారం కలవాడై, తన మహిమకు [illegible] దర్పించాడు. వాళ్ళను స్వేచ్ఛగా అనుభవిస్తూ, మదాంధుడై తిరుగ నారంభించాడు. మాయాబలం ఎంత చేస్తుందో చూడు—అలాంటి ప్రక్రియలన్నీ ఆసురాలు. ఏవంవిధప్రక్రియలే కొన్ని భూలోకవాసులలో కొందరికిపట్టుపడ్డాయి. అవన్నీ అసుర విద్యలుగా తెలుసుకోవాలి. అవన్నీ మానవుణ్ణి అథోగతికి తీసుకుపోయే సోపానాలు.

ఇక్కడ ఒక ద్రవ్యవిశేషం చెప్పవలసి వుంది. చెప్తున్నాను విను.

శివుడు బ్రహ్మసృష్టి ముగిసే సమయంలో అంబికాదేవితో, అనుచరులతో కలసి వితలంలో విహరిస్తూ, ఒకచోట పార్వతీదేవితో క్రీడిస్తున్నాడు. ఆ సమయంలో శివతేజస్సు క్రిందపడి 'హాటకి' అనే ఒక నది పుట్టింది. దానిని వాయువు, అగ్ని ప్రేరించి ఉమ్మివేశారు [illegible]. అది హాటకమనే పేరుతో ప్రసిద్ధమై, [illegible] శుద్ధ సువర్ణ మయింది. ఆ బంగారాన్ని ఆ లోకంలో ఉండేవారు నగలు చేయించుకుంటూ వుంటారు. శివుడు హాటకేశ్వరుడు కదా? ఆయన వల్ల సంభవించింది కనుక, శుద్ధసువర్ణం హాటకమనే సంజ్ఞ పొంది అయింది.

వితలానికి దిగువ వుండేది సుతలం.

సుతలానికి అధిపతి బలిచక్రవర్తి. అదితికి కడగొట్టుకై, వామనుడై, శ్రీహరి అవతరించి, ఇంద్రాభ్యుదయంకోసం బలిని యాచించి, మూడడుగుల మిషతో త్రివిక్రముడయ్యాడు. త్రివిధవిక్రమాలతో ముల్లోకాలు ఆక్రమించాడు. ఆ ఆక్రమణద్వారా త్రిలోకాధిపత్యాన్ని ఇంద్రునకు సంక్రమించేట్లు చేశాడు. బలిచక్రవర్తి దైత్యుడే అయినా పరమపుణ్యుడు. సద్గుణ ధన్యుడు. సాధుమాన్యుడు. కనుక ఆ పుణ్యాత్ముణ్ణి గట్టిగా శిక్షించడానికి మనస్సురాక, భక్తపక్షపాతి రమాపతి బలిని సుతలానికి అధిపతినిచేసి అనుగ్రహించి, అక్కడకి పంపివేశాడు. అక్కడ బలిచక్రవర్తి స్వర్గాధిపతిని ఇంద్రుణ్ణేకూడా మించి, హరి సమారాధనలో భక్తాగ్రగణ్యుడై, పుణ్యకర్మనిష్ఠాపరుడై, హాయిగా ఉంటున్నాడు.

రాజా!

సమస్త జీవులకు ఆత్మ, పుణ్యశ్లోకుడు హరి. హరిసేవారతుడై, హరిప్రీతిగా భూదానం చేస్తే తప్పకుండా మోక్షం లభిస్తుంది. దానికి స్వర్గ, పాతాళాధిపత్యాలు సమంకావు. అయితే, మోక్షం పొందినట్లు ఎవరికి తెలుస్తుంది? తెలియదు. అట్టి స్థలంలో భూదానంచేస్తే పుణ్యఫలంగా మోక్షం వస్తుందంటే ఎవరు నమ్ముతారు! నమ్మరు. కనుక లోకం విశ్వసించడానికి బలికి వాసుదేవుడు సుతలాధిపత్యరూపంగా మోక్షం యిచ్చాడు.

ఒకలోకానికి అధిపతి కావాలంటే జపతపాలతో అవుతాదా? కాదు. శ్రీహరిఅనుగ్రహంవల్లనే అలాంటివి లభ్యము అవుతాయి. నిద్ర, సుఖం, భోజనాదులు ఏవిపట్ల భ్రాంతు [illegible] శ్రీహరిసేవ చేసేవాడిని కర్మరూపములైన ఐహిక సంబంధాలు ఏవీ చెయ్యవు. క్రమంగా హరి అనుకంప వల్ల ఆత్మజ్ఞానం కలుగుతుంది.

భగవానుడు వాసుదేవుడు యాచన పేరుతో సర్వసంపదలూ తీసుకుని శరీరమాత్రుణ్ణిగా విడిచిపెట్టి, బలిని వారుణపాశాలతో బంధించి, విడిచినప్పుడు బలి ఏమన్నాడో తెలుసునా?

ఈశ్వరుడు సంపూర్ణుడు. ఆ మహానుభావుడు దేశ, కాల పాత్రములను అనుసరించి ఆ యా అవస్థలలో ఏవో కావాలని అనుకుంటాడు అవన్నీ వాటంతట అవి వచ్చి ఆయనను ఆశ్రయిస్తాయి. "ఇవి నా కెందుకూ?" అని అనుకుంటాడు. అవన్నీ చెల్లాచెదరై పోతాయి. ఆ దేవదేవునకు తృష్ణ ఎక్కడిది? ఈ యింద్రుడూ, వీరందరూ ఏవేవోకావాలనికాంక్షతో ఆయనను కోరుకున్నారు. సరేనని వాళ్ళకు యిచ్చేశాడు. ఈ విడంబనఅంతా ఆశ్రయించిన వాళ్ళకోసమే. ఆయనకు కోరిక లేమిటి? ఆహా! ఆహా!

కాలమహత్వం వల్ల యిదంతా జరుగుతూ వుంటుంది. ఆ కాలమూ ఈశ్వరుడే. నాకు బంధమైనా, విముక్తి అయినా ఆ కాలస్వరూపుడైన యీశ్వరుని సంకల్పంవల్ల వచ్చినదే. బంధించాడు, అనుగ్రహించి విడిచిపెట్టాడు. నాలో ఏదో మంచిగుణం తనకు నచ్చినది ఉన్నది కాబోలు. నన్ను ఆయన అనుగ్రహించడం కంటేనా మ స్వంతరాధిపత్యమూ, త్రిలోకాధిపత్యమూ గొప్పవా? అరవిందాక్షుని అనుగ్రహ భాగ్యంవల్ల ముక్తుడనైన నా కివి ఎంత? నా కెందుకూ? నా కేవీ అక్కరలేదు.

(సశేషం)

సి.ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్., బొంబాయి.
సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ,
86, నైనియప్ప నాయకన్‌వీధి, మద్రాసు—3.

పూర్తిగా నమ్మదగిన
బ్యాంక్
ఇండియా మొత్తంలో 390 కార్యాలయాలతో,ప్రపంచమంతటా సుస్థాపితమైన ఓవర్‌సీస్ ఏజెన్సీలు కలిగి వున్నది.
వ్యాపారనిధులు రు. 202 కోట్లు పైగా
డిపాజిట్లు రు. 145 కోట్లు పైగా
ది
పంజాబ్ నేషనల్ బ్యాంక్ లి.
1895 లో స్థాపితం
హెడ్ ఆఫీసు : న్యూ ఢిల్లీ

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిసెంబరు 10:—

టాటాస్టీల్ ఆర్డినరి—	రు. 141.00
ఇండియన్ ఐరన్—	రు. 23.64
వెండి (పుష్య)—	రు. 195.70
బంగారం (పుష్య)	రు. 114.50
ప్రత్తి జరిల్లా (ఏప్రిల్)	599.00
వేరుసెనగ (ఫిబ్రవరి)	210.75
ఆముదాలు (మే)	179.25

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 10:—

(మాగాణి) పెసలు జత	44.50—45.00
(మెట్ట) పెసలు	45—00
పల్లపెసలు నీలాలు	46—00
మినుములు	50—00
కందులు	40—00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 10:—
మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మేలిమి	135—00
సావరిన్	91—25
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (పిచ్చిరం) 8 గ్రాములు	91.00
ఎస్.ఎం.బంగారంకి 10 గ్రాములు	116.00
మూసాబంగారంకి 10 గ్రాములు	110.75
వెండికడ్డి రెడి (1 కిలోగ్రాము)	197.00
,, చిల్లర (10 గ్రాములు)	200

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిసెంబరు 10:—

వేరుశనగనూనె 240.86 కిలోగ్రాములు కాండి	
కొత్త పంట	208 నుండి 212
వేరుశనగనూనె 226.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రేకి	413.00
తిరువణ్ణామలై ఆముదాలు	335.00
16.5 కిలో గ్రాముల డబ్బా క్యాండీ	
	రు. వి. 48.25
రాజ్ ఆరోనీ	47.25
వేరుశనగకేకు	27.50

ఏలేశ్వరం వద్ద పురావస్తు త్రవ్వకాలు

ఇకముందు ఖర్చునుకూడా కేంద్రం భరించగలదని విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 9:— నాగార్జున కొండవద్దనున్న ఏలేశ్వరం ప్రాంతంలో ఇకముందు జరిగే పురావస్తు త్రవ్వకం ఖర్చును కూడా భరించడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని, విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు నేడు రాష్ట్ర శాసనమండలిలో తెలియజేశారు. ఈ త్రవ్వకాలకై ఒక సాంకేతిక ఉద్యోగిని కూడా పంపడానికి కేంద్రం అంగీకరించిందని మంత్రి అన్నారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి పై విషయాన్ని ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. "ఏలేశ్వరం వద్ద త్రవ్వకాలు ప్రత్యేకనిపుణతతో నిర్వహించవలసినవి కాబట్టి, ఈ త్రవ్వకాలకు అవసరమైన సాధన సంపత్తి భారత ప్రభుత్వానికే ఉన్నది కాబట్టి, ఈ ప్రాంతంలో ఇక ముందు పురావస్తు త్రవ్వకాలు జరిపించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. త్రవ్వకాల బాధ్యతను స్వీకరించడానికి కేంద్రం ముందుకు రాకపోయినప్పటికీ, త్రవ్వకాలకయ్యే ఖర్చును మాత్రం భరించడానికి అంగీకరించింది. మెగాలిథిక్ అవశేషాలు దొరికిన ప్రాంతంలో ఇంకా త్రవ్వకాలు జరుపవలసిన అవసరం ఉన్నదని భావించబడుతున్నది. ఆలయాలు దొరికిన ప్రాంతాలవద్ద, మరికొన్ని ప్రాంతాలవద్ద త్రవ్వకాలు జరుపవలసిన అవసరం కూడా ఉన్నది. కాని ప్రస్తుతానికి ఈ త్రవ్వకాలు నిలుపుచేయబడినవి."

త్రవ్వకాలు తిరిగి ఎప్పుడు ప్రారంభించేయబడుతవని ప్రశ్నించగా భారత ప్రభుత్వం పంపనున్న పురావస్తు సాంకేతికోద్యోగి వచ్చినవెంటనే త్రవ్వకాలు తిరిగి ప్రారంభం కాగలవని మంత్రి అన్నారు.

ఇండియా ముడి ఇనుము

కొనడానికి రుమేనియా సంసిద్ధత

న్యూఢిల్లీ, డిసెంబరు 9:— పశ్చిమ రేవులనుంచి ముడి ఇనుమును ఎగుమతి చేయడానికి ఇండియా అంగీకరించిన పక్షంలో, పది లక్షల టన్నుల ముడిఇనుమును ఇండియా వద్దనుంచి కొనడానికి రుమేనియా సంసిద్ధంగా ఉన్నది. భారత వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఉద్యోగులతో ప్రస్తుతం చర్చలు జరుపుతున్న రుమేనియా ప్రతినిధి వర్గం ఈ విషయాన్ని సూచించినట్లు తెలియవస్తున్నది. ఇండియావద్దనుంచి ముడి ఇనుమును కొనే విషయంలో రుమేనియాకు ధరను గూర్చిన పేచీ ఏమీ లేదని కూడా తెలుస్తున్నది. ఇండియా సహేతుకంగా ఏధర చెప్పినా ఆధరకు ముడిఇనుమును కొనడానికి రుమేనియా సిద్ధంగా ఉన్నది. అయితే, ఇండియా సరఫరా చేయగల ముడి ఇనుమును పశ్చిమ రేవులనుంచి సరఫరా చేయమని రుమేనియా కోరడానికి కారణం, పశ్చిమరేవుల ద్వారా జరిగే సరఫరాకు తక్కువ ఖర్చు కావడమే.

గ్రామోద్యోగుల వారసత్వపు హక్కు

సుప్రీంకోర్టు తీర్పుపై మద్రాసు ప్రభుత్వ పరిశీలన

మద్రాసు, డిసెంబరు 9:— గ్రామోద్యోగుల వారసత్వపు హక్కును రాజ్యాంగరీత్యా అది చెల్లనేరదని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మద్రాసు ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

స్టెనోగ్రాఫర్ల ఉద్యోగాలు

శాసనమండలి సమావేశంలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 10— ఐదుగురు రెండవ గ్రేడ్ స్టెనోగ్రాఫర్లను సూపరింటెండెంట్సుగా, అప్పర్ డివిజను గుమాస్తాలుగా తీసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ బి. సింగారం వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ విషయం ప్రకటించారు.

థర్డ్ గ్రేడు స్టెనోగ్రాఫర్ల ఉద్యోగాలను మూడింట ఒకవంతు అప్పర్ డివిజను స్టెనోగ్రాఫర్లుగా మార్చాలని తెలిపిన నిర్ణయమును సమర్థించింది. ప్రస్తుతం ఈ తరగతి ఉద్యోగాల కొరత లేదని, కొరత ఏర్పడినప్పుడు మార్పు చేయబడుతుందని మంత్రి సమాధానమిచ్చారు.

ఆంధ్ర మహిళాసభ నర్సింగ్ హోమ్‌కు కేంద్రసహాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 9:— సమాజాభివృద్ధి కార్యక్రమాల క్రింద సహాయ మంత్రాలయాలకు నర్సులకు శిక్షణ యిచ్చేనిమిత్తం, ఆంధ్రమహిళాసభ నర్సింగు హోంకు భారత ప్రభుత్వం గ్రాంటులో ఎనిమిదవదఫా చెల్లింపుగా 1960—61 సంవత్సరానికి కేంద్ర ఆరోగ్యశాఖ 33,220 రూపాయలను మంజూరు చేసింది.

ఆంధ్ర సెక్రటేరియట్ భవనానికి స్థలం

బేగంపేటలో నిర్ణయించారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 10:— రాష్ట్ర సెక్రటేరియట్‌కు నూతనభవన నిర్మాణానికిగాను బేగంపేటలో తొంబది ఎనిమిది ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం తీసుకోడానికి నిర్ణయించిందని ఇవాళ శాసనసభలో శ్రీ సత్యారెడ్డి వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సమాధానమిస్తూ ప్రకటించారు.

హోంశాఖలోను, రివిన్యూశాఖలోను ప్రయోగాత్మకంగా మూడు నెలలు పనిచేయడానికి "రిసెప్షనిస్టు" లను ప్రభుత్వం నియమించిందని శ్రీ వి. విశ్వేశ్వరరావు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

మూడు నెలల అనంతరం పరిస్థితిని పరిశీలించగా హోంశాఖలో ఈపద్ధతి అనవసరమని తోచిందనీ, అయితే రివిన్యూ శాఖలో ఈపద్ధతి ఇంకా అమలు లోనే ఉందనీ వివరించారు.

ఈ "రిసెప్షనిస్టు" ఏమిటని ప్రశ్నించారు. ఆయా శాఖలకు (విజిటర్లుగా) వచ్చేవారి సౌకర్యంకోసం, వారికి సహాయ పడేందుకు ఈ పద్ధతిని ప్రవేశపెట్టారని శ్రీ సంజీవయ్య తెలియజేశారు. ఈఉద్యోగి ఒక రిజిష్టరులో వరుస నంబరు వేస్తూ, ఆ రిజిష్టరులో వచ్చిన వారి పేర్లనువ్రాస్తూ, ఆయా ఉద్యోగులను సందర్శించడానికి చీటీలు ఇస్తూ ఉంటాడని వివరంగా ముఖ్యమంత్రి చెప్పారు.

శాసనసభ్యులు కొన్నమందులు

ఆసుపత్రులలో దొరకని మందులను శాసనసభ్యులు కొంటే ఆమొత్తాన్ని ప్రభుత్వం వారికి చెల్లిస్తుందని శ్రీ పి. గున్నయ్య వేసిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియజేశారు.

వైద్య సౌకర్యాలకు సంబంధించినంతవరకూ రాష్ట్రప్రభుత్వంలో ఉన్నతోద్యోగికి ఏయే సౌకర్యాలున్నాయో శాసనసభ్యులందరికి ఆ సౌకర్యాలు కలుగ జేయడానికి ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిందని ఆరోగ్య శాఖామంత్రి శ్రీ పి.వి. జి.రాజు తెలియ జేశారు.

సభ్యులు మందులకు ఖర్చుపెట్టిన మొత్తానికి సంబంధించిన బిల్లులను ముందుగా వైద్యశాఖ డైరెక్టరుకు పరిశీలనార్థం పంపాలనే నిబంధనను తొలగించాలని కొంతమంది సభ్యులు సూచించారు. కాని ఇది సాధ్యపడదు. బిల్లుల మొత్తాన్ని చెల్లించుటకు ముందు దానిని, ఉద్యోగుల సందర్భంలోకూడా, వైద్యశాఖ డైరెక్టరు పరిశీలిస్తున్నారని తెలియజేశారు.

ఆసుపత్రులకు వెడితే సరిగా చూడడంలేదని కొంతమంది సభ్యులు ఫిర్యాదు చేశారు. వారు శాసన సభ్యులని తెలియడం ఎలాగని ఆరోగ్యమంత్రి అడిగారు. కొంతమంది సభ్యులను ఆసుపత్రి సిబ్బంది ప్రశ్నించారని కూడా ఫిర్యాదు చేశారు. గుర్తు తెలిపే ఒక కార్డు ఇస్తే ఈ సౌకర్యం తొలగి పోగలదని ఆరోగ్యమంత్రి సూచించారు.

మున్నేరుపై లింగాలవద్ద వంతెన నిర్మాణం

రు. 8 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 9:— కృష్ణాజిల్లాలో లింగాలవద్ద మున్నేరుపై ఒక వంతెన నిర్మించడానికి రు. 8 లక్షలు మంజూరు చేయబడినవని పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేటి సాయంకాలం శాసనసభలో చెప్పారు.

దీనికి సంబంధించిన ప్లానులు, అంచనాలు కేంద్ర ప్రభుత్వానికి పంపబడినవని కేంద్రం అనుమతికోసం ఎదురు చూస్తున్నామనికూడా ఆయన చెప్పారు.

టెండర్లు పిలువటం మొదలైన ప్రాథమిక పనులన్నీ పూర్తి అయినతరువాత ఈ వంతెన పూర్తి కావడానికి రెండు సంవత్సరాలు పడుతుందనికూడా ఆయన శ్రీ కే. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

భావనగర్, డిసెంబరు [illegible]— జనవరి మొదటి వారంలో జరుగనున్న అఖిల భారత కాంగ్రెసు సమావేశం కోసం యిక్కడ సర్దార్ వల్లభాయిపటేల్ స్మృతిచిహ్నంగా సర్దార్ నగర్‌ను నిర్మిస్తున్నారు. ఈ నగర్ నిర్మాణములో గుజరాత్ ప్రాంతీయ కళకు ప్రాధాన్య మివ్వబడుతున్నది.

పురావస్తు పరిశోధనకు శిక్షణ కేంద్రం

స్థాపించాలనే బిల్లుపై లోక్‌సభలో అసంపూర్తి చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 9:— పురావస్తు పరిశోధనకు సంబంధించిన శాస్త్రీయ పద్ధతులలోను చారిత్రక కళావిషయాత్మకమైన పురావస్తువులను భద్రపరిచే విషయంలోను శిక్షణ నివ్వడం కొరకు ఒక పురావస్తు పరిశోధక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీ సి. ఆర్. నరసింహన్ ప్రతిపాదించిన అనధికార బిల్లుపై లోక్‌సభలో అసంపూర్తి చర్చ జరిగింది.

ప్రస్తుత పురావస్తుశాఖ బాధ్యతలను విశ్వవిద్యాలయానికి అప్పగించే అవకాశాన్ని కలిగించాలనికూడా శ్రీ సి. ఆర్. నరసింహన్ బిల్లును ప్రతిపాదిస్తూ కోరారు.

సాంస్కృతిక వ్యవహారాల డిప్యూటీ మంత్రి డాక్టర్ మనోమోహన్‌దాస్ అసంపూర్తిగా ముగిసిన చర్చకు సమాధానమిస్తూ ఈబిల్లును అమలుచేసినట్లయితే భారత పురావస్తు పరిశోధనా త్రవ్వకాలు తదితర బాధ్యతలను పైకేం ముప్పు వాటిల్లు తుందని అన్నారు.

కాబూల్‌నుంచి ఇండియాకు దిగుమతుల నిలుపుదల

భారతప్రభుత్వానికి ఆఫ్ఘనిస్తాన్ ఆక్షేపణ

న్యూఢిల్లీ, డిసెంబరు 9:— కాబూల్‌నుంచి ఇండియాకు దిగుమతులను రద్దుచేస్తూ కేంద్రం ఇటీవల చేసిన నిర్ణయం పట్ల ఆఫ్ఘనిస్తాన్ ఇండియా ప్రభుత్వానికి ఆక్షేపణ తెలియ జేసినట్లు ఇక్కడి అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవస్తున్నది.



"జాతీయ శ్రేయస్సుకై సమైక్య కృషిచేయాలి"

పారిశ్రామికులకు పనివారలకు ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉద్బోధన

బొంబాయి, డిసెంబరు 10:— విభేదాలను విస్మరించి జాతీయ శ్రేయస్సుకొరకై సమైక్యంగా కృషి చేయవలసిందని ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిన్న యిక్కడ కుర్లావద్ద ప్రీమియర్ ఆటోమొబైల్స్ ఫ్యాక్టరీ ఆవరణలో ప్రసిద్ధ పారిశ్రామికులు కీ. శే. వాల్‌చంద్ హీరాచంద్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, వివిధ సంస్థల యజమానులకు, పనివారలకు విజ్ఞప్తి చేశారు.

యజమానుల, పనివారల సంబంధాలు మన దేశంలో సుహృద్భావపూర్వకంగానే వున్నాయనీ, అయితే పారిశ్రామిక రంగంలో పరిపూర్ణమైన శాంతినెలకొల్పి, దేశ ఆర్థికాభివృద్ధికి సంఘటిత కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుందనీ, ఆయన ఉద్బోధించారు. ఇండియా పారిశ్రామికరంగానికి కీ. శే. వాల్‌చంద్‌హీరాచంద్ చేసిన సేవను ప్రస్తుతిస్తూ, ఆయన జీవితం, ఆయన చేసిన కృషి, పారిశ్రామికులకు, పనివారలకు ఆదర్శం కావాలని రాష్ట్రపతి ప్రసాద్ అన్నారు. నౌకానిర్మాణపరిశ్రమలోనూ, మోటారు పరిశ్రమలోనూ, కీ. శే. వాల్‌చంద్‌హీరాచంద్ విశేషంగా కృషి చేయుటయే కాక, పంచదార, తదితర పరిశ్రమల అభివృద్ధికికూడా తోడ్పడ్డారని ఆయన అన్నారు. ఉద్యోగ అవకాశాలను మరింత అధికంగా కల్పించవలసిన అవసరాన్ని ఆయన ఉద్బోధించారు.

కీ. శే. వాల్‌చంద్‌హీరాచంద్ స్థాపించిన పారిశ్రామిక సంస్థ లన్నింటిలోనూ ప్రీమియర్ ఆటోమొబైల్స్ సంస్థ చిట్టచివరిదనీ, అనేక క్లిష్టపరిస్థితులలో దీనిని స్థాపించినప్పటికీ తర్వాత, తర్వాత, అభివృద్ధి సాధించి, ఇండియాలో మోటారు కార్లను చౌకగా తయారు చేయవచ్చునని ఆయన నిరూపించారనీ, ప్రీమియర్ ఆటోమొబైల్స్ అధ్యక్షుడు శ్రీ వాల్‌చంద్‌హీరాచంద్ తమ స్వాగతోపన్యాసంలో అన్నారు.

శ్రీ చినూభాయి కిలాచంద్ వందన సమర్పణ చేశారు.

మహారాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీప్రకాశ మహారాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ హోమీ జె. హెచ్. తలేయార్‌ఖాన్‌లతో కలసి, రాష్ట్రపతి ప్రసాద్ ఆ ఫ్యాక్టరీలోని వివిధ విభాగాలను తిలకించారు.

వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి పరిశోధన

అత్యవసరమని రాష్ట్రపతి ప్రసాద్ ఉద్బోధన

బొంబాయి, డిసెంబరు 9:— నానాటికి పెరుగుతున్న విదేశ పోటీని తట్టుకొని, ఎప్పటి కప్పుడు మారిపోతున్న అవసరాలకు పద్ధతులకు అనుగుణంగా నాణ్యాన్ని పెంపొందింపజేస్తూ, వస్త్రపరిశ్రమను అభివృద్ధి చేయాలంటే పరిశోధన ఎంతైనా అవసరమని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ ఉద్బోధించారు.

బొంబాయి పరిసరంలోగల ఘట్‌కోపర్‌వద్ద వస్త్రపారిశ్రామికులు, పరిశోధకుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనపైవిధంగా అన్నారు. బొంబాయి వస్త్ర పరిశ్రమ పరిశోధన సంఘం వారు స్థాపించిన పరిశోధనా కేంద్రానికి డాక్టర్ ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు.

మురుద్‌కు రాష్ట్రపతి రాక

కొలాబాజిల్లాలో రెండు రోజులు పర్యటించే నిమిత్తం

మురుద్ (జంజిరా), డిసెంబర్ 10:— కొలాబా జిల్లాలో రెండు రోజులు పర్యటించే నిమిత్తం ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేటి ఉదయం పూనానుంచి విమానంలో యిక్కడకు చేరారు. మహారాష్ట్రంలోని కొంకణ ప్రాంతాన్ని రాష్ట్రపతి సందర్శించడం యిదే ప్రథమం. ఆయనవెంట మహారాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీప్రకాశకూడావున్నారు. కొలాబాజిల్లా జిల్లా కలెక్టరు, డివిజనల్ కమీషనర్ వారికి స్వాగతం చెప్పారు. సమీప గ్రామాలనుంచి సుమారు 5వేల మంది ప్రజలు రాష్ట్రపతిని చూడడానికి విచ్చేశారు. గవర్నర్ శ్రీ ప్రకాశ్‌తోకలిసి రాష్ట్రపతి జాంజిరా నవాబు భవనానికి కారులో వెళ్ళారు.

ఆకతాయి పిల్లల పోషణ బిల్లు

రాజ్యసభలో అసంపూర్తి చర్చ

ఢిల్లీ, డిసెంబరు 9:— అదుపు ఆజ్ఞలు లేని పోకిరీ పిల్లలను, పెద్దలు నిరాదరంగా వదిలిపెట్టే పిల్లలను కాపాడి, వారిపై జాగ్రత్త తీసికొని వారికి విద్యాబుద్ధులు, పునరావాసం కల్పించటానికి ఉద్దేశించిన బిల్లుపై రాజ్యసభ నేడు అసంపూర్తిగా చర్చ జరిపింది.

నేడు చర్చలో పాల్గొన్న సభ్యులందరూ బిల్లును సమర్థించారు. ఈ బిల్లులో సూచించిన మార్గాలను అమలు చేయటానికి సుశిక్షితులైన సిబ్బంది అవసరమని సభ్యులు నొక్కి చెప్పారు.

పిల్లల పోషణకు స్త్రీలే సహజంగా తగి ఉంటారు కనుక ఎక్కువగా వారినే నియమించటానికి కూడ సభ్యులు ఆమోదం తెలిపారు.

మహబూబాబాద్, డిసెంబరు 8:— నందిగామ తాలూకాకు చెందిన టి. సీతారామయ్య అనే అతనికి 381 సెక్షను క్రింద మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ రామ కిషన్‌రావు 5వ తేదీన ఆరునెలలు కఠినశిక్ష విధించారు. (మ.వి.)

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

మీ బట్టలకు
హెచ్చు ధరలను
చెల్లించవద్దు

మీరు సొమ్ము చెల్లించేముందు ముద్రించిన ధరలు చూడండి.

కొన్ని రకాలకు స్టాంపు వేసిన చిల్లర ధరలు

మిల్లు పేరు.	రకము	ట్రేడ్ నెం.	కొలత అం. గ.	రు. న. పై. లలో చిల్లర ధర
ధోవతి:				
1. అన్నపూర్ణ కాటన్ మిల్సు, కలకత్తా.	మీడియం ఏ	గిరిజా (పెద్ద)	44×10	9—19 జత
2. ఇండియన్ మాన్యుఫాక్చరింగు కంపెనీ బొంబాయి.	డిటో	2599	43×10	8—34 ,,
3. అరుణ మిల్సు, అహమ్మదాబాద్.	సుపర్‌ఫైన్	4032/ స్పెషల్	45×10	13—94 ,,
4. సెంచరీ మిల్సు, బొంబాయి.	డిటో	ఏరనండ్	50×9	19—44 ,,
5. ఫిన్లే మిల్సు, బొంబాయి.	డిటో	బ్రేసలెట్	50×9	19—62 ,,
చీరలు:				
6. మూయిర్ మిల్సు, కాన్పూర్.	మీడియం బి	చంద్రప్రభ	43×10	7—95
7. ఆరతి కాటన్‌మిల్సు, కలకత్తా.	మీడియం ఏ	మోహిని(2" బార్డరు)	44×10	8—51
8. విజయమిల్సు, అహమ్మదాబాద్.	సుపర్‌ఫైన్	9167	45×10/2	14—61
లాంగ్‌క్లాత్:				
9. కాలికోమిల్సు, అహమ్మదాబాద్.	మీడియం బి	జంట / 351044	35	1—30 ,,
10. అరుణమిల్సు, అహమ్మదాబాద్.	మీడియం ఏ	ప్రెసిడెంట్ 875	36	1—43 ,,
11. క్రౌన్ స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు, బొంబాయి.	మీడియం ఏ	ఎయిర్ కండిషన్	35×36	1—40 ,,
డ్రిల్సు:				
12. తాతామిల్సు, బొంబాయి.	కోర్సు	జి 819 బి ఎస్ ఆర్ (పలవేసింది)	27	1—13 ,,
13. ఇండియా యునైటెడ్‌మిల్సు, బొంబాయి.	మీడియం బి	జె1679/172025 కె (మినరల్ ఖాకీ)	28/29	1—27 ,,
షర్టింగు:				
14. స్వదేశీ మిల్సు, బొంబాయి.	మీడియం ఏ	2372/[illegible]	26	0—92 ,,
పాప్లిన్లు:				
15. [illegible] స్పిన్నింగు మిల్సు, అహమ్మదాబాద్.	డిటో	ప్లైన్ (బ్లీచ్డ్ అండ్ మెర్సరైజ్డ్)	30	1—52 ,,
16. [illegible] స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు, అహమ్మదాబాద్.	ఫైన్	29288/ [illegible]	29	1—83 ,,
17. [illegible] మిల్సు, [illegible].	ఫైన్	[illegible] (బ్లీచ్డ్)	30	1—87 ,,
మల్లులు, వాయిల్లు:				
18. ఫిన్లే మిల్సు, బొంబాయి.	సుపర్‌ఫైన్	[illegible]	47	1—25 ,,
19. శ్రీరాం మిల్సు, బొంబాయి.	డిటో	సోహాగన్—[illegible]	44	1—29 ,,
20. ఫిన్లే మిల్సు, బొంబాయి.	డిటో	గోల్డెన్ బ్రూచ్	47	1—53 ,,
బ్లాంకెట్లు:				
21. సెంచరీ స్పిన్నింగు అండ్ మాన్యుఫాక్చరింగు కంపెనీ, బొంబాయి.	కోర్సు	1119	60"×90"	5—45 [illegible]
షీటింగు:				
22. బొంబాయి డ్రైయింగు అండ్ మాన్యుఫాక్చరింగు కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.	మీడియం ఏ	52657 (బ్లీచ్డ్)	54"	2—13 ,,

సూచన:— స్టాంపువేసిన ఎక్సైజు డ్యూటీ, అమలులో వున్నచోట అమ్మకపు పన్ను, చిల్లరధరకు అదనంగా కలపబడును.

నోటు:— స్టాంపువేసిన ధరలకు బట్ట దొరకని యెడలగాని, స్టాంపువేసిన ధరకంటె హెచ్చుగాఅడిగినయెడలగాని, అట్టి సందర్భాలను టెక్స్‌టైల్ కమీషనర్ (ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగం, కంప్లెయింట్ సెల్), మూడవఅంతస్తు, షాహీబాగ్ హౌస్, విక్టోరియా రోడ్డు, బలార్డ్ ఎస్టేటు, బొంబాయి—1 కి రిపోర్టు చేయవలెను.

మీరు బట్టలుకొనేటప్పుడు వాడటానికి ఈ ప్రకటన కత్తిరించి దగ్గరవుంచుకోండి.
ఇతర ధరల ప్రకటన తరువాత చేయబడును.
ప్రకటించినది:
టెక్స్‌టైల్ కమీషనరు, ఇండియా గవర్నమెంటు, బొంబాయి.

DA-60/559

"డిసంబరు 15 విడుదల"

గోపీకృష్ణ, కమలా లక్ష్మణ్‌ల గేవాకలర్ నృత్యములతో

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉపయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808396

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్ల ద్వారా	ప్రవేశాలలో రు. న.	పోస్టుద్వారా రు. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

పరిశ్రమలకు పసి డైరెక్టర్లు

కరాచీ, డిసెంబర్ 11:—
ఆదాయంపన్నును తప్పించుకొనేందుకై కొన్ని వాణిజ్య సంస్థలలో మూడునెలల పసిపిల్లలను డైరెక్టరుగా నియమిస్తున్నట్లు పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ షోయబ్ తెలియజేశారు. కంపెనీ డైరెక్టర్లకు ప్రభుత్వం మంజూరుచేస్తున్న ప్రయాణంఖర్చుల అలవెన్సులను, ఇతర గౌరవభత్యాలను, సౌకర్యాలను యీ పసి డైరెక్టర్లు పొందుతున్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

సంపుటి: 25 సంచిక: 342 ★ విజయవాడ 12-12-1960 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

లెజిస్లేచర్ పార్టీకార్యవర్గం రద్దుకు యునైటెడ్‌ఫ్రంట్ ప్రయత్నాలు

పార్టీ సర్వసభ్య సమావేశం జరపాలని కోరే తీర్మానంపై నూరుమంది సభ్యుల సంతకాలు

—: x :—

కార్యవర్గనియామకం సక్రమంగా జరగలేదని విమర్శ

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 11:—
లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ కార్యవర్గాన్ని రద్దుచేయాలని ముఖ్యమంత్రిని కోరుతూ యూనిటీ ఫ్రంట్ నాయకులు ఒక తీర్మాన పత్రంపై సంతకాలు సేకరిస్తున్నారు.

ఇప్పటికి వందమంది శాసనసభ్యులు ఈ తీర్మాన పత్రంపై సంతకాలు చేశారని తెలుస్తున్నది.

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని యిటీవలనే ముఖ్యమంత్రి పునర్నిర్మాణం చేసిన విషయం తెలిసినదే. పార్టీ కార్యవర్గంలో తమ వర్గానికి చెందిన సభ్యులు ఎవ్వరూ లేరని, ముఖ్యమంత్రి యీ విషయంలో పక్షపాత బుద్ధితో ప్రవర్తించారని యూనిటీ ఫ్రంట్ నాయకులు ఆరోపిస్తున్నారు.

వెంటనే లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలని యూనిటీ ఫ్రంట్ నాయకులు తయారు చేసిన తీర్మాన పత్రంలో పేర్కొనబడింది. పార్టీ సర్వసభ్య సమావేశంలో కార్యవర్గాన్ని రద్దు చేస్తూ తీర్మానించాలని యూనిటీ ఫ్రంట్ నాయకులు కోరుతున్నారు.

పార్టీలో విభేదాలు సమయంలో లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గాన్ని నియమించే అధికారాన్ని ముఖ్యమంత్రికి (శాసన సభ పక్షం నాయకుడు) అప్పగిస్తూ తీర్మానించడం జరిగిందని, కాని అప్పుడే కార్యవర్గాన్ని ఏర్పాటు చేయకుండా ఆరునెలల అనంతరం పార్టీలో విభేదాలు పొడచూపిన తరువాతనే కార్యవర్గాన్ని ముఖ్యమంత్రి నియమించారని యీ తీర్మానంలో యూనిటీ ఫ్రంట్ నాయకులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నియమించిన కార్యవర్గంలో అధికార పక్షం సభ్యులు మాత్రమే వున్నారని, ఈ విధంగా సభ్యులు తనపై వుంచిన విశ్వాసాన్ని పార్టీ నాయకుడుగా ఉన్న ముఖ్యమంత్రి దుర్వినియోగపరచారని తీర్మానంలో పేర్కొనబడింది. సభ్యుల విశ్వాసాన్ని ముఖ్యమంత్రి యీ విధంగా దుర్వినియోగపరచినందున లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గాన్ని వెంటనే రద్దు చేయాలని యీ తీర్మానం కోరుతున్నది.

ఈ తీర్మాన పత్రంపై సంతకాల సేకరణ జరుగుతూ వుంది. ఇంతవరకు వందమంది దాకా సంతకాలు చేశారని తెలుస్తున్నది.

కృష్ణా బ్యారేజివద్ద బందరు-హైదరాబాద్ రోడ్డు విస్తరణ

రు. 50,000 అప్పు కావాలని విజయవాడ మునిసిపాలిటీ దరఖాస్తు

హైదరాబాద్, డిసెంబరు 11:—
కృష్ణా బ్యారేజివద్ద బందరు—హైదరాబాద్ రోడ్డును విశాలం చేయడానికై 50,000రూపాయలు ఋణాన్ని మంజూరు చేయవలసిందిగా విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నది.

పుటలను బట్టి పత్రికల ధరలు

ప్రభుత్వ తరుపు వాయిదా వేసినట్లు అధికార ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 11:—
పుటలను బట్టి పత్రికల ధరలు నిర్ణయిస్తూ ప్రభుత్వం తయారు చేసిన ఉత్తరువులను సుప్రీంకోర్టు తిరుగుదన్నే తాత్కాలికముగా వాయిదా వేసినట్లు కేంద్ర సమాచారశాఖ నేడు ప్రకటించింది. పూనాలోని సకాల్ పత్రికల సంస్థ పెట్టుకున్న పిటీషనుపై డిసెంబరు ఆయిదవ తేదీన ప్రభుత్వ ఉత్తరువులను తాత్కాలికంగా అమలు జరుగకుండా సుప్రీంకోర్టు తీర్పుయిచ్చిన విషయం విదితమే. ఈ ఉత్తరువుకు ఒక్క సకాల్ సంస్థ తప్ప ఇతరులు కూడా వ్యతిరేకమైనందున ఇతర పత్రికలకు అమలు జరుపడం వల్ల కలిగే చిక్కులను దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా ఈ ఉత్తరువును వాయిదా వేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర సమాచారశాఖ ఈ ప్రకటనలో స్పష్టం చేసింది.

శాసనమండలి వాయిదా

తృతీయ ప్రణాళికపై చర్చలు సమాప్తి

హైదరాబాద్, డిసెంబరు 11:—
రాష్ట్ర తృతీయ ప్రణాళికా ముసాయిదాను నేటిరాత్రి శాసనమండలి చర్చించిన తరువాత శాసనమండలి తేదీ నిర్ణయం లేకుండా వాయిదా పడింది.

రెండు రోజులపాటు జరిగిన చర్చకు ప్రణాళికామంత్రి శ్రీ రంగారెడ్డి సమాధానం చెపుతూ, తృతీయ ప్రణాళికా కేటాయింపులో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగకుండా తగువిధంగా తాము ప్రయత్నించగలమని సభ్యులకు హామీ యిచ్చారు. జనాభా ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళికలముకు 320 కోట్లు తీసుకుందుకు హక్కు కలదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కరువు పరిస్థితులను తొలగించడానికై ప్రయత్నించవలసి వుంటుందని, సర్కారు జిల్లాలకంటె రాయలసీమ వెనుకబడిన ప్రాంతమన్న మాట నిజమేనని, శ్రీకాకుళం, విశాఖజిల్లాలుకూడా ఆర్థికంగా వెనుక బడిన ప్రాంతాలనీ, కాన వీటి అభివృద్ధికై ప్రయత్నించాలనీ, ఆయన అన్నారు.

పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

బెంగుళూరులో బాలునిమృతి

బెంగుళూరు, డిసెంబరు 11:—
నేటి అర్ధరాత్రి యిక్కడ నగర మధ్యంలో పోలీసులు ప్రజలపై బాష్పవాయువు ప్రయోగించిన ఫలితంగా పదేండ్ల పిల్లవాడు చనిపోయాడు.

ప్రజలు కోపోద్రిక్తులై గుమిగూడి పోలీసులపై రాళ్ళురువ్వగా పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

నేటి సాయంకాలం ఒక జూదగృహంపై దాడి చేసి, పోలీసులు ఒకనిని బాధపెట్టారనే పుకారు నగరంలో వ్యాపించింది. దీనిని పురస్కరించుకుని పై సంఘటన జరిగింది.

రాష్ట్రంలో భారీ, లఘుపరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

—: x :—

విడివిడిగా రెండు పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ల ఏర్పాటుకు నిర్ణయం

(ఆంధ్రప్రభవిలేఖరి) హైదరాబాదు, డిసెంబరు 11:—
రాష్ట్రంలో లఘు పరిశ్రమలు, భారీ పరిశ్రమల అభివృద్ధినిమిత్తం విడివిడిగా రెండు పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్లను నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించిందని లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి నేడు వెల్లడిచేశారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ రెండు పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషనులకు సంబంధించిన వివరాలను రూపొందిస్తున్నట్లు శ్రీ సంజీవయ్యగారు పేర్కొన్నారు.

శ్రీ డి. గంగారావ్ అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వం దగ్గర తగినంత పెట్టుబడి లేనందున అల్విన్‌మెటల్ ఫ్యాక్టరీని స్వాధీనపరుచుకునే ఉద్దేశ్యం తమకు లేదన్నారు.

పుస్తకాలపైన, ప్రధానంగా తరగతి పుస్తకాలపైన అమ్మకం పన్నును రద్దు చేయాలని ప్రభుత్వానికి పుస్తక ప్రచురణ సంస్థల ప్రతినిధులు రాయబారవర్గం విజ్ఞప్తి చేశారని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మరొక ప్రశ్నకు సమాధానంగా వెల్లడిచేశారు. ఈ విజ్ఞప్తిని పరిశీలించిన అనంతరం పుస్తకాలపై అమ్మకము పన్నును రద్దు చేయడం సాధ్యంకాదని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

దీనిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, పుస్తకాలపై అమ్మకము పన్నును రద్దు పరచినంత మాత్రాన ప్రజలలో విజ్ఞానకాంక్ష ప్రబలగలదనడానికి ఆధారాలు లేవని ఆర్థిక మంత్రి స్పష్టంచేశారు.

ప్రపంచబ్యాంకి ప్రతినిధివర్గం

ఢిల్లీ, డిసెంబరు 11:—
ఇండియా తృతీయ పంచవర్ష ప్రణాళికా పథకాలను, ప్రాజెక్టులను గురించి క్షుణ్ణంగా పరిశీలించే నిమిత్తం ఒక ప్రపంచబ్యాంకు ప్రతినిధివర్గం డిసెంబరు 20 వ తేదీకి ఇక్కడకు వస్తున్నది. ఈ ప్రతినిధి వర్గంలో యిద్దరు సభ్యులు వున్నారు.



అభినవ వామనుడు

భారతీయోద్యోగులపై మొబుటూ సైనికుల ప్రవర్తన దారుణం

—: x :—

భద్రతాసంఘం చర్చలో ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ మీనన్ నిరసన

—: x :—

లుముంబా విడుదలపై చర్చ అనవసరమని శ్రీ హామర్‌షెల్డ్ వివరణ

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, డిసెంబర్ 10:—
కాంగోలో శాంతి భద్రతల పునఃస్థాపన కృషి కొనసాగడానికి వీలుగా నిర్బంధంలోవున్న పార్లమెంటు సభ్యులను వెంటనే విడుదల చేయించాలని కోరుతూ సింహళ ప్రతినిధి సర్‌క్లాడ్ కోరియా నేడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించిన సమయంలోనే కాంగోలోని భారతీయ సైనికోద్యోగుల పట్లను జరిగిన అత్యాచారాలను భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ తీవ్రంగా మర్శించారు.

భారతీయులు కాంగోను ఆక్రమించుకోడానికి వచ్చి వున్నట్లుగా భావించబడడానికి శ్రీ మీనన్ ఆక్షేపణను చెప్పారు.

లుముంబా విడుదల కోసం, మొబుటూ బలాల నిరాయుధీకరణకు ఆందోళన చెయ్యడంలో అర్థంలేదని శ్రీహామర్‌షెల్డ్ పేర్కొన్నారు.

కాంగోలో శాంతిభద్రతల పునఃస్థాపనకు సమితి సర్వవిధాల కృషిచెయ్యాలని సూచించిన తమ తీర్మానాన్ని సోమవారంనాడు అధికారపూర్వకంగా భద్రతా సంఘంలో ప్రతిపాదించడానికి ఆశిస్తున్నానని సింహళ ప్రతినిధి సర్‌క్లాడ్ కోరియా అన్నారు.

శ్రీ మీనన్ విమర్శ

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రసంగిస్తూ, కాంగోలో కర్నల్ మొబుటూ సైనికులు భారతీయ సైనికోద్యోగుల పట్లను, పి. టి. ఐ. విలేఖరిపట్లను సాగించిన అత్యాచారాలకు, అస్సలు స్వాధీనానికి పై అధికారుల ఆమోదం కలదనే స్పష్టమవుతున్నదని, కాంగోలీస్ సైనికులుసాగిస్తున్నది 'బందిపోటు' చర్యలనీ అన్నారు.

"వీటి విషయంలో భారతప్రభుత్వం అంతగా పట్టించుకోనక, మంచి చెడ్డలను రెంటినీ సమంగా పరిగ్రహించాలనే తలపోసినప్పటికీ యిటువంటి సంఘటనలు జరగవలసినట్టివి కావు." అని ఆంటూ శ్రీమీనన్ వాటిని తీవ్రంగా నిరసించారు.

కాంగోలీస్ సైనికులు నిన్న ఒక భారతీయ దళాల అంబ్యులెన్సు శకటాన్ని స్వాధీనంచేసుకొని, ఒక భారతీయ మిలిటరీ పోలీసుని నిరాయుధుని చేశారని శ్రీ మీనన్ అన్నారు. బెల్జియం సైన్యం "ఉపసంహరించబడ్డదని" పైకిఅన్నా నిజానికి అది అక్కడనే వున్నదని కూడా శ్రీ మీనన్ వక్కాణించారు.

శ్రీ లుముంబా కానానే వున్నాడంటూ బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులు చేసిన రెండవ తరగతి ప్రకటనలను తాను హరించజాలననీ, కాంగో ప్రక్కనే వున్న రువాండా ఉరుం ధర్మ కర్తృత్వ ప్రాంతంలో బెల్జియం తన సేనలను కేంద్రీకరించిందనీ, దానికి "నామమాత్రపు బూటక్ స్వాతంత్ర్యం యిచ్చి, తన చర్యలకు కేంద్రంగా బెల్జియం చేసుకొంటే తీవ్ర వైఖరి అనుసరించవలసి వుంటుందనీ శ్రీ మీనన్ హెచ్చరించారు. సమితిలో ఎవరు కాంగో అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడినా ఆ దేశాన్ని అమిత్రరాజ్యంగానే కాంగోలీస్ అధికారులు పరిగణిస్తున్నారన్నారు.

కాటంగాలో చదువు కొంటున్న విద్యార్థులు కవిగాన్‌సర్ల్లుగా నియమించబడి అక్కడ అనేక చిక్కులను తెచ్చిపెడుతున్నారన్నారు.

కాంగోను ఆక్రమించుకొన్నది భారతీయులే అయినట్లుగా వారు లేవనెత్తి అవమానాలకు గురిచెయ్యబడుతున్నారనీ, జనరల్ రిఖీ శ్రీ రాజేశ్వర దయాల్‌పై తరచు దాడులు జరిగే బెదిరింపులకు లోనవుతున్నారనీ కూడా శ్రీ మీనన్ అన్నారు.

శ్రీ పాట్రిస్ లుముంబాను నిర్బంధంలో వున్న వారిని మానవ సహజమైన కారుణ్యభావం విడిచిపెట్టాలని సూచించే తీర్మానం ఒకటి ఆమో

(మిగతా 2 వ పేజీలో)

నేతాజీబోస్ కుమార్తె రాక

కలకత్తా, డిసెంబర్ 11:—
నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ కుమార్తె అనితా బోస్ నేటి మధ్యాహ్నం వియెన్నా నుంచి విమానంలో డండం విమానాశ్రయానికి వచ్చారు. నేతాజీ కుటుంబంవారు, తదితరులు చాలామంది ఆమె విమానాశ్రయానికి రాకముందే, విమానాశ్రయంలోను, విమానాశ్రయం చుట్టూ గుమిగూడారు. విమానం దిగిన వెంటనే ఆమె కారులో నేతాజీ భవనానికి వెళ్లారు.

తాజా వార్తలు
[3 వ పేజీలో]

సెకండరీ టీచర్ల కొత్తస్కేళ్ల నిర్ణయం

—: x :—

త్వరలోనే ఉత్తర్వులు జారీకాగలవని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 11:—
వేతనసంఘం సిఫార్సులు అనువర్తించబడని అన్నితరగతుల సెకండరీ స్కూళ్ళ ఉపాధ్యాయుల సవరింపబడిన జీతాల స్కేళ్లను గురించి రాష్ట్రప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినదని, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు త్వరలోనే జారీకాగలవని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి సాయంకాలం శాసనమండలి సమావేశంలో ప్రకటించారు.

నేటి సాయంకాలం శ్రీయుతులు డి. వి. సుబ్బశాస్త్రి, పి. శ్రీరామమూర్తి, ఎస్. రామకృష్ణయ్యలు సంయుక్తంగా ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెపుతూ, శ్రీ బ్రహ్మానందరెడ్డి యింకా యిలా తెలియజేశారు:

"ప్రభుత్వం నిర్ణయించిన ఈ కొత్త జీతాల స్కేళ్లు నవంబరు మొదటి తేదీనుంచి అమలులో వున్నట్లు పరిగణింపబడతాయి. వేతన సంఘం నివేదిక ననుసరించి ఇతర స్కూళ్ళకు కల్పించిన మాత్రమే యిక్కడకూడా అమలులోకి వస్తుంది. ప్రభుత్వ నిర్ణయం అమలు జరుగని సందర్భమేదయినా ఉంటే దానిని ప్రభుత్వం దృష్టిలోనికి తీసుకు వచ్చిన వెంటనే అది పరిష్కరింప బడుతుంది.

ప్రభుత్వోద్యోగుల సేవా నిబంధనల విషయమై, ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ విషయమంతా నిర్ణయానికి రావడానికి కొంతకాలం పడుతుంది.

ఆంధ్రప్రాంతంలో కొత్తస్కేళ్లు

వేతన సంఘం నివేదికలోని సిఫారసులు అమలు జరుగని అన్ని తరగతుల సెకండరీస్కూళ్ళ ఉపాధ్యాయుల కొత్త స్కేళ్ళు ఈ దిగువ పేర్కొన్న విధంగా ఉన్నాయి.

సెక్రటేరియట్ అసిస్టెంట్లు:
పాతస్కేళ్ళు 100—175
90—5—145
75—5—145
సవరించిన స్కేళ్ళు 90—200
కమర్షియల్, లేదా క్రాఫ్ట్ యిన్‌స్ట్రక్టర్స్:
పాతస్కేళ్ళు: 60—4—100
50—2—90
సవరించిన స్కేళ్ళు 75—150
అన్ని భాషలకు చెందిన పండితులు:
పాతస్కేళ్ళు: 75—5—145 90—200
65—5—135 75—150
60—4—120
డిటో గ్రేడు ఒకటి, మరియు రెండు
55—115
50—110 45—120
45—85
శాస్త్ర వేదపండితులు, సంస్కృత కళాశాల, విజయనగరం 75—5—125 75—150
45—90
అన్ని భాషల పండితులు గ్రేడు 2
40—80 45—100
ఉన్నత తరగతులకు బోధిస్తున్న, కేవలము ఓరియంటల్ టైటిల్ఉన్న పండితులకు
40—1—70 45—100
క్వాలిఫయిడుకాని అన్నిభాషాపండితులకు
అందరికి 40 41—65
అన్ని భాషలలో మూడవగ్రేడు పండితులకు (కేవలం ఓరియంటల్ టైటిల్ ఉన్నవారికి)
40—1—60 45—100
ఫిజికల్ ఎడ్యుకేషను టీచర్లు (లోయర్)
45—75 45—120
మాన్యుయల్ ట్రయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు (గ్రేడు ఒకటి) 60—4—100 75—150
డిటో (హయ్యర్ గ్రేడు ఒకటి)
50—2—90 45—120
డిటో (రెండవ గ్రేడ్) 45—85 45—120
డ్రాయింగు మాస్టరు 45—85 45—120
మ్యూజిక్ టీచర్లు 45—85 45—120

(మిగతా 3 వ పేజీలో)

బాబూజీ



"మా పాఠశాల నిర్మాణ నిధికి విరాళాలు వసూలు చేస్తున్నాం."

Phone: 205 Grams: PERFECT

యూనివర్సల్ ట్రేడర్సు (రిజిష్టర్డు)
పోస్టు బాక్సు నెం. 2.
తెనాలి.

టాటానగర్ హిందూ కంపెనీ లిమిటెడ్ వారి క్రాస్ ఐరన్ స్పన్ పైపులు తదితరములకు ఆంధ్రప్రదేశ్ సోల్ సెల్లింగ్ ఏజంట్లుగా నియమింపబడినామని తెలుప సంతసిస్తున్నాం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వశాఖలు, మునిసిపాలిటీలు, పంచాయతీలు వలయు పైపులకు సంప్రతించండి.

డిప్‌కో
డీసెల్ యింజన్
5 బి. హెచ్. పి. వర్టికల్
కోల్డు స్టార్టు ఆర్. పి. ఎం. 1500



విక్రయదారులు :
సిగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.
2/17 లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
Tel. WIPAC, Phone: 55909

టెండరు నోటీసు

ఆం. ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము

1. సీలేరునందు వసతి గృహములు కట్టుట
2. సీలేరు ప్రాజెక్టు నుండి హైవేస్ రోడ్డును కలుపుతు 2 మైళ్ల పొడవు డిపార్టుమెంటు రోడ్డు వేయుట
3. ఎడమవైపు గట్టులోని కట్టడపు పనులు
4. ఫోరుబేడేములోని కట్టడములో ప్రవేశించు త్రవ్వకములు.
5. ఫోరు బేడేములో కట్టడములయొక్క పునాదుల త్రవ్వకములు.
6. ఫోరు బేడేము కట్టడమునకు.
7. ఫోరు బేడేములోని అలుగు కట్టడమునకు

పైన ఉదహరించిన టెండరులకుగాను నిర్ణయింపబడిన తేదీ 10—12—60 నుండి 30—12—60 వరకు పొడిగింపబడినది. మిగతా వివరములు లోగడ వార్తా పత్రికలలో ప్రచురించిన మాదిరిగానే ఉండును. ఇతర వివరములు కావలసినచో సూపరింటెండింగు ఇంజనీరు సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము చింతపల్లి విశాఖపట్నం జిల్లా నుండి పొందవచ్చును.

(సం) కు. రామబ్రహ్మం,
సూపరింటెండింగు ఇంజనీరు.

టెలిగ్రాములు : SEELENGER. CHINTAPALLI

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మ్యాక్ కింగు సైకిల్సు నెలసరి వాయిదాల మీద కొనుక్కోండి. ఆర్డరుతో రు. 50—చెల్లించి మిగతా సొమ్ము నెలకు రు. 15 లు. చొప్పున 8 నెలలు చెల్లించండి. మా ఆర్డరు ఫారముతో పంపవలెను.

UNITED INDUSTRIES,
Bombay-54.

అమ్మకము

తిరుపతి బజారువీధిలో నం. 8—191 షాపు ఒకటి, నం. 8—192 ఇల్లు ఒకటి అమ్మబడును. వివరములకు బాక్సు నం. 9, కేరాఫ్ ఆంధ్రప్రభ, చిత్తూరు.

వేలం నోటీసు

జిల్లాపరిషత్తు కార్యాలయం, ఏలూరు.

పశ్చిమగోదావరి జిల్లాపరిషత్తు యాజమాన్యమునగల వంతెలలో ది. 1—4—61 నుండి 31—3—62 తేదీవరకు సుంకములు వసూలు చేసుకొను హక్కు ది 23—1—61 తేదీనుండి 27—1—61 తేదీవరకుగల తేదీలలో బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులను, విధులను, పాటతేదీలను, స్థలములను పశ్చిమగోదావరి జిల్లాపరిషత్తు కార్యాలయమువందుగాని, పశ్చిమగోదావరి జిల్లాపరిషత్తు అసిస్టెంటు యింజనీరుగారి ఆఫీసులోగాని, లేక పశ్చిమగోదావరి జిల్లాపరిషత్తు రెవెన్యూ ఆఫీసరుగారి కార్యాలయమునందు కాని సెలవులేని యేనాడైన ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం) ఆదిల్ బేగ్, కార్యదర్శి

శ్రీ శార్వరినామ సంవత్సర

మార్గశిర బహుళ నవమి
1960 డిశంబర్ 12, సోమవారం

బహుళ నవమి రాత్రి 4—31 వరకు
ఉత్తర. సాయంత్రం 5—56 వరకు
వర్జ్యం:రాత్రి 2—37 నుండి 4—16 వరకు

కాండ్లాలో స్వేచ్ఛా వ్యాపార మండలం

పథకం త్వరలో అమలుకు రాగల సూచన

న్యూఢిల్లీ, డిశంబరు 9:— కాండ్లాలో స్వేచ్ఛా వ్యాపార మండలాన్ని ఏర్పాటు చేయాలన్న పథకానికి యిప్పుడు తుది రూపం ఏర్పడింది. త్వరలో దీనిని అమలు జరుప వచ్చునని తెలుస్తున్నది.

రేవు సుంకాలు, ఎక్సైజు శాఖలతో సంప్రదిస్తూ ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రస్తుతం యీ పథకాన్ని పరిశీలిస్తున్నది.

ఈ పథకాన్ని గురించి—ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధంగల సమస్యలను గురించి గుజరాత్ ముఖ్యమంత్రితో సంభాషణలు జరిపే నిమిత్తం రవాణాశాఖ స్టేట్ మంత్రి శ్రీ రాజబహదూర్, పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్ షాతో కలిసి రేపు కాండ్లాకు వెళ్తున్నారు.

న్యూఢిల్లీ లేఖ:

రాష్ట్రపతి అధికారాల పరిశీలన: బెరుబారీ సమస్యపై వివాదం: వరకట్నాల నిషేధంపై విభేదాలు

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మొన్నన యిక్కడ లా ఇన్‌స్టిట్యూట్ భవనాలకు శంకుస్థాపన చేస్తూ, దేశంలో న్యాయవాదులందరికీ విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుని విధు లేమిటో క్షుణ్ణంగా పరిశీలించవలసిందని కోరారు. ముఖ్యంగా బ్రిటిష్ రాజు అధికారాలతో పోల్చిచూచి పరిశీలించవలసిందని కోరారు. ఇలా కోరడంవల్ల ఆయన తన విశిష్ట ధోరణిలో దేశానికి అమోఘమైన ఉపకారం చేశారని చెప్పాలి. బ్రిటిష్‌రాజు అధికారాలకు, భారతరాష్ట్రపతి అధికారాలకు, హోదాకుగల పోలికలు, తేడాలు ఏమిటో పరిశీలించవలసిందని చెప్పడానికి తగు పరిస్థితులు ఇప్పుడు దేశంలో లేకపోలేదు. మనదేశంలో చాలామందికి భారతరాష్ట్రపతిస్థానం, బ్రిటిష్‌రాజు వలె నామమాత్రమైన అధిపతి అని, సదా మంత్రిమండలి సలహాప్రకారమే నడుచుకుంటూ వుండాలని ఒక రకమైన అపోహ వుంది. అయితే ఆమాట మన రాజ్యాంగంలో ఎక్కడా అక్షరాలా రాసిపెట్టలేదు. మన రాజ్యాంగంలో ఉన్నదేమంటే ప్రధానమంత్రి నాయకుడుగా రాష్ట్రపతికి తన విధినిర్వహణలో సాయం చేయడానికి మంత్రిమండలి ఒకటి వుంటుందని మాత్రమే. అంతే కాదు. మంత్రిమండలి రాష్ట్రపతికి యిచ్చిన సలహానుగురించి న్యాయస్థానాలు ఏమీ ప్రశ్నించడానికి, విచారించడానికి వీలు లేదు. దీనినిబట్టే భారతరాష్ట్రపతి అధికారాలు బ్రిటిష్‌రాజు అధికారాలకంటే చాలా ఎక్కువని స్పష్టమవుతుంది. బ్రిటిష్‌రాజ్యాంగం, సాంప్రదాయప్రకారం రాజు మంత్రిమండలి సలహానే విధిగా పాటించితీరాలి. అంతేకాదు. మరొకరిసలహాను ఎంతమాత్రమూ వినకూడదు. విన్నా పాటించకూడదు. బ్రిటన్‌లో ఆచరణలోవున్న మరొక ఆచారం ఏమిటంటే రాజు చేసిన ప్రతిపనీ పార్లమెంటుకు బాధ్యుడైన ఒక మంత్రి అనుమతితోనే జరుగుతుంది. భారతరాజ్యాంగంలో నాకు తెలిసినంతవరకు యిటువంటి నిబంధన ఏమీ లేదు. భారత రాజ్యాంగం నిబంధనలకు వ్యాఖ్యార్థం చెప్పుకుంటే ప్రెసిడెంటు తనకు నచ్చని పక్షంలో మంత్రిమండలి సలహాను తిరస్కరించి, స్వతంత్రంగా వ్యవహరించవచ్చు. అంటే రాజ్యాంగంలోని నిబంధనలు ఏమి చెప్పినప్పటికీ రాజ్యాంగ నిర్మాతలభావమాత్రం రాష్ట్రపతి బ్రిటిష్ రాజువలె నామమాత్రపు అధిపతిగానే ఉండాలన్నదేనని, రాష్ట్రపతికి, మంత్రిమండలికి గల సంబంధాలు సంప్రదాయంరీత్యా బలపడాలన్నదేనని కొందరు వాదిస్తున్నారు. లోగడ ఈ అంశాన్ని రాజ్యాంగపరిషత్తులో వివరిస్తూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతరాష్ట్రపతి ఆచరణలో అన్ని విధాలా బ్రిటిష్‌రాజు వలెనే నామమాత్రపు అధిపతిగా వుంటాడని, అట్టి సుసంప్రదాయమే యీ దేశంలో బలపడాలని తాము మనసారా వాంఛిస్తున్నావని చెప్పారు. గడిచిన పది సంవత్సరాలలోను ఆయన అక్షరాలా తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. భారత రాష్ట్రపతి నామమాత్రపు అధిపతిగానే వ్యవహరించారు. అందుచేతనే రాష్ట్రపతి అధికారాలను గురించి నిష్పాక్షికంగా పరిశీలించవలసిందని కోరడానికి ఆయనకే చెల్లింది. పైగా బ్రిటన్‌లో పాటింపబడుతున్నమాత్రాన ఎట్టి సంప్రదాయాన్ని అయినా ఏహేతుకమైన విమర్శ చేయనిదే అన్నివేళల అమలుజరుపబూనుకోవడం వివేకం కాదు. ఇప్పటి పరిస్థితులలో కేవలం శాస్త్రార్థంకోసమే రాష్ట్రపతి యిట్టి సూచన చేసినా ఆయనసందేహాలకు తగు సమాధానం రానిదే పరిస్థితి పూర్వస్థాయికి చేరుకోదు. బ్రిటిష్‌రాజు అధికారాలకు, భారతరాష్ట్రపతి అధికారాలకు మధ్య స్పష్టమైన తేడాలు కొన్ని ఉన్నప్పటికీ, యింతవరకు అనూచానంగావస్తున్న సంప్రదాయం ప్రకారం ఆ తేడా సమసిపోయింది. భారత రాజ్యాంగంలో 74—75 సూత్రాల ప్రకారం రాష్ట్రపతికి విశేషాధికారాలు ఉన్నాయి. కాని వాటిని సాంప్రదాయప్రకారం ఉపయోగించడానికి వీలులేదు. ఈ ఏర్పాటు యిప్పటి వరకు సంతృప్తికరంగానే పనిచేసింది. అందుకు తగిన కారణం లేకపోలేదు. ముఖ్య కారణం, ప్రధాని, రాష్ట్రపతి పదవులను నిర్వహిస్తున్న వ్యక్తుల సౌజన్యం, మైత్రి, వ్యక్తిత్వంమాత్రమే. అయితే అన్ని సమయాలలోను యిలా వుండకపోవచ్చు. అందుచేత డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూచించినట్లు రాష్ట్రపతి అధికారాలను గురించి నిష్పాక్షికంగా, క్షుణ్ణంగా పరిశీలించడం అందరికీ మంచిది. ప్రభుత్వానికి మంచిదే. దేశానికి మంచిదే.

బెరుబారీ సమస్య

బెరుబారీ సమస్య ప్రస్తుతంలో పెద్ద సంచలనానికి కారణమైంది. నెహ్రూ—నూన్ ఒడంబడిక ప్రకారం పాకిస్తాన్‌కు బెరుబారీని బదిలీ చేయడం ఒక పట్టాన సాధ్యం కావడం లేదు. ప్రతిఘటన నానాటికీ ఎక్కువ అవుతున్నది. పైగా బెరుబారీ ఎప్పటికీ భారత యూనియన్‌లో భాగంగా వుండిపోవాలని ముఖ్యమంత్రి డాక్టర్ రాయ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఆమోదించింది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రజలలో దురభిప్రాయాలు లేనేలేవు. ప్రస్తుతానికి రాజ్యాంగం ప్రకారం కేంద్రప్రభుత్వం వైఖరి నిరాక్షేపణీయమైనప్పటికీ నైతికంగా చాలా బలహీనంగా ఉందని చెప్పక తప్పదు. సుప్రీం కోర్టు తీర్పు వచ్చేవరకు కేంద్రప్రభుత్వానికి యీమాత్రం ఆస్కారంకూడా లేకపోయింది. అసలు నెహ్రూ నూన్ ఒడంబడిక రాడ్ క్లిఫ్ బాగ్గే తీర్పులకు ఒక విధ్యమైన భాష్యం తప్ప మరేమీ కాదని, అందుచేత యీ మార్పులకు పార్లమెంటరీ ఆమోదం రానక్కరలేదని మొదట్లో భావించబడింది. అయినా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒత్తిడిని భరించలేక కేంద్రప్రభుత్వం యీ వివాదాన్ని సుప్రీం కోర్టు సలహాకోసం నివేదించింది. అప్పుడు భారత రాజ్యాంగాన్ని సవరించకుండా నెహ్రూ — నూన్ ఒడంబడికను భారత ప్రభుత్వం అమలు జరుపడానికి లేదని తేలింది.

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం భారత ప్రభుత్వం తనమాటను నిలుపుకోవడం కోసం ఏదో ఒక దోవతొక్కవలసి వచ్చింది. సంశయంతో పూగులాడి పూగులాడి భారతప్రభుత్వం యీ అవాంఛనీయ విధానానికి ఒడిగట్టింది. ఇందుకోసమని ఒక చిన్న సవరణను నేరుగా ప్రతిపాదిస్తే సరిపోయేది. అలాంటి పరిస్థితులలో భారతభూభాగం యితరులకు దత్తంచేయవలసిన ప్రతిసమయంలోను మళ్లీ మళ్లీ రాజ్యాంగానికి సవరణలను ప్రతిపాదించవలసి వచ్చేది. దానికి పార్లమెంటు ఉభయ సభలలోను అధిక సంఖ్యాకులు ఒక్కొక్కదానిలో మూడింట రెండు వంతులు మెజారిటీ సభ్యులు హాజరై ధృవపరచవలసి వచ్చేది. అందువల్ల నిజంగా భారతభూభాగాలను అన్యాక్రాంతంచేయడం దుస్తరమయ్యేది. అలా కాకుండా యిప్పుడు భారతప్రభుత్వం తలపెట్టిన యీ సవరణవల్ల భారత భూభాగాలను కేవలం ఒక్క వోటు మెజారిటీతో అన్యాక్రాంతంచేయడానికి వీలవుతున్నది. అయితే పశ్చిమబెంగాల్ ప్రతికూల్యంవల్ల భారతప్రభుత్వం యీ సవరణ బిల్లు ప్రతిపాదనకు కొంతకాలంపాటు వాయిదా వేసేటట్టు కనబడుతుంది. దీనికి వ్యక్తిగతమైన ప్రతిష్ఠ విషయంగా ప్రధాని మూర్తి నెహ్రూ నూన్ ఒడంబడిక తాను అధికారంగా ఉన్నంత కాలం ఖచ్చితంగా అమలు జరగవలసిందేనని అంటున్నారు. అయితే యీ వైఖరి నిజంగా సమంజసమైనదేనా? కాదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అభిప్రాయ పడుతోంది. ఒకవేళ ఈ విషయంలో భారత ప్రభుత్వమూ, ప్రధాని నెహ్రూ నిజంగా పొరపడి ఉంటే సవరించుకోవలసింది పొరపాటునుగాని భారత రాజ్యాంగాన్ని కాదు. అలాకాక నెహ్రూ నూన్ ఒడంబడిక సరియైనదేనని భారత ప్రభుత్వం ఇప్పటికీ నమ్ముతుంటే ఏమాత్రం తటపటాయించవలసిన పనిలేదు. అప్పుడు పశ్చిమ బెంగాల్ ప్రజలు తప్పనిసరిగా సరిపెట్టుకుంటారు. సరిపెట్టుకోక మరి ఏం చేస్తారు? పశ్చిమ బెంగాల్ శాసనసభ వైఖరి ఈ సందర్భంలో ఎంతో సముచితంగాను దేశభక్తిపూరితంగాను ఉన్నట్లు విజ్ఞులకు అనిపిస్తున్నది. నిజమే. నెహ్రూ నూన్ ఒడంబడిక వంటివాటిని భారత భూభాగాల బదిలీకి సంబంధించిన పర్యలను శాసన బద్ధం చేసేటప్పుడు వాటి పూర్వాపరాలన్నింటిని పూర్తిగా సమాలోచించాలి. నిజమే మరి. బెరుబరీ కేవలం నాలుగువేల మంది శరణార్థులను అదనంగా తెచ్చిపెట్టే ఉండవచ్చు. నాలుగు చదరపుమైళ్ల ప్రదేశమే కావచ్చు. అయితే పశ్చిమ బెంగాల్‌లో అందువల్ల తీవ్రమైన కల్లోలం, మానసిక సంక్షోభం కలిగింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వారికోసం ఎంతో డబ్బును అనుకోకుండా ఖర్చుపెట్టవలసివచ్చింది. అందువల్లకూడా కొన్నిచిక్కులు వచ్చాయి. పైగా భారతప్రభుత్వం తనచేతులవల్ల పశ్చిమబెంగాల్‌లో ఎటువంటి పరిణామాలు కలుగుతున్నది గమనించనట్టే మొదటినుంచీ వ్యవహరిస్తూవచ్చింది. కొంచెం దూరదృష్టితో, విజ్ఞతతో వ్యవహరించినట్లయితే ఇన్నితిప్పలు ఇప్పుడు సిద్ధం అయ్యేవి కాదు. పైగా రాష్ట్రప్రభుత్వాన్ని ఇలాంటి వ్యవహారంలో సంప్రతించకుండ జబర్‌దస్తీగా వ్యవహరించడంవల రాష్ట్రాల హక్కులనుత్రోసి రాజన్నట్లు కూడా అయింది. ఇది వారికిమరింత కోపకారణమైంది. అందుకనే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి.సి. రాయ్ చెప్పినట్లు, ఇది కేంద్ర ప్రభుత్వ విధానంపట్ల అసమ్మతి ప్రదర్శనమే కాని అన్యంకాదు. అందుచేత ఈ సమస్యను సంతసి వాస్తవదృష్టితో, దేశభక్తితో పునరాలోచించడం మంచిది.

వరకట్నాల నిషేధం

వరకట్నాల నిషేధం సమస్య ఒకటి విచిత్ర నాటకం అయింది. ఈ విషయంపై లోక్‌సభ, రాజ్యసభలమధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు వచ్చాయి. వీటిని పరిష్కరించడంకోసం రాష్ట్రపతి ప్రత్యేకంగా పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అయితే వరకట్నాలను నిషేధించాలనే ఈబిల్లు ప్రధానలక్ష్యం పట్ల దేశంలో ఎవరికీ ఎట్టి అభిప్రాయ భేదాలూలేవు. అయితే వరకట్నాన్ని నిర్వచించడంలోనే రెండు సభలకూ అభిప్రాయ భేదాలువచ్చాయి. చిత్తశుద్ధితో సుముహూర్తపు సమయంలో ఎవరుఏమి ఇచ్చినా అది కట్నం క్రిందకురాదని లోక్‌సభ అభిప్రాయపడుతోంది. దీనిని ఆమోదిస్తే అసలు బిల్లు లక్ష్యమే చెడిపోతుందని రాజ్యసభ నమ్మకం. అలాగే కట్నం అడగడాన్ని కూడా నేరంగా పరిగణించాలా అక్కరలేదా అనే విషయమై కూడా అభిప్రాయ భేదాలున్నాయి. అయితే వరకట్నాన్ని ప్రస్తుత పరిస్థితులలో కేవలం తగిన వరుణ్ణి సంపాదించడం కోసం చెల్లించే మూల్యంగా భావించవవసరంలేదు. అనేక కారణాలచేత వరకట్నాలు ఇచ్చేవాళ్లు ఇస్తున్నారు. పుచ్చుకునే వాళ్లు పుచ్చుకుంటున్నారు. హోదాకోసం, నూతన వధూవరుల కొత్త సంసారం ఖర్చులకోసం, వధూవరులలో ఉభయులలో ఎవరో ఒకరు, లేదా ఉభయులూ ఉద్యోగాన్వేషణకూ తోడ్పడడానికి లేదా శాస్త్రాలలో చెప్పారనీ ఇస్తున్నారు. ఏ రకంగా ఇచ్చినా అసలు ఇవ్వడాన్నే నిషేధించవలసిందనడం అంత సమంజసంగా ఉండకపోవచ్చు. సాంఘికమైన అవసరం ఉన్నంతకాలం ఏదోరూపంలో ఎంతోకొంత ప్రతివారూ ముట్టచెబుతూనే ఉంటారు. అందుచేత శాసనబద్ధంగా నిషేధించడం వల్ల అసలు శాసనం అంటేనే వెగటుపుట్టవచ్చు. పైగా అవాంఛనీయశక్తులు తలఎత్తి న్యాయవ్యవస్థను అపహాస్యం చెయ్యవచ్చు. అందువల్ల కలిగే ఉపకారం కంటె అపకారమే హెచ్చు. అసలు మనదేశంలో ఈనాడు ప్రభుత్వంపట్ల, శాసనంపట్ల ఇంత అలక్ష్యం పెరగడానికి కారణం ప్రభుత్వం అమలుజరపజాలని శాసనాలు పెక్కింటిని ఆమోదించిశాసనాల జాలితాలోకి ఎక్కించేయడమే. దీనిని గురించే, ఈ దృక్పథంతోనే పార్లమెంటు సంయుక్తసమావేశం దీనిని పరిశీలించాలి.

సాముదాయక వ్యవసాయ క్షేత్రాలు: విదేశాలలో పద్ధతులు

రచన: **శ్రీ కొడాలి ఆంజనేయులు**

మన ప్రభుత్వంవారు నిర్మింప దలచుకొన్నవి సహకార వ్యవసాయ క్షేత్రాలు. సాముదాయక వ్యవసాయక్షేత్రాలకు సహకార వ్యవసాయ క్షేత్రాలకు కొంతభేదం ఉన్నమాట వాస్తవమే. కాని ఆ భేదం అతిస్వల్పం. కనుక సాముదాయక వ్యవసాయ క్షేత్రాలను గూర్చిన పరదేశాల అనుభవములను వివరించిన పిమ్మట ఈ రెండు విధానాలకునుగల భేదములను తెలుపగలను.

సోవియట్‌రష్యా, మెక్సికో, ఇజ్రాయిల్, చైనా యుగోస్లేవియా, పోలాండు, హంగేరీల వంటిదేశాలుసాముదాయకవ్యవసాయ క్షేత్రాలను నిర్మించి గడించిన అనుభవము మనం తెలుసుకోవడం అవసరం.

సోవియట్‌యూనియన్:— 1917 నాటి బోల్షివిక్కు విప్లవం తరువాత భూమి అంతా రైతులకు పంచిపెట్టడం జరిగింది. అందువలన రెండుకోట్ల యాభైలక్షలు చిన్నచిన్న భూఖంతాలు యేర్పాటయినవి. అవి మరీ చిన్న చెక్కలు కావడంచేత రైతులు కుటుంబ పోషణకు మాత్రం కావలసిన ధాన్యం పండించుకొనడానికి వీలుగా నుండేవి. అంతేకాని అంతగా మిగల్చడానికి ఏవీఉండేదికాదు. అదీగాక ఈ భూములను సాగుచేయడానికి కావలసిన పెట్టుబడి, కులక్కులని పిలువబడే కొంచెం పెద్దరైతుల దగ్గరనుండి ఈ చిన్నరైతులు తీసుకొంటూవుండేవారు. రైతులు పండించిన ధాన్యం దాదాపు వారికే సరిపోతూండడంచేత, నగరాలకు కావలసిన ఆహారం సరఫరా చేయడం ఒకసమస్యగా యేర్పడింది. అదీగాక చిన్నరైతులకు పెట్టుబడి పెడుతున్న మధ్యతరగతి రైతులయిన కులక్కుల ప్రాబల్యం కూడా ప్రభుత్వానికి సహించతగినదిగా లేదు. కనుక పారిశ్రామిక విధానము ననుసరించి, వ్యవసాయంకూడా యంత్రములద్వారా సాగించవలయునని కమ్యూనిస్టులు భావించారు. రైతులు తమ భూములన్నిటిని కలుపుకొని యంత్రసహాయంతో సమిష్టిగా వ్యవసాయం చేసుకొనేటందుకు ప్రోత్సహింపగలిగినయెడల కులక్కుల ప్రాబల్యం తగ్గిపోవడమేగాక నగరాలకు కావలసిన ధాన్యం కూడా సరఫరా కాగలదని అంచనా వేసుకొన్నారు. అంతేకాక, కేంద్రీకృతమయిన విశాల భూఖండములతో యంత్రముల ద్వారా వ్యవసాయము చేసే యెడల, గ్రామాలలో నిరుద్యోగులయిన వ్యవసాయ కార్మికులను పరిశ్రమల వైపుకు మరలించడానికి వీలుకలుగుతుందని, అలా గ్రామాలలోని వ్యవసాయకూలీలు పట్టణాలలోని పరిశ్రమలలో పని చేయుడానికి పోయినప్పుడు, వ్యవసాయం తప్పనిసరిగా యంత్రసహాయంతో చేయవలసివస్తుందనీ, అందువలన రైతులు సమిష్టి వ్యవసాయ క్షేత్రముల నుండి తప్పించుకోవడానికి వీలుండదనీ కూడా వారాలోచించారు.

కోల్‌ఖోజ్ నిర్మాణం

సోవియట్ యూనియనులో నిర్మింపబడిన ఈ సాముదాయక వ్యవసాయ క్షేత్రములకు కోల్‌ఖోజులనిపేరు.వీటిలో సభ్యులుగాచేరేవరిసరరైతులందరూ, తమ ప్రాథమిక ఉత్పత్తిసాధనములన్నింటినీఅనగా,భూమి, వ్యవసాయకులు, ఎడ్లు, నాగళ్లు తదితర వ్యవసాయపరికరములు ఈఅన్నింటినీ ఆక్షేత్రముల పరము చేయవలయును. ఒక యిల్లు, చిన్నతోట, కొద్దిగా పశువులు, కోళ్ళు మొదలయినవి తాము ఉంచుకోవచ్చును. కష్టపడి పనిచేయగలిగి పదహారేండ్లు నిండిన ప్రతిమనిషి ఈ సంఘాల నియమనిబంధనలను అంగీకరించే యెడల వాటిలో సభ్యుడుగా చేరవచ్చును. అయితే ఇందుకేర్పాటయిన ప్రవేశ రుసుము ఆయా వ్యక్తుల పూర్వ ప్రతిపత్తిని బట్టి ఉంటుంది. కులక్కులు, పౌరోహిత్యము చేసేవారు, ఇందులో ఎక్కువంగా చేర్చుకోబడరు. అయితే ప్రభుత్వంవారి ఒత్తిడితో యేర్పాటయిన ఈ 'కోల్‌ఖోజ్'లలో చేరడానికి ఇష్టంలేని కొందరు రైతులు తమ పశువులను అమ్ముకోవడమో, చంపుకోవడమో చేశారు. తమ వ్యవసాయ పరికరములను, విత్తనాలను అమ్మివేశారు. వారుకూడా ఈ సంఘాలలో సభ్యులుగా చేరుట నిషేధింపబడినది.

"ఎజిడో" నిర్మాణం

మెక్సికోలోని సాముదాయక క్షేత్రాలన 'ఎజిడో' లంటారు. అవి 'కోల్‌ఖోజ్'లకంటె చిన్నవిగా ఉంటవి. పెద్దపెట్టుబడిదారీ వ్యవసాయ విధానంతో అసంతృప్తులయిన వ్యవసాయ కూలీలతో అవి నిర్మింపబడినవి. 1915లో జరిగిన భూసంస్కరణల మూలమున నూతనముగా నిర్మింపబడిన వ్యవసాయ క్షేత్రాలవి. అందులోని సభ్యులందరూ కొద్ది ఆదాయం వచ్చేవారు, కనీసం ఇరవయివుంది పనికివచ్చే మగవాళ్లు కలసి ఒకసంఘంగా ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోవాలి. ఆదివరకు వారిభూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నారని రుజువుచేయగలిగితే ఆ భూములు తిరిగి వారికీయబడతవి. లేక తమకు భూములు లేవని చెప్పినయెడల పెద్ద భూస్వాముల నుండిప్రభుత్వం తీసికొన్న భూములా సంఘంపరం చేయబడతవి. ఈ రెండు విధాలా కూడా చాలా దీర్ఘంగానూ, క్లిష్టంగానూ జరిగేవే. ఇందుకు సంబంధించిన ఉద్యోగులీసందర్భంలో సొంత సంపాదనకు పాల్పడడం కూడా కలదు. ఇలావచ్చిన భూములు సంఘానికి ఉమ్మడి భూములుగా ఉంటవి. ఆ సంఘసభ్యులు ఆ భూములను పంచుకొని వ్యష్టిగాగాని, లేక కలుపుకొని సమిష్టిగా గాని వ్యవసాయం చేసుకోవచ్చును. ఇందులో సభ్యులుగా చేరేవారికి ప్రవేశ రుసుములేదు.కాని ఈ భూసంపాదన విషయంలో అయ్యేఖర్చు మాత్రం ప్రతిసభ్యుడు తనవంత భరించి తీరాలి.

ఇజ్రాయల్ - 'క్వుట్జా' నిర్మాణం

ఇజ్రాయిల్‌లోని సాముదాయిక క్షేత్రాలకు క్వుట్జాలని పేరు. సోవియట్‌యూనియన్‌లోని 'కోల్‌ఖోజ్'లుమెక్సికోలోని 'ఎజిడో'లు, ప్రభుత్వ యాజమాన్యంక్రింద నిర్మింపబడినవి. కాని ఇజ్రాయిల్‌లోని 'క్వుట్జా'లు అవసరాన్ని బట్టి వాటి సాంఘిక ఆర్థిక నిర్మాణమును రూపొందించిన అగ్రగాముల బుద్ధిక నిర్ణయముల ద్వారా పెంపొందినవి. పాలస్తీనాములోని యూదుల పునరావాసము సందర్భంలో ఒక క్లిష్టపరిస్థితి యేర్పడింది. ముఖ్యంగా యూదుల వ్యవసాయాభివృద్ధికి రెండు ఆటంకాలు కలిగినవి. ఒకటి భూమి యేమాత్రమూ సారవంతమయింది కాకపోవడం, రెండుపునరావాసమునకురానున్న ప్రజలకు యేమాత్రము వ్యవసాయానుభవం లేకపోవడం. అందువలన వారు వ్యక్తులుగా వచ్చిన స్థావర మేర్పరచుకొని మామూలు పద్ధతులలో అభివృద్ధి అయ్యే సూచనలేమీ కనిపించలేదు.కాబట్టి ఈపరిస్థితులలో సమిష్టి స్థావర నిర్మాణం లతము సరియైనది. ఆ విధంగా సమిష్టి స్థావరనిర్మాణంలో ఆచరణలోకి వచ్చిన సమిష్టివ్యవసాయ క్షేత్రాలకే 'క్వుట్జా' లేక 'కిబ్బుట్జు' అనిపేరు. ఈ 'క్వుట్జా'లు మొట్టమొదట అంతగా కట్టుదిట్టముగా లేకపోయినా, ఎక్కువమంది చేరిన పిమ్మట పనికి అగిన కట్టుదిట్టాలేర్పాటయినవి.

ఈ సమిష్టి స్థావరాలలోకాని, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలోగాని సభ్యులయ్యేటందుకు రెండు పద్ధతులున్నవి. సభ్యుడుగా చేరదలచుకొన్న మనిషి పదునెనిమిది యేండ్లునిండి, మంచి ఆరోగ్యమూ, శీలమూ కలిగిన యువకుడుగా ఉండాలి. అయితే సమిష్టి స్థావరాలలో సభ్యుడుగా నుండ దలచు కొన్న మనిషి ఆరు నెలలు మొదలు కొని సంవత్సరంవరకు అభ్యర్థిగా(క్యాండిడేటు)ఉండాలి. అయితే, ఈ కాలంలో అయనకు ఒక్క వోటింగు హక్కు తప్ప తక్కిన అన్ని హక్కులూ ఉంటవి. ఈ గడువు గడచిన తరువాత సాధారణ సమావేశము వారు అతనిని సభ్యుడుగా చేర్చుకొనే విషయం నిర్ణయిస్తారు. అయితే, అతనేమీ ప్రవేశ రుసుము మీయ నక్కరలేదు. కాని అతని ఆస్తి యావత్తు, సమిష్టి స్థావరం పరం చేయాలి.ఇక సమిష్టి వ్యవసాయక్షేత్రంలో సభ్యుడుగా చేర దలచుకొన్న మనిషి ముందుగా ఒక ప్రధాన వ్యవసాయ శిక్షణ కేంద్రంలో ఒక సంవత్సరం పాటు శిక్షణ పొందాలి. ఆ శిక్షణ కాలంలో ఆయనకు వ్యవసాయంలో నైపుణ్యమూ, ఒకే ఆదర్శం కోసం పని చేసే వారితో కలసి మెలసి ఉండే నేర్పు అలవడగలవు. వీరందరూ కలసి అన్ని పనులూ సాముదాయకంగా నిర్వర్తించు కొంటూన్నప్పటికీ, భూములూ స్థావరాలూ సంపాదించుకోవడానికి ఐదేండ్లు కూడా పడుతుండేది. కాని ఇజ్రాయిల్ రాజ్యం యొక్క నిర్మాణం జరిగిన తరువాత చాలా భూములు లభించడంవలన ఆ కార్యక్రమం తేలిక యింది.

'కోల్‌ఖోజ్' 'ఎజిడో' క్వుట్జా క్షేత్రాల పరిపాలన

'క్వుట్జా'లకంటె 'కోల్ ఖోజ్' 'ఎజిడో'లు ప్రభుత్వం వారి యాజమాన్యం క్రిందనున్న సంస్థలపైన ఎక్కువగా ఆధారపడి ఉన్నవి. 'కోల్‌ఖోజ్' ప్రణాళికా బద్ధమైనసంస్థ. అందువలన ప్రభుత్వాధికారుల నిర్ణయాలపైన ముఖ్యంగా 'గోస్‌ప్లాన్' (జాతీయ ప్రణాళికాసంఘం) నిర్ణయాలపైన ఆధారపడక తప్పదు. ఇంతకన్నా ముఖ్యమైన విషయమేమంటే మెషీన్ అండ్ ట్రాక్టరు స్టేషనుకు లోబడి అది పనిచేయాలి. ఈమెషిన్ అండ్ ట్రాక్టరు స్టేషను, కేవలం యంత్రాలు అరువిచ్చే కేంద్రంగా ప్రారంభమై తరువాత స్థానిక వ్యవసాయ పరిపాలనమునకు ప్రధాన కేంద్రంగా తయారయింది. ఇప్పటికీ మెషిన్ ట్రాక్టరు స్టేషన్లు ఈ క్షేత్రాలకు కావలసిన యంత్రాలను సరఫరా చేయడం, ఈ క్షేత్రాలలోని సభ్యులకు వ్యవసాయంలో శిక్షణ ఈయడం,పంటల మార్పిడీనిగురించి, ఎరువులను సక్రమంగా వినియోగించడమును గురించి, సలహాలీయడమేగాక, ప్రభుత్వం అడిగినంత ధాన్యాన్ని ఈ క్షేత్రాలనుండి ఇప్పించే పని కూడా చేస్తున్నవి.

'కోల్‌ఖోజ్' అంత కాకపోయినా కొంత వరకైనా 'ఎజిడో' కూడా ప్రభుత్వంవారి తనిఖీ క్రిందనే పనిచేస్తున్నది. నేషనల్ ఎగ్రేరియన్ కమీషన్‌వారు ఈక్షేత్రాల నిర్మాణమును గూర్చిన ఉత్తరువులు జారీ చేస్తారు. 'ఎజిడో' జాతీయ పరపతిబ్యాంకు (నేషనల్‌బ్యాంకు ఆఫ్ ఎజిడో క్రెడిట్) ఈ సంఘాలకు అవసరమయిన ధనాన్ని ఈయడమేగాక, ఈ సంఘాల వ్యవహారములన్నిటినీ తనిఖీ చేస్తూంటుంది. ఈ ఎజిడోబ్యాంకు ఈ సంఘాలవిషయంలో బ్యాంకరుగా, వ్యవసాయ శాస్త్ర నిపుణుడుగా, కుటుంబ వైద్యుడుగా, ఉపాధ్యాయుడుగా, లాయరుగా, అంతరంగిక సలహా దారుగా, శరీర వ్యాయామ శిక్షకుడుగా వ్యవహరిస్తూంటుందనే ప్రతీతి ఉంది.

'క్వుట్జా' కూడాజ్యూయిష్ జాతీయ నిధి నుండి, ఫౌండేషన్ ఫండు నుండి, భూమి, పరపతి కూడా గ్రహిస్తున్నమాట నిజమే. కానిమొదటి నుండీ ఈక్షేత్రాలు ముఖ్యంగా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నవి. ఇవి ప్రభుత్వ సంస్థలకెన్నడూ లోబడి ఉండి వాటిపైన ఆధారపడిలేవు. వాటి కోలసమాన ప్రతిపత్తితో వ్యవహరించే భాగస్వాములుగా మాత్రమే పనిచేస్తున్నవి.

ఈ మూడు రకాల వ్యవసాయ క్షేత్రాల అంతరంగిక వ్యవహారాలలో కూడా సహకారం విషయంలో భేదాలున్నవి. 'కోల్‌ఖోజ్' 'ఎజిడో' క్షేత్రాలలో పెద్ద ఎత్తున వ్యవసాయోత్పత్తి జరుగుతున్నది. ఈ రెంటిలోను సభ్యులే పని చేస్తూంటారు. ఎప్పుడైనా అత్యవసర సందర్భాలలో మాత్రం కూలీలను పెట్టుకొంటారు. 'కోల్‌ఖోజ్'లో కార్యనిర్వాహక వర్గంవారు ఐదు మొదలు యాభైమంది వరకూ గల వ్యవసాయక దళాలను ఏర్పాటుచేసి వారికి పనులను నియమిస్తారు. ఒక్కొక్క దళానికి ఒక నాయకుడు ఉంటాడు. 'ఎజిడో'లో యింత నిర్బంధంలేదు. కాని వాండ్లెన్నుకున్న నాయకుడికి విధేయులై వాళ్లు పని చేయాలి. అయితే, 'ఎజిడో'లో పని యున్నంత కాలము దానిలోని సభ్యులెవరూ బయట పని చేయకూడదు.

'కోల్‌ఖోజ్' 'ఎజిడో'లలోని సభ్యులకురెండు విధాలైన ఆదాయం వస్తుంది. ఒకటి వారివ్యక్తిగత ఆస్తినుండి వచ్చే ఆదాయం. అనగా'కోల్‌ఖోజ్' సభ్యునికి ఒక ఎకరానికి తక్కువగాభూమి ఒక ఆవు, కొన్ని పందులూ ఉంటవి. 'ఎజిడో' లోని సభ్యునికి కొన్ని కోళ్ళు, పందులూ ఉంటవి. కాని ఈ ఆస్తులు కూడా క్రమక్రమంగా క్షీణించి పోతున్నవి. ముఖ్యంగా వారికి వచ్చే ఆదాయం భారీ యెత్తున జరిగే సమిష్టి వ్యవసాయమునుండియే. ఈరెండు రకాల క్షేత్రాలలోకూడా సభ్యుని కీయ వలసిన భాగం, ఆయన సంవత్సరంలోచేసిన పని దినాలనుబట్టి నిర్ణయ మవుతుంది. అయితే, ఈనిర్ణయంవ్యవసాయానికయిఖర్చులు చెల్లించవలసిన పన్నులు వగైరా మినహాయించిన పిమ్మట జరుగుతుంది. నైపుణ్యంతోచేయవలసిన పనివానికంటె నైపుణ్యంతో అవసరంలేని పనివాడు సంవత్సరంలో ఎక్కువగంటలు పని చేయవలసి వస్తుంది..

'ఎజిడో'లో నైపుణ్యమునుబట్టి కూలిరేట్లలో మార్పు ఉంటుంది. పత్తియేరే తరుణంలో చేసిన పనిని బట్టి కూలి ఉంటుంది. సమిష్టి లాభాలలో సమాన భాగాలు ఉంటవి. సమాజ వికాస కేంద్రాలు, పాఠశాలలు, సమావేశస్థలాలు,రోడ్లు నిర్మించి నందుకు యేమీ ప్రతిఫలం ఉండదు.

'కోల్‌ఖోజ్'లోనూ 'ఎజిడో'లోనూ కూడా నియమించిన పనిచేయని యెడలను, తగిన కారణం లేకుండా పనిలోకి రాకపోతేను, పరికరములను అశ్రద్ధగా వాడుతూంటేనూ సభ్యులను శిక్షించడం కలదు. ఈశిక్షలు మందలించడముమొదలుకొని సభ్యత్వం తొలగించడం వరకూ కూడా వ్యాప్తి చెందగలవు. 'ఎజిడో'లో ఎన్నుకొన్న అధికారులు చెప్పినపని చేయక పోయిన యెడలను, అశాంతి కలుగ చేయునెడలను, సమిష్టి విధానానికి ప్రతికూలంగా ఆందోళనచేసిన యెడలను, దొంగతనము మొదలగు నేరములు చేసినయెడలసభ్యులు కఠినముగా శిక్షింపబడుదురు.

ఈ రెంటితో పోల్చి చూచినయెడల''క్వుట్జా'' మిక్కిలి నిరాడంబరంగాతోస్తుంది. ''క్వుట్జా''లో పని కార్డులు లేవు. అడ్వాన్సు మజూరీలులేవు. లాభాలలో భాగాలులేవు, శిక్షలులేవు, ఉత్పత్తి, వినియోగము, సాంఘిక వ్యవహారములు — అన్నీ సహకారపద్ధతులమీద నడుస్తాయి. ప్రతిసభ్యుడు తనశక్తి వంచనలేకుండా పనిచేయడం, సమిష్టి సామగ్రిలోనుండి తన కవసరమైనవి తీసుకోవడం, ఈ సిద్ధాంతంమీద సభ్యులందరూ పరస్పర విశ్వాసంతో పని చేస్తారు. ఏ సభ్యుడైనా బయటి పని చేస్తే ఆయన సంపాద్యం ఉమ్మడి సొమ్ముతో కలుస్తుంది. దేనికీ శిక్షలేదు. ఎవరయినా తప్పు చేస్తే కుటుంబ సభ్యులలో మందలింపు జరిగినట్లు మందలించడం [illegible] తుంది. [illegible] తొలగించడమనేమాట సాధారణంగా ఉండదు.

లండన్ లేఖ:

విన్‌స్టన్ చర్చిల్, ప్రొఫెసర్ టానేల జన్మదినోత్సవాలు: ఎలిజబెత్ రాణిపై గ్రంథం

ఇద్దరు బ్రిటిష్ ప్రముఖుల జన్మదినోత్సవాలు ఈ వారంలో జరిగాయి. వీరిలో ఒకరు సర్ విన్‌స్టన్ చర్చిల్. మరొకరు ప్రొఫెసర్ ఎమిరిటస్ ఆర్. హెచ్. టానే. ఈ ఇద్దరు ప్రముఖులు జన్మించినది ఒక్కరోజునే.

సర్ విన్‌స్టన్ చర్చిల్ తన 86 వ జన్మదినోత్సవంనాడు క్రిందపడి మంచంమీద వున్నందువల్ల అలా వుండే మీద అమర్చిన 86 దీపాలను ఊదివేశారు.

ప్రొఫెసర్ టానే 80వ జన్మదినోత్సవంనాడు పలువురు ప్రముఖులు ఆయనకు జోహారు లర్పించారు.

సర్ విన్‌స్టన్‌చర్చిల్ జన్మదినోత్సవసందర్భంగా లండన్‌లోని ఒక ప్రసిద్ధహోటెలుకంపెని పెద్ద అందమైన కేకును తయారు చేసింది. ఇలా ప్రతి సంవత్సరం నవంబరు 30వ తేదీని ఈ కంపెనీ ఒక పెద్ద కేకుతయారుచేసి యిస్తూవుంటుంది బి. బి. సి ఈ100 పౌండ్ల బరువున్న ఈకేకును ఎంతో గొప్పగా వర్ణించింది దానిమీద సర్ విన్‌స్టన్ గౌరవ డాక్టరేట్ విరుదుపత్రం, విస్కీ సీసాలు, ఒక టోపి, ఒక బంగారు చేప, ఒక హంస, నోబెల్ బహుమతిపతకం యింకా మరి కొన్ని వస్తుసముదాయం చిత్రీకరించబడిన వైనాన్ని 'డైయిలీ మిర్రర్' విలేఖరి కసాండ్రా మరీ చిత్రంగా వర్ణించారు.

అయితే ప్రొఫెసర్ టానేకు తాను సర్‌విన్‌స్టన్ చర్చిల్ పుట్టినది ఒకే రోజున అనే సంగతి తెలియదు.

చిత్రలేఖనం

సర్‌విన్‌స్టన్ తన 86 వ జన్మదినోత్సవంనాడు కూడా ఒక విజయాన్ని సాధించారు. చిత్రలేఖనాన్ని ప్రభుత్వోద్యోగులకు గౌరవనీయమైన వ్యాసంగంగా పరిగణించడానికి తోడ్పడడమే ఆ విజయం.

గిల్డ్‌హాల్‌లో జరిగిన సివిల్ సర్వీసెస్ క్లబ్స్ అసోసియేషన్‌వారిచే ప్రదర్శనం జరిగినపుడు ఆ క్లబ్బు సభ్యులలో ఒకరైన శ్రీ ఎడ్వర్డ్ బేకర్ ప్రసంగిస్తూ యుద్ధాత్పూర్వం ఈ చిత్రప్రదర్శనంపట్ల ఆసక్తి కలవారిసంఖ్య తక్కువగా ఉండేదని, దానికి లభించిన ప్రోత్సాహంకూడా తక్కువేనని అన్నారు.

"చిత్రలేఖనాన్ని 'హాబీ'గా చేసుకొన్నవారికి కొంత మతి స్థిమితంలేదని ప్రజలు భావిస్తూవుండేవారు. అయితే సర్‌విన్‌స్టన్ ఆ అభిప్రాయాన్ని మార్చివేశారు. యుద్ధానంతరం ప్రదర్శనానికి చిత్రాలను పంపడంలో పోటీ హెచ్చింది" అని శ్రీ ఎడ్వర్డ్ బేకర్ అన్నారు.

ఈ సంవత్సరం ప్రదర్శనలో బ్రిటిష్‌ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖలో బ్రెయిలీ టైపిస్టుగా వున్న శ్రీ పీటర్ గోస్నెల్ అనే 33 ఏళ్ల అంధ టైపిస్టు లిఖించిన చిత్రం కూడా వుండడం ఒక విశేషం.

విద్యావేత్త, చరిత్రకారుడు, లేబర్‌పార్టీ సభ్యుడు ప్రొఫెసర్ టానే తన గౌరవార్థం కొందరు పాత స్నేహితులు, సహచరులు వెస్ట్‌మినిస్టర్ భవనంలో చేసిన విందులో లేబర్‌పార్టీ ప్రస్తుత పరిస్థితిని గురించి ఏమీ వ్యాఖ్యానించలేదు.

"ఆర్. హెచ్. టానే జీవిత చిత్రణ" అనే 40 పేజీల చిన్న పుస్తకాన్ని ఆయనకు ఈ జన్మదినోత్సవంనాడు బహూకరించారు. దానిని ప్రొఫెసర్ రిచర్డ్ టిట్మస్, ప్రొఫెసర్ ఎఫ్. జె. ఫిషర్, శ్రీ జె. ఆర్. విలియమ్స్ వ్రాశారు.

"60 సంవత్సరాలుగా శ్రీ టానేచేసిన కృషిని వివరించడమే మా లక్ష్యం" అని వీరు అన్నారు.

ప్రొఫెసర్ టానే "మతం—ధనిక వాదం అభివృద్ధి" అనే గ్రంథాన్ని 1926 లో రచించారు. దానిప్రభావం సోషలిస్టు దృక్పథంపై ఎక్కువగా ప్రసరించింది. వర్కర్స్ ఎడ్యుకేషనల్ అసోసియేషన్‌తో ఆయనకు గల సంబంధాన్నిబట్టి, లండన్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక చరిత్రాధ్యాపక పదవినిబట్టి ట్రేడ్‌యూనియన్ ఉద్యమంపైన కూడా ఆయన ప్రాబల్య ప్రభావాలు ఎక్కువగా వ్యాప్తించాయి.

"ఏలిజబెత్‌రాణి"పై గ్రంథరచన

ఆంగ్ల కవయిత్రి డేమ్ ఎడిత్‌సిట్‌వెల్ సీసేమ్ లేడీస్ క్లబ్బులో మూడుమాసాలుగా ఎలిజబెత్ రాణిపైన, మేరీక్వీన్ ఆఫ్ స్కాట్స్ పైన గ్రంథరచనకు నిరీక్షిస్తూవుంది. ప్రక్కఇంటిలో తలబద్దలైపోయేటట్లు మరామత్తులు చేస్తున్నందున ఆకోపన, రచన సాగక తనకు మిత్రుడైన బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌కు కూడా ఒక లేఖ వ్రాశానని, అయితే ఈసందర్భంలో విచారం వెలిబుచ్చడం మినహా తాను ఏమీ చెయ్యలేనని ఆయన జవాబిచ్చారని ఆమె అన్నది.

అపోహలు

ఇదే సమయంలో మిస్ వర్జీనియా వింపెరెస్ 'అవివాహితలు— ఆమె పిల్లలు' అనే గ్రంథంలో పెళ్లికాకుండా బిడ్డలు కనేవారిని గురించి, అందుకుగల కారణాలు, పరిస్థితులను గురించి సమగ్రంగా వివరించారు.

ఇన్‌కంటాక్సు అడ్వాన్సు చెల్లింపు

హైదరాబాద్, డిసెంబరు 10:— ఇండియన్ ఇన్‌కంటాక్సు ఆక్టు సెక్షను "18ఎ" ననుసరించి అడ్వాన్సుగా చెల్లించవలసిన పన్ను మూడవ వాయిదా 15—12—60 లోగా చెల్లించవలసి యున్నది. ఇదివరలో పన్ను చెల్లించేవారంతా ఈ. తేదీలోగా తమ వాయిదా పన్ను చెల్లింపవలెను. ఇదివరలో ఆదాయపు పన్ను చెల్లించనివారు వర్తమానసంవత్సరములో ఈ పన్నువడునంతటి ఆదాయాన్ని ఆర్జించినట్లయిన ఈ అడ్వాన్సుపన్ను పై తేదీలోగా చెల్లించవలెను.

ఆచార్య భావేతో శ్రీ సి. బి. గుప్త సమావేశం

లక్నో, డిసెంబరు 10 :— ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్త నేటి ఉదయం మీర్జాపూర్‌వద్ద ఆచార్య వినోబాభావేను కలుసుకొని సుమారు 70 నిమిషాలసేపు వివిధ సమస్యలపై చర్చలు జరిపారు.

అసభ్యమైన ప్రకటనలను అరికట్టడం, రీహాండ్ డ్యాం ప్రాంతపు నిర్వాసితులకు పునరావాసం కల్పించడం, వారణాసిలో మద్యపాననిషేధాన్ని అమలుజరపడం, లొంగిపోయిన బందిపోటుల కుటుంబాలకు పునరావాసం కల్పించడం అనే సమస్యలపై ముఖ్యంగా తాము చర్చించినట్లు శ్రీ గుప్త నేడిక్కడకు తిరిగివచ్చిన పిమ్మట పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఆర్. టి. సి. స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ ప్రతినిధివర్గం

హైదరాబాద్, డిసెంబరు 9:— శాసనసభ్యులు, కృష్ణా డివిజను స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియను అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం గారి నాయకత్వాన ఆర్. టి. సి. అధికారి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును కృష్ణా డివిజను స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ ప్రతినిధివర్గం కలిసింది.

ప్రతినిధివర్గంలో శ్రీ జాన్, శ్రీ పాములపాటి రామకృష్ణారెడ్డి, శ్రీ శ్రీనివాసరావు, శ్రీ కొల్లి పూర్ణచంద్రరావు, శ్రీ మురారి వెంకటేశ్వరరావు, శ్రీకొత్తూరి రామకృష్ణ గార్లు ఉన్నారు.

ప్రతినిధి వర్గంవారు కృష్ణా డివిజనలు యూనియను వారు తీర్మానించిన తీర్మానమును గురుప్రసాద్‌గారికి సమర్పించి, ఆ సమస్యలపై కార్మికులకు వెంటనే న్యాయంకలగజేయాలని కోరారు. ప్రతినిధివర్గంవారి కోర్కెలు విని, శ్రీ గురుప్రసాద్ కొన్ని హామీలు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

కాంగోపై భద్రతా సంఘం చర్చ

[1 వ పేజీ తరువాయి]

రికా, అర్జెంటీనా, ఇటలీలు ప్రతిపాదించిన తీర్మానం భద్రతాసంఘం చర్చిస్తున్నది.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం ప్రతినిధులు అరెస్టయిన వారిని చూడాలని ఈ తీర్మానం కోరింది.

అయితే, శ్రీ లుముంబా అరెస్టుతో భద్రతా సంఘ సమావేశం జరపాలని ప్రతిపాదించిన రష్యా తనతీర్మానంలో కాంగోలీస్ సైన్యాన్ని నిరాయుధం చెయ్యాలని, బెల్జియం సైన్యాన్ని ఉపసంహరింప జేయాలని, కాంగో పార్లమెంటును పునరుద్ధరించాలని సూచించింది.

తమతీర్మానం నెగ్గకపోతే రష్యా పాశ్చాత్య రాజ్యాల తీర్మానాన్ని వీటో చెయ్యవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

భద్రతాసంఘం సోమవారంరాత్రి తొమ్మిది గంటలకు తిరిగి కాంగోపై చర్చ ప్రారంభిస్తుంది.

హామర్‌షెల్డ్ జవాబు

"శ్రీ లుముంబా విడుదలను గురించి నిర్ణయించడంలో సఫలుడలేదు. అది నా ప్రస్తుత బాధ్యతను మించిన చర్య కాగలదు. శ్రీ లుముంబా సమితిలోని కాంగో ప్రతినిధివర్గ నాయకుడు ప్రెసిడెంట్ కసావుబూ సంతకం చేసిన వారంటుపైనే అరెస్టుచేశారు. బలప్రయోగం ద్వారా శ్రీ లుముంబా విడుదలకు యత్నించడం అక్కడి ప్రభుత్వాధికారులను ధిక్కరించి వ్యవహరించడమే కాగలదు. ఒక దేశం విషయంలో ఏంతవరకు యిటువంటి చర్యలు చట్టసమ్మతమో మనం ఆలోచించవలసివుంది." అని శ్రీ హామర్‌షెల్డ్ అన్నారు.

అనేవిధంగా కర్నల్ మొబుటూ బలాలను నిరాయుధం కావించడంకూడా అక్కడి ప్రభుత్వ నాయకుని అధికారానికి వ్యతిరేక చర్య అన్నారు.

లియోపాల్డ్‌విల్లిలో సంఘటన లెంత ముఖ్యమో స్టాన్లీవిల్లిలో జరుగుతున్న సంఘటనలు కూడా అంతే ముఖ్యమనీ, స్టాన్లీవిల్లి అధికారులు యూరోపియనులను హామీ ఖయిదీలుగా అట్టే పెడతాననడం జెనివా ఒడంబడికకు విరుద్ధమనీ శ్రీ హామరెల్డ్ అన్నారు.

ఇండోనేసియా సూచన

"కర్నల్ మొబుటూ అరాచకానికి స్వస్తిచెప్పి, కాంగోలో ప్రజాస్వామిక సూత్రబద్ధమైన ప్రభుత్వాన్ని సమితి పునరుద్ధరించడమో లేక అక్కడనుంచి వైదొలగడమో జరగాలి" అని, ఇండోనేసియన్ ప్రతినిధి శ్రీ ప్రజతీరణతో అన్నారు.

ఆఫ్రేషియన్ రాజ్యాలలో ప్రముఖ రాజ్యాల అభిప్రాయాన్ని సూచించే యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఇండోనేసియాల వైఖరికీ, అమెరికా, యితర పాశ్చాత్య, దక్షిణ అమెరికన్ రాజ్యాల వైఖరికీ, కాంగోలో ఏర్పడివున్న విషమ పరిస్థితి విషయంలోను, పరిష్కారంపట్ల తీవ్రమైన విభేదం కనిపిస్తున్నది.

అమెరికన్ ప్రతినిధి శ్రీ కసావుబూకు లుముంబాను అరెస్టుచేసే హక్కు కలదని సమర్థించగా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీ ఫౌజీ కసావుబూను ఇంపీరియలిజం చేతి కీలుబొమ్మ" అని అన్నారు.

స్టాన్లీవిల్లిలో ప్రశాంతి

బెదరింపు అమలు జరగలేదట

లియోపాల్డ్‌విల్లి, డిసెంబరు 10:— ఓరియంటల్ రాష్ట్రంలోని స్టాన్లీవిల్లిలో లుముంబాను విడుదల చెయ్యకపోతే యూరోపియన్లను అరెస్టు చేస్తామన్న బెదరింపును అక్కడి కాంగోలీస్ అధికారులు అమలు జరపనందున పరిస్థితి కొంత తెరిపిన పడ్డట్లే యూరోపియనులు భావిస్తున్నారు.

స్టాన్లీవిల్లి జిల్లా కమిషనర్ సలామానుంచి తమకే తంతివార్త అందలేదని. కర్నల్ మొబుటూ సమాచారశాఖ ప్రతినిధి అన్నారు.

ఇండోనేసియన్ సైన్యం ఉపసంహరణ

జకార్తా నిర్ణయం

జకార్తా, డిసెంబరు 10:— కాంగోలో ప్రజల సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సమర్థించే లక్ష్యం నెరవేరనందున అక్కడి తమ సైనికదళాన్ని ఉపసంహరించుకొనడానికి ఇండోనేసియా యితర ఆఫ్రేషియన్ రాజ్యాలతో సంప్రతించినమీదట నిర్ణయించుకొన్నదని ఇండోనేసియన్ విదేశాంగ మంత్రి శ్రీ సుబంద్రియో ప్రకటించారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

జనవరి 1 న లాల్ బహదూర్ శాస్త్రిచే ప్రారంభం

హైదరాబాదు, డిసెంబరు—11: ఇక్కడ ప్రతియేడూ వార్షికంగా జరుగుతున్న 21వ అఖిలభారతపారిశ్రామిక వస్తు ప్రదర్శనకు కేంద్ర వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, 1961, జనవరి 1న ప్రారంభిస్తారు.

ఈ ప్రదర్శన ఫిబ్రవరి10 వరకు సాగుతుంది దేశంలోని వివిధరాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వంయొక్కవివిధ శాఖలు ఈ ప్రదర్శనలో పాల్గొంటాయి.

ఈ ప్రదర్శనలో ప్రత్యేకంగా కుక్కల ప్రదర్శన, కోళ్ళ, పశువుల ప్రదర్శన, పుష్ప ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. బహుమతులు ఇస్తారు.

ఈ ప్రదర్శన సంఘానికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులుగానున్నారు.

శ్రీ పిడతల రంగారెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 11:— ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి డిసెంబరు 15 న నల్గొండ జిల్లాలోని ఆత్మకూరుకు వెళ్తారు. అదేరోజు తిరిగి హైదరాబాద్ వస్తారు.

'ప్రాచీన సంస్కృతిని పండితులు నలుమూలలా ప్రచారంచేయాలి'

తిరుపతి విద్వత్సదస్సును ప్రారంభిస్తూ మంత్రి శ్రీ చంద్రమౌళి ఉద్ఘాటన

తిరుపతి, డిసెంబరు 10:—

భారతీయులు మానవులుగా జీవించాలని శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు తొలిరోజున జరిగిన అఖిల భారత విఖ్యాత సభకు అధ్యక్షత వహిస్తూ ఉద్బోధించారు.

ప్రాచీన సంస్కృతిని పండితులు నలుమూలలా ప్రచారం చేయాలని దేవాదాయశాఖామంత్రి శ్రీ చంద్రమౌళి ఈ సదస్సును ప్రారంభిస్తూ సూచించారు.

తిరుపతి ఏంత మండపంలో ఈ సభ జరిగింది. భారతదేశం నలుమూలల నుండి దాదాపు యాభై మంది పండితులు ఈ సభకు హాజరయారు. వీరుగాక తదితరులు కూడా చాలామంది సభకు విచ్చేశారు.

తిరుపతి దేవస్థానం ట్రస్టీల బోర్డు అధ్యక్షుడు శ్రీ పి. యస్. అప్పారావు ఆధ్వర్యాన ఈ సభలు ఏడురోజులపాటు ఏర్పాటు చేస్తున్నారు. శృంగేరి పీఠాధిపతికి, పండితులకు శ్రీ అప్పారావు స్వాగతం చెప్పారు.

ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ప్రారంభోత్సవం జరిపారు. భారతీయ పురాతన సంస్కృతి గొప్పదనాన్ని పండితులు ప్రచారం చేయవలసిన బాధ్యత ఎంతైనా కలదని మంత్రి వివరంగా చెప్పారు. ఆధ్యాత్మిక విలువను తెలియ జేయలన్నారు. ప్రజలకు ఆధ్యాత్మిక సంపదలో నేడు విశ్వాసం బలహీన మవుతున్నదనీ, మతం పేరుతో అపభ్రంశపు పనులు జరుగు చుండుటవల్ల ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతున్నారనీ మంత్రి వక్కాణించారు. దేశం, ప్రపంచం, తప్పుడు మార్గం పట్టిపోతూ ఉంటే పండితులు ఇంట్లో కూర్చున్నందువల్ల ఫలితం లేదన్నారు. ఇప్పుడే తగినచర్య తీసుకోవాలన్నారు. లేనిచో ముందు ముందు సరిదిద్దడం కష్టతర మవుతుందన్నారు. సంస్కృత భాషను ఎక్కువగా వాడాలనీ, విద్యా విధానం సరిగా లేనందునసే నేటి అనర్థాలు చూడగలుగు తున్నామనీ మంత్రి తెలియజేశారు. నేటి విద్యాసంస్థలలో నైతిక, మతైక బోధ లేదన్నారు. అనేకసార్లు నియమింపబడిన కమిటీలు ఈ అభిప్రాయాన్నే తెలియజేశాయనీ, విశ్వవిద్యాలయ అధికారులకు ఇంకా పాశ్చాత్య వ్యామోహం పోలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆది శంకరులు దేశ సమైక్యతకు ఎంతో పాటు పడ్డారని మంత్రి జ్ఞప్తికి తెచ్చారు. వీరి అడుగు జాడలలో నేడు పయనించాలన్నారు.

అధ్యక్షోపన్యాసం

జగద్గురు శ్రీ శంకరాచార్యుల వారు తెలుగులో ఇలా మాట్లాడారు:

"జీవితానికి అవసరమైన వన్నీ సంస్కృత భాషలో ఉన్నాయి. సంస్కృతం అభ్యసిస్తే మానవులు మనుష్య మాత్రులుగా మనగలరు. సంస్కృత భాషకు ఇప్పుడు ఆదరణ లేనందున వాడుకలో లేదు. ప్రాచీనులు చెప్పినదంతా సహేతుకంగా ఉంటుంది. హేతువు చూపందే ఆరోజులలోను నమ్మేవారుకాదు. ఉదాహరణకు తుమ్మితే వారిని చూచి నాస్తికులు నవ్వేవారు. తాతికి మొక్కితే ఎగతాళి చేసేవారు. ఒక మనిషిని గాడిద అని పిలిస్తే అవమానంగా ఎందుకని అనుకుంటాడని నాస్తికులను ప్రశ్నించేవారు. గాడిద మృగం కాబట్టి దానిగుణాలు మంచిని కాపుగుక ఆ పదం అవమాన కరమనుకున్నాడు. యుగ యుగాలనుండీ ఈ పదం వాడితే అవమాన కరంగా ఎంచుకుంటున్నారు. సాంప్రదాయ సిద్ధంగా కొన్ని వస్తువులు పవిత్రంగా ఎంచబడుతున్నాయి. మరికొన్నిటిని అపవిత్రంగా ఎంచుకుంటున్నారు.

"తిరుపతి దేవాలయాన్ని మహా పుణ్యక్షేత్రంగా ఎందుకు సందర్శించాలని కొంత మంది ప్రశ్నించవచ్చు. ఈ క్షేత్రానికి సంబంధించిన గొప్ప చరిత్ర ఉంది. యుగయుగాల నుండి మహా మహులు ఇక్కడికి వచ్చి శ్రీ వెంకటేశ్వరస్వామిని కొలుస్తున్నారు. గొప్ప వారు సందర్శించి పూజలు చేయడంతో ఈ స్థలానికి గొప్పదనం ఆవహించింది. మత విశ్వాసం ప్రముఖ పాత్ర వహించింది. వివిధ భాగాలలో ఎంతమంది రాజులు పరిపాలించినా భారతీయుల విశ్వాసం ఒక్కటిగా నిలబడింది. ఏరాజూ తన ప్రజలు ఇతర ప్రాంతాలకు వెడతా మంటే అభ్యంతరం కలుగజేయలేదు. పంజాబులోను, ఉత్తరప్రదేశ్‌లోను ఉన్నవారు కాశీ క్షేత్రం దగ్గరగా ఉన్నా, రామేశ్వరం సందర్శించందే తృప్తి చెందేవారుకాదు. దక్షిణాది వారు కాశీకి వెళ్లందే ముక్తిలేదనుకునేవారు.

"కాబట్టే ఇప్పుడుండే ప్రాంతీయ భావాలు మన సమైక్యతకు అంతరాయాలుగా పరిణమించకుండా చూడాలి. మన ప్రాచీన సంస్కృతి, మన సంస్కృత భాష, మనల నందరినీ ఇప్పుడు, ఇక ముందూ ఒకటిగా చేసేటట్లు చూడాలి. అయితే భవిష్యత్‌లో సౌఖ్యం కోసం గత కాలంలో మునులు మహోన్నత పదవికి తీసుకువెళ్ళిన విషయాలను మాత్రం విస్మరించ రాదు."

అమెరికాకు ఇండియా పక్షుల ఎగుమతి

భారత ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 9:—

భారతదేశంనుంచి కొన్నిరకాల పక్షులను అమెరికాకు ఎగుమతిచేసే పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించిందని వ్యవసాయశాఖా మంత్రి డాక్టర్ పి. ఎస్. దేశముఖ్ నేడు లోకసభలో శ్రీ రాధారమణ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. కొన్నిరకాల పెంపుడు పక్షులపై శాస్త్రీయ పరిశోధనలు జరపడానికై యీ పథకం వుద్దేశించబడిందనీ, యీ సందర్భంగా అమెరికానుంచి జీవశాస్త్రజ్ఞుల బృందం ఒకటి భారతదేశం వచ్చిందనీ డాక్టర్ దేశముఖ్ తెలియజేశారు. ఈ పక్షులను ఏకాలంలో ఎక్కడ పట్టుకోవచ్చునో భారత ప్రభుత్వం నిర్ణయిస్తుందనీ, హిమాలయ ప్రాంతాలకు వెళ్లేందుకు మాత్రం ప్రభుత్వం అనుమతించదనీ ఆయన అన్నారు.

ప్రపంచ విజ్ఞాన సమితి సదస్సులు

న్యూఢిల్లీ, డిసెంబరు 11:—

ప్రపంచవిజ్ఞానసమితి, ఇండియా ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేస్తున్న మూడు సదస్సులు ఈనెలలో జరుగనున్నవి. ఈమూడు సదస్సుల లోను డిసెంబర్ 14 న జరుగనున్న 'దక్షిణ ఆసియా పట్టణాలలో ప్రజాపరిపాలనా సమస్యల'పై సదస్సుకు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు. డిసెంబర్ 15న ఇక్కడజరుగనున్న ప్రాంతీయ శాస్త్ర వైజ్ఞానిక సదస్సుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ చైర్మన్ శ్రీ చింతామణిదేశముఖగారు ప్రారంభోత్సవంచేస్తారు. ఉదయపూర్‌లో డిసెంబర్ 25న జరుగనున్న మూడవసదస్సును కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎస్. కృపాల్ ప్రారంభిస్తారు.

విశాఖపట్టణం సముద్రతీరం అభివృద్ధికి తొమ్మిదిలక్షలు

హైదరాబాద్, డిసెంబరు 10:—

విశాఖపట్టణం 'సముద్రతీర' ప్రాంతాన్ని అభివృద్ధిపరచడానికి అయిదు లక్షలు అప్పుగాను, నాలుగు లక్షల రూపాయలు గ్రాంటుగాను యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు నేడు అసెంబ్లీలో వెల్లడిచేశారు. ఈ సంవత్సరం బడ్జెటులోనే ఈ కేటాయింపు జరిగిందన్నారు.

తాజా వార్తలు

అల్జీర్స్‌లో ఫ్రెంచి సైనికుల కాల్పులు; 20 మంది ముస్లిముల మృతి

అల్జీర్స్, డిశంబర్ 11 :—

అల్జీర్స్ నగరంలో ఫ్రెంచి పారాట్రూప్ సైనికులు, యూరోపియన్లు కలిసి ముస్లిం పౌరుల ప్రదర్శనలపై కాల్పులు సాగించారు. నగరమంతటా మర తుపాకుల కాల్పులతో మారుమ్రోగింది. కాల్పులలో కనీసం 20మంది ముస్లిం పౌరులు మరణించారు. 'స్వతంత్ర అల్జీరియా' కావాలని ముస్లిం పౌరులు నేడు ప్రదర్శనలు ప్రారంభింపగా వారిపై సైన్యం, యూరోపియన్లు విరుచుకొని పడ్డారు. గత రెండు రోజులుగా యూరోపియన్లకు, ముస్లిం ప్రజలకు చెదరువాటుగా సంఘర్షణలు జరుగుతూనే వున్నాయి.

అల్జీర్స్ నగరానికి ఆరు పారాట్రూప్ దళాలు అరుదెంచాయి. యీ సైనికులు శాంతి స్థాపన నిమిత్తం యిక్కడకు వచ్చాయి. యూరోపియన్ల శిబిరాలలో ప్రశాంతంగా ప్రదర్శనలుసాగిస్తున్న ముస్లింప్రదర్శకులపై కిటికీల నుండి యూరోపియన్లు కాల్పులు సాగించారు. గాయాలు పడిన వారిని ఆస్పత్రులకుచేర్చడానికి అంబులెన్సు కార్లను యూరోపియన్లు అటకాయించడానికి ప్రయత్నించారు. మొత్తం మీద నేడు ఫ్రెంచి పారాట్రూప్ సైనికులు యూరోపియన్లు కలిసి ముస్లిం పౌరులపై దారుణ హింసాకాండను అమలు జరిపారు.

అంకలేశ్వర్ వద్ద పెట్రోలు బయటపడినట్టు వార్త

(మన విలేఖరి)

అంకలేశ్వర్, డిసెంబరు 11

అంకలేశ్వర్‌లో నేటిపుదయం11—30 గంటలకు త్రవ్వకాలలో పెట్రోల్ బయట పడినదని రూఢిగా తెలుస్తున్నది.

సోవియెట్, భారత నిపుణులు ఇక్కడ పెట్రోలు అన్వేషణ సాగిస్తున్నారు. నేడు పెట్రోలు లభ్యమయినది ఆరవనెంబరు బావిలోనని తెలుస్తున్నది.

శాస్త్రానికి, చరిత్ర సాహిత్యాది విషయాలకు సమన్వయం

అవసరమని రూర్కీ యూనివర్సిటీ స్నాతకోపన్యాసంలో డా. రాధాకృష్ణన్ ఉద్బోధ

రూర్కీ, డిసెంబర్ 10—

దేశంలోని విద్యాపద్ధతిలో శాస్త్ర విషయాలకు, చరిత్ర, సారస్వతం మొదలైన విషయాలకు మధ్య సమన్వయం సాధించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ రూర్కీ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసమిస్తూ ఉద్ఘాటించారు.

'విద్యావిధానం మనిషి పరిపూర్ణ మానవ వ్యక్తులుగా తయారుచేసేదిగా ఉండాలి', అని అన్నారు ఆయన.

స్నాతకోపన్యాసానంతరం, రూర్కీ యూనివర్సిటీ ఉపరాష్ట్రపతికి 'డాక్టర్ ఆఫ్ సైన్స్' గౌరవ బిరుదు నిచ్చింది. శ్రీ రాధాకృష్ణన్ తన స్నాతకోపన్యాసంలో ఇంకా ఈ క్రింది విధంగా వక్కాణించారు.

"శాస్త్రంద్వారా సాధించలేని పరిపూర్ణ విజ్ఞానాన్ని మానవునికి అందివ్వడమే సంస్కృతిలక్ష్యం. మనమంతాకూడా నాగరికులం కావడానికి కృషి చేస్తున్న అనాగరికులమే. మన ఉద్వేగాలను, ఉద్రేకాలను సలలితం చేసి మన సాంఘిక ప్రవర్తనకు రూపురేఖలు దిద్దగలిగే విద్యావిధానం ఎంతో అవసరం."

సాంఘిక సంక్షేమశాఖ బాధ్యతలు

ప్రభుత్వం తిరిగి తానే నిర్వహించాలని హరిజన, గిరిజన సంఘంవారి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 11:—

జిల్లా పరిషత్తులకు, పంచాయతీలకు ప్రభుత్వం అప్పగించిన సాంఘిక సంక్షేమ శాఖ కార్యకలాపాల బాధ్యతలను తిరిగి తాను తీసుకోవలెనని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హరిజన గిరిజన ఎం.ఎల్.ఏ.లసంఘం రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

సాంఘిక సంక్షేమ శాఖ కార్యకలాపాలను నిర్వహించే బాధ్యతను జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు అప్పగించడం హరిజనుల విషయంలో అనేక అక్రమాలకు దారితీసిందని వీరు ఒక తీర్మానం చేశారు.

ఇంగ్లీషు సాహిత్యంపై గోష్ఠి

హైదరాబాద్‌లో బ్రిటిష్ కౌన్సిల్ ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 11:—

బ్రిటిష్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంక్రింద ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆర్ట్సు, కామర్సు కళాశాలలో డిశంబరు 15 నుంచి డిశంబరు 23 వరకు ఇంగ్లీషు సాహిత్యంమీద ఒక గోష్ఠి జరుగుతుంది.

ముగ్గురు బ్రిటిష్ ప్రొఫెసర్లు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

వారి పేర్లు డాక్టరు డేవిడ్‌డైచెస్,(కేంబ్రిడ్జి) ప్రొఫెసర్: ఎల్. సి. నైట్సు (బ్రిస్టల్) ప్రొఫెసర్ బ్రిగ్సు (లీడ్సు).

హైదరాబాదులో ఇంగ్లీషుమీద గోష్ఠిని బ్రిటిష్‌కౌన్సిల్ ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం. పశ్చిమ, దక్షిణ ప్రాంతంలోని 15 విశ్వ విద్యాలయాలనుంచి నూరుమంది ప్రతినిధులు పాల్గొంటారు. ఇండియాలో బ్రిటిష్ కౌన్సిల్ ప్రముఖుడు అయిన గ్రూవ్ జాన్సన్ కూడా ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

బెరుబారి అప్పగింత అనివార్యం

ప్రతినిధివర్గానికి నెహ్రూ స్పష్టీకరించినట్లువార్త

(ఆంధ్ర ప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిశంబర్ 11:—

బెరుబారి ప్రాంతాన్ని వెనుకటి ఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌కు అప్పగించడం తప్పదని ప్రధాని నెహ్రూ నేడు తనను కలుసుకున్న ప్రతినిధి వర్గానికి స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. బెరుబారి, తదితర ప్రాంతాల మార్పిడిపై వెనుక కుదిరిన ఒప్పందాన్ని అమలు జరుపడం తప్పదని శ్రీనెహ్రూ వివరించారని తెలుస్తున్నది.

బెరుబారీ ప్రాంతంనుంచి వచ్చిన 18 మంది ప్రతినిధులు శ్రీ నెహ్రూను కలుసుకొని 45 నిమిషాలపాటు చర్చించారు. యీ ప్రతినిధి వర్గానికి శ్రీ నిర్మలకుమార్ బోస్ నాయకత్వం వహించారు.

బెరుబారి, తదితర ప్రాంతాలమార్పిడిపై కుదిరిన ఒప్పందాన్ని ధృవపరుస్తూ డిసెంబర్ 16 వ తేదీన రెండు బిల్లులనుపార్లమెంటులో ప్రవేశపెడతారని తెలుస్తున్నది.

రంగూన్, డిసెంబరు 11 :—

లావోస్‌నుండి 30 మంది శరణార్థులు బర్మా రాజధాని రంగూను నగరానికి నేడువచ్చారు. వీరిలో కొందరు ఉన్నత సైనికాధికారులుఉన్నారు. విమానాశ్రయంలో బర్మా విదేశాంగశాఖకు చెందిన ఉద్యోగులు వారినికలుసుకుని, నగరంలోకి తీసుకొని పోయారు.

బొంబాయికెర్బు రేట్లు

బొంబాయి, డిసెంబరు 10:—

బొంబాయిలో ఆదివారం రాత్రి 10 గంటలకు వున్న కెర్బు రేట్లు :—

టాటా స్టీల్ (ఆర్డి)	141.75
ఇండియన్ ఐరన్	23.64
సెంచరీ	459.00
నేషనల్ రేయాన్	499.00
ఓట్కో	303.50
హిండ్ మోటార్	19.92

విజయవాడలో పాలపొడి ఫ్యాక్టరీ నిర్మాణం

భవనానికి పథకాలు తయారౌతున్నట్లు వార్త

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:—

విజయవాడలో పాలపొడిఫ్యాక్టరీ నిర్మాణానికై ప్రపంచ శిశుసంక్షేమ నిధివారు కేటాయించిన 1,075 మిలియన్ డాలర్లలో కొంత ద్రవ్యం ఇప్పటి కప్పుడే సహాయంగా అందినది. ఫ్యాక్టరీ స్థలాన్ని నిర్దేశించడం పూర్తిఅయింది. నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది.

ఫ్యాక్టరీని ఆనుకుని రైల్వే మార్గాన్ని వేయడానికై సంప్రదింపులు జరిగాయి. సంప్రదింపులు తుదిరూపం దాల్చాయి. భవన నిర్మాణ పథకాలు ఇప్పుడు తయారవుతున్నాయి. గ్రామీణ క్షీర భద్రతాకేంద్రాలు ఎక్కడ నెలకొల్పబడనున్నదీ యింకా స్థలం నిర్దేశితంకాలేదు. పాల సేకరణ కార్యక్రమాన్ని అమలుజరుపడానికై గ్రామాల పరిశీలన పూర్తి అయింది.

కాంగోలో పరిణామాలపట్ల కలకత్తాలో అసమ్మతి ప్రదర్శన

బెల్జియం, అమెరికన్ కాన్సలేట్ల వద్ద 4,000 మంది ఊరేగింపు

కలకత్తా, డిసెంబరు 10:—

కాంగో వ్యవహారాలలో సామ్రాజ్య వాదుల జోక్యంపట్ల నిరసన ప్రకటిస్తూ, ఇక మీదట ఈ విధంగా జోక్యం చేసుకోవడం మానివేయాలని గట్టిగా కోరుతూ, కలకత్తాలోని అమెరికా బెల్జియం కాన్సలేట్,—జనరల్ కార్యాలయాలకు 4వేల మంది నేడు పూరేగింపు సాగించారు.

బెంగాల్ శాసన సభలోని ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాబు ఈ పూరేగింపుకు నాయకత్వం వహించారు. కన్సలేట్ కార్యాలయాలకు కొద్ది దూరంలో పోలీసులు పూరేగింపును ఆపుచేశారు. వారి మెమొరాండం అందజేసే నిమిత్తం పూరేగింపులోని కొంతమంది నాయకులను మాత్రం కార్యాలయాల ఆవరణలలోనికి వెళ్ళనిచ్చారు.

ప్రజా సోషలిస్టు పార్టీ మినహా మిగతా వామపక్షాలు యీ పూరేగింపును నిర్వహించాయి. కాంగోనుంచి బెల్జియనులు వైదొలగాలనీ, కాంగో వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం మానివేయాలనీ వారు గట్టిగా కోరారు.

కర్నల్ మొబుటూ సాగిస్తున్న దౌర్జన్య పరిపాలనను అమెరికా ప్రభుత్వం యిప్పుడు పూర్తిగా సమర్థిస్తున్నదని మెమొరాండంలో పేర్కొనబడింది. మెమొరాండంలో యింకా యీ విధంగా వున్నది: "శ్రీ లుముంబాను, ఆయన అనుచరులను అరెస్టు చేశారు. కాంగో ప్రజల స్వాతంత్ర్యానికీ, ప్రజా స్వామ్యానికీ తీవ్రంగా విఘాతం కల్పించడం జరుగు తున్నది. అమెరికా యీనాడు కాంగో ప్రజలకు పెద్ద శత్రువుగా నిలిచింది."

శాసన సభ్యుడు శ్రీ అమర్ బాసు (ఫార్వర్డ్ బ్లాక్ మార్క్సిస్ట్)అధ్యక్షతన అంతకుముందు కలకత్తా మైదానం వద్ద ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రసంగించినవారంతా అమెరికా, బెల్జియంలు ప్రస్తుతం కాంగోలో వహిస్తున్న పాత్రను తీవ్రంగావిమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కాంగో వ్యవహారాల పట్ల భారతప్రభుత్వం గైకొన్న చర్యలు చాలవనీ, కాంగో ప్రజల రక్షణకై ఆఫ్రో—ఆసియన్ దేశాలతో చేతులు కలిపి భారతదేశం ఎంతో ప్రముఖమైన పాత్రను నిర్వహించవలసి వున్నదనీ సమావేశంలో తీర్మానంచేయబడింది. మిత్రరాజ్య సమితిపై వత్తిడిని తీసుకొని వచ్చి సామ్రాజ్యవాదుల ఎత్తుగడలను భగ్నంచేయాలని ఈతీర్మానంపేర్కొన్నది. కాంగోలో సామ్రాజ్య వాదులచర్యలను అంతమొందించి శ్రీ లుముంబాకు విముక్తి కల్పించి, న్యాయసమ్మతమైన ప్రభుత్వాన్ని స్థాపించడానికై ఆఫ్రో—ఆసియన్ దేశాలు సత్వర చర్యలు గైకొనాలని సమావేశం తీర్మానించింది.

రాష్ట్రానికంతకూ ఒకే ఆయుర్వేదబోర్డు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 11:—

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికంతకూ ఒకే ఆయుర్వేద బోర్డును ఏర్పాటు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ప్రస్తుతం పనిచేస్తున్న బోర్డు ఆంధ్ర ఆయుర్వేద మరియు హోమియోపతి వైద్యుల చట్టం (1957) ననుసరించి ఆంధ్ర జిల్లాలకు మాత్రమే ఏర్పాటుచేయబడింది. ఈ బోర్డును విస్తృతపర్చడానికి ఆ చట్టానికి ఒక సవరణ తేవలసివుంది.

తదనుగుణమైన సవరణబిల్లును వచ్చే శాసన సభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టగలదు. ఈలోగా ప్రభుత్వం ఆంధ్ర ఆయుర్వేద బోర్డు యొక్క పదవీకాలాన్ని ఒక ఏడాదిపాటు పొడిగించింది.

క్రీడాలోకం:

నాగపూర్ క్రికెట్ పోటీ 'డ్రా'తో సమాప్తం

సెంట్రల్ జోన్ బ్యాటింగ్ నైపుణ్యం; 200 నిమిషాలలో 192 పరుగులు

నాగపూర్, డిసెంబర్ 11:—

పాకిస్తాన్, సెంట్రల్‌జోన్ జట్టులమధ్య మూడురోజులపాటు జరుగుతున్న క్రికెట్‌పోటీ నేడు డ్రాతో అంతమయింది. పాకిస్తాన్ జట్టు 274 పరుగులకు రెండవఇన్నింగ్స్ డిక్లేర్‌చేసిన అనంతరం 200 నిమిషాలలో ఆటపూర్తి అయ్యేసరికి సెంట్రల్ జోన్‌జట్టు నాలుగు వికెట్లకు 192 పరుగులు చేసింది.

ఈ రోజు విరామ సమయం తరువాత అయిదు వికెట్ల నష్టానికి 274 పరుగులు చేసి, పాకిస్తాన్ రెండవ యిన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అప్పటికి ఆట పూర్తి కావడానికి 200 నిముషాలు మాత్రమే వుంది. పాకిస్తాన్‌పై విజయం సాధించాలంటే సెంట్రల్‌జోన్ జట్టు 259 పరుగులు చేయవలసి వుంటుంది. 200 నిముషాల వ్యవధిలో 259 పరుగులు చేయటం అసాధ్యం.

సెంట్రల్‌జోన్ జట్టులోని మన్కడ్ 69 పరుగులు, చతుర్వేది 69 పరుగులు చేశారు. ఆట పూర్తి అయ్యేసరికి మన్కడ్ అవుట్‌కాలేదు. మన్కడ్ బ్యాటింగ్ ఉన్నతస్థాయి నందుకున్నది. ఆట పూర్తిఅయ్యేసరికి మన్కడ్ ఏడు బౌండరీలు కొట్టాడు. చతుర్వేది, మన్కడ్‌ల బ్యాటింగ్ ఉచ్చస్థాయి నందుకున్నదని చెప్పాలి.

స్కోరు వివరాలు :

పాకిస్తాన్ మొదటి యిన్నింగ్స్ 133 పరుగులు, సెంట్రల్‌జోన్ మొదటి ఇన్నింగ్స్ 149 పరుగులు, పాకిస్తాన్ రెండవ యిన్నింగ్స్ 274 పరుగులు, సెంట్రల్‌జోన్ రెండవ ఇన్నింగ్స్ 192.

మన్కడ్ 76, సూర్యవీర్‌సింగ్ 27, జి. ఎస్ మూర్తి 8, చతుర్వేది 69, దురాని 2, హనుమంతసింగ్ 2, ఎక్స్‌ట్రాలు 12. మన్కడ్, హనుమంతసింగ్‌లు అవుట్ కాలేదు.

వికెట్లు పతనమయిన దశలు : 1—61, 2—73, 3—176, 4—180.

మద్రాసుచే 118 పరుగులు

మద్రాసు, డిసెంబరు 11:—

మద్రాసు, మైసూరులమధ్య నేడు ప్రారంభమయిన రంజీట్రాఫీ క్రికెట్‌పోటీలో రెండవ రోజున ఆట ముగిసే సమయానికి తొమ్మిది వికెట్లకు మద్రాసుజట్టు118పరుగులు చేసింది. తేనీటి సమయానికి 59 పరుగులు మాత్రమే చేశారు. నిన్నటిరోజున వర్షాలవల్ల ఆట ప్రారంభం కాలేదు. ఆటస్థలం చెమ్మగా ఉన్నందున మధ్యాహ్నం నుండి పోటీ ప్రారంభమయింది.

హైదరాబాద్, డిసెంబరు 11:—

ఏ వినోదంపైకాని, వినోదం పన్నును మినహాయించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ బోర్డు కిచ్చింది.

అల్జీరియా అంతటా దౌర్జన్యచర్యలు

పలుచోట్ల ముస్లింముల, యూరోపియన్లమధ్యసంఘర్షణలు

అల్జీర్స్ డిసెంబరు 11 :—

జనరల్ డిగోల్ రాక సందర్భంలో అల్జీరియాలోని ప్రధాన నగరాలలో మూడవరోజుకూడా దౌర్జన్యచర్యలుజరిగాయి. ముస్లిములు, ఫ్రెంచివారిమధ్య జరిగిన సంఘర్షణలలో ఒక ముస్లిం పౌరుడు మరణించాడు. ఒక యూరోపియన్ గొంతుకను కోసివేసినట్లు తెలుస్తున్నది.

అల్జీరియాలో అనేక ప్రాంతాలలో యూరోపియన్ల గొంతుకలను ఉత్తరించినట్లు కొన్ని వార్తలు యిక్కడకు చేరాయి. గతరాత్రి చర్చిల్ వద్దవున్న టిపాసానగరంలోని ఒక హోటలులోకి అల్జీరియన్ జాతీయవాదులు ప్రవేశించి, మరకు పాకులు పేల్చగా నలుగురు యూరోపియన్ పౌరులుఒకసైనికుడుమరణించారు. హోటల్‌ముందువున్నకాపలాదారునిగొంతకనువీరు కోసివేశారట.

అల్జీర్స్ నగరానికి ఆరు పారాట్రూపు దళాలను హుటాహుటి తరలిస్తున్నారు. పశ్చిమ అల్జీరియాలోని వోరాన్ నగరంలో నేడుకూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఫ్రెంచిపోలీసులకు సైనికులు ముస్లిముల ప్రదర్శకులపై బాష్ప వాయుప్రయోగంచేయవలసి వచ్చింది.

అల్జీర్స్ నగరంలో వేలాది ముస్లిములు ప్రదర్శనలు జరిపారు. ముస్లిం అల్జీరియా వర్ధిల్లాలని వీరు నినాదా లిచ్చారు. దారిలో కనుపించిన కార్లను, యిళ్ళ కిటికీలను వీరు ధ్వంసంచేశారు.

మధ్యాహ్న సమయానికి అల్జీర్స్ నగర మధ్య భాగంలో యూరోపియన్లకు, ముస్లిములకు పోరాటం ప్రారంభమయింది. వెంటనే పోలీసులు ఆ ప్రాంతానికి వచ్చిపరిస్థితిని అదుపులోనికి తెచ్చారు. సైనికులు నేడు కాల్పులు జరిపారు. ఫలితంగా ఉదయం 50 మందికి గాయాలు తగిలాయి.

టీచర్ల కొత్తజీతాలు

(1 వ పేజీ తరువాయి)

వీవింగు ఇన్‌స్ట్రక్టర్లు	50—90	45—120
టంయిలరింగు ఇన్‌స్ట్రక్టర్లు	,,	,,
మ్యూజిక్ టీచర్లు (గ్రేడు రెండు)	40—70	41—85
నూయింగు అండ్ నీడిల్‌వర్క్సు ఇన్‌స్ట్రక్టర్లు	,,	,,
శిక్షణపొందిన ఉత్తీర్ణులుకాని పట్టభద్రులు	70	45—120
శిక్షణ పొందని పట్టభద్రులు	65	45—120

(ఈ స్కేలు ప్రకారం నిర్ణయింప బడినట్లయితే 64 రూపాయలతో ఉద్యోగము ప్రారంభమగును)

ఫిజికల్ డైరెక్టర్లు (బి.ఏ.,ఎల్. టి. వై. ఎమ్. సి. ఎ. డిప్లమో వున్నవారికి)	90—5—160	90—200
ఫిజికల్ డైరెక్టర్ (ఫిజికల్ ఎడ్యుకేషనులో డిప్లమోవున్న పట్టభద్రులు)	75—5—145	90—180
అసిస్టెంటు టీచర్లు (గవర్నమెంటు ట్రయినింగు కాలేజీ,పెంటపాడు)	150—250	150—280
ఉడ్‌వర్క్సులో క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్లు (ట్రైనింగుకాలేజీ,నెల్లూరు)	70—120	75—150
ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తిచేసిన, లేదా ఫెయిలైన ట్రయినింగు పూర్తిచేసిన టీచర్లు	45—190	45—120

తెలంగాణా ప్రాంతములో

ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు	154—275	150—280
ఇంటర్మీడియెట్ ట్రెయిన్డ్ లేదా,అన్‌ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్లు, మాన్యుయల్ ఇన్‌స్ట్రక్టర్లు	130—190	90—200
సెకండరీ గ్రాడ్యుయేట్ టీచర్లు లేదా అన్‌ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్లు	81—130	75—150
క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్లు (ప్రైమరీ స్కూళ్ళలో)	42—81	50—100

సెకండరీ ప్రైమరీ స్కూళ్ళ హెడ్మాస్టర్లకు హెడ్మాస్టర్ల అలవెన్సుకు నెలకు 5 రూపాయిలు యిస్తారు. 500 విద్యార్థులకు ఎక్కువమంది వున్న హైస్కూళ్ళ హెడ్‌మాస్టర్లకు నెలకు 40 500 మందివున్నా తక్కువవుంది విద్యార్థులున్న హైస్కూలు హెడ్మాస్టర్లకు నెలకు 25 రూపాయిలు అలవెన్సు యిస్తారు.

ఇదివరకటి సవరింపబడని, లేదా సవరింపబడిన స్కేళ్ళు పుచ్చుకుంటున్న మిడిల్‌స్కూలు నాన్‌గెజిటెడ్ హెడ్మాస్టర్లకు నెలకు 15 రూ. లు అలవెన్సు ఇస్తుంది రాష్ట్రంలో వున్న సెకండరీ (గ్రేడు ట్రెయినింగు స్కూళ్ళ) హెడ్మాస్టర్లకు నెలకు 25 రూపాయిలు అలవెన్సు పుచ్చుకొంటున్నారు.

గరీబ్ — అరువుకు అవకాశం



"కొద్ది రోజులుగా మన కొట్లో అమ్మకం బాగా పెరుగుతోందే!"

"అంటే అంతా అరువులా పెడ్తున్నారన్నమాట, అవునా!"

"నీ కెలా తెలిసింది, దాదాజీ!"

"అంతేమరి! కొట్టు మూసి వేస్తున్నామని తెలిసినప్పుడు అందరూ వీరసంతగా అప్పులు పెట్టి ఎగవెయ్యాలని చూస్తారు!"

ఇప్పుడు
గోద్రెజ్ షేరపు-రౌండ్
ఆకర్షణీయమైన ప్లాస్టిక్ బరిణెలో వున్నది.

ఎక్కువ లావెండర్ పరిమళము, చాల బాగుగా చిక్కదనము నిలవుండును, సొగసైన దంతం, నీలం, ప్లాస్టిక్ బరిణెలో నున్నది—ఐనను చాలా—సేపు నిలవుండే మీగడ వంటి నురుగును కలిగించే గోద్రెజ్ షేరపు రౌండ్, ఇటు వంటి యితర షేరపు రౌండ్ల కంటె తక్కువ ధర గలది.



ఉచితం
ఒక అపోలో బ్లేడ్ ప్లాస్టిక్ బరిణెలో నున్న ప్రతి గోద్రెజ్ షేరపు రౌండ్‌తో

గోద్రెజ్ శ్రేష్ఠమైన సబ్బులను తయారు చేయును
స్నానమునకు, బట్టలు ఉతుకుటకు—షేరమునకు కూడ

పశువులు ఎక్కువ ఆరోగ్యముగానుండి ఎక్కువ పాలు ఇచ్చుటకు



పశువుల ఆరోగ్యముగా పెరుగుటకు అవసరమయిన ఖనిజములన్నింటిని సూపర్-మిండిఫ్ సమకూర్చును. దీనివలన పశు సంపత్తి వృద్ధి చెంది, ఎక్కువ పాలు గూడా ఇచ్చును. సూపర్-మిండిఫ్ రోజుకు ఒక ఆవుకుగాని లేక ఒక పాడిగేదెకుగాని వాడుటకగు ఖర్చు 4 నుంచి 6 న. పైసలు మాత్రమే.

500 గ్రాములు 5, 10 మరియు 50 కిలోగ్రాముల డబ్బాలలో లభించును.

సూపర్-మిండిఫ్

... సరిపూర్ణమైన ఖనిజాహారము.

ఇండియాలో గ్లాక్సో కంపెనీ వారిచే తయారైనది.

కోళ్ళ పెంపకమునకు మిండిఫ్ మినరల్ పౌల్ట్రీ ఉపయోగకరమని కూడా జ్ఞాపకముంచుకోండి.

ఇప్పటికి అంతా చాల బాగుగా వుంది!

ఫోలుగులు పట్టుకుపోయి తీయడంలో బాధంటూ లేదు...కాగితాలు అన్నీ కలగా పులగంగా కలిసిపోవడంలేదు...ఫైళ్ళతో స్థలమంతా ఆక్రమించుకోవడంలేదు... కాగితాలు కనపడక చిరుబురు లాడటంలేదు; అల్విన్ ఫైలింగ్ కేబినెట్ లు స్థలం తక్కువలో ఎక్కువ వెసులుబాటు వుండేటట్లు అతి జాగ్రత్తగా తయారుచేయబడినవి. గాల్వనైజ్డ్ బాల్ బేరింగ్ లతో ఎక్కడపడితే అక్కడే నిలిచేటట్లుగా తయారుచేయబడినందున డ్రాయర్లు ముట్టుకుంటేనే సాఫీగా వెలుపలికి రావడం, అలా నెట్టగానే లోపలికి పోవడం జరుగుతుంది. కోరినవారికి కంప్రెసర్ లతోగాని లేదా అధునికమైన సస్పెండింగ్ ఫైలింగ్ సిస్టమ్ కు అనువుగా రెయిల్స్ తోగాని ఏది కావాలంటే అది 2, 3 లేదా 4 డ్రాయర్లుగల కేబినెట్ లు లభ్యం కాగలవు. అతి జాగ్రత్తగా ఎన్నుకోబడిన లోహాలతో సాంకేతిక ప్రవీణులైన అల్విన్ పనివారలు హోనియోవారి సహాయ, సహకారాలతో పనిచేస్తూ వున్నందున, మా ఫైలింగ్ సామగ్రిలో అదనపు విశేషాలు అన్నీ కలవు.

పేరెన్నికగన్న శీతకాల మన్నిక

సెల్లింగ్ ఏజంట్లు:

అల్విన్ H హనియో లి.

పి-13, మిషన్ రో ఎక్స్‌టెన్షన్ కలకత్తా-1

బ్రాంచీలు: బొంబాయి, ఢిల్లీ, మద్రాసు, హైదరాబాద్

హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్సు లి.

సనత్‌నగర్, హైదరాబాద్-18.

డిస్ట్రిబ్యూటర్స్, అండ్ డీలర్స్: రఘునాథ్ ట్రేడింగు కార్పోరేషను, మెయిన్‌రోడ్డు, గుంటూరు; అమర్ ఏజన్సీస్, హిందూపూర్; కాంటియా కమర్షియల్ కార్పొరేషన్, 4204 సుబాష్ రోడ్డు, సికింద్రాబాద్; ఆలపాటి రామమూర్తి అండ్ కంపెనీ, హార్డ్‌వేర్ మార్కెట్, విజయవాడ — 1, శంకర్ ఏజన్సీస్, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం.

మదురై కళాశాల వార్షికోత్సవం

మైసూరు గవర్నర్ ప్రసంగం

మదురై, డిసెంబరు 10:— సహనం, సుహృద్భావం, నిజాయితీగా వ్యవహరించటం, పరస్పర గౌరవం ఆధారంగా ఏర్పాటయిన ప్రపంచశాంతి ఒక్కటే ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ప్రమాదాలనుండి తప్పించడానికి ఏకైక మార్గమని మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వాడియార్ నేడు మదురై కళాశాల 72 వ వార్షికోత్సవ సభలో మాట్లాడుతూ ప్రపంచ పరిస్థితిని సమీక్షిస్తూ అన్నారు.

గవర్నరు తన ప్రసంగములో విశ్వవిద్యాలయ నిజమైన విద్య యొక్క ప్రాముఖ్యత నేటి ప్రపంచ క్లిష్ట పరిస్థితులలో ఎంతైనా ఉన్నదన్నారు. నిజమైన విశ్వవిద్యాలయ విద్యలో ప్రాముఖ్యత, విజ్ఞానాభివృద్ధి, సత్యప్రచారం అయినా కూడా మానవ ప్రకృతి అభివృద్ధి పరచటం ప్రపంచంలో సౌఖ్యాన్ని రక్షణను పదిలపర్చ డానికి కూడా సహాయపడాలని ఆయన అన్నారు.

గవర్నరు తన ప్రసంగములో ఇంగ్లీషుభాష స్వతంత్ర సిద్ధికి మన విజ్ఞానవేత్తలు స్వాతంత్ర్య చరిత్ర, ప్రజాస్వామ్య, జాతీయభావం ఇంగ్లండు యూరప్ దేశాలలో ఎలా అభివృద్ధి గాంచినదో తెలుసుకోవడానికి ఉపయోగపడిందనీ, ఇంగ్లీషు భాష యిప్పుడు బోధనా భాషగా వుండటంవల్ల ప్రస్తుత విజ్ఞానాభివృద్ధి, వ్యాప్తి ఎక్కువగా వున్న కాలంలోనూ, ప్రపంచ సంబంధాలు ఎక్కువ అవుతున్నకాలంలోనూ, ఎంతగానో ఉపయోగపడగల దన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధి

ప్రైవేటురంగంపాత్ర ఎంతైనా కలదని మైసూరుగవర్నరు ప్రసంగం

మనదేశ ఆర్థికాభివృద్ధిలో ప్రయివేటు రంగానికి ఎంతయినా ప్రధానపాత్ర కలదని మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వాడియార్ నేడు యిక్కడ రవాణాసంస్థ కార్మికుల ఉద్యోగుల సమావేశములో ప్రసంగిస్తూ అన్నారు.

ఆర్థిక అభివృద్ధి రంగంలో అన్ని విషయాలలోనూ, ప్రభుత్వం నిర్వహించలేనందున విద్య, సాంఘికాభివృద్ధి, ఆరోగ్య రంగాలలో ఉన్నట్లు గానే, అనధికార సహాయం పరిశ్రామికరంగములో కూడా అవసరమని గవర్నరు అన్నారు. ఇప్పుడు దేశంలో ఆర్థికాభివృద్ధికి ప్రయివేటు రంగం నుండి గొప్ప సహాయం లభిస్తున్నదనీ, యజమానికార్మికుల మధ్య మంచి బాంధవ్యం నెలకొల్పబడి నప్పుడు ఇది ఇంకా బాగా నెరవేరగలదనీ ఆయన అన్నారు.

మీనాక్షి దేవాలయ సందర్శనం

మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజేంద్ర వడియార్ నేడు శ్రీ మీనాక్షీదేవి ఆలయాన్ని సందర్శించి, పూజాదికాలను సమర్పించారు.

తేనీటి విందు

విజయనగరం, డిసెంబరు 9:— స్థానిక న్యాయవాది, పురపాలకసంఘ ఉపాధ్యక్షులు శ్రీ గుండాల బదరీనారాయణమూర్తి పంతులుగారు తన కుమారుడు చి. రామచంద్రరావు గారికిన్నీ, శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి మనుమరాలు, శ్రీ బూర్గుల రంగనాథరావు గారి కుమార్తెయు నైన శ్రీమతి జయదేవి గారికిన్నీ జరిగిన వివాహ సందర్భమున గొప్ప తేనీటి విందు జరిపిరి. ఆంధ్రప్రదేశ్ హోంశాఖామాత్యులైన శ్రీ ఎం. నరసింగరావుగారు, అధికారులు, అనధికారులు, అడ్వకేట్లు, వైద్యులు, మొదలగువారు విచ్చేసిరి. శ్రీ మారుతీ భక్తమండలి తరుపున పంచరత్నములు చదివి సమర్పింపబడెను.

దేశంలో పలుచోట్ల రాజాజీజన్మదినోత్సవం

—: x :—

ఆయన సేవాత్యాగాలకు, దూరదృష్టికి శ్రీ రంగా, కె. ఎం. మున్షీ ప్రభృతులజోహార్లు

హైదరాబాద్, డిసెంబర్ 9:— స్వతంత్ర పార్టీ పతాకదినోత్సవం, పార్టీ వ్యవస్థాపకులు శ్రీ రాజగోపాలాచారి జన్మదినోత్సవాల సందర్భంగా నేడు దేశంలో పలుచోట్ల సభలు ఉత్సవాలు జరిగినవి.

అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య రంగా అధ్యక్షతన నేడు హైదరాబాద్‌లోని రంగాభవన్‌లో రాజాజీ జన్మదినోత్సవం జరిపారు.

శ్రీ రాజగోపాలాచారి పరిపాలనా దక్షతకు, ఆయన ప్రతిభకు, పరిశీలనకు ఆచార్య రంగా తమ ప్రసంగంలో జోహారు లర్పించారు.

వ్యక్తుల ప్రాథమిక హక్కులను ప్రభుత్వం నిరంతరం తగ్గించి వేస్తూ ప్రజల ఆర్థిక సాంఘిక రాజకీయ కార్యకలాపా లన్నిటిమీదా నానాటికి అధికంగా నిర్బంధాలు విధిస్తున్న ఈనాడు రాజాజీ బోధనలను మననంచేసి అనుసరించ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు.

దురదృష్టవశాత్తు ఈనాటి ప్రభుత్వం దేశంలో చక్కని ప్రజాస్వామిక సంప్రదాయాలను స్థాపించలేక పోయినదని, ఇకముందు స్థాపించగల దన్న ఆశకూడ లేదని, ఇట్టి పరిస్థితులలో వ్యక్తుల హక్కులను, ధర్మాన్ని ప్రజాస్వామిక సంప్రదాయాలను రక్షించటానికే రాజాజీ ఒక ఉద్యమాన్ని నడిపే భారాన్ని తమపైన వేసికొన్నారని ఆచార్య రంగా అన్నారు. ఇది స్వతంత్రోద్యమ మని, తామంతా ఆ ఉద్యమ సందేశాన్ని దేశంలోని నలుమూలలకు కొనిపోయే సైనికులమని కూడ ఆయన అన్నారు.

శ్రీ ఆర్. వి. సుబ్బారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

బొంబాయిలో

బొంబాయి స్వతంత్రపార్టీ నేటి ఉదయం రాజాజీ జన్మదినోత్సవ సందర్భంగా ఒక ప్రార్థన సభ జరిపింది. శ్రీ కె. ఎం. మున్షీ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఆధ్యాత్మిక రాజకీయ నాయకుడుగా రాజాజీ పాత్రను గురించి వివరించారు. ఆయన చిరకాలం జీవించాలని ప్రార్థించారు.

ప్రభుత్వం స్వేచ్ఛను హరించ బూనినప్పుడు ఆ చర్యలను ఎదుర్కొనటం ఆధ్యాత్మికమైన బాధ్యత అని ఆయన అన్నారు. ఈనాడు ప్రభుత్వం క్రమంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించి వేస్తున్నదని, అందుచేతనే ఆధ్యాత్మికతను మరచి విశృంఖలంగా విహరిస్తున్న అధికార పక్షాన్ని ఎదుర్కొనటానికి రాజాజీ ముందుకు వచ్చారని శ్రీ మున్షీ అన్నారు.

బెంగుళూరులో

రాజాజీ జన్మదినోత్సవం, స్వతంత్రపార్టీ పతాక దినోత్సవాల సందర్భంగా నేటి సాయంకాలం బెంగుళూరులో జరిగిన సభకు ఒరిస్సా మాజీ గవర్నరు, స్వతంత్రపార్టీ నాయకుడు అయిన శ్రీ వి. పి. మీనన్ అధ్యక్షత వహించారు.

రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణతో భారత దేశంలో పరిపాలన కుంటుపడినదని ఆయన ఈ సందర్భంలో అన్నారు.

గాంధీజీ గాని సర్దార్ పటేల్‌గానీ జీవించి వుంటె ఈనాడు కాంగ్రెసు ఇలాంటి విధానాలను అనుసరించి ఉండేదా అని ఆయన ప్రశ్నించారు. వారే జీవించి ఉంటే సోషలిస్టు పద్ధతి సమాజంగానీ, జాతీయకరణ గానీ జరిగేవే కావని శ్రీ మీనన్ వక్కాణించారు.

శ్రీ మీనన్, శ్రీ డి. వి. గుండప్ప, డాక్టర్ బి. కె. నాగూర్‌లు రాజాజీ దూరదృష్టికి, ధైర్యసాహసాలకు జోహారు లర్పించారు. 82 సంవత్సరాలు పూర్తి చేసికొన్న రాజాజీకి బెంగుళూరు పౌరులతరపున శుభాభినందనలు పంపుతూ, ఆయన దేశాన్ని సక్రమ మార్గంలో నడపటానికి ఇంకా పెక్కువర్షాలు జీవించాలని దేవుని ప్రార్థిస్తూ వారు తీర్మానించారు.

అంతకు ముందు మైసూరురాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. శ్రీనివాసన్ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ వి. టి. శ్రీనివాసన్ ధన్య వాదాలతో కార్యక్రమం సమాప్తమైంది.

ప్రి-ప్రొఫెషనల్ కోర్సులలో తప్పిన విద్యార్థులు

పై తరగతిలో చేరడానికి అర్హతలు

హైదరాబాద్, డిసెంబరు 10:— ప్రి—ఇంజనీరింగ్, ప్రి—టెక్నాలజీ, ప్రి—మెడిసిన్, ప్రి—ఎగ్రికల్చర్, ప్రి—వెటర్నరీ పరీక్షలలో ఒకసబ్జెక్టులో మాత్రమే తప్పి మొత్తం మీద 45 శాతం మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు ఆయా కోర్సులపై తరగతులలో చేరవచ్చునని ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రకటించింది.

అయితే ఈవిద్యార్థులు పై తరగతిలో ప్రవేశించడానికి కావలసిన ఇతర యోగ్యతలను కలిగి యుండాలి. విద్యార్థి ఏ సబ్జెక్టులో తప్పాడో ఆసబ్జెక్టులో ప్యాసు అయితేనే పై పరీక్షకు హాజరుకానిస్తారు.

స్థానిక వార్తలు

విజయవాడ, డిసెంబరు 8:— ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అసిస్టెంటు జనరలు మేనేజరు శ్రీ ఎం. ఎం. కదిరేశన్ యిక్కడకు వచ్చిన సందర్భంలో శ్రీ అనుమోలు శేషగిరిరావు వారి గౌరవార్థం విందుచేశారు. ఈ విందు శ్రీరామా హైస్కూలు ఆవరణలో జరిగింది. పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు హాజరైనారు. శ్రీ పొట్లూరి గోపాలకృష్ణయ్య స్వాగతం చెప్పారు విజయవాణిపత్రికాసంపాదకులు శ్రీ పిళ్లెల శ్రీరామమూర్తి ఉపన్యసిస్తూ బ్యాంకులు పారిశ్రామికాభివృద్ధికై తోడ్పడాలన్నారు.

శ్రీ కదిరేశన్ తనకు జరిగిన గౌరవానికి కృతజ్ఞత తెలిపారు.

శ్రీ చింతా సర్వారావు అభినందనలు తెలిపారు.

రాష్ట్రంలో బొగ్గుకొరత

—: x :—

అసెంబ్లీలో శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 10:— రాష్ట్రంలోని పరిశ్రమలకు బొగ్గుసరఫరాలో ఇటీవల బాగా కొరత ఏర్పడిందనీ, కలకత్తాలోని కోల్‌కంట్రోలర్‌తో బొగ్గుకొరత విషయం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

సింగరేణి గనులలో ఉత్పత్తి పెరుగుదల జరిగితేగానీ, ట్రాన్సుపోర్టు సమస్య పరిష్కారమవుతేగానీ, ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమలకు బొగ్గుసప్లయిల పరిస్థితి బాగుపడదని ఈ ఈమధ్యనే కోల్ కంట్రోలర్ తెలిపారన్నారు. ఈవిషయమై ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యల్లమందా రెడ్డి ప్రతిపాదించిన ఒక "కాల్ అటెన్షన్" తీర్మానానికి సమాధానంగా ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు.

శ్రీ యల్లమందారెడ్డి బొగ్గు కొరతకు నెల్లూరు ఇండియా సిరామిక్స్ మూసి వేసిన ఉదంతాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఈ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం 130 వ్యాగనుల బొగ్గుకై సిఫార్సు చేస్తే, కోల్ కంట్రోలర్ 4,6 వ్యాగన్లమాత్రమే మంజూరు చేశారన్నారు. వరంగల్ ఆజంజాహీమిల్లు కూడా తాత్కాలికంగా కొద్దిరోజులు అమధ్య మూసివేసిన సంగతి కూడా ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఈవిషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వ్రాసి తగిన చర్యలు తీసుకొనేటట్లు చూడాలని కోరారు.

శ్రీ సంజీవయ్య బొగ్గు కొరత ఫలితంగా అగస్టు 15 నుంచి మూసివేయక తప్పనిస్థితి ఏర్పడిందని ఇండియా సిరామిక్స్ నోటీసు జారీ చేసిందనీ, ఈవిషయం కలకత్తా కోల్‌కంట్రోలర్ దృష్టికి తేగా, వెంటనే బీహార్, బెంగాల్‌ల నుండి బొగ్గుపంపడానికి గల ఇబ్బందులను తెలియజేశారన్నారు. అయితే పది వ్యాగనుల అడ్‌హాక్ కోటా కంపెనీకి కేటాయించడం, రవాణా ప్రాధాన్యం కలుగజేయడానికి అంగీకరించడం జరిగిందని అన్నారు.

బొగ్గు సప్లయి లేనందున కంపెనీ మూసివేస్తున్నట్లు నవంబర్ 14న మరిఒక నోటీసును కంపెనీ జారీ చేసిందని ముఖ్యమంత్రి అన్నారు. నెల్లూరు కలెక్టర్ తమ నివేదికలో ఆగస్టు 15న ఫ్యాక్టరీ పూర్తిగా మూసివేసినట్లు, తిరిగి సెప్టెంబర్ రెండున తెరిచినట్లు, మరల నవంబర్ 14న మూసివేసినట్లు తెలియజేశారన్నారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ పనిచేయడం లేదన్నారు.

మధ్య ప్రదేశ్ గనులనుండి 15 వ్యాగనుల బొగ్గును ఫ్యాక్టరీకి మంజూరు చేసినట్లు ఇప్పుడు భారతప్రభుత్వం తెలియజేసిందనీ, పాతకోటా పది వ్యాగన్లు పునరుద్ధరించే విషయం పరిశీలనలో ఉందనీ అన్నారు. ఈవ్యవహారం విషయంలో ఇకముందుకూడా శ్రద్ధ తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహాకు అస్వస్థత

షిల్లాంగ్, డిశంబరు 9:— అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నేటిమధ్యాహ్నంనుంచి అస్వస్థతగా వున్నారు. నేటి ఉదయం ఆయన ఆఫీసుకు హాజరయినప్పుడు మామూలుగా కులాసాగానే వున్నారు. మధ్యాహ్నం భోజనానికింటికివెళ్ళినప్పుడు హఠాత్తుగా శరీర ఉష్ణోగ్రత ఎక్కువ అయింది.

ఇంజనీరింగ్ డిప్లొమా పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, డిసెంబర్ 9:— హైదరాబాద్ స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ట్రెయినింగ్ బోర్డు) 1960 ఆగస్టులో జరిపిన సివిల్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ కంప్రెస్డ్ డిప్లొమా పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల తాత్కాలిక జాబితా.

సివిల్ ఇంజనీరింగ్: రెండవ తరగతి: 1, 2, 3, 4, 9, 10.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రెండవతరగతి: 5, 6, 7.

బొంబాయిలో గుజరాత్ క్రూడ్ ఆయిల్ శుద్ధి

దేశానికి అవసరమని మంత్రి శ్రీ మాలవీయా స్పష్టీకరణ

ఢిల్లీ, డిసెంబరు 10:— గుజరాత్‌లో ఉత్పత్తి అయిన క్రూడ్ ఆయిల్‌లో కొంత భాగాన్ని బొంబాయిలో శుద్ధి చేయటం దేశ ప్రయోజనం దృష్ట్యా అవసరమని గనులు, పెట్రోల్ శాఖల మంత్రి శ్రీ కె.డి. మాలవీయా లోక్‌సభలో చెప్పారు.

బొంబాయిలోని పెట్రోలు శుద్ధి కర్మాగారాలకు కావలసిన క్రూడ్ ఆయిల్ దిగుమతికి దేశం ఏటా రు 40 కోట్లు ఖర్చుపెడుతున్నదని, ఈ వ్యయంలో సాధ్యమైనంత విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేయటం ప్రభుత్వ ఆశయమని, గుజరాత్‌నుంచి బొంబాయి నూనెశుద్ధి కర్మాగారాలకు క్రూడ్ ఆయిల్ సప్లయి చేయటంద్వారా ఇది సాధ్యం కాగలదని ఆయన వివరించారు.

గుజరాత్‌లో నిర్మించదలచిన నూనెశుద్ధి కర్మాగారం లక్ష 15 లక్షలు లేక 20 లక్షల టన్నులో ఉంటుందని అది ఎక్కడ నిర్మించేది స్థలం ఇంక నిర్ణయం కాలేదనికూడ ఆయన చెప్పారు. లూనెజ్, అంకాలేశ్వర్‌ల క్రూడ్ ఆయిల్‌ను కలపటానికి వీలున్నదో లేదో ముందు పరిశీలించాలని మంత్రి చెప్పారు.

ప్రభుత్వం సప్లయ్‌చేసే క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేయటానికి బర్మాషెల్ అంగీకరించినదని, అయితే బర్మాషెల్ నూనెశుద్ధికర్మాగార విస్తరణ కార్యక్రమానికి గుజరాత్‌నుంచి ప్రభుత్వం సప్లయి చేసే క్రూడ్ ఆయిల్‌కు ఏలాంటి సంబంధం లేదనికూడ శ్రీ మాలవీయా ఈ సందర్భంలో వివరించారు.

కలకత్తావద్ద కొత్త నగర నిర్మాణం

రాష్ట్ర అసెంబ్లీ సభ్యులకు పథకం సమర్పణ

కలకత్తా, డిశంబరు 10:— కలకత్తా దగ్గర 220 కోట్ల రూపాయల ఖర్చుతో, ఒక నూతన నగరాన్ని నిర్మించడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రూపొందించిన పథకాన్ని నిన్న రాష్ట్ర శాసనసభ సభ్యులకు పంచిపెట్టింది. కలకత్తాలో క్రిక్కిరిసి ఉన్న జనాభాకు మరింత స్థల సౌకర్యాలు కలిగించడం కోసం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ పథకాన్ని తయారు చేసింది.

బొంబాయి బస్సుల ట్రాముల పనివారి సమ్మె బెదిరింపు

బొంబాయి, డిశంబరు 9:— బొంబాయి మునిసిపాలిటీకి చెందిన బస్సుల ట్రాముల పనివారు రేపటినుంచి సమ్మె ప్రారంభించ గలమని అల్టిమేటం ఇచ్చారు. డ్రైవర్ల అశ్రద్ధవల్ల ప్రమాదాలు జరిగినట్లు ఋజువైనట్లయితే బస్సులకు ట్రాములకు సంభవించిన నష్టం తాలూకు పరిహారం వారివద్దనుంచి వసూలు చేయగలమని బొంబాయి ఎలక్ట్రిక్ సప్లై, ట్రాన్స్‌పోర్ట్‌వారు ఇటీవల అమలు చేసిన ఒక ఉత్తర్వును పురస్కరించుకుని పనివారు పై అల్టిమేటం ఇచ్చారు. 22,000 మంది పనివారుయిచ్చిన ఈ అల్టిమేటంను పనివారి సంఘం ప్రసిడెంట్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేటి సాయంత్రం ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

72 రైల్వే స్టేషన్లలో గొట్టపు బావుల పంపులు

డివిజనల్ సూపరింటెండెంటు వివరణ

గుంటూరు, డిసెంబరు 10:— స్థానికంగా మంచినీటి సదుపాయంలేని దక్షిణ రైల్వేలో విజయవాడ డివిజనుకు చెందిన 72 రైల్వే స్టేషనులలో గొట్టపు బావుల పంపులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని, విజయవాడ డివిజనలు సూపరెటెండెంటు శ్రీ టి. ఎస్. పార్థసారథి విజయవాడ డివిజన్ సంప్రదింపు రైల్వేవినియోగదార్ల సలహాసంఘ సమావేశం ఇక్కడ డిసెంబరు 6 న జరిగినప్పుడు వెల్లడించారు.

స్టేషన్లలో విద్యుచ్ఛక్తి ఏర్పాట్లు ఒక నిర్ణీత కార్యక్రమం ప్రకారం జరుగుతున్నది. తడ, పదివేదల స్టేషనులలో పని పూర్తి కావచ్చింది.

గుంటూరులో ఒక టెలిఫోనుతో ఎంక్వయిరీ ఆఫీసు నెలకొల్పుతున్నారు.

నిడదవోలు, నర్సపూరు సెక్షన్‌లో ఇప్పుడు నడిపే స్టీమురైళ్ళకు బదులు డీసిల్ రైలుకార్లు నడిపే విషయం పరిశీలనలో ఉంది. త్వరలోనే ఖరారు చేస్తారు.

రాజమండ్రి, ఏలూరు, ప్లాటుఫారములపై కప్పులు నిర్మించాలనీ, రాజమండ్రి స్టేషను ముందు ప్రాంతం సిమెంటు కాంక్రీటు చేయించాలనీ, గూడూరులో ఎంక్వయిరీ ఆఫీసు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఈ సమావేశంలో ముఖ్యమయినవి.

నర్సపూరు, పాలకొల్లు గూడ్సు షెడ్డులకు పెళ్లై కాంక్రీటు సిమెంటు చేస్తారు.

సంగంజాగర్లమూడి స్టేషనుకు విద్యుచ్ఛక్తి ఏర్పాట్లు, మోదుకూరులో ప్రయాణికుల విశ్రాంతిగది, ఏర్పాటు చేస్తారు. తెనాలి గూడ్సు షెడ్డు రోడ్డుమీద దీపాలు ఏర్పాటుచేసే ప్రతిపాదన వుంది.

సలహాసంఘ సభ్యులు చేసినసూచనలలో అన్ని స్టేషనులలోనూ త్రాగేనీరు సరఫరా చేయాలనీ, వాగన్ల రిజిస్ట్రేషన్‌రుసుం సరిగాతిరిగి చెల్లించాలనీ మొదలైన విషయాలు ఉన్నాయి.

తెనాలి అర్బన్ బ్యాంక్ ఎన్నికలు

తెనాలి, డిసెంబరు 7:— తెనాలి అర్బన్‌బ్యాంకు కార్యవర్గ సమావేశం ఎం. ఎం. పూడి నిజ్జయ్యగారి అధ్యక్షతన జరిగింది. రెడ్డిం వీరయ్య అధ్యక్షులుగా, పిడ్డిపేని వెంకయ్య ఉపాధ్యక్షులుగా, వెంకటాపతి నిజ్జయ్యగారు కోశాధికారిగా ఎన్నికైనారు.

రేడియో

మంగళవారం, డిశంబరు 13
శక. 1882 మార్గశిర 22

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని: 7—00 తె. వా., 7—15 పిరాల వెంకటేశ్వర్లు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 పేరంటం, 1—30 లలిత సంగీతం ఎ. కమలాదేవి: ఆడుదామే, విశాలాంధ్ర, పి. లీల: రాష్ట్రంలో ఏహో పాటలు, ప్రణయ, 1—50 తె. వా., 3—30 ఎస్. కె. దొరైకణ్ణు: నాదస్వరం, 3—45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే), 4—15 వాతావరణ సూచన. సాయంత్రం: 6—30 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాహిత్యసంచిక (హైదరాబాద్‌నుండి రిలే), 7—45 బొమ్మరిల్లు పాటలు, 8—00 పిరాల వెంకటేశ్వర్లు, 8—30 కల్పలత: శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా., 9—15 పునశ్చరణ — సంగీతశిక్షణలో చెప్పిన కీర్తనలు, 9—30 హైదరాబాద్ రిలే, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 406.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడ రిలే, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఆర్. జి. హానాపర్: దిల్‌రుబా ఆషిర్ ఫైజ్. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 ఆర్. జి. హానాపర్: దిల్‌రుబా వట్ టీప్: 1—15 కన్హయలాల్: ఘజల్, 1—30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 1—50 తె. వా 2—00 కన్హయలాల్: ఘజల్, 2—10 ఉ. వా, 2—20 పాఠశాలలకు ఉర్దూ) 2—50 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కన్నడ శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 మరాఠీ శ్రోతలకు భక్తిగీతం, 7—30 సాహిత్య సంచిక స్వీయకవిత: ఆరిపిరాల విశ్వం, కథానిక: బి. సరస్వతీదేవి, 7—45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7—50 ప్రసంగము (ఉర్దూ), 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఆర్. జి. హానాపర్: దిల్‌రుబా, 8—45 లక్ష్మీశంకర్: ఠుమ్రీ, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 చీకటి కోణాలు నాటిక రచన: త్రిపురనేని గోపీచంద్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ రిలే, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ రిలే, 2—10 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2—20 ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ రిలే, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ రిలే, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ రిలే, 7—45 రాగ లక్షణం: తోడి, 8—00 హైదరాబాద్ ఎ రిలే, 9—15 ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ, 9—30 హైదరాబాద్ ఎ రిలే, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 కె. ఎస్. రామసుబ్రహ్మణ్యం: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 భజన కీర్తనలు, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—10 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 ఎస్. రామచంద్రన్, 7—15 త. వా., 7—30 చిత్రగానం, 7—45 శీర్కాళి గోవిందరాజన్, జె. రామయ్య: వయొలిన్, టి. రంగనాథన్: మృదంగం, 9—00 సంగీతమాల, 9—15 హిందీ పాఠము: పి. వి. వలపతీశ్వరరావు, 9—30 తిరుచ్చిరిలే, 10—00 సంగీతామృతం, ఎమ్. వి. వరాహస్వామి: గోటువాద్యం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ రిలే, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ రిలే, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ రిలే, 1—30 ఆం. వా., 1—40 గాన మంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 మద్రాస్ ఎ రిలే, 6—20 జయలక్ష్మి రామస్వామి, 7—00 తె. వా., 7—15 గోటువాద్యం: నిలయవిద్వాంసుడు, 7—30 తిరుచ్చి రిలే, 7—45 మద్రాస్ ఎ రిలే, 9—00 ఆం. వా. 9—30 బి. కృష్ణమూర్తి: ఆర్. వేదవల్లి, 10—00 మద్రాస్ ఎ రిలే, 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు రేడియో

హైదరాబాదు, డిశంబరు 10:— ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంనుంచి డిశంబరు 13 రాత్రి 9—30 గంటలకు శ్రీ గోపీచంద్ వ్రాసిన 'చీకటి కోణాలు' నాటిక ప్రసారం అవుతుంది. ఈ కార్యక్రమం విజయవాడ కేంద్రంనుంచి కూడా వినవచ్చును.

శ్రీ రేవతి శరన్ శర్మ వ్రాసిన కుళ్ సిపాహీ అనే ఉరుదు నాటికకు అనుసరణ అయిన తెలుపు నలుపు అనే నాటికను హైదరాబాదు కేంద్రంవారు డిశంబరు 15వ రాత్రి 9—30 గంటలకు ప్రసారం చేస్తారు. ఈ కార్యక్రమం హైదరాబాదు, విజయవాడ, మద్రాసు—బి కేంద్రాలనుంచి వినవచ్చును.

హైదరాబాద్, డిసెంబరు 10:— మధ్యప్రదేశ్‌కు చెందిన 400 మంది వ్యవసాయదారుల బృందం తమ భారత దర్శన పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్ చేరారు.

నల్లులు మొదలగు గృహ కీటకములు, నివారణకు



బగ్‌మార్

దొరకుచోటు: భారత్ పల్వరైజింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్.
689, తిరువత్తియూరు హైరోడ్డు, మద్రాసు—19.

ప్రకటన

ప్రభుత్వ ముద్రణాలయం—కర్నూలు.

కర్నూలులోని ప్రభుత్వ ముద్రణాలయం క్రింద పేర్కొనబడిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. సీనియర్ మెషిన్ మైండర్లు:— స్కేలు రూ 50—2—64—3—83.
ఖాళీలు — 4.
యోగ్యతలు:—
(అ) అన్నివిధములైన మెషినులను నడుప గలిగి వుండవలెను.
(ఆ) కలర్, హాఫ్‌టోన్ పనులతోసహా అన్ని విధములైన పనులను సిద్ధముచేయగలిగి వుండవలెను.
2. జూనియర్ మెషిన్ మైండర్లు:— స్కేలు రు 41—2—65
ఖాళీలు — 13.
యోగ్యతలు:—
(అ) అన్నివిధములైన మెషినులను నడుప గలిగి వుండవలెను.
(ఆ) హాఫ్‌టోన్ బ్లాకులతోసహా సింగిల్ కలర్ పనులను సిద్ధముచేయుటు, ప్రింట్ చేయుట తెలిసివుండవలెను.
3. శేయరుస్టన్ మరియు ఫార్మ్ కేరియర్లు:— స్కేలు రు 41—2—65
ఖాళీలు — 53
యోగ్యతలు:—
(అ) అన్నివిధములైన మెషినులపై షీట్లు అందించుట బాగా వచ్చియుండవలెను. రోలర్లు వాష్‌చేయుటకు మరియు ఫారమ్సును మోయగలిగి వుండవలెను. మెషిన్ క్రమములకు సూచనలు అనుభవం వుండుటలో మెషిన్ మైండర్లకు తోడ్పడవలెను.
4. జూనియర్ బైండర్లు:— స్కేలు రు 41—2—65.
ఖాళీలు — 43.
యోగ్యతలు:—
(అ) అకవుంట్ పుస్తకములతోసహా అన్ని విధములైన బైండింగు పనులు చేయుటలో ప్రత్యక్ష అనుభవము కలిగి వుండవలెను.

ఈఅన్ని ఉద్యోగములకు అభ్యర్థుల వయస్సు వారి నియామకపు తేదీనాటికి 30 సం. లకు లోపుగా నుండవలెను. మూడవ ఫారం చదివిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

దరఖాస్తులను కర్నూలులోని ప్రభుత్వ ముద్రణశాల అసిస్టెంటు డైరెక్టరు గారికి 31—12—60 తేదీవరకు, అంతకుపూర్వం గాని దాఖలుచేయవలెను. దరఖాస్తులతోపాటు అభ్యర్థి వయస్సు, విద్య, సాంకేతిక యోగ్యతలు అనుభవం మొదలైన విషయములను తెలుపు సర్టిఫికెట్ల యొక్క ప్రతులను జతపరచవలెను. దరఖాస్తులను తెల్లకాగితంపై వ్రాయవలెను. వాటిలో అభ్యర్థి యొక్క కులము, జాతి, జన్మస్థానం, మాతృభాష, పూర్తి చిరునామాకు సంబంధించిన వివరములను పేర్కొనవలెను. ఇంటర్వ్యూ లేదా పరీక్షకు ఎన్నిక చేయబడిన అభ్యర్థులు అందునిమిత్తం తమస్వంత ఖర్చుతో కర్నూలులో హాజరుకావలెను. జులై నెలలో చేయబడిన యీ ఆఫీసు ప్రకటన అనుసరించి పై ఉద్యోగములకు దరఖాస్తుచేసిన వారు మరల దరఖాస్తుచేయవలసిన అవసరములేదు.

(సం) ఆర్. సిద్దిక్,
స్పెషల్ ఆఫీసర్.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

రాయపూరు లోకో షెడ్డువద్ద 1—1—61 నుంచి 31—3—62 వరకు 15 మాసములు బొగ్గుపని నిర్వహించే నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

2. కంట్రాక్టుకు కావలసిన ధరావతు సొమ్ము రు. 1,000—

3. టెండర్లు నిర్ణీత ఫారములలోనే పంపవలెను. పదిరు ఫారములు 12—12—60 నుంచి 23—12—60 వరకు గుంటకల్ డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) వద్ద అమ్మకమునకు లభించును.

4. టెండర్లు పెట్టదలచినవారు టెండరు ఫారంల ఖరీదు క్రింద రు. 3 (వాపసు చేయబడదు) డివిజనల్ పే మాస్టరు, దక్షిణ రైల్వే గుంటకల్లుకు చెల్లించవలెను.

5. ధరావతు సొమ్ము గుంటకల్లులోని డివిజనల్ పే మాస్టరుకు 27—12—60 12 గం. లోగా చెల్లించవలెను.

6. టెండర్లు డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) దక్షిణరైల్వే గుంటకల్లుకు.— 28—12—60 మ. 12 గం. లోగా అందునట్లు పంపవలెను.

7. టెండర్లు 28—12—60 మ 3 గం. తెరువబడును.

8. ఏ టెండరునుగాని, ప్రతి టెండరునుగాని ఎట్టి కారణములు తెలుపకుండానే నిరాకరించుటకు గుంటకల్లులోని డివిజనల్ సూపరింటెండెంటుకు హక్కుకలదు.

డివిజనల్ సూపరింటెండెంటు.
గుంటకల్లు, 6—12—60.

కాలానికంటే ముందడుగు

భారత చేనేత పారిశ్రామికుడు సుప్రసిద్ధ కళాస్రష్ట. తను మనస్సులో ఊహించుకొన్న దానిని చేతులలో చేసితీరగల ప్రతిభావంతుడు. సర్వదా క్రొత్త క్రొత్త వాటికోసం ప్రయత్నిస్తూనే వుంటాడు.

చేనేత పారిశ్రామికులకు సహాయంచేసే నిమిత్తమై హాండ్‌లూమ్ బోర్డు కొన్ని సర్వీసు సెంటర్స్‌ను నెలకొల్పింది. ఇక్కడ క్రొత్త క్రొత్త డిజైనులను తయారుచేసి, అద్దకాలను పరీక్షించి, నమూనాలకై వాటితో క్రొత్త క్రొత్త రకాలను నేయిస్తారు. ఇంతవరకు 6,672 డిజైనులు సరఫరా చేయబడినవి. 3,053 రకాల అద్దకాలు పరీక్షించబడినవి. 5,130 నమూనాలు తయారుచేయబడినవి.

చేనేత వస్త్రాలు

మన ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక పరిశ్రమ

DA 60/348

కొయ్యవస్తువుల పరిశ్రమలు

వేతననిర్ణాయకసంఘం నియామకం

హైదరాబాద్, డిసెంబరు 8:—

కొయ్యవస్తువుల పరిశ్రమలలో కార్మికులకు కనీస వేతనం నిర్ణయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ విచారణజరిపి ప్రభుత్వానికి సలహా ఇస్తుంది. పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరు శ్రీయుతులు బి. నరసింహారావు, లేబర్ ఇన్స్పెక్టర్, ప్రభుత్వ సభ్యులు శ్రీ యం. యస్.ఆర్. యం. వెంకటేశ్వరరావు(యజమానుల సంఘ సభ్యులు) శ్రీ ఆర్. వి.వాస్. కె. హనుమంతప్ప (కార్మికులతరఫున) సభ్యులుగా ఉంటారు. మహబూబ్‌నగర్ ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ ఈ సంఘ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. కమిటీ ప్రధాన కార్యాలయం హైదరాబాదులో ఉంటుంది. ఈ కమిటీ ఏర్పడిన తేదీ నుంచి రెండు నెలలలోపల నివేదికను ప్రభుత్వానికి అందజేయాలి.

ఆంధ్ర జాతీయ కళాశాల స్వర్ణోత్సవాలు

బందరు, డిసెంబర్ 9:—

1907వ సంవత్సరమున బందరుపట్టణ ప్రముఖులగు కీ.శే. శ్రీ కోపల్లె హనుమంతరావు, డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు ప్రభృతులచే స్థాపింపబడి 1910వ సంవత్సరము నుండి నడుపబడుచున్న ఆంధ్ర జాతీయ కళాశాల 50 సంవత్సరముల జీవితమును పూర్తిచేసి స్వర్ణోత్సవములను జరుపుకొనుచున్నది.

భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యసంపాదనకై యీ శతాబ్దమున జరిగిన జాతీయోద్యమములో నీ కళాశాల ఒక గణనీయమగు స్థానమును ఆక్రమించినది. అసాధారణ మేధాసంపన్నుడును, స్వార్థత్యాగియు, ఉత్తమశ్రేణికి చెందిన దేశభక్తుడును అగు శ్రీ కోపల్లె హనుమంతరావుగారి ఆధ్వర్యమున నీసంస్థ వ్యవసాయమునకును, పరిశ్రమలకును అనువగు విద్యను బోధించుచు, చేతిపనులకు, లలితకళలకు, దేశభాషలకు, జాతీయ భావములకు, శీలనిర్మాణమునకు ప్రాధాన్యము నిచ్చు స్వతంత్రమగు జాతీయ విద్యాలయముగ వెలసెను. గాంధీజీ, సరోజినీదేవి, శివస్వామిఅయ్యర్, శంకరన్‌నాయర్, అనిబిసెంటు, సి.పి. రామస్వామిఅయ్యర్ మొదలగు జాతీయ నాయకులయు, విద్యావేత్తలయు ఆమోదమును, ఆశీస్సులను పొంది దేశమంతటిలోను ప్రప్రథమముగ సమగ్రమగు జాతీయ విద్యావిధానము ఇచట రూపొంది ఆచరణలోకి వచ్చినది అను కీర్తిని ఆంధ్రదేశమునకు, బందరు పట్టణమునకు నీసంస్థ సంపాదించినది.

ఎందరెందరో కవులు, చిత్రకారులు, శిల్పులు, సాంకేతిక కళానిపుణులు, ఇంజనీర్లు ఇచట శిక్షణపొంది దేశమంతటను వ్యాపించియున్నారు. ఎందరెందరో వదాన్యులు ఈసంస్థ ఆదరాభిమానములను జూపి భూములను, ధనమును పరికరములను ఇచ్చి తోడ్పడినారు. ఈనాటి రాజకీయరంగమున నెందరో ప్రముఖ నాయకులెందరో గతమున నీ సంస్థకు సంబంధించినవారే. శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావు, శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు, శ్రీ ప్రమోద కుమారచటర్జీ, స్వర్గీయ శ్రీ అడివి బాపిరాజు మొదలగు ప్రతిభావంతులెందరో ఈ కళాశాలకు అధ్యక్షులుగ నుండి ఆయా కాలముల కనువుగ దీనిని తీర్చిదిద్ది అలంకరించియుండిరి. దేశస్వాతంత్ర్యపు పోరాటములో నెందరనో దేశభక్తులను తయారుచేసి యీసంస్థ అనేకవిధముల దేశసేవ యొనర్చినది. బ్రిటిషు పరిపాలనలో ప్రభుత్వము నుండి యెట్టి ఆదరము లేకపోయినను జాతీయనాయకుల అభిమానముతో, ప్రజాబలముతో స్వతంత్రముగ నిలిచి విద్యారంగమున విశిష్టమగు స్థానమును సంపాదించినది. మాతృసంస్థ యగు జాతీయ కాంగ్రెసుతోపాటు కొన్నిసమయములయందు కష్టములపాలై నామమాత్రావశిష్టమైనను ఏర్పడినప్పుడు జాతీయనాయకుల ఆదేశముల ననుసరించి కుటీరపరిశ్రమలను ప్రోత్సహించుటకును, ఖద్దరు ఉద్యమమును వ్యాప్తి పొందించుటకును, గ్రామ పునర్నిర్మాణమునకు నవసరమగు శిక్షణ నిచ్చుటకును, వార్ధా విద్యావిధాన బోధనాలయముగను రూపాంతరమును పొందుచు తనవిధిని నిర్వర్తించుచునేయుండెను.

దేశము స్వతంత్రమై ప్రభుత్వము జాతీయ నాయకుల హస్తగతము కాగా, దేశమునందలి విద్యావిధానమంతయు జాతి సంప్రదాయములకు, ఆశయములకు, ప్రస్తుతావసరములకు అనువగు జాతీయవిధానముగ మార్చబడనున్న సమయమున 1949వ సంవత్సరమున ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు అనుబంధమగు కళాశాలగ మారి యీనాటి జాతీయ విద్యావ్యాప్తికి పూనుకొనినది. వ్యవసాయమునకు ప్రాధాన్యమిచ్చుచు, నూతన విధానము ననుసరించి ప్రీ యూనివర్సిటీ, మూడేండ్ల డిగ్రీకోర్సుల నేర్పరచి (బి. ఏ., బి. ఎస్‌.సి. కాంప్. కోర్సులను), అందుల కవసరమగు భవనములను నిర్మించి, పరికరములను సేకరించి, యువజనులకు ఉన్నతవిద్య నభ్యసించ నవకాశము లెక్కువ చేయ ప్రయత్నించుచున్నది. త్వరలో "వ్యవసాయము"ను, తత్వశాస్త్రమును గూడ బోధనా విషయములుగా నేర్పరుపదలచి ఆంధ్ర యూనివర్సిటీవారి అనుమతి కోరబడినది. ఈవిధముగా సంస్థాపకుల ప్రధానాశయముల నన్నిటిని సఫలీకృత మొనర్చుటకు కనువుగా విద్యాలయము తీర్చి దిద్దబడుచున్నది.

ఈకళాశాలతోబాటు యంత్రాగారమున కనుబంధించిన పారిశ్రామిక పాఠశాలయు, సంస్కృతభాషకు ప్రాధాన్యము నిచ్చు ఓరియంటల్ హైస్కూలును గూడ నీ సంస్థ పాలకవర్గమువారు నిర్వహించుచున్నారు. ఆంధ్ర రాష్ట్రమునకు—ముఖ్యముగా బందరు పట్టణమునకు—ఖ్యాతినార్జించి 50 సంవత్సరములుగ నీప్రాంత ప్రజలకు, యువకులకు విద్యారంగమునను, ఇతర విధములను సేవ నొనర్చుచున్న ఈసంస్థ స్వర్ణోత్సవమును జరుపు ప్రయత్నమునకు అన్నివిధముల సహకరించి ఉద్యమము జయప్రదమొనరింపుట ఈపట్టణ పౌరుల ముఖ్యకర్తవ్యము. స్వర్ణోత్సవ సందర్భమును పురస్కరించుకొని, స్వర్ణోత్సవ భవనము నొకదానిని నిర్మింప నిశ్చయించబడినది. ఇది విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమములకు, సమావేశములకు అత్యంతము అవసరము. స్వర్ణోత్సవనిధికి పురజనులెల్లరు విరాళముల నిచ్చి స్వర్ణోత్సవమును జయప్రదమొనర్చి ఈజాతీయ విద్యాసంస్థయొక్క పురోభివృద్ధికి తోడ్పడ నర్థించుచున్నామని స్వర్ణోత్సవ సంఘం పక్షాన అధ్యక్షులు, కాశీపట్నపు నరసింహమూర్తి, కార్యదర్శి: శ్రీ ముత్తరుముల గుడిమెళ్ళ వరదాచార్యులు, సెక్రటరి, కౌన్సిల్ అండ్ గవర్నింగ్ బాడీ, ఆంధ్ర జాతీయ విద్యాపరిషత్, ఉపాధ్యక్షులు: శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ బహదూర్—కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు, డాక్టరు రాళ్ళపల్లి అచ్యుతరామయ్య, సన్నాళి వేణుగోపాలరావు, బందరు పురపాలక సంఘాధ్యక్షులు, నేతి నారాయణమూర్తి. సహాయ కార్యదర్శులు: డా. చిలంకుర్తి రామస్వామి నాయుడు, మొదలి శివకామయ్య, ప్రిన్సిపాల్, ఆంధ్ర జాతీయ కళాశాల, కోశాధికారి: పురాణం వెంకట రామకృష్ణశాస్త్రి, విజ్ఞప్తి చేస్తున్నారు.

అభిప్రాయాలు

డాక్టర్ ఆనందకుమారస్వామి (1912)లో "జాతీయ విద్యాసంస్థలలో ప్రత్యేకత గలవి బోల్‌పూర్ శ్రీ రవీంద్రనాథ్‌స్కూలు, మచిలీపట్టణం కళాశాల, హరిద్వార్ గురుకుల."

శ్రీ బిపిన్‌చంద్రపాల్ (1919లో):—"ప్రారంభమైన అనేక జాతీయ సంస్థలలో కష్టాలను ఎదుర్కొని నిలిచి, జయప్రదంగా జాతీయ విద్యా ఆశయాల నిర్వహణకు కృషిచేసిన సంస్థ మచిలీపట్టణం ఆంధ్ర జాతీయ కళాశాల."

మహాత్మాగాంధి (1921లో): "రెండురోజుల ఈమహా విద్యాసంస్థ పవిత్రస్థలంలో గడిపాను. విధానం, నిర్వహణా సమర్థత, త్యాగం మూర్తీభవించి ఉన్నవి. భారతీయుణ్ణిగా దీనినిచూచి గర్విస్తున్నాను."

సరోజినీదేవి (1951)లో:— "జాతీయ సమైక్యతయూ, ఉన్నతరంగాలలో జాతీయతా స్వయం అవసరాన్ని బోధించే ఒక సజీవసంస్థ కనిపించింది."

ఆంధ్ర మంత్రులకు పౌర సన్మానం

ఒంగోలు కౌన్సిల్ నిర్ణయం

ఒంగోలు, డిసెంబరు 7:—

ఈ నెల ఒకాదున జరిగిన మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సహకార శాఖామంత్రి శ్రీ సన్నారి ఒంగోలుకొచ్చే గారలకు 19వ తేదీన పౌరసన్మానం జరుపుటకు తీర్మానించబడెను.

19 వతేదీ ఉదయం ప్రారంభం కానున్న ... శ్రీ సంజీవయ్య, శ్రీ ఒంగోలుకొచ్చేగారలు ఇక్కడకు రానున్నారు.

చైర్మన్ శ్రీ ... నారాయణరావు మునిసిపల్ కౌన్సిల్ సమావేశమునకు అధ్యక్షత వహించారు. (ఆం. వి.)

ఆల్విన్ మెటల్ వర్క్సు వ్యవహారం

హైదరాబాద్, డిసెంబరు 8:—

ఆల్విన్ మెటల్ వర్క్సులో మెజారిటీ షేర్లు తిరిగి కొనడానికి ఎస్టిమేట్సు కమిటీ చేసిన సిఫార్సు లను ప్రభుత్వం పరిశీలించిందనీ, ప్రస్తుతస్థితిలో ప్రభుత్వం ఆ కంపెనీని తీసుకోరాదని నిర్ణయం చేయడం జరిగిందనీ ప్రణాళిక శాఖా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీ యల్లమందారెడ్డి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి తరఫున శ్రీ రంగారెడ్డి సమాధానమిస్తూ కంపెనీని ప్రభుత్వసంస్థగా ప్రస్తుతపరిస్థితులలో మార్చడం వాంఛనీయం కాదన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా హైదరాబాద్ ఏజెన్సీస్ లిమిటెడ్‌తో ఒక కొత్త ఒప్పందాన్ని త్వరలో ప్రభుత్వం చేసుకోదలచిం దన్నారు. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు యాజమాన్యాన్ని ప్రభుత్వం ఎందుకు తీసుకోరాదని అడగ్గా, ప్రణాళికా మంత్రి కంపెనీ నిర్వహించే కార్యకలాపాలలో బస్సుల బాడీల నిర్మాణం ఒకటే మాత్రమే నన్నారు.

ఈ కంపెనీలో ప్రస్తుతం ప్రభుత్వానికి నూటికి 49.3 షేర్లు ఉన్నవని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రహీంపుట్‌బాల్ కోచింగ్ స్కూలు

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్‌కు 1959 జూన్‌లో రహీమ్ ఫుట్‌బాల్ కోచింగ్ స్కూలు చైర్మన్ ఆర్థిక సహాయానికై దరఖాస్తు చేసిందనీ, అయితే ఆసంఘం స్పోర్ట్సు కౌన్సిల్‌కు అనుబంధ సంస్థ కానందువల్ల, వారి కోరిక అంగీకరించ వీలుకాలేదని విద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావు అన్నారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఈ సమాధానం చెప్పారు.

స్పోర్ట్సు కౌన్సిల్ సలహా ప్రకారం, కోచింగు స్కూలు ఆంధ్ర ప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ద్వారా కౌన్సిల్‌కు సాలీనా గ్రాంటుకు తిరిగి దరఖాస్తు పంపిందనీ, కౌన్సిల్ పరిశీలిస్తున్నదనీ, దరఖాస్తును అనుకూలంగా కౌన్సిల్ పరిశీలించగలదని హామీ ఇస్తున్నానని మంత్రి అన్నారు.

హైదరాబాద్‌లో నాటకకళపై గోష్ఠి

హైదరాబాదు, డిశంబరు 8:—

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారి ఆధ్వర్యమున డిశంబరు 12, 13, 14, 15 తేదీలలో నాటక గోష్ఠి మకరంజాహి రోడ్డునందుగల ఎగ్జిబిషన్ థియేటర్‌లో జరుగును. ఈగోష్ఠి డిశంబరు 12న సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుంది. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు స్వాగతం చెప్తారు. కన్వీనర్ శ్రీ ఎ. ఆర్. కృష్ణ నివేదిక చదివాక పద్మశ్రీ స్థానం నరసింహారావు అధ్యక్ష ప్రసంగం చేస్తారు. శ్రీ ఆమంచర్ల చౌదరి ప్రారంభోత్సవ ఉపన్యాసం ఇస్తారు. శ్రీ ఎల్. ఎన్. గుప్త అభినందనలు చెప్తారు. నాజరు దళం వారు బొబ్బిలియుద్ధం బుర్రకథ చెప్తారు. పీసపాటి బృందంవారు పాండవోద్యోగ విజయం నాటకం ప్రదర్శిస్తారు. పద్యాలుగల తేదీన తిరిగి చర్చలు జరుగుతయి. అకాడమీ ఇచ్చిన ఫెలోషిప్పులను అభ్యర్థులకు విద్యామంత్రి బహూకరిస్తారు. నాటకాలు ప్రదర్శిస్తారు. చివరిరోజున ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ముఖ్య అతిథిగా సభలో పాల్గొంటారు.

విశాఖపట్నం బీచి అభివృద్ధి

గవర్నరుకు విజ్ఞప్తి

విశాఖపట్నం, డిసెంబరు 9:—

విశాఖపట్నం బీచిని అభివృద్ధి చేయవలసిందిగా కోరుతూ, ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్‌కు ఒక విజ్ఞప్తిని ... వారు ... సమర్పించ జరిగింది.

బీచి సమీపమునున్న కోస్టు బాటరీ యూనిట్‌ను అక్కడనుంచి తొలగించి, వేరేచోట స్థాపించవలసిందిగా కోరారు.

గవర్నరుగారిని విశాఖపట్నంలోని పిచ్చిఆసుపత్రిని తరలించవద్దని కోరారు.

విశాఖపట్నం జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎం. వి. భద్రం విజ్ఞప్తిని సమర్పించారు. వరాహ, తాండవ, గోస్తని, శారద నదులకు రిజర్వాయర్లు నిర్మించి, నీటివనరులు సక్రమంగా ఉపయోగించవలసిందిగా కోరారు. తద్వారా, 100,000 ఎకరాలభూమికి లాభం పొందుతుంది. ఆ విజ్ఞప్తిలో విశాఖలో ఒక స్టీలు ఫ్యాక్టరీని, రంగులు, మోటారు కార్లు, బియ్యంమిల్లు సదుపాయములు, జనుపనార, క్రైన్ వీల్, సింగాణీ, జీడిపప్పు మొదలైన పరిశ్రమలు స్థాపించే అవకాశాలను గురించికూడా పేర్కొన్నారు.

మోమిన్‌పేట ఉపాధ్యాయుల గోష్ఠి

హైదరాబాదు, డిసెంబరు 9:—

మామూలు పాఠ్య క్రమంతో సంబంధం లేని దినోత్సవాలు, వారోత్సవాలు విపరీతం కావడం, గ్రామాలకు వచ్చే పెద్దమనుష్యుల, అధికారుల ఉపన్యాసాలు ఏర్పాటుచేయడంవల్ల పాఠశాలల పనులకు నిరంతరంగా అంతరాయం కలుగుతున్నదని "రోజువారీ కార్యక్రమం — ఉపాధ్యాయులు" అనే విషయంపై మోమిన్ పేటలో గత శుక్రవారంనాడు హైదరాబాదుజిల్లా ప్రభుత్వోపాధ్యాయుల మోమిన్‌పేట సమితి అధ్వర్యాన జరిగిన గోష్ఠి వారు అభిప్రాయపడ్డారు. సర్పంచ్ గంగాధరరావు అధ్యక్షత వహించారు. శాసన మండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి ఈ గోష్ఠిని ప్రారంభించారు. ఉపాధ్యాయులకుగల సమస్యలలో సరైన స్థలం లేకపోవడం, పరికరాలు లేకపోవడం కొన్ని గ్రామాలలో "పల్లబల్ల" గాని, పీటలునున్నంతమాత్రాన లేకపోవడంగురించికూడా కొందరు వివరించారు. ఉపాధ్యాయునికి సంఘంలో తగిన హోదా, గౌరవాలు లోపించడం గురించి కూడా చర్చించారు.

ఈ గోష్ఠిలో హైదరాబాదు పరిషత్ కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, పాఠశాలల డిప్యూటీ ఇన్స్పెక్టరు వెంకటాచారి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు ఎడ్విన్ భాస్కరరావు, ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

సర్ రోస్‌పేర స్మారకసంస్థ

హైదరాబాద్, డిసెంబరు 8:—

దోమలద్వారా మలేరియా వ్యాధి వ్యాపిస్తుందని 1897వ సంవత్సరంలో కనుగొన్న సర్ రోనాల్డ్ రోస్ పరిశోధన జరిపిన బేగంపేటలో గృహాన్ని స్వాధీనం చేసుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యిక్కడ భారతీయ వైద్య పరిశోధనా మండలి వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.

సర్ రోస్ సికింద్రాబాదులో మేజరుగా పనిచేస్తున్న రోజులలో మలేరియా దోమలద్వారా ఎలా వ్యాపిస్తున్నదో కనిపెట్టారు. దాని నిరోధాన్ని కూడా ఆయన కనిపెట్టారు. ఆయన పరిశోధనలు మలేరియాను నిరోధించడానికి, కంట్రోలు చెయ్యడానికి ఎంతో తోడ్పడినాయి.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తన ప్రసంగంలో సర్ రోనాల్డ్ సేవలకు చిహ్నంగా ఒక పరిశోధన సంస్థను ఏర్పాటు చేయడం ముఖ్యంగా మలేరియాను పూర్తిగా భారతదేశంనుంచి తొలగించి వేయడానికి మనం చేసే కృషి దాదాపు ముగియవస్తున్న ఈ సమయంలో ఎంతో యుక్తంగా ఉండగలదన్నారు.

పటమటలంకలో అంబర్ చరఖా కేంద్రం

పటమటలంక, డిశంబరు 7:—

పటమటలంకలోని అంబర్ చరఖా శిక్షణ కేంద్రానికి ఆలిండియా అంబర్ చరఖా డైరక్టర్ శ్రీ దేవధర్‌గారు వచ్చారు.

దేవధర్‌గారికి పటమటలంకలోని అంబర్ చరఖా శిక్షణ కేంద్రంవారు స్వాగతం ఇచ్చారు. సభకు శ్రీ కొమ్మారెడ్డి సీతయ్య అధ్యక్షత వహించారు. సభకు శ్రీయుతులు చెన్నుపాటి శేషగిరిరావు, వల్లూరి కేశవరావు, వల్లూరి సత్యనారాయణగారు, శ్రీమతి సరస్వతీగోరాగార్లు మొదలగు పెద్దలు, శిక్షణపొందుతున్న స్త్రీలు హాజరయ్యారు. సభా ప్రారంభ గీతానంతరం శ్రీమతి చెన్నుపాటి విద్యగారు నివేదిక చదివారు.

శ్రీ దేవధర్ హిందీ ఉపన్యాసాన్ని శ్రీ లవణం అనువదించారు. ఉపన్యాసానంతరం సభికులు తమ సందేహాలను తీర్చుకున్నారు. దేవధర్‌గారు పటమట చరఖా కేంద్రాన్ని కూడా దర్శించారు.

సభానంతరం దేవధర్‌గారు శ్రీ గోరాగారి నాస్తికకేంద్రాన్ని దర్శించారు. దేవధర్‌గారి వెంట ఆంధ్ర ఖాదీ కమిషన్‌కు చెందిన శ్రీయుతులు ఎ. దామోదరరావు, శంకరశాస్త్రి దశరథి రామయ్య, వెంకటేశ్వరరావుగార్లు కూడా ఉన్నారు.

ఒంగోలు న్యాయవాదుల సంఘ కార్యవర్గం

ఒంగోలు, డిసెంబరు 8:—

ఒంగోలు న్యాయవాదుల సంఘమునకు జరిగిన సమావేశములో శ్రీయుతులు బొల్లాపల్లి సత్యనారాయణ (అధ్యక్షులు), యడవల్లి వెంకటశేషయ్య (కార్యదర్శి), రొండా రామకృష్ణారెడ్డి (సంయుక్త కార్యదర్శి) నవులూరి సత్యనారాయణ (కోశాధికారి) రావి నూతల రామచంద్రారావు (లైబ్రేరియన్) గా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిరి. శ్రీ నాయని నరసింహారావు నాయుడుగారు ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. శ్రీ నాగిసెట్టి రంగారావుగారు వందన సమర్పణగావించారు.

విశ్వవిద్యాలయాల అధ్యాపకుల జీతాలు

—: x :—

యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ సిఫార్సుల అమలుపై విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, డిశంబర్ 10:—

విశ్వవిద్యాలయాల అధ్యాపకుల జీతాలస్కేళ్ళపై యూనివర్సిటీ (గ్రాంట్స్) కమిషన్ చేసిన సిఫారుసులను అమలు చేసే విషయంపై విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు గారు నేడు రాష్ట్ర అసెంబ్లీలో ఒక ప్రకటన చేశారు.

శ్రీ రామస్వామిరెడ్డి తీసుకుని వచ్చిన ఒక కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం ఇస్తూ విద్యామంత్రి పై ప్రకటన చేశారు.

యూనివర్సిటీ (గ్రాంట్స్) కమిషన్ విశ్వవిద్యాలయాల అధ్యాపకుల జీతాలపై సిఫార్సులు చేసిన సందర్భంలో ద్వితీయ ప్రణాళికా కాలంలో కొత్త జీతాలస్కేళ్ళను అమలు చేయడంవల్ల భరించవలసివచ్చే అదనపు ఖర్చులో నూటికి 20 వంతుల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే, మిగతా 80 వంతుల ఖర్చును తాముభరించగలమని తెలియజేసిందని శ్రీ పట్టాభి రామారావుగారు అన్నారు.

యూనివర్సిటీ (గ్రాంట్స్) కమిషన్ సిఫార్సులను అమలు చేసిన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు భరించవలసి వస్తుందో, దాని తాలూకు వివరాలను తెలియజేయవలసిందిగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్నీ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్నీకోరామనికూడాఆయనఅన్నారు.

1956—57 సంవత్సరానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం తాలూకు అదనపు ఖర్చులోరాష్ట్ర ప్రభుత్వం వాటాకు వచ్చిన మొత్తం 48,048 రూపాయలు, యూనివర్సిటీ (గ్రాంట్స్) కమిషన్ వాటాకు వచ్చిన ఖర్చు మొత్తం 1,92,172 రూపాయలనీ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అదనపు ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం భరించవలసిన భాగం రు 2,127, యూనివర్సిటీ(గ్రాంట్స్) కమీషన్ భరించవలసినభాగం రు. 8,510 అనీ అంచనాలవల్ల తేలిందని విద్యామంత్రి వివరించారు.

మాజీ హైదరాబాద్ ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీవద్దనుంచి కూడా ఇట్టి వివరాలను సేకరించిందనీ, ఉస్మానియా యూనివర్సిటీ అదనపుఖర్చు రు.10000కు మించదని ఈవివరాలను బట్టి తెలుస్తుందని ఆయన అన్నారు.

యూనివర్సిటీలకు అనుబంధ కాలేజీలలో టీచర్ల జీతాలు పెంచడానికి ఆయాయూనివర్సిటీలకు ధన సహాయం చేయడానికి యూనివర్సిటీ (గ్రాంట్స్) కమిషన్ నిర్ణయించిందనీ పురుషుల కాలేజీలకు అదనపుఖర్చులో నూటికి50వంతులు, స్త్రీల కళాశాలల అదనపు ఖర్చులో నూటికి 75 వంతులు కమీషన్ భరించగలదనీ, మిగతా భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించ వలసివస్తుందనీ ఆయన అన్నారు.

శ్రీకాకుళంలో పాలిటెక్నిక్

వచ్చేసంవత్సరం ప్రారంభం

హైదరాబాద్, డిసెంబరు 10:—

పాలిటెక్నిక్ కళాశాలలను శ్రీకాకుళంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం ప్రారంభిస్తుందని విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఇవాళ శాసనసభలో శ్రీ ఎస్. సత్యనారాయణరాజు వేసిన ప్రశ్నకు జవాబు చెప్పారు.

కొత్తరకం చెరుకు

అనకాపల్లి చెరుకు పరిశోధనా కేంద్రములో ఒక కొత్తరకం చెరుకు కనుక్కున్నారని శ్రీ పి. రాజగోపాలనాయుడు వేసిన ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ చెప్పారు.

ఇప్పుడున్న రకంకంటే ఈ చెరుకు మేలయిన రకమనీ, పంచదార దిగుబడి ఎక్కువ ఉంటుందనీ, బెల్లంకూడా దిగుబడి ఎక్కువగా ఉంటుందని శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.

తణుకుకు డాక్టర్ రేమండ్ ఎవెల్ రాక

తణుకు, డిసెంబరు 5:—

ఫోర్డు ఫౌండేషను యొక్క ఎరువుల పరిశ్రమకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వ సలహాదారు అయిన డాక్టరు రేమండ్ ఎవెల్ తణుకులోని వివిధ ప్రభుత్వ వ్యవసాయ ఫారములను దర్శించిరి. వారితో పేకేజీ పథకంయొక్క ప్రాజెక్టు ఆఫీసరు సి. హనుమంతరావు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీ వి. లక్ష్మణరావులు కూడా విచ్చేసిరి. చెరకు ప్రచార కేంద్రము, అరటి పరిశోధనాలయములను దర్శించిరి. ఎరువుల ఉపయోగము, వాటివల్ల జరుగుతున్న అధికోత్పత్తి స్కీములను వివిధ దశలలో నత్రజని, ఉపయోగములను తెలుసుకున్నారు. చెరకు ప్రచారకేంద్రము తరుపున కె.కె. ప్రసాదరావు, కె. వేణుగారలు వాటి పరిశీలనలు చెప్పిరి.

కైకలూరులో బాలల అందాలపోటీ

కైకలూరు, డిశంబరు 6:

భద్రాచల రామాలయ సముద్ధరణ నిధి నిమిత్తం కైకలూరు యువజన మండలి ఆధ్వర్యాన తాలూకామొత్తంమీద 3సం—10 సం. మధ్యవయస్సుగల బాలల అందాలపోటీ వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద 18—12—60 తేదీని సాయంత్రం 4 గం. లకు నిర్వహింప బడుచున్నది. పోటీలో పాల్గొనదల్చినవారు. బాలురకు రూపాయి,బాలికలకు రు. 0—50 న. పైసలు రుసుం 16—12—60 లోపల సెక్రటరీకి చెల్లించవలెను. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వెండికప్పులు యివ్వబడును.

రాష్ట్రపతి జన్మదినోత్సవం

కొత్తగూడెం, డిసెంబరు 6:—

బాబూ రాజేంద్రప్రసాద్ 77వ జన్మదినోత్సవం అతి వైభవముగా జరుపబడెను.

శ్రీ వి. ఎల్. కార్‌వాడి, డిప్యూటీ జనరల్ మేనేజరు జాతీయజండా ఎగురవేసిరి. శ్రీ షేక్ ఇక్‌రంహుస్సేన్, మునసబు మేజిస్ట్రేటు బాలబాలికలకు మిఠాయిలు పంచిరి. రామవరంలోని బాలబాలికలు యావన్మంది యీ ఉత్సవములో పాల్గొనిరి.

శ్రీ దలపతిరావు సభికులకు పరిచయముచేసిరి శ్రీ శ్యాంచంద్ర, శ్రీఎస్. సోమరాజు, మొదలగువారు మాట్లాడారు.

పట్టణ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘ సదస్సు

విజయవాడ, డిశంబరు 9:

స్థానిక శాసన సభ్యులు శ్రీ మరుపిళ్ళ చిట్టి అధ్యక్షతన విజయవాడ పట్టణ ప్రైవేటు ఉపాధ్యాయుల సదస్సు శ్రీ లక్ష్మీనారాయణ ఆర్యవైశ్య కళ్యాణ మందిర భవనంలో జరిగింది.

ప్రధానకార్యదర్శి శ్రీ మాధవపురి వేంకటరత్నకవి స్వాగత గీతికలను గానం చేశారు. శ్రీ జి. శంకరదేవు ప్రార్థన చేశారు. శ్రీ లక్కవరం వీరభద్రరావు చిట్టిగారికి విశతిపత్రం సమర్పించారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో ప్రైవేటు ఉపాధ్యాయులనుకూడా సానుభూతితో చూడాలని శ్రీ లక్కవరం వీరభద్రరావు, శ్రీ చల్లపల్లి రాజేశ్వరరావు, శ్రీ కప్పగంతుల సత్యనారాయణ, శ్రీ గాలా కల్యాణం గార్లు ప్రసంగించారు.

ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రైవేటు ఉపాధ్యాయవృత్తిని కూడా గమనించాలని రాష్ట్ర విద్యాశాఖవారిని కోరారు.

ప్రాథమిక ఎలిమెంటరీ పాఠశాలలో 5వ తరగతి రికార్డు సీటు పొందినా ప్రైవేటు పాఠశాలల్లో చదివి ఉత్తీర్ణులైన విద్యార్థికి తప్పనిసరిగా ఒకటవ ఫారంలో ప్రవేశించుటకు పరీక్ష వుండవలెనని, యిందుకు భిన్నంగా ప్రభుత్వంగాని విద్యాశాఖగాని ప్రవర్తించకుండా విద్యార్థియుని సక్రమంగా కొనసాగించాలని కోరారు.

విస్సాకోడేరుసహకారపరపతిసంఘం

భీమవరం, డిసెంబర్ 8:—

విస్సాకోడేరు గ్రామ సహకార పరపతి సంఘం సభ్యులందరూ సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంటు శ్రీ వబలిసెట్టి సోమన్న, సెక్రటరీ ఆరేపల్లి నరసింహమూర్తి, సభ్యులు శ్రీయుత తాళ్ళపూడి చిన్నయ్య, మేళం సత్యనారాయణమూర్తి, కటికిరెడ్డి వెంకటరత్నం గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భద్రాచలం తాలూకాలో సర్వీసు సహకార సంస్థలు

భద్రాచలం, డిసెంబరు 6:—

భద్రాచలం తాలూకాలో సర్వీసు సహకార సంస్థలు, ఎటపాక, పురుషోత్తపట్నం, గుండాల గ్రామాలలో నెలకొల్పబడినవి. సహకార సంస్థలు మన్యప్రాంతాలయందు విస్తరణ కార్యక్రమంలో యీ సంస్థలు రూపొందినవి.

ఎటపాక సర్వీసు సహకారసంస్థ:అధ్యక్షులు: శ్రీ తూము లక్ష్మణరావు. కార్యదర్శిగా, పాటి చిన వెంకటేశ్వర్లు, డైరెక్టర్లుగాదాడి వెంకయ్య, డేగల కన్నయ్య, ఫోకల పద్మనాభరావులు ఎన్నుకోబడిరి.

పురుషోత్తపట్నం:సర్వీసుసహకారసంస్థ: అధ్యక్షులుగా శ్రీ చిన తామానయ్య, ఉపాధ్యక్షులుగా పి. మురహరి, కార్యదర్శిగా అన్నె వెంకట్రామయ్య, డైరెక్టర్లుగా బి. రంగారెడ్డి, కె. గురునారెడ్డి, పిచ్చయ్య, యస్. రామయ్యలుగారలు.

గుండాల సర్వీసు సహకారసంస్థ అధ్యక్షులుగా శ్రీ డి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బి. శ్రీరామమూర్తి, కార్యదర్శిగా గంజి చలపతిరావు, డైరెక్టర్లుగా యడ్ల పుల్లయ్య, ఇర్ప పుల్లయ్య (గిరిజన) ఏపూరి కొమరయ్య, బుద్ధా సన్యాసిరావు గారలు.

గుడివాడ రిక్షాడ్రైవర్ల కాంగ్రెసు

గుడివాడ, డిసెంబరు 7:

స్థానిక రిక్షా కార్మికులు ఇంతకు పూర్వమే ఏర్పడియున్న యూనియన్ (కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యములో) నందు అసంతృప్తులైన రిక్షా కార్మికులు పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యమున శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షతను స్థానిక కాంగ్రెసుపార్టీ కార్యాలయంలో సమావేశమై రిక్షా డ్రైవర్ల కాంగ్రెసు అసోసియేషన్‌ను స్థాపించుకొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ యం. ఆంజనేయులు, కార్యదర్శిగా శ్రీ టి. రంగారావులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఎల్. ఐ. సి. పనివారలసంఘం

తెనాలి, డిసెంబరు 7:—

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ పనివారల సంఘ సమావేశం డిసెంబరు 3వ తేదీన ఇక్కడ జరిగింది. సమావేశంలో తీర్మానంద్వారా పనివారల సంఘ కార్యవర్గము వారి నిర్ణయాలకు ఆమోదాన్ని తెలుపుతూ, అధికారులు సరియైన పద్ధతి అవలంబించనందుకు తమ నిరసనను తెలిపారు.

రేపల్లె తాలూకా స్వతంత్రపార్టీ

రేపల్లె, డిసెంబరు 8:—

రేపల్లె తాలూకా స్వతంత్ర పార్టీ మహాసభ ఇటీవల శ్రీకృష్ణాటాకీసులో డాక్టర్ నాదెళ్ళ కృష్ణారావు అధ్యక్షతను జరిగింది.

కన్వీనరు శ్రీ మేడూరి సుబ్బయ్య స్వాగత వచనాలు పలికిరి. అధ్యక్షులు శ్రీ కృష్ణారావు, తన ప్రసంగములో భారత ప్రభుత్వ విధానం వల్లనే ప్రజలలో అవినీతి, అసంతృప్తి పెరుగుతున్న దన్నారు.

కాంగ్రెసు పరిపాలనలో ... వెలుగు కనుపించటం లేదనీ, ఇంకా అంధకార మవుతున్నదనీ విమర్శించారు.

జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ఇలా అన్నారు:

కాంగ్రెసువారు సైనికులుగా త్యాగాలుచేసి, పోరాటం జరిపి స్వతంత్ర్యాన్ని సంపాదించారు. కానీ పరిపాలనలో అనుభవం లేకపోగా హెచ్చుగా పదవీకాంక్ష పెరిగిందనీ వీరిని దించి, స్వతంత్ర పార్టీని రానున్నఎన్నికలలో ఏనుకోవాలని అన్నారు.

శ్రీ బి. వి. శివయ్య శ్రీ కె.రోశయ్యగార్లు మాట్లాడిన మీదట వెనుకబడినజాతుల నాయకుడు శ్రీ ఎస్. వీరాచారి ప్రభుత్వ విధానాలను విమర్శించారు. శ్రీ పరుచూరు బలరామయ్యగారు వందన సమర్పణ గావించారు.

తాలూకా లోని నలుమూలలనుంచి రైతులు వర్తకులు, విద్యాధికులు హెచ్చుగావచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీ యేజెళ్ళ శ్రీరాములుగారి మృతికి సంతాపమును, సానుభూతినీ తెలుపుతూ తీర్మానించారు.

తాలూకా స్వతంత్ర పార్టీకి అధ్యక్షులుగా శ్రీ పరుచూరు బలరామయ్య, కార్యదర్శిగా శ్రీ వెనిగళ్ళ సుబ్బయ్య, కోశాధిపతిగా డా. నాదెళ్ళ కృష్ణారావుగార్లను నియమించారు.ఉదయం పార్టీ కార్యాలయానికి శ్రీ టి. కృష్ణమ్మ ప్రారంభోత్సవం చేశారు. పార్టీజండా ప్రతిష్ఠాపన శ్రీ జె. చంద్రమౌళి గావించారు.

ఎన్. సి. సి. ఉత్సవాలు

నిడుబ్రోలు, డిసెంబరు 6:—

పదవ ఆంధ్ర బెటాలియన్ యన్. సి. సి. నిడుబ్రోలు వారి వార్షికోత్సవాలు గత మంగళవారంనుండి జాతీయసైన్య ఆఫీసర్లు, కాడెట్లు ఇచ్చటి అన్ని స్టేషన్లతాలూకు జెండా ప్రతిష్ఠాపనతో ప్రారంభమైనవి. బుధవారంనాడు వివిధ క్రీడారంగాలలో ఆటల పోటీలు జరిగినవి. శుక్రవారంనాడు కాడెట్సు క్లబ్బులో ఎయిరోప్లేనులు, షిప్పులు, వివిధయుద్ధ నమూనాల ఎగ్జిభిషన్ జరిగింది. ఈ ప్రదర్శనకు శ్రీ జి. యల్. నారాయణ ప్రారంభోత్సవం చేశారు. లెఫ్టెనెంట్ పి. పరశురామయ్య దళనాయకత్వం వహించారు.

ఆదివారం సాయంత్రం సైనిక విన్యాసములు జరిగి శ్రీ యన్. వి. సుబ్బారావుగారు సైనిక వందనం స్వీకరించారు. సమావేశమునకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. వి. సుబ్బారామయ్య అధ్యక్షతవహించారు. నిడుబ్రోలు హైస్కూలు హెడ్‌మాస్టరు శ్రీ సి. రామిరెడ్డిగారు కాడెట్సును గురించి ముచ్చటించారు.

డా. యన్. చంద్రమౌళి గారు గెల్చినవారికి బహుమతులు పంచారు.

సెకండు లెఫ్టినెంట్ యు. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

బొగ్గుగని కార్మికుల కుటుంబ నియంత్రణ

కొత్తగూడెం, డిసెంబరు 7:—

కుటుంబ నియంత్రణను బొగ్గు గనులున్న ప్రాంతాలలో ప్రచారంలోకి తెచ్చుటకై బొగ్గుగని కార్మిక సంక్షేమనిధి సంస్థవారు ఎక్కువ కృషి చేయుచున్నారు. (మ. వి.)

విద్యార్థి సైనిక దళ వార్షికోత్సవం

ఒంగోలులో

ఒంగోలు, డిసెంబర్ 6:—

స్థానిక సి. యస్. ఆర్. శర్మ కళాశాల సీనియర్ డివిజన్ విద్యార్థి సైనికదళం, మునిసిపల్ హైస్కూలు జూనియర్ డివిజన్ విద్యార్థి సైనికదళంవారు మూడురోజులు జాతీయ విద్యార్థి సైనికదళ వార్షికోత్సవములు జరిపిరి.

మునిసిపల్ హైస్కూలులో జరిగిన సభకు అసెంబ్లీ సభ్యులు డా.బి.వి.యల్. నారాయణకు హెడ్‌మాస్టరు గారు స్వాగతం చెప్పిరి.

శ్రీ డి. రాఘవరావు (మాజీ హెడ్‌మాస్టరు) గారు మాట్లాడారు.

శ్రీ సి. వి. యస్. శాస్త్రిగారు మాట్లాడుచూ విద్యార్థులు జాతీయాభిమానం పెంపొందించుకొవా లన్నారు. శ్రీ యస్. సుదర్శనం (రెండవశ్రేణి ఆఫీసరు) గారు వందన సమర్పణ గావించారు.

కళాశాల ఆవరణలో శ్రీ యస్. సంతానం (ఎ. వి. యస్. సబ్ కలెక్టరు) గారు విద్యార్థి సైనిక వందనం గైకొనిరి. లెఫ్టినెంట్ శ్రీ యం. రాధాకృష్ణరావు (కమాండింగు ఆఫీసరు) స్వాగతమిచ్చిరి.

స్క్వాడ్ డ్రిల్లు, ఆయుధ ప్రదర్శనము, వ్యాయామ ప్రదర్శనములు, ప్రేక్షకులు, బాలుర ప్రత్యేక పోటీలు బయనెట్ యుద్ధ ప్రదర్శనములు జరుపబడెను. పోటీలలో గెలుపొందిన వారికి కుమారి పి. ఇందిరాదేవి(గుంటూరు స్త్రీల కళాశాల అసిస్టెంటు లెక్చరర్) గారు బహుమతులు పంచిపెట్టిరి. రెండవ లెఫ్టినెంటు శ్రీ కె. కృష్ణకాంతగారు వందనసమర్పణ గావించిరి.

తణుకులో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి

తణుకు, డిసెంబరు 8:—

కొత్తగూడెం, విశాఖపట్నం ఎరువుల ఫ్యాక్టరీలు రెండు త్వరలో స్థాపించ బడనున్నందున, రెండేళ్ళలో ఎరువుల సప్లయి పరిస్థితి భాగుపడగలదనీ వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఇటీవల ఇక్కడ చెరకు ఉత్పత్తిదార్ల సంఘసమావేశంలో చెప్పారు.

శ్రీ ఎమ్. హరిశ్చంద్ర ప్రసాద్, శ్రీ ఎస్. వెంకట్రామయ్య స్వాగత పత్రాలు సమర్పించారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఏ. ఎస్. రావు, శ్రీ టి. వి. వి. సూర్యనారాయణ మాట్లాడారు.

ఆధ్యక్షతవహించిన శ్రీ ప్రసాద్ ఈప్రాంతంలో తక్కువ ఖర్చుతో చెరకుపంట అభివృద్ధి ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు.

ప్రారంభంలో మంత్రి తణుకులోని అరటి పరిశోధనా కేంద్రం సందర్శించారు. చెరకు లైజాన్ క్షేత్రానికి వెళ్ళారు. సూపరింటెండెంటు శ్రీ కె. కె. ప్రసాదరావు స్వాగతంచెప్పారు.

సామర్లకోటలో బహిరంగ నాటకశాల

సామర్లకోట, డిశంబరు 6:—

సామర్లకోటలో ఇటీవల ఆధునిక వసతులతో ఏర్పాటు చేయబడిన బహిరంగ నాటకశాలలో డి. ఎస్. ఎ. కంపెనీ ఉద్యోగుల సంఘం "ఇదేమిటి?" నాటకం ప్రదర్శించారు. ఈ నాటకశాల నిర్మాణంలో శ్రీ కూర్మా వేణుగోపాలస్వామి కొన్ని అమూల్య సలహాల నిచ్చారు. వీరు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్మించబడిన ఆరుబయలు రంగస్థలానికి ముఖ్యబాధ్యత వహించారు.

శ్రీ కూర్మా మదనగోపాల్ (డి. ఎస్.ఎ. కంపెనీ జనరల్ మేనేజరు) ఆధునిక విద్యుత్ పరికరాలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పి. ఆదినారాయణ అభినందనలు తెలిపారు. (మ. వి.)

మున్సిపాల్టీపై రేటుపేయర్ల దావా

(మన విలేఖరి)

విజయవాడ, డిశంబరు 9:—

మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి ఇండ్ల పన్నులను తిరిగి హెచ్చిస్తూ పంపిన ప్రత్యేక నోటీసులు చట్టం ప్రకారం చెల్లనివనీ,పురపాలక సంఘ ఎన్నికల అప్పీళ్ళ సంఘంనిర్ణయంమీద తిరిగి నిర్ణయించే అధికారం ప్రత్యేకాధికారికి లేదనీ అందువల్ల ఆ ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన నోటీసులు అమలు జరుపకుండా పర్మెనెంటు ఇంజక్షన్ ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరుతూ విజయవాడ 2వ అదనపు జిల్లా మునసబు శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారి వద్ద విజయవాడ రేటుపేయర్ల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ జి. హనుమంతరావు మరి 8మంది ఒక దావా దాఖలు చేశారు. వాదుల తరపున శ్రీ యం. వి. శివశర్మ హాజరైనారు. ప్రతివాది అయిన మునిసిపాలిటీ తరఫున శ్రీ పి. సుందర్రావు హాజరై ఈ విషయంలో ప్రభుత్వానికి ప్రత్యేకాధికారి వ్రాయవల్సి వున్నందున వాయిదా కోరారు. మునసబు గారు జనవరి 3కుకేసు వాయిదా వేశారు.

కోస్తాకు వైర్లెస్ స్టేషన్

హైదరాబాద్, డిశంబర్ 9:—

ఓడల రవాణా సందర్భంగా ఉపయోగ పడగలందులకై ఒక కోస్తా వైర్లెస్ స్టేషన్ విశాఖపట్టణంలో త్వరలో ఏర్పాటు చేయుటకు సంకల్పించారనిపబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజునేడు శాసనసభలో ఒక ప్రశ్నకు జవాబు చెప్తూ అన్నారు. కాకినాడలో ఇటువంటి స్టేషన్‌ఇంకొకటి స్థాపించాలనే యోచనగానీ, విశాఖపట్టణం స్టేషన్‌ను టెలిఫోన్ ఎక్చేంజీతో కలిపే ఏర్పాటుగానీ లేదని కూడా చెప్పారు.

తిరుపతిలో ఉద్యానం

వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శ్రీ పి. రాజగోపాల్ నాయుడు అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెప్తూ తిరుపతిలో ఒకబొటానికల్ గార్డెన్ ఏర్పాటు చెయ్యనున్నట్టు తెలిపారు. ఒక హార్టికల్చరిస్టును నియమించినట్లు కూడా ఆయన శాసనసభ ప్రశ్నోత్తరకాలంలో చెప్పారు.

యలమంచిలిలో ఆంధ్ర గవర్నర్

యలమంచిలి, డిసెంబర్ 9:—

తునికి వెడుతూ గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ నేడు ఇక్కడ కొంతసేపు ఆగారు. పంచాయతీ ప్రెసిడెంటు, జిల్లాపరిషత్తు సభ్యులు, స్థానిక కాంగ్రెసు వాదులు పూలమాలలు వేశారు.

పంచాయతీ తరఫునా, స్థానిక కాంగ్రెసు కమిటీల తరఫునా స్వాగత పత్రాలు గవర్నరుకు సమర్పించారు.

చిలకలూరిపేట పంచాయతీ బోర్డు

ఉపాధ్యక్షుని ఎన్నిక

చిలకలూరిపేట, డిసెంబరు 9:—

నేడిక్కడ చిలకలూరిపేట పంచాయతీబోర్డు ఉపాధ్యక్షుని ఎన్నిక జరిగింది. దానికి కమ్యూనిస్టు పార్టీ తరపున పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అంబటి ఆంజనేయులుగారు, మండల కాంగ్రెస్ సంఘ సభ్యుడు శ్రీ కొండబోయిన వెంకటసుబ్బయ్యగారు పోటీ చేయగా, శ్రీ వెంకటసుబ్బయ్యగారికి 8 వోట్లున్నూ, శ్రీ ఆంజనేయులుగారికి 4 వోట్లున్నూ వచ్చినవి. శ్రీ వెంకటసుబ్బయ్యగారు ఉపాధ్యక్షులుగా ఎన్నిక అయినారు.

వారు ఉభయులు మునిసిపాలిటీకి వ్యతిరేకంగా వెలసిన ఐక్యసేవా సమితి సభ్యులే.

ప్రభుత్వాధికారులతో ప్రజలు సహకరించాలి

డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉద్బోధన

నాసిక్(మహారాష్ట్ర), డిసెంబరు 10:— దేశ అభివృద్ధి కొరకై ప్రవేశపెట్టబడిన వివిధ పథకాలను అమలుజరపడంలో ప్రజలు అధికారులతో సహకరించాలని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ ఒక సభలో ఉపన్యసిస్తూ సందేశం వారు. పిలుపుకు సంఘంవారుచేసిన సన్మానంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

25 వేల మందికిపైగా ప్రజలు యీ సన్మాన సభకు విచ్చేశారు. రాష్ట్రపతి ప్రసాద్ కొలాబా జిల్లాలో రెండురోజులు పర్యటించడానికై వచ్చారు. పూర్వపు జాంజిరా రాష్ట్రానికి ఒకప్పుడు రాజధానిగా వుండిన దండరాజపురిని ఆయన సందర్శించారు. 375 సంవత్సరాల నాటి జాంజిరా కోటలుపైన 25 శతఘ్నులతో స్వాగతం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన 500 సంవత్సరాల నాటి సిద్ధివినాయక దేవాలయాన్ని సందర్శించి ప్రసాదం పుచ్చుకున్నారు.

వ్యాయామ కళాశాలల ప్రాముఖ్యం

పాటియాలా మహారాజు ఉద్బోధన

గ్వాలియర్, డిసెంబరు 10:— దేశంలో వ్యాయామ కళాశాలలను ఏర్పరిచి స్థాపించబడిన అవసరం ఎంతైనా ఉన్నదని అఖిల భారత క్రీడామండలి అధ్యక్షుడు పాటియాలా మహారాజు నిన్న యిక్కడ లక్ష్మీబాయి వ్యాయామ కళాశాల విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు. దేశంలో వ్యాయామ కళల అభివృద్ధి చేయడానికి ప్రజలలో క్రమశిక్షణ కలిగించుట ఎంతో అవసరమని ఆయన అన్నారు.

కలకత్తా, డిసెంబరు 10:— కేంద్ర న్యాయశాఖ మాజీమంత్రి శ్రీ సి. సి. బిస్వాస్ నేటి తెల్లవారు ఝామున 1 గంటకు హఠాత్తుగా గుండెజబ్బుతో మృతిచెందారు. ఈయన వయస్సు 72 సంవత్సరాలు. ఈయనకు ఆరుగురు కుమారులు ఉన్నారు.

గ్రామసీమలలో బీదల సంక్షేమం

జయప్రకాశ్ అధ్యక్షతను పరిశీలక బృందం

ఢిల్లీ, డిసెంబరు 10:— గ్రామసీమలలో బీదల సంక్షేమానికై మార్గాలను పరిశీలించి, ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి ఏడుగురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ అధ్యక్షతను, కేంద్ర ప్రభుత్వం నియమించింది.

సమాజాభివృద్ధి కార్యక్రమం భాగ్యవంతులకే ఉపయోగపడుతున్నదని, బీదవారలకు దీనివలన ఎట్టి లాభం కలుగడం లేదని ఫిర్యాదులు వచ్చినందున కేంద్ర ప్రభుత్వం ఈ పరిశీలన బృందాన్ని నియమించింది.

గ్రామసీమలలో వెనుకబడిన వారి ఆర్థిక స్థితిగతులు "పంచాయతీరాజ్" స్థాపన ద్వారా, అంటే గ్రామ, సమితి, పరిషత్ స్థాయిలలో, ఎంతవరకు అభివృద్ధి కాగలవనే విషయాన్ని ఈ బృందం విచారిస్తుంది.

ఇప్పుడుచేసే ఆర్థిక సహాయంవల్ల ఈ వర్గాలు సాధ్యమైనంత తొందరగా అభివృద్ధి చెందడానికి ఈ బృందం మార్గాలను ప్రభుత్వానికి సూచిస్తుంది.

ఈ సంఘ సభ్యులు:— శ్రీమతి సుచేతా కృపాలనీ, శ్రీ కృష్ణ, శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ (పార్లమెంటు సభ్యులు), శ్రీ అన్నా సాహెబ్, సహస్రబుద్ధి, శ్రీ బి. శివరావు (ఒరిస్సాలోని కేంద్ర రెవిన్యూబోర్డు సభ్యులు), షెడ్యూలుకులాల షెడ్యూలు జాతుల కమిషనర్ శ్రీ యల్. యం. శ్రీకంఠ్, కేంద్ర సమాజాభివృద్ధి పరిశోధన సంస్థ డైరెక్టర్ శ్రీ ఆర్. జగన్నాథన్ ఈ సంఘ కార్యదర్శి.

1961 మార్చి 31కి ఈ బృందం నివేదికను తయారుచేయాలని కోరారు. ఈబృందం ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది.

కొత్త పరిశ్రమలకు ఇతోధిక ప్రోత్సాహం

:x:

శాసనమండలిలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 10:— రాష్ట్రంలో కొత్త పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం ఇవ్వే ఉద్దేశంతో స్థానిక పరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్తువులపై అమ్మకపు పన్నును తగ్గించడము, కొత్త పరిశ్రమల విద్యుచ్ఛక్తి సరఫరా ఖర్చుకు కొంతవరకు ధన సహాయం చేయడము, మొదలైన ప్రతిపాదనలను ఆంధ్రప్రభుత్వం సమాలోచిస్తున్నదని ముఖ్యమంత్రి తరపున విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు నేడు రాష్ట్ర శాసన మండలిలో ప్రకటించారు.

శ్రీ డి. వి. సుబ్బారావు కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా ముఖ్యమంత్రి తరపున ప్రభుత్వ పారిశ్రామిక విధానంపై ఒక ప్రకటన చేస్తూ విద్యామంత్రి పై విషయాన్ని తెలియజేశారు.

విద్యామంత్రి ఇంకా ఇలా అన్నారు: "ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పరిశ్రమల అభివృద్ధిని ఇతోధికంగా ప్రోత్సహించడమే, ఎల్లప్పుడూ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానం ముఖ్య లక్ష్యం. రాష్ట్రంలో పరిశ్రమలను అభివృద్ధిచేసే నిమిత్తం ప్రభుత్వం రాష్ట్రంలో సాంకేతిక, ఆర్థిక సర్వేను జరిపించింది. రాష్ట్ర స్థాయిలో భారీ పరిశ్రమల నిర్వహణకు ఒక సలహా సంఘం, ఒక సమన్వయ సంఘం ఏర్పాటు చేయబడ్డాయి. కోటి రూపాయల ప్రాథమిక పెట్టుబడితో ఒక పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌ను స్థాపించడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవేటు పారిశ్రామికులకు ప్రోత్సాహమియ్యడంకోసం ఈ పెట్టుబడి క్రమేపీ 3 కోట్ల రూపాయలకు పెంచబడగలదు.

ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో రాష్ట్రం అంతగా అభివృద్ధి చెంది ఉండకపోయినప్పటికీ, రాష్ట్రానికిగల వ్యవసాయ, ఖనిజ, అటవీ సాధన సంపదలను విద్యుచ్ఛక్తి సంపదను సరిగా వినియోగించుకుని రాష్ట్రంలో పరిశ్రమలకు ఎంతో అభివృద్ధి చేసే అవకాశం ఉన్నది.

ఇందుకు తగిన వాతావరణాన్ని కల్పించడానికి ప్రభుత్వం శాయశక్తులా యత్నిస్తున్నది.

జంట నగరాలలోను, జంట నగరాల పరిసర ప్రాంతాలలోను, భూమిధరలు విపరీతంగా ఉన్న కారణాన, పరిశ్రమలను స్థాపించడానికి 2000 ఎకరాల భూమిని సేకరించి ఆ భూమిని పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌ద్వారా కొత్త పరిశ్రమలను స్థాపించే వారికి చౌక ధరలకు ఇమ్మించడానికి గూర్చి ప్రభుత్వం యోచిస్తున్నది. వాజీ నీటిసరఫరా పథకాన్ని తృతీయ ప్రణాళికలో చేర్చడానికి ప్రభుత్వం లోగడే నిర్ణయించింది.



జీవితబీమా: ప్రభుత్వోద్యోగులు

మహబూబాబాద్, డిశంబరు 11:— రాష్ట్రప్రభుత్వ జీవిత భీమాశాఖ బృందం డిశంబరు 16 న ఇక్కడికి వస్తుంది. డిశంబరు 21 న మధిరకు వెడుతుంది.

ప్రభుత్వోద్యోగులు విధిగా తమ జీవితాలను భీమా చేయించుకోవాలని ఇటీవల చేసిన నిర్ణయం ప్రకారం దాని అమలుకుగాను ఈ బృందం ప్రభుత్వ వివిధ కార్యాలయాలను సందర్శిస్తుందని తెలిసింది.

ఈ బృందం డిశంబరు 12 నుంచి 30 వరకు భువనగిరి, మహబూబాబాద్, మధిర, విజయవాడ సందర్శిస్తుంది.

భీమా మినహా యింపుల సర్టిఫికేట్లు లేకుండా డిశంబరు నుండి జీతాల బిల్లులు పంపితే వాటిని మంజూరు చేయరని ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. (మ. వి)

దొంగసొమ్ము స్వాధీనం

ముగ్గురి అరెస్టు

గుంటూరు, డిసెంబరు 10:— నెల్లూరు, చీరాల, విజయవాడ, కాళహస్తి మొదలైనచోట్ల జరిగిన దొంగతనాలకు భాద్యులని చెప్పబడే కుంభంపాటి కృష్ణారావు (నూతలపాడు) మరి పత్తేదారు సబ్ యినస్పెక్టరు శ్రీ పి. పిచ్చిరెడ్డి మొన్న అరెస్టు చేశారు. పోలీసులు 700 రూపాయల విలువగల వస్తువులు స్వాధీనపరుచుకున్నట్లు తెలిసింది.

శ్రీ పిక్కిలి, సయ్యద్‌వల్లి, వేమూరు ఆంజనేయులు అనే పేర్ల మోగిన దొంగలను కూడా అరెస్టుచేసి, 800 రూ. విలువగల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఆ వస్తువులు విజయవాడ, గుంటూరు నగరాలకు చెందినవి.

నెల్లూరుజిల్లాలో శ్రీ కె.వి. రంగారెడ్డి పర్యటన రద్దు

హైదరాబాద్, డిసెంబరు 10:— నెల్లూరు జిల్లాలో వరదలవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో రేపు పర్యటించాలని నిశ్చయించుకున్న ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి అస్వస్థతకారణంగా పర్యటనురద్దు చేసుకున్నారు.

"బెరుబారిని పాకిస్తాన్‌లో చేర్చడం అక్రమం"

:x:

అఖిల భారత ప్రతిపక్షాల మహాసభ తీర్మానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 10:— నెహ్రూ - నూన్ ఒడంబడికను అనుసరించి బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌లో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ నేడిక్కడ దేశంలోని ప్రతిపక్షాలన్నీ పాల్గొన్న మహాసభ తీర్మానించింది.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. హిందూమహాసభ సభ్యుడు ప్రొఫెసర్ రామ్‌సింగు బలపరిచారు. పాకిస్తాన్‌లో బెరుబారిని చేర్చడం కొరకై, రాజ్యాంగాన్ని సవరించడంద్వారా రాజ్యాంగ విరుద్ధమైన ఒక శాసనాన్ని శాసనంగా ఆమోదించవలదని కోరుతూ మహాసభ పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేసింది.

కాంగ్రెసు నాయకుడు శ్రీ యమ్. యస్. ఆనీ మహాసభను ప్రారంభిస్తూ, బెరుబారిని పాకిస్తాన్‌కు ఇచ్చివేయడానికి ప్రభుత్వం చేసిన నిర్ణయం ఇండియా ప్రాంతీయ సమైక్యతను భంగపరచడమేనని విమర్శించారు. పశ్చిమ బెంగాల్ శాసనసభ్యులతో సంప్రతించకుండా, నెహ్రూ నూన్‌తో ఒడంబడికపై సంతకం చేయడాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ ఆనీ ఇలా అన్నారు: "బ్రిటిష్‌వారు మనదేశాన్ని విడిచి వెళ్ళినప్పటికీ, మన పరిపాలకులు కూడా కొన్ని పనులు చేయడంలో వారి పద్ధతులనే అనుసరిస్తున్నారు."

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ యన్. సి. చటర్జీ ఇలా అన్నారు: "బెరుబారి విషయంలో మనం తప్పటడుగు వేశామంటే దేశం మొత్తానికి ప్రమాదం తప్పదు. రేపు, ఏ రాజకీయ అవసరానికో లొంగిపోయి మరే ప్రాంతాన్నైనా విదేశీయులకు ఇచ్చివేయడం కూడా జరగవచ్చు." నేడు విమర్శించారు. బెరుబారి సమస్యను చర్చించడానికి ఏర్పాటుచేయబడిన అఖిల పక్ష సమావేశానికి అధ్యక్షత వహించగల శ్రీ యస్. సి. ఛటర్జీకి ఆయన ఒక లేఖ వ్రాస్తూ ఆ లేఖలో ఇలా అన్నారు: "బెరుబారిని పాకిస్తాన్‌లో చేర్చడం ఏవిధంగా చూచినా న్యాయసమ్మతం కాదు. బెరుబారిని పాకిస్తాన్‌లో చేర్చడం భారత భూభాగంలోని ఒక ప్రాంతాన్ని ఇతరులకు అప్పగించడమే. ఈవిధంగా చేసే అధికారం కేంద్రప్రభుత్వానికి కానీ, పార్లమెంటుకు కానీ లేదు."

చక్కెర సమస్యల పరిష్కారానికి శ్రీ పాటిల్ సూచనలు

ఢిల్లీ, డిసెంబరు 10:— చక్కెర ఎగుమతుల సమస్యను పరిష్కరించటానికి కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి ద్వివిధ కార్యక్రమం ఒకటి సూచించారు.

అంతర్జాతీయంగా చక్కెర ధరలను పెంచటానికి చక్కెర ఉత్పత్తి చేసే ఇతర దేశాలతో కలిసి కృషి చేస్తూ మరొకవంక మన దేశంలో చక్కెర ధర తగ్గడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

చక్కెర ఉత్పత్తి, ఎగుమతి పంపిణీలపై లోక్‌సభలో రెండు గంటలు జరిగిన చర్చలో ప్రసంగిస్తూ మన దేశంలో ప్రస్తుతం ఎకరాకు 14 టన్నుల చెరకుమాత్రమే పండుతున్నదని, దీనిని 30 టన్నులకు పెంచి తద్వారాచెరకు ధర తగ్గేటట్లు చూడాలని శ్రీ పాటిల్ అన్నారు. రైతుకు కావలసిన ఎరువులు మొదలైన వి సమకూర్చగలిగితే ఇది కష్టం కాదని కూడా ఆయన చెప్పారు.

చెరకుధర తగ్గించడమేకాక ఫ్యాక్టరీ ఖర్చులు కూడా తగ్గించవలసి ఉన్నదని చక్కెరకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఇంతకంటే మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు.

నెహ్రూ-నూన్ ఒడంబడిక

అమలుచేసే విధానాలపై విదేశ వ్యవహారాల ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 10:— నేడిక్కడ సమావేశమైన కేంద్ర మంత్రివర్గ విదేశ వ్యవహారాల ఉపసంఘం, నెహ్రూ నూన్ ఒడంబడికను అమలు చేయడంలో అనుసరించవలసిన విధానాలను గూర్చి, కాంగో పరిస్థితిని గూర్చి, చర్చ జరిపినట్లు తెలియవస్తున్నది.

నెహ్రూనూన్ ఒడంబడికను సవరించేవిషయంలో ఇండియా అభిప్రాయంగా చేసినసూచనను పాకిస్తాన్ కచ్చితంగా నిరాకరించడం వల్ల, ఈ ఒడంబడికను ఎప్పుడు, ఎలా అమలు చేయాలనే, విషయాన్ని గూర్చి భారత ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సహాయంతో పరిశీలిస్తున్నది.

ఢిల్లీలో పాక్ హైకమీషనర్ శ్రీ ఎ. కె. బ్రోహీ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకుని ఈ విషయంలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అభిప్రాయాన్ని ఆయనకు తెలియజేశారు. ఇది ఇలా ఉండగా, కేంద్ర న్యాయమంత్రి శ్రీ అశోక్ సేన్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో ఈ విషయంపై చర్చలు జరపడంకోసం తన కార్యదర్శితో సహా కలకత్తాకు వెళ్ళారు.

విదేశ వ్యవహారాల ఉపసంఘం కాంగో పరిస్థితిని గూర్చికూడా చర్చిస్తూ, కాంగో పార్లమెంటును పునస్సమావేశ పరిచినట్లయితే పరిస్థితి బాగుపడగలదనిఅభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

కేంద్రఉద్యోగుల అదనపు పనికి ప్రతిఫలం

పరిశీలనకు సంఘం ఏర్పాటు

ఢిల్లీ, డిసెంబరు 9:— కేంద్రప్రభుత్వోద్యోగులు అదనంగా పనిచేసే కాలానికి ఇయ్యవలసిన ప్రతిఫలం, వారి 'ఎరన్డ్ లీవ్' విషయాలు పరిశీలించటానికి అంతర్—శాఖల సంఘం ఒకటి ఏర్పాటు చేయాలని ఉన్నత స్థాయిలో నిర్ణయం జరిగింది.

వేతన నిర్ణాయక సంఘం సిఫారసులపై కేంద్రం ఇంతవరకు చర్య తీసికొనకుండా మిగిలిపోయిన వాటిలో ఇవి రెండు ప్రధానమైన విషయాలు.

అదనపుకాలం పనిచేసినందుకు నాన్—గజెటెడ్ సిబ్బందికి మాత్రమే ప్రతిఫలం ఇయ్యాలని వేతన నిర్ణాయక సంఘం సూచించింది.

'బెరుబారిని పాకిస్తాన్‌లో చేర్చడం న్యాయసమ్మతం కాదు'

శ్రీ పి. ఆర్. దాస్ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 9:— నెహ్రూ—నూన్ ఒడంబడికను అనుసరించి బెరుబారిని పాకిస్తాన్‌లో చేర్చడం అనుచితమైన పని అని ప్రఖ్యాత న్యాయవేత్త శ్రీ పి. ఆర్. దాస్

నర్సాపురంలో చోరీ

నర్సాపురం, డిశంబరు 9:— నర్సాపురం మెయిన్ రోడ్డులో యున్న ఒక నగల దుకాణంలో చోరీ జరిగి సుమారు పదిహేను వందల రూపాయల విలువైన వెండి బంగారు వస్తువులు పోయినట్లు తెలియజేయబడింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి)

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.





ప్రకటన

కైకలూరు పంచాయతీ

కైకలూరు పంచాయితీలో యీదిగువ పనులను చేయుటకు సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువలన ది 21—12—1960 వ తేదీ బుధవారం పగలు 4 గంటలవరకు పంచాయితీ ఆఫీసులో తీసికొనబడును. టెండరు దరఖాస్తుతో నిర్ణయింపబడిన డిపాజిట్లును చెల్లింపవలయును. టెండరు షరతులు, పనుల వివరములు ఆఫీసునుండి తెలిసికొనవచ్చును. ది 20—1—1961వ తేదీలోగా పనులు పూర్తికావలెను.

నెం.	పని పేరు.		టెండరు డిపాజిట్.
1	ఆర్.సి. కాల్వర్ట్‌పొట్కులు, ఆర్.సి. పొట్కులు.	సైజులు తెలుపవలెను	రూ 50/—
2.	కరెంటుతో నడుపబడు సైరన్.	3 హెచ్.పి—5 హెచ్.పి.రేట్లు	రూ 100/—
3.	క్లాక్‌టవర్‌కు అవసరముగు— 24" 18" డయామీటరు గలవి.	రేట్లు తెలుపవలెను.	రూ 20/—
4.	1—1—1961 నుండి 31—3—1961 వరకు సెస్సుపూల్ బండిని, రబ్బిష్ కార్టును లాగుటకు దున్నలను డ్రైవర్లు విడిగా దరఖాస్తు చేయవలెను.	ప్రతి టెండరుకు	రూ 15/—
5.	పేరలల్‌బార్ — రింగ్సు.		రూ 15/—
6.	మార్కెట్ భవనములో కరెంటు దీపములను ఏర్పాటు చేయుట.		రూ 150/—
7.	ఆఫీసులో నిరుపయోగముగా వున్న వస్తువులు వేలంవేయుటకు తేదీ 28—12—60		రూ 5/—
8.	శ్రీ నీలం సంజీవరెడ్డి మార్కెట్‌బిల్డింగ్సులోని గదులను 3 సం. అద్దెకు—వేలం తేదీ 28—12—60.		రూ 100/—

షరా:— టెండరు మొత్తమునకు 5% పొప్పున తక్కువవడని డిపాజిట్లును టెండరు ఆమోదించిన 24 గంటలలోగా చెల్లింపవలయును.

కె. అప్పారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులు ఏజంట్లున్న ప్రదేశాలలో రు. న.		పోస్టుద్వారా రు. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808397

ANDHRA PRABHA, VIJAYAWADA.

హక్కులపై గాంధీజీ నిర్వచనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:— హోం మంత్రి శ్రీ పంత్ నిన్న ఇక్కడ 'మానవ హక్కుల దినం' సందర్భంలో ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ, మానవ హక్కులపై శ్రీ హెచ్. జి. వెల్స్ అడిగిన ప్రశ్నకు మహాత్మా గాంధీ సమాధానమిస్తూ 'నాకు హక్కుల విషయం ఏమీ తెలియదు. నాకు తెలిసినదల్లా విధుల విషయం మాత్రమే' అని వ్రాశారని పేర్కొన్నారు.

సంపుటి : 25 సంచిక: 343 ★ విజయవాడ 13-12-1960 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"కాంగోలో అనైక్యతకు ముఖ్యంగా బెల్జియనుల మద్దత్తే కారణం"

లుముంబాను విడుదలచేసి పార్లమెంటును పునస్సమావేశపరచాలని శ్రీ నెహ్రూ ప్రకటన

—:x:—

సమితి వైదొలగితే అంతర్యుద్ధ ప్రజ్వలన, అగ్రరాజ్యాల జోక్యం సంభవమని హెచ్చరిక

కాంగో ప్రధానమంత్రి

ఇప్పటికీ లుముంబాయె అని రాజ్యసభలో నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 12:— "న్యాయశాస్త్ర రీత్యా చూచినప్పటికీ, మరేవిధంగా చూచినప్పటికీ శ్రీ లుముంబా ఇప్పటికీ కాంగో ప్రధాని కాకుండా పోలేదని, ఇప్పుడు ఆ హోదాలో ఆయన పనిచేస్తూ వుండకపోవడానికి కారణం, పరిస్థితులు అనుకూలించకపోవడమేనని సరే, అయితే న్యాయశాస్త్ర రీత్యా ఈ విషయంలో అభిప్రాయభేదాలకు తావుండవచ్చు.

"అయితే కాంగో విషయంలో చాలా దేశాల వాదాలు అసాధారణంగా వున్నవి. న్యాయవిరుద్ధ కార్యాలను ఎదుర్కొనడానికి న్యాయ దండాన్ని అవి ఉపయోగిస్తున్నవి" అని ఇవాళ రాజ్యసభలో ప్రధానమంత్రి నెహ్రూ ప్రకటించారు.

కాంగోలీస్ రిపబ్లిక్ స్థాపనకు పూర్వం రూపొందించబడిన ప్రాథమిక న్యాయ శాస్త్రాన్ని ... పరిశీలించిందని శ్రీ నెహ్రూ తెలియజేశారు. "ప్రెసిడెంట్, ప్రధానమంత్రి ఒకరినొకరు బర్తరఫ్ చేసుకొనడానికి రాజ్యాంగం

[మిగతా 3 వ పేజీలో]

కర్నల్ మొబుటూ, కసావుబూలకు వారి మిత్రరాజ్యాలచే నచ్చచెప్పించాలని సూచన

ఢిల్లీ, డిసెంబర్ 12:— కాంగో రిపబ్లిక్‌నుంచి విడిపోయి స్వాతంత్ర్యం ప్రకటించుకొనడానికి కొన్నిరాష్ట్రాలుచేసిన ప్రయత్నాలను బెల్జియనులు ప్రోత్సహించినట్లు కనిపిస్తుందని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో పేర్కొన్నారు.

కాంగోకు, ముఖ్యంగా కాటంగాకు, మరికొన్ని రాష్ట్రాలకు విమానాలలో భారీగా ఆయుధాల సంపత్తి జేయడమేగాక, సమితిని ప్రతిఘటించాలనే ఆలోచనతో బెల్జియనులు వెనుకనుంచి మొత్తంమీద మద్దతు నిచ్చినట్లే తెలియవస్తున్న దనికూడా శ్రీ నెహ్రూ వక్కాణించారు.

కాంగోలోని కొత్త పరిణామాలను 'విశేషం దోచిన కలిగిస్తున్న, అసాధారణ పరిస్థితి'గా పేర్కొనవచ్చునని శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగో పార్లమెంట్ పునస్సమావేశం కావాలన్న సూచన పెక్కు దేశాలకు తోచినట్లు — బెల్జియంకు అసలే హితవు కానట్లు కనిపించిందని భారత ప్రధాని అన్నారు.

కాంగోలీస్ పార్లమెంటును వేర్వేరు దేశాల ప్రతినిధులేమి, అధికారులేమి కలుసుకొనడానికి అవకాశం మీయరాదన్న కర్నల్ మొబుటూ వైఖరికి ప్రోత్సాహం లభించడం విచారకరమని శ్రీ నెహ్రూ వివరించారు.

ప్రస్తుతానికి కాంగోలోని తన సిబ్బందిని ఉపసంహరించుకుండా ఉండడానికే ఇండియా నిర్ణయించుకొన్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

అయితే అక్కడ సంభవించగల పరిణామాల పైన, అక్కడి భారతీయ సైనికోద్యోగుల పట్ల అనుసరించబడే వైఖరిపైన భవిష్యత్తులో ఇండియా అనుసరించవలసిన విధానం ఆధారపడి వుండగలదని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

భారతీయోద్యోగులపట్ల సక్రమంగా ప్రవర్తించని పక్షంలో తాము పరిస్థితిని పునర్విమర్శ చెయ్యవలసి వుంటుందన్నారు.

శ్రీ రాజేశ్వరదయాళ్ తన నివేదికలో బెల్జియనులు అధిక సంఖ్యాకులుగా తిరిగి రావడం కాంగోలో పరిష్కారానికి అడ్డుపడుతున్నదంటూ చేసిన సూచనను మిత్రరాజ్య సమితి గమనించక పోవడం విచారం కలిగిస్తున్నదని భారత ప్రధాని అన్నారు.

"ఒక కొత్తతరహా బెల్జియన్ సామ్రాజ్యవాద తరహాకు కృషి జరుగుతున్న విపరీత పరిస్థితి యిది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ ప్యాట్రిస్ లుముంబాను రాజకీయ ఖైదీ లందరను విడుదలచేసి, కాంగో పార్లమెంటు సమావేశానికి అవకాశం కలిగించాలన్నారు.

కాంగోనుంచి సమితి ఉపసంహరించుకొనడం ప్రమాదకరం కాగలదనే తాను తలపోస్తున్నానని, సమితి ఉపసంహరణ జరిగితే అంతర్యుద్ధ ప్రజ్వలన, అగ్రరాజ్యాలు జోక్యం పెట్టుకొనడం తప్పదని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

ఒకవేళ సమితి అక్కడవుండి కదకుండా వ్యవహరించదలిస్తే, అది కట్టుదిట్టంగా జరగాలని ఆయన అన్నారు.

సమితి విఫలంగా వ్యవహరించకపోవడంవల్ల

(మిగతా 3 వ పేజీలో)

ఇటీవల జన్మించిన షష్యా రాకుమారుడు, తల్లి రాణి ఫారా, తండ్రి షాల చిత్రం

ఫ్రెంచి కాల్పులలో 55 మంది ముస్లిమ్ పౌరుల మృతి

—:x:—

అల్జీర్సులో దారుణ హింసాకాండ

అల్జీర్సు, డిసెంబర్ 12— ఫ్రెంచి పారాట్రూప్ దళాలు నిన్నటి దినం ఇక్కడ జరిపిన దారుణ హింసాకాండలో 55 మంది ముస్లిమ్ పౌరులు చనిపోయారు. స్వతంత్ర అల్జీరియా కావాలని కోరుతూ అల్జీర్సులోని ముస్లిమ్ పౌరులు శాంతియుతంగా ప్రదర్శనలు ప్రారంభించిన సందర్భంలో ఫ్రెంచి పారాట్రూప్ దళాలు, నగరం సివార్లలోని యూరోపియన్‌లు కలిసి, వారిపై కాల్పులు జరిపి, ఈ "మహాపాపానికి" తలపడ్డారు.

కాల్పులలో అనేకవందలమందికి గాయాలు తగిలాయి.

అల్జీరియాలోని ఫ్రెంచి డెలిగేట్ జనరల్ జీన్ మారిన్ నిన్నరాత్రి ఒక ప్రకటన చేస్తూ కాల్పులలో మొత్తం 61 మంది చనిపోయారని వారిలో 55 మంది ముస్లిమ్ పౌరులని చెప్పించాడు. మిగతా ఆరుగురిలో ఒకరు పోలీసు భటుడు, అయిదుగురు యూరపియన్లు.

(మిగతా 3 వ పేజీలో)

"సమితి జోక్యం చేసుకోనక తప్పదు"

అల్జీర్సు సంఘటనల పరిణామం

మి. రా. స. న్యూయార్కు, డిసెంబర్ 12:— అల్జీరియా వ్యవహారంలో మిత్రరాజ్యసమితి జోక్యం చేసుకొనకుండా తప్పించుకొనడానికి వీలు లేదనీ, అల్జీర్స్ నగరంలో నిన్నటిదినం జరిగిన సంఘటనలు ఆ విషయాన్ని నొక్కి నొక్కి చెప్తున్నాయనీ అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధి అబ్దుల్ కాదర్ చాందర్లీ నిన్నరాత్రి ఇక్కడ రాయిటర్ విలేఖరితో అన్నారు.

కొత్తగా తలయెత్తిన ఈ హత్యాకాండ సమితి జనరల్ అసెంబ్లీ ప్రస్తుత సమావేశం ముగిసేలోగానే జోక్యం చేసుకొనవలసిన అవసరాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు.

లావోస్‌లో ఆపద్ధర్మ ప్రభుత్వం స్థాపన

—:x:—

సైనిక పరిపాలన రద్దయి అధికారాలు వామపక్ష మంత్రులకు అప్పగింత

—:x:—

రష్యన్ విమానాల రాకతో రాజధానిలో అలజడి

వియంటియేన్, డిసెంబర్ 12:— లావోస్ తటస్థ ప్రధాని సౌవన్నఫౌమా కంబోడియాకు పరారీ కావడాన్ని పురస్కరించుకొని ఆయన పరోక్షంలో మంత్రివర్గంలోని నలుగురు వామపక్షీయులు నిన్నటిదినం అధికారాన్ని తమవశం చేసుకొని ఆపద్ధర్మప్రభుత్వం ఒకదాన్ని నెలకొల్పారు. ఇది జరిగిన కొద్దిసేపట్లోనే రష్యన్ ఇల్యూషిన్ రవాణావిమానాలు కొన్ని లావోస్ రాజధానిలో వచ్చి దిగాయి.

పశ్చిమ గూఢచారి వర్గాల వార్తల ప్రకారం మొత్తం 6 విమానాలు వచ్చాయట. రష్యానుంచి మోసుకువచ్చిన నాలుగు హోవిట్జర్ మిలటరీ విమానాలను ఇవి నేలకు దింపుతుండగా చూసినట్టు వారు అన్నారు. రాజధానికి పశ్చిమంగా రెండు మైళ్లదూరంలో విమానాశ్రయంవద్ద వీటిని సిద్ధంగా ఉంచారట.

తన కుటుంబాన్ని, ఆరుగురు మంత్రులను వెంటపెట్టుకొని ప్రధాని సౌవన్నఫౌమా గత శుక్రవారంనాడు కంబోడియాకు పరారీ అయి వెళ్ళిపోయిన విషయం పాఠకులకు విదితమే. అప్పటినుంచి సర్వసేనాధిపతి జనరల్ ఫుథామో వాంగ్ నాయకత్వం క్రింద ఆరుగురు సభ్యులతో కూడిన ఒక సైనికప్రభుత్వం లావోస్‌లో పరిపాలన సాగిస్తున్నది. సైనికప్రభుత్వం ఉపాధ్యక్షుడు కెప్టెన్ కాంగ్ లీ నిన్నటిదినం ఒక ప్రకటన చేస్తూ, తిరుగుబాటుదార్లు శాంతియుతంగా ఒకదారికి రాకపోయినట్లైతే 'రష్యన్ ఆయుధాలను తీసుకువస్తా'మని బెదిరించాడు. పశ్చిమ గూఢచారి వర్గాలవారే ఈ విషయం కూడా వెల్లడించారు.

ఇది ఇలా ఉండగా మితవాద పక్షీయులకు చెందిన బలాలు తూర్పుదిశగా రాజధానివైపుకి దండెత్తి వస్తున్నట్టు ఇప్పటికీ వార్తలు వినవస్తున్నాయి.

ఆపద్ధర్మ ప్రభుత్వంలో ఆరోగ్యమంత్రి ఖామ్‌సూక్ కియోలాకు కూడా స్థానం ఇచ్చారట. అయితే ఇది ఎంతవరకు నిజమైనదీ రూఢి వార్తలు లేవు. లావోస్ విడిచి గతరాత్రి ఇతడు బర్మా పారిపోయినట్టు మొదట్లో కొన్నివార్తలు వినవచ్చాయి.

ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పడకముందే శాంతి వరకు ఉన్న సైనికప్రభుత్వం తనని తానే రద్దు చేసుకొని అధికారాన్నిటినీ మంత్రులకు అప్పగించినది. ఈ విషయాన్ని ఒక ప్రకటనలో నేడు స్పష్టంగా వెల్లడించినది కూడా.

అందరిలోకీ పెద్దవాడైన క్వినిమ్ ఫోల్సేనా ఆపద్ధర్మప్రభుత్వానికి నాయకత్వం వహించాడు. ప్రధాని సౌవన్నఫౌమా రాజీనామా ఇవ్వలేదు.

తాజా వార్తలు
[3 వ పేజీలో]

కనుక ఇప్పటికీ తామే అధికారంలో ఉన్నట్టు భావిస్తున్నానని పత్రికావిలేఖరులతో ఆయన అన్నాడు.

సైనిక ప్రభుత్వానికి చెందిన ఒక ప్రతినిధి నిన్న ఉదయం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వియన్‌టియేన్‌లోని మంత్రులు యథావిధంగా తిరిగి తమవిధులను నిర్వర్తించేటట్లు అవకాశాలు కల్పించడానికి నిశ్చయించుకొన్నట్టు వెల్లడించారు.

ప్రధాని సౌవన్నఫౌమా తిరిగి లావోస్ వస్తారా అని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నాడు: "భద్రతా పరిస్థితులు నెలకొన్న తర్వాత ఆయన తిరిగి వస్తాడు."

అమెరికా వైఖరి

వాషింగ్టన్, డిసెంబరు 12:— లావోస్‌కు ఆయుధాలు అందజేయకూడదన్న విషయంలో అమెరికా తన వైఖరిని ఇంతవరకు ఏవిధంగాగాని మార్చుకొనలేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ అన్నారు.

రాష్ట్రకాంగ్రెసులో ఐకమత్యం సాధ్యమే

—:x:—

ప్ర. కాం. సం. అధ్యక్షుడు శ్రీ పల్లంరాజు విశ్వాసం

హైదరాబాదు, డిసెంబరు 12:— రాష్ట్రకాంగ్రెసులోని యావన్మంది సభ్యులలో ఐక్యమత్యం సాధించగలనని తనకు పూర్తివిశ్వాసంకలదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పల్లంరాజు నేడిక్కడ చెప్పారు.

పి. సి. సి. సమావేశం అనంతరం ఒక విలేఖరి యునైటెడ్‌ఫ్రంటు యిప్పటికీ ప్రత్యేకవర్గంగానే వ్యవహరిస్తున్నదని పేర్కొనగా శ్రీ పల్లంరాజు పై విధంగా చెప్పారు.

ఇటీవల తీవ్ర విభేదాలు కలిగినప్పటికి అయినప్పటికీ వారందరు కాంగ్రెస్ వారే అని కాకపోతే యీ విభేదాలు నమసి సమైక్యత ఏర్పడడానికి కొంత వ్యవధి కావాలని కూడా ఆయన చెప్పారు.

పంచాయతులకు కాంగ్రెసు పోటీ చేయరాదు

పి. సి. సి. నిర్ణయం

తెలంగాణాలోని పంచాయతీ సంఘాల ఎన్నికలకు తమ అభ్యర్థులను పోటీ పెట్ట రాద

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడిక్కడ గాంధీ భవన్‌లో జరిగిన సమావేశంలో నిర్ణయించింది. సమావేశానికి శ్రీ పల్లంరాజు అధ్యక్షత వహించారు.

తెలంగాణాలో వచ్చే జనవరిలో 1500 పంచాయతులకు ఎన్నికలు జరుగవలసి వున్నది.

రాష్ట్రంలో పంచాయతీ సంఘాల ఎన్నికలు పార్టీల పోరాటంతో జరగరాదని పి. సి. సి. నిర్ణయించింది. తెలంగాణాలో ఎక్కడైనా యీ ఎన్నికలలో పార్టీ టికెట్‌పై పోటీ చేయాలని ఆయా జిల్లా కాంగ్రెస్ సంఘాలు కోరితే అనుమతి యియ్యవచ్చునని కూడా కార్యవర్గం నిర్ణయించింది.

రాష్ట్రమంతటికీ యిలాంటి విషయాలలో ఒకే పద్ధతి ఉండాలని, రాజకీయాలను గ్రామస్థాయివరకు పోనీయరాదని సహజంగా అందరూ భావిస్తున్నారు. యీ విషయాన్ని నేడు పరిశీలించిన ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలో కూడా పార్టీ పేరుతో పోటీ చేయరాదని నిర్ణయించింది.

బాబూజీ



"మానవ స్వత్వాల దినాన్ని గుర్తుంచుకోండి!"

రాష్ట్రాలమధ్య హైకోర్టు న్యాయమూర్తుల బదిలీ

మంచిదేనని భారతప్రధాన న్యాయమూర్తి సమర్థన

బెంగుళూరు, డిసెంబరు 12:— హైకోర్టు న్యాయమూర్తులను ఒకరాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి పరస్పరం బదిలీ చేస్తుండాలన్న అభిప్రాయాన్ని భారతదేశ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా నేడు బలపరచారు.

దేశ ప్రయోజనందృష్ట్యా హైకోర్టు న్యాయమూర్తులను ఇలా బదిలీ చేయటం మంచిదని ఆయన అన్నారు. న్యాయమూర్తుల సానెరిటీ ఆధారంతోకాక హైకోర్టు న్యాయమూర్తులను ఇదివరకటికంటె ఎక్కువగా బదిలీ చేయటం మంచిదని శ్రీ సిన్హా అన్నారు.

బెంగుళూరు న్యాయవాదుల సంఘం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన ఈ ప్రసంగం చేశారు.

అమెరికా కొత్త విదేశాంగ మంత్రిగా శ్రీ రస్క్ నియామకం

పామ్‌స్ప్రింగ్స్ (ఫ్లారిడా), డిసెంబర్ 12:— శ్రీ డీన్ రస్క్‌ను తనకు విదేశాంగ మంత్రిగా పనిచేస్తారని అమెరికా ప్రెసిడెంటు పదవికి ఎన్నికైన జాన్ కెన్నెడీ యివాళ పేర్కొన్నారు.

శ్రీ రస్క్ యింతవరకు రాక్‌ఫెల్లర్ ధర్మ సంస్థ ముఖ్యాధికారిగా పనిచేస్తున్నారు. ఇంతకు పూర్వం ఉప విదేశాంగ మంత్రిగా పనిచేశారు.

శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్‌ను మిత్రరాజ్య సమితిలో రాయబారిగా శ్రీ కెన్నడీ నియమించారు.

శ్రీ చెస్టర్ బౌల్స్‌ను ఉప విదేశాంగ మంత్రిగా నియమించారు.

అమెరికా విమానాలచే సరిహద్దు అతిక్రమణ?

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో నెహ్రూ సూచన

ఢిల్లీ, డిసెంబర్ 12:— ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోను లడక్‌లోను గుర్తు తెలియని విమానాల పర్యటనలను గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విదేశ వ్యవహారాల స్థాయీ సంఘ సమావేశంలో శ్రీ నెహ్రూ మాట్లాడుతూ ఒక కొత్త విషయాన్ని తెలియజేశారు.

వీటిలో కొన్ని అమెరికన్ విమానాలు వుండి వుండవచ్చునని శ్రీ నెహ్రూ అన్నట్లు తెలుస్తున్నది. అయితే యీ విమానాలు ఫలానా దేశానివని నిర్ధారించి తెలియ జేసే సమాచారం వేదీ ప్రభుత్వానికి అందలేదని కూడా ఆయన వెంటనే అన్నారు.

లుముంబాను వెంటనే విడుదల చేయాలి

పదహారుమంది ఎం. పి. ల విజ్ఞప్తి

ఢిల్లీ, డిసెంబర్ 12:— శ్రీ ప్యాట్రిస్ లుముంబాను వెంటనే విడుదల చేయవలసిందిగా కోరాలని దాదాపు పదహారుమంది పార్లమెంటు సభ్యులు నేడు ప్రపంచంలోని అన్ని పార్లమెంటులకు విజ్ఞప్తి చేశారు. శ్రీ లుముంబా కాంగోకు న్యాయబద్ధమైన ప్రధాని అని వీరు దీనిలో వర్ణించారు.

అన్ని పక్షాల సభ్యులు సంతకాలు చేసిన యీ విజ్ఞప్తిని సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు కూడా పంపారు.

కాంగో పార్లమెంటు సమావేశం కావటానికి కర్నల్ మొబుటూ సైన్యం నిరాయుధం కావటానికి కాంగోనుంచి బెల్జియన్‌లను వెడల నడపటానికి తమ తమ ప్రభుత్వాలను కోరవలసిందిగా వారు అన్ని పార్లమెంటులకు విజ్ఞప్తి చేశారు.

కేంద్రీకృత వ్యవసాయ కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 12— కేంద్రీకృత వ్యవసాయిక కార్యక్రమం యీ నెల 23 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో లాంఛన పూర్వకంగా ప్రారంభం కాగలదు. యీ పథకానుసారంగా రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు, అప్పులు మొదలైనవి యిస్తారు, రైతులకు సప్లయి చేయడానికై 2 వేల టన్నుల అమ్మోనియా సల్ఫేటు పశ్చిమ గోదావరి జిల్లాకు చేరుకొన్నది.

అల్జీరియాలో తిరిగి కాల్పులు

10 మంది మరణం

పారిస్, డిసెంబర్ 12:— అల్జీరియాలో యూరోపియనులకు ముస్లింలకు మధ్య యివాళ కొత్తగా జరిగిన కొట్లాటలో పదిమంది మరణించారని ఫ్రెంచి పత్రికలు, రేడియో ప్రకటించినవి.

పారిస్‌కు డీగోల్ తిరుగుముఖం

అల్జీరియా పర్యటనలో చివరి రెండురోజుల కార్యక్రమం రద్దు

అల్జీయర్స్, డిసెంబరు 12:— అల్జీరియా పర్యటనలో చివరి రెండురోజుల కార్యక్రమాన్ని రద్దుచేసికొని జనరల్ డీగోల్ రేపే తిరిగి పారిస్ వెళ్ళిపోతున్నారని అధికారవర్గాలవారు నేడు ఇక్కడ ప్రకటించారు.

అస్పృశ్యుడైనజనరల్ సలాన్

మాడ్రిడ్, డిసెంబరు 12:— శాన్‌సబాస్టియన్‌నుంచి నిన్నటిదినం హఠాత్తుగా అదృశ్యమైన ఫ్రెంచి జనరల్ రావుల్ సలాన్ నేటిదినం మాడ్రిడ్‌లోని ఒక హోటల్లో ప్రత్యక్షమయాడు.

అల్జీరియా మాజీ ఫ్రెంచి సేనాధిపతి జనరల్ సలాన్ ప్రస్తుతం డీగోల్ విధానాల పూర్తి వ్యతిరేకి. గత నెలరోజులుగా అతడు స్పెయిన్‌లో నివసిస్తున్నాడు.

న్యూజిలెండ్ నూతన మంత్రివర్గ సమావేశం

వెల్లింగ్టన్, డిసెంబర్ 12:— శ్రీ కీత్ హోలియోక్ నాయకత్వాన నేషనల్ పార్టీ మంత్రివర్గ ప్రథమ సమావేశం నేటి రాత్రి జరిగింది. మంత్రుల చేత గవర్నరు వైకవుంట్ కాబ్‌హాం ప్రమాణం స్వీకారం చేయించిన అనంతరం యీ సమావేశం జరిగింది.

విదేశాంగ మంత్రి పదవిని కూడా ప్రధాని మంత్రి హోలియోక్ నిర్వహిస్తారు.

బెరుబారి బదిలీని కాంగ్రెసు బలపరచాలి

—:x:—

నెహ్రూ-నూన్ ఒప్పందంపై మాటతప్పరాదని శాసనసభలో డాక్టర్ బి. సి. రాయ్ స్పష్టీకరణ

కలకత్తా, డిసెంబరు 12:— బెరుబారి యూనియన్‌లోని కొంతభాగాన్ని పాకిస్తాన్‌కు బదిలీ చేయటంతో నెహ్రూ - నూన్ ఒప్పందాన్ని అమలుపరచాలని ప్రధానమంత్రి వాంఛిస్తున్నారు. కనుక శాసనసభా కాంగ్రెసుపక్షం ఆయనను బలపరచవలసి ఉన్నదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేడు రాష్ట్ర శాసనసభలో నిష్కర్షగా ప్రకటించారు.

కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు చేస్తూండగా మరొకవంక ప్రతిపక్ష సభ్యులు 'సిగ్గు సిగ్గు' అంటుండగా డాక్టర్ రాయ్ ఇంకా యిలా అన్నారు. "తప్పో ఒప్పో ప్రధాన మంత్రి మరొక దేశ ప్రధానితో ఒక ఒప్పందం చేసుకొన్నారు. వాగ్దానం నిలబెట్టుకొనడం వినకు చేతగాదని ప్రపంచంలో ఎవరూ ఆక్షేపించడం నాకిష్టం లేదు. యీ ఒప్పందం సహేతుకం కాదేమో రాజ్యాంగ బద్ధం కాదేమో లేక న్యాయస్థానంలో నెగ్గదేమో నాకు తెలియదు. యీ ఒప్పందాన్ని మాత్రం తగిన విధంగా ధృవపరచాలి.

బెరుబారీ సమస్యపై శాసన సభలో డాక్టర్ రాయ్ నేడు చర్చను ప్రారంభించారు.

ప్రధాని ప్రతిష్ఠ, ఆయన మరొక దేశ ప్రధానితో చేసికొన్న ఒప్పందాన్ని గౌరవించటం అన్నిటికంటె ముఖ్యమని డాక్టర్ రాయ్ అన్నారు.

"బెరుబారి భారత దేశంలోనే వుండాలని మనం యిప్పటికీ అభిప్రాయపడుతున్నాం. తీనీ కరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమనే మనం యిప్పటికీ భావిస్తున్నాము. కాని మనం మాట నిలబెట్టుకొనలేని వాళ్ళమన్న నిందమాత్రం మనకు రాకుండా నెహ్రూ — నూన్ ఒప్పందాన్ని బలపరచక తప్పదు. అని ఆయన వక్కాణించారు.

యీ విషయంలో ముఖ్యమంత్రి యిప్పటివరకు ఎనికట్టుకొని ఉన్నాయన్నా ఢిల్లీ ప్రతి

లేక వాతావరణాన్ని తన పలుకుబడికి వినియోగించుకొన్నారని ప్రతిపక్షాల సభ్యులు డాక్టర్ రాయ్‌ని నిశితంగా విమర్శించారు.

ప్రధాని ప్రతిష్ఠ సమస్యపై కూడా కొందరు సభ్యులు అతి నిశితంగా విమర్శలు చేశారు. శ్రీ నెహ్రూ 'నియంతృత్వ ప్రజాస్వామిక వాది' అనీ 'ప్రజాస్వామిక విధ్వంసకు' డనీ, దేశాన్ని అరాజకానికి తీసుకొని పోతున్నారని పి. ఎస్. పి. నాయకుడు డాక్టర్ పి.సి. ఘోష్ విమర్శించారు.

బెరుబారి, బదిలీని వ్యతిరేకిస్తూ శాసన సభ చేసిన ఏకగ్రీవతీర్మానాన్ని నిర్లక్ష్యం చేస్తే పశ్చిమ బెంగాల్ శాసనసభ మొత్తంగా రాజీనామా చేయాలని ఒకరి తరువాత ఒకరు ప్రతిపక్ష సభ్యులు పలువురు నేడు నొక్కి వక్కాణించారు.

బెరుబారి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యిప్పుడు వెనుకంజ వేస్తున్నది కనుక బెరుబారీ బదిలీని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం నడుపుతున్నట్లు ప్రతిపక్షాలు ప్రకటించినవి.

బెరుబారీని బదిలీ చేసి పాకిస్తాన్‌కు యిస్తే కలకత్తా వీధులలో రక్తం ప్రవహించగలదని, సోషలిస్టు యూనిటీ సెంటర్ నాయకుడు శ్రీ సుబోధ్ బెనర్జీ హెచ్చరిక చేశారు.

లావోస్‌కు రష్యన్ ఆయుధాలు?

రాజధానిలో ఉద్రిక్తవాతావరణం

వియన్‌టియేన్, డిసెంబర్ 12:— నిన్నటిదినం ఇక్కడికి వచ్చిన రష్యన్ విమానాలు కెప్టెన్ కాంగ్‌లీ సహాయార్థం శతఘ్నులను మోసుకు వచ్చాయన్న వార్త నలుదిక్కులా వ్యాపించడంతో లావోస్ రాజధానిలో నేడు ఉద్రిక్తత అలుముకొన్నది.

జనరల్ ఫుమినోసవాన్ నాయకత్వాన మితవాద పక్షాలకు చెందిన బలాలు రాజధానివైపు తరలివస్తున్నట్లు వర్తమానం చేరగానే, రష్యా నుంచి ఆయుధాలు తెప్పించుకోవడానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని చేసికొన్నట్లు విశ్వసనీయ వర్గాలవారు అన్నారు.

పూనాలో ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్

ఛత్రపతి శివాజీ చిత్రపటం ఆవిష్కరణ

పూనా, డిసెంబరు 12:— ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం యిక్కడ పూనా విశ్వవిద్యాలయం సినేటు మందిరంలో ఛత్రపతి శివాజీ మహారాజ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ప్రసిద్ధ బొంబాయి చిత్రకారుడు రచించిన యీ చిత్రపటాన్ని మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ పూనా విశ్వవిద్యాలయానికి బహూకరించారు.

పాన్ శాప్ కొట్లలో

రూచి RUCHI

తెలుగువారి సుగంధ ద్రవ్య పదార్థాలు నల్లు.
ప్రతి కిళ్లీ షాపులో దొరకును.
భానా కాస్మెటిక్సు, విజయవాడ—2.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

తెలుగు, కన్నడం తెలిసిన కంపోజిటరు కావలెను. వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి.

నాడన్ అండ్ కంపెనీ,
ట్రిచీ—8.

అమ్మకము

తిరుపతి బజారువీధిలో నం. 8—191 షాపు ఒకటి, నం. 8—192 ఇల్లు ఒకటి అమ్మబడును. వివరములకు బాక్సు నం. 9, కేరాఫ్ ఆంధ్రప్రభ, చిత్తూరు.

ప్రకటన

యిందు మూలముగ సమస్త జనులకు తెలియ జేయుట యేమనగా ది 27—11—1960 తేదీ ఆంధ్రప్రభలో మేళ్లచెరు వెంకట సూర్యలక్ష్మి నరసింహారావుగారి పేరుతో ఒక బూటకపు ప్రకటన చేయబడిన సంగతి చదివి వున్నాము. ఆ విషయములో మాకువుండబడ్డ హక్కులు సర్వ జనులకు తెలుపుటకున్నూ నిజమైన సంగతులు బయలుపడుటకు మేము యీ ప్రకటన ప్రచురించు చున్నాము. వారి ప్రకటనలో ఖమ్మం టవును మునిసిపల్ సరిహద్దులలో కవానా బజారులో మునిసిపల్ పాత నెంబరు 2544 నెంబరుగల జాగాలో మా స్వాధీన అనుభవము గల జాగా మా యిండ్ల వెనుకవున్న బావిని జాగా కలుపుకొని సరిహద్దులు చూపి — అట్టి జాగాయందు తీసుకుకూడా హక్కులుగలవనిన్ని వైశ్యహాస్టలు సెక్రటరి శ్రీ వీరవెల్లి నరసింహారావుగారు తాత్కాలికంగా వేయబడిన టిన్ను షెడ్డుతో కలిసిన మా జాగా విషయమై వారి జాగా ఆయినప్పటికి మాతో రాజీపడినారు అని మొదలగు విషయములతో ప్రకటించినారు. యింతమాత్రమున మాకు హక్కులు గలిగిన హా స్వాధీనానుభవముగల సదరు జాగాకు మేళ్ల చెరు వెంకటసూర్యలక్ష్మి నరసింహారావుగార్కి ఏవిధమైన హక్కులు కలుగనేరవు. శ్రీ వీరవెల్లి నరసింహారావుగారు వైశ్య హాస్టలు తాత్కాలిక టిన్ షెడ్డు వారి వైశ్య హాస్టలు పక్కా బిల్డింగు తయారు ఆయిన వెంటనే వారు తాత్కాలిక టిన్ షెడ్లను తీసివేసి పోగలము అనియున్ను మా తగాదాలతో వారికి ఏవిధమైన సంబంధము లేదు అని శ్రీ ఖమ్మం కలెక్టరుగారి ఆఫీసులో ది 1—2—1960వ తేదీన మా పుభయుల సమక్షమున వారి ప్రత్యేక స్టేటుమెంటు ద్వారా స్టేటుమెంటు దాఖలుచేసియున్నారు. అది తెలుపకున్ను తెలియని ప్రకటనద్వారా తమకేవో హక్కులు కలుగగలవని భ్రమించి ప్రకటన యిచ్చినట్టుగా మాకు తోచుచున్నది. వారి ప్రకటనవల్ల శ్రీమేళ్ల చెరు వెంకట సూర్యలక్ష్మి నరసింహారావు వరియు వారి వారసులకు మా స్వాధీన అనుభవములో వుంటూవున్న జాగాపైన ఎట్టి హక్కులు కలుగనేరవు అని యీ ప్రకటనద్వారా సమస్త జనులకు తెలియపరుచుచున్నాము. ఇట్లు,

యదమకంటి రాములు, వగైరాలు.

టెండరు నోటీసు

చీరాల మునిసిపాలిటీ

ఈదిగువ వుదహరించిన పనికి సీల్డు టెండర్లు ది 26—12—1960 తేదీ సాయంత్రము 4—30 గంటల వరకు శ్రీ కమీషనరు గారిచే తీసుకొనబడి ఆది ఆతేదీ సాయంత్రము 4—35 గంటలకు తెరవబడును. డిపాజిటులేని టెండర్లు ఆమోదింపబడవు. దీనికి సంబంధించిన టెండరు షెడ్యూళ్లకు ప్లానులకు రు 10—50 లు మున్సిపల్ ట్రెజరీలో కట్టి పొందవచ్చును. ఇతర వివరములు మున్సిపల్ యింజనీరుగారి ద్వారా ఆఫీసు పనివేళయు కాలములో వచ్చి తెలిసికొనవచ్చును.

1. చీరాల మున్సిపాల్టి తాలూకు లోయస్‌కం గ్రూప్ హవుసింగు స్కీముక్రింద పన్నెండు యిండ్లు కట్టుట.

ఎస్టిమేటు మొత్తం రు. 80,800—
టెండరు డిపాజిటు రు. 4040—

(సం.) పద్యుడ్ హుస్సేన్, కమీషనరు.

టెండరు

1961 జనవరినుంచి 1961 మార్చి వరకు రాగి సప్లయి

సుమారుగా 3,300 బస్తాల రాగి సప్లయి చేయుటానికి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు 24—12—60 లోగా చేరునట్లు కోరబడు చున్నవి.

వివరములు, సప్లయి షరతులు నిబంధనలు, టెండరుఫారము, రు. 5—(వాపసుచేయబడదు.) నగదుగా గాని, ఎం. ఒ. ద్వారాగాని చెల్లించి కే. జి. ఎఫ్. పూర్గాం, కే. జి. ఎఫ్. కో ఆపరేటివు క్రెడిట్ సొసైటీస్ (కో ఆర్డినేషన్ కమిటి) ఆనరరీ సెక్రటరీ నుండి పొందవచ్చును.

(సం.) బి. వి. కృష్ణయ్య, చేర్మన్.
కే. జి. ఎఫ్ కో ఆపరేటివు క్రెడిట్ సొసైటీస్ (కో ఆర్డినేషన్ కమిటి) ఊర్గాం, కే. జి. ఎఫ్.

హైదరాబాద్-హౌరా ఎక్స్‌ప్రెస్‌లకు "కాంపోజిట్ రైలు పెట్టె"

బొబ్బిలి, డిసెంబర్ 12:— హైదరాబాద్ హౌరా ఎక్స్‌ప్రెస్‌లకు 1961 జనవరి ఒకటినుండి హౌరావరకూ పోయే ఒక "కాంపోజిట్ పెట్టెను" తగిలిస్తారని తిరుమల — తిరుపతి దేవస్థానాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావుకు రైల్వేబోర్డు వ్రాసినట్లు చెప్పారు.

ఈరకం పెట్టె ప్రస్తుతం హైదరాబాద్—కాశీల మధ్య మాత్రమే ఉంటున్నది. (ను.వి)

శ్రీ శార్వరినామ సంవత్సర

మార్గశిర బహుళ దశమి

1960 డిశంబర్ 12, మంగళవారం

బహుళ దశమి తె: 4—23 వరకు
హస్త రాత్రి 6—46 వరకు
వర్జ్యం:రాత్రి 2—44 నుండి 4—20 వరకు

ఆంధ్రప్రభ

1960 డిసెంబరు 13, మంగళవారం

దీక్ష అవసరం

అతివృష్టివలన ఒకరకం బాధైతే, అనావృష్టి వలన మరొక రకం బాధ. మన ఆంధ్రప్రదేశంలో తరచుగా ఈ రెండురకాల ఈతి బాధలకూ లోనవుతూ ఉండే ప్రాంతాలు కొల్లలుగా నే ఉన్నాయి. ఈ సంవత్సరం మరీ విపరీతంగా రాష్ట్రం ఇందు మూలాన పెక్కు కడగండ్ల పాలు కావలసి వచ్చింది.

కష్టపరిస్థితి ముమ్మరంగా ఉన్న రోజుల్లో, సహాయప్రవృత్తి అంతటా పెల్లుబికినట్టు కనిపిస్తుంది. ఆ తీవ్రత ఇంచుక తగ్గేసరికి, పరిస్థితి చక్కబడ్డదనే భావంతో మామూలు ధోరణిలో తిరిగి సాగిపోవడం జరుగుతుంది. పై సంవత్సరం తిరిగి ఆ కష్టాలే వచ్చినప్పుడు మళ్లీ అదే ఆట.

ఈ మాదిరి అలసత్వం, అశ్రద్ధ మనలను తొలగిపోనంత వరకూ మనం సుస్థిర ప్రయోజనం గల ఏ పనినీ సాధించ లేము. కష్టకాలంలో మనం వహించే దీక్ష, ఆ కష్టం కొంచెం సడలినప్పుటికి కూడా అలా సాగిపోవలసినదే. స్వతంత్ర ప్రజా స్వామ్యంలో ఈ దీక్షను నిర్వహించ వలసినది ప్రభుత్వ బాధ్యత స్వీకరించిన మంత్రి వర్గం.

ఈ సంవత్సరం రాష్ట్రానికి సంప్రాప్తించిన పై ఈతిబాధల సందర్భంలో, మన రాష్ట్ర ప్రభుత్వం చాల వ్యగ్రంగానే బాధా నివారణకు కృషిచేసిన మాట వాస్తవం. కాని, కాల క్రమేణా ఆ దీక్ష సన్నగిలినదని చెప్పక తప్పదు. అందుకు మందకొడిగా జరుగుతూఉన్న పనులే సాక్ష్యం.

మొన్న రాష్ట్ర శాసనసభలో ఈ విషయమై చర్చ జరిగి నప్పుడు, ప్రభుత్వం తరపున ఉప ముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డిగారు, వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రా రెడ్డిగారు ప్రభుత్వం చేసిన పనులు కొన్ని ఏకరువు పెట్టారు. కాని, జరగవలసిన మహత్కార్యంలో ఈ జరిగినది అల్పాంశమనే చెప్పాలి.

ఈ మహత్కార్యంపట్ల ప్రత్యేక శ్రద్ధతో కృషిచెయ్యడానికి ప్రత్యేకంగా ఒక కమిషన్ నియామకం కావాలన్న సూచనను మంత్రి మండలికి నివేదిస్తానని చెప్తూతూ శ్రీ రామచంద్రా రెడ్డిగారు, కమిషన్ చేయగల పని ప్రభుత్వమే మామూలు పద్ధతిలో చెయ్యగలదు గనుక కమిషన్ నియామకం అవసరం లేదని తమ వ్యక్తిగతాభిప్రాయం వెల్లడించారు. ఈ మాట అనగానే సరికాదు, అక్షరాలా దానిని చేసి చూపినప్పుడే. కమిషన్ నియామకం అనావశ్యక మనిపించుకుంటుంది.

అనావృష్టి బాధ తగ్గమయ్యే రాయలసీమవంటి ప్రాంతంలో, అన్నిరకాల నీటి వసరులనూ సృష్టించి ఉపయోగానికి తేగల సమగ్ర పథకం అవసరం. ప్రాతవి మరమ్మతు చేయించడంలో నేమి, క్రొత్తవి సృష్టింపజేయించడంలోనేమి, అలసత్వమెంతమాత్రమూ పనికిరాదు. అవినీతి చొరబారి, చేయబూనిన పనులను చెడగొట్టడం అసలే సహించరాదు. అవినీతిపరులను పట్టుదలతో వేటాడి దండింపవలసిన సందర్భ మిది.

రాయలసీమ, తెలంగాణా, శ్రీకాకుళం, విశాఖ మండలాలు — ఈ ప్రాంతాలకు తుంగభద్ర ఎగువకాల్వ, శ్రీశైలం, పోచంపాడు, వంశధారా ప్రాజెక్టులు సాధించడం అత్యంత ముఖ్యం. వీటికి విశేష ప్రాధాన్యం ఇచ్చి తీరవలసినదే.

రాయలసీమవంటి ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధికి అవకాశాలు ఎలాగూ పరిమితంగానే ఉండక తప్పదు గనుక, ఖనిజోత్పత్తికి, పరిశ్రమాభివృద్ధికి మరింత ప్రాముఖ్యం ఈయవలసి ఉంటుంది. ఇందుకు రాయలసీమను సమగ్రంగా సర్వే చేయించవలసిన ఆవశ్యకత ఉన్నది. రత్నాలసీమ రాయలసీమ అన్న నుడిని పట్టుదలతో తిరిగి సార్థకం చెయ్యవలసి ఉన్నది.

ఇటువంటి ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చాల అవసరం. రాయలసీమకంతకూ విద్యుచ్ఛక్తి సప్లయి చెయ్యాలంటే, గ్రామానికొక లక్షరూపాయలచొప్పున ఖర్చవుతుందనీ, ప్రస్తుత పరిస్థితుల్లో అది ఆచరణసాధ్యం కాదనీ మంత్రిగారు చెప్పారు. పోనీ, ఆచరణసాధ్యమైన పథకం రూపొందించి అమలు జరిపినా సంతోషమే.

అతివృష్టికి, వరదలకు అగ్గమయ్యే ప్రాంతాల రక్షణకు గూడ ఇలాగే సమగ్రపథకాలవసరం. నెల్లూరు జిల్లాలో మొన్నటి అతివృష్టికి 83 మేజరు ఇరిగేషను వనరులకు, 203 మైనరు ఇరిగేషను వనరులకు గండ్లుపడి అపారనష్టం కలిగిందంటే ఏమి చెప్పాలి? ఇట్టివి పునరావృత్తం కాకుండా చెయ్యవలసిన అగత్యం లేదా?

తృతీయ ప్రణాళికలో సహకార వ్యవసాయం

—: x :—

రాష్ట్రప్రభుత్వంచే రు. 40 లక్షలు కేటాయింపు

హైదరాబాద్, డిసెంబరు 12:— తృతీయ ప్రణాళికాకాలంలో సహకారవ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం 40 లక్షల రూపాయల పెట్టుబడితో రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది.

ఈ పథకాన్ని అనుసరించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోను అమలుచేయబడగల 20 ప్రయోగాత్మక పథకాల క్రింద 200 సహకార వ్యవసాయ సంఘాలు స్థాపించ బడగలవు. సహకార వ్యవసాయంలో ప్రత్యేక శిక్షణా సౌకర్యాలకు అవకాశం కల్పించడం కూడా ఈ పథకంలో భాగంగాఉన్నది. తృతీయ ప్రణాళికలో సహకారరంగానికై ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం పెట్టుబడి 580 లక్షల రూపాయలలో 376.6 లక్షల రూపాయలు ఆంధ్రప్రాంతానికి, 203.24 లక్షల రూపాయలు తెలంగాణా ప్రాంతానికి ఖర్చు చేయబడుతాయి. యీ మొత్తం పెట్టుబడిలో 100.57 లక్షల రూపాయలు ప్రణాళికా ప్రథమ సంవత్సరంలో ఖర్చు చేయబడతాయి. తృతీయ ప్రణాళికలో 4,000 చిన్న గ్రామాలు పునరుజ్జీవింపచేయబడతాయి. ద్వితీయ ప్రణాళికలో 20 లక్షలున్న వ్యవసాయ పరపతిసంఘాల సభ్యుల సంఖ్య తృతీయప్రణాళికా కాలాంతానికి 40 లక్షలకు పెరుగగలదు.

వ్యవసాయ పరపతి సంఘాలద్వారా ఋణ సదుపాయాలను కల్పించడం సహకార వ్యవసాయ కార్యక్రమంలోని ప్రధానాంశాలలో ఒకటి. ఋణ సదుపాయాలులేనిదే, వ్యవసాయ పరపతి సంఘం సంఖ్యామాత్రమే హెచ్చితే అందువల్ల సహకారోద్యమానికే దెబ్బ తగులుతుంది. తృతీయ ప్రణాళికా కాలాంతానికి రాష్ట్రంలోని వ్యవసాయదారుల అవసరాలకు కావలసిన ఋణం మొత్తం సంవత్సరానికి 200 కోట్ల రూపాయలు ఉండవచ్చునని అంచనా వేయబడింది.

విద్యార్థులకు గవర్నర్ సలహా

కాకినాడ, డిశంబరు 12:— కుమ్మరి, మట్టికి ఆకృతిని కల్పించినట్లు విద్య యువకులను తయారుచేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ పట్టణంలోని కళాశాలల విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. విద్యార్థులంతా మట్టివలె ఆకృతిలేకుండా వున్నా కళాశాలలో చదివేటప్పుడు గల అవకాశాన్ని వినియోగించుకోవాలనీ గవర్నరు అన్నారు. దేశం విద్యార్థులనుంచి ఎంతో ఆశిస్తున్నదనీ, ఉన్నతమైన బాధ్యతాయుతమైన పదవులను ఆక్రమించడానికి వారు ఆయత్తం కావాలని గవర్నరు సలహా ఇచ్చారు. (ప. వి)

72 బస్తాలతో లారీ మాయం

(మన విలేఖరి)

గుడివాడ, డిసెంబర్ 12:— గుడివాడ డివిజన్ రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కొండపల్లి బ్రహ్మానందరెడ్డిగారి మిల్లునుండి ఒక లారీ అక్టోబర్ 25వ తేదీన 72 బస్తాల బియ్యంతో వెళ్లిపోయినట్లు, ఇంతవరకూ దాని ఆచూకీ చిక్కనట్లు తెలియజేయబడింది.

ఈ విషయం పోలీసు అధికారులకు తెలియజేయబడిందని కూడా చెబుతున్నారు.

ట్రూమన్-కెన్నెడీల పరస్పరాభినందనలు

షికాగో, డిసెంబర్ 11:— అమెరికా మాజీ ప్రెసిడెంట్ శ్రీ ట్రూమన్, ప్రస్తుత ప్రెసిడెంట్ శ్రీ కెన్నెడీ నేడు టెలిఫోనులో సంభాషిస్తూ పరస్పరాభినందనలను అందజేసుకున్నారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సంభాషణను 4,000 మంది అమెరికన్ ప్రజలు విన్నారు. నేడిక్కడ ఒక యూదుసంస్థ శ్రీ ట్రూమన్‌ను సన్మానించి ఆయనకు 'శక పురుషు'డని బిరుదు నిచ్చిన తరువాత శ్రీ కెన్నెడీతో ఆయన ఫోనులో సంభాషించారు. శ్రీ కెన్నెడీ తన టెలిఫోన్ సంభాషణలో శ్రీ ట్రూమన్‌ను ఇలా అభినందించారు: "మీరు మీ పరిపాలనలో అనుసరణీయమైన ఒక ఉన్నత ప్రమాణాన్ని చూపారు. మీ ఆదర్శాన్ని అనుసరించడానికి నేను శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను."

ఓరియంటల్ రాష్ట్రంలోని బునియాలో అరెస్టులు

—: x :—

శ్రీ గిజెంగాకు సమితి ఆక్షేపణ

లియోపోల్డ్‌విల్లీ, డిసెంబర్ 11— ఓరియంటల్ రాష్ట్రంలోని బునియాలో పెక్కుమంది యూరోపియన్‌లు అరెస్టయినారని శ్రీ లుముంబా ప్రభుత్వంలో ఉప ప్రధానిగా వుంటూవచ్చిన శ్రీ ఆంటోయినే గిజెంగాకు ఆక్షేపణ తెలియజేశామని మిత్రరాజ్యసమితి అధికారులు నేడు ప్రకటించారు.

స్టాన్లీవిల్లీలో అరెస్టులు జరిగిన వార్త ఏదీ అక్కడినుంచి రాలేదని సమితి ప్రతినిధి ఒకరు అన్నారు.

సమితి తీసుకొన్న దృఢచర్యల ఫలితంగానే అక్కడ దౌర్జన్యం, రక్తపాతం తప్పినవని పరిశీలకులు అన్నారు.

స్టాన్లీవిల్లీకి నూరు మైళ్ల దూరంలోని బనబెట్టాలోవున్న 25 మంది బెల్జియన్ ఉద్యోగులను, పదిమంది మతప్రచారకులను గొనిరావడానికిగాను సమితికి చెందిన ఒక ఇథియోపియన్ సైనికుల నివహం స్టాన్లీవిల్లీనుంచి వెళ్లింది.

కాంగోకు అమెరికన్ సేనల వెళ్లే వార్త అబద్ధం

వాషింగ్టన్, డిసెంబరు 11:— కాంగోలో సమితి బలాలు శాంతి భద్రతల పునస్థాపన కార్యక్రమాన్ని కొనసాగించలేకపోయిన పక్షాన అక్కడకు అమెరికన్ బలాలను పంపే ఏర్పాట్లు జరిగినట్లు వ్యాపించిన వార్తలు పూర్తిగా నిరాధారములని అమెరికన్ ప్రభుత్వోద్యోగులు నేటిరాత్రి అన్నారు.

ఏ చర్యలైనా సమితి ద్వారానే జరగాలన్న అమెరికన్ విధానంలో మార్పు ఏదీ లేదని కూడా వీరు అన్నారు.

కాటంగాలో సంఘర్షణలు

ఎలిజబెత్‌విల్లీ, డిసెంబరు 11— బలుబాతెగవారితో నిన్న రాత్రి జరిగిన సంఘర్షణలో ఒక యూరోపియన్ ఉద్యోగి, ఒక ఆఫ్రికన్ సైనికుడు మరణించారని కాటంగా ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖా ప్రతినిధి ఒకరు అన్నారు.

కాటంగా బలాలలోవున్న ముగ్గురు యూరోపియనులు, ఇద్దరు ఆఫ్రికనులు గాయపడ్డారనీ, బలుబా తెగవారు చాలామంది చచ్చిపోయారనీ ఈ ప్రతినిధి అన్నారు.

లండన్‌లో ప్రదర్శన

లండన్, డిసెంబరు 11— ఇక్కడి ఆఫ్రికన్ జాతీయ నాయకులు నేడు మిత్రరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హేమర్ షెల్డ్ రాజీనామా యివ్వాలని ప్రకటించారు. శ్రీ హాట్లస్ లుముంబా విడుదలను కోరుతూ యిక్కడి సమితి సమాచార శాఖా కార్యాలయానికి వీరు పూరేగింపు జరుపుతూ వచ్చి శ్రీ హేమర్ షెల్డ్‌కు అందజేయవలసిందని కోరుతూ ఒక లేఖ నిచ్చారు.

ఆ లేఖలో కర్నల్ మొబుటూ బలాలను నిరాయుధం చెయ్యాలని, అమెరికన్, బెల్జియన్ ప్రభుత్వాలు కర్నల్ మొబుటూ అక్రమ ప్రభుత్వాన్ని సమర్థించడం విరమించాలని వీరు కోరారు.

లండన్ హైడ్‌పార్క్‌లో జరిగిన ఈ ప్రదర్శనానికి లండన్‌లోని ఆఫ్రికన్ రాజ్యాల స్వాతంత్ర్యోద్యమ సంఘం ఏర్పాటు చేసింది.

శ్రీ మీనన్ ప్రసంగప్రభావం

అప్పుడే నిర్ణయించడం కష్టమని పరిశీలకుల సూచన

పి. ట్ర. ఐ. కార్యాలయం, న్యూయార్కు, డిసెంబరు 11— భద్రతా సంఘంలో ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు చేసిన ప్రసంగం ఫలితాన్ని అప్పుడే నిర్ణయించి చెప్పడానికి వలనుపడదని పరిశీలకులు నేడు అన్నారు.

కాంగోలో అసలు సమితి వ్యవహరించదలచినదేదనేది భద్రతా సంఘం నిర్ణయించుకోవాలని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

కొన్ని దేశాలు తమ బలాలను ఉపసంహరించుకొంటున్న పరిస్థితిని ఇండియా సహకారం లభించినంతవరకు అరికట్టి, కాంగోలో చర్యలు కేవలం ఆఫ్రేషియన్ రాజ్యాల చర్యగానే రూపొందించగల అవకాశం కలదని, కాంగోలో నిజంగా అతి విషమ పరిస్థితి ఏర్పడినదనీ పెక్కుమంది భావిస్తున్నారు.

శ్రీ రాజేశ్వరదయాళ్, జనరల్ రిఖీలు భారతీయోద్యోగులే అయినప్పటికీ వారి సమర్థతను బట్టి అంతర్జాతీయ సేవకు ఎన్నుకొనబడ్డారనీ, కాగా వారి విషయంలో అపోహలు పడడం సమంజసం కానేరదనీ శ్రీ మీనన్ సూచించారు.

ప్రభుత్వ విధానంపై విమర్శలను అంగీకరించగలమనీ అయితే ప్రెసిడెంట్ అనుమతి ఆరేశాలపై వెళ్లిన ఉద్యోగులకు వారి గౌరవానికి సంబంధించినంతవరకు ప్రభుత్వం రక్షణనిస్తుందనీ భారత రక్షణమంత్రి అన్నారు.

కాంగోకు సమితి తన బలాలను పంపిన తరువాత అక్కడి పరిస్థితులలోని మార్పును గమనించవలసినదనీ, ఆదిలో అక్కడ న్యాయబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వం పోయి, తిరుగుబాటు చేసిన ప్రభుత్వం అధికారానికి వచ్చిందని, సైన్యం రాజకీయాలలో జోక్యం పెట్టుకొనదనీ, అక్కడ సమైక్యత సాధించడానికి సమితి వెళ్లగా దేశ విచ్ఛిత్తి సంభవించిందనీ శ్రీ మీనన్ అన్నారు.

బెల్జియన్ బలాల ఉపసంహరణను సాధించడానికి సమితి బలాలు వెళ్లగా ఏదో ఒక రూపంలో బెల్జియన్‌లు యిప్పటికీ జోక్యం పెట్టుకొని సమితి ఆదేశాలను పూర్తిగా ధిక్కరించు చున్నారు.

కాంగో న్యాయశాసనాల ప్రకారం ప్రెసిడెంట్ తీసుకొనే కొన్ని చర్యలకు ప్రధాని సంతకం కూడా అవసరమైనప్పుడు ప్రెసిడెంట్ కసావుబూ పార్లమెంటుతో నిమిత్తం లేకుండా తనే ప్రధానిని ఎలా నియమించుకోగలడని ఆయన ప్రశ్నించారు. సమితి ప్రణాళిక 14వ సూత్రం ప్రకారంగా అక్కడ తగుచర్యలు తీసుకొనే అధికారం కలదనీ శ్రీ మీనన్ సూచించారు.

ప్రెసిడెంట్ కసావుబూ, కర్నల్ మొబుటూ, బెల్జియనులకు వారిపై పలుకుబడిగల దేశాలచే నచ్చచెప్పించడం ద్వారానే తాను సూచించిన మార్పులను బలప్రయోగం లేకుండా సాధించవచ్చునని భారత రక్షణమంత్రి అన్నారు.

కర్నల్ మొబుటూ స్టాన్లీవిల్లీకి పేరచూట్ దళాలను పంపితే సమితి ప్రయోజనం వమ్మయిపోగల దన్నారు.

కాంగోలో రాజ్యాంగం తలక్రిందైనపుడు లుముంబాకు న్యాయసమ్మతమైన విచారణ జరుగగలదని అమెరికన్ ప్రతినిధి శ్రీ వాడ్స్‌వర్త్ ఏవిధంగా భావించగలరని శ్రీ మీనన్ ప్రశ్నించారు కూడా.

న్యూఢిల్లీ, డిసెంబరు 11:— భారత ప్రభుత్వంతో చర్చలు జరిపే నిమిత్తం ఇటాలియన్ ఆయిల్ కంపెనీ అధికారి ఎన్‌రికో మాటీ రేపు యిక్కడకు వస్తున్నారు. ఆయన యిక్కడ నాలుగు రోజులు వుంటారు. తర్వాత ఇటాలియన్ ప్రభుత్వ బృందాలు మరికొన్ని కూడా ఢిల్లీకి చేరగలవని తెలుస్తున్నది.

శ్రీ భద్రాచల సీతారామాలయ సముద్ధరణకు రు. 10.28 లక్షలు

—: x :—

1960 జూన్ నెలాఖరికి వసూలయాయని శాసనమండలి సమావేశంలో ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 11:— భద్రాద్రి రామాలయానికి జూన్ నెలాఖరికి దాదాపు రూ. 10.28 లక్షలు వసూలయాయని హోంమంత్రి శ్రీ యం. నరసింగరావు దేవాదాయ శాఖ మంత్రికి బదులుగా ఇవాళ శాసన మండలి సమావేశంలో శ్రీ పి. శ్రీరామమూర్తి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రకటించారు.

దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి అధ్యక్షుడుగా, అనధికార సభ్యులతో కూడిన, "శ్రీ భద్రాచల సీతారామాలయ ఉద్ధరణసంఘం" అనే పేరుతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రజలనుండీ, ప్రజా సంస్థల నుండీ విరాళాలను, చందాలను, వసూలుచేయడానికి ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటుచేసింది. ప్రభుత్వం ఆమోదించిన నిబంధనల ననుసరించి ఈ కమిటీ కార్యకలాపాలను నిర్వహిస్తుంటుంది. ప్రజా సంస్థలనుండి, ప్రజల నుండి ఈ కమిటీ అధ్యక్షుడు, ఆధ్యక్షుడు వ్రాతమూలకంగా అధికారం ఇచ్చిన ఇతర సభ్యులు విరాళాలను, చందాలనువసూలుచేయుడానికర్హులు.

దేవాలయ సదాచారాల ననుసరించి, దేవాలయ సముద్ధరణకు, వగళ్లు, వాహనాలవంటి తదితర అవసరాలకు, దేవాలయానికిచ్చే యాత్రికుల వసతికి, ఇతర సౌకర్యాలకు పోగుచేవ నిధిని ఖర్చు పెడతారని మంత్రి వివరించారు.

విశ్వాసంలేని కుక్క

లీజ్ (బెల్జియం), డిసెంబరు 11:— 70 సంవత్సరాల వృద్ధ విధవ స్త్రీని నేడిక్కడ ఒక అల్సేషియన్ కుక్క చీల్చి చెండాడింది. ఆ కుక్క పరాయిది కాదు. ఆవిడ ముద్దుగా పెంచుకుంటున్నది. పోలీసులు వెళ్ళి చూసేసరికి, రక్తపు మడుగులో ఆ కుక్క ఆవిడదుక్కనే ఏకరా చింతా లేకుండా ప్రశాంతంగా పడుకొని వుంది.

అమృతసర్‌లో 49 మంది అకాలీల అరెస్టు

అమృతసర్, డిసెంబరు 11:— నిన్నరాత్రి ఇక్కడ 49 మంది అకాలీలు అరెస్టు చేయబడ్డారు. స్వర్ణ దేవాలయంలో ఏర్పాటుచేయబడిన ఒక సమావేశంలో పాల్గొని వీరు బైటికి వస్తూఉండగా పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

సరిహద్దుసేనల నైతిక శక్తి

శ్రీ యస్. జి. గోరే ప్రశంస

డార్జిలింగ్, డిసెంబర్ 11:— సరిహద్దులను రక్షిస్తున్న భారత సేనల నైతిక శక్తి హిమాలయ పర్వత శిఖరాలంత మహోన్నతంగా ఉన్నదని, ప్రజాసోషలిస్ట్ పార్టీ కార్యదర్శి శ్రీ యస్. జి. గోరే, నేడు పత్రికా విలేఖరులతో అన్నారు. శ్రీ యస్. జి. గోరే తన సరిహద్దు ప్రాంతాల పర్యటనను గూర్చి వివరిస్తూ పత్రికావిలేఖరులతో పైవిధంగా అన్నారు.

సిక్కింలో చైనాసేవలవల్ల ప్రస్తుతం ప్రమాదమేమీ లేకపోయినప్పటికీ, టిబెట్‌లో చైనీయులు తమ ప్రాబల్యాన్ని సుస్థిరం చేసుకుంటే ముందు కొంత ప్రమాదం ఉండవచ్చునని శ్రీ గోరే అన్నారు.

పొగాకు వ్యాపారులకు బొగ్గు కొరత

కంట్రోలర్‌కు విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కొత్తగూడెం, డిసెంబరు 12:— పొగాకు బేరన్ల బొగ్గు వర్తకులు శ్రీ వి. సీతారామయ్య, శ్రీ జి. రాధాకృష్ణమూర్తి వగైరాలు, (గుంటూరు) శ్రీ ఎ. జామాన్, బొగ్గు కంట్రోలర్‌ను కలుసుకొని, పొగాకును క్యూర్ చేయుటకుగాను సుమారు 1,40,000 టన్నుల బొగ్గు కావలసి యున్నదని, అందులో 25,000 టన్నులు మాత్రమే నేటివరకు సప్లయి కాబడినదని, సరిగా బొగ్గు సప్లయి కాని ఎడల పొగాకు పరిశ్రమ కుంటుపడునని నివేదించారు.

డిశంబరు 60, జనవరి 61 మాసాలలో సుమారు లక్ష టన్నుల బొగ్గు సరఫరా కావలెనని కోరారు.

శ్రీ జామాన్ రాయబార సభ్యులయొక్క కోర్కెలు సమంజసమని, డిశంబరు మాసంలో సింగరేణి కాలరీస్ నుండి 20 వేల టన్నులు, మధ్యప్రదేశ్ బొగ్గు గనులనుండి 11 వేల టన్నులు వెంటనే సరఫరా అగునట్లు చేస్తున్నట్లు చెప్పారు.

ఉరుదూభాష స్థాయి

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాద్, డిశంబరు 11:— కొన్ని తెలంగాణా జిల్లాలలో ఉరుదూ భాషను రెండవ ప్రాంతీయ భాషగా పరిగణించాలన్న ప్రభుత్వ విధానంలో ఎట్టి మార్పులేదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడుశాసనమండలిలో చెప్పారు. తాలూకా స్థాయిలో అధికార భాషగా తెనుగు ప్రవేశపెట్టడంవల్ల ఈ విధానంలో ఎట్టి మార్పురాదన్నారు.

ప్రొఫెసర్ శ్రీ హారూన్‌ఖాన్ షేర్వాని అడిగిన అనేకఅనుబంధప్రశ్నలకు సమాధానమిస్తూ, విరివిగా ఉర్దూ మాట్లాడే ప్రాంతాలలో ఆభాష ప్రాధాన్యతను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ సంకల్పం కాదని శ్రీ సంజీవయ్య పునరుద్ఘాటించారు.

శ్రీ కొల్లా వెంకయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయా తాలూకాలలో ఉర్దూ మాట్లాడేవారు తెలుగు భాషను అర్థం చేసుకోగలరనే సంగతి ప్రభుత్వానికి తెలుసునని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు.

అధికారభాషగా తెలుగును ప్రవేశపెట్టే విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించే ఒక ప్రకటనను మండలికి శ్రీ సంజీవయ్య సమర్పించారు.

హైదరాబాదు, డిశంబరు 9:— కర్నూలుజిల్లాలోని ఆలూరు తాలూకాలోగల బెల్దోనా గ్రామప్రజల అనిశ్చిత పరిస్థితుల వల్లనూ వారి ప్రవర్తన కారణంగానూ అక్కడ మరో ఆరు నెలల పాటు అదనపు పోలీసు బలాన్ని వుంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ అదనపు పోలీసు బలానికి అయే ఖర్చును రెండు విభిన్నవర్గాలకు చెందిన గొల్లపార్టీ, కమ్మపార్టీలకు చెందిన యాభై అయిదుగురు వ్యక్తుల నుండి వసూలు చేస్తారు.

ఆషామాషీ

గుర్రం పడగొట్టింది నాన్నా

పూర్వం గ్రామాలలోకి తాహసీలుదార్లు గుర్రం మీద వస్తూవుండేవారు. అలాగే టానేదార్లు కూడా. వోవర్సీర్లుకు తప్పకుండా గుర్రం ఉండేది. అసలు వాళ్ళుకు చదువుతున్నప్పుడే గుర్రపుస్వారీ కూడా నేర్పేవారుట.

మా బంధువుల్లో ఒకాయన వోవర్సియర్ కోర్సుకి వెళ్ళాడట. పరీక్షల్లో మార్కులు బాగా వచ్చాయి. కానీ గుర్రమెక్కడం చేతకాలేదు. అయిదారు మాట్లు ఎక్కి పడటం తటస్థించిందట. ఈ విషయమై తండ్రికి ఉత్తరం వ్రాశాడు. "చదువుతున్నా గానీ, గుర్రం ఎక్కలేకపోతున్నా నాన్నా!" అని.

వెంటనే ఆయనగా రిల్లా జవాబు వ్రాశారు: "నువ్వు చదువుకు స్వస్తిచెప్పి యింటికి రావడం చాలావుంచిది. పైగా వోవర్సియర్‌అంటేఎప్పుడూ కాలువ గట్లమీద స్వారీ చెయ్యాలి. కళ్లెం చెయ్యి జారితే సరాసరి నీళ్ళల్లో పడటం సంభవిస్తుంది. కనుక నువ్వు వెంటనే ఇంటికి వచ్చెయ్యి" అని.

తహసీలుదార్లు గుర్రాలమీద రావడం జరుగుతూ వుండేదన్నాం. అందుకని గుర్రానికి ప్రత్యేకం ఒక విడిది ఏర్పాటు చేసేవారు. దాని దాణావగైరా ముందే ఏర్పాటు చేసేవారు.

కరణానికి గుర్రం

ఒక పూట తహసీలుదారు వచ్చినప్పుడు అయ్యే ఖర్చు వివాహ పంచుకున్నారు — తహసీలు దారు భోజనం మునసబుగారు, గుర్రందాణా కరణంగారు.

ఒక సాహెబుగారు తహసీలుదారుగా ఉండే వారు చాలా కాలం. అందువల్ల మునసబుగారి యింట్లోనే విందు జరిగేది.

కరణంగారు దుకాణంనుంచి డబాయించి వులవలు తెప్పించేవారు. రైతులతో చెప్పి పచ్చగడ్డి తెప్పించి పడేసేవారు.

తహసీలుదారు గారు పూట్లోకి వచ్చి కరణాన్ని పిలిపించి, ఎంతవరకు వచ్చింది నీ పని అని అడగ్గానే "చిత్తం, ఉలవలు ఉడికినాయి, పచ్చగడ్డి రెండు మోపులు వచ్చి వాకిట్లో వుంది" అనేవాడుట.

"అదేమిటయ్యా! పచ్చగడ్డి రావడమేమిటి ? ఉలవలు ఉడకటమేమిటి అంటే చిత్తం, నా వంతు గుర్రం, మునసబుగారివంతు మీరు అనేవాడుట.

కొన్నాళ్లు పోయిన తరువాత ఒక బ్రాహ్మణ తహసీలుదారు వచ్చాడుట. ఆయనవకాయకేవచ్చి కరణంగారి ఇంటివద్ద దిగాడు. తహసీలుదారుగారు. వచ్చారని తెలియగానే మామూలు ప్రకారం దుకాణదారు కుంచెండు ఉలవలు కొలిచితెచ్చి, అరుగు మీద పెట్టి, తహసీలు దారుగారికి దణ్ణంపెట్టి, "చిత్తం, తమ వజానా" అన్నాడుట.

పచ్చగడ్డి వస్తోంది

తహసీలుదారు బండ్లతోవవంక చూచి, ఏమిటో అనిమాడు అన్నాడు. వాడుచూచి, చిత్తం ఉలవలు అన్నాడు. 'నాకు ఉలవలు నజరానా దేనికయ్యా!' అంటే ఆ దుకాణదారుడు చేతులు నలుపుకుంటూ "చిత్తం, పచ్చగడ్డి కూడా వస్తూన్నది" అన్నాడు.

తహసీలు దారు గారికి కోపం వచ్చి కేకలు వేస్తూండగా, కరణంగారు వచ్చికొప్పడకండయ్యా ఆ దుకాణదారుడు యివ్వవలసిన మామూలులో తాహసీలుదారుగారికి ఉలవలు అని వ్రాసివుంటుంది, గుర్రం అనేమాట వాడరు" అన్నాడు.

"అంతేకదా" అని తహసీలుదారుగారు కోపం తమాయించుకున్నారు.

అప్పుడు కరణంగారు దుకాణదారువంక చూచి, ఈ సారి గుర్రమటుపోయి తహసీలుదారుగా రిలా వచ్చారు అన్నాడు. అప్పుడతడు ఉలవలబుట్ట తీసుకువెళ్లిపోయాడు.

పూర్వం గ్రామోద్యోగస్థుల కీర్తి ఈ దానాల వల్లనే ఎక్కువ వ్యాపిస్తూ వుండేది. వారి అస్తి క్రమక్రమంగా క్షీణిస్తూ వుండేది. దర్శాలంటే మునసబుగారూ! అంటేచాలు, దణ్ణాలు, బస్తాలు తీసిన వస్తాదులగా పొంగిపోయే వాడాయన. దణ్ణాలు కరణంగారు అంటేచాలు, తియ్యకందగా ఉడికిపోయే దాయన మనస్సు.

స్వారీ నేర్చుకోరాదూ!

ఒక పూట్లో ఇలాగే ఏ తహసీలుదారో వచ్చి మకాం చేశాడుట. కరణంగారిభార్య భర్తతో ఇలా అందట: "నాలుగురోజా లిలాగా వుంటాడాయె, రాత్రిపూట గుర్రాన్ని పూరుబైటికి తీసుకుపోయి స్వారీ నేర్చుకోరాదూ!

పాపం ఆయనగారికి ఎక్కడ పడగొడుతుందో అని భయం. ఆవిడగారికి భర్త గుర్రమెక్కితే చూడాలని సరదా. ఆవిడమాట తీసెయ్యలేక ఒక అర్ధరాత్రి గుర్రాన్నితీసుకుపోయి ప్రాక్టీసుప్రారంభించాడు. అది రెండుసార్లు క్రింద పడేసింది.

మోకాళ్ళు నెత్తురు కారుతూ ఇంటికి చేరారు. అదివిని మునసబుగారు నవ్వి "అంత పిరికితనమయితే ఎలా! నేను చూడు ఎలా నేర్చుకుంటానో" అని వెళ్ళాడు. తెలివితేటలు గలవాడు కనుక, తహసీలుదారుగారు విప్పి వంకెనపెట్టిన కోటు తొడుక్కుని ఆయన తలపాగాధరించాడుట. బలవంతుడు కనుక గుర్రమెక్కి కూర్చుని రికాబులు గుద్దటం ప్రారంభించాడు. దాని కెక్కడలేని రోషం వచ్చి, ఆ పరుగు పరుగు బస్తీలో ఉన్న తాలూకా ఆఫీసువద్ద ఆపింది.

మునసబుగారు దాని వీపుమీద అణిగిపెట్టుకుని అలాగే పడుకుని ఉన్నాడుట. గుర్రం ఆగగానే కోటువిప్పి, తలపాగాతీసి గుర్రం వీపుమీద వేసి పారిపోయాడుట.

గుర్రంతోసహా గైరుహాజరు

తెల్లవారిన తరువాత తహసీలుదారుగారు లేచి కర్ణం, మునసబులకు కబురు చేస్తే, వారు గైరుహాజరు. దాంతో కోపంవచ్చి వెళ్ళిపోదామని గుర్రాన్ని తెమ్మన్నారు. గ్రామ నవుకరు వచ్చి గుర్రం కనపడలే దన్నాడు. దాంతో తాహసీలుదారుగారి తల తిరిగి పోయింది.

వెంటనే ఒక బండి కట్టించుకుని హెడ్‌క్వార్టర్సుకు వెళ్ళి వీ ళ్ళిద్దర్నీ డిస్మిసు చేస్తాను అంటూ కోటు తొడుక్కోపోయేసరికి అది లేదక్కడ. ఆయన ఆశ్చర్యపోయి నిలుచున్నాడట. అప్పుడు గ్రామ నౌకరు జరిగిన కథంతా చెప్పాడు.

"కళ్లెంవదిలి కరణంగారు కిందపడ్డారు"

పూర్వం ఎక్కడవడితే అక్కడ గుర్రపు బళ్ళుండేవి. వంటెద్దు బండిలో ఎక్కితే ఒకమోస్తరు సంసారి అనీ, గుర్రం బండీలో వస్తే గొప్పవాళ్ళనీ ఆరోజుల్లో లెక్క. మరీ గొప్పవాళ్ళు గుర్రపు సార్టుమీద వెడుతూ ఉండేవారు. జమీందార్లు వగైరాలకు జోడు గుర్రాల బండీ వుండేది. ఇంకు మించుగా అది రథంక్రింద జమ వేయబడేది.

ఇప్పుడుజట్కాలు చాలా తక్కువైపోయాయి. ఎక్కడ చూచినా రిక్షాలే! దాణాపెట్టి గడ్డివేసి గుర్రాన్ని మేపడం జట్కావాలాలకు చాలా కష్టమయ్యేది. ఆ జీవికి తగినంత తిండి పెట్టిన తర్వాత ఏమన్నా మిగిలితేనే వారు తినేవారు. రిక్షాలొచ్చి ఇప్పు డలాటిఖర్చు తగ్గింపాయి అనుకొంటూరు చాలామంది. ఆ దాణాకు సమానమైన నాణాలు రిక్షా స్వంతదారులకు పోతున్నాయి. కాకపోతే ఏదోవిధంగా పోషించబడే జీవాలు పూర్తిగా బహిష్కరించ బడ్డాయి. అవన్నీ ఎక్కడికి వలసపోయాయో తెలియదు.

గుర్రాలకు సంబంధించిన సామెతలు వగైరాలు మన నిత్య జీవితంలో ఎన్నో ప్రాకిపోయాయి.

"గుర్రం గుడ్డిదైనా దాణాకు లోటులేదని" అనే సామెతను సామాన్యంగా ఏ సంపాదనా లేకుండా కూర్చుండేవాళ్లను గురించి చెపుతూ వుంటారు.

"జీనులేని గుర్రంమీద స్వారీ, జ్ఞానంలేని భర్తతో సంసారం దుస్సాధ్య మనేది' మరోసామెత.

కొందరు స్త్రీలు వయస్సుతో నిమిత్తం లేకుండా వయ్యారం చిందేలాగా తిరుగుతూ వుంటారు. వారినిగూర్చి ప్రశంసించే టప్పుడు "ఆవిడకేరా గజ్జల గుర్రం" అనడంకూడా కద్దు.

స్త్రీ చకచకలాడుతూ, ఇంట్లో చకచకపనులు చేస్తూ తిరుగుతున్నప్పుడు ఇంట్లో పంచకల్యాణి పరుగులు తీస్తున్నట్లుంటుంది" అనడంకూడా పరిపాటే!

ఇంట్లో తినడానికి సరిగ్గా లేక నానా అవస్థలు పడే ఇల్లాలు "ఏదో ఈ కూపంలోపడి కుంటి గుర్రంలాగా తిరుగుతున్నా" అంటుంది.

ఏది పలకరించినా సరిగ్గా జవాబు చెప్పక, అడ్డదిడ్డంగా మాట్లాడుతూ, ఏపనిచేసినా అలాగే చేసే భర్తల్ని గురించి చెప్తూతూ భార్య అంటుంది. "మా ఆయనమాటే చెప్పాలా! ఏమాట చెప్పినా గుర్రపు దాటులాగానే వుంటుంది. ఏపని చేసినా అంతే — అది తప్పంటే చెప్పలేని కోపం.'

'మీ పద్ధతి మీదే అయితే ఎలా? ప్రపంచ పద్ధతి వేరుట — సూటిగా నడవడంలో సుఖం వుందిగాని ఈ గుర్రపుదాట్లవల్ల ఆయాసం, శ్రమా అని, అనుభవం, ఆనందం తక్కువ' అని భార్యచెప్పడానికిప్రయత్నిస్తే గ్రహించుకోడాయన.

"ఇంతకన్న సూటిగా నడిచేవా రెవరీ ప్రపంచంలో. ఎవరో తీసుకురా ఇలా!' అని మండిపడటం కూడా కద్దు. అందుకనే బహుశః "గుర్రపు దాట్లు మనిషిలో, పులిదాట్లు వెయ్యాలిగాని పిల్లిదాట్లు పనికిరావు' అని.

అసలు గుర్రాలకు చాలా తెలివితేట లుంటాయనీ, వాటి మేధస్సు అనంతమని శాస్త్రజ్ఞులు ఋజువు చేశారు. దాన్నే ఇంగ్లీషులో "హార్సు సెన్సు" అంటారు. ఆవిషయం మరోసారి!

—రాపూరు

సామాన్యమానవునకు దేవాలయం అవసరం

తిరుపతి విద్వత్ సదస్సులో డాక్టర్ రామస్వామి అయ్యర్ ఉద్బోధ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తిరుపతి, డిసెంబరు 12 :— ఆధ్యాత్మిక విలువలపట్ల సంశయం కలిగినప్పుడు దేవాలయాలను నిర్మించారనీ, మహాత్ములకు దేవాలయాలు, పూజలు అవసరం లేకపోయినా, సామాన్యమానవులందరికీ ఇవి అవసరమనీ, విగ్రహారాధన హిందూమత శిక్షణలో ఒక భాగమనీ రెండవరోజు జరిగిన అఖిలభారత విద్వత్ సదస్సుకు ప్రారంభోత్సవం జరుపుతూ డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ వక్కాణించారు.

తిరుమలలో ఏర్పాటుచేసిన ఈ సభకు శృంగేరీ పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ ఎం. చంద్రమౌళి డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్‌కు స్వాగతం చెప్పారు. భారతీయ సంస్కృతికి డాక్టర్ అయ్యర్ చేసిన సేవను మంత్రి కొనియాడారు. హిందూ దేవాదాయ కమిషన్ అధ్యక్షులుగా డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ చేయబోయే సిఫార్సులు దేవాలయాలు, మఠాలు దేనికోసం ఆదిలో స్థాపించబడ్డాయో దానికి ఉపకరిస్తాయనే ఆశాభావాన్ని మంత్రి వెల్లడించారు.

హిందూమతాన్ని, హిందూ మతాదర్శాలను ప్రచారంచేయడానికి తిరుపతి వహిస్తున్న పాత్రను డాక్టర్ అయ్యర్ వివరించారు. హిందూ సంస్కృతిని నిలబెట్టడానికి మద్రాస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు చేస్తున్న కృషిని ప్రస్తుతించారు. హిందూమతానికి, దేవాలయాలకు శ్రీ చంద్రమౌళి చేస్తున్న కృషిని ప్రశంసించారు. మద్రాసు రాష్ట్రంలో శ్రీ భక్తవత్సలం చేస్తున్న సేవను కొనియాడారు. హిందూ దేవాదాయ కమిషన్ అధ్యక్షుడుగా తాను నియమింపబడడం తమ అదృష్టమే నన్నారు. ప్రభుత్వ ప్రత్యేక ఆశయాన్ని సాధించడానికి ఉపకరణంగా అధ్యక్ష పదవి ఉందని భావిస్తే తాను అసలు ఈ పదవిని స్వీకరించి ఉండేవాడినే కానన్నారు. ఉదయపూర్‌లో కమిషన్ సభ్యులు ఇటీవల పర్యటించినప్పుడు కొంతమంది హిందువులు, జైనులు తమను వింతగా ప్రశ్నించారన్నారు. తృతీయ ప్రణాళికకు ప్రభుత్వ ఆధారాలను పెంచడం కమిషన్ ఆశయమా అని వారు ప్రశ్నించారన్నారు. ఇప్పుడు చెప్పిన సమాధానాన్నే వారి ప్రశ్నకు చెప్పానన్నారు. హిందూమత సంస్థలలో దేవాలయాలు, బౌద్ధ విహారాలు, జైనుల మత సంస్థలు కలుస్తాయన్నారు.

విగ్రహారాధన

మనలో ప్రముఖ వ్యక్తులలో కూడా విగ్రహారాధనలో అభిప్రాయభేదం ఉండవచ్చునని డాక్టర్ అయ్యర్ తెలియజేశారు. శంకరుడు, రామానుజులు, మధ్వాచార్యుడు, వల్లభాచార్యులు హిందూమత సంస్థలను స్థాపించారనీ, మత సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి వీటిని స్థాపించారనీ, ఇవి హిందూ సంస్కృతీ కేంద్రాలుగా ఉపకరిస్తాయనీ డాక్టర్ రామస్వామిఅయ్యర్ తెలియజేశారు. వేలాదిగా ప్రజలు దేవాలయాలలోను, మఠాలలోను పూజలు జరుపుతారన్నారు.

ప్రస్తుతస్థితి

డాక్టర్ రామస్వామి అయ్యర్ ఇలా మాట్లాడారు :

"ఇప్పుడు మనం ఎక్కడ ఉన్నాము? మొత్తం మీద దక్షిణాదిని, కేరళలోను దేవాలయాలు భక్తితో చూడబడుతున్నాయి. అంతేకాదు వాటి ఆశయాలను సాధించగలుగుతున్నాయి."

భారతదేశంలో కొన్ని దేవాలయాలు వాటి ఆశయాలను నిర్వహించకపోగా, వాటికి వచ్చే నిధులు అక్రమంగా వినియోగింప బడడం శోచనీయమన్నారు. అయితే వాటి పేర్లను చెప్పదలుచుకోలేదని డాక్టర్ అయ్యర్ చెప్పారు.

తిరుపతి వంటి మహాక్షేత్రంలో వాటిపేర్లను చెప్పడం అపవిత్రమేనన్నారు. ఒక మఠాధిపతి నాలుగుసంవత్సరాలలో రెండుసార్లు వార్లనుమార్చారన్నారు. దేవాలయాలను సక్రమంగా నడిపించడానికి కాలం ఆసన్నమయిందన్నారు. దేవాలయాలకు మఠాలకు ఖర్చులు పోగా మిగిలే ఆదాయం, రెండువందల, మూడువందల కోట్ల రూపాయల మధ్య ఉంటుందన్నారు.

అర్చకులు పూజారులు సంస్కారులై ఉండాలనీ, తిరువాన్కూరు ముఖ్యమంత్రిగా ఉండగా తాను ఆగమ, పూజా కర్మ సంస్థలను స్థాపించాననీ, దేవాలయాలలో మత సిద్ధాంతాలను ప్రచారం చేయాలనీ, నేటి యువకులు మత విశ్వాసాన్ని కోల్పోతున్నారనీ, కాబట్టి హిందూ వేదాంతాన్ని, దర్శనాలను ప్రచారం చేయాలనీ, విద్యార్థులకు పాఠశాలలో వీటన్నిటిని బోధించాలనీ, ఇందుకు ఉపకరించే పాఠశాలలు, దేవాలయాలు నిర్వహించాలనీ, మూడువారాల క్రితం రోమన్ కేథలిక్ మత ప్రచారానికి కళాశాలకోసం బొంబాయిలో ఒక సమావేశం జరిగిందనీ, ఆ సమావేశంలో నలబై అయిదు లక్షల రూపాయలు చందాలుగా ఇచ్చారనీ మనం అలా ఎందుకు నిధులను వసూలు చేయకూడదనీ, ఈ అభిప్రాయాలను అందరూ వెల్లడిచేస్తే కమిషన్ పని సుకరమవుతుందనీ, దేవాలయాలను, మఠాలను దివ్యజ్యోతికి నిలయాలుగా చేయాలనీ డాక్టర్ రామస్వామిఅయ్యర్ తమ ఉపన్యాసంలో తెలియజేశారు.

దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య అభినందనలు తెలిపారు.

బ్యూనోస్ ఎయిర్స్ వద్ద విమాన ప్రమాదం

34 మంది మృతి

బ్యూనోస్‌ఎయిర్స్, డిసెంబరు 12:— ఇక్కడికి ఈశాన్యంగా 60 మైళ్ల దూరంలో నిన్నరాత్రి ఉరుములు మెరుపులమధ్య చిక్కుకొని ఒక విమానం నేలకూలిపోగా అందులోఉన్న 34 మంది ప్రయాణీకులు చనిపోయారు. 'లిమా' నుంచి వైల్డ్రేరి వస్తున్న ఆ విమానం హఠాత్తుగా పిడుగు పడిపోయినది.

అర్జెంటైనా వైమానిక మంత్రిత్వశాఖవారు దీన్ని కొరియర్ విమానంగా వినియోగిస్తున్నారు. ప్రయాణీకులలో స్త్రీలుకూడా ఉన్నారు.

అకాలీదళ నాయకుని అమరణ నిరశనదీక్ష

అమృతసర్, డిసెంబరు 12:— ఆమరణ నిరశన దీక్షను తాను వాయిదా వేసుకున్నట్లు పుట్టిన వదంతులలో నిజంలేదని అకాలీదళ నాయకుడు శ్రీ ఫతేసింగ్ నిన్న యిక్కడ ఒక ప్రకటన జారీచేశారు. పంజాబీ భాషారాష్ట్రం విషయమై తమ కోరికను మన్నించకున్నట్లయితే డిసెంబరు 18 వ తేదీ ఉదయం 9 గంటలకు నిరశన దీక్షను ప్రారంభించగలనని ఆయన ప్రకటించారు.

లక్నో, డిసెంబరు 10 :— ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈ నెల 26 తేదీన లక్నో సందర్శించ బోతున్నారు.

సరిహద్దుల రక్షణకు తీవ్ర చర్యలతో బిల్లు

ఈ పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టబడగలదని శ్రీ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 :— భారత సరిహద్దుల సమైక్యతను ప్రశ్నించిన వ్యక్తులను శిక్షించడానికి వీలుగా ప్రభుత్వం ఒక బిల్లును ఈ పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టడానికి నిర్ణయించిందని హోంమంత్రి పండిట్‌పంత్ నేడు లోకసభలో తెలియజేశారు.

అయితే, ఈ బిల్లు ఈసారి సమావేశంలోనే శాసనరూపంగా ఆమోదింపబడుతుందా లేదా అన్న విషయంలో తాను హామీనివ్వలేనని కూడా శ్రీ పంత్ అన్నారు. దేశంలో అనేకమంది చైనాకు అనుకూలమైన ప్రకటనలు చేయడం, సరిహద్దు సమస్య అత్యవసరమైన సమస్య కావడం మొదలైన విషయాల దృష్ట్యా, ప్రభుత్వం ఈ శాసనాన్ని ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ప్రవేశపెట్టగలదా అని సభ్యుడు డాక్టర్ రామ్ సింగ్ ప్రశ్నించగా శ్రీ పంత్ అందుకు సమాధానమిస్తూ పై విషయాన్ని తెలియజేశారు.

మాటలద్వారాకాని, చేతలద్వారా కాని సరిహద్దుల సమైక్యతను ప్రశ్నించే వ్యక్తులను శిక్షించడానికి ప్రభుత్వానికి అధికారాలు కల్పిస్తూ, ప్రస్తుతపు క్రిమినల్ చట్టాన్ని మార్చడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా అని శ్రీ యస్.యమ్. బెనర్జీ ప్రశ్నించగా, శ్రీ పంత్ సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"ఈవిషయమైన ప్రతిపాదనలను సాధ్యమైనంత త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నది."

"కాంగోలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలి"

ఏ ప్రభుత్వం అధికారానికివచ్చినా పరిగణిస్తామని అయూబ్ ప్రకటన

సింగపూర్, డిసెంబరు 12 :— కాంగోలో ఏ ప్రభుత్వం అధికారానికి వచ్చినా పాకిస్తాన్ పరిగణిస్తుందనీ, అయితే కల్లోల పరిస్థితులతో సంక్షుభితంగా వున్న కాంగోలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడవలసిన అవసరం వున్నదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడిక్కడ అన్నారు. మిత్రరాజ్యసమితి ద్వారా కృషి జరిపితే యిది సాధ్యం కాగలదని కూడా ఆయన అన్నారు.

జకార్తానుంచి మనీలా వెళ్తూ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ యిక్కడ విమానాశ్రయంలో 40 నిమిషాలు ఆగిన సందర్భంగా పత్రికా విలేఖరులతో పైవిధంగా చెప్పారు.

పశ్చిమ ఇరాన్ వివాదం విషయంలో హాలండ్, ఇండోనేషియాల మధ్య రాజీకుదర్చడానికి మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ చేసిన ప్రయత్నాలు ఫలించ నందుకు ఆయన విచారాన్ని వ్యక్తంచేశారు.

తిరువనంతపురం, డిసెంబరు 12:— నేడు శాసనసభవారు తిరువాన్కూరు—కొచ్చిన్ నర్సులు, మంత్రసానుల చట్టానికి సవరణబిల్లును, కేరళగ్రామన్యాయస్థానాలబిల్లునుఆమోదించింది.

పరిపూర్ణమైనజ్ఞానాన్ని ఆర్జించడం అవసరం

గుంటూరులో ఇంజనీరింగ్ విద్యార్థులకు డాక్టర్ గోపాలరెడ్డి సలహా

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గుంటూరు, డిశంబర్ 12 :— భవనాల నిర్మాణం, యంత్రాగారాల స్థాపన, "డాం"లు, ప్రాజెక్టులు కట్టడంవంటి పనులు నిర్వహించే ఇంజనీరింగ్ విద్యార్థులు పరిపూర్ణమైన జ్ఞానం అలవర్చుకోకపోతే, అట్టి మహత్తర కట్టడాలు మిడిమిడి జ్ఞానంవల్ల దెబ్బతినే ప్రమాదం ఉన్నదని శ్రీమతి మద్ది బాలత్రిపుర సుందరమ్మ ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర ఆదాయ, పౌరవ్యయాల శాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఉద్ఘాటించారు.

ఈ పాలిటెక్నిక్ సంస్థకు నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం జరిపారు. డాక్టర్ గోపాలరెడ్డి దేశాభివృద్ధి కార్యక్రమం ప్రధానంగా ఇంజినీరింగు, సాంకేతికవ్యక్తులమీద ఆధారపడిఉన్నదనీ, అందువల్ల విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని, ఏదో ఒకరకమైన పరిశ్రమను నెలకొల్పడానికి ప్రయత్నించాలనీ, ఫక్తు ప్రభుత్వ ఉద్యోగాలకే ఎదురుచూస్తూ కూర్చోరాదనీ అన్నారు.

పాలిటెక్నిక్ చరిత్ర

ఈ పాలిటెక్నిక్ సంస్థ పట్టణ ప్రముఖుల అవిరళ కృషి ఫలితంగా ఏర్పడింది. మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, మంత్రి శ్రీ ఆల్లూరి సత్యనారాయణరాజు, మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారలు ఫిబ్రవరి నెలలో ఇక్కడకు వచ్చినపుడు ఈ సంస్థ విషయమై చర్చలు జరిగాయి. ఈ సంస్థగుంటూరుజిల్లా మార్కెట్ కమిటీ ఆవరణలో పనిచేస్తున్నది.

ప్రారంభోత్సవ కార్యక్రమం కుమారి బొడ్డుపల్లి జానకి ప్రార్థనతో ప్రారంభమైంది. శ్రీ ప్రసాదరావు పూజ జరిపారు.

శ్రీ ఏకా ఆంజనేయులు స్వాగతం చెబుతూ సంస్థ చరిత్రను వివరించారు. ఇంతవరకూ రెండులక్షల విరాళాలు వసూలుచేశామనీ, వీటిలో ఒకలక్ష రూపాయలు శ్రీ మద్ది సుదర్శనంగారు వారి భార్య కీ. శే. సుందరమ్మగారి స్మారకార్థం ఇచ్చారనీ, ప్రజలు విరివిగాఇంకా విరాళాలు ఇవ్వాలనీ అన్నారు.

శ్రీ డి. ఎస్. మూర్తి ఒక నివేదిక సమర్పించారు.

ఈ ఉత్సవ కార్యక్రమాలకు అధ్యక్షత వహించిన విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ఇంజినీరింగు, సైన్సు, సాంకేతిక విషయాలలో దేశం మొత్తంగానే చాలా వెనుకబడి ఉన్నదనీ అందులో ఆంధ్రప్రదేశ్ ఇంకా వెనుకబడి ఉన్నదనీ, అందువల్ల సాంకేతిక నిపుణుల అవసరం ఎంతైనా ఉన్నదనీ అన్నారు.

శ్రీ ఎస్. హరిశ్చంద్రప్రసాద్‌గారు శ్రీమతి సుందరమ్మగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ సుదర్శనం దంపతుల కృషిని కొనియాడారు. శ్రీ కె. ఎస్. దత్ మాట్లాడారు.

అభివృద్ధి సంఘం కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

శ్రీ పంత్‌తో అస్సాం గవర్నర్ సంభాషణలు

అధికార భాషాబిల్లుపై చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 11 :— అస్సాం గవర్నరు శ్రీ విష్ణుసాహే నిన్న హోం మంత్రి శ్రీ పంత్‌ను కలుసుకుని అస్సాం అధికారభాషాబిల్లు గిరిజనుల ప్రత్యేక రాష్ట్ర సమస్యలను గురించి చర్చించారు.

అస్సాంరాష్ట్ర ఆర్థికమంత్రికూడా శ్రీ పంత్‌ను నిన్న వేరే కలుసుకుని ప్రత్యేకంగా సంభాషించారు.

ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీల పాలిటెక్నిక్

తృతీయ ప్రణాళికలో ఏర్పాటు జరగగలదని శ్రీ పట్టాభిరామారావు ప్రకటన

(మన విలేఖరి) గుంటూరు, డిసెంబర్ 12 :— తృతీయ ప్రణాళికాకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక మహిళల పాలిటెక్నిక్ సంస్థను నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవకాశం కలుగజేసిందనీ, ఆ సంస్థ గుంటూరులోనే నెలకొల్పబడవచ్చునీ విద్యాశాఖామంత్రి ఎస్. బి. పి. పట్టాభి రామారావు తెలియజేశారు.

దేశంలోనే ఈ రకమైన సంస్థ నెలకొల్పడంలో ఇదే ప్రథమం కావచ్చుని శ్రీమతి మద్ది బాలత్రిపుర సుందరమ్మ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రారంభోత్సవానికి నిన్న అధ్యక్షత వహిస్తూ శ్రీ పట్టాభిరామారావు అన్నారు.

పంచదార ధర

ప్రభుత్వ ఉద్దేశం వివరణకు శ్రీ ఎ. ఎం. థామస్ విముఖత

న్యూఢిల్లీ, డిసెంబరు 9:— పంచదార ధరను పెంచే ప్రతిపాదన ఏదైనా వున్నదా అని ప్రశ్నించగా ప్రజాశ్రేయస్సుదృష్ట్యా యిట్టి విషయాలలో ప్రభుత్వ ఉద్దేశాలను వెల్లడి చేయడం క్షేమంకాదని ఆహార వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ ఎ.ఎం. థామస్ నేడు లోకసభలో వ్రాత పూర్వకంగా సమాధాన మిచ్చారు.

రాజ్యసభలో నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

[illegible] ... అని శ్రీ నెహ్రూ తెలియజేశారు. అయితే రాజ్యాంగ ప్రకారం ఇంకా పూర్తిగా ... లోకి రాలేదనీ, అందువల్ల పార్లమెంటును సమావేశపరచలేదనీ "కొందరు సర్దిచెప్పబోయే వారి" మాటలు సరికాదనికూడా ఆయన అన్నారు.

సమితి అసంబద్ధచర్యలు

కాంగోలో సమితి చర్యలను శ్రీ నెహ్రూ పరోక్షంగా విమర్శించారు. ఏదైనాఒక చర్యతీసుకొనవచ్చునా, లేదా అనే విషయాన్ని నిర్ణయించేటప్పుడు కొన్ని కొన్ని సందర్భాలలో న్యాయశాస్త్రాన్ని నానా సందిగ్ధతల దృష్ట్యా పరిశీలించి, తాము జోక్యం కలిగించుకొన జాలమనే అభిప్రాయానికి రావడం జరిగిందని శ్రీ నెహ్రూ అన్నారు. "అయితే మరికొన్ని సందర్భాలలో వారు విస్పష్టంగా జోక్యం కలిగించుకున్నారు. ఈపద్ధతి ఏమిటో నాకు అర్థం కాకుండా వున్నది," అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ సందర్భాన ఆయన ఒక "అసాధారణ" విషయాన్ని తెలియజేశారు. కటాంగా రాష్ట్రంలో పోరాటం జరుపుతున్న ఒక తెగ వారిని అనేక వందలమందిని అరెస్టుచేసి వారి నాయకులను మిత్రరాజ్యసమితి అధికారులు తాము గుర్తించని కటాంగా అధికారులకు అప్పగించారు. కాని, మాజీ ప్రధానమంత్రి శ్రీ లుముంబాను కాంగోలీస్ సైనికులు పట్టుకుని, కొట్టినప్పుడు ఆయనను చూడడానికి ఒక్క వైద్యుని పంపే అధికారమైనా మిత్రరాజ్య సమితికి లేకపోయింది.

షోంబీ, మొబుటూ, కసావుబూలకు బెల్జియన్ల మద్దతు

కాంగోలో సుమారు 25 వేలమంది బెల్జియన్లు వున్నారనీ వీరు దేశమంతటా వున్నారనీ, వారిలో అధిక సంఖ్యాకులున్నప్పటికీ సైనికులు కూడా వున్నారనీ వీరు అన్నిరకాల బాధ్యతలూ నిర్వహిస్తున్నారని శ్రీ నెహ్రూ తెలియజేశారు. బెల్జియన్ల సారథ్యం అక్కడ చాలాపనిచేస్తున్నది. పాత బెల్జియన్ సామ్రాజ్య శిథిలాలపై కొత్త దానిని ఒక దానిని స్థాపించాలని యత్నం జరుగుతున్నది. వేరొక ముసుగులో బెల్జియన్లు తిరిగి వచ్చారు. శ్రీ షోంబీ, కర్నల్ మొబుటూ, ప్రెసిడెంట్ కసావుబూలు వీరిరాక న్యాయశాస్త్రసమ్మతంగా కనుపించేటట్లు హంగును కల్పిస్తున్నారు.

కాంగోపై లోకసభలో నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కాంగోకు మేలుకంటె కీడే ఎక్కువగా ఒనగూడగలదని, కాంగోలోవున్న సమితి అధికారులు సక్రమంగా వ్యవహరించడానికి తగిన అధికారాన్ని భద్రతా సంఘం యివ్వాలనీ శ్రీ నెహ్రూ సూచించారు.

కాంగోలోని పరిణామాలను వివరిస్తూ, బెల్జియంనుంచి కాంగో స్వాతంత్ర్యం పొందిన పరిస్థితులను పేర్కొని, బెల్జియనులు కాంగో పూర్తి దివాలా పరిస్థితిలో వదిలి నిర్గమించారన్నారు.

కాంగోను గురించి, అక్కడి ప్రజలను గురించి అపోహపడకుండా వుండడానికి వీలుగా అది స్వాతంత్ర్యం పొందిన పరిస్థితిని ఈవిధంగా వివరించారు :

"కాంగో సంపన్న దేశం. ఖనిజ సంపదలు అనంతంగా వున్న దేశం. అది మొత్తం ఆఫ్రికన్ దేశాలన్నిటిలోకీ సంపన్నమైనది. ఈ భాగ్యాన్ని విశేషంగా దానిని అదుపులో పెట్టుకొన్న కలోనియల్ రాజ్యమే అనుభవిస్తూ వుంది.

"కాంగోలీస్ నగరాలు ఎంతో అందమైనవి. రమణీయములైన ఉద్యానవనాలు — పెద్ద పెద్ద హోటళ్లు, ఎన్నో వున్న నగరాలు అవి. అయితే ఇండియాలో సగం వైశాల్యంవున్న దేశమైనా అక్కడ డజనుమంది పట్టభద్రులు కూడా లేరు. బెల్జియం అక్కడి ప్రజలకు ప్రాథమిక విద్యాబోధన విధానాన్ని మాత్రమే నిర్ణయించుకొన్నట్లు విశదమవుతున్నది. కాంగోలీస్‌కు ఉన్నత విద్యాభ్యాసావకాశాలు లేకుండా పోయినవి.

"అక్కడ వైద్యరంగం అభివృద్ధి కూడా గణనీయమైనది. పరిపాలన విషయంలో బాధ్యతను, స్థానికంగా గుమాస్తాలు తప్పితే మిగిలిన ఉద్యోగులంతా బెల్జియనులే.

"ప్రాథమిక పాఠశాలలలోనైనా ఒక్క ఆఫ్రికన్ ఉపాధ్యాయుడైనా లేని విపరీత పరిస్థితి అక్కడ నెలకొని వుంది."

ఈవిధంగా దివాలా పరిస్థితిలో కాంగోను వదిలి బెల్జియనులు వెళ్లిపోవడం కాంగోలీస్ ప్రజలకు ఎంతమాత్రం లాభదాయకంకానిదని, అయితే కాంగోలీస్ పట్ల "తెలివి తక్కువవారు" అనుకోవడం తప్పు అనీ, అన్ని విషయాలను తెలుసుకునే శక్తి సామర్థ్యాలు వారికి కలవనీ శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగోలో మిత్రరాజ్య సమితి పాత్ర

కాంగోలో యింతవరకు సమితి నిర్వహించిన పాత్రను వివరిస్తూ, "లుముంబాను విడుదల చేయకపోయినట్లయితే స్టాన్లీవిల్లీలోని బెల్జియన్లను చంపగల"మని కొందరు తెలివితక్కువగా బెదిరించారని అప్పుడు సమితి జోక్యం కలిగించుకొన్నదని, కాని లియోపాల్డ్‌విల్లీ తదితర చోట్ల జరిగిన దారుణకృత్యాల నివారణకై సమితి ప్రయత్నించక పోవడం విచారకరమైన విషయమని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. లుముంబాను నిర్బంధించి చితుక కొట్టినప్పుడు ఆయన సహాయార్థం సమితి ఒక వైద్యుడినైనా పంపకపోవడం చాలా విచిత్రంగా వున్నదని ప్రధాని నెహ్రూ అన్నారు.

కాంగోలో యిటీవల జరిగిన పరిణామాలను ప్రస్తావిస్తూ పాతబడిన బెల్జియన్ వలస రాజ్యాధిపత్యం తిరిగి అక్కడ తల ఎత్తుతూ అనేక క్లిష్ట పరిస్థితులను సృష్టిస్తూ కాంగో పార్లమెంటును పనిచేయనీయకుండా అడ్డు తగులుతున్నదని కర్నల్ మొబుటూ సైనికులు కాంగోలోని విదేశ దౌత్య ప్రతినిధులను, ఉద్యోగులను అవమానపరచడం వల్ల ఆసియా దేశాలవారికి తీవ్రమైన అసంతృప్తి కలిగినదని కాగా అని తమ సైన్యాలను ఉపసంహరించుకొన్నవని శ్రీ నెహ్రూ తెలియపరచారు. కాంగోలో ముందుముందు అనుసరించవలసిన విధానాన్ని రూపొందించుకొనేటప్పుడు భద్రతాసంఘం యీ పరిస్థితులన్నింటిని, తన దృష్టిలో పెట్టుకోవాలని ఆయన వక్కాణించారు.

కర్నల్ మొబుటూ ఏవిధంగా ఆధిపత్యానికి వచ్చినదీ పేర్కొంటూ ప్రధాని నెహ్రూయిలా వివరించారు: "ఆయనకు ఆయన సైన్యానికి న్యాయశాస్త్రరీత్యా సమర్థించడానికై ఏదో ఒక విధమైన ముసుగు వేసి వుండవచ్చును. కాని ఒక్క విషయాన్నిమాత్రం మనం విస్మరించకూడదు. కర్నల్ మొబుటూ సైనిక కుట్రవల్ల ఆధిపత్యానికి వచ్చాడనే విషయాన్ని మనం జ్ఞాపకం పెట్టుకోవాలి. యిది న్యాయ విరుద్ధమైన చర్య. దీనిని ఏదో ఒక విధంగా కప్పి వుంచవచ్చునా అన్నది చర్చనీయాంశం."

ఎవరో కొందరు సైనికుల తన వెనుక వుండడం వల్ల న్యాయవిరుద్ధమైన సైనిక కుట్ర వల్ల కర్నల్ మొబుటూ ఆధిపత్యం చలాయించగలిగాడని చెబుతూ శ్రీ నెహ్రూ యిలా అన్నారు. "కర్నల్ మొబుటూ సైనికులు క్రమశిక్షణ గలిగిన వ్యక్తులు కారు. తమ చిత్తమొచ్చినట్లు ఏదిపడితే అది చేస్తూ వచ్చారు. కేవలం వారు ఆతతాయులు. ప్రజలను హింసించడం, ఆస్తులను దోచుకోడం, ముఖ్యంగా ఆఫ్రికన్ల గృహాలను కొల్లగొట్టడం వారి నిత్యకృత్యం."

బెల్జియన్ సైన్యాల ఉపసంహరణకు, కాంగో సమైక్యతకు భద్రతా సంఘం కృషి చేయగలదని తాము విశ్వసిస్తున్నట్లుగా ప్రధాని నెహ్రూ ఆశాభావాన్ని ప్రకటించారు. కాంగో పార్లమెంటు విధిగా సమావేశం కావడానికి భద్రతా సమితి తగు చర్యలు తీసుకోవాలని శ్రీ నెహ్రూ అన్నారు.

బెంగుళూరులో ప్రశాంతపరిస్థితి

బెంగుళూరు, డిశంబర్ 12— నిన్నరాత్రి నగరంలో జరిగిన అల్లరులు నేడు తగ్గిపోయి, ప్రశాంతపరిస్థితులు ఏర్పడ్డాయి. నిన్నరాత్రి నాలుగుమైళ్లలోపున స్తంభించిపోయిన రాకపోకలు తిరిగి నేటి ఉదయం ప్రారంభమైనాయి. నిన్న ప్రజలకు పోలీసులకు ఘర్షణ జరుగగా పోలీసులు బాష్పవాయువును ప్రయోగించినందున ఒక బాలుడు చనిపోయిన విషయం మా పాఠకులకు విదితమే. యీ సంఘటన సందర్భంలో ఇంతవరకు 25 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

అల్జీర్స్‌లో కాల్పులు

[1 వ పేజీ తరువాయి]

అనేకమందికి గాయాలు తగిలాయి గాని, ఖచ్చితంగా ఒక జాబితా చేస్తే ఇంకా తయారుచేయలేదు.

వార్తా ప్రసారాలపై సెన్సారింగ్

ఇది ఇలా ఉండగా అల్జీరియాలోని వివిధ వార్తాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ రేడియో సంస్థలకు సంబంధించిన విలేఖరులు పంపే వార్తలపై సెన్సార్ షిప్ విధిస్తూ నిన్నరాత్రి ఉత్తర్వులు జారీచేయబడ్డాయి. ఫ్రెంచి డెలిగేట్ జనరల్ జీన్‌మారిన్ స్వయంగా సంతకం చేసి వాటిని జారీచేశాడు.

జనరల్ డిగోల్ పర్యటనను పురస్కరించుకుని అల్జీర్స్‌లో గత రెండు మూడు రోజులుగా యూరోపియన్లకు, ముస్లిమ్ పౌరులకు చెదురు వాటుగా సంఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. శాంతి స్థాపన పేరిట ఆరు పారాట్రూప్ దళాలు నిన్నటి దినం ఇక్కడికి రావడంతో పరిస్థితికి అక్షరాలా నిప్పంటుకొని అనేకమంది ముస్లిమ్ పౌరుల ప్రాణాలు భగ్గున నేలకూలిపోయాయి.

ప్రదర్శనల్లో ఘోషా స్త్రీలు

తెల్లని ముసుగులు ధరించిన ఘోషా స్త్రీలు కూడా అనేకమంది ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. తెలుపు, ఆకుపచ్చని స్వాతంత్ర్య పతాకాలను చేతపట్టుకొని వేలకొలది ముస్లిములు బెల్‌కోర్ట్ ప్రాంతంవద్ద గుమిగూడిన సందర్భంలో పారాట్రూప్ దళాలు, యూరోపియన్లు కలిసి వారిపై ఉమ్మడిగా కాల్పులు జరిపారు. అల్జీర్స్ శివార్లలో కార్మికులు నివసించే పేట ఇది.

యూరోపియన్లు తమ ఇళ్లలో తీరుబడిగా కూర్చుని కిటికీల గుండా వారిపై తుపాకులు పేల్చారు. అనేకమంది ముస్లిములు నేలకూలిపోయారు. పెక్కుమందికి గాయాలు తగిలాయి.

కిరాతకత్వానికి ప్రత్యక్ష నిదర్శనం

ముస్లిమ్‌లపట్ల యూరోపియన్ల కిరాతకత్వానికి ఉదాహరణగా ఈ సందర్భంలో ఒక సంఘటనను ప్రత్యేకించి పేర్కొనాలి.

తుపాకి గుండు తగిలి ఒక ముస్లిమ్ యువకుడు నెత్తురు మడుగులో నేలకూలిపోయాడు. అతన్ని ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి ఒక ఆంబులెన్స్ రాగా యూరోపియన్లు దానిపై తిరగబడి క్షతగాత్రుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి వీలులేకుండా ఆటకాయించడానికి ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం నెగ్గలేదు.

ప్రదర్శనం సందర్భంలో గృహ దహనాలు కూడా జరిగాయి. ఒక ఆరంతస్తుల గిడ్డంగికి నిప్పంటుకొని పొగ మేఘాలు ఆకాశం అంతటా ఆవరించాయి.

విమానసిబ్బంది స్వాధీనం

ఈ సంఘటనలను పురస్కరించుకొని పారిస్ నగరంలో విమాన రాకపోకలకు ఆటంకాలు కలుగవచ్చునేమో అన్న అనుమానంతో ఫ్రెంచి అధికారులు నేడు అల్జీరియా లోని విమాన సిబ్బందినంతటినీ తమ ఆధీనంలోనికితీసుకున్నారు.

విమాన సర్వీసులన్నీ ప్రస్తుతానికి మామూలుగానే నడుస్తున్నాయి. పారిస్‌కు వెళ్లవలసిన ఒక విమానం మట్టుకు నిన్నటిదినం నిలిచిపోయింది.

కర్ఫ్యూ అనంతరపరిస్థితి

నిన్న అర్ధరాత్రి కర్ఫ్యూ విధించిన తర్వాత ఆల్జీర్స్‌లో పరిస్థితులు కొంతవరకు దారికివచ్చాయి. అయితే పట్టణం శివార్లలో బెల్‌కోర్ట్‌వద్ద తెల్లవారురూఝామువ నాల్గుగు గంటలవరకు సంఘర్షణలు సాగుతూనే ఉన్నాయి.

నిన్నటి దినం ఇక్కడ ప్రదర్శనల సందర్భంలో ముస్లిమ్ పౌరులు ఒక పెట్రోల్ స్టేషన్‌కు నిప్పంటించారు. దోవ పొడుగునా ఉన్న దుకాణాల తలుపులన్నీ బద్దలుకొట్టారు. ఒక పెద్ద గిడ్డంగినికూడా తగులబెట్టారు.

తాజావార్తలు

ఢిల్లీలోఅకాలీలకుపోలీసులకుఘర్షణ

ఢిల్లీ, డిశంబర్ 12 .— గురుద్వారంలో వున్న సిక్కులు నేడు, రాళ్లు సోడాబుడ్లు ఇతరమైన సామగ్రి ఉపయోగించి బైట నిలబడివున్న పోలీసులను కొట్టగా చాందినీ చౌక్‌లో చాలా మంది పోలీసులు, ఉద్యోగులు గాయపడ్డారు.

యీ దాడి జరగగానే పోలీసులు గురుద్వారం వెలుపలవున్న అకాలీలపై లాటీ చార్జీ చేశారు. వీరు ప్రధానికి వ్యతిరేకంగా పంజాబీ సుబాకు అనుకూలంగా నినాదాలు చేస్తూ బయట నిలబడ్డారు.

గురుద్వారం నుంచి బయలుదేరుతున్న ఊరేగింపును పోలీసులు ఆపివేసి నేటిరాత్రి 8 గంటల వరకు వంద మంది అకాలీలను నిర్బంధంలోకి తీసుకున్నారు.

పంజాబీ సుబా ఉద్యమం 6 మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అకాలీలు నేడు ప్రదర్శనలు జరుపదలచగా యీ సంఘటన జరిగింది.

లావోస్‌లో పరిస్థితి "ఏమీబాగాలేదు"

ఢిల్లీ, డిశంబర్ 12 :— ప్రధాన మంత్రి నెహ్రూ నేడిక్కడ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విదేశాంగ వ్యవహారాల స్థాయీ సంఘ సమావేశంలో మాట్లాడుతూ లావోస్‌లో పరిస్థితి "ఏమీ బాగా లేదని" అన్నట్లు తెలుస్తున్నది. విదేశాల నుంచి అన్ని రకాల ఆయుధాలు సరఫరా కావడం అక్కడ కల్లోలానికి ప్రధాన కారణమని ఆయన తెలియజేశారు.

కాంగోలో సమితిమలయన్ సేనల ఉపసంహారణ?

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 12:— కాంగోలో మిత్రరాజ్య సమితి తరపున పనిచేస్తున్న తన 615 మంది సైనికులను ఉపసంహరించుకొన నిమ్మని మలయా ప్రభుత్వం కోరుతున్నట్లు ఇక్కడ అభిజ్ఞ వర్గాలవారు ఖాయంగా తెలియజేశారు.

నెహ్రూ శాంతినికేతన్ పర్యటన రద్దు

శాంతినికేతన్, డిశంబర్ 12 :— డిశంబర్ 22 నుంచి 24 వరకు జరుగనున్న విశ్వభారతి విశ్వకళా పరిషత్తు వార్షికోత్సవాల సందర్భాన ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ శాంతినికేతన్ పర్యటన కార్యక్రమం రద్దు అయినట్లు నేడిక్కడ అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

గరీబ్   సహకారవిధానం

"మనం సహకరిస్తామంటే మన పొరుగు ఆయన మనకొరకు ... ఇవ్వడానికి సిద్ధంగా వున్నాడు"

"ఏ రకంగా సహకరించా లంటాడు ఆయన?"

"ఆయనకు మనకు వచ్చే లాభంలో వాటా యివ్వాలి."

"అలాగైతే మనకొక మంచి తెలివైన అపాయింటెంట్ సహకారం అవసరమన్నమాట!"

బెజవాడ, గుంటూరు మరియు నెల్లూరు పిలుపు

మీ వ్యాధులకు
కవిరాజ్
పండిత్
దుర్గాదత్తశర్మ,
వైద్యవాచస్పతిని
దిగువచోట్ల సంప్రదించండి.

1. బెజవాడ: ప్రతి నెల 13 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 3 గం. వరకు) వెల్‌కంహోటల్, సుమతి బిల్డింగ్సు, గాంధీనగర్, ఫోన్: 286.
2. గుంటూరు: ప్రతి నెల 13 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—00 గం. వరకు) ఉడిపి (శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్: 181.
3. నెల్లూరు: ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 గం.నుండి మ.12—30గం. వరకు) అజంతా హోటల్, ట్రంకురోడ్డు, ఫోన్: 100.

మీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై పెద్యాలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి.

గుండె జబ్బు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్ర వ్యాధి, ఉబ్బసము హిస్టీరియా, బొల్లి, సైనస్, బోదవ్యాధి, పిప్పళ్లు, మూలవ్యాధి, రక్తం విషమెక్కులు ఇతర క్లిష్ట వ్యాధులకు.

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City (India).
10

కర్నాటక వెజిటబుల్ ఆయిల్స్ అండ్ రిఫైనరీస్ లిమిటెడ్
హాగరి బొమ్మనహాళ్లి,
బళ్ళారిజిల్లా, మైసూరు స్టేట్,

ఇదివరకులేనియ పరచిన ప్రకారం, రిఫైండ్ ఆయిల్ ఉత్పత్తి ప్రారంభమైనది. మా "ఎరిపెంట్ (బ్రాండ్) రిఫైండ్ ఆయిల్ (పూర్తిగా ఎక్విప్ చేయబడిన లేబరేటరిలో సమగ్రంగా పరీక్షింప బడుటవల్ల) మన ఏశియాలోని శ్రేష్ఠమైన ఉత్పత్తులలో ఒకటిగా పరిగణింప బడింది.

సెల్లింగ్ ఏజంట్లు కావలెను

ఇండియా అన్ని భాగములలో వ్యాపారస్తుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వివరములకు
జనరల్ మేనేజరు

ఆధునిక పద్ధతిని జీవించండి...



సమయమును, శక్తిని రక్షించుటకు వాడవలసినవి
G.E.C.
గృహోప కరణములు

ది జెనరల్ ఎలక్ట్రిక్ కం
ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
రిప్రెజెంటింగ్:
ది జెనరల్ ఎలక్ట్రిక్ కం. లి., ఇంగ్లండు

యువతరం వారి శీలాన్ని తీర్చి దిద్దే విద్యావిధానం

: x :

అవసరమని ప్రెసిడెంట్ ప్రసాద్ ఉద్ఘాటన

రోహా (మహారాష్ట్ర), డిసెంబర్ 11:— నేటి విద్యా విధానం భవిష్యత్తులో గురుతర బాధ్యతలను భుజస్కంధాలపై వహించ బోతున్న యువతరంవారి శీలాన్ని తీర్చి దిద్దేదిగా వుండాలని ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

కొంకణ్ విద్యాసంఘం నిర్వహించిన కొలాబా జిల్లా విద్యాసమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

విద్యార్థులు తమ ఆశయాలను సాధించి, సుఖతర జీవితాన్ని సాగించగలందులకు విద్య తోడ్పడాలని ఆయన అన్నారు.

కేవలం విషయాలను తెలుసుకోవడం చాలదనీ, తెలుసుకున్న విషయాలలో ప్రావీణ్యాన్ని సాధించాలని ఆయన పేర్కొన్నారు.

దేశ సంస్కృతిని గురించి, చరిత్రను గురించి విద్యార్థులకు తగినంతగా బోధించకుంటే, దేశసేవ చేయవలసిన బాధ్యతను వహించడానికి వారు శక్తిమంతులు కాలేరని ఆయన అన్నారు.

రాష్ట్రపతి కొలాబా జిల్లాలో పర్యటించడం వలన యీ మారుమూల ప్రాంతానికే గౌరవం అబ్బిందని ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అన్నారు.

కొలాబా చారిత్రకంగా ప్రసిద్ధికెక్కిన ప్రదేశమనీ, మరాఠీ కాలంలో యీ ప్రాంతం సౌభాగ్యాలతో తులతూగిందనడానికి యీ జిల్లాలో గల 24 కోటలు తార్కాణమనీ శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు. ఈనాడు యీ ప్రాంతం రవాణా సౌకర్యాలు లేక అన్నివిధాలా వెనుకబడి, మారుమూలగా వుండిపోయిందనీ, యిటువంటి ప్రాంతాలకు యిక ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం అవసరమనీ ఆయన పేర్కొన్నారు.

బొంబాయి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ పి. ఆర్. ఖానోల్కర్ యీ సందర్భంలో హాజరయారు. విద్యా సమావేశం ఆహ్వాన సంఘం తరఫున, కొంకణ్ విద్యా సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం.ఎస్. నాథు రాష్ట్రపతికి సన్మానపత్రాన్ని సమర్పించారు.

రాష్ట్రపతికి రోహాలో పౌరసన్మానం

సంకుచితత్వాన్ని, స్వార్థాన్ని విస్మరించి జాతియశ్రేయస్సుకొరకై ప్రజలు కృషిచేయాలని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ ఉద్ఘాటించారు. బహుళ శ్రమల కోర్చి, ఎన్నో త్యాగాలుచేసి ఆర్జించిన స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేయడం ప్రజలబాధ్యత అని ఆయన అన్నారు.

రోహా పురపాలక సంఘం, కొలాబా జిల్లా బోర్డు ఏర్పాటుచేసిన సంయుక్త సన్మాన సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు. దేశప్రతిష్ఠకు, ఐక్యతకు భంగం కలిగే కొన్ని సంఘటనలు యిటీవల దేశంలో సంభవించాయని ఆయన అన్నారు.

డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్ తమ్ముడు శ్రీ వై. టి. దేశ్‌ముఖ్ రోహా పురపాలక సంఘం తరఫున ప్రెసిడెంట్ ప్రసాద్‌కు సన్మానపత్రం సమర్పించారు. జిల్లాబోర్డు తరఫున బోర్డు అధ్యక్షుడు శ్రీ వై. ఎ. హాఫిజ్ సన్మాన పత్రాన్ని ఒక రజత పేటికలో వుంచి రాష్ట్రపతికి సమర్పించారు.

భారత విమానదళానికి చెందిన ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ప్రసాద్ నేటి ఉదయం మురుద్‌నుంచి యిక్కడకు వచ్చారు. 25 వేల మంది ప్రజలు ఆయనకు స్వాగతం చెప్పారు.

సమితి ఆర్థిక సంఘంలో ఇండియా అభ్యర్థిత్వం

తైపే ఓటమి ఫలితంగా

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 10:— ఆర్థిక సాంఘిక సంఘంలో ఆరుస్థానాలకును జరుగుతున్న ఎన్నికలలో కోమింటాంగ్ ప్రభుత్వానికి ఓటమి సంభవించిన కారణంగా ఇండియాకు నేను అనుకోకుండా అభ్యర్థిత్వం సంప్రాప్తించింది.

అవసరమయిన రెండింట మూడు వంతులు మెజారిటీ లభించి, ఐదు దేశాలు యింతకు పూర్వమే ఎన్నికైనవి. కానీ ఆరవస్థానానికిగాను ఇవాళ జరిగిన ఎన్నికలలో బెల్జియం చైనాలలో ఏదీ ఎన్నిక కాలేక పోయినవి. (మూడింట రెండు వంతులు మెజారిటీ అతి సన్నిహితంగా ఓట్లు వచ్చిన దేశాలివి.) అయితే, ఈ రెండు దేశాలు మిగిలిన దేశాలు కూడా పాల్గొనే విధంగా మొత్తం పదిసార్లు ఎన్నికలు జరుగగా, కోమింటాంగ్ ఓడిపోయింది. ఆ స్థానంలో బెల్జియంకు పోటీగా ఇండియాకు అభ్యర్థిత్వం లభించింది. తొమ్మిదవ సారి జరిగిన ఎన్నికలలో ఇండియాకు 47 ఓట్లు, బెల్జియంకు36 ఓట్లు, కుమింటాంగ్‌కు 6 ఓట్లు వచ్చినవి. సమావేశం వాయిదా పడినట్లు అధ్యక్షుడు శ్రీ ఫెడరిక్ బోలెండ్(ఐర్లండ్) ప్రకటించారు. అయితే, వోటింగు మళ్ళీ ఎప్పుడు జరుగుతుందో ఆయన ప్రకటించలేదు.

కోమింటాంగ్ ఆక్రమిస్తున్న స్థానం పెకింగ్ ప్రభుత్వం ఆక్రమించ వలసి వున్నదని చాలా దేశాలు భావించడం వల్ల, కోమింటాంగ్ సభ్యత్వాన్ని బలపరచటం అనేక దేశాలు మానుకున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

బెల్జియం ప్రాతినిధ్యంపట్ల అనేకమంది వైముఖ్యాన్ని ప్రదర్శిస్తూ వుండడానికి గల కారణం ఆ దేశపు వలసతత్వాన్ని, ముఖ్యంగా కాంగోలోఇది అమలు జరుపుతున్న వలస విధానాన్ని అనేక దేశాలు తీవ్రంగా నిరసించుకొనడమే.

ఆర్థిక సాంఘిక సంఘ ఎన్నికలలో ఈ సంవత్సరములో పాల్గొనాలని ఇండియా ఎన్నడూ అనుకోలేదు. ఆరవ స్థానానికి ఎన్నికలలో ప్రతిష్ఠంభన ఏర్పడటంతో అంచనాలన్నీ తల్లక్రిందు లయినవి.

ఎన్నికలలో పోటీ చేయవలసిందని చాలా ఆఫ్రికా—ఆసియా దేశాలు ఇండియాను కోరినవి.

ఇండియా అభ్యర్థి దేశం కాదని ఇండియా ప్రతినిధి వాదించగా, ఆఫ్రికా దేశాలు యిలా సమాధానం చెప్పినవి:

"కోమింటాంగ్, బెల్జియముల మధ్య దేనినో ఒకదానిని ఎన్నుకోవడం మా కిష్టం లేదు. అయితే, ఒక విషయం ఖాయం. కోమింటాంగ్‌కు స్థానం లభించరాదు. అటువంటప్పుడు కాంగోలో బెల్జియం నిర్వహిస్తున్న పాత్ర గర్హనీయంగా వున్నప్పటికీ బెల్జియంకు ఆ స్థానం దక్కవచ్చు. అంతేకాక, చైనాను ఓడించి బెల్జియం నెగ్గితే ఆసియాదేశపు స్థానాన్ని ఒకదానిని అది కాజేసినట్లు అవుతుంది."

చివరకు ఫలితం ఎలా వున్నప్పటికీ ఓటింగు జరిగినప్పుడల్లా ఇండియాకు అధికంగా ఓట్లు రావటం ఆ దేశ ప్రతిష్ఠ పెరగడాన్ని సూచిస్తున్నదని ఇక్కడివారు భావిస్తున్నారు. ఇది యిలా వుండగా ఇవాళటి పోటీలో కోమింటాంగ్ ఓటమి మిత్రరాజ్య సమితిలో పెకింగు ప్రవేశాన్ని అడ్డగిస్తున్న అమెరికాకు పెద్ద దెబ్బ అనికూడా వీరు భావిస్తున్నారు.

భద్రతాసంఘ సభ్యత్వం

భద్రతా సంఘంలోని తాత్కాలిక స్థానాలకు రెండేళ్లపాటు సభ్యులుగా పనిచేయడానికి గాను టర్కీ,యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లు ఎన్నికైనవి.

భద్రతా సంఘంలో నాల్గవ తాత్కాలిక సభ్యత్వ దేశాన్ని ఎన్నుకోవడానికిగాను జనరల్ అసెంబ్లీ మళ్లీ సమావేశమైనప్పుడు తమ స్వంత అభ్యర్థిని నిలబెట్టాలని ఆఫ్రికా — ఆసియా దేశాలు ఇవాళ నిర్ణయించినవి. లైబీరియాను బహుశా ఇలా నిలబెడతారని తెలుస్తున్నది.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, చిలీ, టర్కీలను తాత్కాలిక సభ్యత్వ దేశాలుగా ఎన్నుకున్న మీదట నాల్గవ తాత్కాలిక సభ్యత్వ స్థానానికి ఎన్నికను అసెంబ్లీ వాయిదా వేసింది. ఎన్నిసార్లు ఎన్నిక జరిపినప్పటికీ లైబీరియా, పోర్చుగల్‌లలో దేనికీ అవసరమైన మెజారిటీ రాలేదు.

లైబీరియా ఎన్నిక కావడం తనకు ఇష్టమైనప్పటికీ ఆఫ్రికా — ఆసియా బృందం ఏదేశాన్ని నిలబెడితే దానిని తాము బలపరుస్తామని సోవియట్ యూనియన్ ప్రతినిధి తెలియజేశారట.

ఆఫ్రికా— ఆసియా వర్గం వారిలా అన్నారు: "గత సంవత్సరంలో పోలెండు, టర్కీలు పంచుకున్న ట్లు పశ్చిమ యూరపియన్ దేశం ఏదో ఒక దానితో ఈ స్థానాన్ని చివరకు మేము పంచుకొనవలసి రావచ్చు.

"కాని పోర్చుగల్‌తో మాత్రం ఇలా పంచుకోము. యూరపియన్ ప్రతినిధులు ఇంతకంటె మంచి అభ్యర్థిని వెతుక్కోవాలి."

ఆర్థిక సాంఘిక సంఘాలలో ఆఫ్రికా, ఆసియా సంఘాల బలం పెరుగుతున్నందుకు భద్రతా సంఘంలో పశ్చిమ దేశాల ప్రతినిధిని సవాల్ చేయగలుగుతున్నందుకు ఆఫ్రికా, ఆసియా ప్రతినిధులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. రోజు గడిచే వేళకు ఆర్థిక, సాంఘిక సంఘ సభ్యత్వ విషయములో ఇండియా—బెల్జియంలమధ్య పోటీ భద్రతాసంఘ సభ్యత్వవిషయంలో లైబీరియా—పోర్చుగలుల మధ్య పోటీ ప్రతిష్ఠంభన దశలో ఉన్నది.

కొలాబా, డిశంబరు 11:— రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడిక్కడనుంచి బయలుదేరి పూనాకు వెళ్ళారు. బొంబాయి గవర్నరు శ్రీప్రకాశ్ కూడా ఆయనతోపాటువెళ్ళారు.

మూడేళ్ళ డిగ్రీకోర్సు పరీక్షలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్ణయంపై ఆంధ్రకళాశాల విద్యార్థుల హైజరి

విజయవాడ, డిశంబరు 11:— ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి మూడేండ్ల డిగ్రీ కోర్సు చదివే విద్యార్థులు రెండోవిడది పరీక్షలో మొదటిపార్టు ఏ ఒక్క విషయంలో తప్పినప్పటికీ ఆ పార్టు మొత్తం పూర్తి అగునంత వరకు రెండవపార్టు అయిన గ్రూపు పరీక్షకు హాజరు కారాదని ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు చేసిన నిర్ణయాన్ని విపులంగా చర్చించి ఒక రాయబారవర్గాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి వద్దకు పంపడానికి నేడు ఉదయం విజయవాడలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన (ఆంధ్ర విశ్వవిద్యాలయం) 16 కళాశాలల ప్రతినిధులు సమావేశమైనారు. ఈ సమావేశానికి విజయవాడ ప్రభుత్వకళాశాలకు చెందిన శ్రీ కేశవరావు, ఒంగోలు కళాశాలకు చెందిన శ్రీ హరిబాబు, నర్సాపూర్ కళాశాలకు చెందిన శ్రీ సత్యనారాయణ, కాకినాడకు చెందిన శ్రీ బాపిరాజుగార్లు అధ్యక్షవర్గంగానూ, శ్రీయుతులు జవహర్లాల్ నెహ్రూ (ఏలూరు), కె. వెంకటరెడ్డం (విజయవాడ), డి. నరసింహారావు (గుడివాడ), పాండురంగారావు (గుంటూరు) వి. సోము యాజులు (భీమవరం) గార్లు స్టీరింగ్ కమిటీగానూ సమావేశం ప్రారంభంలో ఎన్నికైనారు. శ్రీ జి. శ్రీరామచంద్రమూర్తి స్వాగతంచెప్పి సమావేశ వివరాలు తెల్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి నిర్ణయం వల్ల విద్యార్థులు చాలా కష్టనష్టములకు గురి కావలసి వుంటుందనీ, విద్యార్థులు డిగ్రీ కోర్సులో మూడవ సంవత్సరం చదువుతున్నది గ్రూపుకు మాత్రమే గనుక మొదటిపార్టుకు అంతకూ కూడా తిరిగి వెళ్లవలసి వస్తే ఆ సంవత్సరంలో కళాశాలలలో చదువుతున్న దానికీ పరీక్షకు హాజరుపరిచే దానికీ సంబంధం వుండదనీ, విద్యార్థులకు శ్రమ ఎక్కువై అర్థికంగానూ, ఇతరత్రానూ విద్యార్థి పోషకులకు కూడా వ్యయప్రయాసలు ఎక్కువ కాగలవని పలువురు ప్రతినిధులు అభిప్రాయాలు వెలిబుచ్చారు.

నేటి సమావేశంలో పి. యు. సి. పరీక్షకు 'ఎం. పి. సి.' గ్రూపును ప్రవేశపెట్టాలని కూడా చర్చ జరిగింది.

ఈ సమావేశం చివరకు ఈ క్రింది విజ్ఞప్తిని ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులకు సమర్పించాలని నిర్ణయించింది. మూడేండ్ల డిగ్రీకోర్సులో పార్టు 1 మొత్తముగా గాని దానిలోని కొన్ని భాగములుగాని తప్పినవారు 1961 సంవత్సరం మార్చినుండి పార్టు 2 పరీక్షకు పంపవలెయున్ను. పార్టు 1 మొత్తముగా పోయిననూ, పార్టు 2 తోబాటు పరీక్షకు కూర్చొని ఉత్తీర్ణులు కాగలరని మేము అభిప్రాయపడుచున్నాము. ఈ అవకాశమును విద్యార్థులు వారి అవకాశమును చూసుకొని ఉపయోగించుకొనగలరు. కావున పార్టు 2 పరీక్షకు కూడా హాజరు అగుటకు విశ్వ విద్యాలయంవారు అవకాశం ఇవ్వవలెను.

సోదర విశ్వవిద్యాలయాలయిన వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వ విద్యాలయములు అనుమతించినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు కూడా అనుమతించవలెను.

ప్రీ యూనివర్సిటీ కోర్సులో చదివే విద్యాసంవత్సరంనుండి 'అకౌంటెన్సీ'ని అర్హ సబ్జక్టుగా గుర్తించి 'బి' గ్రూపులో చేర్చవలయును. దానిమూలముగ 'ఏ' గ్రూపులో రెండు సబ్జక్టులు తీసుకొనిన విద్యార్థికి అకౌంటెన్సీ తీసుకొను అవకాశము గలదు.

ఈ కోర్కెలు అంగీకరించనిచో ఈనెల 15వ తేదీనుండి శాంతియుత సమ్మె చేయుటకు నిర్ణయించడమైనది. ఈ సమావేశంవారు తమ కోర్కెలను అన్ని రాజకీయపక్షాలు ప్రజలు బలపర్చవలసిందిగా కూడా కోరారు.

రాష్ట్ర పరిశ్రమలకు కేంద్రం కేటాయింపులు

: x :

ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అసంతృప్తి

హైదరాబాద్, డిసెంబర్ 11:— మొదటి రెండు ప్రణాళికా దశలలోను, ప్రభుత్వ రంగంలో కాని, ప్రైవేట్ రంగంలో కాని పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్రానికి న్యాయంగా రావలసినంత కేటాయింపును కేంద్రం చేయలేదనీ, తృతీయ ప్రణాళికలో కూడా రాష్ట్రం కేటాయింపులను నిర్ణయించడంలో ప్లానింగ్ కమిషన్, భారత ప్రభుత్వమూ న్యాయంగా వ్యవహరించలేదనీ, ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు రాష్ట్ర శాసన మండలిలో ప్రకటించారు.

రాష్ట్ర తృతీయ ప్రణాళిక ముసాయిదాపై రెండురోజుల చర్చను పరిసమాప్తం చేస్తూ మంత్రి పైవిధంగా విమర్శించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పారిశ్రామికాభి వృద్ధికి తగినంత సాధన సంపత్తి రాష్ట్రానికి లేదు. అందుచేత తృతీయ ప్రణాళికలో కేంద్రం స్థాపించ దలచిన పరిశ్రమలలో కొన్నింటిని రాష్ట్రంలో స్థాపించి సహాయపడవలసిందిగా మేము కేంద్రాన్ని అభ్యర్థించడం జరిగింది. ఈ విషయంలో కేంద్రం తప్పక సహాయం చేసితీరుతుందని నేను విశ్వసించాను" కూడా.

స్కూళ్లు గ్రంథాలయాలకు ఉచితంగా హిందీపుస్తకాలు

హిందీ మాట్లాడని రాష్ట్రాలలో సరఫరాచేయడానికి కేంద్రం పథకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:— హిందీ మాట్లాడని రాష్ట్రాలలోని స్కూల్ లైబ్రరీలకు బాలురచే పఠనయోగ్యమైన హిందీ పుస్తకాలను ఉచితంగా సరఫరా చేసే ఒక పథకాన్ని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ రూపొందించింది. దేశంలోని వివిధప్రాంతాలలో హిందీ భాషాభిమానాన్ని ప్రచారం చేసేందుకై ఈ పథకం ఉద్దేశింప బడింది.

కొట్టారనే నేరానికి రిమాండు

గుంటూరులో సంఘటన

గుంటూరు, డిసెంబరు 8:— విజయవాడకు చెందినవారని చెప్పబడుతున్న గరిపాటి సుబ్బారావు, మరి ఆయిదుగురు వ్యక్తులను గుంటూరు జ్యుడిషియలు సెకండుక్లాసు మేజిస్ట్రేటు గతవారం రిమాండునందుంచుతూ, ఉత్తర్వు చేశారు. వారు తప్పిరు వెంకటేశ్వర్లు ఆనే ఆయన్ను కొట్టి ఇద్దరి బాలికలను మానభంగం చేశారని కోర్టులో హాజరు పరుచబడ్డారు.

రసూల్‌పేట సబిన్‌స్పెక్టరు శ్రీ జి. వెంకటేశ్వరరావు పిటిషనులో యిలా తెలియజేశారు: ముద్దాయిలు మరొక 12 మందితో కలిసి, ఒక వావ్‌లో సెప్టెంబరు 29రాత్రి వెంకటేశ్వర్లు ఇంటికివెళ్ళి పిలిచారు. వెంకటేశ్వర్లు బయటికిరాగానే కర్రలతో ముద్దాయిలలో ఇరువురు కొట్టారు. కమల, సావిత్రి అనే ఇరువురు బాలికలను కృష్ణ గట్టుకు తీసుకొనివెళ్లి మానభంగం చేసి, మర్నాడు ఉదయం తిరిగి పంపించివేశారు.

పోలీసులకు వర్తమానం రాగానే 488, 147 మరియు 325 ఐ. పి. సి. క్రింద కేసు దాఖలు చేశారు. తతిమ్మా ముద్దాయిల కొరకు, వాస్ కొరకూ గాలిస్తున్నారు.

గడ్డుకాలంలో గ్రామ ప్రజలకు జీవనోపాధి

: x :

కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం పథకం తయారు చేసిందని ప్లానింగ్ మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిశంబర్ 11:— వర్షాలు కురవక గడ్డుకాలం వచ్చిన పరిస్థితులలోను, కరువు రోజులలోను గ్రామీణప్రాంతాలలోని వారికి పని కల్పించి వారి శక్తిని సార్థకంగా వినియోగించుకోగలందులకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినదని, ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేటిరాత్రి రాష్ట్రశాసనమండలిలో ప్రకటించారు.

శాసన మండలిలో తృతీయ ప్రణాళికపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి పై విషయాన్ని ప్రకటించారు.

గడ్డుకాలంలో గ్రామప్రజలకు పనికల్పించి వారిశక్తిని పూర్తిగా వినియోగించుకోడానికై రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో ప్రయోగాత్మక పథకాలు త్వరలోనే ప్రారంభింపబడగలవని కూడా ఆయన అన్నారు.

ప్రతిజిల్లాకులోను అమలుచేయవలసిన ఒక పథకాన్నిగూడా ప్రభుత్వం తయారుచేస్తున్నదనీ ఈ పథకాలు తయారు కాగానే ఆయా ప్రాంతాలలోని కరువు పరిస్థితులను నీటివసతి సౌకర్యాలను, విద్యుచ్ఛక్తి అవసరాలను, చిన్నపరిశ్రమల ఏర్పాటు లవకాశాలను పరిశీలించడం జరుగుతుందని మంత్రి వివరించారు.

హరిజన గిరిజన శాసనసభ్యుల మహాసభ

హైదరాబాదులో సన్నాహాలు

హైదరాబాదు, డిసెంబరు 12:— అఖిల భారత షెడ్యూల్డు కులాల, జాతులకు చెందిన శాసన సభ్యుల సమావేశం యొక్క ఆహ్వాన సంఘం శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షతన సమావేశమై వివిధ ఉపసంఘాలకు ఏర్పాటు చేసింది. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ జె. బి. ముత్యాలరావు పత్రికలవారితో మాట్లాడుతూ ఈ సమావేశాన్ని ప్రధాని నెహ్రూ ప్రారంభించడానికి అంగీకరించారని చెప్పారు. శ్రీ జగ్జీవనరాం అధ్యక్షత వహిస్తారు.

ఆహ్వాన సంఘ సమావేశం గ్రీన్‌ల్యాండ్సులో జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, 47 మంది హరిజన, గిరిజన శాసన సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

దేశంలో నాలుగు వందల మంది శాసనసభ్యులు దాకా ఈ మహాసభలో ప్రతినిధులుగా పాల్గొనగలరు.

శ్రీ ఎం. రాజేశ్వరరావు కన్వీనరుగా శ్రీ వి. కూర్మయ్య అధ్యక్షతన ఏర్పాటైన 18 మంది శాసన సభ్యులు గల సొరత్వ సంఘంవారు తీర్మానాలు ముసాయిదా తయారుచేస్తారు. తీర్మానాలు 1961 జనవరి, 10 వరకు తీసుకోవడానికి కార్యదర్శికి అధికారం ఇచ్చారు.

ఈ మహాసభ విషయనిర్ణయ సభలో హరిజన గిరిజన మంత్రులు, ఉపమంత్రులను, పార్లమెంటరీ కార్యదర్శులు వుండగలరు. శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షులుగా వుంటారు. శ్రీ జగ్జీవన్‌రాం సలహాలపై ఈ సంఘం పనిచేస్తుంది.

ఆహ్వాన సంఘం తిరిగి శ్రీ బి. ఎస్. మూర్తి (కేంద్ర ఉపమంత్రి) అధ్యక్షతన డిశంబరు 18 న సమావేశమై సభా కార్యక్రమాన్ని తేదీలను నిర్ణయిస్తుంది.

విజయవాడ బిల్డింగ్ సదస్సు

విజయవాడ, డిసెంబరు 9:— విజయవాడలో పనిచేయు తాపీ, వడ్రంగి, రంగు, కమ్మరి, రాయిచెక్కడం పనివారలు శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ తొత్తడి సింహాచలంగారి అధ్యక్షతను బిల్డింగు వర్కర్సు సదస్సు జరిపారు. సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిలు ప్రధానకార్యదర్శి శ్రీ బూరాడ సీతారామయ్య, శ్రీయుతులు: వాండ్రాసి సన్నయ్య, వోర్సు నరసింహారావు, పోకమంచి రంగారావు, పి. సూర్యనారాయణ, చిదంబరంగారలు సంఘ నిర్మాణావశ్యకతపై మాట్లాడారు.

జనవరినెలలో మహాసభ జరుపుటకు నిర్ణయించారు.

శ్రీ తొత్తడి సింహాచలంగారు అధ్యక్షులుగాను, శ్రీయుతులు దొక్కం సన్యాసి, దొండపాటి వెంకటేశ్వరరావు గారలు ఉపాధ్యక్షులుగాను, శ్రీ వోర్సు నరసింహారావుగారు ప్రధానకార్యదర్శిగాను, శ్రీ పి. సూర్యనారాయణ, శిరిసిపల్లి వెంకన్న గారలు సహాయకార్యదర్శులుగానూ, శ్రీ పోతిన ఆదినారాయణమూర్తి కోశాధికారి. మరియు 19మంది సభ్యులతో ఆర్గనైజింగ్ కమిటీగా సదస్సు ఎన్నుకొన్నది.

రైలుక్రిందపడి యువకుని మరణం

విజయవాడ, డిశంబరు 12:— నిన్న మధ్యాహ్నం సత్యనారాయణపురం ప్రాంతంలో బందరు రైలుక్రింద పడి కె. వెంకటేశ్వర్లు (27) ప్రమాద వశాన మరణించాడు.

హైదరాబాదు, డిశంబరు 12:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు వినోద కార్యక్రమాలపై పన్నును మినహాయించే అధికారాలను రివిన్యూ బోర్డుకు వప్పగింత చేశారు.

మహాకవి కాళిదాసుకు జోహార్లు

విజ్ఞానసమితి సభలో

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 11:— "జాతికి ఉత్తమ సందేశాన్ని ఇచ్చిన కవి కాళిదాసు. దేశంలో ఏ పరిపాలనా వ్యవస్థ ఉన్నా అన్ని వ్యవస్థలలోనూ మానవునకు ఉపకరించే ఉత్తమమైన ఉపదేశం ఆయన రచనలలో గోచరిస్తుంది. చిత్రకారుని చిత్రం అద్భుతమైన భావాన్ని ఒక్క పరిధి వరకే చూపించ కలుగుతుంది. కాని కావ్యం మానవుని అంతస్సులోని తత్వాన్ని వెల్లడించగలుగుతుంది" అని విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు స్థానిక దివ్యజ్ఞాన సమాజ మందిరంలో విజ్ఞానసమితి ఆధ్వర్యాన జరిగిన కాళిదాస జయంతి సభలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ రాజగోపాలరావు తన ప్రసంగంలో కాళిదాసు ఒకతరానికిమాత్రమే చెందిన కవి కాదనీ, అన్నితరాలకు అన్నిదేశాలకు సమస్త మానవకోటికి చెంది, ప్రజలనుండి, రాచరికం వరకు అన్నిధర్మాలను జాతికి కరతలామలకం చేసినవాడని అన్నారు.

విజ్ఞాన సమితి కార్యదర్శి శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి మాట్లాడుతూ వాల్మీకి వరవడిని కాళిదాసు ప్రయాణించాడు, ఆతని కథాకథన పద్ధతిలో వైశిష్ట్యం వున్నదనీ, అతని భావాలు హృదయపుష్పములై వుండునని, ఆయన ఉపమానకల్పనములలో ప్రత్యేకత కలదని అన్నారు.

శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి ఇలా అన్నారు.

"సంస్కృతాన్ని ఈనాడు పాశ్చాత్యులు ఆదరిస్తున్నారంటే ఆ భాషలోని గొప్పతనం చేతనే కాదు— ఆ భాషలో వ్యాస, వాల్మీకి వంటి ఋషులు, కాళిదాసువంటి ఋషి కల్పులు చేసిన రచనలే ముఖ్యకారణం. ఆ భాషకు ఆ అదృష్టం పట్టింది. ఆ భాషలో వారు ఒకొక్క విభాగాన్ని తపస్సువలె అధ్యయనం చేశారు. పాణిని, పతంజలివంటివారే గాక 17 వ శతాబ్దిలో నాగోజి భట్టు శబ్దేందుశేఖరాన్ని కుమారునిగాను, లఘు మంజూషను కుమార్తెగానూ సంతృప్తిపడి తన యౌవనకాలాన్ని అంతనూ రచనలో గడిపాడు.

ఆలంకారికుల పరీక్షకు నిలిచిన కవిత్వం కాళిదాసుది. కొందరు లాక్షణికులకు ఆయన లక్ష్యభూతుడు. ఉపదేశయుక్తత్వం కాళిదాసుకవితలో ప్రధానం. ఆయన 'ఉపమ'కు స్వభావోక్తులు చెప్పడంలో ప్రత్యేక ఉపజ్ఞ కలదు.

ఒకానొకచోట ఉపమానం నచ్చకపోతే అక్కడ పేలవంగా చెప్పక ఒకకల్పనచేసి దానిని నప్పిస్తాడు. 'చిత్రే నివేశ్య' అనే శాకుంతలంలో శ్లోకం, 'పుష్పంప్రవాళోపహితం' అనే కుమారసంభవంలో శ్లోకం దానికి లక్ష్యాలు. 'అనిమిత్తహాస' అనే శాకుంతలశ్లోకం చూసి 'గేటే' అనే జర్మన్ పండితుడు గంతులు వేశాడు. పాశ్చాత్య విశ్వవిద్యాలయాలలో సంస్కృతానికి స్థానం ఏర్పడటానికి కాళిదాసాదుల ప్రతిభయే కారణం.

ఆనందవర్ధనుడు మహాకవులు ఇద్దరో ముగ్గురో వుంటా రన్నాడు. అట్టివారిలో కాళిదాసు ఒకడు. కాళిదాసు కవిత్వం విశ్వశ్రేయస్సుకై వ్రాయబడింది. సంస్కృతంలో భట్టి కావ్యం మొదలైనవాటియందు ఔద్ధత్యము, దీర్ఘసమాస ఘటనము కనిపిస్తవి. కాని కాళిదాసు కవిత్వంలో ఉన్న సౌందర్యం ప్రయత్నపూర్వక సాధ్యమైనది కాదు.

మల్లినాథ సూరి ఇంటిపేరు కోలాచలంవారు. వీరిది వరంగల్‌వద్దనున్న కొలిచర అని ప్రతీతి. భారతదేశంలో వున్న కాళిదాసు కవితకు చేయబడిన అన్ని వ్యాఖ్యానాలకంటె అతనిదే గొప్పది. కాశీలో తెలుగువారిని మీరు మల్లినాథదేశంవారా? అని గౌరవించేవారట.

వల్లభాదులు, అవేకులు వ్యాఖ్యానించిన వ్యాఖ్యానాలవల్ల కాళిదాసుకవితాసుందరి మూర్ఛపోయిందని దానిని 'సంజీవని' తో బ్రతికించాలని మల్లినాథుడు 'సంజీవని' అని తనవ్యాఖ్యకు పేరు పెట్టాడు.

కాళిదాసు శాస్త్రజ్ఞుడు. లోకవృత్తము తెలిసినవాడు. క్రాంతదర్శి. ఋషికల్పుడు. ఇట్టి పవిత్రమైన జయంతి జరపడం భారతీయధర్మం."

విజ్ఞాన సమితి అధ్యక్షులు డాక్టరు జంధ్యం దక్షిణామూర్తి అభినందనలు తెల్పారు.

తుంగభద్ర ఎగువ కాలవ నిర్మాణం

తృతీయప్రణాళికలోగా పూర్తి చేయబడగలదని శ్రీ అల్లూరి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 11:— తుంగభద్ర ఎగువ కాలవ పథకానికి తృతీయప్రణాళికలో 8.12 కోట్ల రూపాయలు కేటాయించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు శాసనమండలికి తెలియజేశారు. తృతీయ ప్రణాళికాకాలంలోనే ఈ [illegible] నిర్మాణాన్ని పూర్తిచేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందనికూడా ఆయన అన్నారు.

పరిశ్రమల కార్పొరేషన్

శాసనమండలిలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, డిశంబరు 11:— రాష్ట్ర ప్రభుత్వం స్థాపించగల పరిశ్రమల కార్పొరేషన్ త్వరలోనే రిజిష్టర్ కాగలదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు శాసన మండలిలో తెలియజేశారు. కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డులో ఎవరిని చేర్చాలన్న విషయం ఇంకా ప్రభుత్వసమాలోచనలో ఉన్నదని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో మెడికల్ డిపో

రాష్ట్రంలోని ఆస్పత్రులకు మందులు సరఫరాచేసేందుకై ప్రభుత్వంచే స్థాపన

న్యూఢిల్లీ, డిసెంబరు 11:— ఆంధ్రప్రదేశ్‌లోని మెడికల్ [illegible] ప్రభుత్వ, స్థానిక ప్రభుత్వ ఆస్పత్రులు, డిస్పెన్సరీల అవసరాలకు సరిపడు మందులను సరఫరాచేసేందుకై హైదరాబాదులో ఒక మెడికల్ స్టోర్స్ డిపో స్థాపించబడుతున్నది. దీని పెట్టుబడి ఏడాదికి సుమారు 20 లక్షల రూపాయలు వుంటుంది. ఇవికాక మందులు సరఫరా చేస్తుందో వాటి నుంచి యీ మొత్తాన్ని రాబట్టుకోవడం జరుగుతుంది. బొంబాయి, కలకత్తా, మద్రాసు, కర్నాల్‌లలోని మెడికల్ డిపోలవలెనే యీ డిపో కూడా లాభనష్టాలు లేని పద్ధతిపై ప్రభుత్వంచే నిర్వహింపబడుతుంది.



పూవు మీ అదృష్టం చెప్పగలదు

భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదీ, మీ సరియైన వర్తమానము గురించీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరును, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టంగా వ్రాసారిగా వ్రాసి రు. 1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహములు లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు పూర్తిగా పైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించిచూడుడు. మీ అదృష్టం తెల్సుకొని వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City



—నొప్పిని ఎంతో త్వరితముగ మరియు నిరపాయముగ పోగొట్టుటకు సారిడన్ ఉందికదా!

తలనొప్పితో యమయాతన పడకండి. సారిడన్‌తో దానిని త్వరితముగ మరియు నిరపాయముగ పోగొట్టుకోండి!

సారిడన్‌లో హాని కలిగించే మందులు చేర్చబడలేదు. కనుక అది గుండెను లేక జీర్ణశక్తిని పాడుచేయలేదు దానిలోని మందుల శ్రేష్ఠమైన కలయిక వలన అది మూడు విధములుగా అద్భుతమైన పనిచేస్తుంది—నొప్పిని పోగొట్టును, విశ్రాంతి నిచ్చును మరియు నవోత్సాహము చేకూర్చును!

తలనొప్పులు, ఒళ్ల నొప్పులు, పంటినొప్పి మరియు యితర మామూలు నొప్పులనుండి త్వరితముగ ఉపశమనము పొందుటకు నిరపాయముగ నొప్పిని పోగొట్టే సారిడన్ వాడండి!



ఒకే ఒక బిళ్ల చాలును
ఒక బిళ్ల వెల 12 నయా పైసలు

• స్వాదిన్ పరిశుభ్రమైన కాగితములో చేతితో తాకబడకుండా ప్యాకుచేయబడినది
• సారిడన్ బిళ్ల వెల 12 నయా పైసలు మాత్రమే
• చాల సమయములలో ఒక సారిడన్ బిళ్ల పెద్దవారికి పూర్తి సరిపోతాడు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్
JWT-VT 90



మిజగాన్ డాక్ (ప్రైవేట్) లిమిటెడ్, ఏజంట్లు: భోగిలాల్ మెహర్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రొప్రయిటర్సు ఆఫ్ బాట్లిబాయ్ అండ్ కంపెనీ, ఫోర్బ్సు స్ట్రీట్, బొంబాయి—1.
బ్రాంచిలు: రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్, 12/20 కాల్వెంటువీధి, విజయవాడ

రేడియో

బుధవారం, డిశంబరు 13
శక. 1882 మార్గశిర 22

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్. 6—40 భక్తిరంజని: పురందరదాసు కీర్తనలు, 7—00 తె. వా. 7—15 కె. ఆర్. ప్రేమ కె. ఆర్. గోదావణి 7—45 సంగీత శిక్షణ 8—00 ఇం. వా.. 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగుకామోద్. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1—00 మహిళా సమాజం, 1—30 లయవిన్యాసం, 1—50 తె. వా., 2—00 డి. శంకరబాయ్: ఖయాల్, 2—10 ఉ. వా., 2—20 హైదరాబాద్ బి వలె, 2—50 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాలలకు. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 ఉర్దూ కార్యక్రమము, 7—00 తె.వా., 7—15 ఆదాన్ ప్రదాన్ రామచరిత మానస సుధ: శివధనుర్భంగము, 7—30 రేడియో వార్తావాహిని, 7—40 గీతగోవిందం—సంగీత రూపకమునుండి పాటలు, 8—00 మణిపూర్ రూపకము (విజయవాడ నుండి రిలే), 8—45 డి. శంకరబాయ్: ఖయాల్ కామోద్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 10—15 డి. శంకరబాయ్: ఖయాల్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె 2—10 పి. శంకరబాయ్: ఖయాల్, 2—20 కె. ఆర్. ప్రేమ, కె. ఆర్. గోదావణి, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 సంగీత నాటకములు, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె 7—45 సంగీత శిక్షణ 8—00 ఆం. వా. 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము. 1—00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1—30 శిష్ట వ్యావహారిక: వయొలిన్, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, 3—30 వాద్య సంగీతం, టి. కె. రాధాకృష్ణన్: వేణువు, 3—45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 4—15 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 7—40 గీతగోవిందం— సంగీతరూపకము నుండి పాటలు, 8—00 మణిపూర్ రూపకము, 8—30 వాద్య సంగీతం, 8—45 సన్నిహిత సంగీత సంప్రదాయము, 9—00 ఆం. వా., 9—15 లలితసంగీతం: శ్రీరంగం గోపాలరత్నం, 10—15 శిష్ట వ్యావహారిక: వయొలిన్, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 తె. వా., 7—30 రాధ, జయలక్ష్మి 8—00 భక్తిసంగీతం. మధ్యాహ్నం: 1—30 గాన మంజరి 1—40 హిం. వా., 1—50 గీత మంజరి, 2—00 త. వా., 2—10 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 ఎల్. ఎ. ఎస్. ప్రభావతి: పిట. 7—15 త. వా., 7—45 ... వలె 8—00 కల్పకం స్వామినాథన్: జయదేవ అష్టపదులు. 8—30 బి. వి. రామన్. 9—00 కల్లిడైక్కురిచి ఎన్. లక్ష్మీసుబ్రహ్మణ్యం. 9—30 అపూర్వ కీర్తనలు: మధురై టి. వెంకటేశన్. 9—45 సంగీతామృతం. షేక్ చిన్న మౌలాసాహెబ్: నాదస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 త. వా., 7—15 వార్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం.వా., 1—40 గీతమంజరి 1—50 తె. వా. 2—00 మధుర గీతం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము) 6—00 ఆం. వా. 6—05 మద్రాస్ ఎ వలె. 6—20 కదంబం. 7—00 తె. వా.. 7—15 బృందగానం. 7—30 రాగవిశ్లేషణం: కేదారం, శంకరాభరణం, 7—45 స్వీయకవిత ముదిగొండ సుబ్రహ్మణ్య శాస్త్రి, 8—00 మణిపూర్, రూపకము, (విజయవాడ నుండి రిలే), 8—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతము, 10—15 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

గోకర్ణపురం అగ్నిబాధితులకు సత్వర సహాయావశ్యకత

సోంపేట, డిశంబరు 9:— ఇప్పటికి సుమారు నాలుగుమైళ్ళ దూరములో గల గోకర్ణపురం గ్రామంలో డిశంబరు 2వ తేదీ రాత్రి ఆరుగంటలకు అగ్నిప్రమాదం సంభవించి శాలానష్టం జరిగింది. శాశన గ్రామము వాస్తవ్యులు శ్రీ హరిబొంది మహంతి గారు, నారాయపురం గ్రామవాస్తవ్యులు శ్రీ మద్దిలి చిరంజీవులు గారునూ అగ్నిబాధితులకు అన్న సంతర్పణ చేశారు. రెండవరోజు పరిసర గ్రామాలు కలిసి అన్నసంతర్పణ చేయించారు. ప్రభుత్వం వెంటనే వచ్చువడిన కుటుంబాలకు అడవినుండి వెదుర్లు, కలప తెచ్చుకొనుటకై అటవీ శాఖ వారినుండి ఆర్డర్లు జారీచేయించి, ప్రభుత్వం తగు ధనసహాయం చేయించాలని పొలంకాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మణ ఖడా గారు విజ్ఞప్తి చేస్తున్నారు.

పొగాకు ఉత్పత్తి దారులకు బొగ్గుకోటా

ప్రభుత్వ ఉత్తర్వుల ఉపసంహరణ

హైదరాబాద్, డిసెంబరు 11:— గుంటూరు, కృష్ణా జిల్లాలలోని పొగాకు ఉత్పత్తి దారుల సహకార సంఘాలకు సూటిగా యాభై వంతుల చొప్పున కేటాయించి ప్రత్యేకించవలసినదిగా కావించిన ఉత్తరువులను రద్దు చేయడంవల్ల ఉత్పత్తి దారులకు నష్టం కలుగలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేటి సాయంకాలం ప్రకటించారు.

ఈ విషయమై కమ్యూనిస్టు సభ్యుడు కొల్లా వెంకయ్య ప్రతిపాదించిన కాల్‌ఎటెన్షన్ తీర్మానానికి ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ పొగాకు ఉత్పత్తిదారుల కోరికపై ప్రభుత్వం తన ఉత్తరువులను రద్దుచేసుకున్నదని తెలియచేశారు.

పి. వి. జి. రాజు ఇంటిలో మాజీసోషలిస్టులసమావేశం

కాంగ్రెసులో విలీన కార్యక్రమంపై చర్చ

హైదరాబాదు, డిశంబరు 11:— ఆంధ్ర కాంగ్రెసులోని తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన 60 మంది మాజీ సోషలిస్టు సభ్యులు ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారి ఇంటిలో నేడు సమావేశమయ్యారు. జిల్లా, తాలూకా, రాష్ట్రస్థాయిలో కాంగ్రెసులో సోషలిస్టు సభ్యులవిలీనంగురించి వీరు చర్చించారు. కాంగ్రెసు పార్టీలో సోషలిస్టు సభ్యుల విలీనం గురించి పత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ కన్వీనరు శ్రీ పి. నరసింగరావు సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రంలో యితవరకు జరిగిన విలీన కార్యక్రమాన్ని వివరించారు. గత ఆరు మాసాలుగా ఆంధ్రలోని రాజకీయ పరిస్థితుల గురించి సమీక్షించారు.

శ్రీ కె. వి. లక్ష్మారెడ్డి, శ్రీ గోవిందసింగ్, శ్రీ జి. రాధాకృష్ణన్ ఇతరులు సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ పి. వి. జి. రాజు గారు సభ్యుల నుద్దేశించి ప్రసంగించారు.



పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలు, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది.)

శ్రీ పి. పార్థసారధి, స్టాట్ మెంబరు 19, హింద్ మోటార్	116—00
శ్రీ వి. పట్టాభిరామన్న, ప్రెసిడెంట్ పంచాయతి సమితి, వేళ్ళ, తూర్పుగోదావరి జిల్లా	100—00
శ్రీ దండు సత్యనారాయణ రాజుగారి భార్య శ్రీమతి దండు పెదసూరమ్మ, వెదురేశ్వరం	25—00
శ్రీ చిలకలపూడి హనుమంతరావు	3—00
యస్. లక్ష్మయ్య	2—00
చిలకలపూడి రాజ్యలక్ష్మి	2—00
సి.హెచ్. కోటేశ్వరరావు	2—00
కోరాడ తాతలు	2—00
యం. అనంతాచార్యులు	2—00
నామాల జగపతిరామయ్య	2—00

రు 1—00 విరాళమిచ్చిన వారు: కె. హరినాథన్‌చెట్టి, కె. శంకరగురుస్వచెట్టి, వి. రామసుబ్బయ్యచెట్టి, యం. రెడ్డప్ప, యం. ఆంజనేయులు, యం.పి. రాణి, యం. కామేశ్వరరావు, యం. హరీశ్, యం.పి. జయలక్ష్మి, ధనికొండ సూర్యనారాయణ, వి. రామచంద్రరావు, విన్నకోట సావిత్రమ్మ.

వెనిగళ్ళ రామాంజనేయులు	0—60
వి. శ్రీరామమూర్తి	1—50
వి. శారద	1—50
లోగడ వసూలయిన మొత్తం	1,29,058—62
మొత్తం	1,29,330—22

వృధా విమర్శలతో రసజ్ఞత చెడుతుంది

: x :

శ్రీ వేంకటేశ్వరవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులు నాయుడు అభిభాషణ

(ఆంధ్రప్రభ విలేఖరి) తిరుపతి, డిసెంబర్ 10— అనవసర విమర్శలవల్ల కవిత్వంలోని రసజ్ఞతను ఆనందించలేమని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులు నాయుడు ఉద్ఘాటించారు.

తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాల ఆధ్వర్యాన ఇటీవల 'కాళిదాసు జయంతి' జరుపబడెను. శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఉపాధ్యక్షులు శ్రీ యస్. గోవిందరాజులునాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ గోవిందరాజులునాయుడు గారు ఇలా మాట్లాడారు.

"ప్రాచీన కవులను గూర్చి స్మరించడంలో యితర దేశాలకు భారతదేశం తీసిపోదు. బ్రిటన్‌లోని ప్రజలకు షేక్స్‌పియర్‌ను గూర్చి యెంత తెలుసో అంతకు కొంత అధికంగా మనకు కాళిదాసును గూర్చి తెలుసు. కవిత్వం వంటి కళ లేకపోతే నాగరికత తగ్గిపోతుంది. మన ప్రాచీన గ్రంథాలను, కథలను గూర్చి ఇంగ్లీషు భాషవల్ల కూడ నేర్చుకొనగలిగితిమి. పరీక్షకే అధిక ప్రాధాన్యం యివ్వబడుతున్నది కనుక కావ్యాలవల్ల రావలసిన ఆనందం లేకపోతున్నది. కవులు తమ ఆనందానికిగాను వ్రాశారు. అందువల్ల అధికమైన విమర్శలు కూడదు. ఎప్పుడు పుట్టాడు? అంతా ఒక్కడు వ్రాశాడా? పలువురు కలిసి వ్రాశారా? ఇటువంటి పనికిరాని వివాదాలు లేవతీయకూడదు. ఇటువంటి విమర్శలవల్ల కవిత్వంలోని రసజ్ఞతను ఆనందించలేకపోతాము. ఆనందం లేకపోవడమేగాక అనవసర ఆందోళనకు గురియగుతుంటాము. కాళిదాసు పరీక్షలకు గాను కవిత్వం వ్రాయలేదు. తమ ఆనందానికి, వాటిని చదివిన వారికి ఆనందం కలుగచేయడానికి వ్రాశారు. కవిత్వంలో సాధారణంగా అనీతిని వ్రాయరు. సూటిగా సూక్ష్మంగా విమర్శిస్తే అన్నిటిలోను తప్పులు కనిపెట్టవచ్చు. అధర్మములు యెత్తిచూపవచ్చును."

శ్రీ కె. శఠగోపాచార్యులు, శ్రీ టి.కె. గోపాలస్వామి అయ్యంగార్, డాక్టర్ వరదాచార్యులు, శ్రీమతి ప్రభావతి మాట్లాడారు.

ఆంధ్ర వీరులకు స్మారక చిహ్నాలు

అపులాపురం, డిశంబరు 9:— గోష్ఠి, అధ్యక్షులు శ్రీ జి. వి. సుబ్బారావు గారికి ఆంధ్ర ప్రభుత్వ మొక లేఖ వ్రాస్తూ ఆంధ్రలోని ప్రముఖులగు కే. కే. ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్య, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములుగార్ల స్మారకాల విషయమై ప్రదేశ ప్రభుత్వ మివరకే చర్యతీసుకొన్నదని, చీరాలలో ఆంధ్రరత్న శిలావిగ్రహమునకై పదివేల రూపాయలు మంజూరుచేసినదనీ భీమవరంలో శ్రీ సీతారామరాజు స్మారక భవనానికి లక్షరూపాయలు మంజూరు చేసినదనీ, చెన్నపురిలో శ్రీరాములుగారు అసువులను త్యజించిన భవనమును ప్రభుత్వం సంపాదించి యొక ట్రస్టుకు వప్పజెప్పినదనీ తెలియబరచారు. ఈ సందర్భాన యింకేమైనా ప్రతిపాదన లున్నచో అందుకై ప్రజలు కొంతవరకు ధనమును సమకూర్చుకొనుపక్షాన ఆ వసూళ్ళనుబట్టి ప్రభుత్వం మరికొంత సహాయం ఒసంగు విషయమై కూడా ఆలోచించ గలదని ఆలేఖలో నున్నట్లు తెలియజేయబడింది.

పలాసలో అగ్నిప్రమాదం

పలాస, డిశంబరు 10:— శ్రీకాకుళం జిల్లా టెక్కలి తాలూకా పలాస గ్రామంలో డిశంబరు ఒకటిన మధ్యాహ్నం మెయిన్ బజారులో ఒక కాఫీక్లబ్బు, మరి యెనిమిది పూరిళ్ళు పూర్తిగా దగ్ధమై పోయినవి. "పలాస యువకసంఘం" సభ్యులు, యితరులు పాల్గొని మంటలను ఆర్పారు.

ఫాస్పరిక్ అమ్లలక్షణాలు

పొన్నూరు, డిసెంబరు 9:— పొన్నూరు హోమియో పరిషత్తువారు ప్రతి ఆదివారంనాడు జరుపుతున్నసమావేశముల సందర్భములో గత ఆదివారం స్థానిక సంస్కృత కళాశాల ఆవరణలో జరిగిన గోష్ఠియందు 'ఫాస్పరిక్ యాసిడ్', లక్షణాలమీద చర్చజరిగింది. సమావేశమునకు శ్రీ గొల్లపూడి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

గుంటూరు లోని హోమియో వైద్యులు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ అధికరక్తస్రావము (మనోరేజియా) అను వ్యాధిని గురించి మాట్లాడారు. కార్యదర్శి వందన సమర్పణ చేశారు. అలవాటి సాంబశివరావు అభివందనాలు తెలిపారు.

శ్రీ పార్థసారధి

హైదరాబాద్, డిశంబరు 11:— వచ్చే ఏడాది ప్రారంభంలో రష్యా దేశంలో మెషిన్ పరికరాల పరిశ్రమను పరిశీలించడానికి వెళ్ళే భారత రాయబారవర్గంలో ఒక సభ్యుడుగా ప్రైవేటు పరిశ్రమల ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పార్థసారధిని జాతీయ ఉత్పత్తి కౌన్సిల్ వారు ఎన్నుకున్నారు.

తిరుపతి వైద్యకళాశాల

హైదరాబాద్, డిసెంబరు 6:— తిరుపతి వైద్య కళాశాలకు భవనం నిర్మించడానికి 59.50 లక్షల రూపాయలు ఖర్చుతో పథకాలు, అంచనాలు, వైద్యశాఖ డైరెక్టరు తయారు చేశారు.

అది ఇప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

రాష్ట్రప్రభుత్వం 1.78 లక్షల వ్యయంతో ఇప్పుడువున్న లెక్చరు హాలుమీద అంతస్తును ఏర్పాటు చేయుటకు ఆమోదించింది.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, డిసెంబరు 11:— ధర్మాదాయ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి డిశంబరు 18 న ఒంగోలుకు వెళ్తారు. డిశంబరు 20 న తిరిగి రాజధానికి వస్తారు.

హైదరాబాద్, డిసెంబరు 11:— లఘు పరిశ్రమలు, అబ్కారీ శాఖల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి డిశంబరు 14 న నల్గొండ జిల్లా చిన్న కాపూరు, చౌటుప్పల, వలవర్తి, పంతంగి, మలకాపురం మొదలైన స్థలాలు చూపుకొని డిశంబరు 15 కు తిరిగి వస్తారు.

కిళ్ళీ, సోడా, బీడీ, వర్తక సంఘం

బందరు, డిసెంబరు 9:— బందరు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను శ్రీ రంగనాయకస్వామి దేవాలయములో బందరు కిళ్ళీ, సోడా, బీడీ, వర్తక సంఘము 11వ వార్షికోత్సవం జరిగింది.

ఆయ, వ్యయ పట్టికను సమర్పిస్తూ, కార్యదర్శి శ్రీ నాయుడు నాగేశ్వరరావు ముఖ్యవిషయాలు వెల్లడించారు.

ఈనాటి సమావేశానికి దూరప్రాంతం వరంగల్లు నుండి వచ్చిన సౌహార్ద్ర ప్రతినిధుల్లో శ్రీ ఆర్. రాజమౌళి, పెదననుండి శ్రీ అప్పికట్ల నాగేశ్వరరావు, ప్రసంగించారు. గత సంవత్సరం కార్యనిర్వహకులే తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు శ్రీ నూతి పుల్లయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ గద్దం రాఘవయ్య, కార్యదర్శి శ్రీ నాయుడు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి శ్రీ నావి మాధవరావు, మరి 12 గురు సభ్యులు సార్— అనుమకొండ వెంకట్రామయ్యగార్కి రు. 300 లు. విరాళం మంజూరు చేశారు.

సంఘం విజయాన్ని, సభ్యులలో ఐకమత్యతను, ఆకాంక్షిస్తూ, శ్రీయుతులు సన్నాల వేణుగోపాలరావు, విన్నకోట వెంకటస్వామి, యూ ధర్మారావు, కొడాలి ఆంజనేయులు, పి. వి. నారాయణ రాజు, యల్లంరాజు వెంకట్రావు ప్రభృతులు ప్రసంగించారు.

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

పట్టణ హిందీప్రేమీమండలి ఎన్నికలు

విజయవాడ, డిశంబరు 12— విజయవాడ హిందీ ప్రేమీమండలి సర్వసభ్య సమావేశం నిన్న ఉదయం శ్రీ రామమోహన గ్రంథాలయం హాలులో శ్రీ పిడుగుకొండ సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. నూతన సంవత్సరమునకు జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ సోమేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా డాక్టరు నోరి లక్ష్మీకాంతశాస్త్రి, శ్రీ వెంపటి శ్రీనివాసమూర్తి, కార్యదర్శులుగా శ్రీయుతులు బట్లంకి బుల్లి అబ్బాయి, దువ్వూరి విల్వణశాస్త్రి, కోశాధికారి శ్రీ జి. సి. సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఎల్. వి. రామరాజు, కాకరపర్తి వెంకటేశ్వర్లు, డి. ఉమామహేశ్వరరావు, వై. మాధవరావు, అడివి కృష్ణమూర్తి, ప్రత్తి సత్యన్నారాయణ, ఎమ్. వి. కృష్ణారావు, బి. వి. పి. సారధి, బి. సూర్యనారాయణగార్లు ఎన్నికైనారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ—ఆంధ్రకు ప్రతినిధులుగా శ్రీయుతులు డి. విల్వణశాస్త్రి, యు. వి. కృష్ణరాజు, నండూరి శోభనాద్రి ఆచార్యులు, బి. సుబ్బలక్ష్మీశాస్త్రి, ఎల్. వి. రామరాజు, అక్కిరెడ్డి శ్రీనివాసరావు, కల్యాణ్‌జీ ఆసారియావాలా, శంకర కృష్ణమూర్తి, చాగంటి సూర్యనారాయణరావు, తాడికొండవిశ్వనాథంగార్లు.

పట్టణ రజకజనసేవా ప్రతినిధుల రాయబారం

విజయవాడ, డిసెంబర్ 12:— విజయవాడ పట్టణ రజకజన సేవాసంఘం ప్రతినిధులు విజయవాడ మునిసిపల్ కమిషనర్ గారిని మొన్న ఆఫీసులో కలుసుకొని మెమోరాండం సమర్పించారు. కమిషనర్‌గారు మెమోరాండం సావధానంగా పరిశీలించి త్వరలో అవసర చర్యలు గైకొనగలమని అన్నారు.

రాయబారంవారు తమ విజ్ఞాపనలో ఇదివరలో సంఘమువారు సూచించిన తక్కినమూడు చోట్ల ధోబీఖానాలు త్వరలో నిర్మించవలెనని, కృష్ణలంకలో నిర్మించియున్న ధోబీఖానాలకు నీరు సప్లయి చేయించి వృత్తిపని చేసికొనుటకు అనుమతి ఇవ్వవలసినదని, ప్రస్తుతం ఉన్న లాండ్రీ లైసెన్సు పద్ధతి రద్దుచేయించి ఫ్రీ లైసెన్సులు మంజూరు చేయించాలని, ధోబీఖానాలు అన్నీ పూర్తి అగువరకు కాలువలలో బట్టలు ఉతుకుటలో అధికారులు కలిగించుచున్న ఆటంకాలను తొలగించవలసినదని కోరారు.

రాయబార వర్గమునకు పట్టణ సంఘ ప్రెసిడెంటు శ్రీ చించినాడ వీరయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కొత్తపల్లి నరసింహమూర్తి గార్లు ఆధ్వర్యము వహించారు. రాయబార వర్గంలో శ్రీ వైనంపూడితాతయ్య, శ్రీ వాకటపూడి వెంకటేశ్వర్లు, శ్రీ సోంపల్లి సుబ్బారావు, శ్రీ లూటుకుర్తి సూరన్న, శ్రీ గజ్జలకొండ నాగయ్య, మల్లంపల్లి సోమయ్య, శ్రీ పోలుకొండ సుబ్బారావుగార్లు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు

హైదరాబాదు, డిశంబరు 12:— ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుని యొక్క పదవీకాలాన్ని, సభ్యుల పదవీకాలాన్ని 1960 డిశంబరు 1 నుంచి మరొక మూడునెలలపాటు పొడిగించారు అలాగే ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సలహా సంఘం వారి పదవీ కాలం కూడా పొడిగించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆహారపదార్థాల కల్తీ

నూటికి 32.8 వంతులు

న్యూఢిల్లీ, డిసెంబరు 11:— సగటున దేశంలో నూటికి 29.1 చొప్పున ఆహారపదార్థములలో కల్తీ జరుగుతున్నదని కేంద్రఆహార స్థాయీ నిర్ణయసంఘం సేకరించిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

1958 లో 104225 ఆహార పదార్థాలను పరిశీలించగా, వాటిలో 30175 వరకు కల్తీ ఆహార పదార్థాలుగా కనుగొనబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో నూటికి 37.8 చొప్పున ఆహారపదార్థాలలో కల్తీ జరుగుతున్నది.

ఆహార పదార్థాలలో కల్తీ జరుగకుండా చట్టాన్ని తీవ్రంగా అమలు జరుపాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సలహా యిచ్చింది.

గీత పనివారల ఇక్కట్లు

ముఖ్యమంత్రికి రాయబారం

హైదరాబాదు, డిసెంబరు 11:— ఆంధ్రప్రదేశ్ గీతపనివారల కాంగ్రెసు తరఫున ఒక రాయబారవర్గం ఆ సంఘ అధ్యక్షులు శ్రీ కాసాని అప్పారావు నాయకత్వాన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగార్ని కలసి ఆంధ్రప్రాంతంలో గీతపనివారలు పడుతున్న కష్టాలను వివరించారు. ఈ రాయబారవర్గం వారు తమకు మద్యనిషేధ కార్యక్రమంలో పూర్తి విశ్వాసం వున్నదనీ, కాని పోలీసుశాఖ, ఎక్సైజు శాఖలలో వున్న అవినీతి వల్ల అది విమర్శల పాలైందనీ అన్నారు. వారు తాడిచెట్టు ఒకటింటికి 3.25 నయాపైసలు చొప్పున నీరా సహకార సంఘాలనుంచి వసూలుచేసే విధానాన్ని రద్దుచేయమని కోరారు. లైసెన్సులు ఇచ్చే అధికారాన్ని ఎక్సైజు శాఖనుండి సహకార శాఖకు బదలాయించమని కూడా వీరు కోరారు.

ఢిల్లీ ఆంధ్రుల వనభోజనం

ఢిల్లీ, డిసెంబర్ 9:— ఢిల్లీ ఆంధ్రులు తాల్కటోరా తోటలో వనభోజనం కడురమ్యంగా ఏర్పాటుచేసుకున్నారు. ఆలిండియా చతురంగపు, ఎస్సోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణారావు పండ్రెండు మందితో ఒకేతఫా ఆట ఆడి పదిమందిని ఓడగొట్టారు. ఈ ఆటను పెక్కుమంది తిలకించారు. పిల్లలకు ఆటల పోటీలు జరిపి వారికి బహుమతులు పంచిపెట్టారు. ఆంధ్రుల జాతియక్రీడ అయిన చెడుగుడి కొంతమంది యువకులు ఆడి చక్కగా ప్రదర్శించారు. ఈ వనభోజనానికి దాదాపు మూడు వందలకుపైగా ఆంధ్రులు వచ్చి పాల్గొన్నారు.

రాజాజీ ప్రసంగంపై హక్కులసంఘం సిఫార్సుకు అసెంబ్లీ అమోదం

హైదరాబాద్, డిసెంబరు 10:— శ్రీ సి. రాజగోపాలాచారి శాసనసభ హక్కులకు భంగకరంగా ప్రసంగించలేదని హక్కులసంఘం వెల్లడించిన ఏకగ్రీవాభిప్రాయాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు ఆమోదించింది. ఈ కేసును యిక కొట్టివేయడానికి శాసనసభ నిర్ణయించింది.

హైద్రాబాదు లా కళాశాలలో గోష్ఠి

హైదరాబాదు, డిశంబరు 9:— 'భారత రాజ్యాంగములో దేశాధ్యక్షుని అధికారములు' అన్నవిషయముపై హైదరాబాద్ 'లా' కాలేజీ(సాయంశాఖ)లో సభజరిగినది.

విద్యార్థిసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎస్.కె. వెంకటేశ్వర్లు సభను ప్రారంభించారు. శ్రీ పి. శేషాద్రి స్వాగతం చెప్పారు. ప్రొఫెసర్ జి. పి. వి. సుబ్బారావు (ప్రిన్సిపాల్) అధ్యక్షత వహించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ పొలిటిక్సు శాఖాధ్యక్షులు శ్రీ పి. రాజగోపాలన్, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజు, హైదరాబాద్ మాజీమంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటె, ప్రముఖ న్యాయవాది శ్రీ ఆర్. వేణుగోపాలరెడ్డి దేశాధ్యక్షుని అధికారాలను గూర్చి విపులంగా ప్రసంగించారు.

పారిశ్రామిక సంఘాలు

(మన విలేఖరి)

మహబూబాబాద్, డిసెంబరు 9:— వర్కింగు కాపిటల్‌కుగాను రు. 3000 అప్పు, పరికరాల కొనుగోలుకు రు. 720 అప్పు ఇక్కడ కుమ్మరి పారిశ్రామిక సహకార సంఘానికి మంజూరైనట్లు తెలిసింది. ఇదిగాక రు. 720— గ్రాంటుకూడా ఉంది.

డోర్నకల్ టానర్స్ ఇండస్ట్రియల్ కో—ఆపరేటివ్ సొసైటీకి రు. 9750 అప్పు, రు. 7250 గ్రాంటు "నమూనాటానరీ" నడుపుటానికి మంజూరు చేశారు. ఈరెండు సంఘాలు మహబూబాబాద్ పంచాయితి సమితి బ్లాక్ ఆధ్వర్యాన ప్రారంభించి రిజిస్టర్ చేశారు.

"తాడేపల్లిగూడెం సీటిసెన్లయు, మురుగ పారుదల స్కీములు" అనే శీర్షికలో ఇటీవల పడిన వార్తలో "మూడు సంవత్సరాలలో తీర్చుకునే షరతుమీద అప్పు యిప్పించాలి" అనే వాక్యమును "మూడు సంవత్సరాలలో అప్పుయిప్పించాలి" అని చదువుకోవాలని విలేఖరి యిప్పుడు వ్రాస్తున్నారు.

పంచాయతీ రాజ్ పరిశీలక బృందం

నెల్లూరుజిల్లాలో అభిప్రాయ సేకరణ

(మన విలేఖరి)

నెల్లూరు, డిశంబరు 10:— శ్రీ రఘువీర్ సహాయ్ నాయకత్వాన వచ్చిన పంచాయతీ రాజ్ పరిశీలక బృందం వెంకటాచలం, ఇందుకూరుపేట పంచాయతి సమితులను సందర్శించిన పిమ్మట ఇటీవల కొందరు పరిషత్తు సభ్యులతోనూ, సమితుల సభ్యులతోనూ చర్చలు జరిపారు. ఎన్నుకునలో పీరిపెంట కలెక్టర్ శ్రీరామకృష్ణ, జాయింటు డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ కె. బి. లాల్ ఉన్నారు.

నెల్లూరుజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి స్వాగతమిస్తూ పంచాయతీ రాజ్ పద్ధతిని జిల్లా అంతటికీ వర్తింపు చేయవలసిన అవసరాన్ని సూచించారు. విద్యావ్యాప్తికి జిల్లాపరిషత్తుకు అగింపంత గ్రాంటులను కేంద్రం ఇచ్చేటట్లు సూచనలు చేయాలని బృందాన్ని కోరారు.

దర్శి సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. మహానంద ప్రభుత్వం ఇచ్చిన సమితుల అధికారాలను తిరిగి 'జి. ఓ.' ల ద్వారా తీసుకుంటున్నదని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వంనుండి సమితులకు నిధులు బదిలీ చేయడంలో చాలా ఆలస్యం జరుగుతున్నదనీ, అందువల్ల సమితులవద్దనే నిధులు ఉంచడమో లేదా కలెక్టర్ చేతిలో పెట్టడమో జరగాలని సూచించారు. స్థాయీ సంఘాల ఎన్నికకు సింగిల్ ట్రాన్‌ఫెరబుల్ ఓటు పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు.

జిల్లాపరిషత్తు సభ్యుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డి సమితుల, పంచాయతుల అధ్యక్షులకు కనీస విద్యార్హత స్కూలుఫైనల్ ఉండాలని సూచించారు. ఈ సూచనను వెంకటాచలం సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి ఖండించారు.

ఇందుకూరుపేట సమితి అధ్యక్షుడు శ్రీ డి. బలరామిరెడ్డి సమితికినిధులను బదిలీచెయ్యడంలో చాలాఆలస్యం జరుగుతున్నదనీ, రాష్ట్రస్థాయిలో అధికారుల సహాయనిరాకరణ జరుగుతున్నదనీ ఆరోపించారు.

కాకుటూరు, పల్లిపాడు గ్రామాలను పరిశీలక బృందంసందర్శించారు. పంచాయతీరాజ్ ప్రయోజనాలను గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

శ్రీ వి. రాఘవయ్య ఒక విమర్శనాత్మకమైన సుదీర్ఘ నివేదికను బృందానికి సమర్పించారు. అధికారులు పెరిగారనీ, పని తగ్గిందనీ పేర్కొన్నారు. పరిపాలనా ప్రమాణం చాలా దిగజారిందన్నారు. ముఠా తత్వాలు, రాజకీయ కక్షలు, కులద్వేషాలు బ్లాకుల వ్యవహారాలలో పనిచేస్తున్నవని ఆరోపించారు.

శ్రీ ఎస్. వి. రామమూర్తి, లాకమిషన్ సెక్రెటరీ శ్రీ సత్యనారాయణ, శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ వంటి ఇద్దరు లేదా ముగ్గురు సీనియర్ పరిపాలనాదక్షులతో కూడిన ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించి, దేశం పర్యటించి ఒక నివేదికను సమర్పించేటట్లు చూడాలని సూచించారు.

ఇక్కడనుండి ఈ బృందం గుంటూరుకు బయలుదేరి వెళ్ళారు.

హైద్రాబాద్‌లో నాటక పాఠశాల

హైదరాబాదు, డిసెంబరు 9:— ఆంధ్రప్రదేశ్‌లో నేడు ప్రదర్శింప బడుతున్న నాటకాలు సాంకేతికంగా చాలా వెనుకబడివున్నాయి. ఈ లోటును తీర్చటానికి హైదరాబాదులోని ఒక నాటక పాఠశాల డిశంబరు 7వ తారీకునుండి నాటక ప్రదర్శనలో 6 నెలలపాటు కొన్ని ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తుంది. ఈ పాఠశాలకు బొంబాయి, కలకత్తా, బెర్లిన్, లండన్ నగరాలలో ప్రత్యేక శిక్షణ పొందిన శ్రీ పి. యస్. రామారావు ఆదిపత్యం వహిస్తారు. నాటక ప్రదర్శనకు అనుబంధించిన రంగోద్దీపనము, దృశ్య కల్పన మొదలైన సాంకేతిక విభాగాలు ఇందులో ప్రత్యేకంగా బోధింప బడతాయి. తరగతులు సోమవారం, బుధవారం, శుక్రవారం సాయంకాలం ఆరు గంటలనుండి ఎనిమిదిన్నర వరకు వై. యమ్. సి. ఎ. (నారాయణగుడా)లో జరుగుతాయి. ఆదివారాలు ప్రత్యేకంగా ప్రదర్శన అభ్యాసానికి విద్యార్థులకు వీలుకల్పింపబడుతుంది. పాఠశాలలో విద్యార్థులుగా చేరగోరేవారు శ్రీ పి. యస్. రామారావు ప్రిన్సిపాల్ హైదరాబాదు నాటక పాఠశాల, 3—5—926—5 హిమయత్ నగర్, హైదరాబాదు చిరునామాకు వ్రాయవచ్చును.

1961 లో హైకోర్టు శలవులు

హైదరాబాదు, డిసెంబరు 9:— ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఈ క్రింది రోజులు 1961 వ సంవత్సరంలో శలవు దినాలుగా ప్రకటించారు. జనవరి 13 భోగి, 14 సంక్రాంతి, 26 రిపబ్లిక్‌డే, మార్చి 3 హోలీ, మార్చి 17 తెలుగు సంవత్సరాది, మే 26 బక్రీద్, జూన్ 24 మొహరం, ఆగస్టు 15 స్వతంత్రదినం, 25 మిలాడినబి, సెప్టెంబరు 13 వినాయక చవితి, అక్టోబరు 2 గాంధీ జన్మదినోత్సవం, 18 మహర్నవమి, 19 విజయదశమి, నవంబరు 7 దీపావళి, డిశంబరు 25 క్రిస్మమస్. ఇవిగాక అన్ని ఆదివారాలు, మూడవ శనివారం శలవు రోజులే.

వేసవి శలవులు ఏప్రిలు 25 నుంచి జూన్ 9 వరకూ, మైక్లమస్ శలవలు అక్టోబరు 16 నుంచి 20 వరకు క్రిస్మమస్ శలవులు డిసెంబరు 26నుంచి 30 వరకు వుంటాయి.

జొన్నచేలో స్త్రీ శవం

మహబూబాబాద్, డిసెంబర్ 9:— డోర్నకల్‌కు మూడుమైళ్ళ దూరానగల గొల్లగూడెంవద్ద ఒక జొన్నచేలో నిన్న ఉదయం 45 ఏళ్ళ వయస్సుగల స్త్రీశవం కనిపించినట్లు స్థానిక పోలీసులకు అందిన సమాచారం ద్వారా తెలిసింది.

కంఠంలో రెండు కత్తిపోటు గాయాలున్నట్లు, చెబుతున్నారు.

డిసెంబర్ ఆరు సాయంకాలం గడ్డికోతకు ఆమె వెళ్లినట్లు, తిరిగి ఇంటికి రానట్లు తెలిసింది. ఆమెకై వెతకగా చేలో చచ్చి పడిఉన్నట్లు కనుగొనబడింది.

భద్రాద్రిలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

రేవు దాటుటకు ఏర్పాట్లు

భద్రాచలం, డిశంబరు 12:— భద్రాచలం (శ్రీరామాలయం) వైకుంఠ ఏకాదశి ఉత్సవ కమిటీ సమావేశం ఇటీవల శ్రీ కె. రామకృష్ణన్ అసిస్టెంటు కమిషనరు, హిందూ దేవాలయ ధర్మాదాయశాఖ రాజమండ్రి అధ్యక్షతన జరిగినది.

సభ్యులు శ్రీ డా. డేవిడ్ లివింగ్‌స్టన్ (స్థానిక సర్జను), పి. సన్యాసయ్యనాయుడు (తహసీలుదారు) శ్రీ చంపయ్య (పోలీసు సబు — ఇన్‌స్పెక్టర్) హాజరైనారు.

శ్రీ టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తి (స్కౌటు కమిషనర్), శ్రీ కొండపల్లి రామచంద్రరావు (దేవాలయ మేనేజరు) ప్రత్యేక ఆహ్వానంపై హాజరైనారు.

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు రానున్న యాత్రికుల సౌకర్యార్థం భద్రాచలం వద్ద గోదావరి రేవుపై దాటుటకు 10 పెద్దపడవలు, ఒక పడవ అధికారంవు ప్రత్యేకించవలెనిందికి తీర్మానించారు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ సంఘాలు

విజయవాడ, డిశంబరు 12:— ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కేంద్ర వ్యవస్థాపక సంఘం పార్టీ సంఘాలకు ఎన్నికలు వాయిదా వేయాలని నిశ్చయించారు.

జిల్లా కమిటీల అధ్యక్షులు నియోజకవర్గాల కమిటీలను, సిటీకమిటీలను ఈ నెలాఖరులోగా పునర్నిర్మించవలెనని స్వతంత్రపార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కోరింది.

రాష్ట్ర పార్టీ కార్యాలయం తెలంగాణాలో ప్రాంతపార్టీ కార్యాలయం పనిని ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. రెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ జి. ఎం. ఖాన్‌లోడీలు చూడగలరని కూడా ప్రకటించింది.

టెండరు

మచిలీపట్టణంలో ఆంధ్ర బ్యాంకు బిల్డింగులు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు 15—1—1961 సా. 3 గం. వరకు మచిలీపట్టణం ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, జనరల్ మేనేజరుచే ఆయనఆఫీసులో తీసుకొనబడును. టెండర్లు పెట్టుకొనదలచినవారునగదుగాగాని బ్యాంకు డ్రాఫ్టు, ద్వారాగాని రు 3,300/— ధరావతు సొమ్ము డిపాజిటు చేయవలెను. టెండరు వివరములు, నిర్ణీత ఫారం, షెడ్యూలు, ప్లానులు నగదుగా గాని మని ఆర్డరు ద్వారాగాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని, రు 15/— (వాపసు చేయబడదు) పనిరోజులలో చెల్లించినమీదట 15—12—60 నుంచి మచిలీపట్టణం, ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, జనరల్‌మేనేజరుచే జారీ చేయబడును. జనరల్ మేనేజరు

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణం.

CHARI





ఒంగోలులో నేత్ర చికిత్సా శిబిరం

డిశంబరు 19 న ప్రారంభం

హైదరాబాద్, డిశంబరు 12:— నేత్ర చికిత్సా శిబిరం డిశంబరు 19 న ఒంగోలులో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతను ప్రారంభ మవుతుంది. ఈ శిబిరం నెల రోజులపాటు నడుపుతారు.

దేవాదాయ శాఖామంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ ఈ శిబిరానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

హైదరాబాద్ సరోజినీదేవి ఆసుపత్రితో సూపరింటెండెంట్ డాక్టర్ పి. రామచంద్రరెడ్డి, డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ నరేంద్ర స్వరూప్, డాక్టర్ యాదగిరిరావు ఈ శిబిరాన్ని నడుపుతారు శ్రీయుతులు ధారా గోపాలశాస్త్రి, టి. జియ్యర్ దాస్, వి. నారాయణరావు, జె. శ్రీమన్నారాయణ యస్. సీతారెడ్డి వీరు నేత్ర చికిత్స శిబిరం కమిటీలో ఉన్నారు.

గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల నుంచి వచ్చిన వారికి నేత్ర చికిత్స ఈ శిబిరంలో జరుపుతుందని ఈ కమిటీ కార్యదర్శి శ్రీ టి. జియ్యర్‌దాస్ ప్రకటిస్తున్నారు.

ఉపాధ్యాయుల కొత్త జీతాల స్కేళ్లు

హైదరాబాద్, డిసెంబర్ 12:— వివిధ తరగతులకు చెందిన తెలంగాణా ఉపాధ్యాయుల కొత్త జీతాల స్కేళ్ల విషయమై నిన్న ఆర్థిక శాఖామంత్రి చేసిన ప్రకటన మొత్తం మీద సంతృప్తి కలిగించే ఉన్నదని ప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్ నేడు ఒక పత్రికా ప్రకటన జారీచేశారు.

ఇంకా మరికొన్ని తరగతులవారి జీతాల స్కేళ్ల విషయంలోని లోపాలను కూడా ప్రభుత్వం పరిశీలించి అందరికీ సదుపాయం ఏర్పడేటట్లు చూడాలని కోరారు.

శ్రీయుతులు వి. పి. రాఘవాచారి, కె. వి. నారాయణరావు గారలు కూడా ప్రభుత్వ ప్రకటన పట్ల హర్షాన్ని వెలిబుచ్చారు.

టెండరు నోటీసు

తా. 2—1—1961 మంగళవారము సా. 2 గం. ల వరకు బందరు, విజయవాడ, గుడివాడ, నూజివీడు, నందిగామ, మునగాల, అవనిగడ్డ, జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రులకు, మరియు కేసరపల్లిలో క్షయ సబ్సిడరీ సెంటరుకున్నూ 1961—62 సంవత్సరమునకు అనగా 1—4—1961 నుండి 31—3—62 వరకు కావలసిన ఆహారపదార్థముల సప్లయికి సీల్డు టెండర్లు, ఆయా ఆసుపత్రుల మెడికల్ ఆఫీసర్లచే తీసుకొనబడును. టెండర్లు పెట్టదలచిన వారు అందుకుసంబంధించిన షరతులను టెండరు ఫారములను, పై మెడికల్ ఆఫీసర్ల వద్దనుండి పొందవచ్చును.

(సం) టి. నారాయణరెడ్డి,
జిల్లా మెడికల్ ఆఫీసరు,
మచిలీపట్టణం.

కాఫీబోర్డు, బెంగుళూరు
నోటీసు

చికోరీకి సంబంధించిన అప్లికేషను ఫారములకు దరఖాస్తులు, యితర ఉత్తర ప్రత్యుత్తరములు చీఫ్ కాఫీ మార్కెటింగు ఆఫీసరు, కాఫీబోర్డు, పో. బా. నం. 1903, బెంగుళూరు—9, అడ్రెసుకు పంపవలెనేగాని వ్యక్తులపేర పంపకూడదు.

జి. ఎస్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగు ఆఫీసరు,
బెంగుళూరు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

డెహరాడూన్, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో (లోగడ సైనిక్ స్కూలు) ప్రవేశమునకు 1961 ఫిబ్రవరి 16, 17 తేదీలలో హైదరాబాదులో జరుగు పరీక్షలు.

ఇందుమూలముగ తెలియపరచున దేమనగా డెహరాడూన్, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో బాలుర ప్రవేశమునకు రాబోవు పరీక్ష హైదరాబాద్ (దక్కన్) లో 1961 ఫిబ్రవరి 16, 17 తేదీలు హైదరాబాద్(దక్కన్) ఆంధ్రప్రదేశ్, పబ్లిక్‌సర్వీస్ కమిషన్, సెక్రటరీచే జరుపబడును. పరీక్ష లిఖితంగాను మౌఖికంగాను జరుగును.

సాధారణంగా ఆంధ్రప్రదేశ్ స్టేటులో నివసించుచున్న తల్లిదండ్రుల లేదా గార్డియనుల అభ్యర్థులు నిర్ణీత ఫారములలో డూప్లికేటులో దరఖాస్తులు అవసరమైన సర్టిఫికెట్లతో ఆయా జిల్లాల కలెక్టర్లద్వారా, 1961 జనవరి 15 వ తేదీ మించకుండా చేరునట్లు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సెక్రటరీకి పంపవలెను. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో చేరు అభ్యర్థులు 1—7—61 నాటికి 11 సం. కు తక్కువ కాకుండాను 12 సం. కు మించకుండాను వయస్సు కలిగి వుండవలెను. వయస్సులో ఏమాత్రం సడలింపు చేయబడదు. షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ జాతులకు చెందిన అభ్యర్థులు సాలుకు రు 1500—ల బదులు రు 750 — తక్కువ రుసుము చార్జి చేయబడుదురు.

దరఖాస్తు ఫారములు (ట్రైయినింగు కోర్సు, పూర్వపు ప్రశ్నాపత్రములు వగైరాల గురించిన యితర వివరములు, దరఖాస్తుమీద హైదరాబాద్ (దక్కన్) జాంబాగ్, మహబూబ్ మంజిల్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీనుండి పొందవచ్చును.

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

క్రీడాలోకం:

నటేకర్ కు పురుషుల ఛాంపియన్‌షిప్ టైటిల్

త్రివేండ్రం, డిసెంబర్ 12— జాతీయ బాడ్మింటన్ పోటీలలో నందూ నటేకర్ [బొంబాయి] నిన్నటి దినం టి. ఎన్. సేతును (రైల్వేస్) 15-1, 15-3 పాయింట్లలో ఓడించి పురుషుల సింగిల్స్ టైటిల్ గెల్చుకున్నారు.

స్త్రీల పోటీలలో కుమారి మీనాషా(రైల్వేస్) 11—3,11—4పాయింట్లలో శ్రీమతి ప్రేమ్ ప్రషర్‌నుఓడించి (బొంబాయి) స్త్రీల సింగిల్స్ ఛాంపియన్ షిప్ టైటిల్ గెల్చుకొన్నారు.

మధ్య ప్రదేశానికి చెందిన అశోక్ సుంబాదా బాలుర ఛాంపియన్‌షిప్ టైటిల్ గెల్చుకొన్నాడు. హోల్కర్ సతీష్ భాటియాను (యు. పి.) ఫైనల్స్‌లో అతను 15—7, 18—19 పాయింట్లలో ఓడించాడు.

పురుషుల డబుల్స్‌లో నందూ నటేకర్, దేవ్‌దాస్‌లు 15—4, 15—7 పాయింట్లతో వి. ఎల్. దివాన్, దీప్‌ఘోష్ లను ఓడించి ఛాంపియన్ షిప్ గెల్చుకొన్నారు.

స్త్రీల డబుల్స్: శ్రీమతి ప్రేమ్ ప్రషర్, కుమారి ఎమ్.శేల్కర్లు (బొంబాయి), కుమారి మీనాషా, కుమారి వి. అడేకేలను ఓడించి ఛాంపియన్‌షిప్ గెల్చుకొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల బాడ్మింటన్ పోటీలు

జనవరి 9 నుంచి చాట్రగడ్డలో

చాట్రగడ్డ, డిసెంబర్ 11:— ఎస్. వి. ఎస్. ఎ. హైస్కూలు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యమున చాట్రగడ్డలో 1961 జనవరి 9 వ తేదీనుంచి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల బాడ్మింటన్‌పోటీలు(డబుల్స్) నిర్వహించబడును.

ఈ పోటీలలో పాల్గొనడానికి ఒక్కొక్క స్కూలునుండి ఎన్నిటీములైనా రావచ్చును. ప్రతి టీములోని ఆటగాండ్రు ఒకే స్కూలుకు చెందియుండవలెను. ఆటగాండ్రు తాము పనిచేయు పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్దనుండి తాము ఆ పాఠశాలలో పనిచేయుచున్నట్లు సర్టిఫికెట్ను తీసుకొని రావలయును. పాఠశాలల్లోని ఉపాధ్యాయేతరులుకూడా ఈ పోటీలలో పాల్గొనవచ్చును.

బహుమతులు: విన్నర్సుకు రెండు వెండికప్పులు. రన్నర్సుకు రెండు వెండికప్పులు. వరుసగా మూడు సంవత్సరములు గెలిచినవారికి ఒక రోలింగ్ షీల్డ్ బహూకరించబడును.

ప్రవేశ రుసుము: ఒక టీముకు 5 రూపాయలు, ప్రాసెస్ ఫీజు 5 రూపాయలు.

పోటీలలో పాల్గొన దల్చుకున్నవారు డిసెంబర్ 25 వ తేదీలోపల "కార్యదర్శి ఎస్. వి. ఎస్. వి. హైస్కూలు, స్పోర్ట్స్‌క్లబ్, చాట్రగడ్డ పోస్టు, రేపల్లెతాలూకా, గుంటూరు జిల్లా" చిరునామాకు తమ దరఖాస్తులు పంపవలెను.

గన్నవరం విద్యార్థుల విజయం

పశ్చిమ కృష్ణాజిల్లా గ్రిగ్‌పోటీలు

గన్నవరం, డిశంబరు 5:— పశ్చిమకృష్ణాజిల్లా గ్రిగ్ గేమ్సులో పుట్‌బాల్, బాస్కెట్‌బాల్ పోటీలు గన్నవరంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానములో డిసెంబరు 3, 4,5 తేదీలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. సుబ్బారావుగారిఅధ్యక్షతన నిర్వహించబడినవి.

పుట్‌బాల్ పైనల్సులో గన్నవరం విద్యార్థి బృందమునకు, సి. వి. ఆర్. జి. యం. హైస్కూలు విజయవాడ విద్యార్థులకు పోటీ జరుగగా గన్నవరం విద్యార్థులు గెలుపొందిరి.

తాడేపల్లిగూడెం మార్కెట్

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 12:— గత సోమవారం నుంచి యీరోజువరకు తాడేపల్లిగూడెం స్టేషనునుంచి ఒక్క వ్యాగను కూడ సప్లయి చేయబడలేదు. అందుచే యిండెంట్ల సంఖ్య 1240 నుంచి 1300 కు పెరిగింది. నిడదవోలును యీవారంలో సుమారు 80 వ్యాగన్ల వరకు సప్లయి చేయబడినవి. కేరళ రాష్ట్రంకు వ్యాగన్లు సప్లయి లేనందువల్ల ఉప్పుడుబియ్యం, పచ్చిబియ్యం రెండింటికి డిమాండు తగ్గింది. మదరాసు మార్కెట్టుకు వాగన్ల రవాణా(యితర చోట్లనుంచి) ఎక్కువగా వుస్తుండున పచ్చిబియ్యంకు కూడ డిమాండులేదు.

ఈవారం బెల్లం సుమారు 20,000 బుట్టలవరకూ వచ్చాయి. కొత్తవి ధనియాలు నైజాంనుంచి ఈ వారంనుంచే రావటం ప్రారంభించాయి. కొత్తసరకు యింకా రానందున పాతసరకు అయిపోవచ్చినందున కందులరేటు పుట్టికి రు 10 లు తగ్గింది.

ధాన్యం:— బసంగి రు 22—75, అక్కుళ్లు కొత్తవి రు 23, పాతవి రు 27, సన్నకృష్ణకాటుకలు కొత్తవి రు 24.75, పాతవి రు 28, బంగారుతీగలు రు 28. (ఎగుమతి) బసంగి రు 26, అక్కుళ్లు కొత్తవి రు 26.50, సన్న కృష్ణకాటుకలు కొత్తవి రు 28.25.

పచ్చిబియ్యం: (స్థానికంగా) బసంగి రు 35, అక్కుళ్లు కొత్తవి రు 35.50, పాతవి రు41, సన్న కృష్ణకాటుకలు పాతవి రు 44 బంగారు తీగలు రు 43, (ఎగుమతి) బసంగి మదరాసు రు 38.50, కేరళ రు 40, అక్కుళ్లుకొత్తవి మదరాసు రు 38.75, కేరళ రు 40.25 పాతవి మదరాసు రు 43, సన్న కృష్ణకాటుకలు పాతవి రు 46.50 బంగారుతీగలు రు 45 నుండి 46. ఉప్పుడుబియ్యం: బసంగి మదరాసు రు 38, కేరళ రు 40, అక్కుళ్లు కొత్తవి మదరాసు రు 38, కేరళ రు 40.

అపరాలు: కందులు (200 కుంచములు) రు 310 లగాయతు 340, పులవలు (దేశవాళీ) రు 300 నుండి 340, కుంకుళ్లు 220 నుండి 235, ఉలవలు (నైజాం) రు 360, శనగలు రు 400, ధనియాలు రు 340, కొత్తవి (నైజాం) రు 340, మినుములు (24 కుంచములు) రు 44, పెసలు రు 44, శనగపప్పు (202 వీశెలు) రు 51.

గ్రామాలలో పరిశ్రమాభివృద్ధి

కేంద్రానికి రాష్ట్రమంత్రుల సమావేశం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 10:— గ్రామాలలో పారిశ్రామిక పథకాల నిర్వహణకై తృతీయ ప్రణాళికలో ప్రత్యేకంగా ధనం కేటాయించాలని రాష్ట్రాల సమాజాభివృద్ధి మంత్రుల సమావేశం భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నిన్నటి రోజున పరిసమాప్తమైన మహాసభలో కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖల మంత్రి శ్రీ యస్. కె. డే ప్రసంగిస్తూ, గ్రామ ప్రాంతాలలో పరిశ్రమలను వ్యాప్తిచేయడం పంచాయతీరాజ్య లక్ష్యాలలో ఒకటి అని, దేశంలో సహకార ప్రాతిపదికపై సంఘాన్ని నిర్మించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ఉద్ఘాటించారు. పారిశ్రామిక వికేంద్రీకరణం ఫలితంగా గ్రామాలలో వ్యవసాయ పరికరాల ఉత్పత్తికి అవకాశం ఏర్పడగలదని, ప్రతి రైతుకూ వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉండి, వ్యవసాయం క్రమ పద్ధతులలో నిర్వహించే పరిస్థితులు సృష్టించబడగలవని ఆయన అన్నారు.

దేశంలో ఆహారోత్పత్తి కార్యక్రమాలను నిర్వహించి క్రమ పద్ధతులలో సాగించడానికి ప్రభుత్వం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, రాష్ట్రాల సమాజాభివృద్ధి మంత్రుల సమావేశం అభిప్రాయ పడింది. ప్రతి బ్లాకును ప్లానింగ్, అభివృద్ధి కేంద్రంగా భావించాలనే సూత్రాన్ని సమావేశం ఆమోదించింది. విద్యా, గ్రామీణ పరిశ్రమలపై అధికారాలను పంచాయతీలకు అప్పగించే విషయంపై నిర్ణయాన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు వదిలి వేయాలని కూడా సమావేశం అభిప్రాయ పడింది.

భద్రయ్య స్మారక పుట్‌బాల్ పోటీలు

విజయవాడలో జనవరి 1 నుంచి ప్రారంభం

విజయవాడ, డిసెంబరు 12:— భద్రయ్య మెమోరియల్ పుట్‌బాల్ పోటీలు విజయవాడలో 1961 జనవరి 1 వ తేదీనుంచి నిర్వహించబడును. ఎంట్రీలకు గడువు డిసెంబర్ 25. పోటీలలో పాల్గొన దల్చుకొన్న క్లబ్బులవారు సంయుక్త కార్యదర్శి ఎమ్. ఎ. రజాక్, కేరాఫ్ 'ఎమ్. ఎ. రజాక్ అండ్ కో, పోర్ట్‌రోడ్డు, విజయవాడ—1' చిరునామాకు దరఖాస్తులు పంపవలెను. ప్రవేశరుసుము: 15 రూపాయలు. స్థానిక జట్లకు 5 రూపాయలు.

బాపట్ల హైస్కూలుకు వెండికప్పు

అంతరపాఠశాలల ఆటల పోటీలు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, డిసెంబరు 8:— నిడుబ్రోలు పి. బి. యన్. కళాశాల గ్రౌండ్సులో నిర్వహించబడిన వివిధ ఆటలపోటీల ఫలితాల వివరాలు:

సీనియర్సు:— కబాడీ: ధూళిపూడి హైస్కూలు ప్రథమ స్థానాన్ని, నిడుబ్రోలు హైస్కూలు ద్వితీయ స్థానాన్ని అందుకున్నాయి.

కోకో: ప్రథమస్థానం — నిడుబ్రోలు హైస్కూలు. ద్వితీయస్థానం — చినగంజాం హైస్కూలు.

బాడ్మింటన్: ప్రథమస్థానం — రేపల్లె హైస్కూలు. ద్వితీయ స్థానం — వేటపాలెం హైస్కూలు.

వాలీబాల్: ప్రథమస్థానం — అమ్మనబ్రోలు హైస్కూలు. ద్వితీయ స్థానం — రేపల్లె హైస్కూలు.

సాఫ్ట్‌బాల్: ప్రథమస్థానం — ఒంగోలు హైస్కూలు. ద్వితీయ స్థానం — ఇంకొల్లు హైస్కూలు.

పుట్‌బాల్: ప్రథమ—ఒంగోలు హైస్కూలు ద్వితీయ—పేరాల హైస్కూలు.

ఛాంపియన్‌షిప్ నిడుబ్రోలు హైస్కూలు చేజిక్కించుకున్నది.

పరుగు పోటీలు:— 100 మీటర్లు—ప్రథమ స్థానం — రహంతుల్లా, నిడుబ్రోలు, ద్వితీయ స్థానం — భాస్కరరావు, రేపల్లె.

200 మీటర్లు: ప్రథమ — రహంతుల్లా నిడుబ్రోలు, ద్వితీయ — ఖాదర్‌వల్లి, బాపట్ల.

400 మీటర్లు: ప్రథమ — ఖాదరువల్లి, బాపట్ల, ద్వితీయ— లక్ష్మీప్రసాదరావు, బాపట్ల.

800 మీటర్లు: ప్రథమ — లక్ష్మీప్రసాదరావు, బాపట్ల, ద్వితీయ — ఖాదరువల్లి, బాపట్ల.

బ్రాడ్‌జంప్: ప్రథమ — భాస్కరరావు, చీరాల, ద్వితీయ — వెంకటస్వామి, చీరాల.

షాట్‌పుట్: ప్రథమ — భద్రాచలం, ధూళిపూడి, ద్వితీయ — రామారావు, ధూళిపూడి.

హైజంప్: ప్రథమ — మృత్యుంజయరావు, బాపట్ల, ద్వితీయ — నాగేశ్వరరావు, ధూళిపూడి.

కుంది దుముకుట: ప్రథమ — వెంకటస్వామి, నిడుబ్రోలు, ద్వితీయ — భాస్కరరావు, చీరాల.

డిస్కస్: ప్రథమ — భద్రాచలం, ధూళిపూడి, ద్వితీయ — రామమోహనరావు, చెరుకూరు.

హర్డిల్స్: ప్రథమ — నిక్సన్, బాపట్ల, ద్వితీయ — నరసింహమూర్తి, బాపట్ల.

పోల్‌జంప్: ప్రథమ — గుడార, పిట్టలవాని పాలెం, ద్వితీయ — భాస్కరరావు, ధూళిపూడి.

రిలే 100×4 మీటర్లు ప్రథమ యం. హెచ్. యస్. జట్టు బాపట్ల, ద్వితీయ యస్. ఎ. హెచ్. జట్టు బాపట్ల.

గ్రీక్ మెడల్: ఖాదర్‌వల్లి, బాపట్ల.

ఛాంపియన్ షిప్: భద్రాచలం, ధూళిపూడి.

జూనియర్సు: కబాడీ: ప్రథమ స్థానం — నిడుబ్రోలు, ద్వితీయ స్థానం — రేపల్లె.

వాలీబాల్: ప్రథమ స్థానం — చినగంజాం. ద్వితీయ — ఒంగోలు.

బాట్‌మింటన్: ప్రథమ — రేపల్లె. ద్వితీయ బాపట్ల.

కోకో: ప్రథమ — ఒంగోలు. ద్వితీయ— నిడుబ్రోలు.

సాఫ్ట్‌బాల్: ప్రథమ — ఒంగోలు. ద్వితీయ రేపల్లె.

ఛాంపియన్ షిప్పు:— ఒంగోలు మునిసిపల్ హైస్కూలు జట్టు.

పరుగు పోటీలు:— 100 మీటర్లు: ప్రథమ — సుబ్బారావు, సూరేపల్లి. ద్వితీయ లతీఫ్ అహమ్మద్, బాపట్ల.

200 మీటర్లు: ప్రథమ—సుబ్బారావు, సూరేపల్లి. ద్వితీయ— కృష్ణారావు, చందోలు.

400 మీటర్లు: ప్రథమ — సుబ్బారావు,

కృష్ణాజిల్లా పిల్లల గ్రంథాలయం

బందరు, డిసెంబరు 9:— కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీవారి ఆధ్వర్యమున పిల్లల గ్రంథాలయము బందరు, కొత్తపేటలో శ్రీ గోరుగంట్ల నాగేశ్వరరావుగారు (ఛైర్మన్ లోకల్ లైబ్రరీ అథారిటీ) కృష్ణాజిల్లా మరియు కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ సెక్రటరీగారైన శ్రీ సి. సుబ్బానాథంగారు శ్రీ టి. సుబ్రహ్మణ్యంగారు (జిల్లా కేంద్ర గ్రంథాలయాధికారి), సమక్షమున స్థాపించబడింది. దీనికి శ్రీ సి. సుబ్బానాథంగారు శాస్త్రోక్తముగా ప్రారంభోత్సవము జరిపిరి.

భద్రాచలం ఉద్యోగుల స్థితి

భద్రాచలం, డిశంబరు 10:— ఇక్కడ వున్న వ్యవసాయ, పశుపోషణ, విద్యా శాఖలకు చెందిన 500మంది సబార్డినేట్ ఉద్యోగులకు ఈనెల జీతాలు ముట్టలేదని చెప్తున్నారు.

సూరేపల్లి. ద్వితీయ — కృష్ణారావు, చందోలు.

బ్రాడ్ జంప్: ప్రథమ — హనుమంతరావు, చెరుకూరు. ద్వితీయ — థామస్, బాపట్ల.

హైజంప్: ప్రథమ — హనుమంతరావు, చెరుకూరు. ద్వితీయ — లోకనాథరావు,బాపట్ల.

కుందిదుముకుట: ప్రథమ హనుమంతరావు, చెరుకూరు. ద్వితీయ — థామస్ బాపట్ల.

రిలే 100 × 4 మీటర్లు: ప్రథమ బాపట్ల మున్సిపల్ హైస్కూలు. ద్వితీయ నిడుబ్రోలు హైస్కూలు.

ఇంటర్ ఛాంపియన్‌షిప్: ప్రథమ—హనుమంతరావు, చెరుకూరు. ద్వితీయ — సుబ్బారావు సూరేపల్లి.

బాలికలు:త్రోబాలు: ప్రథమస్థానం—బాలికల పాఠశాల రేపల్లె. ద్వితీయ స్థానంబాపట్ల.

టెనికాయిట్: ప్రథమ బాపట్ల. ద్వితీయ గూడపల్లి.

జాతీయ గీతాలాపనపోటీ: ఎ. బి. యం. హయ్యర్ సెకండరీ పాఠశాల— ఒంగోలు.

ఉపాధ్యాయుల పోటీ: బాట్‌మింటన్: బదుగురు: ప్రథమ — పొన్నూరు సంస్కృత కళాశాల జట్టు. ద్వితీయ — సూరేపల్లి జట్టు.

డబుల్సు: ప్రథమ — స్వామిపట్టపురం జట్టు ద్వితీయ — కూచినపూడి జట్టు.

మొత్తం అన్ని ఆటలపోటీలలో యెక్కువగా మార్కులు సంపాదించుకున్న బాపట్ల హైస్కూలుకు సిల్వర్ కాప్సెట్ బహూకరణ జరిగింది.

ప్రాగా టూల్సు కార్పొరేషన్ విస్తరణ కార్యక్రమం

"డ్రిల్‌చెక్స్" ఉత్పత్తికి ఒడంబడిక

హైదరాబాద్, డిసెంబర్ 12:— హైదరాబాద్‌లోని ప్రాగాటూల్సు కార్పొరేషన్ విస్తరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. సి.వి.ఎ. (డ్రిల్‌చెక్స్ (బర్మాలు) లను ఉత్పత్తి చేయడానికి బ్రిటన్‌లోని కెర్‌నే ట్రెక్కర్ కంపెనీతో ఒడంబడికపై సంతకం జరిగింది.

ప్రాగాటూల్సు కార్పొరేషన్ కేంద్రప్రభుత్వ కంట్రోలులో ఉంది. 1960 అక్టోబరు 26న, యిటలీలోని భారతప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల కమిషనర్ జనరల్ శ్రీ టి. స్వామినాథన్ ఈ ఒడంబడికపై సంతకం చేశారు. కంపెనీ తరపున మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఇ. అరన్ దస్కతు చేశారు. ఈ ఒడంబడికతో ప్రాగాటూల్సు కార్పొరేషన్ చరిత్రలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమౌతుంది.

నమూనాలను, తదితర వివరాలను, డ్రిల్‌చెక్సును అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేటట్లు ఉత్పత్తి చేయుడానికి కంపెనీ సాంకేతిక సహాయం కలుగజేసేందుకు ఈఒడంబడిక ఉపకరిస్తుంది.

స్వంత కర్మాగారాలలో శిక్షణ సదుపాయాలను కూడా బ్రిటిష్ కంపెనీ కలుగజేస్తుంది. సి.వి.ఎ. డ్రిల్‌చెక్సుకు ప్రపంచమంతటా మంచిపేరు ఉంది.

"లేద్‌చెక్స్", తదితర పరికరాలను కూడా ఉత్పత్తి చేయుడానికి బ్రిటిష్ కంపెనీతో ఒడంబడికలు చేసుకోడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఒకటిన్నర కోట్ల రూపాయల ఖర్చులో ఒక ఫ్యాక్టరీని నిర్మించడానికి పున్నేశించిన ఒక పథకాన్ని కేంద్రప్రభుత్వం,ఇంతక్రితమే ఆమోదించింది.

ప్రస్తుతం సాలీనా 60 లక్షల రూపాయల విలువగల పరికరాలను కార్పొరేషన్‌లో ఉత్పత్తి చేస్తున్నారు. ఇకముందు రెండుకోట్ల రూపాయల విలువగల పరికరాలను ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది.

ప్రైవేటు ఉపాధ్యాయుల విజ్ఞప్తి

విజయవాడ, డిశంబరు 9:— విజయవాడ ట్రైన్ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు ఇటీవల హైదరాబాదు వెళ్ళినప్పుడు సందర్భంలో రైల్వేస్టేషనులో కలిసికొని విజ్ఞప్తి చేశారు. సంఘం తరఫున శ్రీ లక్కావర్తం వీరభద్రరావుగారు సదస్సు తీర్మానమును చదివి సమర్పించారు. ప్రధానకార్యదర్శి శ్రీ మాధవపురి వేంకటరత్నంగారు శ్రీ కాళేశ్వరరావు గారితో ప్రైవేటు ఉపాధ్యాయుల జీవిత సమస్యల్ని సమగ్రంగా ముచ్చటించారు.

తుంగభద్ర "హైలెవెల్ కెనాల్"

తృతీయ ప్రణాళికాకాలంలో పూర్తిచేయాలని ప్రభుత్వ సంకల్పం

హైదరాబాద్, డిశంబరు 11:— తుంగభద్ర "హైలెవల్ కెనాల్" పథకానికి మూడవ ప్రణాళికలో రు 812 లక్షలు కేటాయించా లనుకుంటున్నారని శ్రీ వై. ఈశ్వరరెడ్డి వేసిన ప్రశ్నకు ఇవాళ శాసన మండలి సమావేశంలో నీటిపారుదల శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సమాధాన మిస్తూ తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలోనే ఈ పథకాన్ని పూర్తిగా అమలుపరచడానికి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నదని మంత్రి ప్రకటించారు.

సెంట్రల్ బోర్డువారి హిందీ పరీక్షలు

న్యూఢిల్లీ, డిశంబరు 12:— సెంట్రల్ బోర్డు ఆఫ హయ్యరు ఎడ్యుకేషన్ వారు జరిపే ప్రథమ, మధ్యమ సాహిత్యరత్న పరీక్షలు 1961 ఫిబ్రవరిలో జరుగును. పరీక్షలకు దరఖాస్తులు పంపేడువు జనవరి 15, 1961. విలంబ శుల్కంతో 1961, జనవరి 25. ఈ పరీక్షలకుహాజరవగోరు విద్యార్థులు, కేంద్రం కావలసినవారు సెంట్రల్ బోర్డు ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఉత్తమ్‌నగర్, న్యూఢిల్లీ—18కి వ్రాయాలి.

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 12:—

(మాగాణి) పెసలు బస్తా	44.50—43.00
(మెట్ట) పెసలు	45—00
నల్లపెసలు పీలాలు	43—00
మినుములు	50—00
కందులు	40—00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 12:—

వేరుశనగపప్పు 240.86కిలోగ్రాములు కాండి	
కొత్తపంట	208 నుండి 212
వేరుశనగకాయ 226.86 కిలోగ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లంగారెడి	412.00
తిరువత్తూరు ఆముదాలు	335.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్రిల్స్ ఎం. ఎస్.	48.25
రాజా ఆరోన్	47.25
వేరుశనగకేకు	27.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.00
ఎన్.ఎం.బంగారంరెడి 10 గ్రాములు	116.15
మూసాబంగారంరెడి 10 గ్రాములు	113.75
వెండికడ్డీ రెడీ(1 కిలోగ్రాము)	197.00
,, చిల్లరధర (10 గ్రాములు)	2.00

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 12:—

కాటన్ స్కేల్ అక్టోబరు—	రు. 141.25
ఇండియన్ జూట్—	రు. 23.56
వెండి (పుష్య)—	రు. 195.90
బంగారం (పుష్య)	రు. 114.75
ప్రత్తి జరిల్లా (ఏప్రిల్)	600.00
వేరుసెనగ (ఫిబ్రవరి)	211.00
ఆముదాలు (మే)	179.25
ప్రత్తి విత్తులు	90.50

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 12:— మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	135—00
సావరిన్	91—50
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25







Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808398

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్ల ద్వారా ప్రవేశ పెట్టితే రు. న.		పోస్టు ద్వారా రు. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలకు	7—00	7—90
6 నెలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

శిలాసనానికి రష్యా వైముఖ్యం

మాస్కో, డిసెంబర్ 12:—

[illegible]

సంపుటి: 25 సంచిక: 344 ★ విజయవాడ 14-12-1960 బుధవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

అల్జీరియన్ నగరాలలో ఫ్రెంచి సైనికుల భయంకర హత్యాకాండ

తుపాకికాల్పులకుగురియై 48 గంటల్లో సుమారు 1,000మంది జాతీయవాదుల దుర్మరణం

మిత్రరాజ్యసమితి వెంటనే జోక్యం చేసికోవాలని శ్రీ ఫర్హత్ అబ్బాస్ విజ్ఞప్తి

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్ 13:—

జనరల్ డిగోల్ పర్యటన సందర్భంగా శాంతియుత ప్రతిరేక ప్రదర్శనలకు పూనుకొన్న అల్జీరియన్ జాతీయవాదులపై ఫ్రెంచి సైనికుల హత్యాకాండ ఇంకా ఇప్పటికీ నిర్విఘ్నంగా సాగుతూనే ఉన్నది. గడిచిన 48 గంటల్లోను ఫ్రెంచి సైనికుల తుపాకి కాల్పులకు గురియై 1000 మంది అల్జీరియన్‌లు చనిపోయినట్లు బర్మా ప్రతినిధి శ్రీ యు-థాంట్ నిన్నటిదినం మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంవారికి తెలియజేశారు.

అల్జీరియా సమస్యపై సమితి రాజకీయ సంఘం నేడు హుటాహుటి తిరిగి చర్చలు కొనసాగించినది. ఆ సందర్భంలో మాట్లాడుతూ బర్మా ప్రతినిధి శ్రీ థాంట్ పై వివరాలను వెల్లడించారు.

అల్జీరియా వ్యవహారాలకు సంబంధించిన, ఆసియా—ఆఫ్రికా ప్రత్యేక సంఘానికి శ్రీ థాంట్ అధ్యక్షుడు. తమ సంఘానికి జేరిన తాజా సమాచారాన్నిబట్టి ఈ వివరాలు తెలియవచ్చాయని ఆయన అన్నారు.

జోర్డాన్ ప్రతినిధి అబ్దుల్‌రిఫియా మాట్లాడుతూ అల్జీరియాలో గత ఆరేళ్ళగా సాగుతున్న యుద్ధానికి, రక్తపాతానికి ఫ్రెంచివారు ఒక్కరే బాధ్యులు కారని, ఫ్రెంచివారికి సైనికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, తోడ్పడుతున్న వారంతా ఈ బాధ్యతను పంచుకోవాలని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "అల్జీరియాలో పరిస్థితి ఎంతటి అత్యంత విషమరూపం ధరించిందంటే రాజకీయంగా అది మొత్తం ఆఫ్రికా ఖండాన్నే అల్లకల్లోలంలో ముంచెత్తవచ్చు. అల్జీరియన్ ప్రజలపట్ల జరుగుతున్న ఈ అన్యాయాన్ని, ఈ హత్యా కాండను సహించి ఇక పూరుకొనలేము."

"సమితి వెంటనే జోక్యంచేసికొనాలి"

మిత్రరాజ్య సమితి, న్యూయార్కు, డిసెంబరు 13:—

అల్జీరియా వ్యవహారంలో మిత్రరాజ్య సమితి వెంటనే జోక్యం చేసుకొని అక్కడ జరుగుతున్న రక్తపాతాన్ని అరికట్టాలని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధి శ్రీ ఫర్హత్‌అబ్బాస్ నిన్నటి దినం సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్‌కు కేబిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు.

అల్జీర్స్‌లో తిరిగి తుపాకుల గర్జన

గడిచిన రెండురోజుల్లో 90 మంది మృతి

అల్జీర్స్, డిసెంబర్ 13:—

తుపాకికాల్పులతో మార్మోగిపోయిన అల్జీర్స్ నగరంలో నిన్నటిదినం తిరిగి తుపాకి కాల్పులు జరిగి 14 మంది ముస్లిమ్ ప్రదర్శకులు చనిపోయారు.

వీరితో కలిసి అల్జీర్స్, ఓరాన్ నగరాలలో గత రెండు రోజుల్లో చనిపోయినవారి సంఖ్య రమారమి 90 వరకు ఉంటుందని అధికారవర్గాలవారు నిన్నరాత్రి ప్రకటించారు. చనిపోయినవారిలో ఆయిదుగురు యూరపియన్లు.

జరిగిన సంఘర్షణల్లో ఫ్రెంచివారిని బలపర్చే ముస్లిమ్ జాతీయ వాదులు కొందరు హత్య చేయబడ్డారు. ఫ్రెంచివారిని బలపర్చే పదిమంది ముస్లిమ్‌లను కుత్తుకలుకోసి చంపివేసినట్లు, పారిస్‌నుంచి వెలువడే ఫ్రాన్స్ సొయిర్ పత్రిక వెల్లడించినది.

జనరల్ డిగోల్ తన పర్యటనలో చివరి ఒక రోజు కార్యక్రమాన్ని రద్దుచేసికొని రేపే పారిస్ తిరిగి వెళ్లబోతున్నట్టు నలుదిక్కులా వార్తలు వ్యాపించడంతో అల్జీర్స్‌లో తిరిగి నిన్నటిదినం జాతివిద్వేషం పెల్లుబికి, అరబ్బుల నివాస ప్రాంత మైన కాసబాలోను, నగరసివార్లలోను దారుణమైన సంఘటనలు అనేకం జరిగాయి.

యూరపియన్ల ఊచకోత

అల్జీర్స్‌లోని ముస్లిమ్ పౌరులు తిరిగి నిన్నటిదినం కాసబా ప్రాంతంనుంచి భారీయెత్తున ప్రదర్శనలు లేవనెత్తడంతో ఈ అల్లర్లు ప్రారంభమయాయి. ప్రదర్శనలు సాగించడానికి వీలులేకుండా ఫ్రెంచి సైనికులు ఈ ప్రాంతం అంతటినీ ముళ్లతీగలతో మూసివేశారు. అయితే ప్రదర్శకులు దీన్ని లెక్కచెయ్యకుండా ముందుకు పురోగమించడానికి ప్రయత్నించగా ఫ్రెంచి సైనికులు వారిపై కాల్పులు జరిపి తిరిగి మరికొందర్ని పొట్టపెట్టుకొన్నారు. అల్జీర్స్ ప్రక్కనే ఉన్న మైసాన్ కారి జిల్లాలో కూడా సంఘర్షణలు చెలరేగి మరికొందరు చనిపోయారు. ముస్లిమ్‌లు అక్కడ పల్లప్రాంతాలలో పొదలచాటున దాగి ఫ్రెంచివారికి చెందిన కార్లపై దాడిచేసి వాటిని తగులబెట్టినట్టు తాజాగా జేరిన వార్తలు తెలుపుతున్నాయి.

నిన్నటి సంఘర్షణల్లో యూరపియన్లు అనేకమందిని పూచకోతకోసి చంపేశారు. కంఠాలు ఉత్తరించబడిన యూరపియన్ల శవాలు పలుచోట్ల కానవచ్చాయట. ఇంతేగాక ఫ్రెంచివారిని బలపర్చే ముస్లిమ్‌లు కూడా అనేకమంది చంపివేయబడినట్టు అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ అల్జీర్స్‌లో నిన్నటిదినం 55 మంది ముస్లిమ్ పౌరులు చనిపోయారన్న వార్తరూఢియైనదే అని ధ్రువపరిచారు.

రాత్రి కర్ఫ్యూ సమయం సమీపించేసరికి కాని బాలోతప్ప మిగతా అల్జీర్స్ నగరంలో అల్లర్లు పూర్తిగా సద్దుమణిగాయి. నగర సివార్లలో మట్టుకు యూరపియన్లకు, ముస్లిమ్‌లకు ఎదురుబాటుగా అక్కడ సంఘర్షణలు జరిగాయట.

డిగోల్ పర్యటన: విరుద్ధవార్తలు

ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగోల్ నిన్నటి దినం ఆగ్నేయ అల్జీరియాలోని బాట్నా, బిస్కారా పట్టణాలకు వెళ్లి అక్కడి సైనిక కేంద్రాలను తిలకించారు.

అల్జియర్స్‌నుంచి నిన్నటిదినం వెలువడిన అధికార ప్రకటన ప్రకారం అయితే జనరల్ డిగోల్ తన పర్యటనను రద్దు చేసుకొని రేపే పారిస్‌నగరానికి తిరిగి వెళ్లనున్నట్టు ఉన్నది అయితే [illegible] తన పర్యటనలో ఒకరోజు [illegible]

(మిగతా 3 వ పేజీలో)

వియంటియేన్ పరిస్థితి "చాలా అస్తవ్యస్తం"

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

వాషింగ్టన్, డిశంబర్ 13:—

లావోస్ రాజధాని అయిన వియంటియేన్‌కు ఆయుధాలను మందుగుండు సామగ్రిని విమానాలలో పంపడంలో రష్యన్ల ఉద్దేశమేమిటో ఎందుకూ తెలియనని విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. రష్యన్లు సైనిక సరఫరాలు "అతి గోప్యంగా" జరుపుతున్నారనికూడ ఆయన అన్నారు.

తటస్థవాద ప్రధాని సౌవన్నఫౌమా రాకుమారుడు ప్పుడు దేశాన్ని వదలి వెళ్లారు కనుక లావోస్ పట్ల అమెరికా విధానమేమిటని అడగగా అందుకు సమాధానమివ్వడానికి శ్రీ వైట్ నిరాకరించారు.

వియంటియేన్ పరిస్థితి "చాలా అస్తవ్యస్తంగా వున్నదని వర్ణిస్తూ, ఆయన యిలా అన్నారు. "హత్యాకాండ జరుగకుండా చూడవున్ననీ, [illegible] ఏర్పాటు అవుతున్న ప్రభుత్వంతరలోనే [illegible] కాదని మేము ఆశిస్తున్నాం"

ఇండియాలో అమెరికా రాయబారి

ప్రొఫెసర్ గాల్‌బ్రేత్‌ను నియమించే అవకాశాలు

వాషింగ్టన్, డిసెంబర్ 13:—

సెనేటర్ జాన్ కెన్నెడీ, తనకు ఎన్నికలలో ఎంతో తోడ్పడిన హార్వర్డ్ ఆర్థికవేత్త రచయిత అయిన ప్రొఫెసర్ జాన్ కెన్నెత్‌గాల్‌బ్రేత్‌ను ఇండియాలో అమెరికా రాయబారిగా నియమించే అవకాశం ఉన్నదని తెలియవచ్చుచున్నది.



నాడు - నేడు

కేంద్రం తలపెట్టిన భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం

హైదరాబాద్‌వద్దనే ఏర్పాటు కాగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య విశ్వాసం

హైదరాబాద్, డిసెంబర్ 13:—

రు.50 కోట్లతో కేంద్ర ప్రభుత్వం నిర్మించదలచిన భారీ విద్యుత్పరికరాల కర్మాగారం హైదరాబాద్ సమీపంలో ఏర్పాటుకాగలదనే తాను విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేటిరాత్రి ఇక్కడ చెప్పారు.

ప్రసిద్ధ సినీనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్య గౌరవార్థం బహుజన ట్రస్ట్ ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ యీకర్మాగారాన్ని లింగంపల్లిలో ఏర్పాటు చేయటానికి కావలసిన స్థలం, నీరు, విద్యుచ్ఛక్తి మొదలైన సౌకర్యాలన్నీ కలిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినదని ముఖ్యమంత్రి చెప్పారు.

యీ కర్మాగారాన్ని హైదరాబాద్ వద్ద నిర్మించడానికి ఉష్ణోగ్రత, వాతావరణం చక్కగా సరిపోతుందని కూడా ఆయన అన్నారు.

కేంద్రం ప్రారంభించే పరిశ్రమలలోకొన్నింటిని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను కేంద్రానికి వివరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగినంత శ్రమ తీసికొనటం లేదన్న విమర్శను ఆయన ఖండించారు.

గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో పారిశ్రామిక కార్యకలాపాలు అంతగా లేకపోవడం నిజమే, కానివచ్చే [illegible] రాష్ట్రంలో కనీసం కొన్ని పరిశ్రమలైనా ఏర్పాటు కావటానికి చర్యలు [illegible] సంజీవయ్య అన్నారు.

ఒక్కొక్కటి రు. 14 కోట్లు ఖరీదు కాగల రెండు ఎరువుల ఫ్యాక్టరీలు రాష్ట్రంలో నిర్మాణం కాగలవని ఒక్కొక్కటి రు. 10 కోట్లు కాగల రెండు కాగితాల మిల్లుల ఏర్పాటుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నవని త్వరలోనే రాష్ట్రంలో ఇంక చాలా పరిశ్రమలు వెలయగలవని శ్రీ సంజీవయ్య చెప్పారు.

హరిజనులపట్ల, వెనుకబడిన తరగతులపట్ల కేంద్రప్రభుత్వంతో సహా అందరూ సవతి తల్లిప్రేమ చూపుతున్నారని యీ సభలో ప్రసంగించినవారు ముఖ్యమంత్రితోసహా విమర్శించారు.

శ్రీ రేలంగి వెంకట్రామయ్యకు, ముఖ్యమంత్రికి స్వాగతమిస్తూ స్వాతంత్ర్యం వచ్చిన పది సంవత్సరాల తరువాత కూడా హరిజనులు గిరిజనులు వెనుకబడిన తరగతుల వారు ఎలాంటి దయనీయ స్థితిలో వున్నారో బహుజన వేదజంగు ట్రస్ట్ శ్రీ జి. లచ్చన్న వివరించారు.

[illegible] వెనుకబడిన తరగతులవారు [illegible] ప్రత్యేకసౌకర్యాలు [illegible]

[మిగతా 3 వ పేజీలో]

వెనుకబడినవర్గాలపై సవతితల్లిప్రేమ చూపుతున్నారని శ్రీ రేలంగి సన్మానసభలో విమర్శ

ఈ మాసాంతంలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ

హైదరాబాద్, డిశంబర్ 13:—

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ మాసాంతంలో కాంగ్రెసు అధ్యక్షుని, ప్రధానమంత్రిని సంప్రతించి మంత్రివర్గ విస్తరణ చేయగలరని తెలుస్తున్నది.

కాంగ్రెస్ శాసన సభా పక్షంలో విషమస్థితిని సృష్టించడానికి వత్తిడిచేస్తూ యూనిట్ ఫ్రంటు ఎన్ని ప్రయత్నాలు చేసినా మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రికి పూర్తి అధికారం ఉంటే మాత్రం ఆయన క్రమంగా యీపని చేయగలరని మంత్రివర్గ పక్ష ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎల్లంరాజుకు అందరూ పూర్తి సహకారం అందించాలని అంగీకరించిన అనంతరం యుటీవల ఏర్పడిన పరిణామాలు ఆశ్చర్యకరమైనవని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. శ్రీ ఎల్లంరాజా ఎన్నిక అనంతరం అందరి సహకారానికి తగిన వాతావరణం ఏర్పడినదని, డిశంబర్ 7 వ తేదీ తరువాత ఆకస్మికమైన పరిణామాలు వచ్చినవని వీరు పేర్కొంటున్నారు.

శ్రీ ఎల్లంరాజా పి. సి. సి. అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత యునైటెడ్ ఫ్రంటును రద్దు చేయాలని ఢిల్లీలో అంగీకరించడం జరిగింది [illegible]

(మిగతా 3 వ పేజీలో)

ఈ యేడు 7.5 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి

కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ విశ్వాసం

ఢిల్లీ డిసెంబర్ 13:—

గతసంవత్సరం కొంత వెనుకంజవేసిన ఆహారోత్పత్తి ఈ సంవత్సరం తిరిగి 1958-59 సంవత్సరపు స్థాయిని అందుకొని 7.5 కోట్ల టన్నులవరకు ఉండగలదని కేంద్రఆహారమంత్రి శ్రీ పాటిల్ వేదిక్కడ చెప్పారు.

అయితే 8 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలన్న ద్వితీయప్రణాళిక ప్రమాణాన్ని యీ సంవత్సరాంతానికి సాధించడం మాత్రం కష్టమని శ్రీ పాటిల్ పార్లమెంటు సంప్రతింపుల సంఘంలో చెప్పారు.

కొన్ని రాష్ట్రాలలో వరదలు మూలంగా కొంత నష్టం వచ్చినా యీ సంవత్సరం వరి పంట మొత్తం మీద సంతృప్తికరంగా వున్నదని, వాణిజ్యపు పంటలైన ప్రత్తి, చెరకు మొదలైన వాటి పరిస్థితికూడా సంతృప్తికరంగానే వున్నదని ఆయన చెప్పారు.

జనుము, వేరుశనగ పంట కొంత తగ్గిపోవచ్చునని ఆయన అన్నారు.

ధరలను నిలబెట్టే చర్యలు తీసికోవాలని సభ్యులు చేసిన అభ్యర్థన విషయం ప్రస్తావించి ధరలు అంత ప్రమాదకరంగా యింక ఎక్కడా తగ్గిపోలేదని ఇటీవలనే ధరలు, కొంచెంగా తగ్గినా అప్పుడప్పుడూ అధికంగానే ఉంటున్నవని మంత్రి చెప్పారు.

ఆహారం విషయంలో స్వయం సమృద్ధిని సాధించేవరకు ఆహారధాన్యాల రవాణాపై దేశంలో ఏదోఒక రూపంలో నిర్బంధాలు ఉంటూనే ఉంటాయని ఆహారమండలాలను గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

వస్తు మార్పిడి పద్ధతిపై ఎరువుల కొనుగోలుకు కొన్ని ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నవనికూడా శ్రీ పాటిల్ సభ్యులకు తెలియజేశారు.

పైపేటు రంగం తగినంత శ్రద్ధ చూపితే తృతీయ ప్రణాళికలో 10 లక్షల టన్నుల ఎరువులు అదనంగా ఉత్పత్తి చేయవచ్చునని ఆయన అన్నారు.

బాబూజీ



క్రిస్మస్ సీజన్ రాకముందే మీకు కావలసినవి కొనెయ్యండి. ఆ తర్వాత ఎక్కువ ఖరీమలను మనం భరించలేము.

లావోస్‌లో మితవాదుల పోటీ ప్రభుత్వ స్థాపన

వియెంటియేన్‌వద్ద అటో ఇటో తేలిపోగల యుద్ధం ప్రారంభం

వియంటియేన్, డిసెంబర్ 13:—

లావోషియన్ నేషనల్ అసెంబ్లీ నేడు సౌవన్నఖేట్‌లో సమావేశమై బౌనౌమ్ రాకుమారుని నాయకుడుగా పాశ్చాత్య రాజ్యాలను అభిమానించే ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లు సౌవన్నఖేట్ రేడియో ప్రకటించింది.

ఇది ఇలా వుండగా, మితవాదపక్షపు తిరుగుబాటు నాయకుడైన జనరల్ ఫౌమి నోసవాన్ అధ్వర్యాన లావోస్ రాజధానిపై ముట్టడి జరుపుతున్న సైన్యాలతో అటోఇటో తేలిపోగల యుద్ధానికి నగరాన్ని రక్షిస్తున్న కెప్టెన్ కాంగ్‌లీ సైన్యం సిద్ధపడింది. నేటి మధ్యాహ్నంవేళకు ఉభయపక్షాలమధ్య కాల్పులు ప్రారంభమైనవి.

సౌవన్నఖేట్‌లో కొత్తగా ఏర్పాటయిన ప్రభుత్వంలో వియంటియన్‌పై ముట్టడి జరుపుతున్న జనరల్ ఫౌమి నోసవాన్ ఉపప్రధానిగను, రక్షణ మంత్రిగాను పనిచేయగలరట.

రాచరికపు ఉత్తరువు ప్రకారం నిన్నను 16 మందితో ఏర్పాటయిన ప్రభుత్వం సౌవన్నఫౌమా రాకుమారుని ప్రభుత్వాన్ని; చట్టవిరుద్ధ ప్రభుత్వంగా ప్రకటించింది. సౌవన్నఖేట్ విప్లవ సంఘాన్ని తాత్కాలికమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఈ ఉత్తర్వు కోరింది.

నూతన ప్రభుత్వం వియంటియేన్ పరిపాలక రాజధానిలో కార్య నిర్వాహణకు కొంతకాలంవరకు యత్నించరని తెలుస్తున్నది.

రాజధాని యిప్పటికీ కెప్టెన్ కాంగ్‌లీ బలాల ఆక్రమణ క్రిందనే వున్నది. ఆగస్టులో తిరుగుబాటు జరిపిన పారాచూట్ సైనికుల నాయకుడీయన. కమ్యూనిస్టులకు అనుకూలురైన పాథెట్‌లావో గెరిల్లాలను తన సైన్యంలో కలుపుకున్నట్లు గతరాత్రి యీయన ప్రకటించారు.

పాథెట్‌లావోలకు ఆదేశం

సౌవన్న ఫౌమా రాకుమారుని తటస్థవాద ప్రభుత్వాన్ని బలపరచడానికి రాజధాని అయిన వియంటియేన్‌ను రక్షించడానికి గాను లావోస్ అంతటా పోరాటం జరుపవలసిందని మామూలు సైనికులకు గెరిల్లా సైనికులకు కమ్యూనిస్టు అనుకూల పక్షమైన పాథెట్‌లావో ఉద్యమ అధిష్ఠాన వర్గం ఆదేశించింది.

ఉత్తర వియత్నాంలోని హనాయ్ రేడియో యీ వార్తను యివాళ ప్రకటించింది.

సౌవన్నఫౌమా ప్రకటన

కల్లోలానికి గురియైవున్న లావోస్‌లో జాతీయ యూనియన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి గాను రాచరిక రాజధాని అయిన లువాంగ్ ప్రబాంగ్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని లావోస్ రాజైన సవంగు వత్తనాను లావోస్ ప్రధాన మంత్రి సౌవన్న ఫౌమా కోరినట్లు ఫ్నాంపెన్ (కంబోడియా) లో అభిజ్ఞవర్గాల వారు యివాళ వెల్లడించారు.

తన మంత్రుల ఆరుగురితోపాటు గత శుక్రవారంనాడు ఫ్నాంపెన్ వచ్చిన సౌవన్నఫౌమా రాకుమారుడు, పారాట్రూప్ కెప్టెన్ కాంగ్‌లీ పెత్తనాన్నుంచి తప్పించుకోడానికి గాను వియంటియేన్ నుంచి పారిపోయి వచ్చారని కూడా యీ వర్గాలవారన్నారు. లావోస్ రాజధానిని కెప్టెన్ కాంగ్‌లీ గతవారంలో తిరిగి ఆక్రమించుకున్నారు.

గత వేసవిలో సైనిక తిరుగుబాటు జరిపి, సౌవన్నాఫౌమా రాకుమారుని మళ్లీ అధికారంలోనికి తెచ్చిన కెప్టెన్ కాంగ్‌లీ "అభ్యుదయ" కమ్యూనిస్టుల శక్తుల పలుకుబడికి మరీమరీ లోనవుతున్నారని సౌవన్నాఫౌమా రాకుమారుడు ఇప్పుడు భావిస్తున్నట్లు కూడా యీ వర్గాలవారు తెలియజేశారు.

పెద్దయుద్ధానికి సన్నాహం

దిగ్బంధనంలోవున్న లావోస్ రాజధానికి యివాళకూడా సోవియట్ విమానాల ద్వారా ఆయుధాలు, మందుగుండు సామగ్రి దిగుమతి అయింది. యిది యిలా వుండగా, ముట్టడి జరుపుతున్న మితవాద పక్షపు తిరుగుబాటు నాయకుడైన జనరల్ ఫౌమి నోసవాన్ సైన్యాలతో అటో యిటో తేలిపోయే యుద్ధానికి ప్రభుత్వంపట్ల భక్తివిశ్వాసాలు గల సైన్యాలు సిద్ధపడుతున్నవి.

ఎనిమిది సోవియట్ ఇల్యూషిన్ విమానాలు యీ ఉదయం ఇక్కడ వచ్చి విమానాశ్రయంలో దిగి వాటిలోని సరుకును అతిరహస్యంగా దించి ఉత్తర వియత్నాంలోని హనాయ్‌కి తిరిగి వెళ్లినవి.

రాజధాని నగరంలో పోరాట ప్రారంభం

వియంటియేన్, డిశంబర్ 13:—

వియంటియేన్‌ను రక్షిస్తున్న కెప్టెన్ కాంగ్‌లీకి నగరంపైన దాడి జరుపుతున్న జనరల్ ఫౌమి నోసవాన్‌కు మధ్య మొట్టమొదటిసారిగా కాల్పులు యివాళ మధ్యాహ్నం వేళకు ప్రారంభమైనవి నగరం మధ్య ప్రాంతానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరానవున్న కినొయియో శిబిరం వైపునుంచి కాల్పులు జరిగినవి.

మోర్టార్‌లతోను, చిన్న చిన్న ఆయుధాలతోను, కాల్పులు జరిగినవి, వ్యాపారులు వెంటనే తమ అంగడి తలుపులు మూసివేశారు. దారిన పోయేవారు రక్షణ స్థావరాలకు వెళ్ళారు. నది గట్టు వెంట, అంగడుల వద్ద ఇళ్లవెంట కాపలా కాస్తూ సైనికులు నిలబడ్డారు.

ప్రకటన

జి. పుల్లారెడ్డి నేతి మిఠాయి దుకాణములు, కర్నూలు హైదరాబాద్‌లలో మాత్రమే యున్నవి. పై పేరుతో ఇతర పట్టణములలో లేవు అని తెలుపుచున్నాము. గాన ప్రజలెల్లరు గమనించ కోరిక.

ఇట్లు మీ అభిమాని
జి. పుల్లారెడ్డి
నేతి మిఠాయి వ్యాపారము
H. O.: కర్నూలు BRANCH: హైదరాబాద్.

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

పేరొందిన అన్నమా హిమాలయన్ హెర్బ్స్ 1—1—61 పూర్ణిమనాడు రాత్రి తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశము, దగ్గు, సరిగా పూపిరాడక పోవటం మొదలైనవి వెంటనే నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot U.P.

ప్రకటన

యీ దిగువ షెడ్యూలులో వివరించిన యిల్లు అందుకు ఆశ్రితమైవున్న కాలిస్థలములు యిందు నా కక్షిదారుగారయిన శ్రీ పుచ్చలపాటి రామరాజుగారికి శాశ్వతపు కవులు హక్కులు గలవు. శ్రీ విజయనగరం రాజావారు సదరు యిల్లు నివేశనములను తే 15—12—1960దిని వేలంమూలంగా విక్రయించ బోవుచున్నారని నా కక్షియంటుకు తెలియవచ్చినది. సదరు వేలంలో కొనదలచు కొన్నవారు నా కక్షియంటుకుగల శాశ్వతపు కవులు హక్కులకు లోబడి మాత్రం కొనవలసివుంటుంది. యిందుకు వ్యతిరేకంగా జరిగించిన యెడల కొన్నవాండ్రు నష్టపోవుదురని యిందు మూలముగా ప్రకటించడ మయినది.

షెడ్యూలు:

శృంగవరపుకోట తాలూకా కొత్తవల్స గ్రామములో వుండుకున్నటువంటిన్ని పోలీసుహట్సు షెడుగలిగి నటువంటిన్ని యిల్లు అందుని ఆశ్రితయున్న కాలి నివేశవములకు హద్దులు.

1. తూ. పంచాయితీ రోడ్డు.
2. ద. మిండి చినబాబు, గవర పెంటయ్యగార్ల తాలుకు నివేశన స్థలం.
3. ప. విస్సకోట వరహాలు, నగరపు ఆదెమ్మగార్ల తాలుకు యిండ్లు.
4. ఉ. పంచాయితీ రోడ్డు.

పై హద్దులు మధ్యస్థమయిన యిల్లు నివేశన స్థలమునకు యీ ప్రకటన జారీచేయుడమయినది.

కె. వి. నరసింహం, అడ్వకేటు, చోడవరం, 6—12—60.

వేలం నోటీసు

'జిల్లాపరిషత్తు కార్యాలయం, ఏలూరు.

పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు యాజమాన్యమునకు పంతలో నే. 1—4—61నుండి 31—3—62 తేదీవరకు సుంకములు వసూలు చేసుకొను హక్కు, దీ. 23—1—61 తేదీనుండి 27—1—61 తేదీవరకుగల తేదీలలో బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులు, విధులను, పాటతేదీలను, స్థలములను పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు కార్యాలయమునందుగాని, పశ్చిమగోదావరి జిల్లాపరిషత్తు అసిస్టెంటు ఇంజనీరుగారి ఆఫీసులోగాని, లేక పశ్చిమగోదావరి జిల్లాపరిషత్తు రెవెన్యూ ఆఫీసరుగారి కార్యాలయమునందు కాని సెలవులేని దినాలైన ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం.) ఆదిల్ బేగ్, కార్యదర్శి.

వేలం ప్రకటన

గుంటూరు కాపురస్తులు తూనుగుంట్ల శ్రీలోక అప్పారావు వర్నేరాం తాలూకు ఆస్తులు ఈ క్రింది ట్రస్టీలవల్ల దీ 27—12—60 మధ్యాహ్నం 3 గంటల లగాయతు 7 గం. వరకు గుంటూరులో వేలం వేయబడును.

1. గుంటూరు నంగడిగుంటలో 1193 చ. ఆ. స్థలమున్ను యిందులోని డాబా పెంకుటి యిల్లున్ను.
2. డిటో — 253 చ. ఆ. దొడ్డిస్థలం.
3. డిటో గ్రామంలో భూమి య. 5—15
4. డి. గుంటూరు పర్చులు జిన్ అండ్ ప్రెస్ ఫ్యాక్టరీ లిమిటెడ్ గుంటూరులో షేరు 1.
5. శ్రీ కృష్ణా కాటన్ ప్రెస్ కంపెనీ లిమిటెడ్ గుంటూరు షేరు 1.

షరా: పాట పాడదలచినవారు ట్రస్టీలవద్ద రు. 1000—00 లు డిపాజిట్టుచేసి పాటలో పాల్గొనవలెను. తృప్తికరమైన పాట వచ్చిన యెడల ఆఖరు పాటదారుని పాట ఖాయపర్చబడును. పాట ఖాయపర్చిన నెలరోజుల లోగా మిగతాసొమ్ము చెల్లించి పాటదారు సొంతఖర్చులు మీద రిజిస్టరు చేయించుకొన వలెను. తృప్తికరమైన పాటరానిచో వేలం నిలుపుచేసి డిపాజిట్టు తిరిగి వాపసు చేయబడును.

ట్రస్టీలు:
1. పులికొండ వెంకట కృష్ణయ్య. రైసుమిల్ బజారు, గుంటూరు.
2. ఆకి క్రిష్ణయ్య. విజయవాడ—1.
3. కొల్లిపర శీతారామయ్య, ఏలూరు.

టెండరు నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానముల బస్ ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు, తిరుపతి.

ఈదిగువ బండ్లకు విడిభాగములున్ను, మెషినరి ఎక్విప్‌మెంటు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 28—12—60 లోగా చేరునట్లు దిగువ పంతకముదారులచే కోరబడుచున్నవి.

పెర్కిన్సు, ఇంటర్నేషనల్, హడ్సన్, బెడ్‌ఫోర్డు, ఫార్గో, స్టుడిబేకర్, లేలాండ్, డి. ఫార్మల్ 430 ట్రాక్టర్‌విల్లీస్ జీప్, ప్లైమత్, డీసెల్ ఇంజన్సురులు, మెర్సిడెస్‌బెంజ్, కోచిమెటీరియల్సు, ఆక్సెసరీసు,హార్డువేర్ సామగ్రి,మెషినరి.

టెండర్లు 28—12—60 సా. 4 గం. లకు తెరవబడును. టెండరు వివరములు ధరఖాస్తు మీద తిరుపతి, టి. టి. దేవస్థానముల ట్రాన్సుపోర్టు యింజనీరునుండి పొందవచ్చును.

(సం) సి. అన్నారావు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

విజయవాడ, డిసెంబరు 12:—

విజయవాడపట్టణ విశ్వకర్మయువజనసంఘ యాజమాన్యమున మాఘశుద్ధ త్రయోదశి మొదలు పూర్ణిమ వరకు (1961 జనవరి29, 30, 31) ఆది, సోమ, మంగళవారములయందు విజయవాడ శివాలయంవీధిలో అతివైభవోపేతముగా జరుపబడును.

శ్రీ శార్వరినామసంవత్సర
మార్గశిర బహుళ ఏకాదశి
1960 డిశంబర్ 14, బుధవారం
బహుళ ఏకాదశి రా: 3—20 వరకు
చిత్త రాత్రి 6—41 వరకు
వర్జ్యం:రాత్రి 12—4 నుండి 1—36 వరకు

ఆంధ్రప్రభ

1960 డిసెంబరు 14, బుధవారం

మాస్కో మహాసభ ప్రకటన

మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ పర్యవసానంగా వెలువడ్డ సుదీర్ఘ ప్రకటనను సాకల్యంగా పరిశీలిస్తే, కమ్యూనిస్టు ఉద్యమ భవితవ్యాన్ని గురించి రష్యా చైనాల మధ్య కలిగిన ఘర్షణలో, లోగడ మేము సూచించినట్టు, కడకు రష్యాదే పైచేయి అయిన సంగతి ధ్రువపడుతున్నది.

నేటి ప్రపంచపరిస్థితులలో, రష్యన్ విప్లవంనాటి హింసాత్మక పద్ధతులే అవలంబించవలసిన పని లేదనీ, అప్పటికీ ఇప్పటికీ పరిస్థితులు మారాయి గనుక, సాధనవిధానాలుకూడ మార్చుకుని లక్ష్యసిద్ధికై కృషి చెయ్యాలనీ క్రుశ్చేవ్ ఆధ్వర్యాన నేటి రష్యావాదం. కాని, పరిస్థితులమార్పు సంగీకరించక, చైనా పూర్వపు విప్లవ పద్ధతులే ఇప్పటికీ శరణ్యము లంటూ ఎక్కడలేని రాద్ధాంతం చేస్తున్నది.

ఇలా చెయ్యడంలో తాను కేవలం లెనిన్ ప్రవచనాలను తుచ తప్పకుండ పాటిస్తూ అతని అడుగుజాడల్లో నడుస్తున్నట్టు చైనాభావన. కాని, లెనిన్ చేసినది కొన్ని స్థూలనిర్దేశాలు మాత్రమేననీ, పరిస్థితులనుబట్టి జాగ్రత్తగా సమన్వయం చేసుకుని వాటిని అమలు జరపాలనీ క్రుశ్చేవ్‌వాదం.

ప్రపంచధోరణి ఇప్పుడు సోషలిజంకు అభిముఖంగా పోతున్నదనీ, ఇంపీరియలిజం విచ్ఛిన్నమై పోతున్నదనీ, సోషలిజంను అణచివేయగల శక్తి కేపిటలిజంకు క్షీణించిపోయిందనీ విశ్వసిస్తూ క్రుశ్చేవ్, కేపిటలిస్టు రాజ్యాలతో సహజీవనానికి సిద్ధపడుతున్నాడు. చైనా ఇదేమీ ఆమోదించక, ఇంపీరియలిజం, కేపిటలిజంలు పూర్వపు స్థితిలోనే ఇంకా ఉంటున్నాయని భావిస్తూ, వాటిని రూపుమాపడానికి యుద్ధాలూ, హింసాత్మక విప్లవాలూ ఇప్పటికీ కావలసినవేనని ఉద్ఘాటిస్తున్నది.

తా ననుసరించేది కమ్యూనిస్టు విధానమైనా, ఇతరములైన సోషలిస్టు విధానాలపట్ల క్రుశ్చేవ్‌కు కొంత సానుభూతి ఉన్నది. చైనా కది లేదు. కేపిటలిస్టులపట్ల ఎంత అసహనమో, ఇతర సోషలిస్టుల పట్ల కూడా అంత అసహనమే. సోషలిస్టు పద్ధతిని వరించిన భారతదేశం పట్ల రష్యాకున్న సద్భావం చైనాకు లేదు. లేదని ఇటీవలి ఘటనలు స్పష్టంగా రుజువు చేస్తూనే ఉన్నవి.

కారణం ఇదే: సోషలిస్టు ధోరణులు ఎక్కడ కనిపించినా ప్రపంచ పరిస్థితులలో వస్తున్న మార్పుకు చిహ్నంగా గుర్తించి క్రుశ్చేవ్ సంతోషిస్తున్నాడు. కమ్యూనిస్టు చైనా అలా గుర్తించక, విరోధివర్గంలోనే వాటిని జమకట్టి, తమ పచ్చి కమ్యూనిజం తప్ప తక్కినదంతా పనికి రానిదేయన్న ధోరణిలో వ్యవహరిస్తూ, ప్రపంచానికి విషమ సమస్యగా పరిణమిస్తున్నది.

యుద్ధం సర్వ వినాశ హేతువని గుర్తించిన క్రుశ్చేవ్, పంచశీలానుసరణం ఆవశ్యకమని భావిస్తున్నారు. కాని, ఆ పంచశీల సూత్రం భారతదేశంతో కలిసి తొలుత రూపొందించినది తానే అయినా, అందు తన కేట్టి విశ్వాసమూ లేదని తనచేష్టల ద్వారా చైనా రుజువుచేసుకున్నది.

క్రుశ్చేవ్ భావాలకు అనుగుణంగానే, మాస్కో ప్రకటన, ప్రపంచమంతటా సోషలిజం స్థాపించబడక, కొన్ని ప్రాంతాలలో కేపిటలిజం ఇంకా పాదుకొని ఉన్నప్పటికీ, నేటి పరిస్థితుల్లో సర్వవినాశహేతువైన యుద్ధాన్ని నివారించవచ్చునని ఉద్ఘాటిస్తున్నది. చైనాసిద్ధాంతం ప్రకారం, ప్రపంచమంతా సోషలిస్టు మయం- అనగా కమ్యూనిస్టు మయం - అయినప్పుడే యుద్ధాలనేవి లేకుండా పోవడం; అంతవరకూ ఉండి తీరవలసినవే!

అంతర్యుద్ధాలు లేకుండా వివిధ దేశాలలో శాంతిపూర్వకంగా సోషలిస్టు విప్లవం సాధించవచ్చుననికూడా పై ప్రకటన స్పష్టంచేసింది. అయితే, పీడకవర్గం హింసాత్మక చర్యలకు దిగినప్పుడు విప్లవంకూడా హింసాత్మక మయ్యే అవకాశం లేకపోలేదని సూచన చేసింది. బహుశః ఇది చైనా కమ్యూనిస్టులను కొంత తృప్తిపరచడానికి కావచ్చు. కాని, ప్రకటనలోని ఇతరాంశాలకు విధేయం కాగల ధోరణిలో చైనా ఉంటేగదా, ఈ ఒక్క అంశంతో తృప్తిచెందగల దనుకోడానికి!

చైనా అమలు జరుపుతున్న 'కమ్యూన్ల' పద్ధతినికూడా ప్రకటన విమర్శించింది. వివిధ దేశాలలోని కమ్యూనిస్టుపార్టీలు ఇతర సోషలిస్టు పార్టీలతో సహకరించాలని కోరింది. సోషలిస్టు విప్లవం బయటినుండి దిగుమతి కావలసినవస్తువు కాదంది. ఇవన్నీ చైనా విశ్వాసానికి పూర్తిగ వ్యతిరేకమైనవే.

అయితే, మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించ బడ్డట్టు చెప్పబడే ఈ ప్రకటన చైనా హృదయ పరివర్తనను సూచిస్తుందా, లేక 'ఆచారానికి ఆచారమే, వ్యభిచారానికి వ్యభిచారమే' అన్న లోకోక్తి ఇక్కడ వర్తిస్తుందా, అనే సంశయం కలగకపోదు. చైనా మాటలలో ఒకవేళ దానినిబట్టి కొంత మార్పు వచ్చినా అది చిత్తశుద్ధిపూర్వకమైనదని అనుకోడానికి వీలులేదు.

రష్యాలో మార్పుసుమాత్రం విశ్వసించవచ్చునా అని వితర్కించేవా రుండవచ్చు. కాని, క్రుశ్చేవ్ హయాము వచ్చిన నాటినుంచీకూడా రష్యా చింతన ధోరణి సుస్పష్టంగా మారింది. దానిని యథాతథంగా విశ్వసించి అతడు కోరే సహజీవన ప్రతిష్ఠాపనకు కృషిచెయ్యడంలోనే ప్రపంచానికి సుఖ ముంది. అలా కాదని, రష్యాను సైతం విశ్వసించకపోవడమే రష్యాతోటి సంప్రతింపులకు ప్రమాణంగా పెట్టుకుంటే, ప్రపంచానికి శాంతి దుష్ప్రాప్యమే అవుతుంది.

మాస్కో మహాసభ పర్యవసానంగా మన భారత కమ్యూనిస్టులలో ఎలాంటి మార్పు వచ్చేదీ చూడవలసిఉంది. భారతదేశంతో చైనా సరిహద్దుతగాదా పెట్టుకోడం ప్రపంచ కమ్యూనిస్టుల తీవ్ర విమర్శకు పాత్రమయింది. భారత కమ్యూనిస్టులు ఇక గోడమీది పిల్లివాటంగా ప్రవర్తించడం మాని, భారత ప్రభుత్వ విధానాన్ని హృదయ పూర్వకంగా బలపరుస్తూ, తమ దేశభక్తిని వెల్లడించుకోగలరని ఇకనైనా విశ్వసించ వచ్చునా?

హైదరాబాద్, డిసెంబరు 12:—

పార్లమెంటు సభ్యుడు శ్రీ జనార్దనరావ్ దేశాయ్, నేడుతనకుమార్తె కుమారి సవితాదేవిని, శ్రీ రామమోహన్‌రావు కిచ్చి వివాహ మహోత్సవం జరిపారు. ఉదయం ముహూర్తానికి, రాత్రి విందుకు రాష్ట్ర మంత్రులు, తదితర ప్రముఖులు హాజరైనారు.

దేశీయ వైద్య పద్ధతుల అభివృద్ధికి రు. 28 లక్షలు

రాష్ట్ర తృతీయ ప్రణాళికలో కేటాయింపు

(మన విలేఖరి) హైదరాబాదు, డిసెంబరు 13:—

దేశీయ వైద్య పద్ధతుల అభివృద్ధికి అనువుగా రాష్ట్ర తృతీయ ప్రణాళికలో రు. 28 లక్షలు కేటాయించడం జరిగింది.

ఈ అభివృద్ధి కార్యక్రమాలలో క్రింది పనులు ఉన్నవి: నగరంలోని నిజామియా టిబ్బియా కాలేజీ, ఆసుపత్రి, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, ఆసుపత్రి విస్తరణలు, ఆంధ్ర ప్రాంతంలో ఒక ఓషధుల తోటను నెలకొల్పడం, తెలంగాణాలో ఉన్న తోటను అభివృద్ధి పర్చడం.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రస్తుతం ఉన్న ఆయుర్వేద, యునానీ డిస్పెన్సరీలను ఒకవైపు అభివృద్ధి పరుస్తూనే, తృతీయ ప్రణాళికలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో మూడేసి వంతున యునానీ, ఆయుర్వేద డిస్పెన్సరీలను నెలకొల్పదలిచారు.

యునానీ, ఆయుర్వేద ఫార్మసీల అభివృద్ధికి, దేశీయ వైద్యశాఖ స్థాయి పెంపుదలకూ, హోమియోపతి, ప్రకృతి వైద్య సంస్థల అభివృద్ధికీ ఉద్దేశించిన ఇతర స్కీములు కూడా ఈ కార్యక్రమంలో ఉంటవి.

ఇరాన్‌లో భారత రాయబారి

మీర్జా రషీద్ ఆలీ నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 12:—

విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, స్వాగతోద్యోగి అయిన మీర్జా రషీద్ ఆలీ బయాగును ఇరాన్‌లో భారత రాయబారిగా నియమించడం జరిగింది. 1961 ఏప్రిల్‌లో ఆయన యీ కొత్త పదవిని స్వీకరించవచ్చును.

గాంధీ లేఖాసంపుటం

ఢిల్లీ, డిసెంబర్ 12:—

మహాత్మాగాంధీ వ్రాసిన 40,000 లేఖలను గాంధీ స్మారకసంస్థ సేకరించింది. అన్నిలేఖలు మైక్రో—ఫిల్ము చేయబడుతున్నవి. ఇంకా ఎక్కువగా సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నవి.

ప్రారంభంలో సేకరించిన కొన్ని ప్రముఖ లేఖలను సబర్మతి ఆశ్రమంలో ప్రదర్శించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఒకటి, మహాత్ముడు ప్రథమ సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించిన బీహార్‌లోని చంపారన్ జిల్లాలో ఒకటి మ్యూజియములను తెరవదలిచారు. వాటిలో గాంధీజీ వాడిన వస్తువులు, వారి రచనలు, కొన్నిలేఖలు ప్రదర్శిస్తారు.

స్మారకసంస్థ ఫిల్ముశాఖ 20 వేల అడుగులకుపైగా ఉండే మహాత్ముని జీవితానికి సంబంధించిన ఒక సమగ్రమైన ఫిల్మును తయారు చేస్తున్నది.

సైగాన్, డిసెంబరు 12:—

మధ్య వియెట్‌నామ్‌లో జరిగిన హత్యాకాండలో 72 మంది వియత్‌నామ్ తిరుగుబాటుదారులుహత్యచేయబడినట్లు నేడుప్రకటించబడింది.

దాద్రా, నగర్ హవేలీలలో పరిపాలనా సంస్కరణలు

భారతీయోద్యోగి సిఫార్సులు నెహ్రూచే లోకసభకు సమర్పణ

న్యూఢిల్లీ, డిశంబరు 13:—

దాద్రానగర్, హవేలీలలో ప్రవేశపెట్టదగు పరిపాలనా స్వరూపంపై ఆ ప్రాంతాల ప్రస్తుత పరిపాలనాపద్ధతిని పరిశీలించిన భారతీయోద్యోగి కొన్ని సిఫార్సులను చేశారు. ఆ సిఫార్సులను ప్రధాని నెహ్రూ నేడు లోకసభ ముందుంచారు.

ప్రజా ప్రతినిధులతో కూడిన పరిపాలనాధికారాలు, శాసనాధికారాలు గల ఒక మండలిని స్థాపించడము, పరిపాలనా బాధ్యతలను నిర్వహించడానికై తగిన అధికారాలతో కూడిన ఒక ఉద్యోగిని నియమించడము, క్రమేపీ భారతీయ చట్టాలను వర్తింపచేయడము — భారతీయోద్యోగి చేసిన సిఫార్సులలో ప్రధానమైనవి. దాద్రా నగర్ హవేలీల పరిపాలనకై ఏర్పాటు చేయబడగల ప్రజాప్రతినిధుల మండలి, తాను స్వయంగా కాని, లేక పరిపాలనాధికారిసలహాపై కాని, వివిధ విషయాలపై చట్టాలు చేస్తుంది. ఆ ప్రాంతాల పరిపాలనకు, అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందించడము, బడ్జెట్‌ను ఆమోదించడము, ఉన్నతోద్యోగుల నియామకము, తదితర బాధ్యతలను, ఈ ప్రతినిధుల మండలి నిర్వహిస్తుంది. 2,500 కాని, అంతకు తక్కువ కాని జనాభాగల పంచాయతీ నుంచి ఒక సభ్యుడు, ఇతర పంచాయతీలో ఒక్కొక్క పంచాయతీనుంచి ఇరువురు సభ్యులు, ఈ ప్రతినిధుల మండలికి ఎన్నుకోబడుతారు. ప్రస్తుతం పరిపాలనా బాధ్యతలను నిర్వహిస్తున్న ఉద్యోగి స్థానంలోను, నిర్వాహకోద్యోగి వ్యవహరిస్తున్న సలహాదారు స్థానంలోను తగిన అధికారాలతో కూడిన ఒకే ఉద్యోగిని నియమించాలి. ఈ పరిపాలనాధికారి అభివృద్ధి, ప్లానింగు ఉద్యోగి ప్రజా ప్రతినిధుల మండలిలో ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా ఉంటారు. వీరికి వోటింగు హక్కుమాత్రం ఉండదు.

భారతీయోద్యోగి తన నివేదికలో ఇంకా ఈ క్రింది విషయాలను తెలిపారు: "దాద్రానగర్ హవేలీలను ఇండియన్ యూనియన్‌లో చేర్చాలని అక్కడి ప్రజలు ఎంతో ఆత్రత పడుతున్నారు. హేగ్ కోర్టు తీర్పుల తదనంతరం కూడా ఈ విలీనీకరణ జరగకుండా ఉండడానికి కారణమేమిటో ఆ ప్రాంతాల ప్రజలు అవగతం చేసుకొనలేక ఆశ్చర్యపడుతున్నారు. పోర్చుగల్ పరిపాలకుల దురంతాలను వారు ఇప్పటికీ విస్మరించలేకుండాఉన్నారు.

రాష్ట్రాల ప్రాథమిక విద్యాచట్టాలు

రాజ్యసభలో విద్యామంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 13:—

ఢిల్లీ ప్రాథమిక విద్యాచట్టం, నమూనాగా రాష్ట్రాలలోని ప్రాథమిక విద్యా చట్టాలను సవరించమనీ, అవసరమైతే మార్చమనీ సలహా ఇస్తూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నేడు రాజ్యసభలో చెప్పారు. ఆంధ్రప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు ప్రాథమిక విద్యా చట్టాలను రూపొందించినవి. మైసూరు ప్రభుత్వం శాసనం తయారు చేస్తున్నదనీ, ఇతర రాష్ట్రాలు త్వరలో చట్టాలు చేస్తామని వ్రాసినట్లుగా కూడా విద్యామంత్రి నేటి సభలో చెప్పారు.

రాజాజీ జన్మదినోత్సవం

రేపల్లె, డిసెంబరు 11:—

రేపల్లె తాలూకా స్వతంత్రపార్టీ ఆధ్వర్యమున రాజాజీజన్మదినోత్సవం శ్రీ వేదాంతం లక్ష్మీపతిగారి అధ్యక్షతన జరుపబడినది. ప్రథమమున వ్యవసాయకూలీ సంఘసేవకులు శ్రీ మంద్ర డబ్బీగారు పతాకారోహణగావించిరి. శ్రీవేమూరి వెంకటేశ్వర్లుగారు శ్రీ కె. వి. కృష్ణయ్య గారు డాక్టరు శ్రీ కృష్ణారావుగారలు రాజాజీయొక్క దేశసేవను త్యాగనిరతిని ప్రతిభా విశేషమును పరిపాలనా దక్షతను కొనియాడారు.

పిదప తాలూకా స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ వెనిగళ్ళ సుబ్బయ్యగారు సభకరుదెంచిన వారందరికి అభి వందనములు చెప్పారు.

కాంగోకు సమితి సహాయనిధి నిలిపివేత

ఈ నిధిని బాధితుల సహాయానికి వినియోగించాలని శ్రీ దయాళ్ సూచన

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 13—

తన పట్ల కాంగోప్రభుత్వ వైఖరి స్పష్టీకరించబడే వరకు, కాంగోకు ఇవ్వబడుతున్న 30 లక్షల డాలర్ల సాంకేతిక సహాయాన్ని తాత్కాలికంగా నిలుపు చేయవలసిందిగా మిత్రరాజ్యసమితి నేడు ఆదేశించింది.

సమితి ఈ ఉత్తర్వు నివ్వడంతో, కాంగో సేనల శిక్షణా కార్యక్రమానికి కేటాయించబడిన ఈ మొత్తం కాంగోకు సరఫరా చేయడం కూడా నిలుపుచేయబడింది.

తనపైనే ఎదురు తిరుగుతున్న కాంగో సేనల శిక్షణా కార్యక్రమాలకు ధన సహాయం చేయడం సముచితం కాదని సమితి భావిస్తున్నట్లు తెలియ వస్తున్నది. సమితి సూత్రాలతో సహకరించ గలనని కాంగో ప్రభుత్వం బుజువు పరుచుకునేటంత వరకు, సేనల శిక్షణకై సమితి కేటాయించిన ఈ ధనం కాంగోకు ఇవ్వకుండా నిలుపుచేయబడుతుంది.

తన సేనలకు జీతాలివ్వడానికి సమితి ధనం అవసరం లేదని కర్నల్ మొబుటూ ఇటీవల అనేక ప్రకటనలు చేసాడు.

ఈ సంవత్సరాంతం వరకు కాంగో సేనల శిక్షణా కార్యక్రమాలకై కేటాయించబడిన ఈ ధనాన్ని బాధితుల సహాయ కార్యక్రమాలకై వినియోగించాలని సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ శ్రీ రాజేశ్వర్‌దయాళ్ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఆహార కొరతవల్ల ప్రతినిత్యం 200 మంది మరణిస్తున్న కాసై రాష్ట్రంలో సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి ఒకజీవకారుణ్య సంఘాన్ని పంపించాలని కూడా శ్రీ రాజేశ్వర్ దయాళ్ సూచించారు. 300000 మంది కాందిశీకులకు ఆహారధాన్యాలను విమానాల ద్వారా చేరవేయడానికి ప్రత్యేక ఏర్పాట్లుచేయడానికి యత్నిస్తున్నానని కూడా శ్రీ రాజేశ్వర్‌దయాళ్ అన్నారు.

కసావుబూ, మొబుటూ సంప్రతింపులకు అవకాశాలు

జనవరి ఒకటినుంచి కాంగో కమీషనర్ల మండలిని తాత్కాలిక ప్రభుత్వంగా మార్చడానికి కర్నల్‌మొబుటూ చేసిననిర్ణయంపై, ప్రెసిడెంట్ కసావుబూ, కర్నల్ మొబుటూలు త్వరలోనే సంప్రతింపులు ప్రారంభించే అవకాశా లున్నవని తెలియవస్తున్నది. పదవీచ్యుతుడైన ప్రధాని పాట్రిస్ లుముంబాస్థానే ప్రెసిడెంట్ కసావుబూ నియమించిన జోసెప్ ఇలియో మంత్రివర్గంపై కర్నల్ మొబుటూ విస్పష్టవైఖరి తెలుసుకోడానికి శ్రీ కసావుబూ ఈ సంప్రతింపుల సందర్భంలో యత్నించ గలరట. కర్నల్ మొబుటూ తన సైనిక పరిపాలనను ఈ సంవత్సరాంతంలో రద్దు పరచ గలరని లోగడ ప్రకటించిఉన్న కారణాన సైనిక పరిపాలనను రద్దుచేసిన తరువాత ఆయన తన మంత్రివర్గానికి స్థానం కల్పించ గలరని శ్రీ ఇలియో ఆశించారు. కాని భవిష్యత్తులో కాంగోలో ఎట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న విషయంలో కర్నల్ మొబుటూ పథకాలు ఇప్పుడు తేలనే ఉన్నవి.

ఈ పరిణామాల కారణంగా, కర్నల్ మొబుటూ కసావుబులు కాంగో భవితవ్యానికి ఏవిధంగా రూపురేఖలు దిద్దగలరో చూడడానికి ఇక్కడి పరిశీలకులు ఆతురపడుతున్నారు.

ఇది ఇలా ఉండగా కాటంగాలోని ఉత్తరమైన పార్టీలలో ఒకటైన బాలుబా పార్టీ నాయకుడూ జేసన్ సెండ్వే నేడు ఒక విముక్తి ఉద్యమాన్ని ప్రారంభం చేశారు. కాటంగా ప్రెసిడెంట్ షోంబీ రాజకీయ ప్రత్యర్థు లందరిలోకి అగ్రగణ్యుడు సెండ్వే.

కలకత్తాలో ఆఫ్రికన్ విద్యార్థుల ప్రదర్శనలు

అమెరికా, బెల్జియన్ కాన్సలేట్ కార్యాలయాలముందు

కలకత్తా, డిసెంబరు 12.—

ఇక్కడ ముప్ఫైమంది ఆఫ్రికన్ విద్యార్థులు 'కాంగోకు విముక్తి నివ్వండి', అని నినాదాలు చేస్తూ అమెరికా, బెల్జియం కాన్సలేట్ జనరల్ కార్యాలయాలవద్దకు వెళ్లి ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు.

తనదళాన్ని ఉపసంహరించడానికి గినియా నిర్ణయం

మిత్రరాజ్య సమితి, న్యూయార్క్, డిసెంబర్ 12:—

కాంగోలోని సమితి సేనలనుంచి గినియా తన దళాలను ఉపసంహరించుకో గలదని,గినియా ప్రతినిధి శ్రీ ఇస్మాయిల్ టూరే నేడు భద్రతా సంఘంలో ప్రకటించారు. గినియాదళం సత్వర ఉపసంహరణకు ఏర్పాట్లు చేయడానికి సమితిని కోరవలసిందిగా ప్రెసిడెంట్ సీకో టూరే తనకు తంతివార్త పంపడని కూడా గినియా ప్రతినిధి అన్నాడు.

భద్రతాసంఘం చర్చకు యుగోస్లేవియా విదేశాంగ మంత్రి హాజరు

మిత్రరాజ్య సమితి, న్యూయార్క్, డిసెంబర్ 12:—

భద్రతా సంఘంలో కాంగోపై జరిగిన చర్చకు యుగోస్లేవియా విదేశాంగమంత్రి కోకా పోపోవిక్ నేడు హాజరైనారు. యుగోస్లేవియాకు భద్రతా సంఘంలో సభ్యత్వం లేకపోయినప్పటికీ, వోటింగు హక్కు లేకుండా చర్చలో పాల్గొనడానికి అనుమతించవలసిందిగా తాను భద్రతా సంఘాన్ని అభ్యర్థించింది.

శ్రీమతి బండారనాయకేకు శ్రీ ఎన్‌క్రుమా లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:—

కాంగోలోని సమితి సేనలనుంచి తన దళాలను ఉపసంహరించడానికి సింహళ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని పునః పరిశీలించ వలసిందిగా కోరుతూ ఘనా ప్రెసిడెంట్ శ్రీ యన్‌క్రుమా సింహళ ప్రధాన మంత్రికి ఒక సందేశం పంపినట్లు నేడు ప్రధాని నెహ్రూకు తెలియ జేశారు. శ్రీ ఎన్‌క్రుమా, తాను సింహళ ప్రధాన మంత్రికి పంపిన సందేశంతాలూకు ఒక ప్రతిని శ్రీ నెహ్రూకు కూడా అందజేశారు.

ఇండియా వైదేశిక నీతి

బద్రూకా వాణిజ్య కళాశాలలో ప్రొఫెసర్ రాజగోపాలన్ వివరణ

హైదరాబాద్, డిసెంబరు 13—

ఉస్మానియా యూనివర్శిటీ రాజకీయ శాస్త్ర శాఖ ప్రధానాధ్యాపకులు శ్రీ పి. వి. రాజగోపాలన్ ఆదివారంనాడు బద్రూకా వాణిజ్య కళాశాల విద్యార్థుల సభలో 'ప్రపంచ రాజకీయాలలో ఇండియా' అన్న విషయంపై ఉపన్యసిస్తూ ఇండియా విదేశాంగ విధానం విజ్ఞాన చోదితమైన ప్రయోజనాలతో రూపొందించబడినదని వివరించారు. సాంస్కృతిక విముక్తి, భావైక్యత, జాతీయ స్వాతంత్ర్యం, ఆత్మ గౌరవమూ, ఇండియా విదేశాంగ విధానం ప్రధానలక్ష్యాలని ఆయన వివరించారు.

రాజకీయబాధితుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

లోక్‌సభలో చర్చించాలని స్పీకర్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:—

రాజకీయ బాధితుల పిల్లలకు విద్యాసౌకర్యాలు, ఏర్పాటుచేసే సమస్యపై లోక్‌సభ అరగంటసేపు చర్చ జరపనున్నది.

రాజకీయ బాధితుల పిల్లలకు విద్యా సౌకర్యాలు సంతృప్తికరంగా కలిగించక పోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి చేసిన ప్రకటనపై లోక్‌సభలో పలువురు సభ్యులు అసంతృప్తి ప్రకటించిన కారణంగా ఈ సమస్యపై ఒక అరగంటసేపు చర్చ జరుప వలసిందిగా స్పీకర్ కోరారు.

ఆషామాషీ

'మూడ్'కోసం రగడ

మూడ్ కుదరడంలేదు — మూడ్ సరిగ్గా లేదు. . . మూడ్‌రాందే ఏం చెయ్యమంటావు ?.. —ఇలాటి మాటలు తరుచు వింటూవుంటాం. చాలామందికి అవసరమైన పని ఎగగొట్టడానికీ, అసమర్థతను దాచిపెట్టుకోవడానికీ, ఈ 'మూడ్' అనే పదం ఒకటి వచ్చి అడ్డుపడుతోంది.

ఆదేదో దైవదత్తంగా రావలసిన వరమనీ, దానికోసం ఎదురు చూస్తున్నామనీ, అది వస్తే చిటికెలో అనుకున్న పని అయిపోతుందనీ చాలా మంది అభిప్రాయం.

వెనుకటికి ఒక పత్రికాధిపతి వుండేవాడు. సంపాదకీయం రావడానికి ఉదయం ఏడుగంటల నుంచీ ప్రయత్నిస్తూ వుండేవాడు. ఈ లోగా ఎవరైనా మాట్లాడడానికి వెడితే — 'అబ్బబ్బా, నా 'మూడ్' అంతా చెడగొట్టేశారు.. ఆన బత్తణ్ణి ఎందుకు రానిచ్చారు లోపలికి ? ఇవ్వాళ సంపాదకీయం ఎవరైనా వ్రాసుకోవలసిందే '— అని లేచిపోయేవాడు.

అలా నెలలో ఇరవై రోజులు ఆయన 'మూడ్' అందని వస్తువైపోతూ వుండేది. ఆది కనిపెట్టాడు ప్రొప్రయిటర్.జీతంకోసం కబురంపిన రోజున "నా మూడ్ సరిగ్గా లేదని చెప్పు"— అని కబురు పంపాడు. అలా నాలుగుసార్లు తిప్పాడు యజమాని.

సంపాదకునికి కోపం వచ్చింది. 'జీతమివ్వడానికి మూడ్ ఏమిటి? నోట్లు లెక్కపెట్టడం చేత కాదా, ఇవ్వడం చేతకాదా?' అని కేకలు పెట్టాడు.

యజమాని అది విని "పది పీలికలు వ్రాసి పారేసేందుకే మీకు 'మూడ్' కుదరకపోతే అయిదు వందల నోట్లు — ఉచితంగా మీ కివ్వాలంటే నా కెంత మూడ్ రావాలి? అక్కడికీ మనదేశంలో పూర్వం జన్మించిన దాతలు — శిబి, దధీచి, కర్ణుడు వగైరా లందర్నీ తలుచుకొన్నా. అయినా అయిదొందలు దానంచేసే మూడ్ రాలేదు....ఏం చెయ్యను చెప్పండి. ఆలాటి దాతృత్వం నాలో మేల్కొగానే మీకు పిలిచి ఇచ్చేస్తా డబ్బు' అన్నాడాయన.

బుర్రలోనుంచి 'జల'

డబ్బు పోతోందని తెలిసిన తర్వాత కొంచెం కొంచెంగా 'మూడ్' బయలుదేరిం దాయనలో నుంచి. సంసారం డబ్బు లేకుండా ఈడడం కష్టమని గ్రహించిన తర్వాత ఆయన బుర్రలోనుంచి కొంచెం 'జల' పడటం ప్రారంభించింది, సీసాలో సీపురుపుల్ల ముంచి బొట్టుబొట్టే శివలింగానికి అభిషేకం చేసినట్లుగా.

మరి కొందరికి 'మూడ్' అసలు అర్థించినా రాదు — ప్రార్థించినారాదు. కాని మూడ్ తెచ్చుకోవాలి. — ఏదోపని చెయ్యాలి. అందుకని 'మూడ్' కోసం ప్రయత్నిస్తున్నట్టు నటిస్తూ వుంటారు.

కలం వెనుకభాగం నోటకు ఆనించి వుంచుతారు కాసేపు. . . క్రింద పెదవి బిగించి వుంచుతారు కాసేపు.. ఎడంచెవి తమ్మె చేతపట్టుకొని గుంజుకొంటారు కాసేపు.. కలం బల్లమీద పెట్టి చిటికెలు వేస్తారు మరి కొంచెంసేపు. .

అప్పుడు కాగితం కలం తీస్తారు. 'జాం' అని వ్రాస్తారు లోక మూలం. మళ్లీ మెదడు ఆగిపోతుంది. . అరచేత్తో ముచ్చిలిగుంటలో రెండు దెబ్బలువేసి చూస్తారు. . . డబ్బాలో అడుగున కాస్త పంచదారో, ఏదో అంటుకుపోయివుంటే— దానికోసం ఇల్లాలు డబ్బాను మొట్టినట్లు, నేలకేసి కొట్టినట్టు — ఆ బుర్రను కొట్టుకొంటారు.

టేబుల్‌క్లాత్ డిజైన్...

కొట్టగా, కొట్టగా, వ్రాయతలచిన వ్యాసానికి హెడ్డింగు వస్తుంది. అది కాగితంమీద పడుతుంది. . కొందరు 'హెడ్డింగు' అక్షరాలతోనే, టేబుల్ క్లాతుల డిజైన్లు, పిల్లో కవర్ల డిజైన్లు అల్లుతారు. మొదట్లో హెడ్డింగు, తర్వాత ఇంకో హెడ్డింగు ఇది బాగుందో, అది బాగుందో తేలక ఈ రెండిటికీ మధ్య, చివర్ల కలుపుతూ, మొదళ్ళ చేరుపుతూ ఆదోరకం డిజైనులోకి తెస్తారు.

ఆ డిజైను పూర్తికాగానే ఆ కాగితం చింపి, వుండచుట్టి నేలమీద గిరాటేసి, మళ్లీ చేతులు సవరించుకొని, మీసపుసున్ని వుండలు తిప్పవాడి లాగా, మీసాలు దులుపుకొని, క్రాపు పైకి తోసుకొని, పునఃప్రారంభం చేస్తారు.

పిల్లకు మూడ్ కుదిరేసరికి ఒక్కొక్కప్పుడు 'డేట్' మారిపోతూ వుండటం కూడా కద్దు. అయినా, "ఆరంభించరు నీచమానవులు" అన్న సామెతలో పడటమిష్టంలేక, 'ఆరంభించి పరిత్యజింతురు' అనే అపవాదుకు లోనుకాలేక ఆధీరుల్ అనిపించుకోవాలని, "ప్రారబ్ధార్థము ఉజ్జగింపరుగదా ప్రజ్ఞానిధుల్‌గా పునన్" అనిపించుకోవడానికి ప్రయత్నిస్తూ వుంటారు.

పైన చెప్పినట్లు వీరుకూడా తమ కార్యసాధనలో ఏ ఇతర విషయాన్నీ ఆలోచించరు. టైం ఎంత అయిందో వారి కక్కరలేదు. వ్రాత ఎప్పటికి పూర్తికావాలో వారి కక్కరలేదు. . . . బుర్ర సాదరనం అనిపించుకోవాలనే ఉబలాటం అంతకన్నాలేదు. — వారికి కావలసింది—మూడే.

వెనకటికి మా బంధువుల్లో ఒకాయన వుండేవాడు. ఆయన ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూనే వుండేవాడు. ఎవరు పలకరించినా కోపం వచ్చేది. ధైర్యంచేసి ఎవరన్నా 'ఏం అలా వున్నావు ?' అంటే. . .

"ఈ మూడ్‌లో ఇంతకన్నా బాగుండటమెలా సాధ్యం" అని ఎదురుప్రశ్న వేసేవాడు.

"పోనీ ఏమిటో నీ ఆలోచన మాకూ చెప్పరాదా ?' అంటే ముందు మూడ్ బాగుపడలా! బాగుపడితే నేనే చెపుతాను ' అనేవాడు.

మూడురోజులు ఒకటే 'మూడ్'

ఒకసారి నా మిత్రుడొకడు వచ్చి చెప్పాడు: "ఈమధ్య ఒక ఫార్సు జరిగింది చెప్పనా! చెపుతావిను. ఏదో అనుకోకుండా, ఒకరోజు ప్రొద్దున స్నానంచేసి ఒళ్ళు తుడుచు కొంటుండగా ఒక గమ్మత్తు మూడ్ వచ్చింది. ఏమీ తోచలేదు. వెంటనే వచ్చిన పూహాలన్నీ వ్రాసేశా!" అని ఒక కట్ట కాగితాలు అక్కడ పెట్టాడు.

"ఇదేమిటి ఇన్ని కాగితాలు వ్రాశావు" అంటే.

"ఏం చెయ్యను. . . ఆ మూడ్ ఆరురోజులదాకా అలాగే వుంది. అంతవరకూ వ్రాస్తే ఇంత కట్ట అయింది" అన్నాడు.

"నీ యిల్లు బంగారంగాను, ఇంతింత పెద్ద 'మూడ్సు' రానిస్తే ఎలా ? ప్రపంచం భరించవద్దు' అన్నాను.

అతగాడు నవ్వి "ఇదో మూడా ? వెనుకటి కవులకి వస్తే, రెండు మూడు సంవత్సరాలుండేదిట. — లేకపోతే అంతంత గ్రంథాలెలా వ్రాసేవారు ?' అని పోట్లాడాడు.

'అదిసరే! ఇంటికి వెళ్లి మళ్లీ ఏం మూడ్ వస్తుందో' అని బతిమాలి పంపాను.

జాలీ మూడ్: గ్లూమీ మూడ్

మే మెరుగున్నారయన ఒకరున్నారు. ఆయనకు ఎప్పుడూ రెండురకాల మూడ్సు వస్తూవుండేవి. ఒకటి "జాలీమూడ్" రెండోది "గ్లూమీ మూడ్" డబ్బు వున్నంతసేపు మొదటి మూడ్— అయిపోతే రెండోది.

ఆ గ్లూమీ మూడ్‌లో పిల్లలు పలకరించినా కొట్టేవాడు. భార్య పలకరిస్తే కసిరిపోయేవాడు. ఖర్మంచాలక ఏ పాలమనిషో బాకీ అడగడానికి వస్తే, మాట్లాడకుండా అలాగే కూర్చునేవాడు.

"ఏమండీ అయ్యా పలకరేం ? డబ్బు ఇప్పించండి" అని అది అడిగితే

"అబ్బబ్బ! పూరుకో ఇప్పుడు బొత్తిగా బాగులేదు ' అనేవాడు.

ఆ పాలమనిషికి అర్థమయ్యేదికాదు. ఆయన భార్యవంక చూసి "ఏమిటమ్మా ఆయనగారనేది" అని ప్రశ్నించేది.

ఆ విడమాత్రం ఏం చెపుతుంది. చెప్పకపోతే తప్పదాయె. అందుకని "వారి మనస్సు ఇవ్వాళేం బాగాలేదుట" అనేది.

ఆపాలమనిషి పూరుకోకుండా "మనసు బాగుల్లా! మనిషి బాగానే వున్నార్" అనేది.

దాంతో ఆయన కోపమొచ్చేది. ఆ కోపం భార్యమీద చూపిస్తూ "సరిగ్గా చెప్పి పంపించలేవు" అనేవాడు.

మనసు సరిచేసుకొంటున్నారు

"సరిగ్గానే చెపుతున్నా. . . ఇదుగో అమ్మాయి, వారీపూట ఏమీ ఆలోచించరు. మనసు సరిచేసుకొంటున్నారు" అనేది ఆయన భార్య.

"అదేమిటమ్మా తల్లీ! ఆయస్సిట్లా వదిలిపెట్టేస్తే, బుర్ర చెప్పునా చెడిపోరూ — ఏదో మాట్లాడిస్తూ వుండాలిగాని. — అయినా నా డబ్బు నా కివ్వండి. . రేపటికి సిచ్చే ఎత్తుతుందో, వెర్రే ఎత్తుతుందో" నేదా అమ్మాయి.

ఇలా కొందరు బాకీలనుంచి తప్పించుకోవడానికి, బాధ్యతల్లోనుంచి తప్పించుకోవడానికి మూడ్ బాగాలేదు" అని సాకు చెపుతూవుంటారు.

—రావూరు



డబ్బడిగితే "మూడ్" అంటా డేమిటమ్మా

మణిపూర్ ప్రత్యేక ప్రతిపత్తికి నెహ్రూ హామీ

—:x:—

స్వయం పరిపాలన పద్ధతిపై కొన్ని మార్పులు ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 13:— స్థానిక స్వయంపరిపాలనా విధాన సూత్రాల ప్రాతిపదికపై మణిపూర్ ప్రాంత పరిపాలనలో కొన్ని మార్పులను ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తూ ఉందని ప్రధాని నెహ్రూ నిన్న వెల్లడిచేశారు.

మణిపూర్‌నుండి వచ్చిన ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ మణిపూర్‌ప్రాంత ప్రత్యేకతను ఇప్పటిలాగే నిలబెట్టగలమని, ఆప్రాంత భాష, సంస్కృతుల అభివృద్ధికి సహాయం అందించేస్తామని శ్రీ నెహ్రూ హామీ యిచ్చారు. ప్రధాని నెహ్రూతోఅరగంట సేపు మణిపూర్ ప్రతినిధుల వర్గం చర్చలు జరిపారు.

మొత్తం ఎనిమిదిమంది సభ్యులున్న ఈ ప్రతినిధి వర్గంలో అన్ని పార్టీలకు చెందినవారు ఉన్నారు. కాంగ్రెసు సభ్యుడు శ్రీ యల్. జె. సింగు ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వంవహించారు.

స్థానిక స్వయం పరిపాలనా విధానాన్ని అనుసరించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంస్కరణలను ప్రతినిధివర్గానికి శ్రీ నెహ్రూ వివరించారని తెలుస్తున్నది. సరిహద్దు ప్రాంతంలోని గిరిజన ప్రజలు పరిపాలనలో తమకు ఎక్కువ ప్రాతినిధ్యం కావాలన్నకోర్కెపట్ల తనకుసానుభూతికల దన్నారు.

మణిపూర్ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా పరిగణించాలని వీరు కోరలేదు. కాని పూర్వం ఉన్న 'సి' తరగతిరాష్ట్ర హోదాను మణిపూర్ రాష్ట్రానికి యివ్వాలని ప్రధాని నెహ్రూకు వీరు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

1962 జనరల్ ఎన్నికలకు ముందే మణిపూర్ పరిపాలనా విధానంలో ముఖ్యమైన మార్పులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

జీవహింసపై ధర్మసందేహాలు!

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:— లోక్‌సభలో నిన్న జీవహింస నిషేధం బిల్లుపై చర్చజరిగినసందర్భంలో పలువురు సభ్యులు వింతవింతసందేహాలు వెలిబుచ్చారు. బండిని వేగంగా పరుగెత్తించడానికి ఎద్దుతోక మెలివేస్తే అది నేరం క్రిందికి వస్తుందా అని ఒక సభ్యుడు ప్రశ్నించాడు. చట్టాల ద్వారా మనుష్యులలో దయ కలిగించలేమని సభ్యుడు శ్రీ జైపాల్‌సింగ్ అన్నాడు. మొక్కలూ, చెట్లూ కూడా జీవంగలవే కాబట్టి జీవహింసను నిషేధిస్తే మనం హిమాలయాలకువెళ్ళి కేవలంగా వాయుభక్షకులమై ఋషులవలె కాలం గడపవలసి వస్తుందని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ మహమ్మద్ ఇమాం అన్నాడు. డాక్టర్ జి. ఎస్. మెల్‌కోటే శాకాహారాన్ని గూర్చి తన సిద్ధాంతం చెప్పారు. జంతువులన్నిటినీ రెండు భాగాలుగా విభజించి, 'పగటి జంతువులు', 'రాత్రి జంతువులు' అని పిలవవచ్చునని, పగటి జంతువులు కేవలంగా శాకాహారులవుతే, రాత్రి జంతువులు శాకేతరాహారులని ఆయన అన్నారు. చీమలనూ, దోమలనూ, నల్లులనూ చంపడం కూడా నేరం క్రిందికివస్తుందా అని శ్రీ అమ్‌జాద్‌ఆలీ ప్రశ్నించారు.

భారీ విద్యుత్ పరికరాలు

(1 వ పేజీ తరువాయి)

వన రాజ్యాంగనిర్మాతలు గ్రహించారని శ్రీ లచ్చన్న ఈ సందర్భంలో అన్నారు.

అయితే యీ పరిస్థితులలో భారత ప్రభుత్వం ఇటీవల చేసిన కొన్నినిర్ణయాలు విరుద్ధంగా ఉన్నవని, అధికారపత్రాల నుంచి కులం నిరూపించే 'కాలమ్ను' తొలగించివేయమని కేంద్రం రాష్ట్రాలకు ఒక సర్క్యులర్ పంపినదని ఆయన చెప్పారు. ఇవి వెనుకబడిన తరగతులవారికి న్యాయబద్ధంగా వున్న రిజర్వేషన్లను, స్కాలర్‌షిప్పులను లేకుండా చేయటానికి ఉద్దేశించబడినవని శ్రీ లచ్చన్న విమర్శించారు. వెనుకబడిన తరగతులవారికి స్కాలర్‌షిప్పులు యివ్వటానికి తృతీయ ప్రణాళికలో ధనం కేటాయించేందుకు ఆయన వివరం వెలిబుచ్చారు.

వెనుక తరగతుల వారిని ఒక కులంగా పరిగణించటం తప్పు అనీ వారు అనేక కులాలకు చెందినవారనీ ఆయన అన్నారు. ఆర్థికంగా వెనుకబడి వుండటాన్ని ఆధారంగా తీసుకోవాలనటం కూడా సబబు కాదని కొన్ని వర్గాల ప్రజలు సాంఘికంగా విద్యావిషయకంగా వెనుకబడి వున్నట్లు రాజ్యాంగం గుర్తించినదనీ,వారికి తగినన్ని రిజర్వేషన్లను యియ్యటం ప్రభుత్వ బాధ్యత అని కూడా శ్రీ లచ్చన్న అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ శ్రీ లచ్చన్న చెప్పిన విషయాలన్నిటితో తాను ఏకీభవిస్తున్నానని చెప్పారు. అధికార పత్రాలనుంచి కులం తెలిపే కాలం తొలగించడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి తన అనంగీకారం తెలిపినదని శ్రీ సంజీవయ్యచెప్పారు. రిజర్వేషన్‌లు మరికొంతకాలం ఉంచవలసిన అవసరాన్ని కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నొక్కిచెప్పినదని కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు. వెనుకబడిన వర్గం ప్రజలు ఒక వర్గమే కాని ఒక కులం కాదని కూడా కేంద్రానికి చెప్పామని యీ విషయాలన్నిటిమీద ప్రభుత్వం మెదలకుండా కూర్చున్నదనటం సరికాదని కూడా శ్రీ సంజీవయ్య చెప్పారు.

వెనుకబడిన తరగతులకు ఇస్తున్న రిజర్వేషన్‌లు స్కాలర్‌షిప్పులు మొదలైన సౌకర్యాలను చూచి కొందరు ఈర్ష్యాసూయగ్రస్తులౌతున్నారని ఆయన విచారం ప్రకటించారు.

వెనుకబడిన వర్గాల సంఘం తమ ప్రజల స్థితిగతులను గురించి తీర్మానాలు చేసి ప్రజలకు వివరించి సానుభూతి సంపాదించాలని శ్రీ సంజీవయ్య సూచించారు.

జిల్లా, తాలూకా, గ్రామ స్థాయిలలో కూడా సమావేశాలు జరిపి, తీర్మానాలు చేసి కేంద్రానికి పంపాలని కూడా ఆయన సలహా యిచ్చారు.

సినీ ప్రపంచానికి శ్రీ రేలంగి చేసిన సేవను ఆయన కొనియాడి అభినందించారు.

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ కూడా హరిజనులపట్ల, వెనుకబడిన వర్గాలపట్ల సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు.

శ్రీ రేలంగి అభినందనలకు సమాధానమిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యంగా హైదరాబాద్ బాగా అభివృద్ధి చెందటం చూడాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో కొన్ని పరిశ్రమలు ఏర్పడితేనే ప్రజలు అభివృద్ధి చెందగలరని దురదృష్టవశాత్తు ఆంధ్రులు తమలో తగవుల మూలంగా అన్నీ కోల్పోతున్నారని శ్రీ రేలంగి అన్నారు. కేంద్ర రంగంలో రాష్ట్రానికి రావలసిన పరిశ్రమలు రాకపోవటం మంచే దానికి సంబంధించిన మంత్రి కేంద్రానికి నచ్చచెప్పక పోవటమే కారణమని కూడా ఆయన అన్నారు.

తెలుగు నటీనటులు ఎంతోమంది వున్నా రాష్ట్రంలో స్టుడియోలు చాల కొద్దిగా వున్నవని శ్రీ రేలంగి విచారం ప్రకటించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో స్టుడియోలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో నిర్మాణమయ్యే ఏచిత్రానికైనా తాను సేవచేయటానికి నిర్ణయించుకొన్నానని శ్రీ రేలంగి ప్రకటించారు.

శ్రీ లచ్చన్న వందన సమర్పణ గావించారు.

ఇండియా రష్యాల మైత్రి

—:x:—

మంచువలె స్వచ్ఛంగా పెంపొంది దృఢతరం కావాలని విజయవాడ సన్మానసభలో రష్యా యువజన ప్రతినిధి బృందం ఆకాంక్ష

విజయవాడ, డిసెంబర్ 13:— సోవియట్ యువజన ప్రతినిధిబృందంవారు నేటి సాయంకాలం ఇక్కడ జింఖానాక్లబ్ ఆవరణలో తమకు చేసిన ఘనమైన సన్మానానికి సమాధానం చెబుతూ ఇండియా రష్యాలమైత్రి మంచువలె స్వచ్ఛంగా పెంపొంది దృఢతరం కావాలన్న ఆకాంక్షను తెలిపారు.

సోవియట్ యువజన ప్రతినిధివర్గానికి నేటి సాయంత్రం ఆంధ్ర జింఖానాక్లబ్ ఆవరణలో ఆహ్వానసంఘంవారు ఘనమైన స్వాగత సన్మానాలు చేశారు. ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ ఎం. సాంబశివరావు అధ్యక్షులు శ్రీ జి.ఎస్. రాజు ప్రభృతులు బృందం సభ్యులను పుష్పమాలలతో అలంకరించారు. ఆహ్వానసంఘ సన్మానపత్రం శ్రీ జి. ఎస్. రాజు చదివారు.

బృందంలోని ఒక సభ్యుడు బృందం తరఫున జవాబిస్తూ, ఇలా అన్నారు. "మేము సోవియట్‌దేశ యువకుల స్నేహ శుభాకాంక్షలను భారత ప్రజలకు తీసుకువచ్చాం. మీ దేశంయొక్క ఆందాన్ని గురించి మా చిన్నతనంలో విన్నాం. ఇప్పుడు మా కలలు సఫల మైనవి. మీ దేశం యొక్క ఘనతను ఆధిక్యతను చూశాం. మా పర్యటన మన రెండుదేశాల మధ్యనున్న మైత్రీ స్నేహాలను మరింత గాఢంచేస్తే సంతోషించగలం. మాయువతీయువకులు ఆనందంగా జీవించడానికీ, వారు కోరిన విద్యనూ, శాస్త్రాలనూ అభ్యసించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. మా పౌరుల జీవితం రోజురోజూ అభివృద్ధి చెందుతున్నది. మేము మా సప్తవర్ష ప్రణాళికను జయప్రదం చేయడానికి కృషిచేస్తున్నాం. ఉత్పత్తిని అధికతరం చేసి, గత 40 ఏండ్లలోనూ సాధించిన అభివృద్ధికన్నా ఎక్కువ అభివృద్ధిని సాధించాలని ప్రయత్నిస్తున్నాం. మా దేశంలో 14,000 కర్మాగారాలు నిర్మించబడినవి. రెండుకోట్ల కుటుంబాలకు గృహవసతి ఏర్పాటుచేశాం. పనికాలం 8 గంటలనుండి 7 గంటలకు తగ్గిస్తున్నాం. ప్రపంచ మానవుని సౌఖ్యంకొరకు కృషి జరుపుతున్నాం. ప్రపంచంలో శాంతినీ, స్నేహాన్ని సంపాదించటమే మా లక్ష్యం, వలసవిధానం రద్దు, నిరాయుధీకరణ ప్రతిపాదనను మా ప్రధాని కృశ్చేవ్ ప్రతిపాదించారు. మా ప్రధాని ప్రతిపాదనలకు భారతీయులు, భారతప్రభుత్వం కూడా బలపర్చటం మా పర్యటనలో చూస్తున్నాం. భారతీయులు శాంతిని ఎంత గాఢంగా వాంఛిస్తున్నారో బాగా గ్రహించాం. మన యిరుదేశాలమధ్య స్నేహం మంచువలె స్వచ్ఛంగా పెంపొందగలదని దృఢతరం కాగలదనీ, ఆశిస్తున్నాను. శుభాకాంక్షలు.

తర్వాత సోవియట్ యువజన బృందములోని కళాకారులు జానపద నృత్యాలు, జాతీయగేయాలు, వ్యాయామ క్రీడలు చేశారు.

విజయనగరం వాస్తవ్యుడు అయిన శ్రీ సంపత్‌కుమార్ 'జాలరీ' నృత్యం ప్రదర్శించాడు.

సోవియట్ మిత్రబృందం నేటి సాయంత్రం మంగళగిరి వెళ్ళి అక్కడ సన్మానం స్వీకరించింది.

తర్వాత సౌత్‌యిండియా రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌వా రిచ్చిన ఆతిథ్యం స్వీకరించింది.

మధ్యాహ్నం శ్రీనివాసమహల్‌వారు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ బృందం నేటిరాత్రి హైదరాబాదుకు బయలుదేరి వెళ్ళింది.

ఢిల్లీలో అకాలీల అల్లరులు

పోలీసు లాఠీఛార్జి: బాష్పవాయు ప్రయోగం

ఢిల్లీ, డిసెంబరు 13:— నిన్నరాత్రి ఇక్కడ సీస్‌గంజ్ గురుద్వారంవద్ద ధర్నాచేస్తూ సత్యాగ్రహం ఒడిగట్టిన ఒక అకాలీల గుంపును లారీలలో పెట్టడానికి ఢిల్లీ పోలీసులు లాఠీచార్జి చేసి, ఇబ్బందిగా బాష్పవాయువు కూడా ప్రయోగించారు.

గురుద్వారంలో వున్న సిక్కులు రాళ్ళు సోడాబుడ్లు ఇతరవస్తు సామగ్రి ఉపయోగించి బైట నిలబడివున్న పోలీసులను కొట్టగా చాందినీచౌక్‌లో చాలా మంది పోలీసులు, ఉద్యోగులు గాయపడ్డారు.

ఈ దాడి జరిగానే పోలీసులు గురుద్వారం వెలుపలవున్న అకాలీలపై లాఠీ చార్జీచేశారు. అకాలీలు ప్రత్యేకంగా పంజాబీ సుబాకు అనుకూలంగా నినాదాలు చేస్తూ బయట నిలబడ్డారు.

గురుద్వారం నుంచి బయలుదేరుతున్న ఊరేగింపును పోలీసులు ఆపివేసి నేటిరాత్రి 8 గంటలవరకు పదిమంది స్త్రీలతోసహా 90మంది అకాలీలను నిర్బంధంలోకి తీసుకున్నారు.

పంజాబీ సుబా ఉద్యమం 6 మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అకాలీలు నేడు ప్రదర్శనలు జరుపదలచగా యీ సంఘటన జరిగింది.

గురుద్వారపు డాబాలమీద నుంచి, పైకప్పు మీదనుంచి అకాలీలు రాళ్ళు, రావకపు బుడ్లు, సోడాబుడ్లు మున్నగునవి విసిరిన ఫలితంగా గురుద్వారానికి వెలుపల కాపలావున్న పోలీసులలో పోలీసు సూపరింటెండెంట్ కృష్ణకుమార్, ఒక డిప్యూటీ సూపరింటెండెంట్, ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, ఒక ఆడపోలీసుతో సహా సుమారు 40 మంది పోలీసువారు గాయపడ్డారు.

సభలపైన, ఊరేగింపులపైన అమలులో వున్న నిషేధాజ్ఞను ధిక్కరించి తాము ఊరేగింపును బయలుదేరతీయడానికి నిర్ణయించుకున్నట్టు అకాలీలు చేసిన ప్రకటన దృష్ట్యా, గురుద్వారం చుట్టుప్రక్కలలోను, దానిని చేరే దారులన్నింటిలోను, అల్లర్లు జరగకుండా నివారించడానికి ఉక్కు టోపీలను ధరించిన పోలీసులు సుమారు 1,200మంది నిన్న మధ్యాహ్నంనుంచి కాపలా వున్నారు.

గురుద్వారం ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోయాయి. దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి.

వీధిలో కొంతమంది అకాలీలు ముందుకు త్రోసుకువచ్చి ఎదురువచ్చిన పోలీసులను పట్టుకు కొట్టారు.

రాత్రి ప్రొద్దుపోయిన పిమ్మట ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఒక ప్రకటన చేస్తూ పరిస్థితి పూర్తిగాఅదుపులోనికి వచ్చినట్టు విశదం చేశారు. అకాలీలు ముందుగా తగు సన్నాహాలన్నీ చేసుకొన్నమీదటే ఈ అల్లరులను ప్రారంభించడానికి సాక్ష్యాధారాలు పూర్తిగా కలవని ఈ ప్రకటనలో వివరించబడింది.

టిబెట్‌పై సమితిలో ఇండియా వైఖరి

—:x:—

తీర్మానంలోని పదజాలాన్నిబట్టి ఉండగలదని లోకసభలో శ్రీ నెహ్రూ వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 13:— టిబెట్ సమస్యపై సమితి జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టే తీర్మానంలోని పదజాలాన్నిబట్టి ఇండియావైఖరి ఉండగలదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

జనరల్ అసెంబ్లీలో టిబెట్ సమస్య చర్చకు వచ్చినప్పుడు ఇండియా అనుసరించ గల విధానమేమిటో వివరించవలసిందని ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు సభ్యులలో కొందరు కోరగా ప్రధాని నెహ్రూ పైవిధంగా అన్నారు.

టిబెట్‌లోని పరిస్థితులు అక్కడ ప్రజలకు బాధాకరంగా ఉన్నమాట నిజమేనని, అయినప్పటికీ జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టే తీర్మానంలోని పదజాలాన్ని అనుసరించి ఇండియా వైఖరి ఉండగలదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

ఢిల్లీలో ఇటీవల టిబెట్ సమస్యపై జరిగిన ఆఫ్రికా ఆసియా దేశాల సమావేశంవారు పంపిన విజ్ఞప్తి పత్రం ప్రభుత్వానికి అందినదా అని శ్రీ యస్. జి. గోరే (ప్రజా సోషలిస్టు) మరి ఆరుగురు సభ్యులు కలసి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఢిల్లీలో జరిగిన ఆఫ్రికా ఆసియా ప్రతినిధుల సమావేశంనుండి ఎలాంటి విజ్ఞప్తి పత్రం అందలేదనీ, ఒక లేఖమాత్రం అందినదనీ విదేశ వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ పేర్కొన్నారు.

టిబెట్‌లో సామూహిక హత్యాకాండ జరుగుతున్నదని, మానవ స్వత్వాలను ఉల్లంఘించడం జరిగిందని అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తల సంఘం తమ నివేదికలో ప్రకటించిన మాట నిజమేనా అని గణతంత్రపరిషత్ సభ్యుడు శ్రీ పి. కె. దేవ్ ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తల సంఘం అనధికారరీత్యా ఏర్పాటుచేసినదని, కాబట్టి ఈవిషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్య తీసికోవడం సాధ్యం కాదని శ్రీమతి లక్ష్మీ మీనన్ అన్నారు.

గత సంవత్సరం జరిగిన జనరల్ అసెంబ్లీ సమావేశంలో టిబెట్‌లో సామూహిక హత్యాకాండ జరిగినట్లు ఋజువు చేయబడిందని, అలాంటప్పుడు ప్రభుత్వం ప్రస్తుతం అవలంబించేవైఖరి ఏమిటో వివరించవలసిందని శ్రీ హేమ్ బారువా ప్రశ్నించారు.

దీనిపై ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని , టిబెట్ సమస్యపై ఇండియా ప్రభుత్వ వైఖరి అనేకసార్లు వివరించడం జరిగిందని, ఈ విధానంలో మార్పు అనవసరమని అన్నారు.

టిబెట్‌లో జరిగిన సంఘటనలను ఆమోదించడం ప్రభుత్వవిధానం కాదన్నారు. గతంలో జనరల్ అసెంబ్లీలో టిబెట్ సమస్యపై చాలమంది సభ్యులు తటస్థ వైఖరి అవలంబించారని పేర్కొన్నారు. అంతర్జాతీయ న్యాయ శాస్త్రవేత్తల సంఘం తయారుచేసిన నివేదిక శరణార్థులు అందజేసిన సమాచారంపై ఆధారపడిందని, అలాంటప్పుడు ఈ నివేదికలోని అంశాలు పూర్తిగా నిజమని నమ్మడానికి వీలులేదన్నారు.

షెడ్యూల్డు కులాల శాసనసభ్యుల సమావేశం

జనవరిలో ప్రధాని నెహ్రూచే ప్రారంభం

హైదరాబాదు, డిసెంబరు 13:— జనవరి చివరవారంలో ఇక్కడ జరిగే అఖిల భారత షెడ్యూల్డ్ కులాలు, జాతులకు చెందిన శాసనసభ్యుల సమావేశాన్ని ప్రధాని నెహ్రూ ప్రారంభిస్తారు.

అన్ని రాష్ట్రాలనుండి సుమారు 100 మంది శాసనసభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారు. యూనియన్ రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

లావోస్‌లో పరిస్థితి "ఏమీ బాగాలేదు"

నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిశంబర్ 12 :— ప్రధాన మంత్రి నెహ్రూ నిన్న ఇక్కడ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విదేశాంగ వ్యవహారాల స్థాయీ సంఘ సమావేశంలో మాట్లాడుతూ లావోస్‌లో పరిస్థితి "ఏమీ బాగా లేదని" అన్నట్లు తెలుస్తున్నది. విదేశాల నుంచి అన్ని రకాల ఆయుధాలు సరఫరా కావడం అక్కడ కల్లోలానికి ప్రధాన కారణమని ఆయన తెలియజేశారు.

మంత్రివర్గ విస్తరణ

[1 వ పేజీ తరువాయి]

ఎన్ని సలహాలిచ్చినప్పటికీ యూనిటీ ఫ్రంటు యథావిధిగా తన కార్యకలాపాలను సాగిస్తూనే ఉన్నదనీ, యిది క్రమశిక్షణను అతిక్రమించటమే అని మంత్రివర్గపక్షం ప్రతినిధి అన్నారు. శాసన సభా కార్యవర్గాన్ని నామినేట్ చేసే అధికారం ముఖ్యమంత్రికి వున్నదని కూడా యీ ప్రతినిధి అన్నారు. మంత్రివర్గ విస్తరణకు మంత్రివర్గపక్షం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తుందని యూనిటీ ఫ్రంట్ కూడా దానికి తగినట్లు సామరస్యం కనబరుస్తుందనే ఆశిస్తున్నామని యీ ప్రతినిధి అన్నారు.

ఆల్జీరియాలో హత్యాకాండ

(1 వ పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని మాత్రమే రద్దు చేసుకుంటున్నట్టు తర్వాత వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యాగాక వాతావరణం సరిగ్గా లేకపోవడంవల్ల డిగాల్ తన పర్యటన కార్యక్రమాన్ని తగ్గించుకుంటున్నట్టు సమాచారశాఖ మంత్రి శ్రీ లూయిస్ టెర్రి నోయిర్ నిన్న రాత్రి ఒక ప్రకటనలో వివరించారు. అనుకున్న కార్యక్రమం ప్రకారం ఆల్జీరియాలో దర్శించదల్చుకున్న ఇతర ప్రాంతాలను కూడా దర్శించి జనరల్ డిగాల్ నేటి మధ్యాహ్నం పారిస్ తిరిగి వెళతారట.

సమ్మె ప్రతిష్టంభన

డిగాల్ పర్యటన సందర్భంగా ఆల్జీరియాలో గత నాలుగురోజులుగా దేశవ్యాప్తంగా సమ్మె సాగుతున్నది. అయితే ఆల్జీర్సులో నేటి సాయంత్రం మట్టుకు చెదురువాటుగా అక్కడక్కడ కొన్ని బస్సులు కనిపించాయి. సమ్మె మూలంగా ఏర్పడిన ప్రతిష్టంభన కొంతవరకు తొలగినట్టే అని అధికార వర్గాలవారు దీన్నిబట్టి వ్యాఖ్యానిస్తున్నారు.

ఓడరేవులలో పనిచేసే కార్మికులందరికీ రిక్విజిషన్ నోటీసులు జారీచెయ్యబడ్డాయట.

ఫ్రెంచి కార్మిక సంఘాల విజ్ఞప్తి

పారిస్, డిసెంబర్ 13:— ఆల్జీరియాలో శాంతిని నెలకొల్పడానికిగాను ఫ్రెంచి ప్రభుత్వం వెంటనే ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతింపులు ప్రారంభించాలని పారిస్‌లోని కమ్యూనిస్టు కార్మిక ఫెడరేషన్ వారు, కాథలిక్ కార్మిక ఫెడరేషన్‌లోని ఒకవర్గంవారునిన్నటిదినం విజ్ఞప్తి చేశారు.

ఆల్జీరియాలో రిఫరెండమ్

సమితి అజమాయిషీలో జరగాలని ఆసియా, ఆఫ్రికా రాజ్యవర్గం తీర్మానం

న్యూయార్కు, డిసెంబరు 13:— ఆల్జీరియా ప్రజలు తమ భవితవ్యాన్ని తమ ఇచ్ఛానుసారం స్వేచ్ఛగా నిర్ణయించుకోవడానికి వీలుగా మిత్రరాజ్య సమితి అజమాయిషీ క్రింద ఆల్జీరియాలో రిఫరెండమ్ నిర్వహించాలని ఆసియా ఆఫ్రికా రాజ్యవర్గంవారు సమితి రాజకీయ సంఘంలో ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

ఆసియా, ఆఫ్రికా ప్రతినిధులు నిన్నటిదినం ఒక ప్రత్యేక సమావేశాన్ని జరిపి కూలంకషంగా ఈ విషయంపై చర్చ జరిపిన అనంతరం బర్మా ప్రతినిధి శ్రీ యు—థాంట్ సమితి రాజకీయ సంఘంలో ఈ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగినది.

ఆల్జీరియా ఐక్యతకు, స్వాతంత్ర్యానికి భంగం కలిగించనివిధంగా ఆల్జీరియన్ ప్రజలు తమ న్యాయమైన చట్టబద్ధమైన స్వయం నిర్ణయాధికారాన్ని విజయవంతంగాను, సమర్థవంతంగాను అమలు పర్చుకొనడానికి వీలుగా తగిన కట్టుదిట్టమైన హామీలను ఇవ్వవలసిన అవసరాన్ని కూడా మిత్రరాజ్య సమితి గుర్తించాలని ఆ తీర్మానంలో పేర్కొనబడినది.

కోయ్‌నాప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకినుంచి అదనపు ఋణం

లోక్‌సభలో శ్రీ మొరార్జీ దేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— కోయ్‌నా ప్రాజెక్టు రెండవదశ నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు ఋణం అడుగుతున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న లోక్ సభలో తెలియజేశారు. ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 250 లక్షల డాలర్లలోనూ, 1960 అక్టోబరు 31 వ తేదీవరకు 78,40,000 డాలర్లు తీసుకొనడం జరిగిందనీ, మిగిలిన మొత్తాన్ని 1965 , ఏప్రియల్ 30 వ తేదీలోగా తీసుకొంటారని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలియజేశారు.

దొంగ బంగారం

ఈ సంవత్సరారంభంనుంచి అక్టోబరు మాసాంతంవరకు సుమారు 82,100 తులాల బంగారాన్ని కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొన్నారనీ, దీని విలువ 1.06 కోట్ల రూపాయలనీ, శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న లోక్ సభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానం చెప్పారు.

1959 సంవత్సరారంభంనుంచి 1959 అక్టోబరు వరకు పట్టుబడిన బంగారం 45,030 తులాలనీ, దీని విలువ 50,55,000 రూపాయలనీ ఆయన చెప్పారు.

దొంగ వ్యాపారులపై విధించిన జరిమానాల వల్ల క్రిందటి సంవత్సరం 4.73 లక్షల రూపాయలు రాగా , యీ యేడాది యింతవరకు 4.04 లక్షల రూపాయలు వచ్చిందని కూడా ఆయన తెలియజేశారు.

ధరలపై అదుపు

షెడ్యూల్డ్ బ్యాంకులు తీసుకుంటున్న ఋణాలపై ఇటీవల రిజర్వు బ్యాంకు విధించిన నిర్బంధాలవలన ధరల పెరుగుదల అదుపులోనికి వస్తున్నట్లు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. బి. ఆర్ భగత్ నిన్న లోకసభలో తెలియజేశారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— రైల్వే ప్రయాణీకుల పన్నును, రైల్వేటిక్కెట్ చార్జీతో కలిపి వేయడం రాజ్యాంగ విరుద్ధమైనది కాదని కేంద్ర రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ రామస్వామి నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ స్పష్టం చేశారు.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 13:—

సన్నబియ్యం	63.00	నుండి	74.00
ముతకబియ్యం	48.00	నుండి	49.50
అక్కుళ్ళు	50.30	,,	58.60
నెం 19	51.00	,,	54.00
నెం 24	66.00	,,	67.00
కుసుమ	69.00	,,	69.50
కట్‌వెల్	60.00	,,	61.00
డి. బి.	62.00	,,	63.00
యస్. కె. కె.	62.50	,,	65.00
గోధుమ ఎరుపు	వ్యాపారం లేదు		
గోధుమ బన్సీ	60.00	,,	65.00
జవార్ గుండు	37.50	నుండి	47.50
జవార్ బద్ద	33.00	నుంచి	35.00
జవార్ పసుపు	31.00	నుండి	35.00
పెసలు	46.00	,,	47.00
పెసరపప్పు	60.00	నుండి	60.75
కందిపప్పు పెద్దది	60.00	నుండి	70.00
కందిపప్పు చిన్నది	53.50	నుండి	58.00
మినుములు	46.10	నుండి	47.25
మినపపప్పు	62.50	నుండి	64.30
శనగలు	42.00	నుండి	47.00
శనగపప్పు	56.25	నుండి	57.15
బెల్లం	36.00	నుండి	45.00

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, డిసెంబర్ 13:—

అజాంజాహి	70.00
యం. ఎస్. కె. మిల్స్	2.50
డి. బి. ఆర్. మిల్స్	90.00
ఉస్మాన్‌షాహి	48.00
నిజాం షుగర్	66.00
సింగరేణి కాలరీస్	10.87
సిర్‌పూర్ పేపర్	17.75
సిర్‌సిల్కు	9.44
ఆల్విన్ మెటల్స్	11.25
హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్	42.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫెర్ట్	17.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్	18.00
హైదరాబాదు ఎస్‌బెస్టాస్ అండ్ సిమెంట్	4.00
బయోకెమికల్ అండ్ సింథెటిక్	3.62
వజీర్‌సుల్తాన్	29.00
తుంగభద్రా ఇండస్ట్రీస్	9.75
రోలర్‌ఫ్లోర్	3.19
యస్. యస్. రైల్వే 6%	[illegible]
యస్. యస్. రైల్వే 5%	250.00
సిర్‌పూర్ పేపరు 6%	91.75
సిర్‌సిల్క్ 6%	92.00
వజీరు సుల్తాన్ 7%	101.50
నిజాం సుగర్ 4%	24.00
యస్. జి. పి. 3%	84.25
యస్. జి. పి. 2½%	81.50

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 13:—

బంగారం:	
ఓపెనింగ్	133.12
క్లోజింగ్	133.37
వెండి	
ఓపెనింగ్	225.50
క్లోజింగ్	226.00

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 13:—

వేరుసెనగనూనె

డిశంబరు, ఫిబ్రవరి (వ్యాపారం లేదు)

రెడీ రేట్లు:

ఆముదాలు	68.00
ఆముదం	14.75
వేరుసెనగ బోల్డ్	68.00
వేరుసెనగ క్వాలిటీ	73.50
వేరుసెనగ మ. దావు	71.00
వేరుసెనగనూనె	18.25
వేరుసెనగ పిండి	22.25
అవిసెగింజలు	65.50
ప్రత్తిగింజలు	40.00
,, లక్ష్మి	41.00

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధివర్గం

కొలంబో, డిసెంబరు 12:— సింహళంలో వాణిజ్య సంబంధాలపై చర్చలు సాగించడంకోసం ఏడుగురు సభ్యులతో కూడిన ఐక్య అరబ్ రిపబ్లిక్ రాయబార వర్గం నేడు ఇక్కడికి వచ్చింది.

అంతర్జాతీయపరిస్థితిపై రాజ్యసభ చర్చ

డిసెంబర్ 20 వ తేదీన

ఢిల్లీ, డిసెంబర్ 13 :— రాజ్యసభ అంతర్జాతీయ పరిస్థితిపై ఇంతకుముందు ప్రకటించినట్టు డిసెంబర్ 19 వ తేదీన కాక, 20 వ తేదీన చర్చ జరపగలదనీ, చర్చకు 21 వ తేదీన ప్రధాని నెహ్రూ సమాధాన మీయగలరనీ నేడిక్కడ ప్రకటించారు.

పెకింగు, డిసెంబరు 12:— ప్రధానమంత్రి సౌవన్న ఫౌమా రాకుమారుని నాయకత్వాన నే డిక్కడకు రావలసివున్న లావోస్ రాచరిక ప్రభుత్వ స్నేహ ప్రతినిధి వర్గపు రాక వాయిదా పడినట్లు చైనా పత్రికలు ఇవాళ ప్రకటించినవి.

"వాయిదా వేసే ప్రసక్తిలేదు"

పారిస్ ప్రకటన

పారిస్, డిసెంబరు 13:— ప్రెసిడెంట్ డిగాల్ లోగడ ప్రకటించిన విధానానికి అనుగుణ్యంగా ఆల్జీరియాలో వచ్చే జనవరి 8 వ తేదీన తప్పనిసరిగా రిఫరెండమ్ నిర్వహించబడుతుందనీ, దాన్ని వాయిదా వేయడం అనే ప్రసక్తి ఎంతమాత్రం లేదనీ ప్రెసిడెంట్ కార్యాలయానికి చెందిన ఒక అధికారి నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

నాగవిద్రోహులకు విదేశాలనుండి ఆయుధాల సహాయం

తనకు తెలియదని లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 13 :— నాగవిద్రోహులకు విదేశాలనుండి ఆయుధాల సహాయం లభిస్తున్న విషయం తెలియదని, బహుశా కొన్నిదేశాలనుండి సహాయం లభించి ఉండవచ్చని లోక్‌సభలో ప్రధాని నెహ్రూ నేడు అన్నారు.

లండన్ నుండి వెలువడే 'అబ్జర్వర్' పత్రికలో పెకింగ్ నుండి నాగతిరుగుబాటుదారులకు ఆయుధాల సహాయం అందుచున్నదని ప్రకటింపబడిన వార్తను ప్రభుత్వదృష్టికి తెస్తూ శ్రీమతి మషీదా అహమ్మద్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు.

హేమ్‌బారువా అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఢిల్లీకి బర్మా ప్రధాని వచ్చినప్పుడు నాగజాతి తిరుగుబాటుదార్లకు చైనావారి ఆయుధ సహాయం గురించి ప్రస్తావించలేదని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు.

గరీబ్　　　అమ్మకం కీలకం



మన పొరుగువారు గేదెను అమ్మతున్నారు మనం ఎందుకు కొనుక్కోరాదు ?

ప్రభుత్వపు మిల్కు డిపోలో చౌకగా అమ్ముతుండే మనదగ్గర ఎవరు పాలు కొంటారు

మనం ప్రభుత్వంతో ధరలో పోటీ చెయ్యవచ్చు.

అయితే,చాలామంది అరువు ఇస్తే కొనడానికి ఇష్టపడలాయి.



సరిహద్దు వివాదంపై చర్చల పరిసమాప్తి

: x :

వాస్తవ విషయాల అవగాహనకు రంగూన్ చర్చలు దోహదం చేయగలవని ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:—

చైనా - ఇండియా సరిహద్దు వివాదంపై ఉభయ దేశాల ఉద్యోగులు రంగూన్‌లో జరిపిన చర్చలలో ఉభయ పక్షాలవారికి ఒక అంగీకారం కుదరనట్లు నేటి సాయంత్రం వెలువడిన సంయుక్త ప్రకటన ద్వారా తెలియవచ్చినది. చర్చలు నేడు పరిసమాప్తమైనవి.

ఉభయదేశాల ఉద్యోగులు చర్చల అనంతరం సమర్పించిన నివేదికలో, చైనా— ఇండియా సరిహద్దు వివాదానికి సంబంధించిన కొన్ని వాస్తవ విషయాలను తెలుసుకొనడానికి, తద్వారా ఉభయదేశాల ప్రభుత్వాలు ఈ సమస్యను ఇకముందు పరిశీలించడానికి ఈ నివేదిక దోహదం చేయ గలదనే ఆశాభావం మాత్రమే ప్రకటించబడింది.

సరిహద్దు వివాదంపై ఉభయదేశాల ఉద్యోగుల చర్చలు జరిపి ఒక నివేదికను సమర్పించారు. కాబట్టి, ఇక, ఇండియా చైనా ప్రధానులు ఈ నివేదికను పరిశీలించి వివాద పరిష్కారం కొరకు తాము చర్చలుజరపడానికి సాధ్యమైనంత త్వరలో ఒక తేదీని నిర్ణయించవలసి ఉన్నది.

ఉభయదేశాలఉద్యోగులు అందజేసిన సంయుక్త ప్రకటనలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది: "సరిహద్దు వివాదానికి సంబంధించిన పత్రాలను పరిశీలించి, సరిచూచి, వాస్తవ విషయాలను తెలుసుకొనడానికి - ఉభయదేశాల ఉద్యోగులు చేసిన చిత్తశుద్ధిపూర్వకమైన కృషిని ఈ సంయుక్త నివేదిక తెలుపుతున్నది."

ఉభయదేశాల ఉద్యోగులు చర్చలు ప్రారంభించడానికి ముందు, సరిహద్దు వివాదంపై ఒక పరిష్కారంపై అంగీకారానికి రాగల అధికారం వారికి లేకపోయినప్పటికీ, సరిహద్దు వివాదానికి సంబంధించిన కొన్ని వాస్తవ విషయాలపై వారు కొన్ని అంగీకార యోగ్యమైన నిర్ణయాలకు రావచ్చునని ఇండియా, చైనా ప్రభుత్వాలు ఉద్యోగులకు తెలియజేశారు.

బర్మాతో సరిహద్దు వివాదం పరిష్కరించుకొన్న సందర్భంలో, మాక్‌మహన్ రేఖను సరిహద్దు రేఖగా అంగీకరించడం జరిగినప్పటికీ, లడఖ్ ప్రాంతంలో తాము ఆక్రమించిన కొన్ని భూభాగాలపై మాత్రం చైనా పేచీలను ఉపసంహరించుకోలేదని తెలియవస్తున్నది.

సరిహద్దు వివాదంపై పత్రాలను ఉభయ దేశాల ఉద్యోగులూ పరిశీలించడంవల్ల, తూర్పు పడమర సరిహద్దు ప్రాంతాల వివాదంపై ఇండియావాదాన్ని చైనా గ్రహించడానికి అవకాశం కలిగిందని, ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

రంగూన్ చర్చలలో పాల్గొన్న భారత ఉద్యోగుల బృందానికి శ్రీ జె. ఎస్. మెహతా నాయకత్వం వహించారు.

కేరళలో కోతులవధ

త్రివేండ్రం, డిసెంబరు 12:—

త్రివేండ్రం జిల్లాలో అడవులకు ఆనుకొని వున్న రెండు గ్రామాలలో కోతులను సంహరించడానికై రెండేళ్ళ క్రితం కేరళ ప్రభుత్వం 1100 రూపాయలు ఖర్చు చేసింది. 114 కోతులను పట్టుకొని చంపివేశారు.

భారతీయ విద్యార్థులకు పాఠ్యగ్రంథాలు

విదేశాలనుండి తక్కువధరలకు అందజేసే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబరు 13:—

విజ్ఞానశాస్త్రం, కళలు, వ్యవసాయ శాస్త్రం, ఇంజనీరింగ్, తదితర పాఠ్యవిషయాలకుసంబంధించిన గ్రంథాలు తక్కువ ధరలకు విదేశాలనుండి భారతీయ విద్యార్థులకు అందజేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తూ ఉంది. ప్రభుత్వం ఒక పథకాన్ని కూడా రూపొందిస్తూ ఉంది.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి నిన్న లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సందర్భంలో ఈ విషయాన్ని వెల్లడిచేశారు. దేశంలో విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు, తదితర గ్రంథాల అమ్మకానికి గ్రాంటు కమిషన్ గ్యారంటీ యివ్వవచ్చని ఆయన అన్నారు. భారతదేశంలో అమ్మకానికై తక్కువ ధరలకు పుస్తకాలను అందజేయడానికి బ్రిటన్ ఒక పథకాన్ని అమలుపరుస్తున్నదని డాక్టర్ శ్రీమాలి వెల్లడిచేశారు.

ఈ దేశములో అమ్మబడుతున్న టూత్ బ్రష్‌లు దాదాపు అన్నీ భారతదేశములో తయారుచేయబడుతున్నాయి

ఆర్యన్

భారతదేశములోకెల్ల అత్యుత్తమమైన టూత్ బ్రష్



బాగా శుభ్రపరుస్తుంది
బహు కాలము మన్నుతుంది

పెద్దవారికి స్టాండర్డ్ సైజు లోను మరియు పిల్లలకు ప్రత్యేక సైజులోను లభిస్తున్నాయి. ఆకర్షణీయమైన ప్లాస్టిక్ పెట్టెలో లభించే టింక్స్ రకపు నాటిన మాపెట్టమనండి.

ఐరువుగా మరియు
చెమ్మగా ఉండదు
పూర్తిగా స్టెరిలైజ్
చేయబడినది
ఏంకర్ గ్రిప్
సరియైన ఆకారము

Aryan

TEL

స్వదేశీ కాంఫర్ టేబ్లెట్సు

(ట్రేడ్ మార్కు: జపాన్ గోపురం)

* కొయ్యపెట్టె ప్యాకింగు
* 32 ప్యాకెట్లు కలవు
* మంచి శ్రేష్టమైన రకము
* ఎక్కువ సరుకు
* చౌక రేట్లు
* హారతులకు మాత్రమే

ఫ్రీ శాంపిల్సుకు, వివరములకు: 25 న.పై. స్టాంపులు పంపుతూ ఇంగ్లీషులో వ్రాయండి.

భాస్కర కాంఫర్ వర్క్సు,
శేలం—2. (ద. ఇం)

L. R. SWAMI.

శ్రీ వెంకటేశ్వర బ్రాండ్
డీ-ఆయిల్డు కేకు - 8% నైట్రోజెన్‌తో
వరి, చెరకు, పైరులకు అరటి చెట్లకు, కూరగాయల మొక్కలకు మంచి ఎరువు.
ఎంక్వయరీలు కోరబడుతున్నవి.
మాన్యుఫాక్చరర్లు :
రాఘవ అండ్ వీర ఆయిల్ అండ్ ఫెర్టిలైజర్ ఇండస్ట్రీస్.
7—ఏ బిషప్ వాలర్సు అవెన్యూ (ఈస్టు) మైలాపూరు, మద్రాసు—4.
Tel: Arvebros. టెలిఫోనులు : ఆఫీసు : 71713, ఫ్యాక్టరీ : 61680.
నివాసము : 72698.

జనాభాలెక్కల సేకరణ వ్యయం రు 7.50 కోట్లు

భోపాల్, డిసెంబరు 12:—

దేశంలో త్వరలో ప్రారంభంకానున్న జనాభా లెక్కల సేకరణకు రు7.50కోట్లు ఖర్చు అవుతుందని, ఈ పనిలో పది లక్షల మందికి పైగా పని చేస్తారని, దేశ జనాభా ఎంతఉన్నది స్థూలంగా 1961 ఏప్రిల్‌లో తెలిసిపోతుందని ఇండియా సెన్సెస్ కమీషనర్ శ్రీ ఎ. మిత్రా నేడు పత్రికా విలేఖరులకుచెప్పారు.

రష్యన్ యువజన ప్రతినిధుల రాక

విజయవాడ పౌరుల ఘన స్వాగతం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 13—

సోవియట్ యువజన ప్రతినిధి వర్గం నేడుఉదయం ఏలూరునుండి ఇక్కడకు వచ్చింది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ గోకరాజు సుబ్బరాజు, విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కె. రాజగోపాలరావు, భారత—సోవియట్ మిత్రమండలి కార్యదర్శి శ్రీ కె. కుటుంబరావు, ఆంధ్రప్రదేశ్ యువజన సంఘం కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, కృష్ణాజిల్లా యువజన సంఘం కార్యదర్శి శ్రీ సి. హెచ్. జనార్దనరావు, విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ జి. నారాయణరావు ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ ఎ. ఆర్. వెజిరోవ్ నాయకుడు. సోవియట్ యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షవర్గం సభ్యుడు. ఇంజనీరు. ఈ ప్రతినిధివర్గంలో 15 మంది సభ్యులు వున్నారు. వారిపేర్లు ఇవి: హెచ్. వహిదోవా (ఉపాధ్యాయిని, ఉజ్బెకిస్థాన్), ఎన్. ఐ. సిరోటా (దుబాసి) ఎన్. ఎస్. పొలొన్‌కోద్ (యువజన సంఘ కార్యకర్త), ఎం. ఐ. బోయార్ చెంకొ (ఇంజనీరు), వి. ఎవ్. బొహకోవ్ (మాస్కో సంగీత కళాశాల విద్యార్థి), ఒ. ఉస్మనోవా (డ్యాన్సర్), కె. సహదేవ్ (టాష్కెంట్ నాటకకళ విద్యార్థి), ఐ. ఎస్. బగస్నేవ్ (ఛాయాగ్రాహకుడు), ఎల్. వి. అవదేవా (గాయని), ఎల్. వి. హెర్బినికోవ్ (విజ్ఞానశాస్త్ర పరిశోధకుడు), ఎ. ఎస్. కొబిలినికోవ్ (డ్రైవర్), ఎస్. టి. కుజుయవీవా (ఆర్టిస్టు), ఎల్. ఎమ్. ఇమనోవ్ (అజర్ బైజాన్ పాటకుడు), ఒ. కులీవ్ (తారా వాయిద్యగాడు.)

ఉదయం స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సమావేశంలో పాల్గొన్నారు. కళాశాల ఆక్టింగ్ ప్రిన్సిపాల్ శ్రీ డి. వి. కృష్ణయ్య వీరందరకూ స్వాగతంచెప్తూ రష్యా భారత దేశాలమధ్య స్నేహభావం పెంపొందడానికి ఇలాంటి రాయబార వర్గాలు ఎంతో తోడ్పడగలవన్నారు. దుబాసీగా వున్న శ్రీ ఎన్. ఐ. సిరోటా ప్రసంగిస్తూ ఈ రాయబారవర్గంలోని విద్యార్థుల తరపున యువకుల తరపున భారతదేశ యువకులకు, విద్యార్థులకు రష్యా యువకుల, విద్యార్థుల అభినందనలు తెలియజేశారు. మాస్కో విశ్వవిద్యాలయంలో 22 వేలమంది విద్యార్థులున్నారని రష్యాలో విద్య ఉచితంగా బోధిస్తున్నారనీ చెప్పారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఉచిత వసతి సౌకర్యాలు, ఈతకొలను, సినిమా ఏర్పాట్లు ఆటస్థలాలు వుంటాయి అని చెప్పారు.

విద్యార్థుల ప్రశ్నలకు యువజన ప్రతినిధివర్గం నాయకుడు ఇతర సభ్యులు జవాబులు చెప్తూ రష్యాలో మతానికి స్వేచ్ఛ వున్నదన్నారు కళాకారులకు, సాహిత్యవేత్తలకు అక్కడ ప్రముఖ స్థానం వున్నదన్నారు. సంగీత పాఠశాలలు బాకూలో వున్నవనీ సంగీత కళాకారులను తయారు చేస్తున్నవనీ అన్నారు. రష్యాలో స్త్రీలకు సమానావకాశాలు పురుషులతోబాటు కలవని 50 శాతం పరిశ్రమలలోనూ, 50 శాతం డాక్టర్లుగానూవుంటున్నారని చెప్పారు. రష్యాలో రైతులు, కార్మికులు ఐక్యత ప్రాతిపదికగా అభివృద్ధి చెందుతున్నారనీ వ్యవసాయాభివృద్ధికి కావలసిన ట్రాక్టర్లు,యంత్రాలుఉత్పత్తికి పారిశ్రామికులు కృషి చేస్తున్నారనీ చెప్పారు.

యువజన కళాకారులురష్యన్ జానపదగేయాలు పాడి విద్యార్థులను, ప్రేక్షకులను రంజింపజేశారు.

హిందీ—రూసీ భాయ్ భాయ్ నినాదాలతో విద్యార్థులు స్వాగతం చెప్పారు.

తర్వాత ప్రతినిధివర్గంవారుయువజన గ్రంథాలయం (దుర్గా అగ్రహారం) ఇచ్చిన స్వాగతాన్ని అందుకున్నారు.

జంతు హింస నిరోధక బిల్లు

లోక్‌సభలో చర్చ

ఢిల్లీ, డిసెంబరు 13:—

జంతువులపట్ల క్రూరంగా ప్రవర్తించటాన్ని నిరోధించి అనవసరంగా వాటిని హింసించి బాధపెట్టేవారిని శిక్షించడానికి ఉద్దేశించిన ఒక బిల్లుపై లోక్‌సభ నిన్న అసంపూర్తిగా చర్చ జరిపింది.

ఈ బిల్లును రాజ్యసభ ఇదివరకే ఆమోదించింది. ప్రభుత్వానికి సలహా యియ్యటానికి, ప్రయోగశాలల్లోను విద్యాసంస్థలలోను జంతువులపై జరిపే ప్రయోగాలను పర్యవేక్షించటానికి ఒక జంతు సంక్షేమ మండలిని ఏర్పాటు చేయుటానికి ఈ బిల్లులో అవకాశమున్నది.

మొత్తంమీద బిల్లుకు సభ్యులు ఆమోదం తెలిపినా స్పష్టమైన నిర్వచనాలు లేకపోతే దానిని అమలుచేసే వారి మూలంగా అనావశ్యకమైన ఇబ్బందులు కలగవచ్చునని కొందరు సభ్యులు సందేహంవెలిబుచ్చారు. మతసంబంధంగా జంతు బలులను స్పష్టంగా నిషేధించాలని చాలమంది సభ్యులు సూచించారు.

ఈ బిల్లును వ్యతిరేకించిన ఒకేఒక సభ్యుడు (జార్ఖండ్) శ్రీ జైపాల్‌సింగు ఈ బిల్లును ఆమోదించటంవలన అవినీతి పెరిగిపోతుందని అన్నారు. ప్రభుత్వం ఇంతకంటె చేయవలసిన శాసనాలు చాలా ఉన్నవని కూడా ఆయన అన్నారు.

అస్సాంలో గిరిజనులకు ప్రత్యేక రాష్ట్రం

: x :

ఏర్పాటు శ్రేయస్కరం కాదని లోకసభలో శ్రీ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:—

అస్సాంలో గిరిజనులకు ప్రత్యేకంగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం వారి శ్రేయస్సుదృష్ట్యాకాని, ఏర్పాటు అవకాశాల దృష్ట్యా కాని సమంజసం కాదని భారతప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదని హోంమంత్రి పండిత్ పంత్ నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

లోక్‌సభలో అనేకమంది సభ్యు లడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ పండిట్ పంత్ పై ప్రకటనచేశారు. ఈసందర్భంలోఆయనఇంకా ఇలా అన్నారు: "అస్సాంలోని కొండ ప్రాంతాలలో ప్రాంతీయ మండలులకు, జిల్లా మండలాలకు ఎక్కువ అధికారాలను ఇవ్వడం మాత్రమేకాక, గిరిజనుల ఆశలనూ, ఆశయాలనూ సంతృప్తి పరచడానికి రాష్ట్రస్థాయిలో మరికొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టే విషయాన్ని కేంద్రం సమాలోచిస్తున్నది."

అస్సాంలో ప్రత్యేక గిరిజన రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలును సవరించే ప్రతిపాదన విషయంలో తుది నిర్ణయం జరిగిందా అని శ్రీ బి. యస్. గుప్త లోకసభలో శ్రీ పంత్‌ను ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలు ప్రత్యేక గిరిజన రాష్ట్రం ఏర్పాటుకు అవకాశం కల్పించదని శ్రీ పంత్ సమాధాన మిచ్చారు. అయితే ఆరవషెడ్యూలులోని జిల్లా, ప్రాంతీయ మండలులకు సంబంధించిన అంశాలను మాత్రం సవరించే విషయాన్ని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన అన్నారు.

రైల్వే కన్వెన్షన్‌సంఘం నివేదికకు రాజ్యసభ ఆమోదం

ఢిల్లీ, డిశంబర్ 12 :—

రైల్వే ప్రయాణీకుల టిక్కెట్టు పన్నును టిక్కెట్టు రేటుతో కలిపి వేయటం రాజ్యాంగ విరుద్ధం కాదని రైల్వే డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు రాజ్య సభలో చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

మంత్రి సమాధానం అనంతరం సభవారు రైల్వే కన్వెన్షన్‌సంఘం నివేదికను ఆమోదించారు. యీ నివేదికను లోక్‌సభ ముందే ఆమోదించింది.

సభాహక్కుల ఉల్లంఘన

సౌమ్యధోరణి దృష్ట్యా క్షమించవచ్చునని హక్కులసంఘంసిఫారసు

ఢిల్లీ, డిసెంబరు 13:—

"అస్సాం విషాదసంఘటనలపై శ్రీ నెహ్రూకు బహిరంగలేఖ" అనే పేరుతో కలకత్తా నగరవాసి ధీరేంద్ర భౌమిక్ అనేవ్యక్తి వ్రాసిన ఒక కరపత్రం లోక్‌సభ స్పీకర్‌కు లోక్‌సభకూకొన్ని దురుద్దేశాలను అంటకడుతున్నదని ఆవ్యక్తి హక్కులను ఉల్లంఘించి సభా ధిక్కారనేరంచేశారని లోక్‌సభ హక్కుల సంఘం ఒక నిర్ణయానికివచ్చింది.

అయితే భౌమిక్ ఇచ్చిన సమాధాన ధోరణి దృష్ట్యా అతని వ్రాతలను తీవ్రంగా పట్టించుకొన నవసరం లేదని ఈవిషయంలో సభ, ఇకఆలోచించ వలసిందికూడా లేదని హక్కుల సంఘం సిఫారసు చేసింది.

మెట్రిక్ యూనిట్లలో రైల్వే చార్జీ పన్ను

బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఢిల్లీ, డిసెంబరు 12:—

రైల్వే ప్రయాణీకుల రేట్ల చట్టం క్రింద విధించే పన్నును మెట్రిక్ యూనిట్లలోకి సవరించే ఒక బిల్లును, త్రిపుర ఎక్సైజ శాసనాన్ని రద్దుచేసే బిల్లును లోక్‌సభ నేడు కొద్ది చర్చతో ఆమోదించింది.

రైల్వే చార్జీలపన్నుకు సంబంధించిన బిల్లుపై చర్చలో ప్రసంగిస్తూ ఈమార్పు వలన రైల్వేలకు అదనంగా వచ్చే ఆదాయం ఏమీ ఉండదనే చెప్పవచ్చునని ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ భగత్ అన్నారు.

త్రిపుర ఎక్సైజ శాసనం అమలులో చాల చిక్కులు వచ్చినవి కనుక దానిని రద్దుచేయవలసి వచ్చినదని ఆయన చెప్పారు.

ప్రదేశ్ మున్సిపల్ ఉపాధ్యాయుల సభలు

విజయవాడ, డిశంబరు 8:—

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉపాధ్యాయ మహాసభలు విజయవాడలో జనవరి ఆఖరువారములో జరుపుటకు ఈ నెల 7 వ తేదీన జరిగిన మునిసిపల్ టీచర్సు అసోసియేషన్ కార్యవర్గ సమావేశములో నిర్ణయించబడింది. శ్రీ మరుపిళ్ల చిట్టి గారు అధ్యక్షులుగా, శ్రీ శంకర కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా మరి 30 మంది సభ్యులతో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడినది.

పోండోల్యాండ్‌కు దక్షిణ ఆఫ్రికా సైన్యం

కేప్‌టవున్, డిశంబరు 12: —

తూర్పు కేప్ రాష్ట్రంలోని పోండోల్యాండ్‌లో ఆఫ్రికన్లను అణచి వేయడానికి గాను ఆక్కడి తెగవారి సైన్యానికి తోడ్పడడానికి గాను దక్షిణాఫ్రికా ప్రభుత్వం అదనపు సైనికబలాలను పంపించింది.

సౌరశక్తివల్ల ఉష్ణోగ్రత

లడఖ్ ప్రాంతంలో ప్రాథమిక ప్రయోగాలు

న్యూఢిల్లీ, డిశంబర్ 12 :—

సౌరశక్తివల్ల పదార్థాలను వేడెక్కించడానికి లడక్ ప్రాంతంలో ప్రాథమిక ప్రయోగ పరీక్షలు ప్రారంభమైనవని దేశరక్షణ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు లోక్‌సభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియ జేశారు.

సిల్చార్ సంఘటనపై శ్రీ నెహ్రూ ప్రకటన

పాకిస్తాన్ నేరస్థులు చేసి ఉంటారని అనుమానం

ఢిల్లీ, డిసెంబరు 12:—

సిల్చార్—తూర్పు పాకిస్తాన్ సరిహద్దువద్ద నవంబరు 28వ తేదీన పాకిస్తాన్ బందిపోట్లు ఒక భారతీయపోస్ట్ మాస్టర్ ఇంట్లో జరిపిన బందిపోటుసంఘటన వివరాలను ప్రధాని నెహ్రూనేడు లోక్‌సభకు తెలియజేశారు.

పాకిస్తాన్‌కు చెందిన కొందరు నేరస్థులు స్థానిక నేరస్థులతో కలిసి ఈ బందిపోటు జరిపి ఉంటారని అస్సాం ప్రభుత్వం అనుమానిస్తున్నదని ఆయన చెప్పారు.

ఆప్రాంతంలోని రక్షక దళాలు అప్రమత్తంగా ఉన్నవనీ, సరిహద్దు గస్తీ తీవ్రతరం చేయబడినదని కూడ ప్రధాని చెప్పారు.

ఆసంఘటనలో గాయపడిన శ్రీమతి సునీతాబాలదేవి మరునాడు సిల్చార్ ఆస్పత్రిలో మరణించింది.

ఇటీవల అస్సాం—పాకిస్తాన్ సరిహద్దులలో ఆస్తికి ప్రాణానికి భద్రత తగ్గిపోయిన దనటం నిజంకాదని, మొత్తం మీద అక్కడ సంఘటనలు అంతగా లేవని కూడ శ్రీ నెహ్రూచెప్పారు.

విమాన ప్రమాదంలో మరణించినవారికి నష్టపరిహారం

చెల్లింపడానికి ఆస్ట్రేలియా సంసిద్ధత

న్యూఢిల్లీ, డిసెంబరు 12:—

గత సెప్టెంబరు 20వ తేదీన మాస్కోకు వెడుతూ విమానప్రమాదంలో మరణించినిద్దరు భారతీయ హాకీ అంపైర్‌ల, తదితరుల కుటుంబాలకు 39,667 రూపాయలు నష్టపరిహారం చెల్లించడానికి ఆస్ట్రేలియన్ ఎయిర్ లైన్స్ అంగీకరించింది.

సోవియెట్ ప్రత్తి సాగు

భారతదేశంలో అమలుకు ప్రయత్నాలు జరుపగలమని వ్యవసాయమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 13:—

సోవియట్ యూనియన్ అవలంబించిన అభివృద్ధి చెందిన ప్రత్తిసాగు విధానాన్ని భారతదేశంలో ప్రయత్నించ దలచినట్లు వ్యవసాయ మంత్రి డాక్టరు పి. ఆర్. దేశముఖ్ వ్రాతమూలకమైన సమాధానం ఇస్తూ రాజ్యసభలో వెల్లడించారు. ఆయన తన సమాధానంలో రష్యా ప్రభుత్వాన్ని చిన్న కొమ్మలుగల ప్రత్తి రకాల విత్తనాలను పంపమని కోరామని, అవి లభించితే వివిధ ప్రాంతాలలో ప్రయత్నించ గలమనీ అన్నారు.

ఆధునిక గిడ్డంగులు

20 లక్షల టన్నుల మేరకుకలవని రాజ్యసభలో శ్రీ పాటిల్ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 12:—

20 లక్షల టన్నుల ఆహారధాన్యాలను దాచటానికి తగిన ఆధునికమైన గిడ్డంగుల వసతులు కేంద్రప్రభుత్వానికున్నవనీ, కేంద్ర ప్రభుత్వం వద్ద నిల్వఉన్న ఆహారధాన్యాలకు ఎలాంటినష్టం వాటిల్ల బోదని ఆహార వ్యవసాయ శాఖలమంత్రి శ్రీపాటిల్ నేడు రాజ్యసభలో చెప్పారు.

అంతకుముందు డిప్యూటీ మంత్రి శ్రీథామస్ మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ 'సిలోస్' నిర్మించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ, అమెరికాలో తయారైన సిలోస్‌ను దిగుమతి చేసికునే ప్రతిపాదన మాత్రం లేదనిచెప్పారు.

అమెరికా జలాంతర్గాములు : బ్రిటన్‌కు రష్యా హెచ్చరిక

మాస్కో, డిశంబరు 12:—

బ్రిటన్‌లో నిలిపి వుంచిన అమెరికన్ పోలారిక్ జలాంతర్గామి ఏదైన ఒకటి రెచ్చకొట్టే పనులకు దిగితే, ప్రతీకార చర్యనుంచి బ్రిటన్ తప్పించుకు పోలేదని సోవియట్ యూనియన్ నిన్నను ప్రకటించింది.

హైదరాబాద్, డిశంబరు 12 :—

రాష్ట్రంలో గల అందరు మొదటిశ్రేణి మేజిస్ట్రేట్లూ పురాతత్వచట్టంపై వచ్చిన కేసులలో ఏ వ్యక్తికైనా 2,000 రూపాయలు దాకా జుల్మానా విధించే అధికారాన్ని ప్రభుత్వం ఇచ్చింది.

ద్విసభ్య నియోజకవర్గాల సమస్య :

కేంద్ర ప్రభుత్వం పునరాలోచించేసూచన

: x :

ఈ నెలాఖరులోగా నిర్ణయం జరగవచ్చునట

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 13:—

ద్విసభ్య నియోజక వర్గాలను రద్దుపరచే విషయమై కేంద్ర మంత్రివర్గం వెనుకటి నిర్ణయాన్ని పునఃపరిశీలన చేయవచ్చని తెలుస్తున్నది.

ఇటీవల జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సభ్యులు తీవ్రమైన అభిప్రాయ భేదాలను వెలిబుచ్చారు. దీనితో కేంద్ర ప్రభుత్వం అసలు ద్విసభ్య నియోజకవర్గాలను రద్దుపరచాలా వద్దా అన్న సందిగ్ధావస్థలో పడిపోయింది.

డిసెంబరు 14 న జరిగే యూనియన్ మంత్రివర్గ సమావేశంలో ఏదో ఒక స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. 1962 జనరల్ ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రభుత్వం ద్విసభ్య నియోజకవర్గాల రద్దు విషయమై ఏదో ఒక నిర్ణయాన్ని చేయాలని ఇటీవలనే ఎలక్షన్ కమిషన్ విజ్ఞప్తి చేసింది.

డిసెంబరు నెలాఖరులోగా కేంద్రప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం చేస్తుంది. డిసెంబరు 8 వ తేదీన జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో 229 సభ్యులు పాల్గొన్నారు. వీరిలో 100 మంది ద్విసభ్య నియోజక వర్గాలను రద్దుపరచరాదని తమ అభిప్రాయాన్ని వెల్లడిచేశారు. రహస్య బ్యాలెట్ పద్ధతిపై వోటింగు తీసికొన్నారు ఈ 100 మంది ద్విసభ్య నియోజకవర్గాలను రద్దుపరచాలన్న తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేశారు.

నిన్న జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ విదేశ వ్యవహారాల స్థాయీ సంఘం సమావేశంలో ఈ వోటింగు ఫలితాలను గురించి తెలియజేయవలసిందిగా ప్రధాన మంత్రిని ఒక కాంగ్రెసు సభ్యుడు కోరగా, ఆయన నవ్వి వూరుకున్నారు. ఇంతవరకు అధికారపూర్వకంగా వోటింగు ఫలితాలను వెల్లడిచేయకపోవడం గమనార్హం.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో హరిజన సభ్యులు కూడా కొందరు వ్యతిరేకంగా వోటుచేశారు. ద్విసభ్య నియోజకవర్గాలను రద్దుచేస్తే హరిజనులకు కాంగ్రెసుపార్టీకి హానికరంగా పరిణమిస్తుందని కొంతమంది సీనియర్ కాంగ్రెసు నాయకులు భావిస్తున్నారు.

కాని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో హరిజన సభ్యుడైన రైల్వేమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ స్వయంగా ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడం గమనార్హం. శ్రీ గోవిందవల్లభ పంత్ తీర్మానాన్ని బలపరచారు. ప్రధానినెహ్రూ తన అభిప్రాయం ఎటూ వెల్లడిచేయలేదు.

మూడవ ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షుని నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 13:—

రిటైర్డ్ కంట్రోలర్, ఆడిటర్ జనరల్ శ్రీ ఎ. కె. చందాను మూడవ ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షునిగా నియమించడం రాజ్యాంగ విరుద్ధం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో తెలియజేశారు. శ్రీ టి. బి. విఠల్‌రావు, తదితరులు అందజేసిన కాల్ ఎటెన్షన్ నోటీసుకు సమాధానంగా ఆయన యీ విషయాన్ని తెలియజేశారు.

చర్మ పారిశ్రామిక కేంద్రస్థాపనావకాశం

మహబూబాబాద్, డిశంబరు 11:—

త్వరలో ఒక చర్మ పారిశ్రామిక కేంద్రం ఇక్కడ స్థాపించ నున్నారని తెలుస్తుంది. ఈ పథకానికి కాగల ఖర్చు 13,500 రూపాయలు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ ఆమోదించిందని కూడా తెలుస్తుంది. (మ. ప)

గుజరాత్‌లో రాష్ట్రపతి కార్యక్రమం

అహమ్మదాబాద్, డిసెంబరు 12:—

నూతనంగా ఏర్పడిన గుజరాత్ రాష్ట్రంలో డిసెంబరు 15నుంచి 17వ తేదీవరకు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ పర్యటించ నున్నారు.

విద్యార్థుల పట్ల రాజకీయపార్టీల వైఖరి

: x :

క్రమశిక్షణ పెంపొందించాలని శ్రీమాలి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 12 :—

దేశంలో విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించడానికి అన్ని రాజకీయపక్షాలు సహకరించాలని కేంద్ర విద్యాశాఖామంత్రి డాక్టర్ శ్రీ మాలి నిన్న యిక్కడ విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు సభ్యులతో ఏర్పాటుచేసిన సలహా సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ విద్యార్థులపట్ల రాజకీయ పార్టీలు అన్నీ కలిసి కట్టుగా కొన్ని నిబంధనలు అనుసరించాలని, విద్యార్థులలో ప్రబలుతున్న రౌడీతత్వాన్ని ఖండించాలని డాక్టర్ శ్రీ మాలి కోరారు.

ప్రతి కళాశాలలోను విద్యార్థి సంఘాలను ఏర్పాటు చేయాలని, ఈవిధంగా రాజకీయాలలో ఆసక్తిని తగ్గించి నిర్మాణాత్మక కార్యక్రమాలపై వారి దృష్టిని మరలించాలని కేంద్ర విద్యామంత్రి సూచించారు.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం ప్రబలడానికి రాజకీయనాయకులు కారణంకాదని, వారిపై అనవసరంగా నేరారోపణ చేయడం తగదని సమావేశంలో పలువురు స్పష్టంచేసినట్టు తెలుస్తున్నది. విద్యార్థులలోని వివిధ సంఘాలు రాజకీయ పార్టీల సహాయాన్ని ఆపేక్షించినారని వీరన్నారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి ప్రసంగిస్తూ కళాశాలలలో ఏర్పాటుచేసే విద్యార్థి సంఘాలు రాజకీయపార్టీలవేదికలు కారాదని విద్యార్థులలో చదువుపట్ల ఆసక్తిని ఈసంఘాలు ప్రోత్సహించాలని, వినోదయాత్రలు, తదితర కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ అభిప్రాయంకూడా ఇదే నన్నారు.

కంపెనీల బిల్లుపై రాజ్యసభచర్చ

ఢిల్లీ, డిశంబర్ 12 :—

లోక్ సభ ఆమోదించిన కంపెనీల చట్టం సవరణ బిల్లుపై రాజ్య సభలో నేడు ప్రారంభమైన చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు బిల్లుకు హర్షం ప్రకటించారు.

శ్రీ ఖండూభాయ్ దేశాయ్ (కాంగ్రెస్) శ్రీ రోహిత్ దావే (పి. ఎస్. పి.) లు ప్రత్యేక ఆడిట్ పద్ధతిని మెచ్చుకొన్నారు. కార్పొరేట్ రంగాలలో అక్రమ నిర్వహణను ఈ బిల్లు అరికట్ట గలదని కూడా వారు అన్నారు.

కంపెనీలు ఏ రాజకీయపక్షానికి విరాళాలు యియ్యకపోతే తమ పార్టీ యిప్పటికంటె చాల బలంగా వుండగలదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. ఎస్. సంతానం అన్నారు.

కంపెనీల చట్టంలో యింక కొంతకాలంవరకు ఎలాంటి మార్పులు చేయరాదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. జి. అగర్వాల్ అన్నారు.

వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో బిల్లును ప్రవేశపెడుతూ 1956 వ సంవత్సరపు కంపెనీల చట్టంలో చేసిన మార్పులను వివరించారు. కంపెనీల నిర్వహణ కట్టుదిట్టంగా సాగటానికి ఈ బిల్లు తోడ్పడగలదని అక్రమాలను అసమర్థతకు తావులేకుండా చేస్తుందని కూడా ఆయన అన్నారు.

ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం

ఢిల్లీ, డిశంబరు 12:—

1954 ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టాన్ని అమలు జరిపే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలనీ చట్టాన్ని తీవ్రతరం చేయాలనీ ఆరోగ్యశాఖకు సంబంధించిన పార్లమెంటు సంప్రతింపుల సంఘం సూచించింది.

బొంబాయి రైలుస్టేషన్‌లో టిక్కెట్ల బ్లాక్‌మార్కెట్

నిరోధకచర్యలపై రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 13:—

బొంబాయి రైల్వే స్టేషన్లో రైలు టిక్కెట్లు బ్లాకు మార్కెట్టు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చినవనీ దానిని నిరోధించే చర్యలు గైకొనబడినవని రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి ఒక ప్రశ్నకు జవాబుచెప్తూ రాజ్యసభలో అన్నారు. బుకింగు ఆఫీసులవద్ద క్యూలను ఆకట్టుకొనే దుండగీండ్రపై నిఘా పుంచడం , సెక్యూరిటీని పెంచడం, ఇంకా ఎక్కువ బుకింగు ఆఫీసులు పెంచడం మొదలైన చర్యలు తీసుకుంటున్నట్లు కూడా మంత్రి చెప్పారు.

కావ్యావిష్కరణోత్సవము

విజయవాడ, డిశంబరు, 8:—

శ్రీమతి తెన్నేటి హేమలతగారి ఇంట్లో శ్రీ గోదా గ్రంథమాలవారి 'గోదాదేవి' అను వచన కావ్యము, 'భాగవతసారము' అను పద్యకావ్యము ఆవిష్కరింపబడినవి. సభకు 'సహజకవి' 'కవిపాదుషా' శ్రీ కొప్పురావూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. గ్రంథమాల సంస్థాపకులు శ్రీమాన్ కె. టి. యల్. నరసింహాచార్యులు గ్రంథమాల ఇంతవరకు జేసిన సారస్వత సేవను వివరించారు. కవితాగోష్ఠి జరిగింది. 'హరికథక రత్న' 'విద్వాన్' శ్రీ గర్రె సత్యనారాయణగుప్త తమ కావ్యములోనుండి కొన్ని ఖండికలు వినిపించారు. శ్రీమతి హేమలత తమ గీతాంజలి అనువాదమును కొంతవరకు వినిపించారు. శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు తమ 'దివ్యాం మోక్షము' అనుకావ్యము వినిపించి శ్రోతలను నవ్వించారు. అధ్యక్షులు తమ సహజ కవితా పఠనముచే వీనుల విందు గావించారు. గ్రంథమాలవారు, గోదాదేవి రచయిత అగు శ్రీ విరించిని నూత్నవస్త్రములతో సన్మానించిరి.

ఈ కావ్యములలో కొన్నిభాగములు శ్రీమాన్ కె. టి. యల్. నరసింహాచార్యులు వినిపించారు.

ఇండియాకు కావలసిన విదేశ మారక ద్రవ్యం

మొత్తం 26,170 కోట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 12:—

ద్వితీయ ప్రణాళిక తుది సంవత్సరంలో (1960—61) మనకు 170 కోట్లు, తృతీయ ప్రణాళికకై 26,000 కోట్లు మారక ద్రవ్యం అవసరముంటుందని నేడు లోక్‌సభలో శ్రీ మొరార్జీ దేశాయ్, ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో టాగూర్ విద్యాపీఠం

హైదరాబాద్, డిశంబర్ 12—

రాష్ట్ర ప్రభుత్వ టాగూరు శత జయంతి ఉత్సవ సంఘం టాగూరు అభివందన సంపుటిని ప్రకటించడానికి నిర్ణయించు కొన్నది. దీనిని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురిస్తుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో టాగూర్ పీఠాన్ని ఏర్పరచడానికి కమిటీ నిర్ణయించుకొన్నది. అంతేకాకుండా శాంతినికేతన్‌లో సంగీతం నాటక శిల్పం చిత్రలేఖనం అభ్యసించడానికి మూడు విద్యార్థి ఉపకార వేతనాలు యివ్వడానికి కమిటీ నిర్ణయించింది.

శరీర మంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

దేహమంతా, రోజంతా తాజాదనము పొందుటకు పట్టుపటె. మెత్తనిది, మృదువైనది, సౌమ్యమైన ఔషధములు చేర్చబడినది మరియు శీతలమైన సువాసనగలదగు; కుటికురా టాల్కం పౌడరు వాడుకొండి.

కుటికురా
సౌమ్యమైన ఔషధములుగల
టాల్కం పౌడరు

సంగ్రహ ప్రకటనలు

వివాహము

వృత్తిలో స్థిరపడిన 30 సం. బ్రాహ్మణునకు వివాహం నిమిత్తం తగిన వితంతువు కావలెను. తోడ్పాటు అవసరం. శీలం ప్రధానమైతే కులంతో అవసరం లేదు. బాక్సు నెం. 10, కేరాఫ్ ఆంధ్రప్రభ, చిత్తూరు.

నోటీసు

పంచాయతీ సమితి కార్యాలయము,
గంగాధరనెల్లూరు.

చిత్తూరు జిల్లా, చిత్తూరు తాలూకా గంగాధరనెల్లూరు సమితి ఏరియాలోని ఇంజనీరింగు పనులను నిర్వహించుటకు గాను కంట్రాక్టరుగా రిజిష్టరు చేసుకొనుటకు అనుభవము గలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారులు రు. 25/— (ఇరువది అయిదు రూపాయలను) చిత్తూరు హుజూరు ట్రెజరీలో "గంగాధరనెల్లూరు పంచాయతీ సమితి ఫండు" పద్దుక్రింద చెల్లించి చలానాను అర్జీతో జతపరచి పంపవలయును. ఈ పైకము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

దరఖాస్తుదారులు తమ అర్జీతోపాటు తహశీల్దారువారినుండి తీసుకున్న తమ ఆస్తి వివరముల సర్టిఫికేట్లు జతపరచి పంపవలయును. ఆట్లు లేనిచో అర్జీలు ఆలోచించబడవు. అర్జీ దాఖలుకు ఆఖరు తేది 26—12—60.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్,
గంగాధరనెల్లూరు.

టెండరు నోటీసు

అప్పికట్ల పంచాయతీ

గుడివాడతాలూకాఅప్పికట్లపంచాయతీ ఆఫీసు బిల్డింగు కట్టుటకు సీలువేసిన టెండర్లు 22—12—60 తేదీ సాయంత్రం 3 గంటల వరకు పంచాయతీ ప్రెసిడెంటు గారిచే తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుదార్లు లేక వారి అనుమతి పొందిన ఏజంట్లు ఎదుట తెరువబడును. సకాలములో రాని టెండర్లు ధరావతు కట్టనివి నిరాకరించబడును. ఇతర విషయములు ఆఫీసు పనివేయు కాలములో తెలిసికొనవచ్చును.

పనిపేరు : పంచాయతీ ఆఫీసు బిల్డింగు కట్టుట. ఎస్టిమేటు రు. 9,900/—

మొత్తంకట్టవలసిన ధరావతు 495/—

మట్టా ప్రసాదరావు, ప్రెసిడెంటు.

రేడియో

గురువారం, డిశంబరు 15
శక. 1882 మార్గశిర 24

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఇండియన్ హార్స్ ట్యూన్స్, 8—35 సంక్షిప్త పరిచయ కార్యక్రమం. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1—30 విజయవాడ వలె, 1—50 తె. వా., 2—00 భూపూరాప్: ఖయాల్. బృందావనీ సారంగు, సుభాన్‌ఖాన్: తబ్లా, 2—10 ఉ. వా., 2—20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే). సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 మరాఠీ శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 భూపూరాప్: ఖయాల్, సుభాన్‌ఖాన్: తబ్లా, 7—30 నేను నాద్యమవను (ప్రసంగము), 7—40 విరామ సంగీతం, 7—45 రాగం, తానం, పల్లవి, 8—40 విరామ సంగీతం, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 జాతీయ నాటక కార్యక్రమము, తెలుపు, నలుపు నాటిక, ఉర్దూ మాత్రుక: రేవతీశరణశర్మ, 10—15 భూపూరాప్: ఖయాల్, సుభాన్‌ఖాన్: తబ్లా, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 అలమేలూ వెంకటేశన్, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 శాస్త్రీయ సంగీతం, 2—20 అలమేలూ వెంకటేశన్, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 నౌకాదళ దినోత్సవం రూపకము (విజయవాడ నుండి రిలే), 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని నారాయణ తీర్థులవారి తరంగాలు, 7—00 తె. వా., 7—15 వాసా కోదండపాణి నాదస్వరం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1—00 వాసా కోదండపాణి. నాదస్వరం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, 3—30 వయొలిన్, కుంభకోణం రాజమాణిక్యం పిళ్లై, కోమల వల్లి, శ్రీనివాసన్, 3—45 మాధ్యమిక పాఠశాలలకు, 4—15 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8—40 విరామసంగీతం, 9—00 ఆం. వా., 9—15 నౌకాదళ దినోత్సవం రూపకము, 9—30 జాతీయ నాటకకార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 10—15 ప్రకటించబడును, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 ఆం. వా, 7—30 డి. పట్టమ్మాళ్, 8—00 మధురగీతం. మధ్యాహ్నం: 1—00 మహిళా మండలి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 గీతమంజరి, 2—00 తె.వా, 2—10 వాతావరణసూచన. సాయంత్రం 5—30 శ్రీ త్యాగరాజపిళ్ళ: నాదస్వరం, 7—15 ఆం. వా, 7—40 వాద్య సంగీతం, 7—45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చి నుండి రిలే), 8—40 వాద్యసంగీతం, 9—00 చెంబై నారాయణన్, 10—15 సంగీతామృతం, డి. కె. పట్టమ్మాళ్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా. మధ్యాహ్నం 1—00 కదంబం, 1—30 ఆం. వా, 1—40 గానమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 రాజం, రామకృష్ణ, 7—00 తె. వా., 7—15 వేణువు, వీణ: నిలయవిద్వాంసులు, 7—45 మద్రాస్ ఎ వలె, 8—30 శ్రోతలు కోరినపాటలు, 9—00 ఆం. వా., 9—30 జాతీయ నాటక కార్యక్రమము (తెలుగు) తెలుపు నలుపు నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 10—15 మద్రాస్ ఎ వలె, 10—30 ప్రసార సమాప్తి.

ఆకాశవాణి ప్రసంగం

పాలకొల్లు, డిశంబరు 12:— అరటితోటల పెంపకంలో విశేషకృషి చేసిన శ్రీ పేరిచర్ల భాస్కరరాజా "అరటి తోటల పెంపకంలో ప్రత్యేకత"ను గూర్చి ఈనెల 14న సాయంత్రం 6—20 గంటలకు ఆకాశవాణి విజయవాడ కేంద్రంనుండి ప్రసంగిస్తారు.

వివాహ మహోత్సవం

హైదరాబాదు, డిశంబరు 12:— బొబ్బిలి పంచదారమిల్లు మేనేజరు శ్రీ సి. అచ్యుతరావుగారి కుమారుడు శ్రీ సి. వి. సీతారామస్వామికిని, లేటు చెన్నమనేని నరసింహారావుగారి కుమార్తె విజయకుమారికిని హైదరాబాదులో ఈ నెల 10వ తేదీ ఉదయం వివాహం జరిగింది.

నాటకకళా బోధనకై ప్రత్యేక కేంద్రం

హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని శ్రీ స్థానం సూచన

హైదరాబాద్, డిసెంబరు 12:— వివిధరీతుల సంగీత, నాటక నృత్య కళల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశంలో కొన్ని మండలాలు ఏర్పడడం అత్యవసరమని, కూచిపూడి భరతనాట్య శాస్త్ర పద్ధతులను బోధించడానికై హైదరాబాద్‌లో ఒక కేంద్ర విద్యాసంస్థ నెలకొల్పడం ఉత్తమంగా వుంటుందని నేడిక్కడ జరిగిన నాట్యకళా సదస్సుకు అధ్యక్షత వహిస్తూ శ్రీ స్థానం నరసింహారావు సూచించారు.

నాటక సంగీత నృత్య కళల బోధనార్థం, రాష్ట్రంలో పెక్కు గురుకులములను నెలకొల్పాలని కూడా శ్రీ స్థానం నరసింహారావు తమ అధ్యక్షోపన్యాసంలో సలహాయిచ్చారు. ఈ గురుకులములో చక్కగా సమర్థవంతంగా నిర్వహించడానికి ఎక్కువ గిరాకీ గల పండితులను నియమించాలని వారికి తగు వేతనాలివ్వాలని ఆయన అన్నారు.

నాటక కళకోసం ఒక కౌన్సిల్ లేదా ఒక సంస్థను ఏర్పాటు చేయాలని ఇది అకాడమీకి అనుబంధంగా వుండాలని శ్రీ నరసింహరావు సూచించారు.

ఆంధ్ర నాటక చరిత్రను స్థూలంగా వివరిస్తూ దానికి ప్రత్యేకమైన ఉజ్వలవంతమైన సంప్రదాయం కలదని ఆయన వక్కాణించారు.

సదస్సుకు శ్రీ అహీంద్ర చౌదరి (కలకత్తా డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ ఆఫ్ డ్రామా) ప్రారంభిస్తూ ఇట్టి సదస్సులను ఏర్పాటు చేయడంవల్ల ప్రాచీన సంప్రదాయముల వైశిష్ట్యాన్ని అవగతం చేసుకోవడమేకాక నాటక కళాభినివేశాన్ని నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. దేశంలో నాటకకళపట్ల అభిరుచిని పెంపొందించడానికి ఇలాంటి సదస్సులు అత్యవసరమని నుడివారు.



పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ కన్నెగోళ్ల పుల్లయ్యగారి కుమార్తు రామచంద్రరావు, ఏలూరు	116—00
బృందావనపుర కవిసుకు అండ్ హెూటల్సు మర్చంట్సు అసోసియేషన్, మచిలీపట్నం	58—00
ఒక భక్తుడు, హైదరాబాద్	10—00
మిస్టర్ నై. పద్మవెంకటరత్నం, పిఠాపురం	10—00
శ్రీ దండు సీతారామరాజుగారి భార్య, శ్రీమతి చిన సూరయమ్మ, వెదురేశ్వరం	10—00
శ్రీ పి. కృష్ణమూర్తి, దుగ్గిరాల రైల్వేస్టేషన్	6—00
శ్రీ సాధు వీరన్న, దేవరపల్లి	5—00
శ్రీ సత్యనారాయణ ఎలక్ట్రికల్ ఫ్లోర్ అండ్ రైస్‌మిల్లు, కంట్రాక్టర్సు, శ్రీ కాటూరు వీరన్న అండ్ ఇతరులు, రామచంద్రపురం	5—02
శ్రీ పడాలి భగవంతరావు, రవివార్‌పేట	5—00
శ్రీ కవిరాజ్ ఎ. ఎ. శాస్త్రి, శృంగవరపుకోట	5—00
శ్రీమతి యస్. సుబ్బమ్మ, దుమ్ముగూడెం	5—00
శ్రీ వాడపల్లి నరసింహరాజు, తాడేపల్లిగూడెం	5—00
శ్రీ కె. రామారావు, గుడివాడ	5—00
శ్రీ సి. హెచ్. శ్రీరామమూర్తి, తంటికొండ	5—00
శ్రీ బద్దిరెడ్డి వీరయ్యదొర, తంటికొండ	5—00
శ్రీ కె. ఆర్. శేషాద్రి, మంగళగిరి	5—00
శ్రీ చెక్కా వీరవెంకట సత్యనారాయణ మూర్తి, కుతుకులూరు	5—00
శ్రీ మోపూరు చిన సుందరరామిరెడ్డి, నార్త్‌రాజుపాలెం	5—00
శ్రీ తిరుపూరు సింహచలం, తేజపూర్	5—00

రూ. 3—00 విరాళమిచ్చినవారు. వై. వెంకటేశ్వరరావు.
రూ. 2—00 విరాళమిచ్చినవారు. బి. లింగయ్య.
అండవరపు సత్యనారాయణ 1—05, తోట శ్రీరామారావు 1—05.
నిన్నటివరకు వసూలయిన మొత్తం 1,29,330—22
వెరశి 1,29,612—34

వ్యాగన్ల కొరత కారణంగా బియ్యం రవాణాకు ఇబ్బంది

తాడేపల్లిగూడెం మిల్లర్ల సంఘం వివరణ

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 13— "రైతులకు చెల్లించవలసిన డబ్బు సకాలంలో మిల్లులు చెల్లించాలంటే, రవాణా సౌకర్యాలు బాగా కలుగజేయడం అందుకు సంబంధించిన అధికారుల కనీస ధర్మం."

తాడేపల్లిగూడెం మిల్లర్ల సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ చలంచర్ల గున్నేశ్వరరావుగారు పై విధంగా వివరిస్తూ ఒక ప్రకటనలో ఇంకా ఇలా తెలియజేస్తున్నారు: "తాడేపల్లిగూడెం రైల్వేస్టేషనులో ఈ రోజుకు సుమారు 1300 వ్యాగన్లు సప్లయి చేయించవలసినదని పెట్టుకున్న దరఖాస్తులు (యిండెంట్లు) రిజిష్టరు చేయబడి వున్నవి. 40 రోజుల నుంచి కేరళ, రాయలసీమ, మైసూరు రాష్ట్రాలకు ఒక్క వ్యాగనుకూడ సప్లయిచేయబడలేదు. రిజిష్టరు చేయబడిన యిండెంట్లు సాధ్యమయినంతత్వరగా ఒకక్రమబద్ధంగా సరఫరా జరుగుతూంటే యిన్ని యిండెంట్లు పెట్టుకోవలసిన అవసరం వుండదు. మార్కెటు ధరలు కూడ హెచ్చు, తగ్గులు లేకుండా ఒకే స్థాయిలో వుండుటకు గూడ ఎక్కువ సావకాశం వుంది. ఈ స్టేషనుకు వ్యాగన్లు సప్లయిచేయకుండా యితర స్టేషన్లు నుండి విజయవాడ, ఏలూరు, మొదలయిన చోట్లనుండి వ్యాగన్లు సప్లయి చేయటంవల్ల బస్తా 1 కి రు 2—లు అదనంగా ఖర్చులు భరించవలసి వస్తూంది.

సత్వర చర్యలు తీసుకొని క్రమపద్ధతిలో ప్రతి స్టేషనునుంచి వ్యాగన్లు సప్లయిచేసి, మిల్లు యజమానులు, వ్యవసాయదార్లు, వినియోగదార్లకు సరియైన న్యాయం కలుగజేయవలసిందని, బియ్యపుమరల పరిశ్రమ మూతబడేందుకు తోడ్పడడం జరగకుండా చూడవలసిందని కోరుతున్నాను".

నక్కపల్లి ఉన్నతపాఠశాల వార్షికోత్సవం

యలమంచిలి, డిసెంబరు 12:— నక్కపల్లి జిల్లాపరిషత్ హైస్కూలు వార్షికోత్సవము జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ రాజా సాగి సూర్యనారాయణ రాజా ఎమ్. ఎల్. ఎ. అధ్యక్షతను జరిగెను. సభకు నక్కపల్లి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ బుద్ధరాజు అచ్యుతరామరాజు, సమితి అధ్యక్షుడు శ్రీ కల్లేపల్లి సీతారామరాజు పలువురు గ్రామస్థులు, పాయకరావుపేట ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు విచ్చేసిరి. సాయంత్రం బహిరంగ సభ శ్రీ రాజా అధ్యక్షతను జరిగెను. ఉన్నతోపాధ్యాయుడు శ్రీ రాంభట్ల గోపాలం తన సాంవత్సరిక నివేదిక సమర్పించారు. విశాఖపట్నం ఎ. వి. ఎన్. కాలేజి ఆచార్య శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణ (ఉభయ భాషాప్రవీణ) భాషల ప్రాముఖ్యత అను విషయముపై ప్రసంగించారు. సమితి అధ్యక్షునిచే గెలుపొందిన విద్యార్థులకు బహుమతులొసంగబడెను. శ్రీ రాంభట్ల గోపాలం వందన సమర్పణతో సభ ముగిసెను. తరువాత సినీమా ప్రదర్శనము గావించబడెను.

సంతగుడిపాడులో పశుచికిత్సాలయం

నర్సారావుపేట, డిశంబరు 12:— నర్సారావుపేట తాలూకా సంతగుడిపాడులో నూతన పశు చికిత్సాలయానికి నాదెండ్ల సమితి అధ్యక్షులు శ్రీ కాసు వెంగళ రెడ్డిగారు శంకుస్థాపన చేశారు.

శ్రీమతి కాసు శేషమ్మగారిచే జాతీయ పతాక ఎగురవేయబడిన తర్వాత శ్రీ వెంగళరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు పి. క్రిష్ణారెడ్డి (జిల్లా వెటర్నరీ డాక్టరు) యన్. కోటిరెడ్డి గారలు పశు పోషణ పశు సంరక్షణావశ్యకతను గురించి వుపన్యసించారు. డా. బి. హుసేన్‌గారి పర్యవేక్షణలో జంతు ప్రదర్శన నిర్వహించ బడినది.

నదీజలాల వివాద సమస్య

రేపల్లె అఖిలపక్షసమావేశ సూచన

రేపల్లె, డిసెంబరు 11:— రేపల్లె చంద్రమౌళి భవనంలో శ్రీ పరుచూరు వెంకటరత్నం ఏర్పరచిన "అఖిలపక్ష సమావేశం" కృష్ణ, గోదావరి జలాల వివాదం పై గోష్టి జరిగింది. సభకు శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించారు. ప్రభుత్వ వాదమును వివిధ పార్టీలకు చెందినవారు బలపరచారు. సభలో శ్రీ నేతివెంకటరమణ (కాంగ్రెసు నాయకులు, అధ్యక్షులు, మునిసిపల్ కౌన్సిల్, రేపల్లె), శ్రీ పరుచూరు వెంకటరత్నం (సమావేశకర్త) శ్రీ మండె పిచ్చయ్య (శక్రటరీ రేపల్లె బ్లాకు కమ్యూనిస్టు కమిటీ) గారు, డాక్టరు శ్రీ యన్. వి. కృష్ణారావుగారు (రేపల్లె స్వతంత్రపార్టీ నాయకులు) మాట్లాడారు.

సమావేశమునకు హాజరయిన పెద్దలలో శ్రీ కొరటాల సత్యనారాయణ ఉన్నారు.

తీర్మానం

"కృష్ణ, గోదావరి జలాల పంపిణీ విషయమై 1951 లో జరిగిన ఒప్పందాన్ని గూర్చి ప్రస్తుతం మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు లేవనెత్తిన వాదనకు మేము కలతపడుచున్నాం. కేంద్రం మౌనం వహించుట దురాగ్రహం. ఆంధ్రప్రదేశ్ లో ప్రబలుచున్న ఆందోళనను కేంద్రం గుర్తించి 1951 ఒప్పందంలో ఎలాంటి మార్పులు తీసుకరాకుండా యుండగలందులకు త్వరగా ప్రయత్నించాలని కేంద్రాన్ని ప్రధానంగా పండిత నెహ్రూ గారిని ఈ "అఖిలపక్ష సమావేశంలో" వివిధ పార్టీలకు చెందిన మేము అభ్యర్థిస్తున్నాము."

అల్యూమినం వర్కర్ల సమ్మె ఉపసంహరణ

విజయవాడ, డిసెంబరు 12:— విజయవాడ లేబరుఆఫీసరు శ్రీ టి. గోపాలకృష్ణారావుగారి సమక్షమున అల్యూమినం వర్కర్సు యూనియన్ ప్రతినిధులు, యజమానులు జరిపిన సంప్రతింపుల ఫలితంగా నేటి నుండి జరపదలచిన సమ్మెను ఉపసంహరించినట్లు కార్యదర్శి శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు ప్రకటిస్తున్నారు.

పాలకొల్లులో వీడ్కోలు సభ

పాలకొల్లు, డిశంబరు 12:— పాలకొల్లు స్టేట్‌బ్యాంక్ ఏజంటు శ్రీ సి. యస్. ప్రకాశరావు మద్రాస్ బదిలీ కాబడిన సందర్భమున వారి స్థానే శ్రీ వి. సత్యనారాయణ పాలకొల్లు విచ్చేసిన సందర్భమున రైస్‌మిల్లర్స్ సంఘం, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్‌వారు పాలకొల్లు మున్సిపల్‌ఛైర్మన్ శ్రీ బోడిపెట్టి సూర్యారావుగారి అధ్యక్షతన వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు.

శ్రీ భూపతిరాజు రామచంద్ర రాజా శ్రీ ప్రకాశరావు గుణగణాలను ప్రస్తుతించారు.

శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

స్త్రీపై కేసు నమోదు

మహబూబాబాద్, డిసెంబర్ 12:— పెరుమాళ్లసంక గ్రామ వాస్తవ్యురాలైన ఒక స్త్రీపై మూడువందల పద్దెనిమిదవ సెక్షన్ క్రింద స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుగుతున్నది. (మ. వి.)

శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రికి సన్మానం

బందరు, డిసెంబరు 12:— బందరు పురమందిరంలో శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రికి సన్మానం జరిపారు.

శ్రీ శాస్త్రి సన్మానసభకు శ్రీ కొడాలి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీ లక్ష్మీపతిశాస్త్రి వివిధరంగాలలో బహుకాలంగా చేస్తున్న ప్రజాసేవను వారు పేర్కొంటూ, వారి కీర్తి సన్మానసభ తలపెట్టిన పామర్రు భారతి సమితివారిని అభినందించారు.

సమితి పక్షాన శ్రీ దుర్గా మల్లిఖార్జునరావు శ్రీ శాస్త్రి సేవల మగ్గడిస్తూ, సన్మాన పత్రమును, శాల్వను సమర్పించారు. కిల్లీ, సోడా, బీడీ వర్తక సంఘం పక్షాన కార్యదర్శి శ్రీ నాయుడు నాగేశ్వరరావు నూతన వస్త్రాలు సమర్పించారు. శ్రీ చిత్రపు హనుమంతరావు, చిట్టా రామకృష్ణారావుగార్లు పద్యాలు రచించి చదివారు.

శ్రీయుతులు కె. పి. మల్లిఖార్జునుడు, చిట్టా బాలకృష్ణశాస్త్రి, సి. వీరభద్రరావు, ఆపుల కోటేశ్వరరావు, విన్నకోట ధర్మారావు, నాయుడు నాగేశ్వరరావు, విన్నకోట వెంకటస్వామి, పింగళి లక్ష్మీనరసింహారావు, యల్లంరాజు వెంకటావు, విడియాల చంద్రశేఖరరావు, శ్రీరాం వీరభద్రాకవి, అగ్నిహోత్రం విజయసారథి ఆచార్యులు, మోటమర్రి లక్ష్మీనారాయణ, గోవాడ నిరీక్షణరావుగార్లు శ్రీ శాస్త్రిగారి సేవను కొనియాడారు. శ్రీ లక్ష్మీపతిశాస్త్రి కృతజ్ఞత తెలిపారు. శ్రీ దుర్గా మల్లిఖార్జునరావు వందనార్పించారు.

మలకాపుర గ్రామాభివృద్ధి

గుంటూరు, డిసెంబరు 12— గుంటూరు జిల్లాలో వెయ్యిమంది గ్రామస్థులు గల మలకాపుర గ్రామంలో షుమారు రు. 80 వేల విలువగల మూడు అభివృద్ధి కార్యక్రమాలకు పునాదులు వేయబడినవి.

ఈ గ్రామంలో ప్రతియింటికి మంచినీటి సదుపాయం కలిగించే కార్యక్రమం రాష్ట్రంలో కల్లా మొట్టమొదటిది అయివుండవచ్చు. దీని అంచనా రు. 20,000.

హరిజనవాడలో రూ. 27,000 లతో 27 గృహాలు కట్టడానికి ప్రారంభించారు. విశాల సహకార పరపతి సంఘం గోడవునకు రు. 2,2000 లు పెట్టి కడుతున్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ జి. వి. ఎస్. మణి హరిజనవాడకు శంకుస్థాపన చేశారు.

కలెక్టరు, శ్రీ మంతెన వెంకటరాజు, శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ గార్లకు పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ గద్దె రత్తయ్య పూలమాలలు వేసి బ్యాండుమేళముతో కారులో పూరేగించారు.

శ్రీ అతిటేన్ అందరికి స్వాగతపత్రాలు సమర్పించారు.

శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు మాట్లాడుతూ, మంచినీళ్ల కొరతలో కృషిచేయటం చాలా అవసరమని, ప్రతిచోటా ముఠా కక్షలు అరికట్టాలని, కలిసికట్టుగా పనిచేయాలని, లేనియెడల దారిద్ర్యాన్ని అనుభవించవలసి వస్తుందని, అన్నారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మంతెన వెంకట్రాజు మాట్లాడుతూ, సహకారవిధాన ప్రయోగం అన్నిరంగాలలో చాలా అవసరమని, కో ఆపరేటివు కామన్‌వెల్త్ స్థాపనే కాంగ్రెసుసంస్థ లక్ష్యమని, పదవులకోసం పోటీలు ఉండినా, ప్రజాశ్రేయస్సుకోసం కలిసికట్టి పనిచేయాలని అన్నారు.

శ్రీ రత్తయ్య వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర గిరిజన సలహాసంఘం సమావేశం

హైదరాబాదు, డిశంబరు 12:— ఆంధ్రప్రదేశ గిరిజన సలహాసంఘం (కమిటీ హాలు) సెక్రటరియేట్ భవనాల్లో డిశంబరు 23 సాయంత్రం 3 గంటలకు సమావేశం అవుతుంది.

గురజాడ వర్ధంతి ఉత్సవాలు

పెక్కలిలో

స్థానికోన్నత తర పాఠశాలలో విజయనగరం మహారాజావారి ఆంగ్ల కళాశాల సంస్కృత ఆచార్య శ్రీ అప్పలి సోమేశ్వరశర్మ అధ్యక్షతను "మహాకవి" గురజాడ అప్పారావుగారి జయంతి జరిగింది.

శ్రీ పప్పు రఘురామశర్మ సంస్కృతములో స్వాగతమియ్యగా ప్రధానోపాధ్యాయుడు శ్రీ యల్లాప్రగడ కృష్ణమూర్తి, శ్రీ సోమేశ్వర శర్మను నూతన వస్త్ర చందన తాంబూలాదులతో సత్కరించారు.

శ్రీ సోమేశ్వరశర్మ గురజాడ మహాకవిని ప్రస్తుతిస్తూ యిట్లనిరి: "సాహిత్య ప్రపంచంలో కవి ద్రష్ట. స్రష్టృత్వము గలవాడు. కాలానుగుణ మార్పులు, సవరణలు మహాకవులు మాత్రమే జరుపగలరు. ఆ తెగకు శ్రీ గురజాడ చెందును.

"సమకాలికులగు శ్రీ కందుకూరి వీరేశలింగము, మహాకవి శ్రీ గురజాడలు సాగించిన సాంఘికోద్యమము, సాహిత్యోద్యమము విస్మరింప రానివి.

"ధర్మముపేర జరిగిన అన్యాయములను సంఘము గుర్తించేటట్లు కృషిచేసిరి. వీరి నాటకములలోనూ ఖండ కావ్యములలోను, "కొండుభట్టీయము, మాటామంతి" యందును, చిన్నచిన్న మాటలచే శక్తివంతములగు భావసంచలనము గలిగించారు.

"చిన్న మాటలతో ఉజ్వలభావము ప్రబోధిస్తూ సాహిత్య గాండీవమును ఉపయోగించిన అర్జునుడు గురజాడ.

"మనసా, వాచా, కర్మణా విభిన్నంలో ఐక్యత సాధించిన వ్యక్తి శ్రీ అప్పారాయుడు" అని శ్రీ సోమేశ్వరశర్మగారు అంజలి ఘటించారు.

సర్వశ్రీ కొవ్విడి రామం, కె. వెంకటాచార్యులు, యం. వి. నర్సింగ రావు గారలు మహాకవి గారి రచనల ప్రాశస్త్యము గూర్చి ప్రసంగించారు.

కుమారి జి. భారతాంబ (బాలికాపాఠశాల ప్రధానోపాధ్యాయిని) కవివర్యుని కీర్తనముల కొన్నిటిని గానము చేసిరి. విద్యార్థులు చి. బడే లక్ష్మణరావు, జోస్యుల రామచంద్రరావులు వరుసగా "ముత్యాల సరముల సమీక్ష, నవ్యకవిత" గూర్చిన వ్యాసముల వినిపించిరి.

విద్యార్థి సంఘ నాయకుడు చి. నారాయణ రావు కృతజ్ఞత సమర్పించెను.

చిలకలూరి పేటలో

చిలకలూరిపేటలో, గురజాడ 99 వ జయంతి జరుపబడింది. శ్రీ జాస్తి వెంకటనరసయ్య "దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుజులోయ్" "ఆకులందున అణగి మణగి కవిత కోయిల పలుకవలెనోయ్, పలుకులను విని దేశమందభిమానము మొలకెత్తవలెనోయ్" అను గురజాడ గేయపాదముల భావములను వివరించిరి. కన్యాశుల్కము, కొండుభట్టీయము నాటకములు నేటియువకులు చదివి సంఘ సంస్కరణకు పూనుకొనవలయునని గురజాడ రవీంద్రుల శత జయంతులు కవితా ఉద్యమమున నూతన జాగృతిని కలిగింప గలవనియు చెప్పిరి. జి. యల్. నారాయణశాస్త్రిగారు, కన్యాశుల్కము ముఖ్యగు నాటకములు సంఘములోని కొన్నిదురాచారములను నివారించుటకు తోడ్పడుచున్నవనిరి. దేశభక్తిగేయాన్ని చదివినతరువాత సభ్యులకు మధుర పదార్థములను పంచిపెట్టిరి.

బూర్గుంపాడులో

బూర్గుంపాడు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలయందు, విద్యార్థి సాహితీమండలి ఆధ్వర్యమున ది. 30—11—1960న సా. 3—30 గం. లకు కీ. శే. గురుజాడ గారి వర్ధంతి జయప్రదముగా జరుపబడినది. సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. హెచ్. సత్యనారాయణగారు అధ్యక్షత వహించిరి. పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు గురజాడవారి జీవిత విశేషములను వారు చేపట్టి సాధించిన ఉద్యమముల ప్రాశస్త్యమును, వారి కన్యాశుల్క నాటకమునందలి పాత్రపోషణ వైలక్షణ్యమును కొనియాడిరి. సాహితీమండలి కార్యదర్శి యస్. వెంకటేశ్వర్లు అభినందనములతో సభముగిసినది.

అంతర్వేది యాత్రీకులకు లాంచీ ఏర్పాట్లు

నర్సాపురం, డిశంబరు 11:— అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనృసింహ, శ్రీ నీలకంఠేశ్వర, శ్రీ ఆంజనేయ స్వాములవార్ల దేవాలయాలకు మేనేజింగ్ ట్రస్టీగా శ్రీ ముప్పర్తి వెంకటరత్నం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ ఎ. వెంకట్రాజు సమావేశం ఏర్పాటు చేసిరి.

స్వామివారి కళ్యాణంతోపున దేవాలయమునకు విద్యుద్దీపాలు వేయుటకు, నర్సాపురం నుండి అంతర్వేదికి ప్రతినిత్యం యాత్రికుల సౌకర్యార్థం లాంచీ ఏర్పాటు చేయుటకు ట్రస్టీ శ్రీ బెల్లంకొండ బాబూరావుగారికి అధికారం ఇస్తూ తీర్మానించారు.

రామాయంపేటలో పశుప్రదర్శన

దుబ్బాక, డిసెంబరు 12:— సిద్దిపేట తాలూకా రామాయంపేట బ్లాకులో డిశంబరు 6, 7 తేదీలలో పశు ప్రదర్శన జరిగినది. సమితి బ్లాకుకు చెందిన 30 పశువులు పాల్గొన్నవి. పశుపోషణశాఖ విస్తరణాధికారి శ్రీ బరహానుద్దీన్ సలహాక్రింద వివరిరోజున మేలుజాతి పశువులకు రామాయంపేట పంచాయితీ అధ్యక్షులు శ్రీ కొండలరెడ్డి బహుమతులు పంచారు.

బందరు మునిసిపల్ కౌన్సిల్ అప్పెలేట్ అధికారాలు

రద్దుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసిన సూచన

(మన విలేఖరి) మచిలీపట్టణం, డిసెంబర్ 13— పన్నుల సవరింపు విషయంలో మచిలీపట్టణం పురపాలక సంఘానికి గల అప్పెలేట్ అధికారాలను రద్దుచేస్తూ, ఆ పని చూడడానికి స్థానిక పరిపాలనాశాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలుస్తున్నది.

పురపాలక సంఘ సభ్యులైన శ్రీ తుర్లపాటి వెంకటేశ్వరరావు పెట్టిన ఒక దరఖాస్తుపై డిప్యూటీ డైరెక్టర్ జరిపిన దర్యాప్తు ఫలితంగా ఈ చర్య తీసుకోవడం జరిగిందంటున్నారు.

విద్యుచ్ఛక్తిసంస్థ స్వాధీనసమస్య

విద్యుచ్ఛక్తి సంస్థను మునిసిపాలిటీ నుండి ప్రభుత్వం స్వాధీనపర్చుకోడానికి జనవరి పదవ తేదీ గడువుగా నిర్ణయించడం జరిగింది.

ఈ పై రెండు విషయాలను గురించి మంత్రులతో సంప్రదింపులు జరపడానికి చైర్మన్ శ్రీ ఎస్. వి. గోపాలరావు నాయకత్వాన ఒక రాయబారవర్గం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లింది.

నిడదవోలుకు పోస్టల్ సూపరింటెండెంటురాక

నిడదవోలు, డిసెంబరు 12:— పశ్చిమ గోదావరిజిల్లా పోస్టలు సూపరింటెండెంటు శ్రీ డి. గంగన్నగారు ఇటీవల ఇక్కడకు వచ్చి గ్రామంలోని పురజనులను స్థానిక సిబ్బందినీ కలుసుకొని స్థానిక అవసరాలను గురించి చర్చించారు. నిడదవోలు పత్రికా రచయితల సంఘాధ్యక్షులు శ్రీ గోపరాజు వెంకటానందం నిడదవోలు పాతపట్టణం పోస్టాఫీసులో ఉదయంకూడా ఉత్తరాలు తీయడం అవసరమని సూచించారు. సభకు రిటైర్డు డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ పోస్టు శ్రీ గూటాల సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. స్థానిక పోస్టాఫీసు సిబ్బందికూడా కొన్ని సదుపాయాలను కోరుతూ ముఖ్యంగా క్లబ్బును గురించి విన్నవించుకొన్నారు. సూపరింటెండెంటు శ్రీ డి. గంగన్నగారు అందరూ చెప్పినవన్నీ శ్రద్ధగా ఆలకించి, నిడదవోలు టౌన్ పోస్టాఫీసులో ఉదయం ఉత్తరాలు తీయడానికి వెంటనే ఉత్తర్వు చేశారు.

నిడదవోలు పోస్టుమాస్టరు శ్రీ అప్పారావుచెట్టిగారి వందనాలతో సభ ముగిసింది.

భద్రాచల శ్రీరామాలయ అభివృద్ధి సంఘం

భద్రాచలం, డిశంబరు 10:— భద్రాచలం శ్రీరామాలయ అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంఘ సభ కృష్ణాజిల్లా చిట్టిగూడూరులో శ్రీమతి తిరుమల గుడిమెళ్ళ వరదాచార్యులుగారి భవనంలో సమావేశమై ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు. శ్రీ భద్రాచల సీతారామాలయ అభివృద్ధి సంఘం అను పేరున పిలువబడవలెను. ముక్కోటి ఉత్సవాలలో ప్రతిరోజు 50మందికి మించకుండా రామానుజకూట నిత్యాన్నదాన సత్రంలో అన్నదానం చేయుటకు తీర్మానించారు.

రాజోలుతాలూకా కాంగ్రెసు సంఘం

రాజోలు, డిసెంబర్ 12:— రాజోలు తాలూకా కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశం తూ. గో. జిల్లా కాంగ్రెస్ యిన్చార్జి శ్రీ కాశీ చేసుల సూర్యనారాయణ అధ్యక్షతన ఇక్కడ జరిగింది. యీ క్రింది కార్యవర్గం నూతన సంవత్సరమునకు యెన్నికైనది:— శ్రీ నైనాల గణేశ్వరరావు (అధ్యక్షుడు) శ్రీయుతులు పెన్మెత్స సూర్యనారాయణ, అల్లూరి వరాహ వెంకటసూర్యలక్ష్మీనరసింహరాజు (ఉపాధ్యక్షులు) భిక్కిన గోపాలకృష్ణా రావు (సహాయకార్యదర్శి) మరి కొంతమంది నియమింప బడగలరు. తూ. గో. జిల్లా కాంగ్రెసు ఆధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు (ఎం. యల్. సి.) సూచించగా సభ్యులు ఆమోదించారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చెరుకువాడ వెంకటరత్నం కూడా పాల్గొన్నారు.

నాటక పోటీలు

భద్రాచలం, డిసెంబరు 12:— ప్రణాళికా నాటక పోటీలు భద్రాచలం డివిజన్ సబు కలెక్టరుచే అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలోను జరుపబడెను.

ఉత్తమముగా స్థానిక ఉన్నత పాఠశాలవారు నటించిన 'సేవయే లక్ష్యం' అను నాటిక గెలుపొందెను. ఈ నాటకము జిల్లా స్థాయిలో జరుగబోవు పోటీలకు పంపబడును.

ఈ నాటిక శ్రీ జి. రామచంద్రరావు స్కూలు అసిస్టెంటు రచించిరి నాటికలలోని పాత్రలు. చిరంజీవులు ఎన్.ఆర్. కె. వరమహంస, బి. మనోహరరావు, ఎల్. ఆచారి, జి. భిక్షం, టి. కృష్ణార్జునరావు, వి. పాపారావు, సి.హెచ్. రాధాకృష్ణ నటించిరి.

ఆహారపదార్థ కల్తీ చట్టం

విజయవాడ చిన్న కిరాణావర్తకుల ఇబ్బందులు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 8:— స్థానిక మార్కెట్‌లో కందిపప్పు, శనగపప్పు, పెసరపప్పు మొదలైన పప్పులు, నెయ్యి, మంచినూనె, మొదలైన నూనెలు, రవ్వ మొదలైన ఇతర ఆహారపదార్థాలు చివరికి తేనెకూడా చిన్నచిన్న కిరాణా దుకాణాలలో అమ్మడానికి వర్తకులు భయపడుతున్నారు. ఈ పరిస్థితి గత వారం, పది రోజులుగా సాగుతున్నది. దీనికి కారణం ఏమిటా అని విచారిస్తే ప్రజారోగ్యశాఖవారు ఈ పప్పులు, నూనెలనూ 'మచ్చులు' తీసుకుని పరిశోధనలకు పంపి, ఆహార పదార్థాల కల్తీ చట్టాన్ని అనుసరించి సరైన ప్రమాణాలు లేవనే నేరం రుజువు అయితే శిక్షలు, జరిమానాలు విధించడం జరుగుతున్నందున చిన్న వ్యాపారస్థులు ఈ బెదరపడలేక ఈవిధంగా ఆవస్తువులను అమ్మడం మానుకుంటున్నారని చెబుతున్నారు. ఐతే, ఈకిరాణ దుకాణదార్ల సంఘంలో ఉన్నవారు అందరూ ఇలా అమ్మకుండా వుండటంలేదు.

ఈ విషయంలో చిల్లర వర్తకులు తమ బాధ్యత ఏమీలేదనీ, తాము రైతులుగాని ఇతర టోకు వర్తకులుగాని అమ్మిన సరుకును కొంటున్నామనీ అంటున్నారు.

అన్నిటికన్న తక్కువఖరీదుగల నూనె అయిన శనగనూనెలో పొగాకువిత్తులనూనె కలుపుతున్నారనీ, కొందరు ఆముదంకూడా కల్తీ చేస్తున్నారనీ అంటున్నారు. డబ్బాకు ఆరురూపాయలు లాభం వుంటుందట.

ఇటీవల హైదరాబాదులో జరిగిన 'ఆరోగ్య విషయిక' గోష్ఠిలో పాల్గొనడానికై వచ్చిన కేంద్ర ఆరోగ్యశాఖ అధికారిని వర్తకులు కలిసి తమకు ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్ల బాధ తప్పించవలెనికోరారు. వారి అధికారానికి పరిమితి ఏర్పాటు చేయమన్నారు.

పట్టణ అభివృద్ధి

విజయవాడ రేటుపేయర్ల సంఘ సూచనలు

విజయవాడ, డిసెంబరు 12:— విజయవాడ రేటుపేయర్సు అసోసియేషన్ శ్రీ జె. వి. నాయుడుగారి అధ్యక్షతన ఇటీవల సమావేశమై ఈ దిగువ తీర్మానాలు చేశారు. పట్టణంలో ప్రధానంగా ప్రజోపయోగ పనులకు సొమ్ము వెచ్చించాలనీ, పట్టణశోభంగారాన్నే దృష్టిలో నిడుకొని ప్రస్తుతం ఖర్చు చేయరాదని స్పెషల్ ఆఫీసర్‌ను కోరారు.

విజయవాడ పట్టణ ప్రజలు దోమల బాధ చేత తమ ఆరోగ్యమును కోల్పోయి అష్టకష్టముల పాలగుచున్నారు. హెల్త్ డిపార్టుమెంటువారు దోమలను సంహరించుటకు తగు చర్యలు వీధులను శుభ్ర పరచుటకు సరిపడు స్కావింజర్లను నియమించి యుండలేదు. పట్టణములో చాలినన్ని పబ్లిక్ లెట్రిన్స్ లేవు. పట్టణములోని ప్రతి తావునందును పబ్లిక్ లెట్రిన్స్ సెప్టిక్ టాంకులతో అన్ని ఏర్పాట్లుతో నిర్మించాలని స్పెషల్ ఆఫీసరును కోరుతూ తీర్మానించారు.

విజయవాడ పట్టణమునకు మంచినీటి సప్లయి విషయములో లోగడ ఈ సంఘమువారు సూచించిన "డైరెక్టు వాటర్ సప్లయి స్కీము"ను త్వరలో అమలుపరచి ప్రజలకు సమృద్ధిగా నీటిని సరఫరాచేసేవిషయంలో స్పెషల్‌ఆఫీసరు సత్వర చర్యలు తీసుకొని ప్రస్తుతం నీటికొరత వలన ప్రజలు పడుతున్న బాధలను నిర్మూలించాలని కోరారు.

దేవాలయ అర్చకుల రాజీప్రణాళిక

తెనాలి, డిశంబరు 10:— ఆంధ్రరాష్ట్ర అర్చక సంఘ ప్రధానకార్యదర్శి శ్రీమాన్ దీవి రంగనాథాచార్యులు గారు ఇలా వ్రాస్తున్నారు: "పత్రికలయందు అర్చక సంఘ ప్రధాన కార్యదర్శి పేరాతో దేవాదాయ శాఖామాత్యులు శ్రీ చంద్రమౌళిగారు అర్చక ఈనాం భూముల పంపిణీ స్థిరత్వమున జి. ఓ. జారీ చేసినారని ప్రకటించి యుంటిమి.

అర్చకులు రాజీ పిటీషనులు దాఖలుచేసికొనవలసిన తేదీ వ్యవధి 31—12—'60 తో ముగియును. కావున అర్చకులు వెంటనే రాజీ పిటీషనులను వారివారి అసిస్టెంటు కమిషనర్లకు పంపగోరుచున్నాము".

పిన్నను — పిన్నన్‌రింగ్సు మోటారు కార్సు కమర్షియల్ వెహికల్స్ (ట్రాక్టర్లు మోటారు సైకిల్సు) మీకు కావలసిన వాటికి మమ్ము సంప్రదించండి.
సిగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేటు లి., పి. ఒ. బాక్సు 952, బొంబాయి —1. పి. ఒ. బాక్సు 1961 మద్రాసు — 1.

100% వాటర్ ప్రూఫ్
టార్పాలిన్సు
DAISY TRADING CORPN.,
40, Commercial Chambers,
Masjid Bunder Road,
Bombay-3.
Gram: 'PROOFTALP'.



డాక్టరుగా వుండండి!
ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.



టెండరు నోటీసు

కడప గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు హాస్పిటల్ సూపరింటెండెంటు వారిచేతను మరియు ప్రొద్దుటూరు, రాజంపేట, రాయచోటి, జమ్మలమడుగు నందలి గవర్నమెంటు మెడికల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ల చేతను 1961 ఏప్రిల్ 1 వ తేదీ నుండి 1962 మార్చి 31 తేదీ వరకు గల ఒక ఏడాదికి ఆయా హాస్పిటల్సుకు అవసరమైన వస్తువు ఆహార సామగ్రి మరియు ఇతర సరుకులు సప్లయి చేయుటకు 1961 జనవరి 2వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటల వరకు సీలుచేసిన టెండర్లను డూప్లికేటులో దాఖలు చేసికొనవలెనని యిందు వెంట నోటీసు యివ్వడమైనది. టెండరు షరతులు ఒక్కొక్క ఆసుపత్రికి కావలసిన సామగ్రి షెడ్యూలు రెండు కాపీల టెండరు ఫారములు గల సెట్టు 1కి రు. 2 (రెండు రూపాయలు) మాత్రం ఒక్కొక్క గ్రూపునకు ఒక్కొక్క ఆసుపత్రికి విడివిడిగా చెల్లించి పొందిన చలానాను జతపరుస్తూ దరఖాస్తుచేసి సూపరింటెండెంటు గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు హాస్పిటల్ కడప వారినుండి గాని లేక ఆయా మెడికల్ ఇన్‌స్టిట్యూషనుల ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్లనుండి గాని పొందవచ్చును. టెండరు ఫారములు జారీచేయు ఆఫీసు సెట్టు 1కి 0—04 వయా పైనల వంతున రొక్కముగా పోస్టు టాక్సు క్రింద వసూలు చేయబడును. ఒక్కొక్క ఆస్పత్రికి ఒక్కొక్క గ్రూపునకు చెల్లించవలసిన టెండరు ఖరీదు రు. 2 వేరువేరు చలానా ద్వారా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా లేక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలో లేక ప్రభుత్వ ఖజానాలోగాని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఖాతాకు XXVII-మెడికల్ మిసలేనియస్ పద్దుకు జమకట్టవలెను ప్రతి టెండరు వెంట 1960 అక్టోబర్ 1వ తేదీ ఆటు తరువాత పొందిన సాల్వెన్సీ సర్టిఫికేటు తహశీల్దారు సంతకముతోగాని లేక గజెటెడ్ ఆఫీసర్ అటెస్టు చేసిన కాపీగాని పంపవలయును. ఆ ప్రకారములేనియెడల టెండరు నిరాకరించబడును.

ఆర్. కె. చెట్టియార్,
సూపరింటెండెంటు,
గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు,
హాస్పిటల్ అండ్ మెడికల్ ఆఫీసర్, కడప.



క్రీడాలోకం:

దుర్గా క్రికెట్ క్లబ్బుకు రామచంద్రరావు ట్రోఫీ

విజయవాడ, డిసెంబర్ 13:— స్టేడియమ్ (గ్రౌండ్స్)లో జరిగిన రామచంద్రరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో విజయవాడ దుర్గా క్రికెట్ క్లబ్ 'ఏ' జట్టు విజయవాడ ఫ్రెండ్స్ యూనియన్ క్రికెట్ క్లబ్ జట్టును 9 వికెట్ల తేడాతో ఓడించి ట్రోఫీ గెల్చుకొన్నది.

ఫ్రెండ్స్ యూనియన్ జట్టు మొదట బ్యాటింగ్ ప్రారంభించి 42 పరుగులకే అంతా ఔటయి పోయారు.

దుర్గా క్రికెట్ జట్టుతో రాష్ట్ర క్రికెట్ ఆటగాడు రామప్రసాద్, ఆర్. కె. ప్రసాద్ ఉభయులు కలిసి ఫైనల్స్‌లో గెలుపొందడానికి అవసరమైన పరుగులు సాధించారు.

ఇంతకుముందు జరిగిన పోటీలలో దుర్గా క్రికెట్‌క్లబ్ జట్టు విజయవాడ క్రికెట్ క్లబ్బును, స్పోర్టింగ్ క్లబ్బును ఓడించారు.

స్కోర్ వివరాలు: (ఫ్రెండ్స్ యూనియన్ 42 పరుగులు (వై. వి. రామారావు 3—11, వి. లక్ష్మణరావు 3—13) దుర్గా క్రికెట్ క్లబ్: ఒక వికెట్‌కు 48 పరుగులు (బి. రామప్రసాద్ 31 ఔట్ కాలేదు.)

రంజీ ట్రోఫీ

వర్షంవల్ల మద్రాసు-మైసూరులమధ్య మూడవరోజు ఆట నిలుపుదల

మద్రాసు, డిసెంబర్ 13:— మద్రాసు, మైసూరుల మధ్య మూడు రోజుల పాటు జరుగవలసి వున్న రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీ మూడవరోజైన నిన్న ఆగిపోయింది.

గతరాత్రి పడిన వర్షం వల్ల, క్రీడాస్థలం ఆడుటకు వీలుకాని విధంగా తయారైనందువల్ల ఇలా మానివేయవలసి వచ్చింది.

మొదటిరోజు ఆటకూడా వర్షం వల్ల ఆగిపోయింది. రెండవరోజున మూడు గంటలపాటు మాత్రమే ఆడడానికి వీలైంది. యీ ఆటలో మద్రాసు 119 పరుగులకు తొమ్మిది తొలి ఇన్నింగ్సు వికెట్లను కోల్పోయింది.

మొదటి ఇన్నింగ్సు ఆధిక్యతను బట్టి నిర్ణయం సాధ్యం కాకపోవడంవల్ల యీ పోటీలో ఉభయ పక్షాలకు రెండు పాయింట్లు వచ్చినవి.

ఆటల పోటీలు

ఒంగోలు, డిసెంబరు 6:— పొన్నూరులో జరిగిన బాపట్ల (విద్యాశాఖ) జిల్లా యింటర్‌స్కూలు ఆటల పోటీలలో ఒంగోలు మునిసిపలు హైస్కూలు విద్యార్థులు 4 వెండి కప్పులు గెలుపొందిరి.

1. సీనియర్ నెట్‌బాల్: జిల్లా పరిషత్తు స్కూలు యింకొల్లుపై, ఒంగోలు మునిసిపల్ హైస్కూలు ఫైనల్సులో గెలుపొందెను.

2. యింటర్ నెట్‌బాల్: — జిల్లా పరిషత్తు స్కూలు రేపల్లెపై ఒంగోలు మున్సిపలు స్కూలు ఫైనల్సులో గెలుపొందెను.

3. యింటర్ కోకో:— జిల్లా పరిషత్తు స్కూలు నిడుబ్రోలు పై ఒంగోలు మున్సిపల్ హైస్కూలు ఫైనల్సులో గెలుపొందెను.

4:— యింటర్స్ వాలీబాల్:— జిల్లా పరిషత్తు స్కూలు చినగంజాంపై ఒంగోలు మునిసిపల్ హైస్కూలు ఫైనల్సులో గెలుపొందెను. మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు ఈ 4 వెండికప్పులు పుంఖీభూతముగా స్వీకరించిరి.

బాపట్లప్రాంతీయ పాఠశాలల ఆటల పోటీలు

నిడుబ్రోలు, డిసెంబరు 2:— బాపట్ల తాలూకా యింటర్ హైస్కూల్సు ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు, విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేసేనిమిత్తం నిన్న సాయంకాలం స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూలులో ఒక సమావేశం జరిగింది. సమావేశమునకు విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటి డైరెక్టరు శ్రీ పులుసుర్తి ఆదినారాయణ అధ్యక్షత వహించారు. బాపట్ల డి. ఇ. ఓ. శ్రీ వి. రామకృష్ణారాయర్, బాపట్ల అగ్రికల్చరల్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. రామారావుగార్లు యింకా జిల్లా హైస్కూల్ల ప్రధానోపాధ్యాయులు, పెద్దలు బాలబాలికలు హాజరైనారు.

సమావేశ ప్రాధాన్యాన్ని వివరిస్తూ స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. రామిరెడ్డిగారు ప్రసంగించారు.

అధ్యక్షత వహించిన శ్రీ ఆదినారాయణ ఇలా అన్నారు: "ఈ ఆటలలో గెల్చిన వారికి నాశుభాకాంక్షలు, ఓడినవారికి నాప్రోత్సాహం అందజేస్తున్నాం. జిల్లాలో కల్లా పెద్దదైన ఈ స్కూలు షిఫ్టు పద్ధతిలో నడవడం మంచిదికాదు. ఇందువల్ల విద్యార్థులకు చాల కష్టముస్నది. గ్రామ పెద్దలు ప్రోత్సాహం చూపిస్తే ప్రభుత్వం కూడ సాయపడుతుంది. ఇందుకు పెద్దలైన వీరంతా పూనుకోవాలని నాకోరిక."

అన్నదేవరపేటకు షీల్డ్ బహూకరణ

పోలవరం జోన్ ఆటలపోటీలు

పోలవరం, డిసెంబరు 12:— ఈ నెల 1 వ తేదీ మొదలు తేదీ 4 వరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేకముగా ఏర్పాటుచేయబడిన సభలో పశ్చిమగోదావరి (ఏలూరు) జిల్లా పోలవరం జోన్ అంతర్ పాఠశాలా వ్యాయామ క్రీడల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంపిణీచెయ్యబడినవి.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కె. జి. వి. బి. నారాయణ ఎం. బి. బి. ఎస్. ఎల్. టి (మెడికల్ ఆఫీసరు, గవర్నమెంటు హాస్పిటల్, పోలవరం) అధ్యక్షత వహించారు.

తొలుత ప్రధానోపాధ్యాయులు (గెజిటెడ్) శ్రీ ఎస్. వెంకటస్వామి ఎం. ఏ. బి. ఇడి (పోలవరం జోన్ ప్రెసిడెంటు) గారు ప్రసంగిస్తూ "విద్యార్థి మానసిక, దాతల ఆయిన వారంతా విద్యాసంస్థల పట్ల విశ్వాసం సహకార సంపత్తులు చూపితేనే విద్యాప్రమాణాల అభివృద్ధి సాధ్యము" అన్నారు.

ఆనంతరం అధ్యక్షులు శ్రీ కె. జి. వి. బి. నారాయణగారు ఉచితరీతిని విద్యార్థులకు సలహాలిచ్చారు.

తరువాత ఆయా పోటీలలో నెగ్గినవారికి శ్రీ కె. జి. వి. బి. నారాయణ ఎం. బి. బి. ఎస్. ఎల్. టి. గారు బహుమతి ప్రదానం చేశారు.

అనంతరం పోలవరం జోన్ కార్యదర్శి శ్రీ కె. కోటేశ్వరరావు బి. ఏ (డి. పి. ఇ) గారు (ఫిజికల్ డైరక్టరు), ఈ పోటీలను నిర్వహించుటలో సహాయ పడినవారికి, ఈ సందర్భంలో షీల్డులను, రోలింగు కప్పులను ఏర్పాటుచేసిన దాతలకును అభినందనములు తెలిపారు.

పోటీలలో గెలుపొందిన పాఠశాలలు, విద్యార్థుల వివరాలు ఈ దిగువ ఇవ్వబడినవి:

సీనియర్ సెక్షను:
వాలీబాల్: 1. పోలవరం, 2. అన్నదేవరపేట.
కబడ్డీ: 1. పోలవరం, 2. గణపవరం.
బాడ్మింటన్: 1. పోలవరం, 2 గణపవరం.
పుట్‌బాల్: 1. పెంటపాడు, 2 కొవ్వూరు.
కో — కో: 1. పిప్పర, 2. తాడేపల్లిగూడెం.

ఇంటర్మీడియట్స్:
వాలీబాల్: 1. వేగేశ్వరపురం, 2. పిప్పర.
బాడ్మింటన్: 1. గణపవరం, 2. పెంటపాడు.
కో — కో: 1. పిప్పర, 2. తాడేపల్లిగూడెం.
కబడ్డీ: 1. తాడేపల్లిగూడెం, 2. కొవ్వూరు.
పుట్‌బాల్: 1. కొవ్వూరు, 2. పెంటపాడు.

జూనియర్స్:
బాడ్మింటన్: 1. ప్రగడవరం, 2. జంగారెడ్డిగూడెం.
కబడ్డీ: 1. గణపవరం, 2. తాడేపల్లిగూడెం,
కో — కో: 1. పిప్పర, 2. పోలవరం.
పుట్‌బాల్: 1. కొవ్వూరు, 2. తాడేపల్లిగూడెం.

(వేరే ఆరునెలలు)

స్పోర్ట్సు: ఇంటర్మీడియట్స్:
ఎగ్రిగేట్ షీల్డు — అన్నదేవరపేట, ఇన్డివిడ్యువల్ చాంపియన్‌షిప్: కె. ఆదినారాయణ (అన్నదేవరపేట)
జూనియర్సు: ఎగ్రిగేట్ కప్పు — గణపవరం. ఇన్డివిడ్యువల్ చాంపియన్‌షిప్పు — వై. డేవిడ్‌రాజు (గణపవరం)
జూనియర్సు అండ్ ఇంటర్మీడియట్స్:: ఎగ్రిగేట్ షీల్డ్: జంగారెడ్డిగూడెం, (మొదటి 6 నెలలు) అన్నదేవరపేట (రెండవ ఆరునెలలు)
ఇంటర్మీడియట్ సెక్షను: బెస్ట్ బిహేవియర్ అండ్ స్పోర్ట్సుమన్ స్పిరిట్ షీల్డు: పెంటపాడు.
జూనియర్ సెక్షన్: బెస్ట్ బిహేవియర్ అండ్ స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ కప్పు: తాడేపల్లిగూడెం.
జాతీయగేయం పోటీ: 1. పోలవరం, 2. తాడేపల్లిగూడెం.

మైసూర్ సెంట్ ఫిలోమినాస్ కాలేజీలో తెలుగుసంఘ ప్రారంభోత్సవం ఇటీవల ప్రిన్సిపాల్ శ్రీ థామస్ అధ్యక్షతన జరిగింది. కార్యవర్గ సభ్యులు, ప్రముఖులు ఇందులో ఉన్నారు.

అఖిల భారత సంక్రాంతి పోటీలు

నెల్లూరు, డిసెంబర్ 12:— నెల్లూరు జిల్లాలోని కందుకూరులో వచ్చే నెల జనవరి 1 వ తేదీ నుంచి 12 వ తేదీవరకు అఖిల భారత సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించ బడతాయి. దరఖాస్తులకు ఆఖరిగడువు డిసెంబర్ 31. జనవరి రెండవ తేదీన 'డ్రా' వేయబడుతుంది.

వాలీబాల్, బాడ్మింటన్ పుట్‌బాల్, చెడుగుడు మొదలైన ఆటల పోటీలు మాత్రమే గాక నాటికల పోటీలు కూడా నిర్వహించ బడతాయి.

ప్రవేశ రుసుములు తదితర వివరాలకు ఈ దిగువ చిరునామాకు వ్రాసి తెలిసికొనవచ్చును. శ్రీ ఎస్.ఆర్.శాస్త్రి, ఆర్గనైజర్, కందుకూరు.

శ్రీమతి సుచేతాకృపలాని

ఉత్తరప్రదేశ్ మంత్రిణిగా పదవీస్వీకారం

లక్నో, డిసెంబరు 12:— శ్రీమతి సుచేతా కృపలానీ, ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో మంత్రిణిగా నేడు ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. లోగడ, ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త నిర్వహిస్తూ వచ్చిన సమాజాభివృద్ధి, కార్మిక, కుటీర పరిశ్రమల శాఖ శ్రీమతి సుచేతా కృపలానికి ఇవ్వబడింది.

ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తకు కాక, శ్రీమతి సుచేతా కృపలానికి కూడా, శాసనసభలో సభ్యత్వం లేనందున రాజ్యాంగరీత్యా ఆరు నెలలలోపుగా ఆమె శాసనసభకు ఎన్నుకోబడవలసి ఉన్నది. పంచాయతీ రాజ్య నిర్వహణబాధ్యతను కూడా శ్రీమతి సుచేతా కృపలానీ శాఖలో చేర్చడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని, ముఖ్యమంత్రి పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

శ్రీమతి సుచేతా కృపలానీ తాను మంత్రివర్గ బాధ్యతను స్వీకరించడాన్ని గూర్చి విలేఖరులతో వివరిస్తూ ఇలా అన్నది: "ఇక్కడి కాంగ్రెస్ వారిలో సుహృద్భావాన్నీ, సహృదయతనూ కలిగించే ఉద్దేశంతో నే నీ బాధ్యతను స్వీకరిస్తున్నాను. ఇందుకు నేను శాయశక్తులా కృషి చేస్తాను."

సామర్లకోటలో గవర్నర్ దంపతులు

(మన విలేఖరి)

సామర్లకోట, డిసెంబరు 13:— గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ శ్రీమతి లలితా సచార్‌గారలు ప్రిన్సిపాల్ ప్రయివేట్ సెక్రెటరీ శ్రీ కె. ఎల్. ఎన్. నాయర్, జిల్లా కలెక్టర్ శ్రీ బి. ప్రతాపరెడ్డిలతో కలిసి మొన్న ఇక్కడ సామర్లకోట పారిశ్రామిక నగరాన్ని సందర్శించారు.

పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ బి. వాసుదేవరావు, కమ్యూనిటీ ప్రాజెక్ట్స్ (పరిశ్రమల) అధికారి శ్రీ జనాబ్ ఎస్. మౌలానా, ఎలెక్ట్రిసిటీ అసిస్టెంటు ఇంజినీర్ శ్రీ జె. వెంకటేశ్వరరావులు గవర్నర్ దంపతులకు స్వాగతమిచ్చారు. గవర్నర్ పారిశ్రామిక నగరంలోని అన్ని భాగాలు శ్రద్ధగా తిలకించారు.

ఈ పారిశ్రామిక నగరాన్ని 25 ఎకరాలలో ఏడులక్షల రూపాయల ఖర్చుతో నిర్మించారు. అన్ని సదుపాయాలు అమర్చారు. ఒకలక్ష రూపాయల ఖర్చుతో ముడి పదార్థాల సర్వీసింగ్ కేంద్రాన్ని వెంటనే నెలకొల్పేందుకు ఒక స్కీమును ప్రభుత్వం మంజూరు చేసింది. పారిశ్రామిక నగరానికి త్వరలో యూనియన్ మంత్రి శ్రీ షా ప్రారంభోత్సవం జరుపనున్నారు.

పూనా, డిసెంబరు 12:— ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ హిందూమహిళ స్త్రీజనోద్ధరణ సంఘం రజతోత్సవాలకు అధ్యక్షత వహించారు.

ఫైనాన్సుకమిషన్ అధ్యక్షపదవి

శ్రీ ఏ. కె. చందా నియామకం రాజ్యాంగవిరుద్ధం కాదని మొరార్జీదేశాయ్ సమర్థన

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— మూడవ ఫైనాన్సు కమిషన్ అధ్యక్షుడుగా మాజీ ఆడిటర్ జనరల్ శ్రీ ఏ. కె. చందా నియామకం రాజ్యాంగానికి వ్యతిరేకంకాదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ లోకసభలో నిన్న సమర్థించారు.

ఆడిటర్ జనరల్ పదవిని నిర్వహించిన వ్యక్తి పదవీవిరమణ అనంతరం రాజ్యాంగం 148 వ నిబంధన అనుసరించి మరొక ఉద్యోగంలో ప్రవేశించరాదని ఉంది. కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ టి. బి. విఠల్‌రావ్ ఈ విషయాన్ని దృష్టికి తెస్తూ ప్రశ్నించగా ఆర్థికమంత్రి పైవిధంగా వివరించారు.

రాజ్యాంగం 280 నిబంధన అనుసరించి ఫైనాన్సు కమిషన్ తరచు ఏర్పాటు చేయబడుతుందని, యీ సంఘం వ్యవహారాలపై ప్రభుత్వానికి ఏమాత్రం కంట్రోలు ఉండదని ఆర్థికమంత్రి వివరించారు. ఫైనాన్సు కమిషన్ అధ్యక్షునకు జీతం ఉండదని, న్యాయశాఖమంత్రితో సంప్రదించిన మీదటనే శ్రీ ఏ. కె. చందాను నియమించామని శ్రీ మొరార్జీ దేశాయ్ వెల్లడిచేశారు.

హిందీ ప్రాథమిక పరీక్షలు

హైదరాబాదు, డిసెంబరు 7:— దక్షిణ భారత హిందీ ప్రచారసభ—ఆంధ్ర కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మ ఇట్లు తెలియజేయు చున్నారు.

1961 ఫిబ్రవరి 19 తేదీన జరుగు హిందీ ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాష పరీక్షలకు దరఖాస్తులు పంపుకొనుటకు ఆఖరు తేదీ 22—12—1960. ప్రాథమిక, మధ్యమ దరఖాస్తుకి నాలుగు అణాలు చొప్పున రాష్ట్ర భాష దరఖాస్తు ఒకటికే ఎనిమిదణాలు చొప్పున విలంబ శుల్కముతో సహా ది. 29—12—60 వరకు పంపవచ్చును.

విపణి వీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిసెంబరు 13:—

కాటన్ ఆగ్రిమెంట్—	రు. 141.50
ఇండియన్ ఐరన్—	రు. 23.60
వెండి (పుష్య)—	రు. 193.30
బంగారం (పుష్య)	రు. 114.85
పత్తి ఆయిల్ (ఏప్రిల్)	600.00
వేరుసెనగ (ఫిబ్రవరి)	211.00
ఆముదాలు (మే)	179 25
ప్రత్తి విత్తులు	90.50

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 13:—

(మాగాణి) పెసలు బస్తా	44.50—45.00
(మెట్ట) పెసలు	45—00
నల్లపెసలు పీలాలు	46—00
మినుములు	50—00
కందులు	40—00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 13:—
మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మేలిమి	135—25
సావరిన్	91—50
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిసెంబరు 13:—

వేరుశనగపప్పు 240.86కిలో గ్రాములు కాండీ	
కొత్తపంట	208 నుండి 21[illegible]
వేరుశనగనూనె 226.8 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద ఫిల్టరింగ్ రెడీ	412.0[illegible]
తిరువత్తూరు ఆముదాలు	345.00
16.5 కిలో గ్రాముల డబ్బా క్యాన్	
ఎం. ఎస్.	48 25
రాజా ఆరోస్	47.25
వేరుశనగకేకు	27.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.00
ఎస్.ఎం.బంగారంరెడీ 10 గ్రాములు	116.15
మేలిమిబంగారంరెడీ 10 గ్రాములు	113.60
వెండికడ్డీ రెడీ (1 కిలో గ్రాము)	197.00
,, చిల్లర ధర (10 గ్రాములు)	2.0[illegible]



బ్రహ్మాండమైన పురోగమనం!

స్క్రాప్ నుండి స్ప్రింగ్‌కు - ఇప్పుడు అన్నిటికీ సిద్ధం

రోడ్ ట్రాన్సుపోర్టు ఇండస్ట్రీ సత్వర పురోభివృద్ధి కనుగుణంగా, వారి పురోగమన కార్యక్రమంలో ఆటోమొబైల్ అన్‌సిల్లరీస్ ఉత్పత్తిలో ఇప్పుడు కెనరా వర్కుషాప్స్ ముందడుగు వేసింది. నిరంతరం పెరుగుతున్న కెనరా స్ప్రింగ్స్ డిమాండుకు అనుగుణంగా, ఉన్నత పరిమాణాలను ఒక వైపు నిలుపుకొంటూ, కెనరా వర్క్సు షాప్స్ ఇప్పుడు రెండు కొత్త పెద్ద ప్రాజెక్టులకు ఉపక్రమించింది — నాగపూర్‌లో ఒక అదనపు స్ప్రింగ్ మాన్యుఫాక్చరింగ్ యంత్ర స్థాపన, ఆపైన త్వరలో హైక్వాలిటీ యల్లాయ్ స్ప్రింగ్ స్టీల్స్ ఉత్పత్తికి ఒక ప్రత్యేక ఫ్యాక్టరీ నిర్మాణం.

కెనరా వర్క్సుషాప్స్ త్వరలో హబ్స్, బ్రేక్ డ్రమ్సు, మరియు సిలిండర్ లైనర్స్ ఉత్పత్తిని ప్రారంభిస్తుంది.

కెనరా స్ప్రింగ్స్



SCRAP HEAP



ELECTRIC FURNACE



TEMPERING FURNACE



HARDENING AND QUENCHING



SHOT PEENING



LOAD TESTING



VERTICAL CONTINUOUS CASTING UNIT



A VIEW OF THE CANARA WORKSHOPS

మాన్యుఫాక్చరర్స్:

ది కెనరా వర్కుషాప్స్ లిమిటెడ్

మంగుళూరు - 3.

CW-222

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఆదివార సంచికతో సహా	విజయవాడలో (ఏజెంటు ద్వారా) రూ. న.	పోస్టుద్వారా రూ. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808399

ANDHRA PRABHA, VIJAYAWADA.

అణుశక్తి మోటార్

న్యూయార్కు, డిసెంబరు 14:—
1965 నాటికి అమెరికన్ విమానాలలో విరివిగా వినియోగించే ఆటమిక్ మోటార్ నమూనా యంత్రాన్ని జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీకి చెందిన ముగ్గురు ఇంజనీర్లు రూపొందించారు. ఈ యంత్రం అమర్చిన విమానం ఇంధనాల అవసరం లేకుండానే లక్ష గంటలపాటు ఆకాశంలో విహరించగలదట.

సంపుటి: 25 సంచిక: 345 ★ విజయవాడ 15-12-1960 గురువారం ★ 8 పేజీలు వెల: 7 నయాపైసలు

పశ్చిమబెంగాల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల బాహాబాహి పోరాటం

బెరుబారి ప్రాంతం బదిలీ బిల్లుపై చర్చ సందర్భంలో ఒకరిపై ఒకరు కుర్చీలు, బల్లల ప్రయోగం

—: x :—

పెక్కుమంది సభ్యులకు తీవ్రమైన గాయాలు; మహోద్రిక్త పరిస్థితిలో సభ వాయిదా

(ఆంధ్రప్రభ విలేఖరి) కలకత్తా, డిశంబరు 14:—
పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో మున్నెన్నడూ కనివిని ఎరుగని బీభత్సవాతావరణం ఏర్పడింది. ఆగ్రహావేశపరవశులైన సభ్యులు కుర్చీలు, బల్లలు ఒకరిపై ఒకరు విసురుకున్నారు. కొద్దినిముషాలపాటు జరిగిన బాహాబాహి పోరాటంలో కొందరు మంత్రులుకూడా పాల్గొన్నారు.

బెరుబారి ప్రాంతాన్ని పాకిస్థాన్‌కు బదిలీ చేయడాన్ని చట్టబద్ధం చేసే రాష్ట్ర బిల్లుపై చర్చకు లెజిస్లేచర్ కవున్సిల్ నేటి ఉదయం సమావేశమైనప్పుడు చర్చ కొనసాగకుండా చేయడానికి ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించారు. గందరగోళ పరిస్థితిలో రెండుసార్లు అధ్యక్షుడు సమావేశాన్ని వాయిదా వేశారు.

రెండవసారి సమావేశం ప్రారంభమయినప్పుడు సభ్యుల కేకలతో, పరస్పర నిందారోపణలతో లెజిస్లేచర్ కవున్సిల్ భవనం మారుమ్రోగింది. కేకలు, పెడబొబ్బలు ఒకవైపు జరుగుతుండగా ప్రతిపక్ష సభ్యుడు శ్రీ శేఖర్‌సన్యాల్ అధ్యక్షుని స్థానం దగ్గరకు వెళ్లి చేతిలోని దండాన్ని బలవంతంగా లాక్కొని విసిరివేశాడు. దీనితో సభ్యుల మధ్య ముష్టియుద్ధం ప్రారంభమయింది.

కోపోద్రిక్తులైన సభ్యులు ఒకరిపై ఒకరు బల్లలు, కుర్చీలు విసరుకున్నారు. కొద్ది నిముషాలపాటు జరిగిన ఈ పోరాటంలో కొందరు మంత్రులు కూడా పాల్గొన్నారు.

ఒక సభ్యుని తలపై చాలా లోతైన గాయం తగిలింది. చాలమంది ముఖాలమీద గాయాలు తగిలాయి. ప్రతిపక్ష సభ్యులపై మంత్రులు కూడా చేయిచేసుకొన్నారు. ఒక కమ్యూనిస్టు సభ్యుని మంత్రివర్గంలోని వారొకరు గాయపరచారని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

బెరుబారి ప్రాంతాన్ని పాకిస్థాన్‌కు బదిలీచేసే బిల్లును రాష్ట్ర శాసనసభకు సమర్పించడం ఎంతవరకు సమంజసమని ప్రతిపక్ష సభ్యులు ప్రారంభంలో ప్రశ్నించారు. ఏలాగయినా ఈ బిల్లును శాసన మండలిచేత ఆమోదించకుండా చేయడమే ప్రతిపక్ష సభ్యులు తమ లక్ష్యంగా పెటు కొన్నారు. ఈ లక్ష్యంతోనే నేటి ఉదయం లెజిస్లేటివ్ కవున్సిల్ సమావేశం ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులుతందరుఒకరి తరువాతఒకరునిలబడి ఎన్నో అభ్యంతరాలను లేవదీశారు. దీనితో సభలో కేకలు, నిందారోపణలు ప్రబలాయి. గందరగోళ పరిస్థితిలో చర్చ కొనసాగించడం సాధ్యం కానందున కవున్సిల్ అధ్యక్షుడు డాక్టర్ సునీత్‌కుమార్ ముఖర్జీ సమావేశాన్ని రెండుసార్లు వాయిదా వేయవలసి వచ్చింది.

రెడవసారి ప్రారంభ మయిన సమావేశంలో సభ్యుల మధ్య ఉద్రిక్త పరిస్థితి మరింతహెచ్చింది. చర్చ సాగకుండా చేయడానికి బల్లం పైన, కుర్చీలపైన గట్టిగా శబ్దం చేయడం మొదలు పెటారు. ఒకరిమాట ఒకరు వినిపించుకొనే ధోరణిలో ఎవ్వరూ లేని ఈ పరిస్థితిలో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ సన్యాల్ అధ్యక్షుని చేతిలోని దండాన్ని బలవంతంగా లాక్కొనగానే పరిస్థితి విషమించింది.

ప్రారంభంలో సమావేశాన్ని వాయిదా వేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు. కొందరు అసలు బిల్లును రాష్ట్ర శాసనసభకు ఎందుకు సమర్పించాలని ప్రశ్నించారు. బిల్లుకు సవరణలు ప్రతిపాదించడానికి వ్యవధి కావాలని కొందరు కోరారు. ఏమైనా అందరి లక్ష్యం ఒకటే. ఎలా గయినా కౌన్సిల్ సమావేశంలో చర్చ జరుగకుండా చేయాలని పట్టుదలతో అందరు కలిసికట్టుగా ఈపని చేశారు.

డిసెంబరు 16 నాటికి బెరుబారి బదిలీ బిల్లును పార్లమెంటు ఆమోదించ వలసి ఉంటుంది. ఆలోగా ఎలాగయినా రాష్ట్ర శాసనసభ ఆమోదముద్ర లభించకుండా చేయాలనేది ప్రతిపక్ష సభ్యుల ఆశయం.

వరాయి దేశానికి భారత భూభాగాన్ని దఖలు పరచే బిల్లును ప్రెసిడెంట్ స్వయంగా రాష్ట్ర శాసనసభ పరిశీలనకు పంపవలసిఉంటుందనీ, ఈ సందర్భంలో భారత ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించిందని ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలను లేవదీశారు.

బెరుబారి ప్రాంతాన్ని పాకిస్థాన్‌కు అప్పగించడానికి అంగీకరిస్తూ ప్రధాని నెహ్రూ కుదుర్చుకొన్న ఒడంబడిక ఆయన అధికారాలకు మించినదని ప్రతిపక్ష సభ్యులందరు మధ్యాహ్నం తిరిగి ప్రారంభమయిన సమావేశంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపాలని వీరు కోరారు.

అధ్యక్షుడు డాక్టర్ సునీత్‌కుమార్‌ముఖర్జీ ప్రతిపక్ష సభ్యులఅభ్యంతరాలన్నింటిని తిరస్కరించాడు. కాని ప్రతిపక్షసభ్యులకోరిక పాక్షికంగా నెరవేరిందని చెప్పాలి. ఈ గందరగోళ పరిస్థితిలో చర్చ కొనసాగించడం సాధ్యం కానందున సమావేశాన్ని రేపటికి వాయిదా వేసినట్లుఅధ్యక్షుడు ప్రకటించారు. గాయాలు తగిన శాసన సభ్యులకు చికిత్స కోసం వైద్యులను రప్పించారు. గాయపడిన వారందరకు చికిత్స జరిగింది.

అసెంబ్లీ నిరవధికంగా వాయిదా వేస్తూ గవర్నరు ఉత్తర్వు

కలకత్తా, డిసెంబర్ 14—
పశ్చిమబెంగాల్ శాసనసభ ప్రస్తుత సమావేశాలను కాలనిర్ణయం లేకుండా సమాప్తిచేస్తూ స్పీకర్ శ్రీ బంకింముకర్జీ, గవర్నర్ ఉత్తర్వును సమావేశంలో చదివి వినిపించారు.

అంతకు ముందు శాసనసభా ప్రతిపక్ష నాయకులు శ్రీ జ్యోతిబసు (కమ్యూనిస్టు) శ్రీ దేవేన్‌సేన్ (ప్రజా సోషలిస్టు) శ్రీ హేమంత కుమార్‌బోస్ (ఫార్వర్డు బ్లాకు) శ్రీ జతీన్ చక్రవర్తి (రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ) శ్రీ సిద్దార్థ శంకర రాయ్ (స్వతంత్రుడు) ప్రభృతులు బెరుబారి సమస్యపై సంయుక్తంగా ఒక ప్రత్యేక తీర్మానాన్ని ప్రతిపాదించగా దానిని ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ అంగీకరించలేదు. అంతట సభలో కోపోద్రిక్తత పెరిగి పోయింది. ప్రతిపక్షసభ్యులు ఆగ్రహావేశాలతో తమ తీవ్ర అసమ్మతిని తెలియ జేశారు.

తీర్మానం సారాంశం

ప్రతిపక్ష నాయకులు ప్రతిపాదించ దలచిన సంయుక్త తీర్మానం సమావేశంలో చదివి వినిపించారు. దీని సారాంశమిది: "ప్రాంతీయ విలీనీకరణ బిల్లు ఔచిత్యానౌచిత్యములను నిర్ణయించబడానికి ఇండియా ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో చర్య తీసుకోవాలి. ప్రధాని రాజ్యాంగ చట్టం తనకిచ్చిన అధికారాన్ని మించి నడుచుకొంటున్నందువల్ల నెహ్రూ — నూన్ ఒడంబడిక యథార్థ పరిస్థితులను అపార్థం చేసుకొని దానిపై రూపొందినది కనుక నెహ్రూ — నూన్ ఒడంబడిక, అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం భారత దేశానికి ఎంతమాత్రం వర్తించనేరదు. యీ ఒడంబడికకు ఇండియా కట్టుబడి వుండ నక్కరలేదు."

ఈ తీర్మానాన్ని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబసు చదివి వినిపించి దీనిని చర్చించడానికి స్పీకర్ అభ్యంతరం చెప్పరని తాను భావిస్తున్నానని ఆదేవిధంగా ముఖ్యమంత్రి తన వాగ్దానం ప్రకారం ఇందుకు అంగీకరిస్తారని తాను తలపోస్తున్నానని అన్నారు.

తీర్మానాన్ని చర్చించడం తన ఒక్కని మీదనే ఆధారపడి లేదని, దీనికి సంబంధించిన మంత్రి యిందుకు అంగీకరించాలని ఆయన అనుమతించి నట్లయితే తనకెట్టి అభ్యంతరంలేదని స్పీకర్ అన్నారు.

తీర్మానాన్ని చర్చించడానికి అనుమతించడం వల్ల ముఖ్యమంత్రి లేదా కాంగ్రెస్ పార్టీ పరువుప్రతిష్ఠలకు భంగమేమీ కలుగదని యిదే ఆఖరి అవకాశం కనుక ముఖ్యమంత్రి చర్చకు అనుమతించాలని శ్రీ సిద్దార్థ శంకర్ రాయ్ ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి: "నేను నా అభిప్రాయాన్ని ఇదివరకే సూచించాను. నేను అనుమతించను"

అంతట శ్రీ జ్యోతిబసు కోపంతో లేచి నిలబడి యిలా అన్నారు. "దేశాన్ని అమ్మిజూపు తున్న వ్యక్తులు ఇంతకాలం గంచి బెయటున్న వన్నీ బయటాయింపులేకదా! ఇక ఏ తీర్మానాన్నయినా చర్చించి ఏమి లాభం?"

ప్రతిపక్షసభ్యులు యిద్దరు ముగ్గురు యీ సమయంలో లేచి నిలబడి తమ అసమ్మతిని తెలియ జేస్తూ వుండగా స్పీకర్ సమావేశ సమాప్తి ఉత్తర్వును చదివి వినిపించి తన స్థానాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయారు.

నిస్సంటిప్రశ్నపై స్పీకర్ రూలింగ్

విలీనీకరణ బిల్లు ....

(మిగత 6వ పేజీలో)

రాష్ట్ర కాంగ్రెసు పాలన

ముగ్గురు కార్యదర్శుల మధ్య విభజన

హైదరాబాద్, డిశంబర్ 14:—
ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. పల్లంరాజు కాంగ్రెస్ సంస్థ వ్యవహారాలను ఈ క్రింది విధంగా ముగ్గురు కార్యదర్శులకు పంచారు. శ్రీ మంతెన వెంకటరాజు: వ్యవస్థాపకత్వం, సంస్థకు సంబంధించిన ఎన్నికలు, సాధారణ ఎన్నికలు, ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, సభ్యత్వం.

శ్రీ పెమ్మరాజు వెంకటరావు: జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, గ్రామ పంచాయతీలు, జమా ఖర్చులు, ఆర్థిక విషయాలు, పార్టీ నిధులు, ప్రతినిధుల రుసుములు, కార్యాలయ పరిపాలన, ఉత్తర ప్రత్యుత్తరాలు, భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, వ్యవసాయం, ఫ్యాక్టరీ కార్మికుల విషయాలు.

శ్రీ వి. బి. రాజు: అనుబంధ సంస్థలు, మహిళా విభాగం, రైతు కాంగ్రెస్, నిర్మాణ కార్యక్రమం, విద్యార్థులు, సహకారం, పార్లమెంటరీ శాఖ, పరిశోధనశాఖ, మహా సభలు, శిబిరాలు.

యువజన కాంగ్రెస్ సేవాదళ వ్యవహారాలను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులే స్వయంగా నిర్వహిస్తారు, పర్యవేక్షిస్తారు.

వలసలకు 1961 ఆఖరు నాటికి స్వాతంత్ర్యం

జనరల్ అసెంబ్లీలో ఆఫ్రేషియన్ తీర్మానానికి సోవియట్ సవరణ

మిత్రరాజ్య సమితి, డిశంబర్ 13:—
వలసపాలన క్రిందనున్న ప్రాంతాలు స్వాతంత్ర్యాన్ని పొందడానికి 1961 సంవత్సరాంతాన్ని గడువుగా సోవియట్ యూనియన్ సూచించింది.

అన్ని రకాల కర్తృత్వ ప్రాంతాలకు స్వపరిపాలనా రహిత ప్రాంతాలకు స్వాతంత్ర్యాన్నివ్వడానికి గాను తక్షణం చర్యలు తీసుకోవాలంటూ ఆఫ్రికా — ఆసియా దేశాలు జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించిన తీర్మానానికి సోవియట్ యూనియన్ విదేశాంగ మంత్రి శ్రీ వెలేరియన్ జోరిన్ యీ విధంగా ఒక సవరణను ప్రతిపాదించారు.

"1961 లోపల ప్రపంచ దేశాలలో సమగ్ర స్వాతంత్ర్యం లభించే టట్లు" వలస పాలిత ప్రజలకు సర్వతంత్ర స్వతంత్రాధికారాల నివ్వాలని "ఇందుకు సంబంధించిన దేశాలను" జనరల్ అసెంబ్లీ కోరాలని కూడా సోవియట్ సవరణ ప్రతిపాదిస్తున్నది.

వియోజన ఓటింగు ప్రకారం ఎప్పుడైన వలసపాలిత ప్రజల ప్రతినిధులతో అవసరమైతే మిత్రరాజ్య సమితి అధ్వర్యాన, సంప్రతింపులు జరగాలని కూడా యీ సవరణ కోరుతున్నది.

బాబూజీ

దొడ్లో ఒక తోటవుండటం మంచిది— సరిగాలేని నీటి పంపుల మంచి పడేనీరు వ్యర్థంకాకుండా వుంటుంది.

వియంటైన్‌లో రష్యన్ సరఫరాల విమానం సీడనులావోస్‌లో సోవియట్ రాయబారి ఏ. యెన్. అబ్రమోవ్, లావోస్‌కు రష్యన్ ఆర్థిక సహాయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న దృశ్యం. లావోస్ అధికారి రష్యన్ పెట్రోలియం సహాయం చిహ్నంగా ఒక గాలన్ డబ్బాను పట్టుకొని వున్నారు.

శ్రీమతి జాక్విలైన్ కెన్నడీ, ఆమె కుమారుడు. ఆమె అధ్యక్షపదవికి ఎన్నుకోబడిన శ్రీ జాన్ కెన్నడీ భార్య

లావోస్‌లో భారతీయులు; సురక్షితంగా ఉన్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 14:—
లావోస్ రాజధాని వియంటైన్ నగరంలో భారతీయులు, రాయబారి కార్యాలయోద్యోగులు అందరు క్షేమంగా ఉన్నారని భారత ప్రభుత్వం నిన్న ఒక ప్రకటనలో తెలియజేసింది.

ద్విసభ్య ఫ్లూరల్ నియోజక వర్గాల ఏర్పాటు రద్దు

న్యూఢిల్లీ, డిశంబర్ 14:—
1962 వ సంవత్సరంలో జరుగనున్న సాధారణ ఎన్నికలలో ద్విసభ్య ఫ్లూరల్ నియోజక వర్గాలను విడదీయడానికి యిక్కడ ఉన్నతస్థాయి చర్చలలో నిర్ణయించబడింది.

దీనికి అవసరమైన బిల్లును, ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదిస్తారు కాని ఓటింగు మాత్రం బడ్జెట్టు సమావేశంలో జరుగుతుంది.

ద్విసభ్య నియోజక వర్గాల పునర్విభజనకు గాను ఒక ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయటమా లేక నూతనంగా ఏర్పడిన గుజరాత్ రాష్ట్రంలోవలె ఎన్నికల కమిషన్‌కు అప్పగించటమా విషయమై నిర్ణయాన్ని పార్లమెంటులో ప్రవేశ పెట్టే బిల్లులో సూచించబడగలదని తెలుస్తోంది. ప్రస్తుతం లోక్ సభకు 91 రాష్ట్ర శాసన సభలకు 584 ఫ్లూరల్ నియోజక వర్గాలున్నాయి.

భారత-చైనా; ఇండో-పాక్ వివాదాలు వుండగా ....

—: x :—

ఆసియాలో శాంతి అసాధ్యమని అయూబ్‌ఖాన్ ప్రకటన

టోకియో, డిసెంబర్ 14—
ఆసియా దేశాలు అభివృద్ధిచెందడానికి శాంతి అవసరమనీ, కాని ఇండియా, చైనాలమధ్యను ఇండియా, పాకిస్థాన్‌లమధ్యను తగవులు వున్నంతకాలం అటువంటిశాంతి వుండబోదనీ పాకిస్థాన్ ప్రెసిడెంట్ ఫీల్డుమార్షల్ అయూబ్‌ఖాన్ నేడిక్కడ ప్రకటించారు.

ఇక్కడి జపాన్ విదేశ విలేఖరుల క్లబ్ తన గౌరవార్థం చేసిన విందు సందర్భాన మాట్లాడుతూ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఇలా తెలియజేశారు: ఆసియాలోని ఇంకా చిన్న దేశాలు తమ ప్రయోజనాలను సంరక్షించుకొనడానికి గాను సమైక్యం కావలసిన అవసరం కొంత వున్నదని కూడా ఆయన అన్నారు.

ఇండియాతో తన దేశానికి గల వివాదాన్ని ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు: "శాంతి, స్నేహాలను మేము కోరుతున్నాం. సుమారు 500 మైళ్ళ పొడవున్న సరిహద్దుకు ఇరువైపుల ఉభయ దేశాలు బారులు తీరివుంటే ఇది సాధ్యపడదు."

భద్రత విషయంలో ఒక దేశం మరొక దేశానికి హామీ నివ్వడం ఒకసారి జరిగితే, అప్పటి నుంచీ అవి సరస్పరం సహకరించుకొన గలవు. వాటి సమస్యలు తుచ్ఛమైనవి.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఇండియా పరిస్థితిలో నేనుంటే, ఈ హామీ నిచ్చిన అనంతరం సైన్యాన్ని నూటికి—యాభై వంతులు తగ్గించి వేస్తాను. అంటే సుమారు 32 కోట్ల అమెరికన్ డాలర్ల ఆదా అన్నమాట".

తాజా వార్తలు [3వ పేజీలో]

అమరజీవి పొట్టి శ్రీరాములు షష్టిపూర్తి

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 14:
అమరజీవి పొట్టి శ్రీరాములు షష్టిపూర్త్యుత్సవసంఘ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఈ దిగువ ప్రకటన కావిస్తున్నారు.

"అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగమయమైన జీవితాన్ని గడిపారు. ఆయన మహాత్మా గాంధీకి చిత్తశుద్ధిగల అనుచరులు. ఆయన కావించిన ఆమరణనిరశనవ్రతందేశాన్ని ఉత్తేజితం చేయటమే కాక, సత్యం, అహింసా సూత్రాలకు మానవులు ఏవిధంగా కట్టుబడి వుండాలో దేశీయులందరికి బోధ పరిచింది. ఆయన ప్రజలకు సదా సంస్మరణీయులు. ఆయన త్యాగాన్ని ప్రజలు ఎల్లవేళల జ్ఞాపకం పెట్టుకుంటారు.

శ్రీ శ్రీరాములు షష్టిపూర్తి ఉత్సవాన్ని తగిన విధంగా ఆంధ్ర ప్రదేశ్ అంతటా ముఖ్యంగా హైదరాబాద్‌లో జరపడానికి షష్టి పూర్త్యుత్సవ సంఘంకావిస్తున్న ప్రయత్నాలకు మన ప్రజలందరు ఇతోధికంగా సహాయం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అమరజీవి శ్రీరాములు జీవిత చరిత్రను గ్రంథ రూపంలో ప్రచురించడానికి ఉత్సవ సంఘం ప్రయత్నిస్తున్నది. ఆయన జీవిత విశేషాలతో పరిచయ భాగ్యమున్న సహృదయులు ఆ సమాచారాన్ని ఈ దిగువ చిరునామాకు పంపించవలసినదిగా ప్రార్థిస్తున్నాను. శ్రీ ప్రభాకర్‌జీ, సంపాదకుడు, "అమరజీవి సర్వోదయ మండల్, గాంధీ భవన్, హైదరాబాదు. వ్యక్తులు పంపించిన సమాచార పత్రాలను ఎత్తి వ్రాసుకొని, తిరిగి వారికి పంపించగలము".

హైదరాబాద్, డిశంబర్ 14:—
ఆంధ్ర ప్రాంతీయ సంఘ సమావేశం డిశంబర్ 21వ తేదీ సాయంత్రం 4 గంటలకు అసెంబ్లీ భవనాలలోని అసెంబ్లీ హాలులో జరుగుతుంది. యీ సమావేశం డిశంబర్ 24వ తేదీవరకు జరుగగలదని భావించబడుతోంది.

ఎం. ఎస్. రాయ్ సతీమణి దారుణహత్య

—: x :—

హంతకులు ఆమె గృహాన్ని దగ్ధంచేయడానికి ప్రయత్నించినట్లు పోలీసుల కథనం

డెహరాడూన్, డిసెంబర్ 14:—
రాడికల్‌హ్యూమనిస్టు ఉద్యమనాయకుడు కీ. శే. ఎం.ఎస్. రాయ్ సతీమణి శ్రీమతి ఎలెన్‌రాయ్‌ని, నేటి తెల్లవారుజామున ఆమె నివాసగృహంలో ఎవరో దారుణంగా హత్యరావించారు.

పదునైన ఆయుధంతో ఆమె తలపై కొట్టినట్లు గాయం స్పష్టపడుతున్నది. ఆమె శవం, ఆమె ప్రాయంగు రూములో రక్తపు మడుగులలో పడివున్నది. ఆమె తల ప్రక్కను ఒకలాటి నాడా వున్నది.

పోలీసులు ఈ సంఘటనపై యిలాగ వ్యాఖ్యానించారు: "హంతకుడు, లేదా హంతకులు, ఆమెగృహాన్ని దగ్ధంచేయడానికి ప్రయత్నించినట్లు స్పష్టంగా కనుపిస్తున్నది. గృహద్వారాలుకుప్ప తెరచి, కుర్చీలు కొంతవరకు కాలినట్లు అనుమానం కలిగిస్తున్నాయి".

శ్రీమతి ఎలెన్‌రాయ్ వయస్సు షుమారు అరవై ఏళ్లు ఉండవచ్చునని వివరాలు. హత్య ప్రేరణలు జరుగుతాయి.

హత్య జరిగినపుడు .... హంతకులకు (హంతకురాలికి) మధ్య సంఘర్షణ జరిగినట్లు, గ్రామంలో ఆఫీసు లోపల పుస్తకాలు చెల్లాచెదరుగా పడి వాతావరణం ద్యోతకం చేస్తున్నది.

శ్రీమతి ఎలెన్‌రాయ్ వయస్సు 62 సంవత్సరాలు. జన్మతః ఆమె అమెరికన్ స్త్రీ. 1937లో ఆమె శ్రీ ఎం. ఎన్. రాయ్‌ని వివాహమాడింది. శ్రీ ఎం. ఎన్. రాయ్ 1954లో స్వర్గస్థులయ్యారు. ప్రముఖరచయిత శ్రీ ఎం.యన్. రాయ్ వ్యాసాలను, ప్రసంగాలను ప్రచురణార్థం ఆమె సంకలనం చేస్తున్నది. ఇందుకోసం భారత ప్రభుత్వం, రాక్‌ఫెల్లర్ సంస్థ గ్రాంటు యిచ్చాయి. శ్రీ ఎం. ఎన్. రాయ్ స్థాపించిన "రాడికల్‌హ్యూమనిస్ట్" పత్రికకు ఆమె ప్రస్తుతం సంపాదకురాలుగా వుంటున్నది.

పాశ్చాత్య తీర్మానంపై రష్యా వీటో ప్రయోగం

—: x :—

కాంగోకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి వర్గాన్ని పంపడానికి వ్యతిరేకత

మిత్రరాజ్యసమితి, డిసెంబర్ 14:—
కాంగోలో జైళ్లలో నిర్బంధితులై ఉన్న డిటెన్యూలను పరిశీలించి వారిస్థితిగతులు తెలిసికొనే నిమిత్తం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ తరపున ఒక ప్రతినిధివర్గాన్ని అక్కడికి పంపడానికి అనుమతించాలని కోరుతూ పశ్చిమ రాజ్యాలవారు నేడు భద్రతా మండలిలో ప్రతిపాదించిన ఒక తీర్మానంపై సోవియట్ యూనియన్ నేడు వీటో ప్రయోగించినది.

భద్రతామండలిలో సోవియట్ యూనియన్ వీటో ప్రయోగించడం ఇప్పటికి ఇది 92వ సారి.

అర్జెంటీనా, అమెరికా, ఇటలీ, బ్రిటన్‌లు ప్రతిపాదించిన యీ తీర్మానం 7—3 వోట్ల తేడాతో నెగ్గింది. సోవియట్ యూనియన్ పోలెండు, సింహళం, తీర్మానానికి వ్యతిరేకంగా వోటుచేసినవి. ఒకదేశం వోటింగులోపాల్గొనలేదు. అయితే, భద్రతాసంఘంలో శాశ్వత సభ్యత్వంకల సోవియట్ యూనియన్ వ్యతిరేకంగా వేసిన వోటుకు వీటో అధికారం వున్నది.

సోవియట్ తీర్మానం ఒకటి 8—2 వోట్ల తేడాతో వీగిపోయింది. సోవియట్ యూనియన్ పోలెండులు తీర్మానానికి అనుకూలంగా వోటుచేసినవి. సింహళం వోటింగులో పాల్గొనలేదు. కర్నల్ మొబుటూ సైన్యాన్ని నిరాయుధం చేయాలనీ, బెల్జియం సైనికులు సివిలియన్‌లు అందరి ఉపసంహరణ జరగాలనీ, ఈ తీర్మానం కోరుతున్నది. పశ్చిమదేశాల తీర్మానానికి సోవియట్ యూనియన్ ఇంతకు పూర్వం ప్రవేశపెట్టిన చాలా సవరణలను కూడా భద్రతాసంఘం నిరాకరించింది.

కాంగోప్రధాని శ్రీ ప్యాట్రిస్ లుముంబాను వెంటనే విడుదల చేయాలని కోరుతూ చివరి క్షణంలో పోలెండు ప్రతిపాదించిన మరొక ప్రతిపాదనను కూడా భద్రతాసంఘం త్రోసిపుచ్చింది. కాంగోలో యితరుల సంఘటనలు ఆ దేశాన్ని యుద్ధస్థితికి తెచ్చినవనీ, ఆ కారణంగా కాంగో సమస్యను జనరల్ అసెంబ్లీలో చర్చకు పెట్టాలనీ, సమావేశం ముగిసేలోపల సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ సూచించారు.

చర్చ సందర్భాన శ్రీ జోరిన్‌కు శ్రీ హామర్ షెల్డుకుమధ్య తీవ్రవాగ్యుద్ధం జరిగింది. కాంగో విషయంలో శ్రీ హామర్‌షెల్డ్ చర్యలు పరస్పరవిరుద్ధంగా ఉన్నవని శ్రీ జోరిన్ ఆరోపించారు. ముఖ్యంగా మొబుటూ సైన్యాలచే శ్రీ లుముంబా అరెస్టును ప్రతిఘటించడానికి నిరాకరించిన మిత్రరాజ్య సమితి ఓరియంటల్ రాష్ట్రంలో హామీగా పట్టుకున్న యూరోపియన్‌ల రక్షణకు జోక్యం కలిగించుకొనడానికి సోవియట్ ప్రతినిధి అభ్యంతరాన్ని తెలియజేశారు.

స్టాన్లీవిల్లిలో శ్రీ గిజెంగాచే కేంద్రప్రభుత్వం ఏర్పాటు

—: x :—

ప్రస్తుతం తానే ప్రధానినని భద్రతాసంఘానికి లుముంబా ప్రభుత్వంలో ఉపప్రధాని శ్రీ గిజెంగాచే వర్తమానం

లియోపోల్డ్‌విల్లి, డిసెంబర్ 14—
లుముంబా మంత్రివర్గపు ఉపప్రధాని శ్రీ ఆంటాయిన్ గిజెంగా ఇవాళ స్టాన్లీవిల్లిలో కేంద్ర కాంగోలీస్ ప్రభుత్వాన్ని స్థాపించినట్లు ప్రకటించడంతో ఇప్పటికే అస్తవ్యస్తంగా వున్న కాంగో రాజకీయ పరిస్థితి మరింత అస్తవ్యస్తంగా తయారయింది.

శ్రీ లుముంబా జైలులో వుండడంవల్ల, ఆయన లేని సందర్భంలో తాను ప్రధాని అధికారాలను స్వీకరించాననీ, కేంద్ర ప్రభుత్వాన్ని స్టాన్లీవిల్లిలో తాత్కాలికంగా ఏర్పాటు చేశాననీ భద్రతా సంఘానికి శ్రీ గిజెంగా ఇవాళ కేబుల్ ద్వారా తెలియజేశారు.

శ్రీ లుముంబా అరెస్టు వల్ల కాంగో రాజకీయ రంగాన్నుండి లుముంబా వారులు తొలగిపోయారనే కొన్ని రాజకీయవర్గాలవారు పెట్టుకున్న ఆశను శ్రీ గిజెంగా ప్రకటన అడియాస చేసింది. కాంగో ప్రభుత్వాధిపత్యానికై ముక్కోణపు పోటీ ఒకటి కొత్తగా ఏర్పడింది.

ఇది యిలా ఉండగా, శ్రీ జోసెఫ్ ఇలియో మంత్రివర్గంలో రక్షణమంత్రి పునాపార్టీ నాయకుడు, ఆయన శ్రీ జాన్ బొలికాంగో నేడొక ప్రకటన చేస్తూ, పార్లమెంటు త్వరలో సమావేశం కావాలని కోరారు.

ఈయన శ్రీ లుముంబాకు బద్ధ విరోధి అని అందరనుకుంటారు. అటువంటిది ఆయన ఈ ప్రకటన చేయటంవల్ల ఇక్కడి రౌజ్యప్రతినిధులు చాలామంది ఆశ్చర్య పోతున్నారు.

(మిగతా 8వ పేజీలో)

గొప్ప తగ్గింపు ధరల అమ్మకం
డిశంబర్ 31న తేదీవరకు మాత్రమే
తగింపు
నూటికి 6¼ మొదలు 25 వరకు
బనారసు, కంచి, ధర్మవరం, మైసూర్ కతాన్ పట్టు చీరెలు
మరియు
గద్వాల, కోయంబత్తూరు వగైరా
చేనేత కాటన్ చీరెలు, పులన్ సూటింగులు
ప్రఖ్యాతిగాంచిన బట్టల దుకాణం
బెజుగం వెంకయ్యా,
B. VENKIAH
కింగ్సువే :: :: సికింద్రాబాదు.
ఫోన్ నెం. 6848.

మరణము

పి. అశ్వర్థరెడ్డి

నా తమ్ముడు, పి. యు. సి. విద్యార్థి, అనంతపురం ఆర్ట్సు కాలేజి, మలేరియా జ్వరపు మైకముతో ఇంటినుండి చెప్పకుండా పోయి, వెనుకటి అక్టోబరు 13 వ తేదీ రాత్రి తిరుమల పాపవినాశనము ప్రక్కన గంగిలోదూకి ఆత్మహత్య చేసుకొన్నాడు. అందులకై మత్కుటుంబ బంధుమిత్రుల తరపున సంతాపమును వెల్లడిస్తూ మరియు అతని ఆత్మశాంతిని కోరుతూ

సి. ఆదిమూర్తి రెడ్డి,
హాకింపేట, సికింద్రాబాదు—14.



ఉత్పత్తిదారులు :
ఆంధ్రప్రదేశ్‌కు: ప్రతాప్‌మల్ అమోలక్‌చంద్ కంపెనీ, విజయవాడ.
మద్రాసుకు: కె. ఆర్. అండ్ కంపెనీ, మద్రాసు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

తెలుగు, కన్నడం తెలిసిన కంపోజిటరు కావలెను. వివరములతో దిగువవారికి వ్రాయండి.
వాటిక్ ఆర్ట్ కంపెనీ,
ట్రిచీ—8.

వేలం ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా గంగవరం గ్రామములో వున్న లక్ష్మీవిలాస రైసుమిల్లు, సదరు రైసు మిల్లు వున్న స్థలము, బిల్డింగులు, అందుకు సంబంధించిన గోడవులును డి. 18—12—60 నవగలు 12 గంటల అగాయతు సదరు మిల్లు ఆవరణలో యీ దిగువ సంతకము చేసినవారి వలన వేలము వేయబడును. వివరములు కావలసినవారు యీ దిగువ సంతకము చేసినవారిని అడిగి తెలుసుకొనవచ్చును.

పాలకోడేటి సాంబశివరావు,
అడ్వకేటు, మరియు రాజమండ్రి సబుకోర్టు, ఒ. ఎస్. 31 ఎస్. 60లో అపాయింటుకాబడిన రిసీవరు
తుమ్మసుపేట, రాజమండ్రి, ది 5—12—60

ప్రకటన

చోడవరము గ్రామ కాపురస్తులు ఆముదాల ఇస్సాకు భార్య సత్యవతమ్మ అను నీవు నన్ను, పిల్లలను విడిచిపెట్టి యిప్పటికి సుమారు మూడు సంవత్సరములు అయినది. ఒక నెల దినములలో నీవు తిరిగి రాని యెడల నేను మరల వివాహము చేసికొనగలవాడనని యిందుమూలముగా తెలియపర్చుచున్నాను.

ఆముదాల ఇస్సాకు.
చోడవరము, విశాఖజిల్లా.

వేలం అమ్మకం

చిత్తూరు తాలూకా, పట్నం గ్రామం, 62 రాజవీధిలోని ఇల్లు, స్థలము సదరు ఆవరణవద్ద 2—1—61 ఉ. 11 గం. కు మద్రాసు, హైకోర్టు అఫీషియల్ లిక్విడేటరు ఇన్‌స్ట్రక్షన్ల క్రింద అమ్మబడును. ముల్రేస్, మద్రాసు—1.

బక్షి, సదిక్‌లమధ్య సామరస్యం

భారతప్రధాని హర్షం

ఢిల్లీ, డిశంబర్ 13 :—

కాశ్మీర్ ప్రధాని శ్రీబక్షీగులాం మహమ్మద్‌కు, శ్రీ జి. ఎం. సదిక్‌లమధ్య తిరిగి సామరస్యం నెలకొనడంపట్ల హర్షం వెలిబుచ్చుతూ 'అది సంతోషకరమైన పరిణామ' మన్నారు.

ఈ పరిణామం కాశ్మీరు అభ్యుదయసాధనలో పెద్దపెద్ద కృషికి అవకాశమియగలదని కూడా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ శ్రీ బక్షీ గులాం మహమ్మద్ శ్రీ సదిక్‌ల గౌరవార్థం [illegible] విందులో పేర్కొన్నారు.

ఈ పునస్సమ్మేళనానికి శ్రీ నెహ్రూ బక్షీ గులాం మహమ్మద్‌ను, శ్రీ సదిక్‌ను, కాశ్మీర ప్రజలను అభినందించారు కూడా.

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర బహుళ ద్వాదశి
1960 డిశంబర్ 15, గురువారం
బహుళ ద్వాదశి రా: 1—29 వరకు
స్వాతి సా: 5—46 వరకు
వర్జ్యం:రాత్రి 10—59 నుండి 12—28వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 15, గురువారం

ఎదురుదెబ్బ

అల్జీరియాలో ఆకస్మికంగా నూత్న పరిణామా లేర్పడ్డాయి. ఫ్రాంసు అధ్యక్షుడు డిగోల్ అనుసరించదలచిన విధానానికి గాఢమైన ఎదురుదెబ్బ తగిలింది.

అల్జీరియా స్వాతంత్ర్యం కోసం ఆరు సంవత్సరాలనుంచీ సమరం కొనసాగిస్తూ, తాత్కాలిక ప్రభుత్వాన్ని సైతం నెలకొల్పుకున్న ఫర్హత్ అబ్బాస్ ప్రభృతులతో అత డెలాగైనా రాజీపడ నిశ్చయించుకుని ఈ మధ్య మెలన్‌లో జరిగిన సంప్రతింపులు భగ్నంకానివ్వకుండా ఉంటే, పరిస్థితులు మరొకరీతిగా ఉండేవి. కాని, జనరల్ డిగోల్ ఒక విధమైన భ్రమకు లోనై అబ్బాస్‌తో రాజీకి అంత విశేష ప్రాధాన్య మీయలేదు.

అల్జీరియన్ ముస్లిములలో మితవాదవర్గం విస్తారంగా ఉన్నదనీ, దానిని కూడగట్టుకుని ఫ్రాంసుతో సంబంధం త్రెంపుకోని అల్జీరియాను రూపొందించాలనీ అత డాసించాడు. తమ భవిష్యత్తు తామే నిర్ణయించుకోడానికి అల్జీరియన్లకు అవకాశం ఇవ్వబడుతుందని అతడు ప్రకటించడంలోని ఆంతర్యం ఇదే.

అయితే, అల్జీరియన్ ముస్లిములకు ఈ మాత్రం అవకాశం ఇవ్వడం కూడా అల్జీరియాలోని ఫ్రెంచి నివాసులలో కొందరు ప్రముఖులకు ఇష్టం లేదు. 90 లక్షల ముస్లిం జనాభా గల అల్జీరియాలో పెత్తనం తమ 10 లక్షల ఫ్రెంచి జనాభాదే కావాలని వారి అత్యాశ. అబ్బాస్ ప్రభృతులను తృప్తిపరచలేని డిగోల్ విధానాన్ని సైతం వారు వ్యతిరేకించి భగ్నపరచ యత్నించారు.

లోగడ సైనికరంగా ఒక తిరుగుబాటే లేవదీయడం జరిగింది. కాని, ఫ్రెంచి సైన్యం భక్తి విశ్వాసాలు కోల్పోని డిగోల్ అచిరకాలంలోనే దానిని అణచివేయగలిగాడు. తిరుగుబాటు నాయకులు న్యాయవిచారణను ఎదుర్కోవలసి వచ్చింది.

అది అలా ఉండగా, అబ్బాస్‌తో రాజీ సంప్రతింపులు విఫలమైన పిమ్మట డిగోల్, తానను కున్న జనవాక్యనిర్ధారణను గురించి ఒక కార్యక్రమం సిద్ధం చేశాడు. వచ్చే జనవరి 8 వ తేదీన, ప్రస్తుతం ఫ్రెంచి సర్వాధికారంక్రిందగల ఫ్రాంసు, అల్జీరియా, ఫ్రెంచి సోమాలీ లాండు, ఫ్రెంచి వెస్టిండీస్ మున్నగు ప్రాంతాల్లో తన విధానంపట్ల ప్రజాభిప్రాయం సేకరించబడుతుం దన్నాడు. ఇదిగనుక తనకు అనుకూలంగా తేలితే, అల్జీరియా భవిష్యత్తును గురించి అల్జీరియన్ ప్రజల అభిప్రాయం తెలుసుకోడానికి ఏర్పాటు జరుగుతుంది. ఇందు యుక్తపయస్కులైన అల్జీరియను లంతా వోటుచేయవచ్చు.

అల్జీరియా భవిష్యత్తును ఇతర ఫ్రెంచి ప్రాంతీయుల సమ్మతితో ముడిపెట్టవలసిన అగత్యం లేదు నిజానికి. కాని, తన విధానాన్ని అత్యధిక సంఖ్యాకులు బలపరుస్తున్నారని చెప్పుకోడంకోసం డిగోల్ ఈ కార్యక్రమం ప్రకటించి, దీనిపట్ల అల్జీరియన్ మితవాద వర్గాలను సుముఖం చేసుకోడంకోసం అల్జీరియా పర్యటన పెట్టుకొని బయలుదేరాడు. కాని అల్జీరియాలోని ఫ్రెంచివర్గాలవారు అతనికి ప్రతికూలంగా పెద్దయెత్తున ప్రదర్శనలు చెయ్యడానికి నిశ్చయించుకోడంతో, అనుకోని పరిణామాలు కొన్ని సంభవిల్లాయి.

డిగోల్‌కు ప్రతికూలంగా ఫ్రెంచి వర్గాలు ప్రదర్శనలు జరిపితే, అనుకూలంగా ముస్లిం వర్గాలు ప్రదర్శనలు జరపబూనాయి. ఇరు వర్గాలవారికీ సంఘర్షణ లేర్పడి, అటు యూరపియన్లూ, ఇటు ముస్లిములూ అనేకులు నిహతులు కావడంతో ఉద్రేకాలు హెచ్చి, ద్వేషాలు ప్రబలి, డిగోల్‌కు అనుకూల నినాదాలతో బయలుదేరిన ముస్లిం ప్రదర్శనలు ఆకస్మికంగా సర్వస్వతంత్ర నినాదాలతో అబ్బాస్‌కు అనుకూల ప్రదర్శనలుగా మారిపోయాయి.

అనగా, డిగోల్ ఆశపెట్టు కొన్న మితవాదవర్గాలు సైతం అతివాదవర్గాలుగా మారిపోయే పరిస్థితులు త్రోసుకొని వచ్చిన వన్నమాట. ఈ సంక్షోభంలో మొత్తం వెయ్యిమందివరకూ నిహతులైనట్లు లెక్కవేయబడుతున్నది. ఫ్రెంచి ప్రభుత్వాధికారులు చెప్పే లెక్క చాల తక్కువగా ఉన్నది. ఏమైనప్పటికీ అల్జీరియాలోని ముస్లిం, యూరపియన్ వర్గాలమధ్య ద్వేష ప్రకోప ప్రమాణం మాత్రం హద్దుమీరి పోయిందనే చెప్పాలి. ప్రెసిడెంటు డిగోల్ తన అల్జీరియా పర్యటనకు ఒక రోజు ముందుగానే స్వస్తిచెప్పి ఆదరా బాదరాగా తిరిగి ప్యారిస్ చేరుకోవలసి వచ్చింది.

చెయ్యిదాటిపోయిన పరిస్థితిని ఇప్పు డత డెలా చక్కదిద్దుకో గలుగుతాడో చూడవలసివుంది. అబ్బాస్ వర్గంతో ఏవిధంగానైనా రాజీపడితేతప్ప, అత డీ సమస్యను పరిష్కరింపజాలడనే మాట నిశ్చయం. కాని ఆ దృష్టి ఇప్పటికైనా అతనికి తగిలేనా?

అల్జీరియాలో జనవాక్యనిర్ధారణ జరిగినప్పుడు, అవసరమైతే కొన్ని ప్రాంతాలను యూరపియన్ అల్జీరియాగా విడగొట్టాలనే ఆలోచన డిగోల్‌కు ఉన్నది. కాని, అబ్బాస్ ప్రభృతులు ఈ దేశ విభజనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. యూరపియన్లూ, ముస్లింలూ కలిసి మెలసి జీవించగల అవకాశాలను నేటి యీ విపరిణామాలు పూర్తిగా భగ్నం చేసివేశాయి.

అల్జీరియా సమస్య మిత్రరాజ్య సమితి పొలిటికల్ కమిటీలో చర్చకు వచ్చింది. జనవాక్య నిర్ధారణ మిత్రరాజ్య సమితి ఆధ్వర్యాన జరగాలని ఆఫ్రికా, ఆసియా రాజ్యాలు కొన్ని ప్రతిపాదించాయి. కాని, కాంగో వ్యవహారంలో మిత్రరాజ్య సమితి జోక్యం ప్రతిష్ఠకు బదులు అప్రతిష్ఠనే ఎక్కువగా ఆర్జించుకుంటున్నందువల్ల, ఈ ప్రతిపాదనకు అధిక సంఖ్యాక బలం ఎంతవరకు సమకూడుతుందో చెప్పలేము. పాశ్చిమ ప్రచ్ఛన్న యుద్ధపు పీడలు అల్జీరియాపై కూడా ప్రసరించే టట్టున్నాయి. అల్జీరియా సమస్య మరింత చిక్కులపాలయింది.

వేజండ్ల - చుండూరు మధ్య రైల్వేమార్గం

పరిశీలనపని ప్రారంభం

తెనాలి, డిశంబరు 12 :—

గుంటూరు — తెనాలి మధ్యనున్న వేజెండ్ల స్టేషన్‌ను చుండూరు స్టేషనుతో కలిపేందుకు బ్రాడ్‌గేజి రైల్వేలైను నిర్మించుటకుగాను పరిశీలన పని ఇటీవల ప్రారంభించ బడినది. లైను నిర్మాణానికి కావలసిన భూమి సేకరించుటకు నారు ల్యాండ్ ఎక్విజిషన్ తహసీల్‌దారుగా శ్రీ దోసపాటి సుబ్బారావు నియమించబడిరి. 1962—63 సంవత్సరానికి లైను ప్రారంభించబడగలదని ఆశిస్తున్నారు.

ముక్కోటి ఆంధ్రులను ఒక్కుమ్మడిగా కదలించిన పొట్టి శ్రీరాములు

భారతదేశ రాజకీయ చరిత్రలో జితేంద్రనాద్ దాస్, పొట్టి శ్రీరాములుగార్ల స్థానం అపూర్వమైనది. ప్రజా సమస్యలపై నిరశనవ్రతం బూని నిష్కామ యోగులుగా వజ్ర సంకల్పంతో కొనసాగించి, చివరన ఆ తపస్సులో ప్రాణాలు అర్పించిన చారిత్రిక పురుషులు వీరు యిరువురు.

లాహోరు కుట్రకేసు (1929)లో ముద్దాయి అయిన జితేంద్రనాద్‌దాస్ యితర ముద్దాయిలతో కలిసి, జైలులో రాజకీయ ఖైదీలపట్ల ఆనాడు అనుసరిస్తుండిన అమానుష వైఖరికి నిరసనగా ఉపవాసం ప్రారంభించారు. కాని చిట్టచివరవ ఆ పట్టుదలను ఏకాకిగా కొనసాగించి 60 రోజుల మీదట 'ఆహుతి' అయిపోయిన దేశభక్తుడు జితేంద్రనాద్‌దాస్. దాస్ మృతి ఫలితంగా దేశమంతటా తీవ్ర ఆందోళన చెలరేగింది. ఆ నాటి ప్రభుత్వం యీ ఆందోళన ఒత్తిడి వల్ల జైలు సౌకర్యాల సంస్కరణకు పూనుకొనక తప్పిందికాదు.

పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన తపస్సులో 58 రోజులు కఠోర నిరశనవ్రతం సాగించి అసువులు కోల్పోయారు. శ్రీరాములు ఆత్మత్యాగం భారతీయ జీవిత స్వభావానికి దర్పణం వంటిదని ఆనాటి అవిభక్త మద్రాసు రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ్ జోహార్లు అర్పించగా, నిజమైన సత్యాగ్రహి ఎవరో శ్రీరాములు నిరూపించారని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర్ లోహియా పేర్కొన్నారు.

శ్రీరాములు ప్రారంభించిన ఉపవాస దీక్షను దూరంనుండి మౌనంగా గమనిస్తూ వచ్చిన మద్రాసు హైకోర్టులోని వివిధ ప్రాంతాల న్యాయవాదులు కూడా చివరన తమ విస్మయాందోళనలను బహిర్గతం చేయకుండా ఉండలేకపోయారు. ఆనాటి మద్రాసు హైకోర్టు న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ కుట్టి కృష్ణ నాయర్‌తో సహా 64 గురు న్యాయవాదులు సంయుక్తంగా ఒక విజ్ఞప్తి చేస్తూ:

'మీ తపశ్చర్యను తీవ్ర ఆందోళనతో గమనిస్తున్నాము. ఇంతటి త్యాగానికి ఒడిగట్టిన మీబోటి వ్యక్తి సంఘానికి దక్కవలెనను ఆవేదనతో ప్రాయోపవేశం విరమించాలని అభ్యర్థిస్తున్నా" మని పేర్కొన్నారు.

అనేకమైన యిట్టి విజ్ఞప్తులను పురస్కరించుకొని దీక్ష విరమించ వలసిందిగా ఆత్మార్పణకు ముందురోజు డాక్టర్ కస్తూరి నారాయణమూర్తి చదివిచేసిన అభ్యర్థనకు సమాధానంగా తపస్వి శ్రీరాములు 'వీలులేదని' మౌనంగా చేయి అడ్డంగా వూపిన సంఘటన, మరికొంత ఒత్తిడి చేసేసరికి అసమ్మతి సూచకంగా కళ్ళు మూసుకున్న విషయం హృదయాలను కలచివేస్తాయి.

మరొక కోణంనుండి పరిశీలించి నప్పుడు కూడా పొట్టి శ్రీరాములు జాతీయస్థాయి అందుకున్న వ్యక్తిగా బుజువు అవుతున్నది. 1947—1957 మధ్య ఒక్క దశాబ్దంలో భారతదేశ భౌగోళిక స్వరూపం మూడుదఫాలు మార్పు చెందినది. ఈ మార్పులకు మూలపురుషులు గాంధిజీ, పటేల్, శ్రీరాములు.

గాంధిజీ నాయకత్వం క్రింద ముమ్మరంగా సాగిన స్వాతంత్రోద్యమ ఫలితంగా స్వాతంత్ర సిద్ధితోపాటు దేశ విభజన జరగడంతో భారత దేశ భౌగోళిక స్వరూపంలో మొదటిమార్పు కలిగింది.

సర్దార్ పటేల్ అనుసరించిన 'ఉక్కువిధానం' ఫలితంగా దేశంలోని దాదాపు 350 సంస్థానాలు స్వతంత్ర భారత ప్రభుత్వ ఆధికారాన్ని అంగీకరించి యిరుగుపొరుగు రాష్ట్రాలతో విలీనం కావడంతో రెండో మార్పు వచ్చింది.

ఇక — పొట్టి శ్రీరాములు 'ఆత్మబలిదానం' ఫలితంగా 1953 లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రావతరణ, యీ ప్రయోగం ఆధారంగా 3 ఏండ్ల మీదట భాషా ప్రాతిపదికపై దేశవ్యాపితంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరగడంతో మూడోమార్పు సంభవించింది.

ఆ విధంగా శ్రీరాములు భాషారాష్ట్రోద్యమ సాఫల్యతకు ప్రజలను, ప్రభుత్వాన్నీ కార్యోన్ముఖుల చేసిన ఘనత దక్కించుకొని దేశ చరిత్రలో ప్రముఖ స్థానం ఆక్రమించు కున్నారు.

ప్రజా సేవారంగంలో ప్రవేశించింది మొదలుకొని తుదిక్షణం వరకూ శ్రీరాములు జీవితం సుశిక్షిత గాంధేయ వాదిగా, నిరాడంబరంగా, [illegible] యూనియా, [illegible] నడిచిపోయింది.

మద్రాసులో పుట్టి పెరిగిన శ్రీరాములు [illegible] వ్యాయంగా ఆ నగర [illegible] గూర్చి ఏర్పడిన [illegible] జీవితంలోని ప్రత్యేకత.

హరిజన సేవాసక్తి, ఉపవాసాలు

శ్రీరాములు తమ జీవితాన్ని హరిజన సేవకు అంకితం చేశారు. సబర్మతి ఆశ్రమంలో 10 ఏండ్లపాటు బాపూజీకి సన్నిహిత సహచరుడుగా సంచరించిన [illegible] హరిజన సేవాసక్తి! కాంగ్రెస్ ప్రభుత్వం, తన పవిత్ర ఆశయాన్ని గుర్తించి సిరాకసిరించినపుడు గాంధీయ పద్ధతితో ప్రభుత్వాన్ని లొంగదీసిన ఆత్మబల సంపన్నుడు శ్రీరాములు.

1946 లో నెల్లూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో హరిజన ప్రవేశానికి అనుమతించాలని కోరుతూ 10 రోజుల పాటు ఉపవాసదీక్ష పూని కృతకృత్యులైనారు.

స్వాతంత్రసిద్ధి మీదట, హరిజన సముద్ధరణను గూర్చిన మాటలకు క్రియారూపం యివ్వాలని కోరుతూ ఆనాటి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఓమండూర్ రామస్వామిరెడ్డియార్‌కు కొన్ని సూచనలు అందచేశారు శ్రీరాములు. ప్రభుత్వం వీటిని ఖాతరుచేయనప్పుడు మద్రాసులో ముఖ్యమంత్రి కార్యాలయంముందు నిరశనవ్రతం బూనగా, ప్రభుత్వం ఆనాలోచితంగా శ్రీరాములుపై 'న్యూసెన్సు' నేరం మోపింది. దానిఫలితంగా నెలరోజులపాటు జైలుశిక్ష అనుభవించారు. స్వాతంత్ర్య పోరాట సందర్భంగా 3, 4 సార్లు జైలుశిక్ష అనుభవించిన శ్రీరాములుకు కారాగారం కొత్తదికాదు. కాని దళితజాతుల సముద్ధరణ విషయమై కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు ప్రగ్గవలసి వచ్చినందుకు ఆశాభంగం పొందిన శ్రీరాములు విడుదల కాగానే వార్ధా ఆశ్రమానికి పరుగులుతీశారు. అక్కడి పవిత్ర, ప్రశాంత వాతావరణంలో మద్రాసు ప్రభుత్వ అనాలోచిత వైఖరికి నిరసనగా మరల 28 రోజులు ఉపవాసదీక్ష సాగించారు. చివరన డాక్టర్ రాజేంద్రప్రసాద్ మొదలగు అగ్రనాయకుల జోక్యంతో, శ్రీరాములు సూచనలను నెరవేర్చడానికి మద్రాసు ప్రభుత్వం అంగీకరించింది.

ఆతర్వాత శ్రీరాములు గాంధి స్మారక నిధి ఆంధ్రశాఖ సంచాలకుడుగా వ్యవహరిస్తూవచ్చారు. ఇందుమూలంగా ఆయనకు నెలకు రు. 150 ప్రతిఫలం ముట్టినప్పటికీ, తన దైనందిన జీవితావసరాల ఖర్చులుపోను మిగతా మొత్తాన్ని మరల స్మారకనిధికే జమకడ్తూ వచ్చారు. ఇట్టి నిరాడంబర, సుశిక్షిత గాంధేయ వాదులు మన రాజకీయ రంగంలో బహుఅరుదుగా కనుపిస్తారు.

రాష్ట్ర దీక్షా సంకల్పం

ఆంధ్రరాష్ట్ర సాధన విషయంలో నాయకుల అనైక్యత, విభిన్న పోకడలు, కేంద్ర ప్రభుత్వ వైఖరిని గమనిస్తూ వచ్చిన శ్రీరాములు విచారపడి రాష్ట్ర సాధనకోసం అమరణాంత నిరశనదీక్ష పూనుటకు సంకల్పించి 1952 సెప్టెంబరు నుండి మద్రాసులో [illegible] ఆంధ్ర ప్రముఖులతో సంప్రదింపులు, ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ వచ్చారు. [illegible] ఆయన సంకల్పం కృతనిశ్చయంగా మారింది. ఈ [illegible] యీ సంవత్సరం అక్టోబరు 14 వ తేదీ [illegible] ద్వారా శ్రీ నేతి వెంకటాచలపతి వెల్లడించారు. రెండురోజుల తర్వాత అక్టోబరు 16 తేదీ శ్రీరాములు తమ సంకల్పాలకు [illegible] చరిత్రాత్మకమైన ఉపవాసదీక్షకు సంసిద్ధులైనారు. మూడురోజుల తర్వాత 1952 అక్టోబరు 19 తేదీ ఉదయం మద్రాసులో రాయపేట హైరోడ్ మీదవున్న బులుసు సాంబమూర్తి నివాసగృహంలో వేదపారాయణంమధ్య శ్రీరాములు ఉపవాసదీక్ష ప్రారంభించారు. దీనికిగల కారణాలను, తన ఆశయాలను గూర్చి యీ సందర్భంలో శ్రీరాములు సుదీర్ఘమైన ప్రకటన ఒకటి విడుదల చేశారు. ఉపవాసం సాగినన్ని రోజులు మద్రాసులోని ఆంధ్ర వైద్యబృందం ఒకటి శ్రీరాములును ప్రతిరోజూ పరీక్షచేసి ఆరోగ్యాన్ని గూర్చి ప్రకటిస్తూ వచ్చారు.

విజృంభించిన ఆందోళన

రోజులు గడిచేకొద్దీ శ్రీరాములు ఆరోగ్యం క్షీణించసాగింది. దీనితోబాటు ప్రజాసంస్థలు, విద్యార్థి సంఘాలు ఆందోళన క్రమక్రమంగా పెరుగజొచ్చింది. సమ్మెలు, హర్తాల్‌లు, సభలు సమావేశాలుతో ఆంధ్రదేశం ఉగ్రరూపతలాగింది. విజయనగరం, కాకినాడ, మాచర్ల, వినుకొండ, కొవ్వూరు యువకులు విద్యార్థులు, రాజమండ్రి సెంట్రల్ జైలు ఖయిదీలు అందరూ సానుభూతి ఉపవాసాలు సాగించారు.

మరోవైపు పార్లమెంటులో రెండు దఫాలు, మద్రాసు శాసనసభలో రెండు దఫాలు, శాసన మండలిలో ఒకసారి, మాజీ హైదరాబాద్ శాసన సభలో ఒకదఫా శ్రీరాములు నిరశనదీక్ష, దాని ఫలితంగా ఏర్పడిన పరిస్థితులను గూర్చి ప్రతిపక్షంవారు విరామ తీర్మానాలు ప్రతిపాదించడం, వాటిని త్రోసివేసినపుడు అసమ్మతి సూచకంగా సభనుండి నిష్క్రమించడం జరిగింది.

ఈలోగా రాజకీయ నాయకుల ప్రకటనలు, ఖండనమండనలు, సిద్ధాంత రాద్ధాంతాలు జోరుగా సాగినవి. తెలుగు దినపత్రికలన్నీ యీ వార్తలను విశేషంగా ప్రకటిస్తూ వచ్చినవి.

డిసెంబరు మొదటివారంనుండి ఆంధ్రదేశంలో ప్రజాందోళన తీవ్రదశ చేరుకున్నది. రైళ్ళను ఆపివేయడం, రైలుపెట్టెలపై ఆంధ్రరాష్ట్ర నినాదాలు వ్రాయడం భారీ ఎత్తున సాగింది. ఇందువల్ల రైళ్ళు గంటల తరబడి ఆలస్యంగా నడువసాగినవి.

ఆంధ్రరాష్ట్ర తపస్వికి సంభవించనున్న ప్రాణాపాయానికి సూచనగా కాటోలు డిసెంబరు 5 తేదీ ఆంధ్రదేశ పట్టణాలలోను, 8 తేదీ రామనాథపురంలోను పెద్ద తోకచుక్కలు కనుపించినవి.

చివరిమాటలు, ప్రకటన

డిసెంబరు 12వ తేదీ ప్రకాశంపంతులు కలున్న [illegible] శ్రీరాములు చెప్పిన తుది మాటలివి :

"నేను [illegible] గాంధిగారి సిద్ధాంతంలో యీ కార్యం (ఆంధ్రరాష్ట్రం) సాధించేవరకూ [illegible] చేయబూనుకున్నాను. గనుక నా ఉపవాసం [illegible] సాగిస్తాను. పట్టి [illegible] అట్టి [illegible] ప్రభుత్వానికే [illegible]. కొందరు నాయకులు, [illegible] ప్రజలు భ్రమపెట్టవచ్చు. అయితే [illegible] రాత్రి పోలు [illegible]!' తర్వాత శ్రీరాములు యీ లోకంలో సత్యానికి స్థానం ఉన్నదా ?' అని ప్రకాశం పంతులును ప్రశ్నించారు. 'సత్యానికి స్థానం ఎక్కడ' అని వారు జవాబుచెప్పగా, యీ లోకంలో సత్యానికే స్థానం లేకపోతే [illegible] స్థానంలేదు, యీ విషయాలను [illegible] వ్రాయవలసి ఉంటుందని శ్రీరాములు అన్నారు.

మూడురోజుల పిమ్మట శ్రీరాములును పరీక్షించిన వైద్య బృందం విడుదల చేసిన ఆఖరు ప్రకటనలో యిట్లా పేర్కొన్నారు:

"ఆయ, యియి సార్లునప్పుడల్లా శ్రీరాములుగారికి స్పృహ తప్పిపోతున్నది, మగత ప్రమ్ముతున్నది. మొత్తంమీద 35 పౌనులు బరువు కోల్పోయారు. హృదయ స్పందన సీరసంగాను తొందరగా ఉన్నది. నాడి సమ్యక్గతి, అనుస్పందన సమంగా లేదు. మూత్రకోశం ఉబ్బింది."

58 రోజుల కఠోర ఉపవాసదీక్ష తర్వాత డిసెంబరు 15 తేదీ రాత్రి 11—23 గంటలకు శ్రీరాములు తమ 51 వ ఏట శాశ్వతంగా కన్నుమూసారు.

ఆంధ్రలో విప్లవఛాయలు

మరురోజు ఒకవైపు మద్రాసులో అంత్యక్రియలు జరుగుతుండగా మరోవైపు ఆంధ్రదేశంలో 1942 'క్విట్ ఇండియా' ఉద్యమంనాటి పరిస్థితులు తిరిగి ఏర్పడినవి. ఆంధ్ర ప్రజల ఆవేశం, ఆనుమ్మతి, భావాలు ఒక్కసారిగా అగ్నిపర్వతంవలె బ్రద్దలై పొంగి పొర్లినవి. దాదాపు 72 గంటలసేపు ప్రభుత్వం స్తంభించి పోయింది. సూళూరుపేటనుండి పలాసా వరకూ రాయలసీమ పొడవునా రైళ్ల రాకపోకలు, తంతితపాలా శాఖ ఆగిపోయినవి. పాఠశాలలు, కళాశాలలు మూసివేసారు. మద్రాసులో కూడా అనేక సంస్థలు విచార సూచకంగా మూసివేసారు.

మద్రాసు శాసనసభ, శాసన మండలి సభ్యులు 7 గురు తమ సభ్యత్వాలకు, ఇద్దరు కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్ సంస్థలోని తమ పదవులకు రాజీనామా చేసారు.

నెల్లూరు, తాడేపల్లిగూడెం, అనకాపల్లి, విశాఖ పట్టణాలలో పోలీసులు తుపాకులు కాల్చడంవల్ల మొత్తం 11 మంది పౌరులు మరణించారు. వీరిలో నలుగురు నెల్లూరు కాల్పుల్లో మృతిచెందారు. అనేకులకు గాయాలు తగిలినవి. అంతేగాక నెల్లూరు, గుంటూరు, ఏలూరు, కాకినాడ, నర్సాపురం, రాజమండ్రి, విశాఖపట్నం, శ్రీకాకుళం మొదలగుచోట్ల బాష్పవాయు ప్రయోగాలు, లాఠీచార్జీలు, 144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీచేయడం జరిగింది.

శ్రీరాములు మరణవార్త విన్నమీదట బెజవాడ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుడు ఒకరు, చెరుకుపల్లిలో సుప్రసిద్ధ దేశభక్తుడు ప్రాణాలు కోల్పోయారు. శ్రీకాకుళంలో జరిగిన ప్రదర్శన సందర్భంగా ఒక విద్యార్థి బస్సుక్రింద పడి మరణించాడు.

డిసంబరు 16 తేదీ పార్లమెంటులో శ్రీరాములు పూర్ణాహుతి, అందువల్ల ఆంధ్రదేశంలో ఏర్పడిన పరిస్థితులను గూర్చి విరామతీర్మానం ఒకటి ప్రతిపాదించగా సభాపతి త్రోసిపుచ్చారు. అందుమీదట ప్రతిపక్ష సభ్యులు నిరసనగా సభనుండి నిష్క్రమించారు.

అదే రోజున స్టేట్స్ కౌన్సిలులో అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్, శ్రీరాములు నిర్యాణమును ప్రస్తావించి, నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేయడానికి ప్రధాన మంత్రి చర్యలుతీసుకున్నారని, యీ విషయంలో ఆయన మద్రాసుప్రభుత్వంతో సంప్రదిస్తున్నారని, ఆ సమాచారం సభలో ప్రకటించడానికి తనకు ప్రధాని అధికారం యిచ్చినట్లు చెప్పారు.

మరుసటి రోజు (17 తేది) కూడా ఆంధ్ర ప్రదేశ పరిస్థితులను గూర్చి పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించారు. కాని సభాపతి అనుమతి నిరాకరించారు. ఈ సందర్భంలో ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని 'ఆంధ్ర ప్రాంతంలోని పరిస్థితుల తీవ్రతను భారతప్రభుత్వంగుర్తించింది'అని వెల్లడించారు.

పార్లమెంటులో నెహ్రూ ప్రకటన

రెండు రోజుల తర్వాత డిసంబరు 19 తేదీ పార్లమెంటు ఉభయ సభల్లో ప్రధాని నెహ్రూ తరపున యీ క్రింది ప్రకటన చేసారు:

'డిసంబరు 9 తేదీ' స్టేట్స్ కౌన్సిలులో ప్రధాని చేసిన ప్రకటనకు పర్యవసానంగాను, దానిలో చెప్పిన సూత్రాల ననుసరించి మద్రాసు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని స్థాపించుటకు భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఈ రాష్ట్రంలో మద్రాసు నగరం చేరదు. ఈ రాష్ట్ర స్థాపనకు రాజ్యాంగంలోని 3 వ సూత్రానికి అనుగుణంగా ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకో దలచినది.

ఈ నిర్ణయం చేసినందువల్ల వచ్చిన సమస్యలను, ఆర్థిక సమస్యలను, తదితర సమస్యలను, దానిని అమలుపరచడంలో రాగల సమస్యలను పరిశీలించి నివేదించే నిమిత్తం భారత ప్రభుత్వం, రాజస్థాన్ హైకోర్టు చీఫ్ జస్టిస్ కె. యన్. వాంఛూగారిని నియమిస్తున్నది. జస్టిస్ వాంఛూ జనవరి నెలాఖరులోగా తన నివేదికను అంద జేస్తారు. ఈ నివేదిక అందగానే అవసరమైన యితర చర్యలను ప్రభుత్వం తీసుకుంటుంది. కొత్త రాష్ట్రాన్ని స్థాపించుటలో సాధ్యమైనంత వరకూ జాగు జరగకుండా చూడాలనే ప్రభుత్వం కోరుతున్నది. ఈ కొత్త రాష్ట్రం దానికి సంబంధించిన వివిధప్రజల స్నేహపూర్వక సహకారంతో అవతరిస్తుందని భారతప్రభుత్వం ఆశిస్తున్నది."

(లోక్ సభలో శ్రీ కొత్త రఘురామయ్య అడిగిన స్వల్పకాల ప్రశ్నకు సమాధానంగా యీ ప్రకటన చేసారు.)

అవిధంగా 1913 లో ప్రారంభమైన ఆంధ్రరాష్ట్రోద్యమం 40 ఏళ్ల తర్వాత పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానంలో, ప్రజల తీవ్ర ఆందోళన త్యాగాలతో ఫలించింది.

ప్రముఖ ఆంధ్ర కాంగ్రెస్ నాయకుడు ఒకరు పేర్కొన్నట్లు శ్రీరాములు ఉంటేనేరు 'పొట్టి', [illegible] ఆంధ్రజాతికి [illegible] ప్రాంతావానికి ఆరాధ్యులు[illegible] — అమరజీవి శ్రీరాములు.

రచన :
శ్రీ గండికోట వేంకటేశ్వర్లు

కోరినప్పుడు కవిత్వం

'మూడ్'ను గురించి నిన్న కొంతవరకు వ్రాశాం. నిజానికి చాలామంది కీ రోజుల్లో అవసరమైన 'మూడ్' వుండటంలా! దాన్ని ఏదోవిధంగా కొనితెచ్చుకోవలసి వస్తోంది.

ముఖ్యంగా లలితకళల విషయంలో, లోలోపలనుంచి, ఏదో తెలియని ఆవేశం, ఆవేదనా ఒకటి పెకలించుకురావడమనేది వుంటుంది.

నీలాకాశం వంక చూచి చూచి మనస్సు ఉప్పొంగి, కలంతీసుకొని, అవ్యక్తమధురభావాన్ని అక్షరరూపంలో పొదిగి అందించడం ఉత్తమ కవిత్వమవుతుంది.

కావాలని ఆకాశంమీద ఒక పద్యం వ్రాయండం, ఒకరకం 'వ్రడంగం' అవుతుంది. ఈరోజుల్లో వ్రడంగం పనే ఎక్కువవుతోంది. ముఖ్యంగా ఒకరు కోరినప్పుడు కవిత్వం వ్రాయడం కంటె — ఇన్ని నిముషాలలో కావాలి పద్యాలు అని చెప్పి వ్రాయించడంకంటె — కవిత్వానికి ద్రోహం మరొకటి వుండదేమో.

దిష్టితీసిపారేసిన ఉప్పల్లే....

ఇలా చెప్పి ఒకాయనచేత వ్రాయించిన కవిత్వం వినండి.....

"నీలాకాశం నొప్పులు పడితే
దిష్టితీసి పారబోసిన ఉప్పల్లే
దిమ్మదిమ్మనా చుక్కలు వెలిశాయి...."

ఇందులో రచయిత ఉప్పుతీయడ మనే ఒక ఆచారాన్నీ, ఉప్పుగల్లులకూ నక్షత్రాలకూ ఒక పోలిక అన్నీ వున్నాయి.... ఇలాగే అరగంటలో ఆకాశంమీదపాటకావాలని ఒక ఫిలింప్రొడ్యూసరు కోరగా, రచయితనుంచి వెలువడిన రసవాహిని చూడండి....

"అట్లతద్ది పిండే!
అట్లతద్ది పిండే!....
ఆకాశంనిండా అట్లతద్దిపిండే.
చందమామ జల్లెడతో
దేవతలంతా పట్టి జల్లించిన
అట్లతద్ది పిండే!
అట్లతద్ది పిండీ!...."

ప్రొడ్యూసరుగా రీ పాట అద్భుతంగావుందని మెచ్చుకొని, వెంటనే మ్యూజిక్ డైరెక్టరుగారి కిచ్చారు.... ఆయన చదివి ఎంతో సంతోషించి... ట్యూనుకి అనుగుణంగా వుండటంకోసం....

"ఆహా! అట్లతద్ది పిండి
ఓహో! అట్లతద్దిపిండి"

—అని మార్చుకోవడానికి పాత్రం రచయితను పర్మిషన్ కోరాడు. ఆయన అన్నారు. ఆహాలు, ఓహోలు, వగైరాలు మీకు వోపికవున్నన్ని వేసుకోండి. వాటివల్ల నా కవిత్వాని కేమీ భంగంరాదని చెప్పి వెళ్ళిపోయాడు.

అర్ధరాత్రి నారదగీతం

ఇలాగే ఇంకో రచయితను అర్ధరాత్రివేళ నిద్రలేపుకొనివచ్చి "అర్జంటుగా నారదుడి పాట ఒకటి కావాలి. రేపు మధ్యాహ్నానికి రికార్డింగు, రేపురాత్రికి షూటింగు" అన్నాడు ప్రొడ్యూసర్.

పాపం ఆయనకు ఆ రాత్రి కొంచెం జ్వరం తగిలిందట లంకణం చేశాడు. దానికితోడు ఏదో గృహకల్లోలంవల్ల మనస్సుకూడా బాగా లేదు అందువల్ల ప్రొడ్యూసర్‌తో చెప్పాడట.

"ఇవ్వాళ లంకణంచేశాను. బలహీనంగా వుంది. పైగా మనస్సుకూడా అంత ఇదిగా లేదు—రేపు వచ్చి వ్రాస్తాను పాట" అని.

ప్రొడ్యూసర్‌కి ఆ మాట వినేసరికి ఎక్కడలేని సంతోషం వచ్చిందట. "ఇంకేం ఉపోషం వున్నరోజున భక్తి ఎక్కువగా వుంటుంది. పాటకు సరి అయిన మూడ్‌లో వున్నారు మీరు. వ్రాసేయండి" అన్నాడు. పాప మాయన ఏంచేస్తాడు? పాట ప్రారంభించాడు..... వ్రాశాడు.....

ఆపాట ఏధోరణిలో పడిందో వింటారా!.....

"ఇంత నిదుర న్యాయమా!
ఓ హరీ! నీకింత నిదుర ఏలయా!
మేలుకొనర స్వామి సుంత
ఏలుకొనర మమ్ము దేవ!....
శ్రీహరీ! నగధారీ!
పన్నగధారీ!...."

—వగైరా, వగైరా లైన్లు వచ్చాయి. మ్యూజిక్ డైరెక్టరు, మంచి కర్నాటక రాగంలో దాన్నిచేసి వినిపించారు ప్రొడ్యూసర్‌కి. అప్పటికి అయిదు కావస్తోంది. అందరికీ కాఫీలిచ్చారు. ప్రొడ్యూసర్ కవిగారి వీపుతట్టి, "అట్లావుండాలి పాటంటే, నే చెప్పలా! ఉపోషంలో మంచి భక్తి వుంటుందని" అని ఆయన్ని కారులో ఇంటికి పంపాడు.

నగధారీ : పన్నగధారీ !

మర్నాడు పాట రికార్డయింది. మరో పెద్ద మనిషి ఎవరో పాటవిని.... "ఇదేమిటి! నగధారీ, అంటూ పన్నగధారీ"అన్నాడు అని ప్రశ్నించాడు. ప్రొడ్యూసరు వెంటనే కవిని పిలిపించి అడిగారు.....

కవిగారు చాలాకాలంగా ఫిలిం పాటలు వ్రాస్తున్నారు. అందువల్ల ఆయన ప్రాథలమీద ఎవరికీ అనుమానం వుండదు. కాకపోతే ఏదో క్రొత్త ఐడియా వేశాడని భావించాడు ప్రొడ్యూసర్.

కవిగారిలా చెప్పారు. "అవునండీ! నారదుడు శివుడికి, హరికీ భక్తుడే! పోగాం ఒకపూట కైలాసంలో,ఒకపూటవైకుంఠంలో, అందువల్ల అలా ఇద్దరిపేర్లూ వేశా.... దీన్నే పెద్దలు ద్వ్యర్థి కవిత్వమంటారు.... అది వేసిచూద్దామని వేశా...అన్నారు.

ద్వ్యర్థికవిత్వమండీ !

ప్రొడ్యూసర్ ఎక్కడలేని ఆనందం పొందాడు. స్క్రిప్టులో ఒక మూల 'ద్వ్యర్థి కవిత్వం' అని వ్రాసుకొన్నాడు. దీన్నిగురించి ఎవరితోనన్నా మాట్లాడవలసి వస్తుందేమోనని "అదికాదు సార్ ఇదివరలో ఇలాటి కవిత్వం ఎవరన్నా వ్రాశారా?" అని అడిగాడు.

'వ్రాయకేం మహాకావ్యాలు వ్రాశారు. రాఘవపాండవీయ మని వుంది. దాంట్లో రామాయణం భారతం రెండూ వుంటాయి. ఒకపరంగా ప్రతిపద్యానికి ఒక అర్థం, ఇంకోపరంగా ఇంకో అర్థం. అలాంటి చణుకే ఒక్కటి మన పాటలో వేశాను' అన్నారాయన.

ప్రొడ్యూసర్ 'రాఘవ పాండవీయం' అనేది కూడా వ్రాసుకొన్నాడు. కవిగారి కా పాట కింకో పాతిక ఎక్కువిచ్చారు. అది నిద్రమత్తులో వచ్చిన పొరపాటని కవిగారికి తెలిసినా — మత్తు వదిలిన తర్వాత అంత మంచి అర్థం చెప్పారు.

కవిత్వంలో వ్రడంగం

ఇలాంటివన్నీ ఇచ్చుమించుగా కవిత్వంలో 'వ్రడంగం' పనులే అవుతాయి. సంగీత దర్శకుడు, ట్యూను బిగించి యిచ్చి దాంట్లో అక్షరాలు వేసి ఇవ్వమన్నప్పుడు మాత్రం.... నాలుగడుగులు వెడల్పు, అయిదు అడుగుల ఎత్తు ఎనిమిది ఇనుపచువ్వలుపెట్టి' ఒకకిటికీ చెయ్యాలి అన్నట్లే వుంటుంది.

మరి, మనం తరుచు చూస్తూవుండే, సన్మాన పద్యాలు, పీఠ్కోలు పద్యాలు, రజతోత్సవ, స్వర్ణోత్సవ పద్యాలు — హృదయంలోనుంచి కదిలి మెదిలి వచ్చే కమ్మటి కృతులు అంటారా?....

ఒక సీసపద్యాన్ని ఎలాగో నాలుగు పట్టీలుగా తయారుచేసి, ఆడుగున ఆటవెలదో తేటగీతో— ఆ నాలుగు పంక్తులు కోళ్ళుగా పెట్టి నిలబెట్టడం....

అలాగే ఒక మేజాబల్లలాగా, చంపకమో, ఉత్పలమో, శార్దూలమో, మత్తేభమో — ఒకటి చెక్కి అతికించడం.... ఇంకా మూడు పద్యాలు కావాల్సి గనుక (పంచరత్నాలుగా! మరి!) తక్కిన మూడూ తేటగీతాల్లో — మూడు చిన్నరకం స్టూల్సుగా తయారుచేసి అక్కడ పెట్టడం.....

తాలూకాల్దిసోమా

ఒకాయన తహసిల్‌దారుగారు బదిలీ అవుతుంటె పదిపద్యాలు వ్రాసి, అచ్చేసి, ఫ్రేము కట్టించి తెచ్చి చదివాడు. ఒకపద్యం చివరని 'తహసిల్దారు సుందరా'అని వేశాడు. ఒకపద్యం చివర "కీర్తికన్యా వ్యాలోలా సచ్ఛీలా" అని తగిలించాడు. ఇంకోపద్యం చివర 'తాలూకాల్దిసోమా' అని వ్రాసేశాడు....

"శేషుడే కీర్తింపవలె నిను,
నా కొక్కటె నాల్క
తక్కిన వేవీ తహసిల్ దారు ప్రభూ!

అని మరో పద్యం. ఇలాటివి ఎన్నెన్నో ఉదాహరణలు కనిపిస్తూ వుంటాయి మనకు. వీరికి 'మూడ్' వుండదు, పాడూవుండదు....

తుప్పేపట్టదుసుమ్మా

ఇనుము విరివిగా వ్యాపారం చేసే ఒక సంస్థ వార్షికోత్సవం చేస్తూ — ఒక కవిని పిలిచి పద్యాలు వ్రాయమని ఆదేశించింది. పదో పరకో ఇస్తామని ఆశ పెట్టారు. దానితో ఆయనకి ఇనుముకూడాకవితా వస్తువైంది. ఏంచేస్తాడు? వ్రాసిపంపాడు.

"అప్పు చెప్పగజాల మీ యినుము
ఇప్పట్టున్ స్వర్ణంబయ్యెడున్
తుప్పేపట్టదు మీరు వస్తువుల
కున్ తోరం బుదారంబుగన్.

—ఇలా నడిచినాయి ఆయన పద్యాలు. ఈ పద్యమే తర్వాత ఆ కంపెనీవారు కాలెండర్లలో, కాటలాగుల్లో వేసుకున్నారని ఒకసారి కనిపించి ఆ కవిగారే చెప్పారు.

ఎవరన్నా పాటపాడుతున్నప్పుడు — అది సరిగ్గా లేకపోతే 'ఇవ్వాళ ఆయన మూడ్‌లోలేడు. లేకపోతే అమృతం కురిపించేవాడు కాడూ!' అని చెప్పుకొంటారు.

నిజమే! మరి పాటలకుక్కూడా 'మూడ్' వుండాలి. లేకపోతే ఎప్పుడు పడితే అప్పుడు లెక్కలు అప్పచెప్పినట్లు చెప్పమంటే ఏం పాడతారు?

ఆర్టిఫిషియల్‌మూడ్

కొందరికి చెక్కు ముందిస్తేగాని మూడ్ రాదు... కొందరికి ప్రక్కతను పెట్టమన్న మార్దంగికుణ్ణీ, ఫిడేలిస్టునూ పెడితేగాని మూడ్ రాదు..... కొందరికి తాము కోరిన ముఖం ముందు కుర్చీలో వుంటేగాని పాటరాదు....

ఇలా కృత్రిమంగా కొన్ని మూడ్స్ కల్పించుకొని ఏదో బండిలాగుతూ వుంటారు. అంతేనే గాని 'నాపాట ఆపగల వారెవరు' అనేస్థితిలో రావడంమాత్రం అరుదు.

వెనుకటికి అక్బరుపాదుషా, తాన్‌సేనుని పిల్చి "నా కిప్పుడు ఫలానా రాగం" కావాలి పాడమన్నాడుట. తాన్‌సేన్ తలవంచని గాయకుడు గనుక, "నా కిప్పుడు చేతకాదు. పాడలేను' అని చెప్పేశాడు.

దాంతో పాదుషా కోపం వచ్చింది. తాన్‌సేన్‌కు అక్కడనుంచి తనగురువు ఆశ్రమానికి వెళ్ళాడు. అక్బర్ అడిగిన రాగమే ఆ గురువుకు ఇష్టం. ఆయన్ని చూడగానే ఆరాగం ఉబికివచ్చి పాడేస్తున్నాడు — గురువుకూడా ఆపుకోలేక జంటగా గొంతు కలిపాడు.

పాదుషా సాష్టాంగం

ఆసమయంలో మారు వేషంలో పాదుషా అక్కడికి వచ్చి వారిద్దరి పాటా విని పాదాలమీద వ్రాలి "క్షమించాలి. సంగీతం కోరినప్పుడల్లా వస్తుందని భ్రమపడ్డాను. ఇవాళ స్వచ్ఛంగా మీ రిద్దరూ పాడుతుంటే ఎన్నాళ్ళో నా రాజత్వం తిరించింది" అన్నాడుట.

—రాపూరు



'తెల్లారి పాట రికార్డు అయిపోవాలి'

"మనవిధానం సవ్యమైనది"

పారిస్‌లో డిగోల్ ప్రకటన

పారిస్, డిసెంబర్ 14:—

ఆల్జీరియా పర్యటనలో ఒకరోజు కార్యక్రమాన్ని రద్దు చేసికొని ఫెంచి ప్రెసిడెంట్ జనరల్ డిగోల్ నిన్న రాత్రి జాన్ విమానంలో ఇక్కడికి తిరిగి వచ్చారు.

విమానాశ్రయం వద్ద తనకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన మంత్రులు, గాలిస్ట్ పార్టీ సభ్యులతో మాట్లాడుతూ జనరల్ డిగోల్ ఇలా అన్నారు:

"ఆల్జీరియా విషయంలో మనం నిర్దేశించుకున్న విధానం ఒక్కటే ఉన్నది. అది ఒక్కటే సవ్యమైన మార్గం కనుక దాన్నే మనం ఇప్పుడు సరిగా అనుసరించాలి."

జాన్ ప్రయాణం కావడానికి ముందు జనరల్ డిగోల్ నిన్నటిదినం ట్యునీసియా సరిహద్దులకు ఆనుకొని ఉన్న క్యుయొంజా పట్టణాన్ని దర్శించి గడిపారు. క్యుయొంజావద్ద ఉన్న ఇనుప గనిని, పరిహద్దుల పొడుగునా విద్యుచ్ఛక్తి తీగలతో నిర్మించిన రక్షణ శ్రేణిని ఆయన దర్శించారు.

మృతులసంఖ్య 118 మాత్రమేనట!

ఫ్రెంచి అధికారుల ప్రకటన

అల్జీర్స్, డిసెంబర్ 14:—

డిగోల్ పర్యటన సందర్భంగా ఆల్జీరియాలో గడిచిన అయిదు రోజుల్లో జరిగిన 'దారుణ హింసాకాండ' లో 118 మంది మాత్రమే చనిపోయినట్టు ఫ్రెంచి అధికారులు నేడు ఇక్కడ ప్రకటించారు.

ఆల్జీరియాలోని ఫ్రెంచి ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టర్ జాక్విస్ కూగుడీ (ఫెజాక్) నిన్నటిదినం ఇక్కడ పత్రికా విలేఖరులతో మాటాడుతూ ఆయా నగరాలలో చనిపోయిన వారి వివరాలను ఈవిధంగా వివరించారు.

అల్జీర్స్: మృతులు 96 (ఆరుగురు యూరపియన్లతో కలిపి), ఆసుపత్రులలో జేర్చబడినవారు 370 (53 మంది యూరపియన్లతో కలిపి) సంఘర్షణలలో పాల్గొన్న నేరానికి అరెస్టు కాబడినవారు: 216, గృహ నిర్బంధంలో ఉంచబడినవారు: 104, సంఘర్షణలలో విధ్వంసమైన దుకాణాల సంఖ్య: 500. ఒరాన్‌నగరంలో మృతుల సంఖ్య 18, అంతా ముస్లిమ్ పౌరులే. 100మందిముస్లిమ్‌లు, ఏడుగురుయూరపియన్లు గాయాలు తగిలాయి. ఏడుగురు యూరపియన్ 'స్ట్రయికింగ్ ఆర్మిస్టులు' 300 మంది ముస్లిములు అరెస్టు చేయబడినారు. 10 దుకాణాలు ధ్వంసం చేయబడ్డాయి. కార్లు కూడా అనేకం తగులబెట్టబడినవి.

ఆల్జీరియాలో అమెరికన్ గూఢచారి విమానాలు

విప్లవకారుల స్థావరాల ఆచూకీ నిమిత్తం పంపబడినట్లు రష్యా ప్రతినిధి జోరిన్ ఆరోపణ

సమితి రాజకీయ సంఘంలో ఆల్జీరియా సమస్యపై తిరిగి చర్చ

మిత్రరాజ్యసమితి, న్యూయార్కు, డిసెంబర్ 14:—

ఆల్జీరియాలో విప్లవకారుల స్థావరాలను కనిపెట్టడానికి, వారి దళాల ఆచూకీని తెలిసికొనడానికి అమెరికన్ యు-2 విమానాలను ఇటీవల అక్కడికి పంపించడం జరిగిందని సోవియెట్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ వెలారిన్ జోరిన్ సమితి రాజకీయ సంఘంలో నిన్నటి దినం ఆరోపించారు.

ఆల్జీరియా సమస్యపై మిత్రరాజ్య సమితి రాజకీయ సంఘం కొనసాగిస్తున్న చర్చలలో పాల్గొంటూ విప్లవకారుల దళాలపై అమెరికాలో తయారైన బాంబులను ప్రయోగించడం జరిగినట్టు కూడా ఆయన ఆరోపించారు.

మిత్రరాజ్య సమితి అజమాయిషీ క్రింద ఆల్జీరియాలో రిఫరెండమ్ నిర్వహించబడాలని కోరుతూ ఆసియా ఆఫ్రికా రాజ్యవర్గం వారు సమితి రాజకీయ సంఘానికి ఒక తీర్మానాన్ని సమర్పించిన విషయం పాఠకులకు విదితమే. దీనిపై చర్చ జరపడానికిగాను సమితి రాజకీయ సంఘం నిన్నటిదినం తిరిగి సమావేశమైనది.

సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ఆల్జీరియా సమస్యపై మిత్రరాజ్య సమితి చర్చలు సాగించడం ఇది ఆరవసారి. అయినప్పటికీ కనుచూపు మేరలో కూడా ఇంతవరకు ఒక పరిష్కారం కానరావడంలేదం టే పశ్చిమరాజ్యాల వారినే అందుకు ప్రధాన కారకులుగా పేర్కొనాలి. ఆల్జీరియన్ ప్రజల కోర్కెలకు అనుగుణ్యంగా న్యాయ సమ్మతమైన శీఘ్ర పరిష్కారానికి దోహదంచేసే ప్రతి యత్నాన్నీ ఇంతవరకు వారు వమ్ముచేస్తూనే వచ్చారు.

ఆల్జీరియా సమస్య ఫ్రెంచివారి కుటుంబ వ్యవహారం అని త్రోసిపుచ్చే రోజులు దాటిపోయాయి. ఆలా అనగల దమ్ము ఇప్పుడు ఎవరికైనా ఉందని నేను అనుకోను. ఆల్జీరియా సమస్య అటువంటి కొంచెపు కోణంగి పరిధులన్నీ దాటిపోయి మొత్తం ప్రపంచాన్ని కలవరపరిచే అత్యంత ప్రమాదకరమైన సమస్యగా ప్రస్తుతం మనల్నందరిని సవాల్ చేస్తున్నది.

"సమితి ప్రణాళికపట్ల ఫ్రెంచివారికి ఎటువంటి గౌరవంగాని లేదు. సమితి ప్రబోధించే సూత్రాలను ఆల్జీరియాలో వారు ఎన్నాళ్లనుంచో కాలరాచివేయడం జరుగుతున్నది."

జోరిన్ ప్రసంగాన్ని వినడానికి సమావేశంలో నేడు ఫ్రెంచి ప్రతినిధు లెవరూ లేరు. తమ అంతరంగిక వ్యవహారాలలో సమితి జోక్యం చేసుకుంటున్నందుకు నిరసనగా ఫ్రెంచివారు ఇంతకు పూర్వమే ఈ చర్చలలో పాల్గొనడాన్ని బహిష్కరించుకున్నారు. దీన్ని పురస్కరించుకుని ఫ్రెంచి ప్రతినిధు లెవరూ నేటి సమావేశానికి హాజరు కాలేదు. శ్రీ జోరిన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

సమితి, న్యూయార్కు, డిశంబర్ 14

సమితి జనరల్ అసెంబ్లీ ఆల్జీరియా సమస్యపై నేడు భారత కాలమానం రాత్రి 9—38 గంటలకు చర్చలను తిరిగి ప్రారంభించింది. నేడు చర్చను బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ డేవిడ్ ఆర్మ్స్ బిగోర్ ప్రారంభించారు.

గుంటూరు హిందూకళాశాల చీఫ్ లైబ్రేరియన్ శ్రీ టి. గోపాలకృష్ణారావు టోరాంటో (కెనడా) పబ్లిక్‌లైబ్రరీలలో ఒక సంవత్సరంపాటు పనిచేసి (బ్రిటిష్ కౌన్సిల్ ఆహ్వానంపై) అమెరికా, ఇంగ్లండు, జర్మని, స్విట్జర్లెండ్ ఇటలీ, ఫ్రాన్సులలో పర్యటించి వచ్చినప్పుడు కళాశాల లైబ్రరీ సిబ్బంది స్వాగత మిచ్చినప్పటి చిత్రం

నగరాలు, పట్టణాలలో మురికిపేటల నిర్మూలన

అత్యంత ప్రధానమైన సమస్య అని ఢిల్లీ సదస్సులో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 :—

పట్టణాలు, నగరాలలోని మురికిపేటల ఘనున్నను ఎదుర్కొనవలసిన అవసరాన్నిగురించి ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్ఘాటించారు. ఫలానా నగరంలో మురికిపేటలు వున్నాయా లేవా అన్నదే ఆ నగరం బాగోగులకు ప్రథమ పరీక్ష అని ఆయన అన్నారు.

"ఏనగరంలోనైనా ముందు పేదగృహాలు ఏస్థితిలో వున్నాయని నేను చూస్తాను. తర్వాతనే అందమైన భవంతులు, పార్కులు మొదలయిన వాటి విషయం చూస్తాను. ఒక నగరం బాగోగులకు అదే కొలబద్ద" అని శ్రీ నెహ్రూ అన్నారు.

దక్షిణ ఆసియాలో విపరీతంగా పెరిగిపోతున్న పట్టణాల పౌర పరిపాలనా సమస్యలపై మిత్రరాజ్య సమితి ఆర్థిక, సాంఘిక వ్యవహారాల శాఖ, ప్రపంచ విజ్ఞాన సమితి సంయుక్తంగా నిర్వహించిన ఒక సదస్సును ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు.

పట్టణాలను, నగరాలను నిర్మించడంలో అమెరికా, బ్రిటన్‌వంటి భాగ్యవంతమైన దేశాలను అనుకరిస్తూ, గొప్పలు పలకడం ఇండియావంటి బీదదేశానికి ప్రమాదమని ఆయన హెచ్చరించారు.

ఇండియా, ఆసియాలోని మరికొన్ని యితర దేశాలలోనూ గ్రామాలు అతిబీదస్థితిలో వుండగా పట్టణాలు డాబుసరిగా వుండడం హాస్యాస్పదంగా వుందనీ, అయితే పట్టణాలన్నీ మట్టిగుడిసెలతో నిండివుండాలని తన భావం కాదనీ, వాస్తవమైన పురోభివృద్ధి జీవన ప్రమాణాలు మారినప్పుడే సిద్ధించుతుందనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఆంధ్రులు-నౌకా వ్యాపారం

రచన: శ్రీ గుమ్మిడిదల సుబ్బారావు

పురాతన చరిత్ర నౌకచూరా పరికించినచో కళింగులు పాండ్యచేరులతోపాటు ఆంధ్రులును గొప్ప నావికా సంప్రదాయము కలవారని మనకు ద్యోతక మగును. శాతవాహన రాజులలో రెండవ శతాబ్దములో మనల నేలిన గౌతమీపుత్ర యజ్ఞశ్రీ, యాతని నాణెములపై రెండు కొయ్యల యోడను చిత్రింపించుకొనెను. యావద్భారత చరిత్రలో యిట్టి ఓడనాణెములు గల చక్రవర్తి మరెవ్వరును లేరు. అనాటినుండియు యిచ్చట దంతపురము (ప్రస్తుత పొంతికుర్రా ?) మోటుపల్లి, ఘంటసాల, కోడూరు రేవులు సుప్రసిద్ధములు. ఈ రేవులనుండి ఆంధ్ర వ్యాపారమే కాక, ఆంధ్ర విజ్ఞానము, నాగరికత, యిటు సయాం, మలయా, జావాలకును, అటు రోం వరకును విశ్వవ్యాప్తి చెందినవనుటకు పెక్కు నిదర్శనములు ఉన్నవి. బౌద్ధలకాలములో అజంతాచిత్రములలో ఆంధ్రనౌకలు చిత్రింప బడినవి. ఆంధ్రదీనము పెక్కు శతాబ్దము లేలిన చోళరాజు లిచ్చట అలయ కట్టడములతోపాటు నౌకా వ్యాపారమును విశేషముగా వృద్ధి చేయుటచే తనే యీ తూర్పుకోస్తా అంతయు చోళమండలమని పేర్కొంచినది. "ఈ చోళమండలమే" ఆంగ్లేయుల కాలములో "కోరమాండల్‌కోస్తా" గా పరిణమించి, తురకు 'బంగాళాఖాత' మయినది. ఇతర భారత సంధ్యలలో నెచ్చటనులేని "చతుస్సాగర పర్యంతం" అను శాంతిమంత్ర మొక్క ఆంధ్ర సంధ్యలో మాత్రమే యున్నది. ఇందుచేత ఆంధ్రులు సాగర సంప్రదాయము కలవారని మనము తేలికగా గ్రహింపగలము. ఈ పురాతన సాగర సంప్రదాయము ప్రతిఫలకు నేడు మనకింకను శేషించిన కొద్దిపాటి రేవుపట్టణములు తాళ్ళరేవు, బందరు నావలు కోస్తాను అంటిపెట్టుకుని కేవలము అస్థికలతో మిగిలిన పల్లెవాండ్రు (అగ్నికుల క్షత్రియులు), పూర్వము ఖోకాశ్రేణుల ప్రతినిహ్నము లనదగు మన వ్యాపారశ్రేష్ఠులు లేక కోమట్లు.

కాని మన యీ నౌకాపరిశ్రమను, వాణిజ్యమును రక్షణను ఏల ప్రోత్సహింపవలెను ? ఇందు కిటీవల మనదేశ చరిత్రను, ప్రపంచములోని కొన్ని ప్రముఖజాతుల చరిత్రనుఒకసారి పరిశీలించుటయవసరము. కేవలముఐశ్వర్యమువిషయమై, ప్రపంచములో యిటీవల అత్యున్నత స్థితికి వచ్చిన బ్రిటను, ఫ్రాన్సు, స్పెయిన్, నార్వే, పోర్చుగల్, హాలెండు, గ్రీసు మున్నగు పాశ్చాత్య జాతులేకాక, అమెరికా, జపానుల అభ్యున్నతికి గల ముఖ్యకారణములలో వారి నౌకాసంపద యొకటి. కారణాంతరములచే యీ రంగములో భారతదేశము కొలది శతాబ్దములుగా వెనుకబడి పోవుటయు, యిటీవల మనదేశదౌర్భాగ్యమునకును, దారిద్ర్యమునకును ప్రధాన హేతువులలో నొకటి. ఇప్పు డేటేటా మన సరుకుల ఎగుమతి, దిగుమతులకై, మనము దాదాపు 150 కోట్లు విదేశపు టోడలకు సుంకముగా చెల్లించుచున్నాము. ఈ వ్యాపారమింకను అభివృద్ధి యగుచో యీ కప్ప మింకను ఎంత పెరిగిపోవునో ఊహించుట కష్టసాధ్యము కాదు. ఇటులనేఇంగ్లాండులోనిజనాభాలోసుమారు పదవవంతు ప్రజ ఏదోవిధముగా యీ నౌకానిర్మాణము, వ్యాపారములకు సంబంధించిన పనులచే తమ జీవ యాత్రనుసాగించుకొనుచుండగా, నేడు భారతీయులలో అట్టి పరిశ్రమలనుసాధన చేయువారు పదివేలమందిలో ఒక్కడైనను ఉండునో ? ఉండడో ? సందేహమే! ఇటులనే రాజ్యరక్షణ విషయమై, ఈకాలమునాటి చతురంగ బలములను పదాత్యులు లేక భూమి దళము, నౌకాసేనలు, విమాన దళము, అగ్నివమాపక దళములని మనము విభజింపదగును. వానిలో మన భారత దేశమునకు లక్షలాది భూమిసేన యున్నను కొద్దిపాటి యుద్ధనౌకలుగల ఒలాందులు, ఫ్రెంచివారు, పోర్చుగీస్, బ్రిటిషువారు వరుసగా మన దేశమును ఆక్రమించుకుని, నాలుగువందల ఏండ్లు మనలనేలి, మన మాన, ప్రాణ, ధనముల నన్నింటిని పీల్చి పిప్పిచేసి పోయిరి. బ్రిటన్‌దేశము రెండు మహాయుద్ధములలో బ్రతికి బయట పడుటకు వారి నౌకాబలమే ముఖ్యకారణము. నేటి ప్రజాస్వామ్యాలో 60 కోట్ల ప్రజ, అసంఖ్యాకమగు భూమి సేనలున్నను, చెంకైషేక్ సేనాని వెనుకనున్న అమెరికా నౌకా బలమును ఎదుర్కొన జాలమనే ఫార్మోజా ద్వీపమునుపచైనాస్వాధీనపరచుకొనజాలకున్నది. యావద్భారతదేశమును స్వాతంత్ర్యము నొందినను, ఒక్క సింహళము, (లంక) మన శత్రువుల స్వాధీనమందున్నచో మన రాజ్యరక్షణ మొదటిలోనే కుంటుబడి పోవును. ఇక దేశములోనే గోవా పుదుచ్చేరివంటి రేవులు యితరుల స్వాధీనములో నున్నచో, ఆ యింటిపోరు యింతింతని చెప్పుట అసాధ్యమే. కావున మన ఐశ్వర్యాభివృద్ధికిని, రాజ్యరక్షణకును యీ నౌకావ్యాపారము మిక్కిలి అవసరమయి యున్నది.

ఇప్పుడు భారతదేశ మంతటిలో యీ నౌకా వ్యాపారము రేవుల అభివృద్ధి విషయమై, అటు ప్రభుత్వములోగానీ, యిటు ప్రజలలోగానీ, వలయు శ్రద్ధాభక్తు లగుపడుట లేదు. ఇందుకు కారణము ఉత్తరాదివారికి యీ సముద్రము దూరముగుటయే యని తోచును. ఉదాహరణకు ద్వితీయ పంచవర్షప్రణాళికలో రైల్వేకు 900 కోట్లు, రోడ్లకు 300 కోట్లు, రేవులు, ఓడలకు 90 కోట్లు మాత్రమే. ఈ 90 కోట్లలో 50—60 కోట్లకంటె హెచ్చు ఖర్చగునటు తోచదు. ఇటులనే మన ఆంధ్ర జిల్లాలలో దేశంమొత్తంమీద 6 పెద్ద రేవులును, (అందులో విశాఖ ఒకటి) సుమారు 160 చిన్న రేవులును ఉన్నవి. వీటిలో ప్రభుత్వ దృష్టి అంతయు పెద్ద రేవులపైనే యుండును. చిన్నరేవులగతి యొక నిమ్నజాతి స్థితివలె నున్నది. ఇప్పుడు దేశం మొత్తం మీదనే "జాతీయ హార్బరుబోర్డు"అని ఒక సంఘ మేర్పడినది. వీనికి పెద్దరేవుల పెత్తనము తో సరిపోవును. మధ్యరకపు రేవుల కింకొక సంఘమున్నది. (వీనిలో బందరు, కాకినాడ, చేర్చబడవలెనని మనవా రింకను అందోళన ప్రారంభించవలసి యున్నది.) కానీ యితర చిన్న ఉపరేవుల అతీ గతి, చూచువా రెవ్వరును లేరు. ఇప్పు డిప్పుడే దేశమున కంతకును ఒక చిన్న రేవుల సంఘమును నెలకొల్పవలెనని ప్రభుత్వము ఆలోచించుచున్నదట. నౌకా నిర్మాణ విషయమై విశాఖలో యిప్పుడున్న హిందూస్థాన్ నౌకాశాల మన ఏకైకశాల. రెండవశాల కొచ్చినులో స్థాపించుటకు యింకాని ఫ్లేశ్వరవూజకు ముహూర్తము కాలేదు. పాఠ్యగ్రంథములలో యీ సాగర ప్రస్తావన విశేషముగా నుండదు. యాత్రాస్థలములలో యీ రేవుల ప్రసక్తి యుండదు. ఇట్టి పరిస్థితిలో దేశీయు లందరును అందు ముఖ్యముగా మన ఆంధ్రులును, ప్రత్యేకకృషి యొనర్చినగాని యిచ్చట నావికాభ్యుదయము కలుగుట దుస్సాధ్యము.

ఇట్టి పరిస్థితులలో యితర జాతీయులకంటె మనవారిలో యీ నావికాభ్యుదయమునకై కొన్ని సదవకాశములు కాన్పించుచున్నవి. ఇందు చతుస్సాగర మంత్రము, యజ్ఞశ్రీ ఓడ నాణెములను గూర్చి నేను పైననే వ్రాసితిని. ఇక ప్రస్తుతాంశములలో గతపాతికేండ్లలో యిచ్చట విశాలాంధ్ర దర్శముతోపాటు "ఆంధ్ర సముద్రము"నకును మనలో కొందరము సంకల్పించి,యుంటిమి. దీనికి తోడుగా యితర రాష్ట్రములు లింకను నిద్రించు చున్న స్థితిలో 1957 లోనే మన విద్యాశాఖాధికారి దయవల్ల మన విద్యాలయముల నన్నింటిలో నేటి నౌకాదినోత్సవములు విరివిగా జరుగవలెనని తాఖీదు జారీఅయి యిప్పుడు అమలులో నున్నది. (కొద్ది స్కూళ్ళలో యీ ఉత్సవములు జరుపబడుచున్నవి కూడాను), ఇంతేకాక యితర రాష్ట్రములలో యెచ్చటను లేని చిన్నరేవుల అభివృద్ధి సంఘ మొకటి మన రాష్ట్రములో యీవిడే ఏర్పడి యిప్పుడు పనిచేయుచున్నది. ఇటులనే యిటీవల మా కోనసీమ అభివృద్ధి సంఘము ఆంధ్రదేశములోని రేవుల అభివృద్ధి అను అంశముపై రాష్ట్రమందలి అన్ని కాలేజీల విద్యార్థులలో నౌకా వ్యాసరచన పోటీని ఏర్పరచి, శ్రీ పేరూరు జమీందారుగారు కొన్ని బహుమతులను కూడా నొసంగియున్నారు. ఈరీతిగా 3—4 ఏండ్లు మన విద్యార్థులు యిందువిషయమై శ్రద్ధ చూపినచో ఆంధ్రులలో యీ సాగరవిజ్ఞానము పట్ల నవచైతన్యము తప్పక రాగలదు. వీటి అన్నింటితో పాటు మన జిల్లాలలో బారువ, బ్రహ్మపట్నం, నర్సాపురం, వాడరేవు, (చీరాల) కృష్ణాపట్నం (కందలేరు), రేవులఅభివృద్ధికై క్రొత్తగ్రామ జలువు,ప్రభుత్వమును కృషిచేయుచుండుట ముదావహము. ఇందు నౌకా రక్షణ విషయమై, అంతరంగిక నౌకా వ్యాపారము పెద్ద రేవుపట్నణము మున్నగువానిలో మా బ్రహ్మపట్నం ఆంధ్రులకొక ఆశాజ్యోతి, భారతీయులకు మహదవకాశము కాగలదనుటలో నా కెట్టి సంశయము లేదు. ఏలయన యిచ్చట దేవత ధనలక్ష్మియేకదా ! ఇట్టి అవకాశములను ఆంధ్రు లెల్లరును శ్రద్ధగా గమనించి దానిని సాధించుటకై యిప్పటికంటే ఎక్కుడుగా కృషి యొనర్చెదరు గాక !

టాంకర్ నౌకలు ఢీకొనగా 50 మంది దుర్మరణం

ఇస్తాంబుల్, డిశంబరు 14:—

ఈ ఉదయం బాస్పరస్ జలసంధి వద్ద రెండు పెట్రోలు నౌకలు ఒకదానితో మరొకటి ఢీకొని పేలిపోయి నిప్పు అంటుకొనగా, కనీసం 50 మంది మరణించారు.

యుగోస్లావియాకు చెందిన పీటర్ జారానిక్ (16,300 టన్నులు) గ్రీసుకు చెందిన వరల్డ్ హార్మనీ (20,992 టన్నులు) అనే ఈ నౌకలు ఎదురు బొదురుగా వస్తూండగా ఈ ప్రమాదం జరిగింది.

ఢీకొన్న అనంతరం ఈ రెండు నౌకలు ఒకదానితో మరొకటి లంకెపడి ఈ రెండూ కలిసి టర్కీకి చెందిన టారస్ (9,451 టన్నులు)అనే మరొక నౌకవద్దకు చేరినవి. ఈ మూడు నౌకలు బాగా దెబ్బతిన్నవి.

అసెంబ్లీ వాయిదా

(1 వ పేజీ తరువాయి)

తీర్మానాన్ని ముఖ్యమంత్రి ఉపసంహరించుకొన్నట్లా? లేక ఉపసంహరించుకోనట్లా? అని నిన్న ఉత్పన్నమైన సమస్యపై స్పీకర్ నేడు తన రూలింగును యిచ్చారు. తీర్మానం అమలు ప్రతిపాదింపబడలేదు. కనుక దానిని ఉపసంహరించుకోవడమనే ప్రశ్నలేదని, స్పీకర్ ప్రకటించగా శ్రీ జ్యోతిబాసు ప్రభృతులు యిలా అన్నారు: "ముఖ్యమంత్రి నిన్న చెప్పినదాన్ని అబద్ధాలే కావడం వల్ల నిన్న గడిబిడ కంతకు ఆయనే కారణం" యీ సమయంలో ముఖ్యమంత్రి సభలో లేరు. తిరిగి శ్రీ జ్యోతిబాస్ లేచి నిలబడి పాయింట్ ఆఫ్ ఆర్డరు తెస్తూ ముఖ్యమంత్రి సభా నియమాలను పాటించడం లేదని అన్నారు. విలీనీకరణపై చర్చకు ముఖ్యమంత్రి ఏలాంటి తీర్మానాన్ని తీసుకురాలేదని ఆయన అన్నారు. రాజ్యాంగ విరుద్ధమైనదిగా భావింపబడి విలీనీకరణ బిల్లు త్రిప్పి పంపివేయబడినది గనుక శాసన సభకు అవకాశం లేకుండా పోయినదని శ్రీ జ్యోతిబాస్ తెలియ జేశారు.

బెరుబారీ బదిలీకి నిరసన

కలకత్తా, డిశంబర్ 14 :—

పాకిస్తాన్‌కు బెరుబారీని బదిలీ చేసే ప్రయత్నానికి గాను పశ్చిమ బెంగాల్‌లోని వామ పక్షాలన్నీ డిశంబర్ 16 వ తేదీన నిరసనదినంగా పాటించేందుకు డిశంబర్ 20 వ తేదీన హర్తాల్ జరిపేందుకు కూడా వారు నిర్ణయించారు. బెరుబారీని పాకిస్తాన్‌కు ఒప్పగించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న తుది యత్నానికి నిరసన తెలియ జేసేందుకు కార్యక్రమం రూపొందించబడుతున్నట్లు అన్ని వామపక్షాల తరపున నేడు విడుదల చేయబడిన ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది.

వరదలకు తట్టుకొనగల కొత్తరకం వరి విత్తనాలు

ప్రచారానికై ఒక సంఘాన్ని కేంద్రం నియమించినట్టు లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 14 :—

వరదలు వచ్చినా, నీరు చేలలో నిలువవుండినా పాడై పోకుండా తట్టుకొనగల కొన్నిరకాల వరివిత్తనాల వినియోగాన్నిగురించి ప్రచారం చేసేందుకై ఒక ప్రత్యేక సంఘాన్ని ప్రభుత్వం నియమించినట్లు వ్యవసాయమంత్రి డాక్టర్ పి. ఎస్. దేశ్‌ముఖ్ నేడు లోకసభలో ఒక ననభ్యుని ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈ సంఘం నియంత్రణానికి యిటీవలనే ఉత్తరువు యివ్వడం జరిగిందనీ, త్వరలోనే పని ప్రారంభిస్తుందనీ, ఈ లోగా దామోదర్ లోయ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో కొత్తరకం వరి విత్తనాలు సాగువిషయమై విజయవంతమైన ప్రయోగాలను సాగించడం జరిగిందని ఆయన చెప్పారు.

శ్రీ మహావీర్‌త్యాగి ప్రశ్నకు సమాధానం చెబుతూ, యిప్పుడు నియామకమైన సంఘం ఏయే ప్రాంతాలకు ఏయేరకాల వరి తగివుంటుందో పరిశీలిస్తుందని మంత్రి శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు. నీరు నిలవవుండే ప్రదేశాలు దేశంలో అనేకం వున్నాయనీ, యిట్టి భూములకు తగిన ఒకరకం వరిని ప్రవేశపెట్టడానికి నిర్ణయమయిందనీ, అట్టి ప్రాంతాలలో వరితోపాటు చేపలను కూడా పెంచే వుద్దేశ్యం వున్నదనీ ఆయన చెప్పారు.

గుంటూరు స్పెషల్ ఆఫీసర్ మరణకారణం గుండెఆగడమే

గుంటూరు, డిశంబర్ 14 :—

ఇటీవల మరణించిన గుంటూరు స్పెషల్ ఆఫీసర్ కె. రామారావుపై విషప్రయోగం చేసిన లక్షణా లేవీ లేవని, మృతికి గుండె ఆగిపోవటమే కారణమని హైదరాబాద్ నుంచి వచ్చిన వైద్య పరీక్ష నివేదిక వివరిస్తున్నది. గుంటూరులో జరిగిన వైద్య పరీక్షలో కూడా యిదే విషయం చెప్ప బడింది.

న్యూఢిల్లీ, డిసెంబరు 14

జపానునుండి లభించే మొత్తం రు. 23.81 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం విషయమైన రుణ ఒప్పందాల వినియోగంపై సంతకాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతంలోపల జరుగగలవని భావించబడుతూంది.

"స్వకపోలకల్పితం"

అమెరికన్ ప్రతినిధి ఖండన

వాషింగ్టన్, డిసెంబర్ 14:—

ఆల్జీరియాలో విప్లవకారుల స్థావరాలను ఛాయాగ్రహణం చెయ్యడానికి అమెరికన్ యు—2 విమానాలు ఇటీవల అక్కడికి పంపబడినట్లు సోవియెట్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ జోరిన్ చేసిన ఆరోపణ స్వకపోలకల్పితం తప్ప మరొకటి కాదని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఖండించారు.

"శ్రీ జోరిన్ అమాటలంటున్నప్పుడు బహుశా ఎక్కడో స్వప్న ప్రపంచంలో ఉన్నాడేమో" అని అన్నారు ఆయన.

తాజా వార్తలు

ఆడిస్ అబాబా, డిసెంబరు 14 :

ఆడిస్‌అబాబానుండి వచ్చిన రేడియో వార్త ననసరించి, సైనిక తిరుగుబాటు అనంతరం, రాజకుమారుడు ఆస్ఫావాసిన్ నాయకుడుగా కొత్త ప్రభుత్వం ఏర్పడినట్లు తెలుస్తున్నది. ఈ చర్యవలన 3వేల సంవత్సరాలనుండిజరుగుతున్న అన్యాయాలు తొలగిపోగలవని కూడా ఈ రేడియో ప్రకటనలో పేర్కొన బడింది.

శ్రీ ఆస్ఫావాసిన్, చక్రవర్తి హైలీసెలేషి పెద్ద కుమారుడు. ఈయన వయస్సు 44 సంవత్సరములు.

ఇది యిలా ఉండగా, ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ యివాళ నూతన రాజధాని అయిన బ్రాచిలియానుంచి సావోపోలో (బ్రెజిల్) వచ్చినట్లు ఆ నగరాన్నుంచి వచ్చినవార్త తెలియ చేస్తున్నది.

సావోపోలో (బ్రెజిల్) డిశంబర్ 14:—

ఇథియోపియాలో సైనిక విప్లవ వార్తను చక్రవర్తి హైలీ సెలేషియా అంతరంగిక కార్యదర్శి ఖండించారు

వాషింగ్టన్, డిశంబర్ 14 :—

ఇథియోపియాలో సైనిక తిరుగుబాటు విషయమై తమకు ప్రాథమికమైన ధృవపడని వార్తలు అందాయని అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది.

హైదరాబాద్, డిసెంబరు 14 :—

పట్టంచేరులో సర్వశిశుసంక్షేమ ప్రయోగాత్మక పథకాన్ని ప్రారంభించేందుకు శిశుసంక్షేమ భారత మండలి ఆంధ్రశాఖ నిర్ణయించింది.

ఈ కేంద్రం 30 మైళ్ళ ప్రాంతంలో 10 వేలమంది శిశుజనాభాకు పరిమిత మగుతుంది. శిశువు జన్మించింది అగాయితు 16 సంవత్సరముల ప్రాయం వచ్చేవరకు ఈ కేంద్రము వారి సంక్షేమానికి విద్య, వైద్య, సాంఘికసేవ, ప్రణాళిక మున్నగు శాఖలతో అనుబంధం కలిగి వారి సంక్షేమానికి కృషిచేస్తుంది.

వచ్చే సంవత్సరం ఈ కార్యక్రమం ప్రారంభింప బడుతుంది. ఈపథకం విజయవంత మయితే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఇలాంటి కేంద్రాలు నెలకొల్పబడుతాయి.

నదీజలాల సమస్య :

1951 ఒప్పందం పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ రంగా విమర్శ

హైదరాబాద్, డిసెంబర్ 14 :—

1951 కృష్ణా-గోదావరినదీజలాల ఒప్పందానికి కట్టుబడి ఉండాలనే తన విధ్యుక్తధర్మాన్ని కేంద్రప్రభుత్వం గుర్తించక పోవడం మిక్కిలి శోచనీయమని నేడు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ యన్. జి. రంగా ఉద్ఘాటించారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో శ్రీ రంగా మాట్లాడుతూ అంతర్రాష్ట్రీయ నదీజలాల పంపిణీ,వినియోగం విషయంలో ఒప్పందం కుదరనప్పుడు తలెత్తే వివాదాల పరిష్కారానికి రెండు పార్లమెంటు చట్టా లున్నప్పటికీ, కేంద్రప్రభుత్వం ఈ వివాదాన్ని కొనసాగనిచ్చిందన్నారు.

అధికారంలో ఉన్న ఒకే ఒకపార్టీ ప్రతినిధులు పాలిస్తున్న వివిధ రాష్ట్రప్రభుత్వాల మధ్య తలెత్తే ఇట్టి వివాదాలను పట్టించుకోకుండా ఉండడం ప్రస్తుత కేంద్రప్రభుత్వ వైఖరిని సూచిస్తున్నదన్నారు.

సర్వస్వతంత్ర రాష్ట్రా లనే భావనతో, వివిధ రాష్ట్రాలు ఒకదానితో ఒకటి ఇలా వివాదపడడానికి అనుమతించే పద్ధతి జాతీయ సమైక్యతకే తీరని దెబ్బ అన్నారు.

దర్యాప్తులు పూర్తయి, యూనియన్ ప్రభుత్వంయొక్క ప్లానింగ్ కమిషన్ ఒప్పందం యొక్క సహకారంతో రూపొందించబడిన అన్ని ప్రాజెక్టుల నిర్మాణానికి ఎట్టి ఆటంకం లేకుండా పూనుకొనడానికి వీలుగా తన విధ్యుక్తధర్మాన్ని త్వరలో కేంద్రప్రభుత్వం గుర్తించ గలదని ఆశిస్తున్నామన్నారు.

కేంద్రప్రభుత్వం ధర్మమల్లా మంత్రసాని లాగా వహాయ పడడమేనన్నారు.

ప్రత్యర్థు లిరువురి స్వాధీనంలో వియంటైన్

వియంటైన్, డిసెంబరు 14 :—

నేడు రోజంతా భీషణ సమరం జరిగిన అనంతరం లావోస్‌కేంద్రం రాజధానీనగరం రెండుభాగాలుగా నేటి రాత్రి ప్రత్యర్థులిరువురి స్వాధీనంలోనూ ఉన్నది. నేడు నగర ప్రధాన వీధులలో మరతుపాకులతో భీషణ సమరం సాగింది.

రాజధాని నగరంలోని కేంద్రప్రాంతములో గల సైనిక కేంద్ర కార్యాలయం ఫిరంగి కాల్పుల వలన దగ్ధమయింది.

28 గంటల పోరాటం అనంతరం కూడా గృహాలలో పోరులు నివసిస్తున్న భాగాలలో ఈ సైనిక కేంద్ర కార్యాలయం ఉన్నది.

స్టాన్లీవిల్లీలో ప్రభుత్వం

(1వ పేజీ తరువాయి)

లుముంబాను వ్యతిరేకించి, ఆయనకు వ్యతిరేకంగా చివరకు కర్నల్ మొబుటూను బలపరచడానికి కూడా సిద్ధపడిన వర్గాలన్నీ అధికారానికై ఇప్పుడు ఒకదానితో మరొకటి కీచులాట ప్రారంభించినవని పరిశీలకులు సూచిస్తున్నారు.

తాను ఏర్పరచిన పాలక మండలి జనవరి 1 నుండి కాంగో తాత్కాలిక ప్రభుత్వంగా పనిచేస్తుందంటూ కర్నల్ మొబుటూ ప్రకటించడంతో కసావుబూకు అనుకూలురయిన రాజకీయవాదులు రాజకీయాలనుంచి విరమించుకుని దేశానికి మామూలు రాజకీయ జీవితాన్ని కల్పిస్తారనే ఆశ అడుగంటింది. కర్నల్ మొబుటూ ప్రకటన చేసినప్పటినుండీ అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ఉబలాటపడుతున్న రాజకీయవర్గాలు శ్రీ కసావుబూ పైన చాలా వత్తిడి తెచ్చిపెడుతున్నాయి.

ఇది యిలా ఉండగా, స్టాన్లీవిల్లీలో తాను చట్టసమ్మతమయిన ప్రభుత్వాన్ని ఏర్పరచినట్లు శ్రీ గిజెంగా ప్రకటించడంతో కాంగోలో రాజ్యసమ్మత ప్రభుత్వం ఏది అనే సమస్యను మిత్రరాజ్య సమితి మరొకసారి ఎదుర్కొన వలసివస్తున్నది. ప్రెసిడెంటు కసావుబూను కాంగోకు చట్టసమ్మతమయిన ప్రభుత్వాధినేతగా జనరల్ అసెంబ్లీలో అధికసంఖ్యాకులు తమ ఓటుద్వారా నిర్ణయించారు.

కాంగో సామరస్య సాధక సంఘంలో ముగ్గురు సభ్యులు 48 గంటలలో యిక్కడకు రానున్నారు. శ్రీ లుముంబా లేనప్పుడు తాను చట్టసమ్మతమైన ప్రధానినంటూ శ్రీ గిజెంగా చేస్తున్న వాదన పైనవీరు ఏదో ఒక నిర్ణయానికి రావలసి యున్నది.

శ్రీ కసావుబూ,కర్నల్ మొబుటూలు నిలిపివేసిన పార్లమెంటును సమావేశపరిచి ఈ సమస్యను దాని పరిష్కారానికి పెట్టడం ఒక్కటే తరణోపాయమని పరిశీలకులు భావిస్తున్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, వసం 13:—

నేటి ఓపెనింగ్	32.35
నేటి క్లోజింగ్	32.38

గరీబ్ — నవీన పరోపకారి



మన ప్రక్కవారి ఇంటికి డాక్టరు రెండుసార్లు వచ్చారు. — ఆ ముసలాయన చందన్ సింగుకు జబ్బుచేసిందేమో-మనం వెళ్లి చూసి వద్దాము — నన్ను ముందు ఒకసారి డాక్టరుతో మాట్లాడనీ- — అది ఏమైనా అంటువ్యాధేమో రూఢిగా తెలుసుకో.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్పదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, పొక్కులు, మండు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడు తుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:—

ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజాలకూడ—కేరళస్టేట్.

శూల హారిణి



పరిణామ శూల ఒకసారిక వదలు నొప్పు తక్షణ ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పైన్యాధి ఎన్ని సంవత్సరముల నుండి యున్ననూ, యెంత సోడాపుప్పు సేవించి యున్నను, ఏ వయస్సులో యున్ననూ బాగుచేయబడును. ఆపరేషన్ అవసరము లేదు.

15 రోజుల మందుఖరీదు రు. 20/— ముందుగా రు. 5/— అడ్వాన్సు పంపవలెను.

హెడ్ ఆఫీసు: నెల్లూరు.

అనుభవ వైద్యశాల,

177, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు-1

'కలోనియలిజం నశించక తప్పదు'

పారిస్ సభలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

పారిస్, డిసెంబరు 13:—

'కలోనియలిజం ఎప్పటికీ కొనసాగలేదు. దానికి వినాశం తప్పదు' అని శ్రీమతి ఇందిరాగాంధి ప్రపంచ విజ్ఞానసమితి సర్వసభ్యసమావేశంలో నిన్న పేర్కొన్నది.

కలోనియలిజం నశించిపోకుండా ప్రతిఘటించి దానికి ప్రయత్నిస్తే, దౌర్జన్యాలు ప్రజ్వరిల్లు తాయి. ద్వేషం పెరుగుతుంది. అలాగాక యిది నశించిపోవడానికే అనుకూలంగా ప్రవర్తిస్తే, అక్కడి ప్రజల సద్భావాభిమానాలను సంపాదించ దానికి అవకాశం ఉంటుంది అనికూడా ఆమె అన్నారు.

సమావేశం అతర్వాత కలోనియలిజం నిర్మూలనను కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తీర్మానాన్ని ఇండియాతోసహా ఐదు రాజ్యాలు ప్రతిపాదించాయి.

కాంగోలో సమితి ప్రవర్తన

ఇండోనేసియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ల విమర్శ

జకార్తా, డిసెంబరు 13:—

"కాంగో నానాటికీ ఛిన్నాభిన్నమై పోతున్నందుకు ఘర్షణ యితోధిక మవుతున్నందుకూ," మిత్రరాజ్య సమితిని యిండోనేషియా యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్‌లు విమర్శించినట్లు ఇండోనేసియా వార్తా సంస్థ అంటారా ప్రకటించింది.

కాంగోలో యిటీవల పరిణామాల విషయమై ఉభయదేశాలమధ్య దౌత్య ప్రతినిధుల ద్వారా జరిగిన సంప్రదింపుల అనంతరం విడుదల చేయబడిన సంయుక్త ప్రకటనలో ఈ విమర్శ జరిగింది.

ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుభాంద్రియో శుక్రవారంనాడు పత్రికా విలేఖరుల సమావేశం ఒకదానిలో మాట్లాడుతూ, కాంగోలోని మిత్రరాజ్య సమితి బలాలనుంచి తన సైనికులను ఉపసంహరించుకోవాలని ఇండోనేసియా ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు.

సమితి ద్వారాగాక ఇతర విధాలుగా కాంగోకు సాయం

గినియా ఆలోచిస్తున్నట్లు ప్రెసిడెంట్ టూరే ప్రకటన

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 13:—

కాంగోలోని సమితి బలాలనుంచి తన దళాన్ని గినియాఉపసంహరిస్తున్నప్పటికీకాంగోలీస్‌ప్రజకు యితర విధాలుగా సహాయపడే విషయాన్ని తన ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, గినియా ప్రెసిడెంట్ సెకొవుటూరే మిత్రరాజ్యసమితిలోని తన ప్రతినిధికి పంపిన తంతివార్తలో వెల్లడించారు.

ఈ తంతివార్త అధికార ప్రకటనగా దరిమిలా ప్రచారం చేయబడింది.

కాంగోలోని సమితి బలాల కళ్ళవేదుటనే సైనికుల తిరుగుబాటు ఒకటి జరిగిందనీ, అది విజయవంతంకూడాఅయిందనీ, ఆయన అన్నారు.

సామరస్య సాధనసంఘ కృషికి షరతులు విధించాలని ప్రెసిడెంట్ కసావుబూ ప్రయత్నించారనీ, ఆయన ఆరోపించారు.

కాంగోలో అధికారాన్ని కైవసం చేసుకున్న వారితో మిత్రరాజ్యసమితి లాలూచీ పడినందుకు తీవ్ర ఆగ్రహాన్ని ఈ తంతివార్త ప్రకటించింది.

మధ్య ఆఫ్రికా ఫెడరేషన్‌పై సమావేశంనుండి ఆఫ్రికన్ నాయకుల నిష్క్రమణ

లండన్, డిసెంబరు 14:—

మధ్యఆఫ్రికా ఫెడరేషన్ భవిష్యత్తుపై లండన్‌లో జరుగుతున్నసమావేశంనుండి నిన్న ఆఫ్రికన్ నాయకులు అందరూ నిష్క్రమించారు. న్యాసాలాండు ఆఫ్రికన్ ప్రజల నాయకుడు డాక్టర్ బాండా, దక్షిణరొడీషియా, ఉత్తర రొడీషియా ఆఫ్రికన్ ప్రజల నాయకులు జాషువా, ఎన్ కోమో, కెన్నెత్ కువాండా — వీరు ముగ్గురూ కలసి సమావేశంలో పాల్గొనబోమని ప్రకటించారు.

దక్షిణ, ఉత్తర రొడీషియాలు, న్యాసాలాండులతో ఈ మధ్య ఆఫ్రికా ఫెడరేషన్ ఏర్పడింది. ఫెడరేషన్‌ను విచ్ఛిన్నంచేసి ఆయా ప్రాంతాలకు స్వయంపరిపాలన ఏర్పరచాలని ఆఫ్రికన్‌జాతీయ వాదులు కోరుతున్నారు. ఆఫ్రికన్ నాయకులు సమావేశాన్ని బహిష్కరించడానికి నిశ్చయించు కొన్నదాన్నిబట్టి చూడగా, ఇంతవరకు జరిగిన చర్చలు విఫలమయ్యాయని చెప్పవచ్చు.

ఆఫ్రికన్ జాతీయవాదులు సమావేశాన్ని నిష్క్రమించినప్పటికీ చర్చలు యథాప్రకారంగా కొనసాగుతాయని తెలుస్తున్నది.

మధ్యఆఫ్రికా ఫెడరేషన్‌ను ఏడుసంవత్సరాల క్రిందట ఏర్పాటు చేశారు. మొత్తం మూడు రాష్ట్రాలలోను 80 లక్షలమంది ఆఫ్రికన్‌లు, 3 లక్షలమంది యూరోపియన్‌లు ఉన్నారు. అధికారం పూర్తిగా యూరోపియన్ల చేతుల్లో ఉన్నది. యూరోపియన్ల ఆధిక్యతకు స్వస్తి చెప్పి, ఫెడరేషన్‌ను విచ్ఛిన్నం చేయాలని ఆఫ్రికన్ నాయకులు కోరుతున్నారు.

వియంటైన్‌దగ్గర తిరుగుబాటు సేనలు

లావోస్ మొత్తంమీద ఉద్రిక్తపరిస్థితి

వియంటైన్, డిసెంబరు 14:—

లావోస్‌లో పోటీ ప్రభుత్వాన్ని నెలకొల్పిన మితవాదపక్ష సేనలు రాజధాని వియంటైన్ నగరానికి 25 మైళ్ళ దూరంలో చేరుకున్నాయి. మరొకవైపు రాజధానిలోకి సోవియట్ విమానాలు ఆయుధాలను ధారావాహికంగా చేరవేస్తున్నాయి.

సోవియట్ విమానాలు 120 మిల్లీమీటర్ మోర్టార్లను ఆరింటిని విమానాలలో నిన్న చేరవేశాయి. ఈ భారీ ఫిరంగులను ఉపయోగించడానికి నిపుణులు ఉత్తర వియత్నాం నుండి వస్తున్నారని తెలుస్తున్నది.

వియంటైన్ నగరంలో అతివాద నాయకులు ఏర్పాటుచేసిన ఆపద్ధర్మ ప్రభుత్వంలో మరొక మంత్రి నేడు చేరాడు. ఈయన సౌవన్నఫౌమా ప్రభుత్వంలో ఆరోగ్యమంత్రిగా పనిచేశాడు. రంగూన్‌నుండి నిన్ననే విమానంలో వియంటైన్ నగరాన్ని ఈయన చేరుకున్నాడు.

లావోస్ ఈశాన్య రాష్ట్రమైన శామ్‌నూవా రాష్ట్రంలో పాథెట్‌లావోస్ సైన్యాలు ఉత్తర వియత్నాంతో కలిపే రోడ్డును శరవేగంతో నిర్మిస్తున్నాయి. ఈ రాష్ట్రం పాథెట్‌లావోస్ దళాల స్వాధీనంలో ఉన్నది. ఉత్తర వియత్నాం ఆనుకొని శామ్ నూవా రాష్ట్రం ఉంది.

లావోస్ అంతటా ఉన్న తమ 7గెరిల్లా సేనలు వియంటైన్ నగరరక్షణకు పోరాటం సాగించాలని పాథెట్‌లావోస్‌సైన్యాధికారులుఉత్తరువుచేశారు. ఈ ఉత్తరువు పాఠాన్ని హనోయ్ రేడియో, లావోస్‌లోని పాథెట్ లావోస్ రేడియోలు రెండూ ప్రసారం చేశాయి.

ఉత్తర వియత్నాంతో కలిపే నిర్మిస్తున్న రోడ్డుకు ఆయుధాల సరఫరాకు పాథెట్‌లావోస్ దళాలు వినియోగించవచ్చని వియంటైన్ నగరానికి వస్తున్న శరణార్థులవల్ల తెలుస్తున్నది. దేశంలో పెద్దఎత్తున అంతర్యుద్ధం జరిగే పక్షంలో అందుకుతగినట్టు పాథెట్‌లావోస్‌దళాలు చురుకుగా సకలసన్నాహాలు చేసుకుంటున్నాయి.

వియంటైన్ రాజధానికి సమీపంలో ఉన్న నెగు వాన్‌నదిని మితవాదపక్ష సేనలు దాటాయి. టాంకులు, భారీఫిరంగులు కూడా అవతలిగట్టుకు చేర్చి రాజధానివైపు వీరు మోహరించారు.

పోటీప్రభుత్వం వివరాలు

సౌవన్నఖేట్ నగరంలో నిన్ననే మితవాదపక్ష నాయకులు పోటీ ప్రభుత్వాన్ని నెలకొల్పారు. వియంటైన్ నగరంనుండి ఇక్కడకువచ్చిన శాసన సభ్యుల సమావేశం జరిపి పోటీ ప్రభుత్వం నెలకొల్పినట్లు ప్రకటించారు. మాజీ ప్రధాని అయిన రాకుమారుడు బౌన్ ఊమ్ ఈ పోటీ ప్రభుత్వానికి ప్రధాన మంత్రిగా నియమించారు. మితవాద పక్ష సైన్యానికి అధిపతి అయిన జనరల్ ఫౌమీనోసవాన్ ఉప ప్రధాని, రక్షణ మంత్రిగా నియమించారు.

పోటీ ప్రభుత్వంలో మొత్తం 18 మంది మంత్రులున్నారు. లావోస్ రాజు ఆమోద ముద్ర కూడా వీరికి లభించింది.

వియంటైన్‌నగరంనుండి ప్రధాని సౌవన్న ఫౌమా మంత్రివర్గానికి చెందిన స్త్రీలను, పిల్లలను విమానాలలో కంబోడియకు తరలించారు. కంబోడియా రాజధానిలో సౌవన్న ఫౌమా, తదితర మంత్రులు ప్రస్తుతం ఉంటున్నారు.

లావోస్‌లో అమెరికా జోక్యాన్ని వెంటనే అరికట్టాలని పెకింగ్ పత్రికలు నిన్నప్రకటించాయి.

లావోస్‌పై పశ్చిమ "అగ్రత్రయ" విదేశాంగమంత్రుల చర్చ

ఈ వారాంతాన జరుగనున్నదట

పారిస్, డిసెంబరు 13:—

లావోస్‌లో పరిస్థితులను పరిశీలించడానికిగాను పశ్చిమ అగ్రత్రయ (బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా) విదేశాల మంత్రులు ఈ వారాంతాన ఇక్కడ సమావేశం కాబోతున్నారు.

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు ఇండోచైనా యుద్ధాన్ని అంతం చేసిన 1954 జనీవా సమావేశ సభ్యత్వ దేశాలు.

రాజ్యాంగసవరణబిల్లు బెంగాల్ సభ్యుల వైఖరి

ఓటింగ్‌లో తాటస్థ్యం?

న్యూఢిల్లీ, డిసెంబరు 13:—

బెరుబారీ ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు బదలాయించడానికై పిలు ఇచ్చేటట్లు రాజ్యాంగాన్ని సవరణచేసే బిల్లు పార్లమెంటులో వచ్చేవారం ప్రతిపాదించబడుతుంది. పశ్చిమ బెంగాల్ నుంచి పార్లమెంటుకు ఎన్నికైన కాంగ్రెసు సభ్యుడు సైతం ఈబిల్లునెడల తమ తీవ్ర వ్యతిరేకతను ప్రకటిస్తున్నారు.

బిల్లు వచ్చేవారం పార్లమెంటులో మూడింట రెండువంతుల మెజారిటీ సాధించకోగలదనే దిమాకనుక కనిపించినట్లయితే బెంగాల్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఓటింగు సమయంలో తటస్థంగా ఉండడానికి కాంగ్రెస్ పార్టీ అనుమతించగలదని తెలియవస్తున్నది.

డిసెంబరు 19, 20, 21 తేదీలలో లోక్‌సభ సమావేశానికి, 22, 23 తేదీలలో రాజ్యసభ సమావేశానికి కాంగ్రెసుసభ్యులు విధిగా హాజరు కావాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ తన సభ్యులకు ఆదేశించింది.

వనస్పతిలో కలిపే రంగు

డాక్టర్ దాసు వివరణ

ఢిల్లీ, డిసెంబరు 13:—

పూనాలోని జాతీయ రసాయనిక పరిశోధన కేంద్రం వనస్పతిలో కలుపడానికి వీలైనరంగు అన్ని పరీక్షలకు నిలబడి తృప్తికరమయిన ఫలితాలనిచ్చినదని కేంద్రప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధనలశాఖ ఉపమంత్రి డాక్టర్ ఎం. ఎం. దాస్ నేడు లోకసభలో పేర్కొన్నాడు.

అయితే, యిది ఆరోగ్యానికి ఏవిధంగానైనా హానికరం కాగలదా అనే అంశాన్ని ఇక్కో జాతీయ ఔషధ పరిశోధనకేంద్రం పరిశీలిస్తున్నదనికూడా డాక్టర్ దాస్ అన్నారు.

సేవాపురికి ఆచార్య వినోబాభావే రాక

సర్వోదయ కార్యకర్తలచే ఘన స్వాగతం

వారణాసి, డిసెంబరు 13:—

ఆచార్య వినోబాభావే నిన్న ఉదయం ఇక్కడకు 14 మైళ్ళ దూరంలో గల సేవాపురికి చేరారు. సర్వోదయ ప్రముఖులు, కార్యకర్తలు, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ శంకర్‌రావుదేవ్ ఆచార్య భావేను స్వాగతించారు. ఆచార్య భావే రేపు సేవాపురి నుంచి యిచ్చటకు వస్తారు. సేవాపురిలో నిన్న ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, భూదాన ఉద్యమం క్రింద 25 లక్షల ఎకరాల భూమిని సేకరించవలెనని ఒక ముఖ్యమైన తీర్మానం 8 సంవత్సరాల క్రిందట యిక్కడే ఆమోదించబడిందని ఆచార్య భావే అక్కడ హాజరయిన ప్రజలకు గుర్తుచేశారు.

బేషరతుగా తారాసింగ్ విడుదల ప్రసక్తి

వదంతులను ఖండిస్తూ శ్రీ కైరాన్ ప్రకటన

చండీఘర్, డిసెంబరు 13:—

మాస్టర్ తారాసింగ్‌ను బేషరతుగా విడుదల చేయడానికి పంజాబ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వ్యాపించిన వార్తలు కేవలం కట్టుకథ అని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ నేడిచ్చట ఒక ప్రకటన కావించారు.

ప్రధాని నెహ్రూతో సంభాషించి శ్రీ కైరాన్ నిన్న రాత్రి యిక్కడకు వచ్చారు. ఫతేసింగ్ నిరశన వ్రతాన్ని తప్పించడానికై మాస్టర్ తారాసింగ్‌ను విడుదల చేయాలని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ సూచించారట. ఈ సూచనను గురించి శ్రీ కైరాన్ శ్రీ నెహ్రూతో చర్చించినట్లు వదంతి.

పాకిస్తాన్‌కు ఇటలీ యుగోస్లావియాల సాయం

పెట్రోలు శుద్ధికర్మాగార స్థాపన విషయంలో

రావల్పిండి, డిసెంబరు 13:—

తూర్పు పాకిస్తాన్‌లో పెట్రోలును పరిశుద్ధిచేసే ఒక కర్మాగారాన్ని స్థాపించే విషయమై పాకిస్తాన్ ప్రభుత్వం త్వరలోనే ఇటలీ, యుగోస్లావియా ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు నిన్న యిక్కడ అధికారవర్గాలద్వారా తెలియ వచ్చింది.

పాకిస్తాన్‌లో పెట్రోలు గనుల అన్వేషణ సాగించే విషయంలో సోవియట్ సహాయాన్ని షరతులను సంప్రదించేందుకై రేపు మాస్కో వెళ్ళనున్న పాకిస్తాన్ ఇంధనవనరులు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జడ్. ఎ. భుటో బెల్గ్రేడ్ కూడా సందర్శిస్తారు.

ప్రపంచ జనాభా 1961 లో 300 కోట్లు

వాషింగ్టన్, డిసెంబరు 13:—

ప్రపంచ జనాభా 1961 లో 300 కోట్లు మించిపోతుందని పాప్యులేషను రిఫరెన్సు బ్యూరో అనే ఒక ప్రయివేటు పరిశోధకసంస్థ అంచనావేసింది.

ఇప్పుడు ప్రపంచములో 290 కోట్ల మందిపైగా జనాభా వున్నారనీ, ఈ సంఖ్య సాలీనాటికి 1.7 చొప్పున పెరుగుతున్నదనీ, సంస్థవారు తెలియచేశారు.

ప్రపంచములో అత్యధిక జనాభాగల పది దేశాలుగా ఈ క్రిందివాటిని ఆ సంస్థవారు పేర్కొన్నారు. చైనా దాదాపు 70 కోట్లు, ఇండియా 40 కోట్లు 30 లక్షలు, రష్యా 21 కోట్లు, అమెరికా 17 కోట్లు 80 లక్షలు, ... 9 కోట్ల 30 లక్షలు, పాకిస్తాన్ ఇండోనేషియాలు ఎనిమిది మొదలు తొమ్మిదికోట్లు, ... 6 కోట్లు, 30 లక్షలు, బ్రిటన్ పశ్చిమజర్మనీ ఐదేసికోట్లు.

అంతర్జాతీయ అణుశక్తి సంఘం డైరెక్టర్ నివేదిక

సమితి జనరల్‌అసెంబ్లీ ఆమోదం

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 13:—

అంతర్జాతీయ అణుశక్తిసంఘం డైరెక్టర్ తయారుచేసిననివేదికను మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిన్నను ఆమోదించింది. అణుశక్తిని ... లకు సాయపడేటందుకు ఈ సంఘం తన కార్యక్రమాన్నిరూపొందించుకోవాలంటూ ... దేశాలు చేసిన సూచనను ఆయన తన నివేదికలో బలపరిచారు.

స్కాట్లండులోని హోలీలాక్ ... ఉప యోగించుకున్న పొలారిస్ జలాంతర్గాముల క్షిపణులు వాడకం విషయంలో ... ప్రెసిడెంటుకు మధ్య పూర్తి ... బ్రిటిష్‌ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఇవాళ కామన్సుసభతో తెలియజేశారు.

విద్యా సమస్యల పరిష్కారం

చిత్తశుద్ధితో కృషిచేస్తే సాధించవచ్చునని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ అభిభాషణ

పూనా, డిసెంబర్ 14—

విద్యారంగంలో వుండి, నిత్య జీవితంలో విద్యా సమస్యలతో సంబంధంగల వ్యక్తులే వాటిపైకొన్ని స్థిరమైన అభిప్రాయాలను వెల్లడించడం సముచితంగా వుంటుందని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నిన్న యిక్కడ ఫెర్గుసన్ కళాశాల 75 వ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

"విద్యాసౌకర్యాలను కల్పించవలసిన అవసరం అంతకంతకు అధిక మవుతున్నది. దీనివలన పాఠశాలలలో విద్యార్థుల రద్దీ పెరగడం, ప్రమాణాలు అధికం కావడం, విద్యాప్రమాణాలు దిగజారిపోవడం సమస్యలుగా పరిణమించాయి. విద్యావ్యాప్తిపట్ల భక్తితో, చిత్తశుద్ధితో కృషిచేస్తే యీ చిక్కులను పరిష్కరించగల మార్గం తప్పక లభిస్తుంది." అని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

దక్కన్ విద్యాసంఘం నడుపుతున్న యీ కళాశాలవిద్యార్థుల వార్షికసమావేశంలో కూడా రాష్ట్రపతి ప్రసాద్ ప్రసంగించారు.

విద్యారంగంలోనూ, విజ్ఞాన సంప్రదాయాన్ని నిర్మించడంలోనూ యీ కళాశాల గర్వించతగ్గ విజయాన్ని సాధించిందని ఆయన దక్కన్ విద్యా సంఘాన్ని, కళాశాల అధికారులనూ ప్రశంసించారు. 'ఈ కళాశాల ఒక విశ్వవిద్యాలయం వంటిది' అని ఆయన అన్నారు.

ఈ సంస్థలో పనిచేస్తున్నవారి త్యాగనిరతి, చిత్తశుద్ధి పూనాలోనూ, మహారాష్ట్రంలోనూ మాత్రమేకాక దేశంలోని విద్యావేత్తలందరినీ కూడా ఆకర్షించిందని ఆయన అన్నారు. ఉన్నత విద్యను బోధించే ప్రైవేటు కళాశాలలు దేశంలో బహుకొద్దిగావున్న తరుణంలో విద్యాసంస్థలను నెలకొల్పినందుకు ఆయన దక్కన్ విద్యాసంఘాన్ని ప్రస్తుతించారు.

ప్రసిద్ధ సంఘ సంస్కర్త, విద్యావేత్త, శతాధిక వృద్ధుడు అయిన భారత రత్న మహర్షి డి.కె.కార్వేను కలుసుకొని రాష్ట్రపతి ఆయనకు అభివాదం చేశారు.

పంజాబ్‌లో అవినీతికి పాల్పడిన వ్యక్తులు

ప్రభుత్వం ఆంక్షలు

చండీఘర్, డిసెంబరు 13:—

ఉన్నతస్థాయి సంయుక్త విధాన నిర్ణాయక సంఘం నేడిచ్చట ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ అధ్యక్షతను సమావేశమై, అవినీతికి పాల్పడిన 200 మంది పేర్లను బ్లాక్ లిస్టులో చేర్చడానికి నిర్ణయించింది. వీరిలో మంత్రులు, శాసనసభ్యులు లేరుకానీ, ప్రముఖ కాంగ్రెసుపార్టీ అధికారవర్గ సభ్యులు, కోటాదార్లు ఉన్నారు. వీరి పేర్లుగల జాబితాను ప్రభుత్వ శాఖకు రహస్యముగా పంపిస్తారు. వీరిని ప్రభుత్వ ఆధ్వర్యాన జరిగే సభాసమావేశాలకు, విందులకు ఆహ్వానించరు. ప్రభుత్వోద్యోగులు వీరికియింటర్వ్యూలుయివ్వరు. ప్రభుత్వంనియమించే ఏ కమిటీలోనూ వీరు సభ్యులుగా ఉండరు. వీరితో కలసి తిరుగవద్దని ప్రభుత్వోద్యోగులను హెచ్చరించడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నది.

కౌలాలంపూర్, డిసెంబరు 13:—

కాంగోలో మిత్రరాజ్య సమితి తరుపున పనిచేస్తున్న 615 మందిమలయన్‌సైనికులను వెంటనే ఉపసంహరించవలెనని ప్రతిపక్షంవారు చేసిన కోర్కెను మలయా ప్రధానమంత్రి అబ్దుల్ రజాక్ ఇవాళ నిరాకరించారు.

సుఖజీవనం

తలిదండ్రుల సంతోష సమయం ఆసన్నమైంది. ఇన్ని సంవత్సరాల బాధలుపోయి...నిరాశా నిస్పృహలు... అన్నీ అనాటితో అంతరించాయి. ఉద్యోగ విరమణచేశారు. తాను తీసుకున్న జీవిత భీమా పట్టానుంచి క్రమబద్ధమైన ఆదాయం వస్తుంది. తన బాధ్యతలను నిర్వర్తించినపాటుగా, సుఖంగా జీవితాన్ని వెళ్లబుచ్చవచ్చు.

కుమార్తె వివాహానికి, పిల్లల చదువుకు, వారి జీవిత ప్రారంభానికి, వృద్ధాప్యంలో అగను ఆదాయం మొదలైనవాటికి డబ్బును సమకూర్చుటలో మీ బాధ్యతలను జీవిత భీమా వహిస్తుంది. ఒక్క విషయం గుర్తుంచుకోండి — మీకేం సంభవించినా, యీ సౌకర్యాలన్నీ మీ భార్యా బిడ్డలకు లభిస్తాయి.

ఎల్.ఐ.సి. ప్రతి సంవత్సరం పట్టాల పరిష్కారంలో రు. 23 కోట్లకుపైగా చెల్లిస్తోంది. ఇందులో రు. 21 కోట్లకుపైగా సజీవులైన పట్టాదారులకే ముట్టుచున్నది.

జీవిత భీమాకు సాటిగా మరొకటి లేదు



ఈ గుర్తు మాత్రమే నిజము

మాత్రే పెన్ అండ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ బొంబాయి వారు అంటు "రైటర్" పెన్నులు. "రైటర్" పేరిట తయారు చేయువారు. వీరి ప్రసిద్ధిని నాణ్యతను చూసి చాలా నకిలీ పెన్నులు మార్కెటు నందు అమ్మబడు చున్నవి కాబట్టి ఉత్పాదకులు వాటి నరికట్టుటకు తగు చర్యను తీసికొను చున్నారు. మీరు అసలు నిజమైన "రైటర్" పెన్నులు కొనుచున్నారని తెలిసి కొనుటకు ఈ గుర్తు ప్రతి నిజమైన "మాత్రే రైటర్" పెన్నుల మీద కన్పించును.



ఈ ముద్రను పరిశీలించి "మాత్రే "రైటర్" పెన్నులు కొనవలసినది — తక్కువ వెలకో ఎక్కువ సుగుణములుగల పెన్ను ఇది ఒకటే.



MHATRE WRITER

తయారు చేయువారు: మాత్రే పెన్ అండ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ బొంబాయి.

ప్రసిద్ధమైన స్టార్లో పెన్నులు కూడా తయారు చేయుచున్నారు.

డిస్ట్రిబ్యూటర్లు: వెస్ట్ ఫర్గుసన్ పెన్ డిపాట్, పోస్టు బాక్సు నెం. 2421 బొంబాయి-2

Insist on

NORTON WIRES & CABLES

Manufactured by AGGARWAL CABLE WORKS
Office 3303, Bazar Sita Ram, Delhi-6
Phone 23270 Grams: 'CROWN'

Members of: INDIAN STANDARDS INSTITUTION

అగర్వాల్ కేబిల్ వర్క్సు, ఢిల్లీ—6.

రాంతీర్థ బ్రాహ్మీ నూనె

(స్పెషల్ నెం. 1) రిజిష్టర్డు

చుండు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను నల్లగానూ, మృదువుగాను, కాంతిగాను పెరుగునట్లు చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి, కండ్ల వేడిని, నిరంతర శిరోబాధ తగ్గించుచు హాయిగా నిద్ర పట్టించును.

యోగాసన చార్టు — సచిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసమువల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి. పోస్టేజితో ధర రు. 3/— లు మాత్రమే.

శ్రీ రాంతీర్థ యోగాశ్రమం

దాదర్, బొంబాయి 14.

వైద్యరత్నం పి. యస్. వారియర్

ఆర్య వైద్యశాల, కొట్టాకల్.

(కేరళస్టేట్) స్థాపితము: 1902

హెడ్డాఫీసు: కొట్టాకల్—రైల్వేస్టేషను, తిరూర్. ఫోన్: 44 (తిరూర్)

బ్రాంచీలు:

1.	కోజికోడ్	ఫోన్ నెం. 2155	కల్లాయిరోడ్
2.	తిరూర్	ఫోన్ నెం. 31	స్టేషన్‌రోడ్
3.	పాలఘాట్	ఫోన్ నెం. 104	పడకాంతార
4.	పాలఘాట్	సెల్లుపేట	జి. బి. రోడ్
5.	ఎర్నాకులం	ఫోన్ నెం. 674	మహాత్మాగాంధి రోడ్
6.	త్రివేండ్రం	ఫోన్ నెం. 3924	స్టాచూరోడ్
7.	ఈరోడ్	ఫోన్ నెం. 172	మునిసిపల్ బస్‌స్టాండు

ప్రమాణీకరణమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములు, వైద్య నిపుణుల సలహా, కొట్టాకల్‌లోని మా హెడ్డాఫీసులందును, బ్రాంచీలందును, లభించును. కొట్టాకల్‌లోని మా చీఫ్ ఫిజిషియన్‌చే జాబులద్వారా వైద్య సలహా యివ్వబడును. ప్రత్యేక తైల చికిత్స మొదలైనవి మా చీఫ్ ఫిజిషియన్ అజమాయిషీ క్రింద దిగువకోట చేయబడును.

గోల్డెన్ జ్యూబిలీ నర్సింగు హోం, కట్టాకల్.

మేనేజింగ్ ట్రస్టీ.

విద్యార్థులు, అధ్యాపకులు ఖర్చు తగ్గించుకోవాలి

రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో రాష్ట్ర గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్ సలహా

(ఆంధ్రప్రభ ప్రతినిధి) రాజమండ్రి, డిసెంబరు 14:—

విద్యార్థులు, అధ్యాపకులు తమ దైనందిన ఖర్చు తగ్గించుకొని పొదుపరితనం నేర్చుకోవాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నిన్న ఇక్కడ ప్రభుత్వ కళాశాలలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

విద్యార్థులు, అధ్యాపకులు ఇలా ఖర్చుతగ్గించుకుంటే దేశం, జాతి అభివృద్ధి కాగలవన్నారు. దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం లభించినా, ఆర్థిక స్వాతంత్ర్యం ఇంకా రాలేదని రాష్ట్ర గవర్నరు విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు.

అభివృద్ధి కార్యక్రమాలను [illegible] అమలుపరిచేటప్పుడు ధరలు పెరగడం [illegible] అయితే అధిక నిలవలు, అధిక లాభాలు చేసేవారిని అరికట్టాలనీ, [illegible] అధిక ధరలు ఒక సవాలువంటివని గవర్నరు వివరించారు.

శ్రీ పి. వి. కృష్ణమూర్తి, శ్రీ ఐ. వి. చలపతిరావు అంతకుముందు గవర్నరుకు స్వాగతం చెప్పారు.

విద్యార్థుల యూనియన్ కార్యదర్శి శ్రీ వి. వి. నమ్మాళ్వార్ అభినందనలు తెలిపారు.

మధ్యాహ్నం ధవళేశ్వరం వద్దనున్న ఇన్‌స్పెక్షన్ బంగళాలో గవర్నరు పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మద్యపాన నిషేధం, నదీజలాల సమస్య, ఆహార పదార్థాలకల్తీ, తదితర సాంఘిక, ఆర్థిక వ్యవహారాలను గూర్చి మాట్లాడారు.

కడియం, రంపచోడవరం, మారేడుమల్లి, గన్నవరం మొదలగు చాలా గ్రామాలను గవర్నరు సందర్శించారు.

మండపేటలో

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నిన్న మండపేటలో పశుప్రదర్శనోత్సవమునకు ప్రారంభోత్సవము గావించారు.

ఈ సభకు కాకినాడ జిల్లా కలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డి, ముఖ్యమైన పోలీసు అధికారులు, అయిదువేల మంది జనం హాజరైనారు. గవర్నర్ గార్ని మునిసిపల్ ఛైర్మన్ శ్రీ వేగుళ్ల వీర్రాజు గారు, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ కల్లూరు పద్మనాభమున్నగారు పుష్పమాలాలంకృతులను గావించారు. ప్రముఖ రేడియో గాయకులు మండపేట వాస్తవ్యులు పుష్పరాజ సీతా సత్యవతులు "వందేమాతరం" గీతాన్ని ఆలపించారు.

15వ తేదీన సమ్మెకు విద్యార్థుల నిర్ణయం

విద్యార్థి యూనియన్ సమావేశంలో తీర్మానాలు

విజయవాడ, డిసెంబరు 13:—

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యూనియన్ ప్రతినిధుల సమావేశం డిసెంబరు 11వ తేదీన విజయవాడలో జరిగింది.

యీ సమావేశములో 3 సంవత్సరముల డిగ్రీ కోర్సులో పార్టు ఒకటితో సంబంధం లేకుండా పార్టు రెండుపరీక్షలకుహాజరుకానివ్వాలని పి.యు.సి. గ్రూపులకు ఏకపుం టెస్సీకూడా చేర్చాలనీ, విశ్వవిద్యాలయాన్ని కోరుతూ తీర్మానించారు.

విశ్వవిద్యాలయాధికారుల వద్దకు ఒక ప్రతినిధి వర్గాన్ని కూడా పంపారు. డిసెంబరు 15వ తేదీలోపుగా యీ సమస్య పరిష్కారం కానియెడల 15వ తేదీనుండి విశ్వవిద్యాలయం అన్ని కళాశాలలలోనూ సమ్మెచేయాలని నిర్ణయించారు.

సేల్సుటాక్సు అధికారుల దాడులు

గుడివాడ డివిజన్ రైస్‌మిల్లర్ల అసమ్మతి

గుడివాడ, డిసెంబరు 7:—

గుడివాడ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌వారు శ్రీ కొండపల్లి బ్రహ్మానంద రెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై సేల్సుటాక్సు అధికారులు పర్యటన [illegible] వివాహగృహాలపై వేగానివేళల దాడిజరుపడంపట్ల తమ తీవ్ర అసమ్మతి తెలియచేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. అధికారుల చర్యలకు నిరసన తెలియచేశారు.

గుడివాడ రిక్షాడ్రైవర్ల కాంగ్రెసు

(మన విలేఖరి)

గుడివాడ, డిసెంబరు 12:—

స్థానిక రిక్షాడ్రైవర్ల కాంగ్రెస్ అసోసియేషన్ నందు జేరిన 400 మంది కార్మికులు నిన్న సాయంత్రం జాతీయ పతాకాలతో, జేజేధ్వానాలతో తమ తమ రిక్షాబండ్లతో ప్రశాంతంగా బ్రహ్మాండమైన పూరేగింపు జరిపారు. పూరేగింపునకు తాలూకా మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మూడెడ్ల రామారావు, పట్టణ కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ సి. ఆర్. దాసు, శ్రీ చిత్తజల్లు జనార్దనరావు గారలు నాయకత్వం వహించారు.

వ్యాసరచన పోటీ

హైదరాబాద్, డిసెంబర్ 8:—

స్నేహలతా యూంటి — దొరతీగు ఆంధ్రప్రదేశ్ రెండవ మహాసభను జనవరి ఒకటి, రెండు తేదీలలో జరుప నున్నది. ఆ సందర్భంగా "పరకట్నాలు — నిరాణుల మార్గాలు" అనే వ్యాసరచన పోటీని జరపడానికి నిర్ణయించారు. తెలుగులో వ్యాసం వ్రాయాలి. కార్యదర్శిపేర "స్నేహలత యూంటి — దొరతీగు, సిద్ధాంబర్ — హైదరాబాద్ — 7" కు వ్యాసాలు డిసెంబర్ 25 లోగా చేరేటట్లు పంపాలని కార్యదర్శి వ్రాస్తున్నారు. వివరాలకు వారికే వ్రాయవచ్చు.

పారిశ్రామిక సహకార శిక్షణ తరగతులు

డిసెంబరు 15న రాజేంద్ర నగర్‌లో శ్రీ కె. చంద్రమౌళిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, డిసెంబరు 13:— పారిశ్రామిక సహకారంపై నాలుగు మాసాల స్వల్పకాలిక శిక్షణ కోర్సుకు రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ కె. చంద్రమౌళి డిసెంబరు 15వ తేదీన హైదరాబాద్‌కు సమీపంలోగల రాజేంద్ర నగర్‌లో బ్లాకుస్థాయి సహకార అధికారుల శిక్షణ కేంద్రంలో ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ యీ కోర్సును నిర్వహిస్తుంది. ప్రస్తుతం యీ తరగతిలో 42 అభ్యర్థులను (మద్రాసు నుంచి 34 గురిని, ఆంధ్రప్రదేశ్‌నుంచి 8 మందిని) చేర్చుకొడానికి నిర్ణయ మయింది. ప్రయోగాత్మక శిక్షణకై వీరిని ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, మద్రాసు రాష్ట్రాలకు తీసుకొని వెళ్లాలని కూడా నిర్ణయించ బడింది.



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుండి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ కల్లూరి నరసింహమూర్తి, గుంటూరు	20—00
శ్రీ గుంటక సుబ్బారాయుడు, బందరు	16—00
శ్రీ కె. సుబ్బారావు, విశాఖపట్నం	15—00
రెండవ సంవత్సరము మ్యునిసిపల్ ఇంజినీరింగు కెండిడేట్స్ ఆఫ్ యస్. యం. వి. యం. పాలిటెక్నిక్, తణుకు	13—95
శ్రీ గోలి శంకరయ్య, సికింద్రాబాద్	11—00
శ్రీ రావులపల్లి వెంకటయ్య, దీక్షకుంట	10—40
శ్రీ కుక్కడపు విశ్వనాథం, తుని	10—00
శ్రీ కె. వి. రంగయ్య, విజయనగరం	10—00
శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, చిలకలూరిపేట	10—00
శ్రీ పి. బలరామారావు, శిరిదంటకుర్రు	10—00
శ్రీ కందుకూరు కొండారెడ్డి, కొరంగుత్తపల్లి	5—00
శ్రీ ఎ. కాంతారెడ్డి, నల్లగొండ	5—00
శ్రీ వి. రామచంద్రరావు పట్నాయక్, సోంపేట	5—00
శ్రీ బి. హెచ్. జానకిరామయ్య, సీతానగరం	5—00
శ్రీ కె. విఠలరావు, గుంటూరు	5—00
శ్రీ వి. వెంకటరమణారావు, దీక్షకుంట	5—00
శ్రీ రావులపల్లి కొమ్మయ్య, దీక్షకుంట	5—00
శ్రీ చార్ల అప్పలస్వామి, పామర్రు	5—00
శ్రీ వంగా వెంకటరావు, తాడేపల్లిగూడెం	5—00
శ్రీ వనాపటి సోమేశ్వరరావు, నరసాపూర్	5—00
శ్రీ పెట్ల వెంకటరమణ, గెద్దనాపల్లి	5—00
శ్రీ పి. వి. నరసింహరాజు, కాకినాడ	5—00
శ్రీ కె. రామరాజు, శ్రీరామనగర్	5—00
శ్రీ సాలిసెట్టి వెంకటరమణ, చిందుపల్లి	5—00
శ్రీ జి. వి. నరసింహారావు, ఇనుమనమెల్లూరు	5—00
శ్రీ డాక్టరు అన్నభుక్త నారాయణస్వామి, ధర్మవరం	5—00
శ్రీ పోగం వెంకటరామదాసు, అనకాపల్లి	5—00
శ్రీమతి పి. కామేశ్వరమ్మ, మార్టేరు	5—00
శ్రీ కనకం అయ్యన్న, కాదులూరు	5—00
శ్రీ కాకాని సీతారామయ్య, గుంటూరు	5—00

రూ. 4—00 లు విరాళ మిచ్చినవారు:— కాంతం రామకృష్ణంరాజు.

రూ. 3—00 లు విరాళ మిచ్చినవారు:— గెద్దాడ శ్రీకృష్ణమూర్తి.

రూ. 2—00 లు విరాళ మిచ్చినవారు:— బజ్జి ధర్మరాజు, యస్. గోవిందమ్మ, పి. భగవానులు.

రూ. 1—00 లు విరాళ మిచ్చినవారు:— యస్. సాయిబాబా, పోలే పెద్ది సూర్యనారాయణమూర్తి, బి. సత్యనారాయణ, జావ సూర్యనారాయణాచార్యులు.

తిరుమల శ్రీరామమూర్తి 2—32 బండి రామచంద్రరావు 1—04, నూరిసెట్టి వీరునాయుడు 0—50, దాకమ్మరి కాముడు 0—25 జి. బలరామస్వామి 1—03.

నిన్నటివరకు వసూలయిన మొత్తం 1,29,612—34

వెరశి 1,29,860—83

హిందూమతాధిక్యత

తిరుపతి సదస్సులో జగద్గురు శ్రీ శంకరాచార్య వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తిరుపతి, డిసెంబరు 14:—

మానవుని బాధించే ప్రతి సమస్యకు హిందూమతంలో సమాధానం కలదని శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు హిందూమతాధిక్యతను గూర్చి ప్రస్తావిస్తూ ఉద్ఘాటించారు.

తిరుపతిలో జరిగిన అఖిలభారత విద్వత్ సదస్సు మొన్నరాత్రితో ముగిసింది. జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

తిరుమల, తిరుపతి దేవస్థానాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సి. అన్నారావు సభికులకు స్వాగతం చెప్పారు. తిరుపతి దేవాలయ నిధులను ఎలా సద్వినియోగం చేస్తున్నదీ శ్రీ అన్నారావు తెలియజేశారు. కేంద్ర సంస్కృత సంస్థను తిరుపతిలో ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నామని చెప్పారు.

తిరుపతి దేవస్థానంలో జరిగిన ఈ మహాసదస్సు భవిష్యత్ రూపురేఖలను గూర్చి బాగా చర్చించిందని శ్రీ కె. చంద్రమౌళి మాట్లాడుతూ చెప్పారు. పూర్వపు రోజులలో పండితులను మహారాజులు పోషించేవారనీ, ప్రస్తుతం ప్రజలే మహారాజులనీ, అందుచేత ప్రజలే పండితులను పోషించాలనీ శ్రీ చంద్రమౌళి సూచించారు.

పండితులు తమ తమ గృహాలలో కాలాన్ని గడపక, ప్రజలలో తిరుగుతూ వారి వారి ధర్మాలను ప్రబోధించాలని శ్రీ చంద్రమౌళి పండితులకు విజ్ఞాపన చేశారు.

ప్రచారపుయుగం

శ్రీ చంద్రమౌళి ఇలా చెప్పారు: "ఇది ప్రచారపు యుగం. ధర్మాలను ప్రచారంచవలసిన రోజులు. మీరు ఉపనిషత్తులు తెలుసు. వేదాలు తెలుసు. స్మృతులు తెలుసు. ఇవన్నీ మీకు తెలిసినా, మీరు ఇంట్లోకూర్చుంటే మీవద్దకు ఎవరూ రారు. స్వార్థ చింతలేనివారైనా బయటికి వచ్చి ధర్మాలను ప్రబోధించడం పండితులకు చాలా అవసరం. ఇది మీరుచేయని నాడు మీ విధులను మీరు నిర్వహించినవారవరు. అంతేకాదు, మీకు సన్నిహితమైన ధర్మానికి, శాస్త్రాలకు అపకారం చేసినవారవుతారు."

సంపూర్ణ స్వాతంత్ర్యం

హిందూమతాధిక్యతను గూర్చి, సంస్కృత భాష గొప్పదనాన్ని గూర్చి శ్రీ లక్ష్మయ్య మాట్లాడారు. హిందూ మతస్థులకు సంపూర్ణ స్వాతంత్ర్యం కలదనీ; ఇలా స్వాతంత్ర్యం కలుగజేసిన మతం హిందూమతమేననీ, ఏదైనా ఒకటే, ఒకడు చేయనిదో నరకానికి పోతాడని హిందూమతం చెప్పడంలేదన్నారు. యథాశక్తి కొలదీ ఎవరికి వారు ధర్మాన్ని పాటించవచ్చునన్నారు.

ఐరోపా రచయితలు వ్రాసిన భాగాలను ఉదహరిస్తూ సంస్కృతం అన్ని భాషలకు మాతృభాష అని శ్రీ లక్ష్మయ్య వ్యాఖ్యానించారు. అటువంటి మాతృభాషను నిర్లక్ష్యం చేయడం భారతీయులకు ధర్మమా, అని శ్రీ లక్ష్మయ్య ప్రశ్నించారు.

జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు సదస్సును ఉపన్యాసం చేయబోయేముందు మాట్లాడుతూ హిందూమతాన్ని గూర్చి శ్రీ పైడి లక్ష్మయ్య సమర్పించిన పాండిత్యాన్ని ప్రశంసించారు.

విశ్వమానవ ధర్మం

"ఆదిశంకరులు దేశంలో పర్యటించి తమ వేదాంతాన్ని ప్రబోధించారు. దేశంలో ప్రతి ఒక్కరు రాజు. ఇంతమంది రాజులుంటే వారిలో వారు పోట్లాడుకోరా అని మీరు ప్రశ్నించవచ్చు. అసలు పోరాటానికి అవసరంలేదని ఆదిశంకరులు సమాధాన మిచ్చారు. హిందూమతం వేదాలమీద ఆధారపడి ఉంది. అద్వైతం, ద్వైతం, విశిష్టాద్వైతం, ఈ సిద్ధాంతాలన్నీ మన మతం నుంచి మూలను ఉన్నాయి. వేదానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అది మతానుగుణమైన ప్రవర్తన కాదు.

వేదాలు చేతలనుమాత్రం నిర్దేశించాయి. న్యాయవాదులకు చట్టాలు తెలుసు. న్యాయమూర్తులకు తెలుసునుఅయితేన్యాయవాదులకు కేసులలోతీర్పుచెప్పే అధికారంలేదు. వారిని తీర్పు చెప్పనీయరు. న్యాయమూర్తుల ఎదుట న్యాయవాదులు విషయాన్ని వాదిస్తారు. మన మతంలో నిర్దిష్ట వ్యక్తులు నిర్దిష్ట పనులు చేయాలి. వైష్ణవ్యానికి మతంలో తావులేదు. ధర్మం ఒకటే. శంకురేని ధర్మమునిగాని, రామానుజ ధర్మమని గాని ప్రత్యేకంగా లేదు. మన మత ధర్మం విశ్వ మానవ ధర్మం," అని జగద్గురువు వ్యాఖ్యానించారు.

చేతిపరిశ్రమల సప్తాహంముగింపు

విజయవాడ, డిసెంబరు 12:— గత వారంరోజులుగా ఇక్కడ మ్యూజియం ఆవరణలో నిర్వహింపబడుచున్న ఆరవ అఖిల భారత చేతిపనుల సప్తాహం నేటి సాయంత్రం ముగిసింది.

ఈ సప్తాహం చూడడానికి లక్షా యాభై వేలమంది వచ్చారు. ఇందులో ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ, మత్స్య పరిశ్రమల శాఖ, విజయవాడ పురపాలక సంఘ ఆరోగ్య, విద్యుచ్ఛక్తి శాఖలు, పాడుపు ఉద్యోగం, కొండపల్లి బొమ్మలు, బంగారు కవరింగు పరిశ్రమలవారు, పేము, కొయ్య, కొమ్ము పరిశ్రమల వారు, స్త్రీజనాభ్యుదయశాఖ మొదలైన స్టాల్సు పాల్గొన్నాయి.

నేడు సాయంత్రం జరిగిన బహుమతీ ప్రదాన సభకు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. ఇ. రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీమతి గోకరాజు సుదర్శనమ్మ బహుమతులు పంచారు.

ఇంతవరకు ఢిల్లీలో 841 మంది అకాలీల అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 13: పంజాబీసుబా ఆందోళనోద్యమంతో పాత్రవహించినందుకు గత సెప్టెంబరు, అక్టోబరులలో 841 మంది అకాలీలు ఢిల్లీలోఅరెస్టయినారని హోంమంత్రి పంత్ నేడురాజ్యసభలో వ్రాతమూలకంగా ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. క్షమాపణ పత్రా లిచ్చుకున్నందుకువీరిలో 235 మందిని ప్రభుత్వం విడుదల చేసింది.

1959—60 లో మద్యాన్ని దొంగచాటుగా చేరవేసినందుకు1158మందిపై కేసుపెట్ట బడింది

పారిభాషిక పదకోశం తయారుచేయడానికై స్థాయీసంఘం

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— శాస్త్రీయ సాంకేతిక పారిభాషిక పదములను తయారుచేయడానికి ఒక స్థాయీసంఘం నెలకొనగలదనీ, దీనికి అత్యంత అనుభవజ్ఞులైన ఒక మంత్రి అధ్యక్షులుగా ఉండగలరనీ, న్యాయశాఖామంత్రి శ్రీ సేన్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చారు.

సిల్హెట్ కచారులవద్ద పాకిస్తానీ చౌర్యాలు

పెక్కుమంది అరెస్టు

కరీంగంజ్, డిసెంబర్ 13:— సిల్హెట్ (పాకిస్తాన్) కచార్ (ఇండియా) సరిహద్దు ప్రాంతంలోని [illegible] పాకిస్తానీ [illegible] పెక్కు గ్రామాలపై దాడులు జరిపి బంగారం, నగలు, పశువులు [illegible] దొంగిలించుకు పోయినట్లు [illegible] చేరిన వార్తలు తెలుపుతున్నాయి. ఒక భారతీయ పౌరుని తుపాకి లాక్కొని 12 మందిని [illegible] అందులో ఒకరిని [illegible] అధికార వర్గాల ద్వారా తెలియవచ్చినది. వీరు సుర్మా రంగంలోని పటన్‌పూర్ ఖుషియార్వార్ నవాబ్‌పూర్‌లలో [illegible] అని యీ సందర్భంలో పెక్కుమందిపాకిస్తాన్‌లో అరెస్టయినారని తెలుస్తున్నది

ఇండియాలోని చైనీస్‌పై పరిమితులు

కేంద్రప్రభుత్వంకొత్తఉత్తర్వులు

న్యూఢిల్లీ, డిసెంబరు 13: భారతదేశంలో ఉన్న చైనీయుల సంచారంపై ప్రభుత్వం కొత్తగా కొన్ని పరిమితులను విధించింది. సిక్కిం, పశ్చిమ బెంగాలు సరిహద్దుల వెంబడిగా డార్జిలింగు జిల్లాలోనికి చైనీయులు వెళ్ళరాదనీ, లేదా రాకూడదనీ, కొద్దిరోజుల క్రితం ఒక ఉత్తర్వు జారీఅయింది. చైనీయులు రంగ్పో పెండాగులద్వారామాత్రం రాకపోకలు సాగించవచ్చును.

సిలిగురి గస్తీ కేంద్రం ద్వారాతప్ప మరి ఏ మార్గంద్వారా డార్జిలింగ్ జిల్లాను చైనీయులు విడచి వెళ్ళరాదు.

తృతీయ ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తి లక్ష్యం

ఇండియావంటి దేశానికి శక్తికి మించినది కాదని సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రకటన

రూర్కెలా, డిసెంబర్ 14:—

తృతీయ ప్రణాళిక నాటికి ఒక కోటి టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం ఇండియా వంటి విశాల దేశానికి శక్తికి మించినదేమీకాదని కేంద్ర ఉక్కుగనులశాఖా మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడిక్కడ అన్నారు.

సమితికి చెందిన ఆగ్నేయాసియా ఆర్థిక వ్యవహారాల మండలికి అనుబంధంగా ఉన్న ఇంజనీరింగు, లోహ పరిశ్రమల ఉపసంఘం తొమ్మిదవ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఈ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ఆచరణలో ఎదుర్కొనవలసిఉన్న క్లిష్ట సమస్యలను దృష్టిలో పెట్టుకొన్నవారు మాత్రమే ఉక్కు ఉత్పత్తి లక్ష్యం భారతదేశం శక్తికి మించినదని భావిస్తున్నారని ఆయన అన్నారు. కాని జాగ్రత్తగా పరిశీలించి చూచినప్పుడు ఒక కోటిటన్నుల ఉక్కు దినదినాభివృద్ధి అవుతున్న భారతీయ ఆర్థిక వ్యవస్థకు ఏమాత్రం సరిపోదని సర్దార్ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఆగ్నేయాసియా దేశాలలో తలసరి ఉక్కు ఉత్పత్తి 15 కిలోగ్రాములు కాగా, యూరప్‌లో 200 కిలోగ్రాములని, అమెరికాలో ఇంకా ఎక్కువని చెపుతూ సర్దార్ స్వరణ్‌సింగ్ యిలా అన్నారు.

"తృతీయ ప్రణాళికలో 40 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తిచేయాలని తలపెట్టాము. 1965 మార్చి నాటికి మొత్తం ఉక్కు ఉత్పత్తి కోటిటన్నులు కాగలదు. రూర్కెలాలో 18 లక్షల టన్నులు, భిలాయ్‌లో 25 లక్షల టన్నులు ఉక్కును తృతీయప్రణాళికనాటికి ఉత్పత్తి చేయాలని నిశ్చయించాము. దుర్గాపూర్ కర్మాగారంలో 16 లక్షల టన్నులు ఉక్కు ఉత్పత్తి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. [illegible] ఉక్కు కర్మాగారాన్ని విస్తృతం చేయడం జరుగుతుంది. దేశంలో అనేక ప్రాంతాలలో విద్యుచ్ఛక్తిని ఉపయోగించి ఉక్కును తయారుచేసే చిన్న చిన్న కర్మాగారాలని స్థాపించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇలాంటి చిన్నకర్మాగారాలద్వారా మొత్తం 2న్నర లక్షలటన్నులుఉత్పత్తిచేయాలని ప్రభుత్వం సంకల్పం. వీనితోపాటు బొకారోవద్ద 10లక్షలటన్నుల ఉత్పాదక శక్తిగల మరొకకర్మాగారాన్ని స్థాపించాలని ప్రభుత్వంసంకల్పించింది."

దుర్గాపూర్ వద్ద మిశ్రమ లోహ పరిశ్రమను నెలకొల్పాలని ప్రభుత్వం నిశ్చయించిం దన్నారు. ఈ పరిశ్రమలో 80 వేల టన్నులు ప్రత్యేక ఉక్కు తయారు కాగలదని, ఇతర రకాల మిశ్రమలోహాలు కూడా ఉత్పత్తి చేయబడగల వన్నారు.

తృతీయ ప్రణాళిక కాలంలోమొత్తంమీద భారీ, లఘుపరిశ్రమలను త్వరితగతిని అభివృద్ధిచేయడమే ప్రభుత్వలక్ష్యమని సర్దార్‌స్వరణ్‌సింగ్‌వివరించారు.

MEC
THE MYSORE-ELECTRO CHEMICAL WORKS LTD. BANGALORE-3
మైసూరు ఎలెక్ట్రో కెమికల్ వర్క్సు లిమిటెడ్, బెంగుళూరు-3
సేల్సు-సర్వీసు స్టేషను, 13, వెస్టుకాట్‌రోడ్డు, రాయపేట - మద్రాసు-14.

తాజాగాను, సువాసనగాను ఉండును
పంకజ్ శాండల్
టాయిలెట్ సోపు
శరీరమును కోమలముగాను, అందంగాను, వడుముదనంగాను ఉంచును.


పంకజ్ సోప్స్ & ఆయిల్ మిల్స్, కొచ్చిన్.
ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు: కే. వి. నారాయణరావు & సన్సు, పోస్టు బాక్సు నెం. 16, విజయవాడ-1.

మిండిఫ్
పుష్టిగా ఉండే కోడి పిల్లలకు, పెద్ద గుడ్డులకు
మిండిఫ్ ఖనిజ సంబంధమగు క్రొత్త ఆదనపుఆహారము. కోళ్ల త్వరగా పెరుగుటకు, ఎక్కువ గుడ్డులు పొందుటకు అవసరమైన కేల్షియము, ఫాస్ఫరస్, మేంగనీస్ మరియు యితర ఖనిజ పదార్థములు దీనిలోగలవు.
ఆరోగ్య కరమైన కోడి పిల్లలు కావాలన్నా, ఎక్కువ గుడ్డులు కావాలన్నా... ...మిండిఫ్ రెండింటికీ ముఖ్యమైనది.
ఇది 'బూట్స్'వారి తయారు Boots
అన్ని దుకాణములలోను, మందుల షాపులలోను లభించును.
NATIONAL BM 160 TEL.

భారతదేశపు పొలాలలో
ఐదేళ్లలో ఆహారంలో స్వయంసమృద్ధి
తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం
మాసే-ఫెర్గూసన్ వ్యవసాయ యంత్రాలు
--కృషికి తగినవని ఖ్యాతినందినవి--
సెంబియం, మద్రాసు-11 లోని కొత్త సంస్థకు వీటి ఉత్పత్తి ఆనందకరమైన బాధ్యత అయినది.
ట్రాక్టర్స్ అండ్ ఫారం ఎక్విప్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు Simpsons వారికి సహచరసంస్థ
మాసే-ఫెర్గూసన్ (యునైటెడ్ కింగ్డం) లిమిటెడ్ ట్రేడ్‌మార్కు ప్రొప్రయిటర్.




"సదరన్ రోడ్‌వేస్
పార్శెల్ సర్వీస్ ఎంతైనా
నమ్మదగినది"



ఆపధి

మీ సరకులు పలుచోట్లకు వివిధ ప్రదేశాలకు వెళ్లవలసిన ఔషధము లైతె టి వి యస్ సదరన్ రోడ్‌వేస్‌వారి ఆశ్రయం పొందండి మీకు. దినసరి 19254 మైళ్లు దూరము 57 మార్గాలలో 120 లారీల పెద్ద సమూహము సౌత్ ఇండియాలో మూల మూలలకు చేరతాయి.

సదరన్ రోడ్‌వేస్ పార్శెల్ సర్విస్ ఈ ఇతర లాభాలు కలుగజేస్తుంది.

- ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది సరకులను ఎత్తి దించుతుంది.
- స్టేషనుని విడిచే ముందు ప్రతిలారీ తాళం వేయబడును.
- ప్రతిలారీ నిరపాయకరమైన ఒకే వేగంలో నడపబడును.
- లారీలు తప్పక టైము షెడ్యూలును అనుసరించును.
- సరకులు బట్వాడా అయేవరకు మీ సరకులను అతి జాగ్రత్తగా 307 స్టేషనులలోనుగల గిడ్డంగులలో భద్రపరచెదరు.
- మీకు కావలసినప్పుడు లారీని ఏర్పాటు చేసుకోవచ్చు.

సదరన్ రోడ్‌వేస్ దక్షిణ ఇండియాలో బృహత్తర మార్గజాలము

మీ పార్శెలును చంటి బిడ్డలా చూసుకుంటాం



TVS

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై
(టివిఎస్ యూనిట్)

సుఖాంత చలన చిత్రము

గొంతు నొప్పి త్వరలో నివారించ బడినది...

అతని గొంతు నొప్పిగానుండి గుండెల్లో బాధగానుండెను అతనేమి చెయ్యాలి? గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ సీసాకోసం అతను మందుల వ్యాపారి వద్దకు వెళ్లెను. అతను ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించ సాగించాడు. నివారణ అద్భుతం.

అందరి శనుసరించ అపరిమిత క్రిములను దంపి త్వరలో నొప్పిని పోగొట్టెను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ అతని గొంతు నొప్పిని అతివేగంగా నివారించినవి.

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు.

సి. జె. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ. 86, నైనియప్ప నాయక్‌వీధి, మద్రాసు—3.

వ్యాధులు సోకని ఉత్తమ జాతి కాఫీ విత్తనాలు

ఇండియన్ కాఫీబోర్డు పరిశోధక సంస్థ కనుగొన్నట్లు శ్రీ సీతారామరెడ్డి ప్రకటన

బెంగుళూరు, డిసెంబరు 13:—

పంటలకు తెగులుపట్టకుండ నిరోధించగల ఒకవిధమైన కాఫీ విత్తులను ఇండియన్ కాఫీబోర్డు పరిశోధకసంస్థ కనుగొన్నదని, ఈ విత్తులను నాటుటవల్ల అధికంగా పంటలు పండగలవని నేడిచ్చట పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ బోర్డు అధ్యక్షులు శ్రీ హెచ్. సీతారామరెడ్డి తెలియజేశారు.

ఇదేకాక, ప్రస్తుతం అనేక రకాల కాఫీవిత్తులు కలవనీ, వీటిని నాటడానికి తక్కువ ఖర్చు అవుతుందనీ, వీటిని ఉత్పత్తిదారులు నాటేటట్లు చేయడానికి కాఫీబోర్డు ప్రయత్నించగలదనీ, శ్రీ రెడ్డి అన్నారు. ఇందువల్ల ఎకరానికి ఎక్కువ పంట పండుతుంది. రైతులకు ఆదాయం ఎక్కువవుతుంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ధనాన్ని ఆర్జించి పెట్టే ఈ పంటలవల్ల మనం ప్రపంచ మార్కెట్టులో ఏర్పడిన పోటీని తట్టుకోగల్గు తామని, ఆయన చెప్పారు. ప్రపంచ మార్కెట్టులో యిది వరకటి ధరలకంటె ఇప్పుడు ధరలుపడిపోయాయి.

ఈ ఏడాదివరకు భారతదేశంలో పండుతున్న కాఫీగింజలు విదేశాలలో బాగా అమ్ముడుపోతున్నాయనీ, దీనివలన కృషీవలులకు ప్రోత్సాహం కలుగుతున్నదనీ, శ్రీ రెడ్డి తెలియచేశారు. భారతదేశంలో కాఫీ త్రాగేవారి సంఖ్య విదేశాలతో పోల్చి చూచేటట్లయితే ఎక్కువ. కనుక యిక్కడ కాఫీ గింజలు చక్కగా చలామణి అవుతున్నాయి.

గత పదిపదిహేనేండ్లలో 1961673 ఎకరాల నుండి 267464 ఎకరాలవరకు కాఫీతోటల పెంపకం అభివృద్ధి చెందింది. ఉత్పత్తి యించుమించు మూడు వంతులు హెచ్చింది. 1944—45లో 18848 టన్నుల కాఫీగింజలు పండాయి. 1959—60లో 43597టన్నులకు పెరిగాయి. 1959—60 లో మనదేశం విదేశాలకు 14967 టన్నులకాఫీగింజలనుఎగుమతి చేసింది. 1944—45 లో ఈ దిగుమతి 3024 టన్నులు మాత్రమే విదేశాలనుంచి 'షికరీ'నిదిగుమతి చేసుకునే బాధ్యతను కేంద్రం కాఫీబోర్డుకు అప్పగించినదని దీనిధర ఒక్కొక్కప్పుడు విపరీతంగా వుంటున్నదనీ, ఈ ధరను తగ్గించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ, శ్రీ సీతారామరెడ్డి అన్నారు.

లాభనష్టాలు లేకుండా షికరీని కొనుగోలుదారులకు కాఫీబోర్డు సరఫరా చేయగలదనీ, మన దేశంలోకూడా ఇది తయారవుతున్నదనీ, కాగా, దీని దిగుమతి క్రమేపీ తగ్గిపోగలదనీ అయన తెలియజేశారు.

టిక్కెట్ లేని ప్రయాణీకులకు ఖైదు శిక్ష

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 13:—

ఈ ఏడాది సెప్టెంబర్ వరకు 80,919 మంది టిక్కెట్‌లేని ప్రయాణీకులకు ఖైదు శిక్ష విధించబడినదని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యస్. వి. రామస్వామి నిన్న రాజ్యసభలో శ్రీ బి. యస్. భార్గవకు తెలియజేశారు.

అరెస్టు చేయబడిన టిక్కెట్ లేని ప్రయాణీకుల సంఖ్య, 1,66,973 అని, జరిమానాలు విధించబడిన వారి సంఖ్య 54,615 అని కూడా మంత్రి తెలిపారు.

నల్లగొండలో 100 మంచాల ఆస్పత్రి

స్థాపించడానికి జిల్లాపరిషత్తు నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 13:—

నల్లగొండలో 100 మంచాలుగల ఆస్పత్రి భవనం త్వరలోనే నిర్మించబడగలదని గత శని వారంనాడు జరిగిన జిల్లాపరిషత్ ఆరోగ్య స్థాయీ సంఘ సమావేశంలో ప్రకటించబడింది. ఈ ఆస్పత్రి నిర్మాణానికి 7.58 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని కూడా తెలుస్తున్నది.

సూర్యాపేటలో ఒక కుష్ఠు చికిత్సా కేంద్రం కూడా స్థాపించబడగలదని జిల్లా వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ తెలియజేసారు.

గ్రంథస్వీకార మహోత్సవం

నర్సరావుపేట, డిశంబరు 13:—

సంగీత విద్వాన్ శ్రీ ఎ. గురుమూర్తిరాజు తాము రచించిన "బాలల సంగీతము" అను గ్రంథమును ఇచ్చటి వెస్లీ మిషన్ ఉన్నత పాఠశాల పాలకవర్గ పుష్పకుల శ్రీ కపిలవాయి కాశీరావుగారికి అంకితమిచ్చారు. లూథరన్ ట్రైనింగుస్కూల్ ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఐ. రంగనాయకులుగారి అధ్యక్షతన జరిగిన గ్రంథ స్వీకార మహోత్సవసభ జరిగింది. శ్రీయుతులు పి. వి. రమణారెడ్డి, షేక్ రజాక్ సాహెబు గారలు పసిబాలలకు వినోద విజ్ఞానములు కలుగచేయగల పుత్తమ సాహిత్య గ్రంథమును రచించిన శ్రీ రాజుగారిని, గ్రంథ స్వీకారము చేయుచున్న శ్రీ కాశీ రావూరావుగారిని అభినందించారు.

కృతిభర్త అయిన శ్రీ కాశీ రామారావుగారు పుచితరీతిని సమాధానమిచ్చారు. శ్రీ రాజుగారికి అర్ధనూట పదహార్లు, నూతన వస్త్రములు యిచ్చి సత్కరించారు. (మ. వి.)

రాష్ట్రంలో 30 వేల ఎకరాల్లో కాఫీతోటలు

తృతీయ ప్రణాళికా కాలంలో వేయడానికి ప్రభుత్వం యోచన

బెంగుళూరు, డిసెంబరు 13:—

తృతీయ ప్రణాళికాకాలంలో ఏజన్సీ ప్రాంతాలలో 30 వేల యకరాల మేరలో కాఫీతోటలు వేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నది.

ఒకవేళ యీ ఏజన్సీ ప్రాంతాలలోని సంపదలను ఈ విధంగా సద్వినియోగం చేసే ఆలోచనగాని ఫలిస్తే, మొత్తం మీద దేశంలో కాఫీతోటలను వేయించిన ఘనత ఆంధ్రప్రభుత్వానికే ప్రప్రథమంగా దక్కుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిప్పుడు ఈ ప్రతిపాదన విషయంలోనేమి, యిందుకు కావలసిన సహాయం విషయంలోనేమి, కేంద్రప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నది. ఈ సందర్భంలో త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోగలదని తెలుస్తున్నది.

ఆంధ్రప్రభుత్వం ఏజన్సీప్రాంతములో నూతిని యకరాల మేరలో కాఫీతోటలు వేసే ప్రయోగాత్మక పథకాన్నికూడా చేపట్టింది. రాష్ట్రంలో పరిమితంగా ఏజన్సీ ప్రాంతములో కాఫీతోటలు వేయడానికి రూపొందించిన పథకానికి పెట్టుబడి పూర్తిగా సాంఘిక సంక్షేమసంస్థ భరిస్తుంది. గిరిజనులకు తోడ్పడటం కోసమే నట.

కాఫీబోర్డు అధ్యక్షులు శ్రీ సీతారామరెడ్డి పత్రికాప్రతినిధులతో ప్రసంగిస్తూ, ఉపాధికల్పన, సహజసంపదల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకునే రాష్ట్రప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.

ఇండియా-రుమేనియా వాణిజ్యాభివృద్ధి కృషి

న్యూఢిల్లీ, డిసెంబరు 13:—

ఇండియా ఇనుము ఖనిజాన్ని సరఫరా చేసేటట్లయితే, బదులుగా తాము పెట్రోలియం సరుకులను, నూనెగనుల త్రవ్వకం పరికరాలను సరఫరా చేయగలమని రుమేనియా ప్రకటించింది. ఓడలలో రవాణా ఛార్జీలు తక్కువగా వుండటానికై ఇండియా పశ్చిమతీరంలోగల రేవులనుంచి యీ ఖనిజాన్ని సరఫరా చేయాలని కూడా రుమేనియా కోరుతున్నది.

అయితే ప్రస్తుతం ఇండియాకున్న రేవుసౌకర్యాలు విశాఖపట్టణం (తూర్పుతీరం) లోనే అందుబాటులో వున్నాయి. అందుచేత ఖనిజాన్ని అక్కడ నుండే పంపించగలదు. దీనివలన అప్పటిసరిగా ఓడఛార్జీలు పెరుగుతాయి.

రుమేనియా, ఇండియా దేశాలమధ్య అధికారుల స్థాయిన లాంఛనప్రాయపు సంభాషణలు రేపు ప్రారంభమవుతాయి. మనదేశంలో రేవులను, రైలుమార్గాలను అభివృద్ధిచేసేందుకు రుమేనియా ఎంతవరకు సహాయం చేయగలదన్న విషయాన్ని కూడా చర్చలలో ప్రస్తావించాలని కేంద్రప్రభుత్వం కోరుతున్నది. రేవులను, రైలుమార్గాలను అభివృద్ధి చేయకుంటే ఏడాదికి 10 లక్షల టన్నుల చొప్పున 15 సంవత్సరాలపాటు, తక్కువ ఛార్జీలతో రుమేనియాకు ఖనిజం సరఫరా చేయడం సాధ్యం కాదని భావించబడుతున్నది.

అధికారుల స్థాయిన జరిగే యీ చర్చల ఫలితాలు స్పష్టంగా తేలిన తర్వాతనే మంత్రుల స్థాయిన చర్చలు జరగగలవని తెలుస్తున్నది.

ఈలోగా ఇనుపఖనిజం సరఫరాకై ఒక దీర్ఘకాలిక ఒప్పందాన్ని కుదుర్చుకునే పుద్దేశంతో చెకోస్లొవాకియా బృందం ఒకటి చర్చలకై యిక్కడకు వచ్చింది. ఇండియాలో యిప్పుడున్న ఒప్పందం ప్రకారం రానున్న మూడునెలల్లో చెకోస్లొవాకియాకు 10 లక్షల టన్నుల ఇనుపఖనిజం లభిస్తుంది. రుమేనియావలెనే వీరుకూడా మునుముందు ఒక 10 సంవత్సరాలపాటు ఆపకుండా ఖనిజం సరఫరా చేసుకొనేందుకు చూస్తున్నారు.

మాధ్వ సమ్మేళనం

మద్రాసు, డిశంబరు 11:—

అఖిల భారత మాధ్వ మహామండలి ఆధ్వర్యాన 5వ నంబరు రాజా అన్నామలై చెట్టియార్ వీధి పరశువాకం మద్రాసులోని "ధర్మ ప్రకాశ్" మండపమందు 1960డిశంబరు 23,24తేదీలలో జరిగెడి "నాల్గవ అఖిలభారత మాధ్వ తత్వజ్ఞాన సమ్మేళనము" ను శ్రీయుతులు మైసూరు మహారాజా శ్రీ జయచామరాజ ఒడయారుగారు ప్రారంభింప నంగీకరించి యున్నారు.

అందుచే మాధ్వజనులందరు పై సమ్మేళనము నందు పాల్గొని యిద్దానిని విజయవంతముగా జరిపించవలెనని సమ్మేళన కార్యదర్శి డాక్టరు కే. వెంకటరావుగారు కోరుచున్నారు.

సభలో పాల్గొనువారు (డెలిగేట్సు) సభ్యులు, విడిది వసతులు భోజనాది వగైరాలకు తగు ఏర్పాటులు కావలసిన యెడల డిశంబరు 18 వ తేదీ లోపుగ, డాక్టర్ కే. వెంకటరావు, జనరల్ సెక్రెటరీ, అఖిలభారత మాధ్వ మండలి ఆఫీస్, "ధర్మప్రకాశ్", నెం. 5 రాజా అన్నామలై చెట్టియార్ రోడ్డు, పరశువాకం, మదరాసు. 7 కు తెలియజేయ వలసిందిగా కోరుతున్నారు.

"ఉపాధ్యాయుల భద్రతకు చర్యలు"

మహబూబాబాద్ సభలో విద్యాశాఖ డైరెక్టర్ వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 13:—

మహబూబాబాద్ హైస్కూలు హెడ్మాస్టర్ ఆత్మహత్య ప్రయత్నానికి పూనుకున్నారని చెప్పబడే సంఘటన అనంతరం విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎన్. రామ్‌లాల్ గత వారంలో వరంగల్ జిల్లాలో పర్యటించారు. మహబూబాబాద్ హైస్కూలు ఉపాధ్యాయుల సభలో ప్రసంగించారు. ఉపాధ్యాయులభద్రతకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నదనీ, అందువల్ల వనిలో వెంటనే చేరాలని ఉపాధ్యాయులకు సలహా యిచ్చారు. ఎమ్. జి. ఎమ్. ఆసుపత్రిలో కోలుకొంటున్న హెడ్మాస్టర్ శ్రీ ఓ. రాఘవరావును చూచారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల తరఫున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్ వరంగల్‌లో ఒక విజ్ఞాపనపత్రాన్ని డైరెక్టర్‌కు సమర్పించారు. ఉపాధ్యాయుల కోరికలన్నిటినీ ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు.

విశాఖలో అభినందన సభ

విశాఖపట్టణం, డిశంబరు 13:—

విశాఖ ఫిలామీయూపతి సంఘంవారి ఆధ్వర్యాన డా. ఎ. వి. ఆర్. మూర్తి గారి 69వ జన్మదినోత్సవ అభినందన సభ శ్రీ పన్యాల వెంకట రాజగోపాలరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ డి. యస్. యస్. మూర్తిగారు, శ్రీ ఎస్. రామావతారం, శ్రీ యస్. రామావతారం, శ్రీ వై. భవానీశంకరం, శ్రీ వై. కేలు శ్రీ ఎస్. ఎ. నరసింహ ప్రభృతులు మాట్లాడారు. డా. మూర్తిగారు కృతజ్ఞత తెలిపారు.

కార్యదర్శి శ్రీ యం. గోపాలకృష్ణగారి కృతజ్ఞతా వందనాలతో సభ ముగిసింది.

ఆసవారిష్టములు

నిర్బంధాలు తొలగించమని ఆయుర్వేదవైద్యుల రాయబారం

హైదరాబాద్, డిశంబరు 12:—

ఆంధ్ర ప్రదేశ్—ఆయుర్వేద ఫార్మశీల సంఘము తరఫున ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు శ్రీయుతులు చక్రవర్తుల నరసింహాచార్యులు, డి. యల్. నారాయణ, కె. విష్ణువర్ధనరావు, ముక్కాముల వెంకట శాస్త్రి, వెంపటి కోటేశ్వర శాస్త్రిగార్లు ఇటీవల హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ రివిన్యూ బోర్డు సభ్యుడు ఎక్సైజు కమీషనరు అగు శ్రీ కె. యస్. అనంతరామన్‌ను కలిసికొని ఈ దిగువ మెమోరాండమును సమర్పించి ఆయుర్వేద వైద్యులకు కలుగుచున్న యిబ్బందులను ఆయుర్వేద ఔషధములలో అతిపొకమైన శీఘ్రగుణకారులైన ఆసవారిష్టముల నిర్మాణములో కలుగుచున్న నిర్బంధములను నివేదించి ఇట్టి నిర్బంధములను తొలగింపవలసినదిగా కోరారు.

కమీషనర్ శ్రీ కె. యస్. అనంతరామన్ గారు ఆయుర్వేద వైద్యులకు కలుగుచున్న సాధక బాధకములను సావకాశముగా శ్రద్ధతో విని, సానుభూతితో పరిశీలించెదమని వాగ్దానము చేసారని తెలుస్తున్నది.

విజ్ఞప్తిలో ఇలా ఉన్నది:

"మద్రాసు ప్రభుత్వమువారు తమ జి. ఒ. యం. యస్. నెం. 1505 (రెవిన్యూ) ది. 13—6—38 లో ఆసవారిష్టములను మద్రాసు ప్రొహిబిషన్ చట్టమునకు లోబడి విధినియమములు ఏర్పరిచిరి. తద్వారా తయారీ, వాడకములు తరువాత అసోసియేషన్ వారిచేతను, ఇతరుల చేతను ఆసవారిష్టములలో యుండు స్వయంసిద్ధమగు ఆల్కహాలు చాలా కొద్దియనియు, ఎక్కువగా సేవించినను మత్తు కలిగించవనియు, నివేదింప బడిన పిదప ఆంధ్ర ప్రభుత్వమువారు తమ జి. ఒ. నెం. యం. యస్. 165 ది. 21—12—56లో ఆసవారిష్టములపై గల విధి నిషేధములను తొలగించుచూ ఉత్తర్వులు యిచ్చిరి.

కాని కేంద్ర ప్రభుత్వమువారు మెడిసినల్ అండ్ టాయిలెట్ ప్రిపరేషన్ (ఎక్సైజు డ్యూటీస్)యాక్టు 1955 ప్రకారము తయారీపై కొన్ని నిషేధములు విధించి కొన్ని రకములపై డ్యూటీలు విధించి యున్నారు—మరియు స్పిరిట్యుయస్ ప్రిపరేషన్ (ఇంటరు స్టేటు ట్రేడ్ కామర్సు) కంట్రోల్ యాక్టు 1955 ప్రకారము రాష్ట్రముల మధ్య జరుగు వ్యాపారములపై కొన్ని నిషేధములు విధించిరి.

ఆ నిషేధములు అన్యాయమనియు, ఆయుర్వేదాభివృద్ధికి ఆటంకమనియు, ఆసవారిష్టములలో పెద్ద మోతాదుతో సేవించినను మత్తు కలిగించునవి కావనియు, ముఖ్యముగ పన్ను కట్టనవసరములేని ఆసవారిష్టముకు (ద్రాక్ష, ఖర్జూర, నారికేళ సవాదుల తప్ప) మిగతా ఆసవారిష్టములన్నింటికి పూర్తిగా స్వేచ్ఛ నివ్వవలయుననియూ, పన్ను కట్టతగిన వాటి తయారీదారుల పర్మిట్ విధానే పద్ధతివరకామం ఇవ్వవలయుననియు, అమ్మకమునకు తయారీ లైసెన్సు ఫీజుగా నిర్ణయమైన రు. 30—వాలా అధికమనియూ, మద్రాసు రాష్ట్రములో రు. 5 మాత్రమే విధించు చున్నందున రు. 5 గా తగ్గించవలసినదిగాను వినతి చేయడమైనది. మరియు లైసెన్సు రిన్యూవలు నిమిత్తము సకాలములో దరఖాస్తు చేసినారిని, లైసెన్సు వచ్చువరకు ఎట్టి నిర్బంధములేక వ్యాపారము చేసుకొనుటకు అనుమతింప వలసినదిగాను కోరడమైనది. (ఇ. వి.)

రేడియో

శుక్రవారం, డిశంబరు 16
శక. 1882 మార్గశిర 25

హైదరాబాద్-ఎ 400.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్: అంజాల్ తిరుప్పావై, కార్యక్రమ వివరణ, 6—40 భక్తి రంజని: మేల్కొల్పు, 7—00 త. వా., 7—15 కె. అనంతరామారావు: వయొలిన్, 7—40 గాంధి కథ (విజయవాడనుంచి రిలే), 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కామోద్. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1—00 హిందీలో స్త్రీల కార్యక్రమము, 1—30 కృష్ణాజా మహాబలేశ్వర్‌కర్: ఖయాల్ గౌడ్‌సారంగ, 1—50 తె. వా., 2—00 ప్రకటింపబడును, 2—10 ఉ. వా., 2—20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 3—20 వాతావరణ సూచన, 3—45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే). సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూ నాటిక కవ్వాలి, 7—00 తె.వా., 7—15 గాంధికథ (ఉర్దూ), 7—30 ఎస్. ఎస్. దండపాణి దేశికర్ (మద్రాసునుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 చౌకబారు సమస్య: నాటిక, 9—45 యుగల్ జోర్ బృందగాన్, 10—00 హసన్ మహ్మద్: స్వరమండలవాద్యం, 10—10 కృష్ణాజా మహాబలేశ్వర్‌కర్: ఖయాల్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 10—25 హైదరాబాద్ ఎ వలె, 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 కె. అనంతరామారావు: వయొలిన్, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వీణాయుగళం, పి. విశ్వనాథం, వి. సరస్వతి, పుచ్చా సుబ్బారావు: మృదంగం, త్యాగరాజ కృతులు, 2—50 హైదరాబాద్ ఎ వలె, 3—20 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 భక్తి మకరందము: రామదాసు కీర్తనలు, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 తిరుప్పావై: ఎమ్. బాలమురలీకృష్ణ, సన్నిధి: ఎస్. గోపాలరత్నం, 6—40 భక్తి రంజని (హైదరాబాద్‌నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె, 7—40 గాంధి కథ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 సి. కె. సరోజ, 1—30 అలిత సంగీతం, 1—50 తె. వా., 3—30 క్రోతల కోరినపాటలు, 3—45 మాధ్యమిక పాఠశాలలకు 4—15 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 మద్రాస్ వలె, 9—00 ఆం. వా., 9—15 త్యాగరాజ కృతిసన్నాయం: ఎస్. గోపాలరత్నం: అన్నామయ్య కాపి (ఆది), పరమాత్ముడు—వాగధీశ్వరి (ఆది) 9—30 హైదరాబాద్ ఎ వలె, 9—45 సి. కె. సరోజ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 తిరుచ్చి వలె, 8—00 మధుగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 3—20 వాద్య సంగీతం. సాయంత్రం: 6—00 భజన్, 7—15 త. వా., 7—30 ఎమ్. ఎమ్. దండపాణి దేశికర్, టి. బాలుస్వామి: వయొలిన్, సి. ఎస్. మురుగభూపతి మృదంగం, సి. వి. పీడుస్వామి: ఖంజిరా, 9—00 వార్తాగోష్ఠి, 9—15 కదంబం, 9—45 సంగీతామృతం, ఈమని శంకరశాస్త్రి వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గానమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లము) 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 ఎ. వి. వెల్లమ్మాళ్, 7—00తె.వా., 7—15 సంగీతసమాల, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం.వా., 9—30 పాశ్చాత్యసంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

రాష్ట్రపతి జన్మదినోత్సవం

అంబులోయ, డిసెంబర్ 11:—

కిల్లోగూడ (అరకులోయ) గ్రామంలోని స్కూలులో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవం జరిగింది. శ్రీ కె. పి. ఆర్. అయ్యంగార్ అధ్యక్షత వహించారు. పాఠశాలపిల్లలు శ్రీ ముకుంద రావు ఆధ్వర్యాన పాడారు. శ్రీ దామోదరం వందన సమర్పణ చేశారు.

కొద్ది సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అధిక నురగ

SUNLIGHT SOAP

కళ్లారా చూస్తె నమ్మకం: శంకరం సీత ఉతికిన మెరిసే తెల్ల షర్టును చూచి చాలా సంతోషించినట్లున్నాడు. తెల్లగాను, కాంతిగాను, ఉతుకబడిన ఈ బట్టల దొంతర, దుప్పట్లు, తువ్వాళ్లు, చూడండి — ఇవన్నీ అంత కొద్ది సన్‌లైట్‌తో ఉతుకబడినవి!

సన్‌లైట్ యొక్క గుణవంతమగు సమృద్ధయిన మరగ బట్టలను చాలా శుభ్రముగా ఉతుకును మరియూ బాదక్కర్లేకుండానే బట్టలోగల ప్రతి మురికి అణువునూ తొలగించి వేయును! దీనిని మీరే స్వయంగా ఋజువు చూచుకోండి!

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును

S.267-X76TL

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌వారి తయారీ

అన్ని డీసెల్, పెట్రోల్ ఇంజన్లకు
విడిభాగములు సరఫరా చేయబడును:
సిగిల్ (ఇండియా) సర్వీసెస్
ప్రైవేట్ లిమిటెడ్,
పి. బి. 1961 హైదరాబాదు-1.

టెండరు

స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి, విశాఖపట్నం

విశాఖపట్నంలో స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రికి 1—4—61 నుండి 31—3—62 వరకు అవసరమగు వస్తువులు ఆసుపత్రికి అవసరమైన ఇతర వస్తువుల సరఫరాకై సీలువేసిన టెండర్లు నూన్యానికి 1961 జనవరి 2 సోమవారంనాడు మధ్యాహ్నం 2 గం. వరకు స్వీకరించబడును. టెండరు పుచ్చుకొనబడును. టెండరు షరతులు, కావలసిన వస్తువుల జాబితా, ఆయా ప్రతులు, టెండరుఫారాల ప్రతులు కెండు ప్రతి సెట్టుకి రు 2 (రెండు రూపాయలు) చెల్లించి ఆసుపత్రి కార్యాలయంలో పొందవచ్చును. ఈ రుసుము ఇండియా రిజర్వు బ్యాంకు లేక స్టేట్ బ్యాంకి బ్రాంచీలో దేనిలోనైనా లేక ఏ ప్రభుత్వ ట్రెజరీలోనైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జమకు 27 మెడికలు, జె. సివిల్ పద్దు క్రింద చెల్లించి చెలానాను టెండరు ఫారము తీసుకున్నప్పుడు ఆసుపత్రిలో చూపించవలెను. ప్రతి సెట్టు టెండరు ఫారంపైన అమ్మకం వన్ను ఆసుపత్రి కార్యాలయంలో రొఖ్ఖంగా వసూలు చేయబడుతుంది.

ప్రతి టెండరుతోను సాల్వెన్సీ సర్టిఫికేట్లు జతచేసి పంపబడాలి. అది 1—10—1960 లేక ఆ తరువాత తీసుకొన బడినదై వుండి తహసీల్దారు సంతకం కలిగి వుండాలి, లేక గెజిటెడ్ ఆఫీసరుచే దృఢపరచబడిన దాని శుద్ధ ప్రతినైనా పంపవచ్చును.

(సం) టి. పద్మ,
సూపరింటెండెంటు,
స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా
ఆసుపత్రి, విశాఖపట్నం.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్,

డెహరాడూన్, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజిలో (లోగడ సైనిక్ స్కూలు) ప్రవేశమునకు 1961 ఫిబ్రవరి 16, 17 తేదీలలో హైదరాబాదులో జరుగు పరీక్షలు.

ఇందుమూలమున తెలియపరచున దమనగా డెహరాడూన్, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో బాలుర ప్రవేశమునకు రాబోవు పరీక్ష హైదరాబాద్ (దక్కన్) లో 1961 ఫిబ్రవరి 16, 17 తేదీలు హైదరాబాద్ (దక్కన్) ఆంధ్రప్రదేశ్, పబ్లిక్‌సర్వీస్ కమిషన్, సెక్రటరీచే జరుపబడును. పరీక్ష లిఖితంగాను మౌఖికంగాను జరుగును.

సాధారణంగా ఆంధ్రప్రదేశ్ స్టేటులో నివసించుచున్న తలిదండ్రులు లేదా గార్డియనుల అభ్యర్థులు నిర్ణీత ఫారములలో డూప్లికేటులో దరఖాస్తులు అవసరమైన సర్టిఫికెట్లతో ఆయా జిల్లాల కలెక్టర్లద్వారా, 1961 జనవరి 15 వ తేదీ మించకుండా చేరునట్లు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సెక్రటరీకి పంపవలెను. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో చేరు అభ్యర్థులు 1—7—61 నాటికి 11 సం. కు తక్కువ కాకుండాను 12 సం. కు మించకుండాను వయస్సు కలిగి వుండవలెను. వయస్సులో ఏమాత్రం సడలింపు చేయబడదు. షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ జాతులకు చెందిన అభ్యర్థులు సాలుకురు 1500— బదులు రు 750 — తక్కువ రుసుము చార్జీ చేయబడుదురు.

దరఖాస్తు ఫారములు (టెయినింగు కోర్సు, మాదిరి ప్రశ్నపత్రములు వగైరాల గురించిన ఇతర వివరములు, దరఖాస్తు మీద హైదరాబాద్ (దక్కన్) జాంబాగ్, మహబూబ్ మంజిల్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీనుండి పొందవచ్చును.

కళాస్రష్ట శ్రీ షేక్‌లాల్ సాహెబ్‌కు సన్మానం

(మన విలేకరి)

వరంగల్, డిసెంబర్ 12:— నాదస్వర విద్వాంసుడైన జనాబ్ షేక్ లాల్ సాహెబ్ గారికి ఇటీవల వరంగల్ పురపాలక సంఘం సన్మానించింది.

కళాకారులను సన్మానించాలనేది సుప్రసిద్ధ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఆరెల్లి బుచ్చయ్య గారి సత్సంకల్ప అభినందనీయులు.

జనాబ్ షేక్ లాల్‌సాహెబ్‌గారు, జనాబ్ షేక్ ఆదంసాహెబ్ (గుంటూరు జిల్లా చిలకలూరిపేట) గారి ప్రియశిష్యులలో ఒకరు. షేక్ ఆదంసాహెబ్ గారంటె దక్షిణ భారతంలో ప్రఖ్యాతి గాంచిన "నాదస్వర విద్వాంసులు" కర్ణాటక సంగీతానికి ఆయువు పట్టువుగా నిలిచిన ఆంధ్రదేశంలో "సనాది" లేక నాదస్వరం ఆదిమ వాద్య విశేషం.

షేక్ లాల్‌సాహెబ్ 10 సంవత్సరాల క్రితం షేక్ ఆదంసాహెబ్‌గారి శిష్యులగాలో చేరారు. ఆయనలో దక్షిణ భారతమంతా తిరిగి వేళ్లేదు సంగీత మహాసభల్లో పాల్గొన్నారు. షేక్ లాల్ సాహెబ్‌కు అనుసంకమునగా లభించిన నాదస్వర విద్యను, షేక్ ఆదంసాహెబ్ తీర్చిదిద్దినా తన గురువెంట అతడు పాల్గొన్న సంగీత మహాసభలు అనుభవాలనిచ్చి మెరుగులు దిద్దాయనటం నిర్వివాదాంశం. ఇప్పుడు షేక్ లాల్ తాను స్వతం త్రంగా, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నర్సాంత, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో పర్యటన చేసి పందలాది కచేరీలు చేసి జన హృదయానికి ఘరింత దగ్గరకు చేరుకొని విడరానిసాన్నిహిత్యాన్ని ఏర్పరచుకున్నాడు. అతడు మేళకర్తలైన ఖరహరప్రియ, శంకరాభరణం, కళ్యాణి, బిలహరి, మొదలైన రాగాలను ఎంత హృద్యంగా ఆలపించగలరో జన్యరాగాలాపనలోను, లలిత సంగీతంలోను తల లూపించగలడు—

జన సాన్నిహిత్యాన్ని ఇంతగా పొందగలిగాడు కనకనే వరంగల్ నగరంలో వాడవాడలా కచేరీలు చేసే వరంగల్ పురపాలక సంఘపు దృష్టి నాకర్షించి సన్మానం పొందగల్గాడు. పురపాలక సంఘం ఇతనికి సమర్పించిన కాకతీయులనాటి అమర శిల్పాలు చెక్కబడిన వోరుగల్లు కోట సింహద్వారపు రజిత ఫలకమే షేక్ లాల్‌సాహెబ్ విశిష్ట కళానైపుణ్యానికి చిహ్నమంటే తప్పుపట్ట నవసరం లేదు. షేక్ లాల్‌సాహెబ్ నాదస్వర కచేరీ అంటె ఇవాళ్ళ వరంగల్ నగరంలో విని ఆనందించని వారు అరుదు. ఈవర్ధమాన విద్వాంసుడు తెలుగు తల్లి గళసీమాలంకృత హారమే అనవచ్చు.

పట్టణ విద్యార్థుల రాయబారం

విజయవాడ, డిశంబరు 12:— పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యం. హనుమంతరావు నాయకత్వాన విజయవాడ విద్యార్థి ప్రతినిధులు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌ను డిశంబరు 10వ తేదీన సాయంత్రం 5 గంటలకు కలుసుకుని విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ప్రతినిధివర్గంలో పట్టణ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ వై. వెంకటేశ్వర్రావు, పి. సూర్యనారాయణరావు, పి. సూర్య ప్రకాశరావు, కె. సగుణ, రాష్ట్ర విద్యార్థి నాయకులు శ్రీ వై. కోటేశ్వర్రావు, వివిధ హైస్కూళ్ళ ప్రతినిధులుగా శ్రీ అల్లా బక్షీ, పి. తార, జి. సరోజిని, వెంకటేశ్వర్రావు గార్లు కూడా వున్నారు.

రెడ్‌క్రాస్ శిక్షణశిబిరం

గుంటూరు, డిశంబరు 12:— నూటయాభైమంది ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి శ్రీ సి. గోపీనాథరావు ఒక జూనియర్ రెడ్‌క్రాస్ శిక్షణ శిబిరాన్ని ఈనెల 8 న నిర్వహించారు.

శ్రీ విస్సా అప్పారావు అధ్యక్షత వహించారు. డాక్టరు సి. హనుమంతరావు శిక్షణ శిబిరం ప్రారంభించారు. శ్రీమతి సి. సుశీలాదేవి రెడ్‌క్రాస్ సంఘ పుట్టుకను, అభివృద్ధిని గురించి చెప్పారు. కన్వీనరు శ్రీ వై. శేషగిరిరావు జూనియర్ రెడ్‌క్రాస్ దేశ ఆరోగ్య అభివృద్ధికై చేస్తున్న కృషిని వివరించారు.

శ్రీ పి. మృత్యుంజయరావు అభినందనలు తెల్పారు. (వు. వి)

"కాంగ్రెసు గెలుపే యూనిటీ ఫ్రంట్ ధ్యేయం"

—: x :—

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ తిమ్మారెడ్డి, ప్రభృతుల ప్రసంగాలు

గుడివాడ, డిసెంబర్ 14:— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, భారత ప్రధాని శ్రీ నెహ్రూల అడుగుజాడలలో నడుస్తూ, తప్పులు జేయకుండా కాంగ్రెసు పవిత్రతను కాపాడుతూ కాంగ్రెసు గెలుపుకు కృషిచేయటమే యూనిటీ ఫ్రంట్ ధ్యేయమని నిన్న గుడ్లవల్లేరులో జరిగిన సభలో కాంగ్రెసు యూనిటీఫ్రంట్ నాయకులు వక్కాణించారు.

గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీ సంఘం నూతనంగా నిర్మించిన కార్యాలయభవనానికి మాజీమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేటి ఉదయం ప్రారంభోత్సవంజరిపారు. మాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి జాతీయ నాయకుల చిత్రపటాలను ఆవిష్కరించారు. గ్రామస్థులు నాయకులకు మేళతాళాలతో స్వాగతమిచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు. మచిలీపట్నం మునిసిపల్ చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు స్వాగతోపన్యాసం జరిపారు. గుడ్లవల్లేరు పంచాయితీ తరఫున శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ తిమ్మారెడ్డిలకు సన్మాన పత్రాలు సమర్పించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య గారు ప్రసంగిస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామరాజ్యాన్ని చూడేవరకు సంతృప్తి లేదని కాంగ్రెసునాయకులు వివాదాలకు దిగటం మంచిదికాదనీ, రాష్ట్ర క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అంతా ఒకటిగాఉండి ప్రణాళికలద్వారా ప్రజల పురోభివృద్ధికి ఏకోన్ముఖంగా కృషిచేయా లని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ "శ్రీ పళ్ళంరాజుగారు పెద్దలు. ఆందరంకావాలనితెప్పుకొన్నవారే పార్టీలో మా అభిప్రాయం చెప్పుకొనటానికి మాకు స్వేచ్ఛలేదా? కాంగ్రెసుపార్టీ అర్గనైజేషనుకు సంబంధించినంతవరకు మాత్రమే మంత్రివర్గ పక్షంతో సహకరిస్తామని పరిపాలనకుసంబంధించి మాసహకారం ఉండబోదని ముందే స్పష్టంగా చెప్పాము. పరిపాలనలోని లోపాలను తప్పక ప్రజలముందుంచాలి.

"శ్రీ పళ్ళంరాజు పార్టీని బాగుచేస్తారనే ఉద్దేశంతోనే వారిని ఎన్నుకొన్నాం."

శ్రీ సుబ్బారెడ్డి ఆ తర్వాత పరిపాలనలో అవకతవకలు జరుగుతున్నవని విమర్శించారు.

పత్రికలను గురించి ప్రస్తావిస్తూ ప్రజాభిప్రాయాన్ని రూపొందించేవి పత్రికలు. అవి ఆంధ్రప్రదేశాన్ని బాగుపరచాలనే దృష్టితో సమస్యలను చూడాలని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ ఇలా అన్నారు. "మేధావులనేవారు రైతాంగం పరిస్థితులను పరిశీలించేముందు దేశపరిస్థితుల ననుసరించి తగిన సిద్ధాంతాలు చేయటం అవసరం. పరిస్థితులను విస్మరించి సిద్ధాంతాలు చేసేవారి మూలంగా మనకు ఎంతో ప్రమాదం కనపడుతున్నది. ఇటాంటివాటిని ఎదుర్కోనటానికి మనమంతా సమాయత్తంగా ఉండాలి".

ఈనాడు పరిపాలనలోని అవకతవకలకు హద్దు లేకుండా పోతున్నదని, కాంగ్రెసు పటిష్ఠంగా కావాలంటే వీటిని తొలగించాలనీ అంటూ వచ్చే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసునే బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆ తర్వాత సభాధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్యగారు ఇలా అన్నారు:

"శ్రీ పళ్ళంరాజు మేము ఒకప్పుడు స్వాతంత్ర్యోద్యమ కాలంలో తిరుగుబాటుదారులమే. కాంగ్రెసును శ్రీ నెహ్రూ, శ్రీ సంజీవరెడ్డి గార్లను బలపరచమనే మేము చెపుతున్నాం. కుటుంబములో తప్పులు జరిగితే దిద్దుకోవాలి. దిద్దుకోకపోవటం రాక్షసత్వం అవుతుంది. పార్టీ సమావేశంకావాలని కోరటం ప్రాథమిక హక్కు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, భారతప్రధాని శ్రీ నెహ్రూల అడుగుజాడలలో నడిచి, కాంగ్రెసు పవిత్రతను కాపాడి దాని గెలుపుకై కృషిచేయటమే మా ఫ్రంటు లక్ష్యం."

అంతకు ముందు పంచాయితీ అధ్యక్షులు శ్రీ వల్లభనేని నీలకంఠేశ్వరరావు, నాయకులకు స్వాగతం చెప్పారు.

పంచాయితీ ఉపాధ్యక్షుడు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

అనంతరం పంచాయితీ అధ్యక్షులు నాయకుల గౌరవార్థం తమ గృహములో విందుచేశారు. సభా ప్రారంభములో నాదస్వరవిద్వాన్ శ్రీ చినముత్తేవి సుబ్బారావు బృందంవారు నాదస్వర కచ్చేరీచేశారు.

అఖిలభారత చిత్రకళా మహోత్సవాలు

రాజమండ్రి, డిసెంబర్ 12:— మాతృకళాకేంద్రము కళానిలయమై సరిపవిత్రమై ప్రవహించే గోదావరితీరస్థమయిన రాజమహేంద్రవరములో 1957 లో స్థాపింపబడింది.

క్రిందటి సంవత్సరము, దసిక సుబ్బరాయశర్మ, శిలా వీరరాజు అప్పన వీరవెంకట సుబ్బమ్మ గార్లకు, సన్మానములు జరుపబడెను.

ఈ సంవత్సరము 1. చామకూర భాష్యకార్ల రావుగారు, సుప్రసిద్ధ తైలవర్ణచిత్ర నిపుణులు 2. బాలగోపాల భాస్కరరాజుగారు, తాడేపల్లిగూడెం. 3. గొల్లపల్లి వెంకటేశ్వరరావుగారు, విజయవాడ. 4. కొప్పాడ వేణుగోపాలరావుగారు, విజయవాడ. 5. యస్. సత్యనారాయణరావుగారు, కాకినాడ. 6. దేవాదుల అప్పలరాజుగారు, విశాఖపట్టణము. 7. వై. రామానుజసూరిగారు, ఏలూరు. 8. నల్లనాదుల శేషమ్మగారు, ఏలూరు.. 9. కపిలవాయి మహాలక్ష్మమ్మగారు, నరసాపురము 10 కోడూరి బాబురావుగారు, కొవ్వూరు. 11. వంగ చిట్టెమ్మగారు, శ్రీకాకోళం. 12. పి. వి. రామారావుగార్లకు విశాఖపట్టణము. సన్మానములు చేయుటకు సంకల్పించుకొన్నాము.

అఖిల భారత చిత్రకళా ప్రదర్శనాలు 30—12—'60 నుండి 7—1—61 వరకు జరుగుతాయి. చిత్రకారులు తమతమ ఉత్తమ చిత్రములను పదిహేను చిత్రములకు మించకుండా డిసెంబరు 10 వ తేదీనాటికి మా మాతృకళాకేంద్ర కార్యాలయమునకు పంపవలసినదిగా కళారాధకులను కోరుచున్నాము. కళాకేంద్ర తృతీయ వార్షికోత్సవం కూడా జరుగుతుంది.

కొత్తగూడెంలో ఫ్యూయల్ ఎఫిసియన్సీ కమిటీ

కొత్తగూడెం, డిశంబరు 12:— భారత ప్రభుత్వ ఫ్యూయల్ ఎఫిసీయన్సీ కమిటీ 7 వ తేదీన స్థానిక సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజరుకార్యాలయంలోసమావేశమైనది.

శ్రీ ఎ. జావాన్ బొగ్గు కంట్రోలర్, కమిటీ అధ్యక్షులు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు జె. బి. సింగు (సెంట్రల్ నీటి—విద్యుచ్ఛక్తి కమీషన్ డైరెక్టరు), పి. యన్. కన్న (జాయింట్ డైరెక్టరు — మెకానికల్ ఇంజనీర్ — రైల్వేబోర్డు), ఎ. కె. మైత్రా (అసిస్టెంటు డైరెక్టరు, సెంట్రల్ ఫ్యూయల్ రిసెర్చి కార్యాలయం) డి. పి. చటర్జీ (భారత దేశ డిఫెన్సు శాఖ) పాల్గొన్నారు.

శ్రీయుతులు యస్. కె. నల్‌గుండ్‌కర్ (జనరల్ మేనేజరు సింగరేణి), యల్. ఆర్. శర్మ (సీనియర్ డిప్యూటీ మేనేజరు), వి. యల్. కార్‌హాడే (డిప్యూటీ జనరల్ మేనేజరు), బి. జి ప్రధాన్ రుద్రంపూర్ ఏజంటు ప్రత్యేక ఆహ్వానంపై హాజరైనారు.

కమిటీ భారతదేశంలోని పరిశ్రమలకు బొగ్గు సరఫరా విషయంలో తీసుకొనవలసిన జాగ్రత్తలు బొగ్గు ఆయా పరిశ్రమలకు కావలసిన సైజులలో సప్లయి చేయుట గూర్చి చర్చించారు.

అనంతరం కార్యవర్గ సభ్యులు సింగరేణి కంపెనీ బొగ్గుగనులను పరిశీలించారు. కాలరీస్ వారి చికిత్సాలయం చూచారు.

యునాని కళాశాల సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, డిశంబరు 10:— 1960 సెప్టెంబరులో హైదరాబాదులోని ప్రభుత్వ యునాని కళాశాల నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలలో దిగువ పేర్కొన్నవారు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించారు.

4వ (తుది) సంవత్సరం. 1. హాజీ అబ్దుల్లా తాకిన్, 2. ఇక్బాల్ బేగమ్, 3. మహ్మద్ సుల్తాన్ మొహిద్దీన్, 4. మురియార్ హసన్, 5. ఇక్బాల్ అహ్మద్, 6. మహ్మద్ ఐనుద్దీన్, 7. నయిదా గయూర్ ఫతిమా, 8. సర్వే రున్నీసా.

3 వ సంవత్సరం (2 వ ప్రొఫెషనల్) 1. నయిదాబేగమ్, 2. మహ్మద్ జసీ త్ హుస్సేన్.

2 వ సంవత్సరం (ఒకటవ ప్రొఫెషనల్) 1. మీర్ ఇషాక్ అలీ, 2. మీర్జా గులామ్ హుసేనిబేగ్, 3. మీర్జా షబ్బీర్ ఆలీ బేగ్, 4. మహ్మద్ అహ్మదుద్దీన్, 5. ఆజీమున్నీసా, 6. బషీరున్నీసా, 7. నూర్జహాన్ బేగమ్, 8. సోఫియా బేగమ్, 9. సిద్దిక్ బేగమ్.

స్థానిక వార్తలు

పట్టణ రజకసంఘ రాయబారం

విజయవాడ, డిసెంబరు 13:— విజయవాడ పట్టణ రజక సంఘం ఆధ్వర్యాన మున్సిపల్ కమీషనరుగారికి మెమోరాండం సమర్పించటం జరిగింది. రజకుల బట్టల్ని ఉతికే స్థలాల వద్ద నీటి సౌకర్యం కల్పించవలెనని, బకాయిలు లాంఛనమైన లైసెన్సు ఫీజు తగ్గించవలెనని వారు కోరారు.

గాంధీ పార్కులో శ్రీ కావూరు వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. సమావేశంలో పట్టణ రజకసంఘ అధ్యక్ష కార్యదర్శులైన శ్రీ పాలకొండ సుబ్బారావు గారు, శ్రీ అంగా గోవిందరాజులుగారు మాట్లాడారు. వృత్తి అంచుతో దోభీఘాటాలు పట్టణంలో పూర్తి అయినది. నీరు సప్లై లైనలో ఏర్పాటు చేయవలసినదిగా మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుగారిని కోరుతూ తీర్మానించారు.

విజయవాడ హిందీ ప్రేమీమండలి

విజయవాడ, డిసెంబరు 13:— విజయవాడ హిందీ ప్రేమీమండలి సర్వసభ్య సమావేశం ఇటీవల రామ మోహన లైబ్రరీ హాలులో శ్రీ డి. మాధవరావుగారి అధ్యక్షతన జరిగినది. ఉత్తమ దేశభక్తుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఫిరోజ్ గాంధీ అకాల మరణమునకు గాఢ సంతాపం తెలియజేశారు. శ్రీయుత ఉప్పులూరి శ్రీరామకృష్ణయ్య సూరపనేని వెంకటప్పయ్య తదితర ప్రముఖులు మాట్లాడారు.

కార్యవర్గ సభ్యులుగా యీ క్రిందివారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రెసిడెంటు: ఎల్లూరు వెంకటేశ్వరరావు గారు, వైస్ ప్రెసిడెంట్: డి. మాధవరావుగారు, కోశాధికారి: సూరపనేని వెంకటప్పయ్యగారు, కార్యదర్శి: యస్. నారాయణ రావుగారు, సహాయకార్యదర్శి ఉప్పులూరు శ్రీ రామకృష్ణయ్య గారు, డాక్టర్ కె. వి. సుబ్రహ్మణ్యం, కె. రామకోటేశ్వరరావు, బి. కృష్ణమూర్తి, జి. మధుసూధనరావు, యస్. పెరుమాళ్ళు, కె. సీతారామయ్య, యస్. సాంబశివరావు, యస్. రాఘవయ్య, జి. రామలింగేశ్వర రావు, ఆర్. రంగాదేవి గారలు.

నూర్‌భాషా యువజన సంఘం

విజయవాడ, డిసెంబరు 13:— 6వ వార్డు సాంబాబా గుడి వెనక వీధిలో 30మంది ముస్లిం యువకులు కలసి నూర్ భాషా యువజన సంఘంను స్థాపించు కున్నారు. పిమ్మట ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులు: షేక్ లాల్ సాహెబుగారు, కార్యదర్శి: షేక్ జాన్ సాహెబుగారు, సహాయకార్యదర్శి: షేక్ రసూలా సాహెబుగారు, కోశాధికారి: షేక్ హుసేన్ సాహెబ్‌గారు, కార్యవర్గ సభ్యుడు: షేక్ కాశిం సాహెబ్‌గారు, కార్యవర్గ సభ్యుడు: షేక్ సైదులు సాహెబ్‌గారు.

శ్రీశైల వీరశైవ మహాసభ

శ్రీశైలం, డిశంబరు 13:— శ్రీశైల వీరశైవ మహాసభ 20వ అధివేశనం శ్రీశైల క్షేత్రంలో జరిగింది. శ్రీ బి. జోగప్ప మాట్లాడారు. శ్రీ అల్లం కరిబసప్పగారు స్వాగతోపన్యాసం చేశారు. అధ్యక్షత వహించవలసిన డాక్టర్ యస్. సి. నందిమఠం తమ అధ్యక్షోపన్యాసంను పంపారు.

'ధర్మ సాహిత్య సమ్మేళనం'' యొక్క యుద్ఘాటనమును ఆస్థాన విద్వాన్ శ్రీయుతులు బి. శివమూర్తి శాస్త్రిగారు యొనర్చిరి. స్వాగతోపన్యాసమును హొన్నాలి శ్రీ ష. బ్ర. మృత్యుంజయ స్వాములవారు, అధ్యక్షోపన్యాసమును బచ్చాల శ్రీ సావిర దేవర మఠం ష. బ్ర. చిన్న వీర శివాచార్య మహాస్వాములవారొసర్చిరి.

'మహిళా సమ్మేళనము' యొక్క యుద్ఘాటనసమారంభమును శ్రీమతి పంచవ్వభాయి సర్దార్ గారు స్వాగతోపన్యాసమును శ్రీమతి తొగరి సర్వమంగళమ్మగారు, ఉపాధ్యక్షోపన్యాసమును దావణగేరి శ్రీమతి పార్వతమ్మగారు యొనర్చిరి. మహిళా సమ్మేళనము యొక్క అధ్యక్షతను శ్రీమతి జయదేవి తాయి లిగాడే యనువారు వహించారు.

సంగీత సమ్మేళనము యొక్క ఉద్ఘాటన సమారంభమును శ్రీ హొన్నప్ప భాగవతులుగారు జరిపిరి. స్వాగతమును శ్రీ కొట్టూరు బసవయ్యగారు చెప్పిరి. ఈ సమ్మేళనము యొక్క అధ్యక్షతను గదగు ఎం. శ్రీ పుట్టరాజ గవాయిగారు వహించిరి. అనేక సంగీత విద్వాంసులు తమ కళానైపుణ్యముల ప్రదర్శించిరి.

ఇదే సందర్భమున ఆంధ్ర సాహిత్య సమ్మేళనము శ్రీ బండారు తమ్మయ్యగారి అధ్యక్షతన జరిగినది. అనంతపురము శ్రీ గొంగడి రామప్ప గారు సమ్మేళనము యొక్క యుద్ఘాటనము నొనర్చిరి. శ్రీ జగద్గురువులవారు ఆంధ్ర సాహిత్యమును గూర్చి ఉపదేశించిరి.

''శ్రీశైల శివానుభవ సంఘము'' కుందగోళ పంచగృహ హిరేమఠము శ్రీ ష. బ్ర. సిద్ధలింగ శివాచార్య స్వాములవారి యధ్యక్షతన స్థాపింపబడెను.

కర్నాటక వెజిటబుల్ ఆయిల్స్
అండ్ రిఫైనరీస్ లిమిటెడ్
హాగరి బొమ్మనహళ్లి,
బళ్ళారిజిల్లా, మైసూరు స్టేట్,

ఇదివరకుతెలియ పరచిన ప్రకారం, రిఫైండ్ ఆయిల్ ఉత్పత్తి ప్రారంభమైనది. మా "ఏర ఫెంట్ బ్రాండ్" రిఫైండ్ ఆయిల్ (పూర్తిగా సీల్ చేయబడిన టేనులలో నమ్మకంగా పరీక్షింపబడుచున్న) మన ఇండియాలో శ్రేష్ఠమైన ఉత్పత్తులలో ఒకటిగా పరిగణింపబడింది.

సెల్లింగ్ ఏజంట్లు కావలెను
ఇండియా అన్ని భాగములలో వ్యాపారస్తుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

వివరములకు
జనరల్ మేనేజరు



బ్రాంచీలు: రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్. 12/20, కాన్వెంటు వీధి, విజయవాడ.



చిట్ టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

ఆంధ్రప్రదేశ్ సాయుధ పోలీసు బిల్డింగ్సు ఆవరణలో యీ దిగువ సుదహరించిన పనులకు విడివిడిగా సీలువేసిన టెండర్లు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోలీసు బిల్డింగ్సు డివిజన్, గాంధీనగరం కాకినాడవారిచే పదరు ఆఫీసులో ది 10—1—1961 వ తేదీ సాయంకాలము 3 గంటల వరకు తీసుకోబడును.

నెం.	పని పేరు.	ధరావతు సొమ్ము	షెడ్యూలు ఫారము ఖరీదు	షెడ్యూల్సు అమ్మకము ప్రారంభము	కంట్రాక్టు ఫారము
		రూ.	రు. నప్పై.	24-12-60	
1	34 కాన్‌స్టేబుల్సు క్వార్టర్లు (యూనిట్ 11) నిర్మించుట	6035/—	10—20	నుండి 8—1—61 వరకు	కె టు
2.	34 కాన్‌స్టేబుల్సు క్వార్టర్లు (యూనిట్ 12) నిర్మించుట	6035/—	10—20	డిటో	కె టు
3	34 కాన్‌స్టేబుల్సు క్వార్టర్లు (యూనిట్ 13) నిర్మించుట	6035/—	10—20	డిటో	కె టు
4.	34 కాన్‌స్టేబుల్సు క్వార్టర్లు (యూనిట్ 14) నిర్మించుట	6035/—	10—20	డిటో	కె టు
5.	34 కాన్‌స్టేబుల్సు క్వార్టర్లు (యూనిట్ 15) నిర్మించుట	6035/—	10—20	డిటో	కె టు
6	1 కమాండెంటు క్వార్టరు నిర్మించుట	925/—	5—10	డిటో	కె టు
7.	3 అసిస్టెంటు కమాండెంటు క్వార్టర్లు నిర్మించుట	1850/—	5—10	డిటో	కె టు
8	20 హెడ్ కాన్‌స్టేబుల్సు క్వార్టర్లు నిర్మించుట.	4210/—	10—20	డిటో	కె టు

(సం.) ఎమ్. వెంకటేశ్వర్లు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పోలీసు బిల్డింగ్సు డివిజన్, గాంధీనగరం, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ యూనియన్ కార్యవర్గం

గుంటూరు, డిసెంబరు 12:— ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల యూనియన్ కార్యవర్గ సమావేశం పట్నాభిపురంలో శ్రీ ఎం. రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో వివిధ సెమినార్లలోనూ, వర్కుషాపులలోనూ, ప్రాజెక్టులలోనూ సాధించిన కృషిని సమన్వయపర్చగలందులకు ఒక సమన్వయ సంఘం ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. అఖిలభారత విద్యా సంఘాల సమాఖ్యకు అయిదుగురు సభ్యులుగల ఉపసంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు ఇంగ్లీషులో పునశ్చరణ తరగతులు నిర్వహించవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

మాతృ వియోగం

విశాఖపట్నం, డిసెంబర్ 12:— ఆచార్య దామెర్ల వెంకటరావుగారి సోదరి, అత్తగారునూ, డాక్టరు ఇందిరాబాయి రామారావుగారి తల్లి శ్రీమతి దిగుమర్తి రామలక్ష్మమ్మగారు దివంగతులు అయినారని తెల్పుటకు విచారిస్తున్నాము. 80 సం. లు జీవించిరి. ఈమెకు ఐదుగురు కుమార్తెలు, ఒక కుమారుడు (అఖిల భారత ఖాదీ గ్రామ పరిశ్రమ కమీషన్‌వారి బొంబాయి కేంద్ర సంస్థ ఆడిటరు) ను గలరు.

గూడూరు తాలూకాలో వరదల వల్ల నష్టం

గూడూరు, డిసెంబరు 11:— గూడూరు తాలూకాలో ఇటీవల సంభవించిన వరదల ఫలితంగా దాదాపు 480 ఎకరాలలోని పంట నష్టమైంది. పదివేల రూపాయలవరకూ నష్టం సంభవించిందని అంచనా. దాదాపు 120 ఎకరాలు ఒరుసుకొనిపోవడం, లేదా ఇసుకమేటలు వేయడం జరిగిందని అధికార వర్గాలద్వారా తెలియ వచ్చింది.

చెరువుల గండ్లవల్ల నష్టం రు. 1.10 లక్షలనీ, రోడ్లకు గండ్లవల్ల — జాతీయ రహదారులు కూడా కలుపుకొని — అయిదు లక్షల రూపాయలు అని అంచనా వేయబడింది.

రెవిన్యూ అధికారులు ఇంతవరకూ వరద బాధితులకు రు. 12,000 పంచిపెట్టారు.

క్రీడాలోకం:

అన్ని టెస్ట్ పోటీలకు కంట్రాక్టర్ నాయకత్వం

(మన విలేఖరి) కలకత్తా, డిసెంబర్ 14:—

ఇండియా - పాకిస్తాన్ జట్ల మధ్య కాన్పూర్‌లో జరుగనున్న రెండవ టెస్టు ఒక రోజు ప్రాతిపదికలో ప్రారంభం కాబోతున్నది. బొంబాయి టెస్టుకు భారత జట్టుకు నాయకత్వం వహించిన నారీ కంట్రాక్టర్ ఈ టెస్ట్‌కు కూడా నాయకత్వం వహిస్తాడు.

ఇంతేగాక విశ్వసనీయ వర్గాల ద్వారా వినవస్తున్న వార్తలనుబట్టి చూస్తే కలకత్తా, మద్రాస్, ఢిల్లీలలో జరుగనున్న మిగతా మూడు టెస్ట్‌లలో కూడా భారత జట్టుకు ఇతడే నాయకత్వం వహించడం జరుగవచ్చు.

బొంబాయి టెస్ట్‌లో కంట్రాక్టర్ సామర్థ్యాన్ని పరిశీలించిన అనంతరం, మిగతా మూడు టెస్ట్‌పోటీల నాయకత్వ బాధ్యతను అతనికే అప్పగించడానికి సెలక్ట్ కమిటీవారు నిశ్చయించుకొన్నట్లు తెలుస్తున్నది.

నాయకత్వం విషయంలో అతనికి ప్రత్యర్థి కాదలచిన పంకజ్‌రాయ్ కాన్పూర్ టెస్ట్ టీమ్ నుంచి తొలగించబడ్డాడు కనుక ఇక రెండో ఆలోచనలకు ఆస్కారం లేదు.

మిగతా టెస్ట్ పోటీలకు కూడా శ్రీ కంట్రాక్టర్ నాయకత్వం వహిస్తాడన్న విషయానికి సంబంధించి రెండవ టెస్ట్ విరామదినంనాడు గాని, లేదా టెస్ట్ పూర్తి అయిన పిమ్మట డిసెంబర్ 21 వ తేదీన కాని సెలక్ట్ కమిటీ వారు అధికారికంగా ప్రకటన చేయవచ్చు.

రెండవ టెస్ట్ టీమునుంచి తొలగింప బడిన శ్రీ పంకజ్‌రాయ్‌కి కలకత్తాలో జరుగనున్న మూడవ టెస్ట్‌లో అవకాశం కల్పించబడవచ్చునని కూడా తెలుస్తున్నది.

జపాన్ ఆటగాళ్లకు డబుల్‌క్రౌన్

ఆసియా టేబిల్ టెన్నిస్ పోటీలు

బొంబాయి, డిసెంబర్ 14:— ఆసియా టేబిల్ టెన్నిస్ పోటీలలో జపాన్ నిన్న సాయంత్రం కొరియా జట్టును వరుసగా మూడు ఆటలలో ఓడించి స్త్రీల ఛాంపియన్‌షిప్ బిరుదాన్ని గెల్చుకొన్నది.

పురుషుల పోటీకు సంభవించిన ఛాంపియన్‌షిప్‌ను కూడా జపాన్ ఆటగాళ్లే గెల్చుకొన్నారు. ఫైనల్స్‌లో వియత్‌నామ్ జట్టును వీరు ఒక్క ఆటకూడా ప్రత్యర్థులకు దక్కనివ్వకుండా వరుసగా ఐదు ఆటలలో ఓడించారు.

విశాఖపట్టణం 'మీట్'

యలమంచిలిలో ఫైనల్ పోటీల ఫలితాలు

యలమంచిలి, డిసెంబరు 14 — యలమంచిలిలో డిశంబరు తే 2—3దీలలో జరిగిన విశాఖపట్టణం 'మీట్' ఫైనల్ పోటీల ఫలితాలు :

ఇంటర్‌మీడియేట్ స్పోర్ట్స్ : 100 మీటర్లు 1. ఎల్. రామమూర్తి, జిల్లాపరిషత్ హైస్కూలు, మునగపాక, 2. కె. మాణిక్యశెట్టి, నర్సీపట్టణము. 3. బి. అప్పారావు, నక్కపల్లి.

200 మీటర్లు : 1. సి. హెచ్. గిరిగోవర్ధనరావు, నర్సీపట్టణము.

400 మీటర్లు : 1. సి. హెచ్. గిరిగోవర్ధనరావు, నర్సీపట్టణము, 2. వి. పైడిరాజు, నర్సీపట్టణము, 3. వి. సత్యనారాయణ, నక్కపల్లి.

హైజంపు : 1. సి. హెచ్. గిరిగోవర్ధనరావు, నర్సీపట్టణం, 2. ఎస్. దేముడు, సబ్బవరం, 3. పి. వి. రమణ, మునగపాక.

బ్రాడ్‌జంపు : 1. సి. హెచ్. గిరిగోవర్ధనరావు, నర్సీపట్నం, 2. పి. సూర్యనారాయణ, పెదబొడ్డేపల్లి, 3. ఎస్. అప్పలరాజు, నక్కపల్లి,

షాట్—పుట్ : 1. వి. బాబూరావు, రాయవరం, 2. వి. అప్పారావు నక్కపల్లి, 3. పి. అప్పారావు, రాయవరం.

హాప్‌స్టెప్‌జంప్ : 1. బి.అప్పారావు,నక్కపల్లి, 2. యు. సత్యనారాయణ, నక్కపల్లి, 3. సి.హెచ్ గిరిగోవర్ధనరావు, నర్సీపట్టణము.

ఇంటర్స్కూలు గేమ్సు : బ్యాట్‌మింటన్ : విన్నర్సు: నర్సీపట్టణం, రన్నర్సు యలమంచిలి.

కబాడి : గవరపాలెం హైస్కూలు, అనకాపల్లి, నర్సీపట్నం.

కోకో : డ్రా : నర్సీపట్టణము, కప్పు అరునెలలు, అనకాపల్లి 6 నెలలు.

వాలీబాల్ : అనకాపల్లి, రాయవరం

ఫుట్‌బాల్ : డ్రా : యలమంచిలి కప్పు 6 నెలలు, నర్సీపట్టణము 6 నెలలు.

రిలే : నర్సీపట్టణము.

ఇండివిడ్యుయల్ ఛాంపియన్‌షిప్ : సి.హెచ్. గిరిగోవర్ధనరావుకు బహూకరింపబడినది.

అంతరపాఠశాలల పోటీలు

రేపల్లె జోన్ ఫలితాలు

రేపల్లె, డిసెంబరు 14:— నవంబరు 24 వ తేదీనుండి 26 వరకు రేపల్లె జిల్లా పరిషత్ హైస్కూలులో నిర్వహించబడిన జిల్లా పాఠశాలల క్రీడల పోటీల ఫలితాలు :

సీనియర్స్ : వాలీబాల్ : ఎస్. హెచ్. స్కూలు, రేపల్లె, విన్నర్సు, రన్నర్సు ధూళిపూడి. టి. బి. హెచ్. స్కూలు.

బాడ్మింటన్ : జడ్. పి. హెచ్. స్కూలు, రేపల్లె విన్నర్సు ఎస్. హెచ్. స్కూలు రేపల్లె రన్నర్సు.

టేనుబాల్ : జడ్. పి. హెచ్. స్కూలు, రేపల్లె విన్నర్సు టి. బి. హెచ్. స్కూలు, ధూళిపూడి రన్నర్సు.

కో—కో : ఎస్. హెచ్. స్కూలు రేపల్లె, విన్నర్సు ఎస్. ఎస్. ఎస్. హెచ్. స్కూలు గూడవల్లి, రన్నర్సు.

కబాడి : టి. బి. హెచ్. స్కూలు, ధూళిపూడి విన్నర్సు జడ్. పి. హెచ్. స్కూలు, పెదపులివర్రు, రన్నర్సు.

ఇంటర్సు : వాలీబాల్ : ఎస్. ఎస్. ఎస్. హెచ్. స్కూలు, గూడవల్లి విన్నర్సు, జడ్. పి. హెచ్. స్కూలు, రేపల్లె రన్నర్సు.

బాడ్మింటన్ : ఎస్. హెచ్. స్కూలు, రేపల్లె విన్నర్సు, ఎం. ఎస్. ఎం. హెచ్. స్కూలు, గూడవల్లి రన్నర్సు.

టేనుబాల్ : జడ్. పి. హెచ్. స్కూలు, రేపల్లె విన్నర్సు, హైస్కూలు నూరేపల్లి రన్నర్సు.

కో—కో : ఎస్. హెచ్. స్కూలు రేపల్లె విన్నర్సు, ఎస్. ఎస్. ఎస్. హెచ్. స్కూలు, గూడవల్లి రన్నర్సు.

కబాడి : ఎస్. హెచ్. స్కూలు రేపల్లె విన్నర్సు, జడ్. పి. హెచ్. స్కూలు, రేపల్లె రన్నర్సు.

విజయవాడలో చెడుగుడు, వాలీబాల్ పోటీలు

యువజనమహాసభలసందర్భంగా

విజయవాడ, డిసెంబరు 14:— విజయవాడపట్టణ 9 వ యువజన మహాసభలు డిసెంబర్ 22, 23, 24, 25 తేదీలలో గవర్నర్‌పేటలోని ఆల్ఫ్రెడ్‌పార్క్ వద్ద జరుగనున్నవి. ఆసందర్భములో చెడుగుడు, వాలీబాల్ తదితర ఆటలపోటీలతోపాటు నాటికల పోటీలు కూడా నిర్వహించబడును.

పోటీలలో పాల్గొనువారు డిశంబరు 15వతేదీలోగా అప్లికేషన్లతోపాటు ఒక రూపాయి 'అప్పాన సంఘ కార్యదర్శి, గవర్నరుపేట యువజనసంఘం' అన్న చిరునామాకు పంపవలెను. మిగిలిన ప్రవేశ రుసుము ఆటస్థలంవద్ద చెల్లించవలెను.

ఆటల ప్రవేశరుసుము : చెడుగుడు(సీనియర్స్ 6 గురు టీముకు) రు. 3—00, చెడుగుడు (జూనియర్స్ 6 గురు 1 టీముకు) రు.2—00, (వాలీబాల్ 6 గురు టీము 1టికి) రు 3—00.

నిర్ణయించిన ప్రవేశ రుసుము పూర్తిగా చెల్లించినవే టీములు పోటీలలో పాల్గొను అవకాశమివ్వబడును.

కమిటీవారు నిర్ణయించిన కోర్టులలో నిర్ణయించిన కాలములో టీములు ఆడవలెను.

అన్ని సందర్భములలోను నిర్వాహక కమిటీవారి నిర్ణయమునకు బద్ధులై వుండవలెను.

ఏ ఆటకైనా ప్రొటెస్టు ఫీజు ఆ ఆటకు నిర్ణయించబడిన ప్రవేశ రుసుముకు రెట్టింపు చెల్లించవలెను.

ఆటల సందర్భములో వచ్చిన వివాదము లన్నిటికీ, ప్రొటెస్టు కమిటీవారి నిర్ణయమే తుది నిర్ణయము.

నిర్ణీత సమయానికి ఆటస్థలములో ప్రవేశించని టీములు స్క్రాచ్ చేయబడును.

నాటిక పోటీలు : నాటికల ప్రవేశ రుసుము నాటిక 1టికి రు. 4—00.

నాటికదళంవారు డిశంబరు15వ తేదీ సాయంత్రములోగా రుసుముతో సహా (రు 2—00) స్క్రిప్టు రచయిత అనుమతి పత్రముతో అప్పాన సంఘ కార్యదర్శికి అందజేయవలెను.

అన్ని విషయములలో అంతిమ నిర్ణయాధికారము కమిటీవారిదే.

జూనియర్స్ ఎత్తు బరువు కలిపి 200 పాయింట్లు మాత్రమే వుండాలి. అంతకు మించినవారు సీనియర్స్‌గా పరిగణించబడుతారు.

నాటికదళంవారు ఖర్చులు వారే భరించుకొని రంగాలంకరణకు వలసిన పరికరములు వారే తెచ్చుకొనవలెను.

రాజమండ్రిలో బాడ్మింటన్ పోటీలు

రాజమండ్రి, డిశంబరు 8:— ఇచట ఆరంభమయిన శేషారావు మెమోరియల్ ఆలిండియా బాడ్మింటన్ టూర్నమెంటు పరిసమాప్తి చెందాయి. ఫైనల్సులో జయశ్రీ, కాకినాడ జట్టు, మల్లయ్య ఫైవ్స్ ఏ. పెనుగొండ జట్టును ఓడించారు. ఆడిన మూడు గేములూ వరుసగా జయశ్రీ జట్టే గెలిచారు.

స్కోరు 29—28 , 29—14, 29—15.

జయశ్రీ జట్టులో ఆడినవారు: శ్రీ నావూరి అచ్యుత రామారావు (సెంటర్) శ్రీ ఆర్. శేషగిరిరావు (రైటుబాక్) శ్రీ ఆర్. వి. అప్పారావు (లెఫ్ట్ బాక్) శ్రీ తలాటం రామమోహనరావు (రైటు ఫ్రంటు) శ్రీ ఆదిరాజు సూర్యనారాయణమూర్తి (లెఫ్ట్ ఫ్రంటు)

మల్లయ్య ఫైవ్సు ఆడినవారు:

శ్రీ ఆర్. సూర్యనారాయణ (సెంటర్) శ్రీ రంగాచారి (రైట్ బాక్) భావన్నారాయణ (లెఫ్ట్ బాక్) ఎస్. వి. మల్లయ్య (రైటు ఫ్రంటు) తిరువానుక్కారు పిళ్లే (లెఫ్ట్ ఫ్రంటు)

రాజమండ్రి మునిసిపల్ ఛైర్మన్ శ్రీ నిడమర్తి వెంకట నరసింహం బహుమతీ ప్రదానం చేశారు.

శ్రీ అమ్మినాడి సుబ్బారావు విజేతలకు పెద్ద ట్రోఫీని ఇచ్చారు.

పెద్దాపురంలో బాడ్మింటన్ పోటీలు

పెద్దాపురం, డిసెంబరు 14:— పట్టణములోని సిల్కువ్యాపారస్తుల సంఘం నిన్నటిదినమున సమావేశమై "సిల్కుపరిశ్రమ వ్యవస్థాపకులు, వదాన్య శేఖరులయిన కీ. శే. శ్రీ ముప్పన సోమరాజు అండ్ వీరరాజు సోదరులు" స్మారక చిహ్నముగ అఖిల భారత బాడ్మింటన్ (5 గురు ఆడేది) పోటీలు 1961 సం. జనవరి 18 తేదీ నుంచి ఘనముగా జరుపుటకు నిశ్చయించినారు. కార్యదర్శులుగ శ్రీ జట్లా యల్లారయ్య, కోటి రామలింగస్వాముగార్లను నియమించిరి.

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 14:— మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మామూలు	135—25
సావరిన్	91—25
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 14:—

వేరుశనగపప్పు 240.86కిలో గ్రాములు కాండి	
కాంపవుండ్ సీడ్సు 205 నుండి	206
వేరుశనగనూనె 226.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద నిల్వంగారెడీ	415.00
తిరువత్తూరు ఆముదాలు	345.00
16.5 కిలో గ్రాముల డబ్బా క్యాన్ ఎం. ఎస్.	48.25
రాజా ఆరోన్	47.25
వేరుశనగకేకు	27.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (నిల్వ ధర) 8 గ్రాములు	91.00
ఎస్.ఎం.బంగారంరెడీ 10 గ్రాములు	116.15
మూసాబంగారంరెడీ 10 గ్రాములు	113.60
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	197.00
,, నిల్వధర (10 గ్రాములు)	2.00

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 14—

కాటన్ ఆర్డినరీ—	రు. 141.00
ఇండియన్ ఐరన్—	రు. 23.48
వెండి (పుష్య)—	రు. 193.10
బంగారం (పుష్య)	రు. 114.90
ప్రత్తి జిల్లా (స్పెసిఫిక్)	607.75
వేరుసెనగ (స్పాట్)	212.75
ఆముదాలు (మే)	181.37
ప్రత్తి విత్తులు	91.00
జనప (మే)	33.94

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 14:—

(మాగాణి) పెసలు బస్తా	44.50—45.00
(మెట్ట) పెసలు	45—00
నల్లపెసలు పీలాలు	46—00
మినుములు	50—00
కందులు	40—00

భద్రాద్రి రామాలయ నిధికి రు. 15 లక్షలు

: x :

విరాళాలు లభించాయని శ్రీ చంద్రమౌళి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గూడూరు, డిసెంబర్ 14 —

భద్రాచల రామాలయ పునరుద్ధరణ నిధికి ప్రజలు, సంస్థలు ఇంతవరకూ విరాళాల రూపంలో పదిహేను లక్షల రూపాయలు ఇచ్చారని దేవాదాయ శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఇక్కడ నిన్న పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

భద్రాచలంలోని ఏర్పాట్లను గురించి ప్రస్తావిస్తూ, మూడు, లేదా నాల్గు సత్రాలను భద్రాచలంలో కట్టడానికి శ్రీ రఘుపతిని ఏర్పాటు జరుగుతున్నాయని, శ్రీరామనవమి నాటికి అన్నిటాలాకు క్రిందభాగం పని పూర్తికాగలదని ఆశిస్తున్నామని అన్నారు.

గూడూరులో ఒక సత్రం నిర్మాణం అవసరమని చేసిన సూచనను గురించి మాట్లాడుతూ ఈ విషయంలో తిరుమల — తిరుపతి దేవస్థానంతో సంప్రదించనిమిదట, చేయవలసిన పనిని గురించి పరిశీలిస్తామని శ్రీ చంద్రమౌళి అన్నారు.

తిరుపతినుండి ఇక్కడకువచ్చిన శ్రీ చంద్రమౌళి గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్ మీద చీరాలకు బయలుదేరి వెళ్లారు.

పాక్ ముస్లింలీగ్ మాజీ అధ్యక్షుని విడుదల

రావల్పిండి, డిసెంబరు 13:— పాకిస్తాన్ ముస్లింలీగ్ మాజీ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ కయ్యూమ్‌ఖాన్‌ను నిన్ననే జైలు నుండి విడుదల చేశారు. ఇటీవల కొన్నిరకాల శిక్షలను తగ్గిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ఉత్తరువు అనుసరించి ఈయన విడుదల జరిగింది. పాకిస్తాన్‌లో ముస్లింలీగ్‌ను రద్దు చేసిన విషయం తెలిసినదే.

నేటినుండి
విజయవాడ శేష్‌మహల్‌లో
(మ్యాట్నీతో ప్రారంభం)
గెస్ట్‌హౌస్ నిర్మించిన నిగారిస్థాన్ ఫిలిమ్సువారి
ఢిల్లీ జంక్షన్

అజిత్, షకీలా, నిషీ, ప్రాణ్, నటించిన
మ్యూజిక్: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
—పూర్తి రిలీజ్.

జనుపనార సాలీనా
రు. 115-కోట్లు సంపాదిస్తుంది
దీనికి
టాటా-మెర్సిడీస్-బెంజ్
ట్రక్కులు సహాయపడతాయి


అదృష్టమునకు చిహ్నమైన తార

మీరు ఎంతో అవసరమైన విదేశీ ద్రవ్యమును సాలీనా రు. 115-కోట్లు సంపాదిస్తున్నపుడు సరకును ఓడలలో చేర్చుటకు ఆలస్యము చేయలేరు. అందువలననే జనుపనార పండించే రైతులు మరియు దాని ఎగుమతి దారులు పని ఎలా అయితే అలా అవుతుందని ఊరుకోరు. వారి బంగారు పంటను ఓడల దగ్గరకు నిరపాయముగా, వేగముగా మరియు తక్కువ ఖర్చులో చేర్చుటకు వారు టాటా-మెర్సిడీస్-బెంజ్ ట్రక్కులను ఎంచుకొంటారు!
జనుపనార ఎగుమతి దారులు దేశ సౌభాగ్యపు కార్యక్రమములో వారి బాధ్యతలు పూర్తిగా ఎరుగుదురు. అందువలననే వారు దేశము నాలుగుమూలలా చాల వరకు టాటా-మెర్సిడీస్-బెంజ్ ట్రక్కులతో ఎక్కువ పని చేయించుట మీరు చూసారు.

టాటా-మెర్సిడీస్-బెంజ్
టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెని లిమిటెడ్,
ఆటోమొబైలు విభాగము : 148 మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి 1.

గోపీకృష్ణ-కమలాలక్ష్మణ్-గేవాకలర్ డ్యాన్సులతో సహా

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor : Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808400

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజంట్ల ద్వారా రు. న.	పోస్టు ద్వారా రు. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

సంపుటి: 25 సంచిక: 346 ★ విజయవాడ 16-12-1960 శుక్రవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

విధిలీల

తూర్పు లండన్, డిశంబరు 15:- గత జూన్ నెలలో ఇక్కడ ఒక రైల్వే క్రాసింగ్ వద్ద ఒక గూడ్సు రైలు, ఒక కారు ఢీ కొన్నాయి. అదృష్టవశాత్తూ ఆ కారులోవున్న దంపతులు ఆనాడు మృత్యుముఖంనుంచి తప్పించుకొన్నారు. మొన్న సోమవారంనాడు అదే క్రాసింగ్ వద్ద వారి కారును ఒక ప్యాసింజరు రైలు ఢీకొన్నది. కాని, ఈసారి విధి నిర్ణయం వేరువిధంగా వున్నది. వారు వెంటనే మృతి చెందారు.

నేపాల్ రాజు మహేంద్రచే కోయిరాలతో సహా మంత్రివర్గం అరెస్టు

ప్రభుత్వాన్ని, పార్లమెంటును రద్దుచేసి సర్వాధికారాలు కైవసం చేసుకున్నట్లు రాజ ప్రకటన

జాతీయవ్యతిరేకశక్తులను ప్రోత్సహించినందుకు ఈ చర్యగైకొన్నట్లు వివరణ

ఖాట్మండూ, డిసెంబర్ 15:—

నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర నేడు శ్రీ కోయిరాలా ప్రభుత్వాన్ని, పార్లమెంటును రద్దుచేసి సర్వాధికారాలు తాను స్వీకరించారు. నేపాల్ ప్రభుత్వాన్ని, పార్లమెంటును రద్దుచేసి, కొత్త ఏర్పాట్లు జరిగేవరకు సర్వాధికారాలు తాను స్వీకరించానని ఆయన రాజాధికారరీత్యా చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

నేపాల్ రాజు మహేంద్ర, రాజాధికార రీత్యా చేసిన ప్రకటనలో ఇంకా ఈ క్రింది విషయాలను తెలిపారు:

"నేపాల్ తన తటస్థ విధానానికి కట్టుబడి ఉంటుంది. అన్ని దేశాలతోను స్నేహం నెరుపుతుంది."

కోయిరాలా మంత్రివర్గం ఆరెస్టు

నేపాల్ ప్రధాని శ్రీ కోయిరాలాను, ఆయన మంత్రివర్గ సభ్యులను, నేడు నేపాల్ రాజసేనలు అరెస్టు చేశాయి. వారిని సింగ దర్బార్ సెక్రటేరియట్‌లో ఖైదు చేశారు.

రాజ ప్రకటన

నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర తన ప్రకటనలో ఇంకా ఈ క్రింది విషయాలను తెలిపారు.

"నేపాల్‌లో ఎన్నికలద్వారా ఏర్పడిన మొట్టమొదటి ప్రభుత్వం దేశానికి సుస్థిరతను అభివృద్ధిని కలుగ జేయగలదనే ఆశలన్నీ అడియాసలైనాయి.

నేను అనేక పర్యాయాలు హెచ్చరిస్తూ వచ్చినప్పటికీ ప్రభుత్వం తన ధోరణిని మార్చుకోలేదు. పరిపాలన స్తంభించింది. వ్యక్తిగత ప్రయోజనాలకు, వర్గ వ్యత్యాసాలకు ప్రభుత్వంలో తావు ఏర్పడింది.

జాతివ్యతిరేకమైన శక్తులకు ప్రోత్సాహం కూడా ఇవ్వబడింది. దేశంలో అవ్యవస్థ విపరీతంగా చెలరేగింది. ప్రజాస్వామ్యం పేరిట ఇట్టి పరిస్థితిని కొనసాగించడం భావ్యంకాదని నేను నిర్ణయించాను.

అందుచేత దేశంలో అవ్యవస్థను రూపుమాపి శాంతిభద్రతలను నెలకొల్పడానికి దేశ సమైక్యతను, స్వామ్యతను సంరక్షించడానికి, నేపాల్ రాజుగా నాఅధికారాన్ని వినియోగించి ఈచర్యలు గైకొంటున్నాను."

నేపాల్ ప్రధాని శ్రీ కోయిరాలా, హోంమంత్రి శ్రీ యస్. పి. ఉపాధ్యాయ నేడిక్కడ యువజన సభలో పాల్గొంటున్న సమయంలో మహేంద్ర వారిని అరెస్టుచేసి సర్వాధికారాలను తాను స్వీకరించారు.

రాజభవనాన్ని సాయుధ దళాలు కాపలాకాస్తున్నవి.

సాయుధ పోలీసులు నగరవీధులలో గస్తీ తిరుగుతున్నారు. ఈ హఠాత్పరిణామంజరిగినా నగరజీవితం మాత్రం మామూలుగానే ఉన్నది.

నేపాల్ రాజు కోయిరాలా మంత్రివర్గాన్నిరద్దు చేసిన వార్తను ఢిల్లీలో నేపాల్ రాయబార కార్యా

(మిగతా 3 వ పేజీలో)

యువరాజే ఇథియోపియా రాజుగా ప్రకటన

ఏడెన్, డిసెంబరు 15:—

యువరాజా శ్రీ అస్ఫావాసెన్ ఇథియోపియాకు రాజుగా నేడు ప్రకటించబడినట్లు అడిస్‌అబబా రేడియో వార్తల వలన తెలుస్తున్నది.

భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6—30 లకు వినవచ్చిన ఈ రేడియోవార్త శ్రీ రాస్‌ఇమ్రూ నూతన ప్రధానమంత్రిగా నియమింపబడినట్లు కూడా తెలియచేస్తున్నది. ఆయన భారతదేశంలో మాజీరాయబారి. ఆయన రాజకుటుంబానికి చెందినవాడని తెలుస్తున్నది.

యువరాజుగా శ్రీ నెగుస్ ప్రకటించబడ్డాడు.

(తొలివార్తలు మూడవ పేజీలో)

సర్దార్ పటేల్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

వల్లభ్‌విద్యానగర్, (గుజరాత్) డిసెంబరు 15:—

విద్యా, రాజకీయ సాంఘిక రంగాలలో పనిచేసే వారు నిర్మాణాత్మకంగా తమ కృషిని సాగించాలని నేడిక్కడ సర్దార్ పటేల్ కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ప్రెసిడెంట్ ప్రసాద్ ఉద్ఘాటించారు. ఇక్కడికి 4 మైళ్ళ దూరంలో ఉన్న ఆనంద్ రైల్వే స్టేషనకు శ్రీ ప్రసాద్ స్పెషల్ ట్రైనులో వచ్చారు.

గుజరాత్ గవర్నరు నవాబ్ మెహదీనవాజ్ జంగ్ రాష్ట్ర హోంమంత్రి తదితర ప్రముఖులు ఆయనకు ఘనస్వాగత మిచ్చారు.

శ్రీ సంజీవరెడ్డితో శ్రీ పళ్లంరాజు, ఫ్రంట్ నాయకుల చర్చలు

హైదరాబాద్, డిశంబర్ 15:—

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజు తన ముగ్గురు కార్యదర్శులకు ఆయా పనులను విభజించి అప్పగించినదానిపై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ పళ్లంరాజు, కాంగ్రెసు యూనిటీ ఫ్రంట్ నాయకులు నేటి సాయంకాలం బేగంపేట విమానాశ్రయంలో ఇష్టాగోష్ఠిగా చర్చించినట్లు తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి బెంగుళూరునుంచి నేడు విమానంలో బేగంపేట విమానాశ్రయంమీదుగా ఢిల్లీ వెళ్లారు.

ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. బి. రాజు, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక అనంతరం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు పార్టీ వ్యవహారాలన్నీ సర్దుకుంటాయని, శ్రీ పళ్లంరాజు అన్ని వర్గాల సహకారం కోరగలరని తాముభావించినా ప్రదేశ్ కాంగ్రెసుకార్యదర్శులకు పనులను విభజించిన తీరు తమ విశ్వాసానికి అవకాశం లేకుండా చేసినదని ఫ్రంట్‌నాయ [illegible] చెప్పారట. ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులకు పనులను విభజించిన కాగితాన్ని శ్రీ సంజీవరెడ్డికి చూపగా ఆయన దానిని చూచి తిరిగి శ్రీ పళ్లంరాజుకు ఇచ్చి వేశారు.

పార్టీ వ్యవహారాలకు సంబంధించినంత వరకు పూర్తి సహకార సామరస్యాలుండాలనీ, పార్టీ విభాగాన్నీ, శాసనసభా పక్షం విభాగాన్నీ కలపటం తనకు ఇష్టంలేదని శ్రీ సంజీవరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తున్నది.

తగవులలో శక్తిని వృథాచేసి, చివరకు అందరూ నష్టపడిపోయేకంటే హృదయపూర్వకంగా పార్టీ కోసం ఐకమత్యంతో కృషిచేయవలసిందిగా ఆయన అందరకు సలహా యిచ్చారు.

మంత్రివర్గ విస్తరణ విషయం యాదృచ్ఛి

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థుల సమ్మె

విజయవాడ, డిశంబరు 15:—

ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల విద్యార్థులు తీసుకొన్న నిర్ణయానుసారం నేడు స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు దాదాపు అందరూ తరగతులకు హాజరుకాలేదు.

ఈ కళాశాలలో 12 వందలమంది దాకా చదువుతున్నారు. వారిలో 300 మంది విద్యార్థినులు.

కళాశాల ఆవరణలో పోలీసులు కాపలావున్నారు. సమ్మె ప్రశాంతంగా సాగుతున్నది.

తాజా వార్తలు

[3 వ పేజీలో]

ఎలాంటి సంఘటనలు జరుగలేదు. విద్యార్థులు నేడు పురవీధులగుండా పూరేగింపు జరిపారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు మూడేండ్ల డిగ్రీకోర్సులో మొదటి పార్టుతో నిమిత్తం లేకుండా రెండవపార్టుకు హాజరుకానివ్వాలని గత ఆదివారం ఇక్కడ జరిగిన అనుబంధ కళాశాలల విద్యార్థుల ప్రతినిధుల సమావేశంలో నిర్ణయించడం పాఠకులకు విదితమే.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులకు విద్యార్థులు రాయబారంవెళ్లి ఈ నిర్ణయాన్ని విన్నవించారు.

(మిగతా 3 వ పేజీలో)

బాబూజీ

నిజమే — నేను పనిలోకే వెడుతున్నాను: భోజనానంతరం కాసేపు కులాసాగా ఆడుకొనేందుకే ఈ చీట్లపేక.

TARAKA

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

యలమర్రు పంచాయతి

కృష్ణాజిల్లా, యలమర్రు పంచాయతి ఆఫీసుకు ఫర్నిచరు సప్లయి చేయుటకుగాను డి. 29—12—60 తేది గురువారం సాయంత్రము 4—00 గంటలవరకు యీ దిగువ సంతకము చేసినవారిచే సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు షరతులు వగైరా ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం.) బి. వరదరాజులు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ప్రకటన

కూచిపూడి పంచాయతి

తెనాలి తాలూకా కూచిపూడి పంచాయతీ రోడ్లు, భావులు పనులు చేయుటకు షుమారు రు. 11400/— విలువ కలిగిన వి. డి. 26—12—60 తేది సాయంత్రము 4 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే సీల్డు టెండర్లు తీసికొనబడి అదే సాయంత్రము 4—30 గం. కు టెండర్లు తెరువబడును. చేయవలసిన పనుల వివరములు, టెండరు షరతులు, డిపాజిట్టు వివరములు మొదలగునవి ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం.) యం. భాస్కరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నోటీసు

చిత్తూరు ఎస్టేట్ల రద్దు ట్రిబ్యునల్ కోర్టులో ఓ. పి. నం. 425/1960.

శ్రీ వైష్ణవ ధర్మ నిలయం, మద్రాసు—తరఫున నిలయం ఉపాధ్యక్షుడు కె. యన్. వేంకటేశం నాయుడు—దరఖాస్తుదారుడు.

కె. కె. రామప్పనాయుడు మరి ఏడుగురు—ప్రతివాదులు.

జనరల్ నోటీసు

కళగుంది జమీందారు 26—5—1950లో వ్రాసిన చివరి వీలునామా ప్రకారం, ఎస్టేటు ఇంతవరకునుంచి శ్రీ వైష్ణవ ధర్మనిలయానికి ముఖ్యంగా చెల్లించవలసిన 1/3వంతు పరిహారాన్ని డిపాజిట్టు చేయుచున్నదని. దాని పరిగణనకై దరఖాస్తుదారు పై దరఖాస్తును పెట్టుకొన్నాడని ఇందు మూలంగా నోటీసును గ్రహించవలెను. విచారణ 20—12—1960 నాడు. అభ్యంతరాలు గలవారు ఆలోగా తెలియజేసుకోవాలి.

(సం.) యస్. కె. విశ్వనాథయ్య,
దరఖాస్తుదారు తరఫు న్యాయవాది.
12—12—60.

టెండరు నోటీసు

రామచంద్రపురం మునిసిపాలిటి

ఈ మునిసిపాలిటీకి ఆఫీసు కౌన్సిలు హాలు వగైరాలకు ముఖ్యముగా వలయు యీ క్రింది ఫర్నిచరు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు సదరు కమీషనరుగారిచే డి. 29—12—1960 తేదీ సాయంత్రం గం. 4—00 ల వరకు తీసుకోబడును. అదే సాయంత్రము గం. 5—00లకు తెరువబడును. టెండరు ఫారం వెల రు. 1/— ధరావత్తు రు. 50/— ఇతర వివరములు స్పెసిఫికేషన్లు మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

1. టేకు కుర్చీలు 12
2. టేకు టేబుల్సు 3
3. టేకు కావిడిపెట్టెలు 3
4. టేకు పీజియన్ హోలు బీరువాలు 2
5. టేకుబీరువా (అద్దముతలుపులవి) 1
6. టేకుబీరువా (టేకుతలుపులతో) 1
7. ఓఫలు షేపు టేబుల్ 1

డి. రఘుమోహన వెంకటశోభనాచలపతిరావు,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

నోటీసు

చిత్తూరు డిస్ట్రిక్టు జడ్జి మరియు ఎస్టేట్ల రద్దు ట్రిబ్యునల్ కోర్టులో
ఓ. పి. 426/60.

పి. రామచంద్రా తిమ్మిరెడ్డి, పి. వెంకట నారాయణరెడ్డి—దరఖాస్తుదారులు.

రాజానగరం దుంబాలా ఎస్టేట్ విషయంలో అంత్య పరిహారం క్రింద డిపాజిటు ఆయిన రూ. 28,288—61 న. పై.ల కొరకు పరఖాస్తుదారులు పై దరఖాస్తును పెట్టుకున్నారనీ, ఇది 20—12—60 నాటి ఉదయం 11 గంటలకు విచారణకు వస్తుందనీ ఇందుమూలంగా నోటీసును గ్రహించవలెను.

జి. అచ్యుతనాయుడు,
బి. ఎ., బి. ఎల్.,
చిత్తూరు, 7—12—60 దరఖాస్తుదారుల న్యాయవాది.

టెండరు నోటీసు

నగరి పంచాయతి సమితి
(చిత్తూరు జిల్లా)

సమితి ఆఫీసులో కావలసిన పరికరములు సరఫరా చేయుటకుగాను, సీలువేసిన టెండర్లు 31—12—60 తేదీలోపుగా కోరబడుచున్నవి. ప్రతి టెండరు రు. 75 లు, చలానా నగరి పంచాయతీ సమితి నిధికి ట్రెజరీలో కట్టి, జతపరచవలయును. చలానాలేని టెండర్లు నిరాకరించబడును. టెండర్లు అదేరోజున సాయంకాలము 4 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారి వలన తెరువబడును. టెండరు ఫారములు నగరి పంచాయతి సమితి ఆఫీసునుండి 5 రూ. లు నెరుగుగాని, ట్రెజరీ చెలానా మూలకముగా కాని పంపి తీసుకొనవచ్చును. నిర్ణీత ఫారములో కాని, వివరములు సరిగా వ్రాసిలేని టెండర్లు నిరాకరించుటకు బి. డి. ఒ. గారికి అధికారములు కలదు.

(సం.) డి. కృష్ణమూర్తి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర బహుళ త్రయోదశి
1960 డిశంబర్ 16, శుక్రవారం
బహుళ త్రయోదశి రా: 10—52 వరకు
విశాఖ సా: 4—6 వరకు
వర్జ్యం: రాత్రి 7—44 నుండి 9—50వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 16, శుక్రవారం

శోచనీయం

ఇండియా పాకిస్తానుల మధ్య సరిహద్దుల సర్దుబాట్లకు సంబంధించి, రెండేండ్లక్రితం నెహ్రూ, ఫిరోజ్‌ఖాన్ నూన్‌లు చేసుకున్న ఒడంబడికలో అంతర్భాగంగా, పశ్చిమ బెంగాల్‌లోని బెరుబారీ ప్రాంతం కొంత పాకిస్థానుకు దఖలుపరచడాన్ని గురించి రేగుతూఉన్న తగాదా, మొన్న పశ్చిమ బెంగాల్ కౌన్సిలులో ముష్టాముష్టి, బాహాబాహి యుద్ధానికి వరకూ రావడం అత్యంత శోచనీయం.

పై ఒడంబడిక ప్రకారం సరిహద్దు సర్దుబాట్లకు సంబంధించి ఒక బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టబోతూ, కేంద్ర ప్రభుత్వం దానిని రాజ్యాంగ చట్టానుసారం పశ్చిమ బెంగాల్ శాసనసభల ఆమోదం నిమిత్తం పంపింది. బెరుబారీని పాకిస్థాన్‌కు బదిలీ చెయ్యడాన్ని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బిధన్ చంద్రరాయ్ సైతం మొదట వ్యతిరేకించినా, మంచో చెడో, నెహ్రూ ప్రధాని చేసుకున్న ఒడంబడికను గౌరవించవలసిన విధి ఉన్నదనిచెప్పి దరిమిలా దానిని బలపరచ నిశ్చయించుకోడంతో కొంత చిక్కు తీరినట్లు కనిపించింది.

కాని, ప్రతిపక్షసభ్యులు చేసిన రాద్ధాంతం పెచ్చుపెరిగిపోయి, ఇటు అసెంబ్లీలోనూ అటు కౌన్సిలులోనూకూడా చర్చలు సవ్యంగా సాగలేదు. నెహ్రూ-నూన్ ఒడంబడిక రాజ్యాంగ చట్టవిరుద్ధం కనుక చెల్లనేరదని ప్రతిపక్ష సభ్యులు కౌన్సిలులో చేసిన గలాభా కుర్చీలు విసరివేసుకొనడంవరకూ వచ్చి, ఒకరిద్దరు సభ్యుల రక్తంకూడా నేలపై చిందవలసి వచ్చింది.

సుమారు 4¼ చదరపుమైళ్ల విస్తీర్ణంకలది బెరూబారీ ప్రాంతం. పాకిస్తానుకిది బదిలీకాకుండా ఉంటే ఎంతో బాగుండేదనే మాట నిజమే. కాని, సరిహద్దుల సర్దుబాటులలోని ఇచ్చిపుచ్చుకోడాల్లో మొత్తంమీద భారతదేశానికి కలిగే ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నెహ్రూ ప్రధాని ఈ బదిలీ కంగీకరించారు. ఇది పూర్తిగా చిత్తశుద్ధి పూర్వకమైనదని ఎల్ల రంగీకరించేదే.

ఈ బెరుబారీ ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు బదలాయింపు చేస్తున్నందువల్ల, అదివరకే తూర్పు పాకిస్తాన్‌లో ఉండనొల్లక పశ్చిమబెంగాల్ చేరిన కొన్ని వేలమంది బెంగాలీలు తిరిగి మరొకచోటికి తరలిపోవలసి రావడమనేది చాల విషాదకరమైన సంగతే. నెహ్రూప్రధాని సైతం ఇందుకు విచారం వెలిబుచ్చి, ఈ బెంగాలీలకు మరొకచోట పునరావాసం కల్పించడంతో కేంద్రప్రభుత్వం తగిన సాయ సంపత్తు లొనగూర్చగలదని హామీ ఇచ్చారు. అక్కడితో నైనా ఈ వివాదం సమసిపోయి ఉండవలసింది. కాని, అలా జరుగలేదు.

ఒడంబడిక జరిగేనమయంలో రాష్ట్రశాసనసభతో సంప్రతింపులు జరగనిమాట వాస్తవమే. కాని ఇది రాడ్‌క్లిఫ్ తీర్పు ననుసరించి జరిగే సర్దుబాటుకాబట్టి అట్టిదేమీ అవసరంలేదని ప్రధాని భావించారు. అయితే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వోద్యోగ బృందం సహకారం ఈ సంప్రతింపుల సందర్భంలో నైకొనబడింది. బెరుబారీ బదలాయింపువలన ఆచటి బెంగాలీలు మరల నింకొకసారి పడవలసివచ్చేబాధలను గురించి వారేమీ అప్పుడు ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చినట్టు కనిపించదు.

ఏమైనప్పటికీ, ఒడంబడిక జరిగిపోయింది. జరిగి రెండు సంవత్సరాలుకూడా అయింది. దానిపై ఆమోదముద్ర వేయవలసిన బాధ్యత మన పార్లమెంటుకున్నది. అలా వేసిననాడే మన ప్రధాని గౌరవం, మనదేశ గౌరవం దక్కుతుంది. ఆ వేళ మే ప్రధానంగా పెట్టుకొని, బెంగాల్ ప్రతిపక్షసభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని ధిక్కరించడానికి శాసనసభావేదికనే బాహాబాహి యుద్ధరంగంగా మార్చివేయడానికి పూనుకోడం బాగాలేదు.

బెరుబారీని పాకిస్తాన్‌కు బదలాయింపు చెయ్యడమే గనుక జరిగితే, కలకత్తా వీధులలో నెత్తురు ప్రవహించగలదని ఒక ప్రబుద్ధు డన్నాడు. ఉద్రేకాలు హద్దుమీరితే ఏమైనా అవుతుంది. కాని, అందువలన కలిగే దుష్ఫలితాలనుగురించి యోచించుకోడం అవసరం. పశ్చిమ బెంగాలంతా కట్టకట్టుకొని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ధిక్కరించడానికి పూనుకొని ప్రెసిడెంటు పరిపాలనను తెచ్చిపెట్టినా, ఆ తర్వాత సంప్రాప్తించగల విపత్తులు తలచుకుంటే ఒడలు జలదరిస్తుంది.

నెహ్రూ-నూన్ ఒడంబడిక ఇప్పుడు మారే అవకాశంలేదు. పోనీ, సాయిలా పాయిలాగా, పాకిస్తాన్ దీనిలో ఏమైనా సర్దుబాటు కంగీకరించవచ్చునేమో ననే ఆశ కవకాశం లేకుండా, ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ ఆ ఒడంబడిక అలా చెల్లితీరవలసిందేనని నిస్సంకోచంగా చెప్పివేశాడు. ఇక, అంతర్జాతీయ రంగంలో మన పరువు ప్రతిష్ఠలు పోగొట్టుకోడానికి సిద్ధపడితేతప్ప, బెరుబారీ బదలాయింపును రద్దు చేయించడం ఎలా సాధ్యం?

ఈ సమస్యపై నెహ్రూ రాజీనామా చెయ్యాలని ప్రతిపక్షంవారి కోర్కెయై ఉండవచ్చు. కాని, బెరుబారీ కారణంగా నెహ్రూ ప్రధానిని వదులుకోడానికి దేశం సిద్ధంగా లేదు. ప్రతిపక్షులవారిని సంతృప్తి పరచడం కోసం ఆ పని జరగదు. ఆ వేశాలు సంబాళించుకుని, బెంగాలీ నాయకులు బెరుబారీ బదలాయింపువల్ల పుట్టి మునిగేదేమీ ఉండబోదని ప్రశాంత చిత్తులు కావడం అవసరం.

ఇంతకూ ఇది నాలుగున్నర చదరపుమైళ్ల ముక్క. అసలు ఇండియా రెండుముక్కలు కావడమే గొప్ప దురదృష్టం. అనివార్యంగా దానికి ఒప్పుకోవలసి వచ్చింది. ఇప్పుడు ఇండియా పాకిస్తానులమధ్య తగాదాలు పరిష్కరించుకొని స్నేహ సంబంధాలు పెంపొందించుకొనే ప్రయత్నంలో ఈ చిన్న పీలిక ఒకటి పాకిస్తాన్‌లోకి పోయినందుకు పెద్దగా బాధపడవలసినపని యేమీ లేదు. నెహ్రూమాట దక్కించి, ఇండియా ప్రతిష్ఠ నిలబెట్టి, ప్రశాంత చిత్తంతో, పాకిస్తానీ బెరుబారీలో ఇకమీద ఉండనొల్లని బెంగాలీ కుటుంబాల తరలింపు వారెల్లరికీ సుఖదాయకంగా ఉండే పద్ధతిలో కొనసాగించేటట్లు కార్యదీక్ష వహించడమే ముఖ్య కర్తవ్యం.

ఇథియోపియా పరిస్థితి

శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 15 :— ఇథియోపియాలో జరిగిన తిరుగుబాటును గురించి పత్రికలలో చదివినది తప్పితే తనకు మరేమీ వర్తమానం తెలియలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

ప్రపంచ పరిస్థితిదృష్ట్యా 1960 అరిష్టదాయకం

—: x :—

ఇండియాకు మొత్తంమీద అనుకూలంగానే ఉందని ప్రధాని నెహ్రూ వివరణ

న్యూ ఢిల్లీ డిసెంబర్ 15 :— 1960 లో అంతర్జాతీయ పరిస్థితులు వెనుకటి సామరస్యధోరణికి భిన్నంగా, రానురాను అధ్వాన్నమయినందున, మొత్తం మీద ఈ సంవత్సరం 'అరిష్టదాయకమైనదని, ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు.

కాని భారతదేశందృష్ట్యా పరిశీలించినప్పుడు 1960 సంవత్సరం మొత్తంమీద అనుకూలంగా ఉందన్నారు.

నెలవారిగా జరిగే పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ 1959 లో అంతర్జాతీయ రంగంలో సామరస్య ధోరణి కనిపించినదని, దీనికి భిన్నంగా 1960 పరిస్థితి అధ్వాన్న మయినదని శ్రీ నెహ్రూ అన్నారు. 1960 లో ఆఫ్రికాలోని అనేక దేశాలకు స్వాతంత్ర్యం లభించినప్పటికీ, కాంగోలో పరిస్థితి విషమించినదని, అల్జీరియాలో యుద్ధం కొనసాగుతూనే ఉందని ప్రధాని నెహ్రూ అన్నారు.

కాని భారతదేశం దృష్ట్యా చూసినప్పుడు 1960 సంవత్సరం మొత్తం మీద అనుకూలంగా ఉందని చెప్తూ శ్రీ నెహ్రూ యిలా అన్నారు.

"1960 లో దేశమంతటా మనకు సరిపడని సంఘటనలు ఎన్నో జరిగినమాట నిజమే. కాని మొత్తంమీద ఈ సంవత్సరం అనుకూలంగానే ఉంది. కేవలం ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా కాకుండా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చూచినప్పటికీ 1960 లో జరిగిన సంఘటనలు అన్ని మొత్తంమీద అనుకూలంగానే ఉన్నాయి. భవిష్యత్తులో పరిస్థితులు మరింత అభివృద్ధి కాగలవు. ఇవి మీరే స్వయంగా చూడగలరు."

"భవిష్యత్తులో జరుగబోయే ప్రముఖ సంఘటనలలో పంచాయతీ రాజ్ స్థాపన ముఖ్యమైనది. నేను పత్రికలను విమర్శించడం లేదు. పత్రికలపై నేను విరుచుకుపడినట్లు కొందరు భావించారు. పత్రికా విలేఖరులు సాధారణంగా పట్టణాలకు చెందినవారు. గ్రామీణ ప్రాంతాలలోజరిగే సంఘటనలతో వీరికి అట్టే సంబంధంలేదు.

పంచాయతీ రాజ్

పంచాయతీ రాజ్ స్థాపన గ్రామ సీమలను ఉత్తేజం చేసే మహత్తర సంఘటన అని పేర్కొంటూ ప్రధాని నెహ్రూ యిలా అన్నారు.

"పంచాయతీలకు నేడు ఎక్కువ అధికారాలున్నాయి. గ్రామీణ వ్యవస్థను ప్రాథమిక దశనుండి మార్చివేయడమంటే సామాన్యవిషయం కాదు. జిల్లా మేజస్ట్రేటు కూడా తమ చెప్పుచేతుల్లోని వాడేనని గ్రామీణ ప్రజలు తెలుసుకున్నప్పుడు వారి ఆశ్చర్యానికి అంతు అంటూ ఉండదు. రాను రాను పంచాయతీలకు ఎక్కువ అధికారాలు సంక్రమిస్తున్నాయి."

1962 జనరల్ ఎన్నికలలో రాజకీయపార్టీల పద్ధతికి స్వస్తిచెప్పడం జరుగుతుందా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

"రాజకీయ పార్టీల పద్ధతికి స్వస్తిచెప్పితే అల్లకల్లోల పరిస్థితి ఏర్పడుతుంది. రాజస్థాన్, పంజాబు ప్రాంతాలను పంచాయతీలకు జరిగిన ఎన్నికలలో ఉత్సాహవంతులైన యువకులు ఎన్నికయ్యారు. పెత్తందార్లు, పలుకుబడిగల వ్యక్తులు — ఇలాంటివారు ఎన్నికలలో ఓటమిని పొందారు."

కొత్త పరిశ్రమలకు తగిన సిబ్బంది

అవసరమని ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, డిశంబరు 15 :— నూతనంగా రాష్ట్రంలో నెలకొల్ప బడుతున్న పరిశ్రమలలో పని చేయడానికి శిక్షణ పొందిన సిబ్బంది అవసరమనీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్న ఇక్కడ సూచించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల విద్యార్థుల యూనియన్ ఏర్పాటుచేసిన విజ్ఞాన ప్రదర్శనకు నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం జరుపుతూ ముఖ్యమంత్రి పాలిటెక్నిక్ సంస్థలలో తర్ఫీదు పొందిన వారికి పుస్తక జ్ఞానము మాత్రమే ఉంటుందని, వారికి అనుభవ పూర్వక జ్ఞానాన్ని కూడా కలుగజేయాలని సూచించారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. యస్. రెడ్డి అధ్యక్షతవహించారు.

విద్యార్థుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ నవీన్ చందర్ ప్రదర్శన ఆశయాన్ని తెలియబరిచారు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, డిశంబరు 15 :— రాష్ట్ర గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్, శ్రీమతి లలిత సచార్ పరివార సమేతంగా, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలో పర్యటన ముగించి ఈ ఉదయం హైదరాబాదుకు తిరిగి వచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. యస్. రెడ్డి రాజభవన్‌లో గవర్నరును సందర్శించారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం

డిసెంబరు 17, 18 లలో ఢిల్లీలో సమావేశం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 15:— డిసెంబరు 17, 18 తేదీలలో కాంగ్రెసు వర్కింగు కమిటీ ఢిల్లీలో సమావేశం కానున్నది. విదేశ వ్యవహారాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన విషయాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. వచ్చేనెలలో జరిగే భావనగర్ మహాసభలో ప్రవేశ పెట్టే తీర్మానాలను రూపొందించడానికి ఈ సమావేశం జరుగుతూ ఉంది.

ఈ సమావేశంలో మూడు అధికార తీర్మానాలను రూపొందిస్తారు. 1962 జనరల్ ఎన్నికలకు అభ్యర్థుల ఎన్నిక గురించి కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు. పైసూరు కాంగ్రెసు వ్యవహారాలపై 17 వ తేదీన కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశమవుతున్నది.

ఇండియా ప్రెసిడెంట్ రాజ్యాంగపెద్దమాత్రమే

—: x :—

దేశంలో చెలరేగిన వాదోపవాదాలపై ప్రధాని నెహ్రూ వివరణ

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 15:— ప్రెసిడెంట్ అధికారాలపై దేశంలో చెలరేగిన వాదోపవాదాలు గురించి ప్రస్తావిస్తూ, ఇండియా ప్రెసిడెంట్ అధికారాలు బ్రిటిష్ రాణి అధికారాలను పోలినవని ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు.

నెలవారిగా జరిగే పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ భారతదేశంలో ప్రస్తుతం ఉన్నది పార్లమెంటరీ వ్యవస్థ అని, కాబట్టి ప్రెసిడెంట్ కేవలం రాజ్యాంగరీత్యా పెద్దమాత్రమేనని ప్రధాని నెహ్రూ వివరించారు. ప్రెసిడెంట్ అధికారాలను గురించి ఇటీవల డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చేసిన ప్రసంగం గురించి ముందుగా తనకుగాని, ఇతర మంత్రులకుగాని తెలియదని, కేవలం ఆయన తన వ్యక్తిగత అభిప్రాయాలను మాత్రమే వివరించారని శ్రీనెహ్రూ పేర్కొన్నారు.

రాజ్యాంగరీత్యా పరిశీలించి చూచినప్పటికి ఇండియా ప్రెసిడెంట్ అధికారాలు బ్రిటిష్‌రాణికున్న అధికారాలను పోలినవని, కాని బ్రిటిష్ రాణికి ఉన్న రాచరిక హోదాలు, ఆట్టహాసాలు మాత్రం లేవని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్, ఆయన క్రిందఉన్న మంత్రివర్గం అధికారాలు గురించి దేశంలో చెలరేగిన వాదోపవాదాలను ప్రధాని నెహ్రూ నిరసించారు. తన ఉపన్యాసంలో కేవలం యాదృచ్ఛికంగానే ప్రెసిడెంట్ అధికారాలు గురించి మాట్లాడానని, ఇటీవల తనతో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారని, శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రెసిడెంట్ అధికారాలను సవివరంగా పరిశీలన నిమిత్తం న్యాయమూర్తులకు నివేదించే ప్రతిపాదనలేదని, అలాగే రాజ్యాంగాన్ని సవరించే ఉద్దేశ్యం అసలు లేదని ప్రధాని నెహ్రూ అన్నారు.

నేడు జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రెసిడెంట్ అధికారాలు గురించి విలేఖరులు ఎక్కువగా ప్రశ్నించారు. ఇటీవల 'లా ఇన్స్టిట్యూట్'లో ప్రెసిడెంట్ అధికారాలు గురించి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చేసిన ప్రసంగంలోని భాగాలను వారు ఉదహరించి ప్రశ్నల వర్షాన్ని కురిపించారు.

భారత రాజ్యాంగరీత్యా మంత్రివర్గం సలహాను ప్రెసిడెంట్ అంగీకరించాలనే నిబంధన అంటూ లేదని డాక్టర్ ప్రసాద్ అన్నమాటలను ప్రస్తావించి వివరించవలసిందని విలేఖరులు శ్రీ నెహ్రూను కోరారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ తన ప్రసంగంలో యధాలాపంగా మాత్రమే అధ్యక్షుని అధికారాలను గురించి మాట్లాడారని, దీనిని గురించి గోరంతలు కొండంతలు చేయడం జరిగిందని చెపుతూ ప్రధాని నెహ్రూ యిలా అన్నారు:

"ప్రెసిడెంట్‌ను గురించి చర్చించడం నామంతట బాగుండదు. ప్రెసిడెంట్ అధికారాలను గురించి బహిరంగంగా యిలాచర్చించడం నా కిష్టంలేదు. కాని ఇప్పటికే దేశంలో దీన్ని గురించిన వాదోపవాదాలు చెలరేగాయి. మీరు నన్ను ప్రశ్నిస్తున్నారు కనుక నేను సమాధాన మిస్తున్నాను."

"అసలు ఈ వివాదానికి ప్రెసిడెంట్ ప్రసాద్ కూడా ఏమంత ప్రాధాన్యాన్ని యివ్వడంలేదని నా అభిప్రాయం. తన మనస్సులో ప్రెసిడెంట్ అధికారాలను గురించి ఉన్న అనుమానాన్ని ఆయన బయటపెట్టారు. అంతకు మించి మరేమీ లేదు."

"రాజ్యాంగ నిర్ణయ సభ రిపోర్టులను మీరు పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా తెలుస్తుంది. రాజ్యాంగ నిర్ణయ సభకు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ స్వయంగా అధ్యక్షులుగా ఉండేవారు. ప్రెసిడెంట్ అధికారాలు గురించి ఆయన కొంతవరకు అప్పట్లోనే వివరించారు."

బెరుబారీ ప్రాంతం బదిలీ బిల్లు

బెరుబారి, తదితర ఇండో—పాక్ ప్రాంతాలను ఇచ్చిపుచ్చుకోడానికి పాకిస్తాన్‌తో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని తప్పక అమలు జరుపగలమని మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ అన్నారు.

బెరుబారి ప్రాంతం బదిలీ రాజ్యాంగ సమ్మతం కాదని అంతర్జాతీయ న్యాయస్థానానికి, లేదా ట్రిబ్యూనల్‌కు నివేదించాలన్న సూచనను తిరస్కరించారు. భారతదేశానికి సంబంధించినంతవరకు, సుప్రీమ్ కోర్టును మించిన ఉన్నత న్యాయస్థానం లేదని, ఆ న్యాయస్థానం తన అభిప్రాయాన్ని ఇదివరకే వెల్లడిచేసినదని శ్రీ నెహ్రూ అన్నారు.

లావోస్ రాజధానిలో యుద్ధం పునఃప్రజ్వాలన

—: x :—

వియంటియేన్‌లో కొంత భాగం కాంగ్‌లీ, కొంత భాగం ఫుమీ బలాల స్వాధీనం

వియంటియేన్, డిసెంబర్ 15 :— జనరల్ ఫుమినోసవాన్ బలాలకు, కెప్టెన్‌కాంగ్‌లీ బలాలకుమధ్య నేటి ఉదయం తీవ్రయుద్ధం పునః ప్రజ్వలించింది. రాజధానినగరం వియంటియేన్‌ను ప్రత్యర్థిబలాలు రెండూకూడా ఆక్రమించుకొని వున్నాయి.

లావోస్ రాజధానిలో పేరాచూట్‌దళ నాయకుడు కెప్టెన్ కాంగ్‌లీకి, మితవాద విప్లవ నాయకుడు జనరల్ ఫుమీనోసవాన్ బలాలకు మధ్య రోజంతా భీషణమైన పోరాటంసాగింది.

నగరంలోని ప్రధాన వీధులలో నిర్విరామంగా ఉభయపక్షాల బలాలు జరుపుకొంటున్న కాల్పుల ఫలితంగా ప్రజలు పెక్కుమంది నష్టపడ్డట్లు తెలుస్తున్నది. నిన్న ఎనిమిది గంటలపాటు వీధులలో చెలరేగిన పోరాటంలో నగర మధ్యంలోని సైనిక ప్రధాన కార్యాలయం నష్టపడ్డది.

జనరల్ ఫుమీ బలాలు వియంటియేన్ ఉత్తర భాగాన్ని ఆక్రమించుకొనగా కాంగ్‌లీ బలాలు వాటిని విమానాశ్రయాన్ని, నగరంలోని యితర భాగాలను ఆక్రమించుకొన్నాయి.

ప్రజలపై కాల్పులు జరపవలదని యిక్కడి ఆసుపత్రిలోని ఫ్రెంచి డాక్టర్ ఉభయపక్షాల బలాలకు విజ్ఞాపన చేశారు.

పిల్లలను, స్త్రీలను నగరం నుంచి పంపివేయడానికి యిక్కడి ఫ్రెంచి రాయబారి కార్యాలయం ఏర్పాట్లు చేస్తున్నది. కెప్టెన్ కాంగ్‌లీ బలాలు జనరల్ ఫుమీ బలాల స్థావరం కినామిపోపై వెనుకతట్టునుంచి ముట్టడి సాగిస్తున్నాయి.

లావోస్ హాంకాంగులమధ్య వార్తా సౌకర్యాలు ఛేదింపబడినట్లు హాంగ్‌కాంగులోని ఉద్యోగులు అన్నారు.

బౌనోమ్ ప్రభుత్వానికి అమెరికా పరిగణన

వాషింగ్టన్, డిసెంబర్ 14:— జనరల్ ఫుమీ నోసవాన్‌తో సంబంధంగల మితవాద నాయకుడు ప్రిన్స్ బౌనోయ్ ప్రభుత్వాన్ని అమెరికన్ ప్రభుత్వం గుర్తించేట్లు లావోస్‌నుంచి వ్యాపించిన వార్తలు నిజమేనని అమెరికన్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ప్రకటించాడు. ప్రిన్స్ బౌనోమ్ ప్రధానిగా ఏర్పడ్డ ప్రభుత్వం సర్వవిధాల లావోస్ రాజ్యాంగానికి అనుగుణంగా వున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ అన్నాడు.

రష్యా నిందారోపణపై ఖండన

వాషింగ్టన్, డిసెంబరు 14:— లావోస్ ప్రభుత్వం సర్వసత్తాక ప్రతిపత్తితో అమెరికా జోక్యం పెట్టుకొంటున్నట్లు సోవియట్ ప్రభుత్వం చేసిన ఆరోపణ నిజంకాదని, రష్యనులు తాము చేస్తున్నదానిని యితరులకు ఆరోపిస్తున్నారనడానికి యిది మరొక తార్కాణమని అమెరికన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

[illegible]

నెలపట్టారు విన్నా!

నిన్నటినుంచీ సంక్రాంతి నెల ప్రారంభం... దీన్నే మనవాళ్లు నెలపట్టడ మంటారు...

ఆరోజునుంచే ఇళ్లముందు ముగ్గులు ప్రారంభిస్తారు. వాటిల్లో గొబ్బిళ్లు పెడతారు. పైనుంచి మంచు కురుస్తున్నా చలిగాలి చెవుల్ని ఆదరకొడుతున్నా — పిల్లలు నిద్రలేచి వెళ్లి గొబ్బిళ్లు చేస్తారు.

పెద్ద పెద్ద గుమ్మడిపూల వద్దనుంచి చిన్న చిన్న పొట్లపువ్వులవరకూ కోసి అలంకరిస్తారు. వాటికి ఏళ్లెల్లంముక్కో, ఖర్జూరపండో, నైవేద్యంపెట్టి అది తలాకాస్త నోట్లో వేసుకొని ఎంతో సంతృప్తి పడతారు.

దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉదయంపూట చిట్టిగారెలు, పులిహోర వగైరాలు పంచిపెడతారు. గ్రామంలో పిల్లలందరూ గుళ్లోచేరి, బాదమాకులతోసహా సిద్ధంగా నుంచుంటారు.

తెల్లవారుజామున మేళతాళాలతో బిందె తీర్థం తేవడం, స్వామికి అర్చన చెయ్యడం ఎంతో ముచ్చటగా వుంటాయి. ఈ మేళం వినిపించగానే ప్రజలు, కంబళ్లలోనుంచి, దుప్పట్లలోనుంచి బైటపడేవారు.

ముగ్గువెయ్యడానికి సిగ్గు

గ్రామాల్లో కూడా ఇప్పుడీ ప్రత్యేకతలన్నీ మాయమైపోతున్నాయి. ముగ్గులువేసే ఓపిక ఎక్కడుంది?... ఇంకా కొందరి ఇళ్లల్లో ఏపెద్దవాళ్లో వుండి — వీధంతా పూడ్చి చానంతముగ్గు పెడుతున్నారు. చాలాచోట్ల ముగ్గువెయ్యడమంటే సిగ్గుకూడా.

"ఏమోబాబూ! పదిమందీ తిరుగుతూ వుంటారు" అంటుంది పడుచుకోడలు. ఎవరైనా ముగ్గువేసి వచ్చినతర్వాత, ఎందుకో ఆవిడకే తెలియకుండా, ఏడెనిమిదిసార్లు వీధిగుమ్మంలోకి వెళ్లి కాసేపు నుంచుని తిరిగి వస్తూ వుంటుంది.

ఒకవేళ ఏబుద్ధిమంతురాలో వుండి ముగ్గు వేస్తానంటూ బయలుదేరినా, భర్తగారు "ఇప్పుడేంముగ్గు? దగ్గూపడిశం పడుతుంది. బయట ఎంత మంచుకురుస్తోందో తెలుసా" అని ఆపేస్తాడు.

"సంక్రాంతి నెలకూడా, ముగ్గు వేయకపోతే—" అని భార్య అంటే—

"పండగలకేం వస్తూ వుంటాయి, పోతూ వుంటాయి... మనబాగు మనం చూసుకోవాలి. అసలే అంతంతమాత్రం నువ్వు. ఇక ఆచారాలు కూడా పెట్టుకొన్నావంటే.. వెగ్గినట్లే..." అంటాడు.

"మరి ఆచారా లెక్కడికి పోతాయి? వాటిని వదిలితే ఎలా?" అని మెల్లగా ప్రశ్నిస్తుం దామె.

ఆచారాలు ఆరేసిన బట్టలు

"ఆచారాలు, చాకలి ఉతికి ఆరేసిన వస్త్రాల వంటివి. కొన్ని ఎండితే వాటిని మడతబెట్టి అవతల పెడుతూ వుంటాడు — మళ్లీ తడిపి ఆరగడుతూ వుంటాడు. అలాగే ఇవిన్నీ... వెనుకటివే వుండాలంటే ఎలా? — ఆరోజుల్లో మనుష్యులకున్న వోపికలు వేరు. ఈ రోజుల్లో వేరు...

"ఆరోజుల్లో వాళ్లకు తలమీద నీళ్లు గుమ్మరించుకొన్నా జలుబు చేసేదికాదు.. ఈరోజుల్లో నీళ్లు కాలితో తొక్కితే చటుక్కున జలుబు చేసుకొస్తోంది. ఆరోజుల్లో వాళ్లకి ఆలికి, ముగ్గులు పెట్టి, మోపెడు బట్టలు ఉతికి, బావినుంచి పది బిందెలు నీళ్లు తెస్తేగాని అన్నం అరిగేది కాదు...

"ఈ రోజుల్లో ఏంవుంది? తూర్పు దిక్కున సూర్యుడు పకపకలాడేటప్పటికే మనుష్యులు నకనకలాడిపోతున్నారు.. ఆ సూర్యుడే బారెడు పైకొచ్చేసరికి ఆకలితో బెకబెకలాడిపోతున్నారు...

"కనుక వెనుకటి ఆచారాల్ని పట్టుకొని జడకోలాటం వెయ్యడం మంచిదికాదు. మన ఓపిక కనుబట్టే ఆచారం.. ఉత్సాహాన్నిబట్టే ఆచారం.." అంటా డా భర్త.

"చాలాసేపు చెప్పారు— ఈపాటికి మీ అమ్మగారు ముగ్గువేసే వుంటారులెండి" అంటుం దామె.

నాదికానిది సోదిప్రపంచం

బస్తీల్లో చెప్పనే అక్కరలేదు. పనిమనుష్యుల మీద వదులుతారు బాధ్యతలన్నీ. వాళ్లు గుప్పిట్లో ముగ్గు గుమ్మంలో పారబోసి పారిపోతూవుంటారు. అవునుమరి, ఒకరి వాకిలిమీద ఇంకొరి కేం అభిమానం వుంటుంది! 'నాదికానిదంతా సోది ప్రపంచం' అన్నాడొక నవకవి.

పోతే ధనుర్మాసంరాగానే ఇళ్లగోడలు, వాకిలి గోడలు, పురులగోడలు, పశువుల పాకగోడలు— అన్నీ తవ్వుగోలలతో బెత్తెకలు వూడదీసి పోసేవారు. వాటికి ఒకసారి పూతపూసి ఆరనిచ్చేవారు కొన్నాళ్లు. మళ్లీ ఇంకో పూత.. మూడోపూత తర్వాత సున్నం కొట్టేవారు.

ఊరి చాకలివచ్చి అందరి ఇళ్లకూ సున్నం కొట్టి పోయేవాడు. ఆతగాడి ముఖాన ఆనెల రోజులు సున్నపు చినుకులు ఆరేవేకావు. సున్నపు కావిళ్లు వచ్చిపడుతుండేవి. వడ్లకు సరికి సరి అమ్ముకుపోతూ వుండేవారు. వాళ్లకు ఇంచుమించుగా సంవత్సరగ్రాసం వచ్చేది.

డబ్బాలో గచ్చకాయలు

ఇప్పుడు పల్లెటూళ్లల్లో మాత్రం మట్టిగోడ లెక్కడివి. అంతా సిమ్మెంటు మయం... ఆడవాళ్లు ముఖ్యంగా గోడలు సిమ్మెంటుచేయించే వరకు గొడవపెడుతూనే వుంటారు. చుట్టూ సిమ్మెంటు చేసేసుకొంటే — ఇంట్లోవాళ్లు డబ్బాలో గచ్చకాయలల్లే పడివుండవచ్చునని వారి భావం.

పైగా చాకిరీ తప్పుతుందని సంతోషం. పూర్వం వీధిగోడలకు, పురులకు 'చిలుకు' అంటూ వేసేవారు. పట్టీలు పెట్టించేవారు. నగంవరకూ జేగుర్లు పూసేవారు. అవన్నీ ఎంతో కళాభాయిష్టంగా, ఎంతో కలకలలాడుతూ వుండేవి.

ఇప్పుడు 'చిలుకు' పేరే చాలామందికి తెలియదు. వెనుకటికాలపు దంపతు లెప్పుడైనా హాస్యాల్లోకి దిగితే కొంతసేపైన తర్వాత భర్త "అయిందా చిలుకు వెయ్యడం" అని అడుగుతూ వుంటాడు. చిలుకు మాటల్లోనే వుందిగాని మధ్య గోడలమీద అదృశ్యమైంది.

ఇంగ్లీషు ప్రభుత్వం, ఇంగ్లీషు చదువూ వచ్చి, అదివరకున్న భారతీయసంస్కృతి సంతటినీ వెనక్కునెట్టినట్లు ఈ సిమ్మెంటు వచ్చి పాతకాలపు అలంకారాలను ఆడుక్కు లొక్కివేసింది.

పోతే గుమ్మాలకు పూర్తిగా జేగుర్లు పెట్టేవారు. ఆ రాళ్లు పోస్గ్గా ఆరగదీసి గిన్నెలకెత్తేవారు. అటుపైన గుమ్మాలు కడిగి పసుపు కుంకుమలు పెట్టేవారు.

పసుపంటే విసుగు.... కుంకమంటే కోపం

ఆదంతాపోయి వారినిష్ వచ్చివడింది. వాటితోపాటు రంగులు వెలిశాయి. పసుపంటే చాలామందికి విసుగు. కుంకుమంటే కోపం. ప్రతి ఇళ్లాలు "మరి రెండు డబ్బాలు వారినీసు రాసుకొన్నారా చీటీలో" అనడం మామూలైపోయింది. "పచ్చరంగూ, ఎర్రరంగూ కూడా వేసుకో—" అంటుంది.

నిజాని కిది రంగుల కాలం. రకరకాల రంగులూ కావాలి. అవైనా వెంటనెంటనే మారుస్తూ వుండాలి. అందులో ఇంకొక విచిత్రం — ఒక రంగులో ఒకరంగు కావాలి. ఆరెండిటికీ కలగలుపురంగులో మూడోరంగు పూలుపూలుగా రావాలి. నాలుగో రంగు నగిషీగా అమరాలి.

ఇలాటి రంగుల్లో పడిపోయింది మానవుల దృష్టి. హైయాలు, హైరంగులు అన్నీ అందులో వున్నాయని చాలామంది అభిప్రాయం. ఈ మెరుగులన్నీ ఆత్మలోనే వున్నాయి.. వాటికి మెరుగులు పెట్టడం నేర్చుకోవాలి.. అనే భావం నశించిపోయింది.

బొమ్మలరంగు మనుష్యులకు

ఇంగ్లీషు భాషలో "కలర్ ఫుల్" అనేమాట ఒకటి వుంది. అదేదో మనకూ అవసరమని, దాన్ని అలవరుచుకొంటే, ఎంత ఆనందమనీ, —చాలామంది లేనిపోని బాధ పడుతున్నారు. ఈ వ్యామోహంవల్లనే బొమ్మల రంగు మనుష్యులకూ, మనుష్యుల రంగు మనుష్యులకీ పోతోంది.

ఇంగ్లీషు చదువుకొన్న అమ్మాయి ఎవరైనా కనిపిస్తే—"ఆవిడ చీరా, రవికా, గాజులు 'మాచ్' కాలేదు, అందుకని 'పేచెన్సు' 'పేచెన్సు' వుంది ఆవిడ విగ్రహం" అని వెక్కిరిస్తారు.

ఒకావిడ 'మాచ్ అవడమంటే ఏమిటి' అని అడిగి "మాచంటే అదా! జట్టులా "బూచి" లాగా కత్తిరించుకొని, ఎలికలు కొట్టేసినట్టు రవికపైకి పోనిచ్చి, అనులేచిన వాళ్లకుమల్లే ఎత్తుమడమల చెప్పులతో, ఎగిరెగిరి నడుస్తుంటే — నువ్వు భారతజాతి స్త్రీలకు "మాచ్" అవుతావా? ముందామాట చెప్పమని గట్టిగా నిలవేసి అడిగింది.

దాంతో ఆ నాగరికయువతికి కోపం వచ్చి "క్రీస్తుకు పూర్వం స్త్రీ" అని ఎక్కిరించి వెళ్లిపోయిందిట.

—రావూరు



"ఈ చలిలో ముగ్గేంవేస్తావు? దగ్గూ, పడిశం పడుతుంది!

నాటకకళా సదస్సు

విద్యామంత్రిచే ఫెలోషిప్పుల ప్రదానం

హైదరాబాద్, డిసెంబరు 15 :— ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన జరుగుతున్న నాటక కళాగోష్ఠిలో నిన్న సాయంకాలం విద్యామంత్రి దిగువ నుదహరించిన వారికి ఫెలోషిప్‌లను ప్రసాదించారు: సంగీతంలో శ్రీయుతులు ద్వారం వెంకటస్వామినాయుడు, చిత్తూరు సుబ్రహ్మణ్యం, బాపురావు, చింతలపల్లి వెంకటరావు. నృత్యంలో: శ్రీ యం. సూర్యనారాయణ, శ్రీమతి సి. చినవెంకటరత్నం. నాటకంలో: శ్రీయుతులు స్థానం నరసింహరావు, బందా కనకలింగేశ్వరరావు, అద్దంకి శ్రీరామమూర్తి, పులిపాటి వెంకటేశ్వర్లు, గండికోట జోగినాథం. సినిమా ఆర్టిస్టులు: శ్రీయుతులు బి. యన్. రెడ్డి, రేలంగి వెంకట్రామయ్య.

శ్రీమతి పి. కన్నాంబ, శ్రీ చిత్తూరునాగయ్య శ్రీ ఆర్. అనంత కృష్ణశర్మ వీరు ముప్పురు హాజరుకాలేదు.

శ్రీ ఆర్.బి. రామకృష్ణంరాజు స్వాగతంచెప్పారు.

పాట్నా, డిసెంబరు 14 :— క్రిమినల్ న్యాయస్థానములలో జ్యూరీపద్ధతిని ఎత్తివేయాలని బీహారు ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

తాజా వార్తలు

అడిస అబాబానగర వీధులలో సంఘర్షణలు

లండన్, డిసెంబరు 15 :— ఇథియోపియారాజధాని ఆడిస్ అబాబానగర వీధులలో నేడు సంఘర్షణలు ప్రారంభమయినవని బ్రిటన్ ఉపవిదేశాంగమంత్రి ఎడ్వర్డ్ హీత్ నేడు కామన్సుసభలో ప్రకటించారు.

ఆడిస్‌అబాబాలోని బ్రిటిష్ రాయబారి తనకు ఈ వార్త అందచేశారని ఆయన అన్నారు.

• • •

న్యూయార్క్, డిసెంబరు 15 :— కాంగో మిత్రరాజ్య సమితిని అతిక్రమిస్తున్నదనీ, ఇది గతమంగళవారంనాడు కిటోనా సైనిక స్థావరం వద్ద జరిగిన సంఘటనలనుండి ప్రబలుతున్నదనీ, కాంగోలోని సమితి సెక్రటరీ జనరల్ ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాల్ కాంగో అధ్యక్షుడు కసావుబూకు వ్రాసిన లేఖలో తెలియజేశారు.

• • •

వాషింగ్టన్, డిసెంబరు 15 :— లావోస్‌లోని వౌన్ఓమ్ ప్రభుత్వాన్ని అమెరికా బలపరుస్తుందని అమెరికా విదేశాంగశాఖ కార్యాలయ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

ఈ ప్రభుత్వాన్ని దేశస్వేచ్ఛా స్వాతంత్ర్య ఐక్యతలను కాపాడేందుకు గాను లావోస్‌రాజు సవాంగ్ వత్తానా ఏర్పాటుచేశారు.

• • •

అల్జీర్స్, డిసెంబరు 15 :— గ్రేటర్ అల్జీర్స్‌లో పదిమంది కంటే ఎక్కువ గుమికూడరాదని ఫ్రెంచిసైనిక కేంద్ర కార్యాలయం నిషేధించింది. ఇవాళ అల్జీరియా స్వాతంత్ర్యం కోసం ముస్లింలు మరొక ప్రదర్శన జరిపిన అనంతరం ఈ ఉత్తర్వు జారీచేయబడింది.

• • •

మిత్రరాజ్య సమితి, డిసెంబరు 15 — స్వాతంత్ర్య ప్రదానానికి బదులుగా అల్జీరియాలో జరుగుతున్న హత్యా కాండను ప్రపంచం చూస్తూ వూరుకోనలేదని ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ ఆయన ప్రభుత్వం గుర్తించాలని, సమితిలో భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్ ఇవ్వాళ సమితి రాజకీయ సంఘంలో, అల్జీరియాస్వాతంత్ర్యం ఇవ్వాలనే ఆఫ్రో-ఏషియన్ తీర్మానంపై ప్రసంగిస్తూ అన్నారు.

• • •

నైరోబీ, డిసెంబరు 15 :— ఇథియోపియాలో పోరాటం జరుపుతున్న ఇరుపక్షాలమధ్య విభేదాలు పరిష్కరించుకున్నారని, పోరాటం సమసిపోగలదని, ఆశిస్తున్నారని తాజాగా అందిన వార్తలు తెలుపుతున్నవి.

• • •

ఖాట్మండ్, డిసెంబరు 15 :— నేపాలురాజు మహేంద్ర, అధికారాలను పూర్తిగ స్వీకరించిన తరువాత శ్రీ కోయిరాలాతో సహా మంత్రివర్గ సభ్యులు, కొందరు నేపాలీ కాంగ్రెసు సభ్యులు,కొందరు కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారని వెలువడిన వార్తలు అధికారికంగా ధ్రువపరచబడలేదు.

నైరోబీ, డిసెంబరు 15 :— ఇథియోపియా రాజధాని నగరం అయిన ఆడిస్ అబాబాలోని వీధులలో నేడు తీవ్రమయిన పోరాటం జరిగిందనీ, అందులో అనేకులు మరణించారనీ, ఇథియోపియన్ రేడియో వార్తలవలన తెలుస్తున్నది. ఈ వార్తలు కెన్యా రేడియో శ్రవణ కేంద్రంద్వారా జరుగుతున్నవి.

నూత్నప్రభుత్వం లక్ష్యాలు: యువరాజు ప్రకటన

యువరాజు తన ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నట్లు ఆడిస్ అబాబా రేడియో పేర్కొన్నది: "దారిద్ర్యంనుంచి, నిరంకుశ పరిపాలనసుంచి, అజ్ఞానాంధకారంనుంచి ఏనాడైనా విముక్తి లభించునోయా" అని ఇథియోపియా ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా నిరీక్షిస్తూ వచ్చారు. కాని వారి సహనానికి తగిన ప్రతిఫలం ఇంతవరకు లభించ లేదు.

కేవలం శుష్కవాగ్దానాలు తప్పించి అభివృద్ధి పథకాలన్నీ ఏమ్మకైనా అమలు పర్చబడలేదు. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఎంతో శీఘ్రగతిని అభివృద్ధిచెందుతుంటే ఇథియోపియా ఇంకా ఎక్కడో వెనుకబడిపోయి ఉండడం ప్రజలలో విసృహకు దారితీసి, వారి ఆశలన్నీ అంతరించిపోయాయి.

"ఈ పరిస్థితులలో నాదేశానికి నేను యథాశక్తి సేవచేయడానికి నిర్ణయించుకొన్నాను.

ఇథియోపియాలోని విదేశీయులకుగాని, విదేశ పెట్టుబడులకుగాని ఎటువంటి హాని కలిగించబడ"దని తర్వాత మరొక రేడియో ప్రకటనలో పేర్కొన బడినది.

భద్రాచలం, డిసెంబర్ 15 :— శ్రీ భద్రాచల శ్రీ సీతారామచంద్ర దేవస్థానం ధనుర్మాస—అధ్యయన మహోత్సవాలు నేటినుండి ప్రారంభమై ఈనెల 28 వరకు జరుగుతాయి.

తృతీయ ఫైనాన్స్ కమిషన్ సమావేశం

ఢిల్లీలో ప్రారంభం

ఢిల్లీ, డిసెంబరు 15 :— తృతీయ ఫైనాన్సు కమీషను నేడిక్కడ మొట్టమొదటి సమావేశం జరిపి, పని ప్రారంభించింది.

రెండవ ఫైనాన్సు కమీషను సిఫారసుల ఆధారంగా ఇంతవరకు కేంద్రంనుండి రాష్ట్రాలకు అందుతున్న రెవిన్యూవద్దతని ఈ సమావేశం సమీక్షిస్తుంది. ఈ విషయంలో యింతవరకు అనుసరిస్తున్న సూత్రాలను మార్చటం అవసరమేమోకూడా ఈ సమావేశం పరిశీలిస్తుంది. ప్రస్తుతం ఎక్సైజు సుంకాలు విధిస్తున్న వస్తువులలో కొన్నింటిని మినహాయించటం అవసరమేమో, కూడా ఈ సమావేశం పరిశీలిస్తుంది.

రాష్ట్రాల బడ్జెట్టుల స్థితిగతులను సరిశీలించి, ఆయా రాష్ట్రాల ఆర్థికావసరాలను కూడా ఫైనాన్సు కమీషను నిర్ణయిస్తుంది.

చక్రవర్తి సెలాసీ స్వదేశానికి ప్రయాణం

బ్రెజిల్ పర్యటన రద్దు

సావోపౌలో, డిసెంబర్ 15:— తన దేశంలో సైనిక విప్లవం చెలరేగిందన్న వార్తలు తెలియడంతో ప్రస్తుతం ఇక్కడ పర్యటన సాగిస్తున్న ఇథియోపియా చక్రవర్తి తన ఇతర కార్యక్రమాలన్నిటినీ రద్దుచేసికొని నిన్న అర్థరాత్రి హుటాహుటి స్వదేశానికి ప్రయాణమై వెళ్లారు. బ్రెజిల్ ప్రభుత్వఆహ్వానంపై చక్రవర్తి హెయిలీ సెలాసీ కొద్దిరోజులుగా ఇక్కడ పర్యటన సాగిస్తున్నారు. రేపటితో ఆయన పర్యటన ముగుస్తుంది.

తిరుగుబాటుకు సంబంధించిన తొలివార్తలు అందగానే చక్రవర్తి హెయిలీ సెలాసీ తన హోటల్ గదిలోనుంచి బైటకి రాకుండా ఇతర వివరాలకోసం నిరీక్షిస్తూ కొన్ని గంటలపాటు లోపలే ఉండిపోయారు. తర్వాత ఆయనవిమానాశ్రయానికి వెళ్లి తనకోసం సిద్ధంగా ఉన్న ఇథియోపియన్ విమానంలో స్వదేశానికి బైల్దేరి వెళ్లిపోయారు.

నైరోబీ, డిసెంబర్ 15:— తూర్పు ఆఫ్రికా దేశాలకు, ఇథియోపియాకు మధ్య రేడియో, టెలిఫోన్ సంబంధాలన్నీపూర్తిగా తెగిపోయినట్టు నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించబడిన వార్తలు తెలుపుతున్నవి.

నైరోబీలోని ఇథియోపియా రాయబారిని సైనిక తిరుగుబాటును గూర్చి ప్రశ్నించగా ఆవిషయానికి సంబంధించి తన కేమీ సమాచారం అందలేదనీ, అంతకుమించి ప్రస్తుతానికి తానేమీ మాట్లాడజాలననీ అన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, పవంబ 15:—

నేటి ఓపెనింగ్	32.35
నేటి క్లోజింగ్	32.38

బ్రిటిష్ రాణికి సరికొత్త కారు

బొంబాయి, డిసెంబరు 15:— బ్రిటిష్ రాణి ఎలిజబెత్ వచ్చేనెల ఢిల్లీలో గడిపే ఆరురోజులలోనూ ఆమె కొరకు ప్రత్యేకంగా వుపయోగించడానికై భారతప్రభుత్వం ఒక కొత్త మెర్సిడెస్-బెంజ్ కారును కొన్నట్లు తెలుస్తున్నది. ఈ కారు బుధవారం ఉదయం యూరపు నుంచి ఓడలో యిక్కడకు చేరింది. భారత ప్రభుత్వం కొరకై ఈకారు ప్రత్యేక శ్రద్ధతో, అత్యంత సుందరంగా తయారు చేయబడింది. నిమ్మాత్రం చప్పుడు కాకుండా, ప్రయాణం అతి సౌఖ్యవంతంగా వుండేందుకు తగిన ఏర్పాట్లు అన్నీ యిందులో అమర్చారు. ఇవాళో, రేపో దీన్ని ఢిల్లీకి పంపిస్తారు.

ఇండియా ఉద్యోగుల బృందం

స్వదేశానికి తిరిగిరాక

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— రంగూనులో సరిహద్దు సమస్యపై చర్చలు పరిసమాప్తం చేసుకొని, ఇండియా ఉద్యోగుల బృందం నిన్నరాత్రి స్వదేశానికి తిరిగి వచ్చింది.

శ్రీ జె. ఎస్. మెహతా ఇండియా బృందానికి నాయకత్వం వహించారు.

బెరుబారీవ్యవహారంపై పిటీషన్

సుప్రీంకోర్టుచే కొట్టివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 15 బొంబాయి, కూచ్‌బిహార్ ప్రాంతాలను పాకిస్థానులో చేర్చడానికి దోహదంచేసే రాజ్యాంగ సవరణబిల్లు రాజ్యాంగ సమ్మతం కాదని శ్రీ కృష్ణకుమార్ చటర్జీ దాఖలు పరుచుకున్న పిటీషనును అపరిపక్వదశలో దాఖలు చేయబడిన పిటీషనుగా భావిస్తూ, సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన బెంచివారు కొట్టివేశారు. భారత రాజ్యాంగాన్ని సవరించటం ద్వారా, ఇండో—పాక్ ఒడంబడికను కేంద్రప్రభుత్వం అమలుచేసే విషయంలో ఇంటిరిమ్‌స్టే ఉత్తర్వు నివ్వవలసిందిగా కోరుతూ, మరొకరు దాఖలుపరుచుకున్న పిటీషనునుకూడా సుప్రీంకోర్టు కొట్టివేసింది.

కాన్‌స్టిట్యూషను బెంచి నాయకుడు న్యాయమూర్తి శ్రీ ఎస్. జె. ఇమాం, పార్లమెంటు కార్యక్రమాలలో జోక్యం చేసుకునే అధికారం కోర్టుకు లేదనే అభిప్రాయాన్ని ప్రకటించారు.

వియంటైన్, డిసెంబరు 15 :— కెప్టెన్ కాంగ్‌లే కమ్యూనిస్టుపక్ష దళాలలో చాలాభాగం నేటి ఉదయం ఉత్తర వియంటైన్ ప్రాంతానికి ఉపసంహరించుకున్నాయి. అయినప్పటికీ వియంటైన్ నగరంలో ఇంకా సంఘర్షణ సాగుతూనే ఉన్నది. నేటి ఉదయం అనేకమంది ప్రజలు తండోపతండాలుగా సైకిళ్ళమీద, లారీలమీద, నగరాన్ని ఖాళీచేసి వెళ్ళారు.

సుభాస్‌చంద్రబోస్ కుమార్తె అనీతాబోస్

లావోస్‌లో పరిస్థితిపట్ల నెహ్రూ ఆందోళన

అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘాన్ని పునస్సమావేశపరచాలని సూచన

అల్జీరియా సమస్య పరిష్కారానికి స్వాతంత్ర్య ప్రదానం ఒక్కటే మార్గమని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— లావోస్‌లో అంతర్జాతీయ యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘాన్ని తిరిగి సమావేశపర్చవలసినదిగా బ్రిటన్, రష్యా ప్రభుత్వాలకు తను సూచించినట్టు ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

ఇండో చైనాలో యుద్ధ విరమణ సాధనకు లోగడ జెనీవాలో జరిగిన సమావేశానికి బ్రిటన్, రష్యాలు అధ్యక్షపదవి నిర్వహించిన విషయం పాఠకులకు విదితమే. అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం తిరిగి పనిచేసినట్లైతే లావోస్ పరిస్థితిని చక్కపర్చడానికి సహాయకారి కాగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

లావోస్‌లో ప్రస్తుత పరిస్థితిని గూర్చి మాట్లాడుతూ 'వాతావరణం అక్కడ పూర్తిగా వేడెక్కిపోయిందనీ, చెయ్యిదాటిపోయేటంత తీవ్ర పరిస్థితి ఏర్పడిందని శ్రీ నెహ్రూ అన్నారు.

లావోస్‌లో అమెరికన్ల జోక్యాన్ని గూర్చి ప్రశ్నించగా జెనీవాలో జరిగిన ఒప్పందం క్రింద కొంతమేరవరకు కొన్ని విషయాలను అనుసరించవచ్చుననీ, ఆ హద్దు దాటితే ఒడంబడికను ఉల్లంఘించినట్టు అవుతుందనీ శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని పునస్సమావేశపర్చాలన్న విషయాన్ని బ్రిటిష్,

(మిగతా 5 వ పేజీలో)

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల నిర్వహణ

లోకసభలో విమర్శకులకు శ్రీ మనూభాయ్‌షా సమాధానం

న్యూఢిల్లీ, డిశంబరు 14 :— ప్రభుత్వరంగంలోని పరిశ్రమల నిర్వహణ సక్రమంగా, సమర్థవంతంగా సాగుతున్నదని, ఆసియా, ఆఫ్రికాలోని వెనుకబడిన దేశాలలో ఇంత పెద్దఎత్తున ఏర్పాటుచేసిన పరిశ్రమలరంగంవా రెక్కడా లేరని కేంద్రపరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల నిర్వహణ విధానాన్ని సమర్థిస్తూ, పబ్లిక్ ఎకౌంట్స్‌కమిటీ, పార్లమెంటు పరిశీలన సంఘాల తనిఖీకి ఈ పరిశ్రమలు తట్టుకోగలిగినవని, ప్రైవేటురంగంలో ఒక్క పరిశ్రమకూడా ఇలాంటిపరీక్షలకు నిలబడలేదని శ్రీ మనూభాయ్‌షా అన్నారు. పబ్లిక్‌రంగంలోని పరిశ్రమల నిర్వహణపై జరిగినచర్చలో జోక్యం కలిగించుకొని ప్రసంగిస్తూ ఈ పరిశ్రమలపై పార్లమెంటు కంట్రోలు చాలవరకు ఉన్నదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పరిశ్రమలపై పార్లమెంటు కంట్రోలును మరింత విస్తృతంచేసే అవకాశం కలదని చెబుతూ, ఈ పరిశ్రమలలో ఏదో అరాజకం ప్రబలిందని వూహించుకోవడం పూర్తిగా తప్పు అన్నారు.

ప్రభుత్వ పరిశ్రమల నిర్వహణ విధానాలను సమన్వయ పరచాలని కృష్ణమీనన్ కమిటీ చేసిన సూచనలపై త్వరలోనే ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయాలు తీసికోగల దన్నారు. కృష్ణమీనన్ కమిటీ నివేదికను పరిశీలించడానికి ప్రభుత్వం నిశ్చయించిం దన్నారు.

ప్రభుత్వ రంగంపై చీటికిమాటికి విమర్శలు సాగించేవారికి హెచ్చరికచేస్తూ దేశంలో ప్రభుత్వ రంగం శాశ్వతంగా స్థిరపడిపోయిందని, ఒక ప్రణాళికనుండి మరొక ప్రణాళికనాటికి, ఒక సంవత్సరంనుండి మరొక సంవత్సరం నాటికి ప్రభుత్వ రంగం దినదినాభివృద్ధి గాంచగలదని శ్రీ మనూభాయ్‌షా స్పష్టం చేశారు. దేశంలో సోషలిస్టు సమాజ నిర్మాణానికి ప్రభుత్వరంగంలోని పరిశ్రమలు నిర్వహిస్తున్న పాత్రను ఎవరు కాదనడానికి వీలులేదన్నారు.

ప్రభుత్వ రంగంలోని ప్రతి పరిశ్రమ,ప్రాజెక్ట్ నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు కేంద్రప్రభుత్వం వేయికళ్లతో కనిపెట్టుకొని చూస్తున్నదని పరిశ్రమల మంత్రి అన్నారు.

పబ్లిక్ రంగంలోని వివిధ పరిశ్రమలకు ఒకే ఆర్థికవిధానాన్ని రూపొందించడానికి వీలుగా ఇప్పుడున్న నిబంధనలను సవరించాలని శ్రీ నషీర్ బరూచా చేసిన సూచనను ప్రస్తావించి, వివిధ పరిశ్రమల నిబంధనలను సమన్వయం చేయడం సాధ్యం కాదన్నారు.

అన్నిరంగాలలోని పరిశ్రమలకు ప్రభుత్వరంగం నాయకత్వంవహిస్తున్నదని కొద్దిమంది ప్రైవేట్ పారిశ్రామికవేత్తలు నాయకత్వ నిర్వహణకు తగరని శ్రీ మనూభాయ్‌షా స్పష్టంచేశారు. అన్ని రంగాలలోను దేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించాలంటే ప్రభుత్వపరిశ్రమల స్థాపనలో నాయకత్వం వహించడం తప్ప దన్నారు.

అంతకుముందు జరిగిన చర్చలో గణతంత్ర పరిషత్ సభ్యుడు శ్రీ మహంతి ప్రసంగిస్తూ ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల నిర్వహణ సంతృప్తికరంగా లేదన్నారు. ప్రణాళికలకు అవసరమైన పెట్టుబడుల సేకరణలో ప్రభుత్వ పరిశ్రమల తోడ్పాటు చాలతక్కువగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ ప్రసంగిస్తూ ప్రభుత్వరంగం పరిశ్రమలలో అరాజకం ప్రబలిం దన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలనుండి సత్ఫలితాలనుపొందే సమయంలోనే ఇలాంటి విమర్శలు రావడం విచారకర మన్నారు.

ఆంధ్రలో ఉక్కుఫ్యాక్టరీ అవకాశాలు

సాంకేతికసంఘం పరిశీలిస్తున్నదని లోకసభలో మంత్రి ప్రకటన

ఢిల్లీ, డిసెంబర్ 15: — రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం స్థాపించాలని ఆంధ్రప్రదేశ్ చేసిన ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం నియమించిన సాంకేతికసంఘం పరిశీలిస్తున్నదని ఉక్కు, గనులు, ఇంధనాలశాఖల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, సాంకేతిక ఆర్థిక సదుపాయాల మీద ఆధారపడి దక్షిణాదిని ఒక ఉక్కు కర్మాగారం స్థాపించడానికి అవకాశం కలదని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనను భారతప్రభుత్వం నియమించిన సాంకేతిక సంఘం పరిశీలిస్తున్నదని సింగరేణి కాలరీలనుండి బొగ్గు, ఇనుప, ఖనిజం మొదలగువాటిని ప్రయోగ కర్మాగారపరిశీలనార్థం 1961 ఫిబ్రవరిలోగా జాతీయ లోహ పరిశోధనశాలకు పంపవలసి వున్నదని ఈ ప్రయోగం వచ్చే సంవత్సరం మే నెలనాటికి పూర్తి కాగలదనికూడా మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనను తృతీయ ప్రణాళికలో చేర్చే అవకాశ మేమయినా ఉన్నదా అని డాక్టర్ (శ్రీమతి) అచ్చమాంబ ప్రశ్నించగా, ఈ ప్రతిపాదనపై సాంకేతిక సంఘం జరిపే సవివరమైన పరిశీలనపై ఆ విషయం ఆధారపడివుంటుందని సర్దార్ స్వరణ్‌సింగ్ చెప్పారు.

శ్రీమతి ఎలెన్ రాయ్ అంత్యక్రియలు

హత్యకేసు దర్యాప్తుకు ఢిల్లీ, లక్నో సి.ఐ.డి. ల ఆగమనం

డెహరాడూన్, డిసెంబరు15:— శ్రీ యం. యన్.రాయ్ భార్య శ్రీమతిఎలెన్ రాయ్‌కి నేడిక్కడ హిందూ సాంప్రదాయంప్రకారం యథావిధిగా అంత్య క్రియలుచేశారు. కీర్తిశేషుడైన శ్రీ యం. యన్.రాయ్ సహచరులు అభిమానులు, అనేకమందిరాడికల్‌హ్యూమనిస్టులు అంత్యక్రియలకు హాజరైనారు.

ఇదిఇలా ఉండగా ఆమె హత్య విషయంలో దర్యాప్తుకుడెహరాడూన్ పోలీసులకు సహాయం చేసే నిమిత్తం లక్నో, ఢిల్లీలనుంచి సి. ఐ. డి ఉద్యోగులు నేడిక్కడికి వచ్చారు. వారు శ్రీమతి రాయ్ హత్య విషయమై ఆమెకు అతిథిగా ఉన్న ఒక జర్మన్ విద్యార్థిని ప్రశ్నించారు. అయితే, ఆజర్మన్ విద్యార్థి హత్యజరిగిన సమయంలో హరిద్వారం వెళ్ళి ఉన్నాడు.

శ్రీమతిఎలెన్‌రాయ్ పొరుగిండ్లలో పనిచేసే ఇరువురు సేవకులను కూడా సి. ఐ. డి.ఉద్యోగులు ప్రశ్నించారు. శ్రీమతి ఎలెన్‌రాయ్ నిద్రించడానికి శయ్యాగారం లోనికి వెళ్ళడానికిముందు హంతకుడు ఆవిడపై దాడిచేసి వుండవచ్చునని పోలీసుల వూహాగానంద్వారా తెలుస్తున్నది.

రాత్రి చాలా ప్రొద్దుపోయేవరకు ఆమె గృహంలో అనేకమంది అతిథు లున్నారు.

ఆమెశయ్యామందిరంలో ప్రవేశించినప్పుడు హంతకుడు దాడిచేసి వుండవచ్చునని పోలీసులు వూహిస్తున్నారు.

లా కమిషన్ సిఫారసు

ఢిల్లీ, డిసెంబరు, 15 :— ఇండియాలోని క్రైస్తవుల వివాహాలకు, విడాకులకు సంబంధించిన ఒక సమగ్రమయిన కోడ్‌ను తయారు చేయాలని లా కమీషను 15 వ నివేదికలోతెలియచేసినదని న్యాయమంత్రి శ్రీ ఆశోక్ సేన్ నేడు లోక్‌సభలో నివేదికను సమర్పిస్తూ, వెల్లడి చేశారు.

పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ నిర్మాణం

హైదరాబాద్, డిసెంబరు 15 :— ఆంధ్రప్రదేశ్‌లోఏర్పాటు చేయనున్న పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషనుకు శ్రీ పి. బాసిరెడ్డి ఎం. ఎల్. ఎ. ను అధ్యక్షులుగా నియమించేందుకు రాష్ట్రప్రభుత్వంనిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఒక కోటిరూపాయల మూలధనంతో ఈ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషను స్థాపించబడుతున్నది. అవసరమయితే, ఆతరువాత యీ మూలధనం మూడు కోట్ల రూపాయలకు పెంచబడుతుంది.

ఈ కార్పొరేషను పరిశ్రమలను స్థాపించేందుకు పథకాలను తయారు చేయటం ప్రోత్సహించటంతో, పాటు ప్రయివేటు పెట్టుబడులతో కలసిగానీ లేక తానే స్వయంగా గానీ పరిశ్రమలను నెలకొల్పుతుంది.

పెట్టుబడులు పెట్టేవారిలో విశ్వాసం కలిగించి, ప్రయివేటు రంగంలో పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి అవసరమయిన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ సంస్థ ఉద్దేశించబడింది.

కార్పొరేషను డైరెక్టర్ల బోర్డులో పనిచేసేందుకు ఈక్రింది వ్యక్తులనుండి ప్రభుత్వం సమ్మతి పొందినట్లు తెలుస్తున్నది. వారు శ్రీ వి. రామకృష్ణ, (కె. సి. పి. లిమిటెడ్, ఉయ్యూరు), శ్రీ బి. ఎన్. నెహ్రూ (వజీర్‌సుల్తాన్ టుబాకో కంపెనీ), శ్రీ అనంతరామకృష్ణన్, (మద్రాసు), శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్ ఎం. ఎల్. ఎ., శ్రీ చర్మారాం (ఢిల్లీ), శ్రీ మద్ది సుదర్శనం, డా. హుస్సేన్‌జహీర్, గార్లు.

ఆర్థికశాఖ కార్యదర్శితోపాటు పరిశ్రమల శాఖ కార్యదర్శి పరిశ్రమల డైరెక్టరు కూడా ఎక్స్ అఫీషియో డైరెక్టర్లుగా ఉంటారు.

వీరుగాక, బోర్డుకు మరొక యిద్దరు సభ్యులను నియమించే అవకాశం ఉంది. ఈ కార్పొరేషను భారత కంపెనీల చట్టంక్రింద రిజిష్టరు చేయబడుతుంది.

మోటారు కార్మికుల బిల్లుకు లోకసభ సమ్మతి

పని గంటలు, విరామకాలం క్రమబద్ధం చేస్తున్న బిల్లుకు అన్నిపార్టీల ఆమోదం

ఢిల్లీ, డిసెంబర్ 15:— మోటారు రవాణా కార్మికుల పనిషరతులను క్రమబద్ధం చేసి వారి సంక్షేమానికి శ్రద్ధవహించే బిల్లును లోక్‌సభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ బిల్లు శాసనమయిన తరువాత జమ్మూ కాశ్మీరుతప్ప దేశంలోని రాష్ట్రాలన్నీ 1961డిసెంబరు 31 వ తేదీలోగా దీనిని అమలు పరచవలసివుంటుంది. 5 గురుకాని, అంతకంటే ఎక్కువకాని, కార్మికులుగల మోటారు రవాణా సంస్థలన్నింటికీ ఈ బిల్లు వర్తిస్తుంది.

ఈ బిల్లు కార్మికుల పనిగంటలను విశ్రాంతికాలాన్నీ నిర్ణయిస్తుంది. పర్యవేక్షక సిబ్బందికి, నిర్వహణ సిబ్బందికి ఈ బిల్లు వర్తించకుండా మినహాయించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికార మిస్తున్నది.

బిల్లుపై జరిగిన మూడు గంటల చర్చలో అన్ని పార్టీల సభ్యులు బిల్లును బలపరుస్తూ, ప్రసంగించారు. బిల్లును 5 గురికంటే తక్కువమంది కార్మికులుకల సంస్థలకుకూడా వర్తింపచేయాలనీ, పనిగంటలను 12 గంటలనుండి పదిన్నర గంటలకు తగ్గించాలనీ, సభ్యులు సూచించారు.

కొండప్రాంతాలలో పనిచేసే ఆపరేటర్లకు పనిగంటలు తగ్గించాలని కొందరు సభ్యులు సూచించారు.

కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబీద్‌ఆలీ చర్చకు సమాధానమిస్తూ, 5 గురికంటే తక్కువ కార్మికులున్న సంస్థలకుకూడా దీనిని వర్తింపచేయడానికి రాష్ట్రప్రభుత్వాలకు అధికార మున్నదని చెప్పారు.

12 గంటల పనికాలాన్ని జాగ్రత్తగా ఆలోచించిన మీదటనే నిర్ణయించటం జరిగిందని ఆయన సమర్థించారు.

ఈ బిల్లును శాసనం చేసిన తరువాత మోటారు రవాణాలో కేంద్ర శాసనాలక్రిందికి రానివారెవ్వరూ ఉండరని ఉపమంత్రి చెప్పారు.

విద్యార్థుల సమ్మె

[1 వ పేజీ తరువాయి]

ఆంధ్ర లయోలా కళాశాలకు ఇప్పుడు సెలవులు.

ఒంగోలులో

స్థానిక సి. ఎస్. ఆర్. శర్మ కళాశాలవిద్యార్థులు నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంత కళాశాల విద్యార్థుల సంఘం పిలుపుననుసరించి సమ్మె చేశారు.

గుడివాడలో

గుడివాడ, డిసెంబరు 15 :— ఇచ్చట అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో నేటినుండి ఆంధ్ర విశ్వవిద్యాలయములోని అన్ని అనుబంధ కళాశాలలతోపాటు శాంతియుత సమ్మెను విద్యార్థులు ప్రారంభించారు. ఈ సమ్మె సందర్భమున పురప్రముఖులు పలువురు తమ అభిప్రాయములను తంతిద్వారా వైస్‌ఛాన్సలరుకు తెలియ

స్థానిక శాసనసభ్యుడు శ్రీ అడుసుమిల్లి వెంకటసుబ్రహ్మణ్యం, వైస్‌ఛాన్సలర్‌కు విద్యార్థుల కోర్కెలు సమంజసముగా నున్నవనీ, వారి కోర్కెలను తీర్చవలసినదనీ తంతిద్వారా తెలియపరిచారు.

మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ కోగంటి రాజబాపయ్య ఆదేవిధంగా వైస్‌ఛాన్సలరుకు తంతి పంపారు.

స్థానిక అడ్వకేటు ఆంధ్ర యూనివర్సిటీ సెనేటరు, మునిసిపల్ కౌన్సిలర్, శ్రీ చెరుకూరి పిచ్చయ్య చౌదరి, స్థానిక కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు శ్రీ కఠారి సత్యనారాయణరావు, జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు గుళ్ళపల్లి గోపాలకృష్ణమూర్తి, స్థానిక కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ అట్లూరి సీతారామయ్యగార్లుకూడా విద్యార్థులపట్ల సానుభూతితెలుపుతూవైస్‌ఛాన్సలరుకు తంతులు పంపారు.

నర్సాపురంలో

నరసాపురం, డిసెంబరు 15:— ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థుల మహాసభ పిలుపును అనుసరించి నరసాపురం కాలేజీ విద్యార్థులు 500 మందిలో475 మంది సమ్మెలో పాల్గొన్నట్లు నరసాపురం కాలేజీ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ సి.హెచ్.సత్యనారాయణగారు తెలుపుతున్నారు.

కాకినాడలో

ఆంధ్రవిశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలలో విద్యార్థిసంఘం పిలుపును అనుసరించి నేటి ఉదయంనుండి కాకినాడ కాలేజీ విద్యార్థులు సమ్మె ప్రారంభించారు.

గుంటూరు — అమరావతి రోడ్డుపై బ్రిడ్జి

ప్రభుత్వ ఋణానికి గుంటూరు పురపాలక సంఘ అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబరు 15:— గుంటూరు—అమరావతిరోడ్డుపైన వోవర్ బ్రిడ్జి నిర్మించేందుకుగాను రోడ్ల నిర్మాణశాఖకు ఈసంవత్సరంచెల్లించటానికిరు.1,68,197 లు ఋణాన్ని ఇవ్వవలసిందిగా గుంటూరు మునిసిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

నేపాలు మంత్రివర్గం అరెస్టు

[1 వ పేజీ తరువాయి]

అయోద్యోగులు ధృవపరిచారు. నేపాల్ రాయబారి లెఫ్టినెంట్ జెనరల్ దమన్ పి. టి.ఐ. విలేఖరితో ఈవివరాలు తెలియ జేశారు.

శ్రీ కోయిరాలా మంత్రివర్గాన్ని రద్దు చేయడంలో నేపాల్‌రాజు గైకొన్నచర్య ప్రజల కోరికపై గైకొన్న చర్యే. కోయిరాలా పరిపాలన వల్ల ప్రజాందోళన హెచ్చింది. కొద్ది రోజుల క్రితం శ్రీ మహేంద్ర నేపాల్‌లో ఉన్నప్పుడు,కోయిరాలా ప్రభుత్వాన్ని రద్దు పరచ వలసిందిగా అనేకమంది ప్రజలు ఆయన్ను కోరారు.

నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకుంటూ ఉన్నదని, అవినీతి హెచ్చు పెరిగిపోయిందనీ, ప్రజలు ఆయనతో మొరపెట్టు కొన్నారు. ఎన్నికలద్వారా ఏర్పాటు చేయబడిన ప్రభుత్వాన్ని రద్దు చేయడం సాధ్యపడదని నేపాల్‌రాజు ప్రజలకు నచ్చచెప్పడానికి యత్నించారు.. కాని ప్రజలు తమ పట్టును వీడకపోవడంవల్ల ఆయన ఈచర్య తీసుకోక తప్పలేదు.

శ్రీ కోయిరాలా ప్రభుత్వంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువ కావడం కూడా ఈచర్యకు ఒక కారణమని నేపాల్ రాయబారి అన్నారు.

ఉద్యోగులు, పౌరులు తమ విధులను విశ్వాసయుతంగా నిర్వర్తించాలని నేపాలురాజు తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఖాట్మండూకు టెలిఫోను సంబంధాలు త్రెంచివేయబడ్డాయి.

అమెరికా అట్లాస్ రాకెట్

రోదసిలో ప్రయోగించగానే విఫలమైనవైనం

కేప్‌కానవెరాల్, ఫ్లోరిడా, డిసెంబరు 15:— అమెరికా నేడు రోదసిలోకి ప్రయోగించిన బ్రహ్మాండమయిన ఒక అట్లాస్‌రాకెట్ ప్రయోగించిన కొద్ది సేపులోనే బద్దలైపోయింది. చంద్రమండలాన్నిచేరుకోవడానికి అమెరికా ప్రయోగించిన కృత్రిమోపగ్రహాలలో ఇది ఆరవది.

లుముంబా పక్షం అధికారులచే సైనిక సమీకరణ

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 15 :— స్టాన్లీ విల్లీలోని శ్రీ లుముంబా పక్షం అధికారులు,కర్నల్ మొబుటూ దండ యాత్రనునెదుర్కొనడం కోసం సైన్యాలను ఆయత్తంచేస్తున్నారు. నేడు 1300 మంది పౌరులను సైన్యంలోచేర్చుకున్నట్లు వార్తలవల్ల తెలుస్తున్నది,

నాయకుల చర్చలు

(1 వ పేజీ తరువాయి)

కంగా చర్చకు వచ్చిందని అయితే, అది కాంగ్రెసు శాసనసభాపక్షం నాయకునికి సంబంధించినసమస్య కనుక శ్రీ సంజీవరెడ్డి ఆ చర్చలో ఆసక్తి చూపలేదని తెలుస్తున్నది.

యూనిటీఫ్రంటు నాయకులు మంత్రిపదవుల కోసం ఎదురుచూస్తున్నారన్న ఆరోపణను ఫ్రంట్ ప్రతినిధి ఒకరు ఖండించారు. ఫ్రంటువారిలో మంత్రి పదవులను ఆశిస్తున్న వారు పదిమంది వున్నా రని మంత్రివర్గపక్షం చేస్తున్న ఆరోపణ చాలా అసమంజసంగా ఉన్నదని మంత్రివర్గంలో ఎవరికీ ఆసక్తి లేనేలేదనీ కూడా ఈ ప్రతినిధి అన్నారు. కాంగ్రెసు శాసనసభాపక్షం నాయకుడు మంత్రివర్గాన్ని విస్తరింపదలిస్తే, రెండువర్గాలకు ప్రస్తుతం కల బలాబలాలను దృష్టిలో ఉంచుకొనాలనీ పార్లమెంటరీబోర్డుతో సంప్రదించిందని అనుమతితో ఈ విషయాన్ని పరిష్కరించాలనికూడా ఫ్రంటుప్రతినిధి అన్నారు.

మంత్రివర్గ విస్తరణను గురించి మాటాడే కాలం దాటిపోయిందని, కూడా ఈ ప్రతినిధి అన్నారు. ఇక యిప్పుడు పార్టీలోగల బలాబలాల ప్రాతిపదికపై మంత్రివర్గం విషయమునర్నిర్మాణం కావాలని, దానివలన మంత్రివర్గం పునర్నిర్మాణం కూడా అవసరం కావచ్చుననీ, కూడా ఈ వర్గం వారు అంటున్నారు.

మంత్రివర్గ విస్తరణ ఎలావున్నా, వానిలో ఫ్రంటుకు ఆసక్తి లేదనీ, శాసనసభాపక్షం కార్యవర్గాన్ని కేవలం ఒక్క వర్గంవారితో నింపివేసిన దాన్ని గురించి మాత్రమే ఇప్పుడు ఫ్రంటు ఆలోచిస్తున్నదనీ,తెలుస్తున్నది.ఈ కార్యవర్గ నిర్మాణం, మాస్తే, మంత్రివర్గపక్షంలో హృదయపరివర్తన అనేది ఏమాత్రం లేదని స్పష్టమవుతున్నదనీ, ప్రదేశ్ కార్యదర్శులకు అధ్యక్షుడు పనులను విభజించిన తీరుకూడా దీనినే స్పష్టం చేస్తున్నదని ఫ్రంటు వర్గంవారు వ్యాఖ్యానించారు.

పార్టీ వ్యవహారాలను శ్రీ వి. బి. రాజు, డాక్టర్ చెన్నారెడ్డి గారలతో శ్రీ వల్లభరాజు చర్చించగలరని పార్టీలోని వివాదాన్ని నహేతుక దృక్పథంతో పరిష్కరించగలరనీ తెలుస్తున్నది. అయితే యిది నిజమయిన హృదయ పరివర్తనకు ఎంతవరకు దారితీస్తుందో వేచిచూడాలని ఫ్రంటు ప్రతినిధి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డికి స్వాగత మివ్వడానికి విమానాశ్రయంలో హాజరైనవారిలో శ్రీయుతులు జె. వి. నరసింగరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎం. ఆర్. అప్పారావు, సూర్యచంద్రరావు, మీర్ అహమ్మద్ ఆలీఖాన్, ఇంకా పలువురు కాంగ్రెసు వారు ఉన్నారు.

రంగూన్, డిసెంబరు 15 :— బర్మా ప్రధాని ఉనూ రాజకీయ రంగంనుంచి నిష్క్రమించి బౌద్ధ భిక్షువై సన్యాస స్వీకారం చేయాలని వాంఛిస్తున్నారని రవాణా మంత్రి శ్రీ బాహ్‌యీఆంగ్ తెలుపుతున్నారు. శ్రీ ఉనూ ఐహిక వ్యవహారాలనుంచి విరమించుకోవాలని వాంఛిస్తున్నారని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్ కౌన్సిల్ సమావేశం నిరవధికంగా వాయిదా

కలకత్తా, డిసెంబరు 15 :— పశ్చిమ బెంగాల్ కౌన్సిలు చైర్మను డాక్టర్ సునీత్ కుమార్ చటర్జీ నేడు సభలోకి రాగానే కార్యక్రమం ఏమీ చూడకుండా సభ ఉద్రిక్తత కారణంగా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

నేటి కార్యక్రమంలో 1962 సంవత్సరపు స్వాధీనప్రాంతాల బిల్లుపై తీర్మానాలు, బెరుబారిపై చర్చకూడా ఉన్నవి.

బెరుబారీని పాకిస్తాన్‌కు బదిలీచేసే విషయంపై నేడు సభ ప్రారంభమయ్యేవరకు కూడా లాబీలో ఉద్రేకపూరితమైన చర్చలు జరుగుతూనే వున్నవి.

నేడు సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చోవటం సరిగా పూర్తికాకముందే చైర్మన్ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

వియంటైన్ విమానాశ్రయం

జనరల్ ఫౌమీనోసావన్ దళాల స్వాధీనం

బాంకాక్, డిసెంబరు 15 :— జనరల్ ఫౌమీనోసావన్ సేనలు నిన్నరాత్రి వియంటైన్ విమానాశ్రయాన్ని స్వాధీనపరుచుకున్నవని థాయ్ రక్షణమంత్రి జనరల్ థానై కిట్టికాఛోరన్ నేడు ప్రకటించారు.

కుష్ఠు సమస్త మహావ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంధేరఘురామ గుప్త
అమరజ్యోతి ప్రొడక్ట్సు

గరీబ్ — ఏది మంచిది?



కొందరు స్థానిక రౌడీలు చాలా సేపుగా ఇక్కడ కూర్చున్నారు—వాళ్లు వెళ్లటంలేదు.

వారికి బాధకలిగేట్టుచేయటంవల్ల లాభంలేదు — కొంచెం జాగ్రత్త వహించు.

మన పోలీసుమిత్రులను కొందరిని ఇక్కడికి రమ్మని ఎందుకు పిలువకూడదు.

ఆ తరువాత వారిని వదిలించుకోవటంకూడా కష్టమే.

తలనొప్పా ? ఒళ్లు నొప్పులా ?

ఒంట్లో బాగుండ లేదా ?

'ఆస్ప్రో'వాడి పూర్తి స్వస్థతను పొందండి

మీకు 'ఆస్ప్రో' మాత్రమే కావలెను —

ఎందుకంటే, 'ఆస్ప్రో' రెండు మాత్రలలో పూర్తి పరిమాణములో చాల శక్తివంతముగా సురక్షితముగా జ్వరమును తగ్గించుటలో ప్రపంచమంతటా గుర్తించబడిన ఔషధములు కలవు.

కొన్ని వందల సంవత్సరముల నుండి పేరొంది, నమ్మికగల యీ శుద్ధమైన ఆధునిక ఔషధము మీకు 'ఆస్ప్రో'లో లభించును.

'ఆస్ప్రో'ను నమ్ముటకు నిదర్శనము
ప్రపంచమంతటా లక్షలాది జారపడే ప్రజలకు తప్పకుండా, సురక్షితముగా విముక్తి కలిగించుటకు ప్రతి రోజు డాక్టరులు సర్వుల 'ఆస్ప్రో'తో గల యీ చురుకైన ఔషధమును వాడుచున్నారు.

నికొలాస్‌వారి తయారు



'ఆస్ప్రో' సేవించండి
మరల నిజముగా స్వస్థత పొందండి

A.S.100 TEL. భారతదేశములో ఏకైక డిస్ట్రిబ్యూటర్లు : ప్యారీ & కంపెనీ లిమిటెడ్

వీచెను మనోహర మలయమారుతం!
చాటెను నారీ నీ సుందర రూపం!

శ్రీ సౌందర్యమైన వదనగా తుంటుంది అనే చర్మము సొగసుగా మండవలెను, అని సినిమా తార పద్మిని ప్రియదర్శినికి తెలియును. అమె ఇలా చెప్పుచున్నది, "అందుకే సౌమ్యమైన లక్స్‌యుండు నాకు ధృఢవమ్మకం, దాని మీగరవంతే నురగ నా చర్మమును మృదువుగాను, మెరయుచుండుటల్లున్న వేందుచున్నది."
మీరుకూడా ఎక్కువ సౌందర్యముగా ప్రకాశించండి ... లక్స్‌వాడుటవల్ల!

LUX TOILET SOAP

సినిమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు

పద్మిని ప్రియ దర్శిని
ఎ.కె. ప్రొడక్షన్స్ వారి : "సహోదరి" చిత్రంలో తార
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

LTS.48-X29 TL

సిరా సులభంగా కారుతుంది

వేదవ్యాస మహర్షి మహాభారతం రచించిన తరువాత తన మహాకావ్యాన్ని వ్రాయగల సమర్థుడైన లేఖకునికోసం అన్వేషించాడు. ఇంతటి బృహత్కార్యాన్ని నిర్వహించేందుకు ఎవరూ ముందుకు సాహసించలేదు. చివరకు పార్వతీ తనయుడు గణేశుడు తాను వ్రాస్తా నన్నాడు. అయితే, తన ఘంటం ఒక్క రెప్పపాటు కాలంకూడా ఆగకుండా నిరాఘాటంగా సాగిపోయేట్లు ఉండాలని ఆయన ఒక షరతు విధించాడు.

నేటి లేఖకులుకూడ తమ కలాల వేగానికి ఏమాత్రం అంతరాయం కలుగకూడదని కోరుతారు. సులేఖసిరా అవిచ్ఛిన్నంగా కారుతుందికనకనే అది విశిష్టస్థానము ఆక్రమించుకొని సర్వజనాదరణ పొందింది.



సులేఖవర్క్స్ లిమిటెడ్
కలకత్తా - ఢిల్లీ - బొంబాయి - మదరాసు.

ప్రణాళికా సంఘాన్ని రద్దు చేయవలసిన ఆవశ్యకత

ప్రొఫెసర్ రంగా ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెంబరు 14—

రాష్ట్రాల నిర్ణయహక్కులను ప్రణాళికాసంఘం జాతీయ అభివృద్ధి మండలులు బలహీనపరుస్తున్నవని స్వతంత్రపార్టీ నాయకులు ప్రొఫెసర్ రంగా నేడు యిక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ విమర్శించారు.

రాజ్యాంగ సూత్రాలకువిలవున్న ప్రణాళికా సంఘం జాతీయ అభివృద్ధి మండలుల నిర్మాణాన్ని రద్దు చేయవలసిన తరుణం ఆసన్నమయినదో లేదో దేశంలో ఉన్న రాజకీయ వేత్తలు రాజ్యాంగ నిపుణులు ఆలోచించవలసి వుంటుందని ప్రొఫెసరు రంగా పేర్కొన్నారు.

దురదృష్టవశాత్తూ ప్రస్తుతం రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ ఒకేపార్టీ అధికారంలో ఉండటంవల్ల రాష్ట్ర ముఖ్యమంత్రులు జాతీయ మండలి సమావేశాలలో ప్రధాని సరసను కూర్చుని తమ రాష్ట్రాల అభివృద్ధికై వినియోగించుకోగల హక్కు, అధికారాలను సరిగావినియోగించుకో జాలకపోతున్నారని ఆయన అన్నారు. ప్రణాళికా సంఘాన్ని ప్రధాని రాష్ట్ర ప్రభుత్వాలపై యథేచ్ఛగా అధికారం చలాయించేటట్లుగా వారు అనుమతిస్తున్నారని శ్రీ రంగా పేర్కొన్నారు.



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ సబ్బు పిచ్చిరెడ్డి, పాములపహాడు	30—00
శ్రీ యస్. వెంకటేశ్వరరావు, పేటపాలెం	10—00
డాక్టరు సుజ్ఞానం జగన్నాయకులు, తెలదేవరపల్లి	10—00
శ్రీ గంగపల్లి పిచ్చయ్య, తెలదేవరపల్లి	10—00
శ్రీ గ్రంధి సూర్యనారాయణ, మండపేట	6—60
శ్రీ మదాలి చెంచయ్య, విజయవాడ	5—01
శ్రీ డాక్టరు క్రోవి శేషాచలపతిరావు, గుంటూరు	5—00
శ్రీ ఎ. తాండవమూర్తి, అప్పాపురం	5—00
శ్రీ బి. హనుమన్న, కేమవరం	5—00
శ్రీ బోమిన భూమారావు, ఇప్పాపల్లి	5—00
శ్రీ బేతు నరసింహస్వామి, గణపవరం	5—00
శ్రీ పోతూరి హనుమంతరావు, బింకలకూరపాడు	5—00
శ్రీ మాదల సత్యనారాయణ, ఈపూరుపాలెం	5—00
శ్రీ యం. రామచంద్రరావు, ఖమ్మం	5—00
శ్రీ సి. హెచ్. శ్రీరామచంద్రమూర్తి, వరంగల్	5—00
శ్రీమతి ఉప్పులూరి జ్ఞానప్రసూనాంబ, రేపల్లె	5—00
శ్రీ గోలి నాగముని, మంగళగిరి	5—00
శ్రీ వరినేడి వెంకట్రామయ్య అండ్ వారిభార్య, నాగభూషణం, పూళ్ళ	5—00

రూ. 3—00 విరాళ మిచ్చినవారు : యం. విష్ణుమూర్తి.

రూ. 2—00 విరాళ మిచ్చినవారు : డాక్టరు పి. రామారావు, టి. వెంకటేశ్వరరావు.

రూ. 1—00 విరాళ మిచ్చినవారు : టి. రాఘవరెడ్డి, అత్తోం లక్ష్మణమూర్తి.

కొలవన సీతారామయ్య	0—25
పొట్నూరి వెంకటప్పయ్య	1—10
నిన్నటివరకు వసూలయిన మొత్తం :	1,29,860—83
వెరశి :	1,30,002—79

'గ్రామ స్వరాజ్య' లక్ష్యసాధన

ఆచార్యభావే ఉద్బోధ

వారణాసి, డిసెంబరు 13:—

'గ్రామస్వరాజ్య' లక్ష్యాన్ని సాధించేవరకు తన పాదయాత్ర కొనసాగుతుందని ఆచార్యవినోబాభావే నేటి సాయంత్రం యిక్కడకు 15 మైళ్ళ దూరంలోగల సేవాపురిలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

"గ్రామస్వరాజ్యం మన జన్మహక్కు. ఇది కొత్త నినాదంకాదు. స్వాతంత్ర్యఉద్యమంలో యిది ఒక భాగం. దీన్ని మనం సాధించి తీరాలి" అని ఆచార్య భావే అన్నారు. ఆయన యింకా యిలా పేర్కొన్నారు :

"ఇండియా యీనాడు బానిసగ్రామాలతో కూడిన స్వతంత్రదేశం. గ్రామస్వరాజ్యం నెలకొల్పబడి ప్రతిగ్రామమూ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను పరిపూర్ణంగా అనుభవించిననాడే స్వరాజ్యం సిద్ధించినట్లవుతుంది. గ్రామాలకు లాభదాయకమైన సరియైన ప్రణాళికలను, కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం యింతవరకూ రూపొందించలేకపోయింది. గ్రామీణులు తమ ప్రణాళికలను తామే రూపొందించుకొనేస్థితికి యింకా రాకపోవడంవలన లోపభూయిష్టమైన పరిపాలనయే ప్రణాళికలను గ్రామాలపై రుద్దటం జరుగుతున్నది. అందుచేత గ్రామాల సమస్యలను పరిష్కరించడానికి, అభివృద్ధి పథకాలను అమలు జరపడానికి ప్రభుత్వంపై ఆధారపడియుండే బానిస మనస్తత్వాన్ని అధిగమించాలి."

తృతీయప్రణాళికలో గృహనిర్మాణ పథకాలు

రు. 140 కోట్లవరకు కేటాయించవచ్చునట

న్యూఢిల్లీ, డిసెంబరు 14:—

తృతీయ ప్రణాళిక కాలంలో గృహనిర్మాణ పథకాలకు 140 నుండి 144 కోట్ల రూపాయల మేరకు ఏర్పాటుచేసే కేటాయించడం జరుగుతుందని కేంద్ర గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి నిన్న వెల్లడిచేశారు. పార్లమెంటు సభ్యుల సలహాసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, పట్టణ పునర్నిర్మాణ పథకాలకు, రాష్ట్రాలకు అప్పులను యివ్వడానికి అదనంగా 3.49 కోట్ల రూపాయలను కేటాయించబడుతుందన్నారు.

ప్రథమ, ద్వితీయ ప్రణాళికల కాలంలో గృహ నిర్మాణ పథకాల నిమిత్తం 122.50 కోట్ల రూపాయలను కేటాయించారు. పారిశ్రామిక గృహనిర్మాణ పథకాలకు తృతీయ ప్రణాళికలో 30 కోట్ల రూపాయల మేరకు కేటాయించవచ్చునని ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌కు పశువుల తరలింపు

భారతప్రభుత్వం అనుమతి

న్యూఢిల్లీ, డిశంబర్ 15 :—

ఇటీవల తుఫాను బీభత్సం వలన దెబ్బతిన్న తూర్పు పాకిస్తాన్ ప్రాంతానికి పశ్చిమ పాకిస్తాన్‌నుంచి భారత భూభాగం గుండా 10,000 పశువులను తరలించేందుకు భారత ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి అనుమతి యిచ్చింది. 15 ప్రత్యేక రైళ్లలో యీ పశువులు తరలించ బడతాయి.

పూళ్లలో వయోజన పాఠశాల

పూళ్ల, డిసెంబర్ 15 :—

ఏలూరు తాలూకా భీమడోలు పంచాయితీ సమితి ప్రెసిడెంటు శ్రీ వట్టి బంగారయ్యగారు సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. బాలకృష్ణగారు పూళ్ల 6 వ వార్డులో ఒక వయోజన పాఠశాల పూళ్ల హరిజనవాడలో మధ్యాహ్నపు భోజనం ఏర్పాట్లు ఇటీవల చేశారు.

రేడియో

శుక్రవారం, డిశంబరు 17
శక. 1882 మార్గశిర 26

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్: ఆండాళ్ తిరుప్పావై, కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 లలిత్ సంగీత్ మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—30 లలిత్ సంగీత్: బి. ఇందిర, 1—50 తె. వా., 2—00 సితార్, సరోద్, 2—10 ఉ. వా., 3—20 వాతావరణ సూచన, 3—45 బాలానందం, చిన్నపిల్లల కార్యక్రమము. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 'సురవాణి', 7—00 తె. వా., 7—15 జో ఉక్కా కలమ్: కె. ఎస్. జేన్, 7—30 విజయవాడ వలె, 7—40 పుస్తక సమీక్ష (ఉర్దూ), 7—50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—40 విరామ సంగీతం, 8—45 నేటి ప్రసంగము, 8—55 విరామ సంగీతం, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, తిరువిడమరుదూర్ పి. ఎస్. వీరుస్వామిపిళ్ళై: నాదస్వరం (ఢిల్లీనుండిరిలే), 11—00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 10—25 హైదరాబాద్ ఎ వలె, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2—20 హైదరాబాద్ ఎ వలె, 3—20 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 7—40 ప్రాదేశిక సుగమ్ సంగీత్, 7—50 హైదరాబాద్ ఎ వలె, 9—15 విజయవాడ వలె, 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 తిరుప్పావై: ఎమ్. బాలమురళీకృష్ణ, సుప్రభాతం: ఎస్. గోపాలరత్నం, 6—40 భక్తిరంజని: శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, 7—00 తె. వా., 7—15 బి. హెచ్. కనకదుర్గాంబ: వీణ, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1—00 'వనితావాణి', 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 సంగీత శిక్షణ, 2—20 బొమ్మరిల్లు 3—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 కాశ్మీర్‌లో హాకా విహారం, ప్రసంగము జి. కామరాజు, 7—40 ఫిల్మ్ సంగీతం, 8—00 బి. హెచ్. కనకదుర్గాంబ: వీణ, 8—40 లలిత సంగీతం, 9—00 ఆం. వా., 9—15 మాణిక్య వాచకం నాటిక రచన: విరజమూరి శివరామరావు, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, తిరువిడమరుదూర్ పి. ఎస్. వీరుస్వామిపిళ్ళై: నాదస్వరం (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 వాద్యమాధురి: చంద్రోదయం, ప్రత్యేక వాద్య సమ్మేళన కార్యక్రమం, కూర్పు: ఎ. నరాయణ అయ్యర్, 7—45 'రేడియో సెయిదిమలర్', వార్తావాహిని (తమిళము), 8—00 మధురగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 3—20 వాజద్య సంగీతం, 4—45 వాతావరణ సూచన. సాయంత్రం : 5—30 మీనా మణి, 7—15 త. వా., 7—30 వి. జయలక్ష్మి, 8—00 నృత్యమధురయ వీణ, 8—40 వాద్య సంగీతం, 8—45 వాద్య గోష్ఠి, 9—00 సంగీతామృతం, సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం, విమానతిప్పే — శహన (రూపకం), మామవమీనాక్షి— వరాళి మిశ్రచాపు), గట్టిగాను—బేగడ (ఆది), 9—15 మధుర సంగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, తిరువిడమరుదూర్ పి. ఎస్ వీరుస్వామిపిళ్ళై— నాదస్వరం, (ఢిల్లీనుండిరిలే) 11—00వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 'సుప్రభాతమ్', సంస్కృత కార్యక్రమము, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా., మధ్యాహ్నం 1—00 కదంబం, 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, 2 — 10 'ముత్తుక్కువియల్' పిల్లల కార్యక్రమము (తమిళము), సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—15 కార్యక్రమ వివరణ (తమిళము), 6—20 ఈరోడ్ ఎస్. ఆర్. విశ్వనాథ అయ్యర్: వయొలిన్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—00 మద్రాస్ ఎ వలె 8—30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

'తిరుప్పావై' ప్రసారం

విజయవాడ, డిశంబరు 15 :—

ఆండాళ్ రచించిన తిరుప్పావై కీర్తనలు ధనుర్మాసంలో తమిళ, తెలుగు భాషలలో డిశంబరు 16 నుండి ప్రతిరోజూ ఉదయం 6—35 గంటలకు ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి ప్రసారం చేస్తారు. ఈ కీర్తనలు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, కుమారి శ్రీరంగంగోపాలరత్నంగార్లు గానంచేస్తారు.

రాయలసీమలో క్షామ నివారణకు చర్యలు

పథకాలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని లోకసభలో శ్రీ కృష్ణప్ప ప్రకటన

ఢిల్లీ, డిసెంబర్ 15: —

రాయలసీమలో క్షామానికి గురయే ప్రాంతాలలో తీసుకోవలసిన శాశ్వతక్షామ నివారణ చర్యలకు సంబంధించిన పథకాలను పంపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని కేంద్ర వ్యవసాయశాఖా ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈరోజున లోక్‌సభలో శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ కృష్ణప్ప సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో ఆ ప్రాంతంలోని క్షామానికి గురైన ప్రదేశాలలో పర్యటించామన్నారు. నివారణ పనులను కేంద్ర ప్రభుత్వం సహాయంతో నిర్వహిస్తూనే, ఇతర చర్యలు కూడా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించడం జరిగిందన్నారు. శాశ్వత ప్రయోజనాన్ని సమకూర్చే మైనర్ ఇరిగేషన్ పనులకు ప్రథమస్థానం ఇవ్వాలన్నారు. మెట్టప్రాంతాలను పరిశీలించి, అక్కడ ఏయే పంటలు పండగలవో నిర్ణయించడానికి ఒక పథకం రూపొందించామన్నారు.

అనావృష్టికి గురైన ప్రాంతాలలో అదనంగా చిన్న నీటివనర్ల స్కీముల అమలుకుగాను అదనంగా ఒక కోటి రూపాయలు ఖర్చు చేయాలనుకొంటున్నామని, ఈ మొత్తంతో అమలు పర్చవలసిన కొన్ని శాశ్వత చర్యలను సూచించే పనిని ఒక నిపుణునికి అప్పగించడం జరిగిందనీ అన్నారు.

దెబ్బతిన్న ప్రాంతాలకు యాభై వేల టన్నుల బియ్యం, ఇరవై వేల టన్నుల గోధుమలు పంపడానికి కూడా కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు.

శ్రీ విశ్వనాధరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ కృష్ణప్ప లిఫ్టుఇరిగేషన్‌కు సహాయపడేందుకు వీలుగా మదనపల్లి, ఇతర పరిసర ప్రాంతాలలో గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్న మాట వాస్తవమే నన్నారు.

భూటాన్‌మహారాజాకు ఢిల్లీ ఆహ్వానం

ఫిబ్రవరిలో రాక

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూ ఢిల్లీ, డిసెంబరు 14:—

భూటాన్ మహారాజా ఫిబ్రవరి 9 వ తేదీన ఢిల్లీకి రానున్నారు. ఇండియా భూటాన్‌ల మధ్య స్నేహసంబంధాలను మరింత దృఢతరం చేయడానికి మరికొన్ని చర్యలు తీసికోడానికై సంప్రతింపుల నిమిత్తం రావలసిందని ప్రధాని నెహ్రూ అందజేసిన ఆహ్వానంపైనే ఆయన ఢిల్లీకి వస్తున్నారు.

భూటాన్ ప్రధాని కూడా మహారాజాతో ఉంటారు. భారత దేశంలో భూటాన్ మహారాజా, ఆయన భార్య, తదితరులు నాలుగువారాలపాటు పర్యటిస్తారు. ఢిల్లీలో ఉన్నప్పుడు భూటాన్‌లోని రాజకీయ పరిస్థితిని ప్రధాని నెహ్రూకు మహారాజా వివరిస్తారు.

భూటాన్‌పై దాడి ఇండియాపై దాడిగా పరిగణిస్తామని గత సంవత్సరం ఫిబ్రవరిలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన భూటాన్ రాజకీయ సుస్థిరతకు ఎంతో తోడ్పడింది. ఇప్పుడు అమలులో ఉన్న ఒప్పందం ప్రకారం భూటాన్ విదేశ వ్యవహారాలు ఇండియా పర్యవేక్షణ క్రింద ఉన్నాయి. ఇండియాతోతప్ప ఇతర దేశాలతో ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధాలను ఏర్పరచుకోవడం తమ కిష్టంలేదని భూటాన్ మహారాజా, ప్రధానమంత్రి పదేపదే ప్రకటించారు.

ఇండియా (శ్రేయస్సు దృష్ట్యా సిక్కిమ్, భూటాన్‌లు రెండు త్వరితగతిని అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉంది. భూటాన్‌లో రోడ్ల నిర్మాణం నిమిత్తం అయిదు సంవత్సరాలలో 15 కోట్ల రూపాయలను భారత ప్రభుత్వం సహాయం చేసింది. ఇతర కార్యక్రమాలకోసం మరి 50 లక్షల రూపాయలను కేటాయించింది.

భూటాన్‌లోని అభివృద్ధి కార్యక్రమాలను గురించి మహారాజా ప్లానింగు కమిషన్‌కు, భారత ప్రభుత్వానికి వివరిస్తారు. ఇండియాలో ద్వితీయ ప్రణాళిక అమలు జరుగుతున్న విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలిస్తారు.

శ్రీ పళ్లంరాజు వ్యాఖ్యపై ఫ్రంట్ నాయకుల విమర్శ

గుడివాడ, డిశంబర్ 13 :—

మాజీమంత్రులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ పళ్లంరాజు యూనిటీ ఫ్రంటును 'తిరుగుబాటుదారులు' అని అన్నట్లు ఒక పత్రికలో (ఆంధ్ర ప్రభ) కాదు. పడిన వార్తపై నిశితంగా వ్యాఖ్యానించారు.

అందరం కావాలని తెచ్చుకున్న శ్రీ పళ్లంరాజుగారే తమను 'తిరుగుబాటుదారులు' అని అంటున్నారని యిది విచారకరమని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. పార్టీలో మా అభిప్రాయం చెప్పుకొనే స్వేచ్ఛకూడా మాకు లేదా అని యీ సందర్భంలో ఆయన ప్రశ్నించారు.

శ్రీ పళ్లంరాజు పార్టీని బాగు చేస్తారని తెచ్చుకొన్నాంగాని యిలాంటి ప్రకటనలు చేయటానికి కాదని కూడా ఆయన అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ శ్రీ పళ్లంరాజు అమాట అని వుంటే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష చరిత్ర పునరావృతం కావచ్చుననిఅన్నారు

"ఫ్రంట్ వ్యవహారాలను హైకమాండుకు తెలియ జేయటానికి శ్రీ సంజీవయ్య ఢిల్లీకి వెడతారట. దీనితోపాటు శ్రీ సంజీవయ్యగారి పరిపాలనా విషయంలో హైకమాండు నుండి వచ్చిన ఎన్క్వయిరీలకు సమాధానాలు కూడా తీసుకొనిపోతే బాగుంటుంది. అని కూడా శ్రీ తిమ్మారెడ్డి వ్యాఖ్యానించారు.

శ్రీ పళ్లంరాజు యూనిటీ ఫ్రంటును 'తిరుగుబాటుదారులు' అని అంటే అది విచారకరమని సభకు అధ్యక్షత వహించిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అన్నారు.

మోటారు రవాణా కార్మికుల బిల్లు

లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:—

సంయుక్త సంఘం నివేదించిన మోటారు రవాణా కార్మికుల బిల్లును నేడు లోక్ సభలో కార్మిక ఉపమంత్రి శ్రీ ఆబిద్ ఆలీ ప్రతిపాదించారు. మోటారు కార్మికులకు సౌకర్యాలు కలిగించడానికి వారి సేవా నియమాలను క్రమబద్ధం చేయడానికి ఇది ఉద్దేశింప బడింది.

1961 డిశంబరు 31 వ తేదీనుంచి యీ బిల్లు అమలులో వున్నట్లు పరిగణించాలని ఆయిదుగురు కార్మికులు పనిచేస్తున్న మోటారు సంస్థలకు యీ బిల్లు వర్తించేటట్లు చూడాలని సంయుక్త కమిటీ సిఫారసు చేసింది.

లోక్ సభ రేపు దీనిని చర్చిస్తుంది.

తూర్పుగోదావరి క్షయవ్యాధి నిరోధక సంఘ సమావేశం

కాకినాడ, డిసెంబరు 15:—

తూర్పుగోదావరి జిల్లా క్షయవ్యాధి సంఘ సమావేశం ఇటీవల ఇక్కడ జిల్లాకలక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగినప్పుడు ప్రతిఏడూ సంక్రాంతి రోజుల్లో క్షయవ్యాధి నిరోధకవారం జరపాలని తీర్మానించారు. (మ. ప.)

తూర్పు గోదావరిజిల్లా కుటుంబ సంక్షేమసంఘం

కాకినాడ, డిసెంబరు 13:—

తూర్పు గోదావరిజిల్లా కుటుంబ నియంత్రణ సంఘం ఇటీవల జిల్లాకలక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి అధ్యక్షతన సమావేశమైంది.

టిబెట్‌లో రాకెట్ స్థావరాల నిర్మాణం

ప్రభుత్వానికి సమాచారం అందలేదని శ్రీ నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 14:—

ఉత్తరప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో టిబెట్‌లో రాకెట్ స్థావరాలను చైనా నిర్మిస్తున్నదనే సమాచారం అందలేదని ప్రధాని నెహ్రూ ఇవాళ రాజ్యసభలో ఒక వ్రాతమూలక సమాధానంలో ప్రకటించారు.

ఒక పత్రికలో ప్రకటించిన వార్తను శ్రీ మహేశ్వరనాయక్ ప్రధాని నెహ్రూ దృష్టికి తీసుకురాగా పై సమాధానం ఇచ్చారు. వైదేశిక దురాక్రమణజరగకుండా ప్రభుత్వంభద్రతా చర్యలను ఇప్పటివరకు తీసుకుంటున్నదనీ, ఇకముందు కూడా తీసుకుంటుందని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు.

శ్రీ భక్తవత్సలం భద్రాద్రి కార్యక్రమం

భద్రాచలం, డిసెంబరు 15:—

మదరాసు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ భక్తవత్సలం డిశంబరు 21 వ తేదీన భద్రాచలం రాగలరని డిశంబరు 23 తేదీన తిరిగి మద్రాసుకు వెడుతారని స్థానిక రామాలయ ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ మాధవరావు తెల్పారు.

కంపెనీల కొత్త పెట్టుబడులపై ప్రీమియం విధింపు

పార్లమెంటు సలహా సంఘ సమావేశంలో ఆర్థిక మంత్రి మొరార్జీదేశాయ్ వివరణ

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 14:—

దేశంలో ఇప్పటికే స్థిరపడిపోయిన కంపెనీలు కొత్తగా పెట్టుబడులు సేకరించినప్పుడు, కొత్త కంపెనీలకు, వ్యాపారాలను ప్రారంభించినప్పుడు ప్రీమియం చెల్లించాలని ప్రభుత్వం పట్టు పట్టగలదని, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న స్పష్టం చేశారు.

ఆర్థికశాఖకు అనుబంధంగా ఉన్న పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ప్రీమియం చెల్లించాలన్న షరతు విధించినప్పటికీ పెట్టుబడుల సేకరణకు ఎలాంటి విఘాతం కలుగబోదని ఆర్థికమంత్రి వివరించారు.

నిన్న జరిగిన ఈ సమావేశంలో కంపెనీల పెట్టుబడుల సేకరణ, ఋణగ్రస్త ఆర్థిక విధానం, రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పులు, ప్రైజ్ బాండ్లపై కేంద్ర ప్రభుత్వ విధానం గురించి చర్చించారు. ఈ సమావేశంలో కంపెనీ పన్నుల చట్టం గురించి చర్చించవలసి ఉండేది. కాని బడ్జెట్ సమావేశానంతరం తాను ఈవిషయంపై చర్చించగలనని శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పడంతో చర్చ జరుగలేదు.

కొత్తగా పెట్టుబడులు సేకరించేటప్పుడు ప్రీమియం విధిస్తే పెట్టుబడుల సేకరణకు ప్రోత్సాహకరంగా ఉండకపోవచ్చుని కొందరు సభ్యులు సూచించారు. శ్రీ మొరార్జీ ఈ విమర్శకు సమాధానమిస్తూ ప్రీమియం చెల్లించాలని ప్రభుత్వం షరతు విధించినప్పటికీ పెట్టుబడుల సేకరణ తక్కువ జరిగిన సందర్భం ఒక్కటీ లేదన్నారు. పైగా అనుకున్న పరిమితికంటె పెట్టుబడుల సేకరణ ఎక్కువగా జరిగిందన్నారు.

కొద్దిమంది చేతులలో ఆర్థిక సంపద కేంద్రీకృతం కావడం ప్రభుత్వవిధానం కాదన్నారు. ఒకే కంపెనీ తనకు అనుబంధంగా రకరకాల వ్యాపారం సాగించడం తగదని, ఆర్థికమంత్రి సూచించారు. కొత్త వ్యాపారాన్ని ప్రారంభించాలని ఒక పారిశ్రామికవేత్త భావించే పక్షంలో ప్రత్యేకంగా కంపెనీ ఏర్పాటు చేసుకోవచ్చున్నారు.

ప్రతి రంగంలోను పెట్టుబడుల సేకరణకు ప్రభుత్వం ప్రోత్సహించగలదని, కాని స్పెక్యులేషన్ పద్ధతిని ప్రభుత్వం అనుమతించబోదని ఆయన స్పష్టంచేశారు.

తృతీయ ప్రణాళికాకాలంలో 550 కోట్ల రూపాయలవరకే లోటు ఆర్థిక విధానం పరిమితమై ఉండగలదని ఆర్థికమంత్రి హామీయిచ్చారు. 550 కోట్ల రూపాయల వరకు లోటు ఆర్థిక విధానం పరిమితం చేయడం ప్రమాదకరం కాదన్నారు. జాతీయాదాయం పెరుగుదలకు మించి అద్దు ఆదుపులేకుండా నోట్ల చెలామణీ అధికంచేయడం ప్రభుత్వ విధానం కాదన్నారు.

తృతీయ ప్రణాళిక జయప్రదంగా అమలు జరగాలంటె — గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై అదనపు పన్నులు తప్పవని ఆర్థికమంత్రి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో అదనపు పన్నులకు అవకాశం లేదన్న సభ్యుల వాదనలతో ఆయన ఏకీభవించలేదు.

దేశంలో బ్యాంకుల ఏరపతిపై రిజర్వుబ్యాంకు విధించిన నిర్బంధాలు సమర్థనీయమైనవని, ఈ నిర్బంధాల ఫలితంగా స్పెక్యులేషన్ వ్యాపారం పరిమితం చేయబడిందన్నారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలకు 1900 కోట్ల రూపాయల మేరకు సహాయం చేయబడిందని, తృతీయ ప్రణాళికలో 2,400 కోట్ల రూపాయలవరకు సహాయం అందజేయబడగలదని ఆర్థికమంత్రి వివరించారు.

పరిశ్రమల స్థాపనకు విదేశ పెట్టుబడిదారుల సహకారం

ఇండియా సంతోషంతో ఆహ్వానించగలదని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటన

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 14:—

రసాయనిక ఎరువులు, ప్లాస్టిక్స్, న్యూస్‌ప్రింటు, కొన్నిరకాల రసాయనిక పదార్థాలు, మిశ్రమలోహములు, ఇతరయంత్ర పరికరాల పరిశ్రమల స్థాపనకు విదేశ పెట్టుబడుల సహకారాన్ని భారతప్రభుత్వం ఆహ్వానించగలదని కేంద్ర వాణిజ్యపరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి యిక్కడ అన్నారు.

భారతదేశంలోని అమెరికా సాంకేతిక సహకార సంస్థ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ విదేశ పెట్టుబడిదారులతో కలసి ఏర్పరచే జాయింట్ కంపెనీలలో మెజారిటీ వాటాలు తమ చేతుల్లోనే ఉండాలని భారతీయ పెట్టుబడిదారులు వాంఛించడం సహజమే నన్నారు. భారతదేశ పురోభివృద్ధికి ఈవిధంగా తాము తోడ్పడుచున్నామని భారతీయ పారిశ్రామికవేత్తలు భావించగలరని, ఈ కోర్కె మన్నించదగినదని ఆయన అన్నారు.

దేశంలో లఘుపరిశ్రమల అభివృద్ధికి అమెరికా సాంకేతిక సహకారసంస్థ చేసిన సహాయాన్ని ప్రశంసిస్తూ లఘుపరిశ్రమలను స్థాపించడానికి ముందుకువచ్చే కొత్తవారిని ప్రోత్సహించడం అవసరమని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సూచించారు.

ఇండియావంటి విశాల దేశంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమలను అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లఘుపరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పెద్ద ఎత్తున అందజేయాలని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళిక ఉత్పత్తి లక్ష్యాలు అత్యాశతో కూడుకొన్నవని కొందరు భావిస్తున్నారని, కాని రోజురోజుకు పెరుగుతున్న భారతదేశం జనాభాను దృష్టిలో పెట్టుకోవడం అవసరమని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

వెనుకబడిన దేశాలలో ఆర్థికపునర్నిర్మాణం

ఇండియావంటి వెనుకబడిన దేశాలలో ఆర్థికాభివృద్ధిని సాధించడానికి అనుసరించే విధానం అభివృద్ధి పొందిన దేశాలు అనుసరించే విధానాలకంటె భిన్నంగా ఉండక తప్ప దన్నారు. అందరకు సమానావకాశాలుగల సాంఘిక వ్యవస్థ నిర్మాణమే ఇండియా లక్ష్యమని, ఆర్థిక సంపద కేంద్రీకృతం కాకుండా ప్రభుత్వం కృషిచేయగలదని ఆయన అన్నారు.

దేశాన్ని త్వరితగతిని అభివృద్ధి చేయడానికి జరిగే కృషిలో ప్రజలు, ప్రభుత్వం ప్రత్యేక బాధ్యతలను నిర్వహించవలసి ఉంటుం దన్నారు. ఆర్థికాభివృద్ధి ప్రణాళికల నిర్వహణలో ప్రజల బాధ్యత ఎక్కువవనీ, కాని ప్రజలు మహోత్సాహంతో దేశాభివృద్ధి కార్యకలాపాలలో పాల్గొనడానికి తగిన పరిస్థితులను సమకూర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మద్రాస్‌లో చేనేత వస్త్రాల నిల్వ

విడుదలచేయడానికి కృషి

న్యూఢిల్లీ, డిసెంబరు 13 :—

మద్రాసు చేనేత సహకార సంఘాలవద్ద మాస్టర్‌వీవర్లవద్ద నిల్వవున్న చేనేతవస్త్రాలు విడుదల చేయడానికై కేంద్రప్రభుత్వం చేనేతబోర్డుతో సంప్రదిస్తున్నదని నిన్న లోకసభలో వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో తెలియచేశారు. మద్రాసులో విడుదల కాకుండా సుమారు రు. 10 లక్షల గజాలకు నిల్వగుడ్డ ఉన్నట్లు తెలుస్తున్నది.

సి. పి. డబ్ల్యు. డీ. మద్రాసు

నుంగంబాకంలో ఫస్సెంబాక్కం, సెంట్రల్ ఎక్సైజ్ బిల్డింగుకు ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ చేయుటకు గాను సి. పి. డబ్ల్యు. డి. యొక్క ఇ. యస్. క్లైసుల, ఎన్లిస్టెడ్ కంట్రాక్టర్ల నుండి లేక లోకల్ సి. పి. డబ్ల్యు. డి. ఎన్లిస్టిమెంటు తరగతికి చెందిన కంట్రాక్టర్ల నుండి ప్రమాణ పత్రములతో, ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లతో సహా సీల్డు టెండర్లు ఇండియా ప్రసిడెంటు తరఫున కిల్‌పాక్, 31 మిల్లర్సు రోడ్డు, మద్రాసు-10 సి. పి. డబ్ల్యు. డి. సెంట్రల్ ఎలెక్ట్రికల్ డివిజన్, ఎలెక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే 21—12—60 తేదీ సాయంత్రము 3 గంటల వరకు స్వీకరించబడును.

ఎస్టిమేటు ఖర్చు రు. 28442/— ఎర్నెస్టు మనీ రు. 711/—(ట్రెజరీ చలాను ద్వారా)

టెండరు ఫారములు పనుల షెడ్యూల్సు ఇతర కంట్రాక్టు షరతులు పై సిబ్బంది ఆఫీసునుండి 19—12—60 తేదివరకు ఆఫీసు పనిచేయు గంటలలో రు 5—25 రొఖ్ఖము చెల్లించి పొందవచ్చును.

డి. ఎ. 928(15)60.

డైరెక్టొరేట్ ఆఫ్ అడ్వర్టైజింగ్ అండ్ విజ్యువల్ పబ్లిసిటీ

తెలుగులో ఒక సబ్ ఎడిటర్ కావలెను. నియామకం తాత్కాలికం. పి. ఎ. ఎస్. వారునీ వచ్చేదాకా ఉంటుంది. జీతం: రు. 270 — 10 — 290 — 15 — 410 — ఇ బి — 15 — 485 ప్లస్ మామూలు అలవెన్సులు.

యోగ్యతలు: (ఏ) రికగ్నైజ్డు యూనివర్సిటీ డిగ్రీ (ఇతర యోగ్యతలు బాగా ఉన్న అభ్యర్థుల విషయంలో సడలింపు ఉండును) (బి) ఇంగ్లీషు, తెలుగు భాషలు బాగా రావాలి. (సి) ఇంగ్లీషు నుండి తెలుగులోకి, తెలుగునుండి ఇంగ్లీషులోకి పబ్లిసిటీ, అడ్వర్టైజ్‌మెంటు విషయాలు తయారు చేయడం, అనువదించడం, సంభాషణలో సమర్థత ఉండాలి. అనుభవం: స్టాండింగ్‌గల ఒక వార్తాపత్రికలో లేదా వార్తాసంస్థలో దాదాపు రెండేళ్ల జర్నలిస్టు అనుభవం ఉండాలి, లేదా ప్రభుత్వ శాఖలో అటువంటి అనుభవం ఉండాలి. వయస్సు: ముప్పై ఏళ్ల వరకూ — ప్రభుత్వ ఉద్యోగులకు సడలింపు ఉంటుంది. పూర్తి వివరాలతో దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ అడ్వర్టైజింగ్ అండ్ విజ్యువల్ పబ్లిసిటీ, మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్, 'బి' బ్లాక్, కర్జన్‌రోడ్, న్యూఢిల్లీకి 1960 డిసెంబర్ 30 కల్లా చేరేటట్లు పంపాలి. సెలెక్టయిన అభ్యర్థులు పరీక్షకూ, ఇంటర్వ్యూకు హాజరవవలసి ఉంటుంది. స్థలం, తేదీ తర్వాత ప్రకటిస్తారు.

డి.పి — 645(17)60.

సంగ్రహ ప్రకటన

నోటీసు

కైకలూరు పంచాయతి సమితి

కైకలూరు తాలూకా, కైకలూరు పంచాయతి సమితి ఏరియాలోని గ్రామములలో గల ముంజనీరింగు పనులను నిర్వహించుటకు కంట్రాక్టరుగా నమోదుకోరువారు, అనుభవమీయులుగా ఉండి, వారి పేర్లను రిజిష్టరు చేసుకొనుటకు దరఖాస్తుదారులు రు. 25 (యిరువదియైదు రూపాయలు) కైకలూరు సబ్ ట్రెజరీలో కైకలూరు పంచాయతిసమితి నిధికి 25—12—60 లోపుగా చెల్లించి చలానా దరఖాస్తుతో జతపర్చి పంపవలయును. ఈ సొమ్ము తిరిగి వాపసు పరిస్థితులలోను వాపసు చేయబడదు. దరఖాస్తుదారులు తోగడ పి.డబ్ల్యు.డి. హైవేస్ మొదలగు శాఖలలో కంట్రాక్టరుగా నమోదు చేయబడి యున్నచో వివరముల ఎంతమొత్తము వరకు నమోదు చేయబడినది సర్టిఫికెట్లు దాఖలు చేయవలెను. తాలూకా తహసీల్‌దారువారివద్ద పొందిన ఆస్తి వివరములు తెలుపు మోతుబరి సర్టిఫికెట్టు జతపర్చవలయును.

కె. కనకాచలరావు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

ప్రసూతి సౌకర్యాల బిల్లు

సెలెక్టు కమిటీకి సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబరు 14:— నేడు లోక్‌సభ ప్రసూతి సౌకర్యాల బిల్లును ఉభయ పార్లమెంటుల సంయుక్త సెలెక్టు కమిటీకి పంపించింది.

ఫ్యాక్టరీలు, గనులు, తోటలు మున్నగుచోట్ల పనిచేస్తున్న కార్మిక మహిళలకు, ప్రసూతికి ముందు అనంతరం ఈ బిల్లు ప్రకారం సహాయం లభిస్తుంది.

లావోస్ పరిస్థితిపై నెహ్రూ ప్రకటన

(3 వ పేజీ తరువాయి)

రష్యా విమానాల మంత్రులకు లాంఛనంగా నెల రోజుల క్రిందట సూచించడం జరిగిందని శ్రీ నెహ్రూ అన్నారు.

తర్వాత అల్జీరియా సమస్యను గూర్చి మాట్లాడుతూ స్వాతంత్ర్య ప్రదానం తప్ప అల్జీరియా సమస్య పరిష్కారానికి మరొక మార్గం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

అల్జీరియాలో గడచిన కొద్ది రోజులలో సంభవించిన పరిణామాలు మహా భయంకరమైనవని శ్రీ నెహ్రూ వర్ణించారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"అల్జీరియా సమస్య పరిష్కారానికి స్వాతంత్ర్యం తప్ప మరొక మార్గం లేదన్న విషయం అనేక సంవత్సరాలుగా స్పష్టమవుతూనే ఉన్నది. అల్జీరియన్ ప్రజలకు స్వాతంత్ర్యం ఇవ్వడానికి ఫ్రెంచివారు అంగీకరించి తీరాలి. అంతకు మినహా పరిష్కారమార్గం వేరొకటి లేనేలేదు. ఒక సమస్యను పరిష్కారం కానివ్వకుండా కొన్ని సంవత్సరాలు నిరోధించవచ్చు. కాని కలకాలం నిరోధించుకోవచ్చు ననుకోవడం పూర్తిగా పొరపాటు. అందులో ప్రజలలో చైతన్యం పెరిగి ఆగ్రహావేశాలు మిన్ను ముట్టుతున్న పరిస్థితులలో అటువంటిది ముమ్మాటికీ అసాధ్యం."

"అల్జీరియన్ ప్రజలు స్వేచ్ఛను కోరుతున్నారు. తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునే అధికారం తమకు ఇవ్వాలని ఘోషిస్తున్నారు. దీన్ని నిరూపించడానికి అల్జీరియాలోని ప్రస్తుత పరిస్థితులను మించి వేరొక సాక్ష్యప్రమాణాలేవీ అవసరం లేదు.

"స్వాతంత్ర్యంకోసం గడచిన ఏడేళ్లలోను (లేక అంతకంటె ఎక్కువ) అల్జీరియన్ ప్రజలు బ్రహ్మాండమైన త్యాగాలు చేశారు. ప్రజ్వరిల్లుతున్న వారి స్వాతంత్ర్య ఆకాంక్షకు అంతకుమించే వేరే రుజువులు మరేం కావాలి?"

కాంగో పరిస్థితి

కాంగోను గూర్చి మాట్లాడుతూ ప్రస్తుతం అక్కడి పరిస్థితి రోజుకు విషమరూపం ధరిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. కాంగో పార్లమెంటును పునస్సమావేశ పరచాలి. అంతకు తప్పించి వేరొక మార్గం లేదు. ఇవాళ కాకపోతే రేపైనా అది జరిగితీరాలి. లేకపోతే కాంగో ముక్కముక్కలైపోయి చిన్నాభిన్నం కాకతప్పదు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

పార్లమెంటు పునస్సమావేశానికి హాజరు కావడానికి వీలుగా ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న ప్రధాన వ్యక్తులందర్నీ విడుదల చెయ్యాలని కూడా శ్రీ నెహ్రూ సూచించారు.

శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో కొంత చికాకును ప్రదర్శిస్తూ పార్లమెంటును తిరిగి సమావేశ పర్చాలన్న విషయం పట్ల సర్వత్రా అనుకూలాభిప్రాయం కానరాకపోతున్నందుకు ఆశ్చర్యం వెల్లడించారు.

"ఇది తప్పనిసరిగా జరుగవలసిన విషయం. దీనికి ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థంకావడం లేదు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

పార్లమెంటు తిరిగి సమావేశము సభ్యులు యావన్మందీ హాజరయేటట్టు మిత్రరాజ్యసమితి తన బలాగాన్నంతటినీ వినియోగించి కృషి చేయాలని శ్రీ నెహ్రూ అన్నారు.

రైతు రాజ్యం

★ పాడి పంటలు ★

(16) కోళ్లకు రాణికెట్ ఇంజక్షను ఇప్పించిన తర్వాత కళ్లవాపు, గుడ్డికన్ను ఏర్పడిన పోయిన విధానం నివారణోపాయం చెప్పమని ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

నాలుగు వారాలలోపు పిల్లలకి ఇన్ఫ్లూయెంజా వచ్చినప్పుడు వాటికి రాణికెట్ ఇంజక్షను ఇప్పించకూడదు. అలాఇస్తే మందుతీవ్రతకు తట్టుకోలేక మీరు చెప్పినట్లు కళ్లవాపు, గుడ్డికన్ను ఏర్పడవచ్చును. తగిన చికిత్స ఏమీ చేయకపోతే ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. ఈ సమయంలో బాగా ఆకుకూరలు తినిపించాలండి. చేపనూనె, మజ్జిగ విస్తారంగా ఇప్పించాలండి. పాలపొడి, తేలికగా జీర్ణమయ్యే ఆహారం ఇస్తేస్తే ఈ జబ్బు తక్కువ అవుతుంది.

(17) కోడిపిల్లలకు కంఠం వాచి జనిపోతున్నప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తలు తెలుపమని ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

శీతోష్ణస్థితి సరియైన ఆహారం ఇప్పించడం చాల అవసరముంది. మూడు, నాలుగు వారాల వరకు చలిగాలి తగలకుండా చూసుకోవాలండి. పాలపొడి, మజ్జిగ మొదలైన ఇంకా విటమినులుగల ఆహారం ఇస్తూవుండటం చాలా అవసరముండి. ఇలాఇస్తూవుంటే ఈ జబ్బు రానే రాదండి. ఈజబ్బు వచ్చినవాటికి సల్ఫామెజిలీన్ పదహారుశాతం, రెండుచెంచాల మందు నీళ్లలో కలిపిఇస్తే ఈజబ్బు తక్కువ అవుతుంది. మీకోడిపిల్లలు ఆరోగ్యంగా వుండగలవు.

(18) పశువులకు మలేరియా జబ్బు వచ్చినప్పుడు చేయవలసిన చికిత్స చెప్పమని ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:—

ముందుగా రక్తపరీక్ష చేయటం చాల అవసరముండి. రక్తపరీక్ష నుబట్టే అవసరమైతే ఇంజక్షన్లు కూడా ఇప్పించవలసి వస్తుంది. ఇంకాఇలా చేస్తే కూడా ప్రతిఫలం కనబడవచ్చు. నేలవాము మూడుతులాలు, సోడావుప్పు మూడుతులాలు బాగా నూరి తినిపించాలి. పచ్చి కోడిగుడ్లు రోజుకు రెండుచొప్పున తినిపించాలండి. ఇలాచేస్తే పశువులకువచ్చే మలేరియా జబ్బు తగ్గి పశువులు ఆరోగ్యంగా వుండగలవు.

(19) పశువులకు వచ్చే పులిపిరిని గురించి దాని నివారణ గురించి ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం?

ఉప్పువేసిన గోరువెచ్చని నీటిలో శుభ్రంగా కడిగి అయోడిన్ ఆయింటుమెంటు మలాము ప్రాయించాలి, లేదా రెండు గురిగింజం ఎత్తు సున్నంతో, పొగాకు నీళ్లలో కలిపి, ఆపైదానితో కడిగి, కొబ్బరినూనె, హరితాళంకల్పి రాసి వుంచుచుస్తూ పొడియారి ఉంటంవాలి. ఇలా చేస్తే అరు పులిపిరి తగ్గిపోతుంది. పైదెప్పిన విధంగా చేసిచూడండి. మీపశువులకు వచ్చిన పులిపిరి తగ్గి ఆరోగ్యంగా వుండగలవు.



(21) పశువులకు వచ్చే అరువాపును గురించి ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

ఇలా అరువాచినప్పుడు ముందుగా తగినంత విశ్రాంతి ఇవ్వాలండి. ఉప్పువేసిన వేడినీటితో కడిగి, అయోడిన్ ఆయింటుమెంటు మలాము రాయాలి. ఇలాచేస్తే పశువులకు వచ్చే అరువాపు తగ్గి పశువులు ఆరోగ్యంగా వుండగలవు.

(22) గేదె చూడికావటంలేదని, నివారణోపాయం ఏమిటని ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

క్రిమిని కొవ్వేటట్లు మేపకూడదు. మొలకెత్తిన పెసలు గోధుమల్లో మూడు తులాల మినరల్ మిక్చర్ కలిపి, పదిహేను రోజులు తినిపించాలండి. పార్లించే విత్తనంపోతును (దున్నపోతు) కూడా మార్చిచూడటం అవసరం. ఇలా చేసిచూడండి. ఫలితం కలుగవచ్చు.

(23) పశువు వాతావరణ మార్పిడివల్ల చిక్కిపోతున్నప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఏమిటని ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

సామాన్యంగా ఒకచోటునుంచి ఇంకొక చోటుకి పశువును తీసుకెళ్లినప్పుడు బక్కచిక్కిపోతూ వుంటాయి. అలాంటి సమయంలో పిండితవుడు, ఉప్పు బెల్లం, ఖనిజమిశ్రమం, పరిగడ్డి మొదలైన బలమైన ఆహారం ఇస్తూవుండాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకొంటే పశువులు బక్కచిక్కకుండా బాగా ఆరోగ్యంగా వుండగలవు.

(24) కోడి గుడ్లును నిలువచేసే పద్ధతిని గూర్చి తెలుపమని ఒకశ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

మామూలుగా వేసవికాలంలో గుడ్లు పెడిపోతూవుంటాయి. కుండలో తవుడుపోసి నింపి, వెన్నుము అరకుండా చేస్తూ గుడ్లను అందులో వుంచితే కొన్నిరోజులపాటు నిలువ వుంటాయి. లేదా ఉప్పుపు తేటలో ముంచినా సరే. పుంజాలు లేకుండా ఉంచిన పుంజుకూడా వారాలపాటు నిలువవుంటాయి. ఇలాచేస్తే పిల్లలు చేయించేందుకు ఉపయోగపడవుగాని మామూలు గుడ్లతోపాటు పోలిస్తే ఏవిషయంలోను గూడా వాటికి తీసిపోవు. పైవిధంగా చేస్తే కోడి గుడ్లు ఎక్కువ రోజులు నిలువ వుంటాయండి.

(25) కోళ్లకువచ్చే జలుబు జబ్బుకు నివారణ ఏమిటని ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం:

ఈ జబ్బు సోకిన కోడిపిల్లలు ముక్కుద్వారా పడిసెం కారుస్తూ వుంటాయి. ఈ జబ్బు సర్వసాధారణంగా పదిరోజుల నుంచి రెండు వారాల వల కోడిపిల్లలకు మాత్రమే వస్తుంది. ఈజబ్బు లక్షణాలు కనబడగానే సల్ఫామెజిలీన్ పదహారు శాతం నీళ్లలో కలిపి అనిత్రాగేట్టు చేయాలండి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకొంటే కోడి పిల్లలకు ఈ జబ్బురాదు. ఒకవేళ వచ్చినా ప్రమాదమేమీ వుండదు.



'సమిష్టి భోజనం' —ఎ. వి. వి. నరసింగరావు



(26) పావురం గుడ్లుపెడుతూ పిల్లలు చేయనప్పుడు చికిత్స ఏమిటో చెప్పమని ఒక శ్రోత అడిగాడు?

జొన్నలు మానివేసి, పప్పుధాన్యాలు ఆహారంగా ఇస్తూవుండాలి.

(27) పావురాల గొంతులో గడ్డమాదిరిగా లేచి నోటిగుండా పలుచటి ద్రవపదార్థం వచ్చి చనిపోతున్నాయని నివారణోపాయాలు చెప్పమన్నారు?

ఈ లక్షణాలు కనపడగానే కొన్నునీళ్లల్లో టించర్ అయోడిన్ 30 చుక్కలు కలిపి త్రాగించాలి. పావురాలు బాగుపడగలవు.

(28) నెమలికి ఏమి ఆహారం ఇవ్వాలో చెప్పమని ఒకశ్రోత అడిగాడు?

వెదురు బిస్సపురుగులు, రాగులు మొదలయినవి ఇవ్వవచ్చునండి.

(29) కోళ్లకు రక్తపేడులకు నివారణోపాయం చెప్పమన్నారు?

ఈ జబ్బు వచ్చినప్పుడు కోళ్లు ముత్తుగా ముడుచుకొని వుంటాయి. ఈజబ్బు రాగానే సల్ఫామెడలీన్ 16 శాతం ఇవ్వాలండి.

(30) దున్నపోతు శరీరం కొంతభాగం కాలిందని నివారణోపాయాలు చెప్పమన్నారు?

కొబ్బరినూనె, ఆవిసెనూనె గాని ఎనిమిదిపాళ్లు రెండుపాళ్లు సున్నపుతేట కలిపి, రాస్తూవుండండి. తప్పకుండా పుళ్లు తగ్గిపోయి మీ దున్నపోతు ఆరోగ్యంగా వుండగలదు.

(31) పశువుకొమ్ము బుడమిలో చీము, రక్తం కారుతుందని నివారణోపాయాలు చెప్పమన్నారు?

కొమ్ముమీద అయినట్లైతే రద్దీ చికిత్స అవసరం లేదండి. కొమ్ముమీద కానట్లైతే ఇలా చేసిచూడండి. లైసోలు 20 చుక్కలు ఆరగిద్దెడు నీళ్లలో కలిపి, పలుచటి గుడ్డముంచి, వుండుపైనవేసి కట్టుకట్టాలి. రెండురోజులకొకసారి ఇలావేస్తూ వుండాలి.

గమనిక

రైతు రాజ్యం పేజీకో ప్రచురింపుటకుగాను, శ్రమజీవనానికి సంబంధించిన ఫోటోలు పంచాయతీ కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు పంపితే ప్రచురిస్తాం.

చిత్రకారులు శ్రమజీవనం, రైతు జీవనం మొదలైన విషయాలపై చిత్రాలు పంపితే ప్రచురించడానికి ప్రయత్నిస్తాము.

—ఎడిటర్



ఏతామె త్తినవాడే గోతామె త్తుతాడు —కోపేకర్

పూలమాలల నిచ్చు తోటమాలిని నేను...

—ఎ. వి. వి. నరసింగరావు

మన పంచాయితీలు

4 వ గ్రామసహాయక శిక్షణ శిబిరము

పోలేపల్లి-వడ్డాది పంచాయతీసమితి

నాల్గవ గ్రామ సహాయక శిక్షణ శిబిరము పోలేపల్లి గ్రామములో తే 28—11—'60 దీ నుండి 30—11—'60 వరకు జరుపబడినది. ఈ మూడు దినములలో 40 మంది సహాయకులకు శిక్షణ యివ్వబడినది. దిబ్బిడి పంచాయతీ ప్రెసిడెంటుగారైన శ్రీ శ్రీపాద సత్యనారాయణగారు శిక్షణ శిబిరము ప్రారంభించుతూ ప్రణాళికల యొక్క వుద్దేశ్యములు వానిలో ప్రజల బాధ్యతను వివరించిరి. బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. కేశవ రామమూర్తిగారు శిక్షణ శిబిరము యొక్క ముఖ్యోద్దేశము, దానియందు సహాయకుల భాధ్యత వివరించిరి.

పై మూడుదినములలో పంచాయతీ సమితి విస్తరణ శాఖోద్యోగులు వారి వారి శాఖలలో సహాయకులకు శిక్షణ యిచ్చిరి. సాయం సమయమందు పాఠశాల బాలబాలికలకు యువజనులకు ఆటలు పోటీలు జరుపబడినవి. రాత్రులందు బ్లాకు సిబ్బందిచే "ప్రణాళికారోహణ", "ఆడది", యువజనులచే "చలిజ్వరము" అను నాటికలు ప్రదర్శింపబడెను.

శిక్షణ శిబిరము ఆఖరు దినమున బ్లాకు ఎస్. ఇ. ఓ శ్రీ టి. వి. శేషయ్య ప్రణాళికలపై కొన్నిపాటలు పాడి వినిపించిరి. తరువాత బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారు మూడురోజుల శిక్షణపై సమీక్ష జరిపి ఆటల పోటీలలో గెల్చిన దినవారికి బహుమతులు పంచిరి. శ్రీ సీతా విస్సం నాయుడుగారు వందనసమర్పణములతో శిక్షణ శిబిరము సమాప్తము గావించబడినది.

హరిజన దినోత్సవ, పారిశుద్ధ్యదినోత్సవాలు

వెంకటాచలం పంచాయతీ సమితి

తే 30—11—60 దీన వెంకటాచలం పంచాయతీసమితి వారిచే వెంకటాచలం గ్రామములో హరిజనదినోత్సవము పారిశుద్ధ్యదినము జరుపబడినది.

నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ జి.వి. రామకృష్ణగారిచే పరిశుభ్రముగా నుంచబడిన హరిజనుల యిండ్లకు, ఆరోగ్యముగానున్న హరిజన పిల్లలకు చురుకుగాను బీదలుగాఉన్న విద్యార్థులకు పరిశుభ్రముగా వీధులనలంకరించుకొన్నవారికి బహుమతులు పంచిపెట్టబడెను. వెంకటాచలం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డిగారు తమ స్వాగతోపన్యాసములో హరిజనదినోత్సవ ప్రాముఖ్యమును గురించి విపులీకరించి, జాతిపిత మహాత్మాగాంధీ అనుగ్రహమువలననే హరిజనులు యితర పౌరులతోపాటు తమ హక్కులను నిలుపుకొనగలిగినారనియు, భారతదేశములోనున్న షుమారు 7 కోట్లమంది హరిజనుల మేలునకై పూజ్యబాపూజీ అహర్నిశలు కృషిచేయుటయేగాక తన జీవితమే హరిజనోద్ధరణకై అర్పించిరనియు, అట్టి మహాత్ముని ప్రతినెల తే 30 దీన స్మరించుట హరిజనులకేగాక తక్కిన పౌరులకుగూడ విధ్యుక్త ధర్మమనియు వక్కాణించిరి. పారిశుద్ధ్య దినోత్సవ ప్రాముఖ్యమును గురించి మాట్లాడుతూ ఆరోగ్యము, పరిసరముల పరిశుభ్రత అన్నిటికంటె ముఖ్యమైనవనియు, కోటీశ్వరుడైనను ఆరోగ్యము లేకున్న వృధాయనియు నుడివిరి.

మన జిల్లాకువచ్చు పెద్దలు సామాన్యముగా నెల్లూరు తాలూకా యంతయు డెల్టాగ్రామములని, ధనిక గ్రామములని భావింతురనియు, వాస్తవమునకు నెల్లూరుతాలూకాలోని వెంకటాచలంసమితి ఏరియా పొదిలి, దర్శి తాలూకాలవలె ఆర్థికముగా వెనుకబడియున్నదనియు ప్రభుత్వము యీ గ్రామములకు తగిన సహాయము చేయవలయుననియు సమితి అధ్యక్షులు వక్కాణించిరి.

నెల్లూరు జిల్లాకలెక్టరుగారు తమ ఉపన్యాసములో హరిజన దినోత్సవమును గూర్చియు పారిశుద్ధ్యదినమును గూర్చియు వివరించిరి. మహాత్మా గాంధీ హరిజనులకై చేసిన కృషిని వివరించి, కేవలము చట్టములను తయారుచేసి, నిర్బంధించినంత మాత్రమున లాభము లేదనియు, సవర్ణహిందువులు తమ హృదయములను మార్చుకొని హరిజనులను తమతో సమానముగా భావించి వారికి తగిన సౌకర్యములు కలిగించుటకై కృషిచేయవలయుననియు, గ్రామములలో పారిశుద్ధ్యమును నెలకొల్పుటకై గ్రామప్రజలు కృషిచేయవలయుననియు నుడివిరి. హరిజనసంక్షేమమునకై ప్రభుత్వము ప్రత్యేక శాఖద్వారా కృషిచేయుచున్నదని వక్కాణించిరి. కలెక్టరుగారు సమాచారకేంద్రమును, స్త్రీజన సంక్షేమ కేంద్రమును చూచిరి.

బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ వి. రామచంద్రయ్యగారు పారిశుద్ధ్య దినోత్సవ, హరిజన దినోత్సవముల ప్రాముఖ్యమును వివరించి వందన సమర్పణ గావించిరి. సమావేశములో ప్రముఖ సమితి సభ్యులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు బడిపిల్లలు సమితి ఉద్యోగులు పాల్గొని కార్యక్రమమును జయప్రదముగ కొనసాగించిరి.

పిల్లలకు పెద్దలకు మిఠాయిలు పంచిపెట్టబడెను. గ్రామమంతయు పరిశుభ్రముగ ఉంచబడెను. జాతీయగీతముతో సభాకార్యక్రమము ముగిసినది.

పెదపాడు పంచాయితీ సమితి వారి, ఆధ్వర్యము

గోగుంట గ్రామంలో ఈనెల 5, 6 తేదీలలో, మహిళా శిక్షణ శిబిరము నిర్వహించబడెను. పెదపాడు పంచాయతీ సమితి ప్రెసిడెంటు, శ్రీ వేగుంట దశరధరామయ్యగారు, బి.యస్.సి, డి.ఇ. హెచ్. పతాకావిష్కరణ, శిక్షణశిబిర ప్రారంభోత్సవము జరిపిరి. దీ5—12—60వ తేదీన జరిగిన సభకు శ్రీమతి జానకిదేవిగారు ఉమన్ వెల్‌ఫేర్ ఆఫీసర్‌గారు అధ్యక్షత వహించిరి, వసంతవాడ, గ్రూపులోని మహిళలుసభకు హాజరైరి. బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసర్‌గారైన శ్రీ కామేశ్వరరావుగారు స్త్రీ సంక్షేమ అధికారిణి స్త్రీ సంక్షేమ ఆర్గనైజరుగార్లు గ్రామాభ్యుదయ వృద్ధిలో గ్రామ మహిళలు నిర్వహించవలసిన పాత్రను గురించి వివరించిరి, శ్రీ ఎం.వెంకటరామయ్యగారు మహిళలు తీసుకొనవలసిన బాధ్యతల గురించి ముచ్చటించిరి. వ్యవసాయ విస్తరణ శాఖాధికారి యగు శ్రీ పి. యస్. శర్మగారు కూరగాయల పెంపకము, వాటికివచ్చు తెగుళ్ల నివారణ, పండ్లు నిలువచేయు విధానము తేనెటీగల పెంపకము గురించి వివరించిరి, విస్తరణ శాఖాధికారైన శ్రీ రాజుగారు స్త్రీలు తమతీరిక వేళలయందు వృథాచేయక ఆదాయము పెంపొందించు పరిశ్రమలగురించి మాట్లాడిరి. తుదకు కార్యక్రమము "జనగణమన"పాటలతో ముగిసెను.

దీ6—12—60 తేదీన శ్రీమతి వి. భాస్కరమ్మగారి అధ్యక్షతన సభ ప్రారంభించబడెను. కోళ్ల పెంపకమునందు స్త్రీలు తీసుకొనవలసిన శ్రద్ధగురించి విస్తరణాధికారి యగు శ్రీ సాంబశివరావుగారు, కుటుంబనియంత్రణగురించి డాక్టరు, కామేశ్వరమ్మగారు స్త్రీలు పొందు ఉపయోగములు గురించి జిల్లా సేవింగ్స్ ఆఫీసర్‌గారు మాట్లాడిరి. గోగుంట గ్రామస్థులు పి. సూర్యనారాయణగారు స్త్రీలు వారి, విద్యుక్తధర్మములు గూర్చి ముచ్చటించిరి. మహిళాసమాజముచే భజన కార్యక్రమము జరుపబడెను. శ్రీ కె. రామయ్యగారి వందనసమర్పణతో శిక్షణాశిబిరం ముగిసెను. శిక్షణా కాలపు రాత్రివేళలందు సినిమా ప్రదర్శనములు ఏర్పాటు చేయబడెను.

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

రిజిష్టర్డు చిత్రకూట కొండ మూలిక 1—1—61 పూర్ణిమనాడు పొంపయసం (క్షీరం)తో తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, ఊపిరాడకపోవుట, మొదలైనవి నివారణ మగును. జాబులు యింగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O. Chitrakot, U.P.

కనపడటంలేదు

కర్నాటి పాండురంగయ్య 13 సం. ఎరుపు కుడిచెవిపై బంగారపు ముత్యం పోగు, నెలకిందట పారిపోయినాడు. జాడ తెలిపిన తగిన బహుమతి యివ్వబడును. కర్నాటి వీరయ్య, నల్లగొండ జిల్లా దేవరకొండ తా. కురుమేడు పోస్టు కమ్మువారిపాలెం.

నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటి

నేటివరకు జరిగిన సవరణలతో కూడిన 21—9—1932 తేదీ జి.ఓ. నం. 3750లో నిర్ణయింపబడిన యోగ్యతలు కలిగిన అభ్యర్థుల వద్దనుండి పంపుపంపింగ్ స్టేషనుకు 2వ గ్రేడు ఎలెక్ట్రీషియన్ల తాత్కాలిక ఉద్యోగములకు (నాలుగునెలలు) దరఖాస్తులు కోరబడుచున్నవి. స్కేలు రు.50—2—64—3—85 ఆపైన మామూలు అలవెన్సులు. దరఖాస్తులు కమిషనరు గారికి డి. 26—12—1960 వ నాటి లోపునగాని చేరవలెను. వయస్సు, అనుభవము తప్పక తెల్పవలెను.

ఎస్. ఎం. మూర్తి, కమిషనరు.

ప్రకటన

కొవ్వనాటి పకీరయ్యను అతని స్వంత బాధ్యతపై "ఆంధ్రప్రభ" దినపత్రిక, వారపత్రికలకు దుగ్గిరాల — మారంపూడి—మంచికలపూడి — పెనుమూలి—కొండూరులలో పెల్లింగుఏజంటుగా నియమించడమైనది.

సర్క్యులేషన్ మేనేజరు.

టెండరు నోటీసు

రామానుజ వర్తర్లపల్లి పంచాయతి

బందరుతాలూకా రామానుజ వర్తర్లపల్లి పంచాయతీ లిమిట్సులో మట్టితోలి రోడ్డు వేయుట. కొలతలు: 660 అ. పొడవు, 18 అ. వెడల్పు, 2 అ. ఎత్తున 1 ఫర్లాంగు మట్టిరోడ్డు వేయుట.

పనివివరము: ఎస్టిమేటు డాఖలా మొత్తము రు. 800/— టెండరుడిపాజిటు రు. 100 కి రూ. 5/— లు చొప్పున కట్టవలెను. ది 20—12—60 తారీఖున మ. 3—30 గంటలకు పంచాయతీ ఆఫీసు దగ్గర దరఖాస్తులు తీసుకొనబడును.

జంపన వెంకట్రామయ్యగారు,
పంచాయతీబోర్డు ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

పెడన పంచాయతీ, కృష్ణాజిల్లా.

పెడన పంచాయతీ తాలూకు ఈ దిగువ పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే ది 23—12—60 తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసుకోబడి ఆదినమే సాయంత్రము 4—30 గంటలకు సదరు టెండర్లు పరిశీలన నిమిత్తము హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లు పంపుకోగోరువారు టెండరు నిబంధనలకు లోబడి పంపుకొనవలెను. టెండరు నిబంధనలు తదితర వివరములు పంచాయతీ ఆఫీసునుండి పొందవచ్చును.

పని పేరు.	ఎస్టిమేటు మొత్తము	టెండరు డిపాజిటు మొత్తము
1. 8 వ వార్డులోని శ్రేటనుకు గోడకట్టుట.	రూ. 1090	రూ. 55
2. 1 వ వార్డులో చప్టా మరమ్మతు.	రూ. 180	రూ. 10
3. చేపలమార్కెటులో పెద్దకు మెట్లుకట్టుట	రూ. 760	రూ. 40
4. శేషవతారంగారి యింటికెదురుగా గల బావికి పళ్లెము కట్టుట.	రూ. 400	రూ. 20
5. బి. టి. రోడ్డు ప్రక్క కొల్లిపర కృష్ణారావుగారి యింటినుండి డ్రైను కట్టుట.	రూ. 630	రూ. 35
6. పోకలవారివీధి మెటలు చేయ్యుట.	రూ. 1600	రూ. 80
7. బస్సుస్టాండు ప్రక్కవీధి మెటలుచేయుట.	రూ. 1600	రూ. 80
8. 6 వ వార్డు మసీదు కెదురుగా కల్వర్టు కట్టుట	రూ. 1150	రూ. 60
9. బి. టి. రోడ్డునుండి అగస్త్యేశ్వరస్వామి దేవాలయమునకు యెదురుగావెళ్లేరోడ్డు మెటలు చేయుట.	రూ. 1200	రూ. 60
10. ఆటకోడు వంతెనకు యిరువైపుల రోడ్డు వేయుట.	రూ. 1220	రూ. 65

(సం.) ని. వెం. కృష్ణమూర్తి.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

డి. పి. ఎఫ్. సెంట్రిఫ్యూగల్ పంపులు

ఆహార సమస్యను పరిష్కరించుటలో ఒక మంచి మార్గమును యిచ్చును.

ఈ పంపు ప్రకృతియొక్క సంపదను మానవునికి లభ్యపరచుటలో సహకరిస్తుంది.

2" నుండి 8" వరకు సైజులలో దొరకుచున్నాయి. డి. పి. ఎఫ్. పంపులు నమ్మకముగా పనిచేస్తాయని పేరుగాంచేయి.



నేడే ఒక డి. పి. ఎఫ్. పంపును ఆర్డరుయ్యకోండి!

తయారు చేయువారు: దండాయుధపాణి ఫౌండ్రి ప్రైవేట్ లిమిటెడ్, కోయంబత్తూర్.

BATLIBOI

డిస్ట్రిబ్యూటర్లు: బాట్లీబోయ్ అండ్ కంపెనీ, ప్రొప్రయిటర్లు: భోగిలాల్ లెహెర్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి. బ్రాంచిలు: అహ్మదాబాదు, కలకత్తా, కోయంబత్తూరు, ఢిల్లీ, కాన్పూర్, మద్రాసు, సికిందరాబాదు మరియు విజయవాడ. అసోసియేట్: బెంగుళూరు.

బ్రాంచి ఆఫీసులు: 87 సరోజినిదేవి రోడ్డు, సికింద్రాబాద్, 12/20 కాన్వెంటువీధి, విజయవాడ.

మోటారు వాహనములు ... — మోటారు ఫైనాన్సు కంపెనీలో ఆయిల్ ... ఆంధ్ర ... నీల్ పొందవచ్చు.
స్టాకిస్టులు : సెనెల్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్, పి. బా. బాక్సు నెం. 901, బొంబాయి — 1.
పి. బా. బాక్సు నెం. 1061 మద్రాసు—1

BCM
ఎలాస్టిక్ మాంటిల్సు ఉపయోగించండి.

శ్రేష్టమైన రకం, తక్కువ ధర, దీర్ఘకాలం మన్నునది. గ్యారంటీగలది
తయారుచేయువారు :
బెంగుళూరు కెమికల్
బెంగుళూరు — 12.

ప్రపంచములో నేను ఏ ఒక్కరిని పిచ్చివాండ్లనుగా ఉండనివ్వను.
ఒక్కరోజు వైద్యముతో గుణము నిచ్చును
పదిరోజుల మందు ఖర్చు రు. 25
మెంటల్ ఆయిల్ రు. 8
రాజవేద్ పండిత
మనోహర్‌లాల్ మిశ్ర,
హాస్పిటల్ అంస్ ఆశ్రమ్
చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్.
హైదరాబాద్ — ఆంధ్రప్రదేశ్

ఒకే ఫార్ములాలో వెంట్రుకలకు
సంపూర్ణ ఆరోగ్యము

వస్‌మోల్
వెంట్రుకలను నల్లగావుంచేది
హెయిర్ టానిక్
కేశాలంకారిణి
ఇది తెల్లగా వుండి, తలనూనెగాను మరియు సువాసన తైలముగాను ఉపయోగపడి ఎల్లప్పుడూ మీ అన్ని మందుల షాపులలోను, స్టోర్సు లలోను లభించును.
హైజినిక్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్
పోస్టు బాక్సు నం. 1192, బొంబాయి 1
NATIONAL V 360 TEL

"ఇండియాను గురించి మీ అభిప్రాయాలు"

బెర్లిన్, డిశంబర్ 13 :— పశ్చిమ బెర్లిన్ హైస్కూళ్లు విద్యార్థు లిద్దరికి ఇండియాకు ఉచితంగా వెళ్లివచ్చే అవకాశం, శ్రీ నెహ్రూను కలుసుకునే అవకాశం కూడా లభించింది.

రెనేట్ ఆరెన్స్, బెర్న్‌హార్డ్ లీమ్యా లెబర్ అనే వీరిద్దరూ వారి ఉపాధ్యాయుని తో 1961 జనవరి 5 వ తేదీనుంచి మూడువారాలపాటు ఇండియాలో పర్యటి స్తారు.

"ఇండియాను గురించి మీ అభిప్రా యాలు" అనే విషయాలపై వ్యాసరచన పోటీని ఏర్పాటుచేయడానికి శ్రీ డి. కె. హర్లేకర్ (30)అనే ఇంజనీర్ తోడ్పడ్డారు. బొంబాయినుంచివచ్చి బెర్లిన్‌లోపనిచేస్తున్న ఇంజనీరు యీయన. ఢిల్లీలోని "బొమ్మలను పంపి పెట్టే" సంస్థ సహకారంతో యీయన యీ వ్యాసరచన పోటీ ఏర్పాటుకు తోడ్పడ్డారు.

ఈ వ్యాసరచన పోటీలో విజేతలు రెనేట్ ఆరెన్స్,బెర్న్‌హార్డ్ లీమ్యాలెబర్‌లు.

వీరు జనవరి 25 న శ్రీ నెహ్రూను కలుసుకుంటారు. కలకత్తా, బొంబాయి, మద్రాసు, ఢిల్లీల నగరాలు పర్యటించాలని వీరు ఆశిస్తున్నారు.

రు. 4 లక్షల ఖర్చుతో గృహనిర్మాణ సంస్థ

:x:

గ్రామసీమలకు తృతీయ ప్రణాళికా కాలంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ పథకం

హైదరాబాద్, డిసెంబరు 14 :—

నాలుగులక్షల రూపాయల ఖర్చుతో తృతీయ ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో గృహనిర్మాణ సంస్థ నెలకొల్పబడుతుంది.

ఇది ఒక సాంకేతిక సంస్థ. స్థానిక పరిస్థితికి అనువైన గృహాల నమూనాలను ఈ సంస్థ అంద జేస్తుంది. స్థానిక వస్తువుల ఉపయోగాన్ని గూర్చి ఈ సంస్థ పరిశీలిస్తుంది.

తృతీయ ప్రణాళికా కాలంలో గ్రామసీమలో గృహనిర్మాణ పథకాల అమలుకు రు. 91 లక్షలు ప్రభుత్వం కేటాయించింది. 450 గ్రామాలకు ఈ కార్యక్రమం ఉపకరించవచ్చు. 269 గ్రామాలకు ఈ కాలంలో నమూనాలను తయారు చేస్తారు. 5,225 గృహాలు నిర్మింపబడతాయి.

మురికివాడల నిర్మూలన పథకం క్రింద 1,655 గృహాలను నిర్మించాలనీ, 1,613 స్థలాలను అభివృద్ధి చేయాలనీ ప్రభుత్వం సంకల్పించింది. తృతీయ ప్రణాళికలో వీటికి గాను రు. 25 లక్షలను ప్రభుత్వం కేటా యించింది. నిర్మించిన గృహాలను స్వల్పమైన అద్దెకు ఇస్తారు.

బెరుబారి బదలాయింపు

శ్రీ నెహ్రూతో తాను ఏకీభవిస్తున్నట్లు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రకటన

వారణాసి, డిసెంబరు 13 :—

బెరుబారిని పాకిస్తాన్‌కు బదలాయించడం విషయమై ప్రధాని నెహ్రూ అభిప్రాయంతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నేడిక్కడ ఒక ప్రకటన గావించారు. ప్రపంచంలో ఇండియా నవ్వులపాలు గాకుండా వుండాలంటే తానుకుదుర్చుకున్న ఒప్పందాలకు, ఒడంబడికలకు కట్టుబడి వుండాలని ఆయన పేర్కొన్నారు.

ఆయన తన ప్రకటనలో యింకా యిలా ఉల్లేఖించారు:

"పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ యీ విషయంలో ప్రదర్శించిన ధైర్యం, దేశభక్తి ఆయనపట్ల నాకు ఎంతో గౌరవభావాన్ని కలిగించాయి. ఇటువంటి వారినే జాతి నిర్మాతలుగా పేర్కొంటారు. బెరుబారి పశ్చిమ బెంగాల్‌లోనేకాక ఇండియాలో కూడా ఒక భాగం. అటువంటిది మరొకదేశం స్వాధీనం లోనికి పోతున్నదంటే — అందులోనూ మన ప్రజలు 6 వేల మంది నిర్వాసులవుతున్నారంటే ప్రతి భారతీయుడు బాధపడతాడు. కాని ప్రపంచంలో ఇండియా నవ్వులపాలు కాకుండా వుండాలంటే ప్రభుత్వం కుదుర్చుకున్న ఒడంబడికకు కట్టుబడి వుండాలి. ప్రభుత్వాన్ని వ్యతిరేకించేవారు కూడా యీ ఒడంబడికలను అమలుజరపడానికి విఘ్నం కల్గించరాదు. వారు చేయతగింది ప్రభుత్వాన్ని మార్చివేయడం.

నామటుకు నేను యీ విషయంలో ప్రధాని నెహ్రూతో ఏకీభవిస్తున్నాను. నిర్వాసితులయిన కుటుంబాలకు పునరావాసం కల్పించడానికి, నష్ట పరిహారం చెల్లించడానికీ ప్రభుత్వం సాధ్యమైనదంతా చేయగలదని నేను ఆశిస్తున్నాను."

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 15:—

కాటన్ ఆక్టోబర్—	రు. 140.25
ఇండియన్ ఐరన్—	రు. 23.36
వెండి (పుష్య)—	రు. 193.20
బంగారం (పుష్య)	రు. 115.10
ప్రత్తి జరిస్లా (ఏప్రిల్)	607.50
వేరుసెనగ (ఫిబ్రవరి)	213.50
ఆముదాలు (మే)	182.12
ప్రత్తి విత్తులు	93 75
జనప (మే)	33 37

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 15:—

(మాగాణి) పెసలు బస్తా	44.50—45.00
(మెట్ట) పెసలు	45—00
నల్లపెసలు నీలాలు	46—00
మినుములు	50—00
కందులు	40—00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 15:—

వేరుశనగపప్పు 240.36కిలో గ్రాములు కాండి కొరమాండల్ పీకట్ట 214 నుండి 215
వేరుశనగనూనె 325.83 కిలో గ్రాములు
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగారికి 420.00
తిరువత్తూరు ఆముదాలు 345.00
16.5 కిలో గ్రాముల డబ్బా క్యాన్

ఎం. ఎస్.	48 25
రాజా ఆరోస్	47.25
వేరుశనగకేకు	27.00

మద్రాసు బులియన్ మార్కెట్

సవరన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.00
ఎస్.ఎం.బంగారంరేటి 10 గ్రాములు	116.20
మూసాబంగారంరేటి 10 గ్రాములు	113.50
వెండికడ్డీ రేటి (1 కిలోగ్రాము)	197.00
,, చిల్లరధర (10 గ్రాములు)	2.00

లోక్‌సభ బైఎలక్షన్‌లో కాంగ్రెసు అభ్యర్థి విజయం

జయపూర్, డిసెంబరు 15:—

రాజస్థాన్‌లోని నాగార్ నియోజకవర్గంలో జరిగిన బై ఎలక్షన్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నరేంద్ర కుమార్‌సంఘీ 51 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈయనతో రామరాజ్య పరిషత్ అభ్యర్థి శ్రీ భూపాల్‌సింగు పోటీచేశారు. రాజస్థాన్ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ మాథుర్దాస్ మాథూర్ పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా యిచ్చిన కారణంగా ఈ బై ఎలక్షన్ జరపవలసి వచ్చింది. కాంగ్రెసు అభ్యర్థికి 80554 వోట్లు, శ్రీభూపాల్‌సింగుకు28962 ఓట్లు వచ్చాయి.

కంపెనీ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

:x:

రాజకీయపార్టీలకు విరాళాలు నిషేధించాలనే కాంగ్రెస్ సభ్యుని సవరణకు ఓటమి

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 14 :—

నేడు రాజ్యసభ, 216-క్లాజు కంపెనీ ప్రభుత్వబిల్లును ఆమోదించింది: ఇక ఇది ఇప్పుడు రాష్ట్రపతి ఆమోదముద్రకై పంపించబడుతుంది.

కంపెనీలు రాజకీయ పార్టీలకు విరాళాల నివ్వడాన్ని నిషేధిస్తూ ఒకక్లాజు చేర్చాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ సంతానం ప్రతిపాదించిన సవరణ 12, 61 ఓట్లతో వీగిపోయింది.

కంపెనీలు తన నికరలాభంలో నూటికి 5 వంతులకు మించిగాని, లేదా 25 వేలకు మించిగాని,ఏరాజకీయపార్టీకి, లేదా రాజకీయ ప్రయోజనాలకై ఏ వ్యక్తికికాని, విరాళ మివ్వరాదని ఈ బిల్లు నిషేధిస్తున్నది. ఈ క్లాజును ఉంచినట్లయితే, కాంగ్రెసుకు మహాప్రమాదం సంభవించగలదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ సంతానం హెచ్చరించారు. ఆయన ప్రతిపాదించిన సవరణను పురస్కరించుకుని ప్రతిపక్ష సభ్యులకు ప్రభుత్వపక్ష సభ్యులకు తీవ్రమయిన వాగ్యుద్ధం జరిగింది.

రాష్ట్రంలో దంపుడు బియ్యం పరిశ్రమ

అభివృద్ధిమార్గాలపై మంత్రి శ్రీ లక్ష్మణ్ సూచన

హైదరాబాద్, డిసెంబరు 13 :—

ఆంధ్రప్రదేశ్‌లో దంపుడుబియ్యం పరిశ్రమ కొనసాగిస్తున్న సంఘాల ప్రతినిధులు నేడు యిక్కడ సమావేశ మయినారు. ప్రభుత్వ లఘుపరిశ్రమల శాఖామంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ సమావేశాన్ని ప్రారంభించారు.

రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో 154 సహకార సంఘాలు సహా 145 సంఘాలు పాల్గొంటున్నాయి.

దంపుడుబియ్యం పరిశ్రమకు ద్రవ్య సహాయం, ఉపకరణాల సరఫరా గ్రామోద్యోగ భాండార్ల, మార్కెటింగ్‌డిపోల ఏర్పాట్లు రైసు మిల్లులకు పర్మిట్లు, ఆసుపత్రులలోనూ, ప్రభుత్వ శాఖలలోనూ, దంపుడు బియ్యం ఉపయోగించడం మున్నగు సమస్యలను వీరు చర్చిస్తారు.

మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, రాష్ట్రంలో రైసు మిల్లుల హల్లరుల సంఖ్య మరీఎక్కువగా ఉండడమే దంపుడుబియ్యం పరిశ్రమాభివృద్ధికి ఆటంకంగా వున్నదని అప్పటికి దంపుడుబియ్యం పరిశ్రమ విశేషంగా అభివృద్ధి చెందిందనీ, ఆయన అన్నారు.

1959—60 లో లక్ష బెంగాలు మణుగులకు పైగా దంపుడుబియ్యం తయారయిందని, పరిశ్రమలో రోజంతా పనిచేసేవారికి 3,168 మందికి రోజులో కొంతసేపే పనిచేసేవారికి 1505 మందికి జీవనోపాధి కల్పించినదనీ మంత్రి అన్నారు.

పరిశ్రమకు సంబంధించిన సమస్యలను సంగ్రహంగా వివరిస్తూ, ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డులు ఈ పరిశ్రమకు గిడ్డంగి సదుపాయాలు చెయ్యాలనీ, పీటఉత్పత్తి,మార్కెటింగులకు పంచాయితీసమితి బ్లాకుకు ఒక యూనిట్‌గా పరిగణించడానికి నిర్ణయించబడినదనీ శ్రీ లక్ష్మణ్ అన్నారు.

ఈ పరిశ్రమను సహకార పద్ధతులపై అభివృద్ధి చేయాలనీ, ఈ పరిశ్రమలను సాగిస్తున్న సంఘాలు సహకారసంఘాలై ఉండకపోతే, వాటిని ఆ విధంగా క్రమక్రమంగా మార్చివేయడం జరుగగలదనికూడా ఆయన అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన దంపుడు బియ్యం పరిశ్రమ, ఖాదీ గ్రామ పరిశ్రమల—బోర్డు డైరెక్టర్ శ్రీ టి. బి. భట్ ప్రసంగిస్తూ దంపుడుబియ్యం ఆరోగ్యానికి మంచిదనీ, అది అనేకమందికి జీవనోపాధి కలిగిస్తున్నదనీ అన్నారు.

ప్రభుత్వ పరిశ్రమల నిర్వహణ తీరు

లోకసభలో తీవ్ర విమర్శలు

ఢిల్లీ, డిశంబర్ 13 :—

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల మేనేజిమెంటు నేడు లోక్ సభలో తీవ్ర విమర్శలకు గురి అయింది.

భారత దేశం వంటి బడుగు దేశాలలో కీలక పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో లేనిదే అభివృద్ధి సాధ్యం కాదని సభ్యులు అంగీకరించారు. కాని వాటి నిర్వహణమీద, పార్లమెంటుకు కూడా అవి అతీతంగా నిర్వహించబడటం మీద సభ్యులు తీవ్రవిమర్శలు చేశారు.

చాలా మంది సభ్యులు యీ చర్చలో ప్రసంగింపగోరటం చేత, చర్చ రేపు కూడా రెండు గంటలు జరుపటానికి నిర్ణయించవలసివచ్చింది.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెచ్. సి. మథుర్ యీ చర్చను ప్రారంభిస్తూ ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు కట్టుదిట్టంగా నడవాలని, ప్రజల అభిప్రాయాలను ఆశలను నెరవేర్చే విధంగా అవి పనిచేయాలని అన్నారు. అంచనాల సంఘం, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సంఘం పిటిషనుయపై అనేక సిఫారసులు చేసిన ప్రభుత్వం ఆ సూచనలపైన ఇంతవరకు ఎలాంటి పథకం తయారుచేయలేదనికూడా శ్రీ మథుర్ అన్నారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు ఎలా నడవాలో, దాని ఆశయాలు ఏమిటో, అవి పార్లమెంటుకు ఎంతవరకు బాధ్యత వహించాలో తెలుపుతూ ప్రభుత్వం పార్లమెంటు ఆమోదంతో ఒక విధానాన్ని రూపొందించాలని అయన అన్నారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలవలెగాక చట్టబద్ధమైన సంస్థలద్వారాగాని, ఆయా శాఖలచేతగాని నడిపించాలని కూడా ఆయన అన్నారు.

ఈ పరిశ్రమలమీద మొత్తంమీద రెండున్నర శాతానికి మించి ఆదాయం రావటం లేదని కూడా శ్రీ మథుర్ అన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ నాషిర్ బరూచా మాటాడుతూ తగిన చట్టాలు లేని ఏక్స్లాలో ప్రభుత్వ పరిశ్రమలు తమ ఉత్పత్తులకు తమ యిష్టం వచ్చినట్లు ధరలు నిర్ణయించే ప్రమాదమున్నదనీ, ఎరువులు, ఉక్కు విషయంలో జరిగిందే దీనికి ఉదాహరణ అనీ, ధరలు నిర్ణయించడానికి అప్పుడప్పుడు కమిషన్లను వేయాలనీ అన్నారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలమీద పార్లమెంటుకు గల ఆధిపత్యం కేవలం నామమాత్రమైనదే అని కొందరు సభ్యులు విమర్శించారు.

రు. 36 వేల అప్పు

నీటి సరఫరా పథకానికి కావాలని గుడూరు కౌన్సిల్ విజ్ఞప్తి

గూడూరు, డిసెంబర్ 14:—

గూడూరు నీటి సరఫరా పథకానికి గాను రు 36,000 అప్పును మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మొన్న ఇక్కడ సమావేశమైన పురపాలక సంఘ అత్యవసర సమావేశంలో అభ్యర్థిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. చైర్మన్ శ్రీ పొన్నలూరి కోటారెడ్డి అధ్యక్షత వహించారు.

గోకులపాడు అగ్నిప్రమాదం

యలమంచిలి, డిశంబరు 14 :—

గోకులపాడు గ్రామంలో డిశంబరు 10 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో 125 సంద్లు కాలిపోయినవి. 25 వేల రూపాయల నష్టమైందని అంచనా.

నంద్యాలలో చౌకడిపోలు

నంద్యాల, డిసెంబర్ 14 :—

నంద్యాలలో ఇప్పటికి 13 చౌకడిపోలు ఏర్పాటు చేశారు. బియ్యం, గోధుమలు, పంచదార, ఆ డిపోలద్వారా అమ్మటకు ఏర్పాటు చేశారు. సివిల్ సప్లయి అసిస్టెంటు డైరక్టరు శ్రీ వెంకటాచలం సెట్టి వచ్చి డిపోలు చూచినట్లు కూడా అధికారవర్గాల ద్వారా తెలియవచ్చినది.

వరంగల్ నగరంలో ఆక్ట్రాయి పన్ను విధింపు

:x:

అమలుకు మునిసిపాలిటీ నిర్ణయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) వరంగల్, డిసెంబర్ 14:—

వరంగల్లు పురపాలక సంఘ ప్రత్యేక సర్వసభ్య సమావేశం మొన్న హన్మకొండ టౌన్‌హాలులో పురపాలక సంఘాధ్యక్షులగు శ్రీ ఆరెల్లి బుచ్చయ్య అధ్యక్షతన సమావేశమైంది. 1961 ఏప్రిల్ నుండి ఆక్ట్రాయ్ పన్నును వరంగల్ నగరంలో ప్రవేశ పెట్టుటకు తీర్మానించారు. ఆక్ట్రాయ్ పన్ను విధించుటకు 1956 లో నగర పాలక సంఘం తీర్మానించినా కొన్ని కారణాలవలన ఇంతవరకు ప్రవేశ పెట్టలేదు.

వరంగల్లు నగరంలో నీటికొరత చాలా యున్నది. నీటి (సప్లయి) సరఫరాకుగాను ప్రభుత్వం అప్పురూపంలో యాభై ఆరు లక్షల రూపాయలను మంజూరుచేసింది. కాని వాటిలో నుండి ప్రతి సంవత్సరం రెండుమూడు లక్షల రూపాయలు ఇవ్వటంవలన పని చాలా మందకొడిగా నడుస్తూందని ఆరెళ్ల బుచ్చయ్యగారి ఆధ్వర్యంలో వెళ్లిన ప్రతినిధివర్గం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి సమర్పించిన ఒక మెమోరాండంలో తెలిపారు.

డ్రైనేజి పథకంకూడా అవసరమైయున్నది. అందుకుగాను రాష్ట్రప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు—మూడు లక్షలరూపాయలకు బదులు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం అవసరమని ఆ మెమోరాండంలో పేర్కొనబడింది. కాబట్టి రాష్ట్రముఖ్యమంత్రి ప్రభుత్వం ఈపథకాలను మూడవ ప్రణాళికలో చేర్చాలని మెమోరాండంలో కోరబడింది.

పురోద్యానానికి పురపాలకసంఘ భవననిర్మాణానికిగాను 41 ఎకరాల భూమి మఠేవాడలో నిర్మించుటకు మహాత్మాగాంధీ దవాఖానాకు ఎదురుగా తీసుకొనుటకు దీనికి ప్రతిఫలం ఇప్పటికు రు 5 లక్షలు అవసరం కాబట్టి ప్రభుత్వం ఈ మొత్తాన్ని గ్రాంటురూపంలో మంజూరు చేయాలని కోరుతూ మరొక మెమోరాండం సమర్పించబడింది. మునిసిపల్ కార్యకలాపాలు అధికమైనందున డిప్యూటీకమిషనర్‌ను ఏర్పాటు చేయడం పట్టణ అభివృద్ధి దృష్ట్యా అవసరమని కూడా కోరబడింది.

ఆరునెలలకొకమారు బహుమతి బాండుల 'డ్రా'

ఆర్థికశాఖ పరిశీలిస్తున్నట్లు వార్త

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 14 :—

బహుమతి బాండుల 'డ్రా'ను యిప్పటివలె మూడునెలలకొక పర్యాయం కాక, యింకముందు 6 నెలల కొకమారు జరిపే విషయమై ఆర్థికమంత్రిత్వశాఖ ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇలా చేయడం వలన ప్రభుత్వం బహుమతులను మరింత ఎక్కువగా యివ్వడానికి వీలవుతుందని తద్వారా బహుమతి బాండుల పథకం ప్రజలను మరింత ఆకర్షించ గలుగుతుందనీ ఆర్థికశాఖ భావిస్తున్నది.

పాగగొట్టంలో చిక్కిన దొంగ!

(మన విలేఖరి)

భీమవరం, డిసెంబర్ 15:—

12 వ తేదీయిచ్చట శ్రీ టి. వి. సుబ్బారావు ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన బాబూరావు అనే 20 సంవత్సరాల వ్యక్తికి ఆ యింటివారే ప్రాణభిక్ష పెట్టవలసిన ఉదంతం ఒకటి తెలియజేయబడింది.

బాబూరావు దొంగిలించడానికి వచ్చి సుబ్బారావుగారి వంట యింటిలోని పొగగొట్టంద్వారా ప్రవేశించుటకు ప్రయత్నించి యెటూవెళ్లుటకు వీలులేక ఆ గొట్టంలోనుండి ప్రాణభిక్ష పెట్టమని కేకలు పెట్టినట్లు ఆగృహస్థులు యీ సంఘటన తెలుసుకొని అతని ప్రాణాలు కాపాడినట్లు చెబుతున్నారు.

బాబూరావును పోలీసులు అరెస్టు చేసారు. పట్టణ పోలీసు సబ్—యిన్‌స్పెక్టర్ శ్రీ సనాధరావు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

బస్సుప్రమాదం

(మన విలేఖరి)

పొన్నూరు, డిసెంబరు 10 :—

పొన్నూరు నుండి గుంటూరుకు వెళ్ళుతున్న ప్రయాణికుల బస్సు 8 వ తేదీ సాయంకాలం మునిపల్లె గ్రామం దాటగానే 12 సంవత్సరాల వయస్సు గల కుర్రవాడు ప్రమాదానికి గురై వెంటనే మరణించాడు తెలియజేయబడింది.

బస్సుడ్రైవరు బుచేని కష్టడిలోకి తీసుకొన్నారు. దర్యాప్తు జరుగుచున్నది.

ఆమె బహుమతిని గెలిచారు...
ఈ సారి అది మీ వంతు కావచ్చు

భారత ప్రభుత్వం వారి
బహుమతి బాండ్లు
కొనండి
1960 డిసెంబరు 31వ తేదీ వరకు అమ్మకమయ్యే బాండ్లు మాత్రమే ఈసారి 1961 మార్చి 1 వ తేదీన జరిగే డ్రాలో చేర్చబడగలవు.
పోస్టు ఆఫీసులలోను, రిజర్వు బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల బ్రాంచి లన్నింటిలోను, ట్రెజరీలలోను, సబ్-ట్రెజరీలలోను లభ్యంకాగలవు.
జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ
DA 60/550

నేషనల్ రేయాన్
ప్రకృతిలో పుష్కలముగా లభించు పదార్థమునుండి దారము వడకరును
తక్కువ వెలలో నాజూకైన దుస్తులు—రేయానుగా NRC వారు వడకునప్పుడు ప్రకృతి ప్రసాదించు సదుపాయము యిదియే.
ప్రకృతి ప్రసాదించు మరియొక సదుపాయము—రేయాన్, అనేక పరిశ్రమలకు ప్రధానమైన ఉపరసాయనములను తయారుచేయును. 5 లక్షల పనివారలకు పని పూర్తిగా కల్పించుచున్నది. కెమికల్ ఇంజనీర్లకు, సాంకేతిక నిపుణులకు అపూర్వమగు తరిఫీదు, అనుభవము నిచ్చి, భారతదేశపు విదేశీ మారకపు ద్రవ్యమును నిలువచేయుచున్నది.
ఈ పదార్థము మన దేశమునకు నిజముగా సకాలములో ఒక బహుమానము వంటిది.

ది నేషనల్ రేయాన్ కార్పొరేషన్ లిమిటెడ్
మేనేజింగ్ ఏజంట్లు :
చినాయి & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్
ఆఫీసు :
ఎవర్ట్ హౌస్,
బ్రూస్ స్ట్రీట్, బొంబాయి 1
ఫ్యాక్టరీ :
మొహానె, కల్యాణ్,
మహారాష్ట్ర.

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed Andhra Prabha Press and published at Vijayawada. Editor : Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య 808401

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

	అధికార నియుక్తులైన ఏజంట్ల ద్వారా	పోస్టు ద్వారా రు. వ
ఒక నెలకు	2—40	2—65
3 నెలలు	7—00	7—90
6 నెలలు	14—00	15—60
సంవత్సరానికి	28—00	31—00

ఛత్రపతి శివాజీ మ్యూజియం

నాగపూర్, డిసెంబరు 16:— సతారా నగరంలో శ్రీ ఛత్రపతి శివాజీ మ్యూజియమును నిర్మించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకొన్నదని నిన్న శాసనసభలో విద్యామంత్రిణి శ్రీమతి నిర్మలఖాన్లే, ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు. ఈ మ్యూజియంలో శివాజీ జీవితానికి, ఆనాటి మహారాష్ట్ర పరిపాలనా చరిత్రకు సంబంధించిన అనేక వస్తువులు భద్రపరుచబడతాయి.

సంపుటి: 25, సంచిక: 347 ★ విజయవాడ 17-12-1960 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

మంత్రివర్గ విస్తరణకై కాంగ్రెసు హైకమాండుకు ముఖ్యమంత్రి లేఖ

4 గురు మంత్రులను నియమించడానికి అనుమతి కోరారని శ్రీ పళ్లంరాజు ప్రకటన

—:x:—

ముఖ్యమంత్రి ఇష్టంవచ్చినవారినిఎన్నుకోడానికి అంగీకరించబడినదని కూడా వివరణ

మంత్రిపదవికి శ్రీ పళ్లంరాజు రాజీనామా

హైదరాబాద్, డిసెంబర్ 16:— ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా యిచ్చినట్లు వెల్లడి చేశారు. అధ్యక్షుడుగా ఎన్నికయిన వెంటనే డిశంబరు 4వ తేదీన రాజీనామా యిచ్చానని, కాని ఇంతవరకు మంత్రిపదవి బాధ్యతలనుండి విడుదల చేయలేదని ఆయన అన్నారు.

బట్టలధరల పరిస్థితిపై ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 16:— వాణిజ్య, పరిశ్రమల మంత్రి వచ్చే వారాంతం లో బట్టల ధరల పరిస్థితిపై పార్లమెంటులో ప్రకటన చేయగలదని శ్రీ నిత్యానంద కనుంగో లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

—:x:—

పార్టీలోని విభేదాలు రెండుమూడుమాసాలలో తొలగిపోగలవని పి.సి.సి. అధ్యక్షుని ఆశాభావం

హైదరాబాద్, డిశంబర్ 16:— మంత్రివర్గవిస్తరణ జరగాలని యూనిటీఫ్రంట్ నాయకులు ఒత్తిడి చేస్తున్నారనీ, పరస్పర సంబంధాలు సామరస్యపూరితం కావటానికి అదొక మార్గమని తాను అంగీకరించగా శ్రీ సంజీవయ్యకూడ దానికి సమ్మతించి 4 గురు మంత్రులను నియమించటానికి కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు అనుమతి కోరారని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజు నేడిక్కడ పత్రికావిలేఖరుల సమావేశంలో చెప్పారు.

తనకు కాంగ్రెసు యూనిటీఫ్రంట్ నాయకులకు మధ్య జరిగిన సంప్రదింపులను వివరిస్తూ డిసెంబరు 4వ తేదీని శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, ఎ. బి. రాజ, జి. బ్రహ్మయ్య, జె. వి.నరసింగరావు, ఏ. సి. సుబ్బారెడ్డి తనసమక్షంలో ముఖ్యమంత్రిని కలిసి కొన్నారని శ్రీ పళ్లంరాజు చెప్పారు. ఆసమయంలో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి కూడ ఉన్నారని ఆయన చెప్పారు. వర్గతత్వంతో జారీ చేసిన పరిపాలనా ఉత్తరువుల సన్నింటిని యూనిటీఫ్రంట్ తనకు సమర్పించటానికి, వాటిని తాను ముఖ్యమంత్రితో సంప్రదించటానికి అంగీకరించబడినదని కూడ శ్రీ పళ్లంరాజు చెప్పారు. ఈఉత్తరువుల స్వభావాన్ని పరిశీలించటంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ సత్యనారాయణరాజు ముఖ్యమంత్రికి సహాయం చేయటానికి, ఏదైనా భేదాభిప్రాయంవస్తే, దానిని పి.సి.సి. అధ్యక్షుని మధ్యవర్తిత్వానికివదలటానికికూడ అంగీకరించబడినదని ఆయన వివరించారు.

ఎన్నికల సంఘంలో తనస్థానాన్ని ఖాళీ చేసే విషయంమూడు మాసాలతరువాతచూచుకొనాలని కూడ ఒప్పందం జరిగినదని ఆయన చెప్పారు.

మూడవఒప్పందంముఖ్యమంత్రి మంత్రివర్గాన్ని విస్తరించటం. మంత్రివర్గ విస్తరణకు శ్రీ పళ్లంరాజు అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుని అనుమతి సంపాదించాలని యూనిటీ ఫ్రంట్ నాయకులు సూచించగా అందుకు శ్రీ పళ్లంరాజు తిరస్కరించారట. మంత్రివర్గ విస్తరణవిషయం చర్చించటానికి శ్రీ సంజీవరెడ్డి యిష్టంగా లేదనితనకు తెలిసినదని అందువేత తాను ఈ విషయం ఆయనతో చర్చించబోనని శ్రీ పళ్లంరాజు చెప్పారట.

డిసెంబరు 7వ తేదీని తాను తిరిగి కాంగ్రెసు అధ్యక్షుని కలిసికొన్నపుడు మంత్రివర్గ విస్తరణ విషయం ఎత్తగా ఆవిషయం మరొకసారి ప్రస్తావించవద్దని శ్రీసంజీవరెడ్డి గట్టిగాచెప్పారని, ఎదేదైనా యీవిషయం చర్చిస్తే ఈ భేదాభిప్రాయాలన్నీ పదవుల కోసమేఅన్న భావం కలగవచ్చునికూడ చెప్పారని శ్రీ పళ్లంరాజు పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

అయితే యూనిటీఫ్రంట్ డిసెంబరు 8వ తేదీని ఇరువురు ప్రతినిధులను (శ్రీబ్రహ్మయ్య డాక్టర్ చెన్నారెడ్డి) తనవద్దకు పంపినదనీ,వారితో శ్రీ బ్రహ్మయ్య మంత్రివర్గ విస్తరణ జరగవలసినదేఅని గట్టిగా కోరగా విభేదాలుతొలగి పోవటానికి ఆదికూడ ఒకమార్గమని ఫ్రంట్ భావిస్తే, మంత్రివర్గ విస్తరణను వాయిదావేయటం తగదని తానుకూడ శ్రీ బ్రహ్మయ్యతో అంగీకరించానని కూడ శ్రీ పళ్లంరాజు చెప్పారు. ఆ తర్వాత ఈవిషయంముఖ్యమంత్రికితెలియజేయగా ఆయన దానిపైన తాను అప్పటికే చర్యతీసికొని కాంగ్రెసు అధ్యక్షునికి లేఖ వ్రాసినట్లు చెప్పారని కూడ ఆయన వెలియజేశారు.

పరిస్థితి ఇలా ఉండగా ఫ్రంట్ నాయకులు డిసెంబరు 9వ తేదీని తిరిగి తనను కలిసికొని మంత్రివర్గవిస్తరణ కాలహరణం చేస్తున్నదని అంటూ ఆరోజు రెండు గంటలకల్లా స్పష్టమైన సమాధానం తెలుపవలసిందిగా పట్టుపట్టారని, ఆ వ్యవధిలోగా సమాధానం రాకపోతే యూనిటీ ఫ్రంట్ భవిష్యత్ కార్యక్రమాన్ని తామే నిర్ణయించు కొనగలదని కూడ వారు తనతో చెప్పారని శ్రీ పళ్లంరాజు వెల్లడించారు. ఇది'అల్టిమేటం'అని ఒక విలేఖరి అనగా తానుఆ అభిప్రాయంతో అంగీకరించనని ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు అన్నారు. సంప్రతింపులలో ఇలాంటివి సహజమనీ, సోదరులంటివారైన కాంగ్రెసు వాదులలో ఇది సహజమనీ కూడ ఆయనపేర్కొన్నారు. ఫ్రంట్‌నాయకులమాటను మీరు తీవ్ర విషయంగా తీసికొన్నారాఅని అడుగగా తీసికొన్నాననీ, అందుచేతనే మంత్రి వర్గాన్ని విస్తరింప చేయవలసిందిగా ముఖ్యమంత్రికి సలహా యివ్వడానికి సాహసించానని శ్రీ పళ్లంరాజు చెప్పారు.

మంత్రివర్గంలోకి ఎందరిని తీసుకోవేసే, ఎవరిని తీసికోవేసే, ముఖ్యమంత్రి యిష్టానికి వదిలివేయటానికి అంగీకరించబడింది, డిసెంబరు4వ తేదీన జరిగిన చర్చలలో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఈ విషయంపై నొక్కి చెప్పాడని కూడా పి. సి. సి. అధ్యక్షులు చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసునాయకులు ఈ వివాదంలోకి శ్రీ సంజీవరెడ్డి పేరును దించకూడదని సూచించగా ప్రస్తుత వ్యవహారాలతో అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షునికి ఎలాంటి సంబంధం లేదని, అయన పేరును ఎవరు ప్రస్తావించినా నిరుత్సాహపరచాలని శ్రీ పళ్లంరాజు చెప్పారు. కాంగ్రెసు అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు కనుక, సలహాలిస్తూ అందరినీ సక్రమమార్గంలో పెట్టగల అధికారం ఆయన కున్నదని, ఆ అధికారాన్ని వివరూ ప్రశ్నించజాలరని కూడా ఆయన చెప్పారు.

—:x:—

ప్రాంతీయ భాషలలోనే యూనివర్శిటీ విద్యాబోధన

—:x:—

లోకసభలో విద్యామంత్రి శ్రీమాలి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:— యూనివర్శిటీలలో క్రమేపీ బోధనా భాషలుగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టే ప్రభుత్వవిధానాన్ని విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి నేడు లోకసభలో పునరుద్ఘాటించారు.

విశ్వవిద్యాలయాలు స్వయం పరిపాలనా ప్రతిపత్తిని తామనుభవిస్తున్నప్పటికీ జాతీయాశయాలకు యూనివర్శిటీలు భిన్నంగా నడుచుకోరాదని ఆయన అన్నారు.

ఉన్నతవిద్యను సంబంధించిన పాఠ్యగ్రంథాలను హిందీలోకి ప్రాంతీయభాషలలోకి తర్జుమాచేసే ఒక పథకాన్ని రూపొందించడానికై ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఒక సభ్యుడు ప్రతిపాదించిన ఒక అనధికారతీర్మానంపై చర్చలోజోక్యంచేసుకుంటూ డాక్టర్ శ్రీమాలి పై విషయాన్ని ప్రకటించారు. ఆంగ్లభాషాస్థానాన్ని తగ్గించడం అత్యంతముఖ్యమయిన మార్గాన్ని అనుసరించడమనేది మంత్రి అన్నారు.

చైనానుంచి క్రొత్తబాడ్ కాస్టింగ్ సర్వీసు

ఇప్పుడు చైనానుండి ఇండియాకు ప్రసారం చేయబడుతున్న రెండు ట్రాన్సుమిషన్లు కాక, ఒక క్రొత్త బ్రాడ్‌కాస్టింగు సర్వీసును కూడా చైనా ప్రారంభించిందని సమాచారమంత్రి శ్రీ బి వి కేస్కర్ నేడు లోకసభలో తెలిపారు.

కేంద్రఉద్యోగుల గృహనిర్మాణ సౌకర్యాలు

ఒక కేంద్ర ఉద్యోగికి రెండు సంవత్సరాలకు వచ్చే జీతం మొత్తంకంటే రు. 4,800 తక్కువ అయితే, ఆ ఉద్యోగి గృహనిర్మాణార్థం ఆ మొత్తం బయానాగా ఇవ్వవచ్చునని పే కమీషను సిఫారసు ననుసరించి, ప్రభుత్వం నిర్ణయించిందని, గృహనిర్మాణశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ. కె. చాందా నేడు లోకసభలో తెలియజేశారు.

సమితిమ్యాపు ప్రస్తావన

సమితి మ్యాపులో కాశ్మీరు చిత్రణ సరిగా లేకపోవడాన్ని గూర్చి సమితి కార్యాలయంనుంచి జవాబేదీ రాలేదని విదేశాంగ వ్యవహారాలమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్అలీఖాన్ నేడు లోకసభలో తెలిపారు.

గోవాలో భారతీయులు

గోవాలో ప్రస్తుతం 310 మంది భారతీయులు నివసిస్తున్నట్లు తెలియవస్తున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో శ్రీ పద్మదేవ్ కు లిఖితపూర్వకమయిన సమాధాన మిచ్చారు. ప్రతిసంవత్సరం సుమారు 200 మంది భారతీయులు గోవాసరిహద్దు దాటి యిండియాలోకి రావడం జరుగుతూ ఉంటుందని కూడా ఆయన అన్నారు.

పారిశ్రామిక నమూనా కేంద్రం

పారిశ్రామిక నమూనా కేంద్రాన్ని ఆహమ్మదాబాదులో స్థాపించడం ఉచితంగా వుంటుందని విదేశీ నిపుణులు సలహా నిచ్చారని పరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయ్‌షా నేడు లోకసభలో తెలిపారు. విదేశ నిపుణుల సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

చైనాకు మోటారు పరికరాల రవాణా

మోటారు కార్ల పరికరాలు ఇండియానుండి చైనాకు అక్రమంగా రవాణా చేయబడుతున్నవని వినవస్తున్న వార్తలు సత్యదూరము లయినవని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ఖండించారు. సాధారణంగా యిండియానుండి చైనాకు ఏ వస్తువును చేరవేయాలన్నా హాంకాంగుద్వారా చేరవేయవలసిందేననీ, ఆటోమొబైల్ పరికరాలు ఇంతటి ఇరుకైన సిందుద్వారా చేరవేయబడుతున్నవని అనడం అవిశ్వసనీయమన్నది విషయమనీ, శ్రీ నెహ్రూ వివరించారు.

బాబూజీ

"నౌకా వారోత్సవాలు పూర్తి కాకుండానే ఏచ్చేశావ్ భలేవాడివి"

భారత—చైనా వివాదంపై రంగూన్‌లో ఇరుదేశాల ప్రతినిధివర్గాల నాయకులు తమ తుది నివేదికపై సంతకాలుచేస్తున్న దృశ్యం

బెరుబారి బదలాయింపు బిల్లు: నెహ్రూచే లోక్ సభలో ప్రతిపాదన

—:x:—

రాజ్యాంగసవరణబిల్లుప్రతిపాదనకుఅనుమతి

—:x:—

ఓటింగ్‌లో బెంగాల్ కాంగ్రెసు సభ్యుల తాటస్థ్యం: మంత్రి సేన్, ఇద్దరు డిప్యూటీమంత్రుల గైర్ హాజర్

న్యూఢిల్లీ, డిసెంబరు 16:— బెరుబారి తదితర ప్రాంతాలను పాకిస్తాన్‌కు బదలాయించడానికి వీలు కలిగించే రాజ్యాంగం (9వ సవరణ) బిల్లును, పాకిస్తాన్ లోని కొన్ని ప్రాంతాలను ఇండియన్ యూనియన్‌లో చేర్చే విలీనీకరణ బిల్లును నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రవేశపెట్టారు.

ఈ బిల్లులను ప్రవేశపెట్టరాదని ప్రతిపక్షసభ్యులందరు ఒక్కుమ్మడిగ వ్యతిరేకించారు. ఒక గంటసేపు చర్చ జరిగింది. అనంతరం ఈ విషయాన్ని ఓటింగ్‌కు పెట్టగా 169 మంది అనుకూలంగాను, 46 మంది సభ్యులు వ్యతిరేకంగాను ఓటుచేయడంతో ప్రధాని నెహ్రూ బిల్లులను సభలో ప్రవేశపెట్టారు.

కమ్యూనిస్టు నాయకుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవదీస్తూ ఈ బిల్లు, రాజ్యాంగ చట్టంలోని 3వ నిబంధనకు అనుగుణంగా లేనందువల్ల, దీనిని ప్రవేశ పెట్టడం అశాస్త్రీయమని అభ్యంతరం తెల్పారు. ఆయన అభ్యంతరాన్ని స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ త్రోసిపుచ్చారు.

రిపబ్లికనుపార్టీ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి, ఈ బిల్లు కేవలం అసందిగ్ధంగా అస్పష్టంగా ఉన్నదని, కనుక దీనిని ప్రతిపాదించరాదని మరొక అభ్యంతరాన్ని లేవదీశారు. దానిని స్పీకర్ త్రోసిపుచ్చారు.

బిల్లులను ప్రతిపాదించ వచ్చునా, కూడదా అనే విషయంపై వోటింగు జరిగింది. బిల్లును ప్రతిపాదించ వచ్చునని 169 గురు సభ్యులు, కూడదని 46 గురు సభ్యులు వోటు చేశారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు కాంగ్రెస్ సభ్యులు వోటింగులో పాల్గొనలేదు.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్, ఉపమంత్రులు శ్రీ అనిల్ కె. చందా, డాక్టర్ యం. యం. దాస్‌లు సమావేశానికి హాజరు కాలేదు.

(ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ లేవదీసిన అభ్యంత

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెసు వాదులలోని విభేదాలు సిద్ధాంత సంబంధమయినవో, వ్యక్తిగతమైనవో చర్చించడానికి ఆయన నిరాకరించారు. అన్యోక్తవలనగానీ, దేనివలనైనా గానీ, విభేదా లున్నవని ఆ విషయం అంతరమించి వ్యాఖ్యానించజాలనని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

కాంగ్రెసు వాదులలోని విభేదాలు రెండు మూడు నెలలో తొలగిపోగలవన్న ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు. కాంగ్రెసు వాదులలో ఎన్ని విభేదాలున్నా, పార్టీక్షేమాన్ని తాము విస్మరించజాలరని కూడా ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులమధ్య పనుల విభజన విషయంపై ప్రశ్నలను ఆయన తప్పించివేశారు. ఈ విషయాలలో సీనియారిటీ, పలుకుబడి, శక్తి, పరిగణనలోకి వస్తాయని, బలవంతులైనకార్యదర్శి పార్టీలో తన వ్యక్తిత్వంచూపగలడు కనుక ఆయనకు ఏ బాధ్యతలు యిచ్చినా, పట్టించుకో నవసరం లేదని కూడా శ్రీ పళ్లంరాజు ఈ సందర్భంలో అన్నారు. ఏమైనా ఈ విషయాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించగలనని తాను ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

విభేదాలకుగల కారణాలలో మంత్రివర్గ విస్తరణ ఒకటనీ, ఈ సమస్యను అందరికీ సంతృప్తి కలిగేవిధంగా పరిష్కరించగలిగితే పెద్ద ప్రతిబంధం తొలగుతుందనికూడా శ్రీ పళ్లంరాజు చెప్పారు.

లోగడ, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు మంత్రివర్గంనుంచి రాజీనామాచేసి ఉండడం వల్లను తాను రాజీనామా చేసిన ఫలితంగా మంత్రివర్గంలో ఖాళీ ఏర్పడినందువల్లను, ఎనిమిది ఎక్కువగా ఉన్న కారణాన, మంత్రివర్గంలో క్రొత్తగా మరి నలుగురు మంత్రులను చేర్చుకొనడానికి శ్రీ సంజీవయ్య కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు అనుమతి కోరారనీ, మంత్రి వర్గం విస్తరించబడిన తరువాత మొత్తం మంత్రి వర్గంలో16 మంది మంత్రులు ఉండగలరనీ, శ్రీ పళ్లంరాజు అన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశంలోపునే ఈ విస్తరణ జరగగలదని తాను ఆశిస్తున్నానని కూడా అన్నారు.

పరిపాలనా సంస్కరణలు

నివేదిక పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘం

హైదరాబాద్, డిసెంబరు 16:— పరిపాలనా సంస్కరణల సంఘం తన నివేదికలో చేసిన సిఫార్సులను పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ ఉపసంఘంలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, చిన్న పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి సభ్యులు.

కాంగోలీస్ సైన్యంచేసమితి సిబ్బంది 50 మంది అరెస్టు

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 16— కివూరాష్ట్రంలోని బుకావూ నగరంలోని ఆస్ట్రియన్ వైద్య సిబ్బంది 51 మందిని కాంగోలీస్ సైన్యం అరెస్టు చేసినట్లు ఇక్కడ మిత్రరాజ్యసమితి కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

ఒక స్త్రీ నర్సుకూడా అరెస్టుకాగా, సమితి నైజీరియన్ సైనికుల సాయంతో ఆమెను విడుదల చేశారు. ఆస్ట్రియనుల విడుదలకై స్థానికాధికారులతో సంప్రదింపులు జరుగుతున్నవి. మిత్రరాజ్య సమితి ఆసుపత్రిని ఒక దానిని ఏర్పాటు చేయడానికిగాను వీరు ఈ వారం యిక్కడకు వచ్చారు.

ధూకమతాలబిల్లు:

ప్లానింగు కమిషన్ సూచనకు రాష్ట్రప్రభుత్వ తిరస్కృతి

—:x:—

గరిష్ఠపరిమితులను అమలుచేసే విషయంలో వివాదం

హైదరాబాదు, డిసెంబరు 16— 1958వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ భూమిసంస్కరణల బిల్లు ప్రచురింపబడిన నాటినుంచి, గరిష్ఠ పరిమితులు అమలుచేసేవిధంగా, భూమిసంస్కరణబిల్లును సవరించవలసిందిగా ప్లానింగ్ కమిషన్ రాష్ట్రప్రభుత్వానికి సూచించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు, అటవీశాఖామంత్రి శ్రీ పళ్లంరాజు నేడు పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

ప్లానింగ్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పై సిఫార్సు చేసినప్పటికీ, భూమిదారులు తమ భూమిని ఇతరులకు అమ్మడంవల్లకాని, ఇతరులపేర పెట్టడం వల్లకాని, పంపిణీచేయడం వల్లకాని, బదిలీ చేసి ఉన్నందువల్ల బిల్లు ప్రచురితమైన నాటినుంచే గరిష్ఠ పరిమితులను అమలుచేయడం ఆచరణ సాధ్యంకాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కూడా శ్రీ పళ్లంరాజు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఈవిషయాన్ని ప్లానింగ్ కమిషన్‌కు తెలియజేసిందనీ, ఇంతవరకు ప్లానింగ్ కమిషన్‌నుంచి జవాబేమీరాలేదనీ ఆయన అన్నారు.

ఇన్సూరెన్సు జాతీయకరణ తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, డిసెంబరు 16 — ఇన్సూరెన్సును జాతీయం చేయాలని కోరుతూ ఒక సభ్యుడు ప్రవేశపెట్టిన అనధికారతీర్మానం నేడు లోకసభలో మూజువాణి వోటింగులో ఓడిపోయింది. ఇన్సూరెన్సుసభ్యుడు శ్రీ టి. బి. విఠల్‌రావు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

పోర్చుగల్ వాదనకు సమితి తిరస్కారం

—:x:—

విదేశాలలోని ప్రాంతాలు పోర్చుగీసు "రాష్ట్రాలు"కాక స్వపరిపాలనారహిత ప్రాంతాలుగా జనరల్ అసెంబ్లీచే నిర్ణయం

—:x:—

బడుగుదేశాలకు ఇతోధిక సహాయం, జాతి విచక్షణచట్ట రద్దు జరగాలనే తీర్మానాలకుకూడా ఆమోదం

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్ 16:— విదేశాలలోనున్న తన భూభాగాలు తన "రాష్ట్రాలు" అంటూ పోర్చుగల్ చేస్తున్న వాదనను జనరల్ అసెంబ్లీ త్రోసిపుచ్చి, వాటినికూడా స్వపరిపాలనారహిత ప్రాంతాల జాబితాలో అధికార పూర్వకంగా చేర్చింది.

పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలమొత్తం జాతీయాదాయంలో నూటికి ఒక వంతుస్థాయిని బడుగుదేశాలు చేరుకునేటట్లు బడుగుదేశాలకు చేసే సహాయాన్ని పారిశ్రామికదేశాలు హెచ్చించాలనే తీర్మానాన్ని జనరల్‌అసెంబ్లీ ఇవాళ ఏకగ్రీవంగాఆమోదించింది.

జాతివిచక్షణను ప్రోత్సహించే "శాసనాలు తదితర నియమ నిబంధనలుగల సమితి సభ్యత్వదేశాలు" వాటి నన్నిటినీ తొలగించివేయాలని కోరుతున్న తీర్మానాన్ని చాలా పెద్ద మెజారిటీతో జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

జనరల్ అసెంబ్లీ యింతకుపూర్వం తన ధర్మకర్తృత్వ సంఘం ఆమోదించిన తీర్మానాన్ని 68—6 వోట్ల తేడాతో ఆమోదించింది. 17 మంది వోటింగులో పాల్గొనలేదు.

ఈ ప్రాంతాల విషయమై "ఇంకా ఏమిజాగు కాకుండా" నివేదికలు పంపవలసిన "బాధ్యత" పోర్చుగల్ ప్రభుత్వానికి ఉన్నదని ఈ తీర్మానం ప్రకటిస్తున్నది.

తీర్మానపు జాబితాలో ఈ ప్రాంతాల పేర్లు ఉన్నవి:

కావ్‌వెర్డ్ ద్వీపపుంజం, పోర్చుగీసు గినియా, సావోటోం, ప్రిన్సిపుల్, వాటి పరాధీన ప్రాంతాలు సావో జాస్టిస్ట్ డిఅజాడా, కాబిండాలంకతో సహా అంగోలా మొజాంబిక్, గోవా, ఇండియాలోని యితర పోర్చుగీసు లంకలు, మకావో, యితర పరాధీన ప్రాంతాలు, టిమర్, యితర పరాధీన ప్రాంతాలు.

ఈ జాబితాలోని వివిధ ప్రాంతాల విషయమై వేర్వేరుగా జరిగిన వోటింగు సందర్భాన, మొదటి ఆరుప్రాంతాలనూ జాబితాలోచేర్చడానికి 57—4 వోట్ల తేడాతోసభవారుసమ్మతించారు. 22 మంది వోటింగులో పాల్గొనలేదు. మిగిలిన మూడు ప్రాంతాల విషయం 55—5 వోట్ల తేడాతో ఆమోదించారు. 28 మంది వోటింగులో పాల్గొనలేదు.

(మిగతా 3 వ పేజీలో)

తాజా వార్తలు
[3 వ పేజీలో]



వకా విరోచన చాక్లెట్
కడుపులో
పెరికెస్తుంది.
తియ్యగా వుండును. అన్ని కొట్లలో దొరకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ—2.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

తెలుగు, కన్నడం తెలిసిన కంపోజిటరు కావలెను. వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి.
వాడన్ అండ్ కంపెనీ,
ట్రిచీ—8

ఉబ్బసం మందు

పేరొందిన అన్నమా హిమాలయ్ పార్పు 1—1—61 పూర్ణిమనాడు రాత్రి మీకు ఇంటే ఉన్నచోట, రొమ్ము పడిశము, దగ్గు, సరిగా వూపిరాడక పోవుట మొదలైన వివి వెంటనే వయసుగుసు, భాషలు ఇంగ్లీసులో వ్రాయండి.
Shri Mahatma Sitah Baba Sewa Ashram, P O Chitrakot U.P.

నోటీసు

కైకలూరు పంచాయతి సమితి

కైకలూరు తాలూకా, కైకలూరు పంచాయతీ సమితి ఏరియాలోని గ్రామములలో గల యింజనీరింగు పనులను నిర్వహించుటకు కంట్రాక్టరుగా నుండకోరువారు, అనుభవసియులుగా యుండి, వారి పేర్లను రిజిస్టరు చేసుకొనుటకు దరఖాస్తు ధరావతు రు. 25 (యిరువదియైదు రూపాయలు) కైకలూరు సబ్ ట్రెజరీలో కైకలూరు పంచాయతిసమితి నిధికి 25—12—60 తేది లోపుగా చెల్లించి చలానా దరఖాస్తుతో జతపరిచి పంపవలయును ఈ పొమ్ము తిరిగి ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. దరఖాస్తు దారులు లోగడ పి.డబ్ల్యుడి. హైవేస్ డిపార్టుమెంట్లలో కంట్రాక్టరుగా చేసియున్నయెడల ఎంతవరకు పని వరకు పనిచేసినది సర్టిఫికెట్లు దాఖలు చేయవలెను. తాలూకా తహసీల్దారువారివద్ద పొందిన ఆస్తి వివరములు తెలుపు సాల్వెన్సీ సర్టిఫికెట్టు దాఖలుపరచవలయును.
కె. కనకాచలరావు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

పాలిసీ పోయినది

లైఫ్ ఇన్‌స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూనిట్: ఓరియంటల్ గవర్నమెంట్ సెక్యూరిటి లైఫ్ ఇన్స్యూరెన్సు కంపెనీ.
శ్రీ ...... జీవితముపై జారీ చేయబడిన 9365898 నంబరు పాలిసీ పోయినది. తెలుపబడినందున యీ తేదినుంచి ఒక నెలలోగా పై యూనిట్‌కు ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేటు పాలిసీ జారీ చేయబడును.
(సం) డి. ఏ. గంధి,
డివిజనల్ మేనేజరు, బొంబాయి, 17-12-60.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.
స్టేషనరీ సామానులు సప్లయిచేసే నిమిత్తం సీల్డు టెండర్లు 2—1—61 సా 4 గం.వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే తీసుకొనబడి ఆదేరోజు సా. 4—05 గం.కు తెరవబడును. టెండరు ఫారముల కాపీలు వగైరా దరఖాస్తుమీద రిజిస్ట్రారుమండి పొంద వచ్చును.
కే. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు.

కావలెను

"మోరిసన్" వాచీలకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం ఒక్కొక్క వాచీకి రు. 18 లు అంతకుపైన కొమ్మీషన్‌మీద ఏజంట్లు, సేల్సుమెన్ కావలెను ఉచితపు క్యాటలాగుకు వెంటనే వ్రాయండి.
MORISON WATCH Co
232 D Naoroji Road, Fort, Bombay-1

టెండరు నోటీసు

ద్రాక్షారామ మునిసిపాలిటి
ద్రాక్షారామ మునిసిపాలిటీ రు 40,000 లు విలువగల రోడ్డు పనులు, యితర పనులు మునిసిపల్ కమీషనరు గారిచే ది. 2—1—1961 తేదీ మధ్యాహ్నం గం. 3—00 ల వర్కు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. యితర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.
(సం) కె ఆర్ రామమోహనరావు, కమీషనరు.

టెండరు నోటీసు

కోడూరుపాడు పంచాయతి
నూజివీడు తాలూకా కోడూరుపాడు పంచాయతి ఏరియాలో యీ క్రింద వుదహరించిన పనికి కోడూరుపాడు పంచాయతీ ప్రెసిడెంటు గారిచే ది 24—12—60 వ తేదీ సాయంత్రం 3—00 గంటలవరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. ఆదేరోజు సాయంత్రం 3—30 నిమిషములకు హాజరైన టెండరుదార్లు ఎదుట తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.
1. ఉమామహేశ్వరపురంలో జి. యన్. టి. రోడ్డు ప్రక్కన పైపులు, కల్వర్టు నిర్మించుట
ఎస్టిమేటు మొత్తం. రు 1850—00 లు.
చెల్లించవలసిన ధరావతు రు 93—00లు.
వై. సూర్యప్రకాశరావు, ప్రెసిడెంట్.

శ్రీ శార్వరినామ సంవత్సర
మార్గశిర బహుళ త్రయోదశి
1960 డిశంబర్ 17, శనివారం
బహుళ చతుర్దశి రా: 7—47 వరకు
అనూరాధ ప: 1—51 వరకు
వర్జ్యం: సాయంత్రం 6—50 నుండి 9—50 వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 17, శనివారం

హఠాత్పరిణామాలు

కాలప్రవాహం ఉరవడి అత్యంత భయంకరంగా ఉన్నది. చూస్తూ చూస్తుండగానే ఎక్కడ ఏ సుడిగుండం గిర్రున తిరిగి విలయ నటనం చేస్తుందో తెలియడం లేదు. ప్రధాని నెహ్రూ చెప్పినట్లు, ఉదయం వార్తాపత్రిక తెరిచేసరికల్లా, ఏ విపరీతవార్త చదువవలసివస్తుందోనని బెగ్గడిల్లవలసి వస్తున్నది.

కాంగో పరిస్థితులు నానాటికి ధ్వాన్నమై పోతున్నాయి. అల్జీరియా స్థితిగతులుకూడా దానికి భిన్నంగా లేవు. పూర్వపు ఫ్రెంచి ఇండోచీనాలోని లావోస్ రాజధానిలో, రెండు సైనిక కూటాలమధ్య మహాసమరం అవ్యాహతంగా కొనసాగుతున్నది. ఈ అంతర్యుద్ధ పరిణామం ఏ దారి పట్టగలదో!

ఇవి ఇలా ఉండగా, తూర్పు ఆఫ్రికాలోని ఇథియోపియాలో తలవని తలంపుగ నొక నూత్న పరిణామం ఘటిల్లింది. ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ విదేశాలలో పర్యటిస్తున్న సమయం. ఇంతలో, ఆతని కుమారుడైన యువరాజే ఒక తిరుగుబాటు లేవదీసి అధికార పదవి నాక్రమించాడు. తానే చక్రవర్తినని ప్రకటించుకున్నాడు.

దీని అంతర్యమేమో నిశ్చితముగా తెలియదు. శతాబ్దాల తరబడిగ ఇథియోపియా ప్రజలనుభవించే బానిసత్వం నశించిందని రాజధానియైన అడిస్ అబాబా నగరంలో నినాదాలు చేయబడ్డాయి. 44 ఏండ్ల తన కుమారునివలన కలిగిన ఈ ముప్పు బ్రెజిల్ దేశంలో పర్యటిస్తున్న హెయిలీ సెలాసీ చక్రవర్తికి తెలిసి పర్యటనమాపి ఆదరా బదరాగా అతడు స్వదేశానికి విమానంలో బయలుదేరాడు. కాని, స్వదేశమే చేరుకుంటున్నాడో మరెక్కడికైనా పలాయన మౌతున్నాడో, ఇంకా స్పష్టంకాలేదు.

ఇటువంటి ఆకస్మిక సంఘటనే నేపాలులో కోయిరాలా మంత్రివర్గాన్ని త్రోసిరాజుచేసి మహేంద్రభూపతి సర్వాధికారాలూ హస్తగతంచేసుకోడం. కోయిరాలా ప్రభృతులు అరెస్టయి నిర్బంధంలో ఉన్నారు. ప్రజా ప్రతినిధి ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన రాజ్యాంగ చట్ట నిబంధనలు రద్దుచేయబడ్డాయి. రాజుకు సైనికదళాలు విధేయంగా ఉన్న కారణంచేత ఈ మార్పు యావత్తూ అవలీలగా జరిగిపోయింది.

ఎన్నికలచే ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వానికి ఈ రీతిగా అంతరాయం కలగడం నిజంగా విషాదకరమే. కోయిరాలా మంత్రివర్గం దేశ శ్రేయస్సుకూ సమైక్యానికి భంగకరంగా ప్రవర్తించినట్లు రాజు ఆరోపిస్తున్నాడు. నేపాలు కాంగ్రెసుకు చెందిన మంత్రివర్గ నాయకులతోపాటు కొంతమంది కమ్యూనిస్టు నాయకులుకూడా మహేంద్రుని ఆజ్ఞచే నిర్బంధితులైనారు.

శ్రీ కోయిరాలా పూర్వం మన జాతీయ కాంగ్రెసులో సభ్యుడుగా జాతీయ సమరంలో పాల్గొన్నవాడు. నేపాలు కాంగ్రెసు నిర్మాణానికి మన జాతీయ కాంగ్రెసే వరవడి. అంతకుపూర్వం నేపాలులో నిరంకుశ ప్రభుత్వం సాగిస్తూ ఉండిన రాణాల ఆధిపత్యాన్ని అంతరింపజేసి నేపాలు కాంగ్రెసు ఆధ్వర్యాన ప్రజా ప్రతినిధి ప్రభుత్వం అమలులోకి వచ్చింది. శ్రీ కోయిరాలా సోషలిస్టు భావాలు కలవాడు. భూస్వాములకు నష్టపరిహారం ఇవ్వకుండా భూములు స్వాధీనం చేసుకునే ఆతని విధానం రాజు అసమ్మతికి పాత్రమయినట్లు సూచించబడ్డది. రాజు ఈ చర్య తీసుకోడానికిగల కారణాలలో అది ఒకటి.

నేపాలు రాజ్యాంగ చట్టం ప్రకారం రాజుకు మామూలుగా ఉండే పెద్దరికంకంటె కొన్ని విశేషాధికారాలే ఉన్నాయి. ఏమైతేనేమి, నేపాలీ కాంగ్రెసు నాయకులతోపాటు కమ్యూనిస్టు నాయకులను కూడా నిర్బంధంలో ఉంచి రాజు గైకొన్న యీ చర్య పరిణామాలు ముందు ముందు ఎలా ఉండగలవో చూడవలసి ఉంది.

మహేంద్ర ప్రభు వా మధ్య మన భారత ప్రభుత్వ అతిథిగా మన దేశానికి విచ్చేశాడు. భారతదేశం పట్ల శ్రీ కోయిరాలా వలె అతడునూ సుహృద్భావప్రేరితుడేయని చెప్పుకోవలసి ఉంది. తన ప్రభుత్వ వైదేశిక నీతి తాటస్థ్యంగా అతడు ప్రకటించుకున్నాడు. ఎల్ల దేశాలతో మైత్రి పాటించడమే తన లక్ష్యమని ఉద్ఘాటించాడు.

నేపాలులో ప్రజా ప్రభుత్వానికి ఘటిన యీ గ్రహణం ఎంతవరకు? ఎన్నికలు తిరిగి త్వరలో జరుగుతవా? అనే ప్రశ్నలకు ఇప్పుడు నిక్కమైన జవాబు వచ్చే అవకాశంలేదు. కాలగతి బొత్తిగా దురూహ్యంగా ఉన్నది. ఏ క్షణాన ఏ వైపరీత్యం ఘటిల్లినా ఘటిల్లవచ్చు.

వృత్తి నాటక సంఘాలను క్రమ విధానంలో అభివృద్ధి చేయాలి

సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన నాటక కళాసదస్సు సిఫారసు

హైదరాబాద్, డిసెంబర్ 16:— హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, చిత్తూరు, అనంతపురం, ఈ అయిదు చోట్ల వృత్తి నాటక సంఘాలను క్రమ విధానంలో అభివృద్ధి చేయాలని నాటక కళాసదస్సు సిఫార్సుచేసింది.

ఇక్కడ జరుగుతున్న నాటక కళాసదస్సు నిన్నటితో సమాప్తమయింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహించారు. అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. సరైన నిధులు లేక గత మూడు సంవత్సరాలనుండీ అకాడమీ బాగా పనిచేయడం లేదన్నారు. నాటక, నృత్య, సంగీత, సినీ ఆర్టుల నాయకింటికే, ఒకొకదానికి అక్షరూపాయలను ఎచ్చే బడ్జెట్‌తో కేటాయించమనీ, అలా కేటాయిస్తే అకాడమీ తలపెట్టిన కార్యక్రమాలను నిర్వహించగలదనీ, ముఖ్యమంత్రిని కోరారు.

నాటక కళాసదస్సు కన్వీనరు శ్రీ ఎ. ఆర్. కృష్ణ నివేదికను సమర్పించారు. వివిధ విషయాలను చర్చించడానికి ఏర్పాటుచేసిన అయిదు బృందాల సిఫార్సులను ఈ నివేదికలో ఉదహరించారు.

నిన్న సాయంకాలం జరిగిన సర్వ ప్రతినిధి సభలో ఇంకా కొన్ని సూచనలు చేశారు.

హైదరాబాదులోని వృత్తి సంఘాలను అకాడమీ ఆర్ట్సు థియేటరుకు కలిపి రవీంద్రభారతికి అనుబంధ సంఘాలుగా చేయాలనీ, నటకుల, రచయితల సహాజాన్ని స్థాపించాలనీ, వార్షిక సదస్సును ఏర్పాటు చేయాలనీ, నాటక కళను బోధించే పాఠశాలలను నెలకొల్పాలనీ, ప్రయోగాత్మక గ్రామీణ పరిశీలక బృందాలను ఏర్పరచాలనీ, మహాకవి గురజాడ అప్పారావు శత జయంతి ఉత్సవాన్ని 1961 నవంబరు 30 న చేయాలనీ, అకాడమీ ఆధ్వర్యాన ఆ సందర్భంలో వారి ప్రముఖ నాటకాన్ని ప్రదర్శించాలనీ, సదస్సులో సిఫార్సు చేశారు.

నాటక కళా ప్రపూర్ణ బిరుదును స్వీకరించిన శ్రీ స్థానం నరసింహారావు సముచిత రీతిని సమాధాన మిచ్చారు. ఆయనను గౌరవించడం "సత్యభామ", "మధురవాణి" వంటి ఆయన నటించిన పాత్రలను గౌరవించినట్లవుతుందన్నారు.

అకాడమీ ప్రచురించిన జానపద గీతాల గ్రంథాన్ని శ్రీ సంజీవయ్య ఆవిష్కరించారు.

డాక్టర్ బి. రామరాజు, శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, శ్రీ వేదనారి గంగాధరం, శ్రీ తూమాటి దొణప్ప ఈ గీతాలను సేకరించారు. ఈ సందర్భంలో వీరివీకూడా గౌరవించారు.

పూర్ణానంద డ్రమాటిక్ థియేటరు వారు ప్రదర్శించిన "వసంత సేన"తో సదస్సు సమాప్తమయింది.

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాదు, డిశంబరు 15:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య డిశంబరు 17వ విజయవాడకు వెళ్లి అక్కడనుంచి గాంధిపురం (కొమరనోలు), గుడివాడ వెళ్తారు. ఆయన ఒంగోలు, వరంగల్లు చూసుకుని డిశంబరు 20 వ తిరిగివస్తారు.

రాజ్యాంగం 9 వ సవరణ బిల్లు

[1 వ పేజీ తరువాయి]

ధానికి సమాధానం చెబుతూ ప్రధాని నెహ్రూ రాజ్యాంగచట్టం మూడవ నిబంధనలోని అన్ని విషయాలకు, ఈ బిల్లు అనుగుణంగా వున్నదని స్పష్టీకరించారు. పశ్చిమ బెంగాల్ శాసనసభ ఈ బిల్లుపట్ల తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించలేదని ముఖర్జీ కాలిస్తున్న వాదన, సమంజసంగా లేదని వక్కాణించారు. ఈ బిల్లును పరిశీలించడానికి రాష్ట్ర శాసనసభలకు అవకాశం యివ్వాలన్నదే అసలు సమస్య అనీ, ఆ అవకాశాన్ని పశ్చిమ బెంగాల్ ఉభయ శాసనసభలకు యిచ్చామనీ — ప్రధాని వివరించారు.

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ చౌదరి ప్రసంగిస్తూ పాకిస్తాన్ ఇండియాలు కుదుర్చుకొన్న ఒప్పందం, ప్రజాస్వామిక సూత్రాలన్నింటికీ పూర్తిగా విరుద్ధంగా ఉన్నదని, భారతదేశం 17 వేలమంది బెరుబారి ప్రాంత భారతీయులను "పాకిస్తాన్‌ను యుథేచ్ఛగా పరిపాలిస్తున్న సైనికుని నియంతృత్వానికి" అప్పగిస్తున్నదని విమర్శించారు.

కమ్యూనిస్టు నాయకుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ప్రసంగిస్తూ పాకిస్తాన్‌తో ఒప్పందం కుదుర్చుకుందుకు తాను ఆతృత పడుతున్నామని, కాని భారత ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని కుదుర్చుకొనేటప్పుడు సమస్యను క్షుణ్ణంగా వివేచించి చూడక తొందరపాటుగా వ్యవహరించిన దని కనుక తాను ఈ బిల్లును ప్రతిఘటిస్తున్నానని అన్నారు.

బెరుబారి బదలాయింపుపై శ్రీ చటర్జీ ప్రభృతుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు బదలాయించడానికి రాజ్యాంగచట్టాన్ని సవరించవచ్చునా అనే సమస్యను అంతర్జాతీయ ట్రిబ్యునల్ పరిశీలనకు పంపించాలని బెరుబారి ప్రతినిధివర్గం నేడు తన అభ్యర్థనను పునరుద్ఘాటించింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ రాయ్ తన దృక్పథాన్ని హఠాత్తుగా మార్చుకోవడాన్ని ప్రతినిధివర్గం తీవ్రంగా విమర్శించింది.

ప్రకటనపై శ్రీ యన్. సి. చటర్జీ, త్రిదిబ్‌కుమార్ చౌదరి ప్రభృతులు సంతకాలు కావించారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 16:— సాలార్‌జంగ్ మ్యూజియమ్, సాలార్‌జంగ్ లైబ్రరీలను జాతీయ ప్రాధాన్యం గల సంస్థలుగా పరిగణిస్తూ, వాటి నిర్వహణ బాధ్యతను కేంద్రం తీసికోగల వీలును కలిగించే బిల్లును నిన్న రాజ్యసభ ఆమోదించింది.

బిల్లుపై జరిగిన చర్చలో 11 మంది సభ్యులు పాల్గొన్నారు.

కళాశాలల విద్యార్థుల సమ్మె

విజయవాడ, డిశంబరు 16:— స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు నేడు కూడా సమ్మెను కొనసాగించారు. దాదాపు ఎవ్వరూ కళాశాలకు హాజరుకాలేదు. పరిస్థితి ప్రశాంతంగా వుంది. విద్యార్థులు తమ కోర్కెలను బలపర్చాలని పట్టణంలోని ప్రధానవీధులలో వూరేగింపు జరిపారు.

బందరులో

బందరు, డిసెంబరు 16: హిందూ కళాశాలలో నేడు సమ్మె జరుగుటం లేదు. కళాశాలలో పని మామూలుగా సాగుతున్నది. పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

ఆంధ్రజాతీయ కళాశాలలో సమ్మె సాగుతూనే వుంది. అయితే, యీ రోజున నాటికి 40 మందికి పైగా హాజరయ్యారు. పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. పరిస్థితి ప్రశాంతంగా ఉంది. ప్రజాభిప్రాయం సమ్మెకు వ్యతిరేకంగా ఉంది.

నిడుబ్రోలులో

నిడుబ్రోలు, డిసెంబరు 16: నిడుబ్రోలు పి. వి. బి. ఎస్. కళాశాల లోని అయిదుగురు విద్యార్థులు మినహా మొత్తం మూడు వందలమంది నేడు సమ్మె చేశారు. పోలీసులు కావలా పెట్టారు.

విశాఖపట్నం జిల్లా చోడవరం తాలూకాలోని కందిపూడి పంచాయతీ అధ్యక్షులు శ్రీ పరిటి పాపారావును ఆ పదవినుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది.

నేపాల్‌లో ప్రజాస్వామిక పరిపాలనా వైఫల్యం

తమకు విచారం కలిగించిందని భారత ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటన

అక్కడి పరిస్థితిపట్ల రాజు అసంతృప్తిగా వున్నసంగతి ప్రభుత్వానికి ముందే చూచాయగా తెలుసునట

ఢిల్లీ, డిసెంబర్ 16:— నేపాల్‌లో యిప్పుడు సంభవించిన పరిణామం విషయమై భారత ప్రభుత్వానికి యింతకుముందు ఏ విధమైన సూచన జరిగి వుండనప్పటికీ కొన్ని మాసాలక్రితం నేపాల్ రాజు అక్కడి పరిస్థితుల పట్ల అసంతృప్తిగా వున్నారని, ఏదో ఒక చర్యతీసుకోవాలనే ఆలోచనలో వున్నారని మాత్రం ప్రభుత్వానికి చూచాయగా తెలియక పోలేదు అని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

"ఆచర్య ఏమిటో, అది ఎప్పుడు తీసుకొనబడగలదో మటుకు మాకు తెలియదు" అని శ్రీ నెహ్రూ ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన రెండు వాయిదా తీర్మానాలపై ప్రసంగిస్తూ రాజు తీసుకొన్న చర్యను విమర్శించడం తనుని కాన్పటికే అక్కడ కొనసాగుతున్న ప్రజాస్వామిక పరిపాలన దెబ్బతినడం అందరకు విచారం కలిగిస్తున్నదని అన్నారు.

భారత సర్వసేనాని యాదృచ్ఛికంగా ఈ సమయంలోనే అక్కడ వుండడాన్ని పేర్కొని నేపాలీస్ సైన్యానికి గౌరవ సేనాని పదవినిచ్చి గౌరవించడం కోసం రాజు ఆహ్వానించడంపైనే ఆయన అక్కడకు వెళ్లివున్నారని ప్రధాని అన్నారు.

పెక్కుమందికి వలెనే భారత సర్వసేనాని జనరల్ తిమ్మయ్యకు కూడా అక్కడ యిట్టి పరిణామాలు సంభవించబోతున్నవనె సంగతి తెలియదని శ్రీ నెహ్రూ వివరీకరించారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్త (కమ్యూనిస్టు) శ్రీ బ్రజ్‌రాజ్ సింగ్ (సోషలిస్టు) లు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలు నేపాల్ మంత్రివర్గం బర్తరఫ్ ప్రధానం చైనాతో ఇండియా ఎదుర్కొంటున్న చిక్కుల దృష్ట్యా ఏవిధంగా వుండగలదో ప్రభుత్వం వివరించాలన్నారు. అంతేకాక ఈ రెండు ప్రతిపాదనలకు తాను సమ్మతించలేదని స్పీకర్ అన్నారు.

"ఇది విచారకరమైన సంఘటనే"

జాతీయ ఉత్పాదకత సంఘం ఆధ్వర్యాన నేడు యిక్కడ జరిగిన తొలి భారతీయ పారిశ్రామిక నాయకుల సమావేశంలో ప్రసంగించడానికి శ్రీ నెహ్రూ వచ్చినపుడు నేపాల్‌లోని పరిణామాలపై వ్యాఖ్యానించవలసిందని పత్రికా ప్రతినిధులు కోరగా శ్రీ నెహ్రూ "అక్కడి పరిస్థితిని గురించి కొత్తవార్తలు రానిదే ప్రజాస్వామిక ప్రయోగాత్మక వైఫల్యం ఎక్కడైనా జరిగినా విచారం కలిగించగలదని తప్పితే ఏమని చెప్పగలను?" అని ప్రశ్నించారు.

ఒక క్షణం ఆగి — ఇది మాకు విచారం కలిగిస్తున్నది అని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతీయ పారిశ్రామిక నాయకుల సమావేశంలో ప్రసంగిస్తూ, నేపాల్‌లోను, ప్రపంచంలోని యితర ప్రాంతాలలోను సంభవించిన సంఘటనలను గురించి పేర్కొని ఈవిధంగా అన్నారు.

"ఈరోజులలో మీరు పత్రిక తీసుకుంటే నేపాల్‌లో ఏదో జరిగిందనో, ఇథియోపియాలో కల్లోలం రేగిందనో, కాంగో, అల్జీరియాలలోని సంఘటనలు, లావోస్‌లో యుద్ధమో ఏదో కన్పిస్తాయి. మనం జీవిస్తున్న ప్రపంచం స్థిమితం లేదనే ఈ సంఘటనలు సూచిస్తాయి.

"క్షణ క్షణం మారిపోతున్న ప్రపంచ పరిస్థితిని గుర్తించడానికి మనం అత్యంత శ్రద్ధాసక్తులతో వ్యాపారించవలసి వున్నది. దీనికి మన ప్రజల యోచనా విధానం క్రమపద్ధతిలో పెంపొందాలి. మారిపోతున్న పరిస్థితులకు అనుగుణంగానే మన దృక్పథాన్ని సరిపెట్టుకొంటూ వుండాలి"

పత్రికా ప్రతినిధుల విస్మయం

ఢిల్లీ, డిసెంబర్ 15:— నేపాలీస్ ప్రధాని ఆరెస్టు, రాజు సర్వాధికారాలు స్వాధీనం చేసుకోవడం వార్త ఢిల్లీలోని పత్రికలకు అందడానికి ముందే శ్రీ నెహ్రూ నేటి మధ్యాహ్నం 3—30 గంటలకు ఢిల్లీకి దగ్గరలో వున్న ఆనంగపూర్‌లో ప్రసంగిస్తూ "కాంగో, అల్జీరియా, లావోస్‌లలో కల్లోలం ప్రజ్వరిల్లు తున్నది, పొరుగుదేశాలైన నేపాల్‌లో కూడా కొన్ని సంఘటనలు జరుగుతున్నవి. వాటిని రేపోమాపో మీరు పత్రికలలో చూడగలరు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇది సమావేశానికి హాజరైన పత్రికా ప్రతినిధులకు ఆశ్చర్య విభ్రాంతులను కలిగించింది.

యూనివర్శిటీలు అప్పు చేయడానికి అనుమతి

త్వరలో శాసనం ప్రవేశపెట్టడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 16:— తమ ఆస్తుల తాకట్టుమీద అప్పులు చేయడానికి రాష్ట్రంలోని యూనివర్శిటీలను అనుమతించే ఒక శాసనం త్వరలో ప్రవేశపెడతారు.

రాష్ట్ర మంత్రివర్గం ఈ రోజున ఇక్కడ సమావేశమై ఈ నిర్ణయాన్ని చేసింది. ప్రస్తుతం యూనివర్శిటీలకు అప్పుచేసే అధికారం లేనందున, అట్టి అధికారం కలుగజేసే ఉద్దేశంతో ఈ నిర్ణయం చేశారు.

ప్రధాన పెట్టుబడి కార్యక్రమాలకు యూనివర్శిటీలకు అప్పు తీర్చడానికి యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ సిద్ధంగా ఉన్నప్పటికీ, యూనివర్శిటీల నియమావళి అప్పులు చేయడానికి అనుమతించడంలేదు.

బ్యాంకులకు అప్పులు

రాష్ట్రంలోని మూడు బ్యాంకులకు స్టేట్ బ్యాంకు నుండి అప్పులకు హామీ ఇవ్వడానికి మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

హైదరాబాద్ కోఆపరేటివ్ ఎపెక్సు బ్యాంకుకు రు. 30 లక్షలు, కడపజిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకుకు ఆరులక్షల రూపాయల అప్పుకు హామీ ఇవ్వ నిర్ణయించారు.

సెంట్రల్ కోఆపరేటివ్ భూమి తనఖా బ్యాంకుకు ఉన్న ఏడున్నరకోట్ల రూపాయల గ్యారంటీని పదికోట్ల రూపాయలకు పెంచారు.

పరిపాలనా సంస్కరణల సంఘ నివేదిక

పరిపాలనా సంస్కరణల సంఘం నివేదికను ఒక మంత్రివర్గ ఉపసంఘానికి పంపారు. ఈ ఉప సంఘంలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ప్లానింగుమంత్రి శ్రీ పి. రంగారెడ్డి, లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఉన్నారు.

నేపాల్ రాజు చర్యకు నాలుగు కారణాలు

నేపాల్ రాయబారి వివరణ

న్యూ ఢిల్లీ, డిసెంబరు 15:— కొయిరాలా ప్రభుత్వాన్ని రద్దు చేస్తూ నేపాల్ రాజు కావించిన చర్యను గురించి, నేడిక్కడ అధికార వర్గాలవారు వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. రాజుకు, కొయిరాలా ప్రభుత్వానికి మధ్య అభిప్రాయ భేదాలంటూ వున్నవని కొంతకాలంనుంచి తెలియవచ్చినప్పటికీ, రాజు, కొయిరాలా ప్రభుత్వాన్ని ఇంతలోరద్దు చేస్తాడని ఎవరూ అనుకోలేదు.

నేపాల్‌లో పొడమూపిన ఈ నూత్న పరిణామాలవల్ల, భారత ప్రభుత్వ సంబంధాలలో మార్పేమీ వుండదు. నిర్యాక్రమణ, స్నేహానుబంధముల ఒడంబడికపై ఆధారపడిన నేపాల్, ఇండియాల సంబంధాలు ఇదివరకు ఎలాగ వున్నవో, ఇకముందు కూడా అలాగే వుంటాయి. నేపాల్‌లోని ఇండియా రాయబారి శ్రీ హరీశ్వర్‌దయాల్, నేపాల్ పరిణామాలపై పంపించనున్న నివేదిక కోసం భారత ప్రభుత్వం ఎదురుచూస్తున్నది.

ఇండియాలోని నేపాల్ రాయబారిని నేడిక్కడ పత్రికా ప్రతినిధులు కలుసుకోగా, ఆయన నేపాల్‌రాజు చర్యకు నాల్గు ముఖ్యకారణాలు కలవని చెప్పారు. అవి ఇవి: (అ) నష్టపరిహారం చెల్లించకుండ, కొయిరాలా ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకొన్నది. (ఆ) అవినీతి చర్యల ఆరోపణలు. (ఇ) గోర్ఖావద్ద కాల్పులు జరపడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేయడం, 7 గురు చనిపోవడానికి కారణం కావడం. (ఈ) కమ్యూనిస్టుల చర్యలు విపరీతం కావడం, అని హింసను ప్రోత్సహపరచడం.

ప్రజల కోరికను పురస్కరించుకొని రాజు, ఈ చర్యను గైకొన్నారని, ఢిల్లీలోని నేపాల్ రాయబారి అన్నారు. ప్రజలు మంత్రివర్గాన్ని ఎన్నుకొన్నారని, కాని అది బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నదని, అది ఎన్నుకొబడిన మంత్రివర్గం కనుక తాను ఏమీ చేయలేని పరిస్థితిలో వున్నానని, నేపాల్‌రాజు చెబుతూనే వున్నారు. కాగా ఈ చర్య అత్యవసరం కావడమేకాక, ప్రజల వాంఛను మన్నించవలసి వచ్చింది. అని నేపాల్ రాయబారి వివరించారు.

పాకిస్తాన్‌కు ఇండియా వాగ్దానం

కాశ్మీర్ మంత్రి స్పష్టీకరణ

కరాచీ, డిశంబరు 16:— కాశ్మీర్‌లోని యుద్ధ విరమణరేఖకు ఇరువైపులా భారతదేశ సైనికులు నిలిచియున్నా కదలాడరని, ఇండియా ప్రభుత్వం పాకిస్తాన్‌కు తెలియచేసినదనే వార్త కేవలం అబద్ధమని కాశ్మీర్ మంత్రి శ్రీ అక్బర్ హుస్సేన్ ప్రకటించారు.

ఆజాద్ కాశ్మీర్ (పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతం) ప్రజల స్థితిగతులకు భంగం కలిగించే ఎట్టి చర్యను ఇండియా తలపెట్టదని మాత్రం భారతదేశం పాకిస్తాన్‌కు తెలియచేసినట్లుగా ఆయన పేర్కొన్నారు.

[illegible]

చంద్రునితోపాటు కొలను

చంద్రుడు దుదయించగానే — కొలను ప్రకాశించినట్లుగా — మగవాని కీర్తి ప్రకాశించే సమయంలో స్త్రీ జీవితం కూడా ప్రకాశిస్తుంది.

అదిసరక్షులేని తళుకులు — తళుకులు ఎన్నో తొంగిచూస్తాయి. కొలనులో చేపలు "వెలుగులో" ఎగిరి గంతులు వేస్తూ మిలమిల లాడినట్లు — ఆమె గుణాలు కూడా మెరుస్తాయి. ఆ సరాళమె రూపమే తళతళలాడినట్లు కనిపిస్తుంది లోకంకంటికి.

ఐక్ హోయి జాక్

మొన్నటిదాకా అమెరికా అధ్యక్షుణ్ణి గూర్చి లోకం ఎక్కడలేని వార్తలు ప్రకటించింది. "ఐక్, ఐక్" అంటూ కోటి గొంతులతో పిలిచింది. కెన్నడీ గెలిచాడు. కాని ఇంకా పదవి స్వీకరించలేదు. అప్పుడే లోకానికి ఐక్ అంటే డోకా — కెన్నడీ అంటే మన్ననా ఏర్పడింది. 'జాక్' మీద అభిమానం వచ్చిపడింది.

లోకానికే ఇలా వుంటే ఇక ఆయన అర్ధాంగి మాట చెప్పాలా! ఆవిడ భర్త వెన్నెన్ని విధాలుగానో పొగుడుతోంది. పత్రికల వాళ్లు — కెన్నడీ కంటె ముందుగా ఆవిణ్ణే వర్ణించడం ప్రారంభించారు.

అమెరికా అందాలభరిణ

సరే, ఆయన అధ్యక్షుడయ్యేసరికి ఈవిడ "ఫస్టు లేడీ ఆఫ్ అమెరికా" అయిపోతుంది కదా! చచ్చి చెడి యజ్ఞంచేస్తేగాని ఒక బ్రాహ్మణుడు సోమయాజి కాడు. మడికట్టుకొని ఆయన ప్రక్కన నుంచున్న ఆవిడ ఇక్కడ "సోమిదేవమ్మ" అయి పూరుకొంటుంది. ఇల్లాగే ఇదిన్నీ...

ఇప్పుడు కెన్నడీ సతీమణిని "అందాల భరిణ" అని కూడా వర్ణిస్తున్నారు. 1948 లో న్యూయార్కులో పోటీలో అందకత్తెగా వచ్చిందిట. అయితేమాత్రం ఆ అందం ఇంకా వుందా! ఏదైనా వెంట వస్తుందేమోగాని, వయస్సు మాత్రం, ఏర్పు పెరిగినకొద్దీ బాటసారులాగా వెంట రాదు. అయినా ఆవిడ అధ్యక్షుని భార్య అయింది. ఇంకేం తక్కువ!

పైగా ఆవిడ చాలా సంపన్న గృహంలో పుట్టిందిట — అలాటిగృహంలోనే అడుగుపెట్టిందిట. అందానికి ఐశ్వర్యంకూడా తోడైతే ఇంకేం కావాలి. ఒక విలేఖరి వ్రాశాడు: "అసలు కెన్నడీ అర్ధాంగిని చూచి చాలామంది సినిమానటి అను అనుకొని నిర్భాంతపోతూ వుంటారు" అని.

దానికేం? మద్రాసులాటి ఫిలిం పరిశ్రమలుగల నగరాల్లో కాస్త టిప్‌టాప్‌గా వున్నవాళ్లనూ, టిన్యూ చీరలు కట్టుకొన్నవాళ్లనూ — తారలనే అనుకొంటూ వుంటారు.

అంతేకాదుట కెన్నడీ భార్య బాగా చదువుకొందిట. నాలుగు భాషల్లో అనర్గళంగా మాట్లాడుతుందిట. ఇదేం గొప్పకాదు — కొందరు ఆడవాళ్లు మాట్లాడేది తెలుగే ఆయినా — పదిభాషల్లో మాట్లాడుతూ వుంటారు. భర్త అనే ఆయనకి ఏ ఒక్క భాషోతెలుస్తుంది. తక్కిన తొమ్మిది భాషల్లో ఆమె పాండిత్యానికి ఒక్క నమస్కారంచేసి ఇవతల కూర్చుంటాడు.

చదువిస్తే ఎవరు చదవరు?

గ్రంథాలంటే ఈవిడ కెక్కువ ప్రీతిట.

"సత్యం చెబుతుంది పాపం:"

నాటితో చాలాసేపు కాలక్షేపం చెయ్యగలదట. భర్త కోప్పడకుండా వుంటే కాఫీకి కుంపటైనా రాజెయ్యకుండా అలా పుస్తకాలూ, పత్రికలూ చదువుతూ కూర్చునేవాళ్లనేకమంది వున్నారు.

భర్త ఎన్నికల్లో పోటీలకు వెళ్లినప్పుడు, వెంట తానుకూడా వెళ్లిందిట. తానుకూడా అప్పుడప్పుడూ వుపన్యాస మివ్వడం ప్రారంభించిందిట... ఎంతసేపు? మూడేసి నిముషాలు... ఆ తర్వాత "ఇక మావారు మాట్లాడతారు" అని కూర్చునేదిట.

ఆవిడ కాబట్టి అలా కూర్చుంది గాని అంతా కూర్చుంటారా! మనదేశంలో ఎన్నిక అక్కర్లేకుండానే, సభలతో నిమిత్తం లేకుండానే, భర్తనలా కూర్చోబెట్టి అనర్గళంగా అయిదారు గంటలు ఉపన్యాసమిచ్చేవా రున్నారు. అదృష్టంలేక భర్తల కే అధ్యక్షపదవీ లభించడం లేదు గాని — లేకపోతే వాలి వాగ్ధాటివల్ల అయిదారు సార్లు భర్తలకు విజయం సంపాదించి పెట్టగల సమర్థులున్నారు.

నారీమణి-నమ్రత!

కనుక కెన్నడీ సతి, అప్పుడో మూడు నిముషాలు, అప్పుడో మూడు నిముషాలు మాట్లాడిందంటే — చెప్పుకోతగ్గ దేమీ లేదు. కాకపోతే ఆమె మూడు నిముషాలతో ఆగడంలో మాత్రం నారీమణికి వుండవలసిన నమ్రత కొంచెం గోచరిస్తోంది.

అదైనా ఎన్నాళ్లు — బహుకొద్ది రోజులు. ఆ తర్వాత ఇంట్లోనే కూర్చుంది. "ఆయ నెక్కడ ఎంత తిరిగినా, ఎంత మొరిగినా విసుగు లేదు, ఆయాసం లేదు" అన్న దామె. కొంచెం ఆలోచించి "ఆయనతో తిరిగేవాళ్లు ఎంతవాళ్లయినా సరే, మూడు పూటల్లో వాడిపోవలసిందే" అంది ఆమె.

మరి, దీన్నిబట్టి ఆమె కొంచెం నాజూకని తేలుతోంది. రంగంలో కురికి, రణకేకలు పెట్టే నేర్పూ, తిర్పూ లేవన్నమాట. ఏదో భర్త అధ్యక్షుడైతే చూద్దామనే ఉబలాటంతో బయలుదేరి వుంటుంది. గొంతు నొప్పెట్టి ఇంటికి చేరింది. ఇదీ మంచిగుణమే.

పాపం! సత్యం చెపుతుంది

పాపం కెన్నడీ సతీమణి కొంచెం సత్యం చెప్పే మనిషిలాగా వుంది: "నేను ఉపన్యాసా లివ్వడం కంటె ఇంటివద్దే వుండి ఆయన భోజన సౌకర్యాలు వగైరా మాడటమే మంచి దనిపిస్తోంది. ఆయన రాజకీయాల్లో మునిగి అన్నమే మరిచిపోతాడు. అది నేను కళ్లారా చూచాను. కనుక ఇకముందు దళా వదిలిపెట్టను. చక్కని భోజనం తయారుచేసి ప్రతిరోజూ ఆయన ఆఫీసుకి తీసుకుపోయి తినిపించి ఫుండిస్తాను" అన్న దామె.

కొంచెం మంచిగుణమే కనిపిస్తున్న దామెలో. ఏ వంటవాడికో అపని అప్పగించి తన్ తోవను తను పోవడానికి ఇష్టపడలే దామె. అధ్యక్షుని భార్య ఆహారం విషయం ఆలోచిస్తూ ఒకమూల కూర్చోవడ మేమిటి! అమెరికా అంతా ఆ మూలనుంచి ఈ మూలవరకూ ఇష్టమొచ్చినట్లు తిరగవచ్చుగదా...

ఈ విషయం ఆలోచించినప్పుడు మాత్రం కెన్నడీ సతి కొంచెం వెర్రిబాగులదేమో ననిపిస్తోంది.

తెలియని సలహా నివ్వడం

జాన్ అప్పుడప్పుడు తను ఇవ్వబోయే ఉపన్యాసాలు ముందుగా ఆమెకు చదివి వినిపిస్తాడట. విని వూరుకొంటుందిగాని— అది ఇలామారిస్తే మంచిది, ఇది తీసేస్తే బాగుంటుంది — అంటూ సలహాలు మాత్రం ఇవ్వదుట.

కొందరున్నారు — భర్తకు నోబుల్ ప్రయిజ్ వచ్చినా, ఆయన కింకా సలహాలు చెపుతూనే వుంటారు. వాటిని ఆచరణలో పెట్టకపోతే అలుక వహిస్తూనే వుంటారు.

"అవన్నీ నా కెందుకు నీకు వచ్చిన విద్య నీది— పుస్తకాలు చదువుతాను, చిత్రలేఖనమంటే అభిమానం వుంది. పువ్వులతోటలు పెంచడమంటే అమితమైన కోర్కె. పువ్వులను అమర్చడం కూడా ఇష్టం. ఆహారం విషయంలో చాలా శ్రద్ధ తీసుకుంటాను. కాని వంట 'నాది అమృతహస్తం' అని మాత్రం నే ననను."

సత్యగుణం: సంసారతాపత్రయం

చాలామంది కొంచెం వుద్యోగాలు లభించినవారు 'నే నోపూట వంట చేశాను' అనో, 'చేస్తాను, మీరు భోజనానికి వస్తారా' అనో ఆడేదో ప్రకటనలుగా, అది తిన్నవారు పుణ్యంమూటకట్టుకొంటూ వున్నట్లుగా చెపుతూ వుంటారు.

పాపం, కెన్నడీసతి వంటకూడా రాదని ఒప్పుకొంది. కనుక ఈమెలో 'సత్యగుణం, సంసారతాపత్రయం' వున్నాయని తెలుస్తోంది. భర్తమీద ఈమెకుగల భక్తిప్రపత్తులకిది గూర్చి మహాసాధి.

—హావూర

ఇథియోపియా పార్లమెంటు వాయిదా

దేశం అంతటా కర్ఫ్యూవిధించబడే సూచన

నైరోబీ, డిసెంబర్ 16:— ఇథియోపియా పార్లమెంటు అనిర్దిష్టంగా వాయిదా వేయబడినట్లు, దేశం అంతటా రాత్రి 7 గంటలనుంచి ఉదయం 6 గంటలవరకు కర్ఫ్యూ అమలు జరుపబోతున్నట్లు నిన్నరాత్రి ఇక్కడ సంగ్రహింపబడిన ఇథియోపియా రేడియో ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

ప్రపంచ దేశాలలో ఇథియోపియాకు సముచిత స్థానాన్ని సమకూర్చడమే మార్పు ప్రభుత్వం లక్ష్యమైనట్లు కూడ ఆరేడియో ప్రకటనలో పేర్కొనబడినది

అంతర్జాతీయ ఒప్పందాలన్నిటినీ గౌరవిస్తామనీ, దేశాభ్యుదయానికి దోహదకారి కాగల విదేశ పెట్టుబడులు చేటికే హానికలిగించమనీ కొత్త ప్రభుత్వం ఆ ప్రకటనలో తన విధానాన్ని వివరించింది.

ఆర్డినెన్సు ప్యాక్టరీలో పరికరాల ఉత్పత్తి

సహజ వాయువు కమిషను సంప్రతింపులు

న్యూఢిల్లీ, డిశంబరు 16:— ఆయిల్ అండ్ గ్యాస్ కమిషన్, తనకు కావలసిన పరికరాల ఉత్పత్తికోసం, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ అధికారులతో సంప్రతింపులు ప్రారంభించిందని, వంపుల డ్రిల్లింగు పరికరాలలో కొన్ని భాగాలను ఆర్డినెన్సు ఫ్యాక్టరీ తయారు చేయుడానికి అంగీకరించినదని నిన్న లోక్‌సభలో మంత్రి శ్రీ మాలవియా, ఒక ప్రశ్నకు సమాధానంగా, వెరుకవరిచారు.

సమితి అజమాయిషీ క్రింద అల్జీరియాలో రిఫరెండం

:x:

ఆసియా ఆఫ్రికా రాజ్యాల తీర్మానానికి రాజకీయ సంఘం ఆమోదం

:x:

ఫ్రెంచివారి దౌర్జన్య విధానాలను ప్రపంచం ఇక సహించబోదని శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్ 16:—

అల్జీరియాలో మిత్రరాజ్యసమితి అజమాయిషీ క్రింద రిఫరెండమ్ నిర్వహించాలని కోరుతూ ఆసియా - ఆఫ్రికా రాజ్య వర్గంవారు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని మూడింట రెండు వంతుల మెజారిటీతో సమితి రాజకీయ సంఘం నిన్న ఆమోదించినది.

తీర్మానానికి అనుకూలంగా 46 వోట్లు, వ్యతిరేకంగా 20 వోట్లు వచ్చాయి. 28 మంది ప్రతినిధులు వోటింగులో పాల్గొనలేదు.

రాజకీయ సంఘంలో మూడింట రెండు వంతుల మెజారిటీ లభించినది కనుక ఆసియా ఆఫ్రికా రాజ్య వర్గంవారు ఈ తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టవచ్చు.

తీర్మానంలోని వివిధ భాగాలపై విడివిడిగా వోటింగు తీసుకొన్నప్పుడు సమితి అజమాయిషీ క్రింద అల్జీరియాలో రిఫరెండం నిర్వహించాలన్న వివాదగ్రస్తమైన అంశానికి మూడింట రెండు వంతుల మెజారిటీ లభించలేదు. కాని అంతిమ వోటింగులో అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లభించి తీర్మానం నెగ్గినది.

మీనన్ ప్రసంగం

ఈ తీర్మానంపై జరిగిన చర్చలలో పాల్గొంటూ భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ "అల్జీరియన్ ప్రజలకు స్వాతంత్ర్యం ఇవ్వడానికి బదులు వారిని చిత్రవధచేసే విధానాన్ని ప్రపంచదేశాలు ఎంతమాత్రం సహించవనీ, ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ ఈ విషయాన్ని గుర్తించాలనీ" హెచ్చరించారు.

అల్జీరియన్ ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని అణచివెయ్యడానికి ఇటు నైతికంగా, వస్తురీత్యా అట్లాంటిక్ కూటమి దేశాలవారు ఫ్రెంచి ప్రభుత్వానికి అందజేస్తున్న సహాయాన్ని గూర్చి పేర్కొంటూ శ్రీ మీనన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"సైనిక కూటాలకు భారతదేశం వ్యతిరేకమే అయినప్పటికీఉత్తరఅట్లాంటిక్ కూటమినిగూర్చి బాహాటంగా విమర్శించడం గతంలో ఇంతవరకు జరుగలేదు. కాని అల్జీరియా సమస్య ఇప్పుడు ఆ పరిస్థితిని మార్చివేసింది.

"ఈవిషయంలో ఇక పీళ్లు నమలవలసిన అవసరం లేదు. ఆరోజులు గడిచిపోయాయి. అల్జీరియన్ ప్రజలకు విముక్తిని సాధించితీరాలి. అది వెంటనే జరుగవలసిన పని. ఇందులో ఎటువంటి అభ్యాయానికి గాని తావు లేదు.

"ఉత్తర పశ్చిమ దేశాలతో నిమిత్తంలేకుండా ఫ్రాన్స్ తనంతట తను అణ్వస్త్ర సైన్యాన్ని నెలకొల్పబోతున్నట్టు ఇటీవల ప్రకటించింది. దీన్నిబట్టి ఫ్రాన్స్ తయారుచేసే అణ్వస్త్రాలు అల్జీరియన్లమీద ప్రయోగించబడవచ్చు ననుకొనడానికి అవకాశాలు లేకపోలేదు. ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఫ్రాన్స్ గౌరవిస్తుందని భావించడానికి హామీ ఎక్కడ ఉంది?"

ఎంతటి తీవ్ర ప్రతిఘటనలైనా ఎదుర్కొని దేశ స్వాతంత్ర్యంకోసం అసమాన ధైర్య సాహసాలతో పోరాటం సాగిస్తున్న 1,30,000 మంది అల్జీరియన్ జాతీయవాదులకు జోహార్లు సమర్పిస్తూ శ్రీ మీనన్ ఇలా అన్నారు:

"ఈ స్వాతంత్ర్యవీరుల పోరాటం ఇంతటితో ఆగదు. ఫ్రెంచి సామ్రాజ్యం వెన్నెముక విరిగిపోయి పూర్తిగా నేలకూలి పోయేవరకు వారి పోరాటం సాగుతుంది.

"గతంలో ఫ్రెంచి ప్రభుత్వం అల్జీరియన్లలో చీలికలు కల్పించి వారిలో వారు కలహించుకొనేటట్టు కుట్రలు పన్నుతూ వచ్చింది. ఫ్రెంచి సామ్రాజ్యం నైజమేఅంత. గతంలో ఆసియన్లకు, ఆసియన్లకు మధ్య, ఆఫ్రికన్లకు ఆఫ్రికన్లకు మధ్య కలహాలు రెచ్చగొట్టింది. ఆ కుట్రలు ఇక సాగవుగనుక ఆసియన్లకు, ఆఫ్రికన్లకు మధ్య కలహాలు రెచ్చకొట్టడానికి బహుశా ఇప్పుడు ప్రయత్నించవచ్చు.

"మాట తప్పిన మనిషిగా చరిత్రలో అప్రతిష్టపాలు కాకుండా ఉండాలంటే ఫ్రెంచి ప్రెసిడెంట్ డిగోల్ అల్జీరియన్ ప్రజలకు చేసిన వాగ్దానాన్ని (స్వయం నిర్ణయాధికారం) పాటించి వారి నెత్తిపై మోపిన కత్తుల రాజ్యాన్ని అంతరింప చెయ్యడానికి పూనుకోవాలి''

శ్రీ మీనన్ తన ప్రసంగాన్ని పూర్తిచేసిన వెంటనే గ్యాలరీలలో కూర్చున్న అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధులు ఆయన దగ్గరకు వెళ్లి పట్టరాని ఆనందంతో కరస్పర్శచేశారు

తాత్కాలిక ప్రభుత్వ సమాచార శాఖామంత్రి శ్రీ మహమ్మద్ జయూద్ పి. టి. ఐ విలేఖరితో మాట్లాడుతూ "మా మిత్రుడు, శ్రీ మీనన్ చేసిన ప్రసంగం అల్జీరియా స్వాతంత్ర్య సాధనకై మేము, మా ప్రజలు సాగిస్తున్న కృషికి ఎంతో చేయూత నిచ్చింది'' అని హర్షం వెల్లడించారు

ప్రస్తుతం ఫ్రెంచి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అల్జీరియన్ యుద్ధ ఖైదీల సందర్శించే బాధ్యత సమితి కార్యదర్శి హామర్ షెల్డ్ పై ఉన్నదని కూడ శ్రీ మీనన్ తన ప్రసంగంలో నొక్కి వక్కాణించారు.

న్యూయార్కులో విమాన ప్రమాదం

119 మంది వరకు మరణించి వుండవచ్చునట

న్యూయార్క్, డిసెంబరు 16:—

రెండు ప్రయాణీకుల విమానాలు ఇవాళ న్యూయార్క్ నగరంపైన ప్రయాణంచేస్తూ, ఒకదానితో మరొకటి ఢీకొనగా, 118 మంది లేక, 119 మంది ప్రయాణీకులు మరణించి నట్లు భావిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయాన నగరంలో మంచుతుఫానులు తీవ్రంగా చెలరేగుతున్నవి.

యునైటెడ్ ఎయిర్ లైన్స్ సంస్థకు చెందిన డి. సి. 8 —ప్యూర్— జెట్ విమానం ఒకటి 76 మంది ప్రయాణీకులతోనూ, 7 గురు సిబ్బందితోనూ, చికాగోనుంచి న్యూయార్క్‌కు వచ్చి బ్రూక్లింలోనిఫ్లాక్ బుష్ఆవెన్యూలో రాకెట్ లాగా కూలిపోయింది. ఇందులోనివా రందరూ మరణించినట్లు భావిస్తున్నారు.

ప్రయాణీకులు, సిబ్బంది, దేహాలకై వెతుకుతున్న అగ్నిమాపక దళంవారు, 11 ఏండ్ల పిల్లవాడొకడుమాత్రం ఈ విమానాన్నుంచి బ్రతికి బయటపడ్డట్లున్నాడని అన్నారు.

ఈ ప్రమాదానికి గురిఅయిన వేరొక విమానం ట్రాన్స్‌వరల్డ్ ఎయిర్‌లైన్‌సంస్థ ప్రొపెల్లర్ కాన్‌స్టలేషన్ ఒహాయోరాష్ట్రం లోని డేటన్ నుండి 37 మంది ప్రయాణీకులతోను, 5 గురు సిబ్బందితోనూ, వస్తూ, రెండవ విమానంతో ఢీకొని ఈస్టునదివద్ద పడి, స్టాటెన్ దీవిలోకి దూసుకుపోయింది.

చక్రవర్తి సెలాసీ అజ్ఞాతవాసం?

:x:

ఉత్తర ఆఫ్రికాలో ఎవరికీతెలియని ఒక రహస్య స్థలానికి ప్రయాణమై వెళుతున్నట్టు వార్త

మన్రోవియా, (లైబీరియా) డిసెంబర్ 16 :—

తన దేశంలో సైనిక తిరుగుబాటు సంభవించిన విషయం తెలిసిన వెంటనే బ్రాజిల్ నుంచి బైల్దేరిన ఇథియోపియా చక్రవర్తి నేరుగా తన దేశానికి వెళ్లకుండా ఉత్తర ఆఫ్రికాలో ఎక్కడో ఒక అజ్ఞాత స్థలానికి వెళ్లబోతున్నట్లు తెలుస్తున్నది.

బ్రాజిల్‌నుంచి బైల్దేరిన చక్రవర్తి హెయిలీ సెలాసీ ఇథియోపియన్ విమానంలో నిన్నటి దినం ఇక్కడ మన్రోవియా పరిసరాలలో ఉన్న రాబర్ట్స్ విమానాశ్రయంలోదిగారు. లైబీరియా ప్రెసిడెంట్ విలియమ్ టబ్‌మన్, తదితర లైబీరియన్ అధికారులు ఆయనకు రాజ లాంచనాలతో స్వాగతం ఇచ్చారు. అమెరికా రాయబారి ఎల్బర్ట్ మాథ్యూస్ తప్పించి చక్రవర్తికి స్వాగతం ఇవ్వడానికి ఇతర దౌత్యవర్గాల వారెవరూ రాలేదు.

చక్రవర్తి వచ్చిరావడంతో ఆయనకుగాని, ఆయన పరివారానికిగాని ఎట్టి ప్రమాదం వాటిల్లకుండా లైబీరియన్ సరిహద్దు దళాల వారు విమానాశ్రయం చుట్టూ కాపలా నిలబడ్డారు.

విమానాశ్రయంలోని విడిది మందిరంలో లైబీరియన్ అధ్యక్షునితో సంభాషణల అనంతరం ఇథియోపియా చక్రవర్తి తన పరివారంలో ఒకరిని విమానంలో మన్రోవియా పంపించారు.

బ్రిటిష్ రాయబారి హెరాల్డ్ బ్రౌన్‌తో మన్రోవియా విమానాశ్రయం వద్ద కొద్ది సేపు సమాలోచనలు జరిపిన తర్వాత రాబర్ట్స్ ఫీల్డ్ విమానాశ్రయానికి అతడు తిరిగి వచ్చాడు.

చక్రవర్తి, ఆయన పరివారానికి సంబంధించిన సామగ్రి, ఇతర వస్తువులు విమానంలోనే ఉంచివేయబడ్డాయి.

మన్రోవియా నుంచి ఉత్తర ఆఫ్రికాలో ఎవరికీ తెలియని ఒక రహస్య స్థలానికి చక్రవర్తి ప్రయాణం సాగించనున్నట్టు విశ్వసించబడుతున్నది.

బెరుబారి బిల్లుపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, డిశంబరు 16:—

నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త, బెరుబరి ప్రాంతాల విలీనీకరణ, రాజ్యాంగ 19 వ సవరణ) బిల్లుల ప్రతులు రాజ్యసభ సభ్యులకు ముందుగా అందజేయనందున యిది న్యాయవిరుద్ధమైన చర్య అని ఒక పాయింటు ఆఫ్ ఆర్డరు లేవదీశారు. పార్లమెంటు వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా దీనికి సమాధానం చెబుతూ, నిన్ననే దానిని లోక్‌సభలో ప్రవేశపెట్టాలని అనుకొన్నారు కనుక బిల్లు ప్రతులను నిన్న సాయంకాలం సభ్యులకు అందజేశామని, అదేవిధంగా నేడు రాజ్యసభ సభ్యుడు బిల్లు ప్రతులు పన్నయ్ కాగలవని అన్నారు.

బెరుబరి ప్రాంతాల విలీనీకరణ బిల్లు, అప్పుడు సమాచారంపై పొందుపర్చబడి వున్నదని, పశ్చిమ బెంగాల్ శాసనసభ అభిప్రాయాన్ని సేకరించావని బిల్లుకు సంబంధించిన ప్రకటనలో వున్నప్పటికి, తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించకముందే, బెంగాల్ శాసనసభ వాయిదా పడినదని శ్రీ భూపేష్‌గుప్త అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్త తనవద్ద వున్న బిల్లు ప్రతిని సభాధ్యక్షునకు చూపిస్తూ యిలా ప్రశ్నించారు: "ఈ బిల్లు ప్రతులను సంపాదించడం కోసం ఈ రాజ్యసభలోకి వారు యింకొక సభా సభ్యులను యాచించవలసినదేనా?''

డాక్టర్ రాధాకృష్ణన్ "ఆబిల్లు ప్రతి మీకు ఎలా వచ్చింది?''

శ్రీ గుప్త: "మరొక సభలోని సభ్యుని వద్ద నుంచి సంపాదించాను.''

డాక్టర్ రాధాకృష్ణన్: "అయితే ఇంతకు ముందే మీరు యాచన ప్రారంభించారన్నమాట.''

శ్రీ గుప్త పాయింట్ ఆఫ్ ఆర్డర్ త్రోసి పుచ్చబడింది.

లావోస్ రాజధాని ఫౌమీదళాలస్వాధీనం

:x:

థాయిలెండ్ రక్షణ మంత్రి ప్రకటన : అతివాద పక్ష సర్వసేనాని నిర్బంధం

బాంగ్‌కాక్, డిసెంబర్ 16—

లావోస్ రాజధాని వియంటియేన్ నగరం మితవాదపక్ష తిరుగుబాటుదార్ల నాయకుడైన జనరల్ ఫౌమీనోసవాన్ సేనలకు నిన్న స్వాధీనమయినదని థాయిలెండ్ రక్షణ మంత్రి థానమ్ కిటికాచోరన్ యిక్కడ ప్రకటించారు.

వియంటయేన్ నగరం నిన్న గ్రీన్విచ్ కాలమానం ప్రకారం ఉదయం 10—30 గంటలకు మితవాద పక్ష సేనలకు స్వాధీనమయింది. వియంటయేన్ నగరంలోని అతివాద పక్ష సేనలకు సర్వసేనానిగా ఉన్న జనరల్ సన్‌తారన్ పాథమ్ వాంగ్‌ను బందీగా విమానంలో థాయిలెండ్ రాజధానికి కొనివచ్చారు. వారంరోజుల క్రిందటనే జనరల్ పాథమ్ వాంగ్‌ను సర్వసేనానిగా పారాట్రూప్ దళాధిపతి కెప్టెన్ కాంగ్‌లీ నియమించాడు.

కెప్టెన్ కాంగ్‌లీ సేనలు వియంటయేన్ నగరం ఉత్తర దిశకు తిరోగమించాయి. నగరం ఉత్తరదిశ శివార్లలో కాంగ్‌లీ సేనలు కాల్పులు సాగించాయి. నగరాన్ని ధ్వంసంచేస్తూ కెప్టెన్ కాంగ్‌లీ దళాలు తిరోగమించినట్లు తెలుస్తున్నది.

ఒకవైపు నగరంనుండి పెద్ద ఎత్తున ప్రజలు సురక్షిత ప్రాంతాలను ఖాళీ చేయుడం ప్రారంభించారు. మరొక వైపు జనరల్ నోసవాన్ సేనలు నగరాన్ని వశపరచుకున్నాయి.

నగరం మధ్య భాగంలో అందంగా ఉన్న ఇళ్లు మంటలకు ఆహుతి అయ్యాయి. హాహాకారాలతో స్త్రీలు పిల్లలు వీధుల్లోకి పరుగులెత్తగా కిటికీల నుండి వీధుల్లోకి అవసరమైన సామాన్లను పురుషులు విసరివేసి మంటలనుండి బయట పడ్డారు.

వియంటయేన్ నగరానికి తూర్పున 10 మైళ్ల దూరంలో అయిదువేలమందిశరణార్థులకు శిబిరాన్ని ఏర్పాటుచేశారు. నగరం నడిబొడ్డులో ఉన్న అమెరికా సైనికాధికారుల కార్యాలయం పూర్తిగా దగ్ధమయిపోయింది.

జనరల్ ఫౌమీ సైనికులు తమ చేతులకు తెల్ల పట్టీలను ధరించారు. కెప్టెన్ కాంగ్‌లీ సైనికులు ఎర్ర పట్టీలను ధరించారు. వియంటయేన్ నగరంపైన తూర్పు, ఉత్తర దిశలనుండి మంగళవారం నాడే జనరల్ నోసవాన్ దళాలు దాడిని ప్రారంభించాయి.

వియంటయేన్ నగరంనుండి అమెరికన్ సైనికాధికారులు బాంగ్‌కాక్ నగరాన్ని చేరుకున్నారు. వీరితో స్త్రీలుకూడా ఉన్నారు. కొందరకు గాయాలుకూడా తగిలి ఉన్నాయి.

వియంటియేన్‌లో ముమ్మరంగా పోరు

వియంటియేన్, డిసెంబరు 16:—

లావోస్ రాజధాని వియంటియేన్‌లో జనరల్ ఫౌమీ మితవాదపక్ష సేనలకు, కెప్టెన్ కాంగ్‌లీ దళాలమధ్య ముమ్మరంగా పోరాటం సాగుతూ ఉన్నది. మూడురోజులుగా పోరాటం జరుగుతూ ఉన్నప్పటికీ పరిస్థితిలో పెద్దమార్పు కనిపించటంలేదు.

నగరంలో సగభాగం కెప్టెన్ కాంగ్‌లీ దళాల స్వాధీనంలో ఉంది. నగరమంతటా అక్కడక్కడ పెద్ద ఎత్తున మంటలు వ్యాపిస్తున్నాయి.

వియంటియేన్ పశ్చిమదిశ భాగంలో కెప్టెన్ కాంగ్‌లీ దళాలు జనరల్ ఫౌమీ సేనలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. కాని మొత్తంమీద జనరల్ ఫౌమీ నోసవాన్ సేనలదే పైచేయిగా కనిపిస్తూ ఉంది. విమానాశ్రయం కూడా వీరికి స్వాధీనమయినదని తెలుస్తున్నది.

మూడురోజులుగా సాగుతున్న ఈ భయంకర పోరాటంలో ఎందరు ఆహుతి అయినది ఇంకా స్పష్టంగా తెలియడంలేదు.

నగరం మధ్యభాగంలో ఉన్న మార్కెట్‌లో కెప్టెన్ కాంగ్‌లీ, పథెట్‌లావోస్ దళాలకు చెందిన కొందరు సైనికులు దాగుకొని ఉన్నారనే అనుమానంతో జనరల్ నోసవాన్ మార్కెటు చుట్టూ ముట్టడి వేశారు. నగరంలో చైనా జాతివారి దుకాణాలున్న ప్రాంతంలో మంటలు వ్యాపించాయి. గతరాత్రి మంటలతో వేలాది పౌరులు నిరాశ్రయులయ్యారు. ఈ మంటలు ఎలా వ్యాపించినది అంతుచిక్కడంలేదు.

జనరల్ ఫౌమీ దళాలున్నవైపు గురిపెట్టి కెప్టెన్ కాంగ్‌లీ సైనికులు భారీ ఫిరంగిగుండ్లను ప్రయోగిస్తున్నారు. కాని గతరాత్రి 10 గంటలకు భారీ ఫిరంగులను ప్రయోగించడం మానుకున్నారని సైనిక పరిశీలకులవల్ల తెలుస్తున్నది.

వియంటియేన్ నగరం జనరల్ ఫౌమీ నోసవాన్ దళాలకు నిన్ననే స్వాధీనమయినదని థాయ్‌లెండ్ రక్షణమంత్రి బాంగ్‌కాక్‌లో ప్రకటించారు. కాని నేడు అందిన వార్తలుపట్టి వియంటియేన్ నగరంలో ఇప్పటికీ పోరాటం సాగుతున్నట్లు రుజువయింది.

నేపాల్ అంతటా పెద్ద ఎత్తున అరెస్టులు

:x:

బహిరంగ సభలలో ప్రసంగాలను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తరువు

(ఆంధ్రప్రభ విలేఖరి) ఖాట్మండూ, డిసెంబర్ 16—

నేపాల్ అంతటా కాంగ్రెస్ కమ్యూనిస్టు నాయకుల అరెస్టులు పెద్ద ఎత్తున సాగుతున్నట్లు ఖాట్మండూ నగరాన్ని చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

దేశమంతటా రాజకీయ పార్టీల బహిరంగ సభలను, ఉపన్యాసాలను నిషేధిస్తూ నేపాల్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

నేపాల్ పార్లమెంటును, మంత్రివర్గాన్ని, నిన్ననే రద్దుచేసి సర్వాధికారాలను నేపాల్‌రాజా మహేంద్ర హస్తగతం చేసుకొన్న విషయం తెలిసినదే. జాతీయ విచ్ఛిన్న శక్తులతో కొయిరాలా ప్రభుత్వం చేతులు కలుపుతున్నదని, అందుచేతనే తాని చర్య తీసికోవలసి వచ్చిందని నేపాల్ రాజా నిన్న ప్రకటించారు.

ఖాట్మండూ నగరానికి బయటి ప్రపంచంతో గల టెలిఫోన్ సంబంధాలు ఇంకా పునరుద్ధరింపబడలేదు. కాని నగరమంతటా ప్రశాంత పరిస్థితి నెలకొని ఉంది. ఎక్కడ ఎలాంటి అలజడిలేదు. కాని దేశమంతటా కాంగ్రెసు, కమ్యూనిస్టు నాయకుల అరెస్టులు ముమ్మరంగా సాగుతున్నట్లు రాజధానికి వార్తలు చేరుతున్నాయి.

నేపాల్ ప్రభుత్వాన్ని, పార్లమెంటును రద్దు చేసిన వెంటనే ప్రధాని కొయిరాలా, హోంమంత్రి ఉపాధ్యాయ, వార్తాసౌకర్యాల మంత్రి శ్రీ గణేశన్ సింగ్, పార్లమెంటు దిగువసభ స్పీకర్ శ్రీ కె. పి. భట్టారాయ్‌లను అరెస్టుచేసి నిర్బంధంలో ఉంచారు

దక్షిణనేపాల్‌లో కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ మన్‌మోహన్ అధికారిని మాజీ ప్రధాని శ్రీ యమ్. పి. కొయిరాలాను అరెస్టు చేశారని తెలుస్తున్నది.

ఖాట్మండూ నగరమంతా సైన్యం స్వాధీనంలో ఉంది. రాజప్రాసాదం దగ్గర ఉదయం ఆరుగంటల నుండి రాత్రి పదిగంటలవరకు కర్ఫ్యూ నిబంధనలను ప్రవేశపెట్టారు.

నేపాల్‌రాజు మహేంద్ర గత నెలలోనే బ్రిటన్, అమెరికాలలో పర్యటించి వచ్చారు. ఆయన వయస్సు ప్రస్తుతం 40 సంవత్సరాలుమాత్రమే. 1955 లో సింహాసనాన్ని అధిష్ఠించి నప్పటి నుండి నేపాల్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని, సుస్థిరమైన ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి శ్రీ మహేంద్ర చాలాకృషి చేశాడు.

నేపాల్ రాజు సంగీతప్రియుడు. చక్కని కవిత్వం చెప్పగల వ్యక్తి. ఆయన స్వయంగా రచించిన ప్రేమగీతాల రికార్డులు ఖాట్మండూ నగరంలోని సినిమా థియేటర్లలో తరచుప్రజలు వింటూ ఉంటారు.

1950 లో రాణాల ప్రభుత్వాన్ని కూలద్రోసిన అనంతరం నేపాల్‌లో సుస్థిర ప్రభుత్వ స్థాపనకు సర్వవిధాలా కృషి చేశారు. 1950 విప్లవం ముందు నేపాల్ ప్రధాని, సర్వసేనాని పదవులు రాణా కుటుంబం చేతుల్లో ఉండేవి.

కొయిరాలా చరిత్ర

పదవీభ్రష్టుడైన శ్రీ బి. పి. కొయిరాలా ఈ సంవత్సరం చైనా, భారత దేశాలను దర్శించారు. చైనాతో సరిహద్దు ఒడంబడిక కుదుర్చుకొన్నాడు. శ్రీ బి. పి. కొయిరాలా భారతదేశంలో విద్య నభ్యసించారు. ఇక్కడే భారత కాంగ్రెసులో చేరి 1942 ఉద్యమంలో కారాగారానికి వెళ్లాడు.

నేపాల్ కాంగ్రెసుపార్టీకి శ్రీ బి. పి. కొయిరాలా తిరుగులేని నాయకుడుగా చెలామణీ అయ్యేవాడు. కాని రాణాల పరిపాలన అంతమయ్యే వరకు ఆయన దేశంలో ప్రముఖ పాత్ర నిర్వహించలేకపోయాడు.

గత సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన జనరల్ ఎన్నికలలో నేపాల్ కాంగ్రెసుపార్టీ ఘన విజయం సాధించింది. అప్పట్లో నేపాల్ కాంగ్రెసు ఎన్నికలలో గెలిచే అవకాశాలు లేవని చాలామంది భావించారు. నేపాల్ కాంగ్రెసు పార్టీలోనే చీలికలు ఏర్పడ్డాయి. కొందరు బయటికిపోయి పోటీపార్టీలను స్థాపించారు. అయినప్పటికీ శ్రీ బి. పి. కొయిరాలాపక్షం 109 స్థానాలలోను 74 స్థానాలను గెలుచుకొన్నది.

ఇథియోపియా రాజధానిలో భారీ యెత్తున కాల్పులు

:x:

కొత్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎరిట్రియా, హరార్ రాష్ట్రాలలో ప్రతిఘటనోద్యమం

వాషింగ్టన్, డిసెంబర్ 15—

ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాలో భారీయెత్తున కాల్పులు జరిగినట్టు అక్కడి అమెరికన్ రాయబార కార్యాలయం నుంచి వచ్చిన ఒక వార్తను బట్టి తెలుస్తున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు.

"అయితే కాల్పులలో ఎవరెవరికి సంబంధం ఉన్నదీ స్పష్టంగా ఇంతవరకు తెలియదు. పైగా ప్రస్తుతం యువరాజా అస్ఫావాసెన్ పాత్ర ఎటువంటిదో కూడా స్పష్టంగా తెలియదు'' అని అన్నారు ఆయన.

ఇథియోపియాలోని అమెరికన్లకుగాని, వారి ఆస్తులకుగాని ఎట్టి నష్టం సంభవించలేదు. వారి భద్రత విషయంలో అమెరికన్ రాయబారి ఆర్థర్ రిచర్డ్స్‌కు ఇథియోపియా విదేశాంగ శాఖవారు తగిన హామీలు ఇచ్చారని కూడా ఆయన తెలియజేశాడు.

సైనిక తిరుగుబాటు సంభవించి యువరాజు నాయకత్వం క్రింద ఏర్పడిన కొత్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇథియోపియాలోని ఎరిట్రియా, హరార్ రాష్ట్రాలలో నిన్నటిదినం పెద్దయెత్తున ప్రతిఘటనోద్యమం ప్రారంభమైనట్టు ఫ్రెంచి వార్తాసంస్థ ఒకటి తెలియజేస్తున్నది.

ఎరిట్రియా గవర్నర్ జనరల్ అబెవోలీ కొత్త ప్రభుత్వాన్ని గుర్తించడానికి నిరాకరిస్తున్నాడట. ఎరిట్రియా రాష్ట్రం ప్రస్తుతానికి పూర్తిగా అతని కంట్రోలులోనే ఉన్నది. గవర్నర్ అబెవోలీ చక్రవర్తి సెలసీ పక్షంవాడు. చక్రవర్తిని సమర్థించి ఆయనపట్ల విశ్వాసపాత్రుడుగా వ్యవహరించడానికే అతడు నిశ్చయించుకొన్నాడట.

విశ్వసనీయమైన ఒక వర్గంవారి ద్వారా పై సమాచారం తెలియవచ్చినట్టు ఫ్రెంచి వార్తాసంస్థ పేర్కొన్నది.

త్వరలోనే కాశ్మీర్ మంత్రివర్గ విస్తరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 16:—

కాశ్మీర్ మంత్రివర్గాన్ని త్వరలోనే పునర్నిర్మాణం చేస్తారని తెలుస్తున్నది. ఇటీవలనే డెమోక్రటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నాయకులతో పాలకవర్గపార్టీ అయిన జాతీయ మహాసభ రాజీ కుదుర్చుకోవడంలో ప్రభుత్వ దైనందిన పరిపాలనా వ్యవహారాలలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా చేయుడానికి వీలుండగలదని ప్రభుత్వం భావిస్తున్నది.

జాతీయ మహాసభ నాయకులతో విభేదాల వల్లనే మూడుసంవత్సరాల క్రిందట శ్రీ జి. యమ్. సాదిక్ విడిపోయి ప్రత్యేకంగా డెమోక్రటిక్ నేషనల్ కాన్ఫరెన్సును ఏర్పాటుచేశారు. అప్పట్లో ఆయన, మరొక ఇద్దరు మంత్రివర్గం నుండి రాజీనామా యిచ్చి తప్పుకొన్నారుకూడా.

ఈ సారి మరల శ్రీ జి. యమ్. సాదిక్‌ను ఆయన ఇద్దరు అనుచరులను మంత్రివర్గంలో చేర్చుకుంటారు. రాష్ట్రంలోని రాజకీయ ఖయిదీలపై ఉన్న కేసులను కొత్త మంత్రివర్గం పరిశీలించి కొందరిని విడుదల చేయగలదని తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూతో కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ మంత్రివర్గ విస్తరణ సమస్యపై చర్చలు జరిపి తిరిగి శ్రీనగర్‌కు వెళ్లిపోయారు. శ్రీ జి. యమ్. సాదిక్ యింకా ఢిల్లీలో ఉన్నారు.

పోర్చుగల్ వాదనకు సమితి తిరస్కారం

(1 వ పేజీ తరువాయి)

మొత్తం తీర్మానం విషయమై జరిగిన వోటింగులో అనుకూలంగావోటు వేసినవాటిలో ఇండియా ఆఫ్ఘనిస్తాన్, సింహళం, నేపాల్‌లు కూడా ఉన్నవి.

అమెరికా, బ్రిటన్, పాకిస్తాన్‌లు వోటింగులో పాల్గొనలేదు.

బడుగుదేశాలకు ఇతోధిక సహాయం

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు తమ మొత్తం జాతీయాదాయంలో మాటికి ఒక వంతు స్థాయికి బడుగుదేశాలకు చేరుకునేటట్లు పారిశ్రామిక దేశాలు బడుగు దేశాలకు తాము చేస్తున్న సహాయాన్ని పెంచాలని కోరుతూ 15 దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్నిజనరల్‌అసెంబ్లీ యివ్వాళ ఏకగ్రీవంగా ఆమోదించింది.

"అంతర్జాతీయ సహాయం'' అన్న పదాల తరువాత "పెట్టుబడికూడా'' అన్న పదాన్ని చేరుస్తున్న ఒక సవరణ కూడా నెగ్గింది.

జనరల్ అసెంబ్లీ తన ఆర్థికసంఘం పంపిన మరి పద్దెనిమిది తీర్మానాలనుకూడా ఆమోదించింది.

ఆయుధ విసర్జన ఫలితాలను పరిశీలించడానికి గాను నిపుణులను కొంతమందిని నియమించాలని సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌ను కోరుతున్న తీర్మానంకూడా వీటిలో ఉన్నది. ఆదిలో ఈ తీర్మానాన్ని పాకిస్తాన్ ప్రతిపాదించింది.

జాతివివక్షణ రద్దు తీర్మానం

జాతి వివక్షణ విధానాలను, చర్మరంగు (ప్రోత్స)హించే శాసనాలు తదితర నియమ నిబంధనలు అమలు జరుగుతున్న సభ్యత్వ దేశాలు వాటి వన్నింటినీ తొలగించడానికి పూనుకోవాలని కోరే తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ, చాలా పెద్ద మెజారిటీతో ఆమోదించింది.

తీర్మానాన్ని 88 దేశాలు బలపరచినవి. ఆస్ట్రేలియా, బ్రిటనులు రెండు మాత్రం వోటింగులో పాల్గొనలేదు.

కేమరూన్, (పూర్వపు ఫ్రెంచి) కాంగో, దహోమీ, ఇథియోపియా, గబన్, ఐస్‌లెండ్, జోర్డాన్ సౌదీ అరేబియా దేశాలతోపాటు దక్షిణ ఆఫ్రికా గైర్‌హాజరయింది.

వాషింగ్టను, డిసెంబరు 16

అమెరికా ప్రెసిడెంటుగా ఎన్నికయిన జాన్ కెన్నడీ తన కోశాంగశాఖామంత్రిగా శ్రీ డగ్లస్ డిల్లన్‌ను నియమించారు.

తన సోదరుడైన రాబర్ట్‌ను అటార్నీ జనరల్‌గా కూడా శ్రీ కెన్నడీ నియమించాడు.

తాజా వార్తలు

న్యూయార్క్, డిసెంబరు 16:—

ఇవాళ న్యూయార్క్‌లో రెండు విమానాలకు సంభవించిన ప్రమాదంలో వాటిలో ప్రయాణం చేస్తున్న మొత్తం 125 మందిలో ఒక్కరుతప్ప మిగతావారందరూ మరణించారు.

• • •

అస్మారా (ఇథియోపియా)డిసెంబరు 16:—

చక్రవర్తి హెయిలీ సెలీసా నేడు యిక్కడకు రాగానే వేలాదిప్రజానీకం ఆయనకు విమానాశ్రయము వద్ద ఘనస్వాగతం చెప్పారు.

• • •

వాషింగ్టన్, డిసెంబరు 16:—

ఇథియోపియాలో చక్రవర్తి హెయిలీసెలాసీకి వ్యతిరేకంగా గొనివచ్చిన తిరుగుబాటు విఫలమయినదనీ, రాజధాని నగరమయిన ఆడిస్ అబాబాలో ప్రశాంతత ఏర్పడిందనీ, అమెరికాలో ఇథియోపియా రాయబార కార్యాలయం నేటిరాత్రి తెలియచేసింది.

చక్రవర్తి రాజధానికి చేరారనీ, ఆయన ప్రభుత్వానికి సుస్థిరత ఏర్పడిందనికూడా ఇథియోపియారాయబారిచేసిన ప్రకటనలోతెలియచేశారు.

• • •

రాయపూరు, డిసెంబరు 16:—

తాను త్వరలో ఢిల్లీ వెళ్ళి భారత హోంమంత్రి పండిట్ పంతుకు ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు బస్తర్ మాజీ మహారాజా నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

తాను ప్రధానమంత్రి నెహ్రూను కలుసుకోగోరుతున్నట్లుకూడా ఆయన తెలియచేశారు.

గుంటూరు జిల్లాలో బస్సుల జాతీయకరణ

హైకోర్టుచే స్టే ఉత్తర్వు రద్దు

హైదరాబాదు, డిసెంబరు 16:—

1961 జనవరి మొదటి తేదీనుంచి గుంటూరుజిల్లాలో బస్సుల జాతీయకరణ ప్రారంభం కావలసి ఉండగా దానిపై ఇచ్చిన ఇంజెక్షన్ స్టే ఉత్తరువును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. వి. ఎల్. నరసింహం నేడు కొన్ని షరతులపై రద్దు చేశారు.

భారత్ ఎలక్ట్రానిక్ పరికరాల ఫ్యాక్టరీ

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 15 :—

భారత్ ఎలక్ట్రానిక్ పరికరాల ఫ్యాక్టరీలో సవ్యంగా ఉత్పత్తి సాగించాలని తాముచేసిన సూచనలకు రక్షణశాఖ సరియైన సమాధానాలను యిచ్చిందని లోక్‌సభ అంచనాల కమిటీ నివేదికలో వెల్లడి చేసింది. నిన్ననే ఈ నివేదికను లోక్‌సభకు సమర్పించారు.

కాంగోకు ఎన్‌క్రుమా సప్తసూత్ర పథకం

:x:

సమితి సమ్మతించకపోతే స్వయంగా సమష్టి సైన్య నిర్మాణానికి యత్నించగలరట

అక్రా, డిసెంబర్ 15—

కాంగోలో మిత్రరాజ్యసమితి అధికారులు అనుసరించదగు సప్తసూత్ర పథకాన్ని ఘనా ప్రెసిడెంట్ డాక్టర్‌క్వామే ఎన్‌క్రుమా నేడుప్రతిపాదించారు, దృఢచర్యలు తీసుకోగల అనుభవజ్ఞులైన సైనికులకు అక్కడి సైన్యాధిపత్యం అప్పగించాలని కూడా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా రేడియోలో పేర్కొన్నారు.

తన ప్రతిపాదనకు సమితి అంగీకరించనిపక్షంలో ఉత్తర ఆఫ్రికన్ రాజ్యాలతో కలిసి సమష్టి ఆఫ్రికన్ సైన్య నిర్మాణానికి తాను ప్రయత్నించగలనని డాక్టర్ ఎన్‌క్రుమా అన్నారు.

ఈ సైన్యం న్యాయబద్ధంగా కాంగోలో ఏర్పడివున్న శ్రీ లుముంబా ప్రభుత్వాన్ని అధికారానికి గొనిరావడానికి వెన్వెంటనే తగుచర్యలను తీసుకోగలదని ఆయన అన్నారు.

కర్నల్ మొబుటూకు, అతని ముఠాకు ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఎక్కడినుంచి వస్తున్నవో తెలుసుకొనడానికి ఆఫ్రికన్ రాజ్యాలతో సమితి ఒక కమిటీని ఏర్పాటు చెయ్యాలని ఘనా ప్రెసిడెంట్ సూచించారు.

కాంగోనుంచి సమితి ఉపసంహరించుకొన్నా, సమితి బలాలు బయటకు పంపివేయబడినా స్పెయిన్‌లో జరిగినటువంటి అంతర్యుద్ధం అక్కడ తప్పదని ఆయన హెచ్చరించారు కూడా.

కాంగో ఆర్థిక దుస్థితి

శ్రీ ఆల్బర్ట్ నెడిల్ ప్రకటన

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 15:—

కాంగో ఆర్థికపరిస్థితి విపరీతంగా వుందని, ప్రస్తుతపరిస్థితులిట్లాగా కొనసాగేపక్షంలో రష్యన్ కమ్యూనిస్టులో, ఆసియా కమ్యూనిస్టులో ఆక్రమించుకొనడంతో తుది విపర్యయం సంభవించగలదనీ ఆర్థిక వ్యవహారాల కమిషనర్ జనరల్ శ్రీ ఆల్బర్ట్ నెడెలి నేడు అన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబ 16:—

నేటి ఓపెనింగ్	32.36
నేటి క్లోజింగ్	32.42

కాంగోలో సమితికి విషమ పరిస్థితి

:x:

తమ సిబ్బందిని ఉపసంహరిస్తామని ఆఫ్రికా - ఆసియాదేశాల బెదిరింపు

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబర్ 16:—

కాంగోలో ప్రస్తుతం వున్న మిత్రరాజ్యసమితి సిబ్బంది 18 వేల మందినుంచి తమ ఆరువేలమంది సైనికులను, సాంకేతిక నిపుణులను ఉపసంహరించుకుంటామని ఆఫ్రికా - ఆసియా దేశాలు ఏడు బెదిరించడంతో అక్కడి మిత్రరాజ్యసమితి చర్యలు నేడు అత్యంత విషమపరిస్థితి నెదుర్కొంటునట్లు ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

అన్నింటికీ మించి అక్కడ యిథియోపియా దళానికి సేనాని, హెయిలీసెలాసీ చక్రవర్తి పట్ల భక్తి విశ్వాసాలు కలవాడు అయిన జెనరల్ మెంగిస్తూ ఇయసూసు, అపదలోనున్న చక్రవర్తి సహాయార్థం పోవడానికిగాను 2600 మంది యిథియోపియన్ సైనికులను ఉపసంహరించుకో గోరుతున్నానని ప్రకటించినట్లు, ఇది పెద్ద బెడదగా పరిణమించినట్లు తెలుస్తున్నది.

మాలి తన అంతరంగిక రాజకీయాల కారణంగా తన సైనికులు 600 మందిని ఒక మాసం క్రిందట ఉపసంహరించుకున్నది. లియోపాల్డ్‌విల్లీలో వున్న 20 మంది యుగోస్లావ్ వైమానికులు సాంకేతిక ప్రవీణులు రాబోయే కొద్ది రోజులలో బెల్‌గ్రేడ్‌ను వెళ్ళిపోనున్నారు.

పరిస్థితులు విషమిస్తే, గినియా, మొరాకో, యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్, ఇండోనేషియా, సింహళం, బర్మా, యుగోస్లావియాలవలెనే ఘనా కూడా తన రెండువేలమంది సైనికులను ఉపసంహరించుకొనవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ దేశాల ఉపసంహరణ బెదిరింపులవల్ల సమితి అధికారుల ధృతి చెడటమేకాక, కాంగోలో సమితి తరఫున పనిచేస్తున్న నైతిక అధికారంకూడ బలహీనపడిందని పరిశీలకులు భావిస్తున్నారు.

విపణివీధి

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 16:—

(మాగాణి) పెసలు బస్తా		44.50—44.00
(మెట్ట) పెసలు		46—00
నల్ల పెసలు నీలాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 16:—

మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	135—00
సావరిన్	91—25
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 16:—

వేరుశనగపప్పు 240.36కిలోగ్రాములు కాండి	
కోరమాండల్ పీనట్సు 214 నుండి	215
వేరుశనగమూటె 226.86 కిలోగ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరరాశికి	422.00
తిరువత్తూరు ఆముదాలు	345.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్యాన్ ఎం. ఎస్.	48.25
రాజా ఆరోస్	47.25
వేరుశనగకేకు	27.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.00
ఎస్.ఎం.బంగారంకడ్డి 10గ్రాములు	116.50
మూసాబంగారంకడ్డి 10 గ్రాములు	113.50
వెండికడ్డీ రేడీ (1 కిలోగ్రాము)	197.50
,, చిల్లరధర (10గ్రాములు)	2.00

గరీబ్

ఊళ్లో పెళ్లి - కుక్కల హడావిడి



మనకుక్క ఎక్కడా కనిపించటంలేదు | దగ్గరలో ఎక్కడైనా వివాహం జరుగుతోందేమో | దానిని గురించి కుక్కకు ఎలా తెలుస్తుంది? | అది పసికడుతుంది అంతే!

వత్ని

ఛాక వర్ణలో లోకప్రసిద్ధయువున్న సబ్బులలో పుష్పమువలె తాజాగావుండే వత్నికంటె మంచిసబ్బు మరొకటి మీకు దొరుకదు. విలవుండే దాని మల్లెల సువాసన మీకు మనోల్లాసము గలిగించును. చివరి తేకు వరకూ తాజాగా సువాసనతో కూడి వుంటుంది. వత్ని 'బేబీ' కూడ 16 నయాపైసలు (పన్నులు అదనము)

వత్ని గోద్రెజ్ ఉత్పత్తి

డాక్టరుగా వుండండి!

ఇంటివద్ద మన్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.

కర్నూలు వైద్య కళాశాల ప్రకటన

లేబొరేటరీ టెక్నీషియన్లకు శిక్షణకోర్సు

సర్టిఫైడ్ లేబొరేటరీ టెక్నీషియన్లకోర్సుకై కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలవారికై వ సర్వీసు, ప్రయివేటు అభ్యర్థుల మంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. కోర్సు 1961 జనవరి 1 వ తేదిన ప్రారంభింపబడుతుంది. ఇది రెండు సంవత్సరాల కోర్సు. మొదటి సంవత్సరంలో అభ్యర్థులు లేబొరేటరీ అటెండెంట్ల కోర్సులో ఉత్తీర్ణులు కావల్సి ఉంటుంది. ఉత్తీర్ణులైన అభ్యర్థులు రెండవ సంవత్సరంలో టెక్నీషియన్ల శిక్షణ పొందుతారు.

విద్యా యోగ్యతలు :— ఎస్. ఎస్. ఎల్. సి. లేదా మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. అంతకంటె ఉన్నత విద్యాయోగ్యతలు కలవారికి ప్రాధాన్యత ఉంటుంది.

వయస్సు : 1961 జనవరి 1 వ తేదిన 20 సంవత్సరాలకు లోపుగా ఉండాలి.

ప్రయివేటు అభ్యర్థులకు నెలకు రు. 25 ల స్టయిఫండు ఇవ్వబడుతుంది. మొత్తం 12 స్థానాలలో ఆరు స్థానాలు సర్వీసు అభ్యర్థుల కొరకు ప్రత్యేకింపబడినవి.

ప్రయివేటు అభ్యర్థులు, తాము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగం కోసం ఐదు సంవత్సరాల పాటైనా చేయగలమని బాండు వ్రాయవలసి ఉంటుంది.

ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన తరువాత అభ్యర్థులకు, ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టరుచే నియమింపబడిన ఎగ్జామినర్ల బోర్డు సర్టిఫికేట్లు బహూకరిస్తుంది. ఈ అభ్యర్థులను, లభ్యమయ్యే ఖాళీలనుబట్టి ప్రభుత్వోద్యోగంలో రు. 62—3—92—4—120 స్కేలులో లేబొరేటరీ టెక్నీషియన్లుగా నియమించడం జరుగుతుంది.

పూర్తి వివరాలతో దరఖాస్తులు, 1960 డిసెంబరు 24 వ తేదీవరకు ఈ క్రింద సంతకం చేసినవారికి చేరాలి.

సర్టిఫికేట్ల ధ్రువపరచిన ప్రతులను మాత్రమే దరఖాస్తుతో జతపరచాలి. ఈ కార్యాలయంలో దరఖాస్తు ఫారములు లభించవు. దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరిలోనే ఉండాలి.

(సం) ప్రిన్సిపాల్,
కర్నూలు వైద్య కళాశాల, కర్నూలు.





బెంజ్ బస్సుల అమ్మకం

47 మరియు 51 సీటింగులతో మంచి స్థితిలోఉన్న 1955 మరియు 1956 మోడల్ టాటా - మెర్సిడెస్ బెంజ్ బస్సులు 190" వీల్.బేసులు కలవి వెంటనే అమ్మకాని కున్నవి. మిగతా వివరములకు వ్రాయండి.

Southern & Rajamani Transports Private Ltd.
8 GOODS SHED STREET, MADURAI-1.
(PHONE: 333)

మైనారిటీవర్గాల ప్రయోజనాలు

పూర్తిగా కాపాడడమే ప్రభుత్వ విధానమని శ్రీ నెహ్రూ వివరణ

డిల్లీ, డిసెంబరు 15:— మైనారిటీల ప్రయోజనాలను పూర్తిగా, కాపాడడమే కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాల విధానమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

పార్లమెంటులోనేమి, రాష్ట్ర శాసనసభలలోనేమి, ప్రభుత్వోద్యోగాలలోనేమి, ముస్లిం మైనారిటీలకు తగు ప్రాతినిధ్యం లభించడానికి వీలుగా రాజ్యాంగానుగుణమైన చర్యలను తీసుకోవాలంటూ ఇటీవల ఉజ్జయినీలో జమియత్ ఉల్—ఉలేమా—ఇ—హింద్ ఆమోదించిన తీర్మానంపై మీ అభిప్రాయ మేమని ప్రశ్నించగా నెహ్రూ ముందు దక్షిణ భారతదేశంలో ఎవరో ప్రత్యేక నియోజక వర్గాలపై చేసిన సూచనను పేర్కొని, విడిపోవడానికి సంబంధించి చేసే ఏ ప్రతిపాదనకైనా తాము వ్యతిరేకులమని అన్నారు.

"అయితే నేను పరిపాలనా విధానాన్ని గురించే గాని, ఎన్నికలవిధానాన్ని గురించి మాట్లాడటం లేదు. రాష్ట్రప్రభుత్వాలన్నీ ఉద్యోగాల విషయంలో మైనారిటీకి సముచిత ప్రాతినిధ్యం లభించేటట్టు చూడగలవనే నేను అభిప్రాయ పడుతున్నాను. కొన్ని సందర్భాలలో యిది జరగక పోవచ్చు. ఇండియాలోని మైనారిటీల ప్రయోజనాలను గురించి మనం శ్రద్ధగా గమనించడం అవసరం" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఏకసభ్య నియోజకవర్గాలు వుండాలని ప్రభుత్వం ఏడాదిక్రితం నిర్ణయించిందని, అయితే ఆనిర్ణయం వాయిదా పడిందని అన్నారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో ఆనిర్ణయం అమలు జరగగలదా అని ఒకరు ప్రశ్నించగా 'బహుశా జరగవచ్చు'నని ప్రధాని అన్నారు.

శ్రీ స్థానంకు 'నాటక' కళాప్రపూర్ణ బిరుద ప్రదానం

సంగీత నాటక అకాడమీచే

హైదరాబాద్, డిసెంబరు 15 :— పద్మశ్రీ స్థానం నరసింహారావు గారికి ఆయన నటనా కౌశలానికి, ఆంధ్రనాటకరంగానికి ఆ సుర చేసిన సేవకు చిహ్నంగా ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ నేడు 'నాటకకళాప్రపూర్ణ' బిరుదునిచ్చి సత్కరించింది.

శ్రీ స్థానం గత నాలుగు దశాబ్దాలుగా సత్యభామ, మధురవాణి, చిత్రాంగి వంటి ప్రముఖ స్త్రీ పాత్రలు ధరించి, ప్రేక్షకులను అలరింప చేస్తున్నారు.

బిరుదప్రదాన సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ, లలితకళలను ప్రోత్సహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ఆసక్తి చూపుతున్న దన్నారు.

లలితకళలను చూచేనిమిత్తం, విద్యాశాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసే విషయాన్ని పరిశీలించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

ప్రతి జిల్లాలోనూ కనీసం ఒక ప్రదర్శన శాల అవసరమనీ, స్థానిక సంస్థలు వీటి నిర్మాణం ప్రారంభిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సాంకేతికంగా ఉదారంగా సహాయం చేయగలదనికూడా ముఖ్యమంత్రి అన్నారు.

మితిమీరిన ఖర్చుపై అక్కౌంట్సు కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 14 :— ప్రభుత్వ శాఖలుపార్లమెంటు తమకు అనుమతించిన ద్రవ్యం కంటే అధిక మొత్తాలను ఖర్చు చేసినవని పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ మరొకసారి తీవ్రంగా విమర్శించింది.

గ్రాంటుల ద్రవ్య వినియోగానికి చెందిన ప్రాథమిక అంచనాలు లోప భూయిష్టంగా వుండటంచేత ఖర్చులు మితిమీరిపోతున్నవని, తిరిగి సవరించిన అంచనాలు సైతం సరిగా వుండటం లేదని, అకౌంట్సు కమిటీ తన నివేదికలో కొన్ని దృష్టాంతాలను పేర్కొన్నది.

"ఉన్నత విద్య దేశ పునర్నిర్మాణానికి దోహదం చేయాలి"

సర్దార్ వల్లభాయ్ పటేల్ విద్యాపీఠం స్నాతకోపన్యాసంలో రాష్ట్రపతి ప్రసాద్ ఉద్బోధ

వల్లభాయ్ విద్యానగర్, (గుజరాత్) డిసెంబర్ 15:— దేశంలోని ఉన్నత విద్య నేడు అనేక ప్రధాన సమస్యలను ఎదుర్కొంటున్నదని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ సర్దార్ వల్లభాయ్ విద్యాపీఠం మూడవ స్నాతకోత్సవ సందర్భంలో ఉపన్యసిస్తూ వక్కాణించారు. నేటి ఉన్నతవిద్య ఎదుర్కొంటున్న సమస్యలు ఒక్క విద్యాపద్ధతికి సంబంధించినవి మాత్రమేకాక, దేశ పునర్నిర్మాణానికి అభివృద్ధికి కూడా సంబంధించినవని ఆయన అన్నారు.

సర్దార్ వల్లభాయ్ విద్యాపీఠం సర్దార్‌పటేల్ స్మారకచిహ్నంగా ఏర్పాటు చేయబడిన విశ్వవిద్యాలయం. ఈ విశ్వవిద్యాలయంలో 5,000 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ స్నాతకోపన్యాసములో ఆలా అన్నారు.

"ఈనాడు దేశంలో ఉన్నత విద్య ఎదుర్కొంటున్న సమస్యలు అత్యంత క్లిష్టమైనవి. కానీ, దేశంలోని విద్యాభివృద్ధికి మాత్రం ఏవిధమైన అవరోధాలు ఉండవు. విద్యాభివృద్ధిని నిరాఘాటంగా కొనసాగించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. విద్యాభివృద్ధిని ఆటంక పరచడం అనుచితం మాత్రమేకాక, అసాధ్యం కూడా. దేశంలో స్థాపించబడే క్రొత్త విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించి తీరాలి" గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు కావించబడిన సర్దార్ వల్లభాయ్ విద్యాపీఠం కృషిని శ్రీ ప్రసాద్ ప్రశంసించారు.

గ్రామీణ పరిసరాలలో విద్యాపీఠాలవు విశ్వవిద్యాలయాలను నెలకొల్పవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉన్నదని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కృషికావించాలని ఆయన ఉద్బోధించారు.

సంఘ సౌభాగ్యానికి 'మహాయజ్ఞం'

న్యూఢిల్లీ, డిసెంబరు 15 :— వార్ధాలోని కెల్జర్ గ్రామానికి చెందిన వ్యవసాయదారుల రాయబార వర్గం ఒకటి నిన్న యిక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొని తాము 1961 మే 10వ తేదిన జరుపబోయే 'మహాయజ్ఞా'నికి రావలసిందిగా ఆహ్వానించారు. సేవాగ్రామ్‌కు వెడుతూ ఆగ్రామానికి తాము రావచ్చునని శ్రీ నెహ్రూ వారికి చెప్పారు. సాంఘిక పునరుద్ధరణ కొరకు ఆర్థికాభివృద్ధి కొరకు తాము ఈయజ్ఞాన్ని చేస్తున్నట్టు వారుచెప్పారు.

కరద్‌లో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్

సైన్సుకాలేజి నూతనభవనానికి ప్రారంభోత్సవం

పూనా, డిసెంబరు 15 :— ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నిన్న సాయంత్రం కరద్ వద్ద సైన్సు కాలేజి నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనం ఆరున్నర లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడింది. శ్రీ శివాజీ విద్యా సంఘంవారు ఈ కళాశాలను నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వం జరపవలసిన యిట్టికృషిని విద్యాసంఘాలు ఐచ్ఛికంగా చేయడం తనకు చాలా సంతోషంగా వున్నదని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రతి జిల్లాకు శేక కనీసం ప్రతి రాష్ట్రానికి యిటువంటి సంఘాలు కొన్ని వుంటే మన ప్రజా జీవితం ఉత్తేజవంతం కాగలదని ఆయన అన్నారు.

ఈ ప్రారంభోత్సవానికి సుమారు 50 వేలమంది ప్రజలు హాజరయారు. మహారాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీప్రకాశ, ఫల్టాన్ రాజా, ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడా ఈ సందర్భంగా హాజరయారు.

కోయ్‌నానగర్ సందర్శన

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నిన్న కోయ్‌నానగర్ సందర్శించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ విభాగాలను, విశేషాలనూ ఆయన తిలకించారు. కోయ్‌నా జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు ప్రథమ దశ నిర్మాణం 1962 లో పూర్తి అవుతుంది. దీనికి 40 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఇక్కడ ఉత్పత్తి అయే విద్యుచ్ఛక్తి ప్రధానంగా బొంబాయికి, దక్షిణ మహారాష్ట్ర ప్రాంతాలకు సరఫరా చేయబడుతుంది. కోయ్‌నానగర్‌నుంచి కరద్, సతారాల మీదుగా పూనా వెళ్లేముందు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఈ ప్రాజెక్టు ప్రాంతంలో జరుగుతున్న కృషి తనకెంతో ఆనందం కల్గించిందని డాక్టర్ ప్రసాద్ అన్నారు.

సతారాలో ఆయనకు ఘనంగా పౌరసన్మానం జరిగింది. పూనా బయలుదేరి వెళ్లే ముందు ఆయన రాయల్ శిక్షణ సంస్థను సందర్శించారు.

జనరల్ ఎన్నికల ప్రచారం

శ్రీ నెహ్రూ వైఖరి

ఢిల్లీ, డిసెంబరు 15:— వచ్చే జనరల్ ఎన్నికలకు ప్రచారాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారని ఒక పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ "నేను ఆబాధ్యత వహించడం లేదు. ఎందుకోగాని నాకు "ఎన్నికలు" అనే మాట విన్నపుడు అంత ఉత్సాహం కలగడంలేదు. ఆలోచించవలసిన విషయాలు అనేకం వున్నాయి. తీసుకోవలసిన చర్యలు అనేకం వున్నాయి" అన్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రతినిధులు

మొరార్జీ దేశాయ్‌తో సమావేశం

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 15 :— కొద్దిరోజుల క్రిందట ఢిల్లీకి వచ్చిన అంతర్జాతీయ ద్రవ్యనిధికి చెందిన ముగ్గురు ప్రతినిధులు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని నిన్న కలుసుకున్నారు. ఇండియాలోని ఆర్థిక పరిస్థితుల పరిశీలనకు వీరుముగ్గురు ఇక్కడకు వచ్చారు.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల ప్రకటన

సహజీవనానికి ప్రాధాన్య మిచ్చినందుకు శ్రీ నెహ్రూ హర్షం

ఢిల్లీ, డిసెంబరు 15:— ప్రపంచ కమ్యూనిస్టులు యిటీవల మాస్కోలో సమావేశమై చేసిన ప్రకటనపై భారత ప్రధాని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానిస్తూ, అది శాంతియుత సహజీవనానికి ప్రాధాన్య మిచ్చిందనీ, అనిష్టయానికి సంబంధించినంతవరకు తాను హర్షిస్తానని శ్రీ నెహ్రూ అన్నారు.

పార్టీ విధానానికి సంబంధించి చేసే సుదీర్ఘ ప్రకటనల సాధకబాధకాలను పరిశీలించి తన అభిప్రాయాలను చెప్పడం సమంజసం కాదనీ ప్రపంచ సమస్యలపట్ల భారత సమస్యలపట్ల వేర్వేరుదేశాల ప్రజలపై ఖరులనుతెలుసుకొనడంలో తనకు సహజంగా ఆసక్తి కలదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఇతర విషయాలకు సంబంధించి ప్రతిదేశం తనకు నచ్చిన త్రోవనే పోగలదని కూడా ఆయన అన్నారు.

పంజాబులో విద్యుచ్ఛక్తి కేంద్రం

కొత్తకేంద్రాలను ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— పంజాబులో ఉన్న విద్యుచ్ఛక్తి కొరతను తగ్గించడానికి తృతీయ ప్రణాళికాకాలంలో అనేక నూతన కేంద్రాలను అక్కడ నెలకొల్పడం జరుగుతుందని పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ హాఫీజ మహమ్మద్ ఇబ్రహీమ్ నిన్న యిక్కడ వెల్లడిచేశారు.

పంజాబులో ఈ సంవత్సరం 144 మెగావాట్లవరకు విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడిందన్నారు. బక్రానంగల్ కుడికాలువ విద్యుచ్ఛక్తి విస్తరణ కేంద్రం, ఒక థర్మల్ స్టేషన్ నిర్మాణం జరుగుతుందన్నారు.

సహకారోద్యమ కార్యకర్తలకు ఉన్నత నైతిక ప్రమాణాలు

అవసరమని మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 14 :— సహకారోద్యమంలో పాల్గొంటున్న కార్యకర్తలు ఉన్నత నైతిక ప్రమాణాలను పెంపొందించుకోవాలని,అప్పుడే అన్ని రంగాలలోను సహకారోద్యమం విజయవంతం కాగలదని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి నిన్న యిక్కడ అన్నారు.

నైతిక ప్రమాణాలు కొరవడినప్పుడు సహకారోద్యమం విఫలం కాగలదని, ప్రజలలో అప్రతిష్ఠ పొందగలదని, కాబట్టి నైతిక ప్రమాణాలను పెంపొందించుకోవడానికి అధిక ప్రాధాన్యం యివ్వాలని శ్రీ చంద్రమౌళిగారు విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామిక సహకార సంఘాల నిర్వహణలో ప్రత్యేక శిక్షణ తరగతులకు హిమాయత్ నగర్‌లోని సహకార సంఘాల ఉద్యోగుల శిక్షణ కేంద్రంలో ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ చంద్రమౌళిగారు పై విధంగా అన్నారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శిక్షణ కాలం పరిమితి నాలుగు నెలలు మాత్రమే. ఈ కేంద్రంలో శిక్షణ నిమిత్తం మద్రాసునుండి 34 మంది, ఆంధ్ర నుండి ఎనిమిదిమంది అభ్యర్థులు వచ్చారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ ఆఫీసులోని ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ యిచ్చే నిమిత్తం ఈ తరగతులను ఏర్పాటు చేశారు.

సహకారోద్యమ కార్యకర్తలు ప్రధానంగా తమలో తాము సహకరించుకోవాలని శ్రీ చంద్రమౌళి అన్నారు. ప్రజలలో పరస్పరం సహకరించుకోవడం పుట్టుకతో వచ్చిన అలవాటని ప్రతిరంగంలోను సహకారోద్యమ ప్రభావం కనిపిస్తూ ఉందని ఆయన అన్నారు.

రిజర్వు బ్యాంకుకు చెందిన పారిశ్రామిక సహకార సంఘాల డిప్యూటీ చీఫ్ ఆఫీసర్ మంత్రిని, తదితరులను ఆహ్వానిస్తూ ప్రసంగించారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ సి. చంద్రశేఖర్ కూడా ప్రసంగించారు.

మంత్రి పదవికి వయోవృద్ధులే అర్హులా?

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— మంత్రి పదవిని స్వీకరించడానికి 70 సంవత్సరాలకు పైబడినవారే అర్హులని కొందరు పార్లమెంటు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే వీరి అభిప్రాయంతో శ్రీ నెహ్రూ ఏకీభవిస్తున్నట్లు లేదు. నేడు పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఛలోక్తిగా "బహుశా వారి అభిప్రాయం ప్రధాన మంత్రికి (తనకు) వర్తిస్తుందను కుంటాను" అన్నారు.

నేపాల్ సైన్యంలో తిమ్మయ్యకు గౌరవ జనరల్ హోదా

ఉభయదేశాల సాన్నిహిత్యాన్ని 'సూచిస్తుందని భావన

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఖట్మండూ, డిసెంబరు 15:— నేపాల్ సైన్యంలో ఇండియా సర్వసేనాని జనరల్ తిమ్మయ్యకు గౌరవ జనరల్ హోదాను యివ్వడంపట్ల ఇక్కడ ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. జనరల్ తిమ్మయ్యకు గౌరవ జనరల్ హోదా యివ్వడం చాల ప్రాముఖ్యం గల సంఘటన అనీ రెండుదేశాల మధ్యగల సన్నిహిత సంబంధాలకు ఇది నిదర్శనమని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

నేపాల్ గూర్ఖా సైనికులు ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవారు. నూరు సంవత్సరాల లిరబడిగా గూర్ఖా సైనికులు ఇండియాలో చేర్చుకోవడంకొనసాగుతూ ఉంది.జనరల్ తిమ్మయ్యకు మాత్రమే ఈ గౌరవ హోదాను పరిమితం చేయలేదు. వెనుక జనరల్ కరియప్పకు కూడా ఇదే హోదాను నేపాల్ సైన్యంలో కల్పించారు.

ప్రిఫరెన్సు వాటాలపై డివిడెండ్ల బిల్లు

లోక్‌సభ ఆమోదం

ఢిల్లీ, డిశంబర్ 14 :— ప్రిఫరెన్సు వాటాలపై డివిడెండ్లను క్రమబద్ధం చేసే బిల్లును పరిశీలక సంఘం సవరించిన రీతిగా లోక్‌సభ నేడు ఆమోదించింది.

ఆదాయపు పన్ను పడకుండా ఒక ప్రిఫరెన్సు వాటాకు వచ్చే డివిడెండ్లు యిప్పుడు ఒక శాతం నుంచి 30 శాతానికి పెంచబడింది.

ఉత్తర ప్రదేశ్ చెరుకుపన్ను చట్టం

కేంద్రం రాష్ట్రప్రభుత్వంతో ఆలోచిస్తున్నదని ప్రకటన

ఢిల్లీ, డిశంబరు 15:— ఉత్తరప్రదేశ్ చెరుకు పన్నుచట్టం చెల్లనేరదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు విషయంలో కేంద్రం ఆ రాష్ట్రప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని ఆహార మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ఇవాళ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

మణిపూర్ పరిపాలనా వ్యవస్థ

పండిట్ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15 :— మణిపూర్ ప్రజల కోరికను పురస్కరించుకొని అక్కడ ప్రస్తుతం అమలులోవున్న పరిపాలనా వ్యవస్థలో కొన్నిమార్పులు తీసుకొని వచ్చే విషయాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని హోంమంత్రి పండిట్ పంత్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ప్లానింగ్ కమిషన్‌కు ఇతోధికాధికారాలు

కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు శ్రీ గుల్జారీలాల్ నందా సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:— తృతీయ ప్రణాళికను జయప్రదంగా అమలు జరపడానికి వీలుగా ప్లానింగ్ కమిషన్‌కు ఎక్కువ అధికారాలను యివ్వడానికి యూనియన్ ప్రభుత్వం ఆలోచిస్తూ ఉందని కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ జి. యస్. నందా నిన్న యిక్కడ అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రణాళికా వ్యవహారాల స్థాయీ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, తృతీయ ప్రణాళికలోని వివిధ పథకాలను త్వరితగతిని అమలు జరపడంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో మరింత సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోడానికై ప్లానింగు కమిషన్ అధికారాలను ఎక్కువ జేయాలని ఆలోచిస్తున్నట్లు వివరించారు.

రాజ్యాంగరీత్యా ప్రస్తుతం ప్లానింగు కమిషన్ అధికారాలు సలహాలను యిచ్చేవరకుమాత్రమే పరిమితమై ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణంగా ప్లానింగు కమిషన్ సలహాలను పాటించడం లేదని ప్లానింగు మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాల అనుదిన వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం అంటూ ఉండదని, కాని తృతీయ ప్రణాళికను సమర్థవంతంగా అమలు జరపడానికి వీలుగా ప్లానింగు కమిషన్‌ను పునర్వ్యవస్థీకరించడం అవసరమని ఆయన వివరించారు.

ప్రస్తుతం ప్రణాళికా పథకాలు దేశంలో ఎలా అమలు జరుగుతున్నది. సంవత్సరానికి ఒకసారిమాత్రమే సమీక్షిస్తున్నారు. ఇకమీదట సంవత్సరానికి నాలుగుమారులు సమీక్షిస్తారు.

వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేయడం అవసరమని ప్లానింగు కమిషన్ ప్రభుత్వానికి ఇటీవల ఒక లేఖ వ్రాసింది. ప్రణాళిక పెట్టుబడి మొత్తాలను ప్లానింగు కమిషన్ తగ్గించిన ప్రతి సమయంలోను, వెనుకబడిన రాష్ట్రాలకు మరింత అన్యాయం జరుగుతూ ఉందని, దీనితో అవి మరింత వెనుకబడిపోతున్నాయని ప్లానింగు కమిషన్ ప్రభుత్వానికి తెలియజేసింది.

1962 మార్చినుంచి రూర్కేలా ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభం

ఢిల్లీ, డిసెంబరు 15 :— హోంమంత్రి శ్రీ పంత్ నవంబరు 29తేదిన భారత విమాన దళానికి చెందిన ఒక విమానంలో లక్నో వెళ్లారని, అయితే ఆయన సొంతంగా దాని ఖర్చు చెల్లించారని రక్షణశాఖ ఉపమంత్రి సర్దార్ సుర్జిత్‌సింగ్ నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగాచెప్పారు.

హోంమంత్రి ఆనాడు కాంగ్రెసుహైకమాండ్ ప్రతినిధిగా లక్నో వెళ్లలేదని, విమాన దళ విమానాన్ని గానీ, ప్రెసిడెంట్ విమానాన్ని గానీ ఇతర పౌరులు ఉపయోగించుకొనవచ్చుననికూడ ఆయన చెప్పారు.

అయితే ఈ ఉపయోగం ప్రజలక్షేమానికి అవసరమైనదిగానో, ప్రభుత్వకారణాలచేతనో జరగాలనికూడ ఉపమంత్రి చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలోని నైవేలీ ఎరువుల కర్మాగారం యంత్రాలువచ్చే నెల దిగుమతి కాగలవని సర్దార్ స్వరణ్‌సింగ్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రూర్కేలా ఎరువుల ఫ్యాక్టరీ1962 మార్చిలో పని ప్రారంభిస్తుందనిమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ చెప్పారు.

అమ్మని బహుమతి బాండ్ల సీరీస్‌ను మొదటి రెండు లాటరీలలో చేర్చటం జరగలేదని ఆర్థిక శాఖ ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మొదటి లాటరీలో 5 వేల బాండ్లకు పైగా బహుమతులు గెలుచుకున్నవని ఆమె చెప్పారు.

స్పెషల్ అలాయ్, ఉక్కుకర్మాగారం నెలకొల్పటానికి తాతాకంపెనీ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించిన దన్న వదంతి నిజంకాదని ఆ ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదనిసర్దార్‌స్వరణ్ సింగ్‌మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రాణిగంజ్ బొగ్గుక్షేత్రాల అభివృద్ధి విషయమై కేంద్రానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికీ మధ్య కొన్ని ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినవనీ వాటి వివరాలను వెల్లడించటం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా వాంఛనీయం గాదని సర్దార్‌స్వరణ్‌సింగ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

జమ్ము, కాశ్మీర్‌లలో సమితి అధికారులు

ఖర్చులను సమితిభరిస్తున్నట్లు రాజ్యసభలో లక్ష్మీమీనన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 15— 1960 డిసెంబరు 1 నాటికి జమ్ము, కాశ్మీర్‌లలో మిత్రరాజ్య సమితి అధికారులు 26 గురు వున్నారనీ, వీరికయే ఖర్చు అధిక భాగం సమితి భరిస్తున్నదనీ, కొన్ని చిన్న చిన్న ఖర్చులు భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు భరిస్తున్నాయనీ విదేశాంగ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

ట్రాంబే లో నిర్మించడానికి ప్రతిపాదించబడిన ఎరువుల ఫ్యాక్టరీ 1964 లో ఉత్పత్తి ప్రారంభించవచ్చునని వాణిజ్య, పరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ సతీశ్‌చంద్ర తెలియజేశారు.

1960—61 లో 12 పారిశ్రామిక ఎస్టేట్లను, తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 14 పారిశ్రామిక ఎస్టేట్లను స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా తెలియజేశారు.

గృహాలు లేని పేదజనం రాత్రిళ్ళు తలదాచుకొనేందుకు ఏసతులను నిర్మించడానికై, తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఢిల్లీ కార్పొరేషన్‌కు ఆర్థిక సహాయం చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని గృహనిర్మాణశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చందా తెలియజేశారు.

పనివారు చెల్లించే ప్రావిడెంట్ ఫండ్‌కు యజమానులు కూడా కొంత చేర్చుకుంటే, అట్టి సందర్భాలలో పనివారికి వారి వారి మొత్తాలను తిరిగి యిచ్చివేసేందుకై పనివారల ప్రావిడెంట్ ఫండ్ చట్టం క్రింద ఒక ప్రత్యేక రిజర్వు ఫండ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ ఆలీ ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానం చెప్పారు.

శ్రీమతి బండారనాయకె

డిసెంబర్ 20న ఇండియాకు ఆగమనం

కొలంబో డిసెంబరు 15:— రెండు వారాలపాటు పర్యటించడంకోసం సింహళప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావోబండారునాయకే డిసెంబరు 20 న ప్రత్యేక విమానంలో ఇండియాకు రానున్నది. ప్రస్తుతం ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక పర్యటన కార్యక్రమాన్ని అనుసరించి ఆమె ఇండియాలో బెంగుళూరు,మద్రాసు,బుద్ధగయ, సారనాథ్, ఆవడవీ ఆగ్రా, ఢిల్లీ, సాంచి, బొంబాయి, అజంతా, తదితర స్థలాలను సందర్శించగలరనిజనవరి 6 నాటికి తిరిగి సింహళం వెళ్ళగలదని తెలుస్తున్నది. శ్రీమతి బండారు నాయకే ఢిల్లీలో గడిపే రెండురోజులలోనూ భారతప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో ఉభయదేశాలకు సంబంధించిన సమస్యలను చర్చించగలరనికూడా తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— నిన్న రాజ్యసభలో ప్రశ్నోత్తర సమయములో జనరల్ తిమ్మయ్య జీవితచరిత్ర గ్రంథప్రచురణ ప్రాముఖ్యత వహించింది. అప్పటి పరిస్థితులను, సైనిక ప్రధానోద్యోగి యిచ్చిన సంజాయిషీని దృష్టిలో ఉంచుకొని ఈ విషయాన్ని యింతటితో వదిలిపెట్టడానికి ప్రభుత్వంనిశ్చయించుకున్నట్టు శ్రీ కె. రఘురామయ్య ప్రశ్నకు సమాధానం చెపుతూ తెలియజేశారు.

రూర్కేలాఫ్యాక్టరీలో బ్లాస్టఫర్నేసమూసివేత

తీవ్రమైన విషయమేనని రాజ్యసభలో మంత్రి అంగీకారం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 15:— రూర్కేలా ఉక్కు కర్మాగారంలో 1 వనంబరు బ్లాస్ట్ ఫర్నేసును మూసివేయడం అన్నది విచారించతగిన విషయమే అయినప్పటికీ, దానిని గురించి అనవసరంగా ఆందోళనపడడం తగదని ఉక్కు, గనులు, ఇంధనముల శాఖామంత్రి శ్రీ సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో అన్నారు. ముందుముందు మరింత ప్రమాదం సంభవించగలదని భావించడంచేతనే ఆ ఫర్నేసును మూసివేయడం జరిగిందని ఆయన చెప్పారు. దీనిని మూసివేయడం వలన ఉత్పత్తి విషయంలో వచ్చిన నష్టం సుమారు 4,500 టన్నులు మాత్రమేనని కూడా ఆయన తెలియజేశారు.

అలిఘర్ విశ్వవిద్యాలయం వ్యవహారం

అలిఘర్ విశ్వవిద్యాలయ వ్యవహారాలపై నియామకమైన కమిటీ తన నివేదికను యీ నెలాఖరుకు విశ్వవిద్యాలయం కార్యవర్గానికి సమర్పించగలదని ఆశిస్తున్నట్లు విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

వైస్ ఛాన్సలర్ గృహం ఎదుట ఒక ప్రొఫెసరును కొట్టినమాట నిజమేనా అని ప్రశ్నించగా, అది నిజమేననీ, అయితే ఆ సంఘటనకు, యీ దర్యాప్తుకూ సంబంధమేమీ లేదనీ శ్రీ శ్రీమాలి చెప్పారు.

పేదవారికి న్యాయవాదుల సహాయం

ఆయా రాష్ట్రాలలోగల పేదవారికి న్యాయవాదుల సహాయాన్ని సమకూర్చాలన్న కేంద్ర పథకాన్ని యింతవరకు ఏరాష్ట్ర ప్రభుత్వమూ అంగీకరించలేదనీ, కొన్ని రాష్ట్రాలు మాత్రం నిబంధనలను తయారు చేశాయనీ న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ తెలియజేశారు.

కాన్పూరులో జోళ్ళ ఫ్యాక్టరీ

కాన్పూరులో జోళ్లు తయారుచేసే ఒక కర్మాగారాన్ని ప్రభుత్వం స్థాపిస్తున్నదనీ, యీ కర్మాగారానికి అవసరమయే యంత్రాలను, పరికరాలను స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా చెకోస్లవాకియా నుంచి సంపాదించడం జరిగిందనీ ఉపరక్షణమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య తెలియజేశారు. ఈ కర్మాగారానికి 2,92,018 రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేశారనీ, 1961 సంవత్సర మధ్యంలో, యిది ఉత్పత్తి ప్రారంభించవచ్చుననీ ఆయన అన్నారు.

హైదరాబాద్, డిశంబరు 16:— హైదరాబాదు జిల్లా పశు ప్రదర్శన వికారాబాదులో డిశంబరు, 17, 18 తేదీలలో జరుగును.

హెచ్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

HYDERABAD, Dec. 16

Following is the provisional list of roll Numbers of successful candidates in the H S C. Examination held in October, 1960.

FIRST CLASS: 3220 7415.

SECOND CLASS: 30 31 72 73 165 169 522.

1148 1362 1465 1520 25 1750 68 1902 04.

2015 2259 64 71 73 84 2627 29 2914 19.

3159 99 3210 21 22 27 3340 42 3506 07 84 3643.

4038 4240 4409 13 4627 43 46 51 57 4713 4884 4933.

5218 47 65 5459 60 70 5513 41 64 5620 5716 28 40 65 5929.

6320 36 64 71 89 6434 36 6565 6606 6885 94 6915 18.

7367 80 84 7484 86 88 7602 06 07 42 43 48 50 53 76 7739 89 7855 60 97.

THIRD CLASS: 1 35 62 64 67 68 70 74 76 83 92 156 59 63 66 67 217 21 41 44 48 49 55 56 60 67 68 302 03 04 45 46 48 49 50 57 58 400 09 10 515 18 66 625 26 27 29 31 32 35 36 38 42 55 784 95 99 947 90.

1020 1132 33 34 37 44 45 50 69 73 75 81 1227 28 45 51 1366 68 73 75 88 89 95 96 98 1405 08 16 27 29 39 41 49 58 60 66 77 82 91 95 98 1501 02 04 05 07 09 11 21 22 24 27 31 35 41 43 44 48 50 70 78 1600 01 03 05 08 13 15 1742 44 48 51 53 65 69 70 71 73 74 83 87 91 1813 14 37 1901 05 06 08 10 11 14 32 41 44 48 64 65 80.

2001 04 05 06 09 10 11 13 16 19 22 24 25 30 31 33 34 35 36 40 50 61 70 2216 30 44 45 47 49 50 53 58 61 62 63 65 67 68 70 72 75 77 86 87 89 90 91 2301 04 05 2495 97 2520 21 35 42 43 49 52 55 59 72 74 81 89 90 91 95 2600 01 02 06 08 09 10 11 19 21 23 24 25 26 28 34 35 39 2918.

3151 62 66 71 78 79 85 91 93 3205 17 23 24 26 28 29 46 50 51 55 69 73 75 76 80 86 92 3304 07 12 15 17 22 32 37 41 43 3464 78 79 3509 13 14 98 3602 04 05 08 13 15 16 19 21 22 25 37 38 48 51 3991 99.

4205 16 17 24 33 4376 83 93 98 4634 36 38 42 44 45 50 52 53 54 56 58 60 61 70 71 74 77 80 83 89 4703 10 15 30 31 4885 87 88 90 92 95 4900 01 03 04 05 10 12 14 17 18 21 22 23 24 30 31 36 37 52 57 58 59 64 69 73 80 81 88 90.

5199 5212 20 26 28 29 34 36 45 48 50 52 53 54 56 64 67 82 87 89 5441 44 47 49 50 52 62 64 71 74 78 79 80 82 94 96 98 5500 02 14 15 17 30 48 56 57 69 73 84 98 5608 19 44 47 48 52 57 61 83 98 5708 09 12 21 53 54 68 5903 45.

6307 09 11 12 14 19 39 49 50 51 53 55 58 63 65 66 68 70 84 90 98 99 6418 50 96 6509 11 18 21 22 32 38 44 45 50 55 57 63 69 71 78 86 89 95 97 6604 08 09 12 13 15 21 51 74 80 89 94 6705 19 21 30 32 37 38 42 44 48 53 54 55 65 88 6896 97 6907 08 11 14 17 19 26 40 41 42 45.

7369 70 76 77 83 87 7479 82 85 95 7503 91 94 95 98 7603 04 05 09 11 12 16 17 20 21 24 25 26 27 40 44 45 52 57 64 65 79 81 7715 16 19 21 22 24 33 34 36 37 45 48 56 64 67 82 83 87 88 90 91 7804 05 59 62 63 64

THIRD CLASS (Compartmental) 24 38 40 47 48 111 16 17 25 33 37 43 48 49 51 75 80 84 86 94 95 98 200 02 03 04 86 92 99 325 27 31 32 33 42 44 53 66 67 77 78 79 87 88 93 98 402 03 05 07 23 26 28 31 96 97 546 50 55 58 59 61 62 76 91 610 13 17 18 19 20 21 22 70 84 95 704 08 09 17 23 27 34 36 803 04 11 14 15 20 24 28 31 42 44 45 46 92 901 02

1042 48 50 52 53 54 59 64 67 68 70 74 75 76 77 78 85 86 90 91 92 95 96 97 98 1101 02 03 04 07 08 09 10 14 15 16 18 20 21 22 23 24 25 28 30 31 1257 62 68 82 85 88 89 92 1301 03 04 09 13 17 32 36 39 40 43 1625 27 33 34 40 60 61 62 65 67 68 70 71 81 82 85 88 1703 11 13 21 25 27 30 32 37 1843 44 45 46 48 51 53 54 57 61 66 73 78 82 83 86 99.

2105 23 25 27 29 31 35 38 43 44 45 46 47 48 49 50 51 53 56 60 61 62 67 68 70 74 76 77 79 80 81 83 87 88 90 93 94 96 97 98 2201 03 05 06 07 08 11 38 41 2337 39 50 55 56 58 59 63 66 69 70 73 75 79 82 85 86 87 89 90 91 92 2403 04 05 06 10 17 18 19 22 30 32 37 38 41 45 46 48 49 50 52 55 56 58 59 60 61 62 65 66 67 68 69 70 71 72 73 74 76 78 79 80 81 84 85 86 87 88 90 91 92 93 2501 02 03 04 05 06 08 09 10 11 13 2686 2704 12 18 28 37 38 42 55 61 68 76 82 92 94 95 98 99 2801 04 11 12 14 22 23 25 29 31 32 33 34 36 37 39 41 47 51 52 53 57 59 61 62 64 65 66 67 68 69 70 71 73 76 80 81 85 86 90 91 92 93 97 2906 10 38 40 41 42 44 48 50 51 53.

3356 74 77 83 89 90 96 99 3403 08 09 10 18 20 26 27 28 29 30 35 37 38 39 41 43 44 45 47 48 49 53 54 56 57 58 59 62 67 69 70 75 92 94 96 97 3500 20 21 22 23 27 34 35 41 43 44 48 52 53 56 59 60 65 68 69 70 71 72 73 81 88 91 93 97 3600 63 77 79 81 83 85 86 91 92 93 99 3702 03 04 05 06 08 09 10 22 26 30 31 34 35 36 38 42 43.

4075 85 86 96 97 4111 27 28 34 37 38 40 42 43 46 48 54 65 66 70 71 73 74 75 77 81 84 86 87 88 89 91 92 93 95 96 98 99 4201 67 73 4310 19 28 30 34 49 53 56 57 4427 33 41 47 49 53 56 59 62 67 76 77 85 92 4501 08 13 14 27 32 35 37 to 42 44 50 53 55 60 61 63 64 71 72 76 83 85 86 87 88 91 4614 20 21 22 24 4803 10 to 15 17 20 27 28 32 38 40 41 43 45 48 49 50 73 80 82

5006 07 17 26 34 40 41 45 47 51 53 55 57 60 61 63 64 65 67 69 72 to 75 77 79 80 82 83 84 87 88 89 97 5111 12 13 37 42 62 63 78 86 88 89 90 92 93 94 5205 5328 40 43 44 65 67 68 70 71 74 to 77 82 84 86 90 91 92 94 to 98 5401 05 14 15 23 33 34 37 5842 62 63 64 66 67 68 5990

6022 33 51 55 56 57 59 64 76 81 85 6113 15 19 48 50 56 59 60 62 65 80 88 92 93 97 6202 04 11 17 18 19 22 23 24 27 29 39 56 59 78 79 6776 77 79 81 82 83 89 90 92 94 95 98 6804 05 06 07 09 10 12 16 17 18 21 26 29 30 31 33 34 37 42 45 57 58 64 to 68 70 71 74 6989 7000.

7002 03 16 22 31 33 35 36 38 43 45 47 48 50 52 53 54 56 57 7448 51 63 69 76 87 7522 34 42 55 65 67 to 70 73 76 78 to 81 85 86 87 7685 86 88 89 91 98 7828 37 38 40 41 45 46 49 52 53 54 77 81 83 84 86 89 90 92 94 95 96.

NOTE: The results of candidates bearing the following Roll Numbers are withheld: 443 to 489 508 509 510 511 512 516 517 520 521 715 745 to 777 848 849 878 1028 1029 2038 1039 1040 1794 1803 1840 1912 2045 2955 to 3146 3161 3281 3744 to 3984 5027 5176 6539 6688 6877 7058 to 7365.

The results of candidates bearing roll numbers 177 and 4865 are withheld because they have not furnished in their application forms, correct information regarding their previous roll numbers and years in which they had appeared

The results of candidates bearing roll numbers 3349, 3495 5300 5775 are withheld, as they have not remitted the full fees

పాండోలాండ్‌లో 80 మంది అరెస్టు

దక్షిణాఫ్రికా సైన్యాల చర్య

ప్రిటోరియా, డిసెంబరు 15 :— దక్షిణాఫ్రికా సైనిక దళాలు, పోలీసులు తూర్పుపాండోల్యాండ్‌లో 80 మందిని నేడు అరెస్టు చేశారు. అరెస్టుల కార్యక్రమం యింకా సాగుతూనే వున్నది.

రేడియో

శుక్రవారం, డిశంబరు 18
శక. 1882 మార్గశిర 27

హైదరాబాద్–ఏ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్: ఆండాళ్ తిరుప్పావై, కార్యక్రమ వివరణ, 6—40 భక్తి రంజని, 7—00 తె. వా., 7—15 'అమరవాణి' సంస్కృత కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 7—30 పి. హెచ్. భీమశంకరరావు: ఖయాల్ కౌషిక్ ఆసావేరి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 మఖద్దూ సంగీత్: సి. హెచ్. భీమశంకరం, 8—45 పిల్లలకు పాటలు, —00 'ఇచ్ఛంతలియే' పిల్లలకు. మధ్యాహ్నం 12—35 చిత్రజగత్, 1—00 రంగవల్లి 1—45 వినోద సంగీతం, 1—50 తె. వా., 2—00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 బాలవినోదం, 3—20 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 'వాగ్దేవి' క్షణం విశ్వక్షం నాటిక, రచన: బుచ్చిబాబు, లలిత సంగీతం, 7—00 తె. వా., 7—15 కన్నడ శ్రోతలకు లలిత్ సంగీత్, 7—30 తారా టూట్‌గయా నాటిక (ఉర్దూ), రచన: రేవతీశరణ్ శర్మ, 8—00 చిత్రసీమ, 8—30 పి. హెచ్. భీమశంకరరావు: ఖయాల్ మాళవ కేదార్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 ఢిల్లీనుండి రిలే, 9—45 రయీస్ ఖాన్: సితార్, 10—00 పి. హెచ్. భీమశంకరరావు: ఖయాల్ కాఫీ కానడ, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్–బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఏ వలె, 8—45 లలితా పంచరత్న. 10—25 హైదరాబాద్ ఏ వలె, 2—10 శాస్త్రీయ సంగీతం, 2—20 హైదరాబాద్ ఏ వలె, 3—20 వాతావరణ సూచన, 3—35 హైదరాబాద్ ఏ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఏ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 లలితా సంపదన్, 8—00 హైదరాబాద్ ఏ వలె, 9—15 ప్రవంగము, 9—30 హైదరాబాద్ ఏ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 భక్తి రంజని: 7—00 తె. వా., 7—15 అమరవాణి, 7—30 త్యాగరాజ కృతిసమామ్నాయం: ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 పాలవెల్లి. మధ్యాహ్నం: 12—30 మహేంద్రవాడ భావన్నశాస్త్రి, 1—00 వాద్య సంగీతం, టి. ఎస్. రాజరత్నం పిళ్ళై: నాదస్వరం, 1—30 లలిత సంగీతం: 1—50 తె. వా., 3—00 మాట పట్టింపు నాటిక, రచన: ఎ. గోపాలరావు. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, పంటకాలువ ద్వారా చెరువులు నింపడం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, కామేమి కథ, పురాణ కాలక్షేపం, పాడేవారు: పరాయతం కృష్ణమూర్తి శర్మ, 7—30 ఉభయకుశలోపరి — శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 7—40 లలిత సంగీతం: ఎమ్. దుర్గాప్రసాద్, 8—00 ఎ. వి. కృష్ణారావు, ఎన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, కె. సింహాచలశాస్త్రి: మృదంగం, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం: ఎమ్. దుర్గాప్రసాద్, 9—45 వాద్య సంగీతం ఎస్. కేశి వేణువు, 10—00 మహేంద్రవాడ భావన్నశాస్త్రి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు–ఏ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 తె. వా., 7—30 చిట్టూర్ గోపాలకృష్ణన్: వయొలిన్, 8—00మధురగీతం, 8—15తిరుచ్చి రిలే. మధ్యాహ్నం: 12—35కీర్తనమాల, 1—00 దామోదర్‌లాల్ శర్మా: సరోద్, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 ఉ. వా., 3—20 వాద్య సంగీతం, 4—45వాతావరణసూచన, సాయంత్రం: 5—30 ఆర్. శ్రీనివాసన్, 7—15 ఉ. వా., 7—45 పిల్ల వేణువు, 8—00 కల్పకం, సుబ్రహ్మణ్యం, 8—30 వరహూర్ ఎస్. ముత్తుస్వామి అయ్యర్: వయొలిన్, 9—00 మన్నార్ గుడి ఆర్. సాంబశివన్, 9—30 తమిళనాడు జానపదగేయాలు, 9—50 మధుర సంగీతం 10—00అలత్తూర్ సహోదరులు, 10—30, వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు–బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఏ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఏ వలె, 8—00 ఆం. వా., 8—15 మద్రాస్ ఏ వలె. 10—45 ... 1—00 వాద్య గోష్ఠి: 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 3—00 ఎమ్. రాజగోపాల అయ్యర్ వి. ఎల్. వేదగిరి: వయొలిన్, పాలఘాట్ కె. కుంజుమణి: మృదంగం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—55 స్థానిక ప్రకటనలు(ఆం.), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఏ వలె, 6—20 కుటుంబం, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 రుక్మాంగద చరిత్రం కథాకాలక్షేపం, టి.ఎస్. రంగనాథశర్మ, 8—30 మద్రాస్ ఏ వలె, 9—00 ఆం. వా., 10—00 పాశ్చాత్య సంగీతము, 10—15 క్రిస్మస్ పాటలు, 10—30 ప్రసార సమాప్తి.

కుటుంబ నియంత్రణపై శ్రీ పి. వి. జి. రాజు రేడియో ప్రసంగం

హైదరాబాద్, డిశంబరు 16:— ఆరోగ్య శాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు డిశంబరు, 17 వ రాత్రి 8—45 గంటలకు 'కుటుంబ నియంత్రణ'పై ఇంగ్లీషులో హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంనుంచి ప్రసంగిస్తారు.

కాంగ్రెస్ సభ్యుల జాబితాలు

ఏ. పి. సి. సి. కార్యదర్శి సర్క్యులర్

హైదరాబాద్, డిశంబరు 15:— కొత్త సభ్యులను చేర్చుకునేందుకు, పాతసభ్యులను తిరిగి సభ్యులుగా చేర్చుకునేందుకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మంతెన వెంకటరాజు ఒక సర్క్యులర్ పంపారు.

ఈ సంవత్సరానికి ప్రాథమిక సభ్యులను, కార్యకర్తలను చేర్చుకునే ఆఖరితేది 1960 డిశంబరు 31 గా నిర్ణయించారు. సభ్యుల జాబితాలను అందజేసే నిమిత్తం జారీచేసిన ఆదేశాలను పూర్తిగా పాటించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం చర్చించి నిర్ణయించిందని ఈ సర్క్యులర్‌లో తెలియజేశారు.

1961 జనవరి 15 వ తేదీన గాని ఆ తేదీ లోపలగాని సభ్యుల ఫారాల జాబితాను, ప్రతి వ్యక్తి, 1961 జనవరి 20 వ తేదీన గాని ఆ తేదీ లోపలగాని మండల, తాలూకా, పట్టణ కాంగ్రెస్ కమిటీలు, 1961 జనవరి 25 న గాని ఆతేదీ లోపలగాని జిల్లాకాంగ్రెస్ కమిటీలు తమ జాబితాను అందజేయాలని సర్క్యులర్‌లో ఉదహరించారు. గడువు కాలాన్ని ఏ సందర్భంలోను పొడిగించరు.

సినిమానటుడు శ్రీ జగ్గయ్యకు సన్మాన ప్రయత్నాలు

నర్సరావుపేట, డిశంబరు 15:— నర్సరావుపేట పత్రికారచయితల సంఘమువారు, యూత్‌జర్నలిస్టు అస్సోసియేషన్‌వారు శ్రీ పి. రామారావుఅధ్యక్షతన జరిపినసంయుక్త సమావేశములో ప్రఖ్యాత సినిమానటుడు, సాహిత్య అభిమాని అయిన శ్రీ కె. జగ్గయ్యను 1961 సం:: జనవరి నెలలో సన్మానించుటకు తీర్మానించారు.

ఈ సందర్భంలో జరుగవలసిన యేర్పాట్లు చేయుటకు శ్రీ యం. డి. మొహిదీన్(మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి) అధ్యక్షతన ఒక కార్యాచరణ సమితిని యేర్పాటు చేశారు.



పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయపు పన్ను మినహాయింపు చేయబడింది).

హార్బర్ జనరల్ స్టోర్సు స్టాఫ్, విశాఖపట్నం	14—12
శ్రీ యెలిశెట్టి కోదండపాణి, చేబ్రోలు	10—00
శ్రీ వెంకటేశ్వర ట్యూటోరియల్స్ ఏ. పి. పి. 3602 కాకినాడ	10—00
శ్రీ అల్లంరాజు సూర్యప్రకాశరావు, కొత్తపల్లి	10—00
శ్రీ మేడివర్తి నరశింహం, అర్తవరం	5—05
శ్రీ విజయా టెక్స్‌టైల్స్	5—05
శ్రీ కృష్ణా మెడికల్ స్టోర్సు, సీతానగరం	5—05
శ్రీ కువాదరాజు సీతారామరాజు, ఎర్రిక్సిపురం	5—00
శ్రీ కె. లక్షణస్వామి, రాజమండ్రి	5—00
కుమారి మజ్జి తులసీబాయి, కాకినాడ	5—00
శ్రీ కె. కామరాజు, కాకినాడ	5—00
శ్రీ యేలూరిపాటి వెంకటరమణయ్య, కేతవరం	5—00
శ్రీ ఎ. సత్యనారాయణరావు, బొమ్మూరు	5—00
ఒక భక్తురాలు. తెనాలి	5—00
నండూరు మహాలక్ష్మమ్మ, శివపురం	5—00
శ్రీ యస్. రామారావు, విజయపురి నార్త్	5—00
శ్రీమతి పాలం మాణిక్యం, అత్తిలి	5—00
శ్రీ చెలంచర్ల ఆదిలక్ష్మమ్మ, చిన్నగంజాము	5—00
శ్రీ కె. సుబ్బారావు, లక్ష్మీపురం	5—00
శ్రీ ఆర్. వి. నరశింహారావు, తాడువాయి	5—00
ఒక భక్తుడు, విశాఖపట్నం	5—00
శ్రీ కొత్త గంగరాజు, కాకినాడ	5—00
శ్రీమతి లింగుమల్లి రామలక్ష్మీభగవతి, కాకినాడ	5—00

రూ. 3—00 లు విరాళ మిచ్చినవారు:— మడిచర్ల నర్సమ్మ.

రూ. 2—00 లు విరాళ మిచ్చినవారు:— చిలకలపూడి నళినీకుమారి, చిలకలపూడి శేషురాణి, జి. వెంకటేశ్వరరావు, పర్వ వెంకట. చంద్రశేఖరరావు, పి. వెంకటరాజగోపాలశ్రేష్టి.

రూ. 1—00 లు విరాళ మిచ్చినవారు:— కువాధరాజు వెంకటనర్సమ్మ, కునుమూరి రామాయమ్మ, పి. వి. సుబ్బలక్ష్మీకాంతం, వెంవలపల్లి సత్యనారాయణమూర్తి, చిలకలపూడి ప్రసాదరావు, తాడేపల్లి భాస్కరరావు, యం. విఠల్, గూండ్ల చిన్నిఅప్పయ్య, అనపర్తి చిన్నమ్మ.

నంద్యాల వీరన్న 3—33, కోరశాల వరసి 1—16, శీనుడోలు సుబ్బన్న 1—05, మరి పెద్ది రాము 1—05, పనిమిశెట్టి వీరవెంకట సుబ్రహ్మణ్యం 1—02, వి. వీర్రాజు 1—10, వాశం రామలింగేశ్వరరావు 0—25.

నిన్నటివరకు వసూలయిన
మొత్తం రు. 1,30,002.79

వెరశి రు. 1,30,173.02

ఒంగోలు పట్టణంలో నీటి సరఫరా ఏర్పాట్లు

:x:

రంగారావు చెరువులో పుష్కలంగా నీరు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఒంగోలు, డిసెంబర్ 15:— **ఇటీవల కురిసిన విపరీతవర్షాలవల్ల ఒంగోలుపట్టణంలో నీటికరువు పూర్తిగా తీరింది. ముఖ్య జలాధారమైన రంగారావు చెరువులో పుష్కలంగా నీరువున్నది. బావులన్నిటికి నీరు వచ్చింది.**

ఇదిగాక రైల్వే క్వారీ బావినుండి ట్యాంకుల ద్వారా నీళ్ళు సరఫరా చేయబడుతున్న 40 పంపులు నిర్విరామంగా నీరు సప్లయి చేస్తున్నవి. ఈ బావిలో 22 అడుగులు నీరు వున్నది.

ఒంగోలు శాశ్వత నీటిపథకానికి సుమారు 18 లక్షలు ఖర్చువెయ్యబడింది. గుండ్లకమ్మ నదినుండి ఒంగోలుకు నీటిగొట్టాలు వేయడం పూర్తి అవడమేగాక, ఒంగోలు పట్టణంలోగూడ దాదాపు నీటిగొట్టాలు వేయడం పూర్తిచేయబడినవి. వదివద్ద 8 వేలు ఖర్చుచేసి ఒక బావి మాత్రం త్రవ్వబడింది. ఒంగోలులో హెడ్ రిజర్వాయర్‌కు టెండర్లు పిలువబడినవి. ఈ రిజర్వాయరుకు 80 వేలు ఖర్చువెయ్యబడుతుంది.

గుండ్లకమ్మ నదివద్ద గ్యాలరీ నిర్మించవలసి వుంది. ఈపని పేవిలో ప్రారంభిస్తారు. ఇందుకు సుమారు 15 లక్షలు వ్యయమగుతుంది.

ఒంగోలు పట్టణంలో ప్రజల వుపయోగార్థం సుమారు 120 పంపులు బహిరంగస్థలాలలో ఏర్పాటు చెయ్యబడుతవి. సుమారు 80 వేలు యీ పంపులకు ఖర్చు అగునని అంచనా.

బహుశా 1961 ఆఖరులో పంపుల ద్వారా నీరు సప్లయి చెయ్యబడవచ్చు.

ఒంగోలులో పబ్లిక్‌హెల్తు యింజనీరింగు ఆఫీసు నెలకొల్పారు. ఈశాఖ అధ్వర్యమున పని జరుగుచున్నది.

శ్రీ సి. ఆర్. రామప్రసాద్ (ఎగ్జిక్యూటివ్ యింజనీరు) గారి పర్యవేక్షణ క్రింద, శ్రీ కె. కోదండరామయ్య (అసిస్టెంటు యింజనీరు), జనాబ్ రసూల్‌సాహెబు (సూపర్‌వైజరు), తదితర ఉద్యోగులు పనిచేస్తున్నారు.

ఒంగోలు కౌన్సిల్ సమావేశం

ఒంగోలు, డిసెంబరు 15:— ఇటీవల జరిగిన మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో, 31—10—60 ఎన్నుకొనబడిన కొన్ని ఉపసంఘాలను రద్దుచేయుటకు తీర్మానించారు.

ఇదివరలో యున్నత కమిషనరుగా పనిచేసిన జనాబ్ మహ్మద్ అహమ్మద్‌గారి కొన్ని పత్రాలను విచారించాలని ప్రభుత్వాన్ని కోరారు. (మ. వి.)

సామర్లకోట నీటిసరఫరా సమస్య

(మన విలేఖరి)

సామర్లకోట, డిసెంబర్ 15:— గ్రామసేవా సంఘం నాయకుడు డాక్టర్ బి. వెంకటరాజు గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఇటీవల ఇక్కడకు వచ్చినప్పుడు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అందులో రక్షిత నీటిసరఫరా పద్ధతి లేకపోవడం చింతగా ఉన్నదని పేర్కొన్నారు.

సామర్లకోట వద్ద ఒక రిజర్వాయర్ ఉన్నది. అయితే, అది కాకినాడ అవసరాలను తీరుస్తున్నది. పెద్దాపురంకు రక్షిత నీటిసరఫరా పద్ధతిని కలుగజేయుటకు పనిజరుగుతున్నది. రిజర్వాయర్ నుండి నీరు పెడవడానికి పంపింగు మెయినులు వేశారు. రిజర్వాయర్ సామర్లకోటలో ఉన్నా, దీనికి నీటిసరఫరా లేకపోవడం దురదృష్టకరము.

పెద్దాపురం నీటి సరఫరా స్కీముకు వాడదలచిన పంపుసెట్లు హార్సుపవర్‌ను పెంపొందించి, ఫిల్టర్ బెడ్లను కట్టింపు చేసినట్లయితే సామర్లకోటకు నీరుసరఫరా చేయవీలవుతుంది.

మంచి రోడ్లుకూడా లేవు. చక్కెర ఫ్యాక్టరీ సాలినా రాష్ట్ర ప్రభుత్వానికి "చెరకు సెస్సు" పేరుతో అయిదు లక్షలు రూపాయలు పంతున చెల్లిస్తున్నది. ఇప్పుడు ఆమొత్తం యాభై లక్షల రూపాయలుదాకా ఉన్నది. చక్కెర ఫ్యాక్టరీకుండి చెరకు పండే ప్రాంతాలకు రోడ్లు వేయుటానికి ఈ "సెస్సు" ను ప్రధానంగా వాడాలని పేర్కొన్నారు.

ఈ విజ్ఞాపనలోని అన్ని అంశాలను గురించి శ్రీ భీమసేన్ సచార్ చర్చలు జరిపారు.

ఫైర్‌స్టన్ మేనేజరుకు విందు

విజయవాడ, డిశంబరు 13:— ఇటీవల అమెరికాలో పర్యటించి వచ్చిన ఫైర్‌స్టన్ టైరు కంపెనీ దక్షిణ విభాగం మేనేజరు శ్రీ కె. వి.పి. రావు గౌరవార్థం నేటి సాయంత్రం శ్రీ మాగంటి సూర్యనారాయణ శ్రీ రామమోహన గ్రంథాలయంలో విందుచేశారు.

శ్రీ కె. వి. పి. రావు కృతజ్ఞత తెలుపుతూ టైర్ల వినియోగదార్లంతా సంఘటిత పడాలన్నారు. ముఖ్యంగా లారీ యజమానులు ఇటీవల ఏర్పాటు చేసుకున్న సంఘంలో సభ్యులుగా చేరి నిర్ణయించబడిన రేట్లకు టైర్లు సరఫరా ఆయేటట్లు చూసుకోవాలన్నారు.

అమెరికాలో టైరు రంగానికి ఎక్కువ స్థానం వున్నదని ఒకరివాడుకసంస్థ అరువుపేరుమంచి ఏడువేలదాకా మోటారు వాహనాలనువినియోగిస్తున్నదన్నారు.

శ్రీ యద్దనపూడి బాలసుబ్రహ్మణ్యం అభినందనలు తెలిపారు. ఈ విందుకు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. ఆ. రెడ్డి, రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ టి. ఎస్. పార్థసారధి, ఇన్‌కంటాక్సు అప్పిలేట్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీ బాల సుబ్రహ్మణ్యం ప్రభృతులు ఇంకా పలువురు ఉద్యోగులు, వ్యాపారస్తులు హాజరైనారు.

గుడివాడ రజకజన సేవాసంఘం

(మ న వి లే ఖ రి)

గుడివాడ, డిశంబరు 12:— గుడివాడ పట్టణ రజక జన సేవాసంఘం సభ్యుల సమావేశం మాజీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ మల్లవల్లి అప్పన్నగారి అధ్యక్షతను జరిగింది. సమావేశంలో 1961 జనవరిలో సమావేశమై కార్యవర్గము నెన్నుకొనుటకు తీర్మానించారు. శ్రీ కె. రామారావు, శ్రీ పోతుమూడి సీతారామయ్య, శ్రీ గడపాటి కృష్ణమూర్తి గార్లను కన్వీనర్లుగా ఏర్పాటుచేశారు.

• • •

గుడివాడ పట్టణ యువజన సంఘ సమావేశం శ్రీ అంబటి కోటేశ్వరరావుఅధ్యక్షతను జరిగింది.

ఈ క్రింది కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ అంబటి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు: శ్రీ పుట్టి పాండురావు, కార్యదర్శి: వెలమల భాస్కరరావు, సహాయ కార్యదర్శి: శ్రీ కోళవు లక్ష్మణరావు, కోశాధికారి: శ్రీ కంభంగి అప్పారావు, మరి ద్ గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

పంచాయతీ రాజ్ పరిశీలక బృందం

ఏలూరులో అభిప్రాయ సేకరణ

(మన విలేఖరి)

ఏలూరు, డిశంబర్ 15:— పంచాయతీ రాజ్య పరిశీలక బృందం శ్రీ రఘువీర్ సహాయ్ నాయకత్వాన యిక్కడకు యిటీవల వచ్చింది.

పశ్చిమ-గోదావరి జిల్లాపరిషత్తు సభ్యులను ఉద్దేశించి శ్రీ రఘువీర్ సహాయ్ మాట్లాడుతూ వారి పర్యటనా వుద్దేశాలను వివరించారు. అధికార వికేంద్రీకరణను ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ రాజస్థాన్‌లలో ప్రవేశపెట్టారన్నారు. రాజస్థాన్‌లో పర్యటించాం. ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగిన కృషిని పరిశీలించడానికి అభిప్రాయాలను తెలుసుకోడానికి పర్యటిస్తున్నాం. రెండురాష్ట్రాల పంచాయతీ చట్టాలలో ఎంతో తేడా వుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో జిల్లా పరిషత్తుకు జిల్లా బోర్డు అధికారాలన్నీ దత్తం చేశారు. అన్ని స్టాండింగు సంఘాలకు జిల్లా కలెక్టర్ ప్రెసైడింగు ఆఫీసరుగా వుంటారు. రాజస్థాన్‌లో జిల్లా పరిషత్తులకుయిచ్చిన అధికారాలు యింతగా లేవు. అక్కడ కమిటీల ప్రెసైడింగు ఆఫీసరుగా పరిషత్తు చైర్మన్ వ్యవహరిస్తారన్నారు. జయప్రదంగా ఈ అధికార వికేంద్రీకరణ పథకాన్ని అమలు పరచడానికి మీ అభిప్రాయాలను మార్గాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతో పర్యటిస్తామని శ్రీ సహాయ్ అన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు జిల్లా పరిషత్తు సాధించిన అభివృద్ధిని వివరించారు. జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితులలోని వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులనునిర్ణయించడానికి ఒక జిల్లా సెలక్షన్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, దీని కార్యక్రమాలవల్ల పరిషత్తు ప్రాముఖ్యం చాలా పెరిగిందన్నారు.

హరిజనోద్ధరణకు ఉద్దేశించిన సాంఘిక సంక్షేమ స్కీములను జిల్లా పరిషత్తుకు మార్పి, రసాయనిక ఎరువుల పంపిణీ వ్యవహారం కూడా అప్పగించబడిందని అన్నారు.

అధికారుల, అధికారేతరుల మధ్య మంచి సహకార భావం వున్నదనికూడా అన్నారు. పరిషత్తు సాధించిన ప్రముఖ్యం ... చేసుకుంటున్నదని ఆరోపించారు.

శ్రీయుతులు టి. వి. రాఘవులు, ఎస్. కె. వి. కృష్ణావతారం, వి. దశరథరామయ్య, వర్ణపట్న మల్లికార్జునరావు, కలెక్టర్ సర్దార్ ఖాన్, రాయ్ల గంగయ్య తదితరులు తమ అభిప్రాయాలను వివరించారు.

పరిశీలక బృందం తరపున శ్రీ కె. కేశవ కృతజ్ఞత తెలిపారు.

కలెక్టర్ శ్రీ వై. ఎం. సర్దార్‌ఖాన్ వందన సమర్పణ చేశారు. శ్రీ అల్లూరి బాపినీడు తేనేటి విందు చేశారు.

సోవియెట్ యువజన ప్రతినిధి వర్గం

సామర్లకోటలో

శ్రీ ఎ. ఆర్. వెజిరోవ్ నాయకత్వాన పర్యటిస్తున్న సోవియెట్ యువజన ప్రతినిధివర్గం వారికి సామర్లకోట రైల్వేస్టేషన్ వద్ద గొప్ప స్వాగతం ఇవ్వబడింది. సామర్లకోట యువజన సంఘం సన్మాన పత్రం సమర్పించింది. ప్రతినిధి వర్గ సభ్యులకు డి. ఎస్. వి. వర్సర్సు యూనియన్ తరపున భారత — రష్యా స్నేహ సంఘం తరపున పూలమాలలు వేశారు. ప్రతినిధివర్గంలోని స్త్రీసభ్యురాండ్రకు చీరెలు బహుకరించారు. పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఒక సన్మానం చేసింది.

ఏలూరులో

ఏలూరులో ప్రతినిధి వర్గానికి అతిథేయ సంఘంవారు గొప్ప స్వాగత సన్మానాలు ఏర్పాటు చేశారు. సి. ఆర్. రెడ్డి కళాశాల ఆడిటోరియంలో సన్మానసభ జరిగింది. శ్రీ మైండా వెంకటరత్నం స్వాగతపత్రం సమర్పించారు.

శ్రీ జి. హెచ్. కనకారావు, శ్రీమతి జ్యోతి ఇజ్రాయిల్ నృత్యప్రదర్శనలు చేశారు. ప్రతినిధివర్గ సభ్యులు సోవియెట్ వాయిద్య, నృత్య ప్రదర్శనలు చేశారు. జానపద గేయాలు పాడారు.

మంగళగిరిలో

శ్రీ ఎ. ఆర్. వెజిరోవ్ నాయకత్వాన భారతదేశమునకు వచ్చిన సోవియెట్ యువజన ప్రతినిధి వర్గంవారు మంగళగిరి వచ్చారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మాడిశెట్టి వెంకయ్య యువజన ప్రతినిధివర్గము వారికి పూలమాలలు వేసి స్వాగతమిచ్చి బ్యాండు మేళముతో సమావేశస్థలికి తీసుకొని వెళ్లిరి. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ కె. హనుమంతరావు ప్రతినిధి వర్గమువారికి స్వాగతపత్రం సమర్పించిరి.

హైదరాబాద్‌లో

హైదరాబాద్, డిశంబరు 15:— రష్యా యువజన ప్రతినిధి వర్గం నిన్న ప్రభుత్వ దేశీయ మందుల ఫార్మసీని, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలను సందర్శించారు.

ఆయుర్వేద ఔషధాలను, యునానీ మందులను తయారు చేయడం వారు ఉత్సాహంతో తిలకించారు.

తిరుపతి విద్వత్ సదస్సు

విజయవాడ, డిసెంబర్ 16:— ఈ నెల10,11,12 తేదీలలో తిరుపతిలో జరిగిన అఖిల భారత విద్వత్ సదస్సుకు సంబంధించిన రేడియో రిపోర్టును విజయవాడ ఆకాశవాణి కేంద్రం నుండి ఈనెల 20 వ రాత్రి 8 గంటలకు వినవచ్చు.

సంస్కృతికిచెందిన వివిధ అంశాలు

1961 జనాభా లెఖ్ఖలలో సేకరించే అవకాశం

హైదరాబాద్, డిశంబరు 15:— ఉత్సవాలకు, సంతలకు, సంబంధించిన సమాచారాన్ని 1961 లో రాష్ట్రంలో జరుగనున్న జనాభాలెక్కల సందర్భంలో సేకరించడానికి జనాభాశాఖ అధికారులు నిర్ణయించారు. సంస్కృతికి సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించడానికి ఈ పద్ధతిని అవలంబిస్తున్నారు. ఇలా సేకరించిన సమాచారాన్ని ఒక సంపుటి రూపంలో ప్రకటిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి గ్రామంలోను కొలిచే దేవుడు, దేవతకు సంబంధించిన సమాచారాన్ని రాబట్టే రూపంలో జనాభాలెక్కల ప్రశ్నావళిని తయారు చేశారు.

ఐ. ఏ. ఎస్. పరీక్షా ఫలితాలు

MADRAS, Dec. 15

On the results of the Indian Administrative Service, etc., examination held by the Union Public Service Commission in September/October, 1960, candidates with the following roll numbers have qualified for interview for the Indian Administrative Service/Indian Foreign Service with or without Central Services/Indian Police Service.

30 56 73 75 98 121 218 245 260
261 263 272 307 310 338 374 382 387
404 442 460 489 495 549 566 587 615
642 691 735 736 739 744 750 762 779
781 858 859 860 863 874 878 905 926
929 943 948 963 1056 1083 1118 1146
1164 1175 1189 1196 1197 1246 1265
1278 1326 1365 1391 1405 1445 1451
1453 1492 1504 1605 1659 1660 1671
1679 1685 1692 1718 1739 1742 1761
1763 1814 1815 1870 1888 1960 1969
1992 2068 2132 2195 2254 2272 2316
2317 2361 2365 2419 2437 2459 2464
2470 2480 2504 2515 2527 2533 2534
2565 2569 2572 2666 2690 2887 2898
2910 2970 2980 2988 2994 2997 3143
3147 3157 3170 3193 3224 3238 3275
3292 3306 3317 3323 3324 3342
3379 3390 3421 3439 3482 3559 3569
3637 3656 3679 3746 3748 3850 3877
3884 3896 3902 3915 3945 4026
4036 4048 4089 4102 4106 4112 4114
4132 4162 4228 4234 4278 4332 4415
4443 4458 4470 4497 4657 4677 4694
4702 4724 4738 4744 4806 4834 4992
5002 5057 5140 5217 5218 5235 5252
5285 5466 5483 5497 5499 5512 5519
5532 5558 5596 5641 5644 5700 5728
5751 5787 5813 5835 5870 5873 5945
6044 6053 6076 6078 6098 6187 6238
6245 6268 6281 6284 6313 6331 6374
6422 6438 6440 6441 6558 6574 6613
6701 6731 6809 6897 6952 6997 7043
7087 7112 7177 7368 7371 7377 7402
7475 7531 7535 7557 7591 7632 7667
7682 7742 7746 7814 7913 7995 8021
8125 8159 8200 8201 8244 8246 8269
8275 8336 8432 8458 8586 8629 8633
8774 8789 8861 8939 8987 9040 9069
9107 9182 9184 9225 9256 9264 9311
9485 9533 9554 9596 9620 9700 9794
9809 9846 9854 9916 10070 10109 10138
10197 10387 10405 10451 10478 10479
10491.

The candidature of the candidates with Nos. 5499 and 6044 is provisional.

Candidates with the following roll numbers have qualified for interview for Central Services/Indian Police Service:

9 15 36 43 67 80 82 84 86 113 118
130 138 139 168 175 189 208 209 210
211 221 222 225 246 250 270 275 276
278 304 306 316 319 323 353 358 368 377
380 385 388 402 406 408 418 424 453
458 470 474 475 482 486 494 501 555
564 570 571 572 576 583 589 592
624 626 659 667 677 685 693 700 701 704
712 719 740 742 747 755 757 791 804
810 814 817 820 821 830 836 837 838
845 846 850 868 873 896 897 902 903
913 921 930 933 939 953 984 992 1006
1015 1025 1042 1077 1095 1109 1140
1162 1165 1174 1192 1199 1214 1219
1222 1226 1249 1251 1256 1257 1261
1282 1285 1295 1296 1303 1305 1306
1312 1313 1316 1317 1345 1357 1364
1378 1397 1408 1436 1446 1447 1472 1476
1482 1499 1518 1522 1548 1569 1580
1584 1597 1633 1636 1639 1648 1665
1666 1695 1703 1711 1717 1720 1721
1728 1752 1756 1757 1762 1766 1769
1794 1829 1845 1846 1872 1882 1884
1887 1896 1914 1920 1946 1947 1955
2009 2012 2057 2066 2096 2117 2122
2129 2139 2155 2179 2185 2209 2211
2225 2244 2251 2264 2267 2312 2319
2354 2356 2360 2367 2416 2421 2456 2506
2538 2554 2590 2602 2605 2606 2609
2611 2619 2628 2645 2652 2665 2667
2682 2689 2695 2697 2698 2708 2741
2762 2763 2766 2770 2775 2801 2850
2932 2943 2976 2983 2986 2987
2992 3022 3057 3076 3120 3128 3171
3181 3185 3197 3215 3230 3271 3280
3286 3291 3294 3302 3321 3322 3388
3392 3397 3405 3411 3431 3445 3466
3473 3477 3522 3530 3541 3549 3552
3554 3591 3611 3638 3646 3650 3714
3722 3728 3783 3785 3821 3852 3863
3925 3971 3979 3982 4078 4125 4147
4156 4166 4194 4231 4248 4286 4312
4328 4334 4350 4351 4360 4377 4413
4449 4503 4505 4511 4512 4528 4562 4582
4590 4592 4595 4604 4626 4631 4643
4643 4644 4683 4700 4707 4725 4753
4777 4785 4795 4878 4912 4915 4926 4928
4937 4965 4970 4991 5018 5055 5056
5071 5132 5150 5197 5216 5234 5278
5304 5318 5330 5349 5359 5406 5419
5424 5426 5475 5478 5517 5521 5537
5539 5552 5554 5569 5572 5575 5617
5671 5695 5701 5702 5749 5777
5793 5812 5825 5858 5860 5861 5863
5933 5976 5983 5987 6001 6050 6086
6088 6104 6117 6119 6170 6204 6211
6244 6285 6348 6349 6356 6360 6381
6382 6391 6394 6411 6462 6471 6507
6534 6587 6599 6602 6622 6653 6689
6693 6702 6755 6760 6762 6771 6851
6867 6904 6905 6940 6949 6964 6985
7002 7008 7012 7017 7039 7046 7059
7065 7092 7129 7130 7131 7180 7207
7210 7260 7261 7266 7267 7268 7271
7275 7277 7278 7305 7313 7343 7376
7378 7382 7408 7417 7420 7425 7428
7433 7441 7448 7454 7455 7463 7465
7476 7478 7479 7484 7500 7525 7551
7566 7575 7584 7633 7649 7666 7684
7685 7696 7700 7846 7914 7987 7989
8001 8005 8010 8029 8036 8055 8076
8095 8100 8132 8135 8158 8199 8221
8228 8229 8245 8270 8309 8332 8378
8497 8504 8526 8549 8551 8556 8619
8640 8678 8692 8759 8814 8827 8837
8858 8859 8884 8944 9030 9118 9186
9204 9214 9217 9219 9220 9222 9233 9246
9253 9341 9344 9349 9364 9380 9385
9399 9422 9431 9477 9495 9497 9514
9534 9556 9571 9619 9630 9657 9669
9681 9682 9692 9729 9779 9783 9801 9812
9815 9827 9831 9833 9858 9885 9890
9897 9901 9905 9908 9913 9958 9966
9970 10042 10065 10077 10084 10111
10119 10132 10135 10146 10149 10168
10190 10201 10236 10265 10280 10282
10289 10290 10292 10295 10298 10399
10400 10438 10446 10517 10558 10562
10567 10569 10589 10624.

The candidature of the candidate with Roll No. 7987 is provisional.

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి

హైదరాబాద్, డిశంబరు 16:— ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి మసూమాబేగం ఈనెల 19 న వరంగల్ వెళ్లి, అదేరోజు రాజధానికి వస్తారు.

లారి టైర్లు సరఫరా

ట్రాన్సుపోర్టు మంత్రి హామీ

(మ న వి లే ఖ రి)

గుంటూరు, డిసెంబర్ 15:— లారీ ఓనర్లు రులు నిర్ణీత రేట్లకు సరఫరా ఆయేటట్లు చూస్తానని గుంటూరు జిల్లా లారీ యజమానుల సంఘానికి రవాణా శాఖామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు హామీ ఇచ్చారు.

సంఘాధ్యక్షుడు శ్రీ వి. వెంకటాద్రి, కార్యదర్శి శ్రీ వై. తిరుపతయ్య, సభ్యులు శ్రీ రాజేంద్రప్రసాద్ ప్రభృతులు మంత్రిని కలుసుకొని లారీ టైర్ల వ్యవహారాన్ని గురించి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల మహాసభ గుంటూరులో జనవరి మొదటి వారంలో జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మంత్రి శ్రీ పట్టాభిరామారావులను ఆహ్వానించారు.

దివ్యజ్ఞానసమాజ అధ్యక్షుని జన్మదినం

విజయవాడ, డిశంబరు 15:— దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షులైన శ్రీ ఎన్. శ్రీరాం గారి జన్మదినోత్సవం నిన్న సాయంత్రం స్థానిక దివ్యజ్ఞాన సమాజంలో జరిగింది. శ్రీ విశ్వనాథ సోమశంకరశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పి. హెచ్. వాసుదేవరావు, సి. హెచ్. శ్రీరాములు, జిల్లేపల్లి భాస్కరరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ పింగంసెట్టి నారాయణమూర్తి అభినందనలు తెల్పారు.

"వాసుదేవస్సర్వం"

పాలకొల్లు, డిసెంబర్ 15:— పాలకొల్లు శ్రీ క్షీరారామలింగేశ్వరాలయంలో శ్రీ శంకరానంద స్వాములవారు ఇటీవల భగవద్గీతలో సప్రమాణం చేస్తున్నారు. "వాసుదేవస్సర్వం" అనునది 7 వ అధ్యాయంలోని మహావాక్యం. ఇదే 'సర్వము శ్రీ వాసుదేవ' డంటూ భాగవతంలో చెప్పిన సిద్ధాంతం కూడా. పరాపర ప్రకృతి రూపంలో విభాగమైన ప్రపంచం ప్రస్తుతః భగవంతుని కంటె భిన్నంకాదు. అంతా భగవంతు డనుపది పారమార్థిక స్వరూపం అన్నిటిలోను భగవంతు డున్నాడమట వ్యావహారిక స్వరూపం. దారంలో పూసలలాగా దానిలోనే యీ సర్వమూ సాయకబడి ఉందని భగవంతుడు తన వ్యావహారిక స్వరూపాన్ని దృష్టాంతంగా చెప్పిన్నాడు. పరమాత్మని వ్యావహారికస్వరూపాన్ని అనుసంధానంచేస్తూ దాగాదాగా పారమార్థిక స్వరూపం అనుభవానికివస్తుంది. అందుకోసమయ్యేయీ వ్యావహారిక స్వరూప వర్ణనాన్ని వరుసగా అయిదు శ్లోకాలతో భగవంతుడు ప్రబోధిస్తున్నాడు."

హైదరాబాదు హిందీ ప్రచార సభ పరీక్షలు వాయిదా

హైదరాబాద్, డిశంబరు 16:— హిందీ ప్రచార సభ హైదరాబాదు వారు ఫిబ్రవరి 11, 12 తేదీలలో జరుపవలసిన పరీక్షలు మార్చి 11, 12 తేదీలకు వాయిదా వేసినట్లు సభ కార్యదర్శి శ్రీ గోపాలరావు అవసంగి వేడే ప్రకటించారు. ఫిబ్రవరిలో జరుగనున్న జనాభా లెఖ్ఖల కారణంగా ఈ పరీక్షలు వాయిదా వేశారు.

హైదరాబాద్, డిశంబరు 16:— ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శన జనవరి 3, 4 తేదీలలోని నిజామాబాదులో జరుగును.

జ్వర చిహ్నములా? జలుబు మరియు ఫ్లూ?

ఒంట్లో బాగుండ లేదా?

'ఆస్ప్రో' వాడి పూర్తి స్వస్థతను పొందండి

మీకు 'ఆస్ప్రో' మాత్రమే కావలెను — ఎందుకంటే, 'ఆస్ప్రో' 2 మాత్రలలో పూర్తి పరిమాణములో చాల శక్తివంతముగా సురక్షితముగా జ్వరమును తగ్గించుటలో ప్రపంచమందంతటా గుర్తించబడిన ఔషధములు కలవు. కొన్ని వందల సంవత్సరముల నుండి పేరొందిన, నమ్మికగల యీ శుద్ధమైన ఆరునిక ఔషధము మీకు 'ఆస్ప్రో' లో లభించును.

నికొలాస్‌వారి తయారీ



'ఆస్ప్రో' సేవించండి మరల నిజముగా స్వస్థత పొందండి

భారతదేశములో ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: ప్యారీ & కంపెనీ లిమిటెడ్

ప్రఖ్యాతిగాంచిన దంతవైద్యులు నిరూపించేరు

కాల్గేట్ క్లోరోఫిల్

చిగుళ్లను గట్టి పరుస్తుంది

నోటి దుర్గంధమును ఎక్కువ నమ్మకముగా పోగొట్టును! 'ఆక్సోలిస్' దంత పరీక్షల ద్వారా ఇతర టూత్‌పేస్టుల కంటే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్ట్ ఎక్కువ శక్తివంతముగా నోటి దుర్గంధమును పోగొట్టునని తేలినది.

దంతక్షయమునకు కారణమైన క్రిములను నశింపజేయును! ముఖ్యముగా, ఉదయం నిద్రలేవగనే బ్రష్ చేయుట ద్వారా దంతక్షయమునకు కారణమైన క్రిములను నశింపజేయును.

కాల్గేట్ వారి ప్రత్యేకమైన సువాసన కల్గిన క్లోరోఫిల్ టూత్‌పేస్టు యొక్క పూర్తి లాభములను పొందండి... క్లోరోఫిల్ టూత్‌పేస్టు కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్ట్ కొనండి!



అన్నివిధములైన కంఠరముల మరియు వాతనొప్పులకు

హక్స్లీవారి వింటోజినో నే వాడండి.



డిస్ట్రిబ్యూటర్స్: రాజా అండ్ కో, (ఆంధ్ర) 9—13—899, విజయవాడ.

హక్స్లీ అండ్ కో. (ఇ), 25 దలాల్ స్ట్రీట్ బొంబాయి–1.

పేరొందిన రష్యన్ మోడల్

No Licence Needed



6 మరియు 50 తోటాల రివాల్వర్లు

ఒరిజినల్ ఆకారం — ఆటోమెటిక్ — 25 తోటాలు ఉచితం.

బందిపోటు దొంగలను, అల్లరిమూకలను, అడవి జంతువులను భయపెట్టి పారద్రోలుటకు, నాటకాలకు, స్వయం రక్షణకు వగైరాలకు ఉపయోగిస్తారు.

నెం. 101 రు. 7/—, నెం. 102 రు. 9/—, నెం. 103 రు. 14/—, (50 ఆటోమాటిక్ తోటాలు) అదనపు తోటాలు 100 కి రు. 5/—, మనీఆర్డర్ తో ... ప్యాకింగు, పోస్టేజి రు. 2/— అదనం.

నోబుల్ ట్రేడింగ్ కార్పొరేషన్
26 ఏ, భారత్ నగర్, బొంబాయి—7.

కాంగ్రెసువారిలో ఐక్యత అవసరం

చీరాలలో శ్రీ చంద్రమౌళి స్పష్టీకరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) చీరాల, డిసెంబరు 16:

కాంగ్రెస్వాదులు విభేదాలను విస్మరించి, సమైక్యంగా వ్యవహరించినచో, స్వతంత్రపార్టీ వల్లగాని, కమ్యూనిస్టుపార్టీ వల్లగాని ఎట్టి దెబ్బ కాంగ్రెసుకు రాదని దేవాదాయ శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సభలో స్పష్టీకరించారు.

స్థానిక గోపాలకృష్ణ టాకీస్‌లో శ్రీ ... అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తల సభ మొన్న జరిగింది. మంత్రి శ్రీ చంద్రమౌళి కాంగ్రెసువాదులు సంస్థను శక్తివంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. చీరాల మండల కాంగ్రెసు, ... తరువాత స్వాతంత్ర్యాలు ... సమర్పించారు.

పవర్‌హౌసుకు శంకుస్థాపన

మంత్రి శ్రీ చంద్రమౌళి చీరాల మునిసిపాలిటి తాలూకు పవర్ హౌసుకు శంకుస్థాపన జరిపారు. శ్రీ రావుల హరిప్రసాదరావుపంతులు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ ప్రగడకోటయ్య మంత్రికి స్వాగత మిచ్చారు. శ్రీయుతులు ఆక్కల కోటయ్య, ... సుబ్బారావు స్పిన్నింగుమిల్లుల పరిశ్రమను గురించి చెప్పారు.

శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం

శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయాన్ని మంత్రి శ్రీ చంద్రమౌళి దర్శించినప్పుడు దేవస్థానం కమిటీ అధ్యక్షులు శ్రీ చుండూరు ఓబులు స్వాగతం చెప్పారు. ఆలయమర్యాదలతో గౌరవించి, తీర్థప్రసాదాలు మంత్రికి ఇచ్చారు. భద్రాచల శ్రీ రామాలయ సముద్ధరణ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని మంత్రి శ్రీ చంద్రమౌళి విజ్ఞప్తిని అనుసరించి రు 1400 ల దాకా అప్పుడప్పుడే విరాళాలు వేశారు.

తక్కువ ఆదాయంగలవారి గృహ నిర్మాణ పథకం

మునిసిపాలిటి ప్రారంభించిన తక్కువ ఆదాయం గలవారి గృహ నిర్మాణ పథకానికి మంత్రి శ్రీ చంద్రమౌళి శంకుస్థాపన జరిపారు. మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ వక్కా నాగేశ్వరరావు మునిసిపాలిటీ తరఫున స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ చంద్రమౌళి సమాధానమిస్తూ, స్వాగతపత్రంలో సూచించిన అంశాలను మునిసిపాలిటీశాఖను చూస్తున్న ముఖ్యమంత్రికి అందజేస్తామన్నారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ సయ్యద్ ... వందన సమర్పణ చేశారు.

మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ వి. నాగేశ్వరరావు మంత్రి గౌరవార్థం విందు చేశారు.



ఆసియా టేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బరోడా కప్పును (పురుషులు) కమలా రామానుజం కప్పును గెలుచుకొన్న జపాన్ ఛాంపియన్లు. పురుషులు-స్త్రీల జట్లలోని ఆటగాళ్లు వరుసగా చిత్రంలో చూపబడినారు.

రచయితలకు ★ చిత్రకారులకు ★ పుస్తక ప్రచురణకర్తలకు ★ పుస్తక విక్రేతలకు — విజ్ఞప్తి

తెలుగు — తమిళ — కన్నడ — మలయాళ ప్రాంతాల రచయితలకు, చిత్రకారులకు, పుస్తక ప్రచురణ కర్తలకు, పుస్తక విక్రేతలకు ... సమాచారం సేకరించి, వీరందరికి పరస్పరం ... 'సమాచార కేంద్రం' ఏర్పాటుచేయడానికి దక్షిణ భాషా పుస్తక సంస్థ ప్రయత్నిస్తున్నది. ఈ ... అందజేయుటకు రచయితలు, చిత్రకారులు, పుస్తక ప్రచురణకర్తలు, పుస్తక విక్రేతలు దయచేసి తమ చిరునామాలను ఈ దిగువ చిరునామాకు తెలియజేయగోరుచున్నాము. మీ చిరునామాలు అందిన వెంటనే మీరు పూర్తిచేసి పంపడానికి పిలువబడే ఫారాలను మీకు పంపగలం. దయచేసి శ్రద్ధ చేయుడండి!

* దక్షిణ భాషా పుస్తక సంస్థ, "సమాచార శాఖ,"

3 సి. క్రాస్ రోడ్, ... మద్రాసు—31.

క్రీడాలోకం:

3 వికెట్ల నష్టానికి 170 పరుగులు

ఇవాళ ఆట పూర్తి అయే సమయానికి పాకిస్తాన్ స్కోర్; కాన్పూరు టెస్టు ప్రారంభం

5 పరుగులకే హనీఫ్ మహమ్మద్ అవుట్

కాన్పూర్ డిసెంబర్ 16—

ఇండియా-పాకిస్తాన్ జట్ల మధ్య ఉత్సాహకరమైన సులివెచ్చని వాతావరణంలో రెండవ టెస్టుపోటీ నేడు ఇక్కడ ప్రారంభమైనది.

పూర్తిగా విడిపడని మంచు తెరలు, శరీరాన్ని చిల్లులు పొడిచే శీతలవాయువులతో వాతావరణం మొదట మత్తుగా, మందకొడిగా ఉన్నా ఉదయ సూర్యుని లేత కిరణాలు క్రమేణా ఉష్ణ రూపం ధరించి ఆటగాళ్లకు ఉత్సాహాన్ని కలిగించాయి.

టాస్ గెల్చుకొని పాకిస్తాన్ ఆటగాళ్ళు మొదట బ్యాటింగ్ ప్రారంభించారు. బొంబాయి టెస్ట్‌లో కూడా వీరిదే మొదట బ్యాటింగ్.

పాకిస్తాన్ జట్టులో ప్రత్యేకించి చెప్పుకోదగిన మార్పు లేమీ లేవు. ఫాస్ట్ బౌలర్ ఫరూక్ స్థానే అలీముద్దీన్‌ను బ్యాట్స్‌మన్‌గా నియమించారు. ఇంతకు తప్పించి మార్పులేమీలేవు. మిగతా ఆటగాళ్లంతా బొంబాయి టెస్ట్‌లో ఆడినవారే. ఇండియా జట్టులో మూడుమార్పులు చేయబడ్డాయి. జోషిస్థానే స్టంపర్ టమ్‌హానే, రాయ్‌స్థానే జయసింహ, సుర్తీస్థానే అప్‌స్పిన్నర్ ముద్దయ్య నియమించబడినారు.

బొంబాయిలో మాదిరి ఇక్కడి టెస్ట్ పోటీని కూడా తిలకించడానికి వేలాది ప్రేక్షకులు వచ్చారు. మోదీ స్టేడియమ్‌లోని 30 వేల స్థానాలు పూర్తిగా నిండిపోయాయి. పాకిస్తాన్ జట్టు తరఫున హనీఫ్ మహమ్మద్, ఇంతియాజ్ మహమ్మద్ బ్యాట్లుపట్టుకొని రంగంలో ప్రవేశించారు.

భారతజట్టు తరఫున పెవిలియన్ ఉత్తరపు దిక్కునుంచి దేశాయి దాడి ప్రారంభించాడు. అతనికి అండగా ఉమ్రిగర్ మరోవైపు కొండలా నిలబడ్డాడు.

10 నిమిషాలవరకు హనీఫ్ మహమ్మద్ పరుగులేమీ ఇవ్వలేదు. తర్వాత జాగ్రత్తగా మంచి ఒడుపు కనిపెట్టి ఉమ్రిగర్‌ను లెగ్‌వేయండం ద్వారా మెరుపులా మొదటి పరుగు స్కోర్ చేశాడు. అయితే ఈ మెరుపు కొద్ది సెకన్లలోనే అంతరించింది. నాల్గవ ఓవర్‌లో ఉమ్రిగర్ నుంచి వచ్చిన ఆఫ్—బ్రేక్‌ను తప్పించుకోవడానికి ప్రయత్నించడంలో కాంట్రాక్టర్ చేతిలో దెబ్బతిని (బ్యాక్‌వర్డ్ షార్ట్ లెగ్) అతడు పడిపోయాడు. పాకిస్తాన్ జట్టు సాధించిన పరుగులు అప్పటికి 20 మాత్రమే. హనీఫ్ సాధించిన పరుగులు 5.

హనీఫ్ పడిపోవడంతో సయీద్ అహమ్మద్ ఇంతియాజ్‌కు తోడుగా రంగంలో ప్రవేశించాడు. ఇద్దరూ కలిసి 9 పరుగులు స్కోర్ చేశారో లేదో స్పిన్నర్ సుభాష్‌గుప్తే అతినేర్పుగా బౌల్‌చేసి ఇంతియాజ్ అహమ్మద్‌ను ఫీల్డ్‌నుంచి పంపించివేశాడు. రెండవ వికెట్ పడిపోయేనాటికి పాకిస్తాన్ స్కోర్ 29 పరుగులు. ఇంతియాజ్ అహమ్మద్ 20 పరుగులు చేశాడు.

రెండవపెగ్ ... ఆటలో ... హనీఫ్ మహమ్మద్ 5 పరుగులకే అవుట్ కావడం పాకిస్తాన్ జట్టుకు పెద్ద దెబ్బగా చెప్పవచ్చు. ఇంతియాజ్ మహమ్మద్ ఔట్ కావడం కూడా అంతే.

తర్వాత జావేద్ బుర్కీ వచ్చి సయీద్ అహమ్మద్‌కు అండగా ఆట సాగించాడు. లంచ్ విరామ సమయానికి వారిరువురు వరుసగా 29, 32 పరుగులు చేశారు. పాకిస్తాన్ స్కోర్ అప్పటికి 89. లంచ్ విరామానికి ముందు ఈ రోజు ప్రత్యేకించి చెప్పుకోదగిన విశేషం ఏమిటంటే ఉమ్రిగర్ ఎంతో ప్రభావంగా బౌలింగ్ చేశారు.

టీటైం విరామ సమయానికి స్కోర్ వివరాలు ఇవి: (సయీద్ అహమ్మద్ పడిపోయాడు) పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్: 3 వికెట్లకు 138 పరుగులు. జావేద్ బుర్కీ ఔట్ కాలేదు. వాలిస్ మథియాస్ బ్యాటింగ్ చేస్తున్నాడు.

ఆట పూర్తిఅయే వేళకు స్కోరు వివరాలు

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్: హనీఫ్ మహమ్మద్ 5, ఇంతియాజ్ అహమ్మద్ 20, సయీద్ అహమ్మద్ 32, జావెద్ బుర్కీ (ఇంకా బ్యాటింగు చేస్తున్నాడు) 77, వల్లియాస్ మాతియా (ఇంకా బ్యాటింగ్ చేస్తున్నాడు) 33, ఎక్‌స్ట్రాస్ 3, మొత్తం మూడు వికెట్ల నష్టానికి 170 పరుగులు.

వికెట్ల పతనం : 1—21, 2—29, 3—93,

బౌలింగ్ వివరాలు : రమాకాంత్ దేశాయ్ : 18—4—31—1, ఉమ్రిగర్ 33—12—46—1, గుప్తే 26—9—61—1, ముద్దయ్య 11—1—19—0, నద్కర్ణి 21—18—6—0, బోర్డే 3—2—4—0, కంట్రాక్టర్ 1—0—6—0.

తూర్పు కృష్ణా జిల్లా హైస్కూళ్ల ఆటల పోటీలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) బందరు, డిసెంబరు 14:—

తూర్పు కృష్ణా జిల్లా అంతర్ స్కూళ్ళ ఆటల సంఘ యాజమాన్యాన జరిగిన ఆటల పోటీలలో ఏడు ఫయినల్సు స్థానిక జైహింద్ స్కూలు మైదానంలో గతవారం జరిగినవి. ఈ ఆటలలో బందరు, దివి, గుడివాడ, కైకలూరు తాలూకాల నుండి 60 స్కూళ్ళు పాల్గొనినవి. ప్రథమంగా పై నాల్గు జోనులలోనూ ప్రిలిమినరీలు పూర్తి చేసుకొని ఫయినల్సు జైహిందులో ఆడబడెను. ఆటలు ముగిసి బహుమతి ప్రదానోత్సవం ఇటీవల జరిగింది.

ఆ సభకు కృష్ణా జిల్లా అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ కె. చంద్రపాల్ అధ్యక్షత వహించి, అనుభవశాలిగా యువకులకు తగు సందేశమునిచ్చిరి. డా. కుమారి, కె. జయలక్ష్మి బహుమతులు పంచిపెట్టిరి. జైహింద్ స్కూలు హెడ్‌మాస్టరు, సంఘ ఉపాధ్యక్షులునైన శ్రీ కలపటపు సూర్యప్రకాశరావు స్వాగతము చెప్పి చివరకు వందన సమర్పణ చేసిరి. కార్యదర్శి ఏ. కె. నరశింహారావు రిపోర్టు చదివిరి.

బాలురు:— సీనియర్ ఛాంపియన్—గ్రిగ్ మెడలు పొందినవారు:— పి. నాగేశ్వరరావు, శ్రీ యార్లగడ్డ రాఘవేంద్రరావు మెమోరియల్ హైస్కూలు, గుడ్లవల్లేరు. జూనియర్సు ఛాంపియన్: పి. బి. నారాయణమూర్తి, జిల్లా పరిషత్ హైస్కూలు, పెడన.

బాలికలు:— సీనియర్ ఛాంపియన్ షిప్: బి. గ్రేసు విక్టోరియా, షార్కీ గరల్సు హైస్కూలు, బందరు. జూనియర్: ఛాంపియన్ షిప్: వి. నాగమణి, లేడీ ఆంఫిల్ గరల్సు హైస్కూలు, బందరు.

వివరాలు :—

బాలురు — సీనియరు :—

హాకీ:— ప్రథమ గవర్నమెంటు హైస్కూలు, బందరు. ద్వితీయ: హిందూ కాలేజీ హయ్యరు సెకండరీ స్కూలు, బందరు

ఫుట్‌బాల్:— ప్ర. నోబుల్ హైస్కూలు, బందరు. ద్వి. గవర్నమెంటు హైస్కూలు, బందరు.

బాస్కెట్‌బాల్ (బదులుగా) :— ప్ర. జిల్లా పరిషత్ హైస్కూలు, పెడన. ద్వి. జిల్లా పరిషత్ హైస్కూలు, వానపాముల.

వాలీబాల్: ప్ర. జిల్లాపరిషత్ హైస్కూలు, మొవ్వ. జిల్లా పరిషత్ హైస్కూలు, మండవల్లి.

కో. కో. :— ప్ర. ఎస్. పి. ఎస్. మునిసిపలు హైస్కూలు, గుడివాడ. ద్వి. ఎస్.ఆర్. సెకండరీ స్కూలు, పల్లపల్లి.

సాఫ్ట్‌బాల్:—ప్ర. జిల్లాపరిషత్ హైస్కూలు, నిడుమోలు. ద్వి. ఎస్. ఆర్. హయ్యరు సెకండరీ స్కూలు, పల్లపల్లి.

కబాడి:— ప్ర. బంటుమిల్లి—కాజ జిల్లాపరిషత్ హైస్కూళ్ళ రెండూ సమానం. ద్వి. లేదు.

బాలురు — జూనియర్ :—

చెడుగుడు :— ప్ర. జిల్లా పరిషత్ హైస్కూలు, పెడన. ద్వి. జిల్లాపరిషత్ హైస్కూలు, బంటుమిల్లి.

సాఫ్ట్‌బాల్ :— ప్ర. జిల్లా పరిషత్ హైస్కూలు, నిడుమోలు. ద్వి. జిల్లాపరిషత్ హైస్కూలు, మోపిదేవి.

కోకో:— ప్ర. ఎస్. పి. ఎస్. మునిసిపలు హైస్కూలు, గుడివాడ. ద్వి. జిల్లా పరిషత్ హైస్కూలు, కైకలూరు.

బాస్కెట్‌బాల్:— ప్ర. జిల్లా పరిషత్ హైస్కూలు, పెడన. ద్వి. జిల్లా పరిషత్ హైస్కూలు, కోడూరు.

సెబ్రాంది. వాలీబాల్:— ప్ర. హిందూ కాలేజి హయ్యరు సెకండరీ స్కూలు, బందరు. ద్వి. జిల్లాపరిషత్ హైస్కూలు, మొవ్వ.

బాడ్మింటన్:— ప్ర. జిల్లా పరిషత్ హైస్కూలు, కోడూరు. ద్వి. జిల్లాపరిషత్ హైస్కూలు, పామర్రు.

బాలికలు:

బాడ్మింటన్:— ప్ర. లేడీ ఆంఫిల్ స్కూలు, బందరు. ద్వి. హిందూకాలేజి హైస్కూలు, బందరు.

త్రోబాల్:— ప్ర. లేడీ ఆంఫిల్ స్కూలు, బందరు. ద్వి. జిల్లాపరిషత్ హైస్కూలు, కుదరవల్లి.

టెనికాయ్:— ప్ర. లేడీ ఆంఫిల్ హైస్కూలు, బందరు. ద్వి. జిల్లా పరిషత్ హైస్కూలు, పామర్రు.

బాలురు-సీనియర్

110 మీటర్ల అడ్డంకులు:— ప్ర. పి. నాగేశ్వరరావు, ఎస్. ఇ. ఆర్. యం. హైస్కూలు, గుడ్లవల్లేరు. ద్వి. వి. ఇక్బాల్, నోబుల్ హైస్కూలు, బందరు.

200 మీటర్ల పరుగు:— ప్ర. పి. శేషగిరిరావు, జిల్లా పరిషత్ హైస్కూలు, కైకలూరు. ద్వి. పి. నాగేశ్వరరావు, ఎస్. ఇ. ఆర్. యం. హైస్కూలు, గుడ్లవల్లేరు.

400 మీటర్ల పరుగు:— ప్ర. డి. స్వామిదాస్ నోబుల్ హైస్కూలు, బందరు. ద్వి. టి. విశాక్, నోబుల్ హైస్కూలు, బందరు.

800 మీటర్ల పరుగు:— ప్ర. డి. స్వామిదాస్, నోబుల్ హైస్కూలు, బందరు. ద్వి. ప్రభాకరరావు, జి.ఏ. హైస్కూలు, నిడుదవోలు.

100 మీటర్ల పరుగు:— ప్ర. పి. నారాయణరావు, గుడ్లవల్లేరు. హైస్కూలు ద్వి. పి. జనార్దనరావు, జి. ఎ. హైస్కూలు, కైకలూరు.

హై జంప్ :— ఎత్తు ఉరుకుట: ప్ర. పి. హెచ్. ప్రకాశరావు, జి. ఏ. హైస్కూలు, కాజ. ద్వి. ఎస్. జి. కృష్ణమూర్తి, జి. ఏ. హైస్కూలు, పెడన.

దూరము ఉరుకుట:— ప్ర. పి. నాగేశ్వరరావు, గుడ్లవల్లేరు హైస్కూలు. ద్వి. ఎ. వెంకటేశ్వరరావు, జి. ఎ. హైస్కూలు, కైకలూరు.

హాప్ స్టెప్ అండ్ జంప్:— ప్ర. పి. నాగేశ్వరరావు, గుడ్లవల్లేరు హైస్కూలు. ద్వి. ఎ. వెంకటేశ్వరరావు, జి.ఏ. హైస్కూలు, కైకలూరు.

జావెలిన్ త్రో:— ప్ర. షేక్ సర్దార్, గవర్నమెంటు హైస్కూలు, బందరు. ద్వి. యం. యానాదిరావు, నోబుల్ హైస్కూలు, బందరు.

డిస్కస్ త్రో:— ప్ర. యం. యానాదిరావు నోబుల్ హైస్కూలు, బందరు. ద్వి.యం. వి.వి. ప్రసాదరావు, జి.ఏ.హైస్కూలు, నాగాయలంక.

షాట్‌పుట్:— ప్ర. యం. యానాదిరావు, నోబుల్ హైస్కూలు, బందరు. ద్వి. కె. ఆర్. ధన్వంతరి, జి. ఏ. హయ్యరు సెకండరీస్కూలు. కేతవరం.

పోల్‌వాల్టు:— ప్ర. కె. సోమరాజు, గవర్నమెంటు హైస్కూలు, బందరు. ద్వి. ఎస్. డేవిడ్‌రాజు, జి. ఏ. హైస్కూలు, నాగాయలంక.

4 × 100 మీటర్ల రిలే:— ప్ర. ఎస్. నోబుల్ హైస్కూలు, బందరు. ద్వి. శ్రీ యార్లగడ్డ రాఘవేంద్రరావు. హైస్కూలు, గుడ్లవల్లేరు.

బాలురు-జూనియర్

110 మీటర్ల హర్డిల్సు:— ప్ర. పి. బి. నారాయణమూర్తి, జి. ఏ. హైస్కూలు, పెడన. ద్వి. ఎల్. జగన్మోహనరావు, కాం. కా. హయ్యరు సెకండరీ స్కూలు, బందరు.

100 మీటర్ల పరుగు:— ప్ర. పి. బి. నారాయణమూర్తి, జి. ఏ. హైస్కూలు, పెడన. ద్వి. ఎన్. రామారావు, నోబుల్ హైస్కూలు, బందరు.

హై జంప్:— ప్ర. పి. వి. రామారావు, జి. ఏ. హైస్కూలు, పెడన. ద్వి. యం. చంద్రశేఖరరావు, జి. ఏ. హైస్కూలు, నాగాయలంక.

దూరము ఉరుకుట:— ప్ర. జె. భైరవలింగం, గవర్నమెంటు హైస్కూలు, డోకిపర్రు. ద్వి. డి. సుబ్రహ్మణ్యం, నోబుల్ హైస్కూలు, బందరు.

బాలికలు-సీనియర్

75 మీటర్ల పరుగు:— ప్ర. బి. గ్రేసు విక్టోరియా—షార్కీ గరల్సు హైస్కూలు, బందరు. ద్వి. వి. జయకుమారి, యార్లగడ్డ హైస్కూలు, గుడ్లవల్లేరు.

50 మీటర్ల తాడు ఉరుకుట:— ప్ర. బి. గ్రేసు విక్టోరియా—షార్కీ స్కూలు, బందరు. ద్వి. వి. జయకుమారి, యార్లగడ్డ హైస్కూలు గుడ్లవల్లేరు.

బంతి విసురుట:— ప్ర. ఎన్. గిరిజాబాల, గవర్నమెంటు హైస్కూలు, అంగలూరు. ద్వి. సి. హెచ్. కామేశ్వరి, హిందూ హయ్యరు సెకండరీ స్కూలు, బందరు.

నిలబడి దూరము ఉరుకుట:— ప్ర. జయకుమారి—యార్లగడ్డ హైస్కూలు, గుడ్లవల్లేరు. ద్వి. గ్రేసువిక్టోరియా, షార్కీస్కూలు, బందరు

4 × 50 మీటర్ల షటిల్ రిలే:— ప్ర. షార్కీ గరల్సు హైస్కూలు, బందరు. ద్వి. లేడీ ఆంఫిల్ గవర్నమెంటు హైస్కూలు, బందరు.

బాలికలు-జూనియర్

75 గజాల పరుగు:— ప్ర. వి. నాగమణి, లేడీ ఆంఫిల్ గవర్నమెంటు హైస్కూలు, బందరు. ద్వి. పి. సరోజ, లేడీ ఆంఫిల్ గవర్నమెంటు హైస్కూలు, బందరు.

50 గజాల తాడు ఉరుకుట:— ప్ర. యం. కోకిల ఎస్. ఆర్. హయ్యరు సెకండరీ స్కూలు, పల్లపల్లి. ద్వి. వి. నాగమణి, లేడీ ఆంఫిల్ స్కూలు, బందరు.

బంతి విసురుట:— ప్ర. కె. వీరరాఘవ, సెంటుమేరీ హైస్కూలు, బందరు. ద్వి. జి. భారతమాత, సెంటు మేరీ హైస్కూలు, బందరు.

దూరము ఉరుకుట :— ప్ర. యం. ... హైస్కూలు, గుడ్లవల్లేరు. ద్వి. ఎ. ... షార్కీ హైస్కూలు, బందరు.

4 × 50 మీటర్ల రిలే:— ప్ర. లేడీ ఆంఫిల్ గరల్సు సెకండరీ ట్రెయినింగు స్కూలు, బందరు. ద్వి. షార్కీ గరల్సు హైస్కూలు, బందరు.

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor : Neelamraju Venkataseshaiah.



సేఫ్ డిపాసిట్ - లాకర్
అద్దెకు తీసుకొని మీ విలువైన వస్తువులను భద్రపరచుకొండి
అనేక బ్రాంచిలవద్ద సరసమైన రేట్లకు లభించును
SBH
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హెడ్. ఆఫీసు: హైదరాబాద్, దక్కన్ (ఆంధ్రప్రదేశ్)
ఆంధ్రప్రదేశ్, బొంబాయి పట్టణము మరియు రాష్ట్రమందు, మైసూర్ రాష్ట్రము మరియు మద్రాసు పట్టణమందును, 50 కంటె ఎక్కువగా ఉన్న బ్రాంచీలద్వారా మీకు సేవ చేయుచున్నది.



Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808402

ANDHRA PRABHA, VIJAYAWADA.

శుభవార్త! నాణ్యతకు, చిరకాలం మన్నికకు
సోల్ ఏజంట్స్: డి. బి. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, విజయవాడ.
సేల్సు, సర్వీస్: డీలక్స్ బ్యాటరీ కార్పొరేషన్, కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ—2.
DELUXE

"60 రోజుల వరిపంట"

లక్నో, డిసెంబర్ 16:— 60 రోజులలో పంట చేతికి రాగల ఒకరకం వరిజాతిని ఉత్తరప్రదేశ్‌లోని ఒక జిల్లా రైతులు రూపొందించారు. ఏప్రిల్, మే మాసాలలో వరినాట్లు వేసి జూలై నెలలో కోతలు ప్రారంభించవచ్చు. ఆ తరువాత వెంటనే మరొక పైరు పెట్టుకోవచ్చు. దీనితో ఒకే సీజనులో రెండు రకాల పంటలు పండించడానికి వీలుంటుంది. ఇంతకూ ఈ వరిజాతి పేరు 'టిపాకియా' అంటారు.

సంపుటి: 25 సంచిక: 348 ★ విజయవాడ 18-12-1960 ఆదివారం ★ 10 పేజీలు వెల: 13 నయాపైసలు

1961 అక్టోబరు మాసాంతానికి కాంగ్రెసు అభ్యర్థుల నియామకం

వచ్చే జనరల్ ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేయడానికి వర్కింగ్ కమిటీ నిర్ణయాలు

—: x :—

అభ్యర్థుల ఎన్నికకై ప్రమాణాల నిర్ణయానికి ముగ్గురు సభ్యులతో సంఘం ఏర్పాటు

—: x :—

మొత్తం అభ్యర్థులలో మూడింట ఒకవంతు కొత్తవారుండగలరట

డిల్లీ, డిసెంబర్ 17:—

వచ్చే జనరల్ ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయాన్ని 1961 అక్టోబరు మాసాంతానికి పూర్తిచేయాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు నిర్ణయించినట్లు తెలిసింది.

కాంగ్రెసు పార్టీ పోటీచేసే అభ్యర్థులలో కనీసం మూడింట ఒకవంతు కొత్తవారు ఉండగలరని భావించబడుతుంది.

వచ్చే జనరల్ ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించటంలో అనుసరించవలసిన ప్రమాణాలను రూపొందించడానికి శ్రీ జగజీవన్‌రాం—శ్రీ ఢేబర్, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిలతో ఒక సంఘం కూడా ఏర్పాటు చేయబడింది.

ప్రస్తుత మున్న సభ్యులలో సగంమందిని తిరిగి పోటీకి నిర్ణయించే విషయంలో వచ్చే సంవత్సర మేనెల చివరికల్లా ఒక నిర్ణయం జరుగవచ్చునని తెలిసింది. 1961 సెప్టెంబరు చివరికల్లా కొత్తగా నిర్ణయించే సభ్యులలో నూటికి 30 మందిని ఎన్నిక చేయడం పూర్తికావచ్చునట.

భావి జాతీయ కాంగ్రెసు 75 వ సంవత్సరం ఉత్సవాన్ని జనవరి 30 వ తేదీనుంచి ఫిబ్రవరి 5 వ తేదీ వరకు ఒక వారంరోజులు జరపాలనికూడా వర్కింగు కమిటీ నిర్ణయించింది.

ఎన్నికలసంఘానికి ఎన్నికవిధానం

కేంద్ర ఎన్నికల సంఘానికి సభ్యులను ఎన్నుకొనడానికి సంబంధించి, వర్కింగుకమిటీ నేడొక విధానం తయారు చేసింది. ఈ విధానాన్ని అనుసరించి, భావనగర్ సమావేశములో మూడవసారి శ్రీ సత్యనారాయణరాజు శ్రీ అతుల్య ఘోష్‌లకు పోటీ జరిపి, ఎవరైనా మూడింట రెండువంతుల మెజారిటీ పొందుతారేమో చూస్తారు. ఈసారికూడా యిలాఎవరికీ ఇలామెజారిటీ లభ్యం కాకపోతే, నాల్గవసారి ఎన్నిక జరిపి సాధారణమైన మెజారిటీతో ఈ సమస్య తేల్చివేస్తారు.

వర్కింగు కమిటీలో మూడింట ఒకవంతు సభ్యులను ఎన్నుకొనటం గురించి కూడా వర్కింగు కమిటీ ఒక నిర్ణయం చేసింది. సాధారణమైన మెజారిటీ పద్ధతిద్వారానే ఆ ఎన్నికకూడా జరుగుతుంది.

క్రుశ్చేవ్ అస్వస్థత

—

ఆదిలో అనుకున్న దానికంటె తీవ్రమైనదట

లండన్, డిసెంబరు 17:—

సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్‌కు ఇంతకుపూర్వం అనుకున్నదానికంటె చాలా తీవ్రంగా వున్నట్లు 'కన్సర్వేటివ్ లండన్ డెయిలీ మెయిల్' పత్రిక వ్రాసింది.

"ఆయన జబ్బు తాము మొదట అనుకున్న దానికంటే తీవ్రమైనదని వైద్యులు ఇప్పుడు గ్రహించారు. అయితే, శ్రీ క్రుశ్చేవ్ రాజీనామా చేయవచ్చునంటూ వెలువడుతూన్న అందోళన కారిపే ఊహాగానాలకు తావు ఇవ్వరాదని కోరుతూ వారిస్తున్నారు."

సంతత సంక్షోభపూరితమైన ఆఫ్రికా రాజకీయాలతో నిమిత్తం లేకుండా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాజర్ బిడ్డలు, పదవీచ్యుతుడై ప్రస్తుతం నిర్బంధంలోవున్న కాంగో ప్రధాని లుముంబా బిడ్డలు ఇష్టాగోష్ఠిగా కబుర్లుచెప్పుకొంటున్నదృశ్యం. శ్రీ లుముంబా కుమారులిద్దరూ కయిరోలో చదువుకొంటున్నారు.

యూనిటీఫ్రంట్ చే సంతకాల సేకరణ

—: x :—

ఈ నెల 20 వ తేదీకి 150 సంతకాలతో పూర్తి కాగలదని ఫ్రంట్‌వర్గాల విశ్వాసం

హైదరాబాద్, డిసెంబర్ 17:—

ముఖ్యమంత్రికి యూనిటీఫ్రంట్ అందించదలచిన తీర్మానంపై సంతకాలు సేకరించే కార్యక్రమం కొనసాగిపోతున్నదని ఫ్రంట్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈతీర్మానం ప్రతులు నాలుగింటిని సంతకాలకోసం త్రిప్పుతున్నట్లు తెలుస్తున్నది. ఫ్రంట్‌వారి కార్యక్రమం ప్రకారం ఈసంతకాల సేకరణ ఈనెల 20వ తేదీకి పూర్తి అవుతుంది.

150 సంతకాలు జరుగగలవని వీరు భావిస్తున్నట్లు ఫ్రంట్ వర్గాలలో వివరించగా తెలిసింది. రెండుసభలలోనుకలిసి కాంగ్రెసు సభ్యులు290 మంది ఉన్నారు. 30 మంది తటస్థులైనసభ్యులున్నారని, వీరు ఈవివాదంలో ఎటూ పాల్గొన దలచటం లేదని కూడ యూనిటీ ఫ్రంట్ వర్గాలవారు అంటున్నారు.

మంత్రివర్గ విస్తరణకు అనుమతికోరుతూ ముఖ్యమంత్రి వ్రాసిన లేఖకు కేంద్ర పార్లమెంటరీ బోర్డునుంచి ఇంతవరకు ఎలాంటి సమాధానం రాలేదని తెలిసింది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ పి. రంగారెడ్డి ప్రస్తుతం సర్కారు జిల్లాలలో సుదీర్ఘ పర్యటన ప్రారంభించబోతున్నారు. వీరు ఈ మాసాంతానికి రాజధానికిచేరి తిరిగి భావనగర్ కాంగ్రెసు సమావేశానికి వెళతారనిభావిస్తున్నారు.

మంత్రివర్గ విస్తరణకు పార్లమెంటరీబోర్డు ముఖ్యమంత్రికి అనుమతి ఇచ్చినా, వచ్చేజనవరి ప్రారంభంలోగాని మంత్రివర విస్తరణ జరగదు.

ఇథియోపియా పరిస్థితి

—

చక్రవర్తికి పూర్తిగా అదుపులోకి వచ్చినట్లువార్త

ఆడిస్ అబాబా, డిసెంబరు 1:—

హెయిలీ సెలాసీ చక్రవర్తి పట్ల భక్తి విశ్వాసాలు గల సైనికదళాలు 36 గంటల పోరాటం అనంతరం తిరుగుబాటుదారులపైన పూర్తి విజయాన్ని సాధించినవి.

ఇథియోపియా రాజకుటుంబం విడుదల

జిబౌటీ (ఫ్రెంచి సోమాలీల్యాండ్) డిసెం 17:—

ఇథియోపియా చక్రవర్తి నీని, యువరాజుతో, రాజకుటుంబ సభ్యు లందరినీ సాయుధ బలాలు నిన్నను విడుదల చేసినట్లు, వారు క్షేమంగా ఉన్నట్లు ఆడిస్ అబాబా రేడియో ఇవాళ ప్రకటించింది.

చక్రవర్తి పట్ల భక్తి విశ్వాసాలు కల సైనిక దళాలు కొన్ని ఆడిస్‌అబాబానుండి తిరుగుబాటు దారులను వెళ్ళగొట్టడానికి తోడ్పడినవనికూడా ఈ రేడియోవార్త తెలియచేస్తున్నది.

ఇది యిలా ఉండగా, జిబౌటీనుండి వైశ్వర్ల ఇథియోపియా రాజధానికి సుమారు 70 మైళ్ళ దూరానఉన్న నాజరెత్ వరకు యివ్వాళ వెళ్ళగలిగినవి.

తొలివార్తలు

అక్రా, డిసెంబరు 17:—

హెయిలీ సెలాసీ చక్రవర్తి పైన ఇప్పటికీ తిరుగుబాటు జరుపుతున్న వారిని లొంగిపోయేటట్లు చేయడానికై చక్రవర్తి పట్ల భక్తి విశ్వాసాలు కల సైన్యాలు బాంబు ప్రయోగాలు జరుపుతున్నవి.

తిరుగుబాటు దారుల కట్టకడపటి బలీయ స్థావరం చక్రవర్తి సౌధమే. దీనిని చక్రవర్తి పక్షపు సైన్యం విమానబలం వశపరచుకొంటున్నది.

రాజప్రాసాద రక్షక సైనిక ప్రధాన కార్యాలయంపైన పెద్దపెద్ద శతఘ్నుల కాల్పులు జరిగినవి. లొంగిపోవలసిందిగా అంత్య సందేశమిచ్చి, ఆ గడువు మీరిన అనంతరం కాల్పులు జరిపినవి.

నగరంలోని యితర తిరుగుబాటు కేంద్రాల పైనకూడా వైమానికశాఖ బాంబులు వేసినవి. అయితే, ఎందరు నిహతులయ్యారో ఇంకా తెలియదు.

చక్రవర్తి దగ్గరబంధువైన రాస్ ఇమ్రూ అరెస్టుచేయబడినట్లు కూడా వార్తలు తెలియచేస్తున్నవి. ఈయన పూర్వం ఇండియా,రష్యాలలో రాయబారిగా పనిచేశారు.

ఒక జెట్‌విమానం గల్లంతు అయినట్లు తెలుస్తున్నది. తిరుగుబాటు నాయకులు దానిలో పరారైనట్లు భావిస్తున్నారు.

రాజసౌధం పునరాక్రమణ జరిగిన మీదట తిరుగుబాటు నాయకులు ఎవరైనా పరారవుతూ వుంటే వారిని అరెస్టు చేయవలసిందని అన్ని రాష్ట్రాలకు సైన్యం విజ్ఞప్తి చేసింది.

హెయిలీ సెలాసీ చక్రవర్తి తన రాజధానికి ఏ తేదీనతిరిగివస్తారోఇంతవరకుప్రకటన జరుగలేదు.

చక్రవర్తి బ్రెజిల్‌నుంచి స్వదేశానికి విచ్చేసి తిరిగి వచ్చినప్పుడు వేలకొద్దీమంది ప్రజలు ఘనస్వాగత మిచ్చారు. పరిస్థితులను గురించి సేనానులతోను, మంత్రులతోను నిన్న సాయంత్రం ఆయన చర్చించారు. ప్రశాంతంగా ఉండవలసిందని అన్ని రాష్ట్రాలకు గవర్నర్లు ఆయన రేడియోద్వారా విజ్ఞప్తి చేశారు.

ఈ తిరుగుబాటు ఇథియోపియా లోపలినుంచే జరిగిందో, బయట ప్రేరణవల్ల జరిగిందో చెప్పటం చాలాకష్టమని చక్రవర్తి హెయిలీసెలాసీ పత్రికా విలేఖరులతో తెలియచేశారు.

అయితే, కొందరు బాధ్యతా రహితులు, ఆత్మాశాపరులు,ఈ చర్యలకు కారకులైనట్లు స్పష్టంగా తెలుస్తూనే వున్నదనీ, కేవలం ప్రచారంతో ప్రజలను మోసపుచ్చాలని వారు యత్నించారనీ, ఆయన అన్నారు.

నదీజలాల ఒప్పందాన్ని తిరిగి సవరించాలట

—: x :—

అవసరమైతే సుప్రీంకోర్టుకు పోగలమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి హెచ్చరిక

నాగపూర్, డిసెంబర్ 17—

కృష్ణా-గోదావరి నదీజలాలు సరిసమాన ప్రాతిపదికపై సరసమైన రీతిలో, పంపిణీ అయేటట్లు 1951 వ నాటి ఒప్పందాన్ని తిరిగి సవరించాలన్నమహారాష్ట్ర ప్రభుత్వ తీర్మానాన్ని నిన్న రాష్ట్ర శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

తనప్రయత్నాలు విఫలమైతే, ఇక ఈ వివాదాన్ని పరిష్కరించుకొనడానికి తాము కోర్టుకు పోగలమని ముఖ్యమంత్రి శ్రీ చావన్ ప్రకటించారు. వివాదం యిలాగే వున్నట్లయితే, మున్ముందు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ఆంధ్రకు కేంద్రం యిచ్చే అదనపుహామీలకు అభ్యంతరం చెప్పడం ఖాయమని ఇరిగేషన్ మంత్రి శ్రీ యస్. బి. చావన్ హెచ్చరిక చేశారు.

తనతో సంప్రదించనిదే ఆంధ్రప్రదేశ్‌కు ఇంక ఏ విధమైన కమిటీని కొత్తగా నియమించరాదని కేంద్రానికి, మహారాష్ట్ర ప్రభుత్వం తెలియచేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. నదీజలాల వినియోగసమస్యపై ఆంధ్రప్రభుత్వం సాంకేతిక కారణాలను పురస్కరించుకొని వాదిస్తున్నదని సంప్రతింపుల ద్వారా దీనిని పరిష్కరించుకుందుకు ఆది ఏల ప్రయత్నించడం లేదో తనకు దురవగాహంగా వున్నదని ముఖ్యమంత్రి ఆరోపించారు.

తాను న్యాయవాదులతో సంప్రతించగా ఈ వివాదాన్ని సుప్రీంకోర్టుకు నివేదించవచ్చునని వారు తెలియ చేశారని, ముఖ్యమంత్రి అన్నారు. సంప్రతింపులద్వారా పరిష్కరించుకుందుకు సమావేశమవుదామని తాను అనేకసార్లు ఆంధ్రప్రభుత్వాన్ని అభ్యర్థించాననీ కాని ఆంధ్రప్రభుత్వం తన కోరికను పెడచెవినిపెట్టిందని, యిందులో దాచుకోవలసిన రహస్యం ఏదో వుండివుండాలని కనుకనే ఆది సమావేశాలకు విముఖంగా వున్నదని ముఖ్యమంత్రి ఆరోపించారు.

కొయ్నా నదీజలాలను ఆరేబియా సముద్రం వైపు తరలించడంపట్ల ఆంధ్ర శాసనసభ వెలిబుచ్చిన వ్యతిరేకతకు సమాధానం చెబుతూ, ఈ పద్ధతి ఉత్తమోత్తమమైనదని ఇంకొకవిధంగా జలాలను తరలించి భూములను సాగుచేయడం కంటే ఈ పద్ధతివల్ల లాభంగలదని ముఖ్యమంత్రి వాదించారు.

బాబూజీ

"మీ పంతు రాకముందు ప్రత్యేక సౌకర్యాలకోసం పత్తి డిచేస్తారు — కాని మీకుతీరాయిల్లుదొరికిన తర్వాత అవి మళ్ళీ స్కూలుకు, ఆస్పత్రికి, బస్‌స్టాండ్‌కు దగ్గరగా వుండాలని పేచీపెడతారు!"

కృష్ణా-గోదావరి జలాల ఒప్పందంపై మహారాష్ట్ర వైఖరి

నాగపూర్, డిసెంబరు 17:—

కృష్ణా — గోదావరి జలాల వినియోగంపై కుదిరిన 1951 వ సంవత్సరపు ఒడంబడిక పునపరిశీలనకై మహారాష్ట్ర ప్రభుత్వం, ఆయా రాష్ట్రప్రభుత్వాల సహృదయతకు విడిచిపెట్టి నిశ్చయించుకొన్నది. ఒడంబడిక నెరవేరదని వాదించినట్లయితే తీర్పు సుముఖంగా వుండగలదని మహారాష్ట్ర ప్రభుత్వానికి న్యాయవాదులు సలహా ఇచ్చారు. కాని మహారాష్ట్ర ప్రభుత్వం దీనిని రద్దుకు ఉద్దేశించలేదు, సంబంధించిన రాష్ట్రప్రభుత్వాల సహృదయులకు విడిచిపెట్టడమే మంచిదని భావించినదట.

కళాశాలల విద్యార్థుల సమ్మె

విజయవాడ, డిసెంబర్ 17:—

స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు గత రెండు రోజులుగా చేస్తున్న సమ్మె నేడుకూడా కొనసాగిస్తున్నారు.

నిరాహారదీక్ష పూనడానికి నిర్ణయం

ఇంతవరకు ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించుటకు, జాప్యం చేస్తున్నందుకు నిరసనగా సోమవారంనాటి నుండి నిరాహారదీక్ష పట్టాలని, కార్యాచరణ సంఘం నిర్ణయించింది. ఇప్పటిదాకా ఐక్యతతో కృషి చేసినట్లే ప్రతి విద్యార్థి ఈ ఐక్య ఉద్యమాన్ని బలపరుస్తారని కార్యాచరణ సంఘం ఆశిస్తున్నదని తెలియజేయబడింది.

తెనాలి కళాశాల

సమ్మె మూలంగా పరీక్షల నిలుపుదల

(మన విలేఖరి)

తెనాలి, డిసెంబరు 17:—

స్థానిక వి.ఎస్.ఆర్. కళాశాల పరీక్షలు 12వ తేదీని ప్రారంభమైనవి. కాని విద్యార్థుల సమ్మె మూలంగా నిలిపివేయవలసి వచ్చింది. 15, 16 తేదీలు సెలవులుగా ప్రకటించారు.

మామూలుగా సెలవులు ఈనెల 20వతేదీ నుంచి ప్రారంభం కావలసిఉండగా నేటినుంచే సెలవులు ప్రకటించారు.

రాష్ట్రాల ప్రణాళికల కేటాయింపులు

—: x :—

కేంద్రంతో చర్చల ఫలితంగా రు. 300 కోట్లు పెరిగినట్లు వార్త

న్యూఢిల్లీ, డిసెంబర్ 17:—

రాష్ట్రాలకు, ప్లానింగ్ కమిషన్‌కు జరిగిన చర్చల ఫలితంగా రాష్ట్రాలలో ప్రణాళికల పెట్టుబడి మొత్తం సుమారు మూడు వందలకోట్ల రూపాయలకు హెచ్చించబడిందని నేడిక్కడ అధికార వర్గాలవారు ధృవీకరించారు.

రాష్ట్రాల ప్రణాళికల పెట్టుబడి మొత్తాలను హెచ్చించే విషయంలో చర్చలు గతమాసం లోనే పరిసమాప్తమయినవి.

అయితే, రాష్ట్రాలలో ప్రణాళికల తుదిస్వరూపం ఏవిధంగా ఉండాలనే విషయాన్ని కనీ, పెంచబడిన పెట్టుబడి మొత్తాల తాలూకు ప్రధానం తృతీయప్రణాళిక సమగ్రస్వరూపంపై ఏవిధంగా పనిచేయగలదనే విషయాన్నుంచి ఇప్పుడే నిర్ణయించడం, సాధ్యపడదని అధికారవర్గాలవారు తెలుపుతున్నారు.

జనవరి 13, 14 తేదీలలో జాతీయ అభివృద్ధి మండలి సమావేశం కానున్న సందర్భంలో తృతీయ ప్రణాళిక తుదిస్వరూపం నిర్ణయించబడగలదనికూడా తెలుస్తున్నది.

అధికారవర్గాలవారు యింకా యీ క్రింది వివరాలను తెలియచేశారు:

"రాష్ట్రాలకు పెట్టుబడి మొత్తాల కేటాయింపుల తాలూకు నిర్ణయాలు ప్రణాళిక మసాయిదాను ప్రకటించడానికి 5 నెలలముందు జరుగుటం వలన, వివిధరాష్ట్రాల పెట్టుబడి మొత్తాల విషయంలోనూ, పథకాలకు, ప్రణాళికలకు అయ్యే ఖర్చు విషయంలోనూ, సాధనసంపత్తి విషయంలోనూ, రాష్ట్రాల మంత్రులూ, కేంద్ర మంత్రులు చర్చలు జరిపారు.

రాష్ట్రాలు తమ సాధన సంపత్తిని రు. 200 కోట్లవరకు హెచ్చించగలమని హామీ ఇవ్వటం వల్లనూ, రు. 100 కోట్లు వరకు తన సహాయాన్ని హెచ్చించగలమని కేంద్రం హామీ యివ్వటం వల్లనూ, రాష్ట్రాల ప్రణాళికలకయ్యే పెట్టుబడి మొత్తం 300 కోట్ల రూపాయలకు హెచ్చించడానికి అవకాశం కలిగింది.

హెచ్చించబడినపెట్టుబడి మొత్తం రాష్ట్రాలలో ప్రాథమికవిద్య, రోడ్లు, భవన నిర్మాణం కాందిశీకుల పునరావాస కల్పన, ఇతర పథకాలకు ఖర్చుచేయబడవచ్చు.

కాన్పూరు క్రికెట్ స్కోర్

కాన్పూర్, డిసెంబరు 17:—

క్రికెట్‌టెస్టు రెండవరోజు ఆటపూర్తి అయ్యేసరికి పాకిస్తాన్ జట్టు 335 పరుగులు చేసి అవుట్ అయింది. ఫని 70 పరుగులు చేశాడు.

అనంతరం ఇండియాజట్టు ఆటప్రారంభించి ఒక్క వికెట్టు కూడా నష్టపోకుండా పది పరుగులు సాధించింది.

ప్రెసిడెంట్ ప్రసాద్

బెంగుళూరు, డిసెంబరు 17:—

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ రేపు మధ్యాహ్నం 2—50 గంటలకు యిక్కడకు వచ్చి వెంటనే ప్రత్యేకవిమానంలో మైసూరుకు బయలుదేరి వెళ్తారు.

షిల్లాంగు, డిసెంబరు 17:—

అస్సామీని అధికారభాషగా ప్రకటించే 1960 అస్సాం అధికారభాషాబిల్లుకు గవర్నరు శ్రీ విష్ణుసహాయ్ నేడు తమ ఆమోదాన్ని తెలియచేశారు. గత అక్టోబరు 24న రాష్ట్రశాసనసభ ఈబిల్లును ఆమోదించింది.

సహకార వ్యవసాయం పేదరైతుల కల్పతరువు

—: x :—

రాజేంద్రనగర్ సదస్సులో శ్రీ యస్. కె. డే. ఉద్బోధ

హైదరాబాద్, డిశంబర్ 17:—

గ్రామాలలో అవసరవస్తువుల ఉత్పత్తి, తదితర సహకార రంగాలకు సహకార వ్యవసాయం మార్గదర్శకంగా ఉండాలని, కేంద్ర సమాజాభివృద్ధి, సహకారమంత్రి శ్రీ యస్. కె. డే నేడు రాజేంద్రనగర్‌లో అఖిలభారత సహకార వ్యవసాయ సదస్సును ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

రెండువారాలపాటు జరుగగల ఈసదస్సు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడింది.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సదస్సుకు అధ్యక్షతవహించారు. ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈసదస్సులో ప్రసంగించనున్నారు.

కేంద్రమంత్రి శ్రీ యస్. కె.డే సదస్సును ప్రారంభించేస్తూ ఇంకా ఇలా అన్నారు: "దేశానికి కావలసిన ఆవసరవస్తువులలో చాలావాటిని గ్రామాలలోనే ఉత్పత్తి చేయవచ్చు. గ్రామీణప్రజలు సహకార పద్ధతులపై అవసరవస్తువులనుఉత్పత్తి చేయడానికి కృషి చేయాలి. సహకారకృషి వల్ల దేశంలోని మానవశక్తిని యథావిధిగా వినియోగించుకోగల అవకాశం ఏర్పడుతుంది.దేశంలో సహకారవ్యవసాయం విజయవంతం కావాలంటె ఉద్యోగులు కూడా ఈవిషయంలో ప్రముఖపాత్ర వహించాలి.

పంచాయతీ రాజ్యస్థాపన ప్రాముఖ్యం

ఆంధ్రప్రదేశ్‌లోను, రాజస్థాన్‌లోను పంచాయతీ రాజ్యస్థాపన అన్నిరాష్ట్రాలకుఆదర్శప్రాయమైనది. భారతదేశం అనేక రాష్ట్రాలు గల దేశం కావటంవల్ల దేశానికి యావత్తూ అన్వయించే ఒక అధికార వికేంద్రీకరణ పథకాన్ని కేంద్రప్రభుత్వం రూపొందించలేదు. క్రమేపీ, ప్రజలకు అధికారాన్ని బదిలీచేయాలని సూచిస్తూ కేంద్రం సిఫారసు చేసింది. ఈవిధంగానే సహకార వ్యవసాయానికి కూడా కేంద్రం ఒక పథకాన్ని రూపొందించలేదు.ఏరాష్ట్రానికి అనుగుణ్యమయిన సహకార వ్యవసాయ పథకాన్ని ఆ రాష్ట్రం రూపొందించుకోవాలి.

ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య ప్రసంగం

సహకార వ్యవసాయ ప్రయోగాత్మక పథకాలు గ్రామ ప్రజల అభిమతానికి అనుగుణంగా ఆచరణలో పెట్టినప్పుడు విజయవంతం కాగలవని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సదస్సుకు అధ్యక్షత వహిస్తూ వక్కాణించారు.

వ్యవసాయోత్పత్తి విషయంలోనూ, గ్రామపరిశ్రమల విషయంలోనూ, సహకార వ్యవసాయం అత్యంత ప్రధానమైన పాత్రను నిర్వహించగలదని ఆయన అన్నారు.

వ్యవసాయమంత్రి ప్రసంగం

వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి సదస్సులో ప్రసంగిస్తూ, సహకార వ్యవసాయాన్ని విమర్శించే వారి వాదనల వైఖరి సబబైనదికాదని అన్నారు.

వ్యవసాయోత్పత్తినీ, ప్రజల జీవిత ప్రమాణాలను హెచ్చించే విషయంలో సహకార వ్యవసాయం ఎంతో దోహదం చేయగలదని ఆయన అన్నారు.

పశ్చిమగోదావరిజిల్లా 'ప్యాకేజి' పథకం

—: x :—

అమలుచేసే విధానాలపై ఉన్నతస్థాయి సమావేశంలో చర్చలు

హైదరాబాదు, డిశంబరు 17—

పశ్చిమగోదావరిజిల్లాలో ప్యాకేజిపథకం అమలుకు సంబంధించిన విషయాలను చర్చించడానికై నేడు సెక్రటేరియట్ భవనంలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, సహకారమంత్రి శ్రీ కె. చంద్రమౌళి, రెవెన్యూబోర్డు సభ్యుడు యం. టి. రాజు, స్పెషల్ చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యర్, ఫైనాన్సు సెక్రెటరి శ్రీ యం. ఎ. అబ్బాస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ బి. జి. నాయుడు, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ చంద్రశేఖరం, వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి, పశ్చిమగోదావరిజిల్లా కలెక్టరు సర్దార్ అలీఖాన్, తదితర ప్రముఖులు సమావేశానికి హాజరైనారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్యాకేజి పథకాన్ని ఈనెల 20వ తేదీన ప్రారంభించాలని సమావేశంలో తాత్కాలికంగా నిర్ణయించడం జరిగింది.

కోశాంగమంత్రిగా డిల్లాన్ నియామకం

—

శ్రీ జాన్ కెన్నెడీచే కొత్త మంత్రుల ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 16:—

అమెరికా కొత్త ప్రెసిడెంట్ శ్రీ జాన్ కెన్నెడీ నేడు అమెరికా కోశాంగమంత్రిగా రిపబ్లికన్ పార్టీకి చెందిన శ్రీ డగ్లస్ డిల్లాన్‌ను, తన సోదరుడు శ్రీ రాబర్ట్ కెన్నెడీని అటార్నీ జనరల్‌గాను నియమించినట్లు వాషింగ్టన్‌లోని తన నివాసంలో ప్రకటించారు.

వ్యవసాయ మంత్రిగా మిన్నెసోటా గవర్నర్ శ్రీ ఓర్విల్ ఫ్రీమన్‌ను, పోస్టుమాస్టర్ జనరల్‌గా శ్రీ డే (కాలిఫోర్నియా), లేబర్ మంత్రిగా శ్రీ గోల్డ్‌బర్గ్ (చికాగో) ను, కామర్స్ శ్రీ హడ్జెస్ నియమించారు.

కోశాంగమంత్రిగా నియమితుడైన శ్రీ డిల్లాన్ ఈ పదవి స్వీకరించే ముందు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తోను వైస్ ప్రెసిడెంట్ శ్రీ రిచర్డ్ నిక్సన్‌తోను కూడా సంప్రదించినట్లు అన్నారు.

శ్రీ డిల్లాన్ మంత్రిత్వాన్ని స్వీకరించినట్లు ప్రకటించగానే శ్రీ కెన్నెడీ అన్నారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

విజయవాడ రామానగరంలో షుమారు ఎకరం స్థలం అమ్మబడును, లేక అద్దెకు ఇవ్వబడును. కావలసినవారు బాక్సు నంబరు 1047 కేరాఫ్ ఆంధ్రప్రభ విజయవాడ—2కు వ్రాయండి.

అమ్మకము

మావద్ద అల్యూమినియం డోరియా రేకులు 26" వెడల్పు, 6,' 8,' 10', 12', అ. పొడవులలో అమ్మకమునకు సిద్ధముగా వున్నవి. వివరములకు: శ్రీరామా కానిటరీ స్టోర్సు, శివాలయంవీధి—విజయవాడ—1.

అమ్మకమునకు

35 హెచ్. పి. వరికొత్త కిర్లాస్కర్ మోటారు 960 ఆర్. పి. ఎం. ఫ్లైవీలుగు స్పెషల్. ఆయిల్ స్టార్టరుతో సిద్ధముగా నున్నది. వివరములకు: శ్రీ రామకృష్ణా రైస్‌మిల్లు, మార్కెట్టువీధి, కాకినాడ. ఫోన్ నెం. 314.

అమ్మకము

బాగా అభివృద్ధి పరచబడిన 160 ఎకరముల ప్రొపర్టీ — పంపులు వగైరాలతో కె. జి. ఎఫ్. (మైసూరు స్టేట్) వద్ద ఒకే ఖండంలో అమ్మబడును. వివరములకు: బాక్సు నెం. 8 కేరాఫ్ ఆంధ్రప్రభ, చిత్తూరు.

జ్యోతిష్యము

మీరు చేసిన జనుకతో రీ ప్రశ్నలకు వంపిన ఆకారముకు విప్పగలరే దేవీ ఉపాసనతో పరిపూర్ణ జవాబులు పంపబడును. పి. పి. ఖు. 2. శ్రీ గాయత్రీ మంత్రాలయం, పి. బి. నం. 808. బెంగుళూరు—2.

వైద్యము

దీర్ఘరోగములకు పూర్ణకన్నత చికిత్సకులు కాళ్ళన్ (కోయిప్పు), పోస్టాఫీసువారి తోట, గుంటూరు—1. మీరు పరికరముల సహాయం లేకుండానే నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. క్యాటలాగు ఉచితము. వైద్యులకు దీర్ఘరోగ చికిత్స ఉచితం.

కావలెను

వాళ్ళు ఇంటిపనులో అనుభవజ్ఞులైన ఒక పెద్ద ప్రెసిషన్ ఇంజనీరింగువర్కుషాపుకు, టూల్ రూములు, మెషీన్ షాపులు, వీరుల జరుగుతుల విభాగాలకు నమితులు కావలెను, అప్రెంటిసు షిప్ పొంది ఇప్పా (వీలున్ను అర్హత చేసు కొన గల్గిన, అనుభవజ్ఞులైన మెషీన్ టూల్సును ఆపరేట్ చేయుటలో ప్రవీణులు మూడుసంవత్సరాల అనుభవం కలిగి వుండవలెను.

టర్నర్లు, మిల్లర్లు, షేపర్లు, యూనివర్సల్ గ్రైండర్లు, సర్ఫేస్ గ్రైండర్లు, టూల్ అండ్ కట్టర్ గ్రైండర్లు, జిగ్ బోరింగ్ ఆపరేటర్లు, ఫిట్టర్లు, వైర్మెన్లు.

అర్హతలు, అనుభవము, ప్రస్తుతం చేస్తున్న పని, కావలసిన జీతభత్యములు లేదా దినసరి కూలి, మొదలైన వివరములుతెలుపుచూ, యోగ్యతా పత్రముల కాపీలతో దిగువులకు వ్రాయండి. బాక్సు నం. 205 ఎం. కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు.

టెండరు నోటీసు

మాచర్ల పంచాయతీ

మాచర్ల పంచాయతీ సిబ్బందికి దుస్తులు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు తి. 21—12—1960 తేది సాయంత్రము 4 గంటలకు పంచాయతీ కార్యనిర్వాహకోద్యోగిగారి వలన దాఖలు చేసుకోబడును. పంచాయతీ సప్లయి చేయు టెండరు ఫారములమీద మాత్రమే టెండర్లు పూర్తి చేయవలెను. టెండరు ఫారములు ఫారము ఒకటింటికి రూ 1—00 (ఒక రూపాయి) చొప్పునచెల్లించి పంచాయతీఆఫీసులో పొందవలెను. పూర్తి వివరములు ఆఫీసులో తెలుసుకొనవలెను. చెల్లించ వలసిన డిపాజిట్టు రూ 25—00

(సం) కె. దేవదానం, కార్యనిర్వాహకోద్యోగి.

బందరుకు టపాలు

జనవరినుండి బస్సులద్వారా పంపే యేర్పాటు

బందరు, డిసెంబర్ 16:— జనవరి ప్రారంభంనుండి బందరుకు టపాలు ఆర్. టి.సి. బస్సులద్వారా పంపే ఏర్పాటు చేస్తామని డైరెక్టర్ శ్రీ స్వామినాథన్ ఇక్కడ హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ పోస్టలు సర్వీసెస్ డైరెక్టరు శ్రీ ఎ. స్వామినాథన్ గత మూడు నాలుగు దినాలుగా బందరులో మకాం చేశారు. బందరు ప్యాసెంజర్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. రావు, కృష్ణాజిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షులు శ్రీ యం. శేషాచలంగార్లు వారిని కలుసుకొని, ప్రస్తుతం రైళ్ళు ఆలస్యంగా రావటం మూలంగా, టపాల బట్వాడాలో ఏర్పడ్డ జాప్యాన్ని గూర్చి చెప్పారు. టపాలు విజయవాడ, బందరులమధ్య మోటారు వాములోగాని, ఆర్. టి.సి.బస్సులపైగాని పంపే ఏర్పాటు చేయాలని కోరారు.

నాటికల పోటీలు

పామర్రు, డిశంబరు 14 :— లలితకళాసమితి అధ్యక్షుడు శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు ఇలా వాసున్నారు:

పామర్రులో లలిత కళాసమితి తరపున నాటకల పోటీలేర్పాటుచేయగూరిన తెలుపగోరుచుపలువురు లేఖలను వ్రాయుచున్నారు. నాటికల పోటీలు జనవరిలో జరుగునని తెలియజేయు చున్నాను.

శ్రీ శార్వరినామ సంవత్సర మార్గశిర బహుళ అమావాశ్య 1960 డిశంబర్ 18, ఆదివారం
బహుళ అమావాశ్య సా: 4—18 వరకు
జ్యేష్ఠ ఘ: 11—11 వరకు
వర్జ్యం: సాయంత్రం6—12నుండి 7—36వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 18, ఆదివారం

సంస్కృతి - సంస్కృతం

తిరుపతిలో, శృంగగిరి శ్రీ శంకరాచార్యస్వామివారి అధ్యక్షతను జరిగిన అఖిలభారత విద్వత్సదస్సు మన ప్రాచీన సంస్కృతి వైభవాన్ని, సంస్కృతభాష ఘనతను, వివిధ శాస్త్రాల గభీరతను, దేవాలయాల విశిష్టతను ఒక్కసారిగా మన మనస్సులకు తిరిగి జ్ఞాపకం చేసినట్లయింది.

ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతాది వివిధ సంప్రదాయాలకు చెందిన మహాపండితులీ సదస్సులో పాల్గొన్నారు. వివిధ శాస్త్రాలలో గభీరమైన వాక్యార్థాలు జరిగాయి. కాని, ఇంత వైవిధ్యం ఉన్నా, ఇదంతా ఒక్కటే సంస్కృతి అన్న విషయం విస్మరింపరానిది. వైవిధ్యం అభ్యున్నతికి సాధనం కావాలిగాని, వివాదాలకు మూలకందం కాగూడదు.

ఎంత పండితుడైనా ఒక్కొక్కప్పుడు ఈ పరమార్థం విస్మరించి, తాను విశ్వసించినదే గొప్పది, తక్కినవన్నీ హేయములని భ్రమపడి అల్పత్వానికి లోనుగావడం కద్దు. అట్టి విషేషాలను పూర్తిగా నిర్మూలింప జేయగలిగినప్పుడే, ఇట్టి విద్వత్సదస్సుల సార్థక్యం.

'ఏకం సత్, విప్రా బహుధా వదంతి', అనే సత్యం సర్వత్రా అనుభూతమై, ఆచరణలో కాన వచ్చిననాడే, మన సంస్కృతిని గురించి మనం గర్వించుకోదగి ఉంటుంది. నానాత్వంలో ఏకత్వం ప్రత్యక్షంకాక మృగ్యంగా ఉండే పరిస్థితి మన సంస్కృతికి ప్రతిష్ఠాకరం కానేరదు.

శ్రీ శంకరాచార్య స్వామివారి అధ్యక్షత ఈ ఏకత్వాన్ని సర్వ ప్రత్యక్షం చేసిందనే చెప్పవచ్చు. మానవుడు మానవుడుగా జీవించడం నేర్చుకోవాలి. మనది విశ్వమానవ ధర్మం, అని శ్రీ స్వామివారు అధ్యక్ష స్థానంనుండి ఉద్ఘాటించారు.

సదస్సుకు తొలిరోజున ప్రారంభోపన్యాసం చేసిన మన దేవాదాయ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారికి మన ప్రాచీన సంస్కృతి పట్లగల అభినివేశం తెలిసినదే. మానవునికి ధర్మానుగుణమైన వర్తనం అలవరిచే సత్తా మన ప్రాచీన సంస్కృతికున్నదనీ, ఎల్లకాలానికీ దాని ప్రయోజనం ఉండనే ఉంటుందనీ ఆయన విశ్వాసం. ఈ సంస్కృతి ప్రాశస్త్యాన్నిబట్టే, దానికి వాహకమైన సంస్కృత భాషపట్లకూడా ఆయనకు అపారమైన గౌరవ ప్రపత్తి యేర్పడ్డది. పండితులు తమకు తెలిసినది తమలోనే పూడ్చి పెట్టుకొనక లోక కళ్యాణార్థం ధర్మ ప్రచారం చెయ్యాలని ఆయన అభ్యర్థించారు. నైతిక, ఆధ్యాత్మిక ప్రవృత్తులు బొత్తిగా మృగ్యమైపోతున్న ఈ కాలంలో, పండితులకీ ధర్మ నిర్వహణ బాధ్యత ఎంతగా ఉన్నదీ ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు.

రెండవరోజు సదస్సు ప్రారంభోపన్యాసం చేసిన డాక్టరు సి. పి. రామస్వామయ్యరుగారు, ధర్మప్రచారంలో దేవాలయాలు నిర్వహించవలసిన పాత్రను గురించి విపులంగా ఉగ్గడించారు. దేవాలయ సంస్థల నిర్మాణ లక్ష్యాన్ని స్ఫురణకు తెచ్చుకుంటే నిజంగా ఒడలు పులకరిస్తుంది. ప్రతి గ్రామంలో ఒకటి రెండు దేవాలయాలుండేటట్టు చెయ్యడానికి మన పూర్వులు శ్రద్ధ వహించింది నిర్నిమిత్తంగాకాదు. గ్రామీణ జీవితం అధ్యాత్మిక వాసనా శోభితం చెయ్యడానికే. ఆధ్యాత్మికత కళాపోషకమై కళలనున్నైతం ఉన్నత పథాని కెత్తింది. దేవాలయాలే కారణాన కళలనుకూడా ఆశ్రయ స్థానాలు కావడంతో ఇహపర తారకములై విలసిల్లి, గ్రామ సీమలను నిత్య కళ్యాణం, పచ్చ తోరణంగా చేయగలుగుతూ వచ్చాయి. ఇటీవల అవి నిర్లక్ష్యం చేయబడుతూ ఉండడం శోచనీయం.

త్యాగరాజాది మహామహులు మనదేశంలో వెలయడానికి కారణం ఒక విధంగా దేవాలయాలే. శ్రీకృష్ణదేవరాయలు తన 'ఆముక్తమాల్యద'లో, దేవాలయాన్ని ఆశ్రయించుకుని భక్తితో తొణికిసలాడిన శ్రీ విల్లిపుత్తూరు గ్రామ జీవన శోభను వర్ణించిన తీరు అత్యంత మనోజ్ఞం. ప్రజల ఆధ్యాత్మికోన్నతికై దేవాలయాలు నిర్వహించగల పాత్ర ఈ నాటికీ ఎంతో ఉన్నది.

ప్రస్తుతం మనం రూపొందించుకున్నది 'లౌకిక' రాజ్యాంగం. అనగా, మత విభేదాలకు అతీతమైనదని మన భావం. ఈ పరిధిలో, ప్రభుత్వమే స్వయంగా మత ప్రచారాదులకు ఏర్పాట్లు చెయ్యడానికి కొన్ని చిక్కులున్నా, కనీసం ప్రజానీకంవల్ల దేవాలయాలకు చేకూరే నిధులు అందుకోసం సక్రమంగా వినియోగపడేటట్టు చేయగల్గినా చాలు. ఈ దేవాలయాల సొమ్ము తీసుకొని పోయి, ఇతర లౌకిక ప్రయోజనాలకొరకు వెచ్చించడమంత మహాదోషం మరొకటి ఉండదు.

అదృష్టవశాత్తూ దేశంలో భక్తి ఇంకా నశించిపోలేదు. తిరుపతివంటి దివ్య క్షేత్రాలు భక్త మహాజనులను కోట్లకొలదిగా ఆకర్షిస్తూ ఆదాయాన్ని కూడా కోట్ల కొలదిగానే పొందుతున్నవి. తిరుపతి నిజంగా భారత దేశానికంతటికీ గర్వ కారణం కాదగ్గ దివ్య స్థలం. భారత ప్రభుత్వం స్థాపించదలచిన కేంద్ర సంస్కృత విద్యాసంస్థ వెలయడానికిఇంతకంటె యోగ్యమైన తావు ఇంకేది ఉంటుంది?

కేంద్ర సంస్థను నెలకొల్పితే దానికొరకు సమృద్ధిగా విరాళాలివ్వడానికి తిరుపతి దేవస్థానం సిద్ధంగా ఉన్నది. కనుక, కాలయాపన చెయ్యక వెంటనే దీని స్థాపనకిచట కేంద్ర ప్రభుత్వం తగు ప్రయత్నం చెయ్యగలదని ఆశిస్తున్నాము. సంస్కృతి, సంస్కృతం, వాటి కాశ్రయమైన దేవాయతనం,- ఎంతహృదయంగమమైన సంపుటి ఇది!

నాటక రంగోద్ధరణ

నాటక, సినిమా రంగాలు ఒక దానికొకటి చేదోడు వాదోడుగా వర్ధిల్లవలసినవే. అయినా, మన దేశంలోమాత్రం ఫిలిం పరిశ్రమ వృద్ధిచెందడంతో నాటక కళ పన చెడింది.

ఫిలిం పరిశ్రమ ప్రత్యక్షంగా నాటక పురోభివృద్ధిని ఆటంక పరచలేదేమో: కాని, సినిమా ప్రాబల్యం, నాటకాల దైన్యం ఏకకాలంలో సంభవించాయి. ఇతర దేశాల పరిస్థితు లేమైనప్పటికీ, భారతదేశంలో, విశేషించి తెలుగుప్రాంతంలోమాత్ర మిది కాదనరాని సత్యం.

ఫిలిం పరిశ్రమాభివృద్ధికి లవిరోధమైన పద్ధతులపై నాటక రంగాన్ని పునరుద్ధరించడం నాటక కళాభిమానుల ప్రధాన కర్తవ్యం. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఈ పనివి చేయజాలినట్లయితే, దాని ఉనికి సార్థకమేనని చెప్పవచ్చు.

పై సందర్భంలో ఔత్సాహిక, వృత్తినాటక సంఘాల విభేదాన్ని పాటించవలసిన పనిలేదు. వృత్తినాటకసంఘాలకు, నాటకకళను వృత్తిగా చేపట్టిన నటులకు ఏ విధమైన న్యూనత నాపాదించవలసిన కాలమిదికాదు. వేరే భుక్తికొరకు పాకులాడవలసిన పనిలేకుండా నాటకకళను వృత్తిగా చేపట్టినప్పుడే నటుడు తన యావచ్ఛక్తిని నాటకకళకు ధారపోయగలడు.

నటుని లక్ష్యశుద్ధి చెడకుండా, అనుదాత్తమైన కళాప్రమాణాల నాతడు ఆశ్రయించకుండా, పామర జనరంజకానికి పాల్పడవలసిన దుస్థితి నటుడికి పట్టకుండా వృత్తినాటక సంఘాలకు తగిన దోహద మివ్వవలసిన బాధ్యతను సంగీత నాటక అకాడమీవంటి సంస్థలే వహించాలి.

ఇందుకు ధన మావశ్యకమే: సందేహంలేదు. కాని, ధన మొక్కటే పైలక్ష్యాన్ని సాధించజాలదు. అకాడమీ నిర్వాహకులు ఉన్నతాశయ ప్రేరితులు కావాలి. తెలుగు కళాసంప్రదాయాలను చిత్తశుద్ధితో పాటించాలి. ప్రజాభిరుచిని పెంపొందించాలి. ప్రభుత్వ సహాయాన్ని పొందుతూ, పరాధీనతను మాత్రం తొలగదోసుకొనాలి.

హైదరాబాద్‌లో సమావేశమైన నాటకకళా సదస్సుచేసిన పై సూచన సమంజసమే. క్రొత్తగా జీవంపోసుకున్న సంగీత నాటక అకాడమీ దానికి రూపమివ్వగలదని ఆశిస్తున్నాము.

వినోబాతో శ్రీమన్నారాయణ భేటీ

వారణాసి, డిసెంబరు 17:— ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ నిన్న ఇచ్చట ఆచార్యవినోబాభావేను కలుసుకొని ఆయనతో తృతీయ ప్రణాళికా కాలంలో అమలుజరగనున్న ఖాదీ గ్రామ పరిశ్రమల కార్యక్రమాన్ని గురించి చర్చించారు.



హైదరాబాద్ లేఖ

'రాజధాని బహుముఖ జీవితం ★★★ అకాడెమీ నాటక సెమినార్★★★ అనారోగ్యకరమైన పరిణామాలు ★★★ ముచ్చటైన ఉదంతం★★★ రేలంగి నిర్భీక ప్రసంగం ★★★ ఇంకా తెరవెనుక పెనగులాటలు★★★

తెలుగు పంచాంగం ప్రకారం నేటితో మార్గశీర్షమాసం ముగిసింది. రేపటినుండి పుష్యమాసం. నాలుగు రోజులనుండి ధనుర్మాసం ప్రారంభ మయింది. హిందువులకు యిది పుణ్యకాలం, పూజాకాలం. నగరంలో వీటి ఛాయలు అక్కడక్కడ కనిపిస్తున్నవి. వేకువ వేళల్లో భజనలు, ప్రార్థనలు, "పేటలలోవారిని నిద్ర మేల్కొలుపుతూ ఉంటాయి. దేవాలయాల్లో హరికథా కాలక్షేపాలు ముమ్మరంగానే ఉన్నాయి. నగరంలోని తమిళులు తిరుప్పావై పారాయణాన్ని ఏర్పాటుచేశారు. ప్రసిద్ధ దాక్షిణాత్య పండితుడు, కర్మిష్ఠి, శ్రీ అగ్నిహోత్రం తాతాచార్యులుగారు నిత్యం తిరుప్పావై పారాయణం చేసి శ్రోతలైన భక్తులకు వినిపిస్తున్నారు.

'బాల్‌రూమ్ డాన్సులు'

పాశ్చాత్యుల పంచాంగం ప్రకారం యీ నెలాఖరుతో 1960 ముగిసి 1961 వస్తుంది. ఇంకొక వారంరోజులలో క్రిస్‌మస్ పండుగ. జీసస్ పుట్టినదినం. మతపరంగా కాక, సాంఘికంగా చూస్తే క్రిస్‌మస్ అందరికీ పండుగ సమయం. పూర్వపు పాలకవర్గం మనకు సంప్రాప్తింప చేసిన మానసిక దృక్పథం అది. పండుగదినం సమీపిస్తున్నకొద్దీ బజారులు, షాపులు కళకళలాడుతూ ఉంటాయి. రాజధానీ నగరంలో క్రిస్‌మస్ పండుగ శోభ అంతర్లీనంగా ఎటు చూసినా కానవస్తున్నది. బట్టలషాపులు ఎప్పుడు చూసినా క్రిక్కిరిసి ఉంటున్నాయి. పెద్ద పెద్ద హొటళ్ళు అర్ధరాత్రివరకూ జనంతో కలకలలాడు తున్నాయి. క్రిస్‌మస్ పండుగ అందరిదీ అయితే కావచ్చుగాని పాశ్చాత్య సంప్రదాయాల ప్రకారం నిర్వహింపబడే ఖరీదైన హొటళ్ళలో పండుగ కేవలం ఉన్నత వర్గాలకు చెందిన కలవారిది. ఈ సీజనులో "బాల్‌రూమ్ డాన్సులు" బహుళంగా ఉంటాయి. అధికారంలో, సాంఘిక ఉన్నతిలో కేవలం పై మెట్లులకు చెందిన అదృష్టవంతులు వాటికి హాజరై ప్రోత్సహిస్తుంటారు. అర్ధరాత్రి దాటాక ఏ రెండు గంటలకో పెద్ద పెద్ద హొటళ్ళ వద్ద నిలిచి చూస్తే — తోరణాలుగా కారులు తమ యజమానులను తీసుకొని సాగిపోతూంటాయి. ఈ సంరంభం ముగిసిన మరి రెండు గంటలకు మధ్యతరగతి నివసించేపేటలలో ప్రభాత గానాలు, భజనలు "జయ కృష్ణ హరే" అని తెల్లన వినిపిస్తూంటాయి. నగరంలో జీవితం బహుముఖమైనది కదా!

మొత్తంమీద డిసెంబరు అందరికీ ఆటవిడుపు సీజను. నగరంలో చలి ఎక్కువగా ఉంటున్నది. వార్తా పత్రికలలోని ఉష్ణోగ్రతల వివరాలటుంచితే, హైదరాబాద్ విపరీతమైన చలి ప్రదేశం. సాయంత్రం ఆరు గంటలకే చీకటి, మంచు. ఉదయం ఏడు గంటలవరకూ పొగమంచు తెరలు విడవు. ఐనా యీ సీజనులో నగరంలోని రాత్రి జీవితం శోభాయమానంగా ఉంది. కొత్తకొత్త సినిమాలు విడుదలవుతున్నాయి. "మొగల్—ఎ—ఆజామ్" ప్రదర్శించే థియేటర్ల బయట ఆటలు విడిచే సమయాన చూస్తే, వందలకొద్దీ రిక్షాలు పరదాలు కట్టుకుని సాగిపోతూంటాయి. నగరంలోని ఒక వర్గంవారిని ఆచిత్రం బహుళంగా ఆకర్షిస్తున్నది. మొగలాయీ సంస్కృతికి యిక్కడ లభించే ఆదరణ కేవలం వినోదాత్మకమైనది కాదు. 'దక్కను సంస్కృతి' లో ఆదొకభాగం.

నాటక సెమినార్

ఆహ్లాదకరమైన యీ చలికాలంలో, డిసెంబరు ఆటవిడుపు సీజనులో — ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు యీ వారంలో నాలుగు రోజులపాటు నాటకోత్సవం, సెమినార్, ఏర్పాటు చేశారు. ఉత్సవాలు ఘనంగా జరిగాయి. 1957 లో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన యీ అకాడమీకి మూడేళ్లు నిండాయి. మొదటి సంవత్సరం కూచిపూడి నృత్య సాంప్రదాయం మీద, రెండవ సంవత్సరం సంగీతంమీద సెమినార్లు నడిపారు. ఈ సారి నాటక సెమినార్ ఏర్పాటు చేశారు. నాటక రంగానికీ, దాని అనుబంధ రంగాలకూ చెందిన పలువురు ప్రముఖులు వచ్చి సెమినార్‌లో పాల్గొన్నారు. సుప్రసిద్ధ బెంగాలీ నటుడు శ్రీ అహీంద్ర చౌదరి కలకత్తా నుండి సెమినార్‌కు ప్రారంభోత్సవం చేయడం, నాలుగు రోజులూ ఉత్సవాలలో పాల్గొనడం ఒక విశేషం. సెమినార్‌కు అధ్యక్షత వహించినది శ్రీ సానం నరసింహారావుగారు.

రాష్ట్రంలోని వివిధ నాటక సంస్థలనుండి ప్రతినిధులు వచ్చి చర్చలలో పాల్గొన్నారు. నాటక రంగానికి సంబంధించిన అనేక సమస్యలపై గ్రూపులుగా ఏర్పడి చర్చలు సాగించి అభివృద్ధికి సూచనలు చేశారు. కొందరు ప్రముఖులు "పేపర్లు" చదివారు. సంగీత, నాటక రంగాలలో ఘనులయిన కొందరు సుప్రసిద్ధులను అకాడమీ "ఫెలోస్" గా చేర్చుకుని వారికి 'సనదు' లిచ్చి సత్కరించారు. నాలుగురోజుల ఉత్సవసమయంలో అయిదు నాటకాలూ, ఒక ఏకాంకికా, ఒక బుర్రకథా ప్రదర్శించ బడ్డాయి. 'హిందవోద్యోగ విజయాలు', 'భయం', 'ప్రతాపరుద్రీయం', 'కన్యాశుల్కం' 'వసంతసేన', యువినాటకాలు. 'నాబాబు' ఏకాంకిక. బుర్రకథ బొబ్బిలి యుద్ధం. వీటిలో ఒక్క ప్రతాపరుద్రీయం తప్ప తక్కినవన్నీ రక్తికట్టాయని ప్రేక్షకులూ, రసజ్ఞులూ అభిప్రాయపడ్డారు. కన్యాశుల్కాన్ని 'ఎడిట్' చేసి, మూడు గంటల ప్రదర్శనకు కుదించి డైరెక్టు చేయడంలో శ్రీ అబ్బూరి రామకృష్ణ రావుగారు చక్కని ప్రతిభ కనబరిచారు. కన్యాశుల్కం అంటే వారికి నల్లేరుపై బండి నడక. పదిహేడు సంవత్సరాల క్రితం వారు 'నటాలి' అనే ట్రూపు ఏర్పాటుచేసి విరివిగా కన్యాశుల్క ప్రదర్శనలు యిచ్చారు.

వింత అనుభూతులు

నాలుగు రోజులపాటు ఎగ్జిబిషన్ థియేటరులో సరదాగా సాగిపోయిన యీ సెమినార్ ఉత్సవాలను సింహావలోకనం చేసి చూసు కుంటే కొన్ని వింతవింత అనుభూతులు కలుగుతాయి. ఈ సంగీత నాటక అకాడమీ అనేది ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న సంస్థ కాబట్టి దాని పరిమితులు దాని కుంటాయి. ప్రభుత్వం సాలుకి ముప్పయి అయిదువేల రూపాయలు గ్రాంటు యిస్తుంది. నిజంగా ఆకాడమీ ఏదైనా సత్కృషిచేయాలంటే ఆ మొత్తం చాలదని దాని అధ్యక్షులు శ్రీ రామకృష్ణ రాజుగారు అన్నారు. ఆకాడమీకి కొందరు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. అనగా, పరోక్షంగా అకాడమీపై యాజమాన్యం తన గుప్పెటలో ఉంచుకుంటుంది. దీనివల్ల కలిగే దుష్ఫలితాలను అర్థంచేసుకున్న శ్రీ ఆహిద్ చౌదరి, కళాసంస్థలు ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉండరాదన్నారు. ప్రభుత్వం సహాయం చేయవచ్చు, ప్రోత్సహించ వచ్చు కాని యాజమాన్యం ఉండరాదన్నారు. ప్రభుత్వ అనుగ్రహం మీద ఆధారపడిన కళలు వర్ధిల్లనేర వన్నారు.

అది అనుభవైక సత్యం. అయినా, అధికారంలో ఉన్నవారు ఆకాడమీలను స్థాపించి కళాకారులకు కొన్ని ఎరలు చూపించి సంస్థలను తమ గుప్పెటలో ఉంచుకుంటే ఎవరూ నిరోధించలేరు. ఈ ఆకాడమీకి అంగబలం ఉన్నది. అర్థబలం ఉన్నది. అయినా యీ మూడేళ్ల లోనూ సాధించిన దేమిటి? వృత్తి నాటక రంగానికి కాని, ఔత్సాహిక నాటక రంగానికి గాని, నాటక రచనకు గాని ఆచరణలో యిచ్చిన ప్రోత్సాహ మేమిటి? మూడేళ్ల క్రితం జరిగిన కూచిపూడి సెమినార్‌లో ప్రముఖులు చదివిన పేపర్లు, వ్యాసాలు యిప్పటికి పుస్తక రూపంలో వెలువరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తున్నది. నిరుడిచి, యిప్పటి — ఎప్పటికి పుస్తకాలుగా వెలువడుతాయో అంతా ఆకాడమీ అధికారుల అనుగ్రహం.

రెండూ మృగ్యమే

మొన్నటి కార్యక్రమాన్ని సమీక్షిద్దాం. రాష్ట్ర సంగీత నాటక ఆకాడమీ అన్న తరువాత, ఒక విశిష్టమైన కార్యక్రమాన్ని మనంఆశిస్తాము. కొంత నిర్మాణాత్మకమైన ప్రగతిని ఆశిస్తాము. అవి రెండూ మృగ్యమైనాయి. వేసిన నాటకాలు ప్రసిద్ధి చెందినవైనా — అన్నీ పాతవి. కొన్ని వందలసార్లు ప్రదర్శనలు జరిగినవి. పోనీ ప్రయోగంలో కొత్తదనం ఉన్నదా అంటే అదీ లేదు. ఇలాంటి నాటకాలు, యిదే పద్ధతిలో నగరంలోనూ పల్లెలలోనూ బహుళంగా ఎప్పుడూ ప్రదర్శితమవుతూనే ఉంటాయి. ఆ మాత్రం దానికి అకాడమీ ఆధ్వర్యం దేనికి?

ప్రభుత్వ ధనంతో కాక, కేవలం ప్రజల ఆదరణమీద ఆధారపడి పనిచేస్తున్న సంస్థలు, పరిషత్తులు యింతకన్న నిర్మాణాత్మకమైన ప్రగతిని సాధిస్తున్నవి. ఆంధ్ర నాటక కళా పరిషత్తు సుమారు మూడు దశాబ్దాలనుండి పనిచేస్తున్నది. ఏటేటా గొల్లప్రోలులో జరిగే కొప్పరపు సుబ్బారావు స్మారక నాటకోత్సవాలు కొత్త నాటికలకు, నాటకాలకు, కొత్త ప్రయోగాలకు ప్రోత్సాహమిస్తున్నవి. నరసాపురంలోని ఆంధ్ర నాటక పరిషత్తు — ఒక కొత్త ఉత్తమ నాటక రచనకు వెయ్యి నూట పదహార్లు యిస్తామని యిటీవల ప్రకటించింది. అది ఎంతో మెచ్చుకో దగినది. కొత్త రచనలకు నిజమైన ప్రోత్సాహం అది. ఈ సంస్థలూ, సమాజాలూ చేస్తున్న కృషిలో అకాడమీ కృషి ఎన్నో వంతు?

ఆకాడమీ కార్యకలాపాలకు సాలుకు ముప్పైఅయిదువేల రూపాయలు చాలవని శ్రీ రామకృష్ణ రాజుగారు అన్నారు. కాని, ఆ ఉన్న రూపాయిలు ఏవిధంగా సద్వినియోగం అవుతున్నాయో వారు సెలవివ్వలేదు. ప్రభుత్వం స్థాపించిన ఆకాడమీ అనగానే, దానికి కొంత 'గ్లామర్' ఉంటుంది. అందులో సభ్యత్వం దొరికిన కళాకారులకూ, దొరకనివారికీ మధ్య యీర్ష్యలూ, మాత్సర్యాలూ ఏర్పడుతున్నవి. అధికారులకు ఆశ్రితులు ఎక్కువవుతున్నారు. అధికారుల అనుగ్రహం కోసం కళాకారులు ఎగబడు తున్నారు. ఇవన్నీ చాలా అనారోగ్యకరమైన పరిణామాలు.

ముచ్చటైన ఉదంతం

మొన్నటి సెమినార్‌లో ఒక ముచ్చటైన ఉదంతం: ఆకాడమీ "ఫెలోస్"గా (యీ సంప్రదాయానికి తెలుగు తర్జుమా ఏమిటి?) సన్మానం పొంది, పట్టాలు స్వీకరించిన వారి గురించి "సైటేషన్" చదివినది శ్రీ ఎల్. ఎన్. గుప్తా గారు. ఆ ఉన్నతోద్యోగికి తెలుగు రాదు. తప్పకు తెలుగు రాదని, తెలుగు సాహిత్యం గురించి ఏమీ తెలియదనీ, లోగడ నవ్యసాహితీ సమితి సభలో ఆయనే అంగీకరించారు. ఐనా — యీ ఆకాడమీ మూల స్తంభాలలో ఆయనొకరు గనక, "సైటేషన్లు" ఇంగ్లీషులో వ్రాసి చదివారు. తెలుగు బిరుదులు, తెలుగు యింటిపేర్లు ఆయనకు బొత్తిగా కొరకరాని పయాయి. 'నటకావతంస' అనే బిరుదును ఆయన ఉచ్చారణలో వచ్చేటప్పటి రూపం పోగొట్టుకుంది. 'బందా' వారు 'బందా' వారు ఆయారు. హాలులో కూర్చున్న ప్రేక్షకులూ, శ్రోతలూ భరించలేక యీలాలూ కేకలూ వేశారు.

జరుగుతున్న సదస్సు ఆంధ్ర నాటక రంగం గురించి కదా, సన్మానితులైన కళాకారులు తెలుగు వారు గదా, అందులో కొందరికి బిజంగా ఇంగ్లీషు రాదుగదా — ఆ ప్రశంసలు ఇంగ్లీషులో చదవడం ఏమిటని ప్రశ్నిస్తే — అదే కళలోని రాజకీయాలు, రాజకీయాలలోని కళ. అన్ని కళలకన్నా అధికారం గొప్పదిగదా!

కళలూ, రాజకీయాలూ అనేవరికి — యీ వారం జరిగిన వేరొక కార్యక్రమంలో రెండూ చాలా ఆహ్లాద కరంగా కలిసి పోయాయి. సుప్రసిద్ధ సినీ నటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యకు సన్మానం జరిపిన సందర్భం అది. సన్మానం ఏర్పాటు చేసినది "బహుజన ట్రస్టు" అధ్యక్షత క్రింద శ్రీ గౌతు లచ్చన్నగారు. అధ్యక్షత వహించినది ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు.

'యథార్థ విషయాలు'

తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ రేలంగి ఆనాడు చేసిన ఉపన్యాసం ఏ ప్రమాణాలబట్టి చూసినా, అత్యద్భుతంగా ఉంది. 'బహుజన ట్రస్టు వెనుకబడిన జాతులవారి సముద్ధరణ కోసం ఏర్పడిన సంస్థ. 'వెనుకబడిన' జాతినుండి వచ్చి కళారంగంలో అత్యున్నతస్థానం ఆక్రమించి వారు గనక శ్రీ రేలంగి సన్మానింపబడ్డారు. ఎన్నో శ్రమలకూ, కష్టాలకూ ఓర్చి, స్వయం ప్రతిభవల్ల పైకివచ్చినవారు శ్రీ రేలంగి. వెనుకబడినతనాన్ని వదిలించుకున్న వ్యక్తి. ఆ విషయాన్ని చాలానేర్పుగా, నాజూకుగా శ్రీ రేలంగి వివరిస్తూ, వెనుకబడిన జాతులవారి ఉద్ధరణ వాంఛిస్తూ, అసలు ఆంధ్రప్రదేశ్ మొత్తం రాష్ట్రమే వెనుకబడి ఉందని హెచ్చరించారు. "నేను రాజకీయాలు మాటాడుతున్నాను అనుకోవద్దు. యధార్థ విషయాలు మాటాడుకోక తప్పదు. అన్నివిధాలా మనరాష్ట్రం వెనుకబడి ఉంది. పొరుగురాష్ట్రం మద్రాసును చూస్తే ముచ్చట వేస్తుంది. అక్కడ పారిశ్రామికాభివృద్ధి క్షణక్షణంపెరిగిపోతున్నది. ఎన్నాళ్ళు మనం యిలా కాడి పట్టుకుని దున్నుకుంటూ కూర్చుంటాము ?" అని ముచ్చటిని వివరిస్తూ, నిర్భీకంగా కొన్ని మాటలు మాటాడారు.

మన నాయకత్వం చీలికంతో, అనైక్యతతో బాధపడుతున్నది. కేంద్రంలో మనకు పలుకుబడి లేదు. మన పాలకవర్గం మాట అక్కడెవరూ వినరు. భారీ పరిశ్రమలు స్థాపించుకునే స్తోమతు మనకులేదు. కేంద్రం స్థాపించే పరిశ్రమలన్నీ మద్రాసువంటి రాష్ట్రాలు ఎగరేసుకుపోతాయి. చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించదలుచుకున్నవారికి మన ఆంధ్రప్రభుత్వం సహాయం చెయ్యదు సరిగదా, ఆవరోధాలు కల్పిస్తుంది. ఇలాంటి పరిస్థితిలో, యిటువంటి నాయకత్వంతో మనం ఎప్పటికి బాగుపడతాము ? — యీ ధోరణిలో సాగింది శ్రీ రేలంగి ఉపన్యాసం. "ఈ రాజధాని నగరానికి నేను ఎన్నోసార్లు వస్తున్నాను. ఎప్పుడూ చూస్తున్నాను. నగరం ఏదో వెలవెలపోతూం టుందేం ? జనం కళకళ లాడుతూ ఉత్సాహంగా ఉండరేం ? మద్రాసులోవలె కోలాహలం, కళకళ, పరిశ్రమల ఆంజికి లేవేం ?" అన్నారు.

శ్రీ రేలంగి ఉపన్యాసం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారిని కొంచెం చకితులను చేసింది. కొంచెం ఉద్వేగులయారు. అందుకనే ఆ సభలో ఒక పాలసీ స్టేటుమెంటు చేయవలసిన ఆవసరం ఏర్పడింది. భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీఆంధ్రకు రప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, ఎరువుల ఫ్యాక్టరీ తప్పక నెలకొల్పుతామనీ, ఆ సభలోనే ప్రకటించారు.

రేలంగి ఒక రాజకీయవేత్తవలె ఉపన్యసించలేదు. కాని ఆంధ్రభూమిని ప్రేమించి, ఆంధ్రుల అభ్యుదయాన్ని కోరుతున్న ఒక తెలుగుబిడ్డ ఆవేదన ఆయన ఉపన్యాసంలో నిర్భయంగా, ప్రస్ఫుటంగా వెలువడింది.

ఎల్లవేళలా సీజన్

చలికి పొగమంచులకూ, ధనుర్మాస భజనలకూ, సాంస్కృతిక కార్యక్రమాలకూ, క్రిస్‌మస్ డ్యాన్సులకూ ఒక సీజను ఉంటుందేమో కాని — అధికార రాజకీయాల సంరంభానికి

(మిగతా 3 వ పేజీలో)

ఆహా ఓహో లేఖ

జన్మదినోత్సవాలు....

మనదేశంలో గోపాలకృష్ణుని జన్మదినోత్సవం వద్దనుంచి గోపాలరావు జన్మదినోత్సవం వరకూ జరుగుతూనే వుంటాయి.

పసిపిల్లల పుట్టినరోజులుచేసి తల్లిదండ్రులు మురిసిపోతూ వుండటం సహజం.

"పుట్టిన రోజమ్మా, చిట్టికి
పుట్టిన రోజమ్మా.
నొక్కుల జుత్తు దువ్వాలి.
చక్కగ పువ్వులు పెట్టాలి.
పట్టు దుస్తులూ తొడగాలి
పెట్టెడు సొమ్ములు పెట్టాలి."

—ఇలా పాడుకొని, ఆ పాప పాలబుగ్గల్లోకి తొంగి చూచి పరవశించడం ఎంతో ఆనందాన్నిస్తుంది.

అలా కాకుండా పెద్దవాళ్ళు కూడా జన్మదినోత్సవాలు జరుపుకోవడం పరిపాటి అయింది. అయితే దేశసేవలో, లోకకల్యాణంలో జీవితాలు గడిపేవారి జన్మదినోత్సవాలు జరపడంలో కొంత ప్రత్యేకత వుంది.

ఇలాటివి వెయ్యిరావాలి

ఆ పండుగల ద్వారా వారి దేశసేవను గుర్తించడం, ఆ సమయంలో కోటి నోళ్ళ వారిని 'ఇలాటి జన్మదినాలు అనేకం రావాలి' అని దీవించడం — నీటిలో కొంత ధర్మం వుంది.

నిజానికి భూభారం ఎక్కువ చెయ్యడానికి కొందరు పుడతారు. . భూభారం తగ్గించడానికి కొందరు పుడతారు. . సోమరితనంతో, దుర్మార్గంతో జీవితమంతా గడుపుతూ, ధర్మాన్ని అతిక్రమించి, నైషమ్యాన్ని పెంచి ఇచ్చేవారందరూ — భూభారాన్ని పెంచేవారే!

లేనిపోని స్వార్థాలకు లొంగిపోయి, యుద్ధాలకు దారితీసి, మానవజాతిని మారణహోమానికి అందించేవారు చాలామంది భూభారం తగ్గించడానికి జన్మిస్తూ వుంటారు. వీరి జన్మల్నిగురించి ఆలోచించే వారెవ్వరూ వుండరు!

కాని "వీడెక్కడ పుట్టాడురా దుర్మార్గుడు" అని ఆశ్చర్యపడుతూ వుంటారు. లోకభయంకరులు పుట్టడం యుగయుగాలుగా వస్తున్నదే! వారు పుట్టినందుకు తిట్టిపోయడం కూడా మామూలే!

మరికొందరులో లోకంలో శాంతినీ, ధర్మాన్నీ నెలకొల్పడానికి జన్మిస్తారు. అలాటివారినే లోకం తలచుకొంటుంది — అపర దైవాలలాగ కొలుచుకొంటుంది. వాళ్ళ పేర్లు తమ సంతానానికి పెట్టి నోటారా, మనసారా పిలుచుకొంటుంది.

పండగలు-దండగలు

ఇప్పుడు ఆంధ్ర దేశంలో కూడా "లింక్, గాంధి, సుభాష్‌బోసు, రాజేంద్రప్రసాద్, నెహ్రూ పేర్లు ఎన్నివందల మందికో వున్నాయి. జిన్నా పేరు పాకిస్థాన్‌లో ఎవరైనా తమ బిడ్డలకు పెట్టుకొంటున్నారో లేదో తెలియదు. జర్మనీలో బహుశః హిట్లరు పేరు అతనితోనే ఆగిపోయి వుంటుంది. ముసోలినీ గతి అంతే!

అవునుమరి మహనీయులు పుట్టిన రోజులన్నీ జాతికి పండగలు — దుష్టులు జన్మించిన రోజులన్నీ పట్టి దండగలు. . వారు పుట్టిన తర్వాత జాతీయ జీవనం చిగురుస్తుంది. మానవత్వం పూలగుత్తులుగా వికసిస్తుంది. రెండోతెగవారు జన్మించినప్పుడు జాతీయ జీవనం ఎండి మోడై పోతుంది. — మానవత్వం మసిగుడ్డగా మారుతుంది.

పేరుమధురం-మనిషి చేదు

సామాన్యంగా పిల్లలు అల్లరిచేసే నప్పుడు ఇళ్ళల్లో అంటూ వుంటారు — "వీడికి రాముడని పేరు పెట్టాంగాని రావణాసురుడని పెడితే సరిపోయేది" అని. నిజమే కొందరికి పేర్లు మంచివి వుంటాయి. . . ప్రవృత్తులు చేదుగా మారిపోతాయి.

మానవత్వానికే భంగం కల్పించేవారు జన్మించినప్పుడు తల్లే సహించలేక "నా కడుపున చెడ బుట్టాడు" అని తిడుతూ వుంటుంది. తల్లి దీవనలే కరువైన బీవి జీవించడం వ్యర్థం. .

సరే ఇక మన నాయకుల జన్మదినోత్సవాల విషయంలోకి వద్దాం. నెహ్రూజీ జన్మదినోత్సవం బాలబాలికల పండగరోజుగా మార్చడంలో ఎంతో ఆనందం ఇమిడింది. పండిట్‌జీకి పసివారంటే ఎంతో ఇష్టం. మరి, ఆయన జన్మదినోత్సవం కిలకిలలాడే పసివారి పసిడి మనస్సుల్లోకి తొంగి చూడటం, వారి సంతోషాన్ని పంచుకోవడం కన్నా కానుకేం వుంది!

ఒకసారి నెహ్రూజీ అన్నారు: "పుట్టినరోజు పండుగనాడు, ఎవరికీ చెప్పకుండా, ఎక్కడికైనా పారిపోవాలని వుంటుంది నాకు. ఎందుకనిఅంటారా.. వయస్సు తెలుసుకోవడం, నాకిష్టంలేదు" అని. కాని నెహ్రూజీ ఎలా పారిపోగలడు — ఆ రోజే పిల్లల పండగ అయితే! ఎంత ప్రశాంత సీమకు పారిపోతే మాత్రం — వేలాది పాపల స్నిగ్ధ హృదయాలు, మధుర మందహాసాలు, ఆయనకి అభిస్తాయా! వారందరూ నవ్వుతూ ఒకచోట చేరినప్పుడు "నాట్లు వేసిన క్రొత్త నందన వనంలాగా" కనిపించదూ!. . .

నిజానికి నెహ్రూజీ జన్మదినోత్సవంలాటి జన్మదినోత్సవం మరోవ్యక్తి కెవరికీ సమకూరదు. ఆయన పుట్టుక, ఏటేటా అలాటి కోట్లాది నవ్వులు పూయించే దివ్యారామంగా మారింది. భవిష్యత్తులో, ఉత్తమ చిత్తవృత్తులనే పూలగుత్తులు విరబూసే మానవారామానికి నెహ్రూజీ తోటమాలి అయ్యాడు — తోటకొకటేకాదు. . మానవజాతి కొక్కటినామాత్రమే అందిన జన్మదిన మాయనిది.

"జీవితాన్ని కొలిచేది
కన్నీటితో కాదు —
కమ్మని నవ్వులతో. .
జీవితాన్ని కొలిచేది
రోజులతోకాదు. .
అందుకొన్న అమృత ఘడియలతో
ఆనంద భరితమైన
జన్మదినోత్సవ సమయంలో
నీ వయస్సును కొలిచేది
వత్సరాలతోకాదు. .
సంపాదించిన స్నేహ హృదయాలతో. . ."

—డిక్కీ విల్సన్ అనే అమెరికన్ రచయిత చెప్పిన గేయంలో భాగమిది.

నెహ్రూజీవంటి మహత్తర పురుషుల జన్మదినోత్సవాలకే గేయం అంకితం చెయ్యతగ్గది.

మహనీయుల జన్మదినాలు

మహాత్ముని జన్మదినం కూడా మనకు పవిత్రమైన ఒక పండగ్గా ఎన్నుకోబడింది. ప్రభుత్వం కూడా దాన్ని ఒక శెలవుదినంగా ఏర్పాటుచేసింది. అలాగే తక్కిన కాంగ్రెసు నాయకుల జన్మదినాలు కూడా — శెలవుదినాలు కాకపోయినా, పర్వదినాలుగా భావించబడ్డాయి.

మన ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇచ్చే 26 శెలవుదినాల్లో తొమ్మిదిరోజులు నాయకుల పుట్టినరోజులకు చెందినవి. వీటిలో క్రీస్తు పుట్టిన దినం, నానక్ పుట్టిన దినం మొదలైనవి వున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమితో ఇవీ కూడా సమానస్థాయి నందుకొన్నాయంటే వేరే వీటి ప్రాముఖ్యత చెప్పక్కర్లేదు.

అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రూమన్‌ను కలుసుకొని, ఒక పత్రికా ప్రతినిధి ఇలా ప్రశ్నించాడు: "రాబోయే మీ పుట్టినరోజు పండుగను గురించి మీ అభిప్రాయ మేమిటి" అని.

ఆయన నవ్వి "నేను దానికోసం ఎంతో సంతోషంతో ఎదురు చూస్తున్నాను. అదో క్రొత్త అనుభవంకదా! ఇదివరలో నాకు యాభై ఏడేళ్ళప్పుడొచ్చాయి ?" అన్నాడు.

"నిజమే, మరి ఒక్కొక్క సంవత్సరం పైన పడుతుంటే — ఒకొక్క క్రొత్త అనుభవం వస్తూ వుంటుందిగా! పోనీ 'నాకీ సంవత్సరం బాగా నచ్చింది. కొన్నాళ్లీ వయస్సులోనే నిలబడి వుంటాను" అంటే కాలం ఒప్పుకోదుగా.

మనకు సంక్రాంతి పండుగ తప్పకుండా జనవరి 14 వ తేదీన వస్తుంది. దాంట్లో రహస్య మేమిటో తెలియదు. అలాగే బెంగాల్ ప్రధాని రాయ్‌గారి పుట్టినరోజు ప్రతి వత్సరం ఒకేతారీఖున వస్తోందిట, నాలుగేళ్లనుంచి. మరి ఆయనకు పుట్టినరోజు పండుగనాడు క్రొత్తదనమేమున్నా కనబడుతోందో లేదో ఆలోచించాలి.

మానవజాతికి చెందిన అందరూ వ్యక్తులకు పుట్టిన రోజులు మూడ్నానే వుంటాయి. కాని గణనలోకి వచ్చేవెన్ని ? రాని వెన్ని ?. . .

మీరు పుట్టడం— నాకీతాడు కట్టడం

ఒక ఇంటి యజమాని ఒకరోజు పుదయం తీరుబడిగా మంచంమీద చుట్టకాలుస్తూ కూర్చుని భార్యను పిలిచి "ఏమేవ్ నీకు జ్ఞాపకం లేదేమిటి ? — రేపు నా పుట్టినరోజు. రేపొటికి యాభై ఆయిదు నిండుతాయి' అన్నాడుట.

"ఏం నిండితే ఏంలాభం ?. . . వచ్చే మార్పేం వుంది. చుట్టకాల్చుకొంటూ, బట్టతల నిమురుకొంటూ మీరలా కూర్చోవడం తప్ప మార్పేం వుంది!. . . మీరు పుట్టడం నా ఆదృష్టం. పుడితే పుట్టారు నా మెడ కీతాడు కట్టడం నా కో గొప్ప అదృష్టం! నేను కూడా మీరు పుట్టిన కాలంలో పుట్టడం మరీ అదృష్టం.

భారతదేశంలో 33 కోట్ల పుట్టడం ఏం లెక్క. . మీరు పుట్టడం 'నా జీవితానికి గ్రహణం పట్టడం. — ఇదే వాక్యావలసింది' అని సణుక్కొందిట.



ముక్కోటి ఆంధ్రులూ పుట్టడం వేరు, మీరు నా కోసం పుట్టడం వేరు!

—రావూరు

"మొబుటూ ముఠాను బలిమిచేనైన నిరాయుధం చేయాలి"

—: x :—

కాంగోలో న్యాయవిరుద్ధమైననియంతృత్వమే తప్ప సక్రమప్రభుత్వం లేదని మీనన్ ప్రకటన

—: x :—

రాజకీయ ఖైదీల విడుదలను కోరుతూ ఇండియా సహా 8 రాజ్యాల తీర్మాన ప్రతిపాదన

మిత్రరాజ్యసమితి, కార్యాలయం డిసెంబర్ 17:—

కాంగో సమస్యపై మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిన్న ఆరంభించిన చర్చలో భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రసంగిస్తూ "కాంగోలీస్ ప్రజలు సిగ్గిలవలసిన కర్నల్ మొబుటూను, అతని బందిపోటు దొంగల ముఠాను సమితి బలప్రయోగం ద్వారానైనా నిరస్త్రులను కావించవలసి వున్న" దన్నారు.

కాంగో కల్లోలం ఆఫ్రికాను రక్తపాతంలో ముంచెత్తటానికి దారి తీయగలదని చెబుతూ సమితి ఆదేశాన్ని పాలించడమో, అక్కడనుంచి వైదొలగడమో జరగడం అవసరమని శ్రీ మీనన్ వక్కాణించారు.

మిత్రరాజ్య సమితి చరిత్రలో ఎన్నడు ఏ ప్రతినిధి చేసివుండనంత తీవ్రమైన ప్రసంగం చేస్తూ కాంగోలో ప్రభుత్వమే లేదని, శ్రీ కసావుబూ, కర్నల్ మొబుటూల ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన, లజ్జాకరమైన నియంతృత్వంగాని వేరుకాదని అన్నారు.

ఆఫ్రికాను రక్తపాతంతో ముంచెత్తి, ప్రపంచ శాంతి భద్రతలకు మహా ప్రమాదాన్ని తెచ్చిపెట్టగల ఈ పరిస్థితిని చక్కబరవడానికి "అవసరమైన" సమస్త చర్యలను సమితి తీసుకోవాలని శ్రీ మీనన్ అన్నారు.

తనకు అధికార మీయబడని విషయంలో శ్రీ మీనన్ చేస్తున్న విమర్శ యిది అని శ్రీ హేమర్ షెల్డ్ అన్నారు.

'ఇటువంటి విషయాలలో ఏది న్యాయ సమ్మతం ఏది కాదు అని తర్జన భర్జనలు చేసుకోనే సమయం గతించిపోయిందని శ్రీ మీనన్ అన్నారు.

"ఏది న్యాయమో కాదో అన్నదానికి ఏది "అవసరమో" అన్నదానికి తేడావుందని శ్రీ హేమర్ షెల్డ్ అన్నారు.

"నాకు అక్రమమని తోచినదానిని చెయ్యాలనేనా దీని తాత్పర్యం?" అని ప్రశ్నించి తానే "అలా అనుకోను, అటువంటిదే అవసరమైతే నేను చెయ్యబోను" అని ఆయనే సమాధానమిచ్చారు.

కాంగోకు అర్థంలేని స్వాతంత్ర్యం యిచ్చి నిస్సహాయ పరిస్థితిలో వదిలివేసిపోయిన బెల్జియంను వెడలవిడిచి శాంతి భద్రతలను నెలకొల్పడానికే అక్కడకు వెళ్ళిన సమితి తన కర్తవ్య నిర్వహణలో వైఫల్యం పొందితే అక్కడ అంతర్యుద్ధం తిరిగేగడమే గాక అగ్రరాజ్యాల జోక్యం కూడా సంభవం కాగలదని, ఒక అగ్రరాజ్యం జోక్యంతో దాని ప్రత్యర్థి రాజ్యం జోక్యం కూడా తప్పకపోవచ్చునని శ్రీ మీనన్ హెచ్చరించారు.

బెల్జియం రాజకీయంగా కూడా కాంగోను అధ్వాన పరిస్థితిలో వదిలివేసి వెళ్లిన నేరానికి నంజాయిషీ యివ్వవలసి వుంటుందన్నారు.

తన తిరుగుబాటుద్వారా, సమితి ఉద్యోగులను అవమానించడంద్వారా కర్నల్ మొబుటూ "ఘోర" మైన అపరాధాలుచేశాడని, శ్రీ లుముంబాపట్ల పార్లమెంటు మూడింట రెండువంతుల ఓటుతో విశ్వాసం ప్రకటించలేదన్న శ్రీ కసావుబూ మాట అబద్ధమని, ప్రధాని పదవినుంచి శ్రీ లుముంబాను బర్తరఫ్ చెయ్యడం చట్టవిరుద్ధమని, "మనకు సంబంధించినంతవరకు అది చెల్లబోదు" అని శ్రీ మీనన్ ఉద్ఘాటించారు.

ఎనిమిది రాజ్యాల తీర్మానానికి అమెరికా వ్యతిరేకంగా వోటు చెయ్యగలదనే సమితిలోని అమెరికన్ ప్రతినిధివర్గానికి సన్నిహితులైన వారు అన్నారు.

శ్రీ కసావుబూ ప్రతినిధి వర్గానికి స్థాన మివ్వడంపై వోటు వేయబడినట్లే యిప్పుడుకూడా జరగవచ్చు నని, యిదే జరిగితే జనరల్ అసెంబ్లీ సమావేశం కూడా ఏ నిర్ణయం చెయ్యకుండానే ముగియవచ్చునని అనుకొంటున్నారు.

కర్నల్ మొబుటూ బలాల నిరాయుధీకరణను కూడా తీర్మానంలో చేర్చాలన్న ఇండియా సూచనకు తీర్మానాన్ని ప్రతిపాదించడంలో చేతులు కలిపిన రాజ్యాలలో కొన్ని అంగీకరించలేదు.

ఏ నిర్ణయం చెయ్యకనే అసెంబ్లీ సమావేశం ముగిస్తే కొన్ని రాజ్యాలు స్టాన్లీవిల్లీ ప్రభుత్వాన్ని గుర్తించడం కాంగోలోని సమితి బలాలు విచ్ఛిత్తిగాని, పునర్నిర్మాణం కాని అవసరం కావచ్చునని యిక్కడి ప్రతినిధులు తలపోస్తున్నారు.

తీర్మానం ప్రతిపాదించిన వారిలో ఒకరైన లంక ప్రతినిధి శ్రీ పెరిరా కాంగోలో శ్రీ లుముంబాకు ఎక్కువ పలుకుబడి ప్రాబల్యాలు కలవని, ఆయనను బర్తరఫ్‌చేసే అధికారం శ్రీ కసావుబూకు లేదని అన్నారు.

కాంగోలోని రాజకీయ నిర్బంధితుల నందరిని, ముఖ్యంగా కాంగో కేంద్ర ప్రభుత్వం సభ్యులను, పార్లమెంటు సభ్యత్వం రక్షణ సౌకర్యాలుకలవారిని, ఉద్యోగులను వెంటనే విడుదలచేసి, తక్షణమే పార్లమెంటు సమావేశానికి ఏర్పాట్లు జరగాలని, కాంగో రాజకీయ వ్యవహారాలలో సాయుధ బలాల జోక్యాన్ని వారించాలనీ ఇండియాసహా ఎనిమిది రాజ్యాల తీర్మానం కోరింది.

ఈ తీర్మానాన్ని ఇండియా, అరబ్ రిపబ్లిక్, ఘనా, సింహళం, మొరాకో, ఇండొనేసియా, ఇరాక్, యుగోస్లావియాలు ప్రతిపాదించాయి.

బెల్జియం తన సిబ్బందిని పూర్తిగా వెంటనే ఉపసంహరించుకోవాలని తీర్మానం సూచించింది.

హైదరాబాదు లేఖ

(2 వ పేజీ తరువాయి)

ఎల్లవేళలా సీజనే. పాలకవర్గ రాజకీయాలలో రెండు వర్గాలమధ్య వైమనస్యాలు అలా కొనసాగుతూనే ఉన్నాయి. శ్రీ పల్లంరాజుగారు పి. సి. సి. ప్రెసిడెంటు అయాక సెక్రటరీల శాఖలు పునర్విభజించబడ్డాయి. ఆ విభజనపద్ధతి యూనిటీ ఫ్రంటు వర్గాలలో అశాంతి ఎక్కువ చేసింది. గురువారం సాయంత్రం శ్రీ సంజీవరెడ్డిగారు బెంగుళూరునుండి ఢిల్లీవెడుతూ బేగంపేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగారు. పల్లంరాజుగారూ, ఫ్రంటు నాయకులు కొందరూ ఆయనను కలుసుకుని మాటాడారు. సెక్రటరీ శాఖ విభజనపై ఫ్రంటు నాయకులు కాంగ్రెసు ప్రెసిడెంటుకు ఫిర్యాదు చేయడమూ, శ్రీ రెడ్డిగారు తమ అభిప్రాయాలను వెలిబుచ్చడమూ యివన్నీ యీవరకే ప్రకటితమైనాయి.

అనగా తెరవెనుక పెనుసులాటలు యింకా సాగుతూనే ఉన్నాయి. యూనిటీ ఫ్రంటువారికి అధికారపక్షంపై ఫిర్యాదు చేయదగిన అంశాలు ప్రస్తుతం రెండు: (1) పల్లంరాజుగారు సెక్రటరీలకు కేటాయించిన శాఖలు, (2) శ్రీ సంజీవయ్యగారు ఏర్పరచిన కొత్త కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ కార్యవర్గం. ఆ రెండూ పాక్షిక చర్యలేనని ఫ్రంటువారి అభియోగం. లెజిస్లేచర్‌పార్టీ జనరల్‌బాడీ సమావేశం జరిపించడానికి ప్రస్తుతము ఫ్రంటువారు సంతకాలు సేకరిస్తున్నారు. అసెంబ్లీ సమావేశంలో ఉన్నప్పుడు మాత్రం యీ ప్రసక్తి తీసుకురాలేదు. జనరల్‌బాడీ సమావేశం అప్పుడు కావలిస్తే ఏక్షణాన్నయినా ఏర్పాటు చేయగలిగేవారు. అసెంబ్లీ సమావేశం ముగిసిన తక్షణం యీ సంరంభం ప్రారంభమయిందంటే కారణం ఒకటేనని అభిజ్ఞవర్గాల వారు అంటున్నారు. మంత్రివర్గ విస్తరణ గురించిన రాజీభేదాలు ఇప్పట్లో సాగుతూ ఉన్నాయి. అవి చివరకు అంగీకారం కుదరక విఫలమయాయి గనుక మళ్లీ అభియోగాలు తలెత్తాయి. ఈ అభియోగాలూ, పరస్పర ఆరోపణలూ యిప్పట్లో ఒక కొలిక్కివచ్చే సూచనలు కనిపించడంలేదు. మంత్రివర్గ విస్తరణ సమస్య భావనగర్ కాంగ్రెస్ సమావేశంలో అగ్రనాయకులతో చర్చించిన తరువాత సంజీవయ్యగారు పూనుకోవచ్చును.

శ్రీ సంజీవయ్యగారి మంత్రివర్గం యీ సంవత్సరారంభంలో సుముహూర్తానంతో ఏర్పాటయింది. పేసెలలో కలతలు ప్రారంభమయాయి. సంవత్సరం ముగిసేవేళకు మురాలు మరింత బిగుసుకుపోతున్నవి. భావనగర్‌కాంగ్రెస్ ఐనదే ఎవరూ చూడవలసిన ఎంతోక మజిలీ. ఆయితరువాతనైనా సీకిపోయిన మురాలు విడిపోతాయా అంటే — అది ఎవరూ చెప్పలేరు గాని, 1960 జనవరిలో ఏర్పడిన మంత్రివర్గం 1961 జనవరిలో విస్తరిల్లుతుంది. ఎనిమిది మాసాల సంఘర్షణకు అది ఒక ఫలితం.

ఉత్పత్తిని సరిగా పంచడం సామ్యవాదం

కాంగ్రెస్ పార్లమెంటుపార్టీ సమావేశంలో శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 17:—

నేపాల్ ఇథియోపియాలలో సంభవించిన సంఘటనలు కేవలం విచారకరమైనవని ప్రధాని నెహ్రూ, నిన్న యిచ్చట జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పేర్కొన్నట్లు తెలియవస్తున్నది.

నిన్న లోక్‌సభలో నేపాల్ సమస్యపై ప్రసంగించిన ధోరణిలోనే, ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ పార్లమెంటు పార్టీ సమావేశంలో ప్రసంగించారు. లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ ఖాట్మండూ పరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకొక విద్యుద్ఘాతం వంటిదని నుడివారు. నేపాల్ రాజుకు, ప్రధానమంత్రికి, ఉత్పన్నమైన అభిప్రాయ భేదాలు తీవ్రతరంగా పరిణమించినట్లు తనకు ఒక నెక్రతం సమాచారం అందినదని, శ్రీ నెహ్రూ, కాంగ్రెస్ పార్లమెంటు పార్టీ సమావేశంలో చెప్పారట.

సోషలిజం అంటే నెహ్రూ ఉద్దేశంలో ఎలా వుంటుందో, దానిని ఎలాగ అమలు జరపదల్చు కొన్నారో వివరించవలసినదిగా ఒక సభ్యుడు కోరగా, శ్రీ నెహ్రూ దానిని వివరించారని తెలియవస్తున్నది. ప్రధానంగా నిన్నటి సమావేశంలో సభ్యులు ఈ విషయాన్నే చర్చించారట.

ప్రతి వ్యక్తికి పని కల్పించడం, వ్యక్తుల కృషి విలువలను గుర్తించడం, అధికోత్పత్తి, అనగా కేవలం అధిక వేతనాలేకాక సరిసమాన పంపక విధానమున్న సాంఘిక జాగృతిని ప్రజలలో కలిగించడం, సామ్యవాద లక్ష్యమని శ్రీ నెహ్రూ నిర్వచించారు. పెట్టుబడిదారీ విధానం ఇందుకు ఉపయోగపడకపోగా, ఉపరి అది పోటీకి వాతావరణాన్ని సృష్టిస్తుందని పెట్టుబడిదారీ, సోషలిస్టు దేశాల దృక్పథంలోగల, కొన్ని పోలికలను వివరిస్తూ, అవి శాస్త్రీయ సాంకేతిక విద్యలపట్ల శ్రద్ధవహిస్తున్నవని ప్రత్యేకంగా శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

చైనా, తనదేశంలో కమ్యూనిజాన్ని నెలకొల్పుకొంటున్న విధానాన్ని వివరిస్తూ శ్రీ నెహ్రూ, అది ఉద్రిక్తతను అలాగే వుంచడానికి ప్రయత్నించడానికి కారణం, ప్రజలను కష్టించి పని చేసేటట్లుగా చేయడానికి అని పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ సోషలిజంపై, కావించిన ఈ ప్రసంగం త్వరలోనే పత్రికలలోను పుస్తకరూపంలోను విడుదల కాగలదు.

జమ్మూ, డిసెంబరు 17:—

తృతీయ ప్రణాళిక ప్రథమ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఒకసహకార వ్యవసాయక్షేత్రాన్ని ఏర్పాటు చేయుటకు ఆమలుజరప నిర్ణయించుకొన్నది.

ఇటీవల పశ్చిమజర్మనీ పర్యటనలో శ్రీమతి ఇందిరాగాంధీ విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రిక్‌వాన్ బ్రెన్‌టానోను కలుసుకున్నప్పటి చిత్రం

నేపాల్ అంతటా ప్రశాంత పరిస్థితి

—: x :—

దేశమంతటా ఇప్పటికీ రాజకీయ నాయకుల అరెస్టులు కొనసాగుచున్నట్లు వార్త

ఖాట్మండూ, డిసెంబర్ 17:—

నేపాల్ అంతటా ప్రశాంత పరిస్థితులు నెలకొని ఉన్నప్పటికీ రాజకీయ నాయకుల అరెస్టులు దేశమంతటా మారుమూల ప్రాంతాలలో కూడా కొనసాగుతూనే ఉన్నాయి.

ఖాట్మండూ నగరంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినట్లు ఎలాంటి సూచనలు కనిపించడంలేదు, ప్రభుత్వ కార్యాలయాలకు ఉద్యోగులు అందరు మామూలుగా హాజరవుతున్నారు.

కోయిరాలా ప్రభుత్వాన్ని, పార్లమెంటును ఎందుకు రద్దుచేయవలసి వచ్చిందో వివరిస్తూ నేపాల్‌రాజు మహేంద్ర చేసిన ఉత్తరువు, ప్రకటనతో కూడిన కరపత్రాలను హెలికాప్టర్ విమానాలు దేశమంతటా విరజిమ్ముతున్నాయి.

నేపాల్ మంత్రులు కొందరు ఈ సమయంలో విదేశాలలో ఉన్నారు. డిప్యూటీ ప్రధాని జనరల్ సుబర్ణ షంషేర్ ప్రస్తుతం కలకత్తాలో ఉన్నాడు. ఇంతవరకు మరిఇద్దరు మంత్రులు, ముగ్గురు ఉపమంత్రుల జాడ తెలియడంలేదు.

ప్రధాని కోయిరాలా భవనాన్ని, ఆయన సహచరుల ఇళ్లను నిన్న సైనికులు సోదాచేశారు. శ్రీ కోయిరాలా ఆయన అనుచరులపై భవిష్యత్తులో ఎలాంటి చర్యలు తీసికొనేది స్పష్టం కావడంలేదు. నేపాల్ ప్రభుత్వం జాతీయ విచ్ఛిన్నకరశక్తులతో చేతులు కలిపినదని నేపాల్ రాజు చేసిన ఆరోపణలకు వారు సమాధానం చెప్పవలసి ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే ఈ ఆరోపణలను ఎలా, ఏపద్ధతిలో విచారించేది ఇంతవరకు బోధపడడంలేదు. కాని మంత్రులు అందరిపైన న్యాయస్థానంలో విచారణ తప్పక జరుగుగలదని పరిశీలకులు పూహిస్తున్నారు.

పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ భారత్ షంషేర్, ముగ్గురు ప్రముఖ కమ్యూనిస్టు నాయకులను నిర్బంధంలోకి తీసికొన్నారు.

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు సంబంధించిన భాగాలను తాత్కాలికంగా అమలులో ఉండకుండా ఉపసంహరించుకుంటూ నేపాల్‌రాజు ప్రకటించారు. ఇంతవరకు నేపాల్ రాజు తీసికొన్న ఈ తీవ్రచర్యపట్ల ఎలాంటి వ్యతిరేకతా ప్రజల్లో కనపడడంలేదు.

మొత్తం మీద దేశమంతటా ప్రశాంత పరిస్థితి నెలకొనిఉంది. ఎక్కడా ఎలాంటి ఆలజడి సూచనలు కనిపించడంలేదు.

హోంమంత్రితో త్వరలోనే సమావేశం

బస్తర్ మాజీ మహారాజు ప్రకటన

రాయపూరు, డిసెంబరు 16:—

తాను త్వరలో ఢిల్లీ వెళ్ళి భారత హోంమంత్రి పండిట్ పంతుకు ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు బస్తర్ మాజీ మహారాజా నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

తాను ప్రధానమంత్రి నెహ్రూను కలుసుకో గోరుతున్నట్లుకూడా ఆయన తెలియచేశారు.

అట్లాంటిక్ సేనలకు పోలారిస్ రాకెట్లు

—: x :—

సమకూర్చడానికి అమెరికా సమ్మతించినట్లు పారిస్‌లో విదేశాంగమంత్రి హెర్టర్ ప్రకటన

పారిస్, డిసెంబర్ 17:—

అట్లాంటిక్ రక్షణ కూటమి సేనలకు అణ్వస్త్రాలు అమర్చిన పోలారిస్ రాకెట్లను సమకూర్చడానికి అమెరికా తన సంసిద్ధతను తెలియజేసింది.

1963 సంవత్సరానికి ముందుగానే 80 పోలారిస్ రాకెట్లును అమర్చిన అయిదు సబ్‌మెరీన్లను అట్లాంటిక్ కూటమికి అందజేయడానికి అమెరికా అంగీకరించిందని అట్లాంటిక్ కూటమి ప్రతినిధి నిన్న యిక్కడ ప్రకటించారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ మంత్రి మండలి సమావేశంలో అమెరికా విదేశాంగ మంత్రి క్రిస్టియన్ హెర్టర్ ప్రసంగిస్తూ పోలారిస్ రాకెట్లను అట్లాంటిక్ కూటమి సేనలకు సమకూర్చ గలమని ప్రకటించారు. నిన్ననే ఈ సమావేశం ప్రారంభ మయింది.

అయితే అమెరికా చేసిన ఈ నిర్ణయం తాత్కాలిక మయినది మాత్రమే. ఐసెన్‌హోవర్ ప్రభుత్వం త్వరలోనే సమాప్తం కానున్నందున అధికారయుతంగా పూర్తి నిర్ణయాన్ని తీసికొనడానికి వీలులేకుండా పోయింది. జనవరి 20 తరువాత కెన్నడీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ విషయమై స్పష్టమైన నిర్ణయాన్ని తీసికోగలరు.

ఏది ఏలా ఉన్నప్పటికీ 1963 సంవత్సరానికి ముందుగానే పోలారిస్ రాకెట్లు అమర్చిన సబ్‌మెరీన్లు అట్లాంటిక్ కూటమి సేనలకు అందజేయబడతాయనడంలో అనుమానం లేదు.

బ్రిటన్‌లో పోలారిస్ రాకెట్ స్థావరం

కామన్స్‌సభలో లేబర్ తీర్మానం ఓటమి

లండన్, డిసెంబర్ 17:—

బ్రిటన్‌లో పోలారిస్ రాకెట్ స్థావరాన్ని నెలకొల్పడానికి అమెరికాతో మాక్మిలన్ ప్రభుత్వం కుదుర్చుకొన్న ఒప్పందాన్ని నిరసిస్తూ లేబర్‌పార్టీ ప్రతిపాదించిన తీర్మానం కామన్సు సభలో వోడిపోయింది.

లేబర్‌పార్టీలోని అతివాద సభ్యుడు హెరాల్డ్ డేవిస్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాడు. బ్రిటన్ తనంతట తానే ఆయుధ విసర్జన చేయాలని విశ్వసిస్తున్న వారిలో డేవిస్ ఒకరు.

న్యూయార్క్‌లో విమానప్రమాదం

మరణించినవారిసంఖ్య 126 కు హెచ్చినదట

న్యూయార్క్, డిసెంబర్ 17:—

న్యూయార్క్‌లో రెండు విమానాలు ఢీకొనడం ఫలితంగా సంభవించిన ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య అందులో యిద్దరు శిశువులు కూడా వున్నారని తెలియడంతో 126 కు హెచ్చింది.

11 ఏళ్ల ప్రాయంగల చికాగోబాలుడు స్టీఫెన్ బాహ్ ఒక్కడే ఈ ప్రమాదంనుంచి బ్రతికి బయట పడ్డాడు. ఒక మంచు తుపాను ఫలితంగా రెండు విమానాలు న్యూయార్క్‌పై ఢీకొనడంలో అందులోని ప్రయాణీకులంతా మరణించడమే గాక అది బ్రూక్లిన్‌లో కూలినపోట పెక్కుమంది మరణించారని, ఒక చర్చి కొన్ని ఇళ్లున్నకూడా ధ్వంస మైనాయని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ

—: x :—

శ్రీ రామకృష్ణరాజు అధ్యక్షులుగా ఎన్నిక

హైదరాబాద్, డిసెంబర్ 17 :—

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ అధ్యక్షులుగా, శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ మద్రి చెన్నారెడ్డి తిరిగి ఈ ఏడాదికి ఎన్నికైనారు.

ఈ ఎన్నికలు నిన్న జరిగినాయి. కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు మేకా రంగయ్యప్పారావు, కె. వేణుగోపాలస్వామి, వి. ఆర్. కృష్ణ, బి. ఎన్. రెడ్డి, కె. వి. సుబ్బారావు, బందా కనకలింగేశ్వరరావు, వి. వరదరాజయ్యంగార్, నటరాజ రామకృష్ణ, పి. సూర్యచంద్రరావు, ఎమ్. ఆనందం గార్లు.

శ్రీ సుంకర కనకారావు అక్టింగ్ సంఘానికి సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ ఎం. ఆర్. అప్పారావుగార్లను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీనుంచి ఏరో 8 మందితో బాటుగా జనరల్ కౌన్సిల్‌కు కో—ఆప్ట్ చేసుకోబడ్డారు. మిగతా వారిపేర్లు: శ్రీయుతులు హనంగి శ్రీరాము అప్పారావు, ఎం. ఆనందం, కె. ఎల్. నరసింహారావు, మునిస్వామిచెట్టి, ఆర్. హెచ్. అమ్ముంబాపు, బి. కృష్ణమూర్తి, కె. వి. సుబ్బారావు, జి. వెంకటేశ్వర్లు గార్లు.

శ్రీ ఎర్రమిల్లి లక్ష్మీపతి మరణం

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ జనరల్ మేనేజరు

విజయవాడ, డిసెంబరు 17:—

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ ఎర్రమల్లి లక్ష్మీపతిగారు నిన్నరాత్రి హృద్రోగంవల్ల హఠాత్తుగా మరణించారు. నేటి సాయంత్రం అంత్యక్రియలు జరుపబడినవి.

శ్రీ ఎర్రమిల్లి లక్ష్మీపతిగారు స్కూలుటీచరుగా తన జీవితాన్ని ప్రారంభించి, ఆ తరువాత న్యాయవాదిపరీక్షలో ఉత్తీర్ణులై, రాజమండ్రిలో కొంతకాలంపాటు న్యాయవాదిగా పనిచేశారు. ఆ పిదప వారు ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీలో చేరారు. శ్రీ లక్ష్మీపతిగారికి ముగ్గురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

ఇథియోపియాలో తిరుగుబాటు దార్ల సంపూర్ణ పరాజయం

—: x :—

స్వదేశానికి చక్రవర్తి సెలాసీ పునరాగమనం : అడిస్ అబాబా నగరంలో ప్రశాంత పరిస్థితి

పారిస్, డిసెంబర్ 17—

ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాలో తిరుగుబాటు పూర్తిగా విఫలమయినదని, చక్రవర్తి హైలీ సెలాసీ స్వదేశాన్ని చేరుకున్నాడని ఇక్కడకు చేరిన వార్తల వల్ల తెలియుచున్నది.

ఇథియోపియాలోని ఎరిట్రియా రాజధాని అస్మారా నగరానికి చక్రవర్తి రానే ఆయనకు వేలాది ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు. అడిస్ అబాబా నగరానికి ఉత్తరదిశ 450 మైళ్ల దూరంలో అస్మారా నగరం ఉంది.

అడిస్ అబాబాలో తిరుగుబాటుదార్లు అందరు పూర్తిగా అణచివేయబడ్డారని, వీరిలో చాలమంది హతులు కావడమో, నిర్బంధించడమో జరిగిందని తెలుస్తున్నది. కొంతమంది ప్రభుత్వ సేనలనుండి తప్పించుకొని పలాయితులయ్యారు.

ప్రభుత్వ అనుకూల సేనలకు మేజర్ జనరల్ మెసిడ్ మెంగ్యాషా నాయకత్వం వహించి తిరుగుబాటుదార్లపై దాడి ప్రారంభించి, పూర్తిగా ఓడించారు. తిరుగుబాటు సేనలు పూర్తిగా విధ్వంసమయినవని, 'దేశద్రోహుల' కోసం సైన్యం దేశమంతటా గాలిస్తున్నదని మేజర్ జనరల్ మెసిడ్ మెంగ్యాషా రేడియోలో ప్రకటించాడు.

చక్రవర్తి హైలీ సెలాసీ బ్రెజిల్ పర్యటన రద్దు చేసుకొని హుటాహుటిగా స్వదేశానికి తిరిగివచ్చారు. ఖార్టోమ్ నగరంనుండిఎరిట్రియా రాజధాని అస్మారాకు చేరుకున్నారు. విమానం ఇంజన్లలో ఒకటి చెడిపోయినందున చక్రవర్తి ప్రయాణం కొంత ఆలస్యమయింది.

అస్మారా నగరానికి చక్రవర్తి రాకముందు, ఎరిట్రియాలో రాజ ప్రతినిధిగాఉన్న ఆయన అల్లుడు జనరల్ అబి అబేబీ ఒక ప్రకటనచేస్తూ రాజధాని అడిస్ అబాబాకు చక్రవర్తి ఏ క్షణంలోనైనా చేరుకోవచ్చని పేర్కొన్నారు. అస్మారా నగరం నుండి చక్రవర్తి వెంటనే పరివేలమంది సైనికులు బయలుదేరి రాజధాని నగరానికి పోగలరని విదేశాలలోని ఇథియోపియా రాయబార కార్యాలయాలకు సందేశాలను పంపారు.

అడిస్ అబాబాలో తిరుగుబాటుదార్లు నెలకొల్పిన ప్రభుత్వానికి అధినేతగా నియమించబడిన యువరాజా అసఫా వాసెన్ జాడ తెలియడంలేదు.

అడిస్ అబాబా నగరంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడిందని తిరుగుబాటుదార్లు పూర్తిగా పరాజయం పొందారని వాషింగ్టన్‌లోని ఇథియోపియా రాయబార కార్యాలయం ప్రకటించింది.

కాంగోలోని ఇథియోపియన్ సైనికదళం అడిస్ అబాబాలో నెలకొన్న కొత్త ప్రభుత్వాన్ని బలపరచగలదని లియోపాల్డ్‌విల్లీలోని ఇథియోపియా సేనాని సబూర్ ఆహదే ప్రకటించారు.

అడిస్ అబాబాలో నెలకొన్న గందరగోళ పరిస్థితి త్వరలోనే సమసిపోగలదని నైరోబియా విమానాశ్రయంలో ఆగినప్పుడు ఇథియోపియా చక్రవర్తి హైలీసెలాసీ ప్రకటించారు. రాజధానిలో మాత్రమే అల్లకల్లోల పరిస్థితి ఏర్పడిందని, కొందరు బాధ్యతా రహితమైన వ్యక్తులు ఇందుకు కారణమని చక్రవర్తి తన ప్రకటనలో వివరించారు.

అల్జీరియాను ఫ్రాన్సు వదలుకోదట

ఫ్రెంచి ప్రధాని ప్రకటన

పారిస్, డిసెంబరు 17:—

అల్జీరియా భూభాగాన్ని వదులుకోడానికి ఫ్రాన్సు ఎన్నటికీ అంగీకరించబోదని, ఇలాంటి పరిష్కార మార్గం ఫ్రాన్సుకు వినాశం తప్పదని ఫ్రెంచి ప్రధాని డిబ్రే నిన్న యిక్కడ ప్రకటించారు. ఫ్రెంచి పార్లమెంటులో ప్రసంగిస్తూ అల్జీరియాలో ఫ్రెంచి సైన్యం ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో ఫ్రాన్సు చేస్తున్న సహాయం వృధా అయితే, అక్కడ తీవ్ర సంక్షోభం ఏర్పడగలదని, దీని ఫలితంగా నియంతృత్వ ప్రభుత్వం నెలకొనగలదని ఫ్రెంచి ప్రధాని డిబ్రే హెచ్చరించారు.

అల్జీరియాలోని యూరోపియన్ల ప్రయోజనాలు సంరక్షించవలసి ఉంటుందని ఫ్రెంచి ప్రధాని అన్నారు. యుద్ధ విరమణకు ఇదివరలో తాము చేసిన ప్రతిపాదన ఇప్పటికీ చేస్తున్నామని ఆయన అన్నారు.

బొంబాయికేర్పు రేట్లు

బొంబాయి, డిసెంబరు 17:—

బొంబాయిలో శుక్రవారం రాత్రి 10 గంటలకు వున్న కేర్పు రేట్లు :—

టాటా స్టీల్ (ఆర్డి)	139.75
ఇండియన్ ఐరన్	23.16
సెంచరీ	451.00
నేషనల్ రేయాన్	476.00
ఓకో	292.00
హిందూ మోటార్	19.60
బాంబే బర్మా	558.00
స్టాండర్డు	1030.00
వోల్టాస్	263.00
వెండి :—	
పుష్యం	196.40
బంగారం :—	
పుష్యం	115.25
అపి విత్తులు మే	35.00
ప్రత్తి జరిల్లా ఏప్రిల్	608.00
ఆవనూనె మే	178.62
వేరుశనగ ఫిబ్రవరి	213.00

విద్యార్థుల కోర్కెలపై 20 వ తేదీని ఉత్తరువు

—: x :—

సిండికేట్ ఆమోదిస్తే జారీచేయనున్నట్లు వైస్-ఛాన్సలర్ తెలియచేశారని ప్రకటన

ఏలూరు, డిసెంబర్ 17—

రెండు పార్టులకు ఒకేసారి పరీక్షకు కూర్చొనటానికి పరీక్ష దరఖాస్తుల తుదిగడువు పొడిగించటానికి అనుమతించాలని సిండికేట్ సభ్యులకు సర్క్యులేషన్‌ద్వారా సిఫారసు చేయబడినదని, వారు అనుమతిస్తే ఈనెల 20వ తేదీని వుత్తర్వులు పంపబడగలవని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ తనకు తంతిద్వారా తెలియజేశారని ఏలూరు కళాశాలప్రిన్సిపాల్ నేడొక ప్రకటనలో వివరించారు.

ఈ ప్రకటనలో ఆయన యింకా ఈ క్రింది విధంగా తెలుపుతున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలలో జరుగుతున్న విద్యార్థుల సమ్మె విషయమై, వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియవలసిన ఆవశ్యకత కలదు.

1. మూడేండ్ల డిగ్రీకోర్సులో మొదటిపార్టులో ప్యాసు కానిదే రెండవపార్టు పరీక్షకు కూర్చొనరాదు అను నిబంధన మూడేండ్లక్రితమే ఎకడమిక్ కౌన్సిలులో తీర్మానించబడినది. కొత్తగా మూడేండ్ల డిగ్రీకోర్సు లో చేరిన విద్యార్థులందరు ఆప్రాతిపదికమీదనే కాలేజీలోచేర్చుకొనబడినారు.

2. నాకు తెలిసినంతవరకు విద్యార్థులనుండి గానీ, విద్యార్థి ప్రతినిధులనుండిగానీ డిసెంబరు మూడవ తేదీన యూనివర్సిటీ కాన్వొకేషను జరుగుటకు పూర్వము ఈ విషయమై అందోళనను ఏమియూ వ్యక్తపరచలేదు.

3. ఈ విషయమై యిప్పుడున్న నిబంధనలను సవరణచేస్తూ, (విద్యార్థుల కోర్కెల కనుకూలంగా) ఒక తీర్మానము ఎకడమిక్ కౌన్సిలులో ప్రవేశపెట్టబడినది. మొదటి పార్టులో తప్పిన విద్యార్థులు 3 వ సంవత్సరములో రెండవ పార్టును, కూడా శ్రద్ధగా చదువుటకు క్రమశిక్షణ పెంపొందుటకు అది తోడ్పడునను ఉద్దేశ్యముతో ఆ తీర్మానము ప్రవేశపెట్ట బడినది. ఈ విషయమై దర్యాప్తు చేయుటకు ఒక స్పెషల్ కమిటీ నియమింపబడునని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు చెప్పిరి. డిసెంబరు 2 వ తేదీని జరిగిన మీటింగులో ఈ విషయమై ఒక నిర్ణయమునకు వచ్చుట అంత అర్జంటుగా జరగవలసినదని భావింపబడలేదు.

4. 7—12—60 వ నోటీసు లేకనే కొన్ని కాలేజీలలోని విద్యార్థులు సమ్మె చేసిరి. విశ్వవిద్యాలయపు ఉపాధ్యక్షులకు తమ కోర్కెలను తెలియచేసిన తరువాత విద్యార్థుల కేంద్ర కార్యవర్గము సమ్మె చేయుటకు తీర్మానించెనని తెలియుచున్నది. విద్యార్థులు ఉపాధ్యక్షులను కలిసిన తేదీకి విద్యార్థులు సమ్మె నారంభించిన తేదీకీ, మధ్య తగినంత కాలవ్యవధి లేకపోవుటచే ఈ విషయమై తిరిగి సిండికేటులో ప్రతిపాదించుటకు వీలు లేకపోయినది.

5. పరిస్థితులను ఉపాధ్యక్షులకు తెలియజేసిన తర్వాత వారు యీక్రింది టెలిగ్రామును నాకు పంపినారు.

"రెండు పార్టులలోనూ పరీక్షలకు కూర్చుటకు అనుమతినిస్తూ, పరీక్ష గడువుతేదీ పొడిగిస్తూ, సిండికేటుకు రికమండు చేయుటమైనది. అది సర్క్యులేషనులో ఉన్నది. సిండికేటుసభ్యులంగీకరించిన 20 వ తారీఖున ఉత్తర్వులు జారీ చేయబడును. పరిస్థితులను పట్టి మీకు తోచిన విధముగా చర్య తీసుకొన వలసినది."

6. డిసెంబరు 16 వ తేదీ ఉపయుక్తమైన టెలిగ్రాములోని విషయములు విద్యార్థిప్రతినిధులకు తెలియచేయబడినవి. ఆ టెలిగ్రాములోని "రికమండు చేయబడ్డది" "అంగీకారము తెలియజేయబడిన వెంటనే ఉత్తర్వులు జారీచేయబడును" అను వాక్యముల అర్థమును విద్యార్థులకు విశదముగా చెప్పబడినది. సమ్మె నాపవలసినదిగా అధిపం 20 వ తారీఖు వరకైనా సమ్మె విరమింపచేయవలసినదిగా సలహా ఇవ్వబడినది. కానీ మా సలహానుతిరస్కరించి సమ్మెనారంభించినారు. (ఏజలు, బాధ్యతాయుతులైన విద్యార్థుల తల్లిదండ్రులు, ఇట్టి సమ్మెలవలన వచ్చు క్రమశిక్షణా భంగము విద్యాభ్యాసంగమునకు వచ్చు అంతరాయమును గుర్తించి, సమ్మె విరమింపచేయవలసినదిగా విద్యార్థులకు తెలియచేయవలసినదిగా కోరుచున్నాను.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 17:—

సన్నబియ్యం	63.00	నుండి	75.00
ముతకబియ్యం	46.00	నుండి	47.00
అక్కుళ్ళు	46.80	,,	51.00
నెం 19	48.00	,,	51.00
నెం 24	66.00	,,	67.00
కుసుమ	59.00	,,	59.50
కటేబర్	59.50	,,	60.00
డి. బి.	60.00	,,	61.00
యస్. కె. జి.	62.50	,,	65.00
గుత్తల్ (వ్యాపారంలేదు)			
గోధుమ ఎరుపు	43.00	,,	48.00
గోధుమ బన్సీ	65.00	,,	70.00
సజ్జలు	70.00	,,	75.00
జవార్ గుండు	44.00	నుండి	47.00
పెసలు	46.00	నుండి	47.00
పెసరపప్పు	60.00	నుండి	62.00
కందిపప్పు పెద్దది	64.00	నుండి	71.00
కందిపప్పు చిన్నది	53.50	నుండి	58.00
మినుములు	46.00	నుండి	49.50
మినపప్పు	62.00	నుండి	65.00
శనగలు	42.00	నుండి	47.50
శనగపప్పు	56.00	నుండి	57.00
బెల్లం	39.00	నుండి	47.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 17:—

బంగారం :	
ఓపెనింగ్	134.12
క్లోజింగ్	134.12
వెండి	
ఓపెనింగ్	226.00
క్లోజింగ్	226.00

కాంగోలో సమితికి విషమ పరిస్థితి

—: x :—

తమ సిబ్బందిని ఉపసంహరిస్తామని ఆఫ్రికా - ఆసియాదేశాల బెదిరింపు

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబర్ 16:—

కాంగోలో ప్రస్తుతం వున్న మిత్రరాజ్యసమితి సిబ్బంది 18 వేలమందినుంచి తమ ఆరువేలమంది సైనికులను, సాంకేతిక నిపుణులను ఉపసంహరించుకుంటామని ఆఫ్రికా - ఆసియా దేశాలు ఏడు బెదిరించడంతో అక్కడి మిత్రరాజ్యసమితి చర్యలు నేడు అత్యంత విషమపరిస్థితి నెదుర్కొంటునట్లు ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

అన్నింటినీ మించి అక్కడ యిథియోపియా దళానికి సేనాని, హెయిలీసెలాసీ చక్రవర్తి పట్ల భక్తి విశ్వాసాలు కలవాడు అయిన జెనరల్ మెంగాషా ఇయసాను, అపదలోనున్న చక్రవర్తి సహాయార్థం పోవడానికిగాను 2600 మంది యిథియోపియన్ సైనికులను ఉపసంహరించుకో గోరుతున్నానని ప్రకటించినట్లు, ఇది పెద్ద బెడదగా పరిణమించినట్లు తెలుస్తున్నది.

మాలి తన అంతరంగిక రాజకీయాల కారణంగా తన సైనికులు 600 మందిని ఒక మాసం క్రింవట ఉపసంహరించుకున్నది. లియోపాల్డ్‌విల్లీలో వున్న 20 మంది యునైటెడ్ స్టేట్స్ సైనికులు సాంకేతిక ప్రవీణులు రాబోయే కొద్దిరోజులలో బెల్‌గ్రాడ్‌కు వెళ్ళిపోనున్నారు.

పరిస్థితులు విషమిస్తే, గినియా, మొరాకో, యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్, ఇండొనేషియా, సింహళం, బర్మా, యుగోస్లావియాలవలెనే ఘనా కూడా తన రెండువేలమంది సైనికులను ఉపసంహరించుకొనవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ దేశాల ఉపసంహరణ బెదిరింపువల్ల సమితి అధికారుల ధృతి చెడటమేకాక, కాంగోలో సమితి తరఫున పనిచేస్తున్న నైతిక అధికారంకూడ బలహీనపడిందని పరిశీలకులు భావిస్తున్నారు.

వృద్ధవరుని మనసు మార్చిన వధువు

న్యూఢిల్లీ, డిసెంబరు 16:—

నిరక్షరాస్యురాలైన ఒక పెండ్లికూతురు తనను పెండ్లాడవచ్చిన ఒక ముసలివానిని తనను పెండ్లాడుట మంచిది కాదని నచ్చచెప్పి, అతనినే కాక రెండు పక్షాల మధ్యవర్తులను ఒప్పించిన ఉదంతం నిన్న యిక్కడ తెలియవచ్చింది.

ముసలివాడు ఆ పిల్లను పెండ్లాడడానికి తన బంధువులతో తరలి వచ్చాడు. కానీ తీరా ముహూర్తం వేళకు ఆ పిల్ల అతన్ని పెండ్లాడనని నిరాకరించటంతో పెళ్ళివారికీ, ఆడపెండ్లివారికీ కొట్లాట ప్రారంభమయింది. తగాదాఎంతకూతెల్లారకపోయేసరికి వధూవరుల నిద్దరినీ కూర్చుని ఒక నిర్ణయానికి రావలసినదిగా మధ్యవర్తులు సూచించారు. ముసలి పెండ్లికొడుకు చెప్పదానితో సంప్రదించి, "తనను పెండ్లాడటం మంచిదికాదని ఆ కన్య తనకు నచ్చచెప్పిందని" ప్రకటించడంతో సమస్య ప్రశాంతముగా పరిష్కారమయింది.

సంగ్రహ ప్రకటన

విజయవాడ రెండవ అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

Os 531/1960 2A 3582/1960.

Between

1. ది విజయవాడ రేటు పేయర్సు అసోసియేషను represented by its జనరల్ సెక్రటరీ గుంపెన హనుమంతరావు, 2. పెలిగేటి రామయ్య, 3. భాగవతుల రఘువెంద్రశాస్త్రి, 4. విస్సకోట రామన్నపంతులు, 5. శ్రీకాకోళపు రంగనాయకులు, 6. పలాది కుటుంబరావు, 7. చిలుకూరి సుబ్రహ్మణ్యం, 8. నిడుముక్కల శ్రీరామమూర్తి, 9. పుల్లి సుబ్బయ్య— వాదులు—పిటీషనర్లు.

The Plaintiffs are filing the suit in their individual capacity and on behalf of the Tax Payers of the Vijayawada Municipality who are numerous in number, under Order 1, Rule 8, C. P. C.

and

The Vijayawada Municipality Represented by its Commissioner and Special Officer:—

ప్రతివాది—రెస్పాండెంటు

ఈ నెంబరుదావాలో వాదులు తమ తరఫునను Rate Payers అందరి తరఫునను, IA 3582/60 ను C.P.C. Order 1, Rule 8 ప్రకారం representative capacity లో ప్రతివాది మునిసిపాలిటిపైన దావా దాఖలు చేయుటకు దాఖలు కాబడిన పిటీషను 20—12—60 తేదికి వాయిదా వేయబడినది. గనుక పదరు తేదీన పగలు 11 గంటలకు కోర్టు వారివిరుట హాజరై ఆక్షేపణలు గలవారుతెలుపుకొన వలెను.

విజయవాడ, 14—12—60. | మద్దాలి వెంకటేశ్వరశర్మ వాదులతరఫు అడ్వకేటు.

అట్లాస్

ఈ నాటి మేటి సైకిల్

అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,

సోనేపట్, (ఢిల్లీవద్ద)

రేడియో

సోమవారం, డిశంబరు 19
శక. 1882 మార్గశిర 28

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం 6—30 మంగళవాద్, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఘులామ్ మహ్మద్‌ఖాన్ : సారంగి, 7—30 మధుసూదన్‌భావే : ఖయాల్‌తోడి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ : రాగుకామోద్, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండి రిలే), 1—00 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్, 1—45 విరామసంగీతం, 1—50 తెలుగులో వార్తలు, 2—00 శాస్త్రీయ సంగీత్, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 హిందీలో కదంబ కార్యక్రమం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఘజల్, 7—30 కర్ణాటక సంగీత కచేరీ, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 అయ్యప్ప, సంగీత నాటిక (మద్రాస్‌నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వేణువు : నిలయ విద్వాంసుడు, 2—20 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఎస్. చిత్తరంజన్ : లలిత్ సంగీత్, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తెలుగులో వార్తలు, 7—15 హైదరాబాద్ ఎ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 బిస్మిల్ హుస్సేన్‌ఖాన్, 1—50 తెలుగులో వార్తలు, 3—30 శ్రోతలు కోరిన పాటలు, 4—15 వాతావరణ సూచన, సాయంత్రము 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 దాలివర్తి పిచ్చిహరి : నాదస్వరం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—30 అయ్యప్ప, సంగీత నాటిక (మద్రాస్‌నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం 6—55 మంగళగానం, 7—15 తమిళములో వార్తలు, 7—30 సుందరవల్లి శ్రీనివాసన్, 8—00 మధురగీతం, 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, 2—10 వాతావరణ సూచన, సాయంత్రం 5—30 ఆర్. రాజగోపాలన్, 7—15 తమిళమున వార్తలు, 7—50 వాద్య సంగీతం, 8—00 వి. రంగనాయకి, 8—30 వి. సుబ్రహ్మణ్యం, 9—00 కదంబం, 9—15 హిందీపాఠం, పి. జయరామన్, 9—30 శర్మాదేవి సుబ్రహ్మణ్యశాస్త్రి : వీణ, ఎస్. వెంకటరామన్ : వీణ, మద్రాస్ ఎ. కన్నన్ : మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 వాద్య గోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, మధ్యాహ్నం 1—00 కదంబం, 1—30 ఆంగ్లములో వార్తలు, 1—40 గీతమంజరి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధురగీతం, 2—10 వాతావరణ సూచన, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లమున వార్తలు, 6—05 మద్రాస్ ఎ వలె, 6—35 హరి అచ్యుతరామశాస్త్రి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 మాయామాళవ విశ్వనాథశాస్త్రి పాటలు : కేవళూర్ సుబ్రహ్మణ్య అయ్యర్, 7—50 'శ్రోతల పరిచయం', శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 రేడియో నాటక గీతాలు, 9—30 అయ్యప్ప శబరిమల దేవుడు అయ్యప్ప గాథను చిత్రించు సంగీత నాటిక, రచన : అయ్యగారి విశ్వేశ్వరరావు, సంగీతం : కె. ప్రకాశరావు, నిర్వహణ : శుభ, 10—30 ప్రసార సమాప్తి.



పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ కంపోకుల కృష్ణయ్య, హిందూపూర్	11—00
శ్రీ చిట్కూరి రాఘవులు, భద్రాచలం	10—00
శ్రీ పెన్నూరు లక్ష్మయ్య, వేటపాలెం	10—00
శ్రీయుతులు పువ్వుల మల్లిఖార్జునరావు అండ్ దంగేటి సుబ్బరాజు, అనకాపల్లి	10—00
శ్రీ గొర్రెట్ల గోపరాజు, మాచర్ల	10—00
శ్రీ మేడం వెంకట సుబ్బయ్య, మాచర్ల	10—00
మార్కెట్టు కూరగాయలసంఘం, బాపట్ల	6—00
శ్రీ యం. యస్. సత్యనారాయణ, సత్తెనపల్లి	5—00
శ్రీ పొగిరాజు సూర్యనారాయణరాజు దోసకాయల పల్లి	5—00
శ్రీ యం. నర్సయ్య, సిద్దిపేట	5—00
శ్రీ పి. వి. బ్రహ్మయ్య, సిద్దిపేట	5—00
శ్రీ బి. యల్. నారాయణరావు, సిద్దిపేట	5—00
శ్రీ యస్. ఆర్. దాడి, సిద్దిపేట	5—00
శ్రీ కుక్కల బాపమూర్తి, మాచర్ల	5—00
శ్రీ గొర్రెట్ల వెంకట్రామరాజు, మాచర్ల	5—00
శ్రీ కందుకూరి వెంకట రామకోటేశ్వరరావు, భద్రాచలం	5—00
శ్రీ కె. వి. కృష్ణారెడ్డి, మోదుగుంట	5—00

రూ 4—00 విరాళమిచ్చినవారు. నందిరాజు కోటేశ్వరరావు.
రూ 3—00 విరాళమిచ్చినవారు. యస్. రాజ్యలక్ష్మి అండ్ సన్సు.
రూ 2—00 విరాళమిచ్చినవారు. జి. వెంకటరెడ్డి, కాసుల దానయ్య, మూరేపల్లి నారయ్య, అలవాల నారాయణ, గొరు కొండయ్య.
రూ 1—00 విరాళమిచ్చినవారు.

తెల్ల సత్యనారాయణ, జి. నారాయణ, యం. చంద్రశేఖరం, టి. చంద్రం, మాధవరెడ్డి, లక్ష్మారెడ్డి, యస్. శంకర్, యం. మాధవరావు, యం. ఎ. రహీమ్, వేముల రామచంద్రయ్య, వేముల వెంకట్రామయ్య, కాటమూరు వెంకట్రామిరెడ్డి, వడ్లమూడి వెంకట రామారావు, జంగా సీతారామరెడ్డి, పి. వి. సుబ్బారావు, చందనాల తాతయ్య, సంకా వెంకయ్య, అలవాల శ్రీరాములు, వై. వెంకయ్య, వాడా సత్యనారాయణ 2—15, సి. హెచ్. సూర్యనారాయణ 2—01, పి. వి. సుబ్బారావు 1—01, క. భూగయ్య 1—02, వి. సూర్యనారాయణ 1—03, డి. సీతారామమూర్తి 1—04, డిప్ సుజాన్ 2—50, తల్లంగు నాధరావు 1—50, ఖదాను ఆనంతయ్య 1—05.

నిన్నటివరకు వసూలయినది

మొత్తం	1,30,173—02
వెరశి	1,30,339—38

ఆంధ్రప్రభ భద్రాద్రి రామాలయ నిధి విరాళాల వివరములు సోమవారం ప్రభలో ప్రకటించబడవు. తిరిగి మంగళవారం ప్రకటించబడును.
— ఎడిటర్.

చిత్రమైన సొరచేప

(మన విలేఖరి)

కాకినాడ, డిసెంబరు 16—
కాకినాడకు ఆగ్నేయభాగంలో సముద్రంలో ఇటీవల ఒక ఇరవై అడుగుల పొడవుగలసొరచేపను పట్టుకున్నారు. కాకినాడ తీరానకింతవరకు ఇంత పెద్ద చేప దొరక లేదంటున్నారు. ఈ చేప వెడల్పు 8 అడుగుల 3 అంగుళాలు, బరువు 3044వీసములువుంది. దానిలో 352వీసముల లివర్‌వుంది. దానివల్ల 160 వీసముల నూనెవచ్చింది. మొత్తం ఈ చేపవల్ల రు. 329.60లు ఆదాయం వచ్చింది.

ఇనాం గ్రామాల పరిగణన సమస్య

రాష్ట్ర రైతుల మహాసభ సూచనలు

నెల్లూరు, డిశెంబర్ 14:—
ఇనాం గ్రామాలలోని శివార్లు ఖండ్రిగలు, అను పదములను తీసివేసి అన్నిరకాల ఖండ్రిగలు, శివార్లు, మజరాలను ఎస్టేట్లుగా పరిగణిస్తూ, మద్రాసు ఎస్టేటు లాండు రద్దు చట్టంలోని అందుకు సంబంధించిన సెక్షనును సవరిస్తూ బిల్లును తీసుకుని రావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ యిక్కడ పురమందిరంలో జరిగిన ఆంధ్రరాష్ట్ర యినాం రైతుల మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

రాష్ట్ర ఇనాంరైతుమహాసభకు శ్రీమేనకూరు గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. 11న ఇక్కడ జరిగింది. రాష్ట్ర ఇనాం రైతు సంఘాధ్యక్షుడు శ్రీ ఆరెకపూడి రామనాథంగారు మహాసభకు ప్రారంభోత్సవం గావించారు.

"1956 వ సంవత్సరములో ఆంధ్ర ఇనాముల రద్దు చట్టాన్ని ప్రభుత్వం చేసింది. ఆ చట్టం ప్రకారం ఎస్టేట్లుగాని, యితర ఇనాముల రద్దు విధిని క్రమ్మరిగా వాటిని మార్పు టకు యీ చట్టం పుట్టింది. ఈ చట్టం అమలులో అనేకులకు అనేకవిధముల యిబ్బందులు నష్టములు కలుగుచున్నవి.

గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో ఖండ్రిక శివార్లుగా వున్న భూములు 1802 వ సంవత్సరము నుండి ఆ భూమి దారుల కుటుంబ స్వాధీనములో ఉంటూవున్నవి. ఆ భూముల మరమ్మత్తు వారే స్వంతఖర్చుతో చేసుకొను చున్నారు. భూములను పంపకం చేసుకొనుచున్నారు. వారసత్వేనా వారికుటుంబీకులకే సంక్రమించును వున్నవి. వారిపై పూర్వం క్విట్‌రెంట్ వగైరాలకు యిప్పటి రేట్ల ప్రకారం పూర్తి శిస్తును వారే చెల్లించుకొనుచూ ఉన్నారు. అనాదినుండి ఈ భూములపై న హక్కు బహుజను పూర్తిగా వారలే అనుభవిస్తూ ఉన్నారు.

తరతరాలనుండి అనుభవించుచున్న హక్కులను నర్వీస్‌దార్లు 1956 వ సంవత్సరం చట్టం వలన కోలుపోవుచున్నారు. ప్రభుత్వం వెంటనే యీ విషయములో జోక్యం కల్పించుకుని, రైత్వారీపట్టాలు సర్వీసుదార్లకే వెంటనే వచ్చునట్లు తగు యేర్పాట్లు చేయవలసి యున్నది.

దేవాదాయ, ధర్మాదాయ ఇనాం భూముల విషయంలో కూడా ప్రభుత్వం పట్టుదలతో న్యాయదృష్టితో వ్యవహరించవలసి యున్నది.

ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ రావిపాటి మహానంద ప్రతినిధులకు స్వాగతమిస్తూ, ఇనాం రైతుల కష్టాలను వివరిస్తూ, ఇనాం రైతుల కష్టాల నివారణకు యీ మహాసభ తుది ప్రయత్నమని పేర్కొంటూ వెంటనే మద్రాసు ఎస్టేటుల్యాండు రద్దుచట్టాన్ని సవరించి ఇనాం రైతులకు ప్రభుత్వం సహాయపడకపోతే ఇనాం రైతుల రక్షణ సమస్య 1962 లో ఒక ఎన్నికల సమస్య కాగలదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ మహాసభ జయప్రదం కావాలని కోరుతూ, కేంద్రమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఆచార్య రంగా, ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారలు పంపిన సందేశాలను శ్రీ రావిపాటి మహానంద సభలో చదివారు.

పిమ్మట సభాధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ, యినాం రైతుల కష్టాలపట్ల సానుభూతి ప్రకటించారు. లక్షలాది ఇనాంరైతుల కుటుంబాలను కాపాడటం ప్రభుత్వ ధర్మమని చెప్తూ, ఇనాం రైతుల యిబ్బందులను అన్నింటినీ తీర్చగలవిధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పల్లెటూరిస్త్రీ అయిన శ్రీమతి మునగాల పెంచలమ్మ ఇనాం రైతులు పడుతున్న బాధలను వివరించారు.

తర్వాత మహాసభలో ప్రవేశపెట్టబడిన తీర్మానాలపై చర్చజరిగింది. ఆచర్చలలో శ్రీయుతులు ఆరెకపూడి రామనాథం చౌదరి, రావిపాటి మహానంద, చెరుకూరు రామిరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఇనాం రైతు సంఘం

ఈ దిగువవారిని ఆంధ్రరాష్ట్ర ఇనాం రైతు సంఘమునకు ఎన్నుకోవడ మయినది.

అధ్యక్షులు : ఆరెకపూడి రామనాథం చౌదరి, ఉపాధ్యక్షులు : శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, చీకటి పరశురామానాయుడు, ప్రధాన కార్యదర్శి: రావిపాటి మహానంద, కార్యదర్శులు : బస్వారెడ్డి శంకరయ్య, చెరుకూరు రామిరెడ్డి, సభ్యులు : త్రిపురాన రాఘవదాసు, అనం సంజీవరెడ్డి, పాదిలేటి వెంకటస్వామి, చీసెట్టి అప్పారావు, చేగిరెడ్డి బాలిరెడ్డి, కాకాని వెంకటరత్నం, గొతు లచ్చన్న, రాజగోపాలనాయుడు, మద్దూరు సుబ్బారెడ్డి, కొసరాజు రామదాసు, గిద్దలూరు శంకరయ్య గారలు.

ఇంకా ఐదుగురిని కో ఆప్ట్ చేసుకొనుటకు కార్యవర్గ సభ్యులకు అధికార మిచ్చారు.

మిగతా తీర్మానాలు

కీ. శే. నెల్లూరు వెంకట్రామానాయుడు, కళా వెంకట్రావుగార్ల మరణాలకు సానుభూతి తెలిపారు.

నెల్లూరు జిల్లాలో వరదబాధితుల ఆదుకొనుటకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేక గ్రాంటు యిచ్చి సహాయాలు కల్పించవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

సభ తీర్మానాలదృష్ట్యా మెమోరాండం తయారుచేసి ప్రభుత్వంవద్దకు రాయబారంవెళ్లుటకు యీ క్రిందివారితో ఒకకమిటీ ఎన్నుకున్నారు: ఆరెకపూడి రామనాథం చౌదరి, మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, నల్లూరు దశరధరామయ్య, కొసరాజు రామదాసు, చెరుకూరు రామిరెడ్డి, గిద్దలూరు శంకరయ్య, గానుగపెంట పిచ్చయ్య, బూడిద మస్తానయ్య, నున్నా వెంకట కృష్ణయ్య, రావిపాటి మహానంద చౌదరిగార్లు.

మద్రాసు ఎస్టేటు ల్యాండు ఆక్టు సెక్షను 3 (2) డి. ని. సవరించి, లోగడ యివ్వబడిన తీర్పుల పునర్విచారణకు కూడా తగు ఏర్పాట్లు గావించి, యినాం రైతుల హక్కు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

నౌకరీ యినాందార్ల హక్కులను కాపాడుటకు తగు ఏర్పాట్లను చేయ ప్రభుత్వమును కోరారు.

ఎట్టి పరిస్థితులలోనూ దేవాదాయ ధర్మాదాయ భూముల కౌలుదారీచట్టంనుండి మినహాయించవలదని కోరారు.

ఒకసారి ఎస్టేటుకాదని నిర్ణయమైనతర్వాత కొనుగోలు చేసుకొన్న పశువులబీళ్లకు కూడ కొనుకోలు దరిమిలా ఎస్టేటుగా నిర్ణయమైనను పట్టాలు పొందుటకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్టేట్లుగా నిర్ణయింపబడని ఇనాంగ్రామాలు, ఖండ్రికలు, మజరాలు, శివార్లలో వున్న అన్ని చెరువులను వెంటనే ప్రభుత్వం మరమ్మత్తులు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ పనివారల కోర్కెలదినం

హైదరాబాదు, డిశంబరు 16:—
ఉస్మానియా విశ్వ విద్యాలయ పనివారలు డిశంబరు 20న కోర్కెలదినం జరపాలని నిశ్చయించారు. పేకమిటీ సిఫారసులు అమలు జరపడంలో విశ్వవిద్యాలయ అధికార్లు చేస్తున్న అనవసర ఆలస్యమునకు నిరసనగా ఈ నిరసనదినం జరపాలని బుధవారంనాడు జరిగిన సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. శ్రీ జి. వెంకటస్వామి, ఎం. ఎల్. ఏ. అధ్యక్షత వహించారు. శ్రీ కె. రాజమల్లు, ఎం. ఎల్. ఏ. ప్రసంగించారు.

రాజభవనం వార్తలు

హైద్రాబాదు, డిశంబరు 16:—
ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమ్‌సేన్ సచార్ గార్కి జాతీయ పొదుపు ఉద్యమ కేంద్ర సలహా సంఘ సభ్యుడు శ్రీ బి. దశరథరామిరెడ్డిగారు సందర్శించారు.

సాయంత్రం గవర్నరు దంపతులు నవాబు మన్సబ్‌జంగ్, ఆయన కుమార్తెలకు స్వాగతం చెప్పారు.

ప్రత్తిపరిశోధనా కేంద్రం

గుడివాడలో నెలకొల్పాలని విజ్ఞప్తి

(మన విలేఖరి)

గుడివాడ, డిసెంబరు 15:—
కృష్ణాజిల్లాలో ఏగాణి భూములలో వరిపైరు తర్వాత ప్రత్తి వేయు రైతుల సమావేశం శ్రీ చలసాని నాగభూషణం అధ్యక్షతను ఇటీవల జరిగింది. దాదాపు 25 గ్రామాలనుండి రైతులు పాల్గొన్నారు.

సహకార పద్ధతిని జిన్నింగు యంత్రం ఏర్పాటు చేయాలనీ ప్రత్తి పరిశోధక కేంద్రాన్ని గుడివాడలో నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీ చలసాని నాగభూషణం అధ్యక్షులుగా, శ్రీ కలసు విశ్వనాథరెడ్డి, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ పద్దె కోటప్పాద్రి, శ్రీ రావెళ్ల హనుమంతరావు సభ్యులతో ఉత్పత్తిదారుల సంఘం ఎన్నుకున్నారు.

కాకినాడ, డిశంబరు 15:—
కవికోకిల, కవితావిశారద, బిరుదాంకితులైన జ్ఞానానందకవి (మాస్టారు హైస్కూలు, ఆంధ్ర పండితులు) గార్కి, కాకినాడలో డిశంబరు మూడవ వారంలో సన్మానం చేయుటకు ప్రౌఢభారతి సదనంవారు ఏర్పాట్లు చేస్తున్నారు.

నావిక, వైమానికుల పట్టప్రదానోత్సవం

కవాతులో ఎయిర్‌వైస్ మార్షల్ వందనస్వీకారం

హైదరాబాదు, డిశంబరు 16:—
వైమానికుల, నావికుల పట్టప్రదాన మహోత్సవ సందర్భంలో జరిగిన సైనిక కవాతులో ఎయిర్‌వైస్ మార్షల్ పింటో నిన్న బేగంపేట విమానాశ్రయంలో సైనిక వందనం స్వీకరించి కవాతు పరీక్షించారు.

గ్రూప్‌కెప్టెన్ అతీఫ్ నివేదిక చదివారు. పట్టభద్రులైన నావికులు, వైమానికులు అన్ని అంశాలలోను అభివృద్ధి పొందుతున్నారని చెప్పారు.

అతినమ్మకము, అతిధైర్యము, పనికిరాదని శ్రీ పింటో కొత్త ఉద్యోగులను హెచ్చరించారు. అతినమ్మకం చాలా ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. అతి జాగరూకతతో మెలగాలని నొక్కి వక్కాణించారు. దేశాన్ని రక్షించవలసిన బాధ్యత వారికి కలదన్నారు.

కవాతు అనంతరం అతిథులకు విందు ఏర్పాటు చేశారు.

శ్రీ అవసరాల రామారావు

హైద్రాబాద్, డిశంబరు 16:—
అఖిల భారతీయ జనసంఘ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ అవసరాల రామారావు రాజమండ్రి నుండి 24 వ లక్నోకు బయలుదేరుతారు. వారి వెంట ఆంధ్రప్రదేశ్ జనసంఘ కార్యదర్శి శ్రీ గోపాల్‌రావ్ ఠాకూర్ ఉంటారు. 26 వ లక్నోలో స్వాగత సభ ఏర్పాటు చేస్తున్నారు.

అఖిలభారత జనసంఘ సభలు అక్కడ డిసెంబర్ 30,31 తేదీలలోనూ జనవరిఒకటినా జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్‌నుండి 200 మందికి పైగా ప్రతినిధులు లక్నోకు వెడతారనుకొంటున్నారని రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి వ్రాస్తున్నారు.

శ్రీ అల్లూరి పర్యటన కార్యక్రమం

హైద్రాబాదు, డిశంబరు 16:—
నిర్మాణ కార్యక్రమాల మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు డిశంబరు 17 వ బయలుదేరి కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో పర్యటించి 30 వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

నాకాన్స్

పుట్టుకనుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగా 30 సం.ల పరిశోధనా ఫలితముగా అభ్యపరచుకొనబడి, పరమహంస క్రియలకు మూలికలతో తయారైన ఆయుర్వేదపుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింప జేయుటయేగాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ.సీసా రు 3—75 పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడికల్ హాల్,

విజయవాడ—2.

టెండరు ప్రకటన

విశాఖపట్నంలోని కింగు జార్జి ఆసుపత్రికి 1961 ఏప్రిల్ 1 వ తేదీ లగాయతు 1962 మార్చి 31 వ తేదీవరకు ఆహార పదార్థాలన్నా, అనుపత్రికి అవసరమైన ఇతర వస్తువులను సరఫరా చేయుటకు, సీలువేసిన టెండర్లు రెండు ప్రతులలో కావలెను. టెండర్లను 1961 జనవరి 2వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటల వరకు విశాఖపట్నం —2 లోని కింగుజార్జి ఆసుపత్రి సూపరింటెండెంటుకు దాఖలు చేయాలి.

ఆసుపత్రికి కావలసిన వస్తువులు, ఆహార పదార్థాల షెడ్యూలు వివిధ వర్గాల క్రింద విభజింపబడినవి. టెండరు షరతుల ప్రతులనూ, అవసరమైన వస్తువుల షెడ్యూలునూ, రెండు టెండరు ఫారములను యీ ఆసుపత్రి సూపరింటెండెంటు వద్దనుంచి ప్రతివర్గానికీ రు. 2 చొప్పున చెల్లించి పొందవచ్చును. ఫీజును వేరు వేరు చలానులకు, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో దేనిలోనైనాగానీ, ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలోగాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖాతాకు, "XXVII —మెడికల్ జి. మిసెల్లేనియస్" అనే పద్దుక్రింద జమకట్టి, అసుపత్రిలో చలానుల దాఖలుచేసి దరఖాస్తుఫారాలు పొందాలి. ప్రతి టెండరుఫారం పెట్టుకు నాలుగు నయాపైసల చొప్పున అసుపత్రి కార్యాలయంలో ఫారములను నగ్దుయిచ్చేయుటకు పూర్వం అమ్మకం పన్ను క్రింద రొక్కం తీసుకోబడుతుంది.

ప్రతి టెండరుతోపాటు, 1960 అక్టోబరు 1 వ తేదీన లేదా ఆతరువాత పొందిన సాల్వెన్సీ సర్టిఫికెట్టును జతపరచాలి. ఈ సర్టిఫికెట్టుపై తహశీల్దారు సంతకం ఉండాలి. ఎవరైనా గెజిటెడ్ అధికారి ధ్రువపరచిన యిన్‌కమ్‌సర్టిఫికేటు ప్రతిని కూడా జతపరచవచ్చు. నిర్ణీత ఫారములలో ఆదాయపు పన్ను వెరిఫికేషను సర్టిఫికేటు అమ్మకంపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లనుకూడా టెండరుతో జోడించాలి.

డా. వి. ఎస్. రఘునాథన్, ఎం. డి.
సూపరింటెండెంటు, కింగ్ జార్జి ఆసుపత్రి, విశాఖపట్నం.

టెండరు నోటీసు

1961 ఏప్రిలు 1 వ తేదీనుండి 1962 మార్చి 31 వ తేదీవరకు ఆహారపదార్థములు, యితర ఆసుపత్రి సామానులు సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు 1961 జనవరి 2 వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండు గంటలవరకు శ్రీకాకుళం జిల్లాలో యీ దిగువ సుదహరించిన వైద్య సంస్థల మెడికల్ ఆఫీసర్లచే స్వీకరించబడును.

1. ప్రభుత్వ జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రి, శ్రీకాకుళం
2. ప్రభుత్వ ఆసుపత్రి పార్వతీపురం
3. „ టెక్కలి
4. „ పాలకొండ
5. „ శీరంపేట
6. „ బొబ్బిలి
7. „ సోంపేట
8. „ చీపురుపల్లి
9. „ సాలూరు
10. „ వైద్యశాల నరసన్నపేట
11. „ వైద్యశాల ఇచ్ఛాపురం
12. „ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం బుడితి, ఆమదాలవలసబ్లాకు
13. „ „ శ్రీకూర్మం, గారబ్లాకు
14. „ „ కవిటి, ఇచ్ఛాపురం

వైద్య సంస్థలలో కావలసిన వస్తువులు యీ దిగువ విధంగా 8 విభాగములుగా చేయబడినవి.

(1) ఆహారపదార్థములు, నూనెలు, (2)పాలు, పెరుగు, వెన్న, (3) రొట్టె బన్, బిస్కట్లు, (4) మాంసము, గ్రుడ్లు, కోళ్లు, చేపలు వగైరా, (5) పండ్లు, (6) కూరగాయలు, (7) మంచు గడ్డ, ఎయిరేటెడ్ వాటరు, (8) బొగ్గు, వంటచెరకు.

ముద్రించిన టెండరు నకళులు, ప్రతి ఆసుపత్రికి కావలసినవస్తువుల షెడ్యూలు, టెండరు ఫారములు ఆయా సంస్థల మెడికల్ ఆఫీసర్ల వద్ద నుండి సెట్టు 1 కి (విభాగం 1 కి) రూ 2 ల చొప్పున చెల్లించి పొందవచ్చును. రూ 2 ల ఫీజ ప్రతి విభాగంకు విడివిడి చలానులలో స్టేటు బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలు, లేక యే ప్రభుత్వ ట్రెజరీలో నైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర "XXVII మెడికల్ మిసిలేనియస్" అనే పద్దుక్రింద జమకట్టి సదరు చలానుఆసుపత్రిలో యిచ్చి టెండరు ఫారములు వగైరా పొందవలెను. అమ్మిన ప్రతి టెండరు సెట్టుకు నాలుగు నయాపైసలు అమ్మకపు పన్నుక్రింద టెండరు ఫారములు యిస్తున్న కార్యాలయములోనే నగదు రూపములో వసూలు చేయబడును.

ప్రతి టెండరుతోపాటు 1—10—1960 న గాని తదుపరిగాని తహసీల్దారుచే సంతకము చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికెట్ గాని, సదరు కాపీ ఒక గెజిటెడు ఆఫీసరుచే సర్టిఫై చేయించిగాని మరియు నిర్ణీత ఫారములలో ఆదాయంపన్ను సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లున్నూ జతపర్చవలెను.

ఏ పరిస్థితులలోను ఆదాయంపన్ను, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లు టెండరు దాఖలు చేసిన తేదీలగాయతు 15 రోజులు మించకుండా అందునటుల పంపవలెను. ఇది జరుగని యెడల సదరు టెండరు పరిశీలించ బడదు. రేట్లు దశాంశ నాణెములలోనే వేయవలెను.

(సం.) డా॥ యస్. పి. దేవదాసు,
జిల్లా వైద్య శాఖాధికారి, శ్రీకాకుళం.

రెడ్డి అండ్ కో. (స్థాపితము 1920)
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం
బొల్లి, మేహవాడ, చర్మ,సుఖ,వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
కేటలాగుసలహా ఉచితం
శ్రీకృష్ణాయుర్వేద ఔషధములు

హార్టి కల్చరల్ డయరీ 1961

తోటపనుల సంబంధించి ఇందులో సలహా సర్వ సమాచారం తెలియజేయబడింది. ఇండియా లోను విదేశాలలోను సర్వత్రా శ్లాఘించబడింది.
కాపీ ధర — రు. 1—50 న. పై.
వి. పి. పి. ద్వారా కాపీ రు. 2—25 న. పై.

వివరములకు :
ఆనరరీ సెక్రటరీ, అగ్రి-హార్టికల్చరల్ సొసైటీ, (గవర్నమెంటు హార్టికల్చరిస్టు ఆఫీసు) హైదర్‌గూడ — హైదరాబాద్ — డి. సి.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

యలమంచిలి పంచాయితీ
(విశాఖ జిల్లా)

యలమంచిలి పంచాయితీ యేరియాలో సిమ్మెంటురోడ్లు వేయుట, కాలువలు కట్టుట మొదలగు 16 పనులు చేయుటకుగాను తే 28—12—60 దీ బుధవారం మధ్యాహ్నం 3 గం.వరకు సీలువేసిన టెండర్లు, పంచాయితీ కార్యనిర్వాహకాధికారిచే తీసికొనబడును. టెండరు షరతులు, ఇతర పూర్తి వివరములు, ఆఫీసు పనివేయు వేళలలో తెలిసికొనవచ్చును. పనుల ఎస్టిమేటు మొత్తం రు. 17915. ధరావత్తు మొత్తం రు. 920.

పి. అప్పారావు, బి.కాం., ఆర్. ఈ. ఓ.
కార్యనిర్వాహకాధికారి.

టెండరు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

దిగువ పనికి ఇదివరకే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే టెండర్లు కోరబడిన సందర్భంలో టెండరులు తీసుకొను కడపటి తేదీ 7—1—61 సా. 4 గం. వరకు పొడిగించబడింది. మిగతా వివరములు దేవస్థానం సివిల్ యింజనీరునుండి పొందవచ్చును.

1. తిరుపతి ఎస్. వి. డైరీ ఫారములోని 200 కే. వి. ఏ. ట్రాన్సుఫార్మర్ సబ్‌స్టేషను నిర్మాణం.

ఎస్టిమేటు మొత్తం రు. 27,000.
ధరావతుసొమ్ము డిపాజిట్టు రు. 1350.
పూర్తిచేయు గడువు 2 నెలలు.
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 5.

ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఉబ్బసం మందు

రిజిష్టర్డు చిత్రకూట కొండ మహాత్మ 1—1—61 పూర్ణిమనాడు పాలహాయిలు క్షీరం)తో తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, ఊపిరాడకపోవుట, మొదలైనవి నివారణ మగును. జాబులు యింగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O. Chitrakot, U.P.

ప్రకటన

బాపట్ల గ్రామకాపురస్తుడు ఆదెళ్ల ఆదినారాయణ కుమార్డు శ్రీరాములు, నాకెన్నాయింటు యగు సీతామహాలక్ష్మమ్మ భర్తయనిన్నీ, సదరు శ్రీరాములు కొంతకాలంనించి త్రాగుడు వగైరా దురలవాట్లకులోనై తన భార్యా పిల్లలను హింసించుచూ వార్ని, పోషించుటలేదనిన్నీ, తన భార్యకు మనోవర్తిన్నీ, తన పిల్లలకు ఆస్తిన్నీ లేకుండా చేయవలెననే దుష్టతలంపుతో వుండి, మైనరు పిల్లల తాలూకు ఆస్తినికూడా అన్యాక్రాంతంచేసే అపహరింప సాహసిస్తున్నాడనిన్నీ, యెట్టి అన్యాక్రాంతములుకానీ, బాకీలు కానీ, చేయుటకు శ్రీరాములుకు హక్కు లేదనిన్నీ, అవి చేసినా చెల్లవనిన్నీ నా క్లయింటు ఆదెళ్లసీతామహాలక్ష్మమ్మ సంజాయిషీమీద తెలియపర్చడమైనది. జి. వి. జ్వాలానరసింహశాస్త్రి, అడ్వకేటు, బాపట్ల.

బాధాకరమును హేయకరము అగు తామర ఇతర చర్మ వ్యాధులను పోగొట్టుకొండి లేకుంటే అవి పోకపోవచ్చును

తామర, తెల్ల-దురదలు, పేనకొరుకుడు వంటివి అంటువ్యాధులు. దుస్తులలో ఇతరులకు కూడా వ్యాపించును. అమృతాంజన్ లిమిటెడ్ వారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంటు ఉపయోగించి ఈ చర్మవ్యాధులను శీఘ్రముగా నివారించుకొనండి. అమృతాంజన్ లిమిటెడ్‌వారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంటు ఇంట్లో ఎల్లప్పుడూ ఉంచుకోండి.

అమృతాంజనము లిమిటెడ్ వారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్
అమృతాంజన్ లిమిటెడ్
19/16, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1; కలకత్తా-1; న్యూ ఢిల్లీ

మెట్టూరు
సూటింగులు • లాంగ్‌క్లాత్

ప్రశాంతము - హాయి



జోషినా
పేరొందిన యునానీ ప్రక్రియ జోషండా సారము
మీ జలుబును పోగొట్టుటకే జోషినా పెంపే కనిపెట్టబడెను. ఊపిరితిత్తుల వ్యాధులకు కలిగిన ఆటంకములను తొలగించి తేలిక చేయును.
ఒక సీసా సిద్ధంగా ఉంచుకోండి.
ఢిల్లీ - కాన్పూరు - పాట్నా

చిట్ టెండరు నోటీసు

సీలు వేయబడిన టెండర్లను స్పెషల్ బిల్డింగ్సు డివిజను యెగ్జిక్యూటివు యింజనీరు వారిచే విశాఖపట్నం—4లోని వారి ఆఫీసులో ది. 17—1—61 తేది సాయంత్రం 3 గంటలవరకు యీదిగువ నుదహరించిన పనులకు తీసికొనబడును.

పనియొక్క పేరు	ధరావత్తు సొమ్ము
(1) విశాఖపట్నం పోలిటెక్నిక్కు తాలూకు యెలక్ట్రికల్ ల్యాబొరేటరీ బిల్డింగు భూఅంతస్థుపైన మొదటి అంతస్తు నిర్మించుట.	రూ. 3125
(2) విశాఖపట్నంలో పోలిటెక్నిక్కుకు కేటాయించబడిన నౌకా నిర్మాణ పరిశ్రమలో అర్పిదు పొందు స్టూడెంట్ వైజర్లకు భవనము నిర్మించుటకు.	1400
కంట్రాక్టు ఫారము— క—1	(అంప్పం గుత్తపని)
పనిపూర్తి చేయు కాలపరిమితి	6 (ఆరు) మాసములు.
టెండరు ఫారములు డివిజను ఆఫీసులో అమ్మబడు కాలము.	21—12—60 లగాయతు 5—1—61 వరకు.
టెండరు ఫారములు ప్లానులు ఒక సెట్టుకు (అమ్మకపు పన్నుతో సహా) ఖరీదు వానను కావలెను.	రు. 5—10 న.పై.

(సం.) బి. వెంకటనారాయణ.
సూపరింటెండింగు యింజనీరు, వాల్తేరు సర్కిలు, విశాఖపట్టణం—2.

వివిధ వ్యాసానుబంధం

ఆధివ్యాధులకు చికిత్సా కేంద్రం
శ్రీ సిద్ధేశ్వరీ పీఠం

రచన: శ్రీ బి. సత్యనారాయణ

శ్రీ సిద్ధేశ్వరీ పీఠము మద్రాసు రాష్ట్రములో తిరునల్వేలిజిల్లా కుర్తాళం పట్టణమున నున్నది దక్షిణదేశమందు గల యేకైక ఆంధ్ర పీఠము బౌద్ధ, జైన, చార్వాకాది మత సిద్ధాంతముల ఖండించి వేదమతమును పునరుద్ధరించుటకై ఆదిశంకరులు శృంగేరి, ద్వారక, బదరి, పూరీ పీఠములను స్థాపించిన విధముననే, పాశ్చాత్య నాగరికతా వ్యామోహమున బడి హిందువులు కేవలము ఐహిక భోగములకును, అధికార వాంఛలకును లోనై ఆస్తికత్వము కోల్పోయి అధోగతిపాలగుచుండుట గమనించి, 19 వ శతాబ్దాంతమున ఆంధ్రదేశము నుండి మహాయోగి పుంగవులును, దివ్యజ్ఞానసంపన్నులునగు శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య జగద్గురు శ్రీ శివచిదానందసరస్వతీ స్వాములవారు ఆసేతు హిమాచల పర్యంతము పర్యటించి తుదకీ పవిత్ర స్థలమందు తమ సంకల్పసిద్ధి కొరకు, అనగా లోకకల్యాణమునకై తమ తపఃప్రభావమున 1916వ సంవత్సరములో ఈ పీఠమును స్థాపించిరి.

వీరి యిష్టదైవతము శ్రీరాజరాజేశ్వరీదేవి తమ సంకల్పమును సిద్ధింపజేయుటచేత దీనికి



శ్రీ జగద్గురు త్రివిక్రమ రామానంద భారతీ స్వామిగళ్, ప్రస్తుత పీఠాధిపతులు, కుర్తాళం

'సిద్ధేశ్వరీ' పీఠ నామకరణము చేసిరి. శ్రీవారు నియమముగా మౌనవ్రతము వహించుటచేత వీరికి మౌనస్వామి యనుపేరు సార్థకమై, దీనికి మౌనస్వామి మఠ మని కూడ వాడుక కలిగినది. వీరు పూర్వాశ్రమమున గుంటూరుజిల్లా ... తాలూకా పందిళ్ళపల్లి వాస్తవ్యులు శ్రీ ... నియ్యవంతులుగారు, ఈ ప్రాంతమున వీరి మహత్తులను గొప్పగా వర్ణింతురు. వీరు తమ యోగప్రభావముచే గొప్ప సిద్ధులను పొంది అనేక మహత్తులను చూపిరట. సదామౌన ముద్రాంకితులై, ధ్యానతత్పరులై యుండినను, తమ సన్నిధికి వచ్చిన భక్తులకు తమ గుప్పిటనుండి వారు కోరినరీతిని భస్మమును కుంకుమను అనుగ్రహించుచుండెడివారట. ఈ విధముగనే సువర్ణముద్రికలను గూడ చూపెడివారట. ఒకప్పుడు మద్రాసు రాష్ట్రగవర్నరుగారి సమక్షమున తాము ప్రతిష్ఠించిన శిలావిగ్రహమునందు నాడీచలన ముండుట్లు డాక్టర్లచే రుజువుపరచిరట. అట్టి తపఃప్రభావమునచే వీరు ఈ పీఠమునందు తమ యిష్టదైవతము శ్రీ రాజరాజేశ్వరీదేవిని ముఖ్యదైవతముగను, దత్తాత్రేయ, దక్షిణామూర్తి, ఆదిశంకర కోదండరామ, కామేశ్వర, సుబ్రహ్మణ్య, దండపాణి, వినాయకమూర్తులను ఉపదేవతలుగను ప్రతిష్ఠిత మొనర్చి శివకేశవుల అభేదత్వమును నిరూపించిరి.

దీనికి 'దత్తాత్రేయమందిర' మను నామాంతరముకలదు. పుష్కరిణులకు, స్నానఘట్టలకు, యాత్రికులకు తగు వసతులను సమకూర్చిరి. ఈ పీఠమును పోషించుటకు తగు ఆస్తిని (పొలములు, తోటలు) గూడ సంపాదించిరి. ఇందు శ్రీసిద్ధేశ్వర గ్రంథాలయ మొకటికలదు. సంస్కృత, ఆంధ్ర, తమిళ, ఆంగ్లభాషలలో అమూల్యములయిన గ్రంథరాజములు సుమారు 2000 కలవు. 1943వ సంవత్సరము డిసెంబరు నెలలో ఈ మహాత్ములు బ్రహ్మీభూతులయిరి. కాని వీరు కట్టించిన కట్టడములలో కొన్ని శిథిలములయినందున యాత్రికులకు వసతి సౌకర్యములు చాలకున్నవి. ఉదారభావులగు వీరి శిష్యులు, ఈ పీఠముయొక్క భక్తులు, అభిమానులు వీనిని పునరుద్ధరింతురుగాక యని యాశించుచున్నాను.

తమ అనంతరము ఆమ్నాయానుగమముగ జ్ఞానసంపన్నులైన ఆంధ్రులే ఈ పీఠాధిపత్యమును వహించి తమ ఆశయములను చిరస్థాయిగ సాగింపవలెనని వారి అభీష్టము. తత్కారణమున 1944 సంవత్సరము డిసెంబరు నెలలో శ్రీ విమలానంద భారతీస్వాములవారు ప్రథమ పీఠాధిపతులుగ విచ్చేసిరి. వీరు పూర్వాశ్రమమున బందరు వాస్తవ్యులు, శ్రీ కానుకొలను త్రివిక్రమరామారావుపంతులు, బి.ఏ.యల్.టి. గారు. నోబుల్ కాలేజీలో లెక్చరర్‌గా గొప్పపేరు గడించిరి. అఖండ విజ్ఞానసంపన్నులు, తాత్వికులు నైన వీరి బోధామృతమును గ్రోలిన వీరిశిష్యులు, భక్తులు ఆంధ్రదేశమున పెక్కురు కలరు. వీరు 1950 సంవత్సరము జనవరి 25న సిద్ధిపొందిరి.

వీరి యనంతరము వీరి శిష్యవరులై దాదాపు ముప్పది సంవత్సరములు వీరి శుశ్రూష చేసి అఖండ ప్రజ్ఞా విశేషములను గడించిన శ్రీ త్రివిక్రమరామానంద భారతీస్వాములవారు ఈ పీఠాధిపత్యమును స్వీకరించిరి. వీరును పూర్వాశ్రమమున బందరు వాస్తవ్యులు, సుప్రసిద్ధ న్యాయవాదులు, అగ్రశ్రీమంతులు, మంచి

శ్రీ శివచిదానందసరస్వతీ స్వామిగళ్ (మౌనస్వామి) శ్రీ సిద్ధేశ్వరీ పీఠ స్థాపకులు, కుర్తాళం

కుటుంబమున జన్మించిన శ్రీ చిట్టూరి రామకృష్ణారావుపంతులు ఎం.ఏ.యల్.యల్.బి. గారు సంస్కృతాంధ్ర ఆంగ్లభాషలలో విశేష ప్రజ్ఞకలవారు, గొప్పవక్తలు. అస్తవ్యస్తముగానున్న ఈ వ్యవహారములను కడువ్యయ ప్రయాసలకు లోనయ్యు దక్షతతో చక్కబరచి ఆంధ్రులకు గర్వకారణమయిరి. వీరి ముఖ్య రచనలు ఆంగ్లమున 1. Sankhya and Yoga, 2. Peace and Happiness 3. Self, Supreme Self-universe అనునవి.

ప్రస్తుతం దేశంలో నీతి నియమములపాటింపక ధర్మ విదూరులై యిచ్చ వచ్చిన రీతిని ప్రవర్తించుచు, నాస్తికులై అధఃపతనం చెందుచున్నట్టి మానవాళిని ఆస్తికులుగను సదాచార సంపన్నులుగను జేసి లోక కళ్యాణమునకు దోహదమొనర్ప సంకల్పించి వీరు అఖిలాంధ్రదేశమేగాక యావద్భారతదేశము పర్యటించుచూ తమ గంభీర ఉపన్యాసములద్వారా సమస్త ప్రజానీకానికి జ్ఞాన బోధ గావించుచున్నారు. స్వార్థము, అన్యాయాద్వేషములు, క్రౌర్యము మున్నగు వానితో నిండియున్న ఈ కలియుగమందు సర్వనాశనమునకు దారి తీయు ఈ ఆపత్సమయములో నిజమైన శాంతి, సౌఖ్యము ఎట్లు పొందనగునో వీరిబోధలవలనను, రచనలవలనను గ్రహించి తరింతురు గాక.

ఈ కుర్తాళము దక్షిణరైల్వేమార్గములో (మధుర, తిరునెల్వేలుమధ్య) నున్న తెంకాశి స్టేషన్‌కు 3 మైళ్ల దూరంలో ఉన్నది. సముద్ర మట్టమునకు 500 అడుగులు ఎత్తున నుండి, ఉన్నతమైన పడమటి కనమలచే మూడు వైపుల చుట్టబడియుండుటచే దక్షిణదేశపుఆరోగ్యకేంద్రముగను, యాత్రాస్థలముగను ప్రసిద్ధిచెందినది. పదేండ్ల క్రిందటివరకు చిన్న గ్రామముగా నుండి స్థల ప్రాముఖ్య ప్రభావములను బట్టి క్రమక్రమముగా, పట్టణముగా రూపొంది 'టౌన్‌షిప్'అను స్థానిక పరిపాలనాసంస్థ క్రింద సర్వాంగ సుందరమై యొప్పుచున్నది. విశాలమైన వీధులతోను, సుందరమైన భవనములతోను దినదినము వచ్చిపోవు యాత్రిక సందోహముల కెంతయు ఆనందమును గూర్చుచున్నది.

శ్రీ శ్రీ శ్రీ విమలానంద భారతీ స్వామిగళ్ ప్రథమ పీఠాధిపతి, కుర్తాళం

దీనిని 'త్రికూటాచల క్షేత్ర'మనియు నందురు. ఇందుగల ముఖ్య జలపాతము చిత్రా నదికి చెందినదని యు చెప్పుదురు. ఈ జలపాతము కొండలలోను కోనలలోను ప్రవహించి యనేక ఓషధుల ప్రభావమును గొనివచ్చుటచే ఇందు స్నానము చేసినచో సమస్త వ్యాధులు నివారణ మగు నని నమ్మకము. శరీరమునిండా నూనె పూసికొని స్నానముచేసినచో షీకాయ,సబ్బుఅవసరములేకయే నూనె హరించును. దినమునకు ఎన్ని మారులు స్నానము చేసినను శైత్యభారము ఇత్యాది వ్యాధులు రావు. ఇదిగాక ఇచట మరి నాలుగు జలపాతములు కూడ ఉన్నవి. అచ్చటియందును స్త్రీ పురుషులకు వేర్వేరు స్నానఘట్టములు, బట్టలు మార్చుకొను గదులు చక్కగా నిర్మింపబడినవి.

జూన్ మొదలు సెప్టెంబరు ఆఖరు వరకు ఆహ్లాదకరమైన యిచ్చటి శీతోష్ణస్థితికి 'సీజన్' అని ప్రసిద్ధి. పర్వతములపై తేలియాడుచుండు మేఘ సందోహములనుండి చల్లని పన్నీటి జల్లులవంటి తుషారములు శరీరములపై బడుచున్న డెంతయు హాయిని, ఉల్లాసమును కలిగించును. మందవాయువులు గంధపువాసన లీనుచుమేనుల పులకాంకితమొనర్చుచుండును.

ముఖ్య జల పాతమునకు సమీపమునందున్న కుర్తాళేశ్వర దేవాలయము ప్రసిద్ధమైనది. అగస్త్య మహాముని ఇచటి విష్ణుక్షేత్రమును శివ క్షేత్రముగా మార్చినట్లు ఒక గాథ కలదు. 'చిత్రశాల' అను మరియొక దేవళము కలదు. ఇందలి దారుశిల్పము, గోడలపై చిత్రింపబడిన భారత రామాయణ కథాచిత్రములు చూడదగినవి. పర్వతములపై నున్న తరులతాగుల్మములను, కొండవాలులందు గల పోక, కొబ్బరి, మామిడి, ఏలకు, రబ్బరు తోటలు పరమ రమణీయమైన ప్రకృతిసౌందర్యమును వెలయించుచు కనుల పండువుగా నుండును.

ఇట్టి ప్రభావము కలిగిన కుర్తాళమందు స్థిరదేవులయినకుర్తాళేశ్వరులును—పరదేవులైన శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులును వెలసి యుండుటయు, శారీరిక, మానసిక, ఆధ్యాత్మిక వ్యాధులకు చికిత్సాకేంద్రమై యొప్పుచుండుటయే దీని విశిష్టత. ముఖ్యముగ ఆంధ్ర యాత్రికులీపీఠమునుదర్శించి, శ్రీ స్వాములవారి ఆశీర్వాదములను పొంది, ఆస్తిక విజ్ఞాన సంపన్నులై కృతార్థు లగుదురుగాక యని యాశించుచున్నాను



భువనేశ్వరంలోని ముక్తేశ్వరాలయం —ఫొటో: పి. యస్. రావు

అందాలు చిందే మహానంది

రచన: అయ్యగారి విశ్వేశ్వరరావు

రాయలసీమలో తెలుగువారి అపురూపక్షేత్రం మహానంది! మహానంది ఊరూకాదు, వాడాకాదు, పల్లె అదీ. అడివి అయితేనేం! అందాలుచిందు నాడే అనందాలక్షేత్రం. కర్నూలుజిల్లాలో—నంద్యాలకు పదినిమిదిమైళ్ల దూరంలో యీ మహానందిక్షేత్రం వుంది. ప్రకృతి సౌందర్యమన్నీ యిక్కడే ప్రతిబింబిస్తాయి. ఒక సారి పోయావా—మరి రాబుద్ధికాదు. కాసిన గుజ్జుమామిళ్ళు—గంధపుమ్రాకులు, మింటితో రాసే వేణుకుంజాలు, తేనెతెట్టెలు, పూసిన తాళసాలాలు, సుగంధినికేతకేతకులు, పూసిన నేరేడుగులు—జరే తమాషాగా వుంటాయి. ఆ అరణ్యాన్ని నల్లమల అరణ్యం అని అంటారు. ఒక నాడు మహానందిక్షేత్రాన్ని దర్శించిన కవి—కేకుల కేకారావాలతో, కోకిల నిస్వనాలతో, శుకశారికోకసికకాజితాలతో మైమరచి — అక్కడ వున్న శ్రీ మహానందీశ్వరాలయాన్ని యిలా వర్ణించాడు: ఇతడు 19వ శతాబ్దినాటి ప్రాచీనుడు.

సీ. హాటక ప్రాకారహర్మ్య సంరక్షితంబు
గోపురాంగణలసద్గోపురంబు
ప్రస్ఫురత్స్ఫటిక సంబద్ధసోపానంబు
నిర్మలవరజలనిర్మితంబు
శక్రనీల ద్విపాంచల చతుర్ద్వారంబు
సంపరద్రత్న పాంచాలికంబు
గోముఖాయాతఘుంఘుమితవాః పూరంబు
మత్స్యకచ్ఛపపద్మమండితంబు
తే.గీ. మహితమాణిక్యకృతతీర్థమండపంబు
సిద్ధవిద్యాధరామర్త్య సేవితంబు
నగుచు జెలువొందు నందు సహర్నిశంబు
పావనంబైన సిద్ధ సరోవరంబు.

ఆలయం, దానిని వెన్నంటిన సరోవరం, దీని జలధారకు పునాది ఎక్కడవుందో ఎవరికీ తెలియదు. శతాబ్దాలుగా యీజలం సంతతధారగా ప్రవహిస్తోంది. ప్రాచీనులకూ—అర్వాచీనులకూ పరమానందప్రదానంచేసే అందం మహానందికే దక్కింది. కాలపురుషుని గారడీ—యీక్షేత్రం మీద పారిందికాదు. ఒకచోట దీన్నిగురించి—

ఉ. అచ్చటి గోపురావళులు,
నచ్చటి దివ్యసరోవరంబులున్
అచ్చటి చంద్రకాంత మణి
హర్మ్య తలంబులు, చిత్రవేదు లిం
కెచ్చట గానమందు గడు
హెచ్చుగ జెప్పగనేల? నిచ్చమై
నచ్చరకోటు లచ్చట వి
హారము సల్పుచుండు సక్షియారయన్''

అంటూ ప్రాచీన గ్రంథంలో వర్ణింపబడివుంది. ఇది పవిత్రస్థలం అనీ—దాని పవిత్రతవల్ల అరణ్యమైనా ఆకర్షణ వున్నదనీ—వైరివర్గాలకు సమరసశాంతియుత జీవితం వర్ధిల్లుతున్నదనీ అదే కవి వ్రాస్తున్నాడు.

''ఉ. సింగము లేనుగుల్, పులులు
చిత్రపు టాపులు, రేచు లేణముల్
ముంగిసలున్ భుజంగములు,
మూషికముల్ గడి జంగుబిల్లులు
ప్పొంగి విరోధమార్గముల
బోక చరింపుచు జూడ జిత్రమై
రంగుగ నుండునందు బయి
రాగి మఠంబుల తత్తటంబునన్.''

ఇంకా ప్రాచీన గ్రంథాలలో కూడా—

''... ఆనందమును బొంది యతివిచిత్ర
తర మహామోహినీయంత్ర ధామభూమి
జలజలాశయకేళీవిహారశీలు
డగుచు నందీశు డచ్చోట నధివసించె!''

ఈమహానందీశ్వరస్వామి లింగం గాయపడ్డదంటారు. లింగం పైనుంచి ఒక విశాలరంధ్రం దిగువకు ఎంతవరకూవుందో ఎవరికీ తెలియదు. అభిషేకం చేసిన ద్రవమంతా ఆసాంతంగంతోంచి ఎక్కడికి పోతుందో అంతామాయ! ఇది ఎందుకిలా వుంది. శివలింగానికి కన్నం ఏంటి? దాని లోతు తెలియకపోవడం ఏమిటి? దీనికి ఒక పురాణగాథ వుందంటారు., పూర్వమేకాదు యిప్పుడూ ఆలమందలకు నందిమండలం ప్రసిద్ధి. ఒకఆవు—మహానందీశ్వరస్వామి పన్ని తికిపోయి—తన క్షీర ధారలతో అభిషేకం చేసేదట ప్రతిదినమూ—ఆవు పొదుగును ఎంతపిండినా పాలురావటంలేదు—దానిని పెంచే గొల్లవాడికి, చిరాకుపడ్డాడు. కారణం ఏమిటో తెలుసుకోవా లన్నాడు. పొంచివుండి పసికట్టి ఆవు అడుగుసీడలలో మసలుతున్నాడు. ఆ శివలింగంమీద ఆ ఆవు క్షీరధారని పడులుతూంది. ఇదా నీ పాయ అని ఆ ఆవును కొట్టబోయాడు. కంగారుగా ఆవు శివలింగాన్ని తొక్కింది. దానిదెక్కల ఒత్తిడికి శివలింగం రంధ్రం పడింది. భక్తవశంకరుడైన శంకరుడు కనికరించాడు. విష్ణుని కంఠంలో ధరించిన విశ్వేశ్వరుడికి ఇదొక లెక్కా? ఆనాటి ఆరంధ్రం—యీనాటికీ అలాగే వుంది. మహానంది క్షేత్రంలో అలాగే మహానందీశ్వర స్వామి అవతరించాడు.

తే.గీ. నాటనుండియు నది మహానంది యనగ
మహిని జెన్నొందె ధాత్రిలో, మాఘ బహుళ
పర చతుర్దశి యాదిగా ప్రతిపదంత
ముగ మహోత్సవ మొప్పు సమ్మోదములు.

మహాశివరాత్రి పర్వదినం—మహానందిలోనే చూడాలి—నేత్రపర్వం యీ నాటికీ. ఈ శివరాత్రియాత్ర పూర్వకాలంలోకూడా గణనీయమని యీపద్యం చెబుతుంది.

శా. దేవబ్రాహ్మణు లాత్మనిష్ఠులు ధరి
త్రీనాథ వైశ్యోత్తముల్
శైవాచారులు వీరవైష్ణవులు దా
సవ్రాత విఖ్యాత నా
నావర్ణాశ్రమ ధర్మనిష్ఠులు మహా
నందీశ్వర స్వామినిన్
సేవింపన్ జనుదెంతు రచ్చటికి న
వ్యస్త్రీయుక్తులై భక్తులై.

సరిగంగస్నానాలు చేసే భక్తులు—శివార్చనలు చేసే భక్తులు—ఉపవాసాలుచేసే ఉత్సాహపరులు—జాగరణలు చేసే నిష్ఠాగరిష్ఠులు ఆ మహాశివరాత్రినాడు మహానందిలో వేనకువేలు. ఈ ఆచారం అనాదిగా వర్ధమానమని యీ పద్యం ఢంకా బజాయిస్తోంది. క్షమించాలి—యీ పద్యం నేను వ్రాసింది కాదు—

ఉ. ఆ శివరాత్రి గోపురము
లందు, మఠంబులయందు గుహ్యలో
నా శశికాంతవేదికల
యందు, సరోవరసీమలందు డి
గ్గేశ సమాగతాయత నదీ
జవులెత్తిన దీపమాలికల్
భాసిలు, మింటితోడ నుడు
వంక్తులు ప్రమింగిన మాడ్కి, జాడ్కి కిన్.

రకరకాల మేళతాళాలు—భజనలు— కాలక్షేపాలు—నేడూ సాగుతూంటాయి. నాటకాలు—గొల్లకలాపాలు — హరికథలు— ఆనందంగా వింటూంటారు యాత్రికులు. కాని పూర్వం మహానంది క్షేత్రంలో ఎటువంటి వాద్య విశేషాలున్నాయో చూడండి.

ఉ. తమ్మట శంఖకాహళ మృ
దంగ సమున్నత భూరిభేరికా
ఢమ్మ ఢమండమండమిత
ఢాంకృతి, సిద్ధసరోవరోదకో
ద్యమ్మ ఘుమంఘుమం ఘుమిత రూగ
కృతి నాల్గొని మిన్నుముట్టి బల్
రిమ్మలు పట్టజేయు బధి
రీకృత దిగ్గజకర్ణ రంధ్రమై.

ఇక్కడ పూర్వకాలంనుంచీ అన్నివర్ణాలవారు అన్నసత్రాలు నిర్వహిస్తున్నారు. అభ్యాగతుని విష్ణువని పూజించిన దేశం. అతిథి లేనిదే అన్నం తినని దాతలదేశం. బ్రతికినవాళ్లకి ముద్దగా పెట్టడమేకాకుండా చనిపోయినవారికి తద్దినాల పేరుతో భారీగా అన్నదానం చేసిన దేశం. ఏ శుభకార్యమైనా — అశుభకార్యమైనా పదిమందిని పిలిచి— భోజనంపెట్టి తృప్తిపర్చి—అనిపించడం మనకు ఉగ్గుతో పెట్టినది. కాని కాలవైపరీత్యంవల్ల ఆహారసమస్య—ఒక పెద్దసమస్యగా మారినా—ధార్మికుల అన్నసత్రాలు మహానందిలో లేకపోలేదు. మహానందీశ్వరస్వామికి ఎన్నో ఆవు లున్నాయి. ఈ దేవస్థానాన్ని అభివృద్ధిలోనికి తెచ్చిన మహావ్యక్తి—నంద్యాలపుర నివాసి మహానందయ్యగారు. ఆయన తన జీవితాన్ని మహానందిక్షేత్ర పునర్నిర్మాణానికి త్యాగం చేశారు. మహానందీశ్వరస్వామి ఉత్సవమూర్తులను దసరాకు బ్రహ్మనందీశ్వరస్వామి ఆలయంలో వుంచి వుత్సవాలు వైభవంగా సాగిస్తున్నారు. ఈ బ్రహ్మనందీశ్వరస్వామివారి ఆలయం నంద్యాలలోవుంది. మహానందీశ్వరస్వామివారి ఆలయము తాలూకు ఆవులను పసిపాలకు—బాలింతలకు వుచితంగా పంచిపెడతారు ఈనాటికీ. అంతేనే తురకలుకూడా మహానందీశ్వరస్వామిని దర్శించడం—పిల్లలకు ఆపేరు పెట్టడం యీనాటికీ సాగుతూంది!

శ్రీశైలయాత్ర ముగించుకున్న యాత్రికులు—ఓంకారంలోవున్న ఓంకార సిద్ధేశ్వరదర్శనం చేసుకుంటారు. అక్కడవున్న మునవలి రావిచెట్టుకు ప్రదక్షిణ లిస్తారు. ఆచెట్టు నీడలో వున్న వ్యాసవిగ్రహానికి భక్త్యంజలి ఘటిస్తారు. ఆ చెంతనే పాలిభాషలోవున్న శాసనంమీద వున్న ఆంజనేయవిగ్రహాన్ని చూస్తారు. వ్యాసప్రతిష్ఠితమైన పంచబుగ్గలు అనబడేజలధారలలో స్నానమాడతారు. వెంటనే మహానందికి వస్తారు. సుందరసరోవరంలో స్నానం — మహానందీశ్వర దర్శనం — అభిషేకం— సత్రంభోజనం — మఠంనిద్ర సాగిస్తారు కొందరు. ఉపవాసం—జాగరణ చేస్తారు భక్తితో మరికొందరు కొంతాయ! సాత్వికస్వాంతాయ ! భూరి కాలాంతాయ ఫెనారవాలాంతరాయ ! కపటిపేస్థరాయ! గజపర్మవసనాయ! త్రిపుర సంహారనాయ! త్రినయనాయ!

(మిగతా 8 వ పేజీలో)

మహారచయితల స్త్రీ సృష్టి:
బాపిరాజుగారి 'శశికళ'

బాపిరాజుగారు ఉత్తమ చిత్రకారుడని కొందరంటే ఉత్తమరచయిత అని మరికొందరంటారు. కాని గొప్ప భావుకులు మాత్రం అపుడు —అందులో శశికళని భావించటంలో రచయితకన్న చిత్రకారుడిపాళ్ళే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

అందాలు చిందే అజంతా స్వప్నసీమలలో ఆక్కడి మనోహరవర్ణచిత్రాల [illegible] దివ్యతేజానికంతకీ [illegible] బాపిరాజుగారు — కొన్నివేల సంవత్సరాలకిందటి [illegible] ఆయన అంటారు.

ఆమాటకొస్తే ఈ సర్వసృష్టిని స్త్రీమూర్తిగా వూహించుకొని ఆ స్త్రీని తన ప్రేయసి అనుకోకపోతే ఏరచయితా కలం పట్టలేడేమో. అందుకే వారి స్త్రీసృష్టి ఇంత రమణీయమూ అపూర్వమూ అవుతున్నది.

''కన్నులు కానని రూపం పిలిచి కవుగిలికందని భావం తలచి — తెరవైపున నా చేతులు మోడ్చి ఆరమూతలు నా తీరని కలలై''.. తెర ఉన్నది మన మధ్య అని విచారిస్తారు.

ఆమె ఎవరో తెలియదు. ఎప్పుడూ చూడను కూడా లేదు. అయినాసరే ఆమె తనలోనే ఉన్నట్లుంది... ఇదే అల్ప్రక్యత అంటారు. ఆమె ఎదురు చూస్తారు. ''యీ ఎంమధు మధురాలలో భావాభావస్థితిలో కిన్నెరతీగెల మీటి విన్నదది యుగాగంలో''' ఆమెకోసం నిరీక్షిస్తారు.

ఆమె కనిపించదు. కనీసం ఎవరో కూడా తెలియదు. ఎందుకిలా వేధిస్తున్నదో ఈ అజ్ఞాత ప్రేయసి అదీ తెలియదు. అందుకే ఆ అమర మూర్తిని ఉద్దేశిస్తూ ''వాచేలి నీవెవరు ? వారాసిలో పొంగు కెరటాలవో నీరాల లోతులో నీలవో! తుంగినీ శిఖర భంగరేఖారచిత శుక్తిగర్భాంతరిత ముక్తాఫలానివో ?'' అని ప్రశ్నించి సమాధానం రాకపోగా ''బ్రతుకంతా నిరీక్షణము —ఈ నిశిలో నడికిరేయి ఎవరో నాతోటకొచ్చి పూమొగ్గల విరియచేసి ముంగిటిలో అడుగులిడిరి'' అనుకుని ఎవరికోసం గీతికలు జరుగ్గే ప్రవహిస్తున్నాయో అని నిట్టూరుస్తారాయన.

ఆదేమో తెలియదు. ఆవేదనా అన్వేషణ లేకపోతే ఏ రచన అయినా జీవితం లాగానే అసంపూర్తిగానే ఉండిపోతుంది. ముగింపులేని రచన లాగానే జీవితమూ పేలవ మవుతుంది. అందుకే కాబోలు ప్రతిరచయితా తీరని అన్వేషణ ఒకటి సృష్టించుకుని తన ఆవేదనని చిరంజీవిని చేసుకొని తద్వారా మహారచయిత అవటం.

''ఒక రాగాలాపనలో — ఒక గీతావిష్కరణంలో ఎవరో ఒక దివ్యరూప ఎవరో ఒక తళుకునాసికిరణంలా — కరణంలా మురవాపంచ్చంలా'' మెరవకపోతే ఆ రాగాలాపనకీ ఆగీతావిష్కరణకీ కూడా ముగింపులేదు—ఇది రచయితకి నాయకునికీ వర్తిస్తేనాదు — ఒక రేఖా విన్యాసము, ఒక వర్ణం ప్రసరింపు వీటిమధ్య ఎవరో ఒక దివ్యభావ ఎవరో లావణ్యమూర్తి. అన్నాయ మనాదంలా అతివేల రసాసనలా కనిపిస్తేనేగాని చిత్రకారుడి కుంచె కదలదు.

బాపిరాజుగారు ఈ [illegible] శశికళ [illegible] — [illegible] — కొన్ని [illegible] ఇంకా ప్రవహిస్తూనే ఉంది — [illegible] ఒక [illegible] అని [illegible] — [illegible] ఏరికుకాలే [illegible].

నిజంగా అలాటి లోకాన్నే వూహించుకుని ఆలోకంలో జీవించగలగటం సాధ్యమే అయితే ఆ రచయితకన్న అదృష్టవంతుడు సృష్టిలో మరెవరూ ఉండరు — అందులో ఆత్మసౌధ్య ఆవ్యక్తమూర్తి అయిన ప్రేయసిరాశి సమక్షం కూడా లభిస్తే అంతకన్న జీవితపరమార్థం మాత్రం మరేముంది ?

భూతకాలానికి అంతం భవిష్యత్‌కి ప్రారంభమూ అయిన వర్తమానం మాత్రమే మానవుడికి మిగులుతుంది — దాన్నే అనుభవించలేని రసవిహీనుడు మానవుడు—దీనికి విభిన్నుడైన కళాకారుడు మాత్రం భూతకాలంలోని ఎండమియూనై భవిష్యత్‌లోని వూహారచయిత అయి వర్తమానంలో బాపిరాజు అవుతాడు. త్రికాలాల్లోనూ జీవించే ఈ అదృష్టవంతుడి వూహలలో గీతాలలో వర్ణవిన్యాసాలలో ఈ సర్వసృష్టి తనని తాను చిదు కొంటుంది.

నీలి కలువ పుటాలలో తేలిపోవు నీలిమలు —నీలరక్త హృదయంలో సోలిపోవు కాంతిసూక్తి —నెమలి గళము వంపుల్లో నృత్యమాడు నీలినిగలు — నీలాకాశ రహస్యము — కాళిందీ జలి నీలము — ఇది శశికళరూపం.

శశికళ శ్యామసుందరమూర్తికి ప్రతిరూపం —నీలగగన ఘన శ్యామసుందరి ఈ శశికళ — అవ్యక్తమైన ఆవేదన భరించలేనిదిగా తయారయినపుడు — అంతర్యం అభిసారికగా మారిపోయినపుడు మనందరి మనసుల్లో కూడా శ్యామసుందర రూపం నిండుకుంటుంది. . .

ఆదే శశికళ అయి — పూర్వశి అయి — ఎంకి అయి—కిన్నెరసాని అయి రాధ అవుతుంది.

అందుకే శశికళ మరీ అదృష్టవంతురాలు — బాపిరాజుగారు ఒక్క రచయిత మాత్రమేకాదు—

చిత్రరూపము రంగు శశికళ — శిల్పకళలు శశికళ — చిత్రకారుని కుంచె శశికళ — శిల్పి చేతులో ఉలి శశికళ అంతేకాదు నీలిగీతమెట్లు — గానమాధుర్యాలు — కావ్యరసములు రాగాలు తాళాలు వేగముయిన గీతాలు అన్నీ శశికళ. అంతేనేమో ఆరాధ్య కళామూర్తి లోకం ?

శిల్పి సుందర రేఖలలో సొబగైన వర్ణాలు దేనికంటే స్త్రీని మూర్తించటానికి.

కవి పాట పదముపదాలలోని భావనలు దేనికంటే ? — జ్వలిత గీతాతటి వ్యులిత కాంతుల మధ్య ఆతనిదేవిని రూపించటానికి.

నృత్యోపాసి అంగహారాలలో ఒదిగే వూహ దేనికంటే ? నృత్త నృత్యాలలో తన స్త్రీకోసం నర్తించటానికి.

సర్వసృష్టిని తనకుతానై తిప్పుకుంటున్న స్త్రీమూర్తి అంటే నిత్యక్షేత్ర ఆయన గమనిక. . . [illegible] ఆలాగే ఉన్నాయి. [illegible] ఉంటాడు [illegible].

అప్పుడే [illegible] ఏ స్త్రీసయినా [illegible] బాల అనే విశేషణం కలిగిస్తారు. ఆయన, అవి కొంచెం ఎప్పుడైనా కూడా కనిపిస్తుం[illegible].

అలాటి చిన్న చిన్నలోటు వడిన రచనలో ఉన్నాయి.. కాని వారి గీతికారచన అద్భుతమైనది ఏవిధమైన అపశృతి కనిపించదు అందులో. .

ఆయనంటారు — కవియే అయినా గాయకుడైనా, రవిలా రంగులరాడే అయినా — రాజ్యము లేలే పూజ్యుడే అయినా అజ్యముపోసే యాజ్ఞికుడైనా — మతకర్తైనా శ్రుతికర్తైనా వితముల తెలిసిన విజ్ఞాండైనా — ఆశయ ప్రణయము ఆరాధించును — అంటారు. అంతేకాదు ఆమెయే అతని ఆలంబనం — ఆదుముకొన్న ఆమె తలపులు చదివిమరాల్ని హృదయ సుమములు— ఆదుగో అప్పుడే సకల శిల్పమందరాలా సర్వరసానందాలా నిండిన దేవాలయాన్ని తన స్త్రీకి నిర్మిస్తాడు.

నిజంగా ఈ తెలుగు భాషతో ఎన్ని ఒడుగులు ఒంపులు సొంపులు ఉన్నాయనుకున్నారు ? నాకటుకు నాకే అనిపిస్తుంది. నా భావాన్ని ఇంత బాగా చెప్పగల భాషలో నాకు జన్మ నిచ్చినందుకు భగవంతుడికి ఎలా కృతజ్ఞత తెలియచెప్పాలి అని ?

నా తెలుగు. . . .

దానికి సాటిలేదు. సంగీత సరస్వతి తన నిత్య సౌధం ఇందులో పొంగిపొర్లే సాహిత్య సరస్వతి తన విలాసాలని ఇందులో తేలియాడుతున్నది. ఎందరో మహారచయితలు మరెందరో కన్యామణులు — మరింకెంతో అపూర్వ రమణి సృష్టి.

ఒకరి ఎంకి. ఇంకొకరి కిన్నెర — మరొకరి పూర్వశి వేరొకరి శశికళ.

రమణి సౌందర్యారాధన గంగలో ముంచెత్తిన యితర మధుర గీతికా ప్రవాహాలంటి. . . అదే శశికళ.

వ్యాసకర్తలకు విజ్ఞప్తి

వివిధ వ్యాసానుబంధంలో ప్రచురణకు పంపే వ్యాసాలు సాధారణంగా 3 కాలములకు మించకుండా వుండేటట్లు చూడవలసిందని రచయితలను కోరుతున్నాము.

— ఎడిటర్

ఇప్పుడు మీకు ప్రియమైన ఆరోగ్యముచేకూర్చే విటమినులు కలిసిన వాటర్‌బరీస్ కాంపౌండ్ తీసుకోండి

ఇదివరకెప్పుడు ... ప్రియమగు, అమూల్యమైన విటమినులతో కూడిన టానిక్కును మీరు యిప్పుడు కొనగలరు. ప్రఖ్యాతి గాంచిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఫార్ములాలో ఆరోగ్యమును, పుష్టిని కలిగించెడు అనేక విటమినులు చేర్చబడినవి. వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్ మీకు అనేక విధములుగా మేలు కలుగజేయును. ఇది రక్తమును వృద్ధిచేసి, కోల్పోయిన శక్తిని మరల చేకూర్చి, మీకు ఉత్సాహము నిచ్చును. ఇది నరములకు సత్తువ కలుగజేసి కండరముల అభివృద్ధికి తోడ్పడుటయేగాక వ్యాధులను కూడా నిరోధించును. జబ్బు చేసిన తరువాత త్వరగా స్వస్థత పొందుటకు యిది చాలా సహాయపడును.

పిల్‌ఫర్-ప్రూఫ్ క్యాప్ రంగుగల మూత ఉన్నదా అని చూడండి



క్యాప్ రంగు లేబిలు ఉన్నదా అని చూడండి.

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్

మీ ఆహార పోషణను పూర్తిచేయును

దగ్గు, జలుబులకు క్రియోసోట్ మరియు గ్వయకాల్‌తో కూడిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎఱ్ఱ లేబిల్ గల సీసాలో కూడా లభించుచున్నది.

మెరుపుల మరకలు

శ్రీ త్రిపురనేని గోపీచంద్

(గత సంచిక తరువాయి)

"ఇప్పుడే."

"అయితే ఇకనుంచి నేను ఎవ్వరితో చనువుగావున్నా నీవు అపాయపడుతున్నవాడేనా."

"నాలుగుమాట్," అని క్లిష్టంగా అడిగాడు చక్రవర్తి. ఆమె ఒప్పుకున్న కోపాన్ని ఖ్యాలను పట్టుకోలేక, "నువ్వు మనిషివికావు, దెయ్యానివి. చదువు కున్నదానివని, సంస్కారయుం గలదానివని, నేను నిన్ను ప్రేమిస్తున్నంత పవిత్రంగానూ నీవునన్ను ప్రేమిస్తున్నావని భ్రమసిపోయాను. నేను పూహించుకున్నంత ఉత్తమురాలివికాపోగా, మామూలు సంసారస్త్రీలోవున్న సంస్కారం కూడా నీలోలేదు. నీవు..నీవు......" తరువాత అనదలచినమాట అనలేక తలచేతులతో పట్టుకొని సోఫాలో కూలబడ్డాడు చక్రవర్తి.

అవమానంతో, ఆవేదనలో ముక్కలవుతున్న అతనిని చూస్తే ఆమెకు జాలి వెయ్యలేదు. పైగా తన పట్టు విడిపించుకోలేని ఎలుకతో పిల్లి చెలగాటలాడినట్టు ఆడబుద్ధి అయింది.

"అనదలచిన మాట స్పష్టంగా, ధైర్యంగా అని వెయ్యి ఎందుకు సంకోచిస్తావు?" అన్నది.

'నీవు వ్యభిచారిణివి' అని అనదలిచాడు చక్రవర్తి. ఆమాట ఆమె అంటుకొని ముందు అన్న మాటే? అయినా తనసౌలతో ఆమెను ఆ మాట అనలేకపోయాడు.

"మాట్లాడవేం?"

"నేను అనలేను," అని తలచేత్తో కొట్టుకున్నాడు.

"ఇకే నీమనస్సులోనిమాట నేను చెప్పనా?" అతను మాట్లాడలేదు.

"నేను వ్యభిచారిణిని నువ్వు అనదలచావు. అంతేనా? నిజంచెప్పు చక్రీ,"

"అవును"

ఆమాట అన్నందుకు ఒళ్లు తెలియని ఆగ్రహంతో ఆమెమీదకు దండెత్తుతుందనుకున్నాడు చక్రవర్తి. ఏడుస్తూ గుండెలు బాదుకుంటూ ఏమేమో మొత్తుకుంటుందనుకున్నాడు. ఆమె అలాచెయ్యకపోగా నవ్వతోసినట్టు కనిపించింది. తను అనలేనిమాట అనిపించుకొని ఆనందపడుతున్నట్లు కనిపించింది. "ఆమాట నేను ముందే చెప్పాను కదా," అన్నది. "అయితే ఈ సంగతి నాకు శ్రీకాంత్ తో చనువు ఏర్పడ్డ పిదపే ఎందుకు తట్టింది చక్రీ? ఫీత్ తో చనువు ఏర్పడ్డప్పుడే తట్టవలసింది," అన్నది.

"నీఉద్దేశం నేను గ్రహించాను. కాని జీవితంలో ఒక్కొక్కసారి ఒక వ్యక్తిని చూచినప్పుడు పెనుతుఫాను వీచటంకద్దు. దానిని ఎవ్వరూ ఆపలేరు. ఆ పెను తుఫాను సృష్టించిన వాయువీచికలో తలిపోవటం కంటే ఆ వ్యక్తులు చెయ్యగలిగింది ఏమీ వుండదు. కాని ఇటువంటి మహత్తర సంఘటన మొత్తం జీవితానికి ఒకసారే తటస్థిస్తుంది."

"నేను అలా అనుకోవటం లేదు చక్రీ. ఎన్నిసార్లయినా అటువంటి పెనుతుఫానులు వీచవచ్చు" అన్నది ఉషారాణి. 'ఒక తుఫానుకు లోనవటం తప్పయితే, ఎన్ని తుఫానులకు లోనైనా అదేతప్పు. తుఫానుల సంఖ్యనుబట్టి తప్పు పెరగదు. మొదటి తుఫానుకు లోనవటం తప్పుకాకపోతే, ఎన్నితుఫానులకు లోనైనా తప్పుకాదు. ఆలోచించు చక్రీ. నీ మనస్తత్వాన్ని బట్టి నీకు అనుకూలంగా తప్పొప్పుల పట్టికను నిర్ణయించటం న్యాయం కాదు".

ఇక అక్కడ కూర్చోలేక పోయాడు చక్రవర్తి. ఆసంభాషణ భరించలేక పోయాడు. అక్షణం అతనికళ్లకు ఆమె ఒక శూర్పణఖలాగు కనిపించింది. తన్ను తాను మరచి ఆమెను అనరాని మాటలన్నీ అని, "నీవుమామూలు వ్యభిచారిణికంటే నీచమైన దానివి. నీమనస్సే వ్యభిచారపు పొరలతో నిండివుంది. చివరికి ఏమూరికి గుంటలోపో కుక్క చావు చావాలని నీనొసట వ్రాసివుంది. ఈ క్షణంమొదలుకొని ఇక నీమొహం చూడను", అని చెప్పి రివ్వున బయటకు వెళ్ళిపోయాడు చక్రవర్తి.

ఆమె కొక్కక్షణం అతను వెళ్ళిన వైపుకు చూస్తూ కూర్చుంది. నెమ్మదిగా లేచి వెళ్ళి బయట తలుపువేసి వచ్చికూర్చుని తనలో తానే నవ్వుకుంది. పుస్తకం చేతులోకి తీసుకొని పేజీలు తిరుగవెయ్య నారంభించింది.

ఆమె చక్రవర్తితో ఆరోజు యీదృచ్ఛికంగా అలా మాట్లాడలేదు. అలా మాట్లాడాలని ముందుగా ఆలోచించుకునే మాట్లాడింది. తాను శ్రీకాంత్‌ని విడిచిపెట్ట దలచలేదు. విడిచిపెట్టి వుండలేను అనుకుంది. పోనీ చక్రవర్తితో సంబంధము తెంచుకుందమన్నా అది అంత తేలిగ్గా కనపడటం లేదు. అటువంటి ప్రయత్నం జరిగితే పర్యవసానం ఏలావుంటుందో ఆమె వూహించలేకుండా వుంది. చక్రవర్తి తనను గాఢంగా ప్రేమించాడు. పైగా ఉద్రేక మనస్కుడు. తనమీద తనకు ఎక్కువ ప్రీతి. అంటువల్ల అవమానితుడై కక్షకట్టి తన జీవితాన్ని రచ్చకు ఈడ్చగలడు. అందరి జీవితాలను పాడు చెయ్యగలడు. వీటి అన్నిటికిలోడు ఇంకా అతనిమీద మోజు ఆమెకు పూర్తిగా తగ్గలేదు. తను అతనిని ప్రేమిస్తూనే వున్నట్లు క్రమక్రమేణ ఆమెకు ధృవపడింది.

ఇవన్నీ ఆలోచించుకొని శ్రీకాంత్ కీ తనకీ వున్న సంబంధం నెమ్మది నెమ్మదిగా అతనికి అలవాటు చెయ్యటం మంచిదని తేల్చుకుంది. మొదట్లో అతనికి కష్టంవేయ్యవచ్చు అయినా తనమీదవున్న ప్రేమను అతను త్రెంచుకోలేడు. ఈ నూతన పరిస్థితికీ అలవాటు పడకతప్పదు. మనిషికి ఏముంది? దేనికైనా ఇష్టం అంటుకు పోతాడు. ఒకవేళ తానేచెప్పకుండా అతనే తన సంబంధాన్ని తెలుసుకోగలిగితే అదుపులోకి రాడు. తను తెలివితేటలు ఉపయోగించి మెలకువగా అతనిని తన ప్రభావంలో వుంచుకునే అవకాశం వుండదు. తను దాన్ని పుట్టించుతే తప్పయినట్లు అంగీకరించటమే గా. తెలుసుకొని ఇన్నాళ్లు నుంచి ఎందుకు దాస్తున్నావని అడిగితే తానేమి చెప్పగలదు? ఏమిచెప్పినా తన మాటమీద నమ్మకంకలుగుతుందా అతనికి? అందుకని తానే నెమ్మది నెమ్మదిగా ఈ సంగతంతా చెప్పేసి ఈనూతన పరిస్థితికి అతను అలవాటు పడేటట్లు చెయ్యాలని సంకల్పించింది ఉషారాణి. అపుడేశంతో ఈవిధంగామాట్లాడింది. ప్రవర్తించింది. చక్రవర్తి ఎంత ఆగ్రహావేశంతో వెళ్ళిపోయా తెంతత్వరలో తిరిగివస్తాడో ఆమెకు నమ్మకం.

ఏకోపమైనా ఆవిర్భవించకుండా కోపాన్ని వుంచి పేపేచుపించి చిదిమేస్తుంది. ఏదోఒక రూపంలో బహిర్గతం అయితే దాని శక్తి తగ్గుతుందని ఆమె ఉద్దేశం. అందుకనే చక్రవర్తిని రెచ్చగొట్టే అనరాని మాటలు ఎన్నో అతను అనేటట్లు చేసింది. మళ్ళీ తిరిగి వచ్చేటప్పటికి కొంచెం శాంతించి తిరిగివస్తాడు. మళ్ళీ శ్రీకాంత్ విషయము తాను ఎత్తుతుంది. మళ్ళీ అతనికి కోపంవస్తుంది. ఈవిధంగా నాలుగు రోజుల్లో ఈ భావానికి అతను అలవాటు పడిపోతాడు.

'ఒకవిధంగా చూస్తే పసివాళ్ళకన్నా కనాకష్టం ఈమగవాళ్ళు' అనుకున్నది ఉషారాణి పుస్తకం తిరగవేస్తూ, తనలో తాను నవ్వు కొంటూ.

ఆరాత్రి తన భర్త ప్రక్కన పడుకొని కల గన్నది ఉషారాణి. అయోధ్యనే రామానుజంగారు రెండు స్ప్రింగుమంచాలు కొన్నారు. వాటిమీదకు రెండు బూరుగదూది పరుపులు అరడజను దిండ్లూ కుట్టించారు. ఆయునకు ఎందుకు ఆ బుద్ధిపుట్టిందో ఉషారాణికీ అర్థంకాలేదు. మామూలుగా ఇటువంటి విషయాలు ఆయన పట్టించుకునేవారుకారు. 'కొనబుద్ధి అయింది. ఈపాత మంచాలు బాగాలేవు," అన్నారు. నిజమే. కాని ఆమంచాలే ఒకవిధంగా బాగుండేవి ఉషారాణికి. అవి క్రిరుక్రిరుమంటుంటే మనస్సుకు ఆహ్లాదకరంగా వుండి నవ్వువస్తూ ఉండేది. ఈ మంచాలు ఉలకవు, పలకవు. ఏం జరిగినా తనకు పట్టనట్టుగా వుంటాయి. ఆ రెండు మంచాలూ ఎప్పుడూ కలిసేవుంటాయి.

మామూలుగా ప్రతిరాత్రి రామానుజంగారే ముందు నిద్రపోతారు. ఆఫీసులో పనిచేసి అలసిపోయివుంటాడేమో, పడుకోగానే ఆయునకు నిద్ర పడుతుంది. ఆయన నిద్రపోయిన చాలా సేపటికి గాని ఉషారాణికి నిద్రపట్టదు. ఆటూ ఇటూ పొర్లిపొర్లి చివరికి ఎప్పటికో నిద్రపోతుంది. ఆరోజు అంతే. రాత్రి ఏ పన్నెండు గంటలకో ఆమెకు నిద్రపట్టింది. భర్తను ఆనుకొని మీద చెయ్యివేసి పడుకుని నిద్రపోతూవుంది.

ఆమెచేతికి మేఘాలు తగిలినై. వేళ్ళు సముద్రపు కెరటాను స్పృశిస్తున్నాయ్. సముద్రుడు పశ్చిమాంభుదిలో జలకమాడబోతున్నాడు. ప్రపంచం సంధ్యారాగాచ్ఛాదితమైంది. సూర్యుడు పశ్చిమాంభుదిలో బుడబుడ మునకను వేశాడు. పూర్తిగా మునిగిపోయాడు. చీకటులు ప్రపంచాన్ని మింగినై. ఆకాశాన్ని ఆక్రమించినై. బ్రహ్మాండాన్ని మించినై. దట్టంగా అలముకున్న ఆచీకటిలో కొన్ని ఆకారాలు మెదులు తున్నయి. జంభారి అయివుండవచ్చు. మాయగొల్లడు శ్రీకృష్ణమూర్తియై వుండవచ్చు: శివుడై వుండవచ్చు: కమలవిరోధియై వుండవచ్చు.చివరికివారిని కూడా ముంచివేసిందా చీకటి. అది ప్రపంచాన్ని మూసివేసిన కారు వల్లని తెరవలె ఉషారాణిని భయపెట్టింది.

నెమ్మదినెమ్మదిగా దిక్కాంతలు భయకంపితగాత్రియైన ఉషారాణిని చూచి, జాలిపడి, ప్రపంచాన్ని కప్పివేసిన ఆచీకటి తెరను తొలగించటానికి పూనుకున్నారు. చంద్రబింబం పొడిచి, రేఖామాత్రంగావుండి, రాత్రి అనే నాట్యకత్తెకు నొసటిమీద కట్టిన చొక్కిత పట్టముపలె ప్రకాశించింది. పగమై నొసలుగానూ, పరిపూర్ణమై ముఖముగానూ రాణించింది. లోక మవే రంగస్థలాన్ని వెన్నెలతో ముంచెత్తింది.

వెంటనే శివుని తాండవనృత్యం ప్రదర్శింపబడింది. అతని అట్టహాసంతో బ్రహ్మాండం పగుళ్ళువారింది. ఆ పగుళ్లనుంచి నక్షత్రాలు బహిర్గతం అయినై.

రామానుజంగారి వక్షస్థలంమీద వున్న ఉషారాణి చెయ్యి కదిలింది. నెమ్మదిగా వక్షస్థలాన్ని నిమిరింది. అంచులను తడివింది.

శివుని అట్టహాసం ఎక్కువైంది. ప్రకృతి పులకరించి స్వేదబిందువులను రాల్చింది. శివుని పాదతాడన తనమీదే జరుగుతున్నట్లనిపించింది ఉషారాణికి. చేతులు ప్రక్కలకు బారలుచాచి పల్లకిలా పడుకొని శరీరాన్ని సడలించింది. పావురాలు వలె కంఠంలోనే కంఠంలోనే గురగుర శబ్దం చేసింది. శరీరం పైకి విరుచుకుంది.

శివ జటాజూటంలోని గంగ, తాండవనృత్యానికి అదరిపడి, త్రుళ్లింతలిడుతూ, నురుగులు క్రక్కుతూ అనంతంగా ప్రవహిస్తూ వుంది. తన ఉరవడితో లోకాలను చెదురుచేసి జలప్రళయంగా చేసేటట్టు కనిపిస్తూ వుంది. జలప్రళయమే అయింది. తృటిలో ఉరవడి తగ్గించుకొని నిగ్రహం వెలార్చుకొని పాలసముద్రంగా రూపొందింది. ఎక్కడనుంచో వేణుగానం వినిపిస్తూవుంది. హఠాత్తుగా దేవతలూ దానవులూ మేరుపర్వతాన్ని మోసుకొనివచ్చి సముద్రంమధ్య నిలిపి ఆదిశేషుని కవ్వపుతాడుగా చేసి సముద్రాన్ని మథించ నారంభించారు. ఒక ప్రక్క దేవతలు మరొకప్రక్క దానవులు పోటీలుపడి లాగుతున్నారు.

ఆ వేగానికి మేరుపర్వతం గిర్రునతిరుగుతూ పైకిలేస్తూ వుంది. క్రిందకు దిగుతూవుంది. సముద్రం కెరటాలు కెరటాలుగా చీలి జలబిందువులుగా చిదిరి గొల్లున ఘోష పెడుతూ వుంది. దాని ఘోష మేరుపర్వతానికి ఆనందం కలిగిస్తూవుంది. దాని ఘోష ఎక్కువ అయిన కొద్దీ మేరుపర్వతం వేగం హెచ్చుతూవుంది. ఈమథనకు అంతూపొంతూ లేదేమో అనుకుంది ఉషారాణి. లేకపోతేనే బాగుండు ననిపించింది. సముద్రం నలిగి నలిగి, చిటికి చిటికి అమృతధారలను కురిసింది. దేవదానవుల కోలాహలంతో ఉషారాణి హృదయం హోరుపెట్టింది. చెవులు దిబ్బటలు వేసినయి. శరీరం అమృతవాహినిలో తేలిపోయింది. ఆమాటకువస్తే శరీరంవున్నట్లే అనిపించలేదు. ఆ ఆవేదనా, ఆబరువూ, ఆ మూర్ఛనా ఏమయ్యాయో! వడిలిపోయిన తమలపాకువలె మంచానికి అంటీఅంటకుండా, ఉండీ లేనట్లుగా పడుకొని నిద్రపోయింది. గదంతా నిశ్శబ్దంలో నిండిపోయింది. ఆ నిశ్శబ్దంలో వినబడే అపశ్రుతి రామానుజంగారి గురక—రామానుజంగారు కూడా.

• • •

ఉషారాణి ఇంటిదగ్గరనుంచి బయలుదేరిన తర్వాత చక్రవర్తి ఆఫీసుకు వెళ్ళలేదు. అతని తల అనేక ఆలోచనలతో బ్రద్దలవుతూవుంది. తాను తిరిగి ఉషారాణి ఇంటికి వెళ్ళటమే అన్యాయంపాలించింది అనుకున్నాడు. అసలు ప్రవర్తన గురించి తెలియనివ్వటానికి వెళ్తున్నాననుకున్నాడు. నిజం పరిశీలిస్తే చూస్తే అలా అనిపించటంలేదు. ఆమెను చూడకుండా వుండలేక, చూడటానికి గాను అవంకతో తన్నుతాను మోసంచేసుకున్నాడు. ఆమెను ఇన్నిజరిగినా ఇంకా ప్రేమిస్తూనేవున్నానని తెలుసుకొని తన్నుతాను అసహ్యించుకున్నాడు.

ఆఫీసుదగ్గరకు వెళ్ళి గేట్మేనుల ప్యూన్ ద్వారా సెలవుచీటీ పంపించి ఇంటికి బయలుదేరాడు. ఆఫీసులోకి వెళ్లే ధైర్యం అతనికి లేకపోయింది. అప్పటికే ఆలస్యం అయింది. అందరి చూపులూ తనమీదే వుంటాయి. కడుపులో ఏదో దేవుతున్నట్టు అనిపించింది.

అతని ఇల్లు అక్కడికి దగ్గర కాకపోయినా, అట్టే దూరంమాత్రం కాదు. అయినా ఎప్పుడూ బస్సుమీదే వెళ్తుండేవాడు. ఈనాడు బస్సు కోసం నిలబడటంకూడా అతనికి కష్టమేయింది. నెమ్మదిగా నడిచి బయలుదేరాడు.

ఉండిఉండి రామానుజంగారు జ్ఞాపకంవచ్చారు అతనికి. ఆయనకు ఈవిషయాలన్నీ తెలిస్తే ఏమవుతుంది. వెంటనే ఉషారాణి అన్నమాటల్లో కొంతఅర్థంవున్నట్లు అతనికి స్ఫురించింది. నిజంగా రామానుజంగారికి తను అపచారమే చేశాడు. తానింత బాధపడుతున్నాడే, తనకూ ఉషారాణికి వున్న సంబంధం తెలిస్తే ఆయన ఎంత బాధపడతారోగదా! రామానుజంగారికి ద్రోహంచేసిన తను ఉషారాణిని నిందించటానికి అర్హత ఏముంది? శ్రీకాంత్ తన్ను పెట్టిన స్థితిలో, తాను రామానుజంగారిని పెట్టాడు. తానెవ్వరు—శ్రీకాంత్‌నిగానీ,ఉషారాణినిగానీ తప్పు పట్టటానికి? 'నీసంగతి తెలిస్తే, రామానుజంగారు ఎంత బాధపడతారో ఎప్పుడన్నా ఆలోచించావా?' అని తాను ఉషారాణిని ప్రశ్నించాడు. తనసంగతి తెలిస్తే తనభార్య ఎంత బాధపడుతుందో తానెప్పుడైనా ఆలోచించాడా?

ప్రపంచమే ఒక విషవలయంగా కనుపించిందాతనికి. మనం తప్పుచేస్తాం. అతప్పే ఇతరులు చేస్తే సహించం. దానికీ దీనికీ భేదం వున్నట్లు చెప్పుకొని ఆత్మవంచనచేసుకుంటాం. ఎవ్వరికి వాళ్లం అంతే. అట్లా నడిచి పోతూవుంది ప్రపంచం.

'నిజమైన ప్రేమ ఒకసారి వస్తుందనీ, ఒకేఒకరిమీద వుంటుందనీ నేను ఒప్పుకోను' అన్నది ఉషారాణి. అందుకు ఆమెను దూషించాడు. కాని తనకూ అప్పుడప్పుడూ అలాగే అనిపిస్తూవుంటుంది. ఈసిద్ధాంతం సంఘాన్ని ముందుకు నడవకుండా కట్టిపడవెయ్యాలనుకున్నవారు సృష్టించారని తనకూ అప్పుడప్పుడూ అనిపిస్తూ వుంటుంది. కాని తనకు ఇబ్బంది కలిగినప్పుడు ఆసిద్ధాంతంచాటున దాక్కున్నాడు.

రాబోయే మానవ సంఘానికి, ఈవిధంగా మనస్సు విశాలపడటం, పునాదికాదుగదా! అతను ఫ్రెంచినవలలు చాలా చదివాడు. ఫ్రాన్సు వెళ్లి వచ్చినవారి ద్వారా అక్కడి జీవితాన్ని గురించి అనేకవిషయాలు విన్నాడు. అక్కడ పాతివ్రత్యానికి మనదేశంలో వున్న ప్రాధాన్యత లేదు. సెక్స్ జీవితవిధానంపట్ల వారిదృష్టి, భారతీయుల దృష్టికి పూర్తిగా భిన్నమైంది. సెక్స్‌జీవితం మానవజీవితంలోని మిగిలిన హంశాల వంటిది మాత్రమే. ఒక మామూలు వ్యవహారం క్రింద లెక్క. ఇటీవల ఆదేశంనుంచి వచ్చే గ్రంథాలలో ఇద్దరు స్త్రీలు, ఇద్దరు పురుషులు ఒకరి నొకరు ప్రేమించుకొని కలిసివున్నగాథలే ఎక్కువ.

ఆగ్రంథాలు చదువుతుంటే చక్రవర్తికి జుగుప్సతో ఒళ్లు గగుర్పొడిచింది. మొదట్లో నిజంగా చదువలేకపోయాడు కూడాను. కాని, ఆ గ్రంథకర్తలు మామూలు ప్రేమగాథలను గురించి వ్రాసినట్లే వ్రాశారు. చెయ్యరాని పనిని చేస్తున్నట్లుగాగాని, మానవజీవితంలోని ఒక విపరీత సంఘటనను వర్ణిస్తున్నట్లుగాగాని వారు భావించి వ్రాస్తున్నట్లు ఎక్కడా కనపడలేదు. పైగా ఇటువంటి ప్రేమకు ప్రత్యేకం ఒకపేరు కూడా వుంది. ఇద్దరు స్త్రీలు ప్రేమించుకునే ప్రేమను 'సంధ్యారాగం' అంటారుట. ఆస్త్రీలను 'సంధ్యాజీవులు' అంటారుట!

పాశ్చాత్య దేశాల్లో ఇటువంటి ప్రేమ దినదిన ప్రవర్ధమానం అవుతూ వుంది. ఈ రకం స్త్రీలు పురుషప్రేమను సహించరు. సహించినా ఆ రకం ప్రేమతో తృప్తిపడరు. వారి మనస్సు అనవరతం తాము ప్రేమించిన స్త్రీలమీదే వుంటుంది. వారిని పొందటానికే తహతహలాడుతూవుంటుంది. స్త్రీ పురుషప్రేమకు ప్రేమకాలం టిదని వారి దృఢవిశ్వాసం. దానినిఅధిగమించవలసిన తరుణం వచ్చిందనీ, అందుకు అనుగుణంగా మానవుని మనస్తత్వం రూపొంది సిద్ధంగా ఉందనీ వారి వాదం. పాశ్చాత్యదేశాల్లో ఇటువంటి స్త్రీలు భార్యాభర్తలకు వలె కలిసి కుటుంబ జీవితం గడపటం కద్దని కూడా ఈగ్రంథాలు చెపుతున్నయి.

ఈ మధ్య చక్రవర్తి జీన్ పాల్ సార్టే గ్రంథాలు ఎక్కువగా చదివాడు. అందులో 'సాన్నిహిత్యం' అనే కథల పుస్తకం అతని మనస్సుని బాగా కలవర పెట్టింది.

అందులో 'సాన్నిహిత్యం' అనే కథలో వకస్త్రీ నపుంసకుడైన భర్తతో కాపురంచేస్తూ వుంటుంది. అతను నపుంసకుడని వివాహానికిముందు ఆమెకు తెలిక పోలేదు. నపుంసకుడు గనుకనే మోజుపడి వివాహం చేసుకుంటుంది. భర్త నపుంసకుడు గనుక తనకు తానుగావే కామోద్రేకం ఉపశమింపజేసుకోటానికి కొన్ని కుత్రిమోపాయములనుకనిపెడుతుంది. అనుసరిస్తుంది. కాని అతనిని మాత్రం విడిచిపెట్టలేదు: ఒకసారి అతనిమీద కోపంవొచ్చి, అతనిని విడిచిపెట్టాలనేఉద్దేశంతోవెళ్లిపోయి, మళ్ళీ అతనిని కలుసుకునే వరకూ ఆమెపడిన ఆరాటం వర్ణనాతీతం.

ఈగ్రంథంలో మనంఏనాడూ గ్రంథస్థంఅవటానికిఅర్హమనివూహించలేనిజీవితాన్ని సార్టే వర్ణించాడు. అయితే ఆ జీవితం వాస్తవిక మైనదికాదా అంటే వాస్తవికమైనదే. అందులో సందేహం లేదు. అదే వాస్తవిక జీవితం అంటాడు సార్టే. ఇప్పుడు రచయితలు చిత్రిస్తున్న జీవితం అవాస్తవికం, కృత్రిమం అంటాడు. అతని గ్రంథాలు చదువుతుంటే జుగుప్సాభావంతో మనస్సు కలవరపడినా, అతను చెప్పేదాంట్లో కొంత సత్యం లేకపోలేదు అనిపించేది చక్రవర్తికి. అయితే ఇతరులతో ఈమాట అనేవాడు కాదు. 'అవినీతి అటువంటి రచయితల మూలసూత్రం' అని ఈసడించివేస్తుండేవాడు. ఎంత కృత్రిమం ఈ మానవజీవితం!

"జుగుప్సను కలిగించే ఇటువంటి రచనలు చెయ్యడం ఎందుకు?" అని సార్టేని ఎవ్వరైనా ప్రశ్నిస్తే, "అదిజుగుప్సఅనుకోండి, ఏమన్నా అనుకోండి. అది మనం అనుభవించే జీవితం. ఈ నాటి వాస్తవికజీవితాన్ని కప్పివేస్తున్నారు. వారివల్ల సాహిత్యం వాస్తవికజీవితాన్ని కప్పివేసే ముసుగుగా ఉపయోగపడుతూ వుంది. ఇదితప్పు దీనివల్ల మానవుని కృత్రిమసృష్టి ఏర్పడటం, జీవితంపట్ల అనేక దురభిప్రాయాలు కలగటం జరుగుతుంది. ఈ కృత్రిమ దృష్టికీ, దురభిప్రాయాలకూ అనుకూలంగా జీవితానికి అర్థం చెప్పుకుంటూఉంటాం. అందువల్ల సత్యంమనుకు ఎప్పుడూ దూరంగానే వుంటుంది. ఎప్పుడయితే మనం వక సిద్ధాంతాన్ని అల్లడానికి ప్రయత్నిస్తామో అప్పుడు జీవితాన్నించి వైదొలుగుతున్నాం అన్నమాట. ఈ జీవితంలో అస్తిత్వంతప్ప ఏదీ నిజం కాదు. ఆ అస్తిత్వం, మన అనుభవంలోకి తెచ్చేది మాత్రమేనిజం వాటిని ఏదో వకవేపంతో త్రోసిపుచ్చటం జీవితాన్నించి పారిపోవటమే అవుతుంది. మనం జీవితాన్ని ముఖాముఖిని చూడాలి. చూచిన దాన్ని చదువరులకు చెప్పాలి. ఇదే సాహిత్యం." అంటాడు.

ఈవిషయాలన్నీఅప్పుడప్పుడూ చక్రవర్తి ఉషారాణితో చర్చిస్తూనే వుండేవాడు. ఆమె అతివాక్యంగా చక్రవర్తిని ఈ విషయాలలోకిదింపేది. అతను మాట్లాడేవాడు. కాని సాహిత్యంలోని ఈ దృష్టిని సమర్థించక నిశితంగా విమర్శించేవాడు. ఆమెకూడా ఈ సాహిత్య ప్రక్రియపట్ల సానుభూతి చూపుతున్నట్లు వుండేది కాదు.

కాని ఇప్పుడు ఆలోచించుకుంటే చక్రవర్తికి ఆమె అభిప్రాయం వేరుగా కనిపించింది. ఈసమస్యలు తాను ప్రస్తావించినప్పుడల్లా ఆమె ఏదో దీర్ఘంగా ఆలోచించేది. అడిగీ అడగనట్లుగా అన్నీ అడిగి తెలుసుకునేది. పూర్తిగా అర్థం చేసుకోటానికి ప్రయత్నించేది. ఈ దృష్టిని తాను 'అవినీతి పరుల వక్ర సిద్ధాంతం' అని విమర్శించేటప్పుడు శ్రద్ధగా విన్నట్టూ అంగీకరించినట్టూ వుండేది. కాని అదంతా నటనేనని ఇప్పు డనిపించింది చక్రవర్తికి. అప్పుడామె అడిగిన కొన్ని ప్రశ్నలు తలుచుకుంటే ఈ సాహిత్యంతో ఆమెకు పరిచయం వున్నట్లుగాకూడా అనుమానం కలిగింది.

రోడ్డుమీద నడుస్తున్న చక్రవర్తి వక్కనిట్టూర్పు విడిచాడు.

ఇవన్నీ తలుచుకుంటే ఆతనికి తనన కొంచెం తగ్గినట్లు అనిపించింది. ఉషారాణిమీద కోపం కొంచెం చల్లారింది. ఈ మధ్య తనజీవితం పట్టాలు తప్పింది. నియమబద్ధంగా నడవటంలో వున్న బానిసత్వం తొలగి, ఈ క్రొత్తనడక కొంతవరకుమనస్సుకుఆహ్లాదాన్నికలిగించింది. కాని మళ్లీ తన జీవితం పట్టాలు ఎక్కడదలచుకున్నట్లు వుంది. తాను ఎక్కడ పట్టాలు తప్పాడో, అక్కడనుంచే మళ్లీ ప్రయాణం సాగించ బుద్ధి అయింది అతనికి. అది ఏమంత కష్టమైన పని కాదు. అందులో వైపరీత్యంకూడా ఏమీ లేదు. ఉరవడిహెచ్చి, గట్లు త్రెంచుకొని పొలాలమీద పడిన ప్రవాహం, ఉరవడితగ్గగానే యథాప్రకారం గట్లకు లోబడి ప్రవహించటం సహజమే. అలా ఉండటం మనస్సుకు శాంతిని చేకూరుస్తుంది:

ఇన్ని ఆలోచనలతో నడుస్తున్న చక్రవర్తి దృష్టి బాహ్యప్రపంచంమీద లేదు. కార్లు అటూ ఇటూ తిరుగుతున్నయ్. రోడ్డుమీద జనం గుంపులు పడి వెళ్తున్నారు. సెంటర్లో నిలబడి చేతులు త్రిప్పుకుంటూరావాణాసాకర్యాలు కలిగిస్తున్న పోలీస్ విజిల్ అప్పుడప్పుడూ వినిపిస్తూవుంది.

చక్రవర్తి అతని ఇంటిసమీపానికి వచ్చాడు. మలుపుతిరిగితే ఆరో ఇల్లు అతనిదే. మలుపు తిరిగాడు. తన ఆలోచనలలోతాను నిమగ్నుడైవున్న చక్రవర్తికి సందులోనుంచి వస్తున్నకారుహారన్ వినపడలేదు. మలుపుతిరగ్గానే ఆకారు అతన్ని గుద్దుకున్నది. సడెన్ బ్రేకులు వెయ్యడం వల్ల కారుచేసిన కీచుశబ్దం 'అయ్యోయ్యో' 'ప్రమాదం' అనే కేకలు అతనికి వినిపించినై. తలరోడ్డుకి కొట్టుకొని రక్తంచిమ్మింది. వెంటనే స్పృహతప్పి పోయాడు చక్రవర్తి.

రక్తంతో తడిసి వున్న తనభర్తను నలుగురు మనుష్యులు ఇంట్లోకి మోసుకురావటం చూసేసరికి, చక్రవర్తి భార్యగుండె గుభేలుమన్నది. ఏం జరిగిందీతెలియకనిలువు గ్రుడ్లు వేసిచూస్తూ నుంచుంది. మోసుకువచ్చిన మనుష్యులు, అతన్ని వక ప్రక్కమీద పరుండ బెట్టారు. వకతను హడావుడిగా జరిగిన సంగతి ఆమెకు చెప్పాడు. వకతను డాక్టరు కోసం పరుగెత్తాడు. ఆమెకు నోట మాట రాలేదు. కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ నిలబడిచూస్తూ వూరుకుంది. పైప్రాణం పైనే ఎగిరి పోతున్నట్లు అనిపించింది.

డాక్టరువచ్చి పరీక్షచేసి గాయానికి కట్టుకట్టి ప్రమాదం ఏమీలేదని చెప్పి వెళ్లిపోయాడు. ఒకరి తరువాత ఒకరు అంతా వెళ్లిపోయారు. ఆమె వెళ్లి భర్తమంచం దగ్గర కూర్చుంది. మొహంలోకి ఆప్యాయతగా చూచింది. వివాహం అయి ఇన్నేళ్లయినా ఒకకుమారైత కలిగినా ఆమె ఇంతపరీక్షగా భర్తముఖం ఏనాడూ చూచి ఎరుగదు. అతనిచేతిని తనచేతిలోకి తీసుకొని నిమురుతూ కూర్చుంది. ఎన్నో ఆలోచనలు ఆమె హృదయాన్ని మథించినై. తనభర్తకు నయం చెయ్యమని ఏడుకొండల వెంకటేశ్వరస్వామికి మొక్కుకుంది.

చక్రవర్తికి తగిలిన దెబ్బ పెద్దది కాదు. కాకపోతే తలకి కొట్టుకోవటంవల్ల దిమ్మెక్కి స్పృహ తప్పింది. రెండురోజులు స్పృహలేకుండానే పడుకొనివున్నాడు చక్రవర్తి. మొదటిరోజు రాత్రే అతను పనిచేసే పత్రికలోని సబ్‌ఎడిటర్లందరూ వచ్చి పరామర్శించి వెళ్లారు. ఒక్క ఎడిటర్ మాత్రం రాలేదు. తనక్రింద పనిచేసే వారి ఇళ్లకు వెళ్లటం గౌరవహాని అనే వుద్దేశంతో ఆయన రాలేదు. రెండవరోజు, ఎలా తెలిసిందోగాని శ్రీకాంత్‌ని వెంటపెట్టుకొని ఉషారాణి వచ్చింది. వారు వచ్చేటప్పటికి రంగస్వామి అక్కడే వున్నాడు.

వాళ్లనిచూచి రంగస్వామి ఆశ్చర్యపడ్డాడు. చక్రవర్తి భార్య ఉషారాణిని ఇదివరకు ఎరుగును. కాని ఇదేమొదటిసారిగా ఆమె తమఇంటికి రావటం. చాలా మర్యాదచేసింది. ఉషారాణి ఏవిధంగా దెబ్బ తగిలింది, డాక్టరు ఏమన్నదీ విని ఇల్లంతా తిరిగి చూచింది. పసిదాన్ని చేతుల్లోకి తీసుకొని కాసేపు ఆడించింది.

చక్రవర్తి చెయ్యిమీద చెయ్యివేసి చూచి "జ్వరంలేదు" అన్నది.

"ఈ పూటే తగ్గింది. ఈ పూటే కొంచెం కన్నుతెరిచి చూస్తున్నారు. ఇప్పుడే కాస్త నిద్ర పట్టినట్లుంది" అన్నది చక్రవర్తి భార్య.

"ఏమో పాపం, ఏమొచ్చినా మంచివాళ్లకే వస్తాయి" అని తననిచారం వెలిబుచ్చింది ఉషారాణి.

మొత్తం, శ్రీకాంత్ ఉషారాణి ఒక గంటసేపు కూర్చున్నారు. వున్నంతసేపూ ఉషారాణి చక్రవర్తి భార్యకు ఏదో ఒకవిధంగా సహాయంచేస్తూనే వుంది. చక్రవర్తికి తానే గరిటెతో గ్లూకోస్ పోసింది. ఆమె కాఫీ పెట్టబోతే తానే పెట్టి అందరికీ ఇచ్చింది. బలవంతంగా చక్రవర్తి భార్యతోకూడా తాగించింది. ఉన్నంతసేపూ ఆఇంటికి తానే యజమానురాలను అన్నట్లు ప్రవర్తించింది.

ఆమె అట్లా ప్రవర్తిస్తున్నందుకు చక్రవర్తి భార్య ఏమనుకున్నదోగాని, రంగస్వామికి చాలా కష్టంవేసింది. 'ఇతరులుఏమన్నాఅనుకుంటారేమో అనే సిగ్గుకూడా విడిచిపెట్టేనట్లుంది. ఈ ఇంటిలో తనకేదో హక్కు వున్నట్లు ప్రవర్తిస్తూ వుంది' అనుకున్నాడు.

(శేషం)

భద్రాద్రి రామ ప్రభూ!

—:x:—

ఏపవే పాడు మనస్సు! లేచి పదిగా భద్రాద్రికిన్: దావురో
గదవే నోర విదేహరాజతనయాకల్యాణగీతమ్ము: హో
గదవే దేహము! రామచంద్రచరణాగ్రజాళనోద్భూతప్రీ
స్పద గోదావరి వంపుల దాటెదవురా భద్రాద్రిరామప్రభూ!

కొన్నా శ్రీ ఏలుగుట్ట నుంటి వటుపై గోపన్న కట్టించినా
డన్నా! యీగుడి, యస్వతంత్రులము దాస్యమ్మందు మేముండ రా
మన్నా! లచ్చియు నేగె లండనున, కంతా చిక్కె, నీ యిల్లు లే
ప న్నిక్క మ్మిపు డబ్బెరా తెలుపు శ్రీ భద్రాద్రిరామప్రభూ!

వెనుకన్ నీగుడి నేతిదీపములనే పెట్టించినారేమో: మున్
గనినారేమో స్వయంప్రకాశుడగు నిన్: గాఢాంధకారమ్ము గ
మ్మెను లోపెల్లల గబ్బిలాల్గుబులు, నీమేలెంచి విద్యుత్ప్రదీ
పనముం జేసితి మిందు దప్పనకుమా భద్రాద్రిరామప్రభూ!

అల త్రేతాయుగధర్మరీతి కలవాడైనావు. మేమో మహా
కలిధర్మాలకు: జేయలేము దృఢదీక్షల్, నిల్వలే మింత యా
కలికింజిక్కి యకాలపు క్తికి, భవద్ఘంటారవ మ్మింక లో
పల విన్పింపుము యారగింపులకు శ్రీ భద్రాద్రిరామప్రభూ!

నిను సందర్శించుట యన్న యజ్ఞమెనుమీ నిక్కమ్ము యిందాక,యో
వ్యనికో అనుకృతమ్ము: కార్లిపు డిటన్ ట్రాంన్ వియద్యానసా
ధనముల్ వచ్చెను మాకు, మీకు ధన మంతా భోగమే చూడు, మా
పని పట్టింపను మిట్టియల్లరికి శ్రీ భద్రాద్రిరామప్రభూ!

నీ వాంధ్రావళి కిష్టదైవ మనగన్ విన్నాము రా మరా
జ్యావర్జ్యమ్ము సుఖమ్ము సున్న యట. దేవన్నయ్య అన్యోన్యమై
రావిపుల్, పలు కోటుపల్కు కవ, మన్వాదిస్మృతిప్రోక్తత
త్త్వాపేక్షానకు స్వస్తి. చూడు మిది శ్రీ భద్రాద్రిరామప్రభూ!

పవమానాత్మజు డొత్తుచుండెడి భవత్పాదారవిందాలకున్
భువి బ్రహ్మాదులు నారదాదుల నుతిన్ బొల్పొందు నీనామ రూ
పవిశేషాలకు సుంగళ మ్మవని జోపాసమ్ము నీ చంద్రబిం
బవిలాస మ్మగు నవ్వుమోమునకు శ్రీ భద్రాద్రిరామప్రభూ!

—విద్వాన్ కల్లూరి వేంకటసుబ్రహ్మణ్య దీక్షితులు

మన విదేశాంగ విధానంలో మార్పు అవసరమా?

(గత సంచిక తరువాయి)

రచన: శ్రీ బులుసు వేంకట సుబ్బారావు

ఈజిప్టు, అంగోలా, కాంబోడియా, కాంగో విషయాలలో ఉదాత్తంగా ప్రవర్తించి, ఆ యా దేశాల ప్రజలమన్ననలకు పాత్రమయింది. ఇటీవల ఐక్యరాజ్యసమితి సమావేశంలో శ్రీ నెహ్రూ శాంతి పునరుద్ధరణకు తన శక్తి వంచన లేకుండా ప్రయత్నించి, అమెరికా, రష్యాల నడుమ సామరస్యాన్ని కుదర్చడానికి కృషి చేశారు. వాదాలతో, కోపాలతో అసభ్య, అమర్యాదకర, పరస్పర నిందా భాషణాలతో అసూయా ద్వేషాలతో అనుమానాలతో, స్వార్థంతో, మానవతకే కళంకం తెచ్చిపెట్టే విధంగా ఐక్యరాజ్యసమితి సమావేశం వాతావరణముతో గాంధీ, గౌతముల దేశాన్నుండి వచ్చి, చిరునవ్వుతో, అందరియెడల గౌరవముతో శాంతి దూతగా కృషి చేసిన ప్రధాని నెహ్రూను అందరూ ప్రశంసించారు. అందరి మనస్సులలోనూ ఈయన ప్రవేశపెట్టిన శాంతి తీర్మానం అద్భుతమయినదనే భావం ఆవిర్భవించింది. అయితే, అనుకోనిరీతిగా కొన్ని విద్రోహకరశక్తులు తెరవెనుకనుండి వచ్చి ఈయన కృషి ఫలితాన్ని అసహ్యకరంగా రూపుమాపాయి. ఈ పరాభవం భారతదేశానికి కాదు, మానవతకు. ఈ అటంకానికి నిరుత్సాహపడి, తన ప్రయత్నాన్ని శ్రీ నెహ్రూ మానివేయరు. జగత్కల్యాణమే ఆయన జీవిత లక్ష్యం. మన మహత్తర సిధానంతో ఆయన తప్పకుండా విజయాన్ని సాధిస్తారు. ఇప్పటికే ఆయన హృదయ పూర్వకమయిన కృషి అనేకమంది హృదయాలను కదలించి, పశుబలమంటే వైముఖ్యతను కలిగించింది. ప్రపంచ యుద్ధ కర్ణధారులు అయిన వారంతా, ఆయనకు ఎదురు చెప్పలేకపోతున్నారు. శాంతియుత విధానాలలో ఆయన అచంచలమయిన విశ్వాసం, ఆయుధాలపై ఆధారపడిన అనేకమందిని విస్మయ పరచింది. తమ ప్రవృత్తికి వారు హృదయాంతరాళాల్లో సిగ్గు చెందక పోలేరు.

మన విదేశాంగ విధానం శాంతియుత సహజీవన సిద్ధాంతం. సర్వదేశాలవారికి రుచించినదని దులో సందేహం లేదు. భారతదేశపు విధానం శాంతిని స్థాపించగలదని నమ్మకం కలిగింది. ఇదువలననే ఇరుపక్షాలకు చెందినవారు తమతమ దేశాలకు ప్రధాని నెహ్రూను ఆహ్వానించి, ఘన సన్మానాలను చేసి, శాంతిదూతగా ప్రస్తుతించారు. సోవియట్ రష్యాలోను అమెరికాసంయుక్త రాష్ట్రాలలోకూడా ఆయన కంతటి ఘన సన్మానాలు జరిగాయి. పై రెండు దేశాల చేతకూడా అంతగా గౌరవింపబడిన ప్రధాని ఎవరూ లేరు. అంతేకాక, ఇంతటి శాంతిదూతజన్మించిన భూమికి వచ్చి, ఇరువంకలవారూ భారతీయుల శాంతి ప్రియత్వాన్ని ప్రస్తుతించారు. అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రష్యా ప్రధాని కృశ్చేవ్ మనదేశం వచ్చి మన ప్రభుత్వ విధానంలో తమకు నమ్మకం కలదనీ, తత్ప్రకారం వారు శాంతి స్థాపనకు కృషి చేయగలరనీ మాట యిచ్చారు. ఇటీవల చైనా విషయంలో భారతదేశం చూపిన ఉదాత్తతను గమనించి, యితర దేశాల నాయకులు ఆశ్చర్యచకితులయ్యారు. మన దేశాన్ని ఆక్రమించదలచిన వారి హక్కులను ఐక్యరాజ్య సమితిలో శక్తివంచన లేకుండా సంరక్షించడానికి ప్రధాని కృషిచేశారు. పశుబలాన్ని పెంపొందించుకుంటూ, మానవత్వాన్ని మరచి, గౌతమబుద్ధుడు, ఏసుక్రీస్తు, గాంధీ మొదలైన జగద్రక్షకుల సందేశాలను విస్మరించి, ఒకరిపై ఒకరు యుద్ధానికి కాలుదువ్వుతున్న నేటి కాలంలో యింతటి మహోదాత్త విధానాన్ని ఏ దేశప్రభుత్వం అవలంబించింది?

శాంతియుత పరిష్కార విధానంలో ఈ అచంచలమయిన మహావిశ్వాసమే, నేటి కల్లోలిత ప్రపంచంలో భారతదేశానికి ఒక పెద్ద బాధ్యతను కల్పించింది. యుద్ధ భయాంధకారంలో పడి, శాంతి కాంతికిరణాలకోసం పరితపించిపోతున్న మానవత్వాన్ని రక్షించడమే ఈ మహా బాధ్యత. పైనవివరించినట్లు ఈ లోకోత్తరకర్తవ్యాన్ని నెరవేర్చడానికి భారతదేశం ఒక్కటే సమర్థమయింది. ఈ విషయాన్ని తన విదేశాంగ విధాన నిర్వహణలో సంపూర్ణంగా నిరూపించుకున్నది. ఈ మహత్తర బాధ్యతా నిర్వహణ ఫలితాలపై ఒక్క భారతదేశం భవిష్యత్తే కాదు, ప్రపంచంలో వందకు పైగానున్న దేశాల భవిష్యత్తు ఆధారపడుతుంది. మానవత, జీవన్మరణ సమస్య అధార పడుతుంది. అయితే, ఈ మహాయజ్ఞాన్ని నిర్వహించటం సామాన్యం కాదు. మనం రూపొందించుకున్న శాంతియుత విధానంపై మనకుండే అచంచల విశ్వాసం ఎన్నడు ఎంతమాత్రం సడలకుండా ఉన్నప్పుడే మన కృషి సఫలం కాగలదు. మన విదేశాంగ విధానానికి ఆధారభూత మయినది పంచశీల. ఈ అయిదు సిద్ధాంతాలను మానవులు ఎంతవరకు ఆచరిస్తారనే విషయంపైననే శాంతిసాధన ఆధారపడి వుంది.

ఇక వ్యాస ప్రారంభంలో పేర్కొన్న విమర్శకుల సంగతిని యిప్పుడు పరిశీలిద్దాం. వారు తెలుపుతున్నట్లు మన శాంతి ప్రవచనాలను చైనా అంగీకరించక, కయ్యానికి కాలుదువ్వుతున్నమాట నిజమే. కాని యిది మన విదేశాంగ విధానానికి ఘోర పరాజయమని, తత్క్షణం దానిని పరిహరించి, ఇతరులకువలెనే ఆసియా ఖండపు తటస్థ రాజ్యాలు ఒక కూటమిని ఏర్పరచి ఆసియా ఖండములో చైనా కమ్యూనిస్టుల ప్రమాదాన్ని అరికట్టాలనీ, ఇంకా అవసరమయితే, ఆ కూటమి సంఘటిత సైనిక బలాన్ని ప్రదర్శించి, చైనాను బెదరించి, దురాక్రమణనుండి మాన్పవలెననీ, ఇంకా ఏవేవో చేయాలనీ చెప్పటం సమంజసం కాదు. ఎందువలనంటే, ఇతరుల వ్యవహారాలను పరిష్కరించేటప్పుడు శాంతి, పంచశీల అని నినాదాలు చేసి, మనకు పరీక్షా సమయం ఆసన్నమయినప్పుడు అన్నిటినీ విస్మరించి ఉద్రేక పడటం దేశ గౌరవాన్ని మంటకల్పడమే అవుతుంది. గోవా, కాశ్మీరు విషయాలలో ప్రదర్శించిన ఉదాత్త వైఖరి వ్యర్థమవుతుంది.

నేటివరకు కమ్యూనిస్టు రాజ్యాల కూటమిని, ఆ కూటమి నుండి జగత్తున్నుద్ధరించే నెపంతో బయలుదేరిన పశ్చిమ రాజ్యాల కూటమిని, వారి నడుమ పరస్పరం ఉండే నిరంతర అభిప్రాయ భేదాలను, నిరసించి, అట్టి కూటాలను త్యజించి దేశాలన్నీ పరస్పర సోదరభావంతో పురోగమించాలని ఉపదేశిస్తూ, ఆ మాటలను మరచి, కమ్యూనిజాన్ని అరికట్టడానికి మనం తటస్థ రాజ్యాలను కలిపి వేరే ఒక కూటాన్ని నిర్మిస్తే భారతదేశానికి అంతర్జాతీయ రంగంలో ఉండే గౌరవ ప్రతిష్ఠలేమవుతాయి? గౌరవ ప్రతిష్ఠల మాటటుంచి ఈ సూచనను ఆచరణలో పెట్టడం వలన కలిగే ప్రయోజనాన్ని గురించి ఆలోచించినా, మనం ఆశాభంగాన్నే పొందుతాము. ఎందువలనంటే, చైనా నెదిరించడానికి భారతదేశం నెలకొల్పే కూటమిలో ఏ దేశాలు చేరాలి? జపాన్, పాకిస్థాన్, ఫార్మోజా, (ఆస్ట్రేలియా), న్యూజిలాండు, దక్షిణకొరియా, దక్షిణ వియత్నాం, మొదలైన అనేక దేశాలు ఈసరికే పశ్చిమరాజ్య కూటమికి తలవొగ్గాయి. ఇక, ఉత్తరకొరియా, ఉత్తర వియత్నాం, ఔటర్ మంగోలియా దేశాలు ఇప్పటికే కమ్యూనిస్టు కూటమిని బలపరుస్తున్నాయి. నేపాల్, బర్మా, లావోస్, కంబోడియా, సింహళదేశాలు ప్రత్యక్షంగా ఒక కూటమిలో చేరి కమ్యూనిస్టు చైనాను ప్రతిఘటించడానికి సిద్ధపడవు. ఇటు మధ్యప్రాచ్యంలో కూడా ఈ పరిస్థితి ఇదే విధంగా ఉంటుంది. ఇరాన్, సౌదీ అరేబియా, ఇస్రాయేల్, జోర్డాన్, లెబనాన్ దేశాలు పశ్చిమ రాజ్యాలకు ఇదివరకే చేయూత నిచ్చాయి. ఆఫ్ఘనిస్థాన్ ఇరాక్ దేశాలు ప్రత్యేక కూటమికి ఏవిధమైన సహాయం చేయగల పరిస్థితిలో లేవు. కాబట్టి ఇక ప్రత్యేక కూటమిని స్థాపించాలంటే ఒక మార్గం మాత్రమే ఉంది. పాకిస్థాన్, జపాన్, ఫార్మోజా మున్నగు పశ్చిమ రాజ్యాల కూటాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలతో చేతులు కలపే ప్రయత్నించడం. ఈవిధమైన ప్రయత్నానికి పాశ్చాత్య దేశాలకు, దాసోహ మనడానికి ఎట్టి తారతమ్యం ఉండబోదు.

ఈవిధంగా చేయడం, వాస్తవిక పరిస్థితుల దృష్ట్యా ప్రయోజన రహితమైనదే కాక, భారతదేశానికి, ఇతర దేశాలకూ కూడా హానికరమైనది. విదేశపు మహత్తర శాంతి సంధాయకమైన విదేశాంగ విధానం వలన ప్రపంచ దేశాలు, యుద్ధభయం తప్పి, శాంతి స్థాపించ బడుతుందని ఆశించావో, అనేమే తన విధానంలోనే నమ్మకం లేక, ఆయుధబలంపై నమ్మకముంచి, నీచ స్థితికి దిగజారిపోతే ప్రపంచంలో మానవత భవిష్యత్తేమవుతుంది? పైన ప్రస్తావించిన మహత్తర బాధ్యతను, పవిత్ర కర్తవ్యాన్ని, భారత దేశం విస్మరించినట్లవుతుంది. మూడవ ప్రపంచయుద్ధానికి అగ్రగామ్యాలు చేసే ప్రయత్నాలకు గొప్ప ప్రోత్సాహ మిచ్చినట్లవుతుంది.

ఆర్థికదృష్ట్యా పరిశీలించినాకూడా, మనకొంత యుత పక్షాతీత (Non-Alignment) విదేశాంగ విధానాన్ని వదలివేసి, కమ్యూనిజాన్ని ప్రతిఘటించడానికి వేరొక కూటమిలో చేరడం. అంత శ్రేయస్కరం కానేరదని తెలుస్తుంది. ఎందువల నంటే, మన ప్రణాళికలు సంపూర్ణంగా విజయవంత మవడానికి విదేశీయ సహాయం ఆత్యవసరమున్న సంగతి విదితమే. నేటివరకు మన నిష్పాక్షిక, శాంతి సంధాయక, విదేశీయాంగ విధానాన్ని మెచ్చుకొని, ఆర్థికంగా భారతదేశం పురోగమించి ప్రపంచంలో శాంతిని నెలకొల్పగలదనే విశ్వాసంతో ఇటు పశ్చిమ రాజ్యాలవారు, అటు, సామ్యవాద దేశాలవారు కూడ, మన ప్రణాళికలు విజయవంత మయేందుకు విశేషమైన సహాయ్యాన్నినరిస్తున్నారు. అంతేకాక భారతదేశానికి సకాలంలో తగిన సహాయాన్నదించక పోతే ప్రతిపక్ష కూటమిలో చేరవచ్చునన్న భయంకూడా లేకపోలేదు. ఈ విషయాన్ని మనం నిర్లక్ష్యం చేసి వేరే కమ్యూనిజాన్ని ప్రతిఘటించడానికి ఒక ప్రత్యేక కూటమిని స్థాపిస్తే, రెండు పక్షాలవారి సహాయ సహకారాలను, విశ్వాసాన్ని కూడా కోల్పోతాం. ఈవిధమైన ప్రత్యేక కూటమిని, కమ్యూనిస్టు దేశాలకు ప్రతిగా, ఏర్పరిస్తే, దానికి పశ్చిమ రాజ్యాల సహకారం అవసరం. అది లేనిదే ఎన్ని చిన్నచిన్న దేశాలు కలిసినా కమ్యూనిస్టు కూటమిని ఎదిరించేందుకు సైనిక బలాన్ని పెంపొందించడం అసాధ్యం. కమ్యూనిస్టుల దురాక్రమణ నెదిరించాలంటే మనం, ఒక్క చైనాను మాత్రమేమనసులో పెట్టుకొనకూడదు. ఈవిషయంలో మిగిలిన సామ్యవాద దేశాలన్నీ చైనాను బలపరుస్తాయనడంలో ఏమాత్రం సందేహంలేదు. కాబట్టి ప్రత్యేక కూటమి అంటూ స్థాపిస్తే అది పశ్చిమరాజ్య కూటమికి కేవలం అనుబంధంగా మాత్రం ఉంటుంది. తత్ఫలితంగా రష్యా, చెకోస్లోవేకియా, తూర్పు జర్మనీ, రుమేనియా మొదలైన దేశాల నుండి మన ప్రణాళికలకు ఏవిధమైన ఆర్థిక సహాయం లభించదు. అంతేకాదు ఇటు పశ్చిమ రాజ్యాలవారి సహాయంకూడా మనకు నేడు లభిస్తున్నంతగా లభించదని ఘంటాపథంగా చెప్పవచ్చు! కమ్యూనిస్టు కూటమిలో చేరుతుందేమో నన్న భయం కొంచెం, మనకు ఆర్థిక సహాయం చేస్తున్న పశ్చిమ రాజ్యాలవారు, ఆ భయం తొలగిపోయి, కమ్యూనిస్టులను ప్రతిఘటించనా భారతదేశం ఒక కూటమిని సృష్టిస్తే, మన విషయాన్ని అశ్రద్ధ చేయగలరు.

(మిగతా 7 వ పేజీలో)

మా మగ్గములమీద రోజుకు 80,000 గజాలు నేయబడుచున్నవి

గత ఎంత సంవత్సరములనుండి అతిలాభ జనులకు శ్రేష్ఠమైన బట్టలను తయారుచేయుటలో మా మగ్గములు ప్రముఖ స్థానము నిర్వహించియున్నవి.

చీరెలు, పంచెలు, షర్టింగ్‌లు, సూటింగ్‌లు మొదలైనవి అందరికీ అనుకూలించే అన్నివిధిత శకలు

సాయాజీ మిల్స్ నం. 2, డిలాయిల్ రోడ్, బొంబాయి-13.



వ్యాసపీఠం

చారిత్రక కావ్యం 'విశ్వనాథ నాయుడు'

ఎక్కడకు వెళ్లినా నవలలు, నాటికలు—అనే అనువాదాలు అనుసరణలు—అధికంగా కనిపిస్తున్న ఈరోజులలో కమ్మని పద్యకావ్యం కనిపించటమే ఒక పండుగగా ఉన్నది, సాహిత్యప్రియులకు. మాత్రాఛందస్సులో ఖండికల సంపుటులు చెదురుమదురుగా వస్తున్నప్పటికీ తృప్తి గలిగించి స్ఫూర్తి నీయగల కావ్యాలు క్వాచిత్కంగానే కానవస్తున్నవి. చారిత్రకేతివృత్తంతో వెలువడినకావ్యాలు ఈనాటికీ మనకు తక్కువే అని ఒప్పుకొనక తప్పదు. మనచరిత్ర ఇంతవరకు సమగ్రగ్రంథంగా వెలువడనే లేదుగదా! కాలగర్భంలో కలిసిన మహవీరుల జీవితాలను కావ్యాలుగాచిత్రించుకొని గానంచేసికొని శౌర్యోద్దీపితులం కాగల అవకాశంకు కొదవా? అట్టి ఒకరనవద్ఘట్టాన్ని ఎన్నుకొని, సంచుకొని వ్రాసిన కావ్యం

విశ్వనాథనాయుడు

కవి: తెలుగు సాహితీప్రియులకు చిరపరిచితులైన శ్రీ సి. నారాయణరెడ్డి, వెల: రు. 2—0.0 ప్రచురణ: ఆంధ్రబుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

కృష్ణరాయల సామంతుడైన చోళభూపతి మరొక సామంతుడు పాండ్యభూపతిని పారద్రోలి ఆతనిరాజ్యం ఆక్రమించుకొన్నాడు. పాండ్యరాజు రాయలకడకువచ్చి మొరపెట్టుకొన్నాడు. సామంతుల వ్యవహారాలను చక్కబెట్టుట సామ్రాజ్యాధిపతి ధర్మంకాబట్టి రాయలవారు 'ఖండవక్షేత్రమ్ములన్ తలపండిపోయిననాగమనాయుని'—చిరకాలంగా తన విశ్వాసానికి పాత్రుడై తనకీర్తిలతలకు నీరుపోసిపెంచుతున్న నాగమనాయుని—పిలిచి చోళుని పంభూతునిచేసి రమ్మని పంపుతాడు. చెట్టు చెడే కాలానికి కుక్కమూతి పిందెలు వేస్తుందన్న చందంగా నాగమునిలో ఈ నాటికి దుష్టవాంఛరేగి తన ఏకైక పుత్రుని—రాయలు తానై సేనాపతిగా వరించుకొన్న విశ్వనాథనాయుణ్ణిరాజుగా చూచుకోవాలనుకొంటాడు. చోళుని జయిస్తాడుగాని తానై రాజుగా వ్యవహరిస్తాడు నాగముడు, ఆ దురాశతో. రాయల ఆవేశాగ్రహాలకు అవధులులేకుండా పోయినవి. సభ చేస్తాడు. ఈ దుర్మార్గాన్ని ఎదిరించగల ధీరులెవరు అని ప్రశ్నిస్తాడు. విజయమాకిడి నట్లున్న సభలోనుంచి ఒక యువకకంఠం 'నేను నేను' అని మారుపలుకుతుంది. తండ్రిమీద యుద్ధానికి వెళ్లటం సామాన్యం కాదని రాయలు ఎంతచెప్పినా ప్రభుభక్తిపరాయణుడైన ఆ విశ్వనాథనాయుడు తనకీ సదవకాశాన్ని తిరస్కరించవలదని అర్థించి అనుమతిపొంది వెళ్లి నాగముని బందీగా తెచ్చి ప్రభువుల కప్పగిస్తాడు. ఈప్రభుభక్తికి సమ్మోహితుడైన కృష్ణరాయలు, పాండ్యుడుకూడ పాండ్యరాజ్యం నీకే తగునని దాని భారం విశ్వనాథునిమీద మోపి సత్కరిస్తారు. విశ్వనాథుడు ఎంతవలదన్నా ప్రభుభక్తిలో ఒక భాగంగా ఈరాజ్యభారం మోయటం తప్పనిసరే అవుతుంది.

స్థూలంగా ఈకావ్యంలోని కథఇది. చరిత్రలోని సంఘటనేకాని ఇది కొత్తగా కల్పించినది కాదు. విశ్వనాథుని జననవృత్తాదికం శ్రీ నారాయణరెడ్డిగారు కావ్యోచితంగా కల్పించుకొన్నారు. ఆ కల్పనను రసస్ఫూర్తికే వినియోగించుకొన్నారు కనుక పాఠకులకు దానితో పేచీఉండదు.

వస్తువు ప్రసిద్ధమైనదైనంత మాత్రాన అది కావ్యమై పోదు. ఏ వస్తువులోనైనా కావ్యత్వాన్ని దర్శించి, అనుభవించి ప్రదర్శించేది కవే. ఇతివృత్తంలో బలం అవసరమే అయినా కవికూర్పు నేర్పులు లేనిదే దానికి కావ్యత్వం సిద్ధించదు. ఆ దృష్ట్యా దీన్ని స్థాలీపులాకన్యాయంగా పరామర్శిస్తాను.

పుత్రకాంక్షా కలితమతులైన మల్లికాంబా నాగమనాయకులు విశ్వనాథాలయంలో తమ వేదనను చెప్పుకుని పరమేశ్వరానుగ్రహం సంపాదించి బయటికి వచ్చారు. కవి ఇలా అంటున్నాడు:

వెలుతురు పిత్తిళ్లలోన
కిలకిలమని నవ్వుచున్న
బాల సూర్యబింబమ్మును
ఆలోకించెను నాయుడు.

గూటినుండి వెల్వడి చిరు
కొమ్మమీద కూర్చొని తన
వినుగు చుంచుదువ్వెడు పె
టిని జూచెను మల్లికాంబ.

సూర్యుడు ఎందరికీ కనిపించటం లేదు? ఆలాగే నినుగుచుంచుదువ్వే పెంటని కూడ ఎందరు చూడటంలేదు. ఆ చూచినప్పుడు అందరికీ ఇలాంటి దృశ్యాలు కనిపిస్తున్నాయా? కనిపించవు. మల్లికాంబానాగమనాయకులకు మాత్రమే కనిపించినవి. వారికి కనిపించినదాన్ని వారు చెప్పకుండానే తానూ చూడగలిగాడు కవి. అప్పటివారి స్థితి అది. ప్రతిదానిలోను వారికి పిత్తిళ్లలో కేరింతలాడే పసిపాపలే కనిపించారు. ఆ దంపతుల పుత్రవాంఛ ఎంత బలీయమైనదో, ఆ ఆశాలత ఎలా కుసుమించబోతున్నదో సూచించాడు కవి. సూర్యునికి—కాదు బాలసూర్యునికి—వెలుతురు పిత్తిళ్ల అమర్చాడు, కిలకిల నవ్వులు కుదిర్చాడు, ఎంత రమ్యమైనదఊహ! కవిఎంత సహజంగా, సందర్భోచితంగా, సాభిప్రాయంగా సన్నివేశాన్ని ఉపయోగించుకొన్నాడో చూశారా!

నాయునికి పుత్రోదయమైంది, నగరమెల్ల పొంగిపోయింది.

'వేడుకలతో విరిసి నాయుని
మేడ పూవై తేలిపోయెను'

అన్నాడు కవి. వేడుకలలో మునిగిపోలేదట, ఆనందంతో ఎగిరిపోలేదట. 'పూవై' తేలిపోయిందని మాత్రమే అంటున్నాడు కవి. 'పూవు' శబ్దాన్ని ఎంత అర్థవంతంగా, గడుసరిగా ప్రయోగించాడో— అది ఆలోచనామృతం.

నాగమునికి తనకొడుకు ఎప్పుడు రాజౌవుతాడా అన్న ఆలోచన పుట్టింది. దానిని ఇలా వ్యక్తం చేస్తున్నాడు:

ఎన్నడు తన విశ్వనాథు
డేలిక యున్నో యను ఉ
త్కంఠ యెదను కెల్కుచుండె
నా కాలము నీడుచుండె

ఏదో దుష్టవాంఛ కలిగిందని ఒక్కమాటలోచెప్పి ఊరుకొని పోగూడదా, కవి అలా చేయడు. దాని నీడనిగా వదలడు నాయుకొంటాడు. పీనాని ఏదైనే ఉపమానాన్ని చెప్పిస్తే ఎంతలాభం వస్తుంది అని బేరీజువేస్తాడు. గుణించి చూసుకొంటాడు. పుత్రుడు రాజుకావాలన్న ఉత్కంఠ నాగమునకు. యెదను 'కెల్కు'చున్నదట. ఈ 'కెలుకు'టక నిఘంటువు చెప్పే అర్థంకాక ఇక్కడొక బలం ఉన్నది. ఆతనికి కలిగింది నీచవాంఛ. దాన్ని నిగూఢంగా దొంగవలె అభివ్యక్తం చేస్తున్నాడు కవి, 'కెలుకుట' అనే నీచసందర్భాల్లో వాడుకొనే పదాన్ని ఇక్కడ ప్రయోగించి.

నాగముడు చోళభూపతిని పరాభూతుని గావించి తానే రాజై సింహాసనమెక్కి కూర్చున్నాడు. ప్రభుభక్తితో కొడుకు విశ్వనాథుడే తనమీదికి దండెత్తివచ్చాడు. పుత్రుని పరాక్రమం తెలిసిన ఆ దంపతులు ఈవార్తవిని నిర్ఘాంతపోయారు. ఆరాత్రి వారిఅవస్థ ఎలా ఉంటుందో ఊహించుకోలేమా? కవి దీన్ని ఎలా వెలారుస్తున్నాడో గమనించండి.

ఇరువు రిటుల ఉమ్మగిల్లి
ఎడదలతో, ఉరిసిపోవు
కన్నులతో, కొంతసేపు
కాలమ్మును కరగించిరి.

ఆ ఎడదలు 'ఉమ్మగిల్లి' తున్నవట, ఆకన్నులు 'ఉరిసి' పోతున్నవట. ఇక కాలమో—గడచిపోలేదు, వాటిలో 'కరగి'పోయింది. ఛందస్సుకు తగిన శబ్దాలు, శబ్దాలకు తగిన నడక, సందర్భానికి తగిన భావం, భావానికి తగిన అలంకారం, వీటిఅన్నింటిని మించి రసజ్ఞాలను లోగొనగల ఊహ. అన్నిటికి కలయికగా లేదూ, ఇది!

పుత్రుల బడసిన పుణ్యం ఉరికేపోదంటారు పెద్దలు.

'నీకుమారుని కీర్తి జాబిలి
రేకలై తెలిపాల సుర్యుల
వాకలై నీనాటి నిర్చిన
వండు మచ్చను కడిగివేసెను'

అన్నాడు రాయలు. ఇంక నాగమనాయకునికి కావలసిం దేముంటుంది?

పంచమ ఖండారంభంలో సూర్యాస్తమయాన్ని పుత్రునితో పోరుకు సిద్ధపడుతున్న ముదివగ్గు అయిన నాగముని స్థితిని ధ్వనింపచేసే విధంగా సార్థకంగా చిత్రించిన కవి ద్వితీయఖండం ఎత్తుగడలో విశ్వనాథుని శైశవం గురించి కొత్తదనం లేని ఆవర్ణన ఎందుకు చేశారో! ఆశిశువు చేష్టలకు ఏవో అర్థాలు కల్పించటానికి ఎన్నో దొంకతిరుగుళ్లు తిరిగారు. ఇలా చేయదలిస్తే ప్రతిదానిలోను మనకు కావలసింది ప్రదర్శించవచ్చు.

అలాగే 58వ పుటలో 'మల్లికాంబ ప్రేగులు చుట్టలుగ జుట్టుకొని యెగాదిగ చలింపగసాగె' అని వ్రాశారు. ప్రేవులు ఎగాదిగ చలించటం వాడుకలోలేని ప్రయోగం కాదా?

ఏమైనా, మొత్తంమీద కావలసింది, కావ్యం చేయవలసింది రసస్ఫూర్తి. నారాయణరెడ్డిగారు దాన్ని పఠితల కందించి కృతకృత్యులయ్యారు. మన చరిత్రలోని ఒక వీరఘట్టాన్ని రసమయం చేసి మన కృతజ్ఞతలకు పాత్రులయ్యారు.

కళారాధకుడైన శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుగారికి ఇది అంకితం కావటం మరొక విశేషం.

—జాస్తి జగన్నాథం

ఎగ్జిమాకు
మొటిమలకు
కోతలకు
గాయములకు
బొబ్బలకు
దీనినే అడగండి
లిటెల్సు ఓరియంటల్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ మద్రాసు—2.

మన విదేశాంగవిధానం

(6 వ పేజీ తరువాయి)

ఈవిధంగా నిశిత పరిశీలనచేస్తే, ఏ దృష్టితో చూసినా, మనం నేడు అనుసరిస్తున్న శాంతి సంధాయకమైన, వక్తాశీతమైన విదేశాంగ విధానము వదలి మరొక విధానాన్ననుసరించడం, ఎంత మాత్రం శ్రేయస్కరం కాజాలదని విదిత మవుతుంది. పంచశీలాత్మకమైన నేటి ఉదాత్త విధానాన్ని, మరింత విశ్వాసంతో కొనసాగించి, మన శక్తివంచన లేకుండా కృషిచేసి చైనాకు సమితిలో స్థానం కల్పించి, ఐక్యరాజ్య సమితిద్వారా చైనా దురాక్రమణ సమస్యను పరిష్కరించు కోవాలి.

జి. వి. రెడ్డి అండ్ కో రిజిష్టర్డ్
గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా
సుప్రసిద్ధ ఆయుర్వేద మహాషాపు
బావి
జ్వరనివారణలు లభించును
సర్వమహావ్యాధులకు ప్రత్యేక చికిత్స
కేటలాగు, సలహా...ఉచితం
బ్రాంచి: గాంధీనగరం, విజయవాడ—2.

కబీర్ గీతాలు

పూదోటలో కేపుడు పోబోకు మో సఖా
నీలోనె పూదోట నిండియున్నది గాదు
శతదళమ్ముల దివ్యపద్మాసనమ్ము
ఆసీనుడై లోక మవలోకనము చెయు
అతిలోకసౌందర్యదీప్తిదివ్యదృక్తో

దృష్టి సారించవో
సృష్టి పరికించవో!

పరవు తెరవులమధ్య మది డోలలూగు
అవటనే పదునాల్గు భువనాలు జీవులూ
అది అంతులేని ఉయ్యాల ఊగు
జీవు లెనుబదినాల్గులక్ష లచటనె యూగు
సూర్యచంద్రులగతులు ఆమధ్యనే తిరుగు
యుగయుగమ్ములలేని ఉయ్యాల సాగు!

ఆది లేనట్టి దీ ఉయ్యాల
అంతులేనట్టి దీ ఉయ్యాల!
నీరు, వాయువు, అగ్ని
భూమి, ఆకాశాలు
దే దీప్యమానమగు
దేవాది దేవుడే
ఊచు నీ అందాల ఉయ్యాల
సాగు నీ ఉయ్యాల జంపాల!

—శశాంక

తారాబలం-చంద్రబలం

18—12—1960 మొదలు 24—12—1960 వరకు

గ్రహస్థితి

మిథునంలో అంగారకుడు, సింహంలో రాహువు, వృశ్చిక ధనుస్సులలో బుధుడు, ధనుస్సులో రవి, గురు, శనులు, మకరంలో శుక్రుడు, కుంభంలో కేతువు, వృశ్చిక ధనుర్మకర కుంభాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:—బంగారము: నిలుకడ, వెండి: తేజీ, నూలు వస్త్రములు: నిలుకడ, విత్తనములు మానె: తేజీ, పసుపు: మందము.

మేషం

(అశ్వ, భర, కృత్తి 1 పా.)

అవరోధము లొస్తుంటాయి. హానిచేసేవి మాత్రం కావు. దైవానుగ్రహంచే వచ్చినవి వచ్చినట్లుగా తొలగిపోతుంటాయి. మీ బుద్ధిబలాన్ని ఉపయోగించుకొని అన్నివిధాలా ముందుకు పోగలుగుతారు. వృత్తి ఉద్యమాలలో మీరు పడుచున్న శ్రమ, ఫలితాని కొస్తుంది. మీ నీతినిజాయతీలు అభివృద్ధికి తోడ్పడుతాయి. ఉద్యోగములలో మీ శక్తిసామర్థ్యములకు తగిన అవకాశములు కలుగుతాయి. దక్షతతో వ్యవహరించి ఇతరులను అధిగమించకలుగుతారు. జరిగిన లోపాలను, కలిగిన నష్టాలను సమర్థించుకొని మీ వ్యాపారాలను ముందుకు నడుపగలుగుతారు. ఆదాయం బావుంటుంది. స్పెక్యులేషన్ ఫలిస్తుంది. అదనపుఖర్చులెక్కువవుతాయి. శుభకార్యములగూర్చి ప్రయాణము లవసరమవుతాయి. తూర్పుదిశకు స్థానచలనం కాగల సూచనలున్నాయి. అలాంటిది జరిగితే అనుమానించకండి. డబ్బు ఇచ్చి పుచ్చుకొనుటలో మిత్రులతో అభిప్రాయభేదాలు రాకుండా చూచుకోవాలి. పరస్పరభేదాభిప్రాయాలతో కుటుంబ పరిస్థితులు సుఖము నివ్వవు. స్వల్పవిషయాలను పట్టించుకోకూడదు. బిడ్డలనుగూర్చి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసి వస్తుంది. కొందరికి రాజకీయాభిరుచులు ఎక్కువవుతాయి. ధర్మకార్యాలు చేస్తారు.

వృషభం

(కృత్తి 2, 3, 4 పా, రోహి, మృగ, 1, 2 పా)

ముందుకుపోగల శక్తిసామర్థ్యములున్నా అందుకు తగిన అవకాశములు మాత్రం లభింపవు కలిగినదానితో తృప్తిపడుచు కాలం గడుపుతారు. గౌరవ ప్రతిష్టలకు లోపంలేకుండా జరిగిపోతుంది. వృత్తి ఉద్యమాల్లో చెప్పుకోతగ్గ అభివృద్ధి కనుపించకపోయినా ఇంతకుముందున్న ప్రతిబంధకములు తొలగి మార్గం సుముఖంగా ఉంటుంది. ఉద్యోగములలో శ్రమకుతగిన ఫలితం లభిస్తుంది. మీ బుద్ధిబలాన్ని ఉపయోగించుకొని నూతన మార్గాలలో మీ వ్యాపారాన్ని ముందుకు నడిపింపకలుగుతారు. ఇతరుల వాగ్దానాలను నమ్ముకొని శక్తికిమించిన భారాన్ని పెంచుకోతగదు. స్పెక్యులేషన్ ఫలించదు. పెట్టుబడులు పెంచే సమయం కాదు. దైవానుగ్రహంవల్ల ఆదాయం చేతి కంది ఆర్థిక ఇబ్బందులు తీరుతాయి. పాతస్నేహితులు మీ శ్రేయోభివృద్ధికి తోడ్పడుతారు. ముఖస్తుతి చేయుచు, మీవల్ల చాకిరీ చేయించుకొనేవారున్నారు. పావుగంటలో తిరిగిస్తామని డబ్బు తీసికొని పత్తాలేకుండా పలాయనం సాగించేవారున్నారు. అట్టివారిని కొంచెం కనిపెట్టి ఉండాలి తరచు అనారోగ్యములతో, అదనపు ఖర్చులతో కుటుంబ పరిస్థితులు కొంచెం చీకాకు పరుస్తాయి.

మిథునం

(మృగ 3, 4 పా, ఆరు, పున 1, 2, 3 పా.)

చాలని గ్రహపాటుతో మీపొరబాటు ఏకమై సందున ముందుకు జరిగిన పనులే మొదటికి వస్తాయి. వ్యయప్రయాస లధికమవుతాయి. కార్యసాధనకై కొంతకాలం ఇతర ప్రదేశాలలో ఉండిపోవలసివస్తుంది. అసమర్థుల నమ్మి మోసపోతారు. ఉద్రేకం వస్తుంది. సమయంకాదు. ఓర్పుతో మీకార్యాన్ని సాధించుకోవాలి. దైవానుగ్రహంవల్ల చెడిన కార్యాలను చక్కబెట్టుకోగలుగుతారు. నూతన వ్యక్తుల స్నేహం, సహాయం లభిస్తుంది. వ్యావహారిక చిక్కులను ప్రస్తుతంలో పైకిరాకుండాతప్పించుకోగలుగుతారు. ఉద్యోగములలో శ్రమ అధికంగా కన్పించినా ఫలితం బావుంటుంది. అధికారుల ఆదరణ లభిస్తుంది. వ్యాపారములలో తీవ్రమగు పోటీని ఎదుర్కొనవలసి వస్తుంది. భాగస్వాముల సహకారంతో కొద్దిలాభాన్ని పొందగలుగుతారు. ఆదాయానికి మించిన ఖర్చులు కావడం మూలాన ఎప్పటికప్పుడు ధనంకొరకు ఎదురుచూడవలసి వస్తుంది. బంధుమిత్రులతో అభిప్రాయభేదాలు వస్తుంటాయి. కుటుంబంలో సుఖసంతోషములు లభిస్తవి. పండితులతో పరిచయం లభిస్తుంది. రాజకీయములలో అభిరుచులు ఎక్కువవుతాయి. వాదోపవాదములు మాత్రం తగవు.

కర్కాటకం

(పున 4 పా, పుష్య, ఆశ్రే)

ప్రతి పనిలో కొంతపోటీని శత్రుత్వాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది వివాదగ్రస్తవర్గాలలో ఏదో ఒకదానిని బలపరచటం తప్పనిసరిఅవుతుంది. అందువల్ల వ్యావహారికంగా శత్రుత్వం ముదురుతుంది. పట్టుదలలు పెరుగుతాయి. కూడగట్టుకొని సాధింపవలసిన కార్యకలాపములలో బాధ్యత పెరుగుతుంది. నైపుణ్యంతో కూడిన మీపలుకుబడిని వినియోగించి కార్యాన్ని సాధించి విజయాన్ని పొందుతారు. మీవల్ల జరిగిన పొరపాట్లను సమర్థించుకొనకుండా తప్పునుతప్పుగా ఒప్పుకొన్నందువల్ల సంఘంలో మీ ప్రతిష్ఠ పెరుగుతుంది. మీ ప్రతిభను చూసి పైఅధికారులను మెప్పించగలుగుతారు. హోదాఅధికారములు పెరుగుతాయి. వ్యాపారములలో శ్రమఅధికంగా కన్పించినా ఫలితం బావుంటుంది. రాజకీయాభ్యంతరములు తొలగి లైసెన్సు పర్మిట్లు మొదలగునవి లభిస్తవి. ఇతర వ్యాపారసంస్థలతో వర్తక ఒప్పందములు అనుకూలంగా కుదురుతాయి. మీ వ్యవహారాలను గోప్యంగా ఉంచడం మంచిది. రహస్యం తెలిసికొని దెబ్బతీయుటకు ప్రయత్నించేవారు లేకపోలేదు. గృహస్థజీవితమందు సుఖసౌఖ్యములు లభిస్తవి.

సింహం

(మఖ, పూఫ, ఉఫ 1 పా.)

గ్రహస్థితి బావుంది. అన్నివిధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పరస్పరస్నేహసంబంధాలలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి. వేషం చూచి మోసపోకూడదు. మీ శ్రేయాభిలాషు లెవరో, స్వార్థపరులెవరో గుర్తించి మెలగాలి. మీ వృత్తి ఉద్యమాలలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటేనే పనులు జరుగుతాయి. భరోసామీద పనులు జరుగవు. ఉద్యోగములలో అనుకూల మార్పులు వస్తాయి. హోదాపెరుగుతుంది. లలితకళాపారిశ్రామికులకు, పబ్లిక్ ప్రదర్శన లిచ్చువారికి మంచికాలం. వారి కృషి ఫలించి ఆదాయాన్ని గౌరవాన్ని సమకూరుస్తాయి. వ్యాపారాలలో నిదానం అవసరం. ఇతరుల పెట్టుబడుల నమ్ముకొని భారాన్ని పెంచుకోవద్దు. ఆదాయం బావుంటుంది. గృహసౌకర్యములకొరకు విలువగల వస్తువులు కొంటారు. సామాజికంగా మీ మాటకు విలువ హెచ్చుతుంది. పలుకుబడి పెరుగుతుంది. సర్వప్రయత్నములందును మిత్రుల ప్రోత్సాహ సహకారా లుంటాయి. వినోద విలాస ఖర్చులు అధికం. ఎల్లప్పుడు బంధుమిత్రుల రాకపోకలతో గృహస్థజీవితం సుఖంగా గడుస్తుంది. 19, 20 తేదీలలో కార్యసిద్ధి. శుభవార్త లందుతాయి.

కన్య

(ఉఫ 2,3,4 పా, హస్త, చిత్త, 1,2 పా)

తప్పనిసరిగా మిత్రుల కార్యభారము పైనవేసుకొని, బాధలు పడవలసి వస్తుంది. స్వంత కార్యముల కంటే ఎక్కువ బాధ్యతతో, వారి కార్యముల చక్కబెట్టి సంతృప్తిపరచి పంపుతారు. గౌరవంతో బాటు ఆదాయం పెరుగకపోవుటచే ఖర్చులను భరించడం కష్టంగా తోస్తుంది. మీ సహాయాన్ని వాడుకోవడానికి అందరు పెద్దలేగాని, మీ అవసరాన్ని గుర్తించగల పెద్ద ఒక్కరూ కనిపించరు. సామాజిక, రాజకీయ వ్యవహారములలో విజయం సమకూరుతుంది. ఉద్యోగములలో శ్రమ అధికంగా కన్పించినా సాటివారిలో గౌరవం పెరుగుతుంది. కొద్దిలాభములతో మీ వ్యాపారములు ముందుకు సాగుతాయి. విశేషపెట్టుబడులతో నూతనవ్యాపారాలలో పాల్గొనడం అంతమంచిది కాదు. ఇదివరకన్నా మీ ఆర్థికపరిస్థితులు మెరుగ్గా ఉంటాయి నూతనోద్యోగప్రయత్నములు అనుకూలించవు స్థిరవసతులనుండి కొందరికి ఆదాయం చేతికి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు కొంతవరకు తీర్చుకోగలుగుతారు. తరచు ప్రయాణములు అవసరమవుచుంటాయి. సాధ్యమైనంతవరకు విరమించడం మంచిది. 22, 23 తేదీలలో శుభవార్త లందుతాయి.

తుల

(చిత్త 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా.)

యోగప్రదమైన కాలం. అన్నివిధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఏపని తలపెట్టినా ఎదురులేకుండా సాగిపోతుంది. మీ విజ్ఞానాత్మకమగు కృషి ఫలిస్తుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. సాహితీ మార్గములలో కృషిచేయువారికి మంచికాలం. విద్యార్థులకు విజయం సమకూరుతుంది. ఉద్యోగములలో హోదా, అధికారాలు పెరుగుతాయి. అధికారుల ఆదరణ లభిస్తుంది. మీ అంచనాలకు అందుబాటుగా మీవ్యాపారములు కొనసాగి అధికలాభములను చేకూరుస్తాయి. ధైర్యంగా మరొక అడుగు ముందుకు వేయవచ్చు. ఆదాయం పెరుగుతుంది. ఆధ్యాత్మికదృష్టితో పుణ్యకార్యాలు చేస్తారు. ఇతరులకు ధనసహాయం చేయకలుగుతారు. గొప్పవారితో పరిచయం లభిస్తుంది. యాత్రాఫలసిద్ధి. విలువగల వస్త్ర ఆభరణాలు కొంటారు. దేహసౌఖ్యం లోపిస్తుంది. కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి.

వృశ్చికం

(విశాఖ 4, అనూ, జ్యేష్ఠ)

శ్రమపడుచు అభివృద్ధిని సాధించుకోగలుగుతారు. ప్రతిపనిలోను కొంత వ్యతిరేకం కన్పిస్తుంది. మీ బుద్ధిబలంతో ప్రతిబంధకములనెదుర్కొని ముందుకు పోతారు. మాటలను చేతలుగా మార్చకలుగుతారు. కాని మీ ఉద్వేగాన్ని, ఉద్రేకాన్ని కొంత తగ్గించాలి. మంచి సలహా లిచ్చినా చెడుగా మారే రోజులు. స్వతంత్రించి ఇతరులవ్యవహారాలలో జోక్యంకల్పించుకోకూడదు సాధ్యమైనంతవరకట సామాజిక పరిస్థితులకు దూరంగా ఉండటం మంచిది. ఉద్యోగములలో మీ స్థానానికి విలువ హెచ్చుతుంది. సాటివారిలో శక్తికి మించిన భారాన్ని పెంచుకోకూడదు. ఆదాయం తృప్తికరంగా ఉంటుంది. డబ్బు ఇచ్చి పుచ్చుకొనుటలో మిత్రులతో అభిప్రాయభేదాలు వస్తాయి. తరచు అనారోగ్యములతో కుటుంబ విషయాలుమాత్రం కొంచెం చీకాకు పరుస్తాయి.

ధనుస్సు

(మూల, పూషా, ఉషా 1 పా.)

క్రమంగా మీ వృత్తి ఉద్యమాల్లో అనుకూల మార్పులు వస్తాయి. ఇంతకుముందున్న పోటీ, శత్రుత్వం, శ్రమ, కొంతతగ్గుతుంది. వ్యవహారరంగంలో విజయం సాధిస్తారు. పట్టుదల నెగ్గుతుంది. ఇతరుల కార్యకలాపాలు పైనవేసుకొని నిర్వహింపకలుగుతారు. కూడగట్టుకొని సాధించే కార్యాలలో బాధ్యత పైబడుతుంది. సామాజిక పరిస్థితులు గౌరవప్రదంగా ఉంటాయి. సర్వప్రయత్నములందు మిత్రుల ప్రోత్సాహ సహకారాలుంటాయి. ఉద్యోగములలో అభివృద్ధికి పోగల సూచనలు కనిపిస్తాయి. మరికొంతకాలం వోపికపట్టాలి. పెట్టుబడులు పెంచి వ్యాపారముల నడిపించే సమయంకాదు. తగుమాత్రంగా మీ వ్యాపారముల నడుపుకొని తృప్తిపడాలి. ఏదోవిధంగా రాబడి ఉంటుంది. విపరీతఖర్చులతో ఆదాయం చాలక ఎప్పటికపుడు ఎదురు చూడవలసివస్తుంది. స్నేహితుల గూర్చి ధనవ్యయ మధికం. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం

(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా.)

వృత్తి ఉద్యమాల్లో ఎదురుచూడని మార్పులు వస్తాయి. నిగ్రహించుకొని ముందుకు నడుస్తారు. మీతో సఖ్యతగాఉంటూనే పరోక్షంగా మీమార్గాన్ని అవరోధింపజూస్తారు. అట్టివారిని కొంచెం కనిపెట్టి ఉండాలి. ఉద్యోగములలో ఏదో ఒక సందర్భములో చిన్నచిన్న పేచీలు, పట్టుదలలు రావడం సహజంగా ఉంటుంది. ప్రతి విషయంలో మీరు ముందుగా తీసుకొనే జాగ్రత్తవల్ల శత్రువులేమీ చేయజాలకపోతారు. మీ వ్యాపారములలో నిదానం అవసరం. పరిస్థితులు మార్పును గమనిస్తూ ముందుకు నడవాలి. పెట్టుబడులుపెంచి భారీ పరిశ్రమంలో పాల్గొనే సమయం కాదు. స్థానచలనం, కాగల యోగముంది. ఆరోగ్యం కాపాడుకొనేవిషయంలో అశ్రద్ధ తగదు. ఖర్చులు ముందుగా కాచుకొని కూర్చోవటంవలన ఆదాయం వచ్చినా అందువల్ల అనుభవించే ప్రత్యేకసుఖం కనుపించదు. కళత్ర ఆరోగ్యం కూడా సరిగా ఉండదు. ఉష్ణాధిక్యత, బలహీనత కనిపిస్తుంది. సంతతివలన సౌఖ్యము లభిస్తుంది.

కుంభం

(ధని 3, 4 పా, శత, పూభా 1, 2, 3 పా.)

అన్నివిధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మీ ఆలోచనలు చాలావరకు క్రియారూపంలో పెట్టగలుగుతారు. మీ బుద్ధిబలాన్ని ఉపయోగించుకొని ప్రతిసందర్భంలోను ముందుకుపోగలుగుతారు. మీ శ్రేయోభివృద్ధికి గొప్పవారు తోడ్పడుతారు. మీ ఆలోచనలకు అందుబాటుగా మీ వ్యాపారములు కొనసాగి అధిక లాభముల సమకూరుస్తాయి. కంట్రాక్టు పనులు కమీషన్ వ్యాపారములు కలిసివస్తాయి. ఇతర వాణిజ్యసంస్థలతో వర్తక ఒప్పందములు అనుకూలంగా కుదురుతాయి. వృత్తి ఉద్యమాలగూర్చి దూరపు ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగములు గౌరవప్రదంగా ముందుకు సాగుతాయి. సామాజికంగా మీ పలుకుబడి పరపతి పెరుగుతుంది. ఆదాయం హెచ్చుతుంది. విలువగల వస్తువులు కొంటారు. గృహస్థ జీవితం సుఖంగా గడుస్తుంది. ఎదురుచూస్తున్న శుభవార్తలు అందుతాయి.

మీనం

(పూభా 4, ఉభా, రేవతి.)

గ్రహస్థితి మీకు అనుకూలంగా ఉంది. వృత్తి ఉద్యమాల్లో ఇంతకుముందున్న ప్రతిబంధకములు తొలగి మార్గం సుముఖంగా ఉంటుంది. ప్రతిపని ప్రారంభంలో కొంత శ్రమకరంగా తోచినా చివరకు సంతృప్తి ఫలితాన్ని ఇస్తుంది. మీ శక్తిసామర్థ్యములను పయోగించుకొని వ్యావహారిక చిక్కులను తొలగించుకొంటారు. ఇదివరకు ప్రయత్నించి ఫలితం చిక్కక వదలివేసిన పనులు అనుకూలంగా కలసివస్తాయి. నూతన మార్గములలో ధనాదాయం లభిస్తుంది. మీ అభివృద్ధి కార్యకలాపాలకు గొప్పవారి సహాయం లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలు గౌరవప్రదంగా ముందుకు సాగిపోవుచుంటాయి. ఆదాయం బావుంటుంది. సామాజికంగా గౌరవము లభిస్తుంది. గృహస్థ జీవితం సుఖంగాగడుస్తుంది. నూతన వస్త్ర ఆభరణములు కొంటారు.

పురిపండ 'మహాభారతం'

"శ్రీ వాణీ గిరిజా శ్చిరాయ దధతో, వక్షోముఖాంగేషు ...." అని త్రిమూర్తుల్ని స్తుతిస్తూ నన్నయభట్టు పంచమవేద రచనకు ఉపక్రమించిన ముహూర్తం చాలా బలమైనది. నాటికీ నేటికీ ఆ ఉజ్వల రచన భారతచరిత్రలో స్థిరస్థాయిగా ఉండిపోయింది. తెలుగువారు తమ భాషను చూచి గర్వించగల శక్తి నిచ్చింది ఒకే ఒక్కటి—అదే మహాభారతం.

ఎన్నిమారులు చదివినా తనివితీరని గ్రంథం మహాభారతం. చదివినకొద్దీ చవులూరించే వీరభారతగాథ అది. అది కేవలం కౌరవ పాండవయుతిహాసమే కాదు. ధర్మశాస్త్రమూ, నీతిశాస్త్రం కూడానూ అన్నారు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు. ఏమయినా మహాభారతంతో మన సంబంధం విడలేనిది.

పాత్రీకరణలో, కథావస్తువులో, శిల్పంలో నీతిబోధనవిషయంలో అన్నిరచనలత్తే సరిగ్గా గ్రాసులో నిలబడగల రచన కవిత్రయ భారతం. తెలుగువారి కది ధార్మికదర్శనం, నీతిముక్తావళి, తత్వశాస్త్రమూను.

అయితే కాలంమారుతున్నకొద్దీ మహాభారత స్వరూపమూ మారుతూ వచ్చింది. వ్యాసుడు వ్రాసిన సంస్కృతమూలంలో 20 వేల శ్లోకాలే వున్నాయి. అయితే క్రమశః చాలా ఇతిహాసాలు, వంశ చరిత్రలూ, ఉపాఖ్యానాలూ యిందులోచేరి తెనుగు సేతలో దాదాపు లక్ష దాటి ఆరవై మూడు వేలపైగా పద్యాలలో ఉద్గ్రంథం తయారయింది. అదేపనిగా కూర్చుని వ్రాస్తే వ్యాసుడు భారత రచన ముగించేసరికి మూడేళ్లుపట్టిందట.

ఆదికాలంనుంచీ సౌలభ్యంకోసం సౌకర్యంకోసం ప్రయత్నించడం మానవునికిఅలవాటయిపోయింది. మన నాగరికతలకు విజ్ఞతల లక్ష్యం—సౌలభ్యమే. ఆవిధంగా 'మార్పు సాధ్యమయింది. ఆదేలక్ష్యంతో కాకపోతే సంస్కృతం మూలంనుంచీ తెనుగు సేత అవసరమే ఉండేది కాదు. కాలంగడిచినకొద్దీ చాలా అనువాదాలు వెలువడినాయి. ఇతోధికంగా అవి ఉపకరిస్తూనే ఉన్నాయి. ఇటీవల శ్రీ పురిపండా అప్పలస్వామిగారి వ్యవహారికాంధ్ర భారతం ఒక విశిష్టమైన శైలిలో ఒక విలక్షణమైన లక్ష్యంతో వెలువడింది.

20వ శతాబ్దపు మానవునికి నిలిచి గాలిపీల్చుకునే తీరికకూడా లేదు. నాగరికత విజ్ఞాన మనే కవచాన్ని తొడుక్కుని అతనిపై స్వారీచేస్తోంది. దేవుణ్ణి బోనులో నిలబెట్టి ఆస్తిక, నాస్తికతలను ఎరిక్షించేస్థితి వస్తున్నదని కూడా అనవచ్చు. ఈ తరహాలో 'మార్పు'లు చెందుతున్న ప్రజలకు నీతి, ధర్మం, సత్యం, శౌచం, ఆదర్శం—మొదలైన విషయాలన్నిటితోగల తేలిక 'టానిక్' ఒకటి కావాలి. తేలికగానూ, గుణమిచ్చేదిగానూ ఉండాలి. మోతాదుగా పనిచేయాలి. ఇన్నిటినీ ఇచ్చే 'పెన్సిలిన్'—భారతం. దానిని సమర్థవంతంగా తయారుచేసిన వైద్యులు—పురిపండా.

విన్నపంలో రచయిత ఇట్లా చెప్పారు: "పెద్ద ఉద్యానవనంలాంటివాడు వ్యాసముని. ఆ ఉద్యానంలో మహాభారతం కల్పవృక్షం. ఆ కల్పవృక్షంతెచ్చి తీర్చిదిద్ది తెలుగువారి పెరటిచెట్టుగా నాటారు, మన నన్నయ్య, యర్రాప్రెగ్గడ, తిక్కనలు. మూలంకంటే ముచ్చటగా చివురువేసి, పూలు పూసీ పళ్లు పండింది.'— అని. ఇది చాలా నిజం.

విశాఖపట్నంప్రాంతానికి సహజమయిన, సరళమయిన శైలిలో ధారావాహికంగా సాగిపోతూంది పురిపండా భారతం. దాదాపు 25 యేళ్ల సాహితీ వ్యాసంగంలో చెయ్యితిరిగి, క్రొత్తసంతరింపులు చేసుకున్న పురిపండాకలం మంచి జాతీయాలను, నానుడులను మలచుకుంటూ పొంతిని వీడని ధారణలో చివరంటా సాగిపోతుంది.

ఇప్పటికి ఆది, సభా, ఆరణ్యపర్వాలు అందాయి. మిగతావి ముద్రణలో ఉన్నాయి. మొదటి రెండు పర్వాలూ ఒకసంపుటం. రెండవది ప్రత్యేకంగా వేరే సంపుటం.

కథాకథనం పురిపండాకు ప్రత్యేకం. భారత కథలోనితియ్యదనానికి, శైలితోడయి యురివేగంతో పేజీలునడిచిపోతాయి. ముఖ్యంగాకోస్తాప్రాంతంలో కొద్దికాలంగడిపివచ్చిన వ్యక్తికి ఆ వ్యావహారిక భాషలో సరళత్వం అర్థమవుతుంది. మాటచివరి దీర్ఘాలూ పదాలరూపాంతరాలనూ విడవకుండా జాగ్రత్తగా అనుసరించారు రచయిత.

వ్యావహారికభాషలోనూ అన్ని నియమాలనూ అతిక్రమించి తెలుగు అక్షరాలుచదవడం వచ్చిన ప్రతివ్యక్తికీ అర్థమయేలాగున సాగుతుంది రచన. అందువల్ల ఈ రచనను చేయడంలో రచయితకుగల లక్ష్యం పూర్తిగా నెరవేరినట్టే.

ఇక సాహిత్యపు విలువలు—పద్యాలలోని నుడికారపు సొంపులు, అనువాదంలోకి రాలేదు. రచయిత స్వేచ్ఛ, శైలిగమనం వాటిని విస్మరించి ముందుకు సాగిపోయాయి. వచనంవిసురులో వర్ణనలు వెనుకబడ్డాయి. కొన్ని పదాలు — చప్పకుండా (చావకుండా) కుసిల్లిపోవటం (కుమిలిపోవడం) పుస్సునుడడం, జిక్కేచచ్చిపోవడం — మొదలైన మాటలు వ్యవహారంలో బావున్నా రచనకువచ్చేసరికి వాక్యాలస్థాయిని పడదోశాయి. అట్లాగే మరికొన్ని జాతీయాలుకూడా అతకలేదు.

కాని ప్రతిసంఘటనా, కథా స్పష్టం. కళ్లకు

[మిగతా 9 వ పేజీలో]

SHAPREENS/60/DIL4

సురేష్ శక్తి ఉత్సాహములు కలవాడు
సురేషు ఆఫీసులో పనిచేస్తున్నా లేక నలుగురిలోకి వెళ్లినా ఒక ముఖ్యమైన వ్యక్తిగా కనుపిస్తాడు. అతని పనిలోని శ్రద్ధ, అంకితమైన శక్తి ఉత్సాహములు అతని ఉన్నతికి కారణములు. అందువలన అందరూ అతన్ని మెచ్చుకొంటారు.
శక్తి ఉత్సాహములను పొందుటకు అతను వాడేది చ్యవనప్రాశ్. అది చురుకుదనము పుట్టిస్తుంది మరియు శక్తి ఉత్సాహముల నిచ్చుటలో సాటిలేని ఆయుర్వేద టానిక్
చ్యవనప్రాశ్ అష్టవర్గయుక్
ధూత్‌పాపేశ్వర్
ధూత్‌పాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పనవేల్, బొంబాయి
ఆంధ్రస్టేట్ రాయలసీమ డిస్ట్రిబ్యూటర్లు:
జైన్ మెడికల్ స్టోర్సు, ఆదోని



ఘంటసాల గిరాకీ

ప్రసిద్ధ నేపథ్య గాయకుడు సంగీత దర్శకుడు అయిన ఘంటసాల వెంకటేశ్వరరావు యింతవరకు తెలుగు, తమిళం, కన్నడం, హిందీ, సింహళీ భాషలలో మొత్తం 4 వేల పాటలను పాడారు. 60 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు. 3 చిత్రాలను స్వయంగా నిర్మించారు. ఇప్పుడు ఆయన 16 చిత్రాలలో పాటలు పాడుతున్నారు. 6 చిత్రాలకు సంగీతం సమకూర్చుతున్నారు.

సారథీ చిత్రోత్సవం

ఇటీవల భరణి చిత్రవారోత్సవం జరిపిన విజయవాడ విజయాటాకీసు వారు వచ్చేవారం సారథీ చిత్రోత్సవం నిర్వహించబోతున్నారు. ఈసందర్భంగా వారు మాలపిల్ల (1938), రైతుబిడ్డ (1939), పత్ని (1942) గృహప్రవేశం (1946), అగ్నిపరీక్ష (1951), అంతామనవాళ్ళే (1954), రోజులు మారాయి (1955), పెద్దరికాలు (1957), ఎత్తుకు పైఎత్తు (1958) చిత్రాలను ప్రదర్శిస్తారు. వీటిలో 'అగ్నిపరీక్ష' (జానపదం) 'పత్ని' (చారిత్రకం) మినహా మిగతావన్నీ సాంఘికచిత్రాలు—ముఖ్యంగా ప్రయోజనాత్మక చిత్రాలన్నవి.

20 సంవత్సరాల నిర్మాణ చరిత్రలో ఒక చిత్రంలోకంటే మరొక చిత్రంలో సారథీసంస్థ ఎంత అభివృద్ధిని సాధించిందో ఈ చిత్రోత్సవం మనకు స్పష్టం చేస్తుంది. ఇన్ని సంవత్సరాలు రంగంలో స్థిరంగా నిలదొక్కుకుని, కుంటుపడకుండా అంతకంతకు అభివృద్ధి సాధించుతూ వచ్చిన ఏకైక తెలుగు సంస్థ సారథీసంస్థ. 200 రోజులు నడిచిన "రోజులు మారాయి" చిత్రం ఈ సంస్థ అభివృద్ధికి నిదర్శనం.

పృధ్వీ రాజ్ కపూర్ సంస్కృతాభ్యాసం

పృథ్వీరాజ్ కపూర్ యిటీవల 55 వ జన్మదినోత్సవం జరుపుకున్న సందర్భంగా సంస్కృతాభ్యాసం ప్రారంభించారు. ఆయనకు యిదివరకే హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు, మరాఠీ, భాషలు, కొద్దికొద్దిగా తమిళం, గుజరాతీ భాషలు వచ్చును.

రూపవాణి

మద్రాసులో ఆరు బయట సినిమా థియేటర్ల నిర్మాణం

మద్రాసు నగరంలో ఆరుబయట సినిమా థియేటర్ల నిర్మాణానికి అనుమతించే విషయమై రాష్ట్రప్రభుత్వం శ్రద్ధగాయోచిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇందుకు సంబంధించిన ఒక పథకాన్ని రూపొందించవలసిందిగా దక్షిణ భారత సినీసాంకేతిక నిపుణుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. కృష్ణస్వామిని ప్రభుత్వం కోరినట్లు అనధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ మాదిరి థియేటర్లను నిర్మించడం వలన ముఖ్యంగా నగరంలోని సినిమా థియేటర్లకు రద్దీ తగ్గుతుంది.

చిత్రాలు బాగా డబ్బు చేసుకొంటూ వుండగానే, హఠాత్తుగా రెండోవారంలోనో, మూడో వారంలోనో వాటిని మరోహాలుకు తరిమివేయడం కొన్ని పెద్ద థియేటర్లలో జరుగుతున్నది. ఇక వారి ఆట కట్టగలదని మద్రాసులో కొన్ని వర్గాలవారు సంతోషిస్తున్నారు.

వసంత్ దేశాయ్ సరికొత్త ప్రయోగం

జనవరి 26 వ తేదీన బొంబాయిలో గేట్ వే ఆఫ్ ఇండియావద్ద ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించే సందర్భంలో, సుమారు వెయ్యి మంది జనంతో రెండు బృంద గీతాలను పాడించాలని సంగీత దర్శకుడు వసంత్ దేశాయ్ సంకల్పించుకొన్నాడు. ఇందుకొరకై ఆయన 15—25 సంవత్సరాల మధ్య వయస్కులైన వారిని ఎంచుకుంటారు. పాటలకు ఆయనే రాగాలను కూర్చుతారు. ఈ బృందగానంలో పాల్గొనదలచినవారు శ్రీ శివాజీ మహారాజ్ జయంత్యుత్సవ సమితి కార్యక్రమ సంఘం వారిని యీనెల 25 వ తేదీ లోగా సంప్రతించవచ్చును.

నర్గీస్ స్వీకరించిన నూతన పాత్ర

రెండు సంవత్సరాల క్రితం చిత్రరంగం నుంచి నిష్క్రమించిన నర్గీస్ తిరిగి యిప్పుడు ఒక చిత్రంలో నటించబోతున్నది. ఆమె స్వీకరిస్తున్న పాత్రలో ఏదో విశేషం వుండాలి. ఏమి, అదేమిటివో తెలుసుకోవాలని బొంబాయి రంగంలోని పలువురు పులకలాట పడుతున్నారు. నర్గీస్ ఈ చిత్రంలో ఒక విధంగా ద్విపాత్రాభినయం చేయవలసి వుంటుందని చెప్పుతున్నారు. ఆమె రెండు పాత్రలను ధరించడంలేదు. కాని ఆ పాత్రలో పరస్పర విరుద్ధమైన రెండు రకాల వ్యక్తిత్వాలు వుంటాయి. ఆపాత్రలోని వాస్తవమైన వ్యక్తిత్వం చిన్నచిన్నగా వ్యక్తమవుతుంది. ఈ చిత్రాన్ని ఆమె సోదరుడు అక్తర్ హుస్సేన్ నిర్మిస్తున్నాడు. సత్యేన్ బోస్ దర్శకత్వం వహిస్తారు. ఈ నెల చివరి వారంలో షూటింగు ప్రారంభమవుతుంది.



'ఆస్ కా పంఛీ' చిత్రంలో వైజయంతిమాల, రాజేంద్రకుమార్

"ఎప్పుడు ఎవరిని ప్రేమిస్తానో...."

[జబ్ ప్యార్ కిసీ సే హోతా హై]

బగ్డోగ్రా విమానాశ్రయం నుంచి సుందర హిమాలయ శ్రేణులకు వెళ్ళేదారి సిలిగురి పట్టణానికి ఒక ప్రదక్షిణంచేసి క్రమంగా పర్వతారోహణ ప్రారంభిస్తుంది. సిలిగురి పట్టణం ఎల్లప్పుడూ చలిచలిగా నిద్రమత్తుతో జోగుతున్నట్లు వుంటుంది. అక్కణ్ణించి ఆదారి వెంట అలాగే రెండుమైళ్ళు పైకిపోతే అక్కడ నాలుగురోడ్లు కలిసే కూడలి వుంది. అక్కడ ఎడంచేతివైపు తిరిగి కొంతదూరంపోతే స్వర్గానికి ప్రాంచి అనతగ్గ డార్జిలింక్ వస్తుంది. అలా కాక కుడివైపు తిరిగి వెళ్ళితే టిబెట్టుకు ముఖద్వారం వంటి కాలింపాంగ్ వస్తుంది. కూడలి వరకు వచ్చేకార్లు గబుక్కున అలవాటు కొద్దీ ఎడంచేతివైపే తిరుగుతాయి. కుడి (కాలింపాంగ్) వైపు ఎవరూ పోరు సాధారణంగా. ఈమధ్య ఒక కారు యిక్కడకు వచ్చి, కాసేపు తటపటాయించి చివరికి కుడివైపు తిరిగింది. ఆకారులో యిద్దరు బహుకెట్లే లున్నారు. ఒకాయన నజీర్ హుస్సేన్ (ఆఫ్ 'దిల్ దేకే దేఖో' ఫేం), రెండో వ్యక్తి ఆయన కుడిభుజం ఛాయాగ్రాహకుడు దిలీప్ గుప్త. లోగడ అనేకమంది నిర్మాతలు, దర్శకులు, ఛాయాగ్రాహకులు యిక్కడవరకు వచ్చి డార్జిలింగ్ దారే పట్టారు. కాని కాలింపాంగ్ సుందర దృశ్యాలను చిత్రీకరించుకొనేందుకు వారు నోచుకోలేదు — కాలింపాంగ్ వద్ద ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించడానికి మాటలు చాలవు (ముఖ్యంగా యిక్కడ చోటు చాలదు). నజీర్ హుస్సేన్, దిలీప్ గుప్త కలిసి అంత గొప్ప సౌందర్యాన్ని సెల్యులాయిడ్ రిబ్బన్ లోనికి యిరికించారు.

వీరివెంట వచ్చిన యితర సాంకేతిక నిపుణులు, నటీనటులు డార్జిలింగ్ లో మకాం వేశారు. అంతకుముందు రెండు మూడురోజులపాటు దేవానంద్, ఆశాపరేఖ్ అక్కడ తిరిగగా, ముచ్చటగా ప్రేమించుకున్నారు. సుందర హిమాలయ శ్రేణులనేపథ్యంలో, లతాముకేష్ కమ్మనిగొంతులు కాసేపు అరువు తెచ్చుకుని విడివిడిగా, జంటగా నాలుగు పాటలు పాడుకున్నారు.

దుర్గమ పర్వత ప్రాంతాలలో కొన్ని దృశ్యాలను చిత్రీకరించడానికై గౌహతినుంచి ప్రత్యేకంగా ఒక హెలికాప్టర్ ను తెచ్చారు. తిరిక సమయాల్లో దేవానంద్, ఆశాపరేఖ్ ఆ హెలికాప్టర్ లో షికార్లు చేశారు. అంత ఎత్తునుంచి అంత గొప్ప ప్రకృతి సౌందర్యాన్ని చూస్తుంటే వారికి కళ్ళు చెదిరిపోయాయట. కల, నిజమా, స్వర్గమా? దాని భ్రాంబా అన్న భ్రమ కల్గిందట. ప్రేక్షకుల హృదయాలనూ, జేబులనూ దోచుకునేందుకై నజీర్ హుస్సేన్ యింతశ్రమ పడ్డారు. 'జబ్ ప్యార్ కిసీసే హోతాహై' (ఎప్పుడు ఎవరిని ప్రేమిస్తానో!) అనేపేరిట ఆయన స్వయంగా నిర్మిస్తున్న చిత్రం విడుదల అయ్యే వరకు (యింకొక రెండు మూడు నెలలు) ఓపిక పడితే వాళ్ళు చూసిన దృశ్యాలన్నింటినీ మనమూ చూడవచ్చును. ఆయన లోగడ దర్శకత్వం వహించిన 'తుమ్ సా నహీ దేఖా', 'దిల్ దేకే దేఖో' చిత్రాలను మించి సువర్ణోత్సవాలు చేసుకోదగ్గ హంగులన్నీ యీ చిత్రంలో వున్నాయని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. శంకర్ జైకిషన్ దీనికి సంగీతం కూర్చుతున్నారు. శైలేంద్ర, హస్రత్ జైపురి పాటలు వ్రాశారు. ప్రాణ్, రాజేంద్రనాథ్, సులోచన మున్నగువారు కూడా యిందులో నటిస్తున్నారు.

భారత సోవియెట్ సంయుక్త నిర్మాణం

తజిక్ తత్వవేత్త, కవి అయిన మిర్జా బెదిల్ రచించిన పద్యకావ్యం ఆధారంగా భారత సోవియెట్ దేశాలు సంయుక్తంగా ఒక చిత్రాన్ని నిర్మించడానికి సంప్రదింపులు జరుగుతున్నాయి. మధ్య ఆసియా గాయకుడు మదానా, భారతీయ నర్తకి కోమ్దేల ప్రేమగాథ దీని యితివృత్తం. ఎస్. రషిదోవ్, వి. వి. కోవిచ్ (స్క్రిప్టు) వ్రాశారు. ఈ చిత్రంలో కొంతభాగం సోవియెట్ దేశంలోని ఉజ్బెకిస్తాన్ లోనూ, మరికొంతభాగం భారతదేశంలోనూ నిర్మించబడుతుందని, సంప్రదింపుల కొరకై మాస్కో వెళ్ళివచ్చిన ఎస్. ముఖర్జీ తెలియ జేశారు. సోవియెట్ దేశం తరఫున కమిల్ యెర్మటోవ్ దర్శకత్వం వహిస్తారు. భారతదేశం తరఫున దర్శకత్వం ఎవరు నిర్వహిస్తారో యింకా నిర్ణయం కాలేదు. నటీనటుల సంగతి కూడా యింకా తెలియదు.

తల్లి ఇచ్చిన ఆజ్ఞ

విక్రం ప్రొడక్షన్స్ వారి 'తల్లి ఇచ్చిన ఆజ్ఞ' తెలుగు (డబ్బింగు) చిత్రం విడుదల తేదీ నిరవధికంగా వాయిదా పడింది. ఈ చిత్రం యీనెల 23 వ విడుదల కాగలదని లోగడ ప్రకటించబడింది. శివాజీ గణేశన్, సావిత్రి, రంగారావు ప్రభృతులు నటిస్తున్న యీ చిత్రాన్ని నవయుగ వారు విడుదల చేస్తున్నారు.

'వీరసామ్రాజ్యం' చిత్రంలో బి. సరోజాదేవి

పొదుపు పత్రాలరూపంలో ప్రభుత్వ బహుమతులు

ప్రభుత్వ బహుమతులనుపొందే చిత్రాలనిర్మాతలకు, దర్శకులకు యికమీదట నగదు రూపంలోకాక జాతీయ పొదుపు పత్రాల రూపంలోనూ, ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్ సర్టిఫికేట్ల రూపంలోనూ చెల్లించాలని భారత ప్రభుత్వం ఇటీవల నిశ్చయించింది. ఈ నిశ్చయానికి వచ్చేముందు ప్రభుత్వం ఫిలిం ఫెడరేషన్ తో సంప్రదించింది. అన్ని భాషలవారికి తగినంత ప్రాతినిధ్యం లభించేవిధంగా ప్రభుత్వ బహుమతుల కేంద్రపరిశీలక సంఘాన్నీ, ప్రాంతీయ పరిశీలక సంఘాలనూ విస్తృతి పరచాలనికూడా కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

బర్మన్ ప్రతిభకు పరీక్ష

చారు చక్రవర్తి రచించిన బెంగాలీ నవల 'తమోషి' ఆధారంగా బిమల్ రాయ్ నిర్మిస్తున్న 'బందిని' చిత్రానికి ఎస్. డి. బర్మన్ సంగీతం సమకూర్చబోతున్నాడు. బర్మన్ యిటీవల కొద్దికాలం విశ్రాంతి తీసుకొనేందుకై శ్రీనగర్ వెళ్ళిన సందర్భంగా ఈ నవలను వెంట తీసుకుని వెళ్ళారు. ఆ నవలను చదివి ఆయన ముగ్ధుడైపోయాడు. వెంటనే ఆ చిత్రానికి సంగీతం కూర్చడానికి తన సమ్మతిని తెలియజేశాడు. సంగీతంలో తనకుగల యావత్ ప్రతిభను పరిపూర్ణంగా ప్రదర్శించడానికి తగిన అవకాశం ఈ చిత్రం ద్వారా తనకు లభిస్తున్నదనీ, ఈ చిత్రం తన ప్రతిభకు పరీక్ష కాగలదని బర్మన్ తెలియజేశాడు. ఈ చిత్రంలో నూతన్ ప్రధానభూమిక నిర్వహిస్తున్నది. బిమల్ రాయ్ దర్శకత్వం వహిస్తారు.

మద్రాసు తారలకు సెలవుదినం

తారల దినోత్సవ సందర్భంగా ఈ నెల 25వ తేదీన దక్షిణ భారత సినీతారలసంఘం ఆధ్వర్యాన మద్రాసులో క్రీడలు జరుగుతాయి. ఆరోజున సినీనటులంతా స్టూడియోపనుల నుంచి సెలవు పుచ్చుకుని క్రీడలలో పాల్గొంటారు.

నేపథ్య గాయకులకు లతా చేతి వడ్డన

బొంబాయి నేపథ్యగాయకుల సంఘ కార్యవర్గ సమావేశం యిటీవల సంగీత దర్శకుడు చిత్రగుప్త యింటిలో జరిగింది. అధ్యక్షుడు ముఖేష్ అనారోగ్య కారణంగా హాజరుకాకపోవడం వలన, ఉపాధ్యక్షులలో ఒకడైన మన్నాడే సమావేశానికి అధ్యక్షత వహించాడు. తలత్ మహమ్మద్, లతా మంగేష్కర్, చిత్రగుప్త, మహేంద్రకపూర్, సి. హెచ్. ఆత్మా, దిలీప్ ఢోలాకియా, నిర్మాత రామ్ కమలాని హాజరయారు. బొంబాయిలో జనవరి 7వ తేదీన జరపదలచుకున్న వినోద కార్యక్రమాన్ని మార్చి నెలకు వాయిదా వేస్తూ తీర్మానించారు.

సమావేశానంతరం కమ్మని విందు జరిగింది. అతిథులందరికి లతా తన అమృత హస్తాలతో స్వయంగా వడ్డించింది. ఆరోజు గురువారం కావడంవలన ఆమె భోజనంచేయలేదు. ప్రతిగురువారం ఆమె ఉపవాసం వుంటుంది.

క్లార్క్ గేబుల్ వీలునామా

ఉత్తర హాలీవుడ్ లోని ఒక్క యింటిని మినహా మిగతా తన యావదాస్తిని క్లార్క్ గేబుల్ తన ఐదవ భార్యకు వ్రాసి యిచ్చాడు. ఆ యింటిలో ఆయన మొదటిభార్య జోసెఫిన్ డిల్లన్ నివసిస్తున్నది. ఆయన ఆ యింటిని ఆమెకే వదిలివేశాడు. ఆయన ఆస్తిమొత్తం విలువ 10 లక్షల డాలర్లు (సుమారు 50 లక్షల రూపాయలు) కు పైబడి వుంటుంది. ఆయన మొదటిభార్య వయస్సు 75 సంవత్సరాలు. ఆమె ఆయనతో 6 సంవత్సరాలు కాపరం చేసి 1930లో విడాకులిచ్చింది. (చనిపోయేనాటికి క్లార్క్ గేబుల్ వయస్సు 59)

బొంబాయిలోని ఆంధ్ర విద్యాసంఘం వారి ఆహ్వానంపై ఘంటసాల వెంకటేశ్వరరావు యిటీవల బొంబాయి వెళ్ళి అక్కడి సంగీత ప్రియుల వీనులకు విందు చేసి వచ్చారు.

'మా బాబు' చిత్రంలో సావిత్రి

మనలో మనమాట

బాలలూ! మీరు ఒకరినుంచి ఏదో ఒకటి నేర్చుకుంటూ వుంటారు. వారిలో ఎవరో ఒక వీరుడు మీకు బాగా నచ్చినవాడై వుంటాడు. ఒకరికి ఛత్రపతి శివాజీ కావచ్చు, మరొకరికి నెపోలియన్ బోనపార్టి కావచ్చు. వేరొకరికి స్టాలిన్, ఇంకొకరికి రాణాప్రతాప్ — ఇలాగే ఒక్కొక్కరికి ఒక వీరుడంటే ఎంతో అభిమానం ఏర్పడుతుంది.

వీరంతా పెద్దవారు. అంతేకాదు, బాలలలో కూడా సాహస కృత్యాలు చేసినవారు అనేకమంది వుంటారు. మీరు పత్రికలు చదివితే అటువంటివారి సంగతులు మీకు తెలుస్తూ వుంటాయి.

సాహస కృత్యాలు చేసినవారినే కాదు, వయస్సుకు మించిన చాకచక్యం, బుద్ధి కుశలత కనబరిచిన వారిని కూడా మనం మెచ్చుకొంటాము. ఫ్రాన్సులో మినార్డ్ డోమెట్ అనే బాలిక తన బాల్యంలోనే అసాధారణమైన కవిత్వం చెప్పేదట.

ఒక చిన్న డచ్ బాలుడు స్కూలునుంచి ఇంటికి వెడుతున్నాడు. డచ్ బాలుడు అంటే మీరు ఆ బాలుని దేశం హాలెండ్ అని గ్రహించేవుంటారు. హాలెండు సముద్ర మట్టానికి దిగువనున్న దేశం. అందుచేత సముద్రం పొంగి నగరాలు, పట్టణాలు నాశనం కాకుండా పెద్దపెద్ద గట్లు వేశారు. ఆ గట్లనే డైక్స్ అంటారు. ఆ గట్లు పెద్ద గోడల్లా వుంటాయి. ఒకనాడు బడినుంచి ఇంటికి వెడుతూ ఆ గోడలో ఒక రంధ్రం నుంచి నీరు చిమ్ముకుని రావడం చూశాడు. ఎవరినైనా పిలుచుకు రావడానికి వెడితే ఆ రంధ్రం పెద్దదై గోడకూలి నగరం అంతా మునిగి పోతుంది అని ఆ బాలుడు గ్రహించి... తన వ్రేలు ఆ రంధ్రంలో పెట్టాడు. ఆ రాత్రంతా చలిలో గజగజ వణుకుతూ, భోజనమైనా లేకుండా, నిద్ర పోకుండా అలాగే నిలబడివున్న బాలుని తెల్లవారగానే ప్రజలు చూశారు. అధికారులు వచ్చి ఆ రంధ్రం పూడ్చివేశారు. ఆ బాలుని 'మహావీరుడవు' అని, 'నగరం జలమయమై ధ్వంసమైపోకుండా కాపాడావు' అని పొగడారు.

అలాగే మీలో కూడా అనేకమంది ధైర్యవంతులు వుంటారు. మీలో కూడా ఇతరుల కోసం మీసుఖం త్యాగంచేయగలవారు వుంటారు. తల్లి చనిపోతే — 10, 12 ఏళ్ళ అమ్మాయిలు తమ చిన్న చెల్లెళ్లను, తమ్ముళ్లను పెంచి పెద్దచేసిన సందర్భాలు ఎన్నో వున్నాయి. అందరూ తమకు అవకాశం కలిగినపుడు స్వీయ సామర్థ్యానికి లోపపడక, ధైర్యం, త్యాగం ప్రదర్శించాలి. మర్యాద అలవరుచుకోవాలి.

మీ బడిపంతులు కాని, మీ తలిదండ్రులకు తెలిసినవారు కాని ఇంటికి వచ్చినపుడు మీరు నమస్కరించాలి. దారిలో ఆ తర్వాత ఎక్కడైనా కనిపించినపుడు కూడా నమస్కారం చెయ్యాలి. అది మీలో వినయ సౌశీల్యాలు పెంపొందిస్తుంది. 'ఎంత బుద్ధిమంతుడు ఆ అబ్బాయి?' 'ఎంత మంచి పిల్ల ఆ అమ్మాయి' అనుకొనేటట్లు ప్రవర్తించాలి. అప్పుడే మీరు మీ జీవిత సౌధంలో ఒక సోపానం ఎక్కినట్లు. అలాగే వయస్సు పెరిగిన కొలదీ ఒక్కొక్క మెట్టు ఎక్కి ప్రయోజనకరమైన జీవితాలు గడపాలి.

మరి ఒకటి రెండు తమాషాలు చెబుతాను. నవ్వుతారా?

సుందరం: నీకు మీ ఆవిడకూ అభిప్రాయ భేదాలు ఏమైనా వున్నాయా?

సూర్యం: ఉన్నాయి. కాని ఆ భేదాన్ని నేను మా ఆవిడకు తెలియనీయను.

○ ○ ○

నరసమ్మ: (భర్తనుచూసి) మీకూ అస్తమానం పత్రికో, పుస్తకాలో చదువుకోవడం తప్పితే మరేమీ అక్కరలేదు. ఇక్కడ నేను వున్నానన్న మాటైనా లేదు, నావంక చూడరు. మాట్లాడరు. ఛీ... వెధవ బ్రతుకు!

సూరయ్య: అరెరె! ఎంతమాట నరసూ!... నిన్ను గమనించక పోలేదు. నువ్వంటే నాకు తగని ప్రేమ, అభిమానం. అన్నీ వున్నాయి. నా జీవితం కంటె నిన్ను మిన్నగా చూస్తాను. నువ్వు నడిచినచోట్ల పువ్వులు చల్లి, వాటిని కళ్ళ కద్దుకొంటాను. దయవుంచి, అయిదు నిమిషాలు క్రికెట్ స్కోర్ చదివేసే వరకూ నోరు మూసుకొంటే సంతోషిస్తాను.

బాలమేధావులు:

డాక్టర్ శామ్యూల్ జాన్సన్

డాక్టర్ శామ్యూల్ జాన్సన్ 1709 లో జన్మించాడు. 1784 వరకూ జీవించాడు.

ఇతని ప్రతిభను ఆదిలో తండ్రి గుర్తించలేదు. తల్లి గుర్తించింది. బాల్యం నుంచి అతడు అద్భుతమైన జ్ఞాపకశక్తిని ప్రదర్శించేవాడు. చిన్నతనంలోనే చదవడం, వ్రాయడం కూడా అలవడింది. అన్ని విషయాలు తెలుసుకోవాలని కుతూహలపడేవాడు. రెండేళ్ళన్నర్థం వయస్సులోనే యితడు చదవడం, వ్రాయడం, అన్నీ అదేమిటి, ఇదేమిటి అని అడిగి తెలుసుకొడానికి ప్రయత్నించడం జరిగిందట.

రోజా తల్లి ప్రార్థన గీతాల పుస్తకంయిచ్చి, ఒక గీతం చూపించి 'శామ్! దీనిని నువ్వు కంఠస్థం చెయ్యాలి' అని చెప్పేదట. అలా చెప్పి మేడ మీదికి వెళ్ళేసరికి ఆమె కూడానే వున్నశామ్యూల్ అక్కడికక్కడే ఆ గీతం అప్పగించేవాడట.

ఈ జ్ఞాపక శక్తిని చూసి ఆశ్చర్యపడిన ముగ్గురు బాలురు రోజూ అతని యింటికి వచ్చి తమ భుజాలపై ఎత్తుకు తీసుకు వెళ్ళేవారట. ఎందుకోసం? తన పాఠాలు అప్పటికే చదివి హోంవర్కు పూర్తి చేసుకుని వున్న శామ్యూల్, తమ పాఠాలు కూడా చెప్పి హోంవర్కు చేసి పెడతాడనే ఆశతో.

ఉపన్యాసంలో అన్ని విషయాలు చర్చించాలి. కాని విసుగెత్తకుండా వుండడానికి సంగ్రహంగా వుండాలి.

విజ్ఞాన వీధి

బాలలూ! యీ ప్రశ్నలకు మీరు జవాబు చెప్పగలరేమో ప్రయత్నించండి.

1. ఉత్తర, దక్షిణ ధ్రువాలపై తొలిసారిగా విమాన ప్రయాణం చేసిన వారెవరు?
2. సాల్మన్ దీవులు ఎక్కడున్నాయి?
3. గ్రామఫోన్ కనిపెట్టిన దెవరు?
4. 'టేబుల్ టెన్నిసు' మొట్టమొదట కనిపెట్టిన దెవరు?
5. షేక్స్పియర్ వ్రాసిన నాటకాల్లో ఒకదానిలో ఒక యువతి అనేక కష్టాలు, ఆపదలు, అధిగమించినందుకు ఒక యువకుని ప్రేమిస్తుంది. ఆ యువతి యెవరు?

(జవాబులు యీపేజీలోనే ఉన్నాయి. చివరికాలం చూడండి.)

బాలవిహారం

★ రాజుగారి తీర్పు ★

పూర్వం ఒక రాజు ఉండేవాడు. ఆ రాజుపేరు విక్రముడు. తన రాజ్యంలో ప్రజల కష్టసుఖాలను గురించి స్వయంగా తెలుసుకోవాలనే కోరికతో ఆయన ఒకనాటి రాత్రి తన మంత్రిని పిలిచాడు. ఇద్దరూ మారువేషాలు ధరించి, నగరంలోకి బయలుదేరారు.

నగరంలోని ఒక వీధిలోకి వారు రాగానే రక్షక భటుడు ఒకడు ఒక దుకాణం తాళం బద్దలు కొట్టి, దొంగతనంకోసం ఆ దుకాణంలో ప్రవేశించాడు. తన కొలువులోని రక్షకభటుడే యింతటి దారుణానికి పాల్పడడం చూసి రాజు నిశ్చేష్టుడైనాడు.

ఆ భటుడు దుకాణం నుంచి యివతలకు రాగానే చెయ్యిపట్టుకొని "నా రాజ్యంలో రక్షక భటులే దొంగతనాలకు దిగిన దెప్పటినుంచి?" అని అడిగాడు.

రక్షకభటుడు రాజును చూసి, నెమ్మదిగా వినయంగా చెప్పాడు: "మహారాజా! నేను చేస్తున్న దానితో తప్పేమీలేదు. మా శాఖ అధికారే ఈపని చేస్తున్నాడు."

'ఓహో! అలాగా? అయితే, అతనిని చూపించు' అన్నాడు మహారాజు.

ఆ రక్షకభటుడు రాజును, మంత్రిని ఒక సందుకోకి తీసుకువెళ్ళాడు. రక్షక భటాధికారి ఒక నిచ్చెనమీదుగా ఒక మేడలో దొంగబడుతున్నాడు. రాజు అతని చెయ్యి పట్టుకొని "బాధ్యతగల అధికారివి. నీకిది ఏమిపోయేకాలం?" అని మందలించాడు.

"మహారాజా! దీనికే మీరు ఆశ్చర్య పడుతున్నారా? కొత్వాలే తనని చేస్తూ వుండగా నేను చేస్తే తప్పు అయిందా?" అన్నాడు రక్షకభట శాఖాధికారి.

"కొత్వాలే ఈ పని చేస్తున్నాడేమి? అయితే కొత్వాలును చూపించు" అన్నాడు రాజు.

రక్షక భటాధికారిని, భటుని, మంత్రిని వెంటపెట్టుకొని రాజు కొత్వాలుయింటికివెళ్ళాడు. కొత్వాలు దొంగలు తెచ్చిన డబ్బులో వాటా తీసుకొంటూ వుండడాన్ని గమనించాడు. కొత్వాలును పిలిచి "నా రాజ్యంలో కొత్వాలే దొంగసొమ్ములో వాటా తీసుకోవడంకంటే సిగ్గుచేటు పని మరొకటి లేదు." అన్నాడు.

"మహారాజా! నేనొక్కడనే ఈ పని చేయడంలేదు. న్యాయమూర్తికూడా చేస్తున్నాడు." అని కొత్వాలు జవాబిచ్చాడు.

రాజు వీరిందరినీ వెంటపెట్టుకొని న్యాయమూర్తి ఇంటికి వెళ్ళాడు. న్యాయమూర్తితో కొందరుషావుకార్లు మాట్లాడుతున్నారు. డబ్బుతో నిండిన సంచులు కొన్ని న్యాయమూర్తి ముందు వున్నవి.

"ఇంతరాత్రివేళ వీరందరూ యిక్కడకు రావలసినపని ఏమి? ఈ డబ్బెక్కడిది? న్యాయమూర్తివై వుండి లంచాలు తీసుకొంటున్నావా? ఇదేనా నీ ధార్మిక బుద్ధి? ఇదేనా నీ న్యాయం?" అని రాజు గద్దించాడు.

"మహారాజా! మీ వెనుక వున్న మంత్రిని ఆ ప్రశ్న వేయండి. నేను అక్రమంగా తీసుకొంటున్న ఈ డబ్బులో మంత్రికి సమానమైన వాటా వుంది." అన్నాడు న్యాయమూర్తి.

"అయితే మంత్రీ! ఈ అన్యాయంలో నీకూ కూడా పాలున్నదన్నమాట. అవునా?" అని మహారాజు.

"మహారాజా! నేనేకాదు, నా తండ్రి, తాతకూడా మీ కొలువులో వుంటూ ఈ పని చేశారు. వారి నడవడే నాకు ఒరవడి అయినది." అన్నాడు మంత్రి.

రాజు అప్పుడు వారి నెవరినీ ఏమీ అనలేదు. "సరే! రేపు ఉదయం 11 గంటలకు మీరంతా దర్బారుకు రండి" అని ఉత్తరువుచేసి తన భవనానికి వెళ్ళిపోయాడు.

మరునాడు వారంతా రాగానే మహారాజు "మీకు నా ప్రజలను కాపాడడంకోసం నేను ఉద్యోగాలిచ్చాను. జీతాలిస్తున్నాను. మీరు నా ప్రజలను రక్షించడానికి బదులు భక్షిస్తున్నారు. పైగా, నాడు చేసినపుడు నేను చేస్తేనేమి...అని వాదించి మీ తప్పులను సమర్థించుకొంటున్నారు కూడా. మీరు చేస్తున్నది చట్టవిరుద్ధము. మిమ్మల్ని క్షమించరాదు. మీకందరకు మరణ దండన విధిస్తున్నాను. ఇది చూసి అయినా మిగిలిన ఉద్యోగులు సరిగా నడుచుకొంటారు. లేకపోతే వారికి కూడా యిదే గతి!" అన్నాడు.

రక్షకభటుడు, రక్షకభటాధికారి, కొత్వాలు, న్యాయమూర్తి, మంత్రి వీరికి మరణదండన విధించిన తర్వాత — యిక ఆ రాజ్యంలో ప్రభుత్వోద్యోగులు అక్రమాలకు పూనుకోవడం నిలిచిపోయింది. ప్రజలు సుఖపడ్డారు.

కొత్వాలు శౌర్యాన్ని రాజు చూశాడు

సూక్తులు

వదరే నాలుక వాడిన కొలది పదునెక్కే కత్తిలాంటిది. —వాషింగ్టన్ ఇర్వింగ్

మనల్ని విసిగించే వాళ్లని తరచుగా క్షమించగలం. కాని మనం ఎవరినైతే విసిగిస్తామో వారిని క్షమించలేం. —లా రోషిఫాల్డ్

తరచు నేను వ్రాసినదే ఉదహరిస్తూ వుంటాను. అదే నా సంభాషణకు రక్తినిస్తూ వుంటుంది. —బెర్నార్డ్ షా.

వితండవాదానికి సమాధానం చెప్పనక్కరలేదు. అలా ఆ వాదాన్ని అవతలి మనిషి కొనసాగిస్తూ వుంటే వూరుకోవడమే ఉత్తమ సమాధానం. —సిడ్నీ స్మిత్.

★ ప్రాయశ్చిత్తం ★

పొట్టి కథ

అనగా అనగా ఒకవూరుండేది. ఆ వూరికి వెలుపల పెద్ద చెరువుండేది. ఆ చెరువులో ఎన్నో చేపలుండేవి. ఒకనాడు ఒక చేప రెండోచేపతో అంది:

"రోజూ ఇక్కడకు ఒక రాణి వస్తుంది. దాని కళ్లు మిలమిల మెరుస్తూ వుంటాయి. శరీరం స్వచ్ఛంగా ధవళంగా మిలమిల మెరిసిపోతూవుంటుంది. వచ్చి నీళ్లలో దాని ప్రతిబింబం చూసుకొంటూ వుంటుంది. నాతో మాట్లాడుతుంది కూడా."

"నీ మొహం...నువ్వు చూస్తున్నది రాణికాదు. గట్టుమీద మేడవుండే ఆ మేడలో వుండే పిల్లి అది. దానికి తగని గర్వం. తగని అహంకారం" అంది.

"నేను మాట్లాడతాను చూడు" అంది చేప.

పిల్లి మామూలుగా రోజూ వచ్చినట్లే వచ్చింది, చెరువుగట్టున నిలబడింది. ఆ నీటిలో తన ప్రతిబింబం చూసుకొంది. 'ఇవాళ మరీ అందంగా వున్నాను.' అంది.

చేప "ఆ మాట నిజం" అంది.

"ఇవాళ పౌడర్ కూడా ఒంటికి పూసుకొన్నానేమో, ఘుమఘుమ లాడిపోతున్నాను" అంది పిల్లి మళ్ళీ.

"అవును. నిజంగా ఘుమఘుమలాడిపోతున్నావు" అంది చేప.

రెండోచేప "అది నీతో మాట్లాడటంలేదు. దానిలో అదే అనుకొంటోంది. దానిరోగం నేను కుదురుస్తాను చూడు" అంటూ — "పిల్లీ! నిజంగా నువ్వు అందంగా వున్నాననుకొంటున్నావా? నీబుద్ధి బుగ్గిగానూ? పాలు కనిపిస్తే త్రాగేసి ఇంట్లోవాళ్లకి కాఫీలు లేకుండా చేస్తావు. అన్నం ముట్టుకొని — తిరిగి వండుకొనేటట్లు చేస్తావు. నువ్వు చేసేపని ఒక్కటే మంచిదికాదు. పాపం చిన్న చిన్న ఎలుకలు — వాటిమానాన అవి బ్రతుకుతూ వుంటే వాటిని చంపుతావు. ఛీ." అంది.

"ఏమిటే వదురుతున్నావు? నిన్ను మాత్రం ప్రజలు గౌరవుకొంటారా? తింటున్నారు. నువ్వు దగ్గరకువస్తేనే వాసన." అంది.

"నీ మొహం!...నువ్వు అసలు నీళ్ళు పోసుకోనే పోసుకోవు. ఎంత అశుభ్రంగా వుంటావు. మేము 24 గంటలూ హాయిగా ఈదుకొంటూ సంతోషంగా, ఆరోగ్యంగా వుంటాం."

"నోరు మూస్తావా? నిన్ను చంపమన్నావా?" అంది పిల్లి.

"శక్తివుంటే రా..." అంది చేప. పిల్లి నీళ్లలోకి గూకింది. కాని అది ఈదలేదు కదా! అబ్బో, దబోమంది. చేపలన్నీ వచ్చాయి. పిల్లిని ఒడ్డుకు గెంటాయి. పిల్లి గట్టుచేరింది. గజగజ వణుకుతోంది.

"ఇప్పుడు నీఅందం బాగుంది... నీ శరీరం ముడుచుకుపోయింది. అద్దంలో చూసుకో" అంది చేప.

పిల్లి తన ఒళ్లు చూసుకొంది. ఛీ అనుకొని పరుగెత్తింది. నాటినుంచి తన అహంభావం వదులుకొంది. మళ్లీ తన ప్రతిబింబం చూసుకొని మురిసిపోవడానికి ఆ చెరువుదగ్గరికి వెళ్లలేదు ఆ పిల్లి!

విజ్ఞానవీధిలోని ప్రశ్నలకు జవాబులు

1. అడ్మిరల్ రిచర్డ్ ఇ. బియర్డ్.
2. పసిఫిక్ మహా సముద్రంలో ఆస్ట్రేలియాకు ఉత్తరంగా న్యూగినీకి తూర్పుగా వున్నాయి.
3. థామస్ ఆల్వా ఎడిసన్.
4. 19 వ శతాబ్దం చివర లండన్ లోని ఒక ఆటవస్తువుల విక్రేత దీనిని కనిపెట్టాడు.
5. డెస్ డెమోనా—ఒథెలోలో.

జమీందారుతో విందు

అనగా అనగా ఒక గ్రామం. ఒకసారి ఆ గ్రామంలో రైతులు రచ్చబండమీద కూర్చొని పిచ్చాపాటి మాట్లాడుకొంటున్నారు.

గ్రామ దుకాణదారు చెప్పే బడాయికోరు కబుర్లకు అంతులేకుండా వున్నది. నేను యిలా చేసాను, అలా చేసాను అని నోటికొచ్చినట్లల్లా పేలేస్తున్నాడు.

"జమీందారుగారివిడిదిగృహంలో వుంటుండే వాణ్ణి", అన్నాడు.

అక్కడ కూర్చొని వింటున్నవారిలో ఒక పేద రైతు వున్నాడు. ఆడాబుసరి కబుర్లు వినివిని ఆతనికి విసుగుపుట్టి యిలా అన్నాడు.

"జమీందారుగారి అతిథిగృహంలో వున్నావని మహా డాబుకబుర్లు చెపుతున్నావు. అదొక గొప్ప విషయమా? కావాలంటే నేను జమీందారు గారితో విందారగించి వస్తాను".

"ఓహోహో మహా చెబుతున్నావు. ఈ మొహమేనా జమీందారుతో విందారగించేది!" అన్నాడు దుకాణదారు.

"నేనంటున్నాగా జమీందారు గారితో స్వయంగా కూర్చొని భోంచేసి వస్తాను."

"నీతరం కాదాపని".

"పందెం కడతాను. జమీందారుతోకూర్చుని మరీ భోంచేసి వస్తాను. నువ్వు ఓడిపోతే నాకు రెండు గుర్రాలివ్వాలి. నేను ఓడిపోతే నీకు మూడేళ్ళు వూడిగం చేస్తాను".

దుకాణదారుకు రోషం వచ్చింది.

"రెండు గుర్రాలేమి కర్మం, ఇంకో గుర్రం పిల్లను కూడా యిస్తాను, నేనోడిపోతే. ఇక్కడున్నవాళ్ళంతా సాక్ష్యం".

ఈవిధంగా వాళ్ళిద్దరూ సవాలు చేసుకొన్నారు. మర్నాడు పేదరైతు జమీందారింటికి వెళ్ళి ఆయన్నిలా అన్నాడు:

"దొరగారూ ఒక మాటడుగుతాను యెవ్వరికీ చెప్పబోకండేం. నాటోపీ అంత బంగారపు ముద్దనుయెంతకుఅమ్మవచ్చోతెలియజేస్తారూ!"

జమీందారు ఆనందానికిఅంతు లేకపోయింది. పేదరైతుప్రశ్నకు సమాధానం యివ్వకుండానేముందు తన దాసీజనాన్ని పిలిచి, "విందుకు యేర్పాట్లు చేయండర్రా, యీ రైతు నాతో విందారగిస్తాడు" అన్నాడు.

రైతువైపు తిరిగి "కూర్చోనవయ్యా. ఎందుకాబిడియం? నీయిష్టం వచ్చినంత తిను. కావలసినంత సారాయి తాగు. మొగమాట పడవద్దు" అన్నాడు.

ఆ విధంగా పేదరైతు జమీందారు కలసి సుష్టుగా భోంచేసారు.

విందు పూర్తయిన తరువాత జమీందారు ఆత్రంగా ఇలా అన్నాడు.

"బంగారపుముద్ద త్వరగా తీసుకొని రావోయ్ ఒక కుంచెడు ధాన్యం, అర్ధ రూపాయి నీకు యిస్తాను."

"బంగారంముద్ద నాదగ్గ రెక్కడిది దొరా! నాటోపీ అంతటి బంగారపుముద్ద ధర యెంతుంటుందో తెలుసుకుందామని వట్టినే అడిగాను. అంతే" అన్నాడు రైతు.

జమీందారుకు పట్టరాని కోపం వచ్చింది. "బుద్ధిలేనివాడా పో!" అని అరిచాడు.

"నేనెందుకు బుద్ధిలేనివాడ్నవుతాను దొరా. మీరేనన్ను యెంతో గౌరవించి విందుకూడా చేసారు. ఈ విందారగించినందుకు దుకాణదారు రెండు గుర్రాలను, ఒక గుర్రపు పిల్లను కూడా యిస్తుండే. యిప్పుడు అలాంటప్పుడునేనెందుకు బుద్ధిలేనివాణ్ణవుతాను?" అంటూ పేదరైతు చల్లగా బయటికి వచ్చాడు.

—రష్యన్ జానపద కథ

చిట్టెలుక



చిట్టెలుకే అయితేనేమి
వలను వడ్డ వనరాజును చూసి
జాలితోను తన గుండె కరుగగా
వలపంతల పాలైతివె ఓ
వనరాజా భీతిల్లకు మికనని
వలను కొరికి కాపాడిన కథ
విని వుందురు గద బాలల్లారా!

—చిట్టెలుకే

సామెత: దీర్ఘానుభవంతో చెప్పిన చిన్నవాక్యం —సెర్వాంటిస్.

వ్రాతప్రతి: తొందరగా పంపించబడి తిరిగి వచ్చేదీసి. —ఆలివర్ హెర్ఫర్డ్.

పంచమ స్కంధం

(గత సంచిక తరువాయి)

ఈశ్వరా! నీ యిష్టప్రకారం ఏమి చేసినా శిరసావహిస్తున్నాను. మహాప్రభూ! విశ్వ సార్వభౌమా! సేవకుణ్ణి ఆజ్ఞాపించు. నా తాత ప్రహ్లాదుడు కోరినదే నాకూ అనుగ్రహించు. ఏమి కావాలంటే అది యిస్తానన్నావు. ఏమిటి కావాలన్నాడు? నీ స్మరణ కోరుకున్నాడు. అదే పవిత్రమైన రాజ్యాధికారంకన్నా గొప్ప దనుకున్నాడు కాదా? ప్రభూ!

భగవంతా నీవు యిష్టపడితే వుంటుంది. నీవు ఇష్టపడక పోతే, అంతా మట్టిలో కలిసి పోతుంది. దీనిని శాశ్వతమని నమ్మినవాడు మూర్ఖుడు. కనుక నీ దాస్యంతప్ప మా తాత మరేమీ కోరలేదు. నన్నుకూడా ఆ విధంగానే అనుగ్రహించు. పరమేశా!

అని బలి వామనుణ్ణి ప్రార్థించాడు. ప్రహ్లాద చరిత్ర చెప్పేటప్పుడు ప్రహ్లాదగుణకథలు విస్తరించి చెప్పాను—అని శుకుడు తరువాత యిట్లా చెప్పాడు.

బలి హరి అనుగ్రహానికి పాత్రుడై, సుతలానికి అధిపతి అయ్యాడు. అక్కడ బలిచక్రవర్తి నివసించే భవనం ముఖద్వారంవద్ద లోకేశ్వరుడు వాసుదేవుడు గదాపాణియై, తన భక్తుడైన బలికి ఎవరి వల్లనూ ఏలాంటి ఆపాయమూ రాకుండా దివ్యాయుధాలను ధరించి హరి కావలాకాస్తూ యిప్పటికీ అలాగే ఉన్నాడు. ఒకప్పుడు రావణాసురుడు లోకాలన్నింటినీ వరుసగా జయిస్తూ, సుతలానికి కూడా వెళ్ళాడు. బలినికూడా జయించి సుతలం స్వాధీనంచేసుకుందామనే కోరికతో వెళ్ళి కోటలో ప్రవేశించబోయాడు. అక్కడ సింహద్వారం దగ్గరవున్న శ్రీహరి—లోపలికి వెళ్ళవద్దు, వచ్చినదారినే పో! బలిని చూడడానికికూడా నీకు యోగ్యత లేదు. ఇక్కడికు రావడమే చాలు. తెలిసో, తెలియకో వచ్చావు. పరాక్రమ ప్రతాపాల ప్రకటనం మంచిది కాదు. పో!—అని ఎంతచెప్పినా రావణుడు లక్ష్యపెట్టక, లోపలికివెళ్ళబోయాడు. ఎంత మృదువుగా, బుద్ధిగా చెప్పినా నీకు బుద్ధిలేదు. నీ కిదేశాస్తి అని హరి కాలి బొటనవ్రేలితో రావణుణ్ణి పది, పదిహేను యోజనాందూరంలో పడేటట్లుగా ఎగతన్నాడు. ఆ విధంగా బలికి సర్వకాల సర్వావస్థలలోనూ ఎవరివల్లా ఏలాంటి ఉపద్రవమూ రాకుండా చూస్తూ శ్రీహరి సంరక్షకుడై వుంటున్నాడు.

తలాతలలోకం సుతలానికి క్రిందుగా ఉన్నది. ఆ లోకానికి అధిపతి మయుడు. రాక్షస మాయలతో యుక్తియున్నైన శిల్పకళా ప్రావీణ్యం ఉట్టిపడేట్టు నగరాలు నిర్మించడంలో మయుడు అగ్రగణ్యుడు అని పేరు పొందినవాడై, తలాతల లోకంలో చక్కని ప్రాసాదం నిర్మించుకుని, ఆ లోకాన్ని పాలిస్తూ వుంటాడు.

త్రిపురనిర్మాత మయుడు మొదట త్రిపురాలలోనే ఉండేవాడు. మహావిష్ణువు సంకల్పాన్ని అను సరించి, ఫాలాక్షుడు త్రిపురాలను దగ్ధం చేయగా మయుడు నిరాశ్రయుడై, విష్ణువు పాదాలు పట్టుకుని ఏడిచాడు తనకునివాసం అనుగ్రహించమంటూ. సహజంగా దయాళువు అయిన హరి మయుని ఆక్రందనానికి జాలిపడి తలాతలానికి అధిపతిని చేసి, రక్షించాడు. సుదర్శనచక్రంవల్ల మయుడు యింకేభయం లేకుండా తలాతలంలో కాలం వెళ్ళిస్తున్నాడు.

తలాతలానికి దిగువన ఉండేది మహాతలం. ఆ లోకంలో కద్రూ సంతతి నాగులు ఉంటారు. ఎప్పుడూ చిర్రు, బుస్సుమంటూ అనేక శిరస్సులు గల రకరకాల నాగజాతి అక్కడ నివసిస్తూ వుంటుంది. ఆ నాగజాతిలో కుహక, తక్షక, కాళియ, సుషేణాదులు ముఖ్యులు. వారు సుదీర్ఘశరీరులు అయినా, ఎప్పుడు పక్షిరాజువచ్చి తమ ప్రాణాలను తీస్తాడో అనే ఉద్వేగంతో హడలిపోతూ, కళత్ర పుత్రాదులతో కూడుకుని, వదురుతో, బెదురుతో ఆ లోకంలో ఉంటూవుంటారు.

మహాతలానికి అధోలోకం రసాతలం. దానిలో దైత్యులూ, దానవులూ ఉంటారు. వారిలో నివాత కవచ కాలకేయాదులు ముఖ్యులు. వారు దేవతల పేరు వినితే భగ్గుమంటూ వుంటారు. వారికున్న సాహసం యింకేలోకంలోవారికీ లేదు. దేవన్నరలో అగ్నికి సాటిగా చెప్పదగ్గవారు. వారి తేజోబలసాహసాలు ఒక్క శ్రీహరితేజస్సు దగ్గరమాత్రం దివిటీముందు దివ్వెలైపోయాయి. శ్రీహరికిమాత్రం భయపడి వారు పుట్టలలో పాముల్లాగు ఆలోకంలో అణగిఉంటూ ఉంటారు. ఒకప్పుడు ఇంద్రదూతిక సరమ వారిదగ్గరకు రాగా :ఏమిటి ఇలా వచ్చావు నువ్వు, ఏమికావాలి నీకు అని వారు అడిగారు.

'ఒరే మీరు ఇంద్రుడిమీదికి రావాలనే ప్రయత్నంమాత్రం విడిచిపెట్టి ఇలా ఇక్కడేవచ్చినట్టు పడిఉండండిరా' అని ఆ సరమ ఇంద్రుణ్ణి ప్రస్తుతంచేసింది ఘనంగా. ఆ స్తుతి వాక్యాలతోనే వాళ్లకి దిగ్బంధనం అయిపోయింది. అలా వాళ్ళు అక్కడే నక్కిపోయి ఉండవలసివచ్చింది అని వేదం చెప్పింది.

రసాతలానికి క్రిందిలోకం పాతాళం. పాతాళంలో ఉండేదంతా పూర్తిగా నాగజాతి. ఆ జాతిలో వాసుకి మొదలైన మహానాగులు ఉంటాయి. శంఖ, కులిక, మహాశంఖ, శ్వేత, ధనుంజయ, ధృతరాష్ట్ర, శంఖచూడ, కంబళ, అశ్వతర, దేవదత్తాదులు ఆ నాగజాతిలో పేరెన్నికగన్నవారు. వారు ఆరు, ఏడు, పది, మారు, వేయి తలలు కలిగి ఉంటారు. ఆ నాగశ్రేష్ఠుల విశాల ఫణామణికాంతుల ప్రసారానికి భయపడి చీకటి ఆ లోకంలో ఏటాసంచలయిపోతూ ఉంటుంది.

పాతాళానికి పాదులో ఉంటాడు శేషుడు. అతని తోక ముప్పై వేల యోజనాల వెడల్పుగా ఉంటుంది. దానిని చుట్టగా చుట్టుకొని దానిపై ఉంటాడు. ఆదినారాయణుని మహోగ్రమైన శరీరం ఆ శేషుడు. అనంతుడనీ సంకర్షణుడనీ అతనికి అస్వర్ణ నామాలు. మహాకాయుని శిరస్సుపీద భూమి తెల్లావగింజ ఉన్నట్లు ఉంటుంది.

అనంతుడు లోకాలన్నింటినీ దగ్ధంచేయాలనే సంకల్పం పుట్టినపుడు ఏకాదశరుద్రులను సృష్టిస్తాడు. వారు నిలువునిపాదం కోపంతో నిండి మండిపడుతూ ఉంటారు. వారికి ఒక్కొక్కరికీ మూడేసికళ్ళు నిప్పులు కక్కుతూ ఉంటాయి. ప్రతి రుద్రుడికీ ఆయుధం శూలం.

ఆ శేషమూర్తియైన అనంతుణ్ణి ఆశ్రయించి నాగరాజులందరూ భక్తిశ్రద్ధలతో పాదసేవ చేస్తూ ఉంటారు. ప్రతిదినమూ తమ ఫణామణిగణకిరణాలతో శేషమూర్తిపాదపంకజాలకు నివాళులెత్తుతూ ఉంటారు.

నాగకన్యకలు కామసంతృప్తికోసం చక్కగా అలంకరించుకొని జంటలు జంటలుగా వచ్చి ఆ అనంతుణ్ణి చుట్టుకొని మంచిగంధం పూసి పువ్వులదండలతో శిరస్సు పూజించి నవనవ విలాసాలతో, ముసిముసినవ్వులతో మోములు నిమురుతూ తిలకాలు దిద్దుతారు. వింజామరలు పట్టి విసురుతారు. ఆ జగన్మోహనమూర్తిని చూసి పులకరించి మెల్లమెల్లగా దగ్గరకు చేరి మెడలో హారాలు సవరించే నెపంతో శరీరం స్పృశిస్తారు. ఆ స్పర్శతో ఆనందపరవశలై పోతారు. లోనున్న మన్మథుడు వారిని మరీరెచ్చగొడతాడు. ఎదురుగా రత్నాలగద్దెమీద కూర్చున్నట్టు అంత ఎత్తున కూర్చుండి దివ్యఫణారత్నప్రభలతో ధగధగలాడుతున్న శేషమూర్తి ముద్దుమోములోంచి కోపంతగ్గి ప్రసన్నమందహాసం పున్నమవెన్నెలలా మీదపడి పలవరిస్తున్నట్లుంటుంది. ఆ నాగకన్యకలు రెచ్చిపోయి ఒళ్ళుతెలియని మైకంలో అనంతునకు వివిధోపచారాలు చేసి ధన్యులమైనామని సంతృప్తిపొందుతారు. వారిచేష్టలకు సంతోషించినట్టు శేషునికన్నులలోంచి చిరునవ్వు తళతళా మెరుస్తూ వారిని మరీ ఆకర్షిస్తూ ఉంటుంది. అంతలో వారు తెలివితెచ్చుకొని మిలిమీరిన కోరికలతో సిగ్గుపడి ముఖాలు కొంచెం దించుకుంటారు. అంతలో వారిని శేషుడు ఒకప్రక్కగా తీసుకుని లాలిస్తూ ఉంటాడు.

ఇంకోవంక సురాసురులు, సిద్ధులు, విద్యాధరులు, గంధర్వులు, మునులు బారులుతీర్చి భక్తియుక్తులై లోకమంగళార్థం భక్తిగీతాలు పాడుతూ, స్తోత్రాలు చెపుతూ, ఋక్కులు పఠిస్తూ ఉంటారు.

సిద్ధుల ప్రార్థనంకూ, విద్యాధరాదుల ఆటపాటలకూ, మునుల ధ్యానయోగానికీ సంప్రీతితో మాగంటిచూపుతో వారిని అనుగ్రహిస్తూ ఆనందిస్తూ, నాగకన్యకల హావభావవిలాసశృంగార సేవలకు వారిని సవిలాసంగా ఆప్యాయంగా చేర దీసుకుంటూ ఉంటాడు అనంతుడు.

క్రొంగొత్తతులసీదళాలపరిమళంతో గమగమలాడుతున్న వైజయంతీవనమాలికలు ధరించిన ఆ అనంతమూర్తి కంఠానికి రెండువైపులా మత్తమధుకరాలు స్తుతిపాఠకుల్లా మ్రోగి మధురంగా ధ్వనిస్తూ ఉంటాయి.

నీలాంబరుడు, హలధరుడూ అయి భాసిస్తున్న అనంతుణ్ణి నిత్యమూ చూస్తున్నవారే అయినా కొలువులో అందరూ యీమహాత్ముడు ఇంద్రుడా? ఉమామహేశ్వరుడా? అని ఎందుకో దిగ్భ్రమతో చూస్తూ ఉంటారు.

మోక్షార్థులు తమ దివ్యధ్యానంతో యీయన పీతాంబరుడైన రమాధవుడని భావించి ఆనందాతిరేకంతో తాదాత్మ్యం పొందుతూ ఉంటారు.

మోక్షార్థుల నిశ్చలధ్యానానికి సంప్రీతుడై అనంతుడు హృదయగ్రంథిని భేదించి వారికి ఆత్మసాక్షాత్కృతిని కలిగిస్తాడు. ఆ దేవునిగూర్చి నారదుడు తుంబురుడు మొదలైన మునిపుంగవులతో కూడుకుని నలువకొలువులో ఇలా స్తుతి చేస్తూ ఉంటాడు.

శేషమూర్తీ! అనంతా!

విశ్వభరణుడవు నీవు. విశ్వసృష్టి, పెంపు, లయము నీ లీలలు. సత్వరజస్తమములనే గుణాలు మూడూ నీరూపులలోంచి పుట్టాయి. లోకాలన్నింటినీ కాపాడాలనే యిచ్ఛతో నీవు అనేకములైన నిరూపములను ఒకటిగా చేసుకుని సంరక్షణ భారం వహిస్తూ ఉంటావు. నీలాగే నీనామాలు కూడా అనంతములు. వాటినిగానీ, వాటి మహత్తునుగానీ ఎవరూ తెలుసుకోలేరు. అయినా వాటిని తెలిసో, తెలియకో స్మరిస్తూఉండేవారి పాపాలన్నీ భస్మములవుతాయి. నీవే సంకర్షణుడవు. అవ్యయుడవు. ఆదిదేవా! నీ లీలలను వర్ణించడానికి ఎవరితరం! నీ విలాసాలు అవాఙ్మనసగోచరాలు.

మావంటి వారిని సంరక్షించడంకోసం సాత్వికమూర్తివై ఉంటావు. శేషమూర్తీ నమస్తే, —

రాజా!

శేషమూర్తి మహిమలు నారదుని వంటివాడు కూడా వర్ణించలేడంటే అతిశయోక్తి కాదు. శేషుణ్ణి తలవనితలంపుగానైనా ఆపదలలో చిక్కుకున్నవాడు తలుచుకొంటే వాడి ఆపదలన్నీ చప్పున ఆగిపోతాయి. అంతేకాదు. వాడి పాపాలన్నీ దగ్ధం అవుతాయి. సకలసుఖాలూ కలుగుతాయి.

మోక్షార్థులు శేషుణ్ణి నిశ్చల ధ్యానయోగంతో భజిస్తే సంసారతాపత్రయ బాధలు నశిస్తాయి. మోక్షం కరతలామలకం అవుతుంది.

శేషునిపడగలపై యీభూగోళంఅంతాఅణువుగా నిల్చిఉంటుంది. అలాటి శేషుని మహత్తు వెయ్యి నోళ్ళున్నవాడు కూడా తెలిసి వర్ణించలేడు. ఆ అనంతుడు పాతాళంలో ఉంటూ సర్వలోక హితార్థియై భూమిని భరిస్తూ ఉంటాడు.

అని శుకుడు లోకతిర్యక్ మనుష్యగతులను, లోక స్థితిగతులను చెప్పి

రాజా!

ఇంకేమి చెప్పమంటావా? అడుగు అని అన్నాడు. అప్పుడు పరీక్షిత్తు

మహాత్మా!

ఎవరూ చెప్పడానికి అసాధ్య విషయం లోక చరిత్ర. దానిని సువిస్తారంగా చెప్పారు. నా మనస్సుకి పట్టినట్టు అనుపమానమైన లోకచరిత్రను చెప్పి ఆనందం కలిగించావు. ఏమి చెప్పాలన్నా నీయిష్టమేగాని నేను అడిగేది ఏమున్నది? ఏది చెప్పవలసేదో అది నీవు చెప్పవలసిందే'— అని వినయంగా అన్నాడు.

ఆ మాటలకు చిరునవ్వు నవ్వి శుకయోగి ఇలా చెప్ప నారంభించాడు.

ప్రాణులు తాముచేసే కర్మములు వారివారిని ఆశ్రయించిన గుణత్రయమును బట్టి శ్రద్ధతో తారతమ్యాన్ని బట్టి పలురకాలుగా ఉంటాయి. నిషేధించిన పనిని చెయ్య డానికి ప్రతి మానవుడూ అధికమైన శ్రద్ధ కలిగిఉంటాడు. అదే అధర్మానికి ఎక్కువవ్యాప్తి రావడానికికారణం. అలా చేసేవాడి కర్మకి వచ్చేఫలంకూడా విపరీతంగానే ఉంటుంది కనక

కామము, విద్య, అవిద్య, ప్రవర్తన వాటివల్ల అనేకవిధాలుగా జరిగే కర్మల ఫలాలను సంగ్రహించి చెప్పదలచుకొన్నాను విను— అనేసరికి పరీక్షిత్తు ఇలా అన్నాడు.

మునీంద్రా!

చిన్న మనవి. 'నరకము' అని అంటూ ఉంటారు. వింటూ ఉంటాము. నరకం ఎన్ని విధాలు? ఆయా నరకాలు యీమూడు లోకాలకు సంబంధించి ఉన్నాయా? లేక వాటికిపైన మారుమూలగా ఉన్నాయా? మధ్యనుఉన్నాయా? ఆకాశంమీద ఉన్నాయా? కాక భూమిమీదనే అవి ఒక దేశవిశేషంగా ఉన్నాయా? —ఈ సందేహాన్ని తీర్చవలసింది,—

అని పరీక్షిత్తు అనగా

"అదే నేను చెప్పబోయేది'' అని శ్రీశుకుడు నరకములూ, వానిలో జరిగే విశేషాలూ చెప్ప నారంభించాడు.

శుకయోగి పరీక్షిత్తునకు నరక విశేషాలు చెప్పుట

విశ్వాంతరాళంలో మూడులోకాలకూ కడపట దక్షిణదిక్కున ఉన్నాయి నరకాలు. అవి తల్చుకుంటేనే భయంవేస్తుంది. దక్షిణ దిక్కునందే ఉంటారు పితృగణాలున్నూ. వారు సర్వదా తమ గోత్రీకులకు శుభం కలగాలంటూ యథార్థములైన దీవెనలు పలుకుతూ ఉంటారు. వారికి అధిపతి యముడు. యముడే శమరుడు. ధర్ముడు, సమవర్తి, పితృపతి అనే పేర్లు గలవాడై ఉంటాడు. తన లోకానికి వచ్చే ప్రాణులకు వారివారి కర్మలకు తగిన విచారణచేసి ఫలాలు నిర్ణయిస్తూ శిక్షారూపంగా విధిస్తాడు. నరకములు ఇరవైఒక్కటిగా ఉన్నాయి.

తామిస్రము, అంధతామిస్రము, రౌరవము, మహారౌరవము. కుంభీపాకము, కాలసూత్రము, అసిపత్రవనము, సూకరముఖము, అంధకూపము, క్రిమిభోజనము, సందంశము, తప్తోర్మి, వజ్రకంటకశాల్మలి, వైతరిణి, పూయోదము, ప్రాణరోధము, విశసనము, లాలాభక్షము, సారమేయాదనము, అవీచిరయము, కాతఃపానము — అని ఆ నరకముల పేర్లు.వీటినే నరకములనిఅంటారు. ఇవికాక

క్షారకర్దమము, రక్షోగణభోజనము, శూలప్రోతము, దందశూకము, అవట నిరోధనము, పర్యావర్తనము, సూచీముఖము అనేవి ఏడు తెగలు ఉన్నాయని కొందరంటారు. వాటితో కలిసి మొత్తం ఇరవైయెనిమిది నరకాలు.

ఆయా నరకాలకు సంబంధించి ఎవరెవరేయే శిక్షా ఫలం అనుభవిస్తారో చెపుతున్నాను విను.

పరకాంతలను, పరుల పిల్లలనుహరించేసి అవమానించే పాపాత్ముణ్ణి దుష్కరపాశాలతో కట్టి యమదూతలు అంధకారబంధురమైన తామిస్రనరకంలో ఉంచుతారు. తిండి పెట్టరు. కొండమీంచి దభాలని కిందికి పడద్రోస్తూ, కర్రలతో బాదుతూ, బెదిరిస్తూ నానావిధాలా బాధిస్తూ ఉంటారు. ఆ బెదిరింపులకూ, అదలింపులకూ, దెబ్బలకూ తాళలేక ఆ పాపివిప్పి ఏడ్చి స్మృతితప్పి పడిపోతూ ఉంటాడు. మళ్ళీ లేవనెత్తి మోకులుకట్టి యీడుస్తూ యమదూతలు ఏడిపిస్తూనే ఉంటారు.

అంధతామిస్రం పెనుచీకటిలో ఉండే నరకం. పరకాంతను చూసి దుర్బుద్ధియై మోహించి దాని పతిని మోసగించి బలాత్కరించిన పాపికి శిక్ష అంధతామిస్ర నివాసం. ఆప్రాణిని యమదూతలు పెట్టే బాధలు చెప్పతరంకావు.

తన కుటుంబాన్ని పోషించుకునే స్వార్థపరత్వంతోఇతరులకు ద్రోహంచేసే వాణ్ణి రౌరవ నరకంలో పడవేసి యమకింకరులు నానాహింస పెడతారు. ఈ లోకంలో స్వేచ్ఛగా తిరుగుతూ, ఎవరికీ ఏ విధంగానూ హింస తలపెట్టక బతికే పశుపక్షి మృగాలను బాధించేవాడు రౌరవం, మహారౌరవం అనే నరకాలకు వెళతాడు. వాడు ఈ లోకంలో చంపిన పశు పక్ష్యాదులు మారు రూపాలతో (నల్లచారల దుప్పి) అక్కడ వాణ్ణిపట్టుకొని కొమ్ములతో పొడుస్తూ, కాలిగిట్టలతో తన్ని చీలుస్తూ బాధ పెడతాయి. వాటితో సంకులమై ఉండే నరకాలే రౌరవ,మహారౌరవాలని ప్రఖ్యాతములయాయి.

తన దేహాగేహ సంరక్షణకోసం ఎలకలను కలుగులలోంచి బయటికి రానీక కప్పి చంపేపాపి కుంభాపాక నరకానికి వెళ్ళతాడు. వాణ్ణి అక్కడ మరుగుతున్న నూనెలో పడవేసి యమభటులు చిత్రహింస చేస్తూ ఉంటారు.

తల్లిదండ్రులకూ, బ్రాహ్మణులకూ అపకారం చేసేవాడు కాలసూత్రం అనే నరకంలో ఉండవలసివస్తుంది. వాడికి పైన సూర్యుడు, క్రింద భగభగమని మండుతున్న అగ్నీ ఉంటూ పడకాలుస్తూ ఉంటారు. 'ఆకలి ఆకలి' అని అరుస్తూ, 'దాహమో దాహమో' అని విలపిస్తూ అన్నపానీయాలకు వాచిపోయి ఆ పాపి ఎండి, వాడి, గిలగిలతన్నుకుంటూ, స్మృతితప్పి పడిపోతూ ఉంటాడు. కాని యమదూతలు వాణ్ణి అలా ఉండనిస్తారా? మండుతున్న ఇనప మూకుడులో పడవేసి దాలిన ఇనప శూలాలతో మూతిమీదా, వీపుమీదా వాతలు పెడుతూవుంటారు. వేయయేండ్లంత బరువు నెత్తికెత్తి నడిపిస్తూ ఉంటారు. నడవలేక పడిపోతే కాళ్లతో తన్ని మీదికి లేవనెత్తి వీపుమీద యినప గదలతో మొత్తుతూ నడిపిస్తారు. తాళ్ళకట్టి యీడుస్తారు. ఆ బాధల ననుభవిస్తూ ఆపాపి పశురోమాలు ఎన్ని ఉంటాయో అన్ని సంవత్సరాలు ఆ నరకంలో ఉంటాడు.

వేద సమ్మతమైన పద్ధతిని విడిచి పాషండ మతం అవలంబించినవాణ్ణి అసి పత్రవనంలో నడిపిస్తూ యమదూతలు ఇనప చెబుకులతో తోలు ఊడిపోయేట్టు వీపుమీద కొడుతూ ఉంటారు. నడుస్తున్నపుడు ఇటూ అటూ చీమ ప్రాకడానికైనా సందులేక దట్టంగా కిక్కిరిసిఉన్న అసిపత్రాలు రంపాల్లాగు ముక్కముక్కలు తెగగోస్తూ ఉంటాయి. అడుగుతీసి అడుగువెయ్యబోయేసరికి వీపుమీద చబుకు చురుక్కున తగులుతూ ఉంటుంది. ముందరోపని యేడుస్తూ నడవవలసిందే. ఏడుస్తూఉంటే చబుకుతో చుబుకుతో ఒకదెబ్బవేస్తూ 'ఎలాఉందిరా పాషండ మతం?' అని యమదూతలు గేలిచేస్తుంటారు.

శిక్షార్హులు కానివారిని నిష్కారణంగా శిక్షించినా, బ్రాహ్మణులను కొట్టినా వచ్చే నరకశిక్ష కాలసూత్రంలో పడిఉండడం. వాణ్ణి పట్టుకుని యమభటులు నిర్దాక్షిణ్యంగా చెరుకుక్రర విరిచినట్లు ఎక్కడికక్కడ సంధులు ఊడిపోయేట్టు విరిచి పోగుబెడుతూ దారుణంగా మొత్తుతూ ఉంటారు. ఆ బాధకి తాళలేక మూర్ఛపడుతూ లేస్తూ ఉంటా డా పాపి.

ఈశ్వరకల్పితమైన వృత్తిలో జీవించే జంతువులను హింసించినవాడికి అంధకూపం అనే నరకం వస్తుంది. అది చీకటికోణం. వాడు యీలోకంలో చేసిన భూతద్రోహానికి ప్రతిక్రియగా అంధకూప నరకంలో వివిధములైన క్రూరమృగాలు, పక్షులు, పాములు, పశువులు, నల్లులు, దోమలు, కందిరీగలు యీవాగ్నైరాలచేత పొడిపిస్తూ, కరిపిస్తూ ఉంటా రా యమభటులు. అంధకారబంధురమైన ఆ నూతిలోనిద్ర,ఆహారం లేకవివిధ జంతువులబాధపడుతూ కుళ్ళినశరీరంలో జీవులులాగా జీవచ్ఛవమై పడి ఉంటా డాపాపాత్ముడు.

సంపన్నుడై ఉన్నవాడు తనవారికి పెట్టకుండా కాకిలాగాతనపొట్టపోషించుకోడమేప్రధానంగా బతికితే, చచ్చినతరువాత వాడికి వచ్చేది'క్రిమి భోజనం' అనే నరకం. అది పురుగుల గుంట. అది లక్ష యోజనాల పరిణామం కలది. దీనిలోపడి పురుగులనే తింటూ ఉండాలివాడు.

ఈ లోకంలో ఏ బాధా లేకపోయినా దొంగతనంగా బ్రాహ్మణాదుల సొమ్ము అపహరించేవాడు అక్కడ అనుభవించేబాధతెలాటిదో విను.

అగ్నిలో మరిగిన ఇనపగుళ్లను భుజాలకెక్కించి అగ్నితప్తములైన శూలాలతో చురకలువేస్తూ వాణ్ణి యమదూతలు వీధులలో నడిపిస్తుంటారు.

మన్మథ తాపానికి లొంగిపోయి స్త్రీలుగాని, పురుషులుగాని యిక్కడ కానిపనిచేస్తే వారిచేత అగ్నిమయములైన ఉక్కు బొమ్మలకు కలిపికట్టి యమభటులు కొరడాలతో కొట్టి బాధిస్తారు.

ఇక్కడ కామపృష్టతో జంతువులనుకూడా వాళ్ళనిపట్టుకుని అక్కడ తాళ్లతో వజ్రదంష్ట్రలుకల బూరుగుచెట్లకు చుట్టికట్టి ఇనప కొరడాలతో మొత్తగా దంచుతారు.

పాషండ మతాన్ని అవలంబించి ధర్మమార్గాన్ని దూషించేవాడు వైతరిణి నదిలో మునిగితేలుతూ భయంకరములైన మొసళ్ళు పట్టుకొని కొరకలతో చర్మం పీక్కుని తింటూఉండే చావకుండా, బ్రతక్కుండా బాధ భరించలేక వలవలా ఏడుస్తూ ఉంటాడు. అయ్యో, ఎంతపాపం చేశానో యీ శిక్ష అనుభవించవలసివచ్చిందే—అని తలుచుకుని రోదిస్తూ ఉంటాడు.

వైతరిణీ నది రకరకాల చీము, నెత్తురు, దుర్గంధంకొట్టే కొవ్వు, మూత్రపురీషాలు కలిసి ఉంటుంది. ఎముకలు, మేదస్సు, మాంసం గుట్టగుట్టలుగా ఉంటాయి ఆ నదిలో. పాపి వాటిలో మునకలువేస్తూ భరించలేని తాపం అనుభవిస్తూ ఉంటాడు.

బ్రాహ్మణుడు శుచి, ఆచారం విడిచి శూద్రకామినీ సంగమంతో ప్రవర్తిస్తే చచ్చాక ఆ వైతరిణీ నదిలో పడి మునుగుతూ ప్రక్కనేఉన్న శ్లేష్మంలో ఈగలా కొట్టుకుంటూ కుళ్ళుకంపు కొడుతూన్న మూత్రపురీషభక్షణం చేస్తూ పరమాసహ్యంగా ఉంటాడు.

కుక్కలను పెంచి వాటితో జంతువులను వేటాడే మానవుడు నరకంలో యమదూతలు ప్రయోగించే అస్త్రశస్త్రాలకు నొచ్చి వానాస్త్ర పడతాడు.

లోక విడంబనంకోసం పశువులను చంపి యజ్ఞాలుచేసేవాడ్ని ఆ నరకంలో యమభటులు మొండికత్తులతో తెగకోస్తూ ఏడిపిస్తారు.

కామదాసుడై తనభార్యచేత రేతస్సును తాగించేవాడు నరకంలో రేతోహ్రదంలో ఉంటూ రేతస్సునే తాగవలసి వస్తుంది.

రాజనందనులుగానీ, దొంగలుగానీ ధనవంతులున్న గ్రామాలమీదపడి యిళ్లుకాల్చినా, విషప్రయోగం చేసినా దూతలచేత పరులను చంపినా ఆ పాపాలకు ప్రాయశ్చితంగా నరకంలో వజ్రదంష్ట్రలుగల ఏడు వందల ఇరవై కుక్కలు మీదపడిముక్కలుముక్కలుగా పీకి తింటూఉంటాయి.

అంతటిని కూటసాక్ష్యం చెప్పేవాడు చచ్చిన తరువాత 'వీచి' అనే నరకానికి వెళతాడు. అక్కడ యమకింకరులు బిగించి పాశాలతో కట్టి నూరు యోజనాల ఎత్తుగల కొండమీంచి తలకిందుగా దిగువనున్న చాపరాతిమీదికి పడదోస్తారు. ఆ పాటుతో శరీరం చిల్లపెంకుల్లా తునాతునకలై మళ్లీ కలుసుకొంటుంది. ఆదేపనిగా యమకింకరులు శిక్షిస్తూఉంటే కుయ్యో మొర్రో అని ఏడుస్తూ ఆశిక్ష అనుభవిస్తూ ఉంటాడు.

సోమయాజి భార్యను చెరిచినవాణ్ణి, కల్లుత్రాగేవాణ్ణి నరకంలో కిందపడవేసి యమభటులు గుండెలమీద తన్నితన్ని,మొఖం తిరిగేట్టు మోది, అగ్నిలో పడేసి తెగకాల్చి, ముఖంమీద మరిగిన ఉక్కుద్రావకం పోస్తూఉంటారు.

ఇక్కడ హీనజాతిలో పుట్టినవాడు నిషిద్ధ పరుడై తపోదాన విద్యాచారాలతో పెద్దలను అవమానిస్తే అక్కడ క్షారకర్దమం అనే నరకంలో తలక్రిందుగా ఉండి యమకింకరులు పెట్టే బాధలు అనుభవిస్తూ ఉంటాడు.

స్త్రీపురుషులలో ఎవరేవాసరే తమ శరీర సంరక్షణకోసం పశుబలిగాని, నరబలిగాని ఇస్తే ఆలాటివారిని నరకంలో యమకింకరులు కత్తులతో నరికి వారిరక్తం తాగుతూ వికటనృత్యం చేసి భయపెడుతూ ఉంటారు.

గ్రామాలలోగాని, అడవులలోగాని పశువులను శూలాలు గ్రుచ్చి చంపిన పాపాత్ములను శూలసూత్రం అనే నరకంలో యమభటులు శూలాలు గ్రుచ్చి ఏడిపిస్తూ ఉంటారు. ఆకలికి పక్షులు ముద్ద, దాహానికి పుడిసెడునీళ్లూ లేక ఆ పాపులు మలమలమాడి ఏడుస్తూ ఉంటారు. ఒక్కొక్కప్పుడు తెలివితప్పి పడిపోతూ ఉంటారు. ఆసమయంలో ఇనుపముక్కుల గద్దలు, కాకులూవచ్చి ముక్కులతో పొడిచిపీకుతూ కేపుతూ ఉంటాయి.

ఈ లోకంలో ధూర్తులై జంతువులను పీడించే పాపాత్ములు చచ్చి దండశూకం అనే నరకానికి వెళతారు. వాళ్లని ఏడేసి ఏడేసి శిరస్సులున్న పాములువచ్చి కరుస్తూ ఉంటాయి.

దొడ్డిలోగాని, ఇండ్లలోగాని పశువులను, పక్షులను, లేళ్లను బంధించి చంపేపాపిని అక్కడ యమదూతలు విషాగ్నికీలలలో పడద్రోసి బాధిస్తారు.

ఇంటికివచ్చిన అతిథిని అలిగి తూలనాడిన పాపిని నరకంలో వజ్రదంష్ట్రలుగల కాకులు, గ్రద్దలూ పట్టుకొని ముక్కముక్కలుగా పీక్కుని తింటాయి.

ధనవంతుడై ఉండి కూడా ధర్మకార్యాలూ, పరోపకారం చెయ్యక చచ్చినవాణ్ణి యమలోకంలో సూచీముఖం అనే నరకానికి ఈడ్చుకొనిపోయి కాలుని కింకరులు సింహద్వారందగ్గర స్తంభానికి తాళ్లతో విరిచికట్టి కొరడాలతో కొడుతూ బాధిస్తూ ఉంటారు.

యమలోకానికి సంబంధించి యిలాటి నరకాలు అసంఖ్యాకా లున్నాయి. ధర్మవిరుద్ధంగా యిక్కడ ప్రవర్తించి వెళ్లినవాణ్ణి అక్కడ యమదూతలు అనేక విధాల చిత్రహింసలు చేస్తూ ఏడిపిస్తూ ఉంటారు. అయా పాపకర్మల ఫలం అనుభవం అయిపోగానే మళ్లీ యీలోకంలో పుట్టుతూ ఉంటారు.

ధర్మవర్తనులై మంచిపనులు చేసినవాళ్ళు స్వర్గానికి వెళతారు. తమ తమ మంచిపనులకు తగిన భోగాలు అనుభవిస్తారు. ఆ కర్మఫలం అయిపోగానే వాళ్ళున్నూ తిరిగి యీలోకంలో పుడతారు.

మోక్షంపొందేవిధం ఇదివరకే నీకు చెప్పి ఉన్నాను.

ఇలా నీకు చెప్పిన యీలోకాలన్నీ బ్రహ్మాండ కోశంలో పద్నాలుగు కోశాలుగా లెక్కిపస్తాయి. ఆవే చతుర్దశ భువనా లన్నమాట. ఇది పురాణోక్తి. ఇలాటి బ్రహ్మాండం శ్రీహరి స్థూల శరీరం. దీనిని ఎవరు వర్ణించగలరు రాజా! అయినా నాకు తోచినంతగా నీకు చెప్పాను.

ఈ చరిత్రను వర్ణించేవారు, విన్నవారు, వినిపించేవారు, చూసినవారున్నూ శ్రీహరి అనుగ్రహానికి పాత్రులై సకల శుభాలూ పొందుతారు.

ఈశ్వరుని యీస్థూలశరీరమైన బ్రహ్మాండ స్థితిని తెలుసుకున్నవారికి సూక్ష్మశరీరం సులువుగా అర్థమవుతుంది.

భూమి, ద్వీపములు, వర్షములు, నదులు, కొండలు, ఆకాశము, సముద్రములు, పాతాళములు, దిక్కులు, నరకములు, నక్షత్రగణాలు ఉండడానికి ఆధారమై, స్థావరజంగ మాత్మకమయిన జంతుసమూహాన్ని భరిస్తూ, అద్భుతావహమై ప్రకాశించే శ్రీహరి స్థూలశరీరం గురించి నీకు వివరించి చెప్పాను.

ఇది పంచమస్కంధం

అందాలు చిందే మహానంది

(5 వ పేజీ తరువాయి)

అక్షరాయ! క్షణ యాక్షరక్షరవిచ
క్షణ మహాసూత్రాయ! సాధకాయ!
జ్ఞానవిజ్ఞాన సంజ్ఞానాశ్రితాయని
త్యాయభక్తాపదుద్ధారకాయ!

అంటూ కైమోడ్పులిస్తారు. భక్తి—అహింసామయం. అహింస సర్వభూతసమత్వానికి పునాది. అదే విశ్వశాంతికి—ఆది! సర్వేజనాస్సుఖినోభవంతు —అనేది మన భారతదేశం—అంచేతనే పంచశీలతో చేటికీ ప్రఖ్యాతి వహిస్తోంది. భారతీయుల భక్తిప్రపత్తికి మహానంది జీవనిదర్శనం కాదంటారా!

వ్యాసపీఠం

[7 వ పేజీ తరువాయి]

కట్టేటట్టుగా పద్యరచనలోని మందగమనాన్ని విడిచి తొందరగా చూపుకొంటూ పోతారు. మహాకావ్యముఖ్యమైన సౌకర్యం పాఠకులకు కల్పించారు రచయిత—కొన్నికొన్ని ముఖ్యమైన సాంప్రదాయాలూ, అర్థాలూ, వివరణలూ మొదలైనవాటిని క్రింద వివరిస్తూ విష్ణుపురాణం, వాయుపురాణం, బ్రహ్మాండపురాణం, గరుడపురాణం—మొదలైనవాటినుంచి, ఇతర ప్రామాణిక గ్రంథాలగురించి ఉదాహరణలను వ్రాశారు. అశ్వఘోషు సౌందరనందంనుంచి శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ, శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారి వ్యాసాలను కూడా ఉదహరించారు. ఒకచోట'విచిత్రవస్త్ర ప్రదర్శిని' అన్నపదాన్ని క్రిందవివరిస్తూ మన 'టెలివిజన్‌లాంటిదికాబోలు:— అని రచయిత చమత్కరించారు. మరికొన్ని యుద్ధఘట్టాలు, భీముని సాహసాలు మొదలైన సందర్భాలలో ఇట్లాంటిచమత్కారాలూ, స్వతంత్రపోకడలూ ప్రత్యేకంగా కనిపిస్తాయి. సభాపర్వం మరీ హృద్యంగా, చిన్నదిగా వ్రాశారు.

గ్రంథం చివర పేర్లసూచికలను యిచ్చారు. ముద్రారాక్షసాలు దాదాపు లేవనేచెప్పాలి. ముచ్చటైన, అందమయిన బైండ్లు వెల: ఒక్కొక్క సంపుటం అయిదేసి రూపాయలు.

కవిత్రయ పద్యభారతం చదివేటిరకలేనివాళ్ళూ, సంస్కృతంమూలం చదివి, అజీర్ణంచేసినవాళ్లూ భారతంపట్ల ప్రాథమికమైన ఆసక్తిని కలిగించుకొనదలచినవారూ, అక్షరాస్యులూ—అంతా చదివితీరవలసినగ్రంథం పురిపండా భారతం.

ఆద్యంతాలు

(నాటికలు)

రచన: శ్రీ సహదేవ సూర్యప్రకాశరావు, ప్రచురణ : శ్రీ మలిశెట్టి రామకృష్ణ, కోడూరు (కడపజిల్లా), 140 పేజీలు, వెల 1—50.

ఇందులో ఆద్యంతాలు, అపశ్రుతి, వాగ్దానము, శాస్త్రి అనే నాలుగు నాటికలున్నాయి. మొదటిది స్త్రీ పాత్రలులేని నాటిక. రెండవ నాటికలో రెండు స్త్రీపాత్రలున్నాయి. మూడవ నాటిక వాగ్దానంలో ఒక వితంతు వుంది. నాల్గవ నాటికలోనూ ఒక స్త్రీ పాత్ర ఉంటుంది. రచయిత విద్యార్థి దశనుండి కవిత్వ వ్యవసాయం చేస్తున్నట్లు ప్రచురణ కర్తలు పరిచయం చేశారు. ఈ సంపుటి నటరాజ శ్రీ కె. వెంకటేశ్వరరావుగారికి 'అంకితం'.యివ్వడం జరిగింది. రచనలో మంచి జాతీయాలు, పలుకుబడులు ఉపయోగిస్తూ సరళంగా సంభాషణలు సాగించారు రచయిత. సమస్యలలో బిగువు లేకపోయినా సన్నివేశాల చిత్రణకు మంచి ప్రయత్నం జరగడంతో నాటికలు చదవడానికి బాగుండేవిగా తయారయాయి. ఒకటి రెండు ప్రదర్శన యోగ్యాలుకూడాను. పుస్తక ముద్రణ, ముఖచిత్రం అందంగా ఉన్నాయి. అయితే రచయిత అనుమతిలేనిదే వేటినీ ప్రదర్శించరాదు.

—గొల్లపూడి మారుతీరావు

స్వీకారం

శ్రీ గాంధీమహాత్మునిచరిత్ర బుర్రకథ: రచయిత: వై. రామకోటయ్యపంతులు, గండ్లూరు, సత్తెనపల్లి తాలూకా, వెల 0—25 న.పై.

పొట్టిశ్రీరాములు ఆత్మబలిదానం (ఆంధ్రరాష్ట్ర విజయము): రచయిత: మలిపాక రామసూర్యనారాయణమూర్తి, వీరవాసరం, ప.గో.జిల్లా, వెల 0—6—0.

ఆంధ్ర ప్రదేశమునందు ఖనిజములు—పరిశ్రమలు: శాస్త్రవిజ్ఞానము, చరిత్ర, తెలుగు—ఉర్దూ అకాడమీ ప్రచురణము, హైదరాబాదు, వెల: రు 1—50.

పిల్లల శిక్షణాసమస్యలు: రచయిత: శ్రీ కె. వేదాంతాచారి, వెల: రు 3—0—0, శాస్త్రవిజ్ఞానము, చరిత్ర తెలుగు—ఉర్దూ అకాడమీ ప్రచురణము, హైదరాబాదు.

శ్రీ మల్లికార్జున సుప్రభాతమ్: రచయిత: శ్రీ భాష్యం,విజయసారథి మూల్యం: 1—0—0 ప్రకాశకులు: చాగంటి భాస్కరలింగశాస్త్రి, వరంగల్.

ఆండాల్ ప్రభావము, నిజస్వప్నవృత్తాంతము: రచన: ఆల్వారు రిందాదేవి, వెల: 1—25 ప్రతులకు: అల్వారు రిందాదేవి, 16—11—763, దిల్‌సుఖ్‌నగర్ కాలనీ—2, హైదరాబాదు—2.

శ్రీహర్ష శీలాదిత్యుడు (చారిత్రాత్మకనవల): రచయిత: యమ్.వి.యస్. కృష్ణమూర్తి, వెల: రూ 2—00, ప్రకాశకులు: శ్రీ నరేంద్రనాథ సాహిత్యమండలి, ఏలూరు.



పల్చని ఆకుపచ్చరంగుపై అతి పల్చని నిమ్మపండు రంగులో ఐహా అందంగా వేయబడిన డిజైన్. అంచులకు బంగారపు పూత. ప్రజాదరణ పొందిన జార్జియన్ నమూనాపై "మీనా" బెంగాల్ పాటరీస్ వారి పింగాణీ పాత్రల సెట్టులో మరొక అందమైన సెట్టు. టీ, కాఫీ, డిన్నర్ సెట్‌లు లభించగలవు. సెట్ నెంబరు డబ్ల్యు 77.
బెంగాల్ పాటరీస్ లిమిటెడ్
అందమైన పింగాణీ సామగ్రి ఉత్పత్తిదారులు
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు : ఎర్నెస్ట్ డిస్ట్రిబ్యూటర్స్ & కం. 33, బ్రాబోర్న్ రోడ్, కలకత్తా-1
సబ్ ఏజంట్లు: హీరాపాట జమాల్ అండ్ సన్స్, 182, బ్రాడ్వే, మద్రాసు.

చంద్రికా సబ్బు
(ఔషధీకృతము అండ్ టాయిలెట్)
ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు
అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా తంగులు, ఎగ్జిమా, దురద, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.
పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.
తయారుచేసేవారు:—
ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ—కేరళస్టేట్.



సౌఖ్యానికి వాడండి
ఛాంపియన్
బనియన్‌లు

క్రీడాలోకం:

విరామ సమయానికి పాకిస్తాన్‌కు 233 పరుగులు

—: x :—

ఆట ప్రారంభమయిన 20 నిమిషాలలో బుర్కీ, మాథియాస్‌లు ఔట్

కాన్పూరు, డిసెంబర్ 17:—

పాకిస్తాన్ - ఇండియాల మధ్య ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు పోటీ రెండవరోజున భోజన విరామ సమయానికి పాకిస్తాన్ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 233 పరుగులు చేసింది.

రాత్రి అంతా ఎక్కువగా మంచు పడింది. కాని ఉదయంపూట మంచు ఏమంత ఎక్కువ పడనందున ఆట సాఫీగానే ప్రారంభమయింది.

అంపయర్లు తమ హోటల్‌నుండి బంతిని తీసుకొని రావడం మరచిపోయారు. దీనితో ఆట అయిదు నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమయింది.

నిన్నటిరోజున 170 పరుగులుచేసి పాకిస్తాన్ జట్టు అవుట్ అయింది. బుర్కీ నిన్న 77 పరుగులు చేశాడు. మాథియాస్ 33 పరుగులు చేశాడు. ఈ రోజు బ్యాటింగు ప్రారంభమయిన 20 నిమిషాలలో వీరిద్దరు అవుట్ అయ్యారు. అప్పటికి ఇద్దరు 7 పరుగులు మాత్రం సాధించగలిగారు.

ఇండియా తరఫున దేశాయ్ బౌలింగు ప్రారంభించాడు. మాథియాస్ [illegible] పరుగులు సాధించేప్పటికి అతన్ని చిత్తుచేశాడు. ఆ తరువాత మూడు పరుగులు చేసి బుర్కీ అవుట్ అయ్యాడు.

ఆ తరువాత ఆలిముద్దీన్ ముస్తాక్ మహమ్మద్‌లు ఇరువురు బ్యాటింగు ప్రారంభించారు. భోజన సమయానికి ఇరువురు 36 పరుగులు చేశారు.

స్కోరు వివరాలు:

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు: హనీఫ్ మహమ్మద్—5, ఇమ్‌తియాజ్ అహమ్మద్—20, సయీద్—32, జావెద్ బుర్కీ—79, వాలిస్ మాథియాస్—38, ఆలిముద్దీన్ (నాటౌట్‌కాలేదు)—21, ముస్తాక్ మహమ్మద్—13, నసీమ్‌ఉల్‌ఘనీ (నాటౌట్‌కాలేదు)—11, ఎక్స్ట్రాలు 11

మొత్తం — 233 పరుగులు.

వికెట్లు పతనమయిన దశలు: 1—21, 2—29, 3—93, 4—174, 5—177, 6—214.

బౌలింగు వివరాలు: దేశాయ్: 22—5—57—2, ఉమ్రిగర్: 39—18—48—7, సుర్తి: 3—11—71—1, ముద్దయ్య: 13—4—38—7, నాడకర్ణి: 28—23—14—0, బోర్డే: 4—2—8—0, కంట్రాక్టర్: 1—0—6—0.

టీ స్కోర్

టీ విరామ సమయానికి పాకిస్తాన్ జట్టు 8 వికెట్లకు 297 పరుగులు చేసింది. ఘనీ 55 పరుగులు చేశాడు.

పెట్రోలియం వస్తువుల నిల్వలకు గిడ్డంగులు

న్యూ ఢిల్లీ, డిసెంబరు 17:—

[illegible] ఇండియన్ ఆయిల్ కంపెనీ, 30 వేల టన్నుల పెట్రోలియం వస్తువులను నిల్వ చేయడానికి సరిపడే గిడ్డంగులను కట్టడానికి సన్నాహాలు చేస్తున్నది. ఇందులో ప్రధాన గిడ్డంగులు బొంబాయి, ఖాండ్లా, కొచ్చిన్‌లో నిర్మాణం కాగలవు. ఇవి 1961 మేనెలకు పూర్తి కాగలవు.

అమెరికా కొత్త ప్రెసిడెంట్‌చే విదేశాంగమంత్రిగా నియమితుడైన శ్రీ డీన్ రస్క్, ఉపవిదేశాంగమంత్రి శ్రీ చెస్టర్ బౌల్స్, సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ అడ్‌లై స్టీవెన్సన్.

"ఆధునిక పద్ధతులకు తగిన దృక్పథం నేడు అవసరం"

—: x :—

ఢిల్లీ పారిశ్రామికవేత్తల సమావేశంలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 16:—

ఆధునిక ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రజలు తమ దృక్పథాన్ని పెంపొందించుకోవలసిన అవసరమెంతైనా కలదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

అంతర్జాతీయ కార్మిక సంఘానికి అనుబంధమైన భారతీయ పారిశ్రామికవేత్తల సమావేశంలో ప్రసంగిస్తూ, జాతీయ ప్రయోజనాలకు భిన్నంగా కార్మికులు, యజమానులు అనైక్యతతో విభిన్న మార్గాలు చేపట్టకుండా తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

భారతీయ ప్రజలు పాత ఆచారాలకు కట్టుబడి ఉంటారని, ఏ యంత్రం చేసిన పనులనే కుమారుడు కూడా తప్పకుండా అనుసరిస్తున్నారని కొత్త పద్ధతులను అవలంబించడానికి అలవాటుపడలేకున్నారు. పట్టణ ప్రజలు కొంతవరకు మార్పు చెందుతున్నారని, కాని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆచార పద్ధతులలో మార్పు రాలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశంలో కనీసం ప్రాథమిక విద్యను అందరికి నిర్బంధంగా నేర్పడం అవసరమని, ఉన్నత విద్యావకాశాలు అందరికి ఈ పరిస్థితులలో లేకపోయినా ఇకనైనా చేయవలసి ఉంటుందని చెప్పుతూ శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

"ఉన్నత విద్యకు తగిన స్తోమత ఉన్నవారు నేర్చుకుంటారు. ఉన్నత విద్యను అభ్యసించగోరే వారికి కొన్ని స్కాలర్‌షిప్పుల ఏర్పాటు ఉంది. అయినా కొద్దిగా మాత్రమే స్కాలర్‌షిప్పులను యిస్తున్నాము."

"తెలివితేటలలో మనదేశ ప్రజలు విదేశీయులతో ఏమాత్రం తీసిపోరు. కాని మనవారికి అవకాశాలు చాలటంలేదు. ప్రజలలో నిద్రాణమైయున్న తెలివి తేటలు వినియోగించడానికి అందరికి అవకాశాలు వినియోగించాలి."

ప్రపంచ విఖ్యాతి గాంచిన భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీ రామానుజం అతిపేద కుటుంబంలో జన్మించిన వ్యక్తి అని, ఏవో అదృష్టవశాత్తు అవకాశం లభించి పైకి వచ్చాడని శ్రీ నెహ్రూ అన్నారు. కానీ ఎలాంటి అవకాశాలు లేకుండా ఉండిపోయినవారికి తోడ్పడడం అవసరమన్నారు.

పారిశ్రామికవేత్తల నుద్దేశించి మాట్లాడుతూ అధికోత్పత్తివల్ల కలిగే ఫలితాలను జాగ్రత్తగా పరిశీలించాలని, కేవలం వ్యక్తిగత లాభాలుమాత్రమే దృష్టిలో పెట్టుకోరాదని శ్రీ నెహ్రూ అన్నారు.

సమావేశానికి ప్లానింగు మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ఉక్కు గనులమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షా, ప్లానింగు కమిషను సభ్యుడు శ్రీ టి. ఎన్. సింగ్ హాజరయ్యారు. సమావేశాన్ని జాతీయ ఉత్పత్తి మండలివారు ఏర్పాటు చేశారు.

కలకత్తాలో నేపాల్ డిప్యూటీ ప్రధాని

స్వదేశంలో సంఘటనలపట్ల ఆశ్చర్యం

కలకత్తా, డిసెంబరు 17:—

కోయిరాలా ప్రభుత్వాన్ని భర్తరఫ్‌చేస్తూ నేపాల్ రాజు తీసికొన్నచర్య కలకత్తాలో ప్రస్తుతం ఉన్న నేపాల్ డిప్యూటీ ప్రధాని జనరల్ సుబర్ణా షంషేర్‌కు దిగ్భ్రాంతి గలిగించింది. ఇటువంటి సంఘటన జరుగుతుందని ఏమాత్రం తెలియదని ఆయన అన్నారు.

మంగళవారంనాడు రాత్రి 11—30 గంటల వరకు నేపాల్ రాజుతో మాట్లాడుతూ తాను గడిపానని, ఆసందర్భంలో జనరల్ తిమ్మయ్య గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో మంత్రులు అందరు పాల్గొన్నారని శ్రీ షంషేర్ వివరించారు.

కలకత్తాలో వైద్యచికిత్స నిమిత్తం జనరల్ సుబర్ణా షంషేర్ వచ్చారు. నేపాల్ రాజధానికి తాను త్వరలో వెళ్లవలసి ఉంటుందని, కాని తాను పోయేది లేనిది చెప్పలేనని ఆయన అన్నారు. నేపాల్‌కు వెళ్లేటట్లయితే అక్కడ కూడా అరెస్టు చేస్తారో తెలియదని శ్రీ షంషేర్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ పరిపాలన

—: x :—

సంతృప్తికరంగా వున్నదని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ప్రతినిధివర్గం భావం

న్యూఢిల్లీ, డిశంబరు 17:—

పంచాయతీ రాజ్య పరిపాలనా పద్ధతులను పరిశీలించడానికై పర్యటించ వచ్చిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రతినిధివర్గం, ఆంధ్రప్రదేశ్ అంతటా పంచాయతీరాజ్య పథకంపట్ల ప్రజలు కనబరుస్తున్న జాగృతికి చైతన్యానికి అత్యంత సంతృప్తిని వెల్లడించినది.

ఏడుగురు పార్లమెంటు సభ్యులు కల ఈ ప్రతినిధి వర్గం ఆంధ్రప్రదేశ్‌లో 10 జిల్లాలలో 15 రోజులపాటు పర్యటించి 12 జిల్లాపరిషత్తుల 14 పంచాయితీ సమితుల రెండు గ్రామపంచాయితీల పనిచేసే తీరును పరిశీలించినది.

ప్రతినిధి వర్గం తన నివేదికను వచ్చేవారం, ప్రధాని నెహ్రూకు సమర్పిస్తుంది. ఇదివరకు ఈ పరిశీలక బృందం రాజస్థాన్ పంచాయితీలను పరిశీలించింది. వచ్చే నెలలో సౌరాష్ట్ర గుజరాత్‌ను సందర్శించనున్నది.

పరిశీలక బృంద నాయకుడు శ్రీ రఘువీర్‌సింగ్ యిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, రాజస్థాన్‌లో కంటె ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉన్నదని, జిల్లాపరిషత్ స్థాయీ సంఘాలకు కలెక్టరు కాక, పరిషత్ అధ్యక్షుడే నాయకుడుగా వుండాలని ఆంధ్రప్రదేశ్‌లోనివారు వాంఛిస్తున్నారని తెలియచేశారు.

ప్రతినిధి వర్గ సభ్యుడు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ యస్. కేశవ మాట్లాడుతూ పంచాయితీ పథకాన్ని ఆంధ్ర ప్రభుత్వం చాల జాగ్రత్తగ అమలుచేయ ప్రయత్నిస్తున్నదని, బహుశా దీనికి కారణం ఆంధ్రప్రదేశ్‌లో వున్న రాజకీయ చైతన్యమే కావచ్చునని రాజస్థాన్‌లోవలెకాక ఆంధ్రప్రదేశ్ జిల్లాపరిషత్తుల అధ్యక్షులు చాలమంది శాసనసభ్యులని అన్నారు.

1951 నదీజలాల వివాదం:

"ట్రిబ్యునల్‌కు పంపే అవసరమేమీ లేదు"

—: x :—

శ్రీ తెన్నేటి విశ్వనాథం స్పష్టీకరణ

(మన విలేఖరి) రాజమండ్రి, డిశంబర్ 17:—

ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ చైర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న పత్రికా ప్రతినిధులతో ఇచట ముచ్చటిస్తూ 1951 నదీజలాల ఒడంబడికకు మనం కట్టుబడి నిలవాలనీ, ట్రిబ్యునల్‌కి పంపడానికి తాము పూర్తిగా వ్యతిరేకులమనీ చెప్పారు. ఆ ఒడంబడికను కాదనవలసిన న్యాయ సంబంధమైన పరిస్థితులేమీ ఇప్పుడు ఉత్పన్నం కాలేదనీ, ఆ ఒడంబడికనే అందరూ గౌరవించాలనీ అన్నారు.

శ్రీ విశ్వనాథం ఒడంబడిక విషయకంగా సుప్రీంకోర్టు అభిప్రాయం తీసుకోవలసిన అవసరంకూడా ఇప్పుడు లేదనీ ఒడంబడికకు విరుద్ధంగాను అక్రమంగాను ఎవరైనా వెడితేతప్ప సుప్రీంకోర్టు అభిప్రాయం ప్రసక్తి అనవసరమని మైసూరు, మహారాష్ట్ర ప్రదేశాలు ఒడంబడిక చెల్లుబడినే వ్యతిరేకిస్తున్నారనీ వారు న్యాయసంబంధమైన పొరపాట్లుగా చిత్రించేవేవీ నిజానికి అలాంటివి కావనీ వివరించారు.



విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 17:—

కాటాక్సీల్ ఆర్డినరీ—	రు. 140.00
ఇండియన్ ఐరన్—	రు. 23.20
వెండి (పుష్య)—	రు. 196.40
బంగారం (పుష్య)	రు. 115.35
ప్రత్తి జరిల్లా (ఏప్రిల్)	604.00
వేరుసెనగ (ఫిబ్రవరి)	213.75
ఆముదాలు (మే)	178.62
ప్రత్తి విత్తులు	93.75
అవిసె (మే)	35.03

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 17:—

(మాగాణి) పెసలు బస్తా		44.50—44.00
(మెట్ట) పెసలు		46—00
పల్లెపెసలు పీలాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 17:—
మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	135—25
సావరిన్	91—25
వెండి 100 తు.	225—00
వెండి 1 తు.	2—25

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 17:—

వేరుశనగపప్పు 240.86కిలో గ్రాములు కాండి కొరమాండల్ 72 నుండి 73 వరకు పీనట్సు 69.50 నుంచి 70.00 వరకు

వేరుశనగనూనె 226.86 కిలో గ్రాములు మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగారెడీ	422.00
తిరువత్తూరు ఆముదాలు	345.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్యాన్ ఎం. ఎస్.	48.50
రాజా ఆరోస్	47.00
వేరుశనగకేకు	27.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.00
ఎస్.ఎం.బంగారంరెడీ 10 గ్రాములు	116.60
మూసాబంగారంరెడీ 10 గ్రాములు	113.50
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	197.50
,, చిల్లరధర (10 గ్రాములు)	2.00

భాక్రా ప్రాజెక్టు నిర్మాణం

కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 16:—

భాక్రా డామ్ నిర్మాణం 1961 డిసెంబరులో పూర్తికావలసి వుంటుందని నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ కేంద్ర నీటి పారుదలం ఉపమంత్రి శ్రీ జయసుఖ్లాల్ తెలియచేశారు. సవరించబడిన ఈ ప్రాజెక్టుకు 170 కోట్లు ఖర్చు కాగలదు. దీని నిర్మాణం అనుకొన్న దానికంటె పదినెలలు ఆలస్యంగా పూర్తి అవుతుంది.

రు. 2½ లక్షల దొంగబంగారం స్వాధీనం

బొంబాయిలో కస్టమ్స్ అధికారుల చర్య

(మన విలేఖరి)

బొంబాయి, డిసెంబరు 16:—

2¼ లక్షల రూపాయల విలువగల దొంగ బంగారం విదేశీ కరెన్సీ నోట్లను, ఆరువేల రూపాయల విలువగల చెక్కులను బుధవారం నాడు బొంబాయిలో కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బొంబాయిలో ప్రసిద్ధిగాంచిన ఒక నగల వ్యాపారసంస్థ ఉద్యోగినని చెప్పుకుంటున్న ఒక వ్యక్తిదగ్గర వేయి తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఆదే సాయంత్రం జావేరి బజార్‌లో ఒక నగల వ్యాపార సంస్థపై దాడిచేసి 1,30,000 రూపాయల విలువచేసే బంగారాన్ని పట్టుకున్నారు. ఈ విషయమై అధికారులు విచారణ సాగిస్తున్నారు.

సంపాదకుని లొంగుబాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 15:—

'నయీదునియా' అనే ఉర్దూ దినపత్రిక సంపాదకుడు మౌలానా అబ్దుల్ వహీద్ తన న్యాయవాదితో సహా నేడు నగర మేజిస్ట్రేటుకు లొంగిపోయాడు.

వివిధ వర్గాల ప్రజలమధ్య కలహాలు రెచ్చగొట్టే వ్యాసాలు ప్రకటించినందుకు ఆయనపై కేసుపెట్టినా ఇంతవరకు ఆయన పోలీసులకు దొరకకుండా [illegible]. మేజిస్ట్రేటు ఆయన్ని ఈనెల 17వ తేదీవరకు పోలీసుకస్టడీలో వుంచుటకు ఆజ్ఞాపించారు.

ఎడ్మిరల్ సైకిళ్లు గమ్యస్థానమును త్వరగా చేరుతుంది
• మిక్కిలి దృఢమైన [illegible]
• సైన వంగిన పోర్కులు
• సక్రమమైన చెయిన్ [illegible]
• నిగనిగలాడే రిమ్ములు
తయారు చేయువారు: హింద్ సైకిల్స్ లిమిటెడ్ 250 వర్లి, బొంబాయి 18.

సోల్ ఆర్గనైజరు
హిందూస్తాన్ డీలర్స్ లిమిటెడ్,
కెంపెగౌడ రోడ్, బెంగుళూరు.


పెర్టూసిన్
కాఫ్‌సిరప్
కోరింతదగ్గు, తదితర అన్నిదగ్గులకు
పిల్లలు, పెద్దలు అందరూ వాడవచ్చును.
కొత్త ప్యాకు ప్రతిచోట దొరకును.
ఫ్రాంక్ రాస్ అండ్ కం. లిమిటెడ్. కలకత్తా
ఏజంట్లు: విజయ మెడికల్ సిండికేట్, మెయిన్ రోడ్డు, విజయవాడ



దొంగలనుండి అడవిమృగాలనుండి మిమ్ములను కాపాడు [illegible]. [illegible] ఉపయోగకారి. ఆటోమాటిక్ ఆరు తోటాలు. [illegible] కండ్లు మిరుమిట్లు గొలిపే రవ్వలు, అపాయము నుండి మిమ్ము కాపాడును.
నం. 777 888 999
ధర రు. 8/- రు. 10/- రు. 15/-
25 తోటాలు ఉచితం — అదనంగా 100 తోటాలు రు. 5/— తోలుకేసు రు 6/—
పైకర్చులు అదనం. పోస్టేజి రు 2/—
ASHIAN WATCH HOUSE
Bombay-26.



Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

808403

సంపుటి: 25 సంచిక: 349 ★ విజయవాడ 19-12-1960 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్ల ద్వారా		పోస్టుద్వారా
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

అట్లాంటిక్ రాజ్యాల రక్షణ వ్యయం

పారిస్, డిసెంబర్ 18- 1960 సంవత్సరంలో ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటమి దేశాల సైనికవ్యయం 6200కోట్ల డాలర్లు అనగా సుమారు 31వేల కోట్లరూపాయలు కాగలదని అధికార రీత్యా ప్రకటించారు. ఇందులో ఒక్క అమెరికా రక్షణవ్యయం 23 వేల కోట్ల రూపాయలు వుండగలదని అట్లాంటిక్ కూటమి ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

వచ్చే ఎన్నికల ప్రణాళిక సూత్రాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చర్చలు

వ్యవసాయోత్పత్తి, శిశుసంక్షేమం, పేదవిద్యార్థుల ఉన్నతవిద్యలకు ప్రాధాన్యమివ్వాలని నిర్ణయం

దేశంలో సమైక్యసాధ్య కృషికి అధికతర ప్రాముఖ్య మివ్వాలని సూచన

(మన విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 18 :—

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు 1962 ఎన్నికల ప్రణాళికపై చర్చ కొనసాగిస్తూ, అధిక వ్యవసాయోత్పత్తి, శిశు సంరక్షణ, ఉన్నత విద్యను అభ్యసించవలిసే ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు విద్యావకాశాలను కల్పించడం, తదితర సూత్రాలకు ప్రణాళికలో ప్రాముఖ్య మివ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

1962 ఎన్నికల ప్రణాళిక ప్రధానసూత్రాలను కాంగ్రెస్ వర్కింగు కమిటీ నేడు స్థూలంగా చర్చించింది.

ఎన్నికల ప్రణాళికకు తుది రూపాన్నిచ్చి జనవరి 3వ జరిగే వర్కింగు కమిటీ సమావేశం ముందు ంచే బాధ్యతను ప్రధాని నెహ్రూ తదితర ప్రముఖ నాయకులకు వర్కింగు కమిటీ అప్పగించింది.

రెండు రోజులనుంచి జరుగుతున్న వర్కింగు కమిటీ చర్చలు నేడు పరిసమాప్తమైనవి.

ప్లానింగు, అంతర్జాతీయ వ్యవహారాలు, పంచాయతీలు, దేశ అంతరంగిక పరిస్థితి తదితర విషయాలకు సంబంధించిన తీర్మానాలు జనవరి 3వ వర్కింగు కమిటీ తుది రూపమివ్వగలదు.

పంచాయతీ రాజ్యం నిర్వహించగల నిర్మాణాత్మకమైన పాత్ర, భవిష్యత్తులో దేశాన్ని అభివృద్ధి చేసే, విధానాలు దేశంలో విచ్ఛిన్నకర శక్తులకు రూపుమాపడానికి కాంగ్రెస్‌వాదులు అనుసరించవలసిన మార్గాలు, మైనారిటీల సమస్య, తదితర విషయాలను కూడా కాంగ్రెస్ వర్కింగు కమిటీ నేడు చర్చించింది.

ప్రపంచ దేశాలలో ఆధునికంగా క్రొత్త పరిణామాలు సంభవిస్తున్న దృష్ట్యా అంతర్జాతీయ పరిస్థితిపై తీర్మానాన్ని మాత్రం భావనగర్ కాంగ్రెస్ సందర్భంలోనే రూపొందించడానికి వర్కింగు కమిటీ నిర్ణయించింది.

వచ్చే ఎన్నికలలో 'సోషలిజం' 'ప్రజాస్వామ్యం' 'ప్రణాళికా బద్ధమైన ఆర్థిక ప్రగతి' కాంగ్రెస్ నినాదాలుగా ఉండగలవు.

రాయపూర్ సమావేశంలో ఆమోదింప బడిన ప్లానింగు తీర్మానం ఆమోదార్థం భావనగర్ కాంగ్రెస్ సమావేశం ముందుంచ బడగలదు.

భావనగర్ కాంగ్రెస్‌లో అంతర్జాతీయ పరిస్థితిపై వర్కింగు కమిటీ ప్రవేశపెట్టగల తీర్మానంలో భాష మత ప్రాంతీయ రీతా వ్యత్యాసాలను రూపుమాపి దేశ సమైక్యతా సాధన కృషికి ప్రాధాన్య మివ్వబడుతుంది.

అంతర్జాతీయ వ్యవహారాల విషయంలో భారత ప్రభుత్వ విదేశ విధానాన్ని కాంగ్రెస్ ఆమోదించగలదు. ప్రపంచ నిరాయుధీకరణ పట్ల వలస దేశాల స్వాతంత్ర్యం పట్ల భారత ప్రభుత్వ వైఖరిని కూడా కాంగ్రెస్ ఆమోదిస్తుంది.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్, మధ్య ప్రదేశ్, అస్సాం ముఖ్యమంత్రులు వర్కింగు కమిటీ సమావేశానికి హాజరైనారు.

విద్యార్థుల సమ్మె విరమణ

శ్రీ జి. యస్. రాజుకు వైస్ ఛాన్సలర్ ఇచ్చిన హామీ ఫలితం

విజయవాడ, డిసెంబర్ 18 :—

ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు, యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్, శ్రీ ... రావు ఇచ్చిన హామీని పురస్కరించుకుని తాము జరుపుతున్న సమ్మెను 19 వ తేదీ నుంచి విరమించడానికి నిర్ణయించారని, కళాశాలల కమిటీ అధ్యక్షులు శ్రీ జి. యస్. ఆర్. ... అన్నారు. విద్యార్థుల కోర్కెలను సానుభూతితో పరిశీలించగలనని వైస్ ఛాన్సలర్ శ్రీ ... రాజుగారికి హామీనిచ్చినట్లు వీరు ... అన్నారు.

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ

... విషయనిర్ణయ సంఘం సమావేశం ప్రారంభం

భావనగర్, డిసెంబర్ 18 :—

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ విషయ నిర్ణయ సంఘం సమావేశం జనవరి 4 వ తేదీ ... ప్రారంభం కాగలదు, సర్దార్‌నగర్ ఆవరణలో ... జరుగుతుంది. సమావేశంలో చర్చలు జనవరి 6 ... కొనసాగుతాయి.

మైసూరు మంత్రివర్గం విస్తరణ సమస్య

ముఖ్యమంత్రికి అనుమతినిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 18:—

మైసూరు మంత్రివర్గ వివాదాన్ని పరిష్కరించే దృష్ట్యా, ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి తన మంత్రివర్గాన్ని విస్తరించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు అనుమతి నిచ్చింది.

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు 28 నిమిషాలపాటు మైసూరు మంత్రివర్గ వివాదంపై చర్చజరిపిన తరువాత, రాష్ట్ర కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గాలకు మంత్రివర్గంలో తగుప్రాతినిధ్యం ఇవ్వడంవల్ల మంత్రివర్గ వివాదం పరిష్కారం కాగలదని నిర్ణయించింది.

ముఖ్యమంత్రి శ్రీ జెట్టి తన పదవికి రాజీనామా చేయాలనీ, ఆలా రాజీనామా చేయని పక్షంలో కాంగ్రెస్ శాసనసభాపక్షం వారికి తనపట్ల విశ్వాసం ఉన్నట్లు ఓటింగు ద్వారా ముజువుపరచుకోవాలనీ, మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ ఇటీవల కోరిన విషయం మా పాఠకులకు విదితమే.

మైసూరు మంత్రివర్గాన్ని విస్తరించాలని కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు చేసిన నిర్ణయం, లోగడ ముఖ్యమంత్రికి మంత్రివర్గాన్ని విస్తరించే స్వేచ్ఛవున్నదని పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయాన్ని పునరుద్ఘాటించడమేనని ఒక హైకమాండు ప్రతినిధి విలేఖరులకు తెలిపారు.

అయితే, మైసూరు మంత్రివర్గ వివాదం విషయంలో కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడు చేసిన నిర్ణయం తిరుగుబాటు నాయకులకు సంతృప్తినిచ్చేది కాదనికూడా కొందరు పరిశీలకులు భావిస్తున్నారు. ఇందుకుకారణం మైసూరు మంత్రివర్గ వివాదం మంత్రివర్గ విస్తరణకు సంబంధించినది కాదనీ, ప్రస్తుత మంత్రివర్గంలోని కొందరు మంత్రులకు స్వస్తిచెప్పడానికి సంబంధించినదనీ అభిజ్ఞ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుత మంత్రివర్గంలోని కొందరు మంత్రులకు స్వస్తిచెప్పడాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

మైసూరు మంత్రివర్గ విస్తరణ విషయంలో కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు చేసిన నిర్ణయంతో, ప్రస్తుత మంత్రివర్గంలోని కొందరు మంత్రులను ఉద్వాసన చేసే హక్కు ముఖ్యమంత్రికి లేదనే అభిప్రాయం ఏర్పడలేదని ఒక హైకమాండ్ ప్రతినిధి అన్నారు.

శ్రీ జట్టి రాజీనామా చేయాలని ప్రతిపాదించిన ... శ్రీ నిజలింగప్ప నేడు కాంగ్రెస్ పార్లమెంటుకు హాజరైనారు. అయితే ఆయన పార్లమెంటరీ బోర్డు చర్చలలో పాల్గొనలేదు.

బాబూజీ

"కార్లను పెట్టుకునేందుకు అంతస్థులతో పెద్ద గ్యారేజి కడతారుట— అప్పటివరకు ఓపికపడితే మన సైకిళ్ళకు కావలసినంత జాగా!"

కాన్పూర్ టెస్ట్ తొలిరోజున పాకిస్తాన్ ఆటగాడు హనీఫ్ మహమ్మద్ ఆయిదు పరుగులకే అవుటయాడు. ఉమ్రిగర్ విసిరిన బంతిని పట్టుకుని కంట్రాక్టర్ (నేలమీద బోర్లాపడుతున్నవాడు) అతన్ని ఏవిధంగా పడగొట్టినదీ పై చిత్రంలో చూడవచ్చు. హనీఫ్ ప్రక్కన ఉన్నవాడు ఇంతియాజ్ అహమ్మద్. గుప్తే, వికెట్ కీపర్ టమ్‌హానేను కూడా చిత్రంలో చూడవచ్చు.

కుటుంబ నియంత్రణకు అత్యుత్తమ విధానం

విగ్రహమేనని రాష్ట్ర హోం మంత్రి శ్రీ ఎం. నర్సింగరావు అభిభాషణ

హైదరాబాద్, డిసెంబర్ 18 :—

కుటుంబ నియంత్రణ విధానా లన్నిటికంటే నిగ్రహమే ఉత్తమమైన విధానమనీ, అది మన సంప్రదాయానికి తగినదనీ, రాష్ట్ర హోం మంత్రి శ్రీ ఎం. నర్సింగరావు నేటి రాత్రి యిక్కడ భారతీయ వైద్యసంఘం హాలువద్ద కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

ఒకానొక దశవచ్చేసరికి యువకులకంటె వృద్ధజనం అధికంగా వుంటారనీ, కుటుంబ నియంత్రణాన్నిగురించి ప్రచారం చేసే సందర్భంలో యీ విషయాన్ని గమనించాలనీ ఆయన అన్నారు. కుటుంబ నియంత్రణాన్ని గురించి అనుకూలంగానూ, ప్రతికూలంగానూ కూడా చెప్పవచ్చుననీ, అయితే ప్రణాళికాయుతమైన ఆర్థిక వ్యవస్థకు యిది అత్యవసరమనే విషయాన్ని అందరూ గుర్తించాలనీ ఆయన అన్నారు.

అవివాహితులు సంతాన నిరోధక సాధనాలను దుర్వినియోగం చేయడంలో గల ప్రమాదాలను గురించి హైదరాబాద్ మేయరు శ్రీ వేద్‌ప్రకాశ్ రుహాఫ్ హెచ్చరించారు. ఈ సంతాన నిరోధక సాధనాల అమ్మకాన్ని వివాహితులకు మాత్రమే పరిమితం చేయాలనీ, అదికూడా సర్టిఫికేటు వున్నవారికే వీటిని అమ్మాలనీ ఆయన సూచించారు.

నలుగురు పిల్లలు పుట్టిన దగ్గర్నుంచి దంపతులకు చట్టరీత్యా వ్యాసెక్టమీ విధించాలని కూడా ఆయన సూచించారు.

తగినంత ప్రచారం లేకపోవడం వల్లనూ, మతసంబంధమైన విశ్వాసాలవల్లనూ శస్త్రచికిత్సా విధానం ప్రజలలో ప్రచారం కాలేదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతాగుప్త ప్రసంగిస్తూ, పల్లెప్రాంతాలలోని ప్రజలు దీని ప్రాముఖ్యాన్ని యిప్పుడే గుర్తించడం ప్రారంభించారని అన్నారు.

శ్రీ ఫతేసింగ్ ఆమరణ నిరశనదీక్ష

అమృత్‌సర్‌లో ప్రారంభం

అమృత్‌సర్, డిశంబరు 18:—

పంజాబీసుబా ఉద్యమండిక్టేటర్ శ్రీఫతే సింగ్ నేడిక్కడ ఆమరణనిరశనవ్రతం ప్రారంభించాడు.

నిరశన వ్రతం ప్రారంభించడానికి ముందు ఆయన పిండి, పంచదార, నెయ్యి కలిపిన ప్రసాదాన్ని పుచ్చుకొన్నాడు. ఆయన్ని 6 గురు డాక్టరులు పరీక్షించారు. ఆయన బరువు 260 పౌన్లు. ఆయన ఆరోగ్యం మామూలుగా వుంది. నిరశన వ్రత సమయంలో ఆయన ఉప్పుకలిపిన నీళ్ళు మాత్రమే త్రాగుతాడు.

ప్రతినిత్యం సిక్కుల సమావేశాలు జరిగే దివాన్ అస్థాన్ వద్ద నిర్మించబడిన ఒక చిన్న కుటీరంలో శ్రీ ఫతేసింగు నిరశన వ్రతాన్ని సాగిస్తున్నారు. సిక్కు చరిత్రలో ప్రథమంగా ఆమరణ నిరశన దీక్షను స్వీకరించిన శ్రీ ఫతేసింగును సిక్కు పీఠాధిపతి శ్రీ జతేదర్ చౌత్ సింగు ఆశీర్వదించారు. సిక్కు పీఠాధిపతి సమక్షంలో నిరశన దీక్షా స్వీకారం చేస్తూ శ్రీ ఫతేసింగు యిలాఅన్నారు: "ఏక భాషా ప్రాతిపదికపై పంజాబీ రాష్ట్ర సాధనకై నా జీవితాన్ని బలిదానం చేయడానికి నేను యీ నిరశన దీక్షను గైకొన్నాను. నేను నా దీక్షా కాలంలో మరణించినప్పటికీ నాలక్ష్యం ..."

(మిగతా 3 వ పేజీలో)

కాంగోలో నానాటికి విషమిస్తున్న పరిస్థితులు

పెక్కు ప్రతినిధివర్గాలలో నైరాశ్యం

ఐక్యరాజ్యసమితి కార్యాలయం డిసెంబరు 18:—

కాంగో సమస్యపై నిన్నరాత్రి జరిగిన అసంపూర్ణ చర్చ ఆ సమస్యపట్ల వేర్వేరు వర్గాల దృక్పథంలోని తీవ్ర వ్యత్యాసాన్ని వెల్లడించడమే గాక పెక్కు ప్రతినిధివర్గాలలో నైరాశ్య భావంకూడా కలిగించిందని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు.

సమితి సెక్రటరీ జనరల్‌పై విమర్శలు విశేషంగా కొనసాగటంవల్ల పెక్కుమంది ప్రతినిధులు ఆందోళనను వెలిబుచ్చుతున్నారు. ఆయనకు ఏ కూటంతోను సంబంధంలేని రాజ్యాలకు మధ్య విభేదాలు హెచ్చడం విచారకరమని వీరు అన్నారు.

సింహళ ప్రతినిధి శ్రీ ఎ. బి. పెరీరా ప్రసంగిస్తూ, శ్రీ మీనన్ సమితి వైఖరిపై చేసిన ఆరోపణలకు సమాధానం లేదన్నారు.

శ్రీ మీనన్ తమ తీర్మానం శ్రీ హామర్‌షెల్డ్ అధికారాలను సవాల్ చెయ్యటం లేదని ఆయన పట్ల గల విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, కాంగోలో పరిస్థితులు మారిపోయినందున ఇంకా పటిష్ఠమైన చర్యను తీసుకోవాలనే ఆ తీర్మానం సూచించిం దన్నారు.

సోవియట్ యూనియన్ ప్రతినిధి శ్రీ జోరిన్ గాక యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ ఫౌజీ కూడా కాంగోలోని సమితి సైన్యాధికారుల ప్రతినిధుల చర్యల పర్యవేక్షణకు ఒక పరిశీలక సంఘాన్ని నియమించాలని సూచించారు. ఇది శ్రీ హామర్‌షెల్డ్ పట్ల విశ్వాసం తగ్గుదలనే సూచిస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఒక వక్తృత్వంలో కర్నల్ మొబుటూ చే సమితిసిబ్బందిపడుతున్న అవమానాలను గురించి పేర్కొంటూ, 'శ్రీ హామర్‌షెల్డ్ వీటిని విన డానికి యిక్కడ లేకపోవడం విచారకరం. ఆయన ముఖతవలికలను గమనించే అవకాశం లేకపోయింది' అన్నారు.

శ్రీ హామర్‌షెల్డ్‌కు కాంగోసమస్యా పరిష్కారానికి మూడు రోజులు గడువిస్తూ, ప్రత్యేక అధికారాల నివ్వాలని నిన్నరాత్రి చర్చలలో చిట్టచివర మాట్లాడిన హొండురాస్ ప్రతినిధి సీనార్ ఫ్రాన్సిస్కో మిల్లా బెర్ముడెజ్ అన్నారు.

99 రాజ్యాల జనరల్ అసెంబ్లీ ముందు ఇండియా సహా ఎనిమిది రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానం ఆది.

కాంగోలోని దురాక్రమణ దారులతో సమితి ఏకమయిందని అల్బేనియన్ ప్రతినిధి రీస్ మెయిలివిలా నిందించారు.

ఏ తీర్మానాన్ని ఆమోదించకుండా చర్చను కొనసాగించడమే ఉత్తమ మార్గమని స్వీడన్ ప్రతినిధి శ్రీ సుడెకర్‌ఆస్ట్రోం పేర్కొన్నారు. కాంగోలో సమితి వ్యయాన్ని సమితిలోని రాజ్యాలన్నీ భరించాలన్నారు. అక్కడ జోక్యం పెట్టుకునే అధికారాన్ని సమితికి యివ్వడంద్వారా యిప్పటికే క్లిష్టమైపోయిన పరిస్థితిని చక్కబరిచేఅవకాశంకలదన్నారు.

కలోనియల్ జోక్యానికి స్వస్తి చెప్పాలనీ, రాజకీయ నిర్బంధితులను విడుదలచేసి, జాతీయ సైన్యంగా పేర్కొన బడుతున్న దానిని రాజకీయ రంగంనుంచి తప్పించాలని కాంగోకు పునరుజ్జీవన మివ్వాలని ఇండోనేసియన్ ప్రతినిధి శ్రీ సుకర్దజో ప్రజప్రజతో అన్నారు.

సమితి ఎదుర్కొన్న క్లిష్టసమస్యలన్నింటిలోనూ యిది క్లిష్టతరమైన సమస్య అని సమితి బాధ్యత యిక్కడ చాలా హెచ్చు అనీ, బ్రిటిష్ ప్రతినిధి శ్రీ డేవిడ్ ఆర్మ్స్‌బిగోర్ అన్నారు.

సమితి ప్రణాళికా సూత్రాలకు అనుగుణంగా సెక్రటరీజనరల్ పటిష్ఠమయిన చర్యలు తీసుకోవా లన్నారు.

అర్జెంటినా ఐక్యరాజ్యాల ప్రతినిధులు కాంగోలో చిక్కులకు బాధ్యత అమెరికా, బెల్జియం, అట్లాంటిక్ రాజ్యాలదని వారి చర్యలకు ఎత్తులకు, శ్రీ హామర్‌షెల్డ్ మద్దతునిస్తున్నారని ఆరోపించారు.

అమెరికన్ ప్రతినిధి శ్రీ జేమ్సువాడ్స్‌వర్త్ మాట్లాడుతూ, ఇండియా, యుగోస్లేవియాల ప్రవేశపెట్టిన తీర్మానం పెక్కువిధాల అనుచితంగా వున్నదనీ, అక్కడి అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవాలని సూచించిందనీ అంగీకారయోగ్యం కాదని అన్నారు.

క్రొత్త సామ్రాజ్యాల నిర్మాణం పట్ల కుతూహలం కల రాజ్యం లేక కొన్నిరాజ్యాల సంపూర్ణ కు కాంగో బలికారాదని కాంగో ప్రజల స్వాతంత్ర్య హక్కును మన్నించి వారికి సహకరించాలని అక్కడి చిక్కులను అధిగమించడానికే గట్టి ప్రయత్నం చేయాలని కూడా శ్రీ వాడ్స్‌వర్త్ అన్నారు.

జోరిన్ సూచన

కాంగోలో సమితి సైన్యాధికారుల, ప్రతినిధుల చర్యలను పరిశీలించడానికి ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల

(మిగతా 2 వ పేజీలో)

తాజా వార్తలు

[3 వ పేజీలో]

విదేశాలలోని నేపాల్ మంత్రులు

తిరిగి స్వదేశానికి రాకపోవచ్చునట

ఖాట్మండూ, డిశంబరు 18:—

విదేశాలలో ప్రస్తుతం ఉన్న నేపాల్ మంత్రులు, మరికొందరు రాజకీయ నాయకులు ఇప్పుడిప్పుడే స్వదేశానికి పోయే సూచనలు కనిపించడంలేదు. కాని వీరి అరెస్టుకు ఇంతవరకు నేపాల్ రాజా ఉత్తరువులు జారీచేయలేదు.

ప్రభుత్వాధికారాలను పూర్తిగా నేపాల్ రాజా హస్తగతం చేసుకొన్న తరువాత దేశమంతటా ప్రధాన రాజకీయ పక్షాలకు చెందిన నాయకుల నందరిని నిర్బంధించారు. కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, మరి యిద్దరు మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభకు హాజరయి ఇంతవరకు స్వదేశానికి రాలేదు. కాని నేపాల్ అంతటా కమ్యూనిస్టు కార్యకర్తలు అజ్ఞాతవాసానికి పోతున్నారు.

మంత్రులందరి ఇళ్ళను సైనికులు రెండు రోజులుగా సోదాచేస్తున్నారు. మంత్రుల భవనాల ముందు సైనికుల కాపలా పెట్టారు. కాని ఇంతవరకు ఆయిదుగురు మంత్రుల జాడ తెలియడంలేదు.

ప్రభుత్వాధికారాలను నేపాల్ మహారాజా హస్తగతం చేసుకోవడం చాలా ఉత్తమమైన కార్యమని ఖాట్మండూ నుండి వెలువడే కొన్ని పత్రికలు నిన్న ప్రశంసిస్తూ సంపాదకీయాలు వ్రాశాయి.

కాన్పూర్ టెస్ట్

2 వికెట్ల నష్టానికి ఇండియాచే 159 పరుగులు

కాన్పూరు, డిసెంబర్ 18:—

ఇండియా—పాకిస్తాన్ రెండవ టెస్ట్‌పోటీ మూడవరోజున ఇండియా ఆటగాళ్ళు నేడు ఆటముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టంతో 159 పరుగులు మాత్రమే చేయగలిగారు.

ఆటముగిసే సమయానికి స్కోర్ వివరాలు: పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు 335 పరుగులు, ఇండియా మొదటి ఇన్నింగ్సు: నారి కంట్రాక్టర్ 47, జయసింహ (అవుట్‌కాలేదు) 51, ఎ.ఎ. బేగ్ 13, మంజ్రేకర్ (అవుట్‌కాలేదు) 36, ఎక్స్‌ట్రాస్ 9, మొత్తం (2వికెట్లకు) 159 పరుగులు.

వికెట్ల పతనం 1—71, 2—92.

బౌలింగ్ వివరాలు: ఎం. హుస్సేన్ 23—8—50—0, ఎఫ్. మహమూద్ 15—5—11—0, ఎస్. ఫూరా 20—5—41—0, హెచ్. హసన్ 27—12—45—2, ముస్తాక్ మహమ్మద్ 2—1—0—0.

రాజధానికి చక్రవర్తి సెలాసీ ఆగమనం

అడిస్ అబాబాలో తిరుగుబాటుదార్లనుండి రాజప్రాసాదం స్వాధీనం

లండన్, డిసెంబరు 18.—

ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ రాజధాని అడిస్ అబాబాకు చేరుకున్నారని లండన్‌లోని ఇథియోపియా రాయబారి కార్యాలయం ప్రకటించింది.

చక్రవర్తికి అనుకూలంగా ఉన్న సైనికులు తిరుగుబాటు దార్లనుండి రాజప్రాసాదాన్ని స్వాధీనపరచుకున్నారు.

అడిస్ అబాబాలో పరిస్థితి పూర్తిగా చక్రవర్తికి అనుకూలంగా ఉన్న సైన్యం అదుపులో ఉంది. తిరుగుబాటుదార్లకు రాజభవనం ప్రధాన కేంద్రంగా ఉంది. రాజ ప్రాసాద సైనికదళం అధిపతి జనరల్ మెంగిస్తూ నివాయ్, మరి కొందరు ఆఫీసర్లు ప్రధానంగా ఈ తిరుగుబాటును ప్రారంభించారు. చక్రవర్తి బ్రెజిల్‌లో ఉండగా వీరు ఆకస్మాత్తుగా తిరుగుబాటు జరిపి చాలమంది మంత్రులను అరెస్టు చేశారు.

చక్రవర్తి భార్య, యువరాజుని తదితర రాజ కుటుంబ సభ్యులను అందరిని సైనికులు నిర్బంధంలో వుంచారు. తిరుగుబాటుదార్ల సైనికులతో పాటుగా వచ్చిన సైన్యాధిపతి జనరల్ మెంగిస్తూ, మరొక సైనికదళం అధిపతి జనరల్ కెబెడె జిబ్రోల్ తప్పించుకోగలిగారు.

రాజధానిలో మొత్తం 36 గంటల పోరాటం అనంతరం తిరుగుబాటుదార్లను ప్రభుత్వ సేనలు పూర్తిగా ఓడించి నగరాన్ని తమ స్వాధీనంలోకి తీసుకున్నాయి.

చక్రవర్తి హెయిలీసెలాసీ అస్మారా నగరం నుండి రాజధాని అడిస్ అబాబాకు తిరిగి వచ్చారని తెలుస్తున్నది. తిరుగుబాటుదార్లకోసం దేశమంతటా సైన్యం గాలిస్తూ ఉంది.

విద్యుచ్ఛక్తి సరఫరాకు రు. 40 లక్షల మంజూరు

ఏడు జిల్లాలలో 48 గ్రామాలకు ప్రభుత్వం తలపెట్టిన పథకం

హైదరాబాద్, డిసెంబర్ 18—

ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఏడు జిల్లాలలో నలుబది ఎనిమిది గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి రు. 40, 91,310 లు మంజూరు చేసింది.

66 మంది హరిజనులకు 573 మంది వ్యవసాయదార్లకు 3134 గృహాలకు 402 వీధి లైట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తారు.

గుంటూరు, మహబూబ్‌నగర్, హైదరాబాద్, మెదక్, నెల్లూరు, కర్నూలు, శ్రీకాకుళం జిల్లాలలో నలుబది ఎనిమిది గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి బోర్డు నిర్ణయించింది, పైన ఉదహరించిన మొత్తాన్ని మంజూరు చేసింది.

... శ్రీ కోటయ్య వివరించారు. గుంటూరు జిల్లాలో, మెరక ప్రాంతపు రైతులకు ఈ పథకం బాగా ఉపకరించగలదని శ్రీ కోటయ్య తెలియచేశారు.

పథకం పూర్తి అయిన పిమ్మట ఈ ప్రాంతపు రైతులు ఆధ్యాప్య కాంట్రిబ్యూషన్ ఇవ్వాలని వాగ్దానం చేశారనీ, ఈ విషయాన్ని సర్కారు ప్రభుత్వం ఒక పట్టాన్ని ప్రవేశపెడుతుందని కుంటున్నారని శ్రీ కోటయ్య తెలియజేశారు.

దగ్గుపాడు పథకానికి ప్రభుత్వ అంగీకారం

శ్రీ ప్రగడకోటయ్యఅభినందనలు

హైదరాబాద్, డిసెంబరు 18 :—

దగ్గుపాడు పథకాన్ని ... ప్రభుత్వం అంగీకరించిందని ... రు. 20 లక్షలు కేటాయించినందుకు శ్రీ ప్రగడ కోటయ్య ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ పథకానికి ... భూమిని ... సంవత్సరాలలో పూర్తి చేయవచ్చు ...

ఆఫ్రికాకు రష్యన్ ఆయుధాలు

లండన్, డిశంబర్ 18 :—

ఐక్య అరబ్ రిపబ్లిక్ ద్వారా ఆఫ్రికా ఖండానికి ఆయుధాలను, ఆందోళనకారులను చేరవేయడానికి అవకాశమున్నట్లు ... ఐక్య అరబ్ రిపబ్లిక్‌లు ... సంతకాలు చేసినట్లు ... పత్రిక ప్రకటించింది. రష్యాతరపున మార్షల్ గ్రెకో, ఐక్య అరబ్ రిపబ్లిక్ తరపున శ్రీ అమీర్ ఒడంబడికపై సంతకాలు చేశారు. యీ ఒడంబడిక వల్ల కాంగో, అల్జీరియాలలో ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులలో నూతన పరిణామాలు రావచ్చునని ఊహించబడుతున్నది.

మనోహర్ ప్రింటింగ్ మిల్లు

72 & 73, ఈశ్వరన్ కోవిల్ వీధి, ఈరోడు, పి. ఓ.

Gram 'ENNEMAR' Phone: 111

... చేనేత కొత్తరకం చీటీలు తయారుచేయ ప్రారంభించినామనియు ... మార్కెటులో అమ్మకానికి లభించగలవనియు తెలుప సంతోషిస్తున్నాము.

దక్షిణాదిలో ప్రసిద్ధమైన డిజైనులు తయారుచేయడంలో ఈ పరిశ్రమ ... ప్రథమముగా ... విషయం చేనేత వస్త్రములు డీలర్లందరికీ తెలియపరుస్తున్నాము.

మీ ఆదరాభిమానములను కోరుతున్నాము.

ఎస్. ఎం. రామస్వామి మొదలియార్

సోల్ ప్రొప్రయిటరు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఎక్‌జే స్టాండర్డు, ఆంధ్రప్రభ వారపత్రిక, స్క్రీన్ ఆదితర పత్రికేషనులు తమ బాధ్యతమీద దిగువ చోట్ల అమ్మదానికి పెట్టింగు ఏజంట్లు కావలెను.
బిక్కవోలు తూ. గో. జిల్లా
వెయ్యేరు డిటో
కొత్తపేట డిటో
రాజహేళం డిటో
గిద్దలూరు కర్నూలు జిల్లా
సర్క్యులేషను మేనేజరు, ఆంధ్రప్రభ, విజయవాడ.

నోటీసు

కైకలూరు పంచాయతి సమితి

కైకలూరు తాలూకా, కైకలూరు పంచాయతీ సమితి ఏరియాలోని గ్రామములలో గల ఇంజనీరింగు పనులను నిర్వహించుటకు కంట్రాక్టరుగా నుండకోరువారు, అనుభవజ్ఞులుగా యుండి, వారి పేర్లను రిజిస్టరు చేసుకొనుటకు దరఖాస్తుదారులు రు. 25 (యిరువదిఅయిదు రూపాయిలు) కైకలూరు సబ్ ట్రెజరీలో కైకలూరు పంచాయతీసమితి పేరిట 25—12—60 తేదీ లోపుగా చెల్లించి చలానా దరఖాస్తుతో జతపర్చి పంపవలెయును. ఈ సొమ్ము తిరిగి ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. దరఖాస్తుదారులు లోగడ పి.డబ్ల్యుడి. హైవేస్ డిపార్టుమెంట్లలో కంట్రాక్టరుగా నమోదు అయివున్నయెడల ఎంతమొత్తము వరకు నమోదు చేయబడినది సర్టిఫికెట్లు దాఖలు చేయవలెను. కేవి తాలూకా తహసీల్‌దారువారివద్ద పొందిన ఆస్తి వివరములు తెలుపు మోతుబరి సర్టిఫికెట్టు జతపర్చవలెయును.

కె. కనకాచలరావు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

కావలెను

మ్యాక్ తింగు పెన్సిల్సు వెలసరి వాయిదాల మీద కొనుక్కోండి. ఆర్డరుతో రు. 50— చెల్లించి మిగతా సొమ్ము నెలకు రు. 15 లు. తప్పున 8 నెలలు చెల్లించండి. మా ఆర్డరు ఆర్గనైజరులో పంపవలెను.

UNITED INDUSTRIES,
Bombay-54.

నోటీసు

విశాఖపట్నం జిల్లా జడ్జి కోర్టులో
ఒ. పి. నెం. 79/60
రాజాల సత్యనారాయణ పిటీషనరు.

పైనెంబరు పిటీషనరుత్పమయినరు కుమారునకు తనను ప్రాపర్టీ గార్డియన్‌గానియమించమని పిటీషను దాఖలుచేసినందున ఎవరికయిన ఎట్టి ఆక్షేపణ ఉన్న పై కోర్టులో 3—1—61 తేదీన ఉదయం 11గంటల్కు హాజరులయి తెలియపర్చుకొనవలెను. అని యిందుమూలముగా ఎల్లరకు తెలియచేయడమైనది.

కె. సోమేశ్వరరావు, పిటీషనర్ తరపు అడ్వకేటు.

కావలెను

"మోరిసన్" వాచీలకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం ఒక్కొక్క వాచీకి రు. 18 లు. అంతకు పైన కొత్తం కమీషన్‌మీద ఏజంట్లు, సేల్సుమెన్ కావలెను. ఉచితపు క్యాటలాగుకు వెంటనే వ్రాయండి.

MORISON WATCH Co.
283 D. Naoroji Road, Fort, Bombay-1

ప్రకటన

నాభర్త మేడుకొండూరు పుండరీకాక్ష శర్మ 15-సం. నుంచి మతిస్థిమితములేక యున్నాడు. ఆయన పేర ఎట్టి ఆస్తియున్నూలేదు. ఆయనకు ఎవరున్నూ ధనంగాగాని, ధాన్యంగాగాని, అప్పుగాగాని, వేలదుర్లుగాగాని యేమీ యివ్వకూడదు. అటుల యిచ్చినచో తిరిగిరాదు.

మేడుకొండూరు కమలమ్మ, కొవాయపాలెం, పి.ఒ. నందిగామ తాలూకా. కృష్ణా జిల్లా.

టెండరు

ఆంధ్ర విశ్వ విద్యాలయము, వాల్తేరు.

గుడ్డ తెవింగులు కవర్లు సప్లయి చేయుటానికి సీల్డు టెండర్లు 5—1—61 గురువారము సా. 4 గం. వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే తీసుకొనబడి ఆదే రోజు సా. 4. 5 గం—కు తెరవబడును. టెండరు ఫారముల కాపీలు పై రిజిస్ట్రారు దరఖాస్తుపిడి రిజిస్ట్రారు నుండి పొంద వచ్చును.

ఎ. సింహాద్రిరావు. ఇన్‌చార్జి రిజిస్ట్రారు
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ప్రకటన

విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం ట్రస్టీలలో ఒకరి యొక్క పదవి కాలము ది14—12—60 తేదీతో అయిపోయినది. పదరు ఖాళీలో ట్రస్టీగా పనిచేయదలచు వారలు కృష్ణాజిల్లా హిందూమతదేవాదాయ ధర్మాదాయముల అసిస్టెంటు కమీషనరు మచిలీపట్నంవార్కి తమ దరఖాస్తులను నియమిత ఫారములో 5—1—1961 తేదీలోప్లు పంపవలెను. పదరు ఫారములు విజయవాడ దేవాదాయముల ఇన్‌స్పెక్టరు గారివద్ద దొరుకును, అని తెలియ జేయడమైనది.

ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ పాడ్యమి
డిసెంబర్ 19, సోమవారం
... 12—38 వరకు
... 3—16 వరకు
... నుండి 8—16 వరకు

సాముదాయిక వ్యవసాయక్షేత్రాలు: ఇజ్రాయెల్, చైనాలలోని పద్ధతులు

రచన: శ్రీ కొడాలి ఆంజనేయులు

ఈ విషయంలో కొంత ... చెప్పవలసి వుంది. 'క్వుట్జా' అని పిలువ బడుతున్నా ఇజ్రాయెల్‌లోని సాముదాయికవ్యవసాయక్షేత్రాలు సంపూర్ణమైన ఏకవ్యాప్తిని అదర్శంగా ఉంటున్నవని చెప్పవచ్చును. ఆవ్యవసాయ క్షేత్రాలలోని భూమిని సభ్యుల సొంతంకాదు. యూదీయ జాతీయ నిధినుండి (జ్యూయిష్ నేషనల్ ఫండు) వారు దానిని కవులుకు తీసుకొంటారు. సభ్యుల సొంత పెట్టుబడి అందులో యేమీ వుండదు. సంఘానికి మొట్టమొదట కావలసిన పెట్టుబడి సైతం వివిధ రకములైన యూదీయ నిధులనుండి గ్రహింపబడుతుంది. సంఘమునకు వెలుపలి వ్యవహారములలో తప్ప సంఘంలోని అంతరంగిక వ్యవహారములకు సంబంధించినంతవరకుడబ్బు ప్రసక్తి ఉండదు. సభ్యులందరూ ఒకే పంటలో ఒకే భోజనశాలలో భుజిస్తారు. వారికి కావలసిన బట్టలుకూడా ఏకరాసినుండే తీసుకొంటారు. వాటిని ఒకేచోట ఉతికించుకొని ఇస్త్రీ చేయించుకొంటారు. వ్యక్తుల నిత్యావసర వస్తువులు కూడా యేకరాశినుండే తీసుకొంటారు. సెటిల్‌మెంటు యేర్పాట్లు సుస్థిరమైన పిమ్మట, చిన్న చిన్న కుటీరాలుగాని కొన్ని గదులతో కూడిన బ్లాకులుగాని నిర్మింపబడుతాయి. అందులో ఒక్కొక్క గదిగాని ఒక్కొక్క కుటీరంగాని ఒక్కొక్క సభ్యునికో, సభ్యులైన దంపతులకో సందర్భాన్నిబట్టి ప్రత్యేకించ బడతాయి. ఆగదులలో నున్న కుర్చీలు మేజాలవంటి ఉపకరణములు, పుస్తకాలు, బొమ్మలు, వైర్‌లెస్ సెట్లు, సంగీత పరికరములు మొదలగునవి ఆ సభ్యుని సొంత ఆస్తికింద చలామణి అవుతూంటాయి. అయితే ఈవస్తువులు కుట్జాయొక్క సమిష్టి ఆస్తినుండి గాని, సభ్యునికి మిత్రులిచ్చిన సొమ్ములనుండిగాని లేదా సభ్యునికి ప్రతిసంవత్సరమూ సెలవు దినములలో సంఘమునుండి రావలసిన అలవెన్సు 20 పౌనులలోనుండి కాని కొని ఈయబడుతూంటవి. సంఘముయొక్క 'సొంత పెట్టుబడి' కూడా సంఘము ప్రతిసంవత్సరమూ మిగిలిస్తూ వచ్చిన సొమ్మునుండియే అభివృద్ధి అవుతూంటుంది. సంఘానికి వచ్చిన లాభములు సాంఘిక సంక్షేమ కార్యకలాపములకు వినియోగింప బడుతూంటవి.

అంతేకాని సభ్యులకు వ్యక్తిగతంగా మజూరీ తీయడం కాని సంవత్సరాంతంలో వచ్చిన లాభాలనుండి భాగాలు పంచిపెట్టడం కానీ లేదు. సభ్యులలో ఎవరైనా తమ సభ్యత్వమును వదులుకొనిపోయేయెడల వారికి 'కుట్జా' యొక్క సమిష్టి ఆస్తులలో యేమీ భాగంరాదు.

'క్వుట్జా' లలో పిల్లల స్థితి

ఎక్కడో కొన్ని స్థలాలలో తప్ప 'క్వుట్జా' లోని పిల్లలు తమతల్లిదండ్రుల కడ నివసించరు. వారు పసితనంలోనే నర్సరీలలోచేరి అక్కడనుండి కిండరు గార్డెనులలోను పాఠశాలలలోను ప్రవేశిస్తారు. అక్కడ వారి సమవయస్కు లయిన పిల్లలతో నివసిస్తూ యుక్తవయస్సు రావడం తోనే స్థావరములలో (సెటిల్‌మెంట్లు) పనిచేసే సభ్యులుగా తయారవుతారు. అన్ని స్థావరాలలో ప్రాథమిక పాఠశాలలుంటాయి. ఇజ్రాయిల్‌లో పదునాల్గు సంవత్సరాల వయస్సు వచ్చేవరకు బాలబాలికలు చదువుకొని తీరాలి. ఈ 'క్వుట్జా' క్షేత్రాలు కొన్నిటిలో సెకండరీ పాఠశాలలుకూడా ఉన్నాయి. అయితే వీటిలోనియువకులయిన వ్యవసాయ కార్మికులను కళాశాల విద్యకు పంపవలెనా లేదా అనే విషయం నిర్ణయించ వలసింది. ఈ క్షేత్రాల లోని సాధారణ సభ్యులు. కాని ఈచదువు తమ క్షేత్రాల కెంతవరకు అవసరమా అనే సమస్యపైన ఆధారపడి వుంటుంది. వారి నిర్ణయం. 'క్వుట్జా' లకు కావలసిన సాంకేతిక శాస్త్ర నిపుణులను తయారుచేసుకొనేటందుకు ఆసంఘాలలో తగినవారిని ఆ విద్యకొరకు వారు పంపుతూంటారు. అలా పంపబడిన విద్యార్థుల ఖర్చులన్నీ ఆసంఘాలే భరిస్తూంటాయి. ఆసంఘాలలోని సభ్యుల వైద్య సౌకర్యములకు సంఘాలే బాధ్యత వహిస్తాయి. వృద్ధులను కాపాడడానికి కూడా సంఘాలే జవాబు దారీగా వుంటాయి.

'మోషావుల' విధానం

ఇజ్రాయెల్‌లో 'క్వుట్జా' ల వంటి సాముదాయిక క్షేత్రాలేగాక మరొకరకం సాముదాయిక క్షేత్రాలుకూడా వున్నవి. వాటిని 'మోషావు' లంటారు. వీటిలో వున్న సభ్యులు కూడా భూమిని 'యూదీయ జాతీయ నిధి'కి చెందినదనే విషయం ఒప్పుకొంటారు. కూలివాండ్లతో కాకుండా సొంతంగా వ్యవసాయం చేయడానికీ, పరస్పరం సంపూర్ణంగా సహకరించు కోవడానికి కూడా అంగీకరిస్తారు. కాని 'క్వుట్జా' ల లోవలె సాంఘిక ఆర్థిక విషయాలన్నింటిలోనూ పూర్తిగా సాముదాయిక క్రమ శిక్షణ క్రింద పనిచేయడం వీరికి హితం కాదు. ఇజ్రాయిల్‌లో స్థావరాల నిర్మాణమునకు పూర్వం ప్రారంభదశలో ఈ సంఘాలేర్పాటయినట్లు కనపడుతుంది. వ్యక్తిగత వైశిష్ట్యంతో చేసే ... కృషికి యెక్కువ ... ఈ సంఘాల లక్ష్యం. అంతేకాక సమాజంలో కుటుంబాలకు ఉండవలసిన ప్రాధాన్యత కూడా 'క్వుట్జా'లు నిర్లక్ష్యం చేస్తూండేననే వారి ఉద్దేశం.

ఈ 'మోషావ్' క్షేత్రాలకు జాతీయనిధివారు నలభై తొమ్మిది సంవత్సరాలకు భూమిని ఉమ్మడిగా కవులుకిస్తారు. ఆ సంఘాలలోని సభ్యులు తమ తమ వ్యవసాయావసరాలకనుగుణంగా ఆభూమిని నాలుగేకరాలు మొదలుకొని పలభై యేకరాల వరకు చిన్న చిన్న ఖండాలుగా పంచుకొంటారు. మొట్టమొదట ఈ సంఘాలలో చేరినవారు, తమకొకభాగం, తమ తరువాత రాబోయే తరం వారి కొరకు మరొక భాగం ఎంచుకొన్న సందర్భాలు కూడా చాలావున్నవి. ఇందులో కొందరు సభ్యులు సొంత భూములు సంపాదించుకొని వాటిలో కొంతకాలం పనిచేసుకొనే అలవాటు కూడా ఉంది. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో మాత్రం సభ్యులు ఒక నిర్ణీతమైన పద్ధతిని పంటలు పండించ వలసి ఉంది. కాని వారు తమ సొంతభూములలో తమ ఇష్టం వచ్చిన పైరు వేసుకొనవచ్చును. మామూలు వ్యవసాయంతో పాటు, పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం కూరగాయలను పెరటి తోట్లను పెంచడం మొదలయిన ఉపవృత్తులను కూడా అవలంబిస్తారు.

... అవసరాలకు ... పండిస్తారు. ఈ ... సాముదాయిక క్షేత్రాలలో ... కూడా జరుగుతూనే ఉంటాయి. ... ఈ సాముదాయిక క్షేత్రాలలో ... ఎక్కువభాగం ... సొంత ... ఉంటాయి. వారి కుటుంబ జీవితం మామూలు పద్ధతిలోనే నడుస్తూంటుంది. ఈ సాముదాయిక క్షేత్రాలలో కేవలం వ్యవసాయకులే గాక. డ్రయివర్లు, మెకానిక్కులు చెప్పులు కుట్టేవారు, దుకాణదార్లు ఉపాధ్యాయులు, వైద్యులు కూడా ఉంటారు. వీరు దాదాపు ఆ జనసంఖ్యలో పదవ వంతు ఉండవచ్చును.

అయితే ఈ 'మోషావ్' క్షేత్రాలలోని వ్యవహారం అంతా తప్పని సరిగా సహకార విధానం ప్రకారం జరగాలి. ఈ క్షేత్రాలలో కొన్నిటిలో ఒకేఒక సహకారసంస్థ గ్రామీణుల సాంఘికఆర్థిక పరిపాలనా వ్యవహారాలన్నిటి బాధ్యత వహించి పని చేస్తుంది. తక్కిన వాటిలో రెండు సంస్థలు పని చేస్తూ ఉంటవి. అందులో ఒకటి స్థానికమైన అధికారసంస్థ. భూములను కవులుకీయడం, రోడ్లు పాఠశాలలు, ఆస్పత్రులు మొదలగునవి నిర్మించడం ఆసంస్థపని. రెండవది మామూలుగా మనకందరికీ తెలిసిన సహకారసంస్థ అది కుటుంబానికి కావలసిన వస్తువులను, వ్యవసాయపరికరములను సరఫరా చేస్తుంది. పంటలను అమ్మేటందుకు అంగడి సౌకర్యములను కల్పిస్తుంది. పశుపోషణకు, యాంత్రిక వ్యవసాయమునకు, నీటి సరఫరాకు యేర్పాట్లు చేస్తుంది. ఇదిగాక కొన్ని ప్రత్యేక సందర్భాలలో వినియోగదార్ల సహకార సంస్థకూడా యేర్పాటు చేయడం కలదు. ఈక్షేత్రాలలోని సభ్యులకు సహకార సంఘాలద్వారా మామూలుపద్ధతినేగాక క్రొత్త పంటలు పండే వరకు కావలసిన అప్పు తీయబడే పద్ధతిసైతం కలదు.

"మోషావ్‌షిటుఫ్"

ఈ 'మోషావ్' క్షేత్రాలేగాక ఇందుకుభిన్నమైన మరొకరకం క్షేత్రాలు కూడా ఇజ్రాయిల్‌లో నున్నవి. వాటిని 'మోషావ్‌షిటుఫ్' అంటారు ఇవి క్వుట్జాలకు 'మోషావ్'లకు మధ్యరకంగా ఉంటాయి. ఈ క్షేత్రాలలో ... వ్యవసాయమంతా సమిష్టిగానే జరుగుతుంది. కాని వీటిలోని సభ్యుల కుటుంబ జీవితం ప్రత్యేకంగానే ఉంటుంది. 'క్వుట్జా'లలో వలెగాక ఈ క్షేత్రాలలోని సభ్యులకు వారి కుటుంబాలకు కావలసిన దాన్ని ఇస్తూంటారు. అయితే రష్యాలోవలె వారు చేసిన పనిని బట్టి కాక, వారి కుటుంబాల అవసరాన్ని బట్టి ఇస్తూంటారు. అయితే కొన్ని సంఘాలలో సభ్యులకిచ్చే ప్రతిఫలం కరెన్సీ రూపంలోనూ, మరికొన్ని సంఘాలలో 'చీట్ల' రూపంలోనూ ఉంటుంది. ఈ చీట్లను బట్టి కోఆపరేటివ్ స్టోర్సులో వారికి కావలసిన సామగ్రి ఈయబడుతుంది.

ఈ సందర్భంలో రెండు రకాల వ్యవసాయ క్షేత్రాలు ఒకేచోట పనిచేస్తూన్నప్పుడు వాటి అభివృద్ధిని గూర్చి తెలుసుకోవలయుననే కుతూహలం కలగడం సహజం. 1950 వరకు 'క్వుట్జా'లుగానీ, 'మోషవు'లు గానీ సంఘాల సంఖ్యలోనూ వానిలోని జనసంఖ్యలోనూకూడా దాదాపు సమానంగానే ఉన్నవి అయితే 'మోషావ్' సంఘాలు 1948 మొదలు 1955జూలై వరకుఏడురెట్లు పెరిగినవి. అనగా 34నుండి 236వరకు పెరిగినవి. ఈకాలంలోనే 'క్వుట్జా'లు రెట్టింపు మాత్రమే అయినవి. అనగా 138నుండి 279 వరకు పెరిగినవి. దీనినిబట్టి వ్యక్తిగతమైన కృషికీ, ప్రత్యేక కుటుంబ జీవితానికీ ఇజ్రాయిల్‌లోని ప్రజలు యెక్కువ ఇష్టపడుతున్నారన్న సంగతి వ్యక్తమవుతుంది.

చైనాలోని సమిష్టి వ్యవసాయము

చైనాలోని కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘం వ్యవసాయోత్పత్తి నిమిత్తం నాలుగు రకాల నిర్మాణాలను యేర్పాటు చేసింది. ఒకటి: తాత్కాలిక పరస్పర సహాయక దళం, ఈ దళం ఆయా ఋతువులకు అనుగుణంగా పనిచేస్తూంటుంది. ఈ యేర్పాటు ప్రకారం, భూములున్నవారు గానీ, లేనివారు గానీ కలసి ఒకరికొకరు ఆయా ఋతువులలో చేయవలసిన వ్యవసాయపు పనులలో తోడ్పడుతూంటారు. రైతుల పొలాలు యెవరివి వారి క్రిందనే వుంటాయి. తమకు అవసరం లేని సమయాలలో ఎడ్లను వ్యవసాయపరికరములను ఆ దళాలలోని తక్కిన సభ్యులకు ఆయా రైతులు అరువు ఇస్తూంటారు. అరువు ఇవ్వబడిన వ్యవసాయిక పశువులుగానీ, మనుష్యులుగానీ చేసిన పనిని బట్టి, వ్యవసాయ పరికరములను బట్టి, చేసిన పనియొక్క పరిమాణమును బట్టి గుణమునుబట్టి మజూరీ వ్యవహారం జరుగుతుంది. రెండు: 'శాశ్వత పరస్పర సహాయక దళం' ఈదళానికి కొద్దిగా సమిష్టి ఆస్తి ఉంటుంది. వేయవలసిన పని ప్రత్యేకింపబడి సమిష్టి కార్య నిర్వహణ విధానంపైన విభజింప బడుతుంది. మూడు: 'ప్రాథమిక' వ్యవసాయోత్పత్తి దారుల సహకారసంఘం. ఇందులోని సభ్యులు తమ భూములను, షేరుల క్రింద కలిపి వేసుకుంటారు. ఒకే పరిపాలనాధికారం క్రింద పనిచేస్తుంది. ఈ సంఘం. సాముదాయికమైన ఆస్తి ఇందులో పెక్కు విభాగం ఉంటుంది. నాలుగు: 'అభ్యుదయ' వ్యవసాయోత్పత్తి దారుల సహకార సంఘం: ఇది కేవలం వ్యవసాయోత్పత్తి సాధనముల సాముదాయిక యాజమాన్య విధానమును అనుసరించి పనిచేయవలసి యున్నది. అనగా భూమి, వ్యవసాయకులు వ్యవసాయిక పశువులు, పరికరములు, ఈ అన్నీ సాముదాయిక యాజమాన్యం క్రిందకు వస్తవి.

మొదటి రెండు సంస్థలు అనగా పరస్పర సహాయక దళములు అంతగా నియమ బద్ధములు కావు. ఇక 'ప్రాథమిక' వ్యవసాయోత్పత్తి దారుల సహకార సంఘంలో ప్రధానమైన ఉత్పత్తి సాధనాలు, అనగా భూమి, వ్యవసాయ పశువులు, పరికరములు, వ్యక్తుల సొంతఆస్తులుగానే ఉంటాయి. కాని అవి అన్నీ ఒక కేంద్ర పరిపాలన క్రింద పని చేస్తూ క్రమ క్రమంగా సాముదాయిక ఆస్తి క్రిందకు మారిపోతవి. ఇక ఆ సహకార సంఘంలోని సభ్యులు చేర్చిన పొలముయొక్క విస్తీర్ణమును బట్టి, భూసారమును బట్టి సంఘానికి వచ్చిన సంవత్సరాదాయము సభ్యులకు డివిడెండ్లుగా పంచి యీయబడుతుంది. ఇక 'అభ్యుదయ' వ్యవసాయోత్పత్తిదారుల సహకార సంఘం 'సోషలిస్టు సామాజిక అర్థికవ్యవస్థ' ఈ సంఘంలో చేరే రైతులు, తమ భూములను, వ్యవసాయ పశువులు, పెద్దపెద్ద ఉత్పత్తి పరికరాలు మొదలగు వాటి నన్నింటిని ఈ సహకార సంఘం యొక్క సాముదాయిక పరిపాలన క్రిందకు చేర్చవలెను.

ఈ సంస్థల నిర్మాణమును గూర్చి రచింపబడిన నవీనా నియమావళినిబట్టి, తమఅంతరువులలో మార్చరాని పూర్వపు భూఖామందులు ధనవంతులైన రైతులు, విప్లవోద్యమ ప్రత్యర్థులు, రాజకీయ స్వత్వములను కోల్పోయినవారు, స్థానిక పీపుల్సు కవున్సిలు వారి దాక్షిణ్యమును పొందనివారు ఈ సంఘాలలో సభ్యులుగా నుండటందుకు అనర్హులు. పేద రైతులు,మధ్యరకపు రైతులు, వీటిలో చేరేటందుకు ఎక్కువగా ప్రోత్సహింప బడుతున్నారు. సైన్యంనుండి విడుదల చేయబడిన సిపాయిలు, విప్లవోద్యమం ప్రాణాలర్పించినవారి సన్నిహిత బంధువులు, సైనికులు ప్రభుత్వోద్యోగులు, క్రొత్తగా స్థావరాలేర్పాటు చేసుకొన్నవారు వీరందరినీ ఈసంఘాలలో చేర్చుకోవడానికి ప్రయత్నాలు కలవు.

(మిగతా తరువాత)

లండన్ లేఖ:

బ్రిటిష్ ప్రముఖులపై విద్యార్థుల విమర్శలు: రాడార్ కేంద్రాల నిర్మాణ రహస్యం: వివాహితలైన స్త్రీలకు ఉద్యోగాలు

ఇది పరస్పర సుహృద్భావ సామరస్య సాధనవేపు అవిరళకృషి జరుగుతున్న కాలం. ఐనప్పటికీ ఏ కారణం చేతనోగానీ, అటువంటి కృషి జరుగుతున్న జాడ కనబడదు. కనీసంలో ముగ్గురు ప్రముఖులు బ్రిటిష్‌రాణితోసహా తమ దేశీయులు చేసిన వ్యాఖ్యానాలకు మనస్తాపం చెంది వుండాలి.

ఉదాహరణకు దేశం మొత్తంమీద బ్రిటిష్ విద్యార్థులు తమ విద్యామంత్రి సర్ డేవిడ్ ఎక్లెస్‌ను విమర్శించారు. తరువాత ప్రముఖుడైన శ్రీ మాల్కొం ముగ్గెరిడ్జ్ వాయువ్యంలో 'షెఫీల్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రదాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ను దుయ్యబట్టుకున్నారు.

1935 లో సర్ విన్‌స్టన్ చర్చిల్ బ్రిటిష్ ప్రభుత్వానికి వైమానిక శాఖామాత్యుడైవుండేది ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో బ్రిటన్ ఓడిపోయి వుండేదని ప్రముఖ బ్రిటిష్ వైజ్ఞానిక శాస్త్రవేత్త సూచించాడు. శ్రీ మాల్కొం ముగ్గెరిడ్జ్ సౌత్ కెరోలినా కళాశాలలో ప్రసంగిస్తూ, బ్రిటిష్ రాజరికాన్ని మరోసారి దుయ్యబట్టుకున్నాడు.

కొన్ని సంవత్సరాల క్రితం ఒక అమెరికన్ పత్రికలో బ్రిటిష్ రాజరికం ఆరాధన తత్వాన్ని విరసిస్తూ వ్యాసం వ్రాసినందుకు శ్రీ ముగ్గెరిడ్జ్ ని బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషను బహిష్కరించింది. ఈ వారంలో ఆయన ప్రధాని మాక్మిలన్‌ను రాణినికూడా విమర్శించాడు.

"ఇంగ్లండు పూర్వపు అధికార దర్పానికి యిప్పటికీ మిగిలిన చిహ్నం అయివుండటమే కాకుండా, రాజరికంఎల్లా ఉన్మాద వర్గాల వైఖరిని బ్రిటిష్ ప్రజలు అనుసరిస్తున్నారు. ఇది చాలా చిరాకు, విసుగు, విరక్తికూడా కలిగిస్తున్న విషయం" అని శ్రీ ముగ్గెరిడ్జ్ ఈ ప్రసంగంలో పేర్కొన్నారు.

"ఉన్మాద సత్యం" అని తాను అనడానికి కారణం రాజరికం — వారి ఒట్లరులు టాబు ఏర్పడి యిపటిన్నీ కూడావని ఆయన విశదీకరించారు. శ్రీ మాక్మిలన్ దృక్పథంపమకాలినవాడై వది కాదనీ, ఆయన పాతకాలపు మనిషి అనీ, శ్రీ ముగ్గెరిడ్జ్ అన్నారు.

షెఫీల్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు శ్రీ మాక్మిలన్ 'ఫాదర్ క్రిస్మస్' లా వుంటాడన్నారు. కొందరు ఆయన జానపదగాథా యుగానికి చెందినవాడన్నారు. బ్రిటిష్ ప్రదాని ఫాదర్ క్రిస్మస్ అని ఏడుగురు మరుగుజ్జులలో సర్ డేవిడ్ ఎక్లెస్ (విద్యామంత్రి) స్లీపీ, (రవాణామంత్రి), శ్రీ ఎర్నెస్ట్ మార్పిల్స్ హాపీ, వైజ్ఞానికశాఖామంత్రి లార్డ్ హెయిల్‌షామ్ గ్రంపీ, లాంకాస్టర్ డచీ మంత్రి, డాక్టర్ చార్లెస్ హిల్ డాక్, గృహనిర్మాణ శాఖామంత్రి, శ్రీ హెన్రీబ్రూక్స్ బాష్‌ఫుల్, కామన్‌వెల్త్ వ్యవహారాలమంత్రి, శ్రీ ఎం. జె. ఆర్. ఫోర్ స్నీజ్ మిగిలిన మరుగుజ్జు డోపీవారందరూ మూర్తీభవించిన వ్యక్తి అట. ఇక కోశాంగమంత్రి శ్రీ సెల్విన్‌లాయిడ్ ఉంటాల్ప్లు.

సర్ విన్‌స్టన్ చర్చిల్ సిద్ధాంతము గురించి శ్రీ ముగ్గెరిడ్జ్ విమర్శ సాగిస్తున్న సమయంలో ప్రముఖ బ్రిటిష్ వైజ్ఞానిక శాస్త్రవేత్త నవలా కారుడు, సర్ చార్లెస్ స్నో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని తన విద్యార్థులతో ఆధునిక జీవిత విధానంలోని విలక్షణాలను గురించి చారిత్రాత్మకమైన తార్కాణాలతో ఉపన్యసిస్తున్నారు. ఆయన రష్యా, అమెరికాలవంటి పారిశ్రామికంగా విశేషాభివృద్ధిని పొందిన దేశాలలో కొద్దిమంది మాత్రమే "మనం అంతా ఉండటమో, చావడమో" అనే సంగతి నిర్ణయిస్తూ వుంటారన్నారు. యాటంబాంబులు తయారు చేసుకోవాలన్న బ్రిటన్, అమెరికాల నిర్ణయం ఖండాంతరాలకు పోగల రాకెట్లను నిర్మించుకోవాలన్న అమెరికా రష్యాల నిర్ణయంకూడా యిటువంటివే నన్నారు.

రాడార్ కేంద్రాలు

అయితే సర్ చార్లెస్‌స్నో చెప్పిన ఉదాహరణ 1935 లో రాడార్ నిర్మాణానికి జరిగిన రహస్య సమాలోచనలకు సంబంధించినది. కీర్తిశేషుడైన సర్ హెన్రిటిజర్డ్ ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో బ్రిటన్‌కు ఉత్కృష్టమంగా సేవ చేసిన మహా వైజ్ఞానిక శాస్త్రవేత్త అని సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు వైజ్ఞానిక పరిశోధనలపై సలహాలు యిస్తూవచ్చిన కీర్తిశేషుడైన లార్డ్ చెర్వెల్ కాదని ఆయన అన్నారు.

సర్ హెన్రిటిజర్డ్, జార్జి జర్మనీలో లార్డ్ చెర్వెల్ సైన్సు విద్యార్థిగా ఉన్నప్పుడు కలుసుకున్నారని, ఇద్దరిమధ్య గాఢమయిన స్నేహం పెంపొందిందని, సర్ చార్లెస్‌స్నో వివరించారు.

"ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరం యిద్దరూ వైజ్ఞానిక రంగంనుంచి రాజకీయ రంగంలోకి ప్రవేశించారు సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు లార్డ్ చెర్వెల్ అన్ని విషయాలలోనూ సలహాలిస్తూ వుండేవాడు. పెరాషూట్లద్వారా మందుగుండు నాటడానికి ప్రాధాన్య మివ్వాలని వాదించాడు. అంతలో, రాడార్‌కేంద్రాల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని సర్ హెన్రిటిజార్డ్ వాదించారు సర్ విన్‌స్టన్ 1935 లో వైమానిక శాఖామంత్రి అయివుంటే టిజార్డ్ పథకానికి చెర్వెల్ అడ్డుపడివుండేవాడు. రాడార్ కేంద్రాల నిర్మాణమే ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో బ్రిటన్ విజయానికి విశేషంగా తోడ్పడింది.

విద్యామంత్రిపై విద్యార్థుల విమర్శ

బ్రిటిష్ విద్యామంత్రి సర్ డేవిడ్ ఎక్లెస్ విద్యార్థులలో నూటికి 40 మంది చదువుకు రుసుము చెల్లించకపోయినా, మిగిలిన 60 శాతం డబ్బు చెల్లించవలసి వుంటుందని ప్రకటించడమే విద్యార్థుల ఆగ్రహోద్రేకానికి కారణమని 1,60,000 మంది విద్యార్థులకు సభ్యత్వం కల జాతీయ విద్యార్థి యూనియన్ నాయకులు ప్రకటించారు.

1960 లో స్త్రీల ప్రతిపత్తి

కన్సర్వేటివ్‌కేంద్రం ... ఒక కరపత్రాన్ని కన్సర్వేటివ్‌పార్టీ ప్రకటించింది. "1960 ప్రాంతంలో స్త్రీలపాత్ర" అనే శీర్షికతో వ్రాయబడిన ఈ కరపత్రంలో వివాహితలైన స్త్రీలు పూర్తిగాగానీ, కొంతవరకు గాని తమ కాలాన్ని ఉద్యోగాలకు వినియోగిస్తూనే తమ కుటుంబాలను నిర్వహించుకొనగలగడానికి ప్రభుత్వం యింకా ఎక్కువ సౌకర్యాలను కలిగించాలని కోరింది.

జాతి విచక్షణ వ్యతిరేకోద్యమం

దక్షిణాఫ్రికాలో శ్వేతేతరులచే ప్రారంభం

జోహాన్స్‌బర్గ్, డిశంబరు 18.—

దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ విధానిర్మూలన ప్రయత్నానికి తొలిమెట్టుగా, అనేకమంది ఆఫ్రికన్‌లు, భారతీయులు, కొందరు శ్వేతజాతీయులు కొన్ని వారాలనుంచి ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఈ ఉద్యమ కార్యకర్తలు, కేప్‌టౌన్‌లో వున్న హోటళ్లలో, తమకు ఫలహారాలు సప్లయ్ చేయవలసినదిగా బైఠాయిస్తున్నారు. దక్షిణాఫ్రికాలో హోటళ్లలో శ్వేతేతరులు, కూర్చొని ఫలహారాదులు సేవించడం మహానేరం. ఈ నేరానికి 200 పౌన్ల జరిమానా, లేదా 2 ఏళ్ల శిక్ష విధించడానికి ప్రభుత్వం ఒక శాసనాన్ని తయారుచేసుకొన్నది.

శ్రీ జగన్నాథ దేవాలయ యాజమాన్యంసమస్య

సుప్రీంకోర్టుచే "స్టే" ఆర్డర్ త్రోసివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 17:—

పూరీ శ్రీజగన్నాథ దేవాలయ నిర్వహణ బాధ్యతను ఒక సంఘానికి అప్పగించరాదని దేవాలయ ధర్మకర్త శ్రీ గజపతి మహారాజ్ దాఖలుచేసుకున్న పిటీషన్‌పై కోర్టువారిచ్చిన తాత్కాలిక 'స్టే' ఆర్డరను నిన్న సుప్రీంకోర్టు రద్దుచేసింది.

దేవాలయం ప్రజల ఆస్తికాని, ప్రత్యేక వ్యక్తుల ఆస్తికాదని కనుక ఈ 'స్టే' ఆర్డర్ అనవసరమని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

ఢిల్లీ - ప్రాగ్‌ల ఒప్పందం

సంప్రదింపులు ప్రారంభం

న్యూఢిల్లీ, డిశంబరు 17:—

భారతదేశం నుంచి ప్రతి ఏటా 1½ లేదా 2 మిలియన్ టన్నుల ఇనుమును దిగుమతి చేసుకొంటూ 20 ఏళ్లపాటు అమలు జరుగగల ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుందుకు చెకోస్లొవేకియా, ప్రతినిధులు, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు.

ఈ ఏడు ఇండియా నన్నుంచి చేసిన ఇనుము జెకోస్లొవేకియాకు తప్పింది.

నానాటికి పెరుగుతున్న రష్యా రాకెట్ బలంపై అట్లాంటిక్ రాజ్యాల చర్చలు

పారిస్, డిసెంబరు 18:—

రోజు రోజుకు పెరిగిపోతున్న సోవియెట్‌రష్యా రాకెట్ బలసంపదలగురించి అట్లాంటిక్ రక్షణకూటమి మంత్రిమండలి సమావేశంలో చర్చించారు.

అట్లాంటిక్ కూటమి రక్షణ వ్యయంలో మరికొంత ఎక్కువ యూరప్ దేశాలు భరించాలని అమెరికా చేసిన సూచన గురించికూడా ఈ సమావేశంలో చర్చించారని తెలుస్తున్నది.

సోవియెట్‌రష్యా రాకెట్‌బలం గురించి ఒక రహస్య నివేదికను సమావేశంలో చర్చించారు. ఆ తరువాత పోర్చుగల్ రాజధాని లిస్బన్ కేంద్రంగా ప్రత్యేకంగా ఒక అట్లాంటిక్ రాజ్యాల నౌకాదళాన్ని ఏర్పరచే విషయమై, పరిశీలించవలసిందని తమ సైనిక సలహాదార్లకు అట్లాంటిక్ దేశాల మంత్రులు ఆదేశించారు. లిస్బన్ నగరంలో నెలకొల్పే అట్లాంటిక్ ప్రత్యేక నౌకాదళం జిబ్రాల్టర్ జలసంధి ప్రాంతంలో అట్లాంటిక్ రాజ్యాల కీలక స్థావరాలను వాటినుండి రక్షిస్తుంది.

రోజురోజుకు పెరిగిపోతున్న సోవియెట్ రష్యా ఖండాంతర రాకెట్ల బలసంపదవల్ల పెద్ద ప్రమాదం ఉన్నదని అట్లాంటిక్ కూటమి ప్రతినిధి ఒకరు నిన్న ప్రకటించారు.

సోవియెట్ రష్యా వద్ద ఖండాంతర రాకెట్లు ఎన్ని వున్నవో ఈ ప్రతినిధి వెల్లడి చేయలేదు. కాని అనధికార అంచనాలను బట్టి చూడగా, రష్యావద్ద 35 ఖండాంతర రాకెట్లు, సిద్ధంగా ఉన్నవని తెలుస్తున్నది. ఇక మామూలు మధ్యరకం ఖండాంతర రాకెట్లు ఎన్నిఉన్నవో తెలియటం లేదు.

గ్రీస్, టర్కీలకు సైనిక సహాయం

కొంత తాను అందజేయడానికి బాన్ అంగీకారం

పారిస్, డిశంబరు 17:—

అమెరికా సైనిక సహాయ కార్యక్రమంలో కొంత భాగాన్ని తాను గ్రీస్, టర్కీలకు వినియోగించడానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వం సూత్రపాయంగా అంగీకరించినట్లు పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

అయితే ఎంత నిలువ మేరకు ఈ సహాయ కార్యక్రమాన్ని బాన్ ప్రభుత్వం స్వీకరించగలదో ఆ వివరాలు తేలవలసివుందని ఈ ప్రతినిధి అన్నారు.

ఈ వారారంభంలో అమెరికా ఉపవిదేశాంగ మంత్రి శ్రీ డగ్లస్ డిల్లాన్‌కు పశ్చిమ జర్మన్ వైస్‌చాన్సలర్ డాక్టర్ లడ్విగ్ ఎర్హార్డ్‌కు మధ్య జరిగిన సంభాషణల ఫలితంగానే ఈ ఒడంబడిక కుదిరిందని కూడా ఈ ప్రతినిధి అన్నారు.

"సహనం, నిగ్రహం అలవరచుకోవాలి"

విద్యార్థులకు డాక్టర్ రాధాకృష్ణన్ హితవు

గోరక్‌పూర్, డిసెంబరు 17:—

విభేదాలను సహించి, నిగ్రహంతో వర్తించడం విద్యార్థులు నేర్చుకోవాలని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ గోరక్‌పూర్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ అన్నారు. విభేదాలు, విద్వేషాలుగా మారి, పరస్పర దూషణలకు దారితీసి, చివరికి హింసాకాండగా పర్యవసిస్తాయని ఆయన అన్నారు.

అటవీసంపదలకోసం అన్వేషణ

విదేశ నిపుణుల సాయంతో త్వరలో ప్రారంభం

న్యూఢిల్లీ, డిశంబరు 18:—

కాగితపు గుజ్జు, రేయాన్ ముక్కను వాటిని పెంపొందించడానికై కేంద్ర ప్రభుత్వం, విదేశ నిపుణుల సహాయంతో అటవీ సంపద అన్వేషణకు పూనుకోగలదని తెలియవస్తున్నది. ఈ అన్వేషణ త్వరలో ఆరంభం కాగలదు.

15 వేలమంది బాల బాలికల ప్రదర్శనం

భావనగర్‌లో సన్నాహాలు

భావనగర్, డిశంబరు 18:—

జనవరిలో జరుగనున్న కాంగ్రెస్ మహాసభకు శ్రీ నెహ్రూ వస్తున్న సందర్భంలో 15 వేలమంది బాలబాలికలు గొప్ప వూరేగింపు జరిపి ఆయనకు స్వాగతమిస్తారు.

రైల్వేఛార్జీల బిల్లు

లోక్‌సభకు సమర్పణ

న్యూఢిల్లీ, డిశంబరు 17:—

నిన్న రాజ్యసభ, రైల్వే ప్రయాణీకుల రుసుము బిల్లును, త్రిపుర ఎన్నికల బిల్లును లోక్‌సభకు పంపించినది. రైల్వే ప్రయాణీకుల పెద్దసంచి మైళ్లకు బదులుగా కిలోమీటర్ల లెక్కపై, చార్జీలు వసూలు చేయడానికి, రైల్వే ప్రయాణీకుల బిల్లు అవకాశం కలిగిస్తున్నది.

మద్రాస్‌లో కుటుంబ నియంత్రణ పథకం

ప్రజల ఆసక్తి

మద్రాసు, డిశంబరు 18:—

కుటుంబ నియంత్రణ పథకం మద్రాస్ నగరంలో, రాష్ట్రంలో చక్కగా అమలు జరుగుతున్నదని ఆపరేషన్ చేసుకొన్నవారికి ప్రభుత్వం 30 రూ. లు యిస్తున్నదని, ఇంతవరకు 26 నగర కేంద్రాలు, 81 గ్రామీణ కేంద్రాలు ఏర్పడ్డాయని, మద్రాస్ మంత్రి శ్రీ భక్తవత్సలం నిన్న విలేఖరులతో అన్నారు.

1960—61 లో ప్రభుత్వం 124 లక్షలు ఖర్చుచేస్తుంది. కేంద్రం యిందుకు 631 లక్షలు యిస్తుంది. ఇంకా 211 కేంద్రాలు ఏర్పడతాయి.

"అల్జీరియా ప్రజల ఘన విజయం"

ఇటీవల జరిగిన నిరసన ప్రదర్శనలపై అబ్బాస్ వ్యాఖ్య

ట్యునిస్, డిసెంబరు 17—

జనరల్ డీగోల్ రాక సందర్భంలో అల్జీరియా అంతటా జరిగిన నిరసన ప్రదర్శనలు 'జాతీయ విముక్తికై జరిగే పోరాటంలో' గొప్ప విజయమని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని ఫెర్హాత్ అబ్బాస్ నిన్న యిక్కడ ప్రకటించారు. జనవరిలో ప్రారంభమయ్యే రెఫరెండాన్ని అల్జీరియన్ ప్రజలు వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అల్జీరియా ప్రజలను దారుణంగా చిత్రవధ చేయడానికి సైనికులను వినియోగించడం జరిగిందని ఫెర్హాత్ అబ్బాస్ ఆరోపించారు నిరసన ప్రదర్శనలను ఇకమీదట విరమించవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రువాండా ఉరుండిలో బెల్జియం ఎత్తులు

మరొక కాంగో కాగలదని శ్రీ మీనన్ హెచ్చరిక

మిత్రరాజ్య సమితి కార్యాలయం, డిసెంబర్ 17.

99 రాజ్యాలకు సభ్యత్వంగల మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వాధికార సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ యిప్పుడే తగిన చర్యలు తీసుకొనకపోయినపక్షంలో రువాండా ఉరుండీ మరొక కాంగో కాగలదని హెచ్చరించారు.

బెల్జియం ధర్మకర్తృత్వాధికారంలో వున్న ఈ ప్రాంతం భవితవ్యంపై ఒక తీర్మానాన్ని ప్రతిపాదించిన దేశాలలో ఇండియా ఒకటి.

కాంగోలో వలెనే యిక్కడ కూడా బెల్జియం 'విభజించి పాలించు' అనేవిధానాన్ని అనుసరిస్తున్నదని అక్కడి ప్రజలలో విభేదాలు కలిగించి కాంగో వలెనే రువాండా ఉరుండీని కూడా చీలదీయడానికి యోచిస్తున్నదని శ్రీ మీనన్ అన్నారు.

లావోస్ పోరాటంలో అమెరికన్‌ల పాత్ర

వియంటియేన్‌లో 20 మంది సైనికులు మరణించారట

మాస్కో, డిసెంబరు 17:—

లావోస్ రాజధాని వియంటియేన్ నగరంలో మితవాద, అతివాదపక్ష సేనలమధ్య జరుగుచున్న పోరాటంలో 20 మంది అమెరికన్ సైనికులు హతులయ్యారని పాథెట్ లావోస్ సైన్యం నుండి ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి ఈ పోరాటంలో థాయిలెండ్, ఫిలిప్పీన్స్ దేశాలకు చెందిన సైనికులను చాలామందిని నిర్బంధంలోకి తీసికున్నట్లు తెలుస్తున్నది.

మద్రాస్‌కు రుమేనియా వాణిజ్య మంత్రి రాక

మద్రాసు, డిశంబరు 18:—

మనదేశంలో పర్యటించవచ్చిన రుమేనియా వాణిజ్య మంత్రి రక్ష్నితెస్కు మరి ముగ్గురు ఉన్నతోద్యోగులు నేడు ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంవద్ద వారికి మద్రాస్ మంత్రి శ్రీ భక్తవత్సలం స్వాగత మిచ్చారు.

ఇండియా అభివృద్ధికి పంచాయతీ రాజ్యమే మార్గం

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ తీర్మానం

ఢిల్లీ, డిశంబర్ 18 :—

ఇండియా జాతి అభివృద్ధి పంచాయతీ రాజ్యమే కీలకమని కాంగ్రెస్ వర్కింగు కమిటీ నేటి ఉదయం పునస్సమావేశమైనపుడు ఆమోదించిన తీర్మానం తెలుపుతూవుంది.

సాంఘికాభివృద్ధిని నిరోధించే కుల మత వైషమ్యాలను నిర్మూలనకు ప్రయత్నించడం ప్రతి కాంగ్రెస్‌వాదికి విధ్యుక్తధర్మమని— సూచిస్తూ మరో తీర్మానాన్ని అంతర్జాతీయ పరిస్థితిపై మరో తీర్మానాన్ని కూడా వర్కింగు కమిటీ ఆమోదించింది.

ప్రధాని శ్రీ నెహ్రూ అంతర్జాతీయ పరిస్థితి వివరిస్తూ ఆఫ్రికా, నేపాల్‌లలో యిటీవల జరిగిన ఘటనలను వివరించారనికూడా విదితమవుతున్నది.

ఇండో - పాక్‌ల తగువుల పరిష్కారం

పాక్ కమీషనర్ సూచన

కాన్పూర్, డిశంబరు 18.—

పాకిస్థాన్ హైకమీషనర్, శ్రీ ఎ. కె. బ్రోహి నిన్న యిక్కడ అంతర్జాతీయ కేంద్రం సమావేశంలో ఉపన్యసిస్తూ, ఇండియా పాకిస్తాన్ మధ్య వున్న తగవులను పరిష్కరించడానికి ట్రయిబ్యునల్ సంఘాన్ని లేదా మధ్యవర్తిత్వ సంఘాన్ని నెలకొల్పాలని, దీని తీర్పుకు ఉభయదేశాలు బద్ధులు కావాలని అన్నారు.

ఆర్థిక రంగంలో ఈ రెండుదేశాలు వేర్వేరు విభిన్న మార్గాలను అనుసరిస్తున్నవని అలాగాక, సమిష్టిగా కృషిచేయడం బాగుంటుందని ఆయన చెప్పారు.

మధ్యప్రదేశ్‌కాంగ్రెస్‌లో సామరస్యం

నెలకొల్పబడే అవకాశం

భోపాల్, డిశంబరు 17.—

మధ్యప్రదేశ్ కాంగ్రెసులో గల ... వర్గాల మధ్య సామరస్యం ఏర్పడే అవకాశం ...

ఇదే గనుక జరిగే పక్షంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిపై తేదల్చిన విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదించే ఉద్యమాన్ని మంత్రివర్గ ... యిలు విరమించు కోవచ్చు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మూల్చంద్ దేశ్ లహరిపై గత అక్టోబర్లో విశ్వాసరాహిత్య ఉద్యమం ప్రారంభించారు.

కాంగోలో విషమ పరిస్థితి

[1 వ పేజీ తరువాయి]

ప్రతినిధులతో ఒక పరిశీలకుల సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరమనీ, ఈ పరిశీలకుల సంఘం తన నిర్ణయాలు ... సంఘానికిగాని, జనరల్ అసెంబ్లీకిగాని నివేదించాలని సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వెలెరియన్ జోరిన్ నిన్న ఉదయం ... చర్చలో అన్నారు.

బెల్జియం దురాక్రమణకు వెంటనే స్వస్తి చెప్పాలని, కలోనియలిస్టుల డబ్బు తింటున్న సాయుధ ముఠాలను నిరాయుధం చెయ్యాలని, కాంగో తొలి ప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబాను విడుదల చెయ్యాలని శ్రీ జోరిన్ సూచించారు.

కలోనియలిస్టుల ప్రతిఘటనను ... కాంగోలో సైనిక ప్రభుత్వ స్థాపనకు వారు చేస్తున్న ప్రయత్నాలను భగ్నం చెయ్యాలని సోవియెట్ ప్రతినిధి అన్నారు.

ప్రెసిడెంట్ కసావుబూ చేసిన విద్రోహ చర్య ఫలితంగా, ఆఫ్రేషియన్ రాజ్యాల మధ్యవర్తి సంఘం యింతవరకు అక్కడకు వెళ్లలేకపోయిందని, కలోనియలిస్టులకు ఈ మధ్యవర్తి సంఘం కాంగోకు వెళ్లడం యిష్టంలేదనీ, ... దానికి తగిన పరిస్థితులను శ్రీ హామర్‌షెల్డ్ కలిగించనే లేదని శ్రీ జోరిన్ వక్కాణించారు.

శ్రీ హామర్‌షెల్డ్‌ను కాంగో సైన్యాధిపత్యం నుంచి తప్పించి, అక్కడినుంచి కలోనియలిస్టులను తరిమివేయగలవారికి ఆ అధికారం యివ్వవలసిన సమయం ఆసన్నం కాలేదా అని శ్రీ జోరిన్ ప్రశ్నించారు.

కలోనియలిస్టులు, వారి తాబేదారులు తీసుకొంటున్న అక్రమచర్యలకు కాంగోలో సమితి సైన్యాధికారులు ప్రతినిధుల మద్దతు, శ్రీ హామర్ షెల్డ్ మద్దతు కలదనికూడా శ్రీ జోరిన్ అన్నారు.

బొంబాయికి కాంగో నాయకుల రాక

వచ్చినవెంటనేకయిరోకు పయనం

బొంబాయి, డిసెంబరు 17:—

శ్రీ పాట్రిస్ లుముంబాపట్ల అభిమానంగల ముగ్గురు కాంగోలీస్ నాయకులు స్టాన్లీవిల్లీ పోలీస్ శాఖాధికారి శ్రీ బెర్నార్డ్ సలమూ, శ్రీ ఆంటియాన్ కటెసి, శ్రీ గ్రిగోయిర్ అపిసేలు నేడు నైరోబినుండి యిక్కడకు విమానంలో వచ్చారు.

ఢిల్లీ వెళ్ళి ప్రధాని శ్రీ నెహ్రూకు కాంగోలోని వాస్తవిక పరిస్థితులను వివరించి సలహా తీసుకోవాలని వచ్చామని శ్రీ సలమూ అన్నారు.

వారివద్ద ఎల్లోఫీవర్ సర్టిఫికెట్లు, లేనందున క్వారంటైన్‌లో యిద్దరను ఉంచాలని కస్టమ్స్ అధికారులు తెలియచేశారు. అది యిష్టంలేక వారు వెంటనే కయిరోకు బయలుదేరి వెళ్ళారు.

తాను తిరిగి వారంలో వస్తాననీ, శ్రీ లుముంబాకు ఇండియా యిస్తున్న తోడ్పాటుకు కృతజ్ఞత మనసికూడా ఆయన అన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

బొంబాయి, డిశంబరు 17:—

సర్దార్ వల్లభాయ్ పటేల్ దశమ వర్ధంత్యుత్సవం, నిన్న ఇక్కడ బొంబాయి ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన జరిగింది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యాగ్నిక్, ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు.

బొంబాయి ... హాలులో సర్దార్ వల్లభాయ్‌తో పనిచేసిన శ్రీ ఎస్. కె. పాటిల్ ఈ సభలో ప్రసంగించారు.

'అవినీతిని పూర్తిగా తుద ముట్టించాలి'

లేకుంటే ప్రజల కిచ్చిన వాగ్దానాలను దేశం చెల్లించజాలదని ఉపరాష్ట్రపతి ఉద్ఘాటన

గోరఖ్‌పూర్, డిసెంబరు 18:— స్వాతంత్ర్యం పొందిన ఒక దేశం, తన ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను చెల్లించాలంటే ప్రజలు అవినీతిని తుదముట్టించి దేశపునర్నిర్మాణానికి శాయశక్తుల కృషిచేయవలసి వుంటుందని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న యిక్కడ భారత్ యువక సమాజ్ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

దేశంలో ఎటుచూచినా, ఎక్కడ ఏడిచే అక్కడ అన్ని స్థాయిలలోను అవినీతి విచ్చలవిడిగా వ్యాపించి వున్నదని, ఈ విషవృక్షాలను తల్లి వేళ్లతో పెకలించనిదే, దేశానికి క్షేమం చేకూరదని డాక్టర్ రాధాకృష్ణన్ వక్కాణించారు. "మనం మన స్వార్థపరత్వాన్ని ప్రజాక్షేమం దృష్ట్యా దేశ కల్యాణార్థం, త్యజించక తప్పదు. లేకపోతే, హింసాపూరితమైన వాతావరణం ఏర్పడుతుందని" ఆయన హెచ్చరించారు.

దేశ భవిష్యత్‌కు సంబంధించిన ఏవనిలోనైనా, పాల్గొందుకు ప్రతివ్యక్తికి హక్కు కలదని, కాని ప్రజలు విద్యావంతులు కానిదే, ఈ హక్కు సద్వినియోగంకాదని ఆయన వ్రాకుచ్చారు. "ప్రజాస్వామ్యం, సాంఘిక రాజకీయ నియంతృత్వానికి ఆగర్భ శత్రువు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అందరూ ఒకే ఒక అభిప్రాయాన్ని కలిగివుండడం సాధ్యంకాదు. కాని ఏకాభిప్రాయానికి రావడానికి, శాంతియుత పద్ధతులను అవలంబించాలి. అభిప్రాయ భేదాలు వుంటూనే వుంటాయి. వాటిని సహించగల సహనం అవసరం. మానవుని స్వేచ్ఛపట్ల గౌరవభావం కలిగివుండడం, రాజకీయ స్వాతంత్ర్యానికి ప్రాతిపదిక. దురదృష్టవశాత్తు మనం యింతవరకు ఆ దశను అందుకోలేదు. ప్రజాస్వామ్య వాస్తవికతత్వాన్ని యింకా మనం అవగతం చేసుకోలేకపోవడం దురదృష్టకరం. అభిప్రాయ భేదాలు, సంఘర్షణలుగా మారిపోతున్నాయి. క్రోధోద్రిక్తత, హింసగా పరిణమిస్తున్నది. విద్యార్థులు ఓర్పుతో మెలకువతో ప్రవర్తించడం నేర్చుకోవాలి. పఠనాలయాలలో, క్రీడా స్థలాలలో పఠన తరగతులలో ప్రజాస్వామికతత్వం వెల్లివిరుస్తుందని నేను ఆశిస్తున్నాను." అన్నారు శ్రీ రాధాకృష్ణన్.

బృహత్తర పారిశ్రామిక విధానంవల్ల ప్రజల జీవన పరిస్థితులను మార్చివేయవచ్చునని, ఇది సాంకేతిక వైజ్ఞానిక యుగమని, మన విశ్వవిద్యాలయాలు ఈ విద్యా విస్తృతికి ప్రయత్నిస్తున్నవని, ప్రజాస్వామికతత్వంతో సాంఘిక విప్లవాన్ని సాధించడానికి దేశాభివృద్ధి ప్రణాళికలు సేవా సంఘాలు ప్రయత్నిస్తున్నవని, మనం జీవించే ప్రపంచాన్ని గురించి మనం అవగాహన చేసుకొందుకు విజ్ఞానశాస్త్రం ఉపకరిస్తున్నదని మన బాలబాలికలు శాస్త్రీయ పద్ధతులను అవగతం చేసుకోవాలని, సమాజాన్ని తిరిగి తీర్చి దిద్దడానికి సాధారణంగా మానవుడు పూనుకోడని, అట్టి చైతన్యం కలగడానికి కృషి అవసరమని ఆయన ఉద్బోధించారు.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, మన సాంఘిక వ్యవస్థ మారిపోవాలని, అప్పుడే అది ప్రవర్ధమానం కాగలదని, మన విద్యార్థులకు రాజకీయ పరిజ్ఞానం అవసరమని, వారు సాంకేతిక పారిశ్రామికరంగాలలో నైపుణ్యాన్ని సముపార్జించుకోవాలని, సాంఘికంగా విద్యావంతులు కావాలని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

శ్రీ రాధాకృష్ణన్ యింకా ఇలా అన్నారు: "మనం మన రాజ్యాంగ చట్టాన్ని ఎలాంటి సాంఘిక అవరోధాలు ఏర్పాటులు లేనిదానినిగా రూపొందించు కున్నాము. సాంఘిక దురన్యాయాలకు ఏమానవుడు సరిగిపోకుండా, మనం జాగ్రత్త వహించాలి. మానవుడు తన ఆధ్యాత్మిక విభూతిని పెంపొందించుకుందుకు రాజకీయ ఆర్థిక సాంఘిక అవరోధాలన్నిటిని తొలగించాలి. ఆధ్యాత్మికదృష్టి సరిగా వికసించనందున, దేశంలో, ప్రపంచంలో అనేక కష్టాలు తల ఎత్తుతున్నాయి. ఇప్పుడు మానవజాతి పురోగమిస్తున్నది. పురోగామిక యుగంలో మనం ప్రస్తుతం జీవిస్తున్నాము. ఇదివరకు 5వేల సంవత్సరాలలో సాధించిన అభివృద్ధిని ఇటీవల 50 ఏళ్ళలో మనం సాధించాము. మనం ఇప్పుడు పనికిరాని వస్తువులను వెంట తీసుకుపోజాలము. మారుతున్న పరిస్థితుల కనుగుణంగా మనం మారుతున్నామా? లేదా? అని మనం మనల్ని ప్రశ్నించుకోవాలి. విజ్ఞాన భావాలతో కలలు కంటున్న ఈయుగానికి సరిపడగల విధానాలను మనం సంతరించు కొంటున్నామా? లేదా? అని మనంఒక్కసారి విచారించుకోవాలి. నాగరికతను పెంపొందించగల విద్యావిధానాన్ని మనం రూపొందించుకొన్నామా! లేదా? అని మనం వితర్కించుకోవాలి. ప్రపంచం భవిష్యత్ కోసం ఎదురుచూస్తున్నది. ఈ ప్రయాణంలో మనం పరిత్యజింప బడరాదు".

కోయంబత్తూరు దొంగనోట్లకేసు

దొంగనోటు చెల్లలేదని శ్రీ ఎ. రహీం సాక్ష్యం

మద్రాసు, డిసెంబరు 17:— ఉదక మండలంలో కలప వ్యాపారస్తుడు, కుందా ప్రాజెక్టు కంట్రాక్టరు అయిన శ్రీ ఎ. రహీం నిన్న కోయంబత్తూరు దొంగనోట్ల కేసు విచారణలో ప్రెసిడెన్సీ కోర్టులో ఇలా సాక్ష్యం ఇచ్చారు:

"కంట్రాక్టు పనిలో నేనూ శ్రీ స్వామినాథ ముదలియార్ భాగస్వాములం. 1957—58లో మాకు నష్టం వచ్చింది. దొంగనోట్లు మార్చి ఈ నష్టం పూడ్చవచ్చునని శ్రీ స్వామినాథముదలియార్ క్రిందటి సంవత్సరం జులై నెలలో నాకు చెప్పారు. పదవ ముద్దాయి అయి [illegible] ఆర్. [illegible] గౌండర్ వద్ద నుంచి వందరూపాయి దొంగనోట్లను తీసుకు వస్తానని కూడా శ్రీ స్వామినాథ ముదలియార్ నాతో చెప్పారు. అనుకున్న ప్రకారం ఒక రోజున కోయంబత్తూరులో ఒక హోటలులో శ్రీ ముదలియార్‌ను కలుసుకున్నాను. ఆరవై వంద రూపాయల దొంగనోట్లను తీసుకున్నాను. కారులో తిరిగి ఉదక మండలం చేరాను. పెట్రోలు బంకువద్ద ఒక వందరూపాయినోటు మార్చాను. పదిరోజులు గడిచాయి. ఒక కారు బ్రోకరు, శ్రీ మ్యాటన్ ఫోనులో నాతో మాట్లాడాడు. పెట్రోలు బంకు గుమాస్తా, నాకారుకోసం వెదుకుతున్నాడనీ నేను ఇచ్చిన వందరూపాయినోటు దొంగనోటని బ్యాంకివారు తిప్పిపంపినందున గుమాస్తా వెదుకుతున్నాడనీ ఫోనులో శ్రీ మ్యాటన్ నాకు చెప్పారు. బ్యాంకి చెల్లదని పంపిన నోటును తీసుకోమని శ్రీ మ్యాటన్‌తో చెప్పాను. ఆయన దానిని తీసుకుని ఆయన వద్దనే ఉంచాడు. చిన్న నోట్లలో వందరూపాయలు శ్రీ మ్యాటన్‌కు ఇచ్చి, దొంగనోటు తీసుకున్నాను. దొంగనోటుగా [illegible] బ్యాంకి ముద్ర ఆనోటు మీద ఉంది.

"దొంగ నోట్లను అన్నిటినీ తీసుకుని శ్రీ స్వామినాథ ముదలియార్ వద్దకు వెళ్ళాను. నా వెంట [illegible] వరకు ఆగమని ఆయన నన్ను అడిగాడు. [illegible] రావడంతోటే వాడగ్గర దొంగనోట్లకు [illegible] ఇవ్వబడ్డాడు. అప్పుడే దొంగనోట్లు [illegible] అన్నాడు. రెండునెలలు గడిచిన పిమ్మట శ్రీ ముదలియార్ ఉదక మండలానికి వచ్చారు. రు 750 లు చెల్లించి [illegible] వంద రూపాయల నోట్లు మాత్రం తీసుకువెళ్ళారు. మళ్ళీ వస్తానన్నాడు. కాని రాలేదు".

క్రాస్ పరీక్షలో సాక్షి ఇలా చెప్పారు: "ఒక సివిల్ కేసులో నన్ను ఈ జూన్ నెలలో అరెస్టు చేశారు. తరువాత వదిలిపెట్టారు. 401 [illegible] బస్తాలను దొంగిలించాననే నేరాన్ని [illegible] మోపారు."

"[illegible] పెట్టినకేసు కొట్టివేశారు, [illegible]" అని ప్రాసిక్యూషన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

కారుబ్రోకరు శ్రీ మ్యాటన్, పెట్రోలు బంకు గుమాస్తాలు ముగ్గురు, నిన్న కోర్టులో సాక్ష్యమిచ్చారు.

యంత్ర పరికరాల ఉత్పాదన

భారత ప్రతినిధి వివరణ

రూర్కెలా, డిసెంబరు 18:— యంత్రపరికరాల ఉత్పాదక పరిశ్రమ స్థాపన విషయంలో భారతప్రభుత్వంయితరదేశాల అనుభవాన్ని హృదయపూర్వకంగాస్వీకరించగలదని [illegible] ప్రయత్నాలను అది ఆహ్వానించగలదని నిన్న యిక్కడ జరిగిన సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ గెజ్జీ అన్నారు. ఈ సందర్భంలో రష్యన్ నిపుణుల అనుభవాన్ని పాటించదగునని నిన్న వారు సమర్పించిన అనుభవాల నివేదికలో ఉపకరిస్తుందని ఆయన చెప్పారు.



పాలకొల్లులో జరిగిన తణుకుజిల్లా గ్రిగ్ ఆటంపోటీలలో జూనియర్ బాలికల ఛాంపియన్ పతకాన్ని పొందిన లంకలకోడేరు హైస్కూలు బాలికలు: డి. సుజాత, బి. హెచ్. రాధ, ఛాంపియన్ పి. సుబ్బయ్య: హెడ్‌మాస్టర్ శ్రీ నరసింహమూర్తిగారిని కూడా చిత్రంలో చూడవచ్చు.

బాన్‌తో పదేళ్ల శాంతి ఒడంబడిక

తాము సిద్ధంగా ఉన్నట్టు తూర్పు జర్మన్ కమ్యూనిస్టు నాయకుని సూచన

బెర్లిన్, డిసెంబర్ 18— పశ్చిమ జర్మనీతో పది సంవత్సరాలపాటు అమలులో ఉండగల శాంతి ఒడంబడికను కుదుర్చుకోడానికి తాము సిద్ధంగా ఉన్నామని తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ నిన్న ప్రకటించారు.

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశములో ప్రసంగిస్తూ దశలవారిగా ఉభయ జర్మనీలలో సంపూర్ణ నిరాయుధీకరణ అమలు జరగాలని తాము వెనుక చేసిన ప్రతిపాదనను తిరిగి పునరుద్ఘాటించారు.

కానీ నిరాయుధీకరణ లక్ష్యం యిప్పుడిప్పుడే నెరవేరదని దానికి కొంతకాలం పట్టగలదని,ఆయన అన్నారు. పశ్చిమ జర్మనీలో విజృంభిస్తున్న సైనిక తత్వవాదం ప్రపంచానికి ప్రమాదకరమని హెచ్చరిస్తూ, రాబోయే పది సంవత్సరాలకు మాత్రం పరిమితం కాగల శాంతిసంధి కుదుర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తూర్పు జర్మనీ నాయకుడు స్పష్టం చేశారు.

ప్రధాని నెహ్రూకు రుమేనియా ఆహ్వానం

వియన్నా, డిసెంబరు 18:— రుమేనియా ప్రధాని,తమదేశానికి రావలసిందిగా భారత ప్రధాని నెహ్రూను ఆహ్వానించారని, రుమేనియాను సందర్శించడానికి తనకు సంతోషంగా వుంటుందని శ్రీ నెహ్రూ తెలియ చేశారని నిన్న బుకారెస్టు రేడియో ప్రకటించింది.

మాస్కో శిఖరాగ్ర సభలో అభిప్రాయభేదాలు

తూర్పుజర్మనీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఉల్బ్రిట్ వివరణ

బెర్లిన్ (తూర్పు విభాగం) డిశంబర్ 18:— ఇటీవల మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు శిఖరాగ్ర సభలో అనేక అభిప్రాయ విభేదాలు ఉత్పత్తిల్లినట్లు తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు హెర్ వాల్టర్ ఉల్బ్రిట్ నేడు యిక్కడ ఒక ప్రసంగంలో వెల్లడించాడు.

తిరిగి ప్రపంచ యుద్ధం వస్తే సామ్రాజ్యవాదం పూర్తిగా నశించి పోవడానికి అది దోహదం చేస్తుంది కనుక యుద్ధాన్ని గూర్చి భయపడవలసిన అగత్యం లేదని 'కొందరు కామ్రేడ్లు' లేవనెత్తిన వాదం తప్పుడు మార్గంలో ఉంచడమేగాక ఎంతో హానికరమైనదని శ్రీ ఉల్బ్రిట్ అన్నారు.

(మహా సభకు ముందు చైనీస్ నాయకులు అటువంటి అభిప్రాయాన్ని కలిగి వున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా ఆ మధ్య కొన్నివార్తలు విన్నాం.)

తూర్పు జర్మనీలోని అధికార సోషలిస్టు (కమ్యూనిస్టు) పార్టీ సమావేశంలో శ్రీఉల్బ్రిట్ చేసిన యీ ప్రసంగం నేడు పార్టీ పత్రిక 'న్యూయెస్ డ్యూట్స్‌క్లెండ్'లో ప్రకటింపబడినది.

సహజీవన సిద్ధాంతం కమ్యూనిస్టు దేశాల ఉనికిని ఒప్పుకుంటున్నదని కూడా మహా సభలో కొందరు వాదించారట. శ్రీ ఉల్బ్రిట్ యీ వాదాన్ని కూడా ఖండిస్తూ అది అర్థరహితమైన అభిప్రాయమని అన్నారు.

ప్రపంచ దేశాల మధ్య సహజీవనం కమ్యూనిజానికి సామ్రాజ్య వాదానికి గల పోటీకి సంబంధించింది కనుక అటువంటి అభిప్రాయానికి ఎట్టి అవకాశం లేదని ఆయన అన్నారు.

జాతీయ మ్యూజియం

ఢిల్లీలో డాక్టర్ రాధాకృష్ణన్‌చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ జాతీయ మ్యూజియంకు ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, క్రీస్తుపూర్వం 2700 సంవత్సరం నుంచి — అనగా మొహెంజొదారో కాలం నాటినుంచి నేటికాలంవరకు— యిన్ని సహస్రాబ్దాల నాగరికతా విశేషాలను యీ మ్యూజియం ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రులు, పార్లమెంటు ప్రముఖులతో సహా పలువురు యీ ప్రారంభోత్సవాలకి హాజరయారు. ఈ మ్యూజియం భవనం ప్రథమదశ నిర్మాణం 55 లక్షల రూపాయల ఖర్చుతో యిప్పటికి పూర్తి అయింది.

శాస్త్రీయ పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి శ్రీ హుమాయూన్ కబీర్, డాక్టర్ రాధాకృష్ణన్‌కూ, యితర అతిథులకు స్వాగతం చెప్పారు.

బస్సుల జాతీయకరణ విజ్ఞత గల చర్య కాదు

అఖిలభారత మోటారు సంఘాల కాంగ్రెసు అధ్యక్షురాలు అమృతకౌర్ విమర్శ

ఇండోర్, డిసెంబరు 16:— రోడ్డురవాణా,రైల్వేలు అభివృద్ధిచెందటానికిమనదేశంలో తగినంత అవకాశ మున్నదని, వివిధ రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న బస్సు మార్గాలను జాతీయం చేయటంలో విజ్ఞత ఏమాత్రం లేదని అఖిల భారత మోటారుసంఘాల కాంగ్రెసు అధ్యక్షురాలు రాజకుమారి అమృతకౌర్ నిన్న ఇక్కడ వ్రాకుచ్చారు.

ప్రతిదాన్నీ జాతీయం చేయటం నియంతృత్వ రాజ్య లక్షణమనికూడా ఆమె ఉద్ఘాటించారు.

అఖిలభారత మోటారు ఆపరేటర్ల సమావేశం 12 వ వార్షిక సభకు అధ్యక్షత వహిస్తూ, రైలు మార్గాలు పూర్తిగా ప్రతిచోటికీ విస్తరించని ఏ దేశమూ రోడ్డు రవాణాను విస్మరించజాలదని ఆమె అన్నారు. జీవితంలోని ప్రతి రంగము సాంకేతికాభివృద్ధిదో ముందుకు పోతుంటే ఒక్క రైల్వే రవాణాను మాత్రమే అభివృద్ధి చేసుకొనటం చాలదని రాజకుమారి అమృతకౌర్ అభిభాషించారు.

రోడ్డు రవాణా, రైల్వేలు రెండూ అభివృద్ధి చెందడానికి దేశంలో అవకాశ ముండగా, రోడ్డురవాణా అభివృద్ధిని రైల్వేలు ఎందుకు వ్యతిరేకించాలో అర్థంచేసుకోలేకుండా ఉన్నానని ప్రభుత్వపు బస్సులకు, ప్రయివేటు బస్సులకు మధ్య ప్రభుత్వ కంట్రోలుకు లోబడిన క్రమబద్ధమైన, ఆరోగ్య వంతమైన పోటీ ఉండాలని ఆమె అన్నారు.

రోడ్డు రవాణా ఇంతగా పెరిగి రైల్వేను ఆదుకొని ఉండకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ ఏమై ఉండేదని ఆమె ఈ సందర్భంలో ప్రశ్నించారు ఈనాడు దేశంలోని రవాణాకు రైల్వే చాలదనీ, రోడ్డురవాణా సేవను అందరూ హర్షించగలరని ఆమె వక్కాణించారు.

రైల్వేకురోడ్డురవాణాకు దీర్ఘకాలిక దృష్టి తో చక్కని సమన్వయం అవసరమని ఆమె చెప్పారు.

బస్సు మార్గాల జాతీయకరణ విషయం ప్రస్తావించి, తనకు ప్రయివేటు కృషిలో శ్రద్ధాసక్తులలో విశ్వాసమున్నదని , జాతీయకరణ సూత్రాన్ని ప్రస్తుతపు బస్సు మార్గాలకు వర్తింపచేయటం విజ్ఞత కాదని రాజకుమారి అమృతకౌర్ అన్నారు. ప్రైవేటు బస్సు ఆపరేటర్లు చాలామంది సంఘంలోని క్రింది తరగతికి చెందినవారేననీ, ప్రభుత్వం యిప్పుడు వారిని తొలగించి, తన సొంత బస్సును నడుపాలని ప్రయత్నిస్తున్నదనీ ఆమె అన్నారు భారత ప్రభుత్వం ఈ పరిస్థితిని గుర్తించి, ఈ తప్పుడు విధానాన్ని అనుసరించకుండా రాష్ట్రప్రభుత్వాలకు సలహా యివ్వాలని ఆమె సూచించారు.

ఉపాధ్యాయులకు జాతీయ అవార్డుల బహూకరణ

ఆంధ్రప్రదేశ్‌లో అయిదుగురికి

న్యూఢిల్లీ, డిసెంబర్ 18:— విద్యారంగంలో గణనీయమైన సేవచేసిన 71 మంది ఉపాధ్యాయులకు ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ వచ్చే లక్ష్మీవారంనాడు ఇక్కడ విజ్ఞాన భవన్‌లో జాతీయ అవార్డులు బహూకరిస్తారు.

అవార్డును స్వీకరించే ప్రతి ఉపాధ్యాయునికి యోగ్యతాపత్రంతో పాటు 500 రూపాయలు నగదు కూడా బహూకరించబడుతుంది.

దేశం మొత్తంపై అన్ని రాష్ట్రాలలోని, కేంద్ర పాలిత ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలలు, [illegible] పాఠశాలల నుంచి వీరిని ఎన్నుకోవడం జరిగినది.

ఆంధ్రప్రదేశ్‌లో యీ దిగువ పేర్కొనబడిన అయిదుగురు ఉపాధ్యాయులకు అవార్డులు బహూకరించబడుతాయి: (వారిలో విజయవాడ నగరానికి చెందిన శ్రీ అరిపిరాల సత్యనారాయణ మూర్తిగారు కూడా ఒకరు)

శ్రీ షేహర్‌యార్ ఖాన్‌జీ, ఉపాధ్యాయుడు, ప్రభుత్వ అంధ, బధిర [illegible] పాఠశాల, మలకపేట, హైదరాబాద్, శ్రీ మరువాడ శంకరరావు హెడ్మాస్టర్, మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు, గుజరాతీపేట, శ్రీకాకుళం: శ్రీ అరిపిరాల సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయుడు, పూర్ణానందంపేట హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు, విజయవాడ శ్రీమతి పిం. చెంచురత్నమ్మ, ఉపాధ్యాయిని, జిల్లా పరిషత్ సీనియర్ బేసిక్ పాఠశాల కాళహస్తి, శ్రీ కె. శీతారామరావు, హెడ్మాస్టర్, జిల్లా పరిషత్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు, ఆలూరు నెల్లూరు జిల్లా.

మిగతా 66మంది అస్సామ్, బీహార్, గుజరాత్, జమ్మూ, కాశ్మీర్,కేరళ,మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర,—మైసూరు, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలైన త్రిపురా, హిమాచల్ ప్రదేశాలకు చెందినవారు.

లావోస్‌లో యుద్ధవిరమణకై ప్రధాని సౌవన్నఫౌమా కృషి

ఉభయపక్షాలతో చర్చలు జరుపుతున్నట్లు కంబోడియా రాజధానినుంచి ప్రకటన

ప్నాంపెన్, డిసెంబర్ 18:— లావోస్‌లో యుద్ధవిరమణ సాధన నిమిత్తం అతివాద, మితవాద పక్షాల నాయకులతో సంప్రతింపులు సాగిస్తున్నట్లు కంబోడియా రాజధాని ప్నాంపెన్‌లో ఉంటున్న లావోస్ ప్రధాని సౌవన్నఫౌమా నిన్న ఇక్కడ ప్రకటించారు.

లావోస్‌రాజధాని వియంటియేన్‌నగరం తమ స్వాధీనమయినదని మితవాదపక్ష నాయకుడు జనరల్ కోసవాన్ ప్రకటించారు. కాని ఇప్పటికీ నగరం శివార్లలో చెదురుగా పోరాటం జరుగుతూ ఉన్నదని తెలుస్తున్నది.

అవసరమయితే కంబోడియా రాజధానిలో తన మంత్రివర్గంతో సంప్రదింపుల నిమిత్తం రావలసిందని యిరుపక్షాలవారినీ కోరానని ఇందుకు పాథెట్ లావోస్ దళాధిపతి అయిన రాకుమారుడు సౌఫానువాంగ్ అంగీకరించాడని ఆయన ప్రకటించాడు.

లావోస్‌లో శాంతిని స్థాపించి, ఇరుపక్షాల మధ్య రాజీ కుదర్చడమే తన జీవితాశయమని సౌవన్నఫౌమా అన్నారు. కొద్ది సంవత్సరాలలోనే లావోస్ పూర్తిగా కమ్యూనిస్టుల చేతులలోకి పోకుండా చేయడానికి తన కార్యక్రమ మొక్కటే మార్గ మన్నారు. కానీ దురదృష్టవశాత్తు ఫ్రాన్సు బ్రిటన్‌లు తన కార్యక్రమాన్ని ఆమోదించగా, అమెరికా యిందుకు అంగీకరించలేదని సౌవన్నఫౌమా పేర్కొన్నారు.

లావోస్ పరిస్థితి తమ దేశ భద్రతకు ప్రమాదకరంగా పరిణమించిందని ఉత్తర వియత్నాం ప్రభుత్వం నిన్న ప్రకటించింది. లావోస్‌లోని పరిస్థితి చాలా ప్రమాద కరంగా ఉన్నదనీ, మొత్తం ఇండోచైనా రాష్ట్రాలకు ఆగ్నేయ ఆసియాకు దీనితో ప్రమాదం ఏర్పడిందనీ, ఈ ప్రకటనలో ఉత్తర వియత్నాం ప్రభుత్వం హెచ్చరికను చేసింది.

లావోస్‌లో యుద్ధం మరింత వ్యాప్తిపొందే ప్రమాదం కలదనీ, ఈ పరిస్థితి తమ దేశభద్రతకు ప్రమాదకరంగా ఉందనీ, ఉత్తర వియత్నాం ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికన్ సామ్రాజ్యవాదులు వారి తాబేదారులు అయిన థాయ్‌లాండ్ లాండు దక్షిణ వియత్నాం పాలకవర్గాలు లావోస్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యంకలిగించుకుంటున్నాయని ఉత్తర వియత్నాం ఆరోపించింది.

అమెరికా దురాక్రమణను అరికట్టడానికి 1954 జినీవా సమావేశంలో పాల్గొన్న రాజ్యాలను తిరిగి సమావేశ పరచాలని ఈలోగా అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేటట్లు చూడాలనీ,ఉత్తర వియత్నాం విజ్ఞప్తి చేసింది.

పాక్-జపాన్ వాణిజ్య ఒడంబడిక

టోకియోలో సంతకాలు

టోకియో, డిశంబర్ 18:— ఉభయ దేశాల మధ్య మిత్రత్వం వాణిజ్య సంబంధాలకు సంబంధించిన ఒడంబడికపై పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ జపాన్ ప్రధాని శ్రీ ఇకెడా నేడు యిక్కడ సంతకాలు చేశారు. ఒడంబడిక గడువు అయిదు సంవత్సరాలు.

ఈ ఒడంబడికకు సంబంధించి ఉభయ ప్రభుత్వాలమధ్య గత మేనెలలో ప్రారంభమైన సంప్రదింపులు పాక్ ప్రెసిడెంటు ఇక్కడికి రావడంతో పూర్తి అయి ఫలసిద్ధిని పొందినట్టు ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ ప్రధాని ఇకెడా వెలువరించిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

తాజా వార్తలు

గిజెంగా ప్రభుత్వానికి చౌ ఎన్-లై మద్దతు

పెకింగ్, డిసెంబర్ 18:— స్టాన్లీవిల్లీలో ఆంటోనీ గిజెంగా ఏర్పాటు చేసిన లుముంబా అనుకూల ప్రభుత్వాన్ని తన దేశ ప్రజలు పూర్తిగా సమర్థించ గలరని చైనా ప్రధాని చౌ—ఎన్—లై నేడు ప్రకటించారు.

వియంటియేన్‌లో ప్రశాంతపరిస్థితి

వియంటియేన్, డిశంబర్ 18:— సమరసంకులమైన లావోస్ రాజధానిలో నేడు ప్రశాంత పరిస్థితులు తిరిగి ఏర్పడినవి. మితవాద పక్షనాయకుడు ఫౌమినోసవాన్ రాజధానిని ఆక్రమించు కొన్న తరువాత యిక్కడ కొత్త ప్రభుత్వం తిరిగి సమావేశం జరిగింది.

'నాటో' శిఖరాగ్ర సభ

పారిస్, డిసెంబర్ 18:— ఉత్తర అట్లాంటిక్ కూటమికి సంబంధించిన 15 దేశాల మంత్రులు నేటి ఉదయం ఇక్కడ సమావేశమై 1961 లో అట్లాంటిక్ రాజ్యాల శిఖరాగ్రసభ జరపాలన్న కెనడా ప్రతిపాదనపై చర్చజరిపారు.

గ్రామాలలో పైలట్ ప్రాజెక్టులు ప్రారంభం

ఈ ఏడే ప్రారంభించడానికి ప్రణాళికా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 18.— గ్రామీణ మానవ శక్తులను వినియోగించుకోవడం కోసం ఈ ఏడే 16 రాష్ట్రాలలో 31 పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించే ప్రతిపాదనలను ప్రణాళికా సంఘం ఆమోదించినట్లు నేడిచ్చట తెలియ వచ్చింది. ఇవి తృతీయ ప్రణాళికా పథకాలకు అనుగుణంగా వుంటాయి.

షెడ్యూల్డ్ కులాలకు మంత్రివర్గంలో స్థానం

కల్పించాలని8మందినాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 17:— రాష్ట్రమంత్రివర్గాన్ని విస్తరించిన పక్షంలో షెడ్యూల్డు కులాలకు, వెనుకబడిన తరగతులకు చెందిన ఇరువురు సభ్యులకైనా మంత్రివర్గంలో స్థానం కల్పించాలని వెనుకబడిన తరగతులకు చెందిన 8 మంది నాయకులు నేడు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు, శ్రీ పళ్ళంరాజుకు విజ్ఞప్తి చేశారు.

విజ్ఞప్తి చేసినవారి పేర్లు: శ్రీయుతులు అన్నం విశ్వనాథరావు, బి. రఘువీరయ్య, డాక్టర్ విరల్‌రావ్‌గౌడ్, సి. శ్రీరాములు, ఎస్. పోచయ్య, ఆల రాజయ్య, ఎన్. లక్ష్మీనారాయణ, ఎం. బలరాం గార్లు. రాష్ట్ర మంత్రివర్గాన్ని విస్తరించాలనే నిర్ణయాన్ని హర్షిస్తూ, షెడ్యూల్డుకులాల, వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం యివ్వాలని వీరు విజ్ఞప్తి చేశారు.

'శాస్త్ర రత్నాకర' మండలీక వెంకటశాస్త్రి షష్ట్యబ్దపూర్తి

ఏలూరు సభలో ఘన సన్మానం

ఏలూరు, డిసెంబర్ 18— తర్క వేదాంత శాస్త్ర పారీణులైన "శాస్త్ర రత్నాకర" శ్రీ మండలీక వెంకటశాస్త్రి గారి షష్టిపూర్తి మహోత్సవం ఈ నెల 14, 15 తేదీలలో ఏలూరులో అత్యంత వైభవంగా జరిగింది.

శ్రీ శాస్త్రిగారిని ఏలూరు పురవాసులు ఘనంగా సన్మానించారు. సన్మాన సభకు శ్రీ బులుసు అప్పయ్య శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు సభా ప్రారంభం చేశారు.

శ్రీ కాంచి కామకోటి పీఠాధీశ్వరులు 500 రూపాయలు, దుశ్శాలువలు, బంగారు ముద్ర అనంతపురం పోలీసు కాలేజి ప్రిన్సిపాలు శ్రీ వి. శ్రీనివాసన్‌గారి ద్వారా ప్రసాదముగా పంపినారు.

శ్రీ కల్లూరి సుబ్రహ్మణ్య దీక్షితులుగారు శ్రీవారి బిరుదావళిని పఠించి గురుస్తుతి చేసిన పిదప, గురుదత్తమైన ప్రసాదము శ్రీ శాస్త్రిగారికి యివ్వబడింది.

శ్రీ శృంగేరి జగద్గురు శంకరాచార్యుల ప్రసాదముగా బంగారు ముద్ర శ్రీ శాస్త్రిగారికి అందచేయబడినది.

శ్రీ దర్భా సర్వేశ్వర శాస్త్రి, శ్రీ కుప్పా ఆంజనేయ శాస్త్రి, శ్రీ కొల్లూరి సోమశేఖరశాస్త్రి, శ్రీముదిగొండ వెంకటరామ శాస్త్రి, పిప్పయ్య శాస్త్రి, మొదలగు వారు శ్రీ శాస్త్రిగారి బహుముఖ ప్రతిభను ప్రశంసించారు. 'కవితా భూషణ' వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు కలువలపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి, కందుకూరి వెంకట సుబ్బారావు ప్రభృతులు సన్మాన సభలో ప్రసంగించారు.

కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అర్థ నూట పదహారను తమ కవితా ప్రశంసను శ్రీ శాస్త్రిగారికి కాన్కగా పంపించారు.

ఏలూరు పౌరుల పక్షమున వసూలైన 2000 రూపాయలు శ్రీ శాస్త్రిగారికి సమర్పించబడినవి.

ఫతేసింగ్ నిరశనదీక్ష

(1 వ పేజీ తరువాయి)

సాధించే వరకు నా వ్రతాన్ని విరమించను" నిరశన దీక్షను ప్రారంభించడానికి ముందు శ్రీ ఫతేసింగు సిక్కుల స్వర్ణ దేవాలయానికి వెళ్లి, సంకీర్తన శ్రవణం చేశారు. ఆ పిదప పవిత్ర గ్రంథ్‌సాహెబ్ అను శాసనాన్ని స్వీకరించారు. నిరశనవ్రతాన్ని ప్రారంభించడానికిముందు, నిర్వర్తించవలసిన కర్మకాండనంతా ముగించిన తరువాత, శ్రీ ఫతేసింగు, తను మరణించడం జరిగితే, తన తరువాత నిరశన వ్రతాన్ని కొనసాగించగల పదిమంది అనుచరులతో సహా స్వర్ణ దేవాలయ ప్రాకారానికి ప్రదక్షిణంచేశారు. ఆ తరువాత స్వర్ణ దేవాలయంలోనికి వెళ్లి పూజాదికాలను ముగించుకొన్నారు. నిరశన వ్రతాన్ని ప్రారంభించడానికి ముందు ప్రసాదాన్ని స్వీకరిస్తూ 'యిది నా ఆఖరు భోజనం' అని శ్రీ ఫతేసింగు అన్నారు.

శ్రీ ఫతేసింగు నిరశన వ్రతాన్ని ప్రారంభించడానికి ముందు 9 మంది డాక్టర్లు ఆయన్ను పరీక్ష చేశారు. ఆయన 260 పౌండ్ల బరువు తూగారు. శ్రీ ఫతేసింగు తన దీక్షాకాలంలో ఉప్పుకలిపిన మంచి నీరుమాత్రమే త్రాగుతారు.

అమృతసర్‌లో 44 గురు అకాలీల అరెస్టు

అమృతసర్, డిసెంబరు 18:— నేడు నగరంలో 44 మంది అకాలీలను పోలీసులు అరెస్టు చేశారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే అవసరార్థం బాష్పవాయు ప్రయోగ దళాలు సంసిద్ధంగా వున్నాయి.

ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు మహాసభ

కోయంబత్తూరులో వచ్చేనెలలో

కోయంబత్తూరు,డిసెంబరు18:— అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ 26వ మహాసభ కోయంబత్తూరులో జనవరి 5 నుంచి 12వ తేదీవరకు జరుగుతుంది.మహాసభకు సోవియెట్‌రష్యా, చైనా, పోలండ్ జకొస్లొవేకియా, రుమేనియా, బల్గేరియా,ఇండోనేషియా, బ్రిటన్, తదితర విదేశాలనుండి ప్రతినిధులు వచ్చేస్తారు.

గరీబ్ — చౌకబేరం



"ఎక్కడికి వెడుతున్నావు, గరీబ్?"

"దాదాజీని ఆస్పత్రికి తీసుకు వెడుతున్నాను. ఈయనకు గుండెనొప్పి పట్టుకుంది"

"మీకు ఒక మంచి డాక్టర్‌ను చూపిస్తాను. ఆయన అట్టే ఫీజు వసూలు చేయడుకూడా"

"అసలు ముందు ధర్మాసుపత్రికి వెళ్ళరాదూ!"

గోవా విముక్తికి ఇంకా గట్టిచర్యలు

తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు ప్రతినిధివర్గ ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 17 :—

గోవా, డామన్, డయ్యూలను పోర్చుగీసు పాలననుంచి విముక్తి చేయడానికిగాను ఇండియా ప్రభుత్వం యింకా గట్టి చర్యలు తీసుకోవాలని "గోవా విముక్తి ఉద్యమ జాతీయ సంఘం" కోరాలని నిర్ణయించుకున్నట్లు ప్రస్తుతం రాజధానిలో ఉన్న గోవా ప్రతినిధివర్గంవారు ఇవ్వాళ పత్రికావిలేఖరుల సమావేశములో తెలియచేశారు.

ఈ విముక్తి ఉద్యమసంఘం గోవా విముక్తి బలాల సహకారంతో ఆఫ్రికా, — ఆసియా సమైక్యతా ఉద్యమం ఆధ్వర్యాన కొత్తగా ఏర్పడింది.

గోవా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడానికి ఇండియా పౌరుల విషయంలోగల అవరోధాలన్నింటినీ తొలగించవలసిందని ప్రభుత్వాన్ని తాము కోరగలమనికూడా వీరు తెలియచేశారు.

పోర్చుగలునకు ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంస్థ సహాయం చేయటం "భారత ప్రజలపట్ల శత్రుత్వ చర్య" అనీ, అందువల్ల ఇటువంటి సహాయాన్ని ఆపవలసిందనీ, వత్తిడి తేవాలనికూడ ఈ సంఘంవారు నిర్ణయించుకున్నారు.

భాక్రా ఆధునిక పుణ్యక్షేత్రం!

ఆచార్యవినోబా అభిప్రాయభేదం

వారణాసి, డిశంబర్ 15 :—

భాక్రా ప్రాజెక్టు ఆధునిక పుణ్య క్షేత్రమని ప్రధాని నెహ్రూ చేసిన అభివర్ణనతో ఆచార్య వినోబా భావే ఏకీభవించలేదు.

ఈ ప్రాజెక్టువల్ల బీదలు, భాగ్యవంతులు ఒకే విధంగా బాగుపడితే ఈ వర్ణన సరిపోతుందనీ, అలహాబాద్‌వద్ద త్రివేణిలో బీదలు భాగ్యవంతులు, గొప్పవారు, కొద్దిపాటివారు, అందరూ స్నానం చేయవచ్చుననీ అచట విచక్షణలు ఏవీ లేవని భూదాన ఉద్యమ నాయకుడు నిన్న సేవాపురిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

భాక్రా ప్రాజెక్టు క్రింద కోటి ఎకరాలు సాగు అవుతాయనుకుంటున్నారని ప్రతి ఆరు ఎకరాల సాగయ్యే భూమిలో ఒక్క ఎకరం భూదానోద్యమానికి యిస్తే దీనివలన దేశ గౌరవం పెరగగలదని తమ ఉద్యమానికి కూడా సహాయంగా వుంటుందనీ ఆచార్య వినోబా భావే తెలియచేశారు.

పార్లమెంటు బయట జనసంఘం నిరసన ప్రదర్శనం

న్యూఢిల్లీ, డిసెంబరు 17:—

బెరుబారి ప్రాంతాల బదలాయింపుపట్ల వ్యతిరేకతను వెల్లడిస్తూ నేడు పార్లమెంటు భవనం బయట భారతీయ జనసంఘానికి చెందిన500 మంది, ఒక నిరసన ప్రదర్శనం జరిపారు.

అంతకు ముందు ప్రదర్శకులు "బెరుబారి, ఇండియా ప్రాంతంలోనిది, అది నెహ్రూదికాదు" "బెరుబారిని అప్పగించినవాళ్లు దేశద్రోహులు" అనే నినాదాలతో నగర వీధులలో పూరేగింపు జరిపారు.

శ్రీ వి. దాస్‌గుప్త, అరవిందఘోషాల్, ప్రకాష్ వీర్‌శాస్త్రి,వాజపేయ్ ప్రభృతులు ప్రదర్శకులనుద్దేశించి ప్రసంగిస్తూ తాము బెరుబారి బదలాయింపును శాయశక్తులా ప్రతిఘటించగలమని వాగ్దానం చేశారు.

పొదుపు ఉద్యమంలో గణనీయమైన సేవ

రాష్ట్రంలో ముగ్గురు వ్యక్తులకు ప్రశంసాలేఖలు

హైదరాబాద్, డిసెంబరు 17:—

1959-60లో జాతీయ పొదుపు ఉద్యమంలో గణనీయమైన సేవ చేసినందుకు ఆంధ్రప్రదేశ్ లోని ముగ్గురు వ్యక్తులకు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సంతకంతో ప్రశంసా లేఖలను నేడు బహూకరించారు.

ఇక్కడ సెక్రెటేరియట్ భవనాలలోని కమిటీ హాలులో ఇందుకై ఏర్పాటైన ప్రత్యేక సమావేశంలో రెవెన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ కె. ఎన్. ఉన్నితన్ ఈ లేఖలను బహూకరించారు. రాష్ట్ర జాతీయ పొదుపు సలహాసంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి శ్యామలాదేవి అధ్యక్షత వహించారు.

గత సంవత్సరం రాష్ట్రంలో రు 3.52కోట్లు ఈ కార్యక్రమంక్రింద వసూలైంది. దక్షిణాదిని ఆంధ్రప్రదేశ్‌దే అగ్ర తాంబూలం.

ఈ ప్రశంసా లేఖలను పొందిన ముగ్గురు: మంగళగిరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కారుమంచి వెంకట సుబ్బయ్య చౌదరి, సిద్దిపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రమణారెడ్డి, శ్రీమతి బేలాబ్రహ్మ.

మంగళగిరి సమితి అధ్యక్షుడు ఆ సమితికి నిర్ణయించిన మొత్తాన్ని మించి పొదుపుకు వసూళ్లు చేశారు. ఆటువంటివారి సహకారంతో గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమ స్థానాన్ని పొందగలిగిందని తెలిసింది.

సిద్దిపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు నిర్ణీత మొత్తాన్ని : మూలు చేయగలిగారు. శ్రీమతి బేలాబ్రహ్మ చాలా కృషి చేశారు.

శ్రీమతి శ్యామలాదేవి మాట్లాడుతూ నిరుడు ఇటువంటి రెండు ప్రశంసా లేఖలను నెల్లూరు, అనంతపురం వ్యక్తులకు బహూకరించారనీ, దక్షిణాదిన ఆంధ్రప్రదేశ్‌కు అగ్రతాంబూలం లభించడం బాగున్నదనీ అన్నారు.

వర్తమాన సంవత్సరంలో జరిగిన కృషిని సమీక్షిస్తూ వసూలు చేయవలసిన మొత్తంలో నాటికి 22.51 వంతులు డిసెంబర్ 7 వరకూ జరిగినట్లు జిల్లా కలెక్టర్ల నివేదికలు వ్యక్తపరుస్తున్నవన్నారు.

వర్తమాన కాలంలో పబ్లిసిటీకి మంజూరైన రు 80,000 మొత్తంలో ఇంతవరకూ రు. 37,294.31 ఖర్చు అయిందనీ, రాబోయే మూడు నెలలలో కలెక్టర్లు తమకు కేటాయించిన మొత్తాన్ని ఖర్చు చేయవలసి ఉంటుందనీ వివరించారు.

అక్రమంగా డబ్బు పుచ్చుకున్నందుకు శిక్ష

హైదరాబాద్, డిశంబరు 17:—

దక్షిణరైల్వే విజయవాడ డివిజనల్ ఆఫీసులో గుమాస్తా ఎ. కె. గోవిందరాజుకు ఆరునెలల కఠిన ఖైదు శిక్ష, రు 200 లు జరిమానా వేశారు. జరిమానా చెల్లించనిచో ఒక నెల ఖయిదు శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు.

పై అధికారులతో మాట్లాడి దక్షిణ రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానని వాగ్దానం చేసి చాలా మంది వద్ద రు 25 నుంచి రు 250 వరకు అన్యాయంగా పుచ్చుకున్నాడనే నేరం ఇతనిపైన మోపారు.

కేంద్ర ప్రభుత్వ హోంశాఖ, హైదరాబాదు బ్రాంచి స్పెషల్ పోలీసులు ఈకేసు విచారణ చేశారు.

గుమాస్తానియామకం సక్రమమే

సర్వీస్ కమిషన్ ఉత్తర్వును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాదు, డిసెంబరు 16:—

కె. వి. సుబ్బారావు దాఖలు చేసుకున్నరిట్‌పిటిషన్‌ను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తి శ్రీ రామ చంద్రరావు డిసెంబరు 9 న అంగీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ సబ్ ఆర్డినేట్‌సర్వీస్‌లో, లోయర్ డివిజన్ గుమస్తాగా, సుబ్బారావు ప్రొవిజనల్‌గా అయిన సెలెక్షన్‌ను రాష్ట్రపబ్లిక్‌సర్వీస్ కమిషన్ రద్దుచేస్తూ జారీ చేసిన ఉత్తర్వును న్యాయమూర్తులు కొట్టి వేశారు.

హైదరాబాదు స్టేట్‌లో హెచ్. యస్. సి. పరీక్షలో అర్జీదారు ప్యాసయాడు. కళాశాలలో చదవడానికి అర్హుడని ప్రకటించారు. సబ్‌ఆర్డినేట్ మినిస్టీరియల్ సర్వీసులో సెలెక్షనుకు అర్జీదారు ఆంధ్రపబ్లిక్‌సర్వీస్‌కమిషన్‌కు దరఖాస్తు పెట్టు కున్నాడు. ఆ తరువాతపరీక్షకు వెళ్లాడు. వ్యవసాయ మత్స్య పరిశ్రమశాఖలో ప్రొవిజనల్‌గా ఉద్యోగం చెయ్యడానికి ఎన్నుకున్నారని అర్జీదారుకి తెలియజేశారు. ఆరోగ్యం సరిగా ఉన్నదనీ, కావలసిన తదితర సర్టిఫికెట్లను అర్జీదారుసమర్పించాడు. మూడు నెలలు ఇతనికి శిక్షణఇచ్చారు, వ్యవసాయశాఖలో గుమాస్తాగా అర్జీదారుని నియమించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణతో వ్యవసాయశాఖ డైరెక్టరు కార్యాలయంలో ఇతనిని లోయర్ డివిజన్ గుమాస్తాగా నియమించారు.

హెచ్. యస్. సి. లో అప్షనల్ సబ్‌జెక్టులో 30 శాతం మార్కులు వచ్చినకారణంగా ప్రొవిజనల్ సెలెక్షన్ రద్దుచేస్తూ 1957 ఏప్రిల్‌తో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉత్తర్వు జారీచేసింది. కాబట్టి ఉద్యోగానికి ఆయనను ఎన్నుకునేందుకు వీలులేదని నిర్ణయించింది.

ఈ ఉత్తర్వు చెల్లకూడదని అర్జీదారు హైకోర్టులో పిటిషన్ పెట్టుకున్నాడు.

ఉద్యోగానికి పెట్టుకున్న దరఖాస్తుతోపాటు ఆతనికి వచ్చిన మార్కులనుకూడా నిస్సందేహంగా పంపి ఉంటాడనీ, అప్షనల్ సబ్‌జెక్టులో మార్కులు 30 శాతమే వచ్చినటుల స్పష్టంగా తెలిసి ఉంటుందనీ, పరీక్షలో ప్యాసయిన పిమ్మటనే ఆతనికి గుమాస్తాఉద్యోగం ఇచ్చారనీ, కాబట్టి సెలెక్షన్ రద్దు చేయడానికిగాని, ఉద్యోగంనుంచి తొలగించడానికిగాని పబ్లిక్‌సర్వీస్‌కమిషన్‌కు వీలులేదనీ, న్యాయమూర్తులు తీర్పులో ఉదహరిస్తూ ఉత్తర్వును కొట్టివేశారు.

అర్జీదారు తరఫున శ్రీ యస్. వి. కొండపి, ప్రభుత్వం తరఫున ప్రభుత్వ నాయవాది కోర్టులో వాదించారు.



శ్రీమతి మద్ది కాలాత్రిపురసుందరమ్మ పాలిటెక్నిక్‌కు గుంటూరులో ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర ఆదాయ, పౌరవ్యయాల శాఖామంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, శ్రీ హరిశ్చంద్రప్రసాద్ ప్రభృతులు ఉన్నారు.

భారత విద్యలో ఆంగ్లభాషకున్న ప్రముఖస్థానం

డాక్టర్ డి. యస్. రెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 16:—

సాంకేతిక భావాలను తెలుసుకోడానికే గాకుండా, ప్రత్యేకించి సాహిత్య విషయాలను, మానవ ప్రకృతిని, ఎక్కువ ప్రత్యక్షంగా తెలుసుకోడానికి, ఆంగ్ల భాషకు భారత దేశంలో ప్రముఖ స్థానం ఉండాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి నిన్న సాయంకాలం నొక్కి వక్కాణించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసినఆంగ్లసాహిత్యగోష్ఠిని డాక్టర్ రెడ్డి నిన్న సాయంకాలం ప్రారంభించారు. ఈ గోష్ఠి బ్రిటిష్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరుగుతున్నది.

ఆంగ్లభాష సామ్రాజ్యవాదానికి చిహ్నం కాదనీ, పరిణామాలను, నాగరికతను తెలుసుకోడానికి ఆంగ్లభాష ఉపకరణమనీ డాక్టర్ రెడ్డి ఉద్ఘాటించారు.

ఎప్పుడో ఒకప్పుడు ప్రాంతీయ భాషలో బోధ జరపడం తథ్యమే నన్నారు. కాని ముందుగా ప్రతి విషయంలోను కావలసినన్ని గ్రంథాలు ఉండాలన్నారు. ఈ గ్రంథాలు ఉత్త తర్జుమాలుమాత్రంగా ఉండకూడదనీ, స్వతంత్ర రచనలై ఉండాలనీ డాక్టర్ రెడ్డి సూచించారు. బహుశా రెండు భాషలూ మధ్యకాలంలో అవసరం కావచ్చు నన్నారు.

పాఠశాల, కళాశాల స్థాయిలో ఆంగ్లభాషను నిర్బంధంగా ఉంచాలనే వాదం పట్ల ఇటీవల తీవ్ర వివాదం చెలరేగిందనీ, విశ్వ విద్యాలయాలు అభివృద్ధి నిరోధకదృష్టిని అవలంబిస్తున్నాయని తీవ్రవిమర్శ బయలుదేరిందనీ, వాస్తవికదృష్టిగల వారిని ఇలా విమర్శించడం మామూలేననీ, అయితే ప్రజాభిప్రాయం, ఇటీవల దక్షిణాభారతంలోని ఎనిమిది విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులు చేసిన సూచనలకు, అనుకూలంగా ఉందనీ డాక్టర్ రెడ్డి వివరించారు.

ప్రధాని నెహ్రూ, శ్రీసి. రాజగోపాలాచారి, శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్, శ్రీ కె.యం. మున్షీ మొదలుగుప్రముఖ నాయకులు ఈ విమర్శలను ఖండించారనీ, ఇది ఒక అదృష్టమేననీ డాక్టర్ రెడ్డి తెలియజేశారు.

భారత దేశంలో ఇప్పుడు ప్రతి రంగంలోను కనుపించే అభివృద్ధి ఆంగ్లభాషవల్లనే కలిగిందన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో కూడా ఆంగ్ల దేశ చరిత్ర కొంతవరకు ఉపకరించిందనీ,గాంధీజీ అహింసా విధానం భారత జాతి విశిష్టత అనీ, అయితే భావసంపుటి ఆంగ్లభాష నభ్యసించడంవల్లకలిగినదేననీ డాక్టర్ రెడ్డి తెలియజేశారు.

ఆంగ్లభాషను విడనాడితే ఆంగ్లభాషలోని వివిధ రత్నాలను విడనాడినట్లే అవుతుందని ప్రధాని నెహ్రూ పలుకును డాక్టర్ రెడ్డి గుర్తుకుతెచ్చారు. ఆంగ్లసాహిత్యాన్ని చదివితేనే ఈరత్నాలు గోచరిస్తాయన్నారు. భారత కవులు, రచయితలు ఆంగ్లసాహిత్యాన్ని చదవాలని ప్రబోధించారు.

ద్వితీయప్రణాళికలో విదేశ సహాయం

220 కోట్లు వినియోగించలేదని వెల్లడి

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 17:—

ద్వితీయ ప్రణాళిక కాలంలో విదేశాలనుండి లభించిన ఆర్థిక సహాయం 871 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ఈ మొత్తంలో ఇంతవరకు వినియోగం కాని 220 కోట్ల రూపాయలను తృతీయ ప్రణాళిక కాలంలో వినియోగించడం జరుగుతుంది.

ద్వితీయ ప్రణాళిక కాలంలో విదేశాలు ఇచ్చిన ఈ అప్పులు పూర్తిగా వినియోగించకపోవడానికి కారణాలు ఉన్నాయి. కొన్ని దేశాలు తామిచ్చిన అప్పులతో తమదేశంలోనే వస్తువులను కొనాలని షరతులు విధించాయి. మరికొన్ని దేశాలు కొన్ని నిర్ణీత పథకాలకే అప్పులను ఇచ్చాయి. ఈ పథకాలు పూర్తికాకపోవడం వల్ల డబ్బు మిగిలిపోయింది.

షిలాంగు, డిసెంబరు 17 :—

నాగా తిరుగుబాటు దారులు టున్‌సింగ్ ప్రాంతంలో ఒక వ్యక్తిని చంపి, మూడు తుపాకులను స్వాధీనంచేసుకున్నట్లు వార్తలవల్ల తెలుస్తున్నది.

గత కొద్దిరోజులలో ఇట్టి సంఘటనలు మరి కొన్ని జరిగినట్లుకూడా తెలుస్తున్నది.

శాంతికి మార్గం

(మన విలేఖరి)

తిరుపతి, డిసెంబర్ 17:—

శ్రీ శృంగేరి శంకరాచార్యులు ఇటీవల ఇక్కడ పురపాలక సంఘ స్వాగత సభలో మాట్లాడుతూ "మనిషికి శాంతి కలగా లంటే ఆధ్యాత్మిక మార్గం తప్ప వేరే పద్ధతిలేదు. ఎంత సంపాదించినా, ఎంత అధికారం ఉన్నా, ఆధ్యాత్మిక చింతన లేనప్పుడు శాంతి, సౌఖ్యాలు ఉండవు."

టారిఫ్ సవరణ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 17:—

లోకసభ యిక కొద్దిక్షణాలలో వాయిదా పడుతుం దనగా, పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షా టారిఫ్‌సవరణబిల్లును ప్రవేశపెట్టారు.

తనకు ముందుగా నోటీసు యివ్వకుండా బిల్లును ప్రతిపాదించినందుకు స్పీకరు శ్రీ అనంతశయనం గారు తీవ్రమయిన అభ్యంతరం తెలిపారు.

కనీసం ఆ బిల్లు ఎందుకు ఉద్దేశించబడిందో సభ్యులకు తెలియచేయవలసిందిగా ఆయన మంత్రిని ఆదేశించారు. మంత్రి శ్రీ మనూభాయ్‌షా తాను మామూలు పద్ధతులనే అనుసరిస్తున్నాననీ, బిల్లు ప్రతులను సభ్యులకు అందచేయగలరని సమాధానం చెప్పారు.

ఇకముందు ఏ బిల్లు ప్రతిపాదింపవలసి వచ్చినప్పటికీ తనకు ముందుగా తెలియజేయవలసిందని స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు మంత్రిని అడిగారు.

ఈ బిల్లుప్రకారం ప్లైవుడ్, వుడ్‌స్క్రూ, రాగి, ఎలక్ట్రోలిటిక్, కడ్డీలు, ఆటోమొబైల్ హేండ్‌టూల్సు, మున్నగు వాటిపై టారిఫ్ రక్షణ తొలగిపోతుంది. ఇక రక్షణవున్న పరిశ్రమలు: షీట్‌గ్లాస్‌అల్యూమినియం, ఇంజినీర్డ్ స్టీల్‌స్టైల్స్‌అల్యూమినియం కండక్టర్, స్టీల్ రియాన్ ప్రాక్సబ్డ్ అండ్ అల్ అల్యూమినియం కండెక్టర్లు, కాటన్‌టెక్స్టైల్‌మిషనరీ బాల్ బేరింగులు, బైస్కిల్ పిస్టన్ అసెంబ్లీ అండ్ ఆటోమొబైల్ స్పార్కింగు ప్లగ్.

ప్రాగా టూల్సుఫ్యాక్టరీ

డ్రిల్‌చక్స్‌కుప్రత్యేకకర్మాగారం ప్రారంభం

హైదరాబాద్, డిశంబరు 17:—

ప్రాగా టూల్సుఫ్యాక్టరీలో డ్రిల్‌చక్స్ ఉత్పత్తి చేసే కొత్త విభాగానికి ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ బి. వెంకట్రావ్ నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

ఫ్యాక్టరీ అభివృద్ధికి ఉద్దేశించిన కార్యక్రమంలో ఈ కొత్తవిభాగం ఒకటని శ్రీ వెంకట్రావ్ తెలియజేశారు.

(బ్రిటిషు కంపెనీతో డ్రిల్‌చక్స్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం ఒడంబడికపై సంతకాలు చేసిందని ఆంధ్రప్రభ ఇదివరకే ప్రకటించింది.)

1961 జనవరిలో ఆ కంపెనీ సీనియర్ ఇంజినీరు ఒకరు ఇక్కడికి వస్తారనుకుంటున్నారు. మకాజ్ గిరిలో ఒక ప్రత్యేక కర్మాగారాన్ని దీనికిగాను నిర్మిస్తారు. నెలకు రెండువేల డ్రిల్ చెక్స్ ఉత్పత్తి చేయడానికి పథకం తయారయింది. ఇవి దేశావసరాలకు, ఎగుమతికి సరిపోతాయనుకుంటున్నారు.

విద్యార్థుల క్రమశిక్షణకు సంరక్షకుల సంఘాలు

అన్ని పాఠశాలలలో అవసరమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీపాయ్ సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) వరంగల్, డిసెంబరు 17:—

సంరక్షకుల సంఘాలు విరివిగా అన్ని పాఠశాలలలో ఏర్పడి, విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందడానికి పూనుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. పి. పాయ్ సూచించారు.

ప్రధాన కార్యదర్శి, శ్రీ యం. పురుషోత్తం పాయ్ మొన్న ఖాజీపేట సెంట్ గేబ్రియల్ హైస్కూలు ఆటలపోటీలలో విజేతలకు బహుమానాలను పంచుతూ, మిషనరీ స్కూళ్లు దేశాభివృద్ధికి ముఖ్యంగా విద్యార్థులలో క్రమశిక్షణ, విద్యాయోగ్యతలు కలుగజేయుటానికి చాలా బాగా పనిచేస్తున్నవని అన్నారు. క్రమశిక్షణ, విద్యా ప్రమాణాలు ఈ పాఠశాలలో ఉండటం చాలా ఆనందంగా యున్నదని వా రన్నారు. తల్లిదండ్రులు పిల్లల భావి ఉన్నతికై పాఠశాల పాలకవర్గంతో కలసికట్టుగా పనిచేయటం చాలా ముదావహ మన్నారు.

ఈ సమావేశానికి వరంగల్లు జిల్లా కలెక్టర్ శ్రీ మోహసిన్‌బిన్ షబ్బీర్ అధ్యక్షత వహించారు.

ఉన్నత పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ బ్రదర్ జాన్ ఆఫ్ గాడ్ పాఠశాల నివేదికను చదివారు.

తర్వాత శ్రీ పాయ్ బహుమతులను పంచి పెట్టారు. జిల్లా పోలీసువారి బ్యాండ్ కూడా ఉంది.

వరంగల్లు రెడ్‌క్రాస్ అసోషియేషన్ వారిచే రు. 38 వేల ఖర్చుతో నిర్మించిన రెడ్‌క్రాస్ భవనాన్ని ప్రారంభిస్తూ శ్రీ యం.పి. పాయ్ వరంగల్లు జిల్లాలో సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు చాలా బాగా జరుగుతున్న వనటానికి ఈ భవనమే నిదర్శనమని అన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆధ్యక్షత వహించారు.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఆరెల్లి బుచ్చయ్య ధన్యవాదాలు అర్పించారు.

లోక్‌సభ ప్రసంగాల తర్జుమా

అప్పటికప్పుడే జరపడానికి త్వరలో ఏర్పాట్లు

ఢిల్లీ, డిశంబరు 17:—

లోక్‌సభలో హిందీలో జరిగే ప్రసంగాలను, ప్రశ్నోత్తరాలను ఇంగ్లీషులోనికి, ఇంగ్లీషులో జరిగే ప్రశ్నోత్తరాలు వగైరాలను హిందీలోనికీ అప్పటికప్పుడే అనువదించే ఏర్పాట్లు స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నిన్న లోక్‌సభలో తెలియచేశారు. ఇంగ్లీషు అర్థంకాని సభ్యులు సుమారు 70 మంది లోక్‌సభలో వున్నట్లుకూడా ఆయన ప్రకటించారు.

శిక్షణ సంస్థలలో అర్హతలేని శిక్షకులు

న్యూఢిల్లీ, డిశంబరు 16:—

మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాస్‌కాని, శిక్షణ పొందని, వ్యక్తులు, కొన్నిచోట్ల ఉపాధ్యాయుల శిక్షణ సంస్థలలో శిక్షకులుగా పనిచేస్తున్న ఉదంతం, నిన్న లోక్‌సభలో ప్రస్తావనకువచ్చింది.

ఈ విషయాన్ని దర్యాప్తు చేసి లోపాన్ని సరిదిద్దవలసినదిగా కేంద్రం, ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించినదని, విద్యామంత్రి శ్రీమాలి తెలియజేశారు.

నల్లగొండజిల్లాలో పది సహకారసేద్య సంఘాలు

తృతీయ ప్రణాళికా కాలంలో ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 17:—

తృతీయ ప్రణాళికా కాలంలో నల్లగొండ జిల్లాలో, పైలట్ ప్రాజెక్టు క్రింద, పది సహకార సేద్య సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి రెడ్డి పరిషత్తు సర్వసభ్యసమావేశంలో ఈ విషయాన్ని బయట పెట్టారు.

సహకారసేద్య సంఘాలను ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసే అవకాశాలను పరిశీలించి సభ్యులు సూచనలను అందజేయవలసిందిగా అధ్యక్షుడు కోరాడు.

సహకార సేద్య సంఘాలను ఏర్పాటు చేయడంలో బలవంతంఏమీఉండదనీ, ఇష్టానుసారంగా సంఘంలో సభ్యుడుగా చేరవచ్చుననీ, క్షేత్రంలో పనిచేసేవారికే సభ్యత్వం ఉంటుందనీ, సభ్యులు భూమిని కలిపి కనీసం అయిదు సంవత్సరాలపాటు సేద్యంచేస్తారనీ, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ అశ్వత్థరామయ్య వివరించిచెప్పారు.

వాటాధనం క్రింద ఒకొక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం రెండువేల రూపాయలవరకు సహాయం చేస్తుంది. నిర్వహణఖర్చులక్రింద మూడు సంవత్సరాలనుండి అయిదు సంవత్సరాల కాలంలో ఒక్కొక్క సంఘానికి రు, 12,00 లు మించకుండా ప్రభుత్వం సబ్‌సిడీక్రింద యిస్తుంది. గిడ్డంగి, పశువులశాల నిర్మాణానికి ఒకొక్క సంఘానికి రు. 5 వేలకు మించకుండా ప్రభుత్వం సహాయం చేస్తుంది. కాని దీంట్లో నాలుగోవంతు సబ్‌సిడీక్రింద, మిగతా మూడువంతులు అప్పుక్రింద ప్రభుత్వం యిస్తుంది.

శ్రీ డి. నరసయ్య కొన్ని సూచనలు చేశారు.

రాష్ట్రంలో గర్భనిరోధక శస్త్ర చికిత్సలు

ఈ ఏడాదిలో 1442 మంది పొందినట్లు ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 17:—

ఈ ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌లో గర్భనిరోధక శస్త్ర చికిత్సను పొందిన పురుషుల సంఖ్య 919. స్త్రీల సంఖ్య 523. మొత్తం 1442 మంది ఈ శస్త్ర చికిత్సను పొందారు. భారత ప్రభుత్వం వారి కుటుంబ నియంత్రణ పథకాలను ప్రోత్సహించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఈ శస్త్ర చికిత్సను ఏర్పాటు చేసింది.

ఉపాధ్యాయుల వేతనాలు

ప్రభుత్వోపాధ్యాయుల సంఘం సలహా

హైదరాబాదు, డిశంబరు 17 :—

1958 నవంబరు 1 న తెలంగాణాలోని రు 154—275, 130—190,81—130 స్కేళ్లలో వున్నవారు, ఆంధ్రలోని రు 81—175 స్కేళ్లలో వున్న ఉపాధ్యాయులు అందరూ 1961 లోగా కొత్త స్కేళ్లను ఎందుకోవలసిందిగాసిఫార్సుచేస్తు, రాష్ట్రప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం సలహా ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ నెల 11న శాసనమండలిలో కొత్తజీతాల స్కేళ్లను గూర్చి ఒక ప్రకటన చేశారు. ఈ స్కేళ్లు వర్తించే ఉపాధ్యాయులు వీటిని అంగీకరించేదీ లేనిదీ 1961 జనవరి 31 లోగా తెలియజేయవలసియుంది.

రాష్ట్ర మంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, డిశంబరు 16:—

ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, డిశంబరు 17 న తెనాలికిబయలుదేరుతారు.గుంటూరు జిల్లాలో పర్యటించి డిశంబరు 20 కి తిరిగి హైదరాబాదు వస్తారు.

డిశంబరు 22 న విజయవాడకు బయలుదేరుతారు. అక్కడినుంచి వాల్తేరుకు వెడతారు. శ్రీకాకుళం, రణస్థలం, చీపురుపల్లి, రాజాం, సాలూరు సందర్శించి డిశంబరు 26 కి హైదరాబాదుకు తిరిగి వస్తారు.

డిశంబరు 28 న విమానంలో శ్రీ రంగారెడ్డి మద్రాసు వెడతారు. అక్కడినుండి సత్యవేడు వెడతారు. పుత్తూరు, తిరుమలై, కొత్తకోట, మదనపల్లి, చిత్తూరు సందర్శించి 1961 జనవరి 2 న బొంబాయికి బయలుదేరుతారు. జనవరి 4 కి భావనగర్ చేరుకుంటారు. జనవరి 9 కి తిరిగి హైదరాబాదు వస్తారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి డిశంబరు 18 న సోమసముద్రం దిగువ భూములను తనిఖీ చేయడానికి కారులో వెళ్లి, ఆ భూములను, కొన్ని గ్రామాలను సందర్శించి భోజనం అయిన పిమ్మట తిరిగి హైదరాబాదుకు వస్తారు.

లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ డిశంబరు 19 న ఆర్యన్‌పూర్, పుట్టపాక,కొంపల్లి, వాంమార్ సందర్శించి ఆనాడే తిరిగి హైదరాబాదుకు వస్తారు.

డిశంబరు 20 న తిరిగి బయలుదేరుతారు. సిరిసిల్లా, కరీంనగర్, జగిత్యాల్, మెట్టుపల్లి, కోరుట్ల, సందర్శించి డిశంబరు 22 కి తిరిగి వస్తారు.

దేవాదాయ శాఖా మంత్రి శ్రీ కె. చంద్రమౌళి, మెదక్‌జిల్లా, నరసాపూర్ తాలూకా బొంతపల్లి డిశంబరు 20 న బయలుదేరి వెడతారు. ఆనాడే తిరిగి హైదరాబాద్ వస్తారు.

దేశమంతటా నేడే కుటుంబనియంత్రణ దినోత్సవం

ప్రధాని నెహ్రూ, పండిత్‌పంత్‌ల సందేశాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18:—

వివిధ రాష్ట్రప్రభుత్వాలు, స్థానిక సంఘాలు కుటుంబ నియంత్రణ సంఘాలు. యితర సంఘాలు నేడు కుటుంబ నియంత్రణ దినోత్సవాన్ని జరుపుతున్నాయి.

సంతాన నిరోధక సాధనాల ప్రయోగ శాలలోనూ, శిక్షణ కేంద్రాలలోనూ, కుటుంబ నియంత్రణకు సంబంధించిన యితర సంస్థలలోనూ నేడు ప్రజలందరికీ ప్రవేశం కల్పించ బడుతుంది. వారికి ఆయా విషయాలను వివరించి చెప్పడం జరుగుతుంది.

కుటుంబ నియంత్రణంపై సదస్సును, ప్రదర్శనను ఏర్పాటు చేయడం, పోస్టర్లను అంటించడంవంటి కార్యక్రమాలను కూడా కుటుంబ నియంత్రణ కేంద్రాలు, తదితర సంస్థలు నిర్వహించ గలవని ఆశించబడుతున్నది. కుటుంబ నియంత్రణాన్ని గురించి నాటకాలు, పాటలతో వినోద కార్యక్రమాలు కూడా రేపు దేశమంతటా జరుగుతాయి.

ఈ సందర్భంగా ప్రధాని నెహ్రూ యీ క్రింది సందేశాన్ని వెలువరించారు:

"డిసెంబరు 18 వ తేదీన దేశమంతటా కుటుంబ నియంత్రణ దినోత్సవం జరుగుతున్నందుకు నాకెంతో సంతోషంగా వుంది. కుటుంబ నియంత్రణ సమస్య అత్యంత ప్రధాన మయినది. ఇండియాలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కుటుంబ ఆరోగ్యానికీ సౌఖ్యానికీ యిది ఆత్యవసరమైనది. జనాభాపెరుగుదలకు అభివృద్ధి వేగానికీ సన్నిహిత సంబంధం వున్నది.

అందుకే, యీ దినోత్సవం దేశమంతటా విజయవంతంగా జరుపబడుతుందని నేను ఆశిస్తున్నాను." హోం మంత్రి పండిట్ పంత్ తమ సందేశంలో యిలా పేర్కొన్నారు.

"జనాభా విపరీతంగా పెరుగుతూ వుండడం దృష్ట్యా కుటుంబనియంత్రణం ఆత్యవసరమైనది. ప్రయోజనాలను గురించి ప్రజలందరికీ తెలియజేయడమేకాక, సంవత్సరం పొడుగునా కూడా క్రమబద్ధమైన కార్యక్రమం నిర్వహించ గలరని నేను ఆశిస్తున్నాను".

ఈ దినోత్సవం విజయవంతం కావాలని కాంక్షిస్తూ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ కూడా ఒక సందేశాన్ని పంపారు.

ఎగుమతులలో ఉన్నత ప్రమాణాలు

పాటించాలని వాణిజ్యమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విజ్ఞప్తి

కాన్పూరు, డిసెంబరు 17:—

విదేశాలకు ఎగుమతిచేసే భారతీయ వస్తువుల విషయంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలని పారిశ్రామికవేత్తలకు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

నూనె సాంకేతిక నిపుణుల సంఘం 16 వ వార్షిక సమావేశాన్ని నిన్న ప్రారంభిస్తూ ప్రభుత్వ సలహాను పెడచెవిని పెట్టే పక్షంలో చట్టం ద్వారా ఎగుమతి చేసే వస్తువుల విషయంలో ఉన్నత ప్రమాణాలను ప్రభుత్వం నిర్ణయించగలదని ఆయన హెచ్చరించారు. వస్తువుల నాణ్యానికి ప్రాధాన్యం యివ్వాలని, ధరలు పెరిగిపోకుండా చూడాలని పారిశ్రామికవేత్తలకు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విజ్ఞప్తిచేశారు.

1959 లో విదేశాలకు ఎగుమతి అయిన నూనె,నూనెవిత్తుల విలువ 39 కోట్లరూపాయల వరకు ఉండగలదన్నారు. ఇండియానుండి ఎగుమతి అయ్యే నూనెవిత్తులు నాణ్యానికి చెందినవి, అందుచేత విదేశాలలో వీనికి మార్కెట్ ఎక్కువగా ఉండగలదని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు. 1957—58 లో 61 లక్షల టన్నుల నూనె విత్తుల ఉత్పత్తి జరిగిందనీ, 1958—59 లో 70 లక్షలటన్నులవరకు ఉత్పత్తి పెరిగిందని ఆయన అన్నారు.

సాంకేతిక నైపుణ్యం పెరిగేకొద్దీ నూనెలను తయారుచేయుటంలో జరుగుతున్న లోపాలు సమసిపోతాయనీ, ఖర్చులు తగ్గగలవనీ శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి పేర్కొన్నారు. కాబట్టి మామూలు గానుగలు, చిన్న నూనె పరిశ్రమల యజమానులు చేస్తున్న ఫిర్యాదులు అసమంజసంగా ఉన్నవని ఆయన స్పష్టంచేశారు. వివిధ రకాల నూనెలపై విధించిన ఎక్సైజ్ సుంకాల గురించిన ఫిర్యాదులు విచారించదగినవి కాదన్నారు.

వల్లభాయ్ పేరిట ఇంజనీరింగ్ కళాశాల

బొంబాయి, డిసెంబరు 17:—

సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరిట, వచ్చే జూన్‌లో, భారతీయ విద్యాపీఠం ప్రారంభించనున్న ఇంజనీరింగ్ కళాశాలకు నిధులను సమకూర్చడానికై కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ పాటిల్‌తో ఒక సంఘం ఏర్పడింది. దీనికి మహారాష్ట్ర కార్మికమంత్రి అధ్యక్షులు. శ్రీ అనంతశయనం అయ్యంగారు, శ్రీ శైశుక్లా, శ్రీ డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ ప్రభృతులు కమిటీ సభ్యులుగా నియుక్తులయారు.

మీ కారు బానెట్ క్రింద దీనిని తగినంత వుంచుకోండి...

అనందయుతమైన సేవ .... కాల్‌టెక్స్ భద్రతతో అప్పటికప్పుడే సరియైన తనిఖీ. మీ కారు బానెట్ క్రింద ముఖ్యమైన వివరము లన్నిటిగురించి తగిన శ్రద్ధ. బ్యాటరీ శక్తి పూరించాలి.... రేడియేటర్‌లో ఎక్కువ నీళ్లున్నవి.... ఆయిల్ హద్దు తగ్గిపోయింది. ఒక సెంటు శ్రేష్ఠమైన 3 రకములు. 1 దానిలోనే మీరు పొందగల ఆయిల్—కాల్‌టెక్స్ 20-40 ఆర్.పి.ఎమ్. స్పెషల్ మోటార్ ఆయిల్ సవ్యంగా లోనికి పోవుచున్నది. కాల్‌టెక్స్‌తో మీ కారు పట్ల మేము శ్రద్ధ వహింతుము. ఎందుచేతననగా మీ కారు పట్ల మేము శ్రద్ధగలవారముగనుక, కాల్‌టెక్స్ వంటి మంచిదింకేదీ లేదు.

కాల్‌టెక్స్‌తో మీ కారు పట్ల శ్రద్ధ వహించండి

రేడియో

మంగళవారం, డిశంబరు 20
శక. 1882 మార్గశిర 19

హైదరాబాద్-ఎ 405.4 మీ

6—30 సుప్రభాతం, 6—40 భక్తి రంజని 7—00 తె. వా., 7—15 విజయవాడ ఎ.ఆ. 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం.వా., 8—30 విఠల్‌రావ్ యెల్లప్ప జాదవ్: క్లారి... మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 ఎకిలరన్ యుల్లప్ప జాదవ్: క్లారినెట్,సన్నాయిలు, 1—15 ఉ. మహోత్సవదేవ: భజన్, 1—30 వార్తాగోష్టి, 1—50 తె. వా., 2—00 విఠల్‌రావ్ యెల్లప్ప జాదవ్: క్లారినెట్, 2—10 ఉ. వా., 2—20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ),3—20 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాలలకు. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కుటుంబ శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 మరాటీ శ్రోతలకు, సుగమ్ సంగీత్, 7—30 సాహిత్య నందిని (విజయవాడ నుండి రిలే), 7—45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు(ఉర్దూ), 7—50 హిందీకే ప్రముఖ కవికార్: విశ్వం భరదాస్ శర్మ కౌశిక్, ప్రసంగము (హిందీ) ...కుమార్, 8—00 శ్రోతలు కోరినపాటలు, 8—30 లక్ష్మీ శంకర్: ఠుమ్రీ, 8—45 విఠల్‌రావ్ యెల్లప్ప జాదవ్: క్లారినెట్ మరు ...పాట, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 మారెళ్ళ కేశవరావు: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణ: మృదంగం, 10—00 లక్ష్మీశంకర్: ఖయాల్ పూరియా కల్యాణ్, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైద్రాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 10—35 హైద్రాబాద్ ఎ వలె, 2—10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2—20 ఎస్.ఎస్. రాజా, 2—50 హైద్రాబాద్ ఎ వలె, 3—20 వాతావరణ సూచన, 3—45 హైద్రాబాద్ ఎ వలె, 4—15 హైద్రాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైద్రాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా, 7—15 ...కార్యక్రమము, 7—30 హైద్రాబాద్ ఎ వలె, 7—45 శాస్త్రీయ సంగీత్, 8—00 హైద్రాబాద్ ఎ వలె, 9—15 ...రం, 9—30 హరికథ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—40 భక్తి రంజని, 7—00 తె. వా., 7—15 శిష్ట్ల ... శాస్త్రి: వయొలిన్, 7—45 సంగీత ..., 8—00 ఆం. వా , 8—15 హిం.వా. మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1—00 పేరంటం, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 ... వనితాకోలం, 3—45 ...శ్రోతలకు (హైద్రాబాద్ నుండి రిలే), ... వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా , 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాహిత్య నందిని, ప్రియ కవిత: దీపాల పిచ్చయ్యశాస్త్రి: ఎమ్. అమ్మాయమ్మ, 7—45 బొమ్మరిల్లు పాటలు,8—30 కల్పలత— శ్రోతలు కోరినపాటలు, 9—00 ఆం. వా., 9—15 పునశ్చరణ—సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు, 9—30 హరికథా కాలక్షేపం (హైద్రాబాద్ నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 వై. రాజగోపాలన్: వయొలిన్, 8—00 మధుర గీతం. మధ్యాహ్నం: 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 3—20 వాద్య సంగీతము, 4—45 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 సి. వి. కిట్టప్ప, 7—15 త. వా., 7—30 చిత్రగానం, 7—45 తిరుచ్చి వలె, 9—00 సంగీతమాల, 9—15 వరకశాని కథానిక (హిందీ) రచన: ఆరిగపూడి, 10—00 సంగీతామృతం, టి. బృంద, టి. ముక్త, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వలె, 1—30 ఆం. వా., 1—40 గానమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 సిలా రామమూర్తి, 7—00 తె. వా., 7—15 గోష్ఠి: నిలయ విద్వాంసుడు, 7—45 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—30 వి. ...మూర్తి, శంఖోపహోదేవ—సంతపరాళి (రూపకం), 9—45 సంస్కృత పంచిక, 10—30 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ వర్క్సు శాఖ

...కల్ ఇంజనీరు (జనరల్) కార్యాలయం, ... ఆంధ్రప్రదేశ్ 11—5—44, రెడ్‌హిల్స్, హైదరాబాదు—4.

టెండరు ప్రకటన

...గోదావరిజిల్లా, రమణయ్య పేటలో ...బెటాలియన్ ఎస్. ఏ. పి.బ్యారకు 600 క్వార్టర్లకు లోపల విద్యుద్దీపాలుఅమ...

అంచనా మొత్తం 1,56,200.00/—
కంట్రాక్టు మొత్తం 1,17,388 00/—
2½ శాతం బయానా ధనం డిపాజిటు 2,935·00/—

కంట్రాక్టు షరతులనూ, టెండరు షెడ్యూల్సు ప్రతులను, హైద్రాబాదు—4, ...5—44 రెడ్‌హిల్స్‌లోని ఆంధ్రప్రదేశ్ ...క్ట్రికల్ ఇంజనీర్(జనరల్) కార్యాలయంనుంచి షెడ్యూల్సు మూల్యంక్రింద రూ.1.08 అను. ...ట్రెజరీలో "ఆంధ్రప్రదేశ్—వ.వ ...111. ఇతర చెల్లింపులు—వ.వ. ...ఎలక్ట్రికల్ (జనరల్) ఇంజనీరు ఖాతాకు జమ..." అనేపద్దుకు చెల్లించి తీసుకున్న చలాను దాఖలు చేసి పొందవచ్చును.

సీలు చేసిన టెండర్లు 1961 జనవరి 4.వ తేదీ సా. 3 గంటలవరకు స్వీకరింపబడతాయి. అదేరోజు సా. 3.30 గంటలకు టెండర్లను తెరుస్తారు.

1960 డిసెంబరు 31వ తేదీ సా. 5 గంటలవరకు టెండరు షెడ్యూల్సు విక్రయింపబడతాయి.

(సం) ఎం. ఏ. సత్తార్,
ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్)
ఆంధ్రప్రదేశ్



కృష్ణాజిల్లా తాడినాడ గ్రామంలో ఆరుతలలు కలిగి ఉన్న తాటిచెట్టు ఫోటో

భారత్ స్కౌట్సు గైడ్సు సమావేశం

(మన విలేఖరి)

భీమవరం, డిసెంబరు 16:— తణుకుజిల్లా భారత్ స్కౌట్సు, గైడ్సు రెండవ సమావేశం మహోత్సాహంగా ఏలూరు మద్దాల రామకృష్ణమ్మ జిల్లాపరిషత్తు హైస్కూలు ఆవరణలో ఇటీవల జరుపబడినది. జిల్లాలోని 52 స్కూళ్ల తరఫున 350 స్కౌట్సు గైడ్సు 65 మంది ఉపాధ్యాయులు యీ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

మొదటిరోజు కార్యక్రమం తణుకు బాలికల ప్రార్థనతో ప్రారంభింప బడింది. స్థానిక మండలి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నుచ్చెటి నరసింహమూర్తి జాతీయ జెండా విష్కరణచేయగా శ్రీ మద్దాల విశ్వేశ్వరరావు (వీరవాసరం మునసబు) స్కౌటు జెండావిష్కరణ చేసారు. తరువాత నరసాపురం సబు కలెక్టరు శ్రీ మురళీధరరావు రెండు పావురాలను యెగురవేసి దాటిని ప్రారంభించారు.

ఆహ్వాన సంఘంతరపున అధ్యక్షులు శ్రీ మద్దాల శ్రీరంగనాయకులు అతిథులకు స్వాగతం చెప్పారు. తణుకుజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వరీదేవి, గైడ్సు డిస్ట్రిక్టు కమీషనరు శ్రీమతి భానుమతీదేవి, వీరవాసరం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ గొర్తి వెంకట్రామయ్య మాట్లాడారు. మధ్యాహ్నం స్కూలు బిల్డింగు కమిటీ ప్రెసిడెంటు శ్రీ వర్ధిపిడి వీరరాఘవులు ప్రదర్శనాంకు ప్రారంభోత్సవం చేసారు.

బహుమతి ప్రదాన సభకు పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు జనాబ్ వై. యం. సర్దార్‌ఖాన్ అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు బహుమతి ప్రదానం చేశారు. విద్యాశాఖా డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి. గోపాలకృష్ణ యీ కార్యక్రమాలు తిలకించి అభినందించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరీదేవి మాట్లాడుతూ, యీ బాంధవ్య సంఘానికి 30 మంది శాశ్వత సభ్యులను చేర్పించామని, స్థానికంగా శ్రీయుతులు మద్దాల రామకృష్ణమ్మ నాయుడు, మద్దాల శ్రీరంగ నాయకులు, వర్ధిపిడి వీరరాఘవులుగార్లు శాశ్వత సభ్యులుగా చేరారని, శ్రీయుతులు మద్దాల విశ్వేశ్వరరావు (మునసబు) మద్దాల శ్రీరంగ నాయకులు, పులపర్తి వెంకట సుబ్బారావు, తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, మాలు లక్ష్మీనారాయణ వెండి కప్పులను యిచ్చి తోడ్పడ్డారన్నారు.

తరువాత బహుమతి ప్రదానం శ్రీ అల్లూరి బాపినీడు చేశారు.

ఈ సందర్భంలో జరిగిన విజ్ఞాన ప్రదర్శనములో అత్తిలి హైస్కూలు, మిషన్ గరల్స్ స్కూలునరసాపురం మొదటిబహుమతిగా షీల్డులు సంపాదించారు. ద్వితీయ తృతీయ స్థానములు పాలకొల్లు, పెనుగొండ, తణుకు పాఠశాలలకు లభించినవి. ప్రత్యేక ప్రతిభకు శ్రీ యస్. వి. రామమోహనరావు (పాలకొల్లు) యస్. నాగేశ్వరరావు (వీరవాసరం) కె. యల్. వాగేశ్వరి (భీమవరం) పి. రామలక్ష్మి (నరసాపురం) వీరవాసరం డ్రాయింగు మాస్టారు గోవిందంకు, పద్మరాజుకి, వీరవాసరం కలరు పార్టీకి, పెనుగొండ, భీమవరం బ్యాండు పార్టీలకు వెండి పతకాలు బహూకరించారు.

సాంస్కృతిక ఉత్సవాలు

గుడివాడ, డిసెంబరు 16:— అక్కినేని నాగేశ్వరరావు కళాశాల నూతన భవనమున సాంస్కృతిక మహోత్సవాలు ఇటీవల జరిగినవి. కళాశాల అంగ్లోపన్యాసకులు శ్రీ గోపరాజు సాంబశివరావు ఆంధ్రోపన్యాసకులు శ్రీ నూతలపాటి రఘురావు కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ సాంబశివరావు స్వాగతం చెప్పారు. శ్రీ బందా కనకలింగేశ్వరరావు అధ్యక్షోపన్యాసం గావిస్తూ నటనలో నటుడు తన్మయత్వం పొందుతూకొని పరకాయ ప్రవేశంచేసి పాత్రతో ఏకీభావ సంధానం సాధిస్తాడని వివరించారు. నటనలో సహజత్వాన్ని సాధించటం కోసం నటుడు సహజ వాతావరణాన్ని అనుగుణంగా దిద్దుకోవాలన్నారు. నటనలో వాస్తవికతను సమన్వయిస్తూ సాంప్రదాయిక చతుర్విధాభినయాన్ని ప్రయోగించాలి. శ్రీ అన్నాప్రగడ లక్ష్మీనారాయణ మన సంస్కృతిలోని సంప్రదాయాన్ని వివరించారు. ఆనాటిరాత్రి విద్యార్థులు 'సౌత్ సూడా'—'ఆత్మాహుతి'— ఇతి ఇల్లు అమ్మ బడును' అను నాటకాలు ప్రదర్శించారు.

విద్యార్థి సంఘాధ్యక్షుడు చిరంజీవి అడుసుమిల్లి విశ్వేశ్వరరావు స్వాగత వచనాలతో రెండవ రోజు సభాకార్యక్రమం ప్రారంభమైనది. నాటి సభాధ్యక్షులు ఉభయ భాషాప్రవీణ శ్రీ కొత్త సత్యనారాయణ అధ్యక్షోపన్యాసంలో సారస్వతంలో వచ్చిన క్రొత్త రీతులవల్ల సంప్రదాయం సంగం పడలేదని కవిత్రయ భారతం—ప్రబంధ రచనలుసమీక్షించారు. శ్రీ యడవల్లి జవ్వారుల అభినయ విభేదాలను చక్కగ వివరించారు.

ఆరాత్రి శ్రీ బసవరాజు సుబ్బారావు పర్యవేక్షణలో 'సోహ్రాబ్—రుస్తుమ్' ప్రదర్శింపబడినది. 'ఛాయ' అనే హిందీ నాటికలను, మాస్టర్జీ'అనే నాటకమును ప్రదర్శింపబడినవి.

మూడవనాటి సభకు కళాశాల అధ్యక్షులు శ్రీ వి. ఎస్. త్యాగరాజు అధ్యక్షత వహించారు. ఆనాటి రాజకీయ వేదికపై కమ్యూనిస్టు దృక్పథాన్ని శ్రీ ఏటుకూరి బలరామమూర్తి వివరించారు. జనసంఘ పక్షాన శ్రీ పెద్యేటి వెంకట్రావు మాట్లాడారు. విద్యార్థి సంఘాధ్యక్షుని వందన సమర్పణతో నాటి కార్యక్రమము ముగిసినది. ఆనాటి రాత్రి కముల ఎరుదోషి, పూర్వ విద్యార్థులచే దురాశాపాశం ప్రదర్శింప బడినవి.

కళాశాల ముఖ్యదాతలు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఉత్సవ విజయానికి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ మూడురోజులు కళాశాల వాద్యబృందము అధ్యాపకులు శ్రీ కె. భానుమూర్తి ఆధ్వర్యాన పాల్గొని తముగాన కళానైపుణ్యాన్ని ప్రదర్శించారు. శ్రీ తుమ్మలపల్లి కామేశ్వరరావు, శ్రీ టి. లక్ష్మీపెరుమాళ్ళు, శ్రీ కాకాని నరసింహారావు న్యాయమూర్తులుగా వ్యవహరించి ఉత్తమ నటులను నిర్ణయించిరి. శ్రీ కామేశ్వరరావు వారికి బహుమతి ప్రదానం గావించిరి. శ్రీ కాకాని నరసింహారావు విద్యార్థుల నాటక కళాభిరుచి ప్రస్తావించిరి. మొత్తం ప్రదర్శనలలో 'సోహ్రాబ్—రుస్తుం' ఉత్తమ మైనదిగా నిర్ణయింపబడెను. సమితి ఉపాధ్యక్షులు శ్రీ రాఘవరావు వందన సమర్పణ గావించారు.

వరంగల్‌కు ఆచార్య రంగా ఆగమనం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

వరంగల్లు, డిసెంబరు 15:— అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య యన్. జి. రంగాగారు వరంగల్లు నగరానికి మొన్న కరీంనగరంనుండి వచ్చారు. వారికి హన్మకొండలో వరంగల్లుజిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ జమలాపురం గోపాలరావుగారు తదితర స్వతంత్రపార్టీ కార్యకర్తలు స్వాగతం చెప్పారు.

సాయంకాలం వరంగల్లులో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో శ్రీ రంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాలు — కేంద్రంలో, రాష్ట్రాలలో ఏమాత్రం మంచిగా పనిచేయటం లేదని అన్నారు. ఆశ్రిత పక్షపాతం, కులాభిమానం తమ వర్గంవారికే ఉద్యోగాలు ఇవ్వటం వంటి పనులను చేయటం జరుగుతూందని ఆరోపించారు. కాబట్టి కాంగ్రెస్ పాలనకు స్వస్తిచెప్పడానికి అందరంపూనుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికలలో స్వతంత్రపార్టీని బలపరచాలని కోరారు.

ప్రారంభంలో జిల్లాపార్టీ కార్యాలయమును హన్మకొండలో తెరిచారు. శ్రీ రాజగోపాల నాయుడుగారు కూడా మాట్లాడారు.

సమావేశానికి జమలాపురం గోపాలరావుగారు అధ్యక్షత వహించారు.

స్థానిక కాలేజి విద్యార్థుల సమావేశంలో ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై ఉపన్యసించారు.

కరీంనగర్‌లో

కరీంనగర్, డిశంబరు 15:— "రాజాజీ ఈ పతాకాన్ని దేశానికి ఇచ్చారు. ఈ పతాకం క్రింద పనిచేసే వీరారు ప్రజలను కాంగ్రెసు పరిపాలన నుండి విముక్తి చేయాలి" అని స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య ఎన్. జి రంగా కరీంనగర్ స్వతంత్రపార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తు డిశంబరు 12వ తేదీన అన్నారు.

ఆయన తన ప్రసంగంలో కాంగ్రెసు ప్రభుత్వం, తను ప్రజలకు చేసిన వాగ్దానాలు భంగపరుస్తున్న దోరణిని వివరించారు.

శ్రీ కె. నారాయణరెడ్డి కూడా ప్రసంగించారు.

ఆచార్యరంగా గారికి ఘనమైన స్వాగతం ఇవ్వబడింది. జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ మహమూద్ అలీ, కార్యదర్శి శ్రీ కె. నరసింహులు ఇతర పార్టీ కార్యకర్తలు రంగాగార్కి స్వాగతం చెప్పారు.

పార్లపల్లెలో దేవాలయ పునర్నిర్మాణ కృషి

పార్లపల్లె, డిసెంబరు 15:— స్థానిక శ్రీ కోదండరామస్వామివారి దేవాలయ పునర్నిర్మాణ కైంకర్యమునకై యిక్కడికి విచ్చేసిన శ్రీ పి. ఆర్. రామానుజాచార్యులుగారి అభ్యర్థనపై గ్రామప్రజ అందరు శ్రీ బొల్లు కోదండ రామయ్య సెట్టిగారి అధ్యక్షతన సమావేశమైరి. విమానం మరమ్మతు నిమిత్తం 300 లు విరాళ మొసంగుటకు తీర్మానించారు. ఇదిగాక శ్రమదానంగూడా జేయ నిశ్చయించుకొన్న గ్రామ ప్రజల వుదార స్వభావమునకు శ్రీ ఆచార్యులుగారు తమ కృతజ్ఞతను వెలిబుచ్చి కార్యక్రమమును ప్రారంభించారు.

గుడివాడలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఇటీవల జరిగిన పోటీలో ఉత్తమ నాటకంగా ఎంచబడిన "షోరాబ్ అండ్ రుస్తుం" లోని నటులు, దర్శకులు శ్రీ బసవరాజు సుబ్బారావు.

భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) భద్రాచలం, డిసెంబరు 18:— భద్రాద్రి శ్రీ సీతారామస్వామివారి ఆలయంలో నేటినుండి ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఈ క్రింది కార్యక్రమం నిర్వహింప బడుతున్నది.

(18—12—60) శార్వరి నామ సం. మార్గశిర బ. 30 ఆదివారం—శ్రీ మత్స్యావతారం—

(19—12—60) శార్వరి నామ సం. పుష్య శు. 1 సోమవారం—శ్రీకూర్మావతారం. (మురలాయిరం ఉత్సవం).

(20—12—60) శార్వరి నామ సం. పుష్య శు. 2 మంగళవారం—శ్రీవరాహావతారం (పారాయణ ఉత్సవం).

(21—12—60) పుష్య శు. 3 బుధవారం శ్రీ నృసింహావతారం (పారాయణం ఉత్సవం)

ప్రతిరోజు పగలు 1 గంటకు అవతార అలంకరణ ఆయిన వెంటనే అధ్యయన ఉత్సవ మంటపమందు స్వామి వేంచేయుదురు.

భజనలు, పురాణ కాలక్షేపములు జరుగును. రాజభోగం సుమారు 3 గంటలకు ఆవును.

శ్రీ రామచంద్రస్వామి చక్కగా అలంకరింపబడిన పల్లకీనందు వేంచేసి ఆళ్వార్ల ముందు బయలుదేరగా భజనలు, నృత్యగీతములు మొదలు కాగల వాద్య బృందములు, భక్తులు వెంటరాగా తిరుపీధి సేవకు బయలుదేరి తాత గారి గుడివద్దకు వెళ్ళి తిరిగి రాత్రి 8 గంటలకు ఆలయ ప్రవేశం. రాత్రి 9 గంటలకు పవళింపు సేవ.

భద్రాచలంలో అగ్నిమాపక కేంద్రం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భద్రాచలం, డిశంబరు 15:— దేవాదాయశాఖ అసిస్టెంటు కమిషనర్ శ్రీ కె. రామకృష్ణప్ప అధ్యక్షతన నిన్న జరిగిన ప్రమాదాల నివారణ కమిటీ అత్యవసర సమావేశంలో రానున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు భద్రాచలంలో అగ్నిమాపకదళం ఏర్పాటు చేయాలని జిల్లా ఫైర్ అధికారిని కోరుతూ తీర్మానించారు.

మరియొక తీర్మానంలో కొత్తగూడెం—గోమ్మూరు బస్సును "చింతలరేవు" వరకు (అనగా సుమారు 3 ఫర్లాంగులు దూరం ప్రస్తుతపు గోమ్మూరు స్టేజినుండి) పొడిగించాలని, రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ కార్యదర్శిని కోరారు.

డా. శ్రీ డేవిడ్ లివింగుస్టన్, శ్రీ సి. కన్నయ్య నాయుడు, శ్రీ దన్నగిరి, రామకృష్ణ, శ్రీ ఆర్. యస్. శాస్త్రి, ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రత్యేక ఏర్పాట్లు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భద్రాచలం, డిశంబరు 16:— ఇటీవల మూడు నాల్గు సంవత్సరములలో జరిగిన పడవ ప్రమాదాలు విచారణ కమిటీలు యిచ్చిన నివేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే జారీచేయబడిన ఉత్తర్వుల ప్రకారం ఏర్పాటు కాబడిన కమిటీ అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణప్ప, సభ్యులు శ్రీ కె.కన్నయ్యనాయుడు(తాహశీలుదారు) డేవిడ్ లివింగుస్టన్ (సర్జను) పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరుగార్లు వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు చేయుటలో ప్రత్యేకశ్రద్ధ వహించు చుండిరి.

రానున్న వైకుంఠ ఏకాదశికి వచ్చు వేలాది యాత్రికులను దాటించుటకై (గోదావరి) అదనంగా 10 పడవలు మంజూరుచేసి, నియమిత మైన లెఖ్ఖప్రకారం ఎక్కించుటకై ఏర్పాట్లు చేయుచుండిరి.

స్నానాలరేవువద్ద 4 అడుగుల లోతు మించి ప్రజలు వెళ్ళకుండా నిరోధించుటకై వెదురు కటకటాలు నిర్మించు చుండిరి. ప్రమాదమునకు ఎవరైనా గురి అయిన ఎడల వెంటనే రక్షించుటకై ఈతగాండ్ర పడవ ఒకటి వుండగలదనిరి.

స్నానాలరేవు ఈ సంవత్సరం విద్యుత్ దీపాలతో అలంకరించుటకూడా జరుగగలదనిరి. స్త్రీలకు ప్రత్యేకంగా వసతులు ఏర్పాటుచేయు చుండిరి. అట్టిచోట్ల దొంగతనాలు జరుగకుండా తగుకట్టుదిట్టాలు చేయుచుండిరి.

పడవ ప్రమాదాలు జరుగకుండా పడవలరేవు సురక్షితమైన ప్రాంతమునకు మార్చిరి.

పేరవల్లిలో పెడ్కోలు సభ

పేరవల్లి, డిశంబరు 17:— కృష్ణాజిల్లా పేరవల్లి పశువుల ఆసుపత్రి డాక్టరు శ్రీ యులమంచి శంకరరావు పేరంకిలాకు పశువుల ఆసుపత్రికి బదిలీ అయిన సందర్భమున పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ లంక కనకయ్యగారి అధ్యక్షతన పీడ్కోలు సమావేశం జరిగినది. తెలుగుపండితులు శ్రీ పి. సూర్యనారాయణశాస్త్రి గారు ప్రార్థన చేశారు.

డాక్టర్‌వారి సేవను ప్రశంసిస్తూ శ్రీ లంక కనకయ్య, శ్రీ ఎస్. చంద్రశేఖరరావు, శ్రీ గద్దె నాగభూషణం, శ్రీ కె. సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రసంగించారు.

భద్రాద్రిలో మంచినీటి ఏర్పాట్లు

ఆరోగ్యశాఖ ప్రతినిధికి నచ్చినట్లు వార్త

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భద్రాచలం, డిసెంబరు 17:— స్థానిక ఉత్సవ ఉప—కమిటీ 14న సబ్‌కలెక్టరు గారి అధ్యక్షతన సమావేశమై వైకుంఠ ఏకాదశి ఉత్సవ ఏర్పాట్లు గూర్చి చర్చించి నిర్ణయించారు.

భద్రాచలంవద్ద పడవలు తిరుగుటకు రేవు, మంచి నీటి రేవు, స్నానాల రేవు, బట్టలుతుకు రేవులునిశ్చయించారు.

అనాదిగా ఆరోగ్య నిబంధనలుపుచ్చాయి గోదావరి ప్రవాహం అనుసరించి ముందు మంచినీటి రేవు, తదుపరిస్నానాల రేవు, పశువలరేవు, బట్టలు ఉతుకు రేవులు నిర్ణయిస్తారు. కాని యీ సంవత్సరం ముందు పడవల రాక పోకలకై రేవు, ఆ తరువాత మంచి నీటి రేవు, స్నానాలరేవు, బట్టలుతుకు రేవునిర్ణయించినట్లు అధికార వర్గం ద్వారా తెలియుచున్నది.

కమిటీ సభ్యులైన హెల్తు ఇన్‌స్పెక్టర్ మంచినీటి రేవు, పడవలరేవుక్రింద ఉండరాదని ముందు మంచి నీటి రేవు ఆరోగ్య నిబంధన ప్రకారం ఉండాలని అభ్యంతరం పెట్టినను మార్చలేదనీ, అందుపై జిల్లా హెల్తుఆఫీసరు గార్కి అవిషయం తెలిపినట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఈనిర్ణయమేజరిగి ఉంటే ప్రజారోగ్యమునకు భంగకరమని పలువురు పెద్దలు, పురజనులు భావిస్తున్నారు.

శ్రీ శిరాములు నాయుడు, శ్రీ సీతారామాలయ అభివృద్ధిసంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ — "అనాదిగా ఉన్న సాంప్రదాయం ప్రజారోగ్యానికి మంచిది. ముందు పడవలరేవు స్థలం నిర్ణయించుటవల్ల అప్పుటి మురికికాబడిన నీరు త్రాగుటకై ఉపయోగించుట ప్రజారోగ్యానికి హాని. వెంటనే మార్పు జరుగవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదు" అన్నారు.

పడవల రేవు విషయంలో నిర్ణయంపై మాట్లాడుతూ యీ రేవు చాలా ప్రమాదకర మన్నారు.

పారిశ్రామికులకు అద్దె కొనుగోలు పద్ధతి

శ్రీ ఎస్. జి. నాగేష్ ప్రసంగం

విజయవాడ, డిశంబరు 17:— నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ దక్షిణ ప్రాంత విభాగ మేనేజరు శ్రీ ఎస్. జి. నాగేష్ మొన్న ఇక్కడకు వచ్చారు. ఆయన సాయంత్రం ఆంధ్రప్రదేశ్ స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ వారు పారిశ్రామిక వాడలో ఏర్పాటుచేసిన సభలో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ పారిశ్రామికులకు 'అద్దె కొనుగోలు' పద్ధతిద్వారా ఇస్తున్న సహాయ కార్యక్రమాన్ని వివరించారు. ఈ పథకం ద్వారా పారిశ్రామికులు తమకు కావలసిన యంత్రాలను కొనుక్కోవచ్చును.

శ్రీ నాగేష్ తన ప్రసంగంలో రాజకోటలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో పారిశ్రామికులు పంపిన ప్రతినిధులకు వడ్రంగం, కమ్మరం, వెల్డింగు మొదలైన వృత్తులకు శిక్షణ ఇవ్వబడుతుందనీ శిక్షకులకు ఉచిత నివాసం, యాభై రూపాయల భృతి ఇస్తారనీ ఈ సౌకర్యాన్ని అందరూ ఉపయోగించుకొని తమ పనివారల విజ్ఞానం అభివృద్ధి చేసుకోవచ్చునీ చెప్పారు. త్వరలో మద్రాసులో జరుగనున్న పారిశ్రామిక ప్రదర్శనలోని స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ శాలలో తమ, తమవస్తువులు ప్రదర్శించమనికోరారు శ్రీ ఎస్. రామకృష్ణ అధ్యక్షత వహించారు.

శ్రీ నాగేష్, సభ్యులు వెలిబుచ్చిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.

శ్రీ కె. వి. పద్మనాభరావు అభినందనలు తెల్పారు. అల్పాహార విందు జరిగింది.

రోటరీ ప్రసంగం

విజయవాడ, డిశంబరు 17:— మొన్న సాయంత్రం రోటరీ క్లబ్ సమావేశంలో డాక్టర్ ఎం. ఎస్. దాసన్న కుటుంబ నియంత్రణపై ప్రసంగించారు. శ్రీ ఎం. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఒంగోలులో నేత్ర చికిత్సాలయం

19 నుండి ప్రారంభించడానికి త్వరితంగా సన్నాహాలు

(మన విలేఖరి)

ఒంగోలు, డిసెంబరు 18:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత భోజన వసతులతోసహా 19 వ తేది వుదయం ఒంగోలులో పెంచార ఉచిత నేత్రవైద్య చికిత్సాలయం ప్రారంభింపబడుతుంది. 30 రోజులు పని చేస్తుంది.

ఈ చికిత్సాలయంలో 9000 మందికి చికిత్సకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ చికిత్సాలయంలోచేరి చికిత్స పొందేవారికి ఉచిత భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నారు.

మునిసిపల్ హైస్కూలు నూతన భవనం, నేత్రదానయజ్ఞ సంఘం వారికి అప్పగించారు. ఇందులో స్త్రీ పురుషులకు, ప్రత్యేకంగా చికిత్సకు ఏర్పాట్లు చేస్తున్నారు. బి.ఎ. టి. కంపెనివారు తమ భవనాలను యీ కమిటీవారికి అప్పగించారు.

శ్రీ దామచర్ల ఆయ్యన్నగారు తమ భవనం కూడాఇందుకుపయోగించుటకుఇచ్చారు.ఇందులో డాక్టర్లు, యితర వుద్యోగులు వసతులకు ఏర్పాటు చెయ్యబడింది.

ఒంగోలు, నెల్లూరు, బాపట్ల మునిసిపాలిటీలు, గుంటూరు, నెల్లూరు జిల్లాపరిషత్తులు యీపుని, కొండపి, మద్దిపాడు, అమ్మనబ్రోలు ఒంగోలు, పంచాయితీ సమితులు ధననహాయం మొనర్చినవి.

ఈ చికిత్సాలయంలో చికిత్సకొరకు యిప్పటికే 500 మంది తమపేర్లను రిజిస్టరు చేయించుకొన్నారు. మరి 2000మంది యీ శిబిరంలో చికిత్సకై రాగలరని యీ కమిటీవారు అంచనా వేస్తున్నారు.

ఈ చికిత్సాలయంలో యితర ప్రాంతాలనుండి రైలులో వచ్చు రోగులలో బెజవాడ—ఒంగోలు, తడ—ఒంగోలు, ద్రోణాచలం—ఒంగోలు స్టేషన్లమధ్య ప్రాంతం నుండి వచ్చు అంధులకు పూర్తిగాను, వారి సహాయకులకు సగం చార్జి వసూలు చేయుటకు కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియుచున్నది. ఈ కమిటీ అధ్యక్షులు శ్రీ ధారా గోపాలశాస్త్రి, కార్యదర్శి శ్రీ టి. జియ్యర్‌దాస్, తదితర సభ్యులు యీ శిబిరం జయప్రదంగా జరుగుటకు కృషి చేస్తున్నారు.

తాటిపరిశ్రమల శిక్షణాలయం

బందరు నుండి నిడదవోలుకు మార్పుకు నిర్ణయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

నిడదవోలు, డిసెంబరు 15:— ఆంధ్రప్రదేశ్ స్టేటు తాటిబెల్లం సహకార ఫెడరేషను డైరెక్టర్లు ఇటీవల ఫెడరేషను అధ్యక్షులు శ్రీ అంకెం వెంకటపతిగారిఅధ్యక్షతను నిడదవోలులో సమావేశమై అనేక తీర్మానములు చేశారు.

తాటిబెల్లం సలహాదారు శ్రీ గజాననవాయక్ గారి సలహా ననుసరించి, బందరులోని తాటిపరిశ్రమల శిక్షణాలయాన్ని నిడదవోలుకు మార్చుటకు నిర్ణయించారు. ఈ శిక్షణాలయాన్ని 1961 జనవరి 1 వ తేదీనుండి నిడదవోలులో ప్రారంభించుటకు కూడా తీర్మానించారు.

పెనుగొండ నీరా తాటిబెల్లం సహకార సంఘం ఆధ్వర్యమున పెనుగొండలో ఒక పంచదార యూనిటును ప్రారంభించుటకు తీర్మానించారు.

తాటిబెల్లం సహకార సంఘాల తరఫున తమ కోరికలను ప్రభుత్వానికి తెలియ జేయుడానికి శ్రీ అంకెం వెంకటపతిగారి అధ్యక్షతను ఒక ఉప సంఘమును నియమించారు.

ఈ సమావేశమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కుటీర పరిశ్రమల జాయింటు డైరెక్టరు శ్రీ ఆర్. వి. రావు, ఆంధ్ర ఖాదీ గ్రామోద్యోగ బోర్డు కార్యదర్శి శ్రీ టి. సాంబయ్యగార్లు కూడా వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తాటిబెల్లం సహకార పరిషత్తు అధ్యక్షులు శ్రీ అంకెం వెంకటపతి గారు, తాటిబెల్లం ఆర్గనైజరు శ్రీ ఎస్. పి. రామమూర్తిగారితో పశ్చిమ గోదావరి జిల్లా తాటిబెల్లం సహకార ఫెడరేషన్‌ను దర్శించారు.

శ్రీమతి కోడూరి లీలావతీదేవికి అభినందన సభ

(మన విలేఖరి)

రాజమండ్రి, డిసెంబరు 17:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే సంగీత నాటక అకాడమీకి సభ్యులుగా తీసుకోబడిన రాజమండ్రి విదుషీమణి శ్రీమతి కోడూరి లీలావతి దేవిగారిని అభినందించుటకై ఈ నెల 12న శ్రీరామ బాలభక్త గ్రంథాలయంలో డాక్టర్ తోలేటి కనకరాజు అధ్యక్షతను ఒక సారసభ జరిగింది. ఈ సభను సంగీత విద్వన్మండలి ఏర్పాటు చేశారు.

భారత సంస్కృతి మహాసభ కార్యదర్శి శ్రీ రంప శంకరశాస్త్రి సదస్యులకు స్వాగతం చెబుతూ శ్రీమతి కోడూరి లీలావతి దేవిగారు ఇంతకు పూర్వమే తమ విద్యా వైదుష్యానికి గుర్తింపుగా ఆమె రచించిన కొన్ని గ్రంథాలకు భారత, ఆంధ్ర ప్రభుత్వాల ఆదరణ పొందభాన్ని వివరించారు.

శ్రీయుతులు ఆర్. వి. సీతారామారావు, ఆర్. శంకరశాస్త్రి, జిల్లా సుబ్బారావు, ఎమ్. నాగేశ్వరరావు, బి. వి. చలపతిరావు, దేవత రామమోహనరావు, శ్రీమతులు నాళం సుశీలమ్మ, బత్తుల కామాక్షమ్మ, తోలేటి శేషమ్మ గార్లు సంగీత సాహిత్య రంగాల్లో శ్రీమతి లీలావతి దేవిగారు సాగించిన అపార కృషిని సాధించిన విజయాలను ప్రశంసించారు.

సంగీత విద్వన్మండలి తరఫున శ్రీ కె. పి. సోమయాజులు అభినందన పత్రికను చదివి సమర్పించారు.

శ్రీ భమిడిపల్లి భీమయ్య వందన సమర్పణ గావించారు.

స్థానిక వార్తలు

పొగాకు సరఫరా పరిస్థితిపై రాయబారవర్గ చర్చలు

విజయవాడ, డిసెంబరు 18:— పొగాకు ఉత్పత్తిదారుల ప్రతినిధి శ్రీ బావిన సుబ్బారావు సహకార సంఘం తరఫున శ్రీ రావి మల్లికార్జునరావు, బొగ్గు వర్తకులు శ్రీ వరంధామయ్య ప్రభృతులు హైదరాబాదులో సిఎ అధికారులతో బొగ్గుసరఫరాకు సంబంధించినవిషయాలు ఇటీవల చర్చించారు.కేంద్రప్రభుత్వంవారి క్రొత్త నిర్ణయం వలన పరిస్థితులు కొంత మెరుగు పడినప్పటికీ పొగాకు క్యూరింగుకు బొగ్గు కొరత బాధ ఇంకా తీరలేదని వివరింపబడింది.

శ్రీమతి ఎలెన్‌రాయ్ మరణంపట్ల సానుభూతి

విజయవాడ, డిసెంబరు 17:— శ్రీ ఎం. ఎన్. రాయ్, అభిమానులు, రాడికల్ హ్యూమనిస్టులూ ఇటీవల స్థానిక న్యాయవాది శ్రీ ఎం. తిరుపతిరాయుడు ఇంట్లో గత గురువారంనాడు సమావేశమై శ్రీమతి రాయ్ విషాద మరణానికి తమ సానుతాపం వెల్లడించారు.

ప్రముఖ జ్యూయలర్ మరణం

విజయవాడ, డిశంబరు 17:— శ్రీ కౌముజ్యూయలరీవార్ల యజమాని శ్రీ రాపూరి నారాయణరావు ఈ నెల 14 వ రాత్రి దివంగతులైనారు. వీరి గౌరవవార్థం షరాబు మార్కెటు 15 న మూసివేశారు. వీరి వయస్సు 60 సంవత్సరాలు.

ఆర్. ఎమ్. ఎస్ వారి సాంస్కృతికోత్సవాలు

విజయవాడ, డిశంబరు 17:— ఆర్. ఎమ్. ఎస్. 'వై' డివిజన్, డివిజనల్ స్పోర్ట్సు కంట్రోలు బోర్డువారు ఏర్పాటుచేసిన ఆటల పోటీలు, సాంస్కృతిక ఉత్సవాలు నిన్న ఇక్కడ జరిగినయి. ఉదయం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో ఆర్. ఎమ్. ఎస్. 'వై' డివిజన్ సూపరింటెండెంటు శ్రీ పి. సి. దాస్ పతాకం ఎగురవేసి ఆటల పోటీలు ప్రారంభించారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనాలకు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. ఇ. రెడ్డి ముఖ్య అతిథిగావచ్చి పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రాంత పోస్టలుశాఖ డైరెక్టరు శ్రీ ఎ. స్వామినాథన్ ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. శ్రీ పి. సి. దాస్ అధ్యక్షత వహించారు. శ్రీమతి నిర్మలారెడ్డి బహుమతులు పంచారు.

తణుకుకు ఫోర్డుసంస్థ నిపుణుల రాక

(మన విలేఖరి)

తణుకు, డిసెంబరు 16:— "ప్యాకేజీ పథకం" పశ్చిమ గోదావరి జిల్లాలో అమలుపరచు సందర్భంలో ఫోర్డు ఫౌండేషను నిపుణులు ఇటీవల తణుకు విచ్చేసారు. అందు డోరిన్ డి. బ్రౌన్, కార్ల్ సి. మలోన్ గారలు, కేంద్ర ప్రభుత్వఆహారవ్యవసాయశాఖల జాయింటు డైరెక్టరు శ్రీ యమ్. పి. సింగు, రాష్ట్ర వ్యవసాయ జాయింటు డైరెక్టరు టి. వి. రెడ్డి, ప్రాజెక్టు ఆఫీసరు సి. హనుమంతరావులు వెంటరాగా తణుకులో చెరకు ప్రసార కేంద్రం, అరటి పరిశోధనాలయం, దర్శించారు. చెరకు ప్రసార కేంద్రం తరఫున శ్రీ కె. కె. ప్రసాదరావు, కె. వేణుగారలు చెరకుకు కృత్రిమ ఎరువుల ఉపయోగించే విధానాన్ని, చెరకు పెరుగుదల పరిస్థితులను విశదీకరించారు. మంచి రకపు విత్తనాన్ని, ఎక్కువ దిగుబడి వచ్చు రకంగా ప్రసారం చేస్తున్నామన్నారు. తణుకు ప్రాంతంలో చెరకు దిగుబడి 30 — 40 టన్నుల వరకు గలదని, ముందు సంవత్సరాలలో చాల తక్కువగా వుండేదని చెప్పారు. అరటి పోషణలో వివిధ తరగతుల ఎరువుల వాడకాన్ని గూర్చి అరటి పరిశోధనాలయ సూపరింటెండెంటు సి. నటేశం, వై. యంగేశ్వరరావు గారలు చెప్పారు. అనంతరం పై నిపుణులు ఆంధ్ర సుగర్స్ మిల్సును దర్శించి శ్రీ యమ్. హరిశ్చంద్ర ప్రసాద్ గారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.

ధర్మవరం మండల కాంగ్రెసు

ధర్మవరం, డిసెంబరు 18:— శృంగవరపుకోట తాలూకా ధర్మవరం మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం శ్రీ అల్లుతోగి బాబుగారి అధ్యక్షతను సమావేశమై ప్రభుత్వం వారు యేర్పాటు చేసిన ఆంధ్ర షెడ్యూల్డు ట్రయిబ్స్ ఫైనాన్స్ ఎండ్ డవలప్‌మెంటు కార్పొరేషన్ అనుసరించుచున్న విధానమువలన ఏజన్సీ ప్రజలకు పండించుచున్న, తాము సేకరించుచున్న వస్తువులకు సరియైన ధరరాకుండా యున్నదనిన్నీ, యేజన్సీ ప్రజలు తమ వస్తువులను స్వేచ్ఛగా అమ్ముకొనుటకు తగు మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఖాళీ ఏర్పడిన ఉపాధ్యక్షపదవికి శ్రీ కావుగంటి పరదేశిగారిని కార్యదర్శి పదవికి శ్రీ అల్లాడ వీరభద్రస్వామిగారిని యేకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెలంగాణా పంచాయతీ ఎన్నికలు

ప్రదేశ్‌కాంగ్రెస్ కార్యదర్శి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 17:— తెలంగాణా ప్రాంతంలో గ్రామ పంచాయితీలకు జరిగే ఎన్నికలలో పార్టీ ప్రాతిపదికపై పాల్గొనుటకు జిల్లాకాంగ్రెసు సంఘాలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం మొన్న 12 న జరిగిన సమావేశంలో అనుమతించినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు నేడు ఖండించారు. ఆ రోజు జరిగిన కార్యవర్గ సమావేశంలో పంచాయితీల ఎన్నికలలో పార్టీ తరఫున పోటీచేయరాదని నిశ్చయించామనీ అవిధంగానే జిల్లా కాంగ్రెస్ సంఘాలు ఎవరికీ పార్టీ చిహ్నాన్ని కేటాయింప వద్దని ఆదేశించ బడిందని ఆయన అన్నారు. వ్యక్తిగతంగా కాంగ్రెసువారు ఎవరైనా పోటీ చేయదలచిన యెడల వారు తమ స్వంత చిహ్నం ఏర్పాటు చేసుకోవచ్చును. ఒక నియోజకవర్గంలో ఇద్దరు కాంగ్రెస్ వాదులు పోటీ చేసుకోకుండా కాంగ్రెసు వాదులు చూడాలి.

అయితే ఈ నిర్ణయం జిల్లా సమితులకు, పరిషత్తులకు, పురపాలక సంఘాలకు వర్తించదు. ప్రదేశ్ ఎన్నికల సిలెక్‌బోర్డు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సలహానుసరించిఆయా సందర్భంలో ఇకముందు ఈ ఎన్నికలు నిర్వహిస్తుంది.

అభినవ తిక్కన 60 వ జన్మదినోత్సవం

నర్సరావుపేటలో సన్నాహాలు

నర్సరావుపేట, డిసెంబరు 18:— జాతీయ మహాకవి అభినవ తిక్కన శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారు 60 వ జన్మదినోత్సవం నర్సరావుపేటలో డిసెంబరు 25 వ తేదీన జరుపుటకు ఈ క్రిందివారు ఆహ్వానసంఘ కార్యవర్గంగా నేర్పడిరి. అధ్యక్షులు: శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు త్రివేణి పత్రికా సంపాదకులు, ఉపాధ్యక్షులు: శ్రీ కాసు వేంగలరెడ్డిగారు, నాదెళ్ల పంచాయతీ సమితి అధ్యక్షులు, కార్యదర్శులు : శ్రీ టి. వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర మెడికల్ స్టోర్సునర్సారావుపేట,శ్రీ పి. వి. రమణారెడ్డి లెక్చరర్ స్థానిక కళాశాల నర్సారావుపేట.

ఈ సందర్భమున జరుగు మహాసభకు ప్రసిద్ధ కవులైన శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు గారు అధ్యక్షులుగాను నుండుట కంగీకరించిరి. ఆసభలో అనేకమంది కవులు, పండితులు, విమర్శకులు పాల్గొంటారని కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డి వ్రాస్తున్నారు.

గుడివాడకు క్రొత్త కమిషనర్ రాక

గుడివాడ, డిశంబరు 18:— గుడివాడ మునిసిపల్ కమీషనర్ శ్రీ జి. నరసింహస్వామి గుంటూరు మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరుగా బదలీయై, వారిస్థానంలో శ్రీ వెంకటపతి మునిసిపల్ కమీషనరుగా గుడివాడ విచ్చేసిన సందర్భంలో వారిరువురి గౌరవార్థం గుడివాడ మునిసిపల్ ఉద్యోగుల సంఘం నిన్న ఉదయం అల్పాహార విందు చేశారు. సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ కోగంటిరాజగోపాలయ్య గారు అధ్యక్షత వహించారు. కమీషనర్‌గా శ్రీ నరసింహస్వామిగారు చేసిన సేవలను కొనియాడుతూ క్రొత్త కమీషనరుగారికి స్వాగతమిస్తూ ఉపన్యసించారు. టౌనుహాలు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ దాశి గోపాలకృష్ణమూర్తిగారు కూడ ప్రసంగించిన పిదప అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ అంకయ్య అంత్యాలి వందనముతో సభముగిసింది.

గుంటూరు జిల్లాలో నేరాల తగ్గుదల

(మన విలేఖరి)

గుంటూరు, డిశంబరు 16:— గుంటూరు జిల్లాలో గతనెలలో దొంగతనాలు తగ్గుముఖం చూపినయి. 105 అగ్నినేరాలు జరిగినయి. 1956 నుంచి ఏనెలలోనూ ఇంత తక్కువగా నేరాలు జరుగలేదు. ఇళ్ళన్ని అద్దల కొట్టిన నేరాలు 26 లోనూ 23 నేరాలను పోలీసులు జయప్రదంగా కనిపెట్టారు. ఈ విషయాన్ని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. పాన్నయ్య పత్రికలవారితో వెల్లడించారు. ఈ నేరాలలో 44 మామూలు దొంగతనాలు. 6 పశువుల దొంగతనాలు. 34 కేసులలో నేరస్తులు శిక్షింపబడ్డారు.

శ్రీ పాన్నయ్య మద్యనిషేధ నేరాలలో గుంటూరుజిల్లా గత 11 నెలలోనూ 28,572 కేసులలో అగ్రస్థానం వహించిందన్నారు. 1959 లో ఈ నేరాలు 25,332 మాత్రమే.



మతసంస్థల పలుకుబడి నిరోధానికి తగు చర్యలు

—: x :—

పరిశీలనకు వచ్చేవారంలో కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశం

(ఆంధ్రప్రభ ఏజెన్సీ) న్యూఢిల్లీ, డిసెంబరు 17:—

దేశంలో క్రమక్రమంగా పెరిగిపోతున్న కుల మత సంస్థల పలుకుబడిని అరికట్టడానికి తగు చర్యలను సూచించే నిమిత్తం వచ్చే గురువారంనాడు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం సమావేశం కానున్నది.

ముస్లిమ్ ప్రజలకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పరచాలని కేరళ ముస్లిమ్‌లీగు, ఢిల్లీలోని జమాయత్‌ఉల్ ఉలేమా సంస్థలు ఇటీవల చేసిన తీర్మానాలు గురించి కూడా ఈ సమావేశంలో చర్చింపబడును.

నిన్నటి రోజున జరిగిన సమావేశంలో ఈ విషయమై కొంతవరకు చర్చించారు. ఎవరోవారం జరిగే సమావేశంలో సమగ్రంగా చర్చించి, కులమత సంస్థల పలుకుబడిని అరికట్టడానికి తగు చర్యలను సూచించడానికి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నిశ్చయించింది.

ఆ దేశంలోని మైనారిటీ వర్గాలవారి సమస్యలను పరిశీలించి, న్యాయసమ్మతమైన కోర్కెలను తీర్చడానికి ప్రయత్నించాలని ఇందుకు తగినచర్యలను సూచించాలని కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు కార్యవర్గం నిశ్చయించింది.

మైనారిటీ వర్గాల సమస్యలు కోర్కెల పరిశీలనకు ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించాలని సమావేశంలో సూచించారు.

శ్రీ నెహ్రూ ప్రతిపాదనల పట్ల బ్రిటన్ వైఖరి

కామన్సుసభలో ప్రశ్నలు

లండను, డిసెంబరు 17:— మిలిటరీ సమితి నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేయాల్సిన ప్రధాని నెహ్రూ ప్రతిపాదనకు వివరణ సమాధానం ప్రాకారం నిన్న కామన్సుసభలో బ్రిటిష్‌ప్రధాని మాక్మిలన్‌ను కొందరు సభ్యులు ప్రశ్నించగా, ఈ విషయంలో ప్రధాని నెహ్రూకు తమకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల వ్యవహారాన్ని తెలియచేయటం సాంప్రదాయం కాదని మాక్మిలన్ సమాధాన మిచ్చారు.

ప్రతిపక్ష నాయకుడు గెయిట్‌స్కెల్ ఈ సమస్యపట్ల ప్రభుత్వం వైఖరి ఏమిటో సభ్యులకు తెలియచెప్పవలెనని కోరారు. ఇటువంటి సమస్య పట్ల ప్రశ్నలు సమాధానాల రూపంలో ప్రభుత్వ వైఖరిని తెలియజేయటం జరుగదని ప్రధాని మాక్మిలన్ సమాధాన మిచ్చారు.

పడవప్రమాదంలో 8 మంది మరణం

షిల్లాంగు, అస్సాం, డిసెంబరు 17— ఆమింగాం సమీపంలో బ్రహ్మపుత్రానదిలో నిన్న ఒక పడవ ప్రమాదం సంభవించి 8 మంది మృతి చెందినట్లు చెప్పబడుతున్నది. ఈ పడవ మరొక స్టీమరును ఢీకొన్న ఫలితంగా ఈ ప్రమాదం సంభవించిందట.

కాంగ్రెస్ సాధారణ ఎన్నికల ప్రణాళిక

వర్కింగ్ కమిటీచే ప్రధాన సూత్రాల పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 17:— 1962 వ సంవత్సరం సాధారణ ఎన్నికల కాంగ్రెస్ ప్రణాళిక ముఖ్య సూత్రాలు ఏవిధంగా వుండవలెనో, వచ్చేనెల భావనగర్ కాంగ్రెస్ మహాసభలో చర్చకు రాగలవు. నాడు, ముఖ్య సూత్రాలను రూపొందించడం పూర్తి అవుతుంది. నేడు యిచ్చట ప్రారంభమయిన కాంగ్రెస్ వర్కింగు కమిటీ సమావేశం, ఎన్నికల ప్రణాళిక ప్రధాన సూత్రాలను రూపొందించి, పరిశీలనార్థం భావనగర్ కాంగ్రెస్ ముందు వుంచుతుంది.

భావనగర్ కాంగ్రెస్ మహాసభలో ప్రతిపాదించడానికి నాలుగు అధికార తీర్మానాలను ప్రస్తుతం కాంగ్రెస్ వర్కింగు కమిటీ తయారు చేస్తున్నది. అవి ఇవి: (అ) అంతర్జాతీయ పరిస్థితులు, (ఆ) తృతీయ ప్రణాళిక (ఇ) దేశ అంతరంగిక పరిస్థితి (ఈ) ఎన్నికల ప్రణాళిక.

వర్కింగు కమిటీ సభ్యులలో మూడింట ఏకవంతు సభ్యుల ఎన్నిక మామూలు మెజారిటీ వోటువల్ల నిర్ధారణ కావాలని వర్కింగు కమిటీ నిర్ణయించినది.

భారత జాతీయ కాంగ్రెసు 66వ సమావేశం

కార్యక్రమ వివరాలు

మద్రాసు, డిసెంబరు 17:— భావనగర్‌లో జరుగనున్న భారత జాతీయ కాంగ్రెసు 66 వ సమావేశం కార్యక్రమం ఈ క్రింది విధంగా వున్నది.

1961 జనవరి 2:—మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెసు అధ్యక్షుడు బొంబాయి విమానంలో భావనగర్‌కు వస్తారు. 3—30 నుంచి 6—30 గంటలవరకు పూరేగింపు.

జనవరి 3 :— ఉదయం 9—30 నుంచి 12—30వరకు,తిరిగి 3—30 నుంచి 6—30 గంటలవరకు ఎ.ఐ.సి.సి. సమావేశం జరుగుతుంది.

జనవరి 4 :— మధ్యాహ్నం 3 నుంచి 7 వరకు ఎ. ఐ. సి. సి. విషయ నిర్ణయ సభల సమావేశం.

జనవరి 5 :— ఉదయం 9 నుంచి 12—30 వరకు, తిరిగి 3 నుంచి 7—00 వరకు విషయ నిర్ణయసభ సమావేశం.

జనవరి 6 :— ఉదయం 9 నుంచి 12 వరకు విషయ నిర్ణయసభ సమావేశం. మధ్యాహ్నం 3—30 నుండి రాత్రి 7—00వరకు కాంగ్రెసు బహిరంగ సమావేశం.

జనవరి 7 :— ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12—30వరకు,తిరిగి మధ్యాహ్నం 3—30 నుంచి రాత్రి 7—00 వరకు కాంగ్రెసు బహిరంగ సమావేశం.

జనవరి 8 :— అవసరమయ్యేపక్షంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు బహిరంగ సమావేశం జరుగుతుంది. సాయంత్రం పంచాయతీ సమ్మేళనం.

ఈ సమావేశం జరిగే ప్రదేశానికి సర్దార్ వల్లభాయిపటేల్ స్మృతిచిహ్నంగా సర్దార్‌నగర్ అనిపేరు పెట్టారు.

ఈ నెల 26 వ తేదీన సర్దార్‌నగర్ ఒక ప్రదర్శనకు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రారంభోత్సవం జరుపుతారు.

కాంగ్రెసు ఏడుట వుంచబడిన తీర్మానాలను పరిశీలించేందుకై సమావేశం ప్రారంభం కావడానికి ముందుగనే వర్కింగు కమిటీ సమావేశాలు జరుగటం యీ ఏడాది ప్రత్యేక విశేషం.

రోడ్ల అభివృద్ధికి కేటాయింపు

శ్రీ సుబ్బరాయన్ అసంతృప్తి

ఇండోర్, డిసెంబరు 17 :— తృతీయ ప్రణాళికా కాలంలో రోడ్ల అభివృద్ధికి కేటాయించిన 250 కోట్ల రూపాయలకంటె ఎక్కువ మొత్తం ఖర్చుచేయగలిగే స్థాయిలో రాష్ట్రాలు బాగుచేయడం సాధ్యపడదని కేంద్ర మంత్రి శ్రీ సుబ్బరాయన్ నిన్నయిక్కడ అన్నారు.

ఢిల్లీ ఇర్విన్ ఆసుపత్రిలో "కుటుంబ నియంత్రణ" కోర్సును పూర్తిచేసిన మహిళాబృందం

ఫిజోతోనే భారత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవాలట

—: x :—

కోహిమాలో నాగ తిరుగుబాటుదార్ల ప్రకటన

కోహిమా, డిసెంబరు 18:— నాగా తిరుగుబాటుదార్ల నాయకుడు శ్రీ ఫిజో, ఆయన క్రిందవున్న నాగా జాతీయమండలి భారత ప్రభుత్వంతో అంగీకరించే ఎలాంటి పరిష్కారమార్గానికైనా నాగజాతి ప్రజలు కట్టుబడి ఉండగలరని నాగా తిరుగుబాటుదార్ల ప్రతినిధులు నిన్న యిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

భారతదేశంలో నాగాజాతికి ప్రత్యేకంగా స్వతంత్ర ప్రభుత్వాన్ని నెలకొల్పే పద్ధతిలో ఈ పరిష్కారమార్గం ఉండాలని వీరు స్పష్టం చేశారు. భారతీయ పత్రికా విలేఖరులు, విదేశ పత్రికా ప్రతినిధులు చాలమంది ఈ సమావేశానికి హాజరయ్యారు.

నాగా తిరుగుబాటుదార్ల నాయకుడు ఫిజో మేనకోడలు భర్త శ్రీ స్మైల్ మరొక తిరుగుబాటు నాయకుడు శ్రీ పెజానిల్లే తమ రహస్య స్థావరంనుండి ఇక్కడకు వచ్చి పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధాన మిచ్చారు. నాగాజాతి ప్రజల తరఫున తాము మాట్లాడుతున్నామని, నాగాజాతి 'ప్రజావాణి'ని తాము ప్రతిబింబిస్తున్నామని సమావేశంలో స్పష్టంచేశారు. కోహిమాలో ఒక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న ఫిజో మరొక మేనకోడలు కుమారి మిస్ బల్జియో వీరి సమాధానాలను ఇంగ్లీషులో అనువదించింది.

గత జూలై నెలలో నాగాజాతి ప్రజాప్రతినిధులతో భారతప్రభుత్వం కుదుర్చుకొన్న ఒప్పందాన్ని గుర్తించడానికి ఫిజో, ఆయన అనుచరులు నిరాకరిస్తున్నారా అని ప్రశ్నించగా, ఫిజో తనకు తోచిన పద్ధతిలో ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి,నాగజాతికిసంపూర్ణస్వాతంత్ర్యం లేని పద్ధతిలో కూడా ఒప్పందం కుదుర్చుకోడానికి ఆయనకు అధికారం కలదని వీరిద్దరు సమాధాన మిచ్చారు.

నాగజాతికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడానికి 1951 లో నాగాజాతి ప్రజలందరు సంతకాలు చేసి ప్రతిజ్ఞ తీసికొన్నారని, ఈ ప్రతిజ్ఞకు భంగకరంగా వారు ఎన్నడూ ప్రవర్తించలేదని వీరన్నారు. భారత సమాఖ్యలో ఒక రాష్ట్రంగా ఉండిపోవడానికి ఎందుకు అంగీకరించలేదని ప్రశ్నించగా, నాగాజాతి ప్రజలు భారతదేశానికి చెందరని, వారి ఆచారాలు, అలవాట్లు భిన్నమైనవని, వీటిని కాపాడుకోవడమే ధర్మమని స్పష్టం చేశారు.

నాగాజాతి ప్రజల సాంప్రదాయాలను ఆచారాలను కాపాడడానికి భారత ప్రభుత్వం గ్యారంటీ యిచ్చిన విషయం వారి దృష్టికి తేగా, మాటగా సమాధానం యివ్వకుండా, సంపూర్ణ స్వాతంత్ర్య సాధనకు నాగాజాతి ప్రజలు ప్రతిజ్ఞ తీసికొన్నారని, ప్రతిజ్ఞాభంగాన్ని తాము చేయమని వారన్నారు. 1946 లో నాగాజాతీయ మండలి వారు భారతదేశంనుండి తమ ప్రాంతాన్ని ప్రత్యేకింపవలసిందని తీర్మానం చేశారని ఫిజో ప్రతినిధులు పేర్కొన్నారు.

తిరుగుబాటుదార్ల చర్యలు

కోహిమా, ఇంఫాల్ ప్రాంతాలలో నాగాజాతి తిరుగుబాటుదార్ల చర్యలు ఉధృతంగా ఉంటున్నాయి. శుక్రవారంనాడు కోహిమాలో పాఠశాల భవనంలో [illegible] పత్రికా విలేఖరులపై కాల్పులు జరిపారు. [illegible] కేంద్రాలపై మెరాకా కాల్పులు సాగించారు.

నాగాజాతి ప్రజాప్రతినిధుల సభ కార్యదర్శి శ్రీ జిలోగ్ మరొక పత్రికా ప్రతినిధులు [illegible] ప్రసంగిస్తూ, నాగాజాతి ప్రజలు భారతదేశంలో ఒక భాగంగా తమ ప్రాంతాన్ని భావిస్తున్నారని స్పష్టం చేశారు. ఫిజో ప్రారంభించిన ఉద్యమంలో తరుణాంజీ యువకులు కొందరు పాల్గొనడం నేరి మోసపోయారని, స్పష్ట పరిచారు.

నాగాజాతి ప్రజాప్రతినిధుల సభలో భారత ప్రభుత్వం గత జూలై నెలలో ఒక అంగీకారానికి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం నాగాజాతి ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచవలసి ఉంటుంది.

కొద్దిరోజులనాడు ట్యూన్‌సాంగు, తదితర ప్రాంతాలలో నాగా విద్రోహులు కాల్పులు సాగించారు. ట్యూన్‌సాంగు వద్ద కాల్పులలో ఒకరు మరణించారు. ఈ కాల్పులలో నాలుమందికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

కోహిమా, ఇంఫాల్ ప్రాంతాల మధ్య ఒక చోట భారత సైనికులపై కాల్పులు సాగించారు. తిరిగి కాల్పులు ప్రారంభించడంతో అడవుల్లోకి పారిపోయారు.

నాగప్రాంతంలో విలేఖరుల పర్యటన

కోహిమా, డిసెంబరు 17:— నాగాప్రాంతం గిరిజనుల స్థితిగతులను పరిశీలించడానికై విదేశ స్వదేశ పత్రికా విలేఖరుల బృందం నిన్న ఖుజామా గ్రామాన్ని చేరుకొన్నది. మిత్రరాజ్య సమితి పనుపున వారు వచ్చారన్న భ్రమతో అంగమిస్ అనే జాతి ఆడవితెగ ప్రజలు, వారికి తమ మొర వినిపించసాగారు. ఇదివరకటి కంటె తమ జీవనస్థితిగతులు యిప్పుడు రెండు మూడేళ్లే కాస్త బాగున్నవని వారు తెల్పారు.

క్యూబా పంచదారపై అమెరికా వేలి

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఉత్తర్వు

వాషింగ్టన్, డిసెంబరు 17:— అమెరికా వచ్చే ఏడు మొదటి మూడు నెలలలో, క్యూబానుంచి పంచదారను కొనుక్కోదని నేడు ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ ఒక డిక్రీ రావించారు. జాతీయ క్షేమ దృష్ట్యా తాను ఈ చర్య గైకొన్నానని, భారీఎత్తున పంచదార సరఫరా చేసికొండుకు క్యూబాపై, అమెరికా ఆధారపడజాలదని, ఐసెన్‌హోవర్ పేర్కొన్నారు.

క్యూబా ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా, అమెరికాపట్ల స్నేహ విరుద్ధమైన విధానాన్ని అనుసరిస్తున్నదని , కమ్యూనిస్టు దేశాలకు తన పంచదార సప్లయిని, క్రమేపీ హెచ్చిస్తూ వున్నదని ఆయన ప్రకటించారు.

మొరాకో రాజు భారత సందర్శన

జనవరి 10 నుంచి పదిరోజులు పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17:— జనవరి 10 వ తేదీనుండి 10 రోజులపాటు భారతదేశంలో పర్యటించడానికై వస్తున్న మొరాకో రాజు భరతపూర్ అడవులలో పెద్దపులిని వేటాడాలని నిశ్చయించుకున్నారు. ఈ వేటకు అవసరమయ్యే భారీ సన్నాహాలను భరతపూర్‌రాజా స్వయంగా పర్యవేక్షిస్తారు.

భరతపూర్ మహారాజా యీవారం యిక్కడ విదేశాంగ వ్యవహారాలమంత్రిత్వశాఖతో సంప్రదింపులు జరిపారు.

జనవరి 17 వ తేదీన మొరాకోరాజు హైదరాబాదుకు విచ్చేస్తారు. ఉస్మానియావిశ్వవిద్యాలయం వారి గౌరవపట్టాన్ని ఆయన స్వీకరిస్తారు. నిజాం ఆయనకు తేనీటివిందు నిస్తారు. గవర్నరు విందు భోజనం ఏర్పాటు చేస్తారు.

మృతకార్మికుల స్మృతిచిహ్నం

సిమ్లా, డిసెంబరు 17 :— ఇక్కడకు నూరుమైళ్ల దూరంలో వున్న ఇండియా టిబెట్ సరిహద్దు చేరువ గ్రామంలో ఇటీవల రోడ్డువేసే టపుడు మరణించినకార్మికుల స్మృత్యర్థం ఒక చిహ్నాన్ని నిర్మించడానికి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించుకొన్నది. ఇంతవరకు రోడ్డునిర్మాణంలో ఒక వంద మంది కార్మికులు తమప్రాణాలను కోల్పోయారు.

విమాన ప్రమాదంలో 50 మంది మృతి

జర్మనీలో దుర్ఘటన

మ్యూనిక్, డిసెంబరు 17 :— అమెరికన్ మిలిటరీ విమానం ఒకటి నేడు మ్యూనిక్‌లో ప్రయాణీకులతో క్రిక్కిరిసియున్న ఒక ట్రాంపై కూలిపడిపోయింది.

వైమానిక సిబ్బందికి ఏడుగురితో సహా, మొత్తం 50 మంది మరణించినట్లు తెలుస్తున్నది. మ్యూనిచ్ నుంచి ఇంగ్లండులోని నార్తాల్ట్ వద్దగల తన స్థావరానికి వెడుతూ, ఈ విమానం సెయింట్‌పాల్ చర్చి శిఖరాగ్రానికి తీకొన్నది. దీని ఫలితంగా చర్చి శిఖరాగ్రభాగం దెబ్బతిని కూలిపోవడానికి సిద్ధంగాఉన్నట్లు పోలీసులు తెలియచేశారు. నేటిరాత్రి 8 గంటలకు ఈ ప్రమాదం జరిగింది.

పాట్నా, డిసెంబరు 17:— బీహార్ లెజిస్లేటివ్ కవున్సిల్, నిన్న భూముల స్వాధీనపు బిల్లును ఆమోదించింది. దీనిని శాసన సభ ఇదివరకే ఆమోదించింది. బిల్లుకు ప్రతిపాదించిన సవరణలన్నీ వోడిపోయి, బిల్లు యధాతధంగా ఆమోదింపబడింది.

నీగ్రో సభ్యునకు మంత్రిపదవి

కెన్నెడీ సూచనకు డాసన్ నిరాకరణ

వాషింగ్టన్, డిసెంబరు 17:— అమెరికా కొత్త ప్రెసిడెంట్ శ్రీ జాన్ కెన్నెడీ తాను నేడు తన మంత్రివర్గంలో పోస్టుమాస్టర్ జనరల్ పదవిని నీగ్రో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ విలియం డాసన్‌కు (వయస్సు 74 సంవత్సరాలు) వాగ్దానం చెయ్యగా ఆయన నిరాకరించారని పేర్కొన్నారు.

అమెరికా చరిత్రలో తొలిసారిగా నీగ్రోమంత్రి నాను అవకాశాన్ని నిరాకరించిన ఈ సభ్యుడు తన 18 సంవత్సరాల అనుభవంతో కాంగ్రెస్ సభ్యుడుగానే వుండగోరుతున్నా నన్నాడని శ్రీ కెన్నెడీ వివరించారు.

మొరదాబాద్ జిల్లాలో ముగ్గురి మరణం

మొరదాబాద్, డిసెంబరు 16:— మొరదాబాద్ జిల్లా చిత్రగ్రామంలో ఈనెల 14 వ తేదీన రెండుపక్షాలవారికి కలిగిన సంఘర్షణవల్ల 3 గురు చనిపోయారు. 4 గురు గాయపడ్డారు. గ్రామంలో ఒక భూమి విషయమై ఈ ఇరువర్గాలవారికి వాదోపవాదాలు కలుగుతున్నాయి.

క్రీడాలోకం:

మధ్యాహ్న సమయానికి ఇండియాచే 44 పరుగులు

—: x :—

మూడవరోజు టెస్టు పోటీ విశేషాలు

కాన్పూర్, డిసెంబర్ 18.— పాకిస్తాన్‌తో ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టుపోటీ మూడవరోజున మధ్యాహ్నసమయానికి భారతీయ ఆటగాండ్రు ఒక వికెట్టు నష్టపోకుండా 44 పరుగులుమాత్రమే చేయగలిగారు.

మొత్తంమీద భారతీయుల బ్యాటింగు ఏమీ బాగా లేదనే చెప్పాలి. రెండు గంటలపాటు ఎంతో కష్టపడినప్పటికి 34 పరుగులు మాత్రం సాధించగలిగారు.

నిన్నటిరోజున 335 పరుగులుచేసి, పాకిస్తాన్ జట్టు అవుట్ అయింది. ఆ తరువాత కాంట్రాక్టర్, జయసింహ, యిరువురు బ్యాటింగు ప్రారంభించారు. నేడుకూడా వీ రిద్దరూ బ్యాటింగు ప్రారంభించి, రెండు గంటలలోనూ 34 పరుగులు చేయగలిగారు. మొదటి గంటలో 22 పరుగులు చేశారు.

కంట్రాక్టర్ మధ్యాహ్నం వరకు మొత్తం 24 పరుగులు చేశాడు.

టీ స్కోర్

తేనీటి విరామ సమయానికి ఇండియా జట్టు రెండు వికెట్ల నష్టానికి 124 పరుగులు చేసింది.

ఉత్తర మండలం రంజీ పోటీలు

న్యూఢిల్లీ, డిసెంబర్18— ఉత్తర మండల రంజీ క్రికెట్ పోటీలలో నేటి మధ్యాహ్న సమయానికి సర్వీసెస్ జట్టు ఒక వికెట్ నష్టానికి 33 పరుగులు మాత్రం చేసింది.

అంతకు ముందు ఉత్తర పంజాబు ఆటగాండ్రు 311 పరుగులు చేసి మొదటి యిన్నింగ్సు డిక్లేర్ చేశారు.

ఒరిస్సాపై బెంగాల్ ఇన్నింగ్సు విజయం

కలకత్తా, డిసెంబరు 18 — రంజీ క్రికెట్ పోటీలలో ఒరిస్సా జట్టుపై బెంగాలు జట్టు యిన్నింగ్సు ఏనిమిది పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండు జట్ల మధ్య క్రికెట్‌పోటీ ప్రారంభమయి మూడురోజులైంది.

రాజమండ్రి హిందూ సమాజం పోటీలు

రాజమండ్రి, డిసెంబరు 18.— హిందూ సమాజం ఒలింపిక్ ఛాంపియన్‌షిప్పు టోర్నమెంటు పోటీలు నేటినుండి ప్రారంభమయ్యాయి. టెన్నిస్ సింగిల్సు, టెన్నిస్ డబుల్సు బలియర్డ్సు స్నూకర్ పోటీలు జరుగుతాయి.

విజయవాడ, గుంతకల్లు, విజయనగరం, నరసాపురం, సామర్లకోట, కాకినాడ, అమలాపురం, విశాఖపట్నం, మద్రాసు, ఏలూరు, గుంటూరు నగరాలకు చెందిన ఆటగాండ్రు ఈ టోర్నమెంటులో పాల్గొంటున్నారు.

ఆహ్వానము

అఖిలభారత కాఫీబోర్డు అధ్యక్షులు శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు విజయవాడకు విచ్చేయు సందర్భమున ఆంధ్రప్రదేశ్ కాఫీ వర్తకుల అసోసియేషన్‌వారు ది 20-12-60 తేదీన సాయంత్రం 4-30 గంటలకు ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సు భవనంలో సన్మానసభ ఏర్పాటు చేసిరి. వ్యవధి లేనందున కాఫీ వ్యాపారస్తులంతా ఇదే ఆహ్వానముగా స్వీకరించి ఆ సమావేశంలో పాల్గొన గోరుచున్నాము.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు

టెండరు నోటీసు

1—1—61 నుండి [illegible] స్టోర్ సామగ్రి హాండిల్ చేసే [illegible] టెండర్లు విజయవాడ, సూపరింటెండింగు ఇంజనీరు, ఆపరేషన్‌వారిచే 29—12—60 సాయంత్రం వరకు పుచ్చుకొనబడును. కుడుపుల వివరాలు సూపర్‌స్క్రైబ్ చేయవలెను.

టెండర్లు విజయవాడ 2, సూపరింటెండింగు ఇంజనీరు, ఆపరేషన్ వారిచే 19—12—60 లు 3—10గం. లకు తెరవబడును. టెండర్లు దాఖలు లేదా అధికారులందరికి టెండర్ల వివరములు తెలియవలెను.

టెండరు ఫారములు 20—12—60 సా. 5 గం. వరకు విజయవాడ—2, సూపరింటెండింగు ఇంజనీరు, ఆపరేషను ఆఫీసునుంచి పొందవచ్చును. అందునకుగాను, అమ్మకంపన్నుతో సహా రు 2. 04 (రెండు రూపాయిల నాలుగు నయాపైసలు) క్రెడిట్‌తో "డిపాజిట్లు—లోకల్ ఫండ్సు— ఇతర ఫండ్సు— స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు— డిపాజిట్స్—111. ఇతర రెమిటెన్సులు— సూపరింటెండింగ్ ఇంజనీరు ఆపరేషను, విజయవాడ—2 ఖాతాలో జమలు" అకౌంట్ హెడ్‌క్రింద జమకట్టి వివరం చలాను ఆధారాన్ని తో జతపరిచి పంపవలెను.

టెండర్లు టెలిగ్రాఫ్ ఫారాలలో పంపిన టెండర్లు నిరాకరించబడును.

ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని ఏదేని కారణములు తెలుపకుండానే నిరాకరించుటకు, విజయవాడ ఆపరేషన్, సూపరింటెండింగు ఇంజనీరు గారికి హక్కు కలదు.

(సం) సి. ఎస్. అవధాని.
సూపరింటెండింగు ఇంజనీరు.







సూపర్-మిండిఫ్

పశు పోషణకు పరిపూర్ణమైన ఖనిజాహారము.

ఇండియాలో గ్లాక్సో కంపెనీ వారిచే తయారు చేయబడి.

కోళ్ళ పెంపకమునకు మిండిఫ్ మినరల్ పౌడరు ఉపయోగపడునని మాడ జ్ఞాపకముంచుకోండి.

తాడేపల్లిగూడెం మునిసిపాలిటి

టెండరు నోటీసు

[illegible] 26—12—60 సా. 4 గం. ల [illegible] కోరబడుచున్నవి. [illegible] ఒక్కొక్కదానికి రు. 1/— [illegible]

వరుస నెం.	పని పేరు	అంచనా మొత్తం రు.	డిపాజిటు రు.
1.	[illegible] బ్లాక్ టాపింగు	16,000—	800—
2.	[illegible] 226 [illegible] బ్లాక్ టాపింగు.	6100—	305—
3.	రైల్వే ఫీడర్ రోడ్డు [illegible] రోడ్డు బ్లాక్ టాపింగు.	7000—	350—
4.	[illegible]	4000—	200—
5.	కోడేరు, పల్లకెర్ల రోడ్డు [illegible]	950—	48—
6.	రైల్వే [illegible] కోడేరు పల్లకెర్ల రోడ్డు [illegible]	1050—	53—

కమీషనరు.



ఉదయానందం...

క్యాడ్‌బరీ'స్

డ్రింకింగ్ చాక్‌లెట్

ఉదయంగాని, సాయంకాలంగాని, రోజూ రుచికరమైన క్యాడ్‌బరీస్ "డ్రింకింగ్ చాక్‌లెట్" త్రాగండి. తయారు చేయుట సులభం.. త్వరితంగా శక్తినిచ్చును.

క్యాడ్‌బరీస్ అంటే శ్రేష్ఠమైనది



దీనిని తయారుచేయు విధం :
2 టీ చెంచాల నిండుగా చాక్‌లెట్ పొడిని ఒక కప్పు వేడి పాలలో (లేక పాలు నీళ్లు కలిపినదానిలో) వేసి కలపండి.
క్యాడ్‌బరీస్ డ్రింకింగ్ చాక్‌లెట్ పెద్దలకు మరియు పిల్లలకు కూడా!

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార విక్రయకర్తల ద్వారా		పోస్టు ద్వారా రు. వ
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

— ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808404

ANDHRA PRABHA, VIJAYAWADA.

పదిలక్షల ఏళ్లనాటి ఏనుగు

మాస్కో, డిసెంబర్ 18:– ఉత్తర కాకసస్‌లోని స్టావ్రోపోల్ సమీపంలో ఒక ఇసుకదిబ్బ క్రింద పదిలక్షల సంవత్సరాలనాటి ఏనుగు అస్థిపంజరం ఒకటి దొరికింది. ఈజాతి ఏనుగులు యిప్పుడు అస్తిత్వంలో లేవు. ఆ అస్థిపంజరం స్థానిక మ్యూజియంలో ఉంచబడింది. ఇంతవరకు ప్రపంచం మొత్తంమీద యిలాంటి అస్థిపంజరాలు మూడే దొరికాయి. అవి సోవియట్ మ్యూజియంలలో ఉన్నాయి. మరొకటి ప్యారిస్ మ్యూజియంలో ఉన్నది.

సంపుటి: 25 సంచిక: 350 ★ విజయవాడ 20-12-1960 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"మంత్రివర్గాన్ని పడగొట్టే ప్రయత్నాలు రాష్ట్రం ప్రతిష్ఠకే భంగకరం"

ఆగిరిపల్లి రైతు మహాసభలో ప్రసంగిస్తూ పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి హెచ్చరిక

—:x:—

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఈ విషయాన్ని శ్రద్ధగా పరిశీలించగలదని విశ్వసిస్తున్నానని వివరణ

—:x:—

బుడమేరు రిజర్వాయరుపథకాన్ని ప్రభుత్వం తప్పక అమలు జరపగలదని ప్రకటన

ఆగిరిపల్లి, డిసెంబర్ 19—

"శ్రీ సంజీవయ్య నాయకత్వంక్రింద పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదరికాన్ని రూపుమాపడానికి, వెనుకబడినప్రాంతాలన్నింటిని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నది. ఆయన బీద కుటుంబంలోనించి వచ్చినవారు. అనేక మంత్రి పదవులలో పనిచేసి అనుభవం సంపాదించినవారు. వినయ సంపదగలవారు. సహృదయుడు. మహావ్యక్తి. ఆయన ప్రభుత్వాన్ని పడగొట్టాలని జరుగుతున్న కుట్రలు మంచివికావు" అని పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు నేడిక్కడ జరిగిన నూజివీడు తాలూకా చిన్న నీటివనరుల రైతుల మహాసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా వివరించారు:

"ఈ కుట్రలువిషయం నేను దాదాపుగా పదిహేడు రోజుల నుంచి పత్రికలలో చదువుతూనే వున్నారు. ఆవిర్భావ ప్రతిష్ఠకు భంగం, కాంగ్రెసు సంస్థకు అపకీర్తి తెచ్చిపెట్టేవి. అధిష్ఠానవర్గం కూడా ఈ విషయం శ్రద్ధతో పరిశీలించగలదని నేను ఆశిస్తున్నాను. నాకు ఆవిషయంలో గాఢ నమ్మకం వున్నది."

ఈ సభలో పదివేలమంది పాల్గొన్నారు. ఈ పూరంతా తోరణాలతో అలంకరించారు. ఈ సభకు శాసన సభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

అంతకుముందు మంత్రిగార్ని, ఇతరకాంగ్రెస్ నాయకులను, పురజనులు ఘనంగా పూరేగించారు. మంత్రిగారితోబాటు శాసనసభ్యులు శ్రీయుతులు పేట బాపయ్య, మరుపిళ్ల చిట్టి, నంబూరి శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యులు శ్రీ గుత్తా రాజారావు, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య, పబ్లిక్‌వర్క్సు సూపరింటెండెంటింగ్ ఇంజనీరు శ్రీ సి. కృష్ణారెడ్డి, విద్యుచ్ఛక్తిశాఖ సూపరింటెండెంటింగ్ ఇంజనీరు శ్రీ సి. అవధాని, హైవేసుశాఖ సూపరింటెండెంటింగ్ ఇంజనీరు శ్రీ ఎస్. శేషగిరిరావు ఇతర అధికార్లు అనధికార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీమతి వి. శోభనాద్రమ్మ పాడిన వందేమాతర గీతంతో సభాకార్యక్రమం ప్రారంభమైంది.

మంత్రిగార్కి పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ మాదల వెంకటేశ్వరరావు సన్మాన పత్రం సమర్పించారు. మండల కాంగ్రెసు సంఘం, బొద్దనపల్లి, తోటపల్లి, సగ్గూరు, పోతవరప్పాడు, నర్సింగుపాలెం, నూజివీడు తాలూకా రైతు సంఘం, ముసునూరు బ్లాక్ పంచాయితీ అధ్యక్షులు, ఇంకా అనేకమంది స్వాగత పత్రాలు, వినతి పత్రాలు సమర్పించారు. వీరు ముఖ్యంగా చిన్ననీటి వనర్లు, ద్యుచ్ఛక్తి, రోడ్లు, గురించిన విషయాలను ఆ విజ్ఞప్తులలో పేర్కొన్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం ప్రసంగిస్తూ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు త్యాగనిరతిని కొనియాడారు. స్థానిక ప్రజల కోర్కెలను తెలియపరచవలసిందిగా కోరారు.

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ ఫతేసింగ్ ఆరోగ్య పరిస్థితి

యథా[illegible]కారంగానే ఉన్నదని [illegible] ప్రకటన

అమృతసర్, డిసెంబరు 19—

[illegible]లాల్ చోప్రా, మరి ఆయు[illegible] నేడు నిరాహారదీక్ష కొనసాగి[illegible] నాయకుడు శ్రీ ఫతేసింగ్ ఆరో[illegible]. ఆయన మానసికంగాను, [illegible] స్వస్థతగా ఉన్నట్లు వారు తెలి[illegible]

కాంగ్రెసు అధ్యక్షుని [illegible]బెంగుళూరు పయనం

మద్రాసు, డిసెంబరు 19—

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, [illegible] ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్, [illegible] మంత్రి శ్రీ ఎం. భక్త[illegible] మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం [illegible] ఉదయం బెంగుళూరు వెళ్లారు. [illegible] కవన్‌కోట వెళ్లి అక్కడ [illegible] చూస్తారు.



గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థానకవి 'కవిసార్వభౌమ' శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారిని కలుసుకొని, ఆయనను కుశలమడిగి తెలుసుకొంటున్న దృశ్యం

బెరుబారి ప్రజలకు పునరావాస సౌకర్యం

—:x:—

ప్రభుత్వం విధిగా కలిగించితీరుతుందని లోక్‌సభలో ప్రధాని నెహ్రూ వాగ్దానం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 19—

యావత్తు దేశ శ్రేయస్సు దృష్ట్యా నెహ్రూ–నూన్ ఒడంబడిక సర్వ విధాలా సముచితమైనదని, ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో ఈ ఒడంబడిక అమలుకు అవకాశం కలిగించే స్వాధీన ప్రాంతాల విలీనీకరణ బిల్లును, రాజ్యాంగ చట్టం (తొమ్మిదవ) సవరణ బిల్లును చర్చకు ప్రవేశ పెడుతూ సమర్థించారు.

నెహ్రూ — నూన్ ఒడంబడికతో ఇండియా పాకిస్తాన్‌లు విభజింపబడిన నాటినుంచి ఉభయ దేశాలకు మధ్య కొనసాగుతున్న సరిహద్దు వివాదాలన్నీ పరిసమాప్తమైనట్లేనని, బెరుబారీని పాకిస్తాన్‌కు బదిలీ చేయడానికి ప్రభుత్వం అంగీకరించడం అప్పటి పరిస్థితులనుబట్టి సముచితమైన నిర్ణయమేనని ప్రధాని వివరించారు.

బెరుబారీని పాకిస్తాన్‌తో చేర్చడంవల్ల, ఆ ప్రాంతం నుంచి తరలివచ్చే ప్రజలకు భారత ప్రభుత్వం సర్వవిధాలైన పునరావాస సౌకర్యాలను కలిగించగలదని శ్రీ నెహ్రూ హామీ నిచ్చారు.

సభ్యులు ఈ బిల్లును చర్చించేటప్పుడు ఇటు నుంచి అటు ఎంతో కొంత ప్రాంతం పోతున్నదనే దృక్పథాన్ని విడనాడాలని ప్రధాని నెహ్రూ, విజ్ఞప్తి చేశారు. సరిహద్దు ప్రాంతంలో శాంతిని సాధించడానికి రూపొందించుకొన్న ఒడంబడికగా విశాలమైన దృష్టితో ఇండియా — పాకిస్తాన్‌ల ఒప్పందాన్ని అర్థం చేసుకొని చర్చకు ఉపక్రమించవలసినదిగా ఆయన, సభ్యులను అభ్యర్థించారు.

ప్రధాని పరువు ప్రతిష్ఠలకు ఏదో భంగం వస్తుందని కాక, అసలు ఈ బిల్లులవల్ల మన దేశానికి, బెంగాల్ ప్రజలకు మంచి కూరుతుందా లేదా అనే దృష్టితో, సభ్యులు, వీటిని పరిశీలించాలని ప్రధాని నెహ్రూ కోరారు.

భారతదేశానికి అయిష్టమైనవి అప్రియమైనవి కొన్ని అంశాలు వున్నప్పటికీ, మొత్తం మీద నెహ్రూ—నూన్ ఒడంబడిక ఆమోద యోగ్యంగా వున్నదని, శ్రీ నెహ్రూ అన్నారు.

ఒడంబడికలోని కొన్ని అంశాలను ఆమోదించడానికి, మరికొన్ని అంశాలను ఆమోదించకపోవడానికి అవకాశంలేదని, ఒప్పందాన్ని పూర్తిగా అంగీకరించడంకాని లేదా పరిత్యజించడంకాని, అవకాశం కలదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. కొన్నిట పుచ్చుకోవడం, కొన్నిట ఇవ్వడం ఈ ఒడంబడిక సారాంశమని, కనుక ప్రభుత్వం ఈ ప్రశ్నను పదేపదే తరచి చూచి చివరకు ఇది వాంఛనీయమైనదిగా భావించినదని ఆయన వివరించారు. భారతదేశం దృష్ట్యా మాత్రమేకాక, సరిహద్దుల తగువులకు స్వస్తి చెప్పే దృష్ట్యా మాత్రమేకాక, పశ్చిమ బెంగాల్ ప్రజల ప్రభుత్వ శ్రేయస్సు దృష్ట్యా ఈ ఒడంబడిక అవశ్యం

నేపాల్ కమ్యూనిస్టు అగ్రనాయకులు

అజ్ఞాతవాసంలోకి వెళ్ళినట్టు వార్త

ఖాట్మాండు, డిసెంబర్ 19—

నేపాల్‌లో దేశవ్యాప్తంగా జరుగుతున్న అరెస్టుల బారినుండి తప్పించుకోడానికి దేశంలోని కమ్యూనిస్టు అగ్రనాయకులు అందరూ అజ్ఞాతవాసంలోకి వెళ్లినట్టు తెలియవస్తున్నది. యీరోజు కోయిరాలా మంత్రివర్గంలోని ఇద్దరు ముగ్గురు మంత్రులను పోలీసులు అరెస్టు చేశారు.

నేపాల్ మాజీ విదేశాంగ మంత్రి శ్రీ రిగ్మీ అరెస్టు

—:x:—

శ్రీ కోయిరాలా ప్రభృతుల విచారణకై ప్రత్యేక ట్రిబ్యునల్ నియామకం సంభవమట

ఖాట్మండూ, డిసెంబర్ 19—

రాజు బర్తరఫ్ చేసిన కొయిరాల మంత్రివర్గంలోని మాజీ విదేశాంగమంత్రి శ్రీ డి. ఆర్. రిగ్మీని, మరికొందరిని నిన్న నేపాల్ పోలీసు అధికారులు డిటెయిన్ చేశారు. నేపాల్‌లో, రాజకీయనాయకుల అరెస్టులు, గృహాల సోదాలు ఇంకా జరుగుతూనే వున్నాయి.

శ్రీ కొయిరాల ప్రభృతులను విచారణ చేయడానికై రాజు మహేంద్ర, ఒక ప్రత్యేక ట్రిబ్యునల్‌ను నియమించే అవకాశం కలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నిన్న జరిగిన ఇండ్ల సోదాలలో, ఆశ్చర్యకర మైన కొన్ని పత్రాలు వస్తువులు పోలీసులకు దొరికినవని చెప్పబడుతున్నది. నేపాల్ కాంగ్రెసుకు చెందిన ఇతర నాయకులను కూడా అరెస్టు చేయడంవల్ల, ఒక్క విషయం ద్యోతకమవుతున్నది. దేశాన్ని రాజకీయంగా పూర్తిగ క్షాళితం చేయాలనే తలంపు, రాజామహేంద్రకు కలదని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ నాయకుల అరెస్టులవల్ల ఏర్పడిన శూన్య వాతావరణాన్ని రాజకీయేతర, పార్టీయేతర శక్తులతో నింపి ప్రజాస్వామ్యాన్ని నడిపించడానికి ప్రయత్నాలు కొనసాగగలవని అభిజ్ఞులు పూహిస్తున్నారు.

మాజీ ప్రధాని శ్రీ కొయిరాలాను, ఆయన అనుచరులను సాధారణ కోర్టులలో విచారణ చేయరని, రూఢిగా తెలియవస్తున్నది. రాజ్యాంగ చట్టానికి విరుద్ధంగా అవాంఛనీయ రాజకీయ ప్రయోజనాలను సాధించడానికి ప్రయత్నించారని, శ్రీ కొయిరాలపై, నేరం ఆరోపించబడగలదని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవస్తున్నది. అంతేకాక నేపాల్ రాజు మహేంద్ర జీవితానికి ప్రమాదం తెచ్చిపెట్టగల పరిస్థితులు కల్పించారని, [illegible]

కొయిరాల ప్రభుత్వ బర్తరఫ్ అనంతరం, ఖాట్మండులో రకరకాల వదంతులు వ్యాప్తి చెందుతున్నాయి. ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాజు రాజ్యాధికారాన్ని స్వీకరించడానికి ప్రధానకారణమేమిటి? ఇంతమందిని హఠాత్తుగా అరెస్టు చేయడానికి హేతువు ఏమిటి? అనే ప్రశ్నలు [illegible] ప్రజలలో ఉత్పన్నమవుతున్నాయి.

[illegible]

బాబూజీ



"నేనే నిన్ను తాత్కాలికంగా పనిలోకి తీసుకుంటాను—మీ యూనియన్‌తో తర్వాత నేనే రాజీ చేసుకుంటా—ముందు దరఖాస్తు వ్రాసియ్యి"

'స్వదేశ, విదేశ సంస్థలమధ్య ప్రభుత్వం ఎట్టి విచక్షణ చూపదు'

—:x:—

కలకత్తాలో వాణిజ్య పరిశ్రమ మండలుల సంఘ వార్షిక సమావేశంలో శ్రీ మొరార్జీ స్పష్టీకరణ

కలకత్తా, డిసెంబర్ 19:—

భారతీయ సంస్థలకు విదేశ సంస్థలకు మధ్య విచక్షణ చూపాలని భారత ప్రభుత్వం కోరటం లేదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ వాణిజ్యపరిశ్రమల మండలుల సంఘం వార్షిక సమావేశంలో స్పష్టీకరించారు.

అయితే భారతదేశంలోని విదేశసంస్థలు జాతీయ దృక్పథం అలవరచుకొనటం మంచిదని ఆయన సూచించారు.

భారతదేశంలో పెట్టుబడి పెట్టటానికి విదేశాలలో చాల ఆసక్తి కనపడుతున్నదని, ఈ దేశంలో పెట్టుబడి పెట్టే విదేశీ పెట్టుబడిదారులతో భారతీయ వ్యాపారాలు సహకరించి ఇద్దరికి లాభం కలిగే విధంగా వ్యవహరిస్తుండటం సంతోషకరమైన విషయమని ఆర్థికమంత్రి మెచ్చుకొన్నారు.

మండలి అధ్యక్షుని ప్రసంగాన్ని ప్రస్తావించి భారతదేశంలో పన్నులభారం అధికమని తాను విశ్వసించజాలనని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

పెట్టుబడిని ప్రోత్సహించటంకోసం పెట్టుబడి పెట్టేవారికి ఎన్నో కన్‌సెషన్‌లు ఇయ్యబడుతున్నవని పన్నులు భారతదేశంలో కంటె తక్కువగా ఉన్న దేశాలు కొన్ని ఉంటే ఉండవచ్చుననీ, పన్నుల విషయంలో ఇతరులతో పోటీపడటం మనకు శ్రేయోదాయకము కాదనీ, సాధ్యంకూడ కాదనీ ఆయన అన్నారు. ఒకదేశపు పన్నుల విధానం అనేక విషయాలమీద ఆధారపడి ఉంటుందని ఈ సందర్భంలో ఆర్థిక మంత్రి చెప్పారు.

మన పన్నుల విధానం కఠినమైనది కాదనటానికి విదేశీ పెట్టుబడి నానాటికీ అధికంగా దేశంలోకి వస్తుండటమే నిదర్శనమని, ఏదో ఒక ప్రత్యేకమైన పన్నును విమర్శించటానికి ఆస్కారం ఉంటే ఉండవచ్చునని కూడ ఆయన చెప్పారు.

ఇంతువరకు భారతదేశంలోని పెద్ద పెద్ద విదేశీ సంస్థలన్నింటి ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయన సాధ్యమైనన్ని తక్కువ నిబంధనలతో విదేశీసహాయం భారత దేశానికి కావాలనీ, దేశంలోని సంస్థలు తమకు కావలసిన విదేశీ మారక ద్రవ్యాన్ని తామే సంపాదించుకొనాలనీ విజ్ఞప్తి చేశారు.

తృతీయ ప్రణాళికకు విదేశీ సహాయం సంతృప్తికరంగా ఉన్నదని కూడ ఆయన అన్నారు. నాటా వారుల లాభాలకు, డివిడెండ్లకు మధ్య అంతరాన్ని గమనించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికాబద్ధమైన దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ప్రైవేటురంగం నిర్వహిస్తున్న పాత్ర నానాటికీ అధికంగా గుర్తింపబడుతున్నదని ఆయన ప్రశంసించారు.

విదేశాల ఆర్థికసహాయం ఆ దేశాల వస్తువులు దిగుమతి చేసుకోవడానికి కాక ఇతర [illegible] ఉపయోగించుకొనే[illegible] [illegible] శ్రీ దేశాయ్ విజ్ఞప్తి చేశారు.

విదేశాల ఆర్థిక[illegible] [illegible]

లావోస్‌లోని అంతర్జాతీయ సంఘం

ప్రభుత్వంఅనుపడి తేవ్యవహరింపజాలదని శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 19:—

లావోస్ ప్రభుత్వం అవరోధాలు కల్పిస్తే అక్కడ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం పని చెయ్య జాలదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడులోక్‌సభలో శ్రీ వి.సి. శుక్లా అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

కొంతకాలంగా లావోస్‌లో విదేశాల జోక్యం కొనసాగుతూ వుందనడానికి సందేహం లేదని, అక్కడ ప్రస్తుతం ఏ ప్రభుత్వం అధికారానవున్నదో, ఏ ప్రభుత్వం అక్కడ ఎంతకాలం అధికారాన వుంటుందో తెలియని అగమ్య పరిస్థితి ఏర్పడివున్నదనీ, లావోస్ప్రభుత్వం అనుమతిస్తే నేగాని పర్యవేక్షక సంఘం సమావేశానికి అవకాశం లేదని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

టానికి వీలుంటే దేశంలో పరిశ్రమలు సమతూకంతో అభివృద్ధి చెందగలవని కూడ ఆయన వివరించారు.

దేశ ఆర్థికాభివృద్ధికి ప్రైవేటురంగం చేస్తున్న కృషిని, ముఖ్యంగా విదేశీ సంస్థల కృషిని శ్రీ మొరార్జీ దేశాయ్ అభినందించారు.

తిరుగుబాటులో నలుగురు ఇథియోపియన్ మంత్రుల మృతి

—:x:—

శాసనసభ్యులతోపాటు పెక్కుమంది ఉపమంత్రుల, ప్రభుత్వాధికారుల మరణం

లండన్, డిసెంబరు 19:—

చక్రవర్తి సెలాసీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇటీవల అడిస్ అబాబాలో చెలరేగిన తిరుగుబాటులో నలుగురు ఇథియోపియన్ మంత్రులు చంపివేయ బడినట్లు, మరొక మంత్రి తీవ్రంగా గాయపడినట్లు ఇక్కడి దౌత్య వర్గాలద్వారా నేడు తెలియవచ్చినది.

[illegible] మంత్రులు కనిపించడంలేదు. వారి జాడ [illegible] ఇంతవరకు తెలియదు.

చంపివేయబడిన మంత్రులు పేర్లు, ఇవి: రాస్ అబీబే అర్గాయె, రక్షణమంత్రి, ఆటో [illegible], వాణిజ్య మంత్రి, ఆటో [illegible], [illegible]మంత్రి.

వీరుగాక తిరుగుబాటులో చంపివేయబడిన వారిలో [illegible] కూడా ఉన్నారు.

[illegible]

ఆత్మ హత్యలు

[illegible]

ప్రక్రవర్తికి వ్యతిరేకంగా తిరుగుబాటు [illegible]

[illegible] జారీచేశారట. [illegible] విచారణ జరుపుతారు.

[illegible]

ఒంగోలులో కండ్ల ఆసుపత్రికి ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

ఒంగోలు, డిసెంబర్ 19—

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేటి ఉదయం యిక్కడ కండ్ల ఆస్పత్రికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలోనే దేవాదాయ మంత్రి శ్రీ కె. చంద్రమౌళి నేత్ర చికిత్సా శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు.

పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ వరదనారాయణ పౌర సన్మాన పత్రాన్ని మంత్రులిరువురికీ సమర్పించారు. వర్తక సంఘంవారు, కిరాణా వర్తకులు, ఆయుర్వేద మండలివారు కూడా వారికి సన్మాన పత్రాలను సమర్పించారు. నేత్రచికిత్సా శిబిరం కమిటీ తరఫున శ్రీ డి. గోపాలశాస్త్రి, శ్రీ [illegible] సమర్పించారు. శ్రీ [illegible] సమర్పించారు.

[illegible] శ్రీ కె. చంద్రమౌళి [illegible] 36 లక్షల రూపాయ[illegible]

[illegible]

వయ్యనూ, ఆయన మంత్రివర్గాన్ని సమర్థించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ, ఒంగోలు నీటి పథకానికి అత్యధిక ప్రాధాన్యం యివ్వబడిందనీ, 36 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందనీ తెలియజేశారు. పట్టణ పారిశుధ్యాన్ని కాపాడడం పురపాలక సంఘాధ్యక్షుడు, సభ్యుల విధి అని ఆయన అన్నారు.

కొత్తగూడెంలోనూ, విశాఖపట్టణంలోనూ ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించడానికి కృషి జరుగుతున్నదని, హైదరాబాద్‌లో 50 కోట్ల రూపాయలఖర్చుతో ఒక సెంట్రల్ ఫ్యాక్టరీ, 10 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక [illegible] ఫ్యాక్టరీ స్థాపింపబడతాయని [illegible] తెలియజేశారు. [illegible] కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక [illegible] స్థాపించబడుతుందని ఆయన తెలియజేశారు.

నేత్ర చికిత్సా శిబిరం ఆధ్వర్యం[illegible] డాక్టర్ శివారెడ్డి ప్రసంగించారు. శ్రీ సంజీవయ్య [illegible] శ్రీ సంజీవసుబ్బారావు, ఎం.ఎల్.సి., కూడా ప్రసంగించారు.

తాజా వార్తలు

[3 వ పేజీలో]

నెహ్రూ ఇలాగ స్పష్టీకరించారు: "ఒక వ్యక్తి, ప్రధానమంత్రిత్వం వంటి ఉన్నత పదవిని పొంది, తత్స్థానంలో, దేశానికి ప్రాతినిధ్యంవహిస్తూ, ప్రవర్తిస్తున్నప్పుడు, కొంత ప్రతిష్ఠ, తప్పక ఆపాదించబడుతుంది. అయితే ఈ ప్రతిష్ఠ, పదవికి సంక్రమించినదేతప్ప వ్యక్తికి మాత్రం కాదు. కనుక, ప్రధానమంత్రిగా వుంటున్న ఒక వ్యక్తికి సంక్రమించిన గౌరవ ప్రతిష్ఠలు దేశ క్షేమానికి అతీతంగా వుంటాయనే సిద్ధాంతం పూర్తిగా తప్పు. ఈ బిల్లులు, దేశానికి బెంగాల్‌కు శ్రేయోదాయకమైనవా, కావా అనే ప్రశ్నను విశదమర్శి కేవలం విషయపరంగా మాత్రమే ఈ సభ చర్చిస్తుంది. కేవలం బిల్లుల బాగోగులను పురస్కరించుకొని జరిగే చర్చమాత్రమే వాస్తవికమైన పరీక్షగా వుంటుంది. ఇవాళ ప్రధాన మంత్రిగా ఒకరు వుంటారు, రేపు ఇంకొకరు వుంటారు. పార్లమెంటు సభ్యులుగా మనం, లేదా ప్రభుత్వం, భారతదేశ శ్రేయస్సుకు భంగం కలిగించే ఏపని చేయడానికి తలపెట్టినా, అప్పుడు ప్రభుత్వం తన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చజాలని అసమర్థత కలిగిన ప్రభుత్వంగా తయారవుతుంది. ఈ దృష్టితోనే, మనం ఈ విషయాన్ని పరిశీలించడానికి ఉపక్రమించుదాము. ప్రధానమంత్రిని, ఆయన వ్యక్తిగత గౌరవ ప్రసక్తినివిస్మరించిఈసమస్యను చర్చించుదాము."

ప్రధాని నెహ్రూ ప్రసంగానంతరం, కమ్యూనిస్టు నాయకుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, చర్చను ఉపక్రమిస్తూ, బెరుబారి విషయమై ఇండియా పాకిస్థాన్ ప్రధానుల కుదుర్చుకొన్న ఒడంబడిక న్యాయశాస్త్రరీత్యా, రాజకీయంగా, నైతికంగా, ఇంకేవిధంగా చూచినప్పటికీ, పశ్చిమ బెంగాల్ ప్రజలకు ఆమోదకరం కాజాలదని, ఇది రాజకీయ మర్యాదకు విరుద్ధంగా వున్నదని విమర్శించారు.

బెరుబారిని పాకిస్తాన్‌కుబదిలీచేసే విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని ప్రధాని సమర్థించారు. బెరుబారిని పాకిస్తాన్‌కు బదిలీ చేయడాన్ని దేశానికి సంబంధించిన ఒక భూభాగాన్ని బదిలీచేయడమేనని సుప్రీంకోర్టు చేసిన చిత్రణ న్యాయసమ్మతమైనదేనని శ్రీ నెహ్రూ అన్నారు. భారతదేశం, ఇండియన్ యూనియన్‌గా, పాకి

(మిగతా 3 వ పేజీలో)

దాశరథి
రచించిన "మారువేషం" కథ
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
సంక్రాంతి సంచికలో
చదవండి.

పాన్ శెక్ కిల్లీలకు
రూచి
తియ్యగల సుగంధ ద్రవ్య సముదాయము.
ప్రతి కిల్లీ షాపులో దొరకును.
వాసా-కాస్మటిక్సు, విజయవాడ—2.

నాణ్యతకు
ప్రెషస్



ప్రెషస్ ఇండస్ట్రీస్
40 ... రోడ్డు, ..., బొంబాయి—57

పశువుల వేలము నోటీసు

నెల్లూరు జిల్లా చింతలదీవి గవర్నమెంటు పశువుల క్షేత్రము శాఖలకు ఒంగోలు జాతికి చెందిన 24 ఆవులు, ఒక చిన్నకోడె, 5 దూడలు పెరిగి వున్నవిన్ని మూడు పందులున్ను, ది 25—12—60 తేదీన పగలు 11గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు కావలి పశువుల ఆస్పత్రి వద్ద వేలము వేయబడును. పాటపాడువారు ధరావత్తు రు 50— (యాభై) రొక్కం ధరావత్తు చెల్లించి పాట ఆరంభం... పాట ముగిసిన వెంటనే పాట ఖాయమైనవారు పాట మొత్తము సొమ్ము చెల్లించి పశువులను తోలుకొనిపోవలెను. యితర వివరములు సూపరింటెండెంటుగార్కి వ్రాసిగాని వేలము కాలముందు అడిగిగాని పొందగలరు.

సూపరింటెండెంటు,
ప్రభుత్వ పశువుల ఫారము,
చింతలదీవి పోస్టు, కావలి తాలూకా.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, ఆంధ్రప్రభ వారపత్రిక, స్క్రీన్ తదితర పత్రికలను తమ బాధ్యతమీద దిగువ చోట్ల అమ్మడానికి పెద్దమనుగల ఏజంట్లు కావలెను.

ఏక్కవోలు	తూ. గో జిల్లా
చెల్లూరు	డిటో
రాజుపాలెం	డిటో
గిద్దలూరు	కర్నూలు జిల్లా

సర్క్యులేషను మేనేజరు, ఆంధ్రప్రభ,
విజయవాడ.

ఉబ్బసం మందు

పేరొందిన అస్తమా హిమాలయన్ హెర్బు 1—1—61 పూర్ణిమనాడు రాత్రి తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశము, దగ్గు, వరిగా పూపిరాడక పోవటం మొదలైనవి వెంటనే నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయుండి.

Shri Mahatma Sidh Baba
Sewa Ashram, P O Chitrakot U.P

ప్రాసిక్యూషన్ సాక్షులకు తీర్పుకుముందే రివార్డు

ఇవ్వకూడదని సెషన్సుజడ్జీ ఖండన

గుంటూరు, డిసెంబరు19.—

కన్నారామచంద్రరావుకేసులో ఇరువురుపోలీసు కానిస్టేబుల్సుకు ప్రాసిక్యూషన్ తరపుసాక్ష్యం ఇచ్చినందుకు,వారు చెప్పిన సాక్ష్యం యదార్థమని కోర్టు తీర్పు చెప్పకముందే, బహుమతులు ఇవ్వడం న్యాయశాస్త్ర విరుద్ధమని క్రిందటిమంగళవారం గుంటూరుజిల్లా సెషన్సుజడ్జీ శ్రీఆర్.వి. అబ్బార్ ఖండించారు. (మ వి)

శ్రీ హెచ్. సీతారామరెడ్డి

విజయవాడ, డిశంబరు 19—

అఖిలభారత కాఫీబోర్డు అధ్యక్షులు శ్రీ హెచ్. సీతారామరెడ్డి విజయవాడలో రేపు జరుగనున్న కాఫీపూల్ అమ్మకాలను పరిశీలించుటకు ఇక్కడకు విచ్చేస్తున్నారు. వారి గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ కాఫీడీలర్సు అసోసియేషన్‌వారు ఆంధ్ర ఫిలిం చాంబర్‌లో సాయంత్రం నాలుగు గంటలకు స్వాగతం ఏర్పాటు చేశారు.

శ్రీ శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ విదియ
1960 డిశంబర్ 20, మంగళవారం
శుద్ధ విదియ ఉ: 8—58 వరకు
ఉత్తరాషాఢ రా: 2—38 వరకు
వర్జ్యం: ప: 12—26 నుండి 1—51 వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 20, మంగళవారం

నేషనల్ మ్యూజియం

మనకు స్వరాజ్యం సిద్ధించిన పదమూడు సంవత్సరాలకైనా, భారత రాజధానిలో దేశానికంతటికీ గర్వకారణం కాదగ్గ పురావస్తు నిలయ మొకటి వెలయడం అత్యంత ముదావహం.

మొన్న ఆదివారంనాడు దీనికి ప్రారంభోత్సవం చేస్తూ ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్, ఈ నిలయం క్రీ. పూ. 2,700 నాటి మొహెంజదారో యుగం నుండి నేటివరకూ నడిచిన చారిత్రక పరిణామాలను విరూపిస్తూ, ఈ దేశ ప్రజల పురాతనత్వాన్నీ, నవనవోన్మేషశాలినియైన ప్రతిభనూ, చైతన్య విస్ఫూర్తినీ చాటుతున్నదని వక్కాణించారు.

నిజమే: ఆ చైతన్య విస్ఫూర్తియే మన ప్రజయందు లేకుంటే, ఏనాడో ఈ జాతి కాలగర్భంలో విలీనమైపోయి వుండేది. అలా ఇతర జాతులెన్నో కేవలం నామమాత్రావశేషంగా అంతరించి ఉండలేదా? అలా కాకుండా ఉన్నందుకు మన భాగ్యదేవతయైన మనం భక్తి విన్రములం కాకుండా ఉండలేము. ఆ శక్తియుండియే, ఎప్పటికప్పుడు ఉజ్జ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలన్న దీక్షసైతం ఉదయించవలసి ఉన్నది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో సైతం ఇట్టి పురావస్తు విలయాలు కొన్ని ఉన్నాయి. గతవారమే, హైదరాబాదులోని సాలార్ జంగ్ మ్యూజియంను జాతీయసంస్థగా ప్రకటించే బిల్లును రాజ్యసభ ఆమోదించింది. వెనుకటి సంస్థానాధిపతులు, జమీందారులు మున్నగువారివద్ద ఉండిపోయిన కళాఖండాలు, రత్న సంచయాలు మొదలైనవికూడా పరదేశాలవారికి అమ్ముడుపోనివ్వకుండా సేకరించి భద్రపరచాలని పలువురు సభ్యు లుపన్యసించారు. పురావస్తుశాఖ డైరెక్టరు జనరలు అనుమతిలేకుండా అలాంటి వస్తువులేవీ బయటికి పోవడానికి వీలులేకుండ తగు కట్టుదిట్టాలు ప్రభుత్వం చేసినదని సాంస్కృతిక వ్యవహారాల ఉపమంత్రి వాక్రుచ్చారు. ఈ మ్యూజియాన్ని దక్షిణాపథానికంతటికీ ప్రధానమైన నేషనల్ మ్యూజియంగా రూపొందించే సంకల్పం కేంద్ర ప్రభుత్వానికున్నదని చెప్పారు. ప్రస్తుతం ఇచ్చట రు 5 కోట్ల విలువచేసే వస్తువిశేషా లున్నవని అంచనా.

న్యూఢిల్లీలోని నేషనల్ మ్యూజియం భవనం కొంతవరకు మాత్రమే ఇప్పటికి నిర్మాణమయింది. తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు గాని దాని నిర్మాణం పూర్తి కాదు. ఇప్పటికి నిర్మాణవ్యయం రు. 55 లక్ష లయింది. అప్పటికి రు. 150 లక్షలు కాగలదని అంచనా. భవనం డిజైను కొంత వివాదగ్రస్తమైనట్టు కనిపిస్తున్నది. కాని, భారతీయ వాస్తు శిల్ప శాస్త్రజ్ఞులే ఈ డిజైనుకు కారకులనీ, బ్రిటను, ఫ్రాంసు, జర్మన్ మ్యూజియం నిర్మాణ కోవిదులు దీనిని మెచ్చుకున్నారనీ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ పక్కాణించారు.

న్యూఢిల్లీ అంతర్జాతీయ ప్రాముఖ్యంగల స్థలంగనుక, క్రమేణా ఇతర దేశాల నుంచి సంపాదించిన కళాఖండాలను కూడా ఇందు చేర్చి దీనికి మరింత పరిపుష్టి చేకూర్చ గలరని తెలుస్తున్నది. మంచిదే; కాని, ఇందుమూలాన మన సంస్కృతిని ప్రతిబింబించే వస్తు సంచయ సేకరణంపట్ల శ్రద్ధ సన్నగిలకుండా జాగరూకత వహించడం అవసరం.

మన సంస్కృతితో సంబంధంగల కళాఖండాలు మన చుట్టుపట్ల నున్న ఇండొనీషియా, సయాం, కంబోడియా వంటి దేశాలలో ఎన్నో ఉన్నాయి. వీలైనంతవరకు అట్టివానిని కూడా మనం సంపాదించటం అవసరం. ప్రతికృతులరూపంలో నైనా అట్టివానిని సేకరించడం వలన మన మ్యూజియం విలువ హెచ్చుతుంది.

ఇదిగాక, మన పురావస్తు సంపద యెంతో ఇదివరకే పరదేశాలపాలైపోయినది. ఆయా దేశ ప్రభుత్వాలవారితో రాయబారాలు జరిపి, సాధ్యమైనంతవరకు వాటినికూడా సంపాదించడానికి ప్రయత్నించాలి. అసలు వస్తువులు లభ్యపడకపోయినా, ప్రతికృతులనైనా తయారు చేయించక తప్పదు.

మ్యూజియంలోని వస్తువుల వైశిష్ట్యం అభిజ్ఞులకే కాక, సామాన్యజనులకుసైతం తెలిపేటట్లు, వారి హృదయాలనాకర్షించే రీతిగా ప్రదర్శింపజేయడంకూడా అవసరం. వస్తుప్రదర్శనంకూడా గొప్ప కళ. అది ఈనాటి అవసరాలనుబట్టి, జనసామాన్యానికి సైతం విజ్ఞానప్రదం, చిత్తసంస్కారకం కావలసివున్న దనేది ఎవ్వరూ విస్మరించరాదు.

ముదునూరు గిడ్డంగులు

శ్రీ అల్లూరిచే ప్రారంభోత్సవం

ముదునూరు, డిసెంబరు 19:—

పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు ఉదయం ఇక్కడకు ఉయ్యూరునుంచి వచ్చారు. గ్రామంలోకి రాగానే మంత్రిగారిని పెద్దలంతా గౌరవంతో మేళతాళాలతో, జాతీయ పతాకంతో ఎదురేగి ఊరేగింపుతో సభాస్థలికి తోడ్కొని వచ్చారు.

నేడు గ్రామమంతా పరిభ్రమించి, అలంకరించారు.

మంత్రి ముదునూరు 'గాంధిమహర్షి విశాల సహకార పరపతిసంఘం' గిడ్డంగులకు ప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు. విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఈడ్పుగంటి బాలవీర రాఘవయ్య జాతీయపతాకం ఎగురవేశారు. మంత్రిగారికి గ్రామ పంచాయితీ, గ్రామ కాంగ్రెసు సంఘాలు స్వాగత పత్రాలు సమర్పించి వి.సహకార సంఘంవారు స్వాగతపత్రం సమర్పించారు.

మంత్రి శ్రీ సత్యనారాయణ రాజుగారు స్వాగత సన్మానాలకు జవాబుచెప్తూ ముదునూరు గ్రామంతో తమకుగల పరిచయాన్ని, స్వతంత్ర పోరాట దినాలనుంచి నేటివరకుగల సంబంధాలు, అనుభవాలు వివరించారు. ఆనాటి దీక్షతోనే ఈనాడు నిర్మాణ కార్యక్రమంతో పనిచేయవలసిందిగా తన పాతమిత్రులను కోరారు.

ప్రజావసర కార్యాలను ప్రభుత్వం శ్రద్ధతో ఆలోచించగలదని మంత్రి అన్నారు.

శ్రీయుతులు పేట బాపయ్య, అన్నే అంజయ్యగార్లు ప్రసంగించారు.

శ్రీ కలపాల సూర్యప్రకాశరావు అభినందనలు తెలిపారు. మంత్రి అంతకుపూర్వం గూడపాడు ఛానల్ పరిశీలించారు

వియంటియేన్‌లో అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం

బాంకాక్, డిసెంబరు 18.—

యుద్ధంతో దెబ్బతిని వున్న లావోస్ పరిపాలక రాజధాని అయిన వియంటియేన్‌కు వైద్యులు విమానాలలో రప్పించబడుతున్నారు. వేలకొద్ది మంది శరణార్థుల సహాయార్థం సరఫరాలు కూడా విమానాలలో నిర్విరామంగా వచ్చిపడుతున్నవి. ఇది ఇలా వుండగా అక్కడ అంటువ్యాధులు ప్రబలవచ్చునని భయపడుతున్నారు.

మితవాద, తీవ్రవాద పక్షాలమధ్య పోరాటం ముమ్మరంగా సాగుతున్న సమయాన వియంటియేన్‌నుంచి ఇక్కడకు పారిపోయివచ్చిన ఫిలిప్పినో వైద్యులు తెలియజేశారు.

ఇక్కడ సమావేశమౌతున్న ఆగ్నేయఆసియా రక్షణ సంధిమండలి ప్రతినిధులు వియంటియేన్ శరణార్థులకు ఆహార పదార్థాలను, వైద్య సహాయాన్ని అందజేయాలని నిర్ణయించినట్లు అమెరికా రాయబార కార్యాలయ వర్గాలవారు తెలియజేశారు.

వియంటియేన్‌లో గతవారంతో పోరాటం చెలరేగినప్పటినుంచి ఆగ్నేయ ఆసియా రక్షణ సంధిమండలి ప్రతినిధులు ఇక్కడ సమావేశమవుతున్నారు.

చక్కెరపై కంట్రోలు తొలగింపు సమస్య

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని లోక్‌సభలో ఉపమంత్రి శ్రీ థామస్ ప్రకటన

ఢిల్లీ, డిసెంబర్ 19—

చక్కెరపై కంట్రోలును రద్దుచేసే విషయాన్ని ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తున్నదని ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

చక్కెర పరిశ్రమకు రక్షణ ఇయ్యటం అవసరమా? అని శ్రీ జాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ ఆయన పై విషయం తెలియజేశారు.

చక్కెర పరిశ్రమకు రక్షణ ఇయ్యటమన్న సమస్యే లేదని ఉత్తరప్రదేశ్, ఉత్తర దక్షిణ బీహార్‌లు, పంజాబ్‌లలో ఫ్యాక్టరీవద్ద చక్కెరధర ఎంతో నిర్ణయించటం మాత్రమే జరుగుతున్నదని శ్రీ థామస్ చెప్పారు.

కంట్రోలు తొలగించాలన్న అభిప్రాయం చాలమందికి ఉన్నదనికూడ ఉపమంత్రి ఈ సందర్భంలో చెప్పారు.

ఈవిషయం యావత్తూ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని, కంట్రోలు తొలగిస్తే చెరకు ఉత్పత్తిదారులమీద, చక్కెర పరిశ్రమ మీద, వాడకందారులమీద ఎలాంటి ఫలితాలు రాగలవో ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించిగాని ఈవిషయంలో ఒక నిర్ణయానికి రాజాలదని కూడ శ్రీ థామస్ చెప్పారు.

అంతకుమునుపు అడిగిన మరొక ప్రశ్నకు సమాధాన మిస్తూ 1961—62 సంవత్సరానికి చెరకుధరలు వచ్చేయేడు మార్చిలో ఆలోచించ వచ్చునని చెప్పారు.

ఉత్తర ప్రదేశ్‌నుంచి దిగుమతి అయిన చక్కెరను దక్షిణాదిని ఎక్కువగా వాడుతుండటంచేత ఛార్జీలు పెరిగి దక్షిణాదిని చక్కెరధర కొంత అధికంగా ఉంటున్నదని ఉపమంత్రి మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

చెరకు ధరకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిస్తూ చక్కెరధరకు, చెరకుధరకు సంబంధం కుదిర్చే విషయం టారిఫ్ కమిషన్‌కు పంపబడినదని, చక్కెర దిగుబడిని బట్టి రైతుకు ధర చెల్లించటం ఆచరణ సాధ్యం కాదని ఆయన చెప్పారు. ప్రస్తుతం రైతుకు మణుగు చెరకుకు ఒక రూపాయ పది అణాలు ముడుతున్నదనికూడ శ్రీ థామస్ చెప్పారు

మాస్కో, డిసెంబరు 19:—

ఆర్మీనియాలో నేడు 80 సంవత్సరాలకు మించిన వయస్సుగలవారు 17,000 మంది ఉన్నారని ఆర్మీనియా రిపబ్లిక్ ఆరోగ్యశాఖ ప్రకటించిన సంఖ్యావివరాలను బట్టి తెలుస్తున్నది

అనగా ఆర్మీనియన్లలో ప్రతివందమందిలో ఒకరు 80 సంవత్సరాల వయస్సుకుమించినవారన్నమాట. 100—135 సంవత్సరాల వయస్సుగలవారు 5,000 మందిఉన్నారు ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న వారిలో దీర్ఘాయుష్మంతులు ఎక్కువగా ఉన్నారనియీవివరాలద్వారా తెలియవస్తున్నది.

అమృతసర్‌లో 247 మంది అరెస్టు

అకాలీలచే నిషేధపు ఉత్తర్వుల ఉల్లంఘన

అమృతసర్, డిసెంబరు 19—

పంజాబీసుబా ఆందోళనోద్యమ నాయకుడు శ్రీ ఫతేసింగ్ నిరశనవ్రతం ప్రారంభించిన మొదటిరోజున పోలీసులు మొత్తం 247మంది అకాలీలను అరెస్టు చేశారు. వీరిలో 21 మంది మహిళలు, ఊరేగింపుల్లో ... అరెస్టయారు ప్రభుత్వనిషేధపు ఉత్తరువులను ఉల్లంఘించి ఊరేగింపుజరుప ప్రయత్నించిన అకాలీల మూకలను నిన్న పోలీసులు చెదరగొట్టారు.

అమృతసర్‌నగరపరిస్థితులు తమ అదుపులో వున్నవని పోలీసులు ప్రకటించారు

గోపాల్‌పూర్ జిల్లాలో మిడుతలదండు

వ్యవసాయశాఖచే సంహారక క్రియలు

షిల్లాంగ్, డిసెంబరు 19—

గోపాల్‌పూర్ జిల్లా బొసిగావ్ మీదుగా మిడుతలదండు వస్తున్నట్లు కనుగొని వ్యవసాయ శాఖాధికారులు తగిన బందోబస్తు చర్యలు తీసుకొన్నారని, మిడుతలదండు సంహారక క్రియలు ప్రారంభమైనవని నిన్న వ్యవసాయ శాఖామంత్రి శ్రీ చౌదరి ప్రకటించారు.

ఆంధ్ర ప్రదేశ్ ఫొటోగ్రాఫిక్ సంఘం

హైదరాబాదు, డిసెంబరు 18:—

ఆంధ్ర ప్రదేశ్ ఫొటోగ్రాఫిక్ సంఘ కార్యవర్గం ఇవాళ సాయంకాలం బోమాబాగ్‌లో శ్రీ రాజా త్రయంబక్‌రాజా అధ్యక్షతన సమావేశమయింది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో ఫొటోగ్రాఫిక్ మండపాన్ని ఏర్పాటు చేయడానికి అయ్యేఖర్చులకు రు 200లు శ్రీ జెట్‌ప్రోలు రాజా విరాళంగా ఇచ్చారని సమావేశంలో ప్రకటించారు.

టిబెట్ శరణార్థులకు పునరావాస సౌకర్యాలు

భారతప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, డిసెంబరు 19—

భారతదేశంలోనికి వస్తున్న టిబెట్ శరణార్థుల సంఖ్య ప్రస్తుతం తగ్గిపోతున్నదని,ఇప్పుడు 17300 మంది శరణార్థులు మనదేశంలో వున్నారని, వారు ఇక్కడే స్థిరపడడానికి ఉత్సాహపడుతున్నారని, వీరిలో 1000 మందికి లడఖ్ ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, నేడు రాజ్యసభలో, శ్రీమతి లక్ష్మీమీనన్ కొన్ని ప్రశ్నలకు సమాధానాలుగా ఎరుక పరిచారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త "టిబెట్ శరణార్థుల వద్ద దొరికిన అమెరికన్ ఆయుధాలను వేలంవేస్తే, ఆడబ్బు వారికి పునరావాస సౌకర్యాలను కలిగించడం కోసం కొంతఉపకరిస్తుందికదా?" అని ప్రశ్నించారు.

అంతట ప్రధాని నెహ్రూ ఇలాగ సమాధానమిచ్చారు. "గౌరవసభ్యునికి తరుచు పూర్తిగా నిరాధారమైన సమాచారమేలందుతూవుంటుంది టిబెట్ శరణార్థులవద్ద అమెరికన్ ఆయుధాలు ఉన్నవన్న మాట కూడా పూర్తిగా అబద్ధం."

సమితిచే అల్జీరియాలో రిఫరెండమ్ ఏర్పాటు

రాజకీయ సంఘం సూచనకు ఫ్రెంచి ఆఫ్రికన్‌దేశాల ప్రాతికూల్యం

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబరు 18:—

"అల్జీరియన్ ప్రజలు తమదేశం యావత్తు భవిష్యత్తును స్వేచ్ఛగా నిర్ణయించుకునే విధంగా" అక్కడ రిఫరెండమ్‌ను మిత్రరాజ్యసమితి ఏర్పాటుచేయాలంటూ జనరల్ అసెంబ్లీకి చేయబడిన సిఫారసును పూర్వపు ఫ్రెంచి ఆఫ్రికన్ విదేశాలు వ్యతిరేకించినవి.

రిఫరెండమ్ జరగాలంటూవున్న పేరాగ్రాపును పూర్తిగా తొలగించి వేయాలంటూ రాజకీయ సంఘపు ప్రధానతీర్మానానికి ఈ దేశాలు ఒక సవరణను ప్రతిపాదించినవి.

రిఫరెండమ్ ప్రతిపాదనను సవరించడానికి సైప్రస్ వేరే ఒక యత్నాన్ని జరిపింది. తీసుకొనదలుచుకున్న చర్యను జనరల్ అసెంబ్లీ అధికారపూర్వకంగా నిర్ధారణచేయడంకంటె సిఫారసు చేయాలని ఈసవరణ సూచిస్తున్నది.

సైప్రస్, ఫ్రెంచి ఆఫ్రికన్ దేశాల ప్రయత్నాలవల్ల, రేపు జనరల్ అసెంబ్లీలో రాజకీయ సంఘ తీర్మానంపైన చర్చ సుదీర్ఘంగాజరుగగలదని భావిస్తున్నారు.

ఫ్రాన్సుపై తీవ్రమైన ఆర్థిక ఆంక్షలు అమలుజరపాలి

అరబ్‌లీగ్ ఆర్థికమహాసభ తీర్మానం

కైరో, డిసెంబరు18:—

"అల్జీరియన్ అరబ్‌లను నాశనంచేసివేయాలని యుద్ధాన్ని కొనసాగిస్తున్న" ఫ్రాన్సుపైన తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను అమలుజరపాలని అరబ్‌లీగ్ ఆర్థిక మహాసభ ఇవాళ తీర్మానించింది. పదిరోజులుగా జరుగుతున్న ఈమహాసభ నేటితో సమాప్తమయింది.

ఫ్రెంచి మార్కెట్లనుంచి అరబ్‌వ్యాపారాన్ని మళ్ళించడానికి సభ్యత్వదేశాలు చర్యలుతీసుకోవాలని కూడా ఈతీర్మానం కోరుతున్నది.

తీర్మానంపై జరిగిన వోటింగులో లెబనాన్ పాల్గొనలేదు.

కోయిరాలమంత్రివర్గం బర్తరఫ్

సమంజసమేనని నేపాల్ పత్రికల వ్యాఖ్య

ఖాట్మండూ, డిసెంబర్ 19:—

నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర కోయిరాలా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి సర్వాధికారాలూ స్వీకరించడం సమంజసమైన చర్యయేనని నేపాల్ పత్రికలు నేడు శ్రీ మహేంద్ర చర్యను సమర్థిస్తూ వ్యాఖ్యానించాయి. నేపాల్‌రాజు చర్య ప్రజాభిమతానికి అనుగుణంగా ఉన్నదని పత్రికలు పేర్కొన్నవి. ఆంగ్లేయ దినపత్రిక 'ది సండే లాండ్', నేపాల్‌రాజు చర్యకు అనేక కారణాలు ఉండగలవనీ, అందుచేత ఈ సందర్భంలో ... ఆలోచించవలసిన విషయమనీ వ్యాఖ్యానించింది.

కోయిరాలా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి శ్రీ మహేంద్రరాజా సర్వాధికారాలు స్వీకరించడం తీవ్రతరమైన చర్య అయినప్పటికీ, కోయిరాలా పరిపాలనలో దేశాభివృద్ధికి జరిగినది ఎంతో మందంగా జరగడంపట్ల ... ప్రదర్శించే అసహనానికి ... అని ఒక పత్రిక పేర్కొన్నది.

నేపాల్ రాజకీయపార్టీలతో నాయకుల ... ఇప్పటికీ సాగుతునే ఉన్నవి.

సింద్రీ ఫ్యాక్టరీలో మామూలు ఉత్పత్తి

కొంతకాలానికిగాని జరగదని ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 19:—

సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీలో పూర్తి ఉత్పత్తి తిరిగి ప్రారంభించడానికి ఒకటిన్నర సంవత్సరాలు పట్టవచ్చునని రాజ్యసభలో ఇవాళ వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర ప్రకటించారు.

గత సంవత్సరంనుంచి మంచిరకపు బొగ్గు సరఫరా కానందున గ్యాస్ జనరేటర్లు త్వరగా బాగుచేయవలసి వస్తున్నదనీ, ఎనిమిది జనరేటర్లు ఎప్పుడూ పనిచేస్తూ ఉండడంవల్ల ఒక్కొక్క జనరేటర్ బాగుచేయడానికి రెండు నెలలు పడుతున్నదని మంత్రి వివరించారు.

నేపాల్‌లో బ్రిటిష్‌రాణి పర్యటన కార్యక్రమం

ఇటీవలి సంఘటనలవల్ల మార్పేమీలేదని వార్త

ఖాట్మండు, డిసెంబరు 19:—

ఫిబ్రవరి ఆఖరులో నేపాల్‌కు రానున్న బ్రిటిష్ రాణి కార్యక్రమంలో, ఇటీవల నేపాల్‌లో జరిగిన సంఘటనలవల్ల, ఎట్టిమార్పు వుండబోదని, నేడిచ్చట నేపాల్ విదేశాంగశాఖ ఉద్యోగి ఒకరు తెలియచేశారు.

ఈ నెలాఖరున పెకింగులో చైనా — నేపాల్ సరిహద్దు సమస్యలపై ఉభయదేశాల ప్రతినిధులు రెండవసారి కలుసుకొని సంప్రతించగలరని నేపాల్ ప్రతినిధివర్గం వచ్చేవారంలో పెకింగుకు వెళ్ళగలదని ఆయన అన్నారు.

నేపాల్ మాజీ ఉపమంత్రి అరెస్టు

గోరఖ్‌పూర్, డిసెంబరు 19:—

మాజీ కోయిరాలా ప్రభుత్వ ఉపమంత్రి శ్రీ యన్. పి. షాను పోలీసులు నిన్న కృష్ణనగర్‌నుంచి తౌవులిహా నగరానికి తీసుకుపోయారు. అయితే ఆయన్ని పోలీసులు అరెస్టుచేశారో లేదో ఇంకా తెలియలేదు.

నేపాలీ కాంగ్రెస్ కార్యకర్త శ్రీ సూర్య బహాదర్‌ను, కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ మదన్ బహాదర్‌కు పోలీసులు పశ్చిమనేపాల్ ప్రాంత భైరవనగరంలో నిన్న అరెస్టు చేశారు.

కాంగో పరిస్థితిపై బ్రజ్జవిల్లీలో చర్చలు

వివిధవర్గాలమధ్య సామరస్య సాధనకు పూర్వపు ఫ్రెంచి కాంగో ప్రెసిడెంట్ కృషి

బ్రజ్జవిల్లీ, డిసెంబరు 18:—

కాంగో సమస్యను మిత్రరాజ్యసమితితో నిమిత్తం లేకుండా పరిష్కరించడానికి నేడు తొలిసారిగా యిక్కడ రెండు పెద్ద ప్రయత్నాలు విడివిడిగా రెండు సమావేశాలలో జరిగాయి.

ఒక సమావేశంలో ఫ్రెంచిభాష మాట్లాడే ఆఫ్రికన్ రాజ్యాల నాయకులు వివాదపడుతున్న వేర్వేరు వర్గాల నాయకుల వాదాన్ని విడివిడిగా అంతరంగికంగా విన్నారు.

రెండవ సమావేశంలో పెక్కుమంది కాంగోలీస్ నాయకులు మూడుగంటలసేపు కాంగోసమస్యపై అనధికార రౌండ్‌టేబుల్ సమావేశం జరిపారు.

వేర్వేరు వర్గాల మధ్య సామరస్య సంఘటనకు వీరు జనవరి మాసారంభంలో మరొక సమావేశం జరపగలరని ప్రకటించబడింది.

అయితే కాంగోలీస్ నాయకులకు ఫ్రెంచి ఆఫ్రికన్ దేశాల నాయకులకు మధ్య సమిష్టి సమావేశం జరగబోదు. కాని ఫ్రెంచి ఆఫ్రికన్ దేశాల నాయకుల సమావేశం కొన్ని సిఫారసులు చెయ్యవచ్చునని, కొన్ని చర్యల విషయమై నిర్ణయాలు కూడా చెయ్యవచ్చునని తెలుస్తున్నది

కాంగోలీస్ నాయకులలో ఒకరైన శ్రీ జస్టిన్ బొంబాకో త్వరలోనే లియోపాల్డ్‌విల్లినుంచి ముఖ్యమైన ఒక ప్రకటన అధికార పూర్వకంగా జరగగలదని అన్నారు.

పూర్వపు ఫ్రెంచి కాంగో ప్రెసిడెంట్, ప్రస్తుతపు ఫ్రెంచి ఆఫ్రికన్ నాయకుల సమావేశం అధ్యక్షుడు అయిన అబ్బేఫుల్‌బర్ట్ యోలు ఒకదర్యాప్తు సంఘం పాత్రను నిర్వహిస్తూ అన్ని వర్గాలవారిని కలుసుకొంటూ, వారిని ఏకం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు.

కాంగోలో కమ్యూనిజం ప్రవేశాన్ని నిరోధించి, ఆఫ్రికన్ వ్యవహారాలను ఆఫ్రికనులకే పరిమితం చేసి, కేవలం ఆఫ్రికన్ పరిష్కార మార్గాన్ని రూపొందించడానికి ఆయన ప్రయత్నిస్తున్నట్లు శ్రీ అబ్బే యోలు రాయిటర్ విలేఖరితో పేర్కొన్నారు.

ఫ్రెంచి ఆఫ్రికన్ దేశాల నాయకులు ప్రస్తుతం నిర్బంధంలో వున్న శ్రీ ప్యాట్రిస్ లుముంబా ప్రతినిధుల అభిప్రాయాలనుకూడా తెలుసుకొన్నారు.

[illegible]

పుడితే విచారం!

పూర్వకాలంలో ఎవరి కడుపునైనా ఒక నలుసు పుట్టడం మాట వింటే సంతోషించే వాళ్ళు. చింతమాత్రం వుండేది కాదు.

కాని, పుట్టుకలో కూడా చింతించ వలసిన విషయం చాలా వుంది. విచారించ వలసిన అంశాలు అనేకం వున్నాయి.

వేదాంతరీత్యా ఆలోచిస్తే "పుట్టి ఏం లాభమో ఆశాశ్వతమైన ప్రపంచంలో. వ్యామోహాల్లో చిక్కుకోవడానికి, పడరానికష్టాలుపడటానికి తప్ప ఇక్కడేం సుఖం వుంది" అని చెప్పుకొని విచారపడతారు.

ఆదేదో జాతివారు — పుట్టినప్పుడే ఒక్కసారి ఏడ్చి అక్కడితో పూరుకొంటారట. అవును మరి, ఈ అశాశ్వతమైన ప్రపంచంలో — ఏం సుఖపడతాడని సంతోషిస్తారు? ... "నీ జీవితానికి పూచీ నాది' — అని ఎవరు హామీ ఇచ్చేది? ఒక్కరోజుకి హామీ ఇచ్చేవారు కనపడరు! . .

భగవంతు డిలోకంలోకి తోసి — తనదారిని తాను తప్పుకొంటాడు ... సరే వ్యామోహాలు చుట్టుకొని క్రిందపడేస్తాయి. సంఘం ఏ కొంచెం బాధలు తప్పినా, ఏ రవంత స్వాతంత్ర్యంకోసం పెనుగులాడినా, అంటించడానికి గదిటెలు కాల్చి సిద్ధంగా వుంచుతుంది.

సాహిమాం అంటేమాత్రం....

శక్తి సామర్థ్యాలు వున్నంత వరకూ ఏదో విధంగా పెనుగులాడతాడు. ఆ తర్వాత 'సాహిమాం' 'సాహిమాం' అని అరుస్తాడు. ఒక్కసారి ఉలిక్కిపడ్డట్టు 'సాహి' అంటే భగవంతుడువచ్చి "ఏం అబ్బాయి! ఎందుకు పిలిచావు? — నీకేం కావాలో కోరుకోవోయ్, నీక్కాకపోతే ఎవరికిస్తాను వరాలు?" అంటాడా! ...

ఎవరి పుట్టుకలు ధన్యత చెందాలో అది మొదట్లోనే నుదుట వ్రాసి వుంచుతాడు. నూటికి ఎంతమంది తమ జీవితం సార్థకం చేసుకొంటారో!...

"పుట్టితి మేటి వంశమున
పుట్టిన నేమి ఫలంబో, పాపపున్
పుట్టగ మారిపోతిని,"

— అని విచారించేవారే చాలామంది కనిపిస్తారు గాని, 'నాకేం భయం, నేను జన్మించి నందుకు లోకం సంతోషించింది' అనేవా రెందరుంటారు?

విరుచుకుతినడం మొదలుపెట్టి....

ఒకావిడ్ని 'మీవారి కెన్నేళ్ళు' అని ఎవరో ప్రశ్నిస్తే "నన్ను విరుచుకు తినడం ప్రారంభించి సరిగ్గా ఇరవయ్యేళ్ళు...అంతకుముందో ఇరవై వుంటాయి' అందిట.

"అదేమిటమ్మా.. అంత విరుచుకు తింటాడా" అని ప్రశ్నిస్తే —

"అంతటితో తృప్తి వుంది గనుకనా! నాకు పెళ్ళయ్యేటప్పటికి పద్నాలుగో ఏడు, ఆ పద్నాలు గేళ్ళూ నన్నెందుకు వదిలేసా అని ఆయనకు దిగులుగా వుంది.

"పుట్టి పుట్టడంతోటే వచ్చి ఆయన పాదాల దగ్గిర పడ్డట్టయితే — కాలిక్రింద వేసి మట్టిపేస్తూ, మణిపూర్ నృత్యం చేసేవాడ్నిగదా — అని ఆయన బాధ' అన్నదామె.

ఈ జన్మరి చరిత్ర చాలా విచిత్రంగా వుంటుంది. ఎక్కడో పుట్టడం వచ్చి, ఎక్కడో పడటం — ఆచిక్కు వదిలించుకోలేక జీవితమంతా కొట్టుకోవడం. తప్పించుకొని పారిపోవడానికి కన్నా పిల్లలేకుండా, సంతానం వారి నక్కడ 'మేకుబంది' చేసి వదలడం ...

దైవానికి ముడిసి దాంపత్యం

'అత్తయ్యా! అత్తయ్యా! నీకెన్ని ఏళ్ళు' అని ఒకామెను అడిగితే "నా ఏళ్ళమాటే అడిగావు ... పుట్టింట్లో గడిచిన పదమూడేళ్లే జ్ఞాపకం వున్నాయి. ఆ తర్వాత రెండేళ్ళు జ్ఞాపకం వున్నాయి. మొత్తం పదిహేను. ఆ తర్వాత బతికి వున్నానో, చచ్చిపోయానో నాకే తెలియదు.'

"ప్రొద్దు గూకుతోంది — తెల్లారుతోంది నిన్న వున్నచోటే ఇవ్వాళ — ఇవ్వాళ వున్నచోటే రేపూ. నిన్న విన్నమాటలే ఇవ్వాళ — ఇవ్వాళ్టి మాటలే రేపు. వణుకుతూ నే వండటం...సణుగుతూ ఆయన తినడం. నా కేళ్లొచ్చాయని ఆయన గ్రహిస్తేగదా నే వయస్సు జ్ఞాపకం పెట్టుకోవడానికి. వచ్చినప్పటి తిట్లే ఇప్పుడూ. బోనులో పడ్డవాళ్లకు కాలజ్ఞానం ఏంవుంటుంది? దైవానికి ముడిసి దాంపత్యం...వంశానికి ముడిసి సంసారం" అన్నదామె.

ఇంకో అవ్వగారిని "ఏం అవ్వా, తాతయ్య కెన్నేళ్ళు, నీకెన్నేళ్ళు?" అని ప్రశ్నిస్తే ...

చేదైనా చిగురు నమలాలి

"ఏళ్ళకేం? వేపచెట్లు వ్రేళ్ళల్లే చాలా వున్నాయి ... కాని చేదెక్కడికి పోతుంది. చేదని తెలిసి కూడా చిగుళ్ళు నమలాలి. అదీ పాతివ్రత్యం. ఫలితం లేదని తెలిసి కూడా ప్రదక్షిణలు చెయ్యాలి మాటవరసకైనా మంచిపలుకుండదు...

"నా వెర్రిగాని మంచెక్కడనుంచి వస్తుంది, వేపచెట్టులో మధ్యమధ్య మామిడికొమ్మ ఉంటాయా?— వేప వైద్యానికి మంచిదట! ఎలాటి భర్త అయినా, మోక్షానికి కాధార మన్నారుగదా ...

"కాకపోతే ఒక్కటే బాధ ... ఆయనగారికి దంతాలు వూడినా నామీద పంతం తగ్గలేదు వేదాంతంలో నన్నా పడతారంటే — రాద్ధాంతాలు, సిద్ధాంతాలు తప్ప "రామా" అనుకోరు" అంటూ చెప్పుకొచ్చిందామె.

అవును మరి, ఇలాటివాళ్లకు "పుట్టి భూమి పడ్డామనే సంతోషం ఏం వుంటుంది? ... ఎందుకు పుట్టామా? అన్న బాధతప్ప! ..

మధురక్షణం-ప్రేమ లక్షణాలు

అయితే; అక్కడా అక్కడా అనుకూల దాంపత్యాలు లేకపోలేదు. వాళ్ళు ఏళ్ళు లెక్కపెట్టుకోవడానికి భయపడకూడదు. వయస్సు గడిచిపోతోందంటే — వాళ్లకేదో బాధగా వుంటుంది. అలాటివారిజీవితాలలో అన్నీ మధుర క్షణాలే, ప్రతిదీ మధుర వీక్షణమే,అంతా ప్రేమ లక్షణమే!

మరి; అలా భూమిని స్వర్గంగా మార్చుకోగల అమర ప్రేమికులకు, తమ కాలంలో కొంత తరిగిపోతోందని తెలిసినప్పు డెంతోబాధగా వుంటుంది! అలాటివారికొక్కడా మామూలు ఆయుర్దాయమే ఇస్తాడు భగవంతుడు.

అందుకనే — అలాటి దంపతులు తమ హృదయాలు రెండిటినీ ప్రేమ చేమకుని కాలాన్ని తూచుకొంటారు ... అలాటి భాగ్యం లేనివాళ్ళు "అమ్మయ్యా ఒక్కరోజులాగే అలా గడిచింది. ఇలాటిరోజు లింకెన్ని వున్నాయో" అనుకొంటూ నిద్రపోతారు.

కొందరు జన్మదినోత్సవాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తే — కొందరు కళ్యాణాలకు ప్రాముఖ్యత ఇచ్చి పండగలు చేసుకొంటూ వుంటారు! శ్రీరామచంద్రుని విషయంలో కూడా 'జన్మదినం' కాకుండా 'కళ్యాణదినం'మనకు పండగదిన మైంది

కళ్యాణ ఘడియలు

"సీతమ్మ పెళ్లికూతు రాయెనే
రామయ్య పెండ్లికొడు కాయెనే"

— ఈపాట ప్రతినోటా వినిపించే పర్వదినం శ్రీరామ నవమి. లోకకళ్యాణంకోసం అవతరించి లోకానికి అతిపవిత్రమైన ధర్మాలను సందేశంగా అందించడానికి అవతరించిన సీతామాతను వివాహమాడిన పవిత్ర దినమది.

మానవజాతి ఈ భూమండలంమీద మనలుతున్నంతవరకూ — ఈ పుణ్యదిన మిలా ఏటేటా వచ్చి, భక్తిబీజాల్ని నాటిపోతూనే వుంటుంది ఆదర్శదాంపత్యజీవనాన్ని అలవరుచుకొమ్మని హెచ్చరిస్తూనే వుంటుంది

ఈ కాలంలో చాలామంది తమ కళ్యాణం జరిగిన రోజునే ప్రతిఏటా పండగచేసుకోవడం — పదిమందినీ పిలవడం, టీపార్టీలు వగైరాలు చెయ్యడం పరిపాటి అయింది. దీన్ని వారు 'మారేజ్‌డే' అని ఎంతో సంబరంతో చెపుతారు.

పాపం, వాళ్లకు తెలియక 'మారేజ్' ఏదో మహత్తర విషయమనీ, మనోజ్ఞ భావ వీచిక అనీ సంతోషిస్తారు. ముందున్నది మువల్ల పండగ అని ఆలోచించుకోరు.

సరిగ్గా చెప్పాలంటే—వీ ళ్లనే 'మారేజ్ డే'ని ఇలా అనవచ్చు.... "కట్టకట్టుకొని సంసారసాగరంలోకి దూకిన రోజు". . "పట్టుబట్టి సంసారపు బండను నెత్తికెత్తుకొన్నరోజు"..... "చేతకాని బాధ్యతలు పైన వేసుకొన్నరోజు".... "భార్య అనే అమాయక జీవిని హింసించడానికి ప్రారంభించిన రోజు" —

బుద్ధదేవుడంతటివాడు, అర్ధరాత్రివేళ, చీటీముక్కన్నా వ్రాసి అక్కడ పెట్టకుండా, చీకటికి అడ్డంపడి పారిపోయాడు.

ఈ రోజుల్లో — జీతాలపెక్కుళ్ళకోసం పడరాని యాతనలు పడే ఈరోజుల్లో — అందని ఎత్తుకు ధరలు పెరిగిన ఈరోజుల్లో—అప్పర్ డివిజన్‌లోనన్నా పడాలనితిప్పలుపడే ఈరోజుల్లో— 'మారేజ్‌డే' అంటే ఏం ప్రయోజనం?....

ఒక పిల్లను చెట్టబట్టి 'అస్మి' అనుకొంటే సరా — 'తస్మాత్ జాగ్రత' అనే అమరవాణిని వినిపించుకొంటే మంచిదిగాని.

—రావూరు

సహధర్మచారిణితో సంసారసాగరంలోకి...

క్రీడాలోకం:

సైక్లింగ్‌లో కంకిపాడు యువకుని అద్భుత ప్రావీణ్యం

—: x :—

జాతీయ ఛాంపియన్‌పై నారాయణరావు విజయం

హైదరాబాద్, డిసెంబర్ 18:—

ఆంధ్ర ప్రదేశ్ సైక్లింగ్ అసోసియేషన్ అధ్వర్యాన నిన్న ఉదయం ఇక్కడ నిర్వహించబడిన మొట్టమొదటి సాంవత్సరిక సైక్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో కృష్ణాజిల్లా, కంకిపాడు గ్రామానికి చెందిన శ్రీ ఎన్. నారాయణరావు 30 మైళ్ల సైక్లింగ్ పందెంలో జాతీయ ఛాంపియన్ అయిన శ్రీ షేక్ బాబుల్‌ను (విజయవాడ) ఓడించాడు.

సికింద్రాబాద్ రైల్వే రిక్రియేషన్ క్లబ్బుకు చెందిన శ్రీ బి. బాలయ్య వరుసగా 6 మైళ్ల పోటీలోను (13—30—6), డిస్టెన్స్ పోటీలోను (3—30—20) గెలుపొంది డబుల్ క్రౌన్ సాధించాడు.

పోటీలు ఉదయమే సికింద్రాబాద్‌లోని గాంధీ విగ్రహంవద్ద ప్రారంభమయి హైదరాబాద్‌లోని ఛార్‌మినార్‌వద్ద అంతమయాయి. వేలాది ప్రజలు వీటిని ఎంతో ఆసక్తితో తిలకించారు ప్రత్యేకించి 6 మైళ్ల సీనియర్ పోటీలు ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలలో ముంచివేశాయి. గత యేడాది స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అసమాన ప్రతిభాపైపుణ్యాలు ప్రదర్శించిన కె దశరథ్ చిట్టచివరి సెకండ్‌వరకు రెండవ స్థానంలో ఉండి, —నిజానికి దురదృష్టమే అనాలి— పోటీ ఇక పూర్తికాబోతున్నదనగా సైకిల్ సీటు పడిపోయి 4 వ స్థానంలో వచ్చాడు.

జూనియర్ల (3మైళ్ల) పోటీలు ఫతేమైదాన్ నుంచి ప్రారంభమయాయి. మొత్తం 22 మంది కాంపిటీటర్లు ఈ పోటీలలో పాల్గొన్నారు. మహమ్మద్ బిన్‌అహమ్మద్ మొదటినుంచి చివరివరకు ముందడుగులో ఉండి 6 నిమిషాల 16.2 సెకండ్లలో ప్రథమస్థానంలో వచ్చాడు.

జూనియర్ల 20 మైళ్ల పోటీలు అన్నిటికంటె ఆసక్తిని కలిగించాయి. మహమ్మద్ రహమత్ ఆలీ కేవలం కొన్ని అడుగుల తేడాతో తన ప్రత్యర్థులను వెనక్కినెట్టి విజయంసాధించాడు. 52 నిమిషాల 4 సెకండ్లలో ఇతడు పోటీ పూర్తి చేశాడు.

ఆడవాళ్ల పోటీలు (3 మైళ్ళ) అబిడ్‌సర్కిల్ నుంచి ప్రారంభమయాయి.

కాలిబండ సైక్లింగ్ క్లబ్బుకు చెందిన కుమారి ఖార్చా 7 నిమిషాల 57.6 సెకండ్లలో పోటీ పూర్తిచేసి ప్రథమస్థానంలో వచ్చినది. సుధా గంగాశేట్కర్, సరళాదీక్షిత్ ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు, ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

బాడ్మింటన్ పోటీలలో మైసూరుపై ఆంధ్ర గెలుపు

హైదరాబాద్, డిసెంబరు 19:—

వై. ఎమ్. సి. ఎ. గ్రౌండ్సులో నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైన జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మైసూరు జట్టుపై ఆంధ్ర ఆటగాళ్లు (గతయేడాది ఛాంపియన్లు వీరే) అతి సునాయాసంగా గెలుపు సాధించారు.

బొంబాయికెర్బు రేట్లు

బొంబాయి, డిసెంబరు 19:—

బొంబాయిలో సోమవారం రాత్రి 10 గంటలకు వున్న కెర్బు రేట్లు :—

టాటా స్టీల్ (ఆర్డి)	140.50
ఇండియన్ ఐరన్	23.16
సెంచరీ	453.00
స్పెషల్ రేయాన్	476.00
ఒల్	292.50
హింద్ మోటార్స్	19.60
బాంబే బర్మా	558.00
స్టాండర్డు	1000 00
వెండి :—	
పుష్యం	196 25
బంగారం :—	
పుష్యం	115.20
ప్రత్తి జరిల్లా ఏప్రిల్	603.00
అనుదాలు మే	178.67
వేరుశనగ ఫిబ్రవరి	214.25
జపి (మే)	35.00
వేరుసెనగనూనె	
డిశంబరు,	19 12
జనవరి	19 25
ఫిబ్రవరి	19.50

బెరుబారిపై నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

స్తాన్‌గా విభజింపబడడంవల్ల ఈ సమస్య ఉత్పన్నమైనదని ప్రధాని చెప్పారు.

ప్రధాని నెహ్రూ ఇంకా ఇలా అన్నారు : "ఈ ఒడంబడికతో ఇండియా పాకిస్తాన్‌లమధ్య ఆ సరిహద్దు వివాదాలన్నీ పరిష్కారమైపోతవి. బెరుబారిని పాకిస్తాన్‌కు బదిలీ చేయాలనే నిర్ణయం తొలిసారిగా ప్రకటించబడినప్పుడు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ నిర్ణయంపట్ల తీవ్రమైన అసమ్మతిని వెలిబుచ్చింది. కాని ఆతరువాత ప్రభుత్వం ఈ ఒడంబడికను ఏవిధంగా అమలు చేయాలన్న విధానాలను పరిశీలింపసాగింది నెహ్రూ—నూన్ ఒడంబడిక ఔచిత్య అనౌచిత్యాలను గురించి సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని భారత ప్రభుత్వం కోరి ఉండలేదు. ఒడంబడికను అమలుచేసే పద్ధతిని తెలుపవలసిందిగా మాత్రమే భారత ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. ఈ ఒడంబడికను అమలుచేసే విషయంలో సుప్రీం కోర్టు మూడు పద్ధతులను సూచించింది. ఈ మూడు పద్ధతులలోను భారత ప్రభుత్వం ఒక పద్ధతిని అనుసరించింది.

విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ సరిహద్దు వివాదాలకు సంబంధించిన విషయాలలో ఎల్లప్పుడూ రాష్ట్రాల ప్రభుత్వాల అభిప్రాయాలను స్వీకరించడంలో శ్రద్ధచూపుతూనే వచ్చింది. కాని, బెరుబారీ సమస్య ఈవిధంగా వివాదానికి దారితీసే పరిస్థితులు ఏర్పడినందుకు నేనెంతో విచారిస్తున్నాను. ఒడంబడికపై నేను సంతకం చేసినప్పుడు, ఇక్కడ ఉన్న పశ్చిమ బెంగాల్‌ఉద్యోగి అందుకు సమ్మతించాడనే నేను అభిప్రాయపడ్డాను. ఒడంబడికలో మనకు ఇష్టంకాని విషయాలు కొన్ని ఉండవచ్చు. కాని, ఒడంబడికను ఆమోదించకపోతే కలిగే ఫలితాలు, ఆమోదించడంవల్ల కలిగే ఫలితాలకంటె మరింత అనర్థకరంగా ఉండవచ్చునని మేము భావించినందువల్ల, ఒడంబడికను మేము ఆమోదించడం జరిగింది.

ఈ బిల్లులను పార్లమెంటు ఆమోదించిన తరువాత, సరిహద్దు తాలాకు స్తంభాలు నాటడం, తదితరమైన గుర్తులను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ బిల్లుల తాలూకు ప్రతులను పార్లమెంటు సభ్యులకు పంచిపెట్టవలసిందిగా కోరుతూ, ఇరువురు సభ్యులు సవరణ తీర్మానాలను ప్రతిపాదించారు.

దక్షిణమండల రంజీ క్రికెట్

ఆంధ్రపై మైసూరు గెలుపు

బెంగుళూరు, డిసెంబరు 19:—

మూడురోజులపాటు జరిగిన దక్షిణమండల రంజీ ట్రాఫీ క్రికెట్ పోటీలో మైసూరుజట్టు నేడు ఇక్కడ ఆంధ్రజట్టుపై 'మొదటి ఇన్నింగ్సు లీడ్‌తో' విజయం సాధించినది.

ఫైనల్‌స్కోర్ వివరాలు : మైసూరు మొదటి ఇన్నింగ్సు : 410 పరుగులు (6 వికెట్లకు డిక్లేర్ చేశారు.), ఆంధ్రజట్టు : మొదటి ఇన్నింగ్సు 143, రెండవ ఇన్నింగ్సు : 341 (9 వికెట్లకు డిక్లేర్ చేశారు.) వెంకటరమణమూర్తి 131, అవుట్‌కాలేదు, రాజగోపాల్ 50, రాణాప్రతాప్ గుప్త 70, దీపక్‌దాస్‌గుప్త 5—81, రాజా గురవ్ (3—41.)

రెండవ ఇన్నింగ్సులో కాస్త పుంజుకొని ఎక్కువ పరుగులు చేయడం ఫలితంగా ఆంధ్ర జట్టుకు ఇన్నింగ్సు ఓటమి తప్పిపోయినది. మైసూరుజట్టుకు 6 పాయింట్లు, ఆంధ్ర జట్టుకు 3 పాయింట్లు లభించాయి.

మలేరియా నిర్మూలనం దేశక్షేమానికి ముఖ్యం

—: x :—

అఖిలభారత పరిశీలకుల సమావేశంలో రాష్ట్రగవర్నరు శ్రీ సచార్ ప్రసంగం

హైదరాబాద్, డిసెంబర్ 19:—

మలేరియా, బోదకాలు క్రిములను సంహరించి, ఈ వ్యాధులను తొలగించేందుకు సర్వ ప్రయత్నాలు చేయాలని బేగంపేట పబ్లిక్ పాఠశాలలో అఖిలభారత మలేరియా, బోదకాలు రోగాల పరిశీలకుల వార్షిక సమావేశాన్ని ఇవాళ ఉదయం ప్రారంభిస్తూ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సూచించారు.

చంటిపిల్లల మరణాలలో పది, పదిహేను శాతంవరకు మలేరియా కారణమనీ, స్త్రీ పురుషులలో యువకులు చాలామంది ఈ వ్యాధితో బాధపడుతున్నారనీ, కాబట్టి ఈ వ్యాధిని కూకటివేళ్ళతో తొలగించడం భారత జాతి ఆరోగ్యానికి అత్యవసరమని శ్రీ సచార్ వివరించారు.

ఈ వ్యాధివచ్చే యువతీ యువకులు అసలే బీదవారు గనుక, వారి ఆరోగ్యం చెడి జీవనోపాధి లేక అకాలమృత్యువువాత పడుతున్నారనీ, కాబట్టి మలేరియాను నిర్మూలించడానికి ఎక్కువగా కృషి చేయాలనీ గవర్నరు ఉద్బోధించారు.

మలేరియా నిర్మూలన కార్యక్రమాలకు ప్రపంచ ఆరోగ్యసంస్థ తదితర అంతర్జాతీయ సంస్థలు సహాయపడుతున్నాయన్నారు. మలేరియా క్రిములను వ్యాపింప జేసె దోమలు కొన్ని దేశాలలో క్రిమి సంహార మందులను తట్టుకుని బ్రతకగలుగుతున్నాయనీ, వీటిని చంపడానికి మరొక తీవ్రమైన మందును కనుక్కోవాలనీ శ్రీ సచార్ సూచించారు.

కార్యక్రమాన్ని జయప్రదంగా మలేరియా కార్యకర్తలు అమలు పరచాలనీ, ఈ వ్యాధివల్ల కలిగే ప్రమాదాలను గూర్చి ప్రజలకు తెలియజేయాలనీ, ఆంధ్ర ప్రదేశ్ కోస్తాలో ఈవ్యాధి ప్రబలంగా ఉందనీ, మిగతా ప్రాంతంలో అంటువ్యాధిగావస్తూ ఉంటుందనీ, మలేరియా జ్వరం వచ్చినవారు అశక్తులవుతున్నారనీ, దుర్భర జీవితాలను గడుపుతున్నారనీ దీనిని నిర్మూలించడం అత్యవసరమనీ శ్రీ సచార్ తెలియజేశారు.

ఈ సమావేశంలో జరిగే చర్చలు కార్యక్రమాలను ఎక్కువ జయప్రదంగా అమలుపరచడానికిఉపకరిస్తాయనిఆశిస్తున్నాననిచెప్పారు.

ఈ సమావేశం అయిదు రోజులు జరుగుతుంది. రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. మంచి మంచి డాక్టర్లు, శిక్షణ పొందిన వ్యక్తులు, జీతభత్యాలు మెడికల్ ఆఫీసరుతో పాటు ఉన్నా, ఈ మలేరియా రంగంలోకి రావడంలేదనీ, ఇదే పెద్ద ఇబ్బంది అని ఆరోగ్యమంత్రి తమ అధ్యక్షోపన్యాసంలో తెలియజేశారు. శిక్షణపొందిన పిమ్మట మలేరియా ఉద్యోగులు కొంతమంది రాజీనామా దాఖలుచేస్తున్నారని చెప్పారు. అమలు పరుస్తున్న కార్యక్రమాలను మంత్రి వివరించారు. దోమలను చంపే కార్యక్రమాన్ని 1958 ఏప్రిల్ మాసంలో అమలుపరచడం ప్రారంభించారనీ, ఇంతవరకు దాదాపు వంద కోట్ల రూపాయలను వెచ్చించారనీ, మలేరియాను అదుపులో పెట్టడానికి ఇంతక్రితమే దేశంలో చాలా ఖర్చుపెట్టారనీ ఆరోగ్యమంత్రి చెప్పారు.

ఇంటింటికి తిరిగి దోమలను అన్వేషించి, వాటిని చంపే కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈ సంవత్సరం ప్రవేశపెట్టారనీ, చాలామంది కాపుదలకు ప్రభుత్వం నియమించిందనీ, అయినా ప్రజలు తమ గృహాలలో దోమలను చంపే మందు ఛల్లడానికి అంగీకరించడంలేదనీ, యెల్లారెడ్డిలో కార్యక్రమాలకు రు. 1.2 లక్షలు కేటాయించారనీ, ఈ సమావేశం చేసే సూచనలను ప్రభుత్వం జాగ్రత్తతో ఆలోచిస్తుందనీ మంత్రి తెలియజేశారు.

"పశ్చాత్తాప తప్పులైన వారిని క్షమిస్తాను"

—: x :—

రాజధానికి తిరిగి వచ్చినమీదట చక్రవర్తి హెయిలీ సెలాసీ ప్రకటన

అడిస్ అబాబా, డిసెంబర్ 19:—

ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ రాజధానికి తిరిగి వచ్చిన మీదట రేడియో ద్వారా ఒక ప్రకటన చేస్తూ, లొంగిపోయి తప్పును ఒప్పుకున్న తిరుగుబాటుదారులందరినీ క్షమిస్తానని తెలియ చేశారు. అన్ని రాష్ట్రాలలోని తన ప్రతినిధులకు వారు లొంగిపోవచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

"బాధ్యతా రహితమైన" ఈ తిరుగుబాటు జరిగినందుకు ఆయన సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రాణాలను కోల్పోయినవారందరి కుటుంబాలపట్ల తన సానుభూతిని ప్రకటించారు.

ఇథియోపియా సాధించిన అభివృద్ధిని ప్రస్తావించి, ప్రపంచదేశాలతో స్నేహాలను కుదుర్చుకొనడానికై తాను విదేశాలలో పర్యటనలు జరుపుతున్నానని ఆయన తెలియజేశారు.

యువరాజుచే స్వాగతం

చక్రవర్తి రాజధానికి రాగానే యువరాజు అస్ఫావాసెన్ స్వాగత మిచ్చారు. తిరుగుబాటు నాయకుడు యువరాజేనని మొట్టమొదట వార్తలు వెలువడినవి.

అంతేతే, యువరాజు "ఇటువంటి పనికి దిగినట్లు" తాను నమ్మజాలనని చక్రవర్తి తన ప్రాబెరిపర్యటనను అపుచేసుకుని శుక్రవారం రాత్రి ఇరిట్రియాలోని అస్మారా నగరం చేరుకొనె అన్నారు.

శ్రీ అల్లూరి హెచ్చరిక

[1 వ పేజీ తరువాయి]

శ్రీయుతులు మరుపిళ్లచిట్టి, 'పేట బాపయ్య, సంబారి శ్రీనివాసరావు గార్లు ప్రసంగించారు. శ్రీ కుదరవల్లి విశ్వేశ్వరరావు కొన్ని తీర్మానాలు ప్రతిపాదించారు. శ్రీ మాదల వెంకటేశ్వరరావు, శ్రీ నాదెళ్ల సత్యనారాయణగార్లు బలపర్చారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కృతజ్ఞత వెలిబుచ్చి ఇలా ప్రసంగించారు :

"అగిరిపల్లిలో అన్నివర్గాలవారు నాకిచ్చిన మనఃపూర్వక స్వాగతమునకు కృతజ్ఞుణ్ణి. మీరు చూపిన ఆదరణ అపారం. ఇదంతా కాంగ్రెసు సంస్థపైన మీకున్న విశ్వాసం తెలుపుతుంది. రైతులు, గ్రామీణులు మీకష్టాలను విన్నవించుకొన్నారు. విద్యుచ్ఛక్తి కావాలన్నారు. చెరువుల మరమ్మతులు, ప్రాజెక్టులు, రోడ్లు కావాలన్నారు. మీ కోర్కెలు సక్రమమైనవి. అవి గొంతెమ్మ కోర్కెలు కావని నేను ప్రభుత్వం తరఫున ఒప్పుకొంటున్నాను. విద్యుచ్ఛక్తి కావాలన్నారు. అన్నిగ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వడానికి ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. పరికరాలు, తీగెలు, ఇతర సామాను కావలసివుంది. విద్యుచ్ఛక్తి ఇవ్వడంవల్ల ప్రజలకు కూడా ప్రయోజనం వుంది. ప్రభుత్వానికీ ప్రయోజనం వుంది. మెట్టతాలూకాలకు ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం విద్యుచ్ఛక్తిని ఏర్పాటు చేయాలని కృషిచేస్తున్నది. మీ తాలూకాలో వెలువర్కలో ఇప్పుడు ఈ పని జరుగుతున్నది. ముసునూరు, గుడిపాడు, చొక్కపల్లి, కాటేనిపాడు గ్రామాలకు విద్యుచ్ఛక్తి మంజూరైంది.

తోటపల్లి, చింతపల్లి, అక్కిరెడ్డిగూడెం, అన్నవరం, నర్సింగపాలెం, బొద్దనపల్లి గ్రామాల పథకాలు ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

తమ్మిలేరు పథకం ప్రాముఖ్యం

ఇకపోతే నీటిపనరుల పథకాలక్రింద మీరు కొల్లేటి ముంపు నివారణ పథకం క్రింద తమ్మిలేరు పథకం కావాలన్నారు. తమ్మిలేరు ఆవసరం గురించి నేను కూడా శాసనసభ్యుడుగా వున్నప్పుడు ఆందోళన చేశాను. 45 వేల ఎకరాల భూమి సాగవుతుంది. ఈ పథకం తృతీయ పంచవర్ష ప్రణాళికలో మాధ్యమిక తరగతికి చెందిన నీటివనరుల క్రింద ఆమోదించాము అని చెప్పడానికి సంతోషంగావుంది. తమ్మిలేరు రిజర్వాయరు పని ప్రారంభించాం కూడా. 4 లక్షల రూపాయల ఖర్చుతో ప్రభుత్వం చింతలపూడి తాలూకా ఎర్రంపల్లిలో భవనాలు, కార్యాలయాలు నిర్మిస్తున్నది. ప్రభుత్వం ఈ విషయంలో కంకణం కట్టుకున్నది.

బుడమేరు రిజర్వాయరు

బుడమేరు రిజర్వాయరు గురించి ఆలోచిస్తాము. ఈ పథకాన్ని విరమించారనే భయం వుండనక్కర్లేదు. దేశం యొక్క సంపదను పెంపొందించడానికి ప్రభుత్వం నీటిపారుదల సౌకర్యాలను విరివిగా అవసరమైనంతవరకు చేస్తుంది. నాగార్జునసాగర్ రెండవదశ ఆగిపోదు. ఎర్రకాలవదాకా తీసుకుపోవాలని నిశ్చయించాం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపాం."

ఇంతకుముందు ఆయన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.

ప్రధాని నెహ్రూకు నేపాల్ రాజు లేఖ

ఉభయదేశాల సంబంధాలకు విఘాతకరం కాదని వివరణ

న్యూఢిల్లీ, డిశంబర్ 19 :—

తన మంత్రులందర్నీ బర్తరఫ్ చేసి, పార్లమెంటును ఎందుకు రద్దు చేయవలసినదీ వివరిస్తూ నేపాల్ రాజు మహేంద్ర నేడు ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాశారు.

హటాత్తుగా సంభవించిన యీ పరిణామాలు నేపాల్, భారత దేశాల మధ్య సంబంధాలలో ఎట్టి మార్పును గాని తీసుకురావని నేపాల్ రాజు తన లేఖలో స్పష్టంగా పేర్కొనినట్టు తెలుస్తున్నది.

నేపాల్ భద్రత దృష్ట్యా ప్రజల శ్రేయస్సు దృష్ట్యా తను యీ చర్యలు గైకొన్నట్టు కూడా ఆ లేఖలో ఆయన వివరించాడట.

ఖాట్మాండులోని భారతరాయబారి శ్రీ ఆర్. హెచ్. దయాళ్ త్వరలోనే నేపాల్ రాజును కలుసుకొన బోతున్నారు. తరువాత నేపాల్ ప్రస్తుత పరిస్థితిని గూర్చి భారత విదేశాంగ మంత్రిత్వ శాఖకు వివరణాత్మకమైన ఒక నివేదికను ఆయన పంపవచ్చు.

ఈ చర్యల ఫలితంగా నేపాల్‌లో ప్రజాస్వామ్యానికి దెబ్బ తగిలినట్టు పార్లమెంటరీ వర్గాల వారంతా భావిస్తున్నప్పటికీ నేపాల్ రాజు అట్టి చర్యలు గైకొనడానికి ప్రోద్బలించిన పరిస్థితులు ఏవిటో యింతవరకు యింకా స్పష్టం కాలేదు. అయితే పరిస్థితిని కనిపెట్టి నేపాల్ రాజు తిరిగి ఎన్నికలు జరిపించడానికి తగు చర్యలు గైకొనవచ్చునని యిక్కడి రాజకీయ వర్గాల వారు విశ్వసిస్తున్నారు.

ఈ లోగా పరిపాలనలో అవినీతిపెచ్చు పెరగడం కమ్యూనిస్టు కార్యక్రమాలు విస్తృతరూపం ధరించడం నేపాల్‌రాజు చర్యలను ప్రధాన కారణాలుగా పేర్కొనబడుతున్నవి.

మైసూరులో ఏనుగులను పట్టుకొనే కార్యక్రమం

రాష్ట్రపతిచే సందర్శన

మైసూరు, డిసెంబరు 19 :—

ఇక్కడకు 50 మైళ్ళదూరంలోగల కకన్ కోటె ఆరణ్యాలలో కాబినీనదీ తీరాన ఏనుగుల గుంపును తరిమి పట్టుకునే బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడు ముగ్ధులై తిలకించారు. నదీ ప్రవాహానికి ఎదురుగా ఏనుగులను తరిమిపట్టుకోవడమన్నది అత్యంత శ్రమతో కూడుకున్న విషయం. కాని యివ్వాళ యీపని 35 నిమిషాలలో విజయవంతంగా ముగిసింది. కొమ్ముబూరాలు పూదటం, డప్పులు మ్రోగించడం, కేకలు వేయడం సాగించి ఆటవికజనం, అటవీసంరక్షక దళాలవారు ఏనుగుల గుంపులను చుట్టుముట్టి నీటిలోనికి తరిమి అతినైపుణ్యంతో వాటిని పట్టుకొన్నారు.

బస్సుల జాతీయకరణ

—: x :—

కొత్తమార్గాలకే పరిమితంకావాలని అఖిల భారత రవాణా ఆపరేటర్ల సభ తీర్మానం

ఇండోర్, డిసెంబర్ 18:—

ప్రైవేటు బస్సు సర్వీసులు సమర్థవంతంగా పనిచేస్తున్న ప్రాంతాలకు బస్సుల జాతీయకరణను విస్తరింప చేయపద్దనీ, కొత్త మార్గాలమీద, ప్రభుత్వ బస్సు సర్వీసులు చాలినంతగా లేనిచోట్ల మాత్రమే ఈ సూత్రాన్ని వర్తింపచేయాలనీ గతరాత్రితో సమాప్తమైన అఖిలభారత మోటారు ఆపరేటర్ల 12 వ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

ఈ సమావేశం మూడురోజులు జరిగింది. బ్రతుకుతెరువు అవకాశాలను లేకుండా చేయటానికి ప్రభుత్వం త్వరపడరాదని కోరుతూ ఈ సమావేశం ఒక తీర్మానం చేసింది. ప్రైవేటు సర్వీసులమీద ప్రభుత్వపు కంట్రోలును తగ్గించటం గురించి ప్రభుత్వం ఆలోచించాలనీ, ఇలా చేస్తే ప్రజలకు చౌకగా, సమర్థవంతమైన రవాణా సౌకర్యాలు కలిగించాలన్న ప్రభుత్వ ఆశయం చక్కగా నెరవేరుతుందని, ప్రస్తుతపు ఆపరేటర్లను తొలగించే అవసరంకూడ ఉండదని ఈ తీర్మానం వివరిస్తున్నది.

వాయిదా పద్ధతిపై నడిచే కంపెనీలకు, ఆపరేటర్ల సహకార సంఘాలకు సహాయం చేయటంకోసం రవాణా ఫైనాన్స్ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ఈ సమావేశం మరొక తీర్మానం చేసింది. ఈ సంస్థలు ఆ ధనాన్ని సమంజసమైన వడ్డీకి ఆపరేటర్లకు ఇస్తుండాలని కూడ ఈ తీర్మానంలో ఉన్నది.

కొత్తరోడ్ల అభివృద్ధికి, ప్రస్తుతమున్న రోడ్ల నిర్వహణకు కేటాయించిన ధనాన్ని పెంచవలసిందిగా ఈ సమావేశం ప్లానింగ్ కమిషన్‌ను అభ్యర్థించింది.

టైర్ల విషయంలో ఆపరేటర్లు పడుతున్న ఇబ్బందులను తొలగించటానికి ఈ సమావేశం ప్రభుత్వానికి కొన్ని మార్గాలను సూచించింది. టైర్‌కంట్రోల్ ఆర్డర్ అవసరమని, టైర్లను అత్యావశ్యకరవస్తువుల చట్టం క్రిందికి తేవాలని వీరు కేంద్రాన్ని కోరారు. ఆ పని జరిగేలోగా టైర్లను వినిమయదారుల సహకార సంఘాలకు ఇయ్యాలని కూడ వీరు గట్టిగా ప్రభుత్వాన్ని కోరారు. టైర్ డీలర్ల సంఘాలలో ఆపరేటర్లకు తగిన ప్రాతినిధ్యం ఉండాలనికూడ ఈ సమావేశం కోరింది.

ఒకేదఫా పన్ను విధించే సూత్రాన్ని అమలు పరచవలసిందిగా ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ఒక తీర్మానం చేసింది.

వినిమయదారుల సహకార సంఘాలు, సేవా సహకార సంఘాలు ఏర్పాటు చేయటాన్ని ప్రోత్సహించవలసిందిగా ఈ సమావేశం కేంద్రాన్ని కోరింది.

భారతదేశంలో విదేశీ కంపెనీల పెట్టుబడులు

—: x :—

ముందు ముందు ఇంకా పెరిగే అవకాశాలు కలవని ఆర్థికమంత్రి మొరార్జీదేశాయ్ ఉద్ఘాటన

న్యూ ఢిల్లీ, డిసెంబరు 18:—

ముందు ముందు రానున్న సంవత్సరాలలో భారతదేశంలో విదేశ పెట్టుబడి వెనుకటి కంటె చాలా పెరిగే సూచనలు కానవస్తున్నాయని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ అన్నారు.

జాతీయ ఉత్పత్తి వ్యవహారాల సంఘం వారు ఏర్పాటుచేసిన పారిశ్రామికవేత్తల మహాసభ అంతిమ సమావేశంలో మాట్లాడుతూ ఇండియాలో విదేశ పెట్టుబడి వ్యాపారానికి ఇంటా బైట కూడా ఎక్కువ ఉత్సాహ ప్రోత్సాహాలు కానవస్తున్నవని శ్రీ దేశాయ్ అన్నారు.

విదేశ కంపెనీలతో కలసి వారి పెట్టుబడి సహకారంతో పరిశ్రమలు నెలకొల్పే విషయంపై భారత ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తుల సంఖ్య గడచిన ఒకటి రెండేళ్లలో కంటే ఎంతో పెరిగిందని కూడా ఆయన అన్నారు.

ఇటీవల అంచనాలను బట్టి చూస్తే భారత దేశంలో విదేశ కంపెనీల దీర్ఘకాలిక పెట్టుబడులు వెనుకటికంటె ఎంతో పెరిగాయి. ముందు ముందు ఇవి యింకా మరింత పెరిగే సూచనలు కానవస్తున్నాయని శ్రీ దేశాయ్ అన్నారు.

దీన్నిబట్టి భారత దేశంలో దేశీయమైనది కావచ్చు, విదేశీయమైనదీ కావచ్చు. ప్రైవేట్ వ్యాపారం విస్తృతాభివృద్ధిని పొందడానికి అనేక హెచ్చు అవకాశాలు కానవస్తున్నాయని అయితే ప్రైవేటు వ్యాపారస్తులు యీ అవకాశాన్ని ఎంతవరకు సద్వినియోగం చేసుకుంటారన్నది దేశ సాంఘిక ఆర్థికాభివృద్ధి లక్ష్యాల సాధనలో వీరు ధరించే పాత్రను అనుసరించబడి వుంటుందని ఆయన అన్నారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ సహకారంతో యీ సభను ఏర్పాటు చేయడం జరిగినది.

తాజా వార్తలు

మిల్లుబట్టలధరలు మరికొంత తగ్గింపు

న్యూ ఢిల్లీ, డిసెంబరు 19:—

కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, బట్టలమిల్లుల వర్తకుల ప్రతినిధి శ్రీ జి. డి. సొరుచి నేడిక్కడ కొనసాగించిన చర్చల ఫలితంగా మిల్లుబట్టల ధరలను నూటికి మరొక అయిదువంతులు తగ్గించడానికి మిల్లుబట్టల ఉత్పత్తిదారులు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

కోయిరాలా అధికార నివాసంపై పోలీసుల దాడి

ఖాట్మండూ, డిసెంబర్ 19:—

పదవీచ్యుతుడైన నేపాల్ ప్రధాని శ్రీ కొయిరాలా అధికార నివాసాన్ని నేడు పోలీసులు సోదాచేసి కొన్ని పత్రాలను పట్టుకున్నారు. పోలీసులకు కొన్ని రివాల్వర్లు కూడా దొరికాయి. ఈ రివాల్వర్లలో ఒకటి ఇజ్రాయల్ ప్రధాని ఇటీవల శ్రీ కొయిరాలాకు బహూకరించినది.

రోదసీయానపేటిక ప్రయోగం

కేప్ కానెవ్రాల్, ఫ్లారిడా, డిశంబర్ 19 :—

వివిధ పరికరాలు అమర్చబడిన రోదసీ యానపేటికను అంతరిక్షంలోకి విసరడానికి వీలుగా రూపొందించిన అత్యంత శక్తిమంతమైన రెడ్‌స్టోన్ రాకెట్‌ను ఒకదానిని అమెరికా నేడుప్రయోగించినది. వచ్చే ఏడాది యిటువంటి పేటికలలో మనిషిని వుంచి అంతరిక్షంలోకి ప్రయోగించడానికి అమెరికా యోచిస్తున్నది.

విమానవాహక నౌకకు అగ్ని ప్రమాదం

న్యూయార్క్, డిసెంబరు 19:—

విమానాలను రవాణాచేసే ఒక అమెరికా నౌక నిర్మాణంలో నిమగ్నులైవున్న 200 మంది పనివారు నేడు ఆ నౌకకు నిప్పు అంటుకొనిదగ్ధమైపోయిన సందర్భంలో లోపల చిక్కుకున్నట్లు అనుమానించబడుతున్నది. ఈ నౌక పూర్తిగా దగ్ధమైపోయినట్లు చూసినవారు చెబుతున్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబ 19:—

నేటి ఓపెనింగ్	32.42
నేటి క్లోజింగ్	32.36

కాంగో పార్లమెంటు పునస్సమావేశాన్ని కోరుతూ ఆంగ్లో అమెరికన్ తీర్మానం

—: x :—

సమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదన

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, డిసెంబర్ 18:—

కాంగోలీస్ సేనాని కర్నల్ మొబుటూ సెప్టెంబర్ నెలలో తిరుగుబాటు జరిపిన పిదప మూసివేయబడిన పార్లమెంటు పునస్సమావేశం కావడాన్ని లక్షించిన ఒక తీర్మానాన్ని బ్రిటన్, అమెరికాలు నేడు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించాయి.

ప్రెసిడెంట్ కసావుబూ త్వరలో జరిపించనెంచిన రౌండ్ టేబుల్ సభ అక్కడి సంక్షోభాన్ని శాంతియుతమార్గాలద్వారా తొలగించి, సమైక్య సాధనకు తోడ్పడగలదనే ఆశాభావాన్ని జనరల్ అసెంబ్లీ వెలిబుచ్చాలనికూడా బ్రిటన్ అమెరికాలు తమతీర్మానంలో పేర్కొన్నాయి.

జపాన్, ఫ్రెంచి ఆఫ్రికా రాజ్యాలలో కొన్ని కూడా ప్రతిపాదనలో చేతులు కలుపుతున్న ఈ తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ రేపు చర్చించగల దనుకొంటున్నారు.

తక్షణమే నిర్బంధంలో వున్న కాంగోలీస్ నాయకులందరినీ విడిచిపుచ్చి, పార్లమెంటును పునస్సమావేశపరచాలనీ, రాజకీయ వ్యవహారాలలో జోక్యంకలిగించుకోకుండా సాయుధ బలాలను నివారించాలనీ, బెల్జియన్ సైనికోద్యోగులను సిబ్బందినీ ఉపసంహరింపజేయాలనీ కోరిన ఇండియా, యుగోస్లావియాలు ప్రతిపాదించిన తీర్మానానికి ఎదురుతీర్మానంగానే ఈ ప్రతిపాదన జరిగింది.

బయట జోక్యంతో నిమిత్తం లేకుండా పార్లమెంటును పునస్సమావేశపరచడంలో కాంగో ప్రభుత్వ నాయకునకు సర్వవిధాల శ్రీ హామర్ షెల్డ్ తోడ్పడాలని ఆంగ్లో అమెరికన్ తీర్మానం మున్నాయిదా సూచించింది.

అన్ని రాజ్యాలు ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా గాని కాంగోకు ఆయుధాలు సరఫరా చెయ్యరాదనీ, శ్రీ హామర్షెల్డ్ తనకు నియుక్తమైన బాధ్యతలను భద్రతాసంఘం, జనరల్ అసెంబ్లీల తీర్మానాలకు అనుగుణంగా నిర్వర్తించాలనీ కూడా ఈ తీర్మానం సూచించింది.

క్రిస్మస్ విరామానికి ముందుగా కాంగో, అల్జీరియా సమస్యలపై చర్చను పూర్తి చెయ్యాలనే అభిప్రాయంతో జనరల్ అసెంబ్లీ నేడు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి కూడా సమావేశాలను ఏర్పాటు చేసింది.

శ్రీ రాజేశ్వర్ దయాళ్‌పై కమిషనర్ ఆరోపణ

ప్రెసిడెంట్ కసావుబూ క్రిందవున్న కమిషనర్ల కౌన్సిల్ సభ్యుడు — రక్షణ శాఖ కమిషనర్ జనరల్ ఫెర్డినాండ్ కసాడి ఈనెల 15 వ తేదీని పత్రికా ప్రతినిధుల సమావేశంలో కాంగోలోని సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్ సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చెవ్‌తో లాలూచీ అయి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

కొన్నిరోజులక్రితం అయితే ఈ ఆరోపణ కొంత కలవరపాటు కలిగించి వుండేదేమో కాని యిప్పుడు ఎవరూ నమ్మరు" అని ఒకపాశ్చాత్య రాజ్యాల పరిశీలకుడు అన్నాడు.

శ్రీ మీనన్ ఆక్షేపణవల్ల చర్చకు వాయిదా

బ్రిటిష్ ప్రతినిధి శ్రీ డేవిడ్ ఆరమ్స్ బీగోర్ ప్రసంగించిన ధోరణిలో వున్న ఒక తీర్మానాన్ని "తొందరగా" ఆమోదింపజేయడానికి జరిగిన ప్రయత్నాలపట్ల భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ తీవ్రమైన ఆక్షేపణ చెప్పడం ఫలితంగా జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ శ్రీ బోలాండ్ నిన్నరాత్రి చర్చను వాయిదా వేయవలసివచ్చిందని లాబీవర్గాలవారు అన్నారు.

బ్రిటన్ తలపెట్టిన తీర్మానంలో రాజకీయ నిర్బంధితుల విడుదలగాని, మొబుటూ బలాల నిరాయుధీకరణగాని లేనేలేదని వీరు అన్నారు.

ఇండియాపై బెల్జియం చేసిన విమర్శ కాంగోపట్ల దాని అలక్ష్య భావానికి తగినట్లుగానే వుందనీ, ఆ విమర్శ తటస్థ రాజ్యాల ప్రతినిధులకు ఆశ్చర్యంకలిగించలేదనీ కూడా పరిశీలకులు అన్నారు.

యాటంబాంబు ఉత్పత్తిలో ఇజ్రాయల్‌కు ఫ్రాన్సు సహాయం

న్యూయార్క్, డిసెంబర్ 19:—

యాటంబాంబులను తయారుచేసే విషయంలో ఫ్రాన్సు, ఇజ్రాయిల్‌కు సహాయపడుతున్నట్టు న్యూయార్క్ టైమ్స్ పత్రిక నేడొక వార్తను ప్రకటించింది. బీర్‌షెబావద్ద ఇజ్రాయల్ ఒక పెద్ద యాటమిక్ రియాక్టర్‌ను నిర్మించే విషయంలో ఫ్రాన్సు సహాయపడుతున్నదని ఈ వార్తలో వివరింపబడింది.

'న్యూయార్క్ టైమ్స్' ప్రకటించినవార్తను ఖండిస్తూ ఫ్రాన్సు విదేశాంగశాఖ నేడు ఒక ప్రకటన చేసింది. అణుశక్తి రంగంలో శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే ఫ్రాన్సు ఇజ్రాయల్‌కు చేసే సహాయం పరిమితమై ఉన్నదని ఒక విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

సభ్యుని మృతిపట్ల రాజ్యసభ సానుభూతి

న్యూ ఢిల్లీ, డిసెంబరు 19:—

పార్లమెంటు సమావేశానికి హాజరవుతూ, మధ్య మార్గంలో మరణించిన మైసూరు సభ్యుడు శ్రీ యమ్. వాలీయుల్లా మృతికి సంతాప సూచకంగా నేడు రాజ్యసభా సభ్యులు ఒక నిమిషం మౌనసందాళ్ళి నిల్చున్నారు.

గరీబ్

చురుకైన బుర్ర



"తపాలా బిళ్ళలు కావాలా?" "నీకు అవసరం లేనప్పుడు మరి ఎందుకు కొన్నావు?" "తప్పనిసరి అయింది—" "గల్లాపెట్టెలో అడుగున కొన్ని పాత బేడకానులు కనిపించాయి. పోస్టాఫీసులోతప్ప యింకెక్కడా అవి చెల్లవుగదా!"



అస్సాంలో బానిసలకు స్వేచ్ఛాప్రదానం

పరిపాలకుల కృషి

షిల్లాంగు, డిసెంబరు 18.— గిరిజనుల కుల పెద్దల ఆధీనంలోవున్న బానిసలకు స్వేచ్ఛ ప్రసాదించడానికి వాయువ్య సరిహద్దు పరిపాలనాధికారులు నిర్ణయించుకొన్నారు. కుల పెద్దలకు నష్టపరిహారం చెల్లించి. ఇప్పటికే చాలమంది బానిసలను విడిపించారు. ఈవిషయంలో పూర్తి ఆధికారం రాజకీయ ఉన్నతాధికారి కొసంగ బడింది ఆయన ఎవరికి ఏవిషయంలో ఎంత నష్ట పరిహారం యివ్వ ఎలసినదీ నిర్ణయించి బానిసల విడుదలకు పూనుకొంటారు.

విద్యావిధానం : ప్రభుత్వ అజమాయిషీ

ఆచార్య వినోబాభావే విమర్శ

వారణాసి, డిసెంబరు 18:— విద్యా విధానంపై పూర్తి ప్రభుత్వాధికారం, విద్యార్థులను అమ్ముపోసి ఒకే పోలిగా తయారు చేసే పద్ధతి, దేశానికి ప్రమాదకరమైనవని నిన్న యిక్కడ విద్యార్థుల సమ్మేళనంలోమాట్లాడుతూ ఆచార్య వినోబాభావే అన్నారు.

విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనక తమ విద్యపట్ల దృష్టిని కేంద్రీకరించాలని ఆయన చెప్పారు.

సోషలిస్టు శక్తులకు పి.యస్.పి. ఆహ్వానం

కార్యదర్శి శ్రీ గోరే ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18 తమ పార్టీనుంచి నిష్క్రమించిన వారిని తిరిగి చేర్చుకొందుకు ప్రజాసోషలిస్టుపార్టీ సిద్ధంగా వున్నదని పార్టీ కార్యదర్శి శ్రీ గోరే నిన్నయిక్కడ ప్రకటించారు.

సోషలిస్టులు, ప్రజాసోషలిస్టు పార్టీకి సన్నిహితంగా వుండడానికి ఇచ్ఛగిస్తున్నారని ఇటీవల రామమనోహర లోహియా కావించిన ప్రకటనపై శ్రీ గోరే వ్యాఖ్యానిస్తూ, దేశంలోగల సోషలిస్టు శక్తులను తన జండాక్రింద సమీకరించాలని ప్ర. సో. పార్టీ వాంఛిస్తున్నదని శ్రీ గోరే అన్నారు.

అఖిలభారత ఉర్దూ కవుల గోష్ఠి

ఈనెల 19వ తేదీన బొంబాయ్ రేడియో కేంద్రంచే ప్రసారం

బొంబాయి, డిసెంబరు 18.— ఈ నెల 19వ తేదీన బొంబాయి రేడియో కేంద్రంలో అఖిలభారత ఉర్దూ కవుల కవితా గోష్ఠి ఏర్పాటు చేయబడింది. గోష్ఠిలో సిద్దికీ షేక్ బదాయుని, సికిందర్ ఆలీ, వలీకీసిద్దీ ప్రభృతులు పాల్గొంటారు కేంద్రమంత్రి శ్రీ ఖాజి గోష్ఠికి అధ్యక్షత వహిస్తారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

సీలువేయబడిన టెండర్లు రిజిస్టర్డు అయిన కంట్రాక్టర్లనుండిగాని లేక పెద్ద కంపెనీలనుండి దిగువ నుదహరించిన పనులకొరకు తీసుకొన బడును.

నె.	పనిపేరు.	కంట్రాక్టు సొమ్ము రూ	కంట్రాక్టు పద్ధతి	ధరావతు డబ్బు రూ	టెండరు ఫారంఖరీదు రూ	పని పూర్తి చేయు కాలము.
1	ఖమ్మంజిల్లా బూర్గంపాడు తాలూకా కొత్తగూడెంలో 120 మంది మైనింగు యిన్‌స్టిట్యూట్ విద్యార్థుల వసతిగృహము నిర్మాణము చేయుట.	284000/—	లం సం	7100/—	17 34	12 మాసములు

1. టెండర్లు ది. 28—12—60 మధ్యాహ్నము గం. 3—00 వరకు తీసుకోబడి ఆదేదినమున గం 3—30కు తెరువబడును.
2. టెండర్ల దస్తావేజా ఫారము వగైరాలు ది 20—12—60 నుండి 26—12—60 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవు దినములు మినహా) పొందవచ్చును ఈ పైకము బ్యాంకు లేక ట్రజరీ చలానుద్వారా దాఖలు చేయవలెను.
3. ఇన్‌కంటాక్సు, సేల్సు టాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండర్లు దాఖలు చేయవచ్చును.
4. ఎం. డి. యస్. యస్ మరియు ఇండియన్ స్టాండర్డు కోడు ఆఫ్ ప్రాక్టీస్ ననుసరించి పని పూర్తి చేయు వలయును.
5. టెండరు దాఖలుచేయు ఫారములు తాము పూర్తిచేసి వసుల లిస్టు దాఖలు చేయవలెను.
6. టెండరు ఫారములు పోస్టుద్వారా తెప్పించుకో దలచినవారు పోస్టలు ఛార్జీలు దరఖాస్తుతో ముందుగానే పంపవలయును., ఏ కారణమువల్లనైనను టెండరు ఫారములు సకాలములో చేరని బాధ్యత డిపార్టుమెంటుపై నుండదు.

పి. చందర్ రావు.

సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి వరంగల్‌సర్కిల్, హన్మకొండ.

విజయవాడ శ్రీ కల్పనాకళామందిర్ మూడవ వార్షికోత్సవంలో సంగీత నాటకఅకాడమీసభ్యులుగా ఎన్నికైన శ్రీ సుంకర కనకారావును సన్మానంచేసినప్పటిచిత్రం. శ్రీ ఏ జి ఎం. సోమయాజి ప్రభృతులు ఉన్నారు.

విద్యాసంస్థల ప్రభావం పరిసరాలకు వ్యాపించాలి

అక్షరాస్యులను తయారుచేయడం చాలదని నాగపూర్‌లో ప్రెసిడెంట్ ప్రసాద్ ఉద్ఘాటన

నాగపూర్, డిసెంబర్ 19 — విద్య ఉత్తమోత్తమ ఆదర్శాలకు, మంచికి ప్రాతినిధ్యం వహించి మానవ పరిసరాలను తన ప్రభావంతో ప్లావితం చేయాలనీ, కేవలం అక్షరాస్యులైన స్త్రీ పురుషులను తయారుచేసే విద్యా సంస్థ సఫలీకృతం కాజాలదని ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ప్రస్తుతం నాగపూర్ మహావిద్యాలయమేపేరుతో నడుస్తున్న మారిస్ కళాశాల అమృత మహోత్సవాలను ప్రారంభిస్తూ డాక్టర్ ప్రసాద్ ఇలా అభిభాషించారు. "విద్యాసంస్థ తన చుట్టు పట్టులను అభివృద్ధి చేయటానికి తన ప్రభావాన్ని ప్రసరింపజేయాలి. ఉత్తమము, ఆదర్శ ప్రాయము అయిన వాటికి అది ప్రాతినిధ్యం వహించి నిలబడాలి కేవలం అక్షరాస్యులైన స్త్రీ పురుషులను తయారు చేయటంతో సంతృప్తి పడుతూ పరిసరాలను తన ప్రభావంలోనికి కొనితేలేని విద్యాసంస్థ సఫలమైనదని అనలేము"

విద్యా సంస్థలను గురించి చెప్పిన ఈమాట ప్రతి విద్యావంతునికి కూడ వర్తిస్తుందని, విద్యావంతుడు తన చుట్టు ఉన్న ప్రజలను అభివృద్ధి చేయవలసి ఉన్నదని ప్రెసిడెంట్ ప్రసాద్ ఉద్బోధించారు. విద్యావంతులు ఈ దృక్పథాన్ని, ఈ ప్రమాణాన్ని అనుసరించినచో విద్యా ప్రభావం పాక్షికంగా మాత్రమే ఉంటుందని ఆయన అన్నారు. 75 వ వార్షికోత్సవం జరుపుకొంటున్న మారిస్ కళాశాల వంటి సంస్థ తాను సాధించిన విజయాలను ఈ ప్రమాణంతో కొలిచి చూచుకోవాలని డాక్టర్ ప్రసాద్ అన్నారు. ఈ కళాశాల ఆనతికాలంలోనే ఆ ప్రాంతాల ప్రజలను అక్షరాస్యులను చేయటమే కాక అవిద్యా నిర్మూలనకు తగిన వాతావరణాన్నికూడ సృష్టించినదని ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రశంసించారు.

ఈ ఉత్సవాన్ని ప్రారంభించిన తర్వాత డాక్టర్ ప్రసాద్ విమానంలో బెంగుళూరు వెళ్లారు

ప్రెసిడెంట్ నిన్న ఉదయం 9—55 గంటలకు అహమ్మదాబాద్ నుంచి రాగానే మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ్, ముఖ్యమంత్రి తరపున కమ్యూనికేషన్ల మంత్రి ఆయనకు స్వాగత మిచ్చారు. డాక్టర్ ఎం. ఎస్. ఆనే, మేయర్ ఎన్నాలాల్ దేశ్‌రాజు ప్రభృతులు పెక్కురుకూడ విమానాశ్రయంలో ప్రెసిడెంట్‌కుస్వాగతమిచ్చారు

నాగపూర్ మహా విద్యాలయ ఉత్సవం పూర్తి అయిన తరువాత ప్రెసిడెంట్ గవర్నర్‌తో కలిసి భోన్‌శాల వేదశాలకువెళ్లారు వేదశాలవద్ద ప్రత్యేక విదర్భ రాష్ట్రం కావాలని కోరుతున్న బ్యానర్‌తో ప్రత్యేకంగా ఒక ద్వారం అలంకరించారు.

వేదశాల వద్ద ప్రెసిడెంట్ ప్రసాద్ వేద మంత్రాలతో పూజ కావించారు. ఆ తర్వాత ఆయన వేదశాల ఉత్సవాలను ప్రారంభించి విమానాశ్రయానికి వెళ్లారు.

బెంగుళూరులో డాక్టర్ ప్రసాద్

బెంగుళూరు, డిసెంబరు 18 .— ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేటి సాయంత్రం నాగపూర్ నుంచి విమానంలో యిక్కడకు చేరారు. కొద్దిసేపు యిక్కడ వుండి తర్వాత ఆయన మైసూరుకు విమానంలో వెళ్ళారు రాష్ట్రంలో ఆయన నాలుగురోజులు పర్యటిస్తారు డిసెంబరు 21 వ తేదీన ఆయన యిక్కడకు తిరిగివస్తారు. కకన్‌కోటె అడవులలో ఏనుగులను పట్టుకొనే కార్యక్రమాన్ని ఆయన రేపు తిలకిస్తారు. ఈ అడవులలో కాబినీ నదిపై ప్రాజెక్టును నిర్మించబోతూ వుండడం వలన చిట్టచివరిసారిగా ఏనుగులను పట్టుకొనే కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది. ప్రత్యేకంగా నిర్మించిన వేదికమీద నుంచి ప్రెసిడెంట్ యీ కార్యక్రమాన్ని తిలకిస్తారు.

21 వ తేదీన ఆయన బెంగుళూరులోని టవున్‌హాలులో పంచాయితీరాజ్‌కు ప్రారంభోత్సవం జరుపుతారు.

ముఖ్యమంత్రి శ్రీ జట్టి నేడు విమానాశ్రయంలో ప్రెసిడెంట్‌కు స్వాగతం చెప్పారు అనంతరం ఆయనతో కలిసి మైసూరుకు విమానంలో వెళ్ళారు అంతకు ముందు కుడలి శృంగేరి పీఠానికి చెందిన ప్రతినిధులు విమానాశ్రయంలో డాక్టర్ ప్రసాద్‌ను కలుసుకొని ఆయనకు ప్రసాదాన్ని యిచ్చారు

మైసూరు విమానాశ్రయంలో గవర్నరు జయచామరాజ వడియార్ స్వాగతం చెప్పారు. అధికారులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులుకూడా విమానాశ్రయానికి హాజరయారు. అనంతరం ప్రెసిడెంట్ లలితా మహల్‌కు కారులో వెళ్ళారు. మూడురోజులు ఆయన అక్కడే వుంటారు.

స్త్రీలకు ఆదర్శం కస్తూరిబా గాంధి

ప్రెసిడెంట్ ప్రసాద్ ఉద్బోధ

అహమ్మదాబాదు, డిసెంబరు 17 — కస్తూరిబాగాంధి విద్యావంతురాలు కాకపోయినప్పటికీ, సంఘానికీ, దేశానికి స్త్రీలు చేయదగిన సేవకు మార్గాన్ని చూపారని, గొప్ప శీలము, స్థిర నిశ్చయము, విశ్వాసము, ప్రజాసేవ చేయాలన్న గాఢమయిన ఆసక్తి ఉండటంవల్లనే ఆమె అలా చేయగలిగారనీ, ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడు యిక్కడకు 7 మైళ్ళ దూరంలోగల కోబాలో కస్తూరిబా జాతీయ స్మారకనిధి సంస్థవద్ద జరిగిన సమావేశములో ప్రసంగిస్తూ అన్నారు. నగరాలలో ఉండే స్త్రీలు, పల్లెలలోని స్త్రీల అభివృద్ధికి కృషిచేయాలనీ, స్వాతంత్ర్యం లభించిననాటినుండీ ప్రభుత్వం అనేక చట్టాలను రూపొందించిందనీ, అయితే, వాటి ప్రయోజనాన్ని పల్లెలలోని స్త్రీలు పూర్తిగా వినియోగించుకోవాలనీ, ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ తరువాత సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించారు.

రాష్ట్రపతిపై బాలుని భక్తి

అహమ్మదాబాద్, డిసెంబరు 18 నిన్నమధ్యాహ్నం ఒక ప్రార్థనా సమావేశంలో ఎనిమిదేళ్ల బాలుడొకడు, అతి కష్టంమీద పోలీసులను తప్పించుకొని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ను సమీపించి, తాను తెచ్చిన తినుబండారాలను ఆరగించమని అర్థించాడు. ఆయన అందుకు నిరాకరించడంతో "హా ఇంట నాకు చాలా తినుబండారాలున్నాయ్" అంటూ ఆ బాలుడు తాను తెచ్చిన పదార్థాలను అక్కడే వుంచి నిస్పృహతో వెళ్లిపోసాగాడు. నడిచి వెళ్లిపోతున్న ఆ బాలుని రాష్ట్రపతి, దగ్గరకు పిల్చి "తిను నాయనా!" అని ఆప్యాయంగా వాటిని బాలుని నోటికి అందిచ్చారు.

సోవియెట్ చలన చిత్రోత్సవం

కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డిచే ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 18: ఇండో—సోవియెట్ సాంస్కృతిక సంఘ ఆధ్వర్యాన అయిదు రోజులపాటు జరుగనున్న సోవియెట్ చలన చిత్రాల ప్రదర్శనోత్సవాన్ని నిన్న యిక్కడ కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రారంభించారు. భారత దేశంలోని సోవియెట్ రాయబారి సమావేశంలో ప్రసంగించారు ప్రధాని నెహ్రూ ప్రభృతులు తమ సందేశాలను పంపించారు

రెవిన్యూ ఉద్యోగులపై దౌర్జన్యం

(మన విలేఖరి)

టెక్కలి, డిసెంబరు 16 — కొండభీమపురం గ్రామంలో రెవిన్యూ ఇన్స్పెక్టరు శ్రీ సత్యనారాయణ వారిజవాను శ్రీ నానుహోరు కూర్మనాయకులు అను యిద్దరను కొట్టారనే నేరారోపణపై స్థానిక పోలీసు ఇన్స్పెక్టరు ఏడుగురినిఅరెస్టు చేశారు దర్యాప్తు సాగుతున్నది.

శ్రీ అచంట జానకిరాం

హైదరాబాదు, డిసెంబరు 18 — శ్రీ అచంట జానకిరామ్‌ను 1961లో జరుగనున్న రవీంద్రనాథ్ టాగూరు శతవార్షికోత్సవ ఏర్పాట్ల అజమాయిషీకి ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం నియమించింది.

రాష్ట్రప్రభుత్వం ఇందుకై ఏర్పాటుచేసిన ప్రత్యేక సంఘంతో కలసి వీరు పనిచేస్తారు.

ఇండియా ప్రెసిడెంట్ అధికారాలు

పరిమితమేనని సుప్రీమ్‌కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— భారత రాజ్యాంగాన్ని అనుసరించి ప్రెసిడెంట్ మంత్రివర్గం సలహా మేరకు తన విధులను నెరవేర్చవలసి ఉంటుందని కాని అంతమాత్రాన మంత్రివర్గం సూచన లన్నింటిని ఆయన ఆమోదించాలన్న షరతు ఆంటూ ఏమీ లేదని సుప్రీమ్ కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ యన్. సి. చటర్జీ నిన్న యిక్కడ అన్నారు.

దివాన్‌చంద్ సమాచార కేంద్రంలో ఒక సభలో ప్రసంగిస్తూ ప్రస్తుతం ఉన్న రాజ్యాంగంలోని నిబంధనలను పరిశీలించి చూడగా ఇప్పటి కంటె ఎక్కువ అధికారాలను ప్రెసిడెంట్ పొందే అవకాశం లేదన్నారు.

'స్వశక్తిమీదనే ఆధారపడండి'

కార్యకర్తలకు శ్రీ పంత్ ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబరు 18 — అఖిల భారత గ్రామ సహయోగ్ సమాజ్ కార్యకర్తల సమావేశంలో నిన్న హోమంత్రి శ్రీ పంత్ ప్రసంగిస్తూ ఏటికిమాటికి ప్రజలు ప్రభుత్వంమీదకాక స్వశక్తిమీదనే ఆధారపడి కృషిచేయాలని ప్రజల స్వశక్తిపై మాత్రమే, పంచాయితీల సమితుల విజయం ఆధారపడి వుంటుందని ఉద్బోధించారు

నూనెకంపెనీల బోనస్ చెల్లింపు

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 18 — బర్మాషెల్ ఆయిల్ స్టోరేజి, డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ ఇండో — బర్మా పెట్రోలియం కంపెనీవారి రెండు కంపెనీల కార్మికుల బోనస్ చెల్లింపు విషయంలో ట్రిబ్యునల్ యిచ్చిన అవార్డు సరిగాలేదని, ఇందులో గుమాస్తాలను చేర్చడం అక్రమమని సుప్రీంకోర్టు నేడు తీర్పు యిచ్చింది

ఢిల్లీలో అనితాబోస్

న్యూఢిల్లీ, డిసెంబరు 18 :— ఈదేశానికి వచ్చిన యీ కొద్దిరోజులలోనే మాతృదేశంలో వున్నానన్నతృప్తి, ఆనందం తనకు కలుగుతున్నాయని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ కుమార్తె కుమారి అనితాబోస్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ అన్నారు.

ఆమె ఇక్కడ 5 రోజులు గడిపే నిమిత్తం నిన్ననే వచ్చారు. ఆమె యిక్కడ ప్రధాని నెహ్రూ నివాసంలో వుంటున్నారు

దేశంలో మూడునెలల పర్యటన పూర్తి అయిన పిమ్మట, భారతదేశంలో స్థిరనివాసం ఏర్పరచుకొనే విషయమై తాను ఆలోచించగలనని ఆమె చెప్పారు.

తన తండ్రి జన్మస్థలమైన కటక్‌ను తాను సందర్శించనున్నట్లు కూడా ఆమె తెలియజేశారు నేటి ఉదయం ఆమె రాజఘాట్‌కు వెళ్ళి జాతిపిత సమాధిచెంత శ్రద్ధాంజలి ఘటించారు

ఆమె దేశంలో వుండే మూడునెలలలోనూ బొంబాయి, డార్జిలింగ, తదితర అనేక ప్రదేశాలూ సందర్శిస్తారు

నేటి ఉదయం ఆమె ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని సుమారు 20 నిమిషాలసేపు ఆయనతో ప్రసంగించారు.

ఢిల్లీలో అంతర్జాతీయ బాలల చిత్రోత్సవం

ఈనెల 20 నుంచి 15 రోజులు నిర్వహణ

న్యూఢిల్లీ, డిసెంబరు 17 — ఢిల్లీలోని బాలల చిత్రాల సంఘం ఆధ్వర్యాన యిక్కడ యీ నెల 20 వ తేదీనుంచి పదిహేను రోజులపాటు అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవం జరుగుతుంది

దృశ్య, శ్రవ్య విద్యావిధానం ద్వారా బాలల వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయటంలో ఆసక్తి చూపుతున్న 20 దేశాలనుంచి 58 చలనచిత్రాలు యీ చిత్రోత్సవంలో పాల్గొంటాయి. కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభోత్సవం చేస్తారు. రేడియో సమాచార శాఖామంత్రి శ్రీ బి. వి. కేస్కర్ అధ్యక్షత వహిస్తారు.

మత విహీన విద్య నేడు నిరుపయోగం

శ్రీ మన్నాత్ పద్మనాభన్ 84 వ జన్మదినోత్సవంలో భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ సిన్హా వివరణ

(మన విలేఖరి) తిరువేంద్రం, డిసెంబర్ 19 — మత విహీనమైన విద్యవలన ఆధునికయుగంలో ఉపయోగమేమి లేదని, మతబోధనలు, మతవాతావరణం విద్యలో అవసర భాగాలుగా ఉండాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా నిన్న ఇక్కడ వక్కాణించారు.

శ్రీ మన్నాత్ పద్మనాభన్ శతాభిషేకోత్సవంలో ఒక భాగంగా ఎన్. ఎస్ ఎస్ కళాశాల నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఈనాడు మత బోధనలతో కూడిన విద్యావశ్యకతను గురించి శ్రీ సిన్హా నొక్కి చెప్పారు.

ప్రతి వ్యక్తి తన మతంలోని ప్రాథమిక సూత్రాలను విశ్వసించాలని, ఆ విశ్వాసమే అతనిని చక్కని మనస్సుతో వ్యవహరించేటట్లు చేస్తుందని కూడ భారత ప్రధాని న్యాయమూర్తి అభిభాషించారు మత దృష్టిగల మానవుడు ఏప్రాణికి అపకారం చేయడని, 'వసుధైక కుటుంబమే' ప్రతివ్యక్తికి లక్ష్యం కావాలని ఆయన ఉద్బోధించారు.

శ్రీ మన్నాత్ పద్మనాభన్ సేవను విశేషంగా కొనియాడుతూ ఆయన 'కేరళకు మకుటంలేని మహారాజు' అని శ్రీ సిన్హా వర్ణించారు కేరళ స్త్రీ పురుషులు ఉన్నతమైనఆలోచనలతో సామాన్యమైన జీవితం గడుపుతూంటారని, కేరళ స్త్రీలు కూడ పురుషులతోపాటు ముందడుగువేస్తున్నారని భారత ప్రధానన్యాయమూర్తి ప్రశంసించారు ఎన్. ఎస్. ఎస్ కళాశాల అభివృద్ధి చెందాలని శ్రీ మన్నాత్ చిరంజీవి కావాలనిఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు.

ఉత్సవానికి అధ్యక్షత వహించిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థానుపిళ్లె ప్రసంగిస్తూ రాష్ట్రంలో అన్ని కులమతాలకు ఐక్య సమైక్యత అవసరమని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర భవితవ్యం రాష్ట్ర ప్రజలసమైక్యత మీదనే ఆధారపడి ఉన్నదని, కన్‌సెషన్‌లు కుల ప్రాతిపదికపై కాక ఆర్థిక ప్రాతిపదికపై ఇయ్యాలన్న వాదన బలపడుతున్నదని, సోషలిస్టు పద్ధతి రాజ్య స్థాపన కూడ దీనితో ముడిపడి వున్నదని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో అశేషమైన పలుకుబడి అనుచరులుగల శ్రీ మన్నాత్ పద్మనాభన్ కులమత విభేదాలు అంతరించటానికి కృషిచేయాలని శ్రీ థానుపిళ్లె విజ్ఞప్తి చేశారు.

అవినీతి నివారణ సమస్య

పరిశీలకసంఘం తన నివేదికను మార్చినెల నాటికి సమర్పించగలదట

న్యూఢిల్లీ, డిసెంబరు 18.— కేంద్ర పబ్లిక్ వర్క్సుశాఖ అవినీతి నివారణ సమస్యపై పరిశీలన జరుపడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పంచసభ్యసంఘం వచ్చే మార్చినెల 31 నాటికి తన నివేదికను సమర్పించవచ్చునని తెలుస్తున్నది.

అయిదుగురు సభ్యులతో కూడిన ఈ సంఘం అవినీతినివారణ సమస్యనుకూలంకషంగా పరిశీలించి ప్రస్తుతంఅవినీతినిర్ధారణకు అనుసరించబడుతున్న మార్గాలలో ఎట్టిమార్పులను చేయాలన్న విషయాన్ని గురించి సిఫార్సులు చేయగలదు

కేంద్ర పబ్లిక్ వర్క్సుశాఖ అవినీతి నివారణ సమస్యపై ప్రభుత్వం చాలారోజులబట్టి యోచిస్తున్నదని గత అయిదు సంవత్సరాలలో ఈ విషయంలో కొన్ని చర్యలు గైకొనటం జరిగిందనీ, అధికారవర్గాలవారు తెలుపుతున్నారు.

కాశ్మీర్ సమస్యను ప్రస్తావించలేదు

పత్రికా విలేఖరుల గోష్ఠిలో శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18.— దేశ విభజనానంతరం ఇండియా పాకిస్తాన్‌ను అణగద్రొక్కుతున్నదనుక పాకిస్తాన్, ఇతర విదేశాలతో సైనిక ఒప్పందాలు చేసికొంటున్నదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఇటీవల జకార్తాలో కావించిన ప్రకటనపై వ్యాఖ్యానించవలసినదిగా, పత్రికా విలేఖరులు, ప్రధాని నెహ్రూను నిన్నటి గోష్ఠిలో అడిగారు.

తాను ఈ ప్రకటన చూడలేదని, దేశాధిపతులు ప్రకటనలను ఇలాంటి ఎద్దేతులలో వ్యాఖ్యానించడం తన అభిమతం కాదని ప్రధాని నెహ్రూ అన్నారు.

బెరుబారి సమస్యపై అయూబ్‌ఖాన్‌కు వ్రాసిన ఉత్తరంలో మీరు కాశ్మీర్ సమస్యను ప్రస్తావించినట్లుగా, శ్రీ పి. సి. ఘోష్ పేర్కొన్నారు కదా, అది నిజమేనా అని విలేఖరులు ప్రశ్నించగా, తాను కాశ్మీర్ సమస్యను తన లేఖలో ప్రస్తావించలేదని నెహ్రూ సమాధానం చెప్పారు

సాధారణ ఎన్నికలకు 6 నెలలు ఎలుండుగా ప్రభుత్వంనుంచి కాంగ్రెస్ వైదొలగాలని రాజాజీ కావించిన సూచనపై తాను వివాదంలోనికి దిగదల్చుకోలేదని శ్రీ నెహ్రూ మరొక ప్రశ్నకు సమాధానం చెప్పారు

బాలల కళామహోత్సవం

హైదరాబాద్, డిసెంబరు 17 :— హైదరాబాద్ రోటరీక్లబ్ వచ్చే జనవరిలో రాజధాని నగరంలో బాలలకుగాను కళామహోత్సవాన్ని ఏర్పాటు చేస్తుంది. పిల్లల వయస్సును బట్టి మూడుభాగాలుగా పోటీదార్లనువిభజిస్తారు. మూడు సంవత్సరాల వయస్సునుంచి ఆయిదు ఏండ్ల ఒకభాగం ఆరునుంచి ఎనిమిది ఏండ్లు రెండవ భాగం. తొమ్మిదినుంచి పన్నెండు సంవత్సరాల వయస్సు వరకు మూడోభాగం.

కుటుంబ నియంత్రణ బీదల కవసరం

లోక్‌సభ స్పీకరు సందేశం

ఢిల్లీ, డిసెంబర్ 18:— కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భంలో లోక్‌సభ స్పీకరు శ్రీ ఎం అనంతశయనం అయ్యంగార్ ఈ క్రింది సందేశం పంపారు

"తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా పెంచి, పైకి తీసుకురావలసిన బాధ్యతను నిర్వహించటం వారి విధ్యుక్త ధర్మం బీదవారికి సంతతి హెచ్చుగా ఉండటం కద్దు బీదప్రజలు తమ పిల్లలను సరిగా పోషించరు తమ బిడ్డలు తమ కళ్ళముందు క్షుద్బాధతోబాధపడటం ఏ తల్లీ తండ్రీ సహించలేరు.

"మనదేశ జనాభావృద్ధి, జీవన ప్రమాణం పెరిగిపోయినందున ముఖ్యంగా బీదవర్గాలవారికి కుటుంబనియంత్రణ అత్యవసరం. ప్రభుత్వం కుటుంబ నియంత్రణపథక ప్రయోజనాలను ప్రజలకు విరివిగా తెలియచెప్పి, గర్భనిరోధకసాధనాలను వారి కివ్వాలి అయితే, బలవంతం మాత్రం పనికిరాదు.

"కుటుంబ నియంత్రణ కార్యక్రమ సక్రమ నిర్వహణకు శిక్షణ పొందిన వైద్యులు, నర్సులు, మంత్రసానులు అవసరం. ఈ పథకం ఎక్కువ సంతతిని భరించలేనివారికి ఎంతో ముఖ్యం. ఆ పథకం అమలు జరుపడంతో పూర్వకాలపు, పుట్టిన పిల్లలు సక్రమంగా పెరిగి పెద్దవా రవడానికి కూడా ప్రభుత్వం సహాయం చేయాలి"

కేంద్రసమాచార రేడియో మంత్రి

కేంద్ర రేడియో సమాచారమంత్రి శ్రీ డాక్టర్ బి. వి. కేస్కర్ యీ క్రింది సందేశం పంపారు.

'సంతతి తగినంతమంది వుండి, తల్లిదండ్రులు తమ పిల్లల బరువు బాధ్యతలను మోయగలిగినంత మేరకు వుంటే కుటుంబంలో సుఖశాంతులు ఉంటాయి. లేకపోతే పిల్లల జీవితమే కాక, తల్లిదండ్రుల జీవితం కూడా కడు దుర్భరంగా ఉంటుంది"

శ్రీ మనూభాయిషా

కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ మనూభాయ్‌షా ఒక సందేశం పంపుతూ యిలా అన్నారు :

"దేశంలో దారిద్ర్యాన్ని క్షుద్బాధనూ, వ్యాధులను నిర్మూలించేందుకు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న యీ తరుణంలో సాంఘికాభివృద్ధి సాధించేందుకు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించవలసి వుంది"

శ్రీ బి. ఎన్. దాతార్

దేశీయాంగ సంత్రిత్వ శాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ సందేశం పంపుతూ యిలా అన్నారు :

"మన ప్రస్తుతపరిస్థితులదృష్ట్యా, కుటుంబ నియంత్రణను గురించి సరియైన పద్ధతులలో ప్రచారం చేయటం అవసరం."

శ్రీ కర్మార్కర్

కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భంలో కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఒక సందేశం పంపుతూ యిలా అన్నారు :

"కుటుంబ నియంత్రణ ఉద్యమం కొద్ది సంవత్సరాలకాలంలోనే ఆశించినదానికంటేఎక్కువ అభివృద్ధి చెందటం హర్షదాయకం"

చేనేత సహకార సంఘాలకు నిధులు

ఎక్కువ సమకూర్చడానికి ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 18 — రిజర్వు బ్యాంకి ద్వారా చేనేత సహకార సంఘాలకు క్రిందటి సంవత్సరం కంటె ఎక్కువ నిధులను సమకూర్చడానికి ఏర్పాట్లు జరిగాయని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ తెలియజేశారు.

నల్లగొండ జిల్లా సిరిపురంలో బుధవారం చేనేత సంఘాల సమావేశాన్ని మంత్రి ప్రారంభించారు తృతీయ ప్రణాళికలో చర్మ పరిశ్రమకు రు 2 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని చెప్పారు. తగిన పోషకులను ధరించి ప్రజలు చర్మ పరిశ్రమను అభివృద్ధి చేయాలని సలహా యిచ్చారు.

ఆయుర్వేద పాఠ్య గ్రంధములు

ఆంధ్ర ఆయుర్వేదబోర్డులో రిజిస్టరై పరీక్షలకు హాజరుకావలసిన వారి కుపకరించు పాఠ్యగ్రంధములు

డా. ఆచంట లక్ష్మీపతిగారి రచనలు

ఆయుర్వేద చికిత్సా పద్ధతి	రు. 2—00 లు
పంచకర్మ విజ్ఞానము	రు 1—50 లు
సూరు సాధారణ యోగములు	రు. 1—00 లు
స్వస్థ విజ్ఞానము	రు. 2—00 లు
ఎంపికచేసిన ద్రావిడ	రు. 0—50 లు
ద్రవ్య విజ్ఞానము	రు. 1—50 లు
ప్రతిపత్తి విజ్ఞానము	రు 2—00 లు
శ్రీ లక్ష్మీపతి స్వానుభవ యోగములు	రు 0—50 లు

(పోస్టేజి ప్రత్యేకము)

కవిరాజ మోహన్

గాంధినగరం, విజయవాడ-2.

సవరణ

డిసెంబరు 6 వ తేది ఆంధ్రప్రభ యందు వేసిన ప్రకటన యీ దిగువ విధముగా సవరణ చేయబడినది.

గవర్నమెంటు ఆనాధ స్త్రీల ప్రత్యేక ట్రయినింగు పాఠశాలలు, పెట్లూరివారిపాలెం, బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా మరియు గన్నవరం, గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా — జూన్ 61 లో కోర్సు మొదలు పెట్టెదరు పై పాఠశాలలో చేరుటకు అర్జీలు మే నెలలో పంపుకొనవలయును. 1—7—1961 నాటికి 18 సం. లు పూర్తి ఆయి వుండవలయును

ఇన్స్పెక్ట్రెస్ ఆఫ్ గరల్సు స్కూల్సు, గుంటూరు.

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 1—1—61 పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, ఊపిరాడకపోవుట, మొదలైనవి నివారణ మగును. జాబులు యింగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O. Chitrakot, U.P.

టెండరు నోటీసు

యింకొల్లు పంచాయతీ

బాపట్ల తాలూకా యింకొల్లు పంచాయితీ వారికి యీ క్రింద నుదహరించిన దానికి సీలు వేసిన టెండర్లు 30—12—60 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తీసికొనబడును. ఆదినమే సాయంత్రం 4—30 గంటలకు సదరు పంచాయితీ ఆఫీసులో టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

1. పెట్రోమాక్సు లైట్లు, స్పేరు పార్టులు, వీధి లాంతర్లకు సంబంధించిన సామానులు. డిపాజిట్ రు. 50—00.

యం. నారాయణరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

హెచ్చరిక

లోగా మావద్ద పనిచేయుచున్న కొల్లివర ప్రసాదరావు (కె. ప్రసాద్) ది 14—12—60 తేదినుంచి మావద్ద పనిమానివేసినాడు. సదరు తేదినుంచి మా కంపెనీకి అతనికి ఎట్టి సంబంధము లేదు. మా ఖాతాదారులుగాని, యితరులుగాని మా కంపెనీ తరఫున అతనిద్వారా ఎట్టి లావాదేవీలు జరుపకూడదనియు, ఎవరైన జరిపినచో అది వారి స్వంత బాధ్యతపైనేగాని మా కెట్టి జవాబుదారీ లేదని యిందుమూలముగా తెలియపరచుచున్నాము.

మెస్సర్సు కాంతిలాల్ అండ్ బ్రదర్సు. గుడివాడవారి వీధి, విజయవాడ—1.

టెండరు

ఆంధ్ర విశ్వ విద్యాలయము, వాల్తేరు.

ఆంధ్ర యూనివర్సిటీ కాంపస్‌లో నాన్ రెసిడెన్షియల్ స్టూడెంట్స్ సెంటర్‌కు ఒక బిల్డింగు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే 9—1—61 సోమవారం సా. 4 గం వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్సు వాటికిఖరీదుక్రింద రు 75— చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

జె వి ఎస్ ఎల్. నరసింహం.

అసిస్టెంటు రిజిస్ట్రారు. (అకవుంట్సు) యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు



భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదీ, ఏ పనిమీద చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు మీద మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పనిమీద విచారణాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములో ... గణితము మూలముగా మేము గణించి మీకు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, మీ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మావద్దనుండి వ్రాసి రు. 1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి ఛార్జీలు ప్రత్యేకం. దుష్గ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము వివరములు మా పూవు పైన పంపబడును. మేము పంపిన ఫోగిట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును ఒకసారి పరీక్షించిచూడుడు మీ ఆడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City

స్వతంత్ర జీవనానికి దోహదం చేసే విద్య

—: x :—

బేసిక్ శిక్షణా పాఠశాలలలో లభించగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గుడివాడ, డిసెంబరు 19:—

ఇతరులమీద ఆధారపడకుండా తమకాళ్లపై తాము నిలబడేటట్లు చేసే విద్య యిలాంటి బేసిక్ శిక్షణా పాఠశాలలలో లభించగలదనీ, ఇలాంటి ఉత్తమ సంస్థల ఏర్పాటుకు ఉదారులు, దేశసేవా పరాయణులైనవారు ముందుకువచ్చి తోడ్పడాలనీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య, పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న ఉదయం 9గం లకు గాంధీపురంలోని గాంధీ ఆశ్రమంకురాగానే ఆశ్రమస్థాపకులు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, శ్రీ బాలగంగాధరతిలక్, శ్రీమతి కస్తూరిబాయి, శ్రీ బొప్పన హనుమంతరావు, శ్రీ పొట్లూరి లక్ష్మణస్వామి ప్రభృతులు స్వాగతమిచ్చి మంత్రులను పుష్పమాలాలంకృతులను గావించారు. వెంటనే ఆశ్రమంలోని బాపూజీ మందిరంలోని బాపూజీ, బుద్ధ, క్రీస్తు, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు మంత్రులు పుష్పాంజలి ఘటించారు. కుచ్చికాయలపూడి వాస్తవ్యులు శ్రీ బొప్పన హనుమంతరావు దానమిచ్చిన ఆయిదు ఎకరాల భూమిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ బొప్పన హనుమంతరావు బేసిక్ ట్రైనింగ్ స్కూలుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వనకోత్సవం జరుపుతూ పవిత్రమైన యీ ఆశ్రమం యువనే కుల, వర్ణ, వర్గవిచక్షతలేకుండా అవ్యవస్థలు గాలం చేసిస్వరాజ్యం సంపాదించామనీ, ... కం శాంతికి చిహ్నంగా, మన ఒక్కదేశానికేగాక విశ్వమానవకళ్యాణానికీ, ఖండఖండాంతరాలలో ఆశిష్యత్వాన్ని పెంపొందించి ప్రపంచ ప్రజల అభిమానాన్ని చూరకొనేటట్లుగా కృషి చేయాలని ఉద్బోధించారు. ట్రైనింగ్‌స్కూలు ప్రిన్సిపాల్ గౌరవవందనం స్వీకరించారు. తరువాత బాలికల బేసిక్ ట్రైనింగుస్కూల్ ప్రారంభోత్సవానికి శ్రీ సత్యనారాయణరాజు అధ్యక్షతవహించారు.

శ్రీ సాధు సుబ్రహ్మణ్యం ముఖ్యమంత్రికి, పబ్లిక్ వర్క్సు మంత్రికి స్వాగతం చెప్పుతూ శ్రీ బొప్పన హనుమంతరావుగారి దానవల్లను, కొమరవోలు, రామవరప్పాడి, కుచ్చికాయలపూడి మున్నగు గ్రామప్రజల సహకారంతోను, బాలగంగాధరతిలక్, కస్తూరిబాయిగార్ల ప్రయత్న ఫలితంగాను, బాపూజీ కలసారికోరికయైన బేసిక్ విద్యావిధానాన్ని యిక్కడ గరపుటకు యీస్కూలు ఏర్పడిందన్నారు. హరిజనుడు ముఖ్యమంత్రి కావాలనే బాపూజీకోర్కె తీర్చే గౌరవం మనఆంధ్ర ప్రాంతానికే దక్కిందనీ, వీరిహయాంలోనే బాపూజీ ఆశయమైన సంపూర్ణగ్రామస్వరాజ్య స్థాపనకు దీక్షవహించి సాధించాలనీ అన్నారు. గాంధీ ఆశ్రమం తరఫున, స్కూలువిద్యార్థుల తరఫున స్వాగతపత్రాలు సమర్పించారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ బొప్పన హనుమంతరావు బేసిక్ ట్రైనింగు స్కూలుకు ప్రారంభోత్సవంచేస్తూ నేడుమనదేశంలో చదువుకున్నవారిసంఖ్య చాలతక్కువనీ, పట్టణాలలోనే చదువుకున్నవారు ఉద్యోగాలకు పరిమితమౌతున్నారనీ, తర్వాత ఉద్యోగాలకు కొంతవరకు ఆధారపడడం, కొంతమంది నిరుద్యోగులుగా ఉండడం చూస్తుంటే మన విద్యావిధానంలోనే లోపం ఉన్నట్లు తోస్తున్నదన్నారు. గాంధీ సిద్ధాంతాలలో ఒకటైన బేసిక్‌స్కూళ్ల వంటి సంస్థల ఏర్పాటుకు ప్రజలు ముందుకురావాలి, ప్రభుత్వం సహాయపడుటకు సిద్ధంగా ఉన్నదని, శ్రీ హనుమంతరావు ముందుకు వచ్చినట్లుగనే వదాన్యులు సహాయపడ అన్నారు.

విద్యార్థులు కేవలం విద్యయేగాక వినయం అనే సూక్తిని మరచిపోరాదనీ, వినయంలేని విద్య వెన్నెలచందాన విరక్తకమగునని, విద్యాసంపత్తితో పాటు వినయసంపత్తి చేకూర్చుకోవాలన్నారు. దేశముంకేగౌరవం, ఇతరులకు సహాయపడాలనే సంకల్పం కల్గియుండాలని, శ్రీ సుబ్రహ్మణ్యంగారిని ఆదర్శంగా తీసికొని విద్యార్థులు మెలగాలన్నారు. ఉపాధ్యాయులు దేశసేవ, దేశపునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొంటున్నామనే ఉద్దేశంతో పాఠశాల దినదినాభివృద్ధికి కృషిచేయాలని విద్యార్థులు సాంస్కృతిక కార్యకలాపాలలో కూడ శక్తిసామర్థ్యాలు ప్రదర్శించాలని ఉద్బోధించారు.

శ్రీ అల్లూరి ప్రసంగం

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ మన రాష్ట్రంలో కల అనేక ఆశ్రమాలలో ఇది ఒకటి అని, వెనుకటిరోజులలో స్వాతంత్ర్యవాదుల వెదుర్కొనుటకు శాంతిసైనికులను తయారుచేయుటయే వీటిపని అని, కాని నేడు దేశపునర్నిర్మాణానికి గాంధీజీ సిద్ధాంతాల ఆధారంగా అమలుజరుపుటకు కృషిచేస్తున్నవని అన్నారు. నేడు గ్రామాలకు సేవచేయుటకు పోవు ఉద్యోగులు ఖద్దరు ధరించాలని, ఖద్దరు గ్రామజీవనానికి చిహ్నమని అన్నారు. గ్రామపారిశుద్ధ్య విషయంలో కూడ శ్రద్ధ వహించ వలసిన అవశ్యకత కలదన్నారు. విద్యార్థులు చదివినదానినిజీర్ణం చేసికొని, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించుకోవాలని ఉద్బోధించారు.

శ్రీమతి మునునూరి కస్తూరిబాయి అంత్యాభివందనాలతో సభ సమాప్తమయింది.

మన్యప్రాంతంలో జనభా లెఖ్ఖలు

భద్రాచలం, డిశంబరు 15:—

భద్రాచలం, నుగూరు తాలూకాలలోని గిరిజన ప్రాంతాలైన 424 గ్రామాలలో జనవరి 1 వ తేదీనుండి 31 వ తేదీవరకు జనాభాలెఖ్ఖల సేకరణ జరుగుననీ, శ్రీ కె.నరసింహం,(డిప్యూటీ సూపరింటెండెంటు జనాభా లెఖ్ఖల సేకరణ) తెలియజేశారు.

ఈ జనాభా లెఖ్ఖల సేకరణకై 186 మంది సిబ్బందిని, అజమాయిషీకి 38మంది అధికార్లను నియమించి వారికి తర్ఫీదు యిచ్చుచుండిరి.

శ్రీ నరసింహం భద్రాచలం, కొత్తగూడెం, వెంకటాపురంలందు జనాభా లెఖ్ఖల సేకరణ సిబ్బందికి తగుసలహాలు యిచ్చిరి.

స్థానిక వార్తలు

వైశ్య కళ్యాణ మందిర్ కార్యవర్గం

విజయవాడ, డిశంబరు 19:—

శ్రీ లక్ష్మీనారాయణస్వామి వైశ్య కళ్యాణ మందిర సంఘానికి నూతన సంవత్సర కార్యవర్గం ఈ క్రింది సభ్యులతో ఏర్పాటైంది.

అధ్యక్షులు: శ్రీ మాజేటి వీరరాఘవయ్య, ఉపాధ్యక్షులు. బయన వీరరాఘవరావు, కూనల పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి గుడివాడ పేరరాజు, కార్యదర్శులు: గ్రంధి వెంకటరత్నం, రాచూరి పేరయ్య, కోశాధికారి పెరుమాళ్ల సుబ్బారావుగార్లు, మరి 18 మంది సభ్యులు.

సన్మాన ప్రయత్నాలు

విజయవాడ, డిశంబరు 19:—

శ్రీ కవిరాజ సత్యాల పర్నిబాబు పాత్రుడు గారి అధ్యక్షతను విజయవాడ సత్య సదన్‌లో జరిగిన సమావేశంలో కళాకారులు శ్రీ యింటూరి బాలకోటయ్య గారికి 30—12—1960 (శుక్రవారం) సన్మానం జరుప ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకు ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటైంది.

గుంటూరుజిల్లా యువజన కాంగ్రెసు సంఘం

గుంటూరు, డిశంబరు 16:—

గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు సంఘ ప్రథమ సర్వసభ్య సమావేశం శ్రీ గాదె వెంకటరెడ్డి అధ్యక్షతన డిశంబరు 14 న గుంటూరు పట్టణ కాంగ్రెసు సంఘ కార్యాలయమునందు జరిగినది. ఈ సమావేశములో జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మొహిద్దీన్ యువజన కాంగ్రెసును బలవత్తరమైన సంస్థగా జిల్లాలో రూపొందించుటకు గల అవకాశములను గురించి ప్రసంగించిరి. ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జె. రాధాకృష్ణరెడ్డి ప్రస్తుతము రాష్ట్ర వ్యాప్తముగా జరుగుచున్న కృషిని క్లుప్తముగా తెలియబరిచిరి. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శ్యామల గోపాలరెడ్డి, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు, శ్రీ వంద్యాల కోటిరెడ్డి గార్లు తదితర పెద్దలు సమావేశమునకు హాజరైరి. ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించ బడినవి.

జిల్లా యువజన కాంగ్రెసు మహాసభలు 1961 సం జనవరి ఆఖరి వారములో గుంటూరులో జరుపుటకు నిర్ణయించటమైనది

గుంటూరు జిల్లాలోని కళాశాలలన్నిటిని కలిపి నాగార్జునునిపేర ప్రత్యేకముగా తృతీయ పంచవర్ష ప్రణాళికలో విశ్వవిద్యాలయమును స్థాపించ వలసినదిగా ప్రభుత్వము వారిని కోరడమైనది.

కృష్ణా, గోదావరి నదీజలాల సమస్యపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారి కృషిని అభినందిస్తూ, ఆంధ్ర ప్రజల న్యాయసమ్మతమైన హక్కును బుజువుచేసికొనుటకు 1951 సం. లో జరిగిన అంతరాష్ట్ర నదీజలాల ఒడంబడికను సుప్రీంకోర్టువారి పరిశీలనకు పంపి, ప్రాంతీయ దురభిమానములు ప్రబలకుండ నివారించుటకు దేశ సమైక్యతకు, వారి అభిప్రాయం ప్రకారము సత్వరచర్య తీసుకొనవలసినదిగా కేంద్ర ప్రభుత్వము వారిని కోరడమైనది.

మూడేండ్ల డిగ్రీకోర్సులో ఒకటవపర్యాయం తప్పినను, రెండవపర్యాయం పరీక్షకు హాజరగుటకు శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయముల లోని నిబంధనవలె ఆంధ్ర విశ్వవిద్యాలయము లోని విద్యార్థులకుగూడ సత్వర అవకాశము కలిగించ వలసినదిగా ప్రభుత్వము వారిని విశ్వవిద్యాలయము వారిని కోరడమైనది.

దక్షిణ దేశములో స్థాపించవలసిన కేంద్ర ప్రభుత్వ భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించవలసినదిగా కేంద్రప్రభుత్వము వారిని కోరడమైనది.

గుంటూరుజిల్లా ప్రజల చిరకాల వాంఛితమైన పెదనందిపాడు హైలెవల్ కాలువను రాజకీయమైన విభేదములతో సంబంధము లేకుండ ప్రభుత్వమువారే పరిపూర్ణమైన బాధ్యతతో వెంటనే ప్రారంభించి ఆప్రాంత ప్రజల కోర్కెను తీర్చవలసినదిగా కోరడమైనది.

జైపూర్‌లో జరుగనున్న చతుర్థ అఖిలభారత యువజన కాంగ్రెసు మహాసభలలో పాల్గొనుటకు సుమారు 60 మందిని పంపుటకు తీర్మానించుటమైనది.

సమావేశము కార్యదర్శి శ్రీ వావిలాల శ్రీరామమూర్తి వందన సమర్పణతో ముగిసినది.

నేతాజీ సుభాష్ గ్రంథ ఆవిష్కరణ ఏర్పాటు

తణుకు, డిసెంబరు 19:—

ఈనెల 24వతేదీ శనివారం మధ్యాహ్నం3గం లకు తణుకు టౌన్ హాలులో జరుగు సమావేశంలో ప్రఖ్యాతరచయిత శ్రీ యర్రమిల్లి నరసింహారావుచే వ్రాయబడిన 'నేతాజీసుభాష్‌చంద్రబోసు'' అను గ్రంథమును పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆవిష్కరిస్తారు. సభకు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షులుగా ఆహ్వానింపబడిరి.



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ బి రాయప్ప అండ్ సన్సు, మచిలీపట్నం	21—00
శ్రీ తుమ్మల లక్ష్మయ్య, తిమ్మన్నపూడి	10—00
శ్రీ కంచల కొండలరావు, బొండాడ	6—00
శ్రీ యస్ కృష్ణప్ప, పామిడి	5—00
శ్రీ తిరిగొంత కృష్ణప్ప, చిటుపు	5—00
శ్రీ టి. నాగమల్లేశ్వరరావు, కూచల్లపాడు	5—00
శ్రీమతి యం. జయలక్ష్మి, సెంబాడ	5—00
శ్రీ టి. సదాశివరావు, కడియం	5—00
శ్రీ బొంగరాల అప్పారావు, విశాఖపట్నం	5—00
శ్రీ సక్కా వెంకటస్వామినాయుడు, తురకపేట	5—00
శ్రీ ఆడపా సూర్యనారాయణ, నిమ్మకోలు	5—00
శ్రీ పూసర్ల ఆదినారాయణ, అనంతపూర్	5—00
శ్రీ మునిపాటి అప్పారావు, తాడేపల్లిగూడెం	5—00

రూ. 3—00 లు విరాళ మిచ్చినవారు — మద్దిపట్ల నాగేశ్వరరావు, భాస్కరుని రాఘవరాజు

రూ. 2—00 లు విరాళ మిచ్చినవారు — తం. వెంకటసుబ్బయ్య, కె. మునుస్వామి, డి. గున్నయ్య, డి. శ్యామలదేవి, కె ఎ. సన్యాసిరాజు, వి. వరహాలు

రూ. 1—00 లు విరాళ మిచ్చినవారు — సి. హెచ్. ఇందిరా, సి. హెచ్. బాపారావు, చందోలు శ్రీ రంగయ్య, యుస్కా సుందరరెడ్డి, వెంపటి వెంకట జానకిరామదాస్

మలిసెట్టి సూరమ్మ 1—05, మల్లాది నారాయణమూర్తి 1—05, యం కామమ్మ 1—04, యం. స్వామి 1—03, యం. సత్యవతి 1—02, యం పరశురాములు 1—01

లోగడ వసూలయిన మొత్తం 1,30,339—33

వెరశి 1,30,455—53

పత్రికా విలేఖరులు రక్తనాళాల వంటివారు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, డిసెంబరు 17:—

''పత్రికల విజయం విలేఖరులమీదనే ఆధారపడి ఉన్నది. వారు పత్రికకు రక్తనాళాల వంటివారు. వారిద్వారా వార్తా పత్రికలకు వార్తలు ప్రవహించి, ప్రజల హృదయాలకు పత్రికలు తిరిగి అందజేస్తుంటవి. రక్తనాళాల పోషణ సక్రమంగా ఉండకపోతే హృదయ చలనం తృప్తికరంగా ఉండదు.'' అని ఇటీవల పొన్నూరు నిడుబ్రోలు పత్రికా విలేఖరుల సంఘంవారు జరిపిన సన్మానసభలో 'ఆంధ్రభూమి' సంపాదకులు శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావుగారు అన్నారు.

నిడుబ్రోలు — పొన్నూరు పత్రికా విలేఖరుల సర్వసభ్య సమావేశమును శాసనసభ్యులు శ్రీ ప్రగడ కోటయ్యగారు ప్రారంభించారు. ఈ సమావేశమునకు స్థానిక పత్రికా విలేఖరులందరూ వచ్చారు. శ్రీ నాగేశ్వరరావుగారు మూడు దశాబ్దాలుగా చేస్తున్న పత్రికా సేవను కొనియాడుతూ శ్రీయుతులు ప్రగడ కోటయ్య, ఎ. రామకృష్ణమూర్తి, కె. హనుమంతరావు ప్రభృతులు ప్రసంగించారు.

అనంతరం అతిథులకు, ఆహూతులకు అల్పాహార విందు చేయబడింది. పిమ్మట శ్రీ నాగేశ్వరరావుగారి అధ్యక్షతను పత్రికా విలేఖరుల సంఘమునకు నూతన కార్యవర్గపు ఎన్నికలు జరుపబడినవి. శ్రీ ఎ. రామకృష్ణమూర్తి అధ్యక్షుడు డి. రంగాచార్యులు కార్యదర్శి, జి. ఎ. సాంబశివరావు కోశాధికారి, శ్రీ కె. హనుమంతరావు, సి హెచ్. బ్రహ్మానందంగారు సభ్యులు.

ఇందుపల్లి పశువైద్యశాల ప్రారంభోత్సవం

ఇందుపల్లి, డిసెంబరు 16:—

కృష్ణాజిల్లా ఇందుపల్లి గ్రామంలో ఈ నెల 14 వ తేదీన శ్రీ వెనిగళ్ల వెంకటప్పయ్య స్మారక చిహ్నంగా నిర్మింపబడిన భవనమునకు విజయవాడ పాలసరఫరా ప్రత్యేకాధికారి డాక్టర్ మల్లాది కామేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా వెటర్నరీ ఆఫీసర్ శ్రీ ఐ. విజయరాజ శ్రీ వెంకటప్పయ్యగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సభకు పిరవల్లి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వి. యస్. రామబ్రహ్మం అధ్యక్షత వహించిరి.

జిల్లా వెటర్నరీ ఆఫీసరు డాక్టరు విజయరాజ ప్రసంగిస్తూ యింతవరకు ఈ గ్రామమందున్న మైనర్ వెటర్నరీ డిస్పెన్సరీని మేజర్ డిస్పెన్సరీగా మార్చుటకు తలపెట్టితిమని, త్వరలోనే వెటర్నరీ అసిస్టెంటు సర్జన్‌ను నియమించెదమని, కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాన్ని కూడా నెలకొల్ప నిశ్చయించామని తెలిపిరి.

భవన నిర్మాణ కమిటీ తరఫున శ్రీ జాలాది వెంకటేశ్వరరావు భవన నిర్మాణమునకు స్థలము, ధనము యిచ్చిన దాతలకు, నిర్మాణ కర్తలకు కృతజ్ఞతాభి వందనములు తెలిపారు

పిమ్మట పిరవల్లి బ్లాక్ ఆఫీసర్ శ్రీ అనంతయ్య, పలువురు గ్రామ పెద్దలు ఉపన్యసించిరి

ఎలిమెంటరీ పాఠశాల బాలికల నృత్య, గాన ప్రదర్శనలతో సభ సమాప్తమైంది.

భీమవరంప్రాంతంలో బస్సుప్రయాణం ఇబ్బందులు

భీమవరం, డిసెంబర్ 15:—

నిత్య భీమవరం సంతకు రావలసిన వందలాది ప్రయాణీకులు ఆర్. టి. సి. బస్సులలో సీట్లు దొరకక ప్రయాణాలు మానుకొని యిళ్లకు తిరిగి వెళ్లవలసిన పరిస్థితి ఈ ప్రాంతపు కూడలి స్థలాలగు వీరవాసరం, నవుడూరు, ఉండి, ఆకివీడు మొదలగు గ్రామాలవారికి కలిగిందని తెలియ జేస్తున్నారు.

లగేజి వున్నవారు బస్సులమీద ప్రయాణం చేయడం మానుకొంటున్నారు. కొంతమంది కండెక్టర్ల జులుం ప్రయాణీకులమీద మితిమీరి పోవుచున్నదని ఆరోపిస్తున్నారు. బుధవారం, శనివారం భీమవరం,పాలకొల్లు సంతరోజులగుటవలన ఈ ప్రాంతంలో ప్రయాణరద్దీ యెక్కువగా వుంటుంది ఈ రోజులలో స్పెషల్‌బస్‌లను వెయ్య వలసిందిగా అధికారులకు విన్నవించుకొన్నప్పటికీ, శ్రద్ధ తీసుకొన్నట్లు కనపడదు

విశాఖపట్టణం, డిశంబరు 17:—

డా. లంక సుందరంగారి 57 వ జన్మదినోత్సవం ఇటీవల గాంధీగ్రామంలోని సిన్హా కాలనీ పార్కులో ... రెండు రోజుల కార్యక్రమాలతో జరిగింది విశాఖలోని ఐక్య కార్యాచరణ సమితివారు ఏర్పాటు చేశారు.

నర్సరావుపేటలో శ్రీ గోపాలరెడ్డి

(మన విలేఖరి)

నర్సరావుపేట, డిశంబరు 17:—

కేంద్రఆదాయపన్నుయాల శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గుంటూరు నుండి 12 ఉదయం స్థానిక కళాశాలకు విచ్చేశారు. కళాశాల పాలకవర్గ సభ్యుడు, ప్రధానాచార్యులు మంత్రిగారికి స్వాగతమిచ్చారు

కళాశాల ఉపాధ్యక్షులు శ్రీ కపిలవాయి కాశీరామారావు, ప్రిన్సిపాల్ శ్రీ ఐ రంగనాయకులు గారలు మంత్రిగారికి కళాశాల భవనంలో వివిధ శాఖలకు చెందిన విభాగాలను చూపించారు. తర్వాత కళాశాల విద్యార్థి సైనికదళంవారి వందనాన్ని మంత్రిగారు స్వీకరించారు.

కళాశాల ఆడిటోరియంలో శ్రీ మద్ది సుదర్శనంగారి అధ్యక్షతన జరిగిన సభలో కళాశాల పాలకవర్గంవారు పట్టణ వాణిజ్య మండలి వారు స్థానిక నూనె పుత్పత్తి సంఘంవారు మంత్రిగారికి సన్మాన పత్రాలు, విజ్ఞప్తులు సమర్పించారు. ప్రస్తుతం నిర్మాణంలోనున్న హాస్టలుకు వలసిన ఆర్థిక సహాయాన్ని త్వరలో జరుగునట్లు చూడాలని శ్రీ కాశీ రామారావు విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ గోపాలరెడ్డి సమాధానం చెపుతూ, పది సంవత్సరముల క్రితం తనచే శంకుస్థాపన చేయబడిన యీ కళాశాల ఇప్పటికి సాధించిన అభివృద్ధిని ఒట్టి ప్రజలు పుత్సాహంతో సహకరించితే ఎంతటి జటిల కార్యములైనా సులభముగా సాధించ గలమనుటకు తార్కాణముగా వున్నదని అన్నారు. రెండు పంచవర్ష ప్రణాళికల ద్వారా సాధించిన అభివృద్ధిని వివరించారు.

అనేకమంది తమకు చిన్న, పెద్ద పనులనే తారతమ్యము లేకుండా పుత్తరములద్వారా తెలిపి తమ బాధ్యత తీరినట్లు భావించు చున్నారని అందువల్ల ఏమి ప్రయోజనము కలుగదని క్రమపద్ధతిలో వారు యత్నించిన యెడల తాము వుచితమయిన పద్ధతిలో ఎల్లప్పుడూ సహాయము చేయగలమని అన్నారు.

నందిగాం గ్రామంలో వ్యవసాయ కార్యక్రమాలు

శ్రీకాకుళం, డిసెంబరు18:—

వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి విశ్వనాథరెడ్డి, డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె సుబ్బారావు, జిల్లావ్యవసాయ శాఖాధికారి శ్రీ కె రామమోహనరావు, పరిషత్ కార్యదర్శి శ్రీ కె. కొండారెడ్డి గార్లతో నందిగాం బ్లాకు సమితిలో నందిగ్రామంలో ఇతోధిక వ్యవసాయోత్పత్తి కార్యక్రమం ఇటీవల తిలకించారు.

జపాను పద్ధతిని 521 ఎకరాలలో(115 రైతులకు చెందిన భూమి) వ్యవసాయం చేయబడింది. ఒక ఎకరాలో పంటకోసి పరిశీలిస్తే, ఒక రైతుకు ఎకరా భూమిలో 82 మణుగుల ధాన్యం పండింది. మరొక రైతుకు 69 మణుగులు వచ్చాయి— మొత్తంమీద సరాసరి చూస్తే ఎకరాకు 60 మణుగులు ధాన్యం పండవచ్చునని స్పష్టీకరింప బడినది.

డైరెక్టరుగారు జిల్లాపరిషత్ కార్యదర్శితో చర్చలు సాగించారు. కార్యదర్శి కొండారెడ్డి,జిల్లా నంతటికీ పేకేజి స్కీము వర్తింప చేయాలని, ప్రజల్లో అలజడి కలగకుండా వచ్చే సంవత్సరానికైనా ముందుగాఎరువులకు పరిషత్‌కోటాయిప్పించాలనివిజ్ఞప్తి చేశారు డైరెక్టరుసమాధానమిస్తూ పేకేజి స్కీము—ఒక్కొక్క బ్లాకులో ఒక్కొక్క గ్రామానికి అమలు జేయ గలమని ఎరువులపంపిణీ కోసం ప్రత్యేకమైన ఆఫీసరుని, ఎరువుల ఉత్పత్తి కర్మాగారం దగ్గర నియమించామని, ఈసారిఎరువుల పంపకం చక్కగా జరుగగలదని చెప్పారు.

తర్వాత డైరెక్టరు, వాణిజ్య పరిశ్రమలశాఖ వారి కర్ర వడ్రంగి శిక్షణ కేంద్రాలయానికి వెళ్ళారు. అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎస్. సుదర్శన్‌రావు డైరెక్టరుని వారి శిల్పుల తాలూకు పనివాడ తనాన్ని చూపించారు.

కొత్త మురికి కాల్వలు

నంద్యాల, డిసెంబర్ 12:—

నంద్యాల చాందుబాదా వీధి చాలామట్టుకు కార్మికులు కర్షకులు నివసించు పూరిండ్ల వీధి వీధిలో సుమారు 25.00 అడుగులకు పైగా వీధి అంతా మురికి కాల్వలు. మునిసిపాలిటీ వార్డు వేయించిన సందర్భమున వీధి కౌన్సిలర్ శ్రీ సామయ్యగారు, చైర్మన్ శ్రీ ఆత్మకూరు నాగభూషణం శ్రేష్టిగారితో ప్రారంభోత్సవం చేయించారు. మునిసిపల్ ఇంజినీర్ శ్రీ పట్టునాయక్‌గారు మాట్లాడారు. మునిసిపల్ హెల్తు ఆఫీసరు శ్రీ నరసింహంగారు మాట్లాడుతూ నంద్యాల పట్టణం ఇదివరకున్నా ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందిన విషయం సంతోషించ వలసిన విషయం అన్నారు.

అధ్యక్షులు శ్రీ ఆత్మకూరు నాగభూషణం సెట్టిగారు తమ వుపన్యాసంలో మునిసిపాలిటీలో వుండబడిన ద్రవ్యము స్వల్పమైనప్పటికి గ్రామములో చాలామట్టుకు మురికి కాల్వలు వందులలో సిమెంటు రోడ్లు, మరుగుదొడ్లు మొదలగు అభివృద్ధి పనులు వీలైనంతమట్టుకు జరిగినవన్నారు జనవరి మాసంలో కొళాయిలద్వారా మంచినీళ్లు కూడా లభ్యం కాగలవని చెప్పారు. శ్రీ మియ్యసామియ్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

తంతితపాలాశాఖరిక్రియేషన్‌క్లబ్

(మన విలేఖరి)

భద్రాచలం, డిశంబరు 15:—

భద్రాచలం సబ్—డివిజను కేంద్రం నందు శ్రీ సీతారామ తంతి తపాలాశాఖ రిక్రియేషన్ క్లబ్బు మొన్న స్థానిక పోస్టాఫీసు ఆవరణలో శ్రీ సి. హెచ్. రామశేషగిరిరావు గారిచే ప్రారంభించబడింది

రానున్న సంవత్సరమునకు క్రింది కార్యవర్గం ఎన్నుకోనబడింది

అధ్యక్షులు : స్థానిక సబ్—పోస్టుమాస్టరు—యుక్కు ఆఫీసియో, కార్యదర్శి : శ్రీ ట వి జి ఆర్. కృష్ణమూర్తి, కోశాధికారి శ్రీ జి వి జగన్నాధాచారి, సభ్యులు: శ్రీవి. రామకృష్ణయ్య జె. నరసింహమూర్తి.

తునికి గవర్నర్ దంపతుల ఆగమనం

తుని, డిసెంబరు 17:—

ఇటీవల గవర్నరుదంపతులు తుని విచ్చేశారు. రహదారీ బంగళాలో శ్రీ నిట్ల కుమారస్వామిగారు,మర్చెంట్సు ఎసోసియేషన్ సెక్రటరీ, బార్ ఎసోసియేషన్ సెక్రటరీ, పంచాయితీ సమితి అధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు గవర్నరుగారిని కలుసుకొని ప్రజల కష్టసుఖాలు నివేదించారు.

శ్రీ రాజావారి హైస్కూలులో కన్నుల పండువుగా అలంకరింప బడిన వేదికపై రాజాసాహెబ్ శ్రీ వత్సవాయి వెంకట సూర్యనారాయణరాజ జగపతి బహద్దురుగారు ఆసీనులై యుండగా సుమారు 2వేలమంది ప్రజలు హాజరైన బహిరంగ సభలో గవర్నరుగారు ఉపన్యసిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం నాటి గవర్నర్లకు నేటి గవర్నర్లకు చాలా వ్యత్యాసమున్నదన్నారు.

మొదట ప్రతివ్యక్తిలోను, నిరుత్సాహము పారద్రోలి, ఉత్సాహవంతులై దేశసౌభాగ్యమునకు తోడ్పడుట ప్రతిభారతీయునివిధియైయున్నదని ఉద్ఘాటించారు. భగవంతునిపై నమ్మకంతో పట్టుదలవహించి చిత్తశుద్ధితో ఏకార్యంచేసినప్పటికీ అది సఫలీకృతం అవుతుందని ప్రబోధించారు. ఈ నాడు శ్రమదానంద్వారా దరిద్ర దేవతను పారద్రోలి దేశ సౌభాగ్యమునకు తోడ్పడాలని ఉద్ఘాటించారు

జిల్లా కలక్టరుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

గవర్నరు సతీమణికి తుని మహిళా మండలి వారు శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో స్వాగతం యిచ్చారు. శ్రీమతి లలితాసవార్ ఉపన్యసిస్తూ దేశం పురోభివృద్ధికి మహిళల సేవ ఎంతోఅవసరం అని క్రమశిక్షణతో ప్రతి మహిళ ముందడుగు వేసి దేశ సౌభాగ్యమునకు తోడ్పడాలని ఉద్బోధించారు.

తుని రాజాసాహెబ్ వారి ఘోషా అనువర్తిని సందర్శించారు.

విజయనగరం వాణిజ్య మండలికి మంత్రి రాక

విజయనగరం, డిసెంబరు 17:—

హెవీ శాఖామాత్యులు, శ్రీ మందుముల నరసింగరావుగారికి విజయనగరం వాణిజ్యమండలి వారు ఇటీవల ఒక మెమొరాండం సమర్పించారు. ఛేంబరు అధ్యక్షులు శ్రీ నారాయణం విశ్వనాథంగారు శ్రీ మంత్రిగారికి స్వాగతం చెప్పారు. విజయనగరం జిల్లా స్థాపన అవసరం వివరించారు. ఛేంబరు జనరలు సెక్రటరీ శ్రీ గోకవరపు రామలింగం మెమొరాండం మంత్రిగారికి సమర్పించి చదివారు. మెమొరాండములో ప్రయివేటు వ్యాపార పారిశ్రామిక రంగాలలో ప్రస్తుత ప్రభుత్వ విధానంవల్ల గలుగుచున్న ఇబ్బందులను వివరించారు. ప్రయివేటు రంగము దేశ సౌభాగ్యతకు వెన్నెముక వంటిదన్నారు. విజయనగరం జిల్లాను స్థాపించుటకు సత్వర మేర్పాటుచేయుంచ వలసినదిగా కోరారు.

(6 వ కాలం తరువాయి)

7—30 సంగీతరూపం, 7—45 నా అభిమాన పాత్ర పి. భానుమతి రామకృష్ణతో పరిచయం, పరిచయకర్త: బి. ఎ. రామారావు, 8—00 ఎండమావులు, నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 8—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా , 9—25 వాద్య సంగీతం, 10—00 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

రేడియో

బుధవారం, డిశంబరు 21
శక. 1882 మార్గశిర 30

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం. 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని రామదాసు కీర్తనలు, 7—00 తె వా, 7—15 నోరి శ్రీనివాసశర్మ వయొలిన్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం వా, 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ. రాగ్ కామోద్. మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1—00 మహిళా సమాజం, 1—30 శాస్త్రీయ సంగీత్, 1—50 తె వా, 2—00 రికార్డ్, 2—10 ఉ వా, 2—20 ఉన్నత పాఠశాలలు (ఉర్దూ), 3—20 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాలలు. సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూ కార్యక్రమము, 7—00 తె వా, 7—15 ఆదాన్ ప్రదాన్ ఆధునిక్ తమిళ్ సాహిత్య నాటక్, ప్రసంగము (హిందీ), 7—30 'వార్తా వాహిని', 7—40 విరామ సంగీతం, 7—45 విజ్ఞాన శాస్త్ర పరిశోధన, సమీక్ష బి వి రమణరావు, 7—55 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష లంక సూర్యనారాయణరావు, 8—00 ఎండమావులు నాటిక, రచన. బి వి. సుబ్రహ్మణ్యం, 8—40 కుమార్ పిస్సే ఖయాల్ శంకరా, 9—00 ఆం వా, 9—15 ఉ వా ,10—00 కుమార్ పిస్సే ఖయాల్ పూరియా, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె మధ్యాహ్నం: 10—25 హైదరాబాద్ ఎ వలె, 2—10 జి ఎస్ బాలసుబ్రహ్మణ్యం, 2—20 నోరి శ్రీనివాస శర్మ, 2—50 హైదరాబాద్ ఎ వలె, 3—20 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా, 9—15 సంగీత నాటక గీతాలు, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 7—00 తె. వా, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా. మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1—30 సంగీత గోష్ఠి. 1—50 తె. వా., 2—00వాతావరణసూచన, 3—30 బిస్మిల్లాఖా షహనాయ్, 3—45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 4—15 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 7—40 లలిత సంగీతం: పి. సీత, ఎ. సత్యవతి, 8—00 హైదరాబాద్ ఎ వలె, 8—30 వాద్య సంగీతం, 8—45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం: పి. సీత, ఎ. సత్యవతి, 10—00 మేడూరి నరసింహారావు. వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 ద్వారం వెంకటస్వామినాయుడు వయొలిన్, 8—00 మధురగీతం. మధ్యాహ్నం 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 3—20 వాద్య సంగీతం, 4—45 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 లక్ష్మీకాంతా నటరాజన్, 7—15 త. వా., 7—45 తిరుచ్చి వలె, 8—00 ఎస్. కుప్పుస్వామి, 8—30 ధర్మాంబాల్ వైద్యనాథన్, 9—00 షెన్కొట్టై గంగాధరన్, 9—30నాట్య సంగీతం, కూచిపూడి నట్యమండలి, నట్టువాంగం: చింతా కృష్ణమూర్తి, 9—45 పి. కె. మధురై: నాదస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55మద్రాస్ ఎ వలె, 7—00 తె వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా. మధ్యాహ్నం 1—00 కదంబం, 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధుర గీతం. సాయంత్రం. 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు(ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 కదంబం, 7—00 తె. వా , 7—15 బృందగానం,

(మిగతా 5 వ కాలంలో)

నేను కొత్త x x పిల్లను
నే నిదివరకు
యింకో విధంగా కనపడేదాన్ని
అయితే మనిద్దరం
అప్పుడు భలే స్నేహితులం



ప్రకటన

వ్యాపారస్థులకు సంతోషపూర్వకముగ తెలియపరచునది ఏమనగా

మెసర్స్ సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్
రాంగోపాల్ వీధి, విజయవాడ-1.

గ్రైప్‌సిరప్‌కు, మిలడి ఉత్పత్తులకు, ఆంధ్రప్రదేశ్‌కు మా సోల్‌డిస్ట్రిబ్యూటర్లుగా నియమింపబడినారు.

స్పెన్సర్ అండ్ కంపెనీ లి.,
(డ్రగ్స్ డిపార్టుమెంటు)
మద్రాసు - 2.

ఎటువంటి ప్రదేశానికైనా
—చమత్కారంగా— పెయింటు వేయుటకు

షాలిమార్ సూపర్‌లాక్
సింథటిక్ ఎనామెల్

- త్వరగా ఆరి, గట్టిగా పట్టివుండే మంచి నిగారింపుగల సింథటిక్ ఎనామెల్
- లోపట్లు, బయట వాడుటకు
- ...
- ఒక దానితో ఒకటి కలుపుటకు వీలైన 38 రంగులున్నాయి.

SHALIMAR PAINT, COLOUR & VARNISH COMPANY PRIVATE LIMITED
CALCUTTA BOMBAY MADRAS . NEW DELHI KANPUR . (Agents overseas)

మీరే ఋజువు చూసుకోండి
గుణవంతమైన క్లోరోఫిల్ గూడియున్న
గ్రీన్ కోలినోస్
టూత్ పేస్టు మీ పళ్లను బాగుగా శుభ్రపరచును

గ్రీన్ 'కోలినోస్' టూత్‌పేస్టును వాడిన తరువాత, మీ పళ్లను మీ నాలుక కొనతో తడిమి చూచుకొండి అవి ఎంత సునుపుగాను పరిశుభ్రంగాను వున్నవో మీకు తోచును దీనిలో రహస్యమేమనగా, గ్రీన్ 'కోలినోస్' యందలి మృదువైన నురగయున్న వృష్టియొక్క ఆకుపచ్చ చమత్కారమగు గుణవంతమైన క్లోరొఫిల్‌యున్న అతి చిన్న సందులలోకి చొచ్చుకపోవును గ్రీన్ 'కోలినోస్' నోటి దుర్గంధమును పూర్తిగా నిర్మూలించి, దంతక్షయమును గుణవంతంగా అరికట్టును. గ్రీన్ 'కోలినోస్' యొక్క అందరించే-రాజాయైన రుచి, మీ పను చిగుళ్లను బలపర్చి వాటిని మరింత ఆరోగ్యవంతముగా చేసే నిమిత్తం సృష్టించబడినది. మెరిసే తెల్లని గట్టి పళ్లకోసం—గ్రీన్ 'కోలినోస్' ...

Registered User GEOFFREY MANNERS & COMPANY PRIVATE LIMITED

ప్రణాళిక విస్తృతిపై ముఖ్యమంత్రులతో శ్రీ నందా చర్చలు

(మన విలేఖరి) ఢిల్లీ, డిసెంబరు 19.

జనవరి 13 వ తేదీన జరగనున్న జాతీయాభివృద్ధి మండలి సమావేశానికి సన్నాహం కావటంకోసం ప్లానింగ్ మంత్రి శ్రీ జి. యల్. నందా నిన్న ఇక్కడున్న అయిదుగురు ముఖ్యమంత్రులతో తృతీయ ప్రణాళిక సాధన సంపదల పరిస్థితిని, రాష్ట్రాల ప్రణాళికలను చర్చించారు.

తృతీయ ప్రణాళిక పెట్టుబడిని మరొక రు. 290 కోట్లకు పెంచటానికి— రాష్ట్రాల ప్రణాళికలకు రు. 100 కోట్లు, కేంద్ర శాఖలకు రు. 190 కోట్లు—గల అవకాశాలను ప్లానింగ్ కమిషన్ అన్వేషిస్తున్నది. అయితే ఆర్థిక మంత్రి మాత్రం ఈ విషయంలో చాల జాగ్రత్త అవసరమని హెచ్చరిక చేసినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం, నిర్ణయించిన పెట్టుబడుల ప్రకారం రాష్ట్రాల ప్రణాళికల మొత్తం రు. 300 కోట్లు పెరిగింది. రు. 200 కోట్లు అదనంగా కుంచించటానికి కూడ రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించినవి.

ముఖ్యమంత్రులతో వారి వారి ప్రణాళికల మొదటి సంవత్సరపు ప్రణాళికలను శ్రీ నందా చర్చించినట్లు కూడ తెలిసింది. మొదటి సంవత్సరపు ప్రణాళికను వాస్తవికంగా రూపొందించవలసిందిగా ఆర్థికమంత్రి, ప్లానింగ్ మంత్రి కూడ రాష్ట్రాలకు వ్రాసినట్లు తెలుస్తున్నది. ఆయా రాష్ట్రాల తృతీయ ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో మొదటి సంవత్సరపు ప్రణాళిక పెట్టుబడి 15 నుంచి 17 శాతానికి మించరాదని రాష్ట్రాలకు సూచించటం జరిగినదట

ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో లోటు బడ్జెట్లను సాధ్యమైనంత వరకు తగ్గించివేయవలసినందుచేత మొదటి సంవత్సరపు వ్యయం కూడ ఇలా తగ్గించవలసి వచ్చినదట. ప్రారంభించే ప్రాజెక్టులు వెంటనే ఉత్పత్తి ప్రారంభించేవి కనుక మొదటి రెండు సంవత్సరాలలో అధికంగా చేస్తే ఫలితాలు పెరిగి పోగలవని ఆశిస్తున్నారు.

డాక్టర్ బి. సి. రాయ్, డాక్టర్ కె. ఎన్. కట్జూ, శ్రీ కామరాజ, డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్, శ్రీ బి. పి. చాలిహాలు నిన్న ప్లానింగ్ మంత్రితో చర్చలు జరిపారు.

ప్రైవేటురంగంలో ప్రభుత్వ కార్పొరేషన్ల వాటాలు

వచ్చేవారంలో పార్లమెంటులో బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 18 — ప్రైవేట్ రంగంలో కొన్ని స్వల్పవాటాలు ప్రభుత్వ కార్పొరేషన్ — పారిశ్రామిక ఫైనాన్స్ కార్పొరేషన్లు పుచ్చుకొందుకు వీలుగా, వచ్చేవారంలో పార్లమెంటులో ఒక బిల్లు ప్రవేశపెట్టబడనున్నది.

అనేక ప్రైవేట్ పరిశ్రమలలో ఇప్పుడు వాటాలు పుచ్చుకొన్న సంస్థ ఒక్క జీవితభీమా కార్పొరేషన్ మాత్రమే.

నాలుగు ఫెర్రో-సిలికన్ ఉత్పాదక కేంద్రాలు

ఒరిస్సాలో నెలకొనగల అవకాశం

బొంబాయి, డిసెంబరు 18 — ఏటా 12 వేల టన్నుల ఫెర్రోసిలికన్ ఉత్పత్తి చేయగల నాలుగు యూనిట్లు కేంద్రాలు ఒరిస్సాలో నెలకొనగలవని తెలియవస్తున్నది. గతసంవత్సరం మైసూర్‌లో దీని ఉత్పత్తి 7203 టన్నులు. ఈ ఏడు ప్రథమభాగంలో ఉత్పత్తి 3123 టన్నులు.

ఈ ఏటి వరిపంట 310 లక్షలని కేంద్రమంత్రి ప్రకటన

కలకత్తా, డిసెంబరు 18 — భారతదేశం ఈ సంవత్సరం 310 లక్షల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేయగలుగుతుందని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ దేశముఖ్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు 1958—59 లో ఇండియాలో 30 కోట్ల టన్నుల ధాన్యం పండింది.

హెడ్మాస్టరుకు వీడ్కోలు

మహబూబాబాద్, డిశంబరు 18:— బలపాల్ గ్రామస్థులు జిల్లా పరిషత్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ పి. లక్ష్మీనారాయణ కోదాడకు బదిలీ అయిన సందర్భంలో పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ రావూరి వీరయ్య అధ్యక్షతన వీడ్కోలు సభ చేశారు

అవినీతికి పాల్పడిన ప్రభుత్వోద్యోగులు

7857 గురిపై క్రమశిక్షణ చర్యలు గైకొన్నట్లు అధికార ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 19:—

1947-58 మధ్యకాలంలో అవినీతి చర్యలకు పాల్పడిన 7,857 మంది ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణ చర్యలు గైకొనబడినవని, ప్రభుత్వధనాన్ని దుర్వినియోగం చేసినందుకు, మరి 101 మందికి కోర్టులో శిక్షలు విధించబడినవని వివరిస్తూ నిన్న ఒక అధికారప్రకటన విడుదల అయింది.

దుర్వినియోగమైన ధనాన్ని, ఆయా ఉద్యోగుల జీతాలనుంచి ప్రభుత్వం రాబట్టుకొన్నదని అధికార ప్రకటన తెలియచేస్తున్నది.

అవినీతికి పాల్పడిన ఉద్యోగులపై ప్రభుత్వం ఈవిధంగా చర్యలు తీసికొన్నది.(అ).ఉద్యోగంనుంచి బర్తరఫ్, తొలగింపు లేదా డిశ్చార్జి ఈచర్యకు లోనైన ఉద్యోగులు 3,379 మంది (ఆ) హోదాల తగ్గింపు,నిర్బంధ ఉద్యోగవిరమణ; ఇంక్రిమెంట్లను ఆపివేయుట; 817 మంది ఉద్యోగులను ఈవిధంగా శిక్షించారు. (ఇ) 2,283గురు ఉద్యోగులపై ఇతరవిధంగా చర్యలు గైకొన్నారు.

741 మంది ఉద్యోగులపై, ఆయాప్రభుత్వ శాఖలు దర్యాప్తుచేస్తున్నాయి. ఇందులో కొందరిపైవున్న నేరారోపణలను పోలీసులు, దర్యాప్తు చేస్తున్నారు. 170 మందిని కోర్టులో విచారణచేస్తున్నారు. సరియైన ఆధారాలు, సాక్ష్యాలు లేనందున, 467 మంది ఉద్యోగులపైవున్న ఆరోపణలను ప్రభుత్వం ఉపసంహరించుకొన్నది.

బస్తర్ మాజీ సంస్థానాధీశునిపై చర్య

త్వరలోనే కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, డిశంబరు 19:— బస్తర్ మాజీ పరిపాలకుడు మహారాజా ప్రవీణ్‌చంద్ర భంజ్‌దేవ్, విషయమై కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదని నేడిచ్చట తెలియవస్తున్నది. మహారాజా, త్వరలోనే ఢిల్లీకి వస్తున్నారు. ఆయన రాక అనంతరం ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం గైకొంటుంది.

ఇటీవల మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కట్జూ, బస్తర్ జిల్లాను కొంతకాలంపాటు విడిచిపెట్టి వేరొకచోట నివసించవలసినదిగా, మహారాజా ప్రవీణ్‌కు సలహా యిచ్చారు. కాని ఈ సలహాను మహారాజా పాటించలేదు. అనంతరం గిరిజనుల జిల్లాలలో ఉత్పన్నమైన పరిస్థితులను గురించి, నిన్న ముఖ్యమంత్రి శ్రీ కట్జూ కేంద్ర మంత్రి శ్రీ గోవిందవల్లభపంత్‌తో చర్చించారు.

గొడ్డుపాలెంలో అగ్నిప్రమాదం

ఇరువురి మరణం

హైదరాబాద్, డిశంబరు 17 :— విశాఖపట్నంజిల్లా గొడ్డుపాలెం గ్రామంలో డిశంబరు 12 న వాటిల్లిన అగ్నిప్రమాదంలో ఎనుబది సంవత్సరాల వయస్సు వృద్ధుడు, ముప్పది సంవత్సరాల వయస్సుగల ఆయన కూతురు మరణించారనీ 74 ఇళ్ళుకాలిపోయాయనీ, రు 16 వేల విలువగల ఆస్తినష్ట మయిందనీ ఇక్కడికి వచ్చిన వార్తవల్ల తెలిసింది.

తుర్గిరిపేట ప్రాజెక్టు

తృతీయప్రణాళికలో చేర్పడానికి నిర్ణయం

హైదరాబాద్, డిశంబరు 17 :— తుర్గిరిపేట ప్రాజెక్టును తృతీయ ప్రణాళికలో చేర్పడానికి రాష్ట్ర ప్రభుత్వంనిర్ణయించింది. కడప జిల్లా రాజంపేట తాలూకాలోని చీయార్ నదికి ఈ ప్రాజెక్టును ఉద్దేశించారు. ఈప్రాజెక్టుకు కోటి రూపాయలు ఖర్చవుతాయి. దీనివలన ఇరవై వేల ఎకరాలు సాగుచేయవచ్చు.

శ్రీయుతులు పి. పార్థసారధి, పి. వెంకటసుబ్బయ్య ఈ ప్రాజెక్టును తృతీయ ప్రణాళికలో చేర్చే ఆవశ్యకతను గూర్చి ముఖ్యమంత్రికి నిన్న తెలియజేశారు.

నిన్న సాయంకాలం చీఫ్ ఇంజనీర్ల సమావేశాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటుచేశారు. నీటిపారుదల శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సమావేశానికి హాజరయారు. ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యాన్ని బట్టి దీనిని తృతీయ ప్రణాళికలో చేర్పడానికి నిర్ణయించారు.

గుడివాడ మునిసిపాలిటీ ఉపఎన్నికలు

(మన విలేఖరి) గుడివాడ, డిసెంబరు 17:— గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ 18,19వార్డుల ఉప ఎన్నికలను 14,15,16 తేదీలలో జరిపిన మొత్తం ఎనిమిది నామినేషన్లు ప్రకటింపగా ఉన్నట్లు మునిసిపల్ కమీషనర్, రిటర్నింగ్ ఆఫీసరు శ్రీయం. వెంకటపతిరాజు ప్రకటించారు.

18వ వార్డుకు అడపా సత్యనారాయణ,అడపా భుజంగరావు, దారపురెడ్డి సీతారామస్వామి,దుగ్గిరాల రామకోటయ్యగార్లు: 19వ వార్డుకు శ్రీ బోయిన అగ్గయ్య, శ్రీబోయిన కుటుంబరావు శ్రీబోయిన కృష్ణారావు, శ్రీ వెన్న వీరరాఘవయ్య గార్లు నామినేషన్లు దాఖలు చేశారు.

వెనుక జరిగిన ఎన్నికలు సక్రమంగా లేవని ఎలక్షన్ కమీషనర్ రద్దుచేసినందున యీఎన్నికలు ఇప్పుడు తిరిగి జరుగవలసి వచ్చినవి.

హైదరాబాదులో నేషనల్ పార్కు

హుస్సేన్‌సాగర్ పక్కస్థలాన్ని కోరుతూ కార్పొరేషన్ అభ్యర్థన

హైదరాబాద్, డిశంబరు 17 :— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిన్న సాయంకాలం సమావేశ మయింది. హుస్సేన్ సాగర్ చెరువు కట్టదిగువను ఎ ని సి ఎ ల్ పార్కుకు సరిపోయేటంత స్థలాన్ని స్వాధీన పరచుకుని, కార్పొరేషన్‌కు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సమావేశంలో కోరారు.

మేయర్ శ్రీ వేదప్రకాశ్‌దుశాజ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నారాయణగూడా, చాదర్‌ఘాట్, ముషీరాబాద్, ముస్లావ్‌జంగ్ బ్రిడ్జిలను వెడల్పుచేయాలనీ నగరంలో రద్దీ ఎక్కువ అయినందున ఆయా ప్రాంతపు బ్రిడ్జిలను వెడల్పు చేయడం అవసరమనీ ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

గురజాడపేర ప్రత్యేక తపాలా బిళ్లలు

మద్రాసు సాహితీపరులతీర్మానం

మద్రాసు, డిశంబరు 19:— ఆధునిక సాహిత్య యుగపురుషుడు మహాకవి గురజాడ అప్పారావు శత జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని భారతప్రభుత్వ తంతితపాలా శాఖ ప్రత్యేకంగా తపాలా బిళ్లలు ప్రచురించవలెనని ఇటీవల మదరాస్‌లో సుప్రసిద్ధ నవ్యకవి శ్రీ శ్రీరంగం నారాయణబాబు అధ్యక్షతను జరిగిన సాహితీపరుల సమావేశం తీర్మానించినది.

సమావేశంలో శ్రీ తిమ్మరాజా శివరావు, సుప్రసిద్ధ యువకకవి శ్రీ ఆరుద్ర, శ్రీమతి రామలక్ష్మి, సినీనటుడు శ్రీ రమణమూర్తి ప్రభృతులు ఉపన్యసించారు.

అప్పారావుగారి స్త్రీ పాత్రల సృష్టి వైచిత్రిని శ్రీమతి రామలక్ష్మి, ఆరుద్రలు ప్రసంగించారు. సినీనటుడు శ్రీ రమణమూర్తి ప్రసంగిస్తూ గిరీశం పాత్రీకరణపద్ధతులను సోదాహరణంగా వివరించారు. తాము గిరీశంపాత్రను అభినయించేటపుడు ఏయే అనుభూతులను పొందినదీ ఆయన తన ఉపన్యాసంలో తేటపరిచారు.

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 19:—

కాతాస్ప్రెడ్ అరి వరి—	రు. 140.50
ఇండియన్ ఐరన్—	రు. 23.28
వెండి (పుష్య)—	రు. 196.05
బంగారం (పుష్య)	రు. 115.20
ప్రతి అరిల్లా (ఏప్రిల్)	603.75
వేరుసెనగ (ఫిబ్రవరి)	213.75
ఆముదాలు (మే)	177.87

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 19:—

మాగాణి పెసలు బస్తా		44.50—44.00
(మెట్ట) పెసలు		46—00
వల్ల పెసలు నీలాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 19:— మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	135—00
సావరిన్	91—00
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 19:—

వేరుశనగపప్పు 240.86కిలోగ్రాములు కాండి
కోరమాండల్ 73 నుండి 73 వరకు
పీసుప్పు 69.50 నుంచి 70.00 వరకు
వేరుశనగనూనె 326.8ర కిలో గ్రాములు
మద్రాసు గిడ్డంగివద్ద విల్మగారెడీ 423.00
తిరువత్తూరు ఆముదాలు 345.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్లీన్ ఎం. ఎస్. 48.50
రాజా అకోర్ 47 00
వేరుశనగకేకు 27 00

మద్రాసు బులియన్ మార్కెట్

ఆవరన్ (విల్వర ధం) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంరెడీ 10 గ్రాములు	117.00
మూసాబంగారంరెడీ 10 గ్రాములు	114.00
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	198.00
విల్వరు (10 గ్రాములు)	2.00

ఢాకా సమీపంలో పడవ ప్రమాదం

ఢాకా, డిసెంబరు 17 :— ఇక్కడకు సుమారు 12 మైళ్ళ దూరంలో నల నారాయణగంజ్ సమీపంలో ఒక బోటు ప్రమాదం సంభవించి పలువురు ప్రయాణీకులు మృతిచెందినట్లు తెలుస్తున్నది. ఈ వార్త చేరగానే, నేటి ఉదయం తూర్పుపాకిస్తాన్ అధికారులు అక్కడకు వెళ్ళారుకానీ నేటి సాయంత్రం వరకు అధికార సమాచారమేదీ చేరలేదు.

60 మంది పట్టే ఈ బోటులో అంతకు మించిన జనం ఎక్కడం వలన ఈ ప్రమాదం సంభవించినట్లు చెప్పబడుతున్నది.

క్విలన్‌లో సోవియెట్ యువజన ప్రతినిధివర్గం

క్విలన్, డిసెంబరు 18 :— ప్రస్తుతం కేరళలో పర్యటిస్తున్న సోవియెట్ యువజన సాంస్కృతిక ప్రతినిధివర్గం నేటి ఉదయం త్రివేండ్రంనుంచి యిక్కడకు వచ్చారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ శంకర నారాయణ్‌పిళ్లే, పలువురు పౌరులువారికి ఘనంగా స్వాగతంచెప్పారు.అనంతరంవారికిసన్మానంజరిగింది.

అఖిలభారత భాషగా హిందీ

రాష్ట్రపతి సూచనలు

అహమ్మదాబాద్, డిసెంబరు 17 :— నిన్న యిక్కడ గుజరాత్ విద్యాపీఠ్ 15 వ స్నాతకోత్సవాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, హిందీ, అఖిలభారత భాషగా తయారు కావాలంటే, దానిప్రాతిపదిక వికాసవంతంగా రూపొందవలసి వుంటుందని ఈవిషయంలో అనేక పదాలను రీతులను అనలించుకొని పుష్టిఇంగ్లీషునుమార్గదర్శిగా ఎన్నుకోవాలన్నారు.

1961 జనాభా

10 ఫిబ్రవరి - 5 మార్చి



మన దేశంలో ఇదివరకెన్నడు లేనంత క్షుణ్ణంగా జనాభా లెక్కలు తయారు చేయటానికి పదిలక్షల మంది కలిసి పనిచేస్తున్నారు.

ప్రతి ఒక్కరికి తాను చేయవలసిన పనిగురించిన వివరములు పూర్తిగా వివరింపబడినవి. అంతేకాక, వారికి తీవ్రమైన మంచి ప్రాక్టికల్ శిక్షణ యివ్వబడుతుంది.

వారు ప్రతివారి దగ్గరకు - వస్తారు. మనలో ప్రతి ఒక్కరము జనాభా లెక్కలకు ముఖ్యమైన వారమే.

మనకు చేతనైనంత సహాయం వారికి చేద్దాము.

వారికి చెప్పే సమాచారమంతా రహస్యంగా ఉంచబడుతుంది.

జారీ చేసినది : ఇండియా ప్రభుత్వం.

DA-60/355

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...



NTY-5 TEL

ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం

నహాన్

అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి

టాటా ఉత్పత్తి

ఏండ్లతరబడి కంటకింపై పనిచేయుటలో ముందంజ

60"/56"/48"/36" ఏ.సి. సీలింగ్





16" ట్వీన్ ఏ.సి. ఆల్ పర్పస్ పంకా

ఇటు అటు త్రిప్పుకొనుట వంచుకొనుట వలతిము

16" స్వీప్ ఏ.సి. పెడెస్టల్ పంకా

ప్రతి పంకా సాంకేతిక నైపుణ్యంలో సాటిలేనిది

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లి., కలకత్తా - 11.

ఆంధ్ర, మైసూరుకు డిస్ట్రిబ్యూటర్లు: హిందూస్తాన్ డీలర్సు లిమిటెడ్. కెంపెగౌడరోడ్డు, బెంగుళూరు—9.
Tele: 70272 Gram: DEALHIND

కేరళ, మద్రాసు రాష్ట్రముకు డిస్ట్రిబ్యూటర్లు: ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్సు. శేషాచల బిల్డింగ్ 26 ఎల్లంబాయిచెట్టివీధి, మద్రాసు.
Tele: 4744 Gram: ORIENT

ఓరియంట్

OGI-9/60

బంధుజనప్రియము

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor : Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉపయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808405

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లు ద్వారా	రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

తనిఖీలేని పరీక్షలు

లాహోరు, డిసెంబర్ 19.—
లాహోరు న్యాయకళాశాల పరీక్షాధికారులు లేకుండానే తమ విద్యార్థుల పరీక్షలు నిర్వహిస్తూ ఒక అసాధారణమైన ప్రయోగాన్ని చేస్తున్నారు. డిసెంబర్ టెస్టుపరీక్షలో సూపర్‌పై జర్లనందరను పరీక్షజరిగినహాలునుంచి ఉపసంహరిస్తూ, విద్యార్థులను వారిది త్రఖుద్దికే వదిలివేశారు. పరీక్షగంటలు ముగిసినపిదప ఈ పరిశోధన అద్భుతంగా విజయంపొందినట్లు ప్రకటించారు.

సంపుటి : 25 సంచిక : 351 ★ విజయవాడ 21-12-1960 బుధవారం ★ 6 పేజీలు వెల : 7 నయాపైసలు

బెరుబారి ప్రాంతం బదలాయింపు బిల్లులకు లోకసభ ఆమోదం

దేశ శ్రేయస్సుదృష్ట్యా నెహ్రూ-నూన్ ఒడంబడిక లాభదాయకమైనట్టిదేనని ప్రధాని వివరణ

దేశ విభజన విషయంలో ప్రదర్శించిన ఓర్పునే ఇప్పుడుకూడా ప్రదర్శించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:—

నెహ్రూ - నూన్ ఒడంబడికను అమలు చేయడానికి వీలుగా, ప్రధాని నెహ్రూ ప్రతిపాదించిన రెండు బిల్లులను లోకసభ నేడు ఆమోదించి, ఒడంబడికను అనుసరించి ఇండియా - పాకిస్తాన్ సరిహద్దులను గుర్తుపెట్టడానికి భారత ప్రభుత్వానికి అధికార మిచ్చింది.

స్వాధీన ప్రాంతాల విలీనీకరణ బిల్లును లోకసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. బెరుబారిలోని అర్థభాగాన్ని పాకిస్తాన్‌కు బదిలీ చేయడానికి అవకాశం కలిగించే రాజ్యాంగ (తొమ్మిదవ) సవరణ బిల్లుకు అనుకూలంగా 328 వోట్లు వచ్చాయి. 47 మంది సభ్యులు ఈ బిల్లుకు వ్యతిరేకంగా వోటు వేశారు.

బిల్లులు, లోకసభలో వోటింగుకు పెట్టినప్పుడు న్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్ సభలో లేరు. ఇరువురు సభ్యులు మాత్రం వోటింగులో పాల్గొనలేదు.

లోకసభ నిర్ణయానికి హర్షసూచకంగా కాంగ్రెస్ సభ్యులు బల్లలు గుద్దారు. ప్రతిపక్ష సభ్యులలో కొందరు మాత్రం, 'సిగ్గు, సిగ్గు' అని కేకలు వేశారు.

శ్రీ నెహ్రూ ప్రసంగం

బిల్లులపై రెండురోజులపాటు జరిగినచర్చను సమాప్తంచేస్తూ ప్రధానినెహ్రూ—నూన్ ఒడంబడికతాను అంగీకరించినప్పుడు బెరుబారీగురించి వాస్తవ విషయాలన్నీ తనకు తెలియలేదని ఉదార పూర్వకంగా అంగీకరించారు. అయితే, మొత్తం దేశ శ్రేయస్సు దృష్ట్యా, ఈ ఒడంబడిక సముచితమైనదేనని శ్రీ నెహ్రూ అన్నారు. బెరుబారి ప్రజలలో అధిక సంఖ్యాకులు హిందువులన్న విషయం తనకు తెలియదనీ, ఆతరువాత ఈ ఒడంబడికను అమలు పరిచిన ఫలితంగా చాలామంది ప్రజలు నిర్వాసితులు కావలసివస్తుందనే విషయాన్ని తెలుసుకుని తాను చాలా చింతించానని శ్రీ నెహ్రూ అన్నారు. తరువాత, బెరుబారీ విషయంలో ఈ ఒడంబడికను మార్చే అవకాశం ఉండగలదేమోనని తాను పాకిస్తాన్ ప్రభుత్వంతో సంప్రతించగా అందుకు సమాధానంగా ప్రెసిడెంట్ ఆయూబ్‌ఖాన్ వ్రాసిన జవాబు హృదయంగమంగా లేదని వివరించారు.

అపరిమితమైన హృదయ భారంతో ఈ బిల్లులను ప్రభుత్వం లోకసభలో ప్రతిపాదించినదని కూడా ప్రధాని చెప్పారు.

బెరుబారి ప్రాంతం బదలాయింపు దేశ విభజన పరిణామాలలో తుదిఘట్టమనీ, మొత్తం దేశ విభజనకే అంగీకరించినప్పుడు, దాని పర్యవసానాలలో ఒకటైన బెరుబారి ప్రాంతం బదలాయింపుకు అంగీకరించడం పెద్ద కష్టసాధ్యమైన విషయంకాదని శ్రీ నెహ్రూ అన్నారు.

అంతర్జాతీయ ఒడంబడికలను చేసుకునే విషయంలో ప్రభుత్వ అధికారం పరిమితమై ఉండాలని కొందరు చేసిన సూచనపై వ్యాఖ్యానిస్తూ ప్రధాని ఇలా అన్నారు :

"అంతర్జాతీయ ఒడంబడికలను చేసుకునే విషయంలో ఒకరు ఒప్పు చేయవచ్చు, లేక తప్పు చేయవచ్చు. కాని ఒడంబడికలను చేసుకునే వ్యక్తికి పూర్తి అధికారం ఉన్నప్పుడే ఒడంబడికలను చేసుకోడం సులభసాధ్య మవుతుంది. ప్రతినిత్యం విదేశాలతో ఒడంబడికలు జరుగుతూ ఉంటాయి. ప్రతి ఒడంబడికనూ పార్లమెంటులో ప్రవేశపెట్టి పార్లమెంటు ఆమోదం పొందడం సాధ్యపడే విషయం కాదు."

బెంగుళూరుకు లంక ప్రధాని రాక

బెంగుళూరు, డిసెంబరు 20.

18 రోజులపాటు దేశంలో పర్యటించే నిమిత్తం లంక ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో భండారనాయకే నేటిమధ్యాహ్నం ప్రత్యేక విమానంలో యిక్కడకు చేరారు. ఆమె కుమార్తెలిద్దరూ, కుమారుడు కూడా ఆమె వెంటవున్నారు.

రేపు మధ్యాహ్నం ఆమె మైసూరుకు బయలుదేరివెళ్తారు. 22వ తేదీ సాయంత్రం బెంగుళూరుకు తిరిగివచ్చి, 23వ తేదీన మద్రాసుకు బయలుదేరి వెళ్తారు.

బెరుబారి సమస్యపై కలకత్తాలో హర్తాళ్

ఎదురువాటుగా జరిగిన సంఘటన ఫలితంగా పెక్కుమందికి గాయాలు, అరెస్టులు

కలకత్తా, డిసెంబర్ 20:—

పాకిస్తాన్‌కు బెరుబారి ప్రాంతాన్ని బదలాయించే ప్రయత్నాలపట్ల అసమ్మతి సూచకంగా, నేటిఉదయం రాష్ట్రవ్యాప్తంగా సాధారణ సమ్మె ప్రారంభమయింది. ప్రతినిత్యం వేలాది ట్రాములతో, బస్సులతో, లారీలతో, మోటారులతో, సైకిళ్లతో రొదరొదలాడే కళకళలాడే కలకత్తానగరం, నేటి ఉదయమే, మాటుమణిగినట్లు వెలవెలబోయింది.

కొంతకాలం ఉద్రిక్తతలతో కమల పండువుగ కనిపించే దుకాణాలు పూర్తిగ బంద్ అయాయి. దుకాణాలముందు ఒక పిట్ట మనిషికూడా కనిపించడంలేదు. ఇదివరకు జరిగిన సమ్మెలలో, కిళ్లీకొట్లు వారు, బీడీలకొట్లవారు, వెనుక తలుపులు తీసి రహస్యంగా అమ్ముకునేవారు. నేటి సమ్మెలో దుకాణదారులు ఈ వ్యాపారాన్ని కూడా విరమించి పూర్తిగా పాల్గొన్నారు.

బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు బదలాయించ ప్రయత్నిస్తున్న ప్రధాని చర్యపట్ల నిరసన సూచకంగా రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ సమ్మె జరపవలసినదిగా పశ్చిమ బెంగాల్‌లోని అన్ని వామపక్షాలు, కార్మిక సంఘాలు, ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. తత్ఫలితంగా నేడు సాధారణ సమ్మె ప్రారంభమయింది.

అఖిల వామపక్షాల కార్మిక సంఘం ప్రతినిధులతో ఏర్పడిన బెరుబారి బదలాయింపు ప్రతిఘటన సంఘ సభ్యులు, నిన్న రాత్రి కలకత్తా నగర వీధులలో పర్యటిస్తూ సమ్మెలో పాల్గొనవలసినదిగా వర్తకులకు ప్రజలకు మరొకమారు విజ్ఞప్తి చేశారు.

రైళ్ల రాకపోకలు బంద్

హౌరా, షీల్దా స్టేషన్ల మధ్య నడిచే రైళ్ళ నేటి ఉదయం ఎనిమిదింటుల వరకు మామూలుగ రాకపోకలు సాగించాయి.

షీల్దా డివిజన్ లోపల, ఉదయానికే, 24 రైళ్ళబండ్లు ఎటూ కదలక ఆగిపోయాయి. అక్కడ రైలుమార్గాలమీద శీతకాలపు వెచ్చని సూర్యకాంతిలో చలి కాగుతూ, అనేకమంది ప్రజలు గుంపులు గుంపులుగ కూర్చున్నారు. రైళ్ళమార్గాలమీద కూర్చున్న ప్రజలు దుందుడుకు చర్యలకు దిగలేదని, ప్రశాంతచిత్తులై వున్నారని, పోలీసులు ప్రకటించారు.

హౌరా స్టేషన్‌నుంచి నేటి ఉదయం ఆరున్నర వరకు మాత్రమే రైళ్ల రాకపోకలు కొనసాగాయి. అటుపిమ్మట రైళ్ళు కదులాడలేదని సమాచారం చేరింది. షీల్దా స్టేషన్‌వద్ద ఎనిమిదిన్నరకు రైళ్ళన్నీ ఆగిపోయాయి.

నేడు డండం విమానాశ్రయంనుంచి బయలుదేరవలసి వున్న ప్రయాణీకులను హర్తాల్ ప్రారంభించడానికి పూర్వమే ఉదయం అయిదున్నర గంటలకు విమానాశ్రయంవద్దకు తీసుకు వెళ్ళారు. హర్తాల్ సాయంకాలం నాలుగు గంటలతో ముగుస్తుంది కనుక అటుపిమ్మట డండం విమానాశ్రయంలో దిగిన ప్రయాణీకులను నగరానికిచేర్చేందుకు ఏర్పాటుకావించబడింది.

ఉదయంతొమ్మిదిగంటలవరకూమామూలుగా బయలుదేరవలసినవిమానాలుయథాప్రకారం తమ ప్రయాణాన్ని సాగించాయి. బెరుబారీ బదలాయింపు ప్రతిఘటన సంఘం, విద్యుచ్ఛక్తి, సీటినరఫరా, అగ్నిమాపకదళం, పత్రికలు, పాలసప్లయి శాఖలలో పనిచేసేవారిని, హర్తాల్‌లో పాల్గొనవద్దని విజ్ఞప్తి చేసింది. వీధులలో యథేచ్ఛగా తిరిగే ఆతతాయులు, హర్తాల్‌ను ఒక అదనుగా గైకొని, విచ్చలవిడిగా ప్రవర్తించకుండా చూచేటందుకై వామపక్షాలకు చెందిన కార్యకర్తలు వీధులలో సంచరిస్తూ కట్టుదిట్టం చేస్తున్నారు.

స్వల్పమాత్రపు సంఘటన

ముస్లిములు అధికంగా నివసిస్తున్న ఒక ప్రాంతంలో నేటిఉదయం పదకొండు గంటలకు స్వల్పమాత్రపు సంఘటన జరిగినదని, హర్తాల్‌ను బలపరుస్తున్న వ్యక్తులపై కొందరు రాళ్ళు విసిరారని, పెక్కుమందికి గాయాలు తగిలాయని పోలీసులు చెబుతున్నారు. ఈ సందర్భంలో చాలామంది అరెస్టు అయారు. పార్కు సర్కస్ ప్రాంతంలో సైకిల్‌మీద పోతున్న ఒక వ్యక్తిని సమ్మెదారులు క్రిందకు దింపివేయగా, అతని సహాయార్థం కొందరు అక్కడకు పోయి, సమ్మెదారులపై రాళ్ళు గుప్పించారని తెలియవస్తున్నది.

హర్తాల్‌ను జయప్రదం చేయడానికై బయలుదేరిన ప్రజలు దారిలో కనిపించే మోటారు కార్లను, సైకిళ్ళను పెక్కుచోట్ల ఆపివేసి, వాటి ట్యూబుల్లోని గాలిని విప్పివేసిన దృశ్యాలు కనిపించాయి.

బాబూజీ



"ఆ ! అత్తగారా ! ! బ్రిటిష్ రాణిని చూడటానికి అప్పుడే వచ్చేశారే !

అడిస్ అబాబాలో సైనికుల తిరుగుబాటు విఫలమైన పిదప, రాజధానికి తిరిగివచ్చిన ఇథియోపియన్ చక్రవర్తి హెయిలీ సెలాసీ పాదాలను ఒక రాజరక్షకుడు ముద్దుపెట్టుకొంటున్న దృశ్యం

నదీజలాల ఒడంబడిక సవరణకు సమైక్య ప్రతిఘటన

నందిగామ సభలో శ్రీ అల్లూరి ఉద్బోధ

నందిగామ, డిసెంబర్ 20—

1951 వ సంవత్సరంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం, హైదరాబాద్, మైసూర్, బొంబాయి రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య కృష్ణా, గోదావరీ నదీజలాల పంపిణీ విషయంలో జరిగిన ఒప్పందాన్ని తిరగతోడే ప్రయత్నాలను ఆంధ్ర ప్రభుత్వం, ప్రజలు పార్టీ రాజకీయాలకూ, గ్రూపు రాజకీయాలకూ తావు లేకుండా ఐక్య కంఠంతో ఎదిరించిపోరాడాలని పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు నేటి సాయంత్రం ఇక్కడ స్పష్టంచేశారు.

ఇక్కడ నందిగామ తాలూకా ప్లెయిన్ ఇరిగేషన్ పద్యుల ద్వితీయ మహాసభ ప్రారంభిస్తూ చట్టం, ధర్మం, న్యాయం మన పక్షాన వున్నవని ఆయన అన్నారు.

సభకు శాసన సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు సాయంత్రం ఇక్కడకు పారుపాడు గ్రామం నుంచి వచ్చారు. ఆయన నందిగామ పంచాయితీ సమితి భవనములకు శంఖుస్థాపన చేశారు. పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణప్రసాద్ స్వాగతం చెప్పారు. మంత్రి నందిగామ పంచాయితీ సమితి వార్షికనివేదికను ఆవిష్కరించారు. అటుపిమ్మట ఆయనను కాంగ్రెసు కార్యకర్తలు, రైతు ప్రతినిధులు ఇచ్చిన విజ్ఞప్తులు స్వీకరించారు. శ్రీయుతులు మరుపిళ్ల చిట్టి, కాకాని వెంకటరత్నం, పేట బాపయ్య, మాగంటి రామయ్య, చెన్నుపాటి రామకోటయ్య ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నందిగామ తాలూకాలో రహదార్ల సౌకర్యాలలోటు, సీటివనరుల అభివృద్ధి, విద్యుచ్ఛక్తి అడవుల సమస్యలు మొదలైనవాటిని గురించి విజ్ఞప్తులు ప్రజలు సమర్పించారు.

సాయంత్రం బహిరంగసభ జరిగింది. శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇంకా ఇలా ప్రసంగించారు :

"మీరు ఇచ్చిన విజ్ఞప్తులు అన్నీ సాధ్యమైనంతవరకు అమలు జరపడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. పూర్వం మనం ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయకుండా మన కర్మం కాబోలు అనే తాత్పారభావంతో వుండి, మనకు కావలసిన సౌకర్యాలను అడిగేవారం కాము. ఇప్పుడు గ్రామ ప్రతినిధులు, శాసనసభ్యులు, ప్రజలు అంతా మీ అసౌకర్యాలను గురించి తెలియజేస్తున్నారు. ఇది చైతన్యానికి నిదర్శనం. నాకు ఈ చైతన్యం చూస్తే సంతోషం, భయం వేస్తున్నాయి. ప్రజల కోర్కెలు తీర్చడానికి ఎంత డబ్బు కావాలి? ఎలా తీర్చాలి? అని ఆలోచిస్తున్నాను.

"గ్రామాలలో అభివృద్ధి పనులకు, విద్య, విద్యుచ్ఛక్తి, పంటల అభివృద్ధి, పశుగణాభివృద్ధి పనులు కొన్ని సమితులకు అప్పజెప్పాం. గ్రామాన్ని, గ్రామాన్ని కలిపే రోడ్లు పంచాయితీ సమితులు వేసుకోవాలి. పెద్దరోడ్లు ప్రభుత్వం వేస్తుంది. మీ తాలూకాలో గొట్టిముక్కల, నరసింహపాలెం, జుజ్జూరు విద్యుచ్ఛక్తి పథకాలు మంజూరయినవి. కాసరబాద లిప్టు ఇరిగేషన్ పథకం ఆలోచిస్తున్నారు. 5,600 రూపాయల చొప్పున పది సంవత్సరాలు కాలం గ్యారంటీ ఇస్తే 56 వేల రూపాయల ఈ లిప్టు ఇరిగేషన్ పథకం, కృష్ణానదినుండి నీరుతోడటానికి ప్రభుత్వం ఆమోదిస్తుంది. విద్యుచ్ఛక్తిశాఖ ఆదాయం తక్కువగా వుంది. అందుచేత కనీసపు గ్యారంటీని తగ్గించడానికి వీలులేదని నిర్ణయించారు. చింతలపాడు ఏటూరు, తుర్లపాడు వగైరా గ్రామాల పథకాలు పరిశీలనలో ఉన్నాయి. పోచంపల్లి పథకంమంజూరు అయింది. చెవిటికల్లు, కంచకచర్ల, జుజ్జూరు, పెద్దాపురం, జయంతి, పారుపాడు, రోడ్లు కంచికచర్ల, పెనుగంచిప్రోలు పంచాయితీ సమితులు వేయాలి. "రుద్రవరంవద్ద మునేరు ఆనికట్టు ఎత్తుచేయడం ఆలోచనలో వుంది. పొసూరు, కాంచెలపాడు, ఏటూరు, నందిగామ, మనీదువాగు, బ్రహ్మపట్లవారిపాలెం, తక్కెళ్ల పాడు, చంద్రాలపాడు చెరువుల మరమ్మతులు పరిశీలనలో వున్నాయి. అల్లూరు కొండవాగు అడ్డకట్ట విషయం ఆలోచించాలి. దావవరం, లక్ష్మీపురం భూముల అభివృద్ధి పరిశీలిస్తాం."

"కాంగ్రెసు కార్యకర్తల బాధ్యత ఎక్కువగా వుంది. దేశాన్ని అభివృద్ధి చేయడానికి వారు తమ శక్తిని వినియోగించాలి. నిషాదాల వల్ల జాతీయ స్థాపులు వల్ల దేశం బాగుపడదు, నా గ్రామం, నా దేశం నా రోడ్డు, నా పని అని సమిష్టి కుటుంబ ఆర్థిక సౌమ్యవంకొరకు ప్రయత్నించినట్లు ఆలోచన చెయ్యాలి. లక్షలాది కుటుంబాల క్షేమంకొరకు కృషి చెయ్యాలి. వివిధ వర్గాలు, జాతులకొరకు దరిద్రం తీర్చడానికి, సర్వేజనా సుఖినో భవంతు అని కృషి చేయాలి. రాజకీయాలలో నా వల్లనే అంతా జరిగిపోతుందని అనుకోరాదు. ఇది ఒక దీర్ఘయాత్ర. అందులో కొందరు అలసిపోతూ వుంటారు. అలసిపోయి అడ్డం తిరుగుతారు. ఆంధ్రులు అన్నిటా ముందున్నట్లే అనైక్యతలోనూ ముందున్నారు.

"నాగార్జున సాగరం ప్రాజెక్టును లక్షమంది జనం నాలుగున్నర ఏండ్లనుండి కష్టపడి నిర్మిస్తున్నారు. 40 లక్షల ఎకరాల భూమిని సస్యశ్యా

(మిగతా 3 వ పేజీలో)

విజయవాడ కాఫీ

విజయవాడ, డిసెంబరు 20 :—
విజయవాడ హోటళ్లలో లభించే కాఫీకి సువాసనగాని, చక్కని, చిక్కని రుచిగాని లేదని కాఫీబోర్డు ఛైర్మన్ శ్రీ హెచ్. సీతారామరెడ్డి నేడిక్కడ అన్నారు.

కాఫీవర్తకుల సంఘంవారు ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ, కాఫీ పొడిలో చికోరీ కలపడం కల్తీకి వాజూకైన పేరనీ, సువాసన కోసం రోబస్టాను కాఫీ విత్తనాలకు కలపడం మంచిదని ఆయన సూచించారు.

తాజా వార్తలు
[3 వ పేజీలో]

కాంగో కల్లోలం మరొక ప్రపంచ సంగ్రామానికి దారితీసే ప్రమాదం

రెండు వైపులా అగ్రరాజ్యాలు జోక్యం పెట్టుకొనేస్థితి ఏర్పడ్డదని శ్రీ నెహ్రూ హెచ్చరిక

కోయిరాలా ప్రభుత్వంపై నేపాల్ రాజు ఆరోపణలు అస్పష్టంగా వున్నవని రాజ్యసభలో వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 20—

కాంగోలో పరిస్థితి స్పెయిన్ అంతర్యుద్ధం పరిస్థితిని పోలివున్నదని, ఉభయపక్షాల తరపున అగ్రరాజ్యాలు జోక్యం కలిగించుకొనే ప్రమాదం కలదని భారత ప్రధాని నేడు రాజ్యసభలో విదేశాంగ విధానంపై చర్చను ప్రారంభించిన సందర్భంలో హెచ్చరించారు.

కాంగోలో వలెనే అల్జీరియాలో కూడా అతి విషమ పరిస్థితి నెలకొన్నదని, విదేశాలు అక్కడ కూడా ఉభయపక్షాల తరపున జోక్యం పెట్టుకొనే ప్రమాదం వున్నదనిరూడా శ్రీ నెహ్రూ వక్కాణించారు.

కాంగోలో గాని, భావికాలంలో యింకెంటి పరిస్థితులు ఏర్పడినపుడు గాని జోక్యం పెట్టుకొనడానికి స్వతంత్ర ఆఫ్రికన్ సైన్యం ఏర్పాటుకు ఘనా చేసిన ప్రతిపాదనకు తాను వ్యతిరేకి నన్నారు

ఆ ప్రతిపాదనపట్ల ప్రాతికూల్యం వెలిబుచ్చినప్పటికీ శ్రీ నెహ్రూ 'ఘనా' యొక్క పేరు పెట్టి ఉదహరించలేదు.

ప్రపంచ పరిస్థితి యిప్పుడు మహా కల్లోలితమై అగమ్యంగా వున్నదనీ, ఈ కల్లోలంవెనుక ప్రచండమైన సంఘర్షణలు—తుదకు సంగ్రామం—ప్రపంచ సంగ్రామమే సంభవించ గలదని సూచించే నీలినీడలు విశ్వగగన మండలాన్నే ఆవరించకొంటున్నవని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

లావోస్ పరిస్థితిని పేర్కొని ఇండో చైనాపై 1954 లో జరిగిన జెనీవా సభకు అధ్యక్షులుగా వ్యవహరించిన బ్రిటన్, రష్యాలు అక్కడ తిరిగి అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం ఏర్పాటుకు బ్రిటన్, రష్యాలు సమ్మతించిన వని, అయితే లావోస్ ప్రభుత్వం కూడా దీనికి సమ్మతించాలని బ్రిటన్ సూచించిందనీ ప్రధాని పేర్కొన్నారు.

బ్రిటన్ ఈ సందర్భంలో లావోస్ ప్రభుత్వంతో సంప్రతిస్తున్నదని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

లావోస్‌లో ప్రస్తుతం ప్రభుత్వంపై పోరాడుతున్న తిరుగుబాటుదారులు న్యాయబద్ధమైన ప్రభుత్వం అంటే తమది న్యాయబద్ధమైన ప్రభుత్వం అని వాదిస్తున్నారనీ, వీటిని వేర్వేరు కూటాలు గుర్తించాయనీ ప్రధాని వివరించారు.

నేపాల్‌లో పరిణామాలు

నేపాల్‌లోని పరిణామాలను గురించి ప్రస్తావిస్తూ అవి భారత ప్రభుత్వానికి విచారాందోళన లను కలిగించిన వన్నారు.

నేపాల్‌లో ప్రభుత్వ అధికారంనుంచి తప్పించబడినవారి గౌరవ, ప్రజాస్వామిక విధానమే తారుమారైందనీ, పూర్వాంచడానికి సాధ్యమైనంతలో ఈ తారుమారైన విధానం తిరిగి చక్కబడే సూచన కానరావడంలేదనీ, శ్రీ నెహ్రూ వివరం చేశారు. కోయిరాలా ప్రభుత్వంపై మహేంద్ర రాజు చేసిన ఆరోపణలు "చాలా అస్పష్టంగా" వున్నవన్నారు.

శ్రీ కోయిరాలా ప్రభుత్వం తలపెట్టిన మార్కమైన ఆర్థిక సిద్ధాంతాల ఆరోపణ — కొన్ని చెల్లింపు సహకారం లేని భూ సంస్కరణలకు సంబంధించినవున్నట్లయితే, తనకు ఆ భూ సంస్కరణల, ఎన్నుల శాసనాలు న్యాయ సమ్మతంగానే నిపించినవన్నారు.

భారత ప్రైవాల పరిహస్సు ఏమన్నాను ఎం

కాన్పూర్ క్రికెట్ టెస్ట్:

7 వికెట్లకు 335 పరుగులు

ఇండియా జట్టుకు ఇన్నింగ్స్ మెజారిటీ లభించే సూచన

కాన్పూరు, డిశంబరు 20:—

పాకిస్తాన్ జట్టుతో జరుగుతున్న రెండవ టెస్ట్ పోటీ నాల్గవరోజున ఇండియా ఆటగాళ్లు నేడు ఆట ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టంతో పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్‌స్కోర్‌తో సమానంగా 335 పరుగులు చేశారు. ఇండియా జట్టుకు ఇంకా 3 వికెట్లు మిగిలి ఉన్నాయి. ఉమ్రిగర్ అవుట్ కాలేదు.

స్కోర్ వివరాలు ఇవి : పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్ : 335 పరుగులు, ఇండియా మొదటి ఇన్నింగ్స్ : కంట్రాక్టర్ 47, జయసింహా 99, ఎ. ఎ. బేగ్ 13, మంజ్రేకర్ 52, ఉమ్రిగర్ (అవుట్ కాలేదు) 68, బోర్డే 0, నద్కర్ని 16, రమాకాంత దేశాయి 14, సుబ్బయ్య (అవుట్ కాలేదు) 2, ఎక్స్‌ట్రాస్ 25, మొత్తం (7 వికెట్లకు) 335 పరుగులు.

వికెట్ల పతనం : 1—71, 2—92, 3—182, 4—258, 5—263, 6—294, 7—334.

బౌలింగు వివరాలు : మహమ్మద్ ఫారూక్ : 42—13—98—0, ఫజల్ మహమ్మద్ : 36—14—37—1, నసీమ్‌ఉల్ ఘని : 43—12—94—1, హసీబ్ : 23—14—78—4, ముస్తాక్ : 2—1—0—0.

హామర్‌షెల్డ్ హెచ్చరిక

కాంగోనుంచి సమితి ఉపసంహరణ కోరగలరట

మిత్రరాజ్యసమితి, డిశంబరు 19:—

కాంగో అంతరంగిక వివాదాలలో ఇతర దేశాలు జోక్యం కలిగించుకొనడంతో, సమితి సేన అక్కడినుంచి ఉపసంహరించుకోవలెనా అని భద్రతా సంఘాన్ని తాను కోరవలసి రావచ్చునని సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ ఇవాళ హెచ్చరించారు.

"మనం వీటిలో చిక్కుకొనలేదని నా అభిప్రాయం. అయితే, జాతీయంగా గాని, అంతర్జాతీయంగాగాని జరుగుతున్న బాధ్యతతారహితమైన యత్నాలవల్ల వీటిలో మనం తేలికగానే చిక్కుకొనగలమని నా అభిప్రాయం" అని ఆయన అన్నారు.

కాంగో విషయమై జనరల్ అసెంబ్లీలో చర్చ తిరిగి ప్రారంభమైనప్పుడు ఆయన ఈవిధంగా అన్నారు.

నిజాం నవాబు 77 వ జన్మదినోత్సవం

హైదరాబాద్, డిసెంబరు 20 :—

నిజాం నేడు కింగ్‌కోఠీ భవనంలో తమ 77 వ జన్మదినోత్సవాన్ని జరుపుకొన్నారు. పాత మసీదు వద్ద ఆయన కుటుంబంతో సహా ప్రార్థనలు జరిపారు. నిజాం రాజప్రాసాదంలోని ఉద్యోగులు కొన్ని వందలమంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఆయన కుమారులిద్దరు, కోడళ్ళు, మనుమడు ముకర్రంజా రాకుమారుడు, ఆయన భార్య రాజా ఎస్రాయంతో హాజరయ్యారు.

శీలించిన ప్రభుత్వోద్యోగుల నివేదిక తనకు ఆరోజు ఉదయమే అందిందని 570 ఖ్వాబ్‌గాహ్

(మిగతా 2 వ పేజీలో)

3 వ ప్రణాళికలో 20 పాల ఉత్పత్తి క్షేత్రాలు

ఏర్పాటు కాగలవని శ్రీ పట్లంరాజు ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తిరుపతి, డిసెంబర్ 20—

మూడవ ప్రణాళికా కాలంలో ఇరవై పాలఉత్పత్తి క్షేత్రాలు ఏర్పాటు కానున్నవని మంత్రి శ్రీ పట్లంరాజు ఇక్కడ ప్రకటించారు.

తిరుపతిలోని ఆంధ్ర ప్రభుత్వ పశువైద్య కళాశాలకు చెందిన ఆసుపత్రి కట్టడానికి ఇటీవల శ్రీ పట్లంరాజు ప్రారంభోత్సవం చేశారు. సభకు స్థానిక శాసన సభ్యులు శ్రీ ఆర్. నాథమునిరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రార్థనానంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. యస్. రాజులుగారు స్వాగతంచెప్పారు. శ్రీ నాథమునిరెడ్డిగారు మాట్లాడారు.

శ్రీ పట్లంరాజు ప్రసంగం

శ్రీ పట్లంరాజు మాట్లాడుతూ యిలా అన్నారు: "తిరుపతికి రావడానికి కారణం శ్రీ వెంకటేశ్వరుని అనుమతితో, పెద్దలు నాపై వేసిన భారాన్ని మోసే శక్తిని యివ్వమని కోరుతూ, పనిలో ప్రవేశించడానికే. ఎం కళాశాలలు పెట్టుతున్నాము. విద్యార్థులనేకులు చదువుతున్నారు. వారు పరీక్షలలో ఉత్తీర్ణులై ఉద్యోగాలు సంపాదించుకొంటున్నారు. కాని వారు కేవలం ఉద్యోగాలకే, లేక విజ్ఞానం సంపాదించి దేశాభివృద్ధికి కృషి చెయ్యడానికే, విద్యార్థులు దేశాభివృద్ధికి తమ భాగాన్ని నిర్వహించడానికి ఆసక్తికొంటున్నారు. ఉపాధ్యాయులకూడ తమపద్ధతి ఆర్జితమైన విద్యార్థులు చక్కగా పనిచేసి మంచి పేరు తెస్తున్నారని గర్వించేటట్లు బోధ నాసంగవలసినది. ప్రస్తుత మెట్లావున్నా మేము చదివేకాలంలో కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో 16 గురు ప్రొఫెసర్లు ఉండేవారు. వారిలో 13 గురు యూరోపియన్‌లు. విద్యార్థులతో కలిసిమెలిసి వుండేవారు. సంభాషణలోను ఆటలలోను తరుచుగా తప్పులను పరిదిద్ది సరియైన పంథాలో తర్ఫీదిచ్చేవారు. స్వరాజ్యం వచ్చేవరకు కూడా అధికభాగం మన కళాశాలలు అట్లే నిర్వహింపబడినాయని చెప్పవచ్చును.

ఈ కళాశాలను అభివృద్ధి పరచి యం. యస్. సి. తరగతులు ప్రారంభించుటకు మూడవ ప్రణాళికలో రు. 25 లక్షలు కేటాయించబడింది. నగరంకాలిన ఇటుకరాళ్లను వుపయోగించి కట్టడాలు కట్టిన కూలిపోవును. అందువల్ల చక్కని అధ్యాపకులు, విద్యార్థులు చిక్కువరకు ఆపుకో వచ్చును.

తెలివితేటలలో ఆంధ్రులో ఇతరులకు తీసిపోరు వ్యక్తిత్వం మనవారికి అధికం. సమైక్యంగా సంఘంగా పనిచెయ్యడం లేదు. అందువల్ల కేంద్రంలో పలుకుబడి అంతగా లేకుంటున్నది.

పి. ఎస్ శ్రీ నాథమునిరెడ్డి ప్రసంగించారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

టూథరన్ హైస్కూలు, ఎడ్లపాడు
నర్సరావుపేట (తా.)

పూర్తి అర్హతలు కలిగిన ఒక తెలుగు గ్రేడు 1 మరియు ఒక గ్రేడు 2 పండితులు కావలయును. దరఖాస్తు ఫారములు ది 2—1—61 లోపుగా చేరవలయును. నర్సరావుపేట డి. ఇ. ఓ. గార్కి ఒక కాపీ పంపవలయును.

పి. శి. సుబ్బారావు, కరస్పాండెంటు.

కావలెను

ద్రాక్షారామ మునిసిపాలిటి

ఒక శిలువు కాలీలో అప్పర్ డివిజన్ గుమాస్తా ఉద్యోగమునకు, నిర్ణయించిన అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు 2—1—61 సా. 4 గం. వరకు కోరబడుచున్నవి. ఉద్యోగం చాలా కాలం కొనసాగవచ్చును. తగినంత అనుభవం గల మునిసిపల్ గుమాస్తాలకు ప్రాధాన్యతయివ్వబడును.

(సం.) కె. ఆర్. రామమోహనరావు, కమీషనరు.

ప్రకటన

మండపేట ఏరియాలో ఎసోసియేషన్ ప్రారంభోత్సవము

ది. 6—11—60 వ తూ.గో. జిల్లా మండపేట ప్రైవేటులారీ ఋణమానులందరూ ఫాజీ ప్రహాల్ సినిమా హాలులో శ్రీ వేగుళ్ల వీర్రాజుగారి అధ్యక్షతను సమావేశమై లారీ ఎసోసియేషన్ ప్రారంభోత్సవము గావించి యీ దిగువ తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించిరి.

(1) లారీలపై గవర్నమెంటు రూల్సు ప్రకారము లోడ్ వేయుటకును
(2) లారీలపై ప్యాసింజర్లను ఎక్కించకుండుటకును
(3) లారీలకు ఎసోసియేషన్ ద్వారా కోటా పద్ధతిని కిరాయిలు చెల్లించుటకును
(4) సదరు ఎసోసియేషనుకు శ్రీ పాలచర్ల సూర్యారావుగారు ప్రెసిడెంటుగాను, శ్రీ షేక్ హుస్సేన్ గారు వైస్ ప్రసిడెంటుగాను ఎన్నుకొనిరి.

(సం.) షేక్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంటు, లారీ ఎసోసియేషన్, మండపేట.

నోటీసు

గూడూరు బ్లాక్ పంచాయతీ సమితి కార్యాలయం

కృష్ణాజిల్లా బందరు తాలూకా గూడూరు పంచాయతీ సమితి ఏరియాలోని ఇంజనీరింగు పనులను నిర్వహించుటకుగాను కంట్రాక్టరుగా రిజిష్టరు చేసుకొనుటకు అనుభవము గలవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారాలు రు. 25—లు ఇరువది అయిదు రూపాయలు కృష్ణాజిల్లా ట్రెజరీలో "పంచాయతీ సమితి ఫండ్సు" గూడూరు పద్దు క్రింద చెల్లించి చలానాను అర్జీతో జతపరచి పంపవలయును. ఈ రు 25—లు ఇరువది అయిదు రూపాయలు ఎట్టిపరిస్థితిలోనూ తిరిగి వాపసు చేయబడవు.

దరఖాస్తు దారులు తమ అర్జీతో పాటు తాసీల్దారు గారినుండి తీసికొన్న తమ ఆస్తి విలువను సర్టిఫికెట్ను కూడా జతపరచవలయును. రు. 25 చలానాగాని, ఆస్తి వివరముల సర్టిఫికెట్ గాని జతపరచని అర్జీలు ఆలోచించబడవు. అర్జీ దాఖలుకు ఆఖరు తేదీ. — 6—1—1961.

(సం.) కె. జున్. కాళేంద్రరావు, బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరు.

టెండరు నోటీసు

అత్తిలి పంచాయతీ

పశ్చిమ గోదావరిజిల్లా అత్తిలి పంచాయతీ వార్కి 1961—62 సంవత్సరమునకు యీ క్రింద ఖోటుచేస్ని ఆయుటముటవారికి కావలసి ఉన్నందున సీలువేయుటకు టెండర్లు యీ క్రింద షరతులను చేస్నవారిచే గాని వారి ఆధికారము పొందినవారిచే గాని పంచాయతీ ఆఫీసునందు 31—12—60 వతేది సాయంత్రం 3 గంటల వరకు పంచాయతీ ఆఫీసునందు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును. డిపాజిట్టులేని టెండర్లు అంగీకరించ బడవు. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. ఎండుగడ్డి 21900 పెనులు రామన్నచెర్వు గట్టుపై మేటువేసి అప్పగించుట. డిపాజిట్టు రు 25—

12 నెలలకు నెలవారీ సప్లయి:

2. (1) పంకాపిట్టు 3 బస్తాలు,
(2) ఊవుకు 1 బస్తా
(3) ఉలవలు 12 కుం.
(4) ఉప్పు 2 కుం.
(5) తెలగపిండి 60 వి. లేక 2న్నర మ.
డిపాజిట్టు రు 20—

3. శిల్పాయిలు నె 1 కి డిపాజిట్టు రు 20—
4. మలేరియల్ బి. ఆయిలు. నెం 1 కి 90 గే. డిపాజిట్టు రు 20—

(సం.) సి. హెచ్. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కావలెను

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ప్రెస్, సన్డే స్టాండర్డు, ఆంధ్రప్రభ వారపత్రిక, స్క్రీన్ మొదలగు పత్రికల కేసనలు తమ బాధ్యతమీద దిగువ చోట్ల అమ్మడానికి సెల్లింగు ఏజంట్లు కావలెను.

చీక్కవోలు	తూ. గో. జిల్లా
చెయ్యేరు	డిట్టో
రాజపాలెం	డిట్టో
గిద్దలూరు	కర్నూలు జిల్లా

సర్క్యులేషను మేనేజరు, ఆంధ్రప్రభ, విజయవాడ.

శ్రీ శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ చవితి
1960 డిశంబర్ 21, బుధవారం
శుద్ధ చవితి రా: 2—28 వరకు
శ్రవణం రా: 12—13 వరకు
వర్జ్యం: ప: 6—14 నుండి 7—40 వరకు

ఆంధ్రప్రభ

1960 డిసెంబరు 21, బుధవారం

తొందర పనికిరాదు

కేంద్ర ప్రభుత్వ రవాణామంత్రి డాక్టరు పి. సుబ్బరాయన్ ఇటీవల ఇండోరులో అఖిల భారత మోటారు ఆపరేటర్ల మహాసభను ప్రారంభిస్తూ, రోడ్డు రవాణాను జాతీయం చేసే విషయంలో రాష్ట్రప్రభుత్వాలు తొందర అడుగులు వెయ్యడం మంచిది కాదని చేసిన హెచ్చరిక ఇందుకే స్థిమితంగా విచారిస్తే అత్యంత సమంజసమైనదని తేటతెల్లం కాకపోదు.

ప్లానింగు కమిషన్ సైతం రాష్ట్రప్రభుత్వాలకు ఈ సలహాయే ఇచ్చిఉన్నట్లు డాక్టరు సుబ్బరాయన్ గారు చెప్పారు. ఆ విధంగా అది కేంద్రంతో పోసిన తీర్మానమైన తర్వాతకూడా రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ పనిలో ఇంత తొందరపాటేలకో అర్థం కాదు.

రోడ్డు రవాణా సంస్థను జాతీయం చెయ్యడం సిద్ధాంత రీత్యా మేము తప్పనడంలేదు. రైల్వేను జాతీయం చేసినట్లే రోడ్డు రవాణానుకూడా పూర్తిగా జాతీయం చేయగల కాలం ఒకప్పటికి రావచ్చు. కాని, ఆకాలంలో దానిని సాధించబూనినందువల్ల, ప్రజకు మేలుకంటె కీడే ఎక్కువగా వాటిల్లే మాట నిశ్చయం.

మన రాష్ట్రంలో, తెలంగాణాలో కాక, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో రోడ్డు రవాణాను ప్రభుత్వం జాతీయం చెయ్యడం జరిగింది. దాని నిర్వహణలో సర్దుకోవలసిన లోటుపాట్లు చాలా ఉన్నాయి. అవి అన్నీ అలా ఉంటూ ఉండగానే, గుంటూరుకనీ, ఇంకో మండలానికనీ దీనిని విస్తరింప జెయ్యాలని వేగిరపడడం పరుగెత్తి పాలుత్రాగిన చందమే అవుతుంది.

మనకు ముఖ్యంగా కావలసినది ప్రజకు రవాణా సౌకర్యం. అది ప్రయివేటు వ్యాపారస్థుల వలన తీరుతూ ఉన్న సందర్భంలో, ఎంతో ప్రబలకారణం వుంటేతప్ప, ప్రయివేటు యాజమాన్యాన్ని త్రోసిరాజు చేయవలసిన అగత్యం లేదు. కేవలం ఆదర్శంకోసం ఈ ప్రయోగాన్ని పెద్దయెత్తున అమలు జరుపబూనడం వివేకం అనిపించుకొనదు.

ప్రయివేటు సర్వీసులు లేని ప్రాంతాలలో ప్రజల సౌకర్యం కొరకు ప్రభుత్వం తానే స్వయంగా క్రొత్త సర్వీసులు ప్రారంభించే యెడల దానిని లోకం మెచ్చుతుంది. అలా కాకుండా, "నీ ఎడం చెయ్యి తియ్యి, నా పుర్రచెయ్యి పెడతా" నే ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తే దాని నెవ్వరూ హర్షింపరు.

ఇంతవరకు చేసిందేమో చేశారు. ఇకమీద దీని విస్తరణ ప్రయత్నం కొంతకాలం వరకూ విరమించి, చేపట్టినదానిని చక్కజేసుకోడంలో శ్రద్ధ వహించడం సముచితం. ప్రజలకు సౌకర్యాలు సమకూర్చడమే లక్ష్యమైనప్పుడు, అవి ప్రయివేటు వ్యాపారస్థులవల్ల చక్కగా ఒనగూడేటట్లు చేయగలిగినా ప్రజ కెంతో మేలుచేసినట్లే.

యావకొద్దీ అన్నీ త్రవ్వి తలకెత్తుకోడం కంటె, ప్రయివేటు వ్యాపారస్థు లుత్సాహపడి చేయగోశేదానిని వారికే వదలివెయ్యడం విజ్ఞత అనిపించుకుంటుంది. మన పంచవర్ష ప్రణాళికలలో ప్రయివేటురంగానికి సముచిత ప్రాముఖ్యమివ్వడమే మన విధానమని చెప్పుకుంటున్నాము. అయినప్పుడు, రవాణా వ్యాపారంనుండి అనవసరంగా ప్రయివేటు వ్యాపారస్థులకు కొక్కు పెట్టినందువల్ల చేకూరే పరమప్రయోజనం ఏమిటి?

వివిధ ప్రాంతాలలో రవాణా సర్వీసులు నడప నుత్సహించే ప్రయివేటు వ్యాపారస్థులకు ఉత్సాహభంగం చెయ్యడం మంచిదికాదు. ప్రయివేటు యాజమాన్యంక్రిందకూడా ప్రతితేజనం విస్తారంగా ఉంటుంది. ప్రయివేటు వ్యాపారస్థులకు తగిన ఉత్సాహంగాని, స్తోమతుగాని లేకుండే జనోపయోగకరమైన ఇతర ప్రయత్నాలలోనికి ప్రభుత్వం తన శక్తియుక్తులను మళ్లించడం మంచిది. రాష్ట్రానికది యెంతో మంగళప్రదంగా పరిణమిస్తుంది.

రోడ్డురవాణాను ప్రస్తుత పరిస్థితులలో జాతీయం చెయ్యకూడదని మద్రాసు రాష్ట్రప్రభుత్వం నిశ్చయించుకుంది. మన రాష్ట్రప్రభుత్వం కూడా ఇందలి సామంజస్యం గుర్తించి, రోడ్డురవాణాను జాతీయం చేసే తన ప్రయత్నంలో తొందరపాటు చూపదని ఆశిస్తున్నాము.

నిషేధం తొలగాలి

ఆసవారిష్టాలపై ప్రస్తుతం ఉన్న నిషేధాలను రద్దుచెయ్యాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మసీల తరఫున ఒక రాయబార వర్గం హైదరాబాదులో ప్రభుత్వానికి క్రొత్తగా మరల ఒక విజ్ఞప్తి నందజేసింది.

ఆయుర్వేద ఫార్మసీలు ఎన్నాళ్ళనుంచో పెట్టుకుంటూ ఉన్న మొర ఇది. కాని, ఆలించేనాథు డింతవరకూ కనిపించడం లేదు. ఇంత చిన్న విషయాన్ని ఒక పెద్ద విషమసమస్యగా పరిణమింప చెయ్యవలసిన అవసరం లేదు.

మద్యనిషేధశాసనం బాహాటంగా ఉల్లంఘించబడుతూ, యథేచ్ఛగా మద్యపానం కొనసాగిపోతూ ఉంటే దిక్కు లేదు. ఆరోగ్యప్రదమైన అసవారిష్టాలలో నూటికి అయిదుపంతులు ఆల్కహాలు కలుస్తుందనే కారణంచేత వీటి ఉత్పత్తి, విక్రయాలపైన నానారకాల నిర్బంధాలూ అమలు జరుపుతున్నారు. ఒకవైపున ఆయుర్వేద వైద్యానికి ప్రోత్సాహ మివ్వాలంటూ వేరొకవైపున ఈ ఉరిత్రాళ్లను బిగించడ మేమిటో అధికారులకే తెలియాలి.

ఆసవారిష్టాలలోని ఆల్కహాలు పాలు చాలా స్వల్పం గనుక, వాటిని ఎంత సేవించినా మత్తు కలగనేరదని నిరూపించినమీదట, ఆంధ్రప్రభుత్వం వీటిపై గల నిర్బంధాలను తొలగించినా, కేంద్ర ప్రభుత్వం చేసిన "మెడిసినల్ అండ్ టాయిలెట్ ప్రిపరేషన్స్ ఆక్టు," "స్పిరిట్యుయస్ ప్రిపరేషన్స్ కంట్రోలు ఆక్టు"ల క్రింద బాధలు ఈ వ్యాపారాభివృద్ధికి పెద్ద ప్రతిబంధకంగా తయారవుతున్నవి. ఆయుర్వేదాభివృద్ధి కావాలనడంలో చిత్తశుద్ధి ఏమైనాఉంటే ఈ అవరోధాలను తొలగించడం అవసరం.

ఎక్సయిజ్ సుంకం కట్ట నవసరంలేని అసవారిష్టాలపై నిషేధాలు పూర్తిగా తొలగించివెయ్యాలనీ, సుంకం కట్టేవాటిని తయారీదారులు పర్మిటు మీద రవాణాచేసే అవకాశం ఇవ్వాలనీ పై రాయబారవర్గంవారు కోరారు. వీటికి లైసెన్సుఫీజు రు. 50 లు వసూలుచెయ్యడం అన్యాయమనీ, మద్రాసు రాష్ట్రంలోవలె రు. 5లు వసూలు చెయ్యవలసిందనీ అర్థించారు. న్యాయ సమ్మతమైన ఈ కోర్కెలను తీర్చడానికి కాలయాపన లేకుండా ఇంతకనైనా ప్రభుత్వం ప్రయత్నించాలి.

కంబోడియా - చైనా నిరాక్రమణ సంధి

ఉభయదేశాలమైత్రి అభేద్యమని సిహనౌక్ రాకుమారుని ప్రకటన

పెకింగ్., డిసెంబరు 19 :—

కంబోడియా, చైనా ప్రభుత్వాల మధ్య సంభాషణ అనంతరం ఉభయ దేశాలమధ్య స్నేహ నిరాక్రమణ సంధిపైన సంతకాలు జరిగినవి.

ఇక్కడ ఒక బహిరంగ సభలో ఈ విషయాన్ని కాంబోడియా యువరాజు సిహనౌక్, పెకింగ్ మేయర్ శ్రీ పెంగుచెన్ లు ప్రకటించారు.

'కంబోడియా, చైనాలమధ్య మన్న స్నేహ బంధాలు అభేద్యం. ఈ స్నేహానికి అంతరాయం కలిగించాలనే యత్నం కేవలం దండుగమారినపని' అని సిహనౌక్ యువరాజు అన్నారు.

కాంబోడియా జాతీయపునర్నిర్మాణానికి చైనా చేస్తున్న సహాయానికిగాను ఆయన కృతజ్ఞత తెలియజేశారు.

తనకు కానీ, తన ప్రభుత్వానికి కానీ, కమ్యూనిస్టు ప్రమేయం లేనట్లు సిహనౌక్ రాకుమారుడు చైనా నాయకులకు గట్టిగా తెలియచెప్పినట్లు విశ్వాసనీయ వర్గాలవారు భావిస్తున్నారు. కమ్యూనిస్టు కల్లోల ప్రేరేపకులు కంబోడియా జైళ్ళలో నిర్బంధించబడినట్లుకూడా ఆయన వారికి తెలియచేశారని అనుకుంటున్నారు.

సంజీవయ్య వివరణ

(1 వ పేజీ తరువాయి)

కులాలవారుకూడా వీటి క్రిందకు వస్తారని, భారతమాతకు గిరిజనులు, హరిజనులు మున్నగు అన్ని జాతులు అన్ని అంగములని, మానవునిలోని ఒక అంగము పనిచేయకపోయినప్పటికి, శారీరకంగా ఎటువంటి లోటు పరిగణింపబడుతుందో, అలాగే ఈ వెనుకబడిన జాతుల యొక్క ఆర్థిక, సాంఘికస్థాయి పెరిగినవాడు భారతావని సుభిక్షంగా వుంటుందని, అప్పుడు సుస్థిరత్వం ఏర్పడుతుందని, ఆ ఆశయసిద్ధికోసం, మన ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. ఆదే దృష్టితో మన శాస్త్రములకు కేటాయించిన 305 కోట్లలో, ఏదియైన పద్ధతిని ఈ నిమ్న జాతుల అభివృద్ధి జరగాలనే దృష్టితో 100కి 15 వంతులు వెనుకబడిన జాతులకు కేటాయించామన్నారు. క్రైస్తవులు, హరిజన క్రైస్తవులు అనే సాంఘిక విభేదములు లేకుండా, అందరికి, భూవసతి, గృహవసతి కల్పిస్తున్నదని, ఆదే దృష్ట్యా శాస్త్రంలోని బంజరు భూముల పంపకంకూడ ఒక ఏడాదిలో పూర్తి కాగలదని అన్నారు.

శ్రీ దోనే తాతయ్య అంత్యాభివందనాలతో సభ ముగిసింది.

రాష్ట్రంలోని వైద్యులకు సైనిక శాఖలో శిక్షణ

కొంతకాలం యిప్పించే ఆలోచన కలదని మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 20.—

ప్రభుత్వం తన వైద్యులలో కొందరిని సైన్యంలో కొంతకాలం పనిచేసి రావటానికి పంపే విషయాన్ని ఆలోచిస్తున్నదని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ప్రతి వైద్యుడు సైన్యంలో పనిచేయడానికి అనుమతించటమే దీని ఉద్దేశ్యమనీ, దానివలన అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండడానికి వైద్యులు శిక్షణ పొందగలరనీ, శ్రీ పి. వి. జి. రాజా చెప్పారు.

ఇలా సైన్యంలో పనిచేసి వచ్చే వైద్యులకు సీనియారిటీ విషయంలో కొంత ప్రాధాన్యం యివ్వబడుతుందనీ, సైన్యంలో పనిచేసిన ప్రతి ఒక్క సంవత్సరాన్ని రెండు సంవత్సరాల సర్వీసుగా పరిగణించబడుతుందనికూడా ఆరోగ్యమంత్రి చెప్పారు.

ప్రస్తుతానికి యిది వైద్యుల యిష్టంతోనే జరుగుతుందనీ, వైద్యులకొరత తీరిన తరువాత మాత్రం నిర్బంధం చేయబడుతుందనీ, ప్రతి అసిస్టెంటు సర్జను కూడా సైన్యంలో కొంతకాలం పనిచేయవలసి వుంటుందనీ ఆయన చెప్పారు. ఈ ప్రతిపాదనసురక్షణమంత్రిత్వశాఖ ఆమోదించినదనికూడా ఆయన చెప్పారు.

వచ్చే సంవత్సరం నుంచి ఎన్. సి. సి. ని వైద్య విద్యార్థులకు నిర్బంధం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని కూడా మంత్రి చెప్పారు. వైద్యకళాశాలలో విద్యార్థులను చేర్చుకునే సెలక్షను సెలక్షను సంఘంలో రక్షణశాఖకు చెందిన ఒక ఆఫీసరుకూడా ఉంటాడని ఎన్. సి. సి. కి తగని వారిని వైద్యకళాశాలలో ప్రవేశానికి అనర్హులుగా పరిగణించడం జరుగుతుందనీ కూడా ఆయన చెప్పారు.

జనవరి 14 తో శ్రీ దేశ్ ముఖ్ పదవీ విరమణ

ఢిల్లీ, డిసెంబరు 20 :—

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ సి.డి.దేశ్ముఖ్ కు వచ్చే జనవరి 14వ తేదీతో 65 సంవత్సరాలు నిండుతాయని, అనాటితో ఆయన పదవీ విరమణ చేయవలసి ఉన్నదని, విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి నేడు లోక్ సభలో చెప్పారు. వయోపరిమితి విషయమై మార్పులని ప్రభుత్వం భావించటం లేదనీ కూడా ఆయన చెప్పారు.

గుంటూరు, డిశంబరు 18:—

ఆంధ్ర సర్కార్ల ప్రాంతీయ భారత్ సేవక్ సమాజ్ ఆర్గనైజర్ల శిక్షణ శిబిరం గుంటూరు జిల్లా తాడికొండ గ్రామంలో డిశంబరు 27నుంచి పదిరోజులపాటు నిర్వహించబడుతుంది.

అస్త్రవిసర్జన సమస్య

అస్త్రవిసర్జనసంఘానికి వదలరాదని మీనన్ ప్రకటన

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 19 :—

ఆయుధ విసర్జన సమస్యను జనరల్ అసెంబ్లీ నుంచి ఆయుధవిసర్జనసంఘానికి వప్పచెప్పడానికై రాజకీయ సంఘంలో జరుగుతున్న యత్నాలన్నింటినీ భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇవాళ ప్రతిఘటించారు. ఆయుధ విసర్జన సంఘ కార్యక్రమం నిర్ధారణ కానట్టిదని ఆయన అన్నారు.

ఆయుధ విసర్జన సంఘంద్వారా అభివృద్ధి సాధన జరుగాలని కోరే తన తీర్మానానికి ప్రాధాన్యం లభించాలని కెనడాచేస్తున్న ప్రయత్నాలను గురించి మాట్లాడుతూ, శ్రీ మీనన్ ఈవిధంగా అన్నారు.

రాబోయే రెండు రోజులలో జనరల్ అసెంబ్లీ సమావేశం ముగిసి, మళ్ళీ సమావేశం మార్చిలో జరిగేలోపల జాగులేకుండా ఉండడానికి గాను ఇలా జరుగాలని కెనడా తీర్మానం సూచిస్తున్నది.

కెనడా తీర్మానం అసలు ఉద్దేశ్యాలకే విరుద్ధమైనదనీ, అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన జాన్ కెన్నడీ అధికార స్వీకారం చేసినప్పుడు ఆయుధ విసర్జనా స్వరూపమే మారిపోవచ్చునని ఇండియా భావిస్తున్నదని శ్రీ మీనన్ అన్నారు.

ప్రధాన లక్ష్యాలమధ్య ఏకీభావం లేకుండా తొందరపడి ఆయుధ విసర్జన సంఘాన్ని సమావేశ పరచటంవల్ల మేలుకంటే కీడే ఎక్కువగా జరుగుతుందని ఆయన అన్నారు.

కృష్ణమీనన్ కృషి: కెనడా ప్రశంస

కెనడా విదేశాంగమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ నెస్బిట్ మాట్లాడుతూ, శ్రీ మీనన్ వైఖరితో తాను ఏకీభవించలేనని అన్నారు. అయినప్పటికీ ఇండియా ప్రతినిధివర్గ నాయకుని ఆయన ఎంతో ప్రశంసించారు.

'ప్రాక్ పశ్చిమ దేశాల వైఖరులమధ్య సమన్వయాన్ని సాధించడానికి గాను ఇండియా రక్షణమంత్రి ఆయన తోటివారు చేస్తున్న అవిరామకృషి అత్యంత ప్రశంసనీయం. భవిష్యత్ ప్రాతిపదికను రూపొందించే విషయంలో వారు దాదాపు సఫలు లైనారు' అని కెనడా ప్రతినిధి అన్నారు.

బ్యాంకింగ్ పద్ధతిలో లోటుపాట్లు పరిశీలన

ఉన్నతస్థాయిని సంఘంకావాలన్న సూచనకు శ్రీ దేశాయ్ తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 20 —

బ్యాంకింగు పద్ధతుల లోటుపాట్లను పూర్తిగా పరిశీలించి వాటిని సరిదిద్దుటకు సూచనలు చేయడానికై ఉన్నతస్థాయిని ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ రామనాథ్ చెట్టియార్ నేడు లోక్సభలో కావించిన సూచనకు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ త్రోసి పుచ్చారు.

బ్యాంకింగు నిర్మాణ వ్యవస్థలో లోటుపాట్లు ఏమికటవో రిజర్వు బ్యాంక్కు తెలుసునని, అది ఈసమస్యను పరిశీలిస్తున్నదనికాగా దీనికి వేరే ఒక సంఘం అవసరమని శ్రీ దేశాయ్ అన్నారు.

కాంగోలో కల్లోలం

[1 వ పేజీ తరువాయి]

టావులున్న ఆ నివేదికను ప్రభుత్వం పరిశీలించి ఆ తర్వాత పార్లమెంటులో ప్రవేశపెట్టగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

గోవాపై పోర్చుగీసు అధికారం

గోవాను గురించి మాట్లాడుతూ "గోవాలో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితుల దృష్ట్యా పోర్చుగీస్ ప్రభుత్వాధికారం అక్కడా కలకాలం కొనసాగకపోవచ్చునన్నారు.

ప్రపంచ పరిస్థితులతోను, యితర సమస్యలతోను ముడిపడి వుండడంవల్ల గోవా విముక్తికి తాను నిర్దిష్టంగా ఒక తేదీని చెప్పజాలననీ, అయితే ఇండియాలో అంతర్భాగమైన గోవా లేకుండా దాని స్వాతంత్ర్యం సమగ్రం కాజాలదనే సంగతిని పదేపదే స్పష్టంగా చెబుతూనే వున్నామనీ శ్రీ నెహ్రూ అన్నారు.

దాద్రా, నగర్ హవేలీలో యిప్పుడుకూడా ఇండియా తన ఉద్యోగులను పరిపాలన నిర్వహణకు పంపి పరోక్షంగా వ్యవహరిస్తూనే వున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ రెండు ప్రాంతాలు పంచాయతీ రాజ్య మార్గంలో పెట్టబడుతున్నవనీ, తగినసమయం రాగానే ఇండియాలో విలీనం చెయ్యబడగలవనీ ప్రధాని ఉద్ఘాటించారు.

ఫ్రాన్సు అణ్వాస్త్ర పరీక్షలు

సహారాలో మూడవ అణ్వాస్త్ర ప్రయోగాన్ని చేయడానికి ఫ్రాన్సు తలపెట్టిన ప్రయత్నాన్ని గురించి, ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ రాజ్యాలకు అణ్వాస్త్రాలను సమకూర్చే యోచనను గురించి పేర్కొని, యిది ఆయుధ విసర్జన ప్రతిపాదనలపై తీవ్రమైన చర్చలు కొనసాగుతున్న సమయంలో తలపెట్టడం మంచిది కాదన్నారు.

ఆయుధ విసర్జన సాధన ప్రయత్నాలు విఫలమైతే యిది మహానర్థకరమైన పరిణామం కాగలదని ఆయన హెచ్చరించారు.

కలోనియలిజంపై తీర్మానం

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం కలోనియలిజంపై తీర్మానాన్ని ఆమోదించడం పట్ల ప్రధాని శ్రీ నెహ్రూ హర్షం వెలిబుచ్చుతూ ప్రపంచ ప్రజాభిప్రాయం దృష్ట్యా కాలనీల ఉనికే కష్టసాధ్యం కాగలదని ఆయన వక్కాణించారు.

ఆషామాషీ

మంచి ముత్యాలు - మంచుముత్యాలు

మాటలు పువ్వులు — ఒకప్పుడు మంచి ముత్యాలు — మరొక సమయంలో మంచు ముత్యాలు. ఒకప్పు డవే మంచి గందపు పూతలు— మరో సమయంలో మధురమకరందనిష్యందాలు... ఇంకా ఏవేవో అవుతూ వుంటాయి.

అవే ఒకప్పుడు ముళ్లు — గులక రాళ్లు — సీసపు గుళ్లు — తేళ్లు—మంత్రగబ్బులు — సూదులు, మేకులు, బాకులు ఏవేవో అవుతూ వుంటాయి.

అందువల్లనే పెద్ద లంటూ వుంటారు ... 'నాలిక స్వాధీనంచేసుకొన్నవాడు ఏలికకంటె గొప్పవా డవుతాడు' అని. చల్లటి మాట, బడలిన హృదయాల కొక చలివేంద్రంలాటి దవుతుంది. తియ్యటిమాట ఒక వడిలిన హృదయానికి పన్నీటి చిరుజల్లు అవుతుంది.

మాటతో ఒక బ్రతుకు చుట్టూ బంగారుకోట కట్టవచ్చు. మాటతో ఒక హృదయాన్ని వీణగా మార్చి మధురగాన మాలపించమని ఆజ్ఞాపించవచ్చు ... మాటతో ఒక జీవితాన్ని పూలతోటగా మార్చవచ్చు ... అందుకే పెద్ద లన్నారు.

"మాటలచేత భూపతులు మన్నన చేసి పురంబు లిత్తు ...
"మాటలచేత కామినులు మన్ననచేసి మనంబు లిత్తు ....
"మాటలచేత దేవతలు మన్ననచేసి వరంబు లిత్తు ..."

— అని. కనుక మాటలు మానవుడు సులభంగా సంపాదించగల మహత్తర సంపద. ఈ సంపద నాధారంచేసుకొని ఎన్నో ఇతరభాగ్యాల్ని కొల్లగొట్టుకొని దాచుకోవచ్చు ...

బ్రతికితే చచ్చేవాడు

ఒక్క విషయాన్నే ఎంతో చక్కగానూ చెప్పవచ్చు — అదే కర్ణకఠోరంగానూ, హృదయ విదారకంగానూ చెప్పొచ్చు ... ఒక నాటకంలో ఒక యువకుడు, ఎరుగున్న వ్యక్తి ఎగ్గిరికి పరుగెత్తుకు వచ్చి—

యువ: భగవంతంగారూ! మా తాన్న చచ్చిపోయాడు.

భగ: చచ్చాడు గనుక బ్రతికాడు.

ఆ యువకు డా సమాధానానికి తెల్లముఖం వేస్తాడు. కొంచెంసేపు నోటివెంట మాటరాలేదు. ఆతర్వాత మెల్లగా ఇలా అడిగాడు.

యువ: అదేమిటండీ! ఆయన బ్రతికితే ఏమండీ అన్నాడు.

భగ: బ్రతికితే చచ్చేవాడోయ్ ...

అన్నాడు కోపంగా ... భగవంతం మాటల్లో మంచి అర్థం వుంది. ఆ వచ్చిన యువకుడికి జీవితపరిస్థితి దుర్భరంగా వుంది. కాలం గడపడం ఎంతో కష్టంగా వుంది. అలాటి సమయంలో మరణించడం ఎంతో సుఖం. జీవిస్తే ఇంకా అలాగే పడరానియాతనలు పడుతూ వుండేవాడు — ఈ భావాన్నే భగవంతంగారు కటువుగా చెప్పాడు.

అదే సరళమైన భాషలో చెపితే ఎదుటివారిని వోదార్చినట్లు, సేద తీర్చినట్లు, కడవలకొద్దీ కరుణరసాన్ని గుమ్మరించినట్లు వుంటుంది. అసలు భాషలో చెప్పాలంటే —

"అయ్యో పాపం! పోయాడా! ఎలా పోయాడయ్యా ... రాయంటి మనిషే! నీకు చాలా కష్టం వచ్చిందే! అయినా మనం చెయ్యగలదేం వుంది?— నాయనా — అంతా ఆ భగవంతుని లీల ... విచారించకు ... విచారిస్తే పోయినవాళ్లు లేచివస్తారా!

ఇలాటి భాషాప్రయోగం కావాలి.

నాలిక్క తపస్సు

చాలామందికి కఠినంగా, మాట్లాడటమే సంతోషం. అవి ఎదుటివారి హృదయాన్నెలా గాయపరుస్తాయో, ఎలా చీరి నెత్తురు తెప్పిస్తాయో గమనించరు.

మానవుడు తపస్సుచేసి అరిషడ్వర్గాలను అదుపులోకి తెచ్చుకొంటా డంటారు. భగవద్గీతలో ఈ తపస్సు మూడు విధాలుగా భాగించబడి వుంది.

1. శారీరికం.
2. మానసికం.
3. వాచికం.

గురువును, పెద్దల్ని, దైవాన్ని, సత్యాన్ని, ధర్మాన్ని, అహింసను, నిగ్రహాన్ని ఆరాధించడం శారీరికమైన తపస్సు క్రింద లెక్కకట్ట బడతాయి.

ప్రశాంతి,కరుణ, మౌనం, ధ్యానం, పవిత్రత, వీటి నారాధించడం ... మానసికమైన తపస్సు క్రింద జమకట్ట బడతాయి. పోతే ఇక వాచికాన్ని సంబంధించిన తపస్సు ఇలా చెప్పబడింది:

అనుద్వేగకరం వాక్యం ... ఉద్రేకపూరితం కాని మాట ... ఇతరులను బాధపెట్టని వాక్కు.

సత్యం ... నరే సత్యమైన వాక్కును గురించి వర్ణించక్కర్లేదు గదా. కాకపోతే 'సత్యం సరస్వతీ దేవి భాష' అనేది జ్ఞాపకం చేస్తే చాలు.

పోతే మూడోది 'ప్రియ హితం' ... ఎదుటివారికి వినడాని కింపైన మాట. చెవిలో తేనె పిండినట్లు, మనస్సులో మకరందం గుమ్మరించినట్లు మాట్లాడే మాట. ఎదుటివారికి అపకారం కాకుండా ఉపకారం చేసే పలుకు.

నాలుగు "స్వాధ్యాయాభ్యసనం" ఇవేవీ కాకపోతే — పెద్దలు వ్రాసివుంచిన వేదాలలోనుంచి తియ్యటిభావాల్ని తిరిగి వుచ్చరించడం — ఎదుటి హృదయాలలో వాటి వెలుగును ప్రసరింపచెయ్యడం ... సంస్కారాన్నీ సభ్యతనూ వారిలో మొలకలెత్తేలాగా చెయ్యడం ...

కత్తులూ - రంపాలూ

కాని ఇలాటి స్థితిని కల్పించుకోవాలని ప్రయత్నించేవారు చాలా అరుదై పోయారు. ఎంతో మెత్తగా వుండవలసిన నాల్కలు కత్తులూ, రంపాలూ అయిపోతున్నాయి. వారంతట వారే తమ నాల్కతో, సభ్యతనూ సాంప్రదాయాన్నీ చేదించివేస్తున్నారు. మానవత్వాన్ని వారంతట వారే, వారి నాల్కద్వారానే చీల్చివేసుకొంటున్నారు. అంత దుండగంగా వుండవలసిన ఆవశ్యకత మానవుడికి లేదు. కాని అది పుట్టుకద్వారా వస్తుంది. వారంతకంటె, ఆలోచించలేరు — అంతకన్నా మృదువుగా మాట్లాడ లేరు.

కొందరి ఇళ్లల్లో భార్య పదిమాట్లాడినా, సరళమైన జవాబు రాదు. ఆమె పువ్వులు జిమ్మితే ఆయన రాళ్లు రువ్వుతాడు.

"ఈ చీర కట్టుకొన్నా... ఎలా వుంది?"
"నా బొందలాగా వుంది."
"ఏం మాట లేమిటి! మీ బొందేమిటి?"
"పోనీ బొంద కాకపోతే నా బూడిద — సరేనా ..." అంటా డా మహనీయుడు.
"ఎప్పుడూ మీకు కోపమే. ఎలాగో బ్రతికేది నేను ..."
"నీకేం నువ్వు బ్రతికే వుండు. నే పోతా ... అప్పుడు ని న్నెవ్వరూ తిట్టరు... ఏమీ అనరు... తెలిసిందా?"

— ఇలా నడుస్తుంది సంభాషణ. పాపం మావిడ ఏమీ అనలేని దీనస్థితిలో పడిపోతుంది. ఆయన నిత్యసంభాషణలో వెతుక్కొన్నా — ఒక్క చల్లటిమాట దొరకదు.

జబ్బుని టెలిగ్రాం వచ్చిందా!

ఎవరైనా వచ్చి "ఏమండీ కులాసాగా వున్నారా?" అంటేచాలు ...

"ఏం నే జబ్బు పడ్డట్టు, ప్రాణంమీద కొచ్చినట్టూ నీకేమన్నా టెలిగ్రాం వచ్చిందిగాని? ... నాకేం జబ్బు రాలేదే..." అంటూ ప్రారంభిస్తాడు.

"అదేమిటండీ! క్షేమంగా వున్నారా? అంటే కూడా తప్పేనా" అని వచ్చినాయన తెల్లపోతాడు.

"క్షేమంగా లేకపోతే నువ్వేమన్నా రక్షిస్తావా? పోషిస్తావా? ... నువ్వచ్చిన పనేమిటో చెప్పక ప్రశ్నలన్నీ ఏమిటి? ... నే నెవర్నో తెలుసా! ... బ్యాంకు సెక్రటరీని."

"సెక్రటరీ అయితే మాత్రం క్షేమంగా వున్నారా అంటే పొరపాటా? మన సాంప్రదాయం ప్రకారం అడిగాను" అంటే కూడా వినడు.

ఇంతలో భార్య వెనకనుంచి వచ్చి, బైటికి మాట్లాడడానికి వీల్లేక "వూరుకోండి, వూరుకోండి" అని సంజ్ఞలు చేస్తుంది.

ఆర్య సాంప్రదాయం....

అది చూచి వూరుకోడు — ఇంకాస్త మండిపోతాడు. లోపలికి లేచివెళ్లి "ఏం నీ క్కొవ్వెచ్చింది! వాడంటేనే గౌరవ మన్నమాట — ఎవాడిగ ముండా! భర్తంటే నీకు భయం లేదు— బండలూ లేదు—" అని నాలుగు రాళ్లామె నెత్తిమీద మోదుతాడు...

ఆ బాధపడలేక ఆవిడ సంసారంవిడిచి పారిపోదా మనుకొంటుంది గాని, ఆత్మ లోలోపలనుంచి "ఆర్యసాంప్రదాయం కాపాడవా?" అంటుంది. ఆమె తిరిగి అదంతా దిగమ్రింగి అర్ధాంగి రూపంలో అవతరిస్తుంది.

—రావూరు

కొన్ని నాల్కలు ఉక్కు రంపాలు...

లేఖలు

శాసనసభ్యులకు ఉండదగిన అర్హతలు

ఆర్యా,

4—12—60 ది ఆదివారం దినపత్రికలో శ్రీ ఆచార్య [illegible] వెంకటరంగయ్య గారు వ్రాసిన 'శాసనసభ్యులకు ఉండదగిన అర్హతలు' అన్న వారివ్యాసములోని కొన్నివాక్యములు ఎంతో అనుభవముతో ప్రత్యక్షనిదర్శనములతో కూడుకున్నవై యున్నవి.

అయితే, యీ వ్యాసములోనే "ఉండదగిన అర్హతలు" అన్న ప్యారాలో శాసనసభ్యులకు ఉండవలసిన అర్హతలను ప్రస్తావించి అందులో బి. ఏ. పరీక్షలో కృతార్థులైనవారికీ అంతకు మించిన విద్యను సంపాదించినవారికీ ఈలాటి [illegible] వుంటుంది.తక్కినవారికి సామాన్యంగా వుండదు", అన్నవాక్యం వారు వ్రాయుడము మాత్రం [illegible] లేదు. కాని "పదవు అనుభవం" అన్న ప్యారాలో వారే దానికి మరల మరియొక అభిప్రాయము వెలిబుచ్చుతూ "ప్రతిసభ్యుడికి ప్రజా కార్యాలలో కొంత అనుభవం అవసరం. జిల్లా బోర్డు, మునిసిపల్ సంఘాలు, పంచాయతీ సమితులు మొదలైన వాటిలో సభ్యత్వం [illegible] యీ అనుభవాన్ని గడించవచ్చు. విద్యాసంస్థలు, సాంఘిక సేవాసంస్థలు, సహకారసంస్థలు కార్మిక సంఘాలు మొదలైనవాటిలో పనిచేసి దీనిని గడించవచ్చు. అభ్యర్థులను నిర్ణయించడంలో ఈలాంటిఅనుభవంవున్నవారికి రాజకీయ [illegible] ఎక్కువ అవకాశం యివ్వడం అవసరం. ఒకప్పుడు ఉన్నతవిద్య గడించనివారు కూడ ఈలాటి అనుభవంద్వారా శాసనసభలలో చక్కగా పనిచేయగలవా రవుతున్నారు" అన్న అభిప్రాయము చాలాబాగా వున్నది. కేవలం బి. ఏ.లు ఎం. ఏ. లు చదివి ఎదుటివానితో మాట్లాడను కూడ [illegible] టికేని వారిని మనము చాలామందిని చూస్తూ వుంటాము. కాబట్టి 'గట్టిగా బి. ఏ [illegible] వాండ్లకుమాత్రం' అనికాకుండా యీ అభిప్రాయముమీద వారు వ్రాసినందుకు నా ఆమోదము. "నీతి, శీలం,నిజాయితీలు"అన్న ప్యారాలో వారు అమూల్యమైన అభిప్రాయాన్ని వ్యక్తపరిచియున్నారు.

ఇలాంటి వ్యాసం చదువరులకు అందించినందుకు వారికి నామనః పూర్వక వందనము లర్పిస్తున్నాను.

ఇట్లు,
పోచల వెంకట కృష్ణారెడ్డి,
ప్రెసిడెంటు, పంచాయతీబోర్డు,
తలిచెలపాలెం, నెల్లూరు జిల్లా.

తిరుపతి ప్రయాణీకులకు రైల్వే సదుపాయాలు

ఆర్యా,

విజయవాడనుండి తిరుపతి పోవు యాత్రికులకు వెళ్లనపుడు వచ్చునపుడు సౌకర్యముగు రైళ్లు లేవు. రైలుబళ్లు గూడూరు—రేణిగుంటలలో మారుట యింకో కష్టం. కాని శ్రీ వేంకటేశ్వర దర్శనమునకు ఎన్నికష్టాలు పడియైనా వెళ్లక తప్పదు..

తిరుపతినుండి తిరుగు ప్రయాణములో రేణిగుంటవద్ద ఒక ప్రత్యేక రైలుపెట్టె సాయంకాలము బయలుదేరి మదరాసునుండి వాల్తేరు పోవు 71 నంబరు ప్యాసింజరుకు గూడూరులో చేర్చబడుచున్నది. ఆ పెట్టె వెంటనేవచ్చు వాల్తేరు మెయిలునకు చేర్చిన చాల బాగుగా ఉండేది. ఇప్పుడు రేణిగుంటనుండి ఒక ప్రత్యేకపెట్టె మెయిలుకు చేర్చబడుచున్నది. పోనీ, దానివే గూడూరు నుండి లేదా రేణిగుంటనుండి ఏర్పాటుచేసి,మెయిలుకు కలిపిన చాల సౌకర్యమునివాపూరా.

తిరుపతికి తిన్నగా పెద్ద బండ్లపోయిన, యే యిబ్బందులు ఉండవు.

ఇట్లు,
పి. బుచ్చన్న పాత్రుడు,
విజయవాడ.

పోలేరుగ్రామ సమస్య

ఆర్యా,

సోంపేటతాలూకా—కొబ్బూరు ఫిర్కాలో పురాతనమునుంచి పోలేరు పెద్ద గ్రామంగా ఉంటూ వస్తున్నది. తహాశు పోలేరు గ్రామం విడిచిపెట్టి ల్యాండు రెవిన్యూలోను, జనాభాలోను బహుస్వల్ప గ్రామం "శ్రీరిపురం మెయిన్ గ్రామంగా నెలకొల్పడం సమంజసంగాదని ప్రభుత్వమునకు సూచిస్తున్నారు.

ఇట్లు,
పురుషోత్తం. ప్రెసిడెంటు పంచాయతీ
పోలేరు శ్రీకాకుళంజిల్లా

తెనాలి రైల్వేస్టేషన్లో ఎన్క్వయిరీ ఆఫీసు అవసరం

ఆర్యా,

తెనాలి వ్యాపారస్థలం. అటువంటి తెనాలి రైల్వే స్టేషనులో ఎంక్వయిరీ ఆఫీసులేక ప్రజలు బాధపడుచున్నారు. కాన తెనాలి రైల్వే స్టేషనులో ఎంక్వయిరీ ఆఫీసు పెట్టాలని కోరుచున్నాను.

ఇట్లు,
కూరపాటి వెంకటేశ్వర్లు, తెనాలి.



కరుణశ్రీ
వీరు రచించిన "సీత" అనే
గేయ నాటిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
సంక్రాంతి సంచికలో
చదవండి.

వస్త్రాలధరలు 5 శాతం తగ్గించడానికి పరిశ్రమ ఆమోదం

—: x :—

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో శ్రీ సోమాని చర్చల ఫలితం

ఢిల్లీ, డిసెంబర్ 19.—

మిల్లులమీద తయారుచేసిన వస్త్రాలమీద నూటికి మరొక 5 వంతులు, కొన్ని ప్రత్యేకరకాలమీద, సాధారణ వాడుకలోని వస్త్రాలమీద నూటికి 5 వంతులకు పైగాను ధరలను తగ్గించటానికి వస్త్ర పరిశ్రమ అంగీకరించినదని తెలుస్తున్నది.

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రికి జి. డి. సోమానీకి మధ్య నే డిక్కడ జరిగిన సంభాషణల ఫలితంగా ఈ అంగీకారం సాధ్యమైనట్లు కూడ తెలుస్తున్నది.

వినిమయదారుల శ్రేయస్సు దృష్ట్యా వస్త్రాల ధరలు ఇంక కొంత తగ్గించాలని ప్రభుత్వం వాంఛిస్తున్నప్పటికి ప్రస్తుతానికి ఈ తగ్గింపులను ప్రభుత్వం ఆమోదించింది.

ఈ తగ్గింపుల వివరాలను శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వచ్చేవారంలో పార్లమెంటుతో ప్రకటిస్తారు.

ఈ తగ్గింపులోని 5 శాతంలో 3 శాతం వస్త్రాల పంపిణీ వ్యాపారానికి పోతుందని తెలుస్తున్నది. ప్రస్తుతం తనకిచ్చిన 15 శాతం కమీషన్ పెరగాలని వస్త్రాల పంపిణీ వ్యాపారులు కొంతకాలంనుంచి కోరుతున్నారు. ప్రస్తుతం ఇస్తున్న కమీషన్ చాలదన్న కారణంతో వీరు మిల్లులనుంచి వస్త్రాలను తరలించకపోవటం చేత మిల్లులలో వస్త్రాల నిల్వ పెరుగుతున్నది. అందుచేత వాడకం దారులకు ఈ తగ్గింపువలన వాస్తవంగా తగ్గే ధర నూటికి 2 వంతులు మాత్రమేఉంటుంది. కొన్ని ప్రత్యేకరకాలమీద, సాధారణ వాడుకలోని వస్త్రాలమీద మాత్రం ఇంతకంటె ఎక్కువ తగ్గింపు సాధ్యమవుతుంది.

సుడిగాలిలో వేటతమకం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:— ఇటీవల నేపాల్‌లో సంభవించిన పరిణామాలకు సంబంధించి ప్రధానినెహ్రూ నేడు రాజ్యసభలో ఆసక్తిదాయకమైన విషయాలు కొన్ని వెల్లడించారు.

నేపాల్‌రాజు తన మంత్రిమండలిని బర్తరఫ్ చేస్తున్న సమయంలో భారత సర్వసేనాని జనరల్ తిమ్మయ్య ఖట్మండూలోనే ఉన్నాడు. ఇంత హడావిడి జరుగబోతుండగా నేపాల్ సర్వసేనాని ఆలోచన ఖట్మండూలోని భారత రాయబారినీ, జనరల్ తిమ్మయ్యనీ వేటకు ఆహ్వానించాడట. అయితే ఆతడు హఠాత్తుగా జబ్బుపడి అతిథులవెంట వెళ్లలేదు.

బ్రిటన్, అమెరికా, రష్యా చారులు మట్టుకు ఖట్మండూలో లేరు. కొందరు సెలవుమీద వెళ్లారట.

అన్నిటికంటె మరీ విచిత్రమైన విషయం ఏమిటంటే మంత్రివర్గం మర్నాడు బర్తరఫ్ చేయబడుతుండగా అంతకు ముందురోజున నేపాల్‌రాజు, మంత్రులు ఒకరినొకరు ఒకరు ఇంతకు ముందెన్నడు లేనంత ప్రేమతో ఎంతో అన్యోన్యంగా వ్యవహరించారట.

విదేశ వ్యవహారాలపై చర్చనుప్రారంభిస్తూ చేసిన ప్రసంగంలో శ్రీనెహ్రూ పై విషయాలు వెల్లడించారు.

ఆడిస్ అబాబాలో ఇప్పటికీ యుద్ధం

కయిరో, డిసెంబర్ 20:— ఇథియోపియన్ చక్రవర్తి హెయిలీ సెలాసీ స్వదేశం చేరుకొని తిరుగుబాటు పూర్తిగా అణిచివేయబడినట్లు ప్రకటించినప్పటికీ అడిస్ అబాబాలోను, పరిసరప్రాంతాలలోను ఇంకా యుద్ధం సాగుతూనే ఉన్నట్లు ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నవి.

రాజధానిలోని ప్రజలు 48 గంటలపాటు నీరుగాని, ఆహారంగాని లేకుండా నానావిధాలైన ఆపన్నలకు గురి అయినట్లు కూడా తెలుస్తున్నది. నగరానికి నీటిని అందజేసే కుళాయి చెరువులో తిరుగుబాటుదార్లు విషం కలిపివట్లు పుకార్లు వ్యాప్తిలో ఉన్నాయి.

ఈ లోగా సోడాబుడ్లు మట్టుకు విపరీతమైన ధరలకు అమ్ముడుపోతున్నాయి. ఒక్కొక్క సోడా బుడ్డికి రెండు పౌండ్లు కూడా చెల్లిస్తున్నారట.

(1 వ పేజీ తరువాయి)

మతం చేస్తుంది. పంద్రెండేండ్లకృషి చేయాలి. నాగార్జున సాగరం ద్వితీయదశను ఆపడం ఎవరి తరంకాదు. అసలు దానికి రెండుదశలు అనేది లేదు. ఏదో పేలుకోసం అనుకున్నాం. మహారాష్ట్ర ప్రభుత్వం 120 శతకోటి ఘన అడుగులనీరును వృథాగా అరేబియా సముద్రంలో వదల మంటుంది. తను విద్యుచ్ఛక్తిని తయారు చేసుకొని పరిశ్రమలను అభివృద్ధి చేసుకొంటానంటున్నది. ప్రాజెక్టులు ద్వివిధోపయోగాలకు ఉపకరించేవిగా వుండాలి.

"శ్రీశైలం ప్రాజెక్టు వలకు విద్యుచ్ఛక్తి, వ్యవసాయం రెండూ ఇస్తుంది. మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసే వాదాన్ని ఆంధ్ర ప్రభుత్వం, ప్రజలు ఐక్యతతో ఎదిరించాలి. 1951 ఒడంబడికకు భాషారాష్ట్ర నిర్మాణ ఒడంబడికవలెకు దేశీయ ప్రాముఖ్యం వున్నది."

శ్రీ రేబాల బుచ్చిరామయ్య శ్రేష్ఠి అభినందనలు తెల్పారు.

మంత్రి గౌరవార్థం శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణరావు విందు చేశారు.

కేంద్ర సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే 17 న హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో అఖిలభారత సహకారసేద్య సదస్సుకు ప్రారంభోత్సవం జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతవహించారు. మంత్రులు శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ చంద్రమౌళికూడా ఉన్నారు

ఆంధ్రప్రదేశ్‌కు బొగ్గు సరఫరా

—: x :—

ప్రస్తుతం మామూలుగా జరుగుతున్నదని లోక్‌సభలో మంత్రి స్వరణ్‌సింగ్ ప్రకటన

ఢిల్లీ, డిసెంబర్ 20:—

ఆంధ్ర ప్రదేశ్‌కు బొగ్గు సప్లయి చేయటంలో రవాణాలలో ఇటీవల కొన్ని ఇబ్బందులు కలిగినవని, ఇప్పుడు పరిస్థితి మామూలుగా ఉన్నదని ఉక్కు గనుల, ఇంధనాల శాఖల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు సభ్యులు రాష్ట్రంలో కొన్ని పరిశ్రమలు బొగ్గు కొరత మూలంగా మూతబడటంపై ప్రశ్నలరూపంగా తమ ఆందోళన ప్రకటించగా మంత్రి జోక్యం కలిగించుకొని పై ప్రకటన చేశారు.

తమ శాఖకు రైల్వేమంత్రిత్వ శాఖకు మధ్య సరైన సమన్వయం కలదనీ, దేశంలోని ప్రతి భాగానికి బొగ్గుసరఫరా చేసే విషయాన్ని తాను పక్షంరోజుల కొకసారి రైల్వే మంత్రితో చర్చిస్తూనే ఉన్నాననీ సర్దార్ స్వరణ్‌సింగ్ చెప్పారు.

మూడు రంగాలలో సహాయ నిరాకరణ!

(మన విలేఖరి)

తెనాలి, డిసెంబరు 20: ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు దుగ్గిరాలలో పశువైద్యశాల ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ నేడు అధికార వికేంద్రీకరణ సందర్భంగా మూడు రంగాలలో సహాయ నిరాకరణ ఉందన్నారు. ఉద్యోగుల సహకారం, ప్రజల సహకారం లభించుటలేదనీ, కాంగ్రెసు సంస్థనుండి తగినంతగా సహకారం రావటంలేదనీ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఒక చిత్రమైన పరిస్థితి అని ఆయన అభివర్ణించారు.

మూడు జబ్బులను నిరోధించే టీకాలమందు

త్వరలోనే ఇండియాలో ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— కోరింతదగ్గు, కలరా, అంగుడువాపు జబ్బులను ఒకేసారి నిరోధించే ప్రత్యేకమైన టీకాలమందును త్వరలోనే ఇండియా తయారుచేయగలదని ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఆరోగ్యశాఖకు అనుబంధించిన పార్లమెంటు సభ్యుల సలహా సంఘ సమావేశంలో నేడు తెలియజేశారు.

జనవరి 6 వ తేది మొదలు అల్జీరియాలో రెఫరెండం

—: x :—

పలువిధ నిర్బంధాల మధ్య వివిధ రాజకీయపక్షాలచే ప్రచారం ప్రారంభం

అల్జీర్స్, డిసెంబర్ 20—

అల్జీరియా స్వయంనిర్ణయం విషయమై జనవరిలో రెఫరెండమ్ జరపడానికై అక్కడ ఇవాళ ప్రచారం అధికారపూర్వకంగా ప్రారంభమయింది. సెన్సారు నిర్బంధాలు, పదిమందినిమించి సమావేశం కారాదని నిషేధాజ్ఞ అమలుజరుగుతూన్న సమయాన ప్రారంభమైన ప్రచార మిది,

ప్రచారంలో ఆధికారపూర్వకంగా పాల్గొనడానికిగాను దాదాపు ఎవరికీ తెలియని చాలా సంస్థలు తమపేరును నమోదుచేయించుకున్నవి.

యూరోపియన్ రాజకీయ వర్గాలలోకల్లా పెద్దదయిన ఫ్రెంచి అల్జీరియాఫ్రంట్ గతవారంలో నిషేధించబడింది. ప్రెసిడెంట్ డిగోల్ ఇటీవల అల్జీరియావచ్చినప్పుడు సమ్మెలు, కొట్లాటలు ప్రారంభించినందుకుగాను దానిని నిషేధించటం జరిగింది.

ఫ్రెంచి గాలిస్టు రూలింగు పార్టీ, యూనియన్ ఫర్ ది న్యూ రిపబ్లిక్‌పార్టీ, జనరల్ డిగోల్‌ను బలపరిచే ఇంకా చిన్న చిన్న పార్టీలు మొత్తం ఆరు—ఏడు పార్టీలు 'అనుకూలపు' వోటుకై ప్రచారాన్ని జరుపుతున్నవి.

నేపాల్ మాజీ మంత్రి తుల్సీగిరి విడుదల

(మన విలేఖరి)

ఖాట్మండూ, డిసెంబరు 20:— మంత్రిమండలి బర్తరఫ్ అనంతరం ఇతర రాజకీయ నాయకులతోపాటు అరెస్టు చేయబడిన నేపాల్ మాజీమంత్రి డాక్టర్ తుల్సీగిరి నిన్నటి దినం విడుదల చేయబడినారు.

కొయిరాలా మంత్రివర్గంలో ఒకప్పుడు సభ్యుడుగా పనిచేసిన డాక్టర్ తుల్సీగిరి మూడు నెలల క్రితం రాజీనామా చేసిన విషయం పాఠకులకు విదితమే. ప్రధానితో సిద్ధాంత సంబంధమైన కొన్ని విభేదాల దృష్ట్యా రాజీనామా చేసినట్లు లోగడ ఆయన ప్రకటించి ఉన్నాడు.

కొయిరాలా మంత్రివర్గంలో డాక్టర్ తుల్సీగిరి విదేశ వ్యవహారాలు, అభివృద్ధి శాఖలనునిర్వహించారు.

తాజా వార్తలు

రష్యా బడ్జెట్: రక్షణవ్యయం తగ్గింపు

మాస్కో, డిసెంబరు 20:— 1961 సంవత్సరం సోవియట్ రష్యా బడ్జెట్‌ను సుప్రీమ్ సోవియట్‌లో (పార్లమెంట్) రష్యా ఆర్థిక మంత్రి వాసిలీ గార్బుజోవ్ ప్రతిపాదించారు. 1961 లో రష్యా రక్షణ వ్యయం తగ్గించబడగలదని, కాని రోదసీయాన పరిశోధనలకై ఎక్కువ డబ్బు కేటాయించబడుతుందని ఆయన ప్రకటించారు.

నేపాల్‌రాజుతో భారతరాయభారి భేటీ

ఖాట్మండూ, డిసెంబరు 20:— ఖాట్మండూలోని భారత రాయబారి శ్రీ హరీశ్వర్ దయాల్ నేపాల్‌రాజు మహేంద్రను నేడు కలుసుకొన్నారు. కోయిరాలా ప్రభుత్వాన్ని రద్దు చేసిన అనంతరం నేపాల్‌రాజును భారత రాయబారి కలుసుకోవడం ఇదే ప్రథమం.

ముతకవస్త్రాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— దేశంలో ప్రత్తి సమృద్ధిగా లభిస్తున్నందున ముతకరకం, మధ్యరకం వస్త్రాల ఉత్పత్తి నూటికి 10 నుండి 12 వంతులు పెంచగలరని తెలుస్తున్నది. మిల్లు యజమానులు ఈ వస్త్రాల ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి అంగీకరించారు.

అమ్మకం పెరగాలంటే చికోరీ కలపకూడదు

—: x :—

కాఫీ పొడరు ఉత్పత్తిదార్లకు కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ సీతారామరెడ్డి సలహా

మధుర, డిసెంబరు 19:—

చికోరీ వాడకాన్ని క్రమక్రమంగాతగ్గించి, తుదకు పూర్తిగా విడిచిపెట్టాలనీ, చికోరీ వాడకం కాఫీ అమ్మకానికి ఆటంకం కలుగ చేస్తున్నదనీ, కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి మధుర, రామనాడ్ కాఫీపొడరు ఉత్పత్తిదార్ల తృతీయ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

సౌరాష్ట్ర ఉన్నతపాఠశాల జానకిరాం హాలులో కాఫీ పొడరు ఉత్పత్తిదార్ల సంఘ సమావేశం శ్రీ టి. యం. చెట్టియార్ అధ్యక్షతను జరిగింది. సంఘాధ్యక్షుడు శ్రీ వి. కె. శ్రీనివాసన్ అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె. రామచంద్రన్ వార్షిక నివేదిక సమర్పించారు.

మంచి రోబస్టా కాఫీగింజలను అమ్మగలగాలనీ, తేరునాకుఫరతో ఈ గింజలపొడి పోటీకి నిలవగలదనీ, రోబస్టా కాఫీపొడి అమ్మకం ఎక్కువచేయడానికి షోలాపూర్‌లో ఇప్పుడున్న కాఫీబోర్డు ఈ ప్రాంతానికి త్వరలో రానున్నదని శ్రీ సీతారామరెడ్డి ప్రకటించారు.

ఒకరకపు కాఫీధరలో ఏడురూపాయలు కాఫీబోర్డు తగ్గించినందువు, కాఫీ వేలంపాటలో ఇటీవల మైసూరులో టోకు వ్యాపారస్థులు పాల్గొనని విషయాన్ని గూర్చి శ్రీ సీతారామరెడ్డి ప్రస్తావించారు. ఈ పద్ధతిని టోకువ్యాపారస్థులు అవలంబించడం మంచిదికాదన్నారు. వారి సాధకబాధకాలను బోర్డు అధ్యక్షునకుగాని, బోర్డుకుగాని తెలుపుకోవచ్చు నన్నారు. బోర్డులో సహకరించడానికి టోకువ్యాపారస్థులు నిరాకరిస్తే బోర్డు, కాఫీ గింజల విడుదలకు మరో మార్గాన్ని చూచుకోవలసివస్తుందనిఅధ్యక్షుడుహెచ్చరించారు

అమ్మకం పన్నుకు మారుగా ఎక్సైజు సుంకం ఉండాలనే సూచనను శ్రీ సీతారామరెడ్డి అంగీకరించారు.

టోకు వ్యాపారస్థులు, చిల్లర వ్యాపారస్థులు ఒకరితో మరొకరు సహకరించి, ఉభయుల యోగక్షేమాలకు కలిసి పనిచేయాలని చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు శ్రీ జి. యస్. శ్రీనివాసన్ సూచించారు.

శ్రీయుతులు యం. యస్. డి. రాజా, పి.పి.ఆర్. సింగారాం [illegible] మాట్లాడారు. శ్రీ కె. రామచంద్రన్ అభివందనాలు తెలిపారు.

కాఫీ ఎగుమతి

కాఫీ ఎగుమతి తగ్గుతున్నదని అనుకోవడం పొరపాటని ఆంధ్ర ప్రభ విలేఖరికి శ్రీ రెడ్డి తెలియజేశారు. [illegible] కాఫీ ఎగుమతి పెరుగుతున్నది అన్నారు. విదేశ మార్కెట్‌లో ఇటీవల [illegible] రూపాయల [illegible] కాఫీ అమ్మామని చెప్పారు. [illegible] కాఫీపంట దెబ్బతిన్నా ఈ సంవత్సరం క్రిందటి సంవత్సరం కంటె ఎక్కువ పంట ఎండుతుం దన్నారు.

వృత్తి కళాశాలలలో విద్యార్థుల ప్రవేశార్హతలు

—: x :—

ఉన్నతస్థాయిలో ఉండాలని ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోపన్యాసంలో శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబర్ 20 :—

వృత్తి కళాశాలలలో విద్యార్థుల ప్రవేశానికి సంబంధించిన తమ విధానాలను విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వాలు, ఎంతో జాగ్రత్తగా సమీక్షించుకోవలెనని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నే డిక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో ఉద్బోధించారు.

ప్రతిభగల విద్యార్థులకు మాత్రమే వృత్తి కళాశాలలలో ప్రవేశ మివ్వాలని ఆయన సూచించారు.

శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ఇంకా ఇలా అన్నారు: "విద్యార్థులు ఏ కులానికి చెందిన వారైనా, ప్రవేశ పరీక్షలలో నూటికి 45 మార్కులుకూడా రాని వారిని వృత్తి కళాశాలలలో చేర్చుకునే ప్రస్తుత ఆచారాన్ని బాధ్యతగల ఏ విద్యాసంస్థ ఆమోదించలేదు.

వృత్తి కళాశాలల విద్యార్థుల కనీసపు అర్హతలను తగ్గించవలెనని అనడం, జాతీయ సంపదను నిర్దాక్షిణ్యంగా మట్టిపాలు చేయడమే అవుతుంది. వెనుకబడిన తరగతుల విద్యాస్థాయిని పెంపొందించడము, తదితర లక్ష్యాలకే ఈ సూచన భంగకరమైనది.

కొన్ని రకాల కోర్సులకు ఒక విద్యార్థి అర్హతలను నిర్ణయించే సందర్భంలో అతనికి స్వతఃగాగల ప్రతిభనూ, పరిసరాలనూ కూడ పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందనే విషయాన్ని అందరూ ఈ నాడు గుర్తించ గలిగారు.

"యువతరంనుంచి దేశనాయకత్వాన్ని సృష్టించడం యూనివర్సిటీ విద్య ప్రధాన లక్ష్యమని, సాధారణంగా అనేకమంది చెబుతూ ఉండడం ఆచారం. క్రమేపీ యువతరంవారు వృద్ధుల స్థానం ఆక్రమించి దేశానికి నాయకత్వం వహిస్తారని వీరంటారు. కాని, యువతరం వారిని ఒక విధంగా తమ ప్రతిబింబాలుగా వృద్ధతరంవారు రూపొందించడంవల్ల, రెండుతరాలకు మధ్య ఏర్పడే అభిప్రాయ వ్యత్యాసాలను వీరుగుర్తించినట్లు తోచదు."

క్రీడాలోకం:

గుంటూరు ఎల్. ఎమ్. హైస్కూలుకు ఛాంపియన్ షీల్డ్

కొల్లూరు, డిశంబరు 18:— జిల్లాపరిషత్ హైస్కూలు కొల్లూరులో డిశంబరు 11 న తెనాలి వి. యస్. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యస్. పి. రాగ్లెండ్‌గారి అధ్యక్షతను గుంటూరు విద్యామండల ఆటల పోటీల దినోత్సవము జరిగెను.

తొలుత ఈ సమావేశము జయప్రదము కావలెనని ఆకాంక్షించుచు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సి. గోపీనాథరావు యమ్. యస్. సి. గారు; డాక్టరు సి. రామదాసు (గుంటూరు) గారును పంపిన సందేశములు చదివారు.

అనంతరము అధ్యక్షులవారు, విద్యార్థులు క్రీడా స్థాయిని పెంపొందించుకొని అన్య దేశీయుల క్రీడాస్థాయితో సమానస్థితిని సంపాదించుకొనవలెనని యుద్బోధించుచు గెల్చినను ఓడినను ద్వేషరహితమైన క్రీడోత్సాహమును ఔదార్యమును అలవరచుకొనవలెనని చెప్పారు.

పిదప స్థానిక ప్రముఖులు శ్రీ భాగవతుల వేంకటరామశర్మ, పెరవలి హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ జె. వి. సుబ్బయ్య నాయుడుగారలు విద్యార్థులు చదువులతోపాటు క్రీడాస్థాయినికూడ పెంపొందించుకొన వలెనని నుడివిరి. పురప్రముఖులు డాక్టరు జెట్టి — వేంకటేశ్వరరావుగారు బహుమతులను పంచిరి.

పిదప స్థానిక జిల్లా పరిషదున్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పోలూరి ఆంజనేయ ప్రసాదుగారు వందన సమర్పణ చేసిరి.

వైజ్ఞానిక ప్రదర్శనములతో నాటి సమావేశము సమాప్తమైనది.

కొల్లూరు కేంద్రమునందు జరిగిన జిల్లా ఆటల పోటీలలో అంతిమ ఫలితము లీ క్రింది విధముగా నున్నవి.....

ఆటలఫలితములు:— సీనియర్స్

కబాడి:— ప్రథమస్థానం జిల్లా పరిషత్ హైస్కూలు, కొల్లూరు. ద్వితీయ స్థానం: జిల్లాపరిషత్ హైస్కూలు, కొలకలూరు.

కొక్కో:— ప్ర. జిల్లా పరిషత్ హైస్కూలు కొల్లూరు. ద్వి. యస్. యస్. హైస్కూలు, చేబ్రోలు.

వాలీబాల్:— ప్ర. యల్. యమ్. పి. హైస్కూలు, గుంటూరు. ద్వి. జిల్లాపరిషత్ హైస్కూలు, మోదుకూరు.

సాఫ్టుబాల్:— ప్ర. జిల్లా పరిషత్ హైస్కూలు, పెనుమాక. ద్వి. జిల్లా పరిషత్ హైస్కూలు, మోదుకూరు.

బ్యాస్కెట్‌బాల్:— ప్ర. మాజేటి గురవయ్య హైస్కూలు, గుంటూరు. ద్వి. యల్. యమ్. పి. హైస్కూలు, గుంటూరు.

ఫుట్‌బాల్:— ప్ర. యల్. యమ్. పి. హైస్కూలు, గుంటూరు. ద్వి. హెచ్. సి. హెచ్. స్కూలు, గుంటూరు.

బ్యాడ్మింటన్:— జిల్లాపరిషత్ హైస్కూల్; పొన్నెగల్లు. ద్వి. జిల్లా పరిషత్ హైస్కూలు పెరవలి.

ఇంటర్స్

కబాడి:— ప్ర. తాలూకా హైస్కూలు, తెనాలి. ద్వి. జిల్లాపరిషత్ హైస్కూలు, మాతక్కి.

కొక్కో:— ప్ర. జిల్లాపరిషత్ హైస్కూలు, కొల్లూరు. ద్వి. మాజేటి గురవయ్యహైస్కూలు, గుంటూరు.

వాలీబాల్:— ప్ర. మాజేటి గురవయ్య హైస్కూలు, గుంటూరు. ద్వి. యస్. ఆర్. కె. హైస్కూలు, అమరావతి.

సాఫ్టుబాల్:— ప్ర. జిల్లా పరిషత్ హైస్కూలు, నంబూరు. ద్వి. మునిసిపల్ హైస్కూలు, తెనాలి.

బ్యాడ్మింటన్:— ప్ర. పట్టాభిపురం హైస్కూలు, గుంటూరు. ద్వి. సి. కె. హైస్కూలు, మంగళగిరి.

టీచర్సు బ్యాడ్మింటన్

సైన్సు:— ప్ర. గుంటూరు జోన్. ద్వి. మంగళగిరి జోన్.

డబుల్సు:— ప్ర. ఎన్. ఆర్. కె. హైస్కూలు అమరావతి. ద్వి. మంగళగిరి జోన్.

సింగిల్సు:— ప్ర.డి. సుబ్రహ్మణ్యం, అమరావతి. ద్వి. కె. సూర్యప్రకాశరావు, నంబూరు.

స్పోర్ట్సు ఈవెంట్సు ఫలితములు

సీనియర్స్

100 గ. పరుగు:— ప్ర.యమ్. నారాయణ, దోనేపూడి. ద్వి. షేక్ జాన్, ఇంటూరు.

200 గ. పరుగు:— యమ్. నారాయణ దోనేపూడి. ద్వి. షేక్ జాన్, ఇంటూరు.

హైజంప్:— పి. లింగారావు, యమ్. హెచ్. హైస్కూలు, తెనాలి. ద్వి. కె. శేషగిరిరావు, తాలూకా హైస్కూలు, తెనాలి.

లాంగ్ జంప్:— కె. అక్కయ్య హెచ్. సి. హెచ్. హైస్కూలు,గుంటూరు. ద్వి. కె. రాజగోపాలరావు తాలూకా హైస్కూలు, తెనాలి.

800 గ. పరుగు:— యమ్. నారాయణ జిల్లా పరిషత్ హైస్కూలు, దోనేపూడి. ద్వి ఆర్.చంద్రశేఖరరెడ్డి, జిల్లాపరిషత్‌హైస్కూలు మోదుకూరు.

డిస్కస్:— డి. కోటిరెడ్డి, జిల్లా పరిషత్ హైస్కూలు, ఇంటూరు. ద్వి. యస్. వెంకటేశ్వర్లు, జిల్లాపరిషత్ హైస్కూలు,కొల్లూరు.

షాట్‌పుట్:— పి. టి. జార్జి యల్. ఎమ్. పి. హైస్కూలు, గుంటూరు. ద్వి. యస్. నారాయణ, జిల్లా పరిషత్ హైస్కూలు, దోనేపూడి.

పోల్‌వాల్టు:— యన్. నాగభూషణం, జిల్లా పరిషత్ హైస్కూలు, రేపేంద్రపాడు. ద్వి. బి. వెంకటస్వామి, యల్. యస్. హైస్కూలు, గుంటూరు.

హాప్ స్టెప్ అండ్‌జంప్ :— వి. గణేశ్వరరావు జిల్లా పరిషత్ హైస్కూలు, మోదుకూరు. ద్వి. పి. టి. జార్జి, యల్. యమ్. యస్. స్కూలు, గుంటూరు.

జావలిన్ త్రో:— డి. సాంబయ్య జిల్లా పరిషత్ హైస్కూలు రేపేంద్రపాడు. డి. సుబ్బారావు జిల్లాపరిషత్ హైస్కూలు, మోదుకూరు.

రిలే:— తాలూకా హైస్కూలు తెనాలి. జిల్లా పరిషత్ హైస్కూలు, కొల్లూరు.

ఇంటర్స్

100 గ. పరుగు:— కె. వసంతరావు తాలూకా హైస్కూలు, తెనాలి. ద్వి. పి. చెంచు మునిసిపల్ హైస్కూలు, తెనాలి.

200 గ. పరుగు:— కె. వసంతరావు తాలూకా హైస్కూలు, తెనాలి. ద్వి. పి. ప్రసాదరావు జిల్లా పరిషత్ హైస్కూలు, దోనేపూడి.

లాంగ్ జంప్:— యమ్. సాంబయ్య మాజేటి గురవయ్య హైస్కూలు, గుంటూరు. ద్వి. యమ్. ఏసుపాదం, కూచిపూడి.

హైజంప్:— కె. వి. ఆర్. మోహన్ జిల్లా పరిషత్ హైస్కూలు, వేమూరు. ద్వి. యల్. సుబ్బారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూలు, వల్లభాపురం.

షాట్‌పుట్:— ఆర్. కృష్ణమూర్తి, మంగళగిరి. ద్వి. యమ్. ఏసుపాదం, కూచిపూడి.

గ్రిగ్‌మెడల్:— యమ్. నారాయణ జిల్లా పరిషత్ హైస్కూలు, దోనేపూడి.

ఇంటర్ ఛాంపియన్:— కె. వసంతరావు తాలూకా హైస్కూలు, తెనాలి.

సీనియర్ ఛాంపియన్ షీల్డు:— యల్. యమ్. హైస్కూలు, గుంటూరు.

ఇంటర్ ఛాంపియన్ షీల్డు :— తాలూకా హైస్కూలు, తెనాలి.

హైద్రాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైద్రాబాద్, డిసెంబర్ 20—

అజాంజాహి	70.00
యస్. ఎ. కె. మిల్స్	2.50
డి. బి. ఆర్. మిల్స్	90.00
ఉస్మాన్‌షాహి	43.00
నిజాం షుగర్	66.00
సింగరేణి కాలరీస్	10.87
సిర్‌పూర్ పేపర్	17.75
సిర్‌సిల్కు	9.44
ఆల్విన్ మెటల్స్	11.20
హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్	42.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫెర్టి	17.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్	18.00
హైదరాబాదు ఏస్‌బెస్టాస్ అండ్ సిమెంట్	4.00
బయోకెమికల్ అండ్ సింథెటిక్	3.62
వజీర్‌సుల్తాన్	29.00
తుంగభద్రా ఇండస్ట్రీస్	9.75
రోలర్‌ఫ్లోర్	3.19
యన్. యస్. రైల్వే 6%	221.00
యన్. యస్. రైల్వే 5%	150.00
సిర్‌పూర్ పేపరు 6%	92.00
వజీరు సుల్తాన్ 7%	102.00
యస్. జి. పి. 3%	84.37
యన్. జి. పి. 2½%	81.50

హైద్రాబాద్ బులియన్ మార్కెట్

హైద్రాబాద్, డిశంబరు 20:—

బంగారం:	
ఓపెనింగ్	134.75
క్లోజింగ్	133.62
వెండి	
ఓపెనింగ్	228.00
క్లోజింగ్	227.50

హైద్రాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైద్రాబాద్, డిసెంబరు 20:—

వేరుసెనగనూనె డిశెంబరు ఓపెనింగ్ వ్యాపారంలేదు.

ఫిబ్రవరి ఓపెనింగు	19.07
క్లోజింగ్	19.04
రెడీ రేట్లు:	
ఆముదాలు	66.00
ఆముదం	14.75
వేరుసెనగ బోల్డు	72.50
వేరుసెనగ క్వాలిటీ	76.50
వేరుసెనగ మద్రాసు	74.00
వేరుసెనగనూనె	19.50
వేరుసెనగ పిండి	23.00
ఆవిశగింజలు	59.00
ప్రత్తిగింజలు	41.00
,, లక్ష్మి	40.00

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 20:—

వడ్లబియ్యం కొత్తవి	52.00	నుండి	55.00
పాతబియ్యం	63.00	నుండి	73.00
అక్కుళ్ల కొత్తవి	46.00	,,	51.00
అక్కుళ్ల పాతవి	56.00	నుండి	58.00
ముతకబియ్యం	44.00	నుండి	47.00
నెం 19	48.00	,,	52.00
నెం 24	66.00	,,	67.00
కుసుమ	59.00	,,	59.50
కట్‌వెల్	59.00	,,	60.00
డి బి.	60.00	,,	61.00
యస్. కె. కె.	62.50	,,	65.00
గుత్తల్ (వ్యాపారంలేదు)			
గోధుమ ఎరుపు	63.00	,,	73.00
గోధుమ బన్సీ	66.00	,,	70.00
సబ్బాతి	70.00	,,	75.00
జవార్ గుండు	40.00	నుండి	47.00
జవార్ బద్ద	32.00	నుంచి	34.00
జవార్ పసుపు	33.00	నుండి	35.00
పెసలు	46.00	నుండి	48.00
పెసరపప్పు	60.00	నుండి	62.00
కందిపప్పు పెద్దది	64.00	నుండి	71.00
కందిపప్పు చిన్నది	53.50	నుండి	58.00
మినుములు	46.00	నుండి	49.50
మినపపప్పు	62.00	నుండి	65.00
శనగలు	42.00	నుండి	48.00
శనగపప్పు	56.00	నుండి	57.00
బెల్ల[illegible]	36.00	నుండి	46.00

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబ 20:—

నేటి ఓపెనింగ్	32.36
నేటి క్లోజింగ్	32.33

గరీబ్

వివేకవికాసం



"హల్లో తోటమాలీ! పుష్ప ప్రదర్శనంలో నీకు మొదట బహుమతి వచ్చిందటగా?"

"ఇహ నన్ను తోటమాలి అని పిలవకు — నేను యీ చాకిరీకి రాజీనామా యిస్తున్నాను."

"అదేమిటి అందరూ నిన్ను చూసి గర్వపడుతుంటే రాజీనామా యిస్తానంటావు?"

"నేనే సొంతంగా ఒక నర్సరీ ప్రారంభింప బోతున్నానోయ్!"



రైలుప్రమాదాలకు గురిఅయిన వారికి నష్టపరిహారం

రు.10000 మొత్తాన్ని రు.20000 హెచ్చించే అవకాశాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— రైలు ప్రమాదం జరిగిన సందర్భంలో నష్ట పరిహారాల్ని చెల్లించే విషయంలో ఇప్పుడు ఒక్కొక్కరికి నిర్ణయించబడిన 10,000 రూపాయల మొత్తం 20,000 రూపాయలకు హెచ్చించే అవకాశాలున్నట్లు తెలియవస్తున్నది. కేంద్ర రైల్వేశాఖ ఈవిషయాన్ని యోచిస్తున్నది. దేశంలో జీవన వ్యయం హెచ్చినందున నష్ట పరిహారం మొత్తాన్ని హెచ్చించాలని రైల్వేశాఖ నిర్ణయించినట్లు కూడా తెలుస్తున్నది.

కమ్యూనిటీసెంటర్ ప్రారంభోత్సవం

పిఠాపురం, డిసెంబరు 17:— పిఠాపురం పంచాయితీసమితిలోని ఇసుకపల్లి గ్రామంలో ఇటీవల కమ్యూనిటీ సెంటరుకు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రుద్రరాజురామలింగ రాజుగారిచే ప్రారంభోత్సవం జరుపబడెను. బహిరంగసభలో సమితి ప్రెసిడెంటు తుమ్మల శ్రీరాములు, చెరుకువాడ వెంకటరత్నం, సి.రాధాకృష్ణమూర్తి, యాళ్ళ సూర్యనారాయణమూర్తి, ఎడింపల్లి రాజగోపాలరావుగార్లు ఉపన్యసించారు.

ప్రజా ప్రతినిధులకు ప్యాస్ పోర్టులు

రాజ్యసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19:— నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ, శ్రీ భూపేష్‌గుప్త అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, "ఏవో ప్రత్యేక కారణాలు వుంటే తప్ప" సాధారణంగా పార్లమెంటు సభ్యులకు శాసనసభ్యులకు విదేశప్రయాణ అనుమతిపత్రాలు యివ్వబడుతూ వుంటాయని తెలియచేశారు. శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులైనంత మాత్రాన, నిబంధనలను పాటించకుండా, ప్యాస్ పోర్టులను అడిగినదే తడవుగ, యివ్వవలసినదిగా ప్రభుత్వం అధికారులకు ఉత్తర్వు చేయజాలదని ఆయన స్పష్టీకరించారు.

అంతకుముందు దేశరక్షణ ఉప మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ సభ ఎదుట ఒక ప్రకటన వుంచుతూ, 1956—59 ల మధ్య 64 గురు శాసనసభ్యులు ప్యాస్‌పోర్టులకోసం దరఖాస్తులు పెట్టుకోగా 60 మందికి అనుమతి పత్రాలు లభించినవని తెలియచేశారు.

ఎయిర్ వైస్ - మార్షల్ రంజన్‌దత్

బెంగుళూరు, డిసెంబరు 19.— ఎయిర్ వైస్—మార్షల్ రంజన్‌దత్ బెంగుళూరులోని హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ లిమిటెడ్ మేనేజింగు డైరెక్టరు పదవిని నేడు స్వీకరించారు.



నిడుద్రోలు. పొన్నూరు పత్రికా విలేఖరుల సంఘంవారు 'ఆంధ్రభూమి' సంపాదకులు శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావుగారిని మంగళవారంనాడు సన్మానించినప్పటి చిత్రం. మధ్యన కూర్చున్నవారు పండితారాధ్యుల నాగేశ్వరరావుగారు

రాష్ట్రంలో నెలకొల్పనున్న కొత్త పరిశ్రమలు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గుడివాడ, డిసెంబరు 20:— "కొత్తగూడెం, విశాఖలలో ఎరువుల ఫ్యాక్టరీలు. రష్యా సహాయంతో హైదరాబాద్‌లో మందుల ఫ్యాక్టరీలు ఏర్పాటు కాబోతున్నవి. భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ మన రాష్ట్రంలో నిర్మించబడవచ్చునుకొంటున్నాం. చెరుకుపిప్పితో కాగితం, కృత్రిమ సిల్కు తయారుచేసే ఫ్యాక్టరీలు ఏర్పాటుకావచ్చునుకొంటున్నాం. ఇటీవలనే ఒక కలకత్తా కంపెనీవారు కుట్టుమిషనుల ఫ్యాక్టరీకి లైసెన్సుకు దరఖాస్తు చేశారు. అలాగే ఒరిస్సానుండి ఒకరు ఇనుపరాయితో ముడిఇనుము తయారుచేయు ఫ్యాక్టరీకి అనుమతికోరారు" అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇక్కడ బహిరంగసభలో తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజువిచ్చేసిన సందర్భంలో మొన్న సాయంకాలం ఇక్కడ బ్రహ్మాండమయిన బహిరంగసభ గాంధీచౌకులో జరిగింది. మహాసభకు పూర్వం శ్రీ సంజీవయ్య, శ్రీ సత్యనారాయణరాజుగార్లను ఇ. ఎస్. జి. ఎం. హైస్కూలునుండి సభాస్థలివరకు పూరేగింపుతో తోడ్కొని వచ్చారు. బాణసంచా కాలుస్తూ పూరేగింపు జయజయ ధ్వానాలతో కొనసాగింది. మహాసభకు సుమారు 20,000 మంది ప్రజానీకం హాజరైనారు. నాయకుల యిరువురను పూలదండలతో ముంచెత్తారు. బహిరంగసభకు శ్రీ పిన్నింటి ఎమిడేశ్వరరావు అధ్యక్షత వహించారు. మోపర్రుదాసు గారి ప్రార్థనానంతరం పట్టణకాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ కటారి సత్యనారాయణరావుమంత్రులను పరిచయంగావించారు. గుడివాడ పట్టణకాంగ్రెసు, తాలూకా కాంగ్రెసు సంఘాల తరుపున శ్రీ సంజీవయ్యకు, శ్రీ రాజుకు సన్మానపత్రాలు సమర్పించారు.

శ్రీ అల్లూరి ప్రసంగం

జయ జయ ధ్వానాలమధ్య శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఉపన్యసిస్తూ యిలా అన్నారు: భారతదేశంలో ఆంధ్రరాష్ట్రం అందులో కృష్ణా, గుంటూరు జిల్లాలలో రాజకీయ చైతన్యం మరింత హెచ్చు. చదువు సంధ్యలలో ఆర్థికంగా, బాగాఉండటమే యిందుకు కారణం. అదీకాక కాంగ్రెసు నాయకత్వాన అన్ని స్వాతంత్ర్యోద్యమాలలో రైతు, కూలీ మధ్యతరగతి ప్రజానీకం హెచ్చుగా పాల్గొన్నారు. కృష్ణాజిల్లాలో గుడివాడ రాజకీయాలకు కేంద్రం అని చెప్పటంలో సందేహం లేదు. అభిప్రాయ భేదాలుండవచ్చు. భిన్నాభిప్రాయా లున్నందున తప్పకుండా అభివృద్ధి కూడా ఉంటుంది. నేను చెప్పిందే వేదం. నేను చెప్పినట్లు చేస్తేనే సాధ్యమనే దురహంకారంతో ఉంటే తప్పు. విమర్శనాజ్ఞానం సంఘర్షణ హెచ్చయినచోట పరిపాలన జరుపుట చాలా కష్టం.

ఆంధ్రకాంగ్రెసు శాసనసభ్యులు 8 సంవత్సరాలు శ్రీ రాజాజీ, శ్రీ ప్రకాశం, శ్రీ గోపాలరెడ్డి, శ్రీ సంజీవరెడ్డిగార్ల మంత్రివర్గాలలో మంత్రిగా శ్రీ సంజీవయ్యగారి సేవలను చూచి, ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నుకుని,ఉదాత్తమయిన నిర్ణయం చేసింది. చైతన్య పూరితమయిన జాతి కనుక, కొంత ఆలోచన అనంతరం అనేకవిధాల ముందడుగు వేసిన ఆంధ్రదేశం, హరిజనుని ముఖ్యమంత్రిగా చేసి, ఆంధ్రయేకాక, భారతదేశ ప్రశంసల నందుకొన్నది. విదేశీయ పత్రికల ప్రశంసల నైతం చూరగొన్నది. పరిపాలన సక్రమంగా సాగుతున్నది. కాంగ్రెసులోనే అధికారపక్షం, అనధికారపక్షం అని వ్యవహరించటం సరికాదు. నాయకునితో అభిప్రాయభేదాలు లేకుండా ఆయన కార్యక్రమాలు సాగిపోవడానికి ఎవరిపైన నమ్మకముంటుందో వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారు. అంతేకానీ, నీవు అలాచెయ్యి, వీరిని మంత్రి వర్గంలోకి తీసుకో, వారిని తీసుకోరాదు అని చెప్పడానికి ఎవరికీ హక్కులేదు. వీరి హయాంలో చాలా అభ్యుదయకరమైన పనులు జరిగినవి. ప్రత్యేకంగ ఏదో చేయటంకోసం, దుష్ప్రచారం చేస్తున్నారు. గాలిదుమారం రేపుతున్నారు. నాగార్జునసాగర్, తుంగభద్ర మున్నగు ప్రాజెక్టులు నిర్మించి, పూసర క్షేత్రాలుగా ఉన్న భూమిని సస్యశ్యామలం చేయడానికి సాగులోకి తీసుకురావడానికీ ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేశాభివృద్ధికి నిరుద్యోగ సమస్యనిర్మూలన గావించాలి. సంపద నెలా పెంచాలి అనే ఆలోచనకు బదులు మంత్రివర్గాన్ని ఎప్పుడు పడగొడదామా అనిఆలోచించడంచాలా విచారకరం. కృష్ణా, గోదావరి, నదీజలాల సమస్యలో ఆంధ్ర ప్రభుత్వ చర్య శాసనసభ సంపూర్ణంగా బలపరిచింది. ఈ విషయంలో ఆంధ్రులంతా ఏమరపాటు లేకుండా ఉండాలి. ప్రపంచమంతా మన ప్రధాని నెహ్రూవైపు చూస్తున్నది. కొరియా, కాంగో, మిత్రరాజ్య సమితి అన్ని విషయాలలోనూ ఇండియా ఏమంటున్నది? నెహ్రూ వాణి ఏమిటి ? అని ఎదురు తెన్నులు చూస్తున్నారు.

శ్రీ సంజీవయ్య ప్రసంగం

తరువాత జయజయ ధ్వానాలమధ్య ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ ఇలా అన్నారు:

"మనం స్వరాజ్యమును సంపాదించుకున్నాం. తరువాత భాషా ప్రాతిపదికపై రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన 10 రోజులలోనే తెలుగు పరిపాలన జరుగాలని ఉత్తరువులు జారీచేశాం. తెలుగురాని ఉద్యోగులకు తెలుగు నేర్పించడానికి తెలుగు టైపురైటర్ల కొరత తీర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. పరిపాలనలో అనవసరపుజాప్యం నివారణకు పాత చట్టాల వల్ల ప్రజలకు జరుగుతున్న యిబ్బందుల నివారణకు పరిపాలనలో మార్పులు తీసుకురావాలనీ, నూతన పద్ధతుల నవలంభించాలనీ, విచారించుటకు ఒక కమిటీని వేశాం. ఆ కమిటీ నివేదికను యిటీవలనే సమర్పించగా, మంత్రివర్గం పరిశీలించి, మరల దానిని సమగ్రంగా పరిశీలించుటకు గాను మంత్రివర్గంలో ఒక ఉపసంఘాన్ని వేశాం. మనదేశ పరిపాలన ఎంత పురాతనమైనదో అంత గొందితనం కూడా అంత పురాతనమైనట్లుగా కన్పిస్తున్నది. దాని నిర్మూలనకు ఒక ప్రత్యేక శాఖను నిర్మించి, అందు పేరు ప్రఖ్యాతులు కలిగి దేనికీ లొంగనట్టి ఒక ఉద్యోగిని సంపాదించి, నియమించాం. జనవరి 2 వ తేదీనుండి ఆ శాఖ పనిచేస్తుంది.

మన దేశంలో తృతీయ ప్రణాళికా కాలంలో 10,200 కోట్లు ఖర్చుచేయుడానికి ప్రణాళికలు తయారు చేశాము. అందులో ఆంధ్రరాష్ట్రం 305 కోట్లకు ప్రణాళికలు తయారు చేసింది. ఆ ధనాన్ని ప్రజల సౌకర్యం కోసం ఖర్చు అయ్యేటట్లు చూడాలి.

మన రాష్ట్ర రైతులు వ్యవసాయంలో మంచి నైపుణ్యం సంపాదించారు. రైతుల యిబ్బందులు తీర్చడానికి ప్రయత్నిస్తున్నాం. ఉప్పు పొలాన్ని బాగా పండించాలి. నవీన పరికరాలు ఉపయోగించి, మరింత పండించాలి. మన రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. 50 కోట్ల రూపాయలతో భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ మన రాష్ట్రంలో నిర్మించబడవచ్చు నను కొంటున్నాం. అనుకున్న పరిశ్రమలన్నీ ఏర్పడితే, వాటివరకు నిరుద్యోగ సమస్య తీరుతుంది. పెద్ద పెద్ద పరిశ్రమలతో పాటు చిన్న తరహా పరిశ్రమలను కూడా ప్రోత్సహిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల ప్రజల కష్ట నివారణ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. పల్లెప్రజలకు సౌకర్యాలు చేకూరుస్తామని చేసిన వాగ్దానాలు మరచిపోలేదు. అందుకే ఈ జాతీయ వికాస కేంద్రాలు పంచాయితీ, జిల్లా సమితి ఏర్పాటు చేశాం."

ముఖ్యమంత్రి అంటరానితన నిర్మూలనను, బంజరు భూముల పంపకములో జాప్యం లేకుండా చూడటానికి తీసుకున్న చర్యలను వివరించారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మనం ధర్మశాస్త్రాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా పనిచేస్తున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకోవలసిన సమయం వచ్చిందనీ, ఒక్కొక్క వ్యక్తి సంస్కరింపబడితేనే, సంఘం సంస్కరింపబడుతుందనీ అప్పుడే దేశం బాగుపడుతుందన్నారు. హరిజనుడయినప్పటికీ తనను ముఖ్యమంత్రిని చేశారనీ, ఇంత చిన్నవయస్సులో ఇంత చైతన్యవంతమైన రాష్ట్రాన్ని పరిపాలించగలనా అనే భయం కలిగినప్పటికీ, మిమ్ముల నందరను తలుచుకుంటే తప్పక నిర్వహించగలననే ఆత్మవిశ్వాసము తనకు కలదన్నారు. అందరి ఆశీర్వచనం, సహకార సంపత్తులున్నవాడు తానుతప్పక దిగ్విజయంగా పరిపాలనను నిర్వహించగలనని, హామీ ఇస్తున్నానన్నారు. మానవ సహజమైన అనుభవం లేని పొరపాట్లు ఏమైనా జరిగియుంటే తప్పక మన్నించగలరని ఆశిస్తున్నామన్నారు.

శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ ఇదివరలో మనం కోలారు, బళ్ళారి, మున్నగు ప్రాంతాలను కోల్పోయామనీ, నదీజలాల విషయంలో అంతా ఒకేమాటతో ముక్తకంఠముతో పోరాడి, రాష్ట్ర శ్రేయస్సుకు కృషిచేయవలసిందిగా మంత్రులను హెచ్చరించారు.

శ్రీ ఎన్. వి. ఎస్. ప్రసాదరావు మాట్లాడుతూ మంత్రివర్గమునకు ప్రజల నైతికబలం, సహకారం తప్పక లభించగలదనీ, అందుకు నేటి కార్యక్రమమే తార్కాణ మన్నారు.

పట్టణ కార్యదర్శి శ్రీ సి. ఆర్. దాసు అంత్యాధి వందనాలతో కార్యక్రమం ముగిసింది.

శ్రీ సంజీవయ్య, శ్రీ సత్యనారాయణ రాజుగార్ల గౌరవార్థం శ్రీ అడ్డువిల్లి వెంకట సుబ్రహ్మణ్యం శ్రీ విశ్వేశ్వర రావుగార్లు విందు చేశారు.

శ్రీమతి ఎం. సుబ్బులక్ష్మి గానకచ్చేరి జరిగింది.

మధ్యాహ్నం పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కటారి సత్యనారాయణరావుగారు మంత్రుల గౌరవార్థం తేనీటివిందు చేశారు.

జీవరత్నం చిత్రపటా విష్కరణ

శ్రీ ముఖ్యమంత్రి డి. సంజీవయ్య కీ. శే. లాం. జీవరత్నంగారి చిత్రపటమును ఆవిష్కరిస్తూ విద్యావిషయంలోను, సాంఘికంగాను వారు వెనుకబడిన జాతులకు చేసిన సేవను కొనియాడారు. ఈ సందర్భంలో జీవరత్నంగారి కుమారులు శ్రీ ఏబెల్ జీవరత్నం, శ్రీ జేమ్సు విక్టర్‌గార్లు మంత్రికి స్వాగతం ఇచ్చారు.

కాంగ్రెస్ కార్యకర్తల సభ

తరువాత శ్రీ నంబూరి శ్రీనివాసరావు, అధ్యక్షతను హరిజన, హరిజన క్రైస్తవ, వెనుకబడిన జాతుల, కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీ సంజీవయ్య, శ్రీ అల్లూరి సత్యనారాయణగార్లకు, కృష్ణాజిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెస్ కమిటీ, బాబూజీ నగరవాసులు, గుడివాడ తాలూకా హరిజన, హరిజన క్రైస్తవ, వెనుకబడిన జాతుల విద్యార్థులు, కృష్ణాజిల్లా వెనుకబడిన జాతుల మేనేజర్ల సంఘం, గుడివాడ రజక సేవా సంఘం, తదితర సంస్థల తరఫున స్వాగత పత్రాలు సమర్పించబడెను.

సభాధ్యక్షులు శ్రీ శ్రీనివాసరావు ప్రభుత్వం హరిజనులకు, తదితర వెనుకబడిన జాతులకు, సాంఘిక ఆర్థిక విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని విపులీకరించారు.

పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ వెనుకబడిన జాతులతో సంబంధం లేకుండా వుండటానికి వీలులేదని, భారతజాతి యొక్క శ్రేయస్సు వారిమీద ఆధారపడి వున్నదని, వారి పరిస్థితులు బాగుపడితే దేశంలో సర్వత్రా అందరిస్థితి బాగుపడ్డట్లేనని అన్నారు — సంఘంలో నాయకత్వం ఈ జాతివారికి చెందిన వారిలో ఒకరు రాష్ట్రపతిగా వస్తే సంతోషిస్తానని గాంధీజీ అంటూ వుండేవారనీ, అలాగే అన్ని విషయాలలోను భారతదేశంలో ముందంజవేసిన మన రాష్ట్రం, విద్య, విజ్ఞానం, పక్షపాత రాహిత్యం, వినయ సంపత్తి, పరిపాలనా దక్షత గలిగిన యువక హరిజనుని ముఖ్యమంత్రిగా ఎన్నుకొని, గాంధీజీ ఆశయ సిద్ధికేకాక అంతర్జాతీయంగా కూడా మన రాష్ట్రకీర్తిని చాటగలిగినా మన్నారు. శ్రీ సంజీవయ్య నాయకత్వాన్ని బలపరచి 1962 ఎలక్షనుల్లో కాంగ్రెసును గెలిపించవలెనని కోరారు.

శ్రీ సంజీవయ్యగారు మాట్లాడుతూ, వెనుకబడిన జాతులలో ఎక్కు హరిజనులు, హరిజన క్రైస్తవులే కాక చర్మకారులు, రజకులు, పద్మశాలీలు, మంగలి, కుమ్మరి మొదలుగాగల

[మిగతా 2 వ పేజిలో]

4,5 గ్రామాలు కలిపి న్యాయపంచాయతీలు

ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం ఆలోచన: ప్రణాళికామంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తెనాలి, డిసెంబరు 20:— ప్రభుత్వం నాలుగు, అయిదు గ్రామాలు కలిపి, న్యాయపంచాయతీలను ఏర్పాటుచేయాలని ఆలోచిస్తున్నదనీ, వీటికి రు. 500 వరకూ ధనసంబంధమైన తగాదాలు, ఇతర వ్యవహారాలు అప్పగించాలని ఆలోచనలో ఉందనీ ప్రణాళిక శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఉద్ఘాటించారు.

శ్రీ పిడతల రంగారెడ్డి మొన్న దుగ్గిరాలలో ప్రభుత్వ చిన్న పశు వైద్యశాలకు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ నిమ్మగడ్డ పుష్పయ్య దీనికిగాను సుమారు30,000 రూ॥ల విలువగల భవనాన్ని ఇచ్చారు. ఈమని పంచాయతీ సమితివారు 500 లు, దుగ్గిరాల పంచాయతీవారు 1500 లు విరాళ మిచ్చారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు స్వాగతం పలికారు. శ్రీ పుష్పయ్యగారి మనుమడు శివ రాజేంద్రప్రసాద్ మంత్రిగారిని పుష్పమాలాలంకృతులను చేశారు.

హాజరైనవారిలో శ్రీ బాచిన సుబ్బారావు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, తెనాలి మాజీపురపాలక సంఘాధ్యక్షులు శ్రీ నన్నపనేని వెంకట్రావు గారలు ఉన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు గారు అధ్యక్షత వహించారు. కాంగ్రెసు ప్రభుత్వం ఏ విధంగా వికేంద్రీకరణ కార్యక్రమాన్ని అమలుజరుపుతున్నదీ వివరించారు. స్వతంత్రపార్టీని తీవ్రంగా విమర్శించారు.

ఈమని పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పుటుంబాక శ్రీరాములు దాత శ్రీ పుష్పయ్యగారి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వం ఎక్కువ పశువైద్య కళాశాలలను స్థాపించాలని కోరారు.

శ్రీ మేడూరు నాగేశ్వరరావుగారు వైద్యశాల స్థాపనలో శ్రీ సత్యనారాయణరావుగారికృషిని వివరించారు.

మంత్రిగారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రణాళికలద్వారా చేయుచున్న కృషిని వివరించారు. పశువైద్యశాల అంటే కేవలం చికిత్సాలయమే కాదనీ, పశుసంపదభివృద్ధికి ఇతరవిషయములకు కూడా దానిలో అధికారి సలహా, సంప్రదింపులు పొందవచ్చన్నారు.

శ్రీ సత్యనారాయణరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది. శ్రీ పుష్పయ్యగారు అతిథు లందరికీ అల్పాహారవిందు చేశారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ మహారాష్ట్రములనుండి వచ్చి, రాష్ట్రములో పర్యటిస్తున్న 17 మంది బ్లాకు అధికారులు పాల్గొన్నారు. వీరు రాజేంద్రనగర్‌లోని శ్రీ యాదవ్ గారి నాయకత్వాన పనిచేస్తున్నారు.

గ్రామాలలో పర్యటన

మంత్రి శ్రీ రంగారెడ్డి మొన్న ఉదయం బుర్రిపాలెం గ్రామంలో ఘట్టమనేని పోతురాజు పంచాయతీ ఆఫీసు భవనాన్ని ప్రారంభించారు. దీనికిగాను శ్రీ పోతురాజుగారి సతీమణి మాణిక్యమ్మగారు రెండువేల రూపాయలు విరాళమిచ్చారు. మంత్రిగారి బృందము గ్రామములోనికి రాగానే స్వాగతమిచ్చి శ్రీ రంగారెడ్డి,మంతెన వెంకట్రాజు, మేడూరి నాగేశ్వరరావు, వెనిగళ్ళ సత్యనారాయణ గారలను అలంకృతమయిన బండిమీద ఆశీనులను చేసి, మేళతాళములతో గ్రామంలోనూరేగించారు.

బహిరంగసభకు తెనాలి పురపాలకసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ నన్నపనేని వెంకట్రావుగారు ఆధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావుగారి చిత్రపటాన్ని శ్రీ వెంకట్రాజుగారు, శ్రీ పోతురాజుగారిచిత్రపటాన్ని శ్రీ పుటుంబాక శ్రీరాములుగారు ఆవిష్కరించారు.

శ్రీ శాకమూరి వెంకయ్యగారు పంచాయతీ తరుపున సన్మానపత్రాన్ని సమర్పించారు. పంచాయతీఅధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ దేవిగారుకూడ ఉన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వెంకట్రాజుగారు మాట్లాడుతూ, వ్యక్తుల ప్రవర్తనను పార్టీకి అంటకట్టకూడదని కాంగ్రెసు ప్రభుత్వం సాంఘిక, ఆర్థిక రంగాలలో ఉద్ధరణకు ఏవిధంగా ప్రయత్నిస్తున్నదీ వివరించారు. కాంగ్రెసుకు తన సిద్ధాంతాల అనుసరణేముఖ్యంగాని, ఎవరు మంత్రి అయ్యారో, కాలేదో అనవసరమని చెప్పారు.

ఈమని పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ శ్రీరాములుగారు మాట్లాడారు. జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ, జాతీయశీలం అవసరమన్నారు.

మంత్రిగారు తమ ప్రసంగములో ప్రణాళికా పరిపాలనలో అనేక లోపా లుండవచ్చుననీ, అవి అనుభవంమీద సర్దుబాటు కాగలవనీ అన్నారు.

10,000 ల పంచాయతీలకు ఎన్నికలు జరిగితే, సుమారు 50 పంచాయతీలలో తగాదాలవల్ల పరిపాలన అసంభవమయిందనీ, 300 సమితులలో కేవలం 5 సమితులలో కాబోలు పని జరుగటం లేదనీ అన్నారు. స్త్రీలకు యితోధికప్రాతినిధ్యం యివ్వాలనే విషయాన్ని ప్రస్తావిస్తూ, హాస్యధోరణిలో గుంటూరుజిల్లాలో యింతవరకు ఒక్క ఎం. ఎల్. ఎ. గానీ, ఒక్క పంచాయతీ సమితి అధ్యక్షస్థానానికిగానీ స్త్రీ ఎన్నిక కాలేదనీ, ఉన్నవారు రాజీనామాచేసి, అలాంటి అవకాశం కలిగిస్తే మంచిదన్నారు. అలాజరిగితే స్త్రీలు బ్లాకుల అధికారులుగా కూడా రాగలరనీ, ఒక స్త్రీని ఆవిధం నియమిస్తే, ఆవిడే ఆలోచించుకుని ఆ పదవి నిరాకరించిందనీ అన్నారు.

శ్రీ శాకమూరి చౌదరిగారి వందన సమర్పణతో సభ ముగిసింది. తరువాత మంత్రిగారి బృందానికి విందు చేయబడింది.

రేపల్లెలో మంత్రి శ్రీ రంగారెడ్డి

(మన విలేఖరి)

రేపల్లె, డిసెంబరు 20: — ఆంధ్ర ప్రదేశ్ ప్రణాళికాశాఖా మంత్రి శ్రీ రంగారెడ్డి నిన్న ఉదయం ఇక్కడి తాలూకా కాంగ్రెసు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ మంతెన వెంకటరాజుగారు జాతీయజెండా ప్రతిష్ఠ గావించారు. కాంగ్రెసు కార్యకర్తలు అభిమానుల సమావేశంలో తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెలగపూడి సత్యనారాయణ మంత్రివర్యులను; శ్రీ వెంకటరాజుగారిని పుష్పమాలాలంకృతులను గావించి అందరకు స్వాగతంచెప్పారు. మాజీ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఉన్నవ చింపయ్యగారు శ్రీ మంత్రి గారిని పరిచయం చేసి కార్యక్రమాన్ని వివరించారు. తాలూకా మండల కాంగ్రెసు తరపున శ్రీ వెలగపూడి సత్యనారాయణ, శ్రీ వడ్లమూడి వాసుదేవ శ్రీకృష్ణ జనార్దనరావుగార్లు శ్రీ మంత్రిగారికి సన్మానపత్రములు చదివి సమర్పించారు. శ్రీ వెంకటరాజుగారు ఇలా ఉపన్యసించారు: "మంత్రివర్గం కాంగ్రెసు సిద్ధాంతాలను అమలుజరిపి కాంగ్రెస్‌కు బలాన్ని చేకూర్చాలన్నారు. కాంగ్రెసు మహాసంస్థ అనేకత్యాగాలు చేసి స్వరాజ్యాన్ని సంపాదించటమే గాక ప్రజల అభివృద్ధికి యెన్నో ఘనకార్యములు చేసినదని ఇంకను యెన్నో చేయుటకు సంకల్పించినదని అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు కృషిచెయ్యాలని అన్నారు. కాంగ్రెసులోకూడా యేకొద్దిమందో అధికారం కొరకు వచ్చేవారు వుంటారని, వారు కొన్ని పొరబాట్లుగాని కొన్ని తప్పులుగానీ చేయవచ్చునని, అంతమాత్రంచేతకాంగ్రెసుఅంతా కుళ్ళిపోయిందని అనరాదు. కుళ్ళిపోయినవారిని యేరివేయగల శక్తి, ప్రజాబలం కాంగ్రెసుకు వున్నదని అన్నారు. నిజమైన కాంగ్రెసు కార్యకర్తలు ప్రజాసేవయే ప్రధానంగా చేస్తూ, శీలానికి త్యాగానికి కళంకం రాకుండా తమ తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకొనవలెనని, అప్పుడే కాంగ్రెసును యెవ్వరూ తేరిపార చూడలేనంత బలంవస్తుందని అన్నారు.

మంత్రిగారు ఇలా అన్నారు: "నేడు తాలూకా కాంగ్రెసువారు కాంగ్రెసుకార్యాలయాన్ని ప్రారంభించుటకు చేసుకున్న కృషివల్ల ముందు మీరంతా హెచ్చుగా కాంగ్రెసు సేవ చేయటానికి నిశ్చయించుకొనటం నాకు చాలా సంతోషాన్ని కలిగించినది. సుమారు ఆరు మాసాలనుంచి రాష్ట్ర రాజకీయాలలో వున్న రగడ మీ కంతా పత్రికలవల్ల తెలుస్తూనేవున్నది. దీన్ని సర్దుకోవటానికి అందరం కలిసి శ్రీ పళ్ళంరాజ గారిని అధ్యక్షులుగా ఎన్నుకోవటం జరిగినది. ఇక రగడవుండదనుకున్నాం గాని వారంరోజులకే తిరిగి రగడ ప్రారంభమైనది. దీన్ని బట్టి అసలు శ్రీ నరోత్తమ రెడ్డిగారిని యెందుకు మార్చామా, వారు చేసిన లోపమేమిటి అని నాకు అనిపించినది. శ్రీ నరోత్తమరెడ్డి రాష్ట్ర రాజకీయాలలో రగడ తగ్గిపోతుందేమోననే రాజీనామా చేశారు. కాని పోలేదు. అయితే యీతగాదాలు యెప్పుడూ వుండవు. ఆనమ్మకం నాకు వున్నది. అఖిలభారత కాంగ్రెసు నాయకులు పెద్దలు వున్నారు. వారు కలుగచేసుకుంటేగాని ఇవి పోవు. వారు కలుగచేసుకుంటారు. తగాదాలు అన్నీ పోతవి. కొంచెం అంతవరకు అందరం ఓర్పు వహించాలి.

కమ్యూనిస్టుపార్టీవారు ఎప్పటికప్పుడు మారుతూ వుంటారు. ఇప్పుడు చైనావారు మన భూభాగాన్ని ఆక్రమించుకుంటే ఇది దురాక్రమణ కాదంటారు. మనం మన లక్ష్యాన్ని చేరుకొనేంత వరకు మన ధర్మాన్ని మనం నిర్వర్తించుచూ దేశంకు సేవ విధిగా చేయవలసినదే".

తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెలగపూడి సత్యనారాయణగారు వందనసమర్పణ గావించారు. మంత్రిగారి గౌరవార్థం అల్పాహారవిందు జరిగినది.

అద్దేపల్లిలో

ప్రణాళికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వారిపరివారంతో మొన్న అద్దేపల్లివచ్చారు. రైతుసంఘంవారు శ్రీ పెనమర్తి శ్రీరామ శాస్త్రిగారి భవనంలో మంత్రిగారి గౌరవార్థం అల్పాహారవిందు గావించారు. బహిరంగసభకు ప్రముఖ కాంగ్రెస్‌వాది శ్రీ మద్దుల వెంకటగిరి రావు అధ్యక్షత వహించారు. శ్రీ పాతూరి మధుసూదనరావుగారి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైనది. శ్రీ మంతెన వెంకటరాజుగారు వర్తమాన పరిస్థితులను వివరించారు. శ్రీ పెనమర్తి శ్రీరామశాస్త్రిగారు రైతుసంఘం తరపున మెమోరాండం సమర్పించారు.

మంత్రిగారు మీ కోరికలు అన్నీ ఇదివరకు కాగితాలమీదచూచినామనీ,మిత్రులవల్ల విన్నామనీ అన్నారు. మీకోరిక ప్రకారమే అర్డరు అయినది. ఇక ఫిట్టీప్రోలుకు ఎన్నికలుకూడా జరుగుతవి. త్వరలో మీరంతా ఐకమత్యంతో పోటీ లేకుండా సమర్థులను ఎన్నుకొని పరిపాలన మీ ప్రజలకు లాభదాయకంగా చేసుకొనవలెను అన్నారు. శ్రీ శ్రీరామశాస్త్రిగారు వందన సమర్పణ గావించారు.

పెదపులివర్రులో

అక్కడనించి పెదపులివర్రు వెళ్ళారు. అక్కడ వెటరినరీకేంద్రానికి మంత్రిగారుప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ మంతెన వెంకటరాజుగారు అధ్యక్షత వహించారు. ఈ జిల్లాలో యీ గ్రామం జాతీయోద్యమంలో ప్రముఖస్థానాన్ని పొందినదనీ, అంతా కలిసి గ్రామాభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు. పంచాయితీ అధ్యక్షులు శ్రీ కానరాజు కృష్ణమూర్తిగారు మంత్రిగారి గౌరవార్థం విందు చేశారు.

ఓలేరులో

ఓలేరు వచ్చారు. ఉదయం ఓలేరులో శ్రీ మంత్రిగారు పంచిరెటి వసతికి శంకుస్థాపన గావించారు. శ్రీ ఉన్నవ చింపయ్య మంత్రిగారికి స్వాగతం చెప్పారు.

... మహోత్తరమైన శక్తి ఉంది. టి. బి. అసోసియేషను కార్యక్రమాలు ... అవి ... శక్తి కలిగి ఉండటమే కాక, టి. బి. సీల్సు కొనడంవల్ల లక్షలాది ప్రజలు ... క్షయను నిరోధింపగలరు.

మీరు టి. బి. సీల్సు హెచ్చుగా ఎన్ని కొంటే, టి. బి. అసోసియేషను, సహాయం ... టి. బి. రోగులకు సేవ చేయుటకు ... తుంది.

సీల్సు మీ స్టేట్ టి. బి. అసోసియేషను లోను దాని వివిధ ఏజన్సీలలోను దొరకును.

పదకొండవ క్షయరోగ సీలు విక్రయోద్యమం

(న్యూఢిల్లీ, ట్యూబర్‌క్యులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాచే ఏర్పాటు చేయబడింది.)

స్థల దాత: సింగరేణికాలరీస్ కంపెనీ, లిమిటెడ్. హైదరాబాద్.

మేము తయారు చేయునవి.

- సి. ఐ. డొమెస్టిక్ హాట్‌వాటర్ బాయిలర్లు
- సి. ఐ. మాయర్ ఫ్లషింగు సైఫోన్స్
- సి. ఐ. ...
- సి. ఐ. ...
- సి. ఐ. ...

జే. బి. నార్టన్ అండ్ సన్స్ లిమిటెడ్ కలకత్తా-1.

Phone: 23-6191

డాక్టరుగా వుండండి!

ఇంటివద్ద వున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE, (APV) Jullundur City.

రెడ్డి అండ్ కో. 1920 రిజిస్టర్డు

శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం H.O. తూర్పుగోదావరిజిల్లా

బొల్లి, మేహపొడ, చర్మ,సుఖ,వ్యాధులకు,గ్యారంటీ చికిత్స

కేట్లాగుసలహా ఉచితం

ఆయుర్వేద ఔషధములు

100% వాటర్ ప్రూఫ్ టార్పాలిన్సు

DAISY TRADING CORPN., 40, Commercial Chambers, Masjid Bunder Road, Bombay-3. Gram: 'PROOFTALP'.

జర్మన్ బ్లూ డైమండ్ CRUCIBLES

సరసమైన ధరలకు సైజు 10 నుంచి 500 వరకు రెడీ స్టాకునుండి దొరకును.

వివరములకు: జే. డి. కార్పొరేషన్ 64 పాత కస్టంహౌస్ రోడ్డు, బొంబాయి-1.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

"మోరిసన్" వాచీలకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం ఒక్కొక్క వారికి రు. 18 లు. అంతకు పైన లొక్కం కమీషన్‌మీద ఏజంట్లు, సేల్సు మెన్ కావలెను. ఉచితపు క్యాటలాగుకు వెంటనే వ్రాయండి. MORISON WATCH Co. 232 D. Naoroji Road, Fort, Bombay-1

అమ్మకము

విశాఖపట్టణం రేవువద్ద 101590 lbs హ్యాప్ ఐరన్ 29—12—60 వ. 10—30 గం.కు అమ్మబడును. ముద్రరేస్,మద్రాసు—1.

గ్లూకోవిటా

అధిక శక్తికరం



మీ నిత్య భోజనమునకు దివ్యమైన అవసరపు ఆహారం, గ్లూకో విటా మీ శరీరానికి కావలసినట్టి సత్తువ చక్కెరలను సమకూర్చును.

పనిలో నైనా, ఆటలయందైనా ... పురుషులు, ఎదిగే పిల్లలకు, గర్భిణీ స్త్రీలకును ... అతి దివ్యమైన శక్తి-దాయకం.

అధిక శక్తి కోసం గ్లూకోవిటా

గ్లూకోవిటాను టీ, కాఫీ, పాలు, చల్లని పానీయములలో కలిపి సేవించండి. ఒక కప్పు లేక గ్లాసుడు పానీయములో ఒకటి నుంచి మూడు టీ చెంచాల నిండుగా గ్లూకోవిటా వేసి కలపండి. మధురంగాకరుగును.

కార్న్ ప్రొడక్ట్స్ కొ (ఇండియా) ప్రైవేట్ లి.

భారతదేశంలో ఏజెంట్లు: ప్యారీ అండ్ కొ. లిమిటెడ్

కేమెల్ యొక్క ఎన్నిక... శ్రేష్ఠమైన ఎన్నిక

కేమెల్ సిరా స్పెషల్

Alembic

గ్లైకోడిన్ టెర్ప్-వసాకా



దగ్గును ఆపుతుంది

ఎండు, కోరింత, వదలని దగ్గులకు విశ్వసనీయమైన రక్షకమైన గృహ వైద్యము.

సరికొత్త స్పార్టన్ Plastic పెయింటు

ఇదివరకు మీరెప్పుడు వాడని ప్రశస్తమైన పెయింటు.



- శీఘ్రంగా ఆతుక్కుంటుంది.
- గట్టిగా చిరకాలం పట్టుకుంటుంది.
- అన్ని ఉపరిభాగములను అంటుకుంటుంది.
- 10 నిమిషాలలో ఆరుతుంది.
- కడగవచ్చును — తుడవవచ్చును.
- పెయింట్ వాసన ఉండదు.
- ఆవిరిని నిరోధిస్తుంది.
- బహు వ్యదువుగా వుంటుంది.
- అందమైన రంగులు గలవు.



... ఎందుకనగా ఆది ప్రతి ఉపరిభాగంమీద అంటుకుంటుంది.

స్పార్టన్ ప్లాస్టిక్ పెయింటుతో పెయింటింగ్‌మీద ఉచిత సలహాను, కలరు చార్టును పొందండి.

అడిసన్స్ పెయింట్స్ అండ్ కెమికల్స్ ప్రైవేట్ లి. సెంబియం, మద్రాసు-11.

మెంబరు. ఇండియన్ పెయింటు అసోసియేషన్.

రేడియో

గురువారం, డిశంబరు 22
శక. 1882 పుష్య 1

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 ప్రభాత్, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 ... వాద ఎలె, 7—45 ... 8—00, ఆం. వా, 8—10 ... వా. 8—30 ఇండియన్ హార్మొన్స్, 8—35 హిందూ స్తానీ సంగీత ... వ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 గ్రస్త్ సంపర్ (ఉర్దూ), 1—30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1—00 తె. వా., 2—00 లంబాడా ఆప్నే హిందూ స్తానీ గాత్ర సంగీతం, 2—10 ... 2—20 మహిళల కార్యక్రమం (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన. సాయంత్రం 3—45 పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 పిలుపులు శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 కలమ్ పి. శాయర్ కా జబాన్— శ. శాయిర్, 7—30 హైదరాబాద్ బి ఎలె, 9—00 ఆం. వా, 9—15 ఉ. వా., 10—00 కయామ్ హూస్సేన్: సారంగి. 10—10 ఇంప్ర్యూక్ హుస్సేన్: ఖయాల్ జైజైవంతి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 శ. అణ్ణామలై చెట్టియార్, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 తుద్దుక్ హుస్సేన్: ఖయాల్, 2—20 శ. అణ్ణామలై చెట్టియార్, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 తిరుప్పావై, 6—40 భక్తిరంజని: సంప్రదాయ కీర్తనలు, 7—00 తె. వా., 7—15 ఇ. వెంకటేశ్వర్లు: నాదస్వరం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1—00 ఇ. వెంకటేశ్వర్లు: నాదస్వరం, 1—30 రేడియో కళాశాల, 1—50 తె. వా., 3—30 ద్వారం వెంకటస్వామినాయుడు: వయొలిన్, 3—45 ప్రాథమిక పాఠశాలలక్కు 4—15 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 8—40 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఫిల్మ్ సంగీతం, 10—00 సంగీత నాటక గీతాలు, 'ఏకాంత సేవా విలాసమునుండి', 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 ఆ. వా., 7—30 కె. ఎస్. వేదనాయకి, 8—00 మధురగీతం. మధ్యాహ్నం: 1—00 మహిళా మండలి, స్త్రీల కార్యక్రమం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—10 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 ఎస్. నారాయణస్వామి పిళ్ళై: నాదస్వరం, 7—15 త. వా., 7—30 సంగీతోత్సవం, 9—00 ఎస్. శంకరన్, ఎస్. విశ్వనాథన్, 9—30 సంగీతామృతం ఎ. దొరైస్వామి అయ్యంగార్: వీణ, ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గానమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—35 జానకీ నాథన్, 7—00 తె. వా., 7—15 వేణువు, క్లారినెట్: నిలయ విద్వాంసులు, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 10—00 మద్రాస్ ఎ వలె, 10—30 ప్రసార సమాప్తి.

యువరచయితల గేయసంపుటి ప్రచురణకు ప్రయత్నం

గుంటూరు, డిసెంబరు 18:—
ఆంధ్రయువరచయితల గేయాలను ఒక సంపుటిగా తీసికొన రాదలచాం. ఐదు రచనలకు మించకుండా డిసెంబరు 30వ తేదీలోగా మాకు చేరేటట్లు రచయితలు పంపవలెను.
ఇతర వివరములు కోరువారు లేఖ వ్రాయండి.
సాలికొమ్ము కృష్ణారెడ్డి కార్యదర్శి
యువరచయితల సమితి 7 వ లైను
అరండేల్ పేట—గుంటూరు—2

వివాహమహోత్సవం

కొవ్వూరు, డిసెంబర్ 12:—
శ్రీ శనివారపు విశ్వనాధశర్మ గత శుక్రవారం రాత్రి యిచ్చట, తమ జ్యేష్ఠకుమార్తె చి. సౌ. వెంకట రామలక్ష్మిని శ్రీ మేడిచర్ల వీరన్నగారి (లైఫ్ ఇన్సూరెన్సు కార్పరేషన్, మచిలీపట్నం) జ్యేష్ఠకుమారుడు చి. రామమోహనరావు, (ప్రభుత్వ వ్యవసాయ ఇంజనీరింగ్ సూపర్వైజర్, విజయనగరం) నకు యిచ్చి వివాహ మహోత్సవం గావించారు. శ్రీ శర్మ దంపతులు విన్న విందు చేశారు. (మ.వి)

గ్రంథాలయ కార్యకర్తల సమావేశం

విజయవాడ, డిసెంబరు 19 —
ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం యిచ్చట ఎంపైర్ శ్రీ సర్వోత్తమ భవనంలో ఇటీవల రెండు రోజులు ఉత్సాహవంతంగా జరిగింది. విశాఖపట్నం, ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు, అనంతపురం, కర్నూలు, హైదరాబాదు, కరీంనగరం, ఖమ్మంమెట్టు, నల్లగొండ జిల్లాల నుండి హైదరాబాదు నగరమునుండి శాఖాసంఘముల అధ్యక్ష కార్యదర్శులతోపాటు ఆంధ్ర ప్రదేశ్ కార్య నిర్వాహణ సమితి సభ్యులు ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు మరికొందరు ప్రత్యేకాహ్వానితులు గూడ ఈసమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు గారధ్యక్షత వహించారు.

శ్రీ నాళపల్లి హరి సర్వోత్తమ రావుగారికి జోహారు అర్పించారు. అనంతరం అధ్యక్షులతో లందరిని సభికులకొక్కొక్కరు తమ పరిచయాన్ని చెప్పుకొన్నారు. తరువాత ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు సభికులకు స్వాగతం చెప్పి సమావేశంయొక్క ఉద్దేశ్యాన్ని వివరించారు.

అధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు గారు తమ ప్రసంగంలో ఆంధ్ర భూమి అన్ని వైపులనుండి సమావేశమునకు విచ్చిన ప్రతినిధులను చూచుటకు తమకు చాలా ఆనందముగా యున్నదనీ, శ్రీ నారిసర్వోత్తమ రావుగారి స్థానంలో విధిలేక తామధ్యక్షుల మైతమనీ వారివలె పూర్తి సమయమును వినియోగించు అవకాశం తమకు లేదనీ గ్రంథాలయోద్యమం దేశాభివృద్ధికి ఉపకరించు అన్ని ఉద్యమములకు కావలసిన వాతావరణాన్ని సృష్టించగలదనీ యేబది ఏండ్లకు పైగా అవిచ్ఛిన్నంగా సాగుతూ ఉండడంవలనే దీని విశిష్టత కనబడుతున్నదనీ మన కార్యకర్తలు దేశ పరిస్థితులను తాము గమనించి ప్రజలు కూడా గమనించేటట్లు చేయవలసి యున్నదనీ ప్రజాస్వామ్య పరిరక్షణకు గ్రంథాలయాలు కృషిచేయవలసి యున్నదనీ నేటి ప్రణాళికాయుగంలో గ్రంథాలయోద్యమంకూడా ఒక ప్రణాళికను రూపొందించుకొని ముందుకు సాగటం అవసరమనీ నేటికాలంలో చదువుకున్నవారిలో దేశాభిమానం తగినంత లేక ప్రజలపట్ల తమ ధర్మాన్ని ఏక్రమంగా నెరవేర్చడం లేదనీ వారు తమ ధర్మాన్ని గుర్తించేటట్టు చేయడానికి ప్రయత్నాలు జరగాలన్నారు. గ్రంథాలయ నిర్వహణలో అసలు జరుగుచున్న సాంకేతిక కార్య కలాపాలు ప్రజలకు ఉపయోగ పడేవిగా వారికి అర్థమయ్యేవిగా ఉండాలనీ గ్రంథాలయ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది కనుక దీని విషయంలో తమ బాధ్యత ఏమీ ఉండదనీ ఉద్యమ నిర్వాహకులు ఉపేక్షించక ప్రజల ధనం సద్వినియోగపడేటట్లు ప్రజల అవసరాలు తీర్చబడేటట్లు జాగ్రత్త తీసుకొనవలసిన అవసరం ఉన్నదన్నారు. కొందరు పెద్దలు ఇటీవల ఈ ఉద్యమంపట్ల చిన్న చూపు చూడడం విచారకరమనీ దీని యెడల ప్రతివారికి గౌరవ మేర్పడేటట్లు కృషి చేయవలసిన భారం కార్యకర్తలపై ఉన్నదనీ, జిల్లాలో జరిగే గ్రంథాలయాల కార్యకలాపాల సమాచారములను గ్రంథాలయ సర్వస్వమునకు ఇతర పత్రికలకు సేకరించి పంపించుచున్న యెడల ఉద్యమానికి మంచి ప్రచారం లభించు గలదనీ వారు చెప్పిరి.

అధ్యక్షులవారు చర్చను ముగిస్తూ చర్చలో పాల్గొన్న వారి అభిప్రాయములను సమీక్షచేసి పింఛ్కక్కరు కనీసంగా సంవత్సరానికి ఒకవ్యాసమునైనా పంపగలిగిననాడు పత్రికా నిర్వహణం చక్కగా సాగగలదనీ హైదరాబాదు మిత్రులు బాధ్యత వహించే పక్షంలో అప్పుడప్పుడు అనుబంధంగా ఇంగ్లీషులో కొంత విషయాన్ని ప్రకటించి దేశంలోని ఇతర ప్రాంతాలకు, విదేశాలకు పంపవచ్చుననీ దీనిమూలంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘానికి, ఆంధ్ర గ్రంథాలయోద్యమానికి కొంత ప్రచారం లభించగలదనీ తెలిపారు.

కరీం నగరం జిల్లా గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ బి. సీతారాంనాయుడుగారు తమ వినోదప్రదర్శనంద్వారా సభకువచ్చిన ప్రతినిధులకు ఆనందము కల్గించిరి.

రెండవనాటి కార్యక్రమం

రెండవనాటి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ శాఖలుగా నున్న జిల్లా గ్రంథాలయ సంఘముల, హైదరాబాదు నగర గ్రంథాలయ సంఘము యొక్క నియమావళిని గురించి చర్చించవలసినదిగా అధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు సభ్యులను కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం చర్చను ప్రారంభిస్తూ దాదాపు 25 సంవత్సరాల క్రితం తాముతలపెట్టిన అంశం ఈనాటికి కార్యరూపం ధరించి నందుకు తమ సంతోషమును వెలిబుచ్చి వారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘానికి పబ్లిసిటీ డిపార్టుమెంటు అవసరమని సభ్యులెవరు సూచించగా అధ్యక్షులు వారిసూచనను బలపరచిరి.

కడపటి సమావేశంలో నూతనంగా అమలులోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ పౌరగ్రంథాలయ శాసనము నిర్వహణ నిమిత్తం సిద్ధముచేయబడిన చిత్తునియమావళికి క్లాజువారీగా సవరణలు సూచించ బడినవి.

శ్రీ టి. అప్పారావు బృందంవారు "అనంతం" అను నాటికను ప్రదర్శించిరి—

గ్రంథాలయోద్యమ పితామహులు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య ఈ సమావేశమునకు వచ్చిన కార్యకర్తలకు విజయవాడలోని తమ స్వగృహములో అల్పాహారవిందు నిచ్చిరి. తదుపరి వీరు విజయవాడలోని, శ్రీ రామమోహన ధర్మ పుస్తక భాండాగారమును, శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర ఆంధ్ర గ్రంథాలయమును, ఆంధ్రప్రభ కార్యాలయమును, దర్శించి ఆంధ్రప్రభ సంపాదకులు, శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారితో కలసి మాట్లాడిరి. ఆంధ్రజ్యోతి కార్యాలయంలో సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారిని, పహోయ సిబ్బందిని కలిసి వచ్చిరి.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యనిర్వహణ సమితి సమావేశము పటమటలంకలోని, శ్రీ సర్వోత్తమ భవనములో జరిగినది. సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు, గారధ్యక్షత వహించిరి. సభ్యులతోపాటు ప్రత్యేక ఆహ్వానముపై ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు అధ్యక్షులు శ్రీ నాగినేని వెంకయ్య గారు కార్యదర్శిని శ్రీమతి ఆయ్యదేవర బాలాత్రిపుర సుందరమ్మగారు, మరికొందరు జిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శులు సమావేశమునకు హాజరైరి.

జిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శుల సమావేశములో జరిగిన చర్చల ననుసరించి, శాఖా సంఘముల నియమావళిని రూపొందించి మరు సమావేశములో నివేదించుటకు కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారిని కోరారు.

ఆయా జిల్లా గ్రంథాలయ సంఘములు, హైదరాబాదు నగర 'సంఘము' పంపిన పేర్ల నుండి దిగువవారిని ఆయా జిల్లాల లోకల్ లైబ్రరీఅథారిటీసభ్యులుగా నియమించడమైనది.

హైదరాబాద్‌జిల్లా (1) శ్రీ ఆర్. యస్. పెమ్మరాజు (2) భాగాతు రామారావుగారు.
అనంతపురం జిల్లా: శ్రీ పి. రామాచార్యుల గారు, శ్రీ ఆర్. శేషాద్రిగారు.
గుంటూరుజిల్లా: (1) శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావుగారు, (2) శ్రీతాళ్ళూరి రాఘవయ్యగారు.
నిజామాబాదుజిల్లా: (1) శ్రీ యస్. యస్. శాస్త్రిగారు, (2) శ్రీ రుక్మారెడ్డిగారు.

శ్రీయుతులు చెరుకువాడ వెంకట నరసింహం ఆచార్యరంగా, యాదగిరి లక్ష్మీవెంకటరమణ ఉబ్బెంద్కర్, జి. అనంతరామశర్మగార్లను వారి గ్రంథాలయ సేవను గౌరవించుటకై సంఘ యావజ్జీవ గౌరవ సభ్యులుగా యెన్నుకొనుటకై పాలకవర్గమునకు సిఫారసు చేయడమైనది.

తెలుగు పుస్తకాల జాబితా ప్రచురణ నిమిత్తం రు 900—లు విరాళం మంజూరు చేసిన కేంద్రప్రభుత్వమునకు కృతజ్ఞతతెలుపుతూ, దీనిని తయారుచేయుటకై శ్రీయుతులు పాతూరి నాగభూషణం, మహీధర జగన్మోహనరావు, వెలగా వెంకటప్పయ్యగార్లను ఉపసంఘముగా నియమించడమైనది.

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పడ్మంపూడి హనుమంతరావుగారిని ప్రచార కార్యక్రమానికి ప్రణాళికను నెలాఖరులోపల సిద్ధముచేయుటకై కోరడమైనది.



పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

వ్యాలారు సీతా సాప్లై, ... నెం. 8, గిడ్డంగులు	100—00
శ్రీ కేసూరు లింగమూర్తిశర్మ, తలపాడు	28—00
ఎగ్రికల్చర్ డిమాన్స్ట్రేటర్ ఆఫీసు, పిఠాపురం	10—00
శ్రీ పి. వెంకట నారధి కృష్ణారావు, కాకినాడ	10—00
శ్రీ యం యల్. కాంతం, విజయనగరం	10—00
శ్రీ వి. గోవిందం, కావలికుదిరి	10—00
శ్రీ సెట్టి సాలు నాగలింగం, రాజమండ్రి	5—05
శ్రీమతి సెట్టిబూరి కృష్ణవేణమ్మాల్, యూరగింపల్లి	5—00
శ్రీ బొండా వెంకటేశ్వర్లు, కొండంగి	5—00
శ్రీ మేడిసెట్టి నరహరి, వరంగల్	5—00
శ్రీ కోట వెంకటరామశాస్త్రి, గుంటూరు	5—00
రూ 4—00 విరాళమిచ్చినవారు. దరిశె వెంకటమ్మ.	
రూ 1—00 విరాళమిచ్చినవారు.	
యం. యస్ రాయుడు, కె రామలింగేశ్వరరావు, వీరేళ్ళ ఎర్నమందారావు, ఇంకా సుబ్బారెడ్డి, నడింపల్లి యూర్యరాజు, పాతూరు వెంకటరామశాస్త్రి, క్రి శ్రీనివాసరావు 1—10, ఆర్. రమేష్ 2—01, కొలను విద్యావతి 0—10.	
నిన్నటివరకు ఏసుాలంపిన మొత్తం —	1,30,455 53
మొత్తం	1,30,661 79

సంచార కుటుంబ నియంత్రణ క్లినిక్

విజయవాడలో ఏర్పాటుచేయాలని డాక్టర్ దాసన్న అభ్యర్థన

విజయవాడ, డిసెంబరు 19.—
కుటుంబ నియంత్రణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోగల కుటుంబ నియంత్రణ కేంద్రంవారు పుర వీధులగుండా ఊరేగింపు జరిపి, కుటుంబ నియంత్రణ విధానాలను అట్టలద్వారానూ, కరపత్రాలూ, మైక్రోఫోనుల ద్వారానూ నిన్న ప్రజలకు వివరించారు. ఉదయం ప్రభుత్వ ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసరు డాక్టరు ఎం.ఎస్.దాసన్న, పత్రికాప్రతినిధులకు ఈవిధానాలను వివరించారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ఒకటిన్నర కోట్ల రూపాయలనుండి ఏర్పాటు చేయదలచిన మూడు సంచారకుటుంబనియంత్రణక్లినిక్‌లలో ఒకదానిని విజయవాడకు కేటాయించవలసిందిగా కోరామని డాక్టరు దాసన్న అన్నారు.

ఇప్పటివరకు స్థానిక కుటుంబ నియంత్రణ కేంద్రంలో గత రెండేళ్ళలోనూ జరిగిన సుమారు 200 ఆపరేషన్లూ జయప్రదంగానూ, ఫలవంతంగానూ నిర్వహించబడినవని చెప్పారు.

స్థానిక కుటుంబ నియంత్రణ కేంద్రం అధికారిణి డాక్టరు లక్ష్మీకాంతమ్మ మరికొందరు డాక్టర్లుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సాయంత్రం ఆకాశవాణి కార్యాలయ ఆవరణలో జరిగిన సభకు అసిస్టెంటు స్టేషన్ డైరెక్టరు శ్రీ టి. శంకరన్ అధ్యక్షత వహించారు. దక్షిణ రైల్వే డివిజనల్ మెడికల్ ఆఫీసరు డాక్టరు కె. రామవేంద్రరావు, పి. రామచంద్రరావు, ప్రయాగ నరసింహశాస్త్రి, ఎన్. రామారావుగార్లు ప్రసంగించారు.

డాక్టరు ఎం. ఎస్. దాసన్న స్వాగతం చెప్పారు. డాక్టరు కె. వి. సుబ్బారావు అభినందనలు తెల్పారు.

శ్రీ వింజమూరి శివరామారావు వ్రాసిన 'అభ్యుదయం' అనే ఏకాంకిక ప్రదర్శింపబడింది.

అభినవ జయదేవ వర్ధంతి

పొన్నూరు, డిసెంబరు 19:—
అభినవ జయదేవ శ్రీవల్లూరి పిచ్చయ్యశాస్త్రిగారి ద్వితీయ వర్ధంతి ఈనెల 28న పొన్నూరులోని పలు సంస్థల ఆధ్వర్యం క్రింద జరుపుచున్నారు. శ్రీయుతులు జమ్మలమడక మాధవరామశర్మ, తుమ్మల సీతారామమూర్తి, నాగలింగమ్ వెంకటేశ్వరశాస్త్రి, కొత్తపల్లి వెంకటరత్నం ప్రభృతులు ఈసభలో పాల్గొంటారు.

రాజాజీ జన్మదినోత్సవం

గుంటూరులో

స్వతంత్రపార్టీ పతాకదినోత్సవం సంస్థాపకుని జన్మదినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కృష్ణమ్మ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు జె. చంద్రమౌళి, పి. ఆదినారాయణగుప్త, కాశ్యపరావు, వి. పార్థసారథి, పి. నాగేశ్వరరావు, కె బసివిరెడ్డి, జి. వి. నరసింహారావు ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ టి. కృష్ణమ్మ తన ప్రసంగంలో రాజాజీస్వాతంత్ర్యోద్యమంలో నిర్వహించిన ప్రధానపాత్రనుగురించి చెప్పారు స్వతంత్రపార్టీ స్థాపనకు రాజాజీ తప్పనిసరిగా ఎందుకు పూనుకోవలసి వచ్చిందో వివరించారు. రాజాజీ కలకాలం జీవించి దేశాభివృద్ధికి, ప్రజాశ్రేయస్సుకు పాటుబడా లన్నారు.

పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీ పి. ఆదినారాయణగుప్త ప్రసంగిస్తూ రాజాజీని ప్రశంసించారు.

శ్రీ కె. బసివిరెడ్డి (జనసంఘం) రాజాజీ జన్మదినోత్సవం జరపడం సంతోషకరమైన విషయం అన్నారు.

శ్రీ జి. వి. నరసింహారావు, పి. నాగేశ్వరరావు, జె. చంద్రమౌళి, వి. పార్థసారథి ప్రభృతులు ప్రసంగించారు.

గుడివాడలో

స్వతంత్రపార్టీ వ్యవస్థాపకులు శ్రీ రాజాజీ 83 వ జన్మదినోత్సవ సందర్భములో గుడివాడ పట్టణ స్వతంత్రపార్టీ ఆఫీసులో రాజాజీ ఫోటోను డా. నందివాడ విశ్వేశ్వరరావుగారువిష్కరించారు తరువాత జరిగిన సమావేశంలో డా. నందివాడ విశ్వేశ్వరరావు జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ గుళ్లపల్లి గోపాలకృష్ణమూర్తి, శ్రీ గుళ్లపల్లి రామబ్రహ్మం, శ్రీ తాడినాడ రామమోహనరావుగార్లు రాజాజీ గుణగణములను, వారుదేశానికి చేస్తున్న సేవను ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

ఉదయం రాజాజీ జన్మదినోత్సవ సందర్భంలో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు స్వతంత్ర పార్టీవారు బిళ్లలు పంచిపెట్టారు.

యలమంచిలిలో

స్వతంత్రపార్టీ స్థాపకుడు శ్రీమాన్ రాజాజీ 82 వ జన్మదినోత్సవం జరిగింది. శ్రీ డి. వి. సీతారామస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. నరసింహమూర్తి ప్రసంగించారు. శ్రీ ఎస్. వి. భద్రం అభినందనలు తెల్పారు.

పామర్రులో

డిశంబరు 9 వ తేదీని శ్రీ భారతీసమితి అధ్వర్యమున శ్రీ దత్తాత్రేయ విద్యాలయములో శ్రీ రాజాజీ 83 వ జన్మదినోత్సవం జరిగింది సభకు శ్రీ చాగంటి శరభయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లిఖార్జున రావు, టి. వీరాంజనేయులుగార్లు శ్రీ రాజాజీ వక్తలు, మహామేధావులు, దేశభక్తులని కొనియాడారు. వారికి దీర్ఘాయురారోగ్యైశ్వర్యములు నొసంగ గలందులకు భగవంతుని ప్రార్థించారు.

బులుసు సాంబమూర్తి విగ్రహ ప్రతిష్ఠకు ప్రయత్నం

కాకినాడ, డిశంబరు 18:—
మహర్షి బులుసు సాంబమూర్తి దేశానికి చేసిన సేవ అపారమైనది. ఆయన అన్ని రంగాలలోనూ స్వార్థ త్యాగంతో పనిచేసి ప్రజల మెప్పు పొందారు. ఆయన కాంగ్రెసులో అనేకశాఖలలో పనిచేశారు. విదేశీ ప్రభుత్వవ్యతిరేకోద్యమంలో ఆయన నిర్వహించిన పాత్ర అద్వితీయం. 1923 వ సంవత్సరంలో కాకినాడ సమావేశంలో ఆయన ఆహ్వాన సంఘ కార్యదర్శిగా చేసిన ప్రశంసనీయమైన కృషిని శ్రీమతి సరోజినీదేవి అభినందించింది.

ఆయన 144 వ సెక్షన్‌ను ధిక్కరించి బహిరంగసభకు అధ్యక్షత వహించిన రోజును మనకు అద్వితీయమైనది. ఆయన మద్రాసు శాసనసభ స్పీకరుగా చేసిన పని ఇప్పటికీ అభిమానించబడుతున్నది.

ఆయన సేవలకు చిహ్నంగా కాకినాడలో శిలా విగ్రహం నిర్మించుటకు కృషి జరుగుతున్నది ఇందు నిమిత్తం ఒక సంఘం శ్రీ టి. రామచంద్రరావు కార్యదర్శిగానూ, శ్రీ సి. రామసోమయాజులు అధ్యక్షులుగానూ పనిచేస్తున్నది.

ఈ సంఘంవారు ప్రజలనుండి విరాళాలను ఇట్టి మహత్తర కార్యానికై పంపవలసినదిగా విన్నవించుకొంటున్నారు. విరాళాలు మహర్షి సాంబమూర్తి శిలావిగ్రహ ప్రతిష్ఠాపన సంఘం, కాకినాడకు పంపాలి.

రాష్ట్రపతి జన్మదినోత్సవం

నర్సరావుపేటలో

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జన్మదినోత్సవ సందర్భముతో స్థానిక జి. ఎల్ ఎల్. ఎ. గ్రంథాలయముతో రాజేంద్ర ప్రసాద్ చిత్రపటాన్ని స్థానికఅసిస్టెంట్ సెషన్సు జడ్జి శ్రీ సి. రంగరాయకులు ఆవిష్కరించారు. మరొరి యూనియన్ అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్ర ప్రసాద్ జీవిత చరిత్రను, కాంగ్రెసు నాయకునిగా, ప్రభుత్వ అధినేతగ భారత దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. శ్రీ యుతులు, శ్రీ గిరి రాజా రంగారావు (అడ్వకేట్) మహమ్మద్ మొహిద్దీన్ (జిల్లా కాంగ్రెసు కార్యదర్శి) యం. వెంకటేశ్వరరావుగారులు ప్రసంగించారు. శ్రీ కౌలిమర్ల నాగేశ్వరరావుగారు గ్రంథాలయపాలక వర్గము తరపున వందన సమర్పణ చేశారు.

పామర్రులో

శ్రీ భారతీ సమితి అధ్వర్యమున శ్రీ దత్తాత్రేయ పాఠశాలలో శ్రీ బాబూ రాజేంద్రప్రసాద్ గారి జన్మ దినోత్సవం జరిగింది. సభకు శ్రీ కోగంటి దుర్గామల్లిఖార్జునరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చాగంటి శరభయ్య, టి వీరాంజనేయులుగార్లు రాజేంద్రప్రసాద్‌గారి యుత్తమ గుణములను శ్లాఘించి జోహారు అర్పించారు.

రష్యా యువజన ప్రతినిధి వర్గం

రాజమండ్రిలో

రష్యాయువజన ప్రతినిధులు మద్రాసు మెయిలులో ఈ పట్టణం మీదుగా వెళ్లినప్పుడు రాజమండ్రి స్టేషన్‌లో పట్టణయువజన సంఘం, భారత సోవియెట్ సాంస్కృతిక మండలుల ఆధ్వార్యాన బ్రహ్మాండమైన స్వాగత సత్కారములు చేయ బడ్డాయి.

రాజమండ్రి మునిసిపల్‌చైర్‌మన్ శ్రీ ఎస్.వి నరసింహారావుగారుఅధ్యక్షతను స్టేషన్‌లో జరిగిన సన్మాన సభలో పలువురు పుర ప్రముఖులువివిధ కార్మికసంస్థలువారికిచాలాబహుమతులునుఇచ్చారు

వారి నాయకుడు శ్రీ ఎ. ఆర్. వెజిరోవ్ భారత సోవియెట్ రష్యాల మైత్రి ప్రపంచశాంతికి చాలా అవసర మని చెప్పారు.

డాక్టరు చెరుకు పల్లిహనుమంతరావు వారి సందేశాన్ని తెలుగులోకిచెప్పారు.సన్మాన కార్యకర్త ఏలూరి సూర్యారావు వందనసమర్పణగావించారు.

నిడదవోలులో

రష్యను యువజన ప్రతినిధులకు విజయవాడ వెడుతున్న సందర్భంలో నిడదవోలు రైలుస్టేషనులో ఘనమైన స్వాగత మివ్వబడింది. నిడదవోలు యువజన సంఘం తరఫున మున్షీ మస్తాన్ షరీఫ్, మానాప్రగడ హనుమంతరావుగార్లు సన్మాన పత్రాలను సమర్పించారు. తమకు యువజన సంఘంవారు సోవియెట్ యువజన దళ నాయకునికి గాంధీబొమ్మను, "ఆంధ్రా (అరటిపండ్లు)" కానుకగా సమర్పించిరి. శ్రీ టి వి. రత్నంగారు, నిడదవోలు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, అనేకమంది యువజనులు, పత్రికా రచయితలు సోవియెటు బృందానికి ఘన స్వాగతాన్నిచ్చారు. యువజన బృంద నాయకుడు తమకు యిచ్చిన స్వాగతానికి సమాధానమిస్తూ, తమ రాకవల్ల ఇండో—రష్యా సంబంధాలు మరింత బలపడగలవని చెప్పారు.

కొన్ని తెలుగు పాటలు సోవియెట్ బృందానికి పాడి వినిపించారు.

గూడూరులో

సోవియట్ యువజన ప్రతినిధి వర్గంవారు మద్రాసువెళ్తూ ఇక్కడ ఆగినప్పుడు అనేక సాంస్కృతిక, వాణిజ్య, రాజకీయ సంస్థలవారు ప్లాటుఫారంమీద బ్రహ్మాండమైన స్వాగతంచెప్పారు.

యువజన ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ వి. ఆర్. వెజిరోవ్ సోవియట్ యువకుల శుభాకాంక్షలను తెలియజేశారు.

భవాని మైకాగనుల అపూర్వ అభ్రకం రేకులను వారికి బహూకరించారు. సన్మాన పత్రాలు సమర్పించారు.

అష్టావధానం

కైకలూరు, డిసెంబరు 18:—
కైకలూరు ఆఫీసియల్‌క్లబ్‌వారి ఆధ్వర్యమున శ్రీ కోట వీరాంజనేయ శర్మగారిచే అష్టావధానము ఇటీవల గావించబడినది. ఈ సభకు కైకలూరు తహశీల్‌దార్, క్లబ్ ప్రెసిడెంటు గారైన శ్రీ ఆకెళ్ళ సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించిరి క్లబ్‌వారిపక్షమున శర్మగారికిరూ101 లతో సన్మానించిరి. క్లబ్ శక్రటరీ శ్రీ వీరభద్రరావు వందన సమర్పణతో సభ ముగిసినది.

యువకమండలి ఎన్నికలు

నందిగామ, డిసెంబరు 16.—
ఈ నెల ఎదవ తేదీన నందిగామ యువక మండలి సర్వ సభ్య సమావేశము, మండలి అధ్యక్షులు శ్రీ దుగ్గి హనుమంతరావు అధ్యక్షతన జరిగినది.

శ్రీ వాసి రెడ్డి సత్య నారాయణ ప్రసాద్ అధ్యక్షులుగను, శ్రీ వాసి రెడ్డి హనుమంతరావు ఉపాధ్యక్షులుగాను, శ్రీ కౌనక కోటేశ్వరరావు కార్యదర్శిగను, శ్రీ శాఖమూరి రామ చంద్రప్రతాప్ సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ ఎబ్బరి పాం... గారు కోశాధికారి గను, ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

స్థానిక వార్తలు

శ్రీ రామనామ సంకీర్తనసంఘం

విజయవాడ, డిసెంబరు 18.—
విజయవాడ కొత్తపేటలోని ... శ్రీ ... అధ్యక్షత వహించారు ... విజయవాడ శ్రీ రామనామ సంకీర్తన సంఘం ప్రథమ సమావేశం జరిగింది
ఈ క్రింది కార్యనిర్వాహకవర్గమును ఈ సమావేశంలో ఎన్నుకొన్నారు —
అధ్యక్షులు: శ్రీ ... ఉపాధ్యక్షులు ... శ్రీ ... కార్యదర్శులు ... శ్రీ ... కోశాధికారి శ్రీ ... ... శ్రీ ఎల్లంరాజు వెంకటేశ్వర్లు, శ్రీ కోట ధనరాజు, శ్రీ ... సీతారాంబాబు గారు.

రైల్వే రన్నింగ్‌స్టాఫ్ కార్యవర్గ సమావేశం

విజయవాడ, డిసెంబరు18.—
దక్షిణరైల్వే ఎంప్లాయీస్ సంఘ రన్నింగ్ స్టాఫ్ కౌన్సిల్ కార్యవర్గ సమావేశంగారు శ్రీ ఎస్. పి. కన్నారావు అధ్యక్షతను జరిగింది
కన్వీనరు శ్రీ కె వెంకటేశ్వరరావు సమావేశ వివరాలను తెలియజేశారు.

ఈ సమావేశంలో అఖిలభారత రన్నింగ్‌స్టాఫ్ కన్వెన్షన్ విజయవాడలో 1961, జనవరి చివరి వారంలో ఏర్పాటు చేయుటకు నిశ్చయించారు. రైల్వే ఉపమంత్రి శ్రీ షానవాజఖాన్‌గార్ని ఈ సమావేశానికి ఆహ్వానించారు

ఈసమావేశంలో 22 ఫైర్‌మెన్లను చిన్న చిన్న నేరాలకు గాను ఉద్యోగాలనుంచి తొలగించినందుకు విచారం వ్యక్తం చేస్తూ వారికి విధించిన శిక్షలు తొలగించి న్యాయం చేకూర్చవలసిందిగా డివిజనల్ సూపరింటెండెంటును కోరారు.

గతమూడు సంవత్సరాలుగా సర్దియున్నాని స్థలాలు, వారకోట్రు వప్పలయి త్వరగా జరిగేటట్లు చూడవలసిందిగా కోరారు.

గార్డు శ్రీ వి.హార్వర్ అభినందనలుతెల్పారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యకర్తల సభ

విజయవాడ, డిసెంబరు 19.—
భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ (ఆంధ్రశాఖ) ప్రాంతీయకార్యాలయం ఈ దిగువ ప్రకటనను విడుదల చేసింది. విజయవాడలో జనవరి ఒకటవ తేదీ ఉదయం 9—00 గం. కృష్ణాజిల్లా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యకర్తల అధ్యక్ష కార్యవర్గ సభ్యుల సమావేశం జ్యూబిలీ హాలులో జరుగుతుంది. సమావేశాన్ని కార్మికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రారంభిస్తారు. భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ, అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాధ రావు మహాసభకు అధ్యక్షత వహిస్తారు. మహాసభ ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగు తున్నాయి."

విజయవాడలో నౌకా వినోత్సవం

విజయవాడ, డిశంబరు 19.—
శ్రీనగర్ పేటలో, శ్రీనగర్ రెసిడెంట్సు అసోసియేషన్‌వారి యాజమాన్యమున శ్రీ మల్లెల శ్రీరామమూర్తి అధ్యక్షతను "నౌకా దినోత్సవము" జరిగినది. శ్రీయుతులు పావులూరి శేషగిరిరావు, ప్రభల రాధాకృష్ణమూర్తి, పుష్పంపాటి వెంకటనరసరాజు యున్నగు వారలు పున్యసించిరి. శ్రీ పి. ఆర్. కృష్ణమూర్తి ప్రార్థన, పుష్పంపాటి వెంకట నరసరాజు గారు వందన సమర్పణ గావించిరి.

పెనుగొండ మహిళాసంఘ వార్షికోత్సవం

పెనుగొండ, డిసెంబరు 18:—
పశ్చిమ గోదావరి జిల్లా, పెనుగొండ మహిళా సంఘ ద్వితీయ వార్షికోత్సవం శ్రీమతి పోడూరి శారదఅధ్యక్షతను ఇటీవలజరిగింది. ఆంధ్రప్రదేశ్ స్త్రీ సంక్షేమశాఖ ఉపాధ్యక్షురాలైన శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి సభా ప్రారంభం గావించారు. మహిళా సంఘ అధ్యక్షులు శ్రీమతి నూరి సుబ్బరాజుగారు అధ్యక్ష ప్రారంభకులను పుష్పమాలాంకృతులను గావించి స్వాగత పత్రమును సమర్పించారు. మహిళా సంఘ కార్యదర్శి శ్రీమతి జవ్వాది లక్ష్మీనరసాయమ్మగారు కార్యదర్శి నివేదికను సమర్పించారు. పరిసర గ్రామాల మహిళా సంఘ కార్యకర్తలు, పంచాయితీల స్త్రీసభ్యులు, గ్రామ మహిళలు సుమారు 1500 మంది హాజరైనారు. సభానంతరం శ్రీమతి సింహాద్రి రత్నావతిగారు వందన సమర్పణ గావించారు. వెలగలేరు బాలానంద సంఘ బాలికలు భరతనాట్య ప్రదర్శనం గావించారు. మహిళా సంఘ అధ్యక్షులు శ్రీమతి నూరి సుబ్బరాజుగారు బాలానంద సంఘ సభ్యులకు కానుకగా అర్ధనూట పదహార్లు బహూకరించారు.

రేపల్లెఫిర్కా స్వతంత్రపార్టీ

రేపల్లె, డిశంబరు 18:—
రేపల్లె ఫిర్కా స్వతంత్రపార్టీ కార్యకర్తల అభిమానుల సమావేశం ఇటీవల పెసర్లంక గ్రామంలో శ్రీ మైనేని వెంకటనారాయణ చౌదరి గారి అధ్యక్షతన జరిగినది.

శ్రీ గుళ్ళపల్లి బసవ పూర్ణ చంద్రరావుగారు స్వాగతం చెప్పారు.

తాలూకా స్వతంత్రపార్టీ కోశాధికారి డాక్టరు కృష్ణారావుగారు పతాకావిష్కరణ చేసిరి. రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ పశుపులేటి కోటేశ్వరరావుగారు, డాక్టరు కృష్ణారావుగారు శ్రీ శెట్టి పాండురంగారావు గారు శ్రీ క్రిష్ణయ్య గార్లు స్వతంత్రపార్టీ ఆవశ్యకతను గూర్చి చెప్పారు. తాలూకా వ్యవసాయ కూళీ సంఘ నాయకులు శ్రీ జి. లాజరస్ గారు మాట్లాడారు.

అధ్యక్షులు శ్రీ వెంకట నారాయణగారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ విధానాలవల్ల ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను గురించి విపులంగా వివరించారు.

శ్రీ గుళ్ళపల్లి బసవ ... గారు విందు చేశారు.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి

హైదరాబాదు, డిసెంబర్ 10.—
ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి సంయోజకుడు శ్రీ ప్రభాకర్ ఝా ప్రకటిస్తున్నారు: "... సర్వోదయ ... యొక్క ఆయా ... సహకారంతో జరుగును ... డిసెంబరు 30 వ తేదీ ... ఏర్పడవలెనని సూచన.

ఆయా జిల్లాలలో గల సేవకుల సమావేశం ఏర్పరచుకొని జిల్లా ప్రతినిధి యొక్క కార్యక్రమం నిర్వహించుటకు ఈ క్రింద చూపబడిన సమ్మతి సేవకులకు పంపించబడినది.

అనంతపూర్: శ్రీ యం. నరసింహాచార్యులు, ఆనందాశ్రమం కడప జిల్లా, చిత్తూరు: శ్రీ ... రాధాకృష్ణయ్య, మదనపల్లె, కడప: శ్రీ ఎ కె. రామారావు, ఆనందాశ్రమం కర్నూలు: శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చాగలమర్రి నెల్లూరు: శ్రీ ... గుంటూరు: ఉద్దర్ వెంపటి సత్యనారాయణ గారు తెనాలి కృష్ణా: శ్రీ వెంకటకృష్ణశర్మ గాంధీనగర్ ... తూర్పుగోదావరి: శ్రీ అల్లంస్వామి జీవరాజ్య ... రాజమండ్రి, పశ్చిమగోదావరి: డాక్టరు రాజశేఖరరావు గారు ఏలూరు పేట ఏలూరు, విశాఖపట్టణం: శ్రీ జి. ... పాయుకరావు పేట, శ్రీకాకుళం శ్రీ పి సత్యనారాయణ ... ఖాదీ ఉత్పత్తి కేంద్రం పొందూరు. హైదరాబాదు కార్యాలయమునకు తెలుపవలెను."

డాక్టర్ పట్టాభి వర్ధంతి

మచిలీపట్నం, డిసెంబరు 18 డా.పట్టాభిప్రథమ వర్ధంతిసాయంకాలం ఆంధ్రజాతీయకళాశాలలో పి. ... పతంశాస్త్రి అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు చిట్టి బాలకృష్ణ శాస్త్రి, సి. వీరభద్రరావు, ... కోటేశ్వరరావు, ... వెంకట సుబ్బారావు, శ్రీరాం వీరబ్రహ్మం, కె. ... రావు, ... వెంకటేశ్వరరావు ... డా. పట్టాభి ... గారిని ప్రశంసించారు. కాంగ్రెస్‌కు వారు చేసిన సేవలువివరించారు.

బాదు శ్రీ కె. ఆర్ బాబూర్, ఖాదీసమితి, హైదరాబాదు, మహబూబునగరం: శ్రీకేవెల్మల్లేల్ల కేశవరావు, హైదరాబాదు, కరీంనగరం: శ్రీ బి కొండల్‌రావు, సర్వోదయ కార్యాలయం, కరీంనగరం, ఆదిలాబాదు శ్రీ రామచంద్రవాసుదేవ గోసాయి, ఖాదీ గ్రామోద్యోగ ప్రచార సమితి, శిరిపూర్, కాగజ్‌నగర్ నిజామాబాదు. శ్రీ కృష్ణమూర్తి గ్రామోదయ ఎంఎం. శ్రీనగర్, వరంగల్లు శ్రీ పొద్దుటూరి అప్పయ్య, సర్వోదయ కార్యాలయం, మహబూబాబాదు, ఖమ్మం మెట్టు: శ్రీ పి ప్రతాపరెడ్డి, బాపూజీ హరిజన్ హాస్టల్, మధిర, నల్లగొండ. శ్రీ రామారావు, ఖాది సమితి, వాడపల్లి, మెదకు: శ్రీ సి. గోపాలరెడ్డి, తూప్రాన్.

నిర్ణయించిన అవధిలో అనగా డిసెంబరు ఆంతములోపల జిల్లాలోని సేవకులు కలసి ఒక జిల్లా ప్రతినిధి యెన్నికను జరిపి వారి ఫోటో చిరునామాని యెన్నిక కార్యక్రమం యొక్క సంక్షిప్త నివేదికతో ప్రదేశ్ సర్వోదయ మండలి



విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 20.—

తాజాస్పేర్ ఆర్.వెస్—	రు. 140.75
ఇండియన్ ఐరన్—	రు. 33 20
వెండి (పుష్య)—	రు. 175 25
బంగారం (పుష్య)	రు. 114 90
(ఎత్తి ఆరిల్లా (ఏప్రిల్)	603 50
వేరుసెనగ (ఫిబ్రవరి)	214.25
ఆముదాలు (మే)	178 50

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 20:—

వేరుశనగపప్పు 240 36కిలోగ్రాములు కాండి
కోరమాండల్ 72.50 నుంచి 73 వరకు
సీసెల్సు 70 00 నుంచి 70.25 వరకు
వేరుశనగనూనె 226.86 కిలో గ్రాములు

మద్రాసు గిడ్డంగివద్ద విర్జినగారిడి	423.00
తిరువత్తూరు ఆముదాలు	350.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్యలన్ ఎం. ఎస్.	48 00
రాజా ఆరోన్	47 00
వేరుశనగకేకు	27 00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరన్ (విర్జిన్ ధం) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంకడ్డి 10 గ్రాములు	117.15
పూసాబంగారంకడ్డీ 10 గ్రాములు	114 25
వెండికడ్డి రెడీ (1 కిలోగ్రాము)	197.50
,, చిల్లర ధర (10 గ్రాములు)	2.00

సంగ్రహ ప్రకటనలు

అద్దెకు

విజయవాడ ఏలూరు (టంకురోడ్డు బిసెంట్ రోడ్డు జంక్షన్‌దగ్గర బిసెంట్ రోడ్డుమీద రెండు అంతస్థుల బిల్డింగు అద్దెకు యివ్వబడును. గదులు, హాల్సు కలవు. బ్యాంకులకు, వరములకు, బోర్డింగు, లాడ్జింగు హౌస్‌కు తగినది.

శ్రీమాకేనరి టి. వి. రామయ్య, బిసెంట్ రోడ్డు, విజయవాడ—2.

కావలెను

బళ్లారిలో ముడి యినుము రవాణా చేయటానికి అనుభవంగల ట్రక్కు డ్రయివర్లు, క్లీనర్లు కావలెను. డ్రైవర్లకు అనుభవమునుబట్టి జీతము రు 120— లు రు 150— మధ్య. క్లీనర్లకు రు 50— లు రు 70 — లు మధ్య. వివరములకు బాక్సు నం. 206 ఎం. కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

టెండరు నోటీసు

పోలవరం పంచాయతీ

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం తాలూకా, పోలవరం గ్రామ పంచాయతీ ఏరియాలోని ఈ దిగువ వీధులకు గ్రావెలు వేయుటకును, నూతులు రిపేరు చేయుటకును, మరియు ఈ దిగువ ఆయిటములుగల నైటు సాయిల్ కార్టు, బిన్నులు సప్లయి చేయుటకు ఈ దిగువ సంతకము చేసిన వారిచే తి. 4—1—1961 వ తేదీ మ. 2 గంటలకు సీలువేసిన టెండర్లు మొత్తముగా గాని, విడివిడిగా గాని తీసుకొనబడును. ప్రతి టెండరు దారుడు ఎస్టిమేటు మొత్తమునకు 5 శాతము చొప్పున డిపాజిటు చెల్లించి రశీదును జతపరచి పంపుకొన్న టెండర్లే అంగీకరించబడును. టెండర్లు అదే తేదీన 2—30 గం. తరువాత తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. కృష్ణారావు పేటలోని రామాలయం వీధి గ్రావెలు చేయుటకు— ఎస్టిమేటు మొత్తము. రూ. 710—00
2. యర్లగూడెంలోని మానివాళ్ళ వీధి గ్రావెలు చేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 355—00
3. పోలవరంలోని బెజవాడ వెంకట్రావుగారి వీధి గ్రావెలు చేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 230—00
4. పాతిన గూడెంలోని కొత్త లక్ష్మయ్యగారి వీధి గ్రావెలు చేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 255—00
5. కృష్ణారావు పేటలోని పూడి దాలయ్య వీధి గ్రావెలు చేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 400—00
6. పోలవరంలోని సంగిరెడ్డి రాజారావు వీధికి గ్రావెలు వేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 225—00
7. కృష్ణారావు పేటలోని బిళ్ల రామారావు వీధి గ్రావెలు వేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 310—00
8. పోలవరంలోని రజకుల వీధి గ్రావెలు వేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 380—00
9. పాతిన గూడెంలోని నానివారి వీధి గ్రావెలు వేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 235—00
10. కృష్ణారావు పేటలోని పబ్లిక్ నూతిని రిపేరు చేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 800—00
11. కమ్మర గూడెం హరిజనవాడ లోని నూతిని రిపేరు చేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 517—00
12. పోలవరంలోని గవర్న్మెంటు హాస్పిటలుకు ఎదురుగా ఉన్న పబ్లిక్ నూతిని రిపేరు చేయుటకు ఎస్టిమేటు మొత్తము రూ. 500—00
13. ఏబది గ్యాలన్లు పట్టే నైట్ సాయిల్ కార్టు 1 మరియు నైటు సాయిల్ బిన్నులు మూడు.

ధరావతు రూ. 40—00

(సం) బి. హెచ్. వి. సుబ్బరాజు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

లావోస్ రాజధానీ నగరంలో లూటీలు

: x :

పరిపాలనాధికారం స్వాధీనానికి పుమా నాయకత్వంలో 12 గురి రాక

వియంటియేన్, డిసెంబర్ 19 —

ఇటీవలి యుద్ధంతో శిథిలమైపోయిన లావోస్ రాజధాని వియెంటియేన్‌లో దోపిడులు ప్రారంభమైనాయనీ, అయితే రాజధానీ నగరం స్వాధీనం చేసుకొనడంకోసం కమ్యూనిస్టు అభిమాన, వ్యతిరేక శక్తులమధ్య తీవ్రపోరాటం నాలుగురోజులపాటు కొనసాగిన పిమ్మట నగరం నెమ్మదిగా మామూలు పరిస్థితికి వస్తున్నదనీ తెలుస్తున్నది.

కమ్యూనిస్టు వ్యతిరేకమైన ప్రిన్స్ బోన్ ప్రభుత్వం ప్రభుత్వ పరిపాలన బాధ్యతను స్వీకరించే నిమిత్తం వారం రోజులక్రితం 12 మంది సభ్యులున్న జట్టును పంపింది. ఈ జట్టులో ఆరుగురు మంత్రులున్నారు. ఈ ప్రతినిధివర్గానికి రక్షణమంత్రి జనరల్ పుమీ నోసవాన్ నాయకత్వం వహిస్తున్నారు

ఆరుగురు మంత్రులుగాక జనరల్ ఒవాన్ రతికోన్ నాయకత్వంలో ఆర్మీ పోలీస్‌వర్గానికి చెందిన ఆరుగురు సభ్యులుకూడా ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

కమ్యూనిస్టు ఉత్తర వియత్‌నామ్ సైనిక దళం ఒకటి మధ్య లావోస్‌లో సరిహద్దు దాటి శుక్రవారంనాడు నాంపెట్ పట్టణంపై జరిగిన ముట్టడిలో పాల్గొన్నదని జనరల్ ఒవాన్ రాయిటర్ విలేకరితో అన్నారు.

కమ్యూనిస్టు అభిమానం గల పథేట్ లావో విప్లవ సైనిక పటాలాలు రెండుకూడా ఈ ముట్టడిలో పాల్గొన్నవని ఆయన అన్నారు.

రష్యాకు హోమ్ ప్రభువు సూచన

తిరుగుబాటుదారులకు ఆయుధసహాయం విరమించాలని

లండన్, డిసెంబర్ 19:—

లావోస్‌లో న్యాయబద్ధమైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వారికి ఆయుధాల రవాణాను నిలిపివేయువలసిందని బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్ నేడురష్యాలో ఒక ప్రతిపాదన చేశారు.

ప్రభువుల సభలో లావోస్ పరిస్థితిపై ఒక ప్రకటనచేస్తూ, వియంటియేన్‌లో ఇప్పుడు యుద్ధం ముగిసినందున, సాధ్యమైనంత త్వరలో శాంతి భద్రతలను నెలకొల్పడమే కర్తవ్యమన్నారు.

లావోస్‌కు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం తిరిగి వెళ్లడంవల్ల అక్కడి పరిస్థితి చక్కబడగలదనే సూచన భారత ప్రధాని శ్రీ నెహ్రూ చేశారని, లావోషియన్ ప్రభుత్వం తిరుగుబాటుదారులు సహకరిస్తేనే యిది సాధ్యపడగలదని కూడా శ్రీ నెహ్రూ అన్నారనీ, అయితే లావోస్‌లో యిప్పుడు అధికారాన వున్న ప్రభుత్వం అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని ఆమోదించగలదో, లేదో తెలియదని హోమ్ ప్రభువు అన్నారు.

శ్రీ నెహ్రూ సూచనను తాను బ్రిటిష్ రాయబారికి అందజేశాననీ, రష్యా ఈ సూచనకు సమ్మతించిన పక్షంలో 1954 నాటి జెనీవా సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఆండ్రీ గ్రోమికోతో తాను సంప్రతించగలననీ ఆయన అన్నారు.

1954 లో జరిగిన జెనీవా సమావేశమే ఇండో చైనాలో యుద్ధ విరమణను సాధించింది.

లావోస్‌కు అమెరికా ఆర్థిక సైనిక సహాయం

వాషింగ్టన్, డిశంబరు 19:—

జనరల్ పుమీనోసవాన్, ప్రిన్స్‌బోన్‌మేల దళాలు వియంటియేన్‌ను స్వాధీనం చేసుకొనడంతో అమెరికా లావోస్ ఆర్థిక సహాయం, సైనిక సహాయం పునః ప్రారంభించడానికి నిర్ణయించుకొంది.

కంబోడియాకు పారిపోయిన ప్రధాని ప్రిన్స్ సౌవన్న పుమా కోరికపై ఈ సహాయం నవంబర్ 30 వ తేదీనుంచి నిలిపివేయబడింది అమెరికా నిర్ణయం సంగతి లావోషియన్ అధికారులకు నేడు తెలియజేయబడిందట కూడా.

కొలంబోలో రోమన్ కాథలిక్కుల ప్రదర్శనలు

కొలంబో, డిశంబరు 19:—

ప్రభుత్వ సహాయాన్ని పొందుతున్న పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనపరచుకొనడానికి వ్యతిరేకంగా రోమన్ కాథలిక్కులు ఇవాళ కొలంబోలో పెద్ద ప్రదర్శనలు ప్రారంభించారు. నినాదాలు వ్రాసివున్న అట్టలు పుచ్చుకొని, క్రైస్తవ గేయాలు పాడుకుంటూ స్త్రీ, పురుషులు వీధులలో పూరేగారు.

ఈ అట్టలలో చాలావాటిపైన పార్లమెంటు వ్యతిరేక నినాదాలు వ్రాసి వున్నవి.

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 20:—

మాగాణి పెసలు బస్తా		44.50—44 00
(మెట్ట) పెసలు		46—00
నల్ల పెసలు సీరాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 20.—

మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	134—62
సావరిన్	91—00
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

సింహళ పార్లమెంటు సభ్యులిద్దరిరాజీనామా

లంచాలు పుచ్చుకున్నారనే అభియోగంపై

కొలంబో, డిసెంబరు 19.—

సింహళ పార్లమెంటులో ప్రభుత్వ పక్షానికి చెందిన ఇద్దరు సభ్యులు లంచాలు పుచ్చుకున్నట్లు పార్లమెంటరీ లంచాలదర్యాప్తు సంఘం సూచించిన కారణంగా ఆ యిద్దరు తమ ప్రతినిధి సభాసభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు సభానాయకుడు శ్రీ సి. పి. డి. సిల్వా నిన్న ప్రకటించాడు.

శ్రీ ఎం. పి. డి. జోయిసా, శ్రీ డి. బి. మన్నెకలాయ్ అనే ఈ ఇద్దరూ కీర్తిశేషులైన బండారనాయకే ప్రభుత్వములో పార్లమెంటరీ కార్యదర్శులుగా పనిచేశారు.

లంచాల దర్యాప్తుసంఘం నివేదిక సభవారికి అందజేసిన మీదట శ్రీ డి. సిల్వా ఈ ప్రకటన చేశారు. మాజీమంత్రులైన శ్రీ సి. ఎ. ఎస్. మారికర్, శ్రీహెన్రీఅబేవిక్రెనె లపై నేరారోపణలు కూడా ధృవపడినట్లు ఈనివేదికతెలియచేస్తున్నది.

లంచాల దర్యాప్తు సంఘాన్ని మాజీ ప్రధాన మంత్రి శ్రీ బండార నాయకే తన మరణానికి కొద్ది వారాలకు పూర్వం ఏర్పాటు చేశారు.

శ్రీ డి. జోయిసా తన రాజీనామాను అందజేస్తూ, తనపై నజరిగిన ఆరోపణలు 'తప్పుడు' వని, గతఎన్నికలలో తనను ఓడించాలనే ఉద్దేశ్యంతో వీటి విచారణ జరిగిందనీ, గాద్గదికస్వరంతో అన్నారు.

తాను నిర్దోషిననీ, తనకు తెలిసినప్పటికీ తనపై జరిగిన అభియోగాల విషయమై వేరే ట్రిబ్యునలుకు అప్పీలు చేసుకునే హక్కు లేకపోవటం విచారకరమనీ, అయినప్పటికీ తాను ఈ తీర్పుకు బద్ధులవుతున్నామనీ, ఆయన అన్నారు.

కీవ్ పరిసరవ్యవసాయ క్షేత్రాలు

సోవియట్ ప్రధానికి విజ్ఞప్తి

మాస్కో, డిసెంబరు 18.—

కీవ్ ప్రాంతంలో నెలకొన్న వ్యవసాయ పరిస్థితులు బాగులేవని, ద్రవ్యాభావం వల్ల అప్పులు పుట్టక పోవడంవల్ల కృషి మందగించినదనీ, కనుక ప్రధాని కృశ్చేవ్ స్వయంగా కలగచేసుకొని పరిస్థితులను చక్కదిద్దాలని కోరుతూ, 'గ్రామీణ జీవితం' అనే సోవియట్ పత్రిక నిన్న ఒకవ్యాసం ప్రచురించింది.

వియంటియేన్‌లో ఇండియా దౌత్య సిబ్బంది

క్షేమంగా వున్నట్లు పండిట్ పంత్ ప్రకటన

(మన విలేఖరి)

ఢిల్లీ, డిసెంబరు 20 :—

వియంటియేన్‌లో ఇండియా రాయబార కార్యాలయ సిబ్బంది క్షేమంగా ఉన్నారనీ, ఈ సిబ్బందిలో కొందరి భార్యా బిడ్డలు బాంకాక్‌కు రాగలిగారనీ, దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ పంత్ ఇవాళ లోక్‌సభలో తెలియచేశారు.

వారికి అవసరమయిన సహాయాన్నంతా చేయడానికి బాంకాక్‌లోని ఇండియా రాయబారకార్యాలయానికి అధికార మివ్వబడిందని కూడా ఆయన అన్నారు.

స్త్రీలు, పిల్లలు, కొంతమంది డిసెంబరు 17 వ బాంకాక్‌నుండి ఢిల్లీకి విమానంలో వచ్చారని కూడా శ్రీ పంత్ తెలియజేశారు.

వియంటియేన్‌లో పోరాటం మందగించినట్లు తిరుగుబాటు సైనికుల పెత్తనం ఏర్పడినట్లు కనుపిస్తున్నదని విదేశాంగశాఖకు వచ్చిన సమాచారం తెలియచేస్తున్నది.

బర్మాకు 400 మందితో చైనీస్ సద్భావ ప్రతినిధివర్గం

ప్రధాని చౌ ఎన్-లై నాయకత్వాన వచ్చేమాసంలో పోనున్నదట

పెకింగ్, డిశంబరు 19.—

నాలుగు వందలమంది సభ్యులుగల చైనీస్ "సద్భావ ప్రతినిధి వర్గం" ప్రధాని చౌఎన్—లై నాయకత్వాన వచ్చేమాసంలోబర్మాకు పోనున్నట్లు పెకింగ్ రేడియో ఇవాళ ప్రకటించింది. విదేశాంగ మంత్రి చెన్ యీ, ఉపప్రధాని లోజూయిచింగ్, చైనా సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

రంగూన్‌లో వుండగా ఈ ప్రతినిధివర్గం వారు బర్మా యూనియన్ 13 వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారని కూడా ఈ రేడియో తెలియజేసింది.

ఇటీవల పెకింగులో జరిగిన చైనా—బర్మా సరిహద్దు సంధి ధృవీకరణ పత్రాలను అప్పుడు వీరు పరస్పరం అందజేసుకుంటారు కూడా.

ఈ ప్రతినిధివర్గంలో కళాకారులు, క్రీడాకారులు కూడా వున్నారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్ తూర్పుగోదావరి జిల్లా కడియం గ్రామంలో లిఫ్టు యిరిగేషన్ కో ఆపరేటివ్ సొసైటీను సందర్శించిన చిత్రం

హైద్రాబాద్‌లో "బహుజనట్రస్టు" వారు 13న హాస్యనటచక్రవర్తి శ్రీ రేలంగి వెంకట్రామయ్యకు సన్మానం చేసినప్పుడు శ్రీ రేలంగి సమాధానమిస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ గౌతు లచ్చన్న ప్రభృతులు ఉన్నారు.

ఇన్స్యూర్ కవరు బట్వాడా వ్యవహారం

పోస్టుమన్ సస్పెన్షన్

(మన విలేఖరి)

యలమంచిలి, డిశంబరు 19:—

యలమంచిలి పోస్టాఫీసునకు రు. 1500లు విలువగల ఇన్సూరు కవరు "కె. గంగరాజు, కొత్తపేట యలమంచిలి" అను చిరునామాకు మదరాసునుండి వచ్చినట్లు ఆ కవరు ఆ గ్రామంలో కొత్తపేటలో కాపురముండే శ్రీ కుంచం గంగరాజు అను చిరునామాదారుడు కాదని చెప్పబడే వారికి పోస్టాఫీసులో అందుకు సంబంధించిన గుమాస్తా డెలివరి చేసినట్లు బట్వాడాచేసే శ్రీ అప్పలనాయుడు తిరుగు రశీదుపై సాక్షి సంతకం చేసినట్లు తెలియజేయబడింది.

ఆతర్వాతకొత్తపేటలో నివసించే శ్రీకొడమంచిలి గంగరాజు అనువారు తమకు యిన్సూరు కవరు రావలసియున్నదని పోస్టల్ డిపార్టుమెంటుకు ఫిర్యాదు చేయగా విశాఖ పోస్టలు సూపరింటెండెంటువచ్చిదర్యాప్తుచేశారు. శ్రీ కుంచం గంగరాజుల కేమరిఒకరికి బట్వాడాకాబడినదని చెప్పే యిన్సూరు కవరులో రు. 1500 లు ఉండుటకు బదులుగా రు. 500 లు మాత్రమే ఉన్నవని వారు చెప్పినట్లు, ఈ విషయం పోస్టలు సూపరింటెంటు పోలీసువారికి రిపోర్టు చేసినట్లు తెలియజేయబడింది

పోస్టుమన్ కె. అప్పలనాయుడును డిపార్టుమెంటువారు సస్పెండు చేశారు. పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మునిసిపల్ కమీషనర్ బదిలీ

నంద్యాల, డిసెంబరు 17:—

నంద్యాల మునిసిపల్ కమీషనరుగావున్న శ్రీ కోటిలింగంగారు కాకినాడ బదిలీఅయిన సందర్భమున వారి గౌరవార్థంమునిసిపల్ ఆఫీసులో విందును ఇటీవలఏర్పాటుచేశారు. కాస్మాపాలిటన్ క్లబ్బు వారు ఒక విందు ఏర్పాటు చేశారు... నంద్యాల మునిసిపల్ చైర్మెన్‌గారు శ్రీ ఆత్మకూరు నాగభూషణం శెట్టిగారు ఆల్పాహారవిందు ఏర్పాటు చేసినారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు తృతీయ ప్రణాళికలో రు.63 కోట్లు

: x :

కేటాయించినట్లు రాష్ట్ర ప్లానింగ్‌మంత్రి ప్రకటన

(మన విలేఖరి) నల్గొండ, డిసెంబర్ 20:—

గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందించటానికి రాష్ట్ర తృతీయ ప్రణాళికలో రు 63 కోట్లు కేటాయించబడినవని ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో 2,225 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఈయబడినదనీ, వీటిలో 500 గ్రామాలు తెలంగాణాలో ఉన్నవని ఆయన నల్గొండ జిల్లా ఆత్మకూరు ప్రీ ఎక్స్‌టెన్షన్ బ్లాకుకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ఈ బ్లాకు ఒకసంవత్సరం తరువాత మొదటి దశ బ్లాకు అవుతుందనీ, అప్పుడు సమాజాభివృద్ధి నిధినుంచి రు. 12 లక్షలు, ఇతర అభివృద్ధి శాఖలనుండిరు. 8 లక్షలు ఈ బ్లాకుకు ఖర్చుపెట్టటం జరుగుతుందని మంత్రి చెప్పారు. గ్రామ పంచాయతీలు కూడ రు. 20 లక్షలు సేకరించాలనీ, అవిధంగా మొత్తం రు. 40లక్షల రూపాయలు బ్లాకు ప్రాంతంలో వెచ్చిస్తే గ్రామాలన్నీ చాలా అభివృద్ధి చెందగలవనీ శ్రీ రంగారెడ్డి వివరించారు.

బ్లాకు ప్రారంభోత్సవ సూచకంగా ఆయన జ్యోతిని వెలిగించారు. ప్రీ ఎక్స్‌టెన్షన్ దశలో కూడ ప్రజలు దానిపట్ల శ్రద్ధాసక్తులు చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు

అధ్యక్షుడు శ్రీ జి.ఎస్. రెడ్డి మాట్లాడుతూ ప్రతిగ్రామం ఉత్పత్తి ప్రణాళికను రూపొందించుకోవాలనీ, అలా తమ బ్లాకుకు కూడ పూర్తి ఉత్పత్తి ప్రణాళికను తయారు చేసికోవాలని చెప్పారు.

పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ టి. వి. సీతారామారావు మంత్రికి స్వాగతం చెప్పారు. జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయుత్‌ఖాన్ బహుమతులు పంచిపెట్టారు. శ్రీ ఉప్పల మల్సూర్ (ఎం. ఎల్. ఎ.), జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సి. తిరుమలరావు, కుమారి కమల కూడ ప్రసంగించారు.

ఆత్మకూరు ప్రీ ఎక్స్‌టెన్షన్ బ్లాకులో 61 గ్రామాలున్నవి. 70 వేల జనాభాతో 39 గ్రామ పంచాయితులున్నవి. నల్గొండ జిల్లాను ప్రభుత్వం 19 బ్లాకులుగా విభజించింది. ఆత్మకూరు బ్లాకు ప్రభుత్వం మంజూరు చేసిన 14 వ బ్లాకు.

పంచాయతీ రాజ్ పరిశీలక బృందం

నల్లగొండ జిల్లాలో పర్యటన

నల్గొండ, డిసెంబర్ 18 :—

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ పంచాయితీ రాజ్ పరిశీలక బృందం శ్రీ రఘువీర్ సహాయ్ నాయకత్వాన పెద్దవూర పంచాయితీ సమితిని సందర్శించారు. జిల్లా పరిషత్తు, సమితి ఇష్టాగోష్ఠి సమావేశానికి హాజరైనారు. చర్చలు జరిపారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ జి ఎస్. రెడ్డి స్వాగతం చెప్పారు. నారాయణపురం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలన్నారు.

శ్రీ సి. వెంకటరెడ్డి పరిషత్తులకు ఇంకా ఎక్కువగా పరిపాల నాధికారాలు అవసరమన్నారు.

పరిశీలక బృందం తరపున శ్రీ కులకర్ణి వందన సమర్పణ చేశారు.

జాయింట్ డెవలప్‌మెంట్ కమీషనర్ శ్రీ కె బి లాల్ ఈ బృందం వెంట ఉన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఖాన్ స్వాగతమిచ్చారు

పురపాలక సంఘాలకు హెచ్చు అధికారాలు

పట్టణవాసులకు పంచాయతీ రాజ్యం

హైదరాబాద్, డిశంబరు 19.—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ వి. బి. రాజు ఒక ప్రకటన చేస్తూ మ్యునిసిపల్ కార్పొరేషన్లకు, జిల్లాపరిషత్తుల కిచ్చిన హక్కులు అధికారాలు యివ్వాలని, పట్టణ వాసులు పంచాయితీరాజ్ పరిపాలనలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పట్టణాలలో ప్రజాస్వామిక వికేంద్రీకరణకు ప్రయత్నాలు యింతవరకు కొనసాగలేదని, కాగా యిందు కిపుడు ప్రయత్నించాలని ఆయన అన్నారు.

సముద్ర తరంగాలతో నడిచే టర్బయిన్లు

మాస్కో, డిశంబరు 19.—

సముద్ర తరంగాలతో నడిచే 75 మీటర్ల టర్బయిన్ యిప్పుడు సోవియట్ దేశంలో తయారుఅవుతున్నది.

ఈ టర్బయిన్ స్థాపింపబడనున్న తరంగి విద్యుత్ కేంద్రం కాస్పియన్ సముద్రం పశ్చిమ తీరంలో డెర్బెంట్‌వద్ద నిర్మింప బడుతుంది.

కాస్పియన్ సముద్రంలో తరంగాలు 13—14 మీటర్ల యెత్తున సెకెండుకు 12 మీటర్ల వేగంతో వస్తాయి. కాస్పియన్ సముద్ర తరంగాలయొక్క యీవిశిష్ట లక్షణం విద్యుచ్ఛక్తి ఉత్పత్తికోసం వినియోగించుకొనబడుతుంది.

డెర్బెంట్ మండలంలో సముద్ర తరంగాలు తీవ్రంగా ఉన్నంతకాలం, అనగా సంవత్సరంలో 240 రోజులు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతూ ఉంటుంది.

సమితి అధ్యక్షునికి సన్మానం

(మన విలేఖరి)

తాడికొండ, డిసెంబరు 17:—

తాడికొండసమితి అధ్యక్షులు, శ్రీ గోగినేని కనకయ్యగారికి పడేపురంలో సన్మానం ఇటీవల జరిగింది.

సభకు శ్రీతుమ్మల సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ నంబూరి వెంకట కృష్ణయ్య, ఆహ్వానితులకు, సమితి అధ్యక్షులకు స్వాగతమిచ్చి, హరిజనుల వసతి గృహాలను, ప్రాథమిక పాఠశాల, శాశ్వత భవనాన్ని, ఏర్పాటు చేయువని కోరారు

శ్రీ యల్.యం.హల్, వందన సమర్పణ చేశారు.

తగ్గింపు రేట్లు! చక్కని భోజన ఏర్పాట్లు!! 12 సం॥ల అనుభవము!!!

శ్రీ జై భారత్ యాత్రా సర్వీస్‌వారి

సంపూర్ణ దక్షిణదేశ యాత్ర

30—1—61 రాజమండ్రినుండి ప్రయాణం

3 వ తరగతి టిక్కట్టు 2 పూటలు భోజనముతో రు 170 లు

మహాశివరాత్రికి బ్రహ్మోత్సవములలో పాల్గొనునట్లు రామేశ్వరం, భూకైలాసక్షేత్ర మనబడు గోకర్ణము, శిఖరదర్శనమువనే జన్మరాహిత్యమగు శ్రీశైలము, తిరుపతి, శ్రీరంగం, కన్యాకుమారి, మధుర, పళని, హంపి, బెంగుళూరు, మైసూరు వగైరా 40 క్షేత్రముల యాత్ర. టిక్కట్లు చాలావరకు పూర్తికావచ్చినందున త్వరపడి టి 1 కి రు 30/—లు ఎడ్వాన్సుచేసి మీ సీట్లు రిజర్వు చేసుకొనుడు.

ఆర్గనైజరు: దుప్పూరి సూర్యనారాయణ, దిగుమర్తివారి వీధి, కాకినాడ.

సగర్వంగా పొందదగినది!

murphy 0374

6 వాల్వు, 9 వసులు• ఆల్‌వేవ్, 4 బ్యాండ్• పియానో—కీ స్విచ్, ఏసి లేదా ఏసి/డిసి (రెండు మోడల్సు) రు 435.00 •



murphy

ఇంటికి ఆనందం గూర్చును

• స్థానిక పన్నులు అదనం

కృతజ్ఞత

7—12—60 తేదీన చి. బి. ఎన్. సంపత్ కుమార్‌కు చి. ల. సౌ. కృష్ణవేణమ్మకు ఇచ్చి జరిపిన వివాహం సందర్భమున తమ అభినందనలు శుభాకాంక్షలు, పంపిన మా మిత్రులకు, బంధువులకు, ఖాతాదారులకు హృదయపూర్వకమైన కృతజ్ఞతాభివందనములర్పించుచు, వారికందరికి వ్యక్తిగతంగా జవాబు వ్రాయుటకు సాధ్యపడనందున ఇదే మా కృతజ్ఞతగా స్వీకరించవలసిందని కోరుతున్నాము.

బి. వి. అశ్వత్థయ్య అండ్ బ్రదర్సు. (రిజిస్టర్డు)
పెర్‌ఫ్యూమర్సు.
నగరత్ పేట, బెంగుళూరు 2.

'ఆస్ప్రో' ఘనమైన పోటీలో

పాల్గొనుటకు గడువు 10 రోజులు మాత్రమే ఉంది

1వ. బహుమానము : ఝంకర్ ఆల్-వేవ్ ట్రాన్సిస్టర్ రేడియో (విలువ రు. 575)
2వ. బహుమానము : నార్టన్ మోడల్ హిండ్ సైకిల్ (విలువ రు. 275)
3వ. బహుమానము : టిస్సోట్ చేతి గడియారము (విలువ రు. 250)
4వ. బహుమానము : 2 ఓరియంట్ ఆల్-పర్పస్ 16" పంకాలు
ఇంకా 20 పార్కర్ బాల్ పాయింట్ పెన్నులు మెరిట్ బహుమతులు. (ఒక్కొక్కదాని విలువ రు. 30)

ఎలా గెలవాలి

1. 15 మాటలకు ఎక్కువ కాకుండా వ్రాసి యీ క్రింది వాక్యమును పూర్తి చేయండి:
"నేను 'ఆస్ప్రో' ఎందుకు ఎంచుకొంటాను అంటే"...
....
....
....
....
....
2. ఈ క్రింద యివ్వబడిన 'ఆస్ప్రో' ఏడు ఉపయోగములను వాటి ప్రాముఖ్యత వరుసలో నెంబర్లు వేయండి:
...'ఆస్ప్రో' తల నొప్పిని త్వరగా పోగొట్టును
...'ఆస్ప్రో' జ్వరముగా ఉన్నట్లు ఉండుటను తగ్గించును
...'ఆస్ప్రో' గొంతుక నొప్పిని త్వరితముగా పోగొట్టును
...'ఆస్ప్రో' ఆడవారికి బహిష్టు రోజులలో శమనము కలిగించును
...'ఆస్ప్రో' పంటి నొప్పిని పోగొట్టును
...'ఆస్ప్రో' నొప్పులను నివారించును
...'ఆస్ప్రో' రొంపను మరియు ఫ్లూ లక్షణములను పోగొట్టును
3. ప్రతి ఎంట్రీతోను 2 కార్ 'ఆస్ప్రో' సెల్లోఫేన్ ప్రిపనలు, లేక 7 ఎంట్రీలతో ఒక 'ఆస్ప్రో' 20 బిళ్లలుండే కార్టన్ పంపండి
4. ఇందులో పాల్గొను వారు ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చు. ప్రతీదానికి సెల్లోఫేన్ ప్రిపనలు లేక కార్టనును పైన చెప్పిన విధముగా జతచేర్చి పంపవచ్చును. కాని ఏ వ్యక్తికైనా ఒక బహుమానము మాత్రమే ఇవ్వబడుతుంది.
5. నికొలాస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్ మరియు గ్రాంట్ ఎడ్వర్టయిజింగ్ ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీల ఉద్యోగులుగాని లేక వారి కుటుంబములోని వారుగాని యీ పోటీలో పాల్గొనకూడదు.
6. ఈ పోటీ 14 వ. నవంబరు నాడు ప్రారంభమై 31 వ. డిసెంబరు 1960 అర్ధ రాత్రి ముగుస్తుంది. 31 వ. డిసెంబరు 1960 అర్ధ రాత్రి తరువాత పోస్టు ముద్ర పడిన ఎంట్రీలు అంగీకరించబడవు
7. 'ఆస్ప్రో' ను తయారుచేయు వారు నియమించిన కమిటీ యీ ఎంట్రీలను పరీక్షిస్తారు. ఈ కమిటీ వారిదే తుది నిర్ణయము మరియు యీ పోటీని గురించి ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.
8. బహుమతి పొందిన వారి పేర్లు యీ పేపరులో మరియు యితర పేపర్లలో 15 వ. జనవరి 1961 తరువాత ప్రకటించబడతాయి.
9. మీ ఎంట్రీలను నికొలాస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 1656 బొంబాయి ఎడ్రసుకు పంపండి.

పేరు..............................
ఎడ్రసు..............................
....



ఈ నమూనా ఎంట్రీ ఫారమ్‌గా వాడండి. ఎక్కువ ఫారాలు మీ కింతకు అవసరమైతే లేక తెల్ల కాగితము మీద పెకిసులు 1 మరియు 2 పూర్తిచేయండి. మీ పేరు ఎడ్రసు కూడా వ్రాయండి.

'ఆస్ప్రో' సేవించండి
మరల నిజముగా స్వస్థత పొందండి

నికొలాస్‌వారి తయారు

ఆంధ్రదేశమునకు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: ప్యారీ & కంపెనీ, లిమిటెడ్

A-6-105-TEL.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR.

ఉపయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

808406

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులు ఏజంట్లున్న ప్రదేశాలలో	రు. న	పోస్టు ద్వారా రు. న
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

చౌక ధరలకు సద్గ్రంథాలు

లండన్, డిసెంబరు 20:— వైజ్ఞానిక, సాంకేతిక విషయాలపై బ్రిటిష్ ప్రభుత్వం సహాయంతో ప్రచురించబడిన విలువైన గ్రంథాలను తక్కువ ధరలకు భారతదేశానికి సప్లయి చెయ్యటానికి ఎనమండుగురు గ్రంథ ప్రకాశకులు ఒక కంపెనీ ఏర్పాటుచేసుకొన్నారు. తొలిదఫాగా 28 పుస్తకాలు త్వరలోనే రవాణాచేస్తున్నారు. 70 షిల్లింగుల పుస్తకం 30 షిల్లింగులకు. 30 షిల్లింగుల ఖరీదుది 12 షిల్లింగులకు లభ్యంచేస్తారు.

సంపుటి: 25 సంచిక: 352 ★ విజయవాడ 22-12-1960 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

సరిహద్దులపై చిక్కులను ఎదుర్కొనడానికి సంఘటితం కావాలి

రాజ్యసభలో విదేశాంగ విధానంపై చర్చకు సమాధానమిస్తూ ప్రజలకు ప్రధాని నెహ్రూ ఉద్బోధ

సరిహద్దు సంఘటనలపై భారత కమ్యూనిస్టులు ప్రజలను తప్పుదారిపట్టించజూస్తున్నారని విమర్శ

ప్రభుత్వ విధానానికి సభవారి ఏకగ్రీవామోదం

ఢిల్లీ, డిసెంబర్ 21:— సరిహద్దులలోని సమస్యల మూలంగా దేశాన్ని ఎదుర్కొనగల చిక్కులను ఎదుర్కొనటానికి దేశప్రజలలో సంఘటితత్వం, దృఢనిశ్చయం అత్యావశ్యకమని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో విదేశాంగవిధానంపై చర్చకు సమాధానమిస్తూ ఉద్బోధించారు.

శ్రీ నెహ్రూ ప్రసంగానంతరం ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో భారత కమ్యూనిస్టుపార్టీని, దాని నాయకులను నిశితంగా విమర్శించారు. భారతదేశపు ఉత్తర సరిహద్దులలోని సంఘటనలపై భారతప్రజలను అపమార్గం పట్టించి గందరగోళంచేయాలని వీరు పనికట్టుకొని ప్రయత్నిస్తున్నారనికూడ ప్రధానమంత్రి విమర్శించారు.

చైనా — ఇండియాల అధికార బృందాల సంయుక్త నివేదిక విషయం ప్రస్తావించి దానిని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి ముందు ఏమి చేయవలెనో నిర్ణయించవలసి ఉన్నదని శ్రీ నెహ్రూ తెలియచేశారు.

"ఈ విషయంలో తొందరపడాలని నేను అనుకోవటంలేదు. ఇది త్వరపడిగానీ, లేక అజాగ్రత్తగా గానీ ఏ చర్యతీసికొనవీలులేని తీవ్ర విషయం" అని ఆయన అన్నారు.

వాస్తవానికి రెండు నివేదికలు ఉన్నవనీ, భారత ప్రభుత్వ అధికారబృందం చైనా అధికారబృందం సరిహద్దు సమస్యపై విడివిడిగా రెండు నివేదికలు తయారు చేసినారనీ, వీటి రెంటికీ పోలికే లేదనీ శ్రీ నెహ్రూ తెలియచేశారు.

చైనా మూకలు చూస్తూండగనే సర్వం పుచ్చుకుని పోయి, భారతదేశాన్ని ఆక్రమిస్తామని డాక్టర్ రఘువీర్ ప్రకటించిన భయసందేహాలను ప్రస్తావించి, భారతదేశం యిలాంటివాటిని ఆమోదించరాదని దృఢనిశ్చయంతో ఉండటం, అలావుంచి, సైనికదృష్ట్యా చూచినా, చైనావారు ఈ పని చేయజాలరని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

"తన 50 లేక 60 కోట్ల ప్రజలతో ఈ పని చేయటం చైనాకు చాలా కష్టమయిన విషయం. ఒక్కటి మాత్రం స్పష్టం. మన భేదాలు పెద్దవి అయినా, చిన్నవి అయినా, ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు. మన భూభాగాన్ని వదిలి యివ్వటం జరుగదు. భారతప్రజలలో నాకు విశ్వాస మున్నది. మన సైన్యంమీద విమానదళాలు మొదలైన వాటి శక్తిమీద నాకు అంతకంటె అధికమయిన విశ్వాస మున్నది. అలాంటి పరిస్థితి ఏదైనావస్తే, మన సైన్యాలు ఎదుర్కొని ఆ పరిస్థితిని మనకే ప్రయోజనకరంగా పరిణమింప చేయగలవని నా నమ్మకం" అని ప్రధాని వక్కాణించారు.

కమ్యూనిస్టుల ప్రచారంపై విమర్శ

సరిహద్దు ప్రాంతాలలో జరిగిన సంఘటనలు సామ్రాజ్యవాదుల కుట్రల ఫలితమని దేశంలో కొందరు చేస్తున్న ప్రచారాన్ని ప్రస్తావించి, భారత భూభాగంపై ఒకవిదేశం ప్రత్యక్షంగాదురాక్రమణ జరిపిఉండగా, సామ్రాజ్యవాదుల కుట్రలకు దీనికి సంబంధం కలదని వాదించడం అత్యాశ్చర్యకరంగా ఉందని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఇండియా—చైనా దేశాలమధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొని ఉండడం సామ్రాజ్యవాదులకు అనుకూలమని, అందుచేతనే ఉభయదేశాల మధ్య సంక్షోభాన్ని రేకెత్తించడానికి సామ్రాజ్యవాదులు రెచ్చగొట్టుతున్నారని కమ్యూనిస్టులు చెపుతున్న మాటలను ప్రస్తావించి శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

"చైనా, ఇండియాల మధ్య ఉద్రిక్తపరిస్థితి నెలకొని ఉండటం కొందరకు లాభకరమో కాదో నాకు తెలియదు. ఈ విషయం తెలుసుకోవడం నాకు అవసరం. కాని ప్రత్యక్ష సంఘటనలను మనం తప్పక జ్ఞాపకం పెట్టుకోవలసి ఉంటుంది. భారత భూభాగాన్ని చైనాసేనలు ప్రత్యక్షంగా ఆక్రమించుకొన్న విషయం మనంవిస్మరించరాదు ఈ సంఘటన మనవల్ల జరుగలేదు. మనం బాధ్యులం కాదుకూడా. మన బాధ్యత లేకుండానే సరిహద్దు ప్రాంతాలలో ఏవో కొన్ని మార్పులు జరిగాయి"

"సరిహద్దు ప్రాంతాలలో అక్కడక్కడ దారితప్పి కొన్ని మార్పులు జరిగినమాట నిజమే. కాని ఇక్కడ మనం మాట్లాడేది చిన్నప్రాంతాల గురించి కాదు. భారతదేశానికి చెందిన ఒక పెద్ద భూభాగం గురించి మనం మాట్లాడుతున్నాము"

సరిహద్దు సంఘటనలు: మన వైఖరి

"సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనలపట్ల మనవైఖరి ఏమిటి ? మనం ఈ సంఘటనలను ఎలా ఎదుర్కోవాలి ? కొందరు ఆవేశంతో ఏమీ తెలియకుండా ప్రవర్తిస్తారు. మరికొందరు మన సైన్యాలను ఎందుకు ఉపయోగించరాదని ప్రశ్నిస్తారు."

"దేశం ఎన్నడూ ఎదుర్కొనని ఒక బ్రహ్మాండమైన సమస్యను నేడు ఎదుర్కొంటూ ఉంది. ఆవేశకావేశాలకు లోనయి మన శక్తియుక్తులను వృథాపరచరాదు. మన బలాన్ని పుంజుకోవటానికి మరింత పటిష్టం కావడానికి సర్వవిధాలా ప్రయత్నిస్తున్నాము. కాని దృఢనిశ్చయం, ఖచ్చితమైన వైఖరి, ప్రజలందరిలోను ఐకమత్యం ఇవి నేడు చాల అవసరం"

చైనాలో ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు, పరిణామాలు మనకు సమ్మతమయినా కాకి...

(మిగతా 4 వ పేజీలో)

పూర్వస్మృతులు

తిరుపతి, డిసెంబరు 21:— ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. పళ్లంరాజు 18 న కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పూర్వసంఘటనలను కొంత జ్ఞాపకం చేశారు: "సర్దార్ పటేల్ కాంగ్రెసు వ్యవహారాలను చక్కగా చూసుకునేవారు. ప్రతిరాష్ట్రంలోని కార్యకర్తలనుగూర్చి వివరాలను చక్కగా తెలుసుకునేవారు. ఒకప్పుడు ప్రకాశం పంతులుగారు కాంగ్రెసును విడిచివెళ్లారు. ఆసమయంలో నేను వెళ్లి వారివద్ద 'ప్రకాశంగారూ, ఈ సమయంలో సర్దార్ పటేల్‌వుంటే ఆంధ్రకాంగ్రెసులో త్వరగా ఐక్యత కుదిరేది' అన్నాను.' వెంటనే ప్రకాశం పంతులుగారు 'ఆయనే వుంటే నేను కాంగ్రెసును వదలిపెట్టి పోను' అన్నారు.

"ఇండియా-సింహళ సమస్యలేవీ చర్చించబోను"

తన పర్యటన సందర్భాన బెంగుళూరులో సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో స్పష్టీకరణ

బెంగుళూరు, డిసెంబరు 21:— సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకె రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ను ఈ మధ్యాహ్నం కలుసుకుని పదినిమిషాలసేపు గడిపివచ్చారు. అనంతరం పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశం కేవలం మర్యాదకోసం జరిగినట్టిదనీ రాష్ట్రపతి ఇక్కడ వున్నారు కనుక తానుకలుసుకున్నాననీ ఆమె తెలియజేశారు.

అనంతరం పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, ఇండియా, సింహళాల మధ్యగల సమస్యలను గురించి, ముఖ్యంగా సింహళ భారతీయుల సమస్యను గురించి తన ప్రస్తుతపర్యటన సందర్భాన ఇండియా ప్రధానమంత్రితో చర్చించబోనని ఆమె తెలియజేశారు.

"వివరంగా చర్చలు జరపడానికి మేము త్వరలో ఒక తేదీని నిర్ణయించుకోవచ్చు. నిరుద్యోగ సమస్యను మా దేశంలో మేము ఎదుర్కొనవలసి వస్తున్నది, అందువల్ల ఈ సమస్యా పరిష్కారం జరగాలని మేము కోరుతున్నాం" అని శ్రీమతి బండారనాయకె తెలియజేశారు.

ఇక్కడి బెంగుళూరు ప్రసాదం ఆవరణలోని రాయల్ కాటేజీలో బసచేసి వున్న రాష్ట్రపతిని చూడడానికి సింహళ ప్రధాని వెళ్లినప్పుడు ఆమె వెంటమైసూరు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బి. డి. జట్టి కూడా వున్నారు.

కాంగోనుంచి సింహళ సైన్యాలను ఉపసంహరించుకునే విషయమై తన ప్రభుత్వం పునరాలోచన జరుపుతున్నదని కూడా శ్రీమతి బండారనాయకె పత్రికావిలేకరులకు తెలియజేశారు. "అయితే భద్రతా సంఘం పైన జరిగే సంభాషణల పైన అంతా ఆధారపడి వుంటుంది. మా నిర్ణయాన్ని పునరాలోచించుకోవలసిందని సమితి సెక్రెటరి జనరల్ కోరారు. ఈ విషయమై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నవి. మిత్రరాజ్య సమితిలో జరుగుతున్న చర్చల ఫలితాలపై మేము ఎదురు చూస్తున్నాం"

ఒక నిర్ణయానికి వచ్చినప్పటికీ తన దేశం సైన్యాల ఉపసంహరణ ఇంకా జరగలేదనీ, అవి ఇంకా అక్కడే వున్నవనీ ఆమె అన్నారు.

రాబోయే మార్చిలో జరుగనున్న కామన్వెల్త్ ప్రధాని మంత్రుల సమావేశానికి తాను హాజరు కావచ్చునని కూడా ఆమె సూచించారు.

కాఫీ, తేయాకు తోటలను మీ ప్రభుత్వం జాతీయం చేయాలనుకుంటున్నదా అని అడుగగా "అటువంటి జాతీయకరణ ఏమీ జరుగదని మా ప్రభుత్వ ప్రకటనలో వున్నది" అని ఆమె సమాధానం చెప్పారు.

వచ్చే జనవరినుంచీ తన దేశంలో సింహళ భాష అధికారభాష అవుతుందని ఆమె తెలియజేశారు.

పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమాన్ని గురించి అడుగగా, "కేథలిక్కులు కొద్దిగా ఆందోళన ప్రారంభించారు" "ప్రతి ప్రభుత్వానికీ ఇటువంటి ఉద్యమాలు ఊహించదగ్గవే" అని ఆమె అన్నారు.

ప్రభుత్వం స్వాధీన పరచుకున్నంత మాత్రాన తమ స్థితి మారబోదని పాఠశాలాధికారులకు ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ, అయినప్పటికీ వారు ఈ హామీని విశ్వసించినట్లు కనుపించదని శ్రీమతి బండారనాయకె తెలియజేశారు. మేము మాపని కొనసాగిస్తున్నప్పుడు వారు నిజం గ్రహిస్తారని కూడా ఆమె అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా శ్రీ యస్. వి. రాజగోపాల్ నియమింపబడ్డారు.

బాబూజీ



మంత్రిగారి పర్సనల్ అసిస్టెంటును కలుసుకొని మంచి కాలేజీ సీటు, డైరీ సంపాదించాలి!

నేతాజీ సుభాస్‌చంద్రబోస్ కుమార్తె అనీతాబోస్ గత ఆదివారంనాడు ఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలుసుకున్నప్పటి చిత్రం

బట్టల ధరల తగ్గింపు

జనవరి 1 వ తేదీనుంచి అమలులోకి రాగలదని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 21:— ముతకరకం, మధ్యరకం వస్త్రాల ధరలలో నూటికి అయిదు వంతులు, మేలురకం వస్త్రాలధరలలో మూడువంతులుతగ్గించడానికి వస్త్రపరిశ్రమ యజమానులు అంగీకరించారని వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి లోక్‌సభలో నేడు ప్రకటించారు.

ఎక్కువగా వాడకంలో ఉండి, ముతకరకం, మధ్యరకాలకు చెందిన వస్త్రాల ధరలను నూటికి ఎనిమిది వంతులు తగ్గించబడగలవని ఆయన అన్నారు. మిల్లు వస్త్రాల ఉత్పత్తిలో ఈతరగతి వస్త్రాల ఉత్పత్తి నూటికి 25 వంతులవరకు ఉన్నందున, వస్త్రాల ధరల తగ్గింపువల్ల ప్రజలకు చాల ప్రయోజనం చేకూరగలదని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటించారు.

మిల్లులలో ప్రస్తుతం నిల్వవున్న వస్త్రాలన్నీ ఇకముందు నిర్ణయించిన కొత్తరేట్లకే అమ్మడం జరుగుతుందని ఆయన వెల్లడి చేశారు.

వస్త్ర పరిశ్రమ ప్రతినిధులతో ఇటీవల తాను జరిపిన సంభాషణల ఫలితంగా వస్త్రాల ధరలు తగ్గించడానికి అంగీకరించబడిందని ఆయన అన్నారు.

మూడవ షిఫ్టులో కూడా మిల్లులలో పని సాగించడం ద్వారా వస్త్రాల ఉత్పత్తిని నూటికి పదివంతులవరకు పెంచడం జరుగుతుం దన్నారు.

కమీషన్ రేట్లు

మిల్లు వస్త్రాలను పంపిణీచేసే టోకు వర్తకులకు యిచ్చే కమీషన్‌రేటును 15 వంతులనుండి 18 వంతులవరకు పెంచడానికి అంగీకరించారని వాణిజ్యమంత్రి పేర్కొన్నారు. కమీషన్‌రేట్లను పెంచినందువల్ల మిల్లులలో నిల్వ వున్న వస్త్రాలు త్వరలో అమ్మడం కాగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. ప్రస్తుతం దేశమంతటా మిల్లులలో సుమారు అయిదు లక్షలబేళ్ళ వస్త్రాలు నిల్వ ఉన్నాయి.

1959 ఆగస్టు నాటి ధరల పరిమితికి వస్త్రాల ధరలను తగ్గించలేకపోవడానికి రెండు కారణాలను శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి వివరించారు. దేశంలో పత్తి ఉత్పత్తి ధర పెరిగినందని, దినితోపాటు కార్మికుల జీతాలు పెరిగినవని వస్త్రాలధరలను మరింత తగ్గించలేకపోవడానికి కారణాలు అని ఆయన అన్నారు.

మార్కెట్‌లోకి ఈ ఏడు పత్తి వస్తుండగనే, మిల్లులలో మూడవషిఫ్టు ప్రారంభించడంతో వస్త్రాల ధరలు మరింత తగ్గిపోయే అవకాశం కలదని ఆశిస్తున్నానని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు.

వస్త్రాల ధరలపై టారిఫ్‌కమీషన్ నివేదికను ఎప్పుడు సమర్పించాలో ప్రభుత్వం నిర్ణయించ లేదన్నారు.

మూడు నెలల క్రిందట వస్త్రాల ధరలపై పార్లమెంటులో తాను ప్రకటన చేసిన అనంతరం పరిస్థితి కొంత బాగుపడిందన్నారు. మేలురకం వస్త్రాల ధరలు ఎక్కువ పడిపోయినవని, మార్కెట్‌లో నిర్ణీతధరలకంటె తక్కువగా అమ్మబడుతున్నవని పేర్కొన్నారు.

మిల్లులకు ఇకమీదట పత్తిని ప్రభుత్వం సరఫరా చేయగలదని ఉత్పత్తి కుంటుపడకుండా చూడడానికై ప్రభుత్వం తనపని చేయగలదన్నారు.

వస్త్రాల ధరలపై టారిఫ్ కమీషన్ సమగ్రమైన నివేదికను సమర్పించగల దన్నారు. ఈ నివేదిక సహాయంతో వస్త్రాల ధరలపై దీర్ఘకాలిక ప్రభుత్వ విధానాన్ని రూపొందించబడుతుం దన్నారు.

వస్త్రాల తగ్గింపు ధరలు జనవరి ఒకటవ తేదీనుండి అమలులోకి రాగలవని వాణిజ్యమంత్రి వెల్లడిచేశారు. కొత్త ధరలను అమలులో పెట్టడానికై సోమవారంనాడు అఖిల భారత మిల్లు యజమానుల సమాఖ్య కార్యవర్గసమావేశం కానున్నారు.

వాతావరణ పరిశోధనకు బెలూనుల ప్రయోగం

హైదరాబాద్‌లో జరపడానికి అణుశక్తిశాఖ నిర్ణయం

ఢిల్లీ, డిసెంబరు 21:— భారతీయ అణుశక్తిశాఖ అమెరికాతో కలిసి వాతావరణ పరిశోధనకై హైదరాబాదులో 50 బెలూనులను ఆకాశంలోనికి ఎత్తుగా ఎగురవేయనున్నదని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

దగ్గుపాడు ఛానల్ స్కీముకు రు. 20 లక్షలు

ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టీకరణ

(మన విలేఖరి) ఒంగోలు, డిసెంబర్ 21— నేత్ర దాన యజ్ఞ ప్రారంభోత్సవ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య దగ్గుపాడు ఛానల్‌స్కీముకు ప్రభుత్వం 20 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించారు.

ఈ ఛానల్ క్రింద 175 వేల యకరాలు సాగుబడికి రాగలదని, 72 గ్రామాలకు త్రాగటానికి మంచినీరు లభించగలదని యిందులకు 3 కోట్లు ఖర్చు కాగలదని అన్నారు.

కాలువ వివరాలు

ఈ కాలువ పొడుగు 64 మైళ్ళు. కృష్ణానది సమీపాన వుండవల్లినుండి ప్రారంభింపబడి, బాపట్లతాలూకా దగ్గుపాడు వరకు త్రవ్వబడుతుంది. ఈప్రాంతం రైతులు ముందుగా విరాళాలు యివ్వడానికి అంగీకరించారు. ఇందుకనుగుణంగా చట్టం చెయ్యబడుతుంది.

మంత్రులకు అఖండస్వాగతం

19 పుదయం మద్రాసు పోవు జి. టి. ఎక్స్‌ప్రెస్‌వద్ద వందలాది ప్రజలు శ్రీ డి. సంజీవయ్య (ముఖ్యమంత్రి), శ్రీ కె. చంద్రమౌళి (సహకారమంత్రి) గారలకు ఘనమైన స్వాగత మొసంగారు.

వివిధసంస్థల తరపున, వ్యక్తిగతంగాను, మంత్రివర్యులను పుష్పమాలలతో ముంచివేశారు.

అమాత్యవర్యు తిరుపురు, ఒంగోలు బ్లాక్ పంచాయితీ సమితిని దర్శించారు. శ్రీ కె. రామలింగారెడ్డి (సమితిఅధ్యక్షులు), సభ్యులు మంత్రులకు స్వాగత మిచ్చారు.

సభలో శ్రీ కె. రామలింగారెడ్డి (అధ్యక్షులు) గారు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ చంద్రమౌళిగారు మాట్లాడుతూ, పరిపాలనా వికేంద్రీకరణ వలన పరిపాలన ప్రజల హస్తగతమైన దన్నారు. పంచాయితీ రాజ్య పరిపాలనవలన క్రమేణా అన్ని హక్కులు ప్రజల హస్తగతమై ప్రభుత్వమునకు, శాంతి భద్రతలు జ్యుడిషియల్ మాత్రము మిగులగలవని, భూమి శిస్తు వసూలు గూడ పంచాయితీలకు అప్పగింపబడగలవని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు మాట్లాడుతూ, ప్రజలు ముందుకు వచ్చి, గ్రామాభ్యుదయమునకు కృషి చేయాలన్నారు. పంచాయితీ రాజ్య పరిపాలన దేశాభ్యున్నతికి మార్గ మన్నారు. శ్రీ కె. రామలింగారెడ్డి (సమితి అధ్యక్షులు) గారి వందనములతో సభ ముగిసింది.

సంస్కృత పాఠశాల సందర్శనం

శ్రీ డి. సంజీవయ్య, శ్రీ కె. చంద్రమౌళి గారలు 19 సాయంకాలం 3—30 గంటలకు స్థానిక వేదశాస్త్ర సంస్కృతోన్నత పాఠశాలను సందర్శించారు. డా. సి. రామకృష్ణ (కమిటీ అధ్యక్షులు) స్వాగత మిచ్చారు. ప్రార్థనానంతరం, శ్రీ యస్. శరగోపన్ సంస్కృతములో రచించిన పద్యములు చదివారు. డా. సి. రామకృష్ణగారు సన్మానపత్రం సమర్పించారు. శ్రీ పుప్పలపాటి సుబ్రహ్మణ్యంగారు పాఠశాల పూర్వచరిత్ర నుగడించారు.

శ్రీ చంద్రమౌళిగారు మాట్లాడుతూ, సంస్కృతభాష వ్యాప్తికి అందరు కృషి చేయాలని, తాము ఈ పాఠశాలకు ఆర్థిక సహాయం చేయుటలో తోడ్పడగలమని అన్నారు.

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, యీ పాఠశాలకు సహాయ మొసంగుటలో శ్రీ చంద్రమౌళిగారికి ఎక్కువ అవకాశాలు గలవని, ప్రతి దేవాలయం మేనేజిమెంటు క్రింద ఒక్కొక్క సంస్కృత పాఠశాల నెలకొల్పవలసినదిగా మీ అందరి సమక్షంలో శ్రీ చంద్రమౌళిగారిని కోరుతున్నా మన్నారు. ఈ పాఠశాలలో వచ్చే సంవత్సరం యస్. యస్. యల్. సి. తరగతులు ప్రారంభించుటకు తగిన సహాయం చేయుటకు మంత్రి పుంగవులు హామీ ఇచ్చారు. పాఠశాల స్థితిగతులను, శ్రీ చంద్రమౌళిగారు హెడ్‌మాస్టరు శ్రీ ఆలూరి రంగారావుగారిని స్వయముగా విచారించి తెలుసుకొనిరి. శ్రీ ఆదిపూడి సుబ్బారావుగారు వందన సమర్పణ గావించిరి.

ఆంధ్ర మంత్రులు 19 సాయంకాలం శ్రీ తాతా లక్ష్మీనరసింహస్వామి (మాజీ చైర్మన్) గారింట అల్పాహార విందు గైకొని, సాయంకాలం 5 గంటలకు జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ ఎడుకమై వెళ్లారు. స్టేషన్‌వద్ద అశేష ప్రజానీకం మంత్రులకు వీడ్కోలు ఇచ్చారు.

కొత్త టెక్స్‌టైల్ మిల్లుల ప్రారంభానికి అనుమతి

ఇయ్యరాదని కేంద్రప్రభుత్వం నిర్ణయం

ఢిల్లీ, డిసెంబరు 21:— కదుర్లు లభ్యమయ్యేటంతవరకు కొత్త టెక్స్‌టైల్ మిల్లులు ప్రారంభించటానికి అనుమతించరాదని ప్రభుత్వం నిర్ణయించినదని వాణిజ్యమంత్రి శ్రీ కానుంగో నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ కరిణిసింగు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రతి మిల్లుకు 12 వేల కదుర్లు ఉండాలని ప్రభుత్వలక్ష్యమనీ, అలా ఉంటే ప్రతి మిల్లు ఆర్థికంగా గిట్టుబాటు కాగల యూనిట్‌గా నడవగలదనీ మంత్రి చెప్పారు.

నేపాల్ సంఘటనలు

విదేశశక్తుల జోక్యం లేదని నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— ఇటీవల నేపాల్‌లో సంభవించిన పరిణామాలలో విదేశశక్తుల జోక్యం ఏమీ లేదని ప్రధాని నెహ్రూ నేడు విదేశ వ్యవహారాలకు సంబంధించిన పార్లమెంటు సలహా సంఘ సమావేశంలో అన్నట్టు తెలుస్తున్నది.

మైసూరులో లంక ప్రధాని

మైసూరు, డిసెంబరు 21:— లంక ప్రధాని శ్రీమతి భండారనాయకే బెంగుళూరు నుంచి నేటి సాయంత్రం యిక్కడకు చేరారు. ఆమె ప్రభుత్వ అతిథిగృహంలో వుంటున్నారు. ఏనుగులను పట్టుకొనే కార్యక్రమాన్ని తిలకించడానికై ఆమె కకన్‌కోటే అరణ్యాలను సందర్శించవచ్చును.

ఇథియోపియా తిరుగుబాటులో విదేశీయుల రహస్య హస్తం?

ప్రస్తుతానికి ఇదమిత్థంగా చెప్పలేనని విలేఖరుల గోష్ఠిలో చక్రవర్తి సెలాసీ వివరణ

అడిస్‌అబాబా, డిసెంబర్ 21:— ఇథియోపియాలో ఇటీవల చెలరేగిన తిరుగుబాటు ఎవరో కొంతమంది రాజకుటుంబసభ్యులు, వారితో సంబంధాలుగల తదితరులు కలిసి లేవనెత్తినదిమాత్రమేనని చక్రవర్తి హెయిలీసెలాసీ నేడు ఇక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

రాజధానికి తిరిగివచ్చి, తిరుగుబాటు అణచివేయబడిన అనంతరం చక్రవర్తి సెలాసీ విలేఖరులతో మాట్లాడడం ఇదే ప్రథమం.

తిరుగుబాటుదార్లకు విదేశ శక్తులేవైనా రహస్యంగా తోడ్పడడం జరిగినట్టు అనుమానిస్తున్నారా అని ప్రశ్నించగా శ్రీ సెలాసీ ఇలా అన్నారు: "ప్రస్తుతానికి అభిప్రాయాన్ని గూర్చి ఇదమిత్థంగా చెప్పలేను. కాకపోతే అటువంటిదానికి అవకాశం ఎప్పుడూ ఉంటుందనే నా ఉద్దేశం. తిరుగుబాటుదార్లు చేసిన ప్రకటనల్లో విదేశశక్తుల ప్రమేయానికి సంబంధించిన సూచనలు కొన్ని కానవచ్చాయి కూడా."

పట్టుబడిన తిరుగుబాటు దార్లందర్నీ, పోలీసులతోపాటు, సైనిక న్యాయస్థానంలో విచారించడం జరుగుతుందని శ్రీ సెలాసీ అన్నారు.

తిరుగుబాటుదార్ల నాయకుడైన జనరల్ మెంగిస్టోస్, అతని సోదరుడిని పట్టుకోవడానికి ఇంకా అన్వేషణ సాగుతున్నది. ఇథియోపియన్ రాష్ట్రం ఒకటైన ఎరిత్రియాలో ఎక్కడో అతడు దాక్కొని ఉండవచ్చునని భావిస్తున్నట్టు శ్రీ సెలాసీ అన్నారు.

మొదట్లో తిరుగుబాటుకు నాయకత్వం వహించినట్లుగా చెప్పబడిన యువరాజు అస్ఫా వాసెన్ గూర్చి విలేఖరులు ప్రశ్నించగా చక్రవర్తి ఇలా అన్నారు: "తిరుగుబాటుతో అతనికి ఎట్టి సంబంధంగాని లేదు. తల్లికి జబ్బుచేసినట్టు తిరుగుబాటుదార్లు అతన్ని టెలిఫోన్‌లో రాజప్రాసాదానికి పిలిపించి ఇతర రాజకుటుంబీకులతోపాటు అతన్ని అక్కడ అరెస్టు చేశారు."

రాజప్రాసాదంలోని రక్షక దళాలలో కొన్ని తప్పించి మిగతావాటికి తిరుగుబాటుతో సంబంధంలేదనీ, పోలీసు దళాలు కూడా తిరుగుబాటులో పాల్గొనలేదనీ శ్రీ సెలాసీ అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వ విధానంలో మార్పులు తలపెట్టే ఉద్దేశం ఎంతమాత్రం లేదనీ, వృద్ధి కార్యక్రమాలు మామూలుగా కొనసాగుతాయనీ ఆయన అన్నారు.

విజయవాడ పాల సరఫరా పథకం

పాలను చల్లబరచే కేంద్రాల స్థాపనకు స్థలపరిశీలన

విజయవాడ, డిసెంబరు 21:— పాలసరఫరా పథకం క్రింద విజయవాడలో పాలను చల్లబరచే కేంద్రాల స్థాపనకు స్థల నిర్ణయం చేసేందుకై సమితి శిశుసంక్షేమ నిధి పాడి కేంద్రాలశాఖ యింజనీరు శ్రీ ఆలన్ రాబిన్సన్ నేడు కొన్ని స్థలాలను పరిశీలించారు. ఆయన రెండు రోజులుగా యిక్కడ వుంటున్నారు.

పాలసరఫరాపథకం ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం. కామేశ్వరరావుతో కలిసి శ్రీ ఆలన్ రాబిన్సన్ వీరంకిలాకు, పామర్రు, గుడ్లవల్లేరు, హనుమాన్ జంక్షన్‌లలో స్థలపరిశీలన గావించారు. ఈ కేంద్రాల భవనాలు, సిబ్బంది నివాసాల ప్లానులకు ఆయన తుదిరూపం యిచ్చారు. ఆయన తిరిగి ఫిబ్రవరిలో విజయవాడకు వచ్చి, భవనాల నిర్మాణానికి సంబంధించిన కాలవ్యవధిని నిర్ణయిస్తారు.

నాలుగు కేంద్రాలలో మొత్తం రోజుకు 50 వేల సేర్ల పాలను చల్లబరచేందుకు వీలుగా బ్రహ్మాండమైన భవనాలను నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది విజయవాడ, హైదరాబాదుల ఉమ్మడి పథకం. ఇది పూర్తికావడానికి 50 లక్షల డాలర్లు (సుమారు 2.50 కోట్ల రూపాయలు) ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

కాంగోకు అదనపు సైనిక సిబ్బంది

భారత ప్రభుత్వాన్ని సమితి కోరినమైనం

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— కాంగోలోని మిత్రరాజ్య సమితి సైనిక దళాల కాను నిర్వహించడానికిగాను అదనంగా మరి ఎనిమిదిమంది సైనికులను పంపవలసినదిగా సమితి నుంచి వచ్చిన విజ్ఞప్తిని భారత ప్రభుత్వం ఆమోదించిందని రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య రాజ్యసభలో నేడు వెల్లడించారు. అదనపు సిబ్బంది ఢిల్లీ నుంచి ఇంకా బైల్దేరలేదు.

కాంగోలో ప్రస్తుతంవున్న భారత సైనికుల సంఖ్య 779. వీరుగాక భారత దౌత్యవర్గంలోని 4 గురు సభ్యులతోకలిసి కాంగోలో 154 మంది భారత పౌరులు కూడా ఉన్నారు.

లోకసభలో శ్రీ డి. సి. శర్మ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాని నెహ్రూ పైవివరాలు వెల్లడించారు.

బెంగుళూరు, డిసెంబరు 21:— ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మైసూరునుంచి ప్రత్యేకవిమానంలో నేటి ఉదయం 10—45 గంటలకు ఇక్కడికి విచ్చేశారు.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

వేటపాలెం పంచాయతీ.

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా వేటపాలెం పంచాయతీకి 1960—61 సంవత్సరమునకు మినియల్ సిబ్బందికి జెస్సికంపెనీ కాకి గుడ్డలు, నేత వస్త్రములు, పాదరక్షలు సప్లయి చేయుటకు మరియు, ట్రవుజర్లు, నిక్కర్లు, చొక్కాలువగైరా కుట్టుటకు, ఇండ్లకు నెంబర్లు వేయుటకు ది. 29—12—60 వ తేదీ సాయంత్రము 3 గంటలలోగా సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారివేగానీ, వారి అధికారము పొందినవారివేగానీ స్వీకరించబడును. టెండరుదారు దిగువ యివ్వబడిన ప్రకారము ధరావతు చెల్లించవలయును. ధరావతు లేని టెండరుగానీ, నిర్ణేశించిన కాలము తరువాత వచ్చు టెండర్లు కానీ స్వీకరించబడవు. టెండర్లు ఆదేరోజుసాయంత్రం 4 గంటలకు టెండరుదారుల ఎదుట తెరువబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ధరావతు వివరములు

1. కాకిగుడ్డ సప్లయికి (జెస్సి) రూ.25—00
2. నేత వస్త్రముల సప్లయికి 10—00
3. పాదరక్షల సప్లయికి 10—00
4. ట్రవుజర్లు, నిక్కర్లు వగైరా కుట్టు పనికి 5—00
5. యిండ్లకు నెంబర్లు వేయుటకు 15—00

(సం). టి. సుబ్బన్న, కార్యనిర్వహణాధికారి.

టెండరు నోటీసు

శ్రీ పార్థసారథి కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ లిమిటెడ్, నెం. బి. 629 రు. రామచంద్రపురం

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా, రామచంద్రపురంలో ఈ సంఘము 1961 వసంవత్సరములో కట్టబోవుఆఫీసు-కం-గోడవున్సు నిర్మించుటకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి.

టెండర్లతో మొదట రెండున్నర శాతం, ధరావతు రు 1050 లు తో ది. 16—1—61 సాయంత్రం గం. 3—00 వరకు ఈ దిగువ సంతకము దారునకు టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్లు ఖాయపరచిన తరువాత మిగతా ధరావత్తు రు. రెండున్నర శాతం, రు. 1050 లున్నా సొసైటీ ఆఫీసులో కట్టవలయును. గోడవున్సుయొక్క ప్లాన్లు ఎస్టిమేట్లు సంఘమునందు కలవు. టెండరుదార్లు సంఘమునకు వచ్చి చూచుకొనవచ్చును. టెండర్లు తెల్లకాగితముపై వ్రాసి, సీల్డు కవరులో ఉంచి దాఖలు చేయవచ్చును. ఎస్టిమేటు మొత్తం రు. 42000 లు.

సొసైటీ పాలకవర్గమువారు వచ్చిన టెండర్లను ఒకటిగానీ, ఒకటిగానీ, అన్ని టెండర్లనుగానీ, ఏవిధమయిన కారణమును తెలియపరచక నిరాకరించుటకు పూర్తి హక్కులు కలిగియున్నారు

టెండర్లు ది. 16—1—1961 వ తేదీ సాయంత్రము గం. 4—00లకు సొసైటీ ఆఫీసులో సొసైటీ పాలకవర్గ మువారిచే విప్పబడును. టెండర్లు పెట్టినవారుగానీ, వారి ఏజంట్లుగానీ టెండర్లు విప్పు సమయమునే హాజరు కావచ్చును.

తుంపెన వెంకట సూర్యనారాయణరాజు ప్రెసిడెంటు.

న్యాయవాద వృత్తిలో ముందు ముందు పోటీ పెరిగే సూచన

భారత ప్రధానన్యాయమూర్తి వివరణ

మద్రాసు, డిసెంబరు 20:—

విశ్వవిద్యాలయాల ఉత్తీర్ణులయిన అఖిలభారత న్యాయవాద సంఘం ఏర్పడినతరువాత న్యాయవాదవృత్తిలో పోటీ ఖచ్చితంగా తాకాఎక్కువకాగలదనీ, దానికి సిద్ధంగా ఉండాలనీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా నేడిక్కడ న్యాయశాస్త్ర విద్యార్థులకు సలహా యిచ్చారు.

న్యాయశాస్త్ర కళాశాల ప్రాతినిధ్య మండలిలో ప్రవర్తిస్తూ న్యాయవాదవృత్తి విజయం సాధించడానికి అడ్డుదారు లేవీ లేవనీ, కష్టపడి పనిచేయుటంలో మాత్రమే అది సాధ్యమనీ శ్రీ సిన్హా అన్నారు.

మురళీధర్‌బాగ్‌లో యువతి హత్య

హైదరాబాద్, డిశంబరు 20:—

ఒక యువతి హత్య సందర్భంలో రాజాబహదూర్ అనే ఒక ఘూర్కాను ఇవాళ పోలీసులు అరెస్టు చేశారు.

మురళీధర బాగ్‌లో క్రిందటి రాత్రి రత్నమ్మ అనే 25 సంవత్సరాల వయస్సుగల యువతిని ఈ ఘూర్కా చంపాడనే అనుమానంతో ఇతనిని అరెస్టు చేశామని పోలీసులు చెప్పారు.

ఈ ఘూర్కా రత్నమ్మతో ఉంటున్నాడనీ, ఏదో ఇంటి తగాదాలో రత్నమ్మను ఘూర్కా చంపి ఉంటాడని అనుమానించి అరెస్టు చేశామనీ పోలీసులు చెప్తున్నారు.

కత్తి పోట్లు తగిలిన రత్నమ్మను ఉస్మానియా ఆసుపత్రికి చేర్చారు. కాని అసుపత్రిలో ఈ గాయాలవల్ల ఆమె మరణించింది.

యర్రకాల్వ రైతు మహాసభ

నిడదవోలు, డిశంబరు 21:—

యర్రకాల్వ వరద నిరోధక సంఘ అధ్యక్షులు శ్రీ ముదునూరి నారాయణరాజు, కార్యదర్శి తాడిమేటి సూర్య కుటుంబశాస్త్రి, సహాయ కార్యదర్శి శ్రీ అయ్యగారి సూర్యప్రకాశరావు కలసి ఒక సంయుక్త ప్రకటనలో యీనెల 22 తేదీన, నిడదవోలులోని జిల్లాపరిషత్ హైస్కూలు ఆవరణలో యర్రకాల్వ వరద నిరోధక రైతు మహాజనసభ జరుగుననీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు ఈ మహాజనసభకు ప్రారంభోత్సవం చేస్తారనీ, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య కూడా యీ మహాసభలో పాల్గొంటారనీ తెల్పినారు.

శ్రీ శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ పంచమి
1960 డిశంబర్ 22, గురువారం
శుద్ధ పంచమి జా: 11—52 వరకు
ధనిష్ఠ రా 10—16
వర్జ్యం: తె: 5—2 నుండి 6—32 వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబర్ 22, గురువారం

ఇథియోపియా

ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీకి రోజులింకా బాగున్నాయి. అతడు దేశాంతరంలో ఉన్నసమయంలో అతన్ని పదభ్రష్టుని చేయజూచిన తిరుగుబాటుదారుల ఉద్యమం విజయవంతమైనట్లే కనిపించి ఇంతలో పూర్తిగా విఫలమైపోయింది.

చక్రవర్తి కుమారుడు అస్పా ఈ తిరుగుబాటుకు నాయకుడన్నారు. కాని, తిరుగుబాటుదారులు అస్పాను ముందుగానే నిర్బంధించి ప్రజాభిమానం సంపాదించుకునే నిమిత్తం అతని పేరు నుపయోగించుకున్నారే తప్ప, వాస్తవానికి తిరుగుబాటు నతడు లేవదీయలేదని దరిమిలా ప్రకటించబడింది. కుమారుడు తిరుగుబాటు చేశాడంటే, బ్రెజిల్‌లో ఉండగా వార్త విన్న చక్రవర్తే నమ్మలేదు.

చక్రవర్తికి అస్పా సొంత కొడుకు కాదు. ఆయన భార్యకు మొదటి సంబంధంకొడుకు. కాని, అతనినే యువరాజుగా చేయడానికి చక్రవర్తి అంగీకరించాడు. అతనికి తిరుగుబాటుతో పరోక్షంగానైనా కొంత సంబంధం ఉన్నదని అనుమానించేవారు లేకపోలేదు. కాని చక్రవర్తిమాత్రం అతనిని తిరుగుబాటుదారుగా పరిగణించలేదు. తిరుగుబాటు విఫలమైన విమ్మట స్వదేశాగతుడైన చక్రవర్తికి స్వాగతం పలికిన అభిమానులలో అతడు కూడా ఒకడు.

చక్రవర్తి ఇంపీరియల్‌గార్డు సేనాపతి ఈ తిరుగుబాటుకు ముఖ్యనాయకుడు. లోగడ ఇండియా రష్యా దేశాలలో ఇథియోపియా రాయబారిగా పనిచేసిన చక్రవర్తి బంధువు రాస్ ఇమ్రూకుకూడా ఇందులో ప్రత్యక్ష సంబంధం ఉంది. కాని, ఇతర సైనికబలాలు మొత్తం మీద చక్రవర్తియందే భక్తివిశ్వాసాలు ప్రకటించడంచేత తిరుగుబాటు వితథమైపోయింది.

తిరుగుబాటు అణచివేయబడిన సందర్భంలో వేలకొలది మంది నిహతులయ్యారు. పశ్చాత్తప్తులైన తిరుగుబాటుదారులను మన్నించే ఔదార్యం చక్రవర్తి ప్రకటించాడు. అందరినీ కూడగట్టుకొనివచ్చి రాజ్యాన్ని చక్కదిద్దుకోడం అతని ఆశయం కావచ్చు.

చుట్టుపట్ల నూతనంగా స్వాతంత్ర్యం సంపాదించిన కొన్ని ఆఫ్రికన్ రాజ్యాలు త్వరితగతిని అభివృద్ధిచెందుతూ ఉండగా, ఇథియోపియా మందగతితో నడుస్తూ ఉండడం అచటి యువకతరంవారికి కొంత ఆశాభంగం కలిగిస్తున్నట్లు కనిపిస్తుంది. ఆర్థికంగానేమి, సాంఘికంగానేమి, దేశాభివృద్ధికరమైన పథకాలను చేపట్టి చక్రవర్తి ఇకనైనా శ్రద్ధతో నిర్వహింపజేయటానికే, ఇటువంటి విషమ పరిస్థితులికమీద దాపురించక పోవచ్చు.

ఇథియోపియాలో అయిదేండ్ల క్రిందటే చక్రవర్తి ఒకవిధమైన ప్రజాస్వామ్యపద్ధతికి ఆమోద ముద్రవేశాడు. 1957 లో ఎన్నికలు జరిగి దిగువశాసనసభ యొకటి అమలులోకి వచ్చింది. కాని, ఎగువసభ అంతా నామినేటెడుసభ్యులు. దేశీయ, విదేశీయ వ్యవహారాలపై పెత్తనం చక్రవర్తిది. రష్యా, అమెరికా మొదలైన వివిధదేశాలనుంచి ఆర్థిక మధ్య దేశాభివృద్ధికై సాయసంపత్తులు స్వీకరించాడు. మన భారతదేశంకూడా సైనిక శిక్షణరూపంలోనూ, విద్యాబోధ రూపంలోనూ ఆ దేశానికి కొంత సహాయం అందిస్తున్నది.

కాని, ఘనా మొదలైన ఆఫ్రికన్ రాజ్యాలు ఇటీవల సాధిస్తూ ఉన్న అభివృద్ధితో పోల్చిచూస్తే, ఇది చాల తేలిపోతుందనే చెప్పాలి. విద్యావంతులై క్రొత్తగా తలయెత్తిన మధ్య తరగతులవారికి ఈ పరిస్థితి అసంతృప్తిదాయకం కావడం సహజం. దీనికితోడు, వివిధ మతాలకూ, జాతులకూ చెందిన మైనారిటీవర్గాలు దేశంలో అనేకం ఉన్నాయి. వీరినందరినీ కూడగట్టుకుంటూ, మొత్తం మీద దేశాభివృద్ధి పథకాలను పెద్ద యెత్తున దీక్షతో నడిపించి, ప్రజాస్వామ్యాన్ని కూడా త్వరితగతిని విస్తరింపజేయగల విశాల పంథా చక్రవర్తి అనుసరిస్తే తప్ప, ఈ తిరుగుబాటు నేర్పిన గుణపాఠ మతనికి వంటపట్టినట్టు కానేరదు.

"అపాయం లేని ఉపాయం"

(మావిలేఖరి)

ఒంగోలు, డిసెంబరు 21.—

ఒంగోలులో మొన్న కాంగ్రెసు కార్యకర్తల సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇలా చమత్కరించారు:

ఈనాడు మన దేశంలో ఎన్నోడిపార్టుమెంటులు వున్నాయి. కాని వీటన్నిటికంటె విచిత్రమైనది, అవసర మైనది 'ఉపాయం' డిపార్టుమెంటు. ఉదాహరణకు ఒక గ్రామంలో కొంతమంది కమ్యూనిస్టులు వున్నారనుకోండి. హైదరాబాదుకు వాళ్ళంతా వచ్చి, ప్రభుత్వం మంజూరు చేసిన పనులేవో చూచుకొని, ఆ గ్రామానికివెళ్ళి ప్రజలదగ్గరనంతకాలు, వేలి ముద్రలు వగైరాలు సేకరించి మళ్లీ హైదరాబాదు వస్తారు. ఆ గ్రామంలో వుండే కాంగ్రెసువాళ్ళు వెంటనే కమ్యూనిస్టులు ఇలా ఆందోళన చేస్తున్నట్లు మాకు జాబులు వ్రాస్తుంటారు. ఈ ఆందోళననే 'ఉపాయం' డిపార్టుమెంటు అంటారు. ఈ ఉపాయం వలన "అపాయం ఏమీ కలుగదుగా!"

19 వ డిస్కవరర్

వాండెన్‌బర్ (కాలిఫోర్నియా) విమానస్థావరం, డిశంబరు 20:—

నేడిక్కడ ప్రయోగించిన 19 వ డిస్కవరర్ 19 అనే అమెరికన్ ఉపగ్రహం గ్రహమార్గాన ప్రవేశించింది.

ఓరియంటల్ రాష్ట్రంలో సైనిక సమీకరణ

—: x :—

వెంబుటూ దాడి ప్రమాదాన్ని ప్రతిఘటించడానికి

స్టాన్లీవిల్లీ, డిసెంబర్ 20—

ఓరియంటల్ రాష్ట్రంపై కర్నల్ మొబుటూ దాడి ప్రమాదాన్ని ప్రతిఘటించడానికి గాను లుముంబాను బలపర్చే దళాల సర్వసేనాని జనరల్ లుండులా రాష్ట్రం అంతటా సైనిక సమీకరణకు ఉత్తర్వులు చేశాడు.

జనరల్ లుండులా నిన్నటిదినం ఈ విషయాన్ని గూర్చి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ రిజర్విస్టులు, రిటైర్డ్ సైనికులతో సహా కర్రలు, కత్తులు, బాణాలు చేపట్టగలిగిన యువకులందర్నీ సమీకరించడం జరిగిందని వెల్లడించారు.

రాష్ట్ర పరిహద్దులను రక్షించడానికి వీలుగా తన సేనలన్నిటినీ విభజించి వివిధ కీలకస్థానాల్లో సిద్ధంగా నిలబెట్టి ఉంచినట్లు కూడా ఆయన వెల్లడించారు.

కర్నల్ మొబుటూ దళాలు ఇటీవల ఈక్వేటార్ రాష్ట్రంగుండా ఓరియంటల్ రాష్ట్రంలో ప్రవేశించి బొసొకోవరకు చొచ్చుకువచ్చాయనీ, అయితే తన సేనలు వాటిని వెంటనే వెనక్కి తిప్పికొట్టాయనీ జనరల్ లుండులా అన్నారు.

అయితే వారిలో కొందరు ఓరియంటల్ రాష్ట్ర పరిహద్దులలోని నిర్జనారణ్య ప్రాంతాలలో రహస్యంగా దాక్కొని ఉండవచ్చువనీ, సరిహద్దు గస్తీదళాలు ప్రస్తుతం ఆ ప్రాంతాల అన్నిటినీ గాలిస్తున్నాయనీ జనరల్ లుండులా వివరించారు.

కాంగోనుండి స్టాన్లీవిల్లీ విడిపోగలదంటూ పశిలో అలక్షితం చేసిన ప్రకటన మొత్తం దేశాన్ని సమైక్యం చేయడానికే ఉద్దేశించబడినదని జనరల్ లుండులా అన్నారు.

పార్లమెంటు పునస్సమావేశమే కాంగోసమస్యా పరిష్కారానికి మార్గమని సూచిస్తూ, ఇండియా ప్రధాని శ్రీ నెహ్రూ యిస్తున్న తోడ్పాటుకు తాము కృతజ్ఞులమని అమెరికా, బెల్జియం, బ్రిటన్ ఫ్రాన్సులు కర్నల్ మొబుటూకు తోడ్పడుతున్నందున తాము ఆఫ్రోఏషియన్ రాజ్యాల సహాయాన్ని తటస్థ రాజ్యాల సహాయాన్ని అర్థించవలసి వచ్చిందనీ, ఆయన అన్నారు.

యూరోపియన్ నిర్గమనంపై నిషేధం

స్టాన్లీవిల్లీ, డిసెంబరు 20:—

ఓరియంటల్‌రాష్ట్రంనుండి యూరోపియన్ ప్రజలు పెద్దఎత్తున ఖాళీచేసి పోవటాన్ని నిషేధిస్తూ, ఒక ప్రత్యేకమయిన ఉత్తర్వు జారీచేసింది.

ఇది ఆర్థిక విధ్వంసనగా పరిగణనకు రాగలదు. అని ఈ ఉత్తరువుపై సంతకంచేసిన శ్రీ ఆంటోయిన్ గిజెంగా అన్నారు.

శ్రీ ఆంటోయిన్ గిజెంగా తానే స్టాన్లీవిల్లీ రాష్ట్రానికి ప్రధానినని ప్రకటించుకున్నారు.

సుమారు 35 మంది యూరోపియన్లు నిన్న 7,500 మందిని నిరుద్యోగులను చేసి, తమతోటి నూనె పరిశ్రమను నిలిపివేసుకుని యిక్కడకు వచ్చారు.

వ్యాపారవర్గాలతో సంబంధం కలవారిని తప్పితే యితరులను వెళ్ళిపోవడానికి అనుమతిస్తామని వ్యాపార సంస్థలతో సంబంధంకలవారికి ప్రభుత్వం పూర్తి రక్షణ నివ్వగలదని, శ్రీ గిజెంగా అన్నారు.

పరిగణనకు విజ్ఞప్తి

తాత్కాలికంగా స్టాన్లీవిల్లీలో నెలకొనివున్న తన ప్రభుత్వాన్ని గుర్తించవలసిందని శ్రీ ఆంటోయిన్ గిజెంగా నేడు ప్రపంచ రాజ్యాలకు విజ్ఞాపన చేశారు.

లియోపాల్డ్‌విల్లీ ప్రభుత్వాన్ని గుర్తించడానికి ఏ దేశం దౌత్యమంత్రిని స్టాన్లీవిల్లీలో కాన్సలేట్ ఏర్పాటు చేసుకోడానికి తాను అనుమతించబోనని కూడా ఆయన అన్నారు.

ఓరియంటల్ రాష్ట్రంలో నివసిస్తున్న 200 మంది అమెరికనుల పరిస్థితి దర్యాప్తు చేసే నిమిత్తం నిన్న యిక్కడికివచ్చినప్పుడు ఆయనను విమానాశ్రయం వద్ద స్టాన్లీవిల్లీ అధికారులు సోదా చేశారు.

అమెరికా ప్రెసిడెంటు కసావుబూ, కర్నల్ మొబుటూలనే సమర్థిస్తున్నందునయిక్కడ అమెరికా ప్రతికూలభావం ఎక్కువగా వుంది. కసావుబూకు సమితి ప్రాతినిధ్యం లభించేటట్లు అమెరికా ఎత్తులు వేయటం కాంగో అంతరంగిక వ్యవహారాలలో జోక్యం పెట్టుకోవటమే కాగలదన్నారు. అమెరికా పట్ల తన వైఖరిని నిర్ణయించుకొనడానికి స్టాన్లీవిల్లీ రాష్ట్రం అసెంబ్లీ నేడు సమావేశ మవుతున్నది.

మిత్రరాజ్యసమితి, డిశంబరు 20:—

మారిటానియన్ రిపబ్లిక్కు సభ్యత్వ సమస్యను 1961 మార్చిలో ప్రారంభం కానున్న పూర్వార్థ సమావేశానికి చర్చించాలని సమితి జనరల్ అసెంబ్లీ ఇవాళ నిర్ణయించింది. ఈ నిర్ణయంపై ఎవరూ చర్చ జరపలేదు. అభ్యంతరమూ చెప్పలేదు.

కాంగ్రెసువాదులలో సేవాసక్తి పెరగాలి

—: x :—

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉద్బోధన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఒంగోలు, డిసెంబరు 21:—

"కాంగ్రెసులో చాలమంది పదవులకోసం ప్రాకులాడుతున్నారు. ఈ ధోరణి మంచిదికాదు. దేశసేవచేస్తే, పదవి దానంతట అది వెతుక్కుంటూ వస్తుంది" అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య స్పష్టీకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సహకార శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారల రాక సందర్భమున ఒంగోలు జయరాం టాకీసులో మొన్న పట్టణ మండల, తాలూకా కాంగ్రెసు సంఘాల ఆధ్వర్యమున సభ ఏర్పాటు చేశారు.

సభకు వెనిగళ్ళ సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

సభాప్రారంభమున ఒంగోలు తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘంవారు ఒక నివేదికపత్రం, వెనుకబడిన జాతుల సంఘంవారు ఒక వినతి పత్రం మంత్రులకు సమర్పించారు.

సహకార శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి మాట్లాడుతూ ఈ సమావేశం కాంగ్రెసు వారి ఉత్సాహమును తెలియచేస్తున్నదనిఅన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ, ఈనాడు కాంగ్రెసుఆధ్వర్యమున యేర్పాటు చేయబడిన కాంగ్రెసు కార్యకర్తల సభలో ఇంతమంది పాల్గొనటం ప్రజలకు కాంగ్రెసు పట్ల గల ఆసక్తిని తెలియచేస్తున్న దన్నారు.

శ్రీ సంజీవయ్య యింకా యిలా అన్నారు :

"ఈనాడు కాంగ్రెసువారి దృక్పథంలో ఎంతో మార్పు వచ్చింది. 1947 వ సంవత్సరమునకు పూర్వం మనకు స్వరాజ్యం సిద్ధించకపూర్వం ఎవరూ ఉన్నత పదవులకు ఆశించలేదు. ఆనాడు ప్రజ అందరూ కేవలం స్వరాజ్యం కోసం రక్తం ధారపోయడానికి ప్రాణత్యాగం చేయడానికి సిద్ధపడ్డారు. కానీ ఈనాడు కాంగ్రెసువారిలో సంచలనం కలిగింది. చాలామంది పదవులకోసం ప్రాకులాడుతున్నారు. ప్రజలకోసం దీక్షవహించి పనిచేస్తే ప్రజలంతా "ఆయన మంచి కార్యకర్త" అని అతనినే, అతనుయే వర్గమునకు చెందినవాడైనా తమ నాయకుడుగా ఎన్నుకొంటారు.

62 లో మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయి. మనకు ప్రథమంగా ఆత్మవిశ్వాస ముండితీరాలి. ప్రజలందరూ కాంగ్రెసునే బలపరుస్తారు. కాంగ్రెసుకు విజయం తప్పదు. అనే ధైర్యముతో ముందుకు సాగిపోవాలి. కాంగ్రెసును గురించి ప్రజలకు వివరించి ప్రజలలో నూతన చైతన్యం తీసుకురావలసినది కాంగ్రెసువారు. నిన్న మొన్నవచ్చిన పార్టీలు గెలిచి, కాంగ్రెసువోడిపోతుందనే విషయం కేవలం అసంభవం.

గత 12 సంవత్సరాలలో కాంగ్రెసు కృషిని వివరించారు.

ఈనాడు విదేశాలలో మన అందరికీ పూజనీయులైన నెహ్రూకు ఎంతో ఘనమైన స్వాగతము యిస్తారు. గాంధీజీ అహింసా సిద్ధాంతము లను శాంతిసూత్రములను పాశ్చాత్యులకు నేర్పిన మహనీయుడు నెహ్రూ. భారతదేశంలోని ప్రజలందరూ ఎలా బ్రతకాలి ? అని ఆయన రాత్రింబవళ్ళూ విరామం లేకుండా ఆలోచించి, ఎన్నెన్నో అవకాశములు కల్పిస్తున్నమహనీయుడు. అలాంటి మహనీయుని నాయకత్వం పైన మనకు విశ్వాసం లేదా ? ఆయన ఎంతటి జటిల సమస్యనైనా న్యాయబద్ధముగా ప్రతి ఒక్కరూ "ఇది న్యాయమైన తీర్పు" అనేటట్లుగా పరిష్కరిస్తారు.

కాంగ్రెసు ఎంతో మంచిచేసింది. కాంగ్రెసులో కొంతమంది చెడ్డవాళ్ళున్నంత మాత్రమున కాంగ్రెసు సంస్థకు ఏలాంటి హానీ లేదు. గంగానదిలో కొంత చెడువున్నా అందరూ పూజిస్తారు. కాంగ్రెసు సంస్థకూడా అంతే. అని ఆయన హర్షధ్వానాలమధ్య తమ ఉపన్యాసం ముగించారు.

తరువాత గుండ్లాపల్లి ఆదినారాయణగారు ప్రసంగించారు.

సహకార బొగ్గు సొసైటీ భవనం

శ్రీ చంద్రమౌళిచే శంకుస్థాపన

ఒంగోలు, డిసెంబరు 20.—

సహకార బొగ్గు సొసైటీ భవనమునకు మంత్రి శ్రీ చంద్రమౌళి శంకుస్థాపన చేశారు. సభకు శ్రీ ధారా గోపాలశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ పోతుల వెంకటనర్సయ్య సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ చంద్రమౌళి మాట్లాడుతూ, తాము 1947 లో మంత్రిగా నున్నప్పుడు యీ సహకార సంఘములో సభ్యులకు జింకురేకులు వగైరా సప్లయి చేయుటయేగాక, ఎక్కువ బొగ్గు కోటా కూడా కేటాయించబడినదనీ, యీ 13 సంవత్సరాలలో రైతాంగమునకు మంచి సేవ చేసినదనీ, యీ బొగ్గు పొగాకు క్యూర్ చేయుటకు అవసరమై, రైతాంగముయొక్క ఆర్థికసౌకర్యమునకు తోడ్పడినదనీ అన్నారు.

సహకార సిద్ధాంతము అనాదినుంచి రైతాంగమునకు పేద్యం మొదలు నాట్లు, కలుపులు, కోతలు, కుప్పలు నూర్చి ధాన్యము యింటికి చేరువరకు రైతు లొకరి కొకరు సహకార మొనర్చుకొనుటపరిపాటిఅనీ, యీసహజీవనసిద్ధాంతంచిన్నకారు రైతులకు లాభదాయకమనీ, సహకార సేద్యమును కూర్చి రైతాంగమునకు ప్రమాదము వాటిల్ల గలదని చెప్పెడి మాటలు నమ్మకుండుటయేగాక, భయపడవలసిన అగత్యము కూడా లేదని వివరించారు.

చిన్న చిన్న రాసులలో కాఫీ గింజల వేలం

—: x :—

ఏర్పాటు చేయదలిచామని కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ సీతారామరెడ్డి ప్రకటన

విజయవాడ, డిసెంబర్ 21:—

చిన్నచిన్న రాసులలో, అంటే ఒక వేయి లేక అయిదువందల కిలో గ్రాముల రాసుల కాఫీగింజలను వేలంవేయించే ఏర్పాటు చేయాలనుకుంటున్నానని కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి ఆంధ్రప్రదేశ్ కాఫీ వ్యాపారస్తుల సంఘంలో మాట్లాడుతూ తెలియజేశారు

ఈ సంఘం తరఫున నిన్న సాయంకాలం కాఫీబోర్డు అధ్యక్షునకు ఒక సన్మాన పత్రాన్ని సమర్పించారు. ఈ సన్మాన పత్రానికి సమాధానమిస్తూ శ్రీ సీతారామరెడ్డి ఈ ఏర్పాటుచేస్తే సరాసరిగా వేలంపాటలోనే చిన్న చిన్న రాసులు కొనేందుకు వీలుంటుందన్నారు.

ఇప్పుడు దాదాపు మూడు టన్నుల రాసులను వేలం వేస్తున్నారు.

చికోరీ కోటాకు బోర్డుకు దరఖాస్తు పెట్టుకునే గడువు ఈ నెలాఖరువరకు పొడిగించామన్నారు. ఆచ్చుసారాలమీద దరఖాస్తు పెట్టుకోలేదనే కారణంగా దరఖాస్తులను నిరాకరించరని చెప్పారు.

"ప్లాంటేషన్" రకపు గింజల ధరను తగ్గించాలనే కోర్కెను బోర్డులో చర్చిస్తానని శ్రీ సీతారామరెడ్డి సమాధాన మిచ్చారు. కాఫీ వాడకాన్ని బట్టి ఈ రాష్ట్ర చికోరీ కోటా నిర్ణయింపబడుతుందన్నారు.

అధిక లాభాలు

ఎక్కువ లాభం తీయడానికి చికోరీని కోరడం ఎక్కువ అయిందన్నారు. చికోరీ దొరకక పోవడంతో చింతగింజలు, ఈతగింజల వంటి ప్రమాదకరమైన గింజల పొడి కలపడానికి దోవ తీస్తున్నదన్నారు. ఇటువంటి కల్తీ వాడకందార్లకు అన్యాయం చేస్తుందని శ్రీ సీతారామరెడ్డి వివరంగా చెప్పారు.

గుంటూరు వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ మద్ది సుదర్శనం ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ కాఫీ వ్యాపారస్తుల సంఘాధ్యక్షుడు శ్రీ వచ్చిపులుసు సుబ్రహ్మణ్యం విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

శ్రీయుతులు సింగరాజు కృష్ణమూర్తి, మల్లెల శ్రీరామమూర్తి, కె. యల్. యన్. శాస్త్రి, కాఫీగింజల వ్యాపారాన్ని గూర్చి మాట్లాడారు.

కాఫీబోర్డు చీఫ్ మార్కెటింగు ఆఫీసరు శ్రీ జి. యస్. శ్రీనివాసన్ మాట్లాడుతూ తెలంగాణాలో కాఫీని ఎక్కువగా వాడాలని సూచించారు.

శ్రీ సీతారామరెడ్డి గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు.

లేఖలు

పాఠ్యగ్రంథాల జాతీయకరణ ప్రధానోద్దేశం విఫలమైందా ?

ఆర్యా,

మన ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను జాతీయం చేసే సందర్భంలో — లోగడ ఎంత వ్యతిరేకత ప్రదర్శింపబడినను, ఎవరెన్ని విధాలుగ విమర్శించినను — నాలాంటి మధ్య తరగతికి చెందిన అసంఖ్యాకు లయిన ఆంధ్ర ప్రజానీకం తమలో తాము నావలె ఉప్పొంగి పోయా రనుటలో సందేహం లేదు. "ఈ జాతీయకరణ ప్రధానోద్దేశ్యం ప్రజానీకానికి చౌకగా మంచి పుస్తకాలను అందచేయుటే" అని ఆ నాడు మంత్రులు అన్నారు.

జాతీయకరణకు పూర్వమున మన్న పుస్తకాలు మంచివి కావని అనను, అనలేను. కాని చౌకగా పుస్తకాలు లభ్యమగుసుగదా అని ఎంతగానో సంతోషించింది — ఆంధ్రదేశపు ప్రజానీకం. సరే! జాతీయకరణ అంచెలవారిగా ప్రారంభమయింది—తొలిసారిగా 5 వ తరగతి తెలుగు వాచకంలో.

జాతీయకరణ ప్రారంభమై యిప్పటికి దాదాపు నాలుగేండ్లు నిండాయి. ప్రభుత్వ జాతీయ పాఠ్యపుస్తకాల ధరలు, ప్రచురణకర్తల పుస్తకాల ధరలు యీ దిగువ తిలకించండి.

	పన్నుకాక ప్రభుత్వం ధర	ప్రచురణకర్తల ధర
1వ త. తెలుగువాచకం	0—50,	0—24
2 వ త. తెలుగువాచకం	0—75,	0—31
4 వ త. తెలుగువాచకం	0—60,	0—50
5 వ త. తెలుగువాచకం	0—60,	0—56
5 వ త. లెక్కలు	1—25,	1—00
5 వ త. సోషల్	1—25,	1—12
5 వ త. సైన్సు	0—70,	0—50

ఈ జాతీయకరణ యింతటితో ఆపుచేయుట చాల మంచిది.

ఇట్లు,
యం. వి. పూర్ణచంద్రరావు,
గుంటూరు

గుడివాడ 2 వ దశ మంచినీటి పథకం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

గుడివాడ డిశంబరు 19:—

కొమరవోలు గాంధీ ఆశ్రమంలో బేసిక్ పాఠశాలకు ప్రారంభోత్సవం జరిపిన తర్వాత నిన్న ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇక్కడకు చేరుకున్నారు. వారివెంట శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, ఆదుముల్లి వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎస్. వి. కృష్ణారావు, పి. రామకోటయ్య, పి. పమిడేశ్వరరావు, కె. సత్యనారాయణరావు, జి. కృష్ణమూర్తి ప్రభృతులు ఉన్నారు.

రామచంద్ర మునిసిపల్ మాతా శిశు సంక్షేమ కేంద్రంలోగూడూరిరామచంద్రుడుచిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. పేట్‌గులాబ్‌చంద్ దానంగా ఇచ్చిన బాపూజీ గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపారు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. ఛైర్మన్ శ్రీ కోగంటి రాజబాపయ్య పౌర సన్మానపత్రం సమర్పించారు. రెండవ దశ మంచినీటి పథకం మొదటి దశలోపాటు పూర్తి కావలసిన అవసరాన్ని మురుగు పారుదల పథకం, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం తృతీయ ప్రణాళికలో చేర్చవలసిన ఆవశ్యకతను వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ గులాబ్‌చంద్ ఉదారత్వాన్ని కొనియాడారు. గూడూరు రామచంద్రుడు సేవను ప్రశంసించారు.

పౌర సన్మాన పత్రానికి సమాధానమిస్తూ మొదటి దశ నీటి పథకం పనితోపాటు రెండవ దశ పనికూడా పూర్తికాగలదనే విశ్వాసాన్ని ముఖ్యమంత్రి తెలియజేశారు. మురుగు నీటి పథకాలను గురించి ప్రస్తావిస్తూ ఈ పనికి కేంద్రం రాష్ట్రానికి కేటాయించే మొత్తం మీద మునిసిపాలిటీలకు ఇచ్చే ఆర్థిక సహాయం ఆధారపడి ఉంటుందన్నారు.

శ్రీ సత్యనారాయణరాజు మాట్లాడుతూ, పౌర ధర్మాలను నిర్వర్తించడంలో విదేశాలలో పౌరులు ఎలా శ్రద్ధవహిస్తారో వివరించారు. పట్టణ పారిశుద్ధ్య విషయాలలో కౌన్సిలర్లు, అధికారులకు ప్రజలు అన్నివిధాలా సహాయపడాలన్నారు. మునిసిపాలిటీలో నిరుద్యోగుల జాబితా తయారుచేసి, వారికి ఉద్యోగావకాశాలు కలుగజేయడానికి వీలుగా లఘు పరిశ్రమలు నెలకొల్పాలని కౌన్సిల్‌కు సలహా యిచ్చారు. వెనుకబడిన తరగతులు ఉన్న ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కలుగజేయాలని కూడా సూచించారు.

ప్రారంభంలో ముఖ్యమంత్రి స్థానిక న్యాయవాదుల సంఘానికి వెళ్లారు. అక్కడ శ్రీ ఉప్పలూరి కనక సత్యనారాయణమూర్తి, శ్రీ బొప్పన సత్యనారాయణ, శ్రీ జి. వి. అప్పారావు, సబార్డినేట్ జడ్జి, జిల్లా మునసబ్ స్వాగత మిచ్చారు.

ముఖ్యమంత్రికీ, పబ్లిక్ వర్క్సు మంత్రికీ స్వాగత పత్రాలు సమర్పించారు.

స్వాగత పత్రాలకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పే విషయం చర్యలు తీసుకుంటున్నామన్నారు. శ్రీ జి. వి. అప్పారావు వందన సమర్పణ చేశారు.

ఆషామాషీ

వేళ్లతో కవిత్వం

చక్రపాణి సినిమాలో ముగ్గురు అప్పచెల్లెళ్లుంటారు. వారిలో రెండో అమ్మాయికి తాత ఒక మూగపెళ్లి కొడుకుని కుదర్చడానికి నిశ్చయించాడు.

ఆ మూగవాడు పిల్లను చూడటానికి వస్తాడు. నోరులేక వ్రేళ్లు తిప్పుతూ ఏదో గొణుగుతాడు. వెంటవచ్చిన ఆయన "ఆ వ్రేళ్లలో గుణింతాలు, తీసివేతలు, హెచ్చవేతలు ఎన్నో వున్నాయి. అన లా వ్రేళ్లతో కవిత్వం చెప్పగలడు మావాడు" అంటాడు.

అది విని ఆపిల్ల తాత అంటాడు: "ఆ సంజ్ఞలు చాలు, సకలభోగాలు అనుభవించడానికి. అంతకన్న కావలసిం దేం వుంది?" అని.

సిరివుండి నోరులేని భర్త

ఇంతలోనే ఈవిషయం ఆపిల్లకు తెలుస్తుంది. వచ్చి వారినిమాదపడి కొట్టబోతుంది. వారు బెదిరిపారిపోతారు. ఆతర్వాత ఆ పిల్ల అక్కగారు అమ్మాయికి "అలా చెయ్యకూడదు—పెళ్లిళ్లు కావడమే పదివేలు" అని చెపుతూ "అదికాక, సిరి వుండి నోరులేని భర్త దొరకడం ఎంత అదృష్టం" అంటుంది.

భర్తనోటికి భార్యలు నిజానికి అంత భయపడుతూ వుండాలి మరి. ఆయన పలికే మధుర సంభాషణలి కన్నా పుల్లవిరుపు ఎక్కువగా వుంటాయి. గనుక మూగతనం మంచిదని భావించడం సబబే అవుతుంది.

పణుగుడు లేని సంసారం

చాలామంది ఇళ్లల్లో అంటూ వుంటారు.. "మా సణుగుడు లేకపోతే సంసారం చల్లగా సాగిపోతుంది. ఆడజన్మ మా రనుకొన్నంత అధ్వాన్నం కాదు. భర్త అనే వ్యక్తికి ఏదో సేవచెయ్యాలని, అణుకువగా వుండాలని ఆత్మ ఎంతవద్దన్నా ఆరాటపడుతూనే వుంటుంది. మా సణుగుడు వల్ల ఆ ఆత్మ సెబ్బులిల్లరాగా అరిగి అరిగి హరించిపోతుంది" అని.

ఒక ఇంట్లో భర్తగారు ఉదయం ఎనిమిదింటినుంచి "నీ దుంపతెగా ఇంకా అలాగే కూర్చున్నావు! పొయ్యిలో నిప్పే వెయ్యలా! నువ్వు వండే దెప్పుడు, నే తినే దెప్పుడే!" అని తిట్ల పంచాంగం ప్రారంభించేవాడు.

ఆవిడకు ఆరికాలిమంట నెత్తికెక్కేది. "ఇదుగో మీ రలా నోరు పారేసుకుంటే నే వనలు నిప్పే రాజెయ్యను. వంటి అవతల పారేస్తే ... ఒక గంటం గడుస్తుందని నాకు తెలియదూ! ..."

సణుగుడువల్ల మనస్సులో మిణుగురు పురుగుల్లాగా మెరిసే ఆశలు కూడా నశించిపోతాయి" అనేది.

కొంచెం మూగతనం తెచ్చుకోండి!

ఆయన కామాటలు రుచిస్తాయా! 'పెత్తనం చెయ్యాలనే కోర్కెగల చిత్తానికి, నాలికబత్తాము' అని శాస్త్రం వుండనే వుందిగా. అందుకని మళ్లీ ఇలా అంటాడు: "ఏం, నిన్ను కేక లెయ్యకూడదా! పొగడాలా?" అని.

"పొగడావద్దు — తెగడా వద్దు... అక్కరలేని సమయంలో కొంచెం మూగతనం తెచ్చుకోండి ... ఇద్దరం బాగుపడతాం" అనేది.

దీన్నిబట్టి కొందరు కొందరు ... భర్తల మూగతనాన్ని — అంటే మౌనంగా వుండటమే నను కొండి — కోరుకోవలసిన అవస్థకూడా ఏర్పడటం సంభవం కావచ్చు.

అందువల్లనే పైన చెప్పిన అమ్మాయి "సిరి వుండి నోరులేనిభర్త దొరకడం ఎంతో సుఖ"మని చెప్పింది. అయితే హాయిగా అనుకూలంగా, ఆదరణగా మాట్లాడే మహనీయులను మౌనం వహించుమని ఎవరు కోరుతారు! ....

మనస్సు జోలి చేసుకొని

ముత్యాలవంటి పలుకులు వారినోటిలోనుంచి ఒక్కొక్కటే జారి పడుతుంటే — మనస్సునే జోలిచేసి పట్టి వాటిన్నిటినీ అందుకోవాలి, రిక్తసమయంలో తోరాలుగా గ్రుచ్చుకోవాలి, వాటితో బ్రతుకంతా తోరణాలు కట్టుకోవాలని, అక్కడ పరవశంతో నాట్యంచెయ్యాలని, ఆ ముత్యాల సరాలుపై పాటలు పాడాలని కోరుకోక పోతారా! ...

అసలు కొందరికి నెమ్మదిగా మాట్లాడటమే ఇష్టం వుండదు. పద్యానికొక్కడా మెత్తని మాట రాదు. పైనపడి కొట్టవచ్చినట్లు, మీదపడి కరిచినట్లు వుంటాయి సంభాషణలు.

పడ్డింపవే మగువా !

నేను చదువుకొంటున్న రోజుల్లో — ఒకరి ఇంట్లో వున్నాను. ఆయనగారు హరికథా ప్రవీణులు. కొంతమంది శిష్యులకు ఇంట్లో ట్యూషన్ చెపుతూ వుండేవారు. అందువల్ల ఎప్పుడూ తబలా , చిరతలు రెడీగా వుండేవి. ఆయనగారు భార్యతో మాట్లాడవలసినప్పుడుకూడా, తాళరాగయుక్తంగా, చరుపుతో, తబలాసహా మాటాడుతూ వుండేవాడు. భాషకూడా అదే..,

"వడ్డింపవే, వడ్డింపవే
అతివా
నీ ఒడ్డాణపు గజ్జెలు
మెఱయుగా...
వడ్డింపవే, వడ్డింపవే
చెలియా ...
నడివెత్తి కెక్కె మార్తాండుడు
కడుపులోనిలి నాకలితో."

ఇక్కడ తబలావాణ్ణి రెచ్చగొట్టేవాడు.

"నడివడిగా, మడిమడిగా
వడ్డింపవే! వడ్డింపవే
సఖియా."

ఆతర్వాత ఒక సావుగంటసేపు 'శ్రీరాగం' తీసేవాడు.

సమయము కాదురా

ఒకరోజున వాకిట్లోకి బిచ్చగాడు వచ్చాడు. ఆ సమయంలో హరిదాసుగారు మంచి పాటలో వున్నారు. బిచ్చపువాడి కేకలకు తట్టుకోలేక ... లోపలినుంచే

"పొమ్మ పొమ్మా భూర్తుడా
భూర్తుడా,"

అని అరిచాడు. తబలావాడు దానికి తగట్టుగా వాయించేశాడు. అలా కేకలు పెట్టినా బిచ్చగాడు వెళ్లకపోవడంవల్ల — ఆయన చిరతలతో సహా వాకిట్లోకి వచ్చారు.

వెంటనే తబలావాడు, వచ్చి (తబలాలతో సహా) అరుగుమీద కూర్చున్నాడు.

"ఇది సమయము కాదురా!
వో భిక్షుకా!
ఇది సమయము కాదురా
మగువ వంటచేయుచుండె
మగడు పాటపాడుచుండె
ఎటుల భిక్షము వేయవగునూ
ఐన నీ కిది ఎట్లు తగును ?
ఇది సమయము కాదురా
వో భిక్షుకా!

ఇలా పాడటం మొదలు పెట్టాడు. ఆ బిచ్చగాడికీ కొంచెం తాళజ్ఞానం వుంది. అందుకని వాడూ అందుకుని —

"ధర్మమునకు సమయమేమి
దానగుణ ముండవలెనుగాని
ధర్మమునకూ —"

అని రాగంతీయడం ప్రారంభించాడు. హరిదాసుగా రది విని "అదే తోడిరాగంలో పాడు చూద్దాం" అని వాడిచేత పాడించి మెచ్చుకొని ఆపూటభోజనంపెట్టి తనపాటఒకటినేర్పిపంపాడు.

ఇంత ఆర్భాటం వుంటుంది కొందరి గొంతుకల్లో. చేర్పవచ్చు వీటన్నిటి వింతల్లో!

—రామారు

"ఇది సమయము కాదురా ఓ భిక్షుకా !



"కొనకళ్ల"
వీరు రచించిన 'ఉరుములూ-
మెరుపులు' నాటికను
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
సంక్రాంతి సంచికలో
చదవండి.

ప్రధాని నెహ్రూ ఉపన్యాసం
(1వ పేజీ తరువాయి)

పోయినా, ఏవమైనా బలపత్తరమైన ఎదురైనది మనం గుర్తించక తప్పదని చెప్తూ ప్రధాని నెహ్రూ యిలా అన్నారు:

"చైనా, ఇండియా దేశాలు పరస్పర ఏతను స్నేహభావంతో ఉండడం అవసరం. ఈ రెండు దేశాలు కూడా పెద్దవైన.. ... ... ఉండడం చాల ప్రమాదకరం. నాకంటె చైనా శక్తిసంపదలు గురించి శ్రీ రఘువీర్‌కు బాగా తెలుసు. మొదటినుండి చైనా బలసంపదలపట్ల నాకు గౌరవం, అభిమానం ఉంది. చైనా రాను రాను మరింత బలపత్తర శక్తిగా రూపొందుతూ ఉంది."

75 నిమిషాలపాటు ప్రధాని నెహ్రూ ప్రసంగించారు. ప్రసంగంలో ఎక్కువ భాగాన్ని కాంగో, లావోస్ దేశాల పరిస్థితులను వివరించడానికి వినియోగించారు.

తటస్థవిధానమే లావోస్‌కు శరణ్యం

లావోస్ దేశభద్రతకు, రక్షణకు తటస్థ విధాన మొక్కటే మార్గమని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు. రెండు ప్రత్యర్థి కూటాలపోటీలే లావోస్ సంఘర్షణలకు కారణమని ఆయన అన్నారు.

కాంగోపరిస్థితి

కాంగో సంఘటనలు గురించి ప్రస్తావిస్తూ, అక్రమపద్ధతుల ద్వారా అధికారంలోకివచ్చే ప్రభుత్వాలకు చట్టబద్ధమైన ముసుగును తొలగించడానికేచేసే ప్రయత్నాలను శ్రీ నెహ్రూ నిరసించారు. కాంగోలో ప్రెసిడెంట్ కసావుబూ,ప్రధాని లుముంబాలు ఇరువురు పార్లమెంటుచేత ఎన్నుకోబడిన వ్యక్తులని చెపుతూ శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

"కాని ప్రస్తుతం మరొక కొత్త ప్రభుత్వం అక్కడ ఏర్పడి ఉంది. కాంగోకు అంతటికీ తామే ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఈ కొత్త ప్రభుత్వం వ్యవహరిస్తూ ఉంది. కాని తమాషా ఏమంటే ప్రజలతో ఎన్నుకోబడిన పార్లమెంటు సమావేశం కాకుండా మొదటినుండి అడ్డంకులు కల్పిస్తూనే ఉన్నారు. కాని చిట్టచివరకు అమెరికా, బ్రిటన్‌లు కూడా కాంగో పార్లమెంటును ప్రెసిడెంట్ కసావుబూ ఏర్పరచాలని కోరుతున్నాయి."

కాంగో పరిస్థితిపై శ్రీ రాజేశ్వరదయాళ్ అందజేసిన నివేదికను ప్రస్తావించి, తిరిగి బెల్జియన్లు కాంగోకు రావడం చాల ప్రమాదకరమన్నారు. ఆఫ్రికాదేశాలు ప్రోత్సహించడంవల్లనే బెల్జియన్లు ఈపనికి సాహసించారని శ్రీ నెహ్రూ విమర్శించారు.

సమితిసేనల పాత్ర

కాంగోలో సమితి సేనలు నిర్వహిస్తున్న పాత్ర ప్రస్తావించి అది ఎందుకు అసమర్థవంతంగా ఋజువౌతున్నదీ వివరించారు. భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానాలు అస్పష్టంగా ఉన్నవని, వారికి తోచినట్లు వారు ఈ తీర్మానాలకు భాష్యం చెప్పుకుంటున్నారని వ్యంగధోరణిలో ప్రధాని నెహ్రూ విమర్శించారు. కేవలం ఆత్మరక్షణకు మాత్రమే సమితి సైన్యాలు బలప్రయోగావర్యలకు పూనుకోవాలన్న వాదాన్ని గురించి ప్రస్తావించి, ఇలాంటి పరిస్థితులలో సమితి సైన్యాలు అయా దేశంలో ఉండిపోవలసిం దన్నారు. కాంగో లో ఆఫ్రికాదేశాలు తమకు నచ్చినవారిని సమర్థిస్తున్నారని ఆయన విమర్శించారు.

కాంగోనుండి ఇతర దేశాలవలె ఇండియా తన సిబ్బందిని ఉపసంహరించుకోదని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు. భారతదేశం తన సిబ్బందిని ఉపసంహరించుకోడం జరిగితే సమితి కార్యకలాపాలకే తీవ్రవిఘాతం కలుగగలదన్నారు. ఆఫ్రికా రాజ్యాలు సమిష్టి సైన్యాన్ని ఏర్పాటు చేసినప్పటి సమితి అధికారాలకు ప్రమాదం రాగలదన్నారు.

సమితి సమావేశాలలో శ్రీ కృష్ణమీనన్ ఉపన్యాసాలపై డాక్టర్ కుంజ్రూ చేసిన విమర్శ సరి కాదని, భారత విదేశాంగ విధానాన్ని ఆయన వివరించారని శ్రీ నెహ్రూ సమర్థించారు.

అల్జీరియా సంఘటనలను ప్రస్తావించి, ఇటీవల జరిగిన సంఘటనల ఫలితంగా అల్జీరియా సమస్య పరిష్కారం కావడం మరింత కష్టమైనదని అన్నారు.

దక్షిణాఫ్రికాలోని సాండ్‌విల్లలో ఇటీవల ఆమలుజరిగిన దారుణహింసాకాండను శ్రీ నెహ్రూ ఖండించారు.

అడిస్ అబాబాలో ఇప్పటికీ యుద్ధం

తిండికి, నీటికి పౌరుల యిబ్బంది

కయిరో, డిసెంబరు 20:— ఇథియోపియన్ చక్రవర్తి హెయిలీ సెలాసీ స్వదేశం జేరుకొని తిరుగుబాటు పూర్తిగా అణిచివేయబడినట్లు ప్రకటించినప్పటికీ అడిస్ అబాబాలోను, పరిసరప్రాంతాలలోను ఇంకా యుద్ధం సాగుతూనే ఉన్నట్లు ఇక్కడికి జేరిన వార్తలు తెలుపుతున్నవి.

రాజధానిలోని ప్రజలు 48 గంటలపాటు నీరుగాని, ఆహారంగాని లేకుండా నానావిధాలైన అవస్థలకు గురి అయినట్లు కూడా తెలుస్తున్నది. నగరానికి నీటిని అందజేసే కుళాయి చెరువుల్లో తిరుగుబాటుదార్లు విషం కలిపినట్లు పుకార్లు వ్యాప్తిలో ఉన్నాయి.

దేశ స్వాతంత్ర్య రక్షణ బాధ్యత ప్రజలదే

మెర్కారాలో పౌరసన్మానానికి సమాధానమిస్తూ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

మైసూరు, డిసెంబర్ 21:— దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం సున్నితమైన చిన్నచిన్న మొక్కలవంటివని, అవసరమైతే వీటిని ప్రజల రక్తస్వేదాంతో కూడ పోషించుకోవలసి ఉన్నదని ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిన్న ఉద్బోధించారు.

మెర్కారాలో పురపాలక సంఘం నేటిసాయంకాలం తనకు చేసిన పౌరసన్మానానికి సమాధానం చెపుతూ దేశస్వాతంత్ర్యాన్ని కాపాడవలసిందీ సౌభాగ్యాన్ని సాధించి రక్షించవలసినదీ దేశ ప్రజలే అని ఆయన వక్కాణించారు. ఇందుకోసం దేశంలోని స్త్రీ పురుషులందరి సహకారం కావాలని ప్రెసిడెంటు ఉద్బోధించారు.

ప్రతిఒక్కవ్యక్తి అభివృద్ధి చెందనిదే దేశం అభివృద్ధి చెందజాలదని, అందుచేత మనలో మనం పోట్లాడుకొనటం తగదని చెపుతూ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంపొందించుటంలో ప్రభుత్వ ప్రణాళికలను, పథకాలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

25 సంవత్సరాలక్రితం తాను మెర్కారా సందర్శించిన విషయం గుర్తుచేసుకొని కూర్గు భారతదేశంలో చాల సుందరమైన ప్రాంతాలలో ఒకటని డాక్టర్ ప్రసాద్ ప్రశంసించారు.

భారతదేశంలో అన్నిరకాల శీతోష్ణస్థితులు, మతాలు, సంఘ సంప్రదాయాలు, జీవిత విధానాలు ఉన్నవనీ ఎన్ని ఉన్నా ఈ భిన్నత్వం అడుగున వీటినన్నింటినీ కలిపే ఏకత్వం యుగయుగాలుగా వస్తూనే ఉన్నదనీ అంటూ ఆయన ఇలా చెప్పారు:

"దేశంలోని వివిధభాగాలలో అనేకమైన రాజకీయ విప్లవాలు జరిగినవి. మనకు వివిధ ప్రాంతాలలో భిన్న భిన్నకాలాలలో విభిన్నమైన పరిపాలకులెందరో ఉన్నారు. ఎన్నివున్నా సాంఘిక సంస్కృతి, ఐక్యత మాత్రం అవిచ్ఛిన్నంగా సాగుతూవే వచ్చింది."

ఈనాడు రాజకీయఐక్యత కూడా సాంస్కృతికైక్యతకు తోడైనదని, ఇది ఈ యుగం వారి మహద్భాగ్యమని కూడా ఆయన అన్నారు.

భారత ప్రజలు వెనుకటి కంటె ఈనాడు మంచిస్థితిలో ఉన్నారని, బీదలకు ధనికులకుమధ్య సమానత్వాన్ని సాధించారని డాక్టర్ ప్రసాద్ అన్నారు. అయితే దేశంలో అవిద్య, బీదరికం కొంత ఉన్నమాట నిజమే అనీ ఆరోగ్యపరిస్థితులుకూడా ఉండవలసినంత బాగాలేవని కూడ ఆయన అన్నారు. ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల ద్వారా ప్రజలజీవనప్రమాణాన్ని పెంపొందించటానికి ప్రయత్నిస్తున్నదని, ప్రణాళికల విజయానికి ప్రజలసహకారం అవసరమని కూడా ఆయన అభిభాషించారు.

కూర్గును గురించి చెపుతూ అది విస్తృతిలో చిన్నదైనప్పటికీ అత్యంతవిలువైన సంస్కృతి సంప్రదాయాల సంపదమాత్రం దానికి అధికంగా ఉన్నదని ప్రెసిడెంట్ అన్నారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె. నంజప్ప చందనపు చెక్కలో అమర్చిన సన్మానపత్రాన్ని ప్రెసిడెంట్‌కు సమర్పించారు.

మెర్కారాకు రక్షితమంచినీటిసరఫరా పథకం అమలుకు పల్లిపడి మంజూరుచేయించవలసిందిగా సన్మానపత్రంలో ప్రెసిడెంట్‌ను కోరారు.

రక్షిత మంచినీటి సరఫరా మంచిదే అనీ, దానిని మంజూరు చేయుటం జరుగుతుందని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పారు.

సన్మానం అనంతరం ప్రెసిడెంట్ మైసూరు తిరిగి వచ్చారు.

ప్రెసిడెంట్‌కు కూర్గు ప్రజల స్వాగతం

మెర్కారా, డిసెంబరు 20:— ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నిన్న కూర్గు విచ్చేశారు. ప్రెసిడెంట్ హోదాలో ఆయన ఇక్కడికి రావటం ఇదేతొలిసారి. ప్రెసిడెంట్‌కు కూర్గు ప్రజలు హృదయ పూర్వక స్వాగతమిచ్చారు.

మాజీ భారత సైన్యాధ్యక్షుడు జనరల్ కరియప్ప ప్రెసిడెంట్‌కు స్వాగతమిచ్చినవారిలో మొదటి వ్యక్తి.

ఆ తర్వాత డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ యాత్రికుల అతిథి గృహాన్ని ఎవాజీరాజభవనంలోని ప్రభుత్వకార్యాలయాలను సందర్శించారు.

మర్కారాకు వెళుతుండగా కూర్గుసరిహద్దులో పునరావాసం కల్పించబడిన టిబెటన్ కాందిశీకులు ప్రెసిడెంట్‌కు తమ గౌరవాభివానాలు తెలియచేశారు. ప్రెసిడెంట్ వారిని కుశలప్రశ్న లడిగి యోగక్షేమాలు తెలిసికొన్నారు.

సుడిగాలిలో వేట తమకం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:— ఇటీవల నేపాల్‌లో సంభవించిన పరిణామాలకు సంబంధించి ప్రధానినెహ్రూ నేడు రాజ్యసభలో ఆసక్తిదాయకమైన విషయాలు కొన్ని వెల్లడించారు.

నేపాల్‌రాజు తన మంత్రివుండలిని బర్తరఫ్ చేస్తున్న సమయంలో భారత సర్వసేనాని జనరల్ తిమ్మయ్య ఖట్మండూలోనే ఉన్నాడు. ఇంత హడావిడి జరుగబోతుండగా నేపాల్ సర్వసేనాని ఆరోజున ఖట్మండూలోని భారత రాయబారినీ, జనరల్ తిమ్మయ్యనీ వేటకు ఆహ్వానించాడట. అయితే ఆతడు హఠాత్తుగా జబ్బుపడి అతిథులవెంట వెళ్ళలేదు.

బ్రిటన్, అమెరికా, రష్యా చారులు మట్టుకు ఖట్మండూలో లేరు. కొందరు పెలుపుమీద వెళ్ళారట.

అన్నిటికంటె మరీ విచిత్రమైన విషయం ఏమిటంటే మంత్రివర్గం మర్నాడు బర్తరఫ్ చేయబడుతుందనగా అంతకు ముందురోజున నేపాల్‌రాజు, మంత్రులు ఒకరిపట్ల ఒకరు ఇంతకు ముందెన్నడు లేనంత ప్రేమతో ఎంతో అన్యోన్యంగా వ్యవహరించారట.

విదేశ వ్యవహారాలపై చర్చనుద్దేశించి చేసిన ప్రసంగంలో శ్రీనెహ్రూ పై విషయాలు వెల్లడించారు.



యర్రకాల్వ చరిత్ర

ఈ పశ్చిమగోదావరి జిల్లాలో ప్రవహించే వాగులు వృధాగా సముద్రములో కలియుచున్నవి. వరదరోజులలో అనేక ప్రాంతములు మునుగుతూ యుంటవి. ఏలేరు, యర్రకాల్వ, తాండవ వాగులకు వరదలు వచ్చి విపరీతమైన నష్టము కలుగుచువుంటుంది

ఈ జిల్లాకు ఈవిధంగా విపరీత నష్టాన్ని కలిగించే మహమ్మారీలలో యర్రకాల్వ యొకటి. యర్రకాల్వ వరద హఠాత్తుగా విజృంభించి కొన్నివేల యకరాలను తన పొట్టను పెట్టుకొనుచున్నది. ఈ యర్రకాల్వ కంభం జిల్లాలో పుట్టి 350' ఎత్తునుండి అనంతపల్లి బ్రిడ్జి వరకు వచ్చి పశ్చిమ గోదావరిజిల్లాలోని యధిక భాగాన్ని ముంచెత్తుచున్నది. పైగా పశ్చిమ గోదావరి జిల్లాలోని యర్రకాల్వ ప్రాంతములో కురిసే వర్షములో 100 కి 60 వంతులుదాకా నైఋతిపవనములవల్ల కురుస్తూ యున్నది. అందువల్ల జనవరి, మార్చి కాలములోకూడా నీరు యుంటుంది. కంభం జిల్లానుంచి యనంతపల్లి బ్రిడ్జివరకు దీనిపొడవు ఆరువది మైళ్ళు.

యర్రకాల్వ చింతలపూడి తాలూకా యర్రగుంట మీదుగా తాడేపల్లిగూడెం, కొవ్వూరు తాలూకాల సరిహద్దు గ్రామాలలో ప్రవహిస్తూ యనమదుర్రు మురికికాల్వ యను పేరుతో భీమవరం ఉప్పుటేరులో కలియుచున్నది. పర్వతప్రాంతాలపై బడిన వర్షానికి తోడు పులివాగు, జల్లేరు, బయనేరు వాగుల ద్వారా ఈ యర్రకాల్వ కూడ కలవడం మూలంగా భయంకరమైన వరదరూపం దాల్చి కొన్నివేల యకరాలను ముంచెత్తి మదరాసు — కలకత్తా రైలు మార్గానికి కూడ ప్రమాదము కలుగజేయుచున్నది. దీనివల్ల ప్రజలకు పంటల నాశనమూలంగా కలిగే విపరీతనష్టం కాకుండా ప్రభుత్వానికి కూడ ప్రతిసంవత్సరం తీరని నష్టాన్ని కల్గిస్తున్నది. ఈ యర్రకాల్వవరదకు గురియై ప్రతిసంవత్సరం నష్టంపోతున్న గ్రామాలు: అనంతపల్లి, పోతవరం, కొండేపల్లి, యర్నగూడెం, త్యాజంపూడి, పట్టెంపాలెం, వీరంపాలెం, అప్పారావుపేట, కోరుమామిడి, కొమ్ముగూడెం, తాడిమళ్ళ, మాధవరం, ఉనకరమిల్లి, కంసాలిపాలెం, రావిమెట్ల, శంకరాపురం, తిమ్మరాజుపాలెం, సింగవరం, జగన్నాథపురం, మారంపల్లి, నందమూరు, తాళ్ళపాలెం, కల్వరి మొదలైనవి.

పద్దెనిమిదివందల తొంబది యెనిమిది సంవత్సరంలో గోదావరి అనకట్టను నిర్మించిన మహామేధావి సర్ ఆర్థర్ కాటన్ దొర యొక్క ప్రత్యేక ఇంజనీరు ద్వారా యీ యర్రకాల్వ వరదనిరోధ మునుగురించి దర్యాప్తుచేయించడము జరిగింది. ఆ యింజనీరు అనుముల్లంకవద్ద ఒక రిజర్వాయరును నిర్మించాలనిదానివల్ల 45 వేల యకరాల భూములు సాగు కాగలవని, సుమారు 16 వేల యకరాలు సస్యశ్యామలమైన ముంపు నుండి రక్షించబడగలవని, అందుకు 48 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని చెప్పారు. కాని ఆయన కృషి నేటివరకు రూపముదాల్చలేదు.

కొంతకాలానికి ప్రభుత్వము అనుముల్లంక ప్రాజెక్టు కట్టిన ఎక్కువడబ్బు ఖర్చుకాగలదని పులివాగు, బయనేరు, జల్లేరు, యర్రకాల్వలకు డాములు కట్టినట్లయితే సరిపోవునని, వీటివలన ఖర్చు తగ్గడమే కాకుండ సాగు ఎక్కువగునని ప్రకటించింది.

అనుముల్లంక దగ్గర ఒక రిజర్వాయరు కట్టాలని, పోతవరం యర్రకాల్వకు వంకరలు తీసి, దువ్వ రెగ్యులేటరును వెడల్పుచేయాలని మారంపల్లి రైల్వే వంతెన లగాయతు నందమూరు అక్విడెటువరకు కాల్వలోని పూడిక తీయించాలని ప్రజలు ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు పంపించారు.

మొత్తం యీ యర్రకాల్వ ప్రవహించే ప్రాంతం 784 చ. మైళ్ళు. యనమదుర్రు మురుగుకాల్వ ముంపుమూలంగా 16,000 ఎకరాల పంట ప్రతిసంవత్సరం పాడగుచున్నది. ఏ వాగు పోనంత వేగంతో ప్రవహించడం మూలంగా ఒక్కసారిగా ముంపు మెట్ట ప్రాంతాలకు కూడా విజృంభించి ఒక్కొక్కప్పుడు కొన్ని గ్రామాలనే తుడిచిపెట్టివేయడం కలదు.

వరద నిరోధక మార్గములు

యర్రకాల్వ వరద నిరోధించాలంటే ఒకటే మార్గ మున్నది. అదేమిటనగా యర్రకాల్వ నదీముఖద్వారములో పెద్ద రిజర్వాయరును కట్టడం అవసరం. కాని అందు కనువైన ప్రదేశమే ఎక్కడా లేదని ప్రభుత్వ పరిశోధనలద్వారా తెలియుచున్నది. కాని యీ వరదను నిరోధించటానికి మరియొక మార్గంకూడా లేకపోలేదు. యర్రకాల్వ పొడుగునా అక్కడ డక్కడ కొన్ని స్టోరేజి రిజర్వాయరులను నిర్మించి అవసరమైన నీటిని మాత్రమే సాగుకు ఉపయోగించుకునేటట్లు చేయుగం. ఇది సాధ్యంకానిచో అనంతపల్లి యొగువన ఒక రిజర్వాయరును కట్టి, దిగువనునున్న వంకర్లను సరిచేసి, ఇరుప్రక్కల పోతగట్లు వేయించి, మారంపల్లి వద్దనున్న రైల్వే వంతెనను వెడల్పు చేయించి, నందమూరు వద్దనున్న అక్విడెక్టును కూడ వెడల్పు చేయించి, దువ్వ రెగ్యులేటరును వెడల్పు చేయించినచో ఈ ప్రాంతానికి యర్రకాల్వ వరద బాధ పూర్తిగా తగ్గుతుంది.

యర్రకాల్వ ప్రాజెక్టు నిర్మాణము పూర్తి యయి వరదలు నిరోధించబడేవరకు దువ్వ, నందమూరు అక్విడెట్ల మధ్య యర్రకాల్వ గట్లుపోయుట ప్రభుత్వము వెంటనే విరమింపచేయాలి.

భారతదేశములో వరదలను నిరోధించి ప్రజలను ప్రమాదపరిస్థితులనుంచి తప్పించుటకు పంచవర్ష ప్రణాళికలలో కేంద్రప్రభుత్వము ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించే మొత్తములనుండి ఎక్కువమొత్తాన్ని ఆంధ్రప్రదేశ ధాన్యాగారమైన పశ్చిమ గోదావరి జిల్లాలోని వరదలను నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఖర్చుచేయుడము చాల అవసరమే కాకుండా సమంజసము కూడ.

శ్రీ అయ్యగారి సూర్యప్రకాశరావు

రష్యా బడ్జెట్: రక్షణవ్యయం తగ్గింపు

మాస్కో, డిసెంబరు 20:— 1961 సంవత్సరం సోవియట్ రష్యా బడ్జెట్‌ను సుప్రీమ్ సోవియట్‌లో (పార్లమెంట్) రష్యా ఆర్థిక మంత్రి వాసిలీ గార్బుజోవ్ ప్రతిపాదించారు. 1961 లో రష్యా రక్షణ వ్యయం తగ్గించబడగలదని, కాని రోదసీయాన పరిశోధనలకై ఎక్కువ డబ్బు కేటాయించబడుతుందని ఆయన ప్రకటించారు.

రాజేంద్రనగర్ గ్రామీణ విశ్వవిద్యాలయం

కేంద్రాన్ని ఒత్తిడిచేయగలమని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 21:— తృతీయ ప్రణాళికా కాలంలో రాజేంద్రనగర్‌వద్ద ఒక వ్యవసాయిక విశ్వవిద్యాలయం స్థాపించటానికి ఆమోదించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడిచేయగలదని వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడిక్కడ పత్రికావిలేఖరులతో చెప్పారు.

భారతీయ వ్యావసాయిక కార్యక్రమం ఫీల్డ్ డైరెక్టర్ డాక్టర్ రాల్ఫ్ డబ్ల్యుకమింగ్స్ నాయకత్వాన గల ప్రవీణులసంఘం రాజేంద్రనగర్‌లోని స్థలాన్ని ఈనెల 26 వ తేదీని సందర్శించనున్నదని ఆయన చెప్పారు.

ఈ సంఘం జనవరి 2 వ తేదీని రాష్ట్రం నుంచి బయలుదేరి వెళ్లేలోగా తిరుపతి, బాపట్లలోని వ్యవసాయ కళాశాలలను కూడ సందర్శిస్తుంది.

దేశంలో గ్రామీణ విశ్వవిద్యాలయ స్థాపనార్థం కేంద్రప్రభుత్వం అఖిల భారత తృతీయ ప్రణాళికలో రు. 4 కోట్లు కేటాయించినదని మంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనవిషయాన్ని అఖిలభారత దృష్టితో పరిశీలిస్తామని కేంద్రం చెప్పినదని, జనవరి రెండవ వారంలో తాను ఢిల్లీవెళ్ళినప్పుడు ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయమంత్రితోను, భారతప్రభుత్వంతోను చర్చించాలని అనుకొంటున్నానని కూడ రామచంద్రారెడ్డి చెప్పారు.

గ్రామీణ విశ్వవిద్యాలయ పథకానికి రాష్ట్ర తృతీయ ప్రణాళికలో ధనం కేటాయించని మాట నిజమే అని, కమింగ్స్, సంఘం రాష్ట్ర ప్రభుత్వ పథకానికి అనుకూలంగా నివేదిక ఇస్తే ప్రభుత్వం ఇతర పథకాలనుండి పొదుపుచేసిన ధనంతో ఈ పథకాన్ని అమలుచేయగలదని ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లో గాజుపలకల ఫ్యాక్టరీ

పరిశీలనలో ఉన్నట్లు శ్రీ మనూభాయ్ షా వివరణ

ఢిల్లీ, డిశంబరు 21:— హైదరాబాద్ వద్ద గాజుపలకల ఫ్యాక్టరీ నిర్మించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ ప్రతిపాదన ప్రాథమిక దశలో ఉన్నదని మంత్రి చెప్పారు.

కాంగోపై రెండు తీర్మానాలకు సమితి అసెంబ్లీ తిరస్కృతి

మార్చి సమావేశం ఎజెండాలో కూడా సమస్యను అట్టే పెట్టడానికి అంగీకారం

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, డిసెంబర్ 20:— కాంగోసమస్యపై ప్రతిపాదించబడిన రెండు తీర్మానాలలో దేనికీ మూడింట రెండువంతుల వోటు మెజారిటీ రానందున జనరల్ అసెంబ్లీ వాటిని తిరస్కరించింది. అయితే కాంగోసమస్యను మార్చి ఏడవతేదీని ప్రారంభమయ్యే సమితిజనరల్‌అసెంబ్లీ ద్వితీయార్ధభాగం సమావేశాలకు ఎజెండాలో అట్టేపెట్టడానికి అంగీకరించింది.

ఎనిమిది తటస్థ రాజ్యాలు—ఇండియా, సింహళం, ఘనా, ఇండోనేసియా, మొరాకో, యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్, ఇరాక్, యుగోస్లావియాలు ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయింది. ఈ తీర్మానానికి వ్యతిరేకంగా 42 రాజ్యాలు అనుకూలం 27 రాజ్యాలు ఓటు చేశాయి. 27 రాజ్యాలు తటస్థంగా ఉన్నాయి.

బ్రిటన్, అమెరికాలు ప్రతిపాదించిన తీర్మానానికి మూడింట రెండు వంతులు ఓటు మెజారిటీ రాలేదు.

ఈ సమస్యను జనరల్ అసెంబ్లీ ద్వితీయార్ధభాగం సమావేశాలకు ఎజెండాలో అట్టేపెట్టాలన్న సూచనను ఆస్ట్రియా చేసింది.

రెండు తీర్మానాలను జనరల్ అసెంబ్లీ తిరస్కరించిన పిదప, సమితి సెక్రటరీజనరల్ శ్రీ హమర్ షెల్డ్ ఒక ప్రకటనచేస్తూ, ఏ నిర్ణయానికీ రాలేకపోవడాన్ని బట్టి, సమితిలో విభేదాలు ఎంత తీవ్రంగా ఉన్నవో తేటపడుతున్నదని అన్నారు.

ముతకవస్త్రాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— దేశంలో ప్రత్తి సమృద్ధిగా లభిస్తున్నందున ముతకరకం, మధ్యరకం వస్త్రాల ఉత్పత్తి నూటికి 10 నుండి 12 వంతులు పెంచగలరని తెలుస్తున్నది. మిల్లు యజమానులు ఈ వస్త్రాల ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి అంగీకరించారు.

న్యూయార్క్, డిశంబరు 21:— మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నేటి రాత్రి ఒంటిగంటకు (ఇండియా కాలమానం) ముందు సమావేశాన్ని మార్చి 7వ తేదీకి వాయిదా వేసింది.

నేపాల్ మాజీ మంత్రి తుల్సీగిరి విడుదల

ఖాట్మండూ, డిసెంబరు 20:— మంత్రిమండలి బర్తరఫ్ అనంతరం ఇతర రాజకీయ నాయకులతోపాటు అరెస్టు చేయబడిన నేపాల్ మాజీమంత్రి డాక్టర్ తుల్సీగిరి నిన్నటి దినం విడుదల చేయబడినారు.

కొయిరాలా మంత్రివర్గంలో ఒకప్పుడు సభ్యుడుగా పనిచేసిన డాక్టర్ తుల్సీగిరి మూడు నెలలక్రితం రాజీనామా చేసిన విషయం పాఠకులకు విదితమే. ప్రధానితో సిద్ధాంత సంబంధమైన కొన్ని విభేదాల దృష్ట్యా రాజీనామా చేసినట్లు లోగడ ఆయన ప్రకటించి ఉన్నాడు.

కొయిరాలా మంత్రివర్గంలో డాక్టర్ తుల్సీగిరి విదేశ వ్యవహారాలు,అభివృద్ధి శాఖలనునిర్వహించారు.

నేపాల్ రాజుతో భారతరాయబారి భేటీ

ఖాట్మండూ, డిసెంబరు 20:— ఖాట్మండూలోని భారత రాయబారి శ్రీ హరీశ్వర్ దయాల్ నేపాల్‌రాజు మహేంద్రను నేడు కలుసుకొన్నారు. కోయిరాలా ప్రభుత్వాన్ని రద్దుచేసిన అనంతరం నేపాల్‌రాజును భారత రాయబారి కలుసుకోవడం ఇదే ప్రథమం.

న్యూ ఢిల్లీ, డిసెంబరు 21:— ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంపై రాజ్యసభలో నేడు చర్చ ప్రారంభమయింది. మూడు సంవత్సరాలపాటు ఈ చట్టాన్ని తిరిగి పొడిగించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును లోక్‌సభ ఆమోదించింది.

మూడు జబ్బులను నిరోధించే టీకాలమందు

త్వరలోనే ఇండియాలో ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— కోరింతదగ్గు, కలరా, అంగుడువాపు జబ్బులు ఒకేసారి నిరోధించే ప్రత్యేకమైన టీకాలమందును త్వరలోనే ఇండియా తయారుచేయగలదని ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఆరోగ్యశాఖకు అనుబంధించిన పార్లమెంటు సభ్యుల సలహా సంఘ సమావేశంలో నేడు తెలియచేశారు.

క్రీడాలోకం:

కాన్పూరు టెస్ట్ 'డ్రా'

మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్‌పై ఇండియా ఆధిక్యత; ఉమ్రిగర్ సెంచరీ

కాన్పూరు, డిసెంబర్ 21:— ఇండియా, పాకిస్తాన్ జట్లమధ్య రెండవటెస్ట్‌పోటీ నేడు 'డ్రా' అయింది. లంచ్‌వేళకు 15 నిమిషాలు ముందు ఇండియాజట్టు మొత్తం 404 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్స్ పూర్తిచేయగా పాకిస్తాన్ ఆటగాళ్లు వెంటనే రెండవఇన్నింగ్స్ ప్రారంభించి 3 వికెట్ల నష్టంతో ఆటముగిసే సమయానికి 140 పరుగులు చేశారు.

నిన్న సాయంత్రం ఆట ముగిసే సమయానికి ఇండియా జట్టు 7 వికెట్ల నష్టంతో 335 పరుగులుచేసి పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్ స్కోర్‌ను అందుకొన్న విషయం పాఠకులకు విదితమే. ఇండియా జట్టుకు అప్పటికి ఇంకా 3 వికెట్లు మిగిలి ఉన్నాయి.

నేటి ఉదయం ఇండియా ఆటగాళ్లు మొదటి ఇన్నింగ్స్‌ను తిరిగి కొనసాగించి లంచ్‌వేళ 15 నిమిషాల్లో సమీపిస్తుందనగా మొత్తం 404 పరుగులు చేసి అంతా అవుటయిపోయారు. ఆఖరిరోజు ఆటలో ఉమ్రిగర్ సెంచరీతప్ప ప్రత్యేకించి చెప్పుకొనదగిన విశేషం ఏమీ లేదు. మొత్తం 340 నిమిషాల్లో ఉమ్రిగర్ 115 పరుగులు చేశాడు. వాటిలో 11 బౌండరీలు.

ఇక ఇన్నింగ్స్ లీడ్ విషయం అంతా అనుకున్నదే. మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్‌పై ఇండియా ఆటగాళ్లు 69 పరుగులు ఎక్కువ సాధించారు.

రెండవ ఇన్నింగ్స్‌లో లంచ్‌వేళకు ముందు పాకిస్తాన్ ఒక్క పరుగుకూడా చెయ్యలేదు. తర్వాత లంచ్ విరామానంతరం క్రమేణా పుంజుకొని 3 వికెట్ల నష్టంతో పాకిస్తాన్ ఆటగాళ్లు 140 పరుగులు సంపాదించుకోగలిగారు. ఆట ముగిసేసమయానికి బుర్కీ (48 పరుగులు) అవుట్ కాలేదు. మథియాస్ కూడా అవుట్ కాలేదు.

ఫైనల్ స్కోర్ వివరాలు : పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్ : 335, ఇండియా మొదటి ఇన్నింగ్స్: కంట్రాక్టర్ 47, జయసింహ 99, ఎ. ఎ. బేగ్ 13, వి. కె. మంజ్రేకర్ 52, పి. ఆర్. ఉమ్రిగర్ 115, చ. జి. బోర్డే 0, ఆర్. జి. నడకర్ణి 16, ఎక్స్ట్రాస్ 33, మొత్తం 404 పరుగులు. పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్స్ : హనీఫ్ మహమ్మద్ 19, ఇంతియాజ్ అహమ్మద్ 16, సయీద్ అహమ్మద్ 4, జావేద్ బుర్కీ (అవుట్ కాలేదు) 48, వాలిస్ మథియాస్ 46, ఎక్స్ట్రాస్ 7, మొత్తం 140 పరుగులు.

మిగతా టెస్ట్‌పోటీలకుకూడ కంట్రాక్టర్ నాయకత్వం

కాన్పూర్, డిసెంబరు 21:— పాకిస్తాన్ జట్టుతో జరుగనున్న మిగతా మూడు టెస్ట్‌లకు కూడా నారీ కంట్రాక్టర్, భారత జట్టుకు నాయకత్వం వహించబోతున్నాడు. మిగతా మూడు టెస్ట్‌పోటీలు కలకత్తా, మద్రాస్, ఢిల్లీ నగరాలలో జరుగనున్నాయి. కలకత్తా టెస్ట్‌కు ఆటగాళ్లను ఎన్నుకొనడానికి సెలక్షన్ కమిటీ నేడే సమావేశం కాబోతున్నది.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 21:—

సన్నబియ్యం కొత్తవి	52.00	నుండి	54.50
పాతబియ్యం	63.00	నుండి	67.00
అక్కుళ్ళు కొత్తవి	47.00	,,	51.00
అక్కుళ్ళు పాతవి	57.00	నుండి	59.00
ముతకబియ్యం	44.00	నుండి	45.50
నెం 19	49.00	,,	53.00
నెం 24	66.00	,,	67.00
కునుము	59.00	,,	59.50
కట్‌వెల్	58.00	,,	59.00
డి. బి.	60.00	,,	61.00
యస్. కె. కె.	62.00	,,	65.00
గుత్తల్	44.00	నుండి	45.00
గోధుమ ఎర్రవు	46.00	,,	48.00
గోధుమ బన్సీ	66.00	,,	70.00
సబ్బాతి	72.00	,,	75.00
జవార్ గుండు	44.00	నుండి	47.00
జవార్ బద్ద	29.50	నుండి	34.00
జవార్ పసుపు	33.00	నుండి	35.00
పెసలు	46.00	నుండి	49.00
పెసరపప్పు	62.00	నుండి	65.00
కందిపప్పు పెద్దది	64.00	నుండి	71.00
కందిపప్పు చిన్నది	53.50	నుండి	58.00
మినుములు	44.00	నుండి	48.00
మినపపప్పు	60.00	నుండి	62.00
శనగలు	42.50	నుండి	48.00
శనగపప్పు	56.00	నుండి	57.00
బెల్లం	36.00	నుండి	46.00

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 21:—

ఫిబ్రవరి ఓపినింగు	19.07
క్లోజింగ్	19.17
ఏప్రియల్ నామినల్ రేటు	19 21
రెడీ రేట్లు:	
ఆముదాలు	69.00
ఆముదం	14.75
వేరుసెనగ బోల్డ్	73.00
వేరుసెనగ క్వాలిటీ	77.00
వేరుసెనగ మద్రాసు	75.00
వేరుసెనగనూనె	19.12
వేరుసెనగ పిండి	23.25
ఆవిశగింజలు	59.00
ప్రత్తిగింజలు	41.00
,, అక్సి	40.00



ఇండియా అంతటా ప్రసిద్ధిపొందినది

మతంశతాబ్దాల పర్యంతరం ప్రకాశిస్తుంటుంది.

"సాంచి"లో మహత్తరమైన యీ కట్టడం బౌద్ధమతాన్ని ప్రతిబింబిస్తూ దానివలె శాశ్వతంగా నిలిచిఉంది.

చక్రముల అభివృద్ధిలో అటువంటి కృషిచేసే ప్రయత్నంలో కెనరా స్ప్రింగులు రవాణా ఎక్కువ సుకరంగాను, హాయిగాను, భద్రంగాను చేయటానికి రూపొందించబడుతున్నవి.



కెనరా స్ప్రింగులు

కెనరా వర్క్‌షాప్సు లిమిటెడ్, మెంగుళూరు-3.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: దక్షిణ ఇండియాకు కొన్సి... ...) టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ (ప్రైవేట్ లిమిటెడ్, మధురై అండ్ బ్రాంచీలు: సుందరం మోటార్స్ (ప్రైవేట్ లిమిటెడ్., మద్రాసు—6, మద్రాసు ఆటోసర్వీస్ (ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు అండ్ బెంగుళూర్సు, త్రిచూరుకు: పాపులర్ ఆటోమొబైల్స్)

CW-5219

గరీబ్

ఇస్తే వాయనం - పుచ్చుకుంటే వాయనం



"మనపక్కవాళ్ళ పిల్లాడి పుట్టిన రోజట, మనని విందుకు ఆహ్వానించారు:ఏదైనా బహుమతి తీసుకెళ్ళాలి"

"నువ్వు ఒకళ్ళపిల్లాడికి కానుక తీసుకెళ్ళాలంటే నీకూ్కడా ఒక పిల్లాడు వుండాలి"

"అదేమిటీ. ఎందుకూ?"

"ఎందుకేమిటీ — అప్పుడు మీ అబ్బాయి పుట్టినరోజు పండగ జరిగితే వాళ్ళు కానుకలు తెస్తారు."

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 1—1—61 పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, ఊపిరాడకపోవుట, మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయుండి.

Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O. Chitrakot, U.P.

రేడియోలు, గ్రామఫోనులు

క్రిస్టమస్‌కు మా శుభాకాంక్షలు!

ఫిలిప్స్ శేఫా పై రేడియోలు, రేడియోగ్రాములు కొని ఆనందింపండి. వివరములకు లాల్‌వానీ ఎలక్ట్రానిక్స్ (ప్లాజా సినిమా ఎదుట) మవుంట్ రోడ్, మద్రాసు—2. కొత్త హై క్వాలిటీ ఎలక్ట్రికల్ అప్లయన్సెస్, టేప్ రికార్డర్లు, రాలిన్, ఉషా ఫ్యానులు వగైరాలకు మా షోరూముకు విచ్చేయండి. ఫోన్ 83620

టెండరు నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి.

ఈ క్రింద చూపిన పనులకై 4—1—61 సాయంత్రం 4 గంటలలోగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు చేరేటట్లు డూప్లికేట్ సీల్డ్ టెండర్లు పంపవలెను. ఇతర వివరములను దేవస్థానం సివిల్ ఇంజనీరు నుంచి తెలుసుకొనవచ్చును.

ఎస్. పి. స్త్రీల కళాశాల ఒకటవ హాస్టల్‌లో ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్‌కు—అంచనా రు. 24 వేలు. ఎర్నెస్టు ధనం రు. 1200. పనిముగింపు గడువు 2 నెలలు. టెండరుపత్రం ధర రు. 2.

శ్రీశైలంలో భద్రాచలంలో తి. తి. దేవస్థానం సత్రాలలో టేకు కలప దర్వాజాలను, కిటికీలను, వెంటిలేటర్లను, వాల్‌కబ్స్ వగైరా సప్లయి చేయుడానికి—అంచనా రూ. 32 వేలు. ఎర్నెస్టు ధనం రూ. 1600. గడువు 2 నెలలు. టెండరు పత్రం ధర రూ. 2.

తిరుపతి, 17—12—60. (సం.) ఆర్. వెంకటరమణన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌తరుపున,

టెండరు నోటీసు

తెల్లా గన్నవరం పంచాయతీ.

తూర్పు గోదావరిజిల్లా, కొత్తపేట తాలూకా, తెల్లా గన్నవరం పంచాయతీలో అనుమతి కార్యపై కల్వర్టు పని పూర్తిచేయు నిమిత్తం సీలువేసిన టెండర్లు కోరబడు చున్నవి. సీల్డు టెండర్లు తి. 30—12—60 తారీఖు మధ్యాహ్నం 3 గం. లు వరకు పాత గన్నవరం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తీసుకొనబడును. ఆదే తారీఖున మధ్యాహ్నం 4 గం. లకు సీల్డు టెండర్లు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

అనుమతి కార్యపై నెం. 0/5 + 150 వద్ద కల్వర్టు పని పూర్తిచేయుట.
ఎస్టిమేటు ఫీజు రు. 3016 లు.
డిపాజిట్టు రు. 150—

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

టెండరు

రాజమండ్రి మునిసిపాలిటి

దిగువ పనికి సీల్డు టెండర్లు కమీషనరు గారిచే 29—12—60 మ. 3—30 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సా. 4 గం. కు తెరువబడును. టెండరు ఫారములు, షెడ్యూల్సు రు. 4 లు.చెల్లించి పొందవచ్చును.

1. జాంపేట మార్కెట్ కాంపౌండుకు 1: 2: 4 మిక్సుతో 2" మందం సి. సి. వర్ ఫేసింగు.
2. జాంపేట మార్కెట్ గ్రౌండ్సులో ట్విన్ డిజైను డ్రెయిను నిర్మాణం.
3. జాంపేట మార్కెటులో 6 సీట్ల సెప్టిక్ టాంకు మరుగు దొడ్డి నిర్మాణం.

ఎస్టిమేటు రు. 21,000—
టెండరు డిపాజిట్టు రు. 525—
దరిపిలా సెక్యూరిటీ డిపాజిట్టు రు. 525
టెండరు ఫారముల ఖరీదు రు. 4—

(సం.) మహమ్మద్ బషీర్ అహ్మద్, కమీషనర్.

టెండరు నోటీసు

జిల్లా పరిషత్తు ఆఫీసు, గుంటూరు.

1961—62 సంవత్సరమునకు గుంటూరు జిల్లా పరిషత్తు వారికి కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు మరియు, అచ్చుపనులు, బైండింగు పనులు చేయుటకును, ది. 25.1.61 తేదీ సాయంత్రం గం. 4—00 వరకు సీలు వేసిన టెండర్లు గుంటూరు జిల్లా పరిషత్తు ఆఫీసులో తీసుకొనబడును.

స్టేషనరీ టెండరు ఫారము షరతుల కాపీకి రు. 2లు. అచ్చు బైండింగు పనులు చేయుటకు టెండరు ఫారము షరతుల కాపీ 1 కి రు 0—50 నయాపైసలు చెల్లించి గుంటూరుజిల్లా పరిషత్తువారికి చెల్లించి, జిల్లా పరిషత్తు ఆఫీసులో పనిచేయు కాలములో వానిని పొందవచ్చును.

(సం). ఎస్. సుబ్బారాయుడు, కార్యదర్శి.

టెండరు నోటీసు సవరణ

శ్రీ రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజి, కాకినాడ.

శ్రీ రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజి హాస్టల్ భవన నిర్మాణము.

శ్రీ రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజి హాస్టలు భవన నిర్మాణము కొరకు టెండరు ఫారములు వగైరా నిమిత్తము పంపబడు దరఖాస్తుల గడువు పరిమితి 24—12—1960 నుండి 9—1—1961 వరకు పొడిగింపబడినది. టెండర్లు 12—1—1961 తేదీ సాయంకాలము 4 గంటలవరకు పుచ్చుకొనబడును. ఆ తేదీ 5 గంటలకు తెరువబడును.

(సం.) పల్లపొప్పు వెంకటకృష్ణారావు, డైరెక్టరు, శ్రీ రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజి, కాకినాడ.

రేడియో

శుక్రవారం, డిశంబరు 23
శక. 1882 పుష్య 2

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని. దేవిస్తుతి, 7—00 తె వా., 7—15 ఎ. మృణాళిని, 7—40 గాంధి కథ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కామోద్. మధ్యాహ్నం. 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1—00 స్త్రీల కార్యక్రమము (హిందీ), 1—30 ఎస్. జె. రావు: సరస్వతీ వీణ, 1—50 తె. వా., 2—00 వాద్య సంగీతము, 2—10 ఉ. వా., 2—20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 3—45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే). సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 ఉర్దూలో కదంబ కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గాంధి కథ (హిందీ) 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుంచి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే),11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 ఎ. మృణాళిని, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వీణ: నిలయ విద్వాంసుడు, 2—20 ఎస్. శ్రీరామశర్మ, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, తాటిబెల్లం పరిశ్రమ రూపకం రచన: టి. గోపీచంద్, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 భక్తిగీతాలు: ఆరుద్ర, కృష్ణశాస్త్రి రచనలు, 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 తిరుప్పావై, 6—40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె, 8—00 ఆం. వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 లలితసంగీతం: ఎస్. సి. వి.జగన్నధాచార్యులు, 1—30 శాస్త్రీయ సంగీతం, 1—50 తె. వా., 3—30 శ్రోతలు కోరినపాటలు, 3—45 మాధ్యమిక పాఠశాలలకు, 4—15 వాతావరణ సూచన. సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 మద్రాస్ వలె, 9—00 ఆం. వా., 9—15 త్యాగరాజకృతిసమారాధన: ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—40 మద్రాస్ బి వలె, 8—00 మధుర గీతం. మధ్యాహ్నం: 1—00 మాదర్ విగ్నస్ స్త్రీలకు, 1—30 గానమంజరి,1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా. సాయంత్రం: 5—30 వీణ: నిలయ విద్వాంసుడు, 6—00 భజన్, 7—15 త.వా., 7—30 సంగీతోత్సవం నగరములో జరుగుతున్న సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు, 9—00 కదంబం, 9—15 వాద్యగోష్ఠి, 9—30 సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 త. వా., 7—15 సంగీత మంజరి, 7—30 తిరుప్పావై, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గానమంజరి, 1—50 త. వా., 2—00 మధుర గీతం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు; వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 సంగీతోత్సవం నగరములో జరుగుతున్న సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు, 7—00 త. వా., 7—15 సంగీతమాల, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

ఆరోగ్య మంత్రుల ప్రాంతీయ సమావేశం

జనవరి 16, 17 తేదీలలో శ్రీ కర్మార్కర్ అధ్యక్షతన జరుగుతుందట

హైదరాబాద్, డిసెంబరు 20:—

ఆరోగ్యమంత్రుల ప్రాంతీయ సమావేశం తిరుపతిలో జనవరి 16, 17 తేదీలలో కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ అధ్యక్షతన జరుగుతుందని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడ తెలియ జేశారు.

దక్షిణ భారతదేశంలోని వైద్యకళాశాల లన్నింటికీ ఒకేవిధమైన పాఠ్యక్రమాన్ని రూపొందించే విషయం, వైద్యాధికారుల వేతన ప్రమాణాలు ఒకేవిధంగా వుండాలన్న విషయం, పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలల స్థాపన విషయం యీ సమావేశంలో చర్చకు వస్తాయని కూడా ఆయన తెలియ జేశారు.

షెడ్యూల్ కులాల రైతులకు రైలుఛార్జీల తగ్గింపు

బొంబాయి, డిసెంబరు 19:—

రాష్ట్ర ప్రభుత్వాలు లేదా కేంద్ర ప్రభుత్వ పరిపాలనలోవున్న ప్రాంతాల అధికార సంస్థలు, ప్రారంభించే యాత్రల సందర్భంలో షెడ్యూల్ కులాల, తెగలకు చెందిన ప్రయాణీకులకు రైల్వే ఛార్జీలు తగ్గించబడగలవని తెలియవస్తున్నది. ఈ తగ్గింపు ఒక్క రైతులకే [illegible] న్నది.

పెట్రోల్ ఉత్పత్తులలో ఇండియాకు రష్యా సాయం

: x :

దిగుమతి సమస్య పరిష్కారంలో పూర్తిగా ఉండగలదని రష్యా రాయబారి వివరణ

బొంబాయి, డిసెంబరు 20.—

వచ్చే 5 లేక 7 సంవత్సరాలలో భారతదేశం తన పెట్రోల్ ఉత్పత్తుల సమస్యను పూర్తిగా నివారించుకొనటానికి తమదేశం సహాయం చేయగలదని ఇండియాలోని సోవియెట్ కొత్త రాయబారి శ్రీ ఇవాన్ ఏ. బెనిదిక్తోవ్ నిన్న చెప్పారు.

సోవియెట్ ప్రవీణుల సహాయంతో భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో పెట్రోల్ కనుగొనబడినదని, ఈ సహకారంతో వచ్చే 5 లేక 7 సంవత్సరాలలో సోవియెట్ యూనియన్ సహాయంతో భారతదేశం తన పెట్రోల్ ఉత్పత్తుల దిగుమతుల సమస్యను నివారించుకొనగలదని చెప్పగలనని ఆయన అన్నారు. పెట్రోల్ పరిశ్రమను భారతదేశం అభివృద్ధి చేసికొని ఈ రంగంలో విదేశాలమీద ఆధారపడవలసిన అవసరం లేకుండా విదేశీ మారక ద్రవ్యాన్నికూడ కాపాడుకొనగలదని శ్రీ బెనిదిక్తోవ్ అన్నారు.

ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతీ విలువలను పరస్పరం అవగాహన చేసికొనే పథకం క్రింద మిత్రరాజ్య సమితి విద్యా వైజ్ఞానిక సంఘం ఆధ్వర్యాన బొంబాయి విశ్వ విద్యాలయంలో ఏర్పాటుచేసిన వారోత్సవాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈ ప్రసంగం చేశారు. సమితి విద్యా వైజ్ఞానిక సంఘం 1957 లో యీ పథకాన్ని ప్రారంభించింది. ప్రాచ్య పాశ్చాత్యదేశాల ప్రజల మధ్య, సంస్కృతీ విలువల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించటం దీని ఆశయం.

ఇటీవలనే ఇండియా, రష్యాలమధ్య మూడు సంవత్సరాల వ్యాపారఒడంబడిక ఒకటి జరిగినదనీ, ఈ ఒప్పందంప్రకారం తమదేశం భారతదేశం నుంచి పూలు, చర్మవస్తువులు, టెక్స్‌టైల్స్, జనుమనార వస్తువులు, టీ మొదలైన నిత్యావసర వస్తువులను కూడా దిగుమతి చేసుకుంటుందని ఆయన చెప్పారు. భిలాయ్‌లో తయారయ్యే హైగ్రేడు ఉక్కును తాము త్వరలోనే దిగుమతి చేసుకొనగలమనికూడా రష్యన్‌రాయబారి చెప్పారు.

గత కొద్ది సంవత్సరాలలో ఇండియా, రష్యాలు మధ్య సంస్కృతి, సాంకేతిక విజ్ఞానశాస్త్ర సహకారంచెప్పుకోదగినంతగాఅభివృద్ధి చెందినదనికూడా ఆయన ఈ సందర్భంలో అన్నారు. గత ఫిబ్రవరిలో భారత సోవియెట్ దేశాల ప్రధానమంత్రులు చేసుకున్న ఒడంబడిక ప్రకారం ఈ సంబంధాలు పరస్పరం మరింత పెరుగగల అవకాశ మున్నదని కూడా శ్రీ బెనిదిక్తోవ్ అన్నారు.

పరస్పరం సామ్రాజ్యాధికారాన్ని పరుల విషయాలలోజోక్యం కలిగించుకొనకపోవడాన్ని అధారంగా పెట్టుకున్న ఈ సంబంధాలు తమ పంచవర్ష ప్రణాళికల విజయంతో పెరిగి, భారతదేశంతో తమ వ్యాపారం అధికంకావటం తథ్యమని కూడా రష్యన్ రాయబారి వక్కాణించారు

బొంబాయి విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఖనోల్కర్ ప్రసంగిస్తూ ప్రపంచశాంతికి సంస్కృత సంప్రదాయాల అవగాహన ముఖ్యమార్గమని అన్నారు.

నూన్‌మాటి నూనె శుద్ధి కర్మాగారం ఖర్చు

అంచనాలు పెరిగినట్లు శ్రీ మాలవీయా వివరణ

ఢిల్లీ, డిసెంబరు 20:—

అస్సాంలోని నూన్‌మాటి పెట్రోలు శుద్ధి కర్మాగారానికి మొదట అంచనావేసినవిధంగా 10.5 కోట్ల రూపాయలుకాక 18 కోట్ల రూపాయలకుపైగా ఖర్చు ఆయేటట్లున్నదనీ, బరోనీ పెట్రోలు శుద్ధికర్మాగారం ఖర్చు తుది అంచనా యింకా సిద్ధం చేయవలసి వున్నదనీ నూనె, గనుల శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు లోక్ సభలో తెలియజేశారు.

స్వీకరుసూచించినమీదట,నూన్‌మాటిపెట్రోలు శుద్ధి కర్మాగారం తొలి అంచనాలను, సవరించబడిన అంచనాలను పార్లమెంటు లైబ్రరీలో వుంచడానికి ఆయన అంగీకరించారు.

భావనగర్ మహాసభ కాంగ్రెస్ సోషలిస్టువర్గం తీర్మానాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 19:—

దేశంలో విద్యావిధానాన్ని పునర్నిర్మాణం చేయాలని, మైనారిటీ కులాల హక్కులను రక్షించడానికి తగుచర్య తీసికోవాలని కాంగ్రెసులోని సోషలిస్టు వర్గంవారు భావనగర్ కాంగ్రెసు మహాసభలో రెండు తీర్మానాలను ప్రవేశపెట్టడానికి నిశ్చయించారు. ఈ రెండు తీర్మానాలు చాలముఖ్యమైనవి కనుక, కాంగ్రెసు వర్కింగు కమిటీ పరిశీలించవలసిఉంటుందనిసోషలిస్టువర్గంప్రతినిధిఅన్నారు.

విద్యాప్రమాణాలు పడిపోకుండా తగినచర్యలు సూచించడానికి వెంటనే ఒక కమిటీని నియమించాలని సోషలిస్టు వర్గంవారు ప్రతిపాదించిన తీర్మానం కోరుతూ ఉంది. మైనారిటీకులాలు, జాతుల భాషా సంస్కృతుల విషయంలో ఉన్న ఫిర్యాదులను పరిశీలించి తగుచర్యలను తీసికోవాలని కాంగ్రెసు సోషలిస్టువర్గంవారు మరొక తీర్మానంలో కోరారు.

కింగ్‌కోఠీ ప్రాంతంలో సమావేశాల నిషేధం

హైదరాబాద్, డిసెంబరు 20 :—

నేటినుంచి డిసెంబరు 26 వ తేదీ వరకు కింగ్‌కోఠీ (నిజాం భవనం) ఆవరణ చుట్టుపట్ల 5 గురుగానీ అంతకంటే ఎక్కువమందిగానీ సమావేశం కారాదనీ, ఊరేగింపులు జరపరాదనీ నగర పోలీసు కమీషనరు నిషేధాజ్ఞను జారీ చేశారు.

పూర్వం నిజాం కొలువులో వున్న పనివారు కింగ్‌కోఠీ భవనానికి ఊరేగింపు సాగించాలని చూస్తున్నట్లు తమకు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నదనీ, యీ సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగవచ్చుననీ పోలీసు కమీషనరు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో వర్షాలకై ప్రార్థనలు

రావల్పిండి, డిసెంబరు 20:—

పశ్చిమ పాకిస్తాన్‌లో అనావృష్టికి గురిఅయిన ప్రాంతాల ప్రజలు వర్షాలకొరకై ప్రార్థనలు జరుపుతున్నారు. లాహోరులో నిన్న బాద్షాహి మసీదులోనూ, మునేహి మసీదులోనూ గుంపులు గుంపులుగా ప్రజలు చేరి ప్రార్థనలు జరిపారు. ఈ సంవత్సరం యీ అనావృష్టి వలన ఆహార ధాన్యాల రాలుబడి సగానికి తగ్గిపోగలదని ఆహార మంత్రిత్వశాఖ అధికారులు అంచనా వేశారు.

ఆహార ధాన్యాల కొరతను ఎదుర్కొనేందుకై పాకిస్తాన్ ప్రభుత్వం యిప్పటికే విదేశ సహాయానికై సంప్రదింపులు ప్రారంభించింది.

'పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వెంటనే వైదొలగాలి'

: x :

కలకత్తాలో కాంగ్రెసేతర రాజకీయపార్టీల ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో తీర్మానం

కలకత్తా, డిసెంబర్ 21:—

బెరుబారి ప్రాంతాన్ని బదలాయించ ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి వెన్నుపోటు పొడవడం వంటిదని, ప్రజల అభిప్రాయాలను త్రోసిపుచ్చి బదలాయింపుకు పూనుకొంటున్న కేంద్రప్రభుత్వ వైఖరి అనుచిత మైనదని, ఈ చర్యలో కేంద్రానికి మద్దతుగా వుంటున్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వెనువెంటనే రాజీనామాచేయాలని కోరుతూ, నిన్న సాయంకాలం కలకత్తా మైదాన్‌లో వేలాది ప్రజలు హాజరైన బహిరంగసభలో తీర్మానింపబడింది.

పశ్చిమ బెంగాల్ రాజకీయ పక్షాల ఆధ్వర్యాన జరిగిన ఈ బహిరంగసభకు జనసంఘ నాయకుడు శ్రీ దేవీప్రసాద్ ఘోష్ అధ్యక్షత వహించారు. రాజ్యాంగవిరుద్ధమైన ఈ బదలాయింపును అమలు పరచడానికై ప్రధాని నెహ్రూ రాజ్యాంగ చట్టాన్నే సవరించడానికి సాహసించారని, ఆయన తమ ప్రతిష్ఠను కాపాడుకొనడానికి యిలాగ చేస్తున్నారని శ్రీ ఘోష్ విమర్శించారు.

భారతదేశాన్ని, దేశసమైక్యతను సంరక్షించే బాధ్యత అప్పగించబడిన ప్రధానమంత్రి తనపై ప్రజలు వుంచిన విశ్వాసానికి అపచారంచేసి పవిత్రమైన దేశభూభాగాన్ని పొరపొచ్చెములుగల పొరుగు రాజ్యానికి ధారాదత్తంచేయడంకన్న విషాదకరమైన సంఘటన యింకొకటి లేదని శ్రీ ఘోష్ అన్నారు.

దేశవ్యతిరేకమైన జాతీయవ్యతిరేకమైన ఈ బిల్లులకు తన ఆమోదముద్ర వేయకుండా ప్రెసిడెంటు రాజేంద్ర ప్రసాద్ తన పార్టీకి, ప్రధానికి అతీతంగా వ్యవహరించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టునాయకుడు శ్రీ జ్యోతిబాస్ సభలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నతీరును చూసినట్లయితే, వాటివల్ల, దేశంలో ప్రజాస్వామ్యపరిపాలనా విధానానికి ముప్పుకలిగితీరుతుందన్న భయం ఏర్పడుతున్నదని అన్నారు. రాజ్యాంగ చట్టాన్ని మన్నించడంకోసం కాక, తనకోసమే రాజ్యాంగచట్టం వున్నట్లు ప్రధాని నెహ్రూ భావిస్తున్నారని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులో వున్న బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులలో ''ఈవిధమైన ప్రధానమంత్రి వ్యక్తిగత ప్రతిష్ఠను'' సహించవని ఆయన పేర్కొన్నారు.

బెరుబారి బదలాయింపు సమస్య పార్టీ వ్యవహారాలకు అతీతమైనదని, ప్రజాస్వామ్యపరిరక్షణకై పార్టీలన్నీ తమ అభిప్రాయభేదాలు మరచి పనిచేయవలసిన అగత్యంకలదని, కనుకనే, తమపార్టీ ఇతరపార్టీలతో కలసి వ్యవహరిస్తున్నదని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యన్. సి. చటర్జీ ఉపన్యసిస్తూ బెరుబారిసమస్యలో, వేలాది ప్రజల జీవితం ఏమి కానున్నదో అనే ప్రశ్న ఇమిడి వున్నదని, కనుకనే బెరుబారిని ఈ ఉపద్రవం నుంచి కాపాడవలసినదిగా, అక్కడి రైతులు ప్రధాని నెహ్రూకు తుదిసారి విజ్ఞప్తి చేయడానికై ఢిల్లీవచ్చారని అన్నారు.

ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు శ్రీ హేమంతబోస్ ప్రసంగిస్తూ బెరుబారి బదలాయింపు బిల్లును ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్ ఆమోదించక తిరస్కరించాలని, రాష్ట్రపతి దీనిని ఆమోదించినట్లయితే, పశ్చిమ బెంగాల్ ప్రజలు ''నెహ్రూ అర్థం చేసుకోగల రీతిగా'' దీనిని వ్యతిరేకించాలని అన్నారు.

బెరుబారి బదలాయింపు ప్రయత్నాలను నిరోధించడానికి పశ్చిమబెంగాల్‌లోకాంగ్రెసేతరపార్టీలు పద్నాలుగు కలసి, ఒక సంయుక్త నిరోధక సంఘాన్ని ఏర్పాటు చేశాయి. సంయుక్త నిరోధక సంఘ విజ్ఞప్తి ఫలితంగా నిన్న కలకత్తాలో పూర్తి హర్తాల్ జరిగింది. ఈ సాధారణ హర్తాల్, ప్రతిఘటనచర్యలకు నాందివంటిదని, ఇకముందు మరికొన్నిచర్యలు గైకొనబడగలవని నిన్న జరిగిన బహిరంగసభలో పలువురు వక్తలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

బెరుబారి ప్రాంత బదలాయింపు ప్రయత్నాలను నిరోధించడానికై కాంగ్రెసేతర రాజకీయ పార్టీల సంయుక్త ప్రతిఘటన సంఘం, కొన్ని ప్రత్యక్ష చర్యలు గైకొనగలదని తెలియవస్తున్నది.

అయితే ఏవిధమైన ప్రత్యక్ష చర్యలు తీసుకొంటారో వాటి వివరాలు ఇప్పు డప్పుడే చెప్పడం కష్టం. అయినా కొన్నింటినిమాత్రం వూహించవచ్చును. తమ పార్టీ ఆదేశాన్ని అనుసరించి పార్లమెంటులో బెరుబారీ బదలాయింపుబిల్లుకు వోటు చేసిన పార్లమెంటుసభ్యులఇండ్లముందు, వాలంటీర్లు పికెటింగు ప్రారంభిస్తారు. ఈ పికెటింగు, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ శాసనసభ్యుల గృహాల వద్దకూడ జరుగుతుంది.

బెరుబారి బదలాయింపు ప్రయత్నానికి నిరసన తెలియచేసేటందుకు స్వతంత్రపార్టీ కార్యకర్తలు ప్రత్యేకంగా నిన్న యిక్కడ సమావేశ మయారు. ఏసమావేశంలో, సర్ హోమీ మోడీ, శ్రీ కె. యం. మున్షి, యన్. పి. చటర్జీ ప్రభృతులు ప్రసంగిస్తూ ప్రజాస్వామికంపేరిట నియంతృత్వాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్‌పరిపాలనపట్ల ప్రజలు అప్రమత్తతతో వుండాలని శ్రీ నెహ్రూ కావిస్తున్న ఈ భూదానాలు చెడు సంప్రదాయానికి అంకురార్పణ కావిస్తున్నవని, కనుక ప్రజలు దీనిని ఎదుర్కోవాలని పేర్కొన్నారు.

సమ్మెదారులపై పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, డిసెంబరు 21:—

నిన్న ఉదయం ఒక పెద్ద రబ్బరు ఫ్యాక్టరీ ముందు గుమిగూడిన సమ్మెదారుల గుంపును చెదరగొట్టడానికై పోలీసులు ఏడు రౌండ్లు బాష్పవాయువు తూటాలను ప్రయోగించారు. పనులకు హాజరైన కార్మికులను ఇవతలకురావలసినదని సమ్మెదారులు బలవంతం చేశారని, తాము ఎన్నిసార్లు హెచ్చరించినప్పటికీ, వారు అక్కడనుంచి కదలిపోలేదని, కాగా తాము బాష్పవాయువును ప్రయోగింపవలసివచ్చినదని పోలీసు అధికారులు అన్నారు. సమ్మెదారులు ఫ్యాక్టరీ ఆవరణలోనికి ప్రవేశించకుండా పోలీసులు లాఠీలను దావివట్టుకొని ఎదసపరసలుగా నించున్నారు. సమ్మెదారులు వారిపై రాళ్లు రువ్వుతూ లోనికి చొచ్చుకుపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు ఎన్నిసార్లు హెచ్చరించినా, వారు పోనందున బాష్పవాయువును ప్రయోగించారు. అంతట గుంపు చెదిరిపోయింది. ఈ సందర్భంలో పోలీసులు ఇరువురిని అరెస్టు చేశారు.

నిన్న విద్యార్థులు ఎవరూ హాజరు కానందున నగరంలోని అన్ని స్కూళ్లు, కళాశాలలు మూసివేయబడ్డాయి. ప్రభుత్వకార్యాలయాలకు కొద్దిమంది మాత్రమే హాజరయారు.

ఉద్యోగులు రానందున దౌత్య కార్యాలయాలు కూడా మూసివేయబడ్డాయి. బ్రిటిష్ హై కమిషనర్ కార్యాలయం, మూసివేయబడినట్లు అధికారులు తెలియచేశారు. అమెరికా కార్యాలయానికి ఫోన్ చేయగా, సమాధానం లభించలేదు. బ్యాంకులకు కొద్దిమంది మాత్రం హాజరయారు.

పిఠాపురం, డిసెంబరు 19:—

పిఠాపురం మునిసిపాలిటీ కౌన్సిలర్ల ఎలక్షను 17—1—61న జరుగును. నామినేషన్లు దాఖలు చేయుటకు గడువు 16తో అయిపోయింది. 17 వార్డులలో 20 మంది కౌన్సిలర్లను ఎన్నుకోవాలి. 20 సీట్లకు 90మంది నామినేషన్లు దాఖలు చేశారు. పోటీ చాలా తీవ్రంగా ఉంటుందని భావింపబడుతుంది.

ప్రైవేట్ రంగంలో సంతాన నిరోధక సాధనాల ఉత్పత్తి

ఫ్యాక్టరీని ఎవరైనా స్థాపించితే రాష్ట్రప్రభుత్వంచే 75 శాతం పెట్టుబడి

హైదరాబాద్, డిసెంబరు 20 :—

వచ్చే జనవరి 29 నుంచి ఫిబ్రవరి 3 వరకు హైదరాబాద్‌లో జరిగే నాల్గవ అఖిల భారత కుటుంబ నియంత్రణ సమావేశాన్ని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభోత్సవం చేస్తారని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి.వి. జి. రాజు నేడు సెక్రటేరియట్‌లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో కుటుంబ నియంత్రణకై 1. 80 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించిందని కూడా ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో సంతాననిరోధక సాధనాల ఉత్పత్తికి ఎవరైనా ఫ్యాక్టరీని స్థాపించదలిచితే వారికిరాష్ట్రప్రభుత్వం నూటికి 75 వంతులు పెట్టుబడి పెడుతుందనీ, లేకుంటే నూటికి 30 వంతులు వాటాలు కొంటుందనీ ఆయన తెలిపారు. ఇట్టిఫ్యాక్టరీ తయారయే సాధనాలను ప్రభుత్వంకొని, కుటుంబ నియంత్రణ కేంద్రాల ద్వారా ఉచితంగా పంచిపెడుతుందని కూడా శ్రీ పి.వి.జి.రాజు తెలియజేశారు.

ఖమ్మం, డిసెంబర్ 20 :—

ఖమ్మం స్తంభాద్రి నృసింహస్వామి ఆలయ ఆవరణలో ముక్కోటి ఉత్సవములు ఈనెల 28 నుండి 3—1—1961 వరకు జరుపుటకు భారీయెత్తున సన్నాహాలు జరుపబడుచున్నవి.

ఉస్మానియా కళాశాలల పరీక్షా ఫలితాలు

: x :

అసంతృప్తికరంగా ఉన్నచో సహాయం చెయ్యబోమని శ్రీ దేశ్‌ముఖ్ హెచ్చరిక

హైదరాబాదు, డిసెంబరు 20 :—

పరీక్షా ఫలితాలు అధ్వాన్నంగా ఉన్న కాలేజీలకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ ఆర్థిక సహాయాన్ని ఇకముందు ఇవ్వదని గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్ ఈరోజు హెచ్చరిక చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంలో ప్రసంగిస్తూ, తృతీయ ప్రణాళిక కాలంలో ఉన్నతవిద్యా ప్రమాణాలున్న కళాశాలలకు మాత్రమే ఆర్థిక సహాయం చేయాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిశ్చయించిందని ఆయన వెల్లడి చేశారు. యూనివర్సిటీలలో విజ్ఞాన శాస్త్రాలనుఅభ్యసించే విద్యార్థుల సంఖ్యను పెంచాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిశ్చయించిందని 270000 మంది విద్యార్థుల నుండి 520000 విద్యార్థుల వరకు సంఖ్యను పెంచాలని ఉద్దేశించబడిందని శ్రీ దేశ్‌ముఖ్ పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కళాశాలలలో పరీక్షాఫలితాలు అధ్వాన్నంగా ఉన్నవని, సత్వరమే తగిన చర్యలు తీసికొనని పక్షంలో ఇతర ప్రాంతాల కళాశాలలకంటె వెనుకబడిపోయే ప్రమాదం కలదని శ్రీ దేశ్‌ముఖ్ హెచ్చరించారు.

ఉస్మానియా ఇంటర్ కామర్సు పరీక్షాఫలితాలు నూటికి 13 శాతం మాత్రమేనని, బి. ఎ., బి. యస్. సి.,బి. కామ్. విద్యార్థుల ఫలితాలు కొంతవరకు మెరుగని చెపుతూ మొత్తం మీద ఉస్మానియా కళాశాలల పరీక్షా ఫలితాలు నిరాశాజనకంగా ఉన్నవని విమర్శించారు. సంస్కృతవిద్యా పరీక్షా ఫలితాలు నూటికి 50 వంతులవరకు ఉండగా, తెలుగు, ఉర్దూ భాషా పరీక్షా ఫలితాలు నూటికి 32 వంతులకు తక్కువగా ఉన్నవని పేర్కొన్నారు.

వృత్తి కళాశాలలలో ప్రవేశ పద్ధతులు

పునస్సమీక్ష అవసరమని శ్రీ దేశ్‌ముఖ్ సూచన

హైదరాబాద్, డిసెంబరు 20 :—

వృత్తి కళాశాలలలో తగిన ప్రమాణాలను లేనివారిని చేర్చుకుంటున్న పరిస్థితిపై ప్రభుత్వము విశ్వవిద్యాలయాలు తమ విధానాలను జాగ్రత్తగా సమీక్షచేసి కొనటం అవసరమని విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడిక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసమిస్తూ సూచించారు.

ఇలా చేరడానికి అవసరమయిన పరీక్షలలో నూటికి 45 మార్కులు సంపాదించుకొనని యువకులను వృత్తి కళాశాలలలోనూ, సాంకేతిక కళాశాలలలోనూ చేర్చుకుంటున్న ప్రస్తుత సాంప్రదాయాన్ని బాధ్యతకల విద్యాధికారు లెవ్వరు సమర్థించజాలరనికూడా శ్రీ దేశ్‌ముఖ్ వక్కాణించారు. ఈకళాశాలలలో ప్రవేశానికి కావలసిన కనీస అర్హతలను తగ్గించటం జాతీయ సాధన సంపదలను వృధాచేయటమే అవుతుందనీ, పైగా వెనుకబడిన కులాల విద్యా ప్రమాణాన్ని అభివృద్ధిచేయాలన్న ఆశయాన్నే యిది పరాజయం పాలుచేస్తూందనికూడా ఆయన హెచ్చరిక చేశారు.

కాంగ్రెసు సభలకు ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, డిశంబరు 19:—

భావనగర్ కాంగ్రెసు మహాసభకు మహారాష్ట్ర, దక్షిణ రాష్ట్రాలనుండి వచ్చే కాంగ్రెసు ప్రతినిధులకు, కార్యకర్తలకుగాను రెండు ప్రత్యేక రైళ్లను బొంబాయికి అహ్మదాబాద్‌కు మధ్య నడుపుతారని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ జారీచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది. ఈ ప్రకటనను నేడు ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు విడుదల చేసింది.

పై రెండు ప్రత్యేక రైళ్లలో ప్రయాణం చేసేవారిని భావనగర్‌కు చేరవేయుడానికి అహ్మదాబాద్‌కి భావనగర్‌కు మధ్య ప్రత్యేక రైళ్లు నడపడానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నారు.

మొదటి ప్రత్యేక రైలు జనవరి మూడవతేదీ ఉదయం, రెండవ ప్రత్యేక రైలు జనవరి నాలుగు రాత్రి బొంబాయి (సెంట్రల్) నుండి బయలు దేరుతుంది. సర్వైనవేళలు తర్వాత ప్రకటిస్తారు.

బోధనా భాషగా ఇంగ్లీషుస్థానే హిందీ

ఢిల్లీ విశ్వవిద్యాలయ నిర్ణయంలో మార్పులేదని శ్రీ మాలి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 20 :—

1962 సంవత్సరంతో ప్రారంభించి దశలవారీగా ఇంగ్లీషు స్థానే హిందీని బోధనా భాషగా ప్రవేశపెట్టాలన్న ఢిల్లీ విశ్వవిద్యాలయపు నిర్ణయంలో ఎట్టిమార్పులేదనీ, యీ చర్యకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాల గ్రాంట్సు కమీషన్ ఎట్టి ఆదేశము యివ్వలేదనీ విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నేడు లోక్‌సభలో శ్రీ బ్రజ్ రాజసింగ్ అడిగిన స్వల్ప వ్యవధిక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

బెంగుళూర్ కార్పొరేషన్ ఎన్నికలు

బెంగుళూరు, డిసెంబరు 20 :—

బెంగుళూరు కార్పొరేషన్ ఎన్నికలలో మొత్తం 70 స్థానాలలో 41 కాంగ్రెసుకు, 21 ప్రతిపక్షాలకు లభించాయి.

వ్యవసాయ ఉద్యోగులశాఖ

కొన్నిరాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నట్టు పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 20 :—

అఖిల భారత వ్యవసాయోద్యోగుల శాఖను నెలకొల్పడానికి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విముఖంగా ఉన్నవని ఆహారమంత్రి పాటిల్ రాజ్యసభలో నేడు వెల్లడి చేశారు. దేశమంతటికీ ఒకే ఒక వ్యవసాయోద్యోగుల శాఖను నెలకొల్పాలని సదభర్ కమిటీ సూచించింది.

దీనిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, సదభర్ కమిటీ చేసిన సూచన ప్రధానమయినదని, కాని అన్నిరాష్ట్రాలు ఆమోదించినప్పుడే దీనిని అమలు జరుపగలమని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

ట్రాక్టర్ల ఉత్పత్తికి కొత్త కంపెనీ

న్యూఢిల్లీ, డిసెంబరు 20:—

దేశంలో ట్రాక్టర్లను ఉత్పత్తి చేయడానికి భారతీయ పెట్టుబడిదారులతో కలసి ఒక అమెరికన్ సంస్థ త్వరలోనే ఒక కొత్త కంపెనీని నెలకొల్పగలదని తెలుస్తున్నది. అమెరికన్ పెట్టుబడిదారుల సహకారంతో 'క్రాంక్' తరగతికి చెందిన మూడురకాల ట్రాక్టర్లను ఉత్పత్తి చేయడానికి భారతీయ సంస్థ రూపొందించిన పథకాన్ని, ఇండియా ప్రభుత్వం ఆమోదించింది. కాని ఈ పథకం అమలులోకి రానందున అప్పట్లో ప్రయత్నాలను విరమించారు. ప్రస్తుతం ఏర్పాటు కానున్న కొత్త కంపెనీ ఈ మూడురకాల ట్రాక్టర్లను ఉత్పత్తి చేయగలదు.

ప్రకటన

ఆంధ్రస్టేట్‌లో మా ప్రాడక్టులకు సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా హైదరాబాద్ కోఆపరేటివ్ సెంట్రల్ ట్రేడింగ్ సొసైటీ లిమిటెడ్, 5-8-555, స్టేషన్‌రోడ్, అబిడ్స్ సర్కిల్‌వద్ద, హైదరాబాద్, నియమింపబడిరని తెలుప సంతోషిస్తున్నాము

థామస్ అండ్ కంపెనీ.
పో. బాక్సు 24, ఎర్నాకులం-ద. ఇం.

నాణ్యమైన కాయిర్ డోర్ మాట్సు, మాటింగ్సు, రగ్గులు, కార్పెట్లు, ఇతర ఫ్లోర్ కవరింగుల మాన్యుఫాక్చరర్లు.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, చుండు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, దేనికంటె ఉత్కృష్టమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసేవారు:—
ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ—కేరళస్టేట్.

కలయిక

KG + Y.K.K.

(లోకాతీతమగు జిప్పరు ఫ్యాక్టరీ)
(లోకవ్యాప్తమగు సంస్థ)



జిప్పుల నాణ్యతకు గ్యారంటీ

★ ఏర్‌కండిషనింగు చేయబడిన మా ఫ్యాక్టరీవలన అత్యంత సూక్ష్మము.
★ జపానులోని లోక ప్రసిద్ధమగు "YKK" జిప్పరు ఫ్యాక్టరీవారు సప్లయిచేసిన యంత్రములు.
★ "YKK" వారివలన తరిఫీదు కాబడి మా ఫ్యాక్టరీయందు పనిచేయుచున్న ఇద్దరు విదేశీయ నిపుణులు.

కెన్ గ్యాస్ కం. (కలకత్తా) ప్రైవేట్ లి.,
4, దాబర్సు రోడు, డండం, కలకత్తా—28. ఫోన్: 57-2126-27

దక్షిణ భారత ఏజెంట్లు:
కె. ఆర్. అండ్ కంపెనీ
40, చిన్నతంబి వీధి, మద్రాసు-1

అన్ని విధములా ఘనమైనది!

నేషనల్ ఎక్కో

'న్యూ ప్రముఖ్' మోడలు ఎ-731



'న్యూ ప్రముఖ్' రేడియోను మీ దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో వ్యాపారివద్ద నేడే చూడండి!

రు. 625.00 నెట్

ప్రైవేట్ లిమిటెడ్

జనసంఘంలధ్యక్షునకు పౌరసన్మానం

రాజమండ్రి, డిసెంబరు 18 —

అఖిలభారత జనసంఘ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ అవసరాల రామారావు గారికి రాజమండ్రి పౌరుల పక్షాన సన్మానం నిన్న సాయంత్రం చేసింది. మునిసిపల్ సంఘ అధ్యక్షులు శ్రీయిన్ వి. నరసింహంగారు సన్మానపత్రం చదివి సమర్పించారు.

నంద్యాల ఫారెస్టు డివిజన్ గవర్నమెంటు కలప వేలము నోటీసు

నంద్యాల డివిజన్ ఫారెస్టు ఆఫీసు గారిచే 5—1—61 వ తేదీ ఉదయం 9 గంటలనుండి కర్నూలు జిల్లా ఆత్మకూరులో ఎపుడు 10,000 ఘ. అ. నల్లమల టేకు నల్లమద్ది, ఏగి టేకు ... 100 ఘ. అ. మొదలు 200 ఘ. అ. లాట్లుగా వేలం వేయబడును. ఇందుకు ధరావతు లాటుకు రు. 300 — ఎర్రావలె. ఇక్కిన వివరములను ఆత్మకూరు గవర్నమెంటు టింబరు డిపో రేంజరు గారినుండి తెలుసుకోవచ్చును.

ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసర్, నంద్యాల.

బహిరంగ వేలము నోటీసు

ఉత్తర విశాఖపట్నం జిల్లాకు చెందిన పోలీసు జీపు (విల్లీస్ 1948) ఎ. పి. యక్స్. 5089, బహిరంగ వేలములో తే 16—1—61 విజయనగరములోని జిల్లా పోలీసు కార్యాలయములో ఉదయము 11 గంటలకు ఈ దిగువ సంతకము చేసినవారిచే వేలములో అమ్మబడును. అయితే ఈ వేలమును ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు కమీషనరుగారు ధ్రువపరచవలసి యుండును. అందరికంటె ఎక్కువ పాడినవారు పాట మొత్తములో పావువంతు సొమ్ము ధరావత్తు చేయవలసి యుండును. మిగిలిన సొమ్ము ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు కమీషనరువారి ధృవీకరణ యుత్తర్వులు రాగానే చెల్లించవలసి యుండును. షరతులు విజయనగరం రిజర్వు యిన్‌స్పెక్టరు వారికి వ్రాసి పొందవచ్చును.

(సం) ఎస్. ఆనందరామ్,
పోలీసు సూపరింటెండెంటు,
ఉత్తర విశాఖజిల్లా, విజయనగరం.

భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను. దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

రాజయిద్దూ ఫోజ. అండ్ కాఫీ వర్క్స్, ఏలూరు, విజయవాడ	30—00
శ్రీ కె. పుట్టయ్యగారి జగన్నాధయనులు గారి ద్వారా వారు గల కొంపెన, నార్వేంద్రరావుగారు పంపించిన విరాళము, ఎల్లేటపూరు	25—00
శ్రీ కందెర్ల రామసూర్యనారాయణమూర్తి, కోటిపల్లి	11—15
శ్రీ కొప్పర్తి లక్ష్మీకాంతం, కొప్పర్రు	10—00
శ్రీ యలమంచిలి వెంకటసీతమ్మ, ఎయిమర్రు	10—00
శ్రీ గ్రంధి సూర్యనారాయణ, మండపేట	6—65
శ్రీ పానేపల్లి వెంకటరత్నం, ముక్కామల	5—25
శ్రీ కురిసెట్టి రామకృష్ణమూర్తి, అండ్ (బదర్సు), కొణితివాడ	5—15
శ్రీ యం రంగప్ప, మంగళగిరి	5—00
శ్రీ రేమల్ల వెంకట రామలింగారావు, పిఠాపురం	5—00
శ్రీమతి తమ్మిసెడి వెంకటరత్నం, యలమంచిలి	5—00
శ్రీ డి. వెంకటరావు, కొత్తపేట	5—00
శ్రీ చిట్టిబొల్ల దేముల్లనాయుడు, అక్కవరం	5—00
శ్రీ విట్టూరి వెంకటేశ్వరరావు, రాజమండ్రి	5—00

రూ. 2—00 విరాళమిచ్చినవారు. బి. కె రావు.

రూ. 1—00 విరాళమిచ్చినవారు. గొర్తి సుబ్బారావు, పట్నాల కృష్ణమూర్తి, యస్. శ్రీనివాస అప్పారావు, శిష్ట్లా సీతారామశాస్త్రి, యంకరాజు గోపాల రామకృష్ణంరాజు 1—15.

నిన్నటివరకు వసూలాయిన మొత్తం 1,30,661—79
మొత్తం 1,30,802—14

భద్రాద్రి నిధికి రు. 20 లక్షలు

మంత్రి శ్రీ చంద్రమౌళి వివరణ

ఒంగోలు, డిసెంబర్ 21:—

దేవాదాయ శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి 19 సాయంకాలం మా విలేఖరితో మాట్లాడుతూ, భద్రాద్రి రామాలయ సముద్ధరణ నిధికి 20 లక్షల రూపాయలు వరకు వాగ్దానాలు వచ్చాయనీ యిప్పటికే 15 లక్షల రూపాయలు వసూలు అయిందనీ అన్నారు.

భద్రాద్రిలో, సత్రాలపని జరుగుతున్నదని, మిగతా పనులు ప్రారంభిస్తామని అన్నారు.

ప్రార్థన మందిరం

హోంశాఖా మంత్రి శంకుస్థాపన

విజయనగరం, డిసెంబరు 17:—

శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారిచే నడుపబడుచున్న శ్రీ గాంధీగ్రామ సౌభాగ్య ఆశ్రమంలో హోంశాఖామాత్యులు శ్రీ ఎమ్. నరసింగరావు గారు ప్రార్థనమందిరమునకు శంకుస్థాపన చేశారు. సభకు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ పి. ఎల్. ఎన్. రాజుగారు అధ్యక్షత వహించారు.

మంత్రిగారు మాట్లాడుతూ యీ ఆశ్రమములో మంచి కార్యక్రమము నడుపబడుచున్నదని, గాంధీగారి సిద్ధాంతములపై నడుపబడుచున్న యీసంస్థకు నా అభినందనములని, ఈ రోజులలో అధికారం గురించి ప్రాకులాడిన దినములలో నిర్మాణ కార్యక్రమములో గాంధీగారి శిష్యులైన కాంగ్రెసువాది శ్రీ వీరభద్రస్వామిగారు పనిచేయుట సంతోషమన్నారు.

మధ్యాహ్నం 4—30 గంటలకు స్థానిక న్యాయవాదుల సంఘమున మంత్రిగారు విచ్చేసిరి. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ దేవులపల్లి గణపతిరావుగారు మంత్రిగారిని ఆహ్వానించారు. ప్రత్యేక విజయ నగరం జిల్లా ఏర్పాటుకు తగిన అవకాశాలు అవసరం వున్నదని తెలియజేశారు.

పట్టణప్లానింగ్ కమిషన్

ఏర్పాటు జరిగిందని కేంద్ర అధికారి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) వరంగల్, డిసెంబర్ 20—

పట్టణాల ఆరోగ్యం, పారిశుద్ధ్యంకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక వంటి విషయాలలో మునిసిపాలిటీలకు సహాయ పడడానికి కేంద్ర ప్రభుత్వం ఒక పట్టణ ప్లానింగ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందనీ, ఈ సందర్భంగా పట్టణాల నీటి సరఫరా అభివృద్ధికి నామ మాత్రపు వడ్డీతో కేంద్రం అప్పులు ఇస్తుందనీ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ శ్రీనివాసన్ తెలియజేశారు.

వరంగల్ భారత వైద్య సంఘ శాఖ హన్మకొండ పురమందిరంలో ఏర్పాటు చేసిన విందులో మొన్న శ్రీ శ్రీనివాసన్ పై విషయాన్ని తెలియజేశారు.

వైద్య విద్య, వైద్య సౌకర్యాలు, విస్తరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగినంత అభివృద్ధిని సాధించిందన్నారు.

ప్రైవేటు వైద్యులు కంట్రాక్టు పద్ధతిని లేదా గౌరవ పద్ధతిని సేవజేయడానికి ప్రభుత్వానికి సహాయ పడేందుకు ముందుకు రావాలన్నారు.

శ్రీ శ్రీనివాసన్‌తోపాటు జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమాల డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ, వైద్య శాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎన్. రావు నిన్న మధ్యాహ్నం యిక్కడకు హైదరాబాద్ నుండి వచ్చారు. జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆబుల్ కలాం సిద్దికీ వరంగల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. లక్ష్మీనారాయణ ఆరోగ్య శాఖ రీజినల్ అసిస్టెంటు డైరెక్టర్ డాక్టర్ గయాసుద్దీన్ జిల్లా హెల్తు ఆఫీసర్ ప్రభృతులు స్వాగత మిచ్చారు.

వెడ్డేపల్లిలో వరంగల్ వైద్య కళాశాల విద్యార్థుల యూనియన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ, వైద్య విద్యార్థులు, శీలం, సంస్కృతి, మంచి ప్రవర్తన అలవరచు కోవలసిన అవసరాన్ని శ్రీ శ్రీనివాసన్ పృష్టీకరించారు.

ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీనారాయణ స్వాగత మిచ్చారు. విద్యార్థుల యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ ఎం. వి. రామారావు నివేదిక చదివారు. శ్రీ మొహసిన్ బిన్ షబ్బీర్ వందన సమర్పణ చేశారు.

శ్రీమతి షబ్బీర్ బహుమతులను ఆటపాటలలో విజేతలకు పంచిపెట్టారు.

డాక్టర్ అంబేడ్కర్ చతుర్థ వర్ధంతి

విజయవాడ, డిసెంబర్ 19 —

కృష్ణాజిల్లా రిపబ్లికన్‌పార్టీ ఆధ్వర్యమున నిన్న వరం తాలూకా అల్లాపురములో డాక్టర్ అంబేద్కర్ చతుర్థ వర్ధంతి ఇటీవల జరుపబడెను. జిల్లా రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షులు శ్రీ లంకపల్లి గోపాలరావుగారు అధ్యక్షత వహించిరి. శ్రీ తురపాటి కుటుంబరావుగారు సభను ప్రారంభించిరి. జిల్లా రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి శ్రీ బి. రావు కృష్ణగారి వందన సమర్పణతో సభ ముగిసెను. సభానంతరం అంబేద్కర్‌నాట్యమండలి అల్లాపురం వారిచే నందనారు నాటకము ప్రదర్శింపబడెను.

సినీమాలు విద్యా ప్రబోధకంగా ఉండాలి

తణుకు, డిసెంబరు 18.—

తణుకు తాలూకా అత్తిలి గ్రామములో ''శ్రీగణేశమహల్'' అను సినిమాహాలు ప్రారంభోత్సవం గావించబడెను. శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తిరాజుగారు ''వెండితెరలు'' ప్రారంభోత్సవంగావించారు. శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరిగారు ప్రాజెక్టర్లకు ప్రారంభోత్సవం గావించారు. ప్రొప్రయిటర్లు పోలం కృష్ణమూర్తి, కొట్టు నారాయణరావు, పోశెట్టి అప్పారావుగారలు తేనీటి విందొసగిరి. మూర్తిరాజు గారు ప్రసంగిస్తూ యిది ప్రస్తుతం సినిమాలయుగమని, సినిమాలద్వారా నాగరికత పెంపొందుతోందని, అంతే అట్టి సినిమాలు విద్యా ప్రబోధకంగా వుంటే హెచ్చుగా ప్రజానీకానికి ఉపయోగపడగలవని అన్నారు.

'అనాసిన్'

ఇప్పుడు ఆరోగ్యకరంగా సీలు చేయబడినట్టి కొత్త సెల్లోఫేన్ ప్యాకెట్‌లో నున్నది



4 ఔషధములతో గూడిన అనాసిన్ చాలా మేలైనది

వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగు మందులనుగలిగి నొప్పిని అతివేగముగాను, పూర్తిగాను నివారించు అనాసిన్ ఇప్పుడు ఆరోగ్యకరంగా కొత్త సెల్లోఫేన్ ప్యాకెట్‌లో సీలు చేయబడియున్నది. అనాసిన్ (1) తల నొప్పులు జలుబులు, పళ్ల నొప్పి, ఒళ్లు నొప్పులు అతి వేగముగా నివారించును, (2) నరముల పోటులను శమనపరచి — మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును (3) నీరసమును పోగొట్టును (4) జ్వరమును తగ్గించును. అనాసిన్ అందలి నాలుగు మందులతో నొప్పి నివారణకు చాలా మంచిది. 'అనాసిన్'ను ఎల్లప్పుడూ ఇంట్లో ఉంచుకోండి.
32 బిళ్ళలుగల చౌక - నిరోధక సీసాలలో కూడా దొరుకుచున్నది.

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

రు. 55 వేల విలువగల ఆస్తి భద్రాద్రిరామునికి సమర్పణ

శ్రీ శ్రీరాములునాయుడు దంపతుల ఔదార్యం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) భద్రాచలం, డిసెంబర్ 21:—

శ్రీ చిలంకుర్తి శ్రీరాములు నాయుడు దంపతులు తమ తాలూకు దాదాపు రు 55,000 విలువచేసే యావదాస్తి భద్రాద్రి రామునికి దానంచేశారు.

శ్రీ చిలంకుర్తి శ్రీరాములు నాయుడు బాపట్ల (శ్రీ సీతారామాలయ అభివృద్ధి సంఘ అధ్యక్షులు) తమకుగల యావదాస్తి బాపట్లలోగల డాబా యిల్లు, పెంకుటిల్లు, 320 చతురపు గజాల యింటిస్థలం యింటిలోని అన్ని పరికరాలు, సహా సుమారు రు. 35,000 విలువ శ్రీమతి చిలంకుర్తి రామాంజనేయమ్మ (శ్రీరాములు నాయుడుగారి ధర్మపత్ని) ఆమెపేరగల యావదాస్తి, యిండ్లు సుమారు 15,000లు వంటి మీద బంగారు నగకట్లు రు. 5,000 లు మొత్తం రు. 20,000లున్నూ శ్రీ భద్రాచల సీతారాములవారికి దానం చేస్తూ విల్లు రిజిస్టరు చేశారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంలో దేవాదాయశాఖమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళికి విల్లు సమర్పిస్తారని తెలుస్తున్నది.

ధనుర్మాస అధ్యయన మహోత్సవాలు

22—12—60: శ్రీ వామనావతారం. ఉదయం 4 గం. మొదలు 5—30 వర్కు— ప్రభోదోత్సవం—సుప్రభాత కీర్తనము. 5—30 మొదలు 6 గం. బాలభోగం, 6—30 మొ. 10 వర్కు, వేదపారాయణ శ్రీ కాశీభట్ల సీతారామయ్య (చల్లపల్లి), శ్రీ హరి సీతారామయ్య (కైకలూరు), శ్రీ పోలంరాజు సీతారామయ్య (ఒంగోలు), శ్రీ చెర్వు వెంకటప్పయ్య (మర్రిపూడి) శ్రీ వేణుగోపాల లక్ష్మీనారాయణ (నెల్లూరు) మృదంగం: బుర్ర రామనాథ శాస్త్రి (తెనాలి) ఫిడేలు: అంబడిపూడి శ్రీరామమూర్తి (గుంటూరు) సా. 4గం. నుండి 7—30 గం. వర్కు, శ్రీ శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యగారు (ఆంధ్రప్రభ సంపాదకులు) వన్యాసము—శ్రీ కల్లూరి చంద్రమౌళి గారిచే (ధర్మాదాయ శాఖామాత్యులు) వేదస్వస్తి పురస్సరముగా సన్మానము. శ్రీ యం. భక్తవత్సలంగారు (మదరాసు దేవాదాయ శాఖా మాత్యులు) అధ్యక్షత వహిస్తారు. శ్రీ భద్రాచల సీతారామస్వామి వారి దేవస్థాన సంఘంవారిచే స్వాగతపత్రం, శ్రీమాన్ యస్. టి. జి. వరదాచార్యులు (సముద్ధరణ సంఘం సభ్యులు) చే సన్మానపత్రం, భద్రాచల పురజనులచే స్వాగత పత్రం, శ్రీయుతులు పైడి లక్ష్మయ్య (దేవాదాయశాఖ కమీషనరు) శ్రీ గోపాలాచార్యులు వగైరాల ప్రసంగములు.

23-12-60 (శుక్రవారం)

ఉదయము: 4గం. మొ. 5—30 వర్కు, ప్రభోదోత్సవం—సుప్రభాత కీర్తనము, 5.30 మొ 6గం. బాలభోగము, 6—30 మొ. 10 గం వేదపారాయణ, సాయంత్రం 1గం. శ్రీ వరాహావతారం, 1—30 గం. రాజభోగం, 3—00గం. నుండి తిరువీధి సేవ, 5—00 గం. నుండి 6 గం. తరంగ కాలక్షేపం 6—00 గం. మొ. 7—30 వర్కు: రామాయణం—పురాణ ప్రవచనం శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి, 7—30 మొ. 10 గం. ఉపన్యాసం—భగవద్గీత శ్రీ పండిత గోపదేవశాస్త్రి, 9—00 గంటలకు ఏకాంతసేవ.

కాకినాడ, డిసెంబరు 18:—

సి. హెచ్. శరభయ్య (17సం. వయస్సు) పి. ఆర్. గవర్నమెంటు కాలేజీ కాకినాడలో బి. ఏ. 2వ సం. విద్యార్థి ఇటీవల ప్రెండ్సు పోరంనాడు గురజాడ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలలో ప్రథమ బహుమతి నొందెను. కాలేజీ అధికార్లు నిర్వహించిన వక్తృత్వ పోటీలలో (నేషనల్ సేవింగ్సు,ప్లానింగు) కూడ యీ విద్యార్థికి ప్రథమ తృతీయ బహుమతులు వచ్చినవి. (ము.వి)

మీ బట్టలకు హెచ్చు ధరలను చెల్లించవద్దు

మీరు సొమ్ము చెల్లించేముందు ముద్రించిన ధరలు చూడండి.

కొన్ని రకాలకు స్టాంపు వేసిన చిల్లర ధరలు

మిల్లు పేరు	రకము	ట్రేడ్ నెం.	కొలత అం. గ.	రు. న.పై. లలో చిల్లర ధర
కోరా:				
1. లక్ష్మీ రతన్ మిల్సు, కాన్పూరు.	కోర్సు	18044	43—10	10—04 జత
2. డీకే టెక్స్‌టైల్స్, అహమ్మదాబాద్	మీడియం బి	4311 — ఏ	43—9½	6—37 ,,
3. బసంతి కాటన్ మిల్సు, కలకత్తా	డిటో	862	44—10	6—77 ,,
4. హిందూ మిల్సు, బొంబాయి	మీడియం ఏ	ప్రేమ జ్యోతి	47—9/2	8—34 ,,
5. పంకజ మిల్సు, కోయంబత్తూరు	డిటో	కె 7 ఎం.	48—7/2	7—71 ,,
6. ఫిన్లే మిల్సు, బొంబాయి	సూపర్‌ఫైన్	ఇంద్ర ధనుష్	50—9	15—64 ,,
చీరలు:				
7. సరసపూర్ మిల్సు, అహమ్మదాబాద్	మీడియం బి	4821¼ × 10	42—10	9—12
8. ఎల్ఫిన్‌స్టన్ స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు, బొంబాయి	మీడియం ఏ	2654ఏ/విశ్వమోహిని	43—10	8—30
9. ఆరతి కాటన్ మిల్సు, కలకత్తా	డిటో	మోహిని (బి—3)	44—10	8—51
10. ఇండియన్ మ్యానుఫాక్చరింగు కంపెనీ బొంబాయి	డిటో	పయాల్	44—10/2	10—21
లాంగు క్లాత్:				
11. జాం మాన్యుఫాక్చరింగు కంపెనీ,బొంబాయి	మీడియం బి	జె. ఎం. 8338	33 —	0—77 x 1¼
12. స్టెర్లన్ ఇండియా మిల్సు, బొంబాయి	మీడియం ఏ	గోల్డెన్ బ్యాటి	32/33 —	1—22 ,,
షర్టింగులు, మ్యాటిన్:				
13. కేసోరాం కాటన్ మిల్సు, కలకత్తా	మీడియం బి	ఢిల్లీ మెయిల్	28 —	0—66 ,,
14. ఇండియా యునైటెడ్‌మిల్సు, బొంబాయి	—	ఎం.ఏ. 76 (ఏ545)	32/33 —	1—53 ,,
15. మెట్టూరు ఇండస్ట్రీస్, మెట్టూరు	మీడియం ఏ	ఎం. ఎస్. 58	46 —	1—69 ,,
పాప్లినులు:				
16. అరుణ మిల్సు, అహమ్మదాబాద్	డిటో	898— ట్రూమన్	32 —	1—22 ,,
17. స్వదేశీ మిల్సు, బొంబాయి	ఫైన్	ఎస్. 5528	29 —	1—68 ,,
18. శ్రీనివాస్ కాటన్ మిల్సు, బొంబాయి	—	మోన్స్ ఎఫిషియంట్	30 —	1—45 ,,
మల్మలు, వాయిల్సు:				
19. ఖటావ్ మిల్సు, బొంబాయి	సూపర్‌ఫైన్	శిరాకుమారి(డైయిడ్)	47 —	1—51 ,,
20. ఫిన్లే మిల్సు, బొంబాయి	డిటో	మంగళ్‌మూర్తి	47 —	1—84 ,,
21. రాయపూర్ మాన్యుఫాక్చరింగు కంపెనీ లిమిటెడ్, అహమ్మదాబాద్	డిటో	సిల్వర్ స్టార్ 911/20—30	— —	1—53 ,,
డ్రిల్సు, కోటింగు:				
22. బాంబే డైయింగు అండ్ మాన్యుఫాక్చరింగు కంపెనీ, బొంబాయి	—	53174 (బిడ్‌మెర్క్స్ డ్రిల్)	28 —	1—72 ,,
23. మినర్వా మిల్సు, మైసూరు	కోర్సు	ఎం. ఎం. 84 (డైయిడ్ టస్సార్)	27 —	1—24 ,,
24. స్వదేశీ మిల్సు, బొంబాయి	—	2547 ఎం (డ్రిల్)	28 —	1—86 ,,
25. కోహినూరు మిల్సు, బొంబాయి	—	354(జి.డి.కోటింగు)	26 —	0—90 ,,

వరా:— స్టాంపువేసిన ఎక్సైజ్ డ్యూటీ, అమలులో వున్నచోట అమ్మకం పన్ను, చిల్లరధరకు అదనంగా కలపబడును.

నోటు:— స్టాంపువేసిన ధరలకు బట్ట దొరకనియెడలగాని, స్టాంపువేసిన ధరకంటె హెచ్చుగా అడిగినయెడలగాని, అట్టి సందర్భములు టెక్స్‌టైల్ కమీషనర్ (ఎకనామిక్సు బ్రాంచి, కంప్లెయింట్ సెల్), మూడవఅంతస్తు, షిహిబాగు హౌస్, విటేట్ రోడ్డు, బల్లార్డ్ ఎస్టేటు, బొంబాయి—1 కి రిపోర్టు చేయవలెను.

మీరు బట్టలుకొనేటప్పుడు ఉపయోగంగా ఈ ప్రకటన కత్తిరించి దగ్గరవుంచుకొనండి.
ఇతర ధరల ప్రకటన తరువాత చేయబడును.

ప్రకటించినది:
టెక్స్‌టైల్ కమీషనరు, ఇండియా గవర్నమెంటు, బొంబాయి.

DA-60/584

నేను కొత్త టినోపాల్ పిల్లని

ఇప్పుడు ప్రతి చోట అమ్మకమునకున్న

టినోపాల్ బివిఎన్



టినోపాల్ జె. ఆర్. గెయిగీ, ఎస్. ఎ. బాస్లె స్విట్జర్లెండ్ వారి రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కు.



ముఖాంత చలన చిత్రము

దగ్గు నివారించబడును

నా దగ్గు తరింత తేనంత ఎక్కువైంది నేను సరియైన పని చేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ పేసా కోసం నరాసరి నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ ఉపయైన పెప్స్ బిళ్లలను దప్ప తింటుంటంగా, నా బాధ మాయమైంది.

అంతటి కమకరవ ఆపిడుల క్రిములను నిర్మూలించినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గర ఉంచుకొంటున్నాను.

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

పి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

ఏక ఏజంట్లు : దాదా అండ్ కంపెనీ. 86, స్టైరిటియా నాయకోరివీధి, మద్రాసు—3.

"గ్రామీణ ప్రజల క్షేమమే జాతి సంక్షేమం"

: x :

మైసూరులో పంచాయతీరాజ్‌కు ప్రారంభోత్సవంచేస్తూ ప్రెసిడెంట్ ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) బెంగుళూరు, డిసెంబర్ 21 — "దేశంలో పంచాయితీ రాజ్య స్థాపనకు గ్రామీణ ప్రజల సంక్షేమానికి దగ్గర సంబంధం ఉంది. భారత ప్రజలలో నూటికి 75 వంతులు ఇప్పటికీ గ్రామాలలోనే నివసిస్తూ ఉన్నారు. కాబట్టి గ్రామీణ ప్రజల సంక్షేమమే జాతి సంక్షేమంగా భావించాలి" అని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ ప్రకటించారు.

మైసూరు రాష్ట్రంలో పంచాయితీరాజ్ స్థాపనకు ప్రారంభోత్సవం చేస్తూ, ఒకటిరెండు సంవత్సరాలలో గ్రామీణప్రజలజీవన పరిస్థితులలో స్పష్టమైన మార్పులు, అభివృద్ధి జరిగితే ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానం పూర్తిగా జయప్రదమైనదని భావించవలసి ఉంటుందని ప్రెసిడెంట్ ప్రసాద్ స్పష్టం చేశారు.

పంచాయితీరాజ్ ప్రారంభోత్సవం నిమిత్తం పురమందిరంలో ప్రత్యేకంగాసమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానం జయప్రదం చేయడానికి ఉద్యోగులు,పంచాయితీ సభ్యులు,ముఖ్యంగా శాసన సభ్యులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ- ప్రాంతాల ఆరోగ్య పరిస్థితులు, ప్రజలవైఖరిలో ఒకటి రెండు సంవత్సరాలలో మార్పునుబట్టి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానం ఎంతవరకు సఫలమైనదో నిర్ణయించవలసి ఉంటుందని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

ప్రభుత్వోద్యోగులు తమ అధికార పరిమితులకోనే ఉండిపోకుండా, గ్రామీణ ప్రజలఅభివృద్ధికి పాటుపడాలని చెపుతూ ప్రెసిడెంట్ ప్రసాద్ యింకా యిలా అన్నారు.

"శాసన సభ్యులు ప్రజాప్రతినిధులు కాబట్టి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానం సఫలం కావడానికి వారు ప్రముఖపాత్ర నిర్వహించవలసి ఉంటుంది. ప్రజల నుండి ఎన్నుకోబడిన పంచాయితీ సభ్యులు, తదితరులకు శాసన సభ్యులు ఆదర్శ ప్రాయులుగా ప్రవర్తించాలి".

సమాజాభివృద్ధి కార్యక్రమాలు, వ్యవసాయ విస్తరణ పథకాలకు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంస్థలకుగల సన్నిహిత సహకారం గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం అమలు జరుపుతున్న అభివృద్ధి పథకాలనుండి గ్రామీణ ప్రజలు సాధ్యమయినంతవరకు ఎక్కువ ప్రయోజనాలను పొందగలరని, ఈలక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వోద్యోగులు, అభివృద్ధి కార్యక్రమాలలోపాల్గొనే అధికారులు పాటుపడవలసి ఉంటుందని డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గారు సూచించారు.

"పంచాయితీవ్యవస్థయీనాటిదికాదు"

పంచాయితీ వ్యవస్థ భారతదేశానికి కొత్త కాదని, ప్రాచీన కాలంనుండి ఇది అమలులో ఉన్నదని చెపుతూ ప్రెసిడెంట్ ప్రసాద్ యిలాఅన్నారు

"ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా పంచాయితీ వ్యవస్థను రూపొందించాలి. ప్రాచీన వ్యవస్థకంటె ఆధునిక వ్యవస్థ భిన్నంగా ఉంది ఈ కొత్త పరిస్థితులకు అనుగుణంగా మన పద్ధతులను రూపొందించుకోవలసి ఉంటుంది. పంచాయితీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి, అవసరమైన సర్దుబాట్లు చేయడానికి వీలుగా ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానం తగినదని భావించాము".

"పంచాయితీరాజ్‌ను అమలు జరపడం అందుచేతనే చాలమంచిదని భావించాము. దేశంలో ఇప్పుడే ఒకటి రెండు రాష్ట్రాలలో పంచాయితీ రాజ్‌ను అమలు జరిపాము. కొంతవరకు ఈ రాష్ట్రాలు పురోగమించాయి కూడా."

అభివృద్ధి పథకాలను అమలు జరిపిన అనంతరం పట్టణ ప్రాంతాలతో పోల్చినప్పుడు గ్రామీణ ప్రాంతాలలో తగినంత అభివృద్ధి జరుగలేదని పరిశీలన అనంతరం తేలిందని, అందుచేతనే పంచాయితీరాజ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నదని ప్రెసిడెంట్ వివరించారు. అధికారం పూర్తిగా మంత్రులు, సెక్రటేరియట్ అధికారులచేతుల్లో కేంద్రీకరించబడి ఉన్నందువ గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధిలో తేడా ఏర్పడినదని, కొందరు చెపుతున్నారని ఆయన అన్నారు. ఈ విమర్శలో ఉన్న నిజానిజాలుఏమైనప్పటికి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానం అమలు జరపడం ఒక్కటే సరియైన మార్గమని ప్రభుత్వం భావించిందన్నారు.

పంచాయితీరాజ్ అమలు జరపడానికి మైసూర్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రశంసించారు. ప్రభుత్వ ప్రయత్నాలు సఫలం కావాలని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు. పంచాయితీరాజ్ అమలుజరుపుతున్న సందర్భంలో తాను మైసూరు ప్రజలకు అభినందనలను అందజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

మైసూరు రాష్ట్ర ప్రకృతి సౌందర్యానికి, ప్రశాంత పరిస్థితులకు పేరుపొందినదని, గ్రామీణ ప్రజల అభివృద్ధితో ఈ అందం ఇనుమడించాలని తాను ఆశిస్తున్నానని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

గ్రామ పంచాయితీలు, తాలూకా బోర్డులు, జిల్లా అభివృద్ధి సమితులు — ఈ మూడుదశలలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానాన్ని అమలు జరపడానికి మైసూరు ప్రభుత్వం రూపొందించిన పథకం చాల విశిష్టంగా ఉన్నదని, డాక్టర్ ప్రసాద్ అన్నారు. ఈ పథకం అమలు జరపడం వల్ల గ్రామీణ ప్రజలు ఎన్నుకునే ప్రతినిధులకు ఎక్కువ అధికారాలు, బాధ్యతలు ఏర్పడగలవన్నారు. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ జయప్రదం కావడానికి ఈ మూడు సంస్థల కార్యకలాపాలమధ్య సమన్వయం అవసరమని ప్రెసిడెంట్ ప్రసాద్ సూచించారు.

మైసూరు రాష్ట్రంలో ఉన్న 32 వేల గ్రామాలకు పంచాయితీరాజ్ విధానం చాల ఉపయోగకరంగా ఉండగలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు. కాని పంచాయితీరాజ్ విధానం మంచిచెడులను, అర్థం చేసుకోడానికి ఒకటి రెండు సంవత్సరాలు పట్టగలదని అన్నారు.

జాతీయ భవన నిర్మాణ మండలి

కేంద్ర ప్రభుత్వంచే ఏర్పాటు

ఢిల్లీ, డిసెంబరు 20

కేంద్ర [illegible] ఇతర [illegible] నిర్మాణ మండలి [illegible] ఏర్పాటు చేసింది.

వివిధ రీసెర్చ్ ఇంజనీరింగ్ పదకాలు ఈ మండలి రాష్ట్రప్రభుత్వాలు ఇతర స్వాతంత్ర్య సంస్థలకు కూడా సహాయం చేస్తుంది

రు 2కోట్లు పెట్టుబడితో ఈ మండలి 1956 కంపెనీల చట్టంక్రింద రిజిష్ట్రరుచేయ బడినదని ఒక అధికారప్రకటనలో వివరించారు.

ప్రస్తుతానికి దాని పెట్టుబడి ధనాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇచ్చింది దీని తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలుకూడా వాటాధనం చెల్లించవచ్చు.

ఈ మండలి డైరెక్టర్ల బోర్డు ప్రథమ సమావేశం నిన్న యిక్కడ జరిగింది.

బ్రిటిష్ ప్రధానికి మోటారు ప్రమాదం

లండన్, డిసెంబరు 19 — బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌మొన్న రాత్రి తన నివాస గృహం అడ్మిరాల్టీ హౌస్‌నుంచి కారులో కామన్సు సభకు వెడుతూవుండగా, అనతి దూరంలో ప్రమాదవశాత్తూ ఇంకొక కారుతో ఢీకొన్నది రెండు కారులూ బాగా చెడిపోయాయి. ప్రధాని మాక్మిలన్ గాయాలు తగలకుండా కొద్దిలో తప్పించుకొన గలిగారు.

ఢిల్లీ, డిసెంబరు 20 :— అభ్యుదయ కరమయిన చైనాసాహిత్యము, పాఠ్యపుస్తకాలు గల 1162 బంగీలు భారత దేశంలో యింతవరకు పట్టుబడినవని రవాణా కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ సుబ్బరాయన్ నేడు రాజ్యసభలో తెలియచేశారు.

అణ్వస్త్రాలులేని దేశాలకు వాటిని సమకూర్చరాదు

: x :

ఐర్లెండ్ తీర్మానానికి సమితి జనరల్ అసెంబ్లీ ఆమోదం

మిత్రరాజ్యసమితి, (న్యూయార్క్) డిశంబరు 20 — అణ్వస్త్రాలను స్వయంగా తయారుచేసుకోలేని దేశాలకు ఆ అణ్వస్త్రాలపైన కంట్రోలు లభింపకుండా అణ్వస్త్రదేశాలు చేయాలని కోరుతూ ఐర్లెండ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రధాన రాజకీయసంఘం నేటిరాత్రి ఆమోదించింది.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల విషయమై జెనీవా సంప్రదింపులలో పాల్గొంటున్న దేశాలు "త్వరలో" ఒక ఒప్పందానికి రావాలని కోరుతూ ఇండియా, ఆస్ట్రియా, స్వీడెన్‌లు ప్రతిపాదించిన నిన్నటి తీర్మానాన్నికూడా ఈ సంఘం ఆమోదించింది.

ఈ మూడుదేశాల తీర్మానానికి అనుకూలంగా 72 వోట్లు వచ్చినవి. ప్రతికూలంగా ఎవరూ వోటుచేయలేదు. ఐదుదేశాలు వోటింగులో పాల్గొనలేదు. ఐచ్ఛికంగా అణ్వస్త్ర పరీక్షలను ఈ దేశాలు ఇప్పటిలాగే ఇకనిమీదటకూడా అమలుజరపాలని ఈ తీర్మానం కోరుతున్నది. దీర్ఘకాలంగా జరుగుతున్న జెనీవాసంప్రదింపులను గురించిన నివేదికను ఆయుధ విసర్జన సంఘానికి అందజేయాలనికూడా ఈ తీర్మానం కోరుతున్నది.

ఐర్లెండు తీర్మానానికి అనుకూలంగా 58 వోట్లు వచ్చినవి. ప్రతికూలంగా ఎవరూ వోటు చేయలేదు. 20 దేశాలు వోటింగులో పాల్గొనలేదు. 99 దేశాల సభ్యత్వం కల జనరల్ అసెంబ్లీ ధ్రువీకరణకు ఈ మెజారిటీ చాలు.

అణ్వస్త్రాల పంపిణీ విషయంలో ఇంకా విస్తృతమైన అంతర్జాతీయ ఒప్పందానికి సంప్రదింపులు పూర్తి అయేలోపల "తాత్కాలిక ఐచ్ఛిక చర్య"గా ఇటువంటి నిషేధం అమలు జరగాలని ఈ తీర్మానం కోరుతున్నది.

అణ్వస్త్రాలు లేని దేశాలు అటువంటివాటి ఉత్పత్తి యత్నాలను, "ఇతర విధాలుగా వాటిని పొందాలనే యత్నా"లను మానుకోవాలని కూడా ఈ తీర్మానం కోరుతున్నది.

ఇండొనేసియాలో చైనీస్ పౌరులు

పౌరసత్వం ఒడంబడిక అమలుకు అంగీకారం

జకార్తా, డిసెంబరు 19 :— ఇండొనేసియాలోని చైనీస్ ప్రజల పౌరసత్వ సమస్యపై ఇదివరకే కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలుజరిపే విధానంపై ఇండొనేసియా చైనాలు ఒక అంగీకారానికి వచ్చాయని అంటారా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

ఇక్కడి చైనీస్ పౌరసత్వ సమస్యపై 1955 లో రెండు దేశాలమధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒడంబడికను అనుసరించి చైనీయులు ఉభయ దేశాలలో ఒకదేశం పౌరసత్వాన్ని స్వీకరించాల్సి వుంటుంది.

పది నెలలుగా ఇండొనేసియా, చైనా అధికారులు ఈ ఒడంబడిక కుదుర్చుకోవడానికి చర్చలు జరుపుతున్నారు.

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 21:—

వేరుశనగపప్పు 240 86కిలో గ్రాములు కాండి	
కొంపవాండర్ 72.50 ఖండి 73 ఎం.	
పీంట్సు)	70 2[illegible]
వేరుశనగనూనె 226.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద విల్వంగారెడీ	425.00
తిరువణ్ణామలై ఆముదాలు	350.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్రీజన్ ఎం. ఎస్.	48 00
రాజా ఆరోస్	47 00
వేరుశనగచెక్కు	27 25

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంరెడీ 10 గ్రాములు	116.95
ఘూపెబంగారంరెడీ 10 గ్రాములు	114.05
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	19[illegible].35
,, చిల్లర ధర (10 గ్రాములు)	2.00

మహబూబాబాద్, డిశంబరు 19:— మహబూబాబాద్ తాలూకా కాంగ్రెసుకమిటీ నూతన అధ్యక్షుడు శ్రీ జె. జితేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశమై శ్రీ ఎస్. దామోదర రెడ్డిని శ్రీ హెచ్. ప్రతాపరెడ్డిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు టి. రామారావు, పి. జనార్దన రెడ్డి, జి. మల్లికార్జున్‌గార్లు కార్యదర్శులుగా నామినేట్ అయ్యారు. 12 మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నికైంది. (మ. వి.)

విపణి వీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 21:—

కాటాస్పేల్ ఆగినరి—	రు. 141.25
ఇండియన్ ఐరన్—	రు. 23.20
వెండి (పుష్.)—	రు. 194.25
బంగారం (పుష్య)	రు. 114.95
ప్రత్తి జరిల్లా (ఏప్రిల్)	611.50
వేరుసెనగ (ఫిబ్రవరి)	214.00
ఆముదాలు (మే)	177.75

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 21:—

మాగాణి పెసలు బస్తా		44.50—44.00
(మెట్ట) పెసలు		46—00
నల్లపెసలు నిలాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 21:— మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	134—75
సావరిన్	91—00
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25



Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor : Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉపయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808407

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులకు విజయవాడ లేదా చిత్తూరులో		పోస్టుద్వారా రూ. న
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

వెయ్యేళ్లనాటి విత్తనాలు

మాస్కో, డిసెంబర్ 22.- మంచూరియాలో నిలకఎండిన సరస్సులో కొంతకాలం క్రితం భారతీయ కలువ మొక్క విత్తనాలు కనిపించినవనీ, అవి అక్కడ 160 ఏళ్లుగా పడి వున్నాయనే శాస్త్రజ్ఞులు ఆదిలో భావించి లేబరేటరీలో పరీక్ష చేయింపగా అవి సుమారు వెయ్యి సంవత్సరాల వయస్సు కల విత్తనాలనీ తేలింది. వాటిని నాటగా మొలకలు వేసినవట.

సంపుటి: 25 సంచిక: 353 ★ విజయవాడ 23-12-1960 శుక్రవారం ★ 8 పేజీలు వెల : 7 నయాపైసలు

అన్నివర్గాల మధ్య అంగీకారం కుదిరితేనే మంత్రివర్గ విస్తరణ

రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో చర్చలలో శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయపడినట్లు విశ్వసనీయ వార్త

హృదయ పరివర్తనతో మిగిలిన సమస్యలన్నీ ముందు పరిష్కారం కావాలని ఫ్రంట్ పట్టుదల

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 22 —

రాష్ట్రకాంగ్రెసులోని అన్ని అభిప్రాయాల వారిమధ్య ఒక అంగీకారం కుదిరితే మంత్రివర్గ విస్తరణ జరపవచ్చునని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి పి. సి. సి. నాయకులకు చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి నిన్నసాయంకాలం బేగంపేట విమానాశ్రయం మీదుగా ఢిల్లీ వెడుతూ రాష్ట్ర కాంగ్రెసు నాయకులను, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎళ్ళంరాజును కలుసుకున్నారు.

కాంగ్రెసులో ఐకమత్యసాధనకు తాను ప్రయత్నిస్తున్నానని, శ్రీ వల్లంరాజు ఆయనతో చెప్పినట్లు తెలుస్తున్నది.

విమానాశ్రయంలో శ్రీ సంజీవరెడ్డిని కలుసుకోవడానికి వచ్చిన వారిలో శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ వి. బి. రాజు, శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ జగన్నాథరాజు యింకా యితరులు ఉన్నారు.

ఈ సందర్భంలో మంత్రివర్గ విస్తరణ విషయం చర్చించబడినదనీ, అన్ని రకాల అభిప్రాయాలుగల కాంగ్రెసువారి మధ్య ఒక అంగీకారం ఉంటే మంత్రివర్గ విస్తరణ జరుపవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అన్నారని తెలుస్తున్నది.

మంత్రివర్గ విస్తరణకు ముందు నిజమయిన హృదయపరివర్తన అవసరమనీ, పార్టీలోనూ, శాసనసభా పక్షంలోనూ వివాదంతో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం కావాలనీ కాంగ్రెసు యూనిటీ ఫ్రంటు నాయకులు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. ఇవి జరిగిననాడే పార్టీలో ఐకమత్యం స్థిరపడి పార్టీ బలపడగలదని కూడా వారు భావిస్తున్నారట.

పార్టీలో పరిపాలనలో అన్ని దశలలోనూ మంత్రివర్గపక్షం వర్గప్రయోజనాలను ప్రవేశపెడుతున్నదని వీరు ఆరోపిస్తున్నారు. దీనికి ఉదాహరణలు పేర్కొనమని అడుగగా, తగిన సమయం వచ్చినప్పుడు వాటిని ప్రదేశ్ కాంగ్రెసు ప్రెసిడెంట్‌కు అందిస్తామని వారు సమాధానమిచ్చారు.

మంత్రివర్గ విస్తరణకు అనుమతినిస్తే, మంత్రివర్గపక్షం దానిని తమ యిష్టం వచ్చినట్లు దుర్వినియోగం చేస్తుందని వీరు అంటున్నారు. ఈ సారియిలాంటి వర్గప్రయోజనాలతో మంత్రివర్గపక్షం వ్యవహరించడాన్ని తాము అనుమతించదలచలేదనికూడా యూనిటీ ఫ్రంటు నాయకులు చెపుతున్నారు.

మంత్రివర్గ విస్తరణ ఆనేది పరిపాలనా సౌలభ్యానికి సంబంధించినవిషయమనీ, ముఖ్యమంత్రి ఎన్నుకునే మంత్రులు ఆయనకు విశ్వాసపాత్రులు కావాలనీ మంత్రివర్గపక్షంవారు అంటున్నారు.

కాఫీతోటల పెంపకానికి ఆర్థికసహాయం

రాష్ట్రం అభ్యర్థనపై కేంద్రం పరిశీలన

[illegible], డిసెంబరు 22:— తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో 30 వేల ఎకరాలలో కాఫీతోటలు వేయడానికి తృతీయ ప్రణాళికాకాలంలో రు. 10 కోట్లు ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ చేసిన అభ్యర్థనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాణిజ్యమంత్రి శ్రీ కనుంగో నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన పథకం ప్రకారం సంవత్సరానికి 6 వేల ఎకరాల చొప్పున 30 వేల ఎకరాలలో కాఫీ పండించబడుతుందని మంత్రి చెప్పారు.

"ప్రపంచ ప్రపంచ మార్కెట్టులో కాఫీ వ్యాపారానికి మాంద్యంఏర్పడినదనీ, కాఫీ అధికంగా పండిస్తుండటమే కారణమని ఆయన చెప్పారు.

తాజా వార్తలు
[3 వ పేజీలో]



ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గార్లకు ఇటీవల గుడివాడలో పౌరసన్మానం జరిగిన సందర్భంలో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె. రాజబాపయ్య ప్రసంగిస్తున్న దృశ్యం

విజయవాడ-డోర్నకల్ జంట రైలుమార్గం

నిర్మాణం త్వరలోనే జరగగలదని కేంద్ర రైల్వే జనరల్ మేనేజర్ ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 22.—

తృతీయ ప్రణాళికాకాలంలో, కేంద్రరైల్వేలోని కొన్ని ప్రధాన భాగాలలో జంట రైలుమార్గాలను నిర్మించడానికీ, రైల్వే ప్రయాణీకులకు, వాడకందార్లకు అదనపు ప్రయాణసౌకర్యాలను కలిగించడానికీ పథకాలు చేర్చబడినవని ఈ పథకాల నిర్వహణకై 2.5 కోట్ల రూపాయలు కేటాయించబడినవని, కేంద్రరైల్వే జనరల్ మానేజరు శ్రీ డి.ఆర్. ఖన్నా నేడిక్కడ చెప్పారు. విజయవాడకు డోర్నకల్‌కు మధ్య 63 మైళ్ళదూరానికి జంటరైలుమార్గాలను నిర్మించే పథకం కూడా ఈ పథకాలలో ఉందని ఆయన అన్నారు.

మండల రైల్వే వాడకందార్ల సలహాసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ డి. ఆర్. ఖన్నా పైవిధంగా చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"తృతీయ ప్రణాళికా కాలంలో విజయవాడ, డోర్నకల్‌ల మధ్య జబల్‌పూర్ — కాత్నీల విభాగం లోను, ఇటార్సీ — జబల్‌పూర్ విభాగంలోని కొన్ని ప్రాంతాలలోను జంటరైలుమార్గాలను నిర్మించడానికి కేంద్రరైల్వే నిర్ణయించింది.

దక్షిణ రైల్వేలో సరుకుల రవాణా ఇబ్బందులను గూర్చి వస్తున్న ఫిర్యాదులపై శ్రీ ఖన్నా ఇలా అన్నారు:

"దక్షిణ రైల్వేలో రైళ్లు నడపడంలో వస్తున్న కొన్ని ఇబ్బందుల కారణంగా సరకుల రవాణాపై కొన్ని నిబంధనలను పెట్టవలసిన అవసరం ఏర్పడింది."

1961 జనవరి 1 వ తేదీనుంచి హైదరాబాద్‌నుంచి హౌరాకు నరాసరి ఒకటో తరగతి కంపార్టుమెంట్ వేయించగలమని శ్రీ ఖన్నా సమావేశంలో ప్రకటించారు.

నకిలీ చక్రవర్తి చతురోపాయం

అడిస్‌అబాబా, డిసెంబరు 22:—

ఇథియోపియాలో గతవారం తిరుగుబాటు చెలరేగిన సమయంలో చక్రవర్తి సెలాసీ స్వయంగా కొంత దండును వెంట పెట్టుకొని యుద్ధరంగానికి కదిలి వెళ్లాడట.

చక్రవర్తి స్వయంగా ఇలా రావడం చూసి తిరుగుబాటుదార్లు ఆనేకమంది ఆయుధాలు పారవేసి వెనక్కి పారిపోవడం కూడా జరిగిందట.

అయితే ఈ సందర్భంలో ఒక విశేషాన్ని పేర్కొనాలి. తిరుగుబాటు సమయంలో చక్రవర్తి సెలాసీ నిజానికి ఇథియోపియాలో లేడు. ఎక్కడో కొన్ని వేల మైళ్ల దూరంలో బ్రెజిల్‌లో ఉన్నాడు.

మరి దేశాంతరంలో ఉన్న చక్రవర్తి స్వయంగా ఒక మరతుపాకి పట్టుకొని తిరుగుబాటు దార్లను ప్రతిఘటించడం ఎలాజరిగినట్టు ?

విశేషం ఆదే. హిట్లర్‌కు రెండో హిట్లర్ ఉన్నట్టు సెలాసీ స్థానే అక్కడ ఆయన రూపంలో ఉన్న నకిలీ సెలాసీ ఈ తతంగం అంతటిని నడిపాడు. యుద్ధరంగంలో ఈ నకిలీ చక్రవర్తి గారు అడుగు పెట్టడంతో అసలు చక్రవర్తి దేశానికి తిరిగి వచ్చినట్టు భావించి తిరుగుబాటుదార్లు బేజారెత్తిపోయారు.

ప్రయివేట్ కాలేజీలకు ప్రభుత్వ సహాయం

అత్యంత అవసరమని ఎ. వి. యస్. కళాశాల శతవార్షికోత్సవాల సందర్భంలో శ్రీ సి. డి. దేశముఖ్ అభిభాషణ

(ఆంధ్రప్రభ విలేఖరి) విశాఖపట్నం, డిసెంబరు 22:—

ప్రైవేట్ కాలేజీలు సమర్థవంతంగా నిర్వహించేటట్లు చూడవలసిన బాధ్యత ఆయారాష్ట్రాలపై గలదని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడిక్కడ అన్నారు.

మిసస్ ఎ. వి. యస్. కాలేజి శతవార్షికోత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ ప్రైవేట్ కాలేజీల యిబ్బందులను తొలగించడానికి శాశ్వత సహాయ పథకాన్ని రూపొందించడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించాలని ఆయన సూచించారు.

అయిదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ సి. డి. దేశముఖ్ నేడు జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు.

డిగ్రీకోర్సులవరకు చక్కని బోధనావకాశాలను ఏర్పరచే బాధ్యత కాలేజీలపై కలదని శ్రీ సి. డి. దేశముఖ్ అన్నారు. శతవార్షికోత్సవాలు జరుపుకొనే విద్యాసంస్థలకు గ్రాంట్లు యిచ్చే ఆచారం కలదని, కాని ఎ. వి. యస్. కాలేజీవారు చాల ఆలస్యంగా దరఖాస్తు అందజేయడంవల్ల గ్రాంటు మంజూరు కాలేదన్నారు. ఎ. వి. యస్. కాలేజీని డిగ్రీకోర్సులను బోధించే కళాశాలగా మార్చే అవకాశం లేదన్నారు.

తృతీయ ప్రణాళిక కాలంలో యూనివర్సిటీలు, కాలేజీలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చేసే ఆర్థిక సహాయాన్ని శ్రీ దేశముఖ్ వివరించారు. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో ఇంజనీరింగు, తదితర విజ్ఞాన శాస్త్రాలకు ఎక్కువ అవకాశం కలవన్నారు.

విద్యాప్రమాణాలు పడిపోయినవని, ప్రభుత్వోద్యోగుల స్థాయికి ఉపాధ్యాయుల వేతనాలను పెంచవలసిన అవసరం ఎంతైనా కలదని శ్రీ దేశముఖ్ అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ వి. యస్. కృష్ణ ప్రసంగిస్తూ ఎ. వి. యస్. కళాశాల ముందు ముందు మరింత అభివృద్ధికి రావాలని ఆశిస్తున్నానని అన్నారు.

కళాశాల మేనేజిమెంటు తరఫున శ్రీ భానోజి రావు శ్రీ సి. డి. దేశముఖ్‌కు స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్. ఎస్. నారాయణ సంస్కృతంలో సన్మానపత్రాన్ని చదివారు.

శ్రీ పి. నరసింహారావు శతవార్షికోత్సవాలకు సంబంధించిన నివేదికను చదివారు. ఈ సభలో ప్రిన్సిపాల్ [illegible], ఉపాధ్యక్షులు శ్రీ [illegible], లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ తదితరులు పంపిన సందేశాలు చదివి వినిపించారు.

సింహాచలం [illegible] శ్రీ వెంకటస్వామి నాయుడుగార్లు నెలకొల్పిన "ది ఆంగ్లో వర్నాక్యులర్ స్కూలు" కాలక్రమేణా పెరిగి, ఫస్టుగ్రేడ్ కాలేజీగా రూపొందింది.

ఈ స్కూలును ప్రారంభంలో కాశింకోట రాజా భవనాలలో ప్రారంభించారు. బొబ్బిలి, విజయనగరం రాజాలు ఉదారంగా తోడ్పడ్డారు. జమీందారులు ప్రోత్సహించారు. మూడున్నరదశాబ్దాల అనంతరం హైస్కూలుగా మారింది.

1878 లో సెకండ్‌గ్రేడ్ కాలేజీగా మార్చి మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధం చేశారు. అప్పుడు కాలేజీకి "హిందూ కాలేజి" అని పేరు పెట్టారు. హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ లింక్లర్‌ను ప్రిన్సిపాల్‌గా నియమించారు.

ఈ కాలేజీ ఆర్థిక పరిస్థితి అంత బాగాలేని సమయంలో శ్రీ అంకితం వెంకట నరసింగరావు తమ సతీమణి పేరుమీద నిశాఖలో ఒక కళాశాల నెలకొల్పాలని సంకల్పించి అందుకు అనుగుణంగా విలునామా వ్రాశారు.

అప్పుడే హిందూ కళాశాల నిర్వాహకవర్గం తదితరులు జిల్లాకలెక్టర్‌ను కలుసుకుని ఈ కాలే

(మిగతా 8 వ పేజీలో)

శ్రీ ఫతేసింగ్ నిరాహారదీక్ష

లోక్‌సభలో చర్చ తేసుకు రావడానికి ఒకసభ్యుని యత్నం

న్యూఢిల్లీ, డిశంబరు 22.—

స్వతంత్ర సభ్యుడు శ్రీ రాజా మహేంద్ర ప్రతాప్ నేడు లోక్‌సభలో శ్రీ ఫతేసింగ్ నిరాహార దీక్షపై చర్చకు ఒక వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి విఫలయత్నం చేశారు.

ప్రభుత్వం ఇంతకు పూర్వమే గైకొన్న ఒక నిర్ణయాన్ని మార్చాలనే ఉద్దేశంతో ఒక వ్యక్తి నిరాహార దీక్ష పూనడం జరిగితే, ఆ విషయాన్ని లోక్‌సభలో చర్చకు ప్రవేశపెట్టడానికి వీలులేదని స్పీకర్ తీర్మానాన్ని త్రోసివేశారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కాలపరిమితి పొడిగింపు: రాజ్యసభ ఆమోదం

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబరు 22—

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని మరొక మూడు సంవత్సరాలవరకు పొడిగించే బిల్లును రాజ్యసభ నేటి మధ్యాహ్నం ఆమోదించింది.

అయిదు గంటలపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రతిపక్ష సభ్యుల ఉపన్యాసాలను విన్నతరువాత బిల్లును ఉపసంహరించు కోవడం చాల పొరపాటని తనకు తోచినదని హోంమంత్రి గోవిందవల్లభ పంత్ అన్నారు.

దేశంలో విచ్ఛిన్నకరశక్తుల ప్రభావం కలదని, ప్రతిపక్ష సభ్యుల ఉపన్యాసాలు విన్నతరువాత దేశశ్రేయస్సు దృష్ట్యా ఈ చట్టాన్ని తిరిగి ప్రవేశపెట్టడం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని, ప్రభుత్వం ఈపని చేయనిచో తన బాధ్యతలను విస్మరించినట్లు కాగలదని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాలలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం అమలు జరుగుతున్న పద్ధతిపై కాంగ్రెసు, కమ్యూనిస్టు సభ్యులమధ్య వాగ్వివాదం జరిగింది.

సాంఘికసంక్షేమాన్ని గుర్తించిన వ్యక్తి మాత్రమే వ్యక్తిస్వాతంత్ర్యంపై విధించిన పరిమితులను అర్థం చేసుకోగలడని హోంమంత్రి చర్చకు సమాధానమిస్తూ అన్నారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త ప్రసంగానికి సమాధానమిస్తూ, కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం డిటెన్షన్ చట్టాన్ని వినియోగించి ఉన్నట్లయితే అక్కడ జరిగిన ఆందోళన సందర్భంలో 1½ లక్షమందిని అరెస్టు చేయడం సాధ్యమయ్యేది కాదన్నారు. కలకత్తాలోను, తదితర ప్రాంతాలలో కమ్యూనిస్టుపార్టీ అనవసరంగా ఆందోళనలను సాగిస్తున్నదని ఆయన విమర్శించారు.

ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ ముకుద్ బేహారీలాల్ చేసిన ఆరోపణలకు సమాధానమిస్తూ ప్రజాసోషలిస్టుపార్టీకి చెందిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంతాణుపిళ్లై డిటెన్షన్ చట్టం కాలపరిమితిని పొడిగించవలసిందని కేంద్రాన్ని కోరాడని శ్రీ గోవిందవల్లభపంత్ తెలియజేశారు. డిటెన్షన్ చట్టం కాలపరిమితిని పొడిగించడానికి సభ్యులు అంగీకరించాలని, ఈ సందర్భంలో దేశంలో జరుగుతున్న సంఘటనలను మాత్రమే కాకుండా, మొత్తం ప్రపంచంలోను జరుగుతున్న సంఘటనలను పరిశీలించవలసి ఉంటుందన్నారు.

అంతకుముందు కాంగ్రెసుసభ్యుడు శ్రీ జగన్నాథ్ కౌశల్ ప్రసంగిస్తూ ప్రపంచంలో ఏలాంటి ప్రభుత్వమైనా సరే, సంఘ విద్రోహ శక్తులను అణచివేయవలసి ఉంటుందన్నారు. కమ్యూనిస్టుసభ్యుడు [illegible] పి. రామమూర్తి ప్రసంగిస్తూ బ్లాక్‌మార్కెట్ వ్యాపారస్థులపై ఈ చట్టాన్ని వినియోగించలేదని ఆరోపించారు.

'రైతు రాజ్యం'
(5 వ పేజీలో)

కాంగోలో అతి విషమ పరిణామాలకు కారణం

బ్రిటన్, అమెరికాల జోక్యమేనని భారతరక్షణ మంత్రి శ్రీ మీనన్ ప్రకటన

మిత్రరాజ్యసమితి (న్యూయార్క్), డిశంబరు 21:—

చాలావరకు "బ్రిటన్ అమెరికాల జోక్యం కారణంగానే" కాంగో సమస్య పరిష్కారావకాశాలు "దురదృష్టకరంగా" తయారయినవని మిత్రరాజ్యసమితిలో ఇండియాప్రతినిధివర్గనాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇండియా, యుగోస్లేవియాలు, ప్రతిపాదించిన తీర్మానమూ, బ్రిటన్, అమెరికాలు ప్రతిపాదించిన తీర్మానమూ కూడా వీగిపోయిన మీదట జనరల్ అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భాన శ్రీ మీనన్ బ్రిటిష్—అమెరికన్ తీర్మానాన్ని ఉద్దేశించి ఈ మాటలు అన్నట్లు భావిస్తున్నారు.

బ్రిటన్, అమెరికాల తీర్మానానికి జనరల్ అసెంబ్లీలోని "యూరపియన్" పక్షాలుమాత్రమే అనుకూలంగా వోటుచేశారనీ, అందువల్ల ఈ అసెంబ్లీ విభిన్నకూటాలుగా చీలిపోయినట్లు స్పష్టమవుతున్నదనీ శ్రీ మీనన్ అన్నారు ఈ పరిస్థితిలో కాంగోలో సమితికార్యకలాపాలలో పాల్గొనడం సాధ్యమా అన్న విషయాన్ని ఇండియా పునరాలోచించుకోవలసివున్నదని ఆయన హెచ్చరించారు.

"శ్వాస్పెల్లీలోని ప్రభుత్వం" తనను కేంద్రప్రభుత్వంగా గుర్తించవలసిందని ఇండియాను కోరిందని శ్రీ మీనన్ తెలియజేశారు. ఏ ఏర్పాటూ తేర్పడుతాయని భయపడ్డామో అవే ఏర్పడుతున్నవని ఆయన అన్నారు.

కాంగోలో మిత్రరాజ్యసమితి కార్యకలాపాల విషయంలో తమ వైఖరి ఏమిటో అన్నిదేశాల ప్రభుత్వాలు పునరాలోచించుకోవలసి వున్నదనీ, ఇలా పునరాలోచించుకోవలసి వున్న దేశాలలో ఇండియాకూడా ఒకటి అనీ శ్రీ మీనన్ అన్నారు. ఇటువంటి పునరాలోచనఫలితం ఎలావుంటుందో తాను చెప్పజాలనని కూడా ఆయన అన్నారు.

విద్యార్థుల కోర్కెలకు అంగీకారం

యూనివర్శిటీ అధికారులు ఉత్తర్వులు జారీచేసినట్టు వార్త

విజయవాడ, డిసెంబరు 22:—

మూడేండ్ల డిగ్రీకోర్సులో పార్టు 1 లో తప్పినవారు పార్టు 2 పరీక్షకు హాజరుకారాదన్న నిబంధనను రద్దుచేస్తూ, రెండు పార్టులకు ఒకేసారి హాజరగు అవకాశం కల్పించు ఉత్తరువులను విశ్వవిద్యాలయాధికారులు ఈరోజు జారీ చేశారు.

అంతేగాక పరీక్ష రుసుము చెల్లించు తేదీ జనవరి 5నుండి జనవరి 10వరకు పొడిగించారు.

ఫిలిప్పీన్సు విమాన ప్రమాదం: 28 మంది మరణం

మనీలా, డిసెంబరు 22:—

ఫిలిప్పీన్సు ఎయిర్‌లైన్సు సంస్థకు చెందిన ఒక విమానం ఇక్కడ దగ్గరలోనే ఉన్న సెబూ పట్టణ విమానాశ్రయంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో 28 మంది మరణించారు.

ప్రాగాటూల్స్ విస్తరణకు పోలెండ్ సహాయం

కోటి రూపాయలు విలువచేసే యంత్రాలు అందజేయుగల సూచన

(మన విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 22:—

హైదరాబాద్‌లోని ప్రాగాటూల్స్ కార్పొరేషన్ విస్తరణ కార్యక్రమానికి తోడ్పడడానికిగాను పోలెండ్ ప్రభుత్వం కోటి రూపాయలు విలువజేసే యంత్రాలను అందజేయడం సంభవమని తెలుస్తున్నది.

కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ బి. వెంకట్రావ్ నేడు ఈ విషయాన్ని వెల్లడించారు.

కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ తెలంగాణారులోని హిందుస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ లో ఎలాగన్నైన స్థాయిన ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

పోలెండ్ ప్రభుత్వం పంపే యంత్రాలు పంచిత పథకం క్రింద అప్పుగా భారతదేశానికి అందజేయబడతాయి.

ఫ్యాక్టరీ విస్తరణ కార్యక్రమాన్ని పోలెండ్ [illegible] స్వయంగా నిర్వహించేటట్లు [illegible] కూడా ఫ్యాక్టరీ మేనేజర్ అన్నారు. విస్తరణకు ప్రత్యేకం ఒక పథకాన్ని రూపొందించి ప్రాగాటూల్స్ యాజమాన్యం క్రింద ఏదైనా ఒక యంత్రపరికరాల యూనిట్ నెలకొల్పగలరు అంటనీ, దీని నిర్మాణం విషయంలో పోలెండ్ ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు లభిస్తాయని అందజేస్తుందని ఆయన అన్నారు.

కొత్త యూనిట్ నిర్మాణానికిగాను హైదరాబాదుకు 12 మైళ్ల దూరంలో సికిందరాబాదు స్టేషన్‌కు సమీపంలో 300 ఎకరాల స్థలాన్ని సేకరించడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి అయినవి.

రాష్ట్ర [illegible] శ్రీ [illegible] [illegible] జరిగి ఉన్నారు.

మిసెస్ ఎ. వి. ఎన్. కళాశాల నూరేళ్ల చరిత్ర

1860 లో [illegible] కట్టెర్ శ్రీ [illegible]

బాబూజీ



"బట్టల ధరలు తగ్గిస్తున్నా రుటగా—కొత్త చీరలు కొనాల్సిందే. ఇక తప్పించుకొనేందుకు వీల్లేదు!"

ఇండియాలో దాద్రా, నగర్ హవేలీల విలీనీకరణావకాశాలు

పార్లమెంటు విదేశ వ్యవహారాల సలహా సంఘం చర్చలలో ప్రధాని సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:—

దాద్రా నగర్ హవేలీ ప్రాంతాలను క్రమేపీ ఇండియాలో చేర్చే అవకాశం ఉన్నట్లు ప్రధాని నెహ్రూ నిన్న పార్లమెంటు విదేశాంగ వ్యవహారాల సలహా సంఘం ఇష్టాగోష్ఠి చర్చలలో సూచించినట్లు తెలియవస్తున్నది.

దాద్రా నగర్ హవేలీలను ఇండియన్ యూనియన్‌లో విలీనీకరించడంలో పెద్దకష్టమేమీ లేదనీ, క్రమేపీ ఈ ప్రాంతాలను తప్పక ఇండియాలో చేర్చడం జరుగుతుందనీ శ్రీ నెహ్రూ సమావేశంలో అన్నారు.

గోవాలో పోర్చుగల్‌కు వ్యతిరేకంగా ఆందోళన సాగించడానికి కూడా అభ్యంతరమేమీ లేదనీ, అయితే ఈ ఆందోళనను అహింసాపద్ధతులపై కొనసాగించవలసి ఉంటుందనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

నేపాల్ పరిణామాలను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"నేపాల్ పరిణామాలపై విదేశాల ప్రభావం ఉన్నట్లు సమాచారం నా కేమీ తెలియలేదు. నేపాల్‌లో సంభవించిన ఇండియాకు వ్యతిరేకమైన చర్య అని కూడా నేను భావించడం లేదు."

సోవియెట్ ఉద్యోగి ఆత్మహత్య ?

లంకలో సంఘటన

కొలంబో, డిసెంబర్ 22:—

లంక తూర్పుకోస్తా ప్రాంతంలోని కంటాలీ చక్కెర ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఒక సోవియెట్ సాంకేతిక నిపుణుని మృతకళేబరం మొన్న మంగళవారంనాడు ట్రింకోమలీ హార్బర్‌లో తేలుతూ కనపడినట్టు 'సిలన్ అబ్జర్వర్' పత్రిక నేడు ఒక వార్త వెల్లడించినది

చనిపోవడానికి ముందు మృతుడు వ్రాసినట్టుగా చెప్పబడుతున్న ఒక లేఖను పోలీసులు కనుగొన్నట్టుకూడా ఆ పత్రిక వ్రాసినది. జనవరి నెలాఖరునాటికి ఫ్యాక్టరీలో తన ఉద్యోగం పూర్తి అవుతుందనీ, తర్వాత తను తిరిగి సోవియెట్ యూనియన్ వెళ్లకతప్పదనీ ఆ లేఖలో ఆతడు వ్రాశాడట.

ఇంతకుముందు ఆత్మహత్యా నేరంక్రింద పోలీసులు ఒకసారి అతన్ని అరెస్టు చేసినట్టు అయితే సోవియెట్ దౌత్య కార్యాలయాధికారులు జోక్యం చేసుకొని హామీ ఇచ్చినమీదట విడుదల చేసినట్టు కూడా సిలన్ అబ్జర్వర్ పత్రిక వెల్లడించినది.

మైసూరు కాంగ్రెస్ వ్యవహారం

బెంగుళూరు, డిశంబర్ 22:—

మైసూరు మంత్రివర్గాన్ని విస్తృతం చేయాలని కేంద్ర పార్లమెంటరీ బోర్డు చేసే సూచనను పరిశీలించగలనని ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి నేడు ప్రకటించారు. పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఇంతవరకు తనకు అధికారరీత్యా పార్లమెంటు బోర్డు నుండి ఎట్టి సూచన రాలేదని ఆయన అన్నారు.

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

పేరొందిన అన్నమా హిమాలయన్ హెర్బ్ 1—1—61 పూర్ణిమనాడు రాత్రి తీయ కుంచే ఉబ్బసం, రొమ్ము పడిశము, దగ్గు, పరిగా పూసికొడక పోవటం మొదలైనవి వెంటనే వదలును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot U.P.

ప్రకటన

గుంటూరు అడిషనల్ డిస్ట్రిక్టుమునసఫ్ కోర్టులో ఒ. ఎస్. 455/60.

మద్ది శాఖ్యలక్ష్మమ్మ — వాది.

రేపల్లె వెంకట నరసింహ సుబ్బారావు — 2 ప్రతివాది.

పై నెంబరు వాది ప్రతివాద్లమీద దావా దాఖలుచేయగా కోర్టువారు 2 ప్రతివాదికి నోటీసు నిమిత్తం ది 4—1—61 కి వాయిదా వేసినారు గనుక ఆక్షేపణలున్నవారు వాయిదారోజున కోర్టువారితో మనవి చేసుకొనవలసింది.

ఇంగువ సూర్యనారాయణ, వాది అడ్వోకేటు.

అమ్మకము

మావద్ద మంచిస్థితిలోవుండి పనిచేస్తూవున్న ఫియట్ చిన్నకారు అమ్మకమునకు సిద్ధముగా వున్నది. కావలసినవారు వచ్చి చూచుకుని మాట్లాడుకోవలయును. నెం. ఎ. పి. డబ్ల్యు 2073. కొట్ల వెంకట్రామయ్య. పెనుగొండ, ప. గో. జిల్లా.

ఏజంట్లు కావలెను

పేరొందిన బంపకాలను, దువ్వెన్లను అర్డర్లు సంపాదించే నిమిత్తం, మంచి కమీషన్‌మీద ఆంధ్రప్రదేశ్ అంతటా ఏజంట్లు కావలెను. బాలన్ ఇక్స్‌ప్లైట్సు, జాంబాయ్, పొన్ను వయా ఉడుపి, ద. క.

కాన్సరు చికిత్స

పెదవులపైవున్న కేన్సరున్నైనను ఉపయోగపునతో (అనగా అణువుల సూక్ష్మ ద్వారా ఉపయోగించు పుట్టి, అణువుల బరువు ద్వారం వేర్వేరుగా వుండే ఒకమూల పదార్థపు విభిన్న రూపాలలో ఏర్ల్ ఒరిగిన) ఆయుర్వేద పద్ధతిని ఆయ త్రిదంగా చికిత్స చేసే విధానం రూపొందించబడింది. వెకుస్యూ, స్త్రీయా, పురుషుడా, వ్యాధి లక్షణములు మొదలైన వివరములతో ఇంగ్లీషులో వ్రాయండి. మెడికల్ ఆఫీసరు, పత్యా (పాలక్కు) లిమిటెడ్, కూరుడపూర్, ఉ. కెనరా.

నోటీసు

ఊంచుమ్నల్లు యావన్మందికీ తెలియవేయునది ఏమనగా నా కుమారుడు అగు చినకొండ ప్రకాశం యనువాడు నేను నా స్వంత పెట్టుబడితో చేయుచున్న నా స్వంత వ్యాపారములు అంగళ చిల్లర అంగడి, బియ్యం అమ్మకం అంగడి పెడిఅంగళ్ళు, బుక్కుషాపు వ్యాపారములలో వరుని ఇంతవరకు నాకు సహాయకారిగా వుంచుకొంటిని. నా కుమారుడు చేసిన వ్యాపారములకు షేక్‌మదార్ అండ్ సన్స్ అని పేరు పెట్టబడినది. నేను వృద్ధుడనై దృష్టి సరిగాలేని కారణ మువేత, పదరు వ్యాపారపు పనులను అవుసరము అను కొన్నిందటి వాకుమారుడగు ఇనామెయ్యాకు అప్పగించుట అనుమతించినది. అతడు నా ద్రవ్యము అపహరించి, నా ఋణము, వ్యాపారములకు ఎట్టి పంబంధములేకుండా వెళ్ళిపోయినాడు. పదరువ్యాపారము లాభనష్టములకుగాని, పెట్టుబడికిగాని, అతనికి ఏలాంటి పంబంధమును లేదు. అతను ఇచ్చే ఏ బాకీలు చేసినను, ఆట్టివి నాకు సంబంధ ములేదు. షేకు మదార్, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి (డ్రైవర్), దావకొండ ఆర్.ఎస్. నెల్లూరుజిల్లా.

అమ్మకము

మావద్ద పుగాకు బ్యారనులకు సెఅండ్ బి క్లైవ్ పొయ్యిలకు గాను కావలసిన స్పేర్‌పార్ట్స్ (సి ఐ. షెల్ట్స్, టీవర్ ఫైప్స్, ఫైర్‌బార్సు, డిప్స్), వాల్వ్స్) వగైరా అతి నిపుణతతో తయారు కాబడి అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి. శ్రీకృష్ణా శ్రమం, గుంటూరు—2

తృతీయప్రణాళికలో నేపాన్యూస్‌ప్రింటు ఉత్పత్తి

30 వేల టన్నులు పెరగగలదట

ఢిల్లీ, డిసెంబరు 21:— నేపా న్యూస్‌ప్రింటు మిల్లుల ఉత్పాదక శక్తి తృతీయ ప్రణాళికాకాలంలో 30 వేలనుంచి 60 వేలటన్నులకు పెరుగుతుందనీ, ఇందుకు 4 కోట్లరూపాయలు ఖర్చుఅవుతుందనీ వేయబడింది అని పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

మెహర్‌బాబా సందేశం

అహమ్మద్‌నగర్, డిసెంబరు 22:— మెహర్ శిష్యుడు శ్రీ ఆది. కె. ఇరాని ఇలా ప్రకటిస్తున్నారు: "బాబా తమ భక్తులందరూ (క్రింది సంగతి తెలుసుకోవ గోరుతున్నారు (1) ఈ నెల 26 నుండి జనవరి 15వరకూ 21రోజులు, ప్రతి దినం ఆయన వరిదలనొర్లు తమకు మిక్కిలిసన్నిహితమైన వారొక్కని ఉత్సరించాలి. (2) ఈ ఇరువది ఒక్క దినాలలో 24 గంటలు ఉపవాసం చేయాలి. (3) ఉపవాసం 24 గంటలుగాని, అంతకన్నా ఎక్కువ కాలం గానీ, చేయదలుచుకున్న వారు విరామంలేకుండా చేయాలి. ఉపవాస కాలంలో మంచినీరుగాని, షర్‌బత్‌గాని (టీలో కల్పి) లేక ఐఱుంవనిచీరు (పాలు లేకుండా) రోజుకు ఎన్ని పర్యాయాలైనా పుచ్చుకోవచ్చు".

శ్రీ శార్వరినామ సంవత్సర పుష్య శుద్ధ షష్ఠి

1960 డిశంబర్ 23, శుక్రవారం

శుద్ధ షష్ఠి రా. 9—10 వరకు శతభిషం రా 8—51

వర్జ్యం: తె 3—4 నుండి 4—37 వరకు

ఆంధ్రప్రభ

1960 డిసెంబరు 23, శుక్రవారం

విషమ పరిస్థితి

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కాంగో పరిస్థితిపై రెండు తీర్మానాలను సుదీర్ఘంగా చర్చించికూడా తుదకు దేనినీ ఆమోదించినట్లుకాక మాక్సి వరకూ వాయిదా పడడంతో కాంగోసమస్య ఇంకా చిక్కుగ పడిపోయింది.

ఇండియావంటి ఎనిమిది తటస్థరాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానం—నిర్బంధంలో ఉన్న కాంగో రాజకీయ నాయకులు తక్షణం విడుదల కావాలని కోరింది. కాంగో పార్లమెంటును వెంటనే సమావేశపరచి, సైనిక దళాలు రాజకీయాల్లో జోక్యం కల్పించుకోకుండేటట్టు కట్టుదిట్టం చెయ్యాలని అర్థించింది. కాంగోలోని బెల్జియం సైనికులకూ ఇదితరోద్యోగులకూ అవటనుంచి ఉద్వాసన చెప్పే ప్రయత్నం గట్టిగా జరగాలని ఉద్ఘాటించింది.

బ్రిటన్, అమెరికాలు ఈ తీర్మానాశయంతో ఏకీభవించక, వేరుగా ఈ మొక తీర్మానం ప్రతిపాదించాయి. వరాయి జోక్యం లేకుండా కాంగో పార్లమెంటు స్వేచ్ఛగా సమావేశమయ్యే పరిస్థితులు కల్పించడానికి ప్రెసిడెంటు కసావుబూకు సమితి ప్రధానకార్యదర్శి తోడ్పడాలని వీరు కోరారు. ప్రెసిడెంటు కసావుబూ, ఒక తొందరి కేటులు కొన్ని రెన్ను జరిపి కాంగోలోని అంతస్సంఘర్షణలు సామరస్యపూర్వకంగా తీర్చడం ద్వారా కాంగో రిపబ్లిక్కు అఖండత్వాన్ని కాపాడ యత్నించాలని ఆశించారు. పరాయి సైనికులెవ్వరూ కాంగోలో నిలువకుండేటట్టూ, ప్రవేశించకుండేటట్లూ, పరాయిరాజ్యాలేవీ వారికి ఆయుధసామగ్రి సప్లయి చేయకుండేటట్లూ సమితి ప్రధాన కార్యదర్శి దృఢదీక్షతో కృషి చెయ్యాలని హెచ్చరించారు.

ఇట్టి తీర్మానాలు జనరల్ అసెంబ్లీలో నెగ్గిన పనిపించుకోవాలంటే, వోటింగులో పాల్గొన్నవారిలో మూడింట రెండువంతులమంది ఆమోదం పొందాలి. ఆ ప్రమాణాన్ని రెండు తీర్మానాలూ అందుకోలేకపోవడంతో రెండూ ఓడిపోయినట్లే అయిపోయింది. కాగా, ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డు తనకు తోచినదారి ఏదో తాను త్రొక్కడమేతప్ప క్రొత్తగా జనరల్ అసెంబ్లీ అతనికి దారిచూపగల స్థితిలో లేదని స్పష్టపడ్డది.

కాంగో సమస్యపై సమితి సభ్యులకు సామరస్యం కుదిరే అవకాశం లేక, వారి వైఖరి మూడుగా ముక్కచెక్కలై పోవడమే దీనికి కారణం. రష్యా అమెరికాల ప్రచ్ఛన్నయుద్ధం ఇక్కడ మొదట ద్వంద్వ యుద్ధంగానే సాగినా, తటస్థ రాజ్యవర్గ మొక ప్రత్యేకవైఖరి నవలంబించడంతో, ఒక విధమైన సంకులసమరంగా ఇది మారిపోయింది. దీని పర్యవసానం కాంగోను మొత్తంమీద ముంచేటట్టుంది కాని, తేల్చేటట్టు లేదు.

రష్యా కాంగోలో తిరిగి లుముంబా ఆధిపత్యమే రావాలని కోరుతున్నది. లుముంబా చిక్కుల్లో పడడానికి హేతుభూతమైన కారణమని నిందిస్తున్నది. ఇలా రష్యా అభిమానం చూరగొన్నవాడు కావడంచేత లుముంబా తిరిగి అధికారంలోకి రావడం అమెరికాకు ఇష్టంలేదు. ప్రెసిడెంటు కసావుబూ వే ఏదో నాటక మాడించాలని ఆ కూటం వారి కోరిక.

బెల్జియంవలన స్వాతంత్ర్య ప్రదానం పొందిన కాంగోకు కసావుబూ అధ్యక్షుడైతే, లుముంబా ప్రధాని. కాంగోను చక్కదిద్దుకునే ప్రయత్నంలో సమితిని కాంగోకు ఆహ్వానించిన వాడు లుముంబాయే. అతని చేత నియమితుడైనవాడే మొబుటూ సేనాని. కాని, తానే నియంత కాగోరి లుముంబాను ధిక్కరించి తన సైనికబలం వలన ప్రాబల్యం సాధించాడు. సమితి సైన్యం అతనిని నియంత కాకుండా మాత్రమే చేయగలిగిందిగాని, అతని ఇతర దౌష్ట్యాలను అరికట్టలేకపోయింది. కాంగో రిపబ్లిక్కునుండి కటాంగా రాష్ట్రాన్ని తెగ్గొంచుకోజూచిన షోంబే అతనికి మద్దతు చేశాడు. వీ రిరువురికీ వత్తాసుగా బెల్జియం నిలబడ్డది. కుతంత్ర పూర్వకమైన బెల్జియం సహాయమే లేకపోతే వీ రీనాడింత ప్రబలురై ఉండేవారు కారు.

కాంగోనుండి బెల్జియంను వైదొలగుమని భద్రతాసమితి తీర్మానమైతే చేయగలిగిందిగాని, ఆ పనిమాత్రం దానిచేత చేయించలేకపోయింది. బెల్జియంనుండి ప్రచ్ఛన్న సైనికులూ, ఉద్యోగులూ ఇప్పటికీ కాంగోకు దిగుమతి అవుతూనే ఉన్నారు. పరాయివారిజోక్యాన్ని సమితి ఏమి నివారించగలిగినట్లు?

ప్రెసిడెంటు కసావుబూ ఈ పరిస్థితిలో తన ప్రయోజనం తాను చూసుకొని వీరుభయులతోనూ కలిసాడు. కాంగో పార్లమెంటు సమావేశం కావడం వీరిలో ఎవరికీ ఇష్టం లేదు. లుముంబాను నిర్బంధించి అవమానంపాలుచేసే వరకూ పోయింది వీరి ఆగడం. కసావుబూ పెత్తనానికి ముద్ర వెయ్యడమే తన కనుకూలంగా భావించి అమెరికన్ కూటం సమితి జనరల్ అసెంబ్లీలో అతని ప్రాతినిధ్యాన్ని ఆమోదింపజేసింది.

అయితే, లుముంబా బొత్తుగా ఏకాకి అయిపోలేదు. ఉత్తర కాంగోలోని ఓరియంటల్ రాష్ట్రంలో అతని అభిమానులంతా ప్రబలులైనందువల్ల, అక్కడ ప్రత్యేకంగా ఒక ప్రభుత్వం నెలకొల్పి, అదే కాంగో రిపబ్లిక్కునకంతకూ ప్రభుత్వమని ప్రకటించారు. ఆఫ్రికాలోని ఘనావంటి రాజ్యాలు ఈ ప్రభుత్వాన్ని గుర్తించే ధోరణి కనిపిస్తున్నది.

అంతేకాదు; ఆఫ్రికన్ రాజ్యాల తరఫున ప్రత్యేకంగా ఒక సైన్యం సమకూర్చి, సమితితో నిమిత్తం లేకుండా కాంగోలో జోక్యం కల్పించుకోవాలనే ఆలోచనకూడా సాగుతున్నది. ఇది కార్యరూపం దాలిస్తే, కాంగో వ్యవహారం ఇక పూర్తిగా బెడిసిపోయినట్లే చెప్పుకోవచ్చు. ఈ ఆఫ్రికన్ రాజ్యాలన్నీ లుముంబాపక్షం వహిస్తున్నాయి.

మొత్తంమీద కాంగోలో సమితిజోక్యం అప్రతిష్ఠాకరంగా పరిణమించింది. సమితి కార్యం నిమిత్తం సైనికదళాలను పంపిన రాజ్యాలన్నీ వాటిని ఉపసంహరించుకోడం జరిగితే ఇక అంతా నున్నచుట్టుతుంది. ఇప్పటికే కొన్ని రాజ్యాలు తమసైన్యాలను ఉపసంహరించుకున్నాయి. తక్కినవి కూడా అలా ఉపసంహరించుకోవలసిన పరిస్థితి దాపురించవలసినదేనా?

పుస్తక పరిచయం

రవీంద్రుని కావ్యసాహిత్యజగత్తు

"భువనాంతరాళమందున్న, తమనుండి తానే ఉద్భూతమైనది. ఎవ్వని హృదయములో యానందము సృష్టి దాని ప్రతిధ్వని ఎక్కడను... ఏ ఎనానికంగీతము భావానుని సృష్టికి ప్రతినాదము ... యందలిరస ఉందలి సృష్టివేగహితకవిహా దాని యున్మేషమే సాహిత్యము."

"చిత్ర సంగీతములు సాహిత్యమునకు ప్రధానోపకరణములు. చిత్రము భావమున కాకృతి నిచ్చును. సంగీతము భావమునకు గతి కల్పించును. చిత్రము దేహము. సంగీతము ప్రాణము."

"వస్తుతః బహిఃప్రకృతియు మానవ చరిత్రయు, మానవహృదయమున ననుక్షణము ధరించు నాకృతియు, ధ్వనించుచేయు సంగీతమును భాషారచితమైనవో యదియే సాహిత్యము...."

దేశదేశములయందును సర్వభాషలయందును మానవాంతరంగములనుండి బహిర్గత మగుచున్న దివ్యవాణి సాహిత్యము.

తత్త్వద్రష్ట, అఖండకళాఖండప్రష్టయగు రవీంద్ర కవీంద్రుని సాహిత్యనిర్వచనమిది. పులకించిన ప్రకృతి అపూర్వశోభతో అనంత లావణ్యముతో అవంచలసంయమితాంతరసౌందర్యముతో రవికవి మోహా సాక్షాత్కరించినది. విశ్వాస మాయన చిత్తవేణువు ప్రయోగించిన రాగిణియే సాహితీరూపమున ప్రకాశించినది.

"వాస్తవమైన సౌందర్యము సమాహితచిత్తుడైన సాధకునికిమాత్రమే ప్రత్యక్షవిషయము, లోలుపుడైన భోగికి కాదు."

"పతివరాయణయైన సతియే ప్రేమయొక్క యథార్థ సౌందర్యోపలబ్ధి నందజాలును. కాని స్వైరిణికది సాధ్యమా? సతీత్వమే యచంచలమైన సంయమము. తన్మూలముననే ప్రేమయొక్క నిగూఢమైన రసభావము గభీరముగ పొంద సాధ్యమగును."

"స్థిరభావముతో నేవ్యక్తి గొప్పదానితో కొద్దిదానిని, సమగ్రమైన దానిలో ప్రత్యేకమైన దానిని పొర్చిచూచుకొనజాలడో అత డుత్తేజనసే యానందముగను; వికృతినే సౌందర్యముగను భ్రమించును ... సౌందర్యమును పూర్తిగ ననుభవించుటకు చిత్తశాంతి కావలయును. అది అసంయమముచే పొందరానిది."

"కేవల నేత్రదృష్టితోనే గాక, మనోదృష్టితో కూడ సుపరిక్షించనిచో మనము సౌందర్యము నతిశయముగ దర్శింపజాలము. ఈ లవపొరిక్షణము నార్జించుకొనుట కెంతో సాధన యవసరము."

"బుద్ధికి హృదయమును జోడించినచో జ్ఞాననేత్ర మింకను విస్తరిల్లును. ధర్మబుద్ధి కూడ వానిగూడిన నింకను ఎంతో విషయము నయనగోచర మగును. ఆధ్యాత్మిక దృష్టి వికసించినచో దర్శనక్షేత్ర మింకను నిరవధికమై విరాజిల్లును."

నిరంతర సాధనాసాధ్యమైన ఆత్మవికాసమే రసజ్ఞతకు మూలము. అదిలేని రసజ్ఞత లేదు. శుభప్రతిపాదకమును కాని సౌందర్యము సౌందర్యము కాదు.

సాహిత్యము చతుర్వర్గ ఫలదాయక మన్న ప్రాచీన లాక్షణికమహాకవికోటికోసివాడేకదా మని తలచుట! చిర్మవిబక్ష్యగోచరమైన సౌందర్య మొకటి, హృదయనయనసంచారియైన సౌందర్య మొకటి. భారతీయసాహితీ ఆదర్శమై పకొప మను తగుల్కొనినది. ఆ సురమై, అట్టివి యందరిమైన లంతపొంది రసమునకే జగత్కల్యాణమునే ఆరాధించి చరితార్థమైనది. ఈ సాహితీ సంప్రదాయమును, రవీంద్రుడు తన 'కావ్యసాహిత్య జగత్తు' లయందు లక్ష్యలక్షణములతో మనోహరముగా చర్చించినాడు. 'సాహిత్యజగత్తు'నందు సాహిత్యము, సాహిత్యసామాగ్రి, సాహిత్యవిచారకుడు, సౌందర్యబోధము, విశ్వసాహిత్యము, సౌందర్యము, సాహిత్యము, సాహిత్యసృష్టి, సాహిత్యతత్త్వము— అను విషయములపై రవికవి తత్త్వవిచారణచేసి, సత్యనిర్ధారణ చేసినాడు.

'సాహిత్యజగత్తు' లక్షణగ్రంథము కాగా, దానికి లక్ష్యభూతమైనది 'కావ్యజగత్తు.' రవీంద్రుడు తాను ప్రతిపాదించిన సాహిత్యాదర్శములను వాల్మీక్యాది మహాకవులయందు దర్శించజేసి, అపూర్వమును అద్భుతమునైన సాహిత్యదర్శనము సంపుటింపజేసిన ఉత్తమ విమర్శగ్రంథము 'కావ్యజగత్తు'.

"గార్హస్థ్యము భారతవర్ష యార్యసమాజమునకు మూలము. రామాయణమా గృహస్థాశ్రమమునకు జెందిన కావ్యము .... మంథరయొక్క కూటనీతియందలి కఠినాఘాతమునకై కేయిచే నయోధ్యయందలి రాజగృహమును విశ్లిష్టమొనర్చికూడ నీ గృహధర్మముయొక్క దుర్భేద్యమైన దృఢతను రామాయణము ..... కరుణాశ్రుజలమునం దభిషిక్తమొనర్చి దృఢతరముగ ప్రతిష్ఠించెను." "రామాయణ మేదో ఐతిహాసికమైన వృత్తాంతము కాదు, పరిపూర్ణమైన మానవాదర్శచరిత్రము."

"'కావ్యజగత్తు'న కాళిదాసుని మేఘదూత, కుమారసంభవ, శాకుంతలములు విపులముగా చర్చింపబడినవి.

కవికులగురువు కాళిదాసు విరహియైన యక్షుని దౌత్యకార్యమునకు ప్రథమాషాఢ మాత్మమేఘమునే వరించినాడు. అది జగత్తుపనివారకము గనుక ప్రణయసందేశమును ప్రణయిని కందించుటయే కాదు, దారియందలి నగ నదీ కాననములపై విచిత్రసంచార మొనర్చుచు, ప్రకృతిని పులకింపజేయుచు జానపదవధూ భ్రూవిలాసైక విలసిత ప్రీతి స్నిగ్ధ లోచనముల కుత్సవ మొనరించుచు సమస్త పృథ్విని నిరర్గళ మంగళ వ్యాపారముతో నల్లిబిల్లిగొనుట ఆ దూత కర్తవ్యము. ఇరువు కాళిదాసుమహాకవి జగత్కళ్యాణదృష్టి సూచితమైనది.

"కాళిదాసు అనాహత ప్రేమయొక్క యున్మత్త సౌందర్యమును మప్పేక్షించ లేదు. దానిని తరుణ లావణ్యోజ్జ్వలవర్ణములతో చిత్రించివైచినాడు. కాని ఆయుజ్జ్వలతయందే తన కావ్యమును ముగించి వేయలేదు. ఏ ప్రశాంత విరళ వర్ణ పరిణామమువైపున కాయన కావ్యమును నడిపించుకొనిపోయెనో అచ్చటనే ఆయన కావ్యమునకు పరిసమాప్తి. మహాభారతమునందలి సమస్త వృత్తాంతమును మహాప్రస్థానమున నెట్లు నిశ్శేషమైనదో, కుమారసంభవమునందట్లే సమస్త ప్రేమవేగమును కళ్యాణమందు సమాగమముననే పరిసమాప్తమైనది.

"కుమారసంభవమును శాకుంతలమును పొకేపోట పొల్చకుండుట అసంభవము ....ఉభయ కావ్యములయందును మహాకవి డేసమాగమమును సాధింపయత్నించియుండెనో దానియందు

నిరాకారపదార్థమైనదేమిటి? శీతకాల మేఘమునుండి ... తత్పద్యమనల జగంతమందుమోస్తున్నది ...

వాహికములను అసంపూర్ణములు అనుభవశోష్మ.... దైవాంశసంభూతమై అపూర్వ మొందినది. తరువాత కఠినతపోభావమయ దుష్కర విరహవ్రత ద్వారమున ఏ మిళనము సంపన్నమైనదో దాని సహజ రూపమే వేరు. అది సౌందర్యమునుయొక్క బాహ్యోపకరణములను పరిత్యజించి, విశద నిర్మలమేమును కళ్యాణ శుభ దీప్తియందు కమనీయమై విరాజిల్లినది."

భారత వర్షమునందలి పురాతనకవి ప్రేమనే ప్రేమకు చరమగౌరవస్థానముగ స్వీకరించలేదు, మంగళమునే ప్రేమకు పరమార్థముగ ఘోషించినాడు.

ఒక వైపున గృహధర్మముయొక్క కళ్యాణబంధనము, వేరొక వైపున నిర్లిప్తమైన యాత్మబంధనమోచనము—ఈ రెండును భారత వర్షమునందలి విశేషభావములు.

స్త్రీ పురుష సంబంధము కాముని హరాదాక్షిణ్యమునుండియుద్ధరింపబడితపఃపూతమై నిర్మలమైన యోగాసనముపై ప్రతిష్ఠితమైనది భారతవర్షీయ సంహితలయందు స్త్రీ పురుషుల సంయుత బంధము కఠినమైన యనుశాసనాకారమున నాదిష్టము. కాళిదాసుకావ్యములందదియే సౌందర్యోపకరణములతో నిర్మితమైనది

కాళిదాసకావ్యములపై తన కావ్యజగత్తునందు రవీంద్రుడు డొనర్చిన చర్చ మహాదాదర్శప్రేరితమై కవికులగురుని యెడద లోతులను తట్టిచూచినది. భారతీయ సాహితీ సంప్రదాయతను ప్రతిష్ఠాపించినది. ఇట్లే ఈ గ్రంథమున రవీంద్రుడు బాణభట్టకృత కాదంబరీ కావ్యమును, ధమ్మపదమును ఒక విసూత్న దృక్పథమున చిత్రించి ప్రదర్శించినాడు. కావ్యప్రపంచమునం దుపేక్షితలైన ఊర్మిళాది పాత్రముల నూరడించినాడు.

రవీంద్ర కృతిమణులైన 'సాహిత్యజగత్తు', 'కావ్యజగత్తు' అను గ్రంథములు సాహిత్యారాధకుల కవశ్యపఠనీయము లనుటలో సందేహము లేదు. ఈ రెండు గ్రంథములను తెనుగున కనువదించి ప్రచురించిన విశ్వసాహిత్యమాల వారి కృషి సార్థకము, ప్రశంసార్హము. అనువాదము సరళము, అత్యంత మనోహరము. విషయజ్ఞులను మైతము కావ్యమువలె రసజ్ఞజనమనోజ్ఞముగా నొనర్పజాలిన రవీంద్రకృతికి విశ్వసాహిత్యమాల వారి చక్కని అనువాదము మరింత తాళుణీయకత చేకూర్చినది.

ఆంధ్రసాహిత్య కళాపిపాసువు శ్రీ గ్రంథద్వయమును చదివి మననముచేసికొని, భారత సాహితీధర్మము నవగతముచేసికొని, రవీంద్రుని యుడుగుజాడలలో తత్త్వద్రష్టలై, ఉత్తమ కావ్యస్రష్టలు కాగలరు.

రవీంద్రకృతులు సాహిత్యజగత్తు: రు. వెల 2.50

కావ్య జగత్తు వెల: రూ. 2.25

ప్రతులకు: విశ్వసాహిత్యమాల, రాజమండ్రి

—ప్రయోగ

కృతులు ఏభాషలో ఉన్నా ఉచ్చారణ బాగుండాలి

: x :

సంగీతఅకాడమీ సభలో శ్రీ జయరామయ్యరు సూచన

మద్రాసు, డిసెంబర్ 22 —

కృతులు, కీర్తనలు, గీతాలు ఏ భాషలో ఉన్నా ఉచ్చారణసరిగాను, సుస్పష్టంగాను ఉండాలని మద్రాసు సంగీత అకాడమీ 34 వ సమావేశానికి నేడు అధ్యక్షత వహిస్తూ విద్వాన్ శ్రీ టి. కె. జయరామ అయ్యర్ సూచించారు.

అకాడమీ చరిత్రను సంగ్రహంగా వివరించి, అకాడమీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. అకాడమీపేరుప్రఖ్యాతులు దేశమంతటా వ్యాపించి యున్నారు. ప్రతిసంవత్సరం సంగీతానికి సంబంధించిన ప్రత్యేక అంశాలను గూర్చి చర్చలు జరుగుతున్నాయనీ, ఏవో కొన్ని కూతువిషయాలను తేల్చిపారేస్తున్నారనీ, నిజానికి నేను అమూల్యమయినదనీ శ్రీ అయ్యర్ కొనియాడారు.

శ్రుతి స్వరాలకు చెందిన కష్టమైన సమస్యలను అకాడమీ ఆధ్వర్యాన చర్చిస్తున్నారనీ, ఈ అకాడమీ ప్రచురించే పత్రిక చాలా ఉపకారిగా ఉందనీ, శ్రీ అయ్యర్ తెలియచేశారు. అకాడమీ ప్రకటించిన లక్షణ లక్ష్య గ్రంథాలు కర్నాటక సంగీతంలో ప్రముఖస్థానాన్ని ఆక్రమిస్తున్నాయి అన్నారు. ఇటీవల కొన్నిసంవత్సరాలనుండి హిందూస్థానీ సంగీత సభలు ఏర్పాటుచేయించటం మరొక విశిష్టత అన్నారు. ఒక్కముక్కలో చెప్పాలంటే సంగీతకళలో ఉన్నతప్రమాణాలను, సదాచారాలను మద్రాసు అకాడమీ నిలబెట్టుతున్నదని శ్రీ అయ్యర్ వక్కాణించారు.

సాంప్రదాయం

సాంప్రదాయసిద్ధమైన సంగీతాన్ని అభివృద్ధి చేయడంలో ఆల్‌ఇండియా రేడియో; సంగీత నాటక ఎకాడమీ కూడా సహాయపడుతున్నాయని చెప్పారు.

సంగీతంలో సాంకేతికప్రావీణ్యం బాగా పెరిగిందనీ, ఇది మెచ్చుకోదగిన విషయమని శ్రీ అయ్యర్ చెప్పారు. శాస్త్రపరిజ్ఞానం అందరికీ అందుబాటులో ఉండన్నారు. శాస్త్రవిజ్ఞానం పెరుగుతున్నందుకు సంతసమేకానీ, ప్రాథమికంగా గాయకులకు సాంప్రదాయమే ఆధారభూతమన్నారు. ప్రాచీనకాలంలో పాఠ్యపుస్తకాలను అప్పటి సాంప్రదాయానికి పరిపుష్టిని ఘటనలు ఎన్నో ఉన్నాయని సభికులకు తెలిసినదే నన్నారు. రాగాలలో మనసాంప్రదాయం బాగా విశిష్టమైందన్నారు. రాగ భావ ఆనోత్పాదనకు వివరాలతో ఆలాపన అతిముఖ్య మన్నారు. తోడి సీతారామయ్య, శంకరాభరణం నరసయ్య గంటలతరబడి, రోజుల తరబడి, రాగాలాపన కలవాటు పడ్డారని చెప్పుకుంటాము. ఈ ఆలాపన రాగవర్ధనీ సూత్రంపైన ఆధారపడివుంది. ఇంతసేపు రాగాలాపన చేస్తే, శ్రోతలు సహించలేరనేవాదాన్ని శ్రీ అయ్యర్ అంగీకరించనని చెప్పారు.

గానానికి ముందుగా గాయకుడు తన్మయత్వం పొందాలని శ్రీ అయ్యర్ ఉద్ఘాటించారు. గొప్ప గొప్ప గానాన్ని గురుస్తుకు తెచ్చుకోవాలనీ, గుర్తుకుతెచ్చుకోడంలో తొలిసారిగాకలిగినఆనందం కలగుటరి సంభవమేననీ శ్రీ అయ్యర్ తెలియచేశారు. ఎప్పుడో ఒకప్పుడు యిది మన అందరకు అనుభవమే నన్నారు. గోవిందస్వామి పిళ్ళె ఆలపించిన శంకరాభరణరాగాన్ని ఇప్పుడు సా చెవులతో విన్నాన నన్నారు.

కొత్త కోణాలు

కొందరు మహాపురుషులను గురించి వినగానే ఒక అపరిమితమైన ఆకాశగంగ మన హృదయాలలో ప్రవహిస్తుంది. ఇట్టివ్యక్తుల కోవలో ఇటా కొద్దిమంది మాత్రమే వుంటారు. వీరి జీవితాలూ, వీరి భావాలూ, ఆశ్రిపాయాలు ఏకరువుపెట్టినప్పుడు మనకు వారియెడల ఎంత అనురాగం ఏర్పడ కలుగుతుందో అంత అభిమానం కూడా కలుగుతుంది. వివాహాన్ని యెత్తులు ప్రచండ తేజస్సునుచూచి, వారి కమనీయమైన వ్యక్తిత్వాన్ని ఈ మహోన్నతమైన మాహాత్మ్యానికి మన చూపులు చెదిరిపోయి మనం కండ్లు మూసుకుంటాము...

అనేక వన, పుష్ప మాలికాదులతో మనోహరంగానుండే ఒక ఆగాధమయిన లోయ అత్యంత ఆకర్షణీయ మైనది కైనప్పటికీ, ఆ లోయలోకి తొంగిచూడవానికి మన గుండెలు దడదడలాడినట్లు— ఇట్టి మహాపురుషుల సాన్నిధ్యంలోకి వెళ్ళవలెనన్నా, మన గుండెలు దడదడ లాడుతాయి. అమలిన మైన ఆకాశగంగలో దిగి స్నానమాచరించి, తద్వారా నిర్మల నీరాన్ని మన కలుషిత దేహంతో మలినం కావించడానికి మనం వెనుకాడినట్లుగా ఇట్టి పుంభావ్య దేవతామూర్తుల అభిప్రాయ ప్రవాహానికి ఎదురు కట్ట వేయ నాలోకిగాడా మనకు ధైర్యం చాలదు. ఇట్టి మహా...

తమ మహాయశస్సు తాము బాగా ... వారు కానుపువలన, ఇహలోకాల లోకి ఏడంగాఉండే తమ జీవితాలనే ప్రాశాంతర్య ప్రశాంత పీఠములుగా ఏనాస్త్రకుని, ఏకాంత సాధన సాగిస్తారు. వ్యాఖ్యానకలవార్తమై, తీక్ష్ణములనే మనం వెదుకుతూ పోయినప్పటికి ఇట్టి మహాపురుషుల మహాత్మ్యావేశమును గుర్తెరుగుటకు మనమే వారిని వెదుకుతూ వెళ్ళాలి. వారు వారి అనుగ్రహాలేశము పొందితే అర్పిస్తే, శాలురము మనమని భావిస్తే, ఆ విజ్ఞాన మహోనదధిలోని ఒక బిందువును మనపై చిలకరించవచ్చు. లేదా, ఉదాసీనులై ఉండవచ్చు.

ఇట్టి మహోదయులలో శ్రీ తిక్కిరాజా ఉద్యాన కాంత విద్యాశేఖరు లొకరు.

ఉభయకాంతవిద్యాశేఖరులు పుంభావసాహిత్య తర్క, వ్యాకరణ, వేదాంతాది శాస్త్రములందు సాహిత్యాలంకారాములందేమి, ఆయన నిధి విద్యా మున్నది ఆయన పరిచారిక. పనుమ్మరీక లో ఆయనరుచెప్పి, మరొకరిని చెప్పనతి. నిర్మల శీలస్వచ్ఛతకు ఆయన మారుపేరు వాళకైలి ఆయన శైలి గిటురాయి. ఉభయకాంత నిర్మల రులు తర్కశాస్త్రముము అధ్యాపకులనాడే శాస్త్రమునకు, పేరుపడిన నవ్యశిష్యులకు వెలసేనని, అప్పటి ఉద్దండులైన పండితులు పండిత విజ్ఞాన సంపత్తిని చూచి, అఖర్వ పాండిత్య తమరు వాకు చెప్పవలసినవారు కాని, తమకు మేము చెప్పవలసినవారము కామని, విద్యాశేఖరులు 'విద్యాశేఖర' బిరుదాన్ని ప్రసాదించి, గౌరవించారని చెబుతారు.

విద్యాశేఖరులు పుట్టినకతే నాటానాటేను. మర్మాలూ, మాయలూ, పట్టెడు కూటికై పనిటక్కులూ, ఎరుగని నిరపేక్షులలో అభిమానించారు విద్యాశేఖరులు. అందువేతనే వారితో అతి నిరాడంబరత, నిర్మలత్వమూ, నిజతనూ ఉత్పన్నమయి.

విద్యాశేఖరుల జీవితము సాహితీపరిమళమై జరిగిన ఒక మహోతపము. ఆయన అన్వేషణా తపఃఫలితంగా నిర్ణయించిన ప్రమాణములు అత్యున్నతములు. శ్రీ యోత్తుంగ శృంగాగములవంటి ప్రమాణములను సాధించుట, వాల్మీకి కాళిదాసాదులవంటి పుణ్యపురుషులకు కాని, సామాన్యులకు సాధ్యపడదు. లోకం మెరమెచ్చులకు కానీ, పదవులు ఏమమకుంటాలో ఆసే జింగకోకానీ, స్వల్పమూ, తాత్కాలికమూ అయిన కీర్తి మోహమువల్ల కానీ, శ్రీ విద్యాశేఖరులు తమ ప్రమాణములను కదలి రాజీపడిన శాలకులు కారు. ఆయన శీలమంత విశుద్ధమైనది. ఆయన ఆత్మాభిమానమంత దృఢతమైనది. నలుగురు రాజాల నాలుగు మాటలు సంపాదించి అవి ఏరుకుని, నాలు గెకరాల మాగాణి కొని గర్వపోవని దాపుకొనవచ్చుకదా అన్న ఆశలేకానీ, ఆజ్ఞ ప్రజల అభిమాభిరుచులకు అనుగుణంగా అప్పటికప్పుడు టొంగరములు పోసినట్లు, వాలుగు పద్యాలు అనువుగా చెప్పి, పండిత కీర్తిని చౌకగా బాపుకుందామనే పేరాశలేకానీ, శ్రీ విద్యాశేఖరులు సాహిత్య సర్వాసములలో గడపినవిలేనే పాను గిరిలో చేసిన అల్పుడు కాదు. సాహిత్య పరస్వరిని బజారుకెక్కించి, గంగిరెద్దు మేళాన్ని ప్రోగుమ్ము ఆయన గడప లెక్కలేదు. వీధుల తిరుగలేదు. సన్మానాలకూ, సంభావనలకూ ఉరుకుల తీయలేదు.

శ్రీ విద్యాశేఖరులు ఉత్కృష్టాత్మదీక్షనారి మాన పూరితులు కాన, గుంటూరు మండలములో ఏ మారుమూలనో పడివున్న తమ కుగ్రామము లోనే సాహితీ తపమును సాగించినారు. అప్పటి అడవి పూవులవలే వారు రాలిపోయినారు.

శ్రీ విద్యాశేఖరుల ప్రమాణములలో వివాదాస్పదములైన ప్రమాణములు కొన్ని ఉండవచ్చు. వారి అభిప్రాయములలో మనకు రుచించనివి అభిప్రాయములుకూడా కొన్ని ఉండవచ్చు. కాని, విద్యాశేఖరుల ధిషణ సర్వజన వందనీయ మగును.

విద్యాశేఖరులు అనేక గ్రంథములు రచించినారు. సంకలనములు చేసినారు. ఆ గ్రంథములను సేకరించి, ప్రచురించి, వారి అభిప్రాయములను ప్రజలకు తెలియజేయుటకై కృషి జరుగవలసి యున్నది.

—మధు

ఆశావంతాలు

వాడికేం తెలుసు!

"ఆ వాడికేం తెలుసు? ... అంతా దొబుసరి... సరిగ్గా ఒనమాలుకూడా రావు ... పైకి ఆటపోజులు పెడతాడు."

— ఇదీ ధోరణి ఈరోజుల్లో ఇతరులను గురించి ఏదైనా చెప్పవలసి వస్తే! అంతేనేగాని "వాడికివున్న తెలివితేటలు పొడికున్నాయి ... మన కున్నవి మన కున్నాయి" అని పూరుకునేవా డొక్కడు కనిపించడు.

తతా మాట్లాడేవాడు — తనకేం తెలుసో, అంతకన్నా ఎరుగిందడు ...తనది పూర్ణ ప్రతిభ... ఎదటివాడిది అసంపూర్ణ ప్రతిభ...

ప్రతివాడూ — ఏప్పుత్రిలోనైనా కానీవ్వండి తను అందరి తలల మీదనుంచీ నడిచి పోవడానికే పుట్టానని విశ్వసిస్తూ వుంటాడు. ప్రతివాడూ అందరూ వచ్చి తనకు—అంటే ఆతనిని తెలివితేటలకు సాష్టాంగ పడాలనేమానస్తూ వుంటాడు.

ఒక్కమాటలో చెప్పాలంటే — ఎతివ్యక్తీ తను సర్వహిమ్మాస్ప పదవిలో సార్వభౌముడు, తక్కినవారంతా చిల్లచిల్లర సామంతరాజులు. ఇంకా తేటతెల్లంగా చెప్పాలంటే — పదకరకం — పన్నురకం, పుచ్చురకం ...

దాంట్లో ఏంవుంది — పట్టి చెత్త

ఎవరన్నా ఒకరు పుస్తకం వ్రాశారని తెలుస్తుందనుకోండి వెంటనే "వాడి మొఖం! పట్టి చెత్త .. చిత్తు కాగితాలక్రింద అమ్ముకోవలసిందే మెచ్చుకోక మంచి వాక్యం లేదుగదా ... సిరాదండగరకం ..." అంటూ వ్యాఖ్యానిస్తాడు.

లేదా కొంచెం ఉత్తమ మధ్యమంగా పోవాలనుకొన్నప్పుడు ... "ఆనవల స్వంతమా? అంత బుర్రెక్కడిది వాడికి! రుబ్బు పత్రంకన్న కనా కష్టం .. ఎక్కడో కాపీ కొట్టాడు ... ఒరిజినల్ నేనెప్పుడో ఇంగ్లీషులోచదివా .. అదైనా ఒరిగ్గా కాపీకొట్టాడా! చెప్పు ట్రాన్స్‌లేషన్' అంటూ నిందిస్తాడు.

మున్నవు గోడకు — పిడకలు

పత్రికల్లో వరసొగ్గా నాలుగు వ్యాసాలు ఒకడిపి ఏడితేచాలు ... "అబ్బబ్బ! వాడిలేక చస్తున్నాం.. వారంవారం ఎప్పుడు గోడకు పిడకలు కొడుతు న్నట్టు కొడుతున్నాడు ... లేకపోతే ఏపిడిక్కావాలి సోది అంతా! ... ఆపేయించేవని ఒక ఆంక్షై కార్డులు వ్రాయబడ్డానని బుర్రున్నా ..." అంటూ పోనిస్తాడు ధోరణి.

అదే ఏ ఆడపిల్లో వ్రాయడం మొదలుపెడితే "ఆడవాళ్ళల్లో ఇంత తెలివితేట లెక్కడుంటాయి. బహుశః ప్రాణనాథుడు వ్రాసి ఇస్తున్నాడల్లేవుంది. ఆడపేరైతే అదరణగా! అందుకని ఇలా దంచుతున్నాడు ... ఆ పేరసాక్షి కసలు సంతకం చెయ్యడము వచ్చో రాదో ...' అని దూరదృష్టితో చూచి నట్టుగా చెప్పేస్తాడు.

ఎవరి గ్రంథానికైనా బహుమతి వస్తుందనుకోండి. పోనీ ఒక్కడైనా గుర్తించబడ్డాడు' అని సంతోషించేవాళ్ళు తక్కువ.

పుస్తకం శ్రీ పూర్ణయాత్ర

"ఆ! అది రావాలనే వచ్చింది. అసలు వాళ్ళు ఇవ్వాలని ఇచ్చారేమిటి! అనుకోకుండా తలలోపేలు పడ్డట్లు — పైనవాళ్లకు బోలెడు సిఫార్సులు వచ్చాయి ... తల బరుక్కోలేక — ఆ బహుమతి ఇలా పారేశారు ... లేకపోతే ఆ పుస్తకంలో ఏం వుంది!"

పుస్తకం వ్రాయడం వల్లే యాత్ర బయలు దేరడం .. ఇదీ ఈరోజుల్లో టెక్నిక్. అది తెలిసిన వాడికి బహుమతు లేంటక్కుండ! కవితా లోకానికి పట్టాభిషేకమే చేయించుకోవచ్చు.

ఇక మానేస్తావా వ్రాయడం?

ఆ కమిటీ వారితే, ఈ టోపీ ఇంకోరి నెత్తికి పోతుంది. పాండిత్యానికి బహుమతికి పోతిక యోజనాల దూరం. ఇవన్నీ ఇన్‌స్పిరేషన్ కానుపులు కావు ... ఇన్‌ఫర్‌మేషన్ కాన్పులు!" అంటూ లెక్చరు కొడతాడింకో పెద్దమనిషి.

"అసలిందులో ఇంకో రహస్యం వుంది — బహుమతి ఇవ్వడమంటే ఏమిటో తెలుసునా! నీ ప్రతిభ పరిపూర్ణమైన దశకు వచ్చింది. జీవితంలో వ్రాయవలసిన ఉత్తమోత్తమమైన గ్రంథం వ్రాసేశావు... కనుక ఇక గ్రంథాలు వ్రాయడానికి ప్రయత్నించకు." అని చెప్పడం అన్నాడొక విమర్శకుడు.

"ఈయన చెప్పిందీ నిజమే ... ఒక్కొక్కరికొక్కొక్క ఆయుధం కంటె ఎక్కువ ఉంటుందా యుద్ధాలలో? ఒక చక్రవర్తికి మూడు సింహాసనాలుంటాయా? ఉంటేమాత్రం ఎలా కూర్చుంటాడు? ... ఇంద్రుడి చేతిలో వజ్రాయుధంలాగా ఈనాటి రచయిత చేతిలో ఒక్క బహుమతి గ్రంథం వుండాలి" అంటూ ఓంకో సారస్వతాభిమాని

ఈర్ష్యతోడి వ్రాసుకోపడం

— ఇలా ఎదుటివారిని విమర్శించడం ఒక ప్రత్యేక ప్రవృత్తి అయిపోయింది చాలామందికి. అన్నం లేక కడుపు మాడుతున్న వాడుకూడా, 'పరనింద' అనే డైనమో ఒకటి తయారుచేసి వుంచుకొని తనలోనుంచి ఈర్ష్యను తోడిపోసుకొంటూనే వుంటాడు. ఎంత తోడినా ఆ బావి లెండదేం పాపమో! ... కలం తిరగేసి వ్రాసేవాడు కూడా కవిత్వ సామ్రాజ్యానికి తానొక్కడే అర్హత గల సమ్రాట్నని అన్నంతీవ్వా లేకుండా తిరిగి చెప్పుకొంటూ వుంటాడు!

"ఆ! వాడికేంతెలుసు వాడిముఖం. వోనమాలు కూడా రావు సరిగ్గా" అనే వాక్యాలు "పల్లవి, అనుపల్లవి చేసి పాడుకొంటూ, చరణాలు దొరక్క తటపటాయిస్తున్న జనాభా ఎక్కువైంది రోజుల్లో" అన్నారు మొన్న మల్లినాథులు.

కుంతీగర్వం

మొన్న ఒకాయన ఎవరో వ్రాసిన పుస్తకాలు అయిదారు వచ్చాయని చెపుతూ "ఇదంతా చాలా గమ్మత్తు ... మొన్నటిదాకా ఆయన కలం పట్టడమే చూడలేదు. ఇంతలోనే ఇన్ని గ్రంథాలు వెలువడ్డాయి ... వీటిని చూస్తే కుంతీ గర్వం జ్ఞాపకం వస్తుందిసుమా' అన్నాడు.

"ఏమో, ఆయనలో అనుకోకుండా అలా కవితా ప్రవాహం ఉరికి ఉరికింది గావాలి, దాని ఫలితంగా అలా వ్రాశాడు కావాలి... అని అతని అభ్యంతరం" అని అనుకోనేవా రొక్కరూ కనిపించరికాలంలో . అంతా వాఖ్యానమే ... అంతావిమర్శే!

కాళిదాసు కాపీకొట్టాడు

ఈమధ్య కొత్తగా బయలుదేరిన ఒక విమర్శక చక్రవర్తి అన్నాడు "ఆకాలంలో మనం లేం గాబట్టి వివరాలు తెలియలేదుగాని కాళిదాసు కూడా ఎవరి గ్రంథాలో కాపీకొట్టి వుంటాడు. లేదా ఎవరో వ్రాసినవి ఎత్తుకొచ్చి కొంచెం మార్చి వ్రాసి వుంటాడు' అని. కాళిదాసుక్కూడా 'కాపీ కొట్టడం' ఖర్మం అతికించటే తన అధికృత నిలుపుదలనుకొన్నా డాయన.

అసలు ఏదో వ్రాయాలని యాతన ఎడేవాళ్ళ లేకపోలేదు. వాళ్ల తంటాలు వాళ్ళ పడతారని పూరుకొనే వారు కాదు.

ఒకాయన చెప్పాడు మొన్న ... "ఫలానా రచయిత సంగతి విన్నారా! అతడికి మెదడు బొత్తిగా లేదు. అనలది లేదాయి. దాంట్లో అసలు 'సెల్సు' తక్కువ. ఉన్నవి కూడా చాలా సన్నం. అతనికి వ్రాయాలని సరదా. అందుకని యమ యాతన పడతాడు.

శీర్షాసనం వేస్తాడు

'వ్రాయాలనుకొన్నప్పుడు ఏంచేస్తాడో తెలుసా! శీర్షాసనం వేస్తాడు. అలా గంటో, రెండు గంటలో వుంచే కొంచెం నెత్తురు మెదడులోకి వస్తుంది. ఏదో ఒక ముక్క తడుతుంది. పెళ్ళాం పుస్తకం, కలం తీసుకొని సిద్ధంగా వుంటుంది.

"ఆయన చెప్పడం, ఆమె వ్రాయడం — అలా రోజుకో రెండుమూడు పేరాలు వ్రాస్తాడు. ఒక్కొక్కసారి భర్తపడే బాధ చూడలేక, ఆవిడే తనకు తోచింది కొంత వ్రాస్తుంది.

పాపం ఆదీ తాను చెప్పిందే ననుకొని చదువుకొని సంతోష పడతాడు"

— ఇలా వుంటాయి లోటి రచయితల్ని గురించి చేసే విమర్శకులు . మనకెందుకు అనుకొనేవాడు ఎందుకైనా దొరుకుతా డేమోనని ఒక్కడు.

—రాపూరు



ఆయన శీర్షాసనం వేస్తే ఆవిడ శిరా విదిలించి రాస్తుంది.



"అమరేంద్ర"

వీరు రచించిన "త్యాగం"

గేయం

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సంక్రాంతి సంచికలో

పడనుంది.

కాంగోలో పెత్తనానికి దొడ్డిదారిని యత్నం

బెల్జియం జరుపుతున్నట్లు కామన్సుసభలో విమర్శలు

లండన్, డిసెంబర్ 21—

కాంగోలో తమ పెత్తనాన్ని మళ్ళీ చెలాయించగలగడానికి బెల్జియన్‌లు దొడ్డిదారిని ప్రయత్నాలు జరుపుతున్నారనీ, ఇందుకు తమపలుకుబడిని ఉపయోగించుకున్నారనీ, కుతంత్రాలు పన్నుతున్నారని ఇవాళ కామన్స్‌సభలో ఆరోపణలు జరిగినవి.

కాంగోలో మిత్రరాజ్యసమితి నిర్వహిస్తున్న పాత్రను గురించిన చర్చను ప్రారంభిస్తూ శ్రీ జాన్‌స్టన్ హౌస్ ఈవిధంగా ఆరోపించారు. కర్నల్ మొబుటూకు అంగరక్షకుడుగా ఇప్పుడు పనిచేస్తున్న వ్యక్తి పూర్వపు బెల్జియన్ వారంట్ ఆఫీసర్ అని ఆయన ఈ సందర్భాన తెలియజేశారు.

కాంగో స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవడానికి పూర్వం ఆదేశాభివృద్ధిని బెల్జియన్‌లు అతిదారుణంగా అలక్ష్యంచేశారని కూడా శ్రీ స్టోన్ హౌస్ ఆరోపించారు. ఆదేశం స్వాతంత్ర్యాన్ని పొందడానికి త్వ సన్నాహాలే జరగలేదని ఆయన అన్నారు.

రాజ్యాంగ సమ్మతమూ, చట్ట సమ్మతమూ అయిన అధికార వ్యవస్థను పనిచేయనివ్వకుండా కర్నల్ మొబుటూ అడ్డుపడుతున్నాడనీ, రాజ్యాంగ సమ్మతమైన అధికార మేమీ తనకు లేకుండానే అయిన ఈవిధంగా వ్యవహరిస్తున్నాడనీ, ఇందుకు దోపిడీమూకను సైన్యంగా ఉపయోగిస్తున్నాడనీ, ఈ పనికి బెల్జియన్ తోడ్పాటు లభిస్తున్నదని శ్రీ స్టోన్ హౌస్ అన్నారు.

చర్చకు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ జోసఫ్ గాడ్బర్ సమాధానమిస్తూ, కాంగోలో పనిచేయడానికి బెల్జియన్ సివిలియన్‌లను కాంగోలిస్ అధికారులు నియమించుకొనకుండా ఆపడం మిత్రరాజ్య సమితి చేయవలసిన పని అని బ్రిటిష్ ప్రభుత్వం ఎప్పుడూ భావించలేదని అన్నారు.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 22:—

ఉప్పుడుబియ్యం కొత్తవి	52.00	నుండి	54.00
సీతబియ్యం	63.00	నుండి	73.00
జొన్నలు కొత్తవి	47.00	నుండి	59.00
జొన్నలు పాతవి	57.00	నుండి	59.00
ముతకబియ్యం	44.50	నుండి	45.50
నెం 19	49.00	,,	53.00
నెం 24	66.00	,,	67.00
కుసుమ	59.00	,,	59.50
ఆముదాలు	58.00	,,	59.00
[illegible]	60.00	,,	61.00
యు. పి. [illegible]	62.50	,,	65.00
గ.త్తల్	(వ్యాపారం లేదు)		
గోధుమ తెలుపు	46.00	,,	48.00
గో. ఎర్ర	62.00	,,	68.00
[illegible]	72.00	,,	75.00
[illegible]	44.00	నుండి	47.00
[illegible]	28.00	నుండి	34.75
[illegible]	32.00	నుండి	35.00
[illegible]	44.00	నుండి	48.00
[illegible]	60.00	నుండి	62.50
[illegible]	64.00	నుండి	71.00
[illegible]	53.00	నుండి	58.00
[illegible]	46.00	నుండి	49.00
[illegible]	62.00	నుండి	62.50
[illegible]	42.00	నుండి	48.50
[illegible]	56.00	నుండి	57.00
[illegible]	36.00	నుండి	45.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 22:—

బంగారం	
ఓపెనింగ్	133.75
వెండి	
ఓపెనింగ్	228.00

హైదరాబాద్ షేర్ల మార్కెట్

హైదరాబాద్, డిసెంబర్ 22:—

[illegible] ఓపెనింగు	19.23
క్లోజింగ్	19.25
[illegible] ఓపెనింగ్	19.20
[illegible] క్లోజింగ్	19.25
[illegible]	
[illegible]	70.00
[illegible]	15.00
[illegible]	75.00
[illegible]	80.00
[illegible]	77.00
[illegible]	19.50
[illegible]	23.25
[illegible]	60.00
[illegible]	41.00
,, [illegible]	42.00

హైదరాబాద్ స్టాక్ ఎక్స్‌ఛేంజి

హైదరాబాద్, డిసెంబర్ 22:—

[illegible]	70.00
[illegible]	90.00
[illegible]	90.00
[illegible]	43.00
నిజాం షుగర్	66.00
సింగరేణి కాలరీస్	10.87
సిర్పూర్ పేపర్	17.75
సిర్‌సిల్క్	8.77
ఆల్విన్ మెటల్స్	11.50
హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్	42.00
హైదరాబాద్ కెమికల్ అండ్ [illegible]	17.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్	16.50
హైదరాబాదు ఎస్‌బెస్టాస్ అండ్ సిమెంట్	4.00
[illegible] అండ్ సింథెటిక్	3.62
[illegible]	29.00
తుంగభద్రా ఇండస్ట్రీస్	9.75
[illegible] 6%	224.00
[illegible] 5%	230.00
సిర్పూర్ పేపరు 6%	92.00
[illegible] 7%	102.00
సిర్‌సిల్క్ 6%	92.00

తాజా వార్తలు

1961 బడ్జెట్‌కు సుప్రీమ్ సోవియెట్ ఆమోదం

మాస్కో, డిసెంబర్ 22:—

1961 సంవత్సరపు బడ్జెట్టుకు రష్య సుప్రీమ్ సోవియెట్ (పార్లమెంటు) ఏకగ్రీవంగా ఆమోదించింది. బడ్జెట్టుతోపాటు 1961 సంవత్సరపు జాతీయాభివృద్ధి ప్రణాళికనుకూడా ఆమోదించారు.

1961 లో 77, 589, 829, 000 రూబుల్స్‌ఖర్చుకాగలదని 78, 993, 741, 000 రూబుల్స్ ఆదాయం రాగలదని అంచనా వేశారు. యీసారి బడ్జెట్టును కొత్త రూబుల్స్‌లో సోవియెట్ ఆర్థిక మంత్రి ప్రతిపాదించాడు. యీ కొత్త రూబుల్ పాత రూబుల్ కంటే పది రెట్లు విలువగలది.

క్యూబాలో చైనా సైనికులు?

న్యూయార్కు, డిసెంబర్ 22:—

క్యూబాలోని వోరియంటల్ రాష్ట్రం ఉత్తర సరిహద్దు దగ్గర వందమంది కమ్యూనిస్టు చైనా సైనికులను రహస్యంగా దించినట్లు ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి. క్యూబా సైనికులకు శిక్షణ యివ్వడానికి వీరు వచ్చి వుండవచ్చని భావిస్తున్నారు.

మోటారులాంచి ప్రమాదంలో 50 మంది ఇరాక్ పౌరుల మృతి

టెహరాన్, డిసెంబర్ 22:—

ఇరాన్ నుండి కువాయట్‌కు ప్రయాణం చేస్తున్న ఒక మోటారు లాంచికి గతరాత్రి నిప్పంటుకొని 50 మంది మరణించారు. మరణించిన వారందరు ఇరాన్ దేశానికి చెందినవారే. యీ ప్రమాదం నుండి బయటపడిన ముగ్గురిని ఒక జపాన్ నౌక రక్షించింది.

ఇద్దరు సాయుధుల అరెస్టు

ఫరూకాబాద్, డిసెంబరు 22:—

కేరళ గవర్నరు డాక్టర్ బి. రామకృష్ణరావు ఫతేఘర్‌కువెళ్ళే దారిలో అనుమానాస్పద పరిస్థితులలో సాయుధులై తచ్చాడుతున్న యిద్దరు వ్యక్తులను పోలీసులు నేడిక్కడ అరెస్టు చేశారు. పిస్టల్‌తో ఒక వ్యక్తి పోలీసు దుస్తులు ధరించి వున్నాడు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, డిసెంబరు 22:—

నేటి ఓపెనింగ్	32.25
నేటి క్లోజింగ్	32.27

తృతీయ ప్రణాళికలో చిన్న రేవుల అభివృద్ధి

తాత్కాలికంగా రు 10 కోట్లు కేటాయింపు

ఢిల్లీ, డిసెంబరు 21:—

ట్యూటికొరిన్, మంగళూరు రేవులను పర్వకాలాలూ పనికివచ్చేవిధంగా అభివృద్ధిచేయటం అవసరమని ప్రభుత్వం విశ్వసిస్తున్నదని రవాణా కమ్యూనికేషన్ల స్టేట్‌మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు లోక్‌సభలో చెప్పారు. అందుచేతనే వాటికి ప్రాధాన్యమిచ్చి తృతీయప్రణాళికలో చేర్చే విషయం ప్లానింగ్ కమిషన్‌కు సిఫారసు చేయబడినదని కూడ ఆయన చెప్పారు.

రు. 25 కోట్ల ఖర్చుతో చిన్న చిన్న రేవుల అభివృద్ధిని తృతీయప్రణాళికలో చేర్చేనిమిత్తం తనశాఖ అంచనాలు తయారుచేసి ఒక పథకం సమర్పించినదని, ప్లానింగ్ కమిషన్ వీటికి తాత్కాలికంగా రు. 10 కోట్లు కేటాయించినదని కూడ ఆయన చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. బి. విఠలరావు ప్రారంభించిన ఈ చర్చలో దాదాపు డజను మంది సభ్యులు పాల్గొన్నారు. చర్చలో పాల్గొన్న వారు తమ తమ ప్రాంతాలలోని చిన్న రేవుల అభివృద్ధికి శ్రద్ధతీసికోవాలని కోరారు.

నేపాల్ మంత్రివర్గం బర్తరఫ్‌పై ఇండియా విలేఖరి వ్యాఖ్య

ఖాట్మండూ, డిసెంబర్ 21:—

20 నేపాలీలు నేడు ఒక భారతీయ విలేఖరి గృహానికి వెళ్ళి, నేపాల్ మంత్రివర్గం బర్తరఫ్‌పై ఆతడు వ్రాసిన ఒక వ్యాసంపట్ల తమ ఆక్షేపణను తెలియజేశారు.

రుమేనియాకు ఇనుప ఖనిజం ఎగుమతి

ఇరుదేశాలచే ఒప్పందంపై సంతకాలు

ఢిల్లీ, డిసెంబర్ 22:—

రుమేనియా నుంచి కిరోసిన్, డీసెల్ ఆయిల్, ఫర్నేస్ ఆయిల్ మొదలైన పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసికొని, వాటికి బదులుగా ఇనుపఖనిజం ఆ దేశానికి ఎగుమతి చేయటానికిసంబంధించిన ఒక ఒడంబడికపై నేడిక్కడ సంతకాలు జరిగాయి.

ఒడంబడికపై కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, రుమేనియా వాణిజ్య మంత్రి దాను తెన్యూవ్య సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం భారతదేశం 1962కొ రెండులక్షల టన్నుల ఇనుప ఖనిజం ఎగుమతి చేయాలి. 1966 నాటికి ఈ మొత్తం ఆరు లక్షల టన్నుల చొప్పున ఎగుమతి చేయగలగాలి. భారతదేశం తనరేవు సౌకర్యాలను అభివృద్ధి చేసుకోగలిగితే 1966 నుంచి ఏటా 10 లక్షల టన్నుల ఖనిజం ఎగుమతికి కూడ ఈ ఒప్పందం అవకాశ మిస్తున్నది.

జపాన్‌తో వ్యాపారం మాదిరిగానే ఖనిజం ధర ప్రతిసంవత్సరం నిర్ణయించబడుతుంటుంది.

అనేక దేశాలకు ఇనుప ఖనిజం ఎగుమతి చేయటంకోసం మంగుళూరు రేవును, మంగుళూరు — హాస్పెట్ మార్గాన్ని అభివృద్ధిచేయటం గురించి భారతదేశం ఆలోచిస్తున్నది.

మంగుళూరు రేవు అభివృద్ధికి కావలసిన పరికరాలను రుమేనియా సప్లయిచేసే స్థితిలో లేనందున జపాన్ మొదలైన దేశాల సహకారం గురించి భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

1970 నాటికి భారతదేశంనుంచి 25లక్షల ఇనుప ఖనిజం కొనటానికి సిద్ధంగా ఉన్నట్లు రుమేనియా సూచించినదని తెలుస్తున్నది.

చెకోస్లవేకియాకు భారతదేశం 1961 లో ఎగుమతి చేయవలసిన ఇనుప ఖనిజం ధరనిర్ణయం ఒప్పందం నేడు సంతకాలు జరిగినవి. 1961 ధర విషయంలో భారతదేశం జపాన్‌తో ఇంకా సంప్రతింపులు జరపవలసి ఉండటంచేత ఈ ఒప్పందంలోని ధర రహస్యంగా ఉంచబడింది.

చెకోస్లవేకియాకు దీర్ఘకాలం ఇనుప ఖనిజం ఎగుమతి చేయటానికి సంబంధించిన సంప్రదింపులు కొనసాగనున్నవి.

ధర నిర్ణయం విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభనను పరిష్కరించుకొనటం కోసం జపాన్‌నుంచి ఒక బృందం నేడిక్కడకు రానున్నది. జపాన్ టన్నుకు 8 షిల్లింగులు ఇస్తాననగా భారతదేశం 10 షిల్లింగులు అడుగుతున్నది.

తృతీయ ప్రణాళికలో నాలుగు గ్రామీణ విశ్వవిద్యాలయాలు

నెలకొల్పడానికి భారత ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 22:—

తృతీయ ప్రణాళికాకాలంలో నాలుగు గ్రామీణ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఈ నాలుగింటిలో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసే అవకాశం ఉందని తెలుస్తున్నది.

ఈ నాలుగు గ్రామీణ విశ్వవిద్యాలయాల నిమిత్తం ప్లానింగ్ కమిషన్ నాలుగు కోట్ల రూపాయలను కేటాయించింది. పంజాబ్, రాజస్థాన్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో యీ నాలుగు విశ్వవిద్యాలయాలు నెలకొల్ప అవకాశం వుంది.

ఆంధ్రలో హైదరాబాద్ వద్ద ఉన్న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలను గ్రామీణ విశ్వవిద్యాలయంగా మార్చివేసే అవకాశం వుంది.

ఉత్తరప్రదేశ్‌లో రుద్రపూర్‌వద్ద ఒక గ్రామీణ విశ్వవిద్యాలయం ఉన్నది. దేశంలో ఉన్న గ్రామీణ విశ్వవిద్యాలయం ఇదొక్కటే.

అమెరికాలో ఉన్న 'లాండు గ్రాంటు కాలేజీల' పద్ధతులలో ఈ గ్రామీణ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తారు. ఈ కాలేజీలవల్లనే అమెరికా వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి.

ఉపాధ్యాయులకు జాతీయ అవార్డులు

రాష్ట్రపతిచే ప్రదానం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 22:—

అసాధారణ ప్రతిభావంతులయిన ప్రాథమిక, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు 71 మందికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడిక్కడ విజ్ఞాన భవనంలో జరిగిన ప్రత్యేక సభలో జాతీయ అవార్డులను బహూకరించారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, జాతీయ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రాముఖ్యాన్ని గురించి రాష్ట్రపతి ప్రసాద్ ఉద్ఘాటించారు. ఉపాధ్యాయులకొరకై ఏర్పాటు చేసిన యీ జాతీయ అవార్డులు పలువురి దృష్టిని ఆకర్షించడం తమకు చాలా సంతోషంగా వున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యీ మాదిరి అవార్డులను ఏర్పాటు చేసి, మరింత ఎక్కువమంది ఉపాధ్యాయులకు బహుమతులనిచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి, పార్లమెంటు సభ్యులు, పలువురు విద్యావేత్తలు యీ బహుమతి ప్రదాన సభకు హాజరయారు.

భద్రాద్రికి ఆంధ్రప్రభ ఎడిటర్ ఆగమనం

సన్మానోత్సవం సందర్భంగా

భద్రాచలం, డిసెంబరు 22:—

ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యకు నేడిక్కడ జరుగనున్న సన్మానాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు గుంపులు గుంపులుగా విచ్చేస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ మంత్రి శ్రీ కె. చంద్రమౌళి సతీసమేతంగా నిన్న యిక్కడకు చేరారు. దేవాదాయ కమీషనర్ శ్రీ సైదిలక్ష్మయ్య, కలెక్టర్ శ్రీ జయసింహ, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమీషనర్ శ్రీ రామకృష్ణప్ప, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ మాధవరావు, కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ సత్యనారాయణ చౌదరి, శాసన సభ్యురాలు శ్రీమతి వాణీరమణారావు, శ్రీయుతులు శ్రీరాములునాయుడు, కొండలరావు, వెంకటేశ్వరరావు, తదితరులు మంత్రిగారికి స్వాగతం చెప్పారు.

శ్రీ నీలంరాజా వెంకటశేషయ్య, శ్రీ శివశంకర స్వామి, శ్రీ కాటూరి వెంకటేశ్వరరావులతో కలిసి నేటి ఉదయం 11—30 గంటలకు యిక్కడకు చేరారు. మంత్రి శ్రీ చంద్రమౌళి ప్రభృతులు శ్రీ శేషయ్యకు స్వాగతం చెప్పారు.

నేటి సన్మానసభకు మద్రాసు దేవాదాయ, హోంశాఖల మంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత వహిస్తారు, ఆయన సతీసమేతంగా నేడిక్కడకు చేరారు. సన్నాయి మంగళ వాద్యాలు మ్రోగుతూ వుండగా మంత్రి శ్రీ చంద్రమౌళి ఆయనను పుష్పమాలాలంకృతులను చేశారు. అనంతరం ఆయనను దేవాలయానికి తోడ్కొని వెళ్ళారు.

ఈ సన్మానసభను విజయవంతం చేయడానికై భారీఎత్తున ఏర్పాట్లు చేయబడినాయి. రామాలయం పునరుద్ధరణ పనులను పరిశీలించేందుకై మంత్రి శ్రీ చంద్రమౌళి శ్రీ శేషయ్యతో కలిసి చిత్రకూటం, తదితర ముఖ్య ప్రదేశాలను సందర్శించారు.

మహబూబాబాద్, డిసెంబరు 22:—

ప్రస్తుతం ఫారెస్టు రేంజి ఆఫీసరు వనతి వుంటున్న ఆవరణలోని శివలింగం చుట్టూ ప్రహరీగోడను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అనుమతించిందని తెలిసింది.

ఒక్క చెట్టుమీద 3000 పాములు

తాష్కెంట్, డిసెంబరు 22:—

ఉజ్బెకిస్తాన్‌లో పాములను పట్టే వాళ్ళు ఒక చెట్టునిండా పాము లుండడం చూశారు. ఆ చెట్టు దిగువవున్న ఒక పెద్ద పుట్టలో కూడా ఎన్నో పాము లున్నాయి.

అక్కడ వారు దాదాపు 3000 విష సర్పాలను పట్టుకున్నారు. ఒకేచోట యిన్ని పాములుండడం బహు అరుదు.

ఒకొక్క పాము సాలుకు 0.5 గ్రాముల విషమిస్తుంది. అది మందులకు వుపయోగించ బడుతుంది.

ఓరియంటేల్‌పై దాడి ప్రమాదం

ఎదుర్కొనడానికి సమితి సన్నాహాలు

స్టాన్లీవిల్లీ, డిసెంబర్ 22:—

బెల్జియన్ ప్రభుత్వం రువాండా ఉరుండేలోని తన సేనలను ఓరియంటేల్ రాష్ట్రానికి చేరుకొని సరిహద్దుల పొడుగునా సమీకరించి నట్టు వార్తలు అందడంతో మిత్రరాజ్య సమితి బరియాల్నో తన ఆధీనం క్రింద ఉన్న ఇథియోపియన్ దళాలన్నిటినీ సర్వసన్నద్ధంగా ఉండవలసినదిగా నేడు ఉత్తర్వులు జారీచేసినది.

ఓరియంటేల్ రాష్ట్రంలో లుముంబా అనుకూల దళాల కమాండర్ అయిన జనరల్ లుండులా ఈ విషయాన్ని సమితి అధికారుల దృష్టికి తెచ్చినట్టు తెలుస్తున్నది.

బెల్జియం అంతటా సమ్మె

రాకపోకలు, కర్మాగారాలు స్తంభించి పోయిన పరిస్థితి

బ్రస్సెల్స్, డిసెంబరు 21:—

బెల్జియం అంతటా సమ్మె ప్రారంభమై రెండవ రోజైన నేడు ఆంట్వర్ప్ రేవులో వంద వోడలు కదిలే వీలులేక నిలబడివున్నవి. బెల్జియం అంతటా రైల్వే రాకపోకల పరిస్థితి అల్లకల్లోలంగా ఉన్నది.

'పొదుపుచేసి, అభివృద్ధి' అంటూ ప్రభుత్వం ప్రారంభించిన ప్రణాళికకు వ్యతిరేకంగా ఈ సమ్మె ప్రారంభమయింది. ఈ ప్రణాళిక ప్రకారం పన్నులను ఎక్కువ చేయడం, బడ్జెట్టు కోత జరుగుతుంది.

లీజ నగరంలోని లోహకర్మాగారాలలోనూ భారీ పరిశ్రమలలోనూ పనిచేసే కార్మికులలో పనిలోకి వెళ్ళాలని యత్నించేవారిని అడ్డగిస్తున్న సమ్మెదారులను పోలీసులు అరెస్టు చేశారు. సెల్లార్లలో, చెత్తడబ్బాలలో చెత్త అలాగే వుండి పోయింది. చాలా పట్టణాలలో మునిసిపల్ పనివారు పనులకు హాజరు కాలేదు. విద్యుచ్ఛక్తి, గ్యాసు, కుళాయినీటి సరఫరా పనివారు మాత్రం కొంతమంది పనులకు హాజరవుతున్నారు.

బడిపిల్లలను ఉపాధ్యాయులు లేనందువల్ల ఇళ్ళకు తిప్పి పంపివేస్తున్నారు.

సమ్మె కారణంగా తపాలు రవాణా మామూలుగా జరుగుతుందని హామీ ఇవ్వజాలమనీ, ప్యాసింజరు రైళ్ళ రాకపోకల నిర్వహణే చాలా కష్టంగా ఉన్నదనీ, బెల్జియం రైల్వే అధికారులు ఒక ప్రకటన చేశారు.

ఎక్స్‌ప్రెస్ జాబుల పద్ధతి

రద్దుకావచ్చునని మంత్రి సూచన

ఢిల్లీ, డిసెంబరు 22:—

ఉత్తరాల ఎక్స్‌ప్రెస్ డెలివరీ పద్ధతిపై అయ్యేఖర్చు మరీ ఎక్కువయితే ఈ పద్ధతిని రద్దు చేయ వచ్చునని రవాణా కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ సుబ్బరాయన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ఎస్. జి. గోరే, ఇంక కొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఉత్తరాల ఎక్స్‌ప్రెస్ డెలివరీ పద్ధతిని తంతి తపాలాబోర్డు ప్రస్తుతం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

ఎక్స్‌ప్రెస్ ఉత్తరాల ధరలు పెంచే విషయం ఆలోచనలో ఉన్నదా అని ప్రశ్నించగా ఉన్నదని మంత్రి సమాధానమిచ్చారు. ఈ విషయంఅంతా పరిశీలించబడుతున్నదనికూడా ఆయనచెప్పారు.

ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్ జాబులను కాన్ట్రాక్ట్ వ్యాసులు ఇచ్చి పస్తున్నారని దాని వలన జాగు అవుతున్నదని, ఈ పద్ధతిని అదనపు సిబ్బంది నియామకంతో నిర్వహించే విషయంలో వహా మొత్తం విషయం పరిశీలనలో ఉన్నదని డాక్టర్ సుబ్బరాయన్ తెలియ జేశారు.

బెరుబారి బిల్లుపై రాజ్యసభలో చర్చ

న్యూ ఢిల్లీ, డిసెంబరు 22:—

బెరుబారి బదలాయింపు, రాజ్యాంగం సవరణ బిల్లులపై రాజ్యసభలో నేడు చర్చ ప్రారంభమయింది. ఈ బిల్లులను రాజ్యసభలో ప్రవేశపెడుతూ దేశ విభజన అనంతరం ఏర్పడిన పరిణామాలవల్లనే బెరుబారి, తదితర ప్రాంతాలను పరస్పరం మార్చుకోవలసి వచ్చిందని ప్రధాని నెహ్రూ వివరించారు.

బెరుబారి ప్రాంతం బదలాయింపుకు అంగీకరించేముందు తూర్పు సరిహద్దు ప్రాంతంలో అనేక సంఘటనలు జరిగినవని, అక్కడ ఎప్పుడు ఉద్రిక్త పరిస్థితి నెలకొని ఉండేదని శ్రీ నెహ్రూ అన్నారు.

మంత్రుల ప్రయాణవ్యయం

శ్రీ పంత్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 21—

ఈ ఏడాది అక్టోబర్ మాసాంతంవరకు పిఠిమంత్రుల ప్రయాణఖర్చులు రు 3,52,561 అని శ్రీ పంత్ నేడు రాజ్యసభలో శ్రీ యుం యస్. గురుపాదస్వామికి తెలియజేశారు.

సవూదీ అరేబియా కొత్త మంత్రివర్గం

జెడ్డా, డిసెంబరు 22:—

సైజల్ మంత్రివర్గం రాజీనామా పురస్కరించుకొని సవూద్ రాజు నేడు కొత్తగా నలుగురు రాకుమారులతో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశాడు.

వీరుగాక మంత్రివర్గంలో రాజకుటుంబానికి చెందని ఇద్దరు బయటివారు కూడా నియమించబడ్డారు.

ప్రధాని బాధ్యతలతైతే సవూద్‌రాజు స్వయంగా నిర్వహిస్తారు.

స్పానిష్‌నౌకా ప్రమాదంలో 20 మంది మరణం

మాడ్రిడ్, డిసెంబరు 21:—

శాంటాండర్‌సమీపాన ఎలోరియా (5,153 టన్నులు) అనే స్పానిష్‌నౌక యివాళ మునిగిపోగా 20 మందికి పైగా చనిపోయినట్లు తెలుస్తున్నది. ఈ నౌక గిజోన్‌నుంచి వాలెన్షియాకు ప్రయాణం చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

నేపాల్ మాజీప్రధానుల విడుదల

ఖాట్మండూ, డిసెంబరు 22:—

క్రిందటివారంలో అరెస్టయిన నేపాల్ మాజీ ప్రధానులు డాక్టర్ శ్రీ కె. ఐ. సింగు, శ్రీ టంకా ప్రసాద్ ఆచార్య నేడు విడుదల చెయ్యబడ్డారు.

డాక్టర్ ఆవో నివాసంపై ఫిజో అనుచరుల కాల్పులు

— పెద్ద ప్రమాదం జరగలేదట

మొకొక్‌చుంగ్, డిసెంబరు 21:—

అజ్ఞాతవాసంలో ఉన్న సాయుధ నాగాతిరుగుబాటుదారులు గత ఆదివారంనాటిరాత్రి తన గృహంపై కాల్పులు జరిపారని, నాగ ప్రజాపరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ ఆవో నిన్నఇక్కడ విదేశ, భారతీయ పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

టున్‌సాంగ్‌నుంచి జోర్హాట్‌కు వెళుతున్న విదేశ పత్రికా ప్రతినిధులకు, భారతీయ పత్రికా ప్రతినిధులకు, వీడ్కోలు యిస్తూ డాక్టర్ ఆవో ఈ విషయాన్ని తెలియజేశారు. నాగా తిరుగుబాటుదారులు కాల్చిన తుపాకీగుండ్లవల్ల భవనం గోడలకు చిల్లులు పడినవి కాని పెద్ద ప్రమాదమేమీ సంభవించలేదని ఆయన అన్నారు.

ఇది యిలా వుండగా, ప్రస్తుతం లండన్‌లో ప్రవాసిగా ఉన్న ఫిజో, తాను నాగాల గూర్చి ఏదైనా చెప్పవలసివుంటే నాగాప్రాంతానికి వచ్చి ధైర్యంతో ఆ విషయాలను చెప్పాలని మొకొక్‌చుంగ్ పట్టణ కార్యాచరణసంఘం నేడొక ప్రకటనలో సవాలుచేసింది. ఫిజో నాగాలకునిజమైన ప్రతినిధి కాడని ఈ ప్రకటన పేర్కొన్నది.

జబల్పూర్‌వద్ద లారీ ప్రమాదం

ముగ్గురి మృతి: నలుగురికి గాయాలు

జబల్పూరు, డిసెంబరు 22:—

ఇక్కడకు సుమారు పాతికమైళ్ళ దూరంలో జబల్పూరు — నాగపూర్ రోడ్డుపై నిన్న లారీ ప్రమాదం సంభవించి ముగ్గురు మృతి చెందారు. నలుగురు గాయపడ్డారు. లారీ సుమారు 100 అడుగుల లోతైన లోయలోనికి దొర్లిపోయింది. గాయపడిన నలుగురిని యిక్కడ ఆస్పత్రిలో చేర్చారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు చెప్పబడుతున్నది.

అడిస్‌అబాబాలో భారతీయులు

క్షేమంగావున్నట్లు లోక్‌సభలో ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 22:—

డిసెంబరు 14 న తిరుగుబాటు జరిగిన అడిస్ అబాబాలోని భారతీయులందరూ క్షేమంగా వున్నట్లు అక్కడి ఇండియా రాయబార కార్యాలయాన్నుంచి వచ్చిన తాజా తంతివార్త తెలియజేస్తున్నదని శ్రీ నెహ్రూ ఇవాళ లోక్‌సభలో తెలియజేశారు.

శ్రీ ఎ. ఎమ్. తరీఖ వేసిన స్వల్పకాల వ్యవధి ప్రశ్నకు ఒకదానికి సమాధాన మిస్తూ, ఈ పరిస్థితులలో భారతీయుల భద్రతకై ప్రత్యేక చర్యలు తీసుకొనవలసిన అవసరం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇందుకై అక్కడి ఇండియా రాయబార కార్యాలయం సాధ్యమైనంతవరకు అన్ని విధాల కృషిచేస్తున్నదని కూడా ఆయన అన్నారు.

అనుబంధ ప్రశ్నకు ఒకదానికి సమాధానమిస్తూ, అడిస్ అబాబాలో సంఘటనలను గురించి ప్రభుత్వానికి తంతివార్తలు వచ్చినవని కూడా శ్రీ నెహ్రూ తెలియజేశారు.

ఏడాదిలో 56 కొత్త ట్రాన్స్‌మిటర్ల స్థాపన

న్యూ ఢిల్లీ, డిసెంబరు 22:—

ఏడాదిలోపల 56 కొత్త ట్రాన్స్ మిటర్లను స్థాపించడానికి ఆకాశవాణి నిశ్చయించింది.

ప్రపంచ విజ్ఞాన సమితి విద్యా పథకం క్రింద, వారం వారం ప్రసారంచేసే 20 ప్రత్యేక టెలివిజన్ కార్యక్రమాలను ప్రారంభించిన సందర్భంగా జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ శ్రీ జె. సి. మధూర్ నేడుపై విషయాన్ని వెల్లడించారు.

ప్రస్తుతం దేశంలో 59 ట్రాన్స్‌మిటర్లు వున్నాయనీ, ఇవి 25 సంవత్సరాల కాలంలో స్థాపించబడినాయనీ ఆయన చెప్పారు. తృతీయ ప్రణాళికలో బొంబాయిలో టెలివిజన్ కేంద్రాన్ని స్థాపించే విషయం ఆలోచనలో వున్నదనికూడా ఆయన తెలియ జేశారు.

శ్రీ దేశముఖ్ అభిభాషణ

(1 వ పేజీ తరువాయి)

జీని తీసుకోవాలని కోరారు. ఆ ప్రకారం 1897 జనవరి ఒకటిన హిందూ కాలేజీని స్థాపించారు. జిల్లా కలెక్టర్ శ్రీ విల్లాన్స్ కాలేజీ స్థాపనపథకాన్ని ప్రభుత్వానికి సమర్పించారు. 1899 ఏప్రిల్ 1 వ తేదీని హిందూ కాలేజీని కొత్తగాఏర్పడినకమిటీతీసుకున్నది. కాలేజీపేరును ''మిసెస్ ఏ.వి.ఎన్. కాలేజీ'' గా మార్చారు. తొలి ప్రిన్సిపాల్‌గా శ్రీ పి. టి. శ్రీనివాస అయ్యంగార్ దాదాపు ముప్ఫై సంవత్సరాలు అవిరళకృషి ఫలితంగా పేరు ప్రఖ్యాతులు గడించింది.

తర్వాత ప్రిన్సిపాల్‌గా వచ్చిన శ్రీ ఎస్. కృష్ణస్వామి, గణిత శాస్త్రాచార్యుడు శ్రీ చంద్రశేఖర అయ్యర్, డాక్టర్ సుబ్రహ్మణ్యం ప్రభృతులు కాలేజీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆతర్వాత ప్రిన్సిపాల్ శ్రీ కామయ్య చేసినసేవకు గుర్తుగా చక్రవర్తి పట్టాభిషేక పతకం బహూకరించారు.

1941 లో శ్రీ ఎస్. పార్థసారథి నాయుడు ప్రిన్సిపాల్ ఆయారు. 1944 లో ఫస్టుగ్రేడ్ కాలేజీ అయింది. చెముడు జమీందారిణీ, జయపూర్ మహారాజా, జనాబ్ మహమ్మద్ యాసిక్ ఖాదిసాహెబ్ బహదూర్, తదితరులు బాగా ఆర్థికంగా తోడ్పడ్డారు. 1951 లో శ్రీ పి. వి. జి. రాజు 60 వేల రూపాయలు ఇచ్చారు. 1951 లో శ్రీ వి. ఎస్. సోమయాజీ, 1955 లో శ్రీ పి. సూర్యప్రకాశం ప్రిన్సిపాల్‌గా ఎచ్చారు.

ఈ కాలేజీలో విద్యావంతులైన ప్రముఖులలో సర్. సి. వి. రామన్, సర్. ఎస్. వి. రామమూర్తి, సర్. బి. ఎన్. శర్మ ప్రభృతు లున్నారు.

కుష్టు సమస్త మహా వ్యాధులకు బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెప్రిసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంధే రఘురామగుప్త
అమర భక్తి పాడక్ట్స్ [illegible]

గరీబ్ శాంపిల్ పొట్లం



"సిందుకొణములో ఏ బ్రాండు టీ వాడుతున్నారు!" "ఇదుగో మా బ్రాండు టీ [illegible] మీ వ్యాపారం పెరు[illegible], బాయి!" "అంతేకాదు టీ ఎలా అయారు చేయాలో మేము ఉచితంగా చూపిస్తాము." "[illegible] మీ శాంపిల్‌పొట్లం ఒకటి యిచ్చి వెళ్ళండి!"

పనితెలిసిన నిపుణులకే



అప్పజెప్పండి

పాత టైర్లను బాగుచేసి కొత్తవాటిగా మార్చడం ప్రత్యేకంగా నిపుణత్వం అవసరమైన పని...పాత టైరుమీద కొత్త రబ్బరు అతకడం కానేకాదు. అరిగిపోయిన టైరును దానిలోని లోపాలను కనిపెట్టేందుకు ముందు పరిశీలించాలి. అది సరిగా కనిపిస్తే, ప్రతి దశలోను అతి జాగ్రత్తగా జరిగే పనితో అది అయిదు దశలను దాటవలసి వుంది.

ప్రపంచం మొత్తంలో 700 ఫ్యాక్టరీలలో 25 ఏళ్ళుగా పొందిన అనుభవం టైరెసోల్స్‌కు విశిష్టత. అందుచేతనే టైరెసోల్స్ ట్రెడ్ పాతదానిని తిరిగి కొత్తదాన్నిగా చేసి, అదనపు మైలేజీ ఇవ్వగలడవటంలో ఆశ్చర్యమేమీ లేదు. ఇంతమాత్రమే కాదు. ఒకే టైరును అనేకసార్లు ఇలా కొత్తదాన్నిగా చేయవచ్చు.





TYRESOLES డివిజన్
ట్రేడ్ మార్క్
స్టేన్స్ మోటార్స్ (సౌత్ ఇండియా) లిడ్.
ఫ్యాక్టరీలు: కోయంబత్తూరు, మద్రాసు, బెజవాడ, కొట్టాయం, తిరుచి, మెంగళూరు, బెంగుళూరు, కలకత్తాలలో కలవు.
TY-4

భారతదేశ పెట్రోలు పరిశ్రమ అభివృద్ధి

—: x :—

ఇటలీ సంస్థలు రు. 100 కోట్లవరకు పెట్టుబడి పెట్టటానికి కేంద్రం సమ్మతించే సూచన

(మన విలేఖరి) ఢిల్లీ, డిసెంబర్ 20—

భారత దేశంలో పెట్రోలు పరిశ్రమ అభివృద్ధికి ఇటాలియన్ పెట్రోల్ పరిశ్రమ రు. 50 కోట్ల నుంచి రు. 100 కోట్ల వరకు పెట్టుబడి పెట్టవచ్చునని భారత ప్రభుత్వం ఇటలీ పెట్రోల్ పారిశ్రామికుడు శ్రీ ఎనికో మాట్టే సూచించినట్లు తెలుస్తున్నది.

ఈ ధనాన్ని పెట్రోల్ అన్వేషణకు, పెట్రోల్ ఉత్పత్తికి, రవాణాకు ఉపయోగించుకొన వచ్చునని ప్రభుత్వం సూచించినట్లు కూడ తెలుస్తున్నది.

పెట్రోల్ అన్వేషణ పెట్టుబడిలో నూటికి 50 వంతులు భారత ప్రభుత్వం ఇయ్యాలని ఇటలీ కంపెనీ చేసిన ప్రతిపాదనకు భారత ప్రభుత్వం అంగీకరించినదని లాభాలు ఏ నిష్పత్తిలో పంచుకోవాలన్న విషయంలో మాత్రం ఇంక అంగీకారం కుదరలేదని తెలుస్తున్నది.

లాభాన్ని చెరిసగం పంచుకోవాలని ఇటలీసంస్థ అంటున్నదట. భారత ప్రభుత్వం మాత్రం నూటికి 60 వంతులకు పైగా తనకు రావాలని అంటున్నదట. ప్రస్తుతపు పన్నుల శాసనాల ననుసరించి ప్రభుత్వానికి లాభాలలో ఈ మొత్తం ఎటూ రావలసి ఉన్నదని కూడ భారత ప్రభుత్వం ఈ సందర్భంలో పేర్కొంటున్నది.

ఏమైనా ఈ సమస్య ఇరు పక్షాలకు సంతృప్తి కలిగించగల విధంగా పరిష్కారం కాగలదనే అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. ఈ ఇటలీ సంస్థకు కచ్, ఉత్తరప్రదేశ్‌లలో పెట్రోల్ అన్వేషణ అధికారాలు ఇయ్యబడ వచ్చునని కూడ అభిజ్ఞులు సూచిస్తున్నారు.

శ్రీ మాట్టేతోపాటు వచ్చిన ఇటాలియన్ ప్రతినిధులకు భారత ప్రభుత్వ అధికారులకు మధ్య చర్చలు ఇంకా సాగుతూనే ఉన్నవి. సవివరమైన పథకాలు రూపొందించటం, వాటిని అమలుపరచటానికి అనుసరించ వలసిన పద్ధతులు ఈ చర్చలలో ప్రధానాంశాలు.

లోక్‌సభలో రహస్య పత్రాలపై మీమాంస

స్పీకర్ శ్రీ అనంతశయనం వివరణ

న్యూ ఢిల్లీ, డిసెంబరు 21:—

తమకు అందిన పత్రాలపై చీటికి మాటికి అలవాటు ప్రకారం "రహస్యమైనవి" లేదా "అంతరంగిక మైనవి" అనే రిమార్కులను వ్రాయవద్దని తాను సలహా యివ్వగలనని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో స్పీకర్‌కు తెలియజేశారు.

అమెరికా ఆర్థిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ గాల్‌బ్రెత్, పబ్లిక్ రంగంపై ప్రణాళికా సంఘానికి సమర్పించిన 'నోట్‌ను' పార్లమెంటు ముందు వుంచడానికి కార్మిక ఉపమంత్రి శ్రీ ఆబిద్ అలీ నిరాకరించారు. అంతట స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ "సమాచారం అందనిచోటు ఏదైనా వుంటే, అవి పార్లమెంటు-కాపీలు" అని సమర్థించగా, ప్రధాని నెహ్రూ పై విధంగా స్పీకర్‌కు వాగ్దానంచేశారు.

అమెరికా ఆర్థిక శాస్త్రవేత్త వ్రాసిపెట్టిన "నోట్" లోని కొన్ని భాగాలు వార్తాపత్రికలు ప్రచురించినవని, అంతకు ముందు సభ్యులు పేర్కొన్నారు. పత్రికలలో ఇట్లువంటివి ప్రచురిత మైనపుడు, వాటికి సంబంధించిన పత్రాలను మంత్రులు, పార్లమెంటు ముందు వుంచడం సంప్రదాయమని స్పీకర్ వక్కాణించారు.

అంతట ప్రధాని జోక్యం కలిగించుకొంటూ, రహస్యమని భావింపబడిన పత్రాలను ఏయే సందర్భాలలో పార్లమెంటు ముందు వుంచవలెనో, తనకు స్పష్టంగాఅర్థం కాలేదని, ఒక పత్రంలోని కొన్ని భాగాలనో, లేక ఒక భాగాన్నో పత్రికలు ప్రచురించి నపుడు, ఆ పత్రాలను పూర్తిగా, పార్లమెంటు ముందు వుంచవలసిన అవసరం వున్నదా అని సందేహం వెలిబుచ్చారు.

ఒక విషయానికి సంబంధించిన వివరాలు పత్రికలలో ప్రచురిత మైనపుడు, [illegible] తెలుసుకొనడానికి, పార్లమెంటుకు హక్కు లేదా అని మాత్రమే తాను సభా నాయకుని అడుగుతున్నానని ఒక పత్రం రహస్య మైనదని చెప్పడానికి దానిని పార్లమెంటుకు సమర్పించకపోవడానికి మంత్రులకు హక్కువుందని, కాని ఒక పత్రంలోని కొన్ని విషయాలు [illegible] పార్లమెంటు ముందు వుంచవచ్చునని స్పీకర్ శ్రీ అయ్యంగార్ తెలియజేశారు.

ఆకాశవాణి వచ్చే పత్రాలన్నిటినీ, పార్లమెంటు ముందు వుంచడానికి తనకు యిష్టమేను, కాని కొన్నింటిని మాత్రం అలాగ చేయడానికి వీలు పడని పరిస్థితి ఉంటూ వుంటుందని శ్రీ నెహ్రూ అన్నారు. పత్రాలపై లాంఛన ప్రాయంగా రహస్యమైనవి, అంతరంగికమైనవి అని వ్రాయవద్దని జాగ్రత్తగా పరిశీలించ వలసినదని తన సహచరులను కోరగలనని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

ఢిల్లీలో అరబ్ లీగ్ కార్యాలయం

ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 20 :—

అరబ్‌లీగ్ కార్యాలయాన్ని ఢిల్లీలో స్థాపించడానికి అనుమతించడం జరిగిందనీ, అరబ్‌రాష్ట్రాలకు సంబంధించిన సాంస్కృతిక, ఆర్థిక, తదితర కార్యకలాపాల సమాచారాన్ని ప్రచారంచేయడానికి, అరబ్ రాష్ట్రాలకు, ఇండియాకు మధ్య సంబంధాలను దృఢతరంచేయడానికి యీ కార్యాలయం ఉద్దేశింపబడిందనీ ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో శ్రీ హరివిష్ణు కామత్ (కాం) ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధాన మిచ్చారు.

వీరులపాడు గ్రామ చైతన్యం

మంత్రి శ్రీ అల్లూరి హర్షం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

వీరులపాడు, డిసెంబరు 20:—

"వీరులపాడు చరిత్రగల గ్రామం. చైతన్యవంతమయిన ప్రాంతం. దానికి నిదర్శనంగానే నేటి ఈసమావేశంలోనూ పూరేగింపులోనూ, ఎంత మంది పురుషులు పాల్గొన్నారో అంతమంది స్త్రీలు పాల్గొన్నారు. ఇది నాకు సంతోషంగా ఉంది." అని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు శాఖా మాత్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వీరులపాడులో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనానికి శంకుస్థాపన చేసిన తరువాత నేడు ఉదయం జిల్లా పరిషత్తు పాఠశాల భవనంలో జరిగిన బహిరంగ సభలో అన్నారు. శాసనసభ్యులు శ్రీ పేట బాపయ్య అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు శ్రీ వసంతపిళ్ళ చిట్టి జాతీయ జెండా ఆవిష్కరించారు. మంత్రికి కంచికచర్ల పంచాయితీ సమితి అధ్యక్షులు అయిన శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణరావు స్వాగతపత్రం సన్మానపత్రాలు సమర్పించారు.

ఈ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు పదివేల రూపాయలు విరాళంగా శ్రీ వాసిరెడ్డి వరప్రసాద్ యిచ్చారు. రెండెకరాల స్థలంలో ఈ కేంద్రం నిర్మిస్తున్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇలా ప్రసంగించారు :

"మనది చైతన్యవంత మయిన దేశం అని చెప్పుకుంటున్నాం. కానీ కొన్ని కొన్ని గ్రామాలు చూస్తే, స్త్రీలు బయటకు వచ్చే అవకాశం లేదు. ఈ గ్రామంలో జరిగిన స్వాగతం ఏర్పాట్లలోను సభలలోనూ స్త్రీలు విశేషంగా పాల్గొన్నారు. ఇది చైతన్యానికి అభివృద్ధికి చిహ్నం. ఈ గ్రామంలో మరొక విశేషం చూచాను. గ్రామం అంతా పచ్చగా కనుపిస్తున్నది. చెట్లూ తోటలూ పెంచుతున్నారు. గ్రామం పరిశుభ్రం పట్ల శ్రద్ధ వహిస్తున్నారు. ఈ గ్రామంలో అనేక రాజకీయ పార్టీలు ఉన్నా, అంతా కలిసి గ్రామాభివృద్ధికి కావలసిన కార్యక్రమాలలో కృషి చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. అభిప్రాయ భేదాలు విద్య, వైద్యం, నీటిపారుదల, రోడ్లు మొదలైన సౌకర్యాలపట్ల కూడదు. రోడ్డుమీద ఒకే అభిప్రాయం కలవారు మాత్రమే నడుపరు కదా ? నీరు వర్షం కూడా అందరికే ! సాంఘిక సంబంధమయిన వ్యవహారాలలో పేదరికం రూపుమాపే విషయంలో విభేదాలు లేకుండా అందరూ కలిసి కృషి చేయాలి.

మీ గ్రామానికి రోడ్డు [illegible] సౌకర్యాలు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు గురించి మీరు విజ్ఞప్తిపత్రాలలో పేర్కొన్నారు. నేను యిప్పుడే ఈ గ్రామానికి వచ్చి, స్వయంగా అన్ని విషయాలు తెలుసుకున్నాను. రోడ్డు లేనందువల్ల కలుగుతున్న యిబ్బందులు స్వయంగా అనుభవించాను.

అన్ని విషయాలూ ప్రభుత్వం క్రమంగా ఒక్కొక్కటే చేస్తూంది. తిండి, గుడ్డ, గృహవసతి, విద్య, ఆరోగ్యం, మొదలైన మానవునికి కావలసిన కనీస సౌకర్యాలనూ చేకూర్చడమే స్వరాజ్యం యొక్క లక్ష్యం. ఏదైనా నిర్మాణం చేయడం వచ్చు. నిర్మాణం చేయటం తేలిక. ఈ సిద్ధాంతాన్ని దృష్టిలోవుంచుకొని దేశాన్ని ముందుకు నడిపించే కృషిలో ప్రజలంతా సహకరించాలి. ఈ ప్రాథమిక కేంద్రానికి సహాయం చేసినవారికి నా అభినందనలు. ప్రభుత్వం అన్నీ చేస్తూందని ప్రజలు కూర్చోకుండా కృషి చేయాలి." మంత్రి కంచికచర్లలో పంచాయతీ సమితి కార్యాలయానికి శంకుస్థాపన చేశారు.

శాసనసభ్యులు శ్రీ వసంతపిళ్ళ చిట్టి అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ [illegible] కూడా [illegible] చేశారు.

మంత్రికి గొట్టిముక్కల, జుజ్జూరు, అల్లూరు, పెద్దాపురం, మొదలైన గ్రామాలలో స్వాగత పత్రాలు సమర్పించారు.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ రెసిడెంటు ఎడిటర్ శ్రీ సి. పి. శేషాద్రి చిత్తూరుకు బదలీఅయి వెళ్తున్న సందర్భంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకవర్గ సభ్యులు వీడ్కోలు ఇచ్చినప్పటి చిత్రం

ఇండియా ప్రతిపాదనకు లావోస్ ప్రధాని నిరాకరణ

—: x :—

యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘాన్ని తిరిగి రానిచ్చి ప్రయోజనం లేదట

వియంటియేన్, డిసెంబర్ 21 :—

లావోస్ ప్రధాని ప్రిన్స్‌బౌనోమ్ నిన్న నిక్కడ పత్రికావిలేఖరుల సమావేశం జరిపినప్పుడు, ఇండోచైనా యుద్ధవిరమణను సాధించిన 1954 జెనీవా ఒప్పందం ప్రకారం ఏర్పాటైన అంతర్జాతీయ యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘాన్ని లావోస్‌లో మళ్లీ ప్రవేశించనివ్వాలంటూ ఇండియా చేసిన ప్రతిపాదన విషయమై ప్రశ్నించగా "ఈ యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘాలతో మాతలలు బొప్పికట్టిన" వన్నారు.

సోవన్న ఫౌమా రాకుమారుని పట్ల భక్తి విశ్వాసాలు కల సైన్యంలో రెండువేలు మొదలు 3,100 లోపు సైనికులు ప్రభుత్వపక్షానికి తిరిగి పోయినట్లు, వియంటియేన్ పతనం అనంతరం ఉత్తరదిశకు తనసైన్యాలను ఉపసంహరించుకున్న కెప్టెన్ కాంగ్‌లీ రెండవ పారాట్రూప్ పటాలపు ఎనిమిదివందలమందిలోను ఇప్పుడు వందమంది మాత్రమే మిగిలివున్నట్లు తాను విశ్వసిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

కమ్యూనిస్టు అనుకూలురైన పాథెట్ లావోలను ప్రభుత్వంలో మళ్లీ విలీనం చేసుకొనడానికి ఏదైనా ప్రయత్నం చేయడం "గొర్రెల మందలో తోడేలును ఉక్కోపెట్టడం వంటి"దని కూడా ఆయన అన్నారు.

పాథెట్‌లావోని నిర్మూలించాలని ప్రభుత్వం అనుకుంటున్నదనీ, వాయువ్య రాష్ట్రంలో పాథెట్ లావో అధీనంలోవున్న శామ్ నెయువా రాష్ట్రాన్ని గెరిల్లాచర్యద్వారా తిరిగి ఆక్రమించుకోవా లనుకుంటున్నదనీ ఆయన అన్నారు.

ఉత్తర థాయ్‌లెండ్‌లో రష్యా హెలికాప్టర్

బలవంతాన దిగగా పదిమంది ఉత్తర వియత్నమీస్ పరారీ

బాంకాక్, డిశంబరు 21:—

థాయ్‌లెండ్‌లో ఉత్తరాన లావోస్‌ను ఆంటివున్న యీ రాష్ట్రంలో ఒక రష్యన్ హెలికాప్టర్ బలవంతాన దిగవలసిరాగా అందులో నుంచి సుమారు పదిమంది సాయుధులైన కమ్యూనిస్టు ఉత్తర వియత్నామీయులు దిగి అరణ్యంలోకి పారిపోయారని, థాయ్‌లెండ్ రక్షణమంత్రి థానోమ్ కిటీకాచోర్న్ ఇవాళ ఈ వియత్నామీయులు ఆకుపచ్చని యూనిఫారాలు ధరించివున్నారనీ, ఇదరితాయ్ గ్రామీణులను తుపాకులతో బెదిరించి తమకు మార్గదర్శకులుగా పనిచేయించుకున్నారనీ థాయ్ రక్షణమంత్రి విలేఖరులకు తెలియజేశారు. ఉత్తర లావోస్‌లోని సెక్లేనుంచి వచ్చిన విమానం నానా దెబ్బతినగా దానిని వీరు వదిలివెళ్లిపోయారు.

లావోస్‌కు పాకిస్తాన్ సహాయం

అవసరమైతే లభించగలదని శ్రీ అయూబ్‌ఖాన్ ప్రకటన

ఢక్కా, డిసెంబరు 21:—

లావోస్ ప్రభుత్వం తమ సహాయాన్ని కోరినట్లయితే తాము తమ బాధ్యతలను నెరవేర్చగలమని పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్ నిన్న యిక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్ బర్మా జనరల్‌తో పర్యటించి నిన్న విమానంలో యిక్కడకు చేరుకొన్నారు.

ఆస్ప్రో పోటీకి ఇంతవరకు చేరిన ఎంట్రీలను ఆస్ప్రో కంపెనీ ఉద్యోగులు [illegible] వారీగా విశ్వరచడం పై ఫోటోలో చూడవచ్చును.

సినిమాతారల "బ్లాక్ మనీ"

రాజ్యసభలో శ్రీమతి తారకేశ్వరీసిన్హా వివరణ

ఢిల్లీ, డిసెంబరు 21:—

ఆదాయం పన్నును తప్పించుకొనేందుకై సినిమా తారలు దొంగచాటుగా డబ్బు తీసుకొంటున్నారన్న ఆరోపణలపై నేడు రాజ్యసభలో పలువురు ప్రశ్నలవర్షం కురిపించారు.

ఈ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, సినిమా తారల నుంచి పన్నులు వసూలుచేసేందుకై బొంబాయిలోనూ, కలకత్తాలోనూ ప్రత్యేకంగా ఆదాయంపన్ను సిబ్బందిని ఏర్పాటుచేయడం జరిగిందని ఆర్థికశాఖ ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరీసిన్హా తెలియజేశారు.

రష్యాకు 3 లక్షల జతల పాదరక్షల సరఫరా

1961లో 3 లక్షల జతల పాదరక్షలను సరఫరా చేయవలసిందిగా సోవియట్ యూనియన్ ఆర్డర్లు యిచ్చినట్లు వాణిజ్యమంత్రి శ్రీకానుంగో నేడు లోక్‌సభలో ఒకప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

శక్కర్‌నగర్‌లో న్యూస్‌ప్రింటు ఉత్పత్తి

ప్రతిపాదన విరమించుకున్నట్లు శ్రీ మనూభాయ్‌షా వివరణ

ఢిల్లీ, డిశంబరు 21:—

ఆంధ్రప్రదేశ్‌లోని శక్కర్‌నగర్ పంచదార ఫ్యాక్టరీలో లభించే బగాస్‌నుంచి న్యూస్‌ప్రింట్‌ను ఉత్పత్తిచేసే ప్రతిపాదన విరమించుకోబడిందనీ, కాగితం ఫ్యాక్టరీని ఒకదాన్ని స్థాపించేందుకు ఆంధ్రప్రభుత్వం కొన్నిపథకాలను పరిశీలిస్తున్నదనీ వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

మైసూరు కాంగ్రెసు వివాదం

పరిష్కారంకాలేదని నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, డిసెంబరు 21:—

మైసూరు మంత్రివర్గ వివాదం ఇప్పటికీ కలదని, ఈ వివాదం లేదనుకోవడం పొరపాటని మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ ప్రకటించారు.

ఈ వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం కేంద్ర పార్లమెంటరీ బోర్డు సూచించినట్లు మంత్రివర్గ విస్తరణకు తాను వ్యక్తిగతంగా అంగీకరించనని ఆయన అన్నారు. కాని రాష్ట్ర కాంగ్రెసులో సౌహార్ద్ర వాతావరణం నెలకొల్పడానికి తాను సంప్రతింపులకు సిద్ధమేనని ఆయన అన్నారు.

సంస్కృత భాష, మత ప్రచారానికి దేవాలయ నిధులు

—: x :—

ఉపయోగించాలని తిరుపతి సదస్సు సూచన

(మన విలేఖరి) తిరుపతి, డిసెంబర్ 18 :—

తిరుపతిలో గతవారం శృంగేరి శ్రీ శంకరాచార్యులవారి అధ్యక్షతన మూడురోజులు జరిగిన విద్వత్ సదస్సులో, దేవాలయాల నిధుల నుండి ప్రస్తుతం నిర్వహింపబడుతున్న విద్యాసంస్థలలో సంస్కృత బోధన నిర్బంధంగా ఉండాలని, దేవాలయాల నిధులను సంస్కృత భాష, మత ప్రచారం మొదలగు కార్యక్రమాలకు తప్ప యితర పనుల కుపయోగించరాదని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ తీర్మానం సంస్కృతంలో శ్రీ డి. టి. తాతాచార్యులవారు ప్రతిపాదించగా అందరు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సదస్సులో పాల్గొన్న పండితులు: శ్రీయుతులు కె. యస్. కృష్ణమూర్తి శాస్త్రులు, పి. బి. అణ్ణంగరాచార్యులు, మధురాంతకం వీరరాఘవాచార్యులు, కె. రంగాచార్యులు, పట్టాభి చంద్రశేఖర శాస్త్రి, వరదాచార్యులు, చతుర్వేది దాసు చంద్రాచార్యులు, అనంతకృష్ణశాస్త్రులు, విల్లివలం నారాయణాచార్యులు, కె. శ్రీనివాసాచార్యులు, ఆర్. పార్థసారథి అయ్యంగార్, కె. లక్ష్మణ శాస్త్రులు గారలు.

వచ్చిన పండితులకు దేవస్థానంవారు శాలువలు రూపంగాను, ధనరూపంగాను సన్మానాలు చేశారు.

శ్రీ శృంగేరిస్వామి

(ఆంధ్రప్రభ విలేఖరి)

తిరుపతి, డిసెంబరు 17:—

మొన్న తిరుపతి పురపాలక సంఘ భవనానికి శ్రీ శృంగేరి శంకరాచార్యులు విచ్చేశారు. రాగానే పూర్ణకుంభంతో ఆహ్వానం యివ్వబడింది. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. మునిరెడ్డి ఒక స్వాగతపత్రాన్ని సమర్పించారు.

శ్రీ స్వాములవారు సమాధానమిస్తూ యిట్లన్నారు: "మానవులు లౌకిక వ్యవహారంలో పడివున్నా ఆధ్యాత్మికచింతనలకు కొంత అవకాశం కల్పించుకోవలసింది. అందువల్ల శ్రీ వేంకటేశ్వరుని సాన్నిధ్యంలోనున్న మీకు మంచిసమయముతో ఆధ్యాత్మిక ప్రకాశం కలుగడం సులభం. ఎంత భౌతిక వాంఛలున్నను ఆధ్యాత్మికచింతన కవనిక తప్పదు'

"ధర్మం అంటే యెప్పుడూ ఒక్కటే. కాని రాజనీతి సందర్భానుసారం కలది. అందువల్ల దాన్ని అనుసరించి ధర్మం నడిపించకూడదు. ధర్మాన్ని నిలబెట్టుటకు రాజకీయాన్ని ఉపయోగించవచ్చును. కాని రాజకీయానికి గాను ధర్మాన్ని బలిచెయ్యకూడదు. ధర్మాన్ని అన్ని కాలములకు అనుగుణంగానే నిర్ణయించియున్నారు. ఈశ్వరుడు అంటే భయముండాలన్నారు. అది ప్రజలలో వుంటే, ప్రభుత్వములు చేసే చట్టాలకు లొంగి ప్రవర్తిస్తారు. కాని ఈశ్వరునిపై భయంలేక పాపపుణ్యాలంటే నమ్మకం లేకపోతే యెన్నిచట్టాలు చేసినా వ్యర్థమే. కల్లు త్రాగకూడదని అన్నారు పెద్దలు. దానివల్ల చెరుపులేవో చెప్పారు. అంతగా త్రాగేవారుతేరు పూర్వం అంటే ఆ కాలంలో పాపపుణ్యాలపై నమ్మక ముండేది. ప్రస్తుతం లేకపోవడంచేత మద్యపాననిషేధం వున్నా త్రాగేవారు అధికంగా వున్నారంటున్నారు. త్రాగేవారిని శిక్షిస్తే పైంటే శిక్షణ పొందుటకు సిద్ధపడుతున్నారు. దైవభయం వుంటే చట్టాలే అక్కరలేదు. ఇప్పటికైనా మనసు పూర్తిగా దైవచింతన నశించలేదు."

తిరుమలలో మరికొన్ని సౌకర్యాలు

(ఆంధ్రప్రభ విలేఖరి)

తిరుపతి, డిసెంబర్ 17 :—

తిరుమల — తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల సంఘాధ్యక్షులు శ్రీ పి. నరసింహ ఆప్పారావు పత్రికా విలేఖర్లతో ఇటీవల మాట్లాడుతూ "తిరుమలకు ప్రస్తుతమున్న ఘాట్‌రోడ్డుపై రాకపోకల ఒత్తిడి అధికంగా వున్నది. అందువల్ల పోవుటకు ఒకదారి వచ్చుటకు ఒకదారి యేర్పాటు చేయాలని ఉద్దేశించి, ఘాట్‌రోడ్డు నిర్మాణాన్ని నిర్వహించిన శ్రీ ఎ. నాగేశ్వరయ్యర్‌ను మరొక దారిని వేయు విషయంలో తమకు సలహానిమ్మని కోరామన్నారు.

"దేవాలయమునకు వచ్చు యాత్రికులు తిరుపతిలో అధికకాలం వేచియుండ కూడదనే భావంతో ఇంకను 8 సత్రములు కొనుటకు ఉత్తర్వు యివ్వబడియున్నారు. తిరుమలలో ఉద్యానవనం ఏర్పాటుచేసి దేవునికి పుష్పములు అధికంగా లభింప చేయుటయేగాక యాత్రికులు ప్రశాంతికి అనుకూలం కలుగచేయుటకు కూడ నిశ్చయించినాము" అన్నారు.

పంచాయతీ రాజ్‌ను జయప్రదం చేయండి

(మన విలేఖరి)

ఏలూరు, డిసెంబరు 19:—

ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు జయప్రదం చేయడానికి పంచాయితీ ఎక్స్‌టెన్‌షన్ ఆఫీసర్లు వహించవలసిన బాధ్యతలను గురించి పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు నొక్కి వక్కాణించారు.

గత శుక్రవారం ఇక్కడ పంచాయితీ ఎక్స్‌టెన్‌షన్ ఆఫీసర్ల గోష్ఠి జరిగింది. దానికి శ్రీ బాపినీడు అధ్యక్షత వహించారు.

జిల్లా పంచాయితీ ఆఫీసర్ శ్రీ ఎస్. అప్పారావు స్వాగతమిచ్చారు.

ఈ గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ, జిల్లా కలెక్టరు శ్రీ వై. ఎమ్. సర్దార్‌ఖాన్ బాగా కష్టించి పనిచేసి పంచాయితీల ఆర్థిక స్తోమతను పెంచడానికీ, గ్రామస్థుల ఆర్థిక స్థాయిని పెంపొందించడానికి కృషిచేయాలని ఆఫీసరుకు విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థల రీజనల్ ఇనస్పెక్టరు శ్రీ అబ్దుల్ కరీమ్ ఇషాకీ ఎక్స్‌టెన్‌షన్ ఆఫీసర్ల విధులను వివరించారు.

జాయింట్ కలెక్టర్ శ్రీ ఇ. జగన్నాధాచారి ప్రజలతో కలిసి మెలిసి పని చేయడం అలవర్చుకోవాలని సలహా యిచ్చారు.

శ్రీయుతులు ఆదిల్ బేగ్, సి. వెంకట్రామయ్య డిప్యూటీ ఎస్. భవాని, మహమ్మద్ కాశిం, ఎస్. గోపాలకృష్ణమూర్తి ప్రభృతులు హాజరైనారు.

శ్రీ ఎస్. అప్పారావు వందన సమర్పణ చేశారు.

నల్లగొండ జిల్లాలో నాటక పోటీలు

నల్లగొండ, డిశంబరు 20:—

డివిజనల్ స్థాయిలో నల్లగొండ జిల్లాలో పాటల, నాటక పోటీలు పూర్తి అయాయి. ఉన్నత పాఠశాలలు పోటీలలో పాల్గొన్నాయి. వీటిలో మూడు నాటకాలను ఎన్నుకున్నారు. జిల్లా స్థాయిలో ఈ పోటీలు డిశంబరు 22, 23 తేదీలలో జరుగుతాయి.

"మార్పు" "అభ్యుదయం", "విజయంమనదే" అనే ఈ మూడు నాటకాలను డివిజనల్ స్థాయిలో ఎన్నుకున్నారు.

మహబూబాబాద్ శాఖ ప్రభుత్వ ఉపాధ్యాయులసంఘం ఎన్నికలు

మహబూబాబాద్, డిశంబరు 20:—

మహబూబాబాద్ సమితికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా శ్రీ బి. ఎస్. ఎస్. శాస్త్రి, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. వి. నరసయ్య, కార్యదర్శిగా శ్రీ బి. బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా శ్రీ మహ్మద్ కాజా మొయినుద్దీన్, కోశాధికారిగా శ్రీ జి. నాగయ్యగార్లు ఎన్నికైనారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల వరంగల్ జిల్లా పరిషత్ శాఖ ఉపాధ్యక్షులు శ్రీ జగదీశ్వరరావు ఈ ఎన్నికలు జరిపారు.

డిఫెన్సుసాక్షిగా కేంద్రహోంమంత్రి

అంబాలా సెషన్స్‌జడ్జిచే సమను

అంబాలా, డిసెంబరు 20:—

ప్రభుత్వ నాయకులను హత్యచేయకుట్రపన్నినా రన్న కేసును దర్యాప్తు చేస్తున్న అంబాలా అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ సింగ్‌బ్రార్, డిఫెన్సు సాక్షులుగా కేంద్రమంత్రి శ్రీ గోవింద వల్లభ పంతుకు, ఇంటెలిజెన్సు బ్యూరో డైరెక్టరుకు సమనులు అంద చేయడానికి ఉత్తరువులు జారీ చేశారు.

ప్రధానమంత్రి నెహ్రూ జీవితానికి ప్రమాదం తలపెట్టబడినదని పాకిస్తాన్ పోలీసు అధికారులు సరఫరా చేసిన ఆయుధాలు, మందుగుండు సామాను ఇండియా — పాక్ సరిహద్దు చేరుతున్నట్లు కాట్‌హిండ్‌సబ్‌కు చేరినవని తెలియచేస్తూ తాను 1958 మేనెలలో కేంద్ర ఇంటలిజెన్సు బ్యూరో డైరెక్టరుకు ఒక రిజిష్టరు ఉత్తరం పంపించానని దానిని వారు హోంమంత్రి శ్రీ పంత్‌కు అందచేశారని, కనుక వారిని డిఫెన్సు సాక్షులుగా పిలిపించవలసినదిగా ముద్దాయి సైగాల్ కోర్టువారిని అభ్యర్థిస్తూ ఒక పిటిషన్ దాఖలు చేసుకొన్నాడు. దీనిని పురస్కరించుకొని సెషన్స్ జడ్జి డిసెంబరు 30వ తేదీన కోర్టుకు రావలసినదిగా శ్రీపంత్ ప్రభృతులకు సమనులు జారీచేశారు.

బధిరులకు శిక్షణ కేంద్రం

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుకు కేంద్రం యోచన

ఢిల్లీ, డిసెంబర్ 21:—

ఆంధ్రప్రదేశ్‌లో బధిరులైన వయోజనుల కొక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యడానికి భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నేడు రాజ్యసభలో శ్రీమతి సావిత్రీదేవి నిగమ్ అడిగిన ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

కేంద్రం తలపెట్టిన ఈ పథకం వేర్వేరు కారణాలవల్ల, అమలుజరిపే అవకాశం లేకపోయింది. తన మంత్రివర్గం ఉద్యోగులు యిటీవల హైదరాబాద్ దర్శించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రదించగా ఆంధ్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనపట్ల హర్షం వెలిబుచ్చిందనీ త్వరలోనే ఈ విషయంలో ఒక నిర్ణయం జరగగలదని కూడా మంత్రి డాక్టర్ శ్రీమాలి అన్నారు.

నంగల్ రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలో [illegible] సరుకులకు వినియోగించే ఉత్పత్తి అయ్యే హైడ్రోజనువాయువులో కొంతభాగం అమ్మకానికై టెండర్లుకోరడం జరిగిందని వాణిజ్య, పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశ్‌చంద్ర నేడు లోక్‌సభలో తెలియజేశారు.



మీ బిడ్డలు కోరేది
స్పెన్సర్స్ గ్రైప్ సిరప్
ఇది పసిబిడ్డల కడుపులోని అన్ని విధములైన జబ్బులకు ప్రశస్తమైనది.
స్పెన్సర్ అండ్ కంపెనీ లిమిటెడ్,
మద్రాసు-బొంబాయి-కలకత్తా-ఢిల్లీ మరియు బ్రాంచీలు

ప్రశంసనీయంగా వుండగోరదా?
గోద్రెజ్ షేవింగ్ స్టిక్ లేక రౌండు — క్షౌరమునకు కూడా వాడి, ప్రసిద్ధమయిన గోద్రెజ్ టాయిలెట్ సబ్బులతో మీ చర్మమును ఎరిక్రమముగాను, ఆరోగ్యవంతముగాను వుంచుకొను మన్నట్లే, మీ ముఖమును వాలాసొగసుగాను మృదువుగాను వుంచుకోండి
శుద్ధమైన, శమనకరమైన కొయ్యగూరల నూనెలతో తయారుచేయబడినట్టి, హాయిగొలిపే లావెండర్ పరిమళముగల గోద్రెజ్ క్షౌరపు సబ్బులు చాలాసేపు [illegible] వుండే, మీగడవంటి నురుగును [illegible] క్షౌరమును [illegible]
గోద్రెజ్ క్షౌరపుస్టిక్ [illegible]
గోద్రెజ్ షేవింగ్ స్టిక్, జి-11తో కలిసినది, (పేటెంట్ హెక్సాక్లోరోఫిన్) ఇది 95% సామాన్యంగా చర్మంమీదగల క్రిములను చంపుతుంది చర్మము తెగేకోట్లవల్ల, రేగుటవల్ల కలిగే ప్రమాదమును తగ్గించి చర్మమును శమన పర్చుతుంది.
[illegible] జి-11తో కూడిన గోద్రెజ్ [illegible] పౌడర్ వాడండి
గోద్రెజ్ శ్రేష్ఠమైన సబ్బులను తయారుచేయునది



ఒంగోలు ఎద్దు



రైతు రాజ్యం

మాగాణిభూమిలో ప్రత్తిపంట

శ్రీ

చలసాని నాగభూషణం

ఈ సంవత్సరం కృష్ణాజిల్లాలో రైతులకు ఎరువులు కొనుటకు 100 బస్తాల ప 216 యుప్ ప్రత్తివిత్తనాలు గూర్చి వెల్లువెరిగాలో వరిపైరు కోసినతరువాత ప్రత్తిపైరు వేయటం మొదలుపెట్టారని తెలిసింది. ఈ కొత్త పద్ధతిని రైతులకు క్రొత్త గనుక, ఈ సంవత్సరం ఉత్సాహంగా సాగిన ఫలితాలను పరిశీలించవలెను. గత 2 సంవత్సరాలుగా మాకు గిట్టిన అనుభవాలు పోదిరి రైతులకు తెలియపరచుటకై డిసెంబరు 18 వ తేదీన అగ్రికల్చరల్ అసిస్టెంటు గారి ఆఫీసులో ప్రత్తివిత్తనాల పోయాదిదారి, జిల్లా అడిషనల్ అగ్రికల్చరల్ ఆఫీసరుగార్ల సమక్షంలో సమావేశం జరిపితిమి. ఈ సమావేశమునకు హాజరు కాలేకపోయినవారు, వచ్చికూడా సందేహాలు నివారణకానివారు రోజువారీగా వ్రాస్తున్న అంశాలను గురించి చెట్లప్రేలితో రేపటి సొమ్మెలను. బెజ్జం లోతు $1\frac{1}{2}$'' అం లు మించరాదు. రెండవ ఎద్దు కర్రతో బెజ్జమువేయు సమయం లేకయే 3 గింజలు నేలపై వేసి బొటనవ్రేలితో $\frac{1}{2}$'' అం. లోతుకు నొక్కినచో మొలక వెంటనే వచ్చును. ఈ పద్ధతే ఎక్కువ సుఖం. జయప్రదంగా ఉన్నది.

మొలకవచ్చినాక భీళ్ళకుమీద పుష్పపుడు దోస బీరలకు వచ్చే రెక్కల పురుగు ఆశించవచ్చు. గమాక్సిన్ లేక బి. హెచ్. సి. 50% ఎండు జల్లవలెను. ఎకరంకు ఎరువు 15 బస్తాలు, వేరుశనగపిండి $\frac{1}{2}$ బస్తా, 50 పౌ లు అమ్మోనియం సల్ఫేటు కాని, యూరియా చాలును. ఇరువది ఇతర ఎరువుగాని లేక 25 లేక 30 రోజులకు మొదటితడి పెట్టవలెను. నీరు ఒకరాత్రి ఉంచి బయటకు తీయవలెను. తడిపెట్లు మినుము ఎర్రబడినా వారంరోజులలో ఏమాముద్రలతో వెన్నను మినుము ఎండ తీసేవరకు రెండవతడి పెట్టరాదు. మినుము తీసి ప్రక్కచేలో వేసి ఒక బస్తా వేరుశనగపిండి, 112 పౌ అమ్మోనియా ప్రత్తిమొక్క మొదట్లో వేసి రెండవతడి పెట్టి నచో, శీఘ్రంగా చెట్టు తయారగును. మొదటితడి తరువాత తేమ బాగా ఉన్నప్పుడే కుదురుకు 2 లేక 3 మొక్కలు ఉంచి మిగతావి పీకి పారవేయవలెను.

మినుములు కలిపివేసిన చేలో తుంగ పూడ మొదలైన కలుపు పైకి రాదు. అథవా మినుము పీకినపిదప తడివెంట కలుపువేస్తే బాగా ఆరిన తరువాత 2 దాళ్ళు పైపాటు చేయవలెను. తడిమీద దున్నితే చట్టుకొనిపోయి ప్రత్తిపైరు చెడుటేగాక, మళ్ళీ వరిపైరుకూడా దెబ్బతింటుంది. సాధ్యమైనంతవరకు దున్నకుండుటే మంచిది.

ఈ మిశ్రమముపైరువేసిన భూమికి ప్రత్యేకం వేసిన పైరుకంటె ఒకతడి ఎక్కువ పడుతుంది. మొదటితడి రెండవతడి మధ్య రెండునెలలు వ్యవధి ఉంటుంది గనుక యీ తేడా మొత్తం మీద నాలుగుతళ్ళు సరిపోవును.

ప్రత్యేకం వేసే ప్రత్తిపైరు

పై పద్ధతులనే ప్రత్యేకం వేసే ప్రత్తిపైరుకు కూడా అక్షరాల వర్తించును. అయితే మొదటినుంచి ఖాళీలో స్వేచ్ఛగా పెరుగుతు. గనుక చెట్టు కొంచెం పెద్దదగును. అందువల్ల నిలువు, అడ్డంకూడా 21'' అం. ఖాళీతో గీతలు గీసి గడి కలిసేచోట విత్తనాలు వేయవలెను. కాని కలుపు ఉన్న చేలల్లో ప్రత్తిని కమ్మినంతగా కలుపు పెరిగినచో నిలువు అడ్డం పైపాటు అవసరం. ఈ దుక్కి 2 వ తడి తరువాత మొక్క 8'' లేక 10'' అం. ల ఎత్తు పెరిగినాక దున్నినచో మొక్కలు లేచిపోవు. మొక్కలపై బడ్డ గడ్డలు నాగలి వెనుకనే తప్పించుచుండవలెను. కలుపు లేనిచేలకు దుక్కి అనవసరం. మామూలు నాగలికాడికి లోపలివైపు క్రొత్త బెజ్జం వేయించి ఆ బెజ్జంలో వేడితాడు అమర్చినచో ఎద్లు సాలు మధ్యలో నడుచుచూ మొక్కలను తొక్కవు.

గమనించదగిన విషయాలు

నీటివెంట మనం వేసిన బలం పోదుగనుక తడిపెట్టిన మరునాడు నీటిని పూర్తిగా బయటకు పోగొట్టవలెను. నిలవ ఉన్నచో పైరుకు చాలా హాని. బాగా చెట్టు వాటడిన తరువాత మాత్రమే తడిపెట్టవలెను. 10 రోజులు ఆలస్యమైనా పరవాలేదుగాని ముందుమాత్రం పెట్టరాదు. బెజ్జంలో గింజలు లోనికి వ్రేలితో నొక్కుటేగాని బెజ్జంమాత్రం పూడ్చరాదు.

ఈ నెల 13 వ తారీఖున గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ మండపేట పశు ప్రదర్శనమునకు హాజరైనప్పటిచిత్రము. ప్రక్కన జిల్లాకలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డిగారు ఆసీనులై యున్నారు.

సోయా బీన్సు కథ

1. సోయా చిక్కుడును గురించి పెంచే విధానం గురించి దాలా్మండి శ్రోతలు అడిగారు.

సోయా చిక్కుడు ఎక్కువగా నీరు ఇంకరాని ప్రదేశములలో ఎక్కువగా పండుతుంది. సగటున 35 అంగుళములు మించని వర్షపాతంగల ప్రదేశములు కావలెను. పైరు పెరిగే కాలంలో మంచి తేమ అవసరం. పైరు వేయవలసిన భూమిని 4, 5 మార్లు బాగా మెత్తగాదున్నాలి. వర్షాలు ఆరంభించిన తర్వాత విత్తనం వెయ్యాలి. జాలై నెలారంభంనుంచి ఆగస్టు మధ్యవరకు వేయవచ్చును. ముమారు ఎకరానికి 7, 8 శేర్ల విత్తనం పడుతుంది. విత్తనంవేసిన వెంటనే ఆడుగు తోలించి వలెను. పంటలాగా ఎండాలంటే వెళ్లేముందు విత్తనాలు సూక్ష్మజీవులుగల పదార్థముతో కల్పి చల్లేదరు.

మందు తయారుచేసే విధానం

అర్ధశేరు పాలు, 4 ఔన్సుల సూక్ష్మజీవులుగల పదార్థ తేర్పి 10, 12 గంటలు సిప్పపుంచాలి. ఈ పదార్థం ముమారు 20 పౌన్ల విత్తనాలకు సరిపోతుంది. ఇలా తయారుచేసిన పదార్థములు విత్తనాలను చింకరించి, బాగా కలిపి విత్తనాలను



నీడను ఆరబెట్టాలి. ఇలా తయారుచేసిన విత్తనాలను చల్లితే పంట 100 కి 40 పాళ్ల వరకు హెచ్చవుతుంది.

సోయా చిక్కుడు గింజలలో 100 కి 40 వంతులు మాంస కృత్తులు వేయుడంవల్ల నత్రజని ఎరువు అధికంగా వేయాలి.

ఎకరానికి 10, 12 బండ్ల పశువుల ఎరువు వేయవలెను. ఇంకా సూపర్ ఫాస్ఫేట్, మ్యూరియేటు ఆఫ్ పొటాషియం వేయవలెను. ముఖ్యముగా ఎరువులను పూతమీద వున్నప్పుడు వేసినట్లయితే మంచి కాపుకు వస్తుంది. మరియు ఎరువులను వేసేటప్పుడు భూమిమీద వెదజల్లరాదు. గొర్రు తోలేటప్పుడు వరుస చాళ్లలో ఎరువులువేసి నీరుపెట్టిన మంచిది. కలుపును ఎప్పటి కప్పుడు తీసివేస్తే చాల మంచిది. విత్తనాలు చల్లిన ఆరువారాలకు మొక్కలు బాగా బయటికి వస్తాయి. అప్పుడు బోదెలనుఏర్పాటు చేసి నీరు పెట్టవలెను. మొక్కలు పైరు పిందెల మీదవున్నప్పుడు ఒక్కసారి నీళ్లు పెట్టవలెను. మొక్కల ఆకులన్ని రాలిపోయిన తర్వాత కాయలు రంగుమారిన తర్వాత పైరు కోయవచ్చును. పైరు కాకముందే కోస్తే గింజలని ముడతలుబడి పైరు దెబ్బతింటుంది. కనుక జాగ్రత్తగా పైరు అయిన తర్వాత కోయవలెను. సాధారణంగా ఎకరానికి 10 మణుగుల గింజలు 20 మణుగు పశుగ్రాసం పండుతుంది.

ఈ పైరుకు కూడా సాధారణంగా తెగుళ్ళు వస్తూ వుంటాయి. ఈ తెగుళ్ళ వచ్చిన చెట్లను వెంటనే పీకి పారవేయవలెను. అలా చేస్తే ఇతర మొక్కలకు అంత ఇదిగా ఈ వ్యాధి వ్యాపించదు. వర్షములు అధికంగా వున్నప్పుడు ఈ తెగులు ఎక్కువగా ఆకులమీద కనబడుతుంది. గోధుమ రంగుగల మచ్చలు మొదలైన లక్షణములు కనబడుతాయి. దానికి పెరోవెక్స్ గనుక చల్లితే ఈ రోగము తొందరగా పోతుందండి.

ఆకులలోని రసల్ పీల్చే పేర్చి నష్టపరిచే లీఫ్ హాప్ మాను బి. హెచ్. సి. గాని, డి. డి. టి. గాని, చల్లి అరికట్ట వచ్చును. కాయలు దొలిచి నష్టపరిచే పోల్ బోకర్ వలవగూడా చాలా నష్టము రావచ్చును. దీనికి బి. హెచ్. సి. గాని, డి. డి. టి. గాని చల్లి అపుచేయవచ్చును.

సోయాచిక్కుడు ఉపయోగాలు

సోయా చిక్కుడు పైరు పశుగ్రాసంగాను, పిట్టాహారంగాను, గింజలలో మంచి మాంసకృత్తులు తయారు చేయవచ్చును. వీటితో పేపర్ మొదలైనవి తయారు చేయవచ్చును. ఇంకా ఇతర పరిశ్రమలకు వుపయోగిస్తాయి. పచ్చి గింజలకు, బటాణీలకు మాదిరిగా వాడి చిక్కుళ్ళకంటే విలువ ఎక్కువ గనుక ఆహారంగా వుపయోగపడ్తాయి. ఒకవంతు సోయా చిక్కుడు పిండి, 4 వంతులు గోధుమపిండి, కలిపి చపాతీలుచేస్తే మంచి బలంగల ఆహారంగాకుండా అతిమూత్ర వ్యాధిని నివారిస్తుంది. సోయాచిక్కుడు పదార్థాలను వుపయోగించడంవల్ల షుగర్ తగ్గుతుంది. సోయాచిక్కుళ్లతో బిస్కత్తులు రొట్టెలు తయారు చేయవచ్చు. గింజలు నీటిలో నానబెట్టి పొట్టుతీసి, రుబ్బి పేస్ట్‌గా తయారైన పదార్థాన్ని మూడురెట్లు నీళ్లు కలిపితే సోయా పాలు తయారవుతాయి. ఇవి ఆహార పదార్థాలుగా వుపయోగపడతాయి. పుష్టికరమైన ఆహారం కల్గి ఇన్ని రకాలుగా వుపయోగపడే సోయాచిక్కుడు పంట రైతులకు స్వల్పకాలంలో హెచ్చు గిట్టుబాటు అవుతుంది.

2. మన శరీర అభ్యాస్తి గురించి కొద్దిగా సూచించి మన ఆహార పదార్థములు ఏవిధంగా వుపయోగ పడుతున్నాయో చెప్పండి?

మన శరీరంలో మాంస కృత్తులు, పిండి పదార్థములు, క్రొవ్వు పదార్థములు, ఖనిజములు, నీరు మొదలైన పదార్థములు గలవు. ఇవన్ని వివిధ అవయవాలలో వాటి పనుల్నిబట్టి వివిధ పాళ్లలో వున్నాయి.

3. సోయాబీన్సులో వున్న విశేషం ఏమిటో చెప్పమన్నారు?

ఇందులోవున్న పోషక పదార్థాలు, ఇతర ఆహార పదార్థాలలో కంటే ఎక్కువ. మాంసకృత్తులు చాలా ఎక్కువ. మిగిలిన క్రొవ్వు పదార్థముల ఖనిజ లవణములు, ఎ. బి. విటమిన్లు వున్నాయి. పిండి పదార్థములు తక్కువ. మాంస కృత్తులు, క్రొవ్వు ఎక్కువ గనుక ఆహారానికి ఎక్కువ వుపయోగం. చక్కెర అతి స్వల్పం.

4. సోయా బీన్స్లో మాంసకృత్తుల వుపయోగం చెప్పండి?

ఈ మాంస కృత్తులు చాలా మేలైనరకం. తేలికగా జీర్ణం అయ్యి, రక్తంలో చేరి బలం కలిగిస్తాయి. మన దేశంలు ఎక్కువగా శాఖాహారులు. మాంసాహారులు తక్కువ. కనుక సోయాబీన్సు వుపయోగిస్తే ఈ కొరత తగ్గగలదు. కోడిగుడ్డు సినలో తప్ప ఇంకా ఏ పదార్థములోను సోయాలో వున్నన్ని మాంస కృత్తులు లేవు. గోధుములలోకంటే సోయాబీన్సులో మాంస కృత్తులు రెండురెట్లు ఎక్కువ. సోయాబీన్సులలో మంచి నూనె తీస్తారు. ఇది తేలిగ్గా జీర్ణం అవుతుంది. కంపెనీల్లో మెత్తన్ల మీద తయారుచేసే ఈ నూనెవుపయోగిస్తారు.

5. సోయాబీన్సుయొక్క వుపయోగాన్ని చెప్పమన్నారు?

పంజాబులో వీటిని ముఖ్యాహారంగా వుపయోగిస్తారు. ఎక్కువగా వారు కోడిగుడ్లు, వేపనూనె మొదలగువాటికి బదులుగా ఈ సోయా బీన్సను వుపయోగిస్తారు. దీనిని ''శాఖాహార మాంసం'' అని పిలుస్తారు.అయినా మనదేశంమొత్తంమీద వాడకం తక్కువ. అపుపాలపై న జీవించే కొందరికి పాండురోగం వస్తుంది. అప్పుడు సోయా పాలను వుపయోగిస్తే ఈరోగం తగ్గుతుంది. శరీరం పొంగి నప్పుడు సోయాపాలను వుపయోగించిన ఆపొంగు తగ్గుతుంది. పిండి పదార్థములు తక్కువ గనుక అతిమూత్రవ్యాధి గల రోగులకు ఇది చాలా మంచి ఆహారం.

6. సోయాబీన్సు వలన ఇంకా ఇతర ఉపయోగాలు:

సోయా పాలతో పెరుగు తయారు చేయవచ్చును. మామూలు ఆవుపాలతో తయారుచేసిన పెరుగుతో తోడుపెట్ట వచ్చును. సోయాబీన్సుతో జున్నుగూడా తయారు చేయవచ్చును. దానిని జొన్నపిండితో కలిపి చపాతీలు చేస్తారు. ఇంకా ఇతర పిండివంటలు కేకులు, ఉబలరోటీ కూడా చేస్తారు. కొందరు కాపీకి బదులు, కాఫీ తయారు చేసినట్టే తయారుచేసి, ఉపయోగిస్తారు. రోజా సోయాబీన్సుతో అనేకరకముల ఉపయోగములు గలవు.

పశువైద్యం

(1) ఎద్దుకంటికి దెబ్బతగిలి, పుప్పు పూసినది నివారణ చెప్పమని వ్రాశారు?

దెబ్బ తగలగానే గ్రుడ్డు ఎర్రబడి, కను రెప్పలు వాసి వికదండి. అప్పుడే 90 పాళ్ల వేడినీళ్లలో 10 పాళ్ల పువ్వువే వడగట్టి ఆనీరు దూదితో కంటిలో పిండి గుడ్డు పైన కాపడం పెట్టినట్లైతే తగ్గిపోయివుండేది.

ఇప్పటికైనా మించిపోయిందేమి లేదండి. జడ్.ఏ.బి. చుక్కలు, ఉదయం 10 చుక్కలు, సాయంత్రం పదిచుక్కలు — కంట్లో వేసి చూడండి. తగ్గవచ్చు. జడ్.ఏ.బి. చుక్కలను ఇంట్లోనే తయారుచేసుకో వచ్చండి. జింక్

సల్ఫేటు, పటిక, బోరిక్‌పౌడరు ఒక్కొక్కడి రెండు వడ్లగింజల ప్రమాణం చొప్పున ఒక ఔన్సు నీళ్లలో వడకట్టండి. జడ్. ఏ. బి. చుక్కలు తయారవుతాయి.

(2) కుక్కపిల్లకు వంటినిండా పిడుదులు పట్టి వెళ్ళరు పీలుస్తున్నదన్నారు?

ముందు కుక్కపిల్ల వంటిపై వున్న పిడుదులన్ని తీసివేసి పళ్ల అంతా శుభ్రంగా కడగాలి. వారానికి కనీసం నాలుగుసార్లైనా సబ్బుతోరుద్ది స్నానంచేయిస్తు వుండాలి. పిడుదులు మళ్లీ పట్టకుండా వుండాలంటే కుక్కను కట్టివేసే స్థలం, శుభ్రంగా వుంచాలి. బి.హెచ్.సి. పొడిని కలిపి చల్లండి. అప్పుడు మీకుక్క ఆరోగ్యంగా వుంటుంది.

(3) బోర్డుమిశ్రమం తయారుచేసేవిధానం చెప్పమన్నారు?

ఆయిదు పౌన్ల మైలుతుత్తము పొడిచేసి, కరియబెట్టండి. ఇంకొక మట్టిపాత్రలోఆయిదు పౌన్ల సున్నపుకాళ్లను ముందు విరియించి, తర్వాత 25 గాలన్ల నీళ్లుపోసి, బాగాకలపండి. అపుడు మైలుతుత్తం కలసిన నీళ్లు సున్నపు నీళ్ల పాత్రలో సన్నగాపోస్తూ బాగా కలపండి. ఇలా కలపటంవల్ల వచ్చేదే బోర్డుమిశ్రమం. ఇదినుంచిది అవునో కాదో తెలుసుకోవటానికి వేరొక మార్గంవుంది.

బోర్డుమిశ్రమం తయారైన తర్వాత తెల్లటి ఇనుపకత్తిని అందులో ముంచండి. కత్తిమీద రాగిపూత లేకపోతే అదిసరిగా తయారైనట్టు. దానిని చెట్టుమీద నిరాక్షేపంగా చల్లవచ్చు. కత్తిమీద రాగిపూత వస్తేమాత్రం అందులో మరి కొంత సున్నపునీరు పోయవలసి వుంటుంది. ఈబోర్డుమిశ్రమాన్ని ఎప్పటికప్పుడు కలుపుకొని చల్లుతూ వుండాలి.

(4) గేదెకు మూడు మాసాలనుంచి మోకాలి నుంచి గూడవరకు ఎండిపోతున్నదని వ్రాశారు? కారణం మరియు చికిత్స తెలియచేయమన్నారు?

మీరు చెప్పిన లక్షణాలనుబట్టి నరాల బలహీనత వలన వచ్చివుంటుంది. రక్తలోపంవల్ల కూడా ఇలా జరగవచ్చు. అయినా పశువైద్యుని సంప్రదించి, కర్పూరతైలంతో బాగారుద్ది, వేన్నీళ్లతో కాపటం పెట్టిచూడండి. తగ్గవచ్చు.

(5) పశువులకు వచ్చిన మందగుది రోగాన్ని గురించి తన్నిరామ్మలనోపాయం వ్రాయమన్నారు?

పశువులకు ఈ జబ్బు ఎల్లప్పుడు వుండేబాధ. కొన్నిటికి ఒకకాలికి రావచ్చు. మరికొన్నిటికి రెండుకాళ్లకు రావచ్చును. పశువైద్యునితో సంప్రదించి, మందగుది వచ్చిన కాలుకు అయోడిన్ ఇంజక్షన్ఇచ్చిన కొన్నిరోజులకు ఈ రోగం తగ్గవచ్చు.

(6) ఆవు పాలుచేపుతుంది గాని ఎన్నివిధాల ప్రయత్నించినా, దూడను దగ్గిరకు రానివ్వటం లేదని వ్రాశారు?

రెండుమూడు రోజులు ఆవు వెనుకకాళ్లకు రాయిగట్టి, దాన్ని కదలకుండా, పట్టుకుని దూడను పాలకు వదిలిచూడండి. అప్పటికీ ఆవు దారికి రాకపోతే, ఆవు మూత్రం దూడవంటి మీదజల్లి, అపుడుదూడను మూడోనేటట్లు చూడండి. తల్లి బిడ్డమీద మరలుతోవచ్చు.

మన తోటలు

(7) శనగపైరు గవరగవరగా గోధుమరంగుకు మారుతుందని నివారణ చెప్పమని వ్రాశారు?

డి. డి. టి ఒక ఔన్సుకు రెండుగాలన్ల నీళ్ల చొప్పున కలిపి పైరుమీద చల్లండి. నివారణ మవుతుంది.

(8) మీ పుల్లిఆకుకు ముక్కపుట్టి బొబ్బలు తయారై చివరలు ఎండిపోతున్నవని నివారణ చెప్పమని వ్రాశారు?

డి.డి.టి ఒక ఔన్సుకు రెండుగాలన్ల నీళ్ల చొప్పున కలిపిచల్లండి. ఉల్లి చివరలు ఎండటం తగ్గిపోతుంది.

(9) పెసరచేలకు మినపచేలకు చిలకపురుగులు పట్టి ఆకులను తినివేస్తున్నవన్నారు? అవి గ్రుడ్లు పెట్టి పిల్లలుచేస్తే పెసరకాయలకు మినపకాయలకు, గొంగళి పురుగులువంటివి పడతాయని, ఆందోళనగా వుందన్నారు? నివారణోపాయాలు చెప్పమన్నారు?

ఎండ్రిన్ ఒక ఔన్సుకు నాలుగు గాలన్ల నీళ్లు కలిపి పైరుమీద చల్లండి. పురుగు నివారింపబడుతుంది.

(10) టమేటోచెట్లకు పురుగుపట్టి కాయలను పాడుచేస్తున్నదని నివారణోపాయాలు చెప్పమన్నారు?

ఎండ్రిన్ ఒక ఔన్సుకు నాలుగుగాలన్ల నీళ్ల చొప్పున కలిపి చల్లండి. పురుగు నశిస్తుంది. పైరు బాగునడుతుంది.

(11) దోసతీగెలకు ఎర్రగా గుండ్రంగావుండే రెక్కపురుగు పట్టిందన్నారు. పిందెలు వంకరగాను, పురుగులతోను వుంటున్నవని వ్రాశారు? పురుగు నశించటానికి ఉపాయం చెప్పమన్నారు?

బి.హెచ్.సి. అనే మందు ఒక ఔన్సుకు రెండు గాలన్ల నీళ్లచొప్పున కలిపిచల్లండి. పురుగు నశిస్తుంది. పైరు బాగుపడగలదు.



(12) దొడ్లో నారింజచెట్టుకు పదిహేను రోజులుగా చుట్టూ పురుగుపట్టి తినడంవల్ల కొమ్మలపై బిరడంతాపోయి, లోపలిభాగం తెల్లగా కనబడుతున్నదని వ్రాశారు. నివారణోపాయం చెప్పమన్నారు?

బి. హెచ్.సి 50 శాతం ఔన్సుకు రెండు గాలన్ల నీళ్లచొప్పున కలిపి చల్లండి. నివారణమవుతుంది.

(13) జీడిమామిడి పెరిగే విధానం వ్రాయమన్నారు?

జీడిమామిడి ఎకరానికి పందచెట్లు వుండేటట్లు నాటాలి. మంచి బరువైన గింజల్ని ఎన్నుకొని, అడుగులోతున గుంటలు త్రవ్వి ఒక్కొక్క గుంటలో రెండుమూడు గింజలు జూన్ నెలలో తొలకరితో నాటాలి. 20రోజుల్లో మొక్కలు బయటికి వస్తాయి. ఒకనెల తర్వాత గుంటకు ఒకమొక్క చొప్పున వుంచి, తతిమ్మా మొక్కల్ని తీసి వేరేచోట నాటాలి. ఇలా జీడిమామిడితోటను పెంచితే నాలుగైదు సంవత్సరాలలో తోట కాపుకువస్తుంది.

చుండు

(14) కొంతమంది శ్రోతలు చుండు అను వ్యాధిని గురించి అడిగారు?

చుండు అనేది చర్మవ్యాధండి. మామూలుగా జాలు పరిశుభ్రంగా వుంచుకోకపోవడంవల్ల ఈ జబ్బున్న వ్యక్తులు దువ్వెన,తలగుడ మొదలగు వస్తువులను వుపయోగించటంమూలంగా ఈ జబ్బు మంచివారికి కూడారావచ్చు.

సీకాయితోగాని కుంకుళ్లతోగాని, రోజు రోజువిడిచిరోజు తలఅంటుకుంటూ శిరోజాలను బాగాఆరనివ్వి, పరిశుభ్రంగా వుండి అంటులేని దువ్వెనతో దువ్వుకుంటూ, వుంటే ఈ జబ్బు రాదండి. వీలైనంతవరకు ఆ వ్యాధివున్నవారు వుపయోగించిన సబ్బులను ఉపయోగించరాదు. తలంటుపోసుకొన్న తర్వాత తల ఆరనివ్వరు. ఇలా చేయుట కూడా మంచిదికాదు.

ఈ వ్యాధి వున్నప్పుడు నిమ్మరసం మర్దనచేసి చూడండి. రోజువిడిచిరోజు ప్రతిసారి నిమ్మకాయ రసంతో మర్దించిన యెడల ఈ వ్యాధి తగ్గగలదు.

మినుములో మిశ్రమపంటగా ప్రత్తివేయు పద్ధతి

ఉత్తరాలకు వ్యక్తిగతంగా సమాధానమిచ్చుటకంటె పత్రికాముఖాన ప్రకటన ఎంతో ఆవశ్యకమని గుర్తించి వివరంగా వ్రాస్తున్నాను. శ్రద్ధతో రైతుసోదరు లీ పద్ధతులను అనుసరింతురని ఆశిస్తున్నాను.

మామూలు పద్ధతిలో మినుము జల్లి కోత, కట్టివేత అయిన వెంటనే 1'' అం. లోతు బెజ్జములో 3 లేక 4 గింజలు వేయవలెను. కలుపు ఎక్కువగా ఉంటే పైపాటు అవసరం కావచ్చు గనుక ఈ బెజ్జములు సమదూరములు గల వరుసలలో నుండుట మంచిది. మినుములో వేసేచెట్టు ప్రత్యేకం వేసినంత పెద్దదికాదు గనుక అడ్డం 21'' అం. లు, నిలువు 18'' అం. లు ఉంటే చాలు. త్రాడుపట్టి లైనులు వేయుట కష్టం. కనుక 21'' అం. ల ఖాళీలో ఒక కర్రకు 4 సీలలు వేయించి, రెండు వానములు ఏడిక్రలుగా వేయించి మనుషులు లాగే ఏర్పాటుతో దంతి చేయించవలెను. దీనితో పట్టుగ్గురుమనుష్యులు 5 ఎకరాలలో సులభంగా లైన్లు వేయగలరు.

గింజలు వేసేముందు పేడనీళ్లువేసి గద్దుపైన కలిపిగాని, చిక్కటి పేడనీళ్ళు గంగాళంలో వేసి గింజలు ముంచిగాని పేడచుట్టుకొనునట్లు చేయవలెను. ఇలా చేయుటవల్ల గింజలపై నుండు దూదిపీచు బెజ్జములోని చెమ్మ గింజకు సోకుటకు అడ్డురాదు. ఏ పరిస్థితిలోను గింజలు వేసిన బెజ్జంపూడ్చరాదు. కాని ప్రక్కలను పైన

మన పంచాయితీలు

శిక్షణ శిబిరం

ఒంగోలు తాలూకా మద్దిపాడు పంచాయతీ సమితి యాజమాన్యమున కొత్తకోటలో మూడు రోజులు గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం నడుపబడెను. శ్రీ మోపర్తి పున్నయ్యచౌదరి (సమితి అధ్యక్షులు) ప్రారంభోత్సవ సభ కధ్యక్షత వహించారు. శ్రీ ఎ. పున్నయ్యశాస్త్రి (బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు) గారు, యీ శిక్షణశిబిర ఆశయాలు వివరించారు.

శ్రీ ఆర్. బాసయ్య (గ్రామసేవక్) గారి వందనాలతో కార్యక్రమం ముగిసింది.

సమితి అధినేతలకు సన్మానం

నరసాపురం పంచాయతీ సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఘనసన్మానము దొడ్డిపట్ల జిల్లా పరిషత్తు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ సంగిత రామమూర్తి, ఉపాధ్యాయ విద్యార్థి బృందములవారు చేశారు. పురప్రముఖులు శ్రీ చేగొండి రామదాసునాయుడుగారి అధ్యక్షతను నరసాపురం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చేగొండి వెంకట హరిరామజోగయ్యగారికి, ఉపాధ్యక్షులు శ్రీ తాళ్ళూరి కుమారస్వామిగారికి ఘన సమ్మానసభ జరిగినది. సభకు పలువురు పుర ప్రముఖులు విచ్చేసిరి.

శ్రీ వెంపరాల రామమూర్తిగారు, ఉపాధ్యాయులు, విద్యార్థుల అధ్యక్ష, ఉపాధ్యక్షుల గుణగణములను ప్రస్తుతించారు. ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఇందుకూరి విశ్వనాథరాజుగారు వందన సమర్పణము చేశారు.

సోంపేట

శ్రీకాకుళం జిల్లా సోంపేట పంచాయతీ సమితిలో యున్న గోకర్ణపురం గ్రామములో 150 ఇండ్లు పూర్తిగా పరశురామప్రీతి అయి నందున, ప్రజల సహాయముకొరకు సమితి అధ్యక్షులు శ్రీ గన్ని పద్మనాభరావు, బ్లాకు డెవలపుమెంటు ఆఫీసరు శ్రీ పి. నరసింహారావు, శ్రీ సిందిరి రామస్వామి, శ్రీ మల్లా అప్పలస్వామి, శ్రీ అప్పన్నపాడి, సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజరు శ్రీ పి. కృష్ణమూర్తి ప్రజలనుండి విరాళములు వసూలుచేసి తే 10—12—'60 దీ మధ్యాహ్నం అయిదు వందల రూపాయల విలువగల బట్టలు, నాలుగు వందల రూపాయల రొక్కము అగ్ని బాధితులకు యిచ్చి సహాయము చేసిరి.

లక్షలాది ప్రజల హృదయాలను చూరగొన్న పత్రిక.
సినిమా ప్రపంచ యదార్థ జీవితమును కన్నులకు గట్టినట్లు చూపించే ఏకైక పత్రిక.
హిందూనేశన్
(వారపత్రిక)
23—12—60 తెలుగు, కెనరీస్, తమిళంలో ప్రచురింపబడును.
డిపాజిట్లు చెల్లింపగల ఏజంట్లు ప్రతిచోట కావాలి.
కాపీ ధర 1 కి 13 న. పై. మేనేజరు:
హిందూనేశన్
15 సృష్టి రోడ్డు, శాంతినగర్, బెంగుళూరు 1

రోలింగ్ షట్టర్సులో 16'' గేజి స్టీలు వాడటానికి
స్వస్తిక్ ప్రప్రథమ ప్రముఖ మాన్యుఫాక్చరర్లు

Rains can't harm them!
SWASTIK
STEEL ROLLING SHUTTERS
Manufacturers of:—All Steel Rolling Shutters
Vertical Rolling Shutters, Airy Ventilated Rolling Grills
Gear & Electrically Operated Rolling Shutters,
Collapsible Gates, New Type of Shutter Gates, Etc.
Pioneer Manufacturers of 24" steel lathes in India
SWASTIK ROLLING SHUTTERS & ENGINEERING WORKS
Opp. C. Rly. Parel Station, Bombay-12.
Phones: 62041, Res.: 61821 Grams: "SWASTIKROL"
ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

కృష్ణాజిల్లా ఇందుపల్లి గ్రామంలో నిర్మింపబడిన శ్రీ వెనిగళ్ళ వెంకటప్పయ్య స్మారకచిహ్న పశువైద్యశాల. విజయవాడ పాలనసరఫరా ప్రత్యేకాధికారి డాక్టరు మల్లాది కామేశ్వరరావు 14-12-60 న ప్రారంభోత్సవం చేశారు.



టాటావారి
501
బార్ సబ్బు



క్రొత్త సైజు
క్రొత్త ప్యాకేజి
క్రొత్త పరిమళము
మలబార్
శాండల్‌వుడ్
సబ్బు
మలబారు సబ్బుయొక్క నవ్య పరిమళము అత్యాహ్లాదకరమగు చల్లని గాలివలె మీకు కోసము— మృదువైన నురుగుతో మీ చర్మమునకు నిరంతర సౌందర్యమును కలుగజేయును. ఈ దినమే మీ అంగడిలో ఈ సబ్బుకై అడగండి.
వెజిటబుల్ సోప్ వర్క్సు కొచ్చిన్
కాలికట్-1

Wilson

మీరు ఆనంద పరవశులు అగుదురు...



రు. 7/75 న.పై.

ధీరజ్ వారి సరికొత్తది విల్సన్-గ్లోరీ (రిజిస్టర్డ్) కొనునప్పుడు

అనేక ఇతర ఆకర్షణీయ విల్సన్ రకములు రు. 3/75 న.పై. మొదలుకొని రు. 25/- వరకూ దొరకును.

అమితానందంతో [illegible]

కలకత్తా, మద్రాస్, అహ్మదాబాద్, బెంగుళూర్, పాట్నా, ఢిల్లీ, లక్నో, జైపూర్

హోల్ డిస్ట్రిబ్యూటర్లు: కిరన్ అండ్ కో., బొంబాయి-58



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రపత్రికలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించ బడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ సోము వీరభద్రయ్య, జాజ్వారు	11—00
శ్రీ బి. పి. విఠల్, విజయవాడ	5—00
శ్రీ ఎ. కె. రాజా, త్రిమలగెర్రి	5—00
శ్రీ బిల్ల సమ్మయ్య, దేశాయిపేట	5—00
శ్రీ ఆరిగెల ఆదినారాయణ, ఆరిగెలవారిపాలెం	5—00
శ్రీ పలగాని కోటిరత్నం, తాడేపల్లి	5—00
శ్రీ వింజమూరి రంగయ్య అండ్ సన్, మంగళగిరి	5—00
శ్రీమతి అడవికొలను వెంకటసుబ్బమ్మ, ఏలూరు	5—00
చతుర్వేదుల పట్టాభిరామశాస్త్రి	3—00

రూ. 2—00 లు విరాళ మిచ్చినవారు:— జి. కాంతారావు, డి. అప్పలరాజు, సి. భాస్కర్.

రూ. 1—00 లు విరాళ మిచ్చినవారు:— అప్పన అప్పలనాయుడు.

నిన్నటివరకు వసూలయిన మొత్తం రూ. 1,30,802—14

మొత్తం రూ. 1,30,858—14

శ్రీ శారదాదేవి జన్మదినోత్సవం

రాజమండ్రి, డిశంబరు 15:— భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంసదేవుని సతీమణి మాతా శ్రీ శారదాదేవి 108వ జన్మ దినోత్సవం సముచిత భక్తిశ్రద్ధలతో ఇచ్చట జరుపబడింది. ఉదయం రామకృష్ణ మఠంలోనూ రామకృష్ణ సేవాసమితిలోనూ పూజా హోమా దులు జరిగాయి. సాయంకాలం రామకృష్ణ సేవా సమితిలో శ్రీమతి బత్తుల కామాక్షమ్మ గారి అధ్యక్షతను బహిరంగ సభజరిగింది.

అందులో మాతృశ్రీ జీవితాదర్శాలను గురించి శ్రీ చెరుకుపల్లి జమదగ్నిశర్మ, శ్రీమతి అద్దేపల్లి వివేకానంద దేవిగార్లు విపులంగా ఉపన్యసించారు.

రామకృష్ణ మఠాధ్యక్షులు స్వామి నిర్విణ్ణానంద [illegible] నిత్య జీవితంలో ధార్మిక జీవనం గడపాలనీ ముక్తికి [illegible] మననం చెయ్యాలనీ చెప్పారు.

అనంతరం శ్రీ [illegible] 'శ్రీకృష్ణ లీలలు' హరికథాగానం చేశారు.

శ్రీ కనకరావుకు సన్మానం

విజయవాడ, డిశంబరు 19:— శ్రీ కల్పనా కళామందిర్ మూడవ వార్షి కోత్సవము ప్రముఖ కళాకారులైన శ్రీ ఎ.జి.ఎం. సోమయాజులు అధ్యక్షతన శ్రీ వెలిదండ్ల హను మంతరాయ గ్రంథాలయములో ఈమధ్య జరిగి నది. శ్రీ టి.వై. కోటేశ్వరరావు ప్రార్థనాగీతముతో కార్యక్రమము ప్రారంభమైనది. ఈ సంవ త్సరము ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యులుగా ఎన్నికైన శ్రీ ముంకర కనకారావుగారికి సన్మానము జరిగినది. కళామందిర్ నిర్వాహకులు శ్రీ జి. జోషి శ్రీ కనకారావుగారిని పూలమాలాలంకృతులను చేయగా దర్శకులు శ్రీ జి. కె. ప్రసాద్ శాలువతో వారిని సన్మానించిరి. తదనంతరము శ్రీ జి. జోషి, శ్రీ పి. ఫిలిప్, శ్రీ జి. కె. ప్రసాద్ గారలు శ్రీ కనకారావుగారి కళాసేవ, నిర్విరామకృషిని గురించి ప్రసంగించిరి. శ్రీ కనకారావు ఉచితరీతిని జవాబు చెప్పిరి.

తదనంతరము నూతన సంవత్సర కార్యవర్గ ఎన్నిక జరిగినది. కార్యదర్శి: శ్రీ జి. జోషి కమిటీ సభ్యులు: శ్రీ పి. ఫిలిప్, శ్రీ ఎ. అప్పల రాజు, శ్రీ జి. కె. ప్రసాద్. ఆఫీస్ [illegible]: శ్రీ ఆర్. వి. పి. రాజు, రిహార్సిల్ ఆర్గనైజరు: శ్రీ పి. నరసింహరాజు. ఆర్టిస్ట్ శ్రీ యస్. బాబూరావు. నృత్య దర్శకుడు: శ్రీ పి. టి. బాలాజీసింగ్, సంగీత దర్శకుడు: శ్రీ బెస్సీ. దర్శకుడు: శ్రీ జి. కె. ప్రసాద్‌గార్లు.

ప్రముఖ కాంగ్రెసువాది మరణం

నర్సారావుపేట, డిశంబరు 19:— ప్రముఖ కాంగ్రెస్ సేవకుడు పాటిమళ్ళ సుబ్బారావుగారు తమ 68వ ఏట యీనెల 14వ తేదీ రాత్రి హృద్రోగమువల్ల మరణించారు.

వీరి నిస్వార్థ సేవకు ఫలితముగా 1937లో నర్సారావుపేట పురపాలక సంఘానికి ప్రథమ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకొని గౌరవించారు.

వీరి మరణవార్త విన్నతోడనే పట్టణములో అశేష ప్రజానీకము వీరి భౌతిక కాయాన్ని దర్శించారు. స్థానిక పురపాలక సంఘ విద్యాసంస్థ లను యీ నెల 15వ తేదిన సంతాప సూచక ముగా మూసివేశారు.

వీరికి అయిదుగురు పుత్రులు ఉన్నారు పుత్రికలు, సతీమణి, మనుమలు, మనుమరాండ్రు గలరు.

నర్సారావుపేట మండల కాంగ్రెస్ సంఘము వారు శ్రీ కొత్త సత్యనారాయణగారి అధ్యక్షతన సమావేశమై ఏకగ్రీవముగా సంతాప తీర్మానము చేశారు.

మంత్రులకు పౌరసన్మానం ఏర్పాటు

వీరవాసరం, డిశంబరు 21:— వీరవాసరం మేజరు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ పర్వతనేని సూర్యారావు అధ్యక్షతను సమా వేశమై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పళ్లంరాజు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ సత్యనారాయణరాజు గార్లకు యీనెల 25వ తేది ఉదయం 8 గంట లకు పౌరసన్మానం చేయుటకు నిర్ణయించారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాదు, డిసెంబరు 22:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య డిసెంబరు 22న వాల్తేరు నుంచి నిడదవోలు బయలుదేర్తారు. ఆయన సెట్టిపేట, చింతలపూడి, ఏలూరు, భీమడోలు, తాడేపల్లి గూ డెం, తణుకు, వేలుమరు, మంచలి, భీమవరం, జువ్వలపాలెం, పెండ్ర, వీరవాసరం, పాలకొల్లు, నరసాపురం, పద్మరాజపురం, ఇంగుదు (తూర్పు గోదావరి) మలికిపురం, అమలాపురం, కొత్త పేట, కాకినాడ, అన్నవరం, తొండంగి, తుని, పిఠాపురం, పెద్దాపురం, రామచంద్రపురం, మాచవరం, రాయవరం, రాజమండ్రి, ద్వార పూడి పర్యటించి డిశంబరు 30న హైదరాబాదు చేరుకొంటారు.

మహాత్మాగాంధి సిద్ధాంతాలు

అమలుజరపాలని శ్రీ అల్లూరి

ఆగిరిపల్లి, డిశంబరు 20:— 'భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధీ, ఆంధ్రరాష్ట్రం సాధించిన పొట్టి శ్రీరా ములు గార్ల శిలావిగ్రహాలను మీరు ఆవిష్కరింప జేయమని నన్ను కోరినందుకు [illegible] ర్యంగా నేను భావిస్తున్నాను" అని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుశాఖామాత్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న సాయంత్రం ఇక్కడ కన్యకాపరమేశ్వరీ గ్రంథాలయం ఆవరణలో మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములుగార్ల శిలా విగ్రహాలను ఆవిష్కరిస్తూ అన్నారు.

శ్రీ యిందూరి వెంకటరత్నం జెండా ప్రతి ష్ఠాపన చేశారు. శ్రీ హరేపల్లి బుచ్చయ్య అధ్య క్షత వహించారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తన ప్రసం గంలో భారతదేశానికి కీర్తి ప్రతిష్ఠల నార్జించిన ఈ నాయకుల శిలావిగ్రహాలను ప్రతిష్ఠించడమే కాకుండా వారి సిద్ధాంతాలను అమలు జరపవలసిందని ప్రజలను ఉద్బోధించారు.

ఆగిరిపల్లి పుణ్యక్షేత్రానికి, యాత్రికులకు కావలసిన సౌకర్యాల విషయంలో ఆరోగ్య మంత్రు లతో సంప్రదించగలనని శ్రీ రాజు అన్నారు.

ఆయనకు ఆగిరిపల్లి వైశ్య సంఘంవారు సన్మాన పత్రం సమర్పించారు.

పంచాయితీ [illegible] గ్రామ పౌరులు స్వాగతం ఇచ్చారు.

శ్రీ కోరాడకు సన్మానం

హనుమాన్‌జంక్షన్, డిశంబరు 17:— విఖ్యాత నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు విదేశములలో నాట్య ప్రదర్శనము లిచ్చి భారతదేశమునకు గౌరవ ప్రతిష్ఠలు తెచ్చిన సందర్భమును పురస్కరించుకుని హనుమాన్ జంక్షన్‌లో ఇటీవల సన్మాన సభ ఏర్పాటు చేయబడినది. సంగీత లలిత అకాడమీ సభ్యులు ఆంధ్ర నాటక కళాపరిషత్ అధ్యక్షులు శ్రీ యం.ఆర్. అప్పారావు అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. గ్రామపెద్ద తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆరిపాటి లక్ష్మయ్య స్వాగతం చెప్పారు. స్థానిక పంచాయితి అధ్యక్షులు శ్రీ జి. పోతురాజు సన్మానితులకు పుష్పహారాలు వేశారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ ఆరిపాటి సత్యనారాయణ శ్రీ కోరాడ నరసింహారావు గారికి సన్మానపత్రం సమర్పించారు. హనుమాన్ జంక్షన్ పౌరులచే శ్రీ ఆరిపాటి రామకోటేశ్వరరావు గారిచే నూతన వస్త్రములు బహుకరించ బడెను. శ్రీ ఓ. అప్పలస్వామి శ్రీ కోరాడకు పట్టువస్త్రములు బహూక రించారు.

శ్రీ యం. ఆర్. అప్పారావు మాట్లా డుతూ భారతదేశ గౌరవ ప్రతిష్ఠలను పెంపొందింప చేసిన శ్రీ నరసింహా రావు అయిన కొనియాడిరి. మనదేశం ఆర్థికంగా చాలా వెనుకబడి వున్నప్పటికీ శ్రీ నరసింహారావుగారి లాంటి కళాకారుల ప్రతిభవల్ల ఆంధ్ర దేశమేకాక [illegible] కూడ గర్వించు చున్నారని [illegible]. శ్రీయుతులు డాక్టరు వెంకటేశ్వరరావు వి. వి. నరసింహారావు, కె. వెంకటరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ కోరాడ తన కృతజ్ఞతా ప్రసంగంలో హనుమాన్ జంక్షన్ పౌరులకు అధ్యక్షులకు అభినందనలు తెల్పారు. అనేక ప్రభుత్వం విదేశాలకు వెళ్ళుటకు సహకరించినందుకు కృత జ్ఞత వెల్లడించారు.

శ్రీ కె. వి. రాఘవరావు అభినందనలు తెల్పారు. అతిథులకు శ్రీ వి. అప్పలస్వామి విందుచేశారు.

కృష్ణాజిల్లా టీచర్సుగిల్డు

ఏలూరు, డిసెంబరు 17:— కృష్ణాజిల్లా టీచర్సుగిల్డు నూతన కార్యనిర్వా హక వర్గం 1963 సంవత్సరంవరకు ఈ కమిటీ అమలులో వుంటుంది.

అధ్యక్షులు:— శ్రీ ఎ. పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు:— శ్రీ ఎ. యస్. ప్రకాశరావు, కార్యదర్శి:— శ్రీ వి. ప్రభాకరరావు, సంయుక్త కార్యదర్శి:— శ్రీ ఎ. పూర్ణచంద్రరావు.

సభ్యులు:— శ్రీయుతులు వి. వెంకటేశ్వర రావు, జి. రామచంద్రరావు, పి. రామచంద్రరావు, కె. రామశాస్త్రి, యస్. రఘునంద్రరావు, కె. జగన్నాథం, ఎ.వి. సుబ్బారావు, కె. శోభనాద్రి, ఎ. దక్షిణామూర్తి, బాలసుందరం, ఆర్. నాంచా రయ్య, వి. శ్రీరామశర్మ, యమ్. నాగయ్య, యస్. సత్యనారాయణ, కె. పి. సింగు, శ్రీమతి ఎ. కోటేశ్వరమ్మ.

ఆర్గనైజర్సు.

గుడివాడజోన్:— శ్రీయుతులు వి.రంగస్వామి ఆర్. జనార్దనరావు, దివిచిలిపట్నం:— శ్రీయు తులు కె. వరదాచార్యులు, యస్.వి.కృష్ణారావు పామర్రు:— శ్రీ హెచ్.తిమ్మరుసు, చల్లపల్లి:— శ్రీ టి.కోటేశ్వరరావు, నూజివీడు:— శ్రీ కె.హెచ్. శ్రీనివాసరావు, విజయవాడ:— శ్రీయుతులు టి. అప్పారాయశర్మ, డి. నరసింహాచార్యులు. ఉయ్యూరు:— శ్రీ పి. సీతారామరాజు. నందిగామ శ్రీ జి. వెంకటేశ్వరరావు.

కంపోస్టు ఎరువు తయారు పద్ధతిని గురించి మధిరలో, ఎర్రుపాలెంలో వారం రోజులపాటు మధిర పంచాయితీ సమితి ఆధ్వర్యమున మూర్తి శివరామమూర్తి, హమీద్ సిద్దిఖీ వ్యవసాయ విస్తరణ ఉద్యోగులచే తరగతులు జరుపబడి రైతులకు శిక్షణ నిచ్చుట జరిగినది.

హనుమకొండలో విద్యార్థుల హాస్టలు

మంత్రిణి శ్రీమతి మసూమా బేగంచే శంకుస్థాపన

(మన విలేఖరి)

వరంగల్, డిసెంబరు 20:— హనుమకొండలో వెనుకబడిన తరగతుల విద్యా ర్థుల హాస్టలుకు నిన్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి మసూమా బేగం శంకుస్థాపన చేస్తూ ఈ హాస్టలులో వెనుకబడిన తరగతుల విద్యార్థులతోపాటు ఇతరకులాలవారికి కూడా అవకాశం ఉంటుందనీ, ఐక్యతాభావం పెంపొంద డానికి ఇలా ఉద్దేశింప బడిందనీ అన్నారు.

రాష్ట్రంలో దాదాపు 400 ప్రయివేటు యాజమాన్యాలగల హాస్టలులూ, అరవై ప్రభుత్వ హాస్టలులూ కలవనీ, అయితే తెలంగాణా ప్రాంతంలో తక్కువగా ఉన్నవనీ, తెలంగాణా ప్రాంతానికి ఎక్కువ లభించేందుకు తృతీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం పరిశీలించడం అవసరమన్నారు.

జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ ఇ. వెంకట్రామ నరసయ్య అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కె. కనకరత్నమ్మ స్వాగత పత్రం సమ ర్పించారు.

మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ ఏ. బుచ్చయ్య జిల్లాకలెక్టరు శ్రీ మొహిసిన్‌బిన్ షబ్బీర్ సంఘ సేవాశాఖ డైరెక్టరు శ్రీ బి. రాజారావు, శ్రీమతి శ్యామలాదేవి మాట్లాడారు.

తర్వాత మంత్రిణి మహిళాసంఘం సమావేశంలో పాల్గొన్నారు. తర్వాత శ్రీమతి మసూమాబేగం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్ళారు.

నాగార్జునసాగర్‌లో మునిగిపోయే అడవులు

ప్రజల వినియోగానికి రాష్ట్రప్రభుత్వ సమ్మతి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 21:— నాగార్జునసాగర్ రిజర్వాయర్ క్రింద మునిగి పోయే గుంటూరు జిల్లాలోని కొన్ని అడవులు వృథా కాకుండా ప్రజలు స్వేచ్ఛగా వినియోగించు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. రిజర్వాయర్ ఏర్పాటయిన అనంతరం ఈ అడవులు నీటిలో మునిగిపోవడానికి అవకాశంగా పరిణమించవచ్చునని భావించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసికొన్నది.

చిరువోల్లంకలో 200 మంది కమ్యూనిస్టుల రాజీనామా

అవనిగడ్డ, డిసెంబరు 21:— దివిసీమలోని చిరువోల్లంక గ్రామంలో కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు 200 మంది పార్టీతో సంబంధాలను తెంచుకుంటూ, శ్రీ పెద సింగు నాగేశ్వరరావు అధ్యక్షతన ఇటీవల జరిగిన బహిరంగసభలో ప్రకటించారు.

వారి ప్రకటనలో యిలావుంది: "మాకు చిర కాలంగా కమ్యూనిస్టు పార్టీతో వున్న సంబంధాలను వదలుకొంటున్నాం. ప్రస్తుత రాజకీయ పరి స్థితులలో కమ్యూనిస్టు పార్టీ అవలంబించు చున్న వైఖరికి నిరసనగా మేము ఆపార్టీకి రాజీ నామా చేస్తూ కాంగ్రెసులో చేరి కాంగ్రెసును బలపరచుటకు యిందుమూలంగా ప్రమాణం చేస్తూ ప్రతిజ్ఞ తీసుకొంటున్నాం" అని శ్రీయు తులు కొక్కిలిగడ్డ యీశ్వరుడు, మేరుగు మాణిక్యం, కొక్కిలిగడ్డ జగన్నాథం, వడుగు సహదేవుడు మొదలగువారు 200మంది సంత కాలుచేసి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు పంపారు. బహిరంగంగా యీ ప్రకటన చదవబడి అంగీకరించబడింది.

ఆంధ్ర ప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు శ్రీ పెదసింగు లక్ష్మణరావు సభను ప్రారంభిస్తూ చిరువోల్లంక గ్రామస్థులు కమ్యూనిస్టుపార్టీనుంచి రాజీనామా చేయాలని నిశ్చయించుకొన్నందులకు సంతోషము వెలిబు చ్చారు. దివిసీమ రైతు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కోట కేశవవెంకటేశ్వర్లు గారు కాంగ్రెసుచరి త్రను వివరించారు. కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న చర్యలను ఖండించారు. అందరు సమైక్యంగా నడవాలన్నారు.

పార్లమెంటుసభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణా రావు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీనుంచి రాజీనామా చేసివచ్చినవారినందరినీ ఆహ్వానిస్తూ యీనాడు కమ్యూనిస్టుపార్టీ యెంత దేశద్రోహ విధానాన్ని అవలంబించుచున్నదో వివరించారు. సరిహద్దు వివాదంలో చైనాను కమ్యూని స్టులు బలపరచుచున్నారనీ, యింతకంటే దేశ ద్రోహం మరేమీ లేదనీ విమర్శించారు. కమ్యూ నిస్టు పార్టీనుంచి రాజీనామా చేసివచ్చినవారందరూ కాంగ్రెసులో చేరి బలపరచాలని, కాంగ్రెసు ఆశయసిద్ధికొరకు కృషిచేయాలని విజ్ఞప్తిచేస్తూ కాంగ్రెసు అండదండగ వున్నవారికి కాంగ్రెసు పార్టీ తరఫున మేముకూడ అండగా వుండగలమని అన్నారు. దివితాలూకా మత్స్య పారిశ్రామిక సంఘ కార్యదర్శి శ్రీ సైకం సూర్యప్రకాశ రావుగారు అభినందనాలు చెప్పారు. సభకుముందు నాయకులను ఊరేగించారు. మాచవరం, వి. కొత్తపాలెం, కోసూరివారిపాలెం, రామచంద్ర పురం గ్రామాలనుండి కూడ కాంగ్రెసువారు సభలో పాల్గొన్నారు. ఉత్సాహపూరితంగా ఆ గ్రామం లోని ప్రజలంతా సభలో పాల్గొని జయప్రదం చేశారు. (ఎ. వి)

ఆదిలాబాద్‌లో పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సస్పెన్షన్

హైదరాబాద్, డిశంబరు 21:— ఆదిలాబాద్‌లో పరిశ్రమల వాణిజ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ అహ్మదుల్లాఖాన్‌ను వెంటనే సస్పెండ్‌చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

కొన్ని అక్రమాలనుగూర్చి విచారణ జరుపు తోంది. ప్రభుత్వం ఈ ఉత్తర్వు చేసింది.

• • •

సిద్దిపేట, నిజామాబాదులోని ప్రయివేటు కళాశాలలను వెంటనే రాష్ట్రప్రభుత్వం తీసుకో డానికి నిర్ణయించింది.

షెడ్యూలు జాతుల శాసన సభ్యుల కన్వెన్షన్

ఆహ్వాన సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 21:— అఖిల భారత షెడ్యూలు కులాల, జాతుల శాసన సభ్యుల కన్వెన్షన్ ఫిబ్రవరి 4న ఇక్కడ జరుగుతుందనీ, దీని ప్రారంభించడానికి ప్రధాని నెహ్రూ అంగీకరించారనీ ఆహ్వానసంఘ కార్య దర్శి శ్రీ జె. బి. ముత్యాలరావు ఇవాళ తెలియ జేశారు.

ఆహ్వానసంఘసభ్యులు ఈనెల 30వ యిక్కడ సమావేశమవుతారనీ, కన్వెన్షన్‌కు జరుపవలసిన ఏర్పాట్లను గూర్చి తుదినిర్ణయించేస్తారనీ కేంద్ర సమాజాభివృద్ధి డిప్యూటీమంత్రి శ్రీ ఓ. యస్. మూర్తి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారనీ శ్రీ ముత్యాలరావు తెలియ జేశారు.

అఖిల భారత కార్మిక సదస్సు

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

హైదరాబాదు, డిశంబరు 21:— ఫిబ్రవరినెల రెండవ వారంలో ఇక్కడ అఖిల భారత కార్మిక సదస్సు ఏర్పాటు చేస్తారని రాష్ట్ర వ్యవసాయ కార్మికమంత్రి శ్రీ యస్. రామచంద్రా రెడ్డి పత్రికావిలేఖరులకు ఇవాళ తెలియజేశారు. కేంద్రకార్మికమంత్రి శ్రీ జి. యల్. నందా ఈ సదస్సును ప్రారంభిస్తారనీ, కార్మిక చట్టాలు, క్రమశిక్షణస్మృతి, యాజమాన్యంలో కార్మికులు పాల్గొనడం మొదలగు విషయాలు చర్చిస్తారనీ యజమానుల, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల కార్మి కుల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారనీ శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటించారు.

తెలంగాణాలో అసెంబ్లీ పార్లమెంటు నియోజక వర్గాలు

సమాచార సేకరణకు ఉపసంఘ నియామకం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 21:— తెలంగాణా ప్రాంతంలోని అసెంబ్లీ, పార్ల మెంటు నియోజకవర్గాలకు సంబంధించిన సమా చారాన్ని సేకరించడానికి తెలంగాణా ప్రాంతీయ సంఘంవారు, ఎనిమిది సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని నియమించారు. ఈ ఉపసంఘానికి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

ద్విసభ్య నియోజకవర్గాలను రద్దుచేయడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఈ పరిస్థితి ఏర్పడే నూతన పరిస్థితిని పరిశీలించడానికి ఈ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. 1961 ఫిబ్రవరి నాటికి వీరు నివేదికను తయారు చేస్తారు.

తాడేపల్లిగూడెం మార్కెట్ ధరలు

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 20:— వ్యాగను సప్లయి బాగుగా వుండడంతో గత వారంకన్న యీవారం ఉప్పుడు బియ్యం బస్తా 1 కి రు 1—75, పచ్చి బియ్యం బస్తా 1 కి 0—75 (ఎగుమతి) తగ్గింది. స్థానికంగా పచ్చిబియ్యం రేటులో మార్పు ఏమీలేదు. ఒకే రూటువిధానంగా వ్యాగన్లు యివ్వబడుతున్నా, అంతర కేంద్రములకు వున్న సరుకుల [illegible] దిగా వుంటుంది. గత సోమవారంనుంచి ఈ వారం వరకు 50 వ్యాగన్లు మాత్రం ఓ.టి. మార్గముద్వారా కేరళకు మాత్రమే [illegible] చేయబడినవి. యింకా 1300 వ్యాగన్లకు బుకింగ్లు రిజిస్టరు చేయబడి వున్నవి. అన్ని మార్గాలద్వారా, మైసూరు, రాయలసీమ, తమిళనాడులకుకూడ వ్యాగన్లు సప్లయి కేటాయిం డం మంచిదని అంటున్నారు. ఈ వారంలో యింకో రు 2 బస్తాకు ధర ఉప్పుడు బియ్యం తగ్గుతుం దని అనుకుంటున్నారు.

ఈ వారంలో సుమారు 20,000 బెల్లం బుట్టలు మార్కెటుకు వచ్చినవి. గతవారంకన్న బుట్ట 1 కి ధర 0 : 25 లగాయతు 0 : 50 వరకు తగ్గింది. ఉల్లిపాయలు దక్షిణాది మార్కె టులో పెరగటంవల్ల యిచటకూడ రేటు పెరిగింది. పుట్టి 1 కి రు 2—50 లగాయతు 12—50 వరకు. అపరాలు ధరలలో అంత మార్పేమీలేదు.

ఆదివారంరేట్లు: ధాన్యం: బసంగి (స్థానికంగా) రు 22—75, అక్కుళ్ళు (కొత్తవి) రు 23, పాతవి రు.27, పన్నకృష్ణకాటుకలు (కొత్తవి) 24—75, పాతవి రు 28, బంగారుతీగలు రు 28 నుండి 29 (ఎగుమతి) బసంగి రు 26, అక్కుళ్ళు (కొత్తవి) రు 26—25, పన్నకృష్ణ కాటుకలు (కొత్తవి) రు 27—75,

పచ్చిబియ్యం: (స్థానికంగా) బసంగి రు 35, అక్కుళ్ళు (కొత్తవి) రు 35—50, పాతవి రు 40—50, పన్నకృష్ణకాటుకలు (పాతవి) రు 44, ఎగుమతి బసంగి రు 39—50 (పాతవి) 43—50, పన్నకృష్ణకాటుకలు (కొత్తవి) రు 42, పాత రు 46—50, బంగారుతీగ రు 46.

ఉప్పుడుబియ్యం: బసంగి రు 38—25, అక్కుళ్ళు రు 38—50.

అపరాలు: కందులు (200 కుంచములపుట్టి) రు 300 నుండి 330, ధనియాలు రు 320 నుండి 340, కుంకుళ్ళు రు 230 నుండి 260, పెసలు(పాతవి) రు 320 నుండి 345, కొత్తవి రు 360, పెసలు (24 కుంచములు) రు 46, మినుములు రు 48, శనగపప్పు (202 [illegible]) రు 48.

బెల్లం: (3 ఏళ్ళ) రు 12—50 నుండి 14—50, ఎండుమిర్చి (మణుగు) రు 16 నుండి 20, చింతపండు రు 2—50 నుండి 6, వేరుశనగనూనె (మణుగు) రు 21—62 వేరుశనగ (ఇతరప్రాంతములనుండి దిగుమతి కాబడినది. [illegible]) రు 22 ఉల్లిపాయలు (పెద్దవి 20 వీశలు) రు 56—25, చిన్నవి రు 62—50.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, డిశంబరు 21:— [illegible] నాయకుడు శ్రీ ప్రకాశ్[illegible] ఉదయం రాష్ట్ర గవర్నరును సందర్శించారు.

MORTON

మార్టన్ వారి లాక్టోబాన్‌బాన్స్

అన్నిటిలోకి ప్రసిద్ధమైనవి!

మార్టన్‌వారి లాక్టోబాన్‌బాన్స్ వాటి ప్రత్యేక విశిష్టతవల్ల తక్కిన వాటినన్నిటినీ మించినవి. లాక్టోబాన్‌బాన్స్ మొదటిసారిగా మార్టన్‌వారు ప్రవేశపెట్టిన తర్వాత, అవి ఇంతకాలము వరకు దేశమందరి ప్రతివారికీ ప్రియతమములైనవి.

అన్నిటిలోకి ఎంచిన దినుసులతో ఆరోగ్య వంతమగు ఏర్‌కండిషన్డ్ ఫ్యాక్టరీలో చేయబడిన వీటి నాణ్యత నిశ్చితంగాను, వీటి రుచి జిహ్వా చాపల్యంగాను ఉంటుంది.



సందేహమేమీ లేకుండా తృప్తిపొందటానికి మీరడగవలసిన మార్టన్స్ లాక్టోబాన్ బాన్స్

సీ అండ్ ఈ మార్టన్ (ఇండియా) లిమిటెడ్

కార్మికుల శ్రద్ధాసక్తులు

టాటావారి ఆగ్రికో ఫాక్టరీలో ఒకప్పుడు గడ్డపారల తయారీ విధానం చాలా క్లిష్టంగా వుండేది. కాయకష్టం ప్రధానమైన పద్ధతిలో కాలమూ ఖర్చూ కూడా ఎక్కువ అయ్యేవి. అప్పుడు రతన్ సింగ్ అనే ఫోర్‌మన్ ఈ పరిస్థితి బాగుచేయాలని నిశ్చయించాడు. అందులోని సాధక బాధకాలు శ్రద్ధగా పరిశీలించి ఒక కొత్త మూస తయారు చేశాడు. దాంతో పని తగ్గింది. వస్తువు నాణ్యం పెరిగింది. ఖర్చు తగ్గింది. ఉత్పత్తి పెరిగింది. ఈ ఘనకార్యాన్ని మెచ్చి రతన్ సింగ్‌కు రు. 3,000/- బహుమానం ఇచ్చారు.

గతతొమ్మిది సంవత్సరాలలో టాటా స్టీల్ కంపెనీ పనివారు ఈ విధంగా నిర్మాణాత్మకమైన సూచనలు చిన్నవీ, పెద్దవీ, మొత్తం 10,165 — అంటే వరుసగా రోజుకి మూడు చొప్పున — అందజేశారు. ఈ ఒక్క సంవత్సరంలోనే 445 సలహాలు అందాయి. వాటిలో 34 బహుమతులు పొందాయి.

ఈ విధంగా, కర్మాగారం పనివారు చూపుతున్న శ్రద్ధాసక్తులు, నిర్మాణ కార్యక్రమం వృద్ధిచెందడానికి దోహదం చేస్తున్నాయి. జంషెడ్‌పూర్‌లో పారిశ్రామిక సంస్థ జీవనాధారమే కాదు—జీవనవిధానం కూడా.

జంషెడ్పురము

ఉక్కు నగరం



The Tata Iron and Steel Company Limited

TTN 4087

పసిబిడ్డలు గ్లాక్సోవల్ల బాగా పెరుగుదురు

గ్లాక్సో, చనుపాలులేని పసిబిడ్డలకు సంపూర్ణ పాలు-ఆహారము అది శుద్ధమైనది. సులభంగా జీర్ణమగునది మరియు బలంగాను ఆరోగ్యవంతంగాను పెరుగుటకు శిశువులకు కావలసినట్టి ఐరన్, విటమిన్ డి, అదనంగా కలిగియున్నది.

గ్లాక్సో బేబీ పుస్తకపు ఉచితప్రతికోసం, 50 న.పై. తపాలా బిళ్లలను (తపాలా ఖర్చుల నిమిత్తం) గ్లాక్సో, పుల్స్ రోడ్, మద్రాస్-2. ఈ చిరునామాకు పంపండి.

Glaxo



ఫారెక్స్—[illegible]

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి . కలకత్తా . మద్రాస్ . న్యూ ఢిల్లీ . గౌహతి . విజయవాడ . శ్రీనగర్

రేడియో

శుక్రవారం, డిశంబరు 24
శని. 1882 పుష్య 3

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, 6—40 భక్తి రంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడ వశే, 7—45 సంగీత సిమ్మళ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఆకాశవాణి బృందగానం, మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1—30 లలితసంగీత్ : ఓ. ప్రసీల, 1—50 తె. వా., 2—00 శాస్త్రీయ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 శాస్త్రీయ సంగీత్, 2—30 వాతావరణ సూచన, 3—45 బాలానందం, సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సైనివాణి, సంగీత శిక్షణ రతన : ఆర్ భరద్వాజ: లలితసంగీత్, 7—00 తె. వా., 7—15 సంస్కృత దివ్యానాపార్య : వేదాంతపర్య నావార్య బాదరాయణ ప్రసంగము (హిందీ), గుండేరావ్ హర్కారే, 7—30 హైదరాబాద్ బి వశే, 8—45 వేటి ప్రసంగం, 8—55 వినాయ సంగీతం, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, విలాయత్ హుసేన్‌ఖా (ఢిల్లీనుండి రిలే) 11—00 సంగీతోత్సవం,(మద్రాసునుండి రిలే) 12—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వశే, మధ్యాహ్నం : 12—30 హైదరాబాద్ ఎ వశే, 2—10 వయొలిన్ : నిజయ విద్వాంసుడు, 2—20 హైదరాబాద్ ఎ వశే, 2—30 వాతావరణ సూచన, సాయంత్రము : 6—00 హైదరాబాద్ ఎ వశే, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం, (మద్రాసునుండి రిలే), 9—15 ఏక్సింటోవిడ నాటిక రచన : నత్యం శంకరమంచి, 9—30 హైదరాబాద్ ఎ వశే, 12—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 367.1 మీ

ఉదయం 6—30 శుభోదయం 6—35 తిరుప్పావై, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 పింజమూరి లక్ష్మి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే), 1.00 వనితావాణి : స్త్రీల కార్యక్రమం, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 సంగీత శిక్షణ, చిలుక పలుకులు, 2—20 బొమ్మరిల్లు; 3—00 వాతావరణ సూచన, సాయంత్రము 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీతోత్సవం, (మద్రాసునుండి రిలే), 8—40 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 హైదరాబాద్ బి వశే, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, విలాయత్ హుసేన్ ఖా (ఢిల్లీనుండిరిలే), 11—00 సంగీతోత్సవం(మద్రాసునుండి రిలే), 12—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 6—55 మంగళగానం, 7—15 ఉ. వా., 7—30 ఇంటికా తెల్లవారింది, 8—00 మధురగీతం, మధ్యాహ్నం : 1—00 ఋతుసంహార, హిట్యుగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 ఉ. వా., 2—10 క్లారినెట్ : నీలయ విద్వాంసుడు, 2—30 ఏ. సుబ్రహ్మణ్య అయ్యర్ 4—00 వాతావరణ సూచన, సాయంత్రము : 5—30 ఎస్. ఆలిశ , 7—15 ఉ. వా., 7—30 సంగీతోత్సవం, నగరంలో జరుగుతున్న సంగీత కచ్చేరీలనుండి కొన్ని ముక్కాలు, 9—00 సంగీతామృతం, 9—15 మధురగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, విలాయత్ హుసేన్‌ఖా (ఢిల్లీనుండి రిలే), 11—00 సంగీతోత్సవం, 12—00 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55 మద్రాసు ఎ వశే, 7—0 తె. వా., 7—15 సుప్రభాతం, 7—30 మద్రాసు ఎ వశే, 8—00 ఆం. వా., మధ్యాహ్నం 1—00 కదంబం, 1—30 ఆం.వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, సాయంత్రం : 5—30 పాశ్చాత్య సంగీతం 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లములో), 6—00 ఆం. వా., 6—05 మద్రాసు ఎ వశే, 6—20 సంగీతోత్సవం, నగరములో జరుగుతున్న సంగీత కచ్చేరీలనుండి కొన్ని ముక్కాలు, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 మద్రాసు ఎ వశే, 9—00 ఆం. వా., 10—30 ప్రసార సమాప్తి.

తాడేపల్లిగూడెంలో మంత్రుల కార్యక్రమాలు

తాడేపల్లిగూడెం, డిశంబరు 20 :— అటవీ శాఖామాత్యులు శ్రీ యం. పళ్లంరాజు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగార్లు 24 వ తేదీ ఉదయం 9 గంటలకు భీమడోలునుంచి వస్తారు. గం 9—15 లకు స్వాగతం. కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొంటారు. ఇటీనుండి తణుకు వెళ్లి అచట కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో గం 11 లకు పాల్గొంటారు. సాయంత్రం గం 3—30 లకు మంచిలి (అత్తిలి పంచాయతీ సమితి) ప్రాథమిక ఆరోగ్యకేంద్రం శంకుస్థాపనకు హాజరవుతారు. రాత్రికి భీమవరం చేరుతారు.

ఈనెల 24 వ తేదీన ఇచటకు వచ్చు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, అటవీ శాఖమంత్రి శ్రీ యం. పళ్లంరాజు గార్లకు పౌరసన్మానము జరుపుటకు నిర్ణయిస్తూ డాక్టరు కోడే వెంకటరావు (మునిసిపల్ చైర్మన్) గారి అధ్యక్షతను సమావేశమయిన మునిసిపల్ కౌన్సిలు తీర్మానించింది.

అందుకుగాను రు 150 లు ఖర్చులు మంజూరు చేయబడింది.

నెల్లూరులో బ్యాంకు సమావేశం

డైరెక్టరుల ఎన్నిక వాయిదా

(మన విలేఖరి)

నెల్లూరు, డిసెంబరు 19:— నిన్న నెల్లూరు సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు సర్వసభ్య సమావేశంలో, అధ్యక్షుడు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి కొన్ని కారణాలవల్ల బ్యాంకు డైరెక్టర్ల ఎన్నిక వాయిదా వేయడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

ఎన్నిక వాయిదావేయడాన్ని శాసన సభ్యుడు శ్రీ ఎ. సంజీవిరెడ్డి అనేకమంది ఇతరులు నిరసన తెలిపారు. వాగ్వివాదాలు తీవ్రరూపం దాల్చాయి. పోలీసులు అక్కడికి వచ్చేటప్పటికి గుంపు అక్కడ లేకుండా పోయింది.

ప్రారంభంలో శ్రీయుతులు ఏ. భక్తవత్సలరెడ్డి, డి. బలరామిరెడ్డి, టి. గోపాలకృష్ణయ్య ఏకగ్రీవంగా డైరెక్టర్లుగా ఎన్నికైనారు. శ్రీ జి. వెంకటరత్నం ఒక ఓటు మెజారిటీతో ఎన్నికైనారు. వీరితో పోటీచేసిన శ్రీ వి. వెంకయ్య ఓడిపోయారు.

ఆరుమందికిపైగా ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

శ్రీ దశరథరామిరెడ్డి ఇతర డైరెక్టరుల ఎన్నిక పూర్తి చేయడానికి ప్రస్తుత బ్యాంకు డైరెక్టర్లబోర్డు పదవీకాలాన్ని మూడునెలలపాటు పొడిగించాలని నేడు ఒక లేఖలో సహకార సంఘాల రిజిస్ట్రారును కోరారు.

ఆత్రేయపురంలో శ్రీనాథజయంతి

ఆత్రేయపురం, డిశంబరు 18:— ఆత్రేయపురం మహాత్మాగాంధి హయ్యరు పాఠశాల సారస్వత మహాసభ యాజమాన్యమున కవిసార్వభౌమ శ్రీనాథజయంతి జరిగింది. శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి సభాధ్యక్షత వహించిరి.

పాఠశాల పాలక సన్మానాధ్యక్షులు శ్రీ అయ్యగారి సుబ్బారావు అగ్రపీఠ మలంకరించిరి. ప్రధానోపాధ్యాయులు శ్రీ పరవస్తు పట్టాభిరామ రాఘవాచార్యులు శ్రీ పాపయ్య శాస్త్రిగార్ని పరిచయము చేసిరి.

శ్రీ ముదునూరి వీర్రాజు సభా ప్రారంభం చేసిరి.

శ్రీయుతులు బి. సూర్యనారాయణ శాస్త్రి, శ్రీరాములు గార్లు వేదపఠన మొనరించిరి.

శ్రీ బొరుసు శ్రీరాములు స్వాగత పద్యములు సమర్పించిరి.

విద్యార్థి నాయకుడు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు శ్రీ సుబ్బారావుగార్ని కాశ్మీర్ శాలువతో సత్కరించిరి. శ్రీ ఎ. శ్రీరామచంద్రమూర్తి శ్రీ పాపయ్య శాస్త్రిగారిని చందన తాంబూలములతో సత్కరించిరి. శ్రీయుతులు పరిమి విశ్వనాథం, సి. హెచ్. కృష్ణమూర్తి, కె. వీరభద్రరావు, ఇ. వి. బి. రామయ్య ప్రభృతులు ప్రసంగించిరి.

శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రి ప్రసంగిస్తూ శ్రీనాథుని కవిత్వము ఒక మధుర భావ సమన్వితమైన పవిత్ర స్రవంతి. ఆతడు ఆంధ్ర జాతీయ మహాకవి అన్నారు. శ్రీ తాడేపల్లి సుబ్బారావు వందన సమర్పణ చేసిరి. వినోద కార్యక్రమాలు జరిగినవి.

పిఠాపురంకు నీటిసరఫరా స్కీము అవసరం

(మన విలేకరి)

పిఠాపురం, డిసెంబరు 19 :— కంకర వేయని రోడ్లకు కంకర వేయాలని, దుమ్ము లేగని రోడ్లు వేయాలని, పిఠాపురం మునిసిపల్ కవున్సిల్ 1959—60 పరిపాలనా నివేదికను సమీక్షిస్తూ ప్రభుత్వం కవున్సిల్‌ను కోరింది.

సమగ్రమైన నీటి సరఫరా, మురుగు పారుదల పథకాలు అవసరమని సూచించారు.

జిల్లా పరిషత్తు యాజమాన్యం క్రింద ఉన్న, మునిసిపాలిటీ హద్దులలోని పాఠశాలల యాజమాన్యాన్ని మునిసిపాలిటీ స్వాధీన పరుచుకోవాలని ప్రభుత్వం హెచ్చరిస్తున్నది.

సమీక్షా సంవత్సరం పరిపాలన మొత్తంమీద బాగానే ఉందని పేర్కొనటం జరిగింది.

కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీ కాయినందున ఆదాయాన్ని పెంపొందించడానికి కొత్త అవకాశాలను కనుగొని తీరాలని పేర్కొన్నది.

రాజమండ్రి తాలూకా కాంగ్రెసు కార్యవర్గం

రాజమండ్రి, డిసెంబరు17:— రాజమండ్రి తాలూకా కాంగ్రెసు సంఘ నూతనాధ్యక్షులు శ్రీ వెలుగుబంటి వరహాలయ్య తాలూకా కాంగ్రెసు సంఘానికి ఈ క్రిందికార్య నిర్వాహక వర్గాన్ని ప్రకటించారు.

శ్రీముంగండకర వీరన్న ఉపాధ్యక్షుడు శ్రీ బొరుసు శ్రీరంగం (కడియపులంక) శ్రీ గొరపాటి తాతబ్బాయి (జేగురుపాడు) శ్రీ సాన వెంకటరాజు (రాజానగరం) శ్రీవల్లభరాజా సీతారామచంద్రరాజు (కల్వచర్ల) శ్రీ మద్ది వెంకటరత్నం (ముగ్గళ్ల) శ్రీకొరిల్ల సూర్యనారాయణ (కానవరం) శ్రీ శ్రీముద్రగడ కృష్ణమూర్తి (పుణ్యక్షేత్రం) శ్రీ పాలపాటి కోదండ నర్సింహరాజు (నిడికట్ల) శ్రీ బొబ్బా బావన్న (మురమండ) కార్యనిర్వాహకవర్గ సభ్యులు.

ఆకివీడు పంచాయితీ బడ్జెట్ అంచనాలు

ఆకివీడు, డిసెంబరు 17:— ఆకివీడు పంచాయతీ 1961—1962 సంవత్సరమునకు, సాధారణజమలు రు 68090 లు కాపిటలు జమలు రు.35000లు లైబ్రరీ భవనమునకు రు. 8000.లు, నీటివనరుల సామాన్య అభివృద్ధికి రు 12000 లు, రోడ్ల సంరక్షణకు రు.15000 లు భుజబలరాయుని చెరువువద్ద నీటి పథకమునకు రు. 15000 లు మురుగుపారుదల ఆదితర పనులకు కొంతఖర్చు పెట్టుటకు సంకల్పించారు.

పరి 60—61 సంవత్సరమునకు రివైజుడు బడ్జెటు సందువాటరు వర్క్సుకు రు.43600లు వేషు వర్క్సుకు రు.96000 లు, డ్రైని ఏర్పాటుకు కట్టుట రు 24000—లు రోడ్ల సంరక్షణకు రు 20000 లు. చూపించారు. రెండవ నీటి పథకమునకు గవర్నమెంటువారి గ్రాంటుకు ప్రయత్నం చేస్తున్నారు.

"144 సెక్షన్ ఉపసంహరించాలి"

భీమవరం పౌరుల అభ్యర్థన

(మన విలేఖరి)

భీమవరం, డిసెంబరు 20:— పట్టణంలో శాంతి సామరస్యాలు నెలకొల్పబడినందున 144 సెక్షను ఉపసంహరించాలని శ్రీ పి. వి. నరసింహరాజు అధ్యక్షతన శ్రీ రామకృష్ణ సేవా భవనంలో సమావేశమైన భీమవరం పౌరులు కోరారు.

షష్ఠి ఉత్సవ సందర్భంగా [illegible] నవంబర్ 26నుండి 144 సెక్షన్ అమలులోకి వచ్చింది.

భీమవరంలో ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ సమస్య

భీమవరం, డిసెంబరు 20 :— లెవెల్ క్రాసింగు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రు. 42,000 అప్పుకావాలని శ్రీ ఎస్. వెంకటరామయ్య అధ్యక్షతన సమావేశమైన మునిసిపల్ కవున్సిల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

పట్టణ పరిసరాల్లలో బస్సులు వేగాన్ని గంటకు పదిమైళ్ళు దాటకుండా చూడాలని ఆర్. టి. ఏ. అధికారులను కవున్సిల్ కోరింది.

"సహకార భీష్మ"కు సన్మానం

(మన విలేఖరి)

భీమవరం, డిసెంబరు 81:— భీమవరం తాలూకా పాలకోడేరు రూరల్ బ్యాంకి అధ్యక్షులు 'సహకార భీష్మ' బిరుదాంకితులు నగు శ్రీ కొత్తపల్లి వెంకట్రాజుగారి 71వ జన్మదినోత్సవ సందర్భంలో భీమవరం తాలూకా సహకారులు వారి గౌరవార్థం ఇటీవల శ్రీ సత్యనారాయణ టాకీసు సినిమా హాలులో సన్మానసభ యేర్పాటు చేశారు. ఈ సభకు శ్రీ నండూరి శేషారావు అధ్యక్షత వహించారు.

బైబిలు, కురాను వేదపారాయణంతో ఈ సభా కార్యక్రమం ప్రారంభించ బడింది. తాలూకా సహకారుల తరుపున శ్రీ దివ్వి వెంకటరెడ్డి సన్మానపత్రం శ్రీ వెంకట్రాజుగారికి సమర్పించారు.

పాలకోడేరు పురజనులు, రూరల్ బ్యాంకి పాలకవర్గం, వేంద్ర గ్రామ సహకార సంఘం, జువ్వలపాలెం సహకార సంఘం, వీరవాసరం విశాల సహకారసంఘం, భీమవరం మార్కెటింగ్‌సంఘం మొదలగు సంస్థల తరపున సన్మాన పత్రాలు, వస్త్ర, ఫల పుష్ప వస్తువులను శ్రీ రాజుగారికి బహూకరించారు.

శ్రీయుతులు ఇ. లక్ష్మీనాథరావు, వేగేసిన వెంకట సోమరాజు, మద్దాల శ్రీరంగనాయకులు, జాగర్లమూడి వెంకటేశ్వరరావు, అసుర్‌తిఖాన్, గజపతిరావు నాయుడు, పోడూరి జోగయ్య, డాక్టర్ శర్మ మొదలగు వారు శ్రీ రాజుగారు సహకారవేత్తగా వారుచేసిన కృషిని శ్లాఘించారు.

శ్రీ రాజు తనకుచేసిన సన్మానమునకు కృతజ్ఞత చెప్పారు.

ఇంజనీర్ల సంస్థ ఆంధ్రప్రదేశ్ కేంద్రం

హైదరాబాద్, డిసెంబరు 19:— ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య భారత ఇంజనీర్ల సంస్థ ఆంధ్రప్రదేశ్ కేంద్రం 23 వ వార్షిక సర్వసభ్య సమావేశానికి డిసెంబర్ 31 న ప్రారంభోత్సవం చేయగలరు. సమావేశం జనవరి 2 వ తేదీవరకు మూడురోజులపాటు జరుగుతుంది. ఇంజనీరింగుకు సంబంధించిన వివిధ సాంకేతిక విషయాలు సమావేశంలో చర్చింపబడుతాయి. జనవరి 1 న 'ఆంధ్రప్రదేశ్‌లో ఇరిగేషన్, మురుగునీటి పారుదల సమస్యల'పై సదస్సు ఏర్పాటు చేయబడింది. పి. డబ్ల్యు. డి. చీఫ్ ఇంజనీర్ సమావేశానికి అధ్యక్షత వహించగలరు.

మహబూబాబాద్ సమితి ఉపాధ్యాయుల సంఘం

మహబూబాబాద్, డిసెంబరు18:— అననుకూల పరిసరాలకు భయపడి పారిపోరాదని, వాటిని సంస్కరించేదానికి పూనుకోవాలనీ, శాసనసమండలి సభ్యుడు శ్రీ వి.పి. రాఘవాచారి నిన్న ఇక్కడ ఉపాధ్యాయులకు సలహా ఇచ్చారు.

మహబూబాబాద్ సమితి ప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్ శాఖకు ప్రభుత్వ మల్టీపర్పస్ హైస్కూలు ఆవరణలో ప్రారంభోత్సవం చేశారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ ముత్తారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీమురళీధరరావు స్వాగతం చెప్పారు.

ఇటీవల ఇక్కడ జరిగిన సంఘటనలను కాకతాళీయంగా ప్రస్తావిస్తూ ఉపాధ్యాయులలో భయాన్ని పోగొట్టడానికీ, తిరిగి అట్టి దుస్సంఘటనలు జరగకుండా నివారించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నదనిహామీ ఇచ్చారు.

ఉపాధ్యాయుల కోరికలు ఎల్లప్పుడూ న్యాయంగానూ, సహేతుకంగానూ ఉంటవని, వెంటనే కాకపోయినా, కాలక్రమేణా ప్రభుత్వం వాటిని ఆమోదించవలసిందేవనీ అన్నారు.

శ్రీయుతులు ఆర్. వీరయ్య, సి.రామయ్య, జగదీశ్వరరావు గారలు మాట్లాడారు.

శ్రీముత్తారెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో ఇటీవల జరిగిన సంఘటనల వల్ల భయాన్ని వీడనాడాలని విజ్ఞప్తి చేశారు. ఈవిషయంలో యూనియన్ అందుకు సంబంధించిన అధికారుల దృష్టికి ఈవిషయాన్ని తీసుకు వెళ్లిందని వివరించారు.

"మేధావి" అనే ఉపాధ్యాయుల సంచికనువిర్వహిస్తున్న శ్రీ రాఘవాచారికృషినిప్రస్తుతించారు. ఆ సంచికకు అందరూ సహాయం పడాలనికోరారు.

కిల్లీ, సోడా వర్తకుల సంఘం

(మన విలేఖరి)

రేపల్లె, డిసెంబరు 12:— రేపల్లె సోడాబీడీ కిల్లీ మర్చంట్సు అసోసియేషన్‌వారు శ్రీ. కె. సాంబశివరావు అధ్యక్షతన యీదిగువ తీర్మానములు చేసినారు. పై సంఘం వారంతా సంఘం నిర్ణయించిన రేట్లకు వారివారి వస్తువులు అమ్మవలెనని, వంతునియమాలకు కట్టుబడి వుండాలని, సంఘానికి శాశ్వతాధ్యక్షులుగా శ్రీ. కోగంటి వెంకటరత్నం గారిని ఎన్నుకొన్నారు.

ప్రజలతో సన్నిహిత సంబంధం అవసరం

కాంగ్రెసువాదులకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజు సలహా

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తిరుపతి డిసెంబర్ 20— "కాంగ్రెస్ గొప్ప ప్రజాస్వామ్య సంస్థ. అందులో కొంత బలహీనత వుండడం నిజమే. ప్రజాస్వామ్య సూత్రంపై ఇంతగా విశ్వాసం ఉన్నపార్టీ వేరేలేదు. అందువల్ల, ప్రజలు కాంగ్రెసును బలపర్చాలి" అని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎమ్. పళ్లంరాజు ఇక్కడ ఉద్ఘాటించారు.

తిరుపతి గాంధీతత్త్వ ప్రచార కార్యాలయంలో నిన్న కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. అందులో ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. పళ్లంరాజు కాంగ్రెసు వాదుల కర్తవ్యాన్ని గురించి స్పష్టంగా తెలియజేశారు.

జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కె. ఆదికేశవులు నాయుడు స్వాగతం తెలిపారు. తిరుపతి పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు తిరుపతి పురపాలక సంఘాధ్యక్షులగు శ్రీ పి. మునిరెడ్డి మాట్లాడారు.

శ్రీ పళ్లంరాజు కాంగ్రెసును బలపర్చ వలసిన అవసరాన్ని వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు:

''ఎప్పటికైనా కాంగ్రెసు పడిపోవడం జరిగితే, అది కేవలం కాంగ్రెసులో చీలికలవల్లగాని, యితర పార్టీల పలుకుబడివల్ల కాదని మాత్రం స్పష్టంగా చెప్పగలం. నోట్లు కమ్యూనిస్టుపార్టీ కివ్వడంవల్ల ప్రయోజనం ఏమో కేరళలో వారి పరిపాలనవలన అర్థమైంది.రాజాజీవంటివారు కాంగ్రెసుసంస్థకు స్తంభంవంటి వారు. ఈనాడు పార్టీని వదలి కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రచారంసాగిస్తున్నారు. ఒకప్పుడు దక్షిణ దేశంలో హిందీ భాషకు ప్రోత్సాహం, ప్రోద్బలంగావున్న రాజాజీ నేడు హిందీకూడదంటున్నారు. భూస్వాముల విధానం పోవాలని తీర్మానించిన రాజాజీ నేడు వారికోసం విచారపడుతున్నారు. వారి వ్యతిరేకత నేడు కాంగ్రెసుకు వుంటుంది. అందువల్ల కాంగ్రెసు వారందరు ఐక్యంగావుండి సంస్థను బలపర్చి కాంగ్రెసును రాబోయే యెన్నికలలో గెలిపించ వలసిన బాధ్యత మీపైనే వున్నది.

కాంగ్రెసుకు మునుపటి రోజులలో వున్న నైతికబలం నేడు లేదు. అందువల్ల నైతిక స్థాయిని పెంపొందించ వలసి ఉన్నది. పూర్వం ప్రచార పద్ధతిని కొంత జ్ఞప్తికి తెచ్చుకోండి. ప్రతిగ్రామంలోని ప్రజానీకంతో కాంగ్రెసు కార్యకర్తలకు అవినాభావ సంబంధం వుండేది. వాలుగణాల సభ్యులు కూడ కాంగ్రెసు సూత్రాలపై పూర్తి విశ్వాసం వున్నవారే చేరేవారు. కాని, నేడు యెన్నలో ఒక్కరు నూరో రెండు నూర్లో యిచ్చివేసి, వేలుముద్రలు వేయించుకొనడం జరగడం చూస్తున్నాం. అందువల్ల ప్రజా బాహుళ్యంతో సంపర్కం తగ్గిపోయింది. అందువల్ల ఇకమీదటనైన ప్రజలతో సంబంధం పెట్టుకో వలసిన ప్రయత్నం చెయ్యండి. కాంగ్రెసు సంస్థకు చెందిన వారిని వారి కార్యక్రమాలను బలపరచవలెను. అది లేక, నాకు నచ్చనిపని, నాకు నచ్చనివాడని, అందువల్ల సంస్థ చెడిపోయిందని వ్యతిరేకప్రచారం చేయకూడదు. ఒకొక్కప్పుడు పరిస్థితిని బట్టి మీకు వచ్చినవారిని సభ్యులుగా నియమించలేకపోవచ్చు. అందువల్లనే మీరు కాంగ్రెసు సభ్యులను బలపరచ వీలుకాదనడం భావ్యంకాదు. సభ్యులను నిర్ణయించే విషయంలో ఆయా నియోజక వర్గంలోని ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొనే నిర్ణయం జరుగుతుంది. ఆయా నియోజక వర్గాలలో సేవచేసి యున్నారా, చేయగలరా యని యోచించడం జరుగుతుంది.

నైతికంగా దేశంలో దెబ్బతినడం జరుగుతున్నది. మద్యపానాన్ని నిషేధించ వలయునని కల్లు దుకాణాలను బహిష్కరింప సత్యాగ్రహం చేసి, లాఠీదెబ్బలు తిని, జయిలుకు వెళ్లిన వ్యక్తులే నేడు త్రాగుతున్నారంటే మన మెంత నైతికంగా క్షీణించామో విచారపడవలసి వుంది. అతనిని బహిష్కరించి అతనికి నీతి నేర్పక వారితోనే త్రాగడం జరగుచున్నది. అందువల్ల దానికి ప్రజ లింత కారకులో ఆలోచించండి.

ఎక్కువ వర్షాలు కురిస్తే రోడ్లు చెడిపోతవి. వాటిని మరామత్తు చేసుకోవలసి వుంటుంది. అట్లే కాంగ్రెసును మరామత్తు చేసుకొని ఎన్నికలకు ప్రచారం ప్రారంభించండి''.

శ్రీ కె. నరసయ్య, శ్రీ ఎ. మునిస్వామి, శ్రీ విశ్వనాథం మాట్లాడారు.

శ్రీ పి. వెంకట రత్నం వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. పళ్లంరాజ ఇటీవల తిరుపతి క్షేత్రంలో 1962 యెన్నికలలో కాంగ్రెసును బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

శ్రీ యం. పళ్లంరాజు 17 న హైదరాబాదు నుండి తిరుపతికి వచ్చారు. అధ్యక్షత పదవిని స్వీకరించిన పిమ్మట తిరుపతికి ప్రథమంగావచ్చిరి. తిరుపతికి రాగానే చిత్తూరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కె. ఆదికేశవులు నాయుడు తిరుపతి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. మునిరెడ్డి, స్థానిక శాసనసభ్యులు శ్రీ ఆర్. నాథమునిరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థాన పేష్కార్ శ్రీ పి. రామస్వామిరెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ సుధాకరరావుగారు స్వాగత మిచ్చారు.

తిరుపతి పశువైద్య కళాశాలకు చెందిన అను పత్రిక ప్రారంభోత్సవం చేశారు. అప్పుడే కాంగ్రెసును గెలిపించ వలసిన ఆవశ్యకతను వివరించారు.

బందరులో సాహిత్య సభ

బందరు , డిసెంబరు 18:— శ్రీ సరస్వతీ కళాసమితి యాజమాన్యమున కాంగ్రెసు హాలులో జరిగిన సభలో ప్రారంభమును శ్రీ అనుమోలపల్లి వెంకటేశ్వర సోదరులు నాదస్వర వాద్యము జరిపిరి. శ్రీ అమ్ముల విశ్వనాథ భాగవతారుగారు హరికథా పరిణామమును గూర్చి ప్రదర్శన పూర్వకముగా ప్రసంగించిరి.

(సరస్వతీ కళాసమితివారేర్పాటు చేసిన సాహిత్య సమావేశములో) స్థానిక సంస్కృత పండితులైన శ్రీ రంగారావుగారు సాహిత్య ప్రయోజనమును గూర్చి ప్రసంగించారు.

ఢిల్లీలో కూచిపూడి నాట్యప్రదర్శనం

ఢిల్లీ, డిసెంబర్ 19 :— గత ఆదివారం ఢిల్లీలోని ఆలిండియా ఫైన్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ సంగీత నాట్య విభాగం ఆధ్వర్యం క్రింద కుమారి యామిని కృష్ణమూర్తి ప్రదర్శించిన కూచిపూడి నాట్యం రాజధాని పౌరుల హృదయాలను చూరగొన్నది. కళాభిజ్ఞులు, విమర్శకులు, రసికులు ఏకగ్రీవంగా యామినీ నాట్య కౌశలాన్ని ప్రశంసించారు.

భామకలాపం, జతిస్వరం, మండూకశబ్దం, దరువు (శశిరేఖా పరిణయం), బాలగోపాలతరంగం ఆనాటి ప్రదర్శనలోని ముఖ్యాంశాలు.

యామిని నృత్యాన్ని చూచిన విమర్శకులందరూ కూచిపూడిని ఉత్తమ నాట్య పద్ధతిగా అంగీకరించారు. కూచిపూడి ప్రవేశంతో రాజధాని సాంస్కృతిక జీవితంలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమైందని చెప్పవచ్చును.

సంక్లిష్టమైన స్వరజతి, తిల్లాన ఎంతో చక్కగా ప్రదర్శించి భరతనాట్యంలో తనకు గల నైపుణ్యాన్ని యామిని మరొక్కసారి నిరూపించింది. ఆమె చెల్లెలు కుమారి జ్యోతిష్మతి తన మధుర గాత్రంతో, సమర్థమైన నట్టువాంగంతో నాట్యానికి మంచిశోభను చేకూర్చింది.

వాటి ప్రదర్శనకు ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీ అనంతశయనం అయ్యంగార్, కుమారి యామిని నాట్య కౌశలాన్ని ప్రశంసించారు.

గుంటూరులో నాటక సదస్సు

గుంటూరు, డిసెంబరు 17:— గుంటూరు జిల్లా సాంగ్ అండ్ డ్రామా సెమినార్‌కు ఈ నెల12న జాయింట్ కలెక్టర్ శ్రీ టి. లక్ష్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థులలో ప్రణాళికా కార్యక్రమముల పై అభిరుచి కలుగజేయుటకు ఇలాంటిగోష్ఠి ఎంతగానో ఉపయోగించగలదని ఆయన అన్నారు. వారిలో నటనాకౌశల్యం పెంపొందించగలదన్నారు.

ఈ ఏడు పట్టాభిపురం ఉన్నతపాఠశాలవిద్యార్థులు ప్రదర్శించిన 'పురోగమనం' అనే నాటకానికి ప్రథమబహుమతి వచ్చింది. గత రెండేండ్లుగా ఈ పాఠశాలకే వరుసగా ఈ బహుమతి వస్తున్నది.

జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన 'ప్రగతి' కి ద్వితీయబహుమతి లభించింది.

గురజాల జిల్లా పరిషత్‌హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యం.వి. సుబ్బారావు ఉత్తమ సంగీతజ్ఞుడుగాను, పట్టాభిపురం హైస్కూలుకు చెందిన శ్రీ బి. కె. విశ్వేశ్వరరావు ఉత్తమ ఆర్ట్ [illegible]గాను, అప్పికట్ల జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థి శ్రీ సుబ్బారావు ఉత్తమనటుడుగాను వెండికప్పులబహుమతులు పొందారు.

శ్రీమతి సరస్వతీ లక్ష్మారెడ్డి బహుమతులు పంచారు.

జిల్లా పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ జి.కృష్ణమూర్తి అభినందనలు తెల్పారు.

నాటక పోటీలు

నిడుబ్రోలు, డిసెంబరు 15— బాపట్ల ప్రెండ్సులాడ్జి కార్యవర్గ సమావేశం గతరాత్రి యిచ్చట శ్రీ అధరాపురపు శేషగిరిరావుగారి యింటిలో జరిగింది. నాటక పోటీలు యేర్పాటుచేయాలని తీర్మానించారు.

ఈ పోటీలు 1961 ఫిబ్రవరిలో బాపట్లలో పెద్దయెత్తున నిర్వహించుటకు ఒక ''పోటీ నాటకముల నిర్వహణ కమిటీ'' యేర్పాటుచేసి కార్యక్రమ నిర్వహణ తగుయేర్పాట్లు చేసేనిమిత్తం కార్యదర్శి శ్రీ కొల్లా శివరామకృష్ణయ్య చౌదరి (బాపట్ల) గారిని నియమించారు. ఈ కార్యక్రమంలో (1) శ్రీరామాంజనేయయుద్ధం, (2) పాండవోద్యోగవిజయాలు ఈ నాటకములలో పోటీ యేర్పాటుచేసి ఉత్తమ నటులకు, బృందాలకు వెండివస్తువులు బహూకరించ బడతాయి అప్పుడే ఏర్పాట్లు ప్రారంభించ బడినవి. 1961 జనవరి పదవతేదీ లోపలనే ఆ తేదీలు కూడా ప్రకటించ బడతాయని కార్యదర్శి తెలియజేశారు.

తాడేపల్లిగూడెం లారీ యజమానుల సంఘం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 18:— స్థానిక లారీ యజమానులంతా సమావేశమై శ్రీ యెలిశెట్టి నారాయణమూర్తిగారిని, తమ సంఘ అధ్యక్షులుగా ఇటీవల ఎన్నుకొన్నారు.

లారీలకు అవసరమయిన విడిభాగాలు, టైర్లు కంట్రోలు రేట్లకు, ఇతరడీలర్లతోబాటు ఈ సంఘంకుకూడ సప్లయి చేయించవలసిందని అన్ని కంపెనీలతోను ఉత్తర ప్రత్యుత్తరాలుజరిపించుటకుగాను కార్యదర్శి గారికి అధికారమిస్తూ తీర్మానించారు.

ఈదిగువ వారిని కార్యనిర్వాహక వర్గంగాఎన్నుకొనటం జరిగింది.

శ్రీయుతులు పాలేటి వెంకటస్వామి అసోషియేటు కార్యదర్శి, శ్రీ రావపూడి వరదయ్య,కోశాధికారి: శ్రీయుతులుయాలి ఆంజనేయులు, పెంచాల సత్యనారాయణ అనే బాబ్జీ, యిందుకూరి సత్యనారాయణరాజు, పారిశెట్టి గోపాలరావు, కె. యస్. ఆర్.యల్. యస్. వర్మ, కొప్పూరి రామకృష్ణారెడ్డి, శీతాలం భాస్కరరావు, విటాల అప్పారావు సభ్యులు.

శ్రీకాకుళంజిల్లా పరిషత్ ప్రథమ వార్షికోత్సవం

(మన విలేఖరి)

శ్రీకాకుళం, డిసెంబరు 17:— శ్రీకాకుళంజిల్లా పరిషత్ ప్రథమ వార్షికోత్సవం ఇటీవల పరిషత్ ఆఫీసులో జరుపబడినది. పరిషత్ అధ్యక్షులు శ్రీ బెండికూర్మన్న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కలెక్టరు శ్రీ ఏ. పి. రామారావు ఈసమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ కూర్మన్న స్వాగతంచెప్పి ఒక సంవత్సరంలో పరిషత్తు సాధించిన విజయాలనుసమీక్షించారు.

జిల్లా పరిషత్ వారు ప్రచురించిన ప్రథమ వార్షిక నివేదిక అనే పుస్తకాన్ని కలెక్టరు శ్రీ పట్టాభి రామారావు ఆవిష్కరించారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ కె. కొండారెడ్డి ప్రథమ వార్షిక నివేదికలో ముఖ్య ఘట్టాలు చదివారు.

ఈసంవత్సరం 19 మాధ్యమిక పాఠశాలలు 94 ప్రాథమిక పాఠశాలలు కొత్తగా తెరచినవి. 66 కొత్తరోడ్లు వేయడానికి 20 పాఠశాల భవనములు కట్టడానికి,420నూతులుతీయడానికి పరిషత్ శాంక్షను చేయడమేగాకుండా వ్యవసాయ విద్య—ఆరోగ్య వైద్య—రవాణా సంక్షేమ కార్యకలాపాలు ఉధృతంగా సాగించడానికి నిశ్చయించినదని తెలియపర్చారు. పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ కె. పున్నయ్య వందన సమర్పణ చెప్పారు.

ఇచ్ఛాపురం—నరసన్నపేట అధ్యాపకులుపద్యాలు చదివారు.

ఈసమావేశం శోభాయమానంగా ఏర్పర్చిన పరిషత్ హెడ్‌క్లార్క్ శ్రీ జొన్నలగడ్డ సోమయాజులుగారు అభినందింప బడ్డారు.

తణుకులో "విజ్ఞాన సమితి"

తణుకు, డిసెంబరు18:— తణుకులోని విద్యాధికులు, ఉన్నతి తరగతి ఉద్యోగులు కలిసి రోటరీ క్లబ్ ఆశయములతో కూడిన రాజకీయ, ఆర్థిక, సాంఘిక విషయములపై ప్రతివారం చర్చలు కొనసాగించగలందులకు ''విజ్ఞానసమితి''ని ఒక దానిని ఏర్పాటు చేశారు. దీనికి డాక్టరు సంపర శేషగిరిరావు గారిని కన్వీనరుగా నియమించిరి. 30 మంది పుర ప్రముఖులు డాక్టరు శేషగిరిరావు గారి మేడపై సమావేశమైనారు. చెరకువాడ నరసింహం పంతులు,యర్రమిల్లి నరసింహారావు,వి.వి.యస్‌శర్మ మదిర భానుమూర్తి, కె. సత్యనారాయణ(సెంట్రలుబాంకు ఏజెంటు) డాక్టరు గోపాల కృష్ణమూర్తి) ముదిగంటి జగ్గన్నశాస్త్రిగారలు ప్రసంగించిరి.

ఆత్రేయపురంలో నన్నయ, కాళిదాసు జయంతులు

ఆత్రేయపురం, డిసెంబరు18:— మహాత్మా గాంధీ హయ్యరు ఉన్నత పాఠశాల జరిపిన సాహిత్య వారోత్సవాలలో ఇటీవల నన్నయ జయంతి జరిగింది.

శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీమతి బత్తుల కామాక్షమ్మ ఉపాధ్యక్షులుగా వున్నారు. వి. వెంకట రమణ, వి. సూర్యకుమారి, ప్రార్థన చేశారు. విజయలక్ష్మి అనంత లక్ష్మి శ్లోకాలు పఠించారు. శ్రీ బి. శ్రీరాములు స్వాగతం చెప్పారు. శ్రీ పి. సూర్యనారాయణరాజు అధ్యక్షులకు దుశ్శాలువనిచ్చి సత్కరించిరి. శ్రీమతి కామాక్షమ్మ గార్కి అర్ధనూటపదహార్లు పారితోషికమును, విద్యార్థిసంఘము తరుపున శ్రీ ఎన్. ధర్మారావు సమర్పించిరి. శ్రీ శాస్త్రి నన్నయభట్టారకుని శబ్దసంఘటనాచాతుర్యమును కొనియాడిరి.

శ్రీమతి కామాక్షమ్మ తన ప్రసంగములో నన్నయ భారత రచనను ప్రశంసించి, ఆయన కవితలో స్త్రీ జనాభ్యుదయమునకై పెక్కు ఉదాహరణలు కలవనిరి.

కుమారిరెడ్డి సత్యనారాయణమ్మ బాలికా జన సంఘముపై ఉపన్యసించెను.

శ్రీయుతులు తుమ్మలపల్లి నరసింహమూర్తి, బులుసు శ్రీరాములు, శ్రీ ముత్యాల సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ చిలుకూరి వెంకటశాస్త్రి ప్రాచీనాధునాతన ఆంధ్రకవితా జగత్తును కన్నులకు కట్టినట్లు వర్ణించిరి.

శ్రీ యనమండ్ర సూర్యనారాయణ ఆశీస్సులు చదివారు.

అంతకు ముందురోజున కాళిదాసు జయంతి జరిగింది. శ్రీ వేదాంతకవి పీఠంపై నాసీనులైరి. శ్రీ పీనపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిరి. సాహిత్యరత్న శ్రీ తణుకు రామారావు సంస్కృతవాఙ్మయములో కాళిదాసు ప్రథమ గణ్యుడనిరి.

శ్రీ వేదాంతకవి ప్రసంగిస్తూ, ''కాళిదాసు జయంతిమహోత్సవం సంస్కృతసాహిత్యసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం''అన్నారు. కాళిదాసు కవిత్వం సాహిత్యం నిద్రాణమగు జాతికి జాగృతిని కలిగించును. కాళిదాసకవి విశ్వశ్రేయోదాత అన్నారు. ఆతనిలక్ష్యం విశ్వమానవ కళ్యాణమన్నారు.

శ్రీ వేదాంతకవికి పలువురు నూతన వస్త్రములను బహూకరించిరి. ఈ కార్యక్రమములన్నీ ''కాంతిమిత్ భండమేకవ్'' అన్నట్లు ప్రకాశించినవి.

శ్రీ పరవస్తు పట్టాభిరామ రాఘవాచార్యులు కృతజ్ఞత తెలిపిరి.

ఖురదారోడ్‌లో గీతాజయంతి

ఖురదారోడ్, డిసెంబరు 17:— ''దివ్యజీవన'' సంఘశాఖ శ్రీమద్భగవద్గీతా జయంత్యుత్సవము అత్యంత వైభవోపేతముగ జరిపిరి. సంఘకార్యదర్శి శ్రీ వాగవరపు వెంకటరమణమూర్తి గారు నాటి సమావేశపు ప్రాముఖ్యతను గూర్చి ముచ్చటించిన పిమ్మట, శ్రీ పేరి సూర్యనారాయణ, నిమ్మలగెడ్డ రామారావు కూకాశోభనాద్రిరావుగార్లు, ఆధ్యాత్మిక విషయములను గూర్చియు గీతాప్రశస్త్యమునుగూర్చియు యుపన్యసించిరి. నాటి సమావేశమునకు నధ్యక్షతవహించిన తెలుగు పండితులు శ్రీ నేమాని కుటుంబశర్మ గీతాతత్త్వమును గూర్చి గంభీరముగా యుపన్యసించిరి. కార్యదర్శి శ్రీ రమణమూర్తిగారి అభివందనములతో ముగిసెను.



కావలెను

రాయవరం పంచాయితీ సమితి ఆధ్వర్యములోనున్న యల్. యఫ్. హాస్టలుకొరకు మెడికలు ఆఫీసరు పోస్టునకు ఈ దిగువ విద్యార్హతలుగలవారినుండి తే. 30—12—60 వరకు దరఖాస్తులు తీసుకొనబడును.

	స్కేలు
1. యమ్. బి. బి. యస్. డిగ్రీ మరియు హౌసు సర్జరీ. శిక	ప్రస్తుతమువ్న శాంకలుబాటి స్కేలు వర్తించును.
యల్. యమ్. పి. మరియు హౌసు సర్జరీ.	180—350.
జి. సి. ఐ. యమ్. మరియు హౌసు సర్జరీ.	180—350

ప్రస్తుతము తాత్కాలికముగా నియమించబడుదురు. సెలక్షను కమిటీ నిర్ణయ ప్రకారం ఖాయము చేయబడును. ఈ దిగువ అడ్రసునకు వారి వయస్సు, విద్యార్హతలు, తెలియ పరుస్తూ దరఖాస్తులు పంపుకోవలెను.

(సం) వి. యల్. యస్. శాస్త్రి.
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.
రాయవరం, —వయా. అనపర్తి.

పంచాయతీ సమితి, గూడూరు (కృష్ణా)

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గూడూరు పంచాయతీసమితి ఏరియాలోని పాఠశాలలకు, డిస్పెన్సరీలకు, సమితి ఆఫీసుకు కావలసిన యీ క్రింద నుదహరించిన పరికరములు (ఫర్నిచర్ అండ్ ఎక్విప్‌మెంటు) సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు పంపవచ్చును. గూడూరు పంచాయతీసమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే సమితి కార్యాలయమునందు 16—1—61 సాయంత్రము 4 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్లు సప్లయి చేయవలసిన పరికరముల కొలతలను యితర షరతులు ఆఫీసునుండి పొందవచ్చును.

వ.నెం.	కావలసిన పరికరములు.	సంఖ్య.	ధరావతు సొమ్ము.
1.	కావడి పెట్టెలు	59	130—00
2.	పెద్ద టేబిల్సు	6	15—00
3.	చిన్న టేబిల్సు	55	120—00
4.	కుర్చీలు	114	140—00
5.	రతన్ కుర్చీ	1	5—00
6.	పెద్ద టేబిలు	1	5—00
7.	నల్లబల్లలు	50	60—00
8.	స్టూల్సు (నాల్గు కాళ్ళవి)	50	20—00
9.	పిల్లలు కూర్చుండు బల్లలు (సిటింగు ప్లాంక్స్)	500	40—00
10.	బిగ్‌బెన్ లేక జాజ్ లేక జన్‌గాం లేక టేబిల్ టైమ్‌పీసులు	35	70—00
11.	గంట, గంటకొట్టు సాధనము	45	10—00
12.	దేశ పటములు పెట్టు స్టాండులు	50	25—00
13.	ఆంధ్ర ప్రదేశ్ తెలుగు పటములు	50	15—00
14.	ఆంధ్రప్రదేశ్ పృథ్వీ పటములు	11	5—00
15.	సైనుబోర్డులు	50	10—00
16.	స్టాటిస్టిక్స్ బోర్డులు	50	40—00
17.	గ్లోబులు	50	15—00
18.	తాళములు (చేతులతో) (గాద్రెజ, తంబ్లర్ తాళములు చిన్నవి పెద్దవి)	100	20—00

షరతులు

1. టెండరు దరఖాస్తుతోపాటు పరికరముల కెదురుగా చూపబడిన మొత్తమును జిల్లా ట్రెజరీలో గూడూరు పంచాయతీసమితి పేరట్లు ఖాతాకు, జమకట్టి చలానా, దరఖాస్తుకు జతపరచవలెను.
2. టెండరు దరఖాస్తు 16—1—61 వ తేదీ కి గం. ఒకటిగా చేరవలెను. టెండరు దరఖాస్తు ఫారము జిల్లా ట్రెజరీలో 5 రూపాయలు పై ఖాతాకు జమకట్టి గూడూరు పంచాయతీ సమితి ఆఫీసులో పొందవలెను.
3. నిరాకరింపబడిన టెండరుదార్లకు ధరావతు సొమ్ము వాపసు చేయబడును. అంగీకరింపబడిన టెండరుదార్లకు ధరావతు సొమ్ము వెంటనే వాపసుచేయబడదు పరికరములు సప్లయిచేసిన వెంటనే వాపసు చేయబడును.
4. షరతులకు భిన్నముగా నడచినయెడల అంగీకరింపబడిన టెండరుదారుని ధరావతు వాపసు చేయబడదు.
5. టెండరులోని అన్ని అంశములనుగాని, ఏకొన్ని అంశములనుగాని అంగీకరించు అధికారము పంచాయతీ సమితికి గలదు.
6. టెండరు అంగీకరింపనియెడల కారణములు తెలుపబడవు. ఏ టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని అంగీకరించుటకు, నిరాకరింపుటకుఅధికారము పంచాయతీసమితికి రిజర్వుచేయబడినది.

(సం) జె. యస్. రాజేంద్రరావు.
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
64 పేజీలు 28-12-60 25 న. పై.
అనుబంధాలు, అడ్డుగోడలు, విశాల హృదయాలు—కథలు
కృష్ణవేణి, అంతా గమ్మత్తు — నవలలు
ఉత్తరాలు, లోకాలోకనం, తెలుగు కలాలు, ఊహాగానం
వేంకటేశ ప్రశస్తి, వారఫలాలు, సాముద్రికం, ...
కుసుమ — గేయ కథ
ఆదిభట్ల నారాయణదాసు — (ప్రత్యేక వ్యాసం)
మద్రాసు విజయవాడ మార్గంలో గండ్లు—(ప్రత్యేక సినిమా వ్యాసం
ఈజీమనీ, జవాబులు, సంక్రాంతి ముగ్గులు — ప్రమదావనం
మణానుబంధం — చిత్ర సమీక్ష

శ్రీ చిన్మయ మిషన్ విజయవాడ

విజయవాడ, డిసెంబరు 21—

కార్యదర్శి శ్రీ వి. ఎస్. రాజా గారు ఇట్లు వ్రాయుచున్నారు:

విజయవాడ పట్టణములో ఆ యా ప్రాంతములయందు యింతవరకు ఏర్పడిన గ్రూపుల యొక్క సభ్యులందరూ యీ నెల 25 వ తేదీ ఆదివారం సాయంత్రం 6-00 గంటలకు గవర్నరుపేట థియోసాఫికల్ సొసైటీ యందు జరుపబడనున్న సమావేశమునకు తప్పక దయచేయవలసినదిగా కోరబడుచున్నారు. ఆ యా గ్రూపులీడర్లు వారి గ్రూపుల మెంబర్లకు ఈ సమాచారం అందచేయ కోరబడుచున్నారు.



శ్రీ సీతారామ గానసభ, తెనాలి, 26—12—60
పొన్నూరు, తాలూకా హైస్కూలు
శ్రీ తెమ్మంగుడి—గాత్రం
టి. యస్. కృష్ణన్—ఫిడేలు
కే. శివరామన్—మృదంగం
ట. 5, 2.

కాంగ్రెసు పాలనలో ఆశ్రిత పక్షపాతం

శ్రీ మున్షీ విమర్శ

పలుతా(?), డిసెంబరు 21—

14 సంవత్సరాల పరిపాలనలో కాంగ్రెసువారు [illegible] ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య ఆశ్రితపక్షపాతంగా మార్చివేసిందని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ కె. ఎం. మున్షీ ఇక్కడ అన్నారు.

ఈ ఆశ్రిత పక్షపాతంలో ప్రజాస్వామిక విధానాలలో ఒక్కవ్యక్తి అభిప్రాయానికే ప్రతిబింబాలై పోయినవి కూడా అయినవి అన్నారు.

కొంబాలి ఎరిష్కరించి [illegible] దాని బదులాయింపుతో దేశ [illegible] పౌరులు ఆస్తిపాస్తుల స్వాతంత్ర్యం కోల్పోయిన మాత్రం తప్పనిసరి అని శ్రీ మున్షీ అన్నారు.

స్వతంత్రపార్టీ కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ, పశ్చిమ బెంగాలు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎస్. సి. చటర్జీ ఇండియా ప్రెసిడెంటు అధికారాలకు సంబంధించి విచారించవలసిందిగా శ్రీ మున్షీకి విజ్ఞప్తి చేశారు. ఇండియా ప్రెసిడెంటు మంత్రివర్గం అభిప్రాయాలకు ఆమోదముద్ర వేయుటయేనా, లేక, రాజ్యాంగ అధికారాలు ఆయనకు ఏమైనా ఉన్నాయో తెలియచేయవలసిందిగా శ్రీ చటర్జీ విజ్ఞప్తి చేశారు.

సైగాన్‌లో మోటారు బోటుపై గెరిల్లాల దాడి

సైగాన్ (ఇండోచైనా), డిసెంబరు 20.—

సైగాన్ నదిలో నిన్న ఒక మోటారుబోటులో ప్రయాణిస్తున్న ఆరుగురిపై కమ్యూనిస్టు గెరిల్లాలు దాడిజరిపారు. ఫలితంగా ఫ్రెంచి డాక్టరు యూజినీపాల్ ఐనే అనే ఆయన మృతి చెందారు. ఆయన భార్య, ముగ్గురు పిల్లలు కూడా ఆ బోటులోవున్నారు, కాని వారికి ఎట్టి అపాయం కలుగలేదు. వీరు కులాసాగా పిట్టలను వేటాడటానికై బయలుదేరారు.

బ్రెజిల్లో బల్లకట్టుమునిగి 30గురి మృతి

రియోడిజనీరో, డిసెంబరు 21:—

బ్రెజిల్ వాయవ్య భాగంలోని ఒక నదిలో మోటారు బస్సును మోసుకుపోతున్న బల్లకట్టు మునిగిపోవడం ఫలితంగా కనీసం 30 మంది మరణించి వుంటారని, ఈ ప్రమాదం పెర్నాంబుకో రాష్ట్రంలోని పోర్టోడాస్ పెంద్రాస్, రెపేటీల మధ్య సంభవించిందని తెలుస్తున్నది.

'నవ సమాజ్' వారపత్రిక నటసామ్రాట్ 'శ్రీ అక్కినేని' చే ఆరంభించబడి
'నవ సమాజ్' వారపత్రిక ముఖ్యమంత్రి 'శ్రీ సంజీవయ్య' చే పోషించబడి
'నవ సమాజ్' దినపత్రిక ఆంధ్రుల ప్రియతమ నాయకుడు 'శ్రీ అల్లూరి' చే

హైదరాబాదునుంచి 1961 జనవరి 26 న

ఆంధ్రుల అభిమాన మహోద్యమ తెలుగు దినపత్రికగా ప్రారంభమవుతోంది

నవ సమాజ్ తెలుగు దినపత్రిక

ఎడిటర్: ఏ. వీరాస్వామి రాజా
పబ్లిషర్: యలమంచిలి శేషగిరిరావు

వివరాలకు: మేనేజర్, నవసమాజ్, రెడ్‌హిల్స్, హైదరాబాదు-4.

సిరా సులభంగా కారుతుంది

వేదవ్యాస మహర్షి మహాభారతం రచించిన తరువాత తన మహాకావ్యాన్ని వ్రాయగల సమర్థుడైన లేఖకునికోసం అన్వేషించాడు. ఇంతటి బృహత్కార్యాన్ని నిర్వహించేందుకు ఎవరూ ముందుకు సాహసించలేదు. చివరకు పార్వతీ తనయుడు గణేశుడు తాను వ్రాస్తానన్నాడు. అయితే, తన ఘంటం ఒక్క తప్పుపాటు కాలంకూడా ఆగకుండా నిరాఘాటంగా సాగిపోయేట్లు ఉండాలని ఆయన ఒక షరతు విధించాడు.

నేటి లేఖకులుకూడ తమ కలాల వేగానికి విరామం అంతరాయం కలుగకూడదని కోరుతారు. సులేఖ సిరా అవిచ్ఛిన్నంగా కారుతుంది కనుకనే అది విశిష్టస్థానము ఆక్రమించుతోంది సర్వజనాదరణ పొందింది.



సులేఖవర్క్సు లిమిటెడ్
కలకత్తా - ఢిల్లీ - బొంబాయి - మద్రాసు.



అమర్‌కోస్
(స్వచ్ఛమైన గ్లూకోస్ పవుడర్)
శక్తికి, పుష్టికి
అమర్‌చంద్ శోభాచంద్ కెమిస్ట్సు, పో. బా. నెం. 518, మద్రాసు-1

రాజమండ్రి పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సబుమూరి పోతురాజు ప్రభృతులు ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో పర్యటన సందర్భంగా గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్‌ను కలుసుకున్నప్పటి చిత్రం

"అల్జీరియన్ ప్రజలకు ఘన విజయం"

సమితి అసెంబ్లీలో ఆఫ్రోఏషియన్ తీర్మానం విజయంపట్ల అబ్బాస్ ప్రభుత్వం హర్షం

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 21:—

మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన అల్జీరియాలో రిఫరెండమ్ జరగాలని సిఫారసు చేస్తున్న క్లాజును అసెంబ్లీ తోసిపుచ్చినప్పటికీ ఆఫ్రికన్-ఆసియా రాజ్యాల తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ ఆమోదించినందుకు ఇప్పు డిక్కడవున్న అల్జీరియన్ తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు చాలా ఉత్సాహంగా వున్నారు.

స్వయంనిర్ణయ, స్వాతంత్ర్యాలు పొందేహక్కు అల్జీరియా కున్నదనీ, అల్జీరియా ప్రాదేశిక ఐక్యత హక్కుకూడా దాని కున్నదనీ ఈ హక్కులు న్యాయసమ్మతంగా అమలు జరిగేటందుకు తోడ్పడవలసిన బాధ్యత తన కున్నదనీ, మిత్రరాజ్యసమితి మొట్టమొదటిసారి విస్పష్టంగా గుర్తించింది. ఒక క్లాజు నిరాకరించబడినంతమాత్రాన ఈ విషయాన్ని విస్మరించరాదని, వీరు భావిస్తున్నారు.

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వంలో సమాచార శాఖామంత్రి అయిన శ్రీ మహమ్మద్ యాజిద్ ఇవాళ ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుతూ, ఇది అల్జీరియా ప్రజలకు చేకూరిన ఒకఘనవిజయ మని అన్నారు.

"ఎవరో ఒకరు అనవలసిన మాట"

మిత్రరాజ్య సమితి ఆధ్వర్యాన అల్జీరియాలో రిఫరెండం జరుగాలనే తీర్మానానికి వ్యతిరేకిగా వోటుచేసిన ఫ్రెంచి పక్షపు ఆఫ్రికా దేశాలను ఆఫ్రికా విద్రోహదేశాలు "ఫ్రాన్సు చేతిలో కీలుబొమ్మలు" అని గినియా ప్రతినిధి శ్రీకాబాసోరి వర్ణించారు. "ఇది ఎవరో ఒకరు అనవలసిన మాటలే" అని చాలా ఆఫ్రికా — ఆసియా దేశాల ప్రతినిధులు సోవియెట్ కూటందేశాల ప్రతినిధులు భావిస్తున్నారు.

"అనుకూలంగా వోటు వస్తే అల్జీరియాలో శాంతి"

లభించగలదని రిఫరెండం సందర్భంగా డిగోల్ ప్రకటన

పారిస్, డిసెంబరు 20:—

త్వరలో జరుగనున్న రిఫరెండంసందర్భమున అనుకూలంగా వోటువేస్తే, అల్జీరియాలో యుద్ధం ముగిసి సంప్రదింపులద్వారా శాంతి ఏర్పడగలదని ప్రెసిడెంట్ చార్లెస్ డిగోల్ నేటి రాత్రి ఫ్రెంచి, అల్జీరియన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రసంగాన్ని రేడియో, టెలివిజన్‌లు ప్రసారం చేసినవి.

శాంతి ఏర్పడాలని అల్జీరియన్ తిరుగుబాటు నాయకులు సంప్రదింపులకై పారిస్‌కు మరొకసారి రావాలని ఆయన గట్టిగా కోరారు.

వోటింగు జరుగడానికి పూర్వం ప్రెసిడెంట్ డిగోల్ ఇవ్వనున్న మూడు ఉపన్యాసాలలో ఇది మొదటిది. స్వపరిపాలన కాలదోషంపట్టిన సత్ పద్ధతి అని ఫ్రాన్సుతో కలసి అల్జీరియా సమగ్ర అభివృద్ధిపథాన్నె నెరపాలనీ ఆయన కోరారు.

అల్జీరియా స్వయంనిర్ణయాన్ని జరుపుకునే లోపల అల్జీరియన్ కార్యనిర్వాహక శాసనసభలను [illegible] ఏర్పాటుచేయాలని తాను నిర్ణయించుకున్నట్లు మరొకసారి ఆయన ప్రకటించారు.

చివరకు ఈ సభలను [illegible] తొలగించి వేయవచ్చు. ఏది ఏమైనప్పటికి ఈ లోగా అల్జీరియా [illegible] ఈ సభల దోహదం [illegible] అయినా అన్నారు.

ఎల్సీ సౌధంలోని గ్రాండ్ బాల్‌రూం నుంచి ఆకస్మికంగా ఆయన ఈ ప్రసంగం చేశారు.

కమ్యూనిస్టు దేశాల పారిశ్రామికోత్పత్తులు

సమితి ఆర్థిక సంఘం నివేదిక

జెనీవా, డిసెంబరు 20—

రష్యాలోను, తూర్పు యూరపులోను ఈ సంవత్సరం పూర్వార్థంలో పారిశ్రామిక ఉత్పత్తుల పెరుగుదలరేటు 1960 తో పోలిస్తే అంచనాలను చేరుకోగా, వాటిని మించిపోవడం గాని జరిగినట్లు మిత్రరాజ్యసమితి యూరపు ఆర్థిక సంఘం ప్రకటించింది. ఒకటి, రెండు తూర్పు జర్మనీమాత్రం ఇందుకు భిన్నంగా వుండి వుండవచ్చునని కూడా ఆ సంస్థ తెలియజేసింది. ఈ పెరుగుదలరేటు పోలిస్తే తొమ్మిది సెంటులనుంచి హంగెరీ, రుమేనియాలలో నూటికి 14—18 సెంటులదాకా వున్నదనికూడా ఈ సంఘ ప్రకటన తెలియజేస్తున్నది.

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah

కోయిరాలా గృహంలో దొరికిన పత్రాలు

పరీక్షించడానికి సంఘం నియమించబడినట్లు నేపాల్ పత్రికలవార్త

ఖాట్మండూ, డిసెంబరు 21—

పదవీచ్యుతుడైన ప్రధాని కోయిరాలా గృహంలో దొరికిన పత్రాలను పరీక్షించే నిమిత్తం ఆరుగురు లేక ఏడుగురు సభ్యులతో కూడిన ఒక సంఘం నియమించబడినదని, స్థానిక పత్రికలు ప్రకటించిన వార్తలవల్ల తెలియవస్తున్నది.

'నయా సమాజ్' అన్న పత్రిక ఈ సభ్యుల పేర్లను కూడా ప్రకటించింది.

అయితే, అధికారరీత్యా మాత్రం ఈవిషయం ప్రకటించబడలేదు.

నేపాల్ రాజు చర్యలకు హేతువులు

వివరించ వలసినదిగా ఖాట్మండూలో పోస్టర్లు

ఖాట్మండూ, డిసెంబరు 21:—

నేపాల్ రాజు మహేంద్ర, కొయిరాలా ప్రభుత్వాన్ని రద్దుచేస్తూ, రాజకీయ నాయకులను అరెస్టు చేయడానికిగల కారణాలను తెలియచేయాలనికోరుతూ నిన్న ఖాట్మండూలో పెక్కుచోట్ల పోస్టర్లు కనిపించినవని ఆంగ్ల దినపత్రిక "మాతృభూమి" తెలియ చేస్తున్నది.

అజ్ఞాతవాసంలోకి వెళ్ళిన కమ్యూనిస్టు నాయకులు ఇటీవల ఖాట్మండూలో ఒక సమావేశం జరిపారని, నేపాల్ విపరీత పరిస్థితులను చక్కపరచడానికై రద్దుకాబడిన పార్లమెంటు సభ్యులు సమావేశమై తగు ప్రయత్నాలు జరపాలనీ, రాజకీయనాయకుల అరెస్టుకుగల కారణాలను రాజు మహేంద్ర తెలియచేయాలని కోరుతూ కమ్యూనిస్టు నాయకుల సమావేశం తీర్మానించినదని, నిన్నగోడలపై కనిపించిన పోస్టర్లు ఈ సమావేశ ఫలితమేనని 'మాతృభూమి' పేర్కొంటున్నది.

కోయిరాలా గృహంలో దొరికిన ఇండియానోట్లు

అంతపట్టించుకోవలసిన విషయం కాదని ఢిల్లీ అభిజ్ఞవర్గాలవ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 21—

పదవీచ్యుతుడైన శ్రీ బి. పి. కోయిరాలా గృహంలోని ఇనుపపెట్టెలో ఇండియా నోట్లు దొరికిన సంఘటనకు ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు ఎక్కువ ప్రాముఖ్య మివ్వడంలేదు.

శ్రీ కోయిరాలా గృహంలో ఒక లక్ష రూపాయల రొక్కం ఇండియా నోట్లు, దొరికినట్లు వార్తలవల్ల తెలుస్తున్నది.

నేపాల్‌లోని ఖాట్మండూ లోయ, తదితర ప్రాంతాలలో ఇండియా నోట్లు, సరిసమానంగా చెలామణిలో వున్నట్లు ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

8800 టన్నుల కాగితం దిగుమతి

ఢిల్లీ, డిసెంబరు 21.—

ప్రింటింగు, స్టేషనరీ కంట్రోలరు అవసరాలకు సరిపడ 8800 టన్నుల కాగితాన్ని (ముద్రణకు, వ్రాతకు) స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ దిగుమతి చేస్తుందని వాణిజ్యమంత్రి శ్రీకానుంగో నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు. తక్కువరకం పోంగనీసు ఖనిజాన్ని జపానుకు సరఫరాచేసి, బదులుగా 6800 టన్నుల కాగితాన్ని దిగుమతి చేసుకొనేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారని కూడా ఆయనచెప్పారు.

శ్రీమతి రాయ్ హత్య

తెనాలి సభలో ఖండన

తెనాలి, డిసెంబరు—20:

[illegible] శ్రీ ఎం. ఎన్. రాయ్ భార్య ఎల్లెన్‌రాయ్ ఘోరహత్యా వార్త విన్న వెంటనే, [illegible] ప్రముఖ కేంద్రమైన కూచిపూడి గ్రామములో 15వ తేదీ రాత్రి బహిరంగ సభ జరిగింది. శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి గారు అధ్యక్షత వహించారు.

[illegible] డెమాక్రటిక్‌పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన శ్రీ కోనంకి సుబ్రహ్మణ్యం, ఎం. వి. రామయ్య, మేకా వరప్రసాదగారులు ఆమె జీవిత విశేషాలు వివరించారు.

16వ తేదీ సాయంకాలము తెనాలి పురపాలక బాలికోన్నత పాఠశాలా ఆవరణలో శ్రీ నరహరి గారి అధ్యక్షతన బహిరంగ సభజరిగింది. శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తిగారు శ్రీమతి ఎల్లెన్‌రాయ్ జీవిత విశేషాలను వివరించారు.

రాజ్య సభా సభ్యులు శ్రీ ఆయునంపూడి చక్రధర్‌గారు హత్యాకాండను దారుణంగా నిరసించారు. శ్రీయుతులు: పి. వి. సుబ్బారావు, ఆలపాటి నారాయణ, డాక్టర్ జీ. వి. కృష్ణారావు, కోనంకి సుబ్రహ్మణ్యం, సి. వరమయ్యగారలు కూడా పాల్గొన్నారు.

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిసెంబరు 22:—

కాటన్ జరి నవరి—	రు. 14[illegible]0.5
ఇండియన్ ఐరన్—	రు. 23.20
వెండి (పుష)—	రు. 195.55
బంగారం (పుష్య)	రు. 115.05
పతి జిన్ (ఏప్రిల్)	612 25
వేరుసెనగ (ఫిబ్ర)	217.00
ఆముదాలు (మే)	179.12

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 22:—
సాయంత్రం 2 గం. లకు

బంగారం మెసా	134—75
సావరిన్	91—00
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, డిసెంబర్ 22:—

వరహ్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
నే.ఎం. బంగారంకడ్డి 10 గ్రాములు	117.25
మామూలుబంగారంకడ్డి 10 గ్రాములు	114.00
సెంటికడ్డి కడ్డీ (1 కిలో గ్రాము)	197.25
,, చిల్లర ధర (10 గ్రాములు)	2.00

విపణివీధి

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 22—

మాగాణి పెసలు బస్తా		44.50—44 00
(మెట్ట) పెసలు		46—00
పెల్లపెసలు పెసలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిసెంబరు 22:—

వేరుశనగపప్పు 240.86కిలో గ్రాములు కాండి	
కొబ్బరికాండి 72.50 నుంచి 73 వరకు	
పిండి	70.25
వేరుశనగనూనె 226.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	428.00
తిరువత్తూరు ఆముదాలు	350.00
16.5 కిలో గ్రాముల డబ్బా క్లీన్ ఎం. ఎస్.	48 00
రాజా ఆరోస్	47 00
వేరుశనగకేకు	27 00



ప్రపంచములో నాలుగో వంతు ముడి ఇనుము భారతదేశపు గనులలో ఉంది. దానిని మార్కెట్లలో పెడితే సారీనా దేశమునకు కోట్ల కొలది విదేశీ ద్రవ్యము లభిస్తుంది. ఈ ముడి ఇనుమును ఎగుమతి చేయువారు చాల మంది పూర్తిగా నమ్మకమైన టాటా-మెర్సిడీస్-బెంజ్ ట్రక్కుల మీద ఆధారపడుటలో ఆశ్చర్యము ఏమీ లేదు. ఎందుకంటె యీ ట్రక్కులలోనే వారు ఎంతో అవసరమైన డాలర్లను సంపాదించి పెట్టే ముడి ఇనుమును గనులకు మరియు రేవు పట్టణముల మధ్య వందలాది మైళ్ల దూరపు ప్రయాణములో వేగముగా పంపుతారు.

వచ్చేసారి మీరు రద్దీగా ఉన్న రోడ్డుమీద వెడుతూన్నపుడు ఎక్కువగా కనపడే టాటా-మెర్సిడీస్-బెంజ్ ట్రక్కులను లెక్క పెట్టండి. పెద్ద ఎగుమతి దారులు వాటిని ఎంత నమ్ముతారో మీకు తెలుస్తుంది.

అదృష్టమునకు చిహ్నమైన తార

టాటా-మెర్సిడీస్-బెంజ్

టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీ లిమిటెడ్,
ఆటోమొబైలు విభాగము: 148 మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి 1

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808408

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులు ఏజంట్ల ద్వారా	బ. క.	పోస్టుద్వారా రు. క.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

★

దంతపు కళాఖండాల బహూకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:—
ఆఫ్ఘనిస్థాన్‌లోని బెగ్రాంవద్ద ఫ్రెంచి పురావస్తు పరిశోధకులు జరిపిన త్రవ్వకాలలో దొరికిన పన్నెండు అమూల్యమైన దంతపు శిల్పకళాఖండాలను ఇండియా, పారిస్ మ్యూజియంనుంచి తెప్పించుకోనున్నది. ఈ కళాఖండాలకు బదులుగా సారనాథ్‌లోని బౌద్ధశిల్పాలు అన్నింటిని ఇండియా ప్రభుత్వం ప్రాప్పుకు ఇస్తుంది.

సంపుటి: 25 సంచిక: 354 ★ విజయవాడ 24-12-1960 శనివారం ★ 6 పేజీలు వెల : 7 నయాపైసలు

"ఆహారోత్పత్తిని పెంపొందించడమే రైతులకు విధ్యుక్త ధర్మం"

పశ్చిమగోదావరిజిల్లాలో సాంద్ర వ్యవసాయ పథకాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి అభిభాషణ

—: x :—

ఆధునిక పద్ధతులను అనుసరించడంలో ఆంధ్రరైతులదే అగ్రతాంబూలమని ప్రశంస

(ఆంధ్రప్రభ విలేఖరి) ఏలూరు, డిసెంబర్ 23:—

గతంలో స్వాతంత్ర్య పోరాటాన్ని బలపరచడం తమవిధిగా భావించినట్లే అధికాహారోత్పత్తి సాధనకు కూడా అంతటి ప్రాధాన్యాన్నిచ్చి రైతులు కృషిచేయాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు నేడిక్కడ ఉద్బోధించారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో కేంద్ర వ్యవసాయ పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ, ఒక్క పంజాబ్ తప్ప యితర ప్రాంతాలతో పోల్చినప్పుడు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను వినియోగించుటలో ఆంధ్ర రైతులు ముందంజ వేశారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ ఆహార ధాన్యాలలో మిగులు రాష్ట్రమని సాంద్ర వ్యవసాయ పథకాన్ని అమలు జరపడం ద్వారా ఆహార ధాన్యాలలో మరింత మిగులు తేలగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ సంజీవయ్య గారు పేర్కొన్నారు.

జిల్లా పరిషత్తు భవనంలో యీ ప్రారంభోత్సవం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ మ్యాపులో సాంద్ర వ్యవసాయ పథకాన్ని అమలు జరిపే ప్రాంతాన్ని సూచిస్తూ విద్యుచ్ఛక్తి దీపాలను వెలిగించడం ద్వారా యీ పథకానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని యితర జిల్లాలకంటే పశ్చిమ గోదావరి జిల్లాలో ఎకరారాలుబడి ఎక్కువని సాంద్ర వ్యవసాయ పద్ధతిని అమలు జరపడం ద్వారా యీ జిల్లా రైతులు వ్యవసాయ ఉత్పత్తులను మరింత అధికం చేయగలరని తాను ఆశిస్తున్నానని శ్రీ సంజీవయ్య అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో సాంద్ర వ్యవసాయ పథకాన్ని మూడు భాగాలుగా విభజించి మూడు జిల్లాలలో అమలు జరపాలని కొన్ని ప్రయత్నాలుజరిగినప్పటికీ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు కృషివల్ల యీ ప్రయత్నాలు నెరవేరలేదన్నారు.

తమ్మిలేరు, ఎర్రకాలువల నుండి వరదనీరు రాకుండా నిరోధించడానికి డ్రెడ్జర్లు తదితర యంత్ర పరికరాలను ఖరీదు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని, నీటికోసం ప్రభుత్వం ఆర్డర్లు యిచ్చినదని, ముఖ్యమంత్రి వెల్లడి చేశారు.

వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు ప్రసంగిస్తూ, సాంద్ర వ్యవసాయ పథకం యొక్క లక్ష్యాలను వివరించారు. దేశమంతటా ఎకరాకు సరాసరి వరిధాన్యం 1200 పౌన్లవరకు ఉత్పత్తికాగా ఆంధ్ర ప్రదేశ్‌లో సరాసరి ఎకరా రాలుబడి 1500 పౌన్లవరకు కలదని ఆయన అన్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఇతర జిల్లాల కంటే పశ్చిమ గోదావరిజిల్లా ముందంజ వేసిందని యీ జిల్లాలో సరాసరి ఎకరా రాలుబడి 1800 పౌన్లవరకు కలదని వ్యవసాయమంత్రి పేర్కొన్నారు. ఈ వ్యవసాయ పథకం ద్వారా పశ్చిమ గోదావరి జిల్లాలో రెట్టింపు ఉత్పత్తి కాగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు ముఖ్యమంత్రి తదితరులకు స్వాగతం

(మిగతా 3 వ పేజీలో)

విశాఖపట్నం మిసెస్ ఎ. వి. యస్. కళాశాల శతవార్షికోత్సవములు ప్రారంభించుటకు డిశంబరు 21 వ తేదీన విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారికి, విద్యార్థిసంఘ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చినప్పటి చిత్రం.

కాంగ్రెస్ శాసనసభ్యుల సంతకాల సేకరణ

—: x :—

యూనిటీఫ్రంట్ కార్యక్రమం నియమావళికి పూర్తిగా విరుద్ధమని శ్రీ అల్లూరి విమర్శ

(మన విలేఖరి) నిడదవోలు, డిసెంబర్ 23:—

యూనిటీ ఫ్రంట్ సభ్యులు కాంగ్రెసు శాసన సభ్యుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినారని ఇందు మించు ప్రతిరోజు పత్రికలలో వెలువడుతున్న వార్తలపై వ్యాఖ్యానించవలసినదని నేడిచ్చట పత్రికా విలేఖరులు అడుగగా, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు "అది కేవలం నియమ విరుద్ధమని క్రమవిరుద్ధమని, సంతకాల సేకరణ పట్ల ముఖ్యంగా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన హెచ్చరిక దృష్ట్యా యిది మరింత అనుచితమని" పూర్తిగా ఖండించారు.

కాంగ్రెస్ వాదులు తమ అసంతృప్తిని తీర్చుకొనే నిమిత్తం శాసనసభ్యుల సంతకాల సేకరణకై ఉద్యమించరాదని కాంగ్రెస్‌వర్కింగు కమిటీ కావించిన హెచ్చరికకు యూనిటీ ఫ్రంట్ చేస్తున్న ప్రయత్నం పూర్తిగా విరుద్ధమని శ్రీ సత్యనారాయణరాజు పేర్కొన్నారు. కాగా ఇటువంటి ప్రయత్నాలకు పూనుకొనేముందు, కాంగ్రెస్ శాసనసభ్యులు, వర్కింగు కమిటీ అనుమతిని పొందవలసి వుంటుందని, ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధికారవర్గ వ్యతిరేకుల సంతకాల సేకరణోద్యమం, సమస్త సూత్రాలకు నియమావళికి విరుద్ధమైనది మాత్రమేకాక, కాంగ్రెస్ వర్కింగు కమిటీ సమక్షంలో ఆంధ్ర వ్యవహారాలను సరిదిద్దవచ్చిన శ్రీ దేబర్, కామరాజ్‌నాడార్‌ల వంటి ప్రముఖ వ్యక్తుల సమక్షంలో కుదిరిన "ఏకాభిప్రాయానికి" సైతం విరుద్ధమైనదని ఆయన వక్కాణించారు.

ఏకాభిప్రాయం కుదరడమంటే ఏమిటో స్పష్టీకరించవలసినదని పత్రికా విలేఖరులుకోరగా శ్రీ సత్యనారాయణరాజు యిలాగ వివరించారు: "పార్టీలో వివిధ అభిప్రాయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులందరు రాయపూర్‌లో కామరాజ్‌నాడార్, దేబర్‌ల సమక్షాన సమావేశమయారు. శ్రీ వల్లంరాజు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని స్వీకరించిన తరువాత, ఆంధ్ర కాంగ్రెస్ వాతావరణాన్ని ఎవరూ కల్లోలం పరచరాదనే ఖండితమైన ఏకాభిప్రాయం కుదిరింది. పరిపాలనకు సంబంధించినంతవరకు శ్రీ సంజీవయ్య నాయకత్వాన్నీ సంస్థ నిర్మాణ విషయాలకు సంబంధించినంతవరకు శ్రీ వల్లంరాజు నాయకత్వాన్నీ, కాంగ్రెస్‌లోవున్న అన్ని వర్గాలవారూ, ఎట్టి మినహాయింపులు లేకుండ, అంగీకరించాలని, ఆ సమావేశంలో శ్రీ దేబర్ అందరికీ స్పష్టపరిచి పరిస్థితిని సుగమం చేశారు, కాని జరుగుతున్న సంఘటనలు మాత్రం పై ఏకాభిప్రాయానికి ఎదురీత ఈదుతున్నట్లు కనుపిస్తున్నది."

ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కావించిన కాంగ్రెస్ కార్యవర్గ నియామకంపట్ల నిరసనగా, ఇప్పటికప్పుడే నూటయేభై మందికి పైగా కాంగ్రెస్ శాసనసభ్యుల సంతకాలు సేకరించబడినట్లు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను శ్రీ సత్యనారాయణరాజు దృష్టికితేగా, ఆయన ఈ సంఖ్య కేవలం అతిశయోక్తి

(మిగతా 4 వ కాలంలో)

పార్లమెంటు ఉభయ సభలు వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:—
ఆర్థిక, రాజకీయ సంబంధమైన వివిధ ప్రధానమైన బిల్లులను ఆమోదించిన అనంతరం పార్లమెంటు ప్రస్తుత సమావేశాలు నేటితో ముగిసి వచ్చే బడ్జెట్ సమావేశంవరకు ఉభయ సభలు వాయిదా వేయబడినవి.

తాజా వార్తలు
[3 వ పేజీలో]

చైనాతో వివాదంపై కొత్త చర్యల నిర్ణయం

—: x :—

[illegible] నివేదిక పరిశీలనకు పిమ్మటనే సంభవమని శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 22:—

ఇండియా-చైనా సరిహద్దు సమస్యపై ఉభయదేశాల ఉద్యోగులు యిటీవల సాగించిన సంభాషణల నివేదికను భారతప్రభుత్వం ఇంకా సమగ్రంగా పరిశీలించవలసివున్నదని, అది జరిగిన తర్వాతనే తన కర్తవ్యాన్ని నిర్ణయించుకోవలసివుందనీ భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

సరిహద్దు సమస్యపై ఉభయ ప్రభుత్వాల ఉద్యోగులు రూపొందించిన నివేదికదృష్ట్యా ప్రభుత్వం ఎట్టి చర్యలను తీసుకోదలచినదన్న శ్రీ ప్రేమ్‌జీ థాపర్ ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ యిట్లన్నారు:

"ఇండియా-చైనా వారి ఉద్యోగుల మధ్య సంభాషణలు కొన్నిరోజుల క్రితమే రంగూన్‌లో ముగిసిన తరువాత ఆ సంభాషణల నివేదిక మాకు ఈ మధ్యనే అందినది. అది 570 పేజీల నివేదిక. మొత్తంమీద దానితోబాటు రికార్డులు 23,000 పేజీలు. ప్రభుత్వం యిప్పుడు ఈ నివేదికను పరిశీలిస్తున్నది. ఇప్పుడు నేను ఆ వివరాలన్నీ చెప్పజాలను. అయితే కొన్నిరోజులకు అది పార్లమెంటులో ప్రవేశపెట్టబడగలదు. అప్పుడే అది ఎప్పుడు జరిగేదీ నేను చెప్పలేను."

అనుబంధప్రశ్నలకు జవాబిస్తూ, ప్రభుత్వం పూర్తిగా పరిశీలించకుండా 4,000 పేజీల నివేదికను సభలో ప్రవేశపెట్టమని సభ్యులు కోరడం అసాధారణ మన్నారు.

ఈ నివేదికలను ప్రచురించడం విషయమై చైనీస్ ప్రభుత్వాన్ని సంప్రతించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేకున్నప్పటికీ, ఉభయ ప్రభుత్వాలుగాని, ఏదో ఒక ప్రభుత్వంగాని దీనిని ప్రచురించే విషయమై చైనీస్ ప్రభుత్వంతో సంప్రదించడం సమంజసమని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఇటువంటి విషయాలలో రాజకీయాల మాట ఎలావున్నప్పటికీ మర్యాదలు పాటించడం అవసరం" అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

లావోస్‌పై చర్చకు జెనీవా సమావేశం

—: x :—

తిరిగి ఏర్పాటు చేయాలని బ్రిటన్‌కు రష్యా ప్రతిపాదన

మాస్కో, డిసెంబర్ 23—

లావోస్ పరిస్థితిని చర్చించడానికి గాను లోగడ జెనీవా సభలో పాల్గొన్న రాజ్యాలవారందర్నీ తిరిగి సమావేశ పర్చడానికి తమతో సహకరించ వలసినదిగా సోవియెట్ యూనియన్ బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరినట్టు టాస్ వార్తాసంస్థ నేడు వెల్లడించినది.

1954లో జరిగిన జెనీవా సభకు రష్యా, బ్రిటన్ దేశాలు అధ్యక్షత వహించిన విషయం పాఠకులకు విదితమే.

లావోస్‌లోని అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని తిరిగి పునరుద్ధరించే విషయంలోకూడా తోడ్పడాలని సోవియెట్ ప్రభుత్వం బ్రిటన్‌ను కోరినట్టు టాస్ వార్తాసంస్థ తన ప్రకటనలో వివరించినది.

పై ప్రతిపాదనలు పొందుపర్చబడిన ఒక లేఖను సోవియెట్ ఉపవిదేశాంగ మంత్రి శ్రీ వాసిలీ కుజెంట్సోవ్ మాస్కోలోని బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాంక్ రాబర్ట్స్‌కు నిన్ననే అందజేశారు.

లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలో మూడు దేశాలకు సభ్యత్వం కలదు ఇండియా (చైర్మన్) కెనడా, పోలెండ్.

1958 తర్వాత తిరిగి సమావేశం కావడానికి కాలనిర్ణయం చెయ్యకుండానే ఈ సంఘం కార్యకలాపాలు నిలిపివేయబడ్డాయి.

మంత్రివర్గ విస్తరణ

శ్రీ సంజీవరెడ్డి సూచన

హైదరాబాద్, డిసెంబర్ 23:—

ప్రదేశ్ కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలవారి మధ్య పూర్తి ఐక్యత ఏర్పడిన తరువాతనే, మంత్రివర్గ విస్తరణ సమస్యను ఆలోచించవలసి ఉంటుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు తెలిపినట్లు తెలుస్తున్నది.

మంత్రివర్గ విస్తరణ సమస్యను భావనగర్ కాంగ్రెస్ సమావేశంలో చర్చించవచ్చునని కూడా ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

శ్రీ త్యాగి కమిటీ సిఫారసులు

కొన్నింటికి ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 23—

కంపెనీలకు రికిడేటు చేసినప్పుడు రద్దుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కోరగల అధికారాన్ని కలిగిస్తూ ఆదాయపుపన్ను చట్టాన్ని సవరించాలన్న త్యాగి కమిటీ సిఫారసును ప్రభుత్వం ఆమోదించింది.

ఆదాయపు పన్నుల వివాదాలను పరిష్కరించడానికై ట్రిబ్యునల్ శాఖలు మరికొన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకొన్నది

స్టాన్లీవిల్లీపై దాడి సన్నాహాలు

బ్రజ్‌విల్లీ, డిశంబర్ 23:—

ఓరియంటేల్ రాష్ట్రంపై దాడి సాగించడానికిగాను కర్నల్ మొబుటూ దళాలు స్టాన్లీవిల్లీ వైపు తరలి వెళుతున్నాయి. ఈ సందర్భంలో కర్నల్ మొబుటూకు సహాయంగా దక్షిణ కాసై నుంచి కూడా కొన్ని దళాలు స్టాన్లీవిల్లీ వైపు దాడి వెడలడం జరుగవచ్చు.

బాబూజీ

"ఇప్పుడిప్పుడే అంతా [illegible] మందగించిపోతోంది — క్రిస్మస్ పార్టీలకు ఆహ్వానాలు వచ్చాయి మరి!"

ద్విసభ్య నియోజక వర్గాల రద్దుకు బిల్లు

—: x :—

లోకసభలో న్యాయశాఖామంత్రిచే ప్రతిపాదన

ఢిల్లీ, డిసెంబర్ 23—

పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ప్రస్తుతమున్న ద్విసభ్య నియోజకవర్గాలను రద్దుచేసి వాటిస్థానంలో ఏకసభ్య నియోజకవర్గాలను ప్రవేశపెట్టే బిల్లును నేడు న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ లోక్‌సభలో ప్రతిపాదించారు.

దేశంలోని పార్లమెంటు, అసెంబ్లీ ద్విసభ్య నియోజకవర్గాలను అన్నింటిని ఈబిల్లు అనుసరించి ఏకసభ్య నియోజకవర్గాలుగా విభజిస్తారు. కాని షెడ్యూల్డు కులాలవారికి మాత్రం ప్రత్యేకంగా రిజర్వుడు స్థానాలు ఉంటాయి. ఏకసభ్య నియోజకవర్గాలలోనే కొన్నింటిని షెడ్యూల్డు కులాలవారికి కేటాయిస్తారు.

ద్విసభ్య నియోజకవర్గాలలో షెడ్యూల్డు కులాలవారి రిజర్వుడు స్థానాలు ఉండడంవల్లగదని దేశంలో చాలమంది విమర్శించారని బిల్లును ప్రవేశపెడుతూ న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ పేర్కొన్నారు. బిల్లును ప్రవేశపెట్టడానికి కారణాలను ఆయన పేర్కొన్నారు. షెడ్యూల్డు కులాలవారికి ఏకసభ్య నియోజకవర్గాలలో కొన్నింటిని కేటాయించడం జరుగుతుందని, ఇకముందు దేశంలో ద్విసభ్య నియోజకవర్గాలు ఉండబోవని ఆయన స్పష్టంచేశారు. ద్విసభ్య నియోజకవర్గాల నిర్వహణ చాల క్లిష్టతరమైనదని, శ్రీ ఎ. కె. సేన్ అన్నారు.

మైసూరు శాసనసభ్యుని మరణం

బెంగుళూరు, డిశంబర్ 23—

డిసెంబరు 19వ తేదీన జరిగిన బస్సు—లారీ ప్రమాదంలో గాయపడిన శాసనసభ్యుడు శ్రీ చంద్రశేఖరపిళ్లై నేటి ఉదయం విక్టోరియా ఆస్పత్రిలో గాయాలతో మరణించారు.

ముఖ్యమంత్రి శ్రీ జెట్టి, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు ఆస్పత్రికి వెళ్ళి మాట్లాడారు.

శ్రీ నిజలింగప్ప ఒక ప్రకటన చేస్తూ, శ్రీ చంద్రశేఖర పిళ్లై మరణం కాంగ్రెసుకు తీరని లోటు అని ఆయన భయపడుతున్నారు. కాంగ్రెసువాది అని ఆయన అన్నారు.

(8 వ కాలం తరువాయి)

తెలియ చేశారు. తమకు సంఖ్యాబలము కలదని ఎవరెన్ని చెప్పినా, శ్రీ సంజీవయ్యపట్ల అత్యధిక కాంగ్రెస్ శాసన సభ్యులకు పూర్తి విశ్వాసమున్నదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిణామాలు కాంగ్రెస్ హైకమాండ్‌కు ఎప్పటికప్పుడు తెలియజేయబడుతూ వున్నవని. మైసూరు రాష్ట్ర కాంగ్రెస్ వివాదాలపట్ల అవలంబించిన వైఖరినే కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఇక్కడి పరిణామాలపట్ల కూడా అవలంబించగలదని మంత్రివర్గ పక్షం అభిప్రాయపడుతున్నట్లు తెలియవస్తున్నది.

భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీస్థలం

—: x :—

హైదరాబాద్ పరిసరాలు మరొకసారి కేంద్ర సంఘంచే జనవరిలో పరిశీలన

హైదరాబాద్, డిసెంబర్ 23:—

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నెలకొల్పటానికి తగిన స్థలాన్ని నిర్ణయించేందుకు భారత ప్రభుత్వంచే నియమింపబడిన త్రిసభ్య సంఘం జనవరి మొదటివారంలో హైదరాబాదుకు రెండవసారి వస్తుంది. హైదరాబాదు చుట్టుప్రక్కల ఇంకా కొన్ని స్థలాలను ఈ సంఘ సభ్యులు పరిశీలిస్తారు.

ఇక్కడికి 16 మైళ్ళ దూరంలో వున్న [illegible] పల్లి వద్ద ఈ సంఘ సభ్యులు నవంబరు ఆఖరి వారంలో పరిశీలించారని అధికార ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులకు ఇవాళ తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం, ఆ తరువాత, ఇంకా కొన్ని స్థలాలను పరిశీలించ వలసిందిగా సూచించింది. హైదరాబాద్ వాతావరణ పరిస్థితి ఈ ఫ్యాక్టరీకి సరిపోతుందనీ, వాతావరణమే పరికరాల ఉత్పత్తికి అవసరమనీ, ఇట్టి వాతావరణం దక్షిణ ప్రాంతంలో మరొకచోట లభ్యపడదనీ, ఫ్యాక్టరీకి కావలసిన జల విద్యుత్ సదుపాయాలను కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ, శ్రీ కె. వి. మాథుర్ నాయకత్వాన ఈ సంఘ సభ్యులు మద్రాసు, కేరళ, రాజస్థాన్‌లలో స్థలాలను పరిశీలించి, హైదరాబాద్‌నుంచి మహారాష్ట్రానికి వెళ్ళి అటుపిమ్మట కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారనీ ఈ ప్రతినిధి తెలియజేశారు.

ఇతర రాష్ట్రాలనుండి వచ్చి ఆంధ్ర ప్రదేశ్‌లో పరిశ్రమలను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రామిక వేత్తలకు అన్ని సదుపాయాలు కల్పిస్తుందని ఈ ప్రతినిధి చెప్పారు.

ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి సహాయం చేయలేదన్నారు.

ప్రయివేటు రంగంలో కొత్తగా నెలకొల్పనున్న పరిశ్రమలను గూర్చి, రామగుండం బొగ్గుగనుల విస్తరణను గూర్చి, ఈ ప్రతినిధి తెలియజేశారు.

నిర్యాణం

నూజివీడు ఎస్టేటు జమీందార్లు శ్రీ రాజా రామచంద్రరాజ యర్రంరాజాగారి [illegible] సుప్రసిద్ధులున్నూ, వదాన్యులున్నూ నూజివీడు ఎస్టేటు జమీందార్లున్నూ, ఐన పెదబాబు అగు శ్రీ రాజా రాఘవరాజు యర్రంరాజుగారు 19—12—60 తేదీన తల్లిగారిని, పతీసుతులను, అశేష బంధు మిత్రులను, దుఃఖ సముద్రంలో ముంచి యర్రంపాలెం గ్రామంలో పరమపదించారు. వెంకటాపురం గ్రామంలో దశాహం వగైరా కార్యకలాపాలు ఈనెల 28 వ తేదీన ప్రారంభించబడి, 30 వ తేదీతో ముగియును.

వెంకటాపురం (వయా) భద్రాచలం,
ఖమ్మం జిల్లా, 24—12—60.

శ్రీ రాజా రాఘవరాజా లింగరాజా. [illegible]



మీ పండుగ
ఆనందంబును
హెచ్చించుకోండి

ఆనందించ
దగినది...
మిత్రులకు
ఇవ్వదగినది

పనామా

ప్రత్యేక సంమిశ్రమ కర్తలు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-57
భారతదేశమందు ఇట్టి పరిశ్రమలో గొప్ప జాతీయ సంస్థ

GT 55 Greens' Advtg

వెకో విరేచన చాక్లెట్ ఉదయపులో మెలిపెట్టదు. తీవ్రంగా పుండుకు. అన్ని కొట్లలో దొరుకును. ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ—2.

ఉచితం! ఉచితం!! — ఉచితం!!!
షేప్4 ఆకర్షణీయమైన క్యాలెండర్లు
* చైనా బొకే * హనీమూన్
* జపాన్ ఫ్లవర్ * కదిరిపువ్వు
ఈ నాలుగు సెంట్లుగల 1½ గ్రాస్ ప్యాకింగు రు. 6—50 కి ఆర్డరు చేయువారికి పంపబడును. పోస్టేజీ ఉచితం.
వివరములకు:
శ్రీ సాయినాథ్ ఏజన్సీస్,
పి. బి. నెం. 2315, మద్రాసు — 3.

డ్రామా, డ్యాన్సు, మ్యూజిక్ ప్రోగ్రాం

అనాథ, బాల, బాలికా, మరియు పశ్చిమ గోదావరిజిల్లా రెడ్‌క్రాస్ సహాయార్థమై — డి. 26—12—60 రాత్రి 8—00 గం. కు. ఏలూరు సి. ఆర్. రెడ్డి కాలేజీ ఆడిటోరియం హాలులో ఆంధ్రయూత్ ఆర్గనైజేషన్, హైదరాబాదువారు ప్రదర్శించుచున్నారు.
ప్రేక్షకులు గమనిక :— డి. 25—12—60 క్రిస్టమస్ పండుగ గనుక, డి. 26—12—60 కి వాయిదా వేయబడినది.

సంగ్రహ ప్రకటనలు

కనబడుటలేదు

కొవ్వూరు మాధయ్య, 60 సంవత్సరముల వయస్సు,సన్నగాను,చామనఛాయ,అరచేతిలో కురుపులు, మనిషికి కొంచెము గాబరా ఎక్కువ. 20—12—60 నుండి కనబడటం లేదు. భార్య మంచమునపట్టే స్థితిలో నున్నది. పిల్లలు దిగులుపడి కూర్చున్నారు. ఆచూకీ తెలిపిన, లేక మనిషిని అప్పగించినా, ఖర్చులు యిచ్చి ఉచితరీతిని సత్కరించబడును.
కొవ్వూరు వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆయిల్ మర్చంటు, కన్యకా పరమేశ్వరీ దేవాలయము వద్ద, గుంటూరు

టెండరు నోటీసు

జిల్లా పరిషత్తు ఆఫీసు, గుంటూరు.
1961—62 సంవత్సరమునకు గుంటూరు జిల్లా పరిషత్తు వారికి కావలసిన స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుటకు మరియు, అచ్చుపనులు, బైండింగు పనులు చేయుటకును, డి. 25.1.61 తేదీ సాయంత్రం గం. 4—00 వరకు సీలు వేసిన టెండర్లు గుంటూరు జిల్లా పరిషత్తు ఆఫీసులో తీసుకొనబడును.
స్టేషనరీ టెండరు ఫారము షరతుల కాపీకి రు. 2లు. అచ్చు బైండింగు పనులు చేయుటకు టెండరు ఫారము షరతుల కాపీ 1 కి రు. 0—50 వయానై పంపబడును గుంటూరుజిల్లా పరిషత్తువారికి చెల్లించి, జిల్లా పరిషత్తు ఆఫీసులో పనిచేయు కాలములో వానిని పొందవచ్చును.
(సం). ఎస్. సుబ్బారాయుడు, కార్యదర్శి.

టెండరు నోటీసు

అనపర్తి పంచాయతీ

1. రామచంద్రాపురం తాలూకా అనపర్తి గ్రామ పంచాయతీ కార్యనిర్వాహకాధికారిచే యీ దిగువ ఐటములకు కొటేషన్లు 28—12—60 తేదీ మధ్యాహ్నం 4 గంటల వరకు తీసుకొనబడ గలవు.
2. యీ కొటేషను సామానులు కొటేషన్ ఖాయపరచినట్లు తెలిపిన 20 రోజులలో సప్లయి కావలయును.
3. కొటేషన్ రేటు అనపర్తి రైల్వే స్టేషనుకు సప్లయి యిచ్చుటకు యివ్వవలయును.
4. యీ క్రింది అధికారి ఏ ఒక్క కొటేషన్‌గాని, అన్ని కొటేషనులుగాని, కారణము సూచించకయే నిరాకరించు అధికారమును కలిగియున్నారు.

1. ఆఫీసు పశువులకు మేత సామానులు (61—62)
1. వట్టిగడ్డి — సంవత్సరమునకు సరిపడునది.
2. ఉలవలు — నెల 1కి సరిపడులాగున సంవత్సరము సప్లయి చేయుటకు
3. పొట్టు — —డిటో—
4. ఉప్పు — —డిటో—
డిపాజిట్టు మొత్తం రు. 20—00
2. ఆఫీసు సిబ్బందికి యూనిఫారములు (61—62)
బిస్సీ — లి 11—నిక్కర్లు
డిటో — మేటీ షర్టులు
చీరలు (నేతవి) 40 నెం. 7 గజములు కలవి (రంగువి) చెప్పులు లేక చర్మము చెప్పులు, తువ్వాళ్లు.
డిపాజిట్టు మొత్తం రు. 20—00
3. పబ్లిక్ పనులు :
1. రు4300—00 పద్మిల్లవారివీధి, గ్రామ చావిడి వీధి తారు రోడ్డు చేయుట
డిపాజిట్టు మొత్తం : రు. 215 —
2. రు4600—00 రైల్వే ఫీడర్ రోడ్డు తారు రోడ్డు చేయుట
డిపాజిట్టు మొత్తం 230 —
3. రు 1150—00 శివ్వావారివీధి ఫ్యాక్టరీ వీధిలో అవసరాల వారి వీధి తారు రోడ్డు చేయుట
డిపాజిట్టు మొత్తం రు 60 —
4. రు1750—00 ధ్వజస్తంభంవీధి చింతా పేరయ్య వీధి తారురోడ్డు చేయుట
డిపాజిట్టు మొత్తం 90 —
నోటు : అవసరమైన విషయములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.
ఫ్రాంకు సుదర్శనము, కార్యనిర్వాహక అధికారి.

శ్రీ శార్వరినామ సంవత్సర పుష్య శుద్ధ సప్తమి
1960 డిశంబర్ 24, శనివారం
శుద్ధ సప్తమి రా 8—27 వరకు
పూర్వాభాద్ర రా 8—08
వర్జ్యం: తె. 5—40 మొదలు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 24, శనివారం

అనివార్యం

బెరుబారీసమస్యపై పార్లమెంటు ఉభయ సభలలోనూ జరిగిన చర్చ, ఈ ప్రాంతాన్ని పాకిస్థానుకు దఖలుపరచడం ఇప్పటి పరిస్థితులలో ఎంత అనివార్యమో స్పష్టంచేస్తున్నది. అనివార్యమైనదానికి సమచిత్తతతో తలయొగ్గడమే ఇప్పట్టన ఎల్లరకూ ముఖ్యకర్తవ్యం.

అయితే, ప్రతిపక్షాలవారీ కర్తవ్యాన్ని గుర్తించేటట్టు కనిపించదు. నెహ్రూ ప్రభుత్వాన్ని ఎలాగైనా అల్లరిపెట్టడమే వారి అభిమతం గనుక, పనిబూని ప్రజల ఉద్రేకాలను రెచ్చగొట్టి, అనివార్యమైన ఈ విషయంలో అనుచితమైన చిక్కులు తెచ్చిపెట్టడానికే ఉద్యుక్తులవుతున్నారు.

పశ్చిమ బెంగాలు కాంగ్రెసు నాయకులవిధి ఈ సందర్భంలో సుస్పష్టం. ప్రతిపక్షనాయకులు పెట్టే ఊదరకు ప్రజానీకం ఉద్రిక్తమై అక్రమచర్యలకు పూనుకోకుండా యథార్థపరిస్థితులు వారికి నచ్చజెప్పడం అవసరం. ప్రతిస్పర్థయే ప్రధానంగా పెట్టుకునే ప్రతిపక్ష నాయకులను ఒప్పించడం దుర్ఘటం గాని, మంచిచెడ్డలు సరళంగా గ్రహించగల జనసామాన్యాన్ని ఒప్పించడం తేలికే.

బెరుబారీని పాకిస్థానుకు దఖలుపరచ నిశ్చయించడం నెహ్రూ ప్రధాని తప్పు ఎంత మాత్రమూ కాదని మొట్టమొదటగా గ్రహించడం అత్యంతావశ్యకం. పశ్చిమ బెంగాలు శాసనసభలతో ముందుగా సంప్రతించలేదని అతని పై విషయంలో తప్పుపట్టడం భావ్యం కాదు. ఇది 'రాడ్‌క్లిప్' తీర్పు సర్దుబాట్లలో అంతర్భాగంగా పరిగణించబడినది కావడంచేత ఆ అవసరం ఉన్నట్లు ఎవ్వరూ భావించలేదు. పశ్చిమబెంగాలు ప్రభుత్వోద్యోగులతో సంప్రతించియే ఈ బెరుబారీ బదలాయింపు నిర్ణయించడం జరిగింది. బెరుబారీ ప్రజలను మరల రెండవసారి చిక్కులపాలు చేయడమౌతుందనే విషయం ప్రధాని దృష్టికి అప్పట్లో తెచ్చినవారెవ్వరూ లేకపోయారు.

పశ్చిమ బెంగాలు సరిహద్దు సర్దుబాట్లు, తాను చేసుకోబోయే ఒడంబడికవల్ల మొత్తంమీద ఆ రాష్ట్రానికి అనుకూలంగా ఉండడంవరకే చూచుకొని ఆయన సంతృప్తిచెందారు. దాదాపు 36½ చదరపుమైళ్ళ భూభాగానికి సంబంధించిన వివాదాలు సవ్యంగా పరిష్కారం కాగా, ఈ 4½ చదరపుమైళ్ళ బెరుబారీ ప్రాంతమొక్కటే చిక్కు తెచ్చిపెట్టిం దనేది గమనించవలసి ఉంది.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశగుప్త బెరుబారీ యూనియన్ ప్రెసిడెంటు నుంచి తెచ్చి రాజ్యసభలో చూపిన బెరుబారీ ప్రాంత పటాలకూ, నెహ్రూ—నూన్ ఒడంబడికకు ఆధారమైన పటాలకూ వ్యత్యాసమున్నట్టు సూచించబడ్డది. పాకిస్థాన్ సప్లయిచేసినపటాలప్రకారం ఒడంబడిక రూపొందించబడ్డదని అతని ఆరోపణ. ఇదే నిజమైతే, ఎందుకిలా జరిగిందో కారణం విచారింపవద్దగదే. సర్వప సానం ఎలాతేలినా, చిత్తశుద్ధితో, పశ్చిమబెంగాలుకు లాభమే కలిగిందన్న విశ్వాసంతోకూడా ఒడంబడికను చేసుకున్న ప్రధానిని నిందించడానికి మాత్రం ఇచట సుతరామూ అవకాశం లేదు.

ఒడంబడిక జరిగిపోయిన పిమ్మటగాని, బెరుబారీ ప్రాంతీయులకు కొంతఅన్యాయంజరిగిందనేది తెలియలేదు. కాని, పరాయి ప్రభుత్వంతోటి వ్యవహారం. అందులోనూ, పేచీకోరుతనానికి పేరుపడ్డ పాకిస్తానుతో! సాయిలాపాయిలాగా సర్దుబాటుచేసుకోడానికైనా ఎలా వీలు? అక్కడికీ, అయూబ్‌ఖానును తిరిగి కలుసుకున్నప్పుడు సూచనగా కదిలించి చూచాడు. సమస్య రచ్చకెక్కి తీవ్రరూపం దాల్చినప్పుడు హైకమిషనర్‌ద్వారా కబురు చేశాడు. కాని, అవతలినుంచి అనుకూలమైన జవాబు రాలేదు. చేసుకున్న ఒడంబడిక చీటికీ మాటికీ ఇలా మారవలసిందేనా యని ఎకసక్కెం మాడినట్టు కూడా అయింది. భారతదేశం ప్రతిష్ఠ నిలబెట్టుకోడానికి ఇక ఒడంబడికను తుచ తప్పకుండ అమలు జరపడమే కర్తవ్యం.

ప్రతిష్ఠకోసం ఒక అన్యాయం జరిగిపోవలసిందేనా అని ప్రశ్నించవచ్చు. అనివార్యమైనప్పుడిక చేసేదేమిటి? మనలో మనమే అయితే ఏ సర్దుబాటయినా చేసుకోవచ్చు. ఒడంబడిక ప్రకారం రేపు సరిహద్దులు కచ్చితంగా గుర్తించడం జరిగినప్పుడు, వీలైనంతలో ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని బెరుబారీ విభజన జరిగేటట్టు చూడగలమని ప్రధాని నెహ్రూ హామీ ఇస్తున్నారు.

ఒడంబడిక ప్రకారం బెరుబారీ యూనియన్‌లో సగభాగం పాకిస్థాను కీయవలసి ఉన్నది. అధిక జనసంఖ్య గల భాగం ఇండియాలో ఉండేటట్టు చూచుకుంటే, పునరావాస సౌకర్యం పొందవలసినవారి సంఖ్య చాల వరకు తగ్గుతుంది. వాటికి అచ్చటే భూము లివ్వడానికి వీలున్నదని పశ్చిమ బెంగాలు ప్రభుత్వం చెపుతున్నది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇదే సుఖకరమైన పరిష్కారం.

వెంకటు శేషాచలం రిట్ పిటిషన్

పోలీసు సూపరింటెండెంట్ ఉత్తర్వు రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాదు, డిశంబరు 22:— ఎన్. సి. వెంకట శేషాచలం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్‌ను ప్రధానన్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర శాస్త్రి అంగీకరించారు.

క్రమశిక్షణకు భిన్నంగా వ్యవహరించాడనే కారణంగా అర్జీదారును పశ్చిమగోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఉద్యోగంనుంచి బర్తరఫు చేశారు. ఈఉత్తరువు చెల్లనేరదని అర్జీదారు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు.

తప్పులేదని రుజూ చేసుకునేందుకు అవకాశం ఇవ్వలేదనీ, విచారణాధికారి పంపిన రిపోర్టును జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆలోచించలేదనీ, అందుచేత బర్తరఫు ఉత్తరువు చెల్లనేరదనీ అర్జీదారు తరపున వాదించారు.

అర్జీదారుకు రుజూ చేసుకునే అవకాశం జిల్లా పోలీసుసూపరింటెండెంటు ఇవ్వకుండాను, విచారణాధికారి పంపిన నివేదికను చూడకుండాను స్వతంత్రంగా ఆలోచించి బర్తరఫు ఉత్తర్వు సూపరింటెండెంట్ జారీచేశాడని న్యాయమూర్తులు తీర్పులో ఉదహరించారు. ఈకారణంగా బర్తరఫు ఉత్తర్వును రద్దు చేశారు.

అర్జీదారు తరపున శ్రీ జె. వి. కృష్ణశర్మ, ప్రభుత్వంతరపున ప్రభుత్వ న్యాయవాది కోర్టులో వాదించారు.

స్వామి చిన్మయానంద కార్యక్రమం

విజయవాడ, డిశంబరు 23:— స్వామి చిన్మయానంద డిశంబరు 30వ తేదీన విజయవాడకు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్సులో వస్తున్నారు. వారికి ఉదయం 5—30 గంటలకు రైల్వే స్టేషనులో స్వాగతం ఇవ్వబడుతుంది. 8—30 గంటలకు విజయాటాకీసులో చిన్మయ మిషన్ సభ్యుల సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 5—30 గంటలకు చల్లపల్లి బంగళాలో గీతోపన్యాసం ఇస్తారు. రాత్రి 8—20 గంటలకు మద్రాసు మెయిలులో బయలుదేరి వెళ్తారు.

రోడ్డు రవాణా కార్పొరేషన్ సిబ్బంది

సమ్మెబ్యాలట్ ఏర్పాటు చేయడానికి నిర్ణయం

హైదరాబాదు, డిశంబరు 23 :— 1961 జనవరి 1నుంచి 15 వరకు సమ్మె బ్యాలట్ ఏర్పాటుచేయడానికి ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా-కార్పొరేషన్ సిబ్బంది కార్యవర్గం మొన్న నిర్ణయించింది. ఈనిర్ణయంజరిగిన సమావేశానికి శ్రీ యం. మొహిద్దీన్ అధ్యక్షత వహించారు. 1959 ఒడంబడికను అమలు పరచని కారణంగా ఈ నిర్ణయం చేశారని కార్యవర్గం తెలియజేసింది (పి. టి. ఐ.)

బ్రిటిష్ విమానదళం

అట్లాంటిక్ రక్షణకూటమిలో భాగంగా పనిచేస్తుందట

లండన్, డిశంబరు 23:— ఇంతవరకు ప్రత్యేక ప్రాధాన్యం వహిస్తున్న రాయల్ విమానదళం ఉత్తర అట్లాంటిక్ నౌకాదళానికి సర్వసేనాని అయిన జెనరల్ లారిస్ నోర్ స్టాడ్ ఆధిపత్యాన జర్మన్, డచ్, బెల్జియన్, తదితర యూరపియన్ వైమానిక దళాలతో కలిసి పనిచేయగలదని రక్షణమంత్రి హెరాల్డ్ వాట్కిన్సన్ కామన్సు సభలో గత రాత్రి తెలియజేశారు.

"ఒకే ఒక ఆధిపత్యం క్రింద ఉత్తర అట్లాంటిక్ రక్షణ దేశాల వైమానిక రక్షణ విధానం పనిచేయవలసినంతగా ఆధునిక విమానాల వేగం, శక్తి సామర్థ్యాలు అభివృద్ధి చెందిన"వని వాట్కిన్సన్ ప్రకటించారు.

టోకియో, డిసెంబరు 21:— దక్షిణ జపానులోని కుమామోటోలో జనం బాగావున్న మూడు అంతస్తుల ఒక హోటల్లో అగ్నిప్రమాదం జరుగగా, పదిమందిచనిపోయారు. చాలామంది గాయపడ్డారు.

మానసిక వికాసానికి నూతనపథం చూపాలి

అప్పుడే 'విశ్వ భారతి' సార్థకం కాగలదని బీహార్ గవర్నర్ డా. జకీర్ హుస్సేన్ ఉద్బోధ

శాంతినికేతన్, డిసెంబర్ 23— విద్యా విషయకమైన ఉత్పత్తి కృషిద్వారా నిజమైన మనోవ్యాపారాలు, సంస్కృతి సాధించటానికి విశ్వభారతి ఒక నూతన పథాన్ని చూపగలదని తాను ఆశిస్తున్నానని బీహార్ గవర్నర్ డాక్టర్ జకీర్ హుస్సేన్ నేడిక్కడ అన్నారు.

నిరుపయోగమైన, అవాస్తవిక మయిన పరీక్షలతో నోట్సులతో భారీవుతున్న అసహజంగా పెరిగిపోతున్న ఈనాటి ఉన్నతవిద్యలో మానసికాభివృద్ధికివీమాత్రంఅవకాశంలేదని,నేడు విద్యగా చలామణి అవుతున్నదానిలో విద్యావిషయికమైన ఉత్పత్తి కృషికి అవకాశం లేదనికూడా ఆయన వక్కాణించారు.

విశ్వభారతి విశ్వవిద్యాలయ వార్షిక స్నాతకోపన్యాసమిస్తూ, ఈ విశ్వవిద్యాలయం తనకు తాను గొప్పగా భావించుకుంటూ ప్రపంచానికి దూరంగా ఏకాకిగా ఉండి, సంతృప్తిచెందటం రవీంద్రుని దృక్పథానికి అనుగుణంగా ఉండదని డాక్టర్ హుస్సేన్ అభిభాషించారు.

విశ్వభారతి తనసభ్యుల వైజ్ఞానిక పరిధులనేకాక, అంతకంటె ముఖ్యంగా వారి సంస్కృతి సాంఘికస్థాయిలను, పరిధులను కూడా పెంచగలదని ఆశించటం అత్యాశ అవుతుందా అని ఆయన ప్రశ్నించారు.

ఉన్నత విద్యాకేంద్రంగా విశ్వభారతి ఈ క్రింది ఆశయాల సాధనపై దృష్టిని కేంద్రీకరించాలని ఆయన సూచించారు.

బాధ్యతలవిభజనపై ఆధారపడిన సంఘంలో అన్ని వైజ్ఞానిక వృత్తులకు విద్యార్థులను సిద్ధం చేయడం, (2) విజ్ఞాన పరిధులను పెంచడం, (3) లిబరల్ విద్యను విస్తృతం చేయటం, (4) విద్యార్థులను మంచి జీవితంలో ప్రవేశపెట్టటం, వీటిలో మూడవది విశ్వవిద్యాలయాల ప్రధాన కర్తవ్యమనికూడా బీహార్ గవర్నర్ వక్కాణించారు.

ఈ దేశంలో విశ్వవిద్యాలయాల నిజమయిన ఆశయాలు, బాధ్యతలు, సేవాకార్యాలు ఎలా వుండాలో విశ్వభారతి స్పష్టంచేయగలదని ఆశిస్తున్నానని కూడా ఆయన చెప్పారు.

విశ్వభారతి దేశంలోని యితర విశ్వవిద్యాలయాల మాదిరిగా వాటిలో ఒకటి కాకుండా చేయటం అవసరమని ఆయన ఉద్బోధించారు.

వివరాలకోసం వైస్-ఛాన్సలర్ విజ్ఞప్తి

విశ్వభారతి విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలరు శ్రీ ఎస్. ఆర్. దాసు వచ్చే మే నెలలో విశ్వవిద్యాలయం రవీంద్రుని శతవార్షికజయంతిని సముచిత రీతిలో జరపడానికి ధనం ఈయవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

విశ్వభారతి వార్షిక స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయంవద్ద ఈ ఉత్సవాలను జరపడానికి ధనంలేదని, శతవార్షికజయంతి నిధి నుండి తమకు ఎంతధనం వస్తుందో నమ్మకం లేదని ఆయన చెప్పారు.

ఈ పరిస్థితులలో విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘానికి ధనంకోసం విజ్ఞప్తిచేసినా ఇంతవరకు సమాధానం రాలేదని శ్రీ దాసుచెప్పారు.

ధనాభావంచేత, విశ్వభారత రవీంద్రుని శతజయంతి జరుపలేకపోవటం సిగ్గుపడవలసిన విషయమని కూడా ఆయన అన్నారు.

గీతాంజలిని చౌకగా అచ్చువేసి ఈయడానికి గురుదేవుని యితరరచనలను, అముద్రితరచనలను కూడా శతవార్షికజయంతినాటికి ముద్రించడానికి తమ విశ్వవిద్యాలయ ప్రచురణశాఖ తలపెట్టినదని, ధనం లేక ఆ పని నిలిచిపోయినదనికూడా ఆయన చెప్పారు.

ఐతవరం పంచాయతీ అధ్యక్షుని తొలిగింపు

హైదరాబాద్, డిశంబర్ 23 :— కృష్ణాజిల్లా నందిగామ తాలూకా ఐతవరం పంచాయతి అధ్యక్షుడు శ్రీ వీసం ఏడుకొండలును పంచాయితీ వ్యవహారాల నిర్వహణలో అక్రమంగా ప్రవర్తించారని స్థానిక పరిపాలన శాఖాడైరెక్టరు పదవినుంచి నిన్న తొలగించారు.

తాడేపల్లిగూడెంవద్ద ఓవర్ బ్రిడ్జి

రాష్ట్రప్రభుత్వ సిఫార్సు

తాడేపల్లిగూడెం, డిసెంబరు 23.— కోడేరు — ఏల్లజర్ల రోడ్డుమీద తాడేపల్లిగూడెం మునిసిపల్ పరిధిలో ప్రస్తుతము వున్న రైల్వే లెవెల్ క్రాసింగుస్థానే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1961—62 లో జరుగునవిగా సిఫార్సు చేసిందనీ, ఈ ప్రతిపాదన దర్యాప్తులో ఉందనీ, దక్షిణరైల్వే జనరల్ మేనేజరు ఇక్కడవున్న శ్రీ యర్నాపూడి సూర్యనారాయణమూర్తికి తెలియపరిచారు.

మద్రాసులో సింహళప్రధాని శ్రీమతి బండారనాయకే

మద్రాసు, డిశంబరు 23:— సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, సింహళంలోని పెయుగాలాలో బుధవారంనాడు జరిగిన పోలీసు కాల్పులలో ఇద్దరు చనిపోయారనీ, ఇది "దురదృష్టకర సంఘటన" అనీ అన్నారు.

ప్రభుత్వ సహాయంపొందుతున్న పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుండడానికి వ్యతిరేకంగా రోమన్ కేధలిక్కులు నిరసన సభ జరపా లనుకున్నారనీ, అక్కడ శబ్దవిస్తరణ యంత్రాల వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందనీ, ఈ నిషేధాజ్ఞను సమావేశకర్తలు ఉల్లంఘించారని ఆమె తెలియజేసింది

పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి వ్యతిరేకంగా సింహళంలో సాగుతున్న ఉద్యమం కేరళలో కేరళవిద్యాచట్టానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాన్ని పోలి లేదా అని అడుగగా, "అది కేరళలో అంత విషమంగా తయారవుతుందని నేను అనుకోను. కేరళలో జరిగినది పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంమాత్రమే కాదు; అంతకంటె, అది రాజకీయ పోరాటం కూడాను" అని ఆమె అన్నారు.

సింహళ భారతీయుల భవిష్యత్తును గురించి అడుగగా "సింహళ—భారతీయ సమస్య శాశ్వతంగా పరిష్కారంకావాలని మీఅంత ఆత్రంగా మేముకూడా వున్నా"మని ఆమె అన్నారు.

శ్రీమతి బండారనాయకే ఈ సాయంత్రం గిండి ఇంజనీరింగు కళాశాలకు వెళ్లి అక్కడి చిన్నతరహా పరిశ్రమలు ఎలా పనిచేస్తున్నవో చూచివస్తారు. సింహళం అసిస్టెంటు హైకమిషనర్ చేసే విందుకు ఆమె హాజరవుతారు.

బ్రిటన్‌లో కిస్మస్ పండుగ ఖర్చు

లండన్, డిసెంబరు 22 .— ఈ కిస్మస్‌లో బ్రిటన్ ప్రజలు చేసే ఖర్చు ఇంతకుపూర్వం అన్నింటికంటె ఎక్కువగా ఉండగలదని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు యివ్వాళ సూచించింది.

ఈ వారం దేశంలో చలామణిలో వున్న బ్యాంకు నోట్ల విలువ 2,37,78,74,117 స్టర్లింగు పౌండ్లనీ, ఇంతగా ఏ కిస్మస్‌లోనూ నోట్లు చలామణిలో లేవనీ, ఆ బ్యాంకు తెలియజేసింది.

లావోస్‌కు అమెరికా సైనిక సహాయం

చేసితీరుతుందని విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 23:— ప్రధాని నెహ్రూ, తదితర ఆసియా నాయకులు విమర్శిస్తున్నప్పటికీ, లావోస్‌కు తిరిగి సహాయం చేయడానికే అమెరికా నిశ్చయించుకున్నట్లు నిన్న ప్రకటించింది.

అమెరికా విదేశాంగశాఖ ఈ విషయంలో నిన్న చేసిన ఒక ప్రకటనలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నది:

"లావోస్‌కు అమెరికా సహాయాన్ని, సోవియట్ సహాయాన్ని ఒకేగాట కట్టివేసి విమర్శించే వైఖరి సరియైనదికాదు. లావోస్‌కు అమెరికా సైనిక సహాయం చేయగలదని ప్రకటించిన తరువాత, ఈ వారప్రారంభంలో శ్రీ నెహ్రూ అమెరికా నిర్ణయంపట్ల తమ విచారాన్ని తెలుపుతూ ఒక ప్రకటన చేశారు.

ఆషామాషీ

అచ్చంగా బావల్లే ఉన్నాడు

"మనిషిని పోలిన మనిషి" —

అలాంటివాళ్ళు వుండకుండా వుంటారా ? ఎక్కడో, అక్కడ, ఒక మనిషిని పోలిన మనిషి యింకొకడు వుంటూనే వుంటాడు.

హఠాత్తుగా చూడటం తటస్థించినప్పుడు అచ్చంగా అలాగే వున్నట్లు కనపిస్తుంది కూడా.

'ఆ వెళ్లే ఆయ నెవరోగాని అచ్చంగా మా బావల్లేనే వున్నాడు. ... అన లాయనేమో నను కున్నా' అనుకుంటుం దొక పిల్ల.

నలుగురు ఆడవాళ్ళు సినిమా చూస్తున్నప్పుడు ఒకావిడ పక్కావిడ్నిచూచి, 'అదుగో ఆ అబ్బాయి అచ్చంగా మీ ఆయనల్లే లేడూ' అంటుంది.

ఆవిడ సిగ్గుపడి 'వారంతలావెక్కడున్నారు ?' అంటుంది.

"లావుకేంలే ! కొంచెం చిక్కొచ్చు, బలవచ్చు. కాని హఠాత్తుగా చూస్తేమాత్రం మీ ఆయనల్లేనే వున్నాడు' అంటుం దామె.

కొందరు ఎవరినో చూచి, విస్తుపోతూ, "ఈ అమ్మాయిని ఎక్కడో చూచినట్లున్నానే" అంటూ ఆలోచిస్తూ వుంటాడు. "ఆ అమ్మాయివాళ్ళు మొన్ననే వచ్చా రీవూరు. మీ రెక్కడ చూచారు ?" అంటుంది భార్య.

"ఏమో!మొత్తానికిబాగాచూచినట్లుగురుతు... రూపం కళ్ళకు కట్టినట్లుంది" అంటాడు. ఆ తర్వాత, ఒక గంటకో, రెండు గంటలకో తెప్పరిల్లి భార్యను పిలిచి, "ఆదికాదే, మొన్న ఇల్లస్ట్రేటెడ్ వీక్లీలో ఒక బొమ్మ చూచానే. అచ్చంగా ఇలాగే వుంది. . . ఆ బొమ్మ కట్‌చేసి, దాచా కూడా చూపించనా" అంటాడు.

"మీ బొమ్మలు చూచే తీరిక నా కెక్కడిది ? ఆల్బం తయారు చెయ్యండి. బొమ్మలపక్క మీ అభిప్రాయం వ్రాయండి. మా తాతయ్యో ఉద్గ్రంథం వ్రాశాడని తరతరాలవాళ్ళూచెప్పుకుంటారు" అని ఆవిడ నడుస్తుంది లోపలికి.

అచ్చంగా నాన్నలాగా లేదూ !

ఒకయింట్లో పిల్లలందరూ చేరి ఏవో బొమ్మల పుస్తకాలు చూచుకుంటున్నారు. అందులో ఒక బొమ్మలో మిలటరీవాళ్ళు ఉన్నారు. వాళ్ళను పరీక్షగా చూస్తున్నారు. ఇంతలోనే వాళ్ళమ్మ వాకిట్లోకి వచ్చిన కూరలు కొని లోపలికి వెడుతూంది. "అమ్మా! అమ్మా! ఈ అబ్బాయి అచ్చంగా నాన్నలాగా లేదూ ?" అన్నారు.

"ఫీ! ఏరు ఊర్కొండి, వెధవగొడూ, మీరూనూ" అందామె.

"పోనీ, చూడు మా మాట అబద్ధమైతే" అన్నారు వాళ్ళు.

"మళ్ళా అదే వాగుడు! ఇట్లా తేండి ఆ పుస్తకం అటకమీద పారేస్తాను" అని లాక్కోపోయింది.

వాళ్ళు పడ్డారు. ఇంతలో వాళ్ళతండ్రి వచ్చి — "నాన్నలాగా అన్నారు కాదుటే! దానికే అంత కోపమా ?" అన్నాడు. ఆవిడ 'మీరు మరీనీ' అంటూ లోపలికి ...

"అవును. నే నెప్పుడూ మరీన్నే" అంటూ ఆయన వెళ్ళిపోయాడు.

గంటనుంచి చూస్తున్నా నీకోసం

వెనుక ఒకసారి మా మల్లినాథసూరిగారు పెళ్ళికి వెళ్లారుట. మగవారికో విడిదీ, ఆడవారికో విడిదీ యిచ్చారుట. ఆవ్వాళ ఆయనగారికి కొంచెం డబ్బు కావలసి వచ్చిందట.

ఆడవాళ్ళ విడిది దగ్గర ఈయన తచ్చాడి తిరిగిరావడం ప్రారంభించారట. ఆడవాళ్ళంతా చెండ్లాడింపులో వున్నారుట.

"అయినా ఫర్సు దానిచేతి కివ్వడం నా బుద్ధి తక్కువ ... కాలేజీలో హాస్టళ్ళలాగా మొగాళ్ళకూ, ఆడవాళ్ళకూ విడుదులు వేరేవేరే యివ్వటం ఈ పెళ్ళివారి బుద్ధితక్కువ అనుకున్నారట.

ఇంతకీ ఆయనగా రావూట సినిమాకు వెళ్ళదలుచుకున్నారట.తోటివారంతా ప్రయాణ మవుతున్నారు. వాళ్ళు రమ్మని తొందరపెట్టటం, ఈయనగారు ఇదుగో వస్తున్నా అంటూ ఆడవాళ్ళ విడిది దగ్గరకు పరుగెత్తటం . .

ఇలా మరోసారి వెళ్లేటప్పటికి ఎవరో ఒకామె పెట్టె తీస్తున్నదట. అచ్చంగా ఆవిడ మల్లినాథుని భార్యలాగానే వున్నదిట. కోపంపట్టలేక వెనగ్గావెళ్ళి "గంటనుంచీ చస్తున్నా నీ కోసం, నీకు నామీద ధ్యాస లేదేం?" అన్నారుట. ఒక్కటి వీపుమీద వేశారుట !

మా ఆయనకు కాలివాటం ఎక్కువ

ఆ దెబ్బ తిని ఆవిడ వెనక్కుతిరిగి, చూచిందట మల్లినాథులు తమ భార్య కాదని తెలుసుకుని గజగజ వణికిపోతూ, "క్షమించాలి. మా ఆవిడను కున్నా ... ఇల్లాగే వుంటుంది అచ్చంగా" అన్నారుట దణ్ణంపెడుతూ.

"ఇలాగే దెబ్బలుతింటూ వుంటుందా " అందిట ఆమె.

"లేదు! ఇవాళ కోపం వచ్చింది" అన్నారుటాయన.

"అంతేనా ! మీరు నేను మీ ఆవిణ్ణే అనుకోవటంవల్ల ఆ చిన్న దెబ్బతోనేపోయింది. మా వారే గనుక మీ ఆవిణ్ణే తన ఆవిడ అనుకున్నట్లయితే, ఆవిడ గట్టిదన్ను తినేది. ఆయనగారికి చేతివాటం తక్కువ .... కాలివాటం ఎక్కువ" అందిట.

మల్లినాథునకు భయంపుట్టింది: ఒకవేళ వా శ్శాయన తన్నకపోయినా, ఈవిడ చెప్పి తన్నిస్తుంది, తమ ఆవిణ్ణే అని. అంతటితో వూరుకుంటాడా? తననికూడా ఆవరుసలోనేతంతాడా— అనిపించింది.

ఎలాగో ఆలా ఆపూట వా శ్శావిణ్ణే ఆర్రాత్రి వెతికి పట్టుకుని, ఆఫీసునుంచి టెలిగ్రాం వచ్చిందని అబద్ధమాడి, ఇద్దరూ ఇంటికి బయలుదేరారట. జరిగిన కథంతా రైల్లో చెప్పారట.

"కుక్క కాటుకు చెప్పుదెబ్బ !"

ఆవిడ విని "ఆయన నన్ను తన్నలేదుగానీ, సాయంత్రం నే నక్కడ నిల్చుంటే 'ఏయ్ ! ఇట్లారా!'అన్నారు. నేను భయంవేసి పారిపోయా. ఆయన తర్వాత కనుపించి, 'క్షమించాలి,మా ఆవిడనుకున్నా.ఆవిడ అచ్చంగా యిట్లాగే వుంటుంది' అన్నారు" అన్నది.

"ఇంకేం పరిపోయింది. వాడు నిన్ను 'ఏయ్' అన్నందుకూ, నేను వా శ్శావిణ్ణే ఒక్కటి వేసినందుకూ సరిపోయింది" అని 'కుక్కకాటుకు చెప్పుదెబ్బ అని శాస్త్రం ఉండనేవుందిగా' అని మల్లినాథులు ఎంతో సంతోషించారుట.

వెనుకటికి ఒక మహారాజుకి కవలపిల్లలు పుట్టారుట. ఇద్దరిదీ ఒక్కటే పోలిక. అందులో ఒక అమ్మాయిని ఆ నగరంలోవున్న ఒక యువకుడు ప్రేమించాడు.... ఆమెకూడా డిటో పరిస్థితిలోనే పడింది.

ఆ రోజుల్లో మరి వారు కలుసుకోవాలంటే ఉద్యానవనాలే గతి. బాడీగార్డుల్లాగా చెలికత్తెలున్నప్పటికీ, వారు తినే అంచాలేనో వారు తిని రాకుమార్తెలకు రెక్కలు తగిలించివేసేవారు తోటల్లో.

పైన చెప్పిన రాకుమార్తె లిద్దరకూ రచనా సౌకర్యంకోసం లవంగి, కురంగి అని పేర్లు పెడదాం. పైన చెప్పిన యువకుడు కురంగిని ప్రేమించాడు. కానీ, ఆ కురంగిని చూడగానే తెలియక చాలా బాధపడుతూ వుండేవాడు.

అందుకని ఒకరోజు ఆమెతో చెప్పాడు. 'నేను ఉద్యానవనానికి వస్తూవుంటాను. నువ్వు వెంటనే కుంటు — కుంటితే కురంగి అని వెంటనే తెల్సి పేసుకుంటాను. లేకపోతే లవంగి అని నా దారిని నేను పోతాను' అని.

ఆవిడ ఏమంటుంది, 'సరే' నంది.

ఈ వీరుడు చాలారోజులు తిరిగా డా తోట చుట్టూ. పిట్టలుతప్ప, ప్రేయసి కనుపించలా. కానీ వెళ్ళడం ఎలా మానుకుంటాడు ? ఆ రోజు తిట్టి, ఆ తిధిని తిట్టి మర్నాడు వెడుతూవచ్చాడు.

— ఒకరోజు లవంగి ఉద్యానవనానికి వచ్చింది. కానీ ఆమె కాల్లో ఏదో ముల్లు గుచ్చుకుంది ఆవిడ కుంటటం ప్రారంభించింది. అది చూచాడు వీరుడు.

ఇంకేం, కనుపించింది కదా అని ఒక్కసారిగా వురికా డామె దగ్గరకు.

"ప్రేయసీ ! ప్రేయసీ ! ఎన్నాళ్ళకు కనుపించావు ? ఇన్నాళ్ళూ నీ కోసం నే నెంత తపించానో తెలుసా" అని మొదలుపెట్టాడు.

ఆ లవంగి అమ్మో అని కేకపెట్టింది. చెలికత్తె లందరూ పరుగెత్తుకు వచ్చారు.

కుంటితే కురంగి అనుకున్నా

రాకుమార్తె ఆ యువకుణ్ణి చూపించి, "ఈ దుర్మార్గుడు నాదగ్గరకు వచ్చి ప్రేమిస్తున్నాడు" అంది. చెలికత్తె లతన్ని చుట్టివేశారు. ఆతడు 'కుంటితే కురంగి అనుకున్నా' అని బతిమాలటం ప్రారంభించాడు.

ఇంతలో అసలు కురంగి వచ్చింది. "ఏమిటి ? ఏమిటి?" అంటూ. చెలికత్తెల్ని తోసుకుని లోపలవున్న వ్యక్తిని చూచింది. తన ప్రియుడు. వెంటనే కుంటటం ప్రారంభించింది అతని చుట్టూ తిరుగుతూ.

"ఎవరుకురంగో, ఎవరు లవంగోతెలియకపోతే ఎలా?' కవలపిల్లల్ని ప్రేమించటంకంటే కట్టకట్టుకు సముద్రంలోపడటం మంచిది"అంటూ అతడక్కడనుండి పారిపోయాడట. అసలువ్యక్తుల్ని పోల్చి తెలుసుకోలేక పడ్డ అవస్థ యిది. మారువేషాల్లో వచ్చి యిలాంటి అవస్థలు కల్పించిన కథలు చాలా వున్నాయి, మన సారస్వతంలో.

మనిషినిపోలిన మనిషి వుంటే ఆతన్ని 'డబుల్' అంటాడు. వారినిగూర్చి యింకోసారి.—రావూరు

లేఖలు

చల్లపల్లిలో టెలిఫోన్ ఎక్స్ఛేంజి సమస్య

ఆర్యా,
చల్లపల్లిలో ఒక పంచదారఫ్యాక్టరీ, షుమారు 25 రైసు ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇది వ్యాపార కేంద్రముగా దినదినాభివృద్ధిపొందుతున్నది. ఈ విషయమును గమనించి, ప్రభుత్వమువారుఇక్కడ టెలిఫోను ఎక్స్ఛేంజి శాంక్షన్ చేసారు. ఏవోకొన్ని కారణాలను పురస్కరించుకొని, చల్లపల్లిలో శాంక్షన్ అయిన టెలిఫోను ఎక్స్ఛేంజి రద్దుచేసి అవనిగడ్డలో ఎక్స్ఛేంజి పెట్టుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళనచెందుతున్నారు.

కాబట్టి పోస్టల్, టెలిగ్రాఫ్ డిపార్టుమెంటువారు చల్లపల్లి టెలిఫోను ఎక్స్ఛేంజి వెంటనే ప్రారంభిస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు,
పి. రత్నగిరిరావు.

రైల్వేలలో కండక్టర్లను నియమించాలి

ఆర్యా,
రైల్వేలో మూడవ తరగతిలో ప్రయాణం చేయువారి అసౌకర్యం దినదినము ఎక్కువగు తుండేగాని తగ్గుటలేదు.

రైల్వేశాఖవారు మూడవ తరగతి పెట్టెలలో కండక్టర్లను ఏర్పాటు చేసి ప్రయాణీకులను సర్దుబాటు చేయించాలి. ఇందువల్ల […] దీకులలో నిత్యం ప్రతీ స్టేషనులోను […] టప్పుడు ఎక్కేటప్పుడు జరుగుతూ […] ఘర్షణలు తగ్గుతాయి. ఇందువల్ల టికెట్ లేకుండగ ప్రయాణం చేయువారి బెడద […] తగ్గుతుంది.

మెయిలు బండ్లకోసమే […] పెట్టి ఉంటున్నారు. దానికి మూడవ […] పెట్టెలు బహు తక్కువ. అందుకై కొంత దూరం నిర్ణయించి ఆదూరం మేరకు దాటి ప్రయాణం చేయువారికే మెయిలు […] టిక్కెట్లు అమ్మించాలి.

ఒకటి రెండు తరగతుల పెట్టెలు […] వాటిలో అందరు సర్దుకొని కూర్చునేట్లు అవకాశ మీయాలి. దూరం ప్రయాణం […] వారికి రోగులకు మాత్రం పెట్టెలు […] యుంచాలి.

ఇలాంటివి చేయుటాన్ని పెద్దగా […] గాని శ్రమగాని ప్రభుత్వాని కుండదు. ప్రయాణీకులకు కొంత సుఖం గలుగుతుంది.

ఇట్లు,
యం. వి. రెడ్డి, జర్నలిస్టు, పొన్నమండ.

విజయవాడలోని లోకల్ లైబ్రరీ

ఆర్యా,
విజయవాడలో లోకల్ లైబ్రరీ అధారిటీ బ్రాంచి గాంధీనగరంలో వున్నది. […] గోడవున్‌లాంటి బిల్డింగులో వున్నది. విజయవాడంత పట్టణమునకు బ్రాంచి లైబ్రరీ కాక సెంట్రల్ లైబ్రరీ చాల అవసరం.

విజయవాడ మునిసిపాలిటీ వారు సత్యనారాయణ పురంలోని చిత్తరంజన్ లైబ్రరీని లోకల్ లైబ్రరీ అధారిటీ వారికి యిచ్చుదురని విన్నాము. ముదావహం. కాని అక్కడవున్న బిల్డింగు సరిపోదు. మునిసిపాలిటీవారు చిత్తరంజన్ లైబ్రరీ కన్న అన్సారీ పార్కులోవున్న లైబ్రరీ […] చాల వుపయోగంగా వుంటుంది. లోకల్ లైబ్రరీ అధారిటీవారు పుచ్చుకున్నందుకు […] దక్కుతుంది.

కనుక లోకల్ లైబ్రరీ అధారిటీవారు, విజయవాడ మునిసిపాలిటీవారు తమతమ ధర్మాన్ని నెరవేర్చు కొనుటయే గాక ప్రజాశ్రేయస్సు గూడ చూడాలి.

ఇట్లు,
ఉప్పలూరు వెంకటేశ్వరరావు,
జాయింటు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్, ఉప్పలూరు.

వాతావరణ వివరాలు

ఆర్యా,
వాతావరణం ఆంధ్ర కోస్తా వగైరాలుగా వ్రాస్తే మాకు తెలియుటలేదు. పూర్వపుమాదిరిగా కోస్తాలకు బదులు జిల్లావారీగా వాతావరణం పరిస్థితి తెలుపకోర్తాము.

ఇట్లు,
కందులపాటి రంగయ్య, పూళ్ళమునసబు.

కాకినాడ కాలేజీలో తిరిగి సమ్మె

కాకినాడ, డిసెంబర్ 22.— మూడేళ్ళ డిగ్రీకోర్సు వ్యవహారం సందర్భంగా పి. ఆర్. కాలేజీ విద్యార్థులు తిరిగి సమ్మె ప్రారంభించారు. మొత్తం 1,400లలో ఒక్క విద్యార్థి మాత్రం కాలేజీకి హాజరైనాడు.

బి. ఎస్. సి. ఫైనల్ సంవత్సర విద్యార్థి వెంకటాచారి నిరశనవ్రతం ప్రారంభించారు.



నాట్యతార
రాజసులోచన
"నేను సినిమా నటిని కాకుండా వుంటే"
అనే వ్యాసం
ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
సంక్రాంతి సంచికలో
చదవండి

రామాలయ సముద్ధరణ సంఘంచే 'ఆంధ్రప్రభ' ఎడిటర్ కు సన్మానం

మద్రాసు మంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షతను భద్రాద్రిలో జరిగిన సభయందు మంత్రి శ్రీ చంద్రమౌళి ప్రభృతుల ప్రశంసలు

భద్రాచలం, డిశంబరు 23:— భద్రాచలంలో నిన్నటిదినం శ్రీ రామాలయంలో 'ఆంధ్రప్రభ' సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యగారికి ఘనమైన సన్మానం జరుపబడినది. సన్మానసభకు మద్రాసు దేవాదాయశాఖామంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖామంత్రి శ్రీ కె.చంద్రమౌళి, కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ప్రభృతులు శ్రీ శేషయ్యగారి సేవలను ప్రశంసిస్తూ ప్రసంగాలు చేశారు. అనేక సంస్థలతరపున శ్రీ శేషయ్యగారికి సన్మానపత్రాలు, కానుకలు సమర్పించబడ్డాయి.

అలంకరింపబడ్డ జీపుకారులో శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య, మదరాసు దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, ఆసీనులుకాగా పవిత్రగోదావరీతీరం నుండి రెండువేలమంది బాలురు, విద్యార్థులు మూడువేలమంది యాత్రికులు జేజేధ్వానాల మధ్య సన్నాయి వాద్యములతో వేదసవతనలో జీపుకారును పూరేగించి శ్రీ రామాలయ ముఖద్వారమునకు తీసికొని వచ్చారు. ఈ ముగ్గురిని ఆలయ మర్యాదలతో 'పూర్ణకుంభంతో' — సీతారాముల దర్శనానికి తోడ్కొని వెళ్లారు.

ప్రత్యేకంగా రామనామములతో పోకల దమ్మక్క, గోపన్న, తూముల నరసింహదాసు ఫొటోలతో అలంకరింపబడ్డ వేదికదగ్గర కుమారి లక్ష్మి, లీలాకుమారి, విజయలక్ష్మి దేవాలయ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్యగారిచే వ్రాయబడిన స్వాగత గీతిక పాడుతూ పూలమాలలు వేసి కుంకుమపెట్టి హారతి యిచ్చి వేదికమీదికి ఆహ్వానించారు. పండితులు శ్రీపాద సుబ్రహ్మణ్యం, శ్రీ గుదిమెళ్ళ నరసింహాచార్యులు, శ్రీ లంక వెంకటరామశాస్త్రులు— శ్రీ లంక సీతారామశాస్త్రులు, శ్రీవేమూరి నరసింహశాస్త్రి వేదాశ్శీస్సు చేశారు.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు—సదస్యులకు—వచ్చిన అతిథులకు స్వాగతం చెబుతూ—యిలా అన్నారు: "నేడు పరదినం—శుభదినం. మా సీతారామాలయ సముద్ధరణ. సంఘ చరిత్రలో నవోదయం—ఎందుకంటె నాకు సచివుడు—నాలాంటి దేవాదాయశాఖమంత్రి భక్తవత్సలం అధ్యక్షత వహించి ఈకార్యక్రమము నడిపిస్తున్నారు. భక్తవత్సలంతో ఆయిదేళ్లు మంత్రిగా ఉన్నాను. వారు జాతిమతకుల పర్గాలకు అతీతుడై—నేను అడిగినదే తడవుగా ఆంధ్రప్రాంతానికే హెచ్చుగా తోడ్పడుతూండేవారు. ఆయన సుప్రసిద్ధ న్యాయవాది. అయినా దేశమాత పిలుపుతో స్వాతంత్ర్య సమరరంగంలోకి ఉరికి అనేక త్యాగాలు చేసి పదునాలుగేళ్లు మంత్రిగా ఉండి — దక్షిణాదిని దేవాలయోద్ధరణకు అత్యంత కృషిచేసినారు."

శ్రీ శేషయ్యగారికి పరిచయం చేస్తూ యిలా అన్నారు—"ఉత్తమమైన కుటుంబంలోపుట్టి దేశభక్తి కలిగి మహాత్ముని అడుగుజాడలలో నడిచినవారు. దేశభక్తికిన్ని—భగవంతుని భక్తికిన్ని ఏమీ తేడాలేదు. ఆస్తికబుద్ధితో చిన్ననాటి నుండి భక్తిప్రపత్తులు కలిగి—పత్రికా సంపాదకులుగా అనేక పత్రికలలో పనిచేసి ఈనాడ ఆంధ్రప్రభ సంపాదకులుగా ఉండి, మేము సముద్ధరణ సంఘం స్థాపించిన సమయంలో—శ్రీ శేషయ్యగారు భక్తిప్రచారం చేయుటకై ముందడుగు వేసిరి. వీరేకాకుండా ఆంధ్రప్రభ నిర్వాహకులైన శ్రీ రామనాద్ గోయెంకా వారి పుత్రులు శ్రీ భగవాన్‌దాస్ గోయెంకా కూడా శేషయ్యగారి కృషికి దోహదం యిచ్చిరి. వారు సంకల్పసిద్ధులు. అనుకున్నంతనే లక్ష రూపాయలు నిధి సేకరించి యిచ్చారు. అంతటితో ఆపక మానసముద్ధరణ సంఘం ఉన్నంతవరకు ఈభక్తిప్రబోధం ఆంధ్రప్రభద్వారా చేయువలసిందిగా కోరినాను. అందుకు వారు సమ్మతించినారు. మదాపహం—మరొకసారి యిచ్చటకు వచ్చిన వేలాది భక్తజనులకు హృదయపూర్వక స్వాగతాభివందనములు అర్పిస్తున్నాను."

తరాత దేవాదాయ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్యగారు — ఇంగ్లీషులో స్వాగతపత్రం చదివి మంత్రి భక్తవత్సలంగారికి సమర్పించారు.

శ్రీ భక్తవత్సల ప్రసంగం

మంత్రి భక్తవత్సలంగారు సమాధానమిస్తూ యిలాఅన్నారు:"ఈపవిత్రదేవాలయస్థలంలో ఒక సుప్రసిద్ధ పత్రికాసంపాదకుడు దైవభక్తుడుకు జరిపిస్తున్న సన్మానసభకు నేను అధ్యక్షతవహించడం నాఅదృష్టం. శాస్త్రప్రయుక్తంగా పరిపాలనా సౌలభ్యానికి ఎనం వేరువేరు రాష్ట్రంలో ఉన్నా—మనస్సులు ఒక్కటే. కార్యక్రమములు ఒక్కటే. శరీరములు వేరుకాని ఆత్మలొక్కటే. దేవాలయాలు సమ్మైక్యతను పటిష్ఠం చేసి మరింత దగ్గరగా చేర్చగల సాంస్కృతిక నిలయాలు. మాప్రక్క రామేశ్వరం—శ్రీరంగం దేవాలయాలకు మీరు వచ్చినట్టుగానే నేను భద్రాచలం రావడం తటస్థించింది. ఒక దేశంయొక్క ఔన్నత్యం సంస్కృతి—ప్రతిభ—వ్యుత్పత్తిమీద ఆధారపడినది—వీటిదా రానే మనం ఐక్యతనంపాదించి శాంతిని పొందగలుతాం—గుళ్ళు, గోపురాలు దేవుని పరీక్షించుటకు కాదు—మానవులను రక్షించుటకే—దేశదేశములు నుండివచ్చిన పాశ్చాత్యయాత్రికులు—హైందవ నాగరికతకు చిహ్నములైన దేవాలయాలను చూచి విభ్రమం చెందారు. కాబట్టి సనాతనంగా—సాంప్రదాయ సిద్ధంగా వస్తూన్న దేవాలయ ఆధ్యాత్మిక కళా సాంస్కృతిక విజ్ఞానము నశించ కుండా కాపాడుకోవాలి. పునరుద్ధరించుకోవాలి. నా తిన్నవెళ్లి పర్యటనలో నూరు సంవత్సరాల క్రిందట పాండ్యరాజుచే కట్టబడిన దేవాలయం శిధిలావస్థలలో చూచాను. అచ్చట ఒక శాసనంపై భావికాలంలో శిధిలమై పిద్దైన ఒకరాయి జారిన—ఆరాయి తిరిగి ఏరి పేర్చిన వారికినానమస్కృతులు అని వ్రాయబడిఉంది.

"నేను మద్రాసు ఉమ్మడిరాష్ట్రంలో ఉండగా ఇన్ని దేవాలయాలు ఉన్నాయని నాకుతెలిదు ఒక తిరుపతి క్షేత్రమే నాకు బాగా తెలుసు కాని మీకమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్యగారు ఎక్కడలేని దేవాలయాలు చూచి వాటిని అభివృద్ధిచేయడం ప్రశంసాపాత్రమైనది. మీరు అదృష్టవంతులు ఎందుకంటే భక్తుడు పరిపాలనాదక్షుడు అయిన చంద్రమౌళి మీకు దేవాదాయశాఖామంత్రిగావడం రావడమేకాదు. మీ పొరుగు రాష్ట్రమైన మామదరాసుకు కూడా ఆదర్శబాట చూపినాడు—మేము మధుర మీనాక్షి ఆలయం పునరుద్ధరించడానికి ఇరవై లక్షలవునని అంచనావేయబడింది. కాని అప్పుడే మీభద్రాద్రి రామాలయ పునరుద్ధరణకు యిరవై లక్షలు సేకరించారు. సేకరించడమే గాకుండా—అది జాగ్రత్తగా సద్వినియోగం చేయబడుతుంది. నేను లోగడ ఒకసారి భద్రాచలం రావడం తటస్థించింది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో పి. డబ్ల్యు. డి మంత్రి—ఆనాడు పదిపదిహేను మెట్లెక్కగా—అక్కడివరకు గోదావరి ప్రవాహం రాగలదని యింజనీర్లు చెప్పగా, విస్మయం చెందాను. రామదాసు కట్టించిన ఈదేవాలయం వరదప్రమాదం నుండి రక్షించండని కోరాను. రామపాదసాగరంప్రాజెక్టు కడితే ఏనాడో రామదాసు కట్టిన ఈ పవిత్ర దేవాలయం వరదకు ఆహుతియై —నామరూపాలు లేకుండా నశించిపోవునని భయపడ్డాను. కాని దేవాలయానికి వరదవల్ల ఎట్టి నష్టము కాకుండా ఒకగోడ కట్టడంచే రక్షణ యివ్వగలమని మరునాడు యింజనీర్లు నచ్చచెప్పారు. నిస్వార్థంగా నిష్కామంగా, నిర్దుష్టంగా—శ్రీ చంద్రమౌళి తలపెట్టిన ఈఉద్యమము తప్పకఫలింపగలదు."

ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 23:— రాష్ట్రంలో రు. 50 లక్షల వాటాధనంతో ప్రారంభించి, ఒక ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కొత్తగా ఏర్పాటుచేసే ఈ కార్పొరేషన్ చేయువలసిన పనులనుగురించి వివరాలు తయారు చేస్తున్నారనీ, త్వరలోనే ఈ సంస్థను రిజిస్టరు చేయనున్నారనీ ఒక అధికార ప్రతినిధి నేడు చెప్పారు.

రాష్ట్రంలో ఖనిజ సంపద వివరాల సేకరణ, ఖనిజాలను తనకు తానై వెలికి తీయించడం లేదా ఇతరుల సహకారంతో ఆపని చేయడం కార్పొరేషన్ చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకూ వెలికితీయని ఖనిజ సంపద ఎంతో ఉన్నదని అధికార ప్రతినిధి అన్నారు.

బొగ్గు, ఇనుము, మాంగనీస్, మైకా, ఇతర ఖనిజాలను ఇప్పటికే రాష్ట్రం విరివిగా సరఫరా చేస్తున్నది. ఇవిగాక వివిధరకాల ఇళ్లకు వాడే రాళ్లు, సిమెంటు ఉత్పత్తికి పనికివచ్చే సున్నపు రాయి ఎంతగానో సరఫరా చేస్తున్నది.

సాలీనా ఒకటిన్నర మిలియనుల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్నది. భోపాల్‌కు కూడా మైకాను మన రాష్ట్రం ఎగుమతి చేస్తున్నది.

డాక్టర్ ఆవో ఇంటిపై నాగద్రోహుల కాల్పులు

లోక్‌సభలో నెహ్రూ ధృవీకరణ

ఢిల్లీ, డిసెంబరు 23 — ఈ నెల 19 వ తేదీన నాగ విద్రోహులు నాగ ప్రజాపరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ ఆవో ఇంటిపై కాల్పులు జరిపారనీ, ఆయన కొద్దిగా గాయపడ్డారనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో ధ్రువపరచారు.

గతవారం కొందరు భారతీయ పత్రికా రచయితలు, విదేశ పత్రికారచయితలు నాగ ప్రాంతం దర్శించిన విషయంపై కమ్యూనిస్టు సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ పైవిషయం చెప్పారు.

స్వల్పమైన సంఘటనలు అనేకం జరిగినవని నాగవిద్రోహులు చెదురుగా పత్రికారచయితల క్యాంపుపైకి తుపాకులు పేల్చారనీ, నష్టం మాత్రం ఏమీ జరగలేదనీ శ్రీ నెహ్రూ చెప్పారు. విద్యార్థి ఎవరైనా గాయపడినట్లుగానీ, మరణించినట్లుగానీ ప్రభుత్వానికి సమాచారం అందలేదని కూడా ప్రధానమంత్రి చెప్పారు.

రాష్ట్రంలోని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయ్

దాదాపు రు. 8 లక్షలు మంజూరు

హైదరాబాద్, డిసెంబరు 23:— రాష్ట్రంలో 4 జిల్లాలలోని 8 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరించటానికి ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు రు 7,82,100 మంజూరు చేసింది. ఈ ధనంతో 10 పారిశ్రామిక యూనిట్లకు, 221 క్షేత్రాలకు, 403 నివాసగృహాలకు, 91 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సప్లయ్ చేయబడుతుంది.

నల్గొండ, కడప, వరంగల్, మెదక్ జిల్లాలు దీనిలో ఉన్నవి.

అజాద్‌కాశ్మీర్‌పై దాడి సన్నాహాలు జరగడంలేదు

పాక్ విదేశాంగమంత్రి స్పష్టీకరణ

రావల్పిండి, డిశంబరు 22:— కాశ్మీరు యుద్ధ విరమణ శ్రేణికి తమవైపు ప్రాంతంలో ఇండియా జనవాసాలను తొలగించి ఇవతలివైపు కొత్తదాడులు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు "అజాద్ కాశ్మీరు" ప్రెసిడెంట్ శ్రీ కె. హెచ్. ఖుర్షీద్ చేసిన ఆరోపణను ఆధారంగా చేసుకుని ఇండియాకు పాకిస్థాన్ ఆక్షేపణ తెలిపినదంటూ వెలువడిన వార్తలు నిజమైనవి కావని పాకిస్థాన్ విదేశాంగమంత్రి శ్రీ అఖ్తర్ హుసేన్ ఇవాళ పరోక్షంగా సూచించారు.

ఆటువంటిపర్యను జరిపే ఉద్దేశం తనకు లేదంటూ ఇండియా తన తాత్కాలిక హైకమిషనర్ శ్రీ వి. సి. త్రివేది ద్వారా "హామీ" నిచ్చినట్లు ఆయన ధృవపరిచారు.

కాసైరాష్ట్రంలో భయంకరక్షామం

రోజు 200 మంది మరణిస్తున్నట్లు వార్త

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 23:— కాసై రాష్ట్రంలో భయంకరమైన క్షామపరిస్థితులు ఏర్పడి రోజుకు 200 మంది చనిపోతున్నట్లు నిన్నటిదినం ఇక్కడ తెలియవచ్చినది. మృతులలో ఎక్కువభాగం అంతా బలగాబా జాతికి చెందిన కాందిశీకులు. కొండతెగలవారి మధ్య ఇటీవల చెలరేగిన పోరాటాలలో అనేక వేలమంది ప్రజలు ఇళ్ళు విడిచి పారిపోయివచ్చి దక్షిణ కాసై ప్రాంతంలో తలదాచుకోవడం జరిగింది. వీరి సంఖ్య దాదాపు 3 లక్షలవరకు ఉంటుంది.

రైతుల విద్యుక్తధర్మం

(1 వ పేజీ తరువాయి)

చెప్పారు. ముఖ్యమంత్రి ఆశించినట్లు పశ్చిమ గోదావరి జిల్లా రైతులు అధికాహారోత్పత్తి సాధన కృషిలో ముందంజ వేయగలరని హామీయిచ్చారు.

పథకం లక్ష్యాలు

రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు ప్రసంగిస్తూ, దేశంలోని ఆహార ధాన్యాల కొరతను నివారించడానికి సాంద్ర వ్యవసాయ పద్ధతిని ప్రవేశ పెట్టడం జరుగుతున్నదని పేర్కొన్నారు. అన్ని రంగాలలోను అభివృద్ధి జరిగిన ఫలితంగా ఆహార ధాన్యాల వాడకం పెరిగిందని, కాబట్టి ఆహార ధాన్యాల కొరత ప్రజల జీవన ప్రమాణం పెరుగుదలను సూచిస్తున్నదని శ్రీ ఎం. టి. రాజుగారు వివరించారు. ఇంతవరకు అధికాహారోత్పత్తి సాధనకు ప్రభుత్వం అమలు జరిపిన వివిధ పథకాలకు సాంద్ర వ్యవసాయ పథకానికి వున్న తేడాను ఆయన వివరించారు. ప్రతి ఎకరం లోను సాధ్యమైనంతవరకు ఎక్కువ ఆహార ధాన్యాలను పండించడమే యీ పథకం లక్ష్యమని ప్రభుత్వం ముందున్న ప్రధానసమస్య కూడా యిదేనని ఆయన అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సాంద్ర వ్యవసాయ పథకాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి చూడగా అద్భుతమైన ఫలితా లిచ్చినదని, ఆలాంటప్పుడు పశ్చిమ గోదావరిలో యీ పథకం దిగ్విజయం కాగల దనటంలో సందేహం లేదని శ్రీ ఎం. టి. రాజ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రతిసంవత్సరం మూడున్నర లక్షల వరి ధాన్యం పండుతున్నది. సాంద్ర వ్యవసాయ పద్ధతి ద్వారా అయిదు సంవత్సరాల నాటికి అయిదు లక్షల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేయడం ప్రభుత్వలక్ష్యమని శ్రీ రాజుగారు వివరించారు.

జిల్లాలోని అన్ని గ్రామాలకు యీ పథకం రూపొందించబడిందని చెబుతూ అప్పులు, మేలురకం విత్తనాలు, అవసరమైన ఎరువులు సహకార సంఘాల ద్వారా సరఫరా చేయబడగలవన్నారు.

సాంద్ర వ్యవసాయ పథకం ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ సి. హనుమంతరావు గారు ప్రారంభోత్సవ సందర్భంలో అందిన సందేశాలను చదివి వినిపించారు.

జిల్లా మార్కెటింగు సొసైటీ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణగారు ఈ సందర్భంలో అప్పులు, మేలురకం విత్తనాలను ఎరువులను రైతులకు పంచిపెట్టారు.

శ్రీ అల్లూరి ప్రసంగం

అధికాహారోత్పత్తి పోటీలలో గెలిచినవారికి పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్య నారాయణ రాజుగారు బహుమతులను పంచిపెట్టారు. రైతులు ఆహార ధాన్యాలను పండించుటలో ఒకరినిమించి మరొకరు పోటీపడాలని శ్రీ అల్లూరి విజ్ఞప్తి చేశారు. సాంద్ర వ్యవసాయ పథకాన్ని 'పుష్కలాహారోత్పత్తి వ్యవసాయ పథకం' అని పిలవడం మంచిదని ఆయన సూచించారు. ఎర్రకాలువ, తమ్మిలేరు పథకాలను తృతీయ ప్రణాళికలో చేర్చడం జరిగిందన్నారు.

రాష్ట్ర అటవీ శాఖామంత్రి శ్రీ పళ్లంరాజు జిల్లా పశుప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేశారు. రాష్ట్రంలో కోటికిపైగా పశువులున్నప్పటికీ, వీనిలో ఎక్కువభాగం మేలురకం జాతికి చెందినవికావని, పైగా చాలభాగం బక్కచిక్కినవని ఆయన అన్నారు. వచ్చే మార్చినాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో పాలపరిశ్రమ కేంద్రాన్ని ఒకదానిని ప్రారంభించబడుతుం దన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ వై. యస్. సిర్‌దర్‌ఖాన్ వందిన సమర్పణతో సమావేశం ముగిసింది.

దేశమంతటా ఏడు రాష్ట్రాలలోను ఏడు జిల్లాలలో సాంద్ర వ్యవసాయ పథకాన్ని ప్రవేశపెడుతున్నారు. ఈ ఏడు జిల్లాలలోను పశ్చిమ గోదావరి జిల్లా ఒకటి. సాంద్ర వ్యవసాయ పథకాన్ని ప్రవేశపెడుతున్న ఇతర రాష్ట్రాల పేర్లివి. బీహార్, పంజాబు, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మద్రాస్ రాష్ట్రాలు.

అయిదు సంవత్సరాలపాటు ఈ పథకాన్ని అమలు జరుపుతారు. పశ్చిమ గోదావరి జిల్లాలో అమలు జరిపే ఈ పథకానికి మూడుకోట్ల రూపాయల ఖర్చు అవుతుంది. ఈ ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అమెరికాలోని ఫోర్డు సంస్థవారు భరిస్తున్నారు.

సాంద్ర వ్యవసాయ పథకాన్ని అమలు జరపడానికిఎన్నుకొన్న ఏడుజిల్లాలలోను 1958—59 సంవత్సరంలో 21 లక్ష టన్నుల ఆహార ధాన్యాలు పండాయి. అయిదు సంవత్సరాల అనంతరం సాంద్ర వ్యవసాయ పథకం ద్వారా నూటికి 40 నుండి 60 వంతులవరకు ఆహారోత్పత్తి పెరుగగలదని అంచనా.

బెరుబారి బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 23:— బెరుబారి బదలాయింపు బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది. దీనితో 1958 లో ఇండో—పాక్ సరిహద్దు ప్రాంతాలు పరస్పరం మార్పిడి చేసుకోడానికి కుదిరిన నెహ్రూ—నూన్ ఒడంబడికను పార్లమెంటు, ఉభయసభలు ధృవీకరించడం పూర్తి అయింది.

ఇక ప్రెసిడెంట్ సంతకం చేయడం మిగిలింది. ప్రెసిడెంట్ ఆమోదముద్ర లభించగానే ఉభయదేశాలమధ్య భూభాగాల మార్పిడి జరుగుతుంది. బెరుబారి బదలాయింపు బిల్లుతోపాటురా జ్యాంగం సవరణ బిల్లును కూడా రాజ్యసభ ఆమోదించింది. రాజ్యాంగం సవరణబిల్లుకు అవసరమైన మెజారిటీ రెండు వంతులు వోట్లు లభించాయి. 172 మంది అనుకూలంగా 15 మంది వ్యతిరేకంగా వోటు చేశారు. కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు సభ్యులు ఈ బిల్లుకి వ్యతిరేకంగా వోటు చేశారు. శ్రీ హెచ్. యన్. కుంజ్రూ వంటి స్వతంత్ర సభ్యులు చాలమంది బిల్లుకు అనుకూలంగా వోటు చేశారు.

1961 రష్యా బడ్జెట్

మాస్కో, డిశంబర్ 22:— 1961 సంవత్సరపు బడ్జెట్టుకు రష్యా సుప్రీమ్ సోవియెట్ (పార్లమెంటు) ఏకగ్రీవంగా ఆమోదించింది. బడ్జెట్టుతోపాటు 1961 సంవత్సరపు జాతీయాభివృద్ధి ప్రణాళికనుకూడా ఆమోదించారు.

1961 లో 77, 589, 829, 000 రూబుల్సుఖర్చుకాగలదని78, 993, 741,000 రూబుల్స్ ఆదాయం రాగలదని అంచనా వేశారు. యీసారి బడ్జెట్టును కొత్త రూబుల్స్‌లో సోవియెట్ ఆర్థిక మంత్రి ప్రతిపాదించాడు. యీ కొత్త రూబుల్ పాత రూబుల్ కంటే పది రెట్లు విలువగలది.

రాజాజీ మేధాశక్తి

శ్రీ పళ్ళంరాజు ప్రశంస

తిరుపతి, డిసెంబరు 23:— శ్రీ రాజగోపాలాచారిని ఏ దేశానికో మన రాయబారిగా పంపివుంటే ఆ దేశాలు భారత్‌కు తలొగ్గి మెలగేటట్లు చేసివుండేవారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు ఇటీవల యిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో అన్నారు. వారు కాంగ్రెసులో ఉంటే సంస్థకు ఎంతబలంగాఉండేదో పూహించుకోవచ్చుననీ, వారి మేధాశక్తిని దేశాభ్యున్నతికి వినియోగించుకోలేకపోవడం విచారకరమనీ చెప్పారు.

వ్యవసాయ కార్మికుల తలసరి ఆదాయం

తలసరి జాతీయాదాయంలో నూటికి 34 వంతులున్నదని కార్మికశాఖ వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 22:— భారతదేశంలో వ్యవసాయ కార్మికకుటుంబాల తలసరి ఆదాయం తలసరి జాతీయాదాయంలో నూటికి 34 వంతులున్నదని కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ 1956-57లో జరిపిన కార్మిక విచారణలో తేలింది.

1950—51 లో తలసరి ఆదాయం 104.0 రూపాయలుండగా 1956—57 లో రు. 99.4మాత్రమే ఉన్నదని 1956—57లో తలసరి జాతీయాదాయం రు. 291.5 ఉన్నదని ఈ విచారణ నివేదిక తెలుపుతున్నది.1950—56 మధ్య సగటు ఆదాయం తగ్గిపోవటానికి కార్మిక కుటుంబాలలోని సంఖ్య పెరగటమే కారణమని కూడ ఈ నివేదిక చెపుతున్నది.

ఈ విచారణ నివేదిక ప్రతి నేడు లోక్‌సభ ముందుంచబడింది.

1950—57 మధ్య వ్యావసాయక కార్మిక కుటుంబాలలో తలసరి సంపాదన శక్తి పెరిగినదని కూడ ఈ విచారణ వెల్లడి చేసింది.

వ్యవసాయ కార్మిక కుటుంబాల ఆదాయంలో చాల భాగం — అంటే నూటికి 73 వంతులు— వ్యవసాయ పనుల వేతనాల క్రిందనే వస్తున్నదని కూడ ఈ విచారణ వివరిస్తున్నది. వ్యవసాయేతరమైన పనులనుంచి వచ్చే ఆదాయం 1950 తో పోల్చిచూస్తే 1957 లో తగ్గిపోయినదని కూడ ఈ నివేదికలో ఉన్నది.

1950—57 మధ్య వ్యవసాయ కార్మిక కుటుంబాల అప్పులు కూడ నూటికి 19వంతులు పెరిగిపోయినవని ఈ విచారణ తెలియచేస్తున్నది.

500 పుటలుగల ఈ నివేదికలో వ్యవసాయానికి, వ్యవసాయ కార్మికులకు సంబంధించిన అనేక విషయాలు చర్చించబడినవి.

ఇందుకోసమై ప్రత్యేకంగా ఎన్నుకొన్న కొన్ని గ్రామాలలో 28 వేల వ్యవసాయ కార్మిక కుటుంబాలలో ఈ నమూనా విచారణ జరపబడింది.

1950 లో వయోజనులైన పురుషులు సంవత్సరానికి 218 రోజులు పనిచేయగా 1956—57 లో 221.70 రోజులు పని లభించినది. స్త్రీలకు 1950 లో కంటె 1957 లో ఎక్కువ పనిరోజులు లభించినవి.

రాజ్యసభ సభ్యుడుగా శ్రీ మణి ప్రమాణం

ఢిల్లీ, డిసెంబరు 23:— శ్రీ ఎ. డి. మణి నేడు రాజ్యసభ సభ్యుడుగా ప్రమాణం చేశారు.

శ్రీ కె. పి. వర్మ స్థానే శ్రీ మణి రాజ్యసభకు ఎన్నికయ్యారని భోపాల్‌లో ఎన్నికల ట్రిబ్యునల్ నిన్న ప్రకటించింది. శ్రీ వర్మ ఎన్నిక రద్దు అయినదనికూడ ప్రకటించింది.

భూమితనఖా బ్యాంకి సిబ్బందియూనియన్

హైదరాబాద్, డిశంబరు 22:— ఆంధ్ర కో ఆపరేటివ్ సెంట్రల్ భూమి తనఖా బ్యాంకి సిబ్బంది యూనియన్ మొన్న సోమవారం రిజిష్టరు అయింది. శ్రీయుతులు యం. నరసింహారావు, అధ్యక్షుడు, ఆర్. సుందరమణి, ఉపాధ్యక్షుడు, కె. సురేంద్రనాద్ కార్యదర్శి, యస్. గోపాలకృష్ణమూర్తి కోశాధికారి.

పేలిబుష్
అందమైన అలంకారత
టైం సరిగా చూపును.
అందమైన ప్లాస్టిక్ కేసు
V.P.P.
PACKING & POSTAGE Rs.2 EXTRA FOR Rs.21/-
26A, BHARAT NAGAR, BOMBAY-7.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

పండిత్ యం. వి. విద్యానాథశాస్త్రి
జ్యోతిషరత్న, జ్యోతిషాచార్యను జాతక— ప్రశ్న — వాస్తు — ముహూర్తాదులకు — గ్రహ శాంతి చికిత్సలకు విజయవాడ హోటల్ కేఫ్ తాజ్ లో ప్రతి నెల 24 మొదలు 28 తేదీ వరకు సంప్రదించండి.
శ్రీ శారదా విద్యాపీఠం — ఏలూరు.

కావలెను

పంచాయతీ సమితి – పాలకొండ
శ్రీకాకుళం జిల్లా.
ఈ దిగువ నుదహరించిన యోగ్యతలుగల అభ్యర్థులనుండి మెడికల్ ఆఫీసర్ ఉద్యోగము నకు దరఖాస్తులు కోరడమైనది. యోగ్యతలను బట్టి నిర్ణయింపబడును. కనుక సర్టిఫికెట్టు కాపీలను దరఖాస్తుకు జత చేర్చవలెను.
1. విద్యార్హతలు: దరఖాస్తుదారు ఎల్. ఎం. పి. లేక జి. సి. ఐ. ఎం. డిగ్రీ కలిగివుండవలెను.
2. వయస్సు: దరఖాస్తుదారు 35 సం. లోపు వయస్సు కలవాడై వుండవలెను.
3. నిర్ణీతమైన జీతము: ఎల్. ఐ. ఎం. డిగ్రీల వారికి స్కేలు 150—7½—210—10—250
జి. సి. ఐ. ఎం. డిగ్రీల వారికి స్కేలు 180 — 7½ — 210 — 10 —290—15—350
దరఖాస్తులు తేదీ 20—1—60 లోగా యీ దిగువ అడ్రసునకు పంపవలెను.
దరఖాస్తుదారులను పిలిచినచో వారి స్వంత ఖర్చులపై యింటర్వ్యూకు హాజరు కావలయును.
అడ్రసు: బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్, పంచాయతీ సమితి, పాలకొండ శ్రీకాకుళం జిల్లా.
(సం.) పి. సంగమ నాయుడు, ప్రెసిడెంటు.

నోటీసు

గజపతి నగరం పంచాయతీ సమితి
విజయనగరం తాలూకా గజపతి నగరం పంచాయతీ సమితి ఏరియాలోని గ్రామములలో గల ఇంజనీరింగు పనులను నిర్వహించుటకు కంట్రాక్టరుగా నుండగోరువారు అనుభవసీయులుగా యుండి వారి పేర్లను రిజిష్టరు చేసుకొనుటకు దరఖాస్తుదారులు రు. 25 — (ఇరువది అయిదు రూపాయలు) విజయనగరం సబ్ ట్రెజరీలో గజపతినగరం పంచాయతీ సమితి నిధికి 5—1—1961 తేదీ లోపుగా చెల్లించి చలానా దరఖాస్తుతో జతపరచి పంపవలయును. యీ సొమ్ము తిరిగి ఎట్టి పరిస్థితుల లోను వాపసు చేయబడదు. దరఖాస్తుదారులు లోగడ పి. డబ్ల్యుడి. హైవేస్ డిపార్టుమెంట్లలో కంట్రాక్టరుగా ఏమోదు అయి వున్నయెడల, ఎంత మొత్తం వరకు నమోదు చేయబడినదీ సర్టిఫికెట్టు దాఖలు చేయవలయును. లేనిచో తాలూకా తహసీల్దారువారి వద్దనుంచి సాల్వెన్సీ (మోతుబరి) సర్టిఫికెట్టు జతపరచవలెను.
(సం.) ఎ. భీమశంకరం,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్, గజపతినగరం

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 23:—

సన్నబియ్యం	51.50	నుండి	73.00
ఆక్కుళ్ళు	47.00	నుండి	49.00
ముతకబియ్యం	44.30	నుండి	45.50
నెం 19	49.00	,,	53.00
నెం 24	66.00	,,	67.00
కుసుమ	39.00	,,	39.50
కట్‌వెల్	58.00	,,	59.00
డి. బి.	60.00	,,	61.00
యస్. కె. కె.	62.50	,,	65.00
గుత్తల్	40 00	,,	45.00
గోధుమ ఎరుపు	46.00	,,	48.00
గోధుమ బన్సీ	62.00	,,	68.00
సర్బతి	(వ్యాపారం లేదు)		
జవార్ గుండు	44.00	నుండి	47.00
జవార్ ఒద్ద	28.00	నుండి	34.75
జవార్ పసుపు	33.00	నుండి	34.50
పెసలు	44.00	నుండి	48.00
పెసరపప్పు	60.00	నుండి	62.50
కందిపప్పు పెద్దది	64.00	నుండి	71.00
కందిపప్పు చిన్నది	53.00	నుండి	58.00
మినుములు	46.00	నుండి	49.50
మినపపప్పు	62.00	నుండి	65.50
శనగలు	42.00	నుండి	48.50
శనగపప్పు	56.00	నుండి	57.00
బెల్లం	36.00	నుండి	45.00

హైదరాబాద్ బులియన్‌మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 23:—

బంగారం:	
ఓపెనింగ్	133.75
క్లోజింగ్	133.50
వెండి	
ఓపెనింగ్	228.00

హైదరాబాద్ పావర్టు మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 23:—

వేరుశనగపూనె	
స్పాట్ ఓపెనింగు	19.25
క్లోజింగ్	19.25
స్పెషల్ ఓపెనింగ్	19 25
స్పెషల్ క్లోజింగ్	19.25
శెక్ కేట్లు	
ఆముదాలు	68.50
ఆముదం	15.00
[illegible]	76.00
వేరుశనగ క్వాలిటీ	80.00
వేరుశనగ మద్రాసు	78.00
వేరుశనగనూనె	19.56
వేరుశనగ పిండి	23.50
ఆవిశగింజలు	60.00
ప్రత్తిగింజలు	41.00
ఈ అక్కి	40.00

హైదరాబాద్ స్టాక్ ఎక్స్‌ఛేంజి

హైదరాబాద్, డిశంబర్ 23:—

ఆజాంజాహి	70.00
డి. బి. ఆర్. మిల్స్	2.50
ఉస్మాన్‌షాహి	43.00
నిజాం షుగర్	66 00
సింగరేణి కాలరీస్	10.87
సిర్పూర్ పేపర్	17.75
వజీర్‌సుల్తాన్	8.87
ఆల్విన్ మెటల్స్	11.87
హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్	42.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫెర్ట్	17.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్	17.00
హైదరాబాదు ఏస్‌బెస్టాస్ అండ్ సిమెంట్	4.00
బయోకెమికల్ అండ్ సింథెటిక్	3.62
వజీర్‌సుల్తాన్	29.00
తుంగభద్రా ఇండస్ట్రీస్	9.75
యన్. యస్. రైల్వే 6%	224.00
యస్. యస్. రైల్వే 5%	150.00
సిర్పూర్ పేపరు 6%	92.00
వజీరు సుల్తాన్ 7%	102.00
సిర్‌సిల్కు 6%	92.00

లారీ ప్రమాదం

గూడూరు, డిసెంబర్ 23:— మద్రాసు— నెల్లూరు గ్రాండ్‌ట్రంక్ రోడ్డుమీద 37వ మైలు సమీపాన కె.రాజమ్మ అనే స్త్రీ లారీక్రిందపడి మరణించినట్లు సమాచారం ఇక్కడకు చేరింది.

తాజా వార్తలు

వియంటియేన్‌వద్ద సమరం: పెకింగ్ రేడియో ప్రకటన

పెకింగు, డిశంబర్ 23:— లావోస్ రాజధాని వియంటియేన్ పరిసర ప్రాంతాలలో మితవాద పక్ష సేనలను కెప్టెన్ కాంగులీ పాథెట్ లావోస్ దళాల మధ్య ఇప్పటికీ, సంకుల సమరం సాగుతూనే వున్నదని పెకింగు రేడియో ప్రకటించింది.

ప్రదర్శకులచే డాక్టర్ రాయ్ గృహం 'ముట్టడి'

కలకత్తా, డిసెంబర్ 23:— బెరుబారి విషయంలో అసంతృప్తికరంగా వ్యవహరించినందుకు ఆగ్రహావేశం పొందిన జనం గుంపులు నేడు పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ, ముఖ్య మంత్రి డాక్టర్ బి. సి. రాయ్ గృహాన్నిముట్టడించారు. ముఖ్యమంత్రి గృహంచుట్టూ సాయుధ పోలీసులు కాపలా వున్నారు. ప్రదర్శకులు మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతున్న పత్రాన్ని ఒకదానిని ముఖ్యమంత్రి కార్యదర్శికి యిచ్చి తిట్టుకుంటూ చెదరి వెళ్లిపోయారు. ఈ సమయంలో డాక్టర్ రాయ్ తన గృహంలో లేరు.

చైనా ఆటంబాంబు: డాక్టర్ భాభా వివరణ

న్యూఢిల్లీ, డిశంబర్ 23:— కమ్యూనిస్టు చైనా ఆటంబాంబును స్వయంగా తయారు చేసుకోడానికి యింకా నాలుగైదు సంవత్సరాలు పట్టవచ్చుని భారతీయ అణుశక్తి పరిశీలన సంఘం అధ్యక్షుడు, ప్రముఖ అణుశాస్త్రవేత్త అయిన డాక్టర్ హెచ్. జె. భాభా పార్లమెంటు సభ్యుల సంఘం సమావేశంలో అన్నారని తెలుస్తున్నది. చైనాలో యింతవరకు ఒక ఆటమిక్ రియాక్టరును మాత్రమే నెలకొల్పారని [illegible] అన్నారు. భారత దేశంలో త్వరలోనే [illegible] రియాక్టరును నెలకొల్పడం జరుగు[illegible] వెల్లడి చేశారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబ 23:—

నేటి ఓపెనింగ్	32.25
నేటి క్లోజింగ్	32.20

దేశ ప్రాదేశిక ఐక్యతను ప్రశ్నించేవారికి శిక్ష

శిక్షాస్మృతి సవరణకు లోకసభలో బిల్లు ప్రతిపాదన

ఢిల్లీ, డిసెంబరు 23:— భారతదేశ రక్షణకుగానీ భద్రతకుగానీ, హానికలిగించగలవిధంగా దేశ ప్రాదేశిక ఐక్యతను శంకించి ప్రశ్నిస్తే అలాంటి వ్యక్తిని మూడు సంవత్సరాల కారాగారవాసంతోగానీ, లేక జరిమానాతోగానీ, రెంటితోగానీ శిక్షించటానికి అధికారమిస్తున్న ఒక బిల్లు నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది.

దీని పేరు 'శిక్షాస్మృతి సవరణ బిల్లు'. ఇది జమ్మూ కాశ్మీరుకు తప్ప మిగిలిన భారతదేశానికంతటికీ వర్తిస్తుంది.

భారతదేశ సరిహద్దుల్ని ఆనుకునిఉన్న ఏ ప్రాంతాన్ని అయినా, దేశ భద్రత దృష్ట్యా, సరిహద్దు ప్రాంతంగా ప్రకటించడం అవసరమని భారత ప్రభుత్వం భావిస్తే, అలా ప్రకటించడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి అధికార మిస్తున్నది.

ఇలా ప్రకటింపబడిన ఏ ప్రాంతములో ఏ వ్యక్తిఅయినా, అత్యావశ్యక వస్తువుల సరఫరాకు, సర్వీసులకు,వాటినిర్వహణకు, హానికలిగించేవిధంగా ప్రసంగించినా, ప్రచురణ గావించినా, అతనికి మూడు సంవత్సరాల ఖైదుశిక్షగానీ, జరిమానాగానీ, లేక రెండూగానీ విధించడానికి ఈ బిల్లు అధికార మిస్తున్నది.

పై విధంగా ప్రభుత్వం నోటిఫైడ్ ప్రాంతముగా ప్రకటించిన ప్రాంతాలలో అక్కడ వుండే వారు తప్ప ఇతరు లెవరూ కూడా మొదటితరగతి మేజిస్ట్రేటు అనుమతి లేకుండా ప్రవేశించరాదు.

ఒక నోటిఫైడ్ ప్రాంతమునుండి వెలుపలికి వచ్చేవారిని, దానిలో ప్రవేశించేవారిని సబ్ఇనస్పెక్టరు హోదాకు తగ్గని ప్రతి పోలీసు అధికారి సోదాచేయవచ్చునని ఈబిల్లు చెబుతున్నది. వ్యక్తులనేకాక, వాహనాలనుకూడా ఇలా సోదా చేయవచ్చు. సోదా చేయడానికి నిలిపివేసే అధికారంకూడా పోలీసు అధికారులకు ఉన్నది.

ఇండియాకు బ్రిటన్‌చే రు. 6.60 కోట్లు ఋణసహాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— బ్రిటన్ ఇండియాకు 6.60 కోట్ల రూపాయలు ఋణంగాఇస్తూ, నేడు ఉభయ దేశాల మధ్య ఒక ఒడంబడికపై సంతకాలు జరిగాయి.

బ్రిటన్ తరఫున, బ్రిటిష్ హైకమిషనర్ సర్‌పాల్ గోర్—బూత్, ఇండియా తరఫున ఆర్థికమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె.జా [illegible] సంతకాలు చేశారు.

సర్ పాల్ గోర్—బూత్ హైకమిషనర్‌గా ఇండియాకు వచ్చిన తరువాత, ఆయన సంతకం చేసిన మొదటి ఒడంబడిక ఇదే.

గరీబ్

ఇద్దరు బుద్ధిమంతులు

1961 వ సంవత్సరపు పంచాంగం ఒకసారి తీసుకురా — మన భాగస్వాములు కొన్ని కొత్త వ్యాపారాలు ప్రారంభించా లనుకుంటున్నారు..."

"దీనికి పంచాంగమెందుకు? వ్యాపారంలో మనకున్న అనుభవం చాలదూ?"

"ఏమైనా పంచాంగం ప్రకారం నడుచుకోవడం మంచిది..."

"ఒకవేళ ఏదైనా అనర్థం సంభవిస్తే ఆ బాధ్యత గ్రహాలపై త్రోసి వేయవచ్చు!"

ఆత్మహత్యా ప్రయత్నం

హెడ్మాస్టర్‌పై నేరారోపణ కేసు

మహబూబాబాద్, డిసెంబరు 22.—

ప్రభుత్వ సకలార్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఒ. రాఘవరావు పైన ఆత్మహత్యా ప్రయత్న నేరారోపణలో పోలీసులు ఐ. పి. సి. 309 సెక్షను క్రింద సోమవారంనాడు మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ రామకిషన్‌రావుగారి కోర్టులో చార్జి దాఖలుచేశారు. మేజిస్ట్రేటు చార్జిషీటును తీసుకొని ప్రాసిక్యూషన్ సాక్షిగా తనను పేర్కొన్నందున ఈ కేసును ఇంకో కోర్టుకు మార్చవలసిందిగా వరంగల్ సెషన్సు జడ్జికి వ్రాశారు.

మహబూబాబాద్, డిసెంబరు 22:—

మహబూబాబాద్ తహసిల్దారు తొసంచెర్ల పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ఆర్. దామోదరరెడ్డిపై వచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చించేందుకుగాను డిసెంబరు 30 వ ఆ పంచాయితీ సమావేశం ఏర్పాటు చేశారు.

బియ్యం ఎగుమతికి వ్యాగన్ల కొరత

వ్యవసాయమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 21—

ఖమ్మం జిల్లానుంచి బియ్యం ఎగుమతికి వ్యాగన్ల కొరత ఎక్కువగా ఉందనీ, దీనివల్ల ఎక్కువగా బాధలు కలుగుతున్నాయనీ, వ్యవసాయమంత్రి శ్రీ యస్. రఘునందరామరెడ్డికి ఇవాళ శ్రీయుతులు కె. రాశయ్య, ఎ. జగన్మోహనరావు. యం. ఇ. హుస్సేన్ తెలియజేశారు.

ఈ విషయాన్ని గురించి కేంద్రప్రభుత్వంతో మాట్లాడవలసిందిగా వ్యవసాయమంత్రిని అర్థించారు.

ఖమ్మం, డిసెంబరు 21:—

మధిరతాలూకా తూటికుంట్ల గ్రామ పాఠశాల నూతన భవనానికి ఇటీవల ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపన జరిపారు. పాఠశాలా భవన నిర్మాణానికి పూనుకొని సహకరిస్తున్న ప్రజలందరికీ శ్రీ వెంగళరావుగారు తమ అభినందనలు తెలిపారు.

మద్రాసు మేయర్ ఎన్నిక

చెల్లనేరదని రిట్ దరఖాస్తు

మద్రాసు, డిసెంబరు 22:—

ఎన్నికలో రివ్యాప్ పద్ధతి ఉల్లంఘింపబడినది కనుక మేయరుగా శ్రీ పి. మునుస్వామి ఎన్నిక చెల్లనేరదని సిటి కౌన్సిల్ సభ్యుడు శ్రీ రాజరత్నం పెట్టిన దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ ఎస్. గణపతిపిళ్లై నేడు విచారణకు దాఖలు చేసికొన్నారు. దరఖాస్తుదారుడు మునిసిపల్ వెల్‌ఫేర్ ఫ్రంట్ అభ్యర్థి మేయర్ పదవికి పోటీ చేశారు. ఎన్నికలో శ్రీ మునుస్వామికి 63 వోట్లు, దరఖాస్తుదారునికి 45 వోట్లు వచ్చినవి.

ఈ రిట్ దరఖాస్తు తేలేవరకు బ్యాలెట్ కాగితాలను సురక్షితంగా కాపాడటానికి ఏర్పాటు చేయవలసిందిగా న్యాయమూర్తి ప్రస్తుత మేయర్‌కు ఉత్తరువు ఇచ్చారు.

దరఖాస్తుదారుని తరఫున శ్రీ టి. రామప్రసాదరావు, శ్రీ వీరరాఘవన్ హాజరయ్యారు.

మంత్రివర్గం లోపాల ఆరోపణల జాబితా

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించనున్నామని శ్రీ సుబ్బారెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నెల్లూరు, డిసెంబర్ 22:—

గత నాలుగు మాసాలలో మంత్రివర్గలోపా లని ఆరోపించబడేవాటి జాబితాను తయారుచేసి, సంతకాలతో ఒక విజ్ఞాపనపత్రం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పల్లంరాజుకు సమర్పిస్తామని ఇక్కడ మంగళవారంనాడు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

ఆరోపణలను దర్యాప్తుచేయాలని విజ్ఞాపనపత్రంలో కోరుతా మన్నారు.

యూనిట్ఫ్రంటు మంత్రిపదవులకై ఆరాటపడడంలేదనీ, తప్పులుసవరింపు జరగాలని వాంఛిస్తున్నదనీ వివరించారు.

వెంకటేశ్వర టాకీస్ సమీపాన ఒక బహిరంగ సభలో శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడారు. శ్రీ కె. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో కావలి తాలూకా యువజన కాంగ్రెసు మహాసభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధిస్తున్న వివిధ కార్యక్రమాలను ప్రజలకు వివరించి చెప్పాలని యువకులకు శ్రీ సుబ్బారెడ్డి సలహా యిచ్చారు.

మహాసభను ప్రారంభిస్తూ డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి ప్రజలతో సన్నిహితత్వం నెలకొల్పుకోవాలనీ, రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు విజయానికై కృషిచేయాలనీ కాంగ్రెసువాదులను కోరారు.

దాదాపు 500 యువజన కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి సమైక్యంగా కృషిచేయవలసిన సమయం ఆసన్నమైం దన్నారు.

శ్రీ ఎల్. ఎ. కృష్ణారెడ్డి శక్తివంతమైన యువక ఉద్యమ నిర్మాణావశ్యకతను గురించి చెప్పారు.

బెరుబారీ నిర్వాసితులకు పునరావాస సౌకర్యాలు

కల్పించే మార్గాలు ప్రభుత్వం అన్వేషిస్తుందని రాజ్యసభలో నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, డిసెంబర్ 22 —

బెరుబారి నుంచి ఇండియాకు తరలివచ్చే కాందిశీకులకు పునరావాస సౌకర్యాలను కల్పించే మార్గాలను ప్రభుత్వం అన్వేషించగలదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

లోక్‌సభ ఆమోదించిన స్వాధీన ప్రాంతాల విలీనీకరణ బిల్లును, రాజ్యాంగం (తొమ్మిదవ) సవరణ బిల్లును, రాజ్యసభలో ప్రవేశపెడుతూ ప్రధాని పై విధంగా ప్రకటించారు.

ఈ బిల్లులు నెహ్రూ—నూన్ ఒడంబడికను అమలు చేయడానికి అవకాశం కలిగించేవి.

బెరుబారిలో ఇండియన్ యూనియన్‌కు చెందిన ప్రాంతంలో జనసంఖ్య హెచ్చుగా లేనందున, పాకిస్తాన్‌లో చేరగల బెరుబారీ ప్రాంతం నుంచి తరలివచ్చేవారికి అక్కడ భూములను ఇచ్చే అవకాశం ఉంటుందని కొందరు సూచించారనీ, అయితే ఈ విషయాన్ని గూర్చిన వాస్తవాలు తెలుసుకోవలసి ఉంటుందనీ శ్రీ నెహ్రూ అన్నారు.

అయితే పాక్ బెరుబారీ ప్రాంతంనుంచి ఇండియన్ యూనియన్ బెరుబారీ ప్రాంతానికి తరలి రాదలిచే ప్రజలు తొందరపడి భయంతో ఉరుకులూ పరుగులూ తీస్తూ రాకూడదనీ, నిమ్మళంగా నిదానంగా తమ ఆస్తిపాస్తుల తాలూకు లావాదేవీ లన్నిటిని పూర్తిచేసుకుని వస్తే సముచితంగా ఉంటుందనీ ప్రధాని పునరుద్ఘాటించారు.

ప్రధాని ప్రశాంతమైన వాతావరణంలో పై బిల్లులను రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా బెరుబారి ఒప్పందం, పాకిస్తాన్ ఇచ్చిన అప్పుడు మ్యాపుల ప్రాతిపదికపై జరిగింది కనుక, ఈ ఒప్పందం సరియైనది కాదని ఒక ఆరోపణను తీసుకొనిరాగా, తలవని తలంపుగా చర్చ ధోరణి యావత్తూ మారిపోయింది.

శ్రీ భూపేష్ గుప్తా, యూనియన్ బోర్డు అధ్యక్షునివద్దనుంచి తాను తెచ్చిన కొన్ని మ్యాపులను రాజ్యసభ ముందుంచి, ఈ మ్యాపులలో చూపబడిన బెరుబారీ ప్రాంతానికి, నెహ్రూ—నూన్ ఒడంబడికకు సంబంధించిన మ్యాపులలో బెరుబారి ప్రాంతానికి గల తేడాను వివరింపడానికి పూనుకొన్నప్పుడు సభలో గందరగోళం బయలుదేరింది. శ్రీ భూపేష్‌గుప్తా అభిప్రాయాన్ని కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ నిహార్‌రంజన్ రె కూడా సమర్థించారు.

శ్రీ భూపేష్‌గుప్తా ప్రసంగించిన తరువాత, విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ ఆయన దగ్గరకు వెళ్ళి మ్యాపులను తీసుకుని వచ్చింది. డాక్టర్ హెచ్. యన్. కుంజ్రూ, శ్రీమతి లక్ష్మీమీనన్, శ్రీ భూపేష్‌గుప్తా మ్యాపులను పరిశీలించసాగారు.

మ్యాపుల తప్పని ఋజువైన పక్షంలో ఒప్పందాన్ని మార్చేందుకు పాకిస్తాన్‌తో సంప్రతింపులు సాగించే అవకాశాలు ఇప్పటికీ ఉన్నవని, శ్రీ భూపేష్‌గుప్తా వాదించారు.

బెరుబారీ ప్రాంతంలోని కొంత భాగాన్ని పాకిస్తాన్‌కు బదిలీచేసే ఒప్పందానికి రావడానికి ముందు, కేంద్ర ప్రభుత్వోద్యోగులు కాని, పశ్చిమ బెంగాల్ ఉద్యోగులు కాని, ఆ ప్రాంతానికి వెళ్ళి పరిశీలించకపోవడం ఎందుచేత జరిగిందని శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నించారు.

నెహ్రూ ప్రసంగం

ప్రధాని ఒక గంటసేపు రాజ్యసభలో ప్రసంగిస్తూ, బెరుబారీ ఒప్పందం జరిగిన పరిస్థితులను సవివరంగా విశదీకరించారు. ఈ ఒప్పందం ఫలితంగా, ఇండియా పాకిస్తాన్ సరిహద్దుల విషయంలో శాంతియుతమైన పరిష్కార మార్గం కుదిరిందని శ్రీ నెహ్రూ అన్నారు.

పాక్ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ వ్రాసిన లేఖ బైటపెట్టమని శ్రీ భూపేష్‌గుప్తా కోరగా, ప్రధాని నెహ్రూ నిరాకరించారు. ఆ లేఖలోని

(మిగతా 6 వ కాలంలో)

మహామహుల గేయాలను రికార్డుచేసి నిలబెట్టాలి

మద్రాసు సంగీత అకాడమీ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ రాజమన్నార్ సూచన

మద్రాసు, డిసెంబర్ 23:—

గొప్ప గొప్ప వాగ్గేయకారకుల కృతులను, కీర్తనలను, వారు రచించిన రూపంలోనే కాపాడాలని మద్రాసు ప్రధాన న్యాయమూర్తి, కేంద్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు అయిన శ్రీ పి. వి. రాజమన్నార్ సూచించారు.

మద్రాసు సంగీత అకాడమీ 34 వ సమావేశానికి నిన్న సాయంకాలం శ్రీ రాజమన్నార్ ప్రారంభోత్సవం జరిపారు. ఈ సమావేశానికి విద్వాన్ శ్రీ టి. కె. జయరామ అయ్యర్ అధ్యక్షత వహించారు.

(అధ్యక్షోపన్యాసం విన్నటి ఆంధ్రప్రభలో ప్రకటింపబడింది.)

శ్రీ పురందరదాసు, శ్రీ త్యాగరాజ, శ్రీ ముత్తుస్వామి దీక్షితార్, శ్రీ శ్యామశాస్త్రి రచించిన కృతులను, కీర్తనలను కాపాడటానికి ఎక్కువ శ్రద్ధతీసుకోవడంలేదనీ, ఈ మహామహుల రచనలకు భారతదేశమేగాక, ప్రపంచమే గర్వపడవలసిఉంటుందనీ, యథాతథంగా ఈ కృతులను నిలబెట్టడానికి ఇప్పటి గొప్ప గొప్ప గాయకులు పాడుతుండగా టేప్ రికార్డు చేయాలనీ శ్రీ రాజమన్నార్ సూచించారు. భారీ ఎత్తున టేప్ రికార్డింగు జరపడానికిగాను ఒక పథకాన్ని రూపొందించడానికి శ్రీ టి. యల్. వెంకటరామ అయ్యర్ అధ్యక్షతను కేంద్ర సంగీత నాటక అకాడమీ ఒక కమిటీని నియమించిందనితెలియజేశారు. ఈకమిటీ సూచనలను చేసిందనీ, అవి అమలు జరుపుతారనీ చెప్పారు.

కర్నాటక సంగీతానికిగాను కొంత స్వార్థత్యాగంచేసే అకాడమీ అమలుపరచనున్న కార్యక్రమంతో గొప్ప గొప్ప గాయకులు సహకరించాలని విజ్ఞాపన చేశారు.

ఈ రికార్డులు ముందు తరాలలో సంగీతం నేర్చుకునే విద్యార్థులకు ఉపకరిస్తాయన్నారు. కృతులతోపాటు ప్రఖ్యాతరాగాలాపనలనుకూడా రికార్డుచేయాలని సూచించారు.

పరిశోధన

సంగీతం, నృత్యం మొదలగు కళలలో అకాడమీలు, విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర విద్యాశాఖలు పరిశోధన కార్యక్రమాన్ని అభివృద్ధి చేయాలని శ్రీ రాజమన్నార్ సూచించారు.

సంగీతంలో వివిధ బాణీలను బోధించే సంస్థను నెలకొల్పాలని అకాడమీ చేసిన సూచనను శ్రీ రాజమన్నార్ అంగీకరించారు. నృత్యంలో కూడా ఇటువంటి సంస్థ ఒకటి ఉండా లన్నారు.

ఎదుగు బొదుగు లేకుండా ఏ కళ ఉండదనీ, నూతన రూపాలను సృష్టించడానికి ఎప్పుడూ ప్రయత్నిస్తూ ఉండాలనీ శ్రీ రాజమన్నార్ సూచించారు. నూతన రాగకల్పనచేసే అవకాశం నేటి ప్రముఖగాయకులకు కలదన్నారు.

ఆధ్యాత్మికదృష్టి

లౌకిక విషయాలకే అధికప్రాధాన్యం ఇచ్చే ఈరోజులలో భారతీయ గానకళకు ఉన్న ఆధ్యాత్మిక మూలసూత్రాలను మరువకూడదని శ్రీ రాజమన్నార్ ప్రబోధించారు.

కేంద్ర సంగీత నాటక అకాడమీ చేస్తున్న కృషిని శ్రీ రాజమన్నార్ సమీక్షించారు. కేంద్ర సంస్థ పోషకసంస్థగా వ్యవహరిస్తుందనీ, ప్రాంతీయ సంస్థలు ప్రాంతీయపద్ధతులను, ప్రాంతీయ బాణీలను అభివృద్ధిచేయాలనీ అన్నారు.

అకాడమీ కార్యదర్శి డాక్టర్ వి. రాఘవన్ స్వాగతపత్రం సమర్పించారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్, డాక్టర్ హెన్రీ కోవెల్ ప్రభృతులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపారు.

అకాడమీ ఉపాధ్యక్షుడు శ్రీ టి. టి. కృష్ణమాచారి శ్రీ రాజమన్నార్‌కు, అధ్యక్షుడు శ్రీ జయరామ అయ్యర్‌కు స్వాగతం చెప్పారు.

తృతీయ ప్రణాళికకు ప్రపంచం బ్యాంకు సహాయం

ఇండియా ఉద్యోగులతో బ్యాంకు ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 21:—

తృతీయ ప్రణాళికా పథకాలకు ప్రపంచ బ్యాంకు చేయదగు సహాయం విషయమై ఇండియా ప్రభుత్వోద్యోగులతో చర్చలు జరిపే నిమిత్తం నిన్న ఇక్కడికి వచ్చిన బ్యాంకుప్రతినిధులు శ్రీ జోసెఫ్ రూషిన్‌స్కీ, శ్రీ జి. స్టీవార్ట్ నేడు చర్చలు ప్రారంభం చేసారు. వీరు తృతీయ ప్రణాళికా పథకాలను పరిశీలించి, ఏఏ పథకాలకు ప్రపంచ బ్యాంకు ఆర్థికసహాయం చేయాలన్న విషయంపై బ్యాంకుకు సిఫార్సులు చేయగలరు.

[7వ కాలం తరువాయి]

సారాంశాన్ని మాత్రమే ప్రధాని తెలియజేశారు. ఒప్పందం మార్చడానికి వీలుంటుందేమోనని భారత ప్రభుత్వం కోరడం తనకు ఆశ్చర్యం కలగజేస్తున్నదని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అన్నారనీ, ఒప్పందం మార్చడానికి అవకాశం లేదని కూడా ఆయన తెలిపారనీ నెహ్రూ చెప్పారు.

సంగ్రహ ప్రకటనలు

బహిరంగ ప్రకటన

రాయచోటి తాలూకా గోరాం చెర్వు గ్రామం పెద్దపల్లెలో యుండు కుప్పమ్మ పెద్దరామకృష్ణయ్య మాతో 1, 2 యిసములకు తండ్రి, 3 యిసమునకు భర్త కావలెను.

మాకుండు స్థిర, చరాస్తులు యావత్తున్ను మాది కుటుంబమును.

నేటివరకు మా కుటుంబముతో ఏమియు అచ్చుపలసిన బాకీలు లేవు.

ఇటీవల సదరు కనిన పెద్ద రామకృష్ణయ్య స్థిర, చరాస్తులను జూదము వగైరా దుర్వ్యాసనములు, దురలవాటులకు లోనై దేశదిమ్మరియై తిరుగుచున్నాడు. కావున ఇతను మా స్థిర చరాస్తులను ఏలాటి వ్యవహారములు జరిపిననూ, వాటికి మేము జవాబుదారికాము.

1. కుప్పమ్మ పెద్దరెడ్డమ్మ,
2. కుప్పమ్మ చిన్నరెడ్డమ్మ,

పై 1, 2 ఇరువురు మైనర్లు అయినందున గార్డియన్ సంరక్షణ కర్త తల్లి కుప్పమ్మ అమృతమ్మ,

3. కుప్పమ్మ అమృతమ్మ,

టెండరు నోటీసు

తిరుమల తిరుపతి, దేవస్థానం, తిరుపతి

ఈ క్రింది పేర్కొన్న పనులకై 20.1.61 సాయంత్రం 4 లోగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు చేరేటట్లు డూప్లికేట్ సీల్డు టెండర్లు పంపవలెను. ఇతర వివరాలను తిరుమలలోని దేవస్థానం సివిల్ ఇంజనీరునుంచి తెలుసుకొనవచ్చును.

ఎన్మిండు కుటుంబ నివాసాలుగల బ్లాకులు 8 నిర్మించడానికి —అంచనా ఒక్కొక్క బ్లాకుకు రూ. 30 వేలు. ప్రతిబ్లాకుకూ రూ. 1500 ఎర్నెస్టు ధనం. పనికి గడువు 3 నెలలు. టెండరు పత్రం రూ 10.

తిరుమలలో నాటు ఇటుకలు సరఫరా చేయటానికి — అంచనా రూ. 48600. ఎర్నెస్టు ధనం రూ. 2430. పనికి గడువు 3 నెలలు. టెండరు పత్రం రూ. 2.

తిరుమల, 15—12—60. పి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వెండి బంగారముల వేలం

పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరుతాలూకా, ద్వారకా తిరుమల గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం హుండీలో భక్తులచే వేయబడిన వెండి, బంగారములు ది. 22—1—1961 వ తేదీ మధ్యాహ్నం 12 గం. ల నుండి దేవస్థానం ముఖ మండపములో శ్రీ ఏలూరు హిందూ దేవదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరువారు, వంశపారంపర్య ధర్మకర్తవార్ల యొక్క సమక్షమందు బహిరంగముగా వేలం వేయుదురు. గావ యావన్మందీ సదరు పాటలో పాల్గొన వలసినదిగా కోరుచున్నారు. పాట షరతులు వగైరా దేవస్థానం ఆఫీసులో తెలుసుకొని పాటలో పాల్గొన వలసినదిగా కోరుచున్నారు.

శ్రీ తాయి నరసింహారావు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు, ద్వారకాతిరుమల దేవస్థానం ఆఫీసు.



సౌందర్య ప్రకాశారంభం

సింథాల్ యిందున్న అద్భుత క్రిమినిరోధకమైన జి-11* శిశువుయొక్క సున్నితమైన చర్మమును దానిమీద సామాన్యంగా పెరుగుచుండే లక్షలకొలదీ క్రిముల బారి నుండి కాపాడును....ఉక్కపోతను, బట్టరాపిడివల్ల చర్మము రేగుటను తదితర చర్మ పొడలను పోగొట్టి, నిరోధించును ....ఆమెను ఇప్పుడు రక్షించును మరియు సింథాల్ వాడే కాలమందంతము సౌందర్యవతిగా పెరుగుటకు సర్వదా ఆమెకు సహకరించు.

మనోల్లాసకరంగా పరిమళమొనర్చ బడిన, కళ్లకు హాని చేయని సింథాల్ చాలా సౌమ్యమైనది. అది శుభ్రపరచుహా రక్షణనిచ్చును.

సొగసు గలిగించే సబ్బు, దుర్గంధమును తొలగించును కూడా

అధిక పరిశుభ్రతకున్ను సంపూర్ణ రక్షణ కోసం జి-11తో గూడిన గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడర్ వాడండి. మనోహరమైన సువాసనగలది, దుర్గంధమును తొలగించునది మరియు శుభ్రకరమైనది—శిశువుకు వరప్రసాదము.

*"జి-11-ఏమిటి"? అనే ఉచిత సచిత్ర పుస్తకముల కోసం, గోద్రెజ్, బొంబాయి-12కు వ్రాయండి.

గోద్రెజ్ తల నూనెలో కూడా జి-11 వున్నది

Godrej గోద్రెజ్ సబ్బులలో ఉత్తమ నామము

ఎండోమెంటు పోలసీలు

మీ భవిష్యత్తు మీ పైనే ఆధారపడి వుంటుంది

జీవిత భీమా జీవించడానికే. మీరు నిజంగా మీ జీవిత కాలంలోనే జీవిత భీమా ఫలితాలను అనుభవించగలరు. దీనికి సరియైన ప్రణాళిక "ఎండోమెంటు పోలసీ"

"ఎండోమెంటు పోలసీ"కి, పూర్తి జీవిత భీమాకు భేదం వుంది. పూర్తి జీవిత భీమాలో క్లెయిమ్ భీమా చేసిన వారి మరణానంతరం, యిస్తారు. ఇక "ఎండోమెంటు పోలసీ"తో మీరు కొంత కనీస కాలనిర్ణయంలో ప్రీమియమ్‌లు చెల్లిస్తారు. దీని అనంతరం భీమా చేయబడిన పూర్తి మొత్తం మీకు చెల్లించబడుతుంది. (అయితే ఒక వేళ మరణం యీ సమయానికి ముందే జరిగితే యీ మొత్తం అంతా వారిచే నిర్ణయించబడిన వారికి గాని, ఒప్పగించబడిన వారికిగాని చెల్లించబడుతుంది.)

"ఎండోమెంటు పోలసీ", ముసలితనంలోనూ, యింకా వారి ప్రావిడెంట్ ఫండ్‌లో కొంత రాబడిని కలపాలని ఉబలాటపడే మధ్య తరగతి ప్రజలకు సరియైనది. భవిష్యత్‌లో దీని అవసరాన్ని గుర్తించిన వారికి చాలా ఉపయోగ పడుతుంది. ఉదాహరణకు, తమ బిడ్డల చదువులకు, వివాహాలకు, యింకా మొత్తంగా అవసరమయ్యే యితర అవసరాలకు ఎంతో ఉపయోగ కరంగా వుంటుంది.

"ఎండోమెంటు పోలసీ" మీకు సరియైన పోలసీ కావచ్చు. మీ అవసరాలకు సరిపోయే విధంగా వున్న ఎండోమెంటుకు సంబంధించిన యితర రకాలైన పోలసీలు మీ జీవిత భీమా ఏజెంటువద్ద పూర్తి విషయాలు పొందండి.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ASP/LIC10

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి రోజంతా నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!

ఎందు చేతనగా: ఒకసారి తోముకుంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ మాటికి 85 వంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి దుర్వాసన పోగొడుతుంది.

భోజనం చెయ్యగానే కాల్గేటుతో ఒకసారిగానే బ్రష్‌తో పళ్ళు తోముకొన్నట్లయితే అనేకమందికి దంతక్షయం కావడం ఆగిపోతుంది. దంత వ్యాధుల చరిత్రలో ఇది అపూర్వ విషయమని శాస్త్రీయ పరిశోధన వల్ల ఋజువైంది. అంతేకాదు నోటినుంచి దుర్వాసన వచ్చేవాళ్ళు దీనిని వాడినట్లయితే 10 మందిలో 7 మందికైనా వెంటనే గుణ మిస్తుందని కూడా ఋజువైంది. ఒక్క కాల్గేట్ విషయంలోనే ఇది ఋజువైనది.

కాల్గేట్‌నుంచి నురనురమంటూ వచ్చేనురగ పళ్ళ సందుల్లోకి చొచ్చుకుపోతుంది. అక్కడ కుళ్ళు రోయ ఉండే ఆహారపదార్థాల నలుసులను బయటికి లాగివేస్తుంది. పళ్ళు చాలా చెడిపోవడానికి, దుర్వాసన రావడానికి కారణం ఆ నలుసులే. కాల్గేట్‌తో పళ్ళు తోముకోవడమంటే పిల్లలకు చాలా సరదా. ఎందుకంటే దానిమంచి రుచి, చాలా సేపు ఉండే పిప్పరమెంటు వాసనంటే వారు చెవి కోసుకుంటారు.

కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే,
- ✓ దంతక్షయం కాదు
- ✓ దుర్వాసన ఉండదు
- ✓ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి



మీకు పళ్ళపొడి అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా ఇన్ని లాభాలూ ఉన్నాయి ...ఒక డబ్బా కొన్ని నెలలు వస్తుంది!

తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం....ప్రపంచంలో మరే టూత్ పేస్టుకంటె కాల్గేట్ నే హెచ్చుమంది కొంటారు.

DCG 3007 T

CMC **దగ్గు బిళ్లలు** (Cough-Tabs)

దగ్గు లేదా పడిశం మొదటి చిహ్నంతోనే ఒక సీసా సి ఎం సి కాఫ్ టాబ్స్ కొనండి రాచుకొన్న గొంతునొప్పిని అవి ఎన్నో రకముల తగ్గిస్తాయి. వాటిలో శుద్ధమైన దేవదారుతైలము చేర్చబడింది.

దిగువపోటనుండి స్టాకులకు ఆర్డరు యివ్వండి
కాస్టోఫిన్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ
వర్లీ, బొంబాయి - 18.

వత్సి

చాలా కాలంగా లోకప్రసిద్ధమైయున్న సబ్బులలో పుష్పమువలె తాజాగావుండే వత్సి కంటె మంచిసబ్బు మరొకటి మీకు దొరకదు. విలువైన దాని మల్లెల సువాసన మీకు మనోల్లాసము కలిగించును. చివరి రేకు వరకూ తాజాగా సువాసనతో కూడి వుంటుంది. వత్సి 'బేబీ' కూడ ...యా పైసలు (పన్నులు అదనము)

వత్సి గోద్రెజ్ ఉత్పత్తి

డాక్టరుగా వుండండి!

ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ వకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
ఆంధ్రప్రదేశ్

... క్రింద ఉదహరించిన పనులకు గాను సీలు ... టెండర్లు (శ్రీ నాగార్జున సాగర్ కుడి ... సూపరింటెండింగ్ ఇంజనీరు ... కాలనీ — విజయపురి నార్త్) వారి ... 19—1—61 సాయంత్రం ... వరకు తీసుకొనబడును.

... గ్రహాములు
... ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
... అసిస్టెంటు ఇంజనీరు,
... (8 బ్లాకులు)
... (6 బ్లాకులు)
... 9 డి (2 బ్లాకులతో) హిల్ ... కేంపు విజయపురి నార్త్ వద్ద ...

... డిపాజిట్టు: రు. 5600 —
... డిపాజిట్టు: రు. 5600 —
... : 6 మాసములు.

... ఒక్కొక్క పనికి టెండరు ఫారముల ... సేల్సు టాక్సుతో సహా రు. 15—30 ... రూపాయల ముప్పది నయా పైసలు ...

3. టెండరు ఫారములకు దరఖాస్తు తేదీ ... 61 లోపుగా పంపవలెను.

... టెండరు ఫారములు 11—1—61 ... ఇవ్వబడును.

... టాక్సు ఫారము — లంప్సమ్ ... టెండరు ఫారముల ఖరీదు ... ఆఫీసరు, నెం. 3 విజయపురి నార్త్ ... చెల్లించి సదరు డ్రాఫ్టు టెండరు ఫారము దరఖాస్తులతో పంపవలయును.

ఎస్. ఎ. చలపతిరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
(టి. సి. ఎస్.)

దక్షిణ రైల్వే
వేలం నోటీసు

క్రింది యందుమూలమున తెలియపరచున... విజయవాడ (బ్రాడ్‌గేజి గుడ్సు షెడ్డులో ... తీసుకొనకుండ పడివున్న దిగువ కన్‌సైన్ ... బహిరంగవేలములో 15—1—61 ... 10 గం. లకు దిగువ షరతులకు లోబడి ...

... వారు, వాణ్యతగురించి, ప్రమాణం ... తృప్తిచెందుటకుగాను, విజయవాడ ... సూపరింటెండెంటుకు ముందుగా తెలియ... గుడ్సుషెడ్డు వద్ద పనివేళలలో ఎప్పు... చూచుకొనవచ్చును. అనిధంగా ... అనుమతించేందుకు విజయవాడ స్టేషన్ ... సూపరింటెండెంటుకు ఉత్తరువులు యివ్వ బడినవి.

కన్‌సైన్‌మెంట్లు :—

వాగన్ నం. పి. ఆర్. సి. జి. 38802 మంచి దింపక, ఎట్టి సంబంధము లేకుండవున్న మిన్నుము రాళ్ళు.

షరతులు :—

(1) ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ పాటదారుని లేదా పాటదార్ల పాట అయినను రైల్వేవారు నిరాకరింపవచ్చును.

(2) వేలంతేదీ రద్దుచేయటానికిగాని వాయిదా వేయటానికి గాని ఎట్టి కారణములు తెలుప కుండనే పాట రద్దుచేయుటకు గాని రైల్వేవారికి హక్కుకలదు.

(3) పాటఅనంతరము, వివరణలోను తూకము లోను లోపములు సహా ఎట్టి కారణములవల్ల కూడ కొనుగోలుదారు సొమ్ము చెల్లించుటకు గాని, సరుకును డెలివరీ తీసుకొనుటకు గాని నిరాకరించుటకు వీలులేదు.

(4) హెచ్చు పాటదారు పాట కొట్టివేయబడిన వెంటనే సొమ్మును చెల్లించి, కన్‌సైన్‌మెంటు తీసుకొనవలెను.

(5) రైల్వే ఆవరణలో పూర్తిగా కొనుగోలు దారులు ఏ వస్తువునైనను తిరిగి అమ్మకూడదు. ఈ రూలు ఉల్లంఘించినయెడల, వేలం వేసిన కన్‌సైన్‌మెంటును ఋక్తపరచుకొని, ఇదివరకు చెల్లించిన సొమ్మును ఋక్తపరచుకొనుటే కాక సరుకు డెలివరీ చేయుటానికి నిరాకరించుటకు రైల్వేవారికి హక్కుకలదు.

(6) కొన్ని సరుకులు రైల్వే ఆవరణలో హెర్చింగు చేయుటానికిగాని, రీ ప్యాకింగు చేయుటానికి గాని వీలులేదు.

డివిజనల్ సూపరింటెండెంటు,
డివిజనల్ సూపరింటెండెంటు ఆఫీసు,
(కమర్షియల్ బ్రాంచి)
విజయవాడ 15—12—60.

రేడియో

ఆదివారం, డిశంబరు 25
శక. 1882 పుష్య 4

హైద్రాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 ప్రార్థనాగీతం, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 అమరవాణి, 7—30 ... శ్రీఖండే తబ్రీ బోగియా, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా., 8—30 ఇండియన్ హార్బ్యూన్స్, 8—35 సుబద్ధ సంగీత్, 8—45 పిల్లల పాటలు, 9—00 'బచ్చోంకేలియే' పిల్లలకు (ఉర్దూ), 9—30 వి. వి. శ్రీఖండే: ఖయాల్ నాట్ సారంగ, 10—00 సిద్ధేశ్వరీదేవి: హిందుస్తానీ గాత్ర సంగీతం. మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి, 1—45 విరామ సంగీతం, 1—50 తె. వా, 2—00 ప్రాదేశిక్ సంగీత్ సంగీత్, 2—10 ఇ. వా, 2—20 బాల వినోదం, 3—00 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 4—00 వాతావరణ సూచన సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నగర వాణి, 7—00 తె. వా, 7—15 కాశీ విశ్వవిద్యాలయము—మాలవ్యా ప్రసంగము ప్రొఫెసర్ హామిదిపూడి వెంకటరంగయ్య, 7—25 విరామ సంగీతం, 7—30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం. వా, 9—15 ఇ వా., 9—45 మాలవ్యాజీ దినచర్య రూపకము, 10—15 హైద్రాబాద్ బి వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైద్రాబాద్ ఎ వలె, 8—30 సంగీతోత్సవం. మధ్యాహ్నం. 12—30 హైద్రాబాద్ ఎ వలె, 2—10 శాస్త్రీయ సంగీతం, జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 2—20 హైద్రాబాద్ ఎ వలె, 4—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 హైద్రాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైద్రాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 ప్రసంగము, 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే, 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 తిరుప్పావై: ఎమ్. బాలమురళీకృష్ణ, సప్తపది: ఎన్. గోపాలరత్నం, 6—40 భక్తిరంజని: అన్నమాచార్య సంకీర్తనలు, 7—00 తె. వా., 7—15 'అమరవాణి', 7—30 త్యాగరాజ కృతి సమారాధనం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 పాలవెల్లి. మధ్యాహ్నం: 12—30 శకుంతలా రామన్, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 3—00 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 4—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—40 మద్రాస్ బి వలె, 8—00 మధుర గీతం, 8—15 సంగీతోత్సవం, నగరములో జరుగుతూన్న సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు. మధ్యాహ్నం: 12—30 కీర్తన మాల, 1—00 గీతమంజరి, 1—30 గాన మంజరి, 1—40 హిం. వా., 2—00 త.వా., 2—10 వీణాయుగళం: నిలయ విద్వాంసులు, 2—30 సి. వి. కృష్ణమూర్తి, 3—00 సంగీతోత్సవం, 4—00 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 పి. వైద్యనాథన్, 7—15 త. వా., 7—30 సంగీతోత్సవం, నగరములో జరుగుతూన్న సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు, 9—00 పాలయూర్ కనక సభాపతి, 9—30 సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా., 8—15 మద్రాస్ ఎ వలె. మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు, 1—30 ఆం. వా., 1—40 తిరుప్పుగల్, 1—50 తె. వా, 2—00 మధుర గీతం, 3—00 మద్రాస్ ఎ వలె. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 సంగీతోత్సవం 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—45 పాశ్చాత్య సంగీతం, క్రిస్ట్‌మస్ సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

బందరుకు పరిశ్రమల శాఖ జాయింటు డైరెక్టరు రాక

బందరు, డిసెంబరు 20 — గూడూరు సమితి దోహదమిస్తున్న చిన్న పరిశ్రమలఇండస్ట్రియల్ఎస్టేటు ఒకటి, బందరు నౌకా వ్యాపారులు నిర్మింపదలచిన బందరు నమూనా మెకనైజుడు నౌకా నిర్మాణ ఇండస్ట్రియల్ఎస్టేటు, బందరు కోటలో — ఒకటిసన్నాహంలో వున్నది. వాని విషయమై కొంతపరిశోధన యీవరకే సాగుతున్నది. ఈ సందర్భంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ల పని చూచే పారిశ్రామిక జాయింటు డైరెక్టరు శ్రీ జె శ్రీరామమూర్తి గత వారం బందరుకు వచ్చారు.

వారిని గూడూరు సమితి అధ్యక్షులు శ్రీ బి. నిరంజన రావు, భారతమెరైన్సు మేనేజింగు డైరెక్టర్ శ్రీ యం.వి.శాస్త్రి, భారతీయనౌకానిర్మాణ సహా సంఘ సభ్యుడు శ్రీ జల్లు రామారావుగార్లు వార్ని కల్సుకొని వారు కోరిన సంబంధిత యీవత్తూ అందజేశారు. శ్రీ శ్రీరామమూర్తి బందరు పోర్టు స్థలము, జిల్లాసమితి ప్రక్కస్థలము, నేషనల్ కెమికల్సు చూచితిరిగి హైదరాబాదు వెళ్ళారు.



పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీమతి గిద్దా రంగనాయకమ్మ, దండిగిరి	25—00
శ్రీ బి. శ్రీనివాసయ్య, మద్రాసు	10—00
శ్రీ కస్తాల సీతామహాలక్ష్మమ్మ, ఏలూరు	10—00
శ్రీ చొక్కా దుర్గాప్రసాదరావు, గుడివాడ	10—00
పశ్చిమ గోదావరిజిల్లా ఖాదీ గ్రామోద్యోగ కమీషను కార్యకర్తలు, ఏలూరు	8—29
శ్రీ బాలం లక్ష్మయ్య, మాధవరం	5—08
శ్రీ లంకం సీతారామస్వామి, పేరవారం	5—08
శ్రీమతి బియ్యల సూరమ్మ, ఉరజాము	5—00
శ్రీ కె వెంకటపతిరాజు, కడప	5—00
శ్రీ పి. సత్యనారాయణ, హైదరాబాద్	5—00
శ్రీ దేవళ్ళ వెంకటస్వామి, లింగముక్కపల్లె	5—00
శ్రీ గేదెల లక్ష్మీనారాయణరెడ్డి, బూరగాం	5—00
శ్రీ నండూరి రామారావు, ఇంకొల్లు	5—00
శ్రీ మేకల శ్రీరామమూర్తి, గునుపూడి	5—00
శ్రీ వెల్లంకి శ్రీనివాస జగన్నాథరావు, తిరువూరు	5—00
శ్రీ బిట్ర మల్లిఖార్జునరావు, మంగళగిరి	5—00
శ్రీ కె. ఎస్. రావు, బెంగుళూరు	5—00
శ్రీ సత్యనారాయణా టెక్స్టైల్ ప్రొప్రయిటర్, మట్టా రామనాథం, ఏలూరు	5—00
శ్రీ ఎస్. రంగారావు, నరసరావుపేట	5—00
శ్రీ మానుకొండ వెంకటేశ్వర్లు, విజయవాడ	5—00
శ్రీ ఎస్. నాగేశ్వరరావు,	3—00

రు. 2—00 లు విరాళ మిచ్చినవారు :— ఎ. బాబూరావు, పి. వెంకటేశ్వరరావు, విజ్జపు పార్వతమ్మ గార్లు

రు. 1—00 విరాళమిచ్చినవారు :— సి. రామచంద్రారెడ్డి, మనుమంత రెడ్డి, పర్వతిని వెంకట్రాయుడు, తాళ్ళూరి వెంకటరమణ, దొంతంసెట్టి వీర్రాజు, జె. సూర్యనారాయణ, వి. పల్లంరాజుగార్లు.

ఆర్. రామచంద్రారెడ్డి	3—12
వై. వెంకటరావు	2—50
తాళ్ళ సత్తిరెడ్డి	1—05
నందిపాటి వెంకటసుబ్బారెడ్డి	1—05
ముద్దాల ఈశ్వరరావు	0—25
కె. లక్ష్మీ నారాయణ	1—01
నిన్నటివరకు వసూలైన మొత్తం:	1,30,858—14
వెరశి.	1,31,021,57

మునిసిపాలిటీకి కొత్త భవనం
స్థలనిర్ణయానికి ప్రయత్నం

విజయవాడ, డిశంబరు 23.— విజయవాడ పురపాలక సంఘానికి నూతనంగా నిర్మించా లనుకుంటున్న భవనాన్ని ఇప్పుడు పవర్ హౌసు ప్రక్కగావున్న పాతిన గణపతిరావు బండ్ల దొడ్డిలోకట్టడానికియోచిస్తున్నారనితెలుస్తున్నది ఈ బండ్లదొడ్డి విస్తీర్ణం 2 ఎకరాలు వుంటుంది. ఈస్థలాన్ని మొన్న ఉదయం పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పరిశీలించారు. బండ్లదొడ్డిని అక్కడనుంచి వెనుకవున్న ఖాళీస్థలానికి మారుస్తారు. విజయవాడ పురపాలకసంఘ ప్రత్యేకాధికారి శ్రీ అజిత్‌సింగ్ మంత్రిగార్కి ఈ కార్యాలయ ప్లానులు, ఇతర వివరాలు తెలియజేశారు.

గురజాడ జయంతి
కలకత్తాలో

ఆంధ్రసాహిత్య పరిషత్తు ఆధ్వర్యాన మహాకవి గురజాడ తొంభై తొమ్మిదవ జయంతి 4 వ తేదీ సాయంత్రం కిద్దర్‌పూరు హేమచంద్ర లైబ్రరీ హాలులో అతివైభవంగాజరిగింది. సభకు ఆంధ్రులు, ఆంధ్రేతరులు పెక్కుమంది వచ్చారు. పరిషదధ్యక్షులు శ్రీ ఎన్. ఎ. యాజులు అధ్యక్షత వహించారు. ప్రముఖ తెలుగు యువ రచయిత శ్రీ సూరిసెట్టి జీవరక్షణరావు (జీవన్) ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

మహాకవి రచించిన 'దేశభక్తి' గీతంతో సభారంభ మయింది. కార్యదర్శి శ్రీ ముక్కామల వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు.

అధ్యక్షులు సభను ప్రారంభిస్తూ, మహాకవి జీవితాన్ని గురించి, తెలుగుమహాకవులందరి జయంతులనూ జరపాల్సిన ఆవశ్యకతను గురించి ముచ్చటించారు. శ్రీ జీవన్ తమ సుదీర్ఘోపన్యాసములో గురజాడ మహాకవి ఎందుకైనదీ, దృష్టాంతాలతో సహా వివరించారు.

'మహాకవి గురజాడ'పై గోష్ఠి జరిగింది. "నవ్యాంధ్ర సాహిత్యాల సమాజాల విప్లవకారుడు గురజాడ" అను విషయముపై విమర్శనాత్మక వ్యాసాన్ని శ్రీ కొల్లూరు వెంకటేశ్వర్లుగారు చదివారు. 'సమకాలీన సాహిత్యం — గురజాడ' అను విషయంపై ఆంగ్లములో శ్రీ వేదాంతం సుబ్రహ్మణ్యంగారు పరిశోధనాత్మక మయిన వ్యాసాన్ని పఠించారు. 'వంగసాహిత్యం, గురజాడలు' సంబంధంపై శ్రీ బొమ్మన విశ్వనాథంగారు వంగభాషలో ప్రసంగించారు. మహాకవి మహోత్కృష్ట రచన 'కన్యాశుల్కం'గురించి ప్రత్యేకవ్యాసాన్ని శ్రీ పమిడి ముక్కల లక్ష్మణరావుగారు చదివారు.

మహాకవి మహనీయ వ్యక్తిత్వాన్ని గురించి శ్రీ డి.వి. శర్మగారుమాట్లాడారు. యువ రచయితలు, శ్రీయుతులు కూచిమంచి సంగమేశ్వరరావు (పద్మాపతి లలిత) శ్రీ డి వి. రమణమూర్తి గారలు మహాకవికి నివాళులు పడుతూ తాము రచించినగేయాలు చదివారు. శ్రీమతి డి. మీనాక్షిగారు "పూర్ణమ్మ" గీతాన్ని పాడారు.

సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. సత్యనారాయణ రావుగారి వందన సమర్పణ కుమారి ఎ. సీతాదేవి గారి జాతీయ గీతాగానంతో ఉత్సవం జయప్రదంగా ముగిసింది.

మైసూరులో

మైసూరు విశ్వవిద్యాలయ తెలుగు సంఘం వారి ఆధ్వర్యమున కీ. శే. గురజాడ అప్పారావు వర్థంత్యుత్సవం జరిగింది. మైసూరు విశ్వవిద్యాలయ తెలుగుభాషా శాఖాధ్యక్షులైన విద్వాన్ కె. సుబ్బరామప్ప అప్పారావుగారి రచనలను ప్రశంసిస్తూ, వారి 'కన్యాశుల్కం'కన్నడభాషలోనికి అనువాదం ఆయిన సంగతి తెలియజేశారు. వారియొక్క గేయరచన "దేశమును ప్రేమించుమన్నా" భాష వేరైనా కూడా యితర భాషలవారినికూడా ఆకర్షించింది అన్నారు.

సభలు-సమావేశాలు

గుంటూరు జిల్లా సోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం డిసెంబరు 25 వ తేదీ ఆదివారం మధ్యాహ్నము 2 గం. లకు. గుంటూరులో బ్రాడీపేట నాల్గవలైనునందుగల శ్రీ జొన్నల గడ్డ రామలింగయ్యగారి యింట జరుగును.

* * *

పామూరు (కనిగిరి తాలూకా) శ్రీ వెంకటేశ్వర బీదబాలుర హాస్టల్ వార్షికోత్సవము హాస్టలు లైబ్రరీ, గాంధీఛాయా చిత్రము ఆవిష్కరణ, నాటక, నాటికల పోటీలు, జనవరినెల మూడవ వారంతో జరుపబడును.

ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలం
ఏర్పాటుకై కాకినాడ సభ అభ్యర్థన

కాకినాడ, డిసెంబరు 21 :— "ఆంధ్రకు ప్రత్యేక రైల్వేమండలం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రభుత్వం కోరినదని తెలుసుకొనుటకు సంతోషమైంది. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా, ప్రస్తుతం దక్షిణరైల్వే మండలాన్ని రెండుగా విభజించటం బాగుంటుంది. ఒకదానిలో మద్రాసు, కేరళ రాష్ట్రాలు, రెండవదానిలో మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లు చేర్చాలి" అని శ్రీ కృష్ణాజీ సూచించారు.

ఈ విషయాలలో కొత్త రైల్వేమార్గాల విషయాలలోరైల్వేబోర్డు ఏమంతపట్టించుకున్నట్లు కనుపించటం లేదు. అయితే, ఇటీవల దక్షిణాదిని కొత్త రైలుమార్గాలకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తుందని ప్రధాన మంత్రి ప్రకటించడం బాగుంది. "ఈ విషయంలో మనం శ్రద్ధ వహించాలి" అనికూడా తీర్మానం గోదావరిజిల్లాకాకినాడపట్టణ ప్రయాణీకులసంఘ మేనేజింగు కమిటీ సమావేశంలో కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. కృష్ణాజీ పేర్కొన్నారు. 18 వ జరిగిన ఈ సమావేశానికి శ్రీ సి. వివేకానందమూర్తి అధ్యక్షత వహించారు.

మైసూరునుకలిపి, ప్రత్యేక ఆంధ్రరైల్వేమండలం ఏర్పాటుచేయాలనీ, గోదావరి రైల్వేస్టేషను అభివృద్ధి చేయాలనీ, కాకినాడ, బిట్రగుంట పేసింజరును రేణిగుంట వరకు పొడిగించాలనీ,

తెలుగునాడు

భద్రాచలం

దుమ్ముగూడెం బాలానంద సంఘ సభ్యులు సమావేశమై నూతన సంవత్సరమునకు యీ దిగువ కార్యవర్గమును ఎన్ను కొనిరి.

అధ్యక్షులు: బైరెడ్డి రామం బి. ఎ., కార్యదర్శి సోమరాజు పురుషోత్తమ దాసు; సభ్యులు: — ఎ. ఎస్. ఎ. పద్మనాభం, సి. హెచ్. దేవయ్య, బైరెడ్డి మునలి నాయ్డు, మజ్జి రాములు, యిత మంచి శీతారామయ్య, కె. సూర్యనారాయణ, సీరపు సీతయ్య రెడ్డి, వి. ప్రసన్నరావు, ముంకర వెంకటేశ్వరరావు, ఆర్. మాణిక్యాలరావు (కుమారి) కృపాసత్యం.

నిడదవోలు

పశ్చిమ గోదావరి జిల్లా వెలనాటి ఆర్యక సంఘం (రిజిస్టర్డు) సర్వసభ్య సమావేశం శ్రీ చేబోలు శ్రీరామమూర్తి గారి అధ్యక్షతను అత్తిలిలో జరిగినది. కార్యదర్శి నివేదిక సమర్పించారు. లోగడ సం. రం జమాఖర్చులు ఆమోదించారు. నూతన సంవత్సరానికి యీదిగువ కార్యవర్గాన్ని యేకగ్రీవంగా ఎన్నుకున్నారు. (1) శ్రీ చేబోలు శ్రీరామమూర్తి గారు (అధ్యక్షులు) (2) శ్రీ మద్దిరాల సత్యనారాయణమూర్తి గారు (ఉపాధ్యక్షులు), (3) శ్రీ శ్రీకాకోళపు వెంకట రత్తయ్య శాస్త్రిగారు (ప్రధానకార్యదర్శి), (4) శ్రీ కైతేపల్లి సత్యనారాయణగారు (కోశాధికారి) యింకను 12గురు సభ్యులు.

* * *

నిడదవోలుకు సుమారు మూడుమైళ్ళ దూరంలో నున్న కాటకోటేశ్వరం గ్రామంలో యువజన సంఘ సమావేశం జరిగింది. సభకు శ్రీ కోనూరి పుల్లయ్యగారు అధ్యక్షత వహించిరి. నిడదవోలు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. శ్రీరామమూర్తి, సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసరు శ్రీ భమిడి సూర్యనారాయణమూర్తి, పోకల నరసింహారావు, యీమని వెంకటశాస్త్రిగార్లు ఈ సభలో పాల్గొని ప్రసంగాలు చేశారు. రాత్రి "ఇంటిదీపం" నాటకం ప్రదర్శింపబడింది. శ్రీ కోనూరి సత్యనారాయణ గారి వందనములతో సభ ముగిసింది.

మంగళగిరి

మంగళగిరి ఫిర్కా మర్చంట్సు యూనియన్ సభ్యులు సమావేశము శ్రీ కె. లక్ష్మీ కాంతరావుగారి అధ్యక్షతను జరుపబడి యీ క్రింది వారిని కార్యవర్గమునకు యెన్నుకున్నారు.

ప్రెసిడెంటు: శ్రీ కొనకళ్ళ లక్ష్మీ కాంతరావు, వైస్ ప్రెసిడెంట్: సేర్ల సత్యనారాయణ, కార్యదర్శి: కోట హరి ప్రసాదరావు బి. ఎ., సహాయ కార్యదర్శి: కూరపాటి సుబ్బారావు యింకా అయిదుగురు కార్యవర్గసభ్యులను యెన్నుకొనిరి.

* * *

మంగళగిరి క్లాత్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల సమావేశం శ్రీ పుద్దంటి పానకాలు అధ్యక్షత క్రింద జరుపబడి యీదిగువ వారితో కార్యవర్గమును ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: శ్రీ ఉద్దంటి పానకాలు, కార్యదర్శి: శ్రీ యుతిరాజం హనుమంతరావు, సహాయ కార్యదర్శి: శ్రీ దామర్ల శివ శంకర్రావు, కోశాధికారి శ్రీ జంజనం కోటేశ్వరరావు, జొన్నాదుల ఆక్కారావు, చింతక్రింది రామకృష్ణ, తుమ్మా రామమోహనరావు గారలు కార్యవర్గ సభ్యులు.

నుచ్చుమల్లి

నుచ్చుమల్లి గ్రామములో యువజన సంఘ సభ్యుల ప్రథమ సమావేశం జరిగింది. 34గురు సభ్యులు హాజరైరి. సభకు స్థానిక పెద్దలయిన శ్రీ గొంటుకుపులి డికన్ రూపర్ట్ గారు అధ్యక్షత వహించిరి. శ్రీ జి. డి. రూపర్టుగారు యువజన సంఘ అధ్యక్షులుగాను శ్రీ తేర ప్రకాశరావుగారు కార్యదర్శిగాను, శ్రీ గంటసాల మారయ్య ప్రజరుగాను, మోరు రాముడు, కోనేరు కోటేశ్వరరావు కమిటీ సభ్యులుగాను ఏకగ్రీవముగా ఎన్నిక అయిరి.

నిజాం ట్రస్టు నిధి
ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియంకు రు 5 లక్షల విరాళం

హైద్రాబాద్, డిశంబరు 20:— నిజాం ట్రస్టు నిధినుంచి వచ్చిన రు. 5లక్షల విరాళాన్ని ఉపయోగించి ... ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఎదలాయించింది ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో ఈ విరాళంతో ఆడిటోరియం నిర్మిస్తారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి ఈ సంగతి నేడు తెలియజేశారు. రోడ్లు వేయుడానికి తదితర ఏర్పాట్లను ఇంకొక మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి చెయ్యనున్నారు ఈ మొత్తాన్ని సహా విరాళంగా ఇవ్వమని నిజాం ట్రస్టు నిధికి సంబంధించిన సంస్థను అడుగాలనుకుంటున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టు పని వచ్చేనెలలో ప్రారంభిస్తారని డాక్టర్ రెడ్డి తెలియజేశారు.

పాలకొల్లులో గీతోపన్యాసాల ముగింపు

పాలకొల్లు, డిసెంబరు 21 — పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర దేవస్థానంలో ప్రారంభింపబడిన శ్రీ శంకరానంద స్వాములవారి భగవద్గీతోపన్యాసాలు 18 తో ముగిసాయి. వీడ్కోలు సభ ప్రొక్రిక్రితిని పోయింది. సభకు స్థానిక ప్రముఖులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పురప్రముఖులు పలువురు ప్రశంసించారు. దేవాలయనిర్వాహణసమితి ఏహాట పదహారు రూపాయలతో వారిని సత్కరించింది. గీతా సేవాసమితి ఏక్షాన పారభక్తులు వారిని మహాసంరంభంతో సన్మానించి, వీడ్కోలొసగారు.

భగవద్గీతా మహావన్యాసాలు వారంరోజులు తాడేపల్లిగూడెం తాలూకా కేశవరంనందు 28 వ తేదీనుండి 10 రోజులు బందరు పట్టణమను జరుగగలవు.

కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. శ్రీయుతులు కె. వి. ఆర్. కృష్ణారావు, సి. వీరభద్రరావు, టి. వి. సుబ్బారావు, కోటిపల్లి సత్యనారాయణ, వంకాయల శ్రీరామమూర్తి, సి. నాగయ్య నాయుడు, యితరులు చర్చలో పాల్గొన్నారు.

శ్రీ పెనుగొండ వీరభద్రరావు వందన సమర్పణ చేశారు.

నార్కేడమిల్లి

కొత్తపేట తాలూకాలోని నార్కేడమిల్లి గ్రామములో సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఉత్సవములు కడు వైభవోపేతముగా జరిగినవి. భీమవరం వాస్తవ్యులు కొచ్చర్ల రామకృష్ణ బాలభాగవతార్ చే శ్రీకృష్ణమాయ హరికథను మండపాక భారతమాత బాలభాస్కర నాట్యసంఘమువారిచే పూర్వశీ శాపవిమోచనము, నాటకములు ప్రదర్శింపబడెను. పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ వక్కలంక సత్యనారాయణగారు ప్రదర్శనములను ప్రోత్సహిస్తూ ప్రసంగించారు.

గుడివాడ

సుందరం గ్రామోద్యోగీయ కళాశాల 36వ వార్షికోత్సవం నిన్న గుడివాడ మునిసిపల్ హైస్కూలులో గుడివాడ రివిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ జి. కుమారస్వామి రెడ్డి అధ్యక్షతన జరిగినది. కె. ఉమా మహేశ్వరరావు, డి.వి. రత్నారావుల వందేమాతరం ప్రార్థనా అనంతరం శ్రీ టి గోవిందరెడ్డి సన్మానపత్రం సమర్పించారు. శ్రీ జి వి. యస్. ఆర్. ఆంజనేయులు (అడ్వకేటు) ప్రారంభ ఉపన్యాసంచేశారు. శ్రీ బి. యల్. సుబ్బారావు కళాశాల వార్షిక నివేదిక సమర్పించారు. అనంతరం శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు ప్రిన్సిపాల్ శ్రీ బొడ్డపాటి పూర్ణసుందరరావు ఉపన్యసించారు. కళాశాలను ప్రభుత్వం గుర్తించవలసినదిగాను కళాశాల భవన నిర్మాణముకు స్థలం మంజూరు చేయించ వలసిందిగాను అభ్యర్థించారు.

బ్రాహ్మణతర్ల

బ్రాహ్మణ తర్ల ఉన్నత పాఠశాలలో దృశ్య శ్రవ్య విద్యా వారోత్సవము జరుపబడినది. సభకు ఉన్నత పాఠశాలా ప్రధానోపాధ్యాయులైన శ్రీ మంగిపూడి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. చిత్రములు, విగ్రహములు, దేశపటములు మొదలగువాని ప్రదర్శనము జరుపబడినది. విద్యార్థులకు రేడియోను పనిచేయించు విధానము ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థి నాయకుని వందన సమర్పణతో సభ ముగిసినది.

రాజోలు

పిఠాపురం వాస్తవ్యులు వర్ణన రత్నాకరాది గ్రంథ కర్తలు శ్రీ దాసరి లక్ష్మణకవికి రాజోలులో సన్మానం జరిగింది. విద్వాన్ శ్రీ కందుకూరి సూర్యనారాయణశాస్త్రి సభకు అధ్యక్షత వహించారు.

సభకు వకీల్ శ్రీ కొమ్ముల సత్యనారాయణ మూర్తి, శ్రీ ఎర్రాప్రెగడ సత్యనారాయణమూర్తి, శ్రీ కోడి మునేశ్వరరావు శ్రీ సి. హెచ్. శివశంకరం, శ్రీ ముప్పాల నారాయణమూర్తి శ్రీ దేవళ్ళ నరసింహమూర్తి శ్రీ గడిగంటి చినవర సింహం, శ్రీ ఆడ్డాల దానస్వామి, శ్రీ కె. వి. రంగారావు శ్రీ జి. బాబూరావు ప్రభృతులు సభకు విచ్చేశారు.

లక్ష్మణకవి రామాయణ పారభేదములను గూర్చి ఉపన్యసించారు. పంచాయితీబోర్డు ప్రెసిడెంటు శ్రీ నేదునూరి గౌరిపతి శాస్త్రి లక్ష్మణకవికి సన్మానం చేశారు.

మచిలీపట్నం

బందరు టౌన్‌హాలులో జిల్లా కేంద్ర గ్రంథాలయాధ్వర్యాన సాంఘిక విద్యా దినోత్సవం ఇటీవల జరుపబడెను. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సి. గురునాథం అధ్యక్షత వహించిరి. ప్రముఖ విద్యాధికులగు శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి, శ్రీ కాశీనాధుని పూర్ణ మల్లికార్జునుడు, శ్రీ కొడాలి ఆంజనేయులు, శ్రీ పల్లపోము కేశవరావుగార్లు ఉపన్యసించిరి.

భద్రాచలం

స్థానిక మెడికల్ ఆఫీసర్లు శ్రీ ఎ. డేవిడ్ లివింగుస్టన్, శ్రీమతి ఎ. డేవిడ్ లివింగుస్టన్‌లు కుమారునిజననం సందర్భంగాతేనీటివిందుచేశారు.

భద్రాద్రిలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు

భద్రాచలం, డిసెంబరు 23:— శ్రీ భద్రాచల సీతారామస్వామి ధనుర్మాస అధ్యయన మహోత్సవ కార్యక్రమం 24—12—60 (శనివారం)

ఉదయం: 4—00 మొదలు 5—30 వరకు ప్రభాతోత్సవం, సుప్రభాతం కీర్తనము, 5—30 మొ 6—00 బాలభోగము, 6—30 మొ 10—00 వరకు వేదపారాయణ, సాయంత్రము: 1—00 శ్రీరామావతారం, 1—30 రాజభోగం, 3—00 నుండి తిరువీధి సేవ—రాజాధిరాజ వాహనం, 5—00 నుండి 6—00 వరకు తరంగ కాలక్షేపం, 6—00 నుండి 7—00 రామాయణం—పురాణ ప్రవచనం: శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి, 7—30 మొ 10—00 పాట కచ్చేరీ—గాత్రం: కుమారి శ్రీరంగగోపాలరత్నం, (ఆకాశవాణి, విజయవాడ) ఫిడేలు: కుమారి అట్లు సత్యవతి (రాజమండ్రి), మృదంగం: శ్రీమతి భ. రత్నమాల, ఘటం: శ్రీ అన్నవరపు గోపాలం, 9—30 ఏకాంతసేవ.

రామావతారం :— ఈ దినమున భద్రాచల సీతారామాలయమునందు జరుగు అన్ని పూజలకు, భోగములకు, ఉత్సవములకు అగు యావత్‌ఖర్చులు బాపట్ల వాస్తవ్యులు శ్రీ చిలంకుర్తి శ్రీరాములు నాయుడు గారు (అధ్యక్షులు, శ్రీ సీతారామాలయ అభివృద్ధి సంఘం, భద్రాచలం) భరిస్తున్నారని శ్రీ సీతారామాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ మాదిరెడ్డి మాధవరావు తెల్పుచుండిరి.

25—12—60 (ఆదివారం).

ఉదయం: 4 గం. మొ. 5—30 వరకు: ప్రభాతోత్సవం, సుప్రభాత కీర్తనలు, 5—30 మొ. 6—00 బాలభోగము, 6—30 మొ. 10 గం. వేదపారాయణ. సాయంత్రం: 1 గం. శ్రీ బలరామావతారం, 1—30 గం. రాజభోగం, 3—00 నుండి తిరువీధి సేవ— రాజాధిరాజ వాహనం, 5—00 నుండి 6—00 తరంగ కాలక్షేపం, 6—00 నుండి 7—30 రామాయణం — పురాణ ప్రవచనం శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి, 7—30మొ. 10గం. హరికథ: శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రి (తెనాలి), 9—30 గం. లకు: శ్రీ సీతారాముల ఏకాంతసేవ.

విజయవాడలో గాంధీ గోష్ఠి

విజయవాడ, డిసెంబరు 23: — గవర్నరుపేట, ప్రకాశంరోడ్డులోని విజయవాడ గాంధితత్వ ప్రచారకేంద్ర గ్రంథాలయంలో ఆదివారం గాంధి గోష్ఠి కార్యక్రమం ప్రారంభింపబడింది. ఈ సమావేశమునకు శ్రీ లోకాల చిరంజీవరావు అధ్యక్షత వహించారు. శ్రీ మోదుకూరు మల్లిఖార్జునరావు ప్రార్థన జరిపారు. శ్రీ పాతూరినాగభూషణం సంగ్రహంగా విజయవాడ గాంధి తత్వ ప్రచార కేంద్ర కార్యక్రమాన్ని సభ్యులకు తెలియజేశారు. శ్రీ గోవిందరాజుల వెంకట రామారావు శ్రీ చుక్కా చలపతిరావుగారు గోష్ఠి కార్యక్రమం విషయమై సూచనలు చేశారు.

కార్యక్రమం ఇక మీదట ప్రతి ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభించి గాంధిజీకి ప్రియమైన ప్రార్థన హరిజనసేవ మత సామరస్యము, సహృదయము, హిందీ ఖద్దరు, చేతిపరిశ్రమలు, నూతన విద్యావిధానము సఫాయీ, స్త్రీ జనాభ్యుదయము, మున్నగు ఒక్కొక్క విషయముపై చర్చలు చేయుటకును దిగువ తరగతుల విద్యార్థుల కొరకు గాంధీజీ జీవితమును గురించి గోష్ఠి జరుపుడానికి సభ్యులు నిర్ణయించారు.

హైదరాబాద్‌లో ఫైలేరియావ్యాధి
శ్రీ యస్. పి. రామకృష్ణన్ హెచ్చరిక

హైద్రాబాద్, డిశంబరు 21.— హైదరాబాద్ నగరంలో ఇటీవల ఫైలేరియా వ్యాధి కనుపిస్తున్నదనీ, ప్రారంభదశలోనే ఈ వ్యాధిని ఆదుపులో పెట్టడానికి తగిన చర్యలను కార్పొరేషన్ తీసుకోవాలనీ భారత మలేరియా సంస్థ డైరెక్టర్ శ్రీ యస్. పి. రామకృష్ణన్ ఇవాళ ఇక్కడ యాచించారు.

అఖిలభారత మలేరియా, ఫైలేరియా పరిశీలకుల తృతీయ సమావేశానికి హాజరైన ప్రతినిధుల గౌరవార్థం కార్పొరేషన్ విందు ఏర్పాటు చేసింది.

అంతకుముందు మేయరు శ్రీ వేద్రప్రకాశ్ దుశాక్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

డాక్టర్ ఎ. పి. రే, డాక్టర్ జాన్ ఇ. హ్యాప్స్‌కూడా ఈసమావేశంలో మాట్లాడారు.

జంటనగరాలలో నివసించే హరిజనులు
మామూలు సౌకర్యాలకు విజ్ఞప్తి

హైద్రాబాద్, డిశంబరు 21:— జంట నగరాలలో హరిజనులకు సాంఘిక సంక్షేమ శాఖద్వారా సహాయం చేసే పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టాలని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకరు శ్రీ టి. యస్. సదాలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా పరిషత్తులు రాకపూర్వం జంట నగరాలలో నివసించే హరిజనులకు ఇళ్ళకు సహాయం తదితర సౌకర్యాలు సాంఘిక సంక్షేమ శాఖ చేస్తూ ఉండేదనీ, ఇప్పుడు ఆ సౌకర్యాలను ఆపివేశారనీ, జిల్లాలలో హరిజనులకు ఈ సదుపాయాలను కలుగజేస్తున్నారు గనుక, జంట నగరాలలో నివసించే హరిజనులకు ఇదివరలో వలె సౌకర్యాలు కలుగజేయుడం ప్రభుత్వ ధర్మమని శ్రీమతి సదాలక్ష్మి ప్రకటిస్తున్నారు.

క్షయవ్యాధి విముక్తులకు సహాయంగా వృత్తులు, చేతిపనులు

క్షయవ్యాధినుండి విముక్తులైనవారు తమ జీవితాలు ఆనందమయంగా కొనసాగించుకోటానికి వారికి కొత్త వృత్తులు, చేతి పనులు నేర్పటం అత్యంత వాంఛనీయం. అంతకంటే ఎక్కువ పునరుద్ధరణ మహాకార్యం ఏముంటుంది ?

అందుకుగాను మీ స్టేట్ టి. బి. అసోసియేషనులకు ధనం కావాలి. ధనం సపాలుకు టి. బి. సీలు విక్రయోద్యమం ఉత్తమ సాధనం. ప్రజలు టి. బి. సీల్సు కొనాలి.



ఇది క్రిస్టమస్: అభాగ్యులైన మన యీ సోదరులను జ్ఞాపకం ఉంచు కొనండి.

టి. బి. సీలు ఖరీదు పది నయా పైసలు.

అవి మీ స్టేట్ ట్యుబర్క్యులోసిస్ అసోసియేషనులోను దాని వివిధ ఏజన్సీలలోను దొరకును.

పదకొండవ టి. బి. సీలు విక్రయోద్యమం.

(న్యూఢిల్లీ, ట్యుబర్క్యులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియావారిచే ఏర్పాటు చేయబడింది.)

స్థలదాత : ఉస్మాన్‌షాహిమిల్స్ లిమిటెడ్, హైదరాబాద్.

స్టాకులో నుంచి డెలివరీ

'టైం కాల్'
అలారం టైం పీసులు

సైజు 3¼" గ్రేట్ బ్రిటన్‌లో స్మిత్స్ ఆఫ్ ఇంగ్లండువారిచే తయారు చేయబడినవి.

దర ఒక్కొక్కటి రు. 22/50 నికరం

ప్యాకింగ్, చార్జీలు, సేల్సుటాక్సు అదనము.

దొరకు రంగులు: ఐవరీ, ఆకుపచ్చ, నీలము.

P. ORR & SONS PRIVATE LTD.,
MOUNT ROAD, MADRAS-2.

పేరొందిన రష్యన్ మోడల్
6 మరియు 50 తోటాల
రివాల్వర్లు



ఒరిజినల్ ఆకారం — ఆటోమెటిక్
యాక్షన్ — పెద్దధ్వని — రవ్వలు—
25 తోటాలు ఉచితం.

బందిపోటు దొంగలను, అల్లరిమూకలను, అడవి జంతువులను భయపెట్టి పార్ద్రోలను. నాటకాలకు, స్వయం రక్షణకు సర్వైరాలకు ఉపయోగమైనది.

నెం. 101 రు. 7/—, నెం. 102 రు. 9/—, నెం. 103 రు. 14/—, (50 ఆటోమాటిక్ తోటాలు) అదనపు తోటాలు 100కి రు. 5/—, సుపీరియర్ లెదర్ కేసు రు. 6/— ప్యాకింగు, పోస్టేజి రు. 2/— అదనం.

నోబుల్ ట్రేడింగ్ కార్పొరేషన్
26 ఏ, భారత్ నగర్, బొంబాయి—7.

టెండరు నోటీసు

ఈ దిగువ పంతకము చేసినవారిచేత రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు ఈ దిగువ నమోదు చేయబడినపనికి కోరబడుచున్నవి.

పని పేరు.	కంట్రాక్టు పనియొక్క సుమారు విలువ	కంట్రాక్టు ఫారము	ధరావతు రుసుము రు. న.పై.	టెండరు ఫారమువిలువ రు. న.పై.	పూర్తి చేయవలసిన కాలము.
1. వెలగలేరు గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు భవన నిర్మాణము.	37,600/—	పి—2, పీస్‌వర్కు	1,880—00	10—20	మూడు మాసములు 31—3—61 లోగా

నోట్:— 1. ది. 3—1—1961 వ తేదీ సాయంకాలం గం. 3—30 ని. వరకూ టెండర్లు తీసుకొనబడును. ఆదేరోజున సాయంకాలం గం. 4—00 ని. లకు టెండర్లు తెరువబడును.

2. ది. 25—12—60 నుంచి 31—12—60 తేదీ వరకూ శలవు దినములు మినహా మిగిలిన రోజులలో మైలవరం పంచాయతీ సమితి కార్యాలయమునందు పని చేయు వేళలలో టెండరు ఫారములు సప్లయి చేయబడును. పై పట్టీకలో వివరించిన విధముగా టెండరు ఫారములు వలయువారు రు. 10—20 న.పై.లు "మైలవరం పంచాయతీ జనరల్ నిధికి" విజయవాడ సబ్‌ట్రెజరీలో జమకట్టి చలానును దరఖాస్తుకు జతపర్చి పంపవలెను.

3. టెండర్లు నిర్ణయించబడిన ఫారములలో మాత్రమే దాఖలు చేయవలెను.

4. టెండరు ధరావతుసొమ్ముగా నిర్ణయించబడిన రు. 1,880/—(ఒక వెయ్యి, ఎనిమిది వందల ఎనభై మాత్రము) "మైలవరం పంచాయతీ సమితి జనరల్ నిధికి విజయవాడ సబ్ ట్రెజరీలో జమకట్టి చలానును టెండరుకు జతపర్చవలెను. అట్లు కాకుండా ఆసొమ్ము విలువకు "నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లనైనను కొని టెండరుకు జతపర్చవలెను. సేవింగ్సు సర్టిఫికేట్లను మైలవరం పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగార్కి ప్లెడ్జి చేయవలెను.

5. పై నుదహరించిన 3, 4 నిబంధనల ప్రకారము పెట్టని టెండర్లు అంగీకరింపబడవు.

6. పై పట్టీకలో నుదహరింపబడినట్లు పని నిర్ణీతకాలములో అగ్రిమెంటు వ్రాసిన తేదీ నుండి పూర్తి చేయవలెను.

7. యం. డి. యస్. ప్రకారము పై పనిని పూర్తి చేయవలెను.

(సం.) ఏ. సత్యనారాయణ,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, మైలవరం.

విపణివీధి

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 23:—

మాగాణి పెసలు బస్తా		44.50—44.00
(మెట్ట) పెసలు		46—00
పచ్చపెసలు పిలాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

విజయవాడ బులియన్ మార్కెట్

మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	134—50
సావరిన్	91—25
వెండి 100 తు.	222—50
వెండి 1 తు.	2—25

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిసెంబరు 23:—

వేరుశనగనూనె 240.86కిలోగ్రాముల కాండి కోరమాండల్ నుంచి 73 వరకు	
పీసుట్సు	73.50
వేరుశనగనూనె 226.86 కిలోగ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడీ	434.00
తిరువత్తూరు ఆముదాలు	350.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్యాన్ ఎం. ఎస్.	48.00
రాజా ఆరోస్	47.00
వేరుశనగకేకు	27.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంరెడీ 10 గ్రాములు	117.00
మూసాబంగారంరెడీ 10 గ్రాములు	114.00
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	197.50
.. చిల్లరధర (10 గ్రాములు)	2.00

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిసెంబరు 23:—

కాటన్ ఆగ్రినవరి—	రు. 140.00
ఇండియన్ ఐరన్—	రు. 23.20
వెండి (పుష్య)—	రు. 194.34
బంగారం (పుష్య)	రు. 114.75
ప్రత్తి జరిల్లా (ఏప్రిల్)	609.25
వేరుశెనగ (ఫిబ్రవరి)	217.25
ఆముదాలు (మే)	177.50

అంతర రాష్ట్ర చదరంగం పోటీలు

ఆంధ్రజట్టు ఎన్నిక

విజయవాడ, డిసెంబరు 23.— మద్రాసులో డిసెంబరు 20 వ తేదీనుండి అంతరరాష్ట్ర చదరంగం పోటీలు ప్రారంభమవుతాయి. ఈ పోటీలలో పాల్గొనడానికి ఈ క్రింది సభ్యులను ఆంధ్రరాష్ట్ర చదరంగసంఘం ఎన్నుకున్నది.

1. శ్రీ జి. ఎస్. దీక్షితులు, 2. రెంటాల సుబ్రహ్మణ్యం, 3. శ్రీ చర్ల వెంకయ్య, 4. శ్రీ గోవిందరాజుల సుబ్బారావు, 5. శ్రీ దిట్టకవి సూర్యనారాయణ.

ఈ జట్టుకు దిట్టకవి సూర్యనారాయణగారు నాయకులుగా ఉంటారు.

హైదరాబాద్ లయన్స్‌క్లబ్

రిట్జ్ హోటలులో సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 21:— హైదరాబాద్ "లయన్స్‌క్లబ్" సభ్యులు నిన్నరాత్రి రిట్జ్ హోటలులో సమావేశమయారు. శ్రీ టి. సుందరం ప్రధాన అతిథి. ఈ సభ్యులు చేస్తున్న కృషిని శ్రీ సుందరం ప్రశంసించారు. రాధాకిషన్ అనాథ శరణాలయానికి రు. 250 ల విరాళాన్ని ప్రకటించారు.

నారీసదనానికి రెండు కుట్టుయంత్రాలను అనాథ సంస్థవారు విరాళంగా ఇచ్చారు. ఈ సంఘ కార్యదర్శి శ్రీమతి ప్రేమలతా గుప్తా వాటిని స్వీకరించారు. విజయవాడ లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఆర్. వి. చారి రు. 101 లు నారీసదన సంఘానికి విరాళంగా ప్రకటించారు.

సాంస్కృతిక కార్యక్రమంతో సమావేశం ముగిసింది.

రాష్ట్ర హోంమంత్రి పర్యటన

హైదరాబాదు, డిసెంబరు22:— రాష్ట్ర హోంమంత్రి శ్రీ మందముల నరసింగరావు డిసెంబరు 24న మెద్చల్‌వెళ్లి తిరిగి ఆదే రోజున రాజధానికి వస్తారు.

పెట్రోలు అభివృద్ధికి ఇటలీ కంపెనీ ఋణం

ఒప్పందం జరిగే అవకాశం ఉందని లోకసభలో శ్రీ మాలవియా ప్రకటన

ఢిల్లీ, డిసెంబర్ 22:— పెట్రోలు పదార్థపరికరాలపై ఋణాన్ని సేకరించే విషయంలో ఇండియా ప్రభుత్వం ఇటలీ ప్రభుత్వ పెట్రోలు కంపెనీ ఇ. యన్. ఐ. తో ఏదో ఒక విధమైన ఒప్పందంచేసుకునే అవకాశం ఉన్నదని కేంద్రగనుల, పెట్రోలుశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు లోకసభలో తెలియజేశారు.

ప్రస్తుతం ఇండియాలో ఇటలీకంపెనీజరుపుతున్న సంప్రతింపులు ఈ ఒప్పందానికి దారితీయగలదని శ్రీ మాలవియా వివరించారు. సంప్రతింపుల తాలూకు వివరాలు తెలియజేయడానికి మటుకు మంత్రి నిరాకరించారు.

ఇండియాలో పెట్రోలు అన్వేషణ విషయంలో ఇటలీ కంపెనీ స్వయం ప్రతిపత్తిగల వ్యాపార సంస్థగా వ్యవహరిస్తుందా, లేక, పెట్రోలు, గ్యాస్ కమీషన్ సాంకేతిక ఆర్థిక సహకారంతో పనిచేస్తుందా అని ప్రజా సోషలిస్ట్ సభ్యుడు శ్రీ హేమ్ బారువా ప్రశ్నించగా, శ్రీ మాలవియా సమాధానం చెప్పడానికి నిరాకరించారు.

కర్మాగారాల పరికరాలు, రిఫైనరీలు, పైప్ లైన్లు, గొట్టాల రూపంలో ఇటలీ కంపెనీ నుంచి ఋణాన్ని సేకరించగల అవకాశం ఉన్నదనిమాత్రమే మంత్రి చెప్పారు.

అంతర్జాతీయ దివ్యజ్ఞాన మహాసభలు

మద్రాసు, డిసెంబరు 22:— మద్రాసు థియోసాఫికల్ సొసైటీలో అంతర్జాతీయ దివ్యజ్ఞాన మహాసభలు డిసెంబరు 25 నుండి 31 వరకు జరుగనున్నవి. ఈ సభలకు వివిధ దేశములనుంచి ప్రతినిధులు విచ్చేస్తారు.

పదేళ్ల బాలుని పొదుపరితనం

ఢిల్లీ, డిసెంబరు 22:— పదేళ్ల రైతుబాలుడు జగదీశ్ తనకు బంధువులు అణా, బేడా యిస్తే దానిని దాచుకొని 15 రూపాయలతో ఢిల్లీ శివార్లలోని మెహరేలి చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం గోష్ఠి సందర్భంగా సేవింగ్స్‌సర్టిఫికెట్లు కొన్నాడు. ఈ స్మాల్ సర్టిఫికెట్లను కేంద్ర ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా జగదీష్‌కు అందించారు.

కాంగోజాతి నిర్మూలన యత్నం?

అమెరికన్ కుక్లక్స్‌క్లాన్ చర్యలపై ఘనాలో కరపత్ర ప్రచారం

అక్రా, డిసెంబరు 23:— నీగ్రోజాతి వినాశనాన్ని పనిగా పెట్టుకున్న కుక్లక్స్‌క్లాన్ అనే అమెరికన్ శ్వేతజాతీయుల సంస్థ 'కాంగోకుసంపడానికి గాను ప్రత్యేక జాతి విధ్వంసక దళాలను ఏర్పాటుచేస్తున్నదనీ, అమెరికా ప్రభుత్వం ఈ మూకలకు డబ్బు, ఆయుధాలు సరఫరా చేస్తున్నదనీ, ఆరోపిస్తున్న అమెరికా వ్యతిరేకకరపత్రం ఒకటిక్కడ ప్రచారంలోఉన్నది.

నీగ్రోలను బ్రతికి వుండగానే కాల్చిచంపివేస్తున్నదృశ్యాలు ఈకరపత్రంలో ఉన్నవి. కాంగోలో జాతివిధ్వంసకచర్యలకు గాను 'అమెరికన్ మిత్రులసంఘం'పేరిటఅమెరికన్ నీగ్రోలు కొందరి పేర్లనుంచి ఈ కరపత్రం వచ్చినట్లు తెలుస్తున్నది.

ఆఫ్రికన్ దేశాలను 'కైవశం' చేసుకోవడానికి అమెరికన్ సామ్రాజ్యవాదం తహతహలాడుతున్నదని ఈ కరపత్రం హెచ్చరిస్తున్నది.

జేబులో యిమిడే సైజులో పదిహారు పుటలు కల ఈ కరపత్రం ఘనా వార్తాపత్రికలకు పంపబడింది. ఈ కరపత్రం కనీసం మరొక పశ్చిమ ఆఫ్రికా దేశాలలోనైనా ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ కరపత్రాన్ని ప్రచురించిన సంస్థ ఏదో తెలుసుకోవడానికి తాము అన్వేషిస్తున్నామని అమెరికా రాయబార కార్యాలయాధికారులు అన్నారు. ఈ కరపత్రం విషయమై ఘనా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయదలుచుకున్నారా అని అడుగగా వారు సమాధానం చెప్పడానికి నిరాకరించారు.

ఫైనాన్సు కమిషన్ చైర్మన్ నియామకం

లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ దేశాయ్ సమర్థన

ఢిల్లీ, డిసెంబరు 22:— మాజీ కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ శ్రీ ఎ. కె. చాందా తృతీయ ఫైనాన్సు కమిషన్ అధ్యక్షుడుగా నియమించటాన్ని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ మొన్న లోకసభలో గట్టిగా సమర్థించారు.

ఈ నియామకానికి సంబంధించి న్యాయ, రాజ్యాంగ విషయాల నన్నింటిని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించినమీదటనే ఆయనను ఆ పదవికి నియమించటం జరిగినదని శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖడిల్కర్ ఈ నియామకం రాజ్యాంగవిరుద్ధమని విమర్శించారు. ఇలాంటి నియామకాలు దేశంలోని రాజకీయ సంస్థలను అవినీతిప్రభావానికి లొంగదీస్తాయని ఆయన అన్నారు.

ముందుగా ఒక గంటకాలమే కేటాయించబడినప్పటికీ ఈ చర్చ అనుకోకుండా పొడిగించబడింది. శ్రీ దేశాయ్, స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్‌ల మధ్య చాల ఉత్సాహంగా చర్చ సాగింది. ఫైనాన్సు కమిషన్ అధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తిని తొలగించే అధికారం ప్రభుత్వాని కున్నదా? అనే విషయంపై స్పీకర్ న్యాయశాఖ మంత్రిని అనేకప్రశ్నలు అడుగగా అది క్రాస్‌పరీక్షద్వారా సాధ్యంకాదుకనుక చర్చ తరువాత ఆ విషయాన్ని విశదీకరించటానికి స్పీకర్ అనుమతించాలని శ్రీ దేశాయ్ అన్నారు.

దానిపై స్పీకర్ మంత్రిని మందలించి అర్ధరాత్రివరకైనా కూర్చొని మంత్రి ఆ విషయాన్ని విశదీకరించటానికి తాను అనుమతిస్తానన్నారు.

రిటైరైనవారి నియామకం విషయంలో ప్రభుత్వం 1955 లోనే న్యాయశాఖ మంత్రిని, అటార్నీ జనరల్‌ను అభిప్రాయాలు అడుగగా ఇరువురు ఒకేవిధమైన అభిప్రాయం ఇచ్చారని, భిన్నాభిప్రాయాలు వచ్చి ఉంటే ఈ నియామకం ప్రెసిడెంట్‌కు పంపబడేదే కాదని ఆర్థికమంత్రి చెప్పారు.

దేశంలోని ప్రజాస్వామిక సంస్థలను అవినీతిపాలు చేయటానికి ప్రయత్నిస్తున్నారన్న విమర్శను ఆయన ఖండించారు.

ఫైనాన్సు కమిషన్ చైర్మన్‌కు ప్రయాణపు ఖర్చుతప్ప వేతనమేమీ ఉండదని, ఆయనకు అదనపు ప్రతిఫలం చెల్లించే ప్రశ్న లేదనికూడ ఆయన చెప్పారు.

కాంగోలో కర్తవ్యంపై శ్రీ మీనన్ ప్రకటన

ఇండియాకే గాక యితర దేశాలకు కూడా వర్తించగలదని శ్రీ జోరిన్ హెచ్చరిక

మిత్రరాజ్యసమితి (న్యూయార్క్), డిసెంబరు 22:— కాంగోలో కర్తవ్యనిర్వహణకు జనరల్ అసెంబ్లీ ఎట్టి సూచన చెయ్యలేకపోవడంతో అక్కడ సమితి చర్యలకు సంబంధించి తన వైఖరిని ఇండియా పునఃపరిశీలించుకోవలసివున్నదంటూ భారతప్రతినిధివర్గనాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ జనరల్ అసెంబ్లీలో చేసిన ప్రకటన ఒక్క ఇండియాకే గాక పెక్కు దేశాలకు వర్తించగలదని, సమితిలోని సోవియెట్ ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ వెలేరియన్ జోరిన్ నిన్న ఇక్కడ పత్రికాప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

కాంగోలో ప్రస్తుతం ఏర్పడివున్న పరిస్థితిని గురించి భద్రతాసంఘం జనరల్ అసెంబ్లీలో ఎట్టిమార్గాన్నీ సూచించలేకపోవటం దృష్ట్యా తమ ప్రభుత్వం కాంగోలోని సమితి బలాలతోపాటు అక్కడిచర్యలలో భారతీయోద్యోగులు పాల్గొనటం విషయమై పునర్విమర్శ చేసుకోవలసివున్నదనే శ్రీ మీనన్ నిన్న జనరల్ అసెంబ్లీ సమావేశంలో పల్కొన్నారు.

శ్రీ మీనన్ ప్రకటనలో పెక్కు రాజ్యాలకు ముఖ్యంగా భద్రతాసంఘ నిర్ణయాలను యింతవరకు మామూలుగా మన్నిస్తూ వచ్చిన దేశాలకు పూర్తిగా అనువర్తిస్తుందని శ్రీ జోరిన్ అన్నారు.

శ్రీ జోరిన్ యింకా యిలా అన్నారు:

"భద్రతాసంఘ నిర్ణయాలను ఎలా అమలు జరిపించటమూ అని, అక్కడి కల్లోలితపరిస్థితిని ఎలా చక్కబరచడమా అని అన్ని ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయి. అమెరికా, బెల్జియం, యితర రాజ్యాలు, సమితి తలపెట్టిన కార్యక్రమం శ్రీ హేమర్‌షెల్డ్‌ల మూలంగానే ఈ చర్యలు కుంటుపడ్డాయి. ఈ ప్రభుత్వాలు చివరకు ఏ నిర్ణయాలకు రాగలిగేదీ నేను చెప్పలేను.

"సమితిలో ఆఫ్రో‌ఏషియన్ రాజ్యాలు కోరిన ఇతోధిక ప్రాతినిధ్యం విషయంలో జనరల్ అసెంబ్లీ సమావేశం ముగిసే లోపుగా కొన్ని కొత్త సూచనలు జరుగవచ్చు."

అమెరికన్ ప్రతినిధి వ్యాఖ్య

శ్రీ జోరిన్ పత్రికా ప్రతినిధుల సమావేశం ముగియగానే తటస్థరాజ్యాలదృక్పథం, కమ్యూనిస్టు రాజ్యాల దృక్పథం ప్రస్తుత సమావేశంలో విశేషంగా ఏకీభవించిందన్న శ్రీ జోరిన్ సూచనను ఒక అమెరికన్ ప్రతినిధి తిరస్కరించాడు.

పాశ్చాత్య రాజ్యాల వైఖరిని సమర్థించే అవకాశాలు ఆటువంటివి అనేకం ఏర్పడినవని శ్రీ జోరిన్ అన్నారు.

సమితి కొత్తసేనాని కాంగోకు పయనం

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 22:— కాంగోలో మిత్రరాజ్య సమితి సేనానాయకుడుగా కొత్తగా నియమించబడిన మేజర్‌జనరల్ సీన్‌మాకెయోన్ ఇవాళ ఉదయం యిక్కడనుండి కాంగోకు విమానంలో వెళ్ళారు.

తాను కాంగోలో తన పదవిని, బాధ్యతలను జనవరి 1 వ స్వీకరిస్తానని ఆయన తెలియచేశారు.

ఆర్థికశాఖ కార్యదర్శితో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల భేటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— ఇండియాకు వచ్చిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు జోసెఫ్ రూసిన్‌స్కీ, స్టూవర్ట్‌మాసన్ ఇరువురు నేడు ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ యస్. కె. రుూనాను కలుసుకొన్నారు. శుక్రవారంనాడు ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయిని కలుసుకుంటారు.

బొంబాయిలో బాలుని హత్య

క్రిషన్‌లాల్ అరెస్టు

అమృతసర్, డిసెంబరు 21:— బొంబాయిలో ఆరు సంవత్సరాల బాలుని చంపాడనే నేరానికి క్రిషన్‌లాల్‌ను బొంబాయి పోలీసులు యిక్కడకు వచ్చి స్థానిక పోలీసుల సహాయంతో అరెస్టు చేశారు.

పోలీసుల కథనం యిది:—

కొంతకాలం క్రిందట క్రిషన్‌లాల్ ఖాండ్‌హార్ నుంచి యిక్కడికి వచ్చాడు. ఒక స్థానికదుకాణదారునితో స్నేహం చేశాడు. ఈ దుకాణదారునకు బొంబాయిలో చుట్టం ఒక రున్నారు. ఆయనకు దుకాణదారునిచేత ఒక ఉత్తరం వ్రాయించి, క్రిషన్‌లాల్ ఆ వుత్తరం పుచ్చుకుని బొంబాయి వెళ్ళాడు. దుకాణదారుని చుట్టం ఇంట్లో క్రిషన్‌లాల్ ఉన్నాడు. ఒకరాత్రి యింటి యజమాని కుటుంబముతో కలసి ఎక్కడికో వెళ్ళాడు. పది సంవత్సరాల కుర్రవాడు యింట్లో ఉన్నాడు. ఇతను తలిదండ్రులతో కలసి ఆ రాత్రి వెళ్ళలేదు. ఇనపపెట్టె తాళంచెవులు యివ్వమని క్రిషన్‌లాల్ ఈ కుర్రవాడిని అడిగాడు. తాళంచెవులు యివ్వడానికి కుర్రవాడు నిరాకరించగా స్మృతి తప్పిపోయేటట్లు క్రిషన్‌లాల్ కుర్రవాడినికత్తితో పొడిచాడని పోలీసులు చెపుతున్నారు.

ఇదంతా చూస్తున్న ఆరు సంవత్సరముల కుర్రవాడు ఏడుపు ప్రారంభించాడనీ, ఈ కుర్రవాడుకూడా తలిదండ్రులతో వెళ్ళలేదనీ, అంతట క్రిషన్‌లాల్ ఏడుస్తున్న కుర్రవాడిని చంపి ఇక్కడకు తిరిగి వచ్చాడనీ, పోలీసులు చెపుతున్నారు.

శ్రీ మాడపాటి హనుమంతరావు

హైదరాబాదు, డిసెంబరు22:— ఆంధ్ర శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ఈ నెల29న బెంగుళూరు వెళ్లి అక్కడ జరిగే అధ్యక్షుల సమావేశంలో పాల్గొంటారు. 1961, జనవరి 5న తిరిగి రాజధానికి వస్తారు.




వారికి గ్రిమాల్ట్స సిరప్ యివ్వండి

...దగ్గు ఎంత త్వరగా పోతుందో చూడండి!

గ్రిమాల్ట్స సిరప్ చాల మందిచే వాడబడి పేరు పొందిన దగ్గు మందు. ఎంత కాలము నుండి ఉన్న దగ్గు అయినా యీ సిరప్ యొక్క శక్తివంతమైన అయినా నిరపాయమైన క్రియతో సత్వరమైన స్వస్థత చేకూరుతుంది.

మీరు దగ్గు, రొంప, శిరోవాతము లేక రొమ్ము పడిశెము మొ॥ వాటితో బాధపడుతూ ఉంటే గ్రిమాల్ట్స సిరప్ వాడి దగ్గు ఎంత త్వరగా పోతుందో చూడండి.

GS.G.1 TEL

See SINGAPORE—participate in the contest—
Earn "FREE TRIP TO SINGAPORE" gift.
Entry Forms available at Booking Offices.

నేడే చూడండి!

విశాఖపట్నం - పూర్ణా, గుంటూరు - ఆనందమహల్

ఈగిల్ ఫిలింసువారి

సింగపూర్

షమ్మీకపూర్ — పద్మిని — ఆగా — కె. ఎన్. సింగ్

మ్యూజిక్: శంకర్ జైకిషన్, డైరెక్షన్: శక్తిసామంత


లిల్లీస్ బార్లే బిస్కట్

రుచిచేతనే అందరికీ తెలుసును

ఎల్లప్పుడు తాజాగాను శ్రేష్ఠంగాను టాయి.

LILY BISCUIT CO.PRIVATE LTD. CALCUTTA-4

ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు, ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్,
పి. ఒ. బకింగ్‌హామ్ పేట, విజయవాడ-2.

మీకు క్యాడ్‌బరీస్‌తోగల సంబంధం

ఆమె తరచు కష్టపడి చదివే
విద్యార్థిని — తరగతులలోను,
పరీక్షలందు, వీలైనంత అధికంగా
కష్టించి చదివేది. అయితే అంత అధిక
శక్తి ఎలా కలుగుతుందో ఆ కిటుకు
ఆమెకు తెలుసు— అది రెండు
క్యాడ్‌బరీస్ చాక్‌లెట్ ప్యాకెట్‌లను
జేబులో వుంచుకోవడమే. అవి రుచికర
మైనవి, తీసుకు పెళ్లటం సులభం—
అవి భోజనవేళలమధ్య నిజంగా
సంతృప్తి కరమైన ఆహారమే.

క్యాడ్‌బరీస్ చాక్‌లెట - మిఠాయిని మించినది - ఆహారము



క్యాడ్‌బరీ అనగా శ్రేష్ఠమైనది

Printed and published by S. V. Swamy, B.A., o... lf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. ... : Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANLOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య   808409

శుభవార్త! నాణ్యతకు, చిరకాలం మన్నికకు

ఫ్యాక్టరీ
డి. 5. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్
విజయవాడ.

ఎల్ప్, ఎక్సైడ్
ఎల్ప్ బ్యాటరీ కార్పొరేషన్
కాంగ్రెస్ ఆఫీసురోడ్డు,
గవర్నర్‌పేట,
విజయవాడ—2.

నిద్రను జయించిన వృద్ధుడు

మాడ్రిడ్, డిసెంబర్ 24:—

61 సంవత్సరాల వయస్సుగల ఒక స్పానిష్ రైతు ఏమాత్రం అలసట, నిరుత్సాహం లేకుండా రెండురోజులు నిద్రలేకుండా గడిపాడట. ఈ రెండు రోజుల్లోను అతను ఏ ఒకటి రెండుసార్లో తప్ప ఆవులించిన పాపానకూడా పోలేదట.

సంపుటి: 25   సంచిక: 355   ★   విజయవాడ   25-12-1960   ఆదివారం   ★   10 పేజీలు వెల : 13 నయాపైసలు

పోలీసు శాఖనుంచి ఎక్సైజ్ శాఖకు మద్యనిషేధం బదిలీ

ఫిబ్రవరినుంచి అమలులోనికి రాగలదని ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రకటన

ఇకనుంచి నిషేధ కార్యక్రమంపై ఎక్సైజ్ కమిషనర్ ఆధ్వర్యం

('ఆంధ్ర ప్రభ' ప్రత్యేక విలేఖరి)   విజయవాడ, డిసెంబర్ 24:—

ప్రస్తుతం మద్యనిషేధచట్టాన్ని అమలు జరిపే బాధ్యతవహిస్తున్న పోలీసుశాఖనుంచి ఆబాధ్యతను తప్పించి ఫిబ్రవరి మొదటి తేదీన దానిని ఎక్సైజ్ శాఖకు అప్పగించగలమని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియచేశారు.

ఈ ఏర్పాటు జనవరి 26 వ తేది రిపబ్లిక్ దినోత్సవంనాడె జరిగి వుండవలసినదని, కాని కొన్ని ఆర్థిక సర్దుబాటులు చేయవలసివచ్చినందున ఈ అప్పగింతకు, కొంత వ్యవధి కావలసివచ్చినదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

టేకచాంద్ సంఘం సిఫారసులకు సంబంధించిన నివేదికను మంత్రివర్గం యిటీవల ఆమోదించి ఈ ఏర్పాటుకు అవసరమైన వివరాలను పరిశీలించవలసినదిగా ఒక ఉపసంఘాన్ని నియమించింది.

నాలుగేళ్ళకు పైగా, మద్యనిషేధ కార్యక్రమ బాధ్యతను పోలీసుశాఖ స్వీకరిస్తూ వస్తున్నది. ఇందువల్ల, పోలీసులలో క్రమశిక్షణ సడలినదని భావించబడింది.

ఫిబ్రవరి మొదటితేదీనుంచి మద్యనిషేధం పైన్నె అమలుజరిపే బాధ్యతను ఎక్సైజ్ శాఖ స్వీకరిస్తున్నది. రెవిన్యూబోర్డు సభ్యులుగావున్న ఎక్సైజ్ కమిషనర్, ఈకార్యక్రమంపై ఆజమాయిషీ వహిస్తారు.

శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి అస్తమయం

గుంటూరుజిల్లాలో గొప్ప వదాన్యుడు

కారంచేడు, డిసెంబర్ 24:—

శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి ఈ ఉదయం 5 గంటలకు స్వర్గస్థులైనారు.

వీరు బాపట్ల తాలూకా బోర్డు అధ్యక్షులుగా రెండేళ్ళు, గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులుగా పదిహేను సంవత్సరాలు, ఎమ్. ఎల్. సి.గా పది హారేళ్ళు, గుంటూరు జిల్లా విద్యా కౌన్సిల్‌లో మూడేళ్ళు పనిచేశారు. ఆంధ్ర సెనేట్ సభ్యులుగా, తిరుపతి బోర్డు సభ్యులుగా పనిచేశారు.

ఉదార పురుషులు, భూస్వాములు. శారదా నికేతనం, వినయాశ్రమం వంటి సంస్థలకు విరివిగా సహాయపడ్డారు.

ప్రస్తుతం వీరి వయస్సు 69. ఐదుగురు కుమారులు. వారిలో శాసన సభ్యులు శ్రీ చంద్రమౌళి ఒకరు. మిగతా ఇద్దరు: జె. మదన్ మోహన్ చౌదరి, జె. అన్నయ్య చౌదరి గార్లు. వీరు శ్రీ ముక్కామల అమ్మిరాజు (తణుకు) గారి వియ్యంకులు.

ఈ ఉదయం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై బ్రహ్మాండమైన ఊరేగింపుతో శ్మశాన వాటికకు తీసుకువెళ్ళారు. చుట్టుపక్కల గ్రామాలనుండి పదివేలదాకా ప్రజలు పాల్గొన్నారు. వారి గౌరవార్థం నేడు స్థానిక కళాశాల, కారంచేడు హైస్కూలు మూతవేశారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘంపట్ల రాష్ట్ర ప్రభుత్వం అలక్ష్యం

—: x :—

సంఘం అధ్యక్షుడు శ్రీ అచ్యుతరెడ్డి ఆరోపణ

(ఏపీ విలేఖరి)   హైదరాబాద్, డిసెంబర్ 24:—

తెలంగాణా ప్రాంతీయ సంఘం సిఫారసులకు రాష్ట్రప్రభుత్వం అంత విలువనిస్తున్నట్లు కనిపించటంలేదని, ఈ సంఘాన్ని ప్రభుత్వం అలక్ష్యంచేస్తున్నదని ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి విన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆరోపించారు.

ఈ విషయాన్ని తెలంగాణా ప్రాంతీయ సంఘం గత రెండురోజుల నుంచి చర్చిస్తున్నదని, ప్రస్తుత పరిస్థితి ఇకముందుకూడా కొనసాగితే ఈ సంఘం వలన ప్రయోజనం ఏమీ ఉండదని సభ్యులు అభిప్రాయ పడుతున్నారని ఆయన చెప్పారు.

తెలంగాణా ప్రాంతం అభివృద్ధి విషయంలోనూ, ఆ ప్రాంతానికి చెందిన ఉద్యోగుల విషయంలోకూడ రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపుతున్నదని శ్రీ అచ్యుతరెడ్డి ఆరోపించారు.

తెలంగాణా ప్రాంతం ప్రయోజనాలను కాపాడటానికి ఏర్పాటు చేయబడిన ఈ సంఘం సలహాలను రాష్ట్ర ప్రభుత్వం సాధారణంగా ఆమోదిస్తుంటుంది. శేవాభిప్రాయం వస్తే అవిషయాన్ని గవర్నర్ ముందుంచుతారు.

ఏ సైరి కావాలన్నా తెప్పించుకోవటానికి ఏ ఉద్యోగినైనా పిలిపించటానికి ఈ సంఘం పైనా అధికారం ఉన్నది. అయితే తన ఉద్యోగులు ఈ సంఘం ఇబ్బంది పెడుతున్నదని గత మే నెలనుంచి రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. అందువేత ఈ సంఘానికి కావలసిన సమాచారాన్ని ఆయా మంత్రులే ఇస్తారు గాని కార్యదర్శులు ఇవ్వరని ప్రభుత్వం తెలియచేసింది.

శాసనసభకు కూడా ఇవ్వని కొన్ని రికార్డులు తప్ప మిగిలిన రికార్డులన్నీ ఈ సంఘానికి చెందిన ఉపసంఘాలకు లభ్యం చేయబడగలవని ముఖ్య మంత్రి ఆగస్టులో అంగీకరించారు. కాని మంత్రి అనుమతించనిదె ఆ శాఖకు చెందిన ఏ ఉద్యోగి కూడా ఈ ఉపసంఘాల ముందు హాజరుకాదని ముఖ్య మంత్రి ఇటీవల ఈ సంఘానికి తెలియచేశారు.

దీనికి సంబంధించి వైఖరిని తొలగించి పరిశీలించవలసినదిగా కేంద్రం సూచించినదని శ్రీ అచ్యుతరెడ్డి విలేఖరులు ప్రశ్నించగా అంగీకరించారు. అయితే తాను ఆ తర్వాత కేంద్ర హోంమంత్రిని కలిసికొని విషయమంతా వివరించానని, ఈ వైఖరిని న్యాయశాఖచేత పరిశీలింప చేయవలసిందిగా కేంద్ర హోం మంత్రి హోంశాఖ జాయింట్ సెక్రటరీకి చెప్పారని శ్రీ రెడ్డి అన్నారు. ఆ తర్వాత కేంద్రంనుంచి ఎలాంటి ఉత్తర్వులూ రాలేదని అందువేత కేంద్ర హోం మంత్రి తాని చ్చిన వివరణతో సంతృప్తి చెందారని భావించ వలసివస్తున్నదని, దాని ఫలితంగా ఆ వైఖరి అమలులో ఉన్నట్లే అని కూడ శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు.

ఈ సంఘం తనకు కావలసిన సమాచారాన్ని ఉద్యోగులను కాక మంత్రులనే అడగటానికి అభ్యం

(మిగతా 2 వ పేజీలో)

బాబూజీ

"మామూలు రోజులలో ఆఫీసు టైమ్ అయిపోయిన తర్వాత కూడా కూర్చుని పని చేయడానికి నా కేమీ అభ్యంతరంలేదు — కాని క్రిస్మస్ పండుగ ముందు రోజున మాత్రం కాదు!"

భావనగర్ మహాసభ అధికార తీర్మానాలు

కాంగ్రెస్ హైకమాండు సభ్యుల సభలో తుదినిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 24:—

భావనగర్ మహాసభలో ప్రవేశపెట్టే మూడు అధికార తీర్మానాల ముసాయిదాలపై కాంగ్రెస్ హైకమాండుకు చెందిన సీనియర్ సభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశంలో తుది నిర్ణయం జరిగింది. ఈ తీర్మానాల పూర్తి పాఠాలను రేపు ప్రకటిస్తారు.

జాతీయ సమైక్యత, ప్లానింగు, పంచాయితీ రాజ్ స్థాపన, విదేశ వ్యవహారాలు — ఈ మూడింటిపైన తీర్మానాలు తయారుచేశారు. అస్సాంలో ఇటీవల జరిగిన సంఘటనల దృష్ట్యా జాతీయ సమైక్యతపై ఆమోదించిన తీర్మానం చాల ముఖ్యమైనది.

కాంగ్రెస్ మహాసభకు ప్రత్యేక రైళ్లు

ప్రయాణీకులకు సూచనలు

హైదరాబాద్, డిసెంబరు 24:—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నేడొక ప్రకటన కావిస్తూ సర్దార్‌నగర్ కాంగ్రెస్ మహాసభకు హాజరుకాబోయే ఎ. ఐ. సి. సి. సభ్యులు, పర్యవేక్షకులు సర్దార్‌నగర్‌కు సరాసరి టిక్కెట్లు కొనుక్కోవలసినదిగా తెలియచేసింది. సర్దార్‌నగర్‌కు సరాసరి టిక్కెట్లు దొరక్కపోయినట్లయితే, భావనగర్‌నుంచి సర్దార్ నగర్‌కు రైల్వే అధికారులు టిక్కెట్లు యిచ్చేటట్లుగా ఆహ్వానసంఘం ఏర్పాట్లు కావించినదని, పై ప్రకటన వివరించినది.

జనవరి 3 వ, 5 వ తేదీలలో 16—00, 22—35 గంటలకు రెండు ప్రత్యేక రైళ్లు అహమ్మదాబాద్‌నుంచి సర్దార్‌నగర్‌కు బయలుదేరతాయి. అదికాక మరి 3 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయబడ్డాయి.

లండన్‌కు శ్రీకృష్ణమీనన్ రాక

27 వ తేదీన స్వదేశానికి ఆగమనం

లండన్, డిసెంబరు 24:—

భారతదేశ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, న్యూయార్కు నుంచి నేడిక్కడకు విమానంలో చేరుకొన్నారు. ఆయన 27 వ తేదీ మంగళ వారం లండన్‌నుంచి స్వదేశానికి బయలుదేరుతారు.

కొమరవోలులోని శ్రీ బొప్పన హనుమంతరావు బేసిక్ ట్రైనింగ్‌స్కూలును ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈ నెల 17 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రంలో పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకూడా వున్నారు.

శాస్త్ర పరిశోధనలకు తృతీయ ప్రణాళికలో రు. 55 కోట్లు

—: x :—

ప్లానింగ్ కమిషన్‌తో చర్చించిన పిదప తుది నిర్ణయం జరిగినట్లు వార్త

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:—

ప్రణాళికాసంఘంతో చర్చలు జరిపినమీదట, శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనసంఘంలి సుమారు 55 కోట్ల రూపాయలఖర్చు అంచనాతో శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన అభివృద్ధికి ఒక షష్ఠసూత్ర కార్యక్రమాన్ని రూపొందించింది.

రెండు జాతీయ ప్రయోగశాలలను స్థాపించడం కూడా యీ కార్యక్రమంలో ఒక భాగం.

ఈ కార్యక్రమం ప్రకారం, తృతీయ ప్రణాళికలో జరిగే పరిశోధన అభివృద్ధి పథకాలు:

ప్రస్తుతం దేశంలో వున్న ప్రయోగశాలల కార్యకలాపాలను ఎంత వీలైతే అంతటా, ప్రయోగాత్మక, పారిశ్రామిక పరిశోధనలకు తగు అవకాశాలను కల్పించడం, ద్వితీయ ప్రణాళికలో ప్రారంభించబడిన శాస్త్ర, పారిశ్రామిక సంస్థల నిర్మాణాన్ని పూర్తిచేయటం, ప్రస్తుతం ఉన్న ప్రయోగశాలలలో నూతన విభాగాలను ఏర్పాటు చేయటం, శాస్త్ర, పారిశ్రామిక రంగాలలో పనిచేసేవారికి స్కాలర్‌షిప్పులు, మొదలైన సౌకర్యాలను కల్పించడం, విశ్వవిద్యాలయాలలో నూతన పరిశోధనలకు యిటుపై ప్రోత్సాహం యివ్వడం.

దేశంలో నాల్గవ ప్రాంతీయ పరిశోధనాలయాన్ని స్థాపించే అవకాశాన్ని గురించి కూడా యోచించడం జరుగుతున్నది.

తృతీయప్రణాళికలో ప్రారంభం పరిశోధన సంస్థలకు అధికప్రాధాన్యం యివ్వడం, 20 కోట్ల రూపాయలు యీ సంస్థల కార్యక్రమాలకోసం ఖర్చుచేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. సహకార పద్ధతులపై సాగించబడే శాస్త్రీయ పరిశోధన దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర వహించి, ఇది సమస్యలు భారీగా చేస్తారు.

క్రొత్తగా ఏర్పడిన 55 కోట్ల రూపాయల లోనూ ప్రస్తుతం ఉన్న పథకాలను సంఘటిత పరచడానికి కొత్త సంస్థలను విభాగాలను ప్రారంభించడానికి పరిశ్రమలతో పరిశోధనలను ప్రోత్సహించడానికి సిబ్బందికి సదుపాయాలు కల్పించడానికీ,సుమారు 30కోట్లరూపాయలు ఖర్చవుతుంది. 1960—61 సంవత్సరంలో ప్రారంభించబడిన కార్యకలాపాల ఖర్చు సుమారు 25 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

ఈ కార్యక్రమం క్రింద స్థాపించబడే రెండు జాతీయ పరిశోధనశాలలతో కలిపి, శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా మండలి స్థాపించిన వివిధ పరిశోధన సంస్థలసంఖ్య 26 నుంచి 28 కి పెరుగుతుంది. వీటిలో ఒకటి సుమారు 100 లక్షల రూపాయల ఖర్చుతో హైదరాబాదులో హైడ్రో లియం పరిశోధనకై స్థాపించబడుతుంది. రెండవది జాతీయ జీవశాస్త్ర పరిశోధనాలయం. దీనికి సుమారు 1 కోటి రూపాయలు ఖర్చు కాగలదు. దీనిని ఎక్కడ స్థాపించేదీ యింకా నిర్ణయం కాలేదు.

ఇవి కాక కేంద్ర ప్రణాళికా పరిశోధన సంస్థ ప్రాంతీయ విభాగానికి అనుబంధంగా ఒకటి అగ్నిమాపక పరిశోధన కేంద్రం కూడా స్థాపించబడుతుంది. దీనికి సుమారు 40 లక్షల ఖర్చు కాగలదని అంచనా వేశారు.

(8 వ కాలం తరువాయి)

పెట్టుబడిస్థాయి పెరిగిన పథకాల అమలు జరుగుతుండడం అవసరం. వాటి ఫలితాలను విధానంలో లోపాలు ఎలాంటి వనరుల ... దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి నియమించబడిన సాంకేతిక సమితి సంఘం యొక్క నివేదిక పూర్తయింది. వాట్ని ప్రచురించిన వెంటనే వ్యాపారస్థులు, పారిశ్రామికులు దానిని పరిశీలించి దానిలో పేర్కొన్న అంశాలను కాలంగాపుండే పరిస్థితుల అనిశ్చితికి, దేశాభివృద్ధికి పూనుకోవాలి."

శ్రీ పచ్చిపులుసు వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

తాజా వార్తలు
[3 వ పేజీలో]

సంత్ ఫతేసింగ్‌కు ప్రమాద పరిస్థితి

—: x :—

పంజాబీ సుబాకై ఆమరణ నిరశనదీక్ష పూనిన అకాలీదళ్ 'నియంత'

అమృతసర్, డిసెంబరు 24 :—

ఆమరణనిరశనదీక్ష పూనిన అకాలీదళ్ పంజాబీసుబా ఉద్యమ "నియంత" సంత్‌ఫతేసింగ్ పరిస్థితి, దీక్ష ఆరవరోజైన నేడు "బాగా దిగజారి"నట్లు వైద్యులు ప్రకటించారు.

ఆయన రక్తపుపోటు హెచ్చుతున్నట్లు, పడిపోయినట్లు వారు తెలియ జేశారు.

సంత్ ఫతేసింగ్ పరిస్థితి పట్ల తమ ఆందోళన ప్రకటిస్తూ వారు ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌కు, ప్రధాని మంత్రి శ్రీ నెహ్రూకు తంతివార్తలు పంపించారు.

అకాలీదళ్ కూడా దొక్కెం కలిగించేదో పరిసిం ఎం కోరుతూ, డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు, శ్రీ నెహ్రూకు, ప్రజాసోషలిస్టు నాయకులైన శ్రీ అశోక్‌మెహతా, శ్రీ ఎన్. జి. గోరేలకు, లోక్‌సభ ఉపనాయకుడైన సర్దార్ హుకుం సింగ్‌కు తంతివార్తలు పంపించారు.

కాకినాడ స్టేషన్ పునర్నిర్మాణం

రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయం

కాకినాడ, డిసెంబరు 24:—

కాకినాడ రైల్వేస్టేషన్‌ను పునర్నిర్మించడానికి రైల్వే మంత్రిత్వశాఖ అంగీకరించినట్లు ఈ కార్యక్రమం వెంటనే ప్రారంభం కానున్నట్లు పార్లమెంటు సభ్యులు శ్రీ మొసలికంటి తిరుమలరావు, నేడిక్కడ తూర్పుగోదావరి జిల్లా రైల్వే ప్రయాణీకుల సంఘం కార్యదర్శి శ్రీ యన్. యస్. కృష్ణాజీకి తెలియ చేశారు.

ప్రభుత్వోద్యోగాలలో వెనుకబడిన వర్గాలకు స్థానాల కేటాయింపు

—: x :—

అధికం చేస్తూ రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 24:—

రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగాలలో ఇకనుంచి షెడ్యూల్డ్ కులాలకు తెగలకు నూటికి 17 స్థానాలు, వెనుకబడిన తరగతులకు నూటికి 38 వంతుల స్థానాలు ప్రత్యేకించాలని పాత ఉత్తర్వును సవరిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

ఇప్పుడు అమలులోవున్న ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డు కులాలకు నూటికి 14 వంతులు, వెనుక బడిన తరగతులకు 25 వంతుల స్థానాలు ప్రత్యేకించబడివున్నవి.

తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం షెడ్యూల్డు కులాలకు జాతులకు, నూటికి 18స్థానాలు, వెనుక బడిన తరగతులకు నూటికి 25 స్థానాలు ప్రత్యేకించబడి వున్నవి.

1955 లో షెడ్యూల్డు కులాలకు జాతులకు స్థానాల ప్రత్యేకింపు ఆంధ్రప్రాంతంలోని 1951 వ సంవత్సరపు జనాభా లెక్కలను ఆధారంగా తీసుకొని నిర్ణయించబడినవని రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వివరించింది.

నాటి అప్పటికి వెనుకబడిన తరగతుల జనాభా వివరాలు లభ్యంకానందువల్ల వారికి ప్రత్యేకించిన స్థానాలు జనాభా ప్రాతిపదికపై నిర్ణయించబడలేదని ఈ ప్రకటన వివరిస్తున్నది.

తెలంగాణా ప్రాంతంలో షెడ్యూల్డు కులాలకు, జాతులకు, నూటికి 18 స్థానాలు ప్రత్యేకించబడినవి. కాని, వెనుకబడిన తరగతులకు మాత్రం ఇలాంటి ప్రత్యేకింపు ఏమీ లేదు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన అనంతరం రాష్ట్రమంతటా ఒకేపద్ధతి అమలులో ఉంచటం కోసం, ఈ విషయంలో ఆంధ్రప్రాంతంలోని నిబంధనలనే అమల్లోనికితెస్తూ తెలంగాణాలో కూడ వర్తింపచేయాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

1951 జనాభాలెక్కల ఆధారంగా షెడ్యూల్డు కులాల, జాతుల, వెనుకబడినవర్గాల జనాభా వివరాలను ప్రాతిపదికగా తీసుకుని ప్రభుత్వోద్యోగాలలో వారికి ప్రత్యేకించవలసిన స్థానాలు ఈ ప్రకారం ఉండాలని ప్రభుత్వం నిర్ణయించినదని ఈ ప్రకటన తెలుపుతున్నది.

షెడ్యూల్డు కులాలకు, జాతులకు, నూటికి 17.

వెనుకబడిన తరగతులకు నూటికి 38.

బహిరంగపోటీద్వారా నూటికి 45.

ప్రభుత్వోద్యోగాల ప్రత్యేకింపులోని ఈ మార్పు కారణంగా రొటేషన్ ద్వారా జరిగే నియామకాల పద్ధతికూడ మారాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ సవరింపు ఉత్తర్వు 1961 డిసెంబరు 19 వ తేదీనుండి అమలులోకి వస్తుంది.

ప్రయివేటు రంగంలో కొత్త పరిశ్రమల స్థాపన

—: x :—

పారిశ్రామికవేత్తలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)   విజయవాడ, డిసెంబరు 24:—

ఆంధ్రప్రదేశ్‌లో భారీపరిశ్రమలు స్థాపించుకొనేందుకు ఎక్కువ అవకాశాలు గలవనీ, పారిశ్రామికవేత్తలు, వాణిజ్యసంస్థలవారు ప్రైవేటు రంగంలో ఎక్కువగా పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రావాలనీ ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం స్థానిక పారిశ్రామిక వాణిజ్యమండలి ఆయిదవ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

శాసన మండలి సభ్యులు శ్రీ తుమ్మలపల్లి పిండిపరదరావు సభకు అధ్యక్షత వహించారు. గుజరాతీమండలి నూతనభవనాలలో జరిగిన, ఈ సభకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుకూడా హాజరైనారు. గుజరాతీ మండలి విద్యాలయం బాలికలు సభా ప్రారంభంలో నృత్యప్రదర్శనలు చేశారు.

వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. శ్రీ తుమ్మలపల్లి పిండిపరదరావు తన ప్రసంగంలో పరిశ్రమలకూ, ప్రభుత్వానికీ మధ్యగల చిన్న చిన్న సమస్యలు పరిష్కరించి ప్రస్తుతంవున్న అనిశ్చితపరిస్థితిని తొలగించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని రైసుమిల్లుల వ్యాపారస్థుల ఇబ్బందులను వివరించారు. వాణిజ్య మండలులు, ఆనుభవీయ సంస్థలు సంఘటితంగా పనిచేసి తమ సమస్యలను పరిష్కరించుకోవా లన్నారు.

శ్రీ కాళేశ్వరరావు సందేశం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇలా అన్నారు: "అమ్మకం పన్ను, ఆదాయం పన్నులతోబాటుగా ముఖ్యమైనవి. మీరు పన్నులు చెల్లిస్తున్నందున మీకు కొన్ని హక్కులు వున్నాయి. మీరు ఒప్పుడు పన్నులు కొనుక్కోనేవారినుంచి వసూలు చేస్తున్నారు. ఉద్యోగస్థులు మిమ్మల్ని ఒత్తిడి చేస్తున్నారు. ఈ ఉద్యోగస్థులపత్తిడి ప్రతిశాఖలోనూ వుంది. ఉద్యోగస్థులు తాము ప్రవర్తించవలసినంత రీతిగా ప్రవర్తిస్తున్నా రని నమ్మేవాణ్ణి కాను నేను. మీకూ కొంత బాధ్యతవుంది. మీరు లెక్కలు సరిగా నిర్వహించాలి. ప్రభుత్వం పన్నులు వేయ్యవలెనా [illegible] తీర్మానానికి వస్తుంది. వెయ్యడం మంచిదే. [illegible], ఆ పన్నును అంతకు వెనక సంవత్సరాలకు కూడా కట్టమనడం న్యాయంకాదు. ఆర్థికమంత్రి ఈ విషయంలో ఆలోచించి న్యాయంకలుగచేయాలని మీ తరపున నేను చెప్తున్నాను. పరిశ్రమలు, ఉద్యోగస్థులు, మధ్య రక్షణ పద్ధతి అవలంబించే వాళ్ళం కాదు. వర్తకవృత్తి మనదేశంలో చాలా ఉన్నతమైనది. సేద్యవృత్తి కున్నంత గౌరవం దానికీ వుంది."

గుంటూరు ఇండియన్ ఛాంబర్ అధ్యక్షులు శ్రీ మద్ది సుదర్శనం తమ అభినందనలు తెలియజేశారు. మండలికార్యదర్శి శ్రీ సోమరాజు ఆంజనేయులు పంతులు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. విజయవాడ కాఫీ, రెస్టారెంట్స్, కిరాణా మర్చంట్సు, హోటల్ అసోసియేషన్, కూరగాయల సంఘం, గన్నీ వ్యాపారుల సంఘం, మొదలైన సంస్థలవారు మంత్రికి విజ్ఞప్తులు సమర్పించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తర్వాత ఇలా ప్రసంగించారు: "మీరు అనేక విమర్శలు చేశారు. సంతోషం. అమ్మకంపన్ను ప్రభుత్వానికి కావలసినదైందని శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు చెప్పారు. నాకు దురాశ లేదు. కాని ఆశమాత్రం వుంది. ప్రభుత్వానికి రాకూడదని డబ్బును అన్యాయంగా వసూలుచేద్దామనే ఉద్దేశ్యం లేదు. మీ సంఘం కట్టుదిట్టంగా వుండి మీ సంఘాన్ని చూస్తే అధికార్లకుసైతం భయంవేసేటట్లు ఎదిగేయాలి. మీరు న్యాయంగా ప్రవర్తించి నప్పుడు, మీరు న్యాయమైన సలహాలు ఇచ్చినప్పుడు నేను వాటిని గౌరవిస్తాను. నేను నా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించలేను. ప్రజాస్వామికంలో నిరంకుశత్వానికి తావు లేదు. ఆ శాఖను నిర్వహిస్తున్నాం గనుక కొంతవరకు నామాట చెల్లుతుంది. అయిన ఆయన, న్యాయమైన కోర్కెలు తప్పక ప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రభుత్వానికి నిష్కామమైన ఆయుధంగా మాడా లేనే జాగంతేను."

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆమ్మకంపన్ను విషయం ప్రస్తావించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 1956 లో 4.50 కోట్ల రూపాయలు అమ్మకంపన్ను ద్వారా ఆదాయం వచ్చిందనీ, ఇప్పుడు అది 16 కోట్ల రూపాయలకు పెరిగిందనీ, ఇది ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చే వనరులలో ముఖ్యమైందనీ అన్నారు. ఇప్పటి పద్ధతిప్రకారం ఇంకా అమ్మకంపన్ను ద్వారా ఆదాయం రావలసి వున్నదని అన్నారు. అమ్మకంపన్ను తర్వాత భూమి పన్ను ప్రధానమైనదనీ, 11 కోట్ల రూపాయలు వస్తుందని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఏనదేశం శ్రీమోరార్జీ స్వయంగా

(మిగతా 5 వ కాలంలో)

ఆంధ్రప్రభుత్వ ఆధిపత్యమున శాస్త్రోక్తముగా తయారైన

INCO'S easy flow Statesman FOUNTAIN PEN INK
Sponsored by Ind. Com. Govt. of A. P.

స్టేట్స్‌మన్

సిరానే వాడి బహుమతు లకు ప్రయత్నించండి.

వివరములు దుకాణదారుని అడిగి తెలుసుకోండి.

డిస్ట్రిబ్యూటర్లు:— (కృష్ణా, గుంటూరు, నెల్లూరు, వరంగల్, ఖమ్మం జిల్లాలకు)

స్పార్క్ జనరల్ ఏజన్సీస్, విజయవాడ-1.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

విజయవాడ గవర్నరు పేటలో 650 చ. గ. స్థలములో యున్న మేడ షుమారు 55,000 లకు అమ్మబడును. వివరములకు : బాక్సు నెం. 1049 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

కుటీర పరిశ్రమలు

కొత్త కాటేజి ఇండస్ట్రీ బుక్‌లో ముడిసరుకుల సాధన సంపత్తి మెషినరీలు సహా వివిధ లాభసాటి పరిశ్రమల వివరములు కలవు. ధర రు. 8—50 పోస్టేజి రు. 1—. వివరములకు :
COTTAGE INDUSTRY (AVE-138)
P.B. No. 1262, Angoori Bagh, Delhi

మెషినరీ అమ్మకం

ఒక సరికొత్త, (ఇంకా వరిజనల్ ప్యాకింగు తోనే ఉన్నది) తిగమేకులు, పానల్‌పిన్, తయారు చేయు మిషనరీ, తగిన పరికరములతో అమ్మబడును. 3" వరకు మేకులు తయారు చేయవచ్చు. వివరములకు బాక్సు నెం. 1048, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

యువతీ యువకులకు గమనిక

హిందూ వివాహ సంబంధములకొరకు మాకు వ్రాయండి. 15. న. పై. స్టాంపు పంపితే దరఖాస్తు ఫారము అందజేయగలము. ఆంధ్రమేట్రిమోనియల్ ఇన్ఫరమేషన్ బ్యూరో, వివేకనగర్ హైదరాబాద్. 20.

స్నేహితులు కావలెనా ?

మన దేశములోను, విదేశములలోను స్త్రీ పురుష స్నేహితులు కావలెనంటే 25 న.పై.తో మాకు వ్రాయండి. (ఆంధ్రదేశములో 1953లో ప్రప్రథమముగా స్థాపించబడినది.)
WORLD FAMOUS PEN FRIENDS SOCIETY, VIJAYAWADA-1.

టెండరు నోటీసు

భీమవరం మునిసిపాలిటి

ఈ దిగువతెలిపిన పనులకు పన్నులు చేయుటకు సీలు వేసిన టెండర్లు మున్సిపలు కమీషనరు గారిచే ది 5—1—1961 వ తేదీ సాయంత్రం 4 గం. వరకు తీసుకొనబడును.

1) ట్రాక్టరు వెనుకచక్రములకు డన్‌లప్ కంపెనీ టైరు సైజు 11—36 (1) ఒకటి
2) ట్రాక్టరు ట్రయిలరుకు డన్‌లప్ కంపెనీ టైర్లు సైజు 7.50—16 (4) నాలుగు
3) ట్రాక్టరు ట్రయిలరుకు రెండవ అయిటములో తెలిపిన సైజుగల టైర్లు ఉపయోగపడు డిస్కులు (4) నాలుగు

పైదరు పనులకు ఆర్డరు యిచ్చిన 15 రోజుల లోగా సప్లయి చేయవలెను.

ఇందుకూరి సుబ్బరాజు, కమీషనరు.

ప్రకటన

వెలిగండ్ల పంచాయతీ సమితి

నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా, వెలిగండ్ల పంచాయతీ సమితిలో గ్రామరోడ్లు వేయుటకు, శంకరరోడ్లు వేయుటకు, స్కూల్సు బిల్డింగులు కట్టించుటకు, బ్లాకు ఆఫీసు బిల్డింగులు, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బందికి వసతి గృహములు కట్టించుట, ప్రాథమికఆరోగ్యకేంద్రము, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బంది వసతి గృహములు కట్టించుట మొదలగు పనులు చేయుటకు వెలిగండ్ల సమితి బ్లాకులో తమపేరు కాంట్రాక్టరుగ రిజిష్టరు చేయించుకొనగోరు అర్హులు వెలిగండ్ల పంచాయితీ, సమితి, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారికి దరఖాస్తులు పంపుకొనుచూ, తమ పేరు రిజిష్టరు చేయించుకొనుటకు గాను రూ.25లు 'వెలిగండ్ల పంచాయితీ సమితి ఫండ్సు' అను పద్దుకు గవర్నమెంటు ట్రెజరీకి కట్టవలెను దరఖాస్తులతో జతపరచి పంపవలెను.

(సం). యం. శంకరయ్య,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

జ్యోతిష్యము

ఫీజు వేసిన కవరులో 5 ప్రశ్నలను పంపిన ఆకవరును విప్పకనే దేవీ ఉపాసనలో సరియైన జవాబులు పంపబడును. వి. పి. రు. 2, శ్రీ గాయత్రి మంత్రాలయం, పి. బి. నం. 808. బెంగుళూరు—2.

వైద్యము

దీర్ఘ రోగములకు నమ్మకమైన చికిత్సకులు రాపూస్ ప్రొడక్ట్సు, పాత్తూరి వారి తోట, గుంటూరు—1. వీరు పరికరముల సహాయం లేకుండానే నాడి పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. క్యాటలాగుఉచితము.

కావలెను

నార్తు ఇండియాలో ఆధునికమైన ఒక పెద్ద ప్రెసిషన్ ఇంజనీరింగుపరిశ్రమకు, టూల్ రూముకు, మెషీన్ షాపుకు, దిగువ తరగతుల నిపుణులైన పనివారు కావలెను. అప్రెంటిసు శిక్షణ పొంది బ్లూ ప్రింట్సు అర్థం చేసు కొనగలిగి, ఆధునికమైన మెషీన్ టూల్సును ఆపరేట్ చేయడంలో కనీసము మూడునంవత్సరాల అనుభవం కలిగి వుండవలెను.

టర్నర్లు, మిల్లర్లు, షేపర్లు, యూనివర్సల్ గ్రైండర్లు, సర్ఫేస్ గ్రైండర్లు, టూల్, కట్టర్ గ్రైండర్లు, జిగ్ బోరింగ్ ఆపరేటర్లు, ఫిట్టర్లు, డైమేకర్లు.

అర్హతలు, అనుభవము, ప్రస్తుతం చేస్తున్న పని, కావలసిన పారితోషకము లేదా దినసరి కనీస కూలి, మొదలైనవివరములుతెలుపుతూ, యోగ్యతా పత్రముల కాపీలతో దిగువఅడ్రెసుకు వ్రాయండి. బాక్సు నం. 205 ఎం. కేరాఫ్ ఆంధ్రప్రభ,

శ్రీ శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ అష్టమి
1960 డిశంబర్ 25, ఆదివారం
శుద్ధ అష్టమి రా 7—43 వరకు
ఉత్తరాభాద్ర రా 7—59
వర్జ్యం: ఉ. 7–15 నుండు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 25, ఆదివారం

సంగీత సంప్రదాయాలు

మద్రాసు మ్యూజిక్ అకాడమీ 34 వ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్, త్యాగరాజాది మహా వాగ్గేయకారుల కృతులను వాని మూల స్వరూపంలో టేపు రికార్డు చేయించి భద్రపరచడం అత్యంతావశ్యకమంటూ చేసిన హెచ్చరిక అవశ్యం పాటించదగింది.

ఏ మహాకృతులైనా వాని సుస్వరూపంలో నిలబెట్టక పోతే, కొంతకాలానికి రూపుమారి, గాయకుల స్వచ్ఛంద ప్రజ్ఞా విశేషాలనుబట్టి ఇంకెవేవో నూతన రూపాలు ధరించడం సహజం. ఇది ఆ గాయకుల శక్తి సామర్థ్యాలను ప్రకటిస్తే ప్రకటించవచ్చుగాని, అసలు కృతికారుల ప్రతిభావిశేషానికి జోహారు లర్పించడం కానేరదు.

జయదేవాది మహనీయుల గేయాలు నేడు సర్వత్రా ఎవరికి తోచినట్లు వారు గానంచెయ్యడం చూస్తున్నాము. అవి బాగుంటున్నవా లేదా అని కాదు ప్రశ్న. జయదేవుని కాలంలో ఇవి గానంచెయ్యబడ్డ తీరు లుప్తం కావడంమాత్రం ఒక మహాభాగ్యాన్ని దేశం కోల్పోవడమే అవుతుంది.

అష్టపదులలో జయదేవుని ప్రతిభ సాహిత్యభాగంలోనే కాక సంగీతభాగంలో కూడా మహోజ్జ్వలంగా ప్రకాశించి ఉండడం సహజం. కేవలం సాహిత్యరచనతోనే అతని ప్రజ్ఞను పరిమితం చేసుకుని సంతోషించడం మన అల్పజ్ఞతతో అతనిపట్ల అపచారం చేయ్యడమే.

భగవత్కీర్తనలు వేలకొలదిగా వివిధ రసవద్వర్ణనలతో రచించిన మహామహుడు శ్రీ అన్నమాచార్యుని రచనలు ఎలా పాడుకోవాలో తెలియకపోవడం వల్ల, క్రొత్తగా ఇప్పుడు వాటిని స్వరపరచి సముద్ధరించవలసిన దయనీయస్థితి యేర్పడ్డది. ఇప్పుడు స్వరపరిచే బాణీ ఎంత చక్కగా ఉన్నప్పటికీ, అన్నమాచార్యుడు పాడుకొన్న బాణీకుండే ప్రత్యేకత పరమపవిత్రమైనదికదా!

కర్ణాటక సంగీత సంప్రదాయానికి త్రిమూర్తులనదగిన త్యాగరాజు, దీక్షిత, శ్యామశాస్త్రుల వారి రచనలకుండే విశిష్టత మరింత చెప్పుకోదగ్గది. తమ ఉపాస్యదేవతలను వారు తపగాన రస వాహినులలో ఓలలాడించారు. ప్రాణప్రతిష్ఠ పొందిన దేవతారూపాలు వారి కీర్తనలు. సాహిత్యమనే చుక్కాని చేపట్టి గానప్రవాహంలో తమ ఆత్మనౌకను వారు మహదానందమహార్ణవంలోనికి నడిపించుకొనిపోయారు. 'నాదసుధారసం బిలను నరాకృతాయె' అని తన రాముని అప్యాయతతో వర్ణించుకున్నాడు త్యాగరాజు. ఇట్టి గానబ్రహ్మల కీర్తనాపద్ధతిని లుప్తం కానివ్వడం ఎన్నటికైనా క్షమార్హమౌతుందా?

అదృష్టవశాత్తూ ఆ కీర్తనల కట్టు ఇప్పటికీ నిలిచిఉంది. అనేక మహావిద్వాంసులకు అనవరతోత్సాహం కల్పిస్తూ ఉన్నది. అయితే, సొంత పోకడలనేవి కొన్ని వీటిలో ప్రవేశించి, వీటి స్వరూపస్వభావాలు మార్చివెయ్యకుండా, విశుద్ధమైన యీ పద్ధతులను శ్రీ రాజమన్నార్ చెప్పినట్టు జాగ్రత్తగా టేపు రికార్డు చేయించి భద్రం చెయ్యడం అవశ్యకర్తవ్యం.

సభాధ్యక్షులు శ్రీ జయరామయ్యర్ చెప్పిన విధంగా ఒక్కొక్క కీర్తనలో ఒక్కొక్క రాగపు విశిష్టాంశలలో ఒక్కొక్కదానిని నిబంధించారీ వాగ్గేయకారులు. వివిధరాగాల ప్రస్తార విశేషాలకుకూడా ఈ విధంగా వారు రాచబాట లేర్పరిచారు. కొన్ని నూతనరాగాలు కూడా తమ ప్రతిభా విశేషంచే వారు కనుగొని ప్రచారంలోకి తెచ్చినట్టు చెప్పబడుతున్నది. ఈ రాగాల సుస్వరూపాలనుకూడా టేపురికార్డింగు చేయించడం అవసరమే. ఎల్లకాలానికీ సంగీత విద్యార్థుల కివి చక్కని ఉత్తేజం కల్పిస్తూ ఉండగలవు.

సంగీతాఖ్యానం విషయంలో, శ్రీ జయరామయ్యర్ సూచించిన మరొక్క విషయం కూడా ఇప్పట్టున జ్ఞాపకం చేసుకోవలసి ఉన్నది. గాత్రశిక్షణయందు మనవారు ఇతోధిక శ్రద్ధ వహించవలసి ఉన్నదని ఆయన హెచ్చరిక చేశారు. హిందూస్థానీ గాయకులలో కానవచ్చే గాత్రపటిమ మన కర్ణాటక గాయకులలో అరుదని సామాన్యంగా పెద్ద లెల్లరిప్పుడు అంగీకరిస్తున్నారు. విద్యాప్రదర్శనమే ప్రధానమై, గాత్ర సౌష్ఠవానికి ఇవ్వవలసినంత విలువ ఇవ్వకపోవడం చాల పెద్ద లోపమే. ఇదికూడా సర్దుబాటయినప్పుడే మన కర్ణాటక గాయకుల ప్రతిభ విశుద్ధకాంతులతో ప్రకాశించ గలిగేది.

లౌడ్‌స్పీకర్లతో నిమిత్తంలేకనే 1500 మంది శ్రోతలు సుఖంగా కూర్చుండి చక్కగా సంగీతం వినడానికి వీలైన క్రొత్త పద్ధతిలో మందిర మొకటి తమ అకాడమీ నిర్మింపబోతున్నట్టు శ్రీ జయరామయ్యర్ చెప్పారు. గాయకులకూ, శ్రోతలకూ ఆత్యంతికమైన ఆత్మీయానుబంధం నెలకొల్పడానికి ఇట్టి ఏర్పాటు ఎంతో సహాయకారి అవుతుందనడానికి సందేహం లేదు.

సభాపతి శ్రీ కాళేశ్వరరావుకు సన్మానం

విజయవా., డిసెంబరు 24:— ఆంధ్ర అసెంబ్లీ స్పీకరు పద్మభూషణ డాక్టర్ అయ్యదేవర కాళేశ్వరరావుగారికి, ఆంధ్ర విశ్వవిద్యాలయం "డాక్టరు" బిరుదు ప్రసాదించిన సందర్భాన్ని పురస్కరించుకొని రేపు సాయంత్రం గం. 4—30 లకు ఆంధ్ర శాసనమండలి ఉపాధ్యక్షుడు డా. జి. యస్. రాజుగారి అధ్యక్షతను శ్రీ లక్ష్మీనారాయణస్వామి వైశ్య కళ్యాణమండిరంలో సన్మానం జరుగుతుంది.

ఆస్టెండ్ ప్రయాణీకులకు ఇబ్బంది

బ్రసెల్సు, డిశంబరు 23:— బెల్జియంలో ప్రతిపక్షాలవారు సాగిస్తున్న సమ్మెఫలితంగా క్రిస్మస్ ఉత్సవాలకు హాజరయ్యే నిమిత్తం ఆస్టెండ్‌కు వెడుతున్న అనేకమంది ప్రయాణీకులు మధ్యదోవలోనే ఆగిపోవలసి వచ్చింది

"నిజాయితీ ఒకటే ప్రపంచ శాంతికి ఏకైక మార్గం"

: x :

క్రిస్మస్ సందేశంలో పోప్ విజ్ఞప్తి

వాటికన్‌సిటీ, డిసెంబర్ 23:— ప్రమాదభరితమైన ప్రస్తుతదినాలలో, ప్రపంచ నాయకులంతా తమ చర్యలలో నిజాయితీకి నీతికీ ప్రాధాన్య మిచ్చి ప్రవర్తించినప్పుడే సుస్థిర శాంతి ఏర్పడగలదని క్రైస్తవ మతగురువు పోప్ జాన్, తన పరిపాలనాకాలంలో మూడవసారిగా క్రిస్మస్ సందేశమిస్తూ ఉద్ఘాటించారు.

పోప్‌తమ సందేశంలో ఇంకా ఇలా అన్నారు: "ప్రపంచ పరిస్థితులు నానాటికీ విషమంగా పరిణమిస్తున్నట్టు తోస్తున్నది. పలు దేశాల నుంచి వినవచ్చే వార్తలు ఆందోళన కలగజేస్తున్నవి. సాంఘిక వ్యవస్థకు ప్రమాదం కలిగించే పరిణామాలు మాత్రమేకాక, మానవుల అంతరాత్మలను దుర్బలంచేసే విషమ పరిణామాలు కూడా సంభవిస్తున్నవి. ఈ పరిస్థితులలో ప్రపంచ నాయకులకు, ప్రజలకు నేను ఇవ్వగల క్రిస్మస్ సందేశం ఒకటే. ప్రపంచ నాయకులు చిత్తశుద్ధితో, నిజాయితీతో ప్రవర్తించినప్పుడే ప్రపంచ శాంతి పరిరక్షింపబడుతుంది.

గొప్ప, తక్కువ అన్న వ్యత్యాసాలను రూపుమాపడానికి సమైక్య కృషి జరపాలి."

కాథలిక్కులు ఎట్టి పరిస్థితులలో కాని అంత్యానికి తల ఒగ్గరాదని పోప్ తమ క్రిస్మస్ సందేశంలో హెచ్చరించారు.



హైదరాబాద్ లేఖ

స్త్రీల కళాశాలల్లో సంతాన నిరోధ ప్రచారం సమంజసమా? ★★★ ఉస్మానియాయూనివర్శిటీ పరీక్షాఫలితాలపై దేశ్‌ముఖ్ వ్యాఖ్య★★★ కొన్ని వర్గాలలో అది కల్గించిన సంచలనం ★★★ కళాశాలల ప్రవేశంలో ప్రతిభకు స్థానం ★★★ రాజకీయ రంగంలో ఎత్తుపై ఎత్తులు ★★★ కొత్త మంత్రులు నలుగురే; కాని ఏ నల్గురు?

డిసెంబరు మాసాంతం అన్నందుకు తదనుగుణంగానే రాజధాని నగరంలో వివిధ కార్యక్రమాల ధృతి యీవారంలో ఒక్కుమ్మడిగా హెచ్చింది. ఉస్మానియా యూనివర్శిటీ స్నాతకోత్సవం, అఖిలభారత మలేరియా, ఫైలేరియా వర్కర్ల సమావేశం, కుటుంబ నియంత్రణ దినోత్సవం, యూనివర్శిటీలో బ్రిటిష్ కౌన్సిల్ వారు ఏర్పాటుచేసిన ఇంగ్లీషు సాహిత్య సెమినార్, ఓరియంట్ లాంగ్మన్స్ ప్రచురణకర్తలు నిర్వహించిన పెంగ్విన్ పుస్తకాల ప్రదర్శనం — యిలా ఎటు చూసినా ఏదో ఒక ఉత్సవం, కార్యక్రమం. ఇవి యిలా ఉంటూండగానే నగరంలోని చర్చీలలో ప్రత్యేక క్రిస్‌మస్ కెరోల్ బృంద గానాలు, ప్రార్థనలు, హిందూ దేవాలయాల్లో హరికథ, భజన సప్తాహాలక్షపాలు. నగర సాంఘిక జీవనంలో యిదొక అత్యంత చైతన్యవంతమైన వారం.

ఇన్ని కార్యక్రమాల మధ్య రాజకీయ రంగం ఉక్కిరిబిక్కిరై నేపథ్యరంగంలో ఉండిపోయిందా అంటే — ఎంతమాత్రం లేదు. యథాప్రకారం అదీ చైతన్యవంతంగానే ఉంది. రీజియనల్ కమిటీ రెండుమూడు రోజులు సమావేశమై తెలంగాణా ప్రత్యేక సమస్యలు చర్చించు కుంది. యూనిట్ఫ్రంటు ప్రతినిధులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి నివాసగృహంలో తరుచు సమావేశం అవుతూనే వచ్చారు. శ్రీ సంజీవరెడ్డిగారు యథాప్రకారం బెంగుళూరునుండి ఢిల్లీ వెళుతూ బేగంపేట విమానాశ్రయంలో యూనిట్ఫ్రంటు ప్రతినిధులనూ శ్రీ పల్లంరాజుగారినీ కలుసుకుని ముచ్చటించారు. ఇలా ఏరంగాని కారంగంలో కార్యక్రమాలు సమానాంతరంగా సాగిపోయాయి.

సామాజికంగా కార్యక్రమాల హడావుడినిబట్టి చూస్తే యీ వారం మంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారి వారం అనవచ్చు. అఖిలభారత మలేరియా, ఫైలేరియా వర్కర్ల సమావేశం యీవారం హైదరాబాదులో దిగ్విజయంగా జరిగింది. శ్రీ రాజుగారు రాష్ట్రానికి ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి అయి యించుమించు ఏడాది కావస్తున్నది. క్రిందటి జనవరిలో మంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారం చేసి తిరిగి వచ్చి మిత్రులతో, "నాకు ఆరోగ్య, వైద్య శాఖలు యిచ్చారు." అన్నప్పుడు ఆయన మిత్రులొకరు, "అవి చాలా ముఖ్యమయిన శాఖలు. తలుచుకుంటే వాటి ద్వారా ఎంతసేవైనా చేయవచ్చు. బ్రిటనులో అనూరిన్ బెవాన్ ఆరోగ్య శాఖ మంత్రిగానే పదవి ప్రారంభించి, విప్లవాత్మకమైన మార్పులు తెచ్చాడు." అన్నారు. శ్రీ పి. వి. జి. రాజుగారు తత్తుల్యమైన చైతన్యంతోనే తన శాఖలను నిర్వహిస్తున్నట్లుగా ఉంది. ఈ ఏడాదిలో ఆయన వైద్య, ఆరోగ్యశాఖలకు సంబంధించిన అయిదు అలిండియా సమావేశాలు యిప్పటికి హైదరాబాదులో ఏర్పాటు చేయించారు. తద్వారా ఆ రెండు శాఖలకూ హైదరాబాదు నగరం ఆలిండియాకేంద్రం అయేటట్లుప్రయత్నిస్తున్నారు. అది సామాన్యమైన కృషి కాదు. ఇప్పటికి మన రాజధానిలో ఒక్క ఏడాదిలో జరిగిన సమావేశాలు యివి: (1) ఆలిండియా అసోసియేషన్ ఆఫ్ పాథాలజిస్ట్స్ అండ్ ఫిజియాలజిస్ట్స్ వారి వార్షిక సమావేశం, (2) ఆలిండియా శ్రెవీస్ కాన్ఫరెన్సు, (3) ఆలిండియా మెడికల్ ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు (4) ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి సలహాసంఘ సమావేశాలు, (5) మలేరియా కాన్ఫరెన్సు.

ఇది కాక — అఖిలభారత కుటుంబ నియంత్రణ సమావేశం వచ్చే జనవరిలో హైదరాబాదులో జరుగనున్నది. ఇవన్నీ శ్రీరాజుగారి కృషికీ, పలుకుబడికీ నిదర్శనం. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ తరుచు హైదరాబాదు వస్తూంటారు. ఆయనకూ, రాజుగారికీ మధ్య చక్కని సుహృద్భావం ఉన్నది. కేంద్రం నుండి ఆరోగ్య వైద్య శాఖలకు మన రాష్ట్రానికి ఇతోధికమైన గ్రాంటులు యిప్పించడానికే ఆయన ప్రయత్నిస్తున్నారు.

కుటుంబ నియంత్రణం

ఈవారంలో జరిగిన కుటుంబ నియంత్రణ దినోత్సవంలో శ్రీ రాజుగారు కొన్ని ప్రకటనలు చేశారు. కుటుంబ నియంత్రణం, సంతాన నిరోధక చర్యలు, — వీటిని గురించిన నైతిక వాగ్వివాదాలు అటుంచుదాము. అవి ఎంతవరకూ నైతికంగా సమర్థనీయం — అంటే దేశంలో రకరకాల అభిప్రాయా లున్నాయి. కాని — కుటుంబ నియంత్రణం అన్నది ఒక పాలసీగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించి ప్రచారం చేస్తున్నది, ప్లానింగు కమిషన్ దేశంలో కుటుంబ నియంత్రణం కోసం కృషి చేస్తున్నది. ప్రభుత్వ విధానమే అది అయినప్పుడు, రాష్ట్రప్రభుత్వాలు సైతం ఆ మార్గములో కృషి చేయడం అసంగతం కాదు. కుటుంబ నియంత్రణంకోసం స్త్రీలు గాని, పురుషులు కాని ఆపరేషన్ చేయించు కోవడం వ్యక్తిగతంగా తనకు ఆమోదకరం కాదని శ్రీ పి. వి. జి. అన్నారు. మానసికంగా, సైకలాజికల్‌గా ఆపద్ధతి వాంఛనీయం కాదన్నారు. అంతకన్న, సంతాన నిరోధక సాధనాలు వినియోగించడమే శ్రేయస్కరం అన్నారు. ఆ సాధనాలను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీ నొకటి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్ప చేయడానికి తాను ప్రయత్నిస్తి నన్నారు. ప్రయివేటు రంగంలో అటువంటి ఫ్యాక్టరీ ఒకటి ఎవరైనా నెలకొల్పితే, ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసే మొత్తం సరుకును ప్రభుత్వం కొనివేసి, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు సప్లయి చేస్తుందన్నారు.

మొత్తంమీద కుటుంబ నియంత్రణం గురించిన ఆలోచన, ప్రచారం, వాటి స్థాయి ఎక్కువవుతున్నది. ఇది గమనిస్తున్న కొందరు బాహాటంగానే తమ భయాందోళనలను వ్యక్తపరుస్తున్నారు. దీని ఆవశ్యకత గురించి, ప్రభుత్వం తీసుకోదలచిన చర్యల గురించి, మంత్రిగారు వివరించి నంతవరకూ బాగానే ఉంది. మూడవ ప్రణాళికా కాలంలో రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ నియంత్రణ కోసం ఏటేటా 35 లక్షల రూపాయలు ఖర్చుపెడుతుం దన్నారు బాగానే ఉంది, గ్రామీణ ప్రజలలో సంతాన నిరోధక సాధనాలను ఉచితంగా పంచిపెట్టడానికి ప్రయత్నిస్తుం దన్నారు, పోనీ అని దాన్ని సరిపెట్టుకుందాము. కుటుంబ నియంత్రణ కార్యక్రమ నిర్వహణకోసం దానిని మెటర్నిటీ సర్వీసుతో కలిపివేసి ఒక ప్రత్యేక 'డైరెక్టరేటు' ఆధ్వర్యం క్రింద ఉంచి, ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి, క్లినిక్, డిస్పెన్సరీలోనూ కుటుంబ నియంత్రణ సదుపాయాలు ప్రజలకు అందుబాటులోఉండేటట్లు చేస్తామన్నారు దానికీ సరే నందాము. ఆతరువాత మంత్రిగారు సెలవిచ్చిన యింకొక అభిప్రాయం మాత్రం మనల్ని ఆశ్చర్య చకితులను చేస్తుంది. పైవన్నీ జరిగాక క్రమక్రమంగా స్త్రీల కళాశాలల్లో కూడా కుటుంబ నియంత్రణ గురించిన విద్య గరపడానికి ఏర్పాట్లు జరుగుతా యన్నారు.

స్త్రీల కాలేజీలలో కుటుంబ నియంత్రణ విద్య, ప్రబోధం అనేసరికి — అది విద్యార్హమైన విషయమే. ఆ స్థాయికి మన సమాజం యింకా రాలేదు. బహుశా రాదు కూడా. బాధ్యతాయుతులైన విజ్ఞులెవరూ అలాంటిచర్యను ఆమోదించరు సరిగదా — ప్రతిఘటించి తీరుతారు. ప్రస్తుతానికి ఒక్కలాగ మనం సరిపెట్టుకుందాము: ఏదో ఉత్సాహంకొద్దీ మంత్రిగారు ఆమాటలు అని ఉంటారు

ఏమైనా — యీ కొత్తకొత్త విప్లవభావాల ప్రబోధ ప్రభావం సమాజంపైనా, ముఖ్యంగా యువలోకంపైనా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

దేశముఖ్ యథార్థవాదం

ఈ ఏడాది ఉస్మానియా యూనివర్శిటీ స్నాతకోత్సవఉపన్యాసం శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ గారు యిచ్చారు. ఆయన ఉపన్యాసంలో చాలా ప్రత్యేకత లున్నాయి. మామూలు కాన్వకేషన్ ఉపన్యాసాల ధోరణులలో అది నడవలేదు. చాలా చిన్న ఉపన్యాసం, ముక్తసరిగా ఉంది. పైగా నిర్మొహమాటంగా ఉంది. పాలకవర్గాలకు అంతగా రుచించనిభావాలు ఎన్నో ఆ ఉపన్యాసంలో శ్రీ దేశ్‌ముఖ్ వెలువరించారు. కాన్వకేషన్ ముగిసిన తర్వాత రాజధానిలోని రాజకీయ, విద్యా రంగాలలో శ్రీ దేశ్‌ముఖ్ ప్రసంగం తీవ్రమైన విమర్శకు గురి అయింది. బహుశా — యథార్థవాదీ బంధువిరోధి అన్న సూక్తి ప్రకారం అది అనివార్య మేమో. ఓం ప్రథమం తనప్రసంగంలోఉస్మానియా యూనివర్శిటీ భవనాల గురించీ, గార్డెన్సు గురించీ ఎత్తుకున్నారు. తోటలూ భవనాలూ వాటి సంరక్షణకోసం ఉస్మానియా యూనివర్శిటీ ఏటేటా అయిదు లక్షల రూపాయిలు ఖర్చు చేస్తుంది. అలా ఖర్చుపెట్ట వలసిన అవసరం ఉన్న యూనివర్శిటీ ఇండియా మొత్తంమీద మరొకటి లేదన్నారు. అంత వైభవోపేతంగా ఉన్న యూనివర్శిటీ యొక్క వార్షిక పరీక్షా ఫలితాలు మాత్రం చాలా నిరాశా కరంగా ఉన్నా యన్నారు. 1958—59 పరీక్షా ఫలితాలను సమీక్షిస్తూ, అంకెలను వివరిస్తూ — ఫలితాలు ఏవీ బాగులేవన్నారు. యూనివర్శిటీ త్వరగా మేలుకుని యిల్లు చక్కబెట్టుకోక పోతే — యూనివర్శిటీ గ్రాంట్సు కమీషన్ వారు యివ్వవలసిన గ్రాంటులు యివ్వక పోవచ్చు నన్నారు.

ఆ విధంగా ఆయన ప్రసంగించటం చాలా మందికి బాధ కలిగించింది. ఆటు తరువాత వృత్తి కళాశాలలో విద్యార్థులను చేర్చుకోవడం గురించి ప్రస్తావిస్తూ, తక్కువ మార్కులు తెచ్చుకున్న ప్రతిభలేని విద్యార్థులను చేర్చుకోవడం చాలా అనర్థాలకు దారితీసి, జాతి పురోగతికే అడ్డం వస్తుందని హెచ్చరించారు. నూటికి 45 లేక 50 మార్కులకు తక్కువ తెచ్చుకున్న విద్యార్థులకు వృత్తి, సాంకేతిక అవకాశాలలో చోటు యివ్వడం — వారు ఏ కులానికి చెందినవారైనా సరే — జాతీయ సంపదను, అవకాశాలను దుర్వినియోగం చేయడమే నన్నారు. కళాశాలలో ప్రవేశానికి ప్రతిభతప్ప యింకొక కొలమానం అసలు ఉండకూడ దన్నారు.

రాజకీయ వర్గాలలో, పాలకవర్గాలలో ఆయన ఉపన్యాసం చాలా సంచలనాన్ని కలిగించింది. నేడు వృత్తి కళాశాలల్లో సీట్ల పంపకంలోని తతంగాలు అందరికీ తెలుసు. ప్రభుత్వమే రాజకీయ కారణాల వల్ల జోక్యం చేసుకుని రకరకాల పద్ధతులు అమలులో పెట్టింది. వాటివల్ల ముమ్ముందు సమాజానికి చాలా దుష్ఫలితాలు కలుగుతాయని హెచ్చరిస్తున్న వారిని అభివృద్ధి నిరోధకులుగా జమ కట్టడంకూడా చూస్తున్నాము. శ్రీ పి.వి.జి. రాజుగారు ఆరోగ్య శాఖా మంత్రి అయిన కొత్త రోజులలో ఒక ప్రకటన చేశారు. వైద్య కళాశాలలలో ముమ్ముందు నూటికి యాభై శాతం సీట్లు కేవలం 'మెరిట్'(ప్రతిభ) ఒక్కటే కొలబద్దగా తీసుకుని యివ్వడం జరుగుతుం దన్నారు. ఆయన ప్రకటనను హర్షిస్తూ, సమర్థిస్తూ 'హిందూ' వంటి పత్రికలు సంపాదకీయాలు కూడా వ్రాశాయి. కాని, తీరా కాలేజీలు తెరిచాక చూస్తే అవిధానం అమలులోకి రాలేదు. శ్రీ పి. వి. జి. రాజుగారు మళ్లీ ఆ ప్రసక్తి తీసుకురాలేదు. నాటికి నేడు తిరిగి శ్రీ దేశముఖ్‌వంటి ప్రజ్ఞాశాలి, భావుకుడు, ఆ ప్రసక్తి తీసుకువచ్చి, నిర్మొహమాటంగా ప్రసంగించి నగరంలోని రాజకీయ వర్గాలవారికి ఆగ్రహం తెప్పించారు.

• • •

వృత్తి కళాశాలలు, విద్య, ప్రతిభ — అనేసరికి యీవారం రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఒక జీ. ఓ. గురించి కూడా ప్రసంగించ వలసి ఉంటుంది. మొన్న 19 వ తారీకున రాష్ట్ర ప్రభుత్వం ఒక ఆర్డరు జారీచేసింది. (జి. ఓ. ఎం. ఎస్. నెం. 1899) దాని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వంలోని ఉద్యోగాలు కులాల వారీగా ఏ నిష్పత్తిలో భర్తీ చేయాలో నిర్ణయించింది. ఇంతవరకూ అమల్లో ఉన్న పద్ధతి ప్రకారం ప్రతి 100 ఉద్యోగాలకూ —

షెడ్యూలు తెగలు, జాతులకు	16
వెనుకబడిన జాతులవారికి	25
ఓపెన్ కాంపిటీషన్ ద్వారా	59

యిచ్చి భర్తీ చేయవలసి ఉంటుంది.

పై జి. ఓ. ప్రకారం యీ క్రింది కొత్త నిష్పత్తి అమలులోకి వస్తుంది:

ప్రతి 100 ఉద్యోగాలలోనూ —

షెడ్యూలు జాతి తెగలవారికి	17
వెనుకబడిన జాతులవారికి	38
ఓపెన్ కాంపిటీషన్ ద్వారా	45

యిచ్చి భర్తీ చేయవలసి ఉంటుంది.

ఈ మార్పుకు కారణం వివరించింది ప్రభుత్వం. ఆంధ్ర — తెలంగాణాల విలీకరణ జరుగక పూర్వం 1955 లో ఆంధ్రలో ఏర్పరచిన నిష్పత్తి యింతవరకూ అమలులో ఉందట. ఆ నిష్పత్తి 1951 జనాభాలెక్కల ప్రాతిపదికపై జరిగిందట. ఇప్పుడు మొత్తం ఆంధ్రప్రదేశ్‌ను లెక్కలోకి తీసుకుని ఆదే 1951 జనాభా లెక్కల ప్రాతిపదికపై చూస్తే — కొత్త నిష్పత్తి అవసరమని తేలిందట.

ఐతే — ఒక్క విషయం: మార్పు అవసరమనే అంగీకరించుదాము. ప్రాతిపదిక జనాభా లెక్కలే అయినప్పుడు — యింకొక్క రెండుమాసాలు ఆగితే ఫిబ్రవరి 1961 లో జనాభా లెక్కల సేకరణ జరుగుతున్నది కదా! పదేళ్ల క్రితం లెక్కల ఆధారంగా యీవాళ ఆర్జంటుగా మార్పు చేయడం కంటె, యింకొక్క రెండు నెలలు ఓపికపట్టి, సరికొత్త సెన్సస్ ప్రకారం కొత్త నిష్పత్తి ఏర్పాటు చేయడం ఎక్కువ వాంఛనీయం గదా! సరిగ్గా సెన్సస్ సేకరణ ప్రారంభంలోనే యీ కొత్త నిర్ణయపు అవశ్యకత ప్రభుత్వానికి ఏల కలిగిందో, వాటి రాజకీయావసరాలేమిటో అభిజ్ఞవర్గాలకు తెలియాలిగాని—సామాన్యుల ఆలోచనకు అంతు చిక్కదు.

ఎత్తులపై ఎత్తులు

పాలకవర్గ రాజకీయాలు యథాతథంగా రకరకాల యెత్తులపై యెత్తులతో సాగిపోతున్నాయి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని సత్వరం ఏర్పాటు చేయడానికి యూనిటీ ఫ్రంటు వర్గం వారు సంతకాలు సేకరిస్తున్నారు. ఇప్పటికి నూరు వరకూ సంతకాలు జరిగాయనీ, రేపు సోమవారం నాటికి కనీసం నూటయాభై పూర్తవుతాయనీ, అభిజ్ఞ వర్గాలవారు బాహాటంగానే అంటున్నారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి నివాసగృహంలో యూనిటీఫ్రంటు సభ్యులు తరుచు సమావేశమై అనంతర కార్యక్రమం ఆలోచిస్తున్నారు.

ఆ సమావేశాలు ఎలా పరిపాటి అయాయో అలాగే శ్రీ సంజీవరెడ్డిగారు తరుచు దక్షిణాదినుండి ఢిల్లీ వెళుతూ మార్గ మధ్యంలో బేగంపేట విమానాశ్రయంలో ఆగి, ముఖ్యులతో మంతనాలు జరపడం కూడా పరిపాటి అయింది. మొన్న బుధవారం సాయంత్రం అలాగే శ్రీ రెడ్డిగారిని విమానాశ్రయంలో శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ పి. నరసింగరావు, శ్రీ పల్లంరాజు ప్రభృతులు కలుసుకున్నారు. అప్పుడు శ్రీ సుబ్బారెడ్డిగారు ఒక మాట అన్నారట. "అస్తమానమూ 'హైదరాబాద్' తరలి ఢిల్లీ వెళ్లడం యింక కుదరదు. ఇంక ఢిల్లీయే హైదరాబాద్ రావలసి ఉంటుంది" అని. శ్రీ సంజీవరెడ్డిగారు నవ్వేసి, "దానికేం! అలాగే జరుగుతుంది." అన్నారట.

నలుగుతున్న సమస్య కొత్త మంత్రులను తీసుకోవడం. కొత్తగా నలుగురిని తీసుకోవడానికి శ్రీ సంజీవయ్యగారికి అభ్యంతరం లేదు. కాని— ఏ నలుగురు? — అనేదగ్గిర ఉభయ వర్గాలవారికీ ఏకీభావం కుదరడంలేదు. సమస్య ఎలా పరిష్కార మవుతుంది?

మొన్న శ్రీ సంజీవరెడ్డిగారు ప్రస్తావవశాత్ మాటాడుతూ, ఉభయవర్గాలూ ఆమోదించిన పేర్లు అయితే గాని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు తమ ఆమోదాన్ని యివ్వక పోవచ్చునని సూచించారట.

వీటన్నింటిని బట్టి చూస్తే — అభిజ్ఞవర్గాల వారికే కొన్ని సందేహాలు కలుగు తున్నాయి. అసలు మంత్రివర్గ విస్తరణ అనేది జరుగుతుందా అని. ఏదో ఒక సాకుతో కాలహరణం జరగడం, యింతలో భావనగర్ కాంగ్రెస్ అయిపోయి ఎన్నికల సమయం దగ్గర పడడం — కొత్తగా ఎవరైనా మంత్రులు అవడమే తటస్థిస్తే వారి పదవీకాలం పట్టుమని ఒక ఏడాది కూడా ఉండక పోవచ్చును. అంత ఆఖరు సమయంలో పదవులు స్వీకరించినా — ప్రజలలో అది ఎటువంటి అభిప్రాయాన్ని కలిగిస్తుందనేది యింకొక ప్రశ్న. అనంతమైన యీ సందేహాలతో, మళ్లీ పట్టుదలలతో ఉభయ వర్గాలవారి ఆలోచనలూ కలతబారి పోతున్నాయి.

గురువారం నాటి సాయంత్రం యూనిటీ ఫ్రంటు ప్రతినిధులు సమావేశమై చర్చించుకున్నారుట, అందులో కొందరు కేవలం మంత్రివర్గ విస్తరణతోనే తృప్తిపడరని తేలింది. వారు కోరుతున్నదీ, పట్టుపడుతున్నదీ — తక్షణం లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ సమావేశం. సంతకాల సేకరణద్వారా అటువంటి సమావేశం జరిగితే, మెజారిటీ ఫ్రంటు పక్షం ఉన్నారో, అధికార పక్షం ఉన్నారో తేలిపోతుంది. మెజారిటీ ఫ్రంటుపక్షమై ఉన్నప్పుడుమంత్రివర్గ విస్తరణ ఒక్కటే కాక, సంపూర్ణమైన మార్పులు కొన్ని కావాలని ఫ్రంటు ప్రతినిధులు పట్టుపట్టవచ్చును. అపుడు శాఖల పునర్విభజన, కొందరు మంత్రుల నిష్క్రమణ—యివి కూడా షరతులుగా పరిణమించవచ్చును. వాటి పర్యవసానం ఎక్కడికి దారి తీస్తుందో ఎవరు చెప్పగలరు?

ఒక్కటే మాత్రం నిజం. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ పాలకవర్గ రాజకీయాలు మరీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయి. ప్రజాభిమానం చూరగొనడానికి ఇది సమయమైన ప్రవర్తనేనా అనే ఆందోళనకూడా వారికి లేకుండా పోతున్నది. వ్యక్తిగతమైన పట్టుదల, కార్పణ్యాలు, ఆవే ముఖ్యమై కూర్చున్నాయి.

పెంగ్విన్ ప్రదర్శనం

ఉక్కిరి బిక్కిరి చేసే ఈ రాజకీయాల అయోమయంలోంచి, పద్మవ్యూహంలోంచి బయటపడి, నగరంలో ఆహ్లాదకరమైన కార్యక్రమం ఒకటి కావలసినవారికి యీవారం ఓరియంటల్ లాంగ్మన్స్ కంపెనీవారు ఏర్పాటుచేసిన పెంగ్విన్ ప్రచురణల ప్రదర్శనం చాలా ఆనందాన్ని కలుగ చేసింది. పెంగ్విన్ ప్రచురణలు అనే సరికి ఇంగ్లీషు భాష తెలిసిన ప్రతివారికి వారి మనోనేత్రంముందు కొన్ని వందల పుస్తకాలు నారింజరంగు, నీలం, ఆకుపచ్చ రంగుల అట్టలతో సాక్షాత్కరిస్తాయి.

పాతిక సంవత్సరాల క్రితం ఇంగ్లండులో స్థాపించబడిన పెంగ్విన్ ప్రచురణ సంస్థ—క్రమంగా ప్రపంచంలోని అక్షరాస్యులందరికీ ఒక అనధికార యూనివర్శిటీవలె ఉపకరించిందని ప్రపంచ భావుకులందరూ జోహార్లర్పించారు. ఆ సంస్థ ఒకేఒక ఆశయంతో ఆరంభమైంది. ప్రపంచ సాహిత్యంలోని ఉత్తమ గ్రంథాలను అతి సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండేటంత చవక ధరలో ప్రచురించి అందించడము. పెంగ్విన్‌వారు ఆవిషయంలో సంపూర్ణవిజయాన్ని సాధించి, గ్రంథ ప్రచురణలోనే ఒక విప్లవం సాధించారు.

ఈ పాతిక సంవత్సరాలలోనూ పెంగ్విన్‌సంస్థ సుమారు రెండువేల గ్రంథాలను ప్రచురించింది. ఈ మధ్యనే రజతోత్సవం జరుపుకొంది. ఆ సందర్భంలో ఇండియాలోని ముఖ్య నగరాలలో కూడా వేర్వేరు తేదీలలో ప్రదర్శనలు ఏర్పాటూ చేశారు మొన్న 22, 23, 24 తేదీలలో ఓరియంట్ లాంగ్మన్స్ వారు హైదరాబాదులో పెంగ్విన్ ప్రదర్శన జరిపారు. కంపెనీ స్థానిక ప్రతినిధి శ్రీ కళా శ్రీరామమూర్తి గారు పత్రికా ప్రతినిధులకు తేనీటివిందు ఏర్పాటుచేసి, ప్రదర్శనను పరిచయం చేశారు. అతిథులకూ, ప్రేక్షకులకూ, ఆయన చిరునవ్వుతో స్వాగతం పలికి 'పెంగ్విన్' ఆశయాలనూ, యింతవరకూ సాధించిన కృషినీ వివరించారు.

నగరంలోని సాహిత్య ప్రియులు, విద్యార్థులు, భావుకులు, కాలేజీ అధ్యాపకులు బహుళంగా వచ్చి ప్రదర్శనాన్ని తిలకించి, వెయ్యికి పైగా ఉన్న పెంగ్విన్ 'టైటిల్సు'ను చూసి విందు భోజనాన్ని తిలకించినట్లు సంతృప్తి చెందారు. నిరాడంబరంగా సాగిపోయిన యీ ప్రదర్శనానికి రాజకీయ నాయకులెవరూ ప్రారంభోత్సవం చేయకపోవడం ఒక ప్రత్యేకత.

ఆధునికమైన ప్రపంచ సాహిత్యాన్ని విజ్ఞానాన్ని అందించే పుస్తక విక్రయ శాలలు జంట నగరాలలో చాలా తక్కువ. మద్రాసులో వలె యిక్కడ పుస్తక ప్రియులకు ఆధునిక విజ్ఞానంతో పరిచయం చేసుకొనే అవకాశాలంతగా లేవు. ఈ ప్రదర్శనంతో ఓరియంటల్ లాంగ్మన్స్‌వారు ఒక కొత్తదారి తొక్కారు. ఇలాంటి ప్రదర్శనలను నగరంలోని విద్యావంతులు, సాహిత్య ప్రియులు, ఎక్కువగా ఆదరిస్తారని కూడా రుజువయింది. నగరంలోని విద్యావంతులకు విజ్ఞాన తృష్ణ, సాహిత్యాభిరుచి, సమృద్ధిగానే ఉన్నాయి. కాని ఆ నిష్పత్తిలో ఆధునిక ప్రచురణలను అందించే షాపులు వృద్ధి చెందడం లేదు. ఎందువల్లనో మరి!

టెక్నాలజీలో ఐదేళ్ల డిగ్రీ కోర్సు

1961 – 62 నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రారంభం

హైదరాబాదు, డిసెంబరు 23.— టెక్నాలజీలో 5 సంవత్సరాల డిగ్రీ కోర్సు (బాచెలర్ ఆఫ్ టెక్నాలజీ) ను వచ్చే విద్యా సంవత్సరం (1961—62) లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రవేశ పెడతారు. ఈ కోర్సు మొదటి సంవత్సరపు తరగతిలో ప్రవేశించేందుకు కనీసపు అర్హత ప్రీ—యూనివర్సిటీ కోర్సు (గణితం), లేక విశ్వవిద్యాలయంచే గుర్తించబడి, ప్రీ—యూనివర్సిటీ కోర్సుతో సమానమైన మరేదైనాకోర్సు. ప్రస్తుత విధానంక్రింద 1961 మార్చి పరీక్షలలో ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు యీ క్రింది నిబంధనలు వర్తిస్తాయని నేడు విశ్వవిద్యాలయం ఒకపత్రికా ప్రకటన గావించింది.

మొత్తం పరీక్షగాని, ఏదోఒక పార్టుగాని తప్పిన విద్యార్థులు ఆదేపరీక్షకు మూడుసార్లు కన్నా ఎక్కువ హాజరు కావడానికి వీలులేదు. 1961—62 నుంచి కొత్త పద్ధతి తరగతుల లోనికి చేర్చుకోబడే విద్యార్థులకు అన్ని విషయాల లోనూ కొత్త పద్ధతికి సంబంధించిన నిబంధనలు, పాఠ్యక్రమమే వర్తిస్తుంది.

శ్రీ అచ్యుతరెడ్డి ఆరోపణ

(1 వ పేజీ తరువాయి)

తర మేమిటి? అని ప్రశ్నించగా ఉప సంఘాల మంత్రులతో చర్చించటం కష్టమని ఆయన సమాధాన మిచ్చారు.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రితో, ప్రధాన కార్యదర్శితో, ప్రాంతీయ సంఘం నాయకునితో, ఉప ముఖ్యమంత్రితో చర్చించాలని తాను కోరానని, ముఖ్యమంత్రికి ఆరడజను లేఖలు కూడా వ్రాశానని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి నాలుగుసార్లు ఈ సమావేశం తేదీ నిర్ణయించి ఒక్కసారికూడా రానేలేదని, ఈ విషయం తానుఅనేకసార్లు ముఖ్యమంత్రిదృష్టికి తెచ్చానని, ఆయన ఈవిషయాన్ని తప్పించు తున్నట్లు తాను అనుకొంటున్నానని కూడా శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు. అనుకొన్న సమావేశాలకు హాజరు కాలేనందుకు విచారం తెలుపుతూ తర్వాత ఒకసారి ఈ సమావేశం జరపటానికి ఆమోదిస్తూ ముఖ్యమంత్రి ఈ ఉదయం కూడా తనకు లేఖ వ్రాశారని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రిగానీ, తెలంగాణా వారితోసహా ఇతర మంత్రులు గాని, తెలంగాణా ప్రాంతీయ సంఘం వ్యవహారాలలో శ్రద్ధ తీసుకొనటం లేదని తమ సంఘ సభ్యులు అభిప్రాయ పడుతున్నారని కూడా ఆయన అన్నారు.

గత మూడుసంవత్సరాలనుండి అంత సవ్యంగా సామరస్యంగానే జరిగిపోతున్నదనీ, ఆకస్మికంగా గత మే నెలనుండీ తమ సంఘం యిబ్బందులను ఎదుర్కొన వలసి వస్తున్నదనికూడా ఆయన ప్రకటించారు.

తెలంగాణా అభివృద్ధిపై ప్రభుత్వ నిర్లక్ష్యం

తెలంగాణా అభివృద్ధి పట్ల ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనటం లేదని ఆయన నిశితంగా విమర్శించారు. రెండవ ప్రణాళిక ప్రారంభించినప్పటినుంచి పాతవాటిని కొనసాగించడం తప్ప తెలంగాణాలో పెద్దదిగానీ, చిన్నదిగానీ, ఒక నీటిపారుదలపథకం కూడా కొత్తగా ప్రారంభించబడలేదని, శ్రీ రెడ్డి అన్నారు. పాతపథకాలకొనసాగింపుకుకూడా ప్రణాళికలో రు. 246లక్షలు కేటాయించగా, వాటిమీద యిప్పటికి ఖర్చుచేసింది రు. 147 లక్షలు మాత్రమే నని, దీనికి తెలంగాణా అధికార్ల అసమర్థతే కారణమని, ప్రభుత్వం ఆరోపిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

ప్రణాళిక పథకాలమీద యిప్పటి ప్రణాళిక ఖర్చుపెడితే తెలంగాణాలోని పథకాలకు
యించిన ధనమంతా మురిగిపోతుంద
భయపడుతున్నట్లు కూడా తెల 19.28
య సంఘం అధ్యక్షుడు చెప్పారు. 19.27
తమ సంఘం సిఫారసులను 19.10
చేయకుండా నిలిపివేస్తూ
ఆరోపించారు. 68.00
భేధాభిప్రాయము 15.00
పంపవలసి వుండటం 75.50
కుండా సిఫారసులన 80.50
కుండా నిర్లక్ష్యం 77.50
చారు. 19.32
ఉచిత నిర్బంధ 23.25
త్వం అతి త్వరగా
ఆతృత పడుతుండగా, ప్రాంతీయ సంఘం ...న్యం చేస్తున్నదని విద్యామంత్రి ఆరోపిస్తున్నారని ఇది నిజంకాదని శ్రీ అచ్యుతరెడ్డి ఖండించారు. ఈ పథకంమీద ప్రభుత్వానికి అంత శ్రద్ధవుంటే 6 మాసాలకుముందే బిల్లు ప్రవేశపెట్టవలసినదనీ, లేదా యీ బిల్లుకు సరిఅయిన కానూను ప్రస్తుతం తెలంగాణాలో ఉన్నది కనుక, దానినే తాత్కాలికంగా ఆంధ్రప్రాంతానికివర్తింపచేసుకొనవచ్చునని, ఆయన అన్నారు. ఈ విషయంలో నేరాన్ని ప్రాంతీయ సంఘం మీద వేయజూడటం, సమర్థనీయం కాదని కూడా శ్రీ రెడ్డి అన్నారు.

సీనియారిటీ విషయంలో తెలంగాణా ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్నదని ప్రాంతీయ సంఘానికి ప్రతిరోజూ అనేక ఫిర్యాదులు వస్తున్నవని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు.

తెలంగాణాకు చెందిన ఉద్యోగుల ప్రయోజనాలకు భిన్నంగా ప్రభుత్వం రోజూ ఉత్తర్వులిస్తున్నట్లు చెప్పబడుతున్నదని తెలంగాణాలోని సబార్డినేట్ ఉద్యోగాలను కూడా ఆంధ్రప్రాంతం వారితో నింపివేస్తున్నారని ఆయనఆరోపించారు.

ఈ విషయాలలో ప్రాంతీయ సంఘం జోక్యం కలిగించుకుని, చెప్పగలిగిన దేమైనా ఉన్నదో లేదో పరిశీలించడానికి ప్రాంతీయ సంఘం ఒక ఉపసంఘాన్ని నియమిస్తామని ఆయన చెప్పారు.

తెలంగాణా సెక్యూరిటీలను మిగులు ధనాన్ని రెండవ ప్రణాళికలో ఖర్చుకాకుండా మిగిలే ధనాన్ని తెలంగాణాప్రాంతం అభివృద్ధికివినియోగించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరడానికి ప్రాంతీయ సంఘం నేడు నిర్ణయించినదని ఆయన తెలియ చేశారు.

ఆర్థికమంత్రి ప్రకటన ప్రకారం తెలంగాణా సెక్యూరిటీలు మిగులు ధనం 1960 మార్చి 31 వ తేదీ నాటికి రు. 21.7 కోట్లు ఉన్నవి. ఇవికాక, ద్వితీయ ప్రణాళికలోని తెలంగాణా ప్రాంతపు పథకాల కేటాయింపులో 5 లేక 6 కోట్లరూపాయలు ఖర్చుకాకుండా మిగులవచ్చునని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

నెల్లకోట, నీలగిరి, డిసెంబరు 24:— మానవ సంక్షేమంకోసం శ్రీ స్వామి ప్రసన్నసంతగురు 1960డిసెంబరు 25 నుండి మూడు నెలలపాటు నీలగిరి కొండగుహలో మౌనము వహించి, తపస్సు చేయ సంకల్పించారు. (ఒ. ఏ.)



బాలగంగాధర తిలక్
వ్రాసిన
"రాజమండ్రి పాటలు"
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
సంక్రాంతి సంచికలో
చదవండి.

తెలుగుజాతి హృదయం రామభక్తికి నిలయం

రామాలయ సముద్ధరణ సంఘ సన్మానసభలో శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య అభిభాషణ

మద్రాసు మంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత క్రింద ఆంధ్ర దేవాదాయ మంత్రి శ్రీ చంద్రమౌళిచే అభినందన పత్ర సమర్పణ

భద్రాచలం, డిసెంబరు 24:—

"శ్రీరామాలయ సముద్ధరణకై 'ఆంధ్రప్రభ' ద్వారా మేము సేకరిస్తున్న నిధికి ఆంధ్రదేశంనలుమూలలనుంచి పిన్నలు, పెద్దలు, స్త్రీలు, పురుషులు, శ్రీమంతులు, సామాన్యులు, వారు వీరనే భేదం లేకుండా ఆబాలగోపాలం విరాళాలు పంపి అమితోత్సాహంతో సాయపడ్డారు. భౌతికవాదం ప్రబలుతున్న ఈ రోజులలో కూడా తెలుగు హృదయం భగవంతునికి నిలయమని రుజువు కావడమే ఈ నిధి సేకరణలో ముఖ్యోద్దేశం" అని 'ఆంధ్రప్రభ' సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు గురువారంనాడు ఇక్కడ తమ గౌరవార్థం జరిగిన సన్మానసభలో సమాధానం చెబుతూ అభిభాషించారు.

(ఈ సన్మానసభకు సంబంధించిన కొన్ని వివరాలు నిన్ననే ప్రచురించబడ్డాయి. మిగిలినవి ఇక్కడ పొందుపరచబడుతున్నాయి.)

శ్రీ శేషయ్యగారు తన సమాధానంలో ఇలా పేర్కొన్నారు:

"నా జీవితంలో ఇది ఒక గొప్ప యోగదినంగా, మహా పర్వదినంగా భావిస్తున్నాను. ఈ నాటి కార్యక్రమము కళ్లారా చూచి, చెవులారా విని నా జన్మ చరితార్థమైందని అనుకొంటున్నాను. అనేక పండితులు ప్రశంసించారు. కవులు ప్రస్తుతించారు. అమాత్యులు నేను చేసిన సేవను గోరంతలు కొండంతలుగా మార్చి ఉగ్గడించారు. వేలాది భక్తులు ఇక్కడ సమావేశమై శ్రద్ధతో నాలుగు గంటలు పైగా ప్రసంగాలు విన్నారు. నేను నిజంగా స్తంభీభూతుణ్ణి అయ్యాను. నా మనోగతభావాలు వ్యక్తీకరించడానికి మాటలు దొరకడంలేదు. ఇన్ని ప్రశంసలను పొందడానికి 'నాలోవున్న విశేష మేమి' అని ప్రశ్నించు కొన్నాను. ఎందుచేత మీ కృపావిశేషానికి ఇంతగా పాత్రుణ్ణి అయినానో నాకు తెలియకుండా ఉన్నది.

జన్మాంతర సుకృతమేదో తప్ప, ఈజన్మలో నేను చేసిన పుణ్యకార్యమేదీ ఇందుకు కారణం కాజాలదు. భద్రాద్రి రాముని సేవించా లన్న కుతూహలం చిరకాలంగా నాలో పాదుకొన్న మాట వాస్తవం. ముప్పయి సంవత్సరాలకు పైబడి మద్రాసులో నివాసం చెయ్యడంవల్ల భద్రగిరీశుని సందర్శించే అవకాశం నాకు లభించలేదు. 'ఆంధ్ర[...]' నిమిత్తంగా నేను కృష్ణాతీర [...] శ్రీ చంద్రమౌళిగారు భద్రాద్రిరామాలయ పునరుద్ధరణను సంకల్పించడం ఇంచుమించు ఒకేసారి జరిగింది. 'ఆంధ్రప్రభ' ద్వారా దేవాలయోద్ధరణకృషికి తోడ్పడి భద్రగిరివాసుని సేవిద్దామన్న కోరిక నాలో రేకెత్తింది. కాని సతతంలో, భగవంతుడిపై, దేవాలయాలలో భక్తి విశ్వాసాలు సన్నగిల్లుతున్న ఈ కాలంలో పత్రికద్వారా నేను చేయగల ప్రయత్నం జయప్రదం కాగలదాఅన్న శంకలు ఆదిలో నాకు కలుగకపోలేదు. అయినా, రాముడు తెలుగువారికి అభిమానదేవుడన్న నమ్మకంతో, శ్రీచంద్రమౌళిగారి ప్రోత్సాహబలంతో ఆంధ్రప్రభద్వారా నిధిసేకరణకు పూనుకొన్నాను. [...] భద్రాద్రిసీతారాముని సేవించేఅవకాశం కల్గడం మహద్భాగ్యంగా భావించాను.

శ్రీ రామనాథ గోయెంకాగారు ఐదువేల రూపాయల విరాళ మంపి ఈ ఉద్యమంపట్ల తమ సద్భావాన్ని ప్రకటించారు. ఆంధ్రదేశం నలుమూలల నుంచి పిన్నలు, పెద్దలు, స్త్రీలు, పురుషులు, శ్రీమంతులు, సామాన్యులు, వారు వీరనే భేదంలేకుండా ఆబాలగోపాలం నిధిసేకరణకు అమితోత్సాహంతో సాయపడ్డారు. నయాపైసలతోసహా వసూలుచేయబడిన ఈ నిధి ప్రస్తుతం ఒక లక్ష ముప్పయివేలవరకు పెరుగుకొన్నది. లక్షలాది ప్రజలలో జనించిన భక్తిభావమేతప్ప, సేకరింపబడిన మొత్తమెంత అన్నది ముఖ్యవిషయం కాదు. భౌతికవాదం ప్రబలుతున్న ఈ రోజులలో కూడా తెలుగు హృదయం భగవంతునికి నిలయమని రుజువు కావడమే ఈ నిధిసేకరణలో ముఖ్యోద్దేశం.

ఇలాంటి ఉద్దేశంతోనే ఈ సన్మానాన్ని [...] నేను సమకట్టాను. ఇందుకు [...] సముచితం కాదని నేను భావించాను. నా కిచ్చిన సన్మానాన్ని తిరస్కరించి, నాకు కలుగనున్న పుణ్యాన్ని హరించి, రామభక్తిసామ్రాజ్యానికి మంత్రి శ్రీ చంద్రమౌళి సంపూర్ణంగా తా మొక్కడే పట్టము కట్టుకొన చూచినట్లు నేను భావించాను. (హర్షం, నవ్వు) కాని, అందలి బాగోగులను సమస్తం శ్రీరామునికే సమర్పించవచ్చునన్న ధైర్యంతో చివరకు ఈ సన్మానానికి అంగీకరించాను. నేడు పండితులు, కవులు, పెద్దలు నిండు హృదయాలతో చేసిన ఈ ప్రశంసలను ఆశీస్సులుగా స్వీకరిస్తున్నాను.

నిజంగా ఈ పవిత్రోద్యమానికి కారకులైన వారు శ్రీ చంద్రమౌళిగారు. ఎన్ని ప్రభుత్వాలు స్థాపన కావడంలేదు? ఎందరు మంత్రులు గద్దె ఎక్కడంలేదు? ఇట్టి మహత్తరమైన, పవిత్రతమమైన కార్యాన్ని సంకల్పించి, జయప్రదంగా నిర్వర్తించగల భాగ్యం వారొక్కరికే లభ్యమైంది. ఈ సమయంలో వారు దేవాదాయ శాఖా మంత్రి కావడం తెలుగుజాతిసుకృతం. దేవాలయ పునరుద్ధరణవల్ల ప్రజలలో భక్తిభావం ప్రవర్ధిల్లగలదు. [...] గలదు. ధర్మదీక్ష వృద్ధికాగలదు. [...] ప్రబలం కాగలదు. గాంధీ మహాత్ముడు కలలుగన్న రామరాజ్యం స్థాపన కాగలదు.

[...] రూపమైన భగవంతునియందు భక్తి పెంపొందేప్పుడు [...] అందుచేత, ఈశ్వర ప్రేమే [...] ఆధారం.

[...] లేనిది [...] జీవితానికి సార్థక్యం లేదు. [...] భక్తిసాధనమే దేవా[...]యాలు ప్రధానసాధనాలు. అందుచేత, ధర్మాభినివేశంకలవారంతా దేవాలయపునరుద్ధరణ మహాత్కార్యంలో మంత్రి శ్రీ చంద్రమౌళి, శ్రీ భక్తవత్సలం గార్లకు సర్వవిధాలా సాయపడడం అవసరం.

భగవత్సాన్నిధ్యంలో, నిండుసభలో నేడు ఈ విధంగా సమ్మానించినందుకు ప్రసిద్ధులైన పండితులకు, కవులకు, భద్రాద్రి పౌరులకు, పెద్దలందరకు నేను కృతజ్ఞతాబద్ధుణ్ణి. మీరు నా కిచ్చిన ఆశీర్వాదబలంతో నా జీవితశేషాన్ని దేశసేవకు, దేవుని సేవకు వినియోగించడానికి ప్రయత్నిస్తాను."

సభకు అధ్యక్షత వహించిన మద్రాసు మంత్రి శ్రీ భక్తవత్సలం ఇంతకుముందు తమ ప్రసంగంలో ఇలా వివరించారు:

"రాముడు మానవ జన్మ ఎత్తి, జీవించి ధర్మంగా న్యాయంగా ఎలా జీవించాలో నిరూపించాడు. ఏ చిన్నపని చేస్తున్నా దేవుణ్ణి, ప్రభుత్వాన్ని తిట్టడం నేడు నేర్చుకున్నాం. కాని ఆనాడు రాములవారు కాని, సీతా తల్లి కాని ఎన్నికష్టాలకైనా ఓర్చి మనోనిబ్బరంతో ఆదర్శమార్గాలు ఒరులకు చూపించారు."

నీలంరాజు వెంకట శేషయ్య గారిని గురించి మాట్లాడుతూ, శ్రీ శేషయ్యగారు తమకృషివల్ల లక్ష రూపాయలకుపైగా శ్రీరామునకుసమర్పింపుటయేగాక యావత్ప్రజాకోటిహృదయాలలో దైవచింతనను రేకెత్తించారు. అట్టిభక్తునికి సన్మానము చేయుటకు తలపెట్టిన చంద్రమౌళి కమిటీవారికి అభినందనా లన్నారు.

శ్రీ సీతారామాలయ సముద్ధరణ సంఘ అధ్యక్షులు, మంత్రి శ్రీ చంద్రమౌళి శ్రీ శేషయ్యగారికి సన్మానపత్రము సమర్పించి బంగారు 'రామమాడ'ను మెడలో వేసి పండిత శాలువ, నూతనవస్త్రములు యిచ్చి సన్మానించారు.

(వేలాది ప్రేక్షకుల కరతాళ ధ్వానాలు)

తర్వాత కామకోటి శంకర పీఠాధిపతులచే పంపబడిన మంగళాశాసనము చదువబడింది. మంత్రాక్షతలు చల్లబడినవి.

శ్రీరామాలయ అర్చకుల తరపున శ్రీ శ్రీనివాసాచార్యులు శ్రీ సీతారామాలయ అభివృద్ధి సంఘంతరపున శ్రీ శ్రీరాములునాయుడు, దేవస్థాన [...] సన్నిధానంలో శ్రీ మాధవరావు, ధర్మ[...] శ్రీ దయానంద సరస్వతి, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు[...], [...] శ్రీ శేషయ్య గారికి [...] అర్పించారు.

శ్రీరామచంద్రుని [...] శ్రీ [...] పంచాయతీ బోర్డు [...] శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య గారికి సన్మానపత్రం [...] అర్పించారు: "[...] రామాయణభక్తునిగా శ్రీ కల్లూరి చంద్రమౌళికి శ్రీ శేషయ్యగారు చేదోడు వాదోడై మా మహోత్సాహానికి ఆంధ్రప్రభ ద్వారా అపూర్వమైన నిధిని పోగుచేయడమే కాకుండా, లక్షలాది ప్రజలలో భక్తిని ప్రబోధించి సమైక్యతాన్ని కలిగించిన శేషయ్యగారి కృషి [...] అద్వితీయం. కల్లూరివారి సంకల్పబలం, నీలంరాజువారి ప్రబోధసామర్థ్యం ఒకదానికొకటి జీవాత్మ, పరమాత్మ కలిసినట్లు కలిసి, భద్రాద్రిరామాలయం సర్వాంగసుందరంగా రూపొందించడమే కాకుండా, జిల్లాల్లోనున్న శ్రీకాకుళంజిల్లాలో ముఖలింగం, శ్రీకూర్మం, అరసవిల్లి దేవాలయాలుకూడా పునరుద్ధరించబడగలవని ఆశిస్తున్నా" మని చెప్పారు.

ఆంధ్రప్రభ ప్రతినిధి శ్రీ కృష్ణమూర్తి, శ్రీ కొండలరావు గార్లు మంత్రులను, శేషయ్య గారిని పట్టువస్త్రాలతో సత్కరించారు.

మహిళల తరఫున శ్రీమతి [...] శేషమ్మ గారు (రాజమండ్రి) మాట్లాడారు.

సంస్కృత పండితులు శ్రీ వరదాచారి, శిరోమణి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, ఆశుకవి శ్రీరామమూర్తి, గౌతమీ విద్యాపీఠం (రాజమండ్రి) ప్రతినిధి శ్రీ వారణాసి గంగాధర శాస్త్రి, శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు, శివశంకరస్వాములవారు, శ్రీ కల్లూరి వీరభద్ర శాస్త్రి, శ్రీ పైడి లక్ష్మయ్యగారు ఆశీస్సులు, సందేశాలు అందించారు.

శ్రీ కల్లూరి చంద్రమౌళి గారిచే ఆవిష్కరింపబడిన శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యగారి సన్మాన సంచికలో మహామహోపాధ్యాయ శ్రీ కాశీ కృష్ణాచార్యులు, కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, అభినవ తిక్కన శ్రీ తుమ్మల సీతారామమూర్తి, డాక్టరు శ్రీ దివాకర్ల వేంకటావధాని, శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, ఆర్యవిద్యాభూషణ శ్రీ జటావల్లభుల పురుషోత్తం, శ్రీ కేశిరాజు వెంకట నృసింహప్పారావు, పండిత శ్రీ కొత్తా సత్యనారాయణ చౌదరి, అభినవ పోతన వానమామలై వరదాచార్యులు, జాతీయ మధుర కవి జాస్తి వేంకట నరసయ్య, మహోపాధ్యాయ జమ్మలమడక మాధవరామశర్మ, కవిశేఖర పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రి, పండిత పెమ్మరాజు సత్య నారాయణరాజు, దేవాలయ మేనేజరు కొండపల్లి రామచంద్రరావు, అష్టావధాని కన్నకంటి వీరభద్రాచార్యులు, మధురకవి చేబోలు చిన్మయబ్రహ్మం, కవిరత్న శ్రీరాం వీరబ్రహ్మకవి, శతావధాని గడియారం వేంకట శేషశాస్త్రి, 'జానపద కవికోకిల' శ్రీ నేదునూరు గంగాధరం, శ్రీ దాశరథి, ఆస్థాన కవులు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, కవికిశోర చంద్రోదయ శ్రీ పైడి లక్ష్మయ్య, కవీంద్ర శ్రీ శివశంకర స్వామి, శ్రీ కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు, కవిశిరోభూషణ శ్రీ వాసా సూర్య నారాయణశాస్త్రి, పండిత శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్య, కవిభూషణ శ్రీ పులుగుర్త వెంకట రామారావు, శ్రీ కాకర్లపూడి జానకిరామరాజు, శిరోమణి ఎలిమర్తి రంగాచార్యులు, శ్రీ "రాణావా", [...] శ్రీ బొత్సకవి శాంతిశ్రీ, వాఙ్మయమహోపాధ్యాయ శ్రీ వడ్లమూడి గోపాల కృష్ణయ్యగారలు పంపిన పద్యరత్నాలు చదివి వినిపించబడ్డాయి.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు వందన సమర్పణ చెప్పారు.

శ్రీ నాగరాజు సుబ్బారావు "ఇదిగో గౌతమి — ఇదిగో భద్రాద్రి" అన్న భక్తిగీతం ప్రధానమైన పాటతో మంగళంతో సభ ముగిసింది.

సరిహద్దు వివాదంలో కమ్యూనిస్టుచైనా వైఖరి

మాస్కో కమ్యూనిస్టు శిఖరాగ్రసభ తీవ్రంగా ఖండించినట్లు వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 24:—

ఇటీవల మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సభలో పాల్గొన్న ప్రతినిధులందరు సరిహద్దువివాదంలో ఇండియాపట్ల చైనా అనుసరిస్తున్న వైఖరిని ఖండించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ఇండియాపట్ల చైనా తన వైఖరిని మార్చుకునేదీ లేనిదీ స్పష్టంగా తెలియనప్పటికీ, లాంగ్జూనుండి చడీచప్పుడు లేకుండా చైనీస్ సైనికుల ఉపసంహరణను రాజకీయ పరిశీలకులు ఆసక్తితో పరిశీలిస్తున్నారు.

మాస్కో సమావేశంలో పాల్గొన్న తమదేశం ప్రతినిధివర్గానికి చైనీస్ రిపబ్లిక్ అధ్యక్షుడు లీ—షావీ స్వయంగా నాయకత్వం వహించారు. కాబట్టి ఇండియాపట్ల చైనా ఎలాంటివైఖరి అవలంబించగలదో పరిశీలించి చూడవలసిఉంది.

రాజకీయ పరిశీలకులు, ప్రభుత్వ వర్గాలవారు చైనా వైఖరిపట్ల ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు.

లాంగ్జూనుండి, చైనా తన సైనికులను ఎలాంటి హడావుడి లేకుండా ఉపసంహరించుకోవడం ఇక్కడ రాజకీయపరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలపట్ల కమ్యూనిస్టుదేశాలు అవలంబించిన వైఖరి ఎలా ఉండాలో మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సభ నిర్ణయించింది. సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో ఇది స్పష్టం చేయబడింది.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో ఇండియా ఒకటి అనే విషయం తెలిసినదే. మాస్కో సమావేశం అనంతరం వెలువడిన ప్రకటన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలలో వ్యాపిస్తున్న నూతన ధోరణులను ఒకవిధంగా తెలియజేస్తున్నది.

అయితే మాస్కో కమ్యూనిస్టు శిఖరాగ్ర సమావేశం ఆమోదించిన తీర్మానాలు అమలు జరపడానికి ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించలేదు. అలు ఇలాంటి కమిటీ ఏర్పాటుచేయడం ఏదేశం కమ్యూనిస్టుపార్టీకీ ఇష్టంలేదు. అలాంటి కమిటీ ఒకటి కావాలని ఎవ్వరూ కోరలేదుకూడా.

మాస్కో సమావేశం ఆమోదించిన తీర్మానం పూర్తి పాఠాన్ని [...] ఎలాంటి మార్పులు లేకుండా ప్రచారం చేయవలసిందని అన్ని దేశాల కమ్యూనిస్టుపార్టీలను ఆదేశించడం జరిగింది.

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం త్వరలో సమావేశం కానున్నది. మాస్కో సమావేశం గురించి ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ ఈ సమావేశంలో ప్రతినిధులకు అందజేస్తారు. పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ అజయ్ ఘోష్ నివేదికను పరిశీలిస్తారు. డిసెంబరు 26 నుండి ప్రారంభమయ్యే పార్టీ జాతీయ మండలి కార్యక్రమాన్ని ఈ కార్యవర్గ సమావేశంలో నిర్ణయిస్తారు.

వచ్చే సంవత్సరం కమ్యూనిస్టుపార్టీ జాతీయ మహాసభ జరుగుతుంది. ఈలోగా దేశీయ వ్యవహారాలపై పార్టీ తన వైఖరిని మరొకసారి స్పష్టంచేయవలసి ఉంది. జాతీయమండలి సమావేశంలో దేశీయ వ్యవహారాలపై పార్టీ దృక్పథాన్ని వివరిస్తూ మరొక తీర్మానాన్ని రూపొందిస్తారు. గతంలో ఇటీవల జరిగిన జాతీయ మండలి సమావేశంలో దేశీయ వ్యవహారాలపై పార్టీలోని అతివాద, మితవాద వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు.

కాంగోలో సమితి "తోడుదొంగ" పాత్ర

హేమర్ షెల్డ్ నాయకత్వాన కలోనియలిస్టులకు మద్దతు లభించిందని సుప్రీమ్ సోవియట్లో గ్రోమికో నిశితవిమర్శ

మాస్కో, డిసెంబరు 23:—

సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో ఇవాళ సుప్రీమ్ సోవియట్లో ఉపన్యసిస్తూ, "కాంగోలో పరిణామాలు సెక్రటరీ జనరల్ హేమర్షెల్డ్ నాయకత్వాన మిత్రరాజ్యసమితి ఎంత అక్రమంగా ప్రవర్తించిందో స్పష్టం చేస్తున్నవి. హేమర్షెల్డ్ చర్యలు, కాంగోలో ఆయన ప్రతినిధుల చర్యలు వలసతత్వపు తోడుదొంగలు చేసేటటువంటివి" అని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. "మిత్రరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ ప్రతినిధుల ఉపేక్ష వల్లను, ప్రత్యక్ష సహాయం వల్లనే వలస పాలకులు కాంగోలో మళ్లీ అడుగు పెడుతున్నారు.

"కాంగోలీస్ ప్రజాద్రోహి అయిన షోంబేకి శ్రీ హేమర్షెల్డ్ ప్రతినిధులు వంగివంగి సలాములు చేసి, తాము ఎవరి ఆహ్వానాన్ని పురస్కరించుకుని కాంగోకు వెళ్లారో ఆయననే అలక్ష్యం చేశారు. సమితిని ఆహ్వానించిన వ్యక్తి ప్రధానమంత్రి లుముంబా .... చివరికి ఆయన విషయంలో తమకేమీ పట్టనట్లు పెడగావుండే విద్రోహానికి దిగారు. ఆవిధంగా కాంగోలీస్ ప్రధానమంత్రిని మొబూటు మనుష్యులకు అప్పగించారు.

"ప్రజలచే ఎన్నికైన కాంగో పార్లమెంటు రద్దు చేయబడింది. కాంగో ప్రజల జాతీయ నాయకుడు, కాంగో చట్ట సమ్మత ప్రధానమంత్రి అయిన లుముంబాను విదేశీయులకు భృత్యులైన హంతకులు పట్టుకుని, చిత్రహింస పెడుతున్నారు. ఆయన ప్రాణానికే ముప్పు వాటిల్లి వున్నది. అయితే, పార్లమెంటును రద్దు చేయడం, ప్రధాన మంత్రి లుముంబాను, ఆయన తోటివారినీ నిర్బంధించడం, వారిపట్ల అమర్యాదకరంగా ప్రవర్తించడం వలసతత్వవాదులకు విజయంగా ఎవరైనా భావించవచ్చునా? ఏంతమాత్రం వీలు లేదు."

శ్రీ కృష్ణమీనన్

స్వదేశానికి తిరుగు ప్రయాణం

న్యూయార్క్, డిసెంబరు 24:—

మిత్రరాజ్య సమితిలో భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న సాయంత్రం యిక్కడనుంచి లండన్ మీదుగా స్వదేశానికి ప్రయాణమైనారు.

కాంగోలో సమితి సేనలకు ఇండియా పంపిన సహాయ దళాలను ఉపసంహరించకుండా ఆదేశంలోనే ఉంచుతుంది అని కొందరు పత్రికా విలేఖరులు ప్రశ్నింపగా, శ్రీకృష్ణమీనన్ అందుకు సమాధానమిస్తూ యిలా అన్నారు.

నేను ఈ విషయంలో చెప్పవలసిందంతా సమితి సమక్షంలోనే చెప్పాను. ఇండియా తన దళాలను కాంగోలో ఉంచుతుందా లేదా అన్నది ప్రధానమైన ప్రశ్నకాదు. మిత్రరాజ్యసమితి కాంగోలో నిలుస్తుందా లేదా అన్నది ప్రధానమైన ప్రశ్న. కాంగోలో భారతీయ దళాల విషయమై మా ప్రభుత్వం సమీక్షించగలదు.

విశ్వభారతి అధ్యక్షుడుగా శ్రీ నెహ్రూ

విశ్వవిద్యాలయం సంసద్ చే తిరిగి ఎన్నిక

శాంతినికేతన్, డిసెంబరు 24—

నిన్న ఇక్కడ జరిగిన విశ్వవిద్యాలయ సంసద్ సమావేశంలో ప్రధాని నెహ్రూ విశ్వభారతి విశ్వ విద్యాలయ అధ్యక్షునిగా తిరిగి ఎన్నిక అయ్యారు.

1951 సంవత్సరంలో విశ్వభారతి స్థాపించబడినప్పటినుంచి శ్రీ నెహ్రూ దీనికి అధ్యక్షుడుగా వుంటున్నారు.

ఈ సమావేశానికి ఉపాచార్య(వైస్ ఛాన్సలర్) శ్రీ ఎస్. ఆర్. దాస్ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, శ్రీ సుధీర్ సేన్, శ్రీమతి ప్రతిమాఠాకూర్ లను సంసద్ లో కో—ఆప్ట్ చేసుకొన్నారు.

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ కు ప్రభుత్వ నోటీసు

కర్నూలు, డిసెంబరు 24:—

పరిపాలనకు సంబంధించిన కొన్ని నియమాలకు విరుద్ధంగా వ్యవహరించినందున, కర్నూల్ మునిసిపల్ కౌన్సిల్ ను ఒక ఏడాదిపాటు ఎందుకు రద్దుచేయకూడదో నెలరోజులలోపు కారణం తెలియచేయవలసినదిగా నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటీసు జారీ చేసింది.

తాజా వార్తలు

బెల్జియంలో 'విప్లవపరిస్థితి'

బ్రస్సెల్స్, డిసెంబరు 24:—

బెల్జియమ్ లో సోషలిస్టుల ఆధ్వర్యాన సాగుతున్న సర్వవ్యాప్త సమ్మె ఫలితంగా 1950 నాటి 'విప్లవ పరిస్థితులు' తిరిగి దేశంలో ఏర్పడ్డాయని బెల్జియమ్ ప్రభుత్వ వర్గాలకు చెందిన ఒకరు నేడన్నారు. 1950 లో లియోపోల్డ్ రాజు [...] పై బెల్జియంలో తీవ్ర సంక్షోభం ఏర్పడింది.

సర్వవ్యాప్త సమ్మె ఫలితంగా తీవ్ర నష్టం కలిగిందని తెలుస్తున్నది.

కాంగోనుండి మొరాకో దళాల ఉపసంహరణ

రాబట్, డిసెంబరు 24.—

కాంగోనుండి మొరాకో సైనికదళాల ఉపసంహరణ నేటినుండి ప్రారంభమయింది. 97 మంది సైనికోద్యోగులు విమానాలలో నేడే మొరాకోను చేరుకున్నారు. సమితి దళాలనుండి తమ సైనికులను ఉపసంహరించుకోడానికి మొరాకో నిర్ణయించిన విషయం తెలిసిందే.

ఇథియోపియా తిరుగుబాటు నాయకుని అరెస్టు

అడిస్ అబాబా, డిసెంబరు 24:—

ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రయత్నించిన తిరుగుబాటుదార్ల నాయకుడు జనరల్ మాంగిస్తూ నేవీని రాజధానికి 50 మైళ్ల దూరంలో జుడ్డో వద్ద అరెస్టు చేశారు.

సవూదీఅరేబియా కొత్తమంత్రివర్గం

అమ్మాన్, డిసెంబరు 24:—

సవూదీ అరేబియా కొత్త మంత్రివర్గం నేడు ప్రమాణ స్వీకారం చేసింది. కొత్త ప్రభుత్వానికి ప్రధానిగా సవూద్ రాజు వ్యవహరిస్తారు. ప్రమాణ స్వీకారం అనంతరం మంత్రివర్గం తొలి సమావేశం జరిగినట్లు [...]

యుద్ధరంగంగామారిన బెల్జియన్ పార్లమెంటు

ప్రభుత్వం వ్యయకర్తన చర్యలపై ప్రతిపక్షాల వ్యతిరేకత ఫలితం

బ్రస్సెల్స్, డిసెంబర్ 23.—

బెల్జియన్ ప్రభుత్వం అమలుచేయవలచిన వ్యయకర్తన చర్యలపై పార్లమెంటు దిగువసభలో నేడు తీవ్రమైన వాదోపవాదాలు చెలరేగి, సభ్యులమధ్య సంఘర్షణలకుకూడా దారితీయడం జరిగింది. పార్లమెంటు సమావేశం వెనువెంటనే నిలుపుచేయబడిందికూడా.

ప్రభుత్వ వ్యయకర్తన చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్న విషయం మా పాఠకులకు విదితమే.

క్రిస్మస్ పండుగలు వస్తున్నాయి. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండవలసిన రోజు లివి. అయినప్పటికీ దేశంలోని అనేకప్రాంతాలలో సమ్మె ఫలితంగా రైల్వే రాకపోకలు నిలుపుచేయబడ్డాయి. గ్యాస్, విద్యుచ్ఛక్తి, తంతి తపాలా శాఖలలో పనులుకూడా స్తంభించి పోయాయి. బెల్జియన్లు ఈసారి ఈ క్రిస్మస్ పండుగను ఎంతో విచారముతో జరుపుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యయకర్తన చర్యలపై చర్చను వచ్చేనెల సాగించవచ్చునని ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటులో ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని పురస్కరించుకుని, సభ్యులమధ్య సంఘర్షణ బయలు దేరింది. సోషలిస్టు సభ్యులు తమ స్థానాల లోనుండి లేచి, ప్రభుత్వ సభ్యులపై పోరాటానికి సిద్ధపడ్డారు. "ప్రభుత్వం వెంటనే రాజీనామా చెయ్యాలి" అని సోషలిస్టులు కేకలు వేశారు.

శ్రీ ఎం. గాస్టన్ ఇస్కెన్స్ మంత్రివర్గం పరిస్థితి, ప్రస్తుత పరిణామాల ఫలితంగా అస్తవ్యస్తంగా ఉన్నదని యిక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టదలచిన వ్యయకర్తన చర్యల ఫలితంగా పన్నులు పెరుగుతవనీ, సాంఘికంగా లోగడ ప్రభుత్వం ద్వారా లభిస్తున్న లాభాలు తగ్గిపోతవనీ, అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

సోషలిస్టులకు ప్రాబల్యంకల కార్మిక సంఘాలవారు ఈ సమ్మెను సాగిస్తున్నారు.

కొల్లేరు ముంపు నివారణ

(10 వ పేజీ తరువాయి)

దాయమైన ప్రణాళిక. గూడాలపంపింగు స్కీము క్రింద 13,500 ఎకరాలు సాగుకాగలదు. ఇది కూడా చీఫ్ ఇంజనీరుగారి ఆలోచనలోగలదు. దానికి 33.75లక్షలరూపాయలు ఖర్చుకాగలదు వీటి అన్నిటి అమలుకు ప్రజా సహకారం కావాలి.

కాంగ్రెసు కార్యక్రమమే దేశ కార్యక్రమం. కేవలం ఎన్నికల కార్యక్రమమే కాదు. ఎవరు సరిగా పనిచేస్తే వారే దేశ భక్తులు. గతంలో చేసిన త్యాగాలు చెప్పుకొని లాభంలేదు. [...] దృష్టిపథం మారాలి. దేశంలోని ప్రజల అంతస్తులు పెంచవలసివున్నదే. నిర్మాణంచేయడం చాలా కష్టం. నిర్మాణం చేయడం [...] సామర్థ్యం, నిజాయితీ కావాలి.

ఇంక కృష్ణా, గోదావరి జలాల విషయం 1951లో అన్ని రాష్ట్రములలోని ప్రతిభావంతులైన నిపుణులమధ్య ఈ జలాలను గురించి ఒక ఒడంబడిక జరిగింది. ఈ ఒడంబడిక మారాలని బొంబాయి, మైసూరు రాష్ట్రాలవారు అంటున్నారు. 1951 ఒడంబడికరద్దు చేస్తే ఆంధ్రలోని [...] ప్రాజెక్టులు అన్నివడుకుంటాయి. అవసరమైతే కొన్ని సవరణలుచేసుకోవచ్చు. వాని వారు అంగీకరించక, ఆందోళన చేస్తున్నారు. రామపాదసాగర్ ప్రాజెక్టు ప్రస్తుతం [...] దానిని కూడా రేపో మాపో అమలు జరుపుకొంటాము. ఎవరు చేసిన నిర్ణయం నిర్ణయంగానే అంగీకరించాలి.

కొవ్వూరు తాలూకాకు విద్యుచ్ఛక్తినివ్వడంలో ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్నాం. దీనివల్ల మెట్ట గ్రామాలు ఎక్కువసాగు కాగలవు. ఈ కార్యక్రమమును చిన్నాయి గూడెంతో ప్రారంభించబోతున్నాం. ఈ జిల్లాలో ఏప్రియల్లోఅఖిల భారత సర్వోదయ సమ్మేళనం జరుగనున్నది ఇది ఉంగుటూరు అడవి వద్ద జరుగుతుంది దానికి మీ అందరి సహకారం యివ్వగోర్తాం.

వీరవాసరం వరద నిరోధకరైతు సంఘం అధ్యక్షులు శ్రీ ముదునూరి నారాయణరాజు వందన సమర్పణతో సభ ముగిసింది. మంత్రుల గౌరవార్థం శ్రీ భూపతి ఆది నారాయణ, వెంకట రాజుగార్లు విందు చేశారు.

క్రీడారంగం:

గుంటూరులో రంజీ క్రికెట్ పోటీ

120 పరుగులకు ఆంధ్ర ఔట్

గుంటూరు, డిసెంబరు 24:—

కేరళ, ఆంధ్ర జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న దక్షిణమండలం రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో నేడు ఆట పూర్తి అయ్యేసరికి కేరళ జట్టు 5 వికెట్ల నష్టానికి 78 పరుగులుచేసింది.

అంతకుముందు ఆంధ్రజట్టు 120 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్సు డిక్లేర్ చేసింది. ఆతరువాత కేరళజట్టు బ్యాటింగు ప్రారంభించి ఆట పూర్తి అయ్యేసరికి అయిదు వికెట్లకు 78 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు

ఆంధ్ర మొదటి ఇన్నింగ్సు: మన్మోహనరావు—0, రామప్రసాద్ — 57, యస్. వాస్క్రెస్—16, వి. ఆర్. పటేల్—7, చౌదరి—14, యస్. పి. కుమార్—5, యస్. కె. ఆర్. ప్రసాద్—2, దేశికన్—1, లక్ష్మీరావు—0, పి. కుమార్—2, ఎక్స్ట్రాలు—2, మొత్తం 120 పరుగులు.

వికెట్లు పతనమయిన తీరు 1—0, 2—25, 3—58, 4—66, 5—90, 6—101, 7—116, 8—118, 9—116 10—120.

కేరళ జట్టులో రఘునాథ్ 4, కేలప్పన్ 7, మాలిక్ 12, బాలన్ పండిట్ 31, రవి అచిన్ 17, దేవ్ రాజు 5, పరుగులు చేశారు. బాలన్ పండిట్ అవుట్ కాలేదు.

అంతరరాష్ట్ర చతురంగ పోటీలు

నేటినుంచి మద్రాసులో ప్రారంభం

మద్రాసు, డిసెంబరు 24:—

మద్రాసులోని వివేకానంద కళాశాలలో ఆదివారంనుండి అంతరరాష్ట్ర చతురంగం ఛాంపియన్షిప్పు పోటీలు ప్రారంభమవుతాయి. జాతీయ ఛాంపియన్ మాన్యుయల్ ఆరన్, 1955లో మరొకరితో కలసి జాతీయ ఛాంపియన్షిప్పు పొందిన శ్రీ డి. వెంకయ్య ఈ పోటీలలో పాల్గొంటారు.

మూడు సంవత్సరాల అనంతరం తిరిగి శ్రీ డి. వెంకయ్య చతురంగం పోటీలలో పాల్గొనడం ఇదే మొదటిసారి. చతురంగం క్రీడలో ఆంధ్రలో ప్రసిద్ధికెక్కిన శ్రీ జి. యస్. దీక్షిత్ కూడా ఈ పోటీలలో పాల్గొంటున్నారు.

బొంబాయి జట్టులో ప్రసిద్ధ క్రీడాకారులయిన శ్రీ యస్. డి. సభాల్కార్, ఆర్. డి. సేట్, ఫరూక్ అలీ, ఆబిద్ అన్వార్ ఉన్నారు. వీరి అందరి వయస్సు 27 సంవత్సరాల లోపుననే ఉంది.

జనవరిలో ఆఫ్రికా రాజ్యాల సమావేశం

కాంగోసమస్యను చర్చించే నిమిత్తం

రాబట్, డిసెంబరు 24:—

కాంగో సమస్యను ప్రధానంగా చర్చించే నిమిత్తం ఆఫ్రికా రాజ్యాల మహాసభ జనవరి నెలలో కాసబ్లాంకాలో ఏర్పాటు చేయడానికి నిర్ణయం జరిగిందని మొరాకో సమాచారశాఖ మంత్రి మౌలేఅలావీ నిన్నరాత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయటంలో మొరాకో ప్రధానపాత్ర వహిస్తున్నాదని కూడా ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

మొరాకో సమాచారశాఖామంత్రి తన ప్రకటనలో యింకా ఈ క్రింది విషయాలను తెలిపారు.

"కాంగో విషయంలో ప్రత్యక్ష బాధ్యత వహించి, సమితికి సేనలను పంపిన ఆఫ్రికన్ రాజ్యాల ప్రతినిధులే ఈ సమావేశంలో పాల్గొంటారు."

ఆసియా దేశాలలో వరి పంటలు

ఈ ఏడు బాగున్నవని కామన్వెల్తు ఆర్థిక సంఘం ప్రకటన

లండన్, డిసెంబరు 24.—

ఆసియాలో ఈ సంవత్సరం వరిపంటలకు ఇదివరకు అనుకొన్నట్లుగా గాలిదెబ్బకు నష్టం వాటిల్లలేదని పంట బాగానే వున్నదని 'కామన్వెల్తు' ఆర్థిక సంఘం నేడొక ప్రకటన కావించింది. అమెరికా ఈజిప్టులలో ధాన్యం సమృద్ధిగా పండినదని, ఆర్థిక సంఘ ప్రకటన తెలియ చేస్తున్నది.

బాపట్ల తాలూకాలో దాళ్వా వరిపంటకు నీరు

సప్లయి చేయడానికి నిర్ణయించినట్లు వార్త

(మన విలేఖరి) గుంటూరు, డిసెంబర్ 23.—

ఈ సంవత్సరం రెండవపంటగా వరి పండించేందుకు బాపట్ల తాలూకాలోని మాగాణి భూములకు కూడా నీరుసప్లయి చేస్తారని తెలుస్తున్నది.

ఇరిగేషన్ సమావేశం ఒకటి ఈ రోజు బాపట్లలో జరిగింది. జిల్లాకలెక్టరు శ్రీ జి. వి. యస్. మణి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పై నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిసింది.

ఈ ప్రకారం నీరు సప్లయిచేస్తే బాపట్ల తాలూకాలో సుమారు 50 వేల యకరాల మాగాణిలో వరి రెండవపంట పండించే వీలవుతుంది. సుమారు 5 లక్షల బస్తాల ధాన్యం పండవచ్చు. యకరాకు రు 4—69 నీరుపన్ను పైగా చెల్లించవలసి [...] ప్రభుత్వానికి సుమారు 2 లక్షల రూపాయలు వస్తుందని అనుకొంటున్నారు.

రైతులు యీ ప్రాంతంలో వరి రెండవ పంటగా పండించే పద్ధతి లోగడ అనుభవంలో లేదు. మినుములు, పెసలు, జనపకట్టె (పశుగ్రాసం) మొదలగు పైరులుగల రెండవపంటలు పండిస్తున్నారు.

ఈ పథకం ప్రకారం తుంగభద్రనది నుండి నీరు తీసుకుని కృష్ణా ఆయకట్టు భూములకు రెండవపంటకు నీరుసప్లయి చేయవలసివుంటుంది. తుంగభద్ర బోర్డుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని విచారించగా తెలిసింది.

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 24:—

బంగారం:	
ఓపెనింగ్	133.32
క్లోజింగ్	133.37
వెండి.	
ఓపెనింగ్	228.00
క్లోజింగ్	229.00

కలకత్తా, డిసెంబరు 24:—

ఆలకలి అండ్ కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పాలకవర్గ సభ్యుడు శ్రీ సి. ఏ. పిట్స్ ఆ సంస్థ మేనేజింగు డైరెక్టరుగా నియమింపబడిరి.

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 24:—

సన్నబియ్యం (కొత్తవి)	51.50	నుండి	54.50
(పాతవి)	63.00	నుండి	73.00
ముతకబియ్యం	44.50	నుండి	45.50
అన్నపూర్ణ (కొత్తవి)	47.00	నుండి	51.00
(పాతవి)	57.00	నుండి	59.00
నెం 19	49.00	,,	53.00
నెం 24	66.00	,,	67.00
[illegible]	59.00	,,	59.50
[illegible]	58.00	,,	59.00
డి. వి.	60.00	,,	61.00
యస్. కె. కె.	62.50	,,	65.00
[illegible]	44.00	,,	45.00
గోధుమ ఎర్రవి	46.00	,,	48.00
గోధుమ బన్సీ	62.00	,,	68.00
గోధుమ షర్బతి	68.00	,,	71.00
జవార్ [illegible]	41.00	నుండి	46.00
జవార్ పచ్చ	28.00	నుంచి	35.00
జవార్ పసుపు	33.00	నుండి	35.00
పెసలు	44.00	నుండి	48.00
పెసరపప్పు	60.00	నుండి	62.50
కందిపప్పు పెద్దది	64.00	నుండి	71.00
కందిపప్పు చిన్నది	53.00	నుండి	58.00
మినుములు	44.50	నుండి	50.00
మినపపప్పు	62.00	నుండి	65.50
శనగలు	44.00	నుండి	48.00
శనగపప్పు	56.00	నుండి	57.00
బెల్లం	36.00	నుండి	44.00

హైదరాబాద్ పార్వర్డు మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 24:—

వేరుశనగనూనె	
ఫిబ్రవరి ఓపెనింగు	19.25
క్లోజింగ్	19.27
ఏప్రియల్ (నామినల్)	19.10
రెడీ రేట్లు	
ఆముదాలు	68.00
ఆముదం	15.00
వేరుశనగ బోల్డ్	75.50
వేరుశనగ క్వాలిటీ	80.50
వేరుశనగ మద్రాసు	77.50
వేరుశనగనూనె	19.32
వేరుశనగ పిండి	23.25
ఆవిశగింజలు	60.50
ప్రత్తిగింజలు	41.00
,, లక్ష్మి	40.00



న్యూట్రైన్ రుచికరమైన మిఠాయిలు క్రీమ్ టోఫీ యిమిరు భద్రపరుచు కోటానికి కుతూహలపడే అందమైన టిం టెంపురుసర్లలో దొరుకును.

న్యూట్రైన్ టిన్నులుకొంటే మీకు ఇంకను లాభిస్తుంది - ఎందువల్లనంటే అవి ఎల్లప్పుడూ సగం సగం కాకుండా పూర్తిగా నింపబడతాయి.

న్యూట్రైన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
చిత్తూరు. (ఆంధ్రప్రదేశ్)

నాకాన్

సెటేనుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవ సరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగా 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి, పరమ హంస క్రియలను మూలికలతో తయారైన ఆయుర్వేదపుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారించ జేయుటయేగాక కొంత కాలము సేవించి తిరిగి చూపెట్టరు.

8 ఔ.సీసా రు 3—75 పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడినన్ హౌస్,

విజయవాడ—2.

స్థాపితం 1920

రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)

గోపాలపురం తూ.గో. జిల్లా

కుష్ఠు బొల్లి మేహపాడ వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.

శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

→ కేటలాగు సలహా ఉచితము.

బ్రాంచీలు: నెల్లూరు — కావలివీధి, సికింద్రాబాద్—3560 కింగ్సువే



దొంగలనుండి ఆడవిమృగాలనుండి మిమ్ము మీరు కాపాడు కొనండి. పిందులకు, ప్రయాణాలకు, డ్రామాలకు, ఉపయోగకారి. ఆటోమాటిక్ ఆరు తోటాలు. తేలికబరువు, కంట్లో మెరుమిట్లు కొలిపే రవ్వలు, అపాయమునుండి మిమ్ము కాపాడును.

నెం. 777 888 999
ధర రు. 8/- రు 10/- రు 15/-

25 తోటాలు ఉచితం — అవసరంగా 100 తోటాలు రు. 5/— తోలుకేసు రు 6/—

లైసెన్సు అవసరంలేదు. పోస్టేజి రు. 2/—

ASHIAN WATCH HOUSE
Bombay-26



డిస్ట్రిబ్యూటర్లు
ఆంధ్రప్రదేశకు హైదరాబాద్ ఆటోమోబైల్ అండ్ కంపెనీ, విజయవాడ
మద్రాసుకు కె ఆర్ అండ్ కంపెనీ, మద్రాస్

జామ్-బక్

పాదముల వాపు నొప్పిని శమనపర్చి నివారించును

కాళ్లవాపులు, వ్రణములు, కురుపులు, కాలినపుండ్లు విషగాయములు, జామ్-బక్ గొప్ప చర్మ ఆయింట్మెంటులో త్వరలో మానును జామ్-బక్ చర్మంలోకి పోయి, గుణమిచ్చే ఔషధము దీనిలో జంతు క్రొవ్వులు మూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.

ఇది మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును. ఫి.ఇ పుల్ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి.

సోల్ ఏజెంటు. దాదా అండ్ కంపెనీ, 86, వైనియప్ప నాయక్ వీధి, మద్రాసు—3.

ఎడ్మిరల్

సైకిళ్లు గమ్యస్థానమునకు త్వరగా చేరుతుంది

• మిక్కిలి దృఢమైన ఫ్రేమ్.
• పైన వంగిన ఫోర్కులు
• సక్రమమైన చెయిన్ వీల్
• నిగనిగలాడే రిమ్ములు

తయారు చేయువారు:
హింద్ సైకిల్స్ లిమిటెడ్
250 వర్లి, బొంబాయి 18.

సోల్ అర్గనైజరు
హిందూస్తాన్ డీలరు లిమిటెడ్,
కెంపెగౌడ రోడ్, బెంగుళూరు-1.

సర్దార్ నగర్

భావనగర్ సమీపంలో త్వరితగతిన రూపొందుతున్న పైనం

రాజకోట, డిసెంబరు 23—

భావనగర్ దక్షిణం పైపు ఎరీనరాలలో సుమారు 100 ఎకరాల ప్రదేశంలో ఒక చిన్న కొత్త పట్టణం రూపొందుతున్నది. వెదురు వాసాలతో చిన్న చిన్న యిల్లు ఎనిమా తయారవుతున్నాయి 66వ కాంగ్రెసు సమావేశం జనవరి 3వ తేదీన యిక్కడే జరుగుతుంది

ఈ పట్టణం 30వేలమంది నివసించడానికి యోగ్యంగా ప్లాను వేయబడింది కీ. శే సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం యీ పట్టణానికి సర్దార్ నగర్ అని పేరు పెట్టారు.

కాంగ్రెసు సమావేశానికి ఏర్పాట్లు చేయడానికై సుమారు 2800 మంది కాంగ్రెసు స్వచ్ఛంద సేవకులు యిక్కడకు వస్తారు.

ఈ పట్టణంలోనికి ప్రవేశించడానికి ముందు మూడు పెద్ద పెద్ద ద్వారాలున్నాయి వాటి గుండా లోపలకు వెళ్ళగానే అక్కడ గుజరాత్ ప్రసిద్ధనాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్, దర్బార్ గోపాల్‌దాస్, థక్కార్ బాపాల నిలువెత్తు విగ్రహాలు వున్నాయి

కాంగ్రెసు సమావేశం సందర్భంగా గుజరాత్‌రోడ్డు రవాణా కార్పొరేషన్ ప్రత్యేక బస్సులను నడుపుతుంది. కొత్త రైల్వే స్టేషను నిర్మింపబడింది

భద్రాద్రిరామాలయసముద్దరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

గౌరవనీయులైన శ్రీ యం. భక్తవత్సలంగారు, మద్రాసు ప్రభుత్వ ధర్మాదాయ దేవాదాయ శాఖామాత్యులు	100—00
శ్రీమతి గాదె సుబ్బలక్ష్మి, ద్రాక్షారం	25—00
శ్రీ సల్లపిల్లి సూర్యనారాయణ, కోరుకొండ	10—05
శ్రీమతి ముల్లంగి కనకపల్లిలాయా రమ్మ, నెల్లూరు	10—00
శ్రీమతి చందన మాలతీబాయి, ఏలూరు	10—00
శ్రీ కటకం సత్యనారాయణ, హైదరాబాద్	10—00
మట్టపర్తి వీరం శెట్టి, కొత్తపేట	5—00
శ్రీ యర్రా సుబ్బారావు, మచిలీపట్నం	5—00
శ్రీ అడుసుమిల్లి రాధాకృష్ణయ్య, కోలవెన్ను	5—00

రూ 2—00 విరాళమిచ్చినవారు

మొల్లేటి కృష్ణమూర్తి, పేరి వెంకట రమణమూర్తి, వెదురుపాక వీరప్ప.

రూ 1—00 విరాళమిచ్చినవారు.

గిబ్బల రామారావు, బి. చక్రధరరావు, బి ధర్మారావు, మాఘం నరసింహులు, గొట్టిపాటి లక్ష్మమ్మ. సైదపూడి గోపాలరావు 3—15, గంగినేని చెంచయ్య నాయుడు 1—11, గంగినేని సుబ్బమ్మ 0—99, జొన్నలగడ్డ కృష్ణయ్య నాయుడు 1—05, జొన్నలగడ్డ మహాలక్ష్మమ్మ 1—03, పర్చినేని రమణయ్య నాయుడు 0—97, మాపులూరి చిన సుబ్బన్నాయుడు 0—97, బొట్లగుంట రాగయ్యనాయుడు 0—97, గొట్టిపాటి కొండపనాయుడు 0—97 గొట్టిపాటి రామయ్య నాయుడు 0—47, గంగినేని అక్కమ్మ 0—47,

నిన్నటివరకు వసూలైయిన

మొత్తం	1,31,021—57
వెరశి	1,31,224—77

ఆంధ్రప్రభ భద్రాద్రి రామాలయ నిధి విరాళాలు వివరములు సోమవారం ప్రభలో వెలువడవు. తిరిగి మంగళవారం ప్రకటించబడును — ఎడిటర్.

'ఎన్నికలలో పోటీచేసే ప్రతి కాంగ్రెసువాది శిక్షణ పొంది ఉండాలి'

—: x :—

విద్యాశిక్షణ కార్యక్రమం రూపొందించడానికి నియమించిన ఉపసంఘం సిఫారసు

హైదరాబాద్, డిసెంబర్ 24:—

కాంగ్రెసుపార్టీలోగానీ, స్థానిక సంస్థలలోగానీ, శాసనసభలకుగానీ కాంగ్రెసు తరఫున పోటీచేయదలచిన ప్రతివ్యక్తికీ తగిన శిక్షణగానీ, విద్యగానీ పొందినట్లు ఒక సర్టిఫికెట్ పొందిఉండాలని కాంగ్రెసు కార్యకర్తల శిక్షణకు కార్యక్రమం రూపొందించటానికి కాంగ్రెసు అధ్యక్షుడు నియమించిన 7 గురు సభ్యుల సంఘం సిఫారసు చేసింది.

కాంగ్రెసు నియమావళిని ఇందుకు అనువుగా సవరించాలనికూడా ఈ ఉపసంఘం ఈ సందర్భంలో సూచించింది

పంచవర్ష ప్రణాళికల మూలంగా వస్తున్న నూతన బాధ్యతలను నిర్వర్తించగలగటానికి వీలుగా కాంగ్రెసు కార్యకర్తలను విద్యావంతులను చేసి, శిక్షణ గరుపడానికి ఒక కార్యక్రమం రూపొందించటంకోసం కాంగ్రెసు అధ్యక్షుడు 7 గురితో ఈ సంఘాన్ని నియమించారు.

కేంద్ర ప్లానింగుశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్ ఎస్ మిశ్రా, రాజస్థాన్ పి సి. సి. అధ్యక్షుడు శ్రీ మథురదాస్‌మథుర్, ఆంధ్ర పి సి సి. కార్యదర్శి శ్రీ వి. బి. రాజు, బీహార్ ఉపమంత్రి కేదార్ పాండే, యు. పి. కవున్సిలు సభ్యుడు శ్రీ గోవింద సాహి, పశ్చిమ బెంగాలు పి. సి. సి కార్యదర్శి శ్రీ విజయానంద చటర్జీ, శ్రీ భవానీప్రసాద్ బెనర్జీలు దీనిలో సభ్యులు

కాంగ్రెసు వర్కింగు కమిటీ ఈ నివేదికను పి. సి. సి. ల సిఫారసులతోపాటు, 1961 జనవరి 3 వ తేదీని చర్చిస్తుంది.

పార్లమెంటు సభ్యులనుండి శాసనసభ్యులనుంచి ఇతర దాతలనుంచి విరాళాలు సేకరించి, ఈ శిక్షణ కార్యక్రమానికి లక్షరూపాయల నిధి ప్రోగుచేయాలని ఈ ఉపసంఘం సూచించింది. స్వల్పకాలిక కోర్సులు, పరిశోధనలు, గోష్ఠులు, చర్చలు, మొదలైనవాటి రూపంగా యీ శిక్షణ జరగాలనికూడ ఈ సంఘం సూచించింది

11 మంది సభ్యులుకల ఒక బోర్డు ఉండాలనీ దీనిలో 5 గురు 5 ప్రాంతీయ సంస్థల డైరెక్టర్లనీ, మిగిలిన ఆరుగురినీ, కాంగ్రెసు అధ్యక్షుడు నామినేటు చేయాలని ఈ ఉపసంఘం సూచించింది

దేశంలో ఈ క్రింది ప్రాంతాలకు 5 ప్రాంతీయ సంస్థలు ఏర్పడాలని ఈ సంఘం వివరించింది

1. అస్సాం, పశ్చిమ బెంగాల్, త్రిపుర, మణిపూర్, (2)బీహార్,ఉత్తరప్రదేశ్, (3)ఢిల్లీ, పంజాబు, రాజస్థాన్, హిమాచల్, జమ్మూ కాశ్మీర్, (4)మహారాష్ట్ర, గుజరాత్, బొంబాయి, మధ్యప్రదేశ్, (5) ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, కేరళ

6 గురు శాశ్వతమైన అధ్యాపకు లుండాలని, వారిని ఒక్కొక్కరిని ఒక్కొక్క ప్రాంతీయ సంస్థకు డైరెక్టర్‌గా వేయాలనీ, ప్రాంతీయ సంస్థ కార్యవర్గంలో పి. సి. సి అధ్యక్షుడు, శాసన సభా పక్షం నాయకుడు ఉండాలని కూడ శ్రీ మిశ్రాసంఘం సూచించింది.

ఒక మాసం రోజులపాటు జరిగే ఈ విద్యా శిక్షణ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కాంగ్రెసు కార్యకర్తలు అందరు శిక్షణ పొందగలరని ఈ సంఘం ఆశిస్తున్నది

ఈ పథకం క్రింద చరిత్ర, ప్లానింగు, రాజకీయ శాస్త్రం మొదలైనవి అధ్యయనంచేస్తారు

కాంగ్రెసు దృష్టితో రచయితలకు ఇలాంటి గ్రంథాలు రచించే బాధ్యత అప్పగించి అవసరమైన గ్రంథాలు లభించేటట్లు చూడాలని ఈ సంఘం సిఫారసు చేసింది

స్వాతంత్ర్యానంతరం కాంగ్రెసు కార్యకర్తల బాధ్యతలు, దృక్పథం ఎలా ఉండాలో పునస్సమీక్షించుకుని వాటిని నేర్పి ప్రచారం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అందుచేత ఈ కార్యక్రమం అతి ప్రధాన మైనదని ఈ సంఘం భావిస్తున్నది.

కుటీర పరిశ్రమలకు రు. 5.50 కోట్లు

తృతీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ కు కేటాయింపు

హైదరాబాద్, డిసెంబర్ 24—

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కుటీర పరిశ్రమలు, చేతివృత్తుల అభివృద్ధికై 5 50 కోట్ల రూపాయలు కేటాయించ బడుతుందని లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ తెలియజేశారు. నిన్న రాత్రి కరీంనగర్‌లో చేనేత సహకార మార్కెటింగ్ సంఘం కార్యాలయంలో చేతివృత్తుల పనివారలను ఉద్దేశించి ప్రసంగిస్తూ యీ విషయాన్ని ఆయన తెలియజేశారు.

తెలంగాణా చేనేత సహకార సంఘాల అధ్యక్షుడు శ్రీ శంకరయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు

చేనేపనులవారి కొరకై తృతీయ ప్రణాళికా కాలంలో కరీంనగర్‌లో 100 గృహాలు నిర్మించబడుతాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలియజేశారు

రిక్షావాని శవం

హైదరాబాద్, డిశంబరు23:—

ఇక్కడ మూసీనదిలో నిన్న ఒక యువకునిశవం అగుపించింది శవం నీరు నిండిన ఒక పెట్టెలో ఉంది శవం చొక్కాజేబులలో రిక్షా లైసెన్సులు దొరికినందువల్ల ఇది రిక్షావాని శవమై ఉండవచ్చునని ఊహించబడుతుంది పోలీసులు శవాన్ని పోస్టు మార్టెమ్ పరీక్షకు పంపారు.

భద్రాద్రిలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు

భద్రాచలం, డిశంబరు 24—

శ్రీ భద్రాచల సీతారాములవారి ధనుర్మాస—అధ్యయన మహోత్సవ కార్యక్రమం — 26—12—60 సోమవారం ఉదయం 4 గం మొ.5—30వరకు ప్రభోధోత్సవం—సుప్రభాత సంకీర్తనలు. 5—30 మొ 6గం. బాలభోగం, 6—30 మొ. 10 గం. వేదపారాయణ, సాయంత్రము 1 గం. శ్రీకృష్ణావతారం, 1—30 గం. రాజభోగం, 4—00 గం నుండి తిరువీధిసేవ, 5—30 గం. మొ 6—00 తరంగ కాలక్షేపం, 6—00 మొ. 7—30 రామాయణ పురాణ ప్రవచనం, 7—30 మొ. 10 గం. హరికథ—శ్రీ అమ్ముల విశ్వనాథ భాగవతార్ (బందరు), 9—30 సీతారాములవారి ఏకాంతసేవ.

కోయిరాలా మంత్రివర్గ సభ్యులు ఇద్దరి విడుదల

ఖాట్మండూ, డిసెంబరు 23 —

కొయిరాలా ప్రభుత్వంలోని ఇద్దరు సభ్యులు ఇవాళ విడుదల చేయబడ్డారు.

వారిలో ఉపమంత్రి శ్రీమతి ద్వారికాదేవి థాకురాణి ఒకరు. ఆమెను ఇంటికి తిరిగి వెళ్లి దేశపు కాంతి భద్రతలలో జోక్యం కలిగించుకోవద్దని చెప్పారు. పూర్వపు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్ ఎన్ డి. యాదవ్ ఇవాళ విడుదల అయిన మరొక వ్యక్తి

జాగిరుదార్లకు నిజాం హామి

హైదరాబాదు, డిశంబరు 24 —

వెనకటి హైదరాబాద్ సంస్థానంలోని జాగీర్దార్లకు నిజాంట్రస్టు నిధి నుంచి సాధ్యమైనంతవరకు ఆర్థిక సహాయం చేస్తానని నిజాం హామీ ఇచ్చారు

జాగీర్ పరిహారాన్ని ఆపడంతో వారి ఆర్థిక పరిస్థితి తగ్గిందని నిజాంతో జాగీరుదార్లు తెలుపుకోగా నిజాం ఈ హామీ ఇచ్చారని ఒక ఉరుదు దినపత్రికలో నేడు ప్రకటింపబడింది.

నదీజలాల సమస్య

—: x :—

మహారాష్ట్ర వాదాన్ని ప్రజాపార్టీ ఖండన

విశాఖపట్నం, డిసెంబర్ 23 —

మహారాష్ట్ర ప్రభుత్వం కృష్ణా గోదావరి నదీజలాలకు సంబంధించిన వివాదంపై ప్రకటించిన కరపత్రంలోని విషయాలు. వాదాలు యదార్థం కావని, న్యాయసమ్మతంగాపని విశాఖపట్నం ప్రజాపార్టీ శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత క్రింద జరిగిన సమావేశంలో తీర్మానించింది.

ఈ సమావేశం వారు రోజా రోజా పెరిగిపోతున్న ధరలను అరికట్టి సామాన్య మానవునికి అందుబాటులో వుండేవిధంగా నిర్ణయించాలనీ, ఆహార పదార్థాలను ఎక్కువగా పన్నులు అయేటట్లు మాడవలసిందని ప్రభుత్వాన్ని కోరారు

ప్రభుత్వం నిర్వహిస్తున్న కంపెనీలలోని ఉద్యోగుల సర్వీసు నిబంధనలను గురించి ఒక తీర్మానం చేశారు

మద్యపాన నిషేధం సిద్ధాంతరీత్యా మంచిదైనప్పటికి దానివల్ల లంచగొండితనం పెచ్చు పెరుగుతున్నదని ఈ శాఖను పంచాయితీ సమితులకు అప్పగించవలెనే ప్రతిపాదనవల్ల రాజకీయాలు పెరిగి పరిస్థితి మరింత చెడుతుందని ఆ ప్రతిపాదనను విరమించి మద్య నిషేధ చట్టాన్ని రద్దు చేయాల్సిందిగా ఈ సమావేశంవారుకోరారు.

నౌకరీ ఈనాములు

ఒంగోలు, డిశంబరు 23 —

గుంటూరు జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘాధ్యక్షులు శ్రీ తూబాటి శ్రీరాములు, ఒంగోలు తాలూకా నాయీ బ్రాహ్మణ సంఘాధ్యక్షులు, కార్యదర్శి, శ్రీ వీరేపల్లి చెంచురామయ్య, శ్రీ రావిపాటి కోటయ్యగార్లు, ఒంగోలు పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘాధ్యక్షులు శ్రీ [illegible], టప్పుర్య ప్రభృతులు [illegible] శ్రీ దామోదరం సంజీవయ్యగారికి [illegible] ఒక విజ్ఞప్తి సమర్పించారు ఈ విజ్ఞప్తిలో వారు దేవాలయ నౌకరీ ఈనాముల రద్దు చట్టంలోని చిక్కులను వివరించారు.

రేడియో

సోమవారం, డిశంబరు 26
శక. 1882 పుష్య 5

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం 6—30 ప్రభాత్, 6—40 భక్తిరంజని, 7—00 తె వా, 7—15 శాస్త్రీయ సంగీత్ . అంబాదాస్ ఆన్రె, 7—30 షేక్ దావూద్. అబ్బా, 7—45 సంగీత శిక్షణ, 8—0 ఆం వా, 8—15 హిం వా , 8—30 హిందూస్తానీ సంగీత శిక్షణ, రాగ్ కామోద్, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడ నుండి రిలే), 1—00 జె ఆంజనేయులు వీణ 1—30 విశ్వవిద్యాలయాలకు : పల్లెపదాలలో ప్రకృతి చిత్రణం, ఉదాహరణాత్మక ప్రసంగము, డా బి రామరాజు, 1—50 తె వా, 2—00 శాస్త్రీయ సంగీత్ ఒడేగులాం ఆలీఖా, 2—10 ఉ. వా, 2—20 యుగళగాన్, 2—30 వాతావరణ సూచన, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 హిందీలో కదంబ కార్యక్రమము, 7—00 తె. వా , 7—30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే), 9—00 ఆం. వా , 9—15 ఉ. వా, 9—30 సంగీతోత్సవం, (మద్రాసు నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం : 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 జె. ఆంజనేయులు : వీణ, 2—30 వాతావరణ సూచన, 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—0 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 ఆంధ్రదేశపు జానపద గీతాలు, సమర్పణ : ఉప్పద్రష్ట కృష్ణమూర్తి, 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—35 తిరుప్పావై, 6—40 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ ఎ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నము : 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీతోత్సవము, (మద్రాసునుండి రిలే) 9—00 ఆం. వా, 9—15 ఆం.ధ్రదేశపు జానపద గేయాలు, 9—30 సంగీతోత్సవం, (మద్రాసునుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం : 6—55 మంగళగానం, 7—15 త వా, 7—30 గౌరీ కుప్పుస్వామి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం : 1—30 గానమంజరి, 1—40 హిందీలో . వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—10 వాతావరణసూచన, సాయంత్రము : 5—30 కె. సుబ్రహ్మణ్యం : వీణ, 7—15 త. వా , 7—30 సంగీతోత్సవం, నగరములో జరుగుతున్న సంగీత కచ్చేరీలనుండి కొన్ని ఘట్టాలు, 9—00 కదంబం, 9—15 హిందీలో సీరియల్ రూపకము, 9—30 సంగీతోత్సవము, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం : 6—55 మద్రాసు ఎ వలె, 7—00 తె. వా, 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాసు ఎ వలె, 8—00 ఆం వా, మధ్యాహ్నము 1—00 కదంబం, 1—30 ఆం వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 వాతావరణ సూచన, సాయంత్రము : 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, (ఇంగ్లీషు), 6—00 ఆం. వా, 6—05 మద్రాసు ఎ వలె, 6—15 కార్యక్రమ వివరణ (తమిళము), 6—20 సంగీతోత్సవం, 7—00 తె. వా, 7—15 సంగీతమాల, 7—30 మద్రాసు ఎ వలె, 9—00 ఆం. వా, 9—15 గురు శిష్యులు . నాటిక, రచన జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి 9—30 మద్రాసు ఎ వలె, 11—00 ప్రసార సమాప్తి.

శ్రీ రామానుజరావు నాయుడు షష్టిపూర్తి

తిరుపతి, డిసెంబరు 22 —

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ నాటక సమితి ఆధ్వర్యమున రిజిస్ట్రారు శ్రీ యం రామానుజరావు నాయుడుగారి షష్టిపూర్తి ఉత్సవ సన్మాన సభ జరుపబడెను. కళాశాల ప్రిన్సిపాలు శ్రీ పురుషోత్తము అధ్యక్షత వహించిరి. శ్రీ వెల్లటూరి లక్ష్మీనారాయణ రావు సుహాకాంక్ష పద్యములు చదివిరి తరువాత శాస్త్రీయ జంత్రవాయిద్యములు సంగీతము జరుపబడెను. నాటకసమితి ఆధ్వర్యమున నిరా, ప్రొఫెసరు నెం 1 అను సాంఘిక నాటిక, ఆప్సాత ఏకపాత్రాభినయము, [illegible] శ్రీ వి ఎస్ నారాయణరావుగారు ప్రేక్షకులను [illegible] ఈ కార్యక్రమం విజయవంతముగా జరిగెను.

డిప్‌కో

డీసెల్ యింజన్
3 హార్స్ పవర్ వర్టికల్
కొన్ని స్పీడ్సు ఆర్ పి ఎం 1500



సిగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,
2/17 లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
Tel WIPAC, Phone 55909

గుంటూరు డిశంబరు ది 26, 27, ఉడిపి శ్రీ కృష్ణభవన్, సరస్వతీ పిక్చర్‌ప్యాలెస్ ప్రక్కన బెజవాడ డిశంబరు 28, 29, 30, 31, తేదీలు వెల్‌కం హోటల్, గాంధీనగర్.

ఉబ్బసం, గుండెజబ్బు, బ్లడ్ ప్రషరు, కడుపులో పుండు, నొప్పి, మధుమేహముల ఆస్పత్రి

డా భీమారావు, ఇతర వైద్యములతో నయముకాని పై వ్యాధుల నగర్ ఎంత జాస్తి పోతన్నను, సర్వమేహముల, నరముల బలహీనతను, 4వారములలో పూర్తిగా నయమొనర్చి వంచి బలమిచ్చు "సిద్ధ భస్మ" చికిత్సకు సంప్రదించండి.

H O. హస్మగంజివెనుక, కోటి, హైదరాబాదు

చిత్రవర్ణపుల పెంకులు (MOSAIC TILES)

[illegible] అండ్ 10"
[illegible] లభించును
హైడ్రాలిక్ ప్లాంటు అండ్ మిషనరీతో తయారైనవి ఒకసారి ఆర్డరిచ్చి చూడండి

రాయల్ టైల్స్ కంపెనీ,
50/1, జనరల్ ప్యాటర్స్ రోడ్,
మౌంట్ రోడ్, మద్రాసు—2

కాఫీ బోర్డు, బెంగుళూరు.

దిగుమతిచేయబడిన చికోరి పంపకము.

దిగుమతి చేయబడిన చికోరి అలాటుమెంటుకు దరఖాస్తులుస్వీకరించుటకుతేదీ 31-12-60 నా 3 గం. వరకు పొడిగింపబడింది. సదరు తేదీ తరువాత చేరు దరఖాస్తులు ఆలోచింపబడవు.

జి. యస్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు
బెంగుళూరు 21—12—60.

టింబర్ సమాచార్

(తెలుగు మాస పత్రిక)

అడవులు, అటవీ సంపద, కలప, గృహ నిర్మాణము అలంకరణము మొదలైన వివిధ విషయములతో ప్రకటింపబడు ఏకైక మాసపత్రిక వెల 25 న. పై. సం. చందా రు. 3 లు.

సంపాదకుడు: దిగవల్లి శేషగిరిరావు

వివరములకు: టింబర్ సమాచార్
పి. ఒ. బకింగుహామ్‌పేట, విజయవాడ—2.
తొలిసంచిక 1961 జనవరిలో వెలువడును.

RICKSHAW BRAND FLOUR will really make it

బాలలకు—కుటుంబానికి, మిత్రులకు,—చక్కటి పిండివంటలు, వంటకాలు—రిక్షా బ్రాండ్ పిండితో చేయడం సాధ్యం— క్రిస్టమస్‌పండుగలమునుపురస్కరించుకొనికొనిపోయినిగార్యగలరు. వందలాది అకాల వంటకాలను మాపిండితో, రవ్వతో చేయవచ్చు—ఆనందించవచ్చు—ఈ క్రిస్టమస్ పండుగకు అందరికీ మా శుభాకాంక్షలు.

మంచి వంటకాలను ఆరగించి మంచి ఆరోగ్యాన్ని అనుభవించండి.

Registered Trade Mark No. 184603

MADRAS FLOUR MILLS
23, Sentamman Koil St, TONDIARPET, MADRAS-21.
Office: 196, Govindappa Naick St., MADRAS-1.

క్రిస్టమస్ మహాపర్వదినమున మా ఖాతాదారులకు రైతులకు మా శుభాకాంక్షలు

జెకోస్లేవికియా దేశంలో తయారయి ప్రఖ్యాతిగాంచిన

జెటూర్ 25 A

డీజిల్ ట్రాక్టర్లు
మా వద్ద రెడీస్టాకులో దొరుకును.



నాణ్యతలోను, పనితనములోను, మన్నికలోను అన్ని యితర ట్రాక్టర్లలో ఉత్తమమైనదిగా ఎంచబడి, మన ఆంధ్ర జిల్లాలలో చాలా ప్రశస్తముగా పనిచేయుచున్నవి.

26 H. P. హైడ్రాలిక్ లిఫ్టుతోసహా ధరరు 8,500/-

(డెలివరి చార్జీలు, పన్నులు అదనం)

సర్వీసు మా ప్రత్యేకత : స్పేరుపార్టులు మావద్ద ఎల్లప్పుడు దొరకును.

Distributors for Andhra
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
ఫోన్: 498   గ్రామ్సు: TRACTORS
గాంధీనగరం - విజయవాడ 2.
(బ్రాంచి) కొత్తపేట - గుంటూరు.

NVKR's

వివిధవ్యాసానుబంధం

గంగాధర శిల్పశాల కళాకౌశలం

రచన: శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

రచయిత అయినవాడు ఒకపద్యం వ్రాసినా, కథ వ్రాసినా, ఇంకేదైనా వ్రాసినా, అతని రచనా వానిపేరూ పత్రికలలో పడి అతడు గణతికెక్కే అవకాశాలు పుష్కలంగా వున్నవి. కాని ఒకశిల్పిగాని, చిత్రకారుడుగాని, ఒకశిల్ప కృతినో, చిత్రాన్నో రచించినట్లయితే అది పత్రికలలో ప్రచురితమైనా, ఆ కళాకారుని పేరు రచ్చకెక్కే అవకాశాలు అంతగా లేవు. ఆ శిల్పుల, చిత్రకారుల కళాఖండాలు పలువురికి తెలియాలంటే, అవి వున్నచోటుకు వెళ్లిచూడాలి. లేదా వాటికి ఫోటోలు తీయించి, మళ్లీ బ్లాకులు చేయించి పత్రికలలో ప్రచురించుకోవాలి. ఈ పని జరుగవలెనంటే, ఆ కళాకారులు ధనవంతులై వుండాలి. కళాభిమానులైన ధనికుల ప్రోత్సాహమన్నా వుండాలి. పత్రికాధిపతులుగూడ ఆ శిల్పుల కళాప్రచారానికి 'మంచిదోహదమూ సహకారమూ ఇవ్వాలి. ఇలాంటి దోహదసహకారాలు విద్యావంతులకూ, పలుకుబడి కలవారికీ లభిస్తున్నాయే కాని, అమాయకులై తమ కృషిఫలాన్ని ప్రచారం చేసుకోవడం చేతకానివారికి చిక్కడంలేదు. కాబట్టి ఇలాంటి అవకాశాలు అందరుకళాకారులకూ చేకూరవలెనంటే కళాభిజ్ఞులైన వ్యక్తులూ, పత్రికాధిపతులూగూడ సాయపడాలి. అప్పుడుగాని మరు

ఆంధ్రదేశంలో మారుమూలలలో గూడ ఎంతోమంది నిష్ణాతులైన శిల్పకళాకారులున్నారు. వారి చేతుల్లో ఎంతెంతటి కళాఖండాలు వున్నదీ లోకానికి తెలియదు. పై మారు కుమ్మంలో సాంకుల ప్రోత్సాహపోషణలు అధికంగా వుండడంవల్లనే అక్కడ శిల్పకళా లక్ష్మి మణుమువులూ, ఆరుకాయలుగా లీలావాట్యం చేస్తూ లోకాన్ని ఆకర్షిస్తుంది. అలాంటి ... ఆంధ్రానికి దక్కాలి.

ఆంధ్రప్రదేశంలో చిత్రకళకూ, చిత్రకారులకూ, చిత్రశాలలకూ కొంతయినా ప్రోత్సాహసహకారాలు వున్నవిగాని, శిలా—దారు—స్వర్ణలోహాదులతో శిల్పాలు చేసేవారికి తగిన ప్రోత్సాహసహకారాలు లభించడం లేదు. ఈ లోపాన్ని తీర్చి దూరీకరించడానికి కళాభిజ్ఞులూ, కళాభిమానులూ పూనుకోవలసి వున్నది. లేకపోతే మన్ని కొరవడేట్యం కారణంగా ఆకళాకారులలోని కళాదీక్షాలక్ష్మి అణగారిపోయే ప్రమాదం వస్తుందేమోనని నే నెంతగానో భయపడుతూ వుంటాను.

ఇటీవల విజయవాడలోని "గంగాధరశిల్పశాల"ను నేత్రోత్సవంగా చూచే అవకాశం కలిగినది. ఈశిల్పశాల కృష్ణాబ్యారేజికి సమీపాన కనకదుర్గగుడివున్న కొండపాదానికి అందమైన అందె 'మాదిరిగా వున్నది. ప్రస్తుతం ఈ శిల్పశాలలో ప్రధానశిల్పాచార్యులుగా వున్నవారు శ్రీ మైలావారు శివగంగాధరాచార్యులుగారు షణ్ముఖాచార్యులుగారు అనే శిల్పిసోదరులు. వీరు వేద ప్రసిద్ధులైన సానగ, సనాతన, అహభూన వాది శిల్పర్షుల గోత్రాలకు చెందినవారే. కనుక

శ్రీ మైలాపూరు షణ్ముఖాచార్యులు

సనాతనమైన శిల్పకళాపాండిత్యం వీరికి నాళాంలో ప్రవహిస్తూనే వున్నది. వీరి పూర్వులు మద్రాసులోని మైలాపూరులోవుండి దక్షిణదేశంలో ప్రసిద్ధశిల్పాలు నిర్మించినందువల్ల వీరికి మైలాపూరివారు, మైలాపూరు శిల్పులు అనే ప్రసిద్ధి వచ్చినది. శాస్త్రసమ్మతమైన శిలాశిల్పమూ, పోతపనీ, బంగారము, వెండి, ఇత్తడి, కంచు మొదలైన లోహాలతో మూలవిరాణ్మూర్తులూ, ఉత్సవవిగ్రహాలూ, కవచాలూ,



సర్వాంగాలూ, కిటకకేయూరమకుటాదిభూషణాలూ మొదలైన దేవాలయ సంబంధ శిల్పాలన్నీ వీరు వంశానుగతంగా చేస్తున్నారు.

వీరిపూర్వులు దక్షిణదేశంలో అనేకశిల్పాలు నిర్మించి ప్రసిద్ధిపొందినారు. వీరి తాతముత్తాతలు తనివారపుపేట, ఆగిరిపల్లి, వసపాముల, కాకాని మొదలైన ప్రదేశాలలో అత్యద్భుతములైన ఆలయశిల్పాలనూ, విగ్రహాలనూ నిర్మించి పేరుమోసి వున్నారు. శ్రీశైలక్షేత్రంలోని స్వర్ణశిఖరంగూడ వీరు చేసినట్టిదె. ఈ వంశానికి చెందిన మైలాపూరు శిల్పులు ఇప్పటికీ కంచికోమ, తిరువిడిగ్గర మున్న తిరువాయూరులోను వుండి గొప్పశిల్పాలు చేస్తున్నారు. పెదకంచిలో "శ్రీ తారకేశ్వరీ శిల్పాలయం" నడుపుతున్న శ్రీవేణుగోపాలాచార్యులుగారినీ, తిరువాయూరులోని శ్రీ వెంగ్కట్రాయాచార్యులుగారినీ, వారి శిల్పశాలనూ గూడ నేను వ్యయముగా చూచి వారితో అనేక శిల్పశాస్త్రవిషయాలు మాటలాడినాను. శ్రీ వెంకటేశ్వరాయాచార్యులుగారి ఇద్దు మానసారాదిశిల్పశాస్త్ర గ్రంథాలు తాళపత్రాలవి ఒక పెట్టెనిండా వున్నవి. నన్ను ఎంతగానో నమ్మినవారిదలు గాని వారు నాకా శిల్పశాస్త్రాలు చూపించలేదు. ఆ పెట్టె దేవతార్చనలో వుంటుంది. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, మైలాపూరుశిల్పుల శిల్పసంప్రదాయం చాలా ప్రాచీనమనీ, వారికిశాస్త్రం గూడ కరతలామలకమనీ తెలుసుకోవడానికే. ఇలాంటి ప్రసిద్ధ శిల్పర్షులవంశానికి చెందిన వీరికి అన్నిశిల్పాలలోను కరకౌశలం వుండడం ఒకవిశేషం. అనేకలు అచ్చుగా శిలాశిల్పమో, పోతపనో, రేకులనో చేస్తూవుంటారు. అలాకాక వీరి కన్నిటిలోనూ దక్షత వున్నది. ఇంకో విషయం చెప్ప మరవను. ఈ మైలాపూరు శిల్పులవద్ద శిక్షితులైనవారు పెక్కురు ఆంధ్రదేశంలో శిల్పశాలలను నెలకొల్పి కళాసేవ చేస్తున్నారు. సాధారణంగా ప్రతిశిలాశిల్పికీ చిత్రలేఖనవిద్య ముందుగానే వచ్చివుంటుంది. కనుక వీరికి చిత్రకళ తెలుసు అని వేరే చెప్పవలసిన పనిలేదు.

నేను వీరి గంగాధర శిల్పశాలను సందర్శించినపుడు నవగ్రహమూర్తులూ, గణపతి, సీతారామలక్ష్మణుల విగ్రహాలూ—శిలలతో చెక్కబడివున్నవి చూడగలిగినాను. ఇవికాక ఇంకా కొన్ని ఉత్సవమూర్తులు ఎంపెలోహాలతో పోతపోసి కాబోలు తయారవుతూ వున్నవి. వాటి అన్నిటినీ శాస్త్రీయప్రమాణాలతోనే తయారుచేస్తున్నారు. దేవతామూర్తుల విషయంలో అనేక ప్రతిభేదాలున్నవి. వాటిని ప్రస్తావించగా యజమానులిష్టప్రకారం రూపాలను చిత్రించి ఇస్తుంటామని వారు చెప్పినారు. వారు చేసియిచ్చిన ఆయా ప్రదేశాలలోని విగ్రహాలను సందర్శనంగా చెప్పినారు. వీరికి సంస్కృతభాష క్షుణ్ణంగా రాకపోయినా, అవసరమయిన శ్లోకాల ఏకమాత్రం సంప్రదాయసిద్ధమైన అర్థం తెలుసు. ఆ శ్లోకాన్ని అర్థాన్ని అప్పచెప్పగలరు. అసలు శాస్త్రీయమైన కళ వారిహస్తంలో ఇల్లుకట్టుకొని వున్నది కాబట్టి, శిల్పశక్తి రక్తనాళాల్లో జీర్ణించివున్నది గాబట్టే వారికి శాస్త్రం యొక్క అవసరం అంతగా వుండదు. అయినా శాస్త్రంమీద ఆసక్తి లేకపోలేదు. అది మయమతము, ఇది మానసారమతము, ఇంకోటి విశ్వకర్మీయమూ అని వారు ఎన్నో మతభేదాలు సాడి మాటలతోనే శాస్త్రసమ్మతంగా వివరిస్తారు.

అనువంశికంగావున్న శిల్పకళలోని మహిమ యిదే. మనవంటివాళ్లం కళావిమర్శ చేయాలంటే శాస్త్రాలు, మతభేదాలు, లక్ష్యాలూ అవపోశనం పెయ్యవలసివుంటుందికాని, అసాదాన శిల్పివంశంలో పుట్టినవారికి అలాంటి అవసరంవున్నట్లు నాపర్యవేక్షణంమీద నాకు కనబడలేదు.

వివిధ శిల్పశైలులలో ఎలాంటి శిల్పశైలికో మూర్తులను తీర్చాలన్నా తీర్చనేర్పు వీరికి వున్నది. గొప్పదైన హస్తకౌశలం వీరికి వంశక్రమించినందువల్ల, వివిధ శిల్పరీతులు పలవడం వీరికి ఎల్లేరుపై బండిచక. అయితే తగిన ప్రతిఫలం ఇచ్చి చేయించే వారు వుండాలికదా! అలాంటి కళాపోషకులు దొరకక వీరు తమ కళాకౌశలాన్ని అడవిగాచిన వెన్నెల చేసుకొంటున్నారు, పాపం! ఇప్పటికీ చేసిన మూర్తులకు తగిన పజారీ గిట్టడంలేదనీ, అందుకే చూపించవలసిన వనితనాన్ని చూపించలేకపోతున్నామనీ వీరు తమ కష్టనిష్ఠురాలను నాకు యాచించినారు. ఉత్తమకళాకారులకి తగిన ఆర్థికాదివసతి ప్రోత్సాహాలు దొరకకపోవడంకంటె దౌర్భాగ్యం ఏమున్నది.

"థామస్ గ్రే" చెప్పినట్లు తమ కళాకౌశలం వికసించి రచ్చకెక్కే అవకాశం లేక కళాశక్తి తమలోనే జీర్ణించిపోగా, అడవి భూమిని పూలవలె వృథాగా రాలిపోయిన కళానిర్మాతలు ఇలా ఎంద రున్నారోకదా అని నాకు కన్నులు చెమర్చినవి. కళాపిపాస, కళాసాధనలో కళాకారుడు వాంచే శ్రమ, అతడు చేసే తపస్సూ అర్థము యింటేగాని కళాకారులమీద మనకు సానుభూతి కలుగదు. వేలకొలదిమందిలో ఏ ఒక్కడోగాని కవి, శిల్పి కాలేడు. ఇలాంటిస్థితిలో ఆకవి శిల్పుల ఔన్నత్యాన్ని సమాజం ఉపయోగించుకోలేకపోయిం దంటే, వారికళాధనాన్ని దారిద్ర్యం అన్నరిందు-ఆహరించేవాడంటే—అది ఎంతటి ఏహ్యదం కలిగించదు!

నాకు-జాడ ఒకటే అభిప్రాయం తోను

శిల్పకళానిధి శ్రీ మైలాపూరుశివగంగాధరాచార్యులు

ప్రది అజ్ఞాతరత్నాలులాగా మారుమూలలలో వున్న ఇలాంటి కళాకారులను—వారి శిల్పశాలలను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన గ్రాంట్లు ఏర్పాటు చేయాలి. పంచాయితీ సమితులుగూడ కొంతడబ్బు వారి కీయడానికి ఏర్పాట్లు జరగాలి. విద్యాసంస్థలకు ప్రభుత్వం కొంతడబ్బు కేటాయిస్తున్నట్లే, ఇలాంటి శిల్పకళా సంస్థలకు కూడ తగిన నియమనిబంధనలు లేర్పరచి కొంతడబ్బును ఇచ్చే ప్రభుత్వం చేయాలి. ఆ దేవాలయ ధర్మాదాయశాఖగూడ తాల్చాలి. ఇలాంటివాటిని దేశీయపుణ్య కళాశాలలుగా భావించినా, ఆ ఎనిదేశంలో నిరుద్యోగసమస్య రూపుమాయడానికి కళాకౌశలం పెంపొందడానికి దోహదకారి అవుతుంది. అసలు ప్రభుత్వం ఇలాటి పనికి పూనుకొంటే ఒక ఉపసంఘాన్ని నియమించి, ఈ పని ఎలాచేస్తే బాగుంటుందో ఆలోచించవచ్చు. గొప్పకళాతీర్థంగా చరిత్ర ప్రసిద్ధమయిన ఆంధ్రప్రదేశానికి కళాదారిద్ర్యం రాకూడదు, రానీయకూడదు. నాలాగానే ప్రభుత్వాధినేతలైన కళాభిమానులు ఇలాంటి శిల్పశాలలను చూచినట్లయితే ఏదో సముద్ధరణం చేయడానికి తప్పకుండా పూనుకుంటారని భావిస్తాను.

మొత్తంమీద జీర్ణావస్థలో వున్న ఇటువంటి శిల్పశాలలను పడిపోవారిలో ఏదో ఆశలేశం, చైతన్యస్వభావం, అభ్యుదయకాంక్ష, ఉత్సాహశక్తి వుండి ఆందోళన జరిపితే కొన్నాళ్లకయినా కొంతవరకయినా మంచిరోజులు రాకపోవని నాకు అనిపిస్తున్నది. ఈ శిల్పకళాదైన్యాన్ని అమరావతి నాగార్జునకొండల శిల్పాలకు ప్రసిద్ధికెక్కిన శిల్పుల వారసులగు ఆంధ్రకళాభిమానులు, చిరకాలం ఉపేక్షించరని నాఆశ. ఆ ఆశతోనే గంగాధరశిల్పశాలవంటి పర్యశిల్పశాలల శిల్పాచార్యులకు జోతురడింత, ఇతయూకంప



సాహిత్యం: బహుజన సుఖాయ

రచన: శ్రీ దోసేపూడి రాజారావు

'విశ్వశ్రేయః కావ్యం' యిది సాహిత్యంలో సాంప్రదాయంగా వచ్చిన ప్రాచీన లక్షణం. ప్రాచీనంఅనడంలో 'రోత' అనిగాని 'జీవంలేదు' అనిగాని చెప్పడంకాదు. ఈ ప్రాచీన లక్షణానికి నేడు విపులార్థం పూరించి సమాజాభివృద్ధికి దాన్నొక ఆయుధంగా వినియోగించడంతో సాహిత్యంలో యీ లక్షణం కొంతవరకు అమ్ముతమైనది. కావ్యప్రయోజనం తగ్గి పాఠ్యపుస్తకంలోని ఒక వాక్యంగా మాత్రమే మిగిలిపోయింది. పరీక్షలకోసం చదవడం, పరీక్షల్లో వ్రాయడం యింతవరకే ఈ లక్షణం పనిచేస్తోంది.

దేశ కాల పరిస్థితుల మార్పులతో సాహిత్యంకూడా భావాంబరవీధులనుండి సామాజిక జీవన సమతలానికి సమష్టి ప్రయోజనానికి దిగివచ్చింది. వ్యక్తిగత కాల్పనిక జీవిత చిత్రణకు స్వస్తి చెప్పి భౌతిక జీవితంలోని వాస్తవికతను — విజాయతిని అందవేసుకుని సామాన్య మానవుని జీవితంలోని ఆశలు, ఆశయాలు సాహిత్యంలో చరిత్రను సృష్టించుకొన్నాయి. జీవితంలో వచ్చిన వైషమ్యంతో ప్రజాజీవితం సంక్షోభించింది. తన సంక్షోభానికి కారకుడైన పరపీడన పరాయణుడు — పాలకుడు అయిన పరహంతకుణ్ణి ఎదిరించింది. ధనబలంతో పశుబలంతో లోకాన్ని పీడించి, 'పాలించే రాజ్యం యొక్క అక్కర లేదంటూ అది అతుకం, అమానుషం' అని ప్రకోపవచ్చింది. నిఖిలప్రయోజనకారియైన ధనజీవితం సామాజిక అభ్యున్నతి—ఆర్థిక సమానత్వం—తుల్యశ్రమ, తుల్య ప్రతిఫలం యివీ నేటి సామాన్య మానవుని చిరవాంఛితాలు. ఇవే సాహిత్యానికి వస్తువు కావడంతో ప్రకృతిలో ఎక్కడో ఎత్తయిన దీపాలలో 'పేయసీపరపళ్లాపాల్లో భావగీతాలు పాడుకుంటున్న కవి పయాగిరాజలపాతం వలె ఒక్కసారిగా, సామాన్య మానవుని వద్దకు జారిపడ్డాడు.

నేటి అభ్యుదయకవి తన కావ్యసృష్టి తన జన్మ హక్కని తరతరాలనుండి సాహిత్యంలో వస్తున్న సాంప్రదాయానికి సామంతవాద కావ్యధోరణికి స్వస్తి చెప్పిసామ్యవాదకావ్యాదర్శం—భావ స్వాతంత్ర్యంతో విశ్వసాహిత్యంలోనే పెద్ద మార్పు తెచ్చాడు. ఇక పత్య—అసమానతల తన జీవితంగా విశ్వవేదనే తనవేదనగా సమాజోద్ధరణకు తన్ను తాను సమర్పించుకొన్నాడు. కవిలోని ఆర్ద్రత సామాజికజీవితంలోని వైషమ్యాన్ని చూచి కంట తడిపెట్టింది. శ్రామికుల ఎర్రాన్ని—బిచ్చగాళ్లను చూచి జాలిపడింది. వాళ్ల జీవితంలో జరుగుతున్న అన్యాయాలూ—అత్యాచారాలూ—దండనలూ—యాతనలూ చూచికరుణామూర్తి ఆగ్రహం చూపింది. అభ్యుదయ కవి సామంత వాద పత్యాయిత అవిశ్వాసం ప్రకటించి అగ్నివీణనే మోగించాడు. కావ్యంలో అగ్నివర్షమే కురిపించాడు. 'సాధికారి కృషీవలం—సామాన్యమానవుడే యథార్థం'అనే మానవవాదానికి పునాదులు వేశాడు. సామాన్య మానవుని దుర్భరజీవితం తీసుకుని కరుణ—కరువు గీతాలే పాడాడు దరిద్ర నారాయణునిచిత్రాలే గీశాడు. తన ఆర్ద్ర హృదయంతో రాళ్లనెత్తిన కూలీలనే పిలిచాడు—పల్లకీ మోసిన బోయీలనే స్మరించాడు.

కవిదీ ఒక సామాజికజీవితమే. ఆయన చుట్టూ సమాజం వుంది. బాధపడే సమాజాన్ని చూచి కవిహృదయం ఎలా వూరుకుంటుంది? పక్షుల (క్రౌంచపక్షుల) బాధను చూచే జాలిపడిన కవి హృదయం (వాల్మీకి) తోటి మానవుని దుస్థితి చూచి కంటతడిపెట్టె సానుభూతి చూపకుండా ఎలా వుండగల్గుతుంది! బాధఅంతటా ఒక్కటే. ఆ బాధలో సత్యం వుంది. ఆ సత్యానికి వ్యాఖ్యం చెయ్యాలి. అపుడు గాని కవిహృదయం శాంతించదు. వాళ్ల బాధతో తన హృదయం కరిగించాడు—వాళ్లను మేల్కొల్పాడు—ప్రేమశాంతి, సమతల మూలధ్యేయంతో నూతన కావ్యసృష్టి కావించాడు అదే అభ్యుదయ కవిత్వం.

అభ్యుదయవాదులు మానవత Humanity లో విశ్వాసంవున్న మనిషులు. భాష—భావంలో నూతనశక్తి—నూతన ప్రక్రియలు ప్రారంభించి శిథిలగ్రస్తం బహువ్యాధిగ్రస్తమైన మానవజీవితాన్ని నందనవనం చెయ్యాలన్న కవి కర్షకులు పరిపూర్ణమానవతను పూయించి కాయించాలనే కాంక్షతో, వాస్తవిక జగత్తునుండి సత్యానుభవం పరిగ్రహించి యింకా దేశకాలగత అనుభవంతో యుగజీవితాన్ని ఆహ్వానించారు. అప్పుడు నిత్యజీవితంలోని ప్రాథమిక వస్తువులు. తిండి—బట్ట, పబ్బులు — అగ్గిపెట్టె, కావ్యవస్తువులరూపం ధరించి సాహిత్యంలో నూతనయుగాన్ని సృష్టించాయి. ఇంకా బుద్ధి ప్రాధాన్యతగల సైన్సు దానిపరిణామాలు పయితం సాహిత్యంలో చొచ్చుకుపోయాయి. డార్విన్—ఫ్రాయిడ్—మార్క్సు సిద్ధాంతాల అడుగుజాడల్లో అభ్యుదయసాహిత్యం పరీ ముందుకు నడిచింది. మార్క్సు ఆర్థికతత్వం—ప్రధానమైన భౌతికవాదం—విశ్వమంతటా వ్యాపించడంతో, ప్రపంచమంతటా అభ్యుదయవాదుల్లో ఏకత్వం కనిపించింది. 'లోకాస్సమస్తా స్సుఖినో భవం' జీవితాదర్శంతో లోకమంతా ఒకటిగా మారింది. ప్రపంచంలో యే మూలమానవుడు బాధపడుతున్నా తనబాధగా వ్యక్తంచేశారు.

మానవోద్ధరణలో మహాత్ములు మొదటివారు. ఈ అభ్యుదయవాదులు తలివిషయంలో మహాత్ములకు తీసిపోరు. మహాత్ముల్లో వస్తు విశ్వమానవప్రేమతత్వం — సమతాస్వభావం—శాంతిసందేశం—ఆత్మవిశ్వాసం అన్నీ అభ్యుదయవాదుల్లోనూ మూర్తీభవించాయి. మహాత్ముల వలె వీరూ ధన—ధర్మాల్లోనున్న అహంను ఎదుర్కొన్నారు. సామ్రాజ్యస్థాపనలో వీరూ ఎదురు చూపారు. ఎక్కడా అధికారితో వీరికి సంబంధంలేదు. వీరిద్దరూ ఒక్కసమాజంతోనూ—సామాన్యమానవునితోనూ బంధుత్వం పెంచుకున్నారు. ఇరువురూ ఆధ్యాత్మికంగా అద్వైతవాదులు. ఇద్దరూ 'భిన్నత్వం లో ఏకత్వం' చూచినవారే. ఇద్దరూ అద్వైతవాదుల్లోను అధ్యాత్మంలో మహాత్ముల కున్న ప్రగాఢవిశ్వాసం అభ్యుదయవాదులకులేదు.

ఆధ్యాత్మసామ్యంమహాత్ములధ్యేయమైతేఆర్థిక సామ్యం అభ్యుదయవాదుల చరమలక్ష్యం. ఆధ్యాత్మం—మానవవాదం రెంటినీ సమానంగా నడిపారు మహాత్ములు—అద్వైతప్రచారకులు. అభ్యుదయవాదులు ఆధ్యాత్మాన్ని అక్కడకూడ అనుమానించడంకూడా జరిగింది. దేవుడు కంటే మానవుడే ముఖ్యం వీరికి. వీరికి దేవుడు కంటే మానవుడేఅందగాడు. మానవునిమీద వీరి కున్న మహావిశ్వాసంముందు దేవుడు కూడా వెనుకబడ్డాడు. దేవుడు చేసిన మానవుడా—మానవుడు చేసిన దేవుడా అనేవరకూ వచ్చారు.

వీరిది జనవాక్యం. వీరికావ్యాన్ని జనకావ్యం అంటే చక్కగా సరిపోతుంది. ప్రజలవైపుకు చూసి వీరు నావాళ్ళు, వీరు నాకాళ్ళు— చేతులు అంటారు. యువకులంతా వీరిబలం. జీవితాన్ని తీర్చిదిద్దగల తేజం — వోజం యువకుల్లోనే వుందని వీరివిశ్వాసం. వీరికవిత్వంకూడా యువకుల్లాగే కత్తిపట్టుకొని అధికారి వెంటబడుతున్నట్లుగా వుంటుంది. నేడు ప్రపంచంలో సామ్రాజ్యవాదం దాదాపు అంతరించిందంటే ప్రజాఉద్యమాలు—ప్రజాకవులే కారణమని సగర్వంగా చెప్పవచ్చు. గురజాడ—బసవరాజు—శ్రీశ్రీ గేయాలు తెలుగుజీవితాన్ని మేల్కొల్పినందుకు నెట్టాయించడంలో అతిశయోక్తి లేదు. వీరి గేయాలు బాకులు—బరిసెలు బాంబులుగా పనిచేశాయి.

బాధఉండి కూడా మానవుడు నేర్చుకుంటాడు. Sufferings are lessons అన్న పదంలో సత్యం నిండుగా వుంది. తపస్స్వాధ్యాయనం—స్వాలోచనం. మానవుడు తనకు తానుగాకూడా జ్ఞానం పొందుతాడు. కోటానుకోట్ల మానవులు తరతరాలనుండి పీడించబడుతూ 19—20వ శతాబ్దం వచ్చేప్పటికి స్వయంగా కొంత చైతన్యవంతులైనారు. వాళ్ళబాధలే వాళ్ళను చైతన్యపరచాయి. తిండికి—బట్టకు నావాటికే కరువువడ్డ మానవుడు తనకు తానుగా ఆలోచించాడు. "నా దరిద్రానికి కారణం ఎవరు? నేనా! దైవమా! నా అధికారా! రాత్రింబవళ్ళు వినుగూ విరామం లేక, చాకిరీచేసి సరైన ప్రతిఫలం ముట్టకయీ దుస్థితికి వచ్చాను. ఎక్కువ చేయించుకొని తక్కువయిస్తూ వచ్చిన ఈ ధనికవర్గమే నా దరిద్రానికి కారణం? ప్రత్యక్షంగా కనిపిస్తున్న కారణం యిదొక్కటే. ఈ సత్యం తెలుసుకున్న తర్వాత యిక నే వెందుకు వూరుకోవాలి? నా శ్రమకుతగ్గ ఫలితంకోసం — స్వేచ్ఛకోసం—సుఖంకోసం పోరాడుతాను. ఇక నా బానిసనే విశ్మాతను. జీవితాన్ని సుఖమయం చేసుకోవడం నా జన్మహక్కు" అంటాడు. ప్రతిక్రియాత్మకమైన భావాలతో పీడితమానవుడు కొంతవరకు స్వయంశక్తి తన్నుడైనాడు. అతనిలోని ఈ సూర్యోదయభావాలు తీక్ష్ణ సూర్యరశ్మిగా వృద్ధిచెంది ప్రపంచపరిస్థితుల్నే తారుమారుచేసి 18—19 శతాబ్దాలు మొదలుకొని ప్రపంచ రాజకీయాల్లో పెద్దమార్పులు — తెచ్చాయి. ఒకవైపు ప్రజల్లో వస్తున్న స్వయం చైతన్యం — రెండోవైపు సాహిత్యంలోవస్తున్న ప్రతిక్రియాత్మకమైన సృజనప్రవృత్తి — మూడోవైపు సైన్సుఅభివృద్ధి కలసి బహుజన సుఖానికి బాటలువేశాయి.

ఇంతవరకూ సాహిత్యంలో ఒక్క వినోదానికే తావుండటావున్నది. సామంతుల సుఖభోగాలకోసం—వాళ్ళ కాముకత్వతృప్తికోసం వో సౌందర్యవతిని సృష్టించి, రాజుల ఉపభోగ్యానికి ప్రయోగించి, రాజాశ్రితులైన సాహిత్యకారులకు కొరత లేదు. స్త్రీ ఒక్క ఉపభోగ్యమే కాదు, ఆమెకూ మనస్సుంది—మానవత్వం వుందని వూహించిన రచయితే లేకపోయాడు. స్వగౌరవప్రతిష్ఠల కోసం—ధనంకోసం రాజాశ్రితులై, మానవతనే మరచి క్రిందచూసే లేక పైవారికోసంసాహిత్యం సృష్టించిన కవులు మధ్యయుగంలో కొల్లలుగా వచ్చారు. పురాణ—ప్రబంధ సాహిత్యం అంతా యింతే. సామాన్యమానవుణ్ణి పూర్తిగా విస్మరించింది - పురాణసాహిత్యం దైవ—ధర్మప్రతి

(మిగతా 7 వ పేజీలో)

పార్లమెంటులో ప్రముఖులు:

ఆచార్య రంగ

రచన: ప్రజాపతి

నిడుబ్రోలు నుండి న్యూయార్కు వరకూ, విజయవాడ నుండి వాషింగ్టన్ వరకూ గల ప్రదేశం యావత్తూ రంగాగారి కార్యరంగమే. గ్రామ, ప్రాంతీయ, రాష్ట్రీయ జాతీయ అవధులను ఛేదించగల అంతర్జాతీయతకై ఆహర్నిశమూ పాటుపడే తత్వం ఆయనది. నిఖిలపక్ష రాజకీయ సదస్సులలో ప్రసంగిస్తూన్నా, ఆయన దృష్టి నిడుబ్రోలులో ఉంటుంది. సమావేశాలలో నిడుబ్రోలులో కూర్చున్నా నానా దేశాల రాజకీయ ఆర్థిక సమస్యలమీదనే ఆయన ఆలోచన కేంద్రీకృతమయి ఉంటుంది. ఆయన ఏమి ఆలోచించినా, ఎందుకు కృషి చేసినా,—అన్నిటికీ మూలం రైతులజనక్షేమం. రైతు శ్రేయస్సు ఆయన జీవన శ్వాస.

నిండు వయస్సుతో అండి గింజలను ఉత్పత్తి చేసే ఇచ్చే రైతును ఉపేక్షించే జాతికి భాగ్యం కలగదు. రైతు ముఖ్యంగా మన జాతికి వెన్నెముక. అతని కృషి ప్రభావ ఫలితాలు మన జాతికి సంబంధించిన సర్వ రంగాలలోనూ ద్యోతక మవుతాయి. రైతు పడే శ్రమకు తగిన ప్రతిఫలం అతనికి దక్కని నాడు, అతని జీవితంలో నిరాశ, నిస్పృహ ఆవరిస్తే, కృషి కుంటుపడి, మన ఆర్థికవ్యవస్థ, తద్వారా రాజకీయ వ్యవస్థకూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. కనుకనే దూరాందృష్టితో, 'రైతు శ్రేయస్సే రాష్ట్ర శ్రేయానికి మూలం' అని రంగాగారు ప్రకటించినది.

రాజకీయంగా స్థిరత్వం లేనివారనీ, కేవలం అవకాశవాదులనీ ఆయనపై కొన్ని అపవాదు లున్నా మనం చెప్పుకోవలసింది ఒకటి — రాజకీయాలకూ స్థిరత్వానికీ బొత్తిగా పొందిక కుదరదు. ఆదర్శాలను కొందరు, సిద్ధాంత ఏక్స్పెరి వరివర్తనలో చూపుతారు. మరికొందరు పార్టీల మార్పిడంలో చూపుతారు. అందరూ ఒకేజాతికి చెందినవారు. కాల పరిణామంలో వచ్చే భావపరిణామాన్ని తీసుకుని అమృతామృత సమాధాన పరచుకోనివారు కొందరుంటే, ఉద్వేగ స్వభావులయిన మరికొందరు జరదాలు త్రెంచుకుని వీధిన పడతారు. ఇలా వీధిని పడేవారిలో కూడా ఏ రోజు కారోజు కొత్త వేసుకునే వారూ ఉన్నారు. ఏడాదికోసారి, ఏటికేటికీ కోటికొక తత్వాలు ఫిరాయించే వారూ ఉన్నారు.

తన ప్రాథమిక ధ్యేయమైన రైతు న్యాయం, రైతు శ్రేయస్సు విస్మరిస్తున్నట్టు కనుపించిన ప్రతి పార్టీ నుండి రంగాగారు బయటికి వచ్చారు. ఆ సమయం, కాల వైపరీత్యంవల్ల కొంచెం తొందర తొందరగానే జరిగింది. కేవలం ఈ యాలే కాక, ఆశలు, రాజకీయ భవిష్యత్తును గూర్చిన ఆందోళన కూడా ఇందుకు దోహదం చేశాయి.

పాత రాగిచెంబుకే ఇంకా మెరుగులు పెడుతూ కూర్చోడంలో అర్థంలేదని భావించిన ఆనాటి కాంగ్రెసు సోషలిస్టులలో రంగాగారు కూడా ఒకరు. నేటి ఆయన రాజకీయ సహచరులయిన ఇతరులలాగానే, రంగాగారిలో కూడా కాలవశాత్తూ భావ చైతన్యమునండీ, కొందరు అనుకునేట్లు భావ తిరోగమనమునండీ కనబడింది. ఈ నూతన దృక్పథానికి వేదికగా లేచిన స్వతంత్ర పక్షానికి ఆయన అధ్యక్షులయారు.

ఒకవిధంగా చూస్తే, రంగాగారు అధ్యక్షులు కావడం స్వతంత్రపార్టీ అదృష్టమే. సనాలి రాజగోపాలాచారిగారు ఈ పనిని ఎంతో దూరదృష్టితో చేశారు. ప్రజానీకంతో బొత్తిగా సంబంధంలేని మాజీ సంస్థానాధీశులు, మాజీ ఉన్నతోద్యోగులు, ఒరా వ్యాపారులు; పెట్టుబడిదారులతో నిండిన స్వతంత్రపార్టీకి ప్రజలలో పలుకుబడి కలిగి, కొంతలో నైనా వారి విశ్వాసాన్ని చూరగొన్నవ్యక్తి అధ్యక్షుడు కావడం, సామాన్య ప్రజానీకాన్ని ధైర్యంతో, సానుభూతితో కలుసుకొనడానికి తగిన అవకాశాన్ని పుంజుకొనడమే అయింది. రంగాగారిని [illegible]

స్వతంత్రపార్టీలో బాగా పలుకుబడిగల బొంబాయి వర్గం వ్యక్తిస్వేచ్ఛ, 'ప్రయివేట్ ఎంటర్ ప్రైజ్' అనే మాటలన్నారు. వారి లక్ష్యం అది అయినా రంగాగారు మాత్రం రైతు, లతని లాభం, అతని మేలు — వీటిని గూర్చే కలలు కంటారు.

సామాన్య రైతులు, అయినను అంత లభించవలసిన రాజకీయంగా సర్వసర విరుద్ధమైన భావ సిద్ధాంతాల కమ్యూనిస్టుల మీద లైన ఎలాగూ పోవార్లు పొందుతుంటారు. ఒక్కప్పుడు ఏవో సాకులుగా ఉన్న సందర్భంలో మనం చెప్పుకుమనే మాట వినిన రాజాజీ కూడా ఈ వాడు, "రంగాగారు నాచేతిలో ఆయుధం పంచిపాడు. ఆయన చిత్తశుద్ధి, నిస్వార్థ సేవ అందరికూ ఆదర్శ ప్రాయమైనది అనవలసి వచ్చింది.

అనేక పర్యాయాలు పదవి చేజిక్కించుకొనే అవకాశం వచ్చినా ఆయన కాల దన్నారు'. ఆయనకు రెండవ హోదా అక్కరలేదు, మొదటి హోదా రాదు అని ఆమధ్య ఎవరో అన్నారు. తన విద్యా విజ్ఞానాలకూ, సేవా త్యాగాలకూ తగిన హోదా లభించాలని ఎవరైనా ఆశించడంలో నాకేమీ తప్పు కనబడదు. అయితే పదవులు అలంకరించిన పెద్దలు ఆశయాలు, ఆదర్శాలు వెనక్కునెట్టి ఆ పదవులను నిలుపుకోడానికే, ఇనుమడింప జేసుకోడానికే పాట్లు పడడం తోనే సరిపోతుందని సామాన్య జన విశ్వాసాన్ని ఎరిగినప్పుడు, రంగాగారు పదవులకంటె, తమ ఆదర్శాలనే ఎక్కువ అభిమానిస్తారని తెలుస్తుంది.

రంగాగారు వ్యక్తికాదు, ఒక వ్యవస్థ. నేడు రోజులు ఒక పూళ్లో మకాంవేస్తే, పేదుసంస్థలు స్థాపించగల నేర్పు ఉంది ఆయనలో. మనూరు ఒక దశాబ్దం క్రితం, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నకాలంలో, రాష్ట్ర కాంగ్రెసుకు ఉన్న సంస్థలుగా ఆయన ప్రారంభించిన సంస్థలను చూస్తే తెలుస్తుంది, ఆయన "సంస్థాపకశక్తి".

తమ పదిహేడవ ఏట, 1917 లో మొదట కాంగ్రెసులో చేరి, జాతీయోద్యమంలో పాల్గొని అనేకపర్యాయాలు జైలుశిక్షను అనుభవించారు. రాష్ట్ర కాంగ్రెసు (అధ్యక్ష) వ్యవహారంలో వరి పుచ్చుకోలేక, సంస్థను వీడి, కృషికార్ లోక్ పార్టీ స్థాపించారు. అప్పటి నుంచి దాదాపు తొమ్మిది సంవత్సరాలు అస్థిరంగా, అస్వతంత్రంగా గడిపి, ఆయన్ను స్వతంత్రపార్టీకి అధ్యక్షులు చేశాయి.

కేంద్ర శాసన సభలో సభ్యత్వం పై చిలుకు అనుభవం ఆయనది. రాజ్యాంగ పరిషత్తులో, తాత్కాలిక పార్లమెంటులో సభ్యులు. 1952 ఎన్నికలలో రాజ్యసభ సభ్యులయ్యారు. కాని 1957 లో కాంగ్రెసు టికెటు మీద లోక్ సభకు ఎన్నికై, తర్వాత స్వతంత్ర మతం పుచ్చుకుని "ఫ్లోర్ క్రాస్ చేశారు".

పార్లమెంటు సభ్యునిగా, జాతీయ, అంతర్జాతీయ రైతు సంఘాల ప్రతినిధిగా అనేక ప్రపంచదేశాలలో విస్తృతంగా పర్యటించి, విశేషమైన అనుభవం గడించారు. విశ్వ వ్యవసాయదారులను ఒకే వేదికపైకి తీసుకు రాగలిగారు.

రచయితగా, రాజ్యాంగ వేత్తగా, సంఘసంస్కర్తగా, ఆర్థిక వ్యాఖ్యాతగా పేరు పొందిన రంగాగారు పార్లమెంటులో చేసే ప్రతి ప్రసంగమూ చేరవలసిన చెవుల్ని చేరి తీరుతుంది. ఒక్కొక్కప్పుడువారిని ములుకుల్లాగ గుచ్చుతుందికూడా. ప్రతి విషయమూ ఆయనకు ప్రసంగ విషయం కాజాలదు. ఆయనకు నచ్చిన విషయం, కావాలి, ఆయన మెచ్చిన అంశం కావాలి.

దేశంలో రేగిన ఒక నూతన ఉద్యమానికి నాయకుణ్ణి సమర్పించిన కీర్తి తెలుగువారిది. ఆ నాయకత్వాన్ని సఫలం చేసే సమకాలంవారి మెప్పు పొందేవంతు ఆయనది. సందేహం లేదు, ఆయనకు అప్రతిష్ఠ దక్కితీరుతుంది!

మెరుపుల మరకలు

శ్రీ త్రిపురనేని గోపీచంద్

(గత సంచిక తరువాయి)

చక్రవర్తిని జాగ్రత్తగా చూడవలసిందని చెప్పి అవసరమైతే తాను అప్పుడప్పుడూ వస్తూ వుంటానన్నది ఉషారాణి.

"మీ కెందుకండీ కష్టం. మీరు చేసే పనులు ఏముంటై?" అన్నది చక్రవర్తి భార్య.

"ఏమున్నా అవసరమైతే నేను వున్నాంగా" అన్నాడు రంగస్వామి.

రంగస్వామికి తనంటే అయిష్టం అని ఉషారాణి మొదటే గ్రహించింది. తనకూ చక్రవర్తికీ ఉన్నసంబంధం అతనికి తెలిసే వుంటుందనికూడా అనుకున్నది. ఇక వచ్చే ప్రస్తావన అనే ఎత్తలేదు.

శ్రీకాంత్ ఎక్కువగా మాట్లాడలేదు.

వాళ్ళు వెళ్ళిపోగానే ఉషారాణిసంగతి చక్రవర్తిభార్యకు చెపుదాం అనుకున్నాడు రంగస్వామి. చెప్పి ఆమెమనస్సును బాధపెట్టడంతంటే ప్రయోజనంవుండదని తెలుసుకొని ఊరుకున్నాడు.

ఆమె మళ్ళీ యథాప్రకారం భర్తసపర్యల్లో నిమగ్నురాలైంది.

"వాళ్ళని మీరు ఎరుగుదురా?" అని అడిగాడు రంగస్వామి.

"ఆమెను ఎరుగుదును. అతన్ని చూడటం ఇదేమొదటిసారి" అన్నది, అని ఒక్కనిట్టూర్పు విడిచింది. ఆ నిట్టూర్పు విని, ఆమె ముఖకవళికలు చూచి ఉషారాణికీ, తనభర్తకూ వున్న సంబంధం ఆమెకు ఎంతవరకు తెలుసా అని ఆలోచించ సాగాడు. … అనుకున్నాడు. కొందరి తెలివితేటలు పైకి కనపడవు. కనపడనీయరు. అటువంటి వ్యక్తి చక్రవర్తి భార్య అని తేల్చుకున్నాడు.

మంచంమీద పడుకొనివున్న చక్రవర్తికి ఆపూట మనసు … వారంభించింది. అంధకార బంధురంగా వున్న … లోకి వెలుగుతాయలు ప్రవేశించినై. నెమ్మదినెమ్మదిగా తన్నుతాను గుర్తించుకొనే స్థితికి వచ్చాడు. తలంతా బొయ్యిమని మోతపెడుతూవుంది. ఒక పెద్ద తుపానులో చిక్కుకున్నట్లు అనిపించింది. ఆ జంఝామారుతం ఎటువీస్తే అటు తేలిపోతూ వున్నాడు. చెట్టూచేమలూ తనమీదపడి తన్ను చుట్టివేస్తై. ఈ ప్రపంచభారమంతా తనే మోస్తున్నట్లు అనిపించిందతనికి. నెమ్మదిగా వుప్పెన తగ్గింది. ఆ నౌక హంసతూలికాతల్పం మీద పడుకొనివున్నాడు. పరిమళభరితమైన మందమారుతం వీస్తూవుంది. చంద్రుడు వెన్నెలలను … తెల్లని … తేలిపోతున్నాయి. … అప్సరసలు వింజామరలు వీస్తున్నారు. ఒకస్త్రీ … ఎవ్వరో వచ్చి పిలుస్తున్నారు.

"కళ్ళు తెరవండి."

మెల్లగా చక్రవర్తి కన్ను తెరచిచూశాడు. ఉషాభార్య—ఆమెచేతిలో ఏదో వుంది. గిన్నె, చెంచా.....

"ఏమిటది?" నెమ్మదిగా పెదవులు కదలించాడు.

"మందు"

అప్పుడతనికి జరిగినదంతా జ్ఞాపకంవచ్చింది. నెమ్మదిగా పెదవులు విప్పాడు. ఆమె చెంచాతో మందుపోసింది. చూపులతో తన కృతజ్ఞత తెలియపరిచాడు. ఆమె చిరునవ్వు నవ్వింది. తను పడిన కష్టానికి ఫలితం దక్కినట్లే అనిపించింది ఆమెకు.

"మీకోసం రంగస్వామిగారు వచ్చారు."

"ఏడీ?"

"ఎట్లా వుందోయ్?" అంటూ రంగస్వామి దగ్గరకు వచ్చాడు.

"బాగానేవుంది." ఇంకా ఏదో అడుగుదామని అడగలేకపోయాడు చక్రవర్తి.

"తరువాత మాట్లాడుదాం. కాసేపుపడుకో" అన్నాడు రంగస్వామి.

చక్రవర్తి నెమ్మదిగా చెయ్యిపైకెత్తి తలకు వున్న కట్టు చూచుకున్నాడు.

"ప్రమాదం ఏమీ లేదన్నాడు డాక్టర్," అన్నాడు రంగస్వామి.

"త్వరలోనే తగ్గిపోతుందన్నారు," అన్నది చక్రవర్తి భార్య.

అతినిర్మలంగా, అమాయికంగావున్న ఆమె ముఖమూ, ఆమె కండ్లలో ఆనందబాష్పాలూ చూసేటప్పటికి, ఇటీవలి తన ప్రవర్తన అంతా ఒక్కసారిగా జ్ఞాపకంవచ్చి దుఃఖం పొంగిపొర్లింది చక్రవర్తికి. కన్నీరు కారుస్తూ, "నిన్ను చాలా కష్టపెట్టాను కదూ!" అన్నాడు.

ఆమె అతని పాదాలమీద వాలింది.

"ఇంకొక కోడిగ్రుడ్డు వడ్డించమంటా," అన్నది ఉషారాణి.

"వద్దు, వద్దు", అని వడ్డించకుండా చెయ్యిఅడ్డం పెట్టారు రామానుజంగారు. ఆమె బలవంతంగా వడ్డించింది.

"ఇప్పటికే ఎక్కువైంది ఉషా. ఇక నేను తినలేను!" అన్నారు రామానుజంగారు.

"అలాఅంటే ఎలా చెప్పండి. ఈఆఫీసు గొడవల్లోపడి మీరు అన్నమే తినటంలేదు. క్రమక్రమేణా చిక్కిపోతున్నారు," అన్నది ఉషారాణి.

అది పుట్టిన ఆఫీసుకువెళ్ళేసమయం. ఆనాడు … ఆఫీసుకువెళ్ళి, మధ్యాహ్నం … వెళ్ళవలసివుంది. అందుకని ఆనాడు భోజనం కేసుకొని అఫీసుకి బయలుదేరే ప్రయత్నంలో వున్నాడు.

"చాలా చిక్కిపోయానా?"

"చిక్కిపోవటం ఏమిటి? వివాహం నాటికి ట్లావుంటే చేసుకొని వుండకపోయేదాన్ని", అన్నది, ఉషారాణి చిరునవ్వు నవ్వుతూ.

ఆమాటకు బిగ్గరగా నవ్వారు రామానుజంగారు. భోజనంచేసి భార్యఇచ్చిన తమలపాకు బొట్టలు నములుతూ ఆఫీసుకు వెళ్ళిపోయారు.

ఆమె ఆయన్ని గడపదాకా సాగనంపి, ఎవ్వరైనా వస్తున్నారేమో అని వీధిలోకి తొంగి చూసి, గడియవేసి వచ్చి కూర్చుంది ఉషారాణి.

ఆమెకు రామానుజంగారి సంగతే ఆలోచించబుద్ధిఅయింది. రామానుజంగారికి తనంటే అపారమైన విశ్వాసం అభిమానంతోపా. ఒక్క మంచిమాట అంటేచాలు ఉబ్బిపోతారు. తన వంటి భార్య దొరికినందుకు చాల గర్వపడుతుంటారు. అందానికి అందం, చదువుకు చదువు, మంచితనానికి మంచితనం తనలో వున్నాయని వారి అభిప్రాయం. అయన తనను ఏరికోరి చేసుకున్నారు. తన తల్లిదండ్రులు కూడా ఉద్యోగం చేసుకుంటున్నాడనీ, మంచివాడనీ తను సుఖపడతానని భావించి వివాహానికి అంగీకరించారు.

నిజంగా తనకు సుఖపడే అవకాశాలన్నీవున్నాయి. కాని ఎక్కడో అసంతృప్తి వుంది. ఒక్కొక్కసారి తనహృదయం ఏ ఆవేశాలూలేని గుల్లగా కనిపిస్తూ వుంటుంది. దేనితోపడితే దానితో నింపుకోటానికి అనువుగా వున్నట్లు కనుపిస్తుంది. అలానింపుకో వచ్చు అవుతుంది కూడాను. ఎందుకో తనకే తెలియదు. ఏదో ఒకదానిమీద మనస్సు లగ్నమవుతుంది. అదిలభ్యమైతే జీవితం చరితార్థం అయినట్లే అనిపిస్తుంది. కాని లభ్యమైన కొద్ది కాలానికే దానిమీద ఆసక్తి తగ్గుతుంది. మరొకదాని మీదకు మనస్సు వెళ్తుంది. ఎందుకో తనకే తెలియదు. జీవితంలో తనకున్న అవకాశాలు లేనివాళ్ళు ఎంతమందో తృప్తిగా బ్రతుకుతున్నారు. తనకా తృప్తిలేదు. ఎందుకని? ఆ దోషం తన పుటకలోవుందా? తన పెంపకంలో వుందా? తనను తన తల్లిదండ్రులు ఇతరులందరూ తమ పిల్లలను పెంచినట్లే పెంచారు, అందులో ప్రత్యేకత ఏమీ వున్నట్లు కనుపించదు. కాకపోతే మొగపిల్లలు లేనందున తనతల్లి తనకెప్పుడూ మొగపిల్లలకు వేసే దుస్తులువేసి, అలాగే సింగారించి, చూచి మురిసుకుంటూ వుండేది. తానుకూడా ఆడపిల్లలతోకంటే, మొగపిల్లలతోనే ఎక్కువ ఆడుకుంటూవుండేది. కాని ఆడపిల్లలకు తానంటే ఎక్కువ మోజుగా వుండేది. తాను ఎవ్వరితో ఆడితే వాళ్ళకి ఆనాడు పండుగగా వుండేది.

తాను పెరిగి హైస్కూల్లో చదువుకునే రోజుల్లోకూడా ఆడపిల్లలు తనంటే అమిత ప్రేమగా వుండేవారు. తనతో స్నేహం చెయ్యటానికి పోటీలు పడుతుండేవారు. తనతో ఎవ్వరు స్నేహంచేసినా మిగిలిన వాళ్ళు అసూయపడి, ఆ అసూయను అనేక విధాల వెలిబుచ్చుతూవుండేవారు. ఆరోజుల్లో నిర్మల అనే ఒకఅమ్మాయి తనతోపాటు స్కూలుఫైనల్ చదువుతూ వుండేది. తను హైస్కూలు నాటకాల్లో కృష్ణుడువేస్తే ఆపిల్ల రాధవేషం వేస్తూఉండేది. నిజంగా ఆపిల్ల తనను కృష్ణుణ్ణే భావించుకున్నట్లే భావించుకునేది. 'క్రిష్ణా, ఓక్రిష్ణా, నా కృష్ణా' అని రకరకాల భావాలు ఒప్పిస్తూ తన చుట్టూ తిరుగుతుండేది. గుబులు తిరిగినప్పుడల్లా తన ఇంటికి తీసుకువెళ్ళి కృష్ణునివేషం వేసి, … తొడ తల గదిదిండుగా చేసుకొని పడుకునేది. తనకాలి పిక్కలంటే ఆమెకు అమితఇష్టం. బంగారు బూరలలాగు పరిపొట్టలు లాగున్నాయంటూ పవరిస్తూవుండేది. తనతొడలు అరటిబోదెలలాగు, ఏనుగుతొండాలు లాగు వున్నాయని ప్రబంధ దృష్టితో వర్ణిస్తూవుండేది.

ఒక్కొక్కరాత్రి వాళ్ళఇంట్లోనే పడుకుంటూ వుండేది ఉషారాణి. నిర్మల తనకు తమలపాకులు చుట్టి ఇచ్చి, తానువేసుకొని వచ్చి పడుకునేది. ఇద్దరూ ఒకమంచంమీదే పడుకునేవారు. ఒకే శాలువా కప్పుకొని పడుకునేవారు. నిర్మల తనన్ను గట్టిగా కావలించుకొని పడుకొని నిద్రపోయేది. మొదట్లో ఆమె చర్యలకు తనకు నవ్వువచ్చేది. కాని రెండు మూడురోజుల్లోనే తనకు అలవాటై అంతాపింతగా వుండేది: ఆనందం కలిగేది. ఆమె మంచంమీదకు రాగానే చరచరా దగ్గరకు తీసుకొని హృదయానికి గట్టిగా హత్తుకొని పడుకునేది. ఆమె ముఖం చేతితో పైకెత్తి పెదిమల మీదముద్దు పెట్టుకునేది. ఆమెతన్మయత్వంతో కండ్లుమూసుకొని, "నేనంటే నీకు నిజంగా ఇష్టమేనా కృష్ణా?" అని అడిగేది.

"చాలా ఇష్టం."

ఈమాటకు ఆమెశరీరం రెపరెపకొట్టుకొని తన శరీరంలోకి చొచ్చుకొని తనతో ఒకటవటానికి ప్రయత్నించేది. శరీరాల ఒరిపిడి తనకు ఎంతహాయిని చేకూర్చేదని!

ఇటువంటి చిన్నచిన్న సంఘటనలు తప్ప తన జీవితంలో ప్రత్యేకత అనేది ఏమీలేదు. ఈ అనుభవాలు ఇతర పిల్లలకు కూడా జరుగుతూ వుండవచ్చు. ఇతరులంతో చెప్పుకునే అనుభవాలు కావుగదా ఇవి. అందుకని తనకు తెలియకపోవచ్చు.

తరువాత తాను బి.ఏ. చదువుతుండగా తనకు వివాహం అయింది. వివాహం నిశ్చయం చేసుకోటానికిముందు రామానుజంగారు తనను చూడవచ్చారు. తనూ రామానుజం గారిని చూచింది. తనను ఇష్టమూ కలుగలేదు! అయిష్టమూ కలుగలేదు. అందరూ మంచిసంబంధం అంటూవుంటే నిజమేకాబోలు అనుకున్నది. రామానుజం గారు అందగాడు అని అందరూ అంటూవుంటే నిజమే అయివుండవచ్చు అనుకున్నది.

వివాహం అయిన కొద్దిరోజులకు రాత్రిళ్ళు రామానుజంగారికి పీడకలలు వస్తూవుంటాయని తనకుతెలిసింది. ఆరోజుల్లో రామానుజంగారికి … ప్రక్కప్రక్కగా వున్నపెంకులగదిలోనే నిద్రపోయేవారు. ఒకరోజు అర్ధరాత్రి రామానుజంగారి గదిలోనుంచి పెద్దపెద్ద కేకలు వినిపించినై. ఆమె ఉలిక్కిపడి లేచింది. భయంతో … కాసేపటికి రామానుజంగారు … అతని … కాదు, ఆమె గమనించింది. … లో ఆయన ఇంకా దుస్స్వప్నంవల్ల కలిగిన … ముఖం చెమటలు … చూస్తే ఉషారాణికి … కలిగింది. భయంతోపాటు … "ఉషా" … జడి.

"ఏమండీ, ఇలావచ్చారు!" అంటూ ఆమె దగ్గరకు వెళ్ళింది.

"ఏమీలేదు. నిండా ఎంతసేపటంగా కట్టుకుంటూవుంటే చూడ…"

"నిద్రలో … ఏమైనా వచ్చిందా?"

"అవును. పీడకల...."

"మిమ్మల్ని ఇంతకలగా … ఏమిటండీ?"

ఆయన అక్కడే నిలబడి తనకు అంతభయం కలిగించిన కలను జ్ఞాపకం చేసుకోవానికి ప్రయత్నించాడు. ఏవో నల్లనల్లని ఛాయలు తప్ప స్పష్టంగా జ్ఞాపకం రాలేదు.

"రండి, కూర్చోండి" అని తనమంచంమీద కూర్చోబెట్టింది ఉషారాణి. మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది. ఆయన ఒక్కగుటకలో గ్లాసుడు మంచినీళ్ళూ త్రాగివేశాడు.

"ఏంకలండీ అది?" అని మళ్ళీ అడిగింది. ఆమె ఫ్రాయిడ్, జంగ్, ఆడ్లర్ మొదలైన మానసిక తత్వవేత్తల పరిశోధనలను గురించి విని వుంది. ఆయనకు వచ్చిన కలనుబట్టి, ఆయన ఆలోచనలను ఏమైనా గ్రహించటానికి అవకాశం దొరుకుతుందేమో అనే ఆశకొద్దీ అడిగింది.

ఆయన ఒకవిషయం తరువాత ఒకవిషయం జ్ఞాపకం తెచ్చుకొని వాటినన్నిటినీ గుదిగుచ్చి, చెప్పాడు. "ఒక పెద్ద మహారణ్యంవుంది ఆ మహారణ్యంలో ఒక పెద్ద ఏనుగుల మందవుంది. అది మదించిన మంద. ఆ మంద తొండాలు పైకెత్తుకొనిఘీంకారాలు చేసుకుంటూ అరణ్యాన్ని కసా పిసా తొక్కివేసినై. దిక్కులు పిక్కటిల్లేధ్వనులతోఒకకొండను చుట్టుముట్టి కుమ్మినై. వాటి కుమ్ములకు ఆ కొండబదాబదలుగా బ్రద్దలై, కూలి పోయింది. కూలి పోయిన ఆ కొండనుంచి వెయ్యి పడగలనాగేంద్రుడు తలెత్తాడు. వెయ్యి తలలనుంచీ విస్ఫులింగాలు బుసలు కొట్టాడు. విషం వెదజల్లాడు. ఆ ఏనుగుల మందల రొదన ధ్వనులు భూనభోంతరాళాన్ని బ్రద్దలుచేసినై. నాగేంద్రుడు కదిలాడు. ఏనుగుల మంద, కొండలు కదిలినట్లు కదిలి, దశ దిశలకు పరుగు లెత్తినై. దూరంగా వుండి చూస్తున్న నా వైపుకే ఉరికినై. నాగేంద్రుడు కదిలాడు. అతని విషజ్వాలలు నామీదుగాపరుగెత్తదలచిన ఆ ఏనుగుల మందను చుట్టి చుర కాల్చివేసినై. నాగేంద్రుడికి … మిగిలింది నేనే. విష జ్వాలలను విసురుతూ నా వైపుకి ఉరికినాడు. నేనుప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పరుగెత్తాను. ఎటు పరుగెత్తను. ఎటు పరుగెత్తినా నాగేంద్రుడే. ఎటుచూచినా విషజ్వాలలే. కెవ్వున కేక వేసి భూమి మీద పడిపోయాను. నాకు మెలకువ వచ్చింది."

ఆయన ఇంకా భయ కంపిత గాత్రుడై వున్నట్లు … ఉషారాణి. ఈ కలకు ఏమైనా అర్థం వుందా అని పరిశీలించింది. ఎంత పరిశీలించినా ఆమెకు ఏఅర్థమూ కనుపించలేదు. పసిపిల్లల బొమ్మలపుస్తకాల్లో వుండే కథలా వుంది.

"ఇదా కల? దీనికా మీరింత భయం," అని చిన్నగా నవ్వింది.

… ఆమెను తేరిపార జూచి … రామానుజంగారు. ఆ రాత్రి ఆ గదిలోనే …

ఆ రాత్రి మొదలుకొని కలవచ్చిన ప్రతి రాత్రియూ ఆమెగదిలోకి వెళ్ళి … పడుకొంటూవుండే వాడు. కలలోనికేకలు అంతా ఆమె నిద్రకు భంగం కలిగేది కాదు. ఏ అర్ధరాత్రో మెలకువ వచ్చి చూస్తే రామానుజంగారు తన మంచం మీదే పడుకొని వుండేవారు. అలా పడుకొనివున్నరాత్రి ఆయనకు కల వచ్చింది కాబోలు అనుకునేదిఉషారాణి. అసలు … పసిపిల్లవాణ్ణి చూచి జాలిపడినట్లు పడేది.

భర్తమీద ఉషారాణికి ఇంతవరకెప్పుడూ అయిష్టత కలిగి వుండ లేదు. అయినా పరపురుషుని మీద చూపు పోకుండా ఉండటం లేదు. అటువంటప్పుడు తన చూపు చలించడానికి తనభర్త కారణమని ఎలా అనుకో గలదు? పైగా అలా చలించిన చూపైనా ఏ ఒక్కరిమీదో నిలబడి వుండటం లేదుగదా! తన ప్రభావంలోకి వచ్చిన ఏ ఒక్కరినీ విడిచిపెట్టే ఊరుకోబుద్ధికూడా అవటం లేదు. అందువల్ల తన పుటకలో ఏదైనా ప్రత్యేకత వుందేమో అనే అనుమానం ఎల్లప్పుడూ ఆమెను అంటి పెట్టుకొనే వుంటూ వుంది. ఒక నేతల్లాంటి ప్రత్యేకతే వుంటే తాను చెయ్య గలిగింది ఏముంది.? తన బుద్ధికితోచిన విధంగా పోవటంకంటే గత్యంతరం లేదనుకుంది. అయితే ఈ జీవితం ఎలా అంత మొందుతుందో అనే ఆలోచన ఆమెకు అప్పుడప్పుడూరాక పోలేదు. ఎలా అంతమొందితేమట్టుకునష్టమేమొచ్చేఅనుకునేది. ఏ మాత్రం కంగారు పడేది కాదు. భయ పడేది కాదు. సాంప్రదాయ సిద్ధంగాపోయే అందరి జీవితాలూ ఒకేరకంగా అంత మొందు తున్నాయి గనుక తానుబెదరి పోవాలా? అనుకునేది.

చక్రవర్తిని ఆమె చూచి వచ్చి వారంరోజులైంది. .... పదిరోజులైంది. పదిహేనురోజులైంది. ఆమెకు చాలా ఆశాభంగం కలిగింది. లతను రాకుండా ఉండ గలిగాడంటే ఆమెనమ్మలేక పోయింది. ఒక రోజు రామానుజంగారితో ఈ ప్రస్తావనతెచ్చింది.

"అసలు ఇంకా లేవటం లేదేమో కొంచెం కనుక్కోండి. మీ ఆఫీసునుంచి వాళ్ళ ఆఫీసుకు ఫోను చేసి కనుక్కోండి," అన్నది.

రామానుజంగారు తమ ఆఫీసునుంచి ఫోను చేశారు. ఎడిటర్ పలికాడు. ఎడిటర్‌గదిలో తప్ప ఆ ఆఫీసులో వేరొక ఫోను లేక పోవటమే దీనికి కారణం. రామానుజంగారు ఆ ఎడిటర్‌ని ఎరుగుదురు. కుశలప్రశ్నలు అయినతర్వాత చక్రవర్తి సంగతి అడిగారు.

"అయిదు రోజులనుంచీ ఆఫీసుకు వస్తూనే వున్నాడు" అన్నాడు ఎడిటర్.

"కులాసాగా వున్నాడా?"

"వున్నట్లే."

"ఒకసారి ఫోను దగ్గరికి పిలవండి."

… ఎడిటర్ని … వాళ్ళుకూడా మాట్లాడుతుంటే చూడటానికి ఎంటిమీద తెల్లగా, … తున్నట్టు వుంటుంది ఎడిటర్‌కి. అయినా … చక్రవర్తిని ఫోన్‌దగ్గరకు పిలిచాడు.

… చక్రవర్తి … మారి పోయాడు. భౌతికంగా బలహీనపడి, పాలిపోయి వున్నాడు. తలకు దెబ్బతగిలిన చోట కట్టు … మాని వుంది. … బలహీనపడినా, మానసికంగా … ఇదివరకు వున్న … లు ఇప్పుడు లేవు. మనస్సు పదును పెట్టిన కత్తిలాగు మొనతేలివుంది.

"ఇంటికి రావటం లేదేం చక్రవర్తీ?" అని అడిగాడు రామానుజంగారు.

ఆయన అమాయకత్వానికి హృదయం కరిగి నీరయింది చక్రవర్తికి. ఇంత మంచివ్యక్తిని తను ఇన్నాళ్ళూ మోసగిస్తూ వుంది అనుకొని పక్క నిట్టూర్పు విడిచి ఎడిటర్‌ని క్రీగంట చూస్తూ "తీరికలేకేనండి" అన్నాడు.

"ఎలాగో ఏలా తీరికచేసుకొని రావాలి. ఉషారాణిరమ్మన్నది", అన్నారు.

ఆయన అప్యాయతకు అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగినై. "దయచేసి నేను రాలేనని చెప్పండి. మీరేమీ అనుకోవద్దు … పనివుంది", అని రిసీవర్ పెట్టివేశాడు.

అతని చర్యకు రామానుజంగారికి కొంచెం ఆశ్చర్యం వెయ్యక పోలేదు. ఆయన పని తొందరలో ఆయన వుండి దానిమీదఎక్కువధ్యాస పెట్ట లేదు.

సాయంత్రం ఇంటికి వెళ్ళగానే ఆ సంగతి ఉషారాణికి చెప్పారు రామానుజంగారు.

"తీరిక లేదన్నాడా?" అని కించిత్తు తికమకపడుతూ అడిగింది ఉషారాణి.

"అవును."

ఇక ఆమె తరచ లేదు. "మీరు మాత్రం అతన్ని పిలవకండి", అన్నది.కాసేపు ఆలోచించి.

"నువ్వు పిలవమంటే పిలిచాగాని లేకపోతే నాకేంపని," అన్నారు రామానుజంగారు బూట్లు విప్పుతూ.

"ఏదో ఉబుసు పోకకుగాని, లేకపోతే నాకు మాత్రం ఏం పని?" అన్నది ఉషారాణి ఇంటి కప్పువైపు దృష్టులు నిగుడిస్తూ.

"మొగవాళ్ళకి అనేకం పనులుంటై. అంతలోకి కోపం తెచ్చుకుంటే ఎలా?" అన్నారు రామానుజంగారు. ఆమెలో జరుగుతున్న సంఘర్షణ,రేగుతున్నఆలోచనలు ఆయన బొత్తిగా గమనించలేదు.

మరునాడు ఆయన ఆఫీసుకు వెళ్ళగానే చక్కగా డ్రస్‌చేసుకొని, చక్రవర్తి పనిచేస్తున్న పత్రిక ఆఫీసుకు వెళ్ళింది ఉషారాణి.

ఆమె వెళ్ళేటప్పటికి ఎడిటర్లూ సబ్ ఎడిటర్లూ వచ్చి వున్నారు. ఎవరి పనిలో వారు నిమగ్నులై వున్నారు. చక్రవర్తి కాగితాల్లో మునిగి వున్నాడు.

ఎడిటర్‌గదికి వెళ్ళాలంటే సబ్ ఎడిటర్లు కూర్చునే హాలునుంచివెళ్ళాలి. ఆమె హాల్లో అడుగు పెట్టి, "ఎడిటరుగారుండేది ఎక్కడ?" అని అడిగింది.

[సశేషం]

బ్యాంకులలో యంత్ర సౌకర్యం

రచన: శ్రీ పెనుమాక శేషగిరిరావు

అనుదినం పెరిగి అభ్యుదయ పథంలో ముందడుగు వేస్తున్న బ్యాంకింగు వ్యవస్థ పర్లప్రజల ప్రయోజనాలకు బహుళాత్మక సేవ చేయుగలందులకు అనుక్షణం బహుముఖ ప్రజ్ఞగా విస్తరించుతున్న ఆర్థిక రంగానికి దోహదం చేయగలందులకు సామాన్య ప్రజానీకానికి సన్నకారు వరుమానం వచ్చే జీతగాళ్ళకు సహాయకారిగా వుండడానికి బ్యాంకుల గమనంలో వేగంగా పనులు కావడం, ఎక్కువ ఖర్చులు లేకుండా పొదుపులో జరుపడం కొరకై మార్గాల అన్వేషణ ఆరంభమయింది.

ఖర్చులో పొదుపు చూపుతూ, వేగాన్ని అధికం చెయ్యగల సాధనాలు, యంత్రాలు తప్ప మరొకటి యింతలో మనకు తోచవు.

ఇది యాంత్రిక యుగం

మానవుడు తన మేధస్సుతో అనుక్షణం మథనపడి, అనంతాకాశంలోకిసైతం రాకెట్టు ద్వారా వెళ్ళి సునాయాసంగా తిరిగి వస్తున్న యుగంలో మానవుడు చేయవలసిన పనులన్నీ కూడా ఇక యంత్రాలకే సుకరమయినప్పుడు మానవుని అవసరం, అగత్యం లోపిస్తుందేమో అలా మానవుని అగత్యం లేనప్పుడు నిరుద్యోగ సమస్యఅధికంకావడానికి హేతుమూలమవుతుంది—కానీ, అభ్యుదయ గాములుగా అభిలషిస్తున్న ఈ మానవలోకంలో వడుదుడుకులు, లోటుపాట్లు, ముందు వెనుకల్లాగానే వస్తూవుంటాయి. వానిని సర్దుబాటు చేసుకుంటూ, ముందడుగు వేయుటమే ప్రగతి మార్గం.

అన్ని సంస్థల్లోనూ యంత్ర సౌకర్యంలాగే బ్యాంకుల్లోనూడా చాలావరకు మానవకృషితోనే పనులన్నీ జరుగుతున్నప్పటికీ విదేశబ్యాంకుల ఆచారాలు, వ్యవహారాలను బట్టి బ్యాంకులలో సిబ్బందితో జరిగే పనులు ఎన్నో యంత్రాల మూలంగా సునాయాసంగా, సులభంగా, స్వల్పఖర్చులతో పెద్దపెద్ద బండ పనులు సయితం, జరుగుతూ వున్నాయి.

కానీ భారతదేశంలో బ్యాంకులు ఈ యంత్రాలను వినియోగించుకునే ఆచారం ఇంకా అలవరచుకోలేదు ... యంత్రాల వినియోగంలోని ఆర్థిక, సాంఘిక చిక్కులుగానీ, సౌకర్యాలుగానీ, కూలంకషంగా తెలుసుకోవాలంటే ఆ యంత్రాల నడవడ్క, పోకడలు, చూస్తేగానీ అవగాహన కావు. అప్పుడు కానీ ఆ యంత్ర సౌలభ్యంలో నమ్మకం ఏర్పడి, అది ఆచరణయోగ్యం చేసుకోలేదు.ఆయంత్రాలపోకళ్ళు ఎలా ఆదర్శమార్గంలో పనిచేస్తాయో, కొంతవరకు వర్ణనాత్మకంగా … ఒకవిధమయిన అభిప్రాయం కొంతవర… అవకాశం కలిగినప్పుడు ప్రత్యక్ష ! … అన్ని … లోతులు, అవగాహన చేసుకోవడం జరుగుతుంది.

యంత్రాలను ఏర్పాటు చేయడం అధిక ధనవ్యయంతో కూడిన పని. కానీ వానివలన వచ్చే ఫలితాలు మానవకృషి, శ్రమలకు పోల్చిచూస్తే … యంత్రసౌలభ్యమే ఎన్నోరెట్లు వేగంగామూ, కచ్చిని ఫలితాలు యివ్వడం గమనిస్తాము. ఈ యంత్రాలలో అధికభాగం విదేశాలలోనే తయారు కావడంవల్ల అక్కడి ఉద్యోగుల జీవనప్రమాణం) జీతాల … ఆ యంత్రాలు అధికవ్యయంతో తయారుచేయబడం జరుగుతుంది—అవి భారతదేశంలో మన పరిస్థితుల కనుగుణంగా ఉండవు. అయినప్పటికీ కొన్ని విదేశ బ్యాంకుల భారతశాఖలు మనదేశంలో నెలకొందిన కొన్ని బ్యాంకు శాఖలు, ఆ యంత్రాలతోనే పనులు పెద్ద పెద్ద పట్టణాలలో చేస్తున్నారు.

విదేశ మారకంలో వున్న క్లిష్టపరిస్థితులదృష్ట్యా ఇప్పుడు యంత్రాలను విదేశాలనుండి దిగుమతి చేసుకోవడం అంత సుకరం కాదు. వాడుకదారుల లైసెన్సుల క్రిందగానీ దిగుమతి చేయుడానికి వీలుగాదు. కొన్ని యంత్రాలు హొలెరెట్‌పంచ్‌డ్ కార్డు యంత్రం—కాంప్టో మీటర్లు వగైరా అద్దెకు తీసుకున్నప్పటికీ ఎక్కువకాలం అద్దె తీసుకోవడం చాలా నష్టదాయకం. ప్రయోగాత్మక చర్యగా, కొద్దికాలం అద్దెక్రింద వాడుకోవచ్చును.

అసలు ఈ యంత్రాలయెడల ఒకవిధమయిన పూర్తి నమ్మకం, విశ్వాసం వుంటేగాని అవి సత్ఫలితాలను యివ్వలేవు. యంత్రాలను ఉపయోగించటం వలన సిబ్బంది తగ్గింపు వగైరా వచ్చినప్పటికీ బ్యాంకుల వ్యాపార సరళి విస్తృతపరచి, అధిక లాభాలనుగడించడానికి అవకాశాలుఏర్పరచుకుంటే సిబ్బందిని తగ్గించకుండా యంత్రాల శిక్షణతో అతి చాకచక్యంగా కొద్దికాలంలో ఎంతో వేగంగా, సరిఅయిన తేడాలేని లెక్కలతో ఖాతాదారుల పుస్తకాలు సయితం, పరిశుభ్రంగా, తప్పొప్పు లన్న మాట లేకుండా, అందమయిన అంకెలతో తయారించడానికి అవకాశం ఎంతయినా వుంది.

కలం, సిరాతో రోజుల తరబడిచేసి, తయారు చేసే లెక్కలు స్టేటుమెంట్లు కంటే యీ యంత్రాలు క్షణాలమీద తయారుచేసే యీ లెక్కలు చూడముచ్చటగా వుంటాయి.

ఇంతవరకు వీనిలోగల మంచి విచారించాం. కానీ వాని వాడకం వలన కలిగే యిబ్బందులను కూడా గమనించుదాం. (1) అన్ని అంకెలతో పనులు యంత్రాలే చేస్తాయి. అవి వానిని ఏవి చేయుంచే ఆపరేటర్లు తయారించిన అంకెలే నిజాయితీ,కరెక్టు అయినవని మనం నమ్మితీరాలి. (2)ఇంతేకాక, చక్కని క్రమశిక్షితులయిన సిబ్బంది ఈ యంత్రాలపై పనిచేయించడానికి ప్రయోగించినతరువాత వారికి మార్పిడిగానీ, బదిలీగానీ జరుగరాదు అవసరం. (3) ఈ యంత్రాలపై వినియోగించిన ధనంమాట అలావుంచి, … ప్రత్యేక స్టేషనరీ సామానులు ఖర్చు, యంత్రాల … ఖర్చులు, (4) యంత్రాల పనితనం ఎలక్ట్రిక్ … ఆధారపడి వున్నది కనుక, ఏ నిముషంలో కరెంటు లేకపోయినా, యంత్రాలలో ఒకభాగం విరిగినా, వూడినా,ఏమయినా పని స్తంభించిపోవడం తథ్యం.

యంత్రం ఉన్నదిగదా అని అందరూ దాని పుట్టుపూర్వోత్తరాలు తెలియకుండా, పనిచేయడం చాలా తేలిక తక్కువ. పైనా అలాచేసే సరైన ఫలితాలు రాకపోతే,యంత్రంలో లోపాలున్నవనడం సహజం.

అందుకే పాల్లాక్ యంత్రాల వాడుకను గురించి వ్రాస్తూ ఒకచోట "యంత్రాలు విజయవంతంగా పనిచేయాలంటే, అవి నిర్మించినవారే పనిచేయాలి. అంతేగాని, నిర్మించినవారి దృష్టిని గ్రహించలేనివారు వానిమీద పనిచేసే దుష్ఫలితాలను పొందితే అవి యంత్రాలలోపంవల్లనో, నిర్మాణకర్త తెలివితక్కువతనంవల్లనో అనడంకద్దు"... అన్నారు.

సామాన్యంగా బ్యాంకుల్లో వచ్చే పనులు, వాని అవసరాలకు యంత్రాలు ఏ విధంగా ఉపకరిస్తాయో చూద్దాం.

ప్రతి బ్యాంకులోనూ, సర్వసాధారణంగా ఎకౌంటింగు (లెక్కలు వ్రాయుట), వానికి కాపీలు తీయుట, అధిగాక, ఫైలింగు, నంబరింగు, రికార్డింగు, వగైరా పనులు వుంటాయి.

పోస్టింగు సిస్టం, చిల్లులు వేసిన కార్డు పద్ధతి, ఇవి రెండువిధాల ఎకౌంటింగు జరుగుతుంది. ప్రత్యేకించి, కార్డుల పఘున చిల్లులతో కావలసిన వివరా లన్నింటినీ ఈ యంత్రం అమరుస్తుంది. ఒకసారి కార్డు తయారించిన తరువాత అది అనేక విధాల ఉపయోగించడానికి అవకాశం వుంటుంది.

పోస్టింగు పద్ధతి యంత్రం వలన కీబోర్డు మీద మొదట అవసరమైన లెక్కనంతనూ ఏర్పాటు మానవ కృషి వల్లనే జరగాలి — తరువాత ఆ అంకెల మొత్తం కూడిక ఆ యంత్రం తయారించుతుంది. మూడు కాలములుగా లెక్కలున్నప్పటికీ చివరి మొత్తాల Shuttle Adding Listing Machines. వలన తయారవుతాయి.

సాదా కూడికలు, తీసివేతలు చేసి అంకెలను డయల్‌మీద యిస్తారు. మరొక యంత్రం కూడికలు, తీసివేతలు చేసివచ్చిన ఫలితాలను కాగితాలమీద అచ్చువేసి అందిస్తుంది.

క్యాలిక్యులేటింగ్ యంత్రాలు

యీ యంత్రాలు కేవలం హెచ్చించడానికి భాగహారించడానికి ఉపకరిస్తాయి. వీనిలోను ఫలితాలను అతివేగంగా డయల్‌మీద చూపుతుంది.వీనిలో ADDo — x of Roneo Ltd., యంత్రం యీ ఫలితాలను అచ్చువేసికూడా యిస్తుంది.

ఎకౌంటింగ్ యంత్రాలు

ఏ కాతాకు ఆ కాతాలో జమలు, ఖర్చులు వ్రాయుడంలాంటి పనులు, యీ యంత్రం ద్వారా అతి చలాకీగా జరుగుతుంది. దీనివలన ఎంతో అందంగా, పరిశుభ్రంగా అంకెలు వుండటమేగాక ఎక్కడికక్కడ కూడిన మొత్తాలు వెంటనే బుుజాపుకు ఉపకరించేటట్లు కొత్త లెడ్జర్లలోకి స్టేటుమెంట్లలోకి రోజువారి బుక్కులోని లెక్కలతనిఖీకి సహకరిస్తాయి—

రానురాను యీ అకౌంటింగు యంత్రాల్లో 1956 అక్టోబర్‌లో అమెరికాలో అమ్మకానికి వచ్చిన కొత్త యంత్రం 'Post-Tronic' పోస్టు ట్రానిక్ ఎకౌంటింగు యంత్రం విద్యుచ్ఛక్తి సహాయంతో యీ యంత్రం అతి చురుగ్గా కాతాలో జమ ఖర్చుల తప్పొప్పులను తనికీ చేయడం — అంతకుముందు కాతాలో జమ వున్న అంకె సరియైనదో లేదో బుుజాపు చూడడం వగైరా పనులుచేయడమే

(మిగతా 7 వ పేజీలో)

ముద్దుపళని చిత్రించిన రాధ పాత్ర

రచన: శ్రీ సి. వరహాలరావు

కళ్యాణకోట యుద్ధం తర్వాత. విజయనగ రాంధ్ర సామ్రాజ్యం నాశనమైనందువల్ల, తెలుగు సరస్వతికి ఆంధ్రభూమిలో ఆదరణ లేక దక్షిణాదికి వలసపోయింది. అలాంటి పరిస్థితులలో తెలుగుకవితాలక్ష్మిని పోషించి, ప్రోత్సహించి, సమాదరించినవారు దాక్షిణాత్య నాయక రాజులు. అలా సమాదరించినవారిలో ప్రతాపసింహుడు ఒకడు. ఇతడు 1749 నుండి దాదాపు 16 సంవత్సరాలు మధుర రాజధానిగా చోళరాజ్యాన్ని పాలించాడు. అతని ప్రియురాలు ముద్దుపళని వారాంగన.

ముద్దుపళని, నాలుగాశ్వాసాలు గల "రాధికా సాంత్వనము" అనే శృంగార రస ప్రధాన మయిన ప్రబంధాన్ని రచన చేసింది. రతీదేవిని మురిపించే చక్కదనం, పసిడికి తావి అబ్బినట్లు, ఆ సౌందర్యానికి వన్నెతెచ్చే భరతాభినయప్రావీణ్యం, సిరికి మెరుగులు దిద్దే, సరసత్వం, సంగీతం, సాహిత్యం వీటన్నిటినీ తలదన్నిన మహారాజు భోగానుభవం, ఈమె రచించిన కావ్యానికి సాహితీ నేపథ్యాన్ని సమకూర్చి పెట్టి శృంగారించాయి. "ఘటియింప నేర్తువు కపటజాతు లెరింగి పలుకుల కల్కి వెల్వెలన బార", "నటియింప నేర్తువు నవరసంబుల నంటి తగు రంభ యునిమిషత్వము విహింప" అని నాటి నాయకరాజులభావనల్లో అపరభారతిలా అపూర్వప్రశంసల నందుకొని తన గంటాన్ని విశృంఖలంగా విహరింపజేసిన సాహిత్య విద్యావిశారద, నెరజాణ ముద్దుపళని. హృదయాహ్లాదకరమయిన సంగీతం, మనోహర రూపం, మంజుల వాగ్విభవం, సరసత్వం, శృంగారం వారవనితకు వన్నెతో బెట్టిన విద్యలు. ఈ విశిష్టలక్షణా లున్న వేశ్య కవయిత్రి అయి శృంగార రస ప్రధానమయిన కావ్యాన్ని రచిస్తే, ఆ కావ్యసౌరభం దిక్కు దిక్కులా గుబాళిస్తుంది. ఆరీత్యా, రాధపాత్రచిత్రణలో ముద్దుపళని శిల్పసౌభాగ్య మంతా వినియోగపడింది.

చిన్ని కృష్ణయ్యని యశోదానందులు వ్రేపల్లెలో అతిగారాబంగా పెంచుకుంటున్నారు. రాధ నందుని చెల్లెలు. కృష్ణునికి మేనత్త. గోపభామినులకెల్ల కుసుమశరుడైన రాజగోపాలమూర్తిని వశంచేసుకొని, కృష్ణుడికి ప్రాణప్రదమైన వ్రేపల్లెలో, ఎదురులేని స్వైరవిహారం చేస్తోంది రాధ. యశోద తోడబుట్టినవాడు కుంభికుడు. అతని కూతురు ఇళ. ఈ పిల్లని కృష్ణుని కిచ్చి పెళ్ళి చేశారు. ఇళ మేనత్త యిన రాధ వద్దే వుంటూ ఆమెశిక్షణక్రింద విద్యాబుద్ధులు నేర్చింది. కృష్ణునిభార్య గాబట్టి ఇళను యెంతో ఆదరాభిమానాలతో పెంచి, ఆ శృంగారవీరశేఖరునికి అన్నివిధాలా తగిన ఆలుగా ప్రవర్తించేందుకు తనఅనుభవాన్నంతా రంగరించి తగుశిక్షణ యిచ్చింది. కాని యిలాంటి శిక్షణ యిచ్చేప్పుడు, ఇళ తన వేల్తోనే, తన కన్ను పొడుస్తుందని గానీ, తనపాలు తాగి తన రొమ్మునే గుద్దుతుందనిగానీ, తన నెరజాణతనాన్నంతా పుణికి పుచ్చుకొనిబట్టే, తనకే, యెసరు పెడుతుందని గానీ, రాధ భావించలేదు!

ఇళ పెద్ద మనిషైన తర్వాత, మోహనాడు సుముహూర్తాన్ని నిర్ణయించి పునస్సంధానం కోసం బాగా శృంగారించి, మన్మథశాస్త్రంపు చెణుకులు, లోతుపాతులూ బాగా బోధించి గది లోకి పంపింది. పంపిన ఆ క్షణంనుండి ఆమె ప్రవృత్తి సావుగా మారే పోయింది. ఆ క్షణానికి పూర్వం ఇళ తనకి మేనగోడలు. ఎక సక్కెనికి "సవతి" అని పరియాచక మాడినా, నిజానికి మనసులో ఎలాంటి బాధ పడాల్సిన అగత్యం యింతదాకా ఆమెకు లేకపోయింది. కాని, పడకటింట గడితలుపులు మూయగానే, రాధగుండెల్లో బండరాయి దభేల్‌మని పడ్డది. అప్పటి రాధ మనస్థితిని, ఎంత వాస్తవంగా స్వభావసిద్ధంగా, ముద్దుపళని చిత్రించిందో యీక్రింది పద్యమే సాక్షి—

"సొమ్ము లియ్యవచ్చు సొమ్ముందమియ్యవచ్చు
నియ్యరానిప్రాణ మియ్యవచ్చు
దనదువిభుని వేరు తరుణిచేతికి నిచ్చి
తాళవశమె యెట్టి దానికైన?"

అని రాధ అంటుంది. ఇళా మాధవులు ఏకాంతాన అనుభవించే ఆనందాన్ని తలచుకొన్న కొద్దీ, రాధకి మతి చలించినంత పని అయింది. ఎన్నడూ తనజీవితంలో అనుభవించనంతటి దారుణ మానసిక వ్యథను ప్రత్యక్షంగా చవిచూచింది. ఆనాటిరాత్రి ఆమెకు చస్తే కన్ను మూతపడలేదు. ఎప్పుడు తెల్లారుతుందా, ఎప్పుడు తన ప్రణయ సామ్రాజ్య చక్రవర్తిని చూద్దామా అనే ఆరాటం, ఉబలాటం క్షణ క్షణానికీ యినుమడించింది. ఇళకి దక్కిన సౌఖ్యం, తనకు లేదని మహామైపు చింత, దాంతో పాటు తనవాడు, తన సొంతం, తన సొమ్ము, తన ప్రాణమానధనం, వేయేల తన జీవనసర్వస్వం అయిన శ్రీకృష్ణుడు మరొక్కతెతో—ఆమె యిళయే గావచ్చు—సుఖిస్తున్నాడని అంతకుమించిన ఆవేదన. తెల్లార్లూ ఎల్లా దీపంలో పడ్డ శలభంలా, బల్లినోట్లోపడ్డ యీగలా, … ఎలా రొండని? … తాపలేక, … వొళ్ళు తెలుపు తప్పించుకొని గదిలో జొరబడింది. అతనిపై వాలిపోయింది.

కొంతకాలంపిదప కుంభకుడు కూతురుయిన ఇళనూ, అల్లుణ్ణి తన యింటికి, పిలిచి తీసుకుపోయేందుకు వచ్చాడు. రాధ బాధ పునరహస్య బాంధవ్యాన్నిగూర్చి లోకం కోడై కూస్తుండగా, కుంభకునికి తెలియకుండా ఎల్లా వుంటుంది ? … కోసం రాధను గూడా ఒప్పించాడు. అయితే, కృష్ణుణ్ణి ఎల్లా పంపగలదు ? అయినా కాదని మాత్రం ఎలా అనగలదు ? మనస్సులో సుతరామూ యిష్టంలేకపోయినా, మనోగతభావాన్ని మాత్రం పైకి పొక్కనీయకుండా, పైకి చాలా సరదాగా మాట్లాడి సంతోషంగా సరే నన్నది. కృష్ణుడు భార్యాసమేతంగా అత్తారింటికి వెళ్ళిపోయాడు.

రాధ శిక్షణచేసిన ఇళ పిన్నవయస్సుదాలయినా, ప్రౌఢ మర్యాదల రుచులెరిగిన రాధ శుశ్రూషలో పెరిగింది గాబట్టి, కొద్దికాలంలోనే ఆ దక్షిణ నాయకుణ్ణి తనవాణ్ణిగా చేసుకొంది. తన జీవన సర్వస్వం అయిన కృష్ణుడు తనకి దూరమయ్యేటప్పటికి రాధ భయంకరమైన బాధను పొందింది. ఎడబాటును భరించలేకపోయింది. తన మాధవుణ్ణే, కోడిపిల్లని గద్ద తన్నుకుపోయినట్టు, తన్నుకపోయేటప్పటికి, స్త్రీసహజమయిన సవతి మత్సరం పొంగింది. అతణ్ణి చూడకపోతే, బతుకులేని ప్రతిక్షణం ప్రళయక్షణంగా భావించే రాధ, అతను కంటికి దూరమయినప్పుడు, ఆమె పడ్డ వేదన, ఆవేదన, మానసికవ్యథ, భాషకీ మాటలపరిధికీ అందకుండా పోయింది. ఈ విధంగా అంటుంది:

"కంటికి నిద్రరాదు విను
కాంతుని బాసిననాటి యుండియున్
వంటక మింపుగాదు పెర
వార్తలు వీనుల సోకలేదు వే
డొంటిగ ప్రొద్దుపోదు మరు
లాపక యుండగనీదు, తొల్లియే
జంట బెనంగువారి గన
జాలక చాలకరంగ గంటినో ?"

చివరికి తన చిలుకను మిడింకి రాయబారం పంపింది.ఆచిలుక వెళ్ళి, ఉన్నవీ లేనివీ మరినాలుగు కల్పించి, అక్కడ ఇళా మాధవుల వినోదవిలాసాల్నీ, కేళీవిహారాల్నీ గోరంతలు కొండంతలుగా చేసి అతిశయంగా చెప్పింది. దాంతో రాధగుండె గుభేల్ మన్నది. మూర్ఛిల్లిపోయింది. చెలికత్తెల శైత్యోపచారాలతరువాత తెప్పరిల్లి లేచింది. తన జీవితసర్వస్వాన్ని కొల్లగొని, తీసుకుపోయిన ఇళపై రాధపూనిన సవతిమత్సరాన్నీ, మానవ స్వభావాన్నీ ముద్దుపళని ఎంతో వాస్తవంగా చిత్రించింది. ఈ సన్నివేశకల్పనలో, స్త్రీ స్వభావంగూర్చి ఆమె కున్న లోకానుభవం, నాటి తెలుగు జాతీయాలు, సామెతలపై ఆమెకున్న ప్రభుత కావ్యంలో మనకి విస్పష్టంగా గోచరిస్తాయి.

తన కళ్ళముందు పుట్టి తనచేతుల్లో పెరిగిన ఇళ, ఎంతటి అన్యాయానికి ఒడిగట్టింది—అనే స్త్రీసహజమయిన ఉక్రోషం, అక్కసు తన్ను ముంచెత్తివేయగా, రాధ అన్నమాట లివి: "నిన్న గుప్పుయు నేడాళ్ళు నెలతి తాను, కోరినామీద జేసెనే కారుబారు?" (ఆధిపత్యం) "తాను బెంచిన పొట్టేలు తనదుచేసి నన్నబడు సామ్యమాయెనో చిన్నిచిలుక," "వేలువాచిన రోలంత విరివియైన, రోలువాచిన నది యెంత బోలుగాదు?", "ఎంత మీను వచ్చి యెంత మీనును మింగె?" అని అంటుంది. "ఇక మీద దానిమోము గనగవలదని శౌరిని గట్టి పెట్టి, బింకములు కూల నరకాలబెట్టి నేలరాయకున్నను, నా పేరు రాధ గాదు" అని ఉక్రోషం కొద్దీ ప్రతిజ్ఞ పూనుతుంది. నమ్మి నాసబోసు కొంటేను,పుచ్చిబుర్రలైన సామెతగా, యీకా తోకా లేని కృష్ణుడి మాటలు ఇళ నమ్మి, వానబోసు కొందేమో, అమాటలవల్ల ఏ మవుతుంది? అని అంటూ, తన్ను తాను తృప్తిపరుచుకుంటుంది. "ఎల్లవారికి శకునంబులెల్ల పలికి బల్లితా పోయి తొట్టెలో పడ్డ" రీతిగా, "బలిమి విందుపెట్టి పగగొన్న చందాన" ఏరికోరి యిలాంటినేరం తెచ్చుకున్నాగదా అని ఆమె క్రూరమయినబాధను అనుభవించింది.

ఇంతలో మాధవునికి గూడా రాధను చూడకుండా వుండడం దుర్భరమై వ్రేపల్లెకు వచ్చేశాడు. తనని యింతకాలం విడిచి వెళ్ళినందుకు ఆమె ఎంతగా దండిస్తుందో అని బెదురుతూనే, కరకుకత్తులవంటి రాధపలుకులకైనా యమయాతన లన్నిటినీ అధిగమించి, ఎల్లాగోల్లా ఆమె దయ … లో ప్రవేశిస్తాడు. తా నెంత భయపడుతున్నా, ఆమె తయారీ తిన్నవాడేగా! ఆమెశిక్షణలో బాగా రాటుదేలినవుటంగాబట్టి అనునయించలేకపోరానా అనే ధీమా మాత్రం వుంది, రతిరోసావున్నా, ఏమవుతుందోననే భీతి,ఆదుర్దా మాత్రం అతనిమనస్సును పీడిస్తూనే వున్నాయి. ముల్లూ, అరటిఆకుల్లో అరటి ఆకు చందంలా అతనిపరిస్థితి తయారయింది.

శయనాగారం ప్రవేశించి ఏమీ ఎరగని నంగనాచిలా, యిలా అంటాడు:

"జంకము తాడవేమి నను
చుల్కలు గట్టవదేమి, మోమునం
దింకము దిద్దవేమి జిగి
దేరెడి సొమ్ములు పెట్టవేమి, సొ
గం గోం పులందవేమి వగ
గా విరిజాజులు పూవవేమి, నా
వలనను దప్పులేమి వగు
నా వివరింపు మెరుంగ వేడెదన్."

మనసుధ్య యున్నదూలేనిదకొనాన్ని యిప్పుడు పూను మాట్లాడకుండా, యెందుకున్నావు? "నీకు నాకుసుగాని నేరంబు మదినాని" మునియ్య వెందుకు? నిన్ను నమ్మనివాని … పాయుగ దేల చేసెదే యబ్బసాని? … నేనేరనేని కాని మరిదానికేమి, … కరుణ జూడగరాదా? నన్నూ యిళనూ … పెంచావు. నువ్వే ఒప్పుకొని మాయిద్దర్నీ … పంపావు. అల్లాంటి నువ్వే అలిగితే లోకంలో మంచికి, న్యాయానికి యిక చోటుంటుందా? నువ్వు పంపినందువల్ల పోయానేగాని దానిపై చిర్రిగున్నంతవంపుకూడా నాకు లేదు అంటూ నానా సంగనాచిమాటలూ … అన్నిటికీ ఎల్లాంటిఫలితమూ కనిపించక, చివరికి తనవద్దవున్న చివరిబాణాన్ని యిలా ప్రయోగిస్తాడు!—

"యిప్పటి ఋణానుబంధంబు … యుండె
నైన నేమాయె నేనైన …
సుఖముగా నున్న నెప్పుడైన …
బోయెదవైరి పెంచివిమ్ము పుష్పబాణ."

అనివెళ్ళిపోయేందుకుసిద్ధపడ్డట్టు … దగా, అప్పటివరకూ, దుప్పటికప్పుకొని నిప్పురున్నట్లు నిప్పులా, పడుకొన్న రాధ … బుసలుకొట్టు … మాతంగంలా, … మదేభంలా, హఠాత్తుగా వినువీధి … కన్నులు అవమానం … పెట్టిన కృష్ణునిపై విరుచుకుపడింది. నాగుబాము విషంలా నరనరానికీ పాకుతున్న యీర్ష్య, మత్సరం, మనస్సును ఆసాంతం మండించిన వేడిమి,కోపం వుకలా పెడమరై తాండవించింది. అల్లాంటి మహోగ్రపరిస్థితిలో కృష్ణునితో ఏమని అంటుందో చూడండి—

'ఎవ్వరు పిల్చి రిప్పటికి
నెందుకువచ్చితి వేమి నాపై
నెవ్వతె నీ వెవండ విక
నెవ్వరికెవ్వరు చేసికేళి
జవ్వని విన్న రవ్వలిడు
జాల్తడవాయెను వచ్చిరేచి పో
నవ్వెద రెల్లవారలును
నన్నను విన్నవు గోపకేళనా!"

సిగ్గో నిలకడ సున్న. నీ వలపు మాటెక్కి. నీ బాసలు మోసపు నాటకాలు. పూటకోసెండేవంటి నీ ప్రేమ. నీ ఆదరణలు … లాగా కపటనాటకం ఆడేవాళ్ళు, … పనులు, స్వార్థపరులు, కరకుగుండెవాళ్ళు, చపలు, అబద్ధాలకోర్లు, కోతలరాయుళ్ళు, లోకంలో మరెవ్వరూ వుండరు. మోసపుమాటలు నావద్ద, ప్రేమ దానిపైన. నటనలు నావద్ద, తలపు దానిమీద. అనన్యాలోచనలు నామీద, స్నేహం దాంతో. నీయొయ్యలు, మెరమెచ్చులు, బెల్లింపుమాటలు యిక నమ్మేందుకు నేనంత అమాయకురాల్నిమాత్రం గాదు. వచ్చిన దోవపట్టు—అని తన అక్కసునంతా ఒక్కుమ్మడి వెళ్ళబోసుకుంది.

"అప్పటి రాధవేరే, మరి యిప్పటి కృష్ణుడువేరే, చూడనే డిప్పటిరాధవేరే కననిప్పటి కృష్ణుడువేరే, యింక నేలప్పటిమాటలా నడతలా తగు లాటములున్ కూటములున్". తలపోస్తే … అంటుంది. నీ బాల్యదశలో … చెంకుట్టుందో, దోమకుట్టుందో—అని నా కంటిపాపలా నిన్ను యెత్తి పెంచి, నిన్ను యింతవాణ్ణిగా చేయుడం ఇళకి ఒప్పగించి నా బతుకును బండరాయిగా చేసుకోడానికేనా? గోముఖవ్యాఘ్రం వంటి అత్తనూ, నిరంతరం మండిపడుతూండే మగణ్ణీ, మంటలమారి మావనూ, జెబ్బల్లాంటి బావనూ, యమదూతల్లాంటి యిరుగుపొరుగు వాళ్ళనీ, మేకవన్నెపులుల్లాంటి అన్నదమ్ముల్నీ కనుగట్టి, నువ్వే నాజీవన సర్వస్వం అని నేను భావించగా, నాకు సున్నాబెట్టి నువ్వు దాంతో కులుకుతుండడం మహాబాగుంది." ఎవతె ప్రేమ నీవప్పుడో వత్తువోయంచు తలవాకిలిల్లా గా నిలిచి వుంటి, ఏరీతినైన నీవిటు రాకపోవంచు నింపుమీ ప్రాణముల్ నిలుపుకొంటి. కాని నీమాటలు యేటివరదలకి కొట్టుకుపోయాయి." కావేటికాల్వలై కడుబారు కన్నీరు వారక తుడిచెడువారు లేక, దిగులుచే నిలలేక తెగువ నేజేయుదో వండని పలికెడువారులేక." గతిమోక్షంలేక భయభీకర వ్యథనూ, క్రూరమయిన ఎడబాటునూ, అనుభవించిన ఆనాడులేని నువ్వు, యింత జరిగిన తర్వాత నేడెందుకు? అని నోటికొచ్చినట్టల్లా

(మిగతా 7 వ పేజీలో)

లిటిల్స్
ఓరియంటల్
బామ్

డెబ్బయి అయిదు సంవత్సరాలకు పైగా, సమస్తమైన జలుబులను, పోటులను, నొప్పులను నివారించుటలో నమ్మకమైన మందు.

LITTLE'S ESTD-1885

లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్సు లిమిటెడ్.
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్. మద్రాసు-2.

108-509

వ్యాసపీఠం

మద్భాగవతం

కృత: శ్రీ పురాణపండ రామమూర్తి … ంధము కృష్ణమూలము శుకా … భిరామంబు … శోభితమున్ సువర్ణ సుమనస్సు … యమున్ మందర … బు వృత్తంబు మహాఫలంబు విమల … వ్యాసాల వాలంబు నై … యమున్ భాగవతాఖ్య కల్పతరువు … సర్వేన్ వర్ధ్వజయశ్రీయున్నై.

ఆన్నది శ్రీమద్భాగవతం విషయంలో అక్షరాలా … భాగవతం సాక్షాత్ భగవత్స్వరూపం. వేదోప … సద్ధర్మ శాస్త్రేతిహాసాల స్వరూప తాత్పర్యాలు, … సృష్టి ఉత్పత్తి స్థితి లయాలు, జీవుల పు… క్రమం, యోగ వేద ప్రమాణ ధర్మాలు, … లక్షణాలు … నవంతి యిది.

… మయినవిరచిలమైన ఈ మహా … భావమైన శైలిలో ఆంధ్రీకరించ … సార్వభౌమ శ్రీ పురాణపండ … చేసిన కృషి బహుధా … నీయమైనది.

… సుమధురమైన వ్యావహారిక … ఆంధ్రీకరణ పర్వజన సమాదర … డం నిర్వివాదాంశం.

మొదటి సంపుటిలో ప్రథమ, ద్వితీయ, … లున్నవి. భాగవత ప్రచారక … గ్రంథాలనుకూడా త్వరలో … ఆధ్యాత్మికజిజ్ఞాసులకు మేలొనర్పగల … .

… 385 పేజీలు—మూల్యం … రూపాయలు. ప్రతులకు భాగవత … విక్రమ హాలు, రాజమండ్రి … .

భానుమూర్తి కావ్య కుసుమాంజలి

… శ్రీ చెన్నాప్రగడ భాను …

… ఆభరణాలు లేని నిత్య … అపారమ రసజగత్తు, … అయిన ఆమె అతిలోక … కళాతత్త్వాన్ని ఆరాధించి … యోగ్యత రసపిపాసులకే … సుందర స్వరూప … సాహిత్యవస్తువులు అపూర్వ … ఆ తపస్సు సిద్ధిస్తే … .

… మూర్తిగారు అట్టి తపస్సులలో … కాలేజీ కళాశాలలో 20 … ఆంధ్రోపన్యాసకులుగానూ, మదరాసులో … స్పెక్టర్‌గా 15 సంవత్సరాలు … భానుమూర్తిగారు … ముఖ్యమైన అదితర … కృతి. … చరిత్రము, బాలచంద్ర చరిత్రము, దేవయానికథ, సత్యహరిశ్చంద్ర చరిత్రము, ఒక మహాపురుషుని చరిత్రము, ఏకవాక్యాని చరిత్రము, హాలధరాద్యులు లీర్ణ …ర్త, జనకచరిత్రము, ఆంధ్రీకృత కుమార సంభవము, శైవ శ్మశాన విలాపము, మోక్ష ప్రస్థాన ఏకశ్లోక గ్రంథము, భారతధర్మ దర్శనము, తిక్కన ప్రశంస, హేమలత, ప్రియదర్శిక, పెండపాల చరిత్రము అనే నాటకాలు ఈ సంపుటిలో కలవు.

భారత ధర్మ దర్శనంలో దేశభక్త్యుద్దీపకములైన పద్యములను చెప్పిన శ్రీ భానుమూర్తిగారు హరిశ్చంద్రచరిత్రలో సత్యసంధతను, జయదేవ చరిత్రలో భక్తి ప్రాధాన్యాన్ని, బాలచంద్రుని చరిత్రలో క్షాత్రధర్మాన్ని, దేవయాని కథలో బ్రహ్మచర్య సౌశీల్యాలను ప్రబోధించారు.

పూర్వకవుల ప్రబంధ కవిత్వ రీతులను, ఆధునిక కవిత్వ సంప్రదాయాలతో సమన్వయించి సాగించిన వీరి రచనలు నిసర్గ సౌందర్యాన్ని కాంచనవి.

ఉదాహరణకు జనక చరిత్రలో—

''పరిశంపాలతికాంగి నూత్న వికచ
జ్వాలాక్షి చంద్రాస్య బిం
ఛరపిలాలక విద్రుమోష్ఠి విలస
ద్వాతేందుపాలన్ వనో
హర లావణ్య పయోధివీచి నొకతె
న్వారత్నమున్ దివ్య మం
దర రూపం గని వార లచ్చెరువునో
దంచ ద్విజ స్వాంతులై''.

అని సీతాదేవివివర్ణించిన ఈ పద్యం ఎంత రసబంధురంగా ఉన్నది?

గీర్వాణాంధ్రపద సమ్మేళన మనోభిరామమైన గంగానిర్ఝరిణీ ప్రవాహగంభీరమైన వీరి రచనలు ఆంధ్రభారతికి అమూల్యాలంకరాలు. వీరి రచనలను ఈ విధంగా సంపుటీకరించడానికి చేసిన ప్రయత్నం ప్రశంసనీయమైనది.

డెమ్మీసైజు, 590 పేజీలు, అట్టబైండు. గ్లేజు కాగితములపై సుందరమైన ముద్రణ. మూల్యం రు 7—50 న.పై. ప్రాప్తిస్థానం: డాక్టర్ చెన్నాప్రగడ సుబ్బారావు, ఉప్పలవారివీధి, రాజమండ్రి.

కథాకోశము

దప్పికపొందిన కాకి, సింహము చిక్కెలుక కాపు అయిదుగురు కొడుకులు, నక్క—ద్రాక్షగుత్తులు, నక్క తెల్లమేక, బాటసారులు, ఎలుగుబంటి, నక్క, కాకి, కుందేలు—తాబేలు, ముదుసలి కొడుకు, గాడిద, కథలు చిన్న పిల్లలకోసం ముద్దుగా ముచ్చటైన వర్ణచిత్రాలతో ప్రచురించబడిన పుస్తకం. ప్రచురణకర్త: మ. రా. అప్పాదొర, చెన్నపురి—7. మూల్యం 65 నయా పైసలు. రచయిత పేరు వేయలేదు.

బడిపంతులు

(తెలుగు సాంఘికనాటిక)

రచన: సి.హెచ్. సూర్యనారాయణమూర్తి (సూర్యం).

…తుల్ల బాధలను వివరించే 23 పేజీల నాటిక ఇది. … రచించిన శ్రీ సూర్యనారాయణమూర్తికూడా ఉపాధ్యాయుడే కావడం ఒక విశేషం. నాటకం రచించిన ధోరణి బాగానే వుండికాని, ''మనవి''లో బడిపంతులుగా నటించే వ్యక్తి మంచివటనా సమర్థత కలిగివుంటారని ఆశిస్తూ యున్నాను'' వంటి ప్రయోగాలను గురించి మలిముద్రణలో సవరించుకోవడం యుక్తం. క్రౌన్ సైజు: మూల్యం 50 నయా పైసలు. ప్రాప్తిస్థానం: మూర్తి అండ్ కో, పెదలాడ, రాజోలు పోస్ట్, తూర్పుగోదావరిజిల్లా.

చెఱకు

రచన కే.శే. శ్రీ గోటేటి జోగిరాజు … పరిష్కర్త: శ్రీ మోచర్ల లక్ష్మీకాంతం, ఎం ఎల్ సి. (ఎక్స్) డిప్యూటీ కేన్ కమిషనర్.

చెఱకు ప్రాశస్త్యం, సాగుబడిలోవున్న చెఱకు వర్గాల ఉత్పత్తి, ఏయే దేశాలలో చెరకుపంటల వివరాలు, దాని లక్షణాలు, చెరకు పంటకు అనుకూల ప్రతికూలమైన నేలలు, సాగువిధానభేదాలు, నాటులు, కలుపుతీత, ఎరువుల వినియోగం, చెరకుకు పట్టే ఆరిష్టాలు, తన్నివారణ మార్గాలు చక్కెర పరిశ్రమ, బెల్లంతయారు విధానాలు—మొదలైన చెరకు పంటకు, పరిశ్రమకు సంబంధించిన వివరాలు, సచిత్రంగా సమగ్రంగా వివరించబడిన గ్రంథ మిది.

వ్యవసాయానికి సంబంధించిన పెక్కు గ్రంథములను తెలుగున రచించిన శ్రీ జోగిరాజు పంతులుగారు రైతులోకానికి చిరపరిచితులు. వ్యవసాయ సారస్వతంలో ఆయన చేసినకృషి అమూల్యమైనది.

మన దేశపు పరిశ్రమలలో పంచదార పరిశ్రమ విశేషప్రాధాన్యంవహిస్తున్న ప్రస్తుతసమయంలో ఈ గ్రంథప్రచురణ చెరకు ఉత్పత్తిదారులకు ఆ మూల్యమైనదని చెప్పకతప్పదు.

శ్రీ జోగిరాజుగారికృషిని ముఖ్యంగా పరిష్కర్త శ్రీ మోచర్ల లక్ష్మీకాంతంగారి కృషిని యిటువంటి ప్రయోజనకర గ్రంథ ప్రచురణకు పూనుకొన్న ఆంధ్రగ్రంథాలయ ట్రస్టువారిని అభినందిస్తున్నాము.

క్రౌన్ సైజు 500 పేజీలు: మూల్యం పది రూపాయలు. ప్రాప్తిస్థానం: ఆంధ్రగ్రంథాలయ ట్రస్టు, పెటమటపోస్టు, కృష్ణాజిల్లా.

పల్నాటియుద్ధము

రచయిత: డాక్టర్ శ్రీ కె. బసవలింగందేవర, ఆర్.ఎం.పి.

శ్రీ శైవభారతి గ్రంథమాలలో ద్వితీయ కుసుమంగా వెలువడిన 'పల్నాటియుద్ధం' స్టేజి నాటక మిది.

పల్నాటియుద్ధగాథ జగద్విదితమైనది. ఈ గాథ కథారూపంలో, నవలారూపంలో, నాటకరూపంలోనే కాక చలనచిత్రంగా కూడా రూపొంది ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నది.

శ్రీ బసవలింగదేవర ఈగాథను అయిదంకాల నాటకంగా చక్కగా రూపొందించారు. పద్య రచనకూడా గద్యంవలెనే మధురమైన శైలిలో సాగినది.

క్రౌన్ సైజు 120 పేజీలు. మూల్యం రూపాయిన్నర: ప్రతులకు: శైవ భారతి గ్రంథమాల, మాచర్ల, గుంటూరుజిల్లా.

—రాధాకృష్ణ

గ్రంథస్వీకారాలు

సాహిత్య చంద్రిక (వ్యాస సంపుటి): రచన: వి. అంకయ్య, ఎం. ఏ. మూల్యము: రు. 2.25, ప్రతులకు: శ్రీ వెంకటేశ్వర పబ్లికేషన్స్, పొన్నూరు, గుంటూరు.

పండిత జ్వాల, (గేయాలు) రచన: జి. యాదగిరి మూల్యము: 1.00 ప్రతులకు: జి. యాదగిరి, వడ్లకొండ పోస్టు, జనగామ తాలూకా, వరంగల్ జిల్లా.

సాహిత్యం: బహుజనసుఖాయ

(5 వ పేజీ తరువాయి)

పాదనల్లో అధికారినే బలపరుస్తూ, ఆఅధికారికి—సామంతరాజుకు దైవత్వంకూడా ఆపాదించి, సామాన్యమానవుల్లో రాజంటే భక్తి—భయం ప్రబోధించి రాజంటే వ్యతిరేకభావం లేకుండా చేశారు. రాజద్రోహం చెయ్యడమంటే దైవద్రోహం చెయ్యడమనే భావం ప్రజల్లో పాతుకుపోయింది. ఇక రాజ్యాలు యేలిన రాజులు దేవుళ్ళుకూడా అయ్యారు. రాముడు రాజు—దేవుడూ రెండూ అయ్యాడు. రాము డంటే ప్రజల్లో వ్యతిరేకభావం లేకుండాపోయింది.

కవులు ఒకేసారి రాజభక్తులు—దైవభక్తులు ధర్మపారాయణులు కావడంతో, తా నాశ్రయించిన రాజునే దైవంగా, తా నమ్మిన ధర్మాన్నే లోకధర్మంగా చిత్రించారు. సహజంగా ప్రజలను నడిపేది విద్యావంతులేగదా! 'గురుదేవో భవ' అనే శిష్యుడు—సామాన్యుడు మరోరీతిగా ఎలా ఆలోచించగలడు? అలా ఆలోచిస్తే అది గురుద్రోహం—దైవద్రోహంగా పరిగణించేది. ఏకలవ్యునకు విలువిద్య నేర్చుకునేహక్కు—స్వేచ్ఛ లేదన్న సమాజం—సాహిత్యమే మన కుందిగాని, అతనికీ బుద్ధి—హృదయం వున్నాయి. వాటిని ఎకసెంపజేసుకొనే హక్కు—స్వేచ్ఛ అతనికీ వుండాలనే సత్యాన్ని కలంపట్టి ఆలోచించిన … మనకు లేదు. … (బొటన వేలు) … సాహిత్యమే వృద్ధిచెందింది. సామాన్య మానవుడు స్వేచ్ఛకోసం—జీవితావసర వస్తువులకోసం, ఎంతవ్యథచెందాడో ఆలోచించిన కవులే లేకపోయారు. రాజులు—మహారాజులు జీవితంలో వేస్టుచేసిన వస్తువులకు సైతం పేద వాళ్ళ జీవితంలో విలు వుంది. ఈనాటి పేద ప్రజలు ఆనాడూ వున్నారు. వీళ్ళ దుర్భరజీవితాన్ని గురించి ఆలోచించిన రాజకీయంగాని—సాహిత్యంగాని ఆ నాడు లేకపోయింది. వాళ్ళు మాత్రం ఎంతకాలమని సహిస్తారు! కవి హృదయంమాత్రం ఎన్నాళ్ళని ఉపేక్షిస్తుంది. సానుభూతే మానవత్వానికి ప్రతిరూపం.

కవిజన్మ—కవి కర్మే ఒక పరోపకారం. ఆతడు లోకంసుఖంకోసం— శాంతికోసంపాటుపడే యే మహాత్మునకూ తీసిపోడు. ప్రతికవి శాంతిసమత్వాలు ప్రబోధించే బుద్ధుడు—క్రీస్తు—గాంధీమహాత్ముడు. కళింగయుద్ధంలో నిర్దోషులైన మానవుల ఆర్తనాదాలు—రక్తప్రవాహం చూచి అశోకుడు ఆయుధవిసర్జన చేశాడు. తానొక అపరబుద్ధుడై జాలిగుండె గల కవిహృదయమై మానవాళి అంతటా వ్యాపించాడు. నేటి విషపూరిత రాజకీయ వాతావరణంలో కవిహృదయం ప్రవేశిస్తే శాంతిసమతలు సుసాధ్యం కావు. ఈనాడు ఆయుధశక్తిని వింతపెంచుకున్నా—ఎన్నిరకాల బాంబులు కనిపెడుతున్నా—చంద్రమండలానికి పోగల సైన్సును అన్వేషించినా, యిరుగు—పొరుగు భయంలేకుండా పోలేదు. దురాశల్లో ఎంతశక్తిని పెంచుకున్నా అది దుఃఖానికి—ఆత్మవినాశానికి మార్గాలు వేస్తోంది. రాజకీయంలో కొన్నిపాళ్లైనా సాహిత్యం కలవకపోతే ఆ రాజకీయం దురాశకే దారితీస్తుంది. దేని కది విడిగా పూర్ణత్వం పొందలేదు. ఒకదాంట్లో మరొకటి చొచ్చుకుపోయి కెమిస్ట్రీగా మారకపోతే పూర్ణత్వంగాని—సమన్వయ జీవితంగాని సాధ్యపడదు. మానవుని అవసరాల్ని సాహిత్యంలో ఆలోచించాలి. నిష్కామంగా ఆలోచింపగల్గేది ఒక్కసాహిత్యం మాత్రమే. ఇటు సాహిత్యం చేస్తున్న సంవేదన, సానుభూతి ప్రదర్శనం అటు సైన్సులోనూ రావాలి. వారణ ఆయుధవిసర్జన సాహిత్యకారుని మహాశయాల్లో ఒకటి. అదే సైన్సుకూ ఆశయం కావాలి. ఆ నాడే సాహిత్యానికీ—సైన్సుకూ పూర్ణత్వం లభిస్తుంది. వీరిద్దరూ సామాన్యమానవునివరకు దిగిరావాలి.

సామాన్యమానవుడే ఆధ్యాత్మానికి చేరువుగా వుంటాడని మహాత్ముల నమ్మకం. అందుకనే కాబోలు గాంధీమహాత్మునకు దైవంలోని దరిద్ర నారాయణరూపం యిష్టమైంది. కోటానుకోట్లుగా వున్న దరిద్రుల్లోనే నారాయణుణ్ణి చూశాడు. దరిద్రమానవసేవనే మాధవసేవగా భావించాడు. అప్పుడుగాని ఆయన అధ్యాత్మానికి తృప్తి కలుగలేదు. ఆయన అధ్యాత్మం సృష్టినంతా కలుపుకు పచ్చింది. మహాత్ముని అంతా ఏకేశ్వరవాదులైన నిర్గుణబ్రహ్మోపాసకులు. 'ఏక మే వాద్వితీయం' వీరి అధ్యాత్మం. బహుదేవవాదానికీ—విగ్రహారాధనకు వీరు వ్యతిరేకులు. విగ్రహారాధనకు వినియోగించే సమయాన్ని మానవసేవకై వినియోగించి ఆత్మతృప్తి పొందుతారు. ప్రతిఫలాపేక్ష లేకుండా ఊరూరా పర్యటించి ప్రజలకు మర్మసూక్తులు వినిపిస్తారు. యోగికవులూ యిలాంటివారే. వేమన—కబీరులాంటి యోగికవులు ప్రయోజనోద్దేశ్యంతోనే కవిత్వం వ్రాశారు. వీరూ యథార్థవాదులే. ధార్మిక వైషమ్య వాతావరణంలో శాంతిసమతా సందేశా లిచ్చి, ఒకే మానవవాదాన్ని ప్రచారంచేసి, రచనల్లో సాంస్కృతిక ఉత్థానం ప్రతిపాదించారు. గృహస్థుణ్ణి గృహస్థుగానే వుండి, దురాశలను జయించుమని మధ్యమమార్గం లోకంముందు ప్రవేశపెట్టారు. కామక్రోధలోభాదులు జయించుమనే కాక, ఆత్మశుద్ధి—సత్యాచరణల ప్రయోజనాన్ని పదే పదే నొక్కివక్కాణించారు. సర్వసంగపరిత్యాగం చేసినా, ప్రపంచైశ్వర్యాన్ని విసర్జించక భౌతిక జీవితంలో, అందీ అందకుండా బ్రతికి జీవన్ముక్తులయ్యారు. ఇటు భౌతిక జీవితం — అటు ఆధ్యాత్మికజీవితం మిశ్రమంచేసి ఉత్తమజీవితాన్ని తయారుచేశారు.

అద్వైతప్రచారకులు ప్రజల్లో ఆత్మశుద్ధికి భాండశుద్ధికి హెచ్చరికలు చేసి మానవవికాసానికి, సమాజవికాస కేంద్రాలుగా పనిచేశారు. సర్వమానవ సౌభ్రాతృత్వానికి ఆశ్రమాలు—ఆరామాలు స్థాపించి, మానవతను నూరిపోశారు. రాజులను సైతం ఆకర్షించి శిష్యులను చేసుకున్న ఆశ్రమా లున్నాయి. అక్బరు పాదుషా దాదూలాంటి సిద్ధుల్ని ఆహ్వానించి … 'ఆత్మవత్ సర్వభూతేషు'తో ప్రారంభించి 'వసుధైవ కుటుంబకమ్' ప్రయోజనంతో తత్వాలుపాడుతూ యింటింటికీ తిరిగిన సిద్ధకవులు మధ్యయుగంలోని మానవవాద ప్రచారకులే. మన కళ్లెదుట సర్వోదయయాత్ర చేస్తున్న వినోబాకూడా మానవవాద ప్రచారకుడు. సర్వోదయ యాత్ర విశ్వబంధుత్వాన్ని సాధించాలని బయలుదేరిన ఒక వుద్యమం. వినోబా భావే దైనిక జీవితంలో ఆధ్యాత్మికజీవితాన్ని సమన్వయపరచి జీవితానుభవంనుండి నిండుసత్యాన్ని పిండి ప్రజల కందిస్తున్నాడు. ఎంతో వెనక్కుపోయి ఉపనిషత్తులనాటి భౌతిక—ఆధ్యాత్మికసమన్వయజీవితంలోని వ్యాపక దృష్టిని ఎంతో ముందుకు—భవిష్యత్తుకు అందిస్తున్నాడు. (సశేషం)

బ్యాంకులలో యంత్ర సౌకర్యం

(6 వ పేజీ తరువాయి)

నాక ఒకసారే లెక్కలు స్టేటుమెంటులు, డేబుక్ మీదిమీదుగా అప్పుడే అంకెలు వేస్తుంది. వాడుకలో వున్న యంత్రాలన్నిటిలోను యీ యంత్రం అతి చాకచక్యంగా అన్ని పనులు చేస్తుంది.... కానీ దీనికి ప్రత్యేకించిన కాగితం మీదనే విద్యుత్ ప్రసారంతో వచ్చని ఫలితాలనిస్తుంది.

ఇదిగాక అనేక కాపీలు తీయడానికి (డూప్లికేటింగు) కార్బన్ పేపరుకు అలవిగానన్ని కాపీలు తీయవలసివస్తే మైక్రో ఫోటోగ్రఫీ ద్వారా 16 ఎమ్. ఎమ్. లేక 35 ఎమ్. ఎమ్. ఫిలిం మీద కాపీలు తీస్తారు.

పైకింగుమొదలైన పనులుగూడా పైలింగ్ కాబినెట్ ద్వారా చేయడం జరుగుతుంది.

చిన్న యంత్రాలు

(1) కట్టలుగా వున్న నోట్లు (కరెన్సీ) గానీ, ఓచర్లుగాని, కుట్టవలెనంటే స్టేప్లింగు యంత్రం ఉపకరిస్తుంది. చిన్న చిన్న కట్టలను సామాన్యంగా కుట్టడం జరుగుతుంది— అదే పెద్ద బొత్తులుగా వున్న కట్టలు అయితే విద్యుత్ సహాయంతో యీ స్టేప్లింగు యంత్రం కుట్టేస్తుంది. (2) ఫ్రాంకింగు యంత్రం ద్వారా కవర్లమీద, పోస్టు స్టాంపుల బదులు స్టాంపు మాదిరిగా అచ్చువేస్తుంది— అందులో తారీఖు, ఏదైనా ప్రచారయోగ్యమైన నినాదంకూడా అచ్చువేస్తుంది. దానిపైన ఎంత విలువగల స్టాంపులను ముద్రించిందో గూడా ఆ విలువ తెలియపరుస్తుంది. అనుదినం కవర్లు స్టాంపులు కొనకుండా యిది మంచి సాధనం. (3) చెక్కు రైటర్ అనే యంత్రం ద్వారా బ్యాంకు డ్రాఫ్టులపైన, చెక్కులపైన రక్షణ నిమిత్తం ఎంత సొమ్మో అది అచ్చు వేసే యంత్రం అంతే గాక '& Co.'—"A/C Payee" 'not over Rs.......' అని అచ్చుకూడా వేస్తుంది.

(4) హనోవియా ఫోరెసెన్సు లాంపు అనే సాధనం ద్వారా చెక్కులమీద తదితర కాగితాలపైన రసాయనిక ప్రయోగంవలన సంతకములు … మార్పిడి … ఏమైనా జరిగిందో కనుగొనవచ్చును. కాగితంలోనికి చొచ్చుకొని పోయి సిరా కొన్ని తావుల్లో ఏవిధంగా అలముకున్నదీ సామాన్య నేత్రానికి అలివిగానిది యీ యంత్రంలో దీపకాంతివలన గ్రహిస్తారు.

(5) ఉత్తరాలు వగైరా వరసవారీగా నంబర్లువేసే యంత్రం నంబరింగు యంత్రం—ఇందులో తారీకు కూడా వుంటుంది.

(6) పోస్టింగు బోర్డు వగైరా యంత్రాలు ఇంకా కొన్ని బాగా వాడుకలోనికి రాలేదు. వీని ద్వారా ఒకేసారి అనేక రికార్డుల్లో వున్న సమాచారం ఒక తావులో అచ్చొత్తించడం —

వివిధాలైన యంత్ర పరికరాలు బ్యాంకుల్లో ఎంతో సహకరించి పనులను అతిత్వరితగతిలో చేసి ఖాతాదారులకు, వ్యాపారులకు స్వల్ప వ్యవధిలో అందించి వారి ప్రశంసల నందుకో గలందుకు వీలౌతుంది. — కానీ అమిత ధనవ్యయంతో కూడిన యీ సాధనాలు భారత బ్యాంకుల్లో … అమలులోనికిరావడం చాలకష్టం. పెద్ద పట్టణాల్లోకూడా అన్ని బ్యాంకుల్లోనూ యీ సాధనాలు అమలులో లేవు. దీనికి ప్రజల ప్రోత్సాహం గూడా వుండి బ్యాంకులపై ఒత్తిడి తీసుకుని వస్తే గాని వారు ముందడుగు వేసి ఇలాంటి సాధనాలు తెప్పించి వాడకగ ఆరంభించరు. ఏదైనా కాలమే యీ మార్పు తీసుకురావాలి.

ముద్దుపళని

(8 వ పేజీ తరువాయి)

కరువుదీరా వీరాఅంది.పాం! అలాంటి వయసీదు మయిన స్థితిలో దక్షిణనాయకుడిని … మీసం తిప్పుకతిరిగే కృష్ణుడంతటివాడికే, ఏం చేయాలో తోచక తొట్రుపడ్డ ఎలకలా, కొట్టుకులాడాడు! చివరికి, జరిగిన తప్పును క్షమించమని రాధ కాళ్ళపై పడ్డాడు. కోపంలో వామపాదంతో కృష్ణుడిశిరాన్ని తన్నింది. వలవల ఏడ్చింది. దాసరితప్పులు దండంతో సరిఅన్నట్లు మాధవునితప్పులన్నీ ఆ తన్నుతో తుడుచుకుపోయాయి. చివరికి నాథునికౌగిలిలో ఆకుల్లో పండెలా రాధ అణగిమణగి పరవశిల్ప పొందింది.

ఇంత తిట్టినా, యింతగా బుసకొట్టినా, … విడిపకుండా … గమకించే మహాగాయకుని సీతాలాపనలా, మనస్సులోని నిష్కల్మషమయిన అనురాగం, ఆగ్రహంలోనే అడుగడుగునా అంతర్వాహినిగా ద్యోతకమవుతూనేవుంది … రాధ అని … ప్యమా, అపూర్వమయిన విచిత్ర సేమ నిరూపించబడింది. అంచేతనే, ముద్దుపళని చిత్రించిన రాధ పాత్రకి ఒక విశిష్టత, నిరుపమాన సౌందర్యం అబ్బాయి. మగణ్ణి లాలించి, ఆదరించడం యిల్లాలిసామాన్య శృంగారధర్మమయినా, యిన్నిపోకడలు, యెత్తులు, నెరజాణతనం, సామాన్యయిల్లాండ్రకి చేతనవుతాయా? ఈయెత్తులు, యీసయగారపు పోకడలు వారాంగన కొక్కదానికే సాధ్యం. అంచేతనే ముద్దుపళని హస్తాల్లో రాధపాత్రచిత్రణ అంత సుమనోజ్ఞసుందరంగా చిత్రించబడింది.

రాధ, మాధవునికి గురువు, నేస్తం, మనసిచ్చి పుచ్చుకొని, మనోహర స్వర్గసీమల్లో విహరింపజేసే ప్రణయదేవత. అయినా వివాహిత. మోటువాడయిన వెర్రిగొల్లనితో కాపురం చేయలేక పోయి వుండవచ్చు. అయితే మేనల్లునితో … యీరహస్య సంపర్కం, సామాన్య సాంసారిక సాంప్రదాయ నియమ నిబంధనల దృష్ట్యా ''కళంకమే'' అయితే, అరటిపండు ఒలిచిచేతిలో పెట్టినట్లు, తన జీవనసర్వస్వాన్నీ, మాధవుని చరణకమలాలయందు వుంచి ఆ పవిత్రప్రణయ సమాధిలో, అతని సాన్నిధ్యంలో, ఏకాగ్రతతో ఏళ్ళూపూళ్ళూ గడిపి, నిష్కల్మషహృదయంతో తన ఏకైక ఆరాధ్యదైవంగా కొలిచి, సేవించి, తాను పునీతయై కృష్ణుణ్ణీ పునీతంచేసి, లోకాన్నీ సంఘ సంప్రదాయార్నీ, చివరికి తనకి లోకం అంటగట్టే కళంకాన్నిసైతం కాలదన్ని భాతరుచేయక అతనికి తనచర్మం ఒలిచి చెప్పులకుట్టి యిచ్చిన ఆప్రణయమూర్తికి, ఆదర్శజీవికి, ఆ మహోన్నత మానవవ్యక్తికి సామాన్యులు కళంకం ఆపాదించినా, ఆకళంకానికున్న విలువా, అర్థం ఎంతపాటివి?

కావ్యసౌందర్యాన్ని సహృదయంతో అందుకొని, తాము ఆనందించి యితరులకి అందించలేని ఛాందసులు, ముద్దుపళని వారాంగన అని, ఆకారణవైరంతో ఈర్ష్యాళువులై యీసడించవచ్చు. అయినా, తెలుగుభాషాళ్ళనాటికి అవ్యాజరసోపేతంగా అలంకరించిన వెలలేనిభూషా ''రాధికాసాంత్వనము.'' రాధామాధవులప్రేమవాహినిని తెలుగుసారస్వత వందనవనంలో ప్రవహింపజేసిన ముద్దుపళని ధన్యజీవి.

తారాబలం-చంద్రబలం

25—12—1960 మొదలు 31—12—1960 వరకు

గ్రహస్థితి

మిథునంలో అంగారకుడు, సింహంలో రాహువు, ధనుస్సులో రవి, బుధ, గురు, శనులు. మకర కుంభాలలో శుక్రుడు, కుంభంలో కేతువు, మీన, మేష, వృషభ, మిథునాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:

బంగారము, వెండి — తేజీ, నూలు వస్త్రములు—నిలుకడ, విత్తనములు, నూనె— తేజీ, పసుపు — పెరుగుదల నమ్మదగినది కాదు

మేషం

(అశ్వ, భర, కృత్తిక 1 పా)

ఈ రాశివారికి గ్రహబలం బావుంది. కళారాధన నే నమ్మకంతో, మీ ఆలోచనను కార్యరూపంలో కొనసాగింప వచ్చు. లేదా కాదనకుండా మీ పనులు నెరవేరుచుంటాయి. ప్రయత్నించకుండానే అభివృద్ధికి పొంగ అవకాశములు లభిస్తుంటాయి. భయ సందేహాలు తొలగి ఉద్యోగములలో స్థిరత్వం చిక్కుతుంది. నూతన చైతన్యం కనిపిస్తుంది. హోదా పెరుగుతుంది. నిరుద్యోగ సమస్య తీరుతుంది. గొప్పవారి సహాయం లభిస్తుంది. వ్యాపారములు లాభ దాయకంగా ముందుకు నడుస్తాయి. సాహసించి పెట్టుబడులు పెంచవచ్చు. తొందరపోనే మీ పెట్టుబడులు లాభదాయకంగా లభిగి వస్తాయి. స్పెక్యులేషన్ కూడా ఫలిస్తుంది. నూతన మార్గములలో ఆదాయం లభిస్తుంది. సాహితీ మార్గములలో కృషిచేయువారికి మంచికాలం. విద్యార్థులు పరీక్షలలో విజయం పొందగలుగుతారు అదనపు ఖర్చులతో అనవసర ప్రయాణాలతో కుటుంబ విషయాలు కొంచెం చీకాకు ఏర్పరుస్తుంటాయి. సోదరులతో అభిప్రాయ భేదాలు వస్తాయి.. ఉద్రేకంలో పితృ సమానులను ధిక్కరించడం జరుగుతుంది. ఓర్పు అవసరం —

వృషభం

(కృత్తి 2, 3, 4, పా; రోహి, మృగ 1, 2, పా)

ఏపని చేయాలన్నా ఉత్సాహం ముందడుగు రాదు. అయినా చేయదలిస్తే ఆ పని కలసిరాదు. అవసరమగు పనులను మాత్రం ఏదోవిధంగా సమర్థించుకొనుచు ముందుకు నడుస్తారు. యీ అపయోగానికి తినటుల్లు ఆరోగ్యం కూడా లోపించేటట్లు కనుపిస్తుంది. అశ్రద్ధ కూడదు. తరచు అనారోగ్యములతో అదనపు ఖర్చులతో కుటుంబ విషయాలు కొంచెం చీకాకు ఏర్పరుస్తుంటాయి. దండుగమారి ప్రయాణములు సంభవిస్తాయి. మంచి సలహా చెప్పబోయినా చెడుగా పరిణమించే రోజులు. ఉద్యోగములలో చెప్పుకోదగ్గ మార్పులు కనుపించవు. స్థానచలనం కాగల సూచనలున్నవి. నూతన వ్యాపారాలు ఆలపెట్టే సమయం కాదు. ఉన్న వ్యాపారాలను ఎట్లాగ చేయడం మంచిది. దైవానుగ్రహం వల్ల ఏదో విధంగా ఆదాయం లభిస్తూ గౌరవానికి లోపం లేకుండా కాలక్షేపం జరుగుతుంది. సాహిత్య పరిశ్రమలు చక్కగా సాగవు. సామాజిక జీవితమందు మర్యాద మన్ననలు బావుంటాయి. మధ్య మధ్య విందు భోజనములు సంభవిస్తాయి.

మిథునం

(మృగ 3 4 పా; ఆరు, పున 1,2,3 పా)

మనస్సు మిగుల చంచలంగా వుంటుంది. నిశ్చయ శక్తి లోపిస్తుంది. మీ మనస్సునే మీరు నమ్మలేక పోతుంటారు. జాగ్రత్తగా వుండాలనుకుంటూనే పొరపాట్లు చేస్తారు. ఇతరులను నమ్మి దండుగ పడుతుంటారు. తిప్పటతో కూడిన కార్యకలాపములధికం. శ్రమ ఎక్కువ. ఆరోగ్యంలోపిస్తుంది. హృద్రోగం కలవారు జాగ్రత్తగా వుండాలి. జన్మరాశికి బృహస్పతి వీక్షణవల్ల ఎన్ని ఆవాంతరములొస్తున్నా సమసి పోతుంటాయి. భయం లేదు. వ్యతిరేకం కానున్న మీ వ్యావహారిక సమస్యలను అనుకూలంగా మార్చుకోగలుగుతారు. వృత్తి ఉద్యమాల నిమిత్తం ప్రయాణావసరములు ఎక్కువగు చుంటాయి. భారముగల పనులేవీ తలపెట్టే సమయం కాదు. ఉద్యోగ వ్యాపారములలో చెప్పుకోదగ్గ అభివృద్ధి కనిపించదు. సమయోచితంగా యితరుల సహాయం లభిస్తూ మార్గం సుముఖంగా వుంటుంది. రాబడి చాలక అవసరములు మార్చి ఎదురు చూడవలసి వస్తుంది. బంధుమిత్రులతో అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. ఓర్పు, ధృతిసంకల్పం, ప్రయత్నానికి అవసరం.

కర్కాటకం

(పున 4 పా పుష్యా, ఆశ్రే)

సామరస్యంగా సర్దుకొని పోవలసిన కొన్ని శత్రువులకు అలుసెక్కువవుతుంది. ఏదోవిధంగా మీ మార్గాన్ని అవరోధింప జూస్తారు. మీ ప్రేమ హృదయానికి నొప్పి కలిగిస్తారు. రెచ్చగొట్టి ఉద్రేకం తెప్పిస్తారు. నిగ్రహించుకోగలుగుతారు. మీ శక్తి సామర్థ్యముల నుపయోగించి అనేక సందర్భాలలో ముందడుగు వేస్తారు. వ్యవహార రంగంలో విజయం సమకూరుతుంది. శత్రువులు చేతిక్రిందికి వస్తారు. పెద్దలతో స్నేహం కలిగి తర్వాత పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. పదిమందిలో గౌరవింప బడుతారు. ఉద్యోగములలో పదవులు పెరుగుతాయి. నిరుద్యోగులకు ఉద్యోగములు కుదురుతాయి. అధికారుల ఆదరణ లభిస్తుంది మీ అంచనాల నతిక్రమించి మీ వ్యాపారములు జరుగుతుంటాయి. ముందు ముందు లాభించగల పనులు ప్రారంభమవుతాయి. ఆదాయం బావున్నా అవసరములు తీరక అప్పులు చేయవలసి వస్తుంది. విద్యార్థులకు విజయం సమకూరుతుంది. సాధ్యమైనంతవరకు మీ కార్యాలను గుటు గా చేసుకోవడం మంచిది. మంచిగా వుండి మార్గాన్ని తప్పిస్తారు. గృహస్థ జీవితమందు మాత్రం సుఖం కనిపించదు. కళత్రమునకు స్వల్ప అనారోగ్యం సూచిస్తుంది. 30 వ తేదీ మంచిది కాదు. ముఖ్యంగా ప్రయాణాలు కూడవు.

సింహం

(మఖ, పూ ఫ, ఉ ఫ, 1 పా)

కేవలం భావనా ప్రపంచంలో పోకూడదు. మీ అంతర్గతాభిప్రాయ … యోగ్యంగా కొనసాగేటట్లు … కపోయి లభించిన అవ … కండి. మీ ప్రేమకు హా … కు భంగం తెచ్చే … ప్రోత్సహించిన … కోపన్న. నూతన … లభిస్తుంది. … గొప్పవారి సహాయ … ములు ఉత్సాహం … శ్రమకు తగ్గ ఫలి … లాభదాయకంగా … బడులు పెంచి … కలుగుతారు. కళా పరిశ్రమ … బంధు మిత్రుల … ఖర్చులు పెరి … వస్తాయి. … విద్యార్థులకు …

(ఉ ఫ … మీ … తొలగి … నూతన … త్రములు … లభిస్తుం … రూపంలో … మాటకు వి … మాలలో యు … రోటుపాటు … లౌకిక రంగ … ములలో … కనిపిస్తుంది. లభిస్తాయి. … ముందుకు నడ … నుండి ఆదాయము … మాత్రం తప్పు. … లను చెల్లించి గౌరవం … పండితులతో సాహిత్య గోష్ఠి … సుఖంగా కాలం గడుపుతారు. కలహం వస్తుంది.

తుల

(చిత్త 3,4పా, స్వాతి, విశా 1, 2.3 పా)

యోగప్రదమైన కాలం. శ్రమలేకుండగనే యత్నకార్యములు కలసివస్తాయి. మీ ప్రతిభ ప్రకాశించి వివిధరూపములలో స్ఫుటపడుతుంది. సామాజికంగా మీ స్థానానికి విలువ సమకూరుతుంది. సాహితీ మార్గములలో కృషిచేయు వల్లరకును మంచికాలం. వారికృషులు ఫలించి ధనాదాయంతోబాటు గౌరవాన్ని చేకూరుస్తాయి. సభలలో పాల్గొని సన్మానాలని అందుకొంటారు. అభివృద్ధికరమార్పులతో మీవ్యాపారాన్ని ముందుకు నడిపిస్తారు. ధైర్యసాహసములు అక్కరకు వస్తాయి. స్పెక్యులేషన్ ఫలిస్తుంది. నిరుద్యోగ సమస్యలు తొలగుతాయి. గొప్ప వారి సాయం లభిస్తుంది. ఉద్యోగములలో పదవి …

ఆధికారాలు పెరుగుతాయి. ఇదివరకన్నా ఆదాయం పెరుగుతుంది. విలువగల వస్తువులు కొంటారు. ఆధ్యాత్మిక దృష్టితో పుణ్య కార్యాలు చేస్తారు. శుభకార్యములు కలిసి వస్తాయి. విద్యార్థులకు పరీక్షలలో విజయం సమకూరుతుంది. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. గృహస్థజీవితం గడుస్తుంది. హక్కు అధికారములలో వివాదము లొస్తాయి.

వృశ్చి-

(విశాఖ … శవపడి … మీతో ఎక్కువ … ధించ జూసి … పోయినను … వ్యధ …

… తోపాటు, ముందు ముందు అభివృద్ధికి పోగల మార్గములు అగుపిస్తాయి. ఉద్యోగ మార్పుగాని, స్థలమార్పుగాని సూచిస్తుంది. కొద్దిరోజులు ఓపిక పట్టాలి. పెట్టుబడులు పెంచడం, శక్తికి మించిన వ్యాపారముల తలపెట్టడం మంచిదికాదు. స్పెక్యులేషన్ ఫలించదు. వ్యవహారిక విషయములు వ్యతిరేకం కాకపోయినా చీకాకు పరుస్తాయి. ఏదోవిధంగా ఆదాయం వస్తుంటుంది. స్నేహితులకు కలిగిన ఇబ్బందులను ఆదుకోవలసి వస్తుంది. ఖర్చులు పెరిగి డబ్బుకోసం ఎదురు చూడవలసి వస్తుంది. శుభకార్యముల గూర్చి ధనవ్యయము అధికం. మీకు, లేదా కళత్రమునకు స్వల్ప

[మిగతా 4 వ కాలంలో]

(8 వ కాలం తరువాయి)

అనారోగ్యం. సంతతివలన సౌఖ్యం. ప్రయాణావసరములను సాధ్యమైనంతవరకు వాయిదావేయడం మంచిది.

కుంభం

(ధని 3 4 పా శత, పూభా 1 2 3 పా)

గ్రహస్థితి అనుకూలంగా ఉంది. మీ శక్తి సామర్థ్యములకు తగిన అవకాశములు లభిస్తాయి. మీ అభివృద్ధి ప్రయత్నాలకు మిత్రుల ప్రోత్సాహ సహకారములు లభిస్తవి. శత్రు, ఋణ, రోగ భయములు తీరుతాయి. సాంఘికంగా మీ స్థానానికి విలువ హెచ్చుతుంది. మర్యాద మన్ననలు బాగుంటాయి. నూతన వ్యక్తులతో స్నేహం ఏర్పడుతుంది. ఆర్థికపరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. నూతన మార్గములలో ఆదాయం లభిస్తుంది. సౌకర్యముల కొరకు వస్తువాహనముల ఏర్పర్చుకొంటారు. వ్యాపారములు లాభదాయకంగా నడుస్తాయి. స్పెక్యులేషన్ ఫలిస్తుంది. ఉద్యోగములలో మీ కార్యదక్షత పై అధికారులచే గుర్తింప బడుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. లాభదాయకమగు ప్రయాణములు సాగుతాయి. విద్యార్థులకు విజయం సమకూరుతుంది. విందు వినోదాలతో చుట్టపక్కాలతో గృహస్థజీవితం సుఖంగా గడుస్తుంది.

మీనం

(పూభా 4 పా ఉభా రేవతి)

గ్రహస్థితి మీకు అనుకూలంగా ఉంది. వృత్తి ఉద్యమాల్లో ప్రతిబంధకములు తొలగి మార్గం సుముఖంగా ఉంటుంది. అధికారులతో కాగల పనులు అనుకూలంగా నెరవేరుతాయి. వ్యవహారిక విజయం సమకూరుతుంది. సంఘంలో మర్యాద మన్ననలు బాగుంటాయి. ఎదురులేకుండా మాట చెలామణీ అవుతుంది. అప్పుకొరకు చేయు ప్రయత్నములు అనుకూలిస్తాయి. పెట్టుబడులు చాలక మందగతితో నడుస్తున్న మీ వ్యాపారాలు కొరతలు తీరి లాభదాయకంగా ముందుకు నడుస్తాయి. ఇతర వాణిజ్య ఎంప్లలతో వర్తక ఒప్పందములు అనుకూలంగా కుదురుతాయి. అభివృద్ధికరమగు మార్పులతో ఉద్యోగములు ముందుకు సాగుతాయి. వేతనాభివృద్ధితో కొందరికి బదిలీ కాగల సూచన లున్నాయి. జనవరి నెలాఖరులోగా పరిష్కారమగు వాయిదా వ్యాపారములు, లాటరీ మొదలైనవి కలసి వస్తాయి. అందుకొరకు హెచ్చు పెట్టుబడులు తగవు. విద్యార్థులకు పరీక్షలలో విజయం. గృహస్థ జీవితం సుఖంగా గడుస్తుంది.

రీజెన్సీ



బెంగాల్ పాటరీస్ లిమిటెడ్

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో. 33, బ్రాబోర్న్ రోడ్, కలకత్తా-1

ఏక ఏజంట్లు: హాహెట్ జమాల్ అండ్ సన్స్. 182, బ్రాడ్వే, మద్రాసు.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చుడు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, మండు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:— ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ—కేరళస్టేట్.

ప్రశమనము - హాయి



Joshina

జోషినా

పేరొందిన యునాని ప్రక్రియ తోషండా సారము

మీ జలుబును పోగొట్టటానికి జోషినా వెంటనే పనిచేయును. ఉచ్ఛ్వాస నిశ్వాసములకు కలిగిన ఆటంకములను తొలగించి శమనమిచ్చును.

ఒక బుడ్డి సిద్ధంగా ఉంచుకోండి.

Hamdard ఢిల్లీ - కాన్పూరు - పాట్నా.

పూర్తిగా నమ్మదగిన

బ్యాంక్

ఇండియా మొత్తంలో 390 కార్యాలయాలతో, ప్రపంచమంతటా సుస్థాపితమైన ఓవర్‌సీస్ ఏజెన్సీలు కలిగి వున్నది.

ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లి.

1895 లో స్థాపితం

(హెడ్ ఆఫీసు : న్యూఢిల్లీ)

రూపవాణి

ప

శ్రీ హరిపార … మునివ … శ్రవణ కు … పరీక్షి … ప్రమాన … రారు. … కు ఆన … మనసా … పకు చె …

… టాగోర్

చలన చిత్ర ప్రపంచంలో … ఘనుడు సత్యజిత్‌రాయ్

…సార్ ★★

…ల (సజెషన్స్)తో, కళావిలువలతో …కాయాన్ని ప్రవేశపెట్టిన శకపురుషుడు …మనతో ఆరంభమయింది. వాస్తవిక …న చిత్రాలలోని ప్రత్యేక లక్షణాలు. …ఘమైనవి-ఎవరికి ఎంత సంస్కారం …కళా కైవల్యానికి స్వర్ణసోపానాలు

…ములు సవాళ్ళుచేసిన విషయాలను ఆయన ప్రపంచంలోని అత్యుత్తమ దర్శకులంతా ఒక్కొక్కసారి దిగ్విజయంచేసి వస్తున్న

… సంకేతాలను, … ప్రయోగిస్తాడు. ఒక దృశ్యంలో ఒకానొక వస్తువును సంకేతంగా గ్రహించి, దానిని ప్రేక్షకుల దృష్టికి తీసుకొని రావాలంటే, కెమెరాదృష్టిని ఆవస్తువుపై కేంద్రీకరించడమో, లేక ఆవస్తువుపై ఎక్కువ కాంతిని ఫోకస్ చేయడమో జరుగుతుంది మామూలు చిత్రాలలో. కాని సత్యజిత్‌రాయ్ చిత్రాలలో ఆ సంకేతం దృశ్యంతో ఒక భాగంగా మాత్రమే వుంటుంది. అయినా ప్రేక్షకుడు సంకేతాన్ని గ్రహించ గల్గుతాడు. ఉదాహరణకు— ఒకస్త్రీ దీనావస్థకు ప్రకృతి కన్నీరు కారుస్తున్నట్లు చూపడానికై, ఆకుల చివర్లనుంచి వర్షపునీరు బొట్లుబొట్లుగా రాలుతున్నట్లు క్లోజప్‌లో చూపించారు ఒక చిత్రంలో. సత్యజిత్‌రాయ్ చిత్రాలలో యీ మాదిరి సంకేతం 'ఫ్రేం'లో ఒక చిన్నభాగంగా మాత్రమే వుంటుంది. (అయినా అసలు ఆటువంటి చౌకబారు సంకేతాలను ఆయన ప్రయోగించడు).

ఆయనసంకేతాలు సన్నివేశానికీ, వాతావరణానికీ విరుద్ధంగా, వాటినుంచివేరుగా వుండవు. అందుకే ఆయన చిత్రీకరణ సంవిధానం డాక్యుమెంటరీ పద్ధతిలో వుంటుంది. ఆయన చిత్రాలను చూడడానికి ముందు, యింతకాలం మనమనస్సుల్లో చౌకబారు చిత్రాలు వేసిన పాడుముద్రలను చెరిపి వేసుకోవాలి.

సత్యజిత్‌రాయ్ నిర్మించిన 'పథేర్ పాంచాలి', 'అపరాజిత', 'అపూర్ సంసార్', మూడూ మూడురకాలైనవి. ఒక చిత్రంలో కంటే మరొక చిత్రంలో ఆయన ఎంతో పరిణతి చెందినట్లు కనుపిస్తుంది. మొదటి చిత్రం కంటె రెండవ చిత్రం, దాని కంటె మూడవచిత్రం స్వభావతః క్లిష్టతరమైన ఇతివృత్తాలు కలవి. ఈ మూడు చిత్రాలను చూసిన వారికి సత్యజిత్‌రాయ్ ప్రతిభ వైవిధ్య పూర్ణమైనదని తెలుస్తుంది.

… జీవిత పథంలోని సుఖదుఃఖాలకు, ఆశనిరాశలకు, వెలుగు నీడలకు, 'అపూ' జీవితం ఒక సంకేతం. 'పథేర్ పాంచాలి'లో తల్లి, తండ్రి, అక్క, నాయనమ్మల గారాబంతో ఆకుల మధ్య మొగ్గలాగా అతి సుకుమారంగా పెరిగాడు అపూ. ఏడెనిమిదేండ్ల పసితనంలోనే నాయనమ్మ, అక్కయ్యల మృత్యువులను చూడవలసి వచ్చింది. అక్క చనిపోవడం అతని లేతమనస్సుని తీవ్రంగా గాయపరిచింది. 'అపరాజిత'లో అపూ—12ఏళ్లవాడుగా వుండగా తండ్రి మరణిస్తాడు. కాలేజీలో చదువు … నే వయస్సులో తల్లి కూడా మరణిస్తుంది.

'అపూర్ సంసార్'లో—

అపూ నిరుద్యోగి. ఇంటర్మీడియెట్ మొదటి తరగతిలో పాసయ్యాడు. కలకత్తా మహానగరంలో ఒక మేడమీద చిన్నగదిలో అతని నివాసం. పులు అనే మిత్రుడు తప్ప అతనికి 'నా' అనే వారెవరూ లేరు. దుర్భరదారిద్ర్యంలో ఒంటరి జీవితం గడుపుతున్నాడు. ఉద్యోగాల కోసం కాళ్లరిగేటట్లు తిరిగి … వెళ్లబుచ్చుకున్నాడు. ప్రపంచంలో అతనికి ఆసరా ఎవరూ లేరు. అతని ఆసరా ఎవరూ కోరడం లేదు. అతన్ని ఎవరూ ప్రేమించడం లేదు. అతని ప్రేమను ఎవరూ కోరడమూ లేదు. జీవించడం తప్ప మరే బాధ్యత అతనికి లేదు. అది అతని స్థితి.

తనను నిస్సహాయుడునని అతను ఎప్పుడూ అనుకోడు. అసలు ఆలోచనే అతనికి రాదు.

… అర్పి … లొడే … రోజులు … కాసేపు వేణువు … …తోషిస్తారు సెళ్తాడు. … కోసం తిరుగుతాడు. … ఒకసారికి ఒకే ఒక … ప్రాస్తు … జీవితం … సంబంధిస్తే అది … తల్లి పెట్టలేదు.

జీవితమంతా … అంటే, నిన్న … లేకపోతే బల్మూవాళ్ళ తప్ప మానవునికి … లేదు. అందుకే ఆశలతో, మమతలతో, బాధ్యతలతో బంధించి మానవుణ్ణి చావనీకుండా చేస్తుందివిధి. క్షణికమైన ఒక్క సుఖాన్ని కల్పించి, దాని కోసం మానవుడు ఎది కష్టాలను అనుభవించే టట్లు చేస్తుంది విధి. తెలిసో తెలియకో సుఖాల వేటకోసం కష్టాల వలల్లో చిక్కుకుంటాడు మానవుడు. అది అతని నైజం. విధిలీల. ప్రపంచంలో ఇన్నిరకాల ప్రజలు యింతమంది యిన్ని యుగాలుగా యీ సృష్టిని …

ప్రపంచం నుంచి నిష్క్రమిస్తుంది. అపూ జీవిత కథలో ఆమె పాత్ర అంతటితో చెరిగి పోతుంది. అపూ స్థాణువై పోతాడు. విధి తమ ఇద్దరి జీవితాలను ఎందుకు ముడివేసిందో, తిరిగి ఎందుకు త్రెంచి వేసిందో తెలీదు. ఆమె సాహచర్యంలో ఒక్కఏడాదిలో అనుభవించిన ఆనందం అంతకు ఎదిరెట్టు దుర్భరమైన విషాదంగా పర్యవసించింది. మనశ్శాంతి కోసం అనేక ప్రదేశాలు 'దిమ్మరి'లా తిరిగాడు. అత్తవారింటికివెళ్ళి బిడ్డను చూడడానికైనా … పిల్లవాడు … తయారయాడు. ఇంతలో … మిత్రుడు పులూ తిరిగి వచ్చి పరిస్థితులన్నీ చూస్తాడు. అపూను వెతికి పట్టుకొని బాధ్యతను గుర్తుచేస్తాడు. బలవంతం మీద అపూ బయలు దేరుతాడు. అపర్ణ మరణించినా, విధిఅతన్ని స్వేచ్ఛగా వదలలేదు. అతని కాళ్లకు మరొక బాధ్యతా బంధం వేసింది.

అత్తవారింటికివెళ్ళి, కొడుకును చూసేందుకు గదిలోకి వెళ్తాడు. అది ఆ నాటి పెళ్లినాటి శోభనం గది. అదే మంచం. దాని మీద అపర్ణస్థానంలో కొడుకు—గాఢంగా నిద్రపోతున్నాడు. అంతవరకు వూహించ …

'మిట్టీ మే సోనా' చిత్రంలో మాలాసిన్హా

ఆశలతో, మమతలతో, బాధ్యతలతోనే జీవిస్తున్నారు. ఆకలే మానవుడికి ప్రాణాలు. అవి అంతరించిననాడు అతను మరణిస్తాడు. సత్యజిత్‌రాయ్ యీ మూడు చిత్రాలలో విధి ఎంత బలీయమైనదో అగాధమైనదో వ్యాఖ్యానించాడు.—

'అపూ' తన మిత్రుని వెంట అతని వూరు ఒక పెళ్లికి వెళ్లాడు. మిత్రుడు అడిగినందుకు, కేవలం కాలక్షేపానికి, పట్నంలో సోచక సరదాగా బయలుదేరి వెళ్లాడు. కాని ఆ సంఘటనతో హఠాత్తుగా అతని జీవితం … మలుపులు తిరిగింది. పెళ్లి కూతురు పులు మేనకోడలు. వీరు వెళ్లే సరికి పెళ్లిసంరంభం జరుగుతూవుంది. ఇంతలో పెళ్లికొడుకు పిచ్చివాడని తెలిసి ఏడుపులూ, పెడబొబ్బలూ, ప్రారంభమవుతాయి. పెళ్లి ఆగి పోతుంది. మగ పెళ్లివారు వెళ్లి పోతారు. పెళ్లిపందింట్లో విషాద వాతావరణం ఆలముకొంది. ఆదే లగ్నానికి తన మేనకోడలును వివాహంచేసుకొని కుటుంబగౌరవం నిలబెట్టమని పులు అపూను ప్రాధేయపడతాడు. అపూ నిర్విణ్ణుడై పోతాడు. పరిస్థితిని అర్థం చేసుకొని గత్యంతరంలేక అంగీకరిస్తాడు. అపూ, అపర్ణల వివాహం జరుగుతుంది.

ఆ రోజు రాత్రి శోభనం గదిలో తన స్థితిగతులను అపర్ణతో చెప్పు కుంటాడు—మరునాడే అపర్ణను వెంటపెట్టుకొని కలకత్తా వస్తాడు. ఆ చిన్న గదిలో వారి కాపురం. తర్వాత ఒక చిన్న గుమాస్తా ఉద్యోగం దొరుకుతుంది. … ఆనందంగా ఏడాది గడిచిపోతుంది. … పిల్లవాన్ని కంటుంది. అంతటితో ఆమె … తీరిపోయి …

మెరుగనది, అనిర్వచనీయమైన మమకారం ఏర్పడుతుంది. కొడుకు తనదగ్గరకు రాడు. ఎంతో ప్రయత్నం, సంఘర్షణ జరిగిన మీదట తండ్రీ కొడుకులకు మైత్రి, అనుబంధం ఏర్పడుతుంది. కొడుకును భుజాల మీద కూర్చోబెట్టుకుని బాధ్యతా భారంతో; కొత్త ఆశలతో తిరిగి యాత్ర ప్రారంభిస్తాడు అపూ.

జన్మించగానే మానవుని జీవితంలో మొట్టమొదటగా జరిగిన సంఘటన, దాని తర్వాత సంఘటనకు ఆధారభూతం అవుతుంది. ఈవిధంగా జీవితంలోని ప్రతి సంఘటనా దాని తరువాతి సంఘటనకు ఆధారం అవుతుంది. ఈవిధమైన సంఘటనల పరంపర జీవితం. అందుకే జీవితంలోని ఏ సంఘటనా ఆధార రహితం, అర్థరహితం కాదు. వర్తమాన సంఘటనలు భవిష్యత్తులో ఎట్టి సంఘటనలకు పునాది అవుతాయో తెలియదు. కాని, గతంలోని సంఘటనలు ఎట్టి పరిస్థితులకు దారి తీసిందో విమర్శించుకుంటే కొంత తెలుస్తుంది. ఈ దృష్టితో పరిశీలిస్తే ఈ మూడు చిత్రాలలోని సంఘటనలు వాస్తవికంగా, అర్థవంతంగా కనిపిస్తాయి. సంఘటనలను, పాత్రల వ్యక్తిత్వాలను అంత గొప్పగా నిలుపుకుంటూ రావడం అసాధారణమైన విషయం. అందుకే సత్యజిత్ … చిత్రాలుగా పేరొందిన ఉత్తర చిత్రాలకూ, యీ చిత్రాలకూ ఏ విధంగానూ పోలిక లేదు. … జీవిత సత్యాలను … రాయ్. … 'వాస్తవిక' దృక్పథం, … దృక్పథంలపడినాం. ప్రకృతిలోని …

విశ్వ రహస్యానికి ఒక సంకేతంగా ఆయనకు గోచరిస్తుంది.

పండిట్ రవిశంకర్ సమకూర్చిన సంగీతం యీ చిత్రమంత అద్భుతంగావుంది. ముఖ్యంగా యింత గొప్ప టైటిల్‌మ్యూజిక్ యిదివరకు ఎప్పుడూ వినలేదు. అపూ జీవితానికి యీ సంగీతం టీకావ్యాఖ్యానం. 'అపరాజిత' చిత్రంలో మాదిరిగానే యిందులో కూడా రైళ్ళ శబ్దాలు నేపథ్యంలో ఎక్కువగా వాడుకున్నారు. అందుకు అనుగుణంగా అపూ నివాసాన్ని రైలు స్టేషన్‌కు సమీపంలో ఉంచారు.

అపూ పాత్రను సౌమిత్రా చటర్జీ, అపర్ణ పాత్రను శర్మిలా టాగోర్ అద్భుతంగా పోషించారు.

జనవరి మొదటివారంలో యీ చిత్రం విజయవాడ అలంకార్‌లో విడుదల అవుతున్నది. ఆంధ్ర ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్లుగా వున్నా … క్షన్స్‌వారు. మొన్న బుధవారం నాడు యీ చిత్రాన్ని … పత్రికల వారికి ప్రత్యేకంగా ప్రదర్శించారు.

— సారథి.

సారథీ వారి—

రైతుబిడ్డ

విజయవాడ విజయాటాకీసులో సారథి చిత్రోత్సవం మొన్న 23 వ తేదీన 'రైతుబిడ్డ' చిత్రంతో ప్రారంభమయింది. ఈ చిత్రాన్ని 17 వ తేదీన ప్రత్యేకంగా పత్రికా విలేఖరులకు చూపించారు. కే. శే. గూడవల్లి రామబ్రహ్మం గారు దర్శకత్వం వహించిన యీ చిత్రంలో కే. శే. బళ్ళారి రాఘవాచారి, గిడుగు సీతాపతి, ఎం. సి. రాఘవన్, … ఎన్. ఎస్. లక్ష్మి, కొసరాజు రాఘవయ్య, … వేదాంతం రాఘవయ్య ప్రభృతులు నటించారు. … గోపీచంద్, … ఈ చిత్రం 1939లో నిర్మింపబడింది. కేవలం వ్యాపారదృష్టితో కాకుండా, సంఘంలో వ్యాపించివున్న … దురాచారాలను నిశితంగా … నాటికి … ఉద్దేశంతో గూడవల్లి రామబ్రహ్మంగారు యీ చిత్రాన్ని నిర్మించారు. సాంఘిక ప్రయోజనం గల చిత్రాలు తెలుగులో వెలువడడం ఆయనతోనే ప్రారంభమయింది.

ఈ రెండు దశాబ్దాల కాలంలో తెలుగు చిత్ర నిర్మాతల దృక్పథంలో ఎంతమార్పువచ్చిందో తెలుగు చిత్రరంగం నాటికీ నేటికీ ఎంత … యీ చిత్రం చూస్తే తేటతెల్లమవుతుంది. నాటి వారిచిత్తశుద్ధి, … సంఘసేవా … కనిపించి …

బళ్ళారి రాఘవ, రాఘవన్, గిడుగు సీతాపతి గార్ల నటన సహజంగా చక్కగా వుంది. మిగతావారి నటన … యీ చిత్రంలో … అవకాశం దొరికితే ఆనాటి చిత్రాలు ఒకసారి చూడడం లభించవలసిం…

'తల్లి ఇచ్చినఆజ్ఞ' చిత్రంలో సావిత్రి

మాలపిల్ల

'మాలపిల్ల' సారథివారి తొలిచిత్రం. 1938 లో నిర్మించబడింది. అస్పృశ్యతా సమస్య దీని ఇతివృత్తం. సారథి చిత్రోత్సవాన్ని పురస్కరించుకొని యీ చిత్రం విజయాటాకీసులో నిన్న ప్రదర్శించబడింది. అన్నివిధాలా యీ చిత్రం 'రైతుబిడ్డ' చిత్రంతో సరితూగగల విధంగా వున్నది. కే. శే డాక్టర్ గోవిందరాజు సుబ్బారావు, కాంచనమాల, సూరిబాబు, రాఘవన్, వెంకటేశ్వరరావు, హేమలతాదేవి, గంగారత్నం మున్నగు హేమాహేమీలు యిందులో నటించారు. ప్రసిద్ధ రచయిత గుడిపాటి వెంకటచలం యీ చిత్రానికి స్క్రిప్టు వ్రాశారు. దర్శకుడు కే. శే. గూడవల్లి రామబ్రహ్మం.

పద్మిని పెళ్లికి తాంబూలాలు

కేరళ డాక్టరు రామచంద్రన్ తో సినీనటి పద్మిని పెళ్ళి ఖాయమయింది. ఆమె అక్క, మాజీనటి లలిత నివాసంలో యీమధ్య తాంబూలాలు పుచ్చుకోవడంకూడా జరిగింది. ఈ సందర్భంలో పద్మిని హాజరు కాలేకపోయింది. వరుని తరపున వియ్యంకుడు, వధువు తరపున వియ్యపురాలు తాంబూలాలు యిచ్చి పుచ్చుకున్నారు. వచ్చే వైశాఖ మాసంలో గురువయ్యూరు దేవాలయంలో వివాహం ఖాయపరిచారు. ఈ మూడునెలల వ్యవధానంలోనూ పద్మిని తాను ఒప్పుకున్న వేషాలన్నింటినీ పూర్తిచేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నదట.

మహాబాబు

'మహాబాబు' వెండితెర నవలగా కార్యాలయానికి చేరింది. రచన సముద్రాల (జూ), కథనం … మూర్తి. … ముఖచిత్రంతో యీసంచిక ఆకర్షణీయంగావుంది. 92 పేజీలు, వెల 62 నయాపైసలు.

మనలో మనమాట

బాలలూ! ఇవాళ క్రిస్మస్ పండుగ. మీకు బడికి సెలవిచ్చారు కదూ! మీరు ఇవాళ సంతోషంగా ఉంటారు. ఇది క్రైస్తవ మతస్థులకు గొప్ప పండుగ. కొత్త ఉడుపులు ధరిస్తారు. క్రిస్మస్ 'కేకు' కొనుక్కుంటారు. ఆరగిస్తారు. నృత్య సంగీతాలతో వేడుకలు జరుపుకుంటారు. షాపులన్నీ క్రిస్మస్ గ్రీటింగ్ కార్డులతో, బొమ్మలతో యింకా అనేక విచిత్ర విచిత్రమయిన వస్తు సముదాయంతో నిండి కళకళలాడిపోతూ వుంటాయి.

శాంటా క్లాస్ తమకు కావలసినవన్నీ ఇస్తాడని క్రిస్టియన్ బాలబాలికల విశ్వాసం. శాంటాక్లాస్ ఆసియా మైనరు లోని మైరాలోవుండే బిషప్ (క్రైస్తవ మతాధికారి) సెయింట్ నికోలాస్ పేరు నే ఆ పేరు వ్యవహారంలోకి వచ్చింది. ఆయన ఒకనాటిరాత్రి ఉన్నులేని ముగ్గురు పేద యువతుల వివాహానికై బంగారు నాణాలతో నిండిన మూటలు కిటికీలోనుంచి గిరవాటు వేశాడు. అప్పటినుండీ బహుమానాలు యివ్వడం సందర్భంలో ఆయనపేరు గొప్ప తార్కాణమై వెలసింది.

డచ్‌వారు సింటా క్లాస్ అని ఉచ్చరిస్తారు. కాని అది ఆ తరువాత శాంటాక్లాస్ అయింది. ఈ యిన్ను గురించి అనేకమంది గీతాలు, గేయాలు వ్రాశారు. క్లెమెంట్ మూర్ క్రిస్మస్‌ముందు రాత్రి (నైట్ బిఫోర్ క్రిస్మస్) అంటూ వ్రాసిన పద్యం యీనాటికీ ప్రచారంలో వుంది.

ఒక ఆమ్మాయిని నవ్వించి, సంతోషపెట్టడానికి లెవిస్ కెరోల్ 'ఆలిస్ ఇన్ వండర్ లాండ్' అన్న పుస్తకం; తన స్నేహితుల వినోదానికై ఆర్. ఎల్. స్టీవెన్సన్ 'ట్రెజర్ ఐలెండ్' కథ ఎలా వ్రాశాడో, క్లెమెంట్ మూర్‌కూడా అలాగే ఒకనాటి వెన్నెలరాత్రి మంచు దట్టంగా వ్యాపించి వున్న సమయంలో ప్రయాణంచేసి తిరిగి యింటికి రాగానే క్రిస్మస్‌ముందు రాత్రి అంటూ కొన్ని పద్యాలు వ్రాశాడు.

''అది క్రిస్మస్‌కు ముందురాత్రి
అంతట నెలకొనె నిశ్శబ్దత,
కదులుట లేదొక ప్రాణియైన
ఇడి కొక మూషికమైనా ''

ఈ ధోరణిలో వ్రాసిన ఆ పద్యాలు విని, క్లెమెంట్ మూర్ బిడ్డలు మురిసిపోయారు. ఈ పద్యాలు 12 భాషలలోనికి తర్జుమా చెయ్యబడినవి. క్రిస్మస్‌నాటి ఉదయం ఫలహారానికై వారింటికి వచ్చిన ఒకయువతి ఈ పద్యాలువిని ఒక పత్రికకు పంపించింది. అప్పటినుండీ యివి విశేషంగా ప్రచారం లోకి వచ్చాయి.

మీరు ఇవాళ మీ స్నేహితులకు సంతోషంగా క్రిస్మస్ పండుగ కోరుతూ గ్రీటింగ్‌కార్డులు పంపిస్తుంటారు. హిందువులైనా, ఎవరైనా సర్వ మానవ సౌహార్దంకోసం అందరూ యిట్టి సమయంలో గ్రీటింగ్ కార్డులు పంపుకుని సౌజన్యాన్ని పెంపొందించుకోవడం సంస్కారానికి లక్షణం. లక్షణమే కాదు, అవసరం కూడాను.

మరి ఒకటి, రెండు హాస్యాలు చెప్తాను నవ్వుతారా?

తండ్రి: (టెలిఫోన్‌లో) డాక్టరుగారూ! ఒకసారి వస్తారా! మా అబ్బాయి ఫౌంటెన్‌పెన్ మింగివేశాడండి!

డాక్టర్: వెంటనే బయలుదేరి వస్తున్నాను. ఈ లోగా మీరు ఏంచేస్తున్నారు?

తండ్రి: పెన్సిలుతో రాసుకుంటున్నాను.

డాక్టర్: (లావుపాటి మనిషితో) రోజూ వ్యాయామం చెయ్యాలి. వ్యాయామం క్రిములన్నింటినీ చంపివేస్తుంది.

లావుపాటి మనిషి: రైటో! అంటే, ఆ క్రిములనే ఎలా వ్యాయామం చేయించగలం?

విజ్ఞాన వీధి

బాలలూ! ఈ ప్రశ్నలకు జవాబులు చెప్పగలరేమో ప్రయత్నించి చూడండి!

1. విద్యుచ్ఛక్తిని గురించి, దానిని ఉత్పాదన చేసే ఉపకరణాలను గురించి పరిశోధనలు చేసిన ప్రముఖుడెవరు?
2. సూక్ష్మక్రిముల వల్లనే వ్యాధులు వ్యాపిస్తాయని గ్రహించి వాటివిరుగుడుకు పరిశోధనలు చేసి, టీకాలువేయడము కనిపెట్టినదెవరు?
3. ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ ఓటమిని ఎరుగని యోధులెవరు?
4. 1915 లో తొలిసారిగా చాలారోజులు ప్రదర్శింపబడి; చలనచిత్ర పరిశ్రమపట్ల ప్రజలలో ఆసక్తి హెచ్చించిన … ఇంగ్లీషు చిత్రమేది?

(జవాబులు ఈ పేజీలోనే ఉన్నాయి. చివరికాలం చూడండి!)

ఆరుగురు అన్నదమ్ములు

పొట్టికథ

చాలాకాలం క్రిందటి కథ యిది.

యార్క్‌షైరుకు పశ్చిమ తీరపు భూభాగంలో ఆరుగురు అన్నదమ్ములు నివసిస్తూవుండేవారు. అందరూ బుద్ధిమంతులూ, తెలివైనవాళ్ళు. ఆరుగురూ ఎంతో అన్యోన్యంగా ఉంటూ ఉండేవారు.

వారు బాగా పెరిగి పెద్దవా రయ్యారు. ఆరుగురూ దేశాటనానికి బయలుదేరారు.

ఎక్కడికి వెళ్ళినా ఆ వూరి ప్రజలకు, తమకు తోచిన సహాయం చేస్తూ ఉండటంవల్ల అందరూ ఆ సోదరులను ఎంతో ప్రేమతో ఆదరించి గౌరవించసాగారు.

రైతులకు పొలం దున్నటంలో వాళ్ళుసహాయం చేసేవారు. పేదవాళ్ళకు ఉన్నదాంట్లో కొంత పంచిపెట్టేవారు. జీవహింస కూడదని బోధించేవారు. ఇలాచేస్తూ, ఆరుగురు సోదరులూ ప్రజలందరి అభిమానాన్ని చూరగొన్నారు.

దేశంలో ఒక్కొక్క చోట ఒక్కొక్క సోదరుడు చిన్నకుటీరం నిర్మించుకున్నాడు. స్వయంగా సేద్యం చేసుకుని, ప్రజాసేవ చేసేవాడు ప్రతి ఒక్కడూ. అందరూ అప్పుడప్పుడూ ఎక్కడో ఒకచోట కలుసుకుని కష్టసుఖాలు చెప్పుకునేవారు. ఆ దేశ ప్రజలలో ఎవరినోటవిన్నా, ఈ ఆరుగురు సోదరులను గూర్చిన పొగడ్తలే!

ఆ దేశాన్ని హంబర్ అనే రాజు పాలిస్తూవుండేవాడు. అతను పరమ క్రూరుడు. లోభి. ప్రజల కష్టసుఖాలు … ధర్మంచేసే … ఎరుగడు … అందరూ అతన్ని తిట్టుకునేవారు.

ఆరుగురు సోదరులను వూరి అందరూ పొగడటం హంబర్‌రాజు చెవిని పడింది … ఈర్ష్యతో …

ఈ క్రూరత్వాన్ని ధర్మదేవత సహించింది. ఆరుగురు సోదరులపట్ల ఆమెకు అభిమానం పెరిగి, వారిని ఎప్పుడూ ప్రజలకు సహాయపడేటట్టు ఒక్కొక్కరిని ఒక్కొక్క నదిగా మార్చివేసింది. హంబర్ రాజును … సముద్రం లోకి … కాలువగా మార్చింది, ''ఇప్పటికైనా నీ బుద్ధి మార్చుకుని మంచిగా ఉండు'' అని.

ఆ ఆరు నదులు నాటినుంచి ఆ దేశ ప్రజలకు ఎంతో తోడ్పడుతున్నాయి. అన్నట్టు ఆ నదుల పేర్లు చెప్పలేదు కదూ— స్వేల్, యూర్, నిడ్, వార్ఫ్, ఎయిర్, డాన్.

—భరణి

బాలవిహారం

★ అవ్వా - కాకి ★

అనగనగా రామాపురం అనే ఊరువుంది. ఆ ఊళ్లో ఒక ముసలమ్మ వుంది. ఆమె ఏ కాలంలో ఏ పళ్లుపక్కే వాటిని గంపలో పెట్టుకొని అమ్ముకుంటూ వుంటుంది. అది రేగిపళ్ల కాలం. రేగిపళ్ల గంపను నెత్తిమీద పెట్టుకొని ఊళ్లో అమ్ముకోడానికి బయలుదేరింది.

కాలవగట్టువద్ద వెడుతూంటే ఒక చెట్టుకొమ్మనున్న కాకి తటాలున ఎగిరివచ్చి ఒక రేగిపండు ముక్కునకరుచుకొని తిరిగి ఎగిరిపోయింది. ఆ చెట్టుకొమ్మమీదనే రేగిపండు పెట్టుకొంది.

ముసలమ్మకు కోపం వచ్చింది.

''ఏమిటి? దొంగతనం చేస్తావా? పాపం కాదూ? తిరిగి ఆ రేగిపండు తెచ్చి నాగంపలో పెట్టు'' అంది.

''ఈ కాలంలో ఆంత న్యాయంగా వర్తించేవారెవరు ముసలమ్మా. నీ తోవను పో. రేగిపండు రాదు.'' అంది.

ముసలమ్మ చెట్టునుచూసి ''ఓ వృక్షమా! ఇలాంటి దొంగను నీ పైన కాకి నిలవడానికి నీడ నిస్తావా? తరిమేయ్,'' అంది.

''ఆ! నీగంపలోని రేగిపండు ఆది తింటే నేను తరమడం ఏమిటి ముసలమ్మా! విరుద్ధంగా మాట్లాడుతున్నావు. పోనీ! గంపనిండా అన్ని పళ్లుంటే ఓపండుతింటే ఏంపోయిందట? అంత లోభిత్వం కూడదు సుమా'' అంది చెట్టు.

''ఎరేలే! నీసంగతి పట్టిస్తానుగా'' అంటూ ముసలమ్మ ముందుకువెళ్లింది. కట్టెలుకొట్టే … అవ్వ దారిలో కంబడ్డాడు

''అబ్బో! నాయనా! ఆచెట్టును నరికెయ్, కాకికి ఆశ్రయం యివ్వవద్దు అంటే వినిందికాదు. నా రేగిపండును కాకి అపహరించడం తప్పుకాదా? కాదంటావా?'' అంది.

''తప్పేకాని ఇప్పుడు నాకు తీరికలేదు పైగా ఆ చెట్టును యిప్పుడు నరికివేయడం అనవసరం. అది దారినిపోయే ప్రయాణికులకు నీడనిస్తుంది'' అంటూ అతడు తనదారిని చక్కాపోయాడు.

ముసలమ్మ గ్రామాధికారి దగ్గరకు వెళ్లి కట్టెలుకొట్టేవాణ్ణి శిక్షించమంది.

''ఇది మరీబాగుంది. అతడు ఏ తప్పుచెయ్యకుండా శిక్షిస్తే లోకం నన్ను అధర్మ గ్రామాధికారి అని నిందించదా? నీవాదం సహేతుకం కాదు ముసలమ్మా'' అన్నాడు అతను.

గ్రామాధికారి అయినా, ఎవరు అయినా భార్య చెప్పినట్లు వింటారు కనక ఆమె గ్రామాధికారి భార్య దగ్గరకువెళ్లి తనకు న్యాయం జరిగేటట్లు చూడమంది.

ఆనాడు ఆమె పుట్టినరోజు. కొత్త పట్టు చీరధరించి అలంకరించుకొనడంతోనే ఆమె మునిగివుంది. ''నీ కష్టాలు వినడానికి, నీ ఆర్తి తీర్చడానికి నాకు తీరుబడిలేదు పో'' అంది.

ముసలమ్మకు కోపం ఆగలేదు. తిరిగి వచ్చే సరికి గుమ్మంలో ఒక ఎలుక ఎదురైంది.

''ఓ మూషికమా! నీపళ్లు మహాపదునైనవి. గ్రామాధికారిభార్య ఎంతోపొగరుతో ఆడదోచూశావా! అధికారదర్పంతో నామాట వినడానికే వ్యవధి లేదంది. కొత్తచీర—అందులోను పట్టుచీర కట్టింది. నువ్వు ఆ చీరను ఎలాగైనా నాలుగుచోట్ల కొరికి మళ్లీ కట్టుకోడానికి అర్హత లేకుండా చేయ్యి. నీకు పుణ్యంవుంటుంది.'' అంది ముసలమ్మ.

''అదేదైనా పండా? ఆహారమా? చీర కొరికి పారేస్తే కడుపు నిండుతుందా? ఉహూ!'' అంది ఎలుక.

ముసలమ్మ గ్రామాధికారి భవనంవాటి పెరటి గజాల దూరం వెళ్లేసరికి పిల్లి ఎదురైంది.

''ఓ మార్జాలమా! నీవైనా నాకు ఉపకారం చెయ్యవా?'' అంది.

''ఏం చెయ్యమంటావు?'' అంది.

''ఎలుకను చంపు'' అంది.

''అవ్వో! ఇప్పుడు నేను వాటి జోలికేపోవటం లేదు. నాకు చాలామంచి పిండివంటలు దొరుకుతున్నాయి. మధ్యమధ్య పాలు, వెన్నకూడా లభిస్తున్నాయి.'' అంది.

ముసలమ్మ ఎదిరింటి అరుగుమీద … కొనిపొయ్యి కుక్కను పిలిచి ''ఈపిల్లి పనిపట్టవే'' అంది.

''రామురాము! నేను యిప్పుడు ఆయింటి పనులు ఏమీ చెయ్యడంలేదు. నేను … యజమానిని కాపాడడం దొంగలను పట్టుకోవడంవంటి గొప్పపనులు చేస్తున్నాను కాని — చిల్లర ఎలుకల, అల్లరి పిల్లులకు పూనుకోవడంలేదు'' అంది శునకం.

''ఓహో! చాలాఎదిగి పెక్కావే! … కుక్కవు కావు … నాకు తెలియదులే'' అంటూ ముసలమ్మ ముందుకు వెళ్లింది.

వీధిగా ఒక ఏనుగు నడిచివస్తోంది. దాని మీద మావటివాడున్నాడు. అతని చేతిలో అంకుశం వుంది.

''నాయనా! ఆ అంకుశంతో ఏనుగును ఓ పొడుపొడు. చాలా గీరగా … తోంది పైగా బోయింది. ఆ మెరుగే … వుంది'' అంది ముసలమ్మ.

''ఇది రాజుగారి ఏనుగు అని తెలియదా మాట్లాడకు'' అన్నాడు మావటివాడు. ఏనుగు ఘీంకరించింది — 'పో' అన్నట్లు.

ముసలమ్మ ముందుకు వెళ్లింది. ఒకగుంట కనిపించింది. ఆ గుంటను చూసి ''ఏనుగుకు నీరుయివ్వకు'' అంది.

''అదేం వీలులేదు. అన్ని జంతువులదాహం తీర్చుకోడానికే యీనీరుతో యిక్కడవున్నాను'' అంది గుంట.



అవ్వ ఏనుగు సహాయం కోరింది

ముసలమ్మకి ఏమీ తోచలేదు. రేగి పళ్ల గంప క్రింద దింపుకొని కూర్చుంది … ఒక కండచీమ ఆ గంపలోకి ఎక్కుతోంది.

చీమతో జరిగినదంతా చెప్పి ''నాకు సాయపడవా?'' అంది అవ్వ.

''ఏంచెయ్యమంటావు అవ్వా!'' అంది జాలి గుండెగల చీమ.

''ఏనుగు చెవిలో ప్రవేశించి కొంచెం చిరాకు కలిగించినా సరే. … సరే'' అంది ముసలమ్మ. సరేనంది చీమ.

చీమ గంపలో కూర్చుంది. ముసలమ్మ ఏనుగు దగ్గరికి వెళ్లింది. దానిని మావటి వాడు రాజభవనం వెలుపలనే వుంచి … వెళ్లాడు.

''చీమా! మావటివాడులేడు. … ప్రవేశించు'' అంది అవ్వ. … ''వద్దు. ఈ … ఎవరు? నీకేంకావాలో చెప్పు'' అంది …

మావటివాడు లేడు. ఏనుగును కుక్క దగ్గరకు రమ్మంది ముసలవ్వ.

ఏనుగును చూసి ఆ శునకం భయపడి ''పిల్లి పని పట్టేస్తాను. ఈ గజరాజును పంపేయ్ అవ్వా'' అంది.

కుక్కనుచూసి పిల్లి 'అమ్మో!' అనుకొని ''ముసలమ్మా! ఆ ఎలుకను కబళిస్తాను కాని కుక్కను ఉసికొల్పకు'' అని ప్రాధేయపడింది.

పిల్లిని తీసుకొచ్చిన ముసలమ్మను చూసి ఎలుక ''గ్రామాధికారి భార్య ధరించిన పట్టుచీరను రాత్రి నాశనంచేస్తాను. క్షమించు అవ్వా'' అని దీనంగా ప్రాధేయపడింది.

గ్రామాధికారి భార్య ముసలమ్మతో ఎలుక అంటున్న మాటలువిని — హడలిపోయి భర్తను పిలిచి — ''ఆ ముసలమ్మ గొడవ ముందు తీర్చకపోతే నాపట్టుచీర పైసలా అయ్యేటట్టుంది'' అంది రుసరుసలాడుతూ.

ముసలమ్మ వల్ల ఏదో గొప్పతంటాయే వచ్చిందనుకొని గ్రామాధికారి ఆ కట్టెలమ్ముకొనే వాని పిలిపించి ''ముసలమ్మ కోరిన ప్రకారం చెట్టును నరికివేయకపోతే నీవీపు చిట్లగొడ్తాను'' అన్నాడు.

వీపు చిట్లుతుందంటే ఎవరికైనా భయమే కదా! గొడ్డలి పుచ్చుకొని బయలుదేరాడు.

అతణ్ణి చూసి చెట్టు — ''నన్ను … కాకిని పొమ్మంటాను.'' అంది.

కాకి ఆలోచించింది. తాను చేసినది … చెట్టు పొమ్మంటే రాత్రి తాను ఎక్కడ ఉండుకొంటుంది?

''అవ్వా క్షమించు! నీరేగిపండు యింకా తినకుండానే వుంచాను. … ఇదిగో … '' అంది కాకి.

ఆరేగిపండును కాకి గంపలో … ''అని … '' అని కొన్ని రేగిపళ్లు దానికిఇచ్చి … ఊళ్లోకి బయలుదేరింది ఆ పళ్లు అమ్మడానికి అవ్వ తృప్తిపడ్డ మనస్సుతో.

'ఏం పని అది? దొంగతనం చేస్తావా? ఆ పండు ఇచ్చెయ్' అంది అవ్వ

చిన్న కథ

యుక్తి

పూర్వ పురాణాల్లో 'మహేంద్రగిరి' పేరొందిందే అది తూర్పు కనుమల వుంది. దాని ప్రక్కనే ఎనిమిదిమైళ్ళలో గొప్ప ఒక గ్రామం వుంది. ఆ గ్రామంలో ఒక పాఠశాల వుంది. అందులో ఆరవతరగతి … కుర్రవాడు. ఆనందం. ఆనందం … ఆటలకు పోలేదు. … అల్లరికూడా చేయడం లేదు. అంత ఆశ్చర్య పోయింది శాంతమ్మ. శాంతమ్మకి కొడుకు ఆనందం అంటే ప్రేమ. తల్లికి తన … ప్రేమంటే యెవరూ ఆశ్చర్య పోరు కదా!

ఆనందం అమ్మ దగ్గరికి వెళ్ళి చెప్పాడు. తరగతిలో తమ ఉపాధ్యాయులు నిర్వహించిన పోటీ గురించి. ఆ పోటీలో … ఆనందం పెట్టినదట.

ఇంతకి ఆ పోటీ యేమిటో … అని … చిన్న పిల్లలకే … ?

రచన: శ్రీ శ్రీపతి

… లాంటి మనిషి ఫోటో … దీనిలో … గారు లాంటి మనుష్యులు … ఖర్చు చేయడానికి పెద్ద … మైన ఏన చిన్నపిల్లలు తెలా చేయగలరు? … బాధపడింది.

చాలమంది కుర్రవాళ్ళు ఆ పోటీలో … వాని ముఖమూ చూడడం— … 'గాంధీజీ, గాంధీజీ' అనుకొని … 'కాదు'అని నిరాశ పొందారు … కొందరు ధనవంతుల పిల్లలు … ఉద్యోగాలు చేస్తున్న అన్నలు … దగ్గరికి, మామయ్యల దగ్గరికి … నిరాశ పడ్డారు. ఇంకొందరు పిల్లలు … ఎక్కడం గ్రామాలు వెదికారు… 'అహా' తాతకి కళ్ళద్దాలులేవు' 'గాంధీజీకి'? … జుట్టుంది' 'ఈ తాత … లేదు' 'ఈ తాతగారిని చిన్నపిల్లలు …' … గారు మాస్టారు చెప్పిన గాంధీ గారిలా … లేరు' 'చేతిలో భగవద్గీత లేదు'. 'దేవ కర్ర లేదు' మరి — అలా నిరాశ పడిపోయారు.

అయితే, బహుమతి … పుట్టుతోంది. దేశనాయకుల రంగు రంగు బొమ్మలతో నిండిన ఆ పెద్ద పుస్తకంలో … మొదలుకొని పొట్టి శ్రీరాములు వరకూ వాళ్ళ కథలన్నీ పెద్ద అక్షరాలతో … దానికితోడు ఆ పోటీలో గెలుపొందినవారిని … హెడ్మాస్టారట కూడా! మాట్లాడితే ప్రపంచంలోని వాళ్ళంతా … తరువాత ఢిల్లీకూడా తీసుకెళతారు. … ప్రదేశ్‌లో ఈ పోటీలో గెలిచిన వాళ్ళని … మహాగారు చూస్తారట! … స్తారట!

గెలిస్తే ఎంత బావుణ్ణు!

… వాళ్ళొచ్చారు. ఆనేకమంది ఎవరోకరిని తెచ్చారు. అందరూ తమలో … అనుకొంటున్నారు. … పుండటం వాడు గాంధీ గారిలా … వాదించుకొంటున్నారు.

ఆ సాయంకాలం ప్రధానోపాధ్యాయులు … ఆనందరావు గెలిచాడన్నారు.

ఆనందరావు,ఆసలు గెలవడనే అందరూ అనుకొన్నారు. ఆనందరావు గాంధీగారి లాంటి … తెమ్మంటే తమ యింటిలోని గాంధీగారి … తెచ్చి యిచ్చాడు. అందరూ ఆనందం … నవ్వారు. కాని వాడే గెల్చాడనే సరికి … చెప్పిన యుక్తిలోని నిజం చెప్పేయాలనుకొని ఆ దినం సాయంత్రం … ముందు ప్రధానోపాధ్యాయులు 'ఆ … నీవు గాంధీగారి నిజం బొమ్మ తెచ్చావని నీవు గెలిచినట్టు కాదు' అన్నారు. … ఆనందం ఒక్కసారి దిగాలు పడ్డాడు.

కాని ఆనందంలోని యుక్తి … ధైర్యం తెచ్చుకొని 'అహా… ఎవరి మేస్టారు గాంధీగారి లాంటి వారు ప్రపంచంలో … లేరండి. గాంధీ తాతలాంటివారు… గాంధీ … తాతలా … వేయకుండా స్వాతంత్ర్యం తెచ్చినవారు … అందుకే' అనే సరికి ఉపాధ్యాయులు … చప్పట్లు కొట్టారు. ఆనందం బహుమతి అందుకొన్నాడు.

జీవితం ఒక దీర్ఘమైన … ప్రజలు రెండు తరహాలవారున్నారు. ఒకరు ధనవంతులు. వారు పనిచెయ్య అక్కరలేదు. … పేదవారు, వీరికి చెయ్యడానికి పని దొరకదు.

— వాషింగ్టన్ ఇర్వింగ్

విజ్ఞాన వీధిలోని ప్రశ్నలకు జవాబులు

1. మైకేల్ ఫారడే
2. లూయీ పాశ్చర్
3. అలెగ్జాండర్, జూలియస్ సీజర్, … ప్రభృతులు.
4. డి. డబ్ల్యు. గ్రిఫిత్ … 'ది బర్త్ ఆఫ్ ఏ నేషన్'.

శ్రీమదాంధ్ర మహాభాగవతం

రచన
శ్రీయామిజాల పద్మనాభస్వామి...

షష్ఠస్కంధం

శ్రీహరిపాద సంసేవాపరు లైన శౌనకాది మునివరులు హృదయానందంగా శ్రీహరి కథా శ్రవణ కుతూహలులై తరువాత శ్రీ శుకయోగి పరీక్షి ద్రాజయోగికి చెప్పిన కథ చెప్పవలసిందని ప్రమాన ప్రతిభా విఖ్యాతుడైన సూతుణ్ణి కోరారు. సూతుడు వారి హరికథా శ్రవణ తత్పరతకు ఆనందించి పరమ గురువైన వేదవ్యాసునకు మనసా వందనం చెల్లించి శ్రీ శుకుడు పరీక్షిత్తుకు చెప్పిన విధంగా కథ ఆరంభించాడు.

శుకయోగి చెప్పిన దంతా విని పరీక్షిత్తు

మునీంద్రా!

యోగీశ్వరుడైన నారాయణ పరబ్రహ్మకు సంబంధించిన చరిత్రలన్నీ విచిత్రములూ, పవిత్రములున్నూ అని మీ వల్ల విశదంగావిని తెలుసుకుని కృతార్థుణ్ణి అవుతున్నాను. స్వర్గ సుఖాన్ని మించి శాశ్వత స్థితిని కలిగించే ముక్తి మహిమను వినిపించావు. యోగవిద్యా ప్రాముఖ్యం నీ దయవల్ల తెలుసుకున్నాము. సత్వరజ స్తమములనే గుణాలూ … వికారాలవల్ల మానవుడు చేసే కర్మకాండ, … వచ్చే సుఖ దుఃఖ రూపమైన ఫలం, … జన్మ స్థితిగతులూ నీవు విశదీకరించి వా… లు తీర్చావు.

… ఫలాలను అనుభవింపచేసే వివిధ నరకాలు, … ది మొదల్లు, విన్నాను.

స్వాయంభువుడు మొదలుగా వచ్చే మనువులు, మన్వంతరాలు, ప్రియవ్రత ఉత్తానపాదుల వంశక్రమం విన్నాను. ద్వీపాలు, వర్షాలు, సముద్రాలు, నదులు వాటి ఉత్పత్తి వివరంగా తెలుసుకున్నాను. ఉద్యానవనాలు, వృక్షాలు, భూమండల స్థితి, దాని పరిమాణం, జ్యోతిశ్చక్రం, దానిగతి, పరమేశ్వర సంబంధం యావత్తూ ఉదారబుద్ధితో చెప్పావు. ఆ గతాగతాలు నా దివ్యదృష్టికి గోచరాలై ఉన్నాయి. ఇంత విజ్ఞాన దృష్టికల మీకు చెప్పడానికి అసాధ్యం ఏదీ ఉండదు. కనక అడుగుతున్నాను. దయతో విని నా సందేహం పోగొట్టు.

నరకబాధ భరింపరానిది అని నీవుచెప్పిన నరక … ంతం వల్ల అవగతమయింది. అలాటి … చేసే దుర్గ… కుండా పోయిగా … అది వివరించి … త్మా!

అని అడిగాడు.

ఆ ప్రశ్నకు సదుత్తరంగా ఉత్తమ జ్ఞానవృద్ధు శుకుడు ఇలా చెప్పాడు:

రాజా!

పాపాలు సామాన్యంగా మనోవాక్కాయములకు సంబంధించి చేసే పనులవల్ల వస్తూ ఉంటాయి. వాటిని వివేకించి తెలుసుకుని వెంటనే నివర్తించుకోవాలి. అలా మళ్లించుకోనివాడు మరణాంతమందు ఆయా పాపాలకు ఫలితంగా తగిన నరకానికి పోకతప్పదు. కనక త్రికరణ శుద్ధిగా బుద్ధిమంతుడై మానవుడు జీవితం వెళ్లించాలి.

శరీర పటుత్వం తప్పకముందే, ప్రాణవాయువు యీ బొందినుంచి ఎగిరిపోక ముందే మృత్యు దర్శనం కాకముందే, యమదూతల అలికిడి చెవులకు తాకకముందే బుద్ధిగలిగి చేసిన పాపాలకు తగిన ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. ఏలాటి ఉత్తమ కార్యాలు చేస్తే పాపాలు నశిస్తాయో తెలిసిన పెద్దలవల్ల తెలుసుకుని వారు చెప్పినట్టు చెయ్యాలి. రోగం రావడానికి కారణ మేమిటో ముందు తెలుసుకుని దాన్ని సమూలంగా సమర్థుడైన వైద్యుడు పోగొట్టినట్టు పాపానికి పాదు తెలుసుకుని మానవుడు బుద్ధిమంతుడై దానిని పట్టి పెల్లార్చాలి.

అని శుకయోగి చెప్పగా విని పరీక్షిత్తు

మునీంద్రా!

నీవు సెలవిచ్చింది సమంజసంగానే వుంది నీ ప్రసంగానికి అడ్డు వస్తున్నాను. క్షమించు. చిన్న సందేహం.

ఒకరుసిద్దైనా తప్పుపనిచేస్తే దానివల్లపాపం వస్తుందనితెలిసిన్నీ కొందరు అవేచేస్తూ ఉంటారు ఇలాంటిపనులు చేస్తే పాపంవస్తుందని తెలిసి ఆ దుష్టకర్మలు కళ్ళారా చూస్తూ అలాటి పాడుపనే చేస్తారు కొందరు. మరి వాళ్ళు పాపాలు అనుభవించవలసిందేకదా!

అయ్యో! వాడు ఎంత పాపప్పని చేశాడు! అని అంటూనే చెయ్యడం—హరిహరి! ఆ దారుణపుని చేసిన ప్రసంగం నా చెవిలో వెయ్యకయ్యా! నేను చూడలేనయ్యా! వినలేనయ్యా! అని అంటూనే పాపమూలములైన పనులు కళ్లార చూస్తూ చెయ్యడం కద్దు. అలాటి మూర్ఖులు, అజ్ఞానులు దుర్వివేకుల పాపాలకు ప్రాయశ్చిత్తం ఎలాటి? అది అలా ఉండనీ! ఒకడు ఒక మంచిపని చేస్తాడు. ఇంకో సందర్భంలో చెడ్డపని చేస్తాడు. అలాటి సందర్భాలలో వచ్చే పాప పుణ్యాల ఫలాలు ఎలాటివి? కొందరంటారు—ఏనుగు నీళ్లలో మునిగినా దాని శరీరంమీది మట్టిమాత్రం పోకుండా అలాగే ఉంటుందని, అలాగే కొందరు మంచిపనులు చేసినా వారికి పుణ్యం రాదనీ, పాపకర్మలు అంతఃపూర్వం చేసినందువల్ల ఆ పాపమే బలీయమనిన్నీ చెప్పగా వింటున్నాను. ఈ చిక్కు విప్పి నా సందేహం పోగొట్టు" అని అన్నాడు.

ఆ మాటలు విని శుకుడు

రాజా!

ఆసలు రహస్యం తెలుసుకో! కర్మచేత కర్మ ఎప్పుడూ కొట్టబడదు. తెలియక చేసిన దుష్కర్మ వల్ల వచ్చే ఫలాన్ని పోగొట్టుకోవాలంటే సత్కర్మ చేయడమే దానికి ప్రక్రియ.

ఇంకో విషయం విను.

ఆరోగ్యకారి అయిన ఆహారం రోగాలను చేరనీయని విధంగా మంచి అలవాట్లు ఉన్న మానవుడు సదసద్వివేకంతో పాపకార్యాలు చేయక పవిత్రుడై కృతార్థుడవుతాడు. విజ్ఞానవంతుడొక్కడే పాపాలను—పోగొట్టుకోగలడు.

తపస్సు, బ్రహ్మచర్యం, సత్పాత్రదానం, శమం, దమం, జపం, సత్యపరిపాలన, బాహ్యాభ్యంతర శుద్ధి మంచి అలవాట్లు భూతదయాళుత్వం, ధర్మవర్తనం కల బుద్ధిమంతులు మహావాక్కర్మల వల్ల వచ్చే పాపాలను సులువుగా పోగొట్టుకో గలరు. అవి అన్నీ అగ్ని వెదుళ్ళ అడవిని కాల్చినట్టు పాపాలను దగ్ధం చేస్తాయి.

మరికొందరు గోపకిశోర చక్రవర్తి నందనందనుని పాదారవింద సేవ, వాసుదేవుని కథా శ్రవణం, భాగవత స్నేహం కలవారై పుణ్యప్రవృత్తితో కాలం గడుపుతూ సూర్యుడు మంచుని నశింపచేసినట్టు పాపరాసిని భస్మం చేసుకుంటారు

శ్రీహరి పదభక్తి పావనానికి-కార్చిచ్చు. అది పాపాలను కూకటివేళ్లతో పెల్లగించి పారవేస్తుంది. హరినామస్మరణ అనే మహాప్రవాహం పాపవృక్షాన్ని పూచికపుల్లగా లాగి యీడిచి కొట్టేస్తుంది

చండభానుని ప్రచండ తేజస్సు వ్యాపించగానే ఎంత దట్టమైన చీకటి చెల్లాచెదరై పోయినట్టు సుస్థిరమైన హరిపదభక్తి భక్తుని పాప తమస్సుని పటాపంచలు చేస్తుంది.

పరీక్షిద్రాజా!

ఒక్క రహస్యం చెప్తున్నాను విను.

శమ దమాలు చాలా గొప్ప సాధనాలని అనుకోవచ్చు గాని పాపాలను సమూలంగా నశింపచేసే శక్తి వాటికి లేదు. హరిభక్తి ఒక్కటే పాపిని పుణ్యాత్ముణ్ణిగా చేస్తుంది. మోక్షపదాన్ని అందించేది హరిభక్తి ఒక్కటే. దానికి సాటి చెప్పదగిన ఉత్తమ సాధనాలు ఇంకేవీ లేవు.

బ్రహ్మచర్యము, శమదమాలు, సత్య శౌచములు, దాన ధర్మాలు, జప తపాలు, యజ్ఞ యాగాలు, యోగాలు, నియమ నిష్ఠలు శాశ్వతమూ, ఆనందమయమూ అయిన హరిపదాన్ని చేర్చజాలవు. హరిభక్తి ఒక్కటే దానికి సాధనం

సర్వేశ్వరుడైన శ్రీహరికి తనువు, ధనము అర్పించినవాడే త్యాగి. వానికి హరి స్వయంగా చేయూత ఇచ్చి తనదగ్గరకు తీసుకుంటాడు మహావిష్ణు భక్తులను సేవించి భక్తియుక్తుడై బ్రతుకు వెళ్లించినవాణ్ణి విష్ణువు పరమ ప్రీతుడై తనను సేవించినట్లే భావించి ఆప్యాయంగా తన చోటికి రప్పించుకుంటాడు. శ్రీమన్నారాయణుడు ఒక్కడే మోక్షప్రదాత! అనే సద్బుద్ధితో విష్ణు ప్రీతితో విష్ణువును నమ్మి సేవించే పుణ్యాత్మునకు ముక్తి ముంగొంగు బంగారం. సరోజాక్షుని కథలను శ్రద్ధా భక్తులతో వింటూ నిష్కల్మష జీవితంగడిపే అమాయకుడు పిలిస్తే ముక్తి పలుకుతుంది.

ఏ జీవినీ హింసింపక సమ బుద్ధితో బ్రతికే సాధువులకు, విష్ణుసేవా తత్పరులైన పుణ్యాత్ములకు, హరికథా కథన శ్రవణ తత్పరులైన సజ్జనులకు మోక్షమార్గం రాచబాట అవుతుంది వారిని వినహాయించి యింకెవ్వరికీ అది గోచరంకాదు

సర్వలోక సమ్రాట్టు హరి. సృష్టి స్థితి లయాలు ఆ దేవుని లీలలు. స్థావర జంగమాత్మకమైన విశ్వం అంతా ఆ యీశ్వరునిదేహమే. ఆ మహానుభావుడు లేనిది ఏదీ లేదు. ఆ జ్ఞానం లేక ఏలాటి పుణ్యకర్మలో చేశామనీ, పుణ్యాలు సంపాదించేమనీ అనుకోడం భ్రమ. హరిభక్తిలేని పుణ్యం మానవుణ్ణి పుణ్యాత్మునిగా చేయజాలదు. కల్లుకుండ ఎన్ని పుణ్య నదులలో ముంచినా అది కల్లుకుండగానే ఉంటుంది. దానికి పవిత్రత వస్తుందా?

శ్రీమన్నారాయణుని పాదపద్మాలను నిరంతరమూ హృదయపీఠాలమీద నిల్పుకుని ఆ దేవదేవుని గుణకీర్తనం చేసే బుద్ధిమంతులకు యముని దర్శనంగాని, యమకింకరుల దర్శనంగాని కలగదు. వారికి అక్కడ పాపంలేదు, వాటికి శిక్షలసి ఏవీ వుండవు. తెలిసో, తెలియకో వారు ఏవేనా పాపకర్మలు చేసినా ఆ పాపాలన్నీ శ్రీహరి గుణకీర్తనవల్ల యిక్కడే భస్మం అయిపోతాయి. దీనికి ఉదాహరణగా ప్రాచీనమైన కథ ఒకటి చెప్తాను విను. దానికి విష్ణు దూత యమదూత సంవాదం అని పేరు.

అజామిళోపాఖ్యానం

కన్యాకుబ్జం అనే ఒక పట్నణం. దానిలో ఒక బ్రాహ్మణుడు అజామిళుడనే పేరుగలవాడు నివసిస్తూ ఉండేవాడు. వాడి అవలక్షణాలు చెప్పడానికి నోరురాదు. అంతకంటే ముందు చెప్పదగిన పాపాత్ముడు మరొకడు లేడు. దానికితోడు ఏరవు మూర్ఖుడు వాడి నీచత్వం కుక్కకికూడా ఉండదు. మానావమాన లంటే ఏమిటో వాడికి తెలియనే తెలియవు చేసే పనులన్నీ నికృష్టపు పనులే. యిన్ని లక్షణాలకీ కోట దారిద్ర్యం కొంప నిప్పచ్చరం. శుచీ శుభ్రతా యింటా వంటా లేని భ్రష్టుడు. వాడికి తెచ్చుకున్న యిల్లాలు ఒక శూద్రకాంత. కామదాసుడు ఎవడంటే వాడే అని ముందుచెప్పాలి.

ఆ శూద్రపుది కళ్లకి ఎదురుగా ఉంటేచాలు వాడికి అదే వైకుంఠం. అసలే అది వలచి తెచ్చుకున్నాడు. ముడి కట్టుకున్నాడు. పళ్లీ పీఠం అధిష్ఠించింది అది దానికి గృహిణీ సంప్రదాయం ఏం తెలుస్తుంది. సర్వాధికారాలూ దానివే ఆడమంటే ఆడుతున్నాడు, పాడమంటే పాడుతున్నాడు అజామిళుడు దాని వయగారాలకూ, టక్కు టెక్కులకూ, ముద్దు పలుకులకూ, వాలు చూపులకూ కరగి నీరవుతూ, అది గీచినగీటు దాటనివాడై ఏమిచెప్పినా దాసోహం పలుకుతూ అది తొత్తు అయినా వాడు దానికి బంటై పోయాడు.

జూదం, పానం వాడికి అంతంతగా అలవాటయినాయి. దాసీ రూపంలో ఉన్న వర్ణి ప్రభావంవల్ల అవి ఎడబాటులేని చుట్టాలైపోయాయి. వాటితో వచ్చింది కల్లలాట. దానికితోడు ఆతతాయితనం. ఇక చెప్పేదేముంది అజామిళుడి బ్రతుకు వాటం!

అసలే కోతి. కల్లు తాగింది. తేలు కుట్టింది పిశాచం పట్టింది. నిప్పు తొక్కింది. ఇక దాని వికారాలు చెప్పాలా?

ఇంట అదలించేవారు లేరు. వాడి ధూర్తత్వానికి పట్టపగ్గాలులేవు మదిర,మదిరాక్షి,జూదం— ఈ మూడూ వాడికి ఉపాస్య దేవతలు. అధిదేవత కాముడు. ఆ విధంగా అడ్డూ అపూ లేక కులాచారం, సంప్రదాయాలూ మంటగలిపి అజామిళుడు అంగనా దాసుడై భ్రష్టుడైపోతాడు.

అలా కొంతకాలం ఆ విజాతీయ ద్వంద్వం స్వైరవిహారం సాగింది. పదిమంది కొడుకులు పుట్టారు. ఇప్పుడు సంసారం ఎక్కువయింది పిల్లలను పోషించాలి. ఇల్లు గడవాలి. ఇల్లాలి రొసరొసలకూ, విసవిసలకూ వడి ఉండాలి. దానితో చేయరాని పనులు యథేచ్ఛగా చేస్తూ కుటుంబ పోషణార్థం శరీరాన్ని గుల్ల చేసుకున్నాడు.

కొడుకులలో ప్రతిఫలిస్తున్న గుణాలు తల్లినీ, తండ్రినీ కూడా స్పష్టంగా చూపుతున్నాయి వాడికి పిల్లల పెంపకం, ఇల్లాలిని అనునయిస్తూ కాలం వెళ్లించడం తోనే సరిపోతుంది. అలా వాళ్లని లాలిస్తూ పాలిస్తూ కాలం వెళ్లిస్తున్నాడు

శరీరం బలం ఎంతకాల ముంటుంది? మెల్ల మెల్లగా వార్ధకావస్థ తలమీద తాండవం ఆడింది. మనస్సుయొక్క స్వచ్ఛత ఇలాటిది అది నీ చేష్టలవల్ల పాడయింది సుమా అని చెప్పినట్టు మునుపు నల్లగా తుమ్మెద రెక్కల్లా నిగనిగలాడుతూ ఉండే జుట్టు తెల్లగా ముగ్గుబుట్టలా అయిపోయింది. మోహపాశం క్రమశః ఇలాగే వదులైపోతుం దన్నట్టు అవయవాలు ఎక్కడికక్కడ పట్టు తప్పిపోయాయి. ఇంద్రియసుఖాలు ఇక నా కక్కరలేదన్నట్టు తల వడకడం ఆరంభించింది. తమకం అంతా ఆ యువ్వనంతోటే పోయిందన్నట్టుగా కళ్లల్లో చూపు నీరసం అయిపోయింది ఆడుగుతీసి ఆడుగువేస్తే వగర్పు పుట్టుకొస్తూంది. దంతాలు కొన్ని వూడిపోయాయి. కొన్ని ఆటూ ఇటూ ఆడుతున్నాయి. పాడిదగ్గు ఆరంభించింది అది క్రమంగా తెరతెరలుగా పెరిగింది దగ్గుతూంటే తల వూడిపోతూందా అన్నట్టు కంపించి పోతూంది. దగ్గలేక దగ్గుతూ దానిబాధ భరించలేక రెండు చేతులతో తలపట్టుకుని గోడకి చేరబడి దగ్గు తగ్గగానే వగరుస్తూ కళ్లంటకారే నీళ్లు తుడుచుకోడానికి శక్తి లేక తేలకళ్లువేస్తూ గుండెలు రాసుకోడం దగ్గరకు' వచ్చింది అవస్థ. మనస్సుకే పట్టుతప్పిపోయింది. అంతచిత్రంగా వార్ధకావస్థకి లొంగిపోయాడు అజామిళుడు. ఆ విధంగా అజామిళుడు ఎనభై ఎనిమిది సంవత్సరాలు వెళ్లించాడు. ఒకొక్కప్పుడు అజామిళుడు వెనకటి జీవితం అంతా నెమరుకి తెచ్చుకొని ప్రస్తుతావస్థ అర్థం చేసుకుని ఆశ్చర్యపడి ఏడిచేవాడు. అంతలోనే చావు వస్తుందేమో అని హడలిపోయేవాడు. ఇల్లాలినీ, పిల్లలనూ వదిలి ఈ ఘట్టం వెళ్లిపోడమేనా?వాళ్ల గతి యేమిటి అని దుఃఖించేవాడు.

వాడి-కొడుకులలో కడగొట్టువాడంటే అజామిళుడికీ, పెండ్లానికీ కూడ ఎంతో ముద్దూ, అభిమానమున్నూ. ఆ పిల్లవాడిపేరు నారాయణుడు తెలిసి పెట్టాడో, తెలియక పెట్టాడో గాని ఆపేరు ఎంత గొప్పది! తరుచుగా వాణ్ణి నోరారా

నారాయణా! నారాయణా! అని పిలుస్తూ దగ్గర కూర్చోపెట్టుకుంటూ

'అన్నం తిన్నావా? అని అడిగి భార్యని పిలిచి

'ఏమే! నారాయణుడికి అన్నం పెట్టావా'? అని అడిగేవాడు.

ఎక్కడికి వెళ్లావు నారాయణా? ప్రొద్దుట నుంచీ కనిపించలేదే ఎండలో తిరగకురా తండ్రీ! అని పట్టు తప్పిన చేతులతో మెల్ల మెల్లగా దగ్గరకు తీసుకునేవాడు.

నారాయణుడు ఆడడం, పాడడం, మాటాడడం చూసి అజామిళుడు పొంగిపోయేవాడు దగ్గరగా తీసుకుని చుంచుదువ్వి మోము నిమిరి

నారాయణా! ఒక్క మాటాడు, అని ఆప్యాయంగా చూసేవాడు. వాడు ముద్దుగా ఏదో అంటే అమాట తేనెలతేటగా చెవులతో విని హర్ష పరవశుడయేవాడు.

నిజంగా నారాయణుని మాటలు కూడా వినదానికి యింపుగా ఉంటాయని చుట్టుప్రక్కల అందరూ చెప్పుకుంటూ ఉండేవారు.

తమ యిళ్లల్లో పిల్లలు అల్లరిచేస్తే తల్లులు 'ఒరే ఏమిటిరా' ఆ అగడం! చూడండి, వాళ్ల నారాయణుడు ఎంత బుద్ధిమంతుడో! వాణ్ణి చూసిబుద్ధి తెచ్చుకోండిరా! అని అదలించేవారు. తన కొడుకుని యిరుగు పొరుగు అమ్మలక్కలు పొగుడుతున్నారని అజామిళుడూ, భార్య కూడా మురిసిపోయేవారు.

నారాయణుడు ప్రక్కని కూర్చుంటేనే అజామిళుడు అన్న తినేవాడు. నారాయణుడు పడుకున్నప్పుడు తన పక్కనే పడుకోవాలి. లేకపోతే అజామిళుడికి నిద్రపట్టదు. మంచినీళ్లు కావలసివస్తే పెగిలీ పెగలని గొంతుతోనే

'నారాయణా! కొంచెం మంచినీళ్లు తేరా నాయనా! దాహం వేస్తుంది' అని పిలవగానే నారాయణుడు చెంబుతో నీళ్లు తెచ్చియిచ్చేవాడు అవి త్రాగి అమ్మయ్య'.

నారాయణా! మంచినీళ్లు అమృతంలా ఉన్నాయిరా నువ్వు యివ్వడంవల్ల' —

అని ఆనందంగా చిన్న నెకిలినవ్వు నవ్వి

నారాయణా! అమ్మని యిలా రమ్మను అనే వాడు. ఏమీ పనిలేదు. ఏదో నెపంతో నారాయణుణ్ణి పిలవడం తప్ప వాడికి మరేమీ అక్కరలేదు.



అజామిళుడు చిన్నకొడుకు నారాయణుడు తెచ్చియిచ్చిన మంచినీళ్లు త్రాగి
'నారాయణా! మంచినీళ్లు అమృతంలా వున్నాయిరా—నువ్వు యివ్వడంవల్ల.......'

ఆలా చిన్న కొడుకుని నారాయణుణ్ణి ముద్దు చేస్తూ, చిటికీ మాటికీ, వాణ్ణి పిలుస్తూ, లాలిస్తూ, ఆడిస్తూ అజామిళుడు ప్రొద్దుపుచ్చుతున్నాడు తలరాత ప్రకారం అజామిళుడికి చావు సమీపించింది ఆ బాధ ఏదో చెప్పడానికి శక్యం కానిది అర్థం చేసుకున్నాడు అజామిళుడు యమ కింకరులు పాశాలూ, దండాలూ తిప్పుకుంటూ వాడికి భయంకరంగా దర్శనం అనుగ్రహించారు వారిని చూసీ చూడడంతో చప్పున కళ్లు మూసుకుని గడగడ వణుకుతూ

నారాయణా! నారాయణా! రారా! ఇలా రారా! నాయనా! ఏదీ నీ ముద్దుమొగం చూపవురా! నారాయణా! ఒక్కమారు దగ్గిరికి రారా! నారాయణా! అని పెడబొబ్బలు పెట్టాడు నిలువుని పాదం కంపించి పోతున్నాడు. ఉండుండి తుప్పున తూలు తున్నాడు. నారాయణ స్మరణ మాత్రం మానలేదు.

వాడి భయం, ఘోష, వణుకు, రోదనం దిగ్భ్రమ పొందడం చూసేరు అల్లంత దూరం లోంచే యమభటులు. వాళ్లల్లో వాళ్లు అట్టహాసాలు చేశారు. వజ్రాల్లాటి కోరలు పైకి కనపడేట్టు వికృతంగా నవ్వారు. చేతుల్లో ఉన్న పాశాలూ, గదలూ గిరగిరతిప్ప నారంభించారు అమాంతం ఒక్కమారు మీదపడి నీవుచేసిన పాపాలకు నిన్ను యిక్కడే యీ యినప గదలతో ముద్దముద్దగా మొత్తి కాళ్లు చేతులు కలయ కుమ్మేస్తాం చూడు అని పళ్లు పటపట కొరుకుతున్నారు. హుం — అంటూ మండలాకారంగా చిందులు తొక్కుతున్నారు. ఆ వచ్చినవారు ముగ్గురూ మూడు లోకాలూ ఏకంగా ముద్ద చేసేయడానికి సమర్థులుగా ఉన్నారు.

తాటిచెట్టంత శరీరాలు, ముందుకి దూసుకు వచ్చిన అంతంతలేసి కోరలు, విశాలంగా కొండ చెరియల్లాటి వక్షస్థలాలు, మిడిగ్రుడ్లు, కోరమీసాలు, కాళ్లకి ఇనప చెప్పులు, ఐరావతం తుండాల్లాటి సుదీర్ఘ నిష్ఠుర బాహు దండాలు, బాహుదండాలలో పెను గదలూ, పాశాలూ—ఉన్న లోకభీకర మూర్తులు యమ కింకరులు అల్లంత దూరంలో ఉండగానే అజామిళుడూ ప్రాణాలు పోయాయని అనుకొని బెగ్గడిల్లి పోయాడు మంచంమీదనే , వాడికి తెలియకుండానే మల మూత్రాలు జారీ అయిపోయాయి. కళ్లు వికారంగా మారిపోయాయి. కాలూ చెయ్యీ వూడి పోయాయనే అనుకున్నాడు. పెద్ద బొబ్బ పెట్టాడు.

కొంచెం దూరంగా చిన్నకొడుకు నారాయణుడు ఆడుకుంటున్నాడు. కళ్లు తెరిచి ఒక్కమారు ఇటూ ఆటూ చూశాడు అజామిళుడు. మళ్లీ ఒకటే కేక.

నారాయణా!

దగ్గరగా వచ్చాడు ఆడుకుంటూనే నారాయణుడు.

నారాయణా! నారాయణా! అని మళ్లీ అరిచాడు అజామిళుడు. మరీ దగ్గరగా వచ్చాడు చిన్న కొడుకు.

'నారాయణా! వచ్చావా! దా ... నా ... యు . నా ... నారాయణా ... చ ... చ్చి ... పో ... తాను ఆ ... రు ... గో ... యమ దూతలే ... అబ్బా! ఆయాసం ... నారాయణా ... నారాయణా ... వూపిరి ... వూపిరితోడేస్తున్నారా! నారాయణా! బాధ...బాధకట్టేస్తున్నారు. వద్దు...బాబులారా! మా నాయనలారా! మా నారాయణుణ్ణి వదిలి రాగలనా? క్షమించండి. వదలండి బాబూ! మరి కొంచెంకాలం వదలండి ... అబ్బా! ఎంత గట్టిగా కట్టేస్తున్నారో"... వూ(... వూ)... నిశ్శబ్దంగా వూరుకున్నాడు కొంతసేపు ... కళ్లు తెరిచి చూశాడు. ఎవరూ కనిపించరేమి! ... ఏమిటిదీ.. వింతగా ఉన్నదే. ఎవరదీ ... నారాయణా:

ఇక్కడే ఉన్నాను నాన్నా! ఎందుకలా అంటావు? ఎవరు వచ్చారు? అన్నాడు ముద్దుగా నారాయణుడు నాన్నకి కళ్లు తుడుస్తూ. ఆ ముద్దు పిల్లవాని వేళ్లు మెల్లగా పట్టుకుని అజామిళుడు,

నారాయణా! మీ అమ్మ ఏదీ?......

'ఇదుగో ఇక్కడే ఉన్నది నాన్నా!

సరే..... ఏమిటి అలా కూర్చున్నావు?

'ఏమిటో బాధగా ఉన్నది మిమ్మల్ని చూస్తూ ఉంటే' ఎందుకలా అరుస్తున్నారు? ఏమిటి బాధ?

'వెర్రిదానా! భయపడ్డావా? అవును. యమదూతలు వచ్చి త్రాళ్లతో కట్టేశారు..... అబ్బ ఆదుగో లాగేస్తున్నారు మళ్లీ.... ఆ...ఆ... బాధ. బాధ! నొప్పి.... నొప్పి. ఆగండర్రా మీ ఆరతాయి తనమండా! ఎంత మొండి ముండాకొడుకులురా మీరు. చూడు నారాయణా! వీళ్లు ఎలా కొడుతున్నారో నారాయణా! నారాయణా! అని మంచం మీంచి తుప్పున ఎగిరి పడ్డాడు. పక్కలు వూపిరిలో కొట్టుకుంటున్నాయి. పోట ఏమాటలేదు ఉండి ఉండి హీనస్వరంగా.

నారాయణా! నారాయణా! అని మాత్రం అంటూ పూరుకున్నాడు కళ్లు వాటంతట అవి మూతలుపడిపోయాయి.

పెనుగాలి వీచినట్టయింది అజామిళుని ఇంటి చుట్టూ సుడిగాలి చుట్టబెట్టుతూంది. రివ్వు రివ్వున ధ్వనివస్తుంది మధ్య మధ్య ఏవో అస్పష్టంగా మాటలు వినవస్తున్నాయి అజామిళుడికి బాధ తగ్గినట్టయింది నారాయణ స్మరణమాత్రం నీరసంగా చేస్తున్నాయి పెదవులు గడియసేపు అయింది స్మరణ ఆగిపోయింది. బొందిలోంచి సూక్ష్మ శరీరాన్ని లాగేశారు యమదూతలు పిడుగులు పడ్డట్టు వచ్చిపడ్డారు విష్ణుదూతలు

'ఆగండి! అడుగు ముందుకి వెయ్యకండి! వదలండి సూక్ష్మ శరీరాన్ని' — ఒకటే బొబ్బ పెట్టారు.

బిత్తరపోయి చూశారు యమకింకరులు ఎదుట దివ్యాయుధాలు చేతుల్లో తిప్పుతూ దివ్యరూపధరులైన విష్ణు దూతలు దర్శనిమిచ్చారు కాని యమదూతలు సూక్ష్మశరీరాన్ని వదలలేదు. విష్ణుదూతలు వాళ్లమీద కలియబడ్డారు

చెప్తున్నది మీకుకాదా ? అని యమదూతల్ని మెడలు పట్టుకుని గెంటి పడద్రోసి సూక్ష్మశరీరాన్ని మళ్లీ అజామిళుని బొందిలో చేర్చివేశారు యమదూతలు లేచి జడళ్లు దులుపుకొని చేతులు జోడించి విష్ణుదూతలకి నమస్కరించి మెల్లగా ఇలా అన్నారు

విష్ణు యమదూతల సంవాదము

అయ్యలారా! ఎవరు మీరు ? మాతోయిలా తలపడి కయ్యానికి కాలుదువ్వడం వింతగా ఉన్నది మీరీ జీవుణ్ణి మాపాశాలల్లోంచి విడిపించి లాక్కున్నారు. మేము మా ప్రభువు ధర్మరాజు శాసనాన్ని అనుసరించి మాపని మేము చేశాము. మా దారిని మేము పోతూఉన్నాము. మీరు అడ్డుపడి యిలా చేస్తే మా ప్రభువు శాసనం ఏంకాను? మా గతి యేమిటి ? ధర్మశాసనం తప్పిపోవలసిందేనా ?

మిమ్మల్ని చూస్తే వింతగా ఉన్నారు మీ రూపాలు మా కళ్లకి దివ్యతేజస్సుతో ప్రభలు కట్టుతున్నాయి దేవతలలో మీరు ఏవర్గానికి చెందిన వారు ? లేక భూమిలో యిలాటి దివ్య మూర్తులు ఉన్నారా ? కాక సిద్ధులా సాధ్యులా?

తెల్లతామర రేకులను పోలిన మీ విశాల నేత్రాల నవ్వులు మమ్మల్ని ముగ్ధుల్ని చేస్తున్నాయి మీరుకట్టుకున్న పచ్చని పట్టు పంచెలు చూస్తే మీరు భూలోకవాసులుగా కనిపించరు. ఆ చెవులకు వేలాడుతూ చెక్కిళ్లకి వింత వన్నెలు చిలికిస్తున్న మణికుండలాలు, శిరస్సులపై ధగధగలాడుతూన్న దివ్య కనక కిరీటాలూ దేవతలకు కూడా ఉన్నట్లు మేము వినలేదు మీ కంఠాలలో వేలాడుతూన్న పద్మ ప్రసవమాలికలలో తులసీ దళాలు కూడా ఉండి మధుర పరిమళాన్ని వ్యాపింపచేస్తున్నాయి. మీరు నిత్య యువ్వనంతో మిసమిసలాడుతూన్నారు. అయినా మీకు నాలుగేసి చేతులున్నాయి! మీరు ఏ జాతివారు? ఏ లోకం వారు ఐనట్టు? ఆ భుజాల కిరీటాలు, ముంజేతుల రత్నకంకణాలు, వేళ్లకి మణి ముద్రికలు—ఇదంతా చూస్తే మీరు ఏ వైకుంఠంనుంచో వచ్చినవారిలాగా ఉన్నారు.

మీ శరీరాలు నీలిమేఘాలకు మెరుగులు దిద్దుతూన్నాయి. ఓ! భుజాలకు వెనక అమ్ముల పొదులు, ముందు నిడుపాటి విల్లులా ఉన్నాయే ఆవిగో గదలు, శంఖాలు, ఖడ్గాలుకూడా యింత సాధనసంపత్తితో వచ్చారు మా మీదకి యుద్ధానికేనా? మేము మీ దివ్య శరీర ప్రభలకే తట్టుకోలేక జోహారు చేస్తున్నాము.

మీ శాంత స్వభావం వద్దన్నా బయట పడుతూనే ఉంది మమ్మల్ని పాతాళంలో ఒక్కమారు తిప్పితే చాలు అక్కడ ఉన్న గాఢాంధకారం అబ్బతో చెప్పుకొని పోతుంది

ఇంత తేజస్సంపూర్ణులు కనకనే మమ్మల్ని గడ్డిపోచల్లా తూలగొట్టారు. ఇంకొకరికి మా మీద చెయ్యి వెయ్యడందాకా యెందుకు? మమ్మల్ని చూడడానికే ఎన్ని గుండెలుండాలి నరేగాని.

యింత ధర్మ తేజోభాసమానులై ధర్మశక్తి అంతా రూపొందినట్టు ఉన్న మీకు ధర్ముని శాసనాన్ని త్రోసిరాజనడం ధర్మమేనా?' అని వినయంగా, సాశ్చర్యంగా అన్నారు

ఆ మాటలకి విష్ణుదూతలు చిరునవ్వు నవ్వి కోరి!

మేము ఎవరైతే ఎందుకుగాని మీరు నిజంగా ధర్మరాజు దూతలే అయితే రెండు మూడు ప్రశ్నలు వేస్తాము సమాధానం చెప్పండి

పుణ్యంయొక్క స్వభావం ఎలాటిది?

పాపస్వరూపం ఎలాటిది?

పాపానికి దండన ఏది?

ఇప్పుడు మీరు తీసిన యీ జీవికి గతి ఎలాటిది? దండ్యులెవరు? అదికాక అన్ని జీవులకూ ఇలాటి శిక్షలుంటాయా? పాపకర్ములు ఎలాటివారు? చెప్పండిరా చూస్తాము' అని మేఘం ఉరిమినట్టు గంభీరంగా అన్నారు.

ఆ ప్రశ్నలకు యమదూతలు ఇలా చెప్పారు

వేదం ఏది మంచిదని చెప్పితే అదే అందరికీ ధర్మం. వేద విరుద్ధమైనదే అధర్మం. ఇంతకీ శ్రీహరి స్వరూపమే వేదం అని అంటారు వేత్తలు. కనక హరికి విరోధిగా ప్రవర్తించడం వేద విరోధమై అది అధర్మం అవుతుంది.

సత్వరజస్తమో గుణముల స్వభావాలనుసట్టి ప్రాణుల ఉత్పత్తి, గుణాలు, చేష్టలు, క్రియలు ఏర్పడుతూ ఉంటాయి.

సూర్యుడు, అగ్ని, ఆకాశము, వాయువు, గోరాశి, చంద్రుడు, సంధ్యలు, పగళ్లు, రాత్రులు, కాలము భూమి ప్రాణి చేసిన కర్మలకు సాక్షులై వుంటాయి. వాటి సాక్ష్యం ప్రకారం కర్మలకు తగిన శిక్షలు ధర్ముడు విధిస్తాడు. వాళ్లు చేసుకున్న పుణ్యకర్మలకు తగిన ప్రతిఫలమూ అలాగే ఉంటుంది ధర్మ విరోధంగా నడిచిన జీవి దండనార్హుడవుతూ ఉంటాడు

కర్మపరాయణు లందరూ వారివారి పుణ్య,పాప కర్మలను బట్టి శుభరూపమూ, అశుభరూపమూ అయిన ఫలాన్ని అనుభవించడానికి అర్హులై వుంటారు ఇంతకీ దేహిగుణాలతో సంబంధం పెట్టుకున్నంతకాలం ఏదో ఒకవిధమయిన కర్మ చేస్తూ వుంటాడు.

ప్రాణి తను చేసిన సుకృత, దుష్కృతాలు ఎంతెంతగా చేస్తే వాటికి తగిన ఫలాలు దేహాంతమందు అనుభవించక తప్పదు.

శాంతము, ఘోరము, మూఢముగా ఉండే గుణాలచేతగాని, సుఖదుఃఖ రూపములయిన గుణాలచేతగాని, ధర్మబద్ధములైన గుణాలచేతకాని, యే గుణ వికారం చేతకాని, జన్మ వస్తుందో, ఆ యా గుణాలను బట్టి జన్మాంతములో ఫలమూ అనుభవమూ వస్తుంది.

యముడు కర్మఫలాన్ని నిర్ణయించే అధికారిగా ఉంటున్నాడు సర్వజీవులకూ అంతర్యామిగా ఉండి, ఆ యా జీవులు చేసే ధర్మాధర్మ క్రియలను తాను పరిశీలిస్తూ ఉంటాడు. వాటికి తగిన ఫలాలు నిర్ణయిస్తూ ఉంటాడు.

జీవుడు మాయను ఆలంబనం చేసుకుని తమోగుణానికి కట్టువడి, పూర్వజన్మలో చేసిన కర్మలనుబట్టి వచ్చిన ఈ దేహం నేనే అని తన స్మృతి పోగొట్టుకుని ముందువెనుకల ఆలోచన లేకుండా ఆయిపోతాడు.

కర్మేంద్రియాల బలానికి లొంగిపోయి, కర్మలు చేస్తూ వుంటాడు జీవుడు. జ్ఞానేంద్రియాలకు కట్టుబడి, తమోగుణ విషయములైన శబ్ద, స్పర్శ, రూప, రస గంధాలు తెలుసుకుంటూ పదునారవదైన మనస్సుతో కూడి, తను పదియేడవవాడై, పదారు ఉపాధులలో మధ్యవాడై ఉండే జీవుడు ఇంద్రియా లన్నిటినీ ఒకదానితో ఒకదానిని కలపడానికి జ్ఞానేంద్రియ, కర్మేంద్రియ , మనోవిషయాలు తాను అనుభవిస్తూ వుంటాడు

ఆ రీతిగా పదారు కళలు కలిగి తాను యీ దేహంలో లింగశరీరసంజ్ఞతో ఉంటూ మూడు గుణాల వికారాలతో సంతోషం, విచారం, భయం ముడివేసుకున్నసంసారభారాన్ని పైనవేసుకుంటాడు

కామ,క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములనే అంతశ్శత్రువర్గాన్ని జయించగలిగిన దేహి ఏ కర్మలూ చేయకూడదే అనే జ్ఞానంఉండికూడా, పెద్దలవల్ల వినికూడా కర్మలుచేస్తూనేవుంటాడు ఆ యా కర్మాచరణవల్ల సుఖదుఃఖాలతోఉన్న సంసారంలో పోషణకాయపురుగులాగు చుట్టుకుని బయటపడే తెలివిలేక కొట్టుమిట్టాడుతాడు. చివరకువాని బ్రతుకుదానిలోనేఅంతమైపోతుంది

తాత్కాలికమయిన వసంతాదికాలం జరిగిపోయిన,రానున్నవసంతాదికాలాల్లోపూసే పువ్వులను పండే పండ్లనూ తెలుపుతున్నట్లే, ఆ విధంగా ఆ యా కాల స్వరూప స్వభావాలను గుర్తుకు తెస్తున్నట్లే, జరిగిపోయిన, జరగబోయే జన్మలకు ధర్మాధర్మాలు నిదర్శనాలుగా ఉంటాయి

ఏ మానవుడూ ఒక్క క్షణమయినా ఏ పనీ చేయకుండా ఉండలేడు.

పూర్వజన్మ సంస్కార బలంవల్ల మానవుడు (దేహి) స్వతంత్రుడుగా ఉండలేకపోతాడు. దాని వల్లనే ఏదో ఒక కర్మ చేస్తూనే వుంటాడు.

అవ్యక్తమయిన నిమిత్తంతో దానికి అనుగుణంగా స్థూల, సూక్ష్మ శరీరాలు తల్లిదండ్రులవంటివవుతూ ఉంటాయి. ఇలాంటిమార్పు దేహికి ప్రకృతిసమ్మేళనవల్ల కలుగుతుంది. ఆదిదేవుడైన శ్రీహరిని సేవించినవాడికి ప్రకృతిని జయించే బలం వస్తుంది.

ఇక వీని చరిత్ర చెప్తాం, మీరు నిదానంగా వినవలసిందని కోరుతున్నాను. ఆపై వీనిగురించి పాపపుణ్యాలు మీరే నిర్ణయించగలరు.

వేదాలుచెప్పిన కర్మకాండను తు చ తప్పకుండా చేసే బ్రాహ్మణకులంలో పుట్టాడు వీడు నియమనిష్ఠలకు లోపం రానీక ధర్మమార్గాన్ని తప్పక వేదాధ్యయనం చేశాడు గురువులనూ, జ్ఞానవయోవృద్ధులను ఆశ్రయించి ధర్మాలు తెలుసుకున్నాడు ఇంటికివచ్చినఅతిథులను అభ్యాగతులను యథావిధిగా పూజిస్తూ వుండేవాడు జీవకారుణ్య బుద్ధి కలిగి ప్రవర్తించేవాడు. ఏవి..ములయిన మంత్రములను జపించి, వాటి సిద్ధికూడా పొందాడు కలలోకూడా సత్యవ్రతం తప్పక, దైనందిన కృత్యాలలో ఏమరక, ప్రవర్తించే ఉత్తమ జీవనుడని పిన్నలు, పెద్దలు వీణ్ణి మెచ్చుకునేవారు. లోభం ఎరుగనివాడు. క్రోధానికి శత్రువు; మంచి గుణాలు ఏవి మానవుడికి ఉండాలో అన్నీ తనసొత్తు చేసుకున్న బుద్ధిమంతుడు వీడే అని చెప్పక తప్పదు.

ఆచార, వ్యవహారాలలో పరమపావనుడు. పెద్దలయెడ వినయ విధేయతలు వీనికి పుట్టుకతో వచ్చిన సొమ్ములు. తల్లిదండ్రులను పార్వతీ పరమేశ్వరులుగా భావించి, సంభావించి సేవించేవాడు. వీ విషయంలోనూ దోషం చెప్పడానికి వాడి జీవితంలో సాధ్యపడదు.ఇదివీడిబాల్యజీవితం.

క్రమంగా యౌవనం వచ్చింది. కులాచార సంప్రదాయాలు చూచి, తలలూచి, పెద్దలు ఒక మంచి పిల్లను తెచ్చి వాడికి పెళ్ళిచేశారు. యౌవనం ఆరంభంనుండి వీడిదశ పెడత్రోవ తొక్కింది.

సాధుభావాలతో చూసే కళ్ళలో యౌవనగర్వం సన్న సన్నగా తలెత్తింది. మనస్సు పనికిమాలిన మదానికి ప్రప్రథమపీఠం అయింది. కామవికారం శరీరం అంతటా కవచంలా కమ్ముకున్నది. అనుకోకుండా చిరిపివవ్వులు పుట్టాయి జుట్టు నలుపెక్కి పోతున్నకొద్దీ శరీరం గట్టిపడుతూంది. దానితో మొరటుతనం పెరిగింది. పిరుదులు బరువెక్కి, తొడలు నునుపెక్కి, బాహువులు విడుపెక్కి, వక్షస్థలానికి బలిమిచ్చాయి. శరీరం అంతా నవయౌవనంతో నిగనిగలాడుతూ, కామరేఖకి కాంతి చక్రంలా అయింది.

మనస్సులో ముసురుకున్న యౌవనమదాన్ని పైకి చూపిస్తున్నట్టు మానాగుమీసాలు మిసమిసలు ముఖానికి కొత్త సొగసు కలిగించాయి.

తళతళలాడుతూ, హావభావాలకు నెలవై, విశాలమై వుండే ముఖపద్మంమీద గండుతుమ్మెదల్లాగా పెరిగి మీసాలు మన్మథుని బాణానికి కట్టిన రెక్కల్లా ఉండేవి.

అలా వుండగా,

వసంతఋతువు వచ్చింది. వసంతుడు కామయజ్ఞానికి అంకురార్పణ చేసినట్లు పువ్వులతీగలన్నీ ఆనందసాంద్రములై ఎర్రఎర్రని చిగుళ్లలోంచి కొత్తమొగ్గలు తొడిగి, దట్టంగా పువ్వులు పూశాయి. ఉద్యానవనాలన్నీ పువ్వుల బాణాలతో నింపి, మన్మథుడు తుమ్మెదల నారిని మాటిమాటికీ సారిస్తున్నాడు.ఆ ధ్వనులకు విటీవిటుల గుండెలు జల్లు మంటున్నాయి. గాలుల వేగానికి తట్టుకోలేక పుప్పొడి గుప్పున మీదికి ఎగిరి తోటలంట తిరిగేవారికి పసుపుపూత పూస్తూంది. పువ్వుల తేనెలను త్రాగడానికి పంతాలాడుతూ, బంతులు బంతులుగా మధుకర వసంతులు ఝుంకారాల చేస్తూ, తీగలమీద వాలుతున్నాయి. తుమ్మెదల ధ్వనులు వింటూ ప్రక్కనున్న పొదరిళ్ళలో మన్మథ యజ్ఞానికి మంత్రాలు చదువుతున్న మగలరాయుడికి గడిదేరి మగువలు క్రిందుమీ దవుతున్నారు. అరవిందిత చెట్లమీద శుకప్రముఖ పక్షికులాల కోలాహలం మిన్నుముట్టుతూంది. ఆ వసంతసమయంలో చిగిరించని చెట్టు పూయనిపూదీగ లేదు. ప్రకృతి అంతా నవవసంతమై భవాన్ని చూరగొంటూ ఆనందనిలయమై ఉన్నది.

[సశేషం]

బేసిక్ రిఫ్రాక్టరీలకు
దాల్మియా
వారి డెడ్‌బరన్ట్ మాగ్నిసైట్



● మాగ్నిసైట్ సిమెంట్ మోర్టార్
● ఉక్కు కొలిమి అడుగుభాగాన్ని పొదిచేలందుకు కావలసిన 'ఏ'లు
● ఉక్కును కరిగించే కొలుములలో లైనింగుకు పనికివచ్చే స్పెషల్ మాగ్నిసైట్ రామింగ్ మిక్స్చర్
మీకు ఏదికావలసినా ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:
దాల్మియా మాగ్నసైట్ కార్పొరేషను
పి. ఓ. సేలం-5
(మద్రాస్)
DMC-T1

సౌఖ్యానికి వాడండి
ఛాంపియన్
...క్వాస్ రిప్రజెంటేటివ్: శ్రీ ...
మేజర్ ఖమూరుద్దీన్, హౌస్ నెం. 16
ఉస్మాన్‌పుర, చందర్‌ఘాట్, హైదరాబాద్ ...

వైద్యుల రిజిస్ట్రేషన్

ఆంధ్ర ఆయుర్వేద హోమియోపతి బోర్డులు

మోతీగల్లీ, హైదరాబాద్

ఆయుర్వేద, యునాని, ప్రకృతి, హోమియోపతి వైద్యములను ఈ వైద్యవిధానములను పొంది ఔషధ నిర్మాణశాలలు వైద్య వ్యాపార సంస్థలు, మూలికా వనములు, మూలికల వ్యాపారసంస్థలు, వీటియొక్క రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తులు పంపుకొనవచ్చును. ఇతర ప్రాంతములలో రిజిస్టరైనవారు కూడా ఇందు రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

వైద్యుల రిజిస్ట్రేషను రెండు తరగతులు

1. ఏ తరగతి : దీనిలో జి. సి. ఎ. ఎం., ఎల్. ఎ. ఎం. మరియు, గుర్తింపబడిన యితర డిప్లమాలు గలవారు రిజిస్టరు కాగలరు.

2. "బి" తరగతి : ఈ క్రింద పేర్కొనబడిన వారు దీనిలో రిజిస్టరు కాగలరు -

1. విలేజి వైద్యశిక్షణ పొందినవారు.
2. గుర్తింపబడిన అర్హతలు లేకుండా 10 సంవత్సరములు వైద్యవృత్తి ననుభవము కలిగి, తాత్కాలికముగా రిజిస్టరై, ఇప్పుడు రిజిస్టరైన మూడేండ్లలోపున ప్రభుత్వము జరుపు పరీక్షలో ఉత్తీర్ణులైనవారు (18—10—56) నాటికి 40 సంవత్సరములు వయస్సు కలవారు ఈ పరీక్ష వ్రాయ నవసరము లేదు).
3. గుర్తించిన విద్యాశిక్షణపొంది, డిప్లమా సంపాదించక, 18—10—1956 నాటికి 2 సంవత్సరములు వైద్యవృత్తిలో ఉండి, యోగ్యత నిచ్చు పరీక్షలో ఉత్తీర్ణులైనవారు.

రిజిస్ట్రేషను రుసుము చెల్లింపు విధము:—

1. ఆంధ్ర ఆయుర్వేద, లేక హోమియోపతి బోర్డు తరఫున రిజిస్ట్రారుగారికి మనియార్డరు ద్వారా పంపవచ్చును. లేక,
2. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు బ్రాంచీలోగల బోర్డ్ ఆఫ్ ఆయుర్వేద (లేక బోర్డు ఆఫ్ హోమియోపతి) అకౌంటుకు, ట్రాన్సుఫరు ద్వారా అని వివరించి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో దేనిలోనైనా చెల్లించవచ్చును.

రిజిస్ట్రేషను కాలము :—

17—10—1961 తరువాత రిజిస్ట్రేషను పొందక ఆయుర్వేద, యునాని, సిద్ధ (ప్రకృతితో సహా) లేక హోమియోపతి వైద్యవృత్తి ననుసరించువారు శిక్షార్హులు అగుదురు. దరఖాస్తు పత్రములు వివరములకు తపాలాబిళ్ళలు పొందిన దరఖాస్తుదారుని పై ఏలాసములు గల కవరును రిజిస్ట్రారుకు పంపి పొందగలరు.

టి. శ్రీనివాసరావు,
రిజిస్ట్రారు.

మనస్సు

పాదులోనుంచి తప్పితే

ఉన్మాదం అవుతుంది

*వింత వేషం, వింత అలవాట్లు
*పిచ్చిగా చూడడం
*చింత, విచారం
*జ్ఞాపకశక్తి నశించుట
*ఆయోమయపు ఆలోచన
*ఆత్మనిగ్రహ రాహిత్యం
*విశ్రాంతి, మతి భ్రమణం

ఇవన్నీ ఉన్మాద లక్షణాలు
వాటిని ప్రారంభంలోనే
అంతమొందించండి

స్వయంగాగాని పోస్టుద్వారాగాని వీరిని సంప్రదించండి

కనిపెట్టినవారు :
కవిరాజ్
పండిత్
దుర్గాదత్తశర్మ,
వైద్యవాచస్పతి

NAVRATNA KALPA PHARMACY.
Jullundur City (India). 68

వినరా యీ వింత!

విశాఖపట్నంలో 29-11-60 మంగళవారం రాత్రి వేలకొలది ప్రత్యక్షంగా గమనించిన వింత :

పెదిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కనకలక్ష్మి గుడి దగ్గరనుంచి లక్ష్మీహాలువరకు ఒకే ఘుమాయింపు మల్లె, సంపెంగి, జాజిపూల తావులతో సుగంధ ధూప కర్పూర సువాసనలతో కమ్మని వాతావరణం ప్రజలకూ, ప్రేక్షకులకూ విస్మయ సంభ్రమాలతో ముంచింది.

ఆట జరుగుతున్నంతసేపూ హాలులో ఆ వాతావరణం అలాగే వుంది. ఆట ముగిసిన వెంటనే హాలు దగ్గరనుంచి ఆలయం వరకు ఆ సువాసనలు వెదజల్లుతూనే సాగిపోయాయి. ఏమిటీ యీ వింత అని సినిమా చూచివస్తున్న జనం అర్థంకాక తర్జనభర్జనలు పడుతూవుండగా, ఒక రిక్షావాడు పసుపు, కుంకుమ, పువ్వులు, పది వెండిరూపాయలతో వచ్చి, చెప్పిన విడ్డూరం యిది!

ఆయన కిరాయి వెతుక్కుంటూ కనకలక్ష్మి ఆలయంవీదుగా పోతూవుండగా ఆలయందగ్గరకు వెళ్ళేసరికి తనకు మైకంవచ్చిందట. తనుమైకంలో ఉండగా, ఎవరో పదహారేండ్లసుందరి గుడిలోనుంచి వచ్చి, రిక్షాఎక్కి 'కనకదుర్గ పూజామహిమ' ఆడుతున్న లక్ష్మీహాలుకు తీసుకువెళ్ళమందిట! హాలుదగ్గరకు రాగానే దిగి, సినిమావదిలేవరకు అక్కడే వుండమని హాలులోకి వెళ్ళిపోయిందట. ఆట పూర్తికాగానే అందరికంటె ముందుగా వచ్చి రిక్షాఎక్కి గుడి దగ్గర దిగి, గుడిలోనికి వెళ్ళిందట. అప్పుడు తన మైకం పోయి డబ్బులు యివ్వకుండా వెళ్ళిం దేమిటా అని అనుకుంటూ రిక్షాసీటు సరిచేస్తూండగా, రిక్షాలో తనకు ఆ పూలు, కుంకుమ, పది వెండిరూపాయలు కన్పించాయని చెప్పాడట. అదిచూచి, అక్కడవున్న జనులందరూ విస్మయపడిపోయారు. "కనకదుర్గ పూజామహిమ" మహిమకు సాక్షాత్తు కనకలక్ష్మి తరలి వెళ్ళిందని అందరూ అనుకుంటున్నారు. ఈ విధంగా జరుగుట యిది రెండవసారని కూడా చెప్పుకుంటున్నారు.

నేడే చూడండి

విఠల్ ప్రొడక్షన్సువారి

కనకదుర్గ
పూజామహిమ

నిర్మాత, దర్శకుడు :
బి. విఠలాచార్య

—పూర్తి రిలీజ్.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

పండిత్ యం. వి. విద్యానాథశాస్త్రి

జ్యోతిషరత్న, జ్యోతిషాచార్య జాతక—పెళ్లి — వాస్తు — ముహూర్తాదులకు — గ్రహ శాంతి చికిత్సలకు విజయవాడ గోల్డెన్ కేఫ్ లాడ్జిలో ప్రతి నెల 24 మొదలు 28 తేదీ వరకు సంప్రదించండి.

శ్రీ శారదా విద్యాపీఠం — ఏలూరు.

అమ్మకము

మావద్ద పుగాకు బ్యారమునకు సి అండ్ బి స్టైప్ పొయ్యిలకు గావలసిన స్పేర్‌పార్ట్స్ (సి ఐ. ప్లేట్స్, ఓవర్ పైప్స్, ఫైర్‌బార్సు, రెస్ట్స్, చానల్స్) వగైరా అతి నిపుణతతో తయారు కాబడి అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి.

శ్రీకృష్ణాశ్రమం, గుంటూరు—2.

కొల్లేరు ముంపు నివారణ, ఉప్పుటేరు లోతు చేసే పథకం

: x :

ప్రభుత్వం మంజూరు చేసిందని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నిడదవోలు, డిసెంబర్ 23 :—

"కొల్లేరు ముంపు ప్రమాదం తొలగించడానికీ, ఉప్పుటేరును లోతు చేయడానికీ ప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరు చేసింది. దీనికి 68 లక్షలు ఖర్చుకాగలదు" అని పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇక్కడ తెలియజేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో నిఎర్ర కాల్వ పథకం రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసి మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు అంగీకరించిందనీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అనుమతి కొరకు వేచియుందనీ, ఈ పథకంక్రింద అప్పుడే కొంత పనికూడా ప్రారంభించబడిందనీ, నిన్నసాయంత్రం ఇక్కడ హైస్కూలుఆవరణలో జరిగిన ఎర్రకాల్వ వరద నిరోధక రైతు మహాజన సభలో మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తెలియజేశారు.

ఈ మహా సభకు పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చిరుమామిళ్ల వెంకట నారాయణ అధ్యక్షత వహించారు. ఎర్రకాల్వ వరద నిరోధకరైతు మహాజన సభ కార్యదర్శి శ్రీ తాడిమేటి సూర్యకుమారశాస్త్రి మంత్రులకు, సభికులకు స్వాగత మిచ్చారు. సుమారు 30 గ్రామాల నుండి పదివేలమంది రైతులువచ్చి ఈ మహా సభలో పాల్గొన్నారు. ఎర్రకాల్వవరద నిరోధక సంఘ సహాయ కార్యదర్శి శ్రీ అయ్యగారి సూర్యప్రకాశరావు, ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్లకు సన్మాన పత్రాలను సమర్పించారు. పెండ్యాల పంపింగు స్కీము, నూతాల పంపింగు స్కీము, సంఘాలు, హైస్కూలుభవననిర్మాణసంఘం, కొవ్వూరుతాలూకా కాంగ్రెసు సంఘము, నిడదవోలు పంచాయితీ సమితి, పంచాయితీబోర్డు, తదితర ప్రజాసంస్థల తరపున మంత్రులకు సన్మాన పత్రాలను సమర్పించబడ్డవి. సభకు విచ్చేసినవారిలో శ్రీ సి.హెచ్. వి. పి. మూర్తిరాజు, ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్, అల్లూరి బాపినీడు, ఎ. వి. రాఘవులు, తుమ్మలపల్లి వీరభద్రరావు, శ్రీమతి అమ్మనరాజా గార్లు శ్రీ ఎల్. వి. కృష్ణయ్యర్, (స్పెషల్ చీఫ్ ఇంజనీరు) ఎన్. శ్రీనివాసరావు (సూపరింటెండెంటు ఇంజనీరు, ధవళేశ్వరం) కృష్ణారెడ్డి, ఒక్సెరు పై. ఎం. సర్వార్ ఖాన్‌గార్లు ఉన్నారు.

బాలికల ప్రార్థనానంతరం ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మాట్లాడుతూ ఇలాఅన్నారు:

"ప్రపంచ చరిత్రలో అనేక దేశాలు స్వాతంత్ర్యం సంపాదించు కొన్నాయి. మన భారతదేశం కూడా అందులో ఒకటి. అయితే భారత దేశం స్వాతంత్ర్యం సంపాదించుకున్న పద్ధతి వేరు. అది గాంధీతాతగారి అహింసా విధానంతోసంపాదించుకొన్నది. ఆనాడు స్వరాజ్యం కోసం పోరాడినప్పుడు పల్లె ప్రజలకు ఏమీ సౌకర్యాలు లేవని ప్రచారం చేశాము. స్వాతంత్ర్యయోధులలో ప్రధానవ్యక్తి నెహ్రూ నేడు ప్రపంచశాంతి దూతగా పరిగణింపబడు తున్నారు, పల్లెప్రజలకు ఆనాడు ఆయన చేసిన వాగ్దానం మరచిపోలేదు. నేటి ప్లాను కార్యక్రమాలు పల్లెగ్రామాలకే పరిమితమై ఉన్నాయి. పల్లె ప్రజల అభివృద్ధికి, అధికాహారోత్పత్తికి కృషిజరుగు తున్నది.

ఇక బీదవారి సంగతి. బీదలకు బంజరులు ఇచ్చే కార్యక్రమం అంతా ఒక్క సంవత్సరంలో ముగిసింది. హరిజనులకు కూడా తగిన విద్యాసౌకర్యాలు, ఉద్యోగాలలోను ప్రాముఖ్యత నిచ్చి కొన్ని స్థానాలు వీరి కొరకు కేటాయించాం. అంటరాని తనం నిర్మూలనానికి కృషి చేస్తున్నాం. చర్మకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు ఖాదీ కమిషన్ ఒక కోటి రూపాయలు మంజూరు చేసింది. ప్రజల సుఖజీవనానికై నేటి మన కృషి ప్రభుత్వం చేస్తున్న దీనికి మీ సహకారం ఎంతైనా అవసరం.

శ్రీ అల్లూరి ప్రసంగం

పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఎర్ర కాల్వ ప్రణాళిక ఈ నాటిది కాదు. ఇటువంటి స్కీములే ఇంకా అనేకం ఉన్నాయి. వీటి కొరకు నేను ఇదివరలో మద్రాసు శాసన సభలో పోరాడాను. ఇప్పుడు సంజీవయ్య ప్రభుత్వంలో అవి రూపొంది అమలు జరుపబడుతున్నాయి. ఈ ప్రణాళికల అమలుకు నేను అధిపతిగా ఉండడం నా భాగ్యం. ఉపన్యాసాలుతేలిక. కాని కార్యాచరణకష్టం. ఆంధ్రదేశం—అందులో పశ్చిమ గోదావరిజిల్లాకు ధాన్యాగారమని పేరు. కాని ఇది నిజంగాదు. అనేక మెట్ట గ్రామాలు నీరు లేక అలమటిస్తున్నాయి. నేను కొన్ని పథకాలకు కృషిచేస్తే, ఆయన జిల్లా అయిన పశ్చిమ గోదావరి జిల్లాలోనే అన్ని ప్రణాళికలు అమలు జరుపుకొంటున్నారని స్వారేజీస్కీము కూడా తమ జిల్లాలోనే ప్రవేశపెట్టుకొన్నారని కొందరు అంటున్నారు. నిజంగా రాయలసీమకంటెనే పశ్చిమ గోదావరిజిల్లాలోకూడా వెనుకబడ్డ ప్రాంతంఉంది. కొన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి కూడా లేదు. వెనుకబడ్డ ప్రాంతాల, పేద ప్రజల పక్షపాతి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు. వారి ముద్రలేనిదే ఏస్కీము అమలు గాదు. మంత్రులు మంజూరు చేసినా ముఖ్యమంత్రి ఆమోద ముద్రపడాలి. అయినే ముంజిల్లాకు యీ స్కీములన్నీ మంజూరు చేశారు.

ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా పంపగలుగుతున్నాం. మన ప్రస్తుత గోదావరి ఉధృతం వల్ల ఏ సమస్యలు తీరవు. సహజంగా రూపొందించే ప్రాజెక్టులు కట్టుకోవాలి. మాచర్లనూ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఈ ఎర్రకాల్వ ప్రాజెక్టు మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడింది. దీనికి 60 లక్షల రూపాయలు ఖర్చుకాగలదు. దీని వల్ల 11,500 ఎకరాలు వరద ప్రమాదంనుండి రక్షింపబడుతుంది. 9వేల ఎకరాలు సాగు కాగలదు. అప్పుడే 20 లక్షల రూపాయలను మంజూరు చేసింది. కొవ్వూరురోడ్లువేయ బడుతున్నాయి. ఆఫీసర్ల భవనాలు కూడా నిర్మింపబడు తున్నాయి.

ఇంక పెండ్యాల పంపింగు స్కీముక్రింద 6,625 ఎకరాలు సాగు కాగలదు. దానికి 9లక్షల 92వేల రూపాయలు ఖర్చవుతుంది. దీనివల్ల ఇక నూటికి 18½ ఆదాయం వస్తుంది.

ఇక రాష్ట్రప్రణాళికలన్నింటి లోను లాభ

(మిగతా 3 వ పేజీలో)

ప్రజల రాజ్యం

(మన విలేఖరి)

నిడదవోలు, డిసెంబరు 24:—

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇక్కడ ఎర్రకాల్వ వరద నిరోధక రైతు మహాజన సభలో ఇలా అన్నారు "ప్రభువుల వద్దకు మంత్రుల వద్దకు నేడు ప్రజలు రానక్కరలేదు. ప్రజలవద్దకే ప్రభువులు వచ్చే రోజులు యివి. అందుకే, బ్లాకు ఆఫీసర్లు మీవద్దకే వస్తున్నారు. ప్రజలు అలుసుకుంటే ప్రభుత్వాన్ని దించగలరు; ఎక్కించగలరు కూడా. ఓటువాక్కు తప్పబడింది. మీరు ఎటువంటి రాజ్యం కావాలని ఓటు వేస్తే ఆటువంటి రాజ్యం వస్తుంది."

రాజస్థాన్ కాలవ ప్రస్తావన

న్యూఢిల్లీ, డిసెంబరు 22:—

సింధుజలాల ఒప్పందం ఫలితంగా రాజస్థాన్‌కు నీరు సరఫరా చేసే కాలవ ఎండిపోతున్నదనీ, అక్కడ గొఱ్ఱెల బావులను తింటున్నారనీ వినవస్తున్న వార్తలను గూర్చి ఒక సభ్యుడు నేడు లోక్‌సభలో ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ జై. శుక్‌లాల్ హాతిని ప్రశ్నించగా, ఆయన ఈ విషయమైన సమాచారం ప్రభుత్వానికి అందలేదని సమాధాన మిచ్చారు.

గుంటూరులో స్టేడియం నిర్మాణం

: x :

ధనం వసూలుకు ఒక సంఘం ఏర్పాటు చేయబడిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

గుంటూరు, డిసెంబర్ 23:—

గుంటూరులో స్టేడియం నిర్మాణం ఖర్చుకు ధనం వసూలు చేయ డానికి ప్రముఖులతో కూడిన ఒక సంఘం ఏర్పాటు చేయ బడిందని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ఆంధ్ర ప్రదేశ్ క్రీడామండలి వారు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఒక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన స్వాధిరంగా ప్రకటించారు.

గుంటూరులో నిర్మింపబడగల స్టేడియంకు మూడులక్షల రూపాయలు ఖర్చు చేయ బడుతుంది.

ఆంధ్ర ప్రదేశ్ లాన్ టెన్నిస్ సంఘంవారి ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన రాజకుమారి అమృత్‌కౌర్ టెన్నిస్ కోచింగ్ కేంద్రానికి కూడా ఆర్థికమంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 24:—

వేరుశనగపప్పు 240.86 కిలో గ్రాములు క్యాండి	
కోరమాండల్	73 నుంచి 73.50 వరకు
(మీడియం)	70 నుంచి 70.50 వరకు
వేరుశనగకాయ 226.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగారికి	438.00
తిరువత్తూరు ఆముదాలు	350.00
16.5 కిలో గ్రాముల డబ్బా క్రీన్ ఎం. ఎస్.	48.00
రాజా అరోస్	47.00
వేరుశనగకేకు	27.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంకడ్డీ 10 గ్రాములు	117.00
మూసాబంగారంకడ్డీ 10 గ్రాములు	114.25
వెండికడ్డీ రెడీ(1 కిలోగ్రాము)	196.50
,, చిల్లరధర (10 గ్రాములు)	2.00

భార్య ముక్కు కోసిన భర్త

పోలీసులు అన్వేషిస్తున్నట్లు వార్తలు

హైదరాబాద్, డిసెంబరు 23:—

తనతో పాటు అత్తవారింటికి రావడానికి నిరాకరించిన భార్య ముక్కుకోసిన అబ్దుల్ ఖుద్దూస్ అనే వ్యక్తి కొరకు నగర పోలీసులు అన్వేషణ సాగిస్తున్నారు. అబ్దుల్ ఖుద్దూస్ కిష్టన్ బాగా ప్రాంతంలో ఉన్న తన మామ గారి గృహానికి వెళ్ళి భార్యను తనతో పాటు వెంటనే వచ్చి వేయమని కోరాడు. తనకు ఇబ్బంది ఉన్నదని భార్య అతని వెంట రావడానికి నిరాకరించగా ఖుద్దూస్ ఆమెముక్కు కోశాడని పోలీసులు చెబుతున్నారు.

విపణి వీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 24 :—

తాపాన్టీల్ ఆర్మనరీ—	రు. 140.00
ఇండియన్ ఐరన్—	రు. 23.20
వెండి (పుష్య)—	రు. 194.34
బంగారం (పుష్య)	రు. 114.75
ప్రత్తి జరిల్లా (ఏప్రిల్)	609.25
వేరుశెనగ (ఫిబ్రవరి)	217.25
ఆముదాలు (మే)	177.50

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 24

వడ్లగింజ పెసలు బస్తా		44.50—44.00
(మెట్ట) పెసలు		46—00
పల్లపెసలు పీలాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

విజయవాడ బులియన్ మార్కెట్

మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	134—50
సావరిన్	91—00
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

సర్వాయపాలెంలో బ్రాంచి పోస్టాఫీసు

సర్వాయపాలెం, డిసెంబరు 22 :—

సర్వారాయపేటకు సమీపములో నున్న సర్వాయపాలెములో ఇటీవల క్రొత్తగా బ్రాంచిపోస్టాఫీసు ఏర్పాటుచేసిన పబ్లిక్‌డివిజనుపోస్టలు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. వి. ఎస్. మూర్తిగారు ప్రారంభించారు.



ముక్కోటి ఆంధ్రులకు సంక్రాంతి శుభసందేశం!

11. వ బ్రహ్మాండమైన అఖిలభారత ఛాంపియన్‌షిప్
కుస్తీ టోర్నమెంట్సులో పాల్గొనుటకు ఆంధ్రప్రదేశ్ గుంటూరు పట్టణమునకు

భారత దేశపు అన్ని రాష్ట్రములనుండి అద్వితీయమైన గొప్ప గొప్ప మల్లయోధులు వస్తున్నారు.

గుంటూరు స్వరాజ్ - మైదానంలో (మున్సిపల్ గాంధీ పార్కు)

1961, జనవరి 9 సోమవారంనుండి 1961 జనవరి 15 ఆదివారం వరకు వరుసగా ప్రతిదినము 7 రోజులు ఛాంపియన్‌షిప్ పోటీలు జరుపబడును.

యిదివరలో మీరు చూచిన అంతర్జాతీయ ఫ్రీస్టయిల్ ప్రదర్శనపు కుస్తీలులాంటివికావు—ఇప్పుడు ఈ కుస్తీలు చూచిన ప్రజలు "భారతదేశ భీమబలులు-అఖండ విజేతలు" గామా, కరీంబక్సు, కికార్‌సింగ్, గులాం మొదలగు పేరెన్నికగన్న వస్తాదులు పోట్లాడిన రీతులను తిరిగి చూడగలుగు గొప్ప మహదవకాశము.

పంజాబ్, పాటియాలా, ఉత్తరప్రదేశ్, లక్నో, ఢిల్లీ, కొల్హాపూర్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్, జబల్పూర్, బొంబాయి, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మైసూర్, కేరళ, మద్రాసు మరియు, మన భారత సైనిక దళము (మిలిటరీ) నుంచి అద్వితీయమైన మల్లయోధులు దాదాపు 18 రాష్ట్రములనుండి ఈపోటీలలో పాల్గొనుచున్నారు.

ఈ పోటీలలో గెలుపొందినవారిని ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్, వగైరా ఆదితర దేశములనుండి రానున్న గొప్ప గొప్ప వస్తాదులతో ఇప్పుడు మన గుంటూరు పట్టణమున ఈ పోటీలలో ఛాంపియన్‌షిప్ పొందిన మల్లయోధులతో పెద్దపోటీలు జరుపబడును. పెద్దపోటీలలో గెలుపొందిన భారతీయ మల్లయోధులను జపాను ముఖ్యపట్టణమైన టోకియోలో జరుపబడు 87 రాజ్యముల ప్రపంచ ఒలింపిక్ పోటీలకు పంపబడెదరు. ఈ పోటీకుస్తీ లన్నియూ, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి సమక్షమున ప్రతిదినమూ, మన గుంటూరు పట్టణములోనే జరుపబడును.

ఇటువంటి సదవకాశము పోగొట్టుకొనకండి.

VARIETY'S

మన దేశంలో బాధ్యతనెరిగి లేని గౌరవ చట్టాలను వివరించి ఆయనకున్నంతగా మరెవరికీ సునిశిత బుద్ధి. మన కొత్త ర

(మిగతా 3 వ పేజీలో)

and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor : Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR

ఉపయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808410

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఆధికార నియుక్తులగు ఏజంట్ల ద్వారా		పోస్టు ద్వారా రూ.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

సంపుటి: 25 సంచిక: 356 ★ విజయవాడ 26-12-1960 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

చైనా కబంధహస్తం

న్యూయార్క్, డిసెంబర్ 25:—

1961 లో ఆసియా, ఆఫ్రికా దేశాలలోని రంగుజాతుల వారంతా రష్యా ప్రభావానికి లోబడి, ఆదేశ నాయకత్వంక్రింద చైనా పట్ల తమ సంఘీభావాన్ని ప్రకటిస్తారని హెన్రీ సి. రాబర్ట్స్ అనే యోగదృష్టిగల ఒక జోస్యుడు నిన్నటిదినం ఇక్కడ జోస్యం చెప్పాడు. 2025 సంవత్సరంనాటికి చైనా, రష్యా ఉత్తరప్రాంతాన్ని, స్కాండినేవియా దేశంలో పూర్తిగా కబళిస్తుందనికూడా అతడు జోస్యంచెప్పాడు.

యూనిటీ ఫ్రంట్‌వారి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి

దోషులను కాంగ్రెస్‌నుంచి వెలివెయ్యాలనికూడా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి శ్రీ అల్లూరి సూచన

ఏలూరు బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ పళ్లంరాజు, రామచంద్రారెడ్డి ప్రభృతుల ప్రసంగాలు

(ఆంధ్రప్రభ విలేఖరి) ఏలూరు, డిసెంబర్ 24—

"యూనిటీఫ్రంటువారు మా అందరిమీద 23 ఆరోపణలను చేసి కాంగ్రెసుఅధ్యక్షులకు సమర్పించినట్లు వివరాలతో ప్రకటించారు. వాటిని విచారించవలసిందిగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులను అర్థిస్తున్నాను. తప్పుచేసినవారిని కాంగ్రెసులోనుంచి తరిమివేయండి. ఆధారంలేకుండా అసత్యమైన ఆరోపణలను వారు చేసినట్లు రుజువైనపక్షంలో ఆ చేసినవారు ఎంతపెద్దనాయకులైనాసరే కనీసం ఆరు సంవత్సరాలు అయినా కాంగ్రెసులో ఉండకుండా శిక్షించండి" అంటూ నిన్నరాత్రి స్థానిక కాంగ్రెసుభవన ఆవరణలో జరిగిన బహిరంగ సభకు అధ్యక్షతవహిస్తూ పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఉద్ఘాటించారు.

సమావేశం నూతనంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ మల్లిపూడి పళ్లంరాజుగారిని సన్మానించే నిమిత్తం ఏలూరు పట్టణ కాంగ్రెసు యాజమాన్యం క్రింద ఏర్పాటు గావించబడింది.

స్థానిక కాంగ్రెసు భవన ఆవరణ కన్నులపండువుగా జాతీయ జెండాలతో, పచ్చని తోరణాలతో రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించబడింది.

సన్మానసభకు కొన్ని వేలమంది స్త్రీ, పురుషులు హాజరయ్యారు. స్కౌటు బాలికాబాలురు బారులుదీర్చి సైనిక వందనములతో సభకు విచ్చేసిన మంత్రివర్యులకు స్వాగత మిచ్చారు.

జిల్లా కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ కొవ్వుల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బొల్ల భీమేశ్వరరావు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. పళ్లంరాజు పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, వ్యవసాయశాఖామాత్యులు శ్రీ నూకల రామచంద్రారెడ్డిగార్లకు స్వాగతమిచ్చి పూలమాలలనువేసి వేదికవరకు తీసుకువెళ్ళారు.

ప్రార్థనతో సమావేశం ప్రారంభించబడింది. బాలికారత్నములు నృత్యగీతంతో మంత్రివర్యులను పూలతో సుగంధ ద్రవ్యములతో సత్కరించి తిలకములను దిద్ది హారతి నిచ్చారు.

పిదప వివిధ కాంగ్రెసు మండలులు, ఇతర స్థానిక సంస్థలు, వ్యక్తులు, పూలహారాలతో మంత్రులను ముంచెత్తినారు. స్వాగతపత్రాలను సమర్పించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బొల్ల భీమేశ్వరరావు చందన [illegible] శ్రీ పళ్లంరాజుగారికి [illegible] సన్మానించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు తమ ఉపన్యాసంలో ఇలా ప్రసంగించారు

"ఏలూరు పౌరులు మాకు ఇచ్చిన స్వాగతానికి నా వందనాలు. 40 ఏండ్లుగా దేశసేవ చేస్తున్న ప్రసిద్ధ కాంగ్రెసు వృద్ధులు శ్రీ పళ్లంరాజు గారిని సన్మానించడం చాలా సంతోషకరంగా ఉంది. చక్కటి ఏర్పాట్లు చేశారు. బారులు దీర్చి నిలబడి మాకు స్వాగతమిచ్చిన బాలికామణుల క్రమశిక్షణను చూసి నాకు చాలా ఆనందం కల్గింది. ఈ బాలికలను [illegible] క్రమశిక్షణ [illegible]. ఈనాడు కాంగ్రెసులో క్రమశిక్షణ చాలా కొరతబడింది. కాంగ్రెసు వారే కాంగ్రెసు ప్రభుత్వాలను విమర్శిస్తున్నారు. పరిపాలనలో తప్పులున్నాయని అంటున్నారు. ఉన్న కొలదికాలంలో చేయగలిగినంత చేస్తున్నాం. [illegible]

(మిగతా 3 వ పేజీలో)

ఏలూరులోని జిల్లాపరిషత్తు ఆవరణలో పశ్చిమ గోదావరిజిల్లా సాంద్రవ్యవసాయ పథకమునకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం

శ్రీమతి ఎలెన్ రాయ్ హత్యకు కారణాలు

డెహ్రాడూన్, డిసెంబరు 25 —

శ్రీమతి ఎలెన్‌రాయ్ హత్యకు కారణాలేమై ఉంటాయో ఇంతవరకు పోలీసుల వూహకు అందడం లేదు. కేంద్ర ఇంటలిజెన్సు శాఖ అధికారులు, ఇక్కడకువచ్చి, స్థానిక పోలీసుల సహాయంతో ఈ సంఘటనను గురించి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీమతి ఎలెన్‌రాయ్, తనభర్త శ్రీ ఎం. ఎన్. రాయ్ ముద్రిత వ్యాసాలను సంకలిత పరచింది. వాటిని 1961 ప్రారంభంలో ప్రచురించడానికి ఆమె ప్రయత్నాలను కావించినది.

హత్యజరిగిన రోజున ఆమె తన స్నేహితులతో మాట్లాడుతూ రాడికల్ హ్యూమనిస్టు కేంద్రాలైన బొంబాయి, కలకత్తా, ఢిల్లీలను త్వరలో సందర్శించ గలనని తెలియచేశారు

కొత్త వందరూపాయలనోట్లు

బొంబాయి, డిసెంబరు 25 —

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, త్వరలోనే [illegible] చేయనున్నట్లు యివాళ ప్రకటించింది. [illegible] చలామణిలో వున్న వందరూపాయల నోట్ల సైజులోనే కొత్తనోట్లుకూడా ఉంటాయి.

ఆదర్శ పురుషుడు అయ్యదేవర కాళేశ్వరరావు

విజయవాడ సన్మానసభలో పుర ప్రముఖుల ప్రశంసలు

విజయవాడ, డిసెంబర్ 25—

ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షులు, పద్మభూషణ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుపంతులుగారికి ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు 'డాక్టరేట్' గౌరవపట్టం సమర్పించి సత్కరించిన సందర్భాన్ని పురస్కరించుకొని, నేటిసాయంకాలం విజయవాడ పాత బస్తీలోని లక్ష్మీనారాయణ వైశ్య కల్యాణమందిరంలో సన్మానసభ జరిగింది.

విజయవాడ పురపాలక సంఘం తరఫున ఏర్పాటైన ఈ సభకు [illegible] ఆధ్వర్యాన జరిగిన యీ సన్మాన సభకు శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ గోకరాజు సుబ్బరాజుగారు అధ్యక్షత వహించారు. సభకు ముందు అల్పాహార విందు జరిగింది.

శ్రీమతి [illegible] ప్రార్థనతో సభ ప్రారంభమైంది.

శ్రీ [illegible] స్వాగతం చెప్పారు. శ్రీ జి. ఎస్. రాజు తమ ప్రసంగంలో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారికి [illegible] సన్మానం జరగడం [illegible] వారిని ఆదర్శంగా [illegible] కర్తవ్యమని అన్నారు.

శ్రీ [illegible] వెంకటసుబ్బారావు ప్రసంగిస్తూ "పంతులుగారు మంత్రి పదవిని స్వీకరించి [illegible] భాగ్యం ఏనాడో కలుగవలసింది. [illegible] పంతులుగారిని ఆదర్శ [illegible] భావించి మనం నడుచుకోవాలి. విజయవాడ అభివృద్ధికి పంతులుగారు ప్రయత్నించాలని వినయపూర్వకంగా కోరుతున్నాను." అన్నారు.

శ్రీ [illegible] భావనారాయణ ప్రసంగిస్తూ "శ్రీ కాళేశ్వరరావు గారు అనేక ఉద్యమాలలో [illegible] పని చేశారు. ఆయన భాషా రాష్ట్ర ఉద్యమ నాయకుడు. విశాలాంధ్ర నిర్మాణానికి [illegible] అందరిని సంఘటిత పరచిన [illegible]." అన్నారు.

'ఆంధ్రప్రభ' సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య తమ ప్రసంగంలో శ్రీ పంతులు గారిని ఇలా ప్రశంసించారు: "పంతులుగారి వయస్సు పెరిగిన కొద్దీ ఆయన సుగుణ పుంజం పండుతున్నది. [illegible] ఇలాంటి వారు కొద్దిమంది మాత్రమే వుంటారు. ప్రకాశం పంతులుగారు అటువంటి వారిలోఒకరు. [illegible] దేశంలో ఏ రాష్ట్రంలోను ఏ శాసన సభాధ్యక్షునికి లేని గౌరవం వీరికిలభించింది. [illegible] ఆయనకున్నంతగా మరెవరికీ లేదు. [illegible] కొత్త రాష్ట్రానికి [illegible]

(మిగతా 3 వ పేజీలో)

బాబూజీ



"మంచిదే: ఎక్స్‌ప్రెస్ డెలివరి ఉత్తరాలసర్వీసు తపాలా శాఖకు లాభసాటిగా లేకపోతే నిలిపి వేయండి-ఆ సర్వీసు మాకు మాత్రం ఎన్నడూ లాభదాయకంగా లేదు!"

స్టాన్లీవిల్లి ప్రభుత్వ నాయకునికి రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ వాగ్దానం

కాంగో ప్రజలకు, ప్రభుత్వానికి రష్యా సర్వవిధాల సాయం చెయ్యగలదని సూచన

లండన్, డిసెంబర్ 24—

కాంగోలీస్ ప్రజలకు అక్కడి న్యాయబద్ధమైన ప్రభుత్వానికి సోవియట్ ప్రభుత్వం సాధ్యమైన సర్వ సహాయాన్ని కొనసాగించి సమర్థిస్తూనే వుండగలదని సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడు శ్రీ పాట్రిస్ లుముంబావద్ద లోగడ ఉపప్రధానిగా వున్న శ్రీ ఆంటోయిన్ గిజెంగాకు తెలియజేశారు.

కాంగో రాజధాని తాత్కాలికంగా స్టాన్లీవిల్లికి మార్చినట్లు వివరిస్తూ శ్రీ గిజెంగా పంపిన సందేశానికి సమాధానంలోనే శ్రీ కృశ్చేవ్ పైవిధంగా జవాబిచ్చారని మాస్కో రేడియో ప్రకటించింది

శ్రీ పాట్రిస్ లుముంబాకు పలుకుబడి ప్రాబల్యాలున్న స్టాన్లీవిల్లిలో పరిస్థితి ప్రశాంతంగా, శ్రీ లుముంబా సోదరుడు లూయీ లుముంబా, శ్రీ బెర్నార్డ్ [illegible] అదుపులో వుందని ఈ మాహారంలోనే ప్రకటించబడింది

కాంగో న్యాయబద్ధమైన ప్రభుత్వానికి తానే ప్రతినిధిని శ్రీ గిజెంగా డిసెంబరు 13 వ తేదీని ప్రకటించివున్నాడు

"ఇంపీరియలిస్టు రాజ్యాలు ఆదేశించగా కాంగోపై దురాక్రమణ కొనసాగించడం [illegible]" అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

శ్రీ ఫతేసింగ్ నిరాహారదీక్ష

న్యూఢిల్లీ, డిసెంబరు 24—

లోక్‌సభ డిప్యూటీ స్పీకరు సర్దార్ హుకుం సింగ్ నేడు ప్రధాని నెహ్రూను కలుసుకుని శ్రీ ఫతేసింగు నిరాహారదీక్షను విరమించేటట్లు చేయడానికి ఏదో ఒక మార్గాన్ని ఆలోచించాలని యాచించినట్లు తెలుస్తున్నది

దేశ సమైక్య సాధనకు నిరంతర కృషి

వర్కింగ్‌కమిటీ భావనగర్ కాంగ్రెసు మహాసభకు సమర్పించనున్న తీర్మానాల ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 25:—

కులమతతత్వాలు, ప్రాంతీయ దురభిమానం, భాషా వైషమ్యాలు వంటి జాతీయ విచ్ఛిన్నకర పోకడలను ప్రజలు సమైక్యంగా ప్రతిఘటించాలని కోరుతున్న తీర్మానాన్ని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు ప్రకటించింది. ఈ తీర్మానాన్ని భావనగర్ కాంగ్రెసు మహాసభలో ప్రవేశపెడతారు.

'జాతీయ సమైక్యత' 'తృతీయ ప్రణాళిక' 'పంచాయతీ రాజ్' అనే అంశాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మూడు తీర్మానాలనుతయారు చేసింది. యీ మూడు తీర్మానాలను భావనగర్ మహాసభలో ప్రవేశపెడతారు.

భావనగర్ మహాసభలో ప్రవేశపెట్టేముందు విషయ నిర్ణయ సభలో యీ తీర్మానాలను చర్చించి అవసరమైన మార్పులు చేస్తారు. నేడు యీ తీర్మానాల పాఠాలను ప్రచురణార్థం విడుదల చేశారు.

[illegible] ఓటింగు పద్ధతిపై నెలకొన్న ప్రజాస్వామ్య వ్యవస్థ కొంతవరకు యీ విచ్ఛిన్న ధోరణుల వ్యాప్తికి దోహదం చేసినదని, జాతీయ సమైక్యత, ఆర్థికాభివృద్ధి సాధనకు యీ ధోరణులు ఆటంకంగా పరిణమించినవని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ హెచ్చరించింది.

[illegible] తమ స్వార్థ ప్రయోజనాలకై వినియోగించుకునే ప్రమాదం వున్నందున, దేశంలో మైనారిటీ వర్గాల వారందరికీ ఉద్యోగాలలో న్యాయం కలిగేటట్లు చూడాలని తీర్మానంలో పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ ఎన్నికలు మొదలుకొని జనరల్ ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే సమయంలో కూడా మైనారిటీ వర్గాలకు తగు స్థానం కల్పించాలని అభ్యర్థించారు.

కులమత శక్తుల సంఘర్షణ ఫలితంగా దేశవిభజన జరిగిన వాస్తవాన్ని కాంగ్రెస్‌వాదులు విస్మరించరాదని వర్కింగ్ కమిటీ హెచ్చరించింది. దేశ సమైక్యతకు ప్రమాదకరమైన రాష్ట్రీయభాషా దురభిమానాన్ని, కులమత తత్వాలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటాన్ని కాంగ్రెస్‌వాదులు సాగించాలని తీర్మానంలో అర్థించారు.

తృతీయప్రణాళిక

తృతీయ ప్రణాళికపై ఆమోదించిన తీర్మానంలో అత్యవసర పదార్థాల ధరలు పెరిగిపోకుండా చూడాలని, అవసరాలను మించి వాడకాన్ని తగ్గించాలని వర్కింగు కమిటీ అర్థించింది. ఆహారధాన్యాలు, పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలలో దేశం స్వయం సమృద్ధిని సాధించినప్పుడే పారిశ్రామికాభివృద్ధి

(మిగతా 3 వ పేజీలో)

కొత్తప్రభుత్వ స్థాపనకు నేపాల్ రాజు కృషి

ముగ్గురు సభ్యులతో మంత్రి మండలిని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారట

(ఆంధ్రప్రభ విలేఖరి) ఖాట్మండూ, డిసెంబరు 25:—

ముగ్గురు సభ్యులతో కూడిన మంత్రి మండలినొకదానిని ఏర్పరచడానికి నేపాల్ రాజు మహేంద్ర నిశ్చయించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రేపు మధ్యాహ్నం దేశంలో నెలకొల్పనున్న నూతన ప్రభుత్వం గురించి ఆయన ఒకప్రకటన చేస్తారు.

పోయిన ఆగస్టు నెలలో శ్రీ కొయిరాలా మంత్రివర్గంనుండి రాజీనామా యిచ్చిన డాక్టర్ తులసీగిరి, పార్లమెంటులో నేపాల్ కాంగ్రెసు పార్టీ చీఫ్‌విప్‌గా పనిచేసిన శ్రీ విశ్వబంధు తాపా వాషింగ్టన్‌లో రాయబారిగా ఉన్న శ్రీ ఋషికేశ్ షా ఈ మంత్రి మండలిలో సభ్యులుగా ఉంటారు.

అమెరికాలో ఉన్న శ్రీ ఋషికేశ్ షా రేపు ఖాట్మండూ నగరానికి రాగలరని తెలుస్తున్నది.

శ్రీ విశ్వబంధు తాపా ఇటీవల జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనడానికి నేపాల్ ప్రతినిధివర్గంలో సభ్యుడుగా వెళ్ళారు. శ్రీ కొయిరాలా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసిన అనంతరం దేశమంతటా అరెస్టయిన రాజకీయ నాయకులలో శ్రీ విశ్వబంధుతాపా కూడా ఒకరు. ఈయనవలెనే శ్రీ తులసీగిరికూడా అరెస్టయారు. కాని అరెస్టయిన కొద్ది గంటలలోనే ఇరువురు విడుదలయ్యారు.

నేపాల్‌రాజు తన ప్రకటనలో ప్రధానంగా నూతన పరిపాలనా వ్యవస్థ గురించి వివరిస్తారని తెలుస్తున్నది. ఇకమీదట తాననుసరించబోయే విధానాన్ని యీ ప్రకటనలో స్పష్టం చేయగలరంటారు.

యీ కొత్త మంత్రివర్గానికి ఎవరు నాయకుడుగా వుంటారో తెలియడంలేదు. కాని ఒకటిమాత్రం స్పష్టం. నేపాల్ రాజు ఏదో ఒక ముఖ్యమైన పదవిని కొన్నాళ్లపాటు నిర్వహిస్తారనటంలో సందేహం లేదు.

బెల్జియంలో దాదాపు విప్లవ పరిస్థితి

పలు ప్రాంతాలలో చెలరేగిన సంఘర్షణలను అణచడానికి సైనికదళాల తరలింపు

బ్రస్సెల్స్, డిసెంబర్ 24 —

బెల్జియంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె ఫలితంగా దాదాపు విప్లవ పరిస్థితులు ఏర్పడినట్లు వార్తలవల్ల తెలుస్తున్నది.

దేశంలోని అనేక ప్రాంతాలలో సంఘర్షణలు చెలరేగినందువల్ల, వీటిని అణచడానికి ప్రభుత్వం సైనిక దళాలను, పోలీసు దళాలను తరలించవలసిన అవసరం ఏర్పడింది.

ఈ విపత్కరపరిస్థితులను చర్చించడానికి మంత్రివర్గం అత్యవసరంగా సమావేశమైందికూడా.

సమ్మె ప్రారంభమైంది అయిదవ రోజు. రైలుమార్గాలపై సమ్మెదారులు పెద్దరాళ్ళను అడ్డంగా ఉంచినందున రైలుమార్గాలను, వంతెనలను రక్షించడానికి సైనిక దళాలను తరలించే విషయాన్ని కూడా ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలియవస్తున్నది.

దేశంలోని పరిశ్రమలలో హెచ్చుభాగం వున్న రెడ్‌బెల్ట్ ప్రాంతంలో ఉద్రిక్తపరిస్థితి మరింత తీవ్రతరంగా ఉన్నదనీ, ఈ ప్రాంతములోని కర్మాగారాలన్నీ మూసివేయబడినవనీ వార్తలవల్ల తెలుస్తున్నది.

మాన్స్, లీజ, మొదలైన ప్రాంతాలలో సమ్మెదారులు దుకాణదారులు దుకాణాలను మూసేటట్లు చేయడానికై రాళ్ళతో కిటికీల అద్దాలను పగులగొట్టడానికి తలపడగా, ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన పోలీసులు వారితో సంఘర్షణకు దిగవలసిన అవసరం కలిగింది.

దేశం యావత్తూ ప్రతిష్టంభన

ప్రభుత్వం వ్యయకర్తన చర్యలకు వ్యతిరేకంగా ప్రతిపక్షంవారు సాగిస్తున్న సమ్మెఫలితంగా దేశం యావత్తూ ప్రతిష్టంభన ఏర్పడింది. తంతి తపాలా సంబంధాలు, రైళ్ళ రాకపోకలు నిలుపు చేయబడ్డాయి

సమ్మెఫలితంగా దేశంలో దాదాపు విప్లవపరిస్థితి ఏర్పడినదని ఒక ప్రభుత్వ ప్రతినిధి అనధికారరీత్యా తెలియజేశారు.

1950 లో మూడవ లియోపాల్డ్ రాజాధిపత్యంపై వివాదం వచ్చినప్పుడు దేశంలో ఏర్పడిన అంతర్యుద్ధ పరిస్థితులను ఇప్పటి పరిస్థితులు గుర్తుకు తెస్తున్నవని ఆయన అన్నారు.

గ్యాస్టన్ ఐస్కెన్స్ మిశ్రమ మంత్రివర్గంలోని కాథలిక్, లిబరల్ మంత్రులు తిరుగుబాటుకు దారి తీస్తున్న ఈ సమ్మెకు సమ్మతించరానికూడా ప్రభుత్వ ప్రతినిధి అన్నారు

అయితే, వ్యయకర్తన చర్యలను అమలుచేసే విషయంలో మినహాయింపు లేవి ఉండవని శ్రీ ఐస్కెన్స్ అన్నారట.

ఇది యిలా ఉండగా, జర్మనీ సరిహద్దు వద్దనున్న వెర్వీర్స్ వద్ద వేలాదిమంది సమ్మెదారులు అంతర్జాతీయ గీతం ఆలాపిస్తూ నగరవీధులలో ఊరేగింపు జరిపారు. "తుదివరకు పోరాటం సాగిస్తామని" బహిరంగసభలో ప్రతిజ్ఞ చేశారు. ఈ వూరేగింపు జరపడానికి ముందు సమ్మెదారులకూ, పోలీసులకూ, నగర వీధులలో ఘర్షణ జరిగింది.

పరిశ్రమలూ, ఫ్యాక్టరీలు, ఎక్కువగాఉన్న 'రెడ్‌బెల్ట్' ప్రాంతంలో ఉద్రిక్తులైన లోహ కర్మాగారాల కార్మికులు నామూర్‌వద్దనున్న పాలిసోలో ఒక ఫ్యాక్టరీపై దాడి చేశారు. ఒక సమ్మెదారు యజమాని ముఖంమీద సుత్తితో కొట్టి తీవ్రంగా గాయపరిచాడు.

మాన్స్ పరిసర ప్రాంతములోని బొగ్గుగనుల వద్ద ప్రదర్శకులు కార్లను ఆపుచేసి, టైర్లకు చిల్లులు పొడిచారు. బరువైన టైర్లను రైల్వే లెవెల్ క్రాసింగులవద్ద వంతెనలవద్ద రైళ్ళను పోనివ్వకుండా అడ్డంగా ఉంచారు.

సమ్మెదారులు తపాలాశాఖ వ్యాన్లను అడ్డగించగా, పోలీసులు జోక్యం చేసుకోవలసి వచ్చింది.

మాన్స్ పట్టణంలోనే సమ్మెదారులు ఒక టెలిఫోను ఎక్స్ఛేంజి కార్యాలయం తలుపులు బద్దలు చేయడానికి యత్నించగా, పోలీసులు జోక్యం చేసుకున్నందువలన ఉభయపక్షాలవారికీ సంఘర్షణ జరిగింది.

దేశంలోని విపత్కర పరిస్థితులను చర్చించడానికి మంత్రివర్గం నేటిఉదయం అత్యవసరంగా సమావేశమయింది

[మిగతా 2 వ పేజీలో]

తాజా వార్తలు

[3 వ పేజీలో]



హైస్పీడ్

కాశ్మీర్ శాలువ

రు 6/- మాత్రమే
పెద్ద సైజు కాశ్మీరు శాలువ మీరుకోరిన రంగులో రు 6/— లకే పొందండి. ప్యాకింగు పోస్టేజి రు 1—50
ఒకేసారి 2 శాలువలు రు 12/— పోస్టేజి ఉచితం 4 శాలువలు రు 20/— పోస్టేజి ఉచితం
HIND SHAWL HOUSE, Urdu Bazar, (A.P D) Delhi-6.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మ్యూర్ కింగు సైకిల్సు నెలసరి వాయిదాల మీద కొనుక్కోండి. ఆర్డరుతో రు. 50 చెల్లించి మిగతా సొమ్ము నెలకు రు. 15 ల చొప్పున 8 నెలలు చెల్లించండి. వివరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

UNITED INDUSTRIES, Bombay-54.

టెండరు

తిరుపతి మునిసిపాలిటీ

హైండ్‌ట్రాక్టరు స్పేర్సు, ట్యూబులు దిగువ తెలిపిన సైజులలో సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి
స్పేరు సైజు 11,25—24—6—స్పైట్యూబులు : 11,25—24

మునిసిపల్ కమీషనరు.

ప్రకటన

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, స్క్రీన్ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలను తమబాధ్యత మీద విక్రయించుటకు 23—12—'60 నుండి మెసర్సు ఎం. సాంబయ్యశెట్టి అండ్ సన్స్, గిద్దలూరు, మావిజంట్లుగా నియమింపబడి ఉన్నారు.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ — విజయవాడ.

'కుట్టుపని' గ్రంథములు

కుట్టుపని కత్తిరింపులు రు. 1—00
కుట్టుపని రహస్య బోధిని రు. 0—62.
పెటాయింపు స్పైలరింగు రు. 3—50. గుడ్డ ఏమీపోకుండా కత్తిరించుట, బొమ్మలతో మంచి ఆదాయము కలిగించును. దర్జీలకే గాక ప్రతి ఇంట యీతూడు ముండ దగినవి రచయిత. గోగినేని పున్నారావుచౌదరి, మోపర్రు, తెనాలి తా.

ప్రకటన

వెలిగండ్ల పంచాయితీ సమితి

నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా, వెలిగండ్ల పంచాయితీ సమితిలో గ్రామరోడ్లు వేయుటకు, కంకరరోడ్లు వేయుటకు, స్కూలు బిల్డింగులు కట్టించుట, బ్లాకు ఆఫీసు బిల్డింగులు, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బందికి వసతి గృహములు కట్టించుట, ప్రాథమికఆరోగ్యకేంద్రము, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బంది వసతి గృహములు కట్టించుట మొదలగు పనులు చేయుటకు వెలిగండ్ల సమితి బ్లాకులో తమపేరు కాంట్రాక్టరుగ రిజిష్టరు చేయించుకొనగోరు అభ్యర్థులు వెలిగండ్ల పంచాయితీ, సమితి, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారికి దరఖాస్తులు పంపుకొనుచూ, తమ పేరు రిజిష్టరు చేయించుకొనుటకు గాను రూ.25లు 'వెలిగండ్ల పంచాయితీ సమితి ఫండ్స్' అను పద్దుకు గవర్నమెంటు ట్రెజరీకి కట్టి చలాను దరఖాస్తులతో జతపరిచి పంపవలెను

(సం) యం. శంకరయ్య, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

అడ్మినిస్ట్రేటివు ఆఫీసుకు 8 మూత్రపు దొడ్లుగల ఒక బ్లాకు నిర్మించే నిమిత్తం సీలు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే 10—1—61 సా. 4 గం వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 6— చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారు నుండి పొందవచ్చును.

జి. వి. ఎస్ ఎల్ నరసింహం, అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు) యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండరు నోటీసు

తాడేపల్లిగూడెం మునిసిపాలిటి

రోడ్లు నిర్మాణము, నిర్వహణ, చెరువులు పూడిక తీయుట మొదలయిన పనులకు మొత్తం రూ. 20985— లకు సీలు టెండర్లు 9—1—61 సాయంకాలము 4 గం వరకు తీసుకొనబడును.

టెండరు డిపాజిటు మొదలైన ఇతర వివరములు, టెండరు ఫారములు ఒక్కొక్కటి పెట్టుకు రూ. 2— లు చెల్లించి (వాపసు చేయబడదు) దరఖాస్తుమీద ఆఫీసు వేళలలో తాడేపల్లిగూడెం మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

(సం) కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, కమీషనరు.

వ్యవసాయం, పరిశ్రమల విలీనీకరణ

నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సూచన

మద్రాసు, డిసెంబర్ 24—

దేశంలోని పరిశ్రమలను వ్యవసాయాన్ని ఏదో ఒక తీరులో సమన్వయించి విలీనీకరించి నప్పుడే, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం సాధ్య పడగలదని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నే డిక్కడ అన్నారు.

మదరాసు ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు వారు ఏర్పాటుచేసిన ఖాదీ, గ్రామ పరిశ్రమల ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ శ్రీ శాస్త్రి పై విధంగా అన్నారు. దేశంలోని పలుప్రాంతాలలో భారీపరిశ్రమలు, ప్రాజెక్టులు స్థాపించ జరుగుతూ ఉన్నప్పటికీ, కేవలం వీటివల్లనే నిరుద్యోగ సమస్య పరిష్కరింపబడగలదని భావించరాదని, పరిశ్రమలను అధికంగా స్థాపించినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ పరిస్థితుల యథాతథంగానే ఉంటవనీ, అందుచేత గ్రామీణ ప్రాంతాలలో సైతం పరిశ్రమలను నెలకొల్పవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ, కేంద్ర వాణిజ్య మంత్రి వివరించారు. గ్రామాలలో కుటీర పరిశ్రమలను, చిన్న పరిశ్రమలను నెలకొల్పే విషయంలో కేంద్ర వాణిజ్యశాఖ ఎంతైనా సహాయం చేయడానికి సంసిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు. గ్రామీణ పరిశ్రమల ప్రాధాన్యం అవగతం చేసుకుని హర్షించగల మనస్తత్వాన్ని ప్రజలలో పెంపొందింప చేయడానికి కృషి చేయాలని శ్రీ శాస్త్రి ఉద్బోధించారు

శ్రీ శాస్త్రి యింకా యిలా అన్నారు :

"తృతీయ ప్రణాళికలో ఖాదీ, గ్రామ పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తించి, ఇందుకు 89 కోట్ల రూపాయలను కేటాయించడం కూడా జరిగింది.

జాతీయాదాయాన్ని పెంచడం తృతీయ ప్రణాళిక ప్రధాన లక్ష్య మయినప్పటికీ, రైతు, వ్యవసాయకూలీ, వీరి వ్యక్తిగత ఆదాయాన్ని పెంచే సమస్యనుకూడా ప్రభుత్వం ఎదుర్కొనవలసి యున్నది.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమలను అభివృద్ధి చేయటం వల్ల ఈ సమస్య సాధ్యమయినంతవరకు పరిష్కరింపబడగలదు"దని ఆశిస్తున్నాను.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ భక్తవత్సలం గారు సభకు అధ్యక్షత వహించారు.

గ్రంథ ముద్రాపకులకు ప్రభుత్వబహుమతులు

పండిట్ పంత్ చే ప్రదానం

న్యూఢిల్లీ, డిసెంబరు 24 :—

పుస్తకాలు, తదితర ప్రచురణల ముద్రణలో అసాధారణమైన నైపుణ్యాన్ని ప్రదర్శించినవారికి కేంద్ర హోంమంత్రి పండిట్ పంత్ నేడు ప్రభుత్వ వార్షిక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నే డిక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సభకు ముద్రణ, ప్రచురణ, ప్రకటన వ్యాపార ప్రతినిధులు కాక, కేంద్రమంత్రులు డాక్టర్ బి వి కేస్కర్, శ్రీ కె. సి. రెడ్డి కూడా హాజరయ్యారు.

అక్షరాస్యత పెరుగుతున్నకొద్దీ ముద్రణ, ప్రచురణల వ్యాపారానికి బాధ్యత పెరుగుతున్నదనీ, యీ సాధనం వల్లనే ప్రపంచవిజ్ఞానం నలుదిశలా వ్యాప్తి నొందుతున్నదనీ, పండిట్‌పంత్ బహుమతు లందుకున్నవారిని అభినందిస్తూ అన్నారు.

అయితే, భారీఎత్తున అపరిమిత పరిమాణంలో ఉత్పత్తి సాగుతున్న యీ రోజుల్లో పరిమాణం కోసం ప్రమాణాలు ధ్వంసం కాకుండా శ్రద్ధతీసుకోవలసి వున్నదని ఆయనే వక్కాణించారు.

వాల్తేరు, డిసెంబరు21:—

ఫిజిక్సులో డాక్టరు డిగ్రీని శ్రీ జి. శోభనాద్రికీ, ఫార్మసీలో డి ఎస్ సి డిగ్రీని శ్రీ కె సాంబమూర్తికీ, ఇంగ్లీషులో ఎమ్.ఏ (ఆనర్సు) డిగ్రీని శ్రీ ఎల్.ఎస్ ఆర్. కృష్ణశాస్త్రికీ ఆంధ్ర యూనివర్శిటీపరిశోధక డిగ్రీలను ఇచ్చింది.

రాజ్యాంగ సవరణ బిల్లుపై వోటింగ్‌లో పాల్గొనని మంత్రులు

పార్లమెంటరీపార్టీలో చర్చ

ఢిల్లీ, డిసెంబరు 23:—

లోక్‌సభలో రాజ్యాంగం సవరణ బిల్లుపై వోటింగులో పాల్గొనని ఇద్దరు మంత్రులపై పార్టీ క్రమశిక్షణ చర్య తీసికొనవలెనా లేదా అనే విషయం నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది.

న్యాయశాఖ మంత్రి శ్రీ ఏ. కె. సేన్ ఏ పరిస్థితులలో వోటింగులో పాల్గొననిదీ పార్టీ నాయకుడు శ్రీ నెహ్రూ వివరించారట. రాజ్యాంగం సవరణ బిల్లుపై వోటింగులో స్వేచ్ఛ ఇవ్వాలనీ, లేదా గైరుహాజరు కావటానికి అనుమతించాలని శ్రీ సేన్‌తో సహా కొందరు పశ్చిమ బెంగాల్ సభ్యులు తనను ముందే కోరారనీ, శ్రీ సేన్ తన అనుమతితోనే వోటింగులో పాల్గొనలేదు కనుక ఆయన చర్య క్రమశిక్షణ ఉల్లంఘన క్రిందికి రాదని శ్రీ నెహ్రూ వివరించారట.

వోటింగులో పాల్గొనని రెండవ మంత్రి శ్రీ మనూభాయ్ షాను సభలో ఎందుకు హాజరు కాలేదో సమాధానం ఇయ్యవలసిందిగా చీఫ్‌విప్ ఆడిగారని తాను ఒకసంఘంసమావేశంలో పాల్గొనవలసి ఉండటంచేత వోటింగులో పాల్గొనలేదని శ్రీ షా సమాధాన మిచ్చారని శ్రీ నెహ్రూ చెప్పారు. అయితే ఒక మంత్రి ఢిల్లీలో ఉన్నప్పుడు పార్లమెంటుకే అధిక ప్రాధాన్య మియ్యాలన్న విషయం పేర్కొనగా శ్రీ మనూభాయ్ షా జరిగినదానికి విచారం తెలియచేశారని కూడ ప్రధాని చెప్పారు.

పార్లమెంటరీ పార్టీనుంచి ఎ. ఐ. సి సి. కి 15 మంది సభ్యుల ఎన్నికను శ్రీ నెహ్రూ రెండు గంటలకు పైగా కూర్చొని ఈ సమావేశంలో పర్యవేక్షించారు.

నేపా న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీకి లాభాలు

1959-60 లో 40 లక్షలు

న్యూ ఢిల్లీ, డిసెంబరు 24.—

నేపా న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ 1959—60వ సంవత్సరంలో 40 లక్షల రూపాయలు లాభం ఆర్జించింది. న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీకి లాభాలు రావడం ఇదే మొదటసారి. ఇదే సంవత్సరంలో ఈ ఫ్యాక్టరీ రోజుకు 70; 75 టన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేసింది ఇందులో 221.39 టన్నుల కాగితాన్ని 2.35 కోట్లకు విక్రయించింది.

రోజుకు 100 టన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేసే కార్యక్రమాన్ని రూపొందించుకుందుకు, ఫ్యాక్టరీ అధికారులు ఈనెల 27 వ తేదీన సమావేశమవుతున్నారు. తృతీయ ప్రణాళికా కాలంలో ఈ రోజుకు 200 టన్నుల కాగితం ఉత్పత్తి చేయగలదు.

బోస్టన్‌లో అగ్నిప్రమాదం

బోస్టన్, డిసెంబరు 24.—

నేడిక్కడ జరిగిన ఒక ప్రేలుడు ఫలితంగా 7 గురు [illegible] 4 గురు కనిపించడం లేదు. ఈ [illegible] కారణ మేమిటో తెలియదు [illegible] ఒక పెట్రోలు టాంకరుకు [illegible] ప్రేలుడువల్ల [illegible] 3 భవనాలు [illegible] దానికి తోడైనావని కొందరు చెబుతున్నారు.



"పిల్లికి చెలగాటం...."

లండన్ లేఖ:

బ్రిటిష్ రాజధానిలో క్రిస్మస్ సంరంభం: బ్రిటిష్ గ్రంథాలతో ఇండియాను ముంచెత్తే ప్రయత్నం: బెర్నార్డ్‌షా ప్రేమలేఖలు

ఈ సంవత్సరం క్రిస్మస్ ఆగమనం సందర్భంగా ట్రఫాల్గర్ స్క్వేర్‌లో 70 అడుగుల ఎత్తున ఒకవృక్షం ఏర్పాటు చెయ్యబడింది అవృక్షాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.

ఆప్రాంతాన అప్పుడు దుకాణాలలో తమకు కావలసినవి కొనుక్కోదలచినవారంతా ఈచెట్టును చూడ్డానికి వచ్చారు. లండన్‌లోని నార్వే రాయబారి ఈవిద్యుద్దీపాలకు 'స్విచ్ ఆన్' చేశారు కొన్నివందల పావురాలు కూడా ఈ కార్యకలాపంలో పాల్గొన్నాయి

ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి పిదప గత 14 సంవత్సరాలుగా లండన్ ప్రజలకు నార్వే క్రిస్మస్ వృక్షాన్ని బహూకరించడం ఒక సంప్రదాయంగా వుంటున్నది. పెక్కుమంది పౌరులు స్త్రీలు—పురుషులు కూడా చెట్టు చుట్టూ కూర్చొని పాటలు పాడారు.

ఈసంవత్సరం దుకాణాలవద్ద జనం రద్దీ మరీ ఎక్కువగా వుంది. తమ బంధువులకు మిత్రులకు కానుక లివ్వడానికి అనేకమంది రకరకాల వస్తువులు కొన్నారు. పిల్లల శాంటాక్లాస్ తమకు చక్కని బహుమతులిస్తాడని ఆశిస్తున్నారు.

ఇంగ్లండ్‌లో ఎటుచూసినా ఆనందవిస్ఫారిత ముఖాలతోనే ప్రజలు కనిపించారు. వారి హృదయాలలో ఒకరిపట్ల ఒకరికి సద్భావం, సౌజన్యం దీపించాయి.

అయితే ఉన్నచిక్కు ఒక్కటే. ఈసుహృద్భావం ప్రజలలో ఏడాది పొడుగున కనిపించదు. సంవత్సరం ముగిసి కొత్త సంవత్సరం రావడంతో మళ్లీ మనం మామూలు పరిస్థితిలో పడిపోతాం ప్రపంచంతోను, దానిలో నివసిస్తున్న ప్రజానీకంతోను తప్పులుపట్టడం ప్రారంభిస్తాం.

బ్రిటన్‌లో ఆటవస్తువులు తయారుచేసే కంపెనీలు ఈసంవత్సరం అద్భుతమైనవ్యాపారం చేశాయి. ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసిన పిదప వారు యింత జోరుగా వ్యాపారం చెయ్యనేలేదు. ఈవ్యాపారం చెయ్యడంలో ఏళ్లతరబడిన జర్మనీకిగల అగ్రస్థానాన్ని బ్రిటన్ ఆక్రమించుకొంది.

"ఫైనాన్షియల్ టైమ్స్" ప్రకటించిన దానిని బట్టి గత యుద్ధానంతరం ఆటవస్తువుల అమ్మకం క్రమశః పెరుగుదల సూచించింది. 1950వ సంవత్సర ప్రాంతంలో ఈ ఆటవస్తువులకోసం ప్రజలు ఖర్చుపెట్టిన మొత్తం 3 60,00,000 పౌనులు (సుమారు 41 8 కోట్లరూపాయలు) ఇది యిప్పుడు మరింతగా పెచ్చింది.

బ్రిటన్‌లో బాలబాలికలకు రోదసియుగంతో పాటు ముందుకుపోయి, రోదసి తుపాకులు వంటివి కొనే ఆసక్తి కనిపించలేదు. వారికి వించెస్టర్ రైఫుల్స్ అంటేనే మోజు ఎక్కువగా వున్నట్లు తోచింది.

బ్రిటన్‌లో తయారైన ఆటవస్తువులు 80 లక్షల పౌనుల విలువగలవి (సుమారు 10 7 కోట్లరూపాయలు) సాలీనా ఆస్ట్రేలియా, కెనడా, అమెరికాలకు ఎగుమతి అవుతున్నవి ఇప్పుడివి యూరప్‌లోని యితర దేశాలకు, ప్రపంచాన్ని చౌకరకాల ఆటవస్తు సామాగ్రితో ముంచెత్తే జపాన్‌కు కూడా పంపబడుతున్నాయి

బ్రిటన్‌లో క్రిస్మస్ సందర్భంగా విందులు వాలా జరుగుతున్నాయి. కొత్త సంవత్సరం వచ్చేవరకు ఈవిందుల జోరు తగ్గదు.

బ్రిటన్ ఒకవంక అన్నిరకాల ఆటవస్తువులతోను నిండిపోయివున్న సమయంలో చౌకరకం పుస్తకాలతో ఇండియాను నింపివేయడానికి కొన్ని చర్యలను బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొంటున్నది. ఇండియాలో గ్రంథప్రచురణ పరిస్థితులను నారింగ్టన్ సలహాసంఘం తరపున పరిశీలించిన పిదప, ఏనమండుగురు బ్రిటిష్ పబ్లిషర్సు (కాలిన్స్, హీన్‌మన్, హచిన్సన్, హోడర్‌అండ్ స్టౌటన్, లాంగ్మన్స్, మాక్మిలన్స్, పిట్‌మన్స్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్). 'ఎక్స్‌పోర్ట్ బింజర్ గ్రూప్' పేరిట ఒక సంస్థగా ఏర్పడి ఇండియాలో బ్రిటిష్ పుస్తకాల అమ్మకానికి కృషిచెయ్యడానికి సంకల్పించుకొన్నారు.

ఇటీవల నారింగ్టన్ సలహాసంఘం తరపున జరిగిన పరిశీలన ప్రకారం ఇండియాలో బ్రిటిష్ నవలలకు గాక పాఠ్యగ్రంథాలకే ఎక్కువ గిరాకీ వున్నట్లు కనిపించింది.

"ఇండియా సాంకేతిక నిపుణుల కోసం మా దేశంవైపు చూడ నగత్యంలేకుండా తానే నిపుణులను తయారు చేసుకోగలదు. ఈ పథకం ఆంతర్యం అదే" అని ఈప్రచురణసంస్థ ప్రతినిధి ఒకరు అన్నారు

"పెక్కుమంది భారతీయ యువకులకు మూడు పౌనులు" రు. 40 (4 పౌనులు) (రు. 53 4) ఒక పాఠ్య గ్రంథంకోసం ఖర్చు పెట్టడం కష్టం. పుస్తక భాండాగారాలకు పరుగెత్తడం కాలయాపనతో కూడిన పని. లిటిల్ ఫుడ్స్ 'ఏ యూనివర్సిటీ ఆల్‌జీబ్రా' పుస్తకం 30 షిల్లింగులు (రు. 22 5) ది ఇండియాలో యిపుడు 12 షిల్లింగులు (రు. 9) కే లభించగలదు. అలాగే ట్రాన్సిస్టర్ సర్క్యూట్స్' గ్రంథం మామూలు ధర 70 షిల్లింగుల (రు. 52 5) ది యిప్పుడు 15 షిలింగులకే (రు 11 25) లభించగలదు.

ఈ పథకానికి బ్రిటిష్ ప్రభుత్వం ద్రవ్య సహాయం చేసింది. ఈ పుస్తకాలు 3,00,000 ప్రతులు ముద్రించబడగలవు.

మొదటి దఫా సరఫరాకు పిమ్మట షేక్స్పియర్, బెర్నార్డ్ షా, హెచ్. జి వెల్స్, జి. కె. చెస్టర్ టన్, జేన్ ఆస్టెన్ మున్నగువారి రచనల ప్రచురణ జరుగగలదు.

బెర్నార్డ్ షా ను గురించి ప్రసంగించినపుడు యిటీవలనే ప్రచురించబడిన ఆయన ప్రేమలేఖల పుస్తకం జ్ఞాపకానికి వచ్చింది అమెరికన్ నటి, చిత్రకారిణి మోటాంక్రిన్స్‌కు 28సంవత్సరాల క్రితం బెర్నార్డ్ షా వ్రాసి ప్రేమలేఖ లివి.

ఈ ప్రేమలేఖల సంగతి చాలామందికి విస్మయం కలిగించి వుండవచ్చు. కాని ప్రముఖ న్యాయవాది శ్రీ ఇ జి ఎల్. డు కాన్‌కు మాత్రం కలిగించలేదు. ఆయన 'ఈవెనింగు స్టాండర్డ్' పత్రికలో వ్రాస్తూ బెర్నార్డ్ షా, జెనిసాటర్సన్ ఎలీనర్ మార్క్సు, ఫ్లారెన్స్ ఫార్, ఎడిత్ బెస్సీ, మే మాంన్,ఎలెన్ టెర్రి, స్టెల్లా(పాట్రిక్‌సతి) కాంబెల్, తాను ఆ తర్వాత వివాహమాడిన చార్లొటీ పేన్ టౌన్సెండ్‌లకు ప్రేమలేఖలు వ్రాశాడనీ చార్లెస్ డికెన్స్ వలెనే ప్రణయ వ్యవహారాలలో అభాసపాలైనారనీ అన్నారు.

"ఆయన గొప్పవాడు, ఆయనకు ప్రపంచం ఋణపడివుంది. నన్ను స్వయంగా అభినందించారు కూడా. అయితే ప్రేమికుడుగా ఆయన పూర్తిగా విఫలుడు" అని కూడ శ్రీ డు కాన్ అన్నారు.

రాజు పరిపాలనలో నేపాల్ వైదేశిక నీతి

విషయ ప్రాధాన్యాన్ని బట్టి కొంత మార్పు సంభవమని పరిశీలకుల సూచన

ఖాట్మండూ, డిసెంబర్ 24—

నేపాల్‌లో నూతనంగా ఏర్పడిన రాజ పరిపాలనలో దాని విదేశాంగ విధానంలో ప్రధానమైన మార్పు ఏదీవుండబోదని, అయితే లోగడ అనుసరిస్తూ వచ్చిన తటస్థ విదేశ విధానంలోనే ఏ విషయానికి ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలన్న విషయంలో కొన్ని మార్పులు జరగవచ్చునని సమర్థులైన పరిశీలకులు అన్నారు.

స్వదేశంలో కమ్యూనిజం నిరోధానికి గట్టి చర్యలు తీసుకోబడినప్పటికీ నేపాల్‌తో దౌత్య సంబంధాలుకల చైనాతోను కమ్యూనిస్టు కూటంలోని యితర రాజ్యాలతోను సుహృద్భావ సంబంధాలు నెలకొల్పకొనడానికి సర్వ ప్రయత్నాలు జరుగగలవని వీరు సూచించారు. సంప్రదాయానుగతంగా ఇండియాతో కొనసాగుతున్న సంబంధాలలో మార్పేమీ వుండబోదనీ, అయితే బ్రిటన్ యింతకు ముందున్న సంబంధాలు మరింత సన్నిహితం కాగల ప్రయత్నం జరగగలదనీ వీరు సూచించారు.

ముస్టాంగు, ఎవరెస్ట్ సంఘటనలవిషయంలో పదచ్యుతుడు కావించబడిన ప్రధాని శ్రీ బి. పి. కోయిరాల అనుసరించిన వైఖరిని స్వదేశంలో ఎవరూ విమర్శించి వుండనప్పటికీ, పాశ్చాత్య వర్గాలకు కొంత అసంతృప్తిని కలిగించిందనీ, కాగా బ్రిటన్, అమెరికాలతో లోగడ కలిగిన అపోహలను తొలగించుకొనడానికి ప్రత్యేకమైన కృషి చెయ్యగలదని ఈ పరిశీలకులు తలపోస్తున్నారు.

ఆర్థిక సహాయాలేమి, ఇతర సహాయాలకేమి ఇండియాపై మరి ఎక్కువగా ఆధారపడి వుండే అవసరం కొంత తగ్గించడానికి వీలుగా ఇతర ప్రాచ్య దేశాలతో కొత్త సంబంధాలను పెట్టుకొనడానికి నేపాల్ ప్రయత్నించగలదనీ, అయితే ఇండియాతో సాన్నిహిత్యాన్ని కొనసాగించుకొంటుందని వీరు సూచించారు.

ఇండియా నేపాల్‌ల సంబంధాలు బెడిసిపోగల దేదీ జరగలేదని అధికార స్థాయిని స్పష్టంగా అందరూ గ్రహించినప్పటికీ రాజీ అధికార ప్రవృత్తిపై ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన వ్యాఖ్యానాలను యిక్కడి పత్రికలు విమర్శించాయి.

ఖాట్మండూకు వైసీస్ నాయకులు కొన్ని వారాల క్రితం వచ్చినపుడు ఇండియాపై విమర్శలు సాగిన ధోరణి ఈ విమర్శలలో స్ఫురించింది

కొన్నిపత్రికలు ఇండియా నేపాల్‌కు గర్వశత్రువని భావిస్తూ వుంటాయి

రాజుకు అయిదుగురు నాయకుల సూచన

నేపాల్‌లో భావివిధానంలో రాజు సన్నిహిత పర్యవేక్షణలో ఏర్పాటుకావాల్సి ప్రభుత్వ వ్యవస్థను గురించి అయిదుగురు రాజకీయనాయకులు నేపాల్‌రాజు మహేంద్రకు సూచనలు చేశారు.

రాజు వీరి సూచనలను కోరలేదు. తనంతతామే ఈసూచనలను చేస్తూ పరిపాలన బాధ్యతను వహించడానికి తము సంసిద్ధతను తెలియజేశారుకూడా.

రాజు త్వరలోనే వ్యాపక ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని స్థాపించడానికి పునాదులు వేయగలరని రాజప్రాసాదంనుంచి ప్రకటన వెలువడిన పిమ్మటనే ఈప్రయత్నం జరిగింది.

అలా రాజుకు తమ సంసిద్ధతను తెలిపినవారు శ్రీ కె ఐ సింగ్, శ్రీ తంకా ప్రసాద్ ఆచార్య కలరు. శ్రీ సింగ్ విడిగా రాజును కలుసుకొన్నారు. శ్రీ ఆచార్య, ప్రజాతంత్ర పరిషత్తు నాయకుడు శ్రీ ఆర్.ఎస్. శర్మతోపాటు కలుసుకొన్నారు.

శ్రీ డి.ఆర్. రెగ్మి, శ్రీ బి. మిశ్ర కూడా రాజుతో సమావేశం జరిపారు.

గూర్ఖాపరిషత్తు ప్రయత్నాలు ఏమీ తెలియలేదు.

పైన పేర్కొన్నవారు క్రిందటి జనరల్ ఎన్నికలలో వోడిపోయారు.

ఒకసారి ప్రయత్నించి వైఫల్యంపొందిన రాజకీయ నాయకులు కొత్త ప్రభుత్వంలో వుండటం సందేహాస్పదమని పరిశీలకులు తలపోస్తున్నారు

కొత్త రాజకీయ నాయకులు, రాజకీయాలతో సంబంధం లేనివారు కొత్త తాత్కాలిక ప్రభుత్వంలో వుండవచ్చునని, కోయిరాలా ప్రభుత్వంపై ఆరోపణలను దర్యాప్తుచేసే ఆదర్శ ప్రభుత్వాన్ని నిర్వహించవలసివున్న కొత్త తాత్కాలిక ప్రభుత్వం నిష్పాక్షికంగా వుండాలని కూడ పరిశీలకులు అన్నారు.

తాత్కాలిక ప్రభుత్వం సుమారు ఒక ఏడాది అధికారంలో వున్నపిదప నేపాలీ కాంగ్రెస్ సహా వేర్వేరు పక్షాలతో జాతీయ మిశ్రమ ప్రభుత్వ స్థాపన జరగవచ్చునని, ఆ ప్రభుత్వం రెండు మూడేండ్లలో జనరల్ ఎన్నికలు జరిపించవచ్చునని కూడ పరిశీలకులు పేర్కొన్నారు.

బద్రాద్రిలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భద్రాచలం, డిశంబరు 25 :—

శ్రీ భద్రాచల సీతారాములవారి ధనుర్మాస—అధ్యయన మహోత్సవ కార్యక్రమం 27—12—60 మంగళవారం:

ఉదయం: 4 గం. మొ 5—30 వర్కు, ప్రభోదోత్సవం సుప్రభాతం సంకీర్తనలు, 5—30 మొ 6 గం. బాలభోగం, 6—30 మొ 10 గం. వేదపారాయణ, సాయంత్రం: 1 గం. శ్రీ తిరుమంగియాళ్వార్‌పరమపదోత్సవం2—30 గం. రాజభోగం, 5—00 గం. మొ 6—00 తరం. కాలక్షేపం, 6—00 మొ 7—30 రామాయణ పురాణం — ప్రవచనం, 7—30 మొ 10 గం. శ్రీమాన్ వింజమూరి వరద రాజయ్యంగార్ (ఆకాశవాణి హైద్రాబాద్) ఫిడేలు: నోరి నాగభూషణం (రాజమండ్రి), మృదంగం: ఏ. కమలాకరరావు(హైద్రాబాద్).

బెల్జియంలో విప్లవం పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

దేశంలో శాంతిభద్రతలను స్థాపించడానికి, అత్యవసర సర్వీసులను పునరుద్ధరించడానికి, ప్రజలు సహకరించాలని ప్రధాని ఐస్కెన్స్ నేటి రాత్రి రేడియోద్వారా విజ్ఞప్తి చేయగలరని తెలుస్తున్నది.

నిన్నరాత్రి పార్లమెంటులో జరిగిన సంఘర్షణలను ఆపుచేయడానికి జోక్యం చేసుకున్న 30 మంది వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రధాని ఐస్కెన్స్ ప్రకటన

మంత్రివర్గం అత్యవసర సమావేశం తరువాత ప్రధాని ఐస్కెన్స్ ఒకప్రకటనలో యిలా అన్నారు

"సమ్మెదారుల హింసాచర్యలను ప్రభుత్వం నిరసిస్తున్నది. ఈ చర్యలలో పాల్గొన్నవారిపై అభియోగాలు తీసుకువచ్చే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

వ్యయకర్తన చర్యలపై వచ్చేవారంలో చర్చ పునఃప్రారంభించాలనిసోషలిస్టులు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రతిపాదనకు ప్రభుత్వం లొంగబోదనీ, సమ్మె దానంతట అదే విఫలం కాగలదని ప్రభుత్వం భావిస్తున్నదనీ, ఇక్కడి పరిశీలకులు చెబుతున్నారు. అయితే, ఈలోపుగా క్రైస్తవ కార్మిక సంఘాలకు మాత్రం ప్రభుత్వం కొన్ని మినహాయింపులు యివ్వవచ్చునని కూడా వీరు అంటున్నారు.

ప్రధాని రేడియో విజ్ఞప్తి

బెల్జియం ప్రధాని శ్రీ యం గాస్టన్ ఐస్కెన్స్ నేటిరాత్రి ఒక రేడియో ప్రసంగంలో దేశ ప్రజలకు ఈ క్రిందివిధంగా విజ్ఞప్తి చేశారు

"దేశంలో సాగుతున్న సమ్మె మన సంస్థల ఉనికికే ప్రమాదం కలిగిస్తున్నది. ఈ ఏడాదిలో బెల్జియం అత్యంత బాధాకరమైన క్షణాలను ఎదుర్కోవలసి వచ్చిన పరిస్థితులు ఏర్పడ్డాయి కాంగో పరిణామాలు మన దేశాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి

అందుచేత దేశం తిరిగి కోలుకోడానికి మన మంతాసమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఉన్నది దేశాన్నిపునరుద్ధరించేదృష్టితోనే ప్రభుత్వం 'ఆర్థిక పునరుద్ధరణ', 'సాంఘిక ప్రగతి, 'ఆర్థిక విస్తరణ', తదితర పథకాలను రూపొందించింది. ఈ పథకాలకు ద్రోహం తలపెట్టడం దేశానికి ద్రోహం తలపెట్టడమే.

ఈనాడు దేశవ్యాప్తంగా సాగుతున్న సమ్మె హఠాత్తుగా జరిగిన సంఘటన కాదు. ఎంతో జాగ్రత్తగా ముందు పథకం వేసుకుని సాగిస్తున్న సమ్మె ఇది విదేశాలలో సమ్మె సాగించే పద్ధతులు ఈ సమ్మెలో కనుపిస్తున్నవి ప్రభుత్వం వ్యయకర్తన బిల్లు లాభాలను కార్మికులు అణుమాత్రం కూడా అర్థం చేసుకొనక పోవడం వల్లనే ఈ సమ్మెను సమర్థిస్తున్నారు వీధుల్లో ఉద్యమాలు, హింసా చర్యలు, ఆందోళనలు సాగించడం వల్ల రాజకీయ సమస్యలను పరిష్కరింపగలమని భావించడం పొరపాటు. రాజకీయసమస్యల పరిష్కారానికి వీధులే రంగస్థలాలైనప్పుడు ప్రజాస్వామ్యం మునుగడకే ముప్పుకలుగక తప్పదు.

శ్రీ శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ నవమి
1960 డిశంబర్ 26, సోమవారం
శుద్ధ నవమి రా 7—35 వరకు
రేవతి రా 8—31
వర్జ్యం: ఉ 8—15 మొదల.9—53 వరకు

"ప్రస్తుత విద్యా విధానాన్ని పూర్తిగా ఖండించ తగదు"

విక్రం విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అభిభాషణ

ఉజ్జయిని, డిసెంబర్ 24—

మన దేశంలో ప్రస్తుత విద్యావిధానం పూర్తిగా చెడ్డదని విమర్శించడం తగదనీ, మన దేశానికి స్వాతంత్ర్యం సాధించిన వారంతా యీ విద్యావిధానంలో శిక్షితులైన వారేనని ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నే డిక్కడ విక్రం విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ అన్నారు.

"ఇదివరకు స్వాతంత్ర్యం కొరకు పోరాడే రోజులలో మన నాయకుల ప్రబోధాన్ని అనుసరించి ప్రజలు అమితోత్సాహంతో కృషిచేయగలిగారు. కాని స్వాతంత్ర్యలబ్ధికి పిమ్మట యిప్పుడు ప్రజలలో ఆ శక్తి, ఉత్సాహం, త్యాగనిరతి, కష్టాల ననుభవించగల సహనం కనుపించడంలేదు. అయితే అంతటి శక్తి, సామర్థ్యాలను ప్రదర్శించ వలసిన అత్యవసర పరిస్థితి అప్పటి అంతగా యిప్పుడులేని మాటకూడా నిజమే" అని డాక్టర్ రాధాకృష్ణన్ వక్కాణించారు. ఆయన యింకా యిలా పేర్కొన్నారు:

"మనం యిప్పుడు సంఘర్షణాయుతమైన తీవ్ర పరిస్థితులలో చిక్కుకొని వున్నాము. విజ్ఞాన శాస్త్రానికి మతానికి మధ్య, సోషలిజంకూ, స్వేచ్ఛావ్యాపారానికి మధ్య, పాత క్రొత్తల మధ్య, భూ త భ వి ష్య త్కా లా ల మ ధ్య, యీ సంఘర్షణ ప్రవర్తిల్లు తున్నది. అసలు నేటి వాతావరణంలోనే ఒకవిధమైన సంఘర్షణ ప్ర బ లు తు న్న ది. వీటిని జయించడానికి మన ప్రజలు ప్రయత్నిస్తున్నారు మన దేశం విజ్ఞానశాస్త్రమా, మతమా ఏది ప్రధానమన్న వాదనకు దిగడంలేదు. రెండింటికీ ప్రాధాన్య మిస్తున్నది. అలాగే సోషలిజంకూ, స్వేచ్ఛావ్యాపారానికి కూడా సమాన ప్రాధాన్య మిస్తున్నది మనదేశం. అందుకే మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ.

అంతర్జాతీయ రంగంలో రెండు కూటములు యీనాడు పరస్పరం ఘర్షణ పడుతున్నాయి. వీరిలో ఒకరు మంచి అనిగానీ, ఒకరు చెడ్డ అనిగాని ఇండియా చెప్పడంలేదు. ఉభయపక్షాలకు మైత్రీకుదర్చడం మన విధానం.

దారిద్ర్యంతో, ఆకలితో, నిరుద్యోగంతో కృశిస్తున్న దేశానికి విజ్ఞానశాస్త్ర ఆవశ్యకత ఎంతైనా వుంది అయితే విజ్ఞానశాస్త్రం, సాంకేతికవిద్య మతాన్ని తొలగించ కూడదు శాస్త్రవిజ్ఞానం, ఆధ్యాత్మిక విజ్ఞానం కలిసి అభివృద్ధి చెందాలి. మానవుని మేధస్సు ప్రాపంచిక విజ్ఞానంనుంచిఆత్మ విజ్ఞానానికి పరిణతిచెందాలి".

దేశంలోని కొన్ని కల్లోల పరిస్థితులను ప్రస్తావించి ఆయన యిలా అన్నారు: "మనది ప్రజాస్వామ్యవ్యవస్థ అనీ, పార్లమెంటరీ ప్రజాస్వామిక విధానమనీ చెప్పుకుంటున్నాము. కాని ప్రజాస్వామ్య నిజతత్వాన్ని మనం గ్రహించగలిగామా ? ఎలా ప్రవర్తించాలో మనకు అసలు తెలుసునా ? విభేదాలు, సంఘర్షణలు ఏర్పడినప్పుడు అవతలివారు చెప్పేదేమిటో విసే ఓర్పు, విచక్షణ మనకు వున్నదా ? తమను తాము అదుపులో పెట్టుకొనడం మనవారు నేర్చుకోలేదని వార్తాపత్రికలు చూస్తే మనకు తెలుస్తుంది. అది మనం నేర్చుకొననాడు మనది ప్రజాస్వామిక వ్యవస్థ అని చెప్పజాలము."

అంతకు ముందు మధ్యప్రదేశ్ గవర్నర్, విక్రం విశ్వవిద్యాలయ అధ్యక్షులూ అయిన శ్రీ హెచ్. వి. పటాస్కర్ ప్రసంగిస్తూ దేశంలో ప్రస్తుత విద్యావిధానం క్లిష్టమైన పరిణామదశలో వున్నదనీ, అన్నింటికి తగిన ఒకే పరిష్కార మార్గాన్ని కనుగొనడం కష్టసాధ్యమైన విషయమనీ పేర్కొన్నారు. ఒకానొక విశ్వవిద్యాలయం ఎద్దతినీ, కార్యకలాపాలను నిర్ణయించే ముందు స్థానికమైన పరిస్థితులను దృష్టిలో వుంచుకోవాలని ఆయన అన్నారు.

లేఖలు

శిల్ప పారిశ్రామికులకు ఆర్థిక సహాయం అవసరం

ఆర్యా,

"ఆంధ్రప్రదేశ్‌లో కంచు, కొయ్య, ఇత్తడి రాయి, వెండి, బంగారు మొదలైన వానితోపనిచేసి జీవించే పారిశ్రామికులు ఎందరో వున్నారు. వీరు అనాది కాలంనుంచి అయో, దారు, తామ్ర శిలా, స్వర్ణకారులుగా చారిత్రకప్రసిద్ధి పొంది ప్రసిద్ధ శిల్పులుగాను, శిల్ప పారిశ్రామికులుగాను దేశానికి సేవచేస్తున్న సంగతి ప్రతి వార్తాపాఠకులకు తెలిసియే యున్నది. భారతదేశంలో శతాబ్దాల తరబడిగా పెంపొందిన శిల్పకళావస్తుజాతం వీరి హస్తకళా కౌశల ఫలితమే అని పండితుని నుండి పామరునివరకు ఎరుగుదురు. ఆనాటికి గూడ పల్లె పట్టణాలలో వడ్రంగులుగాను, కమ్మరులుగాను, ఇత్తడి వెండి బంగారు పనిచేయువారుగాను వుండి వీరు దేశానికి ఎనలేని నిరాడంబర సేవచేస్తున్నారు. అతిప్రధానాలైన ఈ పంచవృత్తులననుసరించే ఇంకా కొన్ని ఉపవృత్తులు చేసే వృత్తుకారులుగూడ దేశంలో ఎందరో వున్నారు. అతిపురాతనకాలంనుండీ భారత నాగరికతా విజృంభణకు హేతుభూతులై అయిద్దాయలు వారుగా తెలుగుదేశంలో ప్రసిద్ధులైన వీరు ఈ నాడు దేశీయవృత్తులకు సరియైన ఆదర ప్రోత్సాహాలు లేనందువల్ల దుర్భర దారిద్ర్యంతో మగ్గుతూ కూటికిపేదలై కూడ దేశానికి చేయదగిన సేవ చేయలేకుండా వున్నారు.

లఘు పరిశ్రమల అభివృద్ధికి ఒకమంత్రిని గూడ ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల సముద్ధరణకు కృషిచేయడం ముదావహం. కాని ఆ లఘుపరిశ్రమల వలయం మిక్కిలి అల్పంగా వున్నట్లున్నది దాన్ని ఇంక విశాలపరచి ప్రతి పారిశ్రామికునికి సహాయం అందేటట్లు చేయాలి

వడ్రంగం, కమ్మరం, కంచు వానిని గూడ గృహపరిశ్రమలుగానే లెక్కించి, వారికో ఆర్మడని తోచిన ప్రతివ్యక్తికీ ఈ లఘు పరిశ్రమల శాఖనుండి కొంత పెట్టుబడి పెట్టడం సముచిత కార్యం. ఇలాంటి సాయం జరిగితే ఈ పరిశ్రమలు వృద్ధిపొంది ఈ పారిశ్రామికులు సుఖ జీవనం చేస్తూ తమ కళా కౌశలాన్ని పుత్రపౌత్రపారంపర్యమూ వృద్ధి చేసుకోవడానికి అవకాశాలు ఏర్పడుతవి. అందుకోసం శిల్ప పారిశ్రామిక సంఘాలు, అత్యంతంతో పెలసిన ఇతర సంఘాలు ఆందోళనచేసి ఫలసిద్ధిని పొందడం వారికెంతో శ్రేయోదాయకం ప్రభుత్వంగూడ ఈ శిల్ప పారిశ్రామికులనూ, వీరి సమస్యలనూ అలక్ష్యం చేయకుండా మన్నించి తోడ్పడాలి. మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, దేవస్థానములకు సహాయ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి ఆర్ చిత్రాగారలు వీరికి తగిన ఆర్థికవసతి చేకూర్చే మార్గాలు ఏర్పాటు చేస్తారని ఆశిస్తాం.

ఇట్లు,
కొండూరు వీరరాఘవాచారులు
కార్యదర్శి : ఆంధ్ర శిల్ప కళాపరిషత్తు,

అంటువ్యాధులు - ప్రభుత్వధర్మ

ఆర్యా,

మన తెలుగు పట్టణాలలో అరవదేశంనుండి దిగుమతి అయిన అంటురోగుల బెడద రోజుకు ప్రజలకు సమస్యగా తయారవుతో. వీరిలో ముఖ్యంగా కుష్టురోగులతో మరీ అవస్థగా వున్నది. ప్రతి రైలుస్టేషనులోను పట్టణాల్లోను, జనం తిరిగే ప్రతి సెంటరులోను ఈ అంటువ్యాధుల వారి మూకాలు పాటలు పాడుకుంటూ యాచించటం జరుగుతున్నది. వీరు యీవిధంగా రద్దీపున్నచోట్ల తిరిగి మరీ కొంతమంది మామూలు మనుష్యులకు కూడా ఈరోగం అంటగడుతున్నారు. ఈ విధానం మరి కొంతకాలం సాగితే ఆంధ్రదేశంలోనే కుష్టురోగుల కేంద్రం ఏర్పడినట్లవుతుంది. గాన ప్రభుత్వం ఈ అంటువ్యాధుల వారికి తగిన జీవనోపాధి ఏర్పాటు చేయాలి, ఆరోగ్య శాఖవారు ఈ రోగులను బహిరంగంగా తిరగకుండా అరికట్టాలి.

ఇట్లు,
పిడుగు రాములింగయ్య, బందరు.

ఆరవల్లి రైల్వే స్టేషన్

ఆర్యా,

ఆరవల్లి రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకులకు సరిపడిన బెంచీలు వగైరాలు లేవు. మూడవ తరగతి ప్రయాణీకులు, కూర్చోవటానికి స్టేషనుహాలు చాలటంలేదు. వెంటనే రైల్వేశాఖవారు ఈ స్టేషన్ హాలును పెంచవలసినదిగాను, ప్రయాణీకులు కూర్చునుటకు బెంచీలు వగైరాలకొరకు చేయించవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు,
కె వి రెడ్డి, ఆరవల్లి.

చోరగుడి జి. ఎమ్ యస్. స్కీము

ఆర్యా,

1945 సం లో ఏ ప్రాను ప్రభుత్వంవారు అధిక ఆహారోత్పత్తికిగాను, కాంక్షన్ చేసియిచ్చిన చోరగుడి స్కీములోని న్యూ అచ్చంపాలెం చావలును రైతులువద్ద 780 ఎకరములకూ యకరం 1కి 30 రూపాయల చొప్పున వసూలు చేసి త్రవ్వించిరి. దీనికి ఇండియా గవర్నమెంటువారు కూడా గ్రాంటు ఇచ్చియుండిరి. దీనిని నిర్వహించుచుండిన కృష్ణా యిమ్మరన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారు, ప్రభుత్వంచే నామినేటుచేయబడి, కాలువ త్రవ్వు పనులు నిర్వహించుచున్న కంట్రాక్టరు పనిని అపుచేయించిరి. తరువాత రెండు సంవత్సరములవరకూ యీ పని నిర్వహించబడలేదు.

"న్యూ అచ్చంపాలెం కాలువ"—మాత్రం త్రవ్వించిరి. దానికి తూములు బోదెలు లేవు! సకాలంలో నీరుఅందక క్రింది రైతులు మిక్కిలి నష్టము పడుచున్నారు!

కృష్ణాజిల్లా కలెక్టరుగారూ, విజయవాడ సర్కిల్‌సూపరింటెండెంటు యింజనీరుగారూ, యీ కాలువనుస్వయంగా చూచి, యీ సంవత్సరమైనా తగు పనులు చేయించి అధికాహారోత్పత్తికి దోహదం యివ్వాలి

ఇట్లు,
పాటిబండ్ల హనుమంతరావు. చోరగుడి.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి శ్రీ అల్లూరి సూచన

(1 వ పేజీ తరువాయి)

పదవులు శాశ్వతం కావు. ఒక నాయకుడు పోలేదు. వేయాలంటే నోటీసు ఇవ్వవలసి యుంటుంది. మంత్రులకు నోటీసు ఇవ్వడం లేదు. అందుచేత ప్రజల సహకారంతో ఎన్నో మంచి పనులు చేసేందుకు అవకాశం ఉంది. ఇంతకుముందే మీ పక్షాన గోదావరి జిల్లా సాంద్ర వ్యవసాయ పథకానికి నేను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ ఉదయం చింతలపూడిలో నిన్న నిడదవోలులో, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఎర్రకాలువ, తమ్మిలేరు ఉప్పుటేరు పథకాలను ప్రభుత్వం మంజూరుచేసి 3వ పంచవర్ష ప్రణాళికలో చేర్చి పని ప్రారంభించినది సంగతి తెలియజేసినారు. ఉన్నకొలదికాలంలో చేయ గలిగిన మంచిపనులు చేసి వెళ్ళాలని నా ఆశయం. నాలో తప్పులు లేవని నేను అనను. తప్పు చేయడం మానవ స్వభావం. కాని చేసిన తప్పును అంగీకరించి దిద్దుకోవడంలో గొప్పతనం ఉంది. నేను మసిపూసి మారేడు కాయను చేయడంలేదు అరచేతిలో బంగారాన్ని చూపడం లేదు. నా పదవులు శాశ్వతంకావని నాకు తెలుసు. పుట్టినప్పుడు బట్టతో రాలేదు. పోయేటప్పుడు బట్టను తీసుకొని పోము. కాబట్టి అనవసరంగా నిందలను, ఆరోపణలను చేయకండి. తప్పులుంటే చూపండి. సరిదిద్దుకుంటాము. అందుచేత మీ సహకారాన్ని సంపూర్ణంగా మాకు ఇచ్చి పరిపాలనను సాగించడానికి మాకు సహాయం చేయవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.'

వ్యవసాయశాఖామంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు "అనేక పథకాలను వేసుకొని అనేక విధాలుగా ప్రగతిని సాధిస్తున్నాం. ప్రజలకు సంతృప్తి మాత్రం కలుగడంలేదు. అన్నిసమస్యలు తక్షణం పరిష్కారం కావాలనే ఆకాంక్ష ప్రజలలో ఉండడమే ఇందుకు కారణం. కాంగ్రెసు ప్రభుత్వాలు కొన్ని తప్పులు చేస్తున్నాయని అంటున్నారు. ఇతర ప్రభుత్వాలు వస్తే నూటికి నూరు తప్పులు చేస్తాయి. ఇతర రాష్ట్రాలలో ఇతర ప్రభుత్వాలు వచ్చి చేసిన పరిపాలనను చూస్తే మనకు సులభంగా అర్థమవుతుంది. అవకాశాలు అధికారంలోకి వస్తే మనం ప్రజాస్వామ్యానికి తిలోదకాలు ఇవ్వవలసిందే. కాంగ్రెసులో లోపాలున్నా వాటిని సవరించుకొని కాంగ్రెసును బలపరచుకోవాలి.''

తరువాత శ్రీమతి అమ్మన్నరాజా మాట్లాడుతూ 'ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కొందరు ప్రయత్నించుచుండటం చాలా విచారకరమైన సంగతి. బయటి శత్రువులను ఎదుర్కొవచ్చును. కాని ఇంటిలో శత్రువును ఎదుర్కోవడం చాలాకష్టం. తప్పులెంచడమే పనిగా పెట్టుకుంటే అన్ని తప్పులుగానే కనబడతాయి. లోపాలుంటే పార్టీలో చర్చించుకొని సవరించుకోవాలిగాని రచ్చకీడ్చి వాదాలకు దిగడం అంత మంచిపనికాదు. దేశానికి శ్రేయస్కరంకాదు అని.

ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు, మత్స్యశాఖామాత్యులు శ్రీ పళ్ళంరాజు తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు:

"మన రాష్ట్ర కాంగ్రెసు రాజకీయాలలో సంభవించిన అవాంఛనీయ పరిస్థితులను చక్కబరచ వలసిందని పెద్దలు ఆజ్ఞాపించి నందువలన నేను ఈ అధ్యక్ష పదవిని స్వీకరించాను. వెనుక గాంధీజీ నాయకత్వాన అనేక సంవత్సరాలుగా కాంగ్రెసుసేవను చేశాను. కాని యీసారి ఈ పదవి వహించిన తరువాత నేను ఏమి చేయగలనా అనే సందేహం కల్గుతోంది. ముందు చెప్పేది ఒకటి — వెనుక పత్రికలలో పడిన యీ కూటలు చేసేది మరొకటి. నా స్థితి కృష్ణనిర్యాణానంతరం అర్జునుని స్థితి మాదిరిగా వౌతుందా అని కూడా అనుకుంటున్నాను. ఈరోజు మీ పట్టణ ప్రజలు, కాంగ్రెసు సంఘాలు, ఇతర సంస్థలు అనేకములు, అందరు కలసి నాకు గొప్పగా సన్మానం చేస్తూ విశ్వాసాన్ని సహకారాలను నాకిస్తామన్నారు వాగ్దానంచేశారు. ఈవిధంగామీరుసహకరిస్తే నాటిలండతోకాంగ్రెసు సంస్థను తిరిగి శక్తివంతంగా చేయ ప్రయత్నిస్తాము. ఏ రాజకీయ నాయకుడైనా సరే, సరిగా ప్రవర్తించకపోతే "బహు పరాక్" అని అనగల స్థితికి ప్రజలు వచ్చిననాడు ఆ నాయకులు సరిగా ప్రవర్తిస్తారు. కాంగ్రెసును గాంధేయ విధానాల ప్రకారం నడిపించాలి. నేడు మనం విపత్కర పరిస్థితిలో ఉన్నాం. ఒక్కొక్క సరిహద్దు రాజ్యాలు మనదేశాన్ని కబళించాలని చూస్తుంటే, సరిహద్దు రాష్ట్రాలు మన సంపదను హరించేందుకు చూస్తున్నాయి.

ఇవ్వాళ ఒక పత్రిక ప్రకటించినవార్త మనసాక్షిస్తే, చాలా విచారంగా ఉన్నది. వెంటనే జవాబు చెప్పదలచలేదు. ఈ విషయంలో జన బాహుళ్యాన్నే న్యాయవాదులుగా పెట్టుకుని వదిలేయాలి. కొందరు కాంగ్రెసు వాదులు కుహనావాదులు ఉండడం విచారకరం. ఈ ప్రజాభిప్రాయం నా వెనుక నుంటే రాబోయే 1962 ఎన్నికలలో సరిపడు ప్రజాసేవకులనే మీకోసం ఎన్నుకోవలసిన సమయం గలదని హామీ యిస్తున్నాను. సరియైన వారిని ఎన్నుకొని, పరిపాలన రాజ్యాన్ని నిర్మించుకోవాలి. ఎన్నికలు వస్తే, మీ సహకారంతో కాంగ్రెసు ప్రతిష్ఠను నిలబెట్టగలమనే ధైర్యం తో ఉన్నాను. పరిపాలనను మీ సహాయమును నా పదవులు అర్పిస్తున్నాను.

అనంతరం ప్రసిద్ధ ప్రఖ్యాతి గాంచిన నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావుగారు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు 1960 సం. ప్రపంచ యాత్రను విజయవంతంగా సాధించిన అనుభవాన్ని ఇహూకారించి సన్మానించారు.

ఏలూరు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బొమ్మ భీమేశ్వరస్వామి గారిచే సొంపుగడిన మున్సిపల్ సభాపతి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు శ్రీ కోరాడవారికి బహూకరించారు.

శ్రీ కోరాడ నరసింహారావుగారు ఇంతగొప్ప రాజకీయ వేదికమీద తన్ను గౌరవించినందుకు తన వందనాలను తెలియజేసి అభినందన పూర్వకంగా నాట్యరీతుల వ్యత్యాసరుస్తూ ఉపన్యసించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు తమ అధ్యక్షోపన్యాసములో ఇలా ఉపన్యసించారు:

"మీరు మాపట్ల ఆదరణకు చేసిన సన్మానాలకు నా వందనాలు. ఇవాళ ఒక పత్రికలో ఇక్కడ సంఘటనలకు వారు మంత్రివర్గం పైన ఏవో కొన్ని ఆరోపణలను తయారుచేసి వాటిని కాంగ్రెసు అధ్యక్షులకు అందచేసినట్లు ప్రకటించబడింది. పేరు ఇవ్వుకోలేని అజ్ఞాత నాయకుడు ఆరోపణలలోని కొన్ని వివరాలను కూడా ప్రకటించాడు. అనాదిగా దేశవ్యవహారములు, రాజకీయపరిణామాలల్లో, ఆంధ్ర రాజకీయాలల్లో ప్రాముఖ్యత వహించి నడుపబడు తప్పు అజ్ఞాతలో వ్యాపార్త ప్రకటించబడి నప్పుడు ఊరుకుంటే మౌనం అంగీకార సూచకమౌతుందేమోననే సందేహంతో ప్రజలు అనుకోవచ్చు. నేను ఎప్పుడూ, ఏపరిస్థితులకు జంకి వెనుకంజ వేసే వ్యక్తినికాను. శ్రీ పళ్ళంరాజా గారితో నాసహచర్యం వారు మంత్రివర్గంలోకి వచ్చిన నాటినుండి కాదు. 30 ఏండ్లగా వారి వద్ద, స్వర్గీయ సాంబమూర్తిగారి వద్ద నా సహచర్యం ఉంటూవుంది. తరువాత జైళ్ళలో కూడా వారితో కలసిమెలసి ఉండేభాగ్యం కలిగింది. వారివద్ద నుంచి నాటికి, నేటికి, మనం నేర్చుకోవలసింది క్రమశిక్షణ. వారు తమ ప్రవర్తన ద్వారా ఇతరులకు శిక్షణనిచ్చేవారు. కాంగ్రెసులో 40 సంవత్సరాలు సేవచేసినా వారు అధ్యక్ష పదవికోసంగాని, మంత్రిపదవికోసంగాని ప్రాకులాడలేదు. ఆఖరి సమయంలో వారు మంత్రులయ్యారు. అనేకముంది సేవచేసినా చేయుక పోయినా మంత్రులయ్యారు. శ్రీ సంజీవయ్య వారిని మంత్రివర్గంలో ఉండమని, వారి 40 వత్సరాల దేశసేవ అనుభవాన్ని పైతిక్కన్నైన బరువుని మంత్రివర్గానికి కావాలని కోరితే వారు అంగీకరించడం జరిగింది. మంత్రియై సరిగా 11 మాసములు పూర్తికాకముందే ఆపదవిని వదలుకోవలసివచ్చింది. ఒక అనుభవశాలియైన పెద్ద కాంగ్రెసు వాదుకుని, పీతిపరుణ్ణి కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నుకోవలసిన ఆవసరం కాంగ్రెసుకు కలిగింది. ఆపరిస్థితులలో వారిని అధ్యక్షులుగా చేసుకొన్నాం. అందరం అంగీకరించాం. అంటే కాంగ్రెసులో ఉన్న వర్గాల వారం అనుకున్నాం. ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు రాజకీయాలల్లో సంభవించిన అనైక్యతను తగ్గించే నిమిత్తం శ్రీ పళ్ళంరాజాగారిని ఎన్నుకోవలసిందని శ్రీ దేబర్‌భాయ్ మమ్ములను కోరినప్పుడు ఇదివరలో ఏకగ్రీవంగా ఎన్నుకొబడిన శ్రీ నరోత్తమరెడ్డి వలన తప్పేమీ లేకపోయినా రాజ్యసభా సభ్యత్వమును వదలుకొని వచ్చినవారిని, ఐక్యమత్యంకోసం రాజీవిధానంగా రాజీచేయవలసిందని కోరినప్పుడు మాకు ఇష్టంలేకపోయినా విన్నదలికకు మింగినట్లు దానికి అంగీకరించారు. శ్రీ పళ్ళంరాజు అధ్యక్షులుగా ఎన్నుకోవడం అంటే 40 సంవత్సరాల సేవయునంతరం వచ్చిన మంత్రిపదవిని వదలుకోవలసి వచ్చింది. ఈవిషయంలో అన్ని పక్షాలవారు ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసులో ఐకమత్యంకోసం వారిని ఇందుకు అంగీకరించవలసిందని సందేహంతో కోరాము. అప్పుడు వారు 10 నిముషాల్లో నిర్ణయానికి వచ్చి అంగీకరించారు. వారిని యీవిధంగా అంగీకరించవద్దని వారి సన్నిహితులు, బంధువులు, కుటుంబసభ్యులు కూడా చాలా వత్తిడిని కలుగజేశారు. వజ్ర సంకల్పులైన పళ్ళంరాజుగారు ఆమాటలను వినక దేశక్షేమమే ముఖ్యంగాని మంత్రిపదవి ముఖ్యం కాదని, దేశానికంతా నాయకత్వం వహించిన పదవులతోపాటు కాంగ్రెసుసంస్థలో ఐకమత్యసాధన చాలా అవసరమని వారిందుకు అంగీకరించారు కాని వారు ఒక షరతును కోరారు. వారిఎన్నిక అనంతరం ఎవరూ కాంగ్రెసుసంస్థ నిర్వహణలో గాని, పరిపాలనా వ్యవస్థలోగాని ఏవిధమైన అల్లరు లేవదీయరాదని, ముఖ్యమంత్రిని, కాంగ్రెసు మంత్రివర్గాన్ని అందరూ బలపరచాలని ఆ ప్రాతిపదిక మీద నే తమ్ము ఎన్నుకోవలసిందని అన్నారు. అట్లాగే వారిని ఎన్నుకోవటం జరిగింది. కాంగ్రెసు సంస్థకు సంబంధించిన విషయాలన్నింటిలోనూ రాగిల వాద ప్రతివాదాల్లో సరిపడు విధంగా మా అందరి ఆదేశాలను అంగీకరించడం జరుగుతోంది. అవిచారణలలో నవానుమూలాలుగా చెందవలసిన సంగతులను కూడా విచారించాం. ఆరోజుల్లో కాంగ్రెసు అధ్యక్షునకు సమర్పించినట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని గురించి శ్రీ పళ్ళంరాజా తోగాని, శ్రీ సంజీవయ్యతోగాని చెప్పలేదని వారి ప్రకటనను బట్టి తెలుస్తుంది. వీరిని అడిగారు. చెప్పలేదన్నారు.

శ్రీ పళ్ళంరాజును నేను ఒక్కటేకోరుతున్నాను. మీరు కాంగ్రెసు సేవలో పండిన పుణ్యులు. అనుభవంలో భీష్మునంతటివారు. ఈ విషయాలను నిష్పక్షపాతంగా విచారించగల దక్షులు. ఐక్యసంఘటన వర్గంవారు మామీద 23 ఆరోపణలను చేశామని అంటున్నారు. అవి ఆధార రహితమయినవో, నిరాధార మయినవో, తప్పుడు త్రోవ నడుస్తున్నవారు ఎవరైనావారే నడిచి కాంగ్రెసుకు, దేశానికి ద్రోహం చేశారో, లేక నిరాధారమయిన ఆరోపణలను బాధ్యతకలవారిమీద ప్రకటించి కాంగ్రెసు సంస్థ, ప్రభుత్వానికి ద్రోహం చేస్తున్నారో బాగా విచారించి, నిరాధార ఆరోపణచేసిన వారిని కఠినంగా శిక్షించవలసిందని నేను అర్థిస్తున్నాను. శిక్షించమంటే సామాన్యంగా శిక్షించటం కాదు. వారిని రాజకీయాలనుండి దూరంగా తరిమివేయండి. ఈ 12 నెలలుగా ఎవరు ఏమి చేశారో తెలుపండి. ఈ ఆరోపణలను చేసినవా రెవరో, ఆ నాయకులు తమ పేర్లను ప్రకటించకుండా అజ్ఞాతంగా ఉండిపోయారు. నేను పబ్లిక్ వర్క్సు మంత్రిగా బాధ్యతలో మిమ్ములను అర్థించుతున్నాను. నేను తప్పుచేసివుంటే నాకు శిక్ష వేయండి. లేక నామీద ఆధారరహితంగా అసత్యమయిన ఆరోపణలుచేసియున్నట్లు రుజువైనచో అల్లా చేసినవారు ఎంత పెద్ద నాయకులైనా వారిని కనీసం ఆరుసంవత్సరాలైనా కాంగ్రెసులో ఉండకుండా శిక్షించండి. ఈవిధంగా మాట్లాడవలసినదుర్గతి పట్టినందుకు విచారిస్తున్నాను. మీరు చెప్పినట్లు కాంగ్రెసుకు ఉజ్వల భవిష్యత్తు సాధించే కార్యక్రమానికి ఈరోజునుండి పునాదిని వేయండి. క్రమశిక్షణ లేని సైన్యం ఎంత బలవంతమయునా, ఎంత సంఖ్య కలదైనా ఎందుకూ కొరగాదు. ఆదర్శాలు, క్రమశిక్షణ గల సైన్యం చిన్నదైనా విజయం పొందగలదు. రాష్ట్రంలో పరిపాలన పవిత్రవంతంగా కళంకరహితంగా చేయవలసిందని ఈ విషయంలో మీరు తీసుకునే చర్య దని అన్నింటికీ, మీరు గావించే నిర్ణయా లన్నింటికీ బద్ధులమై ఉండగలమని మీకు హామీ ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పార్వతీశంగారి వందన సమర్పణతో రాత్రి పదిగంటలకు సభ ముగిసింది.

అల్జీరియాలో తిరిగి పెద్దపెట్టున ప్రదర్శనలు

—: x :—

ఫ్రెంచిదుకాణాలపై దాడులు, గృహదహనాలు

ఓరాన్, పశ్చిమ అల్జీరియా, డిసెంబర్ 25:—

అల్జీరియాకు స్వాతంత్ర్యం ఇవ్వాలని నినాదాలు చేస్తూ వేలాది ముస్లిమ్ ప్రజలు నిన్నటి దినం ఇక్కడ తిరిగి భారీయెత్తున ప్రదర్శనలు ప్రారంభించారు.

ప్రదర్శనల సమయంలో పెక్కుచోట్ల లూటీలు, గృహ దహనాలు జరిగాయి. తెలుపు - ఆకుపచ్చ జెండాలను ధరించిన ముస్లిమ్ ప్రదర్శకులు ఆగ్రహావేశంతో అనేక దుకాణాలపై విరుచుకుపడి వాటిని కొల్లగొట్టారు. అనేక భవనాలు తగులపెట్టబడ్డాయి.

ఓరాన్‌లో ఇటువంటి ప్రదర్శనలు వెలరేగడం ఇది రెండవసారి. లోగడ డిగోల్ పర్యటన సమయంలో ఇటు ఓరాన్‌లోను, అల్జీర్స్‌లోను పెద్దపెట్టున ప్రదర్శనలు చెలరేగడం, యూరపియన్లపైన, వారి దుకాణాలపైన ముస్లిమ్ ప్రదర్శకులు దాడులు జరపడం మొదలైన విషయాలు పాఠకులకు విదితమే.

అయితే నిన్నటి దినం జరిగిన ప్రదర్శనలు వెనుకటి వాటికంటె ఎంతో తీవ్రరూపం ధరించినట్లు పోలీసు అధికార్లు అన్నారు.

ప్రదర్శకుల విజృంభణను అరికట్టడం పోలీసులకు మొదట్లో కొంత దుస్సాధ్యమై నప్పటికీ తర్వాత క్రమేణా పరిస్థితి అదుపులోవచ్చిందట.

నగర శివార్లలోని విక్టర్ హ్యూగో ప్రాంతంలో ఈ దాడులు ఎక్కువగా జరిగాయి. లోగడ డిగోల్ పర్యటన సమయంలో జరిగిన సంఘర్షణల్లో ఓరాన్‌లోని యూరపియన్లంతా ఈ ప్రాంతానికి పారిపోయి వచ్చారు.

అల్జీరియా విప్లవకారులు నగరంలో ప్రవేశించారన్న అనుమానంపై ముస్లిమ్‌ల ఇళ్లను సోదాచేయడానికి పూనుకోడంతో ఈ అల్లర్లు చెలరేగినట్లు పోలీసు వార్తలు తెలుపుతున్నవి.

విప్లవకారులు అన్న అనుమానంపై నిన్న రాత్రి అయిదుగురు వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు. అయిదుగురు ముస్లిమ్ ప్రదర్శకులకు మూడు నెలల జెయిలు శిక్ష విధించబడినది.

అయితే క్రిస్‌మస్ పండుగ సందర్భంగా తాత్కాలికంగా రద్దుచేసిన 'కర్ఫ్యూ' నిబంధనలను తిరిగి ప్రవేశపెట్టడం మట్టుకు జరుగలేదు.

ఆల్జీర్స్, డిశంబరు 25:—

లోగడ ఈనెల మొదట్లో డిగోల్ పర్యటన సమయంలో జరిగిన సంఘర్షణలో అరెస్టు చేయబడిన అనేకమంది ముస్లిమ్‌లను విడుదల చేయవలసినదిగా ఫ్రెంచి ప్రభుత్వం ఉత్తర్వులు చేసినట్టు అల్జీరియాలోని ఫ్రెంచి డెలిగేట్ జనరల్ జీన్‌మోరిన్ ప్రకటించాడు. క్రిస్‌మస్ పండుగ సందర్భంగా విప్లవకారులపట్ల ఈ క్షమా భావాన్ని ప్రదర్శించడంజరిగిందని ఆయనఅన్నారు.

హైదరాబాద్‌లో గాజు పలకల ఫ్యాక్టరీ

—: x :—

స్థాపనకు రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 24:—

ఏడాదికి 16,500 టన్నుల గాజుపలకలను ఉత్పత్తిచేయగల ఒక గాజుపలకల ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఫ్యాక్టరీ స్థాపనకు ఒక కోటి రూపాయలు ఖర్చు కాగలదు.

ఒక అధికార ప్రతినిధి పైవిషయాన్ని పత్రికా విలేఖరులకు తెలుపుతూ, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం తాలూకు పథకం భారతప్రభుత్వానికి ఆమోదార్థం పంపించబడిందని అన్నారు. ఆయన యింకా ఈ క్రింది వివరాలను తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీకి అవసరమయిన యంత్రపరికరాలకు 70 లక్షల రూపాయలు భవన నిర్మాణానికి 30 లక్షల రూపాయలు ఖర్చుకాగలవు. 30 లక్షల రూపాయలు విలువగల యంత్రపరికరాలను విదేశమారకం ద్వారా భారతప్రభుత్వం ఏర్పాటు చేయవలసి వుంటుంది.

ఈ ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రం ఆమోదిస్తే, 1962 నుండి ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం కాగలదు.

అయితే, ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో స్థాపించాలా,లేక ప్రైవేటు రంగంలో స్థాపించాలా అన్న విషయంలో రాష్ట్రప్రభుత్వం యింకా ఒక నిర్ణయం తీసుకొనలేదని గాజుపలకల ఫ్యాక్టరీలో ఒక ప్రత్యేక విభాగంగా ఈ ఫ్యాక్టరీని నెలకొల్పే ఒక ప్రతిపాదనను మాత్రం ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, అధికారప్రతినిధి అన్నారు.

గాజు గ్లాసుఫ్యాక్టరీని రద్దు చేయవలసిందిగా ఇటీవల రాష్ట్రప్రభుత్వం కోరటం జరిగిందనీ, ఈ విషయంలో ప్రభుత్వం దఖలు పరచిన దరఖాస్తుపై కొన్ని అభ్యంతరాలు రాగా, ప్రస్తుతం ఈ వ్యవహారం హైకోర్టులో ఉన్నదనీ, ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. హైకోర్టు ఈ విషయంలో తుది తీర్పు యిచ్చిన తరువాతనే ఈ విషయంలో కొత్త నిర్ణయం తీసుకోవడం సాధ్యం పడగలదని ఆయన అన్నారు.

ఫ్యాక్టరీ స్థాపనపై తమ అభిప్రాయాలు తెలుపవలసిందిగా రాష్ట్రప్రభుత్వం ప్రైవేటు ఫ్యాక్టరీలను అడిగిందని కూడా ప్రతినిధి చెప్పారు.

హైదరాబాదు ప్రాంతములో గాజుపలకల ఫ్యాక్టరీ నిర్మాణావకాశాల విషయంలో పరిశీలన జరిపిన సాంకేతిక, ఆర్థిక ప్రవీణుల సంఘంవారి సిఫారసులపై ఫ్యాక్టరీని నెలకొల్పాలనే నిర్ణయం చేయబడిందని ప్రతినిధి అన్నారు.

వర్కింగ్‌కమిటీ తీర్మానాలు

(1 వ పేజీ తరువాయి)

సాధ్యం కాగలదని యీ తీర్మానంలో హెచ్చరించారు.

సెకండరీ పాఠశాలలోనే తెలివి తేటలను కనపరచిన విద్యార్థులకు ఉన్నత విద్య కొనసాగించడానికి స్కాలర్‌షిప్పులను యివ్వాలని వర్కింగు కమిటీ ఒక ముఖ్యమైనసూచన చేసింది.

పంచాయతీరాజ్

కొన్ని రాష్ట్రాలలో పంచాయతీ రాజ్ ప్రయోగం జయప్రదమైనందుకు కాంగ్రెస్ వర్కింగు కమిటీ తన హర్షాన్ని తెలియ జేస్తూ, యితర రాష్ట్రాలు కూడా పంచాయతీ రాజ్‌ను అమలులో అమలులో పెట్టాలని అర్థించింది.

పంచాయతీరాజ్ అమలులో పెట్టిన రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంతాలలో జరిగిన ఎన్నికలలో కులమత తత్వాలకు అతీతంగా వున్న యువకులు ఎన్నిక కావడం జరిగిందని వర్కింగు కమిటీ పేర్కొన్నది. పంచాయతీ వ్యవహారాలలో రాజకీయ పక్షాలు జోక్యం కలిగించ కోరాదని యీ తీర్మానంలో అర్థించారు.

అధికారాలను, బాధ్యతలను అవసరమైన ఆర్థిక వనరులను పంచాయతీలకు అప్పగించడం ద్వారా గ్రామీణ ప్రజల వైఖరులలో విప్లవాత్మకమైన మార్పులు తేవడం సాధ్యమేనని కాంగ్రెస్ కమిటీ ఉద్ఘాటించింది.

టెహరాన్, డిసెంబరు 24:—

ఉత్తర ఇరాన్‌లో ఒక బొగ్గు గనిలో ప్రేలుడు సంభవించి 50 మంది మరణించారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. నేటి ఉదయమే ఈ ప్రమాదం జరిగింది

తాజా వార్తలు

ఇరాక్ ప్రధానితో సౌదీ అరేబియామంత్రి భేటీ

బాగ్దాద్, డిసెంబరు 20:—

సౌదీ అరేబియా కొత్త ప్రభుత్వంలో విదేశాంగమంత్రి అయిన శ్రీ ఇబ్రహీమ్, ఇరాక్ ప్రధాని కాశీమ్‌ను కలుసుకొని అరగంటసేపు సంప్రతింపులు జరిపారు. జోర్డాన్ రాయబారి కూడా కాశీమ్‌ను కలుసుకొన్నారు.

బెల్జియంలో ప్రశాంత పరిస్థితి

బ్రసెల్స్, డిసెంబరు 25.—

క్రిస్మస్ పండుగ రావడంతో బెల్జియం అంతటా సమ్మె పరిస్థితిలో మార్పు లేనప్పటికీ, ఒకవిధమైన ప్రశాంత పరిస్థితి ఏర్పడింది ఈ లోగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మరొకసారి పెద్ద ఎత్తున ప్రదర్శనలకు సోషలిస్టు నాయకులు సర్వ ఏర్పాట్లు చేస్తున్నారు.

అల్జీరియాలో నిరసన ప్రదర్శనలు

ఓరాన్, డిశంబరు 25:—

పశ్చిమ అల్జీరియాలోని ఓరాన్ నగరంలో వేలకొలది ముస్లిమ్ ప్రజలు నేడు తిరిగి నిరసన ప్రదర్శనలు జరిపారు. నిన్నటి రోజున కూడా ప్రదర్శనలు జరిగాయి. నేడు రెండు యూరోపియన్ల కార్లకు నిప్పు ముట్టించారు.

• • •

బీరూట్, డిసెంబరు 25:—

అల్జీరియా విప్లవకారులకు ఆయుధాలను చేరవేస్తున్న లెబనాన్ దేశానికి చెందిన ఒక విమానాన్ని బుధవారంనాడు ఫ్రెంచి అధికారులు వశపరచుకొన్నారు. లెబనాన్ ప్రభుత్వం ఈ సంఘటనపై దర్యాప్తు ప్రారంభించింది.

సింహళదేశానికి సోవియెట్ సహాయం

12 కోట్లు అప్పు ఇవ్వడానికి వాగ్దానం

కొలంబో, డిసెంబరు 25:—

సింహళం ఆర్థిక ప్రణాళిక జయప్రదం కావడానికి సోవియెట్ యూనియన్ 140 మిలియన్ల రూబుళ్ళు (12 కోట్లు) సహాయం చేయగలనని మాటయిచ్చింది.

మాస్కోలోని సింహళ రాయబారి మాస్కోనుంచి సింహళానికి వెడుతూ మార్గమధ్యంలో ఇక్కడ ఆగారు. ఆయన, పైవిషయాన్ని తెలియజేశారు. సోవియెట్ ఇచ్చే ఈ రుణం సింహళ ప్రభుత్వం 10 బృహత్ ప్రాజెక్టుల నిర్మాణానికి వెచ్చిస్తుంది.

డార్జిలింగ్‌కు అనితాబోస్ పయనం

కలకత్తా, డిశంబరు 25:—

నేతాజీ సుభాస్‌చంద్రబోస్ కుమార్తె కుమారి అనితాబోస్ తన పినతండ్రి శ్రీ అమియనాథ్‌బోస్‌తో కలిసి నేటి ఉదయం విమానంలో డార్జిలింగు వెళ్ళింది. కీ. శే. శ్రీ శరత్ చంద్రబోస్ నివసించిన కుర్సియంగ్ గృహాన్ని ఆమె సందర్శిస్తుంది. పూర్వం ఈ గృహంలోనే శరత్‌చంద్రబోసునూ, సుభాస్‌చంద్రబోసునూ బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధంలో వుంచింది.

ఆదర్శ పురుషుడు

(1 వ పేజీ తరువాయి)

యింతపరిణతి,ఎజ్ఞత,అనుభవం,పాండితిగల శాసన సభాధ్యక్షులు లభించడం విశేషం. ఆయన సాహితీప్రియుడు. తత్త్వవేత్త. వారి గౌరవానికి తగిన హోదా వారికి లభించింది. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. మకుటం లేని మహీపతి. నివురు గప్పిన నిప్పు.''

'విజయవాణి' సంపాదకులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ 'కాశేశ్వరరావుగారు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి కోవకు చెందిన అగ్రశ్రేణి నాయకులు. ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక రంగాలలో ఆయన అఖండ, అద్వితీయ ప్రతిభాశాలి' అన్నారు.

తర్వాత శ్రీ అన్నవరపు సుబ్బారావు, శ్రీ వి. వి. సుబ్బారావు, బయిన వీరరాఘవరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ కాశేశ్వరరావుగారి సమాధానం

శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతతెలియజేస్తూ యిలా ప్రసంగించారు :

"1960 సంవత్సరం నాకు ప్రతిష్ఠ తెచ్చింది. జనవరిలో అఖిల భారత శాసన సభాధ్యక్షుల సమావేశం జరిగింది. అప్పుడే నాజన్మ దినోత్సవం జనవరి 22 వ ఉర్దూ హాలులో జరిగింది. నన్ను స్పీకర్లు ఒక ఉపసంఘం అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. గవర్నరు అధ్యక్షతన నా జన్మ దినోత్సవం జరిగింది.

సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా నా దగ్గరకు వచ్చి 'పద్మభూషణ' బిరుదు యిస్తున్నారని చెప్పాడు. 'నాకు చెప్పకుండానే వ్రాశావే?'అన్నాను మేమంతా అనుకున్నాం అన్నాడు. ఏప్రియల్‌లో బిరుదు వచ్చింది. రాజేంద్రప్రసాద్, గోవింద వల్లభపంత్, నెహ్రూ నాకంటే చిన్నవారు. నాతో స్నేహంగా వుంటారు. అది నాకు చక్రవర్తితో గిట్టింది. నేను శాసన సభాధ్యక్షుడుగా మంత్రులపై స్వారీ చేయగలను. కాని అది పెట్టుకోలేదు. 301 శాసన సభ్యులను ఒకే విధంగా చూస్తున్నాను. అందుచేతనే నేనంటే అందరికీ గౌరవం. నేను న్యాయశాస్త్రం తెలిసిన వాణ్ణి. నేను హౌస్ ఆఫ్ కామన్సు సంప్రదాయం పాటిస్తున్నాను. నాకు నిబంధనలు ఎక్కువగా తెలుసు. ఇవే స్పీకరుకు వుండవలసిన లక్షణాలు. యీ పదవి నాకునల్లేరు మీద బండివలె వుంది. నేను కూర్చోమంటే కూర్చోవాలి,' లేకపోతే శాసన సభనుండి వెళ్ళగొడ్తాను మంత్రుల్నీ, వ్యతిరేక పక్షం వారినీ ఎవర్నీ లెక్కచెయ్యను. అందర్నీ సమానంగా చూస్తాను. విజయవాడలో 1906 లోన్లీడరీ చేసిన అనుభవం నాకిప్పుడు ఎక్కువగాఉపయోగిస్తున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేటప్పుడు నేను మద్రాసు కౌన్సిల్లో సభ్యుణ్ణి. సెండికేట్, సెనేట్లల్లో సభ్యుణ్ణి. విద్యా వ్యవహారాలతో నాకు ఎక్కువ సంబంధం వుండేది. అందుచేత నాకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు యీ డాక్టరేట్ యిచ్చారేమో? విశ్వ విద్యాలయాలలో బోధనా భాషగా 'డాక్టరేట్' డిగ్రీవరకు ప్రాంతీయ భాషలను ఉపయోగించాలి. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ యిందుకు సుముఖుడు. ఆయన రష్యాలో యిలా జరుగుతున్నదన్నారు. శ్రీ శ్రీమాలి, శ్రీ హుమయూన్ కబీర్‌గార్లు కూడా యిందుకు చాలవరకు సుముఖులుగా వున్నారు. శాస్త్రమూ, విజ్ఞానమూ, చరిత్ర బోధనా గ్రంధాలు ప్రాంతీయ భాషలలో లేవంటున్నారు నేను స్పీకర్ పలుకుబడిని వినియోగించి నాగిరిలో 1958 లో డిశంబరులో మూడు విశ్వవిద్యాలయాల అధ్యాపకులతో ఒక సమావేశం ఏర్పాటు చేశాను. తెలుగు, ఉర్దూ శాస్త్ర, విజ్ఞాన చరిత్ర అకాడమీ స్థాపించాము దానికి మన గవర్నర్, గుజరాత్ గవర్నర్ నైజాం సుసుపుడు ప్రభృతులు ప్రధాన పోషకులు. శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య గారు... ఉపాధ్యక్షులుగా వున్నారు. తెలుగు, ఉర్దూ భాషలలో గ్రంధాలు ప్రచురిస్తున్నాం. కొద్ది కాలంలో అయినా దేశ భాషలలో అన్ని శాస్త్రాలలోను పుస్తకాలు ప్రచురించాలి. మన విశ్వవిద్యాలయాలలో కూడా ఆ భాషంలోనే విద్యా బోధన జరగాలి. పరీక్షలు వ్రాయాలి. తెలుగు, ఉర్దూ ప్రధాన భాషలు కావాలి. ఇంగ్లీషు రెండవ భాష కావాలి. స్వరాజ్యం, స్వరాష్ట్రం సక్రమైన పద్ధతిలో నడిపించాలి.''

శ్రీ కాశేశ్వరరావుగారికి శ్రీ దోమా వెంకటస్వామి గుప్త అనిపించే రచించబడిన "మహాకవచం" అనే ప్రతిని అందించి యిచ్చారు. దాసిగారిని ఆయన సత్కరించారు.

శ్రీ వి. వి. ఎల్. నరసింహారావు సభాధ్యక్షత్వం వహించారు.

శ్రీ కూసం పూర్ణచంద్రరావు అభినందనలతో సభ ముగిసింది.

నేపాల్‌లో ఇండియా వ్యతిరేక ప్రచారం

—: x :—

శ్రీ నెహ్రూపై ఖట్మండూ పత్రికల అక్కసు

ఖాట్మండూ, డిసెంబర్ 23.—

ఇక్కడి ఇండియా రాయబార కార్యాలయానికిచెందిన ఉద్యోగి ఒకరు ఒక రాజకీయవాది ఇంటి గుమ్మంలో వుండగా, ఆయనపైన కొందరు యువకులు దాడిచేశారనీ, అప్పుడాయన భోతహితి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారనీ కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలు "కేవలం కల్పితమైన"వని ఇక్కడి రాయబారకార్యాలయం ఇవాళ ప్రకటించింది.

ఇండియాపైన, ఇండియా పత్రికలపైన, ప్రధానమంత్రినెహ్రూ పైన యిక్కడ పత్రికల వ్యతిరేక ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది.

నేపాలులో ప్రజాస్వామ్య విచ్ఛిత్తి కలగడం విషాదకరమని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనపై విమర్శలు చెలరేగుతున్నవి.ఆయనపైన,ఇండియా పైన అన్నిరకాల ఆరోపణలు జరుగుతున్నవి. "ఇండియా జోక్యాన్ని" నేపాల్ యిక ఎంత మాత్రం సహించబోదని ఆయనకు, ఇండియాకు హెచ్చరికలు వెలువడుతున్నవి.

"ఇండియా జోక్యాన్ని" ప్రతిఘటించడానికి గాను, "విద్యార్థులు, సకల జాతీయసంస్థలు," చేతులు కలపాలని విజ్ఞప్తి చేయబడింది.

పాక్ అక్రమ రవాణాదారులపై గస్తీపోలీసుల కాల్పులు

అమృతసర్, డిశంబరు 23:—

పాకిస్తాన్ అక్రమ రవాణాదారులకు భారతీయ సరిహద్దు పోలీసులకు మధ్య నేటి ఉదయం ఇండో—పాక్ సరిహద్దులోని పుల్కింజి వద్ద ఒకగంటసేపు కాల్పులు జరిగినవి.

నల్గురు పాకిస్తాన్ అక్రమ రవాణాదారులు చీకటిని అవకాశంగా తీసికొని పాకిస్తాన్‌లోకి పారిపోయారు. వారు వేయి రూపాయిల విలువచేసే వస్తువులు వదలి పోయారు.

ఈ విషయం వెంటనే పాకిస్తాన్ సరిహద్దు పోలీసులకు తెలుపగా వారు కాల్పులుజరిపి అక్రమ వ్యాపారులను తరుముతుండగా ఒకవ్యాపారి మరణించాడు.

బ్యాంకింగ్ సంస్థలపై ప్రభుత్వ అజమాయిషీ

అవసరం కావచ్చునని శ్రీ మొరార్జీ అభిప్రాయం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 23:—

కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, నేడిక్కడ పార్లమెంటు కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ బ్యాంకింగ్ సంస్థలలోని అధికార దుర్వినియోగాదులను అరికట్టడానికై వాటి కార్యకలాపాలపై ఇంతకంటే హెచ్చుగా అజమాయిషీ వహించడానికి ప్రభుత్వం ఆలోచించడానికి అవకాశం కలదని పేర్కొన్నారు.

బ్యాంకులను జాతీయం చేయడం విషయమై సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, జాతీయకరణ అంటే, యాజమాన్యం వహించడంకాదని, బ్యాంకింగ్ పద్ధతి సమర్థవంతంగా కట్టుదిట్టం చేయడానికి ఆవకాశం వున్నదా లేదా అని పరిశీలించాలని వివరించారు.

ఈ సందర్భంలో ఆయన, స్టేట్ బ్యాంక్, రిజర్వు బ్యాంకులు కావిస్తున్న కృషిని ఉదహరించి అయితే అంతమాత్రాన యింతకంటె ఏమీ చేయలేమని దీని అర్థం కాదని వివరించారు.

వస్తువుల ధరలను అదుపులోపెట్టి తీరాలని, వీటిని బాగా తగ్గించడానికి అవకాశం లేకపోయినా, సామాన్య మానవునకు ప్రతినిత్యం అవసరమయే వస్తువుల ధరలనైనా తగ్గించి స్థిరీకరించాలని ఆయన అన్నారు.

మీరు ధనసంపన్నులైన ఎంత అదృష్టవంతులు?

మీ వ్రేళ్ల మధ్యగల సందుల పరిమాణం, మీ వద్ద ధనము "నిలుచునో" లేదో సూచించును.



ఈ నమ్మికలో ఎంత నిజమున్నా, "ధన సంపన్నులైన అదృష్టవంతులు" అగుటకు ఒక సులభ విధానము గలదు— బ్యాంక్ ఆఫ్ ఇండియా యందు రు. 10/- ఇంత చిన్న మొత్తముతో ఒక సేవింగ్స్ బ్యాంక్ కాతాను నేడే ప్రారంభించి, మీకు వీలైనప్పుడల్లా, మీ రెంత ఆదా చేయగలరో అంత సొమ్మును మీ శక్త్యానుసారం జమకట్టుచూ వుండండి. అది పెరుగుటయేగాక చక్రవడ్డీని కూడబెట్టుచుకూడాను. త్వరలో మీరు మెచ్చుకోతగినంత సొమ్ము మొత్తము రొక్కముగా మీ కాతాలో నిలవుండును. మీరు ఎప్పుడు కావలసినా తీసుకోవచ్చును.

ప్రత్యేక సదుపాయములు

ముందుగా తెలుపనక్కర్లేకుండా మీ రెప్పుడైనా ఎంత సొమ్మునైనా చెక్కులద్వారా తీసుకోవచ్చును. (సాలుకు 50 చెక్కులు మాత్రమే)

"మీ సేవకై" అనే ఉచిత చిన్న పుస్తకమును వ్రాసి అడగండి

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

గరీబ్

సమయస్ఫూర్తి



"ఆ సోమరులతో పేకాట ఆడడానికి పోపోకు—అయిదు గంటలకు మనం ఒకచోటికి వెళ్ళాలి...."

"ఆ విషయం నాకు విడిచిపెట్టు— వాళ్లని సరిగా అయిదుగంటలకు ఇళ్లకు పంపించివేస్తే సరిగదా!"

"వాళ్ళని నీవు వదిలిపించుకో లేవు - వాళ్ళకేమీ పనిలేదు!"

"అయిదుగంటలుకొట్టడంతోనే నువ్వు వెళ్ళి వాళ్ళ భార్యలతో చెప్పు—తక్కినది వాళ్ళేచేస్తారు!"

టెలిసానిక్ రేడియో
ఒకటి కొనండి
నాణ్యతకు, పనిచేయడంలోను, నమ్మకకు పేరుగాంచినవి
RADIO OF Quality
డిస్ట్రిబ్యూటర్లు: **మోడరన్ ఎలక్ట్రానిక్స్**
బ్యాంక్ స్ట్రీట్, సుల్తాన్ బజార్, హైదరాబాద్
ఆంధ్ర ప్రదేశ్ అంతటా డీలర్లు ఉన్నారు.

ఆవు ఎక్కువ ఆరోగ్యముగానుండి
ఎక్కువ పాలు ఇచ్చుటకు



నశువుల ఆరోగ్యముగా పెరుగుటకు అవసరమయిన ఖనిజములన్నింటిని సూపర్-మినిరిఫ్ సమకూర్చును. దీనివలన పశు సంపత్తి వృద్ధి చెంది, ఎక్కువ పాలు గూడా ఇచ్చును. సూపర్-మినిరిఫ్ రోజుకు ఒక ఆవుకుగాని లేక ఒక పాడిగేదెకుగాని వాడుటకు ఐదు 4 నుంచి 6 న.పైసలు మాత్రమే.

500 గ్రాములు 5, 10 మరియు 50 కిలోగ్రాముల డబ్బాలలో శమిస్టులందరి వద్ద లభించును.

సూపర్-మినిఫ్

ఇండియాలో బూట్స్ కంపెనీ వారిచే తయారైనది.

నేషనల్ డిఫెన్సు అకాడమీలో చేరడానికి

సంయుక్త సైనిక, నావిక, విమానదళ ప్రవేశ పరీక్ష

(27వ కోర్సు - జనవరి 1962)

అలహాబాదు, బెంగుళూరు, భోపాలు, బొంబాయి. కలకత్తా, కటక్. ఢిల్లీ, హైదరాబాద్, మద్రాసు, నాగపూర్, పాటియాలా, పాట్నా, షిలాంగ్, శ్రీనగర్, తిరువేంద్రములలో 1961 మే 30, 31 తేదీలలో యూనియను పబ్లిక్ సర్వీస్‌కమిషన్‌వారు ఒక ప్రవేశపరీక్ష జరుపుతారు.

వయోపరిమితి: అభ్యర్థులు 2—7—44 ముందుగాని, 1—1—47 తర్వాతగాని, పుట్టివుండరాదు.

కనీస విద్యా యోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమమైనది, అట్టి పరీక్షకు వెళ్ళినవారుగాని వెళ్లనున్నవారుగాని, పంపుకునే దరఖాస్తులు తాత్కాలికముగా స్వీకరించబడును.

1961 డిసెంబరులో జరుగు కేంబ్రిడ్జి స్కూలు సర్టిఫికెట్టు పరీక్షకు కూర్చొనగల పబ్లిక్ స్కూల్సు, ఉత్తర స్కూళ్ల విద్యార్థులుకూడా దరఖాస్తులు పంపుకోవచ్చును.

ఎన్నిక: వ్రాతపరీక్షలో నెగ్గినఅభ్యర్థులు ఇంటర్వ్యూ, ఫిజికల్ ఎన్‌డ్యురెన్స్ టెస్టుల కొరకై సర్వీసెస్ సెలక్షన్ బోర్డుముందు హాజరు కావలసి వుంటుంది.

దగ్గరలోని రిక్రూటింగ్ ఆఫీసు, మిలిటరీ సబ్‌ఏరియా హెడ్ క్వార్టర్సు, నేషనల్ కేడెట్‌కోర్ యూనిట్లవద్ద దరఖాస్తుఫారములు ఇతర పూర్తి వివరములు ఉచితముగా లభిస్తాయి.

ఒక రూపాయి మనిఆర్డరుద్వారా పంపితే, (తర్వాత రుసుములో తగ్గించబడుతుంది) దరఖాస్తు ఫారములు, వివరాలు, సెక్రటరీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ధోల్‌పూర్ హవుస్, డి. హెచ్. క్యు. పి. ఒ. న్యూఢిల్లీ—11 నుండి కూడా, పొందవచ్చును. పోస్టల్ ఆర్డర్లు, చెక్కులు, కరెన్సీ నోట్లు అంగీకరించబడవు. మనిఆర్డరు కూపనులపై అభ్యర్థులు తమపేరు చిరునామాపెడి అక్షరాంతో వ్రాసి "నేషనలు డిఫెన్సు అకాడమీ పరీక్ష-మే 1961" అని వ్రాయాలి. వివాహంకాని పురుషులుమాత్రమే యీ పరీక్షకు తీసుకొనబడుదురు. దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరుతేదీ భారత దేశంలో నివసించేవారికి 30—1—61 విదేశాలలోని వారికి 13—2—61.

నేషనల్ డిఫెన్సు అకాడెమీలో శిక్షణ ఉచితంగా య్యిబడును. తలిదండ్రులు లేదా గార్డియనుల రాబడి నెలకు రు. 300/— మించనికేడెట్‌కు గవర్నమెంటు వారు ఆర్థిక సహాయంకూడా చేస్తారు.

DA-60/538

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డిపార్టుమెంటలుగా నిర్వహింపబడు రిఫ్రెష్‌మెంటు రూములకు, డైనింగుకార్లకు దిగువ ఉదహరించబడిన సప్లయి చేసే నిమిత్తము విడి విడిగా సీలువేసిన టెండర్లు దక్షిణ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కాటరింగు) గారిచే కోరబడుచున్నవి.

ఐ.నెం.	సప్లయి పేరు.	దిగువ రిఫ్రెష్‌మెంటు రూముకు	కంట్రాక్టు కాలము.	చెల్లింపవలసిన ధరావతు సొమ్ము
1.	పాలు	బెజవాడ	25—1—61 నుంచి ఒకసంవత్సరం	రూ. 150
2.	డిటో	వాల్తేరు	డిటో	150
3	డిటో	మద్రాసు సెంట్రల్	డిటో	360
4.	డిటో	బెంగుళూరు సిటి	డిటో	200
5.	ఇంధనం	అన్ని రిఫ్రెష్‌మెంటు రూములకు డైనింగుకార్లకు	25—1—61 నుంచి 6 నెలలు	175
6.	అరాలు, పచ్చికరివేపాకు	డిటో	1—3—61 నుంచి 6 నెలలు	240
7.	పాత న్యూస్‌పేపర్లు	డిటో	25—1—61 నుంచి 6నెలలు	940
8.	సేమ్యాలు, జీడిపప్పు, వేయించిన శనగపప్పు, ధనియాలు	డిటో	25—1—61 నుంచి 6నెలలు	550

టెండరు ఫారమ్లు జారీచేయుటకు కడపటితేదీ 5—1—61 సం. సాయంత్రం 3 గం. వరకు మద్రాసు—3, దక్షిణ రైల్వే చీఫ్ క్యాషియరుకు ధరావత్తు చెల్లించుటకు కడపటితేదీ 9—1—61 సాయంత్రం 3 గం. వరకు టెండర్లు తీసుకొనుటకు కడపటి తేది 11—1—61 సాయంత్రం 3 గం. వరకు

టెండరు ఫారములు (ఒకరివి మరియొకరికి మార్చుకొనుటకు వీలుకాదు.) మద్రాస్—3 దక్షిణ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (కేటరింగు) ఆఫీసునుండి పొందవచ్చును. ఇందుకుగాను పైనిమిది అయిటములలో ఒక్కొక్కదానికి టెండరు ఫారము ఒకటింటికి రు. 5—లు ఎంతైన స్వయముగా గాని మనియార్డరుద్వారాగాని, మద్రాసు—3. దక్షిణ రైల్వే చీఫ్ క్యాషియర్‌కు మాత్రమే చెల్లింపవలెను.

పూర్తి వివరములు టెండరు డాక్యుమెంట్లలో చూడవచ్చును.

మద్రాసు—3. 21—12—60.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

దేశంలో బ్రిటన్ అమెరికాల పెట్టుబడులు

1948 తరువాత హెచ్చినవని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 23 —

1948 తరువాత దేశంలో బ్రిటన్, అమెరికా దేశాల పెట్టుబడులు హెచ్చినవని ఆర్థిక శాఖ డిప్యూటి మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ లోకసభలో వెల్లడి చేశారు. ఈ దేశాల పెట్టుబడులపై ఎలాంటి పరిమితి ప్రభుత్వం విధించలేదన్నారు.

1958 నాటికి దేశంలో బ్రిటిష్ పెట్టుబడులు 398.03 కోట్ల రూపాయలదాకా ఉన్నాయి. 1948 నాటికి బ్రిటిష్ పెట్టుబడుల విలువ 206.02 కోట్ల రూపాయలు మాత్రమే. ఇకపోతే 1948 నాటికి అమెరికా పెట్టుబడుల విలువ 11.17 కోట్ల రూపాయలు కాగా, 1958లో 59.85 కోట్ల వరకు పెట్టుబడులు హెచ్చాయి.

అమెరికా, బ్రిటన్ దేశాల 'దోపిడీ' ఇలాగే ఎంతకాలం సాగుతుందని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించారు. పెట్టుబడుల ద్వారా ఈ దేశాలు దోపిడీ చేయలేదని, భారతీయ పెట్టుబడిదారులతో ఈ దేశాల పారిశ్రామిక వేత్తలు సహకరిస్తున్నారని శ్రీ భగత్ అన్నారు. దేశంలోని విదేశీ పెట్టుబడులలో బ్రిటన్ పెట్టుబడులు నూటికి 69.8 వంతులు ఉన్నాయి.

అమెరికా-భారత సంయుక్త చిత్రనిర్మాణం

న్యూఢిల్లీ, డిశంబర్ 22:—

అమెరికన్ ఫిలిం పారిశ్రామికులతో కలసి సంయుక్తంగా బాలల చలన చిత్రాలను నిర్మించే ప్రతిపాదన బాలల చిత్రసంఘం పరిశీలనలో వున్నదని రేడియో సమాచార శాఖామంత్రి శ్రీ బి. వి. కేస్కార్ నేడు రాజ్యసభలో తెలియజేశారు. ఢిల్లీలోని సెకండరీ పాఠశాలలన్నింటికీ టికి ప్రత్యేక టెలివిజన్ కార్యక్రమాలు 1961 జూలై నుంచి ప్రారంభం కాగలవని ఆశిస్తున్నట్లు ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. డిసెంబరు 23 నుంచి వారానికి ఒకసారి చొప్పున 20 ప్రత్యేక సాంఘిక విద్యా కార్యక్రమాలను ప్రసారం చేయడానికి ప్రాథమిక సన్నాహాలు పూర్తి అయినట్లు కూడా తెలియజేశారు.

ఇండియాకు ప్రభుత్వ రంగంపినామార్గం లేదు

ఐతే దానిని పునర్వ్యవస్థీకరించాలని

అమెరికా ఆర్థిక శాస్త్రజ్ఞుని అభిప్రాయం

(మా విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 23 —

ఇండియా వంటి దేశంలో ప్రభుత్వరంగాన్ని విస్తృతం చేయటం కంటె దానికి ప్రత్యామ్నాయంగా నిజమైనమార్గం మరొకటి లేదని, అయితే ఈ ప్రభుత్వ రంగనిర్వహణ, బాధ్యతలు సమూలంగా పరిశీలించి స్పష్టపరచుకొనవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అమెరికా ఆర్థిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ తన నివేదికలో వివరించారు.

అధిక లాభాలమీద, కొత్త పెట్టుబడుల మీద దృష్టిని కేంద్రీకరించాలని పరిపాలనా సంబంధమైన కంట్రోళ్ళు వికేంద్రీకరించటానికి పరిశ్రమలు విస్తరింప చేయటానికి ఇవి అవసరమని ఆయన ముఖ్యంగా సూచించారు.

ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ ప్లానింగు కమీషన్‌కు సమర్పించిన నివేదిక నేడు లోక్‌సభ ముందుంచబడింది. ఈయన ఈ సారి భారతదేశంలో అమెరికా రాయబారిగా నియమింపబడగలడని అనుకొంటున్నారు.

ప్రస్తుతం భారతదేశంలో రూపొందుతున్నది 'ఒకవిధమైన పోస్ట్ ఆఫీస్ సోషలిజం' మాత్రమే అని, ప్రభుత్వ సంస్థలు నష్టాన్ని నివారించటం మీదనో లేక ప్రభుత్వానికి కొద్దిపాటి లాభం సంపాదించటంమీదనో మాత్రమే దృష్టిని కేంద్రీకరించిరవని ఆయన అభిప్రాయ పడ్డారు.

భారతదేశంలోని ఉక్కు కర్మాగారాలను తాను సందర్శించిన విషయం వివరిస్తూ అధికారమంతా ఢిల్లీలో కేంద్రీకృతమై ఉండటంచేత ఆయా సంస్థలలోని పరిపాలనా నిర్వాహకులలో నిస్పృహ కలగటం తాను గమనించానని ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ అన్నారు. ప్రభుత్వరంగంలోని నిర్వహణమీద బహిరంగంగా తగినంత చర్చ జరగకపోవటం విచారకరమని, ప్రభుత్వరంగంపట్ల ఎంత ఆసక్తి ఉన్నా ఇది నష్టదాయకమని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు పద్ధతిలోనైనా లేక పెట్టుబడిదారీ వ్యవస్థలోనైనా పెట్టుబడులు పరిశ్రమల పరిశ్రమలు ఈ పూర్తి బాధ్యత వహించి ఎక్కువ ఉత్పత్తి చేస్తూ లాభాలను గడించి పెట్టుబడులుగా వినియోగించి పారిశ్రామిక రంగాన్ని విస్తృతం చేయాలని అమెరికన్ ఆర్థికవేత్త సూచించారు. ఈ లాభాలు తిరిగి పెట్టుబడులుగానే వినియోగించ కావటం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

ప్రభుత్వ రంగంలోని సంస్థల ఆర్థిక విషయాలపట్ల ఇలాంటి దృక్పథం అవలంబించటం దేశాభివృద్ధికి ఉపయోగించటమే కాక కార్మికులు మితిమీరి అధిక వేతనాలు కోరకుండా, వినియదారులు చౌకగా వస్తువులు అందాలని అడుగకుండా చేస్తుందనికూడ ఆయన తన నివేదికలో వివరించారు.

ప్రయాణికుల టికెట్ ధరలను ఇండియన్ రైల్వే చాల స్వల్పంగానే ఉంచవలసి వస్తున్నది. ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

చిన్నచిన్న కార్య కలాపాలలో కూడ ఉత్సాహ ప్రోత్సాహాలను, శ్రద్ధాసక్తులను కాపాడి, పెంపొందించ వలసిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. చిన్నచిన్న కార్యకలాపాల నిర్వహణ పద్ధతి వేరుగా ఉండాలని, భారీపరిశ్రమలమీదనే దృష్టినంత కేంద్రీకరిస్తే చిన్న పరిశ్రమలు ఉత్సాహం కోల్పోతాయని ఆయన అన్నారు.

భారతదేశంలో ప్రభుత్వ రంగాన్ని మూడు భాగాలుగా విభజించాలని చెపుతూ ఆయన ఇలా విభజించారు. (1) ప్రారంభం, (2) నిర్వహణ, విస్తరణ, పెట్టుబడులు, (3) స్వతఃసిద్ధమైన అభివృద్ధి.

వీటిలో మొదటిది కొత్త పరిశ్రమల స్థాపన వరకే పరిమితం కావాలనీ, ఇది చాలవరకు మంత్రి వర్గ బాధ్యతగా ఉంటుందని ఆయన వివరించారు. ఇక రెండవభాగంలో మంత్రుల జోక్యాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించివేసి ఆయా పథకాల అధికారుల వివక్షణా జ్ఞానానికి వదిలివేయాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ సంస్థల బోర్డులలో అధికారులు సభ్యులుగా ఉండరాదని ఆయన అభిప్రాయ పడ్డారు.

ప్రభుత్వాధికారులు ఈ బోర్డులలో సభ్యులుగా ఉంటే ఆ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తి అంతర్ధానమై అవి సివిల్ శాఖకు లోబడటం తథ్యమని ఆయన వక్కాణించారు.

ప్రభుత్వ సంస్థలు స్వేచ్ఛగా ఉండాలనీ, శీఘ్రంగా నిర్ణయాలు తీసికొనవలసి ఉండటంచేత కొన్ని తప్పులు అనివార్యమని, అందుచేత కొన్ని తప్పులు చేయటానికి కూడ వీటికి స్వేచ్ఛ ఉండాలని ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ అన్నారు.

ఇక మూడవభాగమైన స్వతః సిద్ధమైన అభివృద్ధికి దేశంలో చాల అవకాశమున్నదని, సమాజాభివృద్ధి పథకం దానికి సంబంధించిన ప్రాథమిక దశమాత్రమే అని, ఇందుకుగల అవకాశాలను ఇంతవరకు ఉపయోగించుకొనలేదని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ తన నివేదికలో ఇంకా ఇలా అన్నారు:

"ప్రభుత్వ రంగాన్ని ఏర్పాటుచేసి దానికి ప్రాధాన్య మీయటంలో భారతదేశం సరైన నిర్ణయం చేసినదనే అనుకొంటున్నాను. అయితే ఈ నిర్ణయం ఈ చర్చలో ప్రారంభదశమాత్రమే.

"వెనుకటి రోజులలో ప్రభుత్వ రంగానికి ప్రథమ శత్రువులు సోషలిజాన్ని వ్యతిరేకించిన వారే ననటంలో సందేహంలేదు. ఇప్పుడుమాత్రం సోషలిస్టు లే దీనికి ప్రథమ శత్రువులు. దీనికొక కారణం ఉన్నది. ఆధునిక పరిశ్రమల అవసరాలను గమనించటానికి, ప్రభుత్వ సంస్థలకైనా ప్రైవేటు సంస్థలకైనా స్వతంత్రప్రతిపత్తి ఈయటానికి సోషలిస్టులు అంగీకరించరు. ఈనాటి ప్రభుత్వ సంస్థలు నేటి పరిస్థితులకు అనువుగా కొత్తకృషి చేయవలసి ఉన్నదని గుర్తించకుండా వీరు కేంద్రీకృత విధానంలో ఇవి పనిచేయ వీలులేకుండా చేస్తారు. పరిశ్రమల విస్తరణకు అవసరమైన లాభాలు మిగలనీయకుండా కార్మికులు వినియోగదారులను అధిక సౌకర్యాలకోసం ప్రోత్సహిస్తారు. దీనిమూలంగా పరిశ్రమలు ప్రభుత్వ సంస్థలు స్తంభించి పోవటంతప్ప మరొక అవకాశం ఉండదు."

ఆయుధ విసర్జన సమస్యపై మరొకసారి శిఖరాగ్ర సభ: శ్రీ ఆండ్రీ గ్రోమికో సూచన

మాస్కో, డిసెంబర్ 23 —

నిరాయుధీకరణ సమస్య పరిశీలనకు మిత్రరాజ్యసమితిలో మరొక శిఖరాగ్ర సమావేశం జరగాలని సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నేడు సూచించారు.

సుప్రీమ్ సోవియెట్‌లో విదేశ వ్యవహారాలపై ప్రసంగిస్తూ అమెరికా కొత్త ప్రెసిడెంటు కెన్నడీ హయాములో రష్యా అమెరికాల మధ్య రూజ్వెల్టునాటి సత్సంబంధాలు తిరిగి నెలకొనగలవని ఆసిస్తున్నానని గ్రోమికోఅన్నారు. కెన్నడీ అధికారంలోకి వచ్చిన అనంతరం అమెరికాతో సంబంధాలను అభివృద్ధి పరచుకోడానికి సోవియెట్ రష్యా సంసిద్ధంగా వున్నదని ఆయన అన్నారు.

ఆయుధ విసర్జన సమస్యా పరిష్కారం నిమిత్తం ప్రపంచ రాజ్యాధినేతలతో మరొక జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం మంచిదని సోవియెట్ యూనియన్ భావిస్తున్నదని గ్రోమికో అన్నారు.

అమెరికా రష్యా సంబంధాలు గురించి ప్రస్తావిస్తూ రెండు దేశాల మధ్య సంబంధాలు విషమించవాయుని యిందుకు తాను చాలావిచారిస్తున్నానని చెబుతూ గ్రోమికో యింకా యిలా అన్నారు.

"కెన్నడీ అధికారంలోకి వచ్చిన అనంతరం రష్యా, అమెరికాల మధ్య రూజ్వెల్టు హయాము నాటి సత్సంబంధాలు నెలకొనగలవని సోవియెట్ యూనియన్ విశ్వసిస్తున్నది."

"కెన్నడీ ప్రెసిడెంటుగా అధికారంలోకి వచ్చిన తరువాత హామటుకు మేము అమెరికాతో సంబంధాలను బాగుపరచుకోడానికి సిద్ధంగా వున్నాము"

ప్రపంచ రాజ్యాధినేతలతో కూడిన సమితి శిఖరాగ్ర సమావేశం జరగాలని సోవియెట్ ప్రభుత్వం ఆదేశానుసారం తాను ప్రకటన చేస్తున్నానని గ్రోమికో తన ప్రసంగంలో పేర్కొన్నారు. కెన్నడీ ప్రెసిడెంటుగా ఎన్నికైన అనంతరం సోవియెట్ ప్రభుత్వం అధికారరీత్యా వ్యాఖ్యానించడం యిదే మొదటి సారి.

గ్రోమికో తన సుదీర్ఘ ప్రసంగంలో పాశ్చాత్య దేశాల విధానాలను కాంగోలో సమితి ప్రవర్తనను నిశితంగా విమర్శించారు. కాంగోలోసమితి కార్యదర్శి హామర్‌షెల్డ్ ఆయన అనుచరులు సామ్రాజ్యవాదులకు అనుకూలమైన పాత్రను నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.

అల్జీరియాలో ఫ్రాన్సు సాగిస్తున్న దుర్మార్గ చర్యలను, హింసాకాండను గ్రోమికో ఖండించారు. తీవ్ర నిర్బంధ విధానం ఒకవైపు అమలులో పెడుతూనే అక్కడ రెఫరెండమే సాగించాలన్న ఫ్రాన్సు ప్రయత్నాలను ఆయన నిరసించారు. ఈ రెఫరెండమ్ వలన ప్రయోజనం ఉండబోదని, ఇది కేవలం ముసుగు మాత్రమేనని ఆయన అన్నారు. అల్జీరియా ప్రజలు తమంతటతామే తమ భవిష్యత్తును నిర్ణయించుకోగలరన్నారు.

ప్రపంచంలో ఎక్కడైనా సరే వలసవిధానానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాల పట్ల సోవియెట్‌యూనియన్ సానుభూతిని ప్రదర్శిస్తున్నదని, ఇది అందరకు తెలిసినదేనని గ్రోమికో ఉద్ఘాటించారు.

అమెరికాను క్రుశ్చేవ్ సందర్శించినప్పుడు రెండుదేశాల మధ్య సంబంధాలు అభివృద్ధి అయ్యే అవకాశాలు కనిపించాయని, కాని యు—2 విమాన సంఘటనతో పరిస్థితిపూరిపోయిందని గ్రోమికో అన్నారు. యు—2 విమానసంఘటనద్వారా పారిస్ శిఖరాగ్ర సమావేశం కొనసాగకుండా అమెరికా చేసిందని గ్రోమికో ఆరోపించారు.

గ్రోమికో ప్రసంగిస్తున్నప్పుడు సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ ముందుభాగంలో తనస్థానంలో కూర్చొని ఉన్నారు. ఆయన చాల ప్రశాంతంగా ఉన్నట్లు కనిపించింది

పశ్చిమజర్మనీలో అమెరికా నెలకొల్పుతున్న సైనిక స్థావరాలను గ్రోమికో ఖండించారు. ప్రపంచ పరిస్థితిని ఉద్రిక్తపరచడమే ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల లక్ష్యమని ఆయన ఆరోపించారు.

సోవియెట్‌రష్యా రక్షణ శక్తి అజేయమని, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పటికీ తన మిత్రరాజ్యాల రక్షణకు సోవియెట్‌యూనియన్ తన బలసంపదలను వినియోగించగలదని గ్రోమికో హెచ్చరించారు.

యుద్ధం-శాంతి

పెట్టుబడిదారీ, కమ్యూనిస్టు వ్యవస్థలు ఒకదాని సరసన ఒకటి ఉన్నప్పటికీ మరొక యుద్ధం రాకుండా నివారించడానికి నేడు అవకాశం కలదని మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమావేశం ప్రకటనను గ్రోమికో తన ప్రసంగంలో ప్రస్తావించారు. నానాటికీ ప్రపంచ మంతటా శాంతిశక్తులు బలపడి విజృంభిస్తున్నవని, సామ్రాజ్యవాద శక్తులపై చివరకు శాంతి శక్తులు సంపూర్ణ విజయం సాధించగలవని గ్రోమికో ఉద్ఘాటించారు.

"యుద్ధాలకు శాశ్వతంగా స్వస్తి చెప్పడానికి అవసరమైన పరిస్థితులు ప్రపంచమంతటా ఏర్పడుతున్నాయి. ఈ లక్ష్యాన్ని సాధించడానికి సోవియెట్ యూనియన్ తన సర్వశక్తులు కేంద్రీకరించి కృషి చేస్తున్నది." అని గ్రోమికో స్పష్టం చేశారు.

వియంటియేన్‌లోని భారతీయులు

సురక్షితంగా ఉన్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24:—

లావోస్ రాజధాని వియంటియేన్‌లో ఉన్న భారతీయ రాయబారి కార్యాలయోద్యోగులు, స్త్రీలు, పిల్లలు, అందరు క్షేమంగా ఉన్నారని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి నేడు ప్రకటించారు. కెప్టెన్ కాంగ్‌లీ, సేనలకు, మితవాదిపక్ష సేనలకు ఇటీవల జరిగిన పోరాటంలో రాయబారి కార్యాలయానికి చెందిన తోటమాలి మరణించాడు.

ఈ తోటమాలి భారతీయుడు కాదని, లావోస్ పౌరుడేనని ప్రభుత్వప్రతినిధి వివరించారు. వియంటియేన్ నగర మధ్యభాగంలో భారత రాయబారికార్యాలయం ఉంది. ఉభయపక్షాల మధ్య పోరాటం ఇక్కడే ఎక్కువగా జరిగినప్పటికీ రాయబారి కార్యాలయానికి ఎలాంటి నష్టం జరుగలేదు.

ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్షా ఫలితాలు

NEW DELHI, Dec 24

On the results of the Engineering Services Examination held by the Union Public Service Commission in August, 1960, the candidates with the following roll numbers have qualified for interview -

2 5 6 7 8 10 11 17 19 20 24 26 28 to 32 34 36 40 44 to 48 50 53 54 58 63 64 66 67 68 72 73 74 78 81 84 86 90 93 101 102 103 105 108 to 111 113 114 115 120 to 128 131 132 133 138 139 141 143 150 152 156 160 161 164 165 168 171 174 176 180 183 184 187 189 192 196 198 200 201 206 207 209 210 214 216 226 228 229 232 236 242 243 253 254 255 259 262 263 265 266 267 269 271 274 276 277 283 287 288 290 292 294 295 297 304 305 307 310 316 322 324 326 328 332 333 334 336 340 341 348 to 351 354 357 358 359 361 370 372 374 378 379 383 385 387 388 390 392 394 401 403 405 407 415 419 423 425 430 439 446 452 458 459 462 463 466 468 472 473 475 476 478 479 480 482 484 488 489 490 492 503 510 514 517 520 526 529 530 531 534 to 537 539 540 546 547 549 551 554 556 561 563 571 572 576 578 587 597 601 603 610 616 620 621 622 627 629 630 632 633 635 641 646 648 650 653 658 661 662 666 675 678 695 701 705 707 717 719 720 723 725 727 728 737 746 748 754 765 768 779 783 785 787 to 790 796 799 805 809 812 to 818 820 825 828 830 837 849 853 866 871 885 886 895 896 898 901 902 906 908 909 918 919 925 929 930 938 944 949 951 952 953 955 961 962 970 974 978 981 984 985 986 992 994 1001 1006 1009 1011 1012 1015 1018 1022 to 1025 1033 1041 1048 1052 1054 1061 1063 1066 1067 1069 1075 1084 1085 1096 1097 1101 1105 1106 1126 1130 1132 1150 1163 1177 1178 1187 1189 1195 1210 1211 1213 1230 1240 1242 1243 1262 1264 1267 1271 1281 1288 1296 1298 1310 1318 1332 1334 1340 1363 1364 1365 1374 1376 1386 1392 1395 1398 1402 1403 1408 1411 1418 1433 1439 1442 1443 1446 1451 1453 1458 1465 1478 1480 1484 1487 1494 1502 1509 1513 1533 1535 1539 1542 1545 1551 1556 1559 1579 1593 1615 1632 1634 1636 1637 1641 1642 to 1647 1649 1650 1651 1655 1661 1667 1671 1673 1691 1733 1734 1736 1748 1770 1774 1775 1780 1783 1785 1791 1817 1823 1828

The candidature of the candidates with roll Nos. 20 31 32 1458 & 1509 is provisional.

ఎస్. ఎస్. యల్. సి. (మల్టీపర్పస్) పరీక్షా ఫలితాలు

HYDERABAD, Dec 25

The following is the provisional list of roll numbers of the successful candidates at the higher secondary (multi-purpose) school certificate examination held in Telangana area in October-November, 1960

FIRST CLASS: 1038 and 1585.

SECOND CLASS 6 7 24 44 169 250 261 529 562 565 567 597 607 638 643 647 651 695 795 833 839 902 904 1040 106 12 22 25 46 49 51 264 423 478 602 34 42 56 68 75 99

THIRD CLASS: 41 46 78 173 249 51 52 53 55 57 60 66 462 554 55 59 64 74 75 76 96 602 to 05 10 31 32 40 42 56 59 65 68 800 05 27 41 97 99 901 03 11.

1008 99 119 29 85 214 15 65 88 89 393 419 20 21 24 27 33 34 73 77 82 84 535 46 51 54 59 608 21 26 29 37 38 39 41 43 45 51 57 62 63 64 66 69 71 73 74 733 43 44 48.

THIRD CLASS (Compartmental): 11 15 19 20 21 22 52 60 61 65 67 69 70 72 121 26 36 38 44 56 57 58 63 64 86 99 220 22 26 30 to 34 36 37 38 41 42 43 76 86 91 301 03 05 13 16 17 18 20 22 79 400 01 05 07 10 21 to 25 28 29 32 47 48 54 58 59 60 68 87 92 94 95 97 518 19 21 79 83 91 to 94 618 21 22 25 to 28 727 46 50 58 69 74 77 92 94 814 21 22 55 63 75 76 92 93 944 49 51 to 54 57 58 60 61 67 68 71 74 75 99

1002 04 55 60 to 63 65 66 68 69 74 to 77 80 81 83 84 87 88 92 to 95 117 18 36 40 42 44 56 57 58 60 62 73 74 81 84 94 to 97 99 200 01 03 06 08 09 30 45 46 48 49 54 57 61 62 384 85 86 449 50 53 54 521 23 30 43 45 47 49 50 72 73 78 79 90 97 680 83 89 90 92 93 701 03 04 25 28 30 40 50 51.

The results of the candidates bearing the following roll numbers are withheld ·

106 326 to 348 350 to 366 629 872 976 to 986 1159 1353 to 1358 and 1502 to 1507.

The results of the candidates bearing the following roll numbers are withheld due to non-receipt of the cumulative record books from the schools concerned.

49 198 598 599 1161 1286 1568 1570 1661 1691 1735 1738 1739 and 1742

For non-receipt of orders condoning shortage in age. 525

For non-receipt of orders regularising the admission of the candidate into 11th class of the Multi-purpose Course: 1558

ఫిలింపత్రికల బాధ్యతలు

మద్రాసులో శ్రీ నాగిరెడ్డి వివరణ

మద్రాసు, డిసెంబరు 23:—

స్పెన్సర్స్ ప్యారడ్‌లాండ్ హోటలులో "చిత్రప్రభ" అనే సినిమావక్షపత్రికకు ప్రసిద్ధ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుఇటీవలప్రారంభోత్సవం గావించారు. ఆనాటిసభకు భారత ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు శ్రీ బి. నాగిరెడ్డి అధ్యక్షత వహించారు

సభకు అధ్యక్షత వహించిన శ్రీ బి. నాగిరెడ్డి గారు మాట్లాడుతూ, "నానాటి కిఫిలిం పరిశ్రమ విదల నాయకులలో ప్రబలిపోతున్న దురభిప్రాయాలను ఫిలిం పరిశ్రమకు చెందిన పత్రికలు పోగొట్టాలని, పరిశ్రమయొక్క తీరు తెన్నులను అటు ప్రజలకు, ఇటు దేశనాయకులకు, అవగతమయ్యేట్లు చేయవలసిన బాధ్యత ఎంతైనా గలదని" వివరించారు.

పుదాత్త ఆశయాలతో నిర్వహింపబడే పత్రికలు అటు పరిశ్రమకు, యిటు ప్రజలకు, వంతెనలాగా పనిచేయగలవనికూడా వాక్కుచ్చారు.

పత్రికను శ్రీ నాగేశ్వరరావు ప్రారంభోత్సవము జరుపుతూ, నిస్వార్థకమైన విమర్శనలను ఉదార స్వభావం, తో గైకొనాలనీ, పరిశ్రమకు సంబంధించినానీ, కళాకారులకు సంబంధించినానీ, మంచిచెడ్డలను పత్రికా సంపాదకులు నిర్భయంగా బైట పెట్టినప్పుడే చలనచిత్రకళ పురోభివృద్ధి చెందడుకు మార్గం సుకరం అవుతుందనీ అన్నారు.

చిత్రానికి దర్శకుడు ఎటువంటివాడో, కుటుంబానికి తండ్రి ఎటువంటివాడో, చలనచిత్రకళకు పరిశ్రమకు పత్రికా సంపాదకులు అటువంటి వారై ఉండాలని శ్రీ నాగేశ్వరరావుగారు నొక్కి చెప్పారు.

చిత్తూరు వి. నాగయ్య ప్రసంగిస్తూ, జ్యోతి శ్రీ సంపాదకుడుగా వెలువడుతున్న ఈ పత్రిక అచిరకాలంలో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.

తర్వాత శ్రీ పేకేటి శివరాం, శ్రీమహతి, శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావుగార్లు ప్రసంగించారు.

ఆనాటి సభకు యింకా గుమ్మడి వెంకటేశ్వరరావు, డాక్టర్ కె. వి. స్వామి, పలువురు పత్రికా ప్రతినిధులు నటీనటులు హాజరైయుండారు.

కోయంబత్తూరు దొంగనోట్ల కేసు

సినిమా టిక్కెట్ కలెక్టర్ సాక్ష్యం

మద్రాసు, డిశంబరు 23:—

ఉడయూరులో టూరింగు సినిమా టిక్కెట్‌కలెక్టర్ శ్రీ నటరాజన్‌కోయంబత్తూరు దొంగనోట్ల కేసులో నిన్న కోర్టులో ఇలా సాక్ష్యం ఇచ్చారు:

"1960 ఏప్రిల్ 5 న సినిమా మేనేజరు శ్రీ ఒడయార్ గౌండర్ నాకు రు. 372.78 నయాపైసలను ఇచ్చారు. ఆ మొత్తానికి ఒక బ్యాంకి డ్రాఫ్టు తీసుకురమ్మన్నారు. బ్యాంకిలో క్యాషియర్ మూడునోట్లలో ఒకటి దొంగనోటని చెప్పారు. సినిమా యజమానురాలైన శ్రీమతి రాజమ్మ వద్దకు ఆ నోటు తీసుకు వెళ్లాను. ఇంకో నోటు తీసుకున్నాను. అప్పుడు మళ్లీ బ్యాంకికి వెళ్ళి డ్రాఫ్టు తెచ్చాను."

టెలిఫోన్ ఆపరేటర్లు మొగ్గురుకూడా నిన్న సాక్ష్యం చెప్పారు.

రేడియో

మంగళవారం, డిశంబరు 27
శక. 1882 పుష్య 6

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 వివిధ వాద్య ఎళె, 7—40 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా., 8—30 మధు సూదన్ భావే. ఖయాలో శాతాళి, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 కృపర్ జహాన్: ఘజల్ 1—15 హిందుస్థానీ భావే. ఖయాల్ తుడ్సారంగ్, 1—50 తె.వా., 2—00 కృపర్ జహాన్: ఘజల్, 2—10 ఉ. వా., 2—20 సుగమ్ సంగీతం, 2—30 వాతావరణ సూచన, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్త్రీలు శ్రోతలకు, 7—00 తె వా., 7—15 మరాఠీ శ్రోతలకు: చిత్రసంగీత్, 7—30 సంగీతోత్సవం, (మద్రాసునుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా, 9—30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం. 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం. 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం. 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 టి వి. సుబ్రహ్మణ్య శాస్త్రి, 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 తిరుప్పావై 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 ఎస్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 పేరంటం, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆం. వా. 9—15 పునశ్చరణ సంగీతశిక్షణలో చెప్పిన కీర్తనలు, 9—30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 పరూర్ ఎస్. అనంతరామ అయ్యర్: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—00 భజన కీర్తనలు, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—10 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 టి. ఎస్. వల్లీశన్: కోటీశ్వర అయ్యర్ కీర్తనలు, 7—15 త. వా., 7—30 సంగీతోత్సవం, 9—00 సంగీతమాల, 9—15 హిందీ పాఠం: సి. సూర్యనారాయణమూర్తి, 9—30 సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వలె, 1—30 ఆం. వా., 1—40 గానమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 సంగీతోత్సవం, 7—00 తె. వా., 7—15 వేణువు: నిలయవిద్వాంసుడు, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—30 మద్రాస్ ఎ వలె, 11—00 ప్రసార సమాప్తి.

తెలంగాణాలో పంచాయతీ ఎన్నికలు

ఇండిపెండెంట్ అభ్యర్థులకు స్వతంత్రపార్టీ సహాయం

హైదరాబాద్, డిశంబరు 25 —

తెలంగాణా పంచాయతీ ఎన్నికలలో, పార్టీ సిద్ధాంతాలను ఆమోదించే ఇండిపెండెంట్ అభ్యర్థులకు స్వతంత్రపార్టీ సహాయం చేస్తుందని నిన్న స్వతంత్రపార్టీ పత్రికా ప్రకటన చెపింది.

ఎన్నికలు వచ్చే ఫిబ్రవరిలో జరుగనున్నాయి. కాంగ్రెస్‌పార్టీ పార్టీ అభ్యర్థులను నిలబెట్టరాదనే నిర్ణయం చేసింది

'అపూర్ సంసార్' చిత్రానికి ప్రశంసా పరంపర

న్యూయార్కు, డిసెంబర్ 23:—

ప్రఖ్యాత భారతీయ దర్శకుడు శ్రీ సత్యజిత్‌రాయ్ నిర్మించిన 'అపూర్‌సంసార్' చిత్రాన్ని ఈయేడాది వచ్చిన విదేశ చిత్రాలన్నిటిలోకి ఉత్తమమైనదిగా అమెరికా జాతీయ ఎలన చిత్ర పరిశీలక సంస్థవారు నేడు పేర్కొన్నారు. 'సన్స్ అండ్ లవర్స్' అనే బ్రిటిష్ చిత్రం 1960 ఉత్తమచిత్రంగా నిర్ణయించబడింది.

ఆఫీసర్లు, ... ఆఫీసులలో పనిచేయుటకు, ప్రతి సంవత్సరం 1961 సం॥ "శ్రీరామా" ఆఫీసు క్యాలెండరు ... ఇందుతో లక్ష్మీ ... తప్పకొని ...



వివరములకు: శ్రీ రామా ప్రింటింగువర్క్సు, సౌకారుపేట, మద్రాసు —1.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

4 ఆకర్షణీయమైన క్యాలెండర్లు

* హైరా బొకే * హాస్యమాల్
* జవాన్ స్టార్ * కదిరిపద్మ

ఈ నాలుగు సెంట్లుగల 1¼ గ్రాస్ ప్యాకెంగు రు. 6—50 కి ఆర్డరు చేయువారికి పంపబడును. పోస్టేజీ ఉచితం.

వివరములకు.

శ్రీ సాయినాథ్ ఏజన్సీస్,
పి. బి నెం. 2315, మద్రాసు — 3.



దొరకుచోటు:
భారత్ పల్వరైజింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్,
589, తిరువత్తియూరు హైరోడ్డు, మద్రాసు—19.

దక్షిణ రైల్వే

2—1—61 నుంచి ఒక తర్డ్‌క్లాసు ఫస్టు క్లాసు కోచి సుమారు 20 బెర్తులతో నం. 21 మద్రాసు — న్యూఢిల్లీ బై వీక్లీ ఎయిర్ కండిషండ్ ఎక్స్‌ప్రెస్ బండికి తగిలించబడును. ఫస్టుక్లాసు బెర్తుల రిజర్వేషను అమలులో వున్న మామూలు రూల్సు ప్రకారం చేయబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
మద్రాసు—2, 23—12—60.

నంద్యాల ఫారెస్టు డివిజన్ గవర్నమెంటు కలప వేలము నోటీసు

నంద్యాల డివిజన్ ఫారెస్టు ఆఫీసరు గారిచే 5—1—61 వ తేదీ ఉదయం 9 గంటలనుండి కర్నూలు జిల్లా ఆత్మకూరులో సుమారు 10,000 ఘ. అ. నల్లమల టేకు నల్లమద్ది, పెగి టేకు ధ్వజస్తంభములు వగైరా కలప 100 ఘ. అ. మొదలు 200 ఘ. అ. లాట్లుగా వేలం వేయబడును. ఇందుకు ధరావతు లాటుకు రు. 300 — మాత్రమే. తక్కిన వివరములను ఆత్మకూరు గవర్నమెంటు టింబరు డిపో రేంజరు గారినుండి తెలుసుకొనవచ్చును.

ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసర్, నంద్యాల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖ

విద్యుచ్ఛక్తిశాఖ ఇంజనీరు (జనరల్) కార్యాలయం, ఆంధ్రప్రదేశ్, 11—5—44 రెడ్‌హిల్స్, హైదరాబాద్—4

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా విజయవాడలో (అ) శిక్షణాశాల భవనాలు, (ఆ) ప్రయోగశాలలు, వర్క్‌షాపులు, (ఇ) హాస్టలు భవనాలతో కూడిన ప్రభుత్వ పాలిటెక్నికుకు విద్యుద్దీపాలు అమర్చడం.

అంచనామొత్తం రు 1, 18, 825—00

కంట్రాక్టు మొత్తం రు 95, 504—00

2 న్నర శాతం బయానా ధనం డిపాజిటు రు 2,390—00

కంట్రాక్టు షరతులు, టెండరు షెడ్యూలు ప్రతులను హైదరాబాదు—4, 11—5—44 రెడ్‌హిల్స్‌లోని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ ఇంజనీరు (జనరల్)కార్యాలయంనుంచి, టెండరు షెడ్యూలు ఖరీదు క్రింద రు 1—08 లను ప్రభుత్వ ట్రెజరిలో "ప. వ. చెల్లింపులు 3 ఇతర చెల్లింపులు—ఆంధ్రప్రదేశ్ ప.వ.శాఖ విద్యుచ్ఛక్తి శాఖ ఇంజనీరు (జనరల్) ఖాతాకు వసూళ్లు"—అనే పద్దుకు జమకట్టి తీసుకున్న చలానును దాఖలు చేసి పొందవచ్చును.

సీలు వేసిన టెండర్లు 1961 జనవరి 10వ తేదీ సాయంత్రం 3 గం.ల వరకు స్వీకరింపబడి, అదే రోజు సా. 3—30 గం. లకు తెరువబడతాయి. టెండరు పట్టీలు 1961 జనవరి 7వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు విక్రయించబడతాయి.

(సం) ఎం. ఎ. సత్తార్,
విద్యుచ్ఛక్తిశాఖ ఇంజనీరు (జనరల్) ఆ. ప్ర.

పశ్చిమ గోదావరిలో ప్యాకేజీ పథకం

ఏలూరు, డిసెంబర్ 25— ప్యాకేజీ ప్రోగ్రాం అనే పేరుతో యీ జిల్లా ఇతోధిక వ్యవసాయ పథకం అమెరికా ఫోర్డు ఫౌండేషన్ బృందంవారు లోగడ మన భారతదేశానికి విచ్చేసి, ఈ రాష్ట్రములో పర్యటించి, ఇచ్చిన సలహాలు, చేసిన సూచనలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని అమలుపరచడానికిగాను ఆంధ్రప్రదేశ్‌తోపాటు యింకా ఆరురాష్ట్రాలను ఎన్నుకున్నది. ఈ ఏడు రాష్ట్రాలలో ముందు ప్రయోగాత్మకంగా యీ పథకాన్ని అమలులో పెట్టి ఫలితాలను చూడడానికిగాను ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క జిల్లాను కేటాయించి, నిర్ణయించింది ఆహారఉత్పత్తిని అధికం చేయడమే యీ పథకంయొక్క ముఖ్య ఉద్దేశ్యం అవడంచేత, జిల్లా నిర్ణయంలో అధిక ఆహారోత్పత్తికి కావలసిన అన్నిహంగులూ వ్యవసాయానుకూలమైన భూమి—సారవంతమయినభూమి, స్థిర నీటిపారుదల వసతులు, వ్యవసాయానికి కావలసిన హంగులు చక్కగా పనిచేయుచున్న గ్రామీణ సంస్థలు, సహకారసంఘాలు కలిగి అన్నింటికీ అందుబాటులో ఉన్న జిల్లాకే ప్రాముఖ్యం యివ్వవలెనని విశ్వసించారు. పై చెప్పబడిన అన్ని వసతులూ ఉండి, అన్నింటికీ అందుబాటులో ఉన్న చిన్నజిల్లా పశ్చిమ గోదావరి అవడంచేత, యీ జిల్లాను ఎన్నుకున్నారు ఈ పథకాన్ని అమలుపరిచే మహాభాగ్యాన్ని పశ్చిమగోదావరిజిల్లా పొందగలిగింది ఈ పథకాన్ని అంచెలవారీగా అయిదు సంవత్సరాలలో అమలుజరుగడానికి పథకాలు వేయబడ్డాయి ఈ పథకానికి మూడుకోట్ల రూపాయలవరకు ఖర్చుపెట్టడానికి అంచనా వేయబడింది ఈ ఖర్చులో కొంతభాగం ఫోర్డు సంస్థవారు, మిగతాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించడానికి నిర్ణయించబడింది

ఈ వ్యవసాయపథకం రెండవపంట (దాళ్వా పంట) నుండి ప్రారంభించుటకు నిర్ణయించుట జరిగినది. దీని నిర్వహణకు కావలసిన ఉద్యోగులను, ఇతర సాంకేతిక ఆఫీసర్లను నియమించడం జరిగింది. వారందరికీ భారత ప్రభుత్వం ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ 'నీలోఖేరి' నందు ప్రత్యేక శిక్షణ యిచ్చింది. ఈ శిక్షణకు శ్రీ సి. హనుమంతరావు, ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ జి. రామారావు, ఫారం స్పెషలిస్టు శ్రీ పి. వి. కృష్ణమూర్తి, శ్రీ జి. ధర్మరాజు, శ్రీ కె. సింహాచలరాజు, శ్రీ మహమ్మద్ రజా షరీఫ్, మొదలగు ఆఫీసర్లు వెళ్ళి వచ్చారు వీరికి సహాయంగా బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లు గ్రామస్థాయిని పనిచేసే ఉద్యోగులు సహకరిస్తున్నారు. దీనికి కావలసిన బుల్‌డోజర్లు, జీపులు, వ్యవసాయ పరికరాలను ఫోర్డు సంస్థవారు యివ్వడానికి అంగీకరించుటమేకాకుండా ఇతరదేశ సాంకేతిక నిపుణులనుకూడా పంపడానికి నిశ్చయించారు.

ఈ పథకానికి సంబంధించిన వివరాలను ప్లానుకు తయారుచేయడానికి గాను, రాష్ట్రస్థాయిని, జిల్లా స్థాయిని కో ఆర్డినేషన్ కమిటీలు ఏర్పడి పనిచేయుచున్నవి.

ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీలో ఈ పథకాన్ని అమలు పరుచవలసిన విస్తీర్ణాన్ని చర్చించి, నూటికి 20 నుండి 65 శాతం వరకు వరిపంటను, మిరప, బనానా పంటలను అంచెలవారీగా ఐదుసంవత్సరాలలో అమలుపరచుటకు నిర్ణయించారు.

అంతేకాకుండా నూటికి80వంతులు రసాయనిక ఎరువులను వరిపంటకును, మిగిలినదాన్ని యితర పంటలకును యివ్వడానికి నిర్ణయించబడింది. ఈ పద్ధతిప్రకారం యీ పథకంక్రింద నూటికి 40 వంతులు విస్తీర్ణము రెండవ వరిపంటకు, 20 వంతులు, మిరపపంటకు 20 వంతులు బనానా పంటకు ప్రతిబ్లాకులోనూ సాగుచేయబడుతుంది. పై శాతముల ప్రకారం గ్రామములో భూవిస్తీర్ణమును నిర్ణయించడానికి పంచాయితీ సమితులకును, సమితి లేనిచోట్ల బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లకును అధికారము యివ్వబడింది. ఈ అధికారాన్ని పురస్కరించుకుని 157 గ్రామాలు యీ పథక నిర్వహణకుగాను ప్రత్యేకింపబడినవి. అంటే ఈ గ్రామాల మొత్తం విస్తీర్ణంలో 55,717 65 యకరములు దాళ్వా పంటక్రిందను, 2000 .68 యకరములు మిరపపంటక్రిందను, 781 65 యకరములు బనానా తోట క్రిందను సాగుచేయబడగలదని అంచనా వేయబడింది.

మేలిరకపు విత్తనముల సరఫరా

రైతులకు కావలసిన వివిధ రకాల మేలివిత్తనములను వ్యవసాయవిస్తరణాధికారుల సహాయముతో జిల్లా సహకార మార్కెటింగు ఫెడరేషను వారు సేకరించి, బ్లాకులలోని సహకార సంస్థల బ్లాకులలోని సహకార సంస్థల ద్వారా సకాలంలో రైతులకు అందజేయడానికి ఏర్పాట్లు గావించబడినాయి. ఇప్పటివరకు దాదాపు 900 బస్తాలవరి విత్తనాలు సేకరించి నిల్వచేయబడినవి. విత్తనాల సేకరణ కార్యక్రమం యింకా సాగుతూనే వున్నది

రసాయనిక ఎరువుల పంపిణీ

అధిక ఆహార ఉత్పత్తికి ముఖ్యంగా కావలసిన రసాయనికఎరువులు సకాలములో రైతులకు అందజేయుటకు గాను ప్రత్యేకంగా యీ సాంద్ర వ్యవసాయ పథకానికిగాను పశ్చిమ గోదావరిజిల్లా మార్కెటింగ్ ఫెడరేషనులో 2489 టన్నుల అమ్మోనియా సల్ఫేటు, నిల్వచేయబడింది. ఈ పథకం క్రింద నిర్ణయింపబడిన గ్రామాలలోని రైతులకు ఆ యా విస్తీర్ణములలో వుపయోగించడానికిగాను సహకార సంఘముల ద్వారా, పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాటులు గావించబడినవి. యీ ఎరువులను ఏ యే గ్రామములకువెంతెంత యివ్వవలసింది, ప్రాజెక్టు ఆఫీసరు గారిచే నిర్ణయించబడును.

సస్యరక్షణ మందులు

సస్య రక్షణకు కావలసిన మందులు కూడా జిల్లా మార్కెటింగ్ ఫెడరేషనునందు నిల్వచేయబడినవి. మందులు ఉపయోగించెడి విధానము వాడవలసిన విధానములు ప్రాజెక్టు ఆఫీసరుగారు బ్లాకులలోని ఆఫీసర్లకు తెలియజేస్తారు. ఈ మందులు ఉపయోగించడానికి కావలసిన యంత్ర పరికరాలన్నియు రైతులకు అందుబాటులోనుండునట్లు బ్లాకు వ్యవసాయ డిపోలందు ఉంచబడినవి ఈ మందులు, పరికరాలకుగాను రాష్ట్రప్రభుత్వం రూ. 30,000 మంజూరుచేసి, జిల్లా వ్యవసాయ శాఖాధికారికి యివ్వబడింది

పరపతిసౌకర్యములు

ఈ పథకం క్రింద రైతులకు కావలసిన పరపతి సౌకర్యములు కూడా చేయబడినవి. ఎకరం ఒకటికి వరికి రూ. 150 లు, మిరపకు 250 రూ లు, బనానాకు రూ 500, చొప్పున ఖర్చుపెట్టవలసి వుంటుందని అంచనా వేయబడింది. ఈ పద్ధతిని అమలు పరుచుచున్న 157 గ్రామాల రైతులకు అప్పులక్రింద యిచ్చుటకు గాను మొత్తం రూ. 94,75,143 లు పై అంచనా ప్రకారం యిచ్చుటకు ఆ యా బ్లాకులలోని సహకార సంఘాలకు సెంట్రల్ బ్యాంకులకు, ఆదేశములు యివ్వబడినవి అనగా పై మొత్తంలోరూ. 83,57,647—50న పై వరిపంటకు, 7,25,170—50 లు మిరపపంటకు రూ. 3,92,525లు బనానా (అరటి) పంటకు రైతులకు అప్పులక్రింద యివ్వడానికి కేటాయించబడింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రస్తుతం 125 సహకార సంఘాలు పనిచేయుచున్నవి ఈ సంఘాలకు250 క్రింద అభివృద్ధి చేయుటకు అనగా 3 గ్రామాలకు ఒక్కొక్క సంఘము చొప్పున స్థాపించుటకు యోచనలుగావించబడినవి జిల్లాలో బ్లాకు, నాన్‌బ్లాకు ఏరియాలలో ప్రస్తుతం 143 చిల్లర సరఫరా డిపోలు గ్రామీణ సహకార సంఘాల యాజమాన్యముపై పనిచేయుచున్నవి. ఇంకా అవసరాన్ని బట్టి ఈ డిపోలను అధికం చేయడానికి ఏర్పాట్లు గావించబడినవి ఈ సరఫరా డిపోలలో రసాయనిక ఎరువులు, యితర ఉత్పత్తి దారులకు కావలసిన పరికరములు, నిల్వ చేయడానికిగాను 26 సహకార సంఘాలు 28 గోడవునులు కలిగి యున్నవి. మిగతా 115 గోడవున్లు అద్దెకు తీసుకోవడానికి ఏర్పాటులు చేయబడినవి. యీ 115 గోడవునులకు గాను 19 సహకార సంఘాలలో యీ గోడవునులు నిర్మాణములో నున్నవి. ఇంకా 5 గోడవునులు నిర్మించుటకు దరఖాస్తులు చేయబడినవి.

పశ్చిమ గోదావరిజిల్లా, సహకార మార్కెటింగు ఫెడరేషనువారు యీ రసాయనిక ఎరువులను, మేలిరకపు విత్తనాలను వ్యవసాయ పరికరాలను, సస్యరక్షణ మందులను కొని, నిల్వయుంచి, రైతులకు సులభంగా అందుబాటున వున్న ప్రదేశములో ఉన్న 143 డిపోలద్వారా పంపిణీ చేయడానికి హామీ యిచ్చింది.

ప్రస్తుతము 20 బ్లాకులలో ఈ సాంద్ర వ్యవసాయ పథకం అమలు పరుచుటకు గాను, నిర్ణయింపబడిన 157 గ్రామములలో 150 గ్రామములు, 91 సహకార పరపతి సంఘాల యజమాన్యములో నున్నవి. ఇంతేకాక 17 గిడ్డంగులను రూ. 2,50,000 ల ఖర్చుతో నూతనముగా యీ ఆర్థిక సంవత్సరములో నిర్మించడానికి ఏర్పాట్లు చేయబడినవి.

స్థానిక నీటి వనర్ల కార్యక్రమం

జిల్లాలోని అధిక విస్తీర్ణం, ముఖ్యంగా నీటి పారుదలమీద ఆధారపడి యున్నందున చాలా భాగాలలో యీ నీటిపారుదల డ్రయినేజి తృప్తికరంగా పనిచేయటం లేదు. అందుచేత జిల్లాలో యీ డ్రయినేజి స్కీమును ముఖ్యంగా మరమ్మతు చేయ నవసరం ఏర్పడింది. అందుచేత 116 మైళ్ళ మేజరు కాల్వలను 85 మైళ్ళ మధ్యరకం కాల్వలను 100 మైళ్ళ చిన్న కాల్వలను రెండు అడుగుల లోతుకు త్రవ్వుటకు గాను కోటి రూపాయలు ఖర్చుఅగునని అంచనా వేయబడింది యీ పనిని వెంటనే చేయుటకు గాను ఒక ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ యింజనీరును, దళాన్ని, భీమవరంలో కేంద్రంగా కార్యాలయం ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమము అమలు పరుచడానికిగాను తాడేపల్లిగూడెం, నర్సాపురం, భీమవరం పట్టణాలలో ముగ్గురు అసిస్టెంటు యింజనీర్లు కూడా నియమించ బడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరములో యీపనికిగాను ఖర్చుపెట్టుటకు రూ 6 లక్షలు మంజూరు చేయబడింది. యీ దిగువ నీటికాలువల మరమ్మత్తు చేయుటకుసూచనలుగావించబడినవి. 1. నల్లగొండ, 2. కొంతేరు, 3 గోస్తనది, 4. తోకలపల్లి, 5. కాజ, 6. రాజకోడు, 7 పాలి, 8 మార్టేరు, 9. పాలకోడు, 10 అడ్డాలకోడు, 11. ఏలూరుపాడు, 12. భాగేశ్వరం, 13. పాత భూపయ్య, 14. దక్షిణ గునుపూడి డైన్లు.

ఈ పథకం నిర్వహణభారాన్ని జిల్లా కలెక్టరు గారిపై పెట్టబడింది. ఈ సాంద్ర వ్యవసాయ పథకం క్రింద రైతులకు లభించుచున్న సౌకర్యములు పశ్చిమ గోదావరిజిల్లాలోని రైతులంతా సంపూర్ణముగా వినియోగించుకుని, ప్రభుత్వముతో సహకరించి, ప్రభుత్వం తలపెట్టిన అధిక ఆహారోత్పత్తికి సంపూర్ణ సహకారమిచ్చే యీ పథకాన్ని జయప్రదంగా నిర్వహించడానికి తోడ్పడతారని ఆశించబడుతున్నది

ప్యాకేజి కార్యక్రమం

శ్రీకాకుళంజిల్లాలో సత్ఫలితాలు

హైద్రాబాద్, డిశంబరు 22 — శ్రీకాకుళం జిల్లా టెక్కలి తాలూకా నందిగామలో ఈ సంవత్సరం ప్యాకేజి కార్యక్రమాన్ని అమలు పరచడంతో క్రిందటి సంవత్సరం కంటె 75 శాతం ఎక్కువ పంట పండిందని కలెక్టరు శ్రీ వి పి. రామారావు కార్యక్రమాన్ని సమీక్షిస్తూ నివేదికలో ఉదహరించారు

ప్యాకేజి కార్యక్రమాన్ని అమలుపరిచడానికి పూర్వం ఎకరానికి 15 మొదలు 18 బస్తాలు పండేడి భూమి ఈ సంవత్సరం 30 మొదలు 32 బస్తాల వరకూ పండిందని నివేదికలో వ్రాశారు ఈ కార్యక్రమం వల్ల ఎకరానికి రు 250 లు అదనంగా నికరమైన లాభం వచ్చిందన్నారు.

మైకా కార్మికుల యూనియన్ సమావేశం

గూడూరు, డిసెంబరు 23 — ఆంధ్రప్రదేశ్ మైకా కార్మికుల యూనియన్ సమావేశం శ్రీ [illegible] అధ్యక్షతను ఇచ్చట నిన్న జరిగింది. సమావేశం, 1952 వ అవార్డును (ఉచిత రేషన్ అలవెన్సులు) అమలుపరచవలసినదిగా, మైకా యజమానులను అభ్యర్థించింది.

అపర భగీరథుడు

(మన విలేఖరి)

నిడదవోలు, డిసెంబరు 23— ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఇక్కడ ఎర్రకాలువ వరదనిరోధక రైతు మహాసభలో మాట్లాడుతూ "శ్రీ అల్లూరి నిజంగా భగీరథుడే. ఈ అపరభగీరథుడు మీ ఎర్రకాల్వ వరదనిరోధానికి కృషి చేస్తారు."

రైల్వే రవాణాలో ఎదురౌతున్న చిక్కులు

సెంట్రల్ రైల్వే మేనేజర్ శ్రీ ఖన్నా వివరణ

హైద్రాబాదు, డిశంబరు 22 — ఆంధ్రప్రదేశ్ విత్తనాలు, ధాన్యం ఎగుమతి సంఘం రాయబారవర్గం సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ డి ఆర్ ఖన్నాను నిన్న ఇక్కడ కలుసుకొని రవాణాలోని చిక్కుల విషయం చర్చించారు ఆహారధాన్యాలను సికింద్రాబాదు డివిజన్ మీదుగల స్టేషన్లనుంచి ఎన్నాళ్ళకు త్వరితంగా తరలించడం విషయంలో గల చిక్కులు ఈ చర్చలలో ప్రాధాన్యత వహించినవి

శ్రీ ఖన్నా రాయబార వర్గంవారికి సెంట్రల్ రైల్వేలో వాగన్ల సప్లయి విషయంలో ఎలాంటి చిక్కులూ లేవనీ దక్షిణ రైల్వేలో రవాణా త్వరగా తేలకపోవటమే సమస్యలనీ చెప్పారు

సెంట్రల్ రైల్వే, దక్షిణ రైల్వే వారిని పదేపదే ఈ విషయమై ఒత్తిడి తెస్తున్నదని, ఎక్కువ ట్రాఫిక్ ను ద్రోణాచలం, రాయచూరుల మీదుగా తరలింపవలసిందిగా కోరామనీ అన్నారు అయితే దక్షిణ రైల్వేకి కొన్ని ఇబ్బందులున్నవనీ లైన్ కెపాసిటీ లేనందువల్ల కొన్ని పనులను దక్షిణ రైల్వే ప్రారంభించినదని అవి పూర్తికాగానే పరిస్థితి చక్కపడగలదనీ ఆయన అన్నారు.

రాయచూర్ — మద్రాసు మార్గం మీద వున్న కొన్ని పరిమితులవల్ల రాయచూర్ మీదుగా బుకింగ్ వీలుపడదని శ్రీ ఖన్నా అన్నారు ఈవిషయంలో దక్షిణ రైల్వే వారితో సంప్రదించ గలననీ ఎంత ట్రాఫిక్ రాయచూర్‌మీదుగా మళ్లించడానికి వీలు కాగలదో పరిశీలించ గలననీ ఆయన చెప్పారు. గుడ్సుబండ్లకు కాండ్వా — హింగోలి మధ్య మీటర్‌గేజి ప్రారంభించడంతో ఇంకా ఎక్కువ వాగన్లు, ఇంజన్లు మీటర్‌గేజిపై ఏర్పాటుచేసి సెంట్రల్ రైల్వేలో రవాణా రద్దీని తట్టుకొనుటకు ప్రయత్నం చేస్తున్నామని ఆయన వివరించారు

ఈ చర్చలలో శ్రీయుతులు డి బి ఏటేల్ (ఛీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్) శ్రీ వి టి నారాయణ్ (ఛీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు) శ్రీ రఫీ హైదరీ (డివిజనల్ సూపరింటెండెంటు)ఇతరఅధికార్లు పాల్గొన్నారు

ఆయన సికింద్రాబాద్ రైల్వే యార్డును పరిశీలించారు. లాలాగూడాలోని రైల్వే ఆస్పత్రికి వెళ్ళారు. కాచిగూడాలోని సిబ్బంది సంక్షేమ కేంద్రం చూశారు

పశ్చిమ గోదావరి కాంగ్రెసు కార్యవర్గ సమస్య

తాడేపల్లిగూడెం, డిశంబరు 19 — పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యుల వివాద సందర్భంగా జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు కొత్త సభ్యులను, సర్వసభ్య సమావేశం అనుమతి పుంటేనేగాని ఏర్పాటుచేయకూడదని, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఈ విషయాన్ని రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ముందు వుంచి వారినిర్ణయాన్ని జిల్లాకాంగ్రెసు వారికి తెలియజేయాలి అనే అభిప్రాయంతో ఏకీభవిస్తూ ఒక లేఖ అఖిల భారత కాంగ్రెసు నుంచి, రాష్ట్ర కాంగ్రెసు వారికి అందినట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ విషయమంతా సంస్థ ఎన్నికలకు సంబంధించింది కనుక, సాధారణంగా ఎన్నికలవ్యవహారాలు, తగాదాలు రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గం మాత్రమే పరిష్కరించవలసింది కాని, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు (సర్వసభ్య సమావేశం అధికారం యిస్తే, తప్ప) చేయరాదని కూడ ఆ లేఖలో వున్నట్లు భావించబడుతున్నది.

శ్రీయుతులు తుమ్మలపల్లి వీరభద్రరావు, డి. పెరుమాళ్ళు, వెలగల దసరెడ్డి, వీరవల్లి కృష్ణమూర్తి గార్లను జిల్లాకాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగా తొలగించి కె. పి రాజు, మానే వెంకట నారాయణగార్లను జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు క్రొత్తగా సభ్యులుగా నియమించటం పాఠకులకు తెలిసిన విషయమే.

నిడదవోలుకు ఖాదీబోర్డు సభ్యులు రాక

నిడదవోలు, డిసెంబరు 21 — ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు జోనల్ కమిటీ సభ్యులు శ్రీ యన్ రాధాకృష్ణయ్యగారు (వైస్ చైర్మన్) శ్రీ యమ్. ఆదినారాయణగారు, శ్రీ యమ్. మధుసూధనరావుగారు ఈ నెల 17 న నిడదవోలు వచ్చి స్థానికంగా గల, కుటీర పరిశ్రమలను, తాటిబెల్లం పైలటు కేంద్రమును, రాష్ట్ర తాటిబెల్లం ఫెడరేషను, జిల్లా తాటిబెల్లం ఫెడరేషను, మంచినూనె కేంద్రాలను దర్శించారు వీరి కూడా సీనియరు కోఆపరేటివు ఆర్గనైజరు శ్రీ వి యస్ శర్మగారు కూడా కలరు తాటిబెల్లం ఫెడరేషను ఆఫీసులో ఖాదీబోర్డు సభ్యులకు ఫెడరేషను కార్యదర్శి, డిప్యూటీరిజిస్ట్రారు శ్రీ డి రామయ్యగారు , పైలటు కేంద్ర సూపరింటెండెంటు శ్రీ డేనియలుగారు స్వాగత మిచ్చారు.

పిమ్మట ఖాదీబోర్డు సభ్యులు నిడదవోలులో కుటీర పరిశ్రమ పద్ధతిని తయారుచేయుచున్న రసాయనిక పరిశ్రమయైన కెమికల్స్ ఫ్యాక్టరీని దర్శించారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కాశీపట్నపు కొండయ్యగారు ఖాదీబోర్డు సభ్యులకు స్వాగతమిచ్చి కంపెనీలో జరుగు చున్న కృషినంతయూ వివరించారు ఖాదీబోర్డు సభ్యులు యిక్కడగాంధేయపద్ధతినిజరుగుచున్నరసాయనిక పరిశ్రమ కృషిని చాలా ప్రశంసించిరి. ఇక్కడనుండి కమిటీ సభ్యులు విజయవాడ వెళ్లిరి.

రాష్ట్రంలో కేంద్ర పరిశ్రమల స్థాపన

ప్లానింగ్ కమిషన్‌ను పలుమార్లు అభ్యర్థించామని రాష్ట్రప్రణాళికామంత్రివివరణ

(మన విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 24 — కేంద్రం ప్రారంభించే పరిశ్రమలను రాష్ట్రంలో అధికంగా నెలకొల్పాలనీ, రాష్ట్ర తృతీయ ప్రణాళిక పెట్టుబడి పరిమితిని కనీసావసరాలు తీరేపాటిగానైనా పెంచాలనీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని, ప్లానింగ్ కమీషన్‌ను పలుసార్లు గట్టిగా కోరినదని ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి చెప్పారు.

రాష్ట్ర ప్రణాళికా సలహాసంఘం తృతీయ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ అభ్యర్థనల ఫలితాలు తమకు ఏమాత్రం సంతృప్తి కలిగించలేదని కూడ ఆయన చెప్పారు.

మంత్రివర్గం ఆమోదించిన రు 305 కోట్ల రాష్ట్ర తృతీయ ప్రణాళికకు సంబంధించిన పలు అంశాలమీద ఈ సంఘం నాడు గంటలసేపు సాధారణచర్చ జరిపింది

రాష్ట్రంలోని అత్యవసర పథకాలు సత్వరమే అమలుపరచ టానికి తగినంత ధనం ప్రణాళికలో కేటాయించ వలసిందిగా కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని ఈ సమావేశంలో ఒక సూచనవచ్చింది

ప్రణాళిక పథకాల అమలులోని ఆలస్యాన్ని వృథా వ్యయాన్ని తగ్గించి అవి సమర్థవంతంగా అమలు జరిగేటట్టు చూడటం కోసం ఆయా శాఖల అధికారులవద్ద పేరుకొని ఉన్న సమస్యలను తేల్చివేయటానికి చిన్న చిన్న ఉపసంఘాలను నియమించాలని ఈ సమావేశంలో మరొక సూచన చేయబడింది

సభ్యులు సహకార దృక్పథంతో చక్కని సూచనలు ఇచ్చినందుకు అభినందిస్తూ ఉపసంఘాల నిర్మాణం విషయం పరిశీలించబడగలదని ప్లానింగు మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో పరిశ్రమలను గురించి, ఈవిషయంలో కేంద్రాన్ని గట్టిగా అర్థించాలనీ సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనతో మంత్రి అంగీకరించారు. ఈవిషయంలో ఇంకా ఎక్కువ సమాచారం సేకరిస్తామనీ, ఇతర రాష్ట్రాల పరిశ్రమల వివరాలు కూడ సేకరించి వాటిని సలహాసంఘం ముందుంచుతామనీ శ్రీ రంగారెడ్డి చెప్పారు.

క్రైస్తవ సంఘ నాయకుల సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 22 — ఇక్కడ స్థానిక మెథడిస్టు బాలుర హైస్కూలు ఆవరణంలో జరిగిన స్టేట్ క్రైస్తవ సంఘ నాయకుల అవసర సమావేశం శ్రీ ఎస్ నాగప్పగారి ఆధ్యక్షతను జరిగింది ఆంధ్రప్రదేశ సాంఘిక సేవాసమితి కార్యదర్శి శ్రీ జి కృపాలినిగారు యీ సమావేశాన్ని ప్రారంభించారు. నేడు క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారిలో నూటికి 95 గురు హిందూ మతంలోని ఆదిఆంధ్ర సంఘమునుండి మతాంతరు లైనవారే హిందూ మతోన్మాదుల సాంఘిక బహిష్కరణల మూలకంగా యేర్పడిన యిక్కట్లకు తట్టుకొనలేక, వారు క్రైస్తవ మతాన్ని అవలంబించవలసి రావడం, క్రైస్తవ మిషనరీల సహాయ, సానుభూతులవల్ల విద్య, విజ్ఞాన సంపత్తుల నందుకొనుచు, కొంతవరకు తేరుకొని, కోలుకోగల్గినారనుట అతిశయోక్తి కానేరదు అయితే వారిలో మెజారిటి ప్రజలు ఆర్థికంగా నేటికిన్నీ అనేక చిక్కులకు లోనగుచునే యున్నారు.

శ్రీ నాగప్పగారు తన అధ్యక్షోపన్యాసంలో యిలా అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నేడు వివిధ మిషనుల పేరుమీద సుమారు 30 లక్షలమంది క్రైస్తవులున్నారు వారిలో నూటికి 47 గురు విద్యావంతులు, ఆ విద్యావంతులలో నూటికి 18 గురు పట్టభద్రులు లా, ఇంజనీరు, డాక్టర్ల డిగ్రీలు పొందినవా రున్నారు. యింత విజ్ఞాన సంపద వుండి కూడా క్రైస్తవులు నేటి రాజకీయ రంగంలో లేకపోవడం శోచనీయం ఇది దేశంయొక్క దురదృష్టమనాలి.

ఆంధ్రప్రదేశలో నేడు 30లక్షల జనాభా కల్గి వుండి కూడా అసెంబ్లీగాని, మంత్రివర్గంలోగాని కనీసం ఒక్క అభ్యర్థిత్వానైనా అర్జించలేక పోయినారు హరిజనులు రిజర్వేషన్ల కొరకు తీవ్ర యత్నాలు చేసిన రోజుల్లో తమకు రిజర్వేషన్లు అక్కర్లేదని క్రైస్తవ నాయకులు బాహాటంగా వెలుగెత్తి చాటారు ''

శ్రీ కె వి. మోజెస్, శ్రీ ఎస్ జార్జి, శ్రీ పి ఎస్. ఐజార్, శ్రీ బి సామన్, శ్రీ డేవిడ్ జాన్, శ్రీ యాలివాడపల్లి, శ్రీ కె హేమకుమార్‌గార్లు మాట్లాడారు

క్రైస్తవులకు ఉద్యోగములలోను, కాలేజీలలోను కనీసం నూటికి 5 సీట్ల రిజర్వు చేయాలని, శ్రీ సంజీవయ్య ప్రభుత్వాన్ని బలపరుచు ప్రవేశపెట్టిన తీర్మానాలు ఆమోదించబడినవి.

శ్రీ ఆంధ్రూస్‌గారి అభివందనాలతో సమావేశం ముగిసింది

ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రాఫర్ల సంఘం

హైద్రాబాదు, డిసెంబరు 22.— ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రాఫిక్ సంఘంవారి ఫొటోగ్రాఫిక్ డార్కురూమ్‌కు నిన్న జటప్రోలు రాజా శ్రీ ఎస్. వి జగన్నాథరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ డార్కురూమ్ అన్ని హంగులూ కలిగి సభ్యుల ఉపయోగానికి ఏర్పాటు చేయబడింది దీని విలువ వెయ్యి రూపాయలు. ఈ సందర్భంలో నే 200 గ్రంథాలతో ఒక గ్రంథాలయంకూడా ప్రారంభించారు. "ఈ సంఘం 1957లో ఆవిర్భవించినందర్నీ సంఘటితపరచి, ఫొటోగ్రాఫీ కళను అభివృద్ధిచేయుటకు ఏర్పాటైంది"అని శ్రీరాజా అన్నారు

ఈ సంఘం ఇంతవరకు నాలుగు ఫొటోగ్రఫీ ప్రదర్శనాలు ఏర్పాటుచేసింది

1961 జనవరి 1 నుంచి ఇక్కడ జరిగే అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో ఒక ప్రదర్శనశాలను ఏర్పాటు చేస్తున్నారు. కార్యదర్శి శ్రీ కె. తిరియుమలేశ్వర్ స్వాగతం చెప్పారు.

లంచగొండితనం నిర్మూలనకు మార్గం

(మన విలేఖరి)

నిడదవోలు, డిసెంబరు 24 — చింతలపూడిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నిన్న లంచగొండితనాన్ని గురించి ప్రస్తావిస్తూ "దేశంలో లంచగొండితనం ఎక్కువగా ఉందని ప్రతివారూ చెబుతున్నారు. ప్రజలు ఇస్తేనే ఉద్యోగస్తులు లంచం తీసుకోవడం జరుగుతున్నది ప్రజలులంచాలు ఇవ్వకుండా ఉండండి ప్రతివారు నిజాయితీగా బ్రతక డానికి ప్రయత్నించండి".

అ. భా. సర్వోదయ 13వ సమ్మేళన్

ప. గో. జి. చేబ్రోలులో వచ్చే ఏప్రిల్ నెలలో ప్రారంభం

హైద్రాబాద్, డిశంబరు 22 — అఖిలభారత సర్వోదయ 13 వ సమ్మేళన్ పశ్చిమ గోదావరి జిల్లా చేబ్రోలులో 1961 ఏప్రిల్ 16 నుండి 18 వరకు జరుగుతుంది

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ, శ్రీ శంకర్రావుదేవ్, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, సమావేశంలో మాట్లాడుతారనీ, భారతదేశం నలుమూలలనుంచీ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారనీ ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ సి. వి. చారి నిన్న ఇక్కడ ప్రకటించారు

చేబ్రోలులో ఈ సమ్మేళన్‌కు ప్రత్యేక సర్వోదయ నగరాన్ని నిర్మిస్తారు. దీనికిగాను దాదాపు రు. 5 లక్షలు ఖర్చవుతాయి. వీటి ఏర్పాట్లకు గాను ఉపసంఘాలు నియమింపబడ్డాయి ఈ సంఘాల కన్‌వీనర్ల సభ డిశంబరు 22 న చేబ్రోలులో జరుగుతుంది.

రాష్ట్రమంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, డిశంబరు 23— ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య 1961 జనవరి ఒకటవ తేదీన బొంబాయికి బయలుదేరుతారు. అక్కడనుంచి బావనగర్ వెడతారు. తిరిగి హైదరాబాదుకు జనవరి 9న వస్తారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి డిశంబరు 26న మద్రాసుకు బయలుదేరుతారు అక్కడినుంచి పాట్నా వెడతారు. డిశంబరు 29కి హైదరాబాదు చేరుకుంటారు

హోంమంత్రి శ్రీ యం నరసింగరావు డిశంబరు 27న ఖమ్మంకు బయలుదేరుతారు భద్రాచలం, బూర్గంపాడు, కొత్తగూడెం, నేలకొండపల్లి, సూర్యాపేట మొదలగు గ్రామాలను సందర్శించి 1961 జనవరి 1కి తిరిగి హైదరాబాదుకు వస్తారు.

లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ డిశంబరు 31న సిద్దిపేట, లచ్చిపేట మొదలగు గ్రామాలను సందర్శించి ఆనాడే రాజధాని నగరానికి తిరిగివస్తారు

సింగరేణి కాలరీస్ మజ్దూర్ సంఘ సమావేశం

కొత్తగూడెం, డిశంబరు 22 — ఆంధ్రప్రదేశ్ కాలరీ మజ్దూర్ సంఘ (ఐ ఎన్. టి. యు సి) కొత్తగూడెం కార్యకర్తల సమావేశం కొత్తగూడెంలోని రామాటాకీసులో హైద్రాబాదు మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ కె ఆర్ అబ్బయ్యగారి అధ్యక్షతన ఇటీవల జరిగింది. సమావేశానికి 400 మంది కార్యకర్తలు హాజరయ్యారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు సభలో మాట్లాడుతూ ''రెడ్‌యూనియన్లు స్వార్థపరుల చేతుల్లో ఉండడం ప్రమాదకరమన్నారు

కొత్తగూడెం రామాటాకీసులో జరిగిన కార్యకర్తల సమావేశంలో శ్రీ కె. ఆర్. అబ్బయ్యను ఆంధ్రప్రదేశ్ కాలరీ మజ్దూర్ సంఘ కార్యదర్శిగా కార్యకర్తలు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆనాటి సమావేశంలో శ్రీయుతులు పి. వెంకటప్పయ్య పి రాములు, పెరీప్, పి పిలపతిరావు, నక్కా సుబ్బారావు మొదలగువారు కూడా మాటా డారు

మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల సభ

మహబూబ్‌నగర్, డిశంబరు 23 — మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల సమావేశం మొన్న మంగళవారం జరిగింది శ్రీ జలచ్చన్న ఈ సమావేశాన్ని ప్రారంభించారు శ్రీ జనాబ్ హుస్సేన్ మహమ్మద్ అధ్యక్షత వహించారు

సెకండరీ గ్రేడ్ వరకు అందరికీ ఉచితవిద్యా సౌకర్యం ఏర్పాటుచేయాలనీ, ఆంధ్ర ప్రాంతంలో ఉన్న సంగీతం సౌకర్యాన్ని తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించారు.

సహకారోద్యమాన్ని గూర్చిన గ్రంథాలు

బహుమతు లివ్వడానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 22 — సహకార ఉద్యమానికి సంబంధించిన ముఖ్యాంశాలపైన సాహిత్యాన్ని ప్రోత్సహించడానికి రచయితలకు బహుమతులు యిచ్చి కాపిరైట్ కొనడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది

దిగువ ఉదహరించిన శీర్షికలలో గ్రంథాలు రచించాలని నిర్ణయించారు

1 సహకారోద్యమం, 2 సహకారం, సహకార మార్కెటింగ్ సంఘ నిర్వహణ, 3. గ్రామ సహకార సంఘములో ఏకౌంట్సు, (పుస్తకాలు), 4 సమిష్టి వ్యవసాయంలో సహకారం, 5 గ్రామస్థాయిలో సేవకులకు "గైడ్" 6 జయప్రదంగా నడుస్తున్న సహకారసంఘాల కథలు, 7. సహకార పద్ధతి వలన కలుగగలిగే లాభాలను ప్రతిపాదిస్తూ నాటకం.

ఎన్నుకోబడిన ఒకొక్క గ్రంధానికి వెయ్యి రూపాయలవరకు బహుమతి ఇస్తారు. స్వతంత్ర రచనలనే చూస్తారు సెలెక్షన్ ఆఫీసరు (సహకార శిక్షణ) కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖ కృషిభవన్, న్యూఢిల్లీకి వ్రాసి వివరాలు తెలుసుకోవచ్చు.

మార్చి 31 వ తేదీనగానీ, ఈ లోపలగానీ రచయితలు గ్రంథాలను పంపవచ్చు

జాతీయ విద్యార్థి సైనిక దళోత్సవాలు

చీరాలలో

జాతీయ విద్యార్థి సైనిక దళోత్సవములు స్థానిక వి ఆర్ ఎస్ కళాశాల ఆటస్థలములో జరుపబడెను స్టేషను కమాండరు శ్రీ ఎ ఎన్ సహానీ జాతీయ విద్యార్థి సైనికదళ పతాకమును ఎగురవేస్తూ స్వాగత మిచ్చిరి. విద్యార్థి సైనికులకు యోగ్యతాపత్రము లిచ్చిరి విద్యార్థి,విద్యార్థినీ సైనిక దళములు వ్యాయామ ప్రదర్శనలు, గావించిరి. శ్రీమతి టి రామారావుగారు ఆటలలో గెలుపొందినవారికి బహుమతుల నొసంగిరి శ్రీ ఎ ఎన్ సహానీగారు మాట్లాడారు

గుడివాడలో

గుడివాడ కాలేజీలో ఎన్ సి సి విద్యార్థులు ఎన్ సి సి. దినోత్సవ సందర్భములో విన్యాసాలు జరిపారు సభకు సబ్‌జడ్జి శ్రీ పి ఎస్ సాగర్ అధ్యక్షత వహించారు. శ్రీ కె జి ప్రసాదరావుగారు వార్షిక నివేదికను చదివా రు. రివిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ బి. కుమారస్వామి రెడ్డిగారు ఎన్ సి సి. లో చేరటం వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందుతుందన్నారు. స్థానిక మున్సిపల్ గరల్స్‌హైస్కూలు విద్యార్థినులుకూడా విన్యాసములలో పాల్గొన్నారు శ్రీ పి. భాస్కర రావుగారు విన్యాసాలను పర్యవేక్షించారు.

ఉయ్యూరులో

గవర్నమెంటు పాలిటెక్నిక్, వుయ్యూరులో విద్యార్థి సైనికదళ దినోత్సవములు జరుపబడెను. గత సంవత్సరము ఫిబ్రవరి 60 లో స్థాపింపబడిన రైఫిల్ దళమునకు చెందిన 230 మంది కాడెట్లు బారులుగా విన్యాసం జరుపగా, ప్రిన్సిపాల్ శ్రీ ఎం. జేసుదాసు డేవిడ్ వందన సమర్పణ తీసుకున్నారు జాతీయదళ ఆఫీసరు శ్రీ బి మారయ్య దేశ నాయకుల సందేశములు, వినిపించారు. కాడెట్లు అతిథులతో అల్పాహారవిందు పుచ్చుకున్న తరువాత శ్రీ బి. మారయ్య కృతజ్ఞత తెలిపారు.

రేపల్లెలో

రేపల్లె జిల్లాపరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూలు జాతీయ విద్యార్థి సైనికదళ వార్షికోత్సవము స్కూలు గ్రౌండ్సులో జరిగింది ప్రారంభంలో విద్యార్థి సైనిక దళంవారి వందనం స్వీకరించి అనంతరం జరిగిన సభకు రేపల్లె బ్లాకు బి డి ఓ. శ్రీ ఎన్. జానకి రామయ్య, అధ్యక్షత వహించారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యన్.యన్.ప్రసాదమూర్తి మునిసిపల్ చైర్మన్ శ్రీ నేతి వెంకటరమణగారు దేశాభివృద్ధికి విద్యార్థుల సేవ ప్రధాన మన్నారు.

రేపల్లె మున్సిపల్ హైస్కూలు విద్యార్థి సైనిక దళంవారు సైనిక దుస్తులతో బ్యాండుమేళముతో యన్ సి సి ఆఫీసరు శ్రీ డి. వెంకటేశ్వర్లు నాయకత్వమున ఉదయం పట్టణమంతా వూరేగారు. స్కూలు ఆవరణలో విద్యార్థులు జరిపిన పేరేడ్ వందనమును స్వీకరించి, అనంతరం జరిగిన సభకు శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించిరి స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె గోపాలకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు శ్రీ పోలవరపు రామబ్రహ్మం శ్రీ ఎన్ ఎస్ ప్రసాదమూర్తి, శ్రీడి వెంకటేశ్వర్లుగార్లు ఉపన్యసించారు ఆటలలో గెలుపొందినవారికి గవర్నమెంటు డాక్టరు శ్రీ ఎ లింగరాజు బహుమతులు పంచిపెట్టినారు శ్రీ పి. గోపాలకృష్ణమూర్తి వందన సమర్పణ గావించారు

బందరు బంగారు వర్తకుల నిరసన

హైద్రాబాదు, డిసెంబరు 21— దొంగిలింపబడిన ఉంగరాన్ని తీసుకున్నాడనే నేరానికి కె నాగరాజారావు అనే బందరులోఒక బంగారు వ్యాపారస్థుని పోలీసులు అరెస్టు చేశారనీ, దీనికి నిరసనగా బంగారు వ్యాపారస్తులందరూ నిన్న దుకాణాలను మూసివేశారనీ ఇక్కడికి వచ్చిన వార్తనుబట్టి తెలిసింది.

బందరు పోలీసులు నాగరాజారావును సోమవారం అరెస్టు చేశారు

హైదరాబాదుకు యర్రకాల్వ రైతుల రాయబారం

నిడదవోలు, డిసెంబర్ 21 :— పశ్చిమ గోదావరి జిల్లాలోని యర్రకాల్వ వరద నిరోధకపథకం గురించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారితో విన్నవించుటకుగాను ఇటీవల నిడదవోలునుంచి ఒక రాయబారవర్గం హైద్రాబాదుకు వెళ్లింది ఈ రాయబార వర్గంలో శ్రీ ముదునూరి నారాయణరాజు, పెనుగొండ కాశీ విశ్వనాధం, శ్రీ అయ్యగారి సూర్యప్రకాశరావు, గారపాటి వెంకటస్వామి, చేకూరి వెంకటపతిరాజు గార్లు కలరు.

కొత్తడిజైన్లలో స్క్రీన్ ప్రింట్సు

చీరలకు, చీటీలకు, తెరలకు, జంపకానాలకు, దుప్పట్లకు వివిధ రంగులలో ప్రింటింగు చేయుటకు

వివరములకు:

మాడరన్ టెక్స్‌టైల్ ప్రింటర్సు,

సేట్ కాలనీ; ఈరోడ్.

టెండరు నోటీసు

ఈ దిగువ సంతకము చేసినవారిచేత రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్లనుండి సీలువేసిన రేట్ల టెండర్లు ఈ దిగువ పనిపారు చేయబడినవనికి కోరబడుచున్నవి.

పని పేరు.	కంట్రాక్టు పనియొక్క సుమారు విలువ	కంట్రాక్టు ఫారము	ధరావతు రుసుము రు న పై.	టెండరు ఫారముపిలువ రు. న పై.	పూర్తి చేయవలసిన కాలము
1 వెలగలేరు గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రముకొరకు భవన నిర్మాణము	37,600/—	3—2, పీస్‌వర్కు	1,880—00	10—20	మూడు మాసములు 31—3—61 లోగా

నోట్ — 1. ది. 3—1—1961 వ తేదీ సాయంకాలం గం 3—30 ని. వరకూ టెండర్లు తీసుకొనబడును. ఆదేరోజున సాయంకాలం గం. 4—00 ని. లకు టెండర్లు తెరువబడును.

2 ది 25—12—60 నుంచి 31—12—60 తేదీ వరకూ శలవు దినములు మినహా మిగిలిన రోజులలో మైలవరం పంచాయతీ సమితి కార్యాలయమునందు పని చేయు వేళలలో టెండరు ఫారములు సప్లయి చేయబడును. పై పట్టికలో వివరించిన విధముగా టెండరు ఫారములు వలయువారు రు. 10—20 న.పై.లు "మైలవరం పంచాయతీ జనరల్ నిధికి" విజయవాడ సబ్‌ట్రెజరీలో జమకట్టి చలానును దరఖాస్తుకు జతపర్చి పంపవలెను.

3 టెండర్లు నిర్ణయించబడిన ఫారములలో మాత్రమే దాఖలు చేయవలెను.

4 టెండరు ధరావతుసొమ్ముగా నిర్ణయించబడిన రు. 1,880/—(ఒక వెయ్యి, ఎనిమిది వందల ఎనభై మాత్రము) "మైలవరం పంచాయతీ సమితి జనరల్ నిధికి విజయవాడ సబ్ ట్రెజరీలో జమకట్టి చలానును టెండరుకు జతపర్చవలెను. అట్లు కాకుండా ఆసొమ్ము విలువకు "నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లనైనను కొని టెండరుకు జతపర్చవలెను సేవింగ్సు సర్టిఫికెట్లను మైలవరం పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగార్కి ప్లెడ్జి చేయవలెను.

5. పై నుదహరించిన 3, 4 నిబంధనల ప్రకారము పెట్టని టెండర్లు అంగీకరింపబడవు.

6 పై పట్టికలో నుదహరించినట్లు పని నిర్ణీతకాలములో అగ్రిమెంటు వ్రాసిన తేదీ నుండి పూర్తి చేయవలెను

7. యం. డి. యస్. యస్. ప్రకారము పై పనిని పూర్తి చేయవలెను.

(సం.) ఏ. సత్యనారాయణ,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, మైలవరం.

టెండరు ప్రకటన

నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఆంధ్రప్రదేశ్.

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సంబంధించిన యీ క్రింద యివ్వబడిన పనులకై 'ఏ' తరగతి కంట్రాక్టర్లనుండి ఇంజనీరింగు సంస్థలనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పూర్తి వివరాలు, టెండరు పట్టికలు, స్పెసిఫికేషన్లు, ప్లాన్లు మొదలైనవి పబ్లిక్ వర్క్సు శాఖా సూపరింటెండింగు ఇంజనీరు నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్, మిర్యాలగుడా, కార్యాలయమునుండి పెట్టు 1కి అమ్మకపు పన్నుతో సహా కార్బు (బిడ్డి పనికొరకు రు. 16—32, కాలువ పనికి 8—16 రూపాయలు బ్యాంకు డ్రాఫ్టు పే అండ్ అకౌంట్సు ఆఫీసర్ II, విజయపురి (ఉత్తరము) నకు డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించి, 11—1—61 తేదీ తరువాత కార్యాలయము పనిచేయు దినములలో ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4—30 గంటల వరకు పొందవచ్చును. టెండరు పత్రాలను కోరుతూ వచ్చే దరఖాస్తులు పై కార్యాలయానికి 10—1—61 తేదీ లోగా చేరవలెను.

టెండర్లు ది 19—1—61 తేదీ 3—00 గం. వరకు స్వీకరించబడును. అదే దినము సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును.

వరుస నంబరు	పని వివరము	పని పూర్తి కావలసిన గడువు	బయానా ధనం	సెక్యూరిటీ డిపాజిట్టు, అగ్రిమెంటు బాండుపై సంతకము చేయునప్పుడు దాఖలు చేయవలసిన ధనము
1.	2	3	4	5.
1.	7 వ మైలులో 358 వ చైను వద్ద కార్బు (బిడ్డి నిర్మించుట	12 నెలలు	రు. 3102	రు. 3102
2	19 వ మైలులో 961 వ చైను వద్ద కార్బు (బిడ్డి నిర్మించుట	,,	రు. 2839	రు. 2839
3.	21 వ మైలులో 1079 వ చైను వద్ద కార్బు (బిడ్డి నిర్మించుట	,,	రు. 2940	రు. 2940
4.	25 వ మైలులో 1267.50 చైను వద్ద కార్బు (బిడ్డి నిర్మించుట	,,	రు. 2766	రు. 2766
5	28 వ మైలులో 1474 వ చైను వద్ద కార్బు (బిడ్డి నిర్మించుట	,,	రు. 3278	రు. 3278
6.	38 వ మైలులో 1972 వ చైను వద్ద కార్బు (బిడ్డి నిర్మించుట	,,	రు 2631	రు 2631
7.	34 వ మైలులో 1748 వ చైనువద్ద కార్బు (బిడ్డి నిర్మించుట	,,	రు. 3167	రు. 3167
8	50/2 — 51/0 మైలు—మట్టి పని	18 నెలలు	రు. 11192	రు. 11192
9.	51/0 — 51/4 మైలు—మట్టి పని..	,,	రు. 5240	రు. 5240
10	51/4 — 52/0 మైలు—మట్టి పని ..	,,	రు. 6204	రు. 6204
11.	52/0 — 52/4 మైలు—మట్టి పని....	,,	రు. 3300	రు. 3300
12.	52/4 — 53/0 మైలు—మట్టి పని ...	,,	రు. 6437	రు. 6437

టెండర్లు పంపువారు యీ క్రింద వ్రాసిన పత్రాలు దాఖలు చేయ గోరుచున్నాము.

1. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్.
2. టెండరు యిచ్చిన వారివద్ద పనిచేయుచూ ఉన్న మిషనరీ లిస్టు.
3. ఇదివరలో పూర్తి చేసిన పనులు, ఆపనియొక్క గడువు, మొత్తము విలువ.
4. టెక్నికల్ పనివారుల లిస్టు.

టెండరు [illegible]కు చెల్లించిన సొమ్ము తిరిగి యివ్వబడదు.

(సం.) వి. సత్యనారాయణ,
సూపరింటెండింగు ఇంజనీరు, నాగార్జునసాగర్, ఎడమ కాలువ, సర్కిలు, మిర్యాలగుడా, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

స్టేషనరీ, ప్రింటింగు కంట్రోలరుఆఫీసు మద్రాసు-1
టెండరు నోటీసు

ఎస్. పి. నం. 62605/ఎస్—2/60 19—12—60

1961–62 లో మద్రాసు గవర్నమెంటుకు స్టేషనరీ సామానులు, క్లోతింగు సామగ్రి సప్లయికి టెండరు

1961—62 లో మద్రాసు గవర్నమెంటుకు కావలసిన దిగువ వ్రాసిన స్టేషనరీ సామానులు, క్లోతింగు సామగ్రి సప్లయి చేయుటానికి ఒక్కొక్క గ్రూపుకు విడివిడిగా సీలువేసిన కవర్లలో టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు దిగువ రోజులలో సా. 5 గం. వరకు మద్రాసు—1, మింట్ బిల్డింగ్సు, స్టేషనరీ, ప్రింటింగు కంట్రోలరు ఆఫీసులో తీసుకొనబడును.

గ్రూపు	సామానుల వివరం	టెండర్లు తీసుకొనుటకు కడపటి తేది
1	2	3
ఏ.	ప్రింటింగు వస్తువులు	
బి.	టైప్‌రైటర్లకు, డూప్లికేటర్లకు పరికరాలు	19—1—61 సా. 5 గం. వరకు
సి.	కట్టింగ సామానులు—(కత్తెరలు, పంచ్ స్టేయర్సు, పిన్నులు వగైరా)	
డి.	వ్రాత పరికరములు	
ఇ.	చిల్లర వస్తువులు	20—1—61 సా. 5 గం. వరకు
ఎఫ్.	సిరాలు	
జి.	క్లోతింగు సామగ్రి	

మిగతా వివరములు, మద్రాసు—1, ఫస్టులైన్ బీచి, స్టేషనరీ, ప్రింటింగు కంట్రోలరు ఆఫీసునుండి పొందవచ్చును.

సి. డి. జానకిరామన్, కంట్రోలరు.







Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

క్రీడాలోకం:

ఆంధ్ర జట్టుకు జూనియర్స్ బాడ్మింటన్ టైటిల్

—: x :—

పురుషుల ఛాంపియన్‌షిప్ పోటీలో 'టై' ఏర్పడిన పరిస్థితి

హైదరాబాద్, డిసెంబర్ 25:—

జాతీయ బాల బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్ర జట్టు నిన్నటి దినం బీహారును ఓడించి బాలుర ఛాంపియన్ షిప్ టైటిల్ గెల్చుకొన్నది.

లీగ్ పద్ధతిపై నిర్వహింపబడిన ఈ పోటీలలో ఆంధ్ర ఆటగాళ్ళు వరుసగా, హైదరాబాద్, మైసూరు, మద్రాసు, బీహార్ జట్లను ఓడించారు. మైసూరుజట్టు నాలుగు 'మ్యాచి'లలో గెలిచి, మూడు పాయింట్లతో ద్వితీయస్థానం సంపాదించుకున్నది.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేనసాచార్ విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

పురుషుల ఛాంపియన్ పోటీలలో ప్రస్తుతానికి విజయం యింకా ఎవరికీ లభించలేదు. జరిగిన ఏది 'మ్యాచి'లలో ఆంధ్ర, హైదరాబాద్, మద్రాసు జట్లు సమానంగా తొమ్మిది 'మ్యాచి'లలో నెగ్గి తొమ్మిది పాయింట్లు సంపాదించుకోవడంవల్ల 'టై' ఏర్పడి ఛాంపియన్‌షిప్ నిర్ణయం విషయంలో తిరిగి ఈమూడుజట్లు ఇప్పుడు ఒకరితో ఒకరు పోటీచెయ్యాలి. రేపు సోమవారంనాడు ఈ పోటీలు నిర్వహించబడుతాయి.

నిన్న సాయంత్రం వరకు ఓటమి ఎరుగకుండా నెట్టుకు వచ్చిన హైదరాబాద్ ఆటగాళ్ళు చివరి 'మ్యాచి'లో మద్రాసుజట్టు చేతులలో (2—1 ఆటలు) ఓడిపోవటం నిజంగా ఎంతో ఆశ్చర్యం కలిగించినది. మొదటిఆటలో హైదరాబాద్ ఆటగాళ్ళు రెండు పాయింట్లతో గెలుపొందారు. కాని మిగతా రెండుఆటలలో ఓడిపోయారు.

లెఫ్టినెంట్ అహమ్మద్ హుస్సేన్ వ్యూహాన్ని సరిగ్గా అర్థంచేసుకోక, కెప్టెన్ పిచ్చయ్య యిష్టం వచ్చినట్లు బంతులు కొట్టడమే హైదరాబాదు జట్టు ఓటమికి కారణమని భావించబడుతున్నది.

మైసూరుకు స్త్రీల ఛాంపియన్‌షిప్

నిన్న ఉదయం జరిగిన అంతిమ పోటీలో మద్రాసును ఓడించి, మైసూరుజట్టు ఈ యేడాది కూడా స్త్రీల ఛాంపియన్‌షిప్పు టైటిల్ గెలుచుకున్నారు. ఈ టైటిల్‌ను గెలుచుకోవటం మైసూరు జట్టుకు ఇది ఆరవసారి.

ఉస్మానియా జట్టుకు టీమ్ ఛాంపియన్‌షిప్

అంతర్విశ్వవిద్యాలయ వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు

(మన విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 24:—

అఖిల భారత అంతర్విశ్వ విద్యాలయ వెయిట్ లిఫ్టింగ్, జిమ్నాస్టిక్స్ పోటీలలో బొంబాయి యూనివర్సిటీ జట్టు ఈ యేడాదికూడా ఛాంపియన్‌షిప్ సంపాదించుకున్నది. ఈ పోటీలు నేటితో ముగిశాయి.

లక్నో యూనివర్సిటీకి చెందిన ప్యారీలాల్‌షా 1960—61 సంవత్సరానికి 'మిస్టర్ యూనివర్సిటీ'గా నిర్ణయించ బడ్డాడు.

ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన హనీఫ్ జిమ్నాస్టిక్స్‌పోటీలలో 'వాల్టింగ్'లోను, బస్కీలు వగైరా విన్యాసాలలోను ప్రథమస్థానాలు గెల్చుకున్నాడు. ఉస్మానియా జట్టు 29 పాయింట్లతో టీమ్ ఛాంపియన్‌షిప్ కూడా గెల్చుకున్నది.

శారీరక సౌష్ఠవపోటీలలో(ఫైట్టివారు) ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన యాదగిరి ఉత్తముడుగా నిర్ణయించ బడ్డాడు. పొడుగువారిలో బొంబాయి యూనివర్సిటీ విద్యార్థి హోమీ. ఎఫ్. జెస్సీ ప్రథమ స్థానంలో వచ్చాడు.

వెల్‌కం క్రికెట్ పోటీలు

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, డిసెంబరు 25:—

5వ వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నేడు ఇక్కడ స్థానిక "స్టేడియం" మైదానములో ప్రారంభమయినాయి. ఈ క్రింది జట్లు పాల్గొను చున్నవి.

రైల్వే ఇన్‌స్టిట్యూట్, ఆంగ్లేయం సిటి సెంటర్ క్రికెట్‌క్లబ్, గుంటూర్, ఫ్రెండ్స్ యూనియన్ క్రికెట్‌క్లబ్, విజయవాడ, క్రిష్ణా సిమెంట్స్ స్పోర్ట్స్‌క్లబ్, తాడేపల్లి, విజయా క్రికెట్‌క్లబ్, విజయవాడ, రామా క్రికెట్‌క్లబ్, ఏలూరు, దుర్గా క్రికెట్‌క్లబ్, విజయవాడ, రైల్వే ఇన్‌స్టిట్యూట్, బిట్రగుంట, స్పోర్టింగు క్లబ్, విజయవాడ, రైల్వే ఇన్‌స్టిట్యూట్, విజయవాడ.

హెవీ వెయిటు బాక్సింగ్ ఛాంపియన్‌షిప్

పాటర్సన్, జోహాన్సన్లమధ్య వచ్చేయేడాది తిరిగి పోటీ

బోడెన్‌బర్గ్, డిసెంబర్ 21:—

ప్రపంచ హెవీ వెయిట్ ఛాంపియన్ ఫ్లాయిడ్ పాటర్సన్‌కు, మాజీ ఛాంపియన్ ఇంగ్మర్ జోహాన్సన్‌కు వచ్చే యేడాది మార్చి 14, ఏప్రిల్ 3 తేదీల మధ్య పోటీ జరుగగలదని తెలుస్తున్నది. వీరి యిద్దరిమధ్య ఇంతకు పూర్వం రెండుసార్లు పోటీలు జరిగాయి. మొదటి పోటీలో ఫ్లాయిడ్ పాటర్సన్ ఓడిపోయి ప్రపంచ ఛాంపియన్‌షిప్ బిరుదాన్ని కోల్పోగా, రెండవసారి జరిగినపోటీలో పాటర్సన్ తన యావచ్ఛక్తినీ వినియోగించి, జోహాన్సన్‌ను ఓడించి తిరిగి తన బిరుదాన్ని సంపాదించుకొన్నాడు. ఒకసారి కోల్పోయిన ఛాంపియన్‌షిప్ బిరుదాన్ని తిరిగి సంపాదించుకోవడం బాక్సింగు చరిత్రలో అపూర్వమైన సంఘటన.

ఆర్. ఎమ్. ఎస్. ఆటల పోటీలు

శ్రీ కె. రత్నారావుకు ఛాంపియన్‌షిప్పు

విజయవాడ, డిసెంబరు 23:—

ఆర్. ఎమ్. ఎస్. 'వై' డివిజన్ ఆటల పోటీలు, సాంస్కృతిక ఉత్సవాలు గతవారంలో ఇక్కడ జరిగినవి.

ఈ క్రిందివారు ఆటలలో గెలుపొందారు. 100 మీటర్లు: శ్రీ బి. గోపాలరావు, 200 మీటర్లు: శ్రీ కె. రత్నారావు, 400 మీటర్లు: శ్రీ కె. రత్నారావు, 800 మీటర్లు: శ్రీ కె. రత్నారావు, 150 మీటర్లు: వి. దేవరాజులు, 500 మీటర్లు వై. రామకృష్ణ, హైజంప్: శ్రీ కె. కృష్ణారావు, హాప్‌స్టెప్‌జంప్: శ్రీ కె. లక్ష్మీనారాయణ, డిస్కస్‌త్రో: శ్రీ కె. వెంకటరావు, జావలిన్ త్రో: శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి, పోల్‌వాల్ట్: శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి. ఫాస్టు సైకిల్ రేసు: శ్రీ కె. కృష్ణమూర్తి, స్లో సైకిల్ 4ను: శ్రీ ఎ. వెంకటరావు, షాట్ పుట్: శ్రీ కె. నాగేంద్రన్, శ్రీ కె.రత్నారావుకు ఛాంపియన్‌షిప్పు లభించింది. సాంస్కృతిక పోటీలలో ఈ క్రిందివారు గెల్చారు.

కర్ణాటక సంగీతం: శ్రీ కె. త్రిపురయ్య, కర్ణాటక జానపద గేయాలు: శ్రీ వై. అప్పారావు, హిందుస్థాని సంగీతం: శ్రీ టి. వై. కోటేశ్వరరావు, హిందుస్థాని జానపద గేయాలు: శ్రీ టి. వై. కోటేశ్వరరావు, ఏకపాత్రాభినయం శ్రీ సి. సోమేశ్వరరావు, ఉత్తమనటుడు శ్రీ చి. రాజరత్నం, నాటికలలో ప్రత్యేక బహుమతులు.

వెంకన్న కాపురంలో శేషాచలం చెట్టి పాత్రధారి శ్రీ వి. బాబురావు, 'వారసులు'లో చంద్రం పాత్రధారి శ్రీ సి. వెంకటేశ్వరరావు.

'వెంకన్న కాపురం' (ఎస్. ఆర్. ఒ. విజయవాడ) 'దిష్టిబొమ్మలు' (ఎస్. ఆర్. ఒ. విశాఖపట్నం) వారసులు (హెచ్. ఆర్. ఒ. డివిజనల్) ప్రదర్శించారు. వారసులు ఉత్తమ ఏకాంక నాటికగా ఎన్నికైంది.

సర్వశ్రీ అమంచర్ల గోపాలరావు, పింజమూరి శివరామారావు, జి.ఎస్. మూర్తి, కుమారి పింజమూరి లక్ష్మీగార్లు సాంస్కృతిక ప్రదర్శనలకు న్యాయమూర్తులుగా వున్నారు.

'నిర్విరామ' సైక్లింగ్

కడియపులంక, డిసెంబరు 21:—

కడియపులంక గ్రామములో ఆత్రేలి గ్రామ కాపురస్థుడు మన్నెం సూర్యనారాయణ అనే యువకుడు 72 గంటలు సైకిలుఫీట్లుచేసి ప్రజలందరిని మెప్పించాడు.

శ్రీ దేశ్‌ముఖ్ పదవీ విరమణపై వివాదం

లోక్‌సభకు ఉత్తర ప్రత్యుత్తరాల నివేదన

ఢిల్లీ, డిసెంబరు 23:—

యూనివర్సిటీ గ్రాంటుల కమీషను అధ్యక్ష పదవికి కాలపరిమితిని గూర్చిన వివాదంపై శ్రీ సి. డి. దేశముఖ్ విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను నేడు లోక్‌సభా వేదికపై ఉంచారు.

అధ్యక్షుని జీతం విషయంలో స్వర్గీయ మౌలానా అబుల్ కలాంఆజాద్, శ్రీ దేశముఖ్ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను కూడా సభావేదికపై ఉంచారు.

1956 సర్వీస్ నిబంధనల ప్రకారం యు. జి. సి. అధ్యక్షుని పదవీ కాలం సందర్భంలో ఉండవలసినకాంట్రాక్టు లేదని, అయినా ఇంతకుముందే ప్రభుత్వం ఆమోదించిన దృష్ట్యా యిప్పుడు మార్చవలసిస్తారని, డాక్టర్ శ్రీమాలి 1960 డిసెంబరు 12న శ్రీ దేశముఖ్‌కు వ్రాసిన లేఖలో ఉదహరించారు.

ఈ వారారంభంలో ఒక ప్రశ్నకు లోక్‌సభలో డాక్టర్ శ్రీమాలి సమాధానమిస్తూ, జనవరి 14న యు. జి. సి. అధ్యక్షుడు రిటైర్ కావలసి వుందన్నారు. ఆ రోజున ఉత్తరాలను సభా వేదికపై ఉంచుతానన్నారు. ఆ ప్రకారం ఇప్పుడు ఆ లేఖలను దాఖలు చేశారు.

1960 నవంబరు 15 న ప్రొఫెసరు కబీర్ శ్రీ దేశముఖ్‌కువ్రాసినలేఖలో ఇలాతెలియజేశారు.

"మీరు పూర్తికాలమంతా పనిచేయాలని మౌలానా సాహెబ్ వాంఛ. మీరు యిష్టం వచ్చినంతకాలం పనిచేయవచ్చునని మౌలానా ఒకసారి నాతో చెప్పారుకూడా. లండనప్రాయంగా మీకు మౌలానా వ్రాశారో, లేదో నాకు తెలియదుగాని, మీరు అంగీకరించే పక్షంలో ఒక 'టెరం' పూర్తిఅయితే, 'రెన్యూ' చేద్దామని నిర్ణయించారు."

శ్రీ దేశముఖ్ అధ్యక్షుడుగా యింకా పనిచేయటం వ్యక్తిగతంగా తాను వాంఛిస్తున్నానని డాక్టర్ శ్రీమాలి చాలాసార్లు ఉల్లేఖించారు. కానీ అధ్యక్షుడు రిటైర్ కావలసిన కాలానికి సంబంధించిన నిబంధనలను మార్చటం వాంఛనీయం కాదని డాక్టర్ శ్రీమాలి తెలియజేశారు.

యు. జి. సి. నిబంధనల ప్రకారం అధ్యక్షుడు రిటైర్ అయినప్పుడు కమీషనులో సభ్యుడుగాకూడా రిటైరు కావాలని న్యాయశాఖ మంత్రి తనకు సలహా యిచ్చారని విద్యామంత్రి శ్రీ దేశముఖ్‌కు తెలియచేశారు.

న్యాయశాఖామంత్రి సలహాను శ్రీ దేశముఖ్ అంగీకరించలేదు. అధ్యక్షుడుగా రిటైరు అయినంత మాత్రంతో సభ్యుడుగా రిటైర్ కానవసరం లేదని, ఇతర సభ్యులకంటే ఎక్కువ అనుభవం కల వ్యక్తినే అధ్యక్షునిగా ఎన్నుకుంటారు కనుక, ఆయన అనుభవాన్ని కోల్పోతే కమీషనుకు వచ్చే లాభం ఏదీ ఉండదని, న్యాయశాఖామంత్రి చూపెట్టిన కారణాలను తనకు పంపవలసిందనీ, ఆ కారణాలను తన వ్యాఖ్యానాన్ని అటర్నీ జనరల్‌కు పంపవలసిందనీ, శ్రీ దేశముఖ్ లేఖలో ఉదహరించారు. ఒక వ్యక్తికోసం నిబంధనలను మార్చడం తప్పేనని శ్రీ దేశముఖ్ అంగీకరించారు.

మొదటినుంచీ ఉద్యోగానికి కాంట్రాక్టు లేకుండా యిప్పుడు కాంట్రాక్టుపై సంతకం చేయటంకూడా తప్పేనని శ్రీ దేశముఖ్ భావిస్తున్నానన్నారు.

"కాంట్రాక్టు యిప్పుడు చేసుకుంటే 65 సంవత్సరాలు వచ్చిన పిమ్మటకూడా అధ్యక్షపదవిని నిర్వహించవచ్చు. కాబట్టి నేను ఆ తేదీని రిటైర్ కా వవసరం లేదని, స్పష్టపడుతుంది కదా! నేను అటువంటి కాంట్రాక్టు కోరనని ఇక్కడ స్పష్టపరుస్తున్నాను. ఏ తా వ తా ఇతర సాధ్యమయిన మార్గం పడితే వచ్చే లోటుపాట్లం చూపిస్తున్నాను." అని శ్రీ దేశముఖ్ లేఖలో వ్రాశారు.

నాటకశాలల నిర్మాణం కళాపోషణకుముఖ్యం

—: x :—

పౌరసన్మానానికి సమాధానమిస్తూ తాడేపల్లిగూడెంలో ముఖ్యమంత్రి ప్రసంగం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తాడేపల్లిగూడెం, డిసెంబర్ 24:—

"సంగీత, సాహిత్య, నృత్య, నాటక కళలలో ఆరితేరిన కళాకారులు మీ పట్టణాలలో వుండవచ్చు. కాని వారి నేర్పు, పేటికాంతర్గతంగా వుండిపోయి, ప్రదర్శించేందుకు సావకాశంలేని సంఘటనలు చాలా వుంటాయి. అందుచే అటువంటివాటికి అవకాశం కల్గించే విధంగా నాటక శాలల నిర్మాణం ఎంతయినా అవసరం. ఈ ప్రయత్నానికి ప్రభుత్వం, ప్రజలు, జిల్లాపరిషత్తు మొదలయిన సంస్థలు తప్పక సహాయ పడతవి" అని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తాడేపల్లిగూడెం పురపాలక సంఘంవారి పౌరసన్మానానికి సమాధానమిస్తూ తెలియజేశారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో ప్రసంగించి, శ్రీయుతులు సంజీవయ్య, సత్యనారాయణ రాజు, పళ్ళంరాజు మున్నగు మంత్రులు మున్సిపలు ఆఫీసుకు రాగానే చైర్మను డాక్టర్ కోడె వెంకట్రావు, కె. పి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, (కమీషనరు) మునిసిపల్ కౌన్సిలర్లు ఘనస్వాగతం యిచ్చారు.

డాక్టరు కోడె వెంకట్రావుగారు చైర్మను, మంత్రులకు స్వాగత సన్మానపత్రములు సమర్పించారు.

శ్రీ సంజీవయ్యగారు తమ ప్రసంగములో యింకా యిలా అన్నారు:

'రైల్వే ఓవరుబ్రిడ్జి విషయం పరిశీలించి, ఎక్కడ ఆలస్యం వుందో తెలుసుకుని, త్వరితం చేయుటకు ప్రయత్నిస్తాను. సంతమార్కెట్టు సంగతి ప్రతిచోట మునిసిపలు ప్రాంతములోని సంతలను వాటికి అధీనం చేయుటకు నిర్ణయించటం జరుగగా, ఈ మార్కెట్టు యింకా జిల్లా పరిషత్తు యాజమాన్యంలోనే వుండటం ఎందువల్ల కలిగిందో తెలుసుకుని, మున్సిపాలిటికి మార్పించేందుకు ప్రయత్నిస్తాను. అన్ని చోట్ల ఒకే పద్ధతి అమలులో ఉండాలిగాని ఒక్కొక్క చోట ఒక్కొక్క పద్ధతి ఎలా అమలుపరచబడగలదు?

ప్రజల పారిశుద్ధ్య,ఆర్థిక, సాంస్కృతిక సేమంలో బాధ్యతలు మునిసిపాలిటీ మొత్తంగా వహించవలసిందే. వర్గ కార్మికులు చేసేది మొదలైన వెనుకబడిన జాతులవారి వృత్తులను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలకు పునాదిరాళ్ళు పురపాలక సంఘాలు. పట్టణ పారిశుద్ధ్యం వల్లనే ప్రజల ఆరోగ్యం కాపాడగలుగుతాం."

ధర్మాదాయ కమిషన్

తిరుపతిలో జనవరి 20, 21వ తేదీలలో సమావేశం

తిరుపతి, డిసెంబరు 24:—

డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్‌గారి అధ్యక్షతన భారత ప్రభుత్వం యేర్పాటు చేసిన హిందూమత ధర్మాదాయ దేవాదాయ కమిషన్ తిరుపతిలో 1961 సం. జనవరి 20, 21వ తేదీలలో సమావేశమౌతుంది.

మూడవ ఫైనాన్సు కమిషన్ సమావేశాలు

ప్రాథమిక కార్యక్రమం పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 24:—

కేంద్ర ప్రభుత్వం నియమించిన మూడవ ఫైనాన్సు కమిషన్ డిసెంబరు 15 నుండి ప్రాథమిక సమావేశాలను ప్రారంభించింది. ప్రధానంగా తమ కార్యక్రమం గురించి, తాము పరిశీలించవలసిన ఆర్థిక పరిపాలనా సమస్యలు గురించి వీరు చర్చించారు.

వచ్చే సంవత్సరం ప్రారంభంలో ఫైనాన్సు కమిషన్ సభ్యులు రాష్ట్రాలలో పర్యటిస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలనుండి బడ్జెట్లు గురించి ముందుగా తగు వివరాలు అందజేసిన అనంతరం ఫైనాన్సు కమిషన్ సభ్యులు తమ పర్యటన ప్రారంభిస్తారు. రాష్ట్రాల బడ్జెట్లు పరిశీలించిన అనంతరం, ఆ యా రాష్ట్రాల అవసరాలు, కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన సహాయం గురించి పరిశీలిస్తారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు

జాతీయ ఉత్పత్తి సమితి ప్రతినిధిగా అమెరికాలో పర్యటనకు ఎన్నిక

విజయవాడ, డిసెంబరు 25:—

జాతీయ ఉత్పత్తి సమితి తరపున అమెరికాలో ఆరు వారాలపాటు పర్యటించుటకు ముద్రణ పరిశ్రమతరపున ఆంధ్రప్రదేశ్ జాతీయ ఉత్పత్తి సమితివారు విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, దక్కన్ క్రానికల్ జనరల్ మేనేజరు శ్రీ కె.ఆర్.విష్ణుగార్లను ఎన్నుకున్నారు.

గూడూరులో అగ్నిప్రమాదం

ఒక బిడ్డ మరణం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

గూడూరు, డిసెంబరు 25:—

ఈపట్టణ వాస్తవ్యుడు కె. కన్నప్పకు ఆరు నెలల వయస్సు గల ఒక ఆడపిల్ల గలదు. ఆపిల్ల శరీరంకాలి మొన్న మరణించినదని తెలిసింది.

ఈబిడ్డను ఒక్కదానినే ఒక గుడిసెలో విడిచి పెట్టి వెళ్ళారనీ, బిడ్డ పక్కను చిమ్నీలేని దీపపు బుడ్డి వెలుగుతున్నదనీ, దురదృష్టవశాత్తు గుడిసెకు నిప్పంటు కుందనీ, దాంట్లో ఉన్న బిడ్డకు ఒళ్ళుకాలిపోయి మరణించిందనీ తెలుస్తున్నది.

కాఫీ బోర్డు - బెంగుళూరు

పూల్ కాఫీ అమ్మకములు - బహిరంగపు పూల్ కాఫీ వేలములు - స్థానిక కాఫీ అమ్మకములు

జనవరి 1961

పూల్ కాఫీ అమ్మకములు, బహిరంగపు పూల్ కాఫీ వేలములు, స్థానిక కాఫీ అమ్మకములు 1961 జనవరిలో దిగువ తేదీలలో ఆయా చోట్ల జరుగును.

పూల్ కాఫీ వేలములు

వరుస నెం.	పూల్ అమ్మకం కేంద్రం	అమ్మకం తేది	మ. 3 గం. లకు గాని అందుకు ముందుగాని ఫలితముల ప్రకటన తేది	మ. 3 గం లకు గాని అంతకు ముందుగాని 50 కిలోలుకురు. 20 ల వంతున డిపాజిట్టుకట్టుటకు గడువు తేది	అమ్మకం షరతుల ప్రకారం సొమ్ము చెల్లింపుకు అమ్మకం తేది
1.	మైసూరు	16—1—61	18—1—61	20—1—61	20—1—61
2.	విజయవాడ	24—1—61	25—1—61	27—1—61	27—1—61
3.	కోయంబత్తూరు	30—1—61	1—2—61	3—2—61	3—2—61

బహిరంగపు పూల్ కాఫీ వేలములు

1.	మైసూరు	17—1—61	17—1—61	19—1—61	19—1—61
2.	కోయంబత్తూరు	31—1—61	31—1—61	2—2—61	2—2—61

నోటు: 1. విజయవాడలోతప్ప, ఇతర రెండు సెంటర్లలో గోడౌనుకాక వర్క్సు వద్ద సరుకు డెలివరీ చేయవలెను. విజయవాడలో, విజయవాడ డిపోవద్ద సరుకు డెలివరీ చేయవలెను.

2. కోయంబత్తూరు బహిరంగపు పూల్ కాఫీ అమ్మకములయందు లోగడ పూల్ అమ్మకములలో ఉపసంహరించుకున్న కొన్ని కాఫీలాట్లు కూడఅమ్మకమునకు పెట్టబడును.

స్థానిక కాఫీ అమ్మకములు

వరుస నెం.	స్థానిక అమ్మకం కేంద్రం	అమ్మకం తేది	
1.	కొట్టాయం	10—1—61	స్థానిక అమ్మకముల ఫలితములు సాధ్యమైనచో అదే రోజుగాని, మరునాడుగాని, అమ్మకం కేంద్రం వద్ద ప్రకటింపబడును.
2.	బళ్ళారి		
3.	బెంగుళూరు		
4.	మైసూరు		
5.	మద్రాసు		
6.	ట్రిచి	16—1—61	
7.	తంజావూరు	18—1—61	
8.	మధురై	20—1—61	
9.	తిరునెల్వేలి		
10.	విజయవాడ	21—1—61	
11.	పాలంకోట	23—1—61	

నోటు: 1. తిరునెల్వేలిలోని పూల్ సేల్సుడిపో 1961 ఫిబ్రవరినుంచి మూసివేయబడును. 1961 ఫిబ్రవరినుంచి తిరునెల్వేలిలో స్థానిక అమ్మకములు ఉండవు. తిరునెల్వేలిలో పాల్గొంటూ, ఇప్పుడు కొట్టాయం స్థానిక అమ్మకములలో పాల్గొనదలచిన డీలర్లు, 1961 జనవరిలో స్థానిక అమ్మకములు అయిపోయినవెంటనే ఈ ఆఫీసుకు దరఖాస్తులు పెట్టుకోవచ్చును.

2. 1960 క్యాలెండరు సంవత్సరంలో స్థానిక అమ్మకములలో పాల్గొనుటకు జారీ చేయబడిన పర్మిట్లు, అన్యథా తెలియజేయబడిన తప్ప, 1961 క్యాలెండరు సంవత్సరమునకు కూడ చెల్లును.

జి. యస్. శ్రీనివాసన్, ఐ. ఏ. ఎస్.
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

దిగువ పనులకు సీల్డు టెండర్లు పి. డబ్ల్యు. డి. రిజిస్టరు కంట్రాక్టర్ల నుండి, పేరొందిన ఫరములనుండి, దిగువ సంతకం దారుచే కోరబడుచున్నవి.

వ. నం.	పని పేరు.	పని చోటు	సుమారు ఖరీదు రు.	ధరావతు సొమ్ము (పని సుమారు విలువలో 1%) రు.	టెండరు ఫారం ఖరీదు రు.	పూర్తిచేయు కాలము
1.	"ఏ" తరగతి క్వార్టర్సు 2	మందమర్రి ఏరియా, తాండూరు కాలరీస్	22,000/—	220/—	5/—	టెండరు అంగీకరించిన తేదినుంచి 12 నెలలు.
2.	'బి' తరగతి క్వార్టర్సు 8	డిటో	52,000/—	520/—	5/—	డిటో 15 మాసములు.
3.	'సి' తరగతి క్వార్టర్సు 18	డిటో	85,500/—	855/—	5/—	డిటో 18 మాసములు
4.	'డి' టైపు పిట్‌హెడ్ బాత్	డిటో	36,000/—	360/—	5/—	డిటో 12 మాసములు
5.	'డి' టైపు పిట్‌హెడ్ బాత్	గోదావరి ఖని రామగుండం	36,000/—	360/—	5/—	డిటో 12 మాసములు

1. టెండర్లు 28—1—61 సా. 5 గం. వరకు తీసుకొనబడును.
2. టెండర్లు 31—1—61 సా. 4 గం. కు తెరవబడును.
3. టెండరుదారులు అన్ని అయిటములకు గాని, ఏ ఒక అయిటముకుగాని రేటు తెలియజేయవచ్చును.
4. మొత్తపని వివరాలలో టెండరు ఫారము, ఒక్కొక్క పనికి స్పెసిఫికేషనులు, 25—1—61 వరకు, మ. 2 గం. నుంచి సా. 5 గం. వరకు, ఆఫీసు రోజులలో, ఆయా పనికి తెలిపిన ఖరీదు చెల్లించి, కొత్తగూడెం కాలరీస్ పి. ఒ. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చీఫ్ ఇంజనీరు ఆఫీసు నుంచి గాని, బెల్లంపల్లి పి. ఒ. తాండూరు డివిజన్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏజంటు ఆఫీసునుండిగాని, సి. పి. హైదరాబాద్—4, ఖయిరతాబాద్ పి. ఒ. పోస్టుబాక్సు నం. 18, మెహర్ మంజిల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సెక్రటరీల ఆఫీసునుంచి గాని పొందవచ్చును.
5. ధరావతు సొమ్ము కొత్తగూడెం కాలరీస్ పి. ఒ. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, చీఫ్ ఇంజనీరు ఆఫీసులోగాని బెల్లంపల్లి పి. ఒ. తాండూరు డివిజన్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఏజంటు ఆఫీసులో గాని, నగదుగాని, గవర్నమెంటు సెక్యూరిటీలలో గాని చెల్లించవచ్చును.
6. గెలుపొందిన టెండరుదారు, అగ్రిమెంటుబాండు సంతకం చేసే సమయమున, పని సుమారు విలువలో 1% సొమ్ము అదనపు ధరావతు సొమ్ము డిపాజిటు చేయవలెను.
7. ఎ. ఎం. డి. ఎస్. ఎస్. ప్రకారం చేయవలెను.
8. ఏ టెండరైనను పూర్తిగా గాని, కొంతభాగం గాని అంగీకరించుటకును, ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరునుగాని అన్ని టెండర్లనుగాని నిరాకరించుటకును దిగువ సంతకం దారుకు హక్కుకలదు.

జనరల్ మేనేజరు,
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ పి. ఒ., (ఆంధ్రప్రదేశ్)

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులను ఏజంట్లు (ప్రదేశాలలో	రు. పై.	పోస్టుద్వారా రు. పై.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

సంపుటి: 25 సంచిక: 357 ★ విజయవాడ 27-12-1960 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

భూ ఖండాలకు స్థానచలనం

న్యూయార్కు, డిసెంబరు 23:—

ప్రసిద్ధ భౌతికశాస్త్రజ్ఞుడు డాక్టర్ పి. యం. యస్. బ్లాకెట్, నేడు 'న్యూయార్కు టైమ్సు' పత్రికా ప్రతినిధితో జరిపిన ఇంటర్వ్యూలో ప్రపంచంలోని అనేక భూ ఖండాలు నానాటికీ ఒకదానికొకటి దూరదూరంగా జరిగిపోతున్నవని అన్నారు. గత 440 మిలియన్ల సంవత్సరాలలోను, ఉత్తర అమెరికా 3000 మైళ్ళు ఉత్తరానికి జరిగిందని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

నదీజలాల వివాద పరిష్కారానికి హాఫీజ్ మహమ్మద్ మధ్యవర్తిత్వం

భావనగర్ మహాసభలో ఐదుగురు ముఖ్యమంత్రులతోను చర్చలు జరపడానికి సన్నాహం

—: x :—

కోపోద్రేకాలు చల్లారేవరకు వేచిఉండదలచటమే కేంద్రం ఆలస్యానికి కారణమట

(మన ప్రత్యేక విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 26:—

కృష్ణా, గోదావరి జలాల పంపిణీకి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించటానికి రాజ్యాంగబద్ధమైన మార్గాలను, శాసనబద్ధమైన మార్గాలను చేపట్టేముందు ఆ రాష్ట్రాలమధ్య తాను మధ్యవర్తిత్వం నెరపాలని కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖలమంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ ఆశిస్తున్నట్లు తెలిసింది.

భావనగర్ కాంగ్రెసు మహాసభలకు రాష్ట్రాల ముఖ్యమంత్రులందరు హాజరవుతారు కనుక ఆ అవకాశాన్ని వినియోగించుకొని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, మైసూరు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులతో ఈ వివాదంగురించి చర్చించి అందరకు అంగీకారయోగ్యమైన పరిష్కార మార్గం సాధించడానికి ప్రయత్నించాలని శ్రీ హాఫీజ్ మహమ్మద్, ఆయన ఉపమంత్రి శ్రీ జై సుఖలాల్ హాథీలు ఆలోచిస్తున్నారు.

ఈ వివాద పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తీసుకోగలుగుతున్న చర్యలు ఇంత ముందుగా ఉండటానికి కారణం ఆయారాష్ట్రాల మధ్య తీవ్ర విభేదాలు ఏర్పడిఉండటంచేత కోపోద్రేకాలు చల్లారిన తరువాత మధ్యవర్తిత్వం జరపటం మంచిదని భావించటమే అని చెప్పబడుతున్నది.

మాలి, గినియాలకు పునా ప్రాతినిధ్యం

నాటికి దౌత్య ప్రతినిధులు లేని దేశాలలో

అక్రా, డిసెంబర్ 25:—

గినియా, మాలిలకు దౌత్య ప్రాతినిధ్యం లేనిదేశాలలో నాటికి ఘనా ప్రాతినిధ్యం వహించవచ్చునని నిన్న మూడురాజ్యాల అధినేతలు చేసిన సమష్టి ప్రకటన సూచిస్తున్నదని యిక్కడి పరిశీలకులు తెలుపుతున్నారు.

విదేశాలలో దౌత్య ప్రాతినిధ్యం విషయంలో కూడా ఈ ప్రకటనలో ప్రస్తావించబడిందని, విదేశాలలో ఈ మూడింటిలోను ఒక్క దేశానికి మాత్రమే ప్రాతినిధ్యం వున్నందున మిగిలిన రెండుదేశాలకు కూడా ఆదే ప్రాతినిధ్యం వహించ వచ్చునని వీరు సూచించారు.

అయితే మిత్రరాజ్యసమితి వంటి సంస్థలలో మూడుదేశాలకూ విడివిడిగా ప్రతినిధులు వున్నందున ఈ ఏర్పాటు సమష్టి ప్రాతినిధ్యానికి సూచించిందని వీరు అన్నారు.

మూడుదేశాల జనాభా ఒకకోటి పుండవచ్చు. మాలి గినియాలకు ఘనాతో సరిహద్దు లేదు. ఘనాకు వీటికీ మధ్య ఏడు వేల మైళ్ల దూరం ఉన్నాయి.

పండగపూట మారణ వినోదం

స్టాంఫర్డ్, (కనెక్టికట్), డిసెంబరు 26:

శుభవార అని క్రిస్మస్ పండుగ చేసుకొంటుంటే, నేడిక్కడ ఒకాయన రెండు పిస్తోళ్ళు పుచ్చుకుని 18, 14 సంవత్సరాల వయస్సుగల తన కూతుళ్ళు యిద్దరిని దారుణంగా కాల్చి చంపాడు. పెళ్ళాంపైనా, పొరుగింటి స్త్రీలు మరి యిద్దరిపైనా ద్రావకం చిమ్మి గాయపరిచాడు. ఒక పొరుగింటి ఆసామి నోటిపైనా, కుడికాలుపైనా పిస్తోలుతో పేల్చాడు. పోలీసులు తరుముకువస్తుంటే చివరికి ఒక ఆలయంలో ప్రవేశించి తనను తాను కాల్చుకుని మరణించాడు.

తాజావార్తలు
[3 వ పేజీలో]

గుడివాడ మునిసిపాలిటీకి శ్రీ శేఠ్ గులాబ్ చంద్ పౌక్ మల్ జీవాన్ విరాళ మొసంగిన బాపూజీ గ్రంథాలయ భవనానికి ముఖ్యమంత్రి ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ అల్లూరి, భవనదాతతో వారి సంప్రదాయాన్ని అనుసరించి తలపాగాలుధరించిన దృశ్యం

నేపాల్‌కు 9 మందితో మంత్రిమండలి

—మహేంద్రరాజు ప్రకటన

ఖాట్మండూ, డిసెంబర్ 26:—

తొమ్మిదిమందితో కూడిన మంత్రిమండలి నొకదానిని నేడు నేపాల్‌రాజు మహేంద్ర నియమించారు.

ఈ సందర్భంగా రాజా ఒక ప్రకటన చేస్తూ మంత్రిమండలిని నియమించాలన్న నిర్ణయం అతి నీతి చర్యలనుండి మన మాతృదేశాన్ని రక్షించడానికి, సాఫీగా వ్యవహారం సాగడానికి, మున్ముందు ప్రజాస్వామ్య పద్ధతిని పునరుద్ధరణకూ రాజా నాయకత్వాన మంత్రి మండలిని నియమించాలనే నిర్ణయం జరిగిందన్నారు.

రాయల్ ఆరన్మ్డ్ ఫోర్సెస్, పోలీసు అధికారులూ ఇతర అధికారులూ తమ విధ్యుక్త ధర్మ నిర్వహణలోనూ, రాజభక్తిని ప్రదర్శించడం లోనూ ప్రదర్శించిన వైఖరికి అభినందించారు.

ప్రభుత్వాన్ని రాజు చేతిలోకి తీసుకున్నది అగాయితు శాంతి స్థాపనకు తోడ్పడిన దేశ ప్రజలను అభినందించారు.

టర్కీలో 50 మంది అరెస్టు

నిర్బంధితులలో ఇద్దరు సేనానులు కూడా కలరట

అంకారా, డిసెంబర్ 26:—

ఉద్యోగంనుంచి విరమించుకొన్న ఇద్దరు సేనానులుసహా 50 మంది నిన్న యిక్కడ అరెస్టయినారు.

రాజ్యాంగ పరిషత్తు సమావేశం జరగకుండా వారించడానికి ప్రయత్నించాడనే నేరంపై టర్కిష్ విమానబలం మాజీ నాయకుడు జనరల్ తకిన్ ఆరిబురన్ అరెస్టయినాడు.

1960 జూన్ 12 వ తేదీని అమలు జరిగిన తాత్కాలిక రాజ్యాంగచట్టంస్థానే కొత్త రాజ్యాంగ చట్టం రూపొందించడానికి జనవరి ఆరవ తేదీన రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చెయ్యబడింది.

అరెస్టయినవారిలో మాజీ టర్కిష్ పోలీస్ నాయకుడు సెఫిక్ సిరికన్, పెక్కుమంది అంకారా న్యాయవాదులు, పత్రికా విలేఖరులు కూడా వున్నారు.

మంత్రివర్గం రాజ్యాంగపరిషత్తుతొలి సమావేశసమయంలో తమరాజీనామాలను అందజేయగలదని పరిశీలకులు భావించారు.

జనరల్ గుర్సెల్ నియమించిన కొత్త మంత్రివర్గం ప్రభుత్వాధినేతకేగాని పార్లమెంటుకు జవాబుదారీ కాకున్నప్పటికీ పార్లమెంటుకు జూన్ 12 నాటి రాజ్యాంగంక్రింద నోటుద్వారా విశ్వాసం ప్రకటించవలసినదిగా కోరవచ్చు.

బియ్యం సరఫరాలో వ్యాగన్ల కొరతవల్ల ఇబ్బందులు

—: x :—

కేంద్ర రైల్వేశాఖ ఉపమంత్రితో శ్రీ యస్. రామచంద్రారెడ్డి చర్చలు

హైదరాబాద్, డిసెంబర్ 26—

వ్యాగన్ల కొరతవల్ల దక్షిణబియ్యంమండలంలోని వివిధ ప్రాంతాలకు సర్కారు జిల్లాలనుంచి బియ్యం సరఫరా చేయడంలో కలుగుతున్న ఇబ్బందులను రాష్ట్రవ్యవసాయశాఖామంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి కేంద్ర రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యస్. వి. రామస్వామితో చర్చించారు.

ముఖ్యంగా విజయవాడ, తాడేపల్లిగూడెం, భీమవరాలలో వ్యాగన్లకొరతవల్ల పాతబియ్యం మిల్లర్లవద్దనే నిల్వఉండిపోతున్నదని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు కేంద్ర రైల్వేశాఖ ఉపమంత్రికి తెలియజేశారు. ఇందువల్ల బియ్యం ఉత్పత్తిదారులు అనేకఇబ్బందులకు లోను కావలసి వస్తున్నదనీ, నూర్పులు అయిన వెంటనే రైతులు ధాన్యాన్ని మార్కెట్‌కు విడుదల చేయలేకుండా ఉన్నారని మంత్రి వివరించారు.

ఈ వివరాలన్నిటినీ పరిశీలించగలమని కేంద్ర ఉపమంత్రి హామీ ఇచ్చారు.

బర్మా చైనాల సంధి ధ్రువీకరణ

జనవరి 4 న పత్రాల మార్పిడి

రంగూన్, డిసెంబరు 25:—

పెకింగ్‌లో అక్టోబర్ మొదటితేదీని చైనా బర్మాలు సంతకాలు చేసిన ఒడంబడిక ధ్రువీకరణపత్రాల మార్పిడి జనవరి నాలుగవతేదీని బర్మా జాతీయదినం, 13 వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భాన జరగగలదని నేడు ప్రకటించబడింది.

చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్—లై యిక్కడకు జనవరి రెండవతేదీని రాగలడనుకొంటున్నారు.

ఈ ఒడంబడికప్రకారం కచిన్ రాష్ట్రంలో 59 చదరపు మైళ్లమేరగలవున్న హపిఔ—గాలుమ్, కాంగ్‌ఫాంగ్ గ్రామ ప్రాంతాలను బర్మా చైనాకు తిరిగి యిచ్చివేయగలదనీ, 1895 లో చైనా, బ్రిటిష్ ఒడంబడికప్రకారంగా చైనాకు దఖలుపడిన నామ్‌వాన్ ప్రాంతం 85 చదరపు మైళ్ల మేర బర్మాకు దఖలుపరచబడగలదనీ తెలుస్తున్నది.

ఢిల్లీలో విద్యార్థుల సమావేశం

సంయుక్త పాఠశాలల సంఘంచే నిర్వహణ

న్యూఢిల్లీ, డిశంబరు 26:—

30 పాఠశాలలకు చెందిన 20 సంవత్సరాలలోపు వయస్సుగల విద్యార్థులు సుమారు 300 మంది తమ సమస్యలను చర్చించుకోడానికి, రాజకీయ నాయకులు, విద్యావేత్తల ప్రసంగాలను వినడానికి దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చినిన్నఇక్కడ సమావేశ మయ్యారు. సంయుక్త పాఠశాలల సంఘం ఆధ్వర్యాన నాలుగురోజులు జరిగే యీ సమావేశానికి కేంద్ర రవాణామంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ ప్రారంభోత్సవం చేశారు. నిజాయితీ, సాహసం, క్రమశిక్షణ విద్యార్థులకు ముఖ్యమని ఆయన ఉద్బోధించారు. విద్యార్థులు కేవలం చదువుకు, పుస్తకాలకు మాత్రమే అంటిపెట్టుకుని వుండకుండా ఆటలలో సాంస్కృతిక కార్యకలాపాలలో కూడా పాల్గొంటూ వుండాలని ఆయన సూచించారు.

"సవాళ్ల వలన విభేదాలు పోవు"

—: x :—

రాష్ట్రకాంగ్రెసు వివాదంపై శ్రీ సుబ్బారెడ్డి వ్యాఖ్య

(స్వవిలేఖరి) నెల్లూరు, డిశంబరు 26:—

వేదికలమీద, పత్రికలలోను కాంగ్రెసువాదులు సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసికొన్నందువలన విభేదాలు తొలగిపోవనీ, ప్రస్తుత విషమస్థితిని హృదయపరివర్తనమాత్రమే తొలగింపగలదనీ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ పత్రికావిలేఖరులతో అన్నారు.

పల్లికీవర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పట్నంరాజుల పేరుతో పత్రికలలో వచ్చిన ప్రకటనలను ఆయనదృష్టికి తేగా శ్రీ సుబ్బారెడ్డి పై విధంగా వ్యాఖ్యానించారు.

నిబంధనలను పాటించకుండా జారీచేయబడిన ప్రభుత్వపు ఉత్తరువులను శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ సత్యనారాయణరాజు, ముఖ్యమంత్రి కలిసి పరిశీలించటానికి, ఏదైనా భిన్నాభిప్రాయం వస్తే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిముందు ఆవిషయం వుంచటానికి డిసెంబరు 4 వ తేదీని ముఖ్యమంత్రి నివాసంలో కలిసికొన్నప్పుడు అంగీకరించినమాట నిజమే అని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. ఈ పక్కాక ఉత్తరువుల జాబితాను తాము డిసెంబరు 11 వ తేదీలోగా తయారుచేయాలని అనుకొన్నామనీ, అయితే గతంలోని ఉత్తరువులవంటి అలా వుంచి డిసెంబరు 4 వ తేదీ తరువాతకూడ అలాంటి ఉత్తరువులే వస్తుండటం ఆశ్చర్యకరంగా ఉన్నదని అవతలిపక్షంలో హృదయపరివర్తన ఏమీ రాలేదని ఇది రుజువుచేస్తున్నదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. అదీకాక మంత్రిపదవిబాధ్యతలనుంచి విడుదల కావలసిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ఇంకా మంత్రివర్గంలోనే ఉన్నారనీ, ముఖ్యమంత్రి ఆయనకునాయకుడనీ శ్రీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. అందుచేత పక్షికపు ఉత్తరువుల జాబితా తయారుచేసి పి.సి.సి. అధ్యక్షుని ముందుంచినా ఆయన స్వతంత్రంగా వ్యవహరించగలవరకు ప్రయోజనమేమీ ఉండదని తాము భావించామని కూడ ఆయన చెప్పారు.

పేరు తెలుపకుండా యునైటెడ్ ఫ్రంట్ వ్యక్తి ఒకరు కొన్ని ఆరోపణలను ఒక పత్రికలో వెల్లడించటాన్ని శ్రీ సుబ్బారెడ్డి విమర్శించారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రతినిధి చెప్పినట్లుగా తరచు పత్రికలలో వార్తలు వస్తున్నవనీ, ఫ్రంట్‌కు ప్రతినిధి ఎవరూ లేరని చెపుతూ వ్యక్తులపేర్లతో తప్ప ఇలా సన్నిహితవర్గాల పేరుతోనూ, ప్రతినిధుల పేర్లతోనూ వార్తలు ప్రచురించవలదని ఆయన పత్రికలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ సత్యనారాయణరాజు ఏలూరులో ప్రసంగిస్తూ తనపై వచ్చిన కొన్ని ఆరోపణలు అబద్ధమని ఖండించినట్లు వచ్చిన వార్త విషయం ప్రస్తావించి ఆరోపణలను ఇలా త్రోసివేయటం కంటే శ్రీ సత్యనారాయణరాజు తన పేరుతోను, తన కుటుంబంలోని వారిపేరులతోను 1952లో ఉన్న ఆస్తులు ఈనాడున్న ఆస్తులు వివరాలు ప్రకటిస్తే ప్రజలకు చాల సహాయకారి అవుతుందని శ్రీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.

మంజీర నీటిసరఫరా పథక నిర్మాణం

1962 జూన్ నాటికి పరిపూర్తి

హైదరాబాద్, డిసెంబరు 26:—

హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాల నీటి సరఫరా నిమిత్తం 3.75 కోట్ల వ్యయంతో నిర్మాణ మౌతున్న మంజీరజలం సరఫరాపథకం 1962 జూన్ నెలనాటికి పూర్తికాగలదని తెలియ వస్తున్నది. ఈ పథక నిర్మాణంతో రాజధాని నగరంలో నూతనపరిశ్రమలు నెలకొల్పడానికి చక్కటి అవకాశాలు కలుగుతాయి. ఇందుకు అవసరమైన బ్యారేజిని యిక్కడకు 40 మైళ్లదూరంలో నిర్మించబోతున్నారు.

పథకనిర్మాణపరిపూర్తికోసం రెండు ఇంజనీరింగ్ శాఖలు ప్రత్యేకంగా ఏర్పడ్డాయి.

1981 నాటికి జంటనగరాల జనాభా 20 లక్షలకు పెరుగుతుందని, వీరుకు పరిశ్రమలకు నాటికి రోజుకు 80 మిలియన్ గ్యాలన్ల నీరు కావలసి వస్తుందని ఇప్పుడు 38 మిలియన్ గ్యాలన్లే సరిపోతున్నదని, కాగా ఆదనంగా కావలసి వున్న నీటిని ఈ మంజీరపథకం సరఫరా చేయగలదని నేడిచ్చట అధికారప్రతినిధి ఒకరు తెలియ చేశారు.

వాషింగ్టన్, డిసెంబర్ 22:—

ఇండియా, బ్రిటన్, ఇటలీలోని వైజ్ఞానిక పరిశోధన కేంద్రాలకు 3,70,000 డాలర్ల గ్రాంట్లుగా మంజూరు చేసినట్లు అమెరికన్ ప్రభుత్వ వ్యవసాయశాఖ నేడు ప్రకటించింది.

కలకత్తాలో ఖగోళ ప్రదర్శనశాల

ఆధునిక పద్ధతులపై నిర్మాణం ప్రారంభం

కలకత్తా, డిసెంబరు 26:—

కలకత్తాలో అత్యాధునిక పద్ధతులలో ఒక ఖగోళ ప్రదర్శనశాల నిర్మిత మవుతున్నది. ప్రపంచంలో వున్న కొద్ది ప్రదర్శన శాలలలో ఇది ఒకటి. దీనిపేరు బిర్లా ఖగోళ ప్రదర్శనశాల. దీనిలో 29,000 భాగాలు కల ఒక ప్రాజెక్టరు అమర్చబడుతున్నది. ఇది ఒక ఘంటాకృతిని వుంటుంది. దీని నిర్మాణానికి జర్మన్ నిపుణులు సహాయపడుతున్నారు.

విశాఖ విమానాశ్రయంలో సింహళ ప్రధాని

కలెక్టర్ ప్రభృతుల ఘనస్వాగతం

విశాఖపట్టణం, డిసెంబరు 26:—

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకె ప్రయాణం చేస్తున్న భారతీయ విమానదళపు డకోటా విమానం గయకు వెడుతూ మార్గమధ్యంలో ఇక్కడఆగినప్పుడు, విమానాశ్రయంలో ఆమెకు హార్దికస్వాగతమివ్వబడింది.

విశాఖజిల్లా కలెక్టరు సింహళప్రధానిని, ఆమె తోటివారిని విశ్రాంతిమందిరానికి తోడ్కొని వెళ్లారు. విమానాశ్రయానికి వచ్చినవారిలో శ్రీమతి భానోజీరావు, ఎల్. ఎస్. గుప్తకూడా వున్నారు. రాజా సాగి సూర్యనారాయణరాజు సింహళప్రధానికి దంతపు నెమలి పెట్టెను బహూకరించారు.

అమెరికా రాయబారి ఇంటిపై బాంబు

బొలీవియాలో సంఘటన

వాషింగ్టన్, డిసెంబర్ 25:—

బొలీవియా రాజధాని లాపాజ్‌లోని అమెరికన్ రాయబారి కారల్ స్ట్రామ్‌బసస్ పై ఒక బాంబు గిరవాటు వేయబడిందనీ, రాయబారి, ఆయన భార్య ఆసమయంలో తమఇంటనే వున్నారనీ, అయితే ఎవరూ గాయపడలేదని తెలుస్తున్నది.

కిటికీ అద్దాలకు ఎక్కువ కొంత నష్టం కలిగిందట.

లాపాజ్ విశ్వవిద్యాలయంలో యిటీవల అమెరికన్ రాయబారి ప్రసంగించినప్పుడు అసమ్మతి ప్రదర్శనలకు ప్రేరేపించినవారే ఈ సంఘటనకు బాధ్యులై వుంటారని విదేశాంగశాఖా వర్గాలవారు అన్నారు.

బొలీవియాలోని రెండవ పెద్దనగరం కోచాబాంబాను నవంబర్ 15 న అమెరికన్ రాయబారి దర్శించినపుడు కూడా అసమ్మతి ప్రదర్శనలు చెలరేగినవట.

మార్కెటింగ్ సహకార సంఘాలకు కేంద్రసంస్థ

—: x :—

అత్యవసరమని తెలంగాణా మార్కెటింగ్ సహకారసంఘాల సమావేశం తీర్మానం

హైదరాబాద్, డిసెంబర్ 26:—

తెలంగాణాలోని సహకార మార్కెటింగ్ సంఘాల కార్యకలాపాలను సమన్వయపరచి నిర్వహించటానికి కేంద్ర సహకారసంస్థ ఒకటి అత్యవసరమని తెలంగాణా సహకార మార్కెటింగ్ సంఘాల సమావేశం నిన్న ఇక్కడ గట్టిగా అభిప్రాయపడింది.

సహకార సంఘాలను ఏర్పాటుచేసేటప్పుడు కానీ, ఆతర్వాత మరేదశలో గానీ వాటికి సభ్యులను నామినేట్‌చేయవద్దని ఈసమావేశం ఒకతీర్మానం ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వం సహకారసంఘాలకు సభ్యులను నామినేట్ చేయటం సహకారసంస్థల ప్రాథమికసూత్రాలకూ, వాటి ప్రజాస్వామికనిర్వహణకూ వ్యతిరేకమని ఈ తీర్మానంలో వివరించ బడింది.

వ్యవసాయదారులకు ముఖ్యావశ్యకమైన ఎరువుల పంపిణీ విషయంలో ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యవస్థను తిరిగి పునఃపరిశీలించాలనీ, ఎరువుల పంపిణీలో జిల్లాపరిషత్తులకు, సహకార సంఘాలకు ఏర్పడుతున్న వివాదాలు తొలగించి ఈపని పెనుకటివలెపూర్తిగా సహకార సంఘాలకే ఇచ్చివేయాలని ఈ సమావేశం మరొక తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని కోరింది.

అధికోత్పత్తికి ప్రయత్నించటానికి వ్యవసాయ సహకార సంఘాలకు తగినంత ఆర్థిక సహాయం లేదనీ, వ్యవసాయోత్పత్తులకు సరైన మార్కెటింగ్ వసతులు లేవనీ, అందుచేత కుటీరపరిశ్రమలు, ఖాదీ, చేనేత మొదలైనవాటికివలెనే వ్యవసాయానికికూడ బ్యాంకునిధులను ఏర్పాటు చేయాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. సహకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మున్నగువారికి గౌరవవేతనం చెల్లించే పద్ధతిని కొనసాగనీయవలసిందిగా వీరు సహకారసంఘాల రిజిస్ట్రారును కోరారు.

ఆసియా రహదారి

మాస్కో, డిసెంబరు 26:—

ఆసియా ఖండంలో ఈమూలనుంచి ఆమూలకు వేయనున్న రహదారిలో ఒక భాగంగా వున్న 520 మైళ్ల రోడ్డుకు దక్షిణ రష్యాలో ఇవాళ ప్రారంభోత్సవం జరిగినట్లు వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

మోటారు ప్రయాణాలకు వీలైన ఈ రోడ్డు కజక్‌స్థాన్ రాజధాని అయిన అల్మా-అటాను కిర్గీజియా రాజధాని అయిన ఫ్రుంజేతోను, ఉజ్బెకిస్తాన్ రాజధాని అయిన తాష్కెంట్‌తోను కలుపుతున్నది.

అమృతసర్‌లో 24 గురు అకాలీల అరెస్టు

అమృతసర్, డిసెంబరు 26:—

పంజాబీసుబా ఆందోళనోద్యమ సందర్భంలో ఇక్కడ నిన్న రాత్రి 24 గురు అకాలీలను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో 31 గురు మహిళలు.

శ్రీ ఫిరోజ్‌గాంధి అస్థినిమజ్జనం

అలహాబాద్, డిశంబర్ 26:—

ఈ సంవత్సరం సెప్టెంబరు నెలలో మరణించిన శ్రీ ఫిరోజ్ గాంధీ అస్థికలను త్రివేణీ సంగమంలో నేటి మధ్యాహ్నం మంత్రాలు పఠిస్తుండగా నిమజ్జనం చేశారు.

ప్రధాన మంత్రి నెహ్రూ శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ మాలవీయా, డాక్టర్ సయ్యద్ మహమ్మద్, ప్రొఫెసర్ డి.సి. శర్మ పాల్గొన్నారు.

కొలంబోకు శ్రీమతి బండారునాయకే కుమారుని ఆగమనం

కొలంబో, డిసెంబర్ 26:—

సింహళ ప్రధానమంత్రిణి శ్రీమతి బండారనాయకే కుమారుడు అనూర బండారనాయకేకు అస్వస్థతగా ఉన్నందున, అతనిని విమానంలో స్వదేశానికి తీసుకుని వెళ్లారు. అనూరబండారనాయకేకు సింహళంలో ఒకకన్ను చికిత్స చేయి

కాంగో కల్లోలం:

ఇద్దరు మంత్రులు సహా కివూ ప్రధాని అరెస్టు

—: x :—

పాట్రిస్ లుముంబా అభిమానులైన కాంగోలీస్ సైనికుల చర్య

బెల్ గ్రేడ్, డిసెంబర్ 25:—

పదవీచ్యుతుడైన కాంగో ప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబా పట్ల విశ్వాసంకల సైనిక పటాలాలు నేడు కివూ రాష్ట్రం ప్రధాని శ్రీ మిహోరూను అరెస్టు చేశాయని యూగోస్లావ్ న్యూస్ ఏజన్సీ టాంజుంగ్ నేడు లియోపాల్డ్‌విల్లీ నుంచి పంపించిన వార్తలో పేర్కొన్నది.

మిహోరూ లుముంబాకు వ్యతిరేకులైన ప్రెసిడెంట్ జోసెఫ్ కసావుబూ, కర్నల్ మొబుటూలను సమర్థిస్తున్నారు.

లుముంబా అధికారంలో వున్నప్పుడు కాంగోలీస్ సైనికులకు నాయకుడైన జనరల్ లుండులా యిప్పుడు నాయకత్వం వహిస్తున్న కాంగోలీస్ దళాలు మిహోరూ మంత్రివర్గంలోని యిద్దరు సభ్యులను, కివూ సైనిక పటాలం నాయకుడు మేజర్ ఎల్. సింగోను కూడా అరెస్టు చేశాయి.

ఈ అరెస్టులు చేసిన కాంగోలీస్ దళాలు స్టాన్లీవిల్లీ నుంచి వెళ్లినవని కూడా యూగోస్లావ్ న్యూస్ ఏజన్సీ టాంజుంగ్ అన్నది.

కాంగోలో క్రిస్మస్

ప్రశాంతంగా గడిచినదట

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 26:—

కాంగోలోకూడా క్రిస్మస్ పండుగనాడు ఏ విధమైన సంఘటనలూ జరగకుండా ప్రశాంతంగా గడిచిపోయింది.

రాజధానిలో రాజకీయవివాదాలను అందరూ విస్మరించారు. మిత్రరాజ్యసమితికి చెందిన కెనెడియన్ సైనికులు శాంటాక్లాజ్ వేషాలు వేసుకుని కాంగోలీస్ ప్రజలముందు ప్రత్యక్షమయారు.

ఇక్కడి మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలోని ఏరుట భీకరవరసాలతో సైనికులు మామూలుగా కావలికాస్తూ వుండేవారు. అటువంటిది నిన్నను శోభాయమానంగా అలంకరించబడిన రెండు క్రిస్మస్ వృక్షాలు అక్కడ ద్వారపాలకులుగా వున్నవి.

సర్దార్‌నగర్

మురార్జీ దేశాయ్, లాల్‌బహదూర్ శాస్త్రి, జీవరాజ్ మెహతాల రాక

భావనగర్, డిసెంబరు 26:—

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, కేంద్ర వాణిజ్య పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ జీవరాజ్ మెహతా ఇవాళ ఉదయం బొంబాయి నుంచి వచ్చారు.

వచ్చిన వెంటనే వారు, కాంగ్రెసు మహాసభ జరుగనున్న సర్దార్ నగర్ చూడ వెళ్ళారు. ఇక్కడ ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి.

బొమ్మ గాంధీ

"అప్పుడు, మీరు మొదలు కొన్నాళ్లుగా మళ్లీ మొదలుపెట్టలేదు — ఇది క్రిస్మస్‌పార్టీకి వెడితే, అన్నట్టు చెప్పారు మరి!"

హాస్ కేశ కళ్లీలకు

రూచి RUCHI

విలువగల సుగంధ ద్రవ్య సముదాయము. ప్రతి కిళ్లీ షాపులో దొరకును. సానా కాస్మటిక్సు, విజయవాడ—2.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

లేతులు, గ్రైండింగ్, డ్రిల్లింగ్, మిల్లింగ్ మొదలైన విదేశీ మిషనరీ, తదితర మెషిన్సు, హైడ్రాలిక్ ప్రెస్, ఎలక్ట్రోనిక్ ఎక్విప్‌మెంట్లు వగైరా క్రోంపేట, మద్రాసు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 5—1—61 తేదీ ఉదయం 10—30 గంటలకు అమ్మబడును. ప్యూరిస్, మద్రాసు — 1.

అమ్మకము

మావద్ద పొగాకు బ్యారన్లకు సి అండ్ బి స్కీమ్ పొయ్యిలకు గాను కావలసిన స్పేర్‌పార్ట్సు (సి ఐ. ప్లేట్సు, టేవర్ పైప్సు, ఫైర్‌బార్సు, రెస్ట్సు, ఛానల్సు) వగైరా అతి నిపుణతతో తయారు కాబడి అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి.

శ్రీకృష్ణాశ్రమం, గుంటూరు—2.

ప్రకటన

వెలిగండ్ల పంచాయతీ సమితి

నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా, వెలిగండ్ల పంచాయతీ సమితిలో గ్రామరోడ్లు వేయుటకు, కంకరరోడ్లు వేయుటకు, స్కూలు బిల్డింగులు కట్టించుట, బ్లాకు ఆఫీసు బిల్డింగులు, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బందికి వసతి గృహములు కట్టించుట, ప్రాథమికఆరోగ్యకేంద్రము, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బంది వసతి గృహములు కట్టించుట మొదలగు పనులు చేయుటకు వెలిగండ్ల సమితి బ్లాకులో తమపేరు కాంట్రాక్టరుగా రిజిష్టరు చేయించుకొనగోరు అభ్యర్థులు వెలిగండ్ల పంచాయితీ, సమితి, బ్లాకు డెవలప్‌మెంటు ... గారికి దరఖాస్తులు పంపుకొనుచూ, పేరు రిజిష్టరు చేయించుకొనుటకు గాను రూ.25లు 'వెలిగండ్ల పంచాయితీ సమితి ఫండ్సు' అను పద్దుకు గవర్నమెంటు ట్రెజరీకి కట్టి చలానా దరఖాస్తులతో జతపరిచి పంపవలెను.

(సం). యం. శంకరయ్య,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

కావలెను

ఒక బి.యస్. సి. బి. ఇ. డి., గాని బి. పి. ... డి., (ఫిజిక్సు మెయిన్) ఉపాధ్యాయుడు ఈ ఉపాధ్యాయిని కావలెను.

క్రొత్త స్కేలు యివ్వబడును. మాకు దరఖాస్తు పంపుము, తూర్పు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారికి కూడ దరఖాస్తు నకలును పంపవలెను. ఇట్లు,

(సం)వల్లభనేని జగన్‌మోహనరావు,కరెస్పాండెంటు ఎస్.ఇ.ఆర్.ఎం. హైయ్యర్ సెకండరీ స్కూలు, గుడ్లవల్లేరు, 7—12—60.

టెండరు నోటీసు

అముదాలవలస పంచాయతీ

అముదాలవలస పంచాయతీ బస్సుల స్టేండు స్థలము ఎత్తుచేయుటకు సీలువేసిన టెండర్లు సదరు పంచాయతీ కార్యనిర్వాహకోద్యోగి వారిచే పంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి తే. 8—1—1961 దీ సాయంత్రము 4 గం.ల వరకు పంచాయతీ కార్యాలయమువద్ద తీసుకొబడును. నిర్ణీత కాలము తర్వాతను వేసిన టెండర్లు, డిపాజిట్లు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. బస్సుల స్టాండు స్థలములో మట్టిపోసి ఎత్తుచేసి మట్టముగా సర్దుట.

ఎస్టిమేటు విలువ రు. 2352.00.
డిపాజిటు మొత్తం రు. 118.00.

దుప్పాడ జగ్గునాయ్డు, కార్యనిర్వాహకోద్యోగి.

నోటీసు

నందిగామ బ్లాక్ పంచాయతీ సమితి కార్యాలయము

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా నందిగామ పంచాయితీ సమితి ఏరియాలోని ఇంజనీరింగు పనులను నిర్వహించుటకుగాను కంట్రాక్టరుగా రిజిష్టరు చేసుకొనుటకు అనుభవము కలవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారు రూ. 25— లు ఇరవది అయిదు రూపాయలు నందిగామ సబ్ ట్రెజరీలో గాని, స్టేటు బ్యాంకు ద్వారాగాని "పంచాయతీ సమితి ఫండ్సు" నందిగామ పద్దుక్రింద చెల్లించి చలానాను అర్జీతో జతపరచి పంపవలయును. ఈ యిరువది అయిదురూపాయలు ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు చేయబడవు.

దరఖాస్తుదారులు తమ అర్జీలతోపాటు తహసీలుదారు గారినుండి తీసికొన్న తమ ఆస్తి వివరముల సర్టిఫికేటును (సాల్వెన్సీ) కూడ జతపరచవలయును. రూ. 25— చలానాను గాని, ఆస్తి వివరముల సర్టిఫికేటునుగాని జతపరచని అర్జీలు ఆలోచించబడవు. అర్జీ దాఖలుకు ఆఖరు తేదీ 10—1—61.

బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు.

కావలెను

సేల్కొందిన మా కలశం బీడీలకు గుంటూరు, కృష్ణా జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్లు కావలెను. వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి.

సయ్యద్ హబిబుల్లా,
పి. బి. నం. 1176, మద్రాసు—21.

శ్రీశార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ దశమి
1960 డిశంబర్ 27, మంగళవారం
శుద్ధ దశమి రా 8—05 వరకు
అశ్వని రా 9—34
వర్జ్యం: సా. 5—23 వెం॥7—3 వరకు

ఆంధ్రప్రభ
1960 డిసెంబరు 27, మంగళవారం

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సాచివ్య సారథ్యాలు

దేశ పరిస్థితులనుబట్టి, ఏ యే విషయాలకు ఎంతెంత ప్రాధాన్యమిచ్చి, వివిధ సమస్యలను సమన్వయపూర్వకంగా ఎలా ఎలా పరిష్కరించుకుంటూ రావాలో నిర్దేశిస్తూ కాంగ్రెసు మహాసంస్థకు సాచివ్యం నెరపగల ప్రజ్ఞాతిశయం కాంగ్రెసు వర్కింగుకమిటీకి ఈ నాటికీ కొరవడలేదని భావనగరు కాంగ్రెసు మహాసభకు తయారు చేసిన చిత్తు తీర్మానాలు రుజువు చేస్తున్నాయి.

వర్కింగ్ కమిటీ నిర్మాణంలో కాలక్రమేణా పెక్కుమార్పులు వస్తూవున్నా, ఈ ప్రజ్ఞా విశేషం ధారావాహికంగా సాగిపోతూ ఉండడం సంతోషదాయకం. నెహ్రూపండితుని నాయకత్వాన ఒకానొక సర్వసమగ్రమైన చింతనా ధోరణిని వర్కింగు కమిటీ అలవరచుకొన్నది. ఎప్పటికప్పుడు నిత్యనూతనత్వంతో ఆ చింతనా సరళియే సన్నిహిత సమస్యల పరిష్కారానికి మార్గాలు అన్వేషించగలుగుతున్నది.

కుల, మత, భాషా, ప్రాంత విభేదాల ప్రకోపం ఇటీవల దేశంలో విపరీతంగా పెచ్చు పెరిగిపోయి, మహా భయంకర పరిణామాలకు దారితీస్తూ ఉన్న కారణంచేత, ఆ దుష్ప్రవృత్తుల నరికట్టి, జాతీయైక్య భావాన్ని సర్వత్రా మహోజ్జ్వలంగా దీపింపజెయ్యడం ఈనాడు ముఖ్యతమమైన సమస్యగా ఉన్నది. కడచిన 75 సంవత్సరాల చరిత్రలోనూ కాంగ్రెసు ఉద్యమాల కన్నింటికీ ఆధారం అదే అయినా, ఇప్పుడా ఆధారమే సడలిపోగల ప్రమాదం ఉరిమి చూస్తున్నందున, దానికి తగిన ప్రతిక్రియ ఆలోచించి దీక్షతో అమలుజరపడం అత్యంతావశ్యకం.

యుక్త వయస్కులైన వారందరికీ వోటింగు హక్కుతో ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించుకోడం కూడా ఈ విక్షేప శక్తులను కొంతవరకు ప్రోత్సహించి ఉండవచ్చు. కాని, అంత మాత్రాన మనం భీతిల్లక, ఉపాయంతో వీటి నన్నిటినీ సర్దుబాటు చేసుకుంటూ రావడం అవసరం. మైనారిటీ వర్గాలలో భయ సంశయాలు నివారించడానికి తగిన చర్యలు తీసుకోడంద్వారా ఈ విక్షేప శక్తులను క్షీణింపజేసి జాతీయైక్య భావానికి తన్మూలంగా బలం కల్పించాలని వర్కింగు కమిటీ సూచన.

తమ కన్యాయం జరుగుతున్నదనే భావం ఏ వర్గంలోనూ పెరగనీయరాదు. నిజంకానీ కల్పితం కానీ, ఈ అసంతృప్తియే విక్షేపాలకు దారితీసి ప్రమాదాలు తెచ్చి పెడుతుంది. అన్ని వర్గాలకూ న్యాయమే జరుగుతున్న దనే విశ్వాసం సర్వత్రా కల్పించాలి. మైనారిటీవర్గాల అపనమ్మకం పోగొట్టేవిషయంలో మెజారిటీ వర్గాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అప్పు డందరి లక్ష్యమూ విక్షేపరహితంగా జాతీయైక్యం దెసకు మళ్లించడం సుకర మౌతుంది.

పరిశ్ర... క్షిపులలో, ముఖ్యం గా ... శ్రేణులలో ఉద్యోగాలకు ... స్థల యోగ్యతయే పరమప్రమాణం కావలసి ఉన్నా, క్రిందిశ్రేణులలో అందుకు కావలసిన సామాన్య యోగ్యత కలవారి నెన్నుకొనేటప్పుడు, మైనారిటీ వర్గాలకు తగిన అవకాశాలు ఒనగూడేటట్టు తగిన జాగరూకత వహించడం అవసరం. అదేవిధంగా, మాతృభాష నేర్చుకునే సౌకర్యాలు కల్పించడం వగైరాల విషయంలోకూడా అసంతృప్తికి తావీయడం ఎంతమాత్రమూ శ్రేయస్కరం కాదు.

కాంగ్రెసు ఎన్నికలలో, మండలస్థాయినుంచి పై వరకూ ఉండే కమిటీలయందు, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్య ముండాలని వర్కింగు కమిటీ సూచించింది. అలాగే వివిధ శాసన సభల ఎన్నికలలో సైతం మైనారిటీవర్గాలకు తగిన ప్రాతినిధ్య ముండేట్టు చూడడం ఆయా వర్గాల అపనమ్మకాలు పోగొట్టడానికి ఎంతో సహాయకారి అవుతుందనడానికి సందేహంలేదు.

తృతీయ పంచవర్ష ప్రణాళికపై తయారుచేయబడ్డ తీర్మానం ఇదివరలో అఖిల భారత కాంగ్రెసు కమిటీ రాయపూరులో ఆమోదించిందే. ఆహార ధాన్యోత్పత్తి, పరిశ్రమలకు గావలసిన ముడి సరకుల ఉత్పత్తి విషయంలో స్వయంసమృద్ధి సాధించి, నిర్వ్యాపారత్వం నిర్మూలించే లక్ష్యంతో వివిధ పరిశ్రమల అభివృద్ధిని ఈ తీర్మానం ఆకాంక్షిస్తున్నది. ఉత్పత్తివిధానాలలో నవీనపద్ధతు లనుసరణీయము లని హెచ్చరిస్తూ, అర్హులైన బీదవిద్యార్థులకు వైజ్ఞానిక, సాంకేతిక ఉన్నత విద్యా సౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరివిగా కల్పించాలని నిర్దేశిస్తున్నది.

పంచాయతీ రాజ్య వ్యవస్థను అన్ని రాష్ట్రాలలో నెలకొల్పాలని కోరుతున్న తీర్మానంలో పంచాయతీలకు జరిగే ఎన్నికలు పార్టీల ప్రాతిపదికపై జరగడం మంచిదికాదని సూచించడం ప్రశంసనీయం. మన రాజ్యాంగ చట్టాన్నిబట్టి, కేంద్ర, రాష్ట్ర శాసనసభల వ్యవహారాలు పార్టీల ప్రాతిపదికపై నడవడం అనివార్యమైనా, కనీసం ఈ పంచాయతీలు పార్టీల కతీతంగా వ్యవహరించడంవల్ల దేశానికెంతో శ్రేయస్సు కలుగుతుంది.

కాని, ఉన్న పెద్దలోపమల్లా ఒక్కటే. సంకల్పాలు మంచివైనా అవి చక్కగా అమలు జరిపించలేకపోతే ఏమీ ప్రయోజనంలేదు. సాచివ్యం నిర్వహించడంలో వర్కింగ్ కమిటీ ప్రజ్ఞావిశేషాలు ప్రశంసనీయంగానే ఉన్నా, సారథ్యం వహించడంలో దాని శక్తిసామర్థ్యాలు చెప్పుకోతగ్గట్టుగా ఉండడంలేదు. చెప్పినది గట్టిగా చేయించగలిగినప్పుడే దాని పూర్ణ ప్రయోజనాన్ని ప్రజలు పొందగలుగుతారు. కాంగ్రెసుసంస్థకు విషమ పరీక్ష ఇక్కడే!

యువకళాకారులకు స్కాలర్‌షిప్పులు

1960-61 లో ప్రభుత్వంచే 23 గురికి ప్రదానం

న్యూఢిల్లీ, డిసెంబరు 25:— వివిధ సాంస్కృతిక రంగాలలో పనిచేసే యువకులకు స్కాలర్‌షిప్పులు యిచ్చే పథకం క్రింద, 1960—61 సంవత్సరంలో భారత ప్రభుత్వం సంగీత, నృత్య, నాటకాలలోనూ, యితర లలిత కళలలోనూ అసాధారణప్రజ్ఞను ప్రదర్శించిన 23 గురు యువకులకు స్కాలర్‌షిప్పులను యిచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిలో హైదరాబాద్ నివాసి శ్రీ మహమ్మద్ జియాఉల్ హసన్‌కు హిందూస్తానీ సితార్ వాద్య సంగీతంలో స్కాలర్‌షిప్ లభించింది.

ఈ స్కాలర్‌షిప్ నెలకు 250 రూపాయలు చొప్పున ఒక ఏడాది యిస్తారు. అర్హత వార్షిక పరీక్షలలో వారు సంతృప్తికరమైన అభివృద్ధిని కనబరిస్తే ఏడాది ఏడాది చొప్పున రెండు సంవత్సరాలు స్కాలర్ షిప్పును పొడిగిస్తారు.

చైనాలోని సాముదాయిక వ్యవసాయ క్షేత్రాలు

శ్రీ కొడాలి ఆంజనేయులు

చైనాలో వ్యవసాయోత్పత్తి నిమిత్తం 'తాత్కాలిక పరస్పర సహాయక దళం' 'శాశ్వత పరస్పర సహాయకదళం' 'ప్రాథమిక వ్యవసాయోత్పత్తి దారుల సహకార సంఘం' 'అభ్యుదయ వ్యవసాయోత్పత్తిదారుల సహకారసంఘం' అను నాలుగు యేర్పాట్లు కలవని క్రిందటి వ్యాసంలో వ్రాసినాను. వాటి నిర్మాణమును గూర్చికూడా సంగ్రహంగా చెప్పబడినది. ఆయితే మొదటి మూడుసంస్థలు, 'అభ్యుదయ వ్యవసాయోత్పత్తిదారుల సహకారసంఘం' అని పిలువబడుతూన్న సాముదాయిక వ్యవసాయ విధానమనే పరమావధిని చేరేటందుకు సోపానములుగా మాత్రమే వినియోగబడుతున్నవి. అవి ఈ క్రమ పరిణామమును పొందేటందుకు కూడా యెంతోకాలం పట్టడంలేదు.

వ్యవసాయోత్పత్తిదారుల సహకారసంఘములు పుట్టడం ఆలస్యంగా సాముదాయిక వ్యవసాయోత్పత్తి సంఘములుగా మారిపోతూండినవి. 1951లో చైనాలో 300 సహకారక్షేత్రములు మాత్రమే కలవు. 1953 నాటికి 14,000 సహకారక్షేత్రములు నిర్మింపబడినవి. 1955 నాటికి అసంఖ్య 6,50,000కు పెరిగినది. ఒక కోటి డెబ్బయిలక్షల రైతు కుటుంబాలు వాటిలో సభ్యులుగా నున్నట్లు తెలుస్తున్నది.

1956 జనవరి నాటికి చైనాలోని రైతు కుటుంబాలలో నూటికి 60 వంతులున్నూ ఆసంవత్సరం మార్చినాటికి నూటికి 90వంతులున్నూ యేదో ఒకరకపు సహకారక్షేత్రాలలో సభ్యత్వం కలిగిఉన్నట్లు తెలియవస్తున్నది. వారిలో నూటికి 56 వంతులు సాముదాయిక వ్యవసాయక్షేత్రాలలో సభ్యులుగా నున్నారట. మన కేంద్ర డిప్యూటీమంత్రి శ్రీ యం.వి. కృష్ణప్ప నాయకత్వం క్రింద చైనాకు పోయిన భారతీయ వ్యవసాయ ప్రణాళికా ప్రతినిధివర్గం వారి నివేదికను బట్టి చైనాలో 1956 మేనెల నాటికి 10 లక్షల సహకారక్షేత్రాలు కలవనీ, చైనాలోనున్న 11 వందల లక్షల రైతుకుటుంబాలలో నూటికి 91 వంతులు వాటిలో సభ్యులుగా నున్నారనీ, వారిలో దాదాపు నూటికి 62 వంతులు 'అభ్యుదయ' సహకారోత్పత్తి సంఘాలని పిలువబడుతున్న సాముదాయిక సహకార క్షేత్రాలలో సభ్యులుగా నున్నారనీ తెలుస్తున్నది. 1956 అంతానికి చైనాలో సాముదాయిక సహకారక్షేత్రాల నిర్మాణం పూర్తికావచ్చునని కృష్ణప్ప నాయకత్వం క్రింద చైనాకుపోయిన భారతీయప్రతినిధివర్గంవారి నివేదికలోనే సూచింపబడినది.

ఇప్పటికి మనకు తెలిసిన వార్తలను బట్టి నూటికి 97.4 వంతులు రైతు కుటుంబాలవారు చైనాలోని వ్యవసాయ సహకార క్షేత్రాలలో సభ్యులుగా చేరివుంటారు. 1955 నాటికి చైనాలోని సాముదాయిక వ్యవసాయ క్షేత్రాలు 529 మాత్రమే. మొట్టమొదట్లో, చైనాలోని రైతుకుటుంబాల నన్నింటినీ ఈ సాముదాయిక సహకారక్షేత్రాలలో సభ్యులుగా చేర్చడానికి మూడు పంచవర్ష ప్రణాళికల కాలం పడుతుందని వూహింపబడినది. కాని 1955 జులై నెలలో మావోసేటుంగు మధ్య చైనాలోని వ్యవసాయిక మండలములను చూచి వచ్చి, 'వ్యవసాయిక విధానం'పైన చైనా కమ్యూనిస్టుపార్టీ వారవలంబించవలసిన దృక్పథమును వ్యక్తంచేస్తూ అందుకు తగిన ప్రణాళికలను నిర్మించి సహకార వ్యవసాయక్షేత్ర నిర్మాణమును నిరంతరాయంగా కొనసాగించవలసిందని ఆదేశించాడు. అంతటితో ఈ ఉద్యమానికి ఎక్కడలేని వూపువచ్చింది.

కమ్యూనిస్టు నిఘంటు ప్రకారం ఈ సంఘాలన్నీ 'స్వచ్ఛందం'గానే నిర్మింపబడినట్లు వింటూంటాము. నిరంకుశ రాజ్యాధికారమూ సైన్యాధికారమూగల ప్రభుత్వం చేయమన్నపని చేయకుండా ఉండేటందుకు చైనా రైతులకు మాత్రం ఎలాసాధ్యమవుతుంది? రష్యాలోవలెనే వారుకూడా కమ్యూనిస్టు నిరంకుశ ప్రభుత్వాధికారం క్రింద సాముదాయిక వ్యవసాయక్షేత్రాలలో సభ్యులుగా చేరక తప్పిందికాదు. ఏదినేమి కమ్యూనిస్టులు స్వచ్ఛంద సహకార వ్యవసాయ క్షేత్రాలుగా వర్ణిస్తుంటారు.

ఇంతేగాక ఇందుకు మరొక ముఖ్యకారణం కూడా ఉంది. చైనాప్రభుత్వం వారు చేసిన భూసంస్కరణలు కూడా ఇందుకు బాగాదోహదం చేసినవి. భూమి పంపిణీ అనే పేరుతో చైనా ప్రభుత్వం వ్యవసాయానికి లాభదాయకంగా ఉండని చిన్నచిన్న చెలికలను రైతులకు పంచిపెట్టింది. 10 కోట్ల 80 లక్షల ఎకరాల భూమిని 30 కోట్లమంది రైతులకు పంచిపెట్టింది. అనగా ఒక్కొక్క రైతుకు 33 సెంట్లభూమిని పంచిపెట్టింది. దీనితోపాటు భూఖామందుల, గృహములను, పశువులను వ్యవసాయ పరికరములను, ఆహార పదార్థములను కూడా ప్రభుత్వం స్వాధీనపరచుకొని రైతులకు పంచిపెట్టింది. ఈ 33 సెంట్లభూమిని వ్యవసాయం చేసుకొనేటందుకు తగిన సాధన సామాగ్రి రైతుదగ్గర లేకపోవడమే కాక, ప్రభుత్వం వారి నిరంకుశవిధానం కూడా రైతులను సహకారవ్యవసాయ క్షేత్రాలలో తప్పనిసరిగా సభ్యులుగా చేర్చడానికి కారణమయింది.

ఇంతేకాక రైతులు సహకార వ్యవసాయ క్షేత్రాలలో చేరేటందుకు చైనాప్రభుత్వంవారు కొన్ని ఆకర్షణలు కూడా కల్పించారు. సహకార క్షేత్రాలకు పన్నులు తగ్గించడం, వ్యక్తి వ్యవసాయ క్షేత్రాలకు విపరీతంగా పన్నులువేయడం ప్రారంభించారు. సహకారక్షేత్రాలలో రైతులు పండించిన పంటలను ప్రభుత్వంవారు కొనే యేర్పాటుచేశారు. సహకారక్షేత్రాలకు కావలసిన పరపతిని పీపుల్సు బ్యాంకుద్వారా సరఫరా చేయడానికి పరపతిసంఘాలు ఏర్పాటు చేశారు. రైతులు తమ పంటలు అమ్మకానికి ప్రభుత్వం మీదనే ఆధారపడివుండేటందుకు వీలుగా గ్రామాలలోని వర్తకులను, పట్టణాలలోని వ్యాపారస్థులను నిరుత్సాహపరిచారు. సహకారక్షేత్రాలకు కావలసిన నిపుణులను, ఎరువులను మొదలగు వాటిని తేలికగా సరఫరా చేయడమే కాకుండా, వాటిలో పండినపంటలను కొనేటందుకు ముందుగానే ప్రభుత్వంవారు ఒడంబడిక చేసుకోవడం కూడా కలదు.

ఆయితే ఇంతచేసినప్పటికి యుద్ధానికిపూర్వం పండినంత పంట, ఈ సహకార క్షేత్రాలద్వారా ఇప్పుడు పండడంలేదని, కృష్ణప్ప నాయకత్వం క్రింద చైనాకుపోయిన భారతీయ ప్రతినిధివర్గంవారి నివేదికలో స్పష్టంగా ఉదహరింపబడినది.

సైగా చైనాలో ఈసాముదాయిక వ్యవసాయక్షేత్రాలు కానీ, ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాలుకానీ బాగా పండి జయప్రదం కాకపోవడానికి మరికొన్ని కారణాలు కూడా వున్నవి. పెద్దపెద్ద భూఖండాలను వ్యవసాయం చేసేటందుకు కావలసిన యంత్రములను పుత్పత్తి చేసుకొనే సాధనసామగ్రి ప్రస్తుతం చైనాకు లేదు. చైనాయొక్క పెట్టుబడి యెక్కువగా భారీ పరిశ్రమాభివృద్ధికోసం వినియోగపడుతూన్నది.. ఇక వ్యవసాయిక యంత్రసామగ్రి దిగుమతి చేసుకోవడానికిగానీ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను ఇతోధికంగా స్థాపించుకోవడానికి గానీ మెషీన్ ట్రాక్టరు స్థావరాలను నిర్మించుకోవడానికి గానీ తగినంత పెట్టుబడి లేదు.

1953 సంవత్సరం నాటికి ఈశాన్య చైనాలోనున్న 4926 వ్యవసాయోత్పత్తి సహకార సంఘములలో 104 సంఘములమాత్రమే యంత్రసహాయంతో వ్యవసాయం సాగిస్తూండినవి. ఇక ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు మూడువేలలోను నూటనలభయి మాత్రమే యంత్రసహాయంతో వ్యవసాయాన్ని చేయగలుగుతూండినవి. పోనీ మామూలుగా పశుగణంతో వ్యవసాయం సాగించడానికి కూడా కొన్నిచిక్కులు తటస్థించినవి. రష్యాలో వలెనే చైనాలోకూడా తమ ఎడ్లను దున్నపోతులను కసాయివాండ్ల కమ్ముకోవడం ప్రారంభించారు. ఇందుకు కారణం సహకారక్షేత్రాలవారు ఈ పశువులను సాధ్యమయినంత తక్కువ ఖరీదులకు కొనివేయడానికి ప్రయత్నించడమే. చైనాలో పశువులకు బదులుగా పశువుల చర్మాలు విరివిగా అమ్మకానికి వచ్చినవి.

ఈ అంతటికీ కారణం గ్రామాలలోని కమ్యూనిస్టు సభ్యులు తెలివితక్కువగా వ్యవహరించడమేనని పై వారిచే నిందింపబడడం గమనార్హమైనా, ... గుతూన్నది. ఆయితే 'పీపుల్సు డెయిలీ' పత్రిక మాత్రం నిజం బయటపెట్టింది. "రైతులు వుత్పత్తి సహకార సంఘములనుండి సాధ్యమైనంత ఎక్కువ లాభం పొందడానికి ప్రయత్నిస్తున్నారు. అంతేకాని అది పెరుగుతున్నదా తరుగుతున్నదా అని ఆలోచించడం లేదు" అని వ్రాసింది ఆ పత్రిక.

ఇది ఇలావుండగా, ఈసహకార క్షేత్రముల సభ్యులు నిర్వహిస్తోన్న పొదుపు దుర్వ్యయం చేస్తూన్నారని కూడా తెలుస్తూన్నది. "గ్రామాలు పరిశుభ్రపరచుకొనుటకై అనవసరంగా ఇళ్లను కట్టడం, సినిమా సౌకర్యాలకోసం, ఆటస్థలాలకోసం, వ్యాయామంకోసం, పిల్లల ఆటవస్తువులకోసం విరివిగా డబ్బు ఖర్చుపెట్టి అసలు ఉత్పత్తికి కావలసిన సొమ్మును పొదుపు చేసుకోలేకపోవడం" జరుగుతూన్నదని చైనాలోని స్టేటు కవున్సిలువారు కేంద్ర కార్యనిర్వాహకవర్గంవారు 1956, యేప్రిల్ మూడవతేదీని తమ నివేదిక ద్వారా స్పష్టంగా మందలించారు.

"స్వచ్ఛంద" సహకార వ్యవసాయ క్షేత్రాలు

'స్వచ్ఛంద' సహకార వ్యవసాయ క్షేత్రాల నిర్మాణమును గూర్చి 1956లో ఆర్.కె. పాటిల్ నాయకత్వాన చైనాకు పోయిన భారతీయ ప్రతినిధివర్గం వారిలో కొందరు వెల్లడించిన భిన్నాభిప్రాయాన్ని ఈదిగువ ఉదహరిస్తున్నాను.

"సహకారక్షేత్రాలు స్వచ్ఛందంగా నిర్మింపబడవలయునని చెప్పే సిద్ధాంతానికీ, అదే సమయంలో యేటేటా ఎన్ని సహకార క్షేత్రాలు నిర్మింపబడవలయునని ఒక లక్ష్యాన్ని నిర్ణయించడానికీగల పరస్పర వైరుధ్యం ప్రత్యక్షంగా కనుపడుతూన్నప్పటికీ నాతోటి సభ్యులు గమనించలేకుండా ఉన్నారు. ప్రభుత్వంవారు నిర్ణయించిన లక్ష్యాని కనుగుణంగ స్వచ్ఛందంగా యే ఉద్యమమైనా యెలా నడువగలదో మేము వూహించలేకుండా వున్నాము.

ఈ సందర్భంలో 1956 అక్టోబరు 26వ తేదీని గోముల్కా వ్రాసిన నివేదికలోని ప్రాముఖ్యమైన వాక్యాన్ని ఇక్కడ ఉదహరిస్తున్నాము. 'ఉత్పత్తిదారుల సహకార సంఘాల సంఖ్యను ప్రణాళికాబద్ధం చేయడానికి వీలులేదు. ఎందువల్లననగా ఆసహకార సంఘాలలో ఉత్పత్తిదారులు స్వచ్ఛందంగా చేరవలయుననే సిద్ధాంతం పైన ఆలోచించినట్లయితే, మానవ చైతన్యము యొక్క అభివృద్ధిని ప్రణాళిక ప్రకారం నడుపగలిగి ఉండాలి. అది సాధ్యంకాని పనికదా!'

అంతేకాదు గోముల్కా యింకా యిలా అన్నాడు. 'స్వచ్ఛందం' అనే మాటకు అర్థం, భయపెట్టడం ... నిర్బంధాలు లేకపోవడమే కాదు, ఆర్థిక నిర్బంధాలు కూడా లేకుండా ఉండాలి. పన్నులు విధించడం నిర్బంధమే. ... కూడా నిర్బంధమే అవుతుంది."

ఇది పాటిల్ ప్రతినిధివర్గంలోని కొందరు సభ్యులు వ్రాసిన భిన్నాభిప్రాయం.

కమ్యూన్ల నిర్మాణం

ఇంతవరకు వ్రాసిన చైనాలోని సాముదాయిక వ్యవసాయ క్షేత్రాల చరిత్ర 1958 లోనే తన పరిణామ పరిపక్వతను పొందియుండింది. 1958లోనే చైనాలో 'కమ్యూన్లు' యేర్పాటయినవి. 'కమ్యూన్ల' నిర్మాణమునకు చైనాలోని కమ్యూనిస్టు పక్షంవారు నిర్ణయం చేసిన ఒక నెలరోజులలోనే గ్రామాలలో నూటికి 90 మంది కమ్యూనులలో చేరిపోయినారట.

చైనావారు 'అభ్యుదయ' వ్యవసాయోత్పత్తి సహకార సంఘాలని వ్యవహరిస్తున్న 'సాముదాయిక వ్యవసాయిక క్షేత్రాలు' కొన్నికలసి ఒక కమ్యూనుగా యేర్పాటవుతుంది. సాముదాయిక వ్యవసాయక్షేత్రం ఒక గ్రామానికే సంబంధించి వుంటుంది. కాని ఈ 'కమ్యూన్' అనేక పరిసర గ్రామాలకు సంబంధించి ఉంటుంది. వ్యవసాయోత్పత్తి సహకారక్షేత్రం ఒక్క వ్యవసాయానికే సంబంధించి ఉండేది. కాని కమ్యూన్, వ్యవసాయం, వర్తకం, విద్య, సంస్కృతి, రాజకీయాలు, స్థానికసంస్థలు, సైనిక వ్యవహారాలు ఈ అన్నిటికే సంబంధించి వుంటుంది.

కమ్యూనులు, ఆస్తుల యాజమాన్యంలో, కార్మికసంస్థలలో, వస్తువినియోగంలో, కుటుంబ జీవితంలో ఈ అన్నింటిలోకూడా క్రొత్తమైన మార్పులుతీసికొని వచ్చినవి. భూములకు గృహములకు సంబంధించే గాక, వంటపాత్రలు మొదలగు గృహోపకరణముల విషయంలో కూడా ఈ కమ్యూనుల ద్వారా వ్యక్తిస్వామ్యం రద్దుచేయబడింది. కమ్యూనులలోని రైతు జీతగాడవుతున్నాడు. సమిష్టి భోజనశాలలో భుజించి సమిష్టి సౌకర్యాలనుభవిస్తూ యేదో కొంత కొంత రొక్కం తీసుకొంటాడతను. ప్రతి కమ్యూనుకు ఒక రక్షకదళం కూడా యేర్పాటు చేయబడింది. వారికి రైఫిళ్లు, బయొనెట్లూ ఉంటాయి. కమ్యూనులలోని సభ్యులకు విశ్రాంతి తగ్గించబడినది. రోజుకు ఎనిమిది గంటలకంటె ఎక్కువ నిద్రపోకూడదని కమ్యూన్ సభ్యులకు కమ్యూనిస్టుపార్టీ వారి ఆదేశం.

ఈకమ్యూనుల నిర్మాణంతో చైనాలో మానవవ్యక్తిత్వము, సంప్రదాయసిద్ధమైన కుటుంబ జీవితము, కుటుంబ సంబంధాలు పూర్తిగా నిర్మూలమైనవని చెప్పవచ్చును.

టైప్ రైటింగ్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, డిసెంబర్ 25:—

1960 అక్టోబర్ ఆఖరువారంలో జరిగిన ప్రభుత్వ సాంకేతిక పరీక్షలలో (టైప్ రైటింగ్ - వ్రాత పరీక్షలు) క్రింది నెంబర్ల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ఈ అభ్యర్థులు జనవరి 9 నుండి 12 వరకూ ఆ యా కేంద్రాలలో జరుగు ఓరల్, ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకావలసి ఉన్నది. వ్రాతపరీక్షలు జరిగిన ఆ యా సంస్థల హెడ్మాస్టరుల నుండి ప్రాక్టికల్ పరీక్షల తేదీలను జనవరి 6 నుండి తెలుసుకోవచ్చు.

ENGLISH

Lower Grade

BERHAMPUR: 2 9 10.
SRIKAKULAM: 15 22 23 24 25 27 28 30 32 34 36 38 39 48 49 51 52 54.
VISAKHAPATNAM: 57 58 60 62 63 65 66 67 68 69 71 74 75 76 77 79 80 83 84 86 88 96 97 99.
107 08 09 24 26 28 30 36 37 39 41 42 43 45 48 49 52 69 75 76 78 88 90 91 93 to 97.
200 02 14 16 17 18 20 21 23 27 28 30 32 36 82 83 84 85 86 87 88 89 90 to 95 97 to 303.
305 to 12 14 15 16 22 25 29 to 33 35 36 37 39 64 65 66 68 69 70 73-A.
VIZIANAGARAM: 377 80 to 84 86 to 89 91 92 94 95-A 96 97 99-A.
400-A 01-A 03.
KAKINADA: 411 14 18 30 31 32 46 49 50 52 55 to 58 60 to 66 68 to 78 80 82.
502 03 04 08 12 13 14 16 to 19 21 22 23 25 28 30 to 34 43 45 49 50 51 54 62 63 67 68 70 71 73 78 87 89 90 96 98.
600 01 06 08 10 13 14 15 19 20 21 24 25 51 53 54 55 56 57 58 59 62 65 69 77.
AMALAPURAM: 680 85 86 97 99.
702 05 06 42 46 57-A.
RAJAHMUNDRY: 758 62 to 65 67 73 74 75 82 84 87 89 90 91 93 96 97 99.
805 08 10 13 14 28 42 50 53 59 60 65 68 76 82 84 94 99.
900 to 03 19 20 24 26 39 41 42 43 45 to 49.
3708 09 10 13 16 to 19.
ELURU: 960 62 to 66 69 78 80 86 87 88 89 91 92 93 94.
1000 03 06 08 16 17 20 21 23 25 26 28 30 32 33 35 39 41 43 45 46-A 48.
BHIMAVARAM: 1070 72 73 74 76 to 81 83 84 86 90.
1103 04 07 09 10 12 13 17 19 21 22 24 27 to 30 33 36 51 52 55 56 58 61 65 66 72 73 74 76 79 to 83 87 88 89 91 92 93 96 97 98.
1204 14 18 to 22 24 37 39.
MASULIPATNAM: 1262 63 64 68 74 78 81 84 88.
1312 16 20 21 23 28 29 34 35 49 57 58 61 62 63 65 69 70.
1408 09 14 27 28 29 43 48 53 54 56 58 67 68 69 70 72 74 75 76 77 92 94 97.
1501 02 05 07 41 45 46 47.
VIJAYAWADA: 1562 64 66 91 96 98.
1600 22 24 26 27 36 43 52 56 70 73 74 99.
1705 08 31 32 33 38 39 41 44 65 67 68 69 70 71 73 78 79 86 93.
1800 26 28 42 46 53 54 61 62 63 69 74 80 81.
1909.
TENALI: 1928 29 39 41 43 44 45 55 57 59 63 64 65 66 74 75 79 85 to 89 94 95 99.
2000 02 03 09 to 12 30 38 41 44 48 49 57 58 62 63 65 72 74 76 79 81 83 84 85 88 89 90 92 to 99.
2103 07 08 09 11 52 55 57 58 59 63.
BAPATLA: 2193 96 to 99.
2205 06 10 15 25 27 28 30 31 32 40 41 42 47 60 61 62 77 78 79 80 82 83 85 86 87 88 89 91.
GUNTUR: 2303 07 09 10 11 14 20 22 23 33 40 52 55 60 62 66 68 71 89 91.
2402 06 07 10 11 12 13 14 16 17 20 22 24 25 27 29 31 33 35 37 38 41 42 61 64 65 67 68 69 70 71 73 75 77 80 81 97.
2516 17 18 20 22 25 26 28 to 31 34 to 38 45 57 65 72 79 84 98 99.
2604 08 10 13 65 74.
ONGOLE: 2676 81 84 89 91 94 95 99.
2700 03 05 07 09 10 11 24 25 26.
NELLORE: 2742 43 44 45 47 48 50 73 74 75 79 80 87 92 93 98.
2800 04 22 to 28 30 31 32 34 43 to 47 49 50 52 to 55 57 58 60 62 to 65 87 88 92 93 95 96 97.
KURNOOL: 2908 10 29 35 78 80 82 91.
3006 14 31 33 36.
ANANTAPUR: 3041 50 54 65 67 68 70 to 75 80 82.
3107 08 10 13 17 19 20 22 23 24 25 28 29 30 34 37 38 39 40 43 46 49 50 53 56 58.
CUDDAPAH: 3165 67 70 77 88 92 95 96.
3234 38 40 41 45 49 50 55 58 60 61 62 64 66.
CHITTOOR: 3280 81 82 83 87 88 91 92 93 96.
3313 16 22 23 25 26 27 37 40 47 48 49 50 51 52 54 55 59 60.
TIRUPATI: 3390 91 92 97 99.
3403 05 06 07 10 11 14 24 25 34 35 36 37 38 41 42 43 44 45 52 54.
HYDERABAD: 3459 61 62 73 77 87 94.
3503 04 09 15 22 28 33 36 46 48 50 51 53 55 56 58 61 63 83 87 89.
3644.
ADONI: 3676 84 to 90 92 93 94.
3700 04.

Higher Grade

BERHAMPUR: 13 only.
SRIKAKULAM: 21 41 44.
VISAKHAPATNAM: 95
155 58 60 62 83 86.
204 40.
342 43 45 47 48 49 50 51 54 55 71 72 73.
VIZIANAGARAM: 401 only.
KAKINADA: 443 83 85 87 91 96 97 98
536 41 56 59 80 84 85 92.
630 33 34 35 36 73.
AMALAPURAM: 714 15 20 21 25.
RAJAHMUNDRY: 794
816 34 35 43 45 46 55 56.
904 31 32 50 53.
ELURU: 981 1066.
BHIMAVARAM: 1092 96.
1105 39 40 46 47 49 53 54 63 68 85.
1207 08 09 29 31 32 33 44 45 46 49 53.
MASULIPATNAM: 1295 98 99.
1300 to 03 39 43 83 86 93 95 97 98.
1430 80 89.
1511 12 16 23 24 50 51 55.
VIJAYAWADA: 1567 74 84 88 97.
1603 35 62 80.
1710 17 18 30 47.
1811 14 16 29 86 91 92.
1911 13 16.
TENALI: 1951 71 72 81 82.
2013 14 15 20 51.
2116 21 22 24 33 37 41 48 81.
BAPATLA: 2207 34 35 39 51 93 to 96 99.
GUNTUR: 2327 37 77 98.
2400 46 50 53 85 87.
2541 42 43 48 51 53 55 56.
2619 21.
ONGOLE: 2714 17 20 21 27 28 32.
NELLORE: 2751 52 53 54 56 59 86.
2818 40 78 79 89 91 98 99.
KURNOOL: 2918 64 67 68 69 75.
ANANTAPUR: 3037 97.
3105.
CUDDAPAH: 3161.
3205 18 19 27 29 32.
CHITTOOR: 3311 34 67 68 81.
TIRUPATI: 3387 88.
3417 18 28 29 31 50.
HYDERABAD: 3516 18 67 to 72. 74 77 78 81 90 91.
3656 58 62
ADONI: 3667 78 79 81.

TELUGU

Lower Grade

KAKINADA: 591 92 94 95. 636.
ELURU: 972 Only.
BHIMAVARAM: 1151 53 66 67 68.
1239 40 42 45 47 49.
MASULIPATNAM: 1387.
1405 07.
1525.
VIJAYAWADA: 1662.
1820 23 28.
1901 02 03 05 11 20.
CHITTOOR: 3370 72.

Higher Grade

KAKINADA: 593.
638 40 41 77.
BHIMAVARAM: 1152 54 64 69.
1244 48.
MASULIPATNAM: 1398.
1404 89.
VIJAYAWADA: 1818 19 22.
1906 08 09 16 22.
CHITTOOR: 3383 Only.
HYDERABAD: No candidate passed.

Bar Council Exam. Results

HYDERABAD, Dec. 25

The following are the registered numbers of the candidates who have been declared to have passed the Andhra Pradesh Bar Council Examination held at Hyderabad in the month of November, 1960:

Both Parts

1 3 to 6 8 to 19 21 to 23 25 26 28 29 31 to 37 39 40 42 43 45 to 54 57 to 61 63 to 84 86 to 102 04 05 07 to 16 18 to 25 27 to 30 33 to 38 40 to 42 44 46 to 77 79 to 84 89 91 92 94 to 97 99 to 209 11 to 22 24 to 26 28 to 33 35 to 47 51 52 54 to 60 64 to 67 69 70 72 73 75 to 94 329 32 to 34 and 36.

Part I (Civil)

7 24 27 30 44 62 85 106 39 78 85 to 88 90 223 27 49 50 62 63 95 to 305 30 31 and 35.

Part II (Criminal)

131 274 306 to 08 10 to 21 23 to 28.

RANK No. I: Regd. No. 36. Mr. S. Chidambara Sastry, Apprentice under Mr. J. Purushothama Sastry, Advocate, Guntur is declared entitled to the prize awarded by Mr. and Mrs. G. Satyanarayana of Guntur.

RANK No. II: Regd. No. 167. Mr. M. Ramakrishna, Apprentice under Mr. M. Seshagiri Rao, Advocate, Masulipatam, and also Regd. No. 277. Mr. K. Venkata Satyanarayana Murty, Deputy Commercial Tax Officer, Guntur.

"ముందు జాతి శ్రేయస్సు: తరువాత స్వప్రయోజనాలు"

: x :

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

ఇండోర్, డిసెంబర్ 25—

ప్రజలు, తమ వ్యక్తిగత ప్రయోజనాలకంటె, జాతీయ శ్రేయస్సుకు అధికస్థాన మిచ్చినప్పుడే దేశం అభివృద్ధి చెందగలదని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ హోల్కార్ కళాశాల న్యాయ విభాగానికి నిర్మించిన ఒక నూతన భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్బోధించారు.

శ్రీ రాధాకృష్ణన్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ఈ రోజున భారత ప్రజలు ఎంతో క్లిష్టమైన సమస్యలనెన్నో ఎదుర్కొంటున్నారు. అధికార దాహం, ధనార్జనానికి దేశంలో ప్రజలు తున్నారు. కాని, స్వార్థప్రయోజనాలను కొంత వరకు విస్మరించి జాతీయ శ్రేయస్సుకు కృషి చేసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది"

"శాస్త్రానికి, చరిత్ర సాంస్కృతిక విషయాలకు వైరుధ్యం ఉన్నదని భావించనక్కరలేదు. ఈ రెండు విభాగాలకు మానవ ప్రకృతిలో స్థానం ఉన్నది."

లేఖలు

పల్నాడు తాలూకా క్షామ పరిస్థితులు

అయ్యా,

పల్నాడు తాలూకాలో అప్పటప్పటు చెర్వుల క్రింద కొద్దిగా మాగాణి మినహా మిగతాదిపూర్తిగా మెట్ట ప్రాంతమై యున్నది. యిచ్చట ప్రజానీకముయొక్క జీవితములు సకాల వర్షములపై ఆధారపడియున్నవి. ఈ సంవత్సరము సకాలములో వర్షములు లేక సువాసపైరు ఆకాలములో నేయబడినది. దరిమిలా వర్షాభావంవల్ల పైర్లన్నియెండి పోయి పూర్తిగా నాశనమైనవి. పెరిగిన పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చునటుల లేదు.

పశుగ్రాసమునకు కూడా కరువు పరిస్థితులు పూర్తిగా యేర్పడినవి. రు. 10—కిమ్మత్తు చేసే బండి చొప్పు యేబది రూపాయిలైనను దొరకుట దుర్లభముగా యున్నది. చెరువుక్రింద సాగుచేయబడిన స్వల్ప మాగాణి వరికి కూడా తెగుళ్ళుపడి రైతులు వ్యయ ప్రయాసలతో యెన్నిమందులు వేసినను నివారణకాక పూర్తిగా నష్టపడినవి. మిరపతోటలు కూడా తెగుళ్ళుపడి సత్ఫలితములు యిచ్చునటుల లేదు. యిట్టి పరిస్థితులలో రైతులు యేమియు తోచక భీతిల్లుచున్నారు.

ప్రతి పెద్ద గ్రామములోనూ సహకార సంఘములున్నచోట సంఘముల చేతను లేనిచోట ప్రైవేటు డీలర్లు ద్వారాను యెక్కువగా చౌకడిపోలు పెట్టించి బియ్యము అమ్మించుట యెంతో అవసరము. వాగ్దానవంతు గోధుమలు తినికొనవలెనను నియమముకూడా గోధుమలు వాడుట అలవాటులేని ఈ ప్రాంతములో సడలించవలెను. బియ్యంకంటెకూడా ఈ ప్రాంతములో అలవాటుగల జొన్నలు, సజ్జలు వరిగలు సప్లయి చేయించుట ముఖ్యము. రైతులకు శిస్తురిమిషన్ యిప్పించవలెను. సహకార సంఘముల ప్రభుత్వ బుణములు యీ సంవత్సరమునకు వాయిదా వేయుచూ తక్కావీ బుణములు తదితర రుణములు యెక్కువగా కల్పించవలెను. రైతుకూలీలకు యెక్కువగా కరువు పనులు కల్పించవలెను. నాగార్జునసాగర్ నీరు ప్రవహించని ప్రాంతములలో సిటివనరుల పనులు ప్రారంభించి అధికోత్పత్తికి తోడ్పడవలెను. మాగాణి ప్రదేశములనుండి వుచితముగా పశుగ్రాసమునకు రవాణా సౌకర్యములు యేర్పాటుచేయవలెను. చౌకడిపోలు జనవరి నెలనుండి తీసివేయు ప్రయత్నములో ప్రభుత్వము వున్నట్టుల వదంతులుకలవు. అట్టి పుక్కార్యము వెంటనే ఆపి పరిస్థితులను పరిశీలించి డిపోలు కొనసాగించవలయును.

ఇట్లు,
ఎస్. ఆంజనేయులురెడ్డి
పిడుగురాళ్ళ పంచాయతీ సమితి అధ్యక్షుడు

హిందీ పండితుల జీతాలవ్యత్యాసాలు

ఆర్యా,

మొన్న ఈ మధ్య ఆర్థిక శాఖావారు ఉపాధ్యాయుల వేతనముల పునర్వ్యవస్థీకరణ జాబితాను శాసనపరిషత్తులో బయట పెట్టారు. ఏవరివిషయమెలావున్నా గ్రేడ్ 2 పండితుల సమస్య అలాగే వుంది.

గ్రేడ్ 2 పండితులు పూర్వము 45 రూ. మూల వేతనంగా పొందుతున్నారు. ఇపుడూ అలాగే ఎక్కడ వేశావే గొంగళి అంటే వేసినచోటనే అన్నట్టువుంది. పోతే విరివిదశలో అంటే పదవీ విరమణ నాటికి రూ. 120 తీసుకొనేట్లు చేశారు. దానివలన ప్రస్తుతపు ఈ వేతన పునర్వ్యవస్థీకరణ ఎంతవరకు లాభించినట్లు ?

గ్రేడ్ 2, గ్రేడ్ 1ల లోని వ్యత్యాసంచూస్తే చాలా విస్మయం కలుగుతుంది. ముఖ్యంగా హిందీ పండితులలోని వ్యత్యాసం చాలా హెచ్చు. గ్రేడ్ 1 రూ. 90 — మూలవేతనంగానూ గ్రేడ్ 2 పండితుని జీతం 45—120 గానూ నిర్ణయించడం జరిగింది. దాదాపు సగం తేడా వుంటానికేమాత్రం బలమైన కారణం కన్పించదు. ముఖ్యంగా హిందీ పండితుల గ్రేడ్ 1,2 విద్యా యోగ్యతలు (హిందీ ప్రచారక్) సమానములు. ఇకపోతే కనీసం 8వ తరగతి(ఇంగ్లీషులో) పాసు అవుతేనే రు. 45— పొందే యోగ్యత వుంటుంది. స్కూలు ఫైనలు పాసు అయి హయ్యర్ ఫారాలలో 24 పీరియడ్సు (వారానికి) పని వుండినవారిని గ్రేడ్ 1 అని 90—200 రు. వేతనం యిస్తున్నారు. ఒకేవిద్యా యోగ్యతలు (జనరల్‌క్వాలిఫికేషన్సుతప్ప) వుండి ఒకే సెకెండరీ పాఠశాలలలో పనిచేస్తూండేవీరిలో ఇంతటి వ్యత్యాసం చూపడం చాల అన్యాయంగా కన్పడుతుంది.

కాబట్టి ప్రభుత్వంవారు హిందీ పండితుల జీత వ్యత్యాసాన్ని పునరాలోచించి న్యాయ నిర్ణయం చేస్తారని ఆశిస్తాను.

ఇట్లు,
కె. సూర్యనారాయణమూర్తి, పెద్దాపురం



ఆచార్య
రాయప్రోలు సుబ్బారావుగారి
"బెంగాలీ జానపద గీతాలు"
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
సంక్రాంతి సంచికలో
చదవండి.

ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ రాజ్

కాంగ్రెస్ పార్లమెంటు పార్టీ పరిశీలకసంఘం ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబర్ 26—

ఆంధ్రప్రదేశ్‌లో నెలకొనివున్న పంచాయతీసమితులు జిల్లా పరిషత్తులు, ప్రాథమిక సెకండరీ విద్యా విస్తృతికి అధికాహారోత్పత్తికి చక్కగా కృషి చేస్తున్నవని, ఉద్యోగులు, ఉద్యోగేతరులు, పౌరులు పంచాయతీరాజ్యపాలనా విధానప్రయోగాన్ని జయప్రదం చేయడానికి సర్వవిధాల శాయశక్తుల శ్రద్ధవహించి పనిచేస్తున్నారని, ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ పరిశీలకసంఘం తన నివేదికలో పేర్కొన్నది.

రాజస్థాన్‌లో వలె ఆంధ్రప్రదేశ్‌లో అన్ని స్థాయిలలోను పంచాయతీ పరిపాలనపట్ల సహకార భావం వెల్లివిరుస్తున్నదని, విద్యావిస్తరణకై పంచాయితీ సమితులు ఎక్కువగా కృషి చేస్తున్నవని పరిశీలకసంఘం తన నివేదికలో పేర్కొన్నది. కాని కొన్నిచోట్ల మాత్రం హరిజనబాలురకు ప్రత్యేకంగా పాఠశాలలున్నవని, ఇది రాజ్యాంగ చట్టం దృష్ట్యా అనభిలషణీయమని కాగా ఈపద్ధతికి స్వస్తి చెప్పాలని, పరిశీలక సంఘం సూచించింది.

కొన్ని ప్రాంతాలలో అస్పృశ్యత అన్నది యింకా ఒక తెగని సమస్యగా వున్నప్పటికీ, హరిజనుల జీవితాభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపబడినవని, పెక్కుచోట్ల హరిజనులకు మంచిమంచి ఇండ్లు నిర్మాణమైనవని, చేతిపనులలో వారికి శిక్షణ యిస్తున్నారని, పరిశీలకసంఘం తన నివేదికలో తెలియపరిచింది.

ఇదివరకు జిల్లాబోర్డులకు సంక్రమించివున్న అధికారాలను యిప్పుడు పంచాయితీ సమితులకు దఖలుపరచబడినవని, ఇది అత్యంత ముదావహమైన విషయమని, జిల్లాపరిషత్తులు పంచాయితీ సమితులు తమ అధికారాలను బాధ్యతలను సక్రమముగా నిర్వహిస్తున్నవని, పరిశీలకసంఘం అభిప్రాయపడింది.

స్థాయీ సంఘాలకు అధ్యక్షులుగా జిల్లాకలెక్టరు కాక, జిల్లాపరిషత్ అధ్యక్షులు మాత్రమే వుండాలనే కోరికను గురించి ప్రస్తావిస్తూ యిట్టి ఏర్పాటుకింకా పరిస్థితులు పరిపక్వం కాలేదని పరిశీలకసంఘం అభిప్రాయపడింది. అయినా పరిశీలక సంఘ సభ్యులు ఈవిషయాన్ని రాష్ట్రప్రభుత్వ దృష్టికి తేగా, జిల్లాకలెక్టర్లు క్రమేపీ, ఈ పదవులనుంచి వైదొలగగలరని ప్రభుత్వం తెలియపరచినట్లుగా, నివేదిక పేర్కొన్నది.

ఉద్యోగేతరులకు పంచాయతీ పరిపాలనా నిర్వహణ పద్ధతులను సుబోధకంచేసి, శిక్షణ గరపడానికై ఒక కార్యక్రమాన్ని రూపొందించి తీరాలని పరిశీలకసంఘం నొక్కిచెప్పింది.

అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ధనం ఎలాగ చేకూర్చగలమనే సమస్యను ఇటు పంచాయితీలుకాని, అటు జిల్లాపరిషత్‌లుకాని, ఆలోచించినట్లు కనబడదని పరిశీలకసంఘం పేర్కొన్నది. విరాళాలను సేకరించడానికి, లేదా పన్నులు వేయడానికి నిధులను సమకూర్చడానికి అని ప్రయత్నం ఏనే లేదని సంఘం విమర్శించింది. ఎంతసేపూ ప్రభుత్వం వద్దనుంచి డబ్బు తెచ్చుకొందామనే తలంపేకాని, స్వశక్తిమీద ఆధారపడి, ప్రభుత్వ భారాన్ని ఎంతో కొంత పంచుకుందామనే ప్రయత్నం కొరవడినదని పరిశీలకసంఘం తన నివేదికలో వక్కాణించింది.

తాముచూచిన కొన్ని బ్లాకులలో చెప్పుకోతగిన కృషి కనుపించినదని, ముఖ్యంగా ఇప్పట్టున ఆరకులోయను పేర్కొనక తప్పదని, కాని తంబళపల్లె, తంకల్లు వంటిచోట్ల పార్టీకక్షలవల్ల పంచాయితీల పని ఎక్కడికక్కడ ఆగిపోయినదని, పరిశీలక సంఘసభ్యులు తమ నివేదికలో పేర్కొన్నారు. అస్తవ్యస్తంగా నడుస్తున్న పంచాయితీలపట్ల ప్రభుత్వం తనకుగల చట్టాధికారాలను ప్రయోగించలేదని, సమితులు కొన్ని తప్పులు చేసినప్పటికీ క్రమక్రమంగా అనుభవంవల్ల తమ దోషాలను దిద్దుకొని సరియైనదారిని అనుసరించగలవని ప్రభుత్వం విశ్వసిస్తున్నందున వాటిపై ఎట్టి చర్య నైకొనలేదని పరిశీలకసంఘం వివరించినది.

తెనాలితాలూకా ఈమని సమితిలోని దుగ్గిరాలలో పశువైద్యశాలకు ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం. శ్రీ పుతుంబాక శ్రీరాములు (యం. యల్. ఏ., ఈమని సమితి అధ్యక్షులు) పశువైద్యశాల భవనదాతలు శ్రీ నిమ్మగడ్డ పున్నయ్య, మంతెన వెంకట్రాజు గార్లు కూడా ఈ చిత్రంలో వున్నారు.

రాయలసీమకు అమెరికా మొక్కజొన్న పిండి

ఐదు వేల టన్నులు గుంటకల్‌కు వచ్చిందని మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 26:—

రాయలసీమలో చౌకధరల దుకాణాలద్వారా పంపకం చేయడానికి అమెరికా మొక్కజొన్న పిండి దాదాపు అయిదు వేల టన్నులు గుంటకల్‌కు వచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఆహారపరిస్థితిని గూర్చి ఇవాళ రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ థామస్‌తో చర్చించారు. తెలంగాణా ప్రాంతంలో పంచడానికి ఇంకో అయిదువేల టన్నుల మొక్కజొన్న పిండిని వెంటనే సరఫరా చేయవలసిందిగా శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ థామస్‌ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత పిండి కావాలంటే అంత మొత్తాన్ని కేంద్రం సరఫరా చేసు ందని శ్రీ థామస్ తెలియజేశారు.

మొక్కజొన్న పిండిని కేంద్ర ప్రభుత్వం బాధ్యతతో గిడ్డంగులలో నిలవచేయడానికి శ్రీ థామస్ అంగీకరించారనీ, ఇలా చేస్తే తరుగుదలను రాష్ట్ర ప్రభుత్వం భరించవలసి ఉండదనీ, దీనికిగాను కావలసిన గిడ్డంగులను రాష్ట్ర ప్రభుత్వం చూపెడితే వాటిలో కేంద్ర ప్రభుత్వం పిండిని నిలవజేయడానికి శ్రీ థామస్ అంగీకరించారనీ ఇవాళ శ్రీ రామచంద్రారెడ్డి తెలియబరిచారు. ఇప్పుడు సరఫరా చేసిన పిండి తృప్తికరంగానే ఉందన్నారు. పారిశ్రామిక ప్రాంతాలలో మొక్కజొన్న పిండి తృప్తికరంగా విడుదల అవుతున్నదనీ, మొత్తంమీద రాష్ట్ర ఆహారపరిస్థితి సంతృప్తికరంగానే ఉందనీ, కోస్తా ప్రాంతంలో పంట బాగానే పండిందనీ, రాయలసీమలోను, తెలంగాణాలోను అనుకున్నంతగా పండలేదనీ శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో ప్యాకేజి పథకం అమలుపరచడానికి చేసిన ఏర్పాట్లు సరిగానే జరిగాయనీ, ఈ కార్యక్రమానికి కావలసిన 75 శాతం ఎరువులు అప్పుడే అందజేశారనీ, మంత్రి తెలియజేశారు. మిగతా 25 శాతం త్వరలో అందుతాయన్నారు.

అధికాహారోత్పత్తికి రాష్ట్రంలో తలపెట్టిన కార్యక్రమం జయప్రదంగా సాగుతుందని విశ్వసిస్తున్నానని మంత్రి చెప్పారు.

ఏలూరుకు నీటి పథకం

ఏలూరు, డిశంబరు 25:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏలూరు పట్టణానికి 5 లక్షల రూపాయలు విలువచేసే నీటి సరఫరా పథకాన్ని ఆమోదించింది.

ఈ పథకంలో ఆరులక్షల గాలన్ల శక్తిగల ఫిల్టర్ బెడ్ నిర్మాణం, రామచంద్రరావుపేటలో ఒక ఓవర్ హెడ్ రిజర్వాయర్ నిర్మాణం అవసరమయ్యేల ఏర్పాటు చేర్చారు.

చైర్మన్ శ్రీ ఎస్. సూర్యనారాయణ ఈ విషయాన్ని డిసెంబర్ 21 న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ అవసర సమావేశంలో తెలియ జేశారు. ఈ స్కీముకు, బస్సుస్టాండ్ అభివృద్ధి స్కీముకు మునిసిపాలిటీయే ఇతరనిధులనుండి ఖర్చు చేయవలసి ఉంటుందని సూచించారు.

కౌన్సిల్ ఈ ప్రతిపాదనను ఆమోదించారు. శనివారపుపేట లెవెల్ క్రాసింగువద్ద, గుడ్సు షెడ్ లెవెల్ క్రాసింగ్‌వద్ద రైల్వే మార్గంమీద ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికయే మొత్తం ఖర్చులో తన వాటాగా రు. 1,25,400 భరించడానికి కౌన్సిల్ సంసిద్ధతను వెల్లడించింది.

మురికిపేటల నిర్మూలనకు సంబంధించిన రు. 2,69,280 లు ఖర్చయే ఏడు స్కీములను కౌన్సిల్ ఆమోదించింది.

రు. 1,71,800 ఖర్చుతో లంకపేటలో హరిజనులకు గృహనిర్మాణానికి ఉద్దేశించిన స్కీము అమలుపర్చడానికి ఆమోదించింది.

ప్రిన్స్ బోనోమ్ ప్రభుత్వానికి లావోస్ రాజు ఆమోద ముద్ర

సావన్నఫోమా ప్రభుత్వాన్ని రద్దుచేసినట్లు ప్రకటన

వియంటియేన్, డిసెంబర్ 26—

ప్రిన్స్‌బోనోమ్ ప్రధానిగా సవనఖేట్‌లో ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వాన్ని తాను ఆమోదించినట్లు లావోస్ రాజు సవంగ్ వత్తన నేడొక ప్రకటన చేశారు. కంబోడియాకు శరణార్థిగా వెళ్ళిన ప్రిన్స్ సౌవన్నఫౌమా తటస్థ ప్రభుత్వాన్ని రద్దుచేసినట్లుగా కూడా లావోస్ రాజు తన ప్రకటనలో పేర్కొన్నారు.

లావోస్ రాజు సవంగ్‌వత్తన్ రేపు యిక్కడకు వచ్చినపుడు పాశ్చాత్య రాజ్యాలపట్ల అభిమానంగల ప్రిన్స్ బోనోమ్ ప్రభుత్వాన్ని ధృవపరచడమో, పునర్నిర్మించడమో జరగగలదని తెలుస్తున్నది.

రాజధానికి ఉత్తరంగా 60 కిలోమీటర్ల దూరంలో యిప్పటికే కొంచెం మందంగానైనా పోరాటం కొనసాగుతునే వున్నదట.

వియంటియేన్‌కు ఉత్తరంగా పథెట్‌లావో బలాలు, కంబోడియాలో 'ప్రవాసిన' వున్న మాజీ ప్రధాని సౌవన్నఫౌమాపట్ల విశ్వాసంకల సైనిక దళాలు వాంగ్ వియంట్, పానోహాంగ్ రంగాన్ని తమ ఆదుపులో వుంచుకొని, మితవాద విప్లవ నాయకుడు జనరల్ ఫూమీ నోసావన్ బలాలను ప్రతిఘటిస్తున్నాయి.

పథెట్‌లావో, సౌవన్న ఫౌమాల బలాలకు కమ్యూనిస్టులు ఆయుధాలను, మందుగుండు సామగ్రిని సరఫరాచేసి బలపరిచారని తెలుస్తున్నది.

కొన్నాళ్ళపాటు ఉభయపక్షాలమధ్య పోరు మందంగానే కొనసాగగలదని యిక్కడి సైనిక వర్గాలవారు అంటున్నారు.

డిసెంబర్ 18 నుంచి 24 వ తేదీలోపుగా పథెట్‌లావో దళాలు పదిమంది ప్రభుత్వ సైనికులను హతమార్చిగాని, గాయపరచిగాని వుంటారని, మూడు రవాణా శకటాలను కూడా ధ్వంసం చేశారని పథెట్‌లావో 'యుద్ధ ప్రకటన'ను ఉదాహరిస్తూ న్యూ చైనా న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

ఇదేసమయంలో ఉత్తర వియత్‌నామ్ ప్రధాని ఫామ్ వాన్ డాంగ్ 1954 నాటి జెనీవాసభకు అధ్యక్షత వహించిన బ్రిటన్, రష్యాలకు ఒక లేఖ వ్రాస్తూ లావోస్ సమస్యా పరిష్కారంలో ఇంకా జాప్యం జరిగితే ఇండో—చైనా, ఆగ్నేయ ఆసియాలలో శాంతిభద్రతలకు ప్రమాదం తప్పదని సూచించారని కూడా ఈ న్యూస్ ఏజన్సీ అన్నది.

ఇండో—చైనా సమస్యపై 1954 లో జరిగిన సమావేశంలో పాల్గొన్న దేశాలను వెంటనే సమావేశపరచాలని పోలెండ్, ఇండియా, కెనడాలకు సభ్యత్వంకల అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని తిరిగి అక్కడి పరిస్థితి పరిశీలనకు నియోగించాలనీ కూడా ఉత్తర వియత్‌నామ్ ప్రధాని సూచించారట.

పెక్కుమంది ప్రభుత్వ సైనికులు పథెట్‌లావో పక్షానికి వచ్చేస్తున్నారనీ, వంతెనలను, రోడ్లను ధ్వంసం చేస్తూ ప్రజలు పథెట్‌లావో బలాలకు తోడ్పడుతున్నారని కూడా న్యూ చైనా న్యూస్ ఏజన్సీ తన ప్రకటనలో పేర్కొన్నది.

లంకలోబాంబుప్రయోగాలు

కొలంబో, డిసెంబరు 26:— కలేలియా, వెనాలా అనే రెండు గ్రామాలలో నిన్నడు గృహదహనాలు, బాంబు ప్రయోగాలు జరిగిన తొమ్మిదిమంది అరెస్టు చేయబడ్డారు. ఈ రెండు గ్రామాలు ఇక్కడికి ఉత్తరంగా 25 మైళ్ళ దూరాన రోమన్ కేథలిక్కులు ఎక్కువగా వున్న నెగాంబో ప్రాంతంలో ఉన్నవి.

ఈ రెండు గ్రామాలలోను ఆరు ఇళ్ళు కాల్చి వేయబడినట్లు ఇవాళ పోలీసు వ్యవహారాల అధికార ప్రకటన తెలియజేస్తున్నది.

తాజా వార్తలు

సవూదీ అరేబియాకు తాత్కాలిక రాజ్యాంగం

జిడ్డా, (సవుదీ అరేబియా), డిశంబరు 26:— తాము ఏర్పాటు చేయాలనుకుంటున్న జాతీయ అసెంబ్లీ నూతన రాజ్యాంగాన్ని రూపొందించే లోపల తాత్కాలిక రాజ్యాంగాన్ని ఒకదానిని సవుదీ అరేబియా రాజు సవూద్ ప్రవేశపెట్టినట్లు మక్కా రేడియో ప్రకటించింది.

కివూ ప్రభుత్వాధికారుల అరెస్టు

లియోపాల్డ్‌విల్లీ, డిశంబరు 26:— లుముంబా అనుయాయుల స్వాధీనమైన స్టాన్లివిల్లీనుంచి సిన్న కమాండో దళాలు ప్రక్కనే వున్న కివూరాష్ట్ర రాజధాని బుకావూ నగరంలో ప్రవేశించి అక్కడకి ప్రా రాష్ట్ర ప్రధాని మిరూహౌలేనపే ప్రభుత్వాధికారుల నందరినీ అరెస్టు చేసినట్లు మిత్రరాజ్య సమితి ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు.

స్టాన్లివిల్లీకి కైరో సేన

కయిరో, డిసెంబరు 26:— యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, కాంగోలో తన సైన్యాన్ని స్టాన్లీవిల్లీ రాజధానిగా ఏర్పాటుచేసుకున్న కాంగోలీస్ ప్రభుత్వాధీనంలో వుంచనున్నదని లౌజా ఎల్ యూసఫ్ పత్రిక ఇవాళ సూచించింది.

ఫ్రెంచి వైమానికులసమ్మె విరమణ

పారిస్, డిశంబరు 26:— డిశంబరు 9 నుంచి సమ్మె చేస్తున్న ఎయిర్ ఫ్రాన్స్ బోయింగ్ 707 విమాన చోదక వైమానికులు, ఇతర సిబ్బంది రేపటినుంచి తిరిగి పనిలో ప్రవేశించనున్నట్లు, నేటిరాత్రి ప్రకటించారు.

కైరోలో బెల్జియన్ వస్తువులస్వాధీనం

కైరో, డిశంబరు 26:— అంతర్జాతీయ బిట్సు కంపెనీ ఈజిప్షియన్ శాఖ కేంద్రాన్ని నేడు ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం స్వాధీనం చేసికొన్నది. ఇందులో బెల్జియన్‌కు చెందిన [illegible] తోలింగులను, స్లీపర్‌లను తన వశం చేసుకొన్నది.

విచ్ఛిన్నకరధోరణులకు ఇకనైనా స్వస్తిచెప్పాలి

అఖిల భారత యువజన కాంగ్రెస్ మహాసభలో శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

జయపూర్, డిసెంబరు 25:—

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడిచ్చట అఖిలభారత చతుర్థ యువజనకాంగ్రెస్ మహాసభను ప్రారంభిస్తూ "విచ్ఛిన్నకర ధోరణులకు స్వస్తిచెప్పి ప్రజాస్వామ్య పరిరక్షణకు, భారత దేశపు సమైక్యతాభివృద్ధులకు పటుతర దీక్షతో పాటుపడవలసినదిగా" యువజనుల నుద్బోధించారు.

ప్రస్తుతం మన ఎదుట ఆర్థిక పారిశ్రామిక సాంఘికాభివృద్ధికి సంబంధించిన పెక్కు సమస్యలున్నప్పటికీ, దేశసమైక్యతను సాధించడం ఎలాగ అనేదే ప్రధాన సమస్య అని, కనుక దీనిని సాధించడానికై యువకులందరు దృఢసంకల్పంతో ముందుకు రావాలని ఆయన ఉద్బోధించారు. దేశంలో సమైక్యత అంటూ నెలకొనివుంటే, ఆర్థిక సాంఘిక పారిశ్రామిక రంగాలలో సాధించిన అభివృద్ధిని, మనం చక్కగా ఉపయుక్తం చేసుకోవడానికి వీలుకలుగుతుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. అనేకదేశాలలో ప్రజాస్వామ్యం విఫలమై పోయినదని, దానిని మన దేశంలో మొక్కవోకుండ, పరిరక్షించ వలసిన అగత్యమెంతైనా వున్నదని, యువకులు నిర్మించుకొన్న ఈవ్యవస్థను చెక్కు చెదరకుండ వారే సంరక్షించుకోవాలని ఆయన ఉద్బోధించారు.

స్వాతంత్ర్య సముపార్జనానంతరం, భారత దేశం, ఆర్థికంగా, పారిశ్రామికంగా, విద్యాత్మకంగా, చెప్పుకోదగిన పురోగతిని సాధించగలిగినదని, కాని దురదృష్టవశాత్తూ, సమైక్యతను సాధించుకొనడంలో వెనుకబడి ఈడిగిలబడుతున్నదని ఆయన తమవిచారాన్ని వెలిబుచ్చారు. "భాషావాద తదితర సంకుచిత తత్వాలను పురస్కరించుకుని మన ప్రజలు యింకా యుదేవిధంగా తమలోతాము పెనుగులాడుతూ వుంటే, ఇక వీటికి అంతు ఎక్కడ?" అని ఆయన ప్రశ్నించి, వీటికి స్వస్తి చెప్పి దేశాన్ని చక్కబరచుకోవడానికి ప్రజలు దీక్ష వహించాలని ఉద్బోధించారు.

ఈ యువజన కాంగ్రెసు మహాసభకు దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి మూడువేల మందికి పైగా ప్రతినిధులు హాజరయారు. కెన్యా, నార్త్ రొడీషియా, మలయా, బ్రిటన్, అమెరికా, ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లేవియాల నుంచి సౌహార్ద్ర ప్రతినిధులు మహాసభకు విచ్చేశారు. విదేశాలనుంచి వచ్చిన సౌహార్ద్ర ప్రతినిధులు తమదేశ శుభాకాంక్షలను అందచేశారు.

అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన కెన్నడీ మహాసభ జయప్రదం కావాలని కాంక్షిస్తూ ఇలా సందేశం పంపించారు: "భారత దేశంలోనే కాక ప్రపంచ మంతటా నూతన తరానికి చెందిన యువకులు వహిస్తున్న అత్యంత ప్రధానపాత్రకు యువజన కాంగ్రెసు ఒకచిహ్నం. భారతదేశ అమెరికాలలోని నూతన తరముల ప్రజలమధ్య ప్రత్యేకమైన సన్నిహిత సంబంధం వున్నది. రానున్న సంవత్సరాలలో మన ఉభయ దేశాల ప్రజలు సమష్టిశ్రేయోభివృద్ధికై కావించవలసిన పనులు అనేకం వున్నాయని నాకు తెలుసును."

తృతీయ ప్రణాళిక నాటికి స్టెర్లింగ్‌నిల్వలు

రు. 185 కోట్లతో ప్రారంభించాలని సంకల్పం

న్యూఢిల్లీ, డిసెంబరు 24:— తృతీయ ప్రణాళిక ప్రారంభమయ్యేనాటికి 185 కోట్ల రూపాయల మేరకు స్టెర్లింగు నిల్వలను పెంచాలని భారతప్రభుత్వం భావిస్తూ ఉంది.

1961 నుండి తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కానున్న విషయం అందరికీ తెలిసిందే. స్టెర్లింగ్ నిల్వలను 200 కోట్ల రూపాయల మేరకు పెంచాలని మొదట ప్రభుత్వం తలపెట్టింది. భారతదేశానికి ఆర్థిక సహాయం చేయడానికి పారిస్‌లో ఇటీవల జరిగిన పాశ్చాత్య రాజ్యాల సమావేశంలో కూడా ఈ విషయమై చర్చించారు. తృతీయప్రణాళికను 200 కోట్ల రూపాయల స్టెర్లింగు నిల్వలతో ప్రారంభించడం సాధ్యంకాదని ఈ దేశాలు అభిప్రాయపడ్డాయి. ద్వితీయప్రణాళిక చివరిదశలో త్వరిత గతిని అభివృద్ధి కార్యక్రమాలను సాగించేటప్పుడు, 200 కోట్ల రూపాయలమేరకు స్టెర్లింగ్ నిల్వలను సమకూర్చుకోవడం సాధ్యం కాదని ఈ దేశాలు సలహా యిచ్చాయి.

తృతీయ ప్రణాళిక మొత్తం కేటాయింపు

ఎక్కువవకాగల అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబరు 25:— తృతీయ ప్రణాళిక మొత్తం కేటాయింపును పునః పరిశీలించి ఖండితమైన ఒకనిర్ణయానికి రావడానికై జాతీయాభివృద్ధి మండలి జనవరి 14, 15వ తేదీలలో ఇక్కడ సమావేశంకానున్నది. ప్రస్తుతం తృతీయ ప్రణాళికకై కేటాయించిన మొత్తం 1,02,000 కోట్లు ఎక్కువవలయే అవకాశం కనుపిస్తున్నది.

వ్యవసాయాభివృద్ధికై ఇదివరకు 625 కోట్లు కేటాయించారు, ఇది 685 కోట్లకు పెరగవచ్చును.

విద్యార్థి శరణార్థులకు విద్యా సౌకర్యాలు

కేంద్రంచే 3.66 కోట్లు మంజూరు

న్యూఢిల్లీ, డిసెంబరు 25:— తూర్పు పాకిస్తాన్‌నుంచి తరలివచ్చిన విద్యార్థులకు కళాశాల విద్యాభివృద్ధికై, పునరావాస మంత్రిత్వశాఖ 3కోట్ల 66 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

ఇందులో ఏనాటికి 66 సంతుల ద్రవ్యం నూతన కళాశాలలను నెలకొల్పడానికి వెచ్చించవలబడుతుంది. మిగిలిన ద్రవ్యం, విద్యార్థులకు స్టయిపెండు లిస్తారు.

నాగా తిరుగుబాటు దార్ల వైఖరిలో మార్పు

కొహిమా, డిశంబర్ 25 :— నాగజాతి ప్రజలకు ప్రత్యేకంగా స్వతంత్ర ప్రభుత్వాన్ని నెలకొల్పాలన్న నాగ తిరుగుబాటు దార్ల వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తున్నదని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు. ఇటీవలనే విదేశ పత్రికా విలేఖరులు, మరికొందరు భారతీయ విలేఖరులు కొహిమా, ట్యూన్‌సాంగు ప్రాంతాలలో పర్యటించారు.

ఈ విలేఖరులను కొందరు నాగ తిరుగుబాటుదారుల ప్రతినిధులు కలుసుకున్నారు. నాగ జాతివారికి వెంటనే ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచాలని నాగ ప్రజా ప్రతినిధుల సభ కోరుతూవుంది. భారత ప్రభుత్వం యీ విషయంలో జాగు చేయరాదని వీరు చెబుతున్నారు. ప్రత్యేక రాష్ట్రం నెలకొల్పడంలో జాగు జరుగుచున్నందుకు నాగ ప్రజా ప్రతినిధుల సభవారు అసంతృప్తిని వెల్లడిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి నాగ ప్రజా ప్రతినిధుల సభతో కేంద్ర ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకొన్న విషయం తెలిసినదే.

తమ పర్యటన సందర్భంలో పత్రికా విలేఖరులు నాగజాతి ప్రజలలో అన్ని వర్గాలవారిని కలుసుకున్నారు. కొహిమాలో ఫిజో అనుచరులు కొందరు పత్రికా విలేఖరులను కలుసుకొని ఫిజోతోనే భారత ప్రభుత్వం ఒప్పందానికి రావలసి వుంటుందని స్పష్టం చేశారు.

త్యాగానికి పెట్టినదిపేరు పండిత మాలవ్యాజీ

99వ జయంత్యుత్సవసభలో శ్రీ పంత్ కైమోడ్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 25:— పండిత మదన మోహన మాలవ్యా తొంబదితొమ్మిదవ జయంత్యుత్సవ సభ నేడిక్కడ లోక్ సభ స్పీకర్ శ్రీ అనంతశయనం ఆయ్యంగార్ అధ్యక్షతన జరిగింది. కేంద్ర హోంమంత్రి శ్రీ పంత్ మాలవ్యాజీ నిలువెత్తు చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ "పవిత్రతకు, త్యాగానికి మాలవ్యాజీ పెట్టినది పేరని, ఆయన [illegible] త్యాగం నిరుపమానమైనదని" జోహారు లర్పించారు.

ఢిల్లీలో గురుగోవింద్ సింగ్ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, డిశంబరు 24:— రాజధానిలో సిక్కులు నేడు గురుగోవింద్ సింగ్ జన్మదినోత్సవం జరిపారు. 'గురుగ్రంథ్ సాహిబ్'ను నగర వీధులలో వూరేగించారు. కాశ్మీరులో కూడా నేడు గురుగోవింద్ సింగ్ జన్మదినోత్సవం అత్యంత వైభవంగా జరిగినట్లు శ్రీనగర్ వార్తలవల్ల తెలుస్తున్నది.

బెల్జియంలో అన్ని వైపులా చీకటి తెరలు

సమ్మె ఫలితంగా పారిశ్రామిక ప్రతిష్ఠంభన

బ్రస్సెల్స్, డిసెంబర్ 25:—

ప్రభుత్వం తలపెట్టిన వ్యయకర్తన చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె ఫలితంగా బెల్జియం నేడు పారిశ్రామిక ప్రతిష్ఠంభనను ఎదుర్కొనవలసి వచ్చింది. ఫ్యాక్టరీ కూతలతో, దీపాలతో, రైళ్ల రాకపోకలతో అహర్నిశలూ, జీవం తొణికిసలాడే దేశం యావత్తూ నేడు మాటుమణిగి పోయిందా అని అనిపిస్తున్నది.

విద్యుచ్ఛక్తి శాఖసిబ్బంది సమ్మెచేస్తున్నందువల్ల, ప్రతినిత్యం రాత్రివేళల దీపావళి ఉత్సవం జరుపుకొంటున్నట్లు కనుపించే బ్రస్సెల్స్ నగరం నేడు అంధకారానికి ఆలవాలమైపోయింది.

చీకటి నిండిన నగరవీధులలో, సందులలో గొందులలో, నేడు సాయుధ సైనికదళాలు, కావలా కాస్తున్నవి.

సోషలిస్టుల నాయకత్వం క్రింద ఉన్న కార్మిక సంఘాలు నేడు దేశవ్యాప్తంగా బహిరంగసభలు జరిపాయి.

కాథలిక్కుల నాయకత్వంలో ఉన్న కార్మిక సంఘాలవారు కూడా సోషలిస్టు సమ్మెదారులతో చేతులు కలపడం జరిగితే, గాస్టెన్ ఐస్కెన్ ప్రభుత్వం పేకమేడలా కూలిపోతుందని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

రైళ్ళ రాకపోకలు నిలుపుదల

దేశవ్యాప్తంగా రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి.

ఉత్తర బెల్జియమ్ నగరాలలో మాత్రం అక్కడక్కడా చెదురుచెదురుగా కొన్ని రైళ్ళుమాత్రం నడుస్తున్నవి.

ఘనా, గినియా, మాలి యూనియన్‌గా ఏర్పాటు

శిఖరాగ్ర సమావేశంలో నిర్ణయం జరిగినట్టు అధ్యక్షుల సంయుక్త ప్రకటన

కోనాక్రై, గినియా, డిసెంబర్ 24:—

ఘనా, గినియా, మాలిలు కలిసి ఒక యూనియన్‌గా ఏర్పడడానికి అంగీకరించినవని, ఆ దేశాల ప్రెసిడెంటులు నేడొక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

సంయుక్త ప్రకటనలో ఈ క్రింది వివరాలు పేర్కొనబడినవి.

"ఈ ఒప్పందం ప్రకారం మూడు దేశాలు ఒకే విధమయిన ఆర్థిక ద్రవ్య విధానాలను అనుసరిస్తాయి. ఇతరదేశాలకు రాయబారులను పంపే విషయంలో మూడుదేశాలు ఒకే రాయబారిని పంపగలవు." ఘనా, గినియా, మాలి ప్రెసిడెంటుల శిఖరాగ్ర సమావేశ ఫలితంగా ఈ నిర్ణయం జరిగింది. ఘనా, గినియాలలో గతేడాది యూనియన్‌గా ఏర్పడ్డాయి. ఇటీవల మాలీ ఘనాల పరస్పరసహకార ఒడంబడికల ఫలితంగా ఈ యూనియన్‌లో యిప్పుడు మాలీకూడా చేరటం జరిగింది.

ఈ ఒప్పందాన్ని అనుసరించి మూడు రాజ్యాల అధినేతలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావలసి ఉంటుంది.

ఆచార్య వినోబా

దుర్గాపతి, డిసెంబరు 25:— ఆచార్య వినోబాభావే నేటి ఉదయం ఉత్తరప్రదేశ్‌నుంచి ఢిల్లీర్ రాష్ట్రానికి విచ్చేశారు. ఆయన దుర్గాపతి చేరుకోగానే వెయ్యిమందికి పైగా భూదానోద్యమ నాయకులు కార్యకర్తలు స్వాగతమిచ్చారు.

ఆఫ్రికారాజ్యాల శిఖరాగ్రసభ

కైరో, డిసెంబర్ 26:— జనవరి 3 న రాబట్‌లో జరుగనిన ఆఫ్రికా రాజ్యాల శిఖరాగ్ర సభలో పాల్గొనడానికి ప్రెసిడెంట్ నాజర్ అంగీకరించారని, మధ్యప్రాచ్య వార్తా సంస్థ తెలుపుతున్నది. ఐక్య అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ ఫజీ, అధ్యక్ష వ్యవహారాల మంత్రి శ్రీ ఆలీసబ్రీలు కూడా ప్రెసిడెంట్ నాజర్‌తోపాటు సభకు హాజరుకాగలరట.

మోహరాన్, డిసెంబర్ 25:— మోహరాన్‌కు ఉత్తరంగావున్న 'షేప్‌షాక్'— బొగ్గుగనిలో నిన్నరాత్రి సంభవించిన ప్రేలుడు ఫలితంగా 21 మంది గని కార్మికులు మరణించినట్లు నేడే అధికారరీత్యా ప్రకటించబడింది.

మరి 70 మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుబడిపోయి వుండవచ్చుననుకొంటున్నారు.

గరీబ్ — ఇళ్ల యజమానుల మనస్తత్వం



"ఇంటి యజమాని చెప్పబోతున్నారు [illegible] కాని మనసంగతి బాగా తెలిసిన కొందరు పెద్ద మనుష్యులపేర్లు చెప్పమంటున్నారు [illegible]." "[illegible] తెలిసిన పెద్ద [illegible]." "[illegible] లాయరును నేను ఎరుగుదును." "ఓ వెర్రివాడా, ఇళ్ల యజమానుల సంగతి నీకు తెలియలేదు: వాళ్ల తమ యిళ్లను ముక్కు మొహం ఎరగని కొత్తవాళ్లకైనా ఇస్తారుగాని, లాయర్లతో సంబంధం గలవారికి మాత్రం యివ్వడానికి యిష్టపడరు!"



రేడియో

బుధవారం, డిశంబరు 28
శక. 1882 పుష్య 7

హైదరాబాద్-ఎ 405.4 మీ

6—30 సుప్రభాత్ 6—40 భక్తిరంజని: వెంకటేశ్వర సుప్రభాతం, 7—0 తె. వా., 7—15 పి. ఎస్. లక్ష్మి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కామోద్. మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1—00 మహిళా సమాజం, 1—30 పాండురంగ్ పరాడే: సితార్ బృందావన్ సారంగ్. 1—50 తె. వా., 2—00 పాండురంగ్ పరాడే: సితార్. 2—10 ఇం. వా., 2—20 పాండురంగ పరాడే: సితార్ 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో నాటిక: ఘజల్, 7—00 తె. వా., 7—15 ప్రవాస్ రామచరిత మానసము: సీతారాముల వివాహం, తులసీ రామాయణ పఠనం (తెలుగు వ్యాఖ్యతో), రామమూర్తి 'రేణు' 7—30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఇం. వా., 10—00 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే) 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె. 2—00 పి. ఎస్. లక్ష్మి, 2—30 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 వార్తావాహిని, 9—30 హైదరాబాద్ ఎ వలె. 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 తిరుప్పావై, 6—40 భక్తిరంజని(హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ ఎ వలె 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికులకార్యక్రమము, 1—00 మహిళాసమాజం (హైదరాబాద్‌నుండి రిలే), 1—30 లలితసంగీతం, 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే), 10—00 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే) 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 టి. ఎస్. కృష్ణన్, టి. ఎస్. మణి: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—10 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 పర్వతవర్ధిని బాలసుబ్రహ్మణ్యం: వీణ, 7—15 త. వా., 7—30 సంగీతోత్సవం, 9—00 పాటురవ్, 9—30 సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీత మంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, సాయంత్రం, 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 సంగీతోత్సవం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 10—00 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

భద్రాద్రిలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భద్రాచలం, డిశంబరు 21 :— శ్రీ భద్రాచల సీతారాములవారి ధనుర్మాసాధ్యయన మహోత్సవ కార్యక్రమం: 28—12—60 (బుధవారం)

తెల్లవారుజామున: 1 గం. ప్రబోధసేవ— సుప్రభాతం — సంకీర్తనలు, 2 గం. శ్రీ సీతారాముల మూలవరులకు శ్రీ భక్తరామదాసు(తహశీలుదారు) గారి తరుపున స్థానిక తహశీలుదారు, వారి ఆఫీసు సిబ్బంది ప్రథమ పూజలు చేయుదురు. 2—30 నుండి: గర్భాలయంలో ధర్మదర్శనం ప్రత్యేక దర్శనములు, ఉదయం: 4—00 గం.లకు బాలభోగము, 5—00 ఏకాదశి మంటపంలో వైకుంఠరాముని అలంకరణ. 5—30నుండి 6—00 వైకుంఠద్వార దర్శనం: 6—00 నుండి 2—00 వర్కు, తిరువీధి సేవ — గిరి ప్రదక్షిణం, మధ్యాహ్నం: 5—00 నుండి 6—00 వర్కు: తరంగ కాలక్షేపం, 6—30 నుండి 10—00 వర్కు శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి గారిచే రామాయణ పురాణ కాలక్షేపం.

1962 జనరల్ ఎన్నికలకు తమిళనాడు సెలక్షన్ కమిటీ

నెల్లూరు, డిశంబరు 25:— 1962 జనరల్ ఎన్నికలకు అభ్యర్థులను ఎంపుకొనేందుకై ఏడుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించినట్లు నే డిక్కడ తమిళనాడు కాంగ్రెసు కమిటీ సమావేశంలో ప్రకటించారు. సభ్యులు: శ్రీయుతులు కె. కామరాజు, ఒ. వి. అలగేశన్, సి. సుబ్రహ్మణ్యం, ఎం. భక్తవత్సలం, పి. కక్కన్, టి. టి. కృష్ణమాచారి, తిరుచ్చి అరుణాచలం.

కాంగ్రెస్‌హైకమాండ్‌కు త్వరలో పళ్లంరాజు లేఖ

—: x :—

పార్టీ నిబంధనావళిని ధిక్కరిస్తున్న వ్యక్తులనుగురించి వ్రాయనున్నట్లు ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) భీమవరం, డిసెంబరు 25:—

ఆంధ్ర కాంగ్రెసులోని కొందరు బాధ్యతగల వ్యక్తులు పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న విషయాన్ని కాంగ్రెసు హైకమాండు దృష్టికితెస్తూ త్వరలో ఒక లేఖను వ్రాయదలచానని ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎమ్. పళ్లంరాజుగారు నిన్న ఇక్కడ అన్నారు.

భీమవరం తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర కాంగ్రెసులోనివివాదాలు రెండు నెలలో సమసిపోగలవని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. కాంగ్రెసు కార్యకర్తలు శ్రమకోర్చి పనిచేయాలని శ్రీ పళ్లంరాజు సలహాయిచ్చారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో మంచిపేరు కాంగ్రెసు సలహా మేరకు శాసనసభ్యులుగా పోటీచేయుడానికి అభ్యర్థులను ఎన్నుకోవడం జరుగుతుందని శ్రీ పళ్లంరాజు గారు పేర్కొన్నారు. రాష్ట్రమంత్రివర్గ విస్తరణ గురించి ప్రస్తావిస్తూ ఇటీవలనే శ్రీ బ్రహ్మయ్య, శ్రీ చెన్నారెడ్డి గార్లు తనతో ఈవిషయమై సూచించారని శ్రీ పళ్లంరాజుగారు పేర్కొన్నారు. మంత్రివర్గ విస్తరణ జరగాలన్న సూచనకు ముఖ్యమంత్రి ఆమోదించారని, అయితే ముందుగా రాష్ట్ర కాంగ్రెసులోని విభేదాలు పరిష్కరించబడాలని సూచించారని ఆయన అన్నారు.

మంత్రివర్గంపై ఆరోపణలను వ్రాతమూలకంగా తనకు అందజేస్తే తాను విచారణ జరుపగలనని శ్రీ పళ్లంరాజుగారు స్పష్టం చేశారు.

పౌరసన్మానం

భీమవరం మునిసిపాలిటీవారు శ్రీ పళ్లంరాజు, శ్రీ సత్యనారాయణ రాజు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గార్లకు పౌరసన్మానం జరిపారు. మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ నాచు వెంకట్రామయ్యగారు సన్మానపత్రాన్ని చదివారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు తమకు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ మునిసిపాలిటీలు తమ అధికారాలను దుర్వినియోగపరచరాదని సలహా యిచ్చారు. మురికిపేటల నిర్మూలనకు మునిసిపాలిటీలకు ప్రభుత్వం తోడ్పడగలదని శ్రీ సంజీవయ్యగారు హామీ యిచ్చారు.

ఆ తరువాత బహిరంగసభ జరిగింది. బహిరంగ సభలో ప్రసంగిస్తూ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు తాను వ్రాసిన లేఖకు సమాధానమివ్వలేదని విమర్శించారు.

అరియకుడి ప్రత్యేక ఫణితి

మద్రాసు, డిసెంబరు 24 :— ఈ సంవత్సరం గానసభలు అరియకుడి పంచరత్నాలతో ప్రారంభమయ్యాయి. "ఎందరో మహానుభావులు" కృతిని వారి ప్రత్యేక శైలిలో పాడారు.

సంగీతఅకాడమీ ఏర్పాటుచేసిన సమావేశములో మామూలు ఉపన్యాసాలు అయిన పిమ్మట అధ్యక్షులు శ్రీ టి. కె. జయరామఅయ్యర్ అధ్యక్షోపన్యాసం చేశారు. నాయుడీనం కొంచెం సేపు వినిపించారు. వారిశిష్యుడు శ్రీతిరువెళ్ళూరు సుబ్రహ్మణ్యం జంటవాద్యంతో పాల్గొన్నారు. హార్మోనికుడు శ్రీ కరైకుడి ముత్తుఅయ్యర్ శంకరాభరణం బ్రహ్మాండంగా వినిపించారు. వైణికుల ప్రక్కను మృదంగం వాయించడంలో శ్రీ ముత్తుఅయ్యరుకు, ఎక్కువ అనుభవమువుంది. వీరి మృదంగ వాయిద్యం అలంకారమని చెప్పాలి.

శ్రీ కారుకురిచి అరుణాచలం కార్యక్రమం ఆకర్షణీయమయినది. వారి గురువులైన స్వర్గీయ రాజరత్నం పిళ్లై పేరును శిష్యుడు నిలబెడుతున్నాడు.

గురువుగారి తోడిరాగపు ప్రతిధ్వనులు వినిపిస్తాయి. గాలిలో "ప్రణమామ్యహం" ప్రత్యేకించి వారి అలవాట్లు కొద్దిపాటి విసుగుదు జనింపచేశాయి. అయితే, వీరిపాట మొత్తంమీద హాయిగా ఉంది.

శ్రీ మీనాక్షిసుందరం పిళ్లై కుమారుడు శ్రీ షణ్ముఖ వడివేల్ కార్యక్రమం మరొక ఆకర్షణ. తండ్రిప్రతిభ కొడుకులో తాండవించింది.

తూర్పుజర్మనీ, ఇజ్రాయల్ ఉభయ వియత్నాంలతో దౌత్య సంబంధాలు

ఆర్థికకారణాలవలన సాధ్యంకావడం లేదని ప్రధాని నెహ్రూ వివరణ

న్యూ ఢిల్లీ, డిసెంబరు 22:— తూర్పుజర్మనీ, ఇజ్రాయల్, ఉభయ వియత్నాంలతో యింతకాలం ఇండియా దౌత్య సంబంధాలను కుదుర్చుకోని విషయం నేడు రాజ్యసభ ప్రశ్నోత్తర సమయంలో ప్రస్తావనకు వచ్చింది.

తమతో దౌత్య సంబంధాలను కుదుర్చుకోవలసిందిగా వివిధ దేశాలు భారతదేశాన్ని మరీ మరీ కోరుతున్నాయనీ, అయితే ఆర్థిక కారణాలవల్లనూ, తగిన సిబ్బంది లభించని కారణంగానూ ఇండియా మిన్నకుండవలసి వస్తున్నదని ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

1959 లోనూ, 1960 నవంబరు 1 వ తేదీ వరకున్నూ కొలంబియా, వెనిజులా, లైబీరియా, గినియా, ఫిన్‌లండ్ దేశాలతో భారతదేశం దౌత్య సంబంధాలను కుదుర్చుకొన్నదని అంతకుముందు శ్రీమతి లక్ష్మీమీనన్ ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు.

పేద పిల్లలకు 10 వ తరగతివరకు ఉచిత విద్యాబోధన

మద్రాసు ముఖ్యమంత్రి ప్రకటన

నెల్లూరు, డిశంబరు 24:— వచ్చే విద్యా సంవత్సరం నుండి 10 వ తరగతి వరకు బీదవిద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన జరుగుతుందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ నేడు యిక్కడకు సమీపంలో గల తొళ్ళపాలయం గ్రామంలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

కులమత సంస్థల పలుకుబడి

నిరోధించడానికై కాంగ్రెసు పార్లమెంటరీపార్టీచే కమిటీ నియామకం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 22:— దేశంలో నానాటికి పెరిగిపోతున్న కులమత సంస్థల పలుకుబడిని అరికట్టడానికి తగుచర్యలు సూచించే నిమిత్తం ఏడుగురు సభ్యులతోకూడిన ఒక ఉప సంఘాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నియమించింది.

ముస్లిములకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఇటీవలనే కేరళ ముస్లిమ్‌లీగు, జమాయక్ ఉల్ ఉలేమా పార్టీ తీర్మానాలు చేశాయి. ఈ తీర్మానాలను దృష్టిలో పెట్టుకొని కులమత సంస్థల పలుకుబడిని అరికట్టడానికి తీసుకోవలసినచర్యలు గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం చర్చించింది. ఈ కమిటీలో డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్, శ్రీ ఎ. పి. జైన్, శ్రీ మహావీర్‌త్యాగి, శ్రీ గురుముఖ్ సింగ్, శ్రీ రామ్‌సుభగ్, శ్రీ షా నవాజ్‌ఖాన్, శ్రీ ఎ. యమ్. తారిక్ సభ్యులుగా ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాఫీడీలర్సు అసోసియేషన్‌లో కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ హాలహర్వి సీతారామరెడ్డిగారి గౌరవార్థం ఇటీవల విజయవాడలో విందుచేసినప్పటి చిత్రం.

శ్రీ ఫతేసింగ్ ఆరోగ్యం

క్రమక్రమంగా క్షీణిస్తున్నట్లు వార్తలు

న్యూఢిల్లీ, డిశంబర్ 25:— పంజాబీ సుబా ఆందోళనోద్యమ సందర్భంలో నిరశన వ్రతం ప్రారంభించిన సర్దార్ ఫతేసింగు ఆరోగ్యం క్రమక్రమంగా క్షీణిస్తున్నది. నిరశన వ్రతాన్ని 15, 20 రోజులలో విరమించక పోయినట్లయితే ఆయన జీవితానికి ప్రమాదం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఆయన ఆరోగ్యం దృష్ట్యా ఆకాలీదళ నాయకుల వైఖరిలో కాస్త సడలింపు వచ్చినదని, పంజాబీ సుబా నిర్మాణం వెంటనే జరగాలని పట్టుపట్టక యింకొక ఏదైనా పరిష్కారానికి ఆతురత చూపుతున్నారని తెలియ వస్తున్నది.

ఫిలిప్పైన్సు విమానం కూలి 25 మంది మృతి

మనీలా, డిసెంబరు 22:— 34మంది ప్రయాణీకులతో ముగ్గురు సైనికులతో వెళుతున్న ఫిలిప్పైన్ విమానం ఒకటి నేడు సెబునగర విమానాశ్రయ పరిసరాలలోకూలి కాలిపోయింది. విమానంలోఉన్న వారిలో 9మంది మాత్రమే బ్రతికారని మొదటి వార్తలు చెబుతున్నాయి.

మనీలాకు 350 మైళ్ళదూరంలోఉన్న సెబు నగరవిమానాశ్రయంనుంచి బయలుదేరిన మూడు నిమిషాలలోనే ఈ విమానానికి ఈ సంఘటన జరిగిందట. కూలిపోయినప్పుడు ఈ విమానం 250 అడుగుల ఎత్తున మాత్రమే ఉన్నదని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

'పదవీకాంక్ష వదలి సేవాతత్పరులు కండి'

—: x :—

తాడేపల్లిగూడెం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ పళ్లంరాజు ప్రబోధం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తాడేపల్లిగూడెం, డిసెంబర్ 24:—

"పదవీ కాంక్షతో యిటీవల చాలామంది సంస్థలోకి రావటంవల్ల, కాంగ్రెసు ప్రతిష్ఠ దెబ్బతింటూంది. సేవా తత్పరతతో రావటం లేదు. సుగంధ పుష్పాలు చేర్చినంత మాత్రంచేత మాలద్వారా త్రాడుకు కూడ ఆ వాసన ఎల్లా అబ్బుతుందో అదే విధంగా పదవీకాంక్షతో జేరేవారినికూడా మార్చేందుకు ప్రయత్నించి సేవాతత్పరత అలవాటు చేయాలి. కుటుంబంలో ఆఖరివారు, పెద్దవారితో ఏ పనికయినా పోటీ చేయ ప్రయత్నిస్తే, వారినే ఆ పనిని చేయమని పెద్దవారు త్యాగ బుద్ధి చూపించినట్లయితే అతిత్వరలో, మంచి చెడులు వారి అనుభవం లోకి వస్తాయి" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, [అటవీ శాఖా మంత్రి] అయిన శ్రీ మల్లిపూడి పళ్లంరాజు స్థానిక కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు అటవీశాఖమంత్రి శ్రీ మల్లిపూడి పళ్లంరాజు శ్రీయుతులు వీరమాచనేని వెంకటనారాయణ (జిల్లా కాంగ్రెసు కార్యదర్శి) శ్రీ మూర్తిరాజు ప్రభృతులు వెంటరాగా గణపవరం నుంచివచ్చారు.

శ్రీయుతులు తుమ్మలపల్లి వీరభద్రరావు యస్.కె.వి. కృష్ణావతారం, రుద్రరాజు రామలింగరాజు, వెలగల ధనిరెడ్డి, కోడే అప్పారావు ప్రభృతులు స్వాగతంయిచ్చి పూలమాలాలంకృతుల చేశారు.

శ్రీ పళ్లంరాజుగారు మాట్లాడుతూ యింకా యిలా అన్నారు:

"ఈనాడు మనం సమావేశమయింది, కాంగ్రెసు సిద్ధాంతములను సరిగా అవలంబిస్తున్నామా లేదా అనేది ఆలోచించడమునకు తప్ప మరెందుకు కాదు. జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలోవున్న కాంగ్రెసుకు చీలికలు రావటం అంటే దురదృష్టం. నాయకశ్రేణిలో చేరావని అనుకోకుండా ప్రతిఒక్కరూ ఎల్లప్పుడూ కార్యకర్త అనే దృక్పథం అలవరచుకోవటం అవసరం. గాంధీ కలల ప్రకారం ఏర్పాటుకాబడిన శ్రీ సంజీవయ్య మంత్రివర్గం వర్ధిల్లాలని ఆశించవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పదవులపోటీని అదుపులోపెట్టి మనోదార్ఢ్యం మీకు కలగాలని కోరుకుంటున్నాను."

శ్రీ కృష్ణావతారం కాంగ్రెసులో చేరిక

అనంతరం శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ యస్.కె.వి. కృష్ణావతారం గారిని (తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రజాపార్టీ) కాంగ్రెసులో చేర్చేందుకు ప్రయత్నించటంలో మిత్రులు శ్రీ మూర్తిరాజు, వీరభద్రరావుగార్ల కృషి వివరిస్తూ, సంజీవయ్య మంత్రివర్గంనుసమర్థించటంలో శ్రీకృష్ణావతారం వైఖరిని ప్రశంసిస్తూ, ఈ వేదికనుంచే శ్రీ కృష్ణావతారంగారు ఆవిషయాన్ని—అంటే కాంగ్రెసులో జేరినట్లు—ప్రకటిస్తే మంచిదన్నారు. శ్రీకృష్ణావతారంగారుమాట్లాడుతూ, ఈమధ్య ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారితో ఈవిషయం మాట్లాడుతూ, కొద్దిమందితో పార్టీగానుండి ఎవరికీ ప్రయోజనం కలిగించలేమనీ, అందుచేత మొత్తం అంతా ఏదో ఒకపార్టీలో చేరితే బాగుంటుందని—ఏ పార్టీలోనుంచి విడిపోయినామో ఆపార్టీలో అంటే కాంగ్రెసులో జేరటమే మంచిదనే అభిప్రాయం తెలియజేసామనీ అంటూ మీఅందరి సమక్షంలో ఈనాడు కాంగ్రెసుసంస్థలో తిరిగి ప్రవేశిస్తున్నానని చెప్పగా సభలో హర్షధ్వానాలు చేశారు.

శ్రీ కృష్ణావతారంను శ్రీయుతులు పళ్లంరాజు సంజీవయ్యగార్లు పూలమాలాలంకృతులజేయగా శ్రీ అల్లూరి ఆలింగనం జేసుకొన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రితో ఇండియా రాయబారి సమావేశం

వాషింగ్టన్, డిసెంబరు 23 :— అమెరికాలో ఇండియా రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా ఇవాళ అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్‌ను కలుసుకుని, లావోస్ విషయమై సంభాషించి అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, "మనం జాగ్రత్తగా వుండకపోతే లావోస్ మరొక కొరియాగా తయారు కాగలదని హెచ్చరించారు.

జెనీవా శాంతిసంధి అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని లావోస్‌లో తిరిగి పనిచేయనివ్వాలని తాను కోరానినికూడా ఆయన తెలియచేశారు.

'శ్రీ పళ్లంరాజుగారి తీర్పు నేను శిరసావహిస్తాను'

—: x :—

భీమవరం సభలో శ్రీ అల్లూరి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) భీమవరం, డిశంబరు 25:—

"మంత్రిపదవికి నేను ఆశపడలేదు, మంత్రిపదవి నా వెంట పడింది. శ్రీమతి ఇందిరాగాంధీ ఆజ్ఞ ననుసరించి నేను మంత్రివర్గంలోకి వెళ్ళాను. వయోవృద్ధులు శ్రీ పళ్ళంరాజుగారి తీర్పుకు సంసిద్ధుడనై యున్నాను," అని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న ఇక్కడ ప్రకటించారు.

"మీ తాలూకా కాంగ్రెసు సంఘం నిన్ను లోకల్ సెలక్షన్ స్కీము అమలు విషయములో పక్షపాతంగా వ్యవహరించితివని అంటున్నది. ఈ స్కీమును అర్ధరుచేసింది పూర్వ ప్రభుత్వం. నా ప్రభుత్వంవారు. ఈ విషయంలో అగ్ని పరీక్షకు కూడా సిద్ధంగా వున్నాను". అని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు నిన్న యిచ్చట జూపూడి సంగయ్య మెమోరియల్ హైస్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

భీమవరం కాంగ్రెసుసంఘం తరుపున కార్యదర్శి శ్రీ దిన్ని వెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెసు సంఘం తరుపున శ్రీ నారపరాజు సుబ్బారావు స్వాగత సన్మానపత్రాలు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజుకు, శ్రీ సత్యనారాయణరాజుకు సమర్పించారు. ఈ మంత్రి బృందం యిచ్చటకు రాగానే ముందు సామానులు కాల్చారు.

"కాంగ్రెసును బలపత్తరం చేయుటకు సహృదయుడైన సంజీవయ్యను మంత్రి వర్గం లోనికి తీసుకొన్నారు. కొందరు ప్రత్యర్థులు సంతకాలు సేకరణ ప్రారంభించారు. నేరారోపణ, సంతకాల సేకరణ క్రమశిక్షణకు విరుద్ధం

ఆరోపణలు రుజూచేయండి

తనపై వచ్చిన ఆరోపణలలో ఏ ఒక్క దానిని రుజువు చేసినప్పటికీ, 30 సంవత్సరాల రాజకీయ జీవితానికి స్వస్తిచెప్పి, ఆరు సంవత్సరాలపాటు కాంగ్రెసునుండి బహిష్కరింపబడడానికి తాను సిద్ధంగా ఉన్నానని పబ్లికువర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రకటించారు.

ప్రత్యర్థులు తన మీద చేసే ఆరోపణలు రుజువు చేయలేనిపక్షంలో, కాంగ్రెసునుండి బహిష్కరింపబడడానికి తమువలెనే సిద్ధపడాలని కూడా సవాలుచేశారు.

ప్రత్యర్థులపై పగసాధించు కోవడం తన అభిమతం కాదని, కాని రాజకీయంగా అమీతుమీ తేల్చుకోడానికి తాను సంసిద్ధంగా వున్నానని శ్రీ అల్లూరి స్పష్టం చేశారు. తాలూకా కాంగ్రెస్ కమిటీ వారు ఒక పక్షం వారి వాదనలను మాత్రమే విని నిర్ణయానికి రావడం మంచిది కాదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

భీమవరం తాలూకా రైతు కాంగ్రెస్ అధ్వర్యమున నిన్న మిషన్ హైస్కూలు ఆవరణలో ఏర్పాటుచేసిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పున్యసిస్తూ యిలా చెప్పారు:

"స్వరాజ్యం సంపాదించిన పిదప శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగ ఫలితంగా స్వరాష్ట్రం వచ్చింది. దీనితో గురుతర బాధ్యతలు ఏర్పడినవి. ప్రజలకు కనీస సౌకర్యాల ఏర్పాటు చేయవలసిన బాధ్యత మనమీద పడింది. తృతీయ ప్రణాళికా కాలంలో వీటిని కొంతవరకు పొందుటకు పథకాలు తయారగు చున్నవి. పేదవారు శ్రమదానం చేస్తే కొన్ని కోట్ల రూపాయల విలువగల పని చేయ వచ్చు"

ప్రభుత్వం తలపెట్టుచున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి మాట్లాడుతూ మంత్రి గారు యిలా చెప్పారు.

"రైతుల నీటి పారుదల సౌకర్యాల కొరకు వంశధార, తుంగభద్ర మొదలగు ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్మించుచున్నది. శ్రీ అల్లూరి కృషివలన దువ్వేశ్వరం వద్ద షట్టరులను రెండు అడుగుల నుంచి ఆరు అడుగులకు పెంచుటకు నిశ్చయించారు. రైతులకు మంచి విత్తనములు సరఫరా చేయుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. రైతుల సమస్యలను శ్రీ ఎం. టి. రాజు శ్రద్ధగా పరిశీలిస్తున్నారు.

"హరిజనులు వెనుకబడిన జాతివారు. మిగతా జంతువులకన్న విలువకూడా వారికి వుండేదికాదు. అంటరానితనమనే కుళ్ళు బయటకు పోవాలి. హరిజనోద్ధరణకు ప్రభుత్వం అనేక రకాలుగా ఆర్థిక సహాయం చేస్తోంది. వీరికి, విద్యా, ఉద్యోగ విషయాలలో అనేక సౌకర్యాలు కలుగజేస్తుంది. అస్పృశ్యతను పాటించిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుంది. ఏమూర్తి అనేది నేడుమీది మేడ నుండి దూరాన స్నేహితుని పిలుచుకున్నట్లు లేక మెట్లు దిగి పిలుచుకున్నట్లుగా జరగాలి.

"సామ్యవాద సమసమాజమునగా తారతమ్యాలు తగ్గించుటయే. దీనిని అమలు పరచుటకు ప్రభుత్వం పన్నులు రూపాన తదితర మార్గాలను అమలు పరుస్తున్నది. మన పంచాయతీ పరిపాలనను నెహ్రూ మెచ్చుకొని మన రాష్ట్రం యితర రాష్ట్రాలకు ఆదర్శం కాగలదన్నారు.

"ఆంధ్ర కాంగ్రెస్‌లోని విభేదాలు తొలగించుటకు శ్రీ పళ్లంరాజుగారిని అధ్యక్షులుగా చేశాము. వారికి సంపూర్ణమైన సహకారం యివ్వవలసిన బాధ్యత మనమీద వుంది. మానవ సహజమైన పొరపాట్లు అప్పుడప్పుడు దొర్లవచ్చు. వాటి నిజానిజాలు తెలుసుకొని వ్యాఖ్యానానికి పూనుకోవాలసిందిగా నా సలహా."

ఇచ్చట జరిగిన సభలో శ్రీ పళ్లంరాజుగారు అధ్యక్షత వహించారు. భీమవరం తాలూకా రైతు కాంగ్రెస్ సంఘం తరుపున స్థానిక వాణిజ్య సంస్థ, కిరాణ సంఘం, విస్సాకోడేరు రైతు కాంగ్రెస్ సంఘం వెనుకబడిన జాతుల తరుపున మంత్రులకు వినతిపత్రాలు, స్వాగతపత్రాలు సమర్పించారు.

ఇంతకు ముందుగా మంత్రి బృందం పురపాలక సంఘం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. అధ్యక్షులు శ్రీ నాచు వెంకట్రామయ్య స్వాగత సన్మాన పత్రాలు సమర్పించారు. వీటికి ముఖ్య మంత్రి సమాధానం యిలా చెప్పారు.

"మంచినీటి సరఫరా విషయమై మీ స్వాగత పత్రంలో కోరారు. యిది ముఖ్యమైనది. ప్రధానమైనది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో యీ స్కీము లేకపోయినప్పటికీ, దీని అమలు విషయమై రోడ్లు, విద్యుచ్ఛక్తి, వరద నిరోధక సౌకర్యాల విషయములలోను వలయునంత సహాయం చేస్తాను." అని ముగించారు.

అలహాబాద్ యూనివర్సిటీ స్నాతకోత్సవం

అలహాబాద్, డిసెంబరు 24:— అలహాబాద్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం నేడు జరిగింది. మొట్టమొదటి సారిగా ఈ ఉత్సవాన్ని హిందీలో కొనసాగించారు. ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి 71 సంవత్సరా లయింది. రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయాధ్యక్షులు అయిన డాక్టర్ బి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

శాస్త్రవిజ్ఞానాన్ని పాఠశాలలలోను, విశ్వవిద్యాలయాలలోను బోధించేవిషయంలోపూర్తిగా మార్పు రావాలనీ, ఉపాధ్యాయులు దీనిని నిర్లక్ష్యం చేయుడానికి వీలులేదనీ, శాస్త్రవిజ్ఞాన పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖ కార్యదర్శి ప్రొఫెసర్ యం. యస్. థాకర్ తమ స్నాతకోపన్యాసంలో తెలియజేశారు.

శ్రీ పంత్‌తో బస్తర్‌రాజా ప్రతినిధి సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 24 :— బస్తర్ మాజీ పరిపాలకుడు మహారాజా ప్రవీర్ చంద్రభంజదేవ్ న్యాయ సలహాదారుడైన శ్రీ రామేశ్వర్ అగ్నిభోజ్ నేటిరాత్రి కేంద్ర హోం మంత్రి పండిట్ పంత్‌ను కలుసుకొని 30 నిమిషాలసేపు సంభాషించారు. మహారాజా (32) వివాహాన్ని గురించి తాము ప్రధానంగా సంభాషించామని శ్రీ అగ్నిభోజ్ తర్వాత ఒకగోష్ఠిలో తెలియజేశారు. మహారాజా ఆస్తిపై కోర్టువారు అజమాయిషీ చేస్తూ వుండడం వలన ఏర్పడుతున్న చిక్కులను గురించి కూడా ఆయన హోంమంత్రికి వివరించి చెప్పారు. పండిట్ పంత్ శ్రద్ధగా విని వివాహానికి తమ అంగీకారాన్ని తెలియజేశారని శ్రీ అగ్నిభోజ్ తెలియజేశారు.

మాస్కో, డిసెంబరు 22:— కష్టతరమైన పనిలో మానవ శ్రమను చాలవరకు తొలగించే ఒక కొత్త యంత్రం ఉక్రైన్‌లో ప్రయోగించబడింది. ఈ యంత్రం రోజుకు నాలుగు హెక్టర్ల ప్రదేశాన్ని (సుమారు 10 ఎకరాలు) సాగు చేస్తుంది. అంటే దాదాపు వందమంది చేసే పని చేయగలదు.

ఈ యంత్రం మొక్కలు నాటడం, సాగు చేయడం, కలుపు తియ్యడం, ఎరువులు వెయ్యడం మొదలగు పనులన్నీ చేస్తుంది. దీనివల్ల మానవ శ్రమ 85 శాతం తగ్గుతుంది.

లావోస్ విషయమై మరొక జెనీవా సభ

జరగాలని బ్రిటన్‌కు సోవియట్ సూచన

మాస్కో, డిసెంబరు 23:— లావోస్ పరిస్థితిని గురించి చర్చించడానికిగాను 1954 లో ఇండో, చైనా ను గురించిన జెనీవా సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వాలను సమావేశపరచడానికి తోడ్పడ వలసిందని బ్రిటన్‌ను రష్యా ఇవాళ కోరింది.

ఈ విధంగా కోరుతున్నలేఖను సోవియట్ ఉప విదేశాంగ మంత్రులలో ఒకరైన శ్రీ వాసిలి కుజ్నెట్సోవ్ నిన్నను మాస్కోలో బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాంక్ రాబర్ట్స్‌కు అందజేశారు.

1954 లో జెనీవా సమావేశంలో పాల్గొన్న దేశాలివి. బ్రిటన్, సోవియట్ యూనియన్ (సహాధ్యక్ష దేశాలు), అమెరికా, చైనా, దక్షిణ వియత్నాం, కంబోడియా, లావోస్, ఉత్తర వియత్నాం.

అమెరికావ్యాఖ్య

వాషింగ్టన్, డిసెంబరు 23:— లావోస్‌లో కమ్యూనిస్టు అనుకూలురైన తిరుగుబాటు దారులకు ఆయుధాలను సరఫరా చేయడంవల్ల 1954 జెనీవా ఒప్పందాన్ని సోవియట్ యూనియన్ 'రెండిందాల ఉల్లంఘిస్తున్నద'ని అమెరికా విదేశాంగ శాఖ ఇవాళ ప్రకటించింది.

జెనీవా సమావేశం ఒకటి నూతనంగా ఏర్పాటు కావాలంటూ బ్రిటన్‌కు సోవియట్ యూనియన్ పంపిన ఒక లేఖను పురస్కరించుకుని ఒక ప్రకటన చేస్తూ, 1954 ఒప్పందపు సహాధ్యక్ష దేశాలలో ఒక దేశం ఆ తీర్మానాన్ని "దారుణంగా" ఉల్లంఘించడం విడ్డూరంగా కనుపిస్తున్నదని అమెరికా విదేశాంగ శాఖ తెలియజేసింది.

లావోస్ విషయంలో మరొక జెనీవా సమావేశం జరగడానికి అమెరికా సమ్మతించే అవకాశం లేకపోలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ అన్నారు.

అమెరికాలో జాతి అసమానత్వం

దేశస్వరూపాన్ని వికృత పరుస్తున్నదని ఐక్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 24:— అమెరికా స్వరూపాన్ని వికృత పరుస్తున్నవాటిలో శ్వేతజాతి వారితో నీగ్రోలను సరిసమానంగా చూడకపోవడం ఒకటని ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ గతరాత్రి అన్నారు.

వైట్‌హౌస్‌లో క్రిస్మస్ వృక్షపు దీపాలు వెలిగించే సందర్భాన ఇవ్వదానికిగాను తయారు చేసుకున్న ఉపన్యాసంలో ఆయన ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

"ఇజ్రాయెల్ అణ్వస్త్రాలు నిర్మిస్తే యుద్ధమే"

యుద్ధస్థావరాన్ని ధ్వంసంచేయవలసి వున్నదనికూడా ప్రెసిడెంట్ నాసర్ ప్రకటన

కైరో, డిసెంబరు 23:— "ఇజ్రాయెల్ అణ్వస్త్రాలను తయారు చేస్తున్నట్టు మనకు ఖాయంగా తెలిస్తే ఉభయ దేశాలకు మధ్య యుద్ధం ప్రారంభమైనట్లే" నని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ గామెల్ అబ్దెల్ నాసర్ అన్నట్లు కైరో రేడియో ప్రకటించింది.

"దుర్మార్గమైన స్థావరాన్ని మనం ధ్వంసం చేయవలసి వున్నది" అని ఆయన అన్నారు.

ఇజ్రాయెల్ అణ్వస్త్రాలను తయారు చేస్తే ఏలాగైనా సరే యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ కూడా వాటిని తయారు చేస్తుంది అని ఆయన తెలియజేశారు.

పోర్టు సయ్యద్‌నుంచి ఆంగ్లో — ఫ్రెంచి సైన్యాలు 1956 లో ఖాళీచేసి వెళ్ళిన నాల్గవ వార్షికోత్సవ సభలో మాట్లాడుతూ ప్రెసిడెంట్ నాసర్ ఈవిధంగా ప్రకటించారు:

"ఇజ్రాయెల్ అణ్వస్త్రాలను తయారు చేస్తున్నట్లు వెలువడిన వార్తలు నిజమైనవని కావని ఇజ్రాయెల్ అణుశక్తి సంఘం ఈవారంలో ఇంతకు పూర్వం ప్రకటించింది.

ఫ్రాన్సు సహాయంతో ఇజ్రాయెల్ అణ్వస్త్రాలను తయారు చేస్తున్నట్లు బ్రిటన్ , అమెరికాలలో పత్రికలలో వార్తలు వెలువడినవి. ఈ వార్తలు నిజంకావని ఫ్రెంచి విదేశాంగ శాఖ కూడా ప్రకటించింది.

నీటిలోనున్న జలాంతర్గామి నుంచి రాకెట్ ప్రయోగం

అమెరికా విజయం

వాషింగ్టన్, డిసెంబరు 22:— అట్లాంటిక్ మహా సముద్రంలో మునిగివున్న జలాంతర్గామి ఒకదానినుంచి పోలారిస్ రాకెట్ ప్రయోగం ఒకటి విజయవంతంగా ఇవాళ జరిగినట్లు అమెరికా సైనికశాఖ ప్రకటించింది.

అమెరికన్ అణు జలాంతర్గాములు, బహుశా ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటపు జలాంతర్గాములు ఉపయోగించడానికిగాను ఈ మధ్యరకపు జలాంతర్గాములను తయారు చేయబడినవి. కేప్ కానెవెరాల్ రాకెట్ పరీక్షా కేంద్రానికి సుమారు 30 మైళ్ల దూరాన రాబర్ట్ ఇ. లీ అనే అణు జలాంతర్గామి నుంచి ఈ రాకెట్ ప్రయోగం జరిగింది.

అమెరికా రక్షణ విధానంలో పోలారిస్ రాకెట్ కీలకస్థానం ఆక్రమిస్తున్నది. ప్రయాణం చేస్తున్న జలాంతర్గామినుంచి గాని, నౌకనుంచి గాని మరి ఏ ఇతర సాధనాన్నుంచి గాని ఎక్కడైనా రహస్యంగా వుండి దీనిని ప్రయోగించవచ్చు.

ఇవాళ ప్రయోగించిన రాకెట్ సుమారు 1265 మైళ్ళు ప్రయాణం చేసింది. పోలారిస్ రాకెట్ మామూలుగా 1380 మైళ్ళు ప్రయాణం చేయగలదు.

ఈ రాకెట్ జార్జి వాషింగ్టన్ అనే అణు జలాంతర్గామిలో ఏర్పాటు చేసి వుంచారు.

అత్యుత్తమచిత్రం 'అపూర్ సంసార్'

న్యూయార్క్ టైమ్సు విమర్శకుని ప్రశంస

న్యూయార్కు, డిశంబరు 25:— సత్యజిత్‌రాయ్ నిర్మించిన 'అపూర్ సంసార్' చిత్రాన్ని ఈ యేడాది విడుదలయిన పదిఉత్తమ విదేశీ చిత్రాలలో ఒకటిగా న్యూయార్క్ టైమ్స్ పత్రికా విమర్శకుడు బాస్లీ క్రౌథర్ పేర్కొన్నారు.

ఈ యేడాది విడుదలయిన అనేక హాలీవుడ్ చిత్రాలలో లోపాలు, దుబారాతనం ఎక్కువగా కనిపిస్తున్నాయని, మొత్తంమీద హాలీవుడ్ చిత్రాల పరిస్థితి ఈ యేడాది హర్షించతగినదిగా లేదని ఆయన పేర్కొన్నారు.

న్యూయార్కు, డిశంబరు 26:— న్యూయార్క్‌లో క్రిస్మస్ వారంతోత్సవాల సందర్భంలో వీధులలో ప్రయాణీకుల రద్దీవల్ల, త్రొక్కిడివల్ల 235 మంది మరణించినట్లు, వార్తలవల్ల తెలుస్తున్నది.



పెర్టూసిన్
కాఫ్‌సిరప్
కోరింతదగ్గు, తదితర అన్నిదగ్గులకు.
పిల్లలు, పెద్దలు అందరూ వాడవచ్చును.

కొత్త ప్యాకు ప్రతిచోట దొరకును.
ఫ్రాంక్ రాస్ అండ్ కం. లిమిటెడ్. కలకత్తా.
FR-3
ఏజంట్లు: విజయ మెడికల్ సిండికేట్, మెయిన్ రోడ్డు, విజయనగరం.

ఒళ్లు నొప్పా?

సారిడన్
నొప్పిని పోగొట్టును!
విశ్రాంతి నిచ్చును!
నవోత్సాహము చేకూర్చును!


ఒకే ఒక బిళ్ల చాలును!
ఒక బిళ్ల వెల 12 నయా పైసలు
ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్.
SWT.VT. 276

ఆధునిక పద్ధతిని జీవించండి...

సమయమును, శక్తిని రక్షించుటకు వాడవలసినవి
G.E.C.
గృహోపకరణములు
ది జెనరల్ ఎలక్ట్రిక్ కం. ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
రిప్రెజెంటింగ్:
ది జెనరల్ ఎలక్ట్రిక్ కం. లి., ఇంగ్లండు.
GECI/P/112

శాస్త్రి, ఆధ్యాత్మిక తత్వాల విలువలు

శ్రీ ఎస్. వి. రామమూర్తి ప్రసంగం

(మన విలేఖరి)

[illegible] ... శ్రీ ... వెంకటరామశాస్త్రి ... ఉపన్యసించారు. ... కళ్యాణానికి ... శ్రీ రామమూర్తి అన్నారు.

శ్రీ తల్లావఝ్ఝల విశ్వనాథం స్వాగతం చెప్పారు. శ్రీ ... పాఠశాల విద్యార్థి సంఘ నివేదిక చదివారు.

శ్రీయుతులు ... వెంకటరావు, ... నరసింహం, ... సుబ్బారావు, వి. జె. ... మూర్తి వెంకటరావుగార్లు ప్రసంగించారు. శ్రీయుతులు పి. టి. శ్రీనివాస అయ్యంగార్, చంద్రశేఖర అయ్యర్ (...) ... ఎద్దులు ... గార్ల ప్రతిభను గురించి అంతా ప్రశంసించారు.

శ్రీ ఆకెళ్ల సూర్యనారాయణరావు అభివందనలు తెల్పారు. ... గోష్ఠి జరిపారు.

వరంగల్ పురపాలకసంఘ సమావేశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

వరంగల్లు, డిసెంబరు 23:— వరంగల్లు పురపాలక సంఘ సర్వసభ్య సమావేశం నిన్న మధ్యాహ్నం హన్మకొండ టౌన్ హాలులో శ్రీ ఆరెల్లి బుచ్చయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి మొత్తం సభ్యులలో ఇరువది ఇద్దరు సభ్యులు హాజరైనారు. సమావేశంలో ముఖ్యమైన విషయాలు, నీటి సప్లై, భూగర్భమురికికాలువ పథకం, ఇతర ముఖ్య విషయములను గురించి తీర్మానములు చేయవలసి యుండెను. కాని పురపాలకసంఘకార్యాలయం పై గౌరవనీయులైన కొంతమంది సభ్యులు వ్రాత పూర్వకంగా మూడు సమావేశాలకు పూర్వం ప్రశ్నలు పంపితే వాటికి ఏ ఒక్కటి కూడా జవాబు ఇవ్వని కారణంగా ఈ సమావేశంలో తీవ్రమైన వాదోపవాదాలు జరిగి నవి. శ్రీయుతులు కొర్నెల్, పూరెడ్డి, జి. ... యం. రామానుజాచార్యులు ... సింగ్ గారలు మాట్లాడుతూ ప్రశ్నలకు జవాబివ్వకపోవటం ఆరుమాసాలతరబడి వాటి పై శ్రద్ధ కనబరచక పోవడం పురపాలక సంఘ అధ్యక్షునిది, పురపాలక సంఘంయొక్క అసమర్థతేనని విమర్శించారు. సభ్యుల వ్రాతపూర్వక ప్రశ్నలకు జవాబు రానిదే ఈ ... విషయం చర్చించ వలను పడదని ... అంతట పురపాలక సంఘ ... శ్రీ బుచ్చయ్య సమావేశాన్ని డిసెంబరు ... కు వాయిదావేస్తూ ప్రకటించారు.

సంత్రులకు గుడివాడ రజకజనమహాసభ విజ్ఞప్తి

(మన విలేఖరి)

గుడివాడ, డిసెంబరు 20:— గుడివాడ పట్టణ రజకజన మహాసభ జీవరత్నం స్కూలు ఆవరణలో పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాటూరి సత్యనారాయణరావు అధ్యక్షతను జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మంత్రి శ్రీసత్యనారాయణరాజుగార్లు కూడ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ కటారి సత్యనారాయణరావుగార్లకు రజక జనసంఘం తరపున స్వాగత పత్రములు ... కార్యదర్శి శ్రీ మల్లవల్లి అమ్మన్న సమర్పించారు. దోభీఘాటుల కొరత, బట్టలనుఆరవేయుటకు తగినప్రదేశాలేమి,ఇండ్లు కట్టుకొనుటకు తగిన నివేశన స్థలాలు మున్నగు సమస్యలను తీర్చ వలసిందిగా కోరారు. మంత్రులు యీసమస్యలను సానుభూతితో పరిశీలించగల మన్నారు.

తర్వాత శ్రీ పోతుమూడి సీతారామయ్య అధ్యక్షులుగాను, శ్రీ ఉప్పులూరి వెంకటరత్నం ఉపాధ్యక్షులుగను, శ్రీకొల్లూరి రామారావుకార్యదర్శిగను, శ్రీ రాచమళ్ల వెంకటేశ్వర్లు సహాయకార్యదర్శిగను శ్రీ గడివ చిన కృష్ణ కోశాధికారిగను, మరి 19 మందిని కార్యవర్గ సభ్యులుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ప్రముఖ ప్రకృతి వైద్యుని జన్మదినోత్సవం

భీమవరం, డిసెంబరు 21:— శ్రీ రామకృష్ణ ప్రకృతి ఆశ్రమ స్థాపకులు కీ. శే. వైద్యరాజ వేగిరాజు కృష్ణంరాజుగారి జన్మదినోత్సవం యిటీవల స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ వాము వెంకట్రామయ్య అధ్యక్షతను జరుపబడింది. ఆశ్రమ డాక్టరు శ్రీ వేగిరాజ వెంకట్రామరాజు స్వాగతంచెప్పి పుష్పమాలాంకృతులను జేసారు.

ఆశ్రమ సహాయ కార్యదర్శి శ్రీ మంతెన వెంకటపతిరాజు ఆశ్రమ కార్యక్రమాలు వివరించారు. ఆశ్రమ ఉపాధ్యక్షులు శ్రీ స్వామి చైతన్యానంద సరస్వతి వందన సమర్పణతో సభముగిసింది.

బ్రహ్మసమాజప్రచారకురాలి మృతి

రాజమండ్రి, డిసెంబరు 21:— సుప్రసిద్ధ బ్రహ్మసమాజ ప్రచారకురాలు శ్రీమతి పాకర్లమూడి కోటమ్మగారు తమ 50 వ ఏట నిన్న ఇచట మరణించారు.

ఈమె చిరకాలం గవర్నమెంటు గర్ల్సు స్కూలులో ఉపాధ్యాయినిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ఆమెకు ఇద్దరు కుమారులు, భర్త కలరు.

శ్రీయుతులు ముత్తంగి జగ్గారావు, తల్లా ప్రగడ ప్రకాశరాయుడు, పెంకోడేటి సూర్యప్రకాశరావు, ఆంధ్రసభ ప్రతినిధి శ్రీ ఎం. వెంకటకృష్ణ, వారిసోదరుడు శ్రీమతి విజయకుమారి, పురప్రముఖులు సంతాపప్రకటనలు చేశారు. అనంతరం బ్రాహ్మణ ధర్మప్రకారం అంత్యక్రియలు జరిగాయి.

సిద్దిపేట, నిజామాబాద్ కళాశాలల స్వాధీనం

శ్రీ రాజేశ్వరరావు హర్ష ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 25:— సిద్దిపేట, నిజామాబాద్ ... కళాశాలలను ప్రభుత్వం స్వాధీనం ... కాంగ్రెసు ... శ్రీ కె. వి. రాజేశ్వరరావు హర్షం వెలిబుచ్చారు.

ఈ సంస్థలకు ... తెలంగాణాలో ... ఒక ప్రకటనలో తెలిపారు.

సెంట్రల్ సిల్కుబోర్డువారి బహుమతులు

హైదరాబాదు, డిసెంబరు 25:— సెంట్రల్ సిల్కుబోర్డువారు ... సిల్కు పరిశ్రమ ... బహుమతులు ఇవ్వడానికి నిర్ణయించింది. ఈ బహుమతుల విలువ 2,500 రూపాయలు వుంటుంది. సిల్కుబోర్డు ... వాటి విలువ రెండువందల రూపాయలు వుంటుంది. ఈ బహుమతులు అంతుబడునాలుగా విభజించారు. ఇందుని మిత్తం సిల్కుబోర్డు ఒక నిపుణుల సంఘాన్ని ... పరిశీలించేయుకు నియమించింది. ఎంట్రీలు పంపడానికి గడువు 1961 ఫిబ్రవరి 28వ తేదీ నిర్ణయించారు. వివరాలు కావలసినవారు ఆయా రాష్ట్రాల పరిశ్రమశాఖ నుండిగాని, నేరుగా కేంద్రసిల్కు బోర్డు, మెరీన్ డ్రైవ్, బొంబాయి—2 అని గాని వ్రాసి పొంద వచ్చును.

భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ కురిచేటి జనార్దనం, భద్రాచలం	116—00
శ్రీ కొంజర్ల సీతమ్మ, భద్రాచలం	116—00
శ్రీ ... శ్రీనాథ, భద్రాచలం	116—00
శ్రీ ఏలూరు రామారావు, భద్రాచలం	50—00
శ్రీ ... వెంకటేశ్వరరావు, భద్రాచలం	50—00
శ్రీ బచ్చు అమ్మిశెట్టి ..., భద్రాచలం	30—00
శ్రీ కొంజర్ల సత్యం, భద్రాచలం	25—11
శ్రీ కుక్కలకడపు సీతారామారావు, భద్రాచలం	25—00
శ్రీ చెక్కా సుబ్బయ్యనాయుడు, భద్రాచలం	25—00
శ్రీ సల్లూరి సర్వేశ్వరరావు, భద్రాచలం	25—00
శ్రీ పింగా సత్యనారాయణ, భద్రాచలం	10—00
శ్రీ రేపాక సుబ్బారావు, సుండాల	10—00
శ్రీ పుడతా పిచ్చయ్య, భద్రాచలం	10—00
శ్రీ చిట్టూరి లక్ష్మయ్య, భద్రాచలం	5—00
శ్రీ గ్రంధి రత్తయ్య, భద్రాచలం	5—00
శ్రీ పెంవాది రంగయ్య, భద్రాచలం	5—00
శ్రీ బాదం నరసింహారావు, భద్రాచలం	5—00
శ్రీ పెంవాది సత్యనారాయణ, భద్రాచలం	5—00
శ్రీ చిట్టా వెంకట సుబ్రహ్మణ్యం, భద్రాచలం	5—00
శ్రీమతి చవటా గురవమ్మ, భద్రాచలం	5—00
శ్రీ చారుగుళ్ళ శేషయ్య, భద్రాచలం	5—00
శ్రీ తీగెల వెంకటేశ్వర్లు, భద్రాచలం	5—00
శ్రీ కేశవపల్లి చినసత్యం శహపురం	5—00
శ్రీ ఏలూరు కామందరావు	3—00
శ్రీ వాగిరెడ్డి కనకారావు	2—00
శ్రీ బూర్ల సత్యనారాయణ	2—00

రు 1—00 విరాళ మిచ్చినవారు: చిట్టూరి పిచ్చయ్య, కట్టా కనకయ్య, బి. గజరాజాయమ్మ. లోగడ వసూలయిన మొత్తం 1,31,124—77

మొత్తం 1,31,792—88

జాతీయఅభ్యున్నతికి మహిళల పాత్ర

(మన విలేఖరి)

ఏలూరు, డిసెంబరు 22:— "మనజాతీయ అభ్యుదయోన్నతికి మహిళల పాత్ర ముఖ్యమైనది, ఉన్నతమైనది. ఆమె తన భర్తకు స్నేహితురాలిగా, శ్రేయోభిలాషిగా, సహచారిగా సహకరించుటయేకాక, ఆదర్శ గృహిణిగా తమపిల్లలకుసమార్గ దర్శకురాలవుతుంది. వాస్తవానికి మనదేశము యొక్క భవిష్యత్ భారత మహిళల బాధ్యతలపైనే ఆధారపడి వున్నది.'' అని శ్రీమతి గౌసియాఖాతూన్ (శ్రీమతి సర్దార్‌ఖాన్) చింతలపూడి పంచాయితీ బ్లాకు, మల్లాయగూడెంలో మహిళా మండలి శిక్షణ శిబిరం ప్రారంభిస్తూ ప్రసంగించారు.

పంచాయితీ సమితి సభ్యురాలు శ్రీమతి యస్. చంద్రకాంతమ్మ అతిథులకు స్వాగతం పలికారు. పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ కె. వి. రంగారావు జాతీయ జెండాను ఎగురవేశారు.

ఈ సందర్భమున జరిగిన బహిరంగ సభకు శ్రీమతి జానికిదేవి, అసిస్టెంటు వుమెన్ వెల్ ఫేర్ ఆఫీసరుగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. బుచ్చిరాజు, బి. డి. వో గారు యీ శిక్షణ శిబిర ఆశయాలు గూర్చి ప్రసంగించారు. కుమారి సరోజినీదేవి మొదలగువారుకూడా ప్రసంగించారు.

శ్రీమతి జానికిదేవిగారు యిప్పటివరకు జరిపిన మహిళా సంక్షేమ ప్రగతిని సమీక్షించారు. మహిళలు చేయవలసిన విధులు అనేకం వున్నాయన్నారు. యీశాఖపై వస్తున్న అనేక విమర్శలకు సమాధానం చెపుతూ, అవన్నీ యీశాఖయొక్క నిర్మాణాత్మక కృషిని సరియైన దృక్పథంతో గుర్తించనివారు చేసినవన్నారు. తమ ప్రసంగాన్ని పూర్తిచేస్తూ మహిళలను ఆదర్శ గృహిణులుగా సుశిక్షితులైన మాతృమూర్తులుగా, తయారు చేయుటయే యీ సంఘము ముఖ్యోద్దేశ్యమని చెప్పారు.

సభానంతరం వినోద ప్రదర్శనలు, హరికథా కాలక్షేపం జరిగినవి. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారి వందన సమర్పణతో సభముగిసింది.

ఎలెన్‌రాయ్ హత్య

రేపల్లెలో సంతాపసభ

(మన విలేఖరి)

రేపల్లె, డిసెంబరు 24:— జగద్విఖ్యాత తత్వవేత్త, హ్యూమనిస్ట్ ఉద్యమ సంస్థాపకుడునైన యం. యన్. రాయ్ సతీమణి ఎలెన్ రాయ్ డెహరాడూన్‌లో దారుణ హత్యకు గురిఅయింది. ఆమె మృతికి సంతాప సూచకంగా 21 వ రేపల్లెలో శ్రీ చంద్రమౌళి భవన ఆవరణలో రిటైర్డు క్లబ్ ఆధ్వర్యంలో సంతాపసభ జరిగింది. ఈ సభ హ్యూమనిస్ట్ ఉద్యమాభిమాని శ్రీ తులసి సోమేశ్వరరావుగారు ప్రారంభించారు. దాదాపు రెండు దశాబ్దాలకుపైగా హ్యూమనిస్టు ఉద్యమంతో పరిచయం కల కె. ఏ. కృష్ణయ్యగారు ఈ సభకు అధ్యక్షత వహించారు.

ఎలెన్‌రాయ్ మరణ వార్త వినగానే హోలేరులోని హైస్కూలు, ఎలిమెంటరీ పాఠశాలలను ప్రముఖ హ్యూమనిస్టు ఉన్నవ చింపయ్యగారు సంతాప సూచకంగా మూసివేయించారు.

ఈ హత్య విషయంలో ఆచూకీ తీసి తగు చర్య గైకొనాలని కేంద్రప్రభుత్వాన్ని ఒక తీర్మానంలో కోరారు.

తుళ్లూరులో

తుళ్లూరు, డిసెంబర్ 22:— తుళ్లూరు గ్రామంలో శ్రీ బాలభారతీ గ్రంథాలయ ఆధ్వర్యమున శ్రీమతి ఎలెన్‌రాయ్ విషాద మరణమునకు సంతాపము వెలిబుచ్చు సమావేశము జరిగినది. స్థానిక వైద్యశాల డాక్టరు శ్రీ యస్. యస్. ప్రసాద్‌గారు ఈ సభకు అధ్యక్షత వహించిరి. రావెల సోమయ్యగారు ఎలెన్‌రాయ్ జీవిత విశేషాలను చెప్పారు.

దెందులూరులో సహకారసంఘాల జాయింటు రిజిష్ట్రారు

ఏలూరు, డిసెంబరు 24:— సహకార సంఘాల జాయింటు రిజిస్ట్రార్ శ్రీ పి. జోసెఫ్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ పి. యస్. సదాశివన్ ఈ సర్కిల్‌లో పర్యటించారు. దెందులూరు, గుండుగొలను, భీమడోలు, యల్. యస్. సంఘాలను సందర్శించారు. తక్కువ భూమితో ఎక్కువపంట పండించే పథకాన్ని ఈ జిల్లాలో ప్రారంభించే సందర్భంలో వీరు ఇక్కడికి వచ్చారు. గిడ్డంగులను పరిశీలించారు. పథకాన్ని అమలుపరిచే సందర్భంలో ప్రభుత్వంతో సహకరించ వలసిందిగా సంఘాల అధ్యక్షులతోను, ఇతర డైరెక్టర్లతోను చెప్పారు.

కమ్యూనిస్టుల రాజీనామా

(మన విలేఖరి)

ఖమ్మం, డిసెంబరు 24:— ఖమ్మం తాలూకా వేములపాడు గ్రామస్థుడు శ్రీ పిట్టల రామచంద్రుడు కమ్యూనిస్టుపార్టీలోని తన సభ్యత్వానికి రాజీనామా నిస్తూ, తనకు కాంగ్రెసు సభ్యత్వం ఇప్పించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను కోరుతూ లేఖవ్రాశారు. ఇదే విధముగా ఖమ్మం తాలూకా వేములపాడు గ్రామ పంచాయితీ సభ్యులు శ్రీ గుండా గోపయ్య తన సభ్యత్వానికి రాజీనామా నిచ్చారు.

మధిర తాలూకా ... గ్రామానికి చెందిన ప్రముఖ కమ్యూనిస్టు శ్రీ అడుసుమల్లి పిచ్చయ్య కూడా రాజీనామా లేఖను కాంగ్రెసు జిల్లా అధ్యక్షులకు అందజేశారు.

సహాయం పేరిట సహకారసంఘ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం

: x :

నామినేషన్ పద్ధతికి స్వస్తిచెప్పాలని

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ అచ్యుతరెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 25:— సహకార సంఘాలలో సహాయంపేరిట రాష్ట్రప్రభుత్వం వాటా వ్యవహారాల జోక్యం చేసుకోవడం మానివెయ్యాలని తెలంగాణా ప్రాంతీయసంఘం సభ్యుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి నేటిదినం ఇక్కడ ఒక సభలో అన్నారు.

హైదరాబాద్ కేంద్ర సహకార యూనియన్ ఏర్పాటుచేసిన తెలంగాణా సహకార మార్కెటింగ్ సంఘాల, తాలూకా వ్యవసాయ సహకార సంఘాల మహాసభకు అధ్యక్షత వహిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఈ వైఖరి తెలంగాణాలో సహకారోద్యమ వ్యాప్తికి ప్రోత్సాహకారిగా లేదని శ్రీ అచ్యుతరెడ్డి విమర్శించారు. సహకార సంఘాలవారు పలుచోట్ల సభలు, సమావేశాలు జరిపి, తమ కష్టనష్టాలను వెళ్ళబుచ్చుకోవడం జరిగినప్పటికీ, రాష్ట్రప్రభుత్వం వాటిని పూర్తిగా పెడచెవిని పెట్టిందనికూడా ఆయన ఆరోపించారు. తెలంగాణాలోని సహకార మార్కెటింగ్ సొసైటీలన్నిటిని కలిపి విడిగా ఒక కేంద్ర సంస్థను ఏర్పాటు చేసే విషయాన్ని చర్చించడానికిగాను ఈ మహాసభ ఏర్పాటు చేయబడింది. మొత్తం 50 మంది ప్రతినిధులు సభకు హాజరైనారు.

తెలంగాణాలో యింతవరకు ఈ సంఘాలలో హైదరాబాద్ వ్యవసాయ సహకారసంస్థ కేంద్ర సంస్థగా వ్యవహరిస్తూ ఉండేది. అయితే, అది పని చేయటం మానివేయడంతో పై సంఘాలకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలను హైదరాబాద్ కేంద్ర సహకార బ్యాంకు నిర్వహిస్తూ వస్తున్నది.

తెలంగాణాలోనే తాలూకా వ్యవసాయ సంఘాలన్నీ (ఏవో కొన్నితప్పించి) ఎక్కువభాగం మార్కెటింగ్ సొసైటీగా మార్పి వేయబడ్డాయి. ఆంధ్ర ప్రాంతములోని సహకార మార్కెటింగ్ సొసైటీలకు ఆంధ్ర మార్కెటింగ్ ఫెడరేషను బ్యాంకు కేంద్రసంస్థగా వ్యవహరిస్తున్నది. శ్రీ అచ్యుతరెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న ఈ వైఖరి సహకార సంఘాలవారిలో ఒక విధమయిన అవిశ్వాసానికి దారితీయడమే కాక, తెలంగాణాలో సహకారోద్యమ వ్యాప్తికి విఘాతం కలిగించేదిగా ఉన్నదనికూడా అన్నారు.

తెలంగాణాలో సహకారోద్యమం మరీ అంత ఎక్కువగా అభివృద్ధి చెందలేదు. కాకపోతే జరిగిన కొద్ది ... ఎంతో ... జరిగింది'' అని అన్నారు శ్రీ అచ్యుతరెడ్డి.

సహాయం పేరిట సహకారసంఘవ్యవహారాలలో ప్రభుత్వ జోక్యాన్ని ... నామినేషను పద్ధతిని అంతరించాలని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

అధికారుల నామినేషను ద్వారా సహకార సంఘాలపై ప్రభుత్వంవారి పెత్తనాన్ని బలవంతంగా రుద్దటం జరుగుతున్నది. ఈ పద్ధతికి స్వస్తిచెప్పి సహకార రంగంలో పరిశుద్ధ వాతావరణాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం పూనుకోవాలని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

సహకార సంఘాలను రద్దుచేయటం, మూసివేయించటం, ప్రభుత్వానికిఇటీవల నిత్యకృత్యంగా తయారయింది. ఈ ధోరణి సహకార సంఘాల అభివృద్ధికి ఎంతమాత్రం ప్రోత్సాహకారిగాలేదని ఆయన విచారం వెల్లడించారు.

హైదరాబాద్ కేంద్ర సహకార యూనియన్ అధ్యక్షుడు ఆహ్వాన సంఘం ఛైర్మన్ శ్రీ మాధవరావు అన్వారీ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

శ్రీ జె. లక్ష్మయ్య నాయుడు

ఏలూరు సహకార సెంట్రల్‌బ్యాంకి అధ్యక్షుడుగా ఎన్నిక

ఏలూరు, డిసెంబరు 23:— నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన ఏలూరు కో—ఆపరేటివు సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ల ప్రత్యేక సమావేశంలో అసెంబ్లీ సభ్యులు శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారు మూడవసారి బ్యాంకి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షపదవికి శ్రీ లక్ష్మయ్యనాయుడుగారి పేరును, ఉపాధ్యక్ష పదవికి శ్రీ వాగంటి రాఘవేంద్రరావుగారి పేరును సూచిస్తూ శ్రీ బొల్లిన అప్పారావుగారు ప్రతిపాదించగా శ్రీ యస్. విశ్వనాథరాజుగారు బలపరచారు. ఇతర సూచనలేవీ లేనందువలన శ్రీ లక్ష్మయ్యనాయుడుగారు అధ్యక్షులుగాను శ్రీవాగంటి రాఘవేంద్రరావుగారు ఉపాధ్యక్షులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ప్రకటించారు.

జయమొందిన అధ్యక్ష ఉపాధ్యక్షులను బ్యాంకి కార్యదర్శి శ్రీ చివుకుల శ్రీరామకృష్ణయ్య ఉద్యోగస్థుల తరపున శ్రీ యం. సుబ్బారావుగార్లు పూలమాలలను వేసి గౌరవించారు.

బ్యాంకి ఎగ్జిక్యూటివు కమిటీకి శ్రీయుతులు జి. పిచ్చయ్య, యస్. సాంబశివరావు, సత్తి సూర్యనారాయణరెడ్డి, టి. కోటిపిరయ్య, వి.వి. ఆర్. పార్థసారథిగార్లు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు యస్. విశ్వనాథరాజు, దాసం సత్యనారాయణగార్లు లోను కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

... కోఆపరేటివు మార్కెటింగు సొసైటీ ... బ్యాంకి ప్రతినిధిగా శ్రీ యం. సీతారామరాజు వేయబడినారని ఎన్నుకొన్నారు.

పి. ఎస్. పి. సోషలిస్టు పార్టీల కలయిక

ధనికలాల్ మండల్ ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 25:— సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ధనికలాల్ మండల్ ప్రజాసోషలిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీ మూల సిద్ధాంతాలను, విధులు ... ఒప్పుకొంటేతప్ప ఇరు పార్టీలు కలిసే ప్రసక్తి లేదని ఇక్కడ అన్నారు.

బస్సు యజమాని హత్యకేసు

సెషన్స్‌కుపంపుతూ మేజిస్ట్రేట్‌తీర్పు

తాడేపల్లిగూడెం, డిసెంబరు 23:— "బస్సు యజమాని హత్య'' కేసు సందర్భంలో ముంతెన అచ్చాలమ్మ అనే సెరంటాలు, ఆమె సోదరుడు నేకూరి సూర్యనారాయణరాజు, ... సెషన్సుకు పంపుతూ ... మేజిస్ట్రేట్ శ్రీ ... మొహిద్దీన్ తీర్పు చెప్పారు.

ప్రెస్ పనివారలకు కనీస జీతాలు

పట్టణ ప్రెస్‌వర్కర్ల సభ వివరాలు

విజయవాడ, డిసెంబరు 25:— విజయవాడ పట్టణ ప్రెస్‌వర్కర్ల 13 వ వార్షికమహాసభ నేటి ఉదయం యిక్కడ జరిగింది. శ్రీ బి. అప్పారావు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ ఎల్. జోగారావు పతాక ప్రతిష్ఠాపన చేశారు.

శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ మహాసభను ప్రారంభిస్తూ, "ప్రెస్సు పనివారలకు కనీస వేతనాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆమోదించింది. త్వరలోనే ఒక సలహాసంఘాన్ని యిందు నిమిత్తం ఏర్పాటు చేయగలదు'' అన్నారు.

తెలుగుదినపత్రికలకు కేంద్రంగా వున్న విజయవాడలోని ప్రెస్‌వర్కర్లంతా సంఘటితపడి, వ్యవస్థను దృఢపరచుకోవా లన్నారు. వర్కర్లు తమ యూనియనులో సభ్యులుగాచేరి, ఐక్యంగా తమ హక్కులను సాధించుకోవడానికి కృషిచేయా లన్నారు.

రాజోలుప్రాంతంలో వ్యవసాయశాఖ కృషి

రాజోలు, డిసెంబర్ 22:— రాజోలు తాలూకాలో రెండవపంట నారుమళ్లకు లద్దీ మొదలైన పురుగుపట్టి దెబ్బతినకుండ ముందుజాగ్రత్తకై పాడివిత్తనములలో కలుపుటకు "అగ్రోసాన్ జి.యన్''ను వ్యవసాయ శాఖద్వారా సమృద్ధిగా సరఫరా చేయబడుచున్నది. అంతర్వేదిపాలెం, రాజోలు తదితర ఫిర్కాలలోకూడా వ్యవసాయశాఖకు చెందిన ఫీల్డుమెన్‌లు, మేస్త్రీలు వూరూరా తిరిగి యీ అగ్రోసాన్ జియన్‌ను కలిపి నారుమళ్ళలో విత్తనములు జల్లాలు గురించి ప్రోత్సహించి నప్పు చెబుతున్నారు. రాబోయేంట విషయమై కూడా ప్రభుత్వ వ్యవసాయశాఖ ప్రచారంద్వారా ... రైతాంగంకూడా ... వుంటున్నారు. నారుమళ్ళలో విత్తనములు జల్లిన పదిహేనురోజుల తర్వాత "ఎండ్రిన్'' క్రిమిసంహారిణి చల్లడంకూడా యెంతో మంచిదని వుద్యోగులుచెబుతున్న అంశాలునుకూడా అనుసరించ దగినవని రైతులు భావిస్తున్నారు.

పట్టిసాచల మహాక్షేత్రంలో మహా రుద్రయాగం

కొవ్వూరు, డిసెంబరు 24:— శ్రీ పెంకొండ ... రామలింగేశ్వరరావు ఇలా వ్రాస్తున్నారు: "పట్టిసాచల మహాక్షేత్రమున రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ పోతుకూచి రామమూర్తి శాస్త్రి ఆధ్వర్యాన మహారుద్రయాగమహోత్సవం'' శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామివారికి 16—2—1961 మొదలు 26—2—1961 వరకు 11 రోజులు జరుపబడి, 27—2—61 తేదీన ఉదయం పూర్ణాహుతి, అవభృథస్నానం, పార్వతీపరమేశ్వర కళ్యాణం సమారాధన జరుపబడును. 11 రోజులు ప్రతినిత్యము ఋత్విక్కులు ఉదయం 8 గం. లగాయతు రాత్రి 8 గం. వరకు ఏకాదశరుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, అమ్మవారికి లక్షకుంకుమార్చనలు జరుగుచుండును. వేదపారాయణ, మంత్ర జపాలు, సూర్య నమస్కారాలు నిత్యలింగార్చన జరుగును. ప్రముఖులు పోతుకూచి రామమూర్తి శాస్త్రి, ఉప్పలపాటివారి, రాజమండ్రి వారికి తోడ్పడి యీమహాయాగము జయప్రదం చేయాలని కోరుచున్నాను.

గోదావరి డెల్టాలో ఈ ఫసలీకి దాళవా

: x :

అదనంగా 40,661 ఎకరాలకు ప్రభుత్వ ఉత్తర్వు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ..., డిసెంబర్ 25:— గోదావరి పశ్చిమ, తూర్పు, మధ్య డెల్టాలలో ఈ ఫసలీలో [1370] అదనంగా 40,661 ఎకరాలలో దాళవాపంట పండించడానికి ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఇంతక్రితమే 2,75,000 ఎకరాలలో దాళవా సాగుకు అనుమతి ఉంది.

ఈ మొత్తంలో 26,718 ఎకరాలు పశ్చిమ డెల్టాకు, 12,181 ఎకరాలు తూర్పు డెల్టాకు, 1,762 ఎకరాలు మధ్య డెల్టాకు కేటాయించారు.

పశ్చిమడెల్టాకు కేటాయించిన 26,718 ఎకరాలలో 21,322 ఎకరాలు ఇప్పటి షెడ్యూలు ప్రకారం ఏప్పే సంవత్సరం దాళవా సాగుఉండేది. వాని కొత్త షెడ్యూలు ప్రకారం ఏప్పే సంవత్సరం నీటితో దాళవా సాగు ఉండునవి. మిగతా 5,396 ఎకరాలు ప్రతిసంవత్సరం సాగుచేసే ప్రాంతాలకు కేటాయించారు.

పబ్లిక్‌వర్క్సు శాఖ ఉద్యోగులు, రైతు ప్రతినిధులు కూడిన సమావేశానికి కలెక్టరు అధ్యక్షుడుగా ఉండి ప్రతి సంవత్సరం ఈ కేటాయింపు చేస్తూ ఉండేవారు. ఈసంవత్సరం ప్రభుత్వ స్థాయిలో ఈ నిర్ణయాలు జరిగాయి. వాటిని కలెక్టర్లకు ప్రభుత్వం అందజేసింది.

ఈ సంవత్సరం గోదావరిలో నీరు గత రెండు సంవత్సరాలకంటె బాగా తగ్గిందని తెలియవచ్చింది. అందుచేత పంటలకు నష్టం కలుగకుండా ఈ కేటాయింపు జరిగింది.

మంత్రి శ్రీ రంగారెడ్డికి బాపట్లలో పౌరసన్మానం

(మన విలేఖరి)

బాపట్ల, డిసెంబరు 21:— ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి మొన్న సాయంకాలం బాపట్ల సమీపానగల మరుప్రోలు వారిపాలెం కో— ఆపరేటివ్ లిఫ్టు ఇరిగేషన్ స్కీమునకు ప్రారంభోత్సవం చేశారు. మంత్రి శ్రీ రంగారెడ్డి, శ్రీ మంతెన వెంకటరాజు, శ్రీ ఎ. జనాబ్‌ముస్తఫా‌సాహెబు, శ్రీ పి.ఎ. ప్రసాదరావు, ప్రభృతులతో ఇక్కడకు వచ్చారు.

సభకు శ్రీ మంతెన వెంకట రాజు అధ్యక్షత వహించారు. మరుప్రోలు పాలెం కో—ఆపరేటివ్ లిఫ్టు యిరిగేషన్‌సొసైటీ వారు మరుప్రోలు వారిపాలెం, పంచాయితీవారు మంత్రిగారికి సన్మానపత్రాలు సమర్పించారు. శ్రీ కోన ప్రభాకరరావు సన్మాన పత్రాలు చదివారు. శ్రీ వెంకటరాజుగారు బాపట్ల ప్రాంతం వెనుకబడినదీ సముద్రపు ప్రాంతమని, లోగడ తూర్పుబాపట్ల స్కీము ద్వారా కొన్ని వేల ఎకరాలభూమి మాగాణి సాగునకు తేబడినదని, బాపట్ల పడమర బ్లాకు స్కీము యింకా పూర్తి కావలసి యున్నదని, అన్నారు. పై సంపింగు స్కీమును యేర్పాటు చేయుటలో శ్రీ కోన ప్రభాకరరావుగారికృషిని ప్రశంసించారు.

మంత్రి శ్రీ రంగారెడ్డిమాట్లాడుతూ, సహకారసంఘాల ద్వారా వెయ్యి ఎకరాలభూమిని సాగులోనికి రు.65,000రూపాయల ఖర్చుతో తీసుకొని రాగలిగినందుకు అభినందించారు. ఇలా చిన్న చిన్న స్కీములు ద్వారా ఎక్కువ భూమిని సాగులోనికి తీసుకొని వచ్చుటలో ప్రభుత్వ సహాయముకూడా పొందుటకు సావకాశముకలదన్నారు. శ్రీ కోన ప్రభాకర రావుగారు వందనసమర్పణ జేశారు.

పౌరసన్మానం

బాపట్ల మునిసిపాలిటీవారు ప్రణాళికామంత్రిగారికి పౌరసన్మానం ఏర్పాటుజేశారు. మంత్రిగారికి మునిసిపల్ ఛైర్మన్ శ్రీ కాకుమాను భావనారాయణపుష్పమాలను వేశారు. బాపట్ల మునిసిపాలిటీ తరపున సన్మాన పత్రాన్ని ఛైర్మన్ గారు సమర్పించారు. ఛైర్మన్ శ్రీ భావ నారాయణ మునిసిపాలిటీ చట్టమునకు సవరణబిల్లును సత్వరము రూపొందించా లన్నారు.

మంత్రి శ్రీ రంగారెడ్డిగారు సన్మానమునకు సమాధానమిస్తూ మునిసిపాలిటీల సవరణబిల్లు సాధ్యమైనంత త్వరలో రూపొందించుటకు ప్రభుత్వం యోచించుచున్నదని,మునిసిపాలిటీలకు ఎక్కువఅధికారము లిచ్చువిషయముకూడా పరిశీలింపబడుననీ అన్నారు. రసాయనికఎరువుల సరఫరా తక్కువగుటచే పంపిణీలో యిబ్బందులు జరుగుతున్నవని, తగినంత సరుకు వచ్చిన, యీలోపాలు తొలగి పోగలవని అన్నారు.

బాపట్ల మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ... శ్రీ రాములు గారు మంత్రిగారికి సన్మానపత్రమును సమర్పించారు. మునిసిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ యడవల్లి సూర్యనారాయణ వందన సమర్పణతో సభ ముగిసింది.

నిడదవోలుకు రైల్వే అసిస్టెంటు సూపరింటెండెంట్ రాక

(మన విలేఖరి)

నిడదవోలు, డిసెంబరు 21:— నిడదవోలుకు నిన్న డివిజన్ రైల్వే అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ దీక్షిత్‌గారు వచ్చిన సందర్భంలో నిడదవోలు రైలు ప్రయాణీకుల సంఘం అధ్యక్షులు డాక్టరు వి. వి. ఎల్. ఎన్. రాజు, ఉపాధ్యక్షులు శ్రీ తాడివేటి కుటుంబశాస్త్రి, సభ్యులు రొంగల రాముడు, అయ్యగారి సూర్య ప్రకాశరావుగార్లు వారిని కలుసుకొని ఏవిధ హోటలులోగల రైల్వే భోజనశాల సదుపాయాలను గురించి, చేయవలసిన అభివృద్ధిని గురించి చర్చించారు. శ్రీ దీక్షిత్‌గారు సభ్యులు చెప్పినది విని, తగినచర్య తీసుకొనగలమని చెప్పారు.

బొబ్బిలిడయినేజీ పథకానికై ప్రయత్నం

(మన విలేఖరి)

బొబ్బిలి, డిసెంబరు 20:— బొబ్బిలి మున్సిపల్‌కౌన్సిల్ అత్యవసర సమావేశం 15వ శ్రీ ఎం. వి. అప్పారావు అధ్యక్షతన జరిగింది. బొబ్బిలి మురుగు పారుదల పథకాన్ని తృతీయ ప్రణాళికలో చేర్పించే విషయంలో ముఖ్యమంత్రి వద్దకు రాయబారం పంపడానికి నిశ్చయించారు.

వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వోద్యోగాల కేటాయింపు

శ్రీ గౌతు లచ్చన్న హర్షం

హైదరాబాద్, డిసెంబరు 24:— ప్రభుత్వోద్యోగాలలో షెడ్యూలు కులాలు, జాతులకు ప్రత్యేకించినస్థానాల సంఖ్యను నూటికి 16నుంచి 17కు యితర వెనుకబడిన తరగతులకు ప్రత్యేకించిన స్థానాల సంఖ్యను నూటికి 25నుంచి 38కి పెంచినందుకు, యీసవరణను అనుసరింగా 1951 జనాభాలెక్కలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగాల ఉత్తర్వును మార్చినందుకు ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు కృతజ్ఞత తెలియజేశారు.

ఈ సవరణ వెనుకబడిన తరగతుల విద్యా, సాంఘిక అభివృద్ధికి ఎంతో సహాయకారి కాగలదని శ్రీ గౌతు లచ్చన్న నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హరిజన క్రిస్టియన్లకు షెడ్యూల్డ్ జాతుల వారికి వారి జనాభానిష్పత్తి ప్రకారం వుద్యోగాలలో ప్రత్యేకించే స్థానాలను విడివిడిగా ఏర్పాటుచేస్తూ వెంటనే తగు వుత్తర్వు జారీచేసే విషయాన్ని ఆలోచించవలసిందిగా ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

1961 జనాభా లెక్కల సేకరణ అనంతరం ప్రభుత్వం తిరిగి ఈ నిష్పత్తిని, ఆయావర్గాల జనాభా నిష్పత్తిని అనుసరించి సవరించగలదని శ్రీ లచ్చన్న విశ్వాసం ప్రకటించారు.

పొట్టి శ్రీరాములు తపాలా బిళ్లలు వేయాలి

విజయవాడ,డిసెంబరు 21:— అమరజీవి పొట్టి శ్రీరాములుగారి వర్ధంతి సభ శ్రీపొట్టి శ్రీరాములు సేవాదళంవారియాజమాన్యమున విజయవాణి సంపాదకులు శ్రీమల్లెల శ్రీరామమూర్తి అధ్యక్షతనుజరిగింది. శ్రీరాయని రాములు, శ్రీశికాకొల్లి వెంకటేశ్వర్లు ఉపన్యసించారు. ఈ క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి. శ్రీ పొట్టి శ్రీరాములుగారి జన్మదినమైన మార్చి 15వ తేదీని సెలవుదినంగాశాశ్వతంగా ప్రకటించ వలెనని ఆంధ్రప్రభుత్వం వారిని కోరారు. 13—3—1961 తేదీనాటికి 60 సంవత్సరాలు పూర్తి అగును గనుక ఆంధ్రదేశ మంతటా శ్రీరాములు షష్టిపూర్తి ఉత్సవాలు జరపాలన్నారు.

శ్రీ శ్రీరాములు చిత్రంతో షష్టిపూర్తినాటికి తపాలా బిళ్ళలు ముద్రించాలని భారత ప్రభుత్వమువారిని కోరుతూ, అందుకుతగు సూచనలు చేయాలని ఆంధ్రప్రభుత్వాన్ని కోరారు.

విజయవాడతాలూకాలో మైనర్ ఇరిగేషన్‌చెరువుల మరమ్మతులు

విజయవాడ, డిసెంబర్ 22:— విజయవాడ తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కళ్లం సూరారెడ్డి ఇలా వ్రాస్తున్నారు: "విజయవాడ తాలూకాలో మెట్టప్రాంతాలైన మొరుసుమల్లి, చత్రదగూడెం, పొందుగల, మునగపాడు గ్రామాలలో మైనర్ ఇరిగేషన్ చెరువులకు పథకాలకుసెప్టెంబరు27వ తేదీన టెండర్లు పిలిచినారు. మూడు మాసములు గడిచిన ప్రభుత్వం యింతవరకు యీ చెరువుల పథకాలకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయకపోవడం చాలా శోచనీయంగావుంది.

ఆర్థికంగా వెనుకబడియున్న మెట్ట ప్రాంతాలను దృష్టిలో వుంచుకొన్నప్పుడు యీ స్కీములు లాభదాయకంగా నున్నవి. ఇప్పటివరకు ఎట్టిసాగు సౌకర్యములు లేక బంజరుగా పడివున్న 4000 ల ఎకరములు భూమినితక్షణమే సాగుచేయవచ్చును. కొన్ని వందల రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధికి యీ పథకాలు ఎంతో తోడ్పడగలవు. ప్రభుత్వానికి మంచి ఆదాయముకూడా లభించును.

అందువలన రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ పథకాలకు కేంద్రప్రభుత్వం రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలోనే ఖర్చు చేయుటకుగాను సుమారు 80 లక్షల రూపాయల గ్రాంటును యిచ్చినట్లు తెలియుచున్నది. గ్రాంటు 1961 మార్చిలోపల ఖర్చుచేయకపోతే మురిగిపోయే ప్రమాదం కలదు.

అందువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ పథకాలకు ఎట్టి జాప్యం చేయకుండా తక్షణమే మంజూరు ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అభ్యుదయ సమితితో తెగతెంపులు

అవనిగడ్డ, డిసెంబరు 23:— దివితాలూకా పుల్లిపాలెం గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీ సిద్ధినేని అమ్మయ్యగారు దివిసీమ అభ్యుదయ సమితితో సంబంధం వదులుకొంటూ కమ్యూనిస్టుల చర్యలపట్ల అసమ్మతిని తెలియజేస్తూ కాంగ్రెసు పార్టీలో చేరుటకు నిశ్చయించు కొన్నామని కాంగ్రెసు కార్యాలయంకు తెలియచేశారు. (ఒ. వి)

గోగుల బృందావన్‌లో అగ్నిప్రమాదం

గనాడూరు, డిసెంబరు ...:— గనాడూరుకు 10 మైళ్ల దూరంలోవున్న గోకుల బృందావనంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంవల్ల 9 ఇళ్ళు కాలిపోయినవి ... రూపాయల విలువగల ధాన్యము బట్టలు ... నష్టం వాటిల్లిందని అంచనా.

స్థానిక వార్తలు

యువజనకాంగ్రెసు సభకు ఆంధ్ర ప్రతినిధుల పయనం

విజయవాడ, డిసెంబరు 25:— విజయవాడనుండి, ఆంధ్రజిల్లాలనుండి నిన్న రాత్రి జయపూరులో జరిగే యువజన కాంగ్రెసు మహాసభల్లో పాల్గొనే నిమిత్తం, 150 మంది యువజన ప్రతినిధులు విజయవాడ స్టేషనులో బయలు దేరారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అమ్మిన బత్తుల లక్ష్మీనరసయ్య ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీబండి తిరుపతయ్య, శ్రీ ముంకర కనకారావు, శ్రీ నూకల వీరరాఘవయ్య, వల్లభనేని ప్రసాద్, శ్రీమతి వల్లభనేని కమలాకుమారిగార్లు యువజన కాంగ్రెసు ప్రతినిధులకు వీడ్కోలిచ్చారు.

సహకారసంస్థ అధికారికి వీడ్కోలు

విజయవాడ, డిసెంబరు 23:— విజయవాడ కో—ఆపరేటివ్ సూపర్‌వైజర్ల ట్రెయినింగు సంస్థ ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. ఆర్. పద్మనాభన్ హైదరాబాదులో సహకార సంస్థల రిజిస్ట్రారువారి ఆఫీసులో నాన్‌క్రెడిట్ డిప్యూటీ రిజిస్ట్రారుగా బదిలీ అయిన సందర్భములో కళాశాలం విద్యార్థులు, అధ్యాపకులు వీడ్కోలు సభను జరిపారు. క్రొత్త ప్రధానోపాధ్యాయులుగా నియమించబడిన శ్రీ ఎల్. సీతారామారావుగారు విచ్చేసిన సందర్భములో స్వాగతసభ ఏర్పాటుచేశారు. సభకు అధ్యాపకులు శ్రీ కె. శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

విద్యార్థి బృందం సహాయ కార్యదర్శి అర్థసంవత్సర నివేదిక చదివారు. అనంతరం శ్రీ పద్మనాభన్ సేవను పలువురు విద్యార్థులు కొనియాడారు.

కళాశాల అధ్యాపకుల తరపున శ్రీయుతులు కోటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, సత్యనారాయణ గారలు ప్రసంగిస్తూ, శ్రీపద్మనాభన్ ప్రజా సేవకులనీ, నిస్వార్థ పరులనీ, సహకారాన్ని తమ జీవితంతో ముడివైచి, తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చారని, అన్నారు.

శ్రీ వెంకటేశ్వర్లు తమ ప్రసంగంలో శ్రీ పద్మనాభన్ గుణగణాలను కీర్తించి, వారి ప్రతిభాశక్తిని ఉగ్గడించారు. శ్రీ సీతారామారావుగారు తమకు చిరకాల పరిచితులని చెపుతూ, వారిలో పనిచేయటం తమకు ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు.

శ్రీ పద్మనాభన్ సన్మానానికి సమాధానమిచ్చారు.

అనంతరం శ్రీ సీతారామారావు కృతజ్ఞత తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు తమ సహకారం ఉంటుందని హామీ యిచ్చారు. కార్యదర్శి ఎ. సత్యారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

మండలకాంగ్రెసు కమిటీ సమావేశం

విజయవాడ, డిసెంబరు 21:— విజయవాడ పట్టణ7 వ మండల కాంగ్రెసు కమిటీఅత్యవసరసర్వసభ్యసమావేశం 18వ కమిటీ కార్యాలయంలోఅధ్యక్షులు శ్రీ శిరిపురపు కోటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. సభ్యులేగాక ప్రత్యేక ఆహ్వానితులుగా పట్టణకాంగ్రెసుకమిటీ అధ్యక్షులు పర్వతరెడ్డిపల్లి చిట్టిగారు, ప్రధాన కార్య దర్శి శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య, పుర ప్రముఖులు విచ్చేసిరి. ఉపాధ్యక్షులు శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు గత సంవత్సరంలో మండల కమిటీ నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

ఈ దిగువ తీర్మానాలు యేకగ్రీవంగా ఆమోదించారు.

1962 జనరల్ ఎన్నికల దృష్ట్యాతక్షణమే ఎన్నికల కార్యక్రమమును నిర్వహించుటకును, కాంగ్రెసు కార్యకర్తలను సంఘటిత పర్చి సేవాదళ వారిగా కాంగ్రెసు కార్యక్రమవిధానాలను ప్రచారం చేయడానికి నిర్ణయించారు.

మలేరియా నివారణ పథకంక్రింద, యీప్రాంతంలో విపరీతంగా వున్న దోమలబాధ నివారణకు, డి. డి. టి. ని జల్లే ఏర్పాటు వెంటనే చేయాలని స్థానిక మునిసిపల్ హెల్తుఅధికారులను ప్రభుత్వ మలేరియా యూనిట్‌వారిని కోరారు.

ప్రస్తుతమున్న సత్యనారాయణపురంలోని స్నాన ఘట్టమునకు అప్రోచిరోడ్డు, ఎలక్ట్రిక్ దీపములు వేయించాలనీ, గత శతాబ్దమునుండి పెండింగులోయున్న స్నాన ఘట్టం నానుకొని కర్మలషెడ్డు నిర్మాణం వెంటనే చేయించాలనీ, సూచించారు.

పట్టణ ప్రజాసోషలిస్టుపార్టీ తీర్మానాలు

విజయవాడ, డిసెంబరు 23:— పట్టణ ప్రజాసోషలిస్టు పార్టీ సర్వ సభ్య సమావేశము కృష్ణాజిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ ఈమని కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై ఈ దిగువ తీర్మానములు చేయడ మైనది.

1951సంవత్సరపు నదీ జలాల ఒడంబడికను మహా రాష్ట్ర, మైసూర్ ప్రభుత్వాలు విరమించాలని ... ప్రయత్నములకు వ్యతిరేకముగా ఆంధ్ర ప్రదేశ్‌లోని పార్టీలన్ని ఐక్యతగా ప్రతిఘటించుటకు ఈ పార్టీ సిద్ధముగా యున్నది. అవసరమైతేబహిరంగ సభల ద్వారా ఇతర శాంతియుత ప్రదర్శనల ద్వారా కేంద్ర ప్రభుత్వమువారికి తెలియపరచుటకు పూనుకొనవలయునని ఈ సభవారు కోరు చున్నారు.

నేపాలులో ఎన్నికలద్వారా చట్ట సమ్మతముగా ఏర్పడిన కోయిరాలా ప్రభుత్వమును "బర్తరఫ్''చేసి ప్రజాతంత్రవాదుల నందరి అరెస్టు చేసి ప్రజా స్వామ్యమునుగడకే ప్రమాదంతెచ్చి పెట్టిన రాజామహేంద్రనిరంకుశ చర్యలకు ఈ సభవారు తీవ్ర నిరసన తెలియజేస్తున్నారు.

* * *

విజయవాడ, డిసెంబరు 22:— కాశేశ్వరరావుమార్కెట్ రిటైలు మర్చంట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశములో నూతన సంవత్సరమునకు ఈ క్రింది కార్యవర్గము ఏర్పాటు అయినది.

అధ్యక్షులు:కుండూరు వెంకట సుబ్బారావు, కార్యదర్శి: గుండు వెంకట సూర్యారావు, కోశాధికారి:తడికమళ్ల సీతారామయ్య, సభ్యులు:బొమ్మిశెట్టి సుబ్బారావు, యిడిపలపాటి గురు స్వామి, పెన్నగిరి పిచ్చయ్య, కుండూరు సీతారామయ్య, మహమ్మద్ సయ్యద్, చెన్నాశెట్టి సుబ్బారావుగార్లు.

హైదరాబాదు, డిసెంబరు 25:— క్రైస్తవుల మత గురువైన రెవరెండ్ నాథ్యాన్ ... బెంగుళూరు నుంచి సికింద్రాబాద్ వచ్చారు.

విపణివీధి

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 26:—

మాగాణి పెసలు బస్తా		44.50—44.00
(మెట్ట) పెసలు		46—00
పచ్చ పెసలు పిలాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
...		47—00

విజయవాడ బులియన్ మార్కెట్

మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మారో	134—00
పావన్	91—00
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిసెంబరు 26:—

వేరుశనగనూనె 240.36 కిలో గ్రాములు కాండీ	
కొబ్బరి(?)	72.50 నుంచి 75 వరకు
...	70 నుంచి 70.70 వరకు
వేరుశనగ... 226.86 కిలో గ్రాములు	
...	436.00
...	350.00
16.5 కిలో గ్రాముల	47.50
రాళ్ల ఆరోర్	46.75
...	27.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (పెన్సిల్ ...) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంకడ్డి 10 గ్రాములు	116.60
మూసాబంగారంకడ్డి 10 గ్రాములు	114.25
వెండికడ్డీ కడి (1 కిలో గ్రాము)	196.50
" చిల్లర (10 గ్రాములు)	2.00

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

అందుమూలముగా ప్రజలకు తెలియపరచునది ఏమనగా, గుంటూరు ... లోని ... మిస్టర్ మహమ్మద్ అబ్దుల్లా 1—11—60 నుండి ... కాదు. ... పాటిబుజ్జా(?).
సి. టి. ఎం. 1176, మద్రాసు—21.

టెండరు నోటీసు

రామచంద్రపురం మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీ ... రోడ్లు ద్వారా రిపేర్లు చేయుటకు, మరియు 15 పాయింట్లలో గోదావరి యిసుక పోయుటకు ది. 23—12—60 తేది టెండరు నోటీసు ప్రకారము ది. 6—1—1961 వ తేది సాయంకాలము గం. 4—00 ల వరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం గం. 5—00 లకు తెరువబడును. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

డి. రామమోహన వెంకట శోభనాచలపతిరావు,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

కావలెను

మా పిల్లో, కాటన్ జంపకానాలకు 100% గ్యారంటీ గట్టిదాయ దుప్పట్లకు పిల్లరగా ఆర్డర్లు సంపాదించడానికి ఏజంట్లు కావలెను. సరుకులు శాంపిల్ ప్రకారం వెంటనే రవాణాచేయబడును. మంచికమీషన్. జాబులు యింగ్లీషులో.

KUMARESAN TEXTILES,
P. B. No. 61, Bhavani P. O.,
(Via) ERODE S. I.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు

న్యూ జియోఫిజిక్సు బిల్డింగుకు ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ నిమిత్తం సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుచే 10—1—61 సా. 4 గం. వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు, వాటి ఖరీదు క్రింద రు. 6— చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంట్ రిజిస్ట్రారు (అకౌంట్సు)
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషను

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌వారు బస్సు డిపో, నిర్మించే నిమిత్తం ప.గో.జిల్లా నిడదవోలులో బస్సుస్టాండుకు 6 ఫర్లాంగుల దూరంలో రోడ్డుపైవు సుమారు 3 యకరముల ఖాళీ భూమిని కొనదలచియున్నారు. భూమిని అమ్మదలచిన సొంతదార్లు ... డీడ్సు కాపీలతో ధరలను దిగువ సంతకందారుకు సీల్డు కవరులో పంపవలసిందిగా కోరబడుచున్నారు. 100 రు. ధరావతు సొమ్ము ఏలూరు డివిజనల్ అకౌంట్సు ఆఫీసరు వద్ద చెల్లించి, వారి రసీదు ఆఫరుతో జతపరచి పంపవలెను. టెండర్లు 9—1—61 ప. 12 గం. వరకు ఏలూరు డివిజనల్ కంట్రోలరుచే తీసుకొనబడి, ఏలూరులో ఆయన ఆఫీసులో మ. 3 గం.లకు తెరువబడును. ఎట్టి కారణములు తెలుపకుండా ఏ టెండరు, అన్ని టెండర్లు కాని, అంగీకరించుటకు, నిరాకరించుటకు కార్పొరేషనుకు హక్కు కలదు. ... టెండరుకాని, ఏ ఒక ప్రత్యేక టెండరు నంగీకరించవలసినబాధ్యతకార్పొరేషనుకులేదు.

... ప్రసాద్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor : Neelamraju Venkataseshaiah.

క్రీడాలోకం:

ఆంధ్రపై కేరళజట్టు ఇన్నింగ్సు విజయం

దక్షిణమండలం రంజీ క్రికెట్

(మనవిలేఖరి) గుంటూరు, డిసెంబర్ 26:—

దక్షిణమండలం రంజీట్రోఫీ క్రికెట్ పోటీ మూడవరోజున కేరళ ఆటగాళ్లు నేడు లంచ్‌సమయానికిముందే ఒక ఇన్నింగ్సు, 5 పరుగుల తేడాతో ఆంధ్రజట్టుపై విజయం సాధించారు.

లంచ్ సమయానికి 25 నిమిషాలు ముందుగానే ఆట పూర్తయిపోయింది. ఆంధ్ర ఆటగాళ్లు రెండవ ఇన్నింగ్సు తిరిగి ప్రారంభించి రెండు గంటలు కూడా నిండకుండా 95 నిమిషాల్లో అంతా అవుటయి పోయారు.

నిన్నటే అనుకుంటే ఆంధ్రజట్టు ఆట నేడు మరీ తీసికట్టుగా ఉంది. రెండవ ఇన్నింగ్సులో ఆంధ్ర ఆటగాళ్లు నిన్న సాయంత్రానికి 3 వికెట్లు నష్టంతో 96 పరుగులుచేస్తే నేటి ఉదయం 7 వికెట్లు చేతిలో మిగిలి ఉన్నప్పటికీ 53 పరుగులకు మించి ఎక్కువచెయ్యలేకపోయారు. ఆంధ్ర ఆటగాళ్లు అందరిలోకీ హుస్సేన్‌మట్కాబు ... అడి. పరవాలే దనిపించుకున్నాడు. అందరికంటె ఎక్కువ పరుగులు (42) చేసినది అతడే.

ఏదైతేనేం మొత్తంమీద ఈ మూడు రోజుల పోటీలో ఆంధ్రఆటగాళ్లఆట అక్షరాలా పిల్లకారిపోటు క్రికెట్ అభిమానులకు అనేకవిధాల ఆశాభంగం కలిగించింది. మద్రాస్‌జట్టుతో ఓడిపోయినంతదాకైతే క్షమించడానికి కొన్ని అవకాశాలు ఉంటూ ఉండవచ్చు. కాని, హోమాపాల హైదరాబాద్జట్టుకి చెందిన కేరళజట్టుతో ఇంత ఘోరంగాఓడిపోవడం ఎంతైనా శోచనీయమైన విషయం. ... ఆంధ్రజట్టు ... అపజయాలను తెచ్చిపెట్టుకోవడానికి కారణాలు ఏమిటో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌వారు, క్రికెట్ క్రీడాభిమానులు తప్పనిసరిగా ఆలోచించాలి.

ఆంధ్రజట్టు ఇంత త్వరితగతిని ఓడిపోవడానికి కేరళ ఆటగాడు రవి అచన్‌ను ముఖ్యకారకుడుగా పేర్కొనాలి. ఇతడొక్కడే ... అతడు 6 వికెట్లు పడగొట్టాడు.

దీనితో కేరళజట్టుకు మొత్తం 9 పాయింట్లు, ప్రత్యర్థి జట్టుపై సరాసరి విజయానికి 8 పాయింట్లు, ఫస్ట్ ఇన్నింగ్సుకు 1 పాయింటు లభించాయి.

ఫైనల్ స్కోర్ వివరాలు: కేరళ జట్టు మొదటి ఇన్నింగ్సు 274, ఆంధ్రజట్టు మొదటి ఇన్నింగ్సు 120, రెండవ ఇన్నింగ్సు 149.

హైద్రాబాద్ జట్టుకు తిరిగి చాంపియన్‌షిప్

జాతీయ బాల్‌బాడ్మింటన్

హైద్రాబాద్, డిసెంబరు 26:—

జాతీయ బాల్ బాడ్మింటన్ ఫైనల్సు పోటీలలో హైద్రాబాద్ నేటిసాయంత్రం ఆంధ్రజట్టును 3—1 ఆటలలో ఓడించి ఛాంపియన్ షిప్ తిరిగి గెల్చుకున్నది. స్కోర్ వివరాలు: 19—29, 29—19.

బాడ్మింటన్ పోటీలలో విజేతలకు బహుమతులు

గవర్నర్‌చే ప్రదానం

హైదరాబాదు, డిసెంబరు 26:—

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేటి సాయంకాలం యిక్కడ ఆరవ జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్పు టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంచి పెట్టారు. ఈ టోర్నమెంటును హైద్రాబాద్ బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగినవి.

వెల్‌కమ్ క్రికెట్ పోటీ

స్పోర్టింగ్ క్రికెట్‌క్లబ్‌పై విజయక్రికెట్ క్లబ్ విజయం

విజయవాడ, డిసెంబరు 26:—

నిన్న నిక్కడ స్టేడియమ్ గ్రౌండ్సులో వెల్‌కమ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభపు పోటీలో స్పోర్టింగు క్రికెట్ క్లబ్బును విజయ క్రికెట్ క్లబ్బు 76 పరుగుల తేడాతో ఓడించింది.

విజయ క్రికెట్ క్లబ్: 8 వికెట్లు నష్టానికి 160 పరుగులు (45 ఓవర్లు) ఎమ్.వి.ఎస్. ఎస్. రావు 37, ఎ. వి. ఆర్. ప్రసాద్ 35, పి. ఎస్. ఎస్. శాస్త్రి 29, ఎస్. లక్ష్మణరావు 57, బాబయ్య 36.

స్పోర్టింగు క్లబ్: 84 పరుగులు—సత్యనారాయణ 35, ఎస్. భుజంగరావు 3, పి. ఎస్. ఎస్. శాస్త్రి 25, ఎమ్. వి. ఎస్. ఎస్. శాస్త్రి 21.

గుంటూరులో జాతీయ కుస్తీపోటీలు

(మన విలేఖరి)

గుంటూరు, డిసెంబర్ 22:—

గుంటూరులో జనవరి 9 వ తేదీ నుంచి 15 వరకు జరుగనున్న 11 వ జాతీయ కుస్తీ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆంధ్రప్రదేశ్ అడిషనల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్ ప్రారంభోత్సవం జరుపుతారు.

ఆంధ్రరాష్ట్ర అమెచ్యూర్ కుస్తీదార్ల అసోసియేషన్ ఆధ్వర్యం క్రింద జరుగనున్న ఈ పోటీలలో సుమారు 200 మంది కుస్తీయోధులు పాల్గొనవచ్చు.

గుంటూరుజిల్లా హైస్కూల్ల ఆటల పోటీలు

... డిసెంబరు 21:—

... విద్యార్థుల ఆటల పోటీలలో ... హైందవోన్నత పాఠశాల ...

విద్యార్థులు ఇంటర్సు కబాడీ, జూనియర్సు కో. కో. జూనియర్సు కబాడీ ఆటలలో విన్నర్సుగను, సీనియర్సు కబాడీ, సీనియర్సు బేస్‌బాల్, ఇంటర్సు బేస్‌బాల్, జూనియర్సు కో. కో. ఆటలలో రన్నర్సుగను అద్భుత చాకచక్యం ప్రదర్శించి, విజయం పొందిరి. గ్రిగ్ ఛాంపియన్‌షిప్పు కూడా ఈ స్కూలు విద్యార్థి జి. జాన్ కు లభించినది.

ఇట్టి అద్వితీయ విజయం సాధించినందులకు గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు, అల్పాహారవిందు జరిగినది.

హైస్కూలు ఆవరణలో స్కూలు కరస్పాండెంటు శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షత క్రింద అభినందనసభ జరిగినది. పి. ఇ. టి. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆటల విశేషాలను గురించి ముచ్చటించిరి. సభాధ్యక్షులు గెలుపొందిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులు గారిని ప్రశంసించారు.

కూచిపూడిలో ధనంజయ టోర్నమెంట్సు ఏర్పాట్లు

కూచిపూడి, డిసెంబరు 25:—

శ్రీ కోసంగి ధనంజయ మెమోరియల్ టోర్నమెంట్సు కరస్పాండెంట్ శ్రీ వట్టికూటి సాంబశివరావుగారు ఈవిధంగా ప్రకటిస్తున్నారు:

ఈ సంవత్సరం కూడా ... ఆటగాళ్లకు ... జరుపబోతున్నాము. వారి పేర్లు ఇవి: శ్రీయుతులు ... గుంట సాంబశివరావు, ఏ. అవధాని, మండవ రామారావు, కోలపల్లి మల్లికార్జునరావు, తుమ్మల వీరయ్య, బొప్పన్న శంకరరావు, మాచవరపు వెంకటేశ్వరరావు.

ఈ సందర్భంలో గత మూడు నెలల క్రిందట అమెరికన్ పతకాన్ని పొందిన శ్రీ కనుమూరి సత్యంగారి గౌరవార్థం సన్మానోత్సవం జరుగుతుంది."

ఈ టోర్నమెంట్సు ఆధ్వర్యాన కూచిపూడిలో నాల్గవ పరుగుడు పోటీలు 1961 జనవరి 7 వ తేది నుంచి ప్రారంభించబడతాయి. టోర్నమెంట్ లో పాల్గొనదలుచుకొన్నవారు తమ తమ టీముల పేర్లను టోర్నమెంట్ కరస్పాండెంట్ శ్రీ వట్టికూటి సాంబశివరావుగారికి (చిరునామా: కూచిపూడి పోస్టు, తెనాలి తాలూకా) జనవరి 3 వ తేదీలోగా తెలియచెయ్యాలి.

బాలల క్రీడా వైజ్ఞానికోత్సవాలు

కావలి, డిసెంబరు 22:—

విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యము క్రింద కావలి పట్టణ మండలి పదిహేను ఎలిమెంటరీ పాఠశాలల పిల్లలకు ఆటల పోటీలు, వైజ్ఞానిక ప్రదర్శన ఇటీవల జరిగినవి.

నెల్లూరుజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోపాలరావు క్రీడోత్సవాలను, స్కూళ్ళ యిన్‌స్పెక్టరు శ్రీ బి. రామసుబ్బయ్య, వైజ్ఞానికోత్సవములను ప్రారంభించారు. పిల్లలకు మిఠాయిలు పంచబడినవి. మూడవరోజు సభలో నెల్లూరు జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ కె. మల్లికార్జునరావు నాయుడు అధ్యక్షత వహించి ఛాంపియన్ షిప్పును గెలుచుకున్న హరిజనపాలెం ఎలిమెంటరీస్కూలు హెడ్మాస్టరు శ్రీ ఏసుదాసు బహుమతులను పంచిపెట్టారు.

తూర్పు గోదావరి జిల్లా పాఠశాలల ఆటలపోటీలు

విజేతలకు పరిషత్ అధ్యక్షునిచే బహుమతి ప్రదానం

అంబాజీపేట, డిసెంబరు 25:—

ఈనెల 15 వ తేదీనుంచి 20 వ తేదీవరకు జిల్లా గ్రిగ్ ఆటలపోటీలు అమలాపురం పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగినవి. 20 వ తేదీన ఆటల పోటీల నిర్వహణానంతరం తూర్పు గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ తోట రామస్వామిగారు బహుమతులు పంచిపెట్టారు. ఈ దిగువ సుదహరించిన పాఠశాలల వారు గెలుపొందినారు:

ఆల్ రౌండు గేమ్సు సీనియర్సు: (1) పరిషత్ ఉన్నత పాఠశాల, అమలాపురం. (2) పరిషత్ ఉన్నత పాఠశాల, రాజోలు.

స్పోర్ట్సు: (1) మునిసిపల్ ఉన్నత పాఠశాల, రాజమండ్రి. (2) పరిషత్ హైస్కూలు, అంబాజీపేట.

శ్రీ ఎల్. పుల్లయ్య, పురపాలకోన్నత పాఠశాల రాజమండ్రి, శ్రీ ఆకుల సత్యనారాయణ, పరిషత్ ఉన్నత పాఠశాల అంబాజీపేట గ్రిగ్ మెడల్సు పొందిరి.

బహుమతి ప్రదానానంతరం అంబాజీపేట పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, తూర్పుగోదావరి జిల్లా పాఠశాలల నాటక పోటీలలో ప్రథమ బహుమతి పొందిన తమ నాటిక "శ్రేయోరాజ్యం"ను ప్రదర్శించిరి.

పిడుగుపాటువలన ఐదుగురి మరణం

ఒబ్బూరన్స్టాడ్ (దక్షిణట్రాన్స్‌వాల్), డిసెంబరు 26:—

ఒబ్బూరన్స్టాడ్ జిల్లాలోని ఒక గుడిసెపైన నిన్నను ఒక పిడుగు పడగా ఐదుగురు ఆఫ్రికన్‌లు చనిపోయారు. వీరిలో ముగ్గురు పెద్దవాళ్లు, ఇద్దరు పిల్లలు. ఇంకా చాలామంది ఆఫ్రికన్‌లకు గాయాలు తగిలినవి. అయితే, ప్రమాదకరంగా మాత్రం లేదు.

ఉద్యోగులపై బహిరంగవిచారణ

న్యూఢిల్లీ, డిసెంబరు 26:—

1960 నవంబరు నెలలో ప్రత్యేక పోలీసు శాఖ ఆరోపించిన కేసులలో 69 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగవిచారణ జరుగుతున్నట్లు ప్రభుత్వ పత్రికా ప్రకటనవలన తెలుస్తున్నది. వీరిలో 7 గురు గెజిటెడ్ ఉద్యోగులు.



ఏలూరులో ఇటీవల 'శాస్త్ర రత్నాకర' శ్రీ మండలీక వెంకటశాస్త్రిగారి షష్టిపూర్తి మహోత్సవంలో తీయబడిన చిత్రం. ఇందులో శ్రీ బులుసు అప్పయ్యశాస్త్రి, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగార్లుకూడాకలరు.

పాకిస్తాన్‌జట్టుంచే 4 వికెట్లకు 434 పరుగులు

జంషెడ్‌పూర్ క్రికెట్ పోటీలో హనీఫ్ సెంచరీ

జంషెడ్‌పూర్, డిసెంబరు 25:—

తూర్పు మండలం జట్టుతో నేడు ఇక్కడ ప్రారంభమైన క్రికెట్ పోటీలో పాకిస్తాన్ ఆటగాళ్లు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టంతో 434 పరుగులు చేశారు.

పాకిస్తాన్ తొలి ఇన్నింగ్సులో హనీఫ్ మహమ్మద్ మొత్తం 104 పరుగులు చేసి సెంచరీ సాధించాడు.

హైద్రాబాద్‌లో పాకిస్తాన్ జట్టు క్రికెట్ పోటీ

దక్షిణమండలం జట్టుకు గోపీనాథ్ నాయకత్వం

హైద్రాబాద్, డిసెంబరు 26:—

హైద్రాబాద్‌లో జనవరి 21, 22, 23 తేదీలలో పాకిస్తాన్ జట్టుతో జరుగనున్న పోటీలో దక్షిణ మండలం క్రికెట్ జట్టుకు శ్రీ సి. డి. గోపీనాథ్ నాయకత్వం వహిస్తాడని హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ గులాం మహమ్మద్ ప్రకటించారు.

జట్టులోని ఇతర ఆటగాళ్ల పేర్లు ఇవి: జి. కస్తూరిరంగన్ (మైసూరు) అబ్బాస్ అలీబేగ్ (హైద్రాబాద్), ఎ. జి. కృపాల్‌సింగ్ (మద్రాస్), ఎమ్. ఎల్. జయసింహ (హైద్రాబాద్) వి. వి. కుమార్ (మద్రాస్), ఎ. జి. మిల్కాసింగ్ (మద్రాస్), సయ్యద్ ఆబిద్ ఆలీ (హైద్రాబాద్) హబీబ్ అహమ్మద్ (హైద్రాబాద్), వెంకటేశ్ (హైద్రాబాద్), పి. ఆర్. అశోక్ ఆనంద్ (మైసూరు), ఆసిఫ్ ఇక్బాల్ రజ్వీ (హైద్రాబాద్) 12 వ ఆటగాడు.

రిజర్వు: సి. కె. భాస్కర్ (కేరళ), కె. వెంకటరఘునాథ్ (ఆంధ్ర).

జట్టును ఎన్నికచేసిన సెలక్షన్ కమిటీ సభ్యుల పేర్లు: శ్రీయుతులు ఎన్. ఎమ్. హుస్సేన్, డాక్టర్ తిమ్మయ్య, సి. డి. గోపీనాథ్, ఎస్. సుబ్రహ్మణ్యపిళ్లై, జె. వి. ఎస్. ధర్మారావు.

పాలకొల్లులో మంత్రులకు ఘనస్వాగతం

పాలకొల్లు, డిసెంబరు 25:—

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, శ్రీ అల్లూరి, శ్రీ పద్మరాజు గార్లకు నరసాపురం, పాలకొల్లు పట్టణాలలో నేడు వేలాది ప్రజలు అఖండమైన స్వాగతం చెప్పారు. పెద్ద ఊరేగింపు జరిపారు. శ్రీ అల్లూరి నర్సాపురం బ్యాంకును శ్రీ సంజీవయ్య పాలకొల్లు బ్లాకును ప్రారంభోత్సవం చేశారు.

పాలకొల్లు పౌర సన్మానసభలో విద్యాలయాలకు, వైద్యాలయాలకు పురప్రముఖులచే వాగ్దానాలు జరిగాయి. మునిసిపల్ చైర్మన్ (పాలకొల్లు) శ్రీ సూర్యారావుగారు ముఖ్యమంత్రి విజ్ఞప్తి ... నిమిత్తం రు. 5 వేలు వాగ్దానం చేశారు. పాలకొల్లు కార్యకర్తల సమావేశంలో శ్రీ అల్లూరి ప్రసంగిస్తూ శ్రీ పెమ్మరాజు ఏ. పి. సి. సి. కి ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నికైనారని, ఆనాడు యూనిటీ ఫ్రంట్ నాయకులు సంప్రతించగా మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి వచ్చిందనీ, ఆరోజు కొన్ని సూచనలు కూడా చేయబడినవనీ, తను (అల్లూరి) కూడా ఈ విషయంలో సంప్రతించగా, ప్రజాస్వామ్య సిద్ధాంతాల ప్రకారం ముఖ్యమంత్రికి అధికార మివ్వడం భావ్యమని అన్నారనీ అన్నారు.

... మళ్లీ ... ఈ విషయం వర్కింగ్ కమిటీతో చర్చకు వస్తుందనీ, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జెట్టికి మంత్రివర్గ విస్తరణకు అధికార మిచ్చినట్టే ఆంధ్రకు కూడా అధికార మివ్వాలని అన్నారు.

సభాస్థలం బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కాంగ్రెస్ చరిత్రను విపులంగా వివరించి, ఆరవనెలలో వైకుంఠం చూపే కమ్యూనిస్టుల కల్లబొల్లి కబుర్లను నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ రాచబాట చూపేదన్నారు. మీరు కాంగ్రెస్‌కు అండగా వుండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కొట్టాయం, డిసెంబర్ 25:—

స్వతంత్ర పార్టీ కేరళ శాఖ కార్యదర్శులలో ఒకరైన శ్రీ కె. జె. శేఖర్(?) స్వతంత్ర పార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు నేడు ప్రకటించారు.

కేంద్ర ఉద్యోగుల సమ్మె దర్యాప్తుకు అభ్యర్థన

కలకత్తాలో జరిగిన హింద్‌మజ్దూర్ సభ మహాసభ నిర్ణయం

కలకత్తా, డిసెంబర్ 25—

ఇటీవల జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను గురించి, దాని కారణాలను, ఫలితాలను గురించి అందరి విశ్వాసానికి పాత్రులయిన వారిచే నిష్పాక్షికమైన దర్యాప్తు జరిపించాలని, ట్రేడ్ యూనియన్ హక్కులపై చర్చకు హింద్ మజ్దూర్‌సభ నేడిక్కడ జరిపిన ప్రత్యేక కన్వెన్షన్ గట్టిగా కోరింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల యూనియన్ల సమాఖ్య అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ నాథ్‌పాయ్ యీ మహాసభకు అధ్యక్షత వహించారు.

ప్రస్తుత కార్మిక విధానాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించాలని మహాసభ కోరింది. ... కార్మిక శాసనాల నిబంధనలను ... ద్వారా, ... ద్వారా ప్రభుత్వ రంగంలోనూ, ప్రైవేటు రంగంలోనూ కార్మిక ... విషయాలలో ... తొలగించాలని ... ఆశించింది. సమ్మె సందర్భంగా కేంద్ర ప్రభుత్వోద్యోగులపట్ల తీసుకున్న చర్యలను, శిక్షలను ఉపసంహరించాలని కూడా మహాసభ కోరింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ట్రేడ్ యూనియన్ హక్కులను పూర్తిగా మంజూరు చేయాలని, ట్రేడ్ యూనియన్లలో సభ్యులైన ఉద్యోగుల కార్యకలాపాలకు నిర్బంధం కలిగించే నిబంధనలను వర్తింపచేయకుండా చేయాలని మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఇటీవల జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను అణగద్రొక్కడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను మహాసభ విమర్శించింది. ఈ చర్యలు తోడు ప్రభుత్వోద్యోగాలలోనూ, పరిశ్రమలలోనూ సమ్మెలను నిషేధించే ప్రతిపాదనలు చేయడంవల్ల, ప్రభుత్వోద్యోగుల ట్రేడ్ యూనియన్లలో ఉద్యోగేతరులకు సభ్యత్వాన్ని అరికట్టడం వల్ల, ట్రేడ్ యూనియన్లను ప్రభుత్వరంగంలో, ప్రభుత్వ నిర్బంధంతో వుంచాలని ప్రయత్నిస్తున్నట్లు తోస్తున్నదని మహాసభ విమర్శించింది.

శ్రీ నాథ్‌పాయ్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వోద్యోగులు తమ కోర్కెలను చెల్లించుకొనడానికి సమ్మె జరిపారు కాని ప్రభుత్వాన్ని తిరగద్రోయడానికి కాదనీ, అయితే యీ సందర్భంగా ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామిక విరుద్ధంగా ప్రవర్తించిందనీ అన్నారు.

మహారాష్ట్ర శాసన సభ్యుడు శ్రీ ఎస్. యం. జోషి, హింద్ మజ్దూర్‌సభ నాయకుడు శ్రీ సింబర్ జెనరీ(?) కూడామహాసభలో ప్రసంగించారు.

ప్రభుత్వ కార్మిక విధానం

హింద్ మజ్దూర్ సభ అధ్యక్షుని విమర్శ

కలకత్తా, డిసెంబరు 24:—

భారత ప్రభుత్వం ఇటీవల అనుసరిస్తున్న కార్మిక విధానం ఫలితంగా ప్రభుత్వంపట్ల కార్మికులకున్న విశ్వాసం సడలిందని హింద్ మజదూర్ సభ అధ్యక్షుడు శ్రీ దేవెన్‌సేన్ నేడిక్కడ విమర్శించారు.

హింద్ మజ్దూర్ సభ తొమ్మిదవ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగులపట్ల అనుసరిస్తున్న విధానాన్ని విమర్శించారు. ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య ఈ కార్మిక వ్యతిరేక విధానం ఫలితంగా అనుమానాలు, విద్వేషాలు ఏర్పడినవని, ప్రైవేట్‌రంగంలో కూడా దీనిప్రభావం కనిపిస్తున్నదని శ్రీ దేవెన్‌సేన్ అన్నారు. అత్యవసరశాఖలలో సమ్మెను నిషేధిస్తూ చట్టం చేయదలచుకోవడం మొత్తం కార్మికోద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వం పూనుకొన్నదని ఆయన విమర్శించారు. కార్మికుల సమ్మె హక్కు రాజ్యాంగంలో స్పష్టంగా గ్యారంటీ చేయబడింది, ఈ హక్కును ప్రభుత్వం గుర్తించక నిరాకరించడం ఆశ్చర్యంగా ఉందని శ్రీ దేవెన్‌సేన్ అన్నారు.

సూరత్, డిసెంబరు 26:—

అన్ని ఇంజనీరింగు కోర్సులకు స్థానంగల ఒక సర్వ సమగ్రమైన ఇంజనీరింగు కళాశాలను తృతీయ ప్రణాళికాకాలంలో సూరత్‌లో స్థాపించాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. ఈ కళాశాల స్థాపనకు ఒక కోటిరూపాయలు ఖర్చు కాగలదు.

దేశదేశాలలో క్రిస్మస్ వేడుకలు

వాషింగ్టన్(?), డిసెంబరు 26:—

అమెరికాలో ... క్రిస్మస్‌పండుగ అత్యంత ఆనందోత్సాహాలతో జరిగింది. యూరప్‌లో క్రిస్మస్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ... జరిగాయి. మాస్కోలో ... వేడుకలకు మంచుబెడద లేకుండా పోయింది. ప్రపంచ శాంతికి, ... ప్రజాస్వామిక ప్రపంచ నాయకులు కృషిచేయగలరని పోప్ తన సందేశంలో ఆశాభావం వ్యక్తం చేశారు. వాటికన్ నగరంలో పోప్ జాన్ సెయింట్ పీటర్ చర్చికి హాజరయ్యారు. ఆయన సందేశాన్ని వినడానికి లక్ష మంది ప్రజలు విచ్చేశారు.

పారిస్ ప్రజలు తమ సంప్రదాయానుసారంగా పగలంతా నిద్రపోయి, అర్ధరాత్రినుంచి ప్రారంభించి తెల్లవారేదాకా విందులు వేడుకలు జరుపుకున్నారు. దీపాలంకృతమైన నాటర్‌డామ్ చర్చిలో పారిస్ ఆర్చిబిషప్ కార్డినల్ మారిస్‌ఫెల్టిన్ శాంతి సందేశాన్ని యిచ్చారు. జనరల్ డీ గాల్ సతీ సమేతంగా తమ స్వగ్రామంలోని కొలంబే—లే—దు—ఎగ్లిసెస్ చర్చికి హాజరయ్యారు.

మాస్కోలోని సెయింట్ లూయీస్ కాథలిక్ చర్చిలో అసంఖ్యాకంగా ప్రజలు హాజరయ్యారు. లూథరన్ చర్చి లన్నింటిలోనూ క్రిస్మస్ ... జరిగాయి.

పెకింగ్‌లో పండుగనాడు చలి విపరీతంగా వుంది. అయితే మంచుమాత్రం కురవలేదు. చైనారాజధానిలోని 20 వేలమంది క్రిస్టియన్లు మినహా మరెవ్వరూ పండుగను పట్టించుకోలేదు. క్రిస్టియన్లు అందరూ చర్చిలకు హాజరై చైనీస్ భాషలో రచించిన క్రిస్మస్ ప్రార్థన గీతాలను ... ంచారు.

అమెరికాలో క్రిస్మస్ వారాంతంలోని 30 గంటలలోనూ 235 మంది ప్రమాదాలవల్ల మృతిచెందారు. వీరిలో 180 మంది రోడ్డు ప్రమాదాలలో మృతిచెందారు. అమెరికాలో మొత్తంమీద క్రిస్మస్ పండుగ అత్యంత ఆనందోత్సాహాలతోనే జరిగింది.

కోడూరు హత్య కేసులో తీర్పు

ముద్దాయికి జన్మఖైదు విధింపు

నెల్లూరు, డిసెంబర్ 24:—

నెల్లూరు సెషన్సు జడ్జి శ్రీ సి. మురహరిరావు నిన్న కోడూరు హత్యల కేసు విచారించి తీర్పు చెబుతూ ముద్దాయి దువ్వూరు మునిరెడ్డికి గత సెప్టెంబర్ 15 వ తేదీన కోడూరు వెంకారెడ్డిని, కోడూరు రామిరెడ్డిని హత్యచేసిన నేరానికి ఇండియన్ పీనల్ కోడ్ 302 వ సెక్షన్ క్రింద యావజ్జీవిత ఖైదు శిక్ష విధించారు. దువ్వూరు భాస్కర రెడ్డిని, దువ్వూరు దశరథరామిరెడ్డిని ఐ. పి. సి. 324 సెక్షన్ క్రింద ఆరేళ్ల కఠిన ఖైదు విధించారు. మిగిలిన ఏడుగురు నిందితులు ... చెయ్యబడ్డారు.

"పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సి. నారాయణరెడ్డి(?) ప్రాసిక్యూషన్ తరఫున, శ్రీ సి. శ్రీనివాసులు ముద్దాయి తరఫున వాదించారు.

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిసెంబరు 26:—

కాటన్సీల్ ఆరిసరీ—	రు. 140.50
ఇండియన్ బిరస్—	రు. 23.04
వెండి (పుష్)—	రు. 195.60
బంగారం (పుష్య)	రు. 115.65
పత్తి బెరిస్తా (ఏ.పి.ఫ్)	604.75
వేరుసెనగ (స్పాట్)	216.00
అముదాలు (మే)	176.12

అ. భా. పారిశ్రామిక ప్రదర్శనం

హైద్రాబాద్, డిసెంబరు 22:—

జనవరి ఒకటినుండి ఇక్కడ జరుగనున్న ప్రదర్శన కాలంలో భారతదేశం నలుమూలల నుండి ప్రఖ్యాత గాయకులను, కళావేత్తలను ఆహ్వానించి ప్రదర్శనలు ఏర్పాటు చేయడానికి అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన సంఘం నిర్ణయించింది.

శ్రీ డి. రామకృష్ణారెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 25:—

... కుటీర పరిశ్రమల ... శ్రీ డి. రామకృష్ణారెడ్డి ... వీరు ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

... కుటీర పరిశ్రమలకు ఉపయోగించే పద్ధతుల విషయంలో శ్రీ రెడ్డి ... తారు.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి కార్యాలయం, కొరిశపాడు.

సీలుచేసిన టెండర్లు యీ దిగువ పేర్కొనబడిన పనులకు 12—1—61 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కొరిశపాడు పంచాయితి సమితి కార్యాలయములో కొరిశపాడు పంచాయితీ సమితి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడి ఆరోజునే 5 గం. లకు తెరువబడును.

నం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం. రు.	ధరావతు నగదు. రు.	టెండరు ఖరీదు. రు.
1.	పంచాయితి సమితి కార్యాలయం భవనము కట్టుట.	50,000	1250—00	4—08
2.	బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి వసతి గృహము కట్టుట.	11,400	285—00	4—09
3.	ఎక్స్‌టెంషన్ ఆఫీసర్సు వసతిగృహము, బ్లాకు 1 కట్టుట.	13,500	337—50	4—08
4.	ఎక్స్‌టెంషన్ ఆఫీసర్సు వసతి గృహము బ్లాకు 2 కట్టుట.	13,500	337—50	4—08
5.	ఎక్స్‌టెంషన్ ఆఫీసర్సు వసతి గృహము బ్లాకు 3 కట్టుట.	13,500	337—50	4—08
6.	ఎక్స్‌టెంషన్ ఆఫీసర్సు వసతిగృహము బ్లాకు 4 కట్టుట.	13,500	337—50	4—08
7.	ఎక్స్‌టెంషన్ ఆఫీసర్సు వసతిగృహము బ్లాకు 5 కట్టుట.	7,500	187—50	4—08

టెండరు షెడ్యూలు ఫారములు 1—1—61 తేదినుండి 10—1—61 వరకు ఆఫీసు పనివేళల కాలములో పంచాయితీ సమితి, కొరిశపాడు కార్యాలయములో పొందవచ్చును. టెండరుతోపాటు ధరావతు సొమ్మును "కొరిశపాడు పంచాయితీ సమితి నిధికి" ఒంగోలు సబ్ ట్రెజరీలో కట్టి సదరు చలానాను జతపరచి పంపవలెను. టెండరుదార్లు కొరిశపాడు పంచాయితీ సమితిలో రిజిష్టర్డు కంట్రాక్టరులుగా చేరి టెండరు పెట్టవలెను.

ఇతర విషయములు అన్నియు పంచాయితీ సమితి కొరిశపాడు కార్యాలయములో విచారించవచ్చును.

[సం.] పి. ఆర్. బావాజి,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కొరిశపాడు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదనీ, మీ పరిస్థితిన చర్యను గురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరునన్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిస్థితిన వివరాలున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, మీ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా వివరంగా వ్రాసి రు. 1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేదయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూవీ పైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించివిడాకుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City



Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉపయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808412

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఆదివార సంచికతో సహా	విజయవాడలో ప్రచురణ	ఇతర ప్రాంతాలకు రూ. ని.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

[illegible]

సంపుటి : 25 సంచిక : 358 ★ విజయవాడ 28-12-1960 బుధవారం ★ 6 పేజీలు వెల : 7 నయాపైసలు

'దేశశ్రేయస్సుకోసం కాంగ్రెసులో ముఠాతత్వానికి స్వస్తి చెప్పాలి'

దారిద్ర్య, అజ్ఞానాల నిర్మూలనకు సమైక్యంగా కృషి చేయాలని ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

రాజకీయ బాధితులను పోషించడం, పదవులు ఇప్పించడం కాంగ్రెసు బాధ్యతకాదని స్పష్టీకరణ

అలహాబాద్, డిసెంబరు 27.—

దేశ శ్రేయస్సును, కాంగ్రెసుసంస్థ శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని కాంగ్రెసువాదులు ముఠాతత్వాలను, స్వస్తిచెప్పాలనీ, దారిద్ర్య నిర్మూలన, అజ్ఞాన నిర్మూలన అనే రెండు లక్ష్యాలను సాధించడానికై సమైక్యంగా కృషిచేయాలనీ నిన్న సాయంత్రం స్వరాజ్య భవనంలో కాంగ్రెసుకార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు. రాజకీయ బాధితులకు ఆర్థికసహాయం చేయడం, వారికి పదవులు ఇప్పించడం కాంగ్రెసు పనికాదని ఆయన స్పష్టంచేశారు.

"ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులో అత్యున్నత స్థాయినుంచి అట్టడుగుస్థాయి వరకు, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నుంచి మండల కాంగ్రెసు కమిటీస్థాయి వరకు—వర్గ విభేదాలు, తగవులాటలు ప్రబలుతూ వుండడం అత్యంత విషాదకరం, దురదృష్టకరం. ఇందువల్ల కాంగ్రెసు నిర్వర్తించవలసిన అసలైన కార్యాలకు భంగంవాటిల్లుతున్నది. కాంగ్రెసు వారంతా పదవులకోసం ఎగబడుతున్నారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులో కొంతమంది ఉత్తములు వున్నప్పటికీ, మొత్తం వాతావరణమంతా కలుషితమయింది. కాంగ్రెసులో యిన్ని చీలికలు ఏర్పడడం నాకెంతో విచారంగా వుంది. ఇది కాంగ్రెసు వ్యవస్థకుగానీ, రాష్ట్రానికిగానీ శ్రేయస్కరంకాదు." అని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

కాంగ్రెసు సంస్థలో ఐకమత్యాన్ని నెలకొల్పి, ప్రజాక్షేమంకొరకు, దేశక్షేమంకొరకు స్వార్థరహితంగా కృషి చేయవలసిందిగా ఆయన కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఆయన యింకా యిలా ప్రసంగించారు :

"కాంగ్రెసు సంస్థ స్థాపించబడినప్పుడు రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించడమే ప్రధాన సమస్యగా వుంది. దేశప్రజలంతా సమైక్యంగా కృషిచేసి స్వాతంత్ర్యాన్ని సాధించారు. కాని దేశంలో ఆర్థిక విప్లవం, సాంఘిక విప్లవం వచ్చినప్పుడే రాజకీయ విప్లవం పరిపూర్ణం కాగలదు. స్వాతంత్ర్యసిద్ధికి పిమ్మట యీ రెండే ప్రధానమైన సమస్యలుగా వుంటున్నాయి. ఈ లక్ష్యాలను సాధించడానికై కాంగ్రెసు శ్రేయస్సు దృష్ట్యా దేశశ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెసు కార్యకర్తలు ముఠాతత్వానికి స్వస్తిచెప్పి సమైక్యంగా కృషి చేయాలి."

అర్హతగల రాజకీయ బాధితులకు తగిన ఆర్థిక సహాయం జరగడంలేదని ఒక కార్యకర్త అందజేసిన వినతి పత్రాన్ని గురించి ప్రస్తావించి, కాంగ్రెసు సంస్థ రాజకీయ బాధితులను పోషించే సంస్థకాదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. వారి పట్ల కాంగ్రెసుకు పూర్తిగా సానుభూతి వుందనీ, అయితే వారిని పార్లమెంటుకూ, శాసనసభలకూ పంపడం కాంగ్రెసు విధి కాదనీ ఆయన అన్నారు.

కాంగ్రెసు ప్రారంభించిన శాసనోల్లంఘన ఉద్యమాలను ప్రస్తావించి, అటువంటి ఉద్యమాలు సాగించే నప్పుడల్లా, వాటికి ఆర్థిక సహాయం చేయడం సంస్థ బాధ్యత కాదనే విషయం ప్రతి ఒక్కరికి స్పష్టం చేయడం జరిగిందని ఆయన అన్నారు. స్వాతంత్ర్య లబ్ధికి పిమ్మట దారిద్ర్య, అజ్ఞాన నిర్మూలనం ప్రధాన సమస్యగా నిలిచిందని ఆయన అన్నారు.

కాంగ్రెసులో ముఠాలు కట్టేవారి మనోభావాలు, వారిధోరణి తనకు అర్థంకావడం లేదనీ, తనమట్టుకు తనకు ఏముఠా లేదనీ, అయితే కాంగ్రెసు వారిపై కొంత పలుకుబడి మాత్రం వుందనీ శ్రీ నెహ్రూ అన్నారు.

1917 సంవత్సరంనాటి రష్యన్ విప్లవాన్ని గురించి ప్రస్తావించి, సోషలిస్టు సమాజవ్యవస్థకు పునాదులు వేయడానికి సోవియట్ రష్యా ప్రజలు సుమారు 17 సంవత్సరాలు విపరీతంగా కృషి చేశారనీ, ఏదేశమైనాగానీ ప్రజల సమైక్య కృషివల్లనే పురోగమించ గలదనీ శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో కర్మాగారాలలోనూ, వ్యవసాయ క్షేత్రాలలోనూ కృషి జరిపి ఉత్పత్తిని అధికం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అలహాబాదులో భారీ పరిశ్రమలను స్థాపించాలన్న ఒక కాంగ్రెసు కార్యకర్త సూచనను పేర్కొంటూ రాష్ట్రంలో ఏదో ఒక భారీ పరిశ్రమ లేనిదే రాష్ట్రం పురోగమించ జాలదనే దురభిప్రాయం ప్రజలలో వుందనీ, కనీసం ఒక్క భారీ పరిశ్రమ కూడా లేని పంజాబు రాష్ట్రం ఎంతో పురోగమిస్తూ వుండగా, అనేక భారీ పరిశ్రమలు గల బీహారు యిప్పటికీ అన్నింటికంటె బీద రాష్ట్రంగా వుండిపోయిందనీ శ్రీ నెహ్రూ తెలియజేశారు.

బెరుబారి బదలాయింపు :
శ్రీ నెహ్రూ సమర్థన

బెరుబారిని పాకిస్తాన్‌కు బదలాయించడాన్ని సమర్థిస్తూ, దీనితో భారత — పాకిస్తాన్ సరిహద్దు వివాదాలు ముగిసిపోగలవని శ్రీ నెహ్రూ అన్నారు. బెరుబారి బదలాయింపు విషయమై డిసెంబరు 28 వ తేదీనుంచి నిరసన ప్రదర్శనలు

[మిగతా 2 వ పేజీలో]

శ్రీ దయాళ్‌పై దౌర్జన్యం

లియోపోల్డ్‌విల్లీ, డిసెంబర్ 27:—

ఐకాంగ్యాలోని శరణార్థుల శిబిర ప్రాంతాలలో పర్యటిస్తున్న మిత రాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్, ఇక్కడకు 30 మైళ్ళ దూరంలోవున్న మైబీకి వస్తూండగా నైరాష్ట్రపు అల్బర్ట్ కలోంజీ సైనికులు తుపాకి గురిపెట్టి నిలవేశారు.

కాంగోనుంచి తనరాష్ట్రం విడిపోయినట్లు ప్రకటించిన కలోంజీని శ్రీ దయాళ్ అధికారపూర్వకంగా గుర్తించలేదని యిందుకు కారణంగా ఈ సైన్యాలు ఇలా నిలవేసినట్లు తెలుస్తున్నది.

అయితే శ్రీ దయాళ్ దరిమిలా కలోంజీతో సంభాషణలు జరిపారు. తనపర్యటనను ఇంకా కొనసాగించడానికి ఆయనకు అనుమతి కూడా లభించింది.

కలోంజీ సైన్యాలు ఉపయోగిస్తున్న ఆయుధాలు బెల్జియంనుంచి వచ్చినవని ఐకాంగ్యాలో శ్రీ దయాళ్‌కు చెప్పారు.

ఆఫ్రికాలో నివసిస్తున్న భారతీయుల కర్తవ్యం

ప్రధాని నెహ్రూ హితవు

నైరోబీ, డిసెంబర్ 27:—

ఆఫ్రికాలో నివసిస్తున్న భారతీయులు లేనిపోనిభయంతో స్వదేశానికి తరలి రా ప్రయత్నించడం అవాంఛనీయమనీ, పరివర్తనచెందుతున్న అక్కడిపరిస్థితులను అర్థంచేసికొని ఆఫ్రికన్లతో కలసిమెలసి వుంటూ, వారి దేశ స్వాతంత్ర్యోద్యమంపట్ల సానుభూతిని చూపాలనీ, అప్పుడిక అక్కడి భారతీయులు తమ భవిష్యత్ ఏమికానున్నదని భయపడే అగత్యంకలగదనీ భారతప్రధాని నెహ్రూ ఇటీవల 'టాంగనియాకా హెరాల్డ్' పత్రికాసంపాదకునకు వ్రాసినలేఖలో సలహాఇచ్చారు.

'టాంగనియాకా హెరాల్డ్' పత్రికా సంపాదకుడు ఏ. ఆర్. జోల్, కొన్నిరోజుల క్రితం భారత ప్రధాని కొక లేఖవ్రాస్తూ, టాంగనియాకాలో [illegible] భారతీయుల పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించినదని, [illegible] ఈ ప్రమాద స్థితి తొలగిపోదని తెలియజేశారు. భారత ప్రధాని శ్రీ నెహ్రూ, దీనికి సమాధానం వ్రాస్తూ, [illegible] ఆఫ్రికాలోని భారతీయులకు సంహో యిచ్చారు. భవిష్యత్‌లో ఆఫ్రికాలో ఏమి జరుగగలదో [illegible] [illegible]

"శ్రీమతి బండారునాయికే ఈ విధంగానే 'ఇది మహిళాయుగం' అని ప్రచారంచేస్తూ పెళ్ళిపి - అనేక సంసారాలు కూలిపోతాయంటే నమ్ము!"

వివిధరాష్ట్రాలలో గణనీయమైన సేవచేసిన ఉపాధ్యాయులకు డిసెంబర్ 22 న ఒక ప్రత్యేక ఉత్సవ సభలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జాతీయ అవార్డులు బహూకరించారు. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన ఉపాధ్యాయిని శ్రీమతి పి. చెంచురత్నమ్మ అవార్డును స్వీకరిస్తున్నప్పటి చిత్రం

"చెరగని చెలిమి"

అలహాబాద్, డిసెంబరు 27:—

స్వాతంత్ర్యోద్యమ కాలంలో శ్రీ నెహ్రూకు అనేకమారులు ఆతిథ్యమిచ్చిన ప్రతాప్‌పూర్ జిల్లాలోని ఒక కుగ్రామనివాసి 85 ఏళ్ళరైతు నేడు ఆనందభవన్‌లో శ్రీ నెహ్రూను కలిసికొన్నారు.

ఆయన చినిగిన దుప్పటి కప్పుకొని ఉండటం చూచి తన పాతస్నేహితునికి వెంటనే ఒక కొత్త దుప్పటి ఇయ్యవలసిందిగా శ్రీ నెహ్రూ తన పరివారానికి చెప్పారు. ఆ వృద్ధుని పేరు భగవాన్ దీన్. శ్రీ నెహ్రూ ఆయనకు తనఫోటోకూడ ఒక టిచ్చారు.

శ్రీ నెహ్రూతోపాటు తాను అనేకసారులు జైలులో ఉన్నానని, ఆరోజులలో శ్రీ నెహ్రూ తమగ్రామానికి వచ్చినప్పుడల్లా తానే ఆతిథ్యం ఇచ్చానని ఆ వృద్ధుడు పత్రికా విలేఖరులతో చెప్పాడు.

శ్రీ నెహ్రూ ఆయనకు తననివాసానికి స్వేచ్ఛగా రావటానికి శాశ్వతమైన పాస్ కూడ ఇచ్చారు.

సవరించిన జీతాల స్కేళ్లు సదుపాయం

తెలంగాణాలోకూడా కలుగజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్ విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 27—

సవరించిన జీతాల స్కేళ్ల సౌకర్యాన్ని తెలంగాణాలో ఉపాధ్యాయులలో నూటికి ఇరవై అయిదు వంతులకు వర్తింపచేసేటట్లు చేస్తూ ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు నిరాశాజనకంగా ఉన్నవనీ, సౌకర్యాలను అన్ని వర్గాల ఉపాధ్యాయులకూ వర్తింపచేసేటట్లు చేయాలనీ నిన్న సికింద్రాబాద్‌లో జరిగిన రాష్ట్రప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రు. 130—190వారి నందరినీ, సవరించిన గ్రేడ్ 90—200 తో సమానం చేయడానికి అనుమతించడంవల్ల, అదనపు ఖర్చు ఏమీ ఉండదనీ, ఇందుకు కారణం 130—190 వారిని 90—200 కు వేతన కమిటీ లోగడే సమానం చేసి ఉండటమేననీ, తీర్మానంలో వివరించారు.

154—275 గ్రేడ్‌లోని ఉపాధ్యాయుల విషయంలో సవరించిన స్కేలు నూటికి 25 వంతుల ఉద్యోగులకు వర్తిస్తుందనీ, కనీసజీతంలో నాల్గు రూపాయల తగ్గింపు, గరిష్ఠ జీతంలో అయిదు రూపాయల తగ్గింపువల్ల వెన్వెంటనే గానీ, ముమ్ముందుగానీ ప్రభుత్వానికయే ఖర్చు ఏమీ చెప్పుకోదగ్గదేకాదని పేర్కొన్నారు.

81—130 గ్రేడు విషయంలో మిగతా నూటికి 75 వంతులవారికి కొత్త స్కేలు 75—150 వర్తింపచేటట్లు చేసినా, వెన్వెంటనే ప్రభుత్వానికయే ఖర్చు ఏమీలేదని స్పష్టీకరించబడింది.

ఈ పై సూత్రాల ఆధారంగా ముఖ్యమంత్రికి ఇందుకు సంబంధించిన మంత్రులవద్దకు రాయబారం వెళ్ళడానికి నిర్ణయించారు.

ఉన్నతవిద్యా యోగ్యతలు ఉండి, లోయర్ గ్రేడ్ జీతాల ఉద్యోగాలకు నియమించబడేటప్పుడు, యోగ్యతలనుబట్టి జీతాల స్కేళ్ళ నిర్ణయించా[illegible]

(మిగతా 2 వ పేజీలో)

ముస్లిమ్ ధర్మసంస్థలనిర్వహణకు కేంద్ర సలహా సంఘం

నియమించే విషయమై ఆలోచిస్తున్నామని కేంద్రనీటిపారుదల శాఖ మంత్రి హఫీజ్ మహమ్మద్ ప్రకటన

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 27:—

దేశంలో ముస్లిమ్ ధర్మాదాయ సంస్థల [వాక్ఫ్] నిర్వహణకు అవసరమైన సలహాలను యివ్వడానికి ఒక కేంద్ర సలహాసంఘాన్ని నియమించాలని ప్రభుత్వం ఆలోచిస్తూ ఉందని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ [illegible] ప్రకటించారు.

ఢిల్లీలో అంజుమన్[illegible] ముస్లిం ధర్మాదాయ సంస్థల (వాక్ఫ్) మహాసభను ప్రారంభిస్తూ, ఇస్లాం మతంలో ఈ ధర్మసంస్థలకు ఎంతో ప్రాముఖ్యం గలదనీ, అందువల్ల ఈ ప్రాచీన వ్యవస్థ [illegible] కావాలని [illegible] ఆయన అన్నారు. దేశమంతటా వున్న వివిధ ముస్లిం ధర్మసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించి తగిన సూచనలు చేయడానికై ఈ మహాసభ [illegible]

(మిగతా 8 వ కాలంలో)

టాగూర్ జీవితంపై అత్యుత్తమ గ్రంథాలకు బహుమతులు

విశ్వకవి శతజయంత్యుత్సవ రాష్ట్రసంఘం నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 27:—

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ జీవితంపై రచించిన అత్యుత్తమ గ్రంథాలకు బహుమతులను యివ్వాలని, టాగూర్ శతవత్సర జయంత్యుత్సవ రాష్ట్ర సంఘం నిర్ణయించింది. అత్యుత్తమమైనవిగా ఎంచబడిన ఒక తెలుగు గ్రంథానికి, ఒక ఉర్దూ గ్రంథానికి ఒక్కొక్కదానికి 2,232 రూపాయల చొప్పున యీ బహుమతులు యివ్వబడుతాయి.

ఈ గ్రంథాలు మాధ్యమిక పాఠశాలల బాలురకు ఉపయుక్తమైనవిగా వుండాలి. రాయల్ సైజులో అచ్చులో సుమారు వంద పుటలు వుండాలి. ఈ గ్రంథాల కాపీరైటు రాష్ట్ర సంఘానికే వుంటుంది. తగిన బొమ్మలతో వాటిని యీ సంఘం ప్రచురిస్తుంది. తెలుగు, ఉర్దూ రచయితలు తమ రచనల వ్రాత ప్రతులను రెండేసి చొప్పున, హైదరాబాద్ తిలక్ రోడ్డులోని టాగూర్ శతవత్సర జయంత్యుత్సవ సంఘం కార్యదర్శికి పంపాలి. గడువు తేదీ 1961 జూన్ 30.

కరెన్ తిరుగుబాటు దారుల దుశ్చర్యలు

రంగూన్, డిశంబరు 27:—

గత మూడువారాలలోను, కరెన్ తిరుగుబాటుదారులు దాడులు జరిపి 8 మందిని చంపినట్లు వార్తలవల్ల తెలుస్తున్నది. కరెన్ తిరుగుబాటుదారులు చంపిన వారిలో ఒక పార్లమెంటు సభ్యుడుకూడా ఉన్నారు.

ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో ఉన్న సిట్టాంగు గ్రామాధికారి ఇంటిపై కరెన్ తిరుగుబాటుదారులు దాడిచేసి గ్రామాధికారి భార్యను ఇరువురు బిడ్డలను చంపారు.

ప్రాన్సుచే అణ్వస్త్ర పరీక్ష

పారిస్, డిసెంబరు 27:—

ఈ అణ్వస్త్ర పరీక్ష కార్యక్రమంలో ఒక తూనిగా ప్రాన్సు వచ్చే యేడాదిలోని వెన్నెస్ట్ [illegible] పెద్ద వ్యయప్రయాసలైన తక్కువ ఒక అణుబాంబును విజయవంతంగా ప్రేల్చిందని ఆదివారం ప్రకటన తెలుపుతున్నది.

ప్రాన్సు ఇంతవరకు జరిపిన అణ్వస్త్ర పరీక్ష [illegible] [illegible] ఇది మూడవది.

స్టాన్లీవిల్లీతో రాజీ సంప్రదింపులకు లియోపోల్డ్ విల్లీ సమ్మతి

అంతర్యుద్ధ ప్రమాదాన్ని పశ్చిమదేశాలు గుర్తించడమే ఇందుకు కారణమంట

లియోపోల్డ్ విల్లీ, డిసెంబర్ 27:—

కాంగోలో పెద్దపెట్టున అంతర్యుద్ధం చెలరేగే ప్రమాదం ఏర్పడి వుండడంవల్ల స్టాన్లీ విల్లీ ప్రభుత్వంతో రాజీసంప్రదింపులు జరపవలసిందంటూ పశ్చిమ దేశాలుచేసిన సూచనలను లియోపోల్డ్‌విల్లీ ప్రభుత్వం ఇవాళ ఆమోదించింది.

అయితే ఈ సంప్రదింపులు ప్రెసిడెంట్ కసావుబూ జరపవలెనా లేక, కర్నల్ మొబుటూ జరపవలెనా అన్నవిషయమై లియోపోల్డ్ విల్లీలో అధికారులమధ్య అంగీకారం కుదరలేదు.

చట్టసమ్మతమైన కేంద్రప్రభుత్వం తమదే నని చెప్పుకొంటున్న స్టాన్లీవిల్లీలోని అధికారులు పార్లమెంటు పునరుద్ధరణ, దేశంలో మామూలు రాజకీయ జీవిత పునః ప్రారంభం ప్రాతిపదికగా తప్ప మరొకవిధంగా సంప్రదింపులకు ఒప్పుకొంటారో లేదో ఇంకా తెలియదు.

కర్నల్ మొబుటూ నియమించిన పాలక మండలివారు తమ పదవులకు ముప్పువచ్చే రాజీ ఏదైనా స్టాన్లీవిల్లీ అధికారులతో జరిగేపక్షంలో దానికి సమ్మతించకపోవచ్చు. ఈ సంవత్సరాంతం తరువాతకూడా తమ పెత్తనం కొనసాగించాలని ఈ పాలకమండలివారు సకలవిధాల పట్టుపడుతున్నారు. ఎమ్. జోసెఫ్ ఇలియోస్ మంత్రివర్గం పరిపాలనబాధ్యతలు స్వీకరించకుండా వారు అడ్డుపడుతున్నారు.

కాంగోలో అంతర్యుద్ధం చెలరేగే ప్రమాదం వున్నదని మిత్రరాజ్యసమితి సెక్రెటరీజనరల్ శ్రీ డాగ్ హామర్ షెల్డ్ చాలాకటువైన ధోరణిలో హెచ్చరిస్తూ శ్రీ కసావుబూకు ఒక లేఖ వ్రాశారు. అక్రమ రాజకీయ చర్యలన్నిటినీ చాలించవలసిందని ఆయనను శ్రీ హామర్ షెల్డ్ కోరారు.

బలీయమైన లుముంబా అనుకూలవర్గం రాష్ట్ర అధ్యక్షుణ్ని, ఇద్దరు మంత్రులను, సేనానాయకుని ఎత్తుకుపోయి కివూ రాష్ట్రాన్నుంచి ఒరియంటల్ రాష్ట్రంవరకు తమ అధికారాన్ని విస్తరింపజేసుకొనడమేగాక, బెల్జియం పద్ధతులతో కొనసాగుతున్న కర్నల్ మొబుటూ సైనికపాలనతో పోరాడడానికినూ విదేశాల సహాయానికి కూడా యత్నిస్తూ వుండడంవల్ల పరిస్థితి ఏపాటి ప్రమాదకరమైనదో చాలా పశ్చిమ దేశాలు గ్రహించడం ప్రారంభించినట్లు కనుపిస్తున్నది.

జనవరి మూడున రాబట్‌లో సమావేశమవుతున్న ఆఫ్రికన్ నాయకులు — ఘనా, గినియా, మాలి, మొరాకో, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, సూడాన్ నాయకులు — స్టాన్లీవిల్లీ ప్రభుత్వానికి బహిరంగంగా సహాయాన్ని పంపాలని నిర్ణయించు కొనవచ్చునని ఇక్కడి విదేశపరిశీలకులు భావిస్తున్నారు. కాంగో చట్టసమ్మత ప్రధానమంత్రి పదవీభ్రష్టతకు, ఆదేశంలో ఆఫ్రికా—ఆసియాల పట్ల వ్యతిరేకవిధానాలు ప్రారంభంకావడానికి తమ జోక్యమే కారణమని ఈ నాయకులు భావిస్తున్నారని కూడా ఇక్కడి విదేశపరిశీలకుల అభిప్రాయం.

ఇది ఇలా వుండగా, కాంగో "చట్టసమ్మత" ప్రధానిగా ప్రకటించుకున్న శ్రీ ఆంటోయిన్ గిజెంగాకు సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ సమాధానంగా పంపిన కేబుల్ కర్నల్ మొబుటూ చేజిక్కించుకున్నాడు.

స్టాన్లీవిల్లీకి ప్రసారంచేస్తూ వుండగా లియోపోల్డ్ విల్లీలో శ్రీ కృశ్చేవ్ సమాధానాన్ని కర్నల్ మొబుటూ చేజిక్కించుకున్నారు.

మొబుటూ బెదిరింపు

లియోపోల్డ్‌విల్లీ, డిసెంబరు 27:—

శ్రీ జోసెఫ్ ఇలియో నాయకత్వానగల ప్రభుత్వం జనవరి ఒకటవతేదీనుంచి దేశాన్ని పాలించవలసిన ప్రభుత్వస్వరూపానివిషయంలో తాను ఏర్పాటుచేసిన పాలకమండలితో ఒప్పందానికి రాలేకపోయినపక్షంలో ప్రస్తుతం నిర్బంధంలో నున్న శ్రీ పాట్రిస్ లుముంబాను విడుదల చేస్తానని కర్నల్ జోసెఫ్ మొబుటూ ఇవాళ బెదిరించారు.

ఈ బెదిరింపు అట్టే తీవ్రమైనదిగా ఇక్కడి విదేశీ పరిశీలకులు భావించడంలేదు. అయితే, శ్రీ లుముంబావిడుదలను కాంక్షించని రాజకీయవాదులందరికీ ఈ బెదిరింపు పక్కలోబల్లెంవలె వుండగలదని వీరు భావిస్తున్నారు.

గత సెప్టెంబరులో సైనిక తిరుగుబాటును ప్రారంభించినప్పుడు, తాను ఏర్పాటుచేసే పాలకమండలి ఈ సంవత్సరాంతానికి తన పని చాలించి, రాజకీయవాదులకు పరిపాలన అప్పగిస్తుందని కర్నల్ మొబుటూ వాగ్దానంచేశారు. అయితే,

తాజా వార్తలు

[3 వ పేజీలో]

ఈ పాలకమండలి[illegible] గత మూడు [illegible] తాము నిర్వహిస్తూ వచ్చిన పదవులు [illegible]

[illegible] ప్రెసిడెంట్ కసావుబూ పార్టీవారు లియోపోల్డ్‌విల్లీ, దాని పరిసరాలలో నివసిస్తున్న 15 లక్షలమంది బకాంగో జాతివారికి వేరొకరాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని కోరారు.

కర్నల్ మొబుటూ ఏర్పాటుచేసిన పాలకమండలి బెల్జియన్లు, మరికొన్ని పశ్చిమదేశాలు పూర్తిగా బలపరుస్తున్నందువల్ల, బలాబలాల పోటీలో రాజకీయ వాదులు ఓడిపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

స్వతంత్రపార్టీకి ప్రభుత్వ గుర్తింపు నిరాకరణ

ఎన్నికల నిబంధనలను మార్చాలని ఆచార్య రంగా విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 27—

ప్రస్తుత ఎన్నికల నిబంధనలు అనుమతించవు కనుక, స్వతంత్ర పార్టీని గుర్తించి ఆ పార్టీకి ఒక ప్రత్యేక చిహ్నం ఇవ్వడానికి కేంద్ర న్యాయశాఖా మంత్రి నిరాకరించారని, ఢిల్లీనుంచి [illegible]డికి వచ్చిన ఆచార్య రంగా పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఎన్నికల నిబంధనలు మార్చాలనీ, కొత్త రాజకీయ పార్టీలకు [illegible] అవకాశం కల్పించి ప్రత్యేక చిహ్నాలు ఇవ్వాలనీ, స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిబంధనలను [illegible] చేయుచున్న కొలది స్వతంత్రపార్టీ [illegible] కొత్త రాజకీయ పార్టీ [illegible] ఆచార్య రంగా [illegible]

(4 వ కాలం తరువాయి)

[illegible] పేర్కొన్నారు.

ముస్లిములు ఏర్పాటుచేసిన ఈ ధర్మసంస్థలకై (వాక్ఫ్) చాలామందికి ఆధారం[illegible] కాబట్టి ఈ వ్యవస్థను కాపాడవలసిన అవసరమున్నదన్నారు.

హాఫిజ్ మహమ్మద్ ప్రసంగము అనంతరం వివిధ రాష్ట్రాలలో ముస్లిం ధర్మసంస్థల నిర్వహణ గురించి సమావేశంలో చర్చలు ప్రారంభమయ్యాయి.

[illegible] ముఖ్యమంత్రి శ్రీ [illegible] ఆంధ్ర ప్రదేశ్ [illegible] మంత్రి [illegible] శ్రీ [illegible] [illegible] [illegible]

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

వెలిగండ్ల పంచాయతీ సమితి

నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా, వెలిగండ్ల పంచాయతీ సమితిలో గ్రామరోడ్లు వేయుటకు, శంకరరోడ్లు వేయుటకు, స్కూలు బిల్డింగులు కట్టించుట, బ్లాకు ఆఫీసు బిల్డింగులు, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బందికి వసతి గృహములు కట్టించుట, ప్రాథమికఆరోగ్యకేంద్రము, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బంది వసతి గృహములు కట్టించుట మొదలగు పనులు చేయుటకు వెలిగండ్ల సమితి బ్లాకులో తమపేరు కాంట్రాక్టరుగ రిజిస్టరు చేయించుకొనగోరు అభ్యర్థులు వెలిగండ్ల పంచాయితీ, సమితి, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారికి దరఖాస్తులు పంపుకొనుచూ, తమ పేరు రిజిస్టరు చేయించుకొనుటకు గాను రూ.25లు 'వెలిగండ్ల పంచాయితీ సమితి ఫండ్స్' అను పద్దుకు-గవర్నమెంటు ట్రెజరీకి కట్టి చలాను దరఖాస్తులతో జతపరిచి పంపవలెను.

(సం). యం. శంకరయ్య,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

నోటీసు

నందిగామ బ్లాక్ పంచాయతీ సమితి కార్యాలయము

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా నందిగామ పంచాయతీ సమితి ఏరియాలోని ఇంజనీరింగు పనులను నిర్వహించుటకుగాను కంట్రాక్టరుగా రిజిస్టరు చేసుకొనుటకు అనుభవము కలవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారు రూ. 25— లు ఇరవది అయిదు రూపాయలు నందిగామ సబ్‌ట్రెజరీలో గాని, స్టేటు బ్యాంకు డ్రాఫ్టుద్వారాగాని "పంచాయతీ సమితి ఫండ్సు" నందిగామ పద్దుక్రింద చెల్లించి చలానాను అర్జీతో జతపరచి పంపవలయును. ఈ యిరువది అయిదురూపాయలు ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు చేయబడవు.

దరఖాస్తుదారులు తమ అర్జీలతోపాటు తహశీలుదారు గారినుండి తీసికొన్న తమ ఆస్తి వివరముల సర్టిఫికేటును (సాల్వెన్సీ) కూడ జతపరచవలయును. రూ. 25— చలానాను గాని, ఆస్తి వివరముల సర్టిఫికేటునుగాని జతపరచని అర్జీలు ఆలోచించబడవు. అర్జీ దాఖలుకు ఆఖరు తేది 10—1—61.

బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు.

కావలెను

ఎస్. ఎస్. హైస్కూలు, చెరుకూరు

గవర్నమెంటు స్కేల్సు ప్రకారము తాత్కాలికముగా పనిచేయుటకు ఒక సైన్సు, బి. ఇడి., మరియు ఒక జూనియర్ తెలుగు పండిట్‌కావలయును. దరఖాస్తులు 10—1—61 లోగా పంపవలెను. జిల్లా విద్యాశాఖాధికారి బాపట్లకు కాపీ పంపవలెను.

(సం.) పువ్వా లక్ష్మీనారాయణ, కరస్పాండెంటు.

ప్రకటన

తెనాలి డి॥ మునసబు కోర్టులో

ఒ. ఏ. 64/60

పిటీషనర్లు : కొంగర నారాయణరావు
రెస్పాండెంటు : కోనేరు వెంకట సుబ్బయ్య,

ఈ నెంబరులో శేటు కొంగర మాణిక్యమ్మ గారి పేర ముసునూరు రామకోటయ్య వ్రాయించియిచ్చిన ప్రాంసరీనోటు మొత్తము రాబట్టుకొనుటకు సక్సెషను సర్టిఫికెటు యిప్పించవలెనని పిటీషను దాఖలుచేయగా, నోటీసు పబ్లిషుకు వాయిదా ది. 3—1—61 వ తేదీకి వాయిదా వేసినారు గనుక, ఆక్షేపణలున్న యెడల సదరు తేదీన తెలియపరుచుకోవలెను.

పోలుదాసు సీతారామయ్యచౌదరి,
పిటీషనర్ల అడ్వకేటు.

అమ్మకం

కంచెల తోట భూములు

పామిడిగాము తాలూకా, కంచెల గ్రామంలో నున్న తోటభూమి సుమారు య.60—00 లు విక్రయించబడును. తోటలో ఫలితమునకు వచ్చిన మామిళ్ళు,సపోటాలు,నిమ్మలు, ఉసిరికలు, కురుకుళ్ళు, వగైరా వృక్షములుకలవు. వివరములు విజయవాడ గవర్నరుపేటలో ఉన్న శ్రీ తంగెళ్ళ రామారావుపల్ల తెలియగలవు. టెలిఫోను నెం. 153.

అద్దెకు

విజయవాడ హెడ్‌పోస్టాఫీసు వద్ద వాహిజుల్లా సాహెబు రోడ్డులోవున్న సుమారు చ.గ. 2000 స్థలములోవున్న మేడ, దానికి యిరుప్రక్కల పెంకుటిళ్ళతోసహా హోటళ్ళకుగాని, ఆఫీసులకు గాని అద్దెకు ఇవ్వబడలవినాను. వివరములకు : జాగీరుదారు మహమ్మదు గులాం మొహిద్దీన్ షాపోల్,డోరునెం. 11—334, విజయవాడ1.

ప్రకటన

తెనాలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఒ. పి. 65/60

అక్కలూరి సావిత్రి — పిటీషనరు
తెల్లపాటి వెంకటసుబ్బారావు వగైరాలు — రెస్పాండెంట్లు

పిటీషనరు శేటు బొద్దనపల్లి రాజమ్మ గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ తెనాలిలో చేసిన ఫిక్సెడ్ డిపాజిట్‌ను రాబట్టుకొనే నిమిత్తం సక్సెషను సర్టిఫికెట్టు వగైరా పరిహారములకు ఈ పిటీషను దాఖలు చేయించుకొని యున్నది. నోటీసు నిమిత్తం 10—1—61 కి వాయిదా వేసియున్నారు. ఎవరికైనా అభ్యంతరమున్న సదరు వాయిదారోజు పగలు 11 గం. లకు స్వయముగా గాని ప్లీడరుద్వారాగాని కోర్టువారికి చెప్పుకోవలయును. లేనిచో ఏకపక్షముగ విచారించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

అక్కరాజు రామనాథరావు,
పిటీషనరు తరపు అడ్వకేటు.

శ్రీశార్వరినామ సంవత్సర పుష్య శుద్ధ ఏకాదశి
1960 డిశంబర్ 28, బుధవారం
శుద్ధ ఏకాదశి రా 9—03 వరకు
భరణి రా 11—6
వర్జ్యం: సా. 7-46 నుండి 9—18 వరకు

ఆంధ్రప్రభ
1960 డిశెంబరు 28, బుధవారం

నేపాలు పోకడలు

నేపాల్ మహారాజు కోయిరాలా మంత్రివర్గాన్ని, శాసనసభనూ ఆకస్మికంగా బర్తరఫు చేసి సర్వాధికారాలు తానే చేపట్ట డానికి కారణం ఇప్పటికీ పలు రకాల ఊహాపోహలకు ఆస్పదం గానే ఉన్నది.

కోయిరాలా ప్రభుతలను అరెస్టుచెయ్యడమేకాక వారిపై అభియోగాలు తెచ్చి విచారణ జరిపించే ప్రయత్నాలుకూడా జరుగుతున్నవి కనుక, ఆ విచారణ సందర్భంలో కొన్ని విశేషాలు బయటపడవచ్చు.

కోయిరాలా మంత్రివర్గం, ఎన్నికలలో అత్యధిక సంఖ్యాబలం సంపాదించిన నేపాలీ కాంగ్రెసు విజయానికి ఫలితంగా ఏర్పడినట్టిది. అట్టి ప్రజా ప్రతినిధి ప్రభుత్వం ఆ పర్వత రాజ్యంలో హఠాత్తుగా అంతరించవలసి రావడం విషాదకరమే.

నేపాల్ రాజ్యాంగచట్టం ప్రకారం మహారాజు నామమాత్రమైన అధిపతి కాదు. కొన్ని విశిష్టాధికారాలతనికి ఉండడం వల్లనే అధికారాల చలాయింపులో అతనికీ ప్రధానమంత్రికీ కొన్ని సంఘర్షణలు సంప్రాప్తించి వుండవచ్చు. ఇరువురిలో సమన్వయం కుదరక పోవడమే విషమ పరిస్థితులకు దారితీసి ఉండవచ్చు.

మహారాజును సింహాసనభ్రష్టునిజేసి తానే సర్వాధికారి కావడానికి కోయిరాలా యత్నిస్తున్నాడనీ, అది పసికట్టి మహారాజే అతనిని పదభ్రష్టునొనర్చి తాను సర్వాధికారి అయినాడనీ అనేవారు కొందరున్నారు. ఏది ఏమైనా, నేపాల్‌సైన్యం మహారాజుకు విధేయమై ఉండడంవల్ల అతని పథకం అవలీలగా సాగిపోయింది. తుది నిమిషంవరకూ తన ఆలోచనలు బయటికి పొక్కనివ్వకుండా చాలా గడుసుగా ప్రవర్తించాడు మహారాజు.

ఎన్నికలలో నేపాలీ కాంగ్రెసును బలపరచిన జనసామాన్యం ఈ చర్య నెలా పరిగణిస్తున్నదో స్పష్టంగా తెలుసుకోడానికి అవకాశాలు లేవు. సైనిక బలం చేతనేకాక ప్రజానుమతితోకూడా మహారాజు ఈనాడు నేపాల్‌లో పరిపాలన చేస్తున్నాడని నిర్ధారణ చేసి చెప్పడం కష్టం.

కోయిరాలా ప్రభుతలతో పాటు కొంతమంది కమ్యూనిస్టులను మాత్రం ఇంకా నిర్బంధంలోనే ఉంచి మహారాజు తదితరులను పూచీకత్తులపై విడుదల చేయించాడు. తొమ్మండుగురు సభ్యులతో ఏర్పాటు చేసు కొన్న నూతన మంత్రివర్గంలో డాక్టరు తులసీగిరి ముఖ్యుడు. ఇతడు నాలుగునెలల క్రిందటి వరకూ కోయిరాలా మంత్రి వర్గంలో ఉండి రాజీనామా ఇచ్చినవాడు. విదేశ వ్యవహారాలు, దేశరక్షణ, రహదారులు మున్నగు శాఖలతోపాటు 'రాజభవన వ్యవహారా'లనే నూతన శాఖ ఒకటి కల్పితమై ఈతనికి అప్పగించబడింది.

ఈ ధోరణిచూస్తే, దేశ పరిపాలనతో మహారాజు ప్రత్యక్ష సంబంధం కల్పించుకునేటట్టు కనిపిస్తున్నది. ప్రజాస్వామ్యానికి నేపాలులో గట్టి పునాదులు వెయ్యడం తన లక్ష్యంగా అతడు చెప్పుకొంటున్నాడు. ప్రజా ప్రతినిధి ప్రభుత్వం అచట తిరిగి ఇప్పట్లో తలయెత్తే సూచనలు కానరావడంలేదని ప్రధాని నెహ్రూ ఇటీవల పార్లమెంటులో చేసిన తీవ్ర విమర్శ అతనిని ఈ సంజాయిషీలకు ప్రోత్సహించి ఉండవచ్చు.

కోయిరాలా హయాం అవినీతికీ, దుష్టపరిపాలనకూ నిలయమైనదనీ, దేశంలో అరాచకం ప్రబలుతూ వున్నదనీ మహారాజు ఆరోపిస్తున్నాడు. నేపాల్ సమైక్యానికే భంగం వాటిల్లగల ప్రమాదం దాపురించినట్లు చాటుతున్నాడు. ఇవన్నీ రుజువుకావలసిన విషయాలు.

సోషలిస్టు భావాలుగల కోయిరాలా కొంపలుమునిగే భూసంస్కరణల విధానం అనుసరిస్తున్నట్లు మహారాజు ప్రకటన సూచించింది. కాని, నెహ్రూ దృష్టిలో అది చాలా కొద్దిపాటి సంస్కరణ. ఈ లక్షణం చూస్తే, మహారాజు తన దేశంలో ఎలాంటి సంస్కరణలకూ సుముఖుడు కాడనే అనుమానం బలపడుతున్నది.

మహారాజు ఏర్పరచుకొన్న నూతన మంత్రివర్గంలో, ముగ్గురు నేపాలీ కాంగ్రెసు సభ్యులు; ఒకడు ప్రజాతంత్రిక మహాసభ సభ్యుడు; తక్కినవారు స్వతంత్రులు. నేపాలులోని అల్ప సంఖ్యాక వర్గాలకు చెందినవారు కొందరింకులో ఉన్నారు. వీరందరిద్వారా మహారాజే స్వయంగా పరిపాలనకు పూనుకున్న మాట నిశ్చయం.

విదేశ వ్యవహారాల్లో నూతన ప్రభుత్వం ఎప్పటివలె తటస్థ విధానాన్నే అనుసరించగలదని ప్రకటించబడింది. చైనావంటి కమ్యూనిసురాజ్యాలపట్ల సుహృత్సంబంధాలు పాటిస్తారట. భారతదేశంతోటి సంబంధ బాంధవ్యాల్లో పూర్వాచారానికి భిన్నమేమీ జరగబోదట. అయితే, బ్రిటన్‌తో ఇదివరకటి కంటె ఎక్కువ సాన్నిహిత్యం కల్పించుకో బడుతుందట. దీని ఆంతర్య మేమిటో!

నెహ్రూ విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

ప్రారంభించ గలవున్న స్థానిక ప్రజాసోషలిస్టు పార్టీ వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రదర్శనలద్వారా, నినాదాలద్వారా వారు సమస్యలను పరిష్కరించ జాలరని ఆయన అన్నారు.

సుమారు నాలుగు చదరపుమైళ్ళ వైశాల్యం గల బెరుబారి భూభాగాన్ని పాకిస్థాన్‌కు యివ్వడంతో సరిహద్దు తగాదా అంత మవుతుందనీ, బెరుబారిని తాను పాకిస్థాన్‌కు బహుమతిగా యిస్తున్నాననే అనడంలో అర్థంలేదని ఆయన అన్నారు.

అలహాబాద్ కార్పొరేషన్‌కు ప్రధాని నెహ్రూ సలహా

అలహాబాద్‌లో వీధులు వూడ్చేవారు వొంగుని చీపుళ్ళతో వూడవడం సిగ్గుచేటు అని, పురపాలక సంఘంవారు వారికి చీపుళ్ళను పొడుగుపాటి వాసాలకు కట్టియివ్వాలని ప్రధాని నెహ్రూ కొందరు స్థానిక కాంగ్రెసు కార్యకర్తల ఫిర్యాదులకు సమాధానంగా సలహాయిచ్చారు.

"దేశమంతా నా నియోజకవర్గమే"

ఇదివరకటివలె యిప్పుడు తాను దీర్ఘపర్యటనలు చేయ జాలననీ, తనశక్తిని జాగ్రత్తగా కాపాడుకోదలచాననీ శ్రీ నెహ్రూతెలియజేశారు. ఏడాది గడిచినతర్వాత కాని తిరిగి తన నియోజకవర్గానికి రాలేకపోయినందుకు ఆయన విచారాన్ని ప్రకటించారు. అయినా దేశమంతా తన నియోజకవర్గంగానే భావిస్తున్నానని ఆయన అన్నారు.

"పదవిని అంటిపెట్టుకొని వున్నవారిలో నేనూఒకణ్ణి"

వృద్ధకాంగ్రెసు నాయకులు యువకులకు అవకాశం యివ్వకుండా పదవులను పట్టుకుని వేళ్ళాడు తున్నారని యువజన కాంగ్రెస్ కార్యకర్త ఒకరు విమర్శించగా శ్రీ నెహ్రూ చలోక్తిగా యిలా సమాధానం చెప్పారు: "పదవిని పట్టుకుని వేళ్ళాడుతున్న వృద్ధకాంగ్రెసు నాయకులలో నేనూ ఒకణ్ణి. ఈపదవినిస్వీకరించియున్నట్లయితే నేనూ మీతోచేరి మీలాగే విమర్శించి వుందును"

శ్రీ టాండన్‌తో నెహ్రూ సమావేశం

అలహాబాద్, డిశంబరు 27 :—

ప్రధాని నెహ్రూ నేడిక్కడ మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌ను కలుసుకొన్నారు. శ్రీ టాండన్ ఏడాది నుంచి అస్వస్థగా వుంటున్నారు. శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె కుమారులు రాజీవ్, సంజీవ్‌లు, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ సయ్యద్ మహమూద్‌కూడా శ్రీ నెహ్రూవెంట వచ్చారు.

అభినవ సహదేవ కీ. శే. యేజెండ్ల శ్రీరాములు

అభినవసహదేవ, పశువైద్య డాక్టర్ యేజెండ్ల శ్రీరాములు చౌదరిగారు నవంబర్ 23 న పరమపదించారు. ఈ వ్యాసంలో శ్రీ రామనాథంగారు కీ॥ శే॥ శ్రీరాములు జీవిత విశేషాలను,పశువైద్యంలో వారి కృషిని పొందుపరిచారు.వారు స్థాపించిన పాఠశాల, వైద్యశాల యథాప్రకారం కొనసాగ డానికి ప్రభుత్వం, ప్రజలు సహాయపడాలని కోరారు.

శ్రీ ఆరెకపూడి రామనాథం

డాక్టర్ ఏజండ్ల శ్రీరాములుగారి తలిదండ్రుల స్వగ్రామం కృష్ణా జిల్లా మారేడుమాక. తల్లి చిన్నతనంలోనే చనిపోయినందున అంగలూరులో మేనమామ వద్ద పెరిగి పెద్దవాడయ్యారు. కొంత చదువు చదివిన తరువాత ట్రైనింగులయి ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు.

ఆయుర్వేద పశువైద్యమందు అభిలాష కల్గడానికి కారణాలేమో నే నెన్నడూ తెలిసికొని యుండలేదు. ఉపాధ్యాయుడుగా ఉంటూనే అంగలూరులోనున్న బాల సరస్వతీ పుస్తక భాండాగారంలోని పశు వైద్య పుస్తకాలు చదవడం నాకు బాగుగా తెలుసు.

కొలది కాలానికే ఉపాధ్యాయ వృత్తిని విరమించి పశు వైద్యమందు నిమగ్నులైనారు. ఎక్కడెక్కడ పశువ్య వైద్యాన్ని గురించి పుస్తకాలున్నా తెప్పుకొని చదివేవారు. పశు వైద్యమందు పేరుగాంచిన గ్రామ వైద్యుల సలహాలకై పరుగెత్తేడి వారు. కొంతకాలానికి ఈయునే పశు వైద్యుడుగా పేరు పొందారు. చిన్న ఆయుర్వేద పశు వైద్య శాలను స్థాపించినారు.ఆయన గదినిండా పశువుల అస్థిపంజరాలే. ఇంగ్లీషు భాషలో కొంత పరిచయం వుండడంవలన పశు వైద్యానికి సంబంధించిన విక్కిలి విలువగల, ప్రామాణికమైన పుస్తకాలను తెప్పించు కొనెడివారు. ఆదిలో వాటి భాష ఆయనకు అంతగా అంతు పట్టక పోవుటచే ఇంగ్లీషు బాగుగా వచ్చిన వారలచే అయా పుస్తకాలలోని ముఖ్య విషయాలను తెలుగులోనికి తర్జుమా చేయించుకొనే వారు. ఆ పుస్తకాలలోని బొమ్మలను డ్రాయింగు మాష్టర్లచే పెద్దవిగా వ్రాయించడం వాటిని అందరికి చూపించడం నాకు యిప్పటికీ గుర్తే.

పశువ్వైద్యశాలను స్థాపించి స్వగ్రామము తోను పరిసర ప్రాంతములలోను పశువులకు వైద్యం చేయించడం ప్రారంభించిన కొంత కాలమునకు పుస్తకాలను వ్రాయటం మొదలు పెట్టారు. ఆ పుస్తకాలు పేర్లు నాకు యిపుడు గుర్తు రావడం లేదు. కాని ఆపుస్తక పీఠికలను ప్రస్తుత దేవాదాయ మంత్రి శ్రీ చంద్రమౌళి, విదేశాలలో వ్యవసాయ డిగ్రీ పొంది వచ్చిన శ్రీ దాసు వగైరాలచే వ్రాయించే వారు.

ఆయన పశువైద్యశాలతో పాటు పశువైద్య పాఠశాలను కూడా స్థాపించారు. అనేక ప్రాంతాలనుండి విద్యార్థులు రావడం సర్టిఫికెట్లు పొందడం జరుగుతూ వున్నది.

పశు వైద్యానికి అతి ఆదరణ కలిగిన రోజులు కావవి. ప్రకటనలకు, పుస్తక ప్రచురణకు శ్రీరాములుగారు చాలా సొమ్మును వెచ్చించి నారు. అంగలూరులో ఆయన స్థాపించిన పశు వైద్యాలయాన్ని, పాఠశాలను జాతీయ నాయకులు, జస్టిస్ పార్టీ నాయకులు, యితరులు ఉత్సాహంతో దర్శించడం ఆయన చేయుచున్న కృషిని మెచ్చుకోవడం జరుగుతూ వుండేది. పార్టీ వివక్షత లేక అందరినీ తన సంస్థలకు ఆహ్వానించేవారు.

కాలము గడచినకొలది ఈ వైద్యంలో మంచి అనుభవాన్ని, విజ్ఞానాన్ని సంపాదించి, అనుభవ వైద్య చింతామణి యను ఉద్గ్రంథాన్ని వ్రాసి ఆంధ్ర ప్రజల మన్ననల పొందగల్గినారు. శ్రీరాములుగార్లు వ్రాసిన మరొక గ్రంథాన్ని చల్లపల్లి జమీందారుగారగు శ్రీ శివరామప్రసాద్‌గారు శ్రీ కొమ్మారెడ్డి పట్టాభిరామయ్యగారి ప్రోత్సాహంతో తమ పట్టాభిషేక మహోత్సవంలో ఆచ్ఛాపించి శ్రీరాములుగారిని గౌరవించారు. శ్రీరాములుగారి యీ ఉద్యమం అంగలూరులో వుండగానే శ్రీ రంగా, శ్రీ చంద్రమౌళి, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి వగైరాల దృష్టిని ఆకర్షించింది. వారు డాక్టరు గారిని అనేక విధముల కొనియాడుతూ ఈ ఉద్యమానికి అన్ని విధముల సహాయపడుతూ వచ్చారు. పశు వైద్యానికి ఆంధ్ర దేశంలో ఒక స్థానాన్ని ఏర్పరచగల్గినారు.

తన ఉద్యమానికి తన ఉత్సాహానికి తన ఆశయాలకు పేరు ప్రతిష్ఠలు కలిగిన అంగలూరు పరిపోనందున తాను వాటిన పశు వైద్యమనే మొక్కకు వాతావరణం అనుకూలించ నందున తన ఉద్యమానికి పూర్తి సహాయం పొందజాలనందున శ్రీరాములుగారు తన స్థావరాన్ని తెనాలికి మార్చినారు. తన వైద్యాలయం, పాఠశాల ఆచటకు తరలింపబడినవి. గుంటూరు జిల్లా వాతావరణం ముఖ్యంగా తెనాలి తాలూకా శ్రీరాములుగారి ఉద్యమానికి అనుకూలించినది. ఆచట అందరూ ఆయనను ప్రోత్సహించినారు. తన పాఠశాలను వైద్యశాలను అభివృద్ధిలోనికి తీసి కొని వచ్చారు. ఇదే సమయంలో కృష్ణా జిల్లా మానికొండ వాస్తవ్యులు పశువైద్యాభిమానులు శ్రీ గిగొనేని వెంకట సుబ్బయ్య గారు శ్రీరాములు గారి పాఠశాలను గురించి వైద్యాలయాన్నిగురించి వీరు పశువులకు చేయుచున్న సేవను గురించి తెలుసుకొని విరివినసహాయం పడ్డారు. వీరి సహాయంతో అప్పటికేఅభినవ సహదేవయనుబిరుదును పొందిన శ్రీరాములుగారు తన వైద్యశాలకు పాఠశాలకు గట్టి పునాదులు వేయుగల్గారు.

వెంకట సుబ్బయ్య గారు పశు వైద్యమనే మొక్కకు నీరుపోసి పెంచడం ప్రారంభించారు. తెనాలి తాలూకా వాస్తవ్యులు ఆదరాభిమానాలతో శ్రీ వెంకట సుబ్బయ్య గారి సహాయంతో డాక్టరు గారు స్థిరంగా తెనాలిలో ఏర్పడిపోయారు.

తెనాలిలో నుండగనే కొందరి మిత్రుల సలహాపై పశువులకు మందులు తయారుచేయుడం ప్రారంభించారు. ఆయన పరిశోధన వలన, పట్టుదలవలన, కార్యదీక్ష వలన అనేక అమూల్యమైన మందులు తయారై ఆంధ్ర దేశంలో వాడబడుతూ వున్నవి. పశు వైద్యానికి డాక్టర్లతో నిమిత్తం లేకుండా సామాన్యంగా వచ్చే జబ్బులను శ్రీరాములుగారు వ్రాసిన పుస్తకాలను దగ్గర వుంచుకొని రైతులు తమంతట తామే వైద్యం చేసుకొనడం నేర్చుకున్నారు. శ్రీరాములు గారి పేరు ప్రతిష్ఠలు ఆంధ్ర దేశంలో బాగుగ వ్యాపించినవి. శ్రీరాములు గారంటే ప్రకాశంగారికి బహు ప్రేమ.

రంగా గారి కృషివలన భారత దేశమునకంతకు సంబంధించిన ఒక కమిటీలో శ్రీరాములుగారు సభ్యులుగా నియమించబడినారు. రంగా గారి ఆదరాభిమానాలు ఆదినుండి తుదివరకుపూర్తిగా నున్నవి. శ్రీరాములుగారు చనిపోవుటకు కొలది రోజులకు పూర్వం రంగా గారి సలహాపై వారితో ఢిల్లీ వెళ్లినట్లు, అచటనే జబ్బు చేయుగా తిరిగి వచ్చినట్లు తెలిసినది.

శ్రీరాములుగారి ఆయుర్వేద పశు ఉద్యమానికి ఆదిలో ఇంగ్లీషు డిగ్రీలు పొందిన పశువైద్యులు సుముఖంగా లేరు. యీ ఉద్యమాన్ని మొదట్లో యీసడించడం కూడా నాకు తెలియును. ప్రభుత్వ సహాయాన్నిగాని, స్థానిక సంస్థల సహాయాన్ని గాని, అర్థించినపుడు వీరు అనుకూలంగా వ్రాసే వారు కారు. శ్రీ ఓబులరెడ్డిగారు మంత్రిగా వుండగా ప్రభుత్వ సహాయాన్ని శ్రీరాములు గారు కోరినపుడు శ్రీ ఓబులరెడ్డిగారు సహాయ పడదలచినా డిపార్టుమెంటు.వారి అభ్యంతరాలచే సహాయాన్ని చేయలేక పోయారు.

తిమ్మారెడ్డిగారు మంత్రిగా వచ్చిన దరిమిలా శ్రీరాములుగారి సంగతి వారి పాఠశాల సంగతి, వారు చేయుచున్న సేవను గుర్తించి, అలిపట్టుదల వహించి, డిపార్టుమెంటు అభ్యంతరాలను అధిగమించి శ్రీరాములుగారి స్కూలుకూ వైద్యశాలకూ, రు. 6000 — మంజూరు చేశారు. శ్రీరాములుగారి కృషికి ప్రభుత్వ సహాయం లభించడానికి సుమారు 35 ఏళ్ళు పట్టినది. శ్రీరాములుగారి స్కూలులో తయారైన ఆయుర్వేదాచార్యులు అన్ని జిల్లాలలోను ఆయుర్వేద పశువైద్య శాలలను స్థాపించుకున్నారు. కొన్ని జిల్లా బోర్డులు, తాలూకా బోర్డులు, బహు కొద్దిగా యీ సంస్థలకు గ్రాంటులు సీయగల్గినవి. మొత్తం మీద శ్రీ తిమ్మారెడ్డి గారి కృషి వలననే శ్రీరాములుగారి ఉద్యమమునకు ప్రభుత్వంలో ఆసరా చిక్కింది. శ్రీరాములుగారి వద్ద పందలాది పశువైద్యాచార్యులు తయారై, అన్ని జిల్లాలలోను వైద్యశాలలు స్థాపించుకొని తమ జీవితాలు గడుపుకుంటూ పశువైద్యాన్ని ప్రచారంలోనికి తెస్తూన్నారు. శ్రీరాములుగారు కనిపెట్టి తయారుచేసిన మందులు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించినవి. ఆ మందులు దగ్గరున్నచో డాక్టర్లతో నిమిత్తం లేకుండానే, సామాన్య పశు జాడ్యాలను నయం చేసుకొనవచ్చును. మందులు తయారు చేయుటకు కావలసిన మూలికలకై కొండలన్నీ, అడవులన్నిటినీ శిష్య బృందంతో శ్రీరాములుగారు గాలించేవారు.

శ్రీరాములుగారు ఏ రాజకీయ పార్టీతోను ప్రత్యేకంగా పొత్తం పెట్టుకొనకుండా అందరితో స్నేహంగా వుండేవారు. పార్టీ వివక్షత లేకుండా అందరూ ఆయనను అభిమానించేవారు. గుంటూరు జిల్లా అందునూ ముఖ్యంగా తెనాలి తాలూకా శ్రీరాములు గారిని ప్రోత్సహించడం ద్వారా పశు వైద్యాన్ని పోషించి, ఆంధ్ర దేశమునకు మహోపకారం చేసినవి.

శ్రీరాములుగారు చనిపోయినా, ఆయన పాఠశాల, వైద్యశాల యథాప్రకారం సాగగలవని ఆశిస్తున్నాను. వారు తయారు చేసిన మందులను వాడడానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయపడగలదని ఆశిస్తున్నాను. శ్రీరాములుగారు నడుపుచున్న పత్రికను ఆయుర్వేద పశు వైద్యులు నడుపుతారని అందరూ ఆశిస్తున్నారు.

పరివర్తన

భోపాల్, డిసెంబర్ 26:—

పేరుమోసిన బందిపోటు దొంగ నవాబ్ సింగ్ మనుమడికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల బాధ్యతాయుతమైన ఒక మంచి ఉద్యోగం ఇచ్చింది. అతని పేరు రంజిత్‌సింగ్. నలుగురితోపాటు అతడు కూడా పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు వెళ్లి ఆంటులో కృతార్థు డయినాడు.

రాష్ట్ర హోంశాఖ ఉపమంత్రి శ్రీ ఎన్. ఎల్. దీక్షిత్ ఈ విషయాన్ని ఇటీవల ఒక సభలో వెల్లడిస్తూ పూర్వీకులు అనుసరించిన చెడ్డమార్గాన్ని విడిచి మంచి మార్గాన్ని ఎన్నుకోవడం ద్వారా ఒక యువకుడు ఏ విధంగా లాభం పొందగలడో ఆ విషయాన్ని ఇది రుజువు పరుస్తుందని అన్నారు.

వస్త్రాల సరఫరా కాంట్రాక్టులు

ప్రత్తి మిల్లుల సమాఖ్య ప్రకటన

బొంబాయి, డిశంబరు 26:—

డిసెంబరు మాసాంతంవరకు లేక యింకా ముందుగా సరఫరా చేసే షరతుపై నూలు వస్త్రాల మిల్లులు బట్టల వ్యాపారులతో డిసెంబరు 21 వ తేదీకి పూర్వం కుదుర్చుకొన్న కాంట్రాక్టులు అన్నింటికీ పాత ధరలే వర్తిస్తాయని భారతీయ ప్రత్తిమిల్లుల సమాఖ్య నేడిక్కడ వెలువరించిన పత్రికా ప్రకటన పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించిన మీదటనే యీ నిర్ణయాన్ని గైకొన్నట్లు కూడా ప్రకటన తెలియజేసింది.

ముద్రలు వేయబడని వస్త్రాల పేళ్ళపై జనవరి 1 వ తేదీ తర్వాత క్రొత్తధరలను ముద్రించడానికి నిర్ణయం జరిగింది.

భారతీయ ప్రత్తిమిల్లుల సమాఖ్య కమిటీ శ్రీ కృష్ణరాజ్, యం. డి. థాకర్సే అధ్యక్షతన నేడిక్కడ సమావేశమై పై నిర్ణయాలను గైకొన్నది.

లియోపాల్డ్‌విల్లి, డిసెంబరు 27—

జనవరి మొదటితేదీ తరువాత మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డ్ దక్షిణాఫ్రికాకు బయలుదేరి వెడతారు. జాతి విచక్షణా విధానాలను గురించి, అక్కడ దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతారు.

లేఖలు :

మెట్టతాలూకాలతో ఒక కొత్త జిల్లా ఏర్పాటు అవసరం

ఆర్యా,

కనిగిరి, కందుకూరు, పొదిలి, దర్శి, మార్కాపురం, వినుకొండ, కంభం, బద్వేలు, పశ్చిమ తాలూకాలు ఆర్థికముగా, సాంఘికముగా, యింకా అనేక విధములుగా వెనుకబడిన తాలూకాలని చెప్పవచ్చును. ఈ తాలూకాలన్నిటిని కలిపి ఒక జిల్లా చేర్పాటు చేసినచో యీ ప్రాంత ప్రజల అభివృద్ధికి చక్కని అవకాశము కల్పించినవార మగుదుము.

ఈ తాలూకాల నన్నిటను ఒంగోలు తాలూకాతో కలిపి ఒంగోలు జిల్లా కేంద్రముగా నేర్పరచుటకు చక్కని అవకాశ మెంతేని గలదు. సమీపమందలి కొత్తపట్టణము రేవు పట్టణముగా అభివృద్ధి చేసుకొనుటకు అవకాశము గలదు. ప్రజా ప్రభుత్వము ఈ మెట్టతాలూకాల నన్నిటను కలిపి ఒక కొత్త జిల్లాగ నేర్పరచవలసినదిగా కోరుచున్నాను. ఈ మెట్ట తాలూకాలలోని ప్రజా సంఘాలు, ప్రజా నాయకులు, తగు కృషి యొనర్చి, ప్రభుత్వ దృష్టికి తెచ్చి యీ ప్రాంత అభివృద్ధికి తోడుపడ గలరని విశ్వసించుచున్నాను.

ఇట్లు,
ఎస్. ఆర్. నాగేశ్వరరావు.
కనిగిరి, నెల్లూరు జిల్లా.

పోరంబోకులు బంచరాయ భూములు సమస్య

ఆర్యా,

సెప్టెంబరు 7 వ తేదీన 'ఆంధ్రప్రభ'లో శ్రీ నల్లా మల్లేశం వారి పేరులో రాజకీయ బాధితుల పక్షమున ప్రచురించిన లేఖచూచి, చాల ఆశ్చర్యము కల్గినది. నైజాము నిరంకుశ ప్రభుత్వము యున్నప్పటికి ఆనాడు అట్టి ప్రభుత్వ పరిపాలకులు పశువులయందు కనుకరించి ప్రతి గ్రామంలో 25వ శాతం భూములు బంచరాయ గూర్చి గ్రామములందు వదలియుండిరి.కానిరాను రాను 10 వ శాతమునకు వచ్చి నిలచియున్నది. ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వాల యుగమునందు 10వ శాతం రద్దుపరచి అట్టి భూములు రాజకీయ బాధితులకు యివ్వవలెనని శ్రీ నల్లా మల్లేశంగారు కోరడం అనుచితం. పశుపాలకులు ప్రతి గ్రామమందు పశుగ్రాసములకు నానా యిబ్బంది, యెనలేని అవస్థలు పొలుచున్నారు. పరిపాలకులు యిటువంటి న్యాయసమ్మతముగాని కోరికలకు ప్రాముఖ్యం యివ్వకుండ మొదటి 25 శాతమునివ్వయించి ఆవులను,గేదెలను,గొర్రెలను మేకలను వగైరా పశు జాతులను కాపాడ గలరని యాదవ మహాజన సమాజ పక్షమున ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమును ప్రతిజిల్లా యందున్న ప్రభుత్వ అధికారులను మరీ మరీ ప్రార్థించుచున్నాము.

ఇట్లు
గడ్డం మల్లయ్య,
యాదవ ప్రధానకార్యదర్శి,
యాదవ మహాజన సమాజము, సికింద్రాబాద్.

ప్రభుత్వపు క్రొత్తస్కేళ్ళు

ఆర్యా,

ఆంధ్ర ప్రభుత్వము రెండు సంవత్సరాలుగా శ్రద్ధతో పరిశీలించి ప్రకటించిన క్రొత్త వేతనాలు యిటు ప్రభుత్వమునకు ఇటు విశ్వవిద్యాలయములకు కూడా గౌరవప్రదముగా లేవు. గ్రేడు 2 పండితుల విషయమున ప్రభుత్వ నిర్ణయము మిక్కిలి నిరాశాజనకముగా నున్నది. విశ్వవిద్యాలయ పట్టభద్రులై పందలాది విద్యార్థులకు నిరంతరము జాతీయమైన భాషాభిరుచి కలిగించు అన్యభాషల పండితులకు ప్రభుత్వము నిర్ణయించిన స్కేలు యెంత మాత్రము తగినది కాదు. కనుక వెంటనే ప్రభుత్వము శిక్షణపొందిన (ట్రైనింగుకాని) ఆంగ్ల పట్టభద్రులతో సమానముగా కనీసము 64 రూపాయల మూలవేతనముతోనైనను స్కేలును ప్రారంభించ వలయును. భాషా గౌరవమును కాపాడి వృత్తిని ప్రోత్సహించ వలయునన్నచో రు 75—150 వేతనమును ప్రభుత్వము వెంటనే యీ ప్రాచ్యభాషా పట్టభద్రులకు నిర్ణయించ వలయును. గ్రేడు 2 పండితులలో అనవసరమైన పలువిధముల భేదములు దేర్పరచుటకు ప్రభుత్వము తావీయరాదు.

హైయ్యరు ఫారములలో బోధించు అన్యభాషల పండితులకు కూడ రు90—200 స్కేలు వెంటనే నిర్ణయించ వలెను.

అన్యభాషల గ్రేడు ఒకటి పండితులకు ఆంగ్ల పట్టభద్రులతోపాటు రు 90—200 స్కేలులో మూలవేతనము రు 102 లతో ప్రారంభింప బడవలయును.

అర్హత లేని అప్రెంటిసుల పండితులకు రు 45—120 వేతనమును నిర్ణయించవలెను. ప్రభుత్వం హోరియంటల్ కళాశాలలోని పండితులకు కనీసము రు 150—280 స్కేలును నిర్ణయింపవలయును. ఆంగ్ల కళాశాలలోని లెక్చరర్లకంటే యీ హోరియంటల్ కళాశాల ఆచార్యులు తక్కువన దృష్టితో చూడబడరాదు.

ఇట్లు,
సురుదుమాటి వెంకటరమణశర్మ,
తొయ్యేటి భానుమూర్తి, విజయవాడ.

ఎస్. ఎస్. ఎల్. సి. నిపూర్తిచేసిన వారిని కాలేజీలలో చేర్చుకోవాలి

ఆర్యా,

మన ఆంధ్ర దేశంలో ప్రతి సంవత్సరమూ ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలలో చాలమంది తప్పిపోతున్నారు. దీనికి కారణం ఉపాధ్యాయులు సరిగా చెప్పలేదని, లేదా విద్యార్థులు సరిగా చదువ లేదని చెప్తారు. ఇదికేవలం పాకు మాత్రమే.

ఎస్. ఎస్. ఎల్. సి. లో మునుపు చదువ వలసినవి ఆయిదు పాఠ్యభాగాలు వుండేవి. నియమిత ప్యాసు మార్కులు 35 మాత్రమే. ఇప్పుడు హిందీని నిర్బంధము చేసి, చదువ వలసినవి ఆరు పాఠ్యభాగాలుగా చేశారు. ఇంగ్లీషు, తెలుగు సబ్జక్టులలో నియమిత మార్కులను 40 కి పెంచారు. ఈ ఆరు సబ్జక్టులను ఒకేసారి ప్యాసు కావాలి. వీటిలో దేనియందు తప్పినను అన్నిటిలో తప్పినట్లు లెక్కించుచున్నారు. పోనీ ఆ తప్పిన దానిలో మాత్రమే పరీక్షకువెళ్లి ప్యాసవుదామంటే ఆది పూర్తి ప్యాసుకాదంటారు. అట్లు ప్యాసయిన వారిని కాలేజీలలో చేర్చుకొనరు, కాని అటువంటివారు పబ్లిక్ సర్వీస్ కమిషన్, మిగతా టెక్నికల్ పరీక్షలకు అర్హులు. గవర్నమెంటు వారి పరీక్షలకు అర్హులయినపుడు, కాలేజీలలో చేరిచదువుటకు ఎందుకు అనర్హులు ?

ఈ సారి ఆంధ్రశాసనసభ సమావేశ మయినప్పుడయినా ఎస్. ఎస్. ఎల్. సి. ని పూర్తిచేసిన వారు కూడ కాలేజీలలో చేరవచ్చుననే ఆర్డర్లు జారీ చేయుమని ప్రభుత్వాన్ని ఆంధ్ర విద్యార్థులందరి తరపున నేను మరీ మరీ కోరుతున్నాను.

ఇట్లు,
పి. ఆదిలక్ష్మి, నెల్లూరు.

వెలమరకు బ్లాకు సమితి

ఆర్యా,

ఏవిధమైన సౌకర్యములకు నోచుకోనిపూర్తిగా కోస్తాప్రాంతమైన పల్లెలగాంపిర్కా అభివృద్ధి పొందవలెనంటే ప్రభుత్వం ఈ ఫిర్కాకు ఒక బ్లాకుసమితిని ఏర్పరచక తప్పదు. వెలమరకు గ్రామంలో ఈ సమితి కార్యాలయం ఏర్పరచిన యెడల పల్లెలగాం ఫిర్కా అన్ని విధాలా అభివృద్ధికి రాగలదని విశ్వసించు చున్నాను. ప్రభుత్వం ఈ సమస్యపై సత్వర చర్య తీసుకొన గోరుచున్నాను.

ఇట్లు,
కొమర శంకర నారాయణ,
అధ్యక్షుడు ఆంధ్ర మత్స్య పారిశ్రామిక సంఘం, కళింగపట్నం.

ఖాదీ పరిశ్రమకు ప్రభుత్వ సహాయం

మిల్లు, చేనేత వస్త్రాలకు కూడా ఇదే సమస్యకలదని లాల్‌బహదూర్‌శాస్త్రి వివరణ

సర్దార్‌నగర్, డిశంబరు 27:—

ఖాదీ పరిశ్రమలో మాత్రమే వస్త్రాల నిల్వలు పెరిగి సబ్సిడీలు, రిబేట్ల రూపంలో ప్రభుత్వ సహాయం ఆవశ్యకత ఏర్పడలేదని, మిల్లు, చేనేత వస్త్రాలు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నవని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న యిక్కడ ప్రకటించారు.

భావనగర్ కాంగ్రెసు మహాసభ సమీపములో ఏర్పాటు చేసిన ఖాదీ గ్రామీణ ప్రదర్శనను ప్రారంభిస్తూ, ఇటీవల మిల్లువస్త్రాల నిల్వలు పెరిగినందున ప్రభుత్వం మిల్లుపరిశ్రమ యజమానులు ఈ విషయమై ఆలోచించవలసి వచ్చిందని వాణిజ్యమంత్రి వివరించారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనను భావనగర్ కాంగ్రెసు మహాసభ జరుగుతున్న ప్రాంతం సమీపములో 35 ఎకరముల స్థలంలో ఏర్పాటు చేశారు. ఇంత పెద్దఎత్తున ఖాదీ గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనదేశంలోయింత వరకు ఏర్పాటు చేయలేదు. మొత్తం 700 లకు పైగా ఖాదీగ్రామీణపరిశ్రమలలో తయారయిన వస్తువులను ప్రదర్శించే దుకాణాలు యిందులో వున్నాయి.

సబ్సిడీలు, రిబేట్ల రూపంలో ప్రభుత్వం ఒక్క ఖాదీ పరిశ్రమకు మాత్రమే చేయటం లేదని, వస్త్రాల నిలువల సమస్య అన్నది యితర రంగాలకు కూడా వర్తిస్తుందనీ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి స్పష్టం చేశారు.

అవసరాలకుమించిఖాదీవస్త్రాలఉత్పత్తిదేశంలో జరిగి ఉండటంలో ఆశ్చర్యపడవలసిన విషయం ఏమీ లేదనీ, ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ సహాయం ఆవశ్యకత ఎంతయినా కలదని ఆయన అన్నారు. మద్రాసు రాష్ట్రంలో యిటీవల కొన్ని రకాల చేనేతవస్త్రాల నిల్వలు పెరిగిపోయినందున ప్రభుత్వ సహాయాన్ని అర్థించారని ఆయన వెల్లడి చేశారు.

దేశంలో గ్రామాలను స్వయంపోషకం చేయాలనే దృష్టితోనే ఖాదీ పరిశ్రమకు సహాయం చేయగలమని చెబుతూ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి యింకా యిలా అన్నారు:

"దేశానికి అత్యవసరమయిన ఉక్కు, ఇనుము ఉత్పత్తికి బ్రహ్మాండమయిన భిలాయ్, దుర్గాపూర్ కర్మాగారాలను ప్రారంభించాము. పెద్ద ఎత్తున దేశాన్ని పారిశ్రామికవంతం చేయడానికి ఇవి పునాదిగా తోడ్పడులాయి. కాని ఒకవైపున దేశాన్ని పారిశ్రామికవంతం చేస్తూనే దేశంలో దారిద్ర్యాన్ని, నిరుద్యోగ పరిస్థితులను నిర్మూలించడానికి కొన్ని తాత్కాలిక చర్యలను తీసుకోవలసిన అవసరం ఉంది.

ఉక్కునిర్మాణాగారం ఏర్పాటుచేస్తే,ఒక్కరిమైనేవేలమందికి ఉద్యోగవసతి ఏర్పడగలదనీ, కానీ దేశంలో గ్రామాలలో నివసిస్తున్న లక్షలాది ప్రజలకు కొద్ది పాటి జీవన పరిస్థితులను కల్పించవలసిన అవసరం వుందని"వాణిజ్యమంత్రి పేర్కొన్నారు. ఖాదీగ్రామ పరిశ్రమల ద్వారా ఎక్కువ ఆదాయం సమకూరదనేది తెలిసిన విషయమేననీ, కానిఇంటిలో ఉండి, ఏదో తగుమాత్రం ఆదాయం సంపాదించుకోవడానికి ఇది తోడ్పడగలదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో అంబర్ చర్కాను ప్రస్తావించి దీని సహాయంతో కొంతవరకు ఎక్కువ ఆదాయాన్ని సంపాదించుకోగల అవకాశం కలదని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పేర్కొన్నారు.

ఖాదీ వస్త్రాల ధరలు ఎక్కువని, అందుచేత సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండవని కొందరు విమర్శిస్తున్న విషయం తెలుసుననీ, కాని భారతీయ గ్రామాలు స్వయంపోషకం కావడానికి గాంధీజీ ఈ మార్గాన్ని సూచించిన విషయం విస్మరించరా దన్నారు.

బీహార్ కాంగ్రెస్‌వాదులపై క్రమశిక్షణా చర్యలు

28 మందిని పార్టీనుంచి బహిష్కరించడానికి ప్రదేశ్‌కాంగ్రెస్ నిర్ణయం

పాట్నా, డిసెంబర్ 27 :—

కాంగ్రెస్ ఎన్నికల వివాదాల విషయంలో తనపార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కోర్టులలో కేసులు పెట్టడానికి పూనుకున్న 43 మంది కాంగ్రెస్ వాదులపై క్రమశిక్షణ చర్యలు గైకొనడానికి బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ క్వయూమ్ అన్సారీ అధ్యక్షతన నిన్నటిదినం జరిగిన కార్యవర్గ సమావేశానికి కొందరు మంత్రులు కూడా హాజరైనారు.

క్రమశిక్షణ చర్యలు గైకొనడానికి నిర్ణయించబడిన వారిలో పార్లమెంటు సభ్యుడు శ్రీ గజేంద్ర ప్రసాద్ సిన్హా కూడా ఒకరు. కేంద్ర గనుల, ఇంధన శాఖామంత్రికి ఈయన పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీలో వచ్చే రెండేళ్లవరకు ఎటువంటి బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించకుండా ఈయనతో పాటు మరి 14 మంది కాంగ్రెస్ సభ్యులపై ఆంక్ష విధించడానికి కార్యవర్గం నిర్ణయించింది. వారిలో ఇద్దరు శాసనసభ్యులు కూడా ఉన్నారు. వారుగాక మరో 28 మందిని ఒకనిర్ణీత కాలం వరకు కాంగ్రెస్ నుంచి బహిష్కరించడానికి కూడా కార్యవర్గం నిర్ణయించింది.

యూనియన్ విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

లనే ప్రభుత్వం ఆమోదించిన వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులను అమలు పర్చాలని ప్రభుత్వాన్ని కార్యవర్గం కోరింది.

పట్టభద్రులను 45—120 స్కేలులో రు. 90 లతో నియమించాలని మరి ఒక తీర్మానంలో కోరారు.

విద్యాశాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను బి.డి.ఓ. పానెల్‌లో చేర్చాలనీ, డిప్యూటీ ఇన్‌స్పెక్టరులకు తొలగించిన హైదరాబాద్ ప్రభుత్వం ఇచ్చిన రాకపోకల అలవెన్సు పునరుద్ధరించాలనీ తీర్మానించారు.

పాఠశాలలలో ఖాళీఅయిన ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయకుండా ఉండడంపట్ల ఆందోళన వ్యక్తపరుస్తూ, వెంటనే అట్టి ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.

మెట్రిక్యులేట్ ఉపాధ్యాయులకు రు. 45 ప్రాతిపదిక జీతం వెంటనే మంజూరు చేయించాలనే టటువంటి తీర్మానాలు చేశారు.

1961 ఏప్రిల్ ఆఖరు వారంలో బోధన్‌లో యూనియన్ వార్షిక సమావేశం జరపాలన్న నిజామాబాద్ పరిషత్తుశాఖ ఆహ్వానాన్ని కార్యవర్గం అంగీకరించింది. సన్నాహక కమిటీని ఒకదానిని తొమ్మిదిమందితో నియమించారు. యూనియన్ ఎన్నికలు జరపడానికిగాను యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి ఆయిదున జరుపుటకు నిర్ణయించారు.

కార్యవర్గ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ జి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. జెనరల్ సెక్రెటరీ శ్రీ సి. రామయ్య నివేదిక సమర్పించారు.

సినీతార కుమారి జమున రచించిన 'మరపురాని సంఘటన' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సంక్రాంతి సంచికలో చదవండి.

ఎన్నడూ లేనంతగా బియ్యం, గోధుమ నిల్వలు

—: x :—

ఎట్టి అవాంతరాన్నైనా తట్టుకొనగలమని శ్రీ థామస్ ప్రకటన

త్రివేండ్రమ్, డిసెంబర్ 27:—

ఎటువంటి అవాంతర పరిస్థితినైనా సరే తట్టుకొనడానికి వీలుగా భారతప్రభుత్వం ప్రస్తుతం పెద్ద పెద్ద ప్రమాణాలలో బియ్యం, గోధుమ నిల్వలను కలిగిఉన్నదని కేంద్రఆహారశాఖా మంత్రి శ్రీ ఎ.వి. థామస్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.

ఇంతకు ముందు ఏనాడూ కూడా భారత ప్రభుత్వం ఇంత పెద్ద యెత్తున నిల్వలను కలిగియుండటం జరుగలేదు. అని ఆయన అన్నారు.

రానున్న సంవత్సరంలో ఆహార పరిస్థితి ఎంతో ఆశాజనకంగా ఉండనున్నదానికి ప్రస్తుత ... సూచనలు కానవస్తున్నాయి. కాకపోతే ధరలు పడిపోకుండా ... నిలబెట్టడం ఒక సమస్య కావచ్చునేమో అని ఆయన అన్నారు.

1961వ సంవత్సరానికి సంబంధించి వివిధ రాష్ట్రములలో సరఫరా చేయవలసిన ఆహారధాన్యాల కేటాయింపుల కార్యక్రమం యింకా పూర్తి కాలేదు. అయితే, 1961 జనవరి నెలకుగాను కేరళరాష్ట్రానికి అదనంగా 12 వేల టన్నుల ఆహారధాన్యాలు కేటాయించామని శ్రీ థామస్ అన్నారు. 1960 లో కేరళ రాష్ట్రానికి 2 లక్షల 30 వేల టన్నుల బియ్యం అందజేయ బడింది.

చక్కెర పరిస్థితి

చక్కెర పరిస్థితి గూర్చి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రములకు ఎంత వరకు కావలిస్తే అంత సరుకును అందజేసే స్థితిలో ఉందని శ్రీ థామస్ అన్నారు. చిల్లర అమ్మకాల దగ్గర కంట్రోలు విధించవలసిన అవసరం కూడా యిక లేదని ఆయన అన్నారు.

"చక్కెరపై ప్రస్తుతం చిల్లర స్థాయి లో విధించబడిన కంట్రోలును కేరళ ప్రభుత్వం రద్దుచేయటం మంచిది" అనికూడా ఆయన అన్నారు.

కేరళలో పప్పు పరిశ్రమాభివృద్ధినిగూర్చి మాట్లాడుతూ ద్వితీయ ప్రణాళికలో ఇందునిమిత్తం కేరళ రాష్ట్రానికి మిగతా అన్ని రాష్ట్రములకంటే హెచ్చుమొత్తం, కేటాయించబడిందని శ్రీ థామస్ అన్నారు.

నేపాల్ నూతన మంత్రిమండలి

—

పాలనశాఖల విభజన

ఖాట్మండూ, డిశంబరు 27:—

నేపాల్ రాజు మహేంద్ర నియమించిన కొత్త మంత్రులు నిన్నరాత్రి పదవీ స్వీకారం చేశారు. వీరిలో కొందరికి ఈ క్రిందివిధంగా వివిధ పాలనా శాఖల బాధ్యతలు అప్పగించబడ్డాయి:

డాక్టర్ తులసిగిరి: రక్షణ, విదేశాంగ నిర్మాణ, వార్తా సంబంధ, విద్యుచ్ఛక్తి, రాజభవన వ్యవహార శాఖలు.

శ్రీ హృషికేశ్ షా: వ్యవసాయ, అటవీ, పరిశ్రమ, వాణిజ్య శాఖలు.

శ్రీ అనిరుద్ధ ప్రసాద్ సింగ్: విద్య, ఆరోగ్య, న్యాయనిర్వహణ శాఖలు.

శ్రీ నాగేశ్వర ప్రసాద్ సింగ్: ఆర్థిక శాఖ సహాయక మంత్రి.

శ్రీ ఖగేంద్రజంగ్ గురుంగ్: వ్యవసాయ, అటవీ శాఖల సహాయక మంత్రి.

శ్రీ కాజిమాన్ లింబూ: స్వదేశ వ్యవహారాల సహాయక మంత్రి.

శ్రీ భూబన్‌లాల్ ప్రధాన్: విద్యాశాఖ సహాయక మంత్రి.

నేపాల్ రాజు నూతన మంత్రిమండలిని ఏర్పాటు చేయడంలో ఒక విశేషం ఉన్నదని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు. 1950—51 విప్లవానికి పూర్వం నేపాల్ రాజకీయ జీవితంలో ప్రాబల్యం చూపిన రాణాలను కాని, విప్లవానంతరం ప్రాబల్యంలోకి వచ్చిన బ్రాహ్మణులను కాని నేపాల్ రాజు ఈ మంత్రి మండలిలో చేర్చలేదని, ఇక్కడి అభిజ్ఞవర్గాల వారు తెలుపుతున్నారు.

ఈ మంత్రి మండలి నియామకంలో మరి కొన్ని ప్రత్యేకత లున్నట్లుకూడా అభిజ్ఞవర్గాల వారు తెలుపుతున్నారు. కొత్త మంత్రులందరూ 40 సంవత్సరాల వయస్సు లోపువారే. ఆనంద కుటి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడైన భూబన్ లాల్ ప్రధాన్‌ను మంత్రిగా నియమించడం మరో విశేషం. ఈయనకు కమ్యూనిస్టు పార్టీతో కూడా సంబంధం ఉన్నది.

—

వారణాసి, డిసెంబర్ 25:—

గ్రామీణ ప్రాంతాలలో మరింత ఎక్కువగా గ్రంథాలయాలను స్థాపించవలసిన అవసరాన్ని గురించి ఉత్తరప్రదేశ్ గవర్నరు డాక్టర్ బి. రామకృష్ణరావు నేడిక్కడ ఉత్తరప్రదేశ్ గ్రంథాలయ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు. ఈ సమావేశం వారణాసి హిందూ విశ్వవిద్యాలయంలో జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వందమందిపైగా ప్రతినిధులు హాజరయారు. ఈ సమావేశం నాలుగు రోజులు జరుగుతుంది.

ఇండియాకు డంకన్ సాండీస్ ప్రయాణం

లండన్, డిసెంబరు 27:—

ఇండియా, పాకిస్తాన్, మలయా దేశాలను సందర్శించడానికి బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల [illegible] నేడు బయలుదేరారు.

ఈ మూడు దేశాల నాయకులతో డంకన్ సాండీస్ ముఖ్యమయిన సంప్రదింపులు జరుపుతారు. తన పర్యటనలో ఎలాంటి ప్రత్యేకత లేదని విమానాశ్రయంలో పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ, సాండీస్ అన్నారు. డంకన్ సాండీస్ కామన్వెల్త్ వ్యవహారాలమంత్రి అయిన అనంతరం ఇండియాను దర్శించటం యిదే మొదటిసారి.

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 27:—

బంగారం:	
ఓపెనింగ్	133.25
క్లోజింగ్	133.62
వెండి	
ఓపెనింగ్	228.50
క్లోజింగ్	229.00

హైద్రాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, డిసెంబర్ 27:—

ఆజంజాహి	80.00
యస్. ఎస్. కె. షేర్స్	2.50
డి. బి. ఆర్. మిల్స్	90.00
ఉస్మాన్‌షాహి	45.00
నిజాం షుగర్	66.00
సింగరేణి కాలరీస్	10.87
సిర్పూర్ పేపర్	17.75
సిర్‌సిల్కు	8.87
ఆల్విన్ మెటల్స్	11.87
హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్	42.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫెర్టి	17.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్	16.50
హైదరాబాదు ఆస్‌బెస్టాస్ అండ్ సిమెంట్	4.00
ఇండియాకెమికల్ అండ్ సింథెటిక్	3.62
వజీర్‌సుల్తాన్	29.00
రోలింగ్ మిల్స్	3.19
తుంగభద్రా ఇండస్ట్రీస్	9.75
యూ. యస్. రైల్వే 6%	24.00

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ఏలూరు సభలో నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావుకు అంతర్జాతీయ ఉత్తమ నటుడుగా పొందిన ఎవార్డును బహూకరిస్తున్న చిత్రం

కాంగోకు జనవరి 3 న హామర్ షెల్డ్ రాక

—: x :—

స్వయంగా పరిస్థితిని పరిశీలించగలరట

లియోపాల్డ్‌విల్లీ, డిశంబరు 27:—

కాంగోలో నానాటికీ విషమిస్తున్న పరిస్థితులను స్వయంగా పరిశీలించడానికి మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డ్ జనవరి మూడవతేదీన లియోపాల్డ్‌విల్లీ నగరానికి రానున్నారు.

లియోపాల్డ్‌విల్లీలో ఉన్న రెండురోజులలోను కాంగో ప్రసిడెంటు కసావుబూ, కాంగో సామరస్య సాధనసంఘంసభ్యులను ఆయన కలుసుకుంటారు.

కాంగోలో వివిధ వర్గాలమధ్య సామరస్య సాధనకు సమితి నియమించిన సంఘం సభ్యులు కొందరు అప్పుడే కాంగోను చేరుకున్నారు. లియోపాల్డ్‌విల్లీ నగరానికి వచ్చిన వెంటనే వీరు కసావుబూను కలుసుకున్నారు.

న్యూయార్క్‌నుండి కాంగో సామరస్యసంఘం సభ్యులు అందరూ యిక్కడకు రాలేదు. ముగ్గురు సభ్యులు మాత్రమే యిక్కడకు వచ్చారు. కాంగో సామరస్యసంఘం సభ్యులందరినీ ఏ తేదీన ప్రెసిడెంటు కసావుబూ కలుసుకునేది యింకా నిర్ణయం కాలేదు.

ప్రెసిడెంట్ కసావుబూను సమితి ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ కలుసుకుని హామర్ షెల్డ్ రాక గురించిచర్చించారు. లియోపాల్డ్‌విల్లీలో ఉన్నప్పుడు హామర్ షెల్డ్ శ్రీ రాజేశ్వరదయాళ్ అతిథిగా ఉంటారు.

కాంగోపై యిటీవల భద్రతాసంఘం జనరల్ అసెంబ్లీలో జరిగిన చర్చలలో హామర్ షెల్డ్‌పై తీవ్ర విమర్శలు జరిగాయి. కాంగోలో సమితి కార్యదర్శి పాత్రపై ఆఫ్రికా, ఆసియా రాజ్యాల ప్రతినిధులు తీవ్ర విమర్శలు చేశారు. కాంగోలోని ప్రధాన రాజకీయుల అరెస్టులు జరుగకుండా సమితిసేనలు నిరోధించలేదని, రానురాను శాంతిభద్రతలు కొరవడి విషమస్థితి ఏర్పడిందనీ, జనరల్ అసెంబ్లీలో చాలామంది విమర్శించారు.

రాజకీయ నాయకులను అందరినీ కర్నల్ మొబుటూ సైనికులు నిర్బంధించటం వల్ల విషమ పరిస్థితి ఏర్పడింది. పార్లమెంటును సమావేశపరచటం మొబుటూకు ఇష్టతరామూ యిష్టం లేదు.

మొబుటూకు బాహాటంగా పాశ్చాత్య రాజ్యాల నుండి సహాయంలభిస్తున్నందున షెట్టెన్ బుమునూను బలపరుస్తున్న రాష్ట్రాలు ప్రత్యేకంగా విడిపోయి ఆసియా, ఆఫ్రికా, తూర్పు యూరప్ రాజ్యాల సహాయాన్ని కోరుతున్నాయి.

ప్రావిడెంటుఫండు చట్టం

—

డిసెంబరు 31 నుంచి అమలు

న్యూఢిల్లీ, డిసెంబరు 27:—

1960 పనివారల ప్రావిడెంటు ఫండు (సవరణ) చట్టం డిశంబరు 31వ తేదీనుంచి అమలులోకి వస్తుందని భారతప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ సవరణచట్టం 20 మంది లేక అంతకంటె ఎక్కువమంది పనిచేసే సంస్థలకు కూడా నిర్బంధ ప్రావిడెంటుఫండు సౌకర్యం కలుగజేస్తుంది.

ఇంతకుముందు 50 మంది గాని, అంతకంటె ఎక్కువమందిగాని పనివారలు వుండే సంస్థలకే నిర్బంధ ప్రావిడెంటుఫండు సౌకర్యం వుండేది.

ఒక సంస్థలో పనిచేసేవారి సంఖ్య 15 మందికి తగ్గిపోబడి ఆదేవిధంగా ఒక సంవత్సరంపాటు కొనసాగితేతప్ప, ఒకసారి నమోదుచేయబడిన సంస్థను, ఈ చట్టాన్ననుసరించి నవరించేందుకు వీలులేదు.

తాజా వార్తలు

వైద్యపరీక్షలేకుండా జీవితభీమా

బొంబాయి, డిశంబర్ 27:—

కొన్ని ప్రత్యేక షరతులకు లోబడి, 1961 జనవరి మొదటి తేదీనుండి వ్యక్తులు వైద్య పరీక్ష అవసరం లేకుండానే తమ జీవితాన్ని భీమా చేయించుకుందుకు అవకాశం కలిగించబడుతుంది. ఈ పథకం ప్రకారం 2 వేల రూపాయలకు మించి భీమా చేయడానికి వీలు పడదు. భీమా చేసుకునే వ్యక్తుల వయసు 40 లోపున వుండాలి.

ఎట్నా అగ్నిపర్వతం

కటానియా, డిసెంబరు 27:—

యూరోపులో అన్నింటికంటె పెద్దదైన ఎట్నా అగ్నిపర్వతం నేడు గంటకు 12 సార్లు ప్రేలిపోతూ, పెద్దపెద్ద బస్సులంతటి నల్లటి రాళ్లను లావాను విరజిమ్ముతున్నది.

"సంస్కృత భాషా పరిజ్ఞానం లేనిదే మన సంస్కృతి మనకు అవగతం కాదు"

—: x :—

డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు అభిభాషణ

బెనారెస్, డిసెంబర్ 26—

సంస్కృతం విశిష్టత, దాని ప్రాధాన్యాన్ని గూర్చి ప్రజలలో విరివిగా ప్రచారం జరగడం ఎంతైనా అవసరమని ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నిన్నటి దినం ఇక్కడ పదేపదే ఉద్ఘాటించారు.

కాశీ సంస్కృత విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం గావిస్తూ "సంస్కృత భాషలో పరిపూర్ణమైన పరిజ్ఞానం లేనిదే, మన సంస్కృతిని గాని, మన చరిత్రనుగాని, సాహిత్యం, కళలు, దేశంలోని వివిధ భాషలు, ఒకటేమిటి మొత్తం జాతి జీవనాన్నే అర్థంచేసికొనలేము" అని ఆయన అన్నారు.

సంస్కృత భాషాభివృద్ధి పట్ల ప్రభుత్వం శ్రద్ధవహించి తగిన చర్యలు గైకొనాలనికూడా ఆయన అన్నారు.

ఆధునిక భావ ధోరణులను వ్యక్తీకరించడంలో ఎదురయే ఇబ్బందులను తొలగించుకొనడానికి సంస్కృతం అనేక విధాల తోడ్పడగలదనీ, కాబట్టి ఆధునిక శాస్త్ర విజ్ఞాన గ్రంథాలను సంస్కృతంలోకి అనువదించడం మంచిదనీ ఆయన సూచించారు.

మొత్తం 900 మంది విద్యార్థులకు విశ్వవిద్యాలయ పట్టాలు బహూకరించబడినవి. వారిలో ఆరుగురు ఆంధ్ర విద్యార్థులు, 15 మంది విద్యార్థినులు కూడా ఉన్నారు.

కంటితో చూడడం ఎలా జరుగుతున్నది?

—: x :—

భారతీయశాస్త్ర విజ్ఞాన పరిషత్ సభలో డా. రామన్‌చే స్వీయావగాహనపద్ధతి వివరణ

మద్రాసు, డిసెంబర్ 27:—

"రామన్ ఎఫెక్టు"ను కనిపెట్టినవ్యక్తి, పదార్థ విజ్ఞానశాస్త్రంలో నోబెల్ బహుమానగ్రహీత అయిన డాక్టర్ సి. వి. రామన్ ఇక్కడ నేటిసాయంత్రం సెనేట్‌హాలులో ప్రారంభమైన భారతీయ శాస్త్రవిజ్ఞాన పరిషత్తు మహాసభకు అధ్యక్షతవహించి, ఎవరికివారు తమ నేత్రాంతఃపటలం (రెటీనా) పనిచేస్తున్నప్పుడు అది ఎలా పనిచేస్తున్నదో గమనించేటందుకు తాను కనిపెట్టిన పద్ధతిని అధ్యక్షోపన్యాసంలో వివరించారు.

ఈ పద్ధతి యీవిధంగా వున్నది. పరిశీలకుడు ప్రకాశమానంగా వున్న ఒక తెల్లటి తెరకు అభిముఖంగా కూర్చుని, దానిని సముచితమైన రంగు "ఫిల్టర్" గుండా చూస్తాడు. కొంత సేపటికి అతడు తనదృష్టిని తెరలో ఒకనిర్దిష్ట ప్రదేశాన నిలుపుతాడు. అనంతరం "ఫిల్టర్" తీసివేయబడుతుంది. నేత్రాంతః పటలం బృహత్ రూపంలో తెరపైన కనబడుతుంది. దీని స్వభావం ఏ రంగు ఫిల్టర్ ఉపయోగిస్తారో దానిపైన చాలవరకు ఆధారపడుతుంది.

ఇలా జరగడానికిగల కారణాలను ఈవిధంగా వివరిస్తారు: "ఫిల్టర్" చేత మొట్టమొదట పీల్చుకొనబడిన రశ్మివర్ణపు (స్పెక్ట్రమ్) కిరణాలు, ఫిల్టర్‌ను తీసివేయగానే నేత్రాంతః పటలంపైకి హఠాత్తుగా చొచ్చుకువచ్చి, దాని వివిధ ప్రాంతాలపైన ప్రత్యేకమైన వేదనలు (సెన్సేషన్స్) కలిగిస్తవి. ఈ వేదనలే నేత్రాంతఃపటలపు బృహత్ స్వరూపంగా తెరపై ప్రత్యక్షమవుతవి.

నేత్రాంతఃపటలపు వేర్వేరు చిత్రాలకు ఉపయోగించబడిన వేర్వేరు ఫిల్టర్ల అపసర్పణ రశ్మివర్ణాలు (ఎబ్సార్‌ప్షన్ స్పెక్ట్రా) సమన్వయపరచి చూడగా, నేత్రాంతః పటలంలో మూడువాయులు (పిగ్మెంట్స్) వున్నవనీ, వీటిఅపసర్పణ రశ్మివర్ణాలు రశ్మివర్ణపు వేర్వేరు మండలాలలో వున్నవనీ నిర్ధారణఅయింది. ఆమూడువాయులలో ఒకదాని అపసర్పణ రశ్మివర్ణం నీలం — వూదా మండలంలో వున్నది. రెండవదాని అపసర్పణరశ్మిమండలంలో చాలా జటిలమైనది. ఇది ఆకుపచ్చలో వున్నది. మూడవదాని అపసర్పణ రశ్మి మండలం ప్రధానంగా ఎరుపులో వున్నది. అయితే, రెండు, మూడు వాయుల అపసర్పణ మండలాలు రశ్మివర్ణంలో పసుపు, నారింజ రంగులుండే మండలంలో ఒకదానితో ఒకటి కలిసిపోయి వున్నవి.

దృశ్యమాన వర్ణాలు చేసేంగి గురించి డాక్టర్ రామన్ ఇలా తెలియజేశారు: రశ్మివర్ణంలో కనిపించే రంగులు ఈ చివరనుంచి ఆ చివరకు మారుతవి. సముచిత పరిస్థితులలో, ఎరుపు, ఆకుపచ్చ వూదారంగుల మధ్య సుమారు 250 విభిన్నవర్ణాలను గుర్తించవచ్చు. వీటిలో ప్రతిదీ ప్రాథమికమైన దృశ్య వేదనను కలిగించే టటువంటిదే. కంటికి కనుపించే వేర్వేరు రంగులలో ప్రతిదాని శక్తి రాశి ఐన్‌స్టైన్ ప్రతిపాదించిన కాంతి సిద్ధాంతం ప్రకారం వేర్వేరుగా వున్నది.

డాక్టర్ రామన్ సూచించిన పద్ధతిని బట్టి రెండవ వాయు, రశ్మివర్ణపు ఆకుపచ్చని మండలం మానవుని కంటిచూపు విషయంలో ప్రధానమైన పాత్ర వహిస్తున్నట్లు, మిగిలిన రెండూ వాయులు రశ్మి వర్ణాన్నంతనూ చూడడానికి తోడ్పడుతూ మాత్రమే వుంటున్నట్లు స్పష్టమవుతున్నది.

డాక్టర్ ఎ. ఎల్. ముదలియార్ స్వాగతోపన్యాసం

మద్రాసు విశ్వకళా పరిషత్తు వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. ముదలియార్ స్వాగతోపన్యాసమిస్తూ, శాస్త్రవిజ్ఞాన పరిషత్తు వార్షిక మహాసభలు శాస్త్రవిజ్ఞానానికి సంబంధించిన వివిధ శాఖల శాస్త్రజ్ఞులు ఒకచోట చేరి ఇతర రంగాలలో సోదర శాస్త్రజ్ఞులు సాధించిన అభివృద్ధిని తెలుసుకొనడానికి తోడ్పడుతున్నవనీ, అందువల్ల ఇవి చాలా ముఖ్యమైనవని తెలియజేశారు. శాస్త్ర విజ్ఞానంలో విభిన్నశాఖలున్నట్లు భావించేరోజులు పోయి చాలాకాలమయిందనీ, శాస్త్ర విజ్ఞానకృషి స్థూలంగా అవిభాజ్యమైనదనీ ఆయన అన్నారు.

సర్ సి. వి. రామన్ జరుపుతున్న మహాకృషికి గౌరవచిహ్నంగా భౌతిక శాస్త్రాలలో రామన్ ఆచార్యపీఠాన్ని ఏర్పాటుచేయాలని మద్రాసు విశ్వకళాపరిషత్తు నిర్ణయించుకున్నదనికూడా ఆయన తెలియజేశారు.

శ్రీ ఫతేసింగ్

—

చాలా నీరసస్థితిలో ఉన్నారట

అమృతసర్, డిసెంబర్ 27:—

ప్రత్యేక పంజాబీ రాష్ట్రాన్ని సాధించే నిమిత్తమై ఆమరణ నిరాహారదీక్షకు పూనుకున్న అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నిన్నటికి 13 పౌన్లు బరువు కోల్పోయారు. ఆయన నిరాహారదీక్ష ప్రారంభించే రోజు 247 పౌండ్లు బరువు వున్నారు. ఆయన నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి 10వ రోజు. ఆయన చాలా నీరస స్థితిలో ఉన్నారని గత రాత్రి మిక్కిలి ఆందోళనతో గడిపారనీ డాక్టర్లు ప్రకటించారు.

యుగోస్లావియా వ్యవహారాలలో జోక్యం

—

కమ్యూనిస్టు "శిఖరాగ్రసభ" కలిగించుకున్నట్లు ప్రెసిడెంట్ టిటో ప్రకటన

బెల్‌గ్రేడ్, డిసెంబరు 26:—

ఇటీవల మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు "శిఖరాగ్ర సమావేశం" యుగోస్లావియా అంతరంగిక వ్యవహారాలలో "జోక్యం" కలిగించుకొనడానికి యత్నించిందని ప్రెసిడెంట్ టిటో నేడిక్కడ ప్రకటించారు.

నూతనసంవత్సర ప్రణాళికను పార్లమెంటుకు ప్రవేశపెడుతూ ఆయన ఈవిధంగా అన్నారు. సిద్ధాంతాపరంగా స్వేచ్ఛ వుండాలనే వాదన (రివిజనిజం) గురించి మాస్కోచేసిన ఆరోపణలు యుగోస్లావియా అభివృద్ధికి, విదేశాంగ విధానానికి వ్యతిరేకాన్ని చెప్పడం కూడా జరిగిందని ఆయన అన్నారు.

అయితే, పరస్పరవివాదం రద్దు, సంపూర్ణ నిరాయుధీకరణలతో సహా చాలా అంతర్జాతీయ సమస్యల విషయంలో సోవియట్ దేశాలతో యుగోస్లావియాకు "తుల్యాభిప్రాయాలు" వున్నవని కూడా ఆయన అన్నారు.

అంతర్జాతీయ సమస్యల పరిష్కారం విషయంలో "కయ్యానికి కాలుదువ్వేవారు ముఖ్యంగా పశ్చిమదేశాలవారిలోకొందరున్నా"రని ప్రెసిడెంట్ టిటో అన్నారు.

కాంగో విషయమై మాట్లాడుతూ, వలస పాలకదేశాలు కాంగో ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోడంవల్ల అంతర్యుద్ధపరిస్థితి ఏర్పడిందని ఆయన ప్రకటించారు.

తమ జన్మహక్కు అయిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కోరుతున్న ప్రజలపై అల్జీరియాలో ఫ్రెంచి సైన్యాలు జరుపుతున్న హత్యాకాండ అందరూ గర్హించతగ్గదని ఆయన అన్నారు.

లావోస్‌లో థాయ్‌లెండ్‌నుంచి, కొన్ని పశ్చిమ దేశాలనుంచి "బహిరంగంగా సహాయం" పొందిన జనరల్ ఫౌమినోసవాన్ 'అభివృద్ధినిరోధక సైన్యాలు' అత్యంత ప్రమాదకర పరిస్థితిని సృష్టిస్తున్నవని కూడా ప్రెసిడెంట్ టిటో అన్నారు.

యుగోస్లావియా ప్రణాళిక

1961 నుంచి 65 వరకు అమలు జరిగే నూతన పంచవర్ష ప్రణాళికవల్ల "యూరపులోని అభివృద్ధి చెందిన దేశాలలో యుగోస్లావియా ఒకటి కాగల"దని ఆయన అన్నారు. యుగోస్లావియా జాతీయ ఆదాయాన్ని నూటికి 70 పాళ్లు పెంచడం, తలసరి జాతీయ ఆదాయాన్ని 600 డాలర్లు పెంచడం ఈ ప్రణాళిక లక్ష్యమనికూడా ఆయన తెలియజేశారు.

విదేశవ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉద్యోగి అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 28:—

నిన్న యిచ్చట ఢిల్లీ పోలీసులు, విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న ఒక ఉద్యోగిని అరెస్టు చేశారు.

భారత ప్రభుత్వ రహస్య పత్రాలను, కొన్ని విదేశాలకు చేరవేస్తున్నారనే ఆరోపణపై కొన్ని రోజులక్రితం ఆయిదుగురు ఉద్యోగులు అరెస్టు కావింపబడ్డారు. వీరిలో ఒక వాణిజ్యాధిపతి, అతని సోదరుడు కలరు. ఈ ఆయిదుగురిని పోలీసులు తమ కస్టడీలోనికి తీసుకొన్నారు. సంఘటనలను దర్యాప్తు చేస్తున్నారు. వీరిపై విచారణ రహస్యంగా జరుగగలదని తెలియవస్తున్నది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబ 27:—

నేటి ఓపెనింగ్	32.19
నేటి క్లోజింగ్	32.18

కమ్యూనిస్టు పెట్టుబడిదారిదేశాల వర్తక ప్రతినిధుల సమావేశం

—: x :—

నిరాయుధీకరణకు తోడ్పడగలదని సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ ఆశాభావం

మాస్కో, డిసెంబర్ 27—

కేపిటలిస్టు, కమ్యూనిస్టు దేశాల పరిశ్రమల ప్రతినిధులమధ్య సమావేశాలు ఏర్పాటుచేసే పక్షంలో, వారు నిరాయుధీకరణ సమస్యపై చక్కని ప్రతిపాదనలను రూపొందించే అవకాశం గలదని సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న ప్రకటించారు.

అమెరికన్ పారిశ్రామికవేత్త సైరస్ ఈటన్ వ్రాసిన లేఖకు సమాధానమిస్తూ ఇలాంటి సమావేశం జరపడం ప్రయోజనకరంగా ఉండగలదని తాను భావిస్తున్నానని కృశ్చేవ్ పేర్కొన్నారు. అమెరికాలోని పెట్టుబడిదారు పారిశ్రామికవేత్తలు నిరాయుధీకరణ ప్రతిపాదనలపై పర్యాలోచించడానికి సోషలిస్టు దేశాలలోని పరిశ్రమల ప్రతినిధులను కలుసుకోడానికి సిద్ధంగా ఉన్నారని సైరస్ ఈటన్ తన లేఖలో తెలియజేశారు. ఈ లేఖకు సమాధానమిస్తూ, సైరస్ ఈటన్ సూచనను తాను ఆమోదిస్తున్నానని కృశ్చేవ్ అన్నారు.

బెల్జియంలో సమ్మె పరిస్థితి యథాతథం

—: x :—

రక్షణ బాధ్యతలను సైనికదళాలు పూర్తిగా స్వాధీనం చేసుకున్నట్టు వార్తలు

బ్రస్సెల్స్, డిసెంబర్ 26:—

ప్రభుత్వ వ్యయకర్తన చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు ప్రారంభించిన సమ్మె, రెండవ వారంలో ప్రవేశించి ఇంకా కొనసాగుతూనే ఉన్న కారణాన, క్రిస్మస్ సెలవులకు జర్మనీ నుంచి స్వదేశానికి వచ్చిన ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సంధి సంస్థలోని తన సైనికదళాలను, సమ్మె పరిస్థితులు చక్కబడే వరకు దేశంలోనే నిలిచిపోవలసిందిగా బెల్జియం ప్రభుత్వం ఆదేశించింది.

సమ్మె ప్రారంభమై ఒక వారం గడిచింది. ఇది రెండవవారం. అయినప్పటికీ సమ్మె కొనసాగుతూనే ఉన్నది.

దేశంలోని నాలుగు రాష్ట్రాలలో సమ్మె నిష్ఫలమవుతూ ఉన్నదని ప్రజా కార్యక్రమాల మంత్రి శ్రీ యం. సియరీ హార్మెల్ నేటికి పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

క్రిస్మస్ పండుగరోజున మాత్రం దేశంలో వాతావరణం కొంత ప్రశాంతంగా ఉన్నట్టు కనిపించినప్పటికీ, ఆ మరుసటిరోజు నుంచి సమ్మె తీవ్రత మళ్లీ హెచ్చుగా ప్రారంభమైంది.

దేశంలో అక్కడక్కడ, చెదురు మెదురుగా, సంఘర్షణలూ కొట్లాటలూ జరిగినట్టు వార్తలు వినవస్తున్నవి.

బొగ్గుగనుల ప్రాంతానికి రాజధాని అయిన మాన్స్ నగరంలో కాథలిక్ కార్మిక సంఘాల నాయకుడు శ్రీ యం. ఎప్. డుకోటూ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, బొగ్గుగనుల కార్మికులలో నూటికి 80 మంది నేటి నుంచి పనిలోకి వెళ్లాలని భావిస్తున్నారనీ, అయితే సోషలిస్టు సమ్మెదారులు వారిని పనిలోకి వెళ్లనివ్వకుండా చేస్తున్నారనీ అన్నారు.

బ్రస్సెల్స్‌లో పార్లమెంటు భవనం చుట్టూ సైనిక దళాలు కాపలా కాస్తున్నవి.

క్రిస్మస్ సెలవులకు స్వదేశానికి వచ్చిన ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సంధి సంస్థకు చెందిన తన సైనిక దళాలను, తిరిగి జర్మనీ వెళ్ళకుండా ఇక్కడే నిలిచిపోవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది. బ్రస్సెల్స్‌నుంచి, ఛార్లెరాయ్‌కి విద్యుత్పరికరాలను తీసుకుపోతున్న ఒక రైలును సమ్మెదారులు డైనమైట్ పెట్టి కూల్చివేశారు.

బెల్జియంలో తాజా పరిస్థితి

బ్రసెల్స్, డిసెంబరు 27:—

ప్రభుత్వం తలపెట్టిన వ్యయకర్తన చర్యలకు వ్యతిరేకంగా ఎనిమిదిరోజులనుంచి సాగుతున్న సమ్మెలో సోషలిస్టు యూనియన్‌లకు చెందిన వైమానిక సిబ్బంది చేరడంతో బ్రసెల్స్ విమానాశ్రయాన్ని ఇవాళ పోలీసులు కాపలాకాస్తున్నారు.

సమ్మెచేస్తున్న వైమానిక సిబ్బంది స్థానంలో కాథలిక్ ట్రేడ్‌యూనియన్‌లకు చెందినవారిని పనిలో పెట్టడంవల్ల విమాన ప్రయాణాలు ఇంత వరకు దెబ్బతినలేదు.

లీజ్‌నగరంలో వేలకొద్దిమంది సమ్మెదారులు సమావేశం కావడంతో ఉద్రిక్తత ప్రబలుతున్నది. వ్రాంతీయ సోషలిస్టునాయకుడైన ఎన్. ఆండ్రే రేనార్డ్ అరెస్టుకాకుండా తప్పించుకొనడానికై రహస్యంగా తిరుగుతున్నాడు.

సైన్యాలు "ఉత్తర్వులను ధిక్కరించా"లంటూ లాహాలోసీ అనే స్థానిక వార్తాపత్రికలో ప్రచురించబడిన విజ్ఞప్తివిషయమై నిన్నను దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

బ్రసెల్స్‌లో పరిశ్రమకార్మికులు సమ్మెచేస్తుండడంవల్ల మాంసం కొరత ఏర్పడింది. మాంసం సరిగా భద్రంగా జరిగేటందుకు ముఖ్యమైన భవనాలను, మాంసం మార్కెట్లకు సైన్యం కాపలావెళ్ళింది.

సమ్మెదారులు సోషలిస్టుపార్టీ కార్యాలయం ఎదుట సమావేశమై, ట్రామ్‌బండ్లు నడిచే పట్టాల మీద మూగడంతో బ్రసెల్స్ మధ్యప్రాంతంలో రాకపోకలు ఆగిపోయినవి.

మధ్యలో ఆగిపోయిన ట్రాములను ముందుకు సాగనివ్వకుండా చేయడానికి పోలీసులు ఆటంకాలు కలిగించగా సమ్మెదారులు పోలీసులను, ట్రాము డ్రైవర్లను చుట్టుముట్టి "మాతోపాటు సమ్మెలో చేరండి" అని అరుపులు ప్రారంభించారు.

గరీబ్ — స్వల్ప బకాయిలు ఉండాలి!



దాదాజీ! వాడికి డబ్బు ఇస్తావా? మనం అతనికి పది రూపాయలు బాకీ వున్నాం.

అతనికి పదు రూపాయలు ఇయ్యి — మిగిలింది వచ్చేవారం ఇద్దాం.

మనదగ్గర డబ్బు ఉంది. అతని బాకీ పూర్తిగా ఎందుకు ఇవ్వకూడదు?

కొంత మిగల్చటం మంచిది. దానివలన అతడు వచ్చేవారం తప్పకుండా వస్తాడు.

తలనొప్పా? ఒళ్లు నొప్పులా?

ఒంట్లో బాగుండ లేదా?



'ఆస్ప్రో' వాడి పూర్తి స్వస్థతను పొందండి

మీకు 'ఆస్ప్రో' మాత్రమే కావలెను —
ఎందుకంటే, 'ఆస్ప్రో' రెండు మాత్రలలో పూర్తి పరిమాణములో చాల శక్తివంతముగా సురక్షితముగా జ్వరమును తగ్గించుటలో ప్రపంచమంతటా గుర్తించబడిన ఔషధములు కలవు.
కొన్ని వందల సంవత్సరములనుండి పేరొంది, నమ్మకగల యీ శుద్ధమైన ఆధునిక ఔషధము మీకు 'ఆస్ప్రో' లో లభించును.

'ఆస్ప్రో'ను నమ్ముటకు నిదర్శనము:
ప్రపంచమంతటా లక్షలాది నావంటి ప్రజలకు తప్పకుండా, సురక్షితముగా విముక్తి కలిగించుటకు ప్రతి రోజూ డాక్టరులు నమ్మకము 'ఆస్ప్రో' ... యీ చక్కనైన ఔషధమును వాడుచున్నారు.

N నికొలాస్‌వారి, తయారీ



'ఆస్ప్రో' సేవించండి మరల సహజముగా స్వస్థత పొందండి

భారతదేశమునకు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: ప్యారి & కంపెనీ లిమిటెడ్

జైనాచార్య నిర్యాణం

మొహవ్‌జెడా, డిసెంబరు 32:— శ్రీ ఆచార్య యతేంద్ర సూరీశ్వర్జీ మహరాజ్ నిన్న తమ 77వ ఏట ఇక్కడ స్వర్గస్థులైనారు. వీరు14వ ఏట సన్యాసంస్వీకరించారు.

డాక్టరుగా వుండండి !

ఇంటివద్ద వున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE, (APV) Jullundur City.

యలమంచిలికి ప్రీ-ఎక్స్‌టెన్షన్ బ్లాక్

(మన విలేఖరి) యలమంచిలి, డిసెంబర్ 27—

ప్రకాశికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి యలమంచిలి ప్రీ-ఎక్స్టెంషన్ బ్లాకు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ బ్లాకు విస్తీర్ణం 69 చదరపు మైళ్ళు. ఇందులో 12 పంచాయితీలు గలవు.

శాసన సభ్యుడు శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు, జిల్లా పరిషత్ సభ్యుడు శ్రీ వి. రామస్వామినాయుడు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎం. నారాయణమూర్తి ప్రభృతులు మంత్రిగార్కి స్వాగతం చెప్పారు. శ్రీ కె. వీరభద్రరావు స్వాగతపత్రం సమర్పిస్తూ యలమంచిలికి మంచినీటి సరఫరా పథకమేర్పాటు చేయాలనీ, శారదానదికి కొట్టుకుపోవడ్డ వంతెన కట్టాలనీ కోరారు.

శ్రీ సూర్యనారాయణరాజు యలమంచిలి బ్లాకును ఆదర్శవంతంగా తయారు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజా సాగి సూర్యనారాయణరాజు ప్రసంగించారు.

శ్రీ ఆకెళ్ళ శ్రీహరి వందన సమర్పణ చేశారు.

భీముని పట్టణం మునిసిపాలిటీ

మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టు 78 (3) సెక్షను అనుసరించి గావించిన ప్రకటన.

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టు 78 (3) సెక్షను అనుసరించి భీమునిపట్టణపు పురపాలక సంఘమువారు 13—9—1960 తేది 91 నెంబరుగల తీర్మానములో మద్రాసు ప్రాథమిక విద్యా చట్టములోని 34 సెక్షను అనుసరించి, 1—4—1961 నుండి, అంతటినుండి, ఈ దిగువ వివరించిన విద్యాపన్ను ప్రస్తుతము యున్న రేటును వారి ప్రాపర్టీ టేక్సుపై సర్‌చార్జీగా విధించుటకు తీర్మానించియున్నారు. ఈ ప్రకటన ఈ పురపాలక సంఘ కార్యాలయములో ప్రకటించిన తేది మొదలు ఒక నెలదినములలోపుగా ఇందునుగురించి వచ్చిన రాతలు, ఆక్షేపణలు లేక సలహాలు పురపాలక సంఘమువారిచే ఆలోచింపబడును.

భీముని పట్టణము మునిసిపల్ కౌన్సిలువారు 1-4-1961 సం॥ నుండి వేయదలచిన విద్యాపన్ను రేట్లు

వివరములు.	ప్రస్తుతము ఉన్న పన్ను రేటు.	1—4—1961 తేదినుండి ఆచరించు పన్ను ప్రాపర్టీ టేక్సుపై సర్‌చార్జీ పన్ను రేట్లు.
1	2	3
1. విద్య నిమిత్తము, భవనములు, హాజీని ఇమిడి లేక చేర్చియున్న స్థలములపై పన్ను.	ప్రతి ఒక ఆస్తిపై అర్ధ సంవత్సరమునకు సంవత్సరపు అద్దె అంచనాపై 2¼% పన్ను.	ప్రతి ఒక ఆస్తి పన్నుపై అర్ధసంవత్సరమునకు 27% సర్‌చార్జీ.
2. విద్య నిమిత్తము, భవనములతో ఇమిడక లేక చేరక యున్న స్థలములు, లేక ప్రత్యేకముగా వ్యవసాయముతో యుండని స్థలములపై పన్ను.	ప్రతి ఒక ఆస్తిపై అర్ధ సంవత్సరమునకు ఆస్తి విలువ అంచనాపై 1/8% పన్ను.	ప్రతి ఒక ఆస్తి పన్నుపై అర్ధసంవత్సరమునకు 25% సర్‌చార్జీ.
3. విద్య నిమిత్తము వ్యవసాయమునకే వినియోగములో యున్న భూములపై పన్ను.	ప్రతి ఒక ఆస్తిపై అర్ధ సంవత్సరమునకు సంవత్సర అద్దె అంచనాపై 2¼% పన్ను.	ప్రతి ఒక ఆస్తి పన్నుపై అర్ధసంవత్సరమునకు 59% సర్‌చార్జీ.

(సం.) వి. శ్రీపతి,
కమీషనరు.

టెండరు నోటీసు

మచిలీపట్టణమునందు ఆంధ్ర బ్యాంకు బిల్డింగు నిర్మించడానికి 13—12—60 వ తేదీన ప్రకటించిన టెండరు నోటీసు సందర్భములో యిందు మూలమున తెలియబరచునదేమనగా టెండరు షెడ్యూల్సు వివరములు, ప్లానులు సప్లయి చేయు కడపటి తేదీ, 15—12—60 నుంచి 15—1—61 వరకును, సీల్డు టెండర్లు తీసుకొను కడపటి తేదీ 15—1—61 నుంచి 15—2—61 వరకును పొడిగించడమైనది. టెండరు వగైరా పై వివరములు నగదుగాగాని, మణిఆర్డరుద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని, (వాపసుచేయబడదు) పనిరోజులలో రు. 15/— చెల్లించిన మీదట సప్లయి చేయబడును. టెండర్లు పెట్టదలచిన వారు నగదుగాగాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని, రు. 3,300/— ధరావత్తు డిపాజిట్టు చెల్లించవలెను. జనరల్ మేనేజర్,

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణం.

1961 జనాభా

10 ఫిబ్రవరి - 5 మార్చి



మన దేశంలో ఇదివరకెన్నడు లేనంత క్షుణ్ణంగా జనాభా లెక్కలు తయారు చేయటానికి పదిలక్షల మంది కలిసి పనిచేస్తున్నారు.

ప్రతి ఒక్కరికి తాను చేయవలసిన పనిగురించిన వివరములు పూర్తిగా వివరింపబడినవి. అంతేకాక, వారికి తీవ్రమైన మంచి ప్రాక్టికల్ శిక్షణ యివ్వబడుతుంది.

వారు ప్రతివారి దగ్గరకు - వస్తారు. మనలో ప్రతి ఒక్కరము జనాభా లెక్కలకు ముఖ్యమైన వారమే.

మనకు చేతనైనంత సహాయం వారికి చేద్దాము.

వారికి చెప్పే సమాచారమంతా రహస్యంగా ఉంచబడుతుంది.

జారీచేసినది : ఇండియా ప్రభుత్వం.

DA-60/565

పొగాకుపరిశ్రమ కార్మికుల వేతనాలు

శ్రీ వేముల జగన్నాథరావు సూచన

విజయవాడ, డిసెంబరు 27:— పొగాకు పరిశ్రమలోని కార్మికుల జీతాలు, వేతనాలు నిర్ణయించడానికి ఒక వేతన నిర్ణాయకసంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వేముల జగన్నాథరావు నిన్న యిక్కడ సూచించారు. ఒకేరకమయిన జీతాలు నిర్ణయించటం అటు పరిశ్రమకు, ఇటు కార్మికులకు కూడా సంతృప్తిదాయకమని వా రన్నారు.

ఆయన వేతనాలు తరగతుల వారీగా నిర్ణయించటం మంచిదన్నారు.

కనీస వేతనాలు నిర్ణయించడం, చిన్న పరిశ్రమలవారికి నష్టదాయకమని వాదనను ఆయన ఖండించారు.

కమ్యూనిస్టులు తమ పార్టీని బలపరచుకోవడంతప్ప ట్రేడ్‌యూనియన్ ఉద్యమం బలపడేటందుకు కృషిచేయటం లేదని కూడా శ్రీ రావు అన్నారు. వ్యవసాయ కార్మికుల సంవత్సరాదాయంలో తరుగుదలను గూర్చి చెపుతూ, రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు ఈ సమస్యను పరిష్కరించలే దన్నారు.

ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ కమిటీల చట్టం క్రింద ముఠా జట్టు కార్మికుల సర్వీసులు క్రమబద్ధం చేసేందుకు గాను ఒక మార్కెట్ లేబరు బోర్డు నియమింపబడాలని విజ్ఞప్తి చేశారు.

ట్రేడ్‌యూనియన్ల రిజిస్ట్రేషన్

హైదరాబాద్, డిశంబరు 26:— ట్రేడ్‌యూనియన్ల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు మొదలయిన వానిని పరిశీలించే అధికారమిస్తూ నగరంలోనూ, జిల్లాలలోనూ రాష్ట్రప్రభుత్వం కార్మిక అధికారులను నియమించింది.

నవ్యసాహితి సమితి సర్వసభ్య సమావేశం 1960 డిశంబరు 30 న హైదరాబాదు, నారాయణగూడలోని వై. ఎమ్. సి. ఎ. హాలులో జరుగును. ఇది బిజినెస్ మీటింగ్ కావడంచేత కేవలం సభ్యులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని



గుడివాడ మునిసిపాలిటీకి శ్రీ సేట్ గులాబ్‌చంద్ హాజ్‌మల్ జీవాపళ్ విరాళంఇచ్చిన బాపూజీ గ్రంథాలయ భవనం-దీనికి డిసెంబర్ 18వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

పేదప్రజలు నివసించే ప్రాంతాల్లో సౌకర్యాలు

—: x :—

శ్రద్ధ అవసరమని శ్రీ సంజీవయ్య హెచ్చరిక

(ఆంధ్రప్రభ సర్వీసు) ఏలూరు, డిసెంబర్ 26:—

"మురికి పేటలలో, అనారోగ్య ప్రదేశాలలో పేద ప్రజలు నివసిస్తున్నారు. ఆ ప్రదేశాలను ముందు బాగుచేయండి. అక్కడ ఎక్కువ దీపాలు కనిపించవేమి: రోడ్లు, నీటి కొళాయిలు లేవేమి: ఆ గుడిసెల్లో కలరావంటి వ్యాధులు ప్రబలకుండా చూడండి. అక్కడ వ్యాధులు ప్రారంభమౌతే మేడలలోకికూడా ప్రాకుతాయి" అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇక్కడ మునిసిపాలిటీకి హెచ్చరిక చేశారు.

"పురపాలక సంఘ ఆదాయాన్ని ఎక్కువ చేసే వనరులకై అన్వేషణ చేయండి. భవన నిర్మాణాలకై పెద్దమొత్తాలను ఖర్చుచేయకండి. మార్కెట్లులూ, షాపులూ, మొదలగువాటిని కట్టి ఆదాయం పెంచే మార్గాలకు అప్పులు, గ్రాంటులు యిచ్చి సహాయపడడానికి మేము సంసిద్ధులమే" అంటూ23న సాయంకాలం స్థానికపురపాలక సంఘంవారిచ్చిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలియచేశారు.

పశ్చిమ గోదావరిజిల్లా, సాంద్ర వ్యవసాయ పథక ప్రారంభోత్సవ సందర్భమున ఏలూరు పట్టణానికి విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, పశుపోషణశాఖామంత్రి శ్రీ పల్లిపూడి పద్మరాజు, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి గార్లకు ఏలూరు పురపాలకసంఘం సన్మాన పత్రాలను సమర్పించి సత్కరించింది.

మంత్రులు పురపాలకసంఘ భవనానికి రాగానే చైర్మన్ శ్రీ ఎస్. సూర్యనారాయణ వైస్ చైర్మను శ్రీ రంభా వెంకటప్పయ్య, కమీషనర శ్రీ కె. కౌముల్యాలుగార్లు స్వాగత మిచ్చారు.

మున్సిపలు చైర్మను శ్రీ సూర్యనారాయణ గారు పురపాలకసంఘం తరఫున సన్మానపత్రాలను చదివి, మంత్రులకు సమర్పించారు. సన్మానపత్రాలలో నీటిసరఫరా అభివృద్ధి పథకానికి అధికార ఆమోదముద్ర లభించినందుకు కృతజ్ఞతను ప్రకటిస్తూ, పట్టణ ప్రజల అవసరాల దృష్ట్యా, హదారి సౌకర్యార్థం రైలుమార్గంపై ఓవర్ బ్రిడ్జీలు, అండర్ బ్రిడ్జీలు నిర్మాణం అత్యవసరమని, కౌన్సిలు తమ వాటాధనాన్ని చెల్లించడానికి సిద్ధంగా ఉందని, వాటి నిర్మాణాన్ని 1961–62 బ్రిడ్జీల పథకంలో చేర్పించాలనీ, ప్రధాన మార్కెట్టును అభివృద్ధి పరుచుటకునూ. 80 వేలను అప్పుగాను, వర్షపునీటి డ్రయినేజి స్కీముకుగాను, 40 లక్షల రూపాయలను అప్పుగా మంజూరు చేయవలసినదనీ, మురికిపేటల అభివృద్ధి ప్రణాళికలకై మరొక ఐదున్నర లక్షల ఆర్థిక సహాయాన్ని చేయవలసిందనీ కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య యిల్లా అన్నారు:

"మురికి పేటలకు కమీషనరు,సిబ్బందీ, కౌన్సిలర్లు అధ్యక్షులు కలసి వారాని కొకసారివెళ్ళి ఒక్కొక్క ప్రాంతాన్ని శుభ్రపరచి, అక్కడి ఆ ప్రాంతపు ప్రజలను సమావేశపరచి, పారిశుద్ధ్యావశ్యకతను గూర్చిముచ్చటించండి.పట్టణంలో ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగించడంలో కౌన్సిలు అధ్యక్షునిదే ప్రధాన బాధ్యత.

సాంస్కృతిక విషయాలలో అభిరుచి, శ్రద్ధ కనపరచి,కళలనూ, కళాకారులనూ ప్రోత్సహించండి. నాటకశాలలను (థియేటర్లను) నిర్మించండి. పశ్చిమ గోదావరికేకాక రాష్ట్రానికే ఆదర్శప్రాయంగా ఉండేలాగ శ్రద్ధ వహించి పనిచేయండి.

వ్యవసాయశాఖామంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు తమ స్వాగతపత్రానికి సమాధానం చెపుతూ, రైతులలో కనుపించిన జాగృతిని, అసంతృప్తిని అర్థంచేసుకుని, వారికి కావలసిన ఎరువులను,మేలిరకపువిత్తనాలను,ఆధునికపరికరాలను, అప్పులను సాంద్ర వ్యవసాయపథకంక్రింద అందజేయబోతున్నాం. కార్మికుల శ్రేయస్సుకై చర్యలు తీసుకుంటున్నామని, అసమానత్వం పోగొట్టడానికే కనీస కూలీచట్టం అమలులో ఉన్నదని, తోళ్ళపరిశ్రమ స్థితిగతులను అందులోని నిరుద్యోగ సమస్యను పరిశీలించి, వివరాలు తెలుసుకుని నిరుద్యోగాన్ని తగ్గించడానికై ప్రయత్నిస్తామనీఅన్నారు.

పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రసంగిస్తూ, ధారమంతటనీ రాష్ట్రప్రభుత్వం మీద వేయరాదనీ, మునిసిపాలిటీ తన బాధ్యతను విస్మరించకుండా నెరవేరుస్తూపుంచే వరస్పరసహకారంవల్ల ప్రజాహిత కార్యాలు పూర్తిచేయవచ్చునన్నారు.

ఓవరు బ్రిడ్జీ విషయం ఉన్నతాధికారులకు సిఫార్సుచేస్తామనీ, తమ్మిలేటి వరదలను నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నామనీ, కృష్ణా కాలువ గట్లపై ఉద్యానవనాలు వేసుకోవడానికి అనువుగా ప్రభుత్వం ఖర్చుమీద గోడలు కట్టే విషయం ఆలోచిస్తామనీ సమాధానం చెప్పారు.

పశుపోషణ శాఖామంత్రి శ్రీ ఎం. పద్మరాజుగారు మాట్లాడుతూ, పశుల రవాణా విషయములోనూ, సంరక్షణ చేసే విషయంలోనూ, తీసుకున్న చర్యలను తెలిపారు. పాలసరఫరా కేంద్రాన్ని నిర్మిస్తా మన్నారు. ఢిల్లీవాసులు ఆవునెయ్యి తినేస్తున్నారనీ, అడవులు అంతర్ధానం కావటంచేతనీ, వనమహోత్సవంద్వారా విరివిగా మొక్కలను పెంచడానికి ప్రజలు దీక్షతో కృషిచేయాలనీ, విజ్ఞప్తి చేశారు.

పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ రంభా వెంకటప్పయ్యగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

చైర్మన్ శ్రీ నరహరిసెట్టి సూర్యనారాయణ గారు మంత్రులు గౌరవార్థం తేనీటి విందిచ్చారు.

జంగారెడ్డిగూడెంలో మార్కెటింగ్ సంఘం

ఏలూరు, డిశంబరు 24:— జంగారెడ్డిగూడెంలో పోలవరం తాలూకా రైతులందరికీ ఉపకరించే సహకార మార్కెటింగ్ సంఘాన్ని ఏర్పాటుచేయడానికి గాను వాటాధనాన్ని వసూలుచేసే సందర్భంలో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ మహమ్మద్ కాశిం, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లతోకలిసి కన్నాపురం, దిప్పకాయలపాడు మొదలగు గ్రామాలను సందర్శించారు.

'భూదాహం తీర్చనిచో విప్లవం తప్పదు'

—: x :—

ప్రజల కోర్కెలను నెరవేర్చని ప్రజాస్వామిక వ్యవస్థ పతనం కాగలదని వినోబా హెచ్చరిక

మోహనియా, డిసెంబరు 27:— భూమి సమస్యను వెంటనే పరిష్కరించని పక్షంలో, దౌర్జన్యపూరితమైన విప్లవం దేశాన్ని ముంచెత్తివేసే ప్రమాదం గలదని ప్రజాస్వామ్యవ్యవస్థను అభిమానించేవారు, రాజకీయనాయకులు, నిర్మాణకార్యక్రమంలో పాల్గొనేవారు ఈ ప్రమాదాన్ని గుర్తించాలని సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే నిన్న యిక్కడ హెచ్చరించారు.

బీహార్ పర్యటన సందర్భంలో ఇక్కడ జరిగిన గ్రామీణుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజల కష్టనష్టాలను నివారించి, వారి సమస్యలను పరిష్కరించనిపక్షంలో ప్రజాస్వామిక వ్యవస్థ దేశంలో నిలద్రొక్కుకుని ఉండడం కష్టం కాగలదని ఆచార్య భావే అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు :

"ప్రజాస్వామిక వ్యవస్థ విఫలమయినప్పటికీ ప్రజలు దాన్ని గౌరవించడానికి, వారి దృష్టిలో అది దైవస్వరూపంకాదు. ప్రజాస్వామిక విధానం ఒందువిని అందరు అంగీకరించారు. అయితే అయన వేధించే సమస్యలను పరిష్కరించలేని పక్షంలో, ప్రజలు ఈ ప్రజాస్వామిక విధానాన్ని తిరస్కరిస్తారు."

ప్రజాస్వామిక విధానానికిగల ప్రమాదాన్ని నివారించడానికై భూమిలేని వారికి భూమిని పంచి పెట్టడానికి భూమిని సేకరించవలసిందని సర్వోదయ కార్యకర్తలను, ఇతర రాజకీయ నాయకులను శ్రీ వినోబా భావే కోరాడు.

పది సంవత్సరాలుగా దేశంలో నలుమూలలా లక్షలాది ప్రజలను ఉద్దేశించి వేలకొలది సమావేశాలలో భూమిపై అందరకు హక్కు గలదని తాను స్పష్టంచేస్తూ వచ్చానని ఆచార్య భావే అన్నారు.

శ్రీ భావే యింకా యిలా అన్నారు :

"ప్రజలలో ఉన్న భూదాహాన్ని నా ప్రసంగాల ద్వారా మరింత ఎక్కువ చేశాను. ఈ భూదాహాన్ని తీర్చనిపక్షంలో నిస్పృహ, నిరాశల ఫలితంగా తీవ్రమైన సాంఘిక పరిణామాలు కలిగే ప్రమాదం ఉంది."

"దేశంలో లక్షలాది భూమిలేని ప్రజలకు నా ప్రచారం ద్వారా భూదాహాన్ని నేను కలుగజేశాను. ఈ ప్రచారంవల్ల కలిగే ఫలితాలు వూహించి ఈ పని చేశాను."

తాను మౌనం వహించడంవల్ల పరిస్థితి విషమించగలదని, అందుచేతనే ఈ ప్రచారం చేశానని శ్రీ భావే స్పష్టం చేశారు.

రోటరిక్లబ్‌లో విద్యార్థుల ప్రసంగాలు

బాపట్ల, డిసెంబరు 22:— రోటరిక్లబ్‌లో వ్యవసాయ కళాశాల విద్యార్థులు వికేంద్రీకరణపై ఇంగ్లీషులోనూ, 'స్వపరిపాలన' అనే విషయంపై తెలుగులోనూ ప్రసంగించారు. శ్రీ ఎన్. వి. చలమయ్య శ్రీ వి. రంగారావుగార్లు ఇంగ్లీషులో ప్రథమ, ద్వితీయులుగానూ, శ్రీ పి. నరసింహారెడ్డి, శ్రీ వి. ఈశ్వరయ్యగార్లు తెలుగులో ప్రథమ, ద్వితీయులుగానూ నిర్ణయింపబడ్డారు.

శ్రీ ఎం. వి. రమణమూర్తి అభినందనలు తెల్పారు.

మద్రాసు సంగీత అకాడమీ సభలు

మద్రాసు, డిశంబరు 26:— సీతా స్వయంవరంతో జ్యోతిరి సంగీతోత్సవం నిన్న ప్రారంభ మయింది. డిసిని ఐశ్వర్యం ప్రారంభించింది. సాయంకాలం కమల నృత్యం, రాత్రి తమిళ ఇసై సంఘంలో ఎంబర్ పారిజత, భారత లలితకళల సంఘంలో రాజలక్ష్మి పాట. ఈ కార్యక్రమంతరువాత సాయంకాలం వైజయంతిమాల భరతనాట్యం. అకాడమీలో సాయంకాలం యం. యస్. సుబ్బులక్ష్మి, మద్యాహ్నం టి. ఆర్. సుబ్రహ్మణ్యం, రాత్రి ద్వారం వెంకటస్వామి నాయుడు. క్రైస్తవ పండుగనాడు ఇవన్నీ ప్రముఖ కార్యక్రమాలు. అయితే, నగరంలో అందరికీ నేడు సెలవు. "హెస్ట్ టైమ్ పార డైజ్"తో బాలమురళీ కృష్ణ పాట. నాటీమహలులో జయలలిత నృత్యం. అకాడమీలో పరిశోధన విద్యార్థులు చర్చలలోను, ప్రదర్శనలలోను నిమగ్నులై యున్నారు.

కర్నాటక సంగీతంలో సంకేతములపై సంగీత భూషణ రామనాథన్ ఒక చర్చ నడిపారు. తన అమెరికా శిష్యులు రికార్డు చేసిన సంగీతాన్ని విశ్వనాథన్ సభికులకు వినిపించారు. విరిబోణి వర్ణం సభికులకు అపరిమితానందం కలిగించింది. "శివ శివ అనరాదా", శంకరాభరణ రాగం విని సభికులు ఆనందించారు. శ్రీ ఆంటోని సేల్‌టన్ వివిధ పాటలను తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషలలోకి మార్చారు. శ్రుతిలోను, పదజాలంలోను భారతీయప్రమాణాలకు ఇవి సరిపోయాయి. వీటిని విని సభికులు ఆశ్చర్య పడ్డారు. శ్రుతికి, లయకు, వీరు గిటార్ (ఒక విధమైన వీణ)ను ఉపయోగించారు. దీనిని ఎంతతో సభికులు తిలకించారు.

తమిళ ఇసై సంఘంలో జరిగిన "పాన్ రిసెర్చి" సమావేశాన్ని ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్ ప్రారంభించారు. శ్రీ అరియకుడి రామానుజ అయ్యంగారు అధ్యక్షత వహించారు. కవికుంజర భారతి రచించిన "అజివాగర్ కురవంజి" నృత్య నాటకాన్ని తరువాత ప్రదర్శించారు. నృత్యాన్ని శ్రీమతి లలిత నిర్వహించారు. ప్రొఫెసర్ సాంబమూర్తి దర్శకులు.

ప్రవీణుల సంఘాలు

అకాడమీ సంగీత సమావేశంలో ఏర్పాటు చేసిన ప్రవీణుల సంఘాలు మొన్న ఉదయం సమావేశ మయాయి.

సమావేశాధ్యక్షులు విద్వాన్ టి. కె. జయరామ అయ్యర్ అధ్యక్షత వహించారు.

సుగమ శాస్త్రీయ సంగీతాన్ని గూర్చి చర్చలు జరిగాయి. తిరువతి నారాయణస్వామి నాయుడు రచనలను చదివి వినిపించారు.

డాక్టర్ వి. కె. నారాయణ మీనన్ సుగమ సంగీతంపై చర్చ ప్రారంభించారు. శ్రీయుతులు నరేంద్రశర్మ, ప్రొఫెసర్ ఆర్. శ్రీనివాసన్ మాట్లాడారు. విద్వాన్ నరసింహులు నాయుడు తిరుపతి నారాయణస్వామి రచనలను చదివి వినిపించారు.

"శాస్త్రానికీ, కళలకూ సమన్వయం అవసరం"

—: x :—

బొంబాయి సదస్సులో ప్రముఖుల అభిభాషణ

బొంబాయి, డిసెంబర్ 26— శాస్త్ర విషయాలకు, చరిత్ర, సారస్వతాది కళా విషయాలకు మధ్య ఈ నాడు కనుపిస్తున్న అగాధాన్ని తొలిగించి ఉభయ విభాగాలను సమన్వయించ వలసిన అవసరాన్ని, నేడిక్కడ అనేక మంది ప్రముఖ వక్తలు ఒక సదస్సులో ఉద్ఘాటించారు.

ఉన్నత విద్యావిధానంలో శాస్త్రానికీ, చరిత్ర సారస్వతాది విషయాలకు గల స్థానంపై చర్చించడానికి ఈ సదస్సును ఏర్పాటు చేశారు.

భారతప్రభుత్వం, ఆంత్రోపాలజీ శాఖ డైరెక్టర్, ప్రొఫెసర్ నిర్మల్‌కుమార్ బోస్ సదస్సును ప్రారంభోత్సవం చేశారు.

ప్రముఖ బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ మైఖేల్ పొలానీ సదస్సుకు అధ్యక్షత వహించారు.

బొంబాయి విశ్వవిద్యాలయంవారు, 'క్వెస్ట్' పత్రికాధిపతులు సంయుక్తంగా ఈ సదస్సును ఏర్పాటుచేశారు.

ప్రొఫెసర్ నిర్మల్‌కుమార్ బోస్ తమ ప్రారంభోపన్యాసంలో ఇలా అన్నారు:

"నేటి విద్యావిధానంలో, శాస్త్ర విషయాలకు, చరిత్ర సారస్వతాది విషయాలకు మధ్య ఒక అగాధం ఏర్పడినట్టు కనుపిస్తున్నది.

జీవిత సమస్యలపట్ల ఒక కళాకారుని వైఖరికీ, ఒక శాస్త్రజ్ఞుని వైఖరికీ భేదం ఉన్నది.

శాస్త్రజ్ఞుడు సత్యాన్వేషణ సాగించే పద్ధతికీ, కళాకారుడు సత్యాన్వేషణ సాగించే పద్ధతికీ తేడా ఉన్నది. శాస్త్రజ్ఞుడు,పరిశీలనపై ప్రయోగాలపై ఆధారపడి సత్యాన్వేషణ సాగిస్తాడు. కళాకారుడు తన అంతఃకరణ ప్రేరేపణలపై ఆధారపడి సత్యాన్వేషణ సాగిస్తాడు.

కాని మనం ఈ సమస్యను మరింత నిశితంగా పరిశీలించినట్లయితే, ఈ వ్యత్యాసాన్ని తొలగించే అవకాశాలు మనకు ద్యోతకం కాగలవు. శాస్త్రజ్ఞానికి కూడా చరిత్ర, సారస్వతం, కళలు, తత్వశాస్త్రం, తదితర విషయాలకు సంబంధించిన పరిజ్ఞానం ఉండవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా కళాకారునికి కూడా శాస్త్ర పరిజ్ఞానం అవసరం. ఈవిధంగా ఈ ఉభయ విభాగాలను సమన్వయించడానికి కృషిచేయాలి."

రాష్ట్రపతి జయంతి

ఏలేశ్వరం, డిశంబరు 24:— తూర్పు గోదావరిజిల్లా లింగంపర్తిలో భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ 76 వ జన్మదినోత్సవం వైభవోపేతంగా జరుపబడింది.

లింగంపర్తి పంచాయితీబోర్డు అధ్యక్షులు జిల్లాపరిషత్ సభ్యులు అయిన శ్రీ వరుపుల అప్పలరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో లోక సేవాసమితి కార్యదర్శి శ్రీ హెచ్. ఆర్. హిరార్థి ప్రసంగిస్తూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతజాతికి సంస్కృతికి ప్రతిబింబమని అన్నారు.

శ్రీ రెడ్డి రామమూర్తి, శ్రీ పాలెపు రామచంద్ర రావుగారలు ప్రసంగిస్తూ డాక్టర్ ప్రసాద్ అన్నిరంగాలలోనూ "ఆదర్శనేత" అని అన్నారు. శ్రీ కడించర్ల రంగారావు వందన సమర్పణ చేశారు.

జగ్గంపాలెం యువజనకాంగ్రెసు

తాడేపల్లి గూడెం, డిశంబరు 25:— కృష్ణా గోదావరి జిల్లాల పంపిణీవిషయమై యింతవరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అవలంబించిన వైఖరిని సమర్థిస్తూ, ఆంధ్రులు అంతా ఎంతటి త్యాగానికైనా వెనుదీయరని తెలియజేస్తూ జగ్గంపాలెం యువజన కాంగ్రెసు సమావేశం శ్రీ వీరమనేని రామారావు అధ్యక్షతన తీర్మానించింది.

శ్రీ వీరమనేని రామారావు అధ్యక్షులు, కేరా సుబ్బారావు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. శ్రీయుతులు యు. యు. యస్. కేశవరావు, యం. చల్లయ్య, జి. సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

దేశమంతటికీ ఒకే న్యాయవాదుల సంఘం

త్వరలో ఏర్పడగలదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి వెల్లడి

మద్రాసు, డిసెంబరు 20:— దేశమంతటికీ వర్తించే అఖిల భారత న్యాయవాదుల సంఘం త్వరలో ఏర్పడగలదని సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా ఇటీవల ప్రకటించారు. మద్రాసు న్యాయవాదుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా న్యాయవాదులందరూ ఒకే సమైక్య సంఘాన్ని ఏర్పరచుకోడానికి పూనుకున్నారని ఆయన పేర్కొన్నారు.

మొదటినుండి భారతీయ న్యాయవాదులు ఏర్పరచిన సుసాంప్రదాయాలను శ్రీ సిన్హా ప్రశంసించారు.

మద్రాసు న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీ యమ్. యమ్. నాయక్ అభినందనలతో సమావేశం ముగిసింది. హైకోర్టులోని వివిధ భాగాలను సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి దర్శించారు. కోర్టులలో జరుగుతున్న విచారణ కార్యక్రమాన్ని ఆయన కొంతవరకుపరిశీలించారు.

మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ శ్రీ బి. పి. సిన్హా గౌరవార్థం నేటిరాత్రిచక్కని విందు ఏర్పాటుచేశారు.

వరంగల్ జిల్లా దళిత జాతీయ సంఘ సభలు

వరంగల్, డిసెంబరు 20:— వరంగల్లుజిల్లా దళిత జాతీయ సంఘ మహాసభలను జనవరి ఆఖరివారంలో జరుపుటకు వరంగల్లుకాంగ్రెస్ హరిజన సభ్యులు శ్రీ మందా శౌరయ్యలు, అధ్యక్షతన వరంగల్లు పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్ణయించారు. ఈ సమావేశాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రారంభించ నున్నట్లు తెలుస్తున్నది. ఆహ్వాన సంఘం శ్రీ మందా శౌరయ్యగారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది కూడా.

రేడియో

గురువారం, డిశంబరు 29
శక. 1882 పుష్య 8

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయ వాడ వెలి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ... మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 ... (ఉర్దూ), 1—30 రేడియో నాటిక ("విజయవాడనుండి రిలే), 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ ఎ వలె, 2—10 ఉ. వా., 2—20 ప్రజా కాశాస్త్రీయ సంగీత్, 2—30 వాతావరణసూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 మరాఠీ ... 7—00 తె. వా., 7—15 ... 7—30 సంగీత ... (మ. డాస్ నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 ... జాతీయ సాహిత్య కార్యక్రమము, 10—30 హైదరాబాద్ ... 11—00 వాతావరణ సూచన ...

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 ... 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 ప్రజా కాశాస్త్రీయ సంగీత్ ... 2—30 ... సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 ... కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 రాష్ట్రపతిన్యాప్తి—గోష్ఠి, 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 ఉదయరాగం, 6—46 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 చిత్రి సుబ్బారావు: వేణువు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1—00 చిత్రి సుబ్బారావు: వేణువు, 1—30 రేడియో కళాశాల 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 రాష్ట్రపతిన్యాప్తి—గోష్ఠి, (హైదరాబాద్ నుండి రిలే), 9—30 మరాఠీ జాతీయ సాహిత్య కార్యక్రమము, 10—00 సంగీతోత్సవం(మద్రాస్ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 ఎస్. ఎస్. లక్ష్మి, 8—00 మధుర గీతం. మధ్యాహ్నం: 1—00 మహిళా మండలి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—10 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 ఎస్. కె. స్వామినాథ పిళ్ళె: నాదస్వరం, 7—15 త. వా., 7—30 సంగీతోత్సవం, 9—00 తిరువనంతపురం ఎస్. ఎస్. మణిభాగవతర్: ముత్తుస్వామిదీక్షితర్ కృతులు, 9—30 సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె,7—00 త. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గానమంజరి, 1—50 త. వా., 2—00 మధుర గీతం. సాయంత్రం: 5—30 సాహిత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వార్తావార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05మద్రాస్ ఎ వలె. 6—20 సంగీతోత్సవం 7—00 తె. వా., 7—15 క్లారినెట్, వీణ: నిలయ విద్వాంసులు. 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—25 వార్య సంగీతం, 9—30 సమకాలీన జాతీయ సాహిత్య కార్యక్రమము, 10—30 ప్రసార సమాప్తి.

తిరుపతిలో వ్యవసాయ కళాశాల

పరిశీలన కమిటీ నియామకం

(ఆంధ్రప్రభ విలేఖరి)

తిరుపతి, డిసెంబరు 23:— తిరుపతిలో ఒక వ్యవసాయ కళాశాల స్థాపన ప్రణాళిక కాలంలో ... చేయుటకుగాను పరిశీలన చేయటానికి ఒక సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఆ సంఘంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, తిరుమల తిరుపతి దేవస్థాన ప్రతినిధులు ఉంటారు.

దేవస్థాన ధర్మకర్తల బోర్డు చైర్మన్ శ్రీ పి. ఎస్. అప్పారావు, కార్యనిర్వాహకోద్యోగి శ్రీ చెలికాని అన్నారావు.

తిరుపతిలో వ్యవసాయ కళాశాల స్థాపించే పక్షంలో తాము రెండు లక్షలు విరాళమిస్తామని ఒక దాత వాగ్దానం చేసియున్నారు.

పిఠాపురంలో గీతాజయంతి

పిఠాపురం, డిసెంబరు 21:— శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారి ఆధ్వర్యమున శ్రీ గీతాజయంతి ఉత్సవాలు జరుపబడెను. తర్క వ్యాకరణ వేదాంత కేసరి, బాలవ్యాస శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి పర్యవేక్షణలో, శ్రీకృష్ణ, గీత, వేదవ్యాసుల పూజ యధావిధిగా జరుపబడెను. పలువురు భక్తులు గీతాపారాయణం చేశారు.

శ్రీ బాలవ్యాస వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి ఉపనిషత్తుల గురించి ఉపన్యసించారు.

హైస్పీడ్

నంద్యాల ఫారెస్టు డివిజన్ గవర్నమెంటు కలప వేలము నోటీసు

నంద్యాల డివిజన్ ఫారెస్టు ఆఫీసరు గారిచే 5—1—61 వ తేదీ ఉదయం 9 గంటలనుండి కర్నూలు జిల్లా ఆత్మకూరులో సుమారు 10,000 ఘ. అ. నల్లమల టేకు నల్లమద్ది, ఏగి టేకు ధ్వజస్తంభములు వగైరా కలప 100 ఘ. అ. మొదలు 200 ఘ. అ. లాట్లుగా వేలం వేయబడును. ఇందుకు ధరావతు లాటుకు రు. 300 — మాత్రమే. తక్కిన వివరములు ఆత్మకూరు గవర్నమెంటు టింబరు డిపో రేంజరు గారినుండి తెలుసుకొనవచ్చును.

ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసర్, నంద్యాల.

వెనారెస్‌లో మహాశివరాత్రి:
టూరిస్టు కారులో 20—1—61మద్రాస్ నుంచి బయలుదేరి 42 రోజులు ఉత్తరదేశ యాత్ర, మూడవ తరగతి రైలుచార్జి — రెండుపూటల భోజనంతో ఒక్కొక్కరికి రు. 285— కొద్ది సీట్లుమాత్రమే కలవు. చేరవలెనువారు ముందుగా రు. 25— పంపి పేర్లు రిజిష్టరుచేసుకొనవలెను.
శ్రీ కృష్ణా ట్రావెల్సు
30 విజయనారాయణదాస్‌రోడ్డు, మౌంట్‌రోడ్డు, మద్రాసు — 2.
Grams: "SPEEDFLASH."

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)
గోపాలపురం, తూ. గో. జిల్లా
కుష్ఠు బొల్లి మేహపాడు వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము
బ్రాంచిలు: నెల్లూరు — కావలిరోడ్డు; సికింద్రాబాద్—3560 కింగ్సువే.

కాశ్మీర్ శాలువ

రు. 6/- మాత్రమే పెద్ద సైజు కాశ్మీరు శాలువ మీరుకోరిన రంగులో రు. 6/— లకే పొందండి. ప్యాకింగు పోస్టేజి రు 1—50 అదనం. 2 శాలువలు రు 12/— పోస్టేజి ఉచితం. 4 శాలువలు రు 20/— పోస్టేజ్ ఉచితం.
HIND SHAWL HOUSE,
Urdu Bazar, (A.P.D.) Delhi-6.


కేమెల్ ఇంకు ఎప్పుడూ శ్రేష్ఠమైన ఇంకు
కేమెల్ స్క్రిప్టు స్పెషల్
CHL. 172A TEL

నీమ్ టూత్‌పేస్ట్
అతిధిక టూత్ పేస్టులో వాడబడు అవసరమైన ఔషధాలు అన్నింటితో కలిసి, పేస్టులో శక్తివంతమైన భాగములున్నాయి పొందియున్న ఒకే ఒక టూత్ పేస్ట్
కలకత్తా కెమికల్ కలకత్తా-29
NTP-192 TE

తుమ్మూరు కాల్వ ప్రాజెక్టు రైతుల సభ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

నిడదవోలు, డిశంబరు 23:— నేటి ఉదయం శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం గారు, నంబూరి శ్రీనివాసరావు గారు శ్రీ డాక్టరు మూలావారి రంగయ్యగారు మంత్రులు శ్రీ సంజీవయ్య, అల్లూరి, మల్లిపూడి పళ్ళంరాజు గార్లు చింతలపూడి రాగానే స్వాగత మిచ్చారు.

సినిమాహాలులో జరిగిన బహిరంగ సభకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు అధ్యక్షత వహించారు.

శ్రీ నంబూరు శ్రీనివాసరావుగారు మంత్రులకు స్వాగతమిస్తూ ఇలా అన్నారు:

ఇదంతా వెనుకబడ్డ ప్రాంతం. అందుచేత ఇక్కడ కొన్నిముఖ్యసమస్యలున్నవి. ఎకరానికి వెయ్యి రూపాయిలుకూడా ఖర్చులేని ప్రణాళిక (12 లక్షల రూపాయిలు విలువగల తమ్మిలేరు ప్రాజెక్టు ప్రణాళిక) ఉంది. దాని నమలుపరచాలని కోరుతున్నాం. రాజకీయ కార్యక్రమాలకంటే పంచవర్ష ప్రణాళికలు చాల అవసరం''.

తాలూకా కాంగ్రెసు ధర్మాజీగూడెం మండల కాంగ్రెసు సంఘాలు పంచాయితీ సమితి మంత్రులు ముగ్గురు సంజీవయ్య, అల్లూరి సత్యనారాయణరాజు, మల్లిపూడి పళ్ళంరాజు గార్లకు సన్మాన పత్రాలు సమర్పించే బడ్డాయి. పిమ్మట శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం గారు తాలూకా పరిస్థితులను గురించి వివరించారు. కృష్ణాగోదావరి జలాలపై మన మంత్రివర్గం తీసుకున్న విధానమును అంతా బలపరుస్తున్నారు. తమ్మిలేరు ప్రాజెక్టు కట్టినా తుమ్మూరు కాల్వకు దిగువనున్న గ్రామాలు చాలావున్నాయి. ఈ ప్రాజెక్టువల్ల ఈ ప్రాంతపు ప్రజలకు చాల ఉపయోగాలున్నాయి. దీనిని అమలు జరపడానికి ప్రభుత్వం వెంటనే కృషి చేయాలి.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ ఇలా అన్నారు: మనం ఇంకా అధికాహారోత్పత్తికి కృషిచేయాలి. దీనికి నీరు అవసరం. అతివృష్టి అయి వా ప్రమాదమే. అనావృష్టి అయినా ప్రమాదమే. అందుచేత నీటిపారుదల ప్రణాళికలు అమలు జరుపుకోవాలి. నేను రాయలసీమ వాసినైనా, తెలంగాణాకు అల్లుడునైనా మిగిలిన ప్రాంతాన్నిమాత్రం అశ్రద్ధ చేయను. ఎక్కడ ఏరోగం ఉంటే ఆరోగానికి మందువేస్తాను. సస్యశ్యామల ప్రాంతంనుంచి మీ జిల్లా అంతా ఇలాగే ఉంటుందనుకోవటం లేదు. మీ ప్రాంతపు పొలములు చూశాను. నాకు బాగా అర్థమయింది. మీరు వ్యవసాయంలో ఆరితేరారు. మీవల్ల మీకే గాకుండా దేశానికికూడా లాభం కలుగుతోంది. ప్రతిరైతు అదనంగా పండించే ధాన్యంవల్ల నాటిని ఇతర రాష్ట్రాలకు పంపడం జరుగుతుంది. దీనివల్ల మీకే లాభంకాకుండా, ఇతర దేశాలకు చెల్లించే సొమ్ము మిగులుతుంది''

పల్లికువర్కుల్ శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఇలా అన్నారు: ''మీ మెట్ట ప్రాంతాల వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి కోరారు. దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత నివ్వాలని తలచి శ్రీ సంజీవయ్యగారి నాయకత్వమున అందుకు కృషి చేస్తున్నాం. మిగిలిన ప్రాజెక్టులు కూడా శాంక్షను చేశాం. రేవర్ల, ఎర్రగుంట పాలెం. 2లక్షల 19 వేల రూపాయిలు, వెదవల్లి రు. 99 వేలు, సింగు గూడెం, లింగంపాలెంకు రు. 1,5500—లు మతం గూడెమునకు రు. 62 వేల రూపాయలు, ధర్మాజీ గూడెమునకు రు. 1,22,000— కడలరాయుగూడెం 99వేలు, కామవరపుకోట, తాడిచెర్ల, రామన్నపాలెం, గుండుగొలను గుంట వగైరా 6 లక్షల రూపాయిలు.

ఈ దిగువ ప్రణాళికలు చీఫ్ ఇంజినీరుగారి పరిశీలనలో గలవు. ప్రగడవరం, సీతానగరం, పట్టాయుగూడెం, పూతసముద్రం, మద్దిముత్తన్న గూడెం, రామన్నగూడెం, వెంకటకృష్ణాపురం, కోగాలు, వెంకటాపురం, తిమ్మక్కపాలెం, కొత్తపల్లి.

ఈ విద్యుచ్ఛక్తి అన్ని గ్రామాలకు ఒకదాని తర్వాత ఒకటి క్రమంగా వస్తుంది. ఎటువచ్చి ప్రజాసహకారం కావాలి.

తమ్మిలేరు ప్రాజెక్టువల్ల 16వేల ఎకరాలు సాగు అవుతుంది. 8వేల ఎకరాలకు ముంపు తగ్గుతుంది. నదికిరు ప్రక్కల ఎర్రం పల్లికు దిగువనున్న 14వేల 2 వందల ఎకరాల భూములు వరద విచారణ అగుటయేగాక నీరు సమృద్ధిగా లభిస్తుంది. దీనికయ్యే ఖర్చు 98 లక్షల 75 వేలు. ఈ ప్రణాళికలన్నీ యిదివరకే చేయాలనుకున్నాం కాని ఈ ప్రాజెక్టులు ఇదివరకు నిర్ణయించిన ప్రణాళికలో లేవు. వారం రోజుల క్రితమే వీటినన్నిటిని చేర్చాము. కష్టాలు ఎరిగిన వ్యక్తి శ్రీ సంజీవయ్య గారు. ఆయన నాయకత్వంక్రింద అభివృద్ధి ప్రణాళికలు సాగుతున్నాయి. దీనికి ప్రజా సహకారం కావాలి''.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు మాట్లాడుతూ ఇలా అన్నారు. ''20 ఏండ్లకు పూర్వం ప్రజలలో ఉన్న క్రమశిక్షణ ఇప్పుడు లేదన్నారు.'' మనకు జీవనదులు అనేకం ఉన్నా వాటిని ఎలా ఉపయోగించు కోవాలో బ్రిటిష్‌వారి కాలంలో మనం అర్థంచేసుకోలేదు. ఇప్పుడు ఆలవకాశాన్ని తీసుకొని, ఆహారోత్పత్తికి కృషి చేయాలి. 1972 కైనా భారతదేశం ఇతర దేశాలపై ఆధారపడనక్కరలేదని పలికాలు అన్నారు. ఇప్పటి పరిస్థితి చూస్తే ఇంకా 3,4 దశాబ్దాలు పడుతుందేమోననిపిస్తుంది. మనం అధికారాన్ని, ధనాన్ని సద్వినియోగం చేసుకోవాలి. లంచగొండితనము విషయంలో ఉద్యోగస్తులను నిందిస్తున్నాము మనము. కాని మనలో నిజాయితీ ఏది? మనమే మన బంధువులంచగొండులకై తేసిపోస్తున్నాము. కావున దీని రూపుమాపడానికి ఆత్మపరీక్ష చేసుకుని కృషిచేయాలి. గాంధీగారు తన పర్యటనలో కాలాన్ని అతిజాగ్రత్తగా వాడుకొనేవారు. దేశనిర్మాణం అప్పుడే జరుగుతుంది''.

శ్రీ గద్దె వెంకటేశ్వరరావు వందనాలతో సభముగిసింది.

మహబూబాబాద్‌కు ప్రాంతీయ విద్యాధికారి రాక

మహబూబాబాద్, డిసెంబరు 23:— వరంగల్లు ప్రాంతీయ విద్యాశాఖాధికారి శ్రీ మీర్‌సర్వరాజ అలీ మొన్న స్థానిక బేసిక్ ట్రైనింగ్ స్కూలు పరిశీలించారు. హెడ్మాష్టరు శ్రీ సి.సత్యనారాయణరావు వారికి వివిధశాఖలుచూపించారు. ఆయన స్కూలు ప్రత్యేకముల విభాగాన్ని తనిఖీ చేశారు. (మ. ప్ర.)

భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రప్రభలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీయుతులు కొల్లూరు మంగతాయారమ్మ, మేకల పెంచలయ్య, ములుమూడి సుబ్బయ్య అండ్ కొమ్మపుల్లయ్య, శ్రీకొలను గ్రామము	120—00
శ్రీయుతులు గోగినేని శేషగిరిరావు, గోగినేని ఉషారాణి, గోగినేని ప్రమీలారాణి, గోగినేని రమేష్ బాబు, గోగినేని శోభారాణి అండ్ గోగినేని కుమారురాజులు, మద్రాసు	116—00
శ్రీమతి రాజులపూడి ఆలివేలుమంగమ్మ, వరసాపూర్	26—00
శ్రీమతి ఆవసరాల శేషమ్మ, వాకతిప్ప	14—70
శ్రీ చెరుకూరి శ్రీనివాసరావు, తామరకొల్లు	10—00
శ్రీ టి. పర్వతేశ్వరగుప్త, కాశీబుగ్గ	10—00
శ్రీ గెంబలి ధర్మారావు, బొబ్బిలి	7—00
శ్రీ మోపర్ల శేఖరరెడ్డి, యల్లాయపాలెం	6—00
శ్రీ బి. వి. రమణయ్య, నక్కపల్లి	5—50
శ్రీ జైని పుల్లయ్య, పెట్నికోట	5—25
శ్రీ జైని రామకృష్ణయ్య, పెట్నికోట	5—25
శ్రీ కె. సత్యవర్ధనరావు, మామిడికుదురు	5—05
శ్రీ నండూరి సత్యనారాయణమూర్తి, వాకపల్లి	5—04
శ్రీ మాచుల రామబ్రహ్మం, మానికొండ	5—00
శ్రీ తూములూరు కృష్ణమూర్తి, కలకత్తా	5—00
శ్రీ డి. వీరరాజు, కర్నూలు	5—00
శ్రీమతి గొల్లపూడి దుర్గమ్మ, కోదాడ	5—00
శ్రీమతి బొడ్ల లక్ష్మీకాంతమ్మ, కోదాడ	5—00
శ్రీ ఆర్. వి. నర్సేశ్వరరావు, చిలకలూరిపేట	5—00
శ్రీ గెద్దం సుబ్రహ్మణ్యేశ్వరశర్మ, వాకతిప్ప	5—00
విశ్వభవన్, ప్రొ: యం. దేవాజీరావు అండ్ బ్రదర్సు, రాజమండ్రి	5—00
శ్రీ యం. వి. యస్. యస్. భాస్కరరావు, హైదరాబాద్	5—00
శ్రీ బద్దిరెడ్డి కొండలరావు, చేబ్రోలు	5—00
శ్రీ కోడూరు కృష్ణయ్య, కొత్తపేట	5—00
శ్రీ కలిగొట్ల అయ్యవరాజు, పెదకాపవరం	5—00
శ్రీ యం. తులసీబాయి, రాజమండ్రి	5—00
శ్రీ దాసరి వెంకటేశ్వరరావు, విజయవాడ	5—00
బసవా తమ్మయ్య.	3—00

రూ. 2—00 విరాళ మిచ్చినవారు: యం. సుబ్బారావు, యం. ఎ.బాబా, అల్లు చినసూర్యనారాయణ, పేర్వేల గోపాలకృష్ణమూర్తి, జె. రామకృష్ణారావు.

రూ. 1—00 విరాళ మిచ్చినవారు: యం. సన్యాసిరాజు, డి. యం. గోపాలరావు, వై. బి. గణపతిశర్మ, సూర్యనేని ధర్మారావు, అయినవోలు ఆదినారాయణ.

జె. యస్. యస్. పాత్రో	0—50
యస్. సుబ్బారావు	0—50
యస్. రామస్వామి ఆచార్యులు	0—50
కొడవళ్ళ సూర్యనారాయణమూర్తి	2—02
సంగాని వేదసాగర్	1—03
పసుపులేటి శ్రీరామమూర్తి	1—02
కొలవన రామారావు పంతులు	0—25
నిన్నటివరకు వసూలయిన మొత్తం:	1,31,792—88
వెరశి:	1,32,222—49

శ్రీకాకుళం జిల్లాలో దేశ్‌ముఖ్ దంపతులు

శ్రీకాకుళం, డిసెంబరు 24:— యూనివర్సిటీ గ్రాంటులకమీషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్ కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ వి. ఎస్. కృష్ణ, శ్రీకాకుళం వచ్చారు. అరసవల్లి వెళ్ళి శ్రీ సూర్యనారాయణస్వామికి పూజ చేశారు. దేవాలయం వద్ద ట్రస్టీ శ్రీ ఐ. వి. రామశర్మ మేనేజరు శ్రీ డి. వి. రామస్వామి, వీరికి స్వాగతం చెప్పారు.

ఆంపోలులో శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌కు గ్రామ పంచాయితీ మహిళాసంఘం స్వాగతపత్రాలు సమర్పించాయి. అక్కడ చేస్తున్న కృషిని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రశంసించారు. శ్రీ కప్పగంతుల సుబ్బారావుకూడా మాట్లాడారు. శ్రీమతి టి. హైమవతి కృతజ్ఞత తెలిపారు.

ప్రాచీన బౌద్ధకేంద్రమైన శాలిగుండంకు దేశ్‌ముఖ్ దంపతులు మోటారుకారులో వెళ్ళి సందర్శించారు.

శ్రీకాకుళానికి సమీపమునందున్న ఆంధ్ర నిలయానికి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ శంకుస్థాపన చేశారు.

గిల్డ్ ఆఫ్ సర్వీసు జిల్లాశాఖ ఏర్పాటుచేసిన సభకు శ్రీ దేశముఖ్ అధ్యక్షత వహించారు. శ్రీ వి. ఎస్. కృష్ణ శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.ఆమె చేసినసాంఘిక సేవను కొనియాడారు.

శ్రీ బి. ఎస్. శాస్త్రి, దేశ్‌ముఖ్‌లకు సన్మానపత్రం సమర్పించారు. శ్రీ ఎ. లక్ష్మీనారాయణ కూడా తమ సాహిత్య పరిషత్తు తరపున స్వాగతపత్రం సమర్పించారు. జిల్లాలో వివిధ సాంఘిక సంఘాలు చేస్తున్న కృషిని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ మెచ్చుకున్నారు. సాంఘికసంక్షేమ కార్యకర్తలు దేశంలో చాలా అవసరమని శ్రీ దేశముఖ్ తెలియచేశారు. శ్రీ జి. వి. లక్ష్మణరావు అభినందనలు తెలిపారు. శ్రీ దేశముఖ్ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సభలో మాటాడారు. (మ.వి.)

అంతర్వేది దేవాలయ సముద్ధరణ కమిటీ

నర్సాపురం, డిశంబరు 25:— అంతర్వేది శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయ ఉద్ధరణ కమిటీలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ఈ క్రిందివారిని సభ్యులుగా నియమించుచూ ఉత్తర్వులు పంపారు: శ్రీయుతులు వడ్డె వెంకటస్వామినాయుడు, రుద్దరాజు పద్మరాజు, పిల్లా నరసింహారావు, వనమడిస్వామి, గనిసెట్టి సత్యనారాయణ, అల్లూరి తిరుపతిరాజు, అల్లూరి రామకృష్ణరాజు, యనుమాల శ్రీరాములు, కనుమూరి సత్యనారాయణరాజు. (మ. వి)

ఉపాధ్యాయుల జీతాలు

శ్రీ వెంపటి పురుషోత్తం ప్రకటన

విజయవాడ, డిశంబరు 24:— ఆంధ్ర శాసన మండలి సభ్యులు శ్రీ వెంపటి పురుషోత్తం ఉపాధ్యాయుల వేతనాలపై ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు.

శ్రీకాకుళం, కృష్ణ, అనంతపూర్ జిల్లాలలో పూర్వం జిల్లా బోర్డులు పాలించేటప్పుడు ఉన్నత పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు వారు కొంతకాలం ప్రభుత్వ సర్వీసులలో పనిచేసిన తర్వాత స్థానిక సంస్థల స్కేళ్ళను వర్తింపజేస్తూ 1956 అక్టోబరులో ఉత్తర్వు జారీచేశారు. ప్రభుత్వ స్కేళ్ళకన్న స్థానిక సంస్థల జీతాల స్కేళ్ళు ఎంత తక్కువో అంత మొత్తాన్ని ఉపాధ్యాయులకు 'వ్యక్తిగత జీతంగా' ఇస్తూ ఈ మార్పులవల్ల వచ్చిన నష్టాన్నివారించారు.

వీరికి నూతన వేతనాలు నిర్ణయించేటప్పుడు 'ఈ వ్యక్తిగతంగా' ఇచ్చే మొత్తాన్ని లెక్కలోకి తీసుకొనక పోవడంవల్ల అన్యాయం జరిగింది.

ఈ 'వ్యక్తిగతంగా' ఇచ్చే జీతం అలవెన్సు వంటిది కాదు. ఇది జీతంలోని భాగం. కొన్ని సాంకేతిక ఇబ్బందులవల్ల అప్పుడు దాన్ని అలా ఏర్పాటు చేశారు. అందుచేత ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి తగు ఉత్తర్వులు వెంటనే జారీచేయగోర్తాను.

విజయవాడ ప్రెస్‌వర్కర్స్ యూనియన్‌లోని కొందరు కార్మికుల అసంతృప్తి

విజయవాడ, డిసెంబర్ 25:— ఈరోజు ఉదయం విజయవాడ బ్రాంచి ప్రెస్‌వర్కర్ల యూనియన్ ఎన్నికల సందర్భాన జరిగిన లోపాలను తోటి కార్మికుల దృష్టికి తీసుకురాదలుస్తున్నాం.

ప్రస్తుతం యున్న వర్కర్ల యూనియన్ నాయకత్వం కార్మికులప్రయోజనాలను కాపాడలేకపోయింది. గత పదిసంవత్సరాలుగా యూనియన్ పనిచేయలేకపోయింది. విజయవాడ పట్టణంలో వున్న వెయ్యిమంది ప్రెస్ కార్మికులలోను దాదాపు ఒక వందమందికంటే సభ్యులను చేర్చలేనంతగా దిగజారిపోయింది. భారతదేశంలో రాజ్యాంగరీత్యా కార్మికులకు వున్న రహస్యబాలెట్ ఎన్నికను అమలుపరచమని కోరిన మా న్యాయమైన కోర్కెను నిరాకరించారు. ఇదేయూనియన్ లోగడ రహస్యబ్యాలెట్‌ద్వారా ఎన్నికలు నిర్వహించినసంగతికూడా దృష్టికి తీసుకువచ్చాం. అయినా, మా న్యాయమైన కోర్కెను మన్నించలేదు. దానితో విధిలేక వాకౌట్ చేయవలసి వచ్చింది. అందుకు తోటికార్మికలోకం నిరసించాలని కోరుతున్నాం. ప్రస్తుత యూనియన్, కార్మికుల సామాన్యశ్రేయస్సుకు విరుద్ధంగా నడిచింది. ఇప్పటికీ నడుస్తున్నది. అందుకు ప్రెస్ కార్మికుల శ్రేయస్సుదృష్ట్యా యింకొక యూనియన్‌స్థాపించుకోవలసినఅవసరం ప్రస్తుత యూనియన్ కలుగజేస్తున్నది. అందుకు ప్రెస్ కార్మికులు తమ న్యాయమైన హక్కులను సాధించుకొనుటకు వేరే యూనియన్ కావాలని అభిప్రాయపడుతున్నాం. వాకౌట్‌లో పాల్గొన్న సభ్యులలో కొంతమంది యీ ప్రకటన చేస్తున్నారు.

మండల కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవం

అద్దంకి, డిశంబరు 22:— ఒంగోలు తాలూకా అద్దంకి మండలకాంగ్రెస్ కార్యాలయం అద్దంకి పట్టణంలో శ్రీ కురిచేటి సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం జరిపారు. జాతీయ పతాకాన్ని శ్రీ చెరుకూరి వెంకటేశ్వర్లు ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో పెక్కుమంది స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు కాంగ్రెసు విధానాలు, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపనులు వివరించారు. శ్రీ రంగనాయకులు వందనసమర్పణతో సభ ముగిసింది.

రచ్చకెక్కే వారిచర్య సమర్థనీయంకాదు

కాంగ్రెసువాదులకు శ్రీ పళ్ళంరాజు హెచ్చరిక

(మన విలేఖరి)

తణుకు, డిసెంబర్ 25:— సంజీవయ్య మంత్రివర్గంపై వచ్చిన ఆరోపణలను తప్పక విచారణచేయాలనీ, అందు నొప్పె ఆరోపణలు రుజువుచేస్తే రాజకీయ జీవితాన్ని విరమించగలనని, దానితోపాటు అంతకు ముందుగా మూడు ఏండ్లు అధికారం చేసిన మంత్రివర్గ చర్యలను కూడా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజుగారు విచారణ చేయాలని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సృష్టీకరించారు.

తణుకు క్లబ్‌లో జరిగిన బహిరంగ సభలో నిన్న ఉపన్యసిస్తూ శ్రీఅల్లూరి పై విధంగా చెప్పారు. తణుకు పంచాయితీ అధ్యక్షులు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గారు పంచాయతీ తరపున ముఖ్యమంత్రి డి. సంజీవయ్యగారికి సన్మానపత్రం సమర్పించారు. పంచాయతీ సావనీర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. వంకెబొద్దు సుబ్బారావుగారు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి కాంగ్రెసు సేవకుల తరపున యువటూరి వీరభద్రరావుగారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు పళ్ళంరాజుగారికి సన్మానపత్రాలు సమర్పించారు. హరిజనకాంగ్రెసువారుకూడసన్మానపత్రం యిచ్చారు.ముఖ్యమంత్రి సంజీవయ్యగారు సభకుఅధ్యక్షత వహించారు. ప్రారంభంలో అల్లూరి సత్యనారాయణరాజుగారు ఇలా అన్నారు:

''తణుకు భావసంఘర్షణకుపుట్టినిల్లుగా అతిరారు తోంది. కాంగ్రెసులో భావసంఘర్షణ యిప్పటవే జరిగేది. తిరిగి ఈ రోజున యిక్కడ సమాధానం చెప్పవలసి వస్తోంది. అది తణుకుకు ప్రాధాన్యత. నేడు భావసంఘర్షణ అన్ని రాష్ట్రాలలోను గలదు. కార్యక్రమ విధానం, రాజకీయ విధానంలో, అనుసరణలో, ఆచరణలో భావసంఘర్షణ ప్రజాస్వామ్యంలో మనవలసిందే. అయితే మనరాష్ట్రములో అందుకు విభిన్నంగావున్నది. సంవత్సరము క్రితం నాయకత్వమును గూర్చి తగాయిదాలు వచ్చినపుడు నావల్ల సంఘర్షణ రాకుండా నేను తప్పుకొన్నాను. మేధావి, నాయకుడుగా, ఉత్తమ సేవకుడుగా సంజీవయ్యను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నాము. ఆయన హరిజనుడు కావటం మరొక సుగుణమయింది. ఆరునెలలు కాకుండానే ఆయన మంత్రివర్గంపై ముఠాకట్టినారు. లోగడ అనుభవంలో మన కాంగ్రెసు వ్యతిరేకులు మనపై ప్రచారం చేయుటంకద్దు. అయితే మనలోనే కలహించేడం వలన మన కాంగ్రెసు విచ్చిన్నమునకు దారితీయగలదు. కాంగ్రెసు సంఘ నియమావళి ప్రకారం ఒక వర్గం కట్టుటగాని, సమావేశం అగుటగాని అవకాశంలేదు. పళ్ళంరాజుగారువయోవృద్ధుడు.నిష్కళంకదేశభక్తుడు. మంత్రిస్థానమునకుఆశపడకకాంగ్రెసు సేవచేస్తూ వచ్చారు.శ్రీసంజీవయ్యఈయనునకోరి మంత్రిగా చేర్చుకొన్నారు. తిరిగి పేచీలు వచ్చినపుడు అందరు ఏకగ్రీవంగా పళ్ళంరాజుగారు కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉండగలందులకు కోరుకొన్నారు. నేను గాని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నరోత్తమ రెడ్డిగాని సంజీవయ్యగారిని బలపర్చడమే నేరముగా ఎంచి నరోత్తమరెడ్డి పనికిరాడని కొంతమంది ముఠాకట్టారు. ఆయన కూడా సంఘ అభివృద్ధికోరి అధ్యక్ష స్థానమునుండి తప్పుకొన్నారు. మంత్రివర్గంపై ముఠాకట్టినవారే పళ్ళంరాజుగారిని అధ్యక్షులుగా వుండమని కోరారు. మేము అందుకు అంగీకరించాం. అయినప్పటికీ పత్రికలలో చూస్తున్న వాటిప్రకారం మంత్రివర్గంపై వ్యతిరేక ప్రచారం, వంతకాల ఉద్యమం, నేరారోపణల ప్రచురణ ముఠా పద్ధతి అని నా అభిప్రాయం. ప్రజాస్వామ్యంలో రహస్యం వుండనవసరంలేదు. అయితే వరదలు వచ్చినపుడు వరదలలోతుక్కు,చెత్త,కల్మషము,శవములు,కళపవగైరా అన్నియువస్తాయి. నీరు మాత్రం కలుషిత మవదు. అలాగే యిన్ని సంఘర్షణలలో కాంగ్రెసు మాత్రం బలహీన పడదు. అభివృద్ధి చెందుతూనే వుంటుంది. వరదలకు కట్టలుకట్టి నీటిని సముద్రంలోకి మళ్లించే టట్లుగా కాంగ్రెసులో వచ్చే ఈ ఘర్షణలకు కట్టలు ఏర్పరచి క్షాళనంచేసి తప్పుచేసిన వారిని శిక్షించి కాంగ్రెసు ను అభివృద్ధి పర్చాల్సిన అవసరం గలదు. అందుకు కాంగ్రెసు కార్యకర్తలు పూనుకోవాలి. దానికి పళ్ళంరాజుగారికి సర్వాధికారాలుయిస్తూ వారికి మీసహకారాన్ని యివ్వండి. స్వార్థబుద్ధితో వున్నవారిని శిక్షించినప్పుడే ప్రజాస్వామ్యం వృద్ధి పొందుతుంది.

నేతాజీ సుభాస్‌చంద్రబోసు జీవితము రచించిన శ్రీ యర్రమిల్లినరసింహారావు సులభరైటులో వ్రాయుగలిగిన రచయిత. అనేక యితర గ్రంథములు రచించిరి. వీరు యింకను హెచ్చుగా గ్రంథములు రచించి మన ప్రజానీకమును సేవచేయుగలరని ఆశీర్వదిస్తున్నాను.

ముఖ్యమంత్రి సంజీవయ్య ఉపన్యసిస్తూ స్థలమహాత్మ్యము తణుకులో గలదని, కాంగ్రెసులో భావసంఘర్షణ ప్రారంభంలో తణుకులోనే జరిగినదన్నారు.

కర్నూలులో ఒకస్థలమును గూర్చి చెప్పి, వారు కుందేలును, కుక్క తరుముతోంటే ఆస్థలము వద్దకు వచ్చేసరికి కుందేలు ఎదురు తిరిగి కుక్కను తరిమేదట. ఎన్నికలు దగ్గరకు వస్తున్నప్పుడు పేదప్రజలకు సహకరించుట మాని ఈవివాదములుపడుట మనకునష్టం. ఎన్నికలలో వోట్లు అడిగితే ఆప్రజలు మనలను నిరసించగలరు. అందుచే కాంగ్రెసు కార్యకర్తలయిన మీరందరు పేదల కష్టములను తెలుసుకొని వారికి సహకరించేందుకు కృషిచేయండి. ఉంగుటూరులో మార్చినెలలో అఖిలభారత సర్వోదయ సమ్మేళనం జరుపుటకు మూర్తిరాజుగారు పూనుకొన్నారు. రాజేంద్రప్రసాద్, నెహ్రూ యితర సర్వోదయ నాయకులు రాగలరు. అందుకు మీరందరు సహకరించండి. హరిజనులకు బంజర్లు పట్టాలు యిచ్చేందుకు వెంటనే కృషిచేస్తామన్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు పళ్ళంరాజుగారు ప్రసంగిస్తూ కాంగ్రెసు సేవకులు కోరినట్లు వచ్చే ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించగలమన్నారు. అఖిలభారత కాంగ్రెసు సంఘము మన రాష్ట్ర అభిప్రాయాన్ని కూడ కోరినది మీసంఘము అన్నియు మాతో సహకరించి మీరు కోరిన అభ్యర్థులను సూచిస్తే ఆసలహాలను పాటించగలము. మంత్రివర్గంపై నేరారోపణల పట్టీని యివ్వగలమని నవంబరు నెలలో అన్నారు. ఇంతవరకు యివ్వలేదు. మొన్న సంజీవరెడ్డిగారు వచ్చినపుడు కూడ 4 రోజులలో ఆనేరారోపణలను యివ్వగలమని యివ్వకుండా పత్రికలలో ప్రకటించుట కాంగ్రెసుకు ద్రోహమవుతుంది. కాంగ్రెసుమీద అభిమానంలేని కాంగ్రెసువారు పరకాయ ప్రవేశంచేసి, కాంగ్రెసు వ్యతిరేకుల పద్ధతిలో పత్రికలకు ఎక్కిస్తున్నారు. వీరిని కనిపెట్టవలసిన అవసరం గలదు. పేచీలను, మంత్రివర్గ లోపాలను మనం యింటిలోనే సవరించుకొందామని అనుకున్నాము. అది వదిలి వేసి పత్రికలకు ఎక్కారు. వీరి పేరుకూడా ప్రకటిస్తే బాగుండేది. వీరు కాంగ్రెసును నాశనం చేసేవారని నా అభిప్రాయం. బ్రహ్మానందరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు, నేను కలసి వాటిని పరిష్కరించాలని ఆదిలో అన్నారు. వాటిని యింతవరకు నానమక్షమునకు రాకుండానే పత్రికా ప్రకటనలో నేరారోపణ పట్టీనిచ్చారు. ఇది సహించరాని పద్ధతి, అల్లూరిపై నిందలను ఆక్రోశంతో చేశారు. అది సరిఅయిన పద్ధతికాదు. తప్పు చేసినవారిని తొలగించవచ్చు. ఆది బుజువుచేయకుండా నిందారోపణలతో పత్రికా ప్రకటన చేయువారు సంఘ ద్రోహులుగా పరిగణించాలి. వారిని తప్పక శిక్షించాలి. అందుకు మీఅందరి సహకారం లభిస్తుందని ఆశిస్తున్నాను. 52లో కలతలువడి చాల పోగొట్టుకున్నాం. తిరిగి కలతలు పడుట ధర్మంకాదు. కాంగ్రెసు కార్యకర్తలయిన మీరందరూ సరిదిద్దాలి. ఇప్పుట మీ హరిశ్చంద్రప్రసాద్ గారు మీప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నారు. ఇంకను హెచ్చుగా ప్రజాసేవ చేయగలరని, పెద్దహోలును ఆయన వాగ్దానం చేసినట్లుగా త్వరలోనే నిర్మించగలరని ఆశిస్తున్నాను.

హరిశ్చంద్రప్రసాద్‌గారు అభివందనము అర్పించి- విందుయిచ్చారు.

తాడేపల్లిగూడెంలో విద్యాసంస్థలు

నిర్వహణకు మునిసిపాలిటి సంసిద్ధత

తాడేపల్లిగూడెం, డిశంబరు 21:— ప్రస్తుతం జిల్లాపరిషత్తు నిర్వహణలో ఇక్కడ వున్న ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు సత్రవు, మొదలైన సంస్థలు, వాటిని ఆనుకుని వున్న ఖాళీస్థలాలు, టౌన్ మార్కెట్టు నిర్వహణను ఈ మునిసిపాలిటీకి బదిలీచేసే ట్లయితే, మునిసిపాలిటీ అప్పగించుకుని, నిర్వహించుటకు అంగీకరిస్తూ మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో డాక్టరు కోడే వెంకటరావు అధ్యక్షతను తీర్మానించింది.

ఈ విషయంలో తగు చర్యలు తీసుకునే నిమిత్తం చైర్మన్, కమీషనరు, కౌన్సిలర్ శ్రీ ఉన్నమట్ల అప్పారావుగార్లతో ఏర్పడిన కమిటీకి అధికారం యివ్వటం జరిగింది.

పబ్లిక్‌హెల్తు సిబ్బంది, మీనియల్ సిబ్బంది, ఆఫీసు పబ్లిక్‌హెల్తు యిన్‌ఫీరియర్, సుపీరియర్ సిబ్బందికి దుస్తులవసరముయినిమిత్తం రు2000లు మంజూరు చేస్తూ తీర్మానించారు.

శ్రీయుతులు కర్రి సోమేశ్వరరావు, మొక్కరాల రామారాయుడు గార్లను ఎద్దుల కొనుగోలుకు నియమిస్తూ తీర్మానించారు.

మునిసిపల్ ప్రాంతంలో మంచినీటి చెరువులు అభివృద్ధికిగాను రు 9,975— ల మేరకు అంచనా ఖర్చును ఆమోదించారు. ఇతర అంచనాలు రు 2,430— మేరకు ఆమోదించారు.

గజ్వేల్ తాలూకా స్వతంత్ర పార్టీ

హైదరాబాదు, డిసెంబరు 22:— గజ్వేలు తాలూకా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ కె. నారాయణరెడ్డి అధ్యక్షతను దాచారం గ్రామంలో సభ జరిగింది. స్వతంత్ర పార్టీ గ్రామ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీయుతులు వేముల బాలకోటయ్య, అధ్యక్షుడు, వేముల పెదసత్యం ఉపాధ్యక్షుడు, వేముల వెంకటనారాయణ కార్యదర్శి, వేముల సత్యం సంయుక్త కార్యదర్శి, కె. పెంటయ్య కోశాధికారి.

వైకుంఠద్వాదశికి ప్రత్యేక కార్యక్రమం

విజయవాడ, డిశంబరు 26:— విజయవాడ ఆకాశవాణి కేంద్రంవారు వైకుంఠద్వాదశిసందర్భంగా డిశంబరు 29 (గురువారం) నాడు ఉదయం 6—40 గంటలకు వెంకటేశ్వర సుప్రభాతం వినిపిస్తారు. ఉదయం 7—15 గంటలకు ప్రకటించిన కార్యక్రమం బదులు వేంకటేశ్వరస్వామివారి సేవకాళ పద్ధతులు శ్రీ రామానుజాచార్యులవారు ఏర్పాటుచేసిన క్రమపద్ధతిన రూపకంగా వినిపిస్తారు. శ్రీయుతులు టి. కె. వి. ఎన్. సుదర్శనాచార్య, పి. వి. అనంతశయనం అయ్యంగారు, పి. సీతారామయ్య, కె. వి. ఎన్. కుటుంబరావు, శ్రీమతి టి. హేమలతగార్లు పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ పి. శ్రీనివాసన్ నిర్వహిస్తారు.

స్త్రీ ఆర్గనైజర్ల శిబిరం తిరువూరులో ఏర్పాటు

గుంటూరు, డిసెంబర 26:— భారత సేవక్‌సమాజ్ ఆర్గనైజర్ల ప్రాంతీయ శిబిరం స్త్రీలకు తిరువూరులో 1961 జనవరి 2 వ తేదీనుండి జరుగుతుందని, శిక్షణపొందే అభ్యర్థినులు తిరువూరుకు జనవరి 1 నాటికి చేరుకోవాలని ఆర్.సి.సి. కార్యదర్శి వ్రాస్తున్నారు.

రష్యాలో రాష్ట్రపతి అనుభవాలు

ఏలూరుసభలో శ్రీ పళ్ళంరాజు వివరణ

ఏలూరు, డిసెంబరు 25:— ఆంధ్రప్రదేశ్ అటవీశాఖామంత్రి శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు నిన్న ఇక్కడ రైతుల సమావేశంలో ప్రసంగిస్తూ, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ తమ సోవియెట్ యూనియన్ పర్యటన సందర్భంలో గమనించిన ఒక విశేషాన్ని తెలియచేశారు.

తమ రష్యాపర్యటనను ముగించుకొని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ హైదరాబాద్ వచ్చినపుడు రష్యాలోని పరిస్థితు లెలాగ వున్నాయని శ్రీ పళ్ళంరాజు అడుగగా ఆయన ఇలాగ చెప్పారట: ''రష్యాలో ప్రజలు ముఖంగా సంతృప్తితో వున్నట్లు కనబడ్డారు. అయితే నాయకులు ఏ క్షణానికి ఏమవుతుందో అనే భయంతోతిరుగుతున్నారు. భారతదేశంలో ఇందుకు విరుద్ధంగా ఉంది. ప్రజలు అసంతృప్తితో అసౌఖ్యంతో దిగులుబడి తిరుగుతుంటే, వారి నాయకులు ఏవిధమైన బాధలు లేకుండా తలెత్తుకొని ఆకాశాన్ని చూస్తూ తిరుగుతున్నారు.''

తెలుగు - కన్నడ భాషలకు ఏక లిపి

శ్రీ సంజీవరెడ్డి సుముఖత

(ఒక విలేఖరి)

మైసూరు, డిశంబరు 23:— అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి 20న మైసూరు పౌర సభాభవనంలో జిల్లా కాంగ్రెసు ఆధ్వర్యాన యేర్పాటైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ తనకు కన్నడభాషలో మాట్లాడడానికి రాకపోయినా యితరులుమాట్లాడితే అర్థమవుతుందనిచెప్పారు. ఈ రెండు భాషల లిపులకు అత్యంత సామీప్యమున్నదని రెండింటికీ ఏకలిపి తేవడానికి చేస్తున్న కృషికి తానుస్వాగతమిస్తున్నానని అన్నారు. త్వరలోనే యిది కార్యరూపం దాల్చాలని కోరారు.

పుర సభాధ్యక్షుడు శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు. మైసూరు మంత్రులు శ్రీ టి. మరియప్ప, శ్రీ కడిదాల్ మంజప్పగార్లు కూడా సభకు హాజరైనారు.



అమర్ సూప్రవైట్
బాగా తెలుపుచేయును.

నూత్న జీవితం
నూత్న అవసరాలు
ఈమెకు పుష్టినిచ్చుటకు ఒక చక్కని టానిక్ ఎంతైనా అవసరము త్రాగడానికి రుచికరంగా ఉంది. వినో మాల్టు దేహానికి పోషకశక్తిని సమకూర్చి, ఆకలిని పెంపొందించి, జీర్ణశక్తిని వృద్ధి చేసి, ఆరోగ్యమును బలపరుస్తుంది. గర్భవతులకు, బాలింతలకు కూడ సమానంగా పని కొస్తుంది.
వినో మాల్టు
బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ. లిమిటెడ్

ఈ దేశములో అమ్మబడుతున్న టూత్ బ్రష్‌లు దాదాపు అన్నీ భారతదేశములో తయారుచేయబడుతున్నాయి
ఆర్యన్
భారతదేశములోకెల్ల అత్యుత్తమమైన టూత్ బ్రష్


బాగా బాగా శుభ్రపరుస్తుంది
చాల కాలము మన్నుతుంది
బరువుగా మరియు
తెమ్మగా ఉండదు
పూర్తిగా స్టెరిలైజ్ చేయబడినది
ఏంకర్ గ్రిప్
సరియైన ఆకారము
పెద్దవారికి స్టాండర్డ్ సైజులోను మరియు పిల్లలకు ప్రత్యేక సైజులోను లభిస్తున్నాయి. ఆకర్షణీయమైన ప్లాస్టిక్ పెట్టెలో లభించే డీంక్స్ రకపు బ్రష్‌ని చూపెట్టమనండి.
Aryan Regd

క్రీడాలోకం:

హైదరాబాద్ జట్టుకు బాడ్మింటన్ టైటిల్

'నువ్వా నేనా' అన్నంత తీవ్రంగా సాగిన పోటీలో ఆంధ్ర ఓటమి

హైదరాబాద్, డిసెంబర్ 28:—

జాతీయ బాల్ బాడ్మింటన్ ఫైనల్సు పోటీలో హైదరాబాద్ జట్టు నిన్న సాయంత్రం ఆంధ్ర జట్టును 3-1 ఆటలలో ఓడించి రెండేండ్ల అనంతరం పర్ అల్లాడీ రోలింగ్ ట్రాఫీని తిరిగి కైవసం చేసుకున్నది.

దీనికి ముందు ఉదయం జరిగిన ఒక పోటీలో గతయేడాది ట్రాఫీ విజేతలైన ఆంధ్రఆటగాళ్ళు రెండు వరుస గేములలో మద్రాసు జట్టును ఓడించారు.

లీగ్ ప్రాతిపదికపై జరిగిన ఈ పోటీలో ఆంధ్ర, హైదరాబాద్, మద్రాసుజట్లకు సమానంగా 9 పాయింట్లు రావడం వల్ల 'టై' ఏర్పడి తిరిగి విడి విడివిడిగా ఈ మూడు జట్లమధ్య పోటీలు నిర్వహించబడ్డాయి. ఆంధ్ర జట్టు మద్రాసును ఓడించగా, హైదరాబాద్ జట్టు ఆంధ్రను ఓడించి ట్రాఫీ తన వసం చేసుకున్నది.

నిజానికి ఈ ట్రాఫీ గెలుచుకోవడం హైదరాబాదు జట్టుకు కొత్త విషయంకాదు. 1956, 1957, 1958 సంవత్సరాలలో వరుసగా ఈ ట్రాఫీ వీరికే లభించింది. అయితే, గత ఏడాది ఆంధ్రజట్టు చేతుల్లో ఓడిపోయి ట్రాఫీని పోగొట్టుకోవడం జరిగింది.

హైదరాబాదులో జరిగిన ఈ ఆరవ జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలలో మొత్తం 11 రాష్ట్రాలవారు పాల్గొన్నారు. పోటీలు లీగ్ ప్రాతిపదికపై నిర్వహించబడ్డాయి. పైన పేర్కొనినట్లు లీగు పోటీలు ముగిసేసరికి ఆంధ్ర, హైదరాబాద్, మద్రాసు, జట్లకు సమానంగా 9 పాయింట్లు రావడంతో బాడ్మింటన్ ఫెడరేషన్ కౌన్సిల్‌వారు నాకౌట్ పద్ధతిపై ప్రథమ, ద్వితీయ స్థానములను నిర్ణయించడానికి నిశ్చయించారు. 'డ్రా' లో హైదరాబాద్ జట్టు సరాసరి ఫైనల్సు చేరుకొన్నది. ఆంధ్రజట్టు మద్రాస్‌ను ఓడించి ఫైనల్సు చేరుకొన్నది.

మొదట్లో ఆంధ్ర ఆటగాళ్ళు మంచి సామర్థ్యాన్ని ప్రదర్శించి బాగానే ఆడారు. నిజానికి ఈ పోటీలలో మొదటినుంచీ కూడా ఆంధ్ర జట్టు ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొని వారి "ఫేవరిట్" జట్టుగా మన్ననలు పొందింది. దీనికి తగినట్లుగానే ఆంధ్ర ఆటగాళ్ళు తమ నైపుణ్యాన్నంతటినీ ప్రదర్శించి, ప్రేక్షకులకు ఏవిధమైన ఆశాభంగంగాని కలిగించకుండా ఫైనల్సులో మొదటి ఆటను 29—19 పాయింట్లతో అవలీలగా గెల్చుకున్నారు. కాని రెండవఆటలో అదృష్టం కలిసిరాలేదు. హైదరాబాద్ జట్టు తీవ్రమైన ప్రతిఘటన ప్రదర్శించి కేవలం ఒకే ఒక్క పాయింటు తేడాతో ఆట గెల్చుకుంది. ఆంధ్రజట్టుకు 20 పాయింట్లురాగా, హైదరాబాద్‌జట్టుకు 21 పాయింట్లు వచ్చాయి.

ఇక మూడవ ఆట నువ్వా నేనా అన్న ధోరణిలో ఎంతో తీవ్రస్థాయిలో సాగింది. మొదట్లో ఆంధ్ర ఆటగాళ్ల ధాటినిచూసి హైదరాబాద్ అభిమానులు తమజట్టు ఓడిపోయినట్టే అని నిరాశ ప్రకటించారు. ఆంధ్ర ఆటగాళ్ళు ఎంత అద్భుతంగా ఆటసాగించారంటే బంతిమీద బంతి అక్షరాలా బాణాల్లా కురిపించి ప్రత్యర్థులకు కష్టంకూడా నిలువద్రొక్కుకోకుండా శరవేగంతో స్కోరును పెంచుకుపోయారు. ఒకస్థాయిలో స్కోర్ 21—9 వరకు పెరిగి హైదరాబాద్ ఆటగాళ్ళు పూర్తిగా అడుగున పడిపోయారు. కాని ఆ తర్వాత ఓవర్‌లో పరిస్థితి పూర్తిగా తలక్రిందులయిపోయింది. హైదరాబాద్ ఆటగాళ్లు దెబ్బతిన్న సింహాల్లా ఆట సాగించి రెండు ఓవర్లలో సమాన స్థాయి జేరుకున్నారు.

ఎప్పుడైతే ఇది జరిగిందో హైదరాబాద్ జట్టును ఆ తర్వాత మరేదీ కూడా అడ్డగించలేకపోయింది. ఆట చివరి నిమిషాల్లో మహాద్భుతంగా వారు ఆట సాగించి, ప్రేక్షకులు ముగ్ధులయేటట్టు చిత్రవిచిత్రమైన రీతులతో బంతులు కొట్టి ఆంధ్ర ఆటగాళ్లను పూర్తిగా చిత్తుచేశారు.

మూడవ ఆటలో సెంటర్ ఆటగాడు శ్రీ పిచ్చయ్య అక్షరాలా విశ్వరూపం ధరించి తన పేరుకు తగినట్టుగా బ్రహ్మాండంగా ఆట సాగించాడు. వచ్చే బంతులను సునాయాసంగా అందుకుంటూ, ప్రత్యర్థులను దెబ్బమీద దెబ్బ కొడుతూ మొత్తం కోర్టు అంతటా అతడు కలయద్రొక్కేశాడు.

ఆంధ్ర జట్టులో రైట్ బ్యాక్ శ్రీ భావనారాయణకూడా ఎంతో సమర్థతతో ఆట సాగించాడు. పిచ్చయ్య తర్వాత 'బెస్ట్ సెంటర్'గా అతడు తన ప్రతిభను నిరూపించుకున్నాడు. లెఫ్ట్ ఫ్రంట్ శ్రీ వేణుగోపాలరావు కూడా ఎంతో ప్రతిభావంతంగా ఆడారు. నెట్టుదగ్గర బంతులు కొట్టడంలో ఆయన చిత్ర విచిత్రమైన ఫణితులు ప్రదర్శించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్‌సాచార్ బహుమతులు పంచిపెట్టారు.

బాడ్మింటన్ ఆటలో 'వెటరన్స్' అయిన మైసూరు ఆటగాడు శ్రీ ఎస్. శంకరన్, ఆంధ్ర ఆటగాడు శ్రీ నరసింహారావుగార్లకు ఈ సందర్భంలో బాడ్మింటన్ ఫెడరేషన్‌వారు 'ప్రత్యేకం' సన్మానం జరిపి గౌరవించారు. గవర్నర్ శ్రీ పవార్ వారికి దుశ్శాలువలు బహూకరించారు.

ఆటగాళ్ళ పేర్లు: హైదరాబాద్ జట్టు: అహమ్మద్ హుస్సేన్, ఇక్బాల్, పిచ్చయ్య, వజీద్ పాషా, అఫ్జల్; ఆంధ్ర జట్టు: ఎస్. వేణుగోపాలరావు, మల్లయ్య, ఆర్. సూర్యనారాయణ, డి. భావనారాయణ, ఆర్. ఎ. అప్పారావు.

1960లో అమెరికా ఎగుమతులు

59 లోకంటె 20 వంతులు ఎక్కువని వెల్లడి

న్యూయార్కు, డిసెంబరు 27:—
1959 లోకంటె అమెరికా ఎగుమతులు 1960 లో నూటికి 20 వంతులు ఎక్కువని 'ఫార్చ్యూన్' పత్రిక నిన్న ప్రకటించింది. అమెరికా ఆర్థికాభివృద్ధి గురించి వ్యాఖ్యానిస్తూ ముందు ముందు ఒకటి రెండు సంవత్సరాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగే అవకాశం గలదని ఈ పత్రిక పేర్కొన్నది. పశ్చిమ యూరప్ దేశాలలో కూడా అభివృద్ధి ఎక్కువయినదని, ఒక్క బ్రిటన్ ఆర్థిక వ్యవస్థలోనే బలహీనత గలదని ఈ పత్రిక వ్యాఖ్యానించింది.

ఆంధ్ర కేరళ జట్లమధ్య గుంటూరులో జరిగిన దక్షిణమండల రంజీ ట్రాఫీ క్రికెట్‌పోటీలో మొన్నటిదినం సెంచరీసాధించిన కేరళ ఆటగాడు బాలన్ పండిట్.

అల్జీరియాలో సంఘర్షణలు

ఒక యూరోపియన్‌ను ముస్లిం ప్రదర్శకులు రాళ్లతో కొట్టి చంపినట్టు వార్తలు

ఓరాన్, (అల్జీరియా) డిసెంబర్ 26—

అల్జీరియాలో నిన్న రాత్రి, నేటి ఉదయం, ముస్లిముల ప్రదర్శనల ఫలితంగా జరిగిన సంఘర్షణలలో కనీసం ముగ్గురు గాయపడ్డారనీ, ఒక యూరోపియన్‌ను ముస్లిములు రాళ్లతో కొట్టి చంపారనీ తెలియవస్తున్నది.

ఇక్కడ ముస్లిములు నివసించే ప్రాంతాలలో ముస్లిం ప్రదర్శకులకూ, ఫ్రెంచిరక్షణదళాలకూ మధ్య తుపాకి కాల్పులు జరిగాయి. నగరవీధులలో మిద్దెలపై నిల్చిన ముస్లిములు ఫ్రెంచిదళాలపై తుపాకులు పేల్చడంతో సంఘర్షణ ప్రారంభమైంది.

నేటి ఉదయం ఒక యూరోపియన్ యింటి నుండిబయటుదేరి పనికివెడుతూఉండగా, త్రోవలో ముస్లిములు అతనిని రాళ్ళతోకొట్టి చంపారు. యూరోపియన్ భార్య భర్తకు సహాయం చెయ్యడానికి రాగా, ముస్లిములు ఆమెను కూడా రాళ్ళతో కొట్టి గాయపరిచారు.

రక్షణ దళాలను మరింత పటిష్ఠం చెయ్యడానికి అధికారులు తగిన చర్యలు గైకొంటున్నారు.

నిన్నరాత్రిజరిగిన సంఘటనం ఫలితంగా ఉద్రిక్తపరిస్థితి మరింత తీవ్రరూపం ధరించింది.

ముస్లిముల యిండ్లకు యిరుగు పొరుగున నివాసం ఉంటున్న అనేకమంది యూరోపియన్లు తమ యిండ్లను ఖాళీచేసి వెళ్ళారు.

నేటి మధ్యాహ్నం ముస్లిం వర్తక వర్గాలలో సమ్మె వాతావరణం తలెత్తుతువు సూచనలు కనుపించాయి.

జనవరి 15 న అరబ్‌లీగ్ విదేశాంగమంత్రుల అత్యవసర సమావేశం

అల్జీరియా, పాలస్టీన్ సమస్యలను చర్చించడానికి జనవరి 15 న అరబ్ లీగ్ తన సభ్యరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నేడు కైరోనుండి వెలువడిన ఒక ప్రకటన ద్వారా తెలియవస్తున్నది.

అల్జీరియాకు స్వయంనిర్ణయాధికార ప్రతిపత్తినిస్తూ, మిత్రరాజ్య సమితి చేసిన నిర్ణయాన్ని గుర్తించక, యుద్ధాన్ని కొనసాగించడానికి ఫ్రాన్సు పట్టుపట్టడంవల్ల ఫ్రాన్సుపట్ల ఎట్టి వైఖరిని అవలంబించాలన్న విషయంలో అరబ్‌దేశాల విదేశాంగమంత్రులు ఈ సమావేశంలో ఒక ఐక్యనిర్ణయానికి రాగలరని కూడా తెలుస్తున్నది.

అల్జీర్సు వార్త

ఫ్రెంచి సైనిక దళాలు అల్జీర్సులో 344 మంది తిరుగుబాటుదారులను చంపడమో, లేక ఖైదుచేయడమోజరిగినట్లు ఫ్రెంచిసైనికకార్యాలయం నేటిరాత్రి ఒక ప్రకటనలో తెల్పింది.

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రకటన

అల్జీరియా యుద్ధాన్ని కొనసాగించడమో, లేక సమానతా ప్రతిపాదికపై డిగోల్ ప్రభుత్వంతో సంప్రదింపులు సాగించడమో, తప్ప దేశ సమస్యా పరిష్కారానికి మరొక గత్యంతరం మేదీ లేదని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది. జనరల్ డిగోల్ సూచించిన రెఫరెండం అల్జీరియా సమస్యా పరిష్కారానికి మరో కొత్త అవరోధం కాగలదని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

శ్రీ నిజలింగప్ప

బెంగుళూరు, డిసంబరు 26:—
కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడైన శ్రీ ఎస్. నిజలింగప్ప భావనగర్ కాంగ్రెస్ మహాసభకు హాజరు కావడంలేదు. గతవారంలో ఆయన ఎముక విరిగిన కారణంగా ఆరువారాలపాటు విశ్రాంతి తీసుకోవలసిందని వైద్యులు సలహా ఇచ్చారు.

ఇండియా రైల్వేలకు విదేశాలనుంచి ఉక్కు

11 దేశాలకు ఆర్డర్లు

ఢిల్లీ, డిసెంబరు 26:—
రైలు ఇంజన్‌లు, రైలు పెట్టెలు, వంతెనలు ఇంకా ఇతరమైనవాటి నిర్మాణానికి అవసరమైన 95వేల టన్నులకు పైగా ఉక్కును సరఫరాచేయడానికిగాను ఇండియా రైల్వేశాఖ 11 దేశాలకు ఆర్డర్లిచ్చినది.

1961—62 లో బ్రిటన్, ఫ్రాన్సు, నార్వే, స్వీడన్, ఇటలీ, బెల్జియం, హాలెండ్, పశ్చిమ జర్మనీ, స్పెయిన్, అమెరికా, జపాన్ దేశాలనుంచి ఉక్కు దిగుమతి కానున్నది.

ఈ ఆర్డర్లిచ్చినవాటిలో వివిధ పరిమాణాలు, వివిధరకాల వస్తువులు 700 దాకా వున్నవి. దేశీయంగా ఇవి తయారుచేయడానికి వీలుకానట్టివి. శక్తి ఉన్నప్పటికీ తగినంతగా లేనట్టివి. దిగుమతి అయే ఉక్కుధర టన్ను 675 రూపాయలదాకా వుండవచ్చు.

ఇండియాలో ఉక్కు కర్మాగారాలు పూర్తిగా పనిచేయడం ప్రారంభించి, వివిధ పరిమాణాలు వివిధరకాల వస్తువుల తయారు జరిగినప్పుడు దిగుమతుల అవసరం తగ్గవచ్చు. ఇది మూడు నాలుగు సంవత్సరాలలో సంభవం.

మరొక క్రిమి సంహారక ఔషధం

మాస్కో, డిసెంబరు 26:—
సిమ్‌ఫెరోపోల్ ఉపాధ్యాయ శిక్షణ సంస్థలో విద్యార్థినిగా వున్న నాద్యా సొగోల్యకినా ఎనిమిది మాసాల నుండి, నెత్తురులో క్రిమి దోషం మూలంగా మంచం పట్టింది. అప్పుడు, స్వెర్డ్‌లోవ్‌స్క్ ఔషధ కర్మాగారం తయారుచేసిన ఒక మందును తెప్పించి ఇవ్వగా ఆమె జబ్బు పూర్తిగా నయమైంది. 'ఏరిత్రో మైసిన్' అనే యీ కొత్త క్రిమి సంహారక ఔషధం ఎలాంటి క్రిమిదోషాలనైనా నయం చేయగలదు. ప్లూరసీ, న్యుమోనియాల వంటి రోగాలను కుదర్చగలదు. ఈ మందు అనేకమంది రోగులకు గుణమిచ్చింది.

ప్లాస్టిక్ లెన్స్‌తో దృష్టి ప్రదానం

మాస్కో, డిసెంబరు 26:—
లీనా పెట్రోవా అనే బాలికకు తొంబేళ్ల వయస్సప్పుడే ఒక కంటికి దృష్టి పోయింది. మవాషియాలోని ఒక వైద్య సంస్థలో నేత్రవైద్యుడు స్యాటొస్లావ్ ప్యొదొరోవ్ యీ కంటిపై ఆపరేషన్ చేసి, క్రిస్టలైన్ లెన్స్‌కు బదులుగా ప్లెక్సీగ్లాస్‌లెన్స్ అతికేడు. ఈ బాలిక యిప్పుడు ఆ కంటితో కూడా చూడగలుగుతోంది.

కంటి కట్లు తీసివేసిన వారంరోజుల తరవాత సగందృష్టి వచ్చింది. పన్నెండురోజుల తరవాత దాదాపు మూడువంతులు దృష్టి ఏర్పడింది.

1 జనవరి 1961 వ తేదీన నిడదవోలు స్వతంత్ర భవనమందు నిడదవోలు రాఘవ కళానిలయం ప్రథమ వార్షికోత్సవ మహాసభ జరుగుతుంది. ఈ మహాసభకు శ్రీ కొంపల్లె కామేశ్వరరావుగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు పట్వారి, పోకల, గోపరాజు వెంకటానందంగార్లు ఉపన్యసిస్తారు. అనంతరం వినోద ప్రదర్శనలు జరుగును.

విపణివీధి

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 27:—

వేరుశనగనూనె 240.86కిలోగ్రాములు కాండి	
కోరమాండల్	72.50 నుంచి 73 వరకు
సీసట్సు	70 నుంచి 70.50 వరకు
వేరుశనగనూనె 226.86 కిలో గ్రాములు	
మద్రాసు గిడ్డంగివద్ద బిళ్ళంగారెడి	435.00
తిరువత్తూరు ఆముదాలు	350.00
16.5 కిలోగ్రాముల డబ్బా క్వీన్ ఎం. ఎస్.	47.50
రాజా ఆరోస్	46.75
వేరుశనగకేకు	27.25

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 27:—
మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	134—50
సావరిన్	91—00
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, డిశంబర్ 27—

సావరిన్ (విల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్.ఎం.బంగారంరెడి 10 గ్రాములు	116.75
మూసాబంగారంరెడి 10 గ్రాములు	114.25
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	196.50
,, చిల్లరధర (10 గ్రాములు)	2.03

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 27:—

మాగాణి పెసలు బస్తా		44.50—44.00
(మెట్ట) పెసలు		46—00
నల్లపెసలు పీలాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

షెడ్యూల్డ్ ప్రాంతాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు వచ్చే జనవరి 10 వ తేదీనుంచి 24 వ తేదీవరకు అస్సాం 'నేఫా' ప్రాంతంలో పర్యటిస్తారు. శ్రీ యు. ఎన్. ఢేబర్ ఈ కమిషన్ అధ్యక్షుడు.







టెలిగ్రాం అంటే జరూరు అన్నమాట. అందుచేత పూర్తి చిరునామా వ్రాసి, టెలిగ్రాం తొందరగా చేరగలిగేటట్టు చూసుకోవాలి
చిరునామా పూర్తిగా లేకపోతే, టెలిగ్రాముల బట్వాడా ఆలస్యంకావచ్చు.
పైసలు ఆదాచేస్తూకూడా మీరు పంపే టెలిగ్రాములు ఆలస్యంగా అందకుండా చేసుకోవచ్చు. టెలిగ్రాం ఎవరికి పంపుతారో వారి చిరునామాకు బదులు టెలిఫోన్ నెంబరు వేస్తేసరి ఉదాహరణకు "జెనర్జీ టియఫ్ 31670, న్యూఢిల్లీ" అని చిరునామా వ్రాస్తే, ఆ టెలిగ్రాం ఢిల్లీ చేరగానే, టెలిఫోన్‌లో ఆ టెలిగ్రాంలోని సందేశం జెనర్జీకి చెప్పబడుతుంది.
చిరునామాలోని టెలిఫోన్ నెంబరు "టియఫ్ 31670" ఒకే ఒక మాటకింద పరిగణించబడుతుంది.

మీకు ఇతోధికంగా సేవచేయడానికి మాతో సహకరించండి
తంతి తపాలా శాఖ
DA 60/539



Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM
VIJAYAWADA & CHITTOOR.

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808413

ANDHRA PRABHA, VIJAYAWADA.

సంపుటి: 25 సంచిక: 359 ★ విజయవాడ 29-12-1960 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంటుల ద్వారా	ప్రదేశాలలో రూ. ర.	పోస్టుద్వారా రూ. ర.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

ఇండియా జాతకచక్రం

అలహాబాద్, డిసెంబరు 28:— తృతీయ పంచవర్ష ప్రణాళిక మన దేశపు జాతకచక్రం వంటిదని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రణాళికాభివృద్ధిని గురించి ప్రసంగిస్తూ అభివర్ణించారు. జాతకచక్రం ఒకానొక వ్యక్తి భవిష్యత్ జీవితాన్ని సూచించినట్లే తృతీయ ప్రణాళిక మన దేశపు భవిష్యత్తును సూచించగలదని ఆయన చెప్పారు.

సహారాలో ఫ్రెంచి అణ్వస్త్ర ప్రయోగం పట్ల ప్రపంచ రాజ్యాల నిరసన

అరబ్ దేశాలవారంతా ఫ్రాన్స్‌తో దౌత్యసంబంధాలు త్రెంచుకోవాలని అరబ్ లీగ్ ప్రతినిధి హెచ్చరిక

ఫ్రాన్స్ మొండితనను అరికట్టే విషయమై గట్టి చర్యలు గైకొనడానికి ఆసియా, ఆఫ్రికా దేశాల సన్నాహాలు

కయిరో, డిసెంబరు 28:— సహారా ఎడారిలో ఫ్రెంచి ప్రభుత్వం తిరిగి నిన్నటిదినం జరిపిన అణ్వస్త్ర ప్రయోగానికి నిరసనగా అరబ్ రాజ్యాలవారంతా ఫ్రాన్స్‌తో తమ రాజకీయ, దౌత్య సంబంధాలన్నిటినీ వెంటనే తెగ త్రెంచుకోవాలని అరబ్ లీగ్ ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి ఇక్కడ హెచ్చరించారు.

ఫ్రెంచి ప్రభుత్వం చేసిన ఈ దుస్సాహసానికి నిరసనగా అరబ్ దేశాలలో ఆ దేశానికి ఎట్టివ్యాపారం [illegible] ఫ్రెంచి ప్రయోజనాలన్నింటిని బహిష్కరించి [illegible] చెయ్యాలని ఆయన అన్నారు. ఇటువంటి జరిగితేనేగాని ఫ్రెంచి సామ్రాజ్యవాదులు తిరిగి ఇటువంటి ఘోర పాపాలు చెయ్యకుండా వారిని అరికట్టడం సాధ్యపడదని అరబ్ లీగ్ ప్రతినిధి హెచ్చరించారు.

ఘనా మంత్రివర్గం అత్యవసర సమావేశం

అక్రా, డిసెంబరు 27:— సహారా ఎడారిలో ఫ్రెంచివారు తిరిగి అణ్వస్త్ర ప్రయోగం జరిపినట్లు వార్త అందిన వెంటనే ఘనాఅధ్యక్షుడు డాక్టర్ క్వామే న్క్రుమా తన మంత్రివర్గాన్ని హుటాహుటి సమావేశ పర్చడానికి ఏర్పాట్లు చేశారు. మంత్రివర్గం శుక్రవారం ఉదయం సమావేశమయి ఫ్రెంచి అణ్వస్త్ర ప్రయోగాన్ని గూర్చి చర్చలు జరుపుతుంది.

పారిస్ కొత్త సంవత్సరం అభినందనలు [illegible] ఘనా రాయబారి [illegible] చెప్పారు. శుక్రవారం ఉదయం జరిగే సమావేశంలో ఘనా ప్రభుత్వం ఎట్టి చర్యలు గైకొనేది నిర్ణయించబడుతుంది.

"ఆఫ్రికా దేశాలపై దురాక్రమణ"

ట్యూనిస్, డిసెంబరు 27:— సహారా ఎడారిలో ఫ్రెంచివారు నెటిఉదయం తిరిగి మూడవసారి అణ్వస్త్రాన్ని ప్రయోగించడం 'ఆఫ్రికాపైన దురాక్రమణ చేయడమే' అని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో ఆరోపించింది.

మాస్కో ఖండన

"సమితి తీర్మానాన్ని ఫ్రెంచి ప్రభుత్వం ఉల్లంఘించింది"

మాస్కో, డిసెంబర్ 28:— ఫ్రెంచి అణ్వస్త్ర ప్రయోగంపై సోవియట్ వార్తాసంస్థ 'టాస్' నిన్న వ్యాఖ్యానిస్తూ "ఫ్రెంచి ప్రభుత్వం ఈ చర్యద్వారా మిత్రరాజ్య సమితి తీర్మానాలను ఉల్లంఘించడమేగాక, అణ్వాయుధ పోటీలో మరొక అడుగు ముందుకు వేసిందని" ఆరోపించింది.

'టాస్' తన ప్రకటనలో ఇలా పేర్కొన్నది: "అణుబాంబులు, ఉదజని బాంబుల ప్రయోగాలకు స్వస్తి చెప్పాలని కోరుతూ మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 15 వ సమావేశంలో జరిగిన తీర్మానాన్ని ఫ్రెంచి ప్రభుత్వం పూర్తిగా అలక్ష్యం చేసింది. అంతేకాక అణ్వాయుధాల పోటీలో మరొకఅడుగు ముందుకువేసి నిరాయుధీకరణపై ప్రాక్—పశ్చిమ రాజ్యాల మధ్య అంగీకారానికి జరిగే ప్రయత్నాలకు తీరని అవరోధం కలిగించింది."

అమెరికా వ్యాఖ్య

వాషింగ్టన్, డిసెంబర్ 28:— సహారా ఎడారిలో ఫ్రెంచివారు కొత్తగా జరిపిన అణ్వస్త్ర ప్రయోగంపై వ్యాఖ్యానిస్తూ "అణ్వస్త్ర నిర్మాణశక్తి అన్యదేశాలకు విస్తరింపజేసే విధానానికి" అమెరికా వ్యతిరేకి అని విదే

(మిగతా 2 వ పేజీలో)

పంచమనుమల ఉదంతం

కేవలం కట్టుకథలని అమెరికన్ శాస్త్రజ్ఞుని అభిప్రాయం

కాలిఫోర్నియా, డిసెంబరు 28:— హిమాలయ పర్వతాలలో 'యతి' (మంచుమనిషి) అనేది లేదని [illegible] ఈ విషయమై [illegible] పర్యటించిన శ్రీ [illegible] ఇక్కడ [illegible] విలేకరులకు వివరం చెప్పారు. శ్రీ [illegible] కాలిఫోర్నియా [illegible] అన్నారు.

[illegible] "యతి" [illegible] వ్యాఖ్యానిస్తూ [illegible] అని ఆయన అన్నారు.

లావోస్‌పై ప్రెసిడెంట్ కసావుబూ అక్కసు

కాంగోలో సమితి సామరస్య సాధక సంఘంలో సభ్యత్వం వుండరాదట

లియోపోల్డ్‌విల్లి, డిసెంబర్ 28:— కాంగోలో సామరస్య సాధనకుగాను 15 మంది సభ్యులతో మిత్రరాజ్యసమితి ఏర్పాటు చేసిన సంఘంలో ఇండియాతోసహా ఆరుదేశాలు ఉండడాన్ని ప్రెసిడెంట్ కసావుబూ గట్టిగా వ్యతిరేకిస్తున్నట్లు అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

ఈ దేశాలపట్ల తన వ్యతిరేకతను ముందుగా సామరస్యసాధక సంఘ సభ్యులు ముగ్గురికి ఆయన తెలియజేశారు. ఈ సభ్యులు ప్రెసిడెంటు కసావుబూతో ఇటీవల రెండుసార్లు సమావేశాలు జరిపారు.

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో తన ప్రతినిధివర్గానికి స్థానం యివ్వరాదంటూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ప్రతిపాదించిన ఏనిమిది దేశాలలో దేనికి కూడా సామరస్య సాధక సంఘంలో సభ్యత్వం యివ్వడానికి సిద్ధాంతరీత్యా తాను వ్యతిరేకినని ఆయన వారికి చెప్పినట్లు తెలుస్తున్నది.

కాంగో రాయబారివివాదంలో ఒక పక్షం పట్ల ఈ దేశాలు యిప్పటికే వ్యతిరేకత జరిపించినందున [illegible] నిష్పక్షపాతంగా సామరస్య సాధన [illegible] అన్నట్లు తెలుస్తున్నది.

జనరల్ అసెంబ్లీలో ప్రెసిడెంటు కసావుబూ ప్రతినిధి వర్గానికి సభ్యత్వమివ్వరాదంటూ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఏనిమిదిదేశాలు యివి: ఇండియా, ఇండోనేసియా, సింహళం, ఘనా, గినియా, మొరాకో, మాలీ, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్. అయితే ఈ ఏనిమిది దేశాలలో సింహళం, ఇండోనేసియాల సభ్యత్వం పట్ల తన కేమీ అభ్యంతరంలేదని సామరస్య సాధన సంఘపు అగ్రగామి బృందపు సభ్యులతో సంభాషణల సందర్భాన ప్రెసిడెంటు తెలియజేశారు.

మిగిలిన ఆరుదేశాలలోను గినియా, మాలీ, మొరాకో, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లు సామరస్య సాధక సంఘంనుండి సభ్యత్వాన్ని తమంతట తామే ఉపసంహరించుకున్నవి. ఇక ఘనా పరిస్థితి ఏమిటో స్పష్టంగా తెలియదు.



ఎన్నికల ప్రణయాలు

ప్రాంతీయసంఘం పట్ల రాష్ట్రప్రభుత్వ వైఖరి

అచ్యుతరెడ్డి ఆరోపణలలో కొంత సత్యం కలదని ఉపముఖ్యమంత్రి అభిప్రాయం

హైదరాబాద్, డిసెంబర్ 28:— ప్రాంతీయ సంఘంపట్ల రాష్ట్రప్రభుత్వపు వైఖరినిగురించి శ్రీ కె. అచ్యుతరెడ్డి చేసిన ఆరోపణలలో కొంత సత్యం ఉన్నదని తెలంగాణా ప్రాంతీయసంఘం నాయకుడైన ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడిక్కడ పత్రికావిలేఖరులతో అన్నారు.

పరిస్థితిని చక్కబేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొంటుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

తెలంగాణాలోని అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన ధనం దాదాపు రు. 21 కోట్లు ఆ ప్రాంతానికి వినియోగం కాలేదని ఆయన పేర్కొన్నారు.

ఈ నాలుగు సంవత్సరాలనుంచి ప్రాంతీయసంఘం ఎందుకు ఏకాం దాల్చినదని ప్రశ్నించగా తెలంగాణాలోని అభివృద్ధి కార్యక్రమాల మీద ఖర్చుచేసిన ధనాన్నిగురించి ఆర్థికమంత్రి ఇటీవల యీ సంఘం ముందు ప్రకటించిన తరువాతనే యీ విషయం తెలిసివచ్చినదని ఉపముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. ప్రాంతీయసంఘానికి చెందిన అభివృద్ధి ఉపసంఘం ఆడిగినమీదటనే ఆర్థికమంత్రి ఆ ప్రకటన చేశారనికూడ ఆయన చెప్పారు.

ఈధనం ఖర్చుకాకుండా ఎందుకు మిగిలిపోయినది అని ప్రాంతీయసంఘం అభివృద్ధి శాఖను ప్రశ్నించగా తెలంగాణా ఆఫీసర్లు ఖర్చుచేయలేకపోయారని సమాధానమిచ్చారని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

ప్రాంతీయ సంఘం ఎంతకాలం ఉంటుంది? అని ప్రశ్నించగా ఈ సంఘం ఎంతకాలం ఉండాలో ప్రెసిడెంట్ ఆర్డర్‌లో చెప్పబడలేదని, ఈ విషయం తెలంగాణా శాసనసభ్యుల నిర్ణయానికి వదిలివేయబడినదని శ్రీ రంగారెడ్డి చెప్పారు. ఏమైనా పది సంవత్సరాల తర్వాత పరిస్థితిని సమీక్షించాలని ప్రాంతం ఆనుకోవటం జరిగిందని ఆయన చెప్పారు.

ప్రాంతీయసంఘం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.

ప్రాంతీయ సంఘం ఏర్పాటైన తర్వాత అది 5 సంవత్సరాలు మాత్రమే ఉంటుందని కొందరు ఆఫీసర్లు అభిప్రాయపడ్డారనీ, అది తప్పు అభిప్రాయమనీ ఆయన అన్నారు. ప్రాంతీయసంఘం ఎల్లప్పుడూ ఉంటుందనీ, ఆంధ్ర ప్రాంతపు ఆఫీసర్ల ప్రవృత్తిదృక్పథం మారేటంత వరకు ఉంటుందని తాను వారికి చెప్పినట్లుకూడా ఉపముఖ్యమంత్రి వివరించారు.

తాజా వార్తలు

[3 వ పేజీలో]

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ అచ్యుతరెడ్డి చేసిన ఆరోపణలకు సమాధానమిస్తూ రాష్ట్రప్రభుత్వం త్వరలోనే ఒక ప్రకటన చేస్తుందని తెలుస్తున్నది.

ఇందుకోసం అవసరమైన వివరాలు ఇవ్వవలసిందిగా ప్రభుత్వం ఆయా శాఖలను ఆడిగినట్లు కూడ తెలుస్తున్నది.

లావోస్‌లో అమెరికా విమానంపై కాల్పులు

రష్యా విమానం చర్య

(మన విలేఖరి)

వియెంటియేన్, డిసెంబరు 28: రష్యన్ విమానాలు సరఫరాలను అందజేస్తూవుండడాన్ని గమనించవలసిందని లావోస్ ప్రభుత్వం కోరగా, అలా గమనిస్తూ వున్న అమెరికా రాయబార కార్యాలయపు విమానం ఒకదానిపైన రష్యన్ ఇల్యూషిన్ — 14 విమానం ఒకటి దాడిచేసి కాల్పులు జరిపింది.

"నిరాయుధంగా వున్న అమెరికన్ విమానం పైన అకారణంగా జరిగిన దాడి ఇది" అని రాయబార కార్యాలయోద్యోగి ఒకరు అన్నారు.

నర్సాపురం వద్ద గోదావరిపై వంతెన

నిర్మాణానికి ప్రభుత్వం ఆలోచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

రాజోలు, డిసెంబర్ 28:— తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు సన్నిహితం కావడానికి, రాకపోకల సౌకర్యాలు కలుగజేయడానికి గోదావరి మీద నర్సాపురం వద్ద ఒక వంతెనను నిర్మించాలనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ప్రకటించారు.

మలికిపురం హైస్కూలు మైదానంలో నిన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మంత్రులు శ్రీ అల్లూరి, శ్రీ పళ్ళంరాజు ప్రసంగించారు.

శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ చర్యలపట్ల ప్రజలు వ్యతిరేక తీర్పును యిచ్చే పక్షములో తమ మంత్రివర్గం గద్దె దిగడానికి వెనుదీయదని, హామీ యిచ్చారు.

శ్రీ సత్యనారాయణరాజు మాట్లాడుతూ, ధవళేశ్వరం వద్ద ఆనకట్ట తలుపులు ఎత్తు పెంచేందుకు ఆర్థిక సహాయాన్ని ప్రజలు యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ పళ్ళంరాజు ప్రసంగిస్తూ, శ్రీ సంజీవయ్య సేవను వివరించారు. మంచి పరిపాలనా దక్షుడని ప్రశంసించారు. రాజోలు నియోజకవర్గంనుండి రాబోయే యెన్నికలలో కాంగ్రెసు అభ్యర్థినే ఎన్నుకోవా అన్నారు.

పళ్ళంరాజు పురంకు మంత్రులు ఉదయం చేరుకున్నారు. శ్రీ రుద్రరాజు రామలింగరాజు శ్రీ ఎన్. గణేశ్వరరావు, వారికి నర్సాపురం రేవులో స్వాగతమిచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య హరిజనులకు నివాస స్థలాలు పంచిపెట్టారు. అక్కడ కట్టిన కాలనీని సంజీవయ్య నగర్ అని పిలుస్తారు.

ఎం. వేణుగోపాలం, బి. సత్యనారాయణమూర్తి, ఎం. సత్యనారాయణమూర్తి, కె. జగన్నాధరావు, ఎం. వెంకటరత్నం, మంత్రులకు స్వాగతం చెప్పారు. తాలూకా కాంగ్రెసు మల్కిపురం హైస్కూలు వారు స్వాగతపత్రాలు సమర్పించారు. అంతర్వేదిదేవాలయ ధర్మకర్త సమర్పించిన స్వాగతపత్రంలో యాత్రికులకు మంచినీటి రవాణా సదుపాయాలు చేయాలని కోరారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో మంత్రులు మాట్లాడుతూ, సమైక్యంగా కాంగ్రెసు పంక్తి వర్గాన్ని బలపరచాలని కోరారు.

ఇక్కడినుండి మంత్రులు అమలాపురం బయలుదేరి వెళ్ళారు.

అంతరిక్షంలోనికి టెలిస్కోప్

వచ్చే సంవత్సరారంభంలో అమెరికా ప్రయోగించగలదట

న్యూయార్కు, డిసెంబరు 28:— ఒక టెలిస్కోపును బెలూనులో అమర్చి ఆకాశంలో 80 వేల అడుగుల ఎత్తుకు ఎగురవేయడానికి వచ్చే సంవత్సరారంభంలో తొలి ప్రయత్నం జరుగుతుందని ప్రకటించారు. దీని అనంతరం 1961 సంవత్సరాంతంలో గ్రహాలను, నక్షత్రాలను యిదివరకు ఎప్పుడూ తీయనంత స్పష్టంగా ఫోటోలు తీయడానికై అనువైన శాస్త్ర పరికరాలను అమర్చి బెలూను ఎగురవేస్తారు.

ఈ బెలూను 24 కిలోమీటర్ల ఎత్తువరకు వెళ్ళుంది. టెలిస్కోపు, యితర శాస్త్ర పరికరాల బరువు 4300 పౌనులు వుంటుంది. టెలిస్కోపు యిప్పుడు నిర్మాణంలో వున్నది. దీని వ్యాసం 30 అంగుళాలు. ఇంగ్లీషు అక్షరం 'ఎల్' ఆకృతిలో వుంటుంది.

ఫతేసింగ్‌ను రక్షించాలని నెహ్రూకు విజ్ఞప్తి

ప్రతిరోజూ వేలకొలది ఉత్తరాలు వచ్చిపడుతున్నవట

న్యూఢిల్లీ, డిసెంబరు 28:— పంజాబీ సుబాకోసం ఆమరణ దీక్షబూనిన సిక్కు నాయకుడు శ్రీ ఫతేసింగు ప్రాణాలను రక్షించవలసిందని కోరుతూ ప్రధాని నెహ్రూకు ఉత్తరాలు, టెలిగ్రాములు గుట్టలు గుట్టలుగా వచ్చిపడుతున్నాయి. ప్రధాని నెహ్రూ రెండు రోజులుగా అలహాబాదులో ఉంటున్నారు. పంజాబీ సుబా విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పు లేనప్పటికీ, పంజాబీ భాషను అధికార భాషగా, బోధన భాషగా గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి ఎక్కువ చేయుడానికై నెహ్రూకు పంజాబు నలుమూలల నుండి ఉత్తరాలు, టెలిగ్రాములు వచ్చిపడుతున్నాయి. కాని అకాలీలు కోరుతున్న పంజాబీ సుబా నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తున్నది.

శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష సందర్భంలో ఒత్తిడికి లొంగిపోయి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తాను అంగీకరించి పెద్ద పొరపాటు చేశానని కొంతకాలం క్రిందట ప్రధాని నెహ్రూ బహిరంగంగా ప్రకటించారు. శ్రీ ఫతేసింగు నిరాహార దీక్షను విరమింపజేయడానికి పూనుకోవలసిందని ఇటీవల చాలామంది ప్రతినిధులు ప్రధాని నెహ్రూను కలుసుకుని విజ్ఞప్తి చేసినప్పటికీ ఆయన తన వైఖరిని మార్చుకోలేదు.

కమతాల బిల్లుపై ప్లానింగ్ కమిషన్‌తో జనవరిలో ఆంధ్ర ముఖ్యమంత్రి చర్చలు

హైదరాబాద్, డిసెంబర్ 28:— ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠపరిమితుల బిల్లుపై ప్లానింగ్ కమిషన్ చేసిన సూచనలను గురించి ముఖ్యమంత్రి జనవరి మధ్యలో జాతీయాభివృద్ధి మండలి సమావేశాలకు ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్లానింగ్ కమిషన్‌తో చర్చిస్తారని ఉపముఖ్యమంత్రి నేడిక్కడ చెప్పారు.

(భూకమతాల బిల్లు అమలులోకి రావలసిన తేదీవిషయమై ప్లానింగ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసినట్లు, ఆ సూచనలకు రాష్ట్రప్రభుత్వం విముఖంగా ఉన్నట్లు యిదివరకే మన విలేఖరి సూచించిన విషయం పాఠకులకు విదితమే)

బిల్లులోని ఏ అంశానికీ ప్లానింగ్‌కమిషన్ అభ్యంతరం చెప్పలేదని శ్రీ కె. వి. రంగారెడ్డి పత్రికావిలేఖరులతో చెప్పారు. 1954 తరువాత తెలంగాణాలో జరిగిన భూములబదిలీలను 20 ఎకరాలపైన భూవసతులు కలవారి కమతాల వివరాలు తెలుపవలసిందిగా ప్రతిపాదించిన తరువాత ఆంధ్రప్రాంతంలో జరిగిన బదిలీలను చెల్లకుండాచేస్తూ అదనంగా మరొక నిబంధనను బిల్లులో చేర్చాలనిమాత్రమే ప్లానింగ్ కమిషన్ సూచించినదని ఉపముఖ్యమంత్రి వివరించారు.

బిల్లులో యిలాంటి నిబంధన చేర్చడానికి రాష్ట్రంలోని పరిస్థితులదృష్ట్యా అవసరం లేదని, గత కొద్దిసంవత్సరాలనుండి భూములు కొనుక్కున్నవారందరు సేద్యవారే అని, అందుచేత యీ బదిలీలు రద్దుచేస్తే వారికి చాలా యిబ్బంది కలుగుతుందని రాష్ట్రప్రభుత్వం పేర్కొన్నది.

ఈ విషయాన్ని రాష్ట్రముఖ్యమంత్రితో చర్చించాలని ప్లానింగ్ కమిషన్ కోరినదని, యీ విషయంపై రాష్ట్రప్రభుత్వ దృక్పథాన్ని ప్లానింగు కమిషన్ అంగీకరించగలదని తాను ఆశిస్తున్నానని ఉపముఖ్యమంత్రి అన్నారు.

ఈ కారణంచేత బిల్లుకు ప్రెసిడెంటు అనుమతిని నిరాకరించారనటం నిజంకాదని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఢిల్లీలో జాతీయ గాంధీ మ్యూజియం

జనవరి చివరివారంలో రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

గాంధీగ్రామ్, మధురై, డిసెంబర్ 28:— ఢిల్లీలో రెండవ జాతీయ గాంధీ మ్యూజియం స్థాపించబడిందని, జనవరి చివరివారంలో దీనికి ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ లాంఛనపూర్వకంగా ప్రారంభోత్సవం చేస్తారని గాంధీ స్మారక నిధి అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ తెలియజేశారు. మొదటి మ్యూజియంకు [illegible] సంవత్సరం మధురలో ప్రారంభోత్సవం జరిగింది.

గాంధీ స్మారకనిధి [illegible] మ్యూజియం అను సబర్మతి, సేవాగ్రామ్‌లలో కూడా స్థాపిస్తామని శ్రీ దివాకర్ తెలియజేశారు.

ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు

అంగ శ్రీ రామకృష్ణరాజు ఎన్నిక

హైదరాబాదు, డిసెంబరు 28:— శాసన సభ్యుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీకి అధ్యక్షులుగా తిరిగి ఎన్నికయ్యారు. అకాడమీ సర్వసభ్య సంఘం ఇటీవల జరిపిన సమావేశంలో డాక్టర్ ఎం. చెన్నారెడ్డిని ఉపాధ్యక్షుడుగా కూడా ఎన్నుకొన్నారు.

సాహిత్య అకాడమీనుంచి శ్రీ కె. అప్పారావు, శ్రీ నార్ల వెంకటేశ్వర రావులను సంగీత నాటక అకాడమీ సభ్యులుగా ఈ సమావేశంలో కోఆప్ట్ చేసికొన్నారు.

రాయలసీమ ప్రతినిధులుగా శ్రీ బి. ఆర్. కృష్ణరాజు, శ్రీ పి. వెంకట మునిస్వామి చెట్టి, శ్రీ వెంకటరెడ్డి, శ్రీ ఆర్. హనుమంతరావు లను తెలంగాణా ప్రతినిధులుగా శ్రీ పి. ఎస్. ఆర్. అప్పారావు, శ్రీ ఎం. ఆనందం, శ్రీ కె. ఎల్. నరసింహారావులను కూడా కోఆప్ట్ చేసికొన్నారు.

కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికయ్యారు: శ్రీయుతులు వనం సూర్య చంద్రరావు, ఎం. ఆనందం, కె. ఎం. అప్పారావు, కె. వి. గోపాలస్వామి, ఎ. ఆర్. కృష్ణ, బి. ఎస్. రెడ్డి, కె. వి. సుబ్బారావు, బి. కనకలింగేశ్వరరావు, వి. వరదరాజయ్యంగార్, నటరాజ రామకృష్ణ, బి. కృష్ణంరాజు.

అగ్రాకు లంక ప్రధాని ఆగమనం

ఆగ్రా, డిసెంబరు 28:— లంక ప్రధాని శ్రీమతి సిరిమావో భండారనాయకే వారణాసినుంచి నేటి ఉదయం విమానంలో ఇక్కడకు వచ్చారు. ఆమెవెంట ఇక్కడకు ఆమె ఇద్దరు కుమార్తెలు, పరివార సభ్యులు వున్నారు.

(ప్రధాని సిరిమావో ఇక్కడ ఒకరోజు వుంటారు.

ఆఫ్రికన్‌ల సమైక్యత స్వాతంత్ర్యానికి రక్ష

జోమో కీన్యాటా ప్రకటన

నైరోబి, డిసెంబర్ 28:— ఆఫ్రికన్‌లు అందరూ ఏకమై స్వల్ప విభేదాలకు అతీతంగా వుంటే తప్ప "మన స్వాతంత్ర్య వినాశనం" తప్పదని జోమో కీన్యాటా హెచ్చరించారు.

ప్రస్తుతం నిషేధాజ్ఞ అమలు జరుగుతున్న కెన్యా సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడైన శ్రీ జోసెఫ్ కాంగెతెకు పంపిన ఉత్తరం సందేశంలో ఆయన యీవిధంగా తెలియజేశారు.

శ్వేతజాతీయులకు వ్యతిరేకంగా మావ్ మావ్ టెర్రరిస్టు ఉద్యమాన్ని నిర్వహించాడనే ఆరోపణపైన కీన్యాటా ఖైదు శిక్షను అనుభవించిన అనంతరం ఒక మారుమూలప్రాంతంలో యిప్పుడు నివసిస్తున్నారు.

అమృతసర్, డిసెంబరు 28:— పంజాబీ సుబా ఆందోళన సందర్భంగా 73 మంది అకాలీలను అరెస్టుచేశారు. వీరిలో 13 మంది స్త్రీలు కూడా ఉన్నారు.

నగరంలో ఇతర ప్రాంతాలలో 13 మంది కూడా ఈ సందర్భంలో అరెస్టుచేయబడ్డారు.

ఇతరప్రాంతాలవారికి తెలంగాణా భూముల అమ్మకం

నిషేధిస్తూ త్వరలోనే రాష్ట్రప్రభుత్వంచే బిల్లు

హైదరాబాద్, డిసెంబర్ 28:— తెలంగాణాప్రాంతంలోని వ్యవసాయ భూములను తెలంగాణావారికి తప్ప ఇతరులకు అమ్మటాన్ని నిషేధించే బిల్లు త్వరలోనే శాసనం కాబోతున్నదని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఈ బిల్లును మంత్రివర్గం ఆమోదించినదని, యీ సారి శాసన సభ సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందని ఆయన పత్రికా విలేఖరులతో చెప్పారు.

తెలంగాణాలోని ధరలతో పోల్చి చూస్తే ఆంధ్రప్రాంతంలో వ్యవసాయ భూముల ధర చాలా హెచ్చు అని ఆంధ్రప్రాంతంలో ఒక్క ఎకరం మాగాణి భూమి అమ్ముకుంటే ఆ డబ్బుతో తెలంగాణాలో చాలా ఎకరాలు కొనవచ్చునని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఇది జరగకుండా చేసే నిమిత్తం తెలంగాణాలోని భూములను యితర ప్రాంతాలవారికి అమ్మకుండా నిషేధించాలని ప్రభుత్వం నిర్ణయించినదని కూడా శ్రీ రంగారెడ్డి చెప్పారు.

బాబూజీ

"మనం ఒకరి నొకరు సరిగా అర్థంచేసుకోడానికి ప్రయత్నిద్దాం— జాతీయ సమైక్యభావాన్ని పెంపొందించడానికి మనలో ప్రతి ఒక్కరం తోడ్పడం చెయ్యగలం!"

సంగ్రహ ప్రకటనలు

గుంటూరులో మస్తాను ఉరుసు

గుంటూరులో తే. 4—1—61 వ సం. బుధవారం రాత్రి శ్రీ హజరత్ కాలేమస్తాన్‌షా వలియాగారి సందలు ఉరుసు ఉత్సవములు బహు వేడుకగా జరుపబడును. గాన భక్తులెల్లరు రా ప్రార్థన.

అమ్మకము

మీ స్థిరాస్తులను ముళ్లతీగలతో కంచెవేసి భద్రపరచుకొనండి. వివరాలకు వ్రాయండి: South India Wire Industries, 1/110, Errabalu Chetty St. Madras-1

కావలెను

విజయవాడ మునిసిపాలిటి

(1) అప్పర్ డివిజన్ గుమాస్తాలుగాను, (2) లోయర్ డివిజన్ గుమాస్తాలుగాను, (3) అటెండర్లుగాను, (4) బిల్లు కలెక్టర్లుగాను, (5) బి.ఇడి. సెకండరీ గ్రేడు, హైయ్యర్ గ్రేడు, టీచర్లుగాను, (6) వ్యాయామ, వాచ్‌మెన్‌గాను, నియమించబడే నిమిత్తం అభ్యర్థుల సెలెక్షనుకు దరఖాస్తులు 16—1—61 లోగా చేరులాగున దీసివ సంతకందారుచే కోరబడుతున్నవి. దరఖాస్తులు నిర్ణీత ఫారములలో పంపవలెను. సదరు ఫారములు విజయవాడ మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును. అభ్యర్థులు వ్రాతపరీక్షకు, ఇంటర్వ్యూకు తమ స్వంతఖర్చులతో వచ్చుటకు సిద్ధపడి వుండవలెను. మంచి మార్కులు వచ్చిన అభ్యర్థులు మునిసిపాలిటీనుంచి ఎట్టి ప్రతిఫలము లేకుండ, తమ స్వంతఖర్చులమీద, ఆరు వారములు తక్కువ కాకుండ ప్రాక్టికల్ ట్రెయినింగు పొందవలెను. ప్రాక్టికల్ ట్రెయినింగు అయిన తరువాత తిరిగి వారు పరీక్షకు పెట్టబడుదురు. ఫైనల్ పరీక్షలో నెగ్గిన అభ్యర్థులు ఖాళీలు వచ్చినప్పుడు నియామకమునకు అలో పంపబడుదురు.

(సం.) అజిత్‌సింగ్,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

ముద్రాక్షరశాల అమ్మకము

మంచిదరుణము — అత్యంత లాభదాయకము

సకల సౌకర్యాలు, సంపూర్ణ ముద్రాక్షరశాలకు కావలసిన పరికరములు కలిగి రెండంతస్థుల భవనములో సికింద్రాబాదు మార్కెటు సమీపమున, వడిబజారులో నెలకొన్న ముద్రాక్షరశాల అమ్మకమునకు సిద్ధముగానున్నది. ప్రస్తుతము తెలుగు, ఇంగ్లీషు అచ్చుపనులు జరుగుతూనే యున్నవి. పుస్తకములు, వార్తాపత్రికలు, ఎలక్షన్ జాబితాలు, గవర్నమెంటుపనులకు వసతులకు అనుకూలములన్నీ కలవు.

వి. లక్ష్మీనారాయణ, C/o డక్కన్ ప్రెస్, [illegible], సికిందరాబాదు, ఫోను నెం. 6890

బహిరంగ నోటీసు

ఇందుమూలముగా, సమస్త జనులకు తెలియజేయుడ మేమనగా, మా క్లైయింటు అయిన, ఖమ్మం వాస్తవ్యులు శ్రీ మేళ్లచెర్వు వెంకటసూర్యలక్ష్మీనరసింహారావుగారు, 1960 నవంబరు 27 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురింప జేసిన బహిరంగ నోటీసుకు జవాబుగా 1960 డిసెంబరు 13 వ తేదీన ఆంధ్రపత్రికలో శ్రీ యుడుమకంటి రాములు వగైరాలు మరొక ప్రకటనను జేసినారు. ఆ ప్రకటనలో ఖమ్మం పట్టణ మ్యునిసిపాలిటీ పరిహద్దులలో కమాన్‌బజారులో మ్యునిసిపల్ పాత నెం. 2544 గల జాగాలో సదరు యుడుమకంటి రాములు వగైరాల స్వాధీనానుభవములోగల జాగా, వాటి యిండ్ల వెనుక వున్న ఖాళీజాగా కూడా కలుపుకొని పరిహద్దులు చూపి, ప్రకటన జేసినారని ఉన్నది. యుడుమకంటి రాములు వగైరాలు చేసిన ఈ ప్రకటన యథార్థమునకు పూర్తిగా వ్యతిరేకముగా వున్నది. ఖమ్మం ముస్సిఫ్‌కోర్టులో, శేటు యుడుమకంటి ముత్తయ్యగారు, శేటు దాచేపల్లి వెంకటరామ వర్రయ్య అనే కేశియ్యగారిని ప్రతివాదులుగా జేర్చి, మున్సిపల్ పాత నెంబరు 2544 గల జాగాలో తమ హక్కుల డిక్లరేషన్‌కై వేసిన దావా 30వ బహమన్ 1344 ఫసలీన కొట్టివేయబడినది. వరంగల్లు జిల్లాకోర్టు, హైదరాబాదు హైకోర్టులలో చేసిన మొదటి, రెండవ అప్పీళ్లలో ఖమ్మం మున్సిఫ్‌కోర్టు తీర్పు ధృవపరచబడినది. దరిమిలా ఆ హక్కులు రిజిష్టరు విక్రయ దస్తావేజుద్వారా శేటు మేళ్లచెర్వు దయయుంతీదేవికిన్నీ, అమె తదనంతరం, అమె వారసులూ, బాధ్యులూ అయిన మా క్లైయింటు మేళ్లచెర్వు వెంకటసూర్యలక్ష్మీనరసింహారావు గారికిన్నీ అయన మైనరు కుమారులకున్నూ చెందినవి. మ్యునిసిపల్ రికార్డులలోను, సదరు స్థలము, మా క్లైయింట్ల పేర నమోదు అయినది. అస్థలమునకు సంబంధించిన మ్యునిసిపల్ పన్నులు వగైరాలు, మా క్లైయింటు చెల్లిస్తూవున్నాడు. ఐందువలన ఇట్లు వుండగా, సదరు యుడుమకంటి రాములు వగైరాల స్వాధీనానుభవములోనున్న జాగాయున్నూ, వారి ఇంటి వెనుకవున్న ఖాళీ జాగాయున్నూ, కలిపి ప్రకటన చేసినారనిచెప్పుట వాస్తవానికి పూర్తిగా వ్యతిరేకము.

ఇక వైశ్యహాస్టలు కార్యదర్శిగా లోగడ పనిచేసిన శ్రీ పీరవెల్లి నరసింహారావుగారు సదరు హాస్టలు తాత్కాలిక ఉపయోగం నిమిత్తం మ్యునిసిపల్ నెం. 2544 గల స్థలమును వినియోగించుకొనుటకు, మా క్లైయింటు మేళ్లచెర్వు వెంకటసూర్యలక్ష్మీనరసింహారావుగారి అనుమతిని పొంది యుండిరి. అతరువాత వెంకటసూర్యలక్ష్మీనరసింహారావుగారి అనుమతినిగాని, వారికి నోటీసుగాని లేకుండా శేటు యుడుమకంటి ముత్తయ్యగారితో కలసి చేసికొన్న రాజీ మా క్లైయింట్లకు, మ్యునిసిపల్ పాత నెం. 2544 గల స్థలముపైనగల హక్కులకు ఏవిధంగాను భంగము కలిగించజాలదు.

మా క్లైయింటు కోరినందున యథార్థ విషయములను యావన్మందికి తెలియజేయుడ మైనది.

ఇట్లు,
కోదాటి నారాయణరావు, బి.ఏ., ఎల్.ఎల్. బి.,
ఎం. యస్. రాజలింగం,
అడ్వొకేట్లు.

శ్రీ శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ ద్వాదశి
1960 డిశంబర్ 29, గురువారం
శుద్ధ ద్వాదశి రా 10—27 వరకు
కృత్తిక రా 1—1
వర్జ్యం: ప. 12—4 మొదలు 1—48 వరకు

ఆంధ్రప్రభ

1960 డిసెంబరు 29, గురువారం

సహేతుకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయుల యూనియన్ కార్యవర్గం మొన్న సికింద్రాబాదులో సమావేశమై, ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల ప్రకారం తెలంగాణాలో నూటికి 25 మంది ఉపాధ్యాయులకు మాత్రమే వర్తింప జేయబడుతున్న క్రొత్త స్కేళ్లు తక్కిన 75 మందికి కూడా వర్తింపజెయ్యాలనికోరిన కోర్కె సమంజసమైన దనడానికి అనుమానంలేదు.

ఒక్కొక్కప్పుడు ఒక మంచి పని చెయ్యాలని ఎంతో దీర్ఘంగా ఆలోచించి ఆలోచించి, తుదకు మంచిచేస్తున్నామనే భ్రమతోనే అర్థంలేని పిసినిగొట్టుతనాన్ని ప్రదర్శించుకోడం జరుగుతుంటుంది. పైసందర్భంలో ప్రభుత్వం చేసినవిర్ణయం అటువంటిదే.

వేతనసంఘం సిఫారసుల ననుసరించి లోగడ 1959 లో రాష్ట్రప్రభుత్వం కొన్ని తరగతుల ఉపాధ్యాయులకు వేతనాలు నిర్ణయించి మరికొన్ని తరగతులను వదలివేయడం జరిగింది. అలా వదలివేసిన తరగతుల మేలుకోసమే తిరిగి ఇటీవల కొత్త ఉత్తరువులను అధికారులు జారీచేశారు. కాని, ఆ మేలు తెలంగాణాలో నూటికి 25 మంది ఉపాధ్యాయులకు మాత్రమే పరిమితం చేయబడింది.

నిజానికి, నూటికి నూరు మందికీ ఈ క్రొత్త స్కేళ్లు వర్తింపజేసినా ప్రభుత్వానికి తగులబోయ్యే ఖర్చు ఏమంత విపరీతంగా ఉండబోదు. ఈ కొద్దిపాటి ఖర్చుకే అనవసరంగా బెదిరిపోయి లేనిపోని పరిమితి ఒకటి కల్పించారు. కొంచెం ధారాళంగా ఆలోచిస్తే అల్పమైన ఈ అదనపు వ్యయాన్ని సర్దుబాటు చేసుకోడానికి వసతులు వారికి లభించి ఉండకపోవు.

సెకండరీగ్రేడు టీచర్లకు, లేక ట్రెయినింగు కాని గ్రాడ్యుయేట్లకు పాతస్కేలు రు 81-130 అయితే, క్రొత్త స్కేలు రు 75-150 గా నిర్ణయించబడింది. అనగా కనిష్ఠప్రమాణం రు 6 లు తగ్గి, గరిష్ఠ ప్రమాణం రు 20 పెరిగింది. ఇది అందరు ఉపాధ్యాయులకూ వర్తింపజేసినందువల్ల, వ్యయం కొంచెం పెరిగినా అది ఇతరోపాయాలచే సర్దుబాటు చేసుకోరానిదిమాత్రం కాదు.

ట్రెయినింగుపొందిన ఇంటర్మీడియట్, లేక ట్రెయినింగు పొందని గ్రాడ్యుయేట్ టీచర్లకు, ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్లకు స్కేలు రు 130-190 నుండి రు 90-200 లకు మార్చబడింది. అనగా కనిష్ఠప్రమాణం తగ్గుదల రు 40 లు, గరిష్ఠప్రమాణం పెరుగుదల రు 10 లు. ఇది అందరికీ వర్తింపజేసినందువల్ల అయ్యే ఖర్చు చాలా స్వల్పమని చెప్పవచ్చు.

ఇక, ట్రెయినింగ్ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్ల స్కేలు రు. 154-275 నుండి రు. 150-280 గా మారింది. కనిష్ఠప్రమాణం ఇక్కడ రు. 4 లు తగ్గగా, గరిష్ఠప్రమాణం రు. 5 లు మాత్రమే పెరిగింది. పెయిటీజీ మొదలైన సర్దుబాట్లవల్ల తగులబోయ్యే ఖర్చు తప్ప, విశేషంగా ఇందువల్లపెరిగే వ్యయం ఏమంత ఉండదు.

ఇంతకూ ఉపాధ్యాయుల కష్టనిష్ఠూరాలను ప్రభుత్వం కొంత విశాలదృష్టితో పరిశీలించడం అవసరం. వీరి జీతాలస్కేళ్లు ఆకర్షణీయంగా ఉండేటట్లు చేస్తే అధికతర యోగ్యతలు కలవారు ఈ వృత్తిలోనికి మళ్లీ అవకాశం లేదని ఒకప్రక్క మనం ఒప్పుకుంటూనే ఉన్నాము. అట్టి సందర్భంలో, ఈ స్కేళ్లను ఈ మాత్రంగానైనా పెంచడానికీ, ఆపెరుగుదల అందరికీ వర్తింపజెయ్యడానికి వెనుకాడడం దేనికి?

క్రొత్తస్కేళ్లను వర్తింపజెయ్యడంలో, ఎక్కువ సర్వీసు గల పాత ఉపాధ్యాయులకు ఏ కొంచెమో ప్రయోజనం కలిగేటట్లు చూడడం అవసరం. స్కేళ్లు ఎన్నిమారినా, పాత ఉపాధ్యాయుల జీతాలు పాత స్థాయిలోనే గుడుగుడుగుంజాలాడేటట్లు చెయ్యడం వారిపట్ల అన్యాయం చెయ్యడమే అవుతుంది.

ఎక్కువ యోగ్యతలు కలవారు తక్కువ స్థాయిలో నియోగించబడితే అట్టివారికి (ప్రభుత్వం ఆమోదించిన వేతన సంఘ శిఫారసుప్రకారం) యోగ్యతకు తగినజీతమే ఇవ్వాలనీ, మెట్రిక్యులేట్ టీచర్లకు రు 45 లు బేసిక వేతనం చెయ్యాలనీ యూనియన్ కార్యవర్గం కోరిన కోర్కెలు కూడా ప్రభుత్వ సానుభూతి నందదగినవి.

అర్థవంతమైన హెచ్చరిక

"మురికి పేటలలో, అనారోగ్య ప్రదేశాలలో పేదలు నివసిస్తున్నారు. ఆ ప్రదేశాలను ముందు బాగుచెయ్యండి: అక్కడ ఎక్కువ దీపాలు కనిపించ వేమి? రోడ్లూ, నీటి కొళాయిలూ అగుపించ వేమి? ఆ గుడిసెలలో కలరావంటి వ్యాధులు ప్రబలకుండా చూడండి: అక్కడ వ్యాధులు ప్రారంభమైతే అవి మేడలలోకి కూడా ప్రాకుతాయి."

ఈ నెల 23 తేది ఏలూరు పురపాలక సంఘంవారిచ్చిన సన్మానపత్రానికి సమాధానం చెబుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు పలికిన పై మాటలు ధనవంతుల గుండెలను కరిగించగలవనీ, పురపాలక సంఘాలకు కనువిప్పు కాగలవనీ, కాంగ్రెసు నాయకుల కర్తవ్యాన్ని గుర్తుకు తేగలవనీ ఆశిస్తున్నాము.

మనకు స్వాతంత్ర్యం సిద్ధించి పుష్కరం గడిచింది. అంతర్జాతీయరంగంలో మన కీర్తి ముందు నడిచింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక గడువు ముగియవచ్చింది. కోటాను కోట్ల ధనం పలువిధ కార్యక్రమాలకు వ్యయపరచబడింది. మన దేశంలోని దరిద్రనారాయణుల స్థితిమాత్రం దయనీయంగానే మిగిలిపోయింది.

ఆకలితో మలమలమాడే వానికి, తలదాచుకొన జానెడు జాగలేని వానికి రామరాజ్యమన్నా, సామ్యవాదమన్నా అర్థంలేని వ్యర్థపదాలు; పంచవర్ష ప్రణాళికలన్నా, ప్రజాస్వామిక విధానాలన్నా ప్రయోజనంలేని పగటికలలు.

సిరిసంపదలతో దేశం తులతూగేవరకు కటికదరిద్రంనుంచి పేదలను కాపాడలేమనడం వెర్రిమాట. అంతవరకూ వారిని అవిద్య, అనారోగ్యాలకు బలి చేసేది కేవలం గ్రుడ్డితనం.

కడుపు కాలినవానికి రెండు పూటలు తిండి పెట్టగలిగినప్పుడే, తలదాచుకొన చారెడు నెలవు చూపగలిగినప్పుడే, పనిలేని వానికి తగిన పనిని కల్పించగలిగినప్పుడే ఆర్థిక ప్రణాళికల సార్థక్యం: ప్రజాస్వామిక విధానాల ప్రయోజనం. పేదల అధోగతిని తుడిచివేయలేని జాతి పురోగతి శూన్యం.

బీదదేశాలు పైకి రాకుండా సంపన్న రాజ్యాలు సుఖించలేవు. పేదవారి స్థితి బాగుకాకుండా శ్రీమంతులు క్షేమంగా మనలేరు. ఇది ముమ్మాటికి నిజమైన మాట. అందుకనే "గుడిసెల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చూడండి. అక్కడ వ్యాధులు ఆరంభమైతే అవి మేడల్లోకి కూడా ప్రాకుతాయి" అని శ్రీ సంజీవయ్యగారు చేసిన హెచ్చరిక సర్వవిధాలా అర్థవంతం.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, డిశంబరు 28:— రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి డిశంబరు 30 న విమానంలో విశాఖపట్నం వెడతారు. అక్కడ నుంచి భువనేశ్వర్‌కు వెడతారు. భూసార సంరక్షణ శాఖ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. హైదరాబాద్‌కు 1961 జనవరి 2 కి తిరిగివస్తారు.

జనవరి 2 న వీరు బొంబాయికి బయలుదేరి అక్కడి నుంచి భావనగర్‌కు వెడతారు. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్ళి కార్మిక, వ్యవసాయ మంత్రులతో సంభాషించి, జాతీయాభివృద్ధి సంఘ సమావేశానికి హాజరవుతారు. జనవరి 15 కి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

ప్రపంచరాజ్యాలనిరసన

(1 వ పేజీ తరువాయి)

కాంగోకు ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ నేడు ఇక్కడ విలేఖరులతో అన్నారు.

ఫ్రెంచి ప్రభుత్వం జరిపిన ప్రయోగంపట్ల అమెరికా అభిప్రాయం ఏమిటని ప్రశ్నించిన సందర్భంలో శ్రీ వైట్ అమెరికా విధానాన్ని వివరించి 'ఇది అందరికీ తెలిసినదే' అని అన్నారు.

అన్యుల సహాయాన్ని అపేక్షించకుండా అణ్వాయుధోత్పత్తి నితనంతట తానే సాగిస్తానని ఫ్రెంచి ప్రభుత్వం ఇంతకుముందే ప్రకటించి ఉన్నది కనుక సహారాలో జరిగిన ప్రయోగం ఆశ్చర్యం కలిగించలేదని ఆయన అన్నారు.

అయితే అమెరికా ప్రభుత్వానికి ఈ విషయం ముందే తెలియజేయబడినదా అని ప్రశ్నించగా ఆసంగతి తనకు తెలియదని శ్రీ వైట్ అన్నారు.

ఆసియా, ఆఫ్రికా రాజ్య వర్గం నిరసన

మిత్రరాజ్య సమితి, డిసెంబర్ 28:— సహారాలో ఫ్రెంచి ప్రభుత్వం సాగించిన అణ్వస్త్ర ప్రయోగంపట్ల మిత్రరాజ్య సమితిలోని ఆసియా ఆఫ్రికా రాజ్యవర్గంవారు నిరసన తెలియజేయవచ్చునని భావించబడుతున్నది.

ఫ్రెంచి ప్రభుత్వంయొక్క ఈ చర్య మిత్రరాజ్య సమితి ప్రతిష్ఠను మరింత దెబ్బతీసినట్టుగా సమితి వర్గాలవారు భావిస్తున్నారు.

'ఎర్ర జెర్బోవా'

రెగ్గాన్, ఫ్రెంచి సహారా, డిసెంబర్ 28:— సహారాలో ఎడారిలో ఫ్రెంచి ప్రభుత్వం నిన్నటి దినం ప్రయోగించిన అణ్వస్త్రానికి 'ఎర్ర జెర్బోవా' అని పేరుపెట్టారట.

'జెర్బోవా' అన్నది ఒక జంతువుపేరు. ఈ పేరుగల జంతువు ఆఫ్రికన్ ఎడారులలో నివసిస్తుందట. వెనుకకాళ్లు చాలా పొడవుగా ఉండి సునాయాసంగా ఇది ఎంతోదూరం దుముకగలదు.

ఘనా ప్రధాని ప్రకటన

అక్రా, డిశంబరు 28:— సహారా ఎడారిలో ఫ్రెంచి ప్రభుత్వం తిరిగి అణ్వస్త్ర ప్రయోగానికి సాహసించిందంటే, ఆఫ్రికన్ ప్రజలపట్లగాని, వారి అభిప్రాయాలపట్లగాని ఫ్రెంచివారికి కించిత్తు కూడా గౌరవంలేదన్న విషయం స్పష్టమవుతున్నదని ఘనా ప్రధాని క్వామే న్క్రుమా నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆఫ్రికన్ల అభిప్రాయాలను గౌరవించవలసిన అవసరం లేదన్న ధీమాతోనే ఫ్రెంచివారు ఈ దారుణానికి పూనుకున్నారని కూడా ఆయన అన్నారు.

త్వరలో ఆసియా, ఆఫ్రికా రాజ్యవర్గ సమావేశం

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 27:— సహారాలో ఫ్రెంచి ప్రభుత్వం సాగించిన అణ్వస్త్రప్రయోగాన్నిగూర్చి చర్చలుజరుపుటానికి మిత్రరాజ్య సమితిలోని ఆసియా, ఆఫ్రికా రాజ్యం వర్గంవారుత్వరలోనే సమావేశం కావచ్చునని సమితి వర్గాలవారు నిన్న యిక్కడ అన్నారు.

సమావేశం ఎప్పుడు జరిగేది యింకా యిదమిత్థంగా తెలీదు. బహుశా జనవరి 1 వ తేదీ తరువాత సమావేశం జరుగవచ్చు. అణుబాంబు లేక ఉదజని బాంబుల ప్రయోగాలను అన్ని దేశాలవారు విరమించాలని కోరుతూ, మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ గత డిసెంబరు 20 వ తేదీన చేసిన తీర్మానం ఆసియా, ఆఫ్రికా రాజ్యాల కృషి ఫలితమే.

హైదరాబాద్, డిశంబరు 28:— అఖిల భారత 13 వ సర్వోదయ సమావేశం పశ్చిమ గోదావరి జిల్లా నారాయణ పురంలో ఇదివరలో ప్రకటించినట్లు 1961 ఏప్రిల్ 16 వ గాక ఏప్రిల్ 18 వ ప్రారంభ మవుతుందని ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ పి. వి. చారి ప్రకటించారు.

పుస్తక పరిచయం

చకోర సందేశం

గ్రంథకర్త: శ్రీ మోటూరి వేంకటరావు

కాళిదాస మహాకవి యక్షదంపతుల విప్రలంభశృంగారం ఆధారంగా మేఘసందేశమును రచించిన తరువాత, సందేశ కావ్యరచనా ప్రక్రియ వ్యాప్తి చెందింది. కాళిదాసు తరువాత ఎవరు సందేశకావ్యం రచించినా, అది కాళిదాసు అనుసరణగా లోకం భావించింది. కానీ సందేశకావ్యాలు ఆయా కవుల శక్తినిబట్టి తమ స్థానాలను తాము నిలబెట్టుకున్నవి. ధోయీకవి పవన సందేశం, వేదాంతదేశికులవారి హంససందేశం మున్నగునవి తమ విశిష్టతను తాము సంపాదించుకున్నవి. అసలు కాళిదాసు తాను వాల్మీకినుండి స్ఫూర్తి పొంది, మేఘసందేశమును రచించాడు.

"ఇత్యాఖ్యాతే పవనతనయం
మైథిలీ వోన్ముఖీ సా
త్వా ముత్కంఠోచ్ఛ్వసితహృదయా
వీక్ష్య సంభావ్యచైవ''

అన్న శ్లోకంలో "హనుమంతుడు సీతాదేవినిచూచి నట్లు, నీవుచూడగా నాప్రేయసి నిన్నుగౌరవించి నీ వాక్కులు వింటుంది'' అని చెప్పడాన్నిబట్టి సీతకు రాముడు పంపిన హనుమత్సందేశం కాళిదాసు మనస్సులో మెదిలి, మేఘసందేశరచనకు కారక మయింది. కాళిదాసుకు వాల్మీకివలె, కాళిదాసు తరువాతి కవులకు కాళిదాసు మార్గదర్శి కావడంలో ఆశ్చర్యమూ లేదు, తప్పూ లేదు.

కాళిదాసంతవాడు రాశాడు గనుక, సందేశ కావ్యం అంత బాగుందికానీ, ఈనాటివారు రాస్తే ఏం బావుంటుంది అని పెదవి విరిచేవారికి 'విస్సన్న కథానిధాన' కర్తయైన భైతరాజు ముమ్మయ్య మంచి జవాబిచ్చాడు. ఆ జవాబు యిది:

"పూర్వ కవీంద్రులం గొలుచు
పూనిక నిప్పటి వారిగొల్తు నీ
ర్గర్వత, నిక్కవీంద్రులు
పురాణకవీంద్రులకంటె తక్కువే?
ఉర్విని నేటివా రగుట
యొప్పమె? వేదును తామ్రపర్ణిలో
పూర్వపుముత్తియంబులను
బోలిన ఏకొక్క రాజి లేదొకో?''

అప్పటివారు, యిప్పటివారు అని లేకుండా అన్ని కాలాలలో కవులు ఉత్తమకవితాసృష్టి చేయగలరు. వేయేండ్లనాడు తామ్రపర్ణినదిలో వెలువడిన ముత్యాలూ ఈనాడువెలువడేముత్యాలూ రెండూ విలువైనవే—అన్న భావాన్ని వ్యక్తపరిచిన పురోగామి భావుకుడు ముమ్మయ. సందేశకావ్యాలు ఈనాడు ఇంకా ఎందుకు వ్రాయాలి అని ఎదురు ప్రశ్న వేయనక్కరలేదు.

మోటూరి వేంకటరావుగారు చకోరసందేశం రచించటం చాలా సమంజసముయినది. అయితే వేంకటరావుగారు మరేయితర ప్రేయసీప్రియుల మధ్యనో చకోరంతో సందేశహరణం చేయించక, కాళిదాసు మేఘదూతంలోని యక్షదంపతులనే తీసుకోవడం నిజంగా సాహసచర్య. పైగా యక్షితో యక్షునికి సందేశంపంపడం నవ్యతానవమైన కల్పన.

కేవలం ప్రియులే తమప్రేయసులవద్దకు సందేశమంపనక్కర్లేదు. రుక్మిణి శ్రీకృష్ణునివద్దకు బ్రాహ్మణుని సందేశ మంపలేదా? శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిగారు తమ కీరసందేశంలో రుక్మిణితో కృష్ణునికి చిలుకద్వారా సందేశంపంపించారు. సందేశకావ్యాలు యిప్పటికే అనేకం వచ్చినా కవిప్రతిభనుబట్టి ఆ యా రచనలకు గల విశిష్టత ఉండనే ఉంటుంది. జాషువగారి గబ్బిలము సందేశకావ్యమే. అయితే, యిందులో శృంగారం వాసనలేకుండా ఆయన చక్కని సందేశకావ్యం వ్రాశారు. శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులవారు మేఘదూతం వ్రాశారు. అందులో కారాగృహవాసి అయిన దేశభక్తుడు మేఘంద్వారా సందేశం పంపుతాడు. కువెంపు అనే కన్నడ బృందంలో రచించబడిన ఆ సందేశకావ్యం చక్కగా ఉంది.

శ్రీ మోటూరి వెంకటరావుగారిది మహావిశిష్టమయిన సందేశకావ్యం. యక్షుడు భూలోకంలో చిత్రకూటపర్వతంనుండి నల్లని ఆషాఢ వర్షమేఘాన్ని పంపితే తేజస్స్వరూపులైన దేవతలు నివసించే అలకానగరంనుండి తెల్లనివెన్నెలపులుగును యక్షి దూతిగా పంపడం రమ్యమయిన కల్పన. యక్షుడికి మేఘం వప్రక్రీడాపరిణత గజంలా కనబడితే, యక్షికి చకోరం "సితమరీచిగిరుచుల్ చిలుకుమ'' తోచడం చక్కని కల్పన.

యక్షుడు ఆషాఢమాసపు తొలిరోజున మేఘున్ని చూస్తే, యక్షి శ్రావణమాసం తొలినాడు చకోరానికి తనసందేశం చెపుతుంది. అంటే ఒక నెల తేడా అన్నమాట. అయితే, యక్షుడు మేఘాన్ని సందేశహరణంచేయుమని కోరింది ఆషాఢం వెళ్ళిన తరువాతనే. అంటే ఇరువురు (యక్షదంపతులు) పరస్పరం సందేశాలను పంపుకున్నది ఒక సమయంలోనే కావచ్చును. మేఘుడు వచ్చి సందేశం అందించిన తరువాత చకోరాన్ని యక్షి పంపివుండడం సరిపడదు. ఎందుకంటే మేఘుడు సందేశం అందించటం, మేఘుడు చెప్పిన దీనాలాపాలు విని కుబేరునికి దయ కలుగడం, శాపం అనాటితోనే అతడు తీర్చివేయటం జరిగిందని మేఘసందేశంలోని తుదిశ్లోకం "శ్రుత్వా వార్తాం జలదకథితాం తాం ధనేశోపి సద్యః'' అన్న దానివల్ల స్పష్టపడుతున్నది. ఏమైనా వెంకటరావుగారికల్పన మెచ్చుకో దగింది. చకోరసందేశంలో వెంకటరావుగారి వూహింపుతోపాటు ఆయన రచనారీతి కూడా అతిసవ్యంగా ఉంది. ఆ నవ్యత ఆయన ఛందస్సులోకూడా తెలుస్తుంది.

ద్వితీయ ఖండంలో మత్తకోకిల, తరళము వాడబడినవి. వెంకటరావుగారిచేతిలో మత్తకోకిల, తరళము కాళిదాసుచేతిలో మందాక్రాంతం వలె ఎంతో చక్కగా నడచినవి.

"పావకారుమ గర్భమందిడి
వారిద మ్మహి యూడిచన్
మానినీహృదయాంతరమ్ముల
మన్మథాస్త్ర పరంపరల్
భావ విగ్రహతాగ్నికీలలు
దూలుకొంచు దహింపవే!
ఏ వికన్ ధరియింతు నెట్లొకొ
ఈ వియోగము? వా సఖీ!''

అని యక్షి చకోరితో చెప్పుకునే ఘట్టంలో పద్యాల నడక చాలా సొగసుగా సాగింది. ప్రథమఖండంలో ద్విపదనూ, ద్వితీయఖండంలో మత్తకోకిలా తరళములను ఉపయోగించి వెంకటరావుగారు తమ భావమునకు తగిన ఛందస్సును ఏరుకోవటంలో గల నేర్పును చక్కగా ప్రదర్శించారు. కాళిదాసు మందాక్రాంతానికి తెలుగులో మత్తకోకిల, తరళాలు చక్కగా సరిపోతవి.

యక్షియొక్క కన్నీటి విరహగీతికలు హృదయంలో ఆర్ద్రతను కలిగించేవిగా రచించారు కవి. ఆకాశంలో మేఘం చరించేదాన్ని ద్వితీయఖండంలోని మొదటిపద్యంలో కవి ఎంత చక్కగా చిత్రించాడో చూడండి!

"చెల్లెలా! తిలకింపు మల్లదె
చీకటుల్ మెరిపెట్టుచున్
తెల్లవెల్లని బూజుగా గగ
నమ్మునన్ ముడి గొంచు తా
బిల్లి తేజము గుల్లగించి వి
చిత్తతారల సోరులన్
గొల్లలాడి చరించె — అల్లది గో—
పయోధరమో! ఎదో!''

"అటెనన్ కదలేదటే? కరు
ణామ్రతువుల్ దసికిల్లగా!
వేదనాగ్నిభరమ్ములో హృది
వ్రేగి తూగి చలింపగా
రోదసమ్మొనరించెనో యన
రోదసిం గడ లొత్తు నీ
ర్దాడపీచులబుచ్చె ఆ కృతకాన
నాగ్రముపన్ మెరుపుల్!''

చకోరికతో మేఘున్నిగూర్చి చెప్పే ఘట్టాలు ఎంతో చక్కగా పద్యాలలో యిమిడినవి. "తేనిపు రాకుకొమ్మమ గాలులు పూచినట్లుగా మేఘుని గర్జనలలోని విరహార్తి గుండెను కదిపె'' అని చెప్పినతావు కడు రమ్యము. "మన్మనోహరమూర్తికిన్ హృదయమ్మె తన సేమముంగొని ఏగుదెంచిన'' దీ మేఘం అంటుంది యక్షి.

"కటకటా! వను గాంచి వ్రక్కలు
గాగ జాలి యొడంద, స్వం
కటము నొందుచు, బొట్లుబొట్లుగ
గారు బాష్పకణచ్ఛటల్
పాటపాటంబడి ముత్తియమ్ముల
పొల్పుమూప, గృశించుచున్
దటుకునన్ హరియించె కూన్యము
వన్ పయోధర మో సఖీ!''

కాళిదాసు మేఘుడికి అలకాపురాన్ని వర్ణించి చెప్పటం ఎంత బాగుంటుందో వేంకటరావుగారు చకోరికి చిత్రకూటాశ్రమంగూర్చి చెప్పటం అంత బాగావుంది. చిత్తగించండి—

"దవ్వులన్ వికచాంబుజాత వి
తాన చిత్రిత కూటమ్మై
నివ్వటిల్లును చిత్రకూటము
నీ కనుంగవ కానిడున్
నవ్వుమొల్కల యమ్మలన్ వడ
వమ్మునన్ వెలిబుచ్చి తా
జవ్వనిం దలపించి — సిగ్గది
జల్లు జల్లు మనం జెలీ!''

"ప్రతిలతామను పత్రరేఖయు,
రామశబ్ద సుధాక్షర
స్రుతులనే వినిపించి, అక్కయు
రోచియై ఉదరించు, ఆ
క్షీతిధరమ్మున ప్రమ్మునంట — ప
సీ! శకలమ్ములన్
ప్రతి నినాదముతో పిశాంతము గాలు
పంట గదే! అటన్.''

అలకాపురిలో తమయింట కృశించిపడియున్న ప్రియురాలి రూపురేఖలను వర్ణించినట్లే యక్షి చకోరికి తనప్రియునిస్థితిని చెబుతుంది. "నూనం తస్యాః ప్రబలరుదితోచ్ఛూననేత్రం ప్రియాయాః'' అన్న శ్లోకానికి ప్రతి యిది:

"గాడ్పులో కదలాడు పూరువు
కైవడిన్ బనరించి, పూ
బాడ్పువన్ వికసించి వెన్నెల
చాయగా బులకించి, నా
మోడ్పు కండెరలన్ వియోగపు
ముద్ర సంధి లగా వెతన్
గిడ్పడన్ చెలువుం డటన్, తిల
కింపవే కరుణార్ద్రతన్.''

మేఘసందేశములో యక్షుడు మేఘుడితో— "మిత్రమా! నాయందలి స్నేహబుద్ధిచేతకాని, నీవు నా సందేశాన్ని నాప్రియురాలికి అందించు. ఈ పని నీవంటి ఘనునికి తగనిదే అయినా, నీవు నాకు సహాయం చేయి. నాలాగా నీవు వియోగం అనుభవించాక వర్షాకాలంలో సర్వదా నీ విద్యుత్కాంతను ఎడబాయకుండా హాయిగా ఉండు'' అంటాడు. "ఏ తత్కృత్వా ప్రియ మనుచితం'' అన్నశ్లోకంలో దానికి ప్రతిగా యక్షి ఈ "చకోరసందేశ'' కావ్యంలో చకోరితో అంటుంది:

"కావ నా యెద కావ్య గైకొని
కాంతునిన్ దరిసించి ప్రే
మానిలమ్ముల నిశ్వసించుచు
ఆగమింపవె చెప్పెదన్ —
నేను నా పతియున్ వియోగపు
[illegible]
తానగాక భోగేశ్వరి! నిజ
నాథునికి ముట్టింపవే''

అనవరత వియోగబాధ లేకుండా చకోరి తన నాథునితో సుఖంగా ఉండాలని అమె కోర్కె.

కావ్యాంతంలో మంగళాచరణం చేర్చారు కవిగారు. ఇది బుద్ధకగతి రగడలో మనోహరంగా సాగింది. "మొయిలు గొంతువ యక్షవామయోగ వైభవ్యము కంతు దెందము ప్రియమునం బులకిం'' చిందని చెప్పారు కవిగారు.

చకోరికా ప్రయాణమార్గం ఈ కావ్యంలో మేఘసందేశానికి వ్యత్యస్తంగా సాగుతుంది. రమణీయమైన చకోరికా ప్రయాణమార్గం చదివి తీరవలసిందే. కొత్త కొత్త వూహింపులతో, మనస్సును గిలిగింతలు పెట్టే ప్రవేశాలతో అలకాపురినుండి రామగిరివరకు చకోరిప్రయాణ పథం సాగుతుంది. "హిమ కౌముదీ మదాఖాది'' యైన చకోరం తపన్వేలదెక్కులు విప్పి ఆపథాన ప్రయాణిస్తూ, నగరాలు, నగాలు, నదులు, వనాలు దాటి — కాళిదాసుమేఘం ప్రయాణం చివరదారి కెదురుగా కుబేరలోకంనుంచి భూలోకానికి రావడాన్ని కవి చిత్రంచేసి చూపించారు తమ కావ్యంలో.

మేఘసందేశాన్ని అనుసరించిన యితర సందేశ కావ్యాలకన్న దీనిలో ప్రత్యేకత ఉన్నదన్నమాట వాస్తవం. కవికులగురువైన కాళిదాసుచే ప్రేరితులై, వెంకటరావుగారు ఈ చక్కని కావ్యాన్ని రచించడం ఇందులో చకోరిని ప్రవేశపెట్టడమే కాక, వియత్తలంతో మేఘున్ని మొయిలునంతా మలచి, దాన్ని చకోరిని కలిపి, ఆటవెలదులై నృత్యం చేసేట్టు చేశారు. మేఘంతోకూడా ప్రస్తావన ఆపాదించి, కాళిదాసమేఘాన్ని తమ చకోరిని కలగలిపిన వెంకటరావుగారి లలితహృదయానికి జోహారులు.

"ఆటవెలదులయి వియత్తలమ్మున మొయిలుతో
వెలతయును చకోరలలన కలిసి
లలితలాస్య మృదువిలాసతేజస్సుతో
వెలసె ప్రేమకథను వినుతు రొగిని'' అన్న కవి అమృతహృదయం "చకోర సందేశ'' కావ్యరూపం ధరించటం ముదావహం. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి "కావ్యశిల్ప పరీక్ష'', శ్రీ వెం. వేదాల సూర్యనారాయణ శాస్త్రిగారి "కావ్య పరిచయం'' వైదిరాజుగారి ముఖచిత్రం ఈ కావ్యానికి అభిశోభను చేకూర్చినవి.

(ప్రతులకు: శోభా ప్రచురణలు, విజయనగరం సిటీ. వెల రు. 2—00.)

—దాశరథి

కొత్త కోణాలు

మానవుని అవయవాలలో అతి సుందరమైనదే కాక అతి ప్రధానమైనది కన్ను.

కన్ను లేని వానికి ఇహలోకం యావత్తూ లేనట్లేనని అనడం మనం వింటూ వుంటాం.

కవులలో, కళాకారులలో కండ్లను వర్ణించని సినీమా, పద్యమో పాటో వ్రాయనివారు బహు అరుదుగా వుంటారు.

ప్రఖ్యాత కవులందరూ నేత్ర సౌందర్యాన్ని కీర్తిస్తూ పద్యాలు వ్రాసినవారే. 'సారసాక్షి', 'భీత హరిణేక్షణ', 'ఆకర్ణాంత విశాల లోచన' యిలాంటి సంబోధనలు కవితలలో తరుచుగా అగుపిస్తాయికూడా.

మానవుడి అంతరాత్మ తొంగి చూచే అద్దాల కిటికీ వంటిది కన్ను.

ప్రవరుడు వరూధినిని యింటికి త్రోవ చెప్పమని అడుగుతూ 'భీత హరిణేక్షణ' అని ఆవిడను సంబోధించాడు. అవును. నిజంగానే కొందరు స్త్రీల నేత్రాలు ప్రవరుడు వర్ణించినట్లుగా భీతకురంగ శాబకాలవలె వుంటవి.

అలాటి స్త్రీల కండ్లను మనం కాంచినప్పుడు, ఏ కిరాతునికో భయపడి బెదిరి బెదిరి చెంగుచెంగున దూకులుపెడుతూపరుగులుతీసే లేడిపిల్లలుమనకు జ్ఞప్తికి వస్తాయి. అంతేకాదు. లేడికండ్లు ఎంతో విశాలమైనవి. లేడికండ్లలో ఒక విధమైన అమాయకతా— అమాయకతకు తోడు చాంచల్యమూ వుంటుంది. అందుచేత సుందరమైన స్త్రీ నయనాలను కవులు లేడి కండ్లతో పోల్చారు. కొందరు స్త్రీల నేత్రాలు భీతహరిణ శాబకుల నేత్రాలను పోలివుంటే, మరికొందరు స్త్రీల నేత్రాలలో అగాధమైన ఆకాశ నీలిమలు అగుపిస్తాయి. 'నీ కన్నులలో అనంతాంబరపు నీలినీడలు కంపు.' అని లలిత నయన కీర్తనం చెప్పారు, శ్రీకృష్ణశాస్త్రిగారు. ఇలాటి స్త్రీల నయనాలను చూచినప్పుడు మనకు అగాధమూ అనంతమూ, అయిన ఆకాశవీధి జ్ఞప్తికివస్తుంది. మధ్యమధ్యలో ఆకాశ వీధిలో విరుపుబ్బి — లేచుక్కలు దాగుడుమూతలాడుతూ తచ్చాడినట్లు వీరి కండ్లలో ఏవేవో భావాలు యిట్టే స్ఫురించి, ఇంతలో చటుక్కున మాయమై పోతూ వుంటాయి. ఆకాశ మార్గంలో ఎంత దవ్వు ఎగిరి వెళ్లినా ఆకాశాంచలాన్ని మనం స్పృశించ లేనట్లుగా యీ స్త్రీల నయనాంతరాంచలాలను మనం స్పృశించలేము. మరికొందరు స్త్రీల కండ్లు కన్నతల్లి ఒడివలె చల్లగా వుంటవి. వారి చూపులు మన శరీరాంతరాలను స్పృశించినప్పుడు మాతృవాత్సల్యాన్ని గ్రోలినప్పుడు కలిగే హాయి తన్మయానుభవం మనకు కలుగుతుంది. అమృత నిషేచనం వలె వారి చూపులు మనకు సంతోషపులకలను కలుగ జేస్తాయి. వీరి కండ్లు వియత్తలంతోని వెన్నెలలోకాలు మనకు స్ఫురింపజేస్తాయి. యీ కోవకు చెందిన స్త్రీలు తమ చూపుల దారాలతో హృదయం కట్టి ఆ హృదయలలో మనల్ని పరుండబెట్టి జోలపాడి నిద్రింపజేస్తారు. మరి కొందరు స్త్రీల కండ్లలో అప్పుడే వికసించిన తెల్లతామర రేకుల అందం కనుపిస్తుంది. కొందరు స్త్రీల కండ్లు ఎల్లప్పుడు కలకలలాడే బలికినవి. కొందరి స్త్రీల కండ్లలో— దూరదూరంగా దాగిన ఏదో ఒక అవ్యక్తమైన విషాదరేఖ కనిపిస్తుంది. వారి కనుల తెరల వెనుక ఏదో రహస్య బాధ మరిగి పోతూ వున్నదేమోనని అనిపిస్తుంది. సుఖం వెనుక దుఃఖాన్ని, దుఃఖం వెనుక సుఖాన్ని దాచుకున్న కండ్లు కొన్ని.

చురచురల కండ్లు

ఒకావిడకండ్లు అన్నమానం చురచురలాడుతూ కొరకొరలాడుతూ ఉండేవి. భర్త ఆఫీసులో పనిచాకిరీ చేసి యింటికి రాగానే ఆవిడఆయన్ని చల్లని చూపులతో ఆహ్వానించడానికి బదులు మాటల తూటాలతో పాటు చూపుల తూటాలను కూడా ఆయనపై విసిరేది. యిలా ఉండగా ఉండగా, కొన్నాళ్లకు ఆయనకు ఆవిడ మీద విసుగెత్తి ఒకరోజున ఎట్టకేలకు గుండెలు చిక్కబట్టుకొని కొంచెం ధైర్యం తెచ్చుకొని యిలా అన్నాడు: 'ఏమిటే నీవాలకం? నేను ఆఫీసులో కొట్టుకొని యింటికి రాగానే నీవు నన్ను చల్లగా పలకరించి ఆదరించడానికి మారుగా అలా కొరకొరామాస్తావు? నేనేం పాపంచేశాను?—' అని యిలా అనడమేకాక పొరుగింటావిడతో పోలిక కూడా తీసుకుని వచ్చి, 'చూడు, ఆ పొరుగింటిఅమ్మాయి—ఎప్పుడూ నవ్వుతూ ఎలా కళకళలాడుతూ వుంటుందో,' అని కూడా అన్నాడట. అంతటితో ఆ యిల్లాలు ఉగ్ర కాళికా రూపాన్ని ధరించి, 'ఏమండోయ్ — మీరు బి. సి. నాటి మాటలు మాట్లాడకండి. యిది భారత రాజ్యాంగంలో స్త్రీకి పురుషునితో సమాన ప్రతిపత్తి ఉన్న రోజులు. ఆడదాని చూపుల్లో కూడా మగతనం పుట్టవలెని. చూస్తే చీల్చినట్టు చూడాలి. మేము పూర్వపు రోజుల్లో అలా లేలగా చూపులు సారించడంవల్లనే మీ మగ కవులంతా 'భీత హరిణేక్షణ' యిలాటి విశేషణాలతో మమ్మల్ని మచ్చికచేసుకొని మమ్మల్ని బానిసలుగామార్చారు,' అని ఒక్క విసురు విసిరిందట.

తారల చూపులు

కొందరు అమ్మాయిలు సినీతారల చూపులు అలవరచు కుంటారు. భర్తలపైన కాని లేక ప్రియులపైన కాని బహు భంగిమలలో చూపులను ప్రసరింపచేసి, 'చూశారా— ఆ...పలానా... సినిమాలో.... ఆ హీరోయిన్.... ఆ పాదచాటు నుంచి.....ఆ హీరోను... సరిగ్గా యిలాగే కదా చూచింది? చూశారా ఎంత చక్కగా అనుకరించానో ఆ హీరోయిన్ చూపుల్ని. నేను మట్టుకు సినిమాకు పనికిరానా ఏమిటి?, అంటారు. భర్తలు లేక ప్రియులుకూడా ఆ అమ్మాయిల్ని హిమకిరణం చేయడానికి 'అవును, నీ చూపులు అచ్చంగా ఆ హీరోయిన్ చూపుల్లే ఉంటాయి. నీ కండ్లు నిజంగా అచ్చంగా ఆ హీరోయిన్ కండ్లలా ఉంటాయి'' అని ప్రశంసిస్తారు.

శ్రీ రాఘవాచారి కండ్లు

కండ్లలో రాజసాన్ని చూడాలంటే శ్రీ బళ్లారి రాఘవ కండ్లు చూడాలి. ఆకర్ణాంత విశాలాలు— ఆయన కండ్లు. కండ్లలో ఎర్రని జీరలు. నిజంగా అవి ఒక చక్రవర్తి కండ్లని అనిపించేవి. ఆయన రంగస్థలంపై నటిస్తున్నప్పుడు, ఆయన కండ్లే నటిస్తున్నవా అని అనిపించేది.

రమణమహర్షి కండ్లు

రమణ మహర్షి కండ్లు చూచినప్పుడు— మాతృత్వ భావభరితాలైన గోమాతల కండ్లు జ్ఞప్తికి వచ్చేవి. ఎంతో చక్కనికండ్లు గల యీ సుందరమూర్తి యిలా మహర్షి కావడం ఏమిటి చెప్మా అని ఆశ్చర్యం కలిగేది. ఆయన కండ్లను చూస్తేంటే సర్వపాపాలు క్షాళితమై పోయేవి. చల్లని హిమాలయ ప్రాంతానికి ప్రయాణం చేసినట్లుగా వుండేది.

—మధు

మద్రాసు గానసభలు

మద్రాసు, డిశంబరు 28:— శ్రీ మధురమణి అయ్యర్ లేనిదే ఏ సంగీత మహోత్సవం సంపూర్తికాదు. వీరి పాట వినాలని అందరూ ఎదురు చూస్తూ ఉంటారు. నిన్న తమిళ ఇసై సంఘంలో కచేరీ చేశారు. ఇది రెండవ కచేరీ. మొన్న సంగీత అకాడమీలో మొదటి కచేరీ చేశారు. వీరికి అలుపులేదు సరికదా సభికులకు అలుపు కలిగించరు.

శ్రీ మధురమణి అయ్యర్ శిష్యుడు శ్రీ టి. వి. జయరామన్ గురువు వలె సభికులకు ఆనందం కలిగించారు. తమిళ ఇసై సంఘంలో నిన్న వీరి కచేరి కూడా జరిగింది.

సాయంకాలం శ్రీమతి డి. కె. పట్టమ్మాళ్ కచేరీ చక్కగా నడిచింది. ధన్యాసి, శంకరాభరణం, హరికాంబోజిరాగాలాపనలు హృదయంగమంగా వున్నాయి.

గయలో శ్రీమతి సిరిమావో 'బుద్ధపూజ'

గయ, డిశంబరు 28 — లంక ప్రధాని శ్రీమతి సిరిమావో భండారనాయకే నేటి ఉదయం బుద్ధగయవద్ద మహాబోధి ఆలయంలో 'బుద్ధపూజ' జరిపారు.

2,500 సంవత్సరాల క్రితం బుద్ధ భగవానుడు ఏ పీఠంమీద కూర్చుని అపంతం ధ్యాన నిష్ఠ నిమగ్నుడైనాడో ఆ "వజ్రాసనం'' ఎదుట కూర్చుని ఆమె కొంతసేపు ధ్యానంలో గడిపారు. ఆలయం నిర్వహణ మండలి అధ్యక్షుడు ఆమెకు పవిత్రమైన బోధివృక్షం ఆకులను కొన్నింటిని యిచ్చారు. ఆమె వాటిని తమతో లంకకు తీసుకొని వెళ్లారు.

శ్రీమతి భండారనాయకే నిన్న మద్రాసు నుంచి యిక్కడకు చేరారు. నేడే ఆమె యిక్కడ నుంచి విమానంలో వారణాసి వెళ్లారు.

మూడవ తరగతి కంపార్టుమెంటులో కేంద్రమంత్రి ప్రయాణం

మద్రాసు, డిసెంబరు 28:— బీచ్ స్టేషనునుండి తాంబరం వెళ్ళేవరకు క్రిక్కిరిసిన ప్రయాణీకులతోవున్న ఒక ఎలక్ట్రిక్ రైలులో మూడవ తరగతి కంపార్టుమెంటులో తన వ్యక్తిగత అనుభవాన్ని గురించి కేంద్ర రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నిన్న తెలియజేశారు. కంపార్టుమెంటులో ప్రయాణీకులు దాదాపు ఒకరిమీద ఒకరు క్రిక్కిరిసి కూర్చున్నారని, అనేకమంది అతి ప్రమాదకర పరిస్థితులలో తలుపులవద్ద కడ్డీలు పుచ్చుకొని వేలాడుతున్నారని ఆయన చెప్పారు.

ఆయన తన హోదాలో కాక ఎవరికీ గుర్తు తెలియకుండా ప్రయాణం చేశారు. రైళ్ళలో రద్దీ విపరీతంగా ఉంటున్నదని మద్రాసుకు చెందిన పార్లమెంటు సభ్యులు చేస్తున్న ఫిర్యాదులను పురస్కరించుకొని, శ్రీ ఎస్. వి. రామస్వామి స్వయంగా యీ పరిశీలన గావించారు.

ఎలక్ట్రిక్ ప్రయాణ సంఖ్య పెంచటం సాధ్యం కాదనీ, అందుచేత రద్దీ ఎక్కువగావుండే వేళలో మామూలు రైళ్లనే ఎక్కువ వేయాలనీ, ఆయన భావిస్తున్నారు.

టూరిస్టుగైడ్లకు సర్టిఫికేట్లు

హైదరాబాద్, డిశంబరు 28 — సమాచారశాఖ ఆధ్వర్యంలో నడిచిన ''టూరిస్ట్ గైడ్స్'' శిక్షణలో జయం పొందినవారికి ప్రణాళిక, సమాచార శాఖామంత్రి శ్రీ పి. రంగారెడ్డి నిన్న సర్టిఫికేట్లను ప్రసాదించారు.

హవానా, డిశంబరు 28 — క్యూబాలోని కామగే రాష్ట్రంలో నిన్న రెండు రైలుబండ్లు ఒకదాని కొకటి ఢీకొన్న ఫలితంగా దాదాపు 50 మంది గాయపడినట్లు హవానా రేడియో ప్రకటించింది.


శ్రీమతి జ్యోత్స్న
రచించిన
"ప్రేయసి'' కథ
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
సంక్రాంతి సంచికలో
చదవండి.

బాలికలలో ఉన్నతవిద్యా వ్యాప్తికి తీవ్రకృషి

: x :

అవసరమని అఖిలభారత మహిళా సమావేశంలో శ్రీమతి మిథాన్‌లామ్ విజ్ఞప్తి

సూరత్, డిసెంబర్ 28 -

దేశాభివృద్ధితో పాటు కలుగుతున్న అనేకావకాశాలను పూర్తిగా వినియోగించుకోడానికి వీలుగా, బాలికలకు ఉన్నత విద్యావకాశాలను ఎక్కువగా కల్పించడానికి తీవ్ర కృషి అవసరమని అఖిలభారత మహిళా మహాసభలో శ్రీమతి మిథాన్‌లామ్ నిన్న ప్రకటించారు.

శ్రీమతి మిథాన్‌లామ్ భారత మహిళాసంఘం అధ్యక్షురాలు. సూరత్‌లో జరుగుతున్న ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, బాలికలకు ఉన్నత విద్యను నేర్పించడానికి వెనుకాడుతున్న తల్లిదండ్రుల పూర్వాచార ధోరణిని పోగొట్టాలని ఆమె అన్నారు. బాలికలకు విద్యా సౌకర్యాలు అధికంగా కల్పించవలసిందిగా ఆందోళన సాగించాలనీ, సెకండరీ స్కూళ్ళలోనూ, హైస్కూళ్ళలోనూ బాలుర సంఖ్యకూ బాలికల సంఖ్యకూ మధ్య వ్యత్యాసాన్ని తగ్గించాలని కూడా ఆమె అన్నారు.

దేశంలో వయోజన వోటింగు హక్కు ఉన్నప్పటికీ, బాలికలకు ఉన్నత విద్యావకాశాలు తక్కువగా ఉన్నవని, ఇందులో ప్రభుత్వానికి కూడా కొంత బాధ్యతగలదని ఆమె స్పష్టం చేసింది. ప్రభుత్వం వ్యయకర్తనానికి పూనుకొన్న ప్రతి సందర్భంలోను బాలికల విద్యకు కేటాయించిన డబ్బును తగ్గించడం జరుగుతున్నదని పేర్కొన్నారు.

దేశంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయినుల కొరత ఎక్కువగా ఉన్నదని, బాలికల పాఠశాలలు తక్కువగా ఉండడానికి ఇదొక కారణమని చెపుతూ, వెనుకబడిన ప్రాంతాలలో విద్యావ్యాప్తికి దేశీయోను ఉపయోగించడం మంచిదని సూచించారు.

దేశంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానం అమలు జరుగుతున్నందున, గ్రామ పంచాయితీలలో స్త్రీలు ప్రముఖ పాత్ర నిర్వహించే అవకాశం కలదన్నారు.

దేశంలో చాలా ప్రాంతాలలో అత్తవారింట బాధలు భరించలేక యువతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతున్నదని పేర్కొంటూ, ఇలాంటి సందర్భాలలో కట్నం, భార్య తాలూకు నగలు అన్నీ తిరిగి తల్లిదండ్రులకు అప్పగించాలని ప్రభుత్వం ఒక శాసనం చేయడం అవసరమని శ్రీమతి మిథాన్‌లామ్ సూచించారు.

శ్రీ కాశీకృష్ణాచార్య సమ్మాన సన్నాహాలు

అభినందన సంచిక ముద్రించటానికి కూడ ప్రయత్నం

గుంటూరు, డిసెంబరు 28:—

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ చే సమ్మానం పొందిన శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారిని గుంటూరులో 1961 ఫిబ్రవరిలో సన్మానించటానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

సన్మానోత్సవానికి గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణ రావు అధ్యక్షత వహిస్తారు.

ఈ సందర్భంలో శ్రీ కృష్ణాచార్యులవారి గౌరవార్థకుగా సంస్కృతాంధ్రాలలో ఒక అభినందన సంచికను ముద్రించి బహూకరించటానికి కూడ సన్నాహాలు జరుగుతున్న వని సంచిక ప్రచురణ సంఘ సంధాత శ్రీ జమ్ములమడక మాధవరామ శర్మ తెలియచేస్తున్నారు.

శ్రీ కృష్ణాచార్యులవారు తొంబది సంవత్సరముల వయస్సుగల పెద్దలు. మధ్వసంప్రదాయానుయాయులు, అవధాన శిరోమణులు, న్యాయ వ్యాకరణ వేదాంత సాహిత్య తంత్రవేత్తలు. సంస్కృతాంధ్ర కవితలలో లబ్ధప్రతిష్ఠులు. సంగీతంలో, చిత్రకళలో, కథాకథనములో, పురాణ ప్రవచనములో, తత్త్వవ్యాఖ్యానములో, గానగోష్ఠిలో సభారంజనములో స్వయం సంపాదితసంపద్విశేషము కలవారు. జర్మనీ దేశీయుల ప్రశంసలుకూడ పొందిన జగద్విఖ్యాత పండితులు.

కాంగో, లావోస్ పరిస్థితులు

ప్రపంచయుద్ధం తేగలిగినట్టివని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

[illegible] 28:—

కాంగో, లావోస్‌లలో [illegible] ప్రమాద స్థాయిలో ప్రపంచయుద్ధం సంభవించతగ్గంతలో అక్కడ పరిస్థితులు క్లిష్టంగా తయారైనవని ప్రధానమంత్రి నెహ్రూ నిన్న ఇక్కడ తెలియజేశారు.

నేటిసాయంత్రం ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో 90 నిమిషాలసేపు చేసిన ప్రసంగంలో చిట్టచివరకు ఆయన ఈ విధంగా అన్నారు:

చైనా—ఇండియా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావించి, సరిహద్దువద్ద కొంత ఇండియా భూభాగాన్ని చైనావారు ఆక్రమించుకున్నారని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన పరిస్థితి విషయంలో రెండు భిన్నాభిప్రాయాలను ఎదుర్కొనవలసివస్తున్నదని ఆయన తెలియజేశారు. చైనావారిని వెళ్లగొట్టడానికై సాయుధబలాలను ఇండియా తక్షణం పంపించాలని ఒక వర్గంవారు అంటుండగా, ఆందోళనపడవలసినదేమీ లేదని మరొకవర్గంవారు అంటున్నారు. ఆందోళనపడవలసిన దేమీలేదని కొందరుచెప్పడం చాలా విడ్డూరం. ఇండియాభూభాగాన్ని చైనావారు ఆక్రమించివున్నారనే సత్యాన్ని ఎవరూ కాదనలేరు.

అయితే, ప్రమాదాన్ని ఎదుర్కొనవలసిన పరిస్థితిలో కోపోద్రిక్తులై పోరాదని శ్రీ నెహ్రూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతభూభాగాన్ని చైనా ఆక్రమించుకొన్నందువల్ల ప్రజలు చేయవలసినది మతిచెడగొట్టుకొనడంకాని, తొందరపాటుచర్యలకు దిగడంగాని కాదు. సరిహద్దు పరిష్కారవిషయంలో వోపికతోకూడిన బలిష్టమార్గాన్ని అవలంబించాలి.

అయితే, ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి గాను చర్యలు తీసుకొనడానికి వారు సిద్ధంగా వుండాలనికూడా శ్రీ నెహ్రూ తెలియజేశారు. వారు అప్రమత్తులై వుండి, స్వాతంత్ర్యానికై త్యాగంచేయడానికి సంసిద్ధులు కావాలి. ప్రజారూపంలో దేశంలో సమైక్యత, సంఘీభావాల సాధనకు తోడ్పడేపనులు చేయడంద్వారా వారు ఇలా సంసిద్ధులు కాగలరు.



భద్రాద్రి రామాలయంలో గత 22 వ తేదీన జరిగిన సన్మానసభలో శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు సమాధానం చెబుతున్న దృశ్యం

వేదికపై ఆసీనులైనవారిలో ఎడమనుంచి వరుసగా శ్రీ శేషయ్య, మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, మంత్రి శ్రీ కె. చంద్రమౌళి గార్లు

అన్నిరంగాలలో అగ్రతాంబూలం

(మన విలేఖరి)

తణుకు, డిసెంబర్ 27:—

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇక్కడ స్టీల్‌రోలింగ్ మిల్లు శంకుస్థాపన ఉత్సవంలో ప్రసంగిస్తూ ఆంధ్రదేశం జాతీయోద్యమంలో, రాష్ట్ర ఉద్యమంలో, త్యాగంలో, ఆవేశంలో, ఉద్రేకంలో, హరిజనుని ముఖ్యమంత్రి చేసుకోవడంలో, ఆఖరుకు అనైక్యతతో పేచీలు పడటంలో కూడా ముందుశ్రేణిలో ఉన్నదన్నారు.

సమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొనడానికి భారతప్రతినిధివర్గంలో వచ్చిన ఆంధ్ర పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. హెచ్. శామ్యూల్ గౌరవార్థం న్యూయార్కులోని కృష్ణయ్య న్యూస్ సర్వీస్ యు. ఎన్. బ్యూరో ఆఫీసులో మిత్రరాజ్యసమితి కేంద్రకార్యాలయంలోని ఆంధ్రులు సన్మానసభ జరిపినప్పటి చిత్రం ఇందులో శ్రీయుతులు శామ్యూల్. పి. జి. కృష్ణయ్య. వి. జె. రామ్. ఇ. ఎస్. రెడ్డి. జి. వి. సుబ్బారావు ఉన్నారు.

మోటారు సైకిల్ ప్రమాదం

మెదక్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ ప్రముఖులు ఇద్దరి మరణం

హైదరాబాద్, డిసెంబరు 28:—

శ్రీయుతులు కేవల్‌కిషన్, బి. లక్ష్మయ్య మరణంపట్ల సానుభూతితో మెదక్ పట్టణంలో నిన్న దుకాణాలన్నీ మూసివేశారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీలో వీరిరువురూ ప్రముఖ సభ్యులు. క్రిందటి ఉదయం మోటార్ సైకిల్ ప్రమాదంలో వీరిరువురూ మరణించారు.

లావోస్‌లో మితవాద పక్ష ప్రభుత్వాన్ని రాజ్యాంగబద్ధం చేయాలని రాజు ప్రయత్నాలు

వియంటియేన్, డిసెంబరు 28:—

వియంటియేన్ నగరంలో కొద్దిరోజుల క్రిందట ప్రిన్స్‌బూనోమ్ నాయకత్వాన ఏర్పడిన మితవాదపక్ష ప్రభుత్వాన్ని చట్టబద్ధం చేయడానికి లావోస్ రాజు సావంగ్ వతన్ దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులతో సంప్రతింపులు ప్రారంభించాడు.

కెప్టెన్ కాంగ్‌లీ పతేట్‌లావోస్ దళాలను పారద్రోలి యిటీవలనే జనరల్ నోసవాన్ సైన్యం వియంటియేన్ నగరాన్ని స్వాధీనం చేసుకున్నది. ఇప్పటికీ దేశమంతటా యిరుపక్షాలమధ్య సంకుల సమరం సాగుతూనే వుంది.

ఉత్తర వియత్నాంకు చెందిన పారాట్రూప్ సైనికులను వాంగువియాంగు లోయప్రాంతంలో విమానాలనుండి దింపుతున్నారని లావోస్ వార్తాసంస్థ ప్రకటించింది. కాంగ్‌లియాంగు ప్రాంతములో ఇటీవలచాలాసార్లు కమ్యూనిస్టు విమానాలు ఆయుధాలను ఇతర పరికరాలను చేరవేస్తున్నాయి. ఈలోయప్రాంతములోనే పతేట్ లావోస్ సైన్యం ప్రధాన స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నది.

క్రిస్మస్ పండుగ రోజున మాత్రం ఈ ఆయుధాల సరఫరా జరుగలేదు. ఆ తరువాత యథాప్రకారంగా రష్యన్ విమానాలు ఆయుధాలను చేరవేయటం ప్రారంభించాయి.

యువకులకు శాస్త్ర విజ్ఞాన బోధన

పాఠ్యపుస్తకాల కొరతతీర్చడానికి అధ్యాపకులు పూనుకోవాలని ఖోస్లా ఉద్బోధ

కాన్పూరు, డిశంబరు 27:—

శాస్త్ర విజ్ఞానంపట్ల యువకుల అభిరుచిపై దేశాభివృద్ధి ఆధారపడి ఉన్నది కనుక, శాస్త్ర విజ్ఞానాన్ని వారికి బోధించడంలో అభివృద్ధికరమైన కృషి జరగాలని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఎస్. ఆర్. ఖోస్లా నిన్నటి దినం ఇక్కడ అభిభాషించారు.

అఖిలభారత సైన్సు అధ్యాపకుల 5 వ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ యువకులకు సైన్సు విజ్ఞానాన్ని బోధించడంలో దేశభాషలలో తగినన్ని పాఠ్య పుస్తకాలు, శాస్త్ర విజ్ఞాన సాహిత్యంలోపించడం పెద్ద కొరతగా ఉన్నదని, సైన్సు అధ్యాపకులు [illegible] ఈ కొరతను తీర్చే బాధ్యతను నిర్వహించగలరని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

దేశంలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన వారికి తగినంత వేతనంగాని, ప్రభుత్వోద్యోగులకు ఇస్తుండేటంత గౌరవంగాని లభించడంలేదనీ, ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించి ఉపాధ్యాయుల ఆర్థిక, సాంఘిక స్థాయిని పెంపుదల చెయ్యడానికి సత్వర చర్యలు గైకొనడం చాలా అవసరమని డాక్టర్ ఖోస్లా అన్నారు.

ఆఫ్రికన్ "శిఖరాగ్ర" సమావేశం

రాబత్, (మొరాకో) డిసెంబరు 27:—

ఆఫ్రికన్ "శిఖరాగ్ర సమావేశం" జనవరి 3 నుండి కాసబ్లాంకాలో ప్రారంభమవుతుందని మొరాకో సమాచారశాఖ నేడిక్కడ ప్రకటించింది.

కివూ రాష్ట్రంలోకి స్టాన్లివిల్లీ సేన ప్రవేశం

- సమితి ప్రతినిధి ధ్రువీకరణ

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబర్ 28:—

స్టాన్లివిల్లీ రాష్ట్రంనుండి లుముంబాను బలపరుస్తున్న కాంగో సైనికులు పెద్దఎత్తున కివూ రాష్ట్రంలో ప్రవేశించి స్థావరాలను ఏర్పరచుకుంటున్నారని లియోపాల్డ్‌విల్లీలోని మిత్రరాజ్యసమితి ప్రతినిధి నిన్న ప్రకటించారు.

కివూ రాష్ట్రం సరిహద్దున అనుకునియున్న రువాండాలో సైనికస్థావరంనుండి ఈ సైనికులు కివూ రాష్ట్రంలో ప్రవేశిస్తున్నారు. లుముంబాను బలపరుస్తున్న సైనికులు కివూరాష్ట్రం మంత్రులలో మరి ముగ్గురినికూడా అరెస్టు చేసి, బలవంతంగా ఎత్తుకుని పోయినట్లు తెలుస్తున్నది. కివూరాష్ట్రం ప్రధానితో నలుగురు మంత్రులను రెండురోజుల క్రిందట లుముంబా సైనికులు ఎత్తుకుని పోయిన విషయం తెలిసినదే.

కివూరాష్ట్రం మంత్రులను లుముంబా సైనికులు నిర్బంధించి ఎత్తుకుపోకుండా సమితి సైనికులు ఎందుకు నిరోధించలేదని ఒక పత్రికా విలేఖరి ప్రశ్నించగా, ఏ పరిస్థితిలో కివూ రాష్ట్ర మంత్రులను నిర్బంధించి తీసుకుని పోయినది సమితి సైనికాధికారులకు తెలియదని మిత్రరాజ్య సమితి ఉద్యోగి అన్నారు.

ఈ క్వేదార్ రాష్ట్రం సరిహద్దున బుంబా వద్ద తాము అరెస్టు చేసిన సైనికాధికారులను సైనికులను విడుదల చేయవలసిందని కర్నల్ మొబుటూ ఉత్తర్వుచేశాడు. వీ రందరూ లుముంబాను బలపరుస్తున్నవారు. వీరిని విడుదల చేయించి, స్టాన్లీవిల్లీకి మొబుటూ పంపివేశాడు.

ఎవరికీ తాము హాని చేయబోమనడానికి ఇది నిదర్శనమని వీరిని విడుదలచేస్తూ మొబుటూ ప్రకటించారు.

హైదరాబాద్, డిశంబరు 28 :—

బరోడా బ్యాంకి ప్రధాన ఏజెంటు శ్రీ యస్. ఆర్. అవధాని, శ్రీమతి అవధాని నిన్న సాయంకాలం రాజభవనంలో గవర్నరు శ్రీ భీమసేన్ సచార్‌ను, శ్రీమతి లలితసచార్‌ను సందర్శించారు.

భారతీయ జీవనంపై 4 డాక్యుమెంటరీలు

నిర్మాణానికై బ్రిటిష్‌బృందం పర్యటన

బొంబాయి, డిసెంబరు 28:—

భారతీయ జీవనాన్ని గురించి, విద్య, మతాలను గురించి డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించే ఉద్దేశ్యంతో బ్రిటిష్ చలనచిత్ర నిపుణుల బృందం ఒకటి యిప్పుడు ఇండియాలో పర్యటిస్తున్నది. మొత్తం నాలుగు డాక్యుమెంటరీలను వారు నిర్మిస్తారు. వచ్చేనెల బ్రిటిషురాణి ఎలిజబెత్ భారతదేశంలో పర్యటించే కాలంలో యీ డాక్యుమెంటరీలను బ్రిటనులో ప్రజలకు చూపిస్తారు.

భారతీయ యువకవి శ్రీ డాంమొరేస్ బ్రిటిష్ బృందంవెంట వున్నారు. ఆయనే ఆ చిత్రాలకు స్క్రిప్టు తయారు చేస్తున్నారు. ఈయన కలకత్తానుండి మంగళవారం రాత్రి బొంబాయి చేరారు. మిగతాబృందం గురువారంనాడు చేరుతుంది. ఒక వారంరోజులు నగరంలోవుండి తర్వాత ఢిల్లీ వెడతారు. మూడు వారాలక్రిందట యీ బృందం ఇండియా చేరింది.

సమితిలో నేపాల్ శాశ్వత ప్రతినిధి

నేపాల్ కొత్త ఆర్థిక మంత్రి వివరణ

ఖాట్మండూ, డిసెంబరు 28 :—

కొద్దికాలం క్రితం వరకు వాషింగ్టన్‌లో నేపాలు రాయబారిగా వుండి, యిప్పుడు నేపాల్ ఆర్థికమంత్రిగా నియామక మయిన శ్రీ ఋషీకేశ్ షా, వచ్చేమార్చినెలవరకు మిత్రరాజ్యసమితిలో తానే శాశ్వత ప్రతినిధిగా వుండగలనని నిన్న యిక్కడ తెలియచేశారు. వాషింగ్టన్‌లో ఆయన స్థానంలో రాయబారిగా ఎవరిని నియమించుతారో యింకా నిర్ణయం కాలేదు.

బెల్జియమ్‌లో సమ్మె తీవ్రతర రూపం ధరించగల ప్రమాదం

: x :

సోషలిస్ట్ ట్రేడ్‌యూనియన్లవారిచే కొత్త సన్నాహాలు

బ్రస్సెల్స్, డిసెంబర్ 28:—

బెల్జియన్ సోషలిస్టు ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ నిన్న రాత్రి ప్రకటించిన సమ్మె నిర్ణయం అమలులోకి వచ్చినట్లయితే బెల్జియన్ రాజధాని బ్రస్సెల్స్‌లో రెండురోజులపాటు రాకపోకలన్నీ పూర్తిగా స్తంభించిపోతాయి.

బుధవారం ఉదయం మొదలుకొని రెండురోజులపాటు రాజధానిలో ట్రాయిమ్లు, బస్సులు, వీధి కార్లు, తదితర వాహనాల రాకపోకలేవీ సాగకుండా వాటికి సంబంధించిన కార్మికులందరిచే సమ్మె చేయించడానికి సోషలిస్టు ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ నిన్నరాత్రి నిర్ణయించినది.

ప్రస్తుతం దేశం అంతటా సాగుతున్న జనరల్ సమ్మెను ప్రతిఘటించదల్చుకున్నట్లు క్రిస్టియన్ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ ప్రకటించడంతో సోషలిస్టు ట్రేడ్‌యూనియన్ నాయకులంతా నిన్నరాత్రి హుటాహుటి సమావేశం జరిపి పై నిర్ణయాన్ని ప్రకటించారు.

స్థానిక ట్రెయిన్లతోపాటు రాజధానికి చేరుకునే ఇతర ట్రెయిన్లన్నీ కూడా నేటి ఉదయం నుంచి నిలిపివేయబడతాయి.

పశ్చిమజర్మనీలోని బెల్జియన్ సైనికుల తరలింపు

ఇది ఇలా ఉండగా జనరల్ సమ్మెను పురస్కరించుకొని జరుగుతున్న సంఘర్షణలు ఒకటిరెండురోజులుగా మరింత ఎక్కువయాయి. కొత్తగా వివాహం చేసుకొని ప్రస్తుతం స్పెయిన్‌లో విలాస యాత్ర సాగిస్తున్న బెల్జియన్ రాజా బౌదాయిన్ బహుశా నేడే రాజధానికి తిరిగి రావచ్చు. పశ్చిమ జర్మనీలో నాటో స్థావరాలవద్ద ఉన్న 700 మంది బెల్జియన్ సైనికులుకూడా స్వదేశానికి తిరిగి వస్తున్నారు.

విమానాశ్రయంలో పోలీసుల కాపలా

బ్రస్సెల్స్, డిసెంబరు 27:—

ప్రభుత్వం తలపెట్టిన వ్యయకర్తనచర్యలకు వ్యతిరేకంగా ఎనిమిదిరోజులనుంచి సాగుతున్న సమ్మెలో సోషలిస్టు యూనియన్‌లకు చెందిన వైమానిక సిబ్బంది చేరడంతో బ్రస్సెల్స్ విమానాశ్రయాన్ని ఇవాళ పోలీసులు కాపలాకాస్తున్నారు.

సమ్మెచేస్తున్న వైమానిక సిబ్బంది స్థానంలో కాథలిక్ ట్రేడ్‌యూనియన్‌లకు చెందినవారిని పనిలో పెట్టడంవల్ల విమాన ప్రయాణాలు ఇంతవరకు దెబ్బతినలేదు.

లీజనగరంలో వేలకొద్దిమంది సమ్మెదారులు సమావేశం కావడంతో ఉద్రిక్తత ప్రబలుతున్నది. ప్రాంతీయ సోషలిస్టు నాయకుడైన ఎమ్. ఆంద్రీ రేనార్డ్ అరెస్టుకాకుండా తప్పించుకొనడానికై రహస్యంగా తిరుగుతున్నారు.

సైన్యాలు "ఉత్తర్వులను ధిక్కరించా"లంటూ లావాల్లోనీ అనే స్థానిక వార్తాపత్రికలో ప్రచురించబడిన విజ్ఞప్తి విషయమై నిన్నను ఆయనను ప్రశ్నించడం జరిగింది.

బ్రస్సెల్స్‌లో మాంసపు కార్మికులు సమ్మె చేస్తూ వుండడంవల్ల మాంసం కొరతఏర్పడింది. మాంసం సరఫరా ఖాయంగా జరగడానికి ముఖ్యమైన ఖబేళాలకు, మాంసం మార్కెట్లుకు సైన్యం తరలివెళ్లింది.

సమ్మెదారులు సోషలిస్టు పార్టీ కార్యాలయం ఎదుట గుమిగూడి, ట్రామ్‌బళ్ళు నడిచే పట్టాల మీద కూగాడంతో బ్రస్సెల్స్ మధ్య ప్రాంతంలో రాకపోకలు ఆగిపోయినవి.

వరుసగా ఆగిపోయివున్న ట్రాములను ముందుకు సాగేటట్లు చేయడానికిగాను పోలీసులు హుటాహుటినిరాగా సమ్మెదారులు పోలీసులను, ట్రాము డ్రైవర్లను ఉద్దేశించి "మాతోపాటు సమ్మెలో చేరండి" అని అరుపులు ప్రారంభించారు.

శాండీస్‌కు అయూబ్ విందు

రావల్పిండి, డిశంబరు 28:—

పాకిస్తాన్, ఇండియా, మలయాలలో పర్యటన సందర్భంగా నిన్న ఇక్కడకు వచ్చిన బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాలమంత్రి శ్రీ డంకన్ శాండీస్‌కు నిన్నరాత్రి పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తన భవనంలో విందునిచ్చారు.

[illegible], డిసెంబర్ 28:—

కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో రేపు నాల్గరై (అన్నామలై) సమీపంలో తేయాకు పరిశోధన కేంద్ర భవనానికి శంకుస్థాపన చేస్తారు.

కేంద్ర నాటక అకాడమీ అవార్డులు

శ్రీ స్థానం, శ్రీ సత్యనారాయణగార్లకు బహుమతులు

మద్రాసు, డిసెంబరు 28:—

మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ అధ్యక్షతన కేంద్ర సంగీత నాటక అకాడమీ నేడిక్కడ సమావేశమై 1960—61 సంవత్సరానికి వివిధ శాఖలలో యీ క్రిందివారికి బహుమతులను యివ్వడానికి నిశ్చయించింది.

నాటక విభాగం : రచయిత—ప్రభులాల్ ద్వివేది. దర్శకుడు—కాసం భాయ్ మీర్.

ప్రాంతీయ భాషా నాటకాలు : ఆంధ్ర—స్థానం నరసింహారావు. అస్సాం—నృత్యదేవ్ మహంతి. కన్నడ — సుబ్బయ్యనాయుడు. పంజాబు—శీలావతి. ఒరిస్సా—శామ్యూల్ సాహు.

నృత్యవిభాగం : కథాకళి—రాముణ్ని నాయర్. మణిపురి—అముబాన్‌శర్మ. సంప్రదాయనృత్యం—బాపుభదే నారాయణ గావ్‌కర్, వేదాంతం సత్యనారాయణ.

సంగీత విభాగం : హిందూస్తానీ గాత్ర సంగీతం—మీరా శిబువా. హిందూస్తానీ వాద్య సంగీతం—కంతేమహరాజ్. కర్నాటక గాత్ర సంగీతం—ముదికొండాన్ వెంకటరామ అయ్యర్ కర్నాటక వాద్యసంగీతం(నాదస్వరం)—టి.యన్. స్వామినాథన్‌పిళ్లె.

చలనచిత్ర విభాగం : నటన—అలితావవర్. గీతరచన—ప్రదీప్. స్క్రిప్టు రచన—ముఖ్రాం శర్మ.

వచ్చే ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడే ఉత్సవంలో ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ యీ బహుమతులను కళాకారులకు అందజేస్తారు.

తాజా వార్తలు

అమెరికా అణ్వస్త్రాల నిల్వలు

న్యూయార్క్, డిసెంబరు 28:—

హిరోషిమాను నాశనం చేసిన యాటంబాంబుల వంటివి 50 వేల బాంబులతో తుల్యమైన విధ్వంసక శక్తిగల అణ్వస్త్రాలు ఇప్పుడు అమెరికావద్ద నిల్వవున్నట్లు తానువిశ్వసిస్తున్నానని వాషింగ్టన్‌లోని న్యూక్లియర్ సైన్సు సర్వీస్ డైరెక్టర్ డాక్టర్ రాల్ఫ్ లాప్ నేడిక్కడ తెలియజేశారు.

కసావుబూకు హామర్‌షెల్డ్ సలహా

లియోపోల్డ్‌విల్లీ, డిసెంబరు 28:—

మిత్రరాజ్య సమితి సామరస్య సాధక సంఘ సభ్యులు అందరినీ ఇక్కడ సమావేశం కావడానికిగాను తాను ఆహ్వానించాలని కాంగో ప్రెసిడెంట్ కసావుబూకు మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ సలహా యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఫతేసింగ్ సీరసస్థితి

అమృతసర్, డిసెంబరు 28:—

అకాలీదళ నాయకుడు ఫతేసింగు, ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, ఆయన అత్యంత సీరసస్థితిలో వున్నాడని డాక్టర్లు నేడిక్కడ ప్రకటించారు. పంజాబీసుబా ఆందోళన సందర్భంగాఆయన పదిరోజుల క్రిందట ఆమరణ నిరాహారవ్రతం ప్రారంభించారు.

బెల్జియంలో సమ్మె తాజా పరిస్థితి

బ్రస్సెల్స్, డిశంబరు 28:—

బెల్జియన్ అశ్వికపోలీసులు [illegible] ధరించిన సైనికుల మద్దతుతో నేడిక్కడ ఒకచోట గుమిగూడిన 6,000 మంది సమ్మెదారులను చెదరగొట్టి వేశారు. [illegible] పోలీసులపై సమ్మెదారులు [illegible] ప్రయోగించారు.

రైలుబండ్లపై కొన్ని చోట్ల దౌర్జన్యాలు జరిగినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

విద్యావ్యాప్తి ద్వారా ప్రజాస్వామ్య స్థిరీకరణ

: x :

నేటి విద్యావేత్తలపై బాధ్యతగలదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అభిభాషణ

కాన్పూర్, డిసెంబర్ 28:—

భారతదేశంలో విద్యావ్యాప్తిద్వారా ప్రజాస్వామ్యాన్ని సుస్థిరం చేయడమే విద్యావేత్తలపైఉన్న ప్రధాన బాధ్యత అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్త నేడిక్కడ ప్రకటించారు.

అఖిలభారతవిద్యా విషయికమహాసభను ప్రారంభిస్తూ, భారతప్రజల జీవితాన్ని ప్రజాస్వామ్య పద్ధతులలో తీర్చిదిద్దడానికివీలుగా పాఠశాలలలోనే ప్రజాస్వామ్యసంబంధమైన విలువలు విద్యార్థుల సుకుమార హృదయాలకు నాటుకునేటట్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య విధానాలను కేవలం పడిగట్టుసూత్రాలుగా విద్యార్థులకు బోధించటం తగదనీ, వారిలో భావస్వాతంత్ర్యాన్ని పెంపొందించాలనీ శ్రీ చంద్రభానుగుప్త కోరారు.

పాఠశాలలలో విద్యార్థులు పెద్దలయెడ గౌరవభావం ప్రదర్శించునట్లు తగిన వాతావరణం నెలకొల్పాలని సూచించారు.

కాన్పూరులో నేడు ప్రారంభమయిన ఈ అఖిలభారత విద్యావిషయిక మహాసభకు మద్రాసు విద్యామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. యూనివర్శిటీ విద్యా ప్రమాణాలు పడిపోకుండా చేయాలంటే సెకండరీ పాఠశాలల లోనే ఉన్నత ప్రమాణాలు ఉండేటట్లు చూడాలని శ్రీ సి. సుబ్రహ్మణ్యం అర్థించారు.

దేశభాషలలో విద్యాబోధ సాగించటం చాలా క్లిష్టతరమయిన సమస్య అని చెపుతూ, ప్రాంతీయ జాతీయ అంతర్జాతీయ భాషల పరిచయం ప్రతి విద్యార్థికి కలుగచేయటం అవసరమని అన్నారు.

ముందుజాగ్రత్తలద్వారా కొన్నిరకాల వ్యాధుల నిర్మూలన

25 సంవత్సరాలలోసాధ్యంకాగలదని కర్మార్కర్ విశ్వాసం

పాట్నా, డిసెంబరు 28:—

మలేరియా మొదలైన అంటువ్యాధులను ముందు జాగ్రత్తలు తీసికోవడం ద్వారా 25 సంవత్సరాలలో పూర్తిగా దేశంలో నిర్మూలించడం సాధ్యంకాగలదని కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ డి. పి. కర్మార్కర్ నిన్న యిక్కడ ప్రకటించారు. భారతీయ ప్రజారోగ్య సంఘం ఐదవ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ అంటు వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక చర్యలు తీసికొని, ఆరోగ్య పద్ధతులను అమలు జరపడంలో ప్రభుత్వంతో ప్రజలు సహకరించినప్పుడే ఇది సాధ్యంకాగలదని ఆయన అన్నారు.

అన్ని రాష్ట్రాలనుండి 150 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారతీయ ప్రజారోగ్య సంఘం అధ్యక్షుడు కర్నల్ బర్కట్ నారాయణ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబరు 28:—

నేటి ఓపెనింగ్	32.17
నేటి క్లోజింగ్	32.18

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 28:—

బంగారం:	133.12
వెండి:	227.00

హైదరాబాద్ స్టాక్ ఎక్స్‌ఛేంజి

హైదరాబాద్, డిశంబర్ 28:—

అజాంజాహి	69.00
యస్. ఎస్. కె. మిల్స్	2.50
డి. బి. ఆర్. మిల్స్	90.00
ఉస్మాన్‌షాహి	45.00
నిజాం షుగర్	[illegible]
సింగరేణి కాలరీస్	10.87
సిర్‌పూర్ పేపర్	17.75
సిర్‌సిల్కు	8.87
ఆల్విన్ మెటల్స్	11.87
హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్	42.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫర్టి.	17.00
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్	16.50
హైదరాబాదు ఆస్‌బెస్టాస్ అండ్ సిమెంట్	4.00
బయోకెమికల్ అండ్ సింథెటిక్	3.62
వజీర్‌సుల్తాన్	29.00
రోలర్ ఫ్లోర్	3.19
తుంగభద్రా ఇండస్ట్రీస్	9.75
యన్. యస్. రైల్వే 6%	224.00
యన్. యస్. రైల్వే 5%	250.00
సిర్‌పూర్ పేపరు 6%	92.00
వజీరు సుల్తాన్ 6%	102.00
యస్. జి. పి.నోట్సు 3%	84.47
,, 2½%	81.50
సిర్‌సిల్కు 6%	92.00

హైదరాబాద్ ధాన్యం మార్కెట్

సన్నబియ్యం (కొత్తవి)	52.50	నుండి	57.00
(పాతవి)	63.00	నుండి	73.00
ముతకబియ్యం	44.50	నుండి	45.50
అక్కుళ్ళు (కొత్తవి)	47.00	నుండి	51.00
నెం 19	51.00	,,	53.00
కుసుమ	59.00	,,	59.50
కట్‌వెల్	58.00	,,	59.00
డి. వి.	60.00	,,	61.00
యస్. కె. కె.	62.50	,,	65.00
గుర్లల్	44.00	,,	45.00
గోధుమ ఎరుపు	43.00	,,	48.00
గోధుమ తెల్ల	62.00	,,	68.00
జవార్ గుండు	41.00	నుండి	46.00
జవార్ బద్ద	33.00	నుండి	36.50
జవార్ పసుపు	34.05	నుండి	35.00
పెసలు	46.50	నుండి	48.00
పెసరపప్పు	60.00	నుండి	62.50
కందిపప్పు పెద్దది	64.00	నుండి	81.00
కందిపప్పు చిన్నది	53.00	నుండి	58.00
మినుములు	48.00	నుండి	49.10
మినపపప్పు	62.00	నుండి	65.50
శనగలు	48.00	నుండి	50.50
శనగపప్పు	56.00	నుండి	57.00
బెల్లం	36.50	నుండి	41.00

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 28:—

వేరుశనగనూనె	
ఫిబ్రవరి ఓపెనింగు	19.02
క్లోజింగు	19.05
ఏప్రిల్ క్లోజింగ్	19.12
రెడీ రేట్లు	
ఆముదాలు	68.00
ఆముదం	15.00
వేరుశనగ పోడ్స్	74.00
వేరుశనగ క్వాలిటీ	78.00
వేరుశనగ [illegible]	76.00
వేరుశనగనూనె	18.88
వేరుశనగ పిండి	22.75
అవిశగింజలు	60.00

గరీబ్ — బ్రహ్మచారుల క్లబ్బు



"మా బ్రహ్మచారుల క్లబ్బులో చేరతారా?"

"దానిలో సభ్యత్వానికి ఎట్టివారు అర్హులు?"

"మేము ఎంతకాలం సభ్యులుగా వుండవచ్చు?"

"నెలనెలకీ మీరు చందా కట్టినంత కాలం!"

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్కాలర్‌షిప్పులు

తొమ్మిదిమంది ఆంధ్ర, వెంకటేశ్వర విద్యార్థుల ఎన్నిక

(ఆంధ్రప్రభ విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 27:—

విజ్ఞాన శాస్త్రాలలో పోస్టుగ్రాడ్యుయేట్ పరిశోధనల నిమిత్తం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌వారు ఇక్కడిన్ని 23 మంది విద్యార్థులను ఎన్నుకొన్నారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విద్యార్థులు, ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు ఎన్నుకు ఉన్నారు. వీరికి నెలకు 200 రూపాయలు చొప్పున వేతనం లభిస్తుంది.

పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సులకు అర్హులైన విద్యార్థులలో 70 మందికి స్కాలర్‌షిప్పులను ఇవ్వడానికి కూడా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్ణయించింది. వీరిలో ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు తొమ్మిది మంది ఉన్నారు. వీరికి నెలకు నూరు రూపాయలు చొప్పున సహాయం లభిస్తుంది.

పోస్టు గ్రాడ్యుయేట్ పరిశోధనకు స్కాలర్‌షిప్పులు పొందిన ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల విద్యార్థులలో వీరు:

ఆంధ్ర యూనివర్సిటీ — శ్రీ వసంతరావు రామకృష్ణారావు (జూయాలజీ), ఆర్. ఎస్. సుబ్రహ్మణ్యం (జూయాలజీ), కొండేపూడి పార్థసారథి (న్యూక్లియర్ ఫిజిక్స్).

వెంకటేశ్వర యూనివర్సిటీ: ఐనాపతి వి.వి.ఎం. (కెమిస్ట్రీ), కె. యస్. యస్. సంతానం (కెమిస్ట్రీ), రాయసూరాల వెంకటకృష్ణమూర్తి, (జూయాలజీ), బెజవాడ పద్మనాభనాయుడు (జూయాలజీ).



చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి గజ్జి, తామర, దురద, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. ప్రతిదినము ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికవంటి ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేయువారు:— ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజాలకూడ—కేరళస్టేట్.



సర్వోదయ ఆశయాన్ని సాధ్యంచేయగల విధానం

రూపొందించాలని రాజకీయ శాస్త్రజ్ఞులకు శ్రీ కృష్ణసిన్హా విజ్ఞప్తి

నాగ్పూర్, డిసెంబరు 28:—

సర్వోదయ ఆశయాన్ని సుసాధ్యంచేయగల రాజకీయాచరణ విధానాన్ని రూపొందించి అందించవలసిందిగా బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ కృష్ణసిన్హా నిన్న ఇక్కడ రాజకీయశాస్త్రజ్ఞులను కోరారు.

హిందూ పబ్లిక్ స్కూల్ హాలులో అఖిల భారత రాజకీయ శాస్త్ర మహాసభ 23 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ డాక్టర్ సిన్హా యిలా అన్నారు:

"ప్రభుత్వ అధికారాలకు, హాజు అధికారాలకు తేడాలు ఏమిటో పరిశోధన చేయవలసిందిగా యీ సభ్యనే ప్రముఖ న్యాయవాదుల సమావేశంలో ఒక సూచన చేయబడింది. రాజకీయశాస్త్రజ్ఞులైన మీరు యింతకు ముందు చెప్పిన సమస్య అంతకంటె కూడా ముఖ్యమైనది. సర్వోదయఆశయాన్ని సుసాధ్యం చేయగల రాజకీయాచరణవిధానాన్ని మీరు మాకు అందించాలి. ఇది సాధ్యమైతే ఇండియన్ రిపబ్లిక్ సువ్యవస్థితమవుతుంది. న్యాయవాదుల ముందుంచిన సమస్యకూడా దీనితో తేలికగా పరిష్కారమవుతుంది.

దేశంనలుమూలలనుంచి 300 మందికి పైగా ప్రతినిధులు యీసమావేశంలో పాల్గొంటున్నారు.

సర్వోదయంలో మానవుని ఆదర్శం చాలా ఉన్నతమైనదనీ దానిని సాధ్యంచేయటానికిగల మార్గాలనుగురించి రాజకీయ శాస్త్రజ్ఞులు తీవ్రంగా ప్రయత్నించాలని డాక్టర్ సిన్హా తమ ప్రసంగంలో అన్నారు.

విశ్వవిద్యాలయాలు ఉన్నత రాజకీయభావాలకు ప్రయోగశాలలుగా పనిచేయాలనీ, విద్యార్థులను జ్ఞానసంపాదన ప్రోత్సహించాలని ఆయన రాజకీయశాస్త్రజ్ఞులకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యం విజయవంతం కావటానికి రాజకీయనేతలేకాక పరిపాలనాదక్షులుకూడా చాలా ముఖ్యమని, విశ్వవిద్యాలయాలలో రాజకీయ శాస్త్రాధ్యాపకులైనవారు ఉదారాభిప్రాయాలు కలిగిన ఉత్తమ పరిపాలనా దక్షులను తయారు చేయాలని అటువంటి వారు తయారైనప్పుడే భారతదేశంలో ప్రజాస్వామ్యం విజయవంతంకాగలదనికూడా బీహార్ ముఖ్యమంత్రి అన్నారు.

గ్రామ పంచాయతీలు పనిచేస్తున్న పద్ధతులను జాగ్రత్తగా పరిశీలించి వాటిలోని లోపాలను పేర్కొని నివారణ మార్గాలను సూచించవలసిందిగా ఆయన కోరారు.

మద్రాస్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆర్. భాస్కరన్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ భారతదేశంలోని రాష్ట్రాలు వేరు వేరై పోయి కలహించుకోవటం జరిగితే భాషకారణంగా మాత్రం ఆ పరిణామం రాదని అన్నారు.

భారతదేశంలోని భిన్నభాషలు పరస్పరం అర్థంకాకపోయినా అందరికి నైతిక, సంస్కృతి విధానాలు ఒకటే అనీ, రాజకీయ సాంఘిక ఆశయాలు కూడా ఒకటే అనీ ఆయన అన్నారు.

జాతీయాభివృద్ధి మండలి సమావేశం

ఢిల్లీలో జనవరి 13 నుంచి 15 వరకు

ఢిల్లీ, డిసెంబరు 28:—

జాతీయాభివృద్ధి మండలి సమావేశం జనవరి 13 నుంచిమూడురోజులపాటు ఢిల్లీలో జరుగుతుంది.

తృతీయ ప్రణాళికలో కేంద్ర, రాష్ట్రాల కేటాయింపులకు, రాష్ట్ర ప్రణాళికల కేటాయింపులను, లక్ష్యాలను, ప్రాధాన్య మివ్వవలసిన అంశాలను, వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలను, ఉద్యోగావకాశాలను ఈ సమావేశంవారు పరిశీలిస్తారు.

వ్యవసాయ కార్యక్రమాలు, లక్ష్యాల విషయంలో డిసెంబరు 10 నుంచి రాష్ట్రప్రభుత్వాలతో చర్చలు జరుగుతున్నవి. ఈ చర్చలు జనవరి 4 తో పూర్తి అవుతవి.

జాతీయాభివృద్ధి మండలి సమావేశానికి పూర్వం జనవరి 12 న రాష్ట్ర ప్రణాళిక కార్యదర్శుల సమావేశం జరుగుతుంది.

ప్రపంచశాంతికై యువకులు సంఘటితపడాలి

యువజన కాంగ్రెస్ విజ్ఞప్తి

జయపూర్, డిసెంబరు 28:—

ప్రపంచ శాంతికి మహాప్రమాదకరంగా పరిణమించిన శక్తులను ఎదిరించడానికై యువకులు సంఘటితపడాలనిన్నిన్న ఇక్కడ అఖిలభారత చతుర్థ యువజన కాంగ్రెస్ మహాసభ భారతీయ యువకులకు విజ్ఞప్తి చేసింది.

భారతప్రభుత్వస్వదేశ విదేశాంగ విధానాన్ని— ముఖ్యంగా సైనికకూటములకు— వ్యతిరేకంగా భారతప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని పూర్తిగా బలపరుస్తూ యువజనమహాసభ ఒక తీర్మానం కావించినది.

వలసదేశ విధానానికి స్వస్తిచెప్పాలని మిత్రరాజ్యసమితి ఆమోదించిన తీర్మానానికి, మహాసభ తన హర్షాన్ని ప్రకటిస్తూ ఆవిధానాన్ని అంతమొందించడానికి ఐక్యరాజ్య సమితి నిర్దుష్ట చర్యలను త్వరలో తీసుకోవాలని కోరింది.

భారతదేశంలో ఏలాంటి ప్రమాదకర పరిస్థితులు వచ్చినా, వాటిని ధైర్యంతో ఎదిరించడానికి యువకులు సన్నద్ధులు కావాలని, సరిహద్దుల రక్షణకై ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకొంటున్నదని, ఇట్టితరి యువకులపైన, ప్రజలపైన ఎన్నెన్నో బాధ్యతలు కలవని పేర్కొంటూ, దేశసమైక్యతను కాపాడే ప్రభుత్వప్రతి చర్యను బలపరచవలసినదిగా ప్రజలను కోరింది.

ప్రసిద్ధ పురుషుల స్మృతిచిహ్నం

పాలరాతి విగ్రహాలవల్ల ప్రయోజనంలేదని నెహ్రూ వివరణ

అలహాబాద్, డిసెంబరు 28:—

దేశ ప్రసిద్ధ పురుషుల స్మృతిచిహ్నంగా పాలరాతి విగ్రహాలను నెలకొల్పే ప్రయత్నానికి తాను వ్యతిరేకమని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ తెలియచేశారు.

స్వర్గీయ మోతిలాల్ నెహ్రూ శతజయంత్యుత్సవసందర్భం అలహాబాద్‌లో ఒక టౌన్‌హాలును నిర్మించి ఆయన పాలరాతివిగ్రహాన్ని నెలకొల్పవలసినదిగా కొందరుచేసిన సూచనను ప్రధాని నెహ్రూకు తెలియచేయగా, విగ్రహాలవల్ల ప్రయోజనం లేదని, టౌన్‌హాలు ప్రజలకు ఉపయోగించవచ్చని ఆయన అన్నారు.

గ్రంథాల ప్రయోజనం

ఆరాధించడానికి కాదని ప్రధాని నెహ్రూ అభిభాషణ

అలహాబాద్, డిసెంబరు 27:—

ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఒక మఠాచార్యునితో మాట్లాడుతూ, తాను మోక్షాన్ని సాధించాలని కాని, లేదా మత గ్రంథాలను పూజించాలని కాని, లేదని అన్నారు.

వెయ్యేళ్ళక్రితం నాగార్జునుడు వ్రాసినదని చెప్పబడుతున్న ఒక మత గ్రంథాన్ని, ఆ మఠాచార్యుడు, ప్రధానికి యివ్వబోగా "ఈ గ్రంథాన్ని ఏమి చేస్తారు" అని, శ్రీ నెహ్రూ ఆయన్ని ప్రశ్నించారు. ఆయన "నేనా గ్రంథాన్ని పూజిస్తాను" అని సమాధానంగాచెప్పగా, "విజ్ఞానాన్ని అలవరచుకోవడానికే గ్రంథాలున్నవికాని ఆరాధించడానికి కాదని" శ్రీ నెహ్రూ అభిభాషించి ఆయనకు ఆ పుస్తకాన్ని యిచ్చివేశారు.

బొంబాయిలో టాగూరు శత జయంతి

జనవరి మొదటితేదీని శ్రీ నెహ్రూచే ప్రారంభోత్సవం

బొంబాయి, డిసెంబరు 27:—

గురుదేవ్ రవీంద్రనాథ్ టాగూర్ శతవార్షిక జయంత్యుత్సవాలు భారతదేశంలోకెల్లా ముందుగా బొంబాయి నగరంలో జరగబోతున్నవి.

7 రోజులు జరిగే ఈ ఉత్సవాన్నికొత్తసంవత్సరం నాడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రారంభిస్తారు. అంతర్జాతీయ ప్రసిద్ధిగన్న పలువురు ప్రసిద్ధ సాహితీవేత్తలు ఈ సందర్భంలో జరిగే సభలలో పాల్గొననున్నారు.

బ్రిటిష్ రచయిత శ్రీ రిచర్డ్ చర్చ్, స్పెయిన్ జాతీయకవి డాక్టర్ జువాన్ పెరెజ్‌క్రూజ్, గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమం లో రవీంద్రుని సహచరుడైన బ్రిటన్ రచయిత శ్రీ లియొనార్డ్ ఎల్మ్‌హర్స్ట్, ఇటాలియన్ నవలాకారుడు ఆల్బర్టో మొరావియా, జపాన్‌కవి శ్రీ టాటో మోరిమిటో, ఇరాన్‌కవి డాక్టర్ అబుల్ ఫజల్ ఫజాని, తూర్పు జర్మనీ రచయిత డాక్టర్ హీంజ్ మోడ్ మొదలైన విదేశీ రచయితలు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు.

టాగూర్, ఆయన సోదరుడు, మేనల్లుళ్ళు గీసిన మొత్తం 160 చిత్రాలను ఈ సందర్భంలో ప్రదర్శిస్తారు.

శాంతినికేతన్ అధ్యాపకులు విద్యార్థులు కలిసి గురుదేవుని సుప్రసిద్ధ నృత్యనాటిక 'శ్యామ' ప్రదర్శిస్తారు.

ఉత్సవాల చివరిరోజున 'కలిబంధని' పేరుతో టాగూర్ గీతాలను గానంచేసే ప్రత్యేక కార్యక్రమం ఉంటుంది.

సోవియెట్ రష్యా సప్తవర్ష ప్రణాళిక

1959, 60 సంవత్సరాలలో ఉత్పత్తిలక్ష్యాలుమించి అభివృద్ధి

మాస్కో, డిసెంబరు 27:—

సోవియట్ రష్యా ప్రారంభించిన సప్తవర్ష ప్రణాళికలోని మొదటి రెండు సంవత్సరాలలోను అనుకున్నదానికంటె ఎక్కువ అభివృద్ధి జరిగిందని గతరాత్రి జారీచేసిన ప్రకటనబట్టి తెలుస్తున్నది. 1959–60 సంవత్సరాలలో పరిశ్రమరంగాలలోను మొత్తం నూటికి 17 వంతులు అభివృద్ధి సాధించాలని నిర్ణయించి ఉండగా, 23 వంతులు అభివృద్ధి జరిగింది.

1965 నాటికి ఈ సప్తవర్ష ప్రణాళిక పూర్తి అవుతుంది. అప్పటికి అమెరికాతో సమానంగా ఆర్థికాభివృద్ధి సాధించగలమని సోవియట్ రష్యా పదేపదే ప్రకటిస్తున్న విషయం తెలిసినదే. ఈ ప్రణాళిక లక్ష్యాలలో కొద్దిగా మార్పులు జరిగే అవకాశం కలదని గతరాత్రి ప్రకటనబట్టి తెలుస్తున్నది.

కృశ్చెవ్ అధ్యక్షతన సప్తవర్ష ప్రణాళిక లక్ష్యాన్ని గురించి ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు, కమ్యూనిస్టుపార్టీ నాయకుల సమావేశంలో చర్చింపడం జరిగిందని సోవియట్ మంత్రిమండలి నిన్న ప్రకటించింది.

సప్తవర్ష ప్రణాళిక జయప్రదమవుతున్నందున వ్యవసాయోత్పత్తులను, నిత్యజీవితావసర వస్తువుల ఉత్పత్తిని మరింత ఎక్కువ చేయడానికి అవకాశం గలదని ఈ ప్రకటన స్పష్టం చేస్తున్నది.

అమెరికాలో క్రిస్మస్ పండుగ హడావుడి

కార్లప్రమాదాలలో 551 మంది మరణం

న్యూయార్క్, డిసెంబరు 27:—

అమెరికాలో క్రిస్మస్ పండుగ హడావుడిలో కార్ల ప్రమాదాలకు గురిఅయి ఇంతవరకు 551 మంది మరణించారు. నిన్న ఒక్కరోజునసే 140 మంది మరణించారు. 1955 క్రిస్మస్ పండుగ సెలవులలో మొత్తం 609 మంది మరణించారు. అదే ఇంతవరకు పెద్ద రికార్డు.

ఋణాల సేకరణకు కౌన్సిళ్లకు అవకాశం

కలుగజేయడానికి ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నర్సాపురం, డిసెంబర్ 26:—

పురపాలక సంఘాలు కూడా ప్రజలవద్ద ఋణాలు సేకరించి, తద్వారా వాటి అవసరాలు నెరవేర్చుకొనుటకు అవకాశం కలుగజేయుటకు ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇక్కడ ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, మత్స్య శాఖామంత్రి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్లంరాజుగార్లు నిన్న ఇక్కడకు విచ్చేశారు.

మంత్రుల వెంట జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వీరమాచినేని వెంకట నారాయణ శాసన సభ్యులు శ్రీ మూర్తిరాజు, శ్రీమతి అమ్మన్నరాజా శాసన మండలి సభ్యుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు, జిల్లా కలెక్టర్ శ్రీ సర్దార్‌ఖాన్ ప్రభృతులు పాలకొల్లు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ చిటికెశెట్టి సూర్యారావు గలరు.

మంత్రులను అలంకరించిన రథంపైన ఊరేగించారు. వేలాది ప్రజలు పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామన సత్యనారాయణ, శ్రీ పరకాల శేషావతారం, ఖాదీ తనఖాబ్యాంకి కార్యదర్శి శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు, నర్సాపురం రైస్ మిల్లర్సు కార్యదర్శి శ్రీ కురిసేటి రామకృష్ణమూర్తి మున్సిపల్ కౌన్సిలర్లు స్వాగతంయిచ్చి పూలమాలలువేశారు.

కాలేజీ ఆవరణలో గొప్ప బహిరంగసభ జరిగింది. పట్టణ కాంగ్రెసు తరఫున శ్రీ పరకాల శేషావతారం, కాలేజీ సిబ్బంది, విద్యార్థుల తరఫున ప్రిన్సిపాల్ శ్రీ వంగూరి సుబ్బారావు, కళాశాల మేనేజిమెంటు తరఫున శ్రీ అంజూరి వెంకటనాయుడు, యువజన కాంగ్రెసు, మహిళా సంఘం, పీసుపరిశ్రమ, గాంధి బజారు సంఘం, లేసు ఎక్సుపోర్టర్సు, వేములదీవి రైతులు, ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషను వర్కర్లు, చేనేత కాంగ్రెసు, ముత్యాలపల్లి వాస్తవ్యులు సన్మానపత్రాలు సమర్పించారు.

శ్రీ సంజీవయ్య ఇలా ఉపన్యసించారు: "గాంధీజీ మూలంగా స్వరాజ్యం పొందాం. గాంధీజీ వారసుడు పండిట్ నెహ్రూ మనలను నడిపిస్తున్నారు. భారత దేశానికేకాక ప్రపంచ కళ్యాణానికే ఆయన కృషిచేస్తున్నారు.

కాంగ్రెసు మహాసంస్థ. ఈ సంస్థలో లక్షలాది మందికి ప్రాతినిధ్యం యున్నది. కొన్నిలోపాలు వ్యక్తులకు ఉండవచ్చును. అందువల్ల సంస్థకు అంట కట్టరాదు. మనకు స్నేహంగా యుంటూ చైనా మన భూభాగాన్ని ఆక్రమించింది. మనం మన ప్రియతమ నాయకుడు నెహ్రూకు అండగా ఉండాలి.

ఏప్రిల్‌లో జరుగబోవు అఖిల భారత సర్వోదయ సమ్మేళనం పశ్చిమ గోదావరిజిల్లాలో జరుగును. శాసన సభ్యుడు శ్రీ మూర్తిరాజుగారు ఏర్పాట్లు చూస్తున్నారు. మూడు రెండు లక్షల రూపాయలు వ్యయమగును. మీరంతా యీ సమ్మేళనం జయప్రదమొనర్చి ఆంధ్రప్రదేశ్‌కి కీర్తి తేవాలి"

శ్రీ పళ్లంరాజు పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రజలు చూపిన ఆదరణకు కృతజ్ఞత తెలియచేస్తూ, కాంగ్రెసు సంస్థకు సహాయంగా యుండాలన్నారు.

శ్రీ అల్లూరి ప్రసంగిస్తూ శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి తన మంత్రివర్గంలో అన్నివర్గాలకు ప్రాతినిధ్యమిస్తూ కాకలుతీరిన కాంగ్రెసువాదులు శ్రీ పళ్లంరాజు, శ్రీ చంద్రమౌళి లాంటివార్లకు ప్రాతినిధ్యంకలుగజేశారు. సంజీవయ్య యువకుడు, ఉత్సాహవంతుడూ ప్రతిభాశాలి, శీలసంపన్నుడు, హరిజనుడు. హరిజనునికి అవకాశం ఇచ్చే మహద్భాగ్యం మన ఆంధ్రప్రదేశ్‌కి దక్కింది. యువకులు ధైర్యంగా యుండాలన్నారు. సంస్థలో అనేక భావాలు గలవారు ఉన్నప్పుడు భేదాభిప్రాయాలు రావచ్చును. వాటిని గురించి కలవర చెందరాదన్నారు.

శ్రీ వీరమాచినేని వెంకట నారాయణ మంత్రులకు వీడ్కోలు చెప్పారు.

నర్సాపురం సమితి ప్రారంభోత్సవం

నర్సాపురం పంచాయితీ సమితిని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు జ్యోతిని వెలిగించుట ద్వారా ప్రారంభించారు.

పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ చేగొండి హరిబాబు స్వాగత పత్రం సమర్పించారు.

మంత్రి శ్రీ అల్లూరి ప్రసంగిస్తూ పంచాయితీ సమితుల ద్వారా గ్రామాల అభివృద్ధికి పాటుపడుచున్నారు. ప్రభుత్వం సహాయం ఎల్లప్పుడూ వుంటుందన్నారు. ఐకమత్యంగా అభివృద్ధి కార్యక్రమాలు నడపాలన్నారు. ముఖ్యంగా రోడ్లు, మురుగుకాల్వలపై పరిశీలించుతామన్నారు. ఈ సమితి దినదినాభివృద్ధి చెందాలన్నారు. యువకుడైన సమితి అధ్యక్షుడు శ్రీ హరిబాబును ప్రశంసించారు. యువకులే ముందుకు వచ్చి దేశాన్ని నడపాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, నర్సాపురం సమితిఅధ్యక్ష, ఉపాధ్యక్షులు, యువకులైనందున వారిని అభినందించి "లవకుశులు" అని పేరు పెట్టారు. ఈ సమితిని ఆదర్శంగానడపాలన్నారు.

శ్రీ పళ్లంరాజు సమితిని ఆశీర్వదించారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ తాళ్లూరి కుమారస్వామి వందన సమర్పణ చేశారు. బి. డి. ఒ. శ్రీ ప్రహ్లాదరావునాయుడు చక్కటి ఏర్పాట్లు చేశారు. రాత్రి మంత్రుల గౌరవార్థం విందు జరిగింది.

మంత్రులకు పౌరసన్మానం

నర్సాపురం పురపాలక సంఘం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మంత్రులు శ్రీ పళ్లంరాజు, శ్రీ అల్లూరి గార్లకు పౌరసన్మానం ఘనంగా ఏర్పాటు చేశారు.

వైస్ ఛైర్మన్ శ్రీ ఓసూరి సంగాధరం సన్మాన పత్రాలు సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సన్మాన పత్రానికి జవాబుచెబుతూ మీకోరికలు సానుభూతితో పరిశీలిస్తామన్నారు. మంచినీటికై మూడవ పంచవర్ష ప్రణాళికలో రెకోట్లు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్టణంలో పెట్టబోయే ఎరువుల ఫ్యాక్టరీకి మంచినీటి వసతికై రెండుకోట్లు, హైదరాబాద్‌లో యిచ్చేవారు "సెంట్రల్‌ట్రస్టు" ఫ్యాక్టరీ మంచినీటికై రెండుకోట్లు కావాలి. ఇకపోతే రెండుకోట్లు మాత్రం మిగులుతుంది. అన్ని పట్టణాలకు పంచుతున్నామన్నారు.

హరిజన కౌన్సిలర్ శ్రీ పాలపర్తి సరస్వతీరావు వందన సమర్పణ చేశారు.

ఆఫీసర్లక్లబ్ రజతోత్సవం

నర్సాపురం ఆఫీసర్లక్లబ్ రజతోత్సవం సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య జవహర్‌లాల్ నెహ్రూ చిత్రాన్ని ఆవిష్కరించారు. (ఈ చిత్రం శ్రీ పుల్లకండం వీరాస్వామి మల్లవరం రచించారు.) శ్రీ సంజీవయ్య నెహ్రూజీ ప్రపంచ ఆశాజ్యోతి అన్నారు. ఈ చిత్రం చక్కగా వ్రాయబడిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చిత్రకారులకు కూడా అకాడమీ ఏర్పరచామన్నారు. క్లబ్‌వారే నిర్వహించబడిన క్రీడాకారులకు మంత్రి శ్రీ పళ్లంరాజు బహుమతులు పంచారు.

మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు క్లబ్ సభ్యులను అభినందించారు. క్లబ్ అధ్యక్షులు శ్రీ యస్. కె. మురళీధరరావు క్లబ్ ఆశయాలను తెలియచేశారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ జి. కృష్ణమూర్తి స్వాగత పత్రాలు మంత్రులకు సమర్పించారు. రాత్రి వినోదకార్యక్రమాలు జరిగినవి.

కివూ రాష్ట్ర మంత్రుల నిర్బంధం

స్టాన్లీవిల్లీనుండి వచ్చిన సైనికుల చర్య

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 27:—

లుముంబా అనుచరులకు ప్రధానకేంద్రమయిన స్టాన్లీవిల్లీనుండి కొందరు సైనికులు కివూ రాష్ట్ర రాజధాని బుకావు వచ్చి, కివూ రాష్ట్ర ప్రధానితో సహా మొత్తం మంత్రులందరిని నిర్బంధించి తీసికొనిపోయారని మిత్రరాజ్యసమితి ప్రతినిధి నిన్న ప్రకటించారు.

లుముంబా సైనికులు బలవంతంగా విత్తుకుని పోయినవారిలో కివూ రాష్ట్ర సర్వసేనాని కూడా ఉన్నాడని తెలుస్తున్నది. వీరిలో నలుగురు తప్ప మిగిలిన వారిని దారిలోనే వదిలిపెట్టారట.

కివూ రాష్ట్ర ప్రభుత్వం చాల చిక్కులలో ఉందని లియోపాల్డ్‌విల్లీనగరంలో వదంతులు నిన్న వ్యాపించాయి. కాని ఈ వార్తలు ఎంతవరకు నిజమో బుజువు కాలేదు.

స్టాన్లీవిల్లీనుండి మొత్తం 60 మంది సైనికులు బుకావునగరానికి వచ్చి ఈ సాహసోపేతమైన కార్యాన్ని చేశారని తెలుస్తున్నది. బుకావు నగరానికి ఈ 60 మంది సైనికులు రాగానే కివూ రాష్ట్ర అధ్యక్షుడు జె. మిరుహం బుకావు నగరంలోని సమితిసేనానికి తెలియజేశారట. సమితి సేనాని కర్నల్ ఇవాన్సీ హుటాహుటి రాగానే కివూ రాష్ట్ర సేనానితో మరొకరు పిచ్చాపాటి మాట్లాడుతూ ఉండటం స్వయంగా చూచి వెంటనే తిరిగివెళ్లి పోయాడట.

కర్నల్ ఇవాన్సీ సమితి ప్రధాన కార్యాలయానికి చేరుకొన్న కొంతసేపటిలో మొత్తం రాష్ట్ర మంత్రు లందరిని లుముంబా సైనికులు నిర్బంధించి తీసికొని పోయారని తెలిసింది. ఈ హటాత్సంఘటన అందరకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

కివూ రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి నెలకొని ఉందని తెలుస్తున్నది. లుముంబా సైనికులు నిర్బంధించిన నలుగురిని విడుదల చేయించడానికి సమితి అధికారులు ప్రయత్నించవచ్చని తెలుస్తున్నది.

మొబుటూ మరొక బెదరింపు

కాంగోలో తిరిగి రాజకీయ నాయకుల పరిపాలన జరగాలని పట్టుపట్టే పక్షంలో, లుముంబాను విడుదల చేసి 'మీలో మీరే ఏదో తేల్చుకోవలసిం'దని కోరగలనని రాజకీయ నాయకులకు కర్నల్ మొబుటూ హెచ్చరిక చేశాడు.

లుముంబాను ప్రస్తుతం లియోపాల్డ్‌విల్లీ సమీపంలో ఉన్న థిస్‌విల్లీలో సైనిక కేంద్రములో నిర్బంధించారు. థిస్‌విల్లీలో లుముంబాను ఉంచడం ప్రమాదకరమని మొబుటూ భావిస్తున్నాడు. ఇక్కడ కాపలా ఉన్నవారితో లుముంబాకు స్నేహం ఏర్పడిందని, రాను రాను అతని పలుకుబడి పెరిగిపోయే ప్రమాదం ఉందని గ్రహించి, లియోపాల్డ్‌విల్లీ రాష్ట్రంలో పశ్చిమ దిశనున్న బుమా అనే ప్రాంతానికి ఆయనను తరలించాలని మొబుటూ ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రాంతంలో కసావుబూను బలపరచే బకాంగు తెగవారు ఎక్కువగా నివసిస్తున్నారు.

మొబుటూ నియమించిన కమిషనర్ల ప్రభుత్వ ప్రతినిధులకు, కసావుబూ ఏర్పాటుచేసిన జోసెఫ్ ఇలియో ప్రభుత్వ ప్రతినిధుల మధ్య లియోపాల్డ్ విల్లీలో సంభాషణలు ప్రారంభమయ్యాయి. కాంగో ప్రభుత్వాధికారాన్ని తిరిగి రాజకీయ నాయకులకు అప్పగించే విషయమై ఈ సంప్రతింపులు జరుగుతున్నాయి.

మొబుటూ నియమించిన కమీషనర్ల ప్రభుత్వం అధికారం డిసెంబరు 31 నాటికి అంతం కానున్నది. ఆ తరువాత కొత్త ప్రభుత్వాన్ని నెలకొల్పవలసిన అవసరం ఉన్నందున ఈ సంభాషణలు జరుగుతున్నాయి.

ఇండియా ఆర్థికవిధానం

డాక్టర్ స్మిత్ వివరణ

మద్రాసు, డిసెంబరు 27 :—

ఆర్థికాభివృద్ధిలో సోవియట్ రష్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలని భారతదేశం ఆలోచిస్తున్నా అమెరికా ఆర్థికవిధానాన్ని 10, 15 ఏండ్లలో అవలంబించాల్సి వుంటుందని రోడ్ ఐలెండు యూనివర్సిటీలో రాజకీయ అధ్యాపకులుగా వున్న డాక్టర్ ఇ. స్మిత్ మద్రాసు యునైటెడ్ హోటలులో జరిగిన సభలో ప్రసంగిస్తూ ఉన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో పబ్లిక్ రంగం పెరిగి ప్రైవేటు రంగంలోకూడా కొన్ని పరిశ్రమలకు నిర్బంధమైన స్థానం కల్పించటం వినా గత్యంతరం లేదనుకూడా శ్రీ స్మిత్ అన్నారు. ప్రజలు కష్టించి పనిచేసి ఆర్థిక ప్రమాణాలు పెంచాలని ఆదిపెట్టుబడిదారీ విధానమయినా సామ్యవాద విధానమయినా, అవసరమయిన పద్ధతులను ఆయన అన్నారు.

మునిసిపల్ చేర్మన్ శ్రీ పి. కోటారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ కె. సీతారామయ్య అభినందనలతో సభ ముగిసింది.

శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి మరణానికి సంతాపం

విజయవాడ, డిసెంబర్ 26:—

విజయవాడ పట్టణ స్వతంత్ర పార్టీ కార్యవర్గం శ్రీ తుమ్మలపల్లి జగన్నాథం పంతులుగారిఅధ్యక్షతన పట్టణపార్టీ కార్యాలయంలో సమావేశమై శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరిగారి అకాలమరణమునకు సంతాపము వెలిబుచ్చుచూ శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారిద్వారా వారి కుటుంబానికి తన సానుభూతి తెలియజేసింది.

పట్టణ పార్టీ కార్యవర్గాన్ని యీ క్రింది విధంగా పునర్నిర్మిస్తూ తీర్మానించింది.

అధ్యక్షులు : శ్రీ తుమ్మలపల్లి జగన్నాథం పంతులుగారు, ఉపాధ్యక్షులు : శ్రీ ఎ. వి. ఎస్. చంద్రమౌళీశ్వరరావు, శ్రీ సి. హెచ్. భావనారాయణ, ప్రధాన కార్యదర్శి : శ్రీ జి. ఆర్. కె. ఆర్య, సంయుక్త కార్యదర్శి : శ్రీ సి. హెచ్. వీరయ్య, నిర్మాణ కార్యదర్శి : శ్రీ పి. చిరంజీవి, సభ్యులు : శ్రీ దాసరి రామదాసు, శ్రీ బసవ వెంకట సుబ్బారావు, శ్రీ మల్లి పెద్ది అర్జునరావు, శ్రీ దువ్వూరి సూర్యనారాయణ, శ్రీ పి. వి. ఆర్. కృష్ణారావు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి

భోజీడి, డిసెంబరు 21:—

బీహారు ప్రాంతంలో దన్‌బాద్ జిల్లాయందలి భోజీడి రైల్వే కాలనీలో లోకో యింజను డ్రైవరు శ్రీ సూరిసెట్టి రామినాయుడుగారి ఇంట్లో పొట్టి శ్రీరాములుగారి వర్ధంతి 'భోజీడి ఆంధ్ర విజ్ఞాన సమితి' ఆధ్వర్యమున జయప్రదంగా జరుపబడినది.

చిత్రకళాకారుడు పి. పార్వతీశం చిత్రించిన పొట్టి శ్రీరాములు తైలవర్ణ చిత్రాన్ని చిరంజీవి సూరిసెట్టి అప్పారావునాయుడు ఆవిష్కరించారు.

పొట్టి శ్రీరాములు వారి జీవిత విశేషాలను వారు చేపట్టిసాధించిన ఉద్యమముల ప్రాశస్త్యం గూర్చి శ్రీ సూరిసెట్టి అప్పారావునాయుడు, శ్రీ తిరుపతి గోపాలంగారు ప్రసంగించారు.

చీమకుర్తిలో

చీమకుర్తిలో నేతాజీ యువజన మండలివారి యాజమాన్యమున శ్రీ పొట్టి శ్రీరాములు అష్టమ వర్ధంతి జరుపబడెను.

ఒంగోలు మునిసిపల్ మాజీచైర్మన్ శ్రీ తాతా లక్ష్మీనరసింహస్వామి శ్రీ పొట్టి శ్రీరాములు గారి శిలావిగ్రహమును ప్రతిష్ఠించిరి.

ఈ సందర్భములో జరిగిన సభకు డా. యం. వి. యల్. నరసింహారావు అధ్యక్షత వహించిరి. బొపనపల్లి వెంకటసుబ్బయ్య ఆంధ్ర రాష్ట్ర సంపాదనకు శ్రీ పొట్టి శ్రీరాములుగారు చేసిన త్యాగమును వివరించిరి.

శ్రీ టి. వెంకటేశ్వర్లు అండు పార్టీవారు (చీరాల) పొట్టి శ్రీరాములుగారి జీవితమును గురించి బుర్రకథచెప్పిరి.

* * *

చీమకుర్తి గ్రామములో అమరజీవి పొట్టి శ్రీరాములుగారి అష్టమ వర్ధంతి సందర్భమున చీమకుర్తి ఆర్యవైశ్య సమాజమువారి విరాళముతో శిలావిగ్రహ ప్రతిష్ఠాపన జరిగినది. శ్రీ లక్ష్మీనరసింహం పురప్ కన్నయ్య (ఒంగోలు మునిసిపల్ మాజీ ఛైర్మన్) గారిచే ఆవిష్కరింప బడినది.

పిమ్మట డాక్టరు యం. వి. యల్. నరసింహారావుగారి అధ్యక్షతను గొప్ప బహిరంగ సభ జరిగినది. ఈ సభలో శ్రీ బొపనపల్లి వెంకటసుబ్బయ్యగుప్త మాట్లాడారు. సభానంతరం తాటికొండ వెంకటేశ్వర్లు అండ్ పార్టీవారిచే "అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి జీవిత సంగ్రహము" బుర్రకథ చెప్పబడినది. "ఇంటిదీపం" అను సాంఘిక నాటకము నేతాజీ జూనియర్ డ్రమటిక్ అసోసియేషన్ వారిచే ప్రదర్శింప బడినది.

రాజమండ్రిలో

అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారకదినోత్సవ సందర్భంగా విక్రమ హాలులో శ్రీ దేవత రామమోహనరావు అధ్యక్షతన జరిగిన సభలో పొట్టి శ్రీరాములు మిషన్ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం దాని రాజమండ్రి శాఖను ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ విశ్వనాథం ప్రసంగిస్తూ "ఆంధ్ర ప్రదేశ్‌లోని 20 జిల్లాలలోనూ 20 శాఖలను నెలకొల్పాలనే ప్రయత్నంలో ఇది తొలిశాఖఅని ఈ మిషన్ పార్టీ రాజకీయాలతో ప్రమేయం పెట్టుకోక పేదసాదల సహాయం కోసం ఆస్పత్రులను నడపటమూ ధర్మ సంస్థలను నడపటమూ బాల బాలికల సంక్షేమం చేతి పనులను అభివృద్ధి చెయ్యటం మొదలయిన కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు.

శ్రీయుతులు వెన్నేటి సత్యనారాయణ స్వామి, వి. ఎల్. ఎస్. వెంకట్రామయ్య, పాలకోడేటి కారుణ్యానంద్ పాతూరు వెంకటేశ్వరరావు సూర్యప్రకాశరావు, దశిక సూర్యప్రకాశరావు మద్దూరి శివరామకృష్ణయ్య, జి. ఆర్. త్రివేది ప్రభృతులు అమరజీవి శ్రీరాములు జీవితాదర్శాలను గురించి ప్రసంగిస్తూ ఈమిషన్ చేపట్టనున్న కార్యక్రమాలను గురించిచెప్పారు.

డాక్టర్ పి. బి. నాగేశ్వరరావు వందన సమర్పణ గావించారు.

పరిశ్రమల స్థాపనలో జరిగిన అన్యాయం

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నచ్చజెప్పాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబర్ 27 :—

కేంద్ర పారిశ్రామిక విధానాన్ని తిరిగి పరిశీలించాలని కోరాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థించింది. పారిశ్రామికరంగంలోచేసినయున్నమైన ఆంధ్రప్రదేశ్ పట్ల అన్యాయాన్ని సరిదిద్దుకోవటం అవసరాన్ని కూడా కేంద్రానికి నచ్చజెప్పాలని కూడా రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

ఈ విషయంలో అనంతపురంలో ఈనెల 12 న జరిగిన పార్టీ రాష్ట్ర సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది. ఆ తీర్మానాన్ని నేడు అధికారరీత్యా ఇక్కడ రాష్ట్ర పార్టీప్రధానకార్యాలయం విడుదల చేసింది.

రాష్ట్ర జనాభా నిష్పత్తితో ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకు పెట్టుబడిపెట్టాలనీ, రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రయివేట్ పారిశ్రామికవేత్తలను ప్రేరేపించి, ప్రోత్సహించాలనీ భారతప్రభుత్వాన్ని తీర్మానంలో కోరారు.

రాష్ట్రంలోనికి ప్రయివేట్ పెట్టుబడిని ఆకర్షించేందుకు ఎట్టి చర్యలను ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనందుకు విచారాన్ని వెలిబుచ్చారు.

విద్యుచ్ఛక్తి సరఫరా, నీటిసరఫరా, రవాణా వంటి ఇతర సదుపాయాలు తగినంతగా లేనందున పారిశ్రామికవేత్తలు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం శీఘ్రంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

రెండవ ప్రణాళికలో రాష్ట్రంలో నెలకొల్పా లనుకున్న బోధన్‌లో న్యూస్‌ప్రింట్‌ఫ్యాక్టరీ, కొత్తగూడెంలో 'లో టెంపరేచర్ కార్బొనైజేషన్ ప్లాంట్' విశాఖలో మారిన్ డీసిల్ ఇంజన్ ఫ్యాక్టరీ వంటివి కనీసం మూడవ ప్రణాళికా కాలంలోనైనా నెలకొల్పాలని పార్టీ కోరింది.

ఈ లక్ష్యసిద్ధికై అన్ని రాజకీయపక్షాలు, ఇతర ప్రజాస్వామ్య శక్తులు, వ్యక్తులు ఆందోళన చేయాలని విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర తృతీయ ప్రణాళికా మొత్తాన్ని రు. 485 కోట్లనుండి రు 305 కోట్లకు తగ్గించడం వల్ల విద్య, ఆరోగ్య, సంఘసేవా పథకాలు దెబ్బతిన్నవనీ. రాష్ట్ర ప్రణాళికకు సంబంధించిన తీర్మానంలో పేర్కొన్నారు.

వంశధార ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు, తుంగభద్ర హైలెవెల్ కాలువ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటిదశ పని తృతీయప్రణాళికాకాలంలోనే పూర్తిచేయడానికి వీలుగా కేటాయింపులలో తగు మార్పులు చేయాలన్న శాసనసభ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల నిర్మాణాత్మక ప్రతిపాదనలను త్రోసివేసిన రాష్ట్రప్రభుత్వవైఖరిని ఖండించారు.

సీలేరు, శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టులనూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టునుండి విద్యుచ్ఛక్తి ఉత్పాదనా స్కీములనూ, తృతీయప్రణాళికలోనే పూర్తిచేయాలని కోరారు.

డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

విజయవాడ డిసెంబరు 23:—

బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చతుర్థ వర్ధంతి శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయములో ఇటీవల కృష్ణాజిల్లా నిమ్నజాతీయ సంక్షేమ సంఘ యాజమాన్యమున జరుపబడినది. శ్రీ యస్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించిరి. ప్రార్థన శ్రీ పిన్నాల గారిచే చేయబడినది. డాక్టర్ అంబేడ్కర్ గారి ఫోటోకు అధ్యక్షులవారు పూలమాల వేసిరి.

శ్రీ యస్. లక్ష్మీ నారాయణ, శ్రీ కె. రామకోటేశ్వరరావు, శ్రీ కె. కేశవరావు, శ్రీ బి. సుందరరావు, శ్రీ కె. కోటయ్య, శ్రీ బి. వత్సానందం శ్రీ వి. పామునదాసు, శ్రీ యం. రాజారావు, శ్రీ వై. వి. కోటేశ్వరరావు గార్లు ఉపన్యసించిరి. అంబేద్కర్ గారిని గురించి కొందరు పాటలు, పద్యములు పాడిరి. శ్రీ డి. అంజయ్య వందన సమర్పణముతో సభాకార్యక్రమము ముగింపబడినది. సభానంతరము శ్రీ వై. అప్పనరావు గారిచే 'నిరుద్యోగి' అను నాటిక ప్రదర్శింప బడినది.

ఖమ్మంలో

ఖమ్మం, డిసెంబరు 23:—

ఖమ్మం హరిజన బాలుర వసతి గృహమునందు శ్రీ రావిళ్ళ శంకరయ్య (వసతిగృహ అధ్యక్షులు) అధ్యక్షతన సమావేశము యేర్పాటు చేయబడినది. అందు శ్రీ వై. వెంకటరెడ్డి స్వర్గీయ అంబేద్కర్ సేవా తత్పరతను గురించి విపులపరచారు. తదనంతరం కె. శాంతయ్య హరిజన బాలికా వసతిగృహ కార్యదర్శియు పి. బాలకృష్ణయ్య (ప్రభుత్వ హరిజన హాస్టల్ వార్డన్) విద్యార్థి సంఘ అధ్యక్షులు కె. గురవయ్య, ఉపాధ్యక్షులు బి. సుధాకరరావు, కార్యదర్శి సి. హెచ్. సీతారామారావు, వి. సత్యం ఆదితర కళాశాల విద్యార్థులు మాజీ విద్యార్థులు విద్యార్థినులు ఉపన్యసించారు. తదనంతరము ఆత్మ శాంతికై 5 నిమిషములు మౌనం వహించారు. సంఘం కార్యదర్శి కె. రాజమౌళి వందన సమర్పణతో సభ సమాప్తమైనది.

సభలు - సమావేశాలు

శ్రీ త్యాగరాజ, నారాయణదాస, బాపూజీ మహాశయుల ఆరాధనోత్సవములు భీమవరంలో త్యాగరాజ భవనంలో 5—1—61 మొదలు 11—1—61 వరకు జరుగును.

భీమవరం తాలూకా శృంగవృక్షం గ్రామంలో శ్రీ నాయుడుబాల వెంకట పాండురంగ సమాజంవారి ఆధ్వర్యమున శ్రీ వైకుంఠ ఏకాదశీ శ్రీరామ ద్వితీయ సప్తాహ మహోత్సవం యీనెల 28వ తేదీ మొదలు జనవరి నాలగవతేదీవరకు జరుగును.

రేడియో

శుక్రవారం, డిశంబరు 30
శక. 1882 పుష్య 9

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని: దేవిస్తుతి, 7—00 తె. వా., 7—15 గోపీచు షేక్‌హాజ్‌సాహెబ్: నాద..., 7—40 గాంధీకథ (విజయవాడ నుండి రిలే), 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కేదార్. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1—00 సంసార్ (హిందీ), 1—30 ఎస్. వి. పాటన్కర్: వయొలిన్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి పరి, 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో నాటిక, 7—00 తె. వా., 7—15 గాంధీ కథ (ఉర్దూ), 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ పరి. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ పరి, 1—00 గోపీచు షేక్ హాజ్ సాహెబ్: వాద్యస్వరం, 1—30 హైదరాబాద్ ఎ పరి, 2—00 ఎస్. వి. పాటన్కర్: వయొలిన్, 2—30 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ పరి, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ పరి, 9—00 ఆం. వా., 9—15 భక్తిమకరంద్: శ్రీలపాటలు, 9—30 హైదరాబాద్ ఎ పరి, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ పరి, 7—40 గాంధీకథ — గాంధీజీ జీవిత గాథలు, భజన్, 8—00 ఆం. వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 శరాఫత్ హుసేన్‌ఖా, 1—30 వాద్య సంగీతం టి. ఎస్. రాజరత్న పిళ్ళె: వాద్యస్వరం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే). 9—00 ఆం. వా., 9—15 త్యాగరాజ కృతి ..., 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—40 మద్రాస్ బి పరి, 8—00 మధుర గీతం, 8—15 వాతావరణ సూచన, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీత మంజరి, 2—00 త. వా., 2—45 వాద్య సంగీతం, 4—35 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 6—00 భజన్, 7—15 త. వా., 7—30 సంగీతోత్సవం, 9—00 ఆం. వా., ..., 9—15 వాద్యగోష్ఠి, 9—30 సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ పరి, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి 7—30 మద్రాస్ ఎ పరి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గానమంజరి, 1—50 త. వా., 2—00 మధురగీతం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ పరి, 6—20 సంగీతోత్సవం, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, భక్తిగీతావళి, 7—30 మద్రాస్ ఎ పరి, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

వేమూరులో స్వతంత్రపార్టీ కార్యకర్తల సభ

తెనాలి, డిసెంబర్ 20:— తెనాలి తాలూకా వేమూరు నియోజకవర్గ స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశం, 16 వ వేమూరులో తాలూకా అధ్యక్షులు శ్రీ యడ్లపాటి వెంకట్రావుగారి అధ్యక్షతను జరిగింది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలనుండి కార్యకర్తలు హాజరయ్యారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ, రాష్ట్ర కార్యదర్శి శ్రీ తేళ్ల కృష్ణమ్మగారు కాంగ్రెసుపరిపాలనా వైఫల్యమే స్వతంత్రపార్టీ అవతరణకు ప్రథమ కారణమనీ, సిద్ధాంతాల్లో విశిష్టమైనవి కనుక బలపరచవలెనని విజ్ఞప్తిచేశారు.

జిల్లా కార్యదర్శి శ్రీ బి. వి. శివయ్య కాంగ్రెసుకూ, కమ్యూనిస్టులకూ ఎంతమాత్రం తేడాలేదన్నారు. జిల్లా రక్షక సంఘ కార్యదర్శి శ్రీ కె. రోశయ్య మాట్లాడుతూ రంగాగారు పార్టీలు మార్చేవారనే వాదనను ఖండించి, పార్టీలు ఆశయాలు మార్చుకున్నందున రంగాగారు మారారన్నారు. శ్రీ వీరాచారిగారు సహకార వ్యవసాయ విధానాన్ని విమర్శించారు. ఇంకా శ్రీయుతులు జాగర్లమూడి చంద్రమౌళి, డాక్టరు నాదెళ్ల వెంకట కృష్ణారావు, కె. వి. కృష్ణయ్యగారలు కూడా మాట్లాడారు.

శ్రీమతి విల్సన్‌రాయి హత్యోదంతానికి తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానించిన అనంతరం శ్రీ రోశయ్యగారి వందన సమర్పణలో సభ ముగిసింది.

కుటుంబ నియంత్రణ దినోత్సవాలు

రాజమండ్రిలో

కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భంగా ఇచట గవర్నమెంటు ఆసుపత్రిలో గర్భనిరోధక పరికరాల ప్రదర్శన జరిగింది. జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

డాక్టర్ ఎస్. ఎస్. ప్రకాశరావు, డాక్టర్ పన్నాడ వెంకటేశ్వరరావు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ శ్రీ ఇ. వి. గోపాలరావు, అమలాల రామారావు, శ్రీమతి ఉండవల్లి లక్ష్మీ సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు.

బేబీ రాణి భరతనాట్యం చేసింది.

అసిస్టెంటు మెడికల్ డైరెక్టర్ శ్రీ పన్నాడ వెంకటేశ్వరరావు వందన సమర్పణ గావించారు.

బందరులో

కృష్ణాజిల్లా వైద్యాధికారి శ్రీ టి. నారాయణ రెడ్డి, కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భంగా విరామములేని కార్యక్రమము నెరవేర్చినారు. అందు భాగముగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బందరు శాఖ ... 'గిరి స్మారకము'లో కుటుంబ నియంత్రణపై సింపోజియం' నడిపిరి. జిల్లా జడ్జి శ్రీ జె. యస్. వ్యాసే అధ్యక్షత వహించిరి. ఈ క్రింది వక్తలు ఆయా విషయాలపై పరిశోధించి తెచ్చిన తమ అభిప్రాయాలను క్రోడీకరించి చెప్పారు.

శ్రీ వి.బి. ఆర్. కృష్ణశాస్త్రి—వైస్ ప్రిన్సిపల్ హిందూకాలేజి, జనాభా — కుటుంబ నియంత్రణ, శ్రీ భాగవతుల లక్ష్మణరావు, లెక్చరరు — ఏకనామిక్సు, హిందూకాలేజి, సాంఘిక ఆర్థిక పరిస్థితులు — కుటుంబ నియంత్రణ, శ్రీ భాగవతుల కుటుంబరావు, ఓరియంటల్ భాషాశాఖాధ్యక్షులు, ఆంధ్ర జాతీయ కళాశాల, మత సాంస్కృతిక దృష్టి — కుటుంబ నియంత్రణ, శ్రీ టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యదర్శి మెడికల్ అసోసియేషన్, కుటుంబ నియంత్రణకు అనుసరింపదగు విధానాలు, డా. టి. నారాయణరెడ్డి ప్రచారావశ్యకత.

శ్రీ వ్యాసే పై ఉపన్యాసములన్నీ సాకల్యంగా సమీక్షించారు.

బహిరంగసభకు శ్రీ చిట్టాబత్తుల కృష్ణశాస్త్రి అధ్యక్షత వహించిరి. డా. నారాయణరెడ్డి, డా. మిసెస్ వేదమణి, శ్రీ కోల్లపల్లి నరసింహారావు, శ్రీ మూర్తుజా మున్సిపల్ కమీషనర్, శ్రీ యం. బాలచంద్రరావు, డా. డి. సుబ్బారావుగార్లు వక్తలు. ఆర్.ఎం.ఒ డాక్టర్ ఎమ్. బి. పి. రెడ్డి వందనసమర్పణ చేశారు. సాయంత్రం మరో సభ బుట్టాయిపేట హాలులో జరిగెను. డా. రాళ్ళపల్లి అచ్యుతరామయ్య అధ్యక్షత వహించిరి. శ్రీ బి. పి. గంగోపాధ్యాయ, శ్రీ చిట్టాబత్తుల కృష్ణశాస్త్రి, శ్రీ యం. బాలచంద్రరావు, డా. టి. నాగయ్యగార్లు ప్రసంగించిరి. హాస్పిటల్ సిబ్బందిచే ఇంగ్లీషులో హ్యాపీహోమ్, తెలుగులో ఒకరాత్రి అను కుటుంబ నియంత్రణ ప్రచార నాటికలు ప్రదర్శింప బడెను. శ్రీయుతులు ఎమ్. బి. పి. రెడ్డి, జె. ఎస్. సంయమం, వెంకటేశ్వరరావు ఇతరులు నటించారు. అనంతరం కొలిపరసోదరీలు భరతనాట్యము జరిపిరి.

తాడేపల్లిగూడెంలో

కుటుంబ నియంత్రణ విధానదినము ఆదివారం రోజున పెంటపాడులో జరిగింది. నాటి సభకు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టరుగారయిన శ్రీ వి. సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. డాక్టరు కె. శ్రీరాములుగారు కుటుంబ నియంత్రణ విధానమునుగురించి, ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు. అనేకమందిపంచాయతీ అధ్యక్షులు, ఇతరులు నాటి కార్యక్రమములో పాల్గొన్నారు.

కాకినాడలో

కాకినాడలో తూర్పుగోదావరిజిల్లా ప్లానింగ్ అసోసియేషనువారి ఆధ్వర్యముక్రింద కుటుంబ నియంత్రణ దినోత్సవము జరిగింది. శ్రీ సి. వివేకానందమూర్తి అధ్యక్షత వహించారు.

వేములపల్లిలో

కృష్ణాజిల్లా, దివితాలూకా వేములపల్లి గ్రామ మహిళా సంఘమువారు శ్రీమతి సూర్యదేవర లక్ష్మీప్రసూనాంబగారి అధ్యక్షతన కుటుంబ నియంత్రణదినోత్సవము జరిపిరి. శ్రీమతి సూర్యదేవర శకుంతలా దేవిగారు ప్రసంగించిరి.

ఈమనిలో

ఈమని పంచాయతీసమితి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంవద్ద శ్రీ పుతుంబాక శ్రీరాములు (సమితి అధ్యక్షులు) గారి అధ్యక్షతను కుటుంబనియంత్రణ దినోత్సవము జరుపబడెను. డా. కొడాలి వీరయ్య చౌదరిగారు శ్రీ వై.పి.యస్.యాదవ్ (రాజేంద్రనగర్ ఫ్యాకల్టీ సెంటరు అధ్యాపకులు) శ్రీ చిలుకూరి వెంకటసుబ్బారావు, (సమితి ఉపాధ్యక్షులు) కుటుంబ నియంత్రణ ప్రాధాన్యతను గూర్చి విపులంగా పున్యసించారు.

గోపాలపురంలో

గోపాలపురం పంచాయితీ సమితి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనములో కుటుంబ నియంత్రణ దినోత్సవం అతివైభవంగా జరిగింది. గడా రఘునాయకులు (పంచాయితీ సమితి ప్రసిడెంటు) అధ్యక్షతను సభ జరిగింది.

ఖమ్మంలో

కుటుంబ సంక్షేమదినోత్సవ సందర్భంగా ఇక్కడ జిల్లా హెల్త్‌డిపార్టుమెంటువారు స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఒక ప్రదర్శనము ఏర్పాటుచేయబడింది. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య శాఖాధికారిపక్షంగా పత్రికా విలేఖరుల సమావేశం కూడా ఏర్పాటుచేశారు.

ఫామిలీ ప్లానింగ్ పథకంక్రింద ఇంతవరకూ జిల్లాలో జరిపిన కార్యక్రమాలను గురించి విపులంగా తెలిపారు. వైరా, నేలకొండపల్లి, తిర్మలాయపాలెం, పాలేరు గ్రామప్రాంతాలలో ఈపథకం పేరిట కేంద్రాలు నెలకొల్పి నిరాటంకంగా పని సాగించబడుతున్నదని మెడికల్ ఆఫీసరు శ్రీ గులాంగౌస్ చెప్పారు.

ఈసమావేశంలో ఇంకా జిల్లా కొత్త ఆఫీసరు, విద్యార్థుల పర్యవేక్షణనిమిత్తం క్రొత్తగా ప్రత్యేకింపబడిన మెడికల్ ఆఫీసర్ గారలు పాల్గొన్నారు.

అనంతరం ఖమ్మం పురపాలకసంఘకార్యాలయంలో జిల్లాకలెక్టరు శ్రీ బి.ఎస్. సింహా ఐ.ఏ.ఎస్ గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

ఉదయం ఫామిలీప్లానింగ్ నినాదాలతో ప్రభాతభేరీ జరిపారు.

కోటనందూరులో

కోటనందూరు గ్రామంలో 'కుటుంబ నియంత్రణ' దినోత్సవం జరుపబడినది. గర్భనిరోధక పరికరములు, శిశువుల ఆరోగ్య ప్రదర్శనలు జరుపబడినవి. డాక్టర్ కె.బి.పి. దత్తు శిశువుల ఆరోగ్య పరీక్ష జరిపి ఆరోగ్యవంతులైన పిల్లలను బహుమతులకు అర్హులుగా నిర్ణయించారు.

బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. కుమారి రాజేశ్వరి, సదానందం, శ్రీమతి వసంత మాల ప్రార్థన పాడారు. శ్రీ టి.వి. సుబ్బరాజుగారు (ప్రెసిడెంటు పంచాయితీబోర్డు) అధ్యక్షత వహించారు. సభను ప్రారంభిస్తూ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ జె.వి. కామేశ్వరరావుగారు కుటుంబ నియంత్రణ—విగ్రహశక్తిపల్లి కుటుంబీకుల సౌఖ్యజీవితాన్ని గూర్చి ప్రతివారికీ అర్థమయేటట్లు చక్కగా ఉపన్యసించారు. శ్రీ వై. సర్వేశ్వరరావు (ప్రోగ్రెస్ అసిస్టెంటు)గారు శ్రీ ప్రతాప చౌదరిగారు, డాక్టర్ కె.బి.పి. దత్తుగారలు, శ్రీ వి. లచ్చారావుగారు, శ్రీమతి మంగాయమ్మ, కుమారి అగస్తమ్మగారలు ఉపన్యసించారు. హెల్త్ ఇనస్పెక్టరు శ్రీ ఎస్. కొండలరావుగారు వందన సమర్పణ గావించారు.

శ్రీకాకుళంలో

ఈసందర్భములో జిల్లా ఆరోగ్యశాఖాధికారి డా. రమణాజీరావు సభను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం ఎం. హెచ్. స్కూలు ఆవరణలో నిన్న జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ వార్తకవి పట్టాభి రామారావుగారు అధ్యక్షత వహించారు. సభలు ఏర్పర్చు కుటుంబ నియంత్రణ మాత్రములలో తరిపీదు పొంది, విస్తృతంగా ప్రచారం చేసి, కుటుంబ నియంత్రణ ఉద్యమాన్ని సక్రమంగా జరిపితే బాగుంటుందని కలెక్టరుగారు సూచించారు.

డా. ఎస్. పి. దేవదాసు (డి. ఎం. ఓ.) డా. వీరాస్వామి, డా. రాజేశ్వరమ్మ, డా. బి. ఎల్. కె. శాస్త్రి, శ్రీ బి. యస్. శాస్త్రి గిల్లాఆఫ్ సర్వీసు కార్యదర్శిగార్లు ఉపన్యసించారు.

జిల్లా ఆరోగ్య శాఖాధికారి డా. కె. వి. రమణాజీరావుగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

తాడికొండలో

తాడికొండ రూరల్ హెల్త్ సెంటరువారి ఆధిపత్యమున కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భములో గొప్ప బహిరంగసభ జరిగినది. సభకు సమితి అధ్యక్షులు శ్రీ గోగినేని కనకయ్యగారు అధ్యక్షత వహించారు.

డా. శ్రీమతి ఎం.సన్యాసమ్మ కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం బేసిక్ ట్రైనింగు స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. శ్రీనివాస అయ్యంగారు మాట్లాడారు.

ఈ కుటుంబ నియంత్రణ పథక ప్రచారమునకు కేంద్రప్రభుత్వం కోట్లకొలది ధనము వెచ్చించుచున్నదనియు, ప్రణాళికలను రూపొందించుట, ఆచరణలో పెట్టుటను మాత్రమే ప్రభుత్వం చేయగలదుగానీ, దానిని విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రజలపై యున్నదని అధ్యక్షులు శ్రీ కనకయ్యగారు అన్నారు.

డా. కె. రాధాకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు. రాత్రి వినోదకార్యక్రమముల అనంతరం "కుటుంబ నియంత్రణ" సినిమా రీలు ప్రదర్శించారు.



భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రపత్రికలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ తుమ్మల కృష్ణయ్యగారి కుమారులు సుబ్బయ్య, చిన్నపులిపాడి	101—00
శ్రీ వై. పురుషోత్తమరెడ్డి, వినయపురి వార్డ్	30—00
శ్రీ మంత్రిపాటి శ్రీరామచంద్రమూర్తి, కాకినాడ	25—00
శ్రీ యివ్వూర్వేని బ్రహ్మానందము, కాకినాడ	25—00
శ్రీ ఎ. యస్. యస్. మూర్తి, పర్లాకిమెడి	10—00
శ్రీ పంజా సుబ్బారావు, పంజకిపురం	10—00
శ్రీమతులు చన్నాప్రగడ సుశీల, జాస్తి అన్నపూర్ణమ్మ, తెనాలి	10—00
స్పెషల్ పంచాయితీ సమితి ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, ఉప్పాడకొత్తపల్లి	6—08
శ్రీ బత్తిన చినలమ్మిరాజు, జల్లూరు	5—00
శ్రీ పితాని సుబ్బారావు, జల్లూరు	5—00
శ్రీ ఆరేటి ప్రభాకరకమలాలయం, కొవ్వూరు	5—00
శ్రీ తాడి ధర్మారెడ్డి, సట్టరామేశ్వరం	5—00
శ్రీ పి. నరసింహులు, సికింద్రాబాద్	5—00
డాక్టరు యం. రామానుజాచార్య, తిరుమలగిరి	5—00
శ్రీ కె. ఆంజనేయులు, గుంటూరు	5—00
శ్రీ శీలం గన్నెయ్య, సుందరపల్లి	5—00

రూ. 2—00 విరాళ మిచ్చినవారు శ్రీ బత్తిన సత్యనారాయణమూర్తి, శ్రీ దాట్లపర్తి సుందరరామయ్య.

రూ. 1—00 విరాళమిచ్చినవారు శ్రీ బత్తిన ప్రకాశరావు, రెడ్డి చక్రధరరావు, పితాని గంగరాజు, బత్తిన పెదకాపు, పెనుపోతుల వెంకట్రావు, కొమ్మించి వెంకటసుబ్బేశ్వరరావు, బుర్రె ఆంజనేయులు, అప్పెము వీరారెడ్డి, బి. హెచ్. యస్. ఆర్. యస్. శర్మ, బి. రాధాకృష్ణ, ముప్పిడి నరసింహారావుగార్లు.

నిన్నటివరకు వసూలైన
మొత్తం రూ. 1,32,222—49

వెరశి: 1,32,494—57

జట్టు కార్మికులకు ఉపయోగపడే చట్టం

ఆంధ్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుని విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 27:— అఖిలభారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆంధ్ర శాఖ అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు నిన్న సాయంకాలం ఇచ్చట పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, పుగాకు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు తరగతులను గ్రేడులను బట్టి వేతనాలను నిర్ణయించాలని అప్పుడే వారికి న్యాయం సమకూరుతుందని అన్నారు. జట్టు, ముఠా కార్మికులకు అనువర్తించే నిబంధనలేవీ యింతవరకు ఏర్పడలేదని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్ర శాఖ యీ విషయం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ దృష్టికి తెచ్చినదని, రేవు కార్మికుల బోర్డు పద్ధతులలో వీరిని సంఘటిత పరచడం తమ అభిమతమని యీ బోర్డు యజమానిగా వ్యవహరించి జట్టు ముఠా కార్మికుల సేవా నిబంధనలను రూపొందించవాలని తాము ప్రభుత్వానికి సూచించామని యీ పథకం ఎంతవరకు అమలు జరగడానికి యోగ్యంగా వుండగలదో లేబర్ కమిషనర్‌ను పరిశీలింపవలసినదిగా ప్రభుత్వం కోరినదని ఆయన తెలియ జేశారు.

వ్యవసాయ కార్మికుల సంవత్సరాదాయం 104 రూపాయల నుండి 99రూపాయలకు నిరుడు పడిపోయినదని ప్రభుత్వభూములను వీరికి యిచ్చికాని, లేదా సహకార వ్యవసాయ క్షేత్రాలలోనికి వీరిని సంఘటితపరచి కాని యీ సమస్యను పరిష్కరించాలని శ్రీ వేదుల జగన్నాథరావు సూచించారు.

అంతకు ముందు పట్టణంలోగల జాతీయ ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెస్‌కుచెందినకార్యకర్తల కార్మిక ప్రముఖుల సమావేశం జరిగింది. సమావేశానికి కౌనన సభ్యులు శ్రీ గుత్తా రాజారావు అధ్యక్షత వహించారు. సమావేశంలో కార్మిక సంఘాల నిర్మాణావశ్యకతను గురించి క్రమశిక్షణ గురించి కార్మికుల సమస్యల గురించి శ్రీ జగన్నాథరావు ప్రసంగించారు. కార్యకర్త శ్రీ రామకృష్ణ కృతజ్ఞతాభివందనములు చెబుతూ జనవరి మొదటి తేదీన జరుగనున్న కృష్ణాజిల్లా జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సమావేశానికి అనుబంధ శాఖలు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలను సమీకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి ముందు తేనేటి విందు జరిగింది.

నేతాజీ సుభాస్‌చంద్రబోస్ గ్రంథం

శ్రీ అల్లూరిచే ఆవిష్కరణ

తణుకు, డిశంబరు 25:— తణుకు టౌనుహాలులో జరిగిన బహిరంగ సభలో ప్రఖ్యాత రచయిత శ్రీ యర్రమిల్లి నరసింహారావు గారిచే రచింపబడిన నేతాజీ సుభాస్ చంద్రబోస్ గ్రంథమును నిన్న మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సభకు అధ్యక్షత వహించారు. నేతాజీ నిస్వార్థ జీవితం యువకులను వుద్బోధించు ఉత్తేజ పరచగలదని శ్రీ అల్లూరి ఉద్ఘాటించారు. అల్లూరి సీతారామరాజు భారత కమ్యూనిస్టు చరిత్రవంటి అనేక రచనలను కొనసాగించి తనరచనలద్వారా సోషలిస్టు రీతి సమాజనిర్మాణమునకు కృషిసల్పుతున్న శ్రీ నరసింహారావు గారిని రాజాగారు అభివందించారు.

విజయవాడ (గ్రేయిన్‌మర్చంట్సు) నిర్ణయం

విజయవాడ, డిసెంబర్ 27:— శ్రీ గజవల్లి కోటయ్యగారి అధ్యక్షతన విజయవాడ గ్రేయిన్ మర్చంట్సు సర్వసభ్య సమావేశం మొన్న జరిగింది. 1—1—1961 వ తేది నుంచి మెట్రిక్ తూకాలు అమలుపరుచుటకు అంగీకరించి తీర్మానించారు.

వెనుకబడిన తరగతుల ప్రాతినిధ్యానికై విజ్ఞప్తి

నిడుబ్రోలు, డిశంబరు 21:— ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్విస్ కమిషన్ వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్రీ దామోదరం సంజీవయ్యకు లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఒక విజ్ఞప్తి అందజేశారు.

ఏలూరులో శ్రీ మాగంటి బాపినీడు సన్మాన ప్రయత్నాలు

ఏలూరు, డిశంబరు 26:— శ్రీ మాగంటి బాపినీడుగార్కి ఏలూరులో సన్మానం చేయుటకు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ నరసారిసెట్టి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో పురప్రముఖులు తీర్మానించారు. శ్రీ చెన్నకేశవుల రంగారావు కన్వీనర్‌గా నియమింపబడ్డారు.

గ్రంథాలయ వార్షికోత్సవం

చిలకలూరిపేట, డిశంబరు 27:— స్థానిక శాఖా గ్రంథాలయము యొక్క ఆరవ వార్షికోత్సవము 23వ తేదీ శుక్రవారం జరుపబడినది. పంచాయితీబోర్డు ప్రెసిడెంటు శ్రీ గట్టా సూర్యనారాయణ జాతీయపతాక ఆరోహణము గావించిరి. శ్రీ రాయపల్లి కృష్ణయ్య, శ్రీ బచ్చు రామలింగం, శ్రీ గట్టా సూర్యనారాయణ, శ్రీ రాయపల్లి వెంకన్నారావుగారలు చిత్రపటములను గ్రంథాలయమునకు బహూకరించిరి. అందులో మహాత్మాగాంధీ చిత్రపటమును డాక్టరు శ్రీ రాయప్రోలు విశ్వనాథం, విశ్వకవి రవీంద్రనాథాగూరు చిత్రపటమును శ్రీ పి. సూర్యనారాయణ, గౌతమబుద్ధుని చిత్రపటమును శ్రీ ఆర్. హనుమంతరావు (సబ్‌రిజిస్ట్రారు) సరస్వతి చిత్రపటమును శ్రీ ఇల్లిందల రంగనాయకులు (ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.ఎస్. కళాశాల, నర్సరావుపేట) గార్లు ఆవిష్కరించిరి. తరువాత గాడిచర్ల హరిసర్వోత్తమ మండపంలో జరిగిన బహిరంగసభకు శ్రీ ఇల్లిందల రంగనాయకులు అధ్యక్షత వహించిరి. వారు గ్రంథాలయ లాభములను గూర్చి మాట్లాడిరి. శ్రీ పి. సూర్యనారాయణగారు రవీంద్రుని కవితారీతులను సోదాహరణముగా నిరూపించిరి. శ్రీ కే. సుబ్రహ్మణ్యం (వేటపాలెం) గ్రంథాలయ పుద్యమమును గూర్చి మాట్లాడిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ జాస్తి వెంకటనరసయ్య, సందేశాలను చదివిరి.

నరసరావుపేట జిల్లా విద్యాశాఖాధికారి మానవ హక్కుల చిత్రములను ఆవిష్కరించిరి. గ్రంథాలయ నిర్వాహకులైన శ్రీ గుంటూరు వెంకటేశ్వరరావు ధన్యవాదము లర్పించిరి.

సాయంత్రం సర్వోత్తమ మండపంలో మహాసభ జరిగినది. స్థానిక హయ్యరు సెకండరీ స్కూలు హెడ్మాస్టరు శ్రీ దేవరకొండ లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించిరి. నాగరాజా పాఠశాల బాలికలు ప్రార్థనచేసిరి. గుంటూరుజిల్లా గ్రంథాలయసంఘ ఉపాధ్యక్షులైన శ్రీ తిపురమల్లు లక్ష్మయ్యగుప్త నేటి విద్యా పరిస్థితులను చర్చించి గ్రంథాలయోపయోగములను గురించి చెప్పిరి. శ్రీ కె. నాగేశ్వరరావు (నరసరావుపేట శాఖా గ్రంథాలయాధికారి) గ్రంథాలయ పుద్యమ చరిత్రను, ఇతర దేశములలో గ్రంథాలయోద్యమ స్థితిగతులను సాకల్యముగా సమీక్షించిరి.

గేయకవి కొప్పోలు వెంకటేశ్వర్లు తాను రచించిన "గ్రంథాలయం" అను గేయాన్ని చదివిరి.

జాతీయ మహాకవి 'అభినవ తిక్కన' శ్రీ తుమ్మల సీతారామమూర్తి గ్రంథాలయోద్యమము, తిరుపతి వేంకటకవుల కవితాపుద్యమము తెలుగు దేశములో ఒకేసారి విజృంభించెననియు, వాని ఫలితమే దేశములోని ప్రజలు విజ్ఞానవంతులగుట జరిగినదనియు, చిలకమర్తి, దేశోద్ధారక ముఖ్యులు గ్రంథాలయ మహాసభలకు అధ్యక్షత వహించిరనియు, నిజమునకు ఈ రెండు పుద్యమములూ విడదీయుటకు వీలుకానివనియు నుడివిరి. శ్రీ గుంటూరు వెంకటేశ్వరరావు గ్రంథాలయ నివేదిక చదివిరి. రాత్రికి నాగరాజా పాఠశాల బృందమువారు 'గొడ్డుబాడ' అను నాటకమును ప్రదర్శించిరి. భరతనాట్యము ఎ. సాంబకుమారి అండ్ పార్టీచే ప్రదర్శింపబడినది.

ప్యాకేజి పథకం పరిశీలన

(మన విలేఖరి)

టెక్కలి, డిసెంబరు 23:— మొన్న ఇచటకు ఆరుమైళ్ల దూరముయున్నసందిగాం గ్రామమున అమలుజరుగుచున్న ప్యాకేజి ప్రోగ్రాం కేంద్రమునకు శ్రీకాకుళంనుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ యం. టి. రాజా, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కొండి కూర్మన్న (యం. యల్. సి.), శ్రీ వి. పి. రామారావు (జిల్లా కలెక్టరు), శ్రీ డి. రామదాసు (సబ్ కలెక్టరు) శ్రీ రామ మోహనరావు (జిల్లా వ్యవసాయశాఖాధికారి) మరియు కర్రి అప్పారావు (తాసిల్దారు) గార్లు విచ్చేసిరి.

రైతులతో కూడిన పెద్ద సభలో పాల్గొని, కొంతమంది వ్యవసాయదార్లను శ్రీ రాజాగారు ప్రశ్నించి ప్యాకేజి ప్రణాళిక మూలంగా మంచి ప్రయోజనములు కలిగినట్లు గ్రహించిరి.

ఒక రైతు గతంలో ఎకరానికి యిరవై బస్తాలు పండిన తనభూమిలో యీఏడు పలక్షే బస్తాలు లభ్యముగుట ప్యాకేజి ప్రణాళిక ఫలిత మనెను.

పెట్టుబడికి తగిన ప్రయోజనము గలదని రైతులు తెల్పిరి.

"మధ్యమధ్య అవాంతరములు లేకుండ ఎరువులు ఏకమార్గంగా సరఫరా కావలసియున్నదనియు, వైపరు మేజరు సీటేపనరులు చాలా మరమ్మతులు యీ తాలూకాలో కావలసియున్నవనియు ప్రభుత్వమునకువిజ్ఞప్తి చేసిరి.

పిమ్మట శ్రీ రాజా కొన్ని పొలములన్నియు ముగా చూచి, కొన్ని పది మెన్నులను కూడ పరిశీలించిరి.

తర్వాత బృందము తో శ్రీ రాజాగారు శ్రీకాకుళం మరల వెడలిరి.

తెనాలి వస్త్ర వ్యాపారుల ఎన్నికలు

తెనాలి, డిసెంబర్ 22:— తెనాలి టౌను వస్త్ర వ్యాపారస్థుల సంఘం అధ్యక్షులుగా శ్రీ జక్కా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ గొల్లపూడి సత్యనారాయణ, కార్యదర్శిగా శ్రీ పేర్ల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా శ్రీ పొన్నూరు వెంకటేశ్వర్లు గార్లు ఎన్నికైనారు.

"మహాతపస్వి తిక్కన బిరుదు నాకు తగదు"

శ్రీ తుమ్మల సీతారామమూర్తి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) నర్సరావుపేట, డిశంబరు 27:— మహాతపస్వి, మహిమాన్వితు డగు తిక్కనమహాకవి బిరుదు నాకు తగదు. ఆ భారాన్ని మోయుశక్తి నాకు లేదు. అందువల్ల, అయిదారు సంవత్సరాలనుండి "అభినవతిక్కన" అను బిరుదును తొలగించుకొని, నాకు నేనే పెట్టుకొన్న "తెలుగులెంక" అను బిరుదును వాడుతున్నాను" అని శ్రీ తుమ్మల సీతారామమూర్తి అన్నారు.

"లెంక" అనగా సేవకుడు గనుక, ఇది ఒరులు యిచ్చినదిగాదు. నాకై నే నేర్పరచుకున్నది. ఎట్టి అభ్యంతరాలు కలుగవు. ఈ నాటికీ అభిమానులు "అభినవతిక్కన" అని వ్యవహరించుట మనస్సునకు కష్టము కలుగుచున్నది. అభి,నవ, తిక్కన,ను ఆధునికతిక్కన లేనివాడు అను అర్థమునుమాత్రమే చెప్పుకొని తృప్తిపడుచున్నాను" అని కవివర్యుడు శ్రీ సీతారామమూర్తి అన్నారు. వారి 60 వ జన్మదినోత్సవం శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు అధ్యక్షతన యేర్పడిన ఆహ్వానసంఘంవారు 25 న జరిపారు. స్థానిక ఉన్నతపాఠశాలలో బహిరంగసభ జరిగింది. శ్రీ సీతారామమూర్తి ఇంకా ఇలా అన్నారు: "పరిశుద్ధమైన అచ్చతెలుగులో వ్రాసిన తిక్కనసద్ప్రయోగాలు అర్థంకానిచో అది మీ మాతృభాషలో మీకు గల అజ్ఞానమునకు నిదర్శనం మాత్రమే. నేనుకూడ శ్రమపడి ఎన్నో ప్రాచీనతెలుగుపదాలను పునయోగించుచున్నాను. అవి మీకు అర్థంకానిచో ఆ తప్పు నాది కాదు. తిక్కనమహాకవి నియోగివంశంవాడనుట నిర్వివాదాంశం. ముద్గలగోత్రజులు నియోగులలో మాత్రమే కలరు. ముగ్గురుకవులున్నచో అందు యిద్దరు నియోగులై యుందురు. అనాదినుండి గ్రామకరణములుగా స్థిరపడియున్న వీరు వృత్తిరీత్యా సర్వదా పాటకజనంతో కలిసియుండుటవల్ల, పరిశుద్ధమైన ప్రాచీన తెలుగు పదప్రయోగాలతో తమ కవితాస్రవంతులను నడప దక్షతకలిగినారని తెలగలదు. భాషాసేవానక్తి గలవారు పల్లెపట్టులలోగల పాటకజనంతోకలిసి యుండినచో వారి దైనందినసంభాషణలనుండి కొన్నివేల ప్రాచీన అచ్చతెలుగుపదాలను సేకరించ నవకాశం గలదు. తెలుగుభాష, విద్యలేనిపల్లెవాసుల నోళ్లనుండి అవిచ్ఛిన్నంగా పోషింపబడుచుండగా విద్యాధికులవద్ద దిగజారిపోవుచుండుట చిత్రం. మనము నిత్యకృత్యాలలో మాట్లాడుకొనుమాటలకు గూడా మనము అర్థము తెలియకనే ప్రయోగించుచున్నా మనుట అతిశయోక్తిగాదు. "రేపో—మాపో" అనుమాటకు రేపు అనగా మరుసటి రోజని మాత్రమే చాలామందికి తెలియును. 'రేపు' అనగా పుదయము అని గూడా అర్థము గలదని ఎంద రెరుగుదురు? "అలమేలు మంగ" అను పేరును వికృతపరచి అలివేలుమంగగా వ్యవహరించుచున్నారు. "అల" అనగా పువ్వు, "మేలు" అనగా పైన, "మంగై" అనగా ఆసీన యుండునది (ద్రావిడ భాషా పరిణామము) అనగా కమలాసనియగు "లక్ష్మి" యని అన్నారు. కమతము అనుమాటను గురించి మాట్లాడుతూ పూర్వము యీ ప్రదేశము వ్యవసాయమే వృత్తిగాగల కమ్మ కులమువారు ఎక్కువగా పున్నందున వ్యవసాయమునకు "కమ్మతనము"అని పార్థకమై క్రమేణా వ్యావహారికములోని అంతర్గతమయి "కమతము"గా రూపొందినదని అన్నారు.

శ్రీ సీతారామమూర్తి తమకు ఘనసన్మానము చేసినవారికి కృతజ్ఞత తెలిపారు. తాము రచించిన కావ్యములలో కొన్ని పద్యములు చదివారు.

ఆహ్వానసంఘమువారు కవిగారికి నూతన వస్త్రములు, 721 రూపాయలు యిచ్చి సత్కరించారు. చుట్టుప్రాంతమునుండి వచ్చిన, స్థానికంగావున్న అనేకమందికవులు తమ రచనలనుండి పద్యములను చదివి వినిపించారు.

సభాధ్యక్షత వహించిన శ్రీ కొలూరి వెంకటేశ్వరరావు శ్రీ సీతారామమూర్తిగారి భాషావైదుష్యాన్ని, ప్రతిభను, దేశభక్తిని ప్రశంసించారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో ముఖ్యులయిన శ్రీ పి. వి. రమణారెడ్డి "సారస్వత నిలయం"లో కవిగారికి పుష్పాలు, నూతన వస్త్రాలు యిచ్చి సత్కరించారు.

పాలకవర్గం అధికార దుర్వినియోగం

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రంగా విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 28:— స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ యన్. జి. రంగా, నేడిచ్చట పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ కాంగ్రెస్‌లో మెజారిటీ మైనారిటీవర్గాలు పరస్పరం కావించుకొంటున్న అవినీతి నేరారోపణలలో చాల నిజమున్నదనీ, యిది అన్ని రాష్ట్రాలలోను ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోను వేరుతన్నుకొని వున్నదని అన్నారు.

అస్తవ్యస్త పరిపాలన, అధికారదుర్వినియోగం, ఉన్నతస్థానాలలోసైతం అవినీతులను గురించి ఈ నేరారోపణ లున్నవని, పాలకవర్గంవారు సహకార సంఘాలు, పంచాయితీలు, ధర్మాదాయ సంస్థలలో వ్యక్తిగత ఫలాపేక్షతో, ముఠాలను కూడగట్టుకొనే తలంపుతో జోక్యం కలుగజేసుకుంటున్నదని ఈ వ్యాధినివారణకు తరణోపాయం పాలకపార్టీని వచ్చే ఎన్నికలలో గద్దె దింపడంతప్ప గత్యంతరం లేదని ఆయన అన్నారు.

నేడిక్కడ జరిగిన నగర స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశంలో శ్రీ రంగా ప్రసంగించారు.

శ్రీ పట్టాభి వర్ధంతి

పామర్రు, డిశంబరు 24:— శ్రీ భారతీసమితి యుద్ధర్యమున శ్రీ దత్తాత్రేయ విద్యాలయములో డిశంబరు 17వ తేదీన డాక్టరు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి ప్రథమ వర్ధంత్యుత్సవం జరిగింది. శ్రీ కొగంటి దుర్గామల్లికార్జునరావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పట్టాభిగారి ప్రతిభా విశేషములను శ్రీయుతులు టి. వీరాంజనేయులు, పాగంటి శరగయ్యగార్లు కొనియాడి జోహారు అర్పించారు.

వీరవాసరంలో మంత్రులకు సన్మానం

(మన విలేఖరి)

వీరవాసరం, డిసెంబరు 27:— వీరవాసరం మేజరు పంచాయతీ ఆంధ్రప్రదేశ్ మంత్రులు శ్రీయుతులు సంజీవయ్య, అల్లూరి సత్యనారాయణరాజా, పళ్లంరాజుగార్లకు మొన్న సన్మానించింది.

శ్రీ చోడవరపు రాధాకృష్ణశాస్త్రి ప్రార్థనతో సభాకార్యక్రమం ప్రారంభింపబడింది. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ముద్దాల బాలాజీరావు ప్రధాన అతిథులను సభికులకు తెలియపర్చారు. పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ పర్వినీడి సూర్యారావు మంత్రులకు స్వాగతపత్రాలు సమర్పించారు. వీరవాసరం కవితా కళానిలయం తరపున శ్రీ ముద్దాల బాలాజీరావు, వీరవాసరం తాటిబెల్లం ఉత్పత్తిదారుల సంఘం, తాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘం తరపున శ్రీ సత్యనారాయణ, నౌడూరు పంచాయతీ తరపున శ్రీ యేళ్లబండి పోలిశెట్టి (కమ్యూనిస్టు), అండలూరు, తోలేరు, బొబ్బనపల్లి, పంజావేమవరం పంచాయతీల తరపున వరుసగా శ్రీయుతులు గొడవర్తి విశ్వేశ్వరరావు, తమ్మిశెట్టి రామచంద్రరావు, తస్నీడు కృష్ణాంజనేయులు, పంజా రామచంద్రరావు, మత్స్యపురి రైతు కాంగ్రెసు తరపున శ్రీ మంచం సత్యనారాయణమూర్తి, యింకా తదితరసంఘాల తరపున మంత్రులకు స్వాగతపత్రాలు వినతి పత్రాలు సమర్పించారు.

శ్రీ పళ్లంరాజు స్వాగతపత్రాలకు సమాధానం చెబుతూ మంచి క్రమశిక్షణ అలవరచుకొని కాంగ్రెసును బలవత్తరంగా చేయవలసిందిగా కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు మాట్లాడుతూ ప్రజలు రాజ లని, వారివల్లనే మంత్రులకు అధికారం లభించినదని, తిరిగి దానిని వికేంద్రీకరణచేసి ప్రజలకు యిస్తున్నామని అన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వివిధ సంస్థలవారికి కృతజ్ఞతచెబుతూ వినతిపత్రాలలో అంశాలు పరిశీలించి వీలయిన సహాయం చేస్తామన్నారు.

మంత్రులు యింతకు ముందుగా వేంద్ర వెళ్లి అచ్చట భూపతిరాజు సుబ్బరాజు ఆతిథ్యాన్ని స్వీకరించి, అచ్చట నుంచి శృంగవృక్షంలో యేర్పాటుచేసిన తేనేటివిందులో పాల్గొని యిచ్చటకు వచ్చారు.

హిందీప్రేమీమండలి వార్షికోత్సవం

సత్తెనపల్లి, డిశంబర్ 20:— శ్రీ శరభయ్యగుప్త హైస్కూలు పాఠశాల ఆవరణలో స్థానిక పంచాయితీబోర్డు ప్రెసిడెంటు హెడ్మాస్టరు కరస్పాండెంటు గారైన శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సత్తెనపల్లి హిందీ ప్రేమీమండలి ద్వితీయ ప్రమాణపత్ర వితరణ మహోత్సవ మహాసభ వైభవోపేతంగా జరిగింది.

స్థానిక హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు శ్రీ చిప్పకుల వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు.

స్థానిక హిందీ ప్రేమీ మండలి విద్యార్థినులు కుమారి ఎ. చిన్నమ్మ, కె. ఝాన్సీ, వి. సుశీల, డి. స్వరాజ్యం, బి. సుబ్బలక్ష్మి, శ్రీమతి కె. లక్ష్మి ప్రార్థన గావించారు.

హిందీ ప్రేమీ మండలి కార్యదర్శి శ్రీ దేవిశెట్టి నాగేశ్వరరావు కార్యదర్శినివేదికను చదివారు.

సభాధ్యక్షులు శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు హిందీ ప్రేమీ మండలికి 116 రూపాయలు విరాళంగా ఇచ్చారు.

శ్రీ పోకా వెంకటేశ్వర్లు సభను ప్రారంభించారు.

శ్రీ అంబటిపూడి రామమూర్తి, శ్రీ కంభంపాటి సత్యనారాయణమూర్తిగార్లు ప్రసంగించారు.

శ్రీ మల్లాది లక్ష్మీపతిశాస్త్రి తామురచించిన 'మేఘసందేశ్' కావ్యంనుండి కొన్ని పద్యాలు శ్రావ్యంగా చదివారు.

శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు స్థానిక హిందీ ప్రేమీమండలిలో చదివి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలలో ఉత్తీర్ణులయినవిద్యార్థులకు, విద్యార్థినులకు ప్రమాణ పత్రములను ఇచ్చారు.

స్థానిక హిందీ పండితులు శ్రీ వానిరెడ్డి సుబ్బారావు వందన సమర్పణ గావించారు. తదనంతరం కుమారి యస్. పద్మకుమారి పాటకచేరీజరిగింది.

హిందీ ప్రేమీమండలి విద్యార్థులు వై. సత్యనారాయణ, కె. వెంకట్రావు, సి.హెచ్. వెంకటేశ్వర్లు, సి. హెచ్. నరసింహారావు, పి. బాలయ్య, జి. శంకర్రావు, ఎ. పున్నారావు, సి. హెచ్. పట్టాభి రామారావు, జి. జగన్మోహనరావు కుమారి వి. పద్మకుమారిచే 'కట్టబ్రహ్మన' నాటిక ప్రదర్శనం దిగ్విజయంగా జరిగింది. (మ. వి)

గుంటూరు టైరు డీలర్లసంఘం

గుంటూరు, డిశంబరు 20:— గుంటూరులోని టైరు డీలర్లంతా కలసి గుంటూరు టైరు డీలర్ల సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. సభకు జనాబ్ అబ్దుల్ ఖుద్దూస్ సాహెబ్ అధ్యక్షత వహించారు. వాడకందార్లకు టైర్లను, ట్యూబులను టైర్ల కంపెనీలు నిర్ణయించిన ధరకే అమ్మునట్లు వారు తీర్మానించారు.

శ్రీ జనాబ్ అబ్దుల్ ఖుద్దూస్ సాహెబ్ అధ్యక్షుడుగాను శ్రీ శంకరరావు ఉపాధ్యక్షులుగాను, బి. వెంకటేశ్వరరావు, కార్యదర్శిగాను, బి. పాపన్నగౌడ్ సహాయ కార్యదర్శిగాను, శ్రీ సత్యనారాయణమూర్తి కోశాధికారిగాను ఎన్నికైనారు. (మ. వి.)

కాకినాడ, డిశంబరు 22:— డాక్టరు అంబేద్కర్ వార్షిక వర్ధంతి శ్రీ అరుణ్ కుమార్ అధ్యక్షతన వై. ఎమ్. సి. ఎ. హాలులో జరిగింది. శ్రీయుతులు కె. జనార్ధనరావు, పి. రామస్వామి, ఎ. రామమూర్తి, శామ్యుల్ ప్రభృతులు ప్రసంగించారు.

సుఖాంత చలన చిత్రము

దగ్గు నివారించబడును

నా దగ్గు తరించ లేదు. ఎక్కువైంది నేను సరియైన పని చేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ కోసం సమాపాన మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించుచుండగా, నా బాధ మాయమైంది.

అందరి శమనకర ఆవిరులు క్రమముగా నిర్మూలించినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గిరుంచుకొంటున్నాను.

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరుకును.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

సోల్ ఏజెంటు: దాదా అండ్ కంపెనీ, 86, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు—3.



అమెరికంట్ కో బా ఫంప్
పో. బా. నెం. 518
93 నైనియప్పనాయక్‌వీధి, మద్రాసు—1.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6, ఎలక్ట్రికల్ భాగము రు. 6, స్టీం ఇంజను డ్రైవింగు రు. 5 ఆయిలు యింజను డ్రైవింగు రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5, అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞనారాయణశర్మ, ఎం. ఇ., చింతగుంటపాలెం, బందరు పోస్టు, (కృష్ణాజిల్లా)

ప్రకటన

వెలిగండ్ల పంచాయతీ సమితి

నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా, వెలిగండ్ల పంచాయితీ సమితిలో గ్రామరోడ్లు వేయుటకు కంకరరోడ్లు వేయుటకు, స్కూలు బిల్డింగులు కట్టించుట, బ్లాకు ఆఫీసు బిల్డింగులు, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బందికి వసతి గృహములు కట్టించుట, ప్రాథమికఆరోగ్యకేంద్రము, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బంది వసతి గృహములు కట్టించుట మొదలగు పనులు చేయుటకు వెలిగండ్ల సమితి బ్లాకులో తమపేరు కాంట్రాక్టర్లుగా రిజిస్టరు చేయించుకొనగోరు అభ్యర్థులు వెలిగండ్ల పంచాయితీ, సమితి, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారికి దరఖాస్తులు పంపుట 29... తమ పేరు రిజిస్టరు చేయించుకొనుటకు సెక్యూరిటీ రూ.25లు 'వెలిగండ్ల పంచాయితీ సమితి రాజుపాలెం' అను పద్దుకు గవర్నమెంటు ట్రెజరీలో సమాధిచేసి ఆ చలానా దరఖాస్తులతో జతపరచవలెను.

(సం). ...పురు కుమారై
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు, రాయబారికాడ రాజ...

క్రీడాలోకం:

కేరళలో జాతీయపాఠశాలల ఆటల పోటీలు ప్రారంభం

త్రివేండ్రమ్, డిసెంబర్ 28:—

త్రివేండ్రమ్‌లో ఆరవ జాతీయ పాఠశాలల ఎథ్లెటిక్స్, ఆటల ఛాంపియన్ పోటీలను కేరళ ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నేటి ఉదయం ఇక్కడ 8-30 గంటలకు సెంట్రల్ స్టేడియమ్‌లో ప్రారంభోత్సవం జరిపారు.

ప్రారంభోత్సవ సమయంలో క్రీడాకారులు [illegible] ఉండటంతో, [illegible] ఆగారు.

దేశం నలుమూలల నుండి [illegible] వచ్చిన 14 [illegible] బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చారు. పోటీలు డిసెంబరు 31 తేదీ వరకు జరుగుతాయి.

ఆటల ప్రారంభానికి [illegible] జట్లు [illegible] ప్రదర్శనలు జరిపారు. ఉపముఖ్యమంత్రి శ్రీ శంకర్ [illegible] స్వీకరించారు.

[illegible] జట్లు [illegible] ఈ ప్రదర్శనలో పాల్గొనలేదు.

ఉదయంపూట, [illegible] 100 మీటర్ల పరుగు పోటీలు జరిగాయి.

ఈ పోటీలలో పాల్గొనడానికి ఆంధ్ర [illegible] నుండి కూడా ఒక జట్టు వెళ్ళింది. [illegible] జట్టు పాల్గొనడం లేదు.

స్కోరు: 4-34 (4 వికెట్లకు డిక్లేర్ చేశారు) తూర్పుమండలం జట్టు మొదటి ఇన్నింగ్సు: 243 రెండవ ఇన్నింగ్సు: 4 వికెట్లకు 185 పరుగులు.

వహీద్ సెంచరీ

అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్

హైదరాబాదు, డిసెంబర్ 27:—

మద్రాస్, ఉస్మానియా జట్లమధ్య జరుగుతున్న అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ ఛాంపియన్‌షిప్ దక్షిణమండల ఫైనల్‌లో ఉస్మానియా జట్టు నేడు మొదటిరోజున మొదటి ఇన్నింగ్సులో 241 పరుగులుచేసి ఆటగాళ్లంతా అవుటయారు. వహీద్‌యార్‌ఖాన్ అద్భుతంగా ఆడి తను స్వయంగా ఆతడు 123 పరుగులు చేశాడు.

తర్వాత మద్రాస్ ఆటగాళ్ళు ఇన్నింగ్సు ప్రారంభించి ఆట ముగిసేసమయానికి ఒక వికెట్ నష్టంతో 32 పరుగులుచేశారు.

పాక్, తూర్పు మండలం జట్టు పోటీ 'డ్రా'

జంషెడ్‌పూర్, డిసెంబరు 27:—

పాకిస్తాన్, తూర్పు మండలం జట్ల మధ్య [illegible] జరిగిన క్రికెట్ పోటీ నేడు 'డ్రా' అయింది. మొదటి ఇన్నింగ్సులో పాకిస్తాన్ జట్టుకంటె 189 పరుగులు వెనుకపడిన తూర్పు మండలం జట్టు తిరిగి వెంటనే రెండవ ఇన్నింగ్సు ప్రారంభించి ఆఖరిరోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టంతో 185 పరుగులు చేశారు.

తూర్పు మండలం జట్టు నేటి ఉదయం [illegible] ప్రారంభించి 25 నిమిషాల్లో అంతా అవుట్ కావడంతో 'ఫాలో ఆన్' చేయవలసిన పరిస్థితి ఏర్పడి ఓటమి తప్పదని అంతా అనుకున్నారు. కాని రెండవ ఇన్నింగ్సులో తూర్పు మండలం జట్టు మంచి డిఫెన్స్ ప్రదర్శించి ఆట ముగిసే సమయానికి పూర్తిగా అవుట్‌కాకుండా నిలద్రొక్కుకున్న ఫలితంగాను, ఫీల్డ్‌లో పాకిస్తాన్ జట్టు తిరిగి యథాప్రకారం తప్పుటడుగులు వేసిన ఫలితంగాను ఓటమి తప్పిపోయి 'డ్రా'తో ఆట ముగిసింది. పాకిస్తాన్ జట్టు భారత పర్యటన ప్రారంభించిన తర్వాత ఇప్పటికి ఇది ఏడవ 'డ్రా'.

తూర్పుమండలం జట్టు ఈ పోటీలో పరాజయంనుంచి తప్పించుకోనగలిగిందంటే ముఖ్యంగా అందుకు పోద్దార్, భండారీలను పక్షపడే అభినందించాలి. ఆట ముగిసే సమయానికి పోద్దార్ అవుట్‌కాలేదు.

స్కోర్ వివరాలు: పాకిస్తాన్ జట్టు మొదటి

మేలురకం వ్యవసాయ పరికరాల ఉత్పత్తి

ప్రోత్సహించడానికి ప్రభుత్వ పథకం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 28:—

తృతీయ ప్రణాళికా కాలంలో మేలురకం వ్యవసాయ పరికరాల ఉత్పత్తిని విస్తృత పరచడానికి, వాటిని ప్రజలలో ప్రచారం చేయడానికి ఒక పథకాన్ని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ రూపొందించింది. ఈ పథకాన్ని అనుసరించి దేశమంతటా జిల్లాలలో ఉన్న వేయి సమాజాభివృద్ధి బ్లాకులలో వ్యవసాయ పరికరాలను ప్రదర్శిస్తారు. ఈ పరికరాలు రైతులకు ఎంత ఉపయోగకరంగా ఉంటాయో ప్రదర్శించడానికి ప్రత్యేకంగా నిర్మించిన [illegible] నియమిస్తారు. [illegible] నియమించటం జరుగుతుంది.

ఈ వ్యవసాయ పరికరాలను వినియోగించడానికి [illegible] రైతులకు [illegible] కాదు.

రైతులకు ప్రయోజనకరంగా ఈ వ్యవసాయ పరికరాలను ఉత్పత్తి చేయడానికి ముందు [illegible] వారికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. [illegible] ప్రభుత్వం [illegible] నేటు [illegible].

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

వచ్చేనెల విజయనగరంలో

విజయనగరం, డిసెంబర్ 27:—

ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యాన రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలు విజయనగరంలో [illegible] రెండవ వారంలో జరుగుతాయి. ప్రేమ్‌జిత్‌లాల్, నాటేసుకృష్ణన్, ఉదయకుమార్ మొదలైన ప్రముఖ ఆటగాళ్ళు పోటీలలో పాల్గొనగలరని తెలుస్తున్నది.

హైదరాబాద్ జింఖానా క్లబ్, [illegible] (విజయా) [illegible] పోటీలలో పాల్గొంటారు. [illegible] నిర్వహించనున్నారు.

ప్రముఖ ఢిల్లీ ఆటగాడు భోలానాథ్ దుర్మరణం

కలకత్తా, డిసెంబర్ 27:—

(ప్రముఖ ఢిల్లీ హాకీ ఆటగాడు భోలానాథ్ మోటార్‌సైకిల్ ప్రమాదంలో [illegible] మరణించాడు. ఆతడు ఒక కాలంలో కాశ్మీరుపాం ఈ ప్రమాదం సంభవించింది.

కూచ్-బీహార్ ట్రోఫీ క్రికెట్ పోటీ

మద్రాసు, డిసెంబరు 27:—

కూచ్-బీహార్ ట్రోఫీకై నేడిక్కడ జరిగిన అఖిలభారత పాఠశాలల క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో, పశ్చిమ మండలం మొదటి ఇన్నింగ్సులో తూర్పు మండలాన్ని ఓడించింది. పోటీ 'డ్రా' ముగిసింది. విజేతలు తూర్పు మండలం జట్టుతో [illegible] ఫైనల్లో ఆడుతారు.

పిడుగురాళ్లలో ఆటల పోటీలు

పిడుగురాళ్ల, డిసెంబరు 27:—

గుంటూరు జిల్లా పిడుగురాళ్ల గ్రామములో బ్యాడ్‌మింటన్, వాలీబాల్, చెడుగుడు పోటీలు 1961 జనవరి 6,7,8, తారీకులలో జరుగుతాయి. విన్నర్సు, రన్నర్సుకు వెండికప్పులు బహూకరించబడును. టీములపేర్లు ఈ క్రింది అడ్రసుకు పంపవలెను. టి.నారాయణస్వామి, రిప్రెసెంటేటివ్, పిడుగురాళ్ళ, పల్నాడు తాలూకా.

ములుగులో ఆటలపోటీలు

ములుగు, డిసెంబరు 27:—

వరంగల్ జిల్లా ములుగు పంచాయితీ సమితి వికాస్‌మేళా, సమితి పాఠశాల, యువజన సంఘముల ఆటల పోటీలు, సమితి ఉపాధ్యాయ సంఘ సమావేశములు, మరియు గ్రామ సహకార కుల సమ్మేళనం ములుగులో 1961 జనవరి 7, 8, 9, 10 లో జరుగును. ఎంట్రీలు చేరుటకు ఆఖరుతేదీ 5—1—1961.

పెళ్ళికాని తల్లులకు "యాత్రాస్థలం"

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

లండన్, డిసెంబరు 28:—

లండన్ యావాను పెళ్ళికాని తల్లులకు అంతర్జాతీయ యాత్రాస్థలంగా తయారయింది. లండన్‌లోని శిశువులలో నూటికి పదిమంది వివాహంకాని స్త్రీలకు జన్మించినట్లు యిక్కడ ఒక వైద్య అధికారి తెలియజేశారు. ఇటువంటి శిశువులు లండన్‌లో మొత్తం 5765 మంది పున్నారని ఆయన తెలియజేశారు.

ఉచిత వైద్యసౌకర్యాలు వున్నాయని, బ్రహ్మాండమైన యీ నగరంలో గుట్టుగా వుండవచ్చునని పెళ్ళికాకుండా గర్భవతులైన స్త్రీలందరూ లండన్‌కువచ్చి పురుళ్ళు పోసుకుంటున్నారు. లండన్‌లో వ్యభిచారం ఉధృతంగా సాగుతున్నది.

పెళ్ళికాని పడుచు పిల్లలు తాము గర్భవతులని తెలియగానే, యింట్లోవాళ్ళు భయపడి పూరిని, టిక్కెట్టు కొనిచ్చి, ఉచిత వైద్య సదుపాయాలుగల బ్రిటన్‌కు పొరిపోయి వస్తున్నారు బ్రిటన్‌లో కూడా లండన్‌లో అయితే పూరు పేరులతో సంబంధం లేకుండా గుట్టుగా బ్రతకవచ్చునని యిక్కడకు చేరుతున్నారు.

రక్షణకై సంక్షేమ అధికారులవద్దకు వచ్చిన 3005 మంది పెళ్ళికాని తల్లులలో 1,259 మంది యితరదేశాలనుంచి వచ్చినవారు. మిగతావారు బ్రిటన్‌లోనివారు. సంక్షేమ అధికారులు యీ శిశువులను ఎవరికయినా పెంచుకోనేందుకు యిచ్చివేసి, ఆ అమ్మాయిలను ధైర్యంగా వారి స్వస్థలాలకు పంపుతున్నారు.

సుఖ వ్యాధుల చికిత్సకువచ్చే జనం కూడా లండన్‌లో నానాటికి అధికమవుతున్నారు.

క్రుశ్చేవ్‌తో బ్రిటిష్ రాయబారి సమావేశం

మాస్కో, డిసెంబరు 27:—

మాస్కోలోని బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాంక్ రాబర్ట్స్ సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌ను కలుసుకున్నారని టాస్‌వార్తాసంస్థ ప్రకటించింది. ఈ సందర్భంలో విదేశాంగమంత్రి గ్రోమికోకూడా ఉన్నాడని టాస్ వెల్లడి చేసింది.

ఈ సమావేశం జరుగడానికి కారణమేమిటో తెలియడం లేదు. [illegible] లావోస్ పరిస్థితిపై చర్చించి ఉంటారని [illegible].

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిసెంబరు 28:—

టాటాస్టీల్ ఆర్డినరీ—	రు.	141.25
ఇండియన్ ఐరన్—	రు.	23.24
వెండి (పుష్య)—	రు.	195.45
బంగారం (పుష్య)	రు.	115.40
ప్రత్తి ఇరిల్లా (ఏప్రిల్)		601.75
వేరుసెనగ (ఫిబ్రవరి)		216.25
ఆముదాలు (మే)		175.75
లిన్‌సీడ్స్ (మే)		35.28
ప్రత్తివిత్తనాలు (ఫిబ్ర)		93.75

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 28:—

మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మేలిమి	134—50
స్టాండర్డ్	91—00
వెండి 100 తు.	222—00
వెండి 1 తు.	2—25

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 28:—



మాగాణి పెసలు బస్తా		44.50—44.00
[illegible] పెసలు		46—00
[illegible] పెసలు		44—00
[illegible]		48—00
	38—00	40—00
		47—00

"వాళ్ళు పనినిగురిం[illegible] పించుకోరు-వాళ్ళకి కా[illegible] గ్రెస్ రిపోర్టుమాత్రమే[illegible]

published by S. V. [illegible] on behalf of Andhra [illegible] Ltd., and printed at [illegible] Press and published [illegible] Editor: Neelamraju

బొంబాయిలో సాంస్కృతిక సమావేశం

ద్వారకపీఠాధిపతిచే ప్రారంభం

బొంబాయి, డిసెంబరు 28:—

ద్వారక పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు [illegible] అఖిలభారత సాంస్కృతిక సమావేశం నిన్న యిక్కడ ప్రారంభించారు. ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

హిందూ సంస్కృతి, ధర్మ పునరుద్ధరణకు [illegible] ఈ సమావేశంలో చర్చిస్తారు. ఇతిహాస, యోగ [illegible], వేదాంత, [illegible], గీత, ఉపనిషత్తులపై ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు.

దాదాపు రెండు శతాబ్దాలపాటు పరాయి ప్రభుత్వం దేశాన్ని పాలించటంతో పాశ్చాత్య సంస్కృతి దేశంలో ప్రవేశించిందని, భారతీయ సంస్కృతిని నేడు [illegible] కొని పాశ్చాత్య పద్ధతులనే అవలంబిస్తున్నారని, యీనాడు ఎటు చూసినా భారత సమాజంలో నాస్తికత్వం ప్రబలిపోతున్నదని, అట్టి పరిస్థితులలో ఆధ్యాత్మిక, నైతిక విషయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు వివరించి చెప్పారు. సంస్కృత భాషను అభ్యసించుటను ప్రోత్సహించాలని, సంస్కృతభాషద్వారా హిందూమతం గొప్పతనాన్ని చెప్పవచ్చునని, ప్రబోధించారు.

ప్రాంతీయ సంస్కృతుల పరస్పరావగాహన

శ్రీ ప్రేమ్ కృపాల్‌చే సదస్సుకు ప్రారంభోత్సవం

ఉదయపూర్, డిసెంబర్ 27:—

దేశంలోని ఒక ప్రాంతం సంస్కృతిని మరొక ప్రాంతంవారు అవగాహన చేసుకోవడానికి దోహదం చేసే విద్యావిషయాలను పరిశీలించడానికై, ఏర్పాటు చేయబడిన ఒక సదస్సుకు, కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్ కృపాల్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

ప్రపంచవిజ్ఞానసమితి కార్యకలాపాలతో సహకరించడానికై ఏర్పాటైన భారత జాతీయ మండలికి, శ్రీ కృపాల్ సెక్రటరీ జనరల్‌గా కూడా పనిచేస్తున్నారు.

ప్రపంచ విజ్ఞాన సమితి ప్రధాన ఆశయాలలో ఒకటైన ప్రాచ్యపశ్చిమ సంస్కృతుల పరస్పరావగాహనకు కూడా ఈ సదస్సులో ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

శ్రీమతి సిరిమావో బండారనాయకే

వారణాసికి ఆగమనం

వారణాసి, డిసెంబరు 28:—

సింహళ ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో బండారనాయకే నిన్న ఉదయం విమానంలో గయనుంచి ఇక్కడికి వచ్చారు. ఆమె ఇరువురు కుమార్తెలు,మరి తొమ్మిదిమంది పరివారసభ్యులు కూడా ఆమెతోపాటు వచ్చారు. మహాబోధి సంఘం కార్యదర్శి భిక్షు యం. సంఘరత్న ప్రధానమంత్రిణికి విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

ముఖ్యమంత్రులతో రైల్వే మంత్రి సమావేశం

వచ్చేనెల సంభవం

న్యూఢిల్లీ, డిసెంబరు 27:—

వచ్చేనెల జాతీయాభివృద్ధి మండలి సమావేశానికి హాజరయ్యే నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రులు ఢిల్లీకి వచ్చే సందర్భంలో కేంద్ర రైల్వే మంత్రి వారిని కలుసుకోగలరని తెలుస్తున్నది. రైల్వేలో శాంతిభద్రతల సమస్యను గురించి, యితర విషయాలను గురించి వారు చర్చించగలరని ఆశిస్తున్నారు.

బొంబాయి, డిసెంబరు 28:—

భారతదేశంలోని జైనుల కులగురువు శ్రీ ఆచార్యపీఠవుత్ర శ్రీఆనందసాగర్ సూరి స్వరాష్ట్ర మహారాష్ట్ర [illegible] లోని పాలిటానాలో మరణించారని ఇక్కడకు చేరిన వార్తవల్ల తెలుస్తున్నది.

మంత్రివర్గ విస్తరణలో ముఖ్యమంత్రికి స్వేచ్ఛ

పాలకొల్లు సభలో శ్రీ అల్లూరి వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

పాలకొల్లు, డిసెంబర్ 27:—

"మంత్రివర్గ సంఖ్య 15 వరకూ పెంచవచ్చు. అయితే, మంత్రివర్గ విస్తరణాధికారం ముఖ్యమంత్రిది మాత్రమే. విస్తరణలో వారికి స్వేచ్ఛ ఉండాలి" అని మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి వచ్చినప్పుడు తాను చెప్పామని పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఇక్కడ తెలియచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆబ్కారీశాఖామంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పుల్లిస్తాడి [illegible] పశ్చిమగోదావరిజిల్లా 25వ పాలకొల్లుకు విచ్చేశారు.

పట్టణమంతా శోభాయమానంగా అలంకరించారు. మంత్రులవెంట జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చిరుమామిళ్ళ వెంకటనారాయణ, జిల్లా సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిసీడు, శాసనసభ్యులు శ్రీ కళా వెంకటరావు [illegible], రాజా శాసనసభ్యుడు శ్రీ మూర్తిరాజు, జిల్లా కలెక్టర్ శ్రీ సర్దార్‌ఖాన్, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ [illegible], ఎలక్ట్రిసిటీ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ [illegible], పెక్కుమంది ఉన్నతోద్యోగులు, కాంగ్రెసువాదులు ఉన్నారు.

పురపాలకసంఘం భవనంవద్ద మంత్రులకు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ [illegible] సూర్యారావు శాసనసభ్యుడు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, వైస్ చైర్మన్ శ్రీ బొండాడ వెంకటరావు, శ్రీ డాక్టరు అడబాల పొదిలి వెంకటసుబ్బారావు, డాక్టరు పాలిశెట్టి వెంకటసుబ్బారావు, వైస్‌ఛైర్మన్ శ్రీ బొండాడ వెంకటరామయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీ ఆర్. రామానుజులు నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు. యస్. వి. వి., ఎ. సి. సి. [illegible] బాలికలు బారులు తీరి నిలబడి వందనం చేశారు. ముందుగా మున్సిపల్ ఛైర్మన్ శ్రీ సూర్యారావు అభినందన పత్రం సమర్పించారు. పురపాలకసంఘ సభ్యులను మంత్రులకు పరిచయం చేశారు.

మున్సిపల్ ఛైర్మన్ శ్రీ పాలిశెట్టి సూర్యారావు సన్మానపత్రం సమర్పించారు. పాలకొల్లు పట్టణంలో నిర్మించు విద్యాలయ భవనానికి పలువురు రూపాయలు విరాళం వాగ్దానం చేసిన శ్రీ బంగారు బాబూరావు, శ్రీ ఏడిద వెంకటస్వామి, కాలేజీ విద్యాలయానికి విరాళం ఒసంగిన శ్రీ [illegible] సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల భవనానికి విరాళం వాగ్దానం చేసిన శ్రీయుతులు కొమ్మినేని వెంకటనారాయణ, కలగ శంభుప్రసాద్, ముండూరి వెంకటనారాయణ, రేపాక వీర్రాజు గార్లను ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. ముఖ్యమంత్రి దాతలను అభినందిస్తూ, ఇంకా ఉదార స్వభావులు ముందుకువచ్చి ప్రజాహిత కార్యాలకు విరాళాలు ఒసంగాలని అర్థించినతోడనే మున్సిపల్ ఛైర్మన్ శ్రీ సూర్యారావు పార్కు నిమిత్తం అయిదువేల రూపాయలు వాగ్దానం చేశారు. మొత్తం డెబ్బది అయిదువేల రూపాయలు విరాళములు వాగ్దానం కాబడినవి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య హరిజనులు నివసించు ప్రదేశంలో రోడ్ల సంగతి ముందు చూడాలన్నారు. పేద ప్రజానీకం నివసించు ప్రదేశాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

పురపాలక సంఘం కోరినకోరికలు సానుభూతితో ఆలోచిస్తామన్నారు.

వైస్ ఛైర్మన్ శ్రీ బొండాడ వెంకటరావు గారు వందన సమర్పణతో సన్మానసభ ముగిసింది.

పాలకొల్లు బ్లాక్ ప్రారంభోత్సవం

పాలకొల్లు బ్లాక్ ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యచే జరుపబడింది. శ్రీ అల్లూరి తిరుపతిరాజు, శ్రీ సి. వి. రాజు శ్రీ కలగ శంభుప్రసాద్ బి. డి. ఒ. శ్రీ సూర్యారావు పంచాయితీ అధ్యక్షులు పెక్కుమంది మంత్రులకు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి సంజీవయ్య, శ్రీ అల్లూరి, శ్రీ పట్టంరాజులకు స్వాగతపత్రం సమర్పించారు.

జిల్లా కలెక్టరు శ్రీ సర్దార్ ఖాన్ స్వాగతం పలుకుతూ ఈ బ్లాక్ నిమిత్తం మొదటి సాలుకు పద్దెనిమిదివేలు మంజూరు చేశామని ఆ తదుపరి ప్రతి సంవత్సరం పన్నెండు లక్షలు మంజూరు జరుగనున్నాయి.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు ముఖ్యమంత్రిని పాలకొల్లు బ్లాక్ ప్రారంభోత్సవం చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య జ్యోతిని వెలిగించారు. ఈనాడు వెలిగించిన జ్యోతి ఆరని జ్యోతిగా, అమర జ్యోతిగా వెలుగొందాలన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో [illegible] ద్వారా 5 కోట్ల రూపాయలు రైతులకు ఎరువులకై, నీటిపారుదల సౌకర్యములకై ప్రభుత్వం వెచ్చిస్తున్నది. మీ గ్రామాలు ఈ బ్లాక్‌ద్వారా అభివృద్ధి చేసుకొనండన్నారు.

శ్రీ అల్లూరి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వెలిగించిన ఈ జ్యోతి 'అచరణజ్యోతి' కావాలన్నారు. ఈ బ్లాకులోగల పంచాయితీ బోర్డు అధ్యక్షులు యికముందుకూడా యువకుడు శ్రీ అల్లూరి తిరుపతిరాజుకు సంపూర్ణ సహకారంగా ఉండాలన్నారు. శ్రీ కలగ శంభుప్రసాద్ వందనసమర్పణ చేశారు.

కార్యకర్తల సమావేశం

శివాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వేలాదిమంది పాల్గొన్నారు. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ భూపతిరాజు గోపిరాజు, కార్యదర్శి శ్రీ పన్నె వెంకటనారాయణ, పి. సి. సి. సభ్యులు శ్రీ పరకాల శేషావతారం, శ్రీ దేవళ్ళ చిన పుల్లయ్య, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి శ్రీ పోడగిరి వెంకటరావు, మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పోకల నరసింహారావు, శాసనసభ్యుడు శ్రీ దాసరి పెరుమాళ్ళు, నర్సాపురం మాజీచైర్మను శ్రీ యర్రమిల్లి నారాయణమూర్తి, ఆచంట పంచాయితీ సమితి సభ్యుడు శ్రీ మన్నె వెంకట నారాయణగార్లు స్వాగతం చెప్పారు.

అనేక సంఘాలు తరుఫున మంత్రులకు విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.

శ్రీ పట్టంరాజా మినా అందరి సహకారం ఆశించి, అభివృద్ధి కార్యక్రమం చేపట్టామన్నారు. వీరూ పూర్తి సహకారం యివ్వాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వృద్ధకాంగ్రెసువాది శ్రీ పొదూరి పేర్రాజు పంతులుగారి దేశసేవను కొనియాడారు. శ్రీ అల్లూరి పది సంవత్సరములు కారాగారశిక్ష అనుభవించుటయే గాక, గ్రామ కాంగ్రెసునుండి అఖిలభారతస్థాయి వరకు కార్యదర్శి పదవి అలంకరించి స్వతంత్ర్యానికై పోరాడారు. ప్రస్తుతం ఉన్న విభేదాలు అతి తొందరలో నశించిపోగలవని ఆశిస్తున్నామన్నారు.

కాంగ్రెసు పెద్దదైపోయిందని కార్యకర్తలు భావించరాదు. కాంగ్రెసు పెద్ద సంస్థ. 40 కోట్ల ప్రజానీకాన్ని పరిపాలించే సమయంలో సంస్థలో అనేక తగాదాలు పొడచూపడం, అంతకు మించి [illegible] వుండవచ్చును. సంస్థ అంతా చెడ్డదని భావించరాదు. ఈ సంస్థలో దుష్టులు పుష్పయుతలు పొరపాటుదాం. వారిని ఈ సంస్థలో స్థానం లేదు. కార్యకర్తలకు క్రమశిక్షణ కావాలి. మీరు సమితుల ద్వారా, పంచాయితీల ద్వారా ప్రజలకు సేవచేయండి అన్నారు.

మంత్రి శ్రీ అల్లూరి మాట్లాడుతూ, ఈమధ్య జరిగిన కొన్ని సంఘటనలను మీకు తెలియచేయాలి. శ్రీ పట్టంరాజా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఆయన పెద్దమనిషి. రాజులు తీరిన కాంగ్రెసువాది. ఎన్నో ఉద్యమాలను నడిపినవారు. ఆయన సంస్థకు సేవచేయుటకు మంత్రిపదవిని కూడా త్యాగంచేయుటకు సిద్ధపడ్డారు. శ్రీ పట్టంరాజా ఎన్నిక అనంతరం పరిస్థితులు అన్నీ చక్కబడినవని అలంటాము. ఎన్నికైన మీదట నిన్న, శ్రీ బ్రహ్మానంద రెడ్డిని సంప్రదించి, విభేదాలన్నీ తొలగించుటకు ప్రయత్నం చేశారు. ఆనాడు యిద్దరం అంగీకరించాం. ఇది జరిగినవాడు శ్రీయుతులు పిడతల రంగారెడ్డి, నరోత్తమరెడ్డి, నేను (అల్లూరి), ఎ. బి. రాజు, ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ. వి. నరసింగరావు, తదితరులుకూడా వున్నారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, మంత్రివర్గ విస్తరణను గురించి ప్రసక్తి తెచ్చారని శ్రీ పట్టంరాజా చెప్పారు. అప్పుడు అక్కడవున్న ప్రతి ఒక్కరి అభిప్రాయం తెలుసుకున్నారు. నన్నుకూడా శ్రీ పట్టంరాజా అభిప్రాయం అడిగారన్నారు.

శ్రీ పరకాల శేషావతారం వందన సమర్పణ చేశారు. శాసనసభ్యుడు శ్రీ అద్దేపల్లి నారాయణమూర్తి, మోహన్ 'ఏన్' భవనములందు గొప్ప విందు ఒసంగారు.

జిన్నూరులో

మంత్రివర్యులకు జిన్నూరు గ్రామములో గొప్ప స్వాగతం యివ్వబడింది. శ్రీయుతులు ఉద్దరాజు నారాయణరాజు, కోసూరి సుబ్బరాజు, కోసూరి నరసింహరాజు, పంచాయితీ ప్రెసిడెంట్ శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసింహరాజు, పెక్కుమంది స్వాగతం చెప్పారు.

శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసింహరాజు స్వాగత పత్రం సమర్పించారు. శ్రీ ఉద్దరాజు నారాయణ రాజు అల్పాహారవిందు ఒసంగారు.

శివదేవుని చిక్కాలలో

మంత్రుల రాక సందర్భంలో గ్రామంలో కాంగ్రెసు కార్యకర్తలు స్వాగతం యిచ్చారు. మండలి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వేగేశ్న సూర్యరాజు పంచాయితీ అధ్యక్షులు శ్రీ వడ్డి బాబూరావు, శ్రీ దాట్ల గోపాలకృష్ణంరాజు, మంత్రులకు పూలమాలలు వేశారు.

బల్లిపాడులో

పంచాయితీ అధ్యక్షులు శ్రీ భూపతిరాజు నారాయణరాజు, దేవస్థానం ట్రస్టీ శ్రీ భూపతిరాజు వెంకటనరసింహరాజు మంత్రులకు పూలమాలలు వేశారు. గొప్ప స్వాగతం యిచ్చారు.

దగ్గులూరులో

దగ్గులూరు గ్రామములో పంచాయితీ అధ్యక్షులు శ్రీ సామంతపూడి బంగారు రాజుగారు కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ సామంతపూడి విశ్వనాథరాజు పెక్కుమంది కాంగ్రెసు కార్యకర్తలు స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు.

లంకలకోడేరులో

లంకలకోడేరు గ్రామములో పంచాయితీబోర్డు ప్రెసిడెంటు శ్రీ పెన్మెత్స సీతాపతిరాజు, శ్రీ రామగోపాల కృష్ణంరాజు, పూలమాలలు వేశారు పెందలాది ప్రజలు స్వాగతం చెప్పారు.

పూలపల్లిలో

పూలపల్లి గ్రామంలో హరిజన శాసన సభ్యుడు శ్రీ దాసరి పెరుమాళ్ళు, మంత్రులను పూలమాలా లంకృతులను జేశారు. హరిజన బాలబాలికలు స్వాగతం చెప్పారు. అనారోగ్యంగా వున్న శ్రీ పెరుమాళ్ళు ఆరోగ్యాన్ని గురించి మంత్రులు తెలుసుకున్నారు.

గోరింటాడలో

గోరింటాడ గ్రామముపక్షన ప్రజలు, పంచాయితీ అధ్యక్షులు, శ్రీ అల్లూరి తిరుపతిరాజు, శ్రీ మన్నె వెంకట నారాయణ, విజ్ఞాపనలు సమర్పించారు. సిగవపోలు, నర్సాపురం కాల్వపై వంతెన నిర్మాణాన్నిగురించి శ్రీ తిరుపతిరాజు మంత్రులకు వివరంగా ఎరుక పరిచారు. సానుభూతితో పరిశీలిస్తామని మంత్రులు వాగ్దానం చేశారు.

ఆదర్శ గ్రామాలను సృష్టించే వ్యక్తులు

(మన విలేఖరి)

నిడదవోలు, డిసెంబర్ 26:—

నిస్స్వార్థసేవ చేస్తున్న మూర్తిరాజు గారిని కూడా రావణాసురుడని కొందరు పిలవడం ఆశ్చర్యమని, ఆదర్శ గ్రామాలను సృష్టించే రావణాసురులు ఎంతమంది ఉన్నా ఫర్వాలేదని, ఈ రావణరాజ్యాన్ని రావణాసురుని కండ్లతో చూడకుండా వారికి అట్టి భావాలు కలిగి ఉండవచ్చునని పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మొన్న సభలో అన్నారు.

శ్రీమతి సిరిమావో రష్యా సందర్శన

క్రుశ్చేవ్ ఆహ్వానానికి అంగీకారం

కొలంబో, డిసెంబరు 28:—

సోవియట్ యూనియన్‌ను సందర్శించవలసిందిగా ప్రధాని క్రుశ్చేవ్ పంపిన ఆహ్వానాన్ని లంక ప్రధాని శ్రీమతి సిరిమావో అంగీకరించినట్లుగా సోవియట్ యూనియన్‌లోని సింహళరాయబారి డాక్టర్ మలాలశేఖర్, నేడిక్కడ తెలియచేశారు. ఆమె ఏ తేదీని రష్యాకు బయలుదేరి వెళ్లేదీ, యింకా నిర్ణయం కాలేదు.

లైసెన్సులేని మరమగ్గాల రిజిస్ట్రేషన్

ప్రభుత్వవిధానం ప్రకటన

[illegible], డిసెంబరు 27:—

లైసెన్సులేని మరమగ్గాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తన విధానాన్ని సవరించినట్లు టెక్స్‌టైల్ కమిషనర్ కార్యాలయం నిన్న ఇక్కడ ప్రకటించింది.

ఈ కొత్త నిర్ణయాల ప్రకారం, లైసెన్సు లేకుండా స్థాపించబడిన మరమగ్గాల యజమానులు నెలకు [illegible] రుసుము అర్పించారు. ఇంతకాలం ఒకటినుంచి 500 రూపాయల రుసుము వసూలు చేస్తున్నారు.

దాతృత్వం, ధర్మపరత అత్యంత అవసరం

శ్రీమంతులకు ముఖ్యమంత్రి సలహా

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 27—

"ధనం, సంపద కావలసినంత ఉండవచ్చు కాని ధర్మపరత, దాతృత్వ గుణం ఉండడం అరుదు. అందరూ, ప్రధానంగా కలిమిగలవారు దానంచేయవలసిందే. అలా చేస్తే చనిపోయినా బ్రతికినవారుగానే పరిగణింప బడుతారు" అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మంచిలిలో శ్రీ గొట్టుముక్కల వెంకట లక్ష్మీనర్సయ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభిస్తూ అన్నారు.

ఈఆరోగ్య కేంద్రభవనమునకు రు.10,000లు రెండువిరాళములుగామిరాళమిచ్చిన శ్రీ గొట్టుముక్కల సుబ్బారావుగారిని పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీ సంజీవయ్య యిలా అన్నారు:

"ఆస్తి వున్నవారు ఆరోగ్యకేంద్రాలకు, విద్యాకేంద్రాలకు, యితర ప్రజాహిత కార్యములకు ఉదారంగా ముందుకువచ్చి విరాళములు యివ్వడం మంచిది. ఆ విషయానికి శ్రీ సుబ్బారావుగారు మార్గదర్శకు లయ్యారు. పరాయి పరిపాలన, పేదరికం పోగొట్టుకునే స్థిరసంకల్పంతో నే స్వరాజ్యం ను సంపాదించాము. ఈ పదమూడు సంవత్సరములలో కాంగ్రెసు ప్రభుత్వం చేసినపని ఆలోచించండి. సంపదనున్ను, ఖర్చున్ను, మరణముంకం మొదలయిన పన్నులద్వారా సంపాదించిన సొమ్ము పేదవారి పేదరికం పోగొట్టుటకు వుపయోగిస్తున్నాం. ఈ ప్రభుత్వంచే సుమారు 2 కోట్ల రూపాయలు ఖర్చుకాబడునట్లు అభివృద్ధికై కేటాయించబడింది."

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనమునకు శంకుస్థాపన జరిపారు.

శ్రీ పుల్లిపూడి పట్టంరాజు నాటి సభకు అధ్యక్షత వహించారు. అత్తిలి బ్లాకు పంచాయితీ సమితి స్వాగతపత్రం సమర్పించింది.

వేలాదిమంది ముఖ్యమంత్రి, యితర మంత్రులు, శ్రీ ముళ్ళపూడిహరిశ్చంద్రప్రసాద్, శ్రీ మూర్తిరాజు, శ్రీ అల్లూరి బాపినీడు, శ్రీమతి సి.అమ్మన్నరాజా ప్రభృతులు వెంటరాగా అత్తిలికి వచ్చారు.

అత్తిలి పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ దాట్ల వెంకట నరసింహరాజు బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ప్రభృతులు పునస్వాగతం యిచ్చారు.

అఖిలభారత బాలభటుల ఉత్సవం

బెంగుళూరు, డిసెంబరు 28:—

తృతీయ అఖిల భారత బాలభటుల ఉత్సవానికి మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజవాడియర్ నిన్న సాయంత్రం యిక్కడ ప్రారంభోత్సవం చేశారు. భారతీయ బాలభట ఉద్యమ సువర్ణోత్సవదినం కూడా నిన్ననే కలిసి వచ్చింది. ప్రపంచ స్కౌట్స్ నాయకురాలు లేడీ బాడెన్‌పొవెల్ యీ ఉత్సవానికి హాజరవుతున్నది.

10 వేల మందికిపైగా బాలభటులు, గైడ్స్ యీ ఉత్సవంలో పాల్గొంటున్నారు. వీరిలో 9 విదేశాల నుంచి వచ్చిన సుమారు 100 మంది, పశ్చిమ జెంగాల్‌నుంచి వచ్చిన 12 మంది ఆంగ్లో ఇండియన్ బాలభటులు కూడా వున్నారు.

క్యూబాలో అమెరికన్ విలేఖరి అరెస్టు

హవానా, డిసెంబరు 28:—

అమెరికన్ నేషనల్ బ్రాడ్‌కాస్టింగు కంపెనీ విలేఖరి విల్సన్ హాల్, నిన్న అమెరికాకు వెళ్లడానికి విమానం ఎక్కుతూ వుండగా హవానాలో అరెస్టు చేయబడినట్లు తెలియవచ్చింది.

అతని అరెస్టుకు కారణం తెల్పబడలేదు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 27:—

వచ్చే యేడాది ప్రథమార్ధంలో కౌలాలంపూర్ లోను, సింగపూర్‌లోను భారతీయ వస్తుప్రదర్శనలను ఏర్పాటు చెయ్యడానికి భారత ప్రభుత్వం నిశ్చయించినది.

కౌలాలంపూర్‌లో మార్చి 21 నుంచి ఏప్రిల్ 5 వరకు సింగపూర్‌లో ఏప్రిల్ 23 నుంచి మే 7 వ తేదీ వరకు ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయబడతాయి.



Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 808414

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార విజయుకు ...	... రు. న.	... రు. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

మౌర్యుల కాలంనాటి నాణెం

భోపాల్, డిసెంబరు 29:— 137 కిలో గ్రాముల బరువు కలిగి అర్ధచంద్రాకృతిలోగల పురాతన నాణెం ఒకటి సాగర్ విశ్వవిద్యాలయం పురావస్తు పరిశోధక శాఖవారికి మధ్యప్రదేశ్‌లోని తూర్పు మాళవ ప్రాంతంలో ఇరన్‌వద్ద జరిపిన త్రవ్వకాలలో దొరికింది. ఈ నాణెంపై హేచిక ముద్ర, ఇంద్రగుప్త అనే రాజు పేరు వున్నాయి. మౌర్యుల కాలంనాటి బ్రాహ్మిలిపిలో వ్రాయబడి వుండటం వలన యీ రాజు మౌర్యుల కాలంవాడని తెలుస్తున్నది. ఈ రాజుపేరు యిదివరకు చరిత్రలో ఎవరు వినివుండలేదు. పండు యిటుకలతో కట్టిన యిళ్ళు, పైనరాళ్ళు పరుపబడిన మురుగు కాల్వలు కూడా యీ త్రవ్వకాలలో బయటపడినాయి.

సంపుటి: 25 సంచిక: 360 ★ విజయవాడ 30-12-1960 శుక్రవారం ★ 8 పేజీలు వెల: 7 నయాపైసలు

ఆంధ్రప్రదేశ్‌కు ప్రయివేటు రంగంలో రెండు ఎరువుల ఫ్యాక్టరీలు

కొత్తగూడెం, విశాఖపట్టణాలలో నెలకొల్పాలనే ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం

రెండు, మూడు రోజులలో అధికార ప్రకటన; పెట్టుబడి మొత్తం రెండు కర్మాగారాలకు కలిపి రు. 20 కోట్లు మాత్రం

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 29—

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయనున్న రెండు ఎరువుల కర్మాగారాలను ప్రైవేట్ రంగంలోనే నెలకొల్పాలన్న ప్రతిపాదనలకు కేంద్రప్రభుత్వం ఆమోదించిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ రెండు కర్మాగారాలలోను ఒకటి కొత్తగూడెంలోను, మరొకటి విశాఖపట్టణంలోను నెలకొల్పుతారు.

కొత్తగూడెం వద్ద ప్రభుత్వరంగంలోనే ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించాలని ప్రారంభంలో ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టింది. కాని ప్రభుత్వ రంగంలో ఈ కర్మాగారాన్ని నెలకొల్పాలన్న ఆలోచన విరమించుకొని ప్రైవేట్ రంగానికి అప్పగించడానికి ఆంధ్రప్రభుత్వం నిశ్చయించింది. కొత్తగూడెం కర్మాగారంలో ఎరువులను తయారు చేయడానికి జిప్సమ్‌ను (కాల్సియమ్ సల్ఫేట్.) ముడివస్తువుగా ఉపయోగిస్తారు.

విశాఖపట్టణంలో నెలకొల్పే కర్మాగారంలో దగ్గరలోనే ఉన్న కాల్టెక్సు నూనెశుద్ధి కర్మాగారం నుండి లభించే మడ్డినూనెను ముడిసరుకుగా ఉపయోగించి ఎరువులను తయారు చేస్తారు.

ఈ రెండు కర్మాగారాలను సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ పద్ధతిలో నిర్మిస్తారు. రెండింటికి మొత్తం 20 కోట్ల రూపాయల పెట్టుబడి అవసర మవుతుంది.

రాజస్థాన్‌లో కూడా మరొక ఎరువుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తారు. ఈ మూడు కర్మాగారాల విషయమై రెండు మూడు రోజులలో అధికార ప్రకటన వెలువడనున్నది.

మధ్యప్రదేశ్‌లో నెలకొల్పనున్న మరొక ఎరువుల కర్మాగారం విషయంలో ఇప్పుడే ప్రభుత్వం నిర్ణయం తీసికొనే అవకాశంలేదు. ఈ కర్మాగారానికి టెండర్లు స్వీకరించడానికి కాలపరిమితిని పొడిగించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

హైడ్రోజన్ బాంబుల వృద్ధి

న్యూయార్క్, డిసెంబర్ 29:— అమెరికా వద్ద ప్రస్తుతం 1000 ఉదజని బాంబులు ఉన్నాయని ప్రసిద్ధ అమెరికన్ అణ్వస్త్ర శాస్త్రజ్ఞుడు డాక్టర్ రాల్ఫ్‌లాప్ నిన్నటిదినం ఇక్కడ వెల్లడించారు.

అమెరికన్ శాస్త్ర విజ్ఞానాభివృద్ధి మండలి వార్షిక సభలో మాట్లాడుతూ ఈ వెయ్యి బాంబులలో ఒక్కొక్కటి ఒక్కొక్క మెగాటన్ను నిర్మూలనశక్తిని కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. ఇవిగాక అదనంగా మరొక 50 వేల ఉదజని బాంబులను తయారు చేయగలిగిన ఇంధన పదార్థాలు అమెరికా వద్ద కలదని కూడా ఆయన అన్నారు.

బర్మాలో చైనీస్ సేనల ప్రవేశం?

చాంకైషెక్ ప్రకటన: థాయిలెండుకు ప్రమాదపరిస్థితి ఏర్పడిందని హెచ్చరిక

(ఆంధ్రప్రభ విలేఖరి) తైపే, డిసెంబరు 29:—

థాయిలెండ్ వాయవ్య ఈశాన్య ఉత్తర సరిహద్దులకు చైనీస్ కమ్యూనిస్టు దళాలు ప్రవేశించాయని కొమింటాంగ్ చైనా ప్రెసిడెంట్ జనరల్ చాంకైషేక్ నిన్న ఒక ఇంటర్వ్యూలో ప్రకటించారు.

లావోస్‌లో ప్రస్తుత విషమ పరిస్థితికి చైనీస్ సేనల ప్రవేశానికి దగ్గర సంబంధం కలదని, థాయిలాండ్‌కు దీనితో ప్రమాదం ఏర్పడిందని చాంకైషేక్ హెచ్చరించారు.

బర్మా సైనికుల వేషంలో కొందరు చైనీస్ సైనికులు ప్రవేశించి, బర్మా సైన్యంలో రహస్యంగా చేరిపోయారని తమకు వార్తలు అందినవని చాంకైషేక్ తెలియజేశారు. చైనీస్ సేనల ప్రవేశమువల్ల థాయిలాండ్‌కు ప్రమాదం ఏర్పడింది అని ఆయన అన్నారు.

ఈ ఇంటర్వ్యూలో చాంకైషేక్ అత్యాశ్చర్యకరమైన అనేకవివరాలను వెల్లడిచేశారు. చాంకైషేక్ వెల్లడి చేసిన వివరాలివి:

"ప్రస్తుతం అంతర్యుద్ధం సాగుతున్న లావోస్‌తో సహా, తక్కిన ఇండో, చైనా రాష్ట్రాలకు, చైనాకు మధ్య బర్మా ఒక వంతెన లాంటిది."

"లావోస్‌లో కమ్యూనిస్టు దళాల సహాయం, చైనా-సైనికులు ప్రవేశించినది నేను చెప్పలేను. కాని బర్మా విషయంలో యిది జరిగింది."

"కమ్యూనిస్టుచైనా దురాక్రమణ వైఖరి తెలిసికూడా బర్మా ప్రభుత్వం చైనీస్ సేనల ప్రవేశానికి అనుమతి యివ్వడం ఆశ్చర్యంగా ఉంది. బహుశా బర్మా ప్రభుత్వానికి ముందే తెలియచేసి, వారి అనుమతి పొంది, చైనీస్ సైనికులు ప్రవేశించారని భావించాల్సి వుంటుంది."

1957 లో మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ మహాసభలోనే పాశ్చాత్య రాజ్యాలపట్ల దౌర్జన్యపద్ధతులను అవలంబించాలనినిర్ణయించబడిందని, ఈ విధానాన్ని అనుసరించే ఇరాక్‌లో రాజరిక ప్రభుత్వం కూలద్రోయబడిందనీ, చాంకైషేక్ పేర్కొన్నారు.

రెండు నెలల క్రిందట మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీ సమావేశము గురించి ప్రస్తావిస్తూ చాంకైషేక్ యిలా అన్నారు.

"1957 లో జరిగిన సమావేశం నిర్ణయం సరి ఆయినదని, ఈసమావేశములో పాల్గొన్నప్రతినిధులు నిశ్చయించారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్, అమెరికా దేశాలలో సైనిక చర్యలు, విద్రోహ కార్యకలాపాలను పెద్దఎత్తున సాగించడానికి అనుసరించవలసిన వ్యూహం, ఎత్తుగడలను ఈ సమావేశంలో రూపొందించారు.

బాబూజీ



"వాళ్ళు పనినిగురించి అంతగా పట్టించుకోరు—వాళ్ళకి రావలసిందల్లా ప్రోగ్రెస్ రిపోర్టుమాత్రమే."

ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి నిర్యాణం

రాజలాంఛనోపేతంగా అంత్యక్రియలు

గవర్నర్, తదితర ప్రముఖుల సానుభూతి సందేశాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) రాజమహేంద్రవరం, డిసెంబరు 29:—

ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి, కళాప్రపూర్ణ, మహా మహోపాధ్యాయ, కవిసార్వభౌమ, శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు తమ 94 వ యేట నేటి ఉదయం 5 గంటలకు ఇక్కడ నిర్యాణం చెందారని తెలియజేయుటకు విచారిస్తున్నాం.

వీరికి భార్య, ఇద్దరు కుమార్తెలు, అనేకమంది మనుమలు, మనుమరాండ్రు ఉన్నారు.

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి అంత్యక్రియలు నేడిక్కడ యథావిధిగా జరిగాయి.

ఆయన మృత దేహాన్ని శ్మశానవాటికకు తీసుకుని వెళుతూ ఉంటే వేలాదిమంది ప్రజలు భక్తి గౌరవాలతో అనుసరించారు. రాజమండ్రి రెవిన్యూ డివిజనల్‌ఆఫీసర్ శ్రీ పి. శామ్యూల్ ప్రభుత్వ ప్రతినిధిగా శ్రీ శాస్త్రిగారి శవాన్ని పుష్పమాలాలంకృతం కావించారు.

ఈరోజు స్వర్గస్థులైన కవిసార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి స్వస్థలమైన రాజమండ్రిలో అనేకమంది పురప్రముఖులూ, ప్రజలు తండోపతండాలుగా ఆయన గృహానికి వచ్చి తమ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. శ్రీ అవసరాల రామరాజు పంతులుగారు, సంగీతవిద్వాన్ శ్రీ బి. పాపయ్య, శ్రీ అద్దంకి వెంకటేశ్వరరావు, శ్రీ ఆదినారాయణ, తదితర ప్రముఖులు శ్రీ శాస్త్రిగారి గృహానికి వెళ్ళి శ్రద్ధాంజలి ఘటించారు.

దుకాణాల మూసివేత

శ్రీ శాస్త్రిగారి మృతిపట్ల సంతాపసూచకంగా నగరంలోని దుకాణాలన్నీ మూసివేయబడినవి.

ఇటీవల కొన్ని మాసాలనుంచి శ్రీ శాస్త్రిగారు అస్వస్థతగా ఉంటూ వచ్చారు. అక్టోబరు 1 వ తేదీన జరిగిన తమ 95వ జన్మదినోత్సవానికికూడా కవిసార్వభౌములు హాజరు కాలేకపోయారు.

గవర్నర్ సందేశం

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ శ్రీ శాస్త్రిగారి కుమార్తె శ్రీమతి విశాలాక్షికి తమ సానుభూతి సందేశం పంపుతూ ఇలా అన్నారు: "మీ పితృదేవుల మరణవార్త విని ఎంతో విచారించాను. ఆయన మృతి ఆంధ్రదేశానికి తీరనికొరత'

స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు సానుభూతి సందేశం

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు, ఆస్థానకవి మృతి పట్ల తాము సంతాపము తెలుపుతూ యీ క్రింది సందేశమిచ్చారు:

"ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆస్థానకవి మహామహోపాధ్యాయ కవిసార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారు 95 వ ఏట పరమపదించినారు. వారు ఆంధ్రప్రదేశములోని పండితాగ్రేసరులలో ప్రథమస్థాన మలంకరించినారు. ఇంతేకాక శ్రీ శాస్త్రిగారు యావద్భారతంలోని అగ్రగణ్యులగు పండితోత్తములలో ఒకరని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ కవి సార్వభౌముని ప్రస్తుతించారు. భారత రాజధానిలో శ్రీ శాస్త్రిగారిని సముచితవిధంగా సత్కరించారు. వారు లేని కొరత తీరేది కాదు. వారు విడిచి పెట్టిన స్థానం ఆక్రమింపగలవారు యిప్పటిలో మరొకరు లేరు. శ్రీ శాస్త్రిగారు సుమారు 250 గ్రంథాలను రచించారు. లెక్కలేనన్ని సన్మానాలు, బిరుదులు పొందినారు. 75 సంవత్సరాల కాలం నిరంతరం ఆంధ్ర భాషా సేవ చేసినారు. రాజమండ్రి మున్సిపాలిటీవారు శ్రీ శాస్త్రిగారిని గౌరవించి వారికి స్వేచ్ఛా పౌరసత్వాన్ని యిచ్చినారు. శ్రీ శాస్త్రి గారు శతాధికగ్రంథకర్త. భారత, భాగవత, రామాయణాది మహా గ్రంథాలను ఆయన తెనిగించారు. కవిసార్వభౌములు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌జీవితాన్ని సంస్కృతభాషలో రచించారు. ప్రజలచేత, ప్రభుత్వంచేత యింత గొప్ప మన్ననలు పొంది, యింత దీర్ఘకాలం భాషా సేవచేసిన మహామహులు మరొకరు లేరు.

వారి ఆత్మశాంతికి ఈశ్వరుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబమునకు నాసానుభూతి తెలుపుతున్నాను."

శ్రీ నాయని సుబ్బారావు సానుతాపము

కవి సార్వభౌముల మృతిపట్ల ఆధునిక కవి శ్రీ నాయని సుబ్బారావు సానుభూతి తెలుపుతూ యిలా అన్నారు: "రామాయణ, భారత, భాగవతాలను ఒక్కచేతితో తీర్చి దిద్దిన శ్రీ శాస్త్రిగారి ప్రతిభ అనన్యసామాన్యం. అఖిలాంధ్ర ప్రజానీకంతోపాటు వారికి నా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను."

(మిగతా 3 వ పేజీలో)

అశ్రుతర్పణము

స్వామి; కవిరాజ; కవిసార్వభౌమ; మహిత
వేద విద్యా విశారద; విపుల కావ్య
కర్త; అభినవశ్రీనాథ; కీర్తిమూర్తి
వైతివే; యింక మాకు దవ్వైతె తాత!

మొన్న మొన్నన జనులెల్ల మోదమొంద
బరగె నీదు జన్మదినోత్సవం బటంచు,
జదివితి; శతాయువై మీఁ జాలెద వని,
యాసనేసితి; నది వితయౌనె యిట్లు?

భారతజాతి కెవ్వి నిధి భావ్యములై యలరారుచుండు నా
భారతగాథ రామకథ భాగవతంబు దెలుంగు బాసలో,
దీరిచి దిద్దినాఁడవుగదే యొకచేతన; యాంధ్రభూమి నీ
గౌరవ మింక నెవ్వనికిఁ గల్గెఁ? ననన్యము నీ యశం బహో!

పదియవపడి పైఁబడినన్
బెదరక యుపకతనె పూని పెద్దపెద్దకృతుల్
చదురు లలర నిర్మించితి
పదిరా! యొక్కరుఁడు నిట్టి డపనిం గలఁడే?

గురుఁడవై శుభమార్గమ్ముఁ గోరి చెప్పి
యున్నదున్నతిఁ గని మెచ్చు నా పుఁడపయి
తలఁపుమాత్రన మాకు మేల్గలుగఁజేయు
నిను మరచు టెట్లు తాత యాతనుపు గల్గ.

విద్వాన్ దేవరకొండ చిన్ని కృష్ణశర్మ

నాగపూర్‌లో నాగవిదర్భవాదుల అల్లరులు

పోలీసులపై రాళ్లు రువ్విన గుంపులను చెదరగొట్టటానికి బాష్పవాయుప్రయోగం

నాగపూర్, డిసెంబర్ 29:—

నాగపూర్‌లోని ఇత్వారి ప్రాంతంలో షహీద్ చౌక్‌వద్ద ఒకపోలీస్ చౌకికి నిప్పుపెట్టి పోలీసులకారులకు నష్టం కలుగచేసినగుంపులను చెదరగొట్టటానికి పోలీసులు నేటిఉదయం లాఠీఛార్జి చేసి, బాష్పవాయువుకూడ ఉపయోగించారు.

ఈ సందర్భంలో 105 గురిని అరెస్టుచేసి మరొక 162 మంది దౌర్జన్య చర్యలు జరుపుతుండగా నిర్బంధించటం జరిగినదని నేటి సాయంకాలం వెలువడిన ప్రభుత్వ ప్రకటన వివరిస్తున్నది.

ఈ సంఘటనలో చాలమంది పోలీసులు, ప్రజలలో 5 గురు గాయపడ్డారని కూడ ఈ ప్రకటనలో ఉన్నది.

అయితే పరిస్థితి వెంటనే అదుపులోనికి తేబడినదని, ఇప్పుడు పూర్తిగా అదీనంలో ఉన్నదని ఈ ప్రకటనలో ప్రభుత్వం వివరించింది.

ప్రజల గుంపులు పోలీసులమీద రాళ్ళురువ్వి విధ్వంసక చర్యలకు దిగటంచేత నేడిక్కడి ఇత్వారి గాంధిబాగ్ ప్రాంతాలకు రిజర్వు పోలీసులను హుటాహుటిని తరలించారు.

ఆ ప్రాంతాలలో గస్తీపోలీసులను అధికం చేశారు.

నేడు ఈఅల్లరులకు ముందు పోలీసులు మూడువందల మందిని నిరోధకచర్యగా కస్టడీలోకి తీసికొన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్ నేడిక్కడ గాంధిబాగ్ పోలీస్‌నగర్‌లో పోలీస్ క్వార్టర్సుకు ప్రారంభోత్సవం చేసే సమయంలో నాగ విదర్భ ఆందోళన సమితి ఏర్పాటు చేసిన ప్రదర్శనల సందర్భంగా ఈచర్యలు జరిగినవి.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండగా ప్రజలు పోలీసులమీద రాళ్ళ రువ్వారు. రాళ్ల దెబ్బలతో గాయపడిన ఒక పోలీసును ఆస్పత్రిలో చేర్చారు.

పోలీస్ క్వార్టర్సుకు ప్రారంభోత్సవం జరగనానే గుంపులు ఇత్వారిలోని ఒక పోలీసు గస్తీస్థావరాన్ని తగుల బెట్టారు. ఆఇంటిని తగుల బెట్టే ముందు గుంపులు ఆయింట్లోని ఫర్నిచరు,రికార్డులు బయటికి తీసికొనివచ్చి బజారులో దగ్ధం చేశారు.

మంటలను ఆర్పటానికి వెళుతున్న ఒక ఫైర్ ఇంజనుపైన జనం అడ్డగించారు. అగ్నిమాపకదళం వారికి గాయాలు తగిలినట్లుకూడా తెలుస్తున్నది.

ఇత్వారి ప్రాంతంలోని దుకాణాలన్నీ మూసివేసుకున్నారు. బ్యాంకులుకూడ పనిని నిలిపివేసినవి.

ఇత్వారి తపాలాకార్యాలయంవద్ద వున్న పోస్టల్ వ్యాన్‌మీదకూడ రాళ్ళు విసిరారు. కొందరు దానికి నిప్పటించటానికి కూడ ప్రయత్నించారట.

పట్టణంలోని మిగిలిన ప్రాంతాలన్నీ మామూలుగానే వున్నవి.

'రైతురాజ్యం' 5 వ పేజీలో

తాజా వార్తలు [3 వ పేజీలో]

గ్రంథాలయాలకు ప్రత్యేక శాఖ

జనవరి మొదటితేదీనుంచి ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 29:—

రాష్ట్రంలో గ్రంథాలయాలకు జనవరి మొదటి తేదీనుంచి ప్రత్యేకంగా ఒక శాఖ ఏర్పాటు కాబోతున్నది.

ఈ శాఖకు గ్రంథాలయాల డైరెక్టర్ అధిపతిగా ఉంటారు. ఒక డిప్యూటీ డైరెక్టర్ అసిస్టెంట్ [illegible] ఉంటారు. గ్రంథాలయాలు ఎవళ్ళను, డైరెక్టర్‌గా ఉండవలసిందిగా విద్యాశాఖ డైరెక్టర్‌ను కోరడ నియమించారు. [illegible] పదవిలో ఉంటారు. గ్రంథాలయాల డైరెక్టర్ కొత్త కార్యాలయం తగిన వసతి దొరికేంతవరకు విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంలోనే ఉంటుంది.

ఈ కార్యాలయంలో ఉండే నాన్—గెజిటెడ్ సిబ్బందిలో ఇద్దరు జూనియర్ [illegible] లెంట్లు, ముగ్గురు అప్పర్‌డివిజన్ గుమాస్తాలు, నలుగురు లోయర్ డివిజన్ గుమాస్తాలు, ఒక స్టెనోగ్రాఫర్, ఇద్దరు టైపిస్టులు, ఇద్దరు అటెండర్లు, 4 గురు ప్యూన్లు ఉంటారు.

బెన్‌గురియన్ రాజీనామా?

రక్షణమంత్రితో వివాద కారణంగాసంభవమట

(మన విలేఖరి) లండన్, డిసెంబరు 29:—

ఇజ్రాయెల్ రక్షణమంత్రి పించాస్ లావన్‌తో ఏర్పడినవివాదం తవన్నరతుల ప్రకారం పరిష్కృతం కాకపోతే ప్రధానమంత్రి బెన్‌గురియన్ రాజీనామా నివ్వవచ్చు. ఈ వివాదంవల్ల మాపే పార్టీలో పెద్ద చీలికలు ఏర్పడినవి. బెన్‌గురియన్ రాజీనామా నిస్తే కొత్తగా ఎన్నికలు జరుగవలసి వుంటుంది. దీనివల్ల మాపాల్ కూపియాన్ పార్టీబలం బాగా తగ్గిపోవచ్చు. విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డా మయిర్ రాజీనామా నిచ్చినట్లు ఇవాళ వార్తలు సూచిస్తున్నవి. ఇజ్రాయెల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి పదవినుంచి, పార్టీ నాయకత్వాన్నుంచి, బహుశా పార్టీ సభ్యత్వాన్నుంచి కూడా లావోన్‌ను బర్తరఫ్ చేయాలని బెన్‌గురియన్ కోరుతున్నారు. 1954 లో దేశ రక్షణ విషయంలో జరిగిన పెద్ద పొరపాటువల్ల ఈ కలతలు ఏర్పడినవట. అయితే, ఆ పొరపాటు ఏమిటో తెలియడంలేదు.

లావోస్‌లో జోక్యం

ఆగ్నేయ ఆసియా రక్షణ కూటానికి మీనన్ హెచ్చరిక

ఢిల్లీ, డిసెంబరు 29:—

పాకిస్తాన్ సభ్యత్వంగల ఆగ్నేయ ఆసియా రక్షణకూటంలో ఏమైనా జోక్యం కలిగించుకుంటే లా న్ ఇండియాకు "దేశీయ సమస్యగా" తయారవుతుందనీ, ప్రజలపైన రక్షణభారం అధికమవుతుందనీ ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇవాళ ప్రకటించారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ మీనన్ ఇలా ప్రకటించారు: "లావోస్‌లో జోక్యం కలిగించుకో వలసిందని పాకిస్తాన్‌కు ఆగ్నేయ ఆసియా రక్షణసంధిసంస్థ కోరితే ఆకోర్కెను నెరవేరుస్తామని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అన్నారు. అంటే, మన సరిహద్దుల దరిదాపులకు యుద్ధం వస్తున్న దన్నమాట."

లావోస్‌లో ఆగ్నేయ ఆసియా రక్షణకూటం జోక్యం దేనిలోనైనా పాల్గొనవలసిందని పాకిస్తాన్‌ను కోరితే, అది తన "పెద్దన్నగారిని" (అమెరికాను) ఇంకా ఆయుధా లివ్వమని కోరుతుంది. పాకిస్తాన్ ఆయుధబలం పెరిగితే, "మనం సుఖంగా వుండబోము." ఈ పరిస్థితులలో ఇండియా తన భద్రతవిషయంలో చూపీ మూడనట్లు ఊరుకోనజాలదు. "ఆక్రమంగా జోక్యం కలిగించుకుంటున్న వ్యక్తి ఎవరైనప్పటికీ ఈమన దేశరక్షణ విషయంలో మనం చూపీ మూడనట్లు ఊరుకోజాలం. అందువల్ల, ఆగ్నేయ ఆసియా రక్షణసంధి దేశాలలో పాకిస్తాన్ ఒకటి కావడంవల్ల రక్షణభారం మనపైన అధికంగా పడుతున్నది. మనం ఢిల్లీలో వున్నప్పటికీ, మద్రాసులో వున్నప్పటికీ, ఆంధ్రలో వున్నప్పటికీ, మరెక్కడ వున్నప్పటికీ ఈభారం తప్పదు.

ఆగ్నేయ ఆసియా రక్షణసంధి దేశాలైన అమెరికా, బ్రిటన్, తదితర దేశాలు లావోస్‌లో ఏదో ఒకపక్షానికి తోడ్పడడం మొదలుపెడితే, చైనావారు దక్షిణదిశగా విస్తరించడానికి అది ఒక సాకుగాని, కారణంగాని కావచ్చు. ఎందువల్లనంటే లావోస్‌కు రష్యాకంటె చైనా దగ్గరగా వున్నది. ఇండో — చైనా భూభాగంలోనికి పశ్చిమసామ్రాజ్యవాదం చొచ్చుకువస్తున్నందువల్ల తామిలా చేశామని తమచర్యను చైనావారు సమర్థించుకొనవచ్చు.

కాంగోలో ఆఫ్రికన్ తెగలమధ్య సంఘర్షణలు

ఎలిసబెత్‌విల్, డిసెంబరు 29:—

కాంగోలో లుబాకా అనే ప్రాంతంలో బాలుబా, లులువా తెగలమధ్య నిరాత్రి తీవ్రసంఘర్షణలు చెలరేగాయి. ఈ సంఘర్షణలలో ముగ్గురు ఆఫ్రికన్లు మరణించారు. ఒకరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

మొదట బాలుబా జాతికి చెందిన ఇద్దరిని ఇంటిలోనుండి బయటకు ఈడ్చుకొనివచ్చి లులువా జాతివారు నరికివేశారు. ప్రతీకారంగానా లులువాజాతికి చెందిన ఒకనిని బాలుబా జాతివారు చిత్రవధ చేశారు. ఆతరువాత రెండుతెగలమధ్య పోరాటం ప్రారంభమయింది. ఇప్పటికీ రెండు తెగలమధ్య ఉద్రిక్త పరిస్థితి [illegible] లేదు

కట్నీ, డిసెంబరు 29:—

తృతీయ ప్రణాళికాకాలంలో వీధులు వృద్ధిచేయవలసిన వారి సాంఘిక ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి పరిచేందుకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వబడుతుందని కేంద్రమంత్రి శ్రీ వి. వి. దాతార్, నిన్న యిక్కడ తెలియజేశారు.

ఢిల్లీ, డిసెంబరు 29:—

సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో బండారనాయకే నేటి మధ్యాహ్నం రాజఘాట్ సందర్శించి మహాత్మా గాంధి సమాధిపై ఒక పుష్పగుచ్ఛాన్ని ఉంచారు.

అనంతరం ఆమె ఇరువురు కుమార్తెలు, ఇండియాలోని సింహళ రాయబారికూడ రాజఘాట్ దర్శించారు.

మరణము



...రెడ్డి వెంకటేశ్వరరావు (24) కొవ్వూరు ...రెడ్డి కృష్ణమూర్తిగారి జ్యేష్ఠ పుత్రుడు ...గారు విశ్వవిద్యాలయంలో ఎం.ఎ.ఎల్.ఎల్.బి. సంవత్సరం చదువుచున్నారు. క్రీడా... యూవెం 16వ తేదీ రాత్రి అకాల మరణం ...వారు. వారి ఆత్మ శాంతి చెందుగాక.

సంగ్రహ ప్రకటనలు

దరూపాయలనోట్లు పోయినవి

రు. 100ల నోట్లు వాల్తేరులో నావద్ద ...లించబడ్డాయి. పోలీసులకు రిపోర్టు చేయడ...డి. వాటిని తిరిగి పొందుటకు జాడ తెలిపిన బహుమాన మివ్వబడును:
50-307512; AA/21-960141; AA/35-78; Q/16-139273; H/26-517071.
(సం.) జి. శంకరరావు, కేరాఫ్ డివిజనల్ ...నీర్, టెలిగ్రాఫ్స్, విశాఖపట్టణం.

అమ్మకం

కంచెల తోట భూములు

...దిగామ తాలూకా, కంచెల గ్రామంలో తోటభూమి సుమారు య.60—00 ...క్రయించబడును. తోటలో ఫలితమునకు మామిళ్ళు,సపోటాలు,నిమ్మలు, ఉసిరికలు, ...ళ్ళు, వగైరా వృక్షములుకలవు. వివరములు ...వాడ గవర్నరుపేటలో ఉన్న శ్రీ తంగెళ్ళ రావువల్ల తెలియగలవు. టెలిఫోను 153.

మిల్లు అద్దెకు యివ్వబడును

తాల్కూ. తెనాలి తాలూకా గోవాడ గ్రామ ...యున్న శ్రీ లక్ష్మీ సత్యన్నారాయణ రైస్ ...సు వాల్గు సంవత్సరములు వర్కుచేసుకొను ...ద్దెకు యిచ్చుటకు ది 1—1—1961 ...నం మధ్యాహ్నం 2 గం. నుంచి 5 గం. వరకు ...మిల్లు ఆవరణములో జరుగును. పాట ధరావతు రు. 500
...ముప్పె చెంచురామయ్యచౌదరి,
ప్రొప్రయిటరు — శ్రీ కాయిబాలా రైస్‌మిల్లు.

ప్రకటన

వెలిగండ్ల పంచాయతీ సమితి

నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా, వెలిగండ్ల పంచాయతీ సమితిలో గ్రామరోడ్లు వేయుటకు, కంకరరోడ్లు వేయుటకు, స్కూలు బిల్డింగులు కట్టించుట, బ్లాకు ఆఫీసు బిల్డింగులు, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బందికి వసతి గృహములు కట్టించుట, ప్రాథమికఆరోగ్యకేంద్రము, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బంది వసతి గృహములు కట్టించుట మొదలగు పనులు చేయుటకు వెలిగండ్ల సమితి బ్లాకులో తమపేరు కాంట్రాక్టరుగ రిజిష్టరు చేయించుకొనగోరు అభ్యర్థులు వెలిగండ్ల పంచాయితీ, సమితి, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారికి దరఖాస్తులు పంపుకొనుచూ, తమ పేరు రిజిష్టరు చేయించుకొనుటకు గాను రూ.25లు 'వెలిగండ్ల పంచాయితీ సమితి ఫండ్స్' అను పద్దుకు గవర్నమెంటు ట్రెజరికి కట్టి చలాను దరఖాస్తులతో జతపరిచి పంపవలెను.

(సం). యం. శంకరయ్య,
బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు.

వేలం నోటీసు

మైలవరం ఉన్నత పాఠశాలా అభివృద్ధి సంఘమునకు చెందిన యీ దిగువ వుదహరించిన ఆస్తులు 10—1—61నుండి 12—1—61 వరకు వేలం వేయబడును —

1. మైలవరములో డి. 912/13 రు, య. 8.46 సెంట్లు మెరకభూమి.
2. యిభరాం పట్నం తిరువూరు రోడ్డుపీద అసెస్‌మెంటు నంబరు875 యిల్లు కాళీస్థలము.
3. మైలవరం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయముకు దక్షిణం వైపు కాళీస్థలము.

పాటదారులు యితర విషయములు కమిటీ ప్రెసిడెంటునుండి తెలుసుకోవలయును.
సూరావేని శ్రీకృష్ణారావు (బి. ఏ.) ప్రెసిడెంటు.

నోటీసు

పెద్దాపురం డి॥ మునసబు కోర్టులో
ఎస్. సి. 361/1960.
వాది: వోలేటి లక్ష్మీనారాయణ.
ప్రతివాద్లు: (1) పాలింరెడ్డి పెదనాగయ్య, పెమూరు. (2) యీ చినవాగయ్య, (3) యీ పెదవెంకటయ్య, (4) యీ చినవెంకటయ్య, (5) అనిమిరెడ్డి రామిరెడ్డి.
2 నుంచి 5 ప్రతివాద్లు రావిగుంటపల్లి, కనిగిరి తాలూకా.
సదరు నెంబరులో దావా బాకీ నిమిత్తం 1 టు 5 ప్రతివాద్లుపయిన్ని వాది దావా చేసియున్నాడు. ఇందును గురించి 1 టు 4 ప్రతివాద్లుకు ఏమైన ఆక్షేపణ యున్నయెడల పై కోర్టువారియెదుట డి. 9—1—1961 తేదీ వుదయం గం. 10 లకు హాజరై వసవీ చేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్పు కాబడును.
నారణాసి వీరభద్రరావు, వాది అడ్వకేటు.

శ్రీ శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ త్రయోదశి
1960 డిశంబర్ 30, శుక్రవారం
శుద్ధ త్రయోదశి రా 12—13 వరకు
రోహిణి రా 3—15
వర్జ్యం: సా. 6—30 నుండు 8—15 వరకు

ఆంధ్రప్రభ

1960 డిసెంబరు 30, శుక్రవారం

ఆస్థానకవి అస్తమయం

తొంభై నాలుగుసంవత్సరాలవృద్ధాప్యంలో కడవరకు కవితా రచన చేయగలుగుతున్న శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు తప్పక నూరేండ్లు నిండార జీవించ గలరని ఆంధ్రలోకం ఆశించింది. కాని, దురదృష్ట వశాత్తూ ఆ ఆశకు భంగం వాటిల్లింది.

శాస్త్రిగారు పూర్వకవుల కోటికి చెందినవారైనా ఈ నవీన యుగంలోకూడా విశిష్ట గౌరవాలను తుదివరకూ పొందుతూ వచ్చిన మహనీయులు. కవిరాజ, కవి సార్వభౌమ, కళాప్రపూర్ణ, మహామహోపాధ్యాయాది బిరుదాలూ, కనకాభిషేక, గండపెండేర, మణికిరీట, గజారోహణాది అనేక సత్కారాలూ ఇందుకు సాక్ష్యం.

ఒక్క చేతిమీదుగా సంస్కృత మహాభారతాన్నంతనీ తెనిగించిన ఘనత ఆంధ్రేతిహాసంలో ఒక్క కృష్ణమూర్తి శాస్త్రిగారికే దక్కింది. జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా లెక్కచేయక, వజ్రసంకల్పంతో, కుంటువడని ధారాశుద్ధితో, రచనాదీక్ష కొనసాగించగల దక్షత్వం ఆయనలోనే చూడాలి. అది నిజంగా ఒక తపస్సులాంటిది. కాబట్టే ఆంధ్రలోకం దాని మహత్వానికి కేలుమోడ్చింది.

సాహితీ సంపద్విశిష్టతలో శ్రీకృష్ణభారతం కవిత్రయ భారతానికి దీటువచ్చేది కాకపోవచ్చు. కాని, వ్యాస మహాభారతానికి ధారాళమైన శైలిలో సర్వసమగ్రమైన అనువాదం కావడమే శాస్త్రిగారి మహాగ్రంథం లోని వైశిష్ట్యం. అదే ఆ రచనకు శాశ్వతత్వం గడించేది.

ద్రోణపర్వంలో అభిమన్యు వధ ఘట్టం వ్రాసేటప్పుడు కుమారుడు మరణించగా చలింపక రచన కొనసాగించిన ఆయన దీక్షను తలచుకొంటే ఒడలు జలదరిస్తుంది. కాని, చిన్ననాడు అయిదేండ్ల ప్రాయమప్పుడే తండ్రివలన భారతకథ విన్నప్పుడు దానిపై ఆయనకు కలిగిన మక్కువ ఎట్టిదో, అనివార్యంగా ఆయనచే ఈ మహా రచనను పూర్తిచేయించింది.

శ్రీకృష్ణభారతమే కాక, శ్రీకృష్ణ రామాయణం, శ్రీకృష్ణ భాగవతంకూడ రచించారు శ్రీ శాస్త్రిగారు; దాదాపు రెండు వందలు ఇతరగ్రంథాలు రచించారు. ఆయన 'బొబ్బిలియుద్ధ నాటకం' ఆంధ్రాననిలో రసిక జనుల మన్ననలు పొందింది. ఈ రచనా బాహుళ్యమంతా ఆయన అకుంఠిత శక్తికి నిదర్శనం.

శిష్యుడైన 'అద్యతనాంధ్ర మహాకవిత్వ నిర్మాత' శ్రీ చెళ్ళపిళ్ల వేంకట శాస్త్రిగారితో ఆయనకు మధ్య మధ్య వివాదాలు పొడసూపడం విషాదకరమే. కాని, ఏదో నిమిత్తమాత్రంగా వారికట్టి కలహాలు వచ్చినా, వాటికి అతీతులుకాగల ఘనతను కూడా ఆ వీరాధివీరులు ప్రదర్శించుకుంటూ ఉండేవారు. ఆంధ్రసాహిత్యరంగంలో శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారు చులకన చేయరాని శక్తి యనడానికి, శ్రీ వేంకటశాస్త్రిగారి అనంతరం వీరిని ఆస్థానకవిగా నియమించడమే ప్రబల నిదర్శనం.

ఉత్తరదేశాన మయూరభంజి వంటి సంస్థానాల్లో సంస్కృత శతావధానాదులు కూడా చేసి సమ్మానితులైన పండితకవులు శ్రీ శాస్త్రిగారు. 'గౌతమి' 'వజ్రాయుధం' 'మానవసేవ' వంటి పత్రికలుకూడా నిర్వహించిన పత్రికా రచయిత. వారి పవిత్ర స్మృతికి మా శ్రద్ధాంజలు లర్పిస్తున్నాము.

అభినందనలు

కేంద్ర సంగీత, నాటక అకాడమీ అవార్డులు పొందిన వివిధరాష్ట్రాల కళాప్రవీణులలో ఈయేడు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి పద్మశ్రీ స్థానం నరసింహారావు, శ్రీ వేదాంతం సత్యనారాయణగార్లు చేరివుండడం అత్యంత ముదావహం.

చీరె సింగారించినదే తడవుగా రమారమి ముప్పయి సంవత్సరాలు ఆంధ్ర నాటక రంగంమీద స్త్రీ వేషధారులలో తనకు తానే సాటి అనిపించుకున్నవాడు శ్రీ స్థానం నరసింహారావు.

కన్యాశుల్కం, తులాభారం, సారంగధర, చింతామణి, రోషనార, విప్రనారాయణ నాటకాల లోని మధురవాణి, సత్యభామ, చిత్రాంగి, చింతామణి, రోషనార, దేవదేవి మొదలైన నాయికా పాత్రలకు తెనుగు నాటక రంగంపై ప్రాణప్రతిష్ఠ చేసినవాడూ స్థానం నరసింహారాయుడే.

విశేషించి, గురజాడవారి 'మధురవాణి' పాత్ర చిత్రణంలో స్థానంవారి కళాకౌశలం పరాకాష్ఠ పొందింది. స్త్రీరూపధారులైన పురుషులకే కాదు, నటనాప్రాగల్భ్యంగల స్త్రీలకు సయితం 'మధురవాణి' పాత్ర నిర్వహణలో స్థానం ప్రదర్శించిన కళాకౌశలం దుర్లభమన్నది అతిశయోక్తి కాజాలదు.

పెద్ద చదువులు చదవకున్నా, ఖండాంతరాలు పర్యటించకున్నా, స్వయంకృషివల్ల, సంతత చింతన చేత, నిరంతర సాధనద్వారా నటుడెంతైనా పైకి రాగలడు, ప్రతిభాశాలి కాగలడనే మాటకు "స్థానమే" తార్కాణం.

రంగాలంకరణంలో, వేషధారణంలో, వాచికాభినయంలో, పద్యపఠనంలో శ్రీ స్థానం తెనుగు నటలోకానికి వొరవడి పెట్టినాడనవచ్చు. కేంద్ర సంగీత, నాటక అకాడమీ పారితోషిక మిచ్చి సత్కరించడ మొక్కటే చాలదు. రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంకింద నాట్యశిక్షణాలయాన్ని నెలకొల్పి శ్రీ స్థానం నరసింహారావు వంటి మేటి నటుల విపులానుభవాన్ని విద్యార్థులకు లభింపచెయ్యడంకూడా వాంఛనీయం.

కూచిపూడి నృత్య ప్రదర్శనలద్వారా యావదాంధ్రదేశాన్నే కాక, ఇటీవల దాక్షిణాత్యులందరినీ సమ్మోహింపజేసిన శ్రీ వేదాంతం సత్యనారాయణగారు కేంద్ర సంగీత నాటక అకాడమీ బహుమతిని పొందడం సముచితం.

ఇంతకాలంగా తెరచాటున మరుగుపడిన కూచిపూడి నాట్యం ఇకమీదటనైనా శాస్త్రీయ నాట్య సంప్రదాయాలలో సముచిత స్థానాన్ని పొందగలదని ఆశిస్తున్నాము.

భావనగర్ మహాసభలో వర్కింగ్‌కమిటీ ఎన్నికలు

పోటీ చేయడానికి సోషలిస్టువర్గం ప్రయత్నాలు

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 29:— భావనగర్ కాంగ్రెసు మహాసభ సందర్భంలో వర్కింగ్ కమిటీ సభ్యులలో మూడవవంతు మేరకు జరిగే ఎన్నికలలో కాంగ్రెసు సంస్థలో తమ బలం ఎంతమేరకు గలదో పరీక్షించి తెల్సుకొనడానికి సోషలిస్టువర్గంవారు సకల ప్రయత్నాలను చేస్తున్నారు. భావనగర్ సమావేశంలో ఏడుస్థానాలకు జరిగే ఎన్నికలలో కాంగ్రెసు సోషలిస్టు వర్గంవారు పోటీచేస్తున్నారు.

పార్టీ కార్యవర్గంలో మూడవవంతు మేరకు ఎన్నుకోవాలని ఇటీవలనే నిర్ణయించారు. కాంగ్రెసులోని అతివాదు లందరు సోషలిస్టు వర్గం క్రింద చెలామణి అవుతున్న విషయం తెలిసినదే. రాయపూర్ సమావేశంలో వర్కింగ్ కమిటీలో స్థానం సంపాదించుకోడానికి వీరు ప్రయత్నించి విఫలులయ్యారు.

భావనగర్ మహాసభలో ప్రధానంగా ఎన్నికల ప్రణాళిక గురించి చర్చిస్తారు.

సమాజ సౌభాగ్యానికి గృహమే ప్రాతిపదిక

కేంద్రవిద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి ఉద్ఘాటన

కోయంబత్తూరు, డిసెంబరు 29:— పారిశ్రామికీకరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను వృద్ధిచేయడం అవసరమేననీ, అయితే సాంఘిక, నైతిక, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షింపడం మరింత అవసరమనీ, ఆదర్శ గృహాలద్వారా యిది సాధ్యపడగలదనీ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి నేడిక్కడ వక్కాణించారు.

అవినాశిలింగం గృహ నిర్వహణ శాస్త్ర కళాశాల ఆవరణలో భారతీయ గృహనిర్వహణ శాస్త్ర సంఘం ఐదవ ద్వైవార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, ఆయన పై విధంగా అన్నారు. ఈ సమావేశం మూడురోజులు జరుగుతుంది. సమాజం సౌఖ్యవంతంగా, ఆరోగ్యవంతంగా వుండాలంటే, గృహాలను ఆరోగ్యవంతంగా, సౌఖ్యవంతంగా వుంచడానికి శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ శ్రీ మాలి అన్నారు.

కాటంగాలో రైలుపై బాలుబాజాతివారి దాడి

దర్యాప్తుకు సమితి అధికారుల నిర్ణయం

ఎలిజబెత్‌విల్లీ, డిశంబరు 29:— కాటంగాలో ఆఫ్రికన్ బాలబాలికలు ప్రయాణం చేస్తున్న రైలుపై బాలుబా జాతివారు దాడిచేసినట్లు వెలువడిన వార్తలు నిజమో కాదో తెలుసుకోడానికి సమితి అధికారులు దర్యాప్తు చేయడానికి నిశ్చయించారు. ఈదాడిలో 20 మంది పైగా మరణించారు. కాని మరణించినవారిలో పిల్లలు ఉన్నారో లేదో తెలియడం లేదు.

ఫ్రెంచి ప్రభుత్వం మొండిపట్టు

అణ్వాస్త్రప్రయోగాలను ప్రతిఘటించాలని అరబ్‌లీగ్ విజ్ఞప్తి

కయిరో, డిసెంబర్ 29:— సహారా ఎడారిలో ఫ్రెంచి ప్రభుత్వం జరిపిన మూడవ అణ్వాస్త్ర ప్రయోగాన్ని నిరసిస్తూ అరబ్ లీగ్ నిన్నరాత్రి ఒక ప్రకటనలో "ఫ్రెంచి ప్రభుత్వం యొక్క ఈ మొండితనాన్ని, దురాక్రమణ దౌర్జన్య విధానాన్ని ఎదుర్కొనడానికి ఆసియా, ఆఫ్రికా రాజ్యాల వారంతా సమిష్టి చర్యలు గైకొనాలని" విజ్ఞప్తి చేసినది.

ఆఫ్రికన్ ప్రజలు ఎంత తీవ్రమైన అభిశంసనలు తెలియజేసినప్పటికీ ఫ్రాన్స్ తన మొండిపట్టు విడువకుండా అణ్వాస్త్ర పరీక్షలు సాగిస్తున్నదంటే ఆఫ్రికన్ ప్రజలందర్నీ అణుధూళి ప్రమాదానికి గురిచేసి వారిని సర్వనాశనం చెయ్యడమే, ఫ్రెంచి ప్రభుత్వం అభిమతమనీ, ఆసియా ఆఫ్రికా రాజ్యాల వారంతా ఈ ప్రమాదాన్ని గుర్తించి సమైక్యంగా ప్రతిఘటించాలనీ అరబ్ లీగ్ తన ప్రకటనలో పేర్కొన్నది. ఈ ప్రకటనను కైరో రేడియో నిన్న ప్రసారం చేసినది.

బొంబాయిరేవులో నౌకకు అగ్ని ప్రమాదం

బొంబాయి, డిశంబర్ 28:— చిట్టగాంగ్ నుంచి నేడిక్కడకు చేరిన 6వేల జనపనార బేళ్ళుగల ఒక నౌక ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురి అయింది. ఈ నౌక విదేశాలకు పయనమై వెడుతున్నది. బొంబాయి రేవుకు చెందిన 12 అగ్నిమాపకదళాలు అయిదు గంటలు అగ్నిమంటలతో పోరాడి పరిస్థితిని అదుపులో పెట్టినవి.

అమృతసర్‌లో 124 మంది అకాలీల అరెస్టు

అమృతసర్, డిసెంబరు 29:— పసిపిల్లలను చంకనవేసుకుని వచ్చిన 14 మంది స్త్రీలతోసహా మొత్తం 124 మంది అకాలీలు, పంజాబీసుబాఆందోళన సందర్భంగా నేడిక్కడ అరెస్టు అయ్యారు.

కేరళ విద్యాబిల్లుకు గవర్నర్ ఆమోదం

తిరువనంతపురం, డిశంబర్ 28:— కేరళ విద్యా బిల్లు (ద్వితీయ సవరణ) కు రాష్ట్ర గవర్నరు ఆమోద ముద్ర వేశారని నేడు ప్రకటించారు. ఈ బిల్లును శాసనసభ డిశంబర్ 22 వ తేదీన ఆమోదించింది.

న్యూఢిల్లీ లేఖ:

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగంలో మార్పులు

ఈమధ్య వార్తలలో కొత్త ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది బస్తర్ సంస్థానం. అందులోనూ మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై ఖరివల్లనే మాజీ మహారాజా అంటే ప్రజలలో చాలామందికి సానుభూతి కలుగుతున్నది. ఇది పొరపాటు ప్రదర్శనే కావచ్చు. అయితే కట్జూప్రభుత్వం వైఖరి ఇందుకు కారణం. బస్తర్ సమస్యకు సంబంధించిన వివరాలన్నింటిని ప్రభుత్వం ఇంతవరకు ప్రకటించనే లేదు. తెలిసిన కొంచెం వివరాలను చూస్తే రాష్ట్రప్రభుత్వం మహారాజాపై ఏవో కక్షలు మనసులో పెట్టుకుని పట్టుదలతో చికాకు కలిగిస్తున్నట్టు అనిపిస్తోంది. ఆయన అభ్యంతరకరమైన కార్యక్రమాలలో పాల్గొంటున్నారనడమే కాని అవేమిటో చెప్పలేదు. బహుశా ఆయన చర్యలు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసువారి శ్రేయస్సుకు వ్యతిరేకంగా ఉంటే ఉండవచ్చును. కాని రాష్ట్ర శ్రేయస్సుకు ఏవిధంగానూ భంగకారులు కావు. పైగా భోపాల్‌కు రావలసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి పంపించిన ఉత్తరువులను కాని,స్వస్థానంవదిలి మరొకచోటకొంతకాలంపాటు నివసించవలసిందన్న ఆజ్ఞలను కాని పాటించవలసిన అవసరం మహారాజాకు లేదు. మధ్యప్రదేశ్ గవర్నర్ మహారాజాను కలుసుకొని మాట్లాడడం అవసరమని భావించి సంప్రదించారు కాని ఫలితం లేకపోయింది. స్వయంగా బస్తర్‌ప్రాంతంలో పర్యటించివచ్చి అక్కడ శాంతిభద్రతలకు ఇంతలో వచ్చిన ప్రమాదం ఏమీ లేదని కూడా గవర్నర్ ప్రకటించారు. అయితే ఉద్రేకపరిస్థితి ఏర్పడిందని, రేపు ఏమి జరుగుతుందో ఎవ్వరూచెప్పలేరని కూడాఆయనఅన్నారనుకోండి.కనుకనేమధ్యప్రదేశ్ ప్రభుత్వం మహారాజాతో పేచీపెట్టుకోకుండా ఉండడం, రగడపెంచుకోకపోవడం మంచిది. ఇప్పు డీ విషయం అంతా యూనియన్ ప్రభుత్వం పరిశీలనలో ఉందని డాక్టర్ కట్జూ ప్రకటించారు. అది మరీ మంచిది. ఉభయుల వాదాలను విని కేంద్రం నిష్పక్షికమైన తీర్పు చెప్పవచ్చు. మహారాజా చెప్పేవాదం కొంతవరకు సరియైనదే. బస్తర్‌సంస్థానంలో ఆదివాసులు హెచ్చు. వారిని ప్రభుత్వం అవమానపరుస్తున్నదని మహారాజా ఆరోపించారు. అందులో నిజానిజాలు తెలుసుకోవడానికైనా ఆదివాసుల కమిషన్ అక్కడికి వెళ్ళవలసి ఉంది కాని వెళ్ళలేదు. తన ప్రయాణాన్ని వాయిదా వేసుకుంది. వెళ్ళి ఉంటే కేంద్ర ప్రభుత్వానికి సరియైన సూచనలు చేసేదే. మహారాజా రెండో ఫిర్యాదు తన ప్రివీపర్సును రద్దుచేశా రన్నది. వాటి అన్నింటిని గురించి కేంద్రం నిష్పక్షికంగా ఆలోచించవలసి ఉంది.

ఉత్తరప్రదేశ్ రాజకీయాలు

ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయాలు మళ్ళీ ఒక గాడిన పడుతున్నాయి. మూడునెలలుగా కునికిపాట్లు పడుతూ నిలిచిపోయిన రాష్ట్ర ప్రభుత్వ రథం మళ్ళీ పరుగులు తీస్తోంది. అక్కడ ప్రధాని నెహ్రూ ప్రజాస్వామ్యానికిభంగకరంగా వ్యవహరించారని డాక్టర్ సంపూర్ణానంద్ అనుచరులు బాహాటంగా ప్రచారం చేస్తున్నా శ్రీ గుప్త ప్రభుత్వం నిత్యవిధినిర్వహణకు ఉపక్రమించింది. సచివాలయంలో కొత్త మెరుపుదనం కనబడుతోంది. అయితే ఈ సర్వోత్సాహం నిత్యోత్సాహంగా ఉంటుందా అన్నది జిజ్ఞాసువుల సందేహం. శ్రీ గుప్త వస్తూనే ప్రభుత్వోద్యోగుల జాప్యాన్ని వదలించడానికితొలిచర్యగా మంత్రులతో సహా అందరూ టంచన్‌గా పదిగంటలకల్లా ఆఫీసులకు చక్కారావాలని ఉత్తరువుజారీచేశారు.వ్యయకర్తనానికి నిష్కర్షచేంగా సూచనలు చేయవలసిందని అమలు జరపవలసిందని తాబేదార్లకు హుకుములు పంపించారు. మంత్రులు ఎవ్వరూకూడా ఖరీదైన సన్మానాలను అందుకోరాదని నిషేధించారు. వారివెంట ప్రయాణం చేయవలసిన ప్రభుత్వ తాబేదార్ల సంఖ్యను కనీసస్థాయికి తగ్గించారు. వారివెంట వెళ్లే పోలీసుసిబ్బందినికూడా చాలా తగ్గించారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వయంత్రాంగంలో చాలామార్పులు చేశారు. మరికొన్నింటిని చేయబోతున్నారు. అందువల్ల కాగితాల కదలికలో జాప్యంతగ్గడమేకాక అనవసరపుఖర్చు కూడా తగ్గింది. ఇందులో ఒక భాగంగా ప్రస్తుతం వివిధశాఖలకు అధిపతులుగా ఉన్న ఇరవైమంది కమీషనర్లసంఖ్యను కనీసస్థాయికి తగ్గించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ లోగా హెవీ వ్యవసాయ శాఖలను చూస్తున్న శ్రీ చరణ్‌సింగ్ చారిత్రాత్మకమైన కొన్నిచర్యలను తీసుకోబోతున్నారు. అందుకు తొలిచర్యగా ఆయన నేరాలు ఎక్కువైన ప్రాంతంలో త్వరలో పర్యటించ బోతున్నారు. ప్రజా సహకారాన్ని కూడగట్టుకొని శాంతిభద్రతల రక్షణకు గట్టిచర్యలు తీసుకోబోతున్నారు. అలాగే వ్యవసాయశాఖ ఉద్యోగులు ప్రభుత్వఖర్చుపై విదేశాలలో పర్యటించడాన్ని ఇంచుమించుగా నిషేధించారు. అలాగే లక్నోలో గోమతివరదనీరు రావడానికి కారణాలను విచారించడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవడానికి ఒక సంఘాన్ని నియమించారు. ఇప్పు డింక శ్రీ గుప్త పార్టీలో సమైక్యతను సాధించడానికి సైతం నడుం బిగించవలసి ఉంది. ఇందుకోసం ఆయన ఇప్పటికీ నిప్పులు కక్కుతున్న సంపూర్ణానంద్ అనుచరులను కూడగటుకు రావడం అవసరం.

మైసూరురాష్ట్ర వ్యవహారం

కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి తరచు చికాకు కలిగించే రాష్ట్రాలలో మైసూరురాష్ట్రం ఒకటి. అక్కడ కాంగ్రెస్ రాజకీయాలు చాలా కాలం నుంచి ముడిపడడం లేదు. ప్రత్యర్థికూటాలుగా చీలిపోయినా కాంగ్రెస్‌వాదులలో సమైక్యతను నెలకొల్పడం సాధ్యంకాక కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంప్రతింపులను ఎరవేయడానికి సిద్ధపడింది. శాసనసభపార్టీలో ముఖ్యమంత్రి శ్రీ జెట్టీ వ్యతిరేకులు ఎలాగైనా ఆయనను పదభ్రష్టుని చేయాలని గట్టి ప్రయత్నమే చేస్తున్నారు. వీరికంటే హెచ్చుగా రాష్ట్రకాంగ్రెస్‌సంఘం మంత్రివర్గానికి బద్ధవైరాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మంత్రివర్గం వెంటనే రాజీనామా యివ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ పరిస్థితులలో మైసూరు కాంగ్రెస్‌వాదులను కూడగట్టుకు రావడం తనకు శక్తికిమించినపనే అని కాంగ్రెస్ అగ్రనాయకత్వం గుర్తించినట్టే కనబడుతుంది. అయితే యించుమించు యిలాంటి పరిస్థితులలోనే ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గం మార్పుచేయడానికి అంగీకరించిన అగ్రనాయకత్వం మైసూరులో మంత్రివర్గ విస్తరణకు మాత్రమే సమ్మతించడం ఆశ్చర్యకరంగానే కనబడుతుంది. కాని ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి మైసూరురాష్ట్ర వ్యవహారాలకు పోలిక పైపైన మాత్రమే. ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షపదవి ఎన్నికను తనపై విశ్వాసరాహిత్యప్రకటనగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ ప్రకటించి ప్రతిష్ఠకోసం పదభ్రష్టుడు కావలసి వచ్చింది. అక్కడ ఆయన తనకు శాసనసభాపక్షంలో మెజారిటీఉన్నంతకాలం ముఖ్యమంత్రిగా వుంటానంటే ఎవ్వరూ ఏమీ చేయలేకపోయేవారు. అగ్రనాయకత్వమైనా అందుకు విముఖంగా లేదు. ఆయన వైదొలగుతానన్న తరువాతనే శ్రీగుప్తను గద్దె ఎక్కించారు. కాని శ్రీ జెట్టీవిషయం అలా కాదు. ఆయన రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానాన్ని అసలు ఖాతర్ చేయనే లేదు. అలాంటప్పుడు విశ్వాసప్రకటన ప్రస్తావన ఏది? జెట్టీ నిష్క్రమణవల్ల మైసూరు కాంగ్రెస్‌వాదులలో సమైక్యత ఏర్పడగల దనే నమ్మకం కలుగనందువల్లనే కాంగ్రెస్ నాయకత్వం మార్పును అంగీకరించలేదు. కనుక యిప్పుడు జెట్టీ తన రాజకీయచతురత్వాన్ని వినియోగించి యీ అవకాశాన్ని సవ్యంగా వినియోగించుకొని ప్రత్యర్థులను కొందరినైనా కూడగట్టుకు రావలసి వుంది. లేకపోతే తన ప్రత్యర్థుల శిబిరాన్ని చేజేతులా బలపరచినట్టు అవుతుంది. కనుక ఆయన ఆచి, తూచి ముందడుగు వేయవలసి వుంది. ఈ సందర్భంలో కాంగ్రెస్‌అగ్రనాయకత్వపు నిర్ణయం అంత ప్రతిష్ఠాకరంగా లేదు.

అదృష్టవంతమైన రాష్ట్రం

భారతదేశంలో బీహార్ రాష్ట్రం చాలా అదృష్టవంతమైన రాష్ట్రం. దేశ చరిత్రలో, ఆర్థిక చరిత్రలో ఆ రాష్ట్రానికి మొదటినుంచీ చాలా ప్రముఖస్థానం లభించింది. ప్రకృతి ఆ రాష్ట్రాన్ని చల్లనిచూపు చూచింది. ఖనిజసంపద అపారంగా అనుగ్రహించింది. అయితే ఏదో ఒకటి రెండు భారీపరిశ్రమలు తప్ప ఆ రాష్ట్రంలో ఇతరపరిశ్రమలుఏవీకూడా నెలకొనలేదు. చైబాసాలో యీ మధ్యజరిగినరాష్ట్ర ఖనిజాభివృద్ధి సలహాసంఘం సమావేశంలో ముఖ్యమంత్రి ఆమాటే చెప్పారు. అక్కడ నిజానికి ఖనిజాల వినియోగానికి సంబంధించిన పరిశ్రమలు చాలా వృద్ధి కావలసివుంది. భారతదేశంలో ఉక్కు, రాగి, పింగాణి, సిమెంటు పరిశ్రమలు వృద్ధి చెందడంచేత ఖనిజపరిశ్రమల అభివృద్ధికి బీహారు రాష్ట్రంలో ఎంతో అవకాశం వుంది. ఇప్పటికే బీహారురాష్ట్రం దేశానికి చాలావరకు కావలసిన ఖనిజాలను ఉత్పత్తి చేస్తున్నది. దేశానికి కావలసిన రాగి, అస్బెస్టాస్ అంతాను నూటికి 95 వంతులు కైనైటీను, నూటికి 63 వంతులు మైకా, 56 వంతులు బాక్సైట్ అక్కడ ఉత్పత్తి అవుతున్నాయి. ఆర్థికంగా లాభసాటిగా వుండే అనేక యితరఖనిజాలు అక్కడ చాలా దొరుకుతాయి. సున్నపురాయి, పింగాణి మట్టి, మాంగనీస్ యినా కోటకు చెందినవి. అన్నింటిని మించి కార్మికులు కూరా చౌకగా లభించుతారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి నీటి వనరులు రహదారులు, సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం గడచిన దశాబ్దిలో చాలా కృషి చేసింది. కాని రాష్ట్రం అవసరాలతో పోల్చి చూచినప్పుడు అది ఏపాటికు? అయినా మహారాష్ట్ర, మద్రాస్, పశ్చిమ బెంగాల్ వంటి వాటితో పోల్చిచూచినప్పుడు పారిశ్రామికంగా బీహారు వెనుకబడినట్లేనని కేంద్రంలో బీహారీయులు అనుకుంటూ వుంటారు.

బీహారు రాష్ట్రంలో సహజ ఖనిజ సంపద చాలానే వుంది కాని వాటిని త్రవ్వి తీయడానికి మాత్రం ప్రాచీన పద్ధతులనే యీనాటికీ అనుసరిస్తున్నారు. రాష్ట్రంలో ఏవో కొన్ని చిన్నగనులు మాత్రమే శాస్త్రీయపద్ధతుల్లో త్రవ్వుతున్నారు. ఇందువల్ల ఒక విధంగా రాష్ట్రానికి చాలా నష్టం కలిగింది. నాసిరకం ఖనిజాల త్రవ్వకం వెనుకబడింది. చాలా గనులను మూతపెట్టవలసివచ్చింది. కొన్ని కొన్ని సందర్భాలలో మేలిరకపుఖనిజాలత్రవ్వకం కూడా వెనుకపడింది. ఫలితంగా రాష్ట్రమంతటా మనకు ప్రతిచోటా కొంతవరకు త్రవ్వి వదిలివేసిన గనులు చాలా కనబడుతాయి. అందుచేత ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని సుసంఘటితమైన పద్ధతిలో సమగ్రపరిశీలన జరిపించడం మంచిది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయాలి. అప్పుడే ఏటా డెబ్బయి కోట్ల రూపాయల వరకు విదేశమారకాన్ని ఆదా చేసిపెట్టే ముఖ్యఖనిజాలు ఎన్నో వినియోగంలోకి వస్తాయి. అలాగే నాసిరకం ఖనిజాలను శుద్ధిచేసి వినియోగించే ఏర్పాట్లను చేయాలి. అప్పుడే దేశానికి, రాష్ట్రానికి ఎనలేని మేలు.

ఆంగ్లవిద్యా వ్యామోహంపై విమర్శ

దేశంలో ఆంగ్లవిద్యావ్యామోహంపై ఉస్మానియావిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ సదాశివరెడ్డిగారు ఇటీవల చేసిన ప్రసంగం ఢిల్లీ వర్గాలలో కొంచెం సంచలనాన్ని కలిగించింది. ఈ సందర్భంలోఆయనచేసినవిమర్శ సత్యదూరమైనదికాదనే చెప్పాలి.దేశంలో ఆంగ్లభాష అభ్యసించడాన్ని బోధించడాన్ని విమర్శించే దేశభక్తులు చాలామంది తమబిడ్డలచేత ఇంగ్లీషుభాషనే చదివిస్తున్నారని మద్రాసురాష్ట్రంలో రాష్ట్రవిద్యాశాఖాధికారిగా ఉన్నప్పుడు తాను చేసిన పరిశీలనవల్ల తేలిందని డాక్టర్ రెడ్డిగారు స్పష్టంగా ప్రకటించడం వీరికి కంటకప్రాయమైంది. ఇందుకు ఒక కారణం వారిలో నిజాయితీ లేకపోవడం, ఇతరులకు చెప్పేదానిని ముందుగా తాము ఆచరణలో పెట్టాలనే ధర్మనిష్ఠ వారిలో లోపించడం కావచ్చు. రెడ్డిగారు ఆ అభిప్రాయాన్నే వ్యంగ్యంగా వ్యక్తం చేశారు కూడాను.

అయితే ఇందుకు మరికొన్నికారణాలుకూడా ఉండవచ్చు. ఇప్పటికీ భారతదేశంలో ఇంగ్లీషుకు చాలా ప్రాధాన్యం ఉంది. కళాశాలలలో ఇంగ్లీషులోనే ఉన్నతవిద్యనంతా బోధిస్తున్నారు. ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ఇంగ్లీషులోనే నడుస్తున్నాయి. అందుచేత తమబిడ్డలకు ఇంగ్లీషు రాకపోతే, ఇప్పటినుంచీ నేర్పకపోతే వారిభవిష్యత్తు అంధకారబంధురమవుతుందని భావించే తల్లిదండ్రులు ఇప్పటికీ దేశంలో అనేకమంది ఉన్నారు. అందుకనే వారు అందరూ తమబిడ్డలను ఇంగ్లీషుపాఠశాలలకు పంపుతున్నారు. అలా కాకుండా కళాశాలవిద్య ఆంగ్లంలో బోధించబడకుండాను, ప్రభుత్వ కార్యకలాపాలు ఇంగ్లీషులో జరగకుండాను ఉండేటట్లయితే తమబిడ్డలకు ఇంగ్లీషు నేర్పించాలనే కోరిక తల్లిదండ్రులకు ఉండదని అనుకుంటాను.

అంతమాత్రాన హిందీకి, తదితరదేశభాషలకు సముచితస్థానం లభించాలనడం పొరపాటుకాబోదు. పైగా ఆంగ్లభాషాకోవిదులందరూ తమ అభిమాన విషయాలపై శాస్త్రాలలో తలా ఒక గ్రంథాన్ని తమమాతృభాషలో అనువదించో, రచించో ప్రకటించితే తమకూ, దేశానికీ, భావితరాలవారికీ ఎంతో మేలుచేసినవా రవుతారు.

లావోస్ పరిస్థితిపై జెనీవా సమావేశం

: x :

రష్యా సూచనపై అమెరికాతో బ్రిటన్ సంప్రతింపులు జరుపుతున్నట్లు వార్త

లండన్, డిసెంబరు 29— ఇండో చైనాలో యుద్ధవిరమణ సాధనకు 1954 లో జరిగిన జెనీవా సమావేశంలో పాల్గొన్న రాజ్యాలను తిరిగి సమావేశపరచాలని సోవియెట్ రష్యాచేసిన ప్రతిపాదపై అమెరికాతో బ్రిటన్ సంప్రతింపులు సాగిస్తున్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

జెనీవా రాజ్యాల సమావేశాన్ని తిరిగి ఏర్పాటు చేయాలన్న సూచనకు బ్రిటన్ విముఖంగా ఉన్నదని దౌత్యవర్గాలవారు తెలియ జేస్తున్నారు. డిసెంబరు 19 వ తేదీన విదేశ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ జోసెఫ్ గోడ్‌బర్ కామన్స్ సభలో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో జెనీవా రాజ్యాల సమావేశాన్ని తిరిగి ఏర్పాటు చేయడానికి తగిన కారణాలు లేవని బ్రిటన్ భావిస్తున్నదని స్పష్టం చేశారు.

లేబర్‌పార్టీ సభ్యులు కామన్స్‌సభలో ఈ విషయమై అడ్జర్న్‌మెంటు తీర్మానాన్ని ప్రతిపాదించారు. జెనీవా సమావేశాన్ని తిరిగి ఏర్పాటు చేయాలన్న ఈ తీర్మానంపై చర్చకు సమాధానంగా బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి పై విధంగా అన్నారు.

జెనీవా సమావేశాన్ని తిరిగి ఏర్పాటు చేయాలన్న రష్యా సూచనను కమ్యూనిస్టు చైనా బలపరుస్తూ బ్రిటన్, రష్యాలకు నిన్న లేఖలను అందజేసింది.

చైనాలేఖ లండన్‌కు ఇంతవరకు చేరనందున అధికారరీత్యా ఎలాంటి వ్యాఖ్యానం యింతవరకు జరుగలేదు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం తిరిగి సమావేశం కావడంపట్ల లావోస్ మితవాదపక్ష ప్రభుత్వం వైఖరి తెలుసుకోవాలని బ్రిటన్ ప్రయత్నిస్తున్నది. ఈ విషయమై లావోస్ ప్రభుత్వానికి బ్రిటన్ పంపిన లేఖకు సమాధానం రాలేదు.

సెహగల్ కుట్ర కేసు:

పండితపంత్ సాక్ష్యం అక్కరలేదని స్టేట్‌మెంట్

అంబాలా, డిశంబరు 29:— అధికారంలో నున్న పార్టీలో అగ్రనాయకులను హత్యచేయడానికి కుట్రపన్నారనే కేసులో రణవీర్‌సింగ్ సెహగల్, తదితర నలుగురు ముద్దాయిలు నిన్న అడిషనల్ సెషన్సు జడ్జీకోర్టులో ఒక స్టేట్‌మెంట్ దాఖలుచేశారు. కేంద్ర మంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్‌ను, ఇంటెలిజెన్సు బీరో డైరెక్టరును ముద్దాయిల తరఫున సాక్షులుగా పిలిపించదలచలేదని ఈ స్టేట్‌మెంట్‌లో కోర్టును కోరారు.

డిశంబరు 30 న కోర్టుకు హాజరయి ముద్దాయిల తరఫున సాక్ష్యం చెప్పవలసిందిగా కోర్టు వీరిద్దరికి సమన్సు జారీచేసింది. 1958 మే నెలలో సెహగల్ ఇంటెలిజెన్సు బీరో డైరెక్టరుకు ఒక రిజిస్టరు ఉత్తరం వ్రాశాననీ, దాని ప్రతిని హోంమంత్రికి పంపాననీ, ప్రధాని నెహ్రూ జీవితం ప్రమాదంలో ఉందని ఆ లేఖలో తెలియజేశాననీ,ఈ సందర్భంలో వా రిరువురి సాక్ష్యాన్ని విచారించాలని సెహగల్ కోర్టును కోరగా కోర్టువారికి సమన్సు చేసింది. కాని ఇప్పుడు వారి సాక్ష్యం విచారించ నక్కరలేదనీ, రాజస్థాన్ కోర్టులో సెహగల్‌పై దాఖలు చేసిన కేసు విచారణకు వచ్చినప్పుడు వారి సాక్ష్యం కావలసి వస్తుందనీ, ఈ కేసులో అవసరం లేదని నిన్న స్టేట్‌మెంట్‌లో ఉదహరించారు.

అనుమానాస్పదంగా తిరుగాడుతున్న లంక పౌరుని అరెస్టు

మద్రాసు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ వివరణ

మద్రాసు, డిసెంబరు 29:— లయోనల్ ఫెర్నాండో అనే సింహళ దేశీయుడు కాజీపేటలో డిసెంబర్ 24 వ తేదీన "అనుమానాస్పదమైన" విధంగా తిరుగాడుతు వుండగా రక్షణ పోలీసులు అతనిని అరెస్టు చేసినట్టు మద్రాసు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశారు.

పోలీసులు ప్రశ్నించగా, ఇండియాలో ఇక తన పర్యటనను తానే రద్దుచేసుకొని సింహళానికి తిరిగి వెళ్లిపోతున్నానని ఫెర్నాండో తెల్పాడనీ, అతడు అప్పుడే స్వదేశానికి తిరిగి వెళ్లిపోయాడు కూడాననీ, అందుచేత అతనిని స్వదేశానికి పంపించి వేయాలనే ప్రసక్తే లేదనీ ఇన్‌స్పెక్టర్ జనరల్ వివరించారు.

(సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో భండారనాయకే బెంగుళూరునుంచి డిసెంబర్ 23 వ తేదీని మద్రాసుకు వచ్చి, ఇక్కడనుంచి డిసెంబర్ 26 వ తేదీని గయకు బయలుదేరి వెళ్ళారు.)

యుగోస్లోవియాలో కరెన్సీ సంస్కరణలు

కొత్త మారకంరేట్లు ప్రకటన

బెల్‌గ్రేడ్, డిసెంబరు 28:— యుగోస్లోవియా ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన కరెన్సీ సంస్కరణలను ప్రవేశపెట్టడానికి నిశ్చయించింది. పాశ్చాత్య దేశాలనుండి లభించే ఆర్థిక సహాయాన్ని ఆధారం చేసుకొని కొత్త మారకం రేట్లను ప్రవేశపెడుతున్నారు.

కొత్త మారకంరేటు ప్రకారం డాలరు ఒకటికి 750 దీనార్లు కాగలదు. ప్రస్తుతం అమలులో ఉన్న మారకంరేటు ప్రకారం 300 దీనార్లు ఒక డాలరుకు సమానం.

జనవరి నుండి ఈ కొత్తరేట్లు అమలులోకి వస్తాయని యుగోస్లోవియా వార్తాసంస్థ ప్రకటించింది.

యుగోస్లోవియా అమలు జరుపుతున్న సంస్కరణలు చాల ముఖ్యమైనవి. ప్రధానంగా పాశ్చాత్య దేశాలు యిస్తున్న అప్పులను ఆధారం చేసుకొని ఈ సంస్కరణలను ప్రవేశపెడుతున్నారు.మొత్తం 25కోట్ల డాలర్లను యుగోస్లోవియాకు పాశ్చాత్య దేశాలు ఋణంగా యిస్తున్నాయి.

ఒకవైపు పాశ్చాత్య దేశాలు ఆర్థిక సహాయం చేస్తూ ఉండగానే, ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితికి కారణం పాశ్చాత్య దేశాల విధానాలేనని ప్రెసిడెంట్ టిటో యిటీవలనే తీవ్రంగా విమర్శించారు. ప్రాక్ పశ్చిమ కూటాలలో యుగోస్లోవియా ఏకూటమికి చెందబోదని, తమదేశం సర్వస్వతంత్రమైనదని స్పష్టం చేయడానికి అన్నట్లు ప్రెసిడెంట్ ... పై ప్రకటన చేశారు.

కమ్యూనిస్టు శిఖరాగ్ర ప్రకటనపై శ్రీ సాదిక్ అలీ విమర్శ

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 28:— ఇండియాను కూడా ఒక పెట్టుబడిదారీ దేశంగా చిత్రిస్తూ, మాస్కోనుండి యిటీవల ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలు చేసిన ప్రకటనను కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ సాదిక్‌అలీ విమర్శించారు.

'ఎకనామిక్ రివ్యూ' పత్రికలో మాస్కో కమ్యూనిస్టు శిఖరాగ్రసభ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ 'పెట్టుబడిదారీ'విధానం అన్నపదాన్ని విచ్చలవిడిగా ఉపయోగించడం జరిగిందని శ్రీ సాదిక్‌అలీ విమర్శించారు.

కమ్యూనిస్టు దేశాలు కాని యితర దేశాలన్నింటినీ పెట్టుబడిదారీ దేశాలక్రింద జమకట్టడం కమ్యూనిస్టుల అలవాటని విమర్శిస్తూ, శ్రీ సాదిక్‌అలీ యింకా యిలా వ్యాఖ్యానించారు.

"కమ్యూనిస్టులు తమ మనస్సులో ఉన్న భావాలను స్పష్టంచేయాలనివుంటే అలా చేయడానికి వాళ్ళకు హక్కువుంది. అయితే, పాతబడిపోయిన సిద్ధాంతాల సంకెళ్ళకుబద్ధులై పోయారని కమ్యూనిస్టులను విమర్శించడానికి మాకూ హక్కు వుంది.భారతదేశంలో పెట్టుబడిదారీ వర్గానికి కార్మికులు సంఘటితం కావడానికి మేము స్వాతంత్ర్యాన్ని యిచ్చాము. కాని కార్మికవర్గం సుసంఘటితంకావడానికి స్వేచ్ఛనుకల్పించినందుకే కమ్యూనిస్టులు ఇండియాను పెట్టుబడిదారీ దేశంగా భావిస్తున్నారు."

అప్రమయిన పెట్టుబడిదారీ దేశానికీ, ప్రజాస్వామ్యానికీ ఎలాంటి సంబంధం ఉండదు శ్రీ సాదిక్‌అలీ అన్నారు.

తిరువూరులో జనవరి రెండున ప్రారంభం కావలసిన భారత్ సేవక్ సమాజ స్త్రీ కార్యకర్తల శిక్షణ శిబిరం జనవరి 16 వ ప్రారంభం కాగలదని తెలియజేయబడింది.



బొడ్డు బాపిరాజు రచించిన "కవిత" ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సంక్రాంతి సంచికలో చదవండి.

తాజా వార్తలు

అమృతసర్, డిసెంబరు 29 :— శ్రీ సంత్ ఫతేసింగు పంజాబీ సుబా ఆందోళన సందర్భంగా నిరశన వ్రతం ప్రారంభించి నేటికి 12 రోజులు కాగా ఆయన పరిస్థితి చాలా "ప్రమాదకరంగా వుంది." అని నేడు డాక్టర్లు ప్రకటించారు.

• • •

రంగూన్, డిశంబర్ 29 :— ప్రభుత్వ సమ్మతితోగాని లేక సమ్మతి లేకుండాగాని బర్మాలో చైనా సేనలు ప్రవేశించినవనే వార్తలను బర్మా ప్రభుత్వం నేడు తీవ్రంగా ఖండించింది.

• • •

మిత్రరాజ్యసమితి, డిశంబరు 29:— వచ్చే జనవరి మధ్యభాగంలో మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ భారత దేశానికి వచ్చినపుడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతో కాంగో, లావోస్, తదితర ప్రధాన అంతర్జాతీయ సమస్యలను గూర్చి చర్చిస్తారని ఇక్కడ లాంఛనప్రాయంగా తెలుస్తున్నది.

సమితి శాంతి సలహాసంఘ సమావేశానికి అధ్యక్షత వహించడానికి శ్రీ హామర్‌షెల్డ్ జనవరి 18 న అండాయ వస్తారు.

భారత సైనికులను కాంగోనుంచి ఖాళీ చేయించవలెనని కొన్ని రాజ్యాల వారు అడ్డుపడి పై దోయిలోనే పరిస్థితి విషాదకరం కాగలదని ఆయన శ్రీ నెహ్రూకు తెలియజేయగలరని భావిస్తున్నారు.

• • •

వాషింగ్టన్, డిసెంబరు 29:— లావోస్ పరిస్థితిపట్ల అనుసరించవలసిన విధానం విషయంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు దితర దేశాలమధ్య విభేదా లున్నప్పటికీ ఆదేశ స్వాతంత్ర్యాన్ని, సమైక్యతను కాపాడాలనే విషయంలో అందరూ ఏకీభావంతోనే వున్నారని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

• • •

హైదరాబాద్, డిశంబర్ 29:— ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం రేపు సాయంత్రం 7—15 గంటలకు స్వర్గస్థులైన శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి స్మారక కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది.

స్త్రీ పురుషుల సమాన హక్కులు

కాపాడాలని కేంద్రానికి అఖిలభారత మహిళాసభ విజ్ఞప్తి

సూరత్, డిశంబర్ 29 :— స్త్రీలకు, పురుషులకు రాజ్యాంగం యిస్తున్న సమాన హక్కులను ఉల్లంఘించే శాసనాలు చేయకుండా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశించాలని అఖిల భారత మహిళా సమావేశం కోరింది.

నేటితో యిక్కడ సమాప్తమైన అఖిల భారత మహిళా సమావేశం 32 వ సమావేశంలో శ్రీమతి సీతాపరమానంద్ (ఎం. పి.) యీ తీర్మానం ప్రవేశ పెట్టారు.

కంపెనీల చట్టం సవరణ బిల్లు

ప్రెసిడెంట్ ఆమోదం

ఢిల్లీ, డిశంబర్ 29 :— కంపెనీల చట్టం సవరణ బిల్లుకు యీనెల 28 వ తేదీన ప్రెసిడెంటు ఆమోదం యీ ఆయనతో అది అమలులోకి వచ్చింది.

చేతి వృత్తులు, చేనేత పరిశ్రమల నిర్వహణసంస్థల విలీనీకరణ

న్యూఢిల్లీ, డిశంబర్ 29 :— చేతివృత్తుల పరిశ్రమలను, చేనేత పరిశ్రమ విలీనీకరించి స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్‌కు అనుబంధంగా వుండే ఒక సంస్థ ద్వారా యీ పరిశ్రమల కార్యకలాపాల నిర్వహించే ఒక పథకాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. చేతివృత్తుల బోర్డు, చేతివృత్తుల అభివృద్ధి కార్పొరేషన్, చేనేత ఎగుమతి సంస్థ యీమూడు సంస్థలు యీ ప్రతిపాదనను అనుసరించి విలీనీకరించబడగలవు.

చైనాలో పంటలకు విపరీత నష్టాలు

పెకింగు, డిశంబర్ 29 :— శరదలపల్లను, అనావృష్టి వల్లను చీడ పురుగులవల్లను చైనాలోని సగానికిపైగా పంట భూమిలో యీయేడు చాలా నష్టం సంభవించినట్లు పీపుల్స్ డెయిలీ పత్రిక యివాళ ప్రకటించింది.

లుముంబాపట్ల అధికారుల ప్రవర్తన

కొంత మెరుగుగా ఉన్నట్లు అభిజ్ఞవర్గాలవార్త

లియోపోల్డ్‌విల్లీ, డిసెంబరు 29— థీస్విల్లీలో నిర్బంధంలోవున్న ప్రధాని లుముంబాను అధికారులుపూర్వంకంటె బాగా చూస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. శ్రీ లుముంబాకు క్రిస్మస్ విందుభోజన మిచ్చారట. శ్రీ లుముంబా, థీస్విల్లీలోని సైనికులతో సంభాషించగా వారు ఆయనపట్ల విశ్వాసం తెలిపారని కూడా తెలుస్తున్నది.

మిత్రరాజ్య సామరస్యసాధక సంఘంలో తమ సభ్యత్వానికి తమంతటతాము రాజీనామా నిచ్చిన గినియా, మాలీ, మొరాకో, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ దేశాలు నాలుగింటిని తప్ప మిగిలిన సభ్యదేశాల ప్రతినిధులను కలుసుకొనడానికి ప్రెసిడెంట్ జోసెఫ్ కసావుబూ ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది.

వియంటియేన్‌వద్ద ఇప్పటికీ యుద్ధం

వియంటియేన్, డిసెంబరు 29:— లావోస్ రాజధాని వియంటియేన్‌కు 80 కిలోమీటర్ల దూరంలో అతివాద, మితవాద పక్ష సేనలమధ్య సంకుల సమరం సాగుతూనే ఉన్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది. వియంటియేన్ సమీపంలో ఉన్న కొండల ప్రాంతాలలో ఈ యుద్ధం జరుగుతున్నదట.

ఈ యుద్ధంలో మితవాదపక్ష సేనలదే పైచేయి అయినదని, క్రమంగా అతివాదపక్ష సేనలు తిరోగమిస్తున్నవని అధికార ప్రకటన నిన్న వెలువడింది.

వియంటియేన్‌కు 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న వాన్‌వియాంగ్ కొండచరియ ప్రాంతంలో ఉత్తర వియత్‌నామ్ సైనికులు ప్రవేశించారని కొన్ని ధృవపడని వార్తలు తెలువుతున్నాయి. కాని ఈ ప్రాంతంలో పాథెట్‌లావోస్ దళాలు తమ స్థావరాలను బలపరచుకొన్నవని, కమ్యూనిస్టు విమానాలు నిరంతరం ఆయుధాలను చేరవేస్తూనే ఉన్నవని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పాలకొల్లు దేవాలయంలో దొంగతనం

పాలకొల్లు, డిసెంబరు 28 :— పాలకొల్లు బుధవారపుపేట దేవాలయంలో మూడు వెండి శఠగోపాలు, ఒక ఉద్ధరణ దొంగిలించబడినవని తెలియజేయ బడినది.

పాలకొల్లు టౌన్ హెడ్‌కానిస్టేబిల్ శ్రీరామారావు ఆ దొంగసొత్తు ఆనేవాటిని ఇద్దరు బాలుర వద్ద నుండి అమలాపురంలో స్వాధీనం చేసుకున్నారని చెబుతున్నారు. యిద్దరు బాలురను రిమాండుకు పంపారు.

న్యాసాలాండ్ భారతీయుల పాత తప్పులు

విస్మరించడానికి డాక్టర్ హేస్టింగ్స్‌బాండా షరతులు

లింబ్, (న్యాసాలాండ్) డిసెంబరు 29:— న్యాసాలాండ్ మాలవి కాంగ్రెసుపార్టీ నాయకులైన డాక్టర్ హేస్టింగ్సు బాండా నేడిక్కడ మాట్లాడుతూ, లండన్‌లో జరిగిన రాజ్యాంగ సంభాషణ సందర్భాన ఆఫ్రికన్ నాయకులను భారత ప్రతినిధులు బలపరచారు గనుక, న్యాసాలాండ్ భారతీయులు తన పార్టీని పూర్తిగా బలపరిచినట్లయితే వారు 'గతంలో చేసిన తప్పిదాలను విస్మరించడం జరుగుతుందని తెలియజేశారు.

రాబోయే సంవత్సరంలో జరుగనున్న జనరల్ ఎన్నికలలో మాలవి కాంగ్రెసుపార్టీకి భారతీయుల తోడ్పాటు సాధించడానికై నిన్నను ఇక్కడ ఏర్పాటు చేయబడిన సమావేశంలో మాట్లాడుచూ డాక్టర్ బాండా ఈవిధంగా తెలియజేశారు. బ్లాంటైర్ లోను, లింబే సమీపాన సుమారు ఐదువేల మంది భారతీయు లున్నారు.

డాక్టర్ బండా ఇలా అన్నారు: "మీరు ఏదో ఒకపక్షంలో చేరవలసి వున్నది. మా స్వాతంత్ర్య పోరాటంలో మాకు సాయపడతారా? లేక పెడగా చూస్తూ నిలబడతారా?"

గుడివాడ మునిసిపల్ వైస్‌చైర్మన్ పదవి

శ్రీ షేక్ దావూద్ ఎన్నిక

గుడివాడ, డిశంబర్ 29 :— గుడివాడ మున్సిపల్ కౌన్సిల్ వైస్ చైర్మనుగా శ్రీ షేక్ దావూద్ ఏకగ్రీవంగా నేటి సాయంకాలం ఎన్నుకోబడ్డారు.

లోగడ వైస్ చైర్మన్‌గా వున్న శ్రీ బోయిన ఆగ్రయ్యగారి ఎన్నిక సక్రమంగా లేదని ఎలక్షన్ కమిషనర్ రద్దు చేసినందున యీ ఎన్నిక జరగవలసి వచ్చింది.

నేటి సాయంత్రం జరిగిన కౌన్సిల్ సమావేశానికి చైర్మన్ శ్రీ కొగంటి రాజబాపయ్య గారు అధ్యక్షత వహించారు. (వ. వి)

గుడివాడ మున్సిపల్ ఉపఎన్నిక ఫలితాలు

(మ న వి లే ఖ రి)

గుడివాడ, డిసెంబరు 29:— గుడివాడ పురపాలక సంఘం 18 వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో శ్రీ అడపా సత్యనారాయణ, 19 వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో శ్రీ బోయిన కుటుంబరావుగార్లు, ఎన్నికైనారని మున్సిపల్ కమిషనర్, ఎన్నికల ఉద్యోగి అయిన శ్రీ ఎం. వెంకటపతిరావు ప్రకటించారు. ఈనెల 29 న ఉపాధ్యక్షుని ఎన్నిక జరుగును.

భారత రాజధానికి లంక ప్రధాని రాక

ప్రధాని నెహ్రూ ప్రభృతులచే ఘనస్వాగతం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 29— లంక ప్రధాని శ్రీమతి సిరిమావో భండార నాయకే నేటి ఉదయం భారత రాజధానికి చేరగానే ఆమెకు విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూ ప్రభృతులు ఘనంగా స్వాగతమిచ్చారు.

అలహాబాదులో మూడురోజులు గడిపే నిమిత్తం వెళ్ళిన ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధి సమయానికి ఢిల్లీకి తిరిగి వచ్చి లంక ప్రధానికి స్వాగతమిచ్చారు.

రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్, వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, నీటిపారుదల మంత్రి శ్రీ హాఫిజ్‌మహమ్మద్ ఇబ్రహీం, ఇతర ఉపమంత్రులు, విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, దౌత్య ప్రతినిధులుకూడ విమానాశ్రయానికి విచ్చేశారు.

శ్రీమతి సిరిమావో భండారనాయకే అనధికార పర్యటనకై వచ్చినప్పటికీ, అధికారపూర్వకమైన గౌరవ లాంఛనాలన్నీ ఘనంగా జరుపబడినాయి. అనంతరం సైనిక వందనం జరిగింది.

శ్రీమతి సిరిమావో కుమార్తెలు కుమారి సునేత్రా, కుమారి చంద్రిక, ప్రైవేటు కార్యదర్శి, శ్రీమతి సిరిమావో సోదరుడు అయిన డాక్టర్ ఎస్. హెచ్. రత్వత్తే కూడా ఆమెవెంట వచ్చారు. ప్రధాని నెహ్రూ నివాసంలో వీరంతా అతిథులుగా వుంటారు.

భారత—సింహళ సమస్యలపై శ్రీ నెహ్రూతో చర్చింపదలచుకున్నారా అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా తాను కేవలం పుణ్యక్షేత్రాలను సందర్శించడానికి, విశ్రాంతి పొందడానికి వచ్చానని ఆమె తెలియజేశారు.

భారతదేశ పర్యటనలో తనపట్ల, తనపిల్లలపట్ల యీదేశ ప్రజలు చూపిన ఎనలేని సుహృద్భావానికి, ఆదరానికీ తాను ముగ్ధురాలనయానని ఆమె తమ సందేశంలో పేర్కొన్నారు. ఈ సందేశాన్ని ఆమె తరఫున సింహళం హైకమీషన్ కార్యాలయం వెలువరించింది. ఆ సందేశంలో యింకా యిలావుంది: "మన ఉభయ దేశాల మధ్య చిరకాలంగా వుంటున్న సాంస్కృతిక సంబంధాలు, నేను లంక ప్రధానిగా వుండేకాలంలో మరింత గాఢం కావాలని కాంక్షిస్తున్నాను. మీ ప్రధానిపట్ల, మీ దేశంపట్ల, సంస్కృతి పట్ల కీర్తిశేషులు నా భర్తకు వున్న గౌరవాభిమానాలే నాకూ వున్నాయి.

దేశంలో పవిత్ర బౌద్ధ క్షేత్రాలను భద్రంగా నిర్వహిస్తున్నందుకు భారత ప్రభుత్వానికి, నేను కృతజ్ఞత తెలియజేస్తున్నాను. ఈవిషయంలో బౌద్ధ ప్రపంచమంతా భారత ప్రభుత్వానికి కృతజ్ఞతతో వుంటుంది. జైహింద్ — జై శ్రీ లంకా."

గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ కొద్దిరోజులక్రిందట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థానకవి 'కవిసార్వభౌమ' శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారిని కలుసుకొని, ఆయన కుశలమడిగి తెలుసుకొంటున్న దృశ్యం (ఈ చిత్రాన్ని "ఆంధ్రప్రభ" ఇటీవలనే ప్రచురించింది)

శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి నిర్యాణం

(1 వ పేజీ తరువాయి)

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు తూర్పు గోదావరిజిల్లా ఎర్నగూడెమువద్దనున్న దేవరపల్లిలో జన్మించారు. వెలనాటి వైదిక బ్రాహ్మణులు. కౌశిక గోత్రికులు. తల్లి వెంకటసుబ్బమ్మ, తండ్రి వెంకటసోమయాజులు గార్లు. 1866 వ సంవత్సరంలో జన్మించారు.

చిన్నతనములోనే రాజమండ్రి చేరారు. రాజమండ్రిలో స్థిరనివాసము ఏర్పరచుకున్నారు. సుమారు 200 గ్రంథములు రచించారు. 1937 వరకు కవిరాజుగా విలసిల్లారు. తరువాత కవి సార్వభౌము లయ్యారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు కళాప్రపూర్ణ అను బిరుదు నిచ్చారు. ప్రభుత్వంవారు మహామహోపాధ్యాయ అనే బిరుదాన్ని యిచ్చి సత్కరించారు. చెళ్లపిళ్ల వెంకటశాస్త్రులుగారు పరమపదించిన తర్వాత మద్రాసు రాష్ట్రానికి ఆంధ్ర ఆస్థానకవి అయ్యారు.

శ్రీ శాస్త్రిగారికి పాలకొల్లు పురజనులు కనకాభిషేకంచేసి సత్కరించారు. రాజమండ్రి పౌరులు కాలికి స్వర్ణముతో చేసిన గండపెండేరము వేసి సత్కరించారు. బెజవాడలో చుండూరి వెంకటరెడ్డిగారు కవిసార్వభౌమునకు స్వర్ణ కిరీటము ధరింపచేసి పూజించారు. ఈమధ్యనే రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారుకూడా అప్పో నించి శాస్త్రిగారిని సమ్మానముచేసి ప్రెసిడెంట్ పతకం బహూకరించారు. శాస్త్రిగారు పొందని సమ్మానమంటూలేదు.

"తీరని నష్టం"

శ్రీ మాడపాటి హనుమంతరావు సంతాపం

హైదరాబాద్, డిసెంబర్ 29:— శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ఇలా సంతాపాన్ని వెలిబుచ్చారు : "ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి అస్తమయం దేశానికి తీరని నష్టం. అయిదు నెలలుగా వారు అనారోగ్యంగా ఉంటున్నారు. కోలుకుంటారని ఆశించాం. వారికి సాటైనవారు మరి ఒకరు లేరనే చెప్పాలి. పరమాత్మ వారి ఆత్మకు శాంతి చేకూర్పుగాక."

"మహావ్యక్తి"

శ్రీ రామానుజరావు బాష్పాంజలి

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ డి. రామానుజరావు ఇలా తెలియజేస్తున్నారు : "ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి నిర్యాణవార్త విని హృదయావేదనను పొందాను. గత పదిహేను సంవత్సరాలుగా వారిని నేను ఎరుగుదును. మహాభారతాన్ని తెనుగులో చక్కగా అనువదించారు. అనేక కావ్యాలూ, నాటకాలు రచించారు. వారి నిర్యాణంతో, పూర్వతరానికి చెందిన ఒక మహావ్యక్తి మనలను విడిచిపోవడం జరిగింది. ఇటీవలనే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి సభ్యులుగా ఏకగ్రీవంగా కో—అప్టు చేసుకోవడం జరిగింది. వారి కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను."

"ధన్యజీవి"

శ్రీ పింగళి లక్ష్మీకాంతం జోహార్లు

విజయవాడ, డిసెంబరు 29:— శ్రీ పింగళి లక్ష్మీకాంతం ఇలా అన్నారు : "శతవృద్ధు. బహుశతగ్రంథకర్త. కవిపండిత లోకంలో గణించిన తరానికి ప్రతినిధి. ముక్కోటి ఏకాదశిపూట పరమపదించారు. 'మానవుడు చేసిన సుకృతం మరణంలో తెలుస్తుం'దనే సామెత వుంది. ఆయన ఎంత సుకృతాత్ముడు గాకపోతే ఇటువంటి పుణ్యదినాన దివంగతులౌతారు. ప్రథమఆస్థానకవి శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రులుగారుకూడా ఇట్టి పుణ్యదినానే (మహాశివరాత్రినాడు) దేహం చాలించారు. కవులు పుణ్యం చేయడమంటే విశ్వశ్రేయస్సుకోరి కావ్యాలు వ్రాయడమే. ఆ వాఙ్మయరచనే వారికియశస్సును, లోకానికి శ్రేయస్సునూ కూరుస్తుంది. అతపోమహిమ వల్లనే వారికి పుణ్యప్రాప్తి, లోకానికి సన్మార్గోపదేశం జరుగుతుంది. వారు సృష్టించేవాఙ్మయం మాత్రం యథార్థంగా సత్కావ్య కలాపమే కావాలి. అసత్కావ్య కలాపం కాకూడదు. అసత్కావ్యరచనవల్ల లోకాన్ని తప్పుదారి పట్టించే కవుల వాఙ్మయ తపస్సు హిరణ్యాక్షాది రాక్షసరాజుల తపస్సువలె లోకనాశనానికి హేతువవుతుంది. కళాప్రపూర్ణ కృష్ణమూర్తి శాస్త్రులవారు ధర్మనిష్ఠాగరిష్ఠమైన చిత్తముతో భారత, భాగవత, రామాయణ, శంకరచరిత్రాది పరమపవిత్ర గ్రంథములను మాత్రమే సంకల్పించి, నిర్వహించి, లోకానికి ధర్మప్రబోధకాలుగా అర్పించి తమ వాఙ్మయ జీవితాన్ని సార్థకం చేసుకున్నారు. వారికి ఆంధ్రదేశంలో మూడుతరాల శిష్యప్రశిష్యులున్నారు. ఆ విద్యావంశమంతా ఆయన కటాక్షవృతవర్షంవల్ల వృద్ధిపొందినదే.

పండితులకి విద్యావంతులైన కవులకూ ఇతర వైభవా లెన్నివున్నా వాటి అన్నిటికంటే గణనీయమైన వైభవం శిష్యపరంపర. దాన్నిమించిన భాగ్యంలేదు. శిష్యులను స్వంతబిడ్డలవలె ఆదరించి విద్యాబుద్ధులు చెప్పి, తమంతవారినిచేసి వారి అభివృద్ధిని కనులారా చూసి ఆనందించిన మహాగురువులు పూర్వకాలంలో చాలామంది వుండేవారు. ఇప్పుడు కొద్దిమంది వున్నారు. వారిలో శ్రీ కవిసార్వభౌములు ఒకరు. గనుక అన్నివిధాలా పరిపూర్ణ జీవితం గడిపి ధన్యులైన శాస్త్రిగారిని స్మరించి స్మరిస్తూ మనం ఆనందాశ్రువులు రాల్చాలిగాని, దుఃఖాశ్రువులు రాల్చకూడదు.

"యశశ్శరీరులు"

శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు సానుతాపం

శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు ఇలా అన్నారు: "మహామహోపాధ్యాయులు, కళాప్రపూర్ణులు, ఆంధ్రప్రభుత్వ ఆస్థానకవులు, మాకు పరమగురువులు శ్రీ కృష్ణమూర్తి శాస్త్రులవారు తొంబదినాలుగేండ్ల పండువయసున రాలిపోయినారు. వారు ధన్యజీవనులు. కవియైనవాడు పొందదగిన సమస్త గౌరవాలూ వారు పొందారు. సకల భోగములు అనుభవించారు. పూర్వాంధ్ర మహాకవులందరూ కలిసి చేసిన పనిని వారొక్కరే చేయ కలిగారు.

ఎన్ని బిరుదములు వారిని వరించినను కవిసార్వభౌములు అనే బిరుదు వారికి ప్రియతమము. శ్రీనాథ కవిసార్వభౌములు శ్రీ శాస్త్రులవారికి గురుస్థానం. ఆ కవిసార్వభౌముని వలెనే. మన శాస్త్రులవారును అనేకరాజాస్థానములు దర్శించి అనేక పండిత వివాదములందు గడిదేరి, అనేక భోగములు అనుభవించు కేగాక "బొమ్మసల్లెను కొట్టేరిన" కథను తమయందును సార్థకమొనర్చుకొనిరి. శ్రోత్రియ కుటుంబమునందు జన్మించి శ్రుతులు అధ్యయనం చేయుటేగాక శ్రౌతప్రక్రియయందు కూడ శాస్త్రులవారు ప్రవీణత నార్జించిరి. పూర్వ మహాకవుల కోవలో వారు చిట్టచివరివారు. వారితో ఒక శకం అంతరించిపోయింది.

శాస్త్రులవారు ఒకింత శ్రమకోపులని పేరు పడినను, వారి హృదయం దయార్ద్రం. అంతటి అమాయకులు అవ్యాజదయాస్వభావులు, కవులలో మరి కానరారు. మొన్న మొన్ననే గవర్నరు శ్రీ శాస్త్రులవారిని దర్శించిరని, ఆంధ్రశారదకు అపురూప గౌరవం కలిగిందనీ, ఉప్పొంగిపోయాం. ఇటీవలనే శాస్త్రులవారి పుట్టినరోజు పండుగ కూడా అతివైభవముగాజరిగింది. వారి నూరేండ్ల పండుగకూడా చూడగలం ! అనుకున్నాం. ఆంధ్ర ప్రభుత్వమూ, భారత ప్రభుత్వమూ, ఆంధ్ర ప్రజా, శాస్త్రులవారియెడ తమకుగల గౌరవాదులను పెక్కుభంగుల తమవరకే చూపెట్టుకున్నవి. వారిని మనం క్రొత్తగా గౌరవించగలిగింది లేదు. శ్రీ శాస్త్రులవారి నివాస భవనము ప్రభుత్వం శాస్త్రులవారి పేర నిరస్థాయిగా తగురీతిని కాపాడవలెనని శాస్త్రులవారు కోరుచుండిరి. వారి ఈ పరమ కాంక్షను ప్రభుత్వం నెరవేరిస్తే, ఆంధ్ర సరస్వతి సంతోషిస్తుంది. శాస్త్రులవారుతాముసంపాదించిన గండపెండేర, కనక కంకణ కిరీటాది బిరుదులన్నీయు ఈవరకే ఆంధ్ర విశ్వవిద్యాలయమున పదిలపరచు ఏర్పాటు చేయనే చేసిరి. ఇంకనూ అముద్రితములైన గ్రంథములు ఉన్నచో వానిని ప్రచురించే భారంకూడా ఆంధ్రప్రజలపై వుంటుంది. శాస్త్రులవారు దివంగతులయ్యూ యశశ్శరీరంతో శాశ్వతులు. "నాస్తి తేషాం యశఃకాయే జరామరణజం భయం."

శ్రీ గూడూరి నమశ్శివాయ సంతాప ప్రకటన

శ్రీ గూడూరి నమశ్శివాయ ఇలా వ్రాస్తున్నారు : వేంకట శాస్త్రులుగారు చెప్పినట్లు శ్రీపాద వారు ఒట్టి అమాయకులు. ఒకసారి బెజవాడ పురజనులు సన్మానం చేశారు శ్రీపాదవారికి రామ్మోహన లైబ్రరీలో. అప్పుడు మాస్టర్ అంజి ఇల్లా అన్నారు:

"మీరు సమ్మానంచేసి ఇవ్వబోయే ధనం వారి చేతిలో పెట్టండి. శాస్త్రిగారికి యివ్వకండి. శాస్త్రిగారికి ఇస్తే ఆ కాస్తా ఇక్కడే ఇప్పుడే ఎవ్వరికో దానధర్మాలు చేసివేస్తారు. ఆయనకు లేకపోయినా, లేదన్నవాణ్ణి చూస్తే ఆయన భీరపడతారు."

ఈ విషయము అక్షరాలా నిజం. శాస్త్రిగారు అప్పుచేసికూడా చాలా దానధర్మాలు చేశారంటే అతిశయోక్తి కాదు. డబ్బు యివ్వటమేకాదు. నిత్యము ఇంటికి వెళ్ళినవారికి ఎవ్వరికీ లేదనకుండా అన్నదానంచేసేవారు. ఒకపర్యాయం 1940 లో అనుకుంటా శ్రీపాదవారికి చెళ్లపిళ్ల వారికి పెద్దతగాయిదాలు వచ్చాయి. 'చెళ్లపిళ్ల వారి చెరలాటము' అన్న గ్రంథం రచించారు శ్రీపాదవారు. 'జయంతి' అనే గ్రంథం సమాధానంగా వ్రాశారు వేంకటశాస్త్రిగారు. ఈ తగాయిదా పెచ్చుపెరిగిపోయింది. కాగితాలవల్ల తగాయిదా తీరేటట్లు కన్పించలేదు. వేంకటశాస్త్రిగారు స్వయంగా శ్రీపాదవారిఇంటికి వెళ్లారు. ఈ తగాయిదా ఇంతటితో ముగింపు చేసి మనం అన్యోన్యంగా వుండాలి అని చెప్పుటకొరకుగా వెళ్లారు. వేంకటశాస్త్రిగారిని చూచీ చూడటంతో లేచివచ్చి కౌగిలించుకొని శిష్యుణ్ణి ఆశీర్వదించి "వేంకటశాస్త్రీ! సమయానికి వచ్చావు. ఈ దినం మనిద్దరం కలిసి భోజనం చేయాలి. లే" అన్నారు. వేంకటశాస్త్రిగారు ఆశ్చర్యపోయి "మన తగాయిదాలనుగూర్చి మాట్లాడటానికి వచ్చాను. ఇప్పుడుకాదు భోజనం" అంటే "నీవు ఇప్పుడు భోజనంచేయకపోతే నీతో మాట్లాడేదేలేదు" అన్నారు. అప్పుడు శాస్త్రిగారు శ్రీపాదవారింట భోజనంచేసి తగూ పరిష్కారం చేసుకున్నారు.

ప్రభుత్వమువారుమహామహోపాధ్యాయబిరుదు యిస్తే వేంకటశాస్త్రిగారు "నేను మహామహుణ్ణి నాకు ఉపాధ్యాయులు శ్రీపాదవారు. అందువల్ల మహామహోపాధ్యాయ బిరుదు అక్షరాలా వారికి తగివుంది అని వ్రాసారు. అది చూచిన శ్రీపాదవారు ఆ బిరుదు నాకు వద్దంటె వద్దని చాలా రోజులు వరకు ఆ బిరుదాన్ని ఉపయోగించనేలేదు.

శాస్త్రిగారు కళావతిఅనే ముద్రాక్షర శాలను నెలకొల్పారు. గౌతమి, వజ్రాయుధం, మానవసేవ, వందేమాతరం అను పత్రికలను నెలకొల్పి, వాటిని అతి సమర్థతతో పరిపాలించారు.

శాస్త్రిగారి సాహిత్య లోకంలో అతి ప్రసిద్ధి పొంది తారామండలాని కెగసింది బొబ్బిలియుద్ధమనే చారిత్రకనాటకం. ఈ నాటకం కొన్ని వేల పర్యాయాలు ఆంధ్రలోకంలో ప్రదర్శింపబడింది.

ధన్వంతరి చరిత్రను అనే గ్రంథం రచించారు. దానిని పాలకోడేటి వెంకటకృష్ణారావుగారికి అంకితం చేయ సంకల్పించారు. ఇంతలో కృష్ణారావుగారు పోయారు. అసంపుల ఎడ్లో అప్పించుకుని, మా కందుకూరి సుబ్బారావు గారివద్దకు చేరింది. దానిని క్రిందటి సంవత్సరం అచ్చు వేయించారు. ఏలూరు ధన్వంతరి దేవాలయములో ధన్వంతరి స్వామికి అంకితం చేశారు. ఆ గ్రంథం అచ్చుకాకపూర్వం ఒకసారి నేనే కలిసి, యీ విషయం చెప్పి, గ్రంథం అచ్చువేస్తామన్నాను, ఆ గ్రంథము అచ్చువేసుకోవేవానికి పర్మిషను యిమ్మని కోరాను. ఒకసారి ఆ గ్రంథం నా కిప్పిస్తే, చూచి, సరిదిద్ది యిస్తాను, ఏలూరు ధన్వంతరి స్వామికి అంకితం చేస్తాను అన్నారు. ఆ గ్రంథం వారిచేతికి యివ్వడానికి మన పొస్సిలేదు. కందుకూరి వెంకట సుబ్బారావుగారు దానిని అచ్చు వేయించారు. కృతిసమర్పణసభమాత్రం జరుగకుండానే దివి కేగారు.

ధన్వంతరి చరిత్రలోకి సేకరించిన విషయములు ఎక్కడివో చెప్పలేను. ఎన్నో పురాణములు తిరుగవేసి సేకరించారు. అద్భుతమయిన చరిత్ర వ్రాశారు. వైద్యలోకానికి ఆ గ్రంథం అమృతఘుటిక అనే చెప్పాలి.

శ్రీపాదవారినిగూర్చి చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు వ్రాసిన పద్యాలుకూడా వ్రాసి ముగిస్తాను.

కాటవరం గ్రామమున్నప్పుడు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రులుగారు సుమారు నాకప్పుడు 2, 3 సంవత్సరములు పెద్దవారు. నిర్వ్యాజమైన ప్రేమతో అబ్బాయీ, నీ వీ వూరువస్తే నీకు చదువు చెప్తానని అన్నారు. గురువుగారి ప్రేమాతిశయంచేతనేమి, మా మేనత్తగారి వూరు అవటం చేతనేమి ఆవూరు నాకు పొరుగూరనిపించలేదు. కృష్ణమూర్తి శాస్త్రుల్లగారివద్ద కుమారసంభవంలో వకటి, మూడు, అయిదు సర్గలు; మేఘసందేశంలో పూర్వభాగం కొంత వరకున్నూ చదవడమే కాకుండా వారితోను వారి సహాధ్యాయులైన మధిర సుబ్బన్న దీక్షితులు గారితోను లక్షణవిషయాలు చర్చించుకోవటం వల్ల లక్షణజ్ఞానం కూడా సంపాదించుకొన్నట్టయింది. పైగా చదరంగం నడకలేకుండా కొంతవర కాటలోకూడా ప్రవేశం శ్రీపాద గురువులే నాకు కలిగించారు." అని వ్రాశారు. దీనిని బట్టి గురుశిష్యులు తగాదా లాడుకొన్నా వారి ఉభయులకు వుండుకున్నా అవ్యాజమైన ప్రేమ అపారమని వెల్లడి అవుతోంది.

శ్రీ శ్రీపాదవారికి రాజమండ్రిలో శ్రీ చెళ్లపిళ్ల వారు గండపెండేరం తొడిగినపుడు శ్రీపాదవారిని యీక్రింది విధంగా ప్రశంసించారు.

అనితర సాధ్యమైన భర
తాన్వయపుణ్యకథ న్ధ్రతెల్గు జా
నను వెలయించినా రుభ్యగురు
ఇంత్రీలి కవిసార్వభౌముడో
తన యొకకేలిమీదుగనె
తత్కృతినిర్వహణంబొనర్చి పొం
చెను, గదిగండపెండెరము
చేతికొనంగుడు మొక్కొ,కాలికో!

శ్రీపాదవారి ఆత్మకు శాంతి, వారి కుటుంబానికి నా సానుభూతి తెల్పుతూ ముగిస్తున్నాను.

శ్రీ గిడుగు సీతాపతి సంతాపం

హైదరాబాద్, డిశంబర్ 29 :— శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి అస్తమయంతో ఆంధ్ర సాహిత్యాకాశం నుండి ఒక ఉజ్జ్వలతార రాలిపోయినదని ప్రసిద్ధ వ్యావహారిక భాషావాది శ్రీ గిడుగు సీతాపతి తమ సంతాపం ప్రకటించారు.

భాషావిషయంకంగా ఆయనతో భేదాభిప్రాయాలున్నా ఎందరినో కవులను మెచ్చుకొని ప్రోత్సహించడం శ్రీ శాస్త్రిగారి లక్షణమని శ్రీ సీతాపతి అన్నారు.

శ్రీ శాస్త్రిగారు పైకి ఉగ్రులుగా కనిపించినప్పటికీ ఆయన హృదయం నవనీతం వంటిదని, ఎంత ఆగ్రహించుకొన్నప్పటికీ అంతలోనే మరచిపోయి ఆదరిస్తుండేవారని శ్రీ సీతాపతి అన్నారు. 1923 లో ఒకసారి తాను శ్రీ శాస్త్రిగారి వాదాన్ని విమర్శిస్తూ పద్యాలు వ్రాసి ప్రచురించిన తర్వాత కొన్నాళ్లకు రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో వారిని కలిసికొనగా శ్రీ శాస్త్రిగారు ఆగ్రహావేశంతో ఇలా అన్నారు: "నిన్ను నేను ఏమిచేయాలో తెలుసునా?"

అంతట నేను దగ్గరకువెళ్లి 'మీ వజ్రాయుధంతో పొడవండి' అనగానే వారు ఆదరంతో అప్యాయతతో ఆశీర్వదించారని శ్రీ సీతాపతి చెప్పారు.

శ్రీ శివశంకరస్వామివారిసందేశం

హైదరాబాద్, డిసెంబరు 29: మహాపండితులు, ప్రసిద్ధ కవులూ అయిన శ్రీ శివశంకర స్వామివారు శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి మృతిపట్ల సంతాపం తెలుపుతూ ఇలా అన్నారు: "శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి మరణవార్త నాకెంతో విచారం కలిగిస్తున్నది. ఆయన నూరు సంవత్సరాలు జీవిస్తారని ఆశించాను.

శ్రీ శాస్త్రిగారితో నాకు వ్యక్తిగతంగా సన్నిహిత పరిచయం వున్నది. ఆయనను నేను ప్రథమం సందర్శించినప్పుడు మేమిరువురమూ పరస్పరం గీర్వాణభాషలో ప్రసంగించుకొన్నాము. ఆపిదప నేను వ్యవహారిక భాషావాదినని తెలిసి ఆయనసన్నట్ల కొంత వైముఖ్యం వహించారు. మూడవసారి మేము కొన్నప్పుడు, ఆయన నన్ను ఆప్యాయంగా కవుగిలించుకున్నారు. నా సాహిత్యకృషినీ, నా విజ్ఞాన సంపత్తినీ ఎంతో ప్రశంసించారు. శ్రీ శాస్త్రిగారు నిరాడంబర హృదయులు.

అస్థానకవి స్మారకసభ

విజయవాడ, డిసెంబరు 29:— ఈ నెల 30 వ తేదీ సాయంత్రం 5—30 గంటలకు విజయవాడ దివ్యజ్ఞాన సమాజ మందిరంలో శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి స్మారకసభ ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారి అధ్యక్షతను విజ్ఞానసమితి ఆధ్వర్యమునజరుగును.

హైదరాబాద్, డిసెంబరు 29:— ఆంధ్రా సర్కిల్ పోస్టుమాస్టరు జనరల్‌గా శ్రీ మార్కస్ డెలిమా విన్న శ్రీ జి. ఆర్. గుప్తా నుండి ఛార్జి అప్పగించుకున్నారు. శ్రీ గుప్తాను ఢిల్లీ టెలిఫోన్సు జెనరల్ మేనేజరుగా నియమించారు.

శ్రీ డెలిమా ఢిల్లీలో ఇంతవరకు టెలిగ్రాఫ్ డిప్యూటీ ఛీఫ్ ఇంజనీరుగా పనిచేశారు.

బెల్జియం రాజధానిలో సమ్మె తీవ్ర విజృంభణ

బ్రెస్సెల్స్ వీధులలో ప్రదర్శనలు : ప్రధానిని ఉరితీయాలని నినాదాలు

స్పెయిన్‌లో విలాసయాత్ర జరుపుతున్న బెల్జియం రాజు స్వదేశానికి రాక

బ్రెస్సెల్స్, డిసెంబర్ 29:— సమ్మె తీవ్రరూపం దాల్చిన వార్తలు విని, వివాహానంతరం భార్యతో సహా స్పెయిన్‌కు విలాస యాత్రకు వెళ్ళిన బెల్జియం రాజు బదోయిన్ తన విలాస యాత్రను హఠాత్తుగా అపుచేసుకుని రాజధానికి నేడు తిరిగి వచ్చారు. రాజధాని బ్రెస్సెల్స్‌లో సమ్మె తీవ్రతరంగా సాగుతూవుంది. వేలాది మంది ప్రదర్శకులు నగరవీధులలో ఊరేగింపు సాగిస్తూ దుకాణాల అద్దాలను రాళ్ళతో పగలగొట్టసాగారు. ప్రధానిని ఉరితీయాలని నినాదాలు చేసారు.

రాజధాని వీధులలో, ఉత్తర దక్షిణ దిశలనుంచి రెండువూరేగింపులు ఒకే పర్యాయంబయలుదేరాయి. ప్రదర్శకులు ప్రధానికీ, ప్రభుత్వ వ్యయకర్తన చరలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

గుడ్డటోపీలు ధరించిన ప్రదర్శకులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ బ్యాంకుల కిటికీల అద్దాలను, దుకాణాల కిటికీల అద్దాలను పగులకొట్టారు.

1960 లో బియ్యం సరఫరా

విజయవాడరైల్వేడివిజన్‌లో వాగన్లసప్లయిలో అభివృద్ధి

విజయవాడ, డిసెంబరు 29:— బియ్యం సరఫరా విషయంలో విజయవాడ రైల్వే డివిజన్ ఈ సంవత్సరం ఒక కొత్త రికార్డును స్థాపించింది. గత సంవత్సరం దక్షిణ రైల్వేలోని విజయవాడ డివిజన్‌నుంచి బ్రాడ్‌గేజిపై 600 వ్యాగన్లు, మీటర్ గేజిపైన 500 వ్యాగన్లు బియ్యం మాత్రమే తరలించగా, ఈ సంవత్సరం జనవరినుంచి డిశంబరు 20 వ తేదీ వరకు బ్రాడ్‌గేజిపైన 10,428 వ్యాగన్లు, మీటర్‌గేజిపైన 6,556 వ్యాగన్లు బియ్యం సరఫరా చేయబడ్డాయి.

నవంబరు, డిశంబరు నెలలలో వర్షాల వలన ఇబ్బందులు కలిగినప్పటికీ , బియ్యం సరఫరాకు రైల్వే ప్రయాణీకులకంటె ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడింది.

విజయవాడ స్టేషన్‌కు చేరే వ్యాగన్ల సంఖ్య ఇక్కడనుంచి బయలుదేరే వ్యాగన్ల సంఖ్యకూడ ప్రతిరోజు 500 నుంచి 600 వరకు పెరిగింది.

కాటంగాలో లుండులా సేన

150 మైళ్లు చొచ్చుకు వచ్చినదట

లియోపోల్డ్‌విల్లీ, డిసెంబరు 29:— లుముంబా అనుకూలుడైన జనరల్ లుండులా సైనికులు రెండువందలమంది కివూనుంచి కాటంగాలోనికి 150 మైళ్లు చొచ్చుకు వచ్చినట్లు ఇక్కడికి చేరిన వార్తలు తెలియజేస్తున్నవి. కాటంగాలోని శ్రీ మోయిసే షోంబే ప్రభుత్వాన్ని పడగొట్టడానికై పోరాడుతున్న బలుబాత్ జాతి వారితో కలవడానికై ఈ సైన్యం ఇలా చొచ్చుకు వచ్చింది.

శ్టాన్లీవిల్లీలో పనిచేస్తున్న బాలుబాకత్ తాత్కాలికప్రభుత్వం తనకు బలాన్ని సమీకరించుకొనడానికై ఉత్తర కాటంగాలోనికి తరలి వస్తున్నట్లుకూడా తెలుస్తున్నది.

కివూరాష్ట్ర రాజధానియైన బుకావూలో ఉద్రిక్తత ప్రబలుతున్నది. మానభంగాలు, యూరపియన్‌ల అరెస్టులు చెదురుమదురుగా జరుగుతున్నట్లు మిత్రరాజ్య సమితి కార్యాలయానికి వార్తలు వచ్చినవి.

ఇలియో రాజీనామా

జనవరినుంచి కాంగో పరిపాలన అంతా తామే నిర్వహించడానికిగాను కర్నల్ మొబుటూ నియమించిన పాలకమండలి సన్నాహాలు జరుపుతున్నందువల్ల, శ్రీ పాట్రిస్ లుముంబా స్థానంలో ప్రధానిగా ప్రెసిడెంట్ కసావుబూచే నియమించబడిన శ్రీ జోసెఫ్ ఇలియో తన పదవినుంచి వైదొలగడానికి సిద్ధపడుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నిన్నను జరిగిన సమావేశ సందర్భాన పాలకమండలితో జరిగిన వివాదంలో శ్రీ ఇలియో ఓడిపోయినట్లు అభిజ్ఞవర్గాలవారు తెలియజేస్తున్నారు.

పాలకమండలితో ఒప్పందానికి రానిపక్షంలో శ్రీ ఇలియోను సైన్యం బలవంతపెడుతుందని కర్నల్ మొబుటూ బెదిరించినమీదట ఆయనపైన ప్రెసిడెంట్ కసావుబూకే ఆధీనమైనట్లు ఈ వర్గాలవా రన్నారు.

కాంగోలో మంత్రులు ఇంతకు పూర్వం నివసిస్తున్న ఇళ్లలోనికి పాలకమండలిసభ్యులు చాలామంది గత రెండురోజులలోను మారారు.

నూతన రాజకీయవ్యవహారవల్ల రాబోయే కొద్ది వారాలలో దేశంలో మళ్లీ కల్లోలం చెలరేగవచ్చునని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, డిసెంబర్ 29:—

నేటి ఓపెనింగ్	32.17
నేటి క్లోజింగ్	32.13

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు! బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!! లెప్రిసిన్ అమోఘ ఔషధము!!! వివరములకు గ్రంథే రఘురామ గుప్త అమరవ్యక్తి పోడక్ట్స్

గరీబ్ — సహకార గృహవసతి



ఎస్టేట్ ఆఫీసులో నీకు కొందరు పెద్దమనుష్యులు హితులున్నారుగా: సేవారాంసంగతి కొంచెంఆలోచించమని చెప్పు. వారి సొసం; ఖాస్తు పెట్టి సంవత్సరాలు గడిచాయి. అతని కేటాయింపు విషయంలో అతను దర నీకు ఇంత శ్రద్ధ ఎందుకు? అతనికి ప్రభుత్వం నిర్మించినగృహం ఇప్పిస్తే, అతడు ఇప్పుడు వుంటున్న ఇంట్లో మనం వుండవచ్చు.

హైస్పీడ్

ఆర్. ఎస్. మొనీ
228 గోవిందప్పనాయక్‌వీధి, మద్రాసు-1.



పగలంతా సువాసనలు వెదజల్లుతూ నవనవోన్మేషంగా ఉండటానికి

ప్రెసిడెంట్ టాల్కంపౌడరు వాడండి
రథోడ్ ట్రేడింగ్ కంపెనీ, సౌకార్‌పేట, మద్రాసు.1-
RTZ-379

వారికి గ్రిమాల్ట్స్ సిరప్ యివ్వండి



ఈ.. దగ్గు ఎంత త్వరగా పోతుందో చూడండి

గ్రిమాల్ట్స సిరప్ అంత మంచికే వాడండి పేరు పొందిన దగ్గు మందు. ఎంత కాలము నుండి ఉన్న దగ్గు అయినా యీ సిరప్ యొక్క శక్తివంతమైన అయినా నివారణాయమైన క్రియతో పక్వంగా మైన వ్యసనత లేకూరుతుంది.
మీరు దగ్గు, రొంప, శిరోవాతము లేక రొమ్ము పడి శ్వాస నొప్పి వాటితో బాధపడుతూ ఉంటే గ్రిమాల్ట్స్ కాఫ్ సిరప్ వాడి దగ్గు ఎంత త్వరగా పోతుందో చూడండి.

The Famous Grimault's Syrup



మైసూరు ఎలెక్ట్రో కెమికల్ వర్క్సు లిమిటెడ్, బెంగుళూరు-3
సేల్సు-సర్వీసు స్టేషను, 13, వెస్టుకాట్ రోడ్డు రాయపేట - మద్రాసు-14.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నిక

రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితా

పాట్నా, డిసెంబరు 29:— రాంచి, గయ, పాట్నా, దర్భాంగ, పలామ జిల్లాలలో కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికలకు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్ల జాబితాకు తుదిరూపం ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసరు అయిన శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్నరాత్రి పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఈ జాబితాను ఏకగ్రీవంగా అంగీకరించిందన్నారు.

గుజరాత్‌లో నూనె శుద్ధి కర్మాగారం

నెలకొల్పడం ఖాయమని శ్రీ మాలవీయా ప్రకటన

అహమదాబాదు, డిసెంబరు 28:— గుజరాత్ రాష్ట్రంలో ఒక నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పగలమని కేంద్ర నూనె గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయా నిన్న యిక్కడ ప్రకటించారు. గుజరాత్ అవసరాలను తీర్చిన తరువాత మిగిలిన నూనెను మాత్రమే ఇతర రాష్ట్రాలకు తరలించడం జరుగుతుందని ఆయన హామీ యిచ్చారు.

గుజరాత్‌లో నూనెశుద్ధి కర్మాగారం నెలకొల్పే విషయం గురించి, నూనె గొట్టాలను ఏర్పరచే విషయం గురించి కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని వివరించాలని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ జీవరాజ మెహతా విజ్ఞప్తిని పురస్కరించుకొని, శ్రీ మాలవీయా పై ప్రకటన చేశారు. నూనె శుద్ధి కర్మాగారం నెలకొల్పడం మాత్రం ఖాయమని, ఎంతనూనె లభించగలదో తెలిసిన్మాటనే దాని కనుగుణంగా నూనెశుద్ధి కర్మాగారం నెలకొల్పడం జరుగగలదని శ్రీ మాలవీయా చెప్పారు.

తపాలాశాఖ ఎక్‌స్ట్రా సిబ్బంది

అలవెన్సు నిర్ణయం

ఢిల్లీ, డిసెంబరు 28:— తంతితపాలా ఎక్‌స్ట్రా సిబ్బంది దాదాపు 1,25,000 మంది ఉన్నారు. విచారణసంఘ సిఫార్సుల ననుసరించి భారతప్రభుత్వం చేసిన నిర్ణయాలు ఇటీవల ప్రకటించారు.

ఇతర వృత్తులలో ఉన్నవారు ఈ శాఖలో పని చేసినందుకు కొంత డబ్బు ఇవ్వడం ఎక్కువగా గ్రామ సీమలో అమలులో ఉంది.

విచారణసంఘం చేసిన దాదాపు అన్ని సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. ప్రభుత్వం చేసిన నిర్ణయాలు 1959 జులై 1 వ తేదీనుంచి అమలులోకి వస్తాయి. ఈ నిర్ణయాలు అమలులో పెట్టినందువల్ల దాదాపు రు 50 లక్షలు అదనంగా సాలకు ఖర్చవుతాయి.

ఎక్‌స్ట్రా డిపార్ట్‌మెంటల్ బ్రాంచి పోస్టు మాస్టర్ల ఎలవెన్సు రు 13 ల నుంచి రు 35 ల వరకు సంఘం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది. కాని వీరికి ప్రస్తుతం రు 12 లు కరువుభత్యంగా ఇస్తున్నారు. ఈ కరువుభత్యాన్ని రు 25 లు మొదలు రు 47 ల వరకు మొత్తం అలవెన్సుతో కలిపి వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఈ మొత్తపు అలవెన్సు రు 22 ల నుంచి రు 37 వరకు ఉంది.

పనినిబట్టి ఈ మొత్తం నిర్ణయించాలని సంఘం సూచించింది. ఈ నిర్ణయం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాలని కూడా సంఘం సూచించింది. ఈ సూచనలను ప్రభుత్వం ఆమోదించింది.

ఇక సబ్ పోస్టుమాస్టర్లకు రు 52 లు మొదలు రు 72 ల వరకు వస్తుంది. ప్రస్తుతం వీరికి రు 37 ల నుంచి, రు 67 ల వరకు ఇస్తున్నారు.

స్టాంపువెండర్లు

ఎక్‌స్ట్రా డిపార్టుమెంటల్ స్టాంపువెండర్లకు వారు అమ్మే స్టాంపులపై కమిషన్ ఇవ్వాలని సూచించారు. ఈ పద్ధతి నిర్ణయించే లోపల నెలకు రు 32 లు మొదలు 47 వరకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ తరగతి సిబ్బందికి కనీస అలవెన్సు ఇంతవరకు నిర్ణయించలేదు. వీరిలో నూటికి 40 మందికి ఇప్పుడు నిర్ణయించిన కనీస అలవెన్సు ముట్టడంలేదు.

కనీస నిర్ణయంలేని ఇతర తరగతులకు ఇప్పుడు రు 20 లు అలవెన్సుగా నిర్ణయించారు. ఈ తరగతిలో కొంతమందికి నెలకు రు 13 లు (కరువుభత్యం రు 12 లతో సహా) ఇప్పటివరకూ వస్తూ వుండేది. ఇప్పటి నిర్ణయం ప్రకారం వీరికి రు 20 ల నుంచి రు 42 ల వరకు వస్తాయి.

కనీసం రు 24 లు ఉండాలని సంఘం సిఫార్సు చేసింది. కాని ప్రభుత్వం రు 20 గా నిర్ణయించింది. రోజుకి రెండుగంటలలోపు పనిచేసేవారికే ఈ నిర్ణయం వర్తిస్తుంది.

టపా మోసేవారికి, రన్నర్లకు, డెలివరీ ఏజెంట్లకు, ప్యాకర్లకు, జవాన్లకు కనీస అలవెన్సు రు 24 లు.

సైకిల్ రిక్షాలను రద్దు చేయరాదని విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 28:— "కాకినాడ మీదుగా రైల్వే మెయిన్‌లైను మళ్ళించడానికి ప్రతిపాదనలను కేంద్రానికి సిఫారసు చేయాలి" అని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రాన్ని తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పట్టణ ప్రయాణికుల సంఘం తరుపున శ్రీ పెనుగొండ వీరభద్రరావు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు సమర్పించారు.

కాకినాడ సైకిలు రిక్షాల యజమానుల సంఘం తరుపున ఎ. వెంకటరావు, సి. వెంకటరావు, ఎ. వెంకటరత్నం గారలు నిన్న రాత్రి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకూ, మంత్రులు శ్రీ అల్లూరి శ్రీ పద్మంరాజులకు విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ఆంధ్రలో సైకిలు రిక్షాలు కొనసాగనివ్వాలని, కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేయ్యాలని కోరారు. మంత్రులు ఈ విషయాన్ని శ్రద్ధగా పరిశీలిస్తామని హామీ యిచ్చారు. (ఐ. వి.)



పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ వై. ఎమ్. సర్దార్‌ఖాన్ ఇటీవల ఏలూరులో జిల్లా పంచాయతీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల చర్చాగోష్ఠిని ప్రారంభించినప్పటి చిత్రం. సభకు అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఏ. బాపినీడు (ఎమ్. ఎల్. ఏ.)ను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు

నదీజలాల ఒప్పందంపై మహారాష్ట్ర, మైసూర్‌ల వాదన

:x:

అంతరరాష్ట్రీయ చట్టానికి పూర్తిగా భిన్నమైనదని తెన్నేటి విశ్వనాథం వ్యాఖ్యానం

రాజమండ్రి, డిసెంబర్ 28:— కృష్ణా గోదావరి నదీజలాల విషయమై మహారాష్ట్ర మైసూర్ రాష్ట్రప్రభుత్వాలు లేవదీస్తున్న వివాదం, అంతరరాష్ట్ర నదీజలాల వివాదచట్టంలోవున్న "వివాదం" అనే పదనిర్వచనకు పూర్తిగా భిన్నమైనదని, కాగా ఈ చట్టంలోగల షరతులను ఊతగా గొని, ఈ వివాదాన్ని కేంద్రప్రభుత్వం పరిష్కరించాలని సూచించడం అసంగతమని ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నే డిచ్చట పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ స్పష్టీకరించారు.

అంతర రాష్ట్ర నదీజలాల వివాద చట్టంలో గల షరతులను తేటపరుస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం యిలాగ వ్యాఖ్యానించారు: "ఒక ఒడంబడిక అంటూ లేనపుడు యీ చట్టం ప్రసక్తికి వస్తుంది. లేదా ఆ ఒడంబడిక అంతరార్థాన్ని పురస్కరించుకొని ఏమైనా వివాదం వస్తే దీని ప్రమేయం వుంటుంది. ఈ రెండూ లేనపుడు యీ చట్టంప్రమేయం కలుగనే కలుగదు. కృష్ణా గోదావరి నదీజలాల ఒడంబడిక అంటూ ఒకటి ఉన్నది కనుక మొదటి సూత్రం దీనికి వర్తించదు. ఇక రెండవ సూత్రం దీనికి అనువర్తిస్తుందా అంటే అందుకు అవకాశం లేదు. ఏమి అంటే మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు ఒడంబడికను పురస్కరించుకొని కాని, లేదా దాని అర్థాన్ని పురస్కరించుకొనికాని వివాదాన్ని లేవదీయడం లేదు. కుదిరిన ఒక ఒడంబడికను కుదరనట్లుగా పరిగణించాలని అవి వాదిస్తున్నాయి. అనగా ఒడంబడిక శాసనరూపమన్నది లేనేలేదని అంగీకరించమని ఆ ప్రభుత్వాల వాదన. అతిజాగరూకతతో అవి తూచిన పదప్రయోగంతో కూడిన ఒక ఒడంబడిక ప్రభుత్వాన్ని కేవలం, చిత్తు కాగితంవలె భావించి, తమకు అనుకూలంగా మార్చవలసినదిగా ఏ నాగరిక ప్రభుత్వమూ కోరజాలదు.

శ్రీ భక్తవత్సలం వ్యాఖ్య

ఆంధ్రమంత్రుల కృతజ్ఞత

తణుకు, డిసెంబర్ 26:— తణుకు తాలూకా మండలి గ్రామంలో ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్ల దృష్టికి విలేఖరులు మద్రాసుమంత్రి శ్రీ భక్తవత్సలం బెంగుళూరు విమానాశ్రయంలో గోదావరి, కృష్ణానదీ జలాల ఒప్పందంపై ఆంధ్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ, 1951 సంవత్సరములోని ఒప్పందం న్యాయమనీ, అమలు జరుపవలసినదేననీ, మార్పునవసరం లేదనీ ఖండితంగా చెప్పినందులకు శ్రీ భక్తవత్సలానికి ఆంధ్ర ప్రజల తరఫున ఆంధ్రప్రభుత్వం తరఫున కృతజ్ఞతను మంత్రులు ప్రకటించారు.

పట్టణ స్వతంత్రపార్టీ ఎన్నికలు

విజయవాడ, డిశంబరు 26:— పట్టణ స్వతంత్రపార్టీ సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. శ్రీ తుమ్మలపల్లి జగన్నాథం అధ్యక్షత వహించారు. నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ జగన్నాథం, ఉపాధ్యక్షులుగా శ్రీ సి. హెచ్. దీక్షానారాయణ, అయ్యదేవర చంద్రమౌళీశ్వరరావుగార్లు, కార్యదర్శిగా శ్రీ జి. ఆర్. కె. ఆర్య ఎన్నికైనారు.

దక్షిణమండలం అంతర్ విశ్వకళాపరిషత్తు క్రికెట్టు

మద్రాసుజట్టుచే 4 వికెట్లకు 335 పరుగులు

మైసూరు, డిశంబర్ 28:— దక్షిణ మండలపు అంతర్ విశ్వకళా పరిషత్తు నేడిక్కడ తుది పోటీలో ఆట పూర్తి అయే వేళకు మద్రాసు జట్టు నాలుగు వికెట్లు నష్టానికి 335 పరుగులు సాధించింది. (వెల్లియప్ప 152, వైద్యనాథన్ 108 పరుగులు సాధించి యింకా బ్యాట్ చేస్తున్నాడు. మనోహర్ 27 పరుగులు సాధించి ఇంకా బ్యాట్ చేస్తున్నాడు.

ఉస్మానియాజట్టు తమ మొదటి ఇన్నింగ్సులో 241 పరుగులకు విన్నపు ఔట్ అయారు.

భూదానం

ఆకివీడు, డిసెంబరు 28:— ఆకివీడు సమితి భవనాలు నిర్మాణానికి ఆకివీడు సమీపమునగల దుంపగడపలో పదివేల రూపాయలు కిమ్మత్తు చేసే ఆయిదుఎకరాల గరువుభూమిని ఉచితంగా దుంపగడప వాస్తవ్యులు యిచ్చారు. ప్రధానంగా దుంపగడపపంచాయితీ ప్రెసిడెంటు శ్రీమొలుగు రఘునాథాచార్యులు ఇందుకు బాధ్యతవహించి రెండు ఎకరాల భూమిని ఇచ్చారు. శ్రీ పెన్మెత్సరాజు శ్రీ లచ్చిరాజు, శ్రీసూరపురాజు, శ్రీ సుబ్బరాజుగార్లు చెరి ఒక ఎకరం చొప్పున యిచ్చారు.

'వ్యాపారంలో ఎక్కువ లాభాపేక్ష కూడదు'

కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్ హితవు

కలకత్తా, డిశంబర్ 28:— కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిచ్చట భారత ఉత్పత్తి సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజలకు స్వశక్తిపై విశ్వాసాన్ని కలిగించే వాతావరణం లేనపుడు వర్తక వాణిజ్య పారిశ్రామిక రంగాలలో ప్రగతిని సాధించడం దుర్లభమని అన్నారు. ఇలాంటి విశ్వాసంలేనందువల్ల, అనేకదుష్ఫలితాలు కలిగాయని, వస్తువులకొరత లేనపుడు సైతం, కొరత కలుగుతుందన్న అవిశ్వాసంతో వస్తువులను దాచిపెట్టారని ఆయన తెలియ చేశారు.

వర్తకులు తమ వ్యాపారంవల్ల లాభించ కూడదని ఎవరూ అనరని, కాని లాభాపేక్షకు ఒక హద్దూ పద్దూ వుండాలని, అందులోను ముఖ్యంగా ఆహార ధాన్యాల విషయాలలో లాభాలు చాలా తక్కువగా తీసుకొని వ్యాపారం సాగించాలని ఆయన అన్నారు.

కొత్తగూడెంలో కవిసమ్మేళనం

కొత్తగూడెం, డిశంబరు 23:— కొత్తగూడెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ టి. వి. నారాయణ అధ్యక్షతన కవిసమ్మేళనం జరిగింది. ఆ కవిసమ్మేళనానికి సింగరేణి కాలరీస్ కంపెనీ జూనియర్ పెర్సనల్ మేనేజర్ శ్రీ ఎస్. సోమరాజు ప్రారంభోత్సవం చేసారు.

పట్నంలోని దాదాపు 20 మంది రచయితలు స్వీయకవితను చదివారు. శ్రీ బి. రంగాచారి వందన సమర్పణతో కవితాగోష్ఠి ముగిసింది. వందన సమర్పణా నంతరం గ్రూప్ ఫోటో, తేనేటి విందు జరిగింది.

రామచంద్రా హైస్కూలు తెలుగుపండితుడు శ్రీ పున్నారావుగారి కవితను, శ్రీ బి. రంగాచారిగారి కవితను, శ్రీ సోమరాజుగారి గేయాలను సహృదయులు మెచ్చుకొన్నారు. జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ నారాయణగారు కూడా తాను చదువుకొనేప్పుడు రచించిన పద్యాలు చదివారు. (మ. వి)

ఉయ్యూరు పాలీటెక్నిక్ కార్యాచరణ సంఘం సభ

ఉయ్యూరు పాలిటెక్నిక్ కార్యాచరణ సంఘం చేసిన కృషిని సమీక్షించి, ప్రభుత్వంతో జరిపిన రాయబార విశేషాలను పర్శించి, తదుపరి కార్యక్రమము నిర్ణయించుటకు యీనెల 31వతేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు వుయ్యూరు ట్రావెలర్సు బంగళాలో సమావేశము యేర్పాటుచేయబడును.

యూనివర్సిటీలలో విద్యాప్రమాణాలు

పడిపోతున్నందుకు మద్రాసు మంత్రిచే కారణాలు వివరణ

కాన్పూరు, డిసెంబరు 28:— యూనివర్సిటీలు, కళాశాలలలో గణితం, విజ్ఞాన శాస్త్రాలలో విద్యాప్రమాణాలు రాను రాను పడిపోవడానికి కారణం సెకండరీ పాఠశాలలలోని పరిస్థితియే కారణమని మద్రాసు విద్యాశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ అన్నారు.

కాన్పూరులో జరుగుచున్న అఖిల భారత విద్యావిషయక మహాసభను ప్రారంభిస్తూ సెకండరీ పాఠశాలలలో గణితం, విజ్ఞానశాస్త్రాలలో ఉన్నత ప్రమాణాలను ఏర్పరచినప్పుడే యూనివర్సిటీలలో విద్యాప్రమాణాలు పెంచడం సాధ్యంకాగలదని శ్రీ సి. సుబ్రహ్మణ్యం వివరించారు. శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తృతీయ ప్రణాళికలో విద్యకు కేటాయించిన మొత్తం తక్కువని, ఈ మొత్తంతో 11 సంవత్సరాల వయస్సు లోపునున్న బాలబాలిక లందరకు ఉచిత ప్రాథమికవిద్యను నిర్బంధంగా గరపి అన్న లక్ష్యం నెరవేరదని అన్నారు.

వేదాంతాన్ని అధ్యయనం చేయాలి

శ్రీ హుమయూన్ కబీర్ హితవాక్యం

వాల్తేర్, డిసెంబర్ 28:— వేదాంతాన్ని నిర్లక్ష్యం చేయకూడదని ప్రొఫసర్ హుమయూన్‌కబీర్ 35 అఖిలభారత తత్వవేత్తల సభ నిన్న ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రారంభిస్తూ హెచ్చరించారు. తత్వశాస్త్రం వల్ల కలిగే ఔదార్యం, సహనం ద్వారా దేశంలో ఎంత విరుద్ధపరిస్థితులున్నా సహజీవనానికి ఉనికి కలిగింటన్నారు.

వివిధ భాషలు, వివిధ సంస్కృతులు మన వేదాంత దృక్పథంచేతనే భారతదేశంలో అభివృద్ధి పొందాయని ప్రొఫెసర్ కబీర్ వివరించారు. సత్యాన్వేషణలో వేదాంతులు ఒకరి భావాలను మరొకరు గౌరవించాలని సూచించారు. వేదాంత దృక్పథం కలిగి వుండటం చేతనే గొప్ప గొప్ప సాంకేతిక పరిశోధనలకు వీలయిందని, సమాజములో మానవుని పాత్రను గుర్తించి సంస్కృతులను సమన్వయించాలని శ్రీ కబీర్ సూచించారు.

విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ శ్రీ వి. ఎస్. కృష్ణ మంత్రికి, ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

కుటుంబ నియంత్రణ సందేశం

(మన విలేఖరి)

విశాఖపట్నం, డిశంబరు 27:— అఖిలభారత కుటుంబ నియంత్రణ సంఘం ఆంధ్ర శాఖ అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతా గుప్త ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ కుటుంబ సంక్షేమం యొక్క సందేశాన్ని మారుమూల ప్రాంతాలకు తీసుకు వెళ్లవలసిందిగా వైద్యులను, నర్సులనూ కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇందుకు కేటాయించిన నిధులు సద్వినియోగం గాకుండా మురిగిపోయినందుకు ఆమె తమ విచారాన్ని ప్రకటించారు. ప్రతి ఆస్పత్రిలోనూ కుటుంబ నియంత్రణ విభాగం వుండాలన్నారు.

శ్రీ ఎల్. ఎస్. గుప్త కూడా ప్రసంగించారు.

డాక్టరు తిరుమలరావు అభినందనలు తెల్పారు.

ఎ. వి. ఎన్. కాలేజి శతాబ్ద్యుత్సవాలలో నాల్గవనాటి సమావేశానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్షత వహించారు.

డాక్టరు సి. హెచ్. సన్యాసిరాజు ప్రసంగించారు.

"విజంగామారిన స్వప్నం"

ఢిల్లీ, డిసెంబరు 28:— ఇండియాలో ఐదు వారాలు పర్యటించిన సోవియట్ ప్రతినిధివర్గపు నాయకుడు శ్రీ ఏ. ఆర్. వెరిజోవ్ నేటిసాయంత్రం ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, తమ పర్యటన "విజంగామారిన ఒక స్వప్నం" మని అన్నారు.

అభ్యుదయసమితి వార్షికోత్సవాలు

నిడదవోలు, డిసెంబరు 26:— 1961 జనవరి 8, 9, 10 తేదీలలో నిడదవోలు అభ్యుదయ సమితి దశమ వార్షికోత్సవం జరుగుతుంది.

పాత పద్ధతులు వదలి కొత్తపద్ధతులతో సేద్యం

సాగించండని రైతులకు ప్రధాని నెహ్రూ ఉద్బోధ

అలహాబాద్, డిసెంబరు 28:— ఆధునిక వ్యవసాయ పరికరాలను, మేలురకం విత్తనాలను ఉపయోగించి ఆహారోత్పత్తిని అధికం చేయవలసిందని ప్రధానమంత్రి నెహ్రూ ఇవాళ వ్యవసాయదారులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నెహ్రూ తన నియోజకవర్గంలో వ్యవసాయదారుల మహాసభలో మాట్లాడుతూ, ఇండియా రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించిందనీ, అయితే అనంతరం ఆర్థిక విప్లవం జరిగి రాజకీయ స్వాతంత్ర్యం అసంపూర్ణమైన దనీ తెలియజేశారు.

స్వాతంత్ర్యాన్ని పొందిన అనంతరం దారిద్ర్యాన్ని తొలగించి, సౌఖ్య, సౌభాగ్యాల సాధనకై జరిగే కృషిలో ద్వితీయ ఘట్టం ప్రారంభమైనదని శ్రీ నెహ్రూ అన్నారు.

రాబోయే 12 మాసాలలోను పాతకాలపు నాగళ్లను ఉపయోగించి, ఆధునికమైన నాగళ్లను రైతులు ఉపయోగించాలని తాను కోరుతున్నానని ఆయన అన్నారు.

మహిళల ప్రాముఖ్యం

దేశ భవిష్యత్తుకు రూపు రేఖలు దిద్దే విషయంలో భారతీయ మహిళలు చాలా ప్రధానమైన పాత్రను నిర్వహించవలసి వున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. వృత్తి శిక్షణ, గృహశాస్త్రములో శిక్షణ వారికి అత్యవసరమని కూడా ఆయన అన్నారు.

స్త్రీలను "అబలలు" అనే వారనీ, వారిని అలా అనడం సరికాదనీ శ్రీ నెహ్రూ అన్నారు. గతంలో ఇండియాలో ఉత్తమ మహిళలు చాలా మంది జన్మించారనీ, ఇప్పుడు కూడా వున్నత పదవులు నిర్వహిస్తున్న స్త్రీలు చాలా మంది వున్నారనీ ఆయన అన్నారు.

ఘన స్వాగతం

అలహాబాద్ జిల్లాలో తన నియోజకవర్గంలోని కొంత భాగాన శ్రీ నెహ్రూ యివాళ పర్యటించినప్పుడు అక్కడి గ్రామీణులు ఆయనకు ఎంతో ఉత్సాహంగా స్వాగత మిచ్చారు.

సరవోన్ తహశీల్‌లోని చాలా గ్రామాలలో ఆయన, శ్రీమతి ఇందిరా గాంధీ కారులో పర్యటించారు.

వృత్తిశిక్షణ నిచ్చే కమలా నెహ్రూ విద్యాలయాన్ని కూడా శ్రీ నెహ్రూ సందర్శించారు. శ్రీ నెహ్రూ సతీమణి స్మారకార్థం యీ విద్యాలయం 1955 లో స్థాపించబడింది.

"సహకార వ్యవసాయం కేవలం ఐచ్ఛికం"

శ్రీ నెహ్రూ తన ఉపన్యాసంలో యింకా యిలా తెలియ జేశారు. "ఆధునిక వ్యవసాయ పరికరాలను కొనే శక్తి కొందరి రైతులకులేదు. అందువల్లనే ప్రతి గ్రామంలోను సేవా సహకార సంఘాలు ఏర్పాటు కావాలని నేను కోరుతున్నాను. ఇవి రైతుల అవసరాలకు తోడ్పడుతవి."

వీటి ఏర్పాటు అనంతరం, సహకార పద్ధతి రైతుల సేద్యం చేసుకోవచ్చు. అయితే వారికి ఇష్టమైతేనే యిలా జరుగుతుంది. ఇలా చేయమని వారిని ఎవ్వరూ బలవంత పెట్టబోరు. సహకార వ్యవసాయం అనగానే రైతులు తమ భూమిపై హక్కును వదులుకో నవసరం లేదనీ, తమ భూమికి తామే కామందులుగా వుంటారని శ్రీ నెహ్రూ స్పష్టంగా తెలియజేశారు.

ఎలెన్ రాయ్ మృతికి రాష్ట్రపతి సంతాపం

ఆమె కృషి కొనసాగి పూర్తికాగలదని ఆశాభావం

ఢిల్లీ, డిసెంబరు 28:— ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు శ్రీమతి ఎలెన్‌రాయ్ మరణానికి సంతాపసందేశం పంపుతూ ఆమె ప్రఖ్యాతపురుషుని భార్య అనీ, ఆదర్శగృహిణి అని కొనియాడారు. హైందవ వితంతువువలె ఆమె భర్త చేసిన బ్రహ్మాండమైన రచనలసేకరణను పూర్తికావించటానికి ప్రయత్నిస్తూ మరణించినదని ప్రెసిడెంట్ ప్రసాద్ తమ సందేశంలో అన్నారు.

శ్రీమతి ఎలెన్‌రాయ్ హత్యను ఖండించటానికి ఢిల్లీలో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసిన కన్వీనర్లకు ప్రెసిడెంట్ ఈ సందేశం పంపారు: ఆమె చేస్తున్న కృషి కొనసాగి పూర్తిచేయబడుతుందనే తాను ఆశిస్తున్నానని కూడ ప్రెసిడెంట్ ప్రసాద్ ఈ సందేశంలో అన్నారు.

స్వర్గీయ ఎం. ఎన్. రాయ్ భార్య శ్రీమతి ఎలెన్‌రాయ్ ఈనెల 14 వ తేదీన డెహ్రాడూన్‌లో హత్య చేయబడిన విషయం మా పాఠకులకు తెలిసినదే.

ఆమె హత్యను ఖండించటానికి ఇక్కడ జరిగిన సమావేశానికి ఢిల్లీ మేయర్ శ్రీ శ్యాంనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం ఒక తీర్మానంలో శ్రీమతి ఎలెన్‌రాయ్ దారుణహత్యను ఖండించింది. ఈ కేసును సరిగా దర్యాప్తు చేయించి ద్రోహులను దండించాలని కూడ ఈ సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

రాఘవకళానిలయం వార్షికోత్సవం

నిడదవోలు, డిసెంబరు 26:— నిడదవోలు రాఘవకళానిలయం వార్షికోత్సవం 1961 జనవరి 1 వ తేదీన నిడదవోలులోని పంచాయితీ పఠన మందిరమందు జరుగునని కార్యదర్శి శ్రీ జవ్వాది రామారావుగారు తెలుపుతున్నారు.

నిడదవోలు నుండి హైదరాబాద్ — భద్రాచలాంకు ప్రభుత్వ బస్సులకై విజ్ఞప్తి

నిడదవోలు నుండి హైదరాబాదుకు, భద్రాచలమునకు వేరుగా ప్రభుత్వ డీలక్సు బస్సు సర్వీసులను ఏర్పాటుచేయడం అవసరమని స్థానిక ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చెల్లూరి గురులింగేశ్వరగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యాపారస్తులకు ఒక శుభవార్త
మేలురకం పావడ నాడాలు, దీపపువత్తు
తయారు చేయువారు :
R. L. RANGASAMY CHETTIAR
POST BOX No. 28
KOMRAPALAYAM
(Via) BHAVANI (S.RLY.)

నాణ్యతకు
ప్రెషస్



ప్రెషస్ ఇండస్ట్రీస్
40 పినేరోడ్డు విలేపార్లె, బొంబాయి—57

BCM
ఎలాస్టిక్ మాంటిల్సు
ఉపయోగించండి.



శ్రేష్ఠమైన రకం, తక్కువధర, దీర్ఘకాలం మన్నునవి. గ్యారంటీగలవి.
తయారుచేయువారు :
బెంగుళూరు కెమికల్
బెంగుళూరు—13.

సంగ్రహ ప్రకటనలు

హెచ్చరిక

అన్నా — చెల్లెలు, పల్లెపడుచు — శ్రీ పినిశెట్టి బాలనాగమ్మ, అనాదు — శ్రీ కప్పల్ల ఈ పైన ఉదహరించిన నాటకములు స్టేజి రైట్సు(ప్రదర్శన హక్కులు) డి.12—9—60 నుండి నాకు చెందియున్నవి. నా లిఖితపూర్వమైన అనుమతి లేనిదే యెవరుగాని ప్రదర్శించిన యెడల వారే జరుగబోవు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని యిందు మూలముగా తెలియజేయడమైనది.
దత్తి అప్పారావు,
మల్లిఖార్జునపేట, విజయవాడ—1

వేలం నోటీసు

స్వర్ణ పంచాయతి.

ఇందుమూలముగా స్వర్ణ పంచాయితీవారు తెలియపరచున దేమనగా స్వర్ణ పంచాయితీ పరిధిలోని బ్రాహ్మణ చెరువు అక్కదేవతల చెరువులో చేపలు మేసి పెంచుకుని, భుక్తపరుచుకునే హక్కును 1960—61 సంవత్సరమునకు డి. 4—1—1961 వ తారీకు వ శ్రీ వేటపాలెం బ్లాకు పంచాయితీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుగారి ఎదుట స్వర్ణ పంచాయితీ ఆఫీసులో ది 4—1—61 సాయంత్రము 3 గం. లకు బహిరంగముగా వేలమువేయుదురు. గాన పాట పెడదలచిన వారు వచ్చి పాడవచ్చును. కండిషనులు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకోవచ్చును.
(సం.) ఎన్. ఆర్. వి. ప్రసాద్,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

హెచ్చరిక

మెసర్స్ విజయ టైర్సు, టైర్సు రీట్రెడింగు కంపెనీ, చిత్తూరు బస్సుస్టాండు, వదనపల్లి (చిత్తూరు జిల్లా) వారు తెలియజేయునది మేమనగా ది—12—60 తేదీవరకు మేనేజరుగా పనిచేయుచుండిన శ్రీ వి. కె. రామకృష్ణన్‌గారిని మా కంపెనీ నుండి నిలిపివేయడమైనది. ఇక ముందు అన్నిహక్కులు ఈ దిగువ తనవరవిత వారిదే.
శ్రీమతి సిపాయి జయమ్మ,
21—12—60.

ప్రకటన

చిత్తూరు ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యూనల్
ఒ. పి. 453 అండ్ 454/60

బంగారుపాలెం ఎస్టేట్సు అఖరు కాంపెన్సేషన్ నిమిత్తం వేయబడిన పై దావా 11—1—61 తేదీకిన్ని, కల్లూరు ఎస్టేట్సుకు సంబంధించిన దావా 16—1—61 తేదీకి విచారింపబడును.
ఎం. ఎస్. ఎస్. రాఘవన్,
అధ్యక్షుడు,
చిత్తూరు, 19—12—60.

టెండరు నోటీసు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు

కొత్త బాటనీ బిల్డింగుకు ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషను పని నిమిత్తం సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే 10—1—61 సా. 4. గం. వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటిఖరీదు క్రింద రు. 6— లు చెల్లించి, దరఖాస్తుమీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.
జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు,
(అకవుంట్సు) యూనివర్సిటీఆఫీసు, వాల్తేరు

★ చెట్టు - చేమ ★

వందల పనులు చేసిన గొప్ప గొప్ప వారిపేరులను మనం ఎల్లకాలం గుర్తుంచుకుంటాం. రాముడు, కృష్ణుడు, ఏసుక్రీస్తు, బుద్ధుడు, మహమ్మదు, గురునానకు, గాంధి మొదలగు వారు మహాపురుషులు. వారిని మనం పూజిస్తాము. వారి గొప్పదనమును గురించి కలకాలం చెప్పుకుంటాం. వారిలో ఒక ప్రత్యేకత ఉంది.

మామూలుగా సరిపడా ఎత్తునగాక, బాగా పొడుగుగానో లేక బాగా పొట్టిగానుండే మనుష్యుల్ని చూస్తే వినోదంగా ఉంటుంది. అలాగే ఏరి తావుపాటి మనుష్యుల్ని, గాలి వీస్తే పడిపోయేట్లుంటి మనుష్యుల్ని చూస్తే నవ్వువస్తుంది. అలాగే చెట్లల్లోకూడ వివరీత గుణములు గలవి ఉన్నాయి. వాటి చరిత్ర చాల విచిత్రంగా ఉంటుంది.

మనదేశంలో రావి, జమ్మి మొదలైన కొన్ని చెట్లను హిందువులు పవిత్రంగా పూజిస్తారు. కొన్నిచెట్లకు 'పర్ధిరావమ్మ', 'మహాలక్ష్మమ్మ', 'పోలేరమ్మ', 'పేరంటాలమ్మ', 'గంగానమ్మ', 'పెద్దింటమ్మ' అనే రకరకాల పేర్లు పెడతారు. పెరళ్ళలోను, దేవాలయాల్లోను తులసి మొక్కలను పెంచుతారు. తులసి మొక్కకు పూజలు జేస్తారు.

ఒక్కొక్క చెట్టు ఒక్కొక్క రసాన్ని సూచిస్తుందట! 'అశోక'చెట్టును శాంతికి గుర్తుగాను, విల్లో (నీటివెదురు) చెట్టును విచారానికి గుర్తుగాను, తాళజాతి చెట్టును ఆనందానికి సూచనగాను, ఎర్రశ'శే' చెట్టును విజయానికి గుర్తుగాను — పాశ్చాత్యు లెక్కువగా సూచిస్తారు.

కొన్నిచెట్లు మన వూహ కందని ఎత్తునకు పెరుగుతాయి. అలాగే కొన్ని చిత్రంగా మరీ లావుగా పెరుగుతాయి.

'భూమి మీద తిరుగాడే ప్రాణులలో పెద్దది ఏది ? అని అడిగితే 'ఏనుగు' అని వెంటనే చెప్పుతాం. సముద్రంలో తిరుగాడే 'తిమింగిలం' ఏనుగుకంటె పెద్దది. తిమింగిలం పెద్ద పెద్ద ఓడల్నే పల్టీ కొట్టిస్తుంది. ఈ ఏనుగు, తిమింగిలాల కంటె పెద్ద ప్రాణులున్నాయంటే ఆశ్చర్యంగాలేదూ!

ఏనుగులను, తిమింగిలాలను మించిన చెట్లున్నాయి. విచిత్రమైన ఈ చెట్లను గురించి తెలుసుకుందాం. ప్రపంచంలో అన్నిటికంటె బాగా ఎత్తుగా ఆకాశంలోకి పెరిగే చెట్లున్నాయి. ఆస్ట్రేలియా దేశంలో పిప్పరమెంటు చెట్లున్నాయి. ఇవి 'యూకలిప్టస్' కుటుంబానికి చెందినవి. ఈచెట్లు దాదాపు అయిదు వందల అడుగుల ఎత్తువరకు పెరుగుతాయట. వీటి తరువాత కాలిఫోర్నియాలో పెరిగే 'మామ్మాత్' చెట్లను చెప్పుకోవచ్చు! ఇవి 250 నుండి 460 అడుగుల ఎత్తువరకూ పెరుగుతాయట. అంటే ఈచెట్లు ఢిల్లీ దగ్గర ఉన్న 'కుతుబ్‌మినార్' పెట్టడం ... పెరుగుతాయున్నమాట! మనం తాడిచెట్టు తలను కాస్సేపు చూచేటప్పటికే మెడలు నొప్పి పుడతాయి. మరి ఇంత ఎత్తునగల చెట్ల చివరను కొద్దిసేపైనా చూడాలంటే మనకు సాధ్యమా!

నేలను అంటి ప్రాకే తీగెమొక్కలున్నాయి. అలాగే చెట్లవంటి ప్రాకే మొక్కలున్నాయి. 'కేను' తీగ 700 అడుగుల బారున పెరుగుతుందట! సముద్రంలో కూడా పాకి పెరిగే మొక్కలున్నాయి. 'సీవీడ్' మొక్కలలో కొన్ని రకాలు 15,000 అడుగుల పొడవున పెరుగుతాయి.

బాగా లావుగాపెరిగే చెట్లను గురించి తెలిసికుందాం! కాలిఫోర్నియాలో 'ఫిక్స్‌యిమయా' అనే చెట్లున్నాయి. ఈ చెట్టు మొదలు చుట్టుకొలత మూడు అడుగులు. వీటి ఎత్తు కూడ 200నుండి 280 అడుగులుంటుంది. ఇంతకంటె మరీ లావుగా పెరిగే చెట్లున్నాయి. మెక్సికోలో పెరిగే 'సైప్రస్'చెట్లు 120 అడుగుల లావున ఉంటాయట! కాని వీటి ఎత్తుమాత్రం నూరు అడుగులేనట! ఒక తిమింగలమే కాదు, ఆ తిమింగలపు కుటుంబ మంతా కలిపినా ఈ చెట్టు లావున నుండవట! అంత బ్రహ్మాండంగా ఈ చెట్లు పెరుగుతాయి. రోమ్ నగరం ఇటలీ దేశంలో ఉన్నది. ఆ నగరంలో సెంట్ పీటర్సు చర్చి ఒకటున్నది. ఆ చర్చి సింహద్వారానికి పెద్ద పెద్ద కొయ్య తలుపులమర్చారుట! ఆ తలుపులు చెక్కు చెదరకుండా పదకొండు వందల సంవత్సరాలున్నాయట! దరిమిలా కొయ్య తలుపులనుతీసి, ఇత్తడి తలుపులను బిగించారట! ఇంతకీ ఈ కొయ్య తలుపులు ఒక పెద్ద సైప్రస్ చెట్టు నుండి తయారు చేసిన వేనట! ఒక 'సైప్రస్' చెట్టును నరికితే, పట్టణంలో ఒకపేటలో ఇండ్లు కట్టడానికి కావలసిన కలపయావత్తూ దొరుకుతుందట!

ఆఫ్రికా దేశంలో ఒక పెద్ద మర్రిచెట్టు ఉన్నది. ఈ చెట్టుకు 350 పెద్ద కొమ్మలు 300 చిన్న కొమ్మలు ఉన్నాయట! ఆ చెట్టు కొమ్మలు దాదాపుఎకరం నేల ఆక్రమించి నవట! ఇండ్లు లేనిఅనాధలంతా ఆ చెట్టుక్రింద తలదాచుకుంటున్నారట! అలా ఆ చెట్టుక్రింద చిన్న గ్రామం వెలిసింది. ఇకపైన చెట్టుమీద కొన్ని వేల పక్షులు గూళ్లు కట్టుకొనిఉన్నాయట. ఒక్కచెట్టు ఎన్ని ప్రాణులకాశ్రయమిస్తుందో? ... ఆస్ట్రేలియా ఖండాలలో 'బావోబావ్' అనే చెట్లు పెరుగు తున్నాయట! అన్నిటి కంటె ఈ చెట్లు బ్రహ్మాండమైనవని చెబుతున్నారు. మనదేశంలో కూడా పెద్ద పెద్ద చెట్లున్నాయి. చెట్లలో మర్రిచెట్టు త్వరత్వరగా పెరుగుతుంది. వంద సంవత్సరాల్లో పెద్దవృక్షమౌతుంది. కలకత్తా నగరంలో దాదాపు130 సంవత్సరాల వయస్సుగల మర్రిచెట్టున్నది. ఆ చెట్టు మొదలున అడ్డుకొలత15 అడుగులున్నది. ఆ చెట్టుకు ... నుండి ఎనిమిది అడుగుల అడ్డుకొలత గల పెద్ద పెద్ద కొమ్మలు 250 వరకూఉన్నాయి. ఇక చిన్న చిన్న కొమ్మలు 3000వరకూఉన్నాయి. ఈ వటవృక్షము 70 అడుగుల ఎత్తుమాత్రమే ఉన్నది. అయినా ఆ చెట్టుక్రిందఒకప్పుడు 7000 మంది జనం నిలబడ్డారట!

ఏనుగు చెవి ఆకారంలో ఆకులున్న చెట్లున్నాయి. ఈ ఆకులు ఏనుగు చెవులవలెనేపెద్దవి. ఈ ఆకుల అడ్డుకొలత నాలుగడుగులుంటుంది. అందు కనే ఈ చెట్లను 'ఏనుగ చెవుల' చెట్లు అని పిలుస్తారు. ఈ చెట్లు ఎక్కువగా పసిఫిక్కు దీవుల్లోనూ, పడమటిఇండియా దీవుల్లోనూ పెరుగు తాయి. ఇక్కడి ప్రజలు, ఎండకు,వానకు రక్షణకు గాను ఈ ఆకులనే గొడుగుల్లాగా వాడుతారట. మనం మామూలుగా తాటియాకుల నీ విధంగా ఉపయోగిస్తాము.

నీటిలో పెరిగే కొన్ని మొక్కలచరిత్ర తెలిసికుంటే మరీ విచిత్రంగాఉంటుంది. 'యూరోహెడ్ ఫ్రికీలు'అనే నీటి మొక్కల ఆకులు నీటిలోంచి బయటకు పొడుచుకొని వస్తాయట. ఈ ఆకులు మొనలు బల్లెంలాగా వాడి లేలి ఉంటాయి. ఇవి పదడుగుల కంటె ఎక్కువ పొడుగ్గా ఉంటాయి. ఇక ఈ మొక్కల పూవులు అయిదడుగుల పొడుగున, మనిషితోడ ఆకారమున ఉంటాయి.

'లిల్లీ' కుటుంబపు మొక్కలు నీటిలో కూడా పెరుగు తాయి. 'విక్టోరియారిజియా' అనే మొక్క యీ లిల్లీ కుటుంబానికి చెందినదే! దీని పువ్వు పెద్ద ఎళ్లెం లాగ వుంటుంది. నీటి మీద తామ రాకు వలె తేలుతూ ఉంటుంది. దాని మీద ఒక చిన్న పిల్లవాణ్ణి కూర్చోపెట్టిన పీట మీద కూర్చున్నట్లుగానే ఉంటాడు. నీటిలో మునిగి పోడట!

ప్రపంచంలో బ్రతికే ప్రాణులలో కెల్లా మొక్కలే బలమైనవని ఒక శాస్త్రవేత్త ఈ విధముగా చెప్పాడు—"చూడండి, చిన్న విత్తనాన్ని నేలలో పాతిపెడితే, కొద్ది రోజుల్లోఅది మొలకెత్తుతుంది. ఆ మొలక నేలను బద్దలుకొట్టుకుంటూ పాటవపరించుకొని బయటపడుతుంది. అక్కడొక రాయి అడ్డంగా వున్నా, దానిని తప్పించుకొని మరీ బయట పడుతుంది. కొన్ని రకాల కుక్కగొడుగు మొక్కలు కాంక్రీటువేసిన నేలను కూడ బద్దలు కొట్టి మొలకు కోసం బయట పడతాయి. అంతే కాదు వేళ్ళు తీసికున్న ఆహార పదార్థాలను ఎన్నో అడుగుల ఎత్తునవున్నచిటారు కొమ్మలదాకా పంపగలుగు తున్నవో చూడండి!" ఈ విషయాలన్నిటిని బట్టి మొక్కలకెంత శక్తి ఉన్నదీ మనం అంచనావేసికోవచ్చు!

(ఈ సంవత్సరం వయోజన విద్యా విషయ గ్రంథ రచనలకు భారతప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ నడిపిన పోటీలో బహుమతి పొందిన 'చెట్టు—చేమ' అనే పుస్తకం నుండి).

రచన:
శ్రీ టి. రామచంద్రరావు



రైతు రాజ్యం

పశువులకు పెరటి మందు

ఆయుర్వేద పశువైద్య గ్రంథాలను కరపత్రాలను పశు వైద్య ఓషధులను, కొరియా, మంగోలియా, బర్మా, చైనా, మలయా, ఇటలీ, ఇరాన్, ఇరాక్, అరేబియా, నేపాల్, ఇండోనేషియా, ఘనా, మొరాకో మొదలైన 90 విదేశాలలో ప్రచారము చేసితిమి.

పశు వైద్యమునందు మొదటి నుండియు ఎక్కువ కృషి చేసినందున నేడు కృశించుచున్న మన దేశీయ పశు వైద్యమునకు ప్రాణప్రదమైన ఓషధి వర్గమును గురించి అందరికి తేటతెల్లంగా నుండునట్లు కృషి చేయవలసిన విషయములను తాళపత్ర గ్రంథాలనుండియూ వంశ పారంపర్యంగా మహామహుల పెద్దల దగ్గర నుండి లభించిన పశు వైద్య రహస్యములను సమకూర్చితిని. ప్రాజ్ఞులు యిందువుపుల్లిల్లోటు పాటుల సవరించినా "యిడుట భక్తికి సంతసించెదురను నమ్మకంచేత" యీ వ్యాసమును ప్రకటించుచున్నాను.

అపూర్వములు, దుర్లభములైన మూలికలను యీ వ్యాసమున వర్ణింప బూనుకొనక అందరకు సులభ సాధ్యములగు వానినే ప్రకటించాను. యిది ఎల్లరకు, పశు వైద్యులకు మానవ వైద్యులకు, వైద్యేతరులకు ఉపయుక్తముగునని నా భావన.

ఈ జగతియందు ఔషధం కాని మూలిక లేదు. ప్రపంచంలో పశు వైద్యానికి పనికిరాని మూలికలేదు అని దీని భావం. మన ప్రాచీనులు ఔషధముల గుణ వీర్య విపాకములను ప్రధానంగా క్షుణ్ణంగా తెలుసుకొని వుండేవారు. పశు పక్ష్యాదులకు ఏ వ్యాధి సంభవించినా, యే ప్రమాదానికి లోనైనా, ఫలానా మూలిక మన పెరటిలో నున్నది. దానిని వుపయోగించండి. బాధ నివారణ యగునని ఖచ్చితంగా చెప్పేవారు. ఇలాంటి విషయాలు ఆడవాళ్ళే తెలుసుకొని ప్రయోగిస్తూ వుండేవారు.

మన దొడ్లో వుండేమూలికలు ఇంట్లో వుండే ఓషధిద్రవ్యాలు మన పశువులకు ఎంత వరకు వుపయోగించునది తెలుసుకొందాం.

తుమ్మచెట్టు సాధారణంగా ప్రతిచోట పెరిగే మూలిక. తుమ్మచెట్టు మాత్రం అతిపిరికి తనం గలది. వంటినిండా ముళ్ళుపెంచుకొని శత్రువుల అపాయం చేయకుండా కాపాడు కొంటుంది. ఇంకను తాను జంటముళ్ళమీద చీమలకు,పురుగులకు గూళ్ళు కట్టుకొనటానికి ఇచ్చి తన ఆకు రెమ్మల చివర పీటికె ఆహారంకొరకు పిండి పదార్థం తయారుచేసి పెట్టుతుంది. ఇది పశు వైద్యుల కత్యంత ముఖ్యముయింది. ఉష్ణదేశముల వారికి అత్యంత లాభకారి.

నేత్ర వ్యాధులకు తుమ్మాకు రసమును దీసి వడబోసి 10 చుక్కలు కంటిలో పెట్టిన జంతువులకు కలుగు కనులవాపు కండ్లనుండి నీరు కారుట నయమగుతుంది.

ఇంకను తుమ్మబంకను నీటితోనూరి ఆ నీటిని వడబోసి కంటిలో పెట్టిన కంటి నొప్పి, కంటి రెప్పలు లావుగుట తగ్గుతుంది. తుమ్మకాయల రసమును కనులపై పట్టువేసిన పై గుణముల్పుతుంది.

కుక్కలు పశువులు దూడలు మొదలైన జంతువులకు నోటిలో ఇతరమగు నోటిపొక్కులు కల్గుతాయి. నోటి గాలి తగిలినప్పుడు నోటిలో పుండ్లు పడతాయి. యిటువంటి సమయమున తుమ్మచెక్క కషాయంతో నోటిని శుభ్రంగ కడిగి తుమ్మ పూవులను దెచ్చి మెత్తగానూరి తేనెతో కలిపి నోటికి పూసిన అత్యద్భుతముగా పని చేస్తుంది.

పశువులకు కాళ్ళు గాలితగిలినప్పుడు ఇంక తదితర కారణాలవల్ల డెక్కలలోనూ, శరీర భాగమందును పుండ్లు పడుతాయి. అప్పుడు తుమ్మచెక్కపొడి, వేపచెక్కపొడి, కర్రబొగ్గుపొడి విభూదిపండు పొడి సమాన భాగాలుగా కలిపి పుండ్లపై చల్లాలి. ఆ పుండ్లను కాకులు, గ్రద్దలు మొదలైన దిక్కులేని జంతువులు పొడవకుండా చూడాలి. పశువులను ఆపుండ్లు నాక్కొనకుండా రెండుతాళ్ళతో కట్టివేయాలి.

పశువులకు దంతాలు కదలినప్పుడు తుమ్మచెక్కపొడి మెత్తనిఉప్పు కలిపి చిగుళ్ళకు పట్టించిన పంటిబాధ తగ్గుతుంది.

దీని కషాయమును గొంతులోనికి పోసిచ్చిన గొంతునొప్పి పుండ్లు పొక్కినట్లుండుట మానుతాయి.

దగ్గుతున్న జంతువులకు అడ్డసరపాకులు 10, అల్లం 4 తులాలు, బెల్లం 4 తులాలు, పసుపు 4 తులాలు, తుమ్మబంక 8 తులాలు, పెద్దుల్లిపాయలు రెండు, వెన్నపూస 10 తు. కలిపి దంచి ఉదయాన పెట్టుచుండిన శ్వాస రోగాలు తగ్గుతాయి.

తుమ్మవేరు కషాయం పెద్ద పశువులకు శేరు పరిమాణం చిన్నపశువులకు అర్ధశేరు పరిమాణం ఇచ్చిన కడుపునొప్పి పోయి పొట్టయుండలి నెమ్మను హరిస్తుంది. దీని ఆకులు 6 గుప్పెళ్ళు నీళ్ళలో వేసికాచి, వడపోసి తాగించిన యెడల విరోచనా లగుతాయి.

జంతువులకు కడుపునుండి రక్తము పడు చున్నప్పుడు దీని లేత ఆకులు 3 గుప్పెళ్ళు, మిరియాలు 4 తులాలు, మంచిగంధము 2 తులాలు, పంచదార 8 తులాలు కలిపి నూరి పశువులకు ఉదయాన యిదే పరిమాణం సాయంకాలము ఇదే పరిమాణం పెట్టుచుండాలి.

జంతు జాలానికి సంభవించిన విరోచనములకు తుమ్మ యిగుళ్ళు 4 గుప్పెళ్ళు, జీలకర్ర 8 తు. వేపచెక్కపొడి 4 తులాలు బాగుగా దంచి ఉదయానే పెట్టాలి. చిన్న జంతువులకు సగం మోతాదు వాడాలి.

తువ్వాకులను నీళ్ళలో నానవేసి వడపోసిన ద్రవమును పశువులకు శేరుపరిమాణం తాగించిన మూత్రనాళపు మంట నయమగుతుంది.

తుమ్మబంకను నీళ్ళలోనానవేసి మూత్రనాళం లోనికి పిచికారి చేసిన మూత్రనాళంలోని పుండు, మంట పోతుంది. తుమ్మబంకను నానవేసి వడబోసి ఆబెగురు నీటిని శేరుపరిమాణం పశువులకు తాగించిన మూత్రమున చక్కెర పడుట తగ్గుతుంది.

గింజ లేర్పడని తుమ్మకాయలను నీడను ఎండించి మెత్తగానూరి, దీనికి సమాన భాగముల పంచదారకలిపి 8 తులాల పరిమాణం తీసికొని శేరు వేడిపాలతో కలిపి యిచ్చిన వీర్యనష్టాన్ని ఆపి వీర్యాన్ని వృద్ధిచేసి పునత్వాన్ని యిస్తుంది. దీని ఆకులను వ్రణములపై బూసిన త్వరలోనే మానుతాయి. దీని ఆకులను నూరి లేపనముచేసి పుండ్లనుండి నీరుకారుచున్న వాటికి సటించాలి.

తుమ్మ చెక్క కషాయంలో కురుపులను గాయాలను వ్రణాలను పుండ్లను కడిగిన గారపట్టునట్లు చేసి తొందరలో తగ్గించుతుంది.

దీని గోదును కోడిగ్రుడ్డు తెల్లసొనతో నూరి పశువులకు కాలిన బొబ్బలలో పైనవేసిన హాయిని గూర్చుతుంది. దీని బంకను నీళ్ళతో నూరి పశువుల కాళ్ళు పగిలిన సందులందు ఉంచిన నివారణ చేస్తుంది.

పశువులకు పిచ్చికుక్క కరచినప్పుడు తుమ్మ పూవులు 4 గుప్పెళ్ళు, చింతపండు పులుసు 2 సోలలు, గాడిద గడపాకు పసరు ఆరసోల బాగుగ నూరి తోసిరికిచ్చిన విషహరము చేస్తుంది. పిచ్చికుక్క కాటుకి పైన తుమ్మ పూవులు, వేప ఆకులు, పసుపు సమాన భాగాలుగా కలిపి లేపనము చేసి పైన అద్దాలి.

పొగాకు

పొగాకు హిందూస్థానమునంతనూ వ్యాపించింది. అక్బరు చక్రవర్తి కాలమున, జహంగీరు చక్రవర్తి కాలమున కూడా పొగ చుట్టలను నిషేధించుటకు పెద్ద రాజ ప్రయత్నాలు జరిగినాయి. కాని లాభము లేకపోయెను. చదువులేని పామర జనము మొదలుకొని చదువుకున్న విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులైన డైరెక్టర్లు, ఆఫీసర్లు గుమాస్తాల దగ్గరనుండి బంట్రోతుల వరకు పొగ త్రాగుట కలవాటు పడి ఖుధి యొక్క నాగరికతా చిహ్నంగా జూస్తున్నారు. పొగాకులో పాటి పొగాకు గరపాకు, లంక పొగాకు అను రకాలు గలవు. ఆకువకు మధ్యభాగమున మధ్య కాండ మొకటి కలిగి రమారమి 3 అడుగుల ఎత్తు వరకు పెరుగు తుంది. పత్రమునందు సమ రేఖలు కలిగి ఒక్కొక్క పత్రము రెండడుగుల పొడవు, అడుగు వెడల్పు కలిగి చెట్టునకు 6 లేక 7 ఆకులుంటాయి. చెట్టంతయును కొద్దిపాటి జిడ్డు కలిగి తొడిమ పొట్టిగ నుండును. చెట్టు మధ్యమున నొక ప్రకాండములేచి గుత్తులు గుత్తులుగా పుష్పశాఖలుగా బయలు దేరుతాయి. కాయ చిన్న మల్లి మొగ్గ యాకృతి కల్గి ఎండిన గోధుమ రంగుగను, కాయలోని గింజలు సూక్ష్మముగను, రాని విత్తుల వలె నుంటాయి. మొత్తముమీద పొగాకు పంట మన ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన వ్యవసాయ పంటగా వుంది. పొగత్రాగు వ్యసనము అనారోగ్యమునకును దరిద్రమునకును కారణమగుచున్నది.

ఇది చేదుగ, కారముగ నుండి వేడిచేస్తుంది. మా ఆయుర్వేద పశువైద్య కళాశాలకు అనుబంధంగా వున్న పశు వైద్య శాలలోని రోగ పశువులమీద దీనిని ప్రయోగించగా తేలిన ఫలితములను తెల్పుచున్నాను.

ముక్కు పీనసచే బాధపడుచున్న పశువులకు పొగాకు పొడుములో కొంచెము ముత్యపు సున్నము కలిపి ముక్కులలో కొంచెం పెట్టిన తగ్గిపోతుంది. యింకా యీ చిట్కా పర్వజల దోషములను హరింప జేస్తుంది.

చితుకని గడ్డలకు పొగాకునకు నెయ్యిరాసి గడ్డలమీద అంటించిన గడ్డలు పగులుతాయి. పొగాకు వేసి కాచిన నూనెను ఆరు చుక్కలు పశువుల చెవిలో పోసిన చీముకారుట మొదలగునవి తగ్గిపోతాయి. పొగాకు కొబ్బరి నూనెలో వేసి రెండు రోజులు నానిన పిదప పిసికి వడికట్టిన నూనెను పశువులకు వెంట్రుకలూడిపోయిన భాగమునన వ్రాసిన వెంట్రుకలూడి పోవుట మొదలగు రోగములు తగ్గుతాయి. విషములచేగాని, పెట్టు మందులచేగాని, బాధపడు లేక జంతువులకు పొగాకు కషాయమును ఒక సోను త్రాగించిన దరువన్నె విషమును హరింప చేస్తుంది. మరియు కఫాధిక్యతవలన కలిగిన దగ్గులు, ఉబ్బులు, ఉదర వ్యాధులు మొదలగునవి కూడా శమిస్తాయి. ఆముదములో పొగాకును అడ్డసరపాకును మెత్తగా నూరి కొంచెం వెచ్చచేసి చల్లారిన తరువాత దానిని కుళ్ళిన పుండ్లపైన కురుపులపైన, వేసిన మాను పట్టుతాయి.

పొగాకు కాడలు కాల్చిన చూర్ణమును క్షార విధానమున క్షారముదీసి అందు పిప్పలి చూర్ణమును జేర్చి, ఒక సోలెడు చింత పండు పులుసులో కలిపి యిచ్చిన అన్ని రకాల శూలలు హరిస్తాయి. దీనివలన మూత్రముకూడా బాగుగా జారి ఆగుతుంది. చంటి దూడలు మలబద్ధకముచే బాధపడుచున్నపుడు పాటి పొగాకుకాడను దూడల అపనములో పెట్టిన మలపట్టువదలి వెంటనే విరేచనముగుతుంది. పాలుత్రాగు చంటి దూడల కడుపుబ్బరమునకు కుమారు కేర్ల నీటిలో 14 తులాల పొగాకును ఒకరోజు నానపెట్టి వడకట్టాలి. వడకట్టిన కషాయములో నువ్వుల నూనె ఒక శేరు చేర్చి నూనె మిగులు వరకు కాచాలి. పిమ్మట దానినొక సీసాలో భద్రపరచి పశువులశరీరముపైన మర్దనచేసిన కాళ్ళవాపులు, వాత నొప్పులు, దెబ్బనొప్పులు, కల్లవాపులు విష సంపర్కమువలన కలిగిన వాపులు తగ్గుతాయి. కోళ్లకు తెగుళ్లు రాకుండా పక్షమున కొకసారి ఒక్కొక్క పక్షికి పది చుక్కల పొగాకు రసమును ఆరు చుక్కలు వేపచెక్క కషాయము కలిపి త్రాగించాలి.

నీరుల్లి

వ్యాధులచే బాధపడి నిద్రమత్తుగాను, మందమతిగానున్న పశువులకు రోజు ఉదయాన 6 చుక్కలు నీరుల్లిపాయల రసమును ముక్కులో వేసిన చక్కగ పనిచేయును.

మూర్ఛ, మెదడు వ్యాధులు, ఎండదెబ్బ, మతిభ్రమ కలిగి అకస్మాత్తుగా క్రిందపడిపోయిన పశువులకు 10 చుక్కల నీరుల్లిపాయనుండి తీసిన రసమును ముక్కులలో పోయాలి. పశు శరీరముపైన చల్లని నీటిని జల్లి పశువు స్పృహ తప్పి లేచిన తరువాత లోపలికి శేరువేడి పాలను త్రాగించుము.

రేజీకటిచే బాధపడుచున్న పశువులకు కంటిలో 6 చుక్కలు నీరుల్లిపాయల రసమును పోసి, కంటికి పసుపుగుడ్డను కట్టి, రోజు ఉదయాన నారింజకాయంత పరిమాణం పచ్చి పజ్జపిండిని తినిపించాలి. ఈ విధంగా వెలరోజులవరకు చికిత్స చెయ్యాలి. ఇంక ఎర్రగడ్డల రసము 8 చుక్కలు కంటిలోవేసిన పశువులకు కల్గు దుర్మాంసము కరిగిపోతుంది. ఇంకను నీరుల్లి రసమును 10 చుక్కలు కంటిలోవేసిన నీరుకారుట ప్రారంభదశ కంటిలో గాయ మేర్పడనుండుట, పువ్వులు పడుట మొదలగునవి నయమగుతాయి. నీరుల్లి పాయల రసంలో కొంచెము తేనె కలిపి పశువుల కన్నులకు కాటుకపెట్టిన యెడల కంటిపొర, చూపుతగ్గుట, కనులపోటు, కంటికురుపు, చీకటి క్రమ్మినట్లుండుట తగ్గిపోతాయి.

నీరుల్లిపాయల రసమును పశువు చెవిలో వెచ్చచేసివదానిని 10 చుక్కలు పోసిన చెవిరోగములు తగ్గిపోతాయి. ఎర్రగడ్డలను ముమ్మరంగా కుమ్ములో ఉడికించి దానిలో కొంచెం అల్లం, బెల్లంకలిపి బాగుగానూరి దానిలో రోజు నారింజకాయంత పరిమాణం పెట్టిన దగ్గు, రొప్పు, గుండెదడ తగ్గిపోవచ్చు. కడుపునొప్పిచే బాధపడుచున్న పశువులకు నాల్గు నీరుల్లి పాయలు, ఇంగువపొడి 4 తు, అరసోల ఉప్పుకలిపి బాగుగా దంచి పెట్టిన తగ్గిపోతుంది.

దూడలకు పశువులకు ఎలికపాములు మొదలగునవి పడుచున్నప్పుడు ఉల్లిపాయలరసం అరసోల , అల్లపురసం గిద్దెడు ఉప్పు అరగిద్దెడు కలిపి ఇచ్చిన కడుపులోని క్రిములన్నియు హరిస్తాయి.నెత్తురుబంకవిరోచనాలచే బాధపడుచున్న జంతువులకు దానిమ్మయిగుళ్ళు సోలెడు, పెరుగు సోలెడు, నీరుల్లిపాయలు 4 బాగుగా నూరి పెట్టిన పనిచేస్తుంది.

అంటురోగాలు గ్రామములో ఉన్నవనగానే మంచి పశువులకన్నిటికి 4 నీరుల్లిపాయలను తినిపించి, ముక్కులలో నీరుల్లిపాయలరసంపోసి, సాంబ్రాణిపొగతో ముక్కులకు ధూపంవేయాలి.

పశువులకు విష సంబంధమైన పదార్థాలు దుర్మార్గులు పెట్టినప్పుడు ఉంగిడి మొదలైన సర్వవిషములకు నీరుల్లిపాయల రసం గిద్దెడు, చింతపండు పులుసు సోలెడు, ఉప్పు అర గిద్దెడు, కలిపి పెట్టిన సర్వవిషములను ఆరంభములో హరింప జేస్తుంది. రోజు 3 నీరుల్లి పాయలను తరిగి పశువుల దాణాలో కలిపి పెట్టిన తినిన మేతను జీర్ణము కావిస్తుంది.

"అభినవ సహదేవ"
డా. యేజెళ్ల శ్రీరాములు.



పట్టం చెరువులోని కోళ్ళ పెంపక కేంద్రము

పశువైద్యం

పశువులకు చర్మి వాచినప్పుడు చేయవలసిన చికిత్స ఏమిటో తెల్పమన్నారు?

పొటాషియం పర్మాంగనేటు లోషనుతోగాని, పటిక నీళ్లతోగాని, కడిగివేసి, బోరిక్ పౌడరు తేనెలో కలిపి, చర్మి వాచినచోటరాయండి. తరువాత నువ్వులనూనె కలిపిన అన్నం తినిపించండి. తగ్గిపోతుంది.

గేదెకు చప్పు దవుడలు అయినాయని కొన్ని మందులు వాడాముకాని తగ్గలేదని, నివారణోపాయాలు చెప్పమని వ్రాశారు ?

కర్పూర తైలం ఒకపాల, హారతి కర్పూరం ఒకపాల, కొబ్బరినూనె ఎనిమిది పాళ్ళు, కలిపి దవడలపైన మర్దన చేయండి. గేదెకు వచ్చిన చప్పు దవుడలు తగ్గగలవు.

గుర్రము నడుస్తున్నపుడు తూలిపడి పోతుందని నివారణోపాయాలు తెల్పమన్నారు ?

మూడు తులాల కాల్షియం గ్లూకోనేట్, తులమున్నర హారతి కర్పూరం, అర ఔన్సు టించర్ నక్స్‌వామికా, ఆరు తులాల బెల్లంతో నాలుగు రోజులు తినిపించండి. మీ గుర్రంకు తూలుడు తగ్గి బాగుగా నడువ గలదు.

కొన్ని పశువులకు రేజీకటి వస్తుందని, నివారణోపాయాలు తెల్పమన్నారు ?

చేపనూనె ఒక ఔన్సు, 30 వడ్ల గింజల ఎత్తు పొటాషియం అయోడైడ్, ఒక ఔన్సు కాల్షియం గ్లూకోనేట్, బెల్లంతో కలిపి ఒక వారం రోజులు తినిపించండి. తరువాత పది చుక్కల చేపనూనె, పది వడ్ల గింజల ఎత్తు సల్ఫానిలమైడు పొడరు కలిపి దాదాపు 10, 15 రోజులు పాటు ప్రతికంటిలో పోస్తూ వుంటే పశువుల రేజీకటి తగ్గవచ్చునండి.

పశువులు మేతమాని అకస్మాత్తుగా చనిపోతున్నపుడు చేయవలసిన నివారణోపాయాలు తెల్పమన్నారు ?

ముందుగా వ్యాధి నిరోధకమైన టీకాలు వేయించడం ఎంతైనా అవసరం. ఇలా చేసి చూడండి తగ్గవచ్చు. హారతి కర్పూరం రెండు తులాలు, యూకలిప్టస్‌ఆయిలు 180 చుక్కలు, నవాసాగరం రెండు తులాలు, బెల్లంతో కలిపి ముద్దచేసి అవసరమైతే రోజు రెండుసార్లు చొప్పున మూడురోజులు తినిపించాలండి.

ఎద్దుకు శరీరమంతటా రక్తం ప్రసరిస్తుందని, చాలా మందులు వాడాముకాని తగ్గలేదని దానికి నివారణోపాయాలు వ్రాయుమన్నారు ?

నేలవాము 3 తులాలు, మంచి గంధం 3 తులాలు, సోడా వుప్పు 3 తులాలు, నవాసాగరం 3 తులాలు మెత్తగా పొడివేసి, బెల్లంతో ముద్ద చేసి, ఒక వారం రోజులు తినిపించండి. మీ ఎద్దుకు ఆరోగ్యం చేకూరుతుంది. అప్పటికీ తగ్గక పోతే దగ్గరలో వున్న పశువుల ఆసుపత్రికి తీసుకెళ్లి డాక్టరుగారికి చూపించి రక్త పరీక్ష చేయించి చికిత్స చేయించండి. తగ్గవచ్చు.

గిత్త రెండు కాళ్లు బందికవుతున్నది. చాలా వైద్యాలు చేయించామునాని తగ్గ లేదు. దానికి నివారణోపాయాలు చెప్పమని వ్రాశారు ?

ఉదయంపూట ప్రతిరోజు రెండు పచ్చికోడిగ్రుడ్లు, వాడుతూ సాయంత్రంపూట చేపనూనెలో బెల్లం కలిపి ఒక వారంరోజులు తినిపించండి. మీ పశువుకు తప్పక ఆరోగ్యం చేకూరుతుంది.

పశువు నోటక్రింద నెమరు వేసేటప్పుడు చుక్కలు చుక్కలుగా నీరు క్రిందబడి, క్రమంగా బలహీనమై పోతున్నపుడు తీసుకోవలసిన జాగ్రత్త చికిత్సను గురించి ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం :

శొంఠి మూడు తులాలు, అమ్మోనియా కార్బొనేట్ రెండు తులాలు, టించర్ నక్స్‌వామికా అర ఔన్సు, 8 తులాల బెల్లంతో కలిపి ముద్ద చేసి, అయిదు రోజులు వరుసగా తినిపించండి మీ పశువుకు తప్పకుండా ఆరోగ్యం చేకూరుతుంది.

మీ వద్దనున్న సీమకుందేలు వెంట్రుకలు వూడుతున్నాయని, నివారణోపాయం చెప్పమని ఒక శ్రోత అడిగిన ప్రశ్నకు సమాధానం :

కొబ్బరినూనె, వేపనూనె కలిపి రాయాలండి. అప్పుడప్పుడు పటిక నీటితో శరీరం కడుగుతూ వుండవలెను. మీ సీమ కుందేలు ఆరోగ్యంగా వుండగలదు.

మీ దగ్గర వున్న ఒక పిల్లి మలం ద్వారా చిన్న చిన్న పురుగులు పడుతున్నాయని నివారణోపాయాలు చెప్పమన్నారు ?

ఆముదం అర ఔన్సు, రెండు చుక్కల చిన సోడియం, నాలుగు చుక్కల కర్పూర తైలం, నాలుగు చుక్కల టించరు జింజర్ బరీన్, ఐదు చుక్కల స్పిరిటు, నైట్రస్ కలిపి ఆ రాత్రి వుపవాసం వుంచి, ఉదయం యీ మందు వాడాలి. యిలా చేస్తే మీ పిల్లికి తప్పకుండా ఆరోగ్యం చేకూరుతుంది.



దమ్ముచేయుట

మన పంచాయితీలు

దర్శి మేళా ఉత్సవములు

దర్శి పంచాయతీ సమితి ఆధ్వర్యాన కురిచేడులో మిన్న శ్రీ నాగారు మీరావలి వురుసు సందర్భంలో మేళా వుత్సవములు వైభవోపేతంగా జరిగినవి. రెండు రోజులపాటు జరిగిన యీ వుత్సవములలో మొదటి రోజు ఆటల పోటీలు చెడుగుడు, బ్యాట్‌మెంటన్, వాలీబాల్, రింగు టెన్నిసు, లాంగ్ జంప్, పరుగెత్తుట, బండ ఎత్తుట, విలువిద్య ప్రదర్శనము, మ్యూజికల్ ఛైర్సు, మొదలగు ఆటలు నిర్వహింపబడినవి. మొత్తం 20 టీములు పాల్గొనినవి. యీ రెండు రోజులు కురిచేడు కనుల పండువుగా కోలాహలంగా వున్నది.

ఎలిమెంటరీ స్కూలు ఆవరణలో పశు, వస్తు ప్రదర్శనలు ఏర్పరచబడి, మేలురకము కోడెలు, కుట్టుపని వస్తువులు, మట్టిపాత్రలు వర్నకోలలు, సీసాలో విచిత్రమైన వస్తువులు, బుద్ధ విగ్రహము, అందమైన బొమ్మలు, పూలు వస్తువులు ప్రదర్శింపబడినవి. వీటిని ప్రదర్శనాన్ని కందుకూరు డిప్యూటీకలెక్టర్ శ్రీ మహమ్మద్ ముబారక్ హక్‌గారు ప్రారంభించిరి.

మేళా సభకు కావలి సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వెంకట సుబ్బయ్యగారు అధ్యక్షత వహించిరి. సభికులను ఆహ్వానిస్తూ సమితి ప్రెసిడెంటు శ్రీ రావిపాటి మహానంద గారు మేళా వుత్సవ కార్యకలాపములు వివరించి దర్శి సమితిలో జరుగు అభివృద్ధి కార్యాలు వివరించి ప్రజా సహకారాన్ని అర్థించుతూ సమితి ఏర్పడిన యీ ఒక సంవత్సరంలోనే 34 రోడ్ల పనులు, 11 ఎలిమెంటరీ స్కూలు బిల్డింగు పనులు ఎన్నో బావులు, ప్రారంభించినదనియూ యిక రోడ్లకు, నీటి వనరులకు డబ్బులేదనియూ ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటులు యివ్వనిది ఇక పనులు సాగవని తెల్పిరి. మేళాను ప్రారంభిస్తూ శ్రీ హక్‌గారు దర్శి సమితిలో జరుగు పనులను శ్లాఘించుతూ యింత కొద్దికాలంలో యింతటి అభివృద్ధిని సాధించినందులకు ప్రెసిడెంటును అభినందించుతూ, ఇచ్చట ప్రదర్శింపబడిన వస్తువులను చూచి రైతులు ఎన్నో విషయాలు నేర్చుకొని బాగు పడవలెనని ఉద్బోధించిరి. సభాధ్యక్షులు సహకార రంగవ్యాప్తిని తెల్పుతూ మేళా వుత్సవాల ప్రాముఖ్యాన్ని తెల్పిరి.

రాత్రి గొప్పగా అలంకరించబడిన హాలులో కృష్ణ కర్ణ సంవాదం, కృష్ణ రాయబారం, రామాంజనేయ యుద్ధం, నిరుద్యోగ నివారణ, నాటకాలు చందలూరు, పోతవరం, దొనకొండ, దర్శి వారలచే ప్రదర్శింపబడినవి. రాజ్యావతారపుగా సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీరామమూర్తిగారి నటన ప్రజల మెప్పు బడసింది. యింకా బుడబుడుకుల, కోయ, వీధి భాగవతం, డ్యాన్సులు చేయబడి గెలుపొందిన వారికి రజిత కప్పులు సమితి అధ్యక్షులు శ్రీ మహానంద గారిచే బహుమతి ప్రదానంగా గావించబడినది.

దర్శి పంచాయతీ సమితి సమావేశం యీ నెల 29 వ తేదీ కురిచేడులో అధ్యక్షులు శ్రీ రావిపాటి మహానంద గారి అధ్యక్షతను జరిగింది. రూరల్ హౌసింగు స్కీము క్రింద కేటాయించిన లక్ష రూపాయలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు యిండ్లకు అప్పులు యివ్వాలనియూ యింకా పదిచోట్ల మధ్యాహ్న భోజన వసతి ప్రారంభించాలనియూ, పొట్లపాడు రోడ్డుకు మెటలుకు ప్రత్యేక గ్రాంటు యిప్పించాలనియు మూడవ పంచవర్ష ప్రణాళికలో సమితి బడ్జెట్ ప్రాతిపదికలను చర్చించి స్థానిక పంచాయతీల ప్లానులను తయారుచేసి యివ్వమని అర్థించిరి. దర్శిలో వున్న పొట్టుమార్గం షెడ్డు గ్రామస్థుల ఆరోగ్యానికి భంగం కల్గించుచున్నదిగాన దానిని యర్రచెరువుప్రాంతానికిమార్చవలెననితీర్మానించిరి.

ఇప్పుడు
మీకు ప్రియమైన
ఆరోగ్యముచేకూర్చే
విటమినులు కలిసిన
వాటర్‌బరీస్ కాంపౌండ్
తీసుకోండి

భారతదేశమందు మిక్కిలి ప్రియమగు, అమూల్యమైన విటమినులతో కూడిన టానిక్కును మీరు యిప్పుడు కొనగలరు. ప్రఖ్యాతి గాంచిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఫార్ములాలో ఆరోగ్యమును, పుష్టిని కలిగించెడు అనేక విటమినులు చేర్చబడినవి. వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్ మీకు అనేక విధములుగా మేలు కలుగజేయును. ఇది రక్తమును వృద్ధిచేసి, కోల్పోయిన శక్తిని మరల చేకూర్చి, మీకు ఉత్సాహము నిచ్చును. ఇది నరములకు సత్తువ కలుగజేసి కండరముల అభివృద్ధికి తోడ్పడుటయేగాక వ్యాధులను కూడా నిరోధించును. జబ్బు చేసిన తరువాత త్వరగా స్వస్థత పొందుటకు యిది చాలా సహాయపడును.



వాటర్‌బరీస్
విటమిన్
కాంపౌండ్
మీ ఆహార పోషణను పూర్తిచేయును.

దగ్గు, జలుబులకు క్రియోసోట్ మరియు గ్వైకాల్‌తో కూడిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎర్ర లేబిల్ గల సీసాలో కూడా లభించుచున్నది.



నూనె నెందుకు వృధాచేస్తారు?

త్వరగా నూనె పీల్చుకునే

మాస్టర్ ఆయిల్ పంపులను

(పేటెంట్ రిజిస్టరైనది)

నెలకొల్పుకొనండి

ఉత్పత్తి దారులు

హింద్ ఆటోమొబైల్స్ కార్పొరేషన్

37 ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఓఖ్లా, న్యూఢిల్లీ 20

ఫోన్లు:— 43571—72037

డిస్ట్రిబ్యూటర్లు: ఎ.హెచ్. బ్రౌన్ అండ్ కంపెనీ లిమిటెడ్

184 అండ్ 188 బ్రాడ్వే, మద్రాసు—1

కొత్తరకం గోదావరి ఆనకట్ట తలుపులు

మంత్రుల పరిశీలన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ధవళేశ్వరం, డిసెంబరు 28:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఆర్థికమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్లు ... పి. డబ్ల్యు. డి. ఇంజనీరు ... కొత్తరకం గోదావరి ఆనకట్ట తలుపుల యంత్రాన్ని ... ఈ కొత్తరకం తలుపులు ... [illegible]

భద్రాద్రిరామాలయసముద్ధరణ "ఆంధ్రప్రభ" నిధి

పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. విజ్ఞాడునుంచి వెలువడే ఆంధ్రపత్రికలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించ బడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ ఎం. సీతారామారావు, ప్లాంట్ మేనేజరు కె.సి.పి. లిమిటెడ్, వుయ్యూరు	100—00
శ్రీ కొప్పూరి రామారెడ్డి మొదలగువారు, గణేశరెడ్డి, ఆనపర్తి	14—53
శ్రీ పెర్నాటి తిమ్మరాజు, జీగురుపాడు	10—00
శ్రీ ఈదరంకి సూర్యనారాయణమూర్తి, జీగురుపాడు	6—00
శ్రీ ఎ. వెంకటేశ్వరరాజు, కాకినాడ	5—00
శ్రీ జి.ఆర్. భగవాన్‌దాస్, సికింద్రాబాద్	5—00
శ్రీ పి. వెంకటరావు, మిర్యాలగూడ	5—00
శ్రీ టి. రామమూర్తి	1—05
మద్దిం వెంకటసుబ్బయ్య	1—12
మద్దిం రామమూర్తి	1—13
జి. గంగుమాయమ్మ	2—12
జిల్లాపరిషత్ ఎలిమెంటరీస్కూలు విద్యార్థులు, ఎల్లం	1—02
కొవ్వూరు మురళీమోహనరావు	0—50
కొవ్వూరు రామమోహనరావు	0—50
దంతులూరి సూర్యరామచంద్రరాజు	0—25
బొర్రా వెంకటరత్నం	0—25

రూ. 3—00 లు విరాళ మిచ్చినవారు:— మేడూరి శేషయ్య, కె. కూర్మినాయుడు గార్లు.

రూ. 2—00 లు విరాళ మిచ్చినవారు:— గొలుగూరి సత్యనారాయణరెడ్డి, కె. సత్యనారాయణమూర్తి, మురుసూరు నారాయణమూర్తిగారలు.

రూ. 1—00 లు విరాళ మిచ్చినవారు:— డి. అప్పారావు గరిమెళ్ళ వీరేశ్వరశాస్త్రి, రాయపాటి మోహనరావు ప్రత్తిపాటి కృష్ణశర్మ, కొవ్వూర్లకోట సత్యనారాయణమూర్తి, కొవ్వూర్లకోట రంగనాయకమ్మ, ముళిరెల కోటిలింగారెడ్డి, ముక్కు లింగారెడ్డి, వందుగుల జగన్నాథరెడ్డి, పిన్నా సాహినాయుడు, డి. బాలయ్య గార్లు.

నిన్నటివరకు వసూలైన మొత్తం: 1,32,494—57

మొత్తం 1,32,671—04

దుబారా తగదు

(మన విలేఖరి)

శ్రీకాకుళం, డిసెంబరు 27:— మంత్రుల రాక సందర్భంగా బాణసంచాను కాల్చడాన్ని విర మిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు "కష్టించి సంపాదించిన ప్రతి పైసా ఇలా వృధా చేయవద్దు" అన్నారు.

ఇద్దరు సిరిపూర్ కార్మికులకు శిక్ష

సిరిపూరు, డిసెంబరు 28:— సిరసిల్క్ ఫ్యాక్టరీ సెక్రటరీ—మేనేజర్ శ్రీ వి. ఎ. రఘువరన్‌ను 1959 ఏప్రియల్ 6వ తేదీన గాయపరచిన నేరానికి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు చెందిన యిద్దరు కార్మికులకు నేడు సిరిపూరు సబ్‌మెజిస్ట్రేటు మూడు నెలలు, ఒక నెల కఠిన శిక్షను విధించారు.

ఆర్థిక వ్యత్యాసాల తొలగింపుకై యత్నం

కాకినాడసభలో శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కాకినాడ, డిసెంబరు 29:— ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నిన్న ఇక్కడ టౌనుహాలు ప్రాంగణంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, ప్రస్తుతం కానవస్తున్న వివిధ తరగతుల ప్రజలమధ్యగల ఆర్థిక వ్యత్యాసాలను తొలగించి, సామ్యవాద పద్ధతి సమాజాన్ని రూపు దిద్దడానికై ప్రయత్నిస్తున్నామని, అనేక త్యాగాలను కావించి దేశ భవిష్యత్‌ను చక్కదిద్దడానికై అహర్నిశలూ కృషిచేస్తున్న ప్రధాని నెహ్రూను ప్రజలందరు బలపరచాలని, విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆటవికశాఖామంత్రి శ్రీ వల్లంరాజు వేదిక్కాడకు విచ్చేశారు. కాకినాడ పురపాలకసంఘం మంత్రులకు ఘనమైన స్వాగత మిచ్చింది. అనేకులు వారికి వినతిపత్రాలను సమర్పించారు.

అనంతరం పట్టణకాంగ్రెస్ కమిటీవారి ఆధ్వర్యాన టౌనుహాలులో గొప్ప బహిరంగసభ జరిగింది. సభకు వేలాది ప్రజలు హాజరైన ఈ సభకు శ్రీ వల్లంరాజు అధ్యక్షత వహించారు. శ్రీ వల్లంరాజు ప్రసంగిస్తూ, ప్రజలతోడ్పాటు సహకారం లభించగలదన్నవిశ్వాసం తనకు కలదని, ఈ విశ్వాసంతోనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తన గురుతర బాధ్యతలను నిర్వహించగలనన్న ధైర్యం ఏర్పడినదని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉపన్యసిస్తూ, వివిధతరగతులమధ్య స్పష్టంగా కానవస్తున్న ఆర్థిక వ్యత్యాసాలను పూర్తిగా తొలగించి సామ్యవాద పద్ధతి సమాజాన్ని రూపుదిద్దడానికి తాము వినమ్రతగల ప్రజాసేవకులుగా కృషి కావిస్తున్నామని అన్నారు.

ప్రభుత్వం విధిస్తున్న పరిగ సుంకాలు, ఆదాయపు పన్నులు, అమ్మకాలపై పన్నులు ధనవంతుల మీదనే పడుతున్నవని, ఈ రాబడిని ప్రభుత్వం పేదప్రజల ఉద్ధతికోసం వెచ్చిస్తున్నదని పంచాయతీ, జిల్లాపరిషత్‌లరూపంలో పరిపాలనావ్యవస్థలు ప్రజలవరం చేయబడినవని, వాస్తవికమైన ప్రజాస్వామ్యం అనుభవంలో ... ఇది నిదర్శనమని ఆయన అన్నారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఉపన్యసిస్తూ పంచవర్ష ప్రణాళికలను వివరించారు. శ్రీ నెహ్రూ నాయకత్వాన ప్రగతిపథంలో భారత ప్రజలు అద్భుతమైన విజయాలను సాధించగలరని, మనదేశానికి ఉజ్జ్వలమైన భవిష్యత్ వున్నదని అన్నారు.

స్థానిక వార్తలు

పత్రికారచనపై శ్రీ రాజగోపాలరావు ప్రసంగం

విజయవాడ, డిసెంబరు 25:— విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కె. రాజగోపాలరావు పత్రికా రచనకు సంబంధించిన సాధక బాధలు అనే విషయంమీద గతవారంలో జరిగిన రోటరీక్లబ్బు సమావేశములో ప్రసంగించారు.

ఆయన తన ప్రసంగములో భారతీయ పత్రికల పుట్టుక, పరిణామం, వార్తాసంస్థలు ఎలా అభివృద్ధి చెందినదీ వివరించారు. ప్రజాసమస్యలను ఎలా పత్రికలు ప్రతిబింబింపచేస్తాయో విపులీకరించారు.

విజయవాడలో "కాంగ్రెసు ప్రచారసమితి" ప్రారంభోత్సవం

విజయవాడ, డిసెంబరు 26:— ఆంధ్ర శాసనసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు కాంగ్రెసుఆఫీసు రోడ్డులో ఏర్పాటు చేయబడిన కాంగ్రెసు ప్రచారక సమితి కార్యాలయమునకు నిన్న ఉదయం ప్రారంభోత్సవం చేశారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి, యువకులు కాంగ్రెసు కార్యక్రమాన్ని జయప్రదంచేయుటకు తోడ్పడాలని కోరారు.

అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ... గాంధీజీసిద్ధాంతాలను కార్యకర్తలు లక్ష్యం పెట్టుకోవాలని, నైతికప్రవర్తనను అలవరచుకోవాలని సూచించారు.

... శ్రీ టి. లక్ష్మీనరసయ్య ఉపన్యసించారు. శ్రీ ముద్దు నారాయణశర్మ వందనసమర్పణతో సభ ముగిసింది.

భారతీయ కళాసమితి ఎన్నికలు

విజయవాడ, డిసెంబరు 22:— భారతీయ కళాసమితి సర్వసభ్య సమావేశము శ్రీమతి సాదర్తి సుందరమ్మ అధ్యక్షతను జరిగినది. ఈ సమావేశమునందు సమితి నూతన కార్యవర్గము ఎన్నుకొనబడెను. వీరు మూడు సంవత్సరములవరకు అధికారములో నుందురు. గౌరవాధ్యక్షులు 'నాయకరత్న' చిలకపూడి వెంకటేశ్వరశర్మ, అధ్యక్షులు: శ్రీమతి సాదర్తి సుందరమ్మ, కార్యదర్శి శ్రీ కె. వి. సోమయాజులు. సంయుక్త కార్యదర్శులు: శ్రీ టి. వి. రంగారావు, శ్రీ ఉండవల్లి కృష్ణమూర్తి, కోశాధికారి: శ్రీ ఎం.ఎస్. మూర్తి గార్లు.

పాలకవర్గము:— ఘంటా రామకృష్ణారావు, వెంపటి లక్ష్మీనారాయణ, టిర్లాల శివయ్యగుప్త, నంబూరి లక్ష్మీనరసమ్మ గార్లు.

పై సమితి వార్షికోత్సవము 1961 జనవరి నెలలో జరుపుటకు తీర్మానించబడినది.

రాజమండ్రి పేపరుమిల్లు యాజమాన్యం సమస్య

రాజమండ్రి, డిసెంబరు 21:— రాజమండ్రి "పేపరు మిల్లు నేషనల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కలిదిండి రామారావు "పేపరు మిల్లును జాయింటు స్టాక్ కంపెనీగా మార్చే ప్రభుత్వ సంకల్పాన్ని విమర్శిస్తూ ఈ క్రింది పత్రికా ప్రకటన చేస్తున్నారు.

"ఆంధ్ర పేపరు మిల్లును స్వర్గీయ శ్రీ కళా వెంకట్రావుగారి ధర్మమా అని వారు విశ్వప్రయత్నం చేసినసమయం ప్రభుత్వం తమ ... అప్పటినుండి ఇందులో సుమారు వెయ్యిమంది పనివారు పనిచేసుకుంటూ తమ జీవితాలు గడుపుతున్నారు. ప్రభుత్వంఎంతోమూల ధనాన్ని పెట్టుబడి పెట్టి ఈ పరిశ్రమను ఇంకా వృద్ధిలోకి తేబోతూ, మళ్ళీ జాయింటు స్టాక్ కంపెనీకి అప్పగించటం సంకల్పించడం వాంఛనీయంకాదు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునః పరిశీలన చేసుకోవాలి."

దివిసీమ మార్కెటింగు సొసైటీ

అవనిగడ్డ, డిసెంబరు 21:— దివిసీమ మార్కెటింగు సొసైటీ జిన్నర్సరు చేయబడి ప్రారంభించబడింది. శ్రీ ముప్పూన రెడ్డి ఆంజనేయులుగారి అధ్యక్షతను సభ్యుల సమావేశం ... శ్రీ గద్దె వెంకట సత్యనారాయణగారిని వుపాధ్యక్షులుగాను, శ్రీ సిద్ధినేని వెంకట సుబ్బారావు, సూర్యదేవర వెంకయ్యచౌదరి, కోట శేషవెంకటసూర్య ... తుంగల చిన పిచ్చయ్య, భోగాది వెంకటసుబ్బారావు, గడ్డపాటి సత్యనారాయణ, ఉలికిల రామకృష్ణయ్యగార్లు డైరెక్టర్లుగాను ఎన్నుకున్నారు.

సెంట్రల్ బ్యాంకు ప్రతినిధిగా శ్రీ మండలి వెంకటకృష్ణారావు, జిల్లా మార్కెటింగు సొసైటీకి శ్రీ పుప్పాల కుటుంబయ్య, లోకల్ కోఆపరేటివ్ యూనియన్‌కు శ్రీ సిద్ధినేని వెంకట సుబ్బారావుగార్లు యెన్నికైనారు.

డా. అంబేద్కర్ వర్ధంతి

బంటుమిల్లి, డిసెంబరు 23:— స్థానిక హైస్కూలు పేరి ఆది ఆంధ్ర హాస్టలు విద్యార్థినులు, పాలకవర్గం, అధ్యాపకవర్గం కలసి అంబేద్కర్ వర్ధంతి జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్.వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. ... శ్రీ బి. జోసెఫ్‌రత్నం, అంబేద్కర్ జీవిత విశేషాలను పేర్కొంటూ ఉపన్యసించారు. ముఖ్యముగా ఆయన హరిజనులకు చేసిన సేవను, భారత రాజ్యాంగ నిర్మాతగా వారు నిర్వహించిన పాత్రను వివరించారు.

మాజీరెవెన్యూ ఉద్యోగి స్వాధీనం

తెనాలి, డిసెంబరు 22:— ... మాజీ రెవెన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. గోపీచందరాజులు తనంతట తానుగా ఇటీవలనే జిల్లా మేజిస్ట్రేటు శ్రీ పి. బుచ్చిరాజు ఎదుట లొంగిపోయారు. గత ఆరు నెలలుగా ఆయన పరారీలో వున్నారని తెలిసింది. ఇరవై వేల రూపాయల సొమ్మును దుర్వినియోగం చేసినట్లు ఒక ఆరోపణ వారిపై చేయబడింది.

శ్రీ పోతూరి మధుసూదనరావుకు సన్మానం

రేపల్లె, డిసెంబరు 23:— పండిత పోతూరి వెంకట శ్రీ పోతూరి మధుసూదనరావు గత నెలరోజులుగా శ్రీమద్ రామాయణం హరికథగా గానం చేసిన సందర్భంలో పురప్రముఖులు ఇటీవల ఆయనను ఘనంగా సన్మానించారు. సభకు మున్సిపల్ కమిషనర్ శ్రీ యర్రంరాజు వెంకట సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ కాండూరి సీతారామయ్య సభను ప్రారంభించారు. శ్రీ తటవర్తి రామమోహనరావు పురజనుల తరఫున మధుసూదనరావుగార్కి చందన పుష్పాదులు తాంబూలము, నూతన వస్త్రములు వెయ్యినూట నదహారు రూపాయలు ఇచ్చి సత్కరించారు. ఆయన స్వయంగా నూటపదహారు రూపాయలు ఇచ్చారు. మహిళా సంఘంవారు శాలువ బహూకరించారు. ఇంకా అనేకులు చాలా బహుమతులు ఇచ్చి సత్కరించారు.

శ్రీ వానమామలై శ్రీ రామానుజాచార్యులు విద్యాపీఠం తరఫున సన్మానపత్రం, పండిత శాలువ 'మధుకవిహంస' బిరుదు ప్రదానం చేశారు.

శ్రీ పెనుగొండ సుబ్బయ్య నూటపదహారు రూపాయలను బహూకరించారు. అనంతరం శ్రీ కొంపెల్ల సీతారామాచార్యులు, మహాకవి శ్రీ పోతూరి రాధాకృష్ణమూర్తి, శ్రీ కౌతా కనక సుందరశాస్త్రి, శ్రీ పర్వతు శ్రీకృష్ణమూర్తిగార్లు శ్రీ మధుసూదనరావుగారిలో గల ప్రతిభా విశేషాలను ప్రశంసిస్తూ ఉపన్యసించారు. శ్రీ మధుసూదనరావుగారు వారి గురువులైన శ్రీ బెజవాడ లింగమూర్తిగారిని చందన తాంబూల నూతన వస్త్రములు పండిత శాలువలతో సన్మానించి వారి ప్రక్కన వాయించిన ఫిడేలు శ్రీ విస్సాటం రామకృష్ణశాస్త్రి, మృదంగం శ్రీ మద్దెల గిరి రావు గార్లను నూతన వస్త్రములు పండిత శాలువలతో గౌరవించారు.

హయగ్రీవ విద్యాపీఠంవారు ఫిడేలు వాయించిన శ్రీ విస్సాటం రామకృష్ణశాస్త్రి గారికి వాయులీన విద్యాభూషణ, మద్దెల వాయించిన శ్రీ మద్దెల గిరి రావుగారికి మృదంగవిద్యా భూషణ బిరుదు ప్రదానములు గావించినారు. శ్రీ రామమోహనరావుగారు వందన సమర్పణ గావించినారు.

తణుకులో స్టీల్ రీ రోలింగ్ మిల్లు

ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

(మన విలేఖరి)

తణుకు, డిసెంబరు 28:— తణుకులోని వెంకటరాయపురంలో జయ యింజనీరింగు స్టీల్ రీ రోలింగ్ మిల్లుకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య 24వ తేదీన శంకుస్థాపనచేశారు. సభకు నీటిపారుదలశాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు అధ్యక్షత వహించినారు. జయ యింజనీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ గారు ఆహ్వానించిరి. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజుగారు అభినందించిరి. మంత్రులను ఆహ్వానిస్తూ శ్రీ ప్రసాద్‌గారు జయ యింజనీరింగ్ తరఫున సైకిళ్ళను ఉత్పత్తి చేయుట ప్రారంభించామని, ప్రస్తుతం సం.కు 5,000 సైకిళ్ళతో ప్రారంభించి, 20,000 వరకు ఉత్పత్తిని పెంచాలని లక్ష్యిస్తున్నామని, సైకిళ్ళకు కావలసిన విడిసామాను ఉత్పత్తికి ప్రత్యేకంగా తణుకులో నెలకొనబోవు పారిశ్రామికవాడలో విడిభాగాల ప్రత్యేక యూనిట్లు నెలకొల్పనున్నామని, అదేరకంగా ఇప్పుడు శంకుస్థాపనచేయబోవు స్టీల్ రీరోలింగుమిల్లులో అంగ్యులర్లు, బండిపట్టాలు, పూతలు, స్క్వేర్లు, రౌండ్లు ఆదివగర బిల్డింగు పరికరములు ఉత్పత్తి చేయ నుద్దేశించామని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రసంగిస్తూ శ్రీ హరిశ్చంద్రప్రసాద్ తణుకును పారిశ్రామికంగా అభివృద్ధి చేశారని, పరిశ్రమాభివృద్ధితో మనదేశం పురోగతి ఆధారపడివున్నదని, వీరు నెలకొల్పిన పంచదార ఫ్యాక్టరీ తక్కువ ఖర్చుతో హెచ్చు ఆదాయాన్ని సంపాదిస్తున్నదని, అట్టి లాభసాటి పరిశ్రమలను నెలకొల్పుట, వాటిని ఆదాయకరంగా తయారు చేయుటలో ప్రసాద్‌గారుసిద్ధహస్తులనీఅన్నారు. నీటిపారుదలశాఖామంత్రి ... పారిశ్రామికవేత్తలు ... తణుకులో ... సబ్‌కమిటీ సమావేశం ... ప్రసాద్‌గారు యింకను హెచ్చుగా పరిశ్రమలను నెలకొల్పాలని అందుకు అన్నివిధముల మన ఆంధ్ర ప్రభుత్వం సహకరించగలదని చెప్పిరి.

అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రసంగిస్తూ ఆంధ్రదేశము అన్నిటిలోను అగ్రశ్రేణిలో నిలబడుతున్నదన్నారు. శ్రీ ప్రసాద్ విద్యావంతుడుగా, వినయసంపదతో నిరుద్యోగాన్ని నిర్మూలిస్తూ, వ్యవసాయాభివృద్ధితోపాటు పారిశ్రామిక అభివృద్ధినికూడ అతివేగంగా కొనసాగిస్తున్నందులకు శుభాకాంక్షలు అందజేస్తున్నామన్నారు.

శ్రీ ప్రసాద్‌గారు అభివందనము లర్పించిరి.

కీ. శే. కుప్పుస్వామి చౌదరి

సత్తెనపల్లిలో సంతాపసభ

సత్తెనపల్లి, డిసెంబరు 28:— విద్యాపోషకులు, విరాళప్రదాత యగు శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరిగారు గత 24వ తేదీ తమ స్వగృహమున కాలంచేసిన సందర్భమును నిన్న సాయంకాలం సత్తెనపల్లి క్లబ్బులో సంతాప సభ జరుపబడింది. తాలూకా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ చింతపల్లి పేరయ్యగారి కృషి ఫలితంగా ఏర్పాటయిన సభకు శాసనసభ్యులు శ్రీగణపా రామస్వామిరెడ్డి అధ్యక్షత వహించి, శ్రీ కుప్పుస్వామి చౌదరిగారిని గురించి ఇలా నుడివారు:

"ఒక్క మన జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలో కూడా వీరి విరాళములు పొందని విద్యార్థులు, ప్రజా సంస్థలు చాలా అరుదుగా ఉన్నవి. ఇటువంటి దానశీలుని, విరాళప్రదాతను కోల్పోవడం దురదృష్టకరమనియే చెప్పవలసి వస్తున్నది. ఇటువంటి మహాపురుషుని స్మృతిచిహ్నముగా ఒక్క ఈరోజు మాత్రమే కాకుండా ప్రతి సంవత్సరం ఉత్సవాలు జరుపటం ఎంతైనా అవసరం."

స్థానిక ప్రముఖులు శ్రీ చతుర్వేదుల సీతారామ శాస్త్రులుగారు శ్రీ కుప్పుస్వామి చౌదరి గారి దానధర్మములను ప్రశంసించారు.

శ్రీ పోనిపి వరదయ్యగారు బహుముఖంగా దానధర్మాలు, ప్రజాసేవ చేసిన శ్రీ చౌదరిగారి త్యాగనిరతినిగురించి వివరించి వారిస్మృతిచిహ్నంగా పూరలాంటా శిలావిగ్రహములు స్థాపించటం అవసరమన్నారు. సభవారంతా కొంతసేపు మౌనం వహించారు. వారి కుటుంబమునకు సానుభూతి తెలియజేస్తూ తీర్మానంచేశారు.

కళాకారునికి సన్మానం

ఖమ్మం, డిసెంబరు 22:— ఖమ్మంజిల్లా ప్రభుత్వోపాధ్యాయ సంఘ ఆహ్వానంపై సినీనటుడు శ్రీ కైకాల సత్యనారాయణ ఖమ్మం విచ్చేసిన సందర్భంగా వారికి ఖమ్మంలోని కళాకారుల బృందంవారూ, పౌరులూ కలిసి సన్మాన సభ జరిపారు. సభకు స్థానిక డాక్టర్లు అధ్యక్షులు డా. శ్రీ ఆర్. వి. సీతారామారావు అధ్యక్షత వహించారు. స్థానిక ప్రముఖ కళాకారులు ... శ్రీ సత్యనారాయణ గారిని ప్రేక్షకులకు పరిచయం చేశారు.

శ్రీ శ్యామలరావు మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణ గుడివాడ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో చదువుకునే రోజులనుంచి విద్యార్థిదశనుండే నాటకాల్లో పాల్గొని ఉత్తమ నటుడుగా ఖ్యాతి పొందారని, అనంతరం ప్రభాకర నాట్యమండలి ద్వారా, శ్రీ పేమడి సుబ్బారావు గారితోనూ కలిసి దాదాపు ఆంధ్రదేశంలో ప్రదర్శనలిచ్చి విఖ్యాతులైనారని అన్నారు. 'సినిమాక్షేత్రంలో ప్రవేశం పొంది' 'సిపాయికూతురు' అన్న చిత్రములో ప్రధాన నటుడుగా ప్రవేశించి, పాత్రంగా నటించారని అనంతరం ఇంకా 'అపూర్వ చింతామణి', 'కనకదుర్గా పూజామహిమ' లలో నటించి తారాపథాన్నందుకున్నారని శ్యామలరావు అన్నారు.

తమ సన్మానానికి శ్రీ సత్యనారాయణ కృతజ్ఞత చెప్పారు.

సభకు శ్రీ సత్యనారాయణను ... వర్ధ జిల్లా ఉపాధ్యాయసంఘాధ్యక్షులు శ్రీ అక్కినేని వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ వి. రంగారావు, కార్యదర్శి శ్రీ ఆర్. కృష్ణమూర్తి ప్రభృతులు పలువురు పౌర మహాజనం స్వాగతం చెప్పారు.

సన్మాన సభా నంతరం 'మిత్రశ్రీ సమాఖ్య' వారిచే 'అపానేరి' నాటికా ప్రదర్శనం జరుపబడింది.

రేడియో

శనివారం, డిసెంబరు 31

శక. 1882 పుష్య 10

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 ఆహ్వానం. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి, 1—30 లలిత సంగీతం: మల్లాది అన్నపూర్ణ, 1—50 తె. వా., 2—00 డి. వి. పలూస్కర్: శాస్త్రీయ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 శాస్త్రీయ సంగీతం (విజయవాడ నుండి రిలే), 2—30 వాతావరణ సూచన, 3—45 కాలాంతరం. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 'నగర వాణి', 7—00 తె. వా., 7—15 కంప్—వి—కొయిర్ అజక్‌నేకాఎం, 7—30 హైదరాబాద్ బి వలె, 8—15 హైదరాబాద్ బి వలె, 9—00 అం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే), 11—00 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 12—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 సమోలిన్: ... విద్యాంసుడు, 2—30 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—00 హైదరాబాద్ ఎ వలె, 9—15 విజయవాడ వలె, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ఆరుప్పావై:, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 చల్లపల్లి కృష్ణమూర్తి, 7—45 సంగీత శిక్షణ, 8—00 అం. వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1—00 'వనితావాణి' పెరటం కరదం. కార్యక్రమం, నిర్వహణ: కె. ఎస్. శర్మ, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 బొమ్మరిల్లు, 3—00 వాతావరణ సూచన, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ... వార్తలు, 6—15 గ్రామస్థుల కా..., 7—00 తె. వా., 7—15 గ్రామ ... కమము, 7—30 ప్రసంగ ... అత్తా ప్రసంగ్ అనువాదం: ఆర్. ... మూర్తి, 7—40 చిత్ర...గీతం, 8—15 ముఖియా నాటక (హిందీ) రచన: ... రావు, 8—40 లలిత సంగీతం, 9—00 అం. వా., 9—15 చలపతిరావు సమాధి నాటిక, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే), 11—00 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 12—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 పల్లడం వి. ఎస్. రాజా: వేణువు, 8—00 మధురగీతం. మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 ఆ. వా., 2—45 వాద్య సంగీతం, 4—35 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 ఆర్. శరుండం, 7—15 త. వా., 7—30 సంగీతోత్సవం, 8—40 వాద్య సంగీతం, 8—45 పార్లమెంట్, 9—00 సంగీతామృతం, ... నాథ అయ్యర్, నే పాగడకుండే—వరాళి (వార్తి) యూతామురారే— ఆరభి (రూపకం), 9—15 మధురగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము తాహ ఆకాశవాణి జాతీయ వాద్య బృందం (ఢిల్లీనుండి రిలే), 11—00 సంగీతోత్సవం, 12—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 త. వా., 7—15 'సుప్రభాతమ్', 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 అం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 అం. వా., 1—40 గీతమంజరి, 1—50 త. వా., 2—00 మధుర సంగీతం, 2—10 'ముత్తుస్వామి దీక్షితర్' పిల్లల కార్యక్రమము (అభినయం). సాయంత్రం: 5—30 పాఠ్యాల్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (అన్నప్రమ), 6—00 అం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 సంగీతోత్సవం, 7—00 త. వా., 7—15 సంగీతమాల, 7—30 మద్రాస్ ఎ వలె, 8—30 సంగీతోత్సవం, 9—00 అం. ..., మద్రాస్ ఎ వలె, 10—00 ..., 10—30 సంగీతోత్సవం, 11—00 ... సమాప్తి.

ఖమ్మం జిల్లా వార్తలు

(మన విలేఖరి)

ఖమ్మం, డిసెంబరు 20:— ఖమ్మం జిల్లాకలెక్టరుగారి అధ్యక్షతన జిల్లా నాటక పోటీలు సమ్మేళనం జరిగినది. ఈ పోటీలో జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ దామవరం, బహుళార్థక సకళార్థక హైస్కూలు భద్రాచలం, ఆంధ్ర బాలికోన్నత పాఠశాల ఖమ్మంమెట్టు, పాల్గొనిరి. ఇందులో పచుచుకి, అనే నాటకను దామవరం వారికి ప్రథమ బహుమతి లభించినది.

• • •

ఖమ్మం జిల్లాలో 72 పంచాయితీ సమితులకు నూతన ఎన్నికలు 25 జనవరి వరకు జరుగనున్నవి. కాంగ్రెసు అభ్యర్థులు ... జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ... గారు, ఖమ్మంజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శీలం సిద్ధారెడ్డిగారు, ... అభ్యర్థులు కృషి చేస్తున్నారు.

గులాబీ పూల వర్షం

ఒక పౌను గులాబీల నూనె తయారు చేయుటకు సుమారు 4000 పౌనుల గులాబీ పువ్వులు కావాలి.... కాని మనోజ్ఞమైన కరమైన గులాబీ పూల వర్షం వలె హాయి గొలుపుటకు మీకు కావలసినదల్లా ఒక గోద్రెజ్ నం. 1. సబ్బు బిళ్ల. గులాబీల మనోహరమైన కమ్మని పరిమళము దివ్యముగా లిరిగి పరిమళించు సబ్బులలో రాజా యనదగు ఈ సబ్బు యందు యంత మూలమున ఇమడ్చబడినది.

నూతన పరిశోధనలు, పద్ధతులున్ను, ఆధునిక యంత్రములు మరియు సంవత్సరాల తరబడిగా పొందిన అధికానుభవమున్ను, ఇతర గోద్రెజ్ సబ్బులలో పాటు ఈ మొదటి కూరగాయల నూనె టాయిలెట్ సబ్బు యందలి సాంప్రదాయంగా పరిశుభ్రపరచునట్టిన్ని మార్దవకర మైనట్టిన్ని పదార్థములను ఇంకా ఎక్కువగా వృద్ధిపొందింపజేసినవి



గోద్రెజ్ నం. 1. టాయిలెట్ సబ్బు

పెద్ద—సైజు

అతి శ్రేష్టమైనది బహుమ్యాకెట్

గోద్రెజ్ సబ్బులకు అత్యుత్తమ నామచిహ్నము

చేదోడు

మీ భర్త కుటుంబానికి జీవనాధారం. రోజంతా శ్రమించి అలసటతో తిరిగి వస్తారు. ఆప్యాయంగా అనురాగంతో ఆదరించి ఆతణ్ణి ఉత్సాహపరుస్తారు మీరు.

అయినా ఆతడికి ఏదో బాధగానే వుంటుంది. కుటుంబ భవిష్యత్తును గురించి ఏదో మథనపడుతూనే వుంటాడు. ఈ విషయంలో ఆతడికి మీరు చేదోడుగా వుండవచ్చు. జీవిత బీమా పథ్కా నొకదానిని తీసికొమ్మని ఆతణ్ణి ప్రోత్సహించండి. ప్రతి నెల కొద్ది మొత్తం ఆదా చేసేలాగ ఆతడికి మీరు తోడ్పడగలరు. ఇందువల్ల సమయం వచ్చేసరికి కుమారుని చదువుకు గాని, కుమార్తె వివాహమునకుగాని లేదా మీ వృద్ధాప్య అవసరములకు డబ్బు చేతికి వస్తుంది. అదే ఆతడి బాధల్ని నివారింపి, ముఖంలో చిరునవ్వు చిందిస్తుంది. అలా చేసారుగా!



జీవిత బీమాకు ప్రతిగా మరొకటి లేదు.

శ్రీ గురజాడకవి చిత్రపటావిష్కరణ

ఆగ్రా హిందీ మహా విద్యాలయంలో ఉత్సవం

ఆగ్రా, డిశంబరు 27:— అఖిలభారత హిందీ మహావిద్యాలయంలో సీనియర్ స్వతంత్ర సమారోహం ఇటీవల జరుపబడినది. కుమారి లక్ష్మి, సరోజ, నాగపల్లిగార్ల ప్రార్థనతో సభ ప్రారంభింపబడెను. శ్రీ మోటూరి సత్యనారాయణ సభకు విచ్చేసిన అతిథులకు స్వాగతం చెప్పుతూ ఆగ్రా అఖిలభారత హిందీ మహా విద్యాలయంలో వివిధ ప్రాంతాలనుండి వచ్చి విద్యార్థులు విద్య నభ్యసించుచున్నారని, ఆగ్రాలో యీ విద్యాలయం స్థాపించుటవలన హిందీ ప్రచారమునకు చాలా అనుకూలంగానున్నదని అన్నారు. ఆంధ్రమహాకవి శ్రీ గురజాడ అప్పారావుగారు దేశసేవానారాయణులని, గ్రామ్య భాషలో సాహిత్యాన్ని మొట్టమొదట సృష్టించినవారు వీరేనని, నుడివిరి.

సభకు ఆగ్రా నివాసులైన సుప్రసిద్ధ వకీలు, నాగరి ప్రచారిణిసభ అధ్యక్షులునగు శ్రీ హారప్రసాదబాగ్‌వాగారు అధ్యక్షత వహించిరి. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో సంస్కృతభాషను రాజభాషగాచేసి యుండినచో భాషాసమస్యే నేడు దేశంలో యుండ నేదాళ్ళీసాయా లుండి యుండవని వక్కాణించిరి. శ్రీ రామకృష్ణనావడా, శ్రీ డి.బి. పోద్దార్ ఉపన్యసించారు.

ఈసందర్భంలో శ్రీ డి.బి. పోద్దార్‌గారిచే ఆంధ్ర విద్యార్థులద్వారా బహూకరింపబడిన ఆంధ్ర మహాకవి శ్రీ గురజాడ అప్పారావు గారి చిత్రావిష్కరణ గావింపబడెను. శ్రీ పోద్దార్ గారు గురజాడవారి సాహిత్యసేవ ప్రజాసేవను గూర్చి ఉపన్యసిస్తూ యీవిధంగా యితర భాషా ప్రాంతముల మహాకవుల చిత్రములు గూడా విద్యాలయంలో యుంచవలెననెడి ఆశయాన్ని వెలువరించిరి.

ఈ సందర్భంలో శ్రీ గురజాడవారి "కన్యాశుల్కం" ఆధారంతో శ్రీ కలంధర్ గారిచే హిందీలో వ్రాయబడి విద్యాలయం ఉపాధ్యాయులైన శ్రీ మహేంద్రప్రతాప్‌గారిచే సంస్కరింపబడిన నాటకం విద్యాలయ విద్యార్థులచే ప్రదర్శింపబడెను. ఈనాటకానికి శ్రీ కె. చెంగయ్య శర్మగారు దర్శకత్వం వహించిరి. శ్రీ మధుసూదనరావు, సుబ్బారాయుడు, చెంగయ్యశర్మ, కలంధర్, రామలింగం, తారామనోహర్, మహబూబ్‌పల్లి, జి.ఆర్. కృష్ణన్, రవీంద్రన్‌గార్లు నాటకంలో పాల్గొనిరి. సీనియర్ విద్యార్థులగు యస్.పి. కృష్ణమూర్తి, లక్ష్మీ నారాయణ, వి. మిట్టల్, వెంకటరామనరసయ్యగార్లచే "దో కలాకార్" అను హిందీ ఏకాంకి నాటిక ప్రదర్శింప బడెను.

విద్యాలయ ప్రధానాచార్యులగు శ్రీ కైలాసచంద్రమిశ్రగారు ధన్యవాదము లర్పించారు. జనగణమనతో కార్యక్రమము ముగిసెను.

కృష్ణా డివిజన్ పోస్టు, టెలిగ్రాఫ్ సిబ్బంది క్రీడా-సాంస్కృతిక ఉత్సవం

బందరు, డిశంబరు 20:— కృష్ణా డివిజన్ పోస్టు అండ్ టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు సిబ్బంది క్రీడా — సాంస్కృతి కోత్సవాలు జరిగెను. ఉదయం గోడౌను కవాతు మైదానములో జరిగిన ఆటల పోటీలను శ్రీ వి. స్వామినాథన్ — డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ ఆంధ్ర — ఉపక్రమించిరి. సాయంత్రం బుట్టాయిపేట హాలులో జరిగిన సభకు శ్రీ జె. ఎస్. వ్యాస్, జిల్లాజడ్జి అధ్యక్షత వహించిరి. నిరంతరం యాంత్రికంగా పనిచేస్తూ ఉండే పోస్టలుశాఖ ఉద్యోగి బృందం క్రీడా — వినోద కాలక్షేపాలకు కాలం చూచుకొనగల్గినందుకు అభినందించిరి. శ్రీ స్వామినాథన్, ఉద్యోగి వర్గానికి విరామము, క్రీడలు ఎంత అవసరమో వివరించిరి. ఆటలు వగైరా కార్యక్రమాలలో గెలుపొందిన వారికి బహుమతు లందించిరి.

వినోద కాలక్షేపాలలో భాగంగా, విచిత్రవేషాలు, శ్రీ జ్ఞానేశ్వరరావు దళం వారిచే వాద్య సంగీతం, ఉద్యోగుల లలిత సంగీతం, 'మనస్తత్వాలు' నాటిక, 'భారత్' సోదరీలచే భరతనాట్య ప్రదర్శనం జరిగెను.

ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి. స్టాఫ్ వర్కర్సు యూనియన్

బందరు, డిసెంబరు 23:— ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ స్టాఫ్, వర్కర్ల యూనియన్ సర్వసభ్యసమావేశం ఇటీవల డా. రాళ్లపల్లి అచ్యుతరామయ్య అధ్యక్షతను సంఘ కార్యాలయములో జరిగింది. కృష్ణాడివిజను సంఘ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం; కార్యదర్శి శ్రీ కోనేరు మధుసూధనరావు ప్రత్యేక ఆహ్వానంపై వచ్చారు.

అధ్యక్షులు, జాతీయానికి పూర్వము, అనంతరము పరిస్థితులను సాకల్యంగా సమీక్షించారు.

శ్రీ దూడల రామయ్య మాట్లాడుతూ జాతీయం అయిన కొద్దికాలంలోనే వందమంది కండక్టరులు సస్పెండుకావటం శోచనీయమన్నారు. శ్రీ కారుమూరి ధర్మారావు, కార్మికుల కష్టాలను, నాయకుల అధికారవర్గ దృష్టికి తీసుకుపోవాలని కోరారు. శ్రీ మధుసూధనరావు కూడా మాట్లాడారు.

శ్రీ కాకాని వెంకటరత్నం తన ఉపన్యాసంలో యిలా ప్రసంగించారు. "తాత్కాలిక సుఖం అపేక్షించి తప్పుచేస్తే, జీవితం సర్వనాశన మవుతుంది. లభించిన ఉపాధిని చేతులారా పాడుచేసుకునే అవివేకి ఉండరు. కార్మికులు నిజాయితీతో మెలగాలి. దురదృష్టవశాత్తూ రెండుప్రక్కలా ప్రజలలోను, ఉద్యోగివర్గంలో కూడ కండక్టర్లపై మంచి అభిప్రాయం లేదు. డబ్బు [illegible]తంగా రాకపోయినా జాతీయమైన బస్సు రవాణా ప్రజకు పూర్తిగా సౌకర్యవంతం అయితే నేను సంతోషిస్తాను. మా విధినిర్వహణ మీరు సక్రమంగా పాలించండి. ప్రభుత్వం యితర లోపాలను సరిదిద్దుకుంటుంది.

విజయవాడ, డిశంబరు 26:— స్వామి చిన్మయానంద ఈనెల 30న విజయవాడకు వస్తున్నారు. సాయంత్రం 5—30 గంటలకు చల్లపల్లి బంగళాలో గీతోపన్యాసం యిస్తారు.

ఆయుర్వేద వైద్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 24:— ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి పక్షమున పండిత ఎ. వి. వి. రామానుజస్వామి, మండలి కార్యదర్శి వైద్యశ్రీ ప్రకాశచంద్ర [illegible], వైద్యరాజ బొబ్బిలి లక్ష్మణాచార్యులుగారు, వైద్య ఆరోగ్యశాఖల కార్యదర్శి శ్రీ యల్. యన్. గుప్తాగారిని ఇండియన్ మెడిసన్ స్పెషలాఫీసరు శ్రీ ఆస్థానా గారిని కలుసుకొని యీ విజ్ఞప్తి నిచ్చారు. ఈ విజ్ఞప్తిలోని విషయాలను కూలంకుషంగా పరిశీలిస్తామని అధికారులు అన్నారు.

విజ్ఞప్తిలో ఈ క్రింది ప్రధానాంశాలున్నాయి: "ప్రతితాలూకాకు కనీసము నాలుగు ఆయుర్వేద చికిత్సా శాలలను యేర్పాటు చేయుడం ప్రజారోగ్యాభివృద్ధికి యెంతేని ఆవశ్యకమన్నారు.

రిజిష్టరులయిన వైద్యులు — చికిత్సాశాలలు

ప్రభుత్వంవారు ఆయుర్వేద వైద్యులను రిజిష్టరు చేయుటకుగాను ఆంధ్ర ఆయుర్వేద చట్టము చేసియున్నారు. ఆచట్టము ననుసరించి వైద్యానుభవముగలిగిన అనువంశిక కుటుంబము లందలి వైద్యులను పండితులైన పెద్దలవద్ద అధ్యయనం చేసి విజ్ఞానసమార్జించిన వారిని ఆయుర్వేద చట్ట నిబంధనల ననుసరించి రిజిష్టరు చేయుచున్నారు. వీటిలో ప్రయివేటు నెలకొల్పబడిన ఆయుర్వేద కళాశాలలో విద్యాభ్యాసం చేసినవారును, ప్రభుత్వం ఆధ్వర్యం క్రింద నడుస్తున్న కళాశాలలలో చదివిన వారును కూడా రిజిష్టరు కాబడి యున్నారు. ప్రభుత్వం తగినంత ప్రోత్సాహంయిచ్చి తగినన్ని ఆయుర్వేద కళాశాలలు నెలకొల్పని కతమున అనేక వైద్య కుటుంబములకు చెందినవారు ప్రభుత్వంచే నిర్వహింప బడుతున్న కళాశాలలలో చదివిన వారలై యుండక "అఖిల భారత ఆయుర్వేద మహామండలి విద్యాపీఠము వారి "ఆయుర్వేదాచార్య" "ఆయుర్వేద విశారద" "ఆయుర్వేద భిషక్" ఆంధ్ర ఆయుర్వేద పీఠమువారి వైద్య విద్వాన్ పరీక్షలందును, ఇతర విద్వాంసులు ఆయుర్వేదాభ్యున్నతి నిర్వహిస్తున్న పరీక్షలందును ఉత్తీర్ణులైన వారున్నారు. వీరినందరిని సమానార్హత గలవారుగా గుర్తించవలెను.

ప్రభుత్వంవెంటనే ఆయుర్వేదవైద్యుల నియామక నిబంధనలననుసరించి యోగ్యులైన రిజిష్టరు కాబడిన ఆయుర్వేదవైద్యులెల్లరూ ఆయుర్వేద వైద్యశాలల్లో వైద్యులుగా నియామకం అగుటకు వీలు కల్పించ వలసినదిగా ఆదేశముల వెంటనే పంపగోరుచున్నాము.

ఆయుర్వేదవైద్యుల రిజిష్ట్రేషన్

ఆంధ్ర ప్రభుత్వము ఆయుర్వేద వైద్యులను క్రమబద్ధం చేయు "ఆంధ్ర ఆయుర్వేద చట్టము" చేసెను. ఆ చట్టములోని ఈక్రింది లోపములు సరిదిద్దబడవలయును.

(1) రిజిష్టరైన వైద్యుడు మూడేండ్లకొకసారి తన రిజిష్ట్రేషనుకు కొంత రుసుము చెల్లించి "రెన్యూయల్" చేయించు కొనవలసి రావడం, (2) వైద్యుని రిజిష్టరు చేయుటకు ముందు వారి వైద్యార్హతలు పరిశీలింప కుండుట (3) నలుబది సంవత్సరములు లోపువారికి, (ఇరువదిఏండ్ల వైద్యానుభవముతో ముందు రిజిష్టరు కాబడి తదుపరి పరీక్షింపబడువారు) పుస్తకములు సరిగా నిర్ణయింపబడకుండుట, (4) ఆయుర్వేద బోర్డు ఆఫీసు నిర్వహణోద్యోగులు సరిగా పనిని నిర్వహించువారు గాకుండుట.

(5) ఆయుర్వేదవైద్యులు రిజిస్ట్రేషన్‌లో క్లాసు (తరగతులు) విభజన యుండరాదు. ఎ. బి. సి. అను క్లాసులు విభజనలు తీసివేసి ఉత్తమ, మధ్యమ, స్థాయిగా మార్చాలి.

ఆంధ్రాయుర్వేదబోర్డు

ఆయుర్వేదబోర్డును పునర్నిర్మిస్తూ ఆయుర్వేద శాస్త్రాభ్యున్నతికి, ఆయుర్వేద విజ్ఞానాభివృద్ధికి దోహదమొసంగ గోరుచున్నాము.

కవిరాజసాహిత్య విహారం

గుడివాడ, డిశంబరు 21:— కృష్ణాజిల్లా అంగలూరు గ్రామం శతాబ్దికి పైగా విద్యలకు, పండితులకు, కవులకు, విద్వాంసులకు నిలయమై రాజకీయ, సాంఘిక, సారస్వతాది వివిధ రంగాలలో ముందు నడచిన గ్రామం. అభ్యుదయ భావాలుకల యువకులు, సాహిత్య ప్రియులైన పెద్దలు తమ రాజకీయ విభేదాలు మరచి అపూర్వ సమ్మేళనముగా డా. త్రిపురనేని వెంకటేశ్వరరావుగారు అధ్యక్షతన ఒక సభ జరిపినారు. ఆ సభలో కవిరాజ వంటి సాహిత్యస్రష్ట విప్లవకర్త జన్మించిన ఈ గ్రామంలో ఒక సాహిత్య సంస్థయొక్క ఆవశ్యకత ఎంతైనా కలదని భావించ బడినది. మిక్కిలి ఉత్సాహముతో కీర్తిశేషులు కవిరాజ త్రిపురనేని రామస్వామిగారి స్మారకముగా కవిరాజ సాహిత్య విహారము అను పేరుతో ఒక సంస్థ స్థాపింపబడినది. ఇది గుడివాడ కవిరాజ సాహిత్య విహారమునకు అనుబంధ సంస్థ.

కార్యనిర్వాహక సభ్యులు: అధ్యక్షులు: శ్రీ దుగ్గిరాల రామకృష్ణయ్య, ఉపాధ్యక్షులు: కొడాలి ఉమామహేశ్వరరావు, రెండవ ఉపాధ్యక్షులు: తాతినేని సీతారామయ్య, కార్యదర్శి దుగ్గిరాల త్రివిక్రమరావు, సంయుక్త కార్యదర్శి: తిపిర్నేని రత్నకుమార చౌదరి.

తీర్మానాలు

కవిరాజుగారి శిలావిగ్రహమును అంగలూరులో ప్రతిష్ఠాపన చేయుటకు ఏకగ్రీవంగా తీర్మానిస్తూ ఈక్రింది ఉపసంఘమును ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: దుగ్గిరాల సూర్యనారాయణగారు, ఉపాధ్యక్షులు: ఆరెకపూడి సుబ్రహ్మణ్యంగారు, కార్యదర్శి: పొట్లూరి శేషగిరిరావుగారు, సంయుక్త కార్యదర్శి: దుగ్గిరాల రమేశచంద్రచౌదరిగారు, కోశాధిపతి: త్రిపురనేని వల్లయ్యగారు.

సంఘ సభ్యులు: లింగం సుబ్బారావుగారు, చెలసాని నాగభూషణంగారు, అట్లూరి విజయరాఘవరావుగారు, అట్లూరి లక్ష్మీపెరుమాళ్లుగారు, వల్లా శేషగిరిరావుగారు, త్రిపురనేని రత్నకుమార్‌చౌదరిగారు, త్రిపురనేని శివరామయ్యగారు, త్రిపురనేని వీరప్రసాదుగారు, యెర్నేని సుబ్రహ్మణ్యంగారు, దుగ్గిరాల త్రివిక్రమరావుగారు, గొట్టిపాటి వీరభద్రయ్యగారు, పొట్లూరి శివప్రసాద్‌మోహన్, అట్లూరి అర్జునరావుగారు. అప్పుడు కవిరాజుగారు శిలావిగ్రహమునకు వెయ్యి నూటపదహార్లు విరాళమిచ్చారు.

తెలుగునాడు

విజయనగరం

విజయనగరం వాణిజ్యమండలి సర్వసభ్య సమావేశం జరిగింది. 1959—60 సం. ల. ఆడిటు రిపోర్టు, నూతనసంవత్సరం అంచనా బడ్జెటు ఆమోదించటం జరిగింది. 1960—61 సం. లకు యీ దిగువ చెప్పబడ్డవారిని కార్యవర్గంగా ఏకగ్రీవంగాయెన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ నారాయణం విశ్వనాథం, ఉపాధ్యక్షులు: శ్రీ రామచంద్రరెడ్డీ, శ్రీ బి. రామసింగ్ శ్రీ మదనగోపాల్‌దాగా, శ్రీ హాజీఅలీ మహ్మద్ హుసేన్‌గార్లు; జనరల్ సెక్రెటరీ శ్రీ గోకవరపు రామలింగము, కార్యదర్శులు: శ్రీ సిరాట రామకృష్ణారావు, శ్రీ అప్పన సూర్యనారాయణమూర్తి, శ్రీ జీవత్‌రామ్ గార్లు, కోశాధికారి: శ్రీ పూసర్ల సన్యాసిచెట్టి, వీరుగాక మరి 40మంది కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

నర్సరావుపేట

పొట్టి శ్రీరాములు స్మారకసమితివారు స్థానిక యస్.యస్. యన్. కళాశాలలో యిటీవల జరిపిన పొట్టి శ్రీరాములు వర్థంతి ఉత్సవ సందర్భములో నిర్వహింపబడిన వక్తృత్వపు పోటీలలో ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాలకు చెందిన అయిదు కళాశాలలనుండి విద్యార్థులు పాల్గొన్నారు.

"నేటి పరీక్షావిధానము తప్పు" అనే అంశముపైన చేసిన ప్రసంగములలో గుంటూరు హిందూకళాశాల విద్యార్థి కె.వి. సత్యనారాయణాచార్యులు ప్రథమ బహుమతి స్వర్ణపతకాన్ని పొందారు.

స్థానిక కళాశాల విద్యార్థి యన్. వెంకటేశ్వరరావు, బందరు జాతీయకళాశాల విద్యార్థి, ఎ. హనుమంతాచార్యులు వరుసగా ద్వితీయ, తృతీయ బహుమతులను పొందారు.

ఈ సందర్భములో గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ డాక్టరు వెంపటి సూర్యనారాయణ సర్వోదయసిద్ధాంతముపై ప్రసంగించారు. శ్రీ పి. రమణారెడ్డి రాజకీయములలో సత్యాగ్రహము అను అంశముపై ఉపన్యసించారు.

సమితి కార్యదర్శి శ్రీ యన్. సుందరంగారు వందనసమర్పణ చేశారు.

ఇల్లెందు

ఇల్లెందు హరిజన సేవాసంఘ సర్వసభ్య సమావేశం ఆచార్యవినోబాజీ కాలనీలో శ్రీ నాయిని కనకయ్య గారి అధ్యక్షతన ఇటీవల జరిగినది. సంఘ కార్యదర్శిగా శ్రీ కస్తూరి లక్ష్మీనరసింహం గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. హరిజన సేవాసంఘ అభివృద్ధిని గూర్చి సభ్యులు తమ తమ అభిప్రాయములు వివరించారు. ఆనాటి సమావేశంలో శ్రీ దివాకర్‌కు రూపు, జె.వై. గిరి మున్నగు వారలు ప్రత్యేకాహ్వానంపై పాల్గొనినారు. సంఘ ఆర్గనైజరు శ్రీ ఆలేటి సోమయ్యగారు సంఘాభివృద్ధికి గాను మిక్కిలి కృషిచేయుచున్నారు.

శృంగవరపుకోట

శృంగవరపు కోట తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశము శ్రీ ఆరాధ్యుల అప్పారావుగారి అధ్యక్షతన ఇటీవల సమావేశమై ఈ క్రింది తీర్మానాలు చేశారు.

వర్షములు సకాలములో కురియక పోవుటచే శృంగవరపు కోటసందలి ఏజన్సీ ప్రాంతం కొత్తవలస తదితర ప్రాంతములలో వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. కావున ప్రభుత్వం వెంటనే పంటలపరిస్థితిని సమగ్రపరిశీలనచేసి, పూర్తి రెమిషనులు యిప్పించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ శాఖామాత్యులను కోరుతూ తాలూకా కాంగ్రెస్ కార్యకర్తలు వెంటనే తమ ప్రాంతము నందలి పంట నష్టానికి గురియైన రైతాంగంచే దరఖాస్తులు రెవిన్యూ అధికారులకు అందచేయవలసిందిగా అభ్యర్థిస్తూ తీర్మానించడమైనది.

"శృంగవరపుకోట తాలూకా గిరిజన మహాసభను 1961 జనవరి మొదటి వారంలో అనంతగిరిలో జరిపించుటకుగాను రాష్ట్ర ఆరోగ్యశాఖామాత్యులగు శ్రీ. పి. వి. జి. రాజు, సంక్షేమ శాఖామాత్యులు శ్రీమతి మసూమా బేగం గార్లను ఆహ్వానించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

రేపల్లె

రేపల్లె ప్లీడరు గుమస్తాల సర్వసభ్య సమావేశం శ్రీ తాడేపల్లి శివరామకృష్ణయ్య అధ్యక్షతన ఇటీవల జరిగింది.

అధ్యక్షులు: శ్రీ కామరాజుగడ్డ తుల్లి భార్గవరావు, కార్యదర్శి: శ్రీ గుంటూరు కృష్ణమూర్తి, కోశాధిపతి: శ్రీ నందిరాజు సబ్బారావు గారును ఎన్నికయిరి.

మంచిర్యాల

మంచిర్యాల నాటక కళాసమితివారు ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణ సహాయార్థం శ్రీ బి. రామారావు అధ్యక్షతన ఆత్రేయ రచించిన 'భయం' అను నాటకం ప్రదర్శించారు. తాలూకా సమితి అధ్యక్షులు శ్రీ కె. కిషన్‌రావు ప్రారంభోత్సవం చేస్తూ తగినంత సహాయం చేస్తానన్నారు. కళాసమితి అధ్యక్షులు శ్రీ గుండా రాములు సమితి కృషిని సమీక్షించారు.

భీమవరం

డాక్టర్ శ్రీ సుంకర బాలపరమేశ్వరరావు తన విదేశాటన ముగించుకొని యిచ్చటకు వచ్చిన సందర్భంలో భీమవరం టౌనుహాలువారు వారి గౌరవార్థం శ్రీ వి. వి. సోమరాజుగారి అధ్యక్షతను అల్పాహార విందు చేశారు. శ్రీ గాలి వెంకటస్వామినాయుడు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు యస్. యస్. శాస్త్రి, సుందర రామరాజు, జీవరత్నం, జి. మోహనదాసు, లక్ష్మీనాథరావు మొదలగువారు మాట్లాడారు. శ్రీ పరమేశ్వరరావు కృతజ్ఞత చెప్పారు. శ్రీ శేషావతారం వందన సమర్పణ చేశారు.

డాక్టర్ శ్రీ సుంకర బాలపరమేశ్వరరావుయిటీవల యింగ్లాండునుంచి తిరిగి వచ్చిన సందర్భంలో స్థానిక వాణిజ్య మండలివారు, మండలి అధ్యక్షులు బొండాడ బంగారురాజు అధ్యక్షతను అభినందన సభ యేర్పాటు చేశారు. శ్రీయుతులు తటవర్తి కృష్ణమూర్తి, జి.వెంకయ్యనాయుడు మొదలగు వారు శ్రీ పరమేశ్వరరావు ప్రతిభావిశేషాలుగురించి మాట్లాడారు. శ్రీ రావు కృతజ్ఞత చెప్పారు. మండలి సెక్రటరీ శ్రీ ఉద్దరాజు అచ్యుతరామరాజు వందన సమర్పణ చేశారు.

తణుకు

తణుకు సమితి ప్రాథమికోపాధ్యాయ యూనియన్ వార్షికోత్సవము తణుకు బాలుర పాఠశాలలో జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షతన జరిగినది. శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరి ఎం. ఎల్. సి. సభ ప్రారంభించుతూ ఉపాధ్యాయులు ప్రతి బ్లాకులోను యూనియన్‌లు ఏర్పాటు చేసుకుని దేశ సౌభాగ్యమునకు తోడ్పడవలసినదిగా ఉద్బోధించిరి. యూనియన్ తరపున ప్రాథమిక ఉపాధ్యాయులకు శాంక్షను కాబడిన హెచ్చు జీతములను శాంక్షను చేయించవలసినదిగాను, పి. వి. ఐ. లకు న్యూస్కేల్సు ఫిక్సు చేయించ వలసినదిగాను, కంటింజెన్సీలను పెంచవలసినదిగాను కోరిరి. జిల్లాపరిషత్ ఎడ్యుకేషన్ కమిటీ సభ్యురాలు పి. సూర్యకాంతమ్మ యూనియన్ అధ్యక్షులు సి. సుబ్బరాజులు ప్రసంగించిరి. సుమారు 200 మంది ఉపాధ్యాయులు హాజరైరి. స్కూళ్ళ డిప్యూటీ యినస్పెక్టరు శ్రీమతి సుబ్బలక్ష్మి వందనములర్పించిరి.

తణుకు డివిజను ఎడ్డంగి పనివారల సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల పంచాయితి సత్రములో శ్రీ చెరకువాడ వెంకట నరసింహం పంతులు గారధ్యక్షతను జరిగినది. సంఘాధ్యక్షులు చీసపు తాత, గిరిజాపల్లి రామచంద్రరావు, పప్పుల జగ్గారావు, ముల్లు శ్రీరాపులు, గిడుతూరి సత్యనారాయణ, వి. వి. యస్. శర్మ, తోట సుబ్బారావు గారలు ప్రసంగించిరి. సుమారు 100 పనివారలు హాజరయిరి. వెంటనే పనివారలకు సంబంధించి కోఆపరేటివు సొసైటీని ప్రారంభించుటకు తీర్మానించిరి.

చల్లపేట

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చల్లపేట (శ్రీకాకుళంజిల్లా) విద్యార్థిసంఘాధ్వర్యమున పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులని విశాఖపట్నంవిజ్ఞాన యాత్ర సాగించారు. ఈ యాత్రకు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. వి. ఎల్. నరసింహంగారు నాయకత్వంవహించారు. విద్యార్థులు విద్యార్థినులు ఉపాధ్యాయులు మొత్తం 70 మంది ఈ విజ్ఞాన యాత్రలో పాల్గొన్నారు. విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీ పెంటకోట శ్రీరాములునాయుడు విద్యార్థుల ధర్మములను గూర్చి ముచ్చటిస్తూ ఇటువంటి కార్యక్రమాలద్వారా విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయ వర్గమువారు అభినందనీయులని తెల్పారు. ఇటువంటి విజ్ఞానయాత్ర సాగించటం ఈ పాఠశాల చరిత్రలో ఇదే మొదటిసారి.

నర్సరావుపేట

నర్సరావుపేట కళాశాల పూర్వ విద్యార్థి సంఘమునకు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు జి. వెంకటేశ్వరరావు, సత్యనారాయణ గుప్త గార్లను కార్యదర్శి సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు ఎ. పుల్లయ్య, పి. వేణుగోపాల్ గార్లను ఎన్నుకున్నారు.

తెనాలి

తెనాలి తాలూకా కూచిపూడి గ్రామంలో నూతనముగా నిర్మింపబడిన గోపాలకృష్ణ రైస్ మిల్‌నకు ఈమధ్య శాసనసభ్యులు శ్రీ పుతుంబాక శ్రీరాములు ప్రారంభోత్సవం జరిపారు. సభకు జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు అధ్యక్షతవహించారు. మిల్లు మేనేజరు శ్రీ తుమ్మల జగన్మోహనరావు అతిథులనుఆహ్వానించారు. శ్రీయుతులు వెలిపోలు సీతారామయ్య, నవ్వునేని వెంకటరావు, జిల్లారైసు మిల్లర్సు అసోసియేషన్ కార్యదర్శి కె. రోశయ్య గార్లు మాట్లాడారు. శ్రీ జగన్మోహనరావు వందనసమర్పణచేశారు.

రాజమండ్రి

తూర్పు గోదావరిజిల్లా చర్మకార కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం ఇటీవల రామచంద్రపురంలో శ్రీ జె. సంసోను అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు ఎన్. సి. మైకేలు, కె. డేవిడ్, వై. జనార్దనరావుగార్లు చర్మకారులు ఎదుర్కొంటున్న వివిధసమస్యలపై ప్రసంగించారు.

జనవరి నెలలో తూర్పు గోదావరిజిల్లా చర్మకార మహాసభను ద్రాక్షారంలో జరపటానికి నిర్ణయించారు.

నల్గొండ

నల్గొండ పట్టణ ఆంజనేయస్వామి దేవాలయంలో హరికథా కాలక్షేపం చేసిన శ్రీమతి భువనేశ్వరీదేవికి జిల్లా సెషన్సుజడ్జీ శ్రీ జి. రామయ్యచౌదరిగారి ధర్మపత్ని శ్రీమతి శారదాదేవి అధ్యక్షతన పండితసత్కారం జరిగింది. జిల్లా జడ్జి శ్రీ జి. రామయ్యచౌదరి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డబ్ల్యు. సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ శ్రీ నరసింహారావు, టి. వెంకట నారాయణ, శ్రీకంచంపల్లి చినవెంకటావారాయగార్లు ప్రసంగించారు.

శ్రీమతి శారదాదేవి కృతజ్ఞత తెలిపారు. శ్రీ సి. హెచ్. శంకరరావు అభినందనలు తెల్పారు.

కథకురాలు శ్రీమతి శారదాదేవికి సభలో గంటాకంకణం బహూకరించారు. ఉభయభాషా ప్రవీణ బిరుదు నిచ్చారు.

నర్సరావుపేట

యస్.యస్ అండ్ యన్. కళాశాలవారు నిర్వహించినసాంస్కృతికసమావేశములలో శ్రీయుతులు కొండూరి వీరరాఘవాచార్యులు (వి. ఎస్. ఆర్. కళాశాల, తెనాలి), "కరుణశ్రీ" జంధ్యాల పాపయ్యశాస్త్రి, (ఎ. సి. కళాశాల, గుంటూరు), డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, "అమరేంద్ర" చతుర్వేదులనరసింహశాస్త్రి, "విమర్శకాగ్రేసరు" కాళూరి వ్యాసమూర్తిగారలు వరుసగావుపన్యాసము లిచ్చారు.

బందరు

బందరులో "బస్తీప్రజల ఆదాయావకాశాలు"ను గూర్చి సర్వేచేస్తున్న శ్రీ జె. సత్యనారాయణ గత శుక్రవారం కోఆపరేటివ్ బ్యాంకుహాలులో జరిగిన రోటరీ సమావేశంలో ప్రణాళికలద్వారా దేశాభివృద్ధిని సాధిస్తున్న భారతదేశంలో సాంఘిక ఆర్థిక సర్వే పరిశోధనలు ఎంత ముఖ్యమో వివరించారు.

సభకు మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. శ్రీధరం అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వేమూరి నరసింహారావు స్వాగతమిచ్చారు. శ్రీ ఆర్.డి.ఎల్. నరసింహమూర్తి వందనాలర్పించారు.

న్యాయపంచాయతీల ఏర్పాటు తగదు

విశాఖజిల్లా న్యాయవాదుల సూచన

(మన విలేఖరి)

విశాఖపట్నం, డిశంబరు 27:— న్యాయం దెబ్బతినవచ్చనే కారణంతో న్యాయపంచాయతీల ఏర్పాటును విశాఖ జిల్లా న్యాయవాదుల సంఘ మహాసభ ఆదివారంనాడు ఇక్కడ వ్యతిరేకించింది.

కౌలుదారీ శాసనాల విషయంలో తలెత్తే వివాదాలపై అధికారం సివిల్‌కోర్టులకు ఇవ్వాలని కోరారు. అలా కానిపక్షంలో, న్యాయశాఖ అధికారులుగా ఉండే యోగ్యతలుగలవారి అధ్యక్షతన ట్రిబ్యునళ్లను నియమించాలని సూచించారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరుల మీద పోలీసు సూపరింటెండెంటుల పర్యవేక్షణ ఏర్పరచే ఆదును పద్ధతిని రద్దుచేయాలని కోరారు.

అడ్వకేట్ జెనరల్ శ్రీ డి. నర్సరాజు మాట్లాడుతూ ఒకానొకప్పుడు న్యాయవాదవృత్తికిగల గౌరవం ఇప్పుడు కొంతవరకూ తగ్గిందనీ, జూడిసియరీకి కూడా న్యాయవాదులపట్ల కొంత గౌరవభావం తగ్గుతున్నట్లు కనిపిస్తున్నదనీ, ఈ స్థితి దురదృష్టకరమైనదనీ, పరస్పర గౌరవ భావం ఎంతైనా అవసరమనీ అన్నారు.

న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ జి. రామమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ ఇ. వెంకటేశం న్యాయకళాశాలలోని పాఠ్యాంశాలు తిరిగి ఏర్పాటుకావలసిన అవసరాన్ని వ్యక్తీకరించారు. శ్రీ వి. వెంకటరావు, శ్రీ ఎస్. సుబ్బారావు మాట్లాడారు. జిల్లాలో "బార్ ఫెడరేషన్" నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోడానికి ఒక తాత్కాలిక సంఘాన్ని సభలో నెలకొల్పారు.

స్త్రీ హితైషిణీ మండలి ఉత్సవాలు

బాపట్ల, డిసెంబరు 23:— స్త్రీ హితైషిణీ మండలి 29వ వార్షికోత్సవము ఈ మండలి యాజమాన్యమున 1959 నుంచి నడుపబడుతున్న యువతీ సంక్షిప్త విద్యాలయ ప్రథమ వార్షికోత్సవము ఇటీవల అతి వైభవముగా జరుపబడినది. మండలి వార్షికోత్సవమునకు బాపట్ల గ్రామసేవికా శిక్షణకేంద్రం ప్రధానాధ్యాపకురాలు శ్రీమతి చెన్నాప్రగడ కమలాదేవి, సంక్షిప్త విద్యాలయ వార్షికోత్సవమునకు కేంద్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘాధ్యక్షురాలు శ్రీమతి వి. శ్యామలా దేవిగార్లు అధ్యక్షత వహించిరి.

శ్రీమతి జి.వై.దేవి భారతీయ మహిళా సంస్కృతినిగురించియు, శ్రీమతి డి. శారదాదేవి స్త్రీలు, గృహపరిశ్రమలుగురించియు ఉపన్యసించిరి. విద్యార్థినులు జానపదసంభాషణ గేయములను, యజ్ఞాశ్వము నాటికను ప్రదర్శించారు.

రెండవ రోజున సంక్షిప్త విద్యాలయ వార్షికోత్సవమునకు అధ్యక్షురాలు శ్యామలాదేవి, స్త్రీ వయోజన పాఠశాల స్థాపనోద్దేశ్యమును గురించి చెప్పారు. కార్యదర్శిని శ్రీ సీతాబాయి వార్షిక నివేదిక చదివిరి. శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ తాము యిటీవల రచించిన బాలగేయావళిని చదివి వినిపించిరి. తరువాత యువతీ సంఘ విద్యాలయ విద్యార్థినులు సోది, ఎదురు ప్రశ్నలు అను నాటకము ప్రదర్శించిరి. మహిళా ప్రబోధమను బుర్రకథ చెప్పిరి. కనుపర్తి సత్యవాణి అను బాలిక ఉత్సవనృత్య ప్రదర్శనములు జరిగినవి.

హోమియో కళాశాలకు రిజిస్ట్రార్ రాక

(మన విలేఖరి)

గుడివాడ, డిశంబరు 22:— దేశీయ వైద్యశాఖ ప్రత్యేకోద్యోగి శ్రీ రాయి రామచంద్ర ఆస్థాన హోమియోపతి బోర్డు రిజిస్ట్రారు శ్రీ టి. శ్రీనివాసరావు స్థానిక ఆంధ్ర రాష్ట్ర హోమియోపతి కాలేజి, ఆసుపత్రి పరిశీలించటానికి ఇటీవల ఇక్కడకు విచ్చేశారు. వీరికి ప్రిన్సిపాల్ యస్. గుర్రాజు, కాలేజి విద్యార్థి బృందం స్వాగతం ఇచ్చారు. డా. యస్. కుటుంబరావు, కాలేజీలోని వివిధ శాఖలకు తోడ్కొనిపోయి అక్కడ జరుగుచున్న కృషిని విశదీకరించారు.

కాలేజీ విద్యార్థుల యాజమాన్యాన సభ జరిగింది. ప్రిన్సిపాల్ డా. యస్. గుర్రాజు అధ్యక్షత వహించారు. విద్యార్థి బృంద అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వి. వి. ప్రసాద్ ముఖ్య అతిథులకు స్వాగతపత్రం సమర్పించారు.

అధ్యక్షులు: కాలేజీ వ్యవస్థాపకులు అయిన శ్రీ గుర్రాజుగారు ఈ కాలేజీస్థాపనోద్దేశ్యమును వివరించారు.

డా. కుటుంబరావు మాట్లాడారు.

కాలేజీ కమిటీ తరఫున శ్రీ జి. వి. అప్పారావు గారు ఒక మెమోరాండంను స్పెషల్ ఆఫీసరుకు సమర్పిస్తూ, రికగ్నిషన్‌కు పూర్వం ప్యాసు అయిన విద్యార్థులకుకూడా 'ఎ' క్లాసు డి. హెచ్. యమ్. డిప్లొమా యిప్పించాలని ప్రభుత్వం తగిన సత్వర సహాయం చేయాలని కోరారు. స్థానిక ప్రముఖ లాయరు టి.యన్.ప్రసాదరావు, కాలేజీ సహాయం నిమిత్తం ప్రజల నుంచి కూడా కొంత వసూలు చేయవలసిందిగా సలహాయిచ్చారు. స్పెషల్ ఆఫసరు శ్రీ ఆస్థానా కాలేజీ ఆదర్శవంతంగానే ఉందని, కాలేజి ప్రవేశార్హతకు 35 సం. నిర్ణయించ బడవచ్చునని ఈ కాలేజీకి తగిన సహాయం తప్పక లభించగలదని చెప్పారు. విద్యార్థి బృంద కార్యదర్శి వి.యస్.ఆర్. ప్రభూ అంత్యాభివందనములతో సభ ముగిసింది.

ఆకివీడులో సంక్రాంతి ఆటలపోటీలు

ఆకివీడు, డిసెంబర్ 26:— 1961 జనవరి, 12 నుంచి ఆకివీడు పంచాయతీ అధ్యక్షులు శ్రీ పులవర్తి వెంకట సుబ్బారావు అధ్యక్షతన, పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ గోకరాజు రంగరాజు గారిచే సంక్రాంతి ఆటలపోటీలకు ఆకివీడు హైస్కూలు ఆవరణలో ప్రారంభోత్సవము చేయబడును. దరఖాస్తులు ది. 5—1—1961 లోగా ఈదిగువ అడ్రసుకు పంపవలెను.

పూర్తి వివరములకు: ఎం. రఫీ, యువజన కాంగ్రెస్, శ్రీ కామాక్షి వద్దం, కమ్మరం పారిశ్రామికసంఘం ఆఫీసు, ఆకివీడు—పశ్చిమగోదావరిజిల్లా అని వ్రాయవలెను.

నల్లగొండ జిల్లా నాటకాల పోటీలు

"మార్పు" నాటకానికి ప్రథమ బహుమతి

నల్లగొండ, డిశంబరు 28:— నల్లగొండలో డిశంబరు 22, 23 తేదీలలో నల్లగొండ జిల్లా స్థాయిలో మూడవ పాటల, నాటక గోష్ఠి జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ ఎ. వై. ఖాన్ అధ్యక్షత వహించారు. జిల్లా పరిషదధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డి బహుమతులను పంచిపెట్టారు.

శ్రీ సి. వి. నరసింహారెడ్డి స్వాగతం చెప్పారు. దేవరకొండ హైస్కూలు సంఘంచే ప్రదర్శింప బడిన "మార్పు" అనే నాటకానికి మొదటి బహుమతి వచ్చింది. హైదరాబాద్ కేంద్రంలో ఈ సంఘం పోటీ చేస్తుంది.

నల్లగొండ బహుళార్థ సాధక హైస్కూలు సంఘం ప్రదర్శించిన "ప్రణాళికా విజయముంటే" అనే నాటకానికి రెండవ బహుమతి వచ్చింది.

శ్రీ టి. పాపిరెడ్డి ఉత్తమ నటకుడుగాను, శ్రీ యస్. పండరి ఉత్తమగాయకుడుగాను, దేవరకొండ హైస్కూలు హెడ్‌మాస్టరు ఉత్తమ ఆర్గనైజరుగాను ఎంచబడ్డారు.

రామన్నపేట, మిరియాలగూడెం హైస్కూళ్ళకు మెరిట్ సర్టిఫికెట్లను ఇచ్చారు.

వరంగల్‌లో జీపు ప్రమాదం

ఇద్దరువ్యక్తులకు గాయాలు

(మన విలేఖరి)

వరంగల్లు, డిశంబరు 23:— నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు వరంగల్ స్టేషన్ రోడ్డులో ఒక జీపు ఇద్దరు మనుష్యులకు ఢీకొనిన కారణాన వారికి చాలా ప్రమాదమైన గాయాలు తగిలినవని తెలియ జేయబడింది. ఒక సైకిలుకు లైటు స్తంభమునకు నష్టం కూడా వాటిల్లిందట.

ఈ సమాచారం అందిన వెంటనే వరంగల్లు నగర ట్రాఫిక్ పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ అహ్మద్ షరీఫ్ ప్రమాదప్రాంతానికి వెళ్లి పంచనామా చేసుకున్నారు. కేసు నమోదు చేయబడింది. గాయపడిన వారిని మహాత్మాగాంధి మెమోరియల్ ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి ఆందోళన కరంగా యుందని తెల్పబడుతున్నది.

హిందీ ప్రేమీమండలి ఎన్నికలు

బాపట్ల, డిశంబరు 23:— స్థానిక హిందీ ప్రేమీమండలి సర్వసభ్య సమావేశము మండలి కార్యాలయములో శ్రీ పేరిలి వెంకటకృష్ణయ్య అధ్యక్షతన జరిగింది.

మండలి కార్యదర్శి శ్రీ బొమ్మిసెట్టి వీరాంజనేయులు గత సంవత్సర నివేదికను సమర్పించారు.

నూతన సంవత్సరమునకు కార్యవర్గమును ఏర్పాటుచేశారు. అధ్యక్షులు శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ ఉపాధ్యక్షులు శ్రీ పేరిలి వెంకటకృష్ణయ్య, కె. నర్సింగరావు, కార్యదర్శి బొమ్మిసెట్టి వీరాంజనేయులు, సహాయకార్యదర్శులు శ్రీ లంకా లక్ష్మీనారాయణ శాస్త్రి, చిదెళ్ళ వెంకటేశ్వరరావు, కోశాధికారి శ్రీ నాళం గోపాలకృష్ణమూర్తి, సభ్యులు: శ్రీ సింగరాజు నాగభూషణరావు, శ్రీ ఎస్. రాధాకృష్ణన్, శ్రీ బూర్లె ఆదినారాయణ, శ్రీ కుర్రా వెంకటేశ్వర్లు, శ్రీ చెన్నుపాటి రంగారావు, శ్రీ డాక్టరు సంకా వెంకటచలపతిరావు, శ్రీమతి భూసురాజు వరలక్ష్మి, శ్రీమతి మల్లాది పద్మావతి గార్లు.

శ్రీ భూపతిరాజు సుబ్బతాతరాజు

త్వరలో కాంగ్రెసులోచేరేసూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భీమవరం, డిసెంబర్ 28:— త్వరలోనే జరుగనున్న పశ్చిమ గోదావరి జిల్లా స్వతంత్రపార్టీ సమావేశానంతరం స్థానిక ప్రముఖులు శ్రీ భూపతిరాజు సుబ్బతాతరాజు తిరిగి కాంగ్రెసులో చేరడం ఖాయమని భావించబడుతున్నది.

పశ్చిమ గోదావరిలో స్వతంత్రపార్టీ ఆర్గనైజర్ శ్రీ భూపతిరాజు సుబ్బతాతరాజును నిన్న మా విలేఖరి కేంద్రంలో కలుసుకొనగా కాంగ్రెసులో చేరడానికి తమకు ఎట్టి అభ్యంతరాలు లేవనీ, తుదినిర్ణయానికి రావడానికి కొంత వ్యవధి అవసరమనీ అన్నారు.

మునిసిపల్ ఉపాధ్యాయ సభలకు ఏర్పాట్లు

విజయవాడ, డిశంబరు 25:— ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉపాధ్యాయ మహాసభలు జనవరి ఆఖరు వారములో యిక్కడ జరుగనున్నవి. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల అన్నిటినుండి ఉపాధ్యాయ ప్రతినిధులు ఈసభలలో పాల్గొంటారు. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యులు, ప్రణాళికాశాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రముఖ విద్యావేత్తలు పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కూడ ఆహ్వానింపబడిరి.

స్థానిక శాసనసభ్యులు శ్రీ మరుపిళ్ళచిట్టి అధ్యక్షతన ఆహ్వానసంఘ మేర్పడింది. వివిధ యేర్పాట్లను చురుకుగా కొనసాగించుచున్నది. శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఆహ్వానసంఘ విస్తృత సమావేశములో ఈ ఉపసంఘాలను ఏర్పాటు చేశారు:

ఆర్థిక ఉపసంఘం: శ్రీ యం. సుబ్బరాజు, కన్వీనర్.

శ్రీయుతులు బి.యస్. ప్రకాశరావు, అమరలింగాచార్య, సువర్ణరాజు, యల్.వి. రామరాజు, పి. ఆంథోని, జి. మస్తాన్‌రావు, జనాబ్ జలీల్ సాహెబ్, జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్‌షరీఫ్, బెజవాడ యేసుదాసు, ముక్కామల సుబ్బారావు, జి. కృష్ణమూర్తి, వై. నాగభూషణం, శ్రీమతులు పి. సుశీల, రఘుపతిలక్ష్మీబాయి, పి.జె. రత్నం, వై.జె.యస్. అన్నపూర్ణమ్మగార్లు, విజయవాడ మునిసిపల్ టీచర్సు యూనియన్, అసోసియేషన్ల ఆఫీసు బేరర్లు సభ్యులు.

ప్రచార ఉపసంఘం:— శ్రీ కె. నాగేశ్వరరావు, కన్వీనర్.

శ్రీయుతులు యం. గోపాల కృష్ణమూర్తి, యం. సూర్యనారాయణ, టి. భానుమూర్తి, డి. శ్రీరామమూర్తి, ఐ. లక్ష్మీపతిరాజు, కె. చలపతిరావుగారలు సభ్యులు.

అలంకరణ ఉపసంఘం:— శ్రీ అన్నంరాజు సుబ్బారావు, కన్వీనర్.

శ్రీయుతులు యన్. యల్. కాంతారావు, శర్మ, యం. రామారావు, బి.వి.యల్. నరసింహమూర్తి, సి.హెచ్. సుదర్శనరావు, యన్. శ్రీనివాసుగార్లు.

వాలంటీర్సు ఉపసంఘం:— జనాబ్ ఇబ్రహింసాహెబ్, కన్వీనర్.

శ్రీయుతులు బి.హెచ్. పూర్ణచంద్రరావు, పి. కోటేశ్వరరావు, మేకా సుబ్బారావు, రాధాకృష్ణమూర్తి, కె. లక్ష్మీనారాయణమూర్తి, బి. కాంతయ్య గారలు.

వైజ్ఞానిక ఉపసంఘం:— శ్రీ వై.వి. సరసరాజు, కన్వీనర్.

శ్రీయుతులు యం. భూషణం, పొందూరి వెంకటేశ్వరరావు, జె.వి.యల్. నరసింహారావు, పి. రామకోటేశ్వరరావు, కె. అబ్రహాం, బి.వి. యల్. నరసింహమూర్తి గారలు.

యేర్పాట్ల ఉపసంఘం:— శ్రీ డి. బిల్హణ శాస్త్రి, కన్వీనర్.

శ్రీయుతులు యం.వి. నారాయణమూర్తి, టి. వి. యన్. సత్యనారాయణమూర్తి, ఆర్. చంద్రశేఖరం, ముక్కామల సుబ్బారావు, పొందూరి వెంకటేశ్వరరావు, యం. శ్రీరాములు, యం. అప్పయ్య, జి. మరియాదాస్, బి. జె. సుందరం, అబ్దుల్లా షరీఫ్ గార్లు.

మహాసభలు జయప్రదముగా జరిపించుటకు విజయవాడ పట్టణ ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, పురజనులు విరివిగా విరాళములు యిచ్చి సహకరించవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

యువకులకు వ్యాయామావశ్యకత

విజయవాడ, డిశంబరు 26:— విజయవాడ పట్టణ యువజనసంఘం 9 వ వార్షికోత్సవ సందర్భంగా నేటి రాత్రి బహిరంగసభ జరిగింది. నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావుకు సన్మానం జరిగింది. శ్రీ చలసాని వెంకటరత్నం సన్మానపత్రం సమర్పించారు.

శ్రీయుతులు వాసిరెడ్డి సత్యనారాయణ, కౌలూరి వెంకటేశ్వరరావు, నీలంరాజు వెంకటశేషయ్యగార్లు శ్రీ నరసింహారావు ప్రతిభను ప్రశంసించారు. శ్రీ కోరాడ నరసింహారావు కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ కోరాడ నరసింహారావు యువజన సంఘ మహాసభలలో పాల్గొని గెలుపొందిన నాటకాలకు బహుమతులు పంచారు. శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య ఆటలలో గెలుపొందినవారికి బహుమతులు ఇచ్చారు.

ఆటల పోటీలలో ఈ క్రిందివారు గెలుపొందారు:

వాలీబాల్ : ప్రథమ బహుమతి : జగన్ — రామన్ మెమోరియల్ యం. సి. ఎ. క్లబ్.

ద్వితీయ బహుమతి : కాంచనరావు మెమోరియల్.

చెడుగుడు : మొదటి బహుమతి సీనియర్సు : జనతా టీము, రన్నర్సు సీనియర్సు : హరినాథ మెమోరియల్.

జూనియర్సు : మొదటి బహుమతి 17, 30 వార్డుల యువజన సంఘం, రన్నర్సు : వి. పి. టి. (ఫండ్సు) బట్టు.

నాటికలు : ప్రథమ సీతానగరం పి. డబ్ల్యు. డి. వర్కర్సు అసోసియేషన్.

ద్వితీయ : నవోదయ నాట్యమండలి.

నటులు : ప్రథమ : ఆర్. శ్రీహరిరావు, 'మానవుడు'.

ద్వితీయ : బి. జేబీరావు 'దొరికితేనే దొంగ'.

ఉత్తమ హాస్యనటుడు : నవోదయ నాట్య మండలి : ఇ. కొండలరావు.

రంగాలంకరణ : మహోదయ నాట్యమండలి.

మరికొన్ని బహుమతులు కూడా ఇతరులకు లభించినవి.

విజయవాడ, డిశంబరు 23:— శ్రీ విద్యానికేతన్‌లో ప్రిన్సిపాల్ శ్రీ యన్. వి. యల్. నరసింహం అధ్యక్షత పట్టాభివర్ధంతి జరిగింది.

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...



ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం

నహాన్

అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి

టాటా ఉత్పత్తి

క్రీడాలోకం:

పాఠశాలల ఆటల పోటీలలో 4 కొత్త రికార్డుల స్థాపన

త్రివేండ్రంలో జాతీయ క్రీడోత్సవం తొలిరోజు విశేషాలు

త్రివేండ్రమ్, డిసెంబర్ 29.—

త్రివేండ్రమ్‌లో నిన్నటినుంచి ప్రారంభమైన ఆరవ జాతీయ పాఠశాలల ఆటల పోటీలలో తొలిరోజున నాలుగు కొత్త రికార్డులు స్థాపించబడ్డాయి.

'డిస్కస్ త్రో' పోటీలో పంజాబ్ విద్యార్థి రంజిత్‌సింగ్ 132 అడుగుల 7½ అంగుళాల దూరం విసిరి తన వెనుకటి రికార్డును (126 అడుగుల 8¼ అంగుళాలు) అధిగమించాడు.

బాలుర 'హాప్‌స్టెప్ అండ్ జంప్' పోటీలో ఉత్తరప్రదేశ్ విద్యార్థి అజీత్‌సింగ్ మరొక కొత్త రికార్డును (45 అడుగుల 10 అంగుళాలు) స్థాపించాడు. లోగడ మైసూరు విద్యార్థి డెరిక్ బూత్ స్థాపించిన రికార్డును (45 అడుగుల 3 అంగుళాలు) ఇతడు అతిక్రమించాడు. 100 మీటర్ల పోటీలోకూడా అజీత్‌సింగ్ (11.4 సెకండ్లు) విజయం సాధించాడు.

పోన, 800, 400 మీటర్ల రికార్డులు కూడా అధిగమించబడ్డాయి. మధ్యప్రదేశ్ విద్యార్థి నాగేంద్రసింగ్ 2 నిముషాల 2.6 సెకండ్లలో 800 మీటర్ల పోటీని పూర్తిచేసి లోగడ మైసూరు విద్యార్థి రామన్న స్థాపించిన రికార్డును (2 నిముషాల 3.6 సెకండ్లు) అధిగమించాడు. 400 మీటర్లలో మరొక ఉత్తరప్రదేశ్ విద్యార్థి 51.4 సెకండ్లలో పోటీని పూర్తిచేసి లోగడ బీహార్ విద్యార్థి డి. కె. పత్రా స్థాపించియున్న రికార్డును (52.9 సెకండ్లు) అధిగమించాడు. పంజాబు విద్యార్థి మోహన్‌సింగ్ కూడా 52 సెకండ్లలో ఈ పోటీని పూర్తిచేసి మొన్నటి రికార్డును మెరుగు పెట్టివేశాడు.

బాలికల 100 మీటర్ల పోటీలో కేరళ విద్యార్థిని జానెట్ ఫ్రాంక్ 13.5 సెకండ్లలో ప్రథమ స్థానం గెల్చుకున్నది. ఢిల్లీ విద్యార్థినులు

ప్రకటన

జనరల్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

హెడ్డాఫీసు:—కలకత్తా, డివిజనల్ ఆఫీసు:—331/333 తంబుశెట్టి వీధి, మద్రాసు.

బ్రాంచి ఆఫీసు:—242, వెల్లూరురోడ్డు, నిడిపేట, చిత్తూరు.

అగ్ని, మెరీన్, ఆక్సిడెంటు, ఇతర ఇన్సూరెన్సులు (Fire, Marine, Accident, and Miscellaneous Insurances) వ్యవహరించబడును. సర్వులకు అందుబాటులో వుండుటకుగాను, చిత్తూరులో పై స్థలమున ఆఫీసు వుంచబడియున్నది. సర్టిఫికెట్లు, పాలసీలు ఇవ్వబడుటయే గాక, క్లెయిములు (claims Settlements) సెటిల్‌మెంటుకూడా అన్నియు రికార్డు ఇక్కడనే చేయబడును.

మానేజింగ్ సెక్రెటరీ.

నేడే మ్యాట్నీతో ప్రారంభం!

విజయవాడ - శేష్‌మహల్

ప్రదీప్ కుమార్ ఫిలింసువారి

మిట్టి మేఁ సోనా

మాలా సిన్హా, ప్రదీప్ కుమార్, ఆగా, సబితా చటర్జీ, నజీర్ హుసేన్

మ్యూజిక్: ఒ. పి. నయ్యర్ డైరెక్షన్: చంద్రసైగల్

త్వరలో:

రాజమండ్రి - విజయటాకీసు

గుంటూరు - ఆనందమహల్

— వెరైటీ రిలీజ్

VARIETY'S



Printed and published by S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Private Ltd., and printed at Andhra Prabha Press and published at Vijayawada. Editor: Neelamraju Venkataseshaiah.

సెమీఫైనల్సుకు కృష్ణన్ రాక

జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

కలకత్తా, డిసెంబరు 28:—

జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో అక్తార్ అలీని ఓడించి భారత ఛాంపియన్ శ్రీ రామనాథన్ కృష్ణన్ సెమీ ఫైనల్స్ చేరుకున్నారు. స్కోర్ వివరాలు: 6—47, 6—1, 6—0.

పురుషులకు సంబంధించిన ఇతర సింగిల్స్ పోటీలలో నరేష్ కుమార్ 6—2, 6—1, 6—2 పాయింట్లతో ఎస్. పి. మిశ్రాను, ప్రేమ్‌జిత్‌లాల్ 6—2, 6—1, 6—3 పాయింట్లతో వి. డియాస్‌ను ఓడించారు.

బాలికల జూనియర్స్, బాలికల పోటీలు జరిగాయి. కృష్ణన్ చెల్లెలు ఎల్. రామనాథన్ కూడా ఈ పోటీలలో పాల్గొన్నది. ఆమె వయస్సు 12 సంవత్సరాలు.

మనోరా అరోర్, సందేష్ సొధి ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చారు.

బాలికల హైజంప్‌లో ఢిల్లీ విద్యార్థిని కుమారి రాణా అల్వాల్ 46 అడుగుల 6 అంగుళాల ఎత్తు ఎగిరి ప్రథమ స్థానం గెల్చుకున్నది. కేరళ విద్యార్థిని జానెట్‌ఫ్రాంక్, ఢిల్లీ విద్యార్థిని మాధవ్ మహాజన్ ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చారు.

400 మీటర్ల పోటీలో ఫైనల్స్ ఇంకా నిర్వహించబడలేదు. సెమీ ఫైనల్స్‌లో 6 వ హీట్‌లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థి వి. సీతాపతి (56.7 సెకండ్లు) మహారాష్ట్ర విద్యార్థి ఫిరోజ్‌ఖాన్‌ను ఓడించాడు.

వాలీబాల్ పోటీలో పంజాబు జట్టు 12—15, 17—15, 15—10 పాయింట్లతో మధ్యప్రదేశ్ జట్టును ఓడించినది.

ఇండియన్ సైక్లిస్టుల ఘన విజయాలు

ఇండో-సిలన్ మీట్

న్యూఢిల్లీ, డిసెంబరు 29:—

ఇటీవల కొలంబోలో జరిగిన ఇండో-సిలన్ సైక్లింగ్ పోటీలలో ఇండియన్ సైక్లిస్టులు ఘనవిజయాలు సాధించారని నిన్ననే అక్కడినుండి తిరిగివచ్చిన భారతజట్టులోని ఒక సభ్యుడు వెల్లడించాడు.

సిలన్ సైక్లింగ్ అసోసియేషన్ ఆహ్వానంపై కొలంబో వెళ్ళిన భారత సైక్లిస్టులలో ఈ దిగువవారున్నారు:

కార్పోరల్ సుబాసింగ్, ఎ. సి. చేతన్‌సింగ్ నారి, (ఎయిర్‌ఫోర్సు) హెమ్మాబట్టీవాలా, మధు అంబేకర్ (వీరిరువురు మహారాష్ట్రకు చెందినవారు.) భారత జాతీయ సైక్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. భాత్ మేనేజర్ నారీమన్ సాగర్, శిక్షకుడు జి. పాల్డానో వారిని అనుసరించి వెళ్ళారు.

4000 మీటర్ల టీమ్‌పర్స్యూట్‌లో (సామూహిక పోటీ) భారతజట్టు సిలన్ జట్టును అవలీలగా ఓడించినది. పోగా 4000 మీటర్ల వ్యక్తిక పోటీలో కార్పోరల్ సుబాసింగ్ వెనుకటి సిలన్ రికార్డుల నన్నింటినీ అధిగమించి కొత్త రికార్డు స్థాపించాడు. 7 నిముషాల 44 సెకండ్లలో అతడు పోటీని పూర్తిచేశాడు. 1000 మీటర్ల పోటీలోకూడా (టైమ్ ట్రయల్స్) సుబాసింగ్ కొత్త రికార్డును (1 నిముషం, 39.6 సెకండ్లు) స్థాపించాడు. 1000 మీటర్ల స్ప్రింట్‌లో మధూ అంబేకర్ ప్రథమ స్థానంలో వచ్చాడు.

వరంగల్‌లో రంజీ క్రికెట్ పోటీ

ఆల్ ఇండియా రేడియో ప్రత్యక్ష వ్యాఖ్యానం

హైదరాబాద్, డిసెంబరు 28:—

వరంగల్‌లో డిసెంబరు 30, 31, 1961 జనవరి 1వతేదీలలో జరుగనున్న రంజీట్రాఫీ క్రికెట్ పోటీలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జట్టు, కేరళ జట్టు పాల్గొంటున్నాయి. ఆ మూడురోజులు సాయంకాలం 4—25, 5—10 గంటల మధ్య హైదరాబాద్ రేడియో కేంద్రం నుంచి ప్రత్యక్ష వ్యాఖ్యానం వినవచ్చు.

అంతర్రాష్ట్ర చతురంగం

హైదరాబాద్ లీడ్

మద్రాస్, డిసెంబర్ 28:—

మద్రాస్, వివేకానంద కళాశాలలో జరుగుతున్న అంతర్రాష్ట్ర టీమ్ ఛాంపియన్‌షిప్ చతురంగం పోటీలలో నిన్న రెండవ రౌండ్ ముగిసేసరికి హైదరాబాద్‌జట్టు మిగతా అందరికంటె ముందుస్థానంలోకి వచ్చినది.

మొత్తం 8 పాయింట్లలో హైదరాబాద్ జట్టుకు ఇప్పటికి 6 పాయింట్లు వచ్చాయి. వాయిదాపడిన గేములు కూడా వారు గెల్చుకొన్నట్లు. కనుక ఇది జరిగినట్లైతే దక్షిణ మరాఠా జట్టును వారు అధిగమించి ముందుకు వెళ్ళవచ్చు.

ఉస్మానియాపై మద్రాస్ ముందంజ

అంతర్విశ్వ విద్యాలయ క్రికెట్ పోటీ

మైసూరు, డిసెంబర్ 28:—

దక్షిణమండల అంతర్విశ్వ విద్యాలయ క్రికెట్ పోటీలో నేటి సాయంత్రం రెండవరోజు ఆట ముగిసేసరికి మద్రాస్‌జట్టు 4 వికెట్లు నష్టానికి 335 పరుగులు చేశారు. (పటియన్న 152 పరుగులు, వైద్యనాథన్ 108 పరుగులు అవుట్ కాలేదు, మనోహరరావు 27, అవుట్ కాలేదు.)

ఉస్మానియా విద్యార్థులు నిన్నటిదినం మొదటి ఇన్నింగ్స్‌లో 241 పరుగులుచేసి ఆంతా అయినారు.

నేపాల్ సంఘటనలపై ప్రజాసోషలిస్టుపార్టీ ఆందోళన

ఇండియా, నేపాల్ భద్రతకు ప్రమాదకరమని హెచ్చరిక

భువనేశ్వర్, డిసెంబరు 29:—

నేపాల్‌లో ఇటీవల జరిగిన రాజకీయ సంఘటనలు ఇండియా, నేపాల్ రెండుదేశాల భద్రతకు ప్రమాదకరమని, ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం తీర్మానించింది. నేపాల్‌లో జరిగిన సంఘటనలు ఆ దేశం అభివృద్ధికి, రాజకీయ సుస్థిరతకు ప్రమాదకరమని ప్రజాసోషలిస్టుపార్టీ హెచ్చరించింది.

అకాలీ నాయకుడు శ్రీ ఫతేసింగ్ నిరాహారదీక్షను ప్రస్తావించి, వెంటనే అమరణదీక్షను విరమించేటట్లు చూడాలని, ప్రజాసోషలిస్టుపార్టీ విజ్ఞప్తి చేసింది. పంజాబు పునర్నిర్మాణానికి అవసరమైన ప్రశాంత పరిస్థితులను నెలకొల్పేటట్లు చూడవలసిందని భారత ప్రభుత్వాన్ని కోరుతూ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం తీర్మానించింది.

రెండురోజులుగా ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం సమావేశం ఇక్కడ జరుగుతున్నది. డిసెంబరు 30 నుండి ప్రారంభమయ్యే పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ తీర్మానాలు ప్రవేశపెడుతారు.

ముస్లిం ధర్మసంస్థల నిర్వహణ: సమీక్షకు కేంద్రసలహాసంఘాన్ని ఏర్పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:—

ముస్లిం ధార్మిక సంస్థలు (వాక్ఫ్), వాటి బోర్డుల నిర్వహణను సమీక్షించే నిమిత్తం, ఒక కేంద్ర సలహా సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియమించాలని అంతరరాష్ట్ర ముస్లిం ధార్మిక సంస్థల సమావేశం సిఫార్సుచేసింది. రెండురోజులు జరిగిన యీ సమావేశం నిన్న యిక్కడ సమాప్తమయింది.

ఈ సలహా సంఘం సమర్థవంతంగా పనిచేయడానికి సహాయంగా తగిన యంత్రాంగాన్ని ప్రభుత్వం రూపొందించాలని సమావేశం కోరింది.

రాష్ట్రాలలోని ముస్లిం ధార్మిక సంస్థల నిర్వహణ వ్యవహారాలను చూసే మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ధార్మికసంస్థల నిర్వహణతో సంబంధంగల ముస్లిం ప్రముఖులతో సహా, దేశం నలుమూలలనుంచి 130 మందికి పైగా ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో ముస్లిం ధార్మికసంస్థల ఆస్తులను అనధికారంగా, అక్రమంగా, కొందరు అనుభవిస్తున్నారని సమావేశం విచారాన్ని ప్రకటించింది. 1958 ప్రభుత్వ అపరాధ చట్టం పద్ధతిలో తగిన శాసనాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించాలనీ హిందూదేవాదాయ ధర్మాదాయ చట్టంలో పేర్కొనబడినవిధంగా ఆక్రమణదారులను వెళ్ళగొట్టించే అధికారాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు యివ్వాలని సమావేశం సూచించింది.

కలకత్తాలో మూడవ క్రికెట్ టెస్ట్

నేటినుంచే ప్రారంభం

కలకత్తా, డిసెంబరు 29:—

ఇండియా — పాకిస్తాన్ మూడవ క్రికెట్ టెస్ట్ రేపటినుంచి ఇక్కడ ప్రారంభం కాబోతున్నది. ఈ పోటీకి సంబంధించిన ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని హైదరాబాద్ రేడియో ఢిల్లీనుంచి రిలే చేస్తుంది.

వేళల వివరాలు: శుక్రవారం: ఉదయం 10—15 నుంచి 12—20, మధ్యాహ్నం 2 నుంచి 3—5, 3—20 నుంచి 4—25 వరకు.

శనివారం: ఉదయం 10—15 నుంచి 12—20, మధ్యాహ్నం 3—20 నుంచి 4—25 వరకు.

ఆదివారం: ఉదయం 10—05 నుంచి 12—20, మధ్యాహ్నం 2 నుంచి 3, 4నుంచి 4—25 వరకు.

మంగళ, బుధవారాలు: ఉదయం 10—15 నుంచి 12—20, మధ్యాహ్నం 2 నుంచి 3—05 వరకు.

ఆంధ్ర, హైద్రాబాద్ విజయాలు

జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్

మద్రాస్, డిసెంబర్ 28:—

నేటి సాయంత్రం నుంచి ఇక్కడ ప్రారంభమైన 10 వ జాతీయ వాలీబాల్ టోర్నమెంట్‌లో ఆ యా జట్లమధ్య ఆరు పోటీలు జరిగి ఫలితాలు ప్రకటించబడ్డాయి.

మైసూరు, బొంబాయి జట్లమధ్య జరిగిన పోటీ అన్నిటికంటె రక్తికట్టించింది. చివరికి మైసూరుజట్టు బొంబాయిని (వరుస గేములలో) ఓడించినప్పటికీ ఆటముట్టుకు ప్రతి పాయింట్ విషయంలో సువ్వా నేనా అన్నంత తీవ్రపోరిణిలో సాగింది.

ఇతర ఫలితాలు: పురుషులు: హైదరాబాద్ జట్టు 15—11, 15—10 పాయింట్లతో పశ్చిమ బెంగాల్ జట్టును, ఆంధ్ర జట్టు 15—10, 15—11 పాయింట్లతో ఉత్తరప్రదేశ్ జట్టును మధ్యప్రదేశ్‌జట్టు 15—5, 15—7 పాయింట్లతో మహారాష్ట్ర జట్టును, ఓడించారు.

నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గ సభ్యుల, తాలూకా, పట్టణ అధ్యక్ష కార్యదర్శుల సంయుక్త సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ పెల్లేటి వెంకట కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో 6—1—61 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది. ప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ గొజవాడ రామసంద్రారెడ్డిగారు ఈ సమావేశములో పాల్గొనగలరు.

గృహనిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యం

తృతీయ ప్రణాళికా కాలంలో ఇవ్వాలని కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డి సూచన

ఉదయపూర్, డిసెంబర్ 29—

గృహనిర్మాణ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వాలు తృతీయ ప్రణాళికా కాలంలో ఎక్కువప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర గృహనిర్మాణ, సరఫరాశాఖ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నిన్న ఇక్కడ గృహనిర్మాణ మంత్రుల సమావేశంలో మాట్లాడుతూ తెలియజేశారు.

రాష్ట్రాలు రు. 186 కోట్లు కావాలని ముందుగా కోరాయనీ, వాటిని తగ్గించి రు. 150 కోట్లకు తగ్గించారనీ, రాష్ట్రాలు అదీ కేటాయింపులను వారి వారి పథకాలలో చేసుకోవచ్చుననీ, శ్రీ కె. సి. రెడ్డి వివరించారు.

ప్లానింగ్ కమిషన్ ఏర్పాటుచేసిన ఒక సంఘం సిఫారసులను రాష్ట్రప్రభుత్వాలు తమ పథకాలలో చేర్చాలని శ్రీ రెడ్డి కోరారు.

గృహనిర్మాణ సమస్య ఎంత తీవ్రరూపంలో ఉన్నదీ, ఈ సమస్యను పరిష్కరించడం ఎంత అవసరమో ఇంకా గ్రహించవలసి ఉందని శ్రీ రెడ్డి తమ విచారాన్ని వెలిబుచ్చారు. పరిస్థితిని బట్టి ముందు ముందు మనం యీ సమస్యకు విధిగా పరిష్కరించవలసి వస్తుందన్నారు.

ఇంటిపన్నును గూర్చి ప్రస్తావిస్తూ, శ్రీ రెడ్డి యజమానులు తమ కార్మికులకు గృహవసతి కలుగజేసేందుకు వీలుగా ఇంటిపన్ను విధించాలన్నారు. మునిసిపాలిటీ విధించే ఇంటిపన్నును గూర్చి మాట్లాడుతూ, సాలినా నికరంగా వచ్చే రెంటు, లేక గృహానికి ఖర్చుచేసిన మొత్తంలో నూటికి నాలుగు వంతులు ఈ రెంటిలో ఏది హెచ్చుగాఉంటే అంతమొత్తం పన్నుగా విధించాలన్నారు. ఇంటిపన్ను విధించటంలో సాధ్యమయిన మార్పులను ప్రవేశపెట్టే విషయాన్ని గూర్చి సమావేశంలో చర్చించాలన్నారు.

సహకార పద్ధతిలో గృహనిర్మాణాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, ఈ సంఘానికి ఎప్పుడూ సలహా, సహాయాలు అవసరమన్నారు. అన్నింటిలోనూ మురికి పేటలను బాగుపరిచే కార్యక్రమం అతి కష్టమైనదనీ, అస్సాం, కేరళ, పంజాబు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రములలో నీటికి సంబంధించిన చట్టాలు అప్పుడే ప్రవేశపెట్టారనీ చెప్పారు.

ఈ సమావేశంలో జరిగే చర్చలదృష్ట్యా, కార్యక్రమాలలో కొన్ని ప్రముఖమార్పులు అవసరం కావచ్చు నన్నారు.

పాదాభివందనంపట్ల ప్రధాని నెహ్రూ నిరసన

అలహాబాద్, డిసెంబరు 29:

నాయకుల పాదాలనుఅంటి వారిపట్ల భక్తినీ, గౌరవాన్నీ, వ్యక్తంచేసే ఆచారాన్ని ప్రధాని నెహ్రూ నిన్న యిక్కడ ఒక బహిరంగసభలో తీవ్రంగా నిరసించారు. అది బానిస మనస్తత్వమని, ఆయన అన్నారు. రాజస్థాన్‌లో పంచాయితీ రాజ్యస్థాపనను గురించి ప్రస్తావిస్తూ, పూర్వం రాజస్థాన్ ప్రజలు, రాజులు మహారాజుల పాదాలను అంటి అభివాదనం చేసేవారనీ, యిప్పుడు ఆ రోజులు పోయి ప్రజలే రాజు అయినారనీ ఆయన పేర్కొన్నారు.

నోసవాన్ సైన్యంచే పాన్‌హాంగ్ ఆక్రమణ

థాయ్‌లెండ్ రక్షణమంత్రి ప్రకటన

బాంకాక్, డిసెంబరు 28:—

జెనరల్ ఫౌమీ నోసవాన్ సైన్యాలు వామపక్షపు కెప్టెన్ కాంగ్‌లీ తాత్కాలిక కార్యస్థానమైన పాన్‌హాంగ్‌ను గత సోమవారంనాడు ఆక్రమించుకున్నట్లు థాయ్‌లెండ్ రక్షణమంత్రి జనరల్ టానమ్ కిట్టికాచోర్న్ ఇవాళ తెలియజేశారు. వియంటియేన్‌కు పాన్‌హాంగ్ ఉత్తరదిశను సుమారు 40 మైళ్ల దూరాన వున్నది.

కెప్టెన్ కాంగ్‌లీ తన కుటుంబంతో ఉత్తర వియత్‌నామ్ రాజధాని అయిన హనాయ్‌కి విమానంలో వెళ్లిపోయాడని కూడా ఆయన అన్నాడు.

తూర్పు - పశ్చిమ జర్మనీల మధ్య సంప్రదింపులు

నూతన వ్యాపార ఒప్పందానికై

బెర్లిన్, డిసెంబర్ 28 :—

నూతన వ్యాపార ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికై తూర్పు పశ్చిమ జర్మనీల మధ్య ప్రస్తుతం జరుగుతున్న సంప్రదింపుల సందర్భంగా ఎనిమిదవ సమావేశం యివాళ జరుగనున్నది. పూర్వపు ఒప్పందపు గడువు ముగియడానికి యిక మూడు రోజులు మాత్రమే వున్నది.

తూర్పు బెర్లిన్‌లోనికి పశ్చిమ జర్మన్ల ప్రయాణాలపైన తూర్పు జర్మన్లు విధించిన నిర్బంధాలకు ప్రతీకారంగా పూర్వపు ఒప్పందం డిశంబరు 31 తో రద్దు అయేటట్లుగా పశ్చిమ జర్మనీ గత సెప్టెంబర్‌లో ఉత్తరువును జారీ చేసింది.

కొత్త ఒప్పందం ఒడంబడికపైన త్వరలో సంతకాలు జరుగవచ్చునని క్రిస్మస్ పండుగకు కొద్ది రోజులు పూర్వం పశ్చిమ జర్మన్ అధికారులు ఆశాభావాన్ని ప్రకటించారు. కానీ వరుసగా మూడు రోజులపాటు సంప్రదింపులు జరిగిన మీదట నేటివరకు డిశంబరు 22 న సంప్రదింపులు వాయిదా పడినవి.

ఉగాదినాటికి కొత్త ఒప్పందం ఏదీ జరగకపోతే బెర్లిన్ పశ్చిమ దేశాల వారి ప్రయాణాల విషయంలో కొత్త యిబ్బందులు కలుగవచ్చునని క్రిస్మస్ పండుగకు పూర్వం తూర్పు జర్మనీ అధికారులు హెచ్చరించారు.

బెర్లిన్‌కు ప్రయాణాల విషయంలో తూర్పు జర్మనీ విధించే నిర్బంధాల విషయమై పశ్చిమ జర్మనీలో అమెరికన్ రాయబారి శ్రీ వాల్టర్ సి. డౌలింగ్ తూర్పు జర్మనీలోని సోవియట్ రాయబారి శ్రీ మైకేల్ పెర్వూఖిన్‌తో డిశంబర్ 16 న మాట్లాడారు.

రష్యా ఆయుధాల కొనుగోలు యత్నం

ఇండొనేసియా విదేశాంగమంత్రి మాస్కో ప్రయాణం

జకార్తా, డిసెంబరు 28:—

ఇండొనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో ఆయుధాలకొనుగోలుకై నేటి రాత్రి మాస్కోకు బయలుదేరి వెళ్లారు. పశ్చిమ న్యూగినీలో డచ్ సైనిక కేంద్రీకరణతో ఈ ఆయుధాల కొనుగోలుకు సంబంధ మున్నదని ఆయన అన్నారు.

ఈ ప్రాంతాన్ని పశ్చిమ ఇరియన్ అని ఇండొనేసియావారు పిలుస్తున్నారు. ఇది ఇండొనేసియాలో భాగమనికూడా వారు వాదిస్తున్నారు. "పశ్చిమ ఇరియన్‌లో డచ్ సైనిక కేంద్రీకరణ చాలా తీవ్రమైన విషయంగా మేము భావిస్తున్నట్లు బయటి ప్రపంచానికి వెల్లడించ దల్చుకున్నా"మని డాక్టర్ సుబాంద్రియో అన్నారు.

అమెరికానుంచి జరుగుతున్న ఆయుధాల సరఫరా చాలదా అని అడుగగా, అమెరికానుంచి ప్రధానంగా చిన్నతరహా ఆయుధాల సరఫరా జరుగుతున్నదనీ, ఇవి "ఆంతరంగిక భద్రతను కాపాడడానికి మాత్రమే సరిపోయే టటువంటి" వనీ, "నెదర్లాండ్సు బలాన్ని ఎదుర్కొనడానికి చాల" వనీ ఆయన సమాధానం చెప్పారు.

రక్షణమంత్రి జనరల్ అబ్దుల్ హసనాసన్, వైమానిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు ఎయిర్ మార్షల్ సిరియాదరామా కూడా రేపు బయలుదేరి వెడుతున్నారు.

పామ్‌బీచ్, (ఫ్లారిడా), డిసెంబరు 28:—

అమెరికా ప్రెసిడెంట్ పదవికి ఎన్నికైన జాన్ కెన్నెడీ వైమానికశాఖ మంత్రిగా యూజీన్ జుకర్ట్ (49) ను ఇవాళ నియమించారు.

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 29:—
మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసి	134—50
సావరిన్	91—00
వెండి 100 తు.	223—00
వెండి 1 తు.	2—25

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 29:—

తూగాని పెసలు బస్తా		44.50—44.00
(మెట్ట) పెసలు		46—00
పల్లపెసలు పీతాలు		44—00
మినుములు		48—00
కందులు	38—00	40—00
శనగలు		47—00

స్టాలిన్‌ను విమర్శించిన కవికి లెనిన్ బహుమతి

మాస్కో, డిసెంబరు 28:—

స్టాలిన్‌ను విశతంగా విమర్శిస్తూ సోవియట్‌కవి అలెగ్జాండర్ ట్వార్డోవ్‌స్కీ రచించిన పద్యాలు 1961 వ సంవత్సరపు లెనిన్ బహుమతికి సిఫార్సు చేయబడినాయి. ఈ పద్యాలు మే డే నాడు ప్రావ్దా పత్రికలో ప్రచురించబడినాయి.

సాహిత్యంలోనూ, శిల్పంలోనూ, బహుమతుల సిఫార్సు చేస్తూ, రచయితల సంఘంవారి వార్తాపత్రిక లిటరేచర్ వయూగెజిట్‌లో పేర్కొనబడిన 60 మంది పేర్ల జాబితాలో యీ కవి పేరుకూడా వుంది. ట్వార్డోవ్‌స్కీ వయస్సు 50 సంవత్సరములు. రష్యాలోని ఉత్తమ కవులలో ఒకడు. స్టాలిన్ బహుమతిని గెలుచుకున్నాడు.

టెండరు నోటీసు

కారంచేడు పంచాయతీ.

బాపట్ల తాలూకా కారంచేడు పంచాయితీ ఏరియాలోని ఈ దిగువ వుదహరించిన రోడ్డు మరమ్మత్తు పనులు చేయుటకు సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచే తా. 10—1—61 న సాయంత్రం 4 గం. వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. దాఖలు చేయబడిన టెండర్లు అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు టెండరుదార్ల సమక్షములోగాని, లేక వారి ఏజంట్ల సమక్షములోగాని తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. టెండరు ఫారము 1కి రూ. 1/— చెల్లించి పొందవలెను.

వ. నెం.	పనియొక్క వివరములు	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన డిపాజిట్టు
1.	రాధాకృష్ణమూర్తి షాపునుంచి టెంపుల్ వరకు తారురోడ్డు వేయుట.	రూ. 1275/—	రూ. 65/—
2.	టెంపులునుంచి బందులదొడ్డి వరకు తారు రోడ్డు వేయుట	రూ. 2000/—	రూ. 100/—
3.	82 బజార్లకు పర్మ్యానెంటు ఇసుకతోలి రిపేరు చేయుట		చెల్లించవలసిన డిపాజిట్టు 5%

(సం.) యం. నాగేశ్వరరావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



ఈ నెలలో విడుదలైన క్రొత్త తెలుగు రికార్డులు

N. 96177—వద్దో పెండ్లికి అమ్మానాన్న (భాగం 1)
పిఠాపురం, కె. రాణి అండ్ రాధారాణి
అత్తవారింటికెళ్లే చెల్లెల (భాగం 2)
పిఠాపురం

N. 96178—డ్యాన్సి కేట్ రతిమన్మథ
(భాగములు 1 అండ్ 2)
ములుకుట్ల, పి. శ్రీరాం అండ్ శ్రీమతి రమ

N. 96179—ఆంధ్రప్రదేశ్ మాపల్లెల్లు
వందనం వందనం
పిఠాపురం, కె. రాణి అండ్ కోరస్

N. 96182—దేవుని దీవెనలు (క్రిస్మస్ పాటలు)
మంగళమే యేసునకు
కె. రాణి
" భక్త రఘునాథ్ " చలనచిత్రము

N. 69643—గోపాల దయసేయరా
ఘంటసాల అండ్ పి. లీల
ఆగవోయి గజేంద్రమా
ఘంటసాల అండ్ పార్టీ
" దీపావళి " చలనచిత్రము

N. 69646—విరాళి సైపజాలరా
ఎ. పి. కోమల అండ్ ఘంటసాల
చెలువలరాగం
ఘంటసాల, కె. రాణి అండ్ పార్టీ

"HIS MASTER'S VOICE"
The Hallmark of Quality
Trade Mark Regd.

అనుమతి పొందిన డీలర్లు,

1. శ్రీ వెంకటేశ్వరా సైకిల్ కంపెనీ, అనకాపల్లి.
2. శ్రీ నగేశ్వర రేడియో కంపెనీ, (రిజిస్టర్డు) భీమవరం,
3. 10 అండ్ కంపెని కాకినాడ,
4. కాకిన్ మ్యూజికల్ స్టోర్స్, రాజమండ్రి.
5. కె. ఎ. రావ్ అండ్ సన్స్, రాజమండ్రి.
6. విజయ సైకిల్ అండ్ స్పోర్ట్స్ సెస్, కాకి.
7. దూరా వెంకటరమణయ్య, శ్రీకాకుళం.
8. డి. శ్రీరాములు, విజయనగరం.
9. శ్రీ వెంకటేశ్వర అండ్ కంపెనీ, విశాఖపట్నం.
10. వైజాగ్ ఎంపోరియం, విశాఖపట్నం.
11. రేడియో హౌస్, విశాఖపట్నం.

Regd. No. A-4
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

808415

ANDHRA PRABHA, VIJAYAWADA. 3

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజంట్ల ద్వారా/ప్రత్యేకంగా రూ. న.	పోస్టుద్వారా రూ. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

సంపుటి: 25 సంచిక: 361 ★ విజయవాడ 31-12-1960 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"త్యాగరాజ మార్గం"

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:—
ప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగరాజ, సంగీతవేత్త తాన్‌సేనుల స్మృత్యర్థం, ఢిల్లీలో క్లైవ్ రోడ్డునకు "త్యాగరాజ మార్గము"ని, బజార్ రోడ్డునకు "తాన్‌సేన్ మార్గము"ని పేర్లు పెట్టడానికి న్యూఢిల్లీ మున్సిపల్ కమిటీ నిర్ణయించుకొన్నది.

నదీజలాల వివాదం పరిశీలనకు సాంకేతిక నిపుణుల సంఘం

నియమించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయ వార్త

ఈ సంఘం సిఫార్సులపై వివిధ మంత్రిత్వశాఖల పరిశీలన అనంతరం కేంద్రమంత్రిమండలి నిర్ణయం

ఢిల్లీ, డిసెంబరు 30:—
కృష్ణా, గోదావరి జలాల విషయమై ఆంధ్రప్రదేశ్, మైసూర్, మహారాష్ట్రల మధ్యగల వివాదాన్ని పరిష్కరించటానికి ప్రాథమిక చర్యగా ఈ విషయాన్ని పరిశీలించటానికి ఒక సాంకేతిక సంఘాన్ని నియమించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రాల పునర్నిర్మాణం ఫలితంగా కృష్ణా, గోదావరుల నీటిపంపకం విషయమై ఈ వివాదం ఏర్పడిన విషయం మా పాఠకులకు తెలిసినదే.

ఆయా రాష్ట్రాల ప్రతినిధులతో ఇటీవల ఢిల్లీలో ఏర్పాటుచేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వివాదం పరిష్కారంకాకపోవటంచేత దానిని పరిష్కరించగలమార్గాలను కేంద్రం అన్వేషిస్తున్నది. ఇప్పుడు ఈ వివాదానికి సంబంధించిన సాంకేతికవిషయాలను ఈసంఘం పరిశీలిస్తుంది. ఈసంఘం తన నిర్ణయాలను తెలియచేసిన అనంతరం వాటిని న్యాయశాస్త్రవిషయాలతోసహా ప్లానింగ్ కమిషన్, కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ, కేంద్ర న్యాయశాఖ పరిశీలిస్తాయి. ఈ పరిశీలనలు ఆధారంగా చేసికొని కేంద్ర మంత్రివర్గం ఈ వివాదపరిష్కారానికి తీసికొనవలసిన, తగిన చర్యలను నిర్ణయిస్తుందని తెలుస్తున్నది.

భావనగర్ కాంగ్రెసు మహాసభకు ముఖ్యమంత్రులందరు హాజరవుతారు. కనుక ఆ అవకాశాన్ని వినియోగించుకొని ఈ విభేదాలను తొలగించటానికి మరొక ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటు చేయబడగలదని కూడ తెలుస్తున్నది.

ఢిల్లీ ఆస్పత్రిలో అర్ధనారీశ్వరీయం

న్యూఢిల్లీ, డిసెంబరు 30:—
పురుషుడుగా మారుతున్న ఒక 25 [illegible] వర్షకి నేడు ఢిల్లీ ఆస్పత్రి [illegible] చెప్పిన విచిత్ర [illegible] జరిగింది. రాజకుమారి అనే [illegible] ప్రవీణురాలు. [illegible] సంపాదించాలని ఆమె అభి[illegible] ఇటీవల కొన్ని పురుష [illegible] కనుపిస్తున్నందువల్ల ఢిల్లీ [illegible] చేర్చారు. ఈమె [illegible] పూర్తిగా పరిపక్వత [illegible] లేక నిర్ణయించడానికి, [illegible] కొన్ని శస్త్రచికిత్స చేయ[illegible] ఉన్నది. శస్త్రచికిత్స [illegible] మునుపే, ఈమె ఆస్పత్రినుంచి [illegible] వెళ్ళిపోవడానికి నిర్ణయించు[illegible] వెళ్ళి, తను తన [illegible] పెంపుకోగల అవకాశంఉన్నదా [illegible] అడిగింది. కాని, ఆమె పూర్తిగా [illegible] చెప్పగా, ఆ [illegible] ఆస్పత్రినుంచి తప్పిం[illegible] పోయింది.

మట్టిగుట్టకూలి 13 మంది మరణం

సూరత్, డిసెంబర్ 30:—
సయ్యద్‌పురా ప్రాంతంలో నేటి మధ్యాహ్నం ఒక మట్టి గుట్ట విరిగి పడిన సందర్భంలో కనీసం 13 మంది అయినా మరణించి వుంటారు. వారిలో ఎక్కువ మంది పిల్లలు. గాయపడినవారిలో ఒకరిని ప్రథమ చికిత్స అనంతరం విడుదల చేశారు. మరొక యిద్దరు మున్సిపల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి మెరుగుగానే వున్నది.

గెరిల్లానిరోధకదళానికిచెందిన వీట్నాం బాలికలు ఆటోమాటిక్ రైఫిల్సు ఎత్తుతున్న దృశ్యం. కమ్యూనిస్టుల ప్రోత్సాహంతో చెలరేగుతున్న గెరిల్లాలను ఎదుర్కొనేందుకు గ్రామాలలో తరిఫీదు పొందుతున్నారు.

ఇండియా ఇనుపరాయికి గిరాకీ

జపాన్ హెచ్చుధర చెల్లించే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబరు 30:—
భారతదేశం 1961 లో సప్లయ్ చేయనున్న ఇనుపరాయిని జపాన్ హెచ్చుడబ్బుపెట్టి కొనగలదని తెలియవస్తున్నది. నిన్న యిక్కడ జపాన్ ప్రతినిధులకు భారతదేశ స్టేట్ కార్పొరేషన్ ప్రతినిధులకు జరిగిన చర్చలు ఫలవంతంగా ముగిశాయి.

1959, 60 లలో సప్లయ్ అయిన టన్ను ఇనుపరాయికి 80 షిల్లింగులు పుచ్చుకుందుకు ఇండియా అంగీకరించింది.

ఇటీవల టోకియోలో, ఉభయ దేశాల ప్రతినిధులమధ్య సమావేశం జరిగింది. టన్ను ఇనుపరాయికి 84 షిల్లింగులు యివ్వవలసినదని ఇండియా కోరింది. జపాన్, 80 షిల్లింగులు యిస్తానన్నది. అయితే అటుపిమ్మట ఆస్ట్రేలియా, జపాన్ చెప్పిన ధరకంటే, ఎక్కువధర యిచ్చి ఇండియావద్ద ఇనుపరాయి కొనుక్కొన్నది. కాగా, ఇప్పుడు జపాన్, ఎక్కువధరపెట్టి దీనిని కొనుక్కుందుకు అవకాశం లేకపోలేదు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:—
పాకిస్థాన్ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్, ఇండియా ప్రెసిడెంటు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సింధు జలాల ఒప్పందం ధృవీకరణ పత్రాలపై సంతకాలు చేసినట్లు తెలుస్తున్నది.

కర్నల్ మొబుటూచే కాంగో విమానాలు స్వాధీనం

కిపూ రాష్ట్రంపై దండయాత్ర సాగించవచ్చునని ఊహాగానాలు

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబర్ 30:—
కర్నల్ మొబుటూ, కాంగో వైమానిక శాఖకు చెందిన విమానాలను యావత్తూ స్వాధీనం చేసుకున్నట్టు అధికారపూర్వకంగా తెలియవస్తున్నది. తనసేనలను ఒక అజ్ఞాతస్థలానికి చేరవేసే ఉద్దేశంతో కర్నల్ మొబుటూ విమానాలను స్వాధీనం చేసుకున్నారట.

కాంగో వైమానిక శాఖకు చెందిన విమానాలు మొత్తం 15 ఉన్నవి.

ఈవారంతో లుముంబాకు సానుకూలంగా మారిన కిపూరాష్ట్రాన్ని పునరాక్రమణచేయుడానికి కర్నల్ మొబుటూ విమానదళాను యావత్తూ స్వాధీన పరుచుకున్నట్టు విదేశ అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

ఆయితే, ఇంతవరకు సేనలచేరవేత ప్రారంభమైనట్టు తమ కేమీ సమాచార మందలేదని సమితిప్రతినిధి ఒకరు పత్రికావిలేఖరులతో అన్నారు.

కిపూ రాష్ట్రంపై దాడిజరిపే ఉద్దేశంతో కర్నల్ మొబుటూ తనసేనలను రువాండా ఉరుండి చుట్టూ సమీకరిస్తున్నాడని కూడా అనధికారవర్గాలు తెలుపుతున్నవి.

ఒకవేళ కర్నల్ మొబుటూ సైనికులు కిపూ రాజధాని బుకావూపై దాడి జరిపిన పక్షంలో దాడిని ఎదుర్కొనడంకోసం జనరల్ లుండులా సేనలు మరతుపాకులతో సహా బుకావూ విమానాశ్రయంవద్ద సమీకరించబడి ఉన్నట్లు అభిజ్ఞవర్గాలవారిద్వారా తెలియవస్తున్నది.

లాయ్స్, బుకావూ, స్టాన్లీవిల్లీ నగరాలలో తన ఆధిపత్యాన్ని కోల్పోవడంవల్ల కాంగోలో కర్నల్ మొబుటూ ప్రభావం కొంతవరకు దెబ్బతిన్నది.

ఇది ఇలా వుండగా, లియోపాల్డ్‌విల్లీలోని బింజా శిబిరంవద్ద కర్నల్ మొబుటూ ఒక బంగళా నిర్మిస్తున్నారనీ, ప్రస్తుతం థీస్విల్లీ నిర్బంధంలో ఉన్న శ్రీ లుముంబాను ఈ బంగాళాలోకి మార్చవచ్చునని ఇక్కడి పరిశీలకులు చెబుతున్నారు.

శ్రీ లుముంబాను థీస్విల్లీనుంచి మార్చే సూచనలకు ఇక్కడి పరిశీలకులు రెండు ముఖ్య కారణాలు చెబుతున్నారు. శ్రీ లుముంబా ఇటీవల థీస్విల్లీ సైనికులతో సంభాషించిన సందర్భంలో వారు ఆతన్ని సమర్థించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారనీ, అందుచేత శ్రీ లుముంబాను థీస్విల్లీలో ఉంచడం ప్రమాదకరమని కర్నల్ మొబుటూ భావిస్తున్నాడనీ పరిశీలకులు అంటున్నారు.

ఇంతేకాక, శ్రీ లుముంబా నివాసాన్ని రెడ్‌క్రాస్ సంస్థ పర్యవేక్షణక్రింద ఉంచాలని కూడా కర్నల్ మొబుటూ వాంఛిస్తున్నాడని వీరు చెబుతున్నారు.

దేశంలోని విమానరవాణాను యావత్తూ, కాంగో సైన్యం నేడు స్వాధీనంచేసుకున్నది. విమానాలద్వారా వర్తకరవాణా రద్దుచేయుబడింది.

కాంగోలో మొత్తం 15 విమానాలున్నవి. కాసై రాష్ట్రంనుంచి కిపూ రాష్ట్రానికి సైనిక దళాలను చేరవేయడానికి ఈ విమానాలు ఉపయోగించబడుతున్నవి. కిపూరాష్ట్రం రాజధాని బుకావు ప్రస్తుతం శ్రీ లుముంబాను బలపరిచే సైనికుల స్వాధీనంలో ఉంది.

తాజా వార్తలు
[3 వ పేజీలో]

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలల స్థాపన

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:—
దేశంలో సాంకేతిక విద్యను అభివృద్ధి చేసే విషయంపై ప్లానింగ్ కమిషన్, రాష్ట్రాల ప్రభుత్వాల ప్రతినిధులు, కేంద్ర శాస్త్ర పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల శాఖ కలిసిజపిన చర్చల ఫలితంగా కేంద్రం ఆధ్వర్యంక్రింద ఏడు ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాలలు, రాష్ట్రాల ఆధ్వర్యం క్రింద 5 ఇంజనీరింగు కళాశాలలు స్థాపించడానికి నిర్ణయం జరిగింది. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, ఒరిస్సా, అస్సాం, మదరాసు, కేరళ రాష్ట్రాలలో 7 కళాశాలలు నెలకొల్పబడగలవు.

బొంబాయి, డిసెంబరు 30:—
ఇండోనేషియా రక్షణమంత్రి జనరల్ ఏ. హెచ్. నాసిటన్ జకార్తానుండి నేటి ఉదయం యిక్కడకు వచ్చారు. మాస్కోకు ప్రయాణమై పోతూ ఆయన దారిలో ఇక్కడికి వచ్చారు. సోవియట్ రష్యానుండి ఆయుధాల కొనుగోలుపై సంప్రతింపుల నిమిత్తం వీరు వెడుతున్నారు.

భావనగర్ మహాసభ తరువాతనే మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి

యూనిటీఫ్రంట్ సంతకాల సేకరణకార్యక్రమాన్ని అవిశ్వాస ప్రకటనగా పరిగణించగలనని ముఖ్యమంత్రి వివరణ

రాష్ట్ర సమస్యలపై నెహ్రూ ప్రభుత్వంతో చర్చించగలనని కూడా ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 30:—
భావనగర్ కాంగ్రెసు మహాసభ నుండి వచ్చినతరువాతనే మంత్రివర్గ విస్తరణ విషయమై తానాలోచించ గలనని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు ప్రకటించారు.

పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ శాసనసభ్యుల నుండి యూనిటీ ఫ్రంట్ సంతకాల సేకరణకు తన పట్ల అవిశ్వాసంగా భావించగలనని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

శాసనసభలో కాంగ్రెసు పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికై శాసనసభ్యులనుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని యూనిటీఫ్రంటు నాయకులు ప్రారంభించిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకునిరాగా, ఆయన పైవిధంగా అన్నారు. శాసనసభ కాంగ్రెసు పార్టీలో తమకు మెజారిటీ లేదని తేలిన మరుక్షణంలోనే ముఖ్యమంత్రి పదవినుండి తప్పుకోగలనని శ్రీ సంజీవయ్య స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి జారీచేసిన కొన్ని ఉత్తరువులను మాత్రమే యూనిటీఫ్రంటు నాయకులు వ్యతిరేకిస్తున్నారని ముఖ్యమంత్రి పదవినుండి ఆయనను తొలగించటం యూనిటీఫ్రంటు అభిమతం కాదని ఒక విలేఖరి సూచించగా, శ్రీ సంజీవయ్యగారు యిలా అన్నారు:

"ముఖ్యమంత్రిగా నేను తీసుకున్న చర్యలు యిష్టంలేకపోతే యీ పదవినుండి నన్ను తొలగించడానికి వారికిస్వేచ్ఛవుంది. ఈ పదవికోసం ఎవరినీ నేను భిక్షామందేహి అని కోరలేదు. పదవికి అంటిపెట్టుకుని ఉండాలని ఆశ నాకు లేదు. ఒకరి దయా ధర్మాలపై నేను ఆధారపడను. ముఖ్యమంత్రిగా ఉండాలనియందరుకోరినప్పుడు ఉంటాను"

సంతకాల సేకరణ కార్యక్రమం గురించి మీ అభిప్రాయమేమిటనిముఖ్యమంత్రిని ప్రశ్నించగా, ముఖ్యమంత్రి యిలా అన్నారు:

"సంతకాల సేకరణను ప్రారంభించడం కాంగ్రెసుపార్టీ నియమావళికి సాంప్రదాయాలకు పూర్తి విరుద్ధం. కాంగ్రెసు హైకమాండు చేసిన నిర్ణయాలకు యిదిపూర్తిగా విరుద్ధం."

మంత్రివర్గ విస్తరణ జరుగాలని తాను కోరలేదు

(మిగతా 3 వ పేజీలో)

చదువుల పోరుపడలేక ఇల్లు విడిచిపెట్టిన పదేళ్ళ బాలిక

బొంబాయి, డిసెంబరు 30:—
తల్లిదండ్రులకు తెలియకుండా, చడీచప్పుడు లేకుండా, ఇల్లు విడిచిపెట్టి న్యూఢిల్లీ నుంచి యిక్కడకు బయలుదేరిన పదేళ్ళ బాలికను, రైలు దిగిదిగడంతోనే పోలీసులు యిట్టేపట్టుకొని,తిరిగి ఆ పిల్లనుఇంటికిపంపించేప్రయత్నంచేస్తున్నారు.

"నువ్వు బాగా చదువుకోవడం లేదని", బడి ఎగగొడుతున్నావని ఆ పిల్లను, తల్లిదండ్రులు రోజూ చీవాట్లు పెట్టడం మొదలు పెట్టారు. చీవాట్లు పడలేక 28 వ తేదీన ఆపిల్ల ఇల్లు వదలిపెట్టి ఏకాఏకీ బొంబాయికి బయలుదేరింది.

రష్యా వ్యవసాయ మంత్రి బర్తరఫ్

మధ్యాసియాలో వేరే మరొక కొత్త ఉద్యోగానికి బదిలీ

మాస్కో, డిసెంబర్ 30—
రష్యా వ్యవసాయశాఖ మంత్రి వ్లాడిమర్ మత్స్కేవిచ్‌ని పదవి నుంచి తొలగించినట్లు సోవియట్ ప్రభుత్వం నిన్న రాత్రి ప్రకటించినది.

శ్రీ మత్స్కేవిచ్ వయస్సు 51 సంవత్సరాలు. మంత్రిపదవినుండి తొలగించి, మధ్యాసియాలోని కజక్ రిపబ్లిక్‌లో ఆయనను వేరే మరొక కొత్త పదవిలో నియమించారు.

రష్యా వ్యవసాయాభివృద్ధికి సంబంధించి ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ కొత్తగా ఒకబృహత్పథకాన్ని ప్రకటించిన 24 గంటలలో శ్రీ మత్స్కేవిచ్‌ని పదవినుంచి తొలగించటం జరిగినది. క్రుశ్చేవ్ పథకంలో సోవియెట్ యూనియన్‌లోని యుక్రెయిన్ తదితర ప్రాంతాలలో వరిసాగు సౌఖ్యం చేయుడానికి ప్రత్యేక అంశాలు [illegible].

క్రెమ్లిన్‌లో [illegible] సమావేశంలో శ్రీ క్రుశ్చేవ్ తన పథకాన్ని వెల్లడించాడు. [illegible] వ్యవసాయ నిపుణులు [illegible] ఈ సమావేశానికి హాజరైనారు.

వరిసాగు అభివృద్ధికి సంబంధించి, సోవియెట్ యూనియన్ [illegible] సైబీరియా, కజకిస్తాన్ తదితర తూర్పురాష్ట్రాలలో [illegible] కార్యక్రమాన్ని నిర్వహించడంలో శ్రీ మత్స్కేవిచ్ కొన్ని లోపాలు చేసినట్లు సోవియెట్ వ్యవసాయ పత్రిక "సెల్స్ కాయాజీ" ఈమధ్య కొన్ని విమర్శలు వినవచ్చాయి.

[మిగతా 2 వ పేజీలో]

బెల్జియం సమ్మెలో తొలిప్రాణి నష్టం

బ్రసెల్స్, డిసెంబర్ 30:—
ప్రభుత్వం తలపెట్టిన వ్యయకర్తన చర్యలకు వ్యతిరేకంగా గత పదికొంతు రోజులుగా జరుగుతున్న సమ్మెసందర్భంగా ఇవాళ అతిప్రమాదకర పరిణామాలేర్పడినవి. "బౌడోయిన్‌రాజును ఉరితీయాలి" "రిపబ్లిక్ వర్ధిల్లాలి" అనినినాదాలిచ్చుకుంటూ ప్రదర్శకులు అశ్వారూఢులైన పోలీసులతో బ్రసెల్స్‌నగరం వీధులలో పోరాటానికి దిగారు.

[illegible] రాజు వివాహ [illegible] ప్రదర్శిస్తున్న సినిమాహాలు [illegible] రాళ్ళు రువ్వారు. [illegible] సందర్భాన పోలీసులు గాలిలోకి తుపాకి కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది.

సబీన్ ఎయిర్‌లైన్స్ సంస్థ కార్యాలయంవద్ద నీటిని విరజిమ్మే పోలీసుకార్లు రెండింటిమధ్య ప్రదర్శకులు చిక్కుకుని తడిసిపోయారు. అనంతరం వారిని, అశ్వారూఢులైన పోలీసులు ధగధగ మెరుస్తున్న కత్తుల పిడులతో మోదారు. దానితో అల్లరులు ప్రారంభమైనవి.

వార్తా పత్రికలు అమ్ముకునే ఒక వృద్ధురాలు ఈ గలభాలో చిక్కుకుని, తుపాకి కాల్పులవల్ల గాయపడింది. కోపోద్రిక్తులైన ప్రదర్శకులు ఇందుకు ప్రతీకారచర్యగా రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. పోలీసులు తాము పట్టుకున్న ఖైదీలను విడుదలచేసి ఒక అంగడిలోకి పారిపోయి తలదాచుకోవలసి వచ్చింది.

ఒక పోలీసు రక్తం ముఖంపై నుంచి కారుతూ "రక్షించండి" అని అరుచుకుంటూ ఒక హొటల్‌లోకి పరుగెత్తాడు. అతడిని ఒక స్ట్రెచర్‌పైన పడుకోపెట్టి బయటికి తెచ్చి అంబ్యులెన్స్ కారులో ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు.

అల్లరులు ప్రారంభించేవారు తమమధ్య వున్నారనీ, "ప్రమాదకర సంఘటనలు జరిగేటట్లు రెచ్చగొట్టా"లని ప్రభుత్వం యత్నిస్తున్నదనీ సోషలిస్టుపార్టీ కార్యాలయం వెలుపల ఒక ఉపన్యాసకు డనగా "మీరు నిరుత్సాహపరుస్తున్నా"రని సమ్మెదారులు అరుపులు ప్రారంభించారు.

మార్చ్‌లో 500 మంది ప్రదర్శకులు పనులు నిలిచిపోయిన రైల్వే స్టేషన్‌నుంచి నగరం మధ్యలోనున్న చౌకుకు వూరేగింపుగా వెళ్ళారు. వీధులలో పోలీసులు, సైనికుల కార్లు రాకపోకలకు వీలుగాకుండా అడ్డకట్టలు నిర్మించారు.

వివాహానంతర విలాస యాత్రను మధ్యలో చాలించి తిరిగివచ్చినబౌడోయిన్ కేథలిక్—లిబరల్ ప్రభుత్వ సభ్యులతో ఆదేవనిగా సంప్రదింపులు జరుపుతున్నారు. ఇది ఇలా వుండగా, ప్రతిపక్షమైన సోషలిస్టుపార్టీ కార్యాలయం వెలుపల వందలకొద్దీ మంది సమ్మెదారులు గుమిగూడారు.

కొన్ని రంగాలలో కార్మికులు ఇతోధికంగా పనిలో ప్రవేశించారని ప్రభుత్వ వర్గాలవారు, కేథలిక్ వర్గాలవారు అన్నారు. అయితే సోషలిస్టులు ఇంకా ఎక్కువమంది పనులనుంచి గైరుహాజరయ్యారు. 15 వేలమంది సమ్మెదారులు బ్రసెల్స్ నగర వీధులలో ప్రదర్శనలు జరిపినట్లు అంచనా వేస్తున్నారు. వీరు తలుపులు వేసుకుంటూ, రాళ్ళు రువ్వుతూ, కార్లను బోల్తా పడవేస్తూ, ఇళ్ళ కిటికీలు బద్దలు కొడుతూ,

(మిగతా 3 వ పేజీలో)

బాబూజీ

"ఇదేమి డిపార్టుమెంటు నేను ఏస్సుడుఅగ్నిమాపకదళాన్ని పిలిచినా తప్పునెంబరే ఇస్తారు!"



వకా విరోచన చాక్లెట్
కమ్మలో పెరపెట్టారు.
శివ్యాగా వుండును. అన్ని షాపుల్లో దొరకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ—2.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

వెలిగండ్ల పంచాయతీ సమితి

నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా, వెలిగండ్ల పంచాయతీ సమితిలో గ్రామరోడ్లు వేయుటకు, కంకరరోడ్లు వేయుటకు, స్కూలు బిల్డింగులు కట్టించుట, బ్లాకు ఆఫీసు బిల్డింగులు, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బందికి వసతి గృహములు కట్టించుట, ప్రాథమికఆరోగ్యకేంద్రము, తత్సంబంధించిన ఆఫీసు సిబ్బంది వసతి గృహములు కట్టించుట మొదలగు పనులు చేయుటకు వెలిగండ్ల సమితి బ్లాకులో తమపేరు కాంట్రాక్టరుగా రిజిస్టరు చేయించుకొనగోరు అభ్యర్థులు వెలిగండ్ల పంచాయతీ సమితి, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారికి దరఖాస్తులు పంపుకొనవలెను. తమ పేరు రిజిస్టరు చేయించుకొనుటకు గాను రూ.2లు 'వెలిగండ్ల పంచాయతీ సమితి ఫండ్సు' అను పద్దుకు గవర్నమెంటు ట్రెజరీకి కట్టి చలాను దరఖాస్తులతో జతపరిచి పంపవలెను.

(సం). యం. శంకరయ్య,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

గుంటూరులో మస్తాను ఉరుసు

గుంటూరులో ది. 4—1—61 వ సం. బుధవారం రాత్రి శ్రీ హజరత్ కాలేమస్తాన్‌షా వలియాగారి పండుగ ఉరుసు ఉత్సవములు బహు వేడుకగా జరుపబడును. గాన భక్తులెల్లరు రా ప్రార్థన.

టెండరు నోటీసు

నరసాపురం మునిసిపాలిటి

1960—61 సం.నకు శానిటరీ సిబ్బందికి దుస్తులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కమీషనరుచే తీసుకొనబడును. వివరములతో గూడిన టెండరు ఫారము ఒక రూపాయి ఫీజుతో చెల్లించి పొందవచ్చును. టెండర్లు తేది 11—1—1961 4 గం.లలోగా చేర వలెను. అదేరోజున 4—30 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

యస్. బాలకృష్ణరావు, బి. ఏ.,
కమీషనరు.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

న్యూ ఆర్ట్సు కాలేజి బిల్డింగుకు నీటిసప్లయి, శానిటరీ, డ్రైయినేజి ఏర్పాట్లు చేసే పనికి సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుచే 23—1—61 సా. 4 గం. వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు వాటి ఖరీదు క్రింద రు. 6— చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారువద్ద పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు)
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

అమ్మకము

బెజవాడ హైదరాబాదు ట్రంకురోడ్డులో "గొల్లపూడి" వద్ద జి. యల్. టి. డి. కో., ప్రక్కన విశాలస్థలములో కట్టబడినటువంటి గోల్డెన్ టుబాకో కంపెనీ కాంపౌండులోయున్న ఆఫీసు, గోడౌన్ కట్టడములు అమ్మబడును. వివరములకు మేనేజరు, గోల్డెన్ టుబాకో కంపెనీ గుంటూరుకు వ్రాయవలెను.

కావలెను

గుంటూరు పుగాకు కంపెనీకి అనుభవము కలిగినటువంటి గ్రేడింగు సూపర్‌వైజర్ కావలయును. పూర్వపు అనుభవముతో జీతము ఎంత కావలయునో తెలుపుచూ పోస్టుబాక్సు నెంబరు 1050, కేరాఫ్ ఆంధ్రప్రభ విజయవాడకు దరఖాస్తులు పెట్టుకొనవలయును.

రష్యామంత్రి బర్తరఫ్

(1 వ పేజీ తరువాయి)

మంత్రి పదవినుండి తొలగించి శ్రీ మిఖ్యేలోవ్‌ను ప్రస్తుతం కజక్ రిపబ్లిక్‌లో ఒక కొత్త ప్రాంతానికి సంబంధించిన కార్యనిర్వాహక వర్గానికి అధ్యక్షుడుగా నియమించారు.

ఆయన స్థానే మాస్కోలోని లెనిన్ వ్యవసాయ పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ మ్యెత్వేవ్ ఒస్లోవ్స్కీని వ్యవసాయమంత్రిగా నియమించడం జరిగినది.

ఆర్మీనియన్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి తొలగింపు

మాస్కో, డిసెంబరు 30 :—

ఆర్మీనియన్ రిపబ్లిక్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమకార్యదర్శిసురేన్ టొవ్‌మాసియాన్‌ను పదవినుండి తొలగించబడి, ఆయన క్రింద డెప్యూటీగా పనిచేసిన యాకోవ్ జరోబియాన్ కార్యదర్శి పదవిలో నియమించబడినట్లు మాస్కోరేడియో నిన్నరాత్రి ప్రకటించినది.

స్టాలిన్ చనిపోయిన నాటినుండి ఆర్మీనియన్ కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకుడుగా పనిచేస్తున్న టొవ్‌మాసియాన్‌కు పెరకొత్త బాధ్యతలు అప్పగించబడతాయట.

పాటకచేరి

ఏలూరు తాలూకా పెదపాడు గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామివారి ఆలయానికి [illegible] వసతి సహాయార్థం విజయవాడలోని [illegible] మహల్‌లో సుప్రసిద్ధ సినీ గాయకులు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు బృందంచే జనవరి 1 న సాయంకాలం ఆరుగంటలకు సంగీత పాటకచేరి జరుగుతుంది.

శ్రీ శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ చతుర్దశి
1960 డిశంబర్ 31, శనివారం
[illegible] రా 2—15 వరకు
[illegible] తె 5—46
వర్జ్యం : ప. 9—26 మొదలు 11—11 వరకు

ఆంధ్రప్రభ

1960 డిసెంబరు 31, శనివారం

"1960"

I

నేటితో 1960 అంతమౌతున్నది. 1961 లో అడుగు పెట్టబోతున్న ఈ తరుణంలో గత సంవత్సరాన్ని ఒకసారి సింహావలోకనం చేసుకున్నట్లయితే మనకు సంతృప్తికంటె అసంతృప్తే మిగిలేమాట నిశ్చయం.

ఇటీవల ప్రధాని నెహ్రూ ఒకానొక సందర్భంలో ప్రసంగిస్తూ 1960 చాలా చెడ్డసంవత్సరమని నిట్టూర్చారు. అంతర్జాతీయరంగంలో సంభవించిన అనేక విషాద సంఘటనలు ఆయన మనస్తాపానికి ప్రధాన కారణాలై ఉండవచ్చు.—కాని, జాతీయరంగాన్ని, వివిధ రాష్ట్రాలలో జరిగిన విశేషాలను సమీక్షించినా చివరకు మనకు వ్యాకులతే జనించేమాట వాస్తవం.

రాష్ట్రీయ రంగంలో గత సంవత్సరారంభంలో ఆంధ్ర నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి గారు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షస్థానం అలంకరించినందుకు మనమెంతో ఆనందించాము. యుపకతరం వారిలో శ్రీ సంజీవరెడ్డి అవిప్రమైన గౌరవస్థానమందుకోడం నిజంగా మనకు గర్వ కారణమే. దాని పర్యవసానంగా, శ్రీ సంజీవయ్య మనకు ముఖ్యమంత్రియై, అఖిల భారతావనిలో మొట్టమొదటి హరిజన ముఖ్యమంత్రి నెన్నుకొన్న గౌరవాన్నికూడా మనకు కట్టబెట్టడం మన ఆనందాన్ని ద్విగుణీకృతం చేసింది.

కాని, దురదృష్టవశాత్తూ, ఈ మధుపాత్ర అట్టడుగున చేదురసం ఉండిపోయింది. అది కదలబారి పైకి వచ్చేసరికి, మధువంతా చేదుగా మారిపోయింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా చేదు చేదుగానే ఉన్నదిగాని, మరల తీపి తగిలే భాగ్యానికి నాలుక ఇంకా నోచుకోలేదు.

ఆంధ్ర కాంగ్రెసు సంస్థ రెండు ముఠాలుగా చీలి బలవద్విరోధంతో గజ కచ్ఛపాల వలె పోట్లాడుకోడం రాష్ట్రానికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. ఇందువలన తుట్టతుదకు లాభం పొందేది ఇతరులు మాత్రమే. ఈ ప్రమాదం గుర్తించి, ఒక దుస్వప్నంలోంచి బయటపడ్డట్టుగా ఈ విభేదాల లోంచి బయటపడి ఐకమత్యం లోకి మేల్కొంటేతప్ప, ఆంధ్ర కాంగ్రెసు తాను తరించి రాష్ట్ర ప్రజను తరింపజేయ జాలదు. ఒకరిపైనొకరు సవాళ్ళు విసురుకోడం మాని, నూతన సంవత్సరారంభంనుంచి అయినా ఈ అవబోధం వీరు పొందగలుగుతారని ఆశించవచ్చునా?

పంచాయతీ రాజ్య పద్ధతి అమలుజరగడంలో మనదే అగ్రతాంబూలమని పేరు గడించాము. కేంద్రంతో ఘర్షణపడి ఎట్టకేలకు రు 305 కోట్లు పెట్టుబడితో రాష్ట్రానికి తృతీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించుకొని విజయవంతంగా నిర్వహించాలని ఉత్సాహిస్తున్నాము. అతివృష్టి, అనావృష్టి మొదలైన ఈతిబాధలకు గతసంవత్సరం విపరీతంగా లక్ష్యమైన ప్రాంతాలను శాశ్వతంగా ఆ బాధల నుండి తప్పించడానికి పథకోపాయాలు ఆలోచించి దీక్షతో వాటిని కొనసాగించుకోవలసిన అవసరం వేరొకప్రక్క మనల వెంబడిస్తున్నది. ఈ పరిస్థితిలో ఐకమత్యం లేని కాంగ్రెసు ఏ రీతిగా రాష్ట్ర రథానికి సారథ్యం వహించగలుగుతుంది ?

మైసూరు, మహారాష్ట్రలతో నదీజలాల తగాదా ఒకటి అవాంతరంగా వచ్చిపడది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కల్పించుకొని తగవు పరిష్కరించి మన ప్రాజెక్టులు మనం నిరాటంకంగా కొనసాగించుకో గలిగేటట్టు చేస్తే తప్ప రాష్ట్రాభివృద్ధికై మనం పెట్టుకొన్న ఆశలు ఫలించే అవకాశం లేదు. అధికతరోత్పత్తి పథకాలు కాగితంమీదనే కాక వాస్తవంగా సత్ఫలితాలనీయవలసి ఉంది. కొత్తగూడెం, విశాఖపట్టణాలు రెండింటిలోనూ ఎరువుల ఫ్యాక్టరీలు పరియిపేటు రంగంలో నిర్మాణం కావడానికి కేంద్రం ఆమోదించడం ముదావహం. నిరుద్యోగ నివారణ ప్రధాన లక్ష్యంగా వివిధ పరిశ్రమల నిర్మాణానికి సర్వతో ముఖంగా ప్రోత్సాహం కల్పించడం కూడా అవసరం.

జాతీయరంగంలో, మన జాతీయైక్యానికి కలుగుతున్న ముప్పును కొట్టవచ్చినట్టు ఎత్తి చూపింది అస్సాంలో భాషాదురభిమాన ప్రకోపం. దేశవిభజన నాడు వికటతాండవంచేసిన విపరీత ప్రవృత్తులవంటివే తిరిగి అస్సాంలో వికృతరూపంలో ప్రత్యక్షమై, వేలకొలది బెంగాలీ కుటుంబాలు ఊళ్ళువిడిచి పారిపోవలసిన దుస్థితి ఏర్పడ్డదంటే నేడు మన జాతీయత ఎంత దయనీయ స్థితిలో ఉన్నదో ఊహించుకోవచ్చు, తోడు కోవలసిన పాలు విరిగి నీరై పోయి నట్టవుతుంది. దీనిని చక్కదిద్దుకోడం ఇప్పటి సమస్యలోకెల్ల అత్యంత ముఖ్యమైన సమస్య.

అందుచేతనే మొన్న కాంగ్రెసు వర్కింగుకమిటీ ఈ సమస్యను ప్రధానంగా చర్చించి, రేపు జరగబోయే భావనగరు కాంగ్రెసుకు ఒక తీర్మానాన్ని తగిన సూచనలతో ప్రతిపాదించ బోతున్నది. వైవిధ్యంలో ఏకత్వం భారత జాతీయతా లక్షణం. రెండింటికీ చక్కని సమన్వయం సాధించ గలిగినప్పుడే మన జాతీయత దివ్యకాంతితో దేదీప్యమానంగా ప్రకాశిస్తుంది. రెండింటిలో ఏ ఒక్కదానికి ప్రాధాన్యమిచ్చి రెండవదానిని నిర్లక్ష్యం చేసినా అది బెడిసికొట్టి మనలను కాల్చి వేసే విషమస్థితి దాపురిస్తుంది.

భాషా, మత భేదాలచే ఏర్పడుతున్న మైనారిటీ వర్గాల పట్ల మెజారిటీ వర్గాలు తమ విధులను విశాలహృదయంతో నిర్వర్తించి తమకు అన్యాయం కలగడంలేదనే విశ్వాసాన్ని అల్పసంఖ్యాకులలో కలిగిస్తేనే తప్ప, మైనారిటీ వర్గాలలోని విభేద శక్తులంతరించవు. మెజారిటీ వర్గాలతో కలిసి జాతీయత నుపాసించగల హృదయ నైర్మల్యం, ఏకాగ్రత వారిలో ఏర్పడవు. కాంగ్రెసు వర్కింగు కమిటీ ఈ పరమార్థాన్ని గుర్తించి దీని సాధనకు హెచ్చరిక చేసింది. త్రికరణశుద్ధితో సర్వ సమర్థంగా ఈ సూత్రాన్ని పాలింపజెయ్యడమే ఇక కావలసింది.

పదివేల రెండువందల కోట్లు పెట్టుబడితో పెద్దయెత్తున తృతీయ పంచవర్ష ప్రణాళిక తయారయింది. దీనిని నిర్వహించగలతాహతు మనకు ఉన్నదనే అనుకుంటున్నాము. కాని, ధరల ప్రమాణాన్ని అదుపులో పెట్టగలిగితే తప్ప మన అంచనాలు యథాతథంగా సాగిపోవు. ఇందుకు అన్ని రంగాలలోనూ ఉత్పత్తులు అనుకున్నట్లుగా పెరిగేట్టు విశేషశ్రద్ధ వహించడం అవసరం. ధరలు పెరిగేట్లయితే జనసామాన్యం పడే కడగండ్లు అలా ఉండగా, దేశ నాభివృద్ధికోసమై అన్ని వర్గాల వారూ ఆందోళనలు చెయ్యడం, అవి సమ్మెలకు దారితీయడం, తత్ఫలితంగా ఉత్పత్తులు దెబ్బతిని, ప్రణాళికాలక్ష్యాలకే ముప్పువాటిల్లడం—ఇదంతా ఒక విషవక్రం. దీనినుండి బైటపడనేర్చిన పరిపాలనేపరిపాలన. కేంద్రప్రభుత్వోద్యోగులు ఈ సంవత్సరం చేసిన సమ్మె విఫలమయిందనేది మన నిర్లక్ష్యానికి ప్రమాణం కాకూడదు. అటువంటి పరిస్థితులు కల్పనకాకుండా నిర్వహించుకోడమే నేర్పరితనం. దేశానికి ఎంతో వృథానష్టంకూడా ఇందువల్ల నివారణ కాగలదు.

పాకిస్తాన్‌తో సింధునదీజలాల తగాదా ఒకటి పరిష్కారం చేసుకున్నాము. సరిహద్దుల తగాదా పరిష్కారానికై జరిగిన ఒప్పందాన్ని పార్లమెంటులో ఆమోదింప జేశాముకూడా. పశ్చిమ బెంగాలులోని బెరుబారీని పాకిస్తానుకు దఖలు పరచడం వల్ల కొంత ఆందోళన బయలుదేరింది గాని, తుదకు యథార్థ పరిస్థితులు గుర్తించి ఈ దిఖలుకు సమాధానపడడం జరిగింది. ఈ సందర్భంలో భారతదేశం ప్రదర్శించిన సంయమం ప్రశంసనీయం. కాని పాకిస్తాన్‌తో సంబంధ బాంధవ్యాలు ఇంత మాత్రాన సవ్యంగా సాగిపోతాయనుకోడానికి వీలులేదు.

పోతే, చైనాతోవివాదం పెద్ద విషమసమస్యగా తయారయింది. వేలకొలది చదరపుమైళ్ళ మన ఉత్తర సరిహద్దుప్రాంతం చైనా వారి స్వాధీనంలో ఇంకా ఉండనే ఉన్నది. దురాక్రమణను సమసంహరించుకోకుండా సంప్రతింపులు సఫలమయే సూచనలు లేవని తెలిసికూడా చైనా ప్రధానిని రమ్మన్నాము. ఉభయ పక్షాల ప్రభుత్వోద్యోగులూ సమావేశమై ఇచ్చిన నివేదికలు ఒకదానికొకటి పొంతనలేనివైనట్లు ఉభయులూ అనుకున్నట్లే అయింది. ఉభయ పక్షాల ప్రభుత్వోద్యోగులూ వేర్వేరు రిపోర్టులు పెకింగ్, న్యూఢిల్లీ, రంగూనులలో జరిపిన పరిశోధనా ఫలితాలుకూడా ఎడమొగం పెడమొగంగానే ఉన్నాయి. ఇక తరువాతి కర్తవ్యం ?

ఉత్తర సరిహద్దును అన్ని విధాలా బందోబస్తు చేసుకోవలసిన కర్తవ్యమొకటి స్పష్టంగా కనిపిస్తునే ఉన్నది. భారత ప్రభుత్వం ఈ విషయంలో ఎంత మాత్రం ఏమరి ఉండలేదని ప్రధాని నెహ్రూ మనకు ధైర్యమిస్తున్నారు. భారత కమ్యూనిస్టులపై ఇటీ ఈ సందర్భంలో మనకు కొంత భయాందోళనలు కల్పిస్తున్నది. దేశభక్తి పూరితులై భారతప్రభుత్వ విధానాన్ని త్రికరణశుద్ధిగా బలపరచడానికి బదులు చైనా పక్షాన వకాల్తానామా పుచ్చుకొని వాదించడం దేశానికి ప్రమాదకరంగా భావించక తప్పదు. విశేషించి, ఉత్తర సరిహద్దు ప్రాంతాలలో వారు చేసే విష ప్రచారంపట్ల మన ప్రభుత్వం పూర్తిగా కనుగలిగి వ్యవహరించడం అవసరం.

ఈ సన్నివేశంలో నేపాలులోని ప్రజాప్రతినిధిప్రభుత్వానికి స్వస్తిచెప్పి మహారాజు సర్వాధికారాలను తానే హస్తగతం చేసుకోవడం నూతన సమస్యలు రేకెత్తిస్తున్నది. రాజ్యాంగరీత్యా నేపాలు భవితవ్యంమాట అలా ఉంచి, భారతదేశ రక్షణదృష్ట్యా దీని పరిణామాలు మరింత సావధానతతో కనుపెట్టి చూడడం అవసరం.

చర్మాంకితమైన పోస్టు ముద్ర

[illegible], డిసెంబరు 30:—

భారత రిపబ్లిక్ దినోత్సవ ఉత్సవాన్ని పురస్కరించుకొని, అమెరికా ప్రభుత్వం మహాత్మా గాంధి గౌరవార్థం ఆయన బొమ్మతో ప్రత్యేక తపాలా స్టాంపు విడుదల చేయనున్నది. ఆ రెండు విధాల్ని ప్రత్యేక పద్ధతి [illegible] ఈ [illegible] ప్రచురించింది. మహాత్మా గాంధీ బొమ్మ ప్రత్యేకంగా ముద్రించబడి ఆ "అహింసా ప్రజాస్వామ్యదీపక" అనేది ఈ స్టాంపుపై ముద్రింపబడింది.

నాగపూర్‌లో ప్రశాంత పరిస్థితి

నాగపూర్, డిసెంబరు 30:—

నిన్న అల్లరులు చెలరేగిన ఇత్వారీ ప్రాంతంలో నేడు పరిస్థితులు కుదుటబడ్డాయి. నిన్నరాత్రి నుంచి ఇంతవరకు ఎటువంటి సంఘటనలు జరగలేదు. కాని ఈ ప్రాంతంలో యింకా దుకాణాలు నేటికి ఉదయంవరకు తిరిగి తెరవలేదు.

నిన్న పోలీసులు తమ కస్టడీలోనికి తీసుకొన్న 162 మందిలో 130 మందిని నేడు విడిచిపెట్టారు.

ఉభయ జర్మనీల వర్తక ఒడంబడిక

పొడిగించడానికి నిర్ణయం

బెర్లిన్, డిసెంబరు 30:—

ఉభయజర్మనీల ప్రభుత్వాలు రెండూ వర్తక ఒడంబడికను పొడిగించడానికి నేడు అంగీకరించాయి. గురువారంనాడు ఉభయదేశాల ప్రతినిధులు ఏడుగంటలపాటు చర్చించిన అనంతరం ఈ నిర్ణయానికి వచ్చారు. డిసెంబరు 31 నాటికి వెనుకటిఒడంబడిక గడువుపూర్తి అయ్యేది.

లేఖలు :

గ్రామోద్యోగుల భవిష్యత్ తిరిగి నిర్ణయించడం అత్యావసరం

అయ్యా,

గ్రామోద్యోగులకు ఈ మధ్య సుప్రీం కోర్టు తీర్పు కలవరపరిచింది. ఇంతవరకూ వారి పదవులు వంశపారంపర్యంగా అనుభవించే హక్కు [illegible] శాశ్వతంగా వంశానికి సంబంధించిన [illegible] దాని ఆధారం చేసుకొని జీవించేవారికి [illegible] గ్రామోద్యోగుల్ని ఎలాతీర్పు ఏవిధమయిన పరిణామాల్ని తెస్తుందో నుండియుండు వారిం నిర్ణయించబడింది. 1895 సంవత్సరం గ్రామోద్యోగులచట్టం అమలులోనికి వచ్చినప్పటినుండి యీ హక్కును వారనుభవిస్తున్నారు [illegible] రాజ్యాంగ రచనా సందర్భంలో ఈ హక్కుపై కూడా దృష్టి లో వుంచుకొని అన్ని క్షాత్రపుహక్కు వారికే యుండునట్లు ఏదో నిర్వచించాల్సింది. కాని అట్టిది జరుగలేదు. ఈ మధ్య జీతాలపెంపుదలకై గ్రామోద్యోగులు జరిపిన ఆందోళనాసందర్భంలో కూడా కొందరు పెద్దలు "వీరిది శాశ్వతపుహక్కు గదా అనుభవిస్తారు" కనుక [illegible] కోరాలు. మీ విషయం ఆలోచనలో వుంది' అన్నారు.

ప్రభుత్వం గ్రామోద్యోగుల ఆర్థికపరిస్థితిని పరిశీలించుటకు సత్వరప్రయత్నాలు చేయాలని ప్రభుత్వానికి ఈ లేఖ ద్వారా నివేదిస్తున్నాను. తోడు వారికున్న శాశ్వత హక్కులను రద్దుపరచకుండా తగుచర్యలు వారికి చెల్లించే పద్ధతిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆశిస్తున్నాను.

ఇట్లు,
దోసాడి వెంకటసుబ్బారెడ్డి
పెనుబల్లి, నెల్లూరుజిల్లా

హంసలదీవి శ్రీ వేణుగోపాల క్షేత్రంలోని మంచినీటిచెరువు మరమ్మత్తు

అయ్యా,

హంసలదీవి శ్రీ వేణుగోపాలస్వామివారు 80 సంవత్సరాల క్రిందట శ్రీ స్వామివారి ఆలయ సమీపములో పందిరు వాహకార్లు తవ్వించిన చెరువు కొద్దికాలం క్రిందటివరకు వారికుటుంబంవారలచే ఆదరించబడుచుండెను. ఇప్పుడు దేవాదాయశాఖ క్రింద దేవాలయంతోపాటు చెరువు వదలబడింది. ఈ చెరువు మూడుమైళ్ల దూరమునగల ప్రజలకు, పశువులకు ఆధారముగా నున్నది. ఈక్షేత్రముననుండు [illegible] మంది భక్తులు వచ్చి సేవించుదురు. గత సంవత్సరం వేసవికాలమందు వలకుబడిగల కైతులు ఆకు మళ్లనిమిత్తం నీళ్లు తోడివేయుటచే యాత్రికులు చాల కష్టపడినారు. తటవర్తివారు గవర్నమెంటువారికి తెలియపర్చినట్లు తెలుస్తున్నది. అయినప్పటికి దేవస్థానం ట్రస్టీలు, యీ విషయంలో శ్రద్ధవహించక పోవడం బోర్డుఖరీపాలన లోపముగా కన్పించుచున్నది. ఈ సంవత్సరమైనను అట్లు చేయకుండ ట్రస్టీలు, బోర్డువారు తగుజాగ్రత్తవహించి, వేసవిలో వచ్చు యాత్రికులను యిక్కట్లపాలు చేయకుండెదరని నమ్ముచున్నాను.

ఇట్లు,
ఒక యాత్రికుడు

బాపట్లలో పశువైద్య కళాశాల అవసరం

అయ్యా,

ఆంధ్ర ప్రభుత్వమువారు 1955 సం. లో బాపట్లలో పశువైద్య కళాశాల స్థాపించిరి. ఈ పశువైద్య కళాశాల 1957 సం. లో తిరుపతికి మార్చిరి. బాపట్లలో 2½ సం. వున్న పశువైద్య కళాశాలను తిరుపతికి ఎందుకు మార్చారో సరిగా ఎవరికి తెలియదు. తిరుపతికన్నా బాపట్ల పశువైద్యకళాశాలకు చాల అనుకూలమైన స్థలము. ఆంధ్రప్రాంతమునకు అవసరమైన పశువైద్యకళాశాలను తృతీయపంచవర్ష ప్రణాళికలో చేర్చలేదు. ఆంధ్రప్రాంతపు ప్రాయకులందరు ఐక్యముగా కృషిచేసి ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు అనుబంధముగా వ్యవసాయకళాశాల వున్న బాపట్లలో పశువైద్య కళాశాల స్థాపనకు కృషిచేసెదరని ఆశిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నెల్లూరుజిల్లాలకు అవసరమయిన పశువైద్యకళాశాలను తృతీయప్రణాళికలో చేర్చెదరని ఆశిస్తున్నాను.

ఇట్లు,
కె. వి. రామారావు, నర్సరావుపేట.

మంత్రులపై శ్రీ సుబ్బారెడ్డి ఆరోపణలు

అయ్యా,

ఇటీవల పత్రికలలో ఆనం చెంచు సుబ్బారెడ్డిగారు మంత్రి సత్యనారాయణరాజుగారిపై, దర్శి వారి ఆస్తిపాస్తులను లెక్కించాలని పత్రికలలో వ్రాసినారు. ఈ వ్రాతను పేరు కాంగ్రెసు అధిష్ఠానవర్గమునకే తెలిపియుండిన యెడల, కాంగ్రెసు మంత్రులను బహిరంగంగా విమర్శించకూడదన్న క్రమశిక్షణ నీతిని పాటించినవారై యుండేవారు.

ఈరెడ్డిగారు రాజుగారి ఆస్తిపాస్తులను శోధించాలని ప్రత్యేకంగా కోరవలసిన అవసరమేమీ లేదు. అఖిలభారత కాంగ్రెసు అసలిదే చేయుచున్నది. మంత్రులేకాక శాసనసభ్యులు కూడ తమ ఆస్తిని కాంగ్రెసు ప్రెసిడెంటుగారికి విశదీకరించవలసియున్నారు. అట్టి సందర్భములో సుబ్బారెడ్డిగారు తమయొక్క సన్నిహిత బంధువర్గముయొక్క స్థిరచరాస్తులను, 1942 నుండి కాంగ్రెసు అధినేతలకు ముందుగా తెలుపుకొని ఇతరులపై విమర్శలు చేస్తే చాల బాగుండేది. ఇంటగెలిచికదా రచ్చకెక్కవలెను. ఇన్నటికీ మిగిలిపోయిందేమీలేదు.

ఇట్లు,
వెన్నెలకంటి రాఘవయ్య
నెల్లూరు

మద్యనిషేధం రద్దుకై అభ్యర్థన

కర్నూలు, డిసెంబర్ 28:—

డోన్ పంచాయతీసమితి సర్వసభ్యసమావేశం శ్రీ కె. వెంకటశెట్టి అధ్యక్షతన జరిగింది. సమితి ప్రాంతంలో మద్యనిషేధం పూర్తిగా విఫలమైందని భావిస్తూ, మద్యనిషేధాన్ని రద్దుచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

బెల్జియమ్‌లో సమ్మె :

ట్రామ్‌కార్లపై రాళ్లు, తుపాకి గుళ్ల వర్షం

—: x :—

పెక్కు నగరాలలో సమ్మెదార్ల దాడులు

వెర్వియర్స్, డిసెంబర్ 30:—

ఆగ్నేయ బెల్జియమ్‌లోని వెర్వియర్స్ నగరం శివార్లలో ఉన్న బోర్నెస్సీ అన్న ప్రాంతంలో నిన్నరాత్రి ఒక ట్రామ్ కారుపై తుపాకి గుళ్లు కురిశాయి.

బెల్జియమ్‌లో జనరల్ సమ్మె ప్రారంభమైన తర్వాత ఇంత దారుణమైన సంఘటన మరొకటి జరుగలేదు. జాడతెలియని వ్యక్తి ఎవరో తుపాకి పట్టుకొని ట్రామ్‌కారుమీద గుళ్లవర్షం కురిపించాడు. తుపాకీ గుళ్లు ట్రామ్‌కారులోంచి దూసుకుపోయి అవతలికి దూసుకుపోయాయి.

సమీపంలో ఉన్న పాలేయూర్ అనే మరో టౌన్‌లో కూడా ట్రామ్‌కారులమీద దాడులు జరిగాయి. సమ్మె సాగిస్తున్న కార్మికులు ఒక ట్రామ్‌కారుమీద రాళ్ళు రువ్వి దాన్ని ధ్వంసం చేశారు.

వెర్వియర్స్ శివార్లలో సమ్మెదార్లు ఒక పోలీసు కారును తగులబెట్టడానికి ప్రయత్నించారుగాని, పోలీసులువచ్చి వారిని తరిమివేశారు.

తర్వాత 400 మంది సమ్మెదార్లు ఒకగుంపుగా కలిసి వెర్వియర్స్‌లోని ఒక విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీపై దాడిజరిపి కిటికీ తలుపులు బ్రద్దలు కొట్టారు. సమ్మెలో పాల్గొనకుండా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులను కూడా కొట్టడం జరిగినది. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి గుంపులను తరిమివేశారు.

బెల్జియమ్‌లో జనరల్ సమ్మె ప్రారంభమైన తర్వాత పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడం ఇది మూడవసారి.

అటు ఇటు

అరవై వెళ్లింది

రేపటితో 1960 వెళ్లిపోతుంది. 61 అడుగు పెడుతుంది.

ఏ సంవత్సరం వస్తేమాత్రం వచ్చే మార్పేమిటి? — సూర్య చంద్రులు మారతారా?.... భూమండలం మారుతుందా? సముద్రాలు ఇంకిపోతాయా!.....

కాకపోతే పాత కాలెండర్లు పోయి, క్రొత్తవి వస్తాయి — పాత డైరీలు మూలపడి క్రొత్తవి చేతికొస్తాయి. వ్యాపారస్తులు, తమ ఎక్కౌంటు పుస్తకాలు మారుస్తారు... లాభనష్టాలు లెక్కలు పెట్టుకొని, కొందరు విచారాలు మెలిపేస్తారు.... కొందరు గుండెలు బాదుకొని గోలపెడతారు. అంతేతప్ప బుద్ధులు మారతాయా, పోకడలు మారతాయా?.... ఉద్యోగాలు మారతాయా? పుట్టుకలు మారతాయా?

నిన్న ఒకాయన్ని "ఏమండీ అరవై కాడా వెళ్లిపోతోంది", అన్నాను.

"ఏ సంవత్సరం వెడితే మాత్రమేం, ఈ నరశరీరం మారుతుందా.... దీన్ని ఇలా ఈడ్చుకొంటూ పోవలసిందేగదా..... అరవై ఒకటివస్తే నాకు నేను [illegible] నా గుమాస్తాగిరి నాకు తప్పదు..... బీదబతుకు కుక్క తప్పదు" అన్నాడు.

'సులోచన'పోయి 'పద్మిని'

నిజమే, అయన అన్నమాట ఏది తప్పుతుంది సంవత్సరం మారితే!.... రాజులతోసహా బొమ్మతో వున్న కాలెండరు పోయి.... పద్మిని బొమ్మ కాలెండరు ప్రత్యక్షమవుతుంది గోడమీద.... క్రోమ్ కంపెనీ పోయి నాజిక్ సోప్సు కంపెనీ ప్రత్యక్షమవుతుంది.... ఎర్రటి అట్ట డైరీ పోయి.... నల్ల అట్టది వస్తుంది.

ఈ మార్పులవల్ల లేని తెలివితేటలు పుట్టుకు రావు.... లేని చైతన్యం వచ్చిపడదు. అరవై ఒకటి సంవత్సరం జనవరి ఒకటవ తారీఖున ఇంటి యజమాని కళ్లుతెరచి, నిద్ర లేచేసరికి, ఇల్లాలు కుంపటి విసురుతూ, సంసారపు కష్టాలు, కాఫీ పిల్లరు, కళ్ళు పొనర్లు పిల్లలు వెక్కిరిస్తూనే వుంటుంది.

గులాబిలెక్కడ తేను ?

భర్తగారు "ఇవేమిటి ఇవ్వాళ క్రొత్త సంవత్సరం.... ముగ్గులా కుంపటి రాజేస్తూ కూర్చున్నావేమిటి?" అంటాడు. "ఏం, ఇవ్వాళటినుంచీ కాఫీ మానేస్తారా" అంటుందామె.

"మానెయ్యడం కాదు!.... అయితే నీవంతా పోరుకు [illegible] క్రొత్త సంవత్సరం వస్తున్నా గాని [illegible] కొత్త సంవత్సరం పూటా...." అని [illegible].

"ఆ! గులాబులు కాదు.... అదెక్కడ తేను ప్రొద్దున్నే.... బొగ్గులైతే సంసీనిండావున్నాయి గనక రెండు దోసిళ్లు తెచ్చి ఇక్కడపోసుకున్నాను."

"అదికాదే! నూతన సంవత్సరం ఎంతో సంతోషంతో ప్రారంభంకావాలి. పోనీ, గులాబీపూలు తర్వాత తెస్తాను.... నవ్వుతూ నాకు నమస్కరించు."

"అబ్బబ్బా! నవ్వు, నవ్వు, నవ్వు! నవ్వొస్తే అగుతుందేమిటి?... పెదవులు మూసుకొన్నా, దూసుకు బైటికి వస్తుంది. నవ్వుతెప్పించవలసిన వారువిరూ—నన్ను నవ్వమని శాసిస్తే ఎలా?.... తెల్లవార్లూ నడుం నొప్పితో బాధపడ్డానా! మూలిగి మూలిగి నిద్రపోయానా!..... 'ఇస్సో మూలక్కు, అస్సో మూలక్కు' అని కసిరి కొట్టారేగాని — కాస్త కరుణగా మాట్లాడారా! తెల్లారి నడుం నొప్పిలోనుంచి నవ్వెలా వస్తుందండి!....."

నవ్వు నాభినుంచి వస్తుంది

"నీవంతా పట్టి చాదస్తం. నీకసలు నేనంటే భక్తికూడా లేదు. నన్నుచూస్తే నీకసలు నవ్వే రాదేం ఖర్మమో!..... వేపిపూలు పై ఉద్యోగస్తుల దగ్గరికి వెళ్లాలి — పూలూ, బుక్కాయి పువ్వుకొని — నేనక్కడ నవ్వాలి!" అన్నాడాయన.

"అలాటి కృత్రిమపు నవ్వులు నాకు రావు.... కళ్లు మూసుకుని పళ్లు ఇకిలించడం.... నవ్వంటే నాభిదగ్గరనుంచి రావాలని మానాయనమ్మ చెప్పేది" అని అవిడ కుంపటి గబగబా విసురుతుంది.

క్రొత్తసంవత్సరంవచ్చినా ఇల్లాగే వుంటాయి సరసాలు..... పాదాలకు నమస్కారాలు పెట్టడం కూడా, భక్తితో తనువు వంగినప్పుడే సాధ్యమవుతుంది గాని — జుట్టుపట్టుకొని వంగదీసి కాళ్లమీద పడేసుకొంటే రాదు....

అరవై ఒకటీ మెడా !

ఒకావిడ భర్తదగ్గరకు వెళ్లి "అరవై ఒకటి కూడా వచ్చింది. అని మెడ తడుముకుంది. ఆయన తలవంచుకొని "అవును, వస్తోంది. చేయిస్తా.... జనవరి వెళ్లేలోగా చేయిస్తా.... ఏదో ఇంక్రిమెంటు ఇస్తారని ఆశగా వుంది...." అని వెళ్లిపోయాడు.

పాపమాయన "అరవై ఒకటిలో నీ బోసి మెడ చూడను''అని భార్యకు వాగ్దానం చేశాడట.... ఆయన ఆలోచిస్తుండగానే అరవై ఇట్టే వెళ్లిపోయింది. ఆవిడ మెడ అట్టాగే మిగిలింది.

మొన్న ఒకాయన అంటున్నాడు "అరవై మన కట్టే కలిసిరాలేదే!.... అసలు 'సరి' సంవత్సరాలు' మనకెక్కువ నరిపడవు. బేసంఖ్య అయితే లాభాలు 'బేషరతుగా' వచ్చిపడతాయి.... అరవై ఒకటి దానీ అనుకొన్నపనులన్నీ ఎలా అయిపోతాయో' అన్నాడు.

"మారనుకొన్న పనులు మీకెప్పుడూ అవుతూనే వున్నాయి.... కాకపోతే ఉగ్ర నరసింహావతారమేగా.... మేం అనుకొన్న పనులే కావు. సరిసంఖ్య సంవత్సరమైనా, బేసంఖ్య సంవత్సరమైనా — మేం అనుకొన్నవి మాత్రం కావు.... మీరు కానివ్వరు...." అని అవిడ పలుక్కొంటూ, వదానికి మూసెరాచి, దుప్పుకొంటూ మంచింది.

క్రొత్త సంవత్సరం రాగానే చాలామంది ఉద్యోగులు ప్రొద్దున్నే లేచి గులాబి దండలు, యాపిల్సు వగైరాలు తీసుకుపోయి పై వుద్యోగుల కిచ్చి ఒక్క దణ్ణంపెట్టి వస్తూవుంటారు......

గులాబిదండల్లో మూగవరాలు

ఎందుకు? "నీకు పుణ్యం వుంటుంది. నన్నీ వూరునుంచి బదిలీచెయ్యకు — నువ్వు చాలా మంచివాడవు. నా ఇంక్రిమెంటు విషయం కొంచెం ఆలోచించు — వర్కు నాకొక్కే చేత కాదు... నన్నొక కంట కనిపెడుతూ వుండు....' ఇత్యాది మూగవరాలు వర్షించబడి వుంటాయి బహుమానాల్లో.

నిజమే! కొత్త సంవత్సరం రాగానే పై అధికారుల చిత్తవృత్తుల్లో కొంచెం చాంచల్యం కలిగేమాట నిజం!'ఈశాఖనలామార్చి,ఆశాఖ నిలా తగ్గించి, ఈ మనిషి నక్కడ వేసి, ఆ మనిషిని తీసివేసి.... మొరడుగల వాళ్లను దూరంగా తరిమి, కొంచెం తక్కువ వాళ్ళను దగ్గర వుంచుకుంటే పై సంవత్సరం కొంచెం శాంతంగా ఉంటుంది' అనే భావం వారికి కలుగుతూ వుంటుంది.

అందువల్ల సంవత్సరాంతములో చాలామంది ఉద్యోగులు పై అధికారులవద్ద నమ్రతతో వుంటారు. అసలే చలికాలం కనుక, అందులో కలికాలం గనుక, కొంచెం వణుకుతున్నట్లు నటించి, వారి గొణుగుడు తగ్గించడానికి ప్రయత్నిస్తూ వుంటారు.

కొడుకునెత్తుకొని చెప్పు....

మొన్న ఒక కోడలు అత్తగారి దగ్గరకు వెళ్ళి "అత్తయ్యగారూ కొత్త సంవత్సరం వచ్చిందండోయ్" అన్నదట.

"కొత్త సంవత్సరంవస్తే నాకేం సంతోషమే. కొడుకు నెత్తుకుని ఆ మాట చెపితే మురిసిపోయేదాన్ని. ఈ ఏడన్నా నామోజా తీర్చు" అన్నదట.

మొత్తంమీద కొత్త సంవత్సరం వస్తోందనగానే అందరూ అన్ని విషయాల్లో కొంచెం తొందర పడతారు. లేదా,నష్టాన్నికూడా కట్టుకోవాలని, ముఖాన్ని మూటకట్టుకోవాలని, చూస్తూ వుంటారు.

ఇన్నేండో చుట్టుకి తొందర

వెనుకటికి ఎవడో ఒకడు బాగా తాగి హోటల్లో నుండిబైటికి వచ్చాడట. అక్కడొక టాక్సీ నిలబడి వుంది. గబాలున అందులో కూర్చుని ఆ నవిూపంలో వున్న ఒక పార్కును చూపించి, దానిచుట్టూ పన్నెండుసార్లు తిప్పు నన్ను " అన్నాడట!

"సరే, నీకేం పనిలేదులే! మెల్లగా తిప్పుదాం ఆలస్యమయినకొద్దీ చార్జి ఎక్కువ వెయ్యవచ్చు అనేభావంతో ఆ టాక్సీదారుడు మెల్లగా తిప్పటం మొదలు పెట్టాడుట.

తీరా పదకొండు చుట్లు అయిన తర్వాత లోపలి వాడికి కొంచెం మత్తు తగ్గింది. చివాలున లేచి కూర్చుని "ఏయ్! త్వరగా పోనియ్యి! నా కేం పని లేదనుకున్నావా " అని గదమాయించాడుట.

సంవత్సరాంతాల్లో లేనిపోని తొందరపడే వాళ్ళ సంగతి కూడా అచ్చంగా యిలాగే వుంటుంది.

—రావూరు.



"సన్నెంటే నాభిలోనుంచి రావాలిటండీ!"



భాస్కరభట్ల కృష్ణారావు
రచించిన
"స్మృతిరేఖలు"(కథ)
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
సంక్రాంతి సంచికలో
చదవండి.

శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారు మహాపురుషుడు

—:x:—

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ జోహార్లు

విజయవాడ, డిసెంబరు 30 :—

"శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు పరమపదించారన్న వార్త నాకు29 రాత్రికిగాని తెలియలేదు. ఆ వార్త నాకు అసంభవంగావినిపించింది. తరువాత గంట గంటన్నరసేపు మానవసహజమైన, నాకుతెలియని ఒక అదుర్దా పడ్డాను. గడచిన మూడేళ్లగా శ్రీ శాస్త్రిగారంటే నేనొక చెప్పరాని గౌరవాన్ని అనుభవిస్తూ వచ్చాను. ఇప్పుడు అవ్యాజమైన ఒక సన్నని దుఃఖం నా మనస్సులో, నా గుండెలో వున్నది" అని కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి, కవి సార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి నిర్యాణాన్నిగురించి మాట్లాడుతూ నేడు పేర్కొన్నారు.

ఆయన ఇంకా యిలా వివరించారు.

"ఏమీఉన్నదో రూరస్తుడో పోతే మానవులు వారి వారికిగల పరిచయాన్నిబట్టి దుఃఖపడతారు. శాస్త్రిగారు దేశానికి సంబంధించిన వ్యక్తి అవడం చేత ఈ దుఃఖంలో నైయక్తికంగానిది చాలా వుంటుంది. అబాధ పడ్డాను. ఇంతకూ ఈబాధ పడటానికి కారణం ఏమిటంటే నేను, వారు నూరేళ్ళు నిండకుండా పోతారని ఎప్పుడూ అనుకోలేదు. ఈ విషయంలో వ్యక్తిగతాభిప్రాయాలు చెప్పడం అనుచితం.

యదార్థానికి గడచిన మూడేళ్ళగా శ్రీ శాస్త్రిగారంటే నేనొక చెప్పరాని గౌరవాన్ని అనుభవిస్తూ వచ్చాను. ప్రక్క నెవరో వుంటే ఈ మాట అన్నాను — ముదిసినవాళ్ళు చనిపోతే దుఃఖంలేదు. చిన్నవాళ్ళు చనిపోతే దుఃఖం. కాని శ్రీ కృష్ణమూర్తిశాస్త్రిగారి విషయంలో అది తల్లక్రిందులైంది. చిన్నవాళ్ళపోతే, వారి కర్మను బట్టి పోయారనుకుంటున్నాం. శ్రీ శాస్త్రిగారు లాటి కర్మను మించిన ప్రశ్నవచ్చి దుఃఖపడవలసి వస్తున్నదయ్యా, అని.

ఆయన అనేక గ్రంథాలు వ్రాశారు. రేపు చనిపోతారనగా ఇవాళ కూడా వ్రాశారు. 94 ఏళ్ళు, బ్రతకడం ఇదీ ఈ కాలంలో అసంభవమైన విషయం. ఈమధ్య నన్ను రాజమహేంద్రవరం పిలిచారు. వెళ్లాను. నన్ను పిలిచినప్పుడు ఒక పుత్తరం వ్రాశాను. అందులో ఇలా వ్రాశాను : "శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారూ, నిర్జరులు మహాపురుషులు, దీర్ఘాయుష్మంతులు అని. అది వేరే ప్రసక్తి అనుకోండి. శ్రీ శాస్త్రిగారు తక్కిన ఆరేండ్లుకూడా బ్రతికిపోతే మా వీరేశం పడేవాణ్ణికాదు.

శ్రీ శాస్త్రిగారి గుణగణాలు, వారి సాహిత్యమేమ అంతరంగ తెలిసినదే. నేను వాటిని గురించి శాస్త్రి ఆయనసహా పడిన విచారమునకు సంబంధించినట్లు వుండరు. ఏదో పత్రికలకు వ్రాయాలి అని వ్రాసినట్లు వుంటుంది. అంతటివాడు పోయినాడా అనే ఒక పౌంత సన్నని దుఃఖరేఖ నా హృదయంలోవుంది. ఆయన్ని గురించి విచారించవలసిన అవసరం ఏమీ లేదు. 'జాతస్య హి ధ్రువో మృత్యుః' 94 ఏండ్లు వచ్చిన తర్వాత ఈ ధ్రువం అన్నమాట ఎంత బలంగా వుంటుందో అందరికీ తెలుసు. కాని, అవ్యాజమైన ఒక సన్నని దుఃఖం నామనస్సులో, నా గుండెలో వున్నది. ఎందుకయ్యా అంటే నాకే తెలియడంలేదు. ఆయన ఏదుహోదీరక కాలో నిరంతరంగా దీక్షపూని వచిస్తూ నేనుగూడా ఆ జీవితకాలంలో వరిదిస్తూ వుండటమనే ఒక భావమేదో సంబంధాన్నిబట్టి నేనీ దుఃఖం అనుభవిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలుగునా అనడానికి నేను మతాంతరుణ్ణికాదు. ఆయనయొక్క కర్మమార్గంలో ఆయన ఉత్తమ జీవలక్షణములు పరమేశ్వరుని అనుగ్రహంపుంటే పిలవనుగాక అనిమాత్రం అనుకుంటాను. ఈమాట ఎవరియన ఆయన్ను గురించే అనుకోనక్కర్లేదు. బ్రతికున్న నన్ను గూర్చి కూడా అనుకోవచ్చు. అంటూ వారు వ్రాసిన గ్రంథాలు ఇక్కడ వున్నన్నాళ్ళు మన శాస్త్రాలు నిజమైతే ఆయన చిరకాలం స్వర్గంలో వుంటారు. మళ్లీ జన్మయెత్తడంఅనేది ఎప్పటి మాట, 'క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి!'

మనకు తెలిసినంతవరకు ఆయన చేసినపుణ్యం కొందరలో క్షీణమయ్యేదికాదు."

అతిలోక వ్యక్తి

శ్రీ వైడిపాటి సుబ్బరామశాస్త్రిగారు ఇలా అన్నారు :

"శాస్త్రిగారు రచించిన భారత, భాగవత, రామాయణాది గ్రంథాలు చూచి వ్రాయడానికి ఈ కాలంలో చాలామందికి ఆయుష్షు చాలదు. వారు బ్రతికినంతకాలం సార్వభౌమ భోగాలు అనుభవించారు. తాను తిని ఇతరులకు పెట్టారు.

"విందు మనంబు నవ్యనవనీత సమానము పల్కు దారుణాఖండల శస్త్రతుల్యము" అన్న సూక్తి వారియందు అక్షరాలా వర్తిస్తుంది. ప్రజలు, ప్రభుత్వమూ, వారిపట్ల లోపము ఏమీ చేయలేదు. వారి శతజయంతి కోత్సవం నాటికి వారి పేర తపాలబిళ్లలు వేయడం, వారి సాహిత్యాన్ని వ్యాప్తిచేయడం ప్రభుత్వం కొనసేపానం అవ-

సరం. వారికి పుత్ర సంతతిలేదు. గనుక వారి గ్రంథాలను ప్రచురించే హక్కును ప్రభుత్వమే కొనివేసి ముఖ్యమైనవానిని పునర్ముద్రించి తక్కువధరకు అందించడం, మిగిలినవి భద్రపర్చడం చెయ్యవచ్చును. వారి గ్రంథాలను పరిశోధించినవారికి 'డాక్టరేట్' ఇవ్వడంద్వారా వారి కవిత్వానికి ప్రచారం కల్గించవచ్చును. వారి గ్రంథముల కృతిపతులు శ్రద్ధవహించి వారి వలుకుబడిని ఉపయోగించి పైపనులు చేయవచ్చును. వారి సాహితీ తపస్సుకు నా కైమోడ్పులు."

శ్రీ రంగబాబు సంతాపం

శాసనసభ్యుడు శ్రీ రంగబాబు ఆస్థానకవి మరణంపట్ల సంతాపం తెలుపుతూ ఆంధ్ర సాహిత్యరంగంనుండి ఒక మహావ్యక్తి నిష్క్రమించారన్నారు. ఒక అర్ధశతాబ్ది వెనుకకు మనదృష్టిని మళ్లిస్తే,అప్పట్లో రామాయణం, మహాభారతం, భాగవతం, తెనుగులోకి అనువదించాలనే ఉద్యమం బయలుదేరిందనేది గుర్తుకు వస్తుంది. ఆమహోద్యమానికి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి నాయకత్వం వహించారు. తదనుగుణంగానే వారు భారతాన్ని అనువదించారు.ఈ ఉద్గ్రంథాలను చదవనివారుకూడా, వారు రచించిన బొబ్బిలియుద్ధం నాటకాన్ని చదివి, కళ్లారాచూచి ఈరోజున కూడా ఆనందించగలుగుతున్నారు. వారి కవిత్వపోకడ శ్రీనాథకవిని గుర్తుకుతెస్తుందన్నారు.

శ్రీ కొండూరు వీర రాఘవాచార్యులు జోహార్లు

ముగ్గురు మహాకవులు మూడు శతాబ్దుల కాలంలో పూర్తిచేయవలసి వచ్చిన మహాభారతాన్ని ఒక్క దశాబ్దికాలంలో ఒక్క చేతిమీదుగా ఆంధ్రీకరించిన మహాగౌరవాన్ని చూరగొన్న మహనీయుడు శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారు. అంతే కాకుండ రామాయణ భాగవతాలు గూడ వ్రాసి ఆయన భారతీయులకు పరమోపాస్యాలైన రామాయణ భారత భాగవతాలు వ్రాసిన గౌరవానికి గూడ పాత్రులయినారు. ఇక వారు వ్రాసిన కావ్య నాటకాది సారస్వతానికి లెక్కేలేదు.

శతవృద్ధులైనా ఇప్పటికీ రోజుకు నూరు పద్యాలు చెప్పే నిర్గళధార వారిది. శాస్త్రిగారిలో పాండిత్య కవిత్వ శక్తులతోపాటు చెప్పుకోదగ్గది ఆర్ద్రహృదయం. ఎదిరిని ఆర్ద్రం చేసుకొని మెత్తే మాటాడే నేర్పు వారి కున్నది. తన పొరపాటును ఒప్పుకొనే మహనీయగుణంగూడ శాస్త్రిగారికి పెట్టనితొడవే. లక్ష్మీసరస్వతులు వారి యింట సహజవైరాన్ని వీడి చరించినవి. నిరంతర అన్నసత్రంలాగ వారి సుదర్శన భవనం ఒప్పుతుండేది. కవి పండితులకు ఆర్థసహాయంగూడ ఆయన చేస్తుండేవారుట. మా ఆంధ్ర శిల్పకళా పరిషత్తు ప్రకటించిన "జగద్గురుడు" విూద, "ధర్మపాల విజయ" కావ్యంమీద శ్రీ శాస్త్రిగారు అమూల్యాభిప్రాయా లొసగినారు. ఇంత ఉదారులైన పండితులు, ఇంత బృహత్సారస్వతాన్ని సృష్టించిన కవులు ఏదేశంలో నైనా, ఏ భాషలోనైనా అరుదే అని చెప్పక తప్పదు. పరమేశ్వరుని సన్నిధానంలో శ్రీ శాస్త్రిగారి ఆత్మ శాంతి పొందాలని కోరుతూ ఆంధ్ర శిల్పకళా పరిషత్తు వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను.

శ్రీ టి. గోపీచంద్ సానుభూతి

ఆధునిక రచయిత శ్రీ త్రిపురనేని గోపీచంద్ శ్రీశాస్త్రిగారి మృతిపట్ల సంతాపం తెలుపుతూ ఇలా అన్నారు:

"శ్రీశాస్త్రిగారి మృతివల్ల ఆంధ్రసాహిత్యానికి తీరనినష్టం కలిగింది. శ్రీశాస్త్రిగారి భావపటిష్ఠత అత్యంత ప్రశంసనీయం.

శ్రీశాస్త్రిగారి మృతివల్ల ఆంధ్రసాహితీ ప్రపంచంలో ఒక మహావృక్షం కూలినట్లే"

చిరుతపులి పడ

విశాఖపట్నం, డిశంబర్ 30 :—

విశాఖ రైఫిల్ క్లబ్ సభ్యుడు శ్రీ డి. సత్యనారాయణ రాజా 24 న చింతపల్లి అడవిలో ఏడు అడుగుల రెండు అంగుళాల పొడవు గల ఒక చిరుతపులిని చంపారు.

ట్రాంబేవద్ద ఎరువుల ఫ్యాక్టరీస్థాపనకు కృషి

అమెరికాచే 3 కోట్లడాలర్ల ఋణం మంజూరు

వాషింగ్టన్, డిసెంబరు 29:—

ట్రాంబాయి సమీపాన రసాయన ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికిగాను కావలసిన విదేశీద్రవ్య సంపాదనకుగాను ఒక భారతీయసంస్థకు మూడు కోట్ల డాలర్ల ఋణమిచ్చే ఒప్పందంపై సంతకాలు జరిగినట్లు అభివృద్ధి ఋణనిధిసంస్థ ఇవాళ ప్రకటించింది.

హిందూస్థాన్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ అనే సంస్థకు ఇచ్చిన ఋణ మిది. ఇండియా ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంస్థ ఇది. ఈ సంస్థకిచ్చిన ఋణాన్ని అమెరికాలోనే వెచ్చించవలసి వున్నది.

ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు ఇండియా రూపాయలలో ఆయేఖర్చు సుమారు రెండుకోట్ల 8 లక్షల డాలర్లకు సమానంగా ఉన్నది. అమెరికా తనకున్న ఇండియా రూపాయలలోనుంచి ఈ మొత్తాన్ని అప్పుగా ఇస్తుంది.

అభివృద్ధి ఋణనిధి ప్రకటన ఒకటి ఇలా తెలియజేస్తున్నది: "వ్యవసాయోత్పత్తిని నాటికి 30 శాతాన్నుంచి 33 శాతంవరకు పెంచాలని ఇండియా తృతీయ పంచవర్ష ప్రణాళిక సూచిస్తున్నది. రసాయన ఎరువులను ఇతోధికంగా వాడడంద్వారా ఈ అధికోత్పత్తి జరగాలని భావిస్తున్నారు. నత్రజని ఎరువుల ఉత్పత్తిని మూడు రెట్లు పెంచాలనీ, భాస్వరపు ఎరువుల ఉత్పత్తిని ఆరు, ఏడురెట్లు పెంచాలనీ తృతీయ ప్రణాళిక సూచిస్తున్నది."

అమెరికా ఋణంతో ఎరువుల ఫ్యాక్టరీ ఇండియాలోని పశ్చిమతీరాన ట్రాంబేవద్ద ఏర్పాటు చేస్తారు.

విజయవాడ వాణిజ్యమండలి వార్షికోత్సవం డిసెంబర్ 24 న జరిగినప్పుడు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగించినప్పటి చిత్రం. స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, మండలి అధ్యక్షుడు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు కూడా ఉన్నారు

మంత్రివర్గ విస్తరణ

(1 వ పేజీ తరువాయి)

దనీ, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చేసిన ప్రకటనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన యిలా అన్నారు :

"ఇది పూర్తిగా తప్పు. మంత్రివర్గ విస్తరణ జరగాలని శ్రీ సుబ్బారెడ్డిగారే కోరారు. నేనై ఈ ప్రతిపాదన చేయలేదు.

భావనగర్ కాంగ్రెసు మహాసభలతో ప్రధాని నెహ్రూ తదితర నాయకులతో మంత్రివర్గ విస్తరణ గురించి చర్చిస్తానని, ఆ తరువాత నే ఈ విషయమై ఆలోచించగలననీ శ్రీ సంజీవయ్యగారు పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలను ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రధాని నెహ్రూ, తదితర నాయకులతో చర్చించగలనని వెల్లడించారు.

ప్రాంతీయసంఘం విమర్శకు జవాబు

తెలంగాణా ప్రాంతం అభివృద్ధి పట్ల ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి చేసిన విమర్శకు సమాధానంగా త్వరలో ఒక ప్రకటనను చేయనున్నానని శ్రీ సంజీవయ్య వెల్లడిచేశారు.

తెలంగాణా ప్రాంతంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరాలను సేకరించవలసినదని వివిధ శాఖలకు ఉత్తర్వులు పంపానని ముఖ్యమంత్రి అన్నారు.

సంత్ ఫతేసింగ్

అత్యంతబలహీనంగావున్నట్లు వైద్యుల ప్రకటన

అమృతసర్, డిశంబర్ 30 :—

ఆమరణ నిరశన దీక్ష బూనిన పంజాబీసుబా "నియంత" సంత్ ఫతేసింగ్ యివాళ విపరీతంగా నీరసించిన సూచనలు కనుపిస్తున్నవి. ఆయన శరీరమంతా విపరీతంగా మంటలు పెడుతున్నదనీ, వినలేకుండా వున్నారనీ ఇవాళ డాక్టర్ల ప్రకటన తెలియజేస్తున్నది. ఆయన నిరశన దీక్ష ప్రారంభించి యివాళ 13 వ రోజు.

కీటోన్‌లు ఆయన రక్తంలో ప్రవేశిస్తున్నదని దీనివల్ల ప్రమాదకర పరిస్థితి ఏర్పడవచ్చునని వైద్యులు తెలియ జేస్తున్నారు.

పంజాబీసుబా సాధనకై నిరశన దీక్షపూనినప్పటి నుంచి ఇప్పటివరకు సంత్ ఫతేసింగ్ 19 పౌండ్ల బరువు కోల్పోయారు.

ఈ సాయంత్రం ఆయన రక్తపు పోటు 140—86. రక్తపు పోటు నిమిషానికి 86. టెంపరేచర్ 97.6 డిగ్రీలు. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు సెకండుకు 23.

బందిపోటు లఖన్ సింగ్

పోలీసులచే కాల్చివేత

భోపాల్, డిసెంబరు 30:—

బందిపోటు లఖన్ సింగ్ నేటి సాయంత్రం పోలీసులతో జరిగిన ఘర్షణలో మరణించాడు. భిండ్ జిల్లాలో దియోరా గ్రామంవద్ద శిసోలీ నదివద్దనున్న లోయలలో నేటి సాయంత్రం జరిగిన సంఘర్షణలో, మధ్యప్రదేశ్ పోలీసుదళం కమాండర్ రామ్ అక్తయార్‌సింగ్ కూడా మరణించారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, డిసెంబర్ 30:—

నేటి ఓపెనింగ్	32.13
నేటి క్లోజింగ్	32.12

ఉన్నత విద్యాభ్యాసానికి కేంద్రం స్కాలర్‌షిప్‌లు

—:x:—

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలవారికి తృతీయ ప్రణాళికలో రు 16 కోట్లు ప్రత్యేకించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:—

మంచి తెలివితేటలుగల పేద విద్యార్థులకు—ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలవారికి – ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం స్కాలర్‌షిప్‌లు ఇయ్యటానికై తృతీయప్రణాళికలో రు 16 కోట్లు ప్రత్యేకించబడవచ్చునని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నే డిక్కడ చెప్పారు.

జాతీయ దృశ్య శ్రవ్య విద్యాసంస్థ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ్ ఈ విషయం తెలియ చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో భూసంస్కరణలు, భూవసతులు, గరిష్ఠ పరిమితులు అమలులోకి వచ్చిన తర్వాత చాలమంది యువకులకు ఉన్నత విద్యాభ్యాసం చేయగల ఆర్థికశక్తి లేకపోవచ్చుననీ, అందుచేత వారికి ఇలాంటి స్కాలర్‌షిప్‌లు అత్యావశ్యకమనీ ఆయన వివరించారు.

ప్రజలతో సౌరభావాన్ని వ్యాపింపచేయటంతో దృశ్య శ్రవ్య విద్యకుగల విలువను గురించి మాటాడుతూ దేశప్రజలందరూ ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిలో పాల్గొనటం అత్యవసరమని శ్రీ శ్రీమన్నారాయణ్ ఉద్ఘాటించారు.

దృశ్య శ్రవ్య విద్యాపరికరాలు మరీ ఖరీదుగా వుండకూడదనీ, భారతదేశంవంటి బీదదేశం సంప్రదాయసిద్ధమైన తోలుబొమ్మలాటలు బుర్రకథలు మొదలైనవాటినికూడ ఇందుకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమాలతో ప్రాంతీయ భాషలనే వాడవలసిన అవసరాన్ని గురించి ఆయన నొక్కి చెప్పారు.

తాజా వార్తలు

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 30:—

రువాండా ఉరూండీలో సమితి ధర్మకర్తృత్వ ప్రాంతమైన ఉరూండీలో తన సేనలను దించడానికి అనుమతి నివ్వవలసిందిగా కర్నల్ మొబుటూ నేడు సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్ షెల్డ్‌ను అభ్యర్థించారు.

సమితి ధర్మకర్తృత్వ ప్రాంతంలో విదేశసేనలు ప్రవేశించడానికి అనుమతించ బోనని శ్రీ హామర్ షెల్డ్ సమాధానమివ్వవచ్చునని కూడా అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

* * *

ఢిల్లీ, డిసెంబరు 30:—

భారత ప్రధాని శ్రీ నెహ్రూ, సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో భండారనాయకేల ఇండియా,సింహళాల మధ్యగల సన్నిహిత సంస్కృతి సంబంధాలను, సుస్థిరస్నేహాన్ని గురించి నేడిక్కడ నొక్కి వక్కాణించారు. ఈ సంబంధాలు ఇక ముందుకూడ ఇరుదేశాల శ్రేయస్సుకు సహాయపడటమే కాక ప్రపంచ శాంతికే దోహదం కాగలవన్న ఆశాభావాన్ని వారు ప్రకటించారు.

శ్రీమతి సిరిమావో గౌరవార్థం శ్రీ నెహ్రూ రాష్ట్రపతి భవనంలో ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ వారు ఈ ఆశాభావం వెల్లడించారు. శ్రీమతి బండారనాయకే కుమార్తెలు, కామన్ వెల్త్ వ్యవహారాల బ్రిటిష్ మంత్రి శ్రీ డంకన్ శాండీస్ సహా మొత్తం 75 మందికి పైగా అతిథులు ఈ విందుకు హాజరయ్యారు. శ్రీమతి ఇందిరా గాంధి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్, కామన్ వెల్త్ దేశాల దౌత్యోద్యోగులు ఉన్నతాధికారులు ఈ విందులో పాలొన్నారు.

శ్రీ నెహ్రూ తన స్వాగతోపన్యాసంలో శ్రీమతి సిరిమావోను సింహళప్రధానమంత్రిణిగానే కాక భారతదేశానికి చిరపరిచితులైన స్వర్గీయ భండారనాయకే భార్యగాకూడ ఆహ్వానిస్తున్నామనిఅన్నారు

కెనడా - ఇండియా రియాక్టర్

జనవరి 16 న శ్రీ నెహ్రూచే ప్రారంభోత్సవం

బొంబాయి, డిసెంబరు 30:—

ట్రాంబే అణుశక్తి కేంద్రంలో కెనడా — ఇండియాలుకలిసి నిర్మించిన రియాక్టర్‌కు, ఇంకా అనేక ఇతర యంత్రాలకు జనవరి 16 వ తేదీని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు.

మిత్రరాజ్య సమితి శాస్త్రీయ సలహా సంఘం ఈ సందర్భంలో బొంబాయిలో జనవరి 19 వ తేదీని సమావేశ మవుతుంది. సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ ఈ సమావేశానికి హాజరు కాగలరని భావించబడుతున్నది.

కెనడా — ఇండియా రియాక్టర్ ప్రారంభోత్సవం అనంతరం అణుశక్తిపై రెండురోజులు గోష్ఠి జరుగుతుంది. తమతమ దేశాలలోని అణుశక్తి కార్యక్రమాలను, అధునాతన విజ్ఞానాన్ని వివరిస్తూ ప్రసంగింపవలసిందిగా అణుశక్తిలో అత్యంత అభివృద్ధి సాధించిన కెనడా, ఫ్రాన్సు, అమెరికా, రష్యా, బ్రిటన్ దేశాలకు ఈ గోష్ఠిలో పాల్గొనవలసిందిగా ఆహ్వానాలు పంపబడినవి.

సర్ ముత్తా వెంకట సుబ్బారావు నిర్యాణం

మదరాసు, డిసెంబరు 30:—

మదరాసు హైకోర్టు మాజీన్యాయమూర్తి సర్‌ముత్తా వెంకట సుబ్బారావుగారునేటిరాత్రి, త్యాగరాయనగర్‌లోని తమ స్వగృహంలో,దివంగతులైనారు.

శ్రీముత్తా వెంకట సుబ్బారావుగారు మదరాసులోని సేవాసదనస్థాపకులు. వీరిజననం 1878 జూలై 16.

శ్రీముత్తా సుబ్బారావుగారు మదరాసుక్రిస్టియన్ కాలేజీలో విద్యాభ్యాసనం చేశారు.

1903 నుంచి 1921వరకు న్యాయవాదవృత్తిలో ఉన్నారు. 1922లో ఆయన మదరాసు హైకోర్టు న్యాయమూర్తిగా నియమించబడ్డారు.

1935 నుంచి 1936 వరకు ఒకసంవత్సరంపాటు ఆయన ప్రధానన్యాయమూర్తిగాకూడా పనిచేశారు.

1938లో ఆయన పదవీవిరమణ చేశారు. 1936లో శ్రీముత్తా సుబ్బారావు గారికి సర్ బిరుదు ఇవ్వబడింది.

"లావోస్ పరిస్థితి బాగుపడినట్లే"

బాంగుకాక్, డిసెంబరు 30 :—

లావోస్‌లో విషమ పరిస్థితి ఇక గడచేరినట్లేనని థాయిలాండు రక్షణమంత్రి నిన్నప్రకటించారు. కెప్టెన్ కాంగ్‌లీ దళాలకు చెందిన సైనికులు లావోస్‌లో ఇకలేరని ఆయన అన్నారు.

పాథెట్‌లావోస్ దళాలకు చెందిన మూడువేలమంది సైనికులు మాత్రం లావోస్ రాజధాని వియంటైన్ ఉత్తరప్రాంతంలో ఉన్నమాట నిజమేనని, అయినప్పటికీ ఈసేనలను జనరల్ నోసావాన్ సైన్యం తరిమిగొడుతున్నదని థాయ్‌లెండ్ రక్షణమంత్రి వెల డిచేశారు.

లావోస్‌లో అమెరికా విమాన పర్యవేక్షణ

తిరిగి కమ్యూనిస్టు ప్రాంతాలపై ప్రారంభంకాగలదట

వియంటియన్, డిసెంబరు 30 :—

లావోస్‌లో పాథెట్‌లావోస్ దళాలకు బలీయకేంద్రమయిన వాంగ్‌లియాంగ్ ప్రాంతంపై అమెరికా విమాన పర్యవేక్షణ తిరిగి ప్రారంభం కాగలదని వియంటియన్‌లోని అమెరికారాయబారవర్గాలవారు వెల్లడి చేశారు. మంగళవారంనాడు ఈ ప్రాంతానికి వెళ్ళిన ఒక అమెరికన్ విమానంకమ్యూనిస్టు దళాలకు ఆయుధాలు చేరవేస్తున్న సోవియెట్ విమానం ఒకటి గుళ్ళవర్షం కురిపించిన విషయం తెలిసినదే. లావోస్ ప్రభుత్వం అనుమతి లభించిన వెంటనే తిరిగి వాంగ్ లియాంగ్ ప్రాంతానికి పర్యవేక్షణనిమిత్తం విమానాలనుపంపగలరని అమెరికన్ రాయభార వర్గాలవారు పేర్కొన్నారు.

భారత, సింహళాల సంబంధ బాంధవ్యాలు

—:x:—

భౌగోళికంగానే కాక సాంస్కృతికంగా కూడా అత్యంత సన్నిహితమైనవని శ్రీమతి సిరిమావో ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:—

సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో నేడిచ్చట ఒక సమావేశంలో ప్రసంగిస్తూ "భారతదేశం, బౌద్ధమతమనే అపార నిధిని సింహళానికి యిచ్చినదని" ఈ దత్తపుత్రుని సింహళదేశం తన కన్నకొడుకు వలె ప్రేమించి పెంచుకొంటున్నదని, కాగా సింహళ భారతదేశాలు భౌతికంగానేకాక సాంస్కృతికంగా అత్యంత సన్నిహిత మైనవని ఉద్ఘాటించారు.

విర్జానంద్ అంధ విద్యార్థినుల పాఠశాల సమావేశంలో ఆమె ఉపన్యసిస్తూ, భారతమహిళలు తమ దేశస్వాతంత్ర్యోద్యమ సమరంలో వీరలేని భూమికను వహించారని, ఇప్పుడు తమ దేశ సాంఘిక వ్యవస్థా పునర్నిర్మాణ కార్యకలాపాలలో దీక్షాకంకణ ధారిణులై పాల్గొంటూ వుండడం ముదావహమని అన్నారు.

భారతదేశంలో బౌద్ధమతం పునరుజ్జీవింపబడుతున్నందుకు శ్రీమతి సిరిమావో తమ ఆనందాతిరేకాన్ని వ్యక్తంచేశారు. ఇటీవల భారతదేశంలో, బౌద్ధ క్షేత్రాలు పునరుద్ధరింపబడడం సంతోషకర మన్నారు.

పాఠశాల నిర్వహణ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్, శ్రీమతి సిరిమావోకు స్వాగతం చెప్పారు. అనంతరం ఆమె పాఠశాలలోని వివిధ శాఖలను సందర్శించారు. ఈ పాఠశాలలో 90 మంది ఆడపిల్లలు విద్య అభ్యసిస్తున్నారు. వీరికి కుట్టుపని, సంగీతం, బట్టలనేత, చేతిపని విద్యలు బోధింపబడుతున్నాయి.

హైదరాబాదులో బాలికలకు ప్రత్యేక పాలీటెక్నిక్

—:x:—

పారిశ్రామిక ప్రదర్శన సంఘం నిర్ణయానికి కేంద్రం అనుమతి

హైదరాబాద్, డిసెంబర్ 30:—

ఇక్కడ ప్రతిసంవత్సరం అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం నిర్వహించే ప్రదర్శన సంఘం, తనకు ఈ ప్రదర్శనలు నిర్వహించటంవలన వచ్చేలాభాలతో ప్రత్యేకంగా బాలికలకోసం ఒక పాలీటెక్నిక్‌ను స్థాపించేందుకు నిర్ణయించింది.

ఈ సంఘం పౌర సంబంధాలు, ప్రచార ఉప సంఘం కన్వీనర్ శ్రీ ఎం. నరసింగరావు యీ విషయాన్ని నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియ జేస్తూ భారత ప్రభుత్వం నుంచి ఇందుకు అనుమతికూడా లభించిందని వెల్లడించారు. 1961 లో రాష్ట్రపతి హైదరాబాద్ విచ్చేసిన సందర్భంలో యీ సంస్థకు వారిచే ప్రారంభోత్సవం జరిపించాలని నిర్ణయింపబడిందని కూడా ఆయన అన్నారు.

ప్రదర్శన ఆవరణలో ఒక శాశ్వత ఆరుబయలు రంగస్థలాన్ని నిర్మించడానికి కూడా యీ సంఘం నిర్ణయించిందనీ, దీనివలన ప్రదర్శనలేని పది నెలలలోను రాత్రివేళల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు వీలు కలుగుతుందని శ్రీ నరసింగరావుగారు అన్నారు. పిల్లలకు ఒక జంతు ప్రదర్శనశాల ఏర్పాటు చేసేందుకు కూడా నిర్ణయింపబడినదని ఆయన అన్నారు.

జనవరి 1 వ తేదీన భారత వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రి ప్రారంభించే యీ ప్రదర్శనం పూర్తిగా పారిశ్రామిక ప్రదర్శనంగా వుండే విధంగా మార్చబడిందని అన్నారు.

ఈ ప్రదర్శనలో చాలా రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక, ఉత్పత్తి దారుల సంస్థలు దాదాపు 1200 వరకు పాల్గొంటున్నవి. ఈ ప్రదర్శన నిర్వహింపబడే 40 రోజులలోను అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతాయి. జనవరి 9, 16, 25 ఫిబ్రవరి 3, 9 తేదీలు స్త్రీలకు ప్రత్యేకంగా కేటాయించారు.

మాస్టర్ తారాసింగ్‌ను నిర్బంధంగా విడుదల చేయాలి

ఫతేసింగ్‌ను కాపాడాలని శ్రీ జయప్రకాశ్ ప్రకటన

ఢిల్లీ, డిశంబర్ 30 :—

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పంజాబ్ పరిస్థితిపై నేడొక ప్రకటన చేస్తూ ఆ రాష్ట్రంలో భాషా వివాదాన్ని పరిష్కరించడానికి ప్రథమ చర్యగా ముందు ఎట్టి షరతులు లేకుండా అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్‌ను విడుదల చేయాలని కోరారు.

ప్రధాన మంత్రి వ్యక్తిగతంగా జోక్యం కలిగించుకొని తాను సూచించిన యీ చర్యలవంటి కొన్ని చర్యలు తీసుకొనని పక్షంలో అనావశ్యకమైన ఒక ఆత్మార్పణకు మనం బాధ్యత వహించవలసిరావటమేకాక దేశాన్ని నిర్విణ్ణంగా ఆవేశోద్రేకాలకు, ఘర్షణలకు గురిచేసినవారం అవుతామని శ్రీ జయప్రకాశ్ నారాయణే యీ ప్రకటనలో అన్నారు.

పంజాబీ సుబా ఆందోళనలో వస్తున్న పరిణామాలకు ఆయన విచారం ప్రకటించారు. శ్రీ సంత్ ఫతేసింగు విలువైన జీవితాన్ని కాపాడవలసిందిగాను, సిక్కు సోదరులతో సామరస్యంగా జీవించడానికి మార్గాన్ని అన్వేషించవలసిందిగాను ఆయన పంజాబీ మాట్లాడేహిందువులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

మానవజీవితం ఎల్లపుడు అతిప్రధానమైనదని, అందునా ఒక సత్పురుషుని జీవితం మరింత విలువైనదని శ్రీ ఫతేసింగ్‌ను ఎలాగైనా కాపాడాలని సర్వోదయ నాయకుడు విజ్ఞప్తి చేశారు.

విజయవాడ రైల్వే స్టేషన్ ఉద్యోగికి 6 నెలల కఠినశిక్ష

ఉద్యోగాలు ఇప్పిస్తానని లంచాలు పుచ్చుకొన్న నేరానికి

హైదరాబాద్, డిసెంబరు 30:—

విజయవాడ రైల్వే స్టేషన్ కప్లింగు పోర్టర్ శ్రీ జె. ఎం. విక్టర్‌కు 6 మాసాల కఠినశిక్ష, రు 50 జరిమానా విధించబడింది. జరిమానా చెల్లించనిపక్షంలో మరొక 15 రోజులు శిక్ష అనుభవించాలి.

దక్షిణ రైల్వేలో ఉద్యోగాలు కోరుతున్న వారి దగ్గరనుంచి ఇతడు లంచాలు పుచ్చుకొన్నాడని, పై ఉద్యోగులకు సిఫారసు చేయటంద్వారా ఉద్యోగాలు సంపాదించిపెడతానని వాగ్దానంచేశాడని ప్రాసిక్యూషన్ కథనం.

కేంద్ర రైల్వేలోని రైనా కాన్ … చెందిన ఇన్‌ఛార్జి క్లర్కు శ్రీ హెచ్. సత్యనారాయణ…కు 4 మాసాల కఠినశిక్ష, వందరూపాయల జరిమానా విధించబడింది. జరిమానా చెల్లించని పక్షంలో మరొకనెల కఠినశిక్ష అనుభవించాలి.

రవాణాఛార్జీలకు గాను ఇతడు రు 1750… నయాపైసలు వసూలుచేసి రైల్వేకు … లేదని ప్రాసిక్యూషన్ కథనం.

ఈ రెండుకేసులను కేంద్ర … చెందిన హైదరాబాద్ స్పెషల్ … దర్యాప్తుచేసినవి.

బెల్జియంలోసమ్మె

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం రాజీనామా నివ్వాలని నినాదాలు చేస్తూ, విశృంఖలంగా ప్రవర్తించారు.

దక్షిణ ప్రాంతంలోని "రెడ్ బెల్ట్" ప్రాంతమంతటా ఉక్కు కర్మాగారాలు, ఫ్యాక్టరీలు ఇప్పటికీ పనిలేకుండా ఉన్నవి. సమ్మెదారులు విన్నను కూడా విధ్వంసక చర్యలు జరిపారు. వీధులలో అడ్డకట్టలు కట్టి రాకపోకలకు అవరోధాలు కల్పించారు. సమ్మెలో పాల్గొననివారిని పనులకు పోనియ్యకుండా ఆపడానికి యత్నించారు.

ఒకనిమరణం

ఇవాళ ప్రదర్శనల సందర్భాన తీవ్రంగా గాయపడిన ఇద్దరిలో ఒకడు దరిమిలా మరణించినట్లు పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ వోమర్ వనాడెన్‌హెవాల్ తెలియజేశారు.

ఇది ఇలావుండగా, బెల్జియన్‌లకు గ్యాస్ లభించకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. గ్యాస్ సరఫరా తగ్గింపు నిబంధనలను రాష్ట్ర గవర్నర్లు గట్టిగా పాటించకపోతే తాను ఉత్పత్తిని విలిపివేస్తానని గాజెల్కో అనే ప్రయివేటు సంస్థ నిన్నరాత్రి ప్రకటించింది.

బౌడోయిన్ రాజు (30) వివాహమై రెండు వారాలు మాత్రమే అయింది. వివాహానంతర విలాసయాత్రనుంచి మరి మూడు వారాలవరకు తిరిగి రావలసినది కాదు. అటువంటిది ఆయన స్పెయిన్‌నుంచి తిరిగివచ్చి, వచ్చిన మూడుగంటలకల్లా ప్రధానమంత్రి ఎం. గాస్టన్‌ఐస్కెన్స్‌తో సంభాషణలు ప్రారంభించారు.

మంత్రి వర్గ సంభాషణలు నీర్చబడివున్నందు మాత్రం బెల్జియం రాజు ప్రతిపక్ష నాయకులతో సంప్రదించడం, మధ్యవర్తిత్వాన్ని నెరపడం పరిపాటి.

అయితే ఎమ్. ఐస్కెన్స్ … కేథలిక్ — లిబరల్ మంత్రి వర్గానికి సమాజ మేర్పడినట్లు భావించడం లేదు గనుక తన మంత్రులతోను, మెజారిటీ పార్లమెంటరీ నాయకులతోనుమాత్రమే రాజీసంప్రదించవచ్చు.

కాని పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు అందరూ ఒప్పుకుంటున్నందువల్ల ప్రతిపక్షమైన సోషలిస్టులతో కూడా బెల్జియమ్ రాజే సంప్రదింపులు జరిపే "అవకాశం లేకపోలే" దని అభిజ్ఞవర్గాలవా రన్నారు.

ఇది ఇలా వుండగా ఆంట్వెర్ప్‌లో రైల్వే స్టేషన్ పైన దాడిచేయడానికి సమ్మెదారులు యత్నించగా వారిపై పోలీసులు బాష్పవాయు బాంబులు ప్రయోగించారు. ఇక్కడ బాష్పవాయు ప్రయోగం సమ్మెకాలంలో యిది రెండవసారి.

ఘెంట్‌లో సోషలిస్టు పార్టీ కార్యాలయం బయట జరిగిన ఘర్షణలో పోలీసులు తుపాకి మొదళ్లతో మోదిన కారణంగా చాలామంది సమ్మెదారులు గాయపడ్డారని సోషలిస్టులు ప్రకటించారు.

బ్రస్సెల్స్‌లో ట్రామ్, బస్సు పనివారి సమ్మె గతరాత్రితో అంతం కావలసింది. కాని దానిని మరి ఒక గంటలపాటు జరపాలని వారు నిర్ణయించుకొన్నారు. ప్రయాణ సౌకర్యాలు కరువై కాలినడక వల్ల నానాబాధ పడుతున్న బ్రస్సెల్స్ పౌరులకు యీ వార్త మరింత బాధకంగా వున్నది.

కార్యాలయాల భద్రతకైఉద్యోగులకు కేంద్రం సూచనలు

ఢిల్లీ, డిసెంబరు 30:—

ప్రభుత్వ కార్యాలయాల భద్రత నిమిత్తం ఉద్యోగులు ఏయేపనులు చేయాలో ఏవి చేయరాదో వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకందరకు సూచనలు ఇచ్చింది.

గదులు, అలమరలు మొదలైనవాటికి తగిన తాళాలు వేసిఅన్ని వేళలా తగిన జాగ్రత్త తీసికోవాలని, ఏవిధమైనా సమాచారం తెలిపేముందు ఆ వ్యక్తి ఆ సమాచారం తెలిసికొనగల హక్కుగల వ్యక్తి అని తేల్చుకోవాలనీ ఈ సూచనలలో ఉన్నది.

పారవేసే కాగితాలను ఏరోజుకారోజు దగ్ధం చేయాలని కూడా ప్రభుత్వం సూచించింది.

నెల్లూరులో కార్మికుల నిరాహార దీక్ష

నెల్లూరు, డిసెంబరు 30:—

ఇండియా సిరామిక్ ఫ్యాక్టరీకి సరిగా తగినంత బొగ్గు సరఫరా చేసేందుకు … నిరాహార … ఫ్యాక్టరీ …

గరీబ్ — మరువరాదు



షరాబి దుకాణానికి వెళ్ళి ఒక 1కిలోమీటరు పంచదార తీసుకుని. — మనకు ఇవ్వాళకు కావలసింది వుంది. రేపు కొంచెం తెస్తాను. — అలా వీలులేదు — — వాళ్ళు 1 వ తేదీన అప్పు యివ్వరు.

మా అభిమానులకూ, మిత్రులకూ నూత్న సంవత్సరానికి మా శుభాకాంక్షలు

టి. వి. సుబ్బయ్య, ప్రొప్రయిటరు.

ఉంగరాలు రు. 1/— షర్టు లింకులు రు. 2/—
జస్మైగాజులు 2కి సైజు నం. 203 జత రు. 14—40
నం. 705/—4, జీవికి జత రు. 6/—
నం. 37 చెవుల పోగులు జత రు. 2/—

సేల్సు డిపో

90, నైనాబజారు, మద్రాసు—1	శివాలయం వీధి, విజయవాడ.	104, కామధేను బిల్డింగ్సు, అవెన్యూ రోడ్డు, బెంగుళూరు సిటీ.

'లావోస్‌లో అమెరికా జోక్యాన్ని అరికట్టాలి'

బ్రిటన్, రష్యాలకు చైనా విజ్ఞప్తి

హాంగ్‌కాంగ్, డిసెంబరు 29:—

లావోస్‌లో అమెరికా 'దురాక్రమణను జోక్యాన్ని' అరికట్టడానికి వెంటనే తగుచర్య తీసికోవాలని బ్రిటన్, రష్యాలకు చైనా నిన్న విజ్ఞప్తిచేసింది.

పెకింగ్‌లోని బ్రిటిష్, రష్యన్ రాయబారులకు చైనీస్ ప్రభుత్వం విడివిడిగా లేఖలను అందజేసిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

1954 లో ఇండోచైనాలో యుద్ధ విరమణ సాధన నిమిత్తం జెనీవాలో జరిగిన సమావేశానికి బ్రిటన్, రష్యాలు అధ్యక్షతవహించిన విషయం తెలిసినదే.

లావోస్‌లో యుద్ధ విరమణ సాధనకు ప్రత్యేకంగా ఒక పర్యవేక్షక సంఘాన్ని, జెనీవాసభ ఏర్పాటు చేసింది. ఈ సంఘానికి ఇండియా అధ్యక్షత వహించింది. పోలెండు, కెనడా దేశాలకు ఈ సంఘంలో సభ్యత్వం ఉంది. 1958 సంవత్సరం వేసవికాలంలో ఈ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం కాలనిర్ణయం లేకుండా తమ సమావేశాలను వాయిదా వేయడానికి అంగీకరించింది.

బ్రిటన్, రష్యాలకు చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీ ఈ లేఖలను వ్రాశారు. లావోస్‌లో యుద్ధం ఇతర ప్రాంతాలకు విస్తరించుకొనిపోయే ప్రమాదం కలదని, ఇండో—చైనా ప్రాంతంలో శాంతి భద్రతలకు ప్రమాద పరిస్థితి ఏర్పడిందని మార్షల్ చెన్‌యీ ఈ ఉత్తరాలలో హెచ్చరించారు.

అమెరికా, థాయ్‌లెండ్ ప్రభుత్వాలు రెండూ లావోస్‌లోని మితవాదపక్ష తిరుగుబాటుదార్లకు ఆర్థిక, సైనిక సహాయాన్ని అందజేస్తున్నవని, మార్షల్ చెన్‌యీ ఆరోపించారు.

1954 లో జరిగిన జెనీవా మహాసభ నిర్ణయాలకు చైనా కట్టుబడి ఉన్నప్పటికీ, తనదేశ భద్రతకు ప్రమాదం గలుగకుండా తగుచర్యలు తీసికొనే విషయం పరిశీలించవలసి ఉంటుందని చైనా విదేశాంగమంత్రి స్పష్టం చేశారు.

జెనీవా మహాసభలో పాల్గొన్న ఎనిమిది రాజ్యాలను తిరిగి సమావేశపరచాలన్న రష్యా సూచనను మార్షల్ చెన్‌యీ బలపరచాడు. లావోస్‌లో సౌవన్నఫౌమా ఆధ్వర్యాన ఏర్పడిన ప్రభుత్వమొక్కటే చట్టబద్ధమైన ప్రభుత్వమని చైనా భావిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

అంతర్జాతీయ యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘం తిరిగి సమావేశమయినప్పుడు సౌవన్నఫౌమా ప్రభుత్వంతో మాత్రమే సహకరించవలసి ఉంటుందని, అమెరికా సైనిక సహాయంతో చట్టవిరుద్ధంగా ఏర్పడిన జనరల్ నోసవాన్ బూనోమ్ ప్రభుత్వంతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోరాదని మార్షల్ చెన్‌యీ హెచ్చరించారు.

లంకలో అల్లరులను నిరోధించడానికి ప్రభుత్వం బందోబస్తు

కొలంబో, డిసెంబరు 29:—

ఉగాదినాడు శాంతి భద్రతలకు బహుశా మూడుచోట్లనుంచి ముప్పు వాటిల్లవచ్చునని తెలియరావడంవల్ల సింహళం అంతటా ముందు జాగ్రత్తలకు ప్రభుత్వం ఇంకా గట్టి బందోబస్తు జరిపింది.

ఈ మూటిలో మొట్టమొదటిది, ప్రభుత్వ సహాయాన్ని పొందుతున్న పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి వ్యతిరేకంగా రోమన్ కేథలిక్కులు జరుపుతున్న ఉద్యమం జనవరి ఒకటవ తేదీన విషమరూపం ధరించవచ్చు. ఎందువల్లనంటే అనాడు పాఠశాలలు తెరవవలసి వున్నది.

రెండవది, జనవరి ఒకటవ తేదీనుంచి సింహళ భాష అధికారభాష కాబోతున్నది. ఇందుకు వ్యతిరేకంగా తమిళ భాషాప్రాంతాలలోను, దీనికి ప్రతీకార చర్యగా సింహళ భాషా ప్రాంతాలలోను హర్తాళ్ జరపాలని సన్నాహాలు జరుగుతున్నవి.

మూడవది, మతవిభేదాలను, భాషా విభేదాలను స్వప్రయోజనానికి వినియోగించు కుంటున్న ప్రభుత్వ కార్యక్రమాలను, విధానాలను వ్యతిరేకిస్తున్న రాజకీయశక్తులవల్ల ఏర్పడతగ్గ ప్రమాదం.

రోమన్ కేథలిక్ విద్యార్థుల తల్లి తండ్రులు దేశంలోని అనేకవందల పాఠశాలలను డిసెంబరు నాటినుంచీ ఆక్రమించుకుని వున్నారు. పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడాన్ని ప్రతిఘటించాలనే ఉద్దేశంతో బహుశా వీరిలా చేసి వుంటారు. పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి అనుకూలురైనవారు రోమన్ కేథలిక్కులకు ప్రతీకారంగా ఉద్యమాన్ని బయలుదేర దీయకుండా పోలీసులు ఇంతవరకు కాపలా కాస్తూ వచ్చారు.

పాఠశాలలను తిరిగి తెరవడానికి పూర్వం ఈ పాఠశాలలవద్దనుంచి పోలీసు కాపలాను ఎత్తివేయడంగాని, బలవంతాన స్వాధీనం చేసుకొనడం కాని ప్రభుత్వం చేయవచ్చు. ప్రస్తుత పరిస్థితులలో ఈ రెంటిలో ఏమి చేసినప్పటికీ ఇబ్బందులు తప్పవు.

పాలకొల్లులో ఇటీవల పురపాలక సంఘంవారు సన్మానపత్రం సమర్పించిన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సమాధానం చెబుతున్నప్పటి చిత్రం

భావనగర్ కాంగ్రెస్ మహాసభ సన్నాహాలు

100 ఎకరాల మేరలో సర్దార్ నగర్ నిర్మాణం

సర్దార్‌నగర్, డిసెంబర్ 29—

జనవరి రెండవతేదీన ప్రారంభం కానున్న భారత జాతీయ కాంగ్రెస్ అరవై ఆరవ మహాసభ సన్నాహాలు యించుమించు పూర్తి అయినాయి. భావనగర్ పొలిమేరల పందఎకరాల మేరలో, సర్దార్‌నగర్ సుందరతరంగా నిర్మితమైంది.

సభాప్రాంగణంలో ప్రతినిధులు ఆహూతులు మొత్తం 20 వేలమంది ఆసీనులు కావడానికి ప్రత్యేక స్థానాలను ఏర్పాటు చేశారు. వీరుకాక విదేశ స్వదేశీ లేఖరులు 300 మంది కూర్చొందుకు సీట్లు ఏర్పడ్డాయి.

ఇప్పటికప్పుడే 19 వేలమంది తమ సీట్లను 'బుక్' చేసుకొన్నారని మహాసభకు అనేక వేలమంది విచ్చేయగలరని ఆహ్వాన సంఘం ప్రతినిధి ఒకరు అన్నారు. తమకు సీట్లు రిజర్వు చేయవలసినదని ఎడతెరిపిలేకుండా, అనేకమంది కోరుతున్నారు.

ఇదిగాక జనతా మండపంవద్ద 13 వేలమంది ప్రేక్షకులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మహాసభకు విచ్చేయనున్న ప్రతినిధుల, ప్రేక్షకుల సంఖ్య విపరీతంగా వుంటుంది కనుక, వారి రాకపోకలకోసం మహాసభ జరుగుతున్నంతకాలం భావనగర్, బొంబాయిలమధ్య విమాన సౌకర్యాలు ఏర్పాటవుతున్నాయి.

ఎ. ఐ. సి. సి. సభ్యుల సమావేశానికి ఏర్పాటయిన సభాప్రాంగణం, చాల పెద్దది. ఈ సభలకు ప్రతినిధులు ప్రత్యేక ఆహూతులు 10 వేలమంది హాజరు కానున్నారు. బహిరంగ సమావేశానికి 2 లక్షలమంది ప్రజలు కూర్చునేందుకు వీలుగా, సభాప్రాంగణం నిర్మాణమయింది.

మహాసభలు జరుగుతున్న రోజులలో ఉత్తర ప్రత్యుత్తరాల బట్వాడాకు, ఒక పోస్టాఫీస్, టెలిగ్రాఫ్ ఆఫీసు నెలకొల్పబడ్డాయి. సర్దార్‌నగర్‌లో కొత్తగా కట్టిన రైల్వేస్టేషన్‌కు, ఆహ్వాన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బల్వంతరాయ్ మెహతా, డిసెంబరు 31 వ తేదీన లాంచన ప్రాయంగా ప్రారంభోత్సవం చేస్తారు.

రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా, భావనగర్ కాంగ్రెస్ మహాసభలకు ప్రత్యేక ప్రాముఖ్యమున్నదని కాంగ్రెస్ వర్గాలు తెలియచేస్తున్నాయి. మహాసభలలో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక రూపొంది ప్రకటితం కాకపోయినప్పటికీ, ఎన్నికల ప్రణాళికకు మూలప్రాతిపదిక అనదగిన సూత్రాలపై చర్చ జరుగుతుంది.

ఇంతేకాక భావనగర్ మహాసభ మరొకదృష్ట్యా అత్యంత ప్రాముఖ్యమైనదని, కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ సభ్యులలో మూడువంతులమందిని ఎ. ఐ. సి. సి. ఎన్నుకోగలదని, ఇలా జరగడం యిదే మొదటిసారని, ఎ. ఐ. సి. సి. సభ్యులు ప్రతినిధులు అందరు హాజరుకాగలరని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నవి.

నేడు 1400 మంది సేవాదళ్ వాలంటీర్లతో ఒక ప్రత్యేక రైలు యిక్కడకు చేరుకున్నది. సర్దార్‌నగర్‌లో జనసమ్మర్దాన్ని సర్దుబాటు చేయడానికి 2800 మంది వాలంటీర్లు ప్రత్యేకంగా పనిచేస్తారు.

మహాసభల సందర్భంలో గుజరాత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరుగుతుంది. దీనికి ప్రధాని నెహ్రూ, అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, హాజరవుతారు. గుజరాత్ మహిళా కార్యకర్తల, యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం కూడా జరుగుతుంది.

అధికారభాషగా సింహలీస్

పార్లమెంటు ఆమోదం

కొలంబో, డిసెంబరు 30:—

నేడు సింహళ పార్లమెంటు, పార్లమెంటు భాషగా సింహలీస్‌ను ఆమోదిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తీర్మానానికి అనుకూలంగా 66 గురు వోటువేశారు. ఇద్దరు సభ్యులుమాత్రం హాజరుకాలేదు. సింహళభాష అర్థంకాని సభ్యులకు వేరే ఏర్పాట్లు కావింపబడగలవు.

బస్సుప్రమాదంలో 50 మంది మృతి

పాట్నా, డిసెంబరు 30:—

షహాబాద్‌జిల్లా సహరాంకు 16 మైళ్ల దూరంలోవున్న దర్హిత్‌వద్ద నిన్న సాయంకాలం ఒక బస్సు ఒక చెట్టుకు ఢీకొనడంవల్ల 50 మంది ప్రయాణీకులు మరణించారు.

పంజాబీసుబా సమస్య

ప్రభుత్వం పరిష్కరించాలని రాజాజీ ప్రకటన

మద్రాసు, డిసెంబరు 29 :—

భారతదేశ ప్రధాన సరిహద్దులో భాషా ప్రాతిపదికపై పంజాబీ సుబాను, పీరజాతికి చెందిన సిక్కులు కోరుతుండగా, వారి వాంఛను తీర్చక పోవటం గొప్ప తప్పుక్రిందికి వస్తుందని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు యిక్కడ ప్రకటించారు.

భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలను ఏర్పాటు చేయుచుండగా రిపట్ల ఎందుకు భేదభావం చూపాలో తెలియటం లేదన్నారు.

ఈ సమస్యపై సంత్‌ఫతేసింగ్ చేస్తున్న ఆమరణాంతర నిరశనవ్రతాన్ని గూర్చి రాజాజీ ప్రస్తావించారు. సకాలంలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కోయంబత్తూరులో కేంద్ర విద్యామంత్రి

కోయంబత్తూరు, డిసెంబరు 30:—

కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధన సంస్థ నెలకొల్పిన బహుళార్థ సాధక ఆహార ప్లాంటును నేటి ఉదయం కేంద్ర విద్యామంత్రి శ్రీ కె. యల్. శ్రీమాలి సందర్శించారు.

సామాన్య మానవునకు ఉపయోగించే ఈ ప్లాంటును నెలకొల్పినందుకు మంత్రి సంతసించారు. ఇచట తయారైన పదార్థాలను రుచి చూచారు.

అటవీ సంపదను నిర్లక్ష్యంచేయరాదు

కేంద్ర అటవీసంఘ సమావేశంలో కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్ ప్రకటన

భువనేశ్వర్, డిసెంబర్ 30:—

అటవీ సంపదను, వ్యవసాయ భూములను నిర్లక్ష్యంగా చూడడంతో కలిగిన ఫలితాలు దారుణంగా ఉన్నాయని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

కేంద్ర అటవీ సంఘం ఆరవ సమావేశానికి శ్రీ పాటిల్ అధ్యక్షత వహించారు. ఒకవైపున వ్యవసాయాభివృద్ధికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నామనీ, మరొకవైపున వరదలు, భూసారం కొట్టుకు పోవడం, ఏరులలో మన్ను కుప్పలుగా చేరడం, పూసరక్షేత్రాలు వ్యాపించడం, మొదలగునవి ఎదుర్కొంటున్నామని శ్రీ పాటిల్ వివరించారు. ఈ అవరోధాలకు ప్రధాన కారణం అటవీ సంపద పట్ల ఉదాసీన భావం ఏర్పడడమే వున్నారు.

అడవుల అభివృద్ధికి ఏవేవి అవసరమో కేంద్ర అటవీ సంఘం గమనిస్తూ ఉండాలనీ, వాటి తగ్గుదలకు కారణాలేమిటో సంఘం తెలుసుకోవాలనీ శ్రీ పాటిల్ సూచించారు. అడవుల సంరక్షణకు దేశవ్యాప్త జాగరూకత అవసర మన్నారు.

నిత్యజీవితంలో అడవుల వల్లా, అడవులలో దొరికే వస్తువుల వల్లా ఎంతప్రయోజనం కలదో శ్రీ పాటిల్ వివరించి చెప్పారు.

అడవులను సంరక్షించడానికి రాష్ట్రప్రభుత్వాలు శ్రద్ధ తీసుకోవాలనీ, అడవులలో పశువులను మేపుకోడానికి, అడవుల నుంచి కట్టెపుల్లలు తెచ్చుకోడానికి, అడవులలో వేటాడడానికి తమకు హక్కుకలదని అటవీ ప్రాంతంలో నివసించే ప్రజలు చెపుతూ ఉంటారనీ, ఈహక్కుల నన్నిటినీ పాటిస్తే అడవులు కొద్ది కాలంలో బంజరు భూములుగా తయారవుతాయనీ శ్రీ పాటిల్ చెప్పారు.

దేశంలోని భూమిలో అడవుల శాతం ఇప్పుడు 22 అనీ, 33 కి ఈ శాతాన్ని పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందనీ, కలప దొరికే ప్రాంతం, పదిహేను శాతమేననీ శ్రీ పాటిల్ చెప్పారు. ఉన్న అడవులను పాడుచేసి చాలాడబ్బు ఖర్చుపెట్టి కొత్తగా అడవులను పెంచాలనడంలో అర్థం లేదనీ, ఈ విషయాల నన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వాల అటవీశాఖ దృష్టిలో ఉంచుకోవాలనీ శ్రీ పాటిల్ తెలియజేశారు.

ఉగాండా, డిశంబర్ 28 :—

ఉగాది సందర్భాన ఏదైనా అల్లర్లు జరిగితే వాటిని అణచి వేయడానికి గాను రాయల్ ఆఫ్రికన్ రైఫుల్స్ దళానికి చెందిన 550 మందిని కీన్యానుంచి జింజాకు రాయల్ విమాన బలానికి చెందిన బీవర్లీ విమానాలు తరలించడం ప్రారంభించినవి. జింజా యిక్కడికి 50 మైళ్ల దూరాన వున్నది.

హైదరాబాదులో శాంతిభద్రతలపరిస్థితి

నానాటికి విషమిస్తున్నదని నగర కాంగ్రెసుసభలో పలువురి విమర్శ

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైద్రాబాద్, డిశంబరు 30:—

హైద్రాబాదులో నానాటికి విషమిస్తున్న శాంతిభద్రతల పరిస్థితుల గురించి చర్చించడానికి నగర కాంగ్రెసు కమిటీ ప్రత్యేక సమావేశాన్ని గతరాత్రి ఏర్పాటుచేసింది. లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్, మాజీ మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే ఆదితర ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్రరాజధానిలో విచ్చలవిడిగాదొంగసారాయి బట్టీలు ఉన్నవని, దొంగతనాలు, రాత్రి సమయాలలో దారినపోయేవారిపై దాడులు ఎక్కువవగుచున్నవని సమావేశంలో ప్రసంగించిన వారు తమఆందోళననువెలిబుచ్చారు. న్యాయశాఖ, పోలీసు, శాంతిభద్రతలను శాఖలను ముగ్గురు మంత్రులు విడివిడిగా నిర్వహించడం దేశమంతటిలోను ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే కలదని శ్రీ గోపాలరావు ఎక్బోటే విమర్శించారు. ఈ మూడు శాఖలను ఒకే మంత్రి నిర్వహించడం మంచిదని ఆయన సూచించారు.

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ ప్రసంగిస్తూ నగరంలో దొంగ సారాయి బట్టీలు ఎక్కువగా ఉండడం తనకు తెలుసునని తన ఆధ్వర్యంలో ఉన్న ఎక్సైజుశాఖ సిబ్బంది సాధ్యమయినంత వరకు దొంగసారాయి తయారుకాకుండా అరికట్టగలుగుతున్నారని వివరించారు. తాను స్వయంగా ఈ నేరాల విషయమై విచారించగలనని శ్రీ కొండా లక్ష్మణ్ హామీ యిచ్చారు.

నగరంలో నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమయినందున ఈ నేరాలు ఎక్కువ కావడానికి కొంతవరకు కారణమని తాను భావిస్తున్నానని లఘు పరిశ్రమల మంత్రి పేర్కొన్నారు.

సమావేశంలో మండల కాంగ్రెసు అధ్యక్షుడు నగరంలోని పరిస్థితి గురించి వివరించారు.

ప్రైవేట్ రంగంలో ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన

ఇదే జరిగితే తానెంతో సంతోషించగలనని శ్రీ సంజీవయ్య వ్యాఖ్య

(ఆంధ్రప్రభ విలేఖరి) హైద్రాబాద్, డిసెంబర్ 30—

కొత్తగూడెం, విశాఖపట్టణంలో స్థాపించనున్న రెండు ఎరువుల ఫ్యాక్టరీలను ప్రైవేట్ రంగంలోనే నెలకొల్పడానికి కేంద్రం అంగీకరిస్తే తానెంతో సంతోషించగలనని ముఖ్యమంత్రి సంజీవయ్య నేడిక్కడ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఎరువుల ఫ్యాక్టరీలను ప్రయివేటు రంగంలోనే నెలకొల్పడానికి కేంద్రం ఆమోదించిందని, 'ఆంధ్రప్రభ'లో నిన్న ప్రకటితమయిన వార్తను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకునిరాగా ఆయన పైవిధంగా అన్నారు.

ప్రైవేటు రంగంలోనే రెండు ఫ్యాక్టరీలను స్థాపించడానికి నిర్ణయించే పక్షములో కొత్తగూడెంఫ్యాక్టరీకికేటాయించిన డబ్బును ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడానికి వీలుండగలదని శ్రీ సంజీవయ్య అన్నారు.

లక్నో, డిసెంబరు 29:—

అగ్రరాజ్యాలు అణ్వాయుధ ఉత్పత్తిని కొనసాగిస్తూ పరస్పరం పోటీపడడంవల్ల ప్రపంచానికి మహాప్రమాదం ఏర్పడనున్నదని నేడిక్కడ సమావేశమైన అఖిల భారత జనసంఘం కార్యనిర్వాహకవర్గం తీర్మానించింది.

జాతీయసమైక్యత సాధనకు మార్గం

పి. యస్. పి. సూచన

భువనేశ్వర్, డిసెంబరు 29:—

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్య నిర్వాహక వర్గం భారతదేశ జాతీయ సమైక్యతను గురించి నేడొక పత్రాన్ని రూపొందించింది. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన పూర్తిగ జరిపి జాతీయ సమైక్యతను సాధించడానికి వీలుకలుగుతుందని కార్యనిర్వాహకవర్గం అభిప్రాయపడింది.

ఒరిజినల్ ఆకారం — ఆటోమెటిక్ యాక్షన్ — పెద్దధ్వని — రవ్వలు— 25 తోటాలు ఉచితం.
బందిపోటు దొంగలను, అల్లరిమూకలను, అడవి జంతువులను భయపెట్టి పారద్రోలుటకు, నాటకాలకు, స్వయం రక్షణకు వగైరాలకు ఉపయోగమైనది.
101 రు. 7/—, నెం. 102 రు. 9/—, నెం. 103 రు. 14/—, (50 ఆటోమెటిక్ తోటాలు) అదనపు తోటాలు 100 కి రు. 5/—, మమీరియర్ లెదర్ కేసు రు. 6/— ప్యాకింగు, పోస్టేజి రు. 2/— అదనం.
నోబుల్ ట్రేడింగ్ కార్పొరేషన్
26 ఏ, భారత్ నగర్, బొంబాయి—7.



ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు; ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్,
పి. ఓ. బకింగ్‌హామ్‌పేట, విజయవాడ-2.



గోద్రెజ్ వత్తి

చౌక ధరలో లోకప్రసిద్ధయువున్న సబ్బులలో పుష్పమువలె తాజాగావుండే వత్తికంటె మంచిసబ్బు మరొకటి మీకు దొరుకదు. నిలువుండే దాని మల్లెల సువాసన మీకు మనోల్లాసము గలిగించును. చివరి రేకు వరకూ తాజాగా సువాసనతో కూడి వుంటుంది. వత్తి 'బేబీ' కూడ 16 నయాపైసలు (తమ్మల అదనము)

వత్తి గోద్రెజ్ ఉత్పత్తి

డిప్‌కో
డీసెల్ యింజన్
5 బి. హెచ్. పి. వర్టికల్
కోల్డు స్టార్టు ఆర్. పి. ఎం. 1500

వివరములకు :
సిగిర్ (ఇండియా) వర్క్సెస్ ప్రైవేట్ లిమిటెడ్,
2/17 లింగిచెట్టి వీధి, మద్రాసు—1,
Tel: WIPAC, Phone: 55909

శుభసమయములలో మీ స్నేహితుల ఆహ్వానితుల హృదయాలను చూరగొనుటకు, యీ అత్తరు వారి జేబుగుడ్డలమీద, బట్టలమీద, కొన్ని చుక్కలు చిలకరించండి. దానితో ఆ వేడుక ఎంతో ఆనందంగా, శోభాయమానంగా వుంటుంది.
హామీ అండ్ కో.,
పెర్‌ఫ్యూమర్స్.
జుమ్మామసీదు, బొంబాయి-2.

రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి

వరంగల్ ఏ. పి.

టెండరు నోటీసు నెం. ఆర్.ఇ.సి.డబ్ల్యు ఫర్నిచర్ '60 తేదీ 27—12—60.

ఈ కాలేజి లెక్చర్ హాల్సుకు, డ్రాయింగు హాల్సుకు, లేబరేటరీలకు, వర్కుషాపులకు, స్టోర్సుకు, ఆఫీసులకు, హాస్టల్సుకు వగైరాలకు ఫర్నిచర్, చిల్లర పరికరాలు సప్లయి చేసే నిమిత్తం "వరంగల్ (ఎ. పి.) రీజనల్ ఇంజనీరింగు కాలేజికి ఫర్నిచర్ సప్లయికి టెండరు" అని సూపర్‌స్క్రయిబ్ చేసిన సీల్డు టెండర్లు, (టెన్డర్ కేటులో 15—2—61 సా. 5 గం. వరకు తీసుకొనబడును. ఈ కాలేజికి కావలసిన సుమారు రు. 4 లక్షలు ఖరీదుగల ఫర్నిచరు, చిల్లర పరికరాలు రెండు దశలలో కొనటానికి ఉద్దేశింపబడినవి.

షరతులు, నిబంధనలు వగైరాలతో ఫర్నిచర్, చిల్లర పరికరాల వివరములు గల జాబితాలు వాటి ఖరీదు క్రింద రు. 2 — (రెండు రూపాయలు) వరంగల్ పోస్టాఫీసుతో "ప్రిన్సిపాల్, రీజినల్ ఇంజనీరింగు కాలేజి, వరంగల్ (ఎ.పి.)"కి చెల్లింపబడేట్టు, క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించి (వాపసు చేయబడదు) 15.1.61 వరకు దిగువ సంతకందారు నుండి పొందవచ్చును. తక్కువ టెండరును గానీ ఏ టెండరునుగానీ అంగీకరింప వలసిన బాధ్యత ప్రిన్సిపాలుకు లేదు. టెండర్లను విభాగములుగా చేసి కావలసిన ఫర్నిచరుకు, చిల్లర పరికరాలకు ఒకరికిగాని ఒకరికంటే ఎక్కువ మంది కంట్రాక్టర్లకుగాని ఆర్డరు యిచ్చుటకు ఆయనకు హక్కు గలదు.

పి. గోవిందకృష్ణయ్య,
ప్రిన్సిపాల్,
రీజినల్ ఇంజనీరింగు కాలేజి, వరంగల్ (ఏ.పి.)

రేడియో

ఆదివారం, జనవరి 1
శక. 1882 పుష్య 11

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 7—00 ఇ. వా., 7—15 అమరవాణి సంస్కృత కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 7—30 ప్రబద్ధ సంగీత్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 8—35 ఫరీద్ హుస్సేన్‌ఖాన్: తబ్లా టీన్‌తాళ్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 'బచ్చోంకేలియే' పిల్లలకు. మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి, 1—45 విరాము సంగీతం, 1—50 ఇ. వా., 2—00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 బాల వినోదం, 3—00 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 5—10 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 'నగరవాణి', 7—00 ఇ. వా., 7—15 కన్నడ శ్రోతలకు, 7—30 ఆకాశ్‌దీప్ నాటిక (హిందీ), రచన: ఎస్. కె. త్రిపాఠీ, 8—00 హైదరాబాద్ బి వలె, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 ఢిల్లీ నుండి రిలే, 9—45 హైదరాబాద్ బి వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె; 8—45 విద్యాగోష్ఠి ... మధ్యాహ్నం, 10—00 హైదరాబాద్ ఎ వలె, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 విద్యా గోష్ఠి ... 2—20 హైదరాబాద్ ఎ వలె 5—10 వాతావరణ సూచన సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 ఇ వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—00 హైదరాబాద్ ఎ వలె, 9—15 ప్రసంగము, 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం. 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని, 7—00 ఇ. వా., 7—15 అమరవాణి, 7—30 త్యాగరాజ కృతి పరిచయం: వినాయకుని, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం వా., 8—15 హిం వా., 8—30 పాంచాలి. మధ్యాహ్నం. 12—30 యక్షగానం వర్లక్ష్మి, 1—00 జాతీయ వాద్య బృందము, 1—30 లలితసంగీతం, 1—50 ఇ. వా., 3—00 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే) సాయంత్రం. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 ఇ. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము పూరణ ..., 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం వా, 9—15 ... వరలక్ష్మి, 9—45 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 ఇ. వా., 7—30 ది ... గోష్ఠివాద్యం, 8—00 మధుర గీతం, 8—15 సంగీతోత్సవం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—30 గానమంజరి, 1—40 హిం వా., 1—50 గీతమంజరి 2—00 ఆ వా., 2—45 వాద్య సంగీతం, 4—35 వాతావరణ సూచన సాయంత్రం: 5—30 ఐయ్యంపేట్టై సంగీతం, గోవిందన్, 7—15 ఆ వా., 7—30 సంగీతోత్సవం, 9—00 సంగీతామృతం, 9—30 సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 ఇ. వా., 7—15 సంగీత మంజరి, 7—... సుందరాంబాళ్, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం వా., 8—15 మద్రాస్ ఎ వలె. మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు, 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం వా., 1—40 గాత్ర సంగీతం, 1—50 ఇ వా., 2—00 మధుర గీతం, 3—00 సంగీతోత్సవం, 4—00 వాతావరణ సూచన సాయంత్రం: 5—30 పిళ్ళార్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—00 ఆం వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—15 కార్యక్రమ వివరణ (తమిళము), 6—20 సంగీతోత్సవం, 7—00 ఇ వా., 7—15 వార్తగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం వా., 9—45 పిళ్ళార్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

ప్రత్యేక రేడియో వార్తా ప్రసారిక

హైదరాబాద్, డిసెంబరు 30:— ఈనెల 31 వ తేదీ శనివారం రాత్రి 8—30 గంటల 9—00 గంటల మధ్య ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ఢిల్లీనుంచి ప్రత్యేక వార్తాప్రసారికను రిలేచేస్తుంది. అందులో యీ సంవత్సరపు కొన్ని ముఖ్యమయిన కార్యకలాపాల సమీక్ష ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాదు ఎ బి ... ప్రసారమవుతుంది.

'కార్మికులు, వారి సంక్షేమం'

హైదరాబాద్, డిసెంబరు 30:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్లానింగు సమాచార మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి డిసెంబరు 31 వ రాత్రి 6—15 గంటలకు "కార్మికులు, వారి సంక్షేమం" గురించి తెలుగులో రేడియో ప్రసంగం చేస్తారు. ఈ ప్రసంగాన్ని హైదరాబాద్ బి, విజయవాడ, ... కేంద్రాలు ...

గుడివాడ స్వతంత్రపార్టీ ఎన్నికలు

గుడివాడ, డిసెంబరు 30:— గుడివాడ పట్టణ స్వతంత్రపార్టీ కార్యకర్తలు ... గుడివాడ ... అధ్య ... స్వతంత్రపార్టీ ... కార్యదర్శిగా ... ఎన్నుకొన్నారు. కార్యదర్శిగా శ్రీ యల్లంరాజు గోపాలకృష్ణమూర్తి ఎన్నికైనారు (మ.వి.)

పొట్టి శ్రీరాములు స్వర్ణపతక గ్రహీత

గుంటూరు, డిసెంబరు 28:— ఇటీవల నరసరావుపేట కళాశాల ఆధ్వర్యమున నిర్వహింపబడిన అంతర్కళాశాల ఆంధ్రభాషా వక్తృత్వ పోటీలో ప్రథమముగా విజయాన్ని పొంది, శ్రీ పొట్టి శ్రీరాములు స్వర్ణపతకాన్ని పడసిన చిరంజీవి కె. వెంకట సత్యనారాయణాచార్యులు (బి. ఎ. ద్వితీయ సంవత్సరం విద్యార్థి) గుంటూరు హిందూకళాశాలకు ప్రతిష్ఠ తెచ్చారు. కాలేజీ ప్రాచ్యభాషాపరిషత్కార్యనిర్వాహక సభ్యుడు ఇంతకుపూర్వం, ఈ సంవత్సరంలోనే గతమాసంలో విజయనగరం మహారాజాకాలేజీ ఆధ్వర్యమున నిర్వహింపబడిన అంతర్కళాశాలా హిందీభాషా వక్తృత్వపు పోటీలో ప్రథమముగా విజయాన్ని సాధించుకున్నకీర్తి కూడా ఈ విద్యార్థి కేదక్కింది.



ఈమని

తెనాలితాలూకా కంచర్ల పాలెం గ్రామంలో శ్రీ మంతెన వెంకట్రాజు (యం. యల్. ఎ) గారిచే పంచాయతీ డిస్ట్రిక్టు ప్రారంభోత్సవము, శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు (యం. యల్. సి. గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) చే అమరజీవులపార్కు, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (యం.యల్.ఎ.) గారిచే వివేకానంద పుస్తక భాండాగారము ప్రారంభోత్సవములు జరుపబడెను. అల్పాహార అనంతరము నాయకులు బ్యాండు మేళముతో సభాస్థలికి తీసికొని రాబడిరి. శ్రీ మేడూరి బసవపున్నయ్య (కూచిపూడిసమితి పరిషత్ ప్రతినిధి) ఆధ్యక్షతను బహిరంగసభ జరిగెను. శ్రీ రావిపల్లి కోటేశ్వరరావు (పంచాయతీ అధ్యక్షులు) వాయకులకు స్వాగతస్వాగతవాక్యము సమర్పించిరి.

ఖమ్మం

ఖమ్మం హిందీ ప్రేమీమండలి సర్వసభ్య సమావేశం దక్షిణభారత హిందీప్రచారసభ ఆంధ్ర ఆర్గనైజరు శ్రీ నండూరి శోభనాద్రాచార్యులు అధ్యక్షతన జరిగింది.

శ్రీ హీరాలాల్ మోరియా సాంవత్సరిక ఆదాయ వ్యయాలు, కృషిని నివేదికగా సభ్యులకు వినిపించారు.

ఖమ్మం హిందీ ప్రచారసభ కేంద్ర నిర్వాహకులు శ్రీ ఆరకపూడి రాఘవేంద్రరావు కేంద్ర కార్యకలాపాలు పరీక్షా వివరాలను గురించి వివరించారు.

ఈ దిగువ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ సుగ్గల అక్షయలింగం గుప్త, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు డా. వై. రాధాకృష్ణమూర్తి, యం. వి. యస్. లక్ష్మీ నరసింహారావు, డా. ఉపేంద్రరావు, జంగం వెంగళరావు, కార్యదర్శులు: శ్రీయుతులు హీరాలాల్ మోరియా, పూటుకూరి రంగారావు, అరకపూడి రాఘవేంద్రరావు, కోశాధికారి: శ్రీ పిరవెల్లి నరసింహారావు గారలు. మరియు సభ్యులుగా శ్రీయుతులు యం. ఎల్. నరసింహారావు, కాలిపాక మధుసూదనరావు, జె. పద్మావతి,జె. సూర్యనారాయణగారలు.

భీమవరం

స్థానిక మునిసిపల్ ఆఫీసు బిల్డింగు యినస్పెక్టర్ శ్రీ యు. రామభద్రరావు యిచ్చటనుంచి సామర్లకోట మునిసిపల్ ఆఫీసు టౌను ప్లానింగు ఓవర్‌సీర్‌గా అయిన సందర్భంలో మ్యునిసపల్ ఆఫీసు శిబ్బంది తేనేటివిందు యిచ్చారు. కమిషనర్ శ్రీ యిందుకూరి సుబ్బరాజుగారు యీ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

కొటికలపూడి

గుంటూరు జిల్లా కొల్లిపాడు బ్లాకుకు చెందిన కొటికలపూడి గ్రామ కో—ఆపరేటివ్ సొసైటి ఎన్నికలు జరిగినవి. అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీయుతులు యస్. సీతారామయ్య, ముండూరి మణిభూషణాచారి, సభ్యులుగా యస్. రామయ్య, నోరుగంటి రామిరెడ్డిగారు ఎన్నికైనారు. శ్రీ కె. ఆర్. కృష్ణయ్యగారు ఎన్నికైనారు. యీ సొసైటి నెల్లూరు జిల్లా దరిశి తాలూకాకు చెందినది.

సత్తెనపల్లి

సత్తెనపల్లి భారతీయ జనసంఘ ఆధ్వర్యమున శ్రీ మారుతీ వ్యాయామ సంఘ ఆవరణలో శ్రీ కొల్లిశెట్టి కోటేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. సత్తెనపల్లి మండల భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ భీమవరపు సత్యనారాయణ బీరుబారి సమస్యపై మాట్లాడిరి. పట్టణ జనసంఘ కార్యదర్శి శ్రీ దుగ్గిరాల వెంకట కృష్ణమూర్తి మాట్లాడుతూ జనసంఘతప్ప మిగతా రాజకీయ పార్టీలన్నీ ప్రాంతీయ తత్వాలను ప్రోత్సహించు చున్నవనియు జనసంఘ ఒక్కటి మాత్రమే దేశ అఖండత్వము కొరకు పాటుపడు చున్నదనిరి.

మండల జనసంఘ ఉపాధ్యక్షులు శ్రీ నిమ్మరాజు వెంకట రమణరావు కూడా ప్రసంగించిరి.

మహబూబాబాద్

స్థానిక ప్రభుత్వ కేంద్ర ప్రాథమిక పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు విహారయాత్రగా వెళ్ళి చారిత్రాత్మకమైన వరంగల్ ఫోర్టును హనుమకొండలోని వెయ్యిస్తంభాలను, పద్మాక్షిదేవాలయాన్ని చూసి, వరంగల్ లోని పారిశ్రామిక వస్తు ప్రదర్శనశాలకు మర్నాడు తిరిగి వచ్చారు.



పై నిధికిగాను ఇంతవరకు మాకు అందిన విరాళాలను, దాతల పేర్లను ఈ క్రింద ప్రకటిస్తున్నాము. చిత్తూరునుంచి వెలువడే ఆంధ్రపత్రికలో కూడా అనుదినం విరాళాల వివరములు ప్రకటించబడును. (ఈ నిధికి ఆదాయం పన్ను మినహాయింపు చేయబడింది).

శ్రీ పిడ్సమశెట్టి జగన్నాథయ్యగారి కుటుంబము బలిజిపేట	15—15
శ్రీ తానుగుంట్ల పిచ్చయ్య, విజయవాడ	11—02
శ్రీ పుల్లిపూడి సత్యనారాయణమూర్తి, కాకినాడ	11—00
శ్రీ పుల్లిపూడి అప్పయ్య, కాకినాడ	11—00
శ్రీ సత్తి మునిరెడ్డి, తాళ్ళముదునూరు	5—05
శ్రీ పిన్నింటి తాపూడు, పర్లాకిమిడి.,	5—00
శ్రీ బి. సి. లక్ష్మణరావు, జుబ్బాయ	5—00
శ్రీ కె. ఎస్. ఎన్. రెడ్డి, కర్నూలు	5—00
శ్రీ సత్యవాయి అప్పలరాజు, అరట్లకట్ట	5—00
శ్రీ అజ్జరపు శేషగిరిరావు, రాజమండ్రి	5—00
శ్రీ బండి వెంకటేశ్వర్లు, అండ్ ఆనసూయమ్మ, అరెవెంపుల	5—00
శ్రీ జవపరెడ్డి సంజీవరావు, భీమునిపట్నం	5—00
శ్రీమతి కె. కృష్ణమ్మ, సింహాచలం	5—00
శ్రీ కర్రి స్వామిసంతులు, ఉల్లిభద్ర	5—00
శ్రీ సూరంపూడి వెంకటసుబ్బారావు, తాడేపల్లిగూడెం	5—00

రూ. 3—00 లు విరాళ మిచ్చినవారు :— దవ్వుల అక్కి, శ్రీ వెలగల రామారావుగార్లు.

రూ. 2—00 లు విరాళ మిచ్చినవారు :— వైకుంఠ శింగయ్య, పంగమూరి శేషయ్య, రామిసెట్టి శేషాద్రి,చిత్రాతుగవరాజు,టి.రాముదాసు.

రూ. 1—00 లు విరాళ మిచ్చినవారు :— బొడ్డపాటి కోటయ్య, బొడ్డపాటి వెంకయ్య, గుంగి వెంకటేశు, నర్రా వీరవెంకటరంగ, ఉండవల్లి సుబ్బారావు, నర్రా హోబులయ్య, మలాది చిన రంగయ్య, వలబోలు బాలకోటయ్య, బోడెంపూడి పిచ్చయ్య, మండపల్లి సుబ్బారావు, గ్రంధి గున్నయ్యశెట్టి, బొర్రా అలువులురావు, ఉడతల వీర వెంకట సత్యనారాయణమూర్తి, అక్కింతల సీతారామయ్య, కానాల లక్ష్మీరెడ్డి, తుపాకుల కృష్ణారెడ్డి, తిరుపతి తిరుమల వెంకటేశ్వరస్వామిగార్లు.

కంకిపాటి నాగభూషణం 0—50, గోర్ల పోచయ్య 0—97, గొట్టిపాటి విజయలక్ష్మి 0—97, దమ్ముల పాటి వెంకటసుబ్బమ్మ 0—47 వర్ల నేని సీతమ్మ 0—47, వర్లనేని లక్ష్మమ్మ 0—25, గంగినేని శ్రీహరినాయుడు 0—11, గంగినేని రాజేశ్వరి 0—09, గంగినేని శ్రీనివాసులు నాయుడు 0—05, ఆకి వలమాజిరావు 0—25.

నిన్నటి వరకు వసూలైన మొత్తం. 1,132,671—04

వెరశి: 1,32,811—39

ఉదయగిరి సమితి అధ్యక్షుని ఎన్నిక

నెల్లూరు, డిసెంబరు 29:— ఉదయగిరి పంచాయితీ సమితి అధ్యక్షుడుగా శ్రీ టి. వి. చలమారెడ్డి ఎన్నికైనారు. వీరికి 34 ఓట్లు వచ్చాయి. వీరితో పోటీచేసిన శ్రీ కృష్ణారెడ్డికి 16 వోట్లు వచ్చాయి.

ఇదివరలో సమితి అధ్యక్షుడుగా ఉండే శ్రీ కె. వి. సుబ్బారెడ్డి మీద విశ్వాసరాహిత్య తీర్మానాన్ని సమితి ఆమోదించడం ద్వారా తొలగించబడటంవల్ల ఈ ఎన్నిక జరిగింది. —పి. టి. ఐ.

కామవరపుకోటసమితి కృషి

కామవరపుకోట, డిసెంబరు 29:— ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య కామవరపుకోట పంచాయితీసమితి కార్యాలయము సందర్శించిరి. వారితోబాటు పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ ఎం. పల్లంరాజు గార్లు కూడా యున్నారు. మంత్రివర్యులను సమితి ఉపాధ్యక్షులు శ్రీ చెలికాని మాధవరావు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ జి. సి. హెచ్. రాధాకృష్ణ గార్లు ఆఫీసువద్ద ఆహ్వానించిరి. ముఖ్యమంత్రి సమితిలో జరుగుచున్న వివిధ కార్యకలాపములను తెలుసుకొని చాలాఆనందించిరి.

కాకినాడ నారవర్తకుల విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 29 :— శ్రీయుతులు బి.ఎస్. నారాయణరావు, డి. వి. రాఘవేంద్రరావు, సి. నాగయ్య నాయుడుగార్లు కాకినాడ నారవర్తకుల సంఘం తరపున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారికి, మద్రాసు ప్రభుత్వం వలె ఆంధ్ర ప్రభుత్వం కూడా నారవిూద అమ్మకం పన్ను తొలగించవలసిందిగా కోరుతూ, ఒక విజ్ఞప్తి సమర్పించారు. ముఖ్యమంత్రి తనచేతనయిన సహాయం చేస్తా నన్నారు.

ప్రసిద్ధ సంఘసేవకుని మృతి

ఈమని, డిశంబరు 24 :— సుప్రసిద్ధ సాంఘిక సేవకులు, విజ్ఞానవేత్త, కవులుగా ప్రసిద్ధి పొందిన శ్రీ పుతుంబాక సీతారామయ్య గారు వారి 76వ ఏట వారిస్వగ్రామమైన పెదపాలెం గ్రామంలో 20 రాత్రి మరణించారు. వీరు 1918 సం. లో హరిజన బాలుర విద్యాభ్యాసమునకై శ్రీ పానల్లటి హనుమంతురావుగారితో కలిసి పెదపాలెంగ్రామంలో కృష్ణాశ్రమం స్థాపించి, చాలకాలం దానిలో పనిచేశారు. పెదపాలెం గ్రామంలో గ్రంథాలయ స్థాపకులలో ప్రముఖపాత్ర వహించి దానిని ఆదర్శ గ్రంథాలయంగా తయారు చేయగలిగారు. వీరు తిరుప్పావైని తెనిగించారు. వీరు శ్రీ పుతుంబాక శ్రీరాములుగారి పినతండ్రి. వీరికి ఒక కుమార్తె, అయిదుగురు కుమారులుకలరు. వీరి అంత్య క్రియలకు గ్రామంలోని హరిజనులతో అన్ని కులాలవారు హాజరై అశ్రుతర్పణ గావించారు.

ప్రముఖవర్తకుని మరణం

కాకినాడ, డిసెంబరు 29 :— వాణిజ్య ప్రముఖులు శ్రీ బచ్చు సుబ్బారావు ఈ నెల 22 తవ 85 వ యేట తెల్లవారురూమున మరణించారు. శ్రీ సుబ్బారావు వదాన్యులు. ఇదివరలోఆనేకసంస్థలకుఅధ్యక్షులుగాపని చేశారు.

బక్కమంతులగూడెం

చవుటపల్లి శివారు బక్కమంతుల గూడెములో శ్రీ బోగాల వీరారెడ్డిచే శంకుస్థాపనము పాఠశాల భవనమునకు శంకుస్థాపన జరుపబడినది. స్కూలు పిల్లలు, గ్రామస్థులచే వాద్యములతో బ్రహ్మాండముగు పూరేగింపు జరుపబడినది. తరువాత బహిరంగసభ శ్రీ బోగాల వీరారెడ్డి, అధ్యక్షతనజరిగినది. శ్రీయుతులువీరంరెడ్డి, నర్సిరెడ్డి, అధ్యక్షతన జరిగినది. శ్రీ యుతులు వేరంరెడ్డి నర్సిరెడ్డి, రుక్మారావుగారలు శాయశక్తులా చందాలు వసూలుచేసి, యువ్వలేనివారు శ్రమదానముగా కాయకష్టముచేసి భవన నిర్మాణము పని ఆరంభించుటకై ఉద్బోధించిరి. అప్పటికప్పుడే గ్రామ ప్రముఖులచే వెయ్యి రూపాయల వరకు చందాలు వేయబడి, వసూలు ఆరంభించబడినది. వయోజన విద్యాకేంద్రము స్థాపించబడినది. స్కూలుమాస్టరు చెన్నారావు వెంకటేశ్వరరావు కృతజ్ఞతలతో సభముగిసినది.

ఆలేరు

ఆలేరు సెకండరీ పాఠశాల నిర్మాతయగు శ్రీ కె. రామచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు నార్కటపల్లి ఉప విద్యాశాఖాధికారిగా బదిలీ ఆయి వెళ్ళు సందర్భమున పాఠశాల ఆధ్యాపకులు మరియు విద్యార్థులు వారిని ఘనముగా సత్కరించిరి.

ఈ సమావేశములో పలువురు అధ్యాపకులు విద్యార్థులును వారు స్థానిక పాఠశాలకు చేసిన అమూల్యమైన సేవ విద్యార్థుల భక్తి విశ్వాసముల చూరగొన్నదని నుడివిరి. నూతనాగతులు శ్రీ శ్రీధరరావు ప్రధానోపాధ్యాయులు వక్కాణించుచు శ్రీ రామచంద్రారెడ్డిగారిని ఆదర్శముగా పెట్టుకొని, వారి వలె శాయశక్తులా పాఠశాల, మరియు విద్యార్థుల అభివృద్ధికై శ్రమించగలనని ప్రమాణ స్వీకారము చేసిరి.

తదుపరి టీచర్స్‌క్లబ్ కార్యదర్శి కృతజ్ఞతలు తేనేటివిందుతో సమావేశము పూర్తియైనది.

బందరు

ప్రమోషన్‌విూద, బదలీ ఆయి వెళ్లచున్న బందరు డివిజన్ పోస్టలు సూపరింటెండెంటు శ్రీ ఎస్. యం. లాల్ గార్కి వీడ్కోలును వారి స్థానే వచ్చిన సూపరింటెండెంటు శ్రీ వి. వేణుగోపాల్‌నాయుడుకు స్వాగతమును చెప్పుట ఇటీవల బందరు పెద్ద పోస్టాఫీసులో బోను పోస్టు అండ్ టెలిగ్రాఫ్‌క్లబ్ యాజమాన్యాన సభ జరిగెను. తేనేటివిందు అనంతరం జరిగిన సభకు జిల్లా ఛేంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షులు శ్రీ మద్దూరి శేషాచలం ఆధ్యక్షత వహించారు.

అధ్యక్షులును, శ్రీయుతులు వై. కోటేశ్వరరావు, పోస్టుమాస్టరు, టి సత్యనారాయణమూర్తి,రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ కృష్ణ అయ్యంగారు,సూపరింటెండెంటు ఆఫీసు హెడ్‌క్లార్కు, శ్రీ బి. బ్రహ్మాజీరావు అసిస్టెంటు సూపరింటెండెంటుగారు ప్రధానాతిథు లిద్దరినీ ప్రశంసిస్తూ ప్రసంగించిరి. క్లబ్ కార్యదర్శి శ్రీ ముట్నూరి సీతారామారావుగారి వీడ్కోలుస్వాగతపత్రాలనుచదివిరి.

మెటుపల్లి

గంభీరంపురం తా.. మెటుపల్లిలో యువజన సంఘ ప్రారంభోత్సవము శ్రీయుత వెంకటరామారావు బి.డి.ఓ కొరుట్ల గారిచే జరుపబడినది. ఇట్టి యువజన సంఘములో (70) మంది సభ్యులు గలరు. ఈ సభ్యులలో శ్రీ యస్. నర్సింహారావు అధ్యక్షుడు. ఉపాధ్యక్షుడు శ్రీ జె. రాములు. కార్యదర్శి శ్రీ పి. అంబయ్యగార్లు ఎన్నుకొనబడిరి. ఈసందర్భములోనే (20) మంది బడి విద్యార్థులకుమధ్యాహ్న భోజనసౌకర్యములు ఏర్పరచబడినవి.

చిడిపి

కొవ్వూరు తాలూకా చిడిపి గ్రామంలో బ్రాంచి పోస్టాఫీసు తెరుచబడింది. పోస్టలు ఇన్‌స్పెక్టరు జె. రామచంద్రరావు ప్రారంభోత్సవము సల్పిరి. గ్రామ కర్ణం శ్రీ పర్వ వెంకటాచలం పోస్టుమాస్టరుగా నియమింపబడిరి. ఈ సందర్భంలో అల్పాహారవిందు చేయబడినది.

వరంగల్

వరంగల్లు ఆజంజాహి మిల్లు మజ్దూర్ల సంఘం యొక్క ఎన్నికల సర్వసభ్య సమావేశం శ్రీ దేవులపల్లి దామోదర్‌రావుగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ పులి అంజయ్యగారు నూతన సంవత్సరమునకుగాను అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. శ్రీయుతులు మహమూదల్లాబేగ్, యం. యల్. కాంతారావు, డి.యస్.ఆర్.ఎ. ప్రసాదరావు, జి. నర్సింహం మరియు జె. సుబ్రహ్మణ్యం గారలు ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శి, సహాయకార్యదర్శి, ప్రచారక కార్యదర్శి మరియు కోశాధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

శ్రీయుతులు: ఎ. సూర్యనారాయణ, యల్. యస్.ఆర్. ఆంజనేయులు, జె. కృష్ణమూర్తి, పి.బి.వి. శర్మ మరియు చార్లెస్ గారలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

కాకినాడకు మత్స్యశాఖ అధికార్ల రాక

వివిధసంస్థల పరిశీలన

కాకినాడ, డిసెంబరు 29:— కేంద్ర ప్రభుత్వ మత్స్య సలహాదారు శ్రీ త. చిదంబరం, ఒరిస్సా ప్రభుత్వ మత్స్యశాఖాధికారి శ్రీ జి. ఎస్. మిత్రా, ఆంధ్రప్రదేశ్ మత్స్య శాఖాధికారి శ్రీ వి.జాన్‌గార్లు ఆంధ్రప్రదేశ్‌లో సముద్రంలో చేపలవేట కార్యక్రమాల అభివృద్ధిని పరిశీలించారు. ఇటీవల మత్స్యశాఖకు బదిలీ చేయబడిన 'డ్రైడాక్'ను వారు పరిశీలించారు.

ఇక్కడ చేపలను పట్టేందుకు ఉపయోగించే బోట్ల నిర్మాణం, షార్క్‌లివర్ ఆయిల్ నిల్వ చేయడం, పెప్టోన్ తయారీ మొదలైన కార్యక్రమాలకు సంబంధించిన ఒక బృహత్తర ప్రణాళికను అమలు చేయాలని ఒక ఆలోచన వుంది.

వీరు బోట్ల నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అసిస్టెంట్ డైరెక్టరు వి. ఎస్. దేవర, ఇన్‌స్పెక్టరు శ్రీ వి. ఆర్. శాస్త్రి గార్లు స్వాగతం చెప్పారు.

ఒరిస్సా మత్స్య శాఖాధికారి ఇక్కడ జరుగుచున్న పనికి సంతోషం ప్రకటించారు.

వారు స్థానిక మత్స్య శిక్షణ సంస్థను సందర్శించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. నాగరాజరావు స్వాగతం చెప్పి వివిధశాఖలను వివరించారు. మెరిన్‌బైలాజికల్ అసోసియేషన్‌వారు అతిథులకు విందు చేశారు. శ్రీ మిత్ర, ఒరిస్సాలో మత్స్య పరిశోధనలు, చిలక సరస్సులో చేపలవేటలపై ప్రసంగించారు.

గణపవరంలో మంత్రులచే శంకుస్థాపనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నిడదవోలు, డిసెంబరు 29:— ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు,ఆబ్కారిశాఖామంత్రి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజుగార్లు తమ పశ్చిమ గోదావరిజిల్లా పర్యటనలో 24 న గణపవరం గ్రామానికి వచ్చారు. కవితా సంస్థాన్ లో శ్రీ జగజ్జననీ మిషన్ తరఃపున శ్రీ వేదాంతకవి, భద్రిరాజుగార్లు మంత్రులకు స్వాగత మిచ్చిరి. శ్రీ వేదాంతకవి మంత్రులను పద్యరత్నములతో ఆశీర్వదించారు.

తర్వాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజుగారు పంచాయితీ బోర్డు భవనానికి శంకుస్థాపన చేశారు. ఇది 30 వేల రూపాయలతో కట్టనున్నారు. మరొక 30 వేల రూ.ల ఖర్చుతో కట్టనున్న గణపవరం పాటరు వర్క్సుకు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రారంభోత్సవము చేశారు. పిమ్మట ఒక లక్షరూపాయల ఖర్చుతో నిర్మింపబడనున్న పంచాయితీ సమితి సకలార్థసాధక భవనానికి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు పునాది రాయిని ప్రతిష్ఠాపన చేశారు.

పిమ్మట సకలార్థసాధక పంచాయితీ సమితి కార్యాలయం ఆవరణలో సమితి అధ్యక్షులు శ్రీ చింతలపాటి సీతారామ వరప్రసాదమూర్తి రాజు గారు మంత్రులు ముగ్గురకు స్వాగత పత్రము లను రజిత పేటికలలో పెట్టి సమర్పించారు. మంత్రులతోకూడా పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసుకార్యదర్శి శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు, గోపాలపురం పంచాయితీ సమితి శ్రీ గెడా రఘునాయకులు, శ్రీ కృష్ణావతారం, శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు,శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగార్లు కలరు.పంచాయితీ సమితి ఆధ్వర్యమున మేళా ఉత్సవములు ఏర్పాటు చేయబడినవి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు యిలా అన్నారు :

సాంద్రవ్యవసాయపథకంవల్ల ఎక్కువ ప్రయోజనం ప్రజలకు కలుగగలదు. పేదలసమస్యలన్నీ పరిష్కరించుచున్నాము. బంజరులకు పట్టాలివ్వ మన్నాము. ప్రభుత్వ సహాయం అందరికీ అంది, సుఖపడాలని మేము కోరుకుంటున్నాము. మూర్తిరాజుగారు తన నియోజకవర్గంలో చేస్తున్న హరిజనాభివృద్ధి కార్యక్రమాలను ఫిల్ముతీసి యీ ద్వారతదేశానికే తెలియజేయాలని శ్రీ గోపాలరెడ్డిగారు నాతో అన్నారు. శ్రీ మూర్తిరాజుగారు ప్రసిద్ధ ప్రజా సేవకులు. వారికి నా అభివందనములు."

శ్రీమల్లిపూడి పళ్ళంరాజుగారుమాట్లాడుతూ యిలా అన్నారు :

"కాంగ్రెసు సంస్థలో యిప్పుడున్న నాయకులు సమైక్యతతో సందేశంయివ్వక పోవటంవల్ల ప్రజలలో యిబ్బంది కలుగుతున్నది. గాంధీ, నెహ్రూ అనుతలుచుకుని,సమైక్యతతో పనిచేసి, కాంగ్రెసు గౌరవం కాపాడగోరుతాను. పాతచరిత్రను పఠించడానికే నన్ను కాంగ్రెసు అధ్యక్షుడు చేశారు. వచ్చే ఎన్నికలలో మీ వోట్లు కాంగ్రెసుకే యిచ్చి జయం చేకూర్చగోరుతాను."

మంత్రి శ్రీ అల్లూరి యిలా అన్నారు : శ్రీ మూర్తిరాజుగారు అందరికీ సేవచేశారు. ఈ ఆదర్శకృషి భారతదేశ మంతా వ్యాప్తిస్తే, గాంధీజీ కలలు నిజమవుతాయి.

పంచాయితీ సమితి ఉపాధ్యక్షుల వందనములతో సభ ముగిసింది.

నీరుకొండలో దొంగతనం

(మన విలేఖరి)

మంగళగిరి, డిసెంబరు 26 :— ఇక్కడకు సమీపమున గల నీరుకొండ గ్రామములో ముప్పవరపు రోశయ్యగారి యింటిలో దొంగలుపడి, బంగారువెండినగలు,డబ్బు మొత్తం రు. 800 దాకా అపహరించారని తెలియజేయబడింది. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

స్థానిక వార్తలు

శివకామసుందరీ నటరాజస్వామి వార్ల కళ్యాణోత్సవాలు

విజయవాడ, డిసెంబరు 29:— విజయవాడ యింద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ నటరాజస్వామివారి ఆలయమందు 30 డిసెంబరు 1960 నుండి ది 2 వ జనవరి 61 వరకు నటరాజస్వామివారి కళ్యాణ ఆరుద్ర మహోత్సవములు జరుగును. జనవరి 1 వ రాత్రి 2 గంటలు మొదలు ఉదయం 5 గం. వరకు స్వామివారి అభిషేకాలు జరుగును.

టైర్ల సరఫరా సమస్య

విజయవాడ, డిసెంబర్ 28 :— కృష్ణాజిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్ యజమానుల సంఘ కార్యదర్శి శ్రీ సూరపనేని శివాజీరావు యిలా ప్రకటిస్తున్నారు : ఇటీవల విజయవాడలో స్థాపించిన టైరు డీలర్సు సిండికేట్ ద్వారా జరుగుచున్న టైర్ల పంపిణీ సక్రమమైన పద్ధతిలో నడుచుచున్ననూ, విజయవాడ టైర్ డీలర్సుకే తగినన్ని టైర్లు సప్లయి కాకుండుటచే మాకు సరియైన ప్రయోజనము కల్గుటలేదు. కాన టైరు కంపెనీలవారు, విజయవాడ లారీల సంఖ్యను గమనించి వారి అవసరములకు తగినట్లు వారికి కావలసిన టైర్లు విరివిగా అందజేసి తగు సహాయము చేయవలసినదిగా, టైరు కంపెనీలలో, ఆ విధముగా నిర్ణయించవలసినదిగా గవర్నమెంటును కోరుచున్నాము.

తాడేపల్లిగూడెం మార్కెట్ స్థితి

తాడేపల్లిగూడెం, డిశంబరు 26 :— ఈ వారంలో 60 వ్యాగన్లు (వయా) జె. టి. జె. కేరళకు సప్లయి చేయుబడినవి. మైసూరు రాష్ట్రానికి ఖాళీవ్యాగన్లు సప్లయి చేయుటంలేదు. ఇంకా 1240 యిండెంట్లు రిజిష్టరు చేయుబడి వున్నవి. మదరాసు రాష్ట్రంలోని సేలం, తిరుపూరు, ఈరోడ్, కోయంబత్తూరు, మధుర, వగైరా వర్తకులు ఖరీదుచేసిన ధాన్యం, బియ్యం రవాణాకాక నిలిచిపోయినవి.

ఈవారంలో 25,000 బెల్లంబుట్లు మార్కెటుకు వచ్చినవి. ధనియాలు గతవారం కన్నపుట్టికి రు. 15—తరుగింది. తెలకపిండి గతవారంకన్నా (500 సౌనులు) రు 30 లు పెరిగింది మిగతాసరకులధరలు స్థిరంగా వున్నవి.

ఆదివారంరేట్లు: ధాన్యం: బసంగి రు 23, అక్కుళ్ళు (కొత్తవి) రు 23—25, పాతవి రు 27, నన్నకృష్ణకాటుకలు (కొత్తవి) రు. 24—75, పాతవి రు 28—50, బంగారుతీగలు రు 28—75, (ఏగుమతి) బసంగి రు 26, అక్కుళ్ళు (కొత్తవి) రు 26—25, నన్నకృష్ణ కాటుకలు (కొత్తవి) రు 27—75.

పచ్చిబియ్యం: (స్థానికంగా) బసంగి రు 35, అక్కుళ్ళు (కొత్తవి) రు 35—50 (పాతవి) రు 40—50 నుండి 41, నన్నకృష్ణకాటుకలు (కొత్తవి) రు 38—50 (పాతవి) రు 44. (ఎగుమతి) బసంగి రు 38 అక్కుళ్ళు (కొత్తవి) రు 38—25 (పాతవి) 43—50 నన్నకృష్ణకాటుకలు (కొత్తవి) రు 42, (పాతవి) రు. 46—50, బంగారుతీగలు రు 46.

ఉప్పుడుబియ్యం: బసంగి రు 37—25, అక్కుళ్ళు (కొత్తవి) రు 37—50, నన్నకృష్ణకాటుకలు రు 39 (కొత్తవి)

ఇతరాలు: కందులు (200 కుంచములు) రు 330, పులవలు రు 360 (కొత్తవి), పాతవి రు 325, ధనియాలు రు 325, కుంకుళ్లు రు 340, శనగలు రు 400, మినుములు (24 కుంచములు) రు 46 నుండి 48, పెసలు రు 45 నుండి 46, శనగపప్పు (202 పా) రు 50.

బెల్లం (3 మళ్లుబుట్ట) రు 12 నుండి 14, ఎండుమిర్చి (మణుగు) రు 15 నుండి 20, చింతపండు రు 2—50 నుండి 6, వేరుశనగనూనె (మణుగు) రు 22—75, వేరుశనగపిండి (సంచికాక) రు 25, ఉత్తరపోట్లనుంచి దిగుమతి కాబడినది రు 23 (సంచితో), తెలకపిండి (500 సౌనులు) రు 150, ఉల్లిపాయలు (పెద్దవి 20 మళ్లు) రు 60, చిన్నవి రు 57—50.

విజయవాడలో క్రిస్మస్ పండుగ

విజయవాడ, డిశంబరు 29 :— సత్యనారాయణపురం రైల్వే కాలనీలో క్రిస్మస్ పండుగ వేడుక ఉత్సవం శ్రీ జి. శాస్త్రి అధ్యక్షతన అతివైభవంగా జరిగింది. శ్రీ పూర్ణచంద్ క్రిస్మస్ సందేశం చదివారు. శ్రీ గుంటూరు యోహాన్ భాగవతార్ రాత్రిపూట 'క్రీస్తు జన్మ దినోత్సవం' కాలక్షేపం చెప్పారు.

బార్ కౌన్సిల్ పరీక్షలు

హైదరాబాద్, డిశంబరు 29:— ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పి. వి. రమణరావు ఇలా వ్రాస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పరీక్షలు హైదరాబాద్‌లో మార్చి 1961 లో జరుగును దరఖాస్తు ఫారము ఆఫీసునుంచి పొందవచ్చును. పరీక్ష రుసుము రు. 25— లు స్టేట్‌బ్యాంకులో బార్ కౌన్సిల్, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పేర జమకట్టి చలానాతో దరఖాస్తులు కార్యదర్శికి ది 15—1—1961 లోపుగా చేరునట్లు పంపవలెను. ఆ తర్వాత విలంబ శుల్కం రు. 5— లతో ది 25—1—1961 స్టేట్ బ్యాంకులో రుసుం చెల్లించిన దరఖాస్తులుకూడ అంగీకరిస్తారు. ఇతర వివరాలు ఒక రూపాయి చెల్లించినచో బార్ కౌన్సిల్ ఆఫీసునుంచి పొందవచ్చును.

డోర్నకల్ మహిళల వినోదయాత్ర

మహబూబాబాద్, డిసెంబరు 30 :— డోర్నకల్లు మహిళా మండలికి చెందిన ఎనిమిది మంది సభ్యురాండ్రు ముఖ్య సేవిక, గ్రామసేవిక ,పంచాయితీ సభ్యులు వెంటరాగా, హైదరాబాదు, బెంగుళూరు, మైసూరు, మద్రాసు, నగరాలకు వినోద, వైజ్ఞానిక యాత్ర వెళ్ళి తిరిగి వచ్చారు. మద్రాసులో వీరు ఆంధ్ర మహిళా సభను దర్శించారు. మహబూబాబాద్ పంచాయితీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు 300 రూపాయలు వీరికి మంజూరు చేశారు.

ప్రజామత

ఆంధ్ర ప్రజాభిమత దర్పణమైన యుజ్జ్వల జాతీయ వారపత్రిక

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పక్షముల నిజస్వరూపాన్ని గూర్చి నిష్పక్షిక విమర్శలను చేయుచు, ఆంధ్ర ప్రజానీకాన్ని అపమార్గంలో పడనీయకుండా హెచ్చరించుచు, క్రమమైన అభ్యుదయ మార్గంలో నడిపించడమే మా పత్రిక యొక్క ముఖ్యాదర్శము.

అందరి హృదయాలను రంజింపజేయు రాజకీయ, సాంఘిక, సారస్వత, ఆర్థిక, వైజ్ఞానిక విషయములతోను, ఆకర్షణీయమైన కథలూ,"పేరంటాలు" "గుజ్జనగూళ్ళు", "తెర — తారలు" మొదలైన వివిధ శీర్షికలతోను వ్యంగ్య చిత్రాలతోనూ విరాజిల్లుతూ వారం వారం ఆంధ్ర ప్రజానీకాన్ని అలరింప జేస్తున్న యుజ్జ్వల జాతీయ తెలుగు వారపత్రిక ఆంధ్రప్రదేశ్‌లో నిదియొక్కటియే యని ఘంటాపథముగ తెలుపుటకు గర్వించుచున్నాము.

మా నిబంధలను అంగీకరించువారు. ఏజంటు లేనిచోట్ల మా ఏజంటుగా నుండగోరుచున్నాము.

వివరములకు :

డెవలప్‌మెంటు శాఖ, ప్రజామత కార్యాలయం,
బసవనగుడి .... బెంగుళూరు-4.

MP.PT/1.

స్టాకిస్టులు: శ్రీదుర్గా డ్రగ్‌స్టోర్స్, గాంధీనగర్, విజయవాడ—2, ఫోన్: (1063)



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

పని పేరు :— గుంటూరు మెడికల్ కాలేజీలో ఆదనపు భవనములు కట్టుట —

యీ దిగువ నుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు, యల్. యస్. ఫారములో శ్రీ విజయవాడ సర్కిలు సూపరింటెండింగుయింజనీరు వారిచే వారి ఆఫీసులో ది. 1—2—1961 తేదీ సాయంత్రము 4—00 గంటలవరకూ తీసుకొనబడును. మిగతా వివరములకు శ్రీ సూపరింటెండింగు యింజనీరు వారికి దరఖాస్తు పెట్టుకోనవలెను.

పని పేరు.	టెండరు ఫారము ఖరీదు.	ప్రథమ ధరావతు	ఆదనపు ధరావతు.
1. నూటయాభైమంది విద్యార్థుల కొరకు ఆదనపు విశ్రాంతి భవనము కట్టుట.	రు. న.పై. 10—20	రు. 10,000	రు.
2. భోజన సదుపాయములకు ఆదనముగా భవనము కట్టుట.	10—20		
3. నూరుమంది విద్యార్థినుల కొరకు ఆదనముగా విశ్రాంతి భవనము కట్టుట.			

ష. రా :— పై నుదహరించిన పనులు 21—1—1961.

క్రీడా లోకం:

పాకిస్తాన్ జట్టుచే 6 వికెట్లకు 201 పరుగులు

కలకత్తా టెస్ట్ ప్రారంభం: ఇమితాజ్ అహమ్మద్ ఆదిలోనే అవుట్

కలకత్తా, డిసెంబర్ 30.—

కలకత్తా ఈడెన్ గార్డెన్స్‌లో నేటి ఉదయం 10 గంటలకు ఇండియా-పాకిస్తాన్ జట్ల మధ్య మూడవ టెస్ట్‌పోటీ ప్రారంభ మయింది. మిగతా రెండు టెస్ట్ పోటీలలో మాదిరి పాకిస్తాన్ కెప్టెన్ ఫజల్ అహమ్మద్ ఈ సారికూడా టాస్ గెల్చుకోవడంతో పాకిస్తాన్ ఆటగాళ్లే ముందు బ్యాటింగ్ ప్రారంభించారు.

నేడు ఆట పూర్తిఅయ్యే వేళకు 6 వికెట్ల నష్టంతో పాకిస్తాన్ 201 పరుగులు చేసింది. ఇమితాజ్ అహమ్మద్ ఇంనింగ్సు ఆట ఆరంభంలోనే అవుటయిపోయాడు.

పాకిస్తాన్ జట్టులో ఉపాధి ఆలీముద్దీన్ స్థానే శరీస్ట్రెసర్ ఇంతెకాబ్ ఆలమ్ నియమింపబడడం తప్పించి ఇతర మార్పులేవీ జరుగలేదు. మొతా వారంతా కాన్పూర్ టెస్ట్‌లో పాల్గొన్నవారే.

ఇండియా జట్టులో కూడా ఇదివరకటికి ఒకే ఒకటిటే మార్పు జరిగింది. స్పిన్నర్ మధుసూదన్ స్థానే మీడియమ్ ఫాస్ట్ బౌలర్ సురేంద్రనాథ్ నియమింపబడ్డాడు. ఎడమచేతి బ్యాట్స్‌మన్ మిల్కాసింగ్‌ను కూడా కలకత్తా టెస్ట్ టీమ్‌లో చేర్చుకోవడానికి యోచనలు జరిగాయి గాని అతడు స్వస్థతగా లేనందువల్ల ఇతర మార్పులేమీ జరుగలేదు.

రెండు జట్లలోని ఆటగాళ్ల పేర్లు, పాకిస్తాన్: హనీఫ్ మహమ్మద్, ఇమితాజ్ అహమ్మద్, (వికెట్ కీపర్), సయీద్ అహమ్మద్, జవేద్ బర్కీ, వాలిస్ మతియాస్, ఇంతెకాబ్ ఆలమ్, ముష్తాక్ మహమ్మద్, నసీముల్ ఘనీ, హసీబ్ అషాన్, ఫజల్ అహమ్మద్ (కెప్టెన్), మహమ్మద్ హుస్సేన్, ఖాజాబట్ (12వ ఆటగాడు.)

ఇండియాజట్టు: ఎన్. జె. కంట్రాక్టర్ (కెప్టెన్), ఎమ్. ఎల్. జయసింహ, ఎ. ఎ. బేగ్, వి. ఎల్. మంజ్రేకర్, పి. ఆర్. ఉమ్రిగర్, సి. జి. బోర్డే, ఆర్. జి. నడకర్ణి, ఆర్. బి. దేశాయి ఎన్. ఎస్. తమ్హానే (వికెట్ కీపర్), ఎస్. పి. గుప్తే, సురేంద్రనాథ్, ఆర్. ఎస్. శుక్లా (12వ ఆటగాడు)

అంపైర్లు: ఎన్. డి. గంగూలీ, ఎస్. కె. రాయ్.

ఉదయం పదిగంటలకైనా ఆట ప్రారంభమయేసరికి జనసందోహంతో స్టేడియం పూర్తిగా నిండిపోలేదు. ఆకాశం మేఘావృతమై ఉండి వాతావరణం బరువుగా, మందకొడిగా ఉంది. సూర్య కిరణాలు అప్పుడప్పుడూ నేలపైన పడుతున్నాయి.

మొదట హనీఫ్ మహమ్మద్, ఇమితాజ్ అహమ్మద్ బ్యాటింగ్ ప్రారంభించారు. పెవిలియన్ వారికి ఎదురుగా ఉత్తరం దిక్కున కొత్త చివర మీడియమ్ ఫాస్ట్ బౌలర్ దేశాయి, దక్షిణం దిక్కున సురేంద్రనాథ్ నిల్చున్నారు. హనీఫ్ గాని, ఇమితాజ్‌గాని మొదట్లో ఏవిధమైన ఇబ్బందికి లోనైనట్లు కనుపడకుండా నెమ్మదిగానే బ్యాటింగు ప్రారంభించారు.

సురేంద్రనాథ్ బౌలింగ్ మొదట్లో అంత ప్రకమంగా సాగలేదు. ఒక కంట్రోల్ లేకుండా ఇష్టం వచ్చిన రీతిలో అతడు బౌలింగు సాగించాడు. కాని క్రమేణా ఒకదారికొచ్చి మిగతా 90 నిమిషాల్లో బౌలింగులో తన ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకుల్ని ఆశ్చర్యంలో ముంచివేశాడు. నిరావేశంతో బ్యాటింగు ప్రారంభించిన ఇమితాజ్ అహమ్మద్ 9 పరుగులు దాటకుండానే సురేంద్రనాథ్ బౌలింగ్ ధాటిని తట్టుకోలేక దాదాపు 30 నిమిషాల్లో ఔటైపోయాడు. నిజానికి ఒక సందర్భంలో హనీఫ్ కూడా ఎడిపోయినవాడే. బంతిని వికెట్ దగ్గరికి తీయడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో దేశాయి అతన్ని ఔట్ చేయడానికి ప్రయత్నించాడు. గాని అదృష్టం కలిసిరాలేదు. కాకపోతే బ్యాటింగు పొడుగునా హనీఫ్‌ను అతడు అనేకసార్లు చిక్కుల్లో పెట్టాడు.

ఆటముగిసినవేళకు స్కోర్

పాకిస్తాన్ నేటి ఇన్నింగ్సు: హనీఫ్ మహమ్మద్ 56, ఇమ్తియాజ్ అహమ్మద్ 9, సయీద్ అహమ్మద్ 41, జావెద్ బర్కీ 48, వాలిస్ మాతియాస్ 8, ముష్తాక్ మహమ్మద్ (అవుట్ కాలేదు) 28, నసీముల్ ఘని 0, ఇంతెకాబ్ ఆలమ్ (అవుట్ కాలేదు) 3, ఎక్స్ట్రాలు (బైస్ 2, లెగ్‌బైస్ 6) 8, మొత్తం ఆరువికెట్ల నష్టానికి 201 పరుగులు

బౌలింగు వివరాలు. దేశాయి 25—70—2, సురేంద్రనాథ్ 33—14—67—3, ఉమ్రిగర్ 5—2—9—0, గుప్తే 16—[illegible]—30—0, బోర్డే 5—10—1.

'టీ' స్కోర్ వివరాలు

తేనీటి విరామసమయానికి 4 వికెట్ల నష్టంతో 167 పరుగులు చేశారు.

లంచ్ స్కోర్

లంచ్ స్కోర్ వివరాలు పాకిస్తాన్ జట్టు ఒక వికెట్ నష్టానికి 74 పరుగులు, ఇమితాజ్ అహమ్మద్ (అవుట్) 9, హనీఫ్ మహమ్మద్ 32, సయీద్ అహమ్మద్ 31, ఎక్స్ట్రాస్ 2 వికెట్ల పతనం 1—12

బౌలింగ్ వివరాలు: ఆర్ దేశాయి 11—2—9—0, సురేంద్రనాథ్ 13—6—24—1, ఉమ్రిగర్ 5—3—9—0, ఎస్. గుప్తే 4—1—10—0.

రాజమండ్రి టెన్నిస్

రాజమండ్రి, డిసెంబరు 28.— హిందూ సమాజ్ టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో శ్రీ కె. వి. రాధారమణరావు శ్రీ కె వి. సత్యనారాయణ గారిని ఓడించారు. మొదటి సెట్ ఓడిపోయిన తర్వాత శ్రీ సత్యనారాయణ ఆటనుంచి విరమించుకొన్నారు. నేటి రెండు గేమ్స్‌లో, గెలుపు ఆయనదే (6—1, 6—1) మూడవ సెట్ శ్రీ రాధారమణరావు (7—5) గెల్చుకున్నారు.

డిసెంబర్ 27 వ తేది సాయంత్రం జరిగిన మ్యాచ్ ఫైనల్‌తో విశాఖపట్నం స్టేట్ ... చెందిన శ్రీ ఎ. వి. ... ఆటగాడు నాగొజేవాసును ఓడించారు.

మన ఉక్కు ఎగుమతులకు త్వరలో హెచ్చు అవకాశాలు

ఈ ఏడు 11.5 మిలియన్ల విదేశ మారక ద్రవ్యం లభించగలదని మంత్రి స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 30—

కేంద్రమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్, నిన్న యిక్కడ ఉక్కు, ఇనుము సలహా మండలి ద్వితీయ సమావేశంలో మాట్లాడుతూ, ప్రస్తుతం ఉక్కుకు ఏర్పడిన కొరత త్వరలోనే తొలగిపోతుందని, క్రమక్రమంగా ఉక్కు సరఫరాపై వున్న కంట్రోలు, ఇంకా పూర్తిగా పోగలదని, ఈ ఏడు 2.2 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి కాగలదని, 1961 నాటికి భారతదేశం ఇతర దేశాలకు ఉక్కును హెచ్చుగా ఎగుమతి చేయగల దశకు చేరుకోగలదని అన్నారు.

ప్రస్తుతం వివిధరకాల ఉక్కు, దేశంలో ఎలా గొట్టాలు తదితరాలు సరిపడినంతగా దొరుకుతున్నాయని, ఉక్కు షీట్లు, స్ట్రక్చరల్ స్టీలు మిగిలిన రకాలపై కంట్రోల్ ... దిగుమతి చేయబడిందని ఆయన అన్నారు. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఉక్కు ఉత్పత్తి అభివృద్ధి అయినదని ఈ కాలంలో ఒక 100 కోట్ల రూపాయలు విదేశమారక ద్రవ్యం మిగలగలదని ఆయన చెప్పారు.

1960 లో 3.2 మిలియన్ల టన్నుల శుద్ధి చేయబడిన ఉక్కు, ఒక మిలియన్ టన్నుల దుక్క ఇనుము ఉత్పత్తి అయినదని, ఇంతవరకు అంతటంతగా ఉత్పత్తి ఇదివరకు ఎప్పుడూ జరగలేదని ఆయన తెలియ చేశారు. ఇప్పటికిప్పుడే 300 వేల టన్నుల పిగ్ ఐరన్ శుద్ధి అయిన ఉక్కును ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి ఒప్పందం కుదిరిందని దీనివల్ల 115 మిలియన్ల విదేశ మారక ద్రవ్యం వస్తుందని, ఆయన అన్నారు.

బొగ్గు ఉత్పత్తి కూడా పెరిగి పరిస్థితి మెరుగైందని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పుతూ, సంఘ సభ్యుడు టాటా సంస్థకు చెందిన శ్రీ నానావతి, పరిశ్రమదారులకు బొగ్గు సప్లయ్ చేయడానికి పరిశ్రమదారులకు బొగ్గు సప్లయ్ చేయడానికి రైల్వే సౌకర్యాలు చాలినంతగా లేవన్నారు రైల్వే శాఖకు ఇబ్బందులు చాలావున్నవని, వాటిని మండలి సభ్యులు గుర్తించాలని మంత్రి సమాధానం చెప్పారు. ఫ్యాక్టరీలకు సప్లయ్ చేస్తున్న ముడిపదార్థాలు తాలు నాసిరకంగా వుంటున్నాయని సభ్యులు తెలియచేశారు. టాటా సంస్థకు సప్లయ్ చేస్తున్న బొగ్గులో నేటికి 25 వంతు అది పైగా రాతిరాని ఒట్టి చెత్త వుంటున్నదని శ్రీ నానావతి ఎరుకపరిచారు.

జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు

రైల్వే ఆటగాళ్ళను ఆంధ్రజట్టు ముప్పుతిప్పలుపెట్టిన వైనం

మద్రాస్, డిసెంబర్ 30— 10వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్నటిదినం ఆయా జట్లమధ్య 24 'మ్యాచ్'లు నిర్వహించబడ్డాయి.

ఉదయంపూట బొంబాయి, ఢిల్లీ జట్ల మధ్య జరిగిన పోటీ ఎంతో తీవ్రస్థాయిలోసాగి ప్రేక్షకులకు అనేకవిధాల రక్తికట్టించింది బొంబాయి ఆటగాళ్ళు దెబ్బకుదెబ్బ తీస్తున్న ధోరణిలో ఆడి 16—14, 15—13 పాయింట్లతో ఢిల్లీజట్టును ఓడించారు.

సాయంత్రం నిర్వహించబడిన పోటీలలో ఆంధ్ర, రైల్వే జట్లమధ్య జరిగిన పోటీ ప్రేక్షకులను ఎంతో ఆకర్షించింది ఛాంపియన్‌షిప్ టైటిల్‌కు ప్రధాన పోటీదార్లైన రైల్వే జట్టును ఆంధ్ర ఆటగాళ్ళు ముప్పుతిప్పలు పెట్టారు ఓడిపోయేదాకా ఆట సాగుతున్నంతసేపు ప్రేక్షకుల చప్పట్లన్నీ వారికే లభించాయి.

ఉస్మానియాపై మద్రాస్ గెలుపు

హైదరాబాదు, డిసెంబర్ 30 — దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలో (రోహింటన్ బేరియా ట్రోఫీనిమిత్తం) మద్రాస్ యూనివర్సిటీ జట్టు నిన్న సాయంత్రం 234 పరుగుల వ్యత్యాసంతో ఉస్మానియా జట్టును ఓడించి గతయేడాది కోల్పోయిన తన ప్రతిష్టను తిరిగి నిలబెట్టుకొన్నది.

మొన్న సాయంత్రం 4 వికెట్లకు 335 పరుగులు చేసిన మద్రాస్ జట్టు తిరిగి నిన్న ఉదయం బ్యాటింగు సాగించి 484 పరుగులకు (లంచ్ తర్వాత 45 నిమిషాల్లో) అంతా అవుటయ్యారు. వి. ఎన్. వైద్యనాథన్ ఎంతో ఉద్దండంగా ఆడి 183 పరుగులు చేశాడు. వీటిలో 22 ఫోర్లు.

తర్వాత ఉస్మానియా ఆటగాళ్లు రెండవ ఇన్నింగ్సు ప్రారంభించారు. కాని ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టంతో 240 పరుగులు మాత్రమేచేసి అవుటయ్యారు. రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించడానికి ముందే ఉస్మానియా జట్టుకు 243 పరుగులు తక్కువగా ఉన్నాయి.

ఉస్మానియా జట్టులో రజ్వి అసమానమైన ప్రతిభ ప్రదర్శించి అవుట్ కాకుండా 136 పరుగులు చేశాడు. 93 నిమిషాల్లో అతడు సెంచరీని పూర్తిచేశాడు. ఖాదర్ హుస్సేన్ కూడా అవుట్ కాలేదు. అతడు 53 పరుగులు చేశాడు.

ఖమ్మంజిల్లా ఆటలపోటీల ఏర్పాట్లు

ఖమ్మం, డిసెంబరు 27— ఖమ్మంజిల్లా ఆటల పోటీలు, సాంస్కృతిక మరియు వైజ్ఞానిక ప్రదర్శనములు 5 వ జనవరి నుండి 10 వ తేదీవరకు భారీఎత్తున జరుపుటకు ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ టి వి. నారాయణగారి ఆధ్వర్యముక్రింద ముమ్మరముగా ఏర్పాట్లు జరుగుచున్నవి

పశ్చిమ కృష్ణాజిల్లా ఉన్నత పాఠశాలల ఆటలపోటీలు

... డిశంబరు 29 — పశ్చిమ కృష్ణాజిల్లా అంతర్‌ఉన్నత పాఠశాలల విద్యార్థుల దశమ వార్షిక క్రీడోత్సవములు ఈ సంవత్సరం స్థానిక పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జనవరి 2 నుంచి 9 వరకు జరుగును

9 వ తేదీన జరుగు "స్పోర్ట్స్" అంతిమ పోటీలకు కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ (యం ఎల్. ఎ) ప్రారంభోత్సవం చేస్తారు జాతీయ పతాకను, శ్రీ కాకాని వెంకటరత్నం (యం. ఎల్. ఎ.), సంఘపు పతాకను శ్రీ పి. ఆదినారాయణ, విద్యాశాఖ ప్రాంతీయ డెప్యూటీ డైరెక్టర్, గుంటూరు ఆవిష్కరిస్తారు. శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు విజేతలకు బహుమతి ప్రదానం చేస్తారు. శ్రీ కాకాని వెంకటరత్నం విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయులచే లలిత సంగీతం, కుమారిలు వి. గంగారత్నం, వసుంధరాదేవిలచే భరతనాట్యం ప్రదర్శింపబడును

ఢిల్లీ జట్టుకు టామ్ ఛాంపియన్‌షిప్

జిమ్నాస్టిక్స్‌లో బాలుర టీమ్ ఛాంపియన్‌షిప్ ఢిల్లీ విద్యార్థులకు లభించినది. వారికి మొత్తం 131 పాయింట్లు వచ్చాయి. మధ్యప్రదేశ్ జట్టుకు 112.8 పాయింట్లు వచ్చాయి. ఢిల్లీ విద్యార్థులు మునిరామ్, (శ్రీ ఎన్సర్ సైజు) ఇరివురువార్లకు (వాల్ట్) వ్యక్తిగత ఛాంపియన్ షిప్పులు లభించాయి.

తేయాకు పరిశోధన కేంద్రం

శ్రీ కనుంగోచే శంకుస్థాపన

కోయంబత్తూరు, డిశంబరు 30.— కోయంబత్తూరుకు 70 మైళ్ల దూరంలో ఉన్న అన్నామలైలో తేయాకు పరిశోధన కేంద్రం భవనానికి కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో శంకుస్థాపన చేశారు.

యునైటెడ్ ప్లాంటర్స్ అసోసియేషన్‌వారు ఈ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నారు. 150 ఎకరాల ప్రాంతంలో ఈ పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పుతారు.

మద్రాసు ప్రభుత్వం ఈ భూమిని పరిశోధన కేంద్రం నిమిత్తం ఉచితంగా యివ్వడానికి నిశ్చయించింది.

ఆదాయంపన్ను ఉద్యోగులు మర్యాదగా వ్యవహరించాలి

కేంద్రమంత్రి డాక్టర్ గోపాలరెడ్డి సూచన

కలకత్తా, డిశంబరు 29.— పన్నులుచెల్లించే వారితో వ్యవహరించే సందర్భాలలో ఆదాయం పన్ను అధికారులు మర్యాదగా ప్రవర్తించాలనీ, పిసిగించి యిబ్బంది పెడుతున్నారని ప్రతియేడాది పార్లమెంటు సభ్యులు విమర్శించే అవకాశం లేకుండా చేయాలని కేంద్ర రెవిన్యూ, పౌర వ్యయాల శాఖామంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి నిన్న యిక్కడ విజ్ఞప్తిచేశారు

ఆదాయంపన్ను శాఖ గెజిటెడ్‌ఆఫీసర్ల సంఘాల అఖిలభారత సమాఖ్య నాల్గవ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, ఆయన పైవిధంగా అన్నారు

ఆదాయం పన్ను శాఖలో ఎప్పటి పని అప్పుడు పూర్తిచేయకుండా బకాయిలు పెట్టడం వలన యీ శాఖ ప్రతిష్టకు భంగం వాటిల్లుతున్నదని ఆయన పేర్కొన్నారు.

తమ వేతన ప్రమాణాలు తక్కువగా వున్నాయని ఆదాయం పన్ను శాఖాధికారులు చేసిన విజ్ఞప్తిని ప్రస్తావించి, వేతన నిర్ణాయక సంఘం బాగా ఆలోచించిమీదట కొన్ని సిఫార్సులను చేసిందనీ, ప్రభుత్వం వాటిని ఆమోదించడం కూడా జరిగిందనీ, యిప్పుడు యిక యీ సిఫార్సులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరించజాలదని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

వాలీబాల్‌లో బెంగాల్‌పై ఆంధ్ర గెలుపు

ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు నిన్నటిదినం వాలీబాల్‌లో ఎట్టకు విజయం సాధించారు. బెంగాల్ జట్టును 15—11, 15—8 పాయింట్లతో వారు ఓడించారు. అయితే కబడ్డీలోను టేబిల్ టెన్నిస్ పోటీలలోను ఓడిపోయారు కబడ్డీలో ఆంధ్ర జట్టును మహారాష్ట్ర విద్యార్థులు 3 పాయింట్లతో ఓడించారు. టేబిల్ టెన్నిస్‌లో కేరళ జట్టు ఆంధ్ర జట్టును ఓడించినది. బాస్కెట్‌బాల్‌లో కూడా ఆంధ్ర విద్యార్థులు ఓడిపోయారు. బెంగాల్ జట్టు వారిని ఓడించినది.

విపణి వీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, డిశంబరు 30 :—

కాటన్ ఆగ్ని సరి—	రు. 140 75
ఇండియన్ జరప్—	రు. 23 32
వెండి (సిద్ధ)—	రు. 195.75
బంగారం (సిద్ధ)	రు. 114 95
ప్రత్తి, జరీల్లా (ఏప్రిల్)	604 50
వేరుసెనగ (ఫిబ్రవరి)	216.50
ఆముదాలు (మే)	176.00
లిన్‌సీడ్ (మే)	33 75
ప్రత్తి విత్తనాలు (ఫిబ్ర)	94 00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబరు 30:— మధ్యాహ్నం 2 గం. లకు

బంగారం మూసా	134—50
సావరిన్	91—00
వెండి 100 తు.	224—00
వెండి 1 తు.	2—28

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 30:—

మాగాణి పెసలు బస్తా	45—00
(మెట్ట) పెసలు	48—00
పల్ల పెసలు పీలాలు	47—00
మినుములు	48—00
కందులు	39—00
శనగలు	47—00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, డిశంబరు 30:—

వేరుశనగపప్పు 240.86కిలోగ్రాములు కాండి	
కోరమాండల్	72 00 నుంచి 72 50
పీకట్లు	69 00 నుంచి 69.50
రాజ మూసి 226.86 కిలో, గ్రాములు *	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరఅరెకి	432.00
తిరువత్తూరు ఆముదాలు	350.00
16.5 కిలోగ్రాముల ఉబ్బా క్యాన్ ఎం. ఎస్.	47 50
రాజ్ ఆరోస్	46 75
వేరుశనగకేకు	27 00

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, డిశంబర్ 30—

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	91.50
ఎస్ ఎం.బంగారంరెడి 10గ్రాములు	116.40
మూసాబంగారంరెడి 10 గ్రాములు	114.25
వెండికడ్డీ రెడీ (1 కిలోగ్రాము)	196.25
,, చిల్లరధర (10గ్రాములు)	2.00

కర్నూలుజిల్లా మెడికల్ ప్రాక్టీషనర్ల సభ

(మన విలేఖరి)

కర్నూలు, డిసెంబర్ 29.— కర్నూలుజిల్లా ఇంటిగ్రేటెడ్ మెడికల్ ప్రాక్టీషనరుల సంఘ ప్రథమ వార్షికసభ సోమవారం ఇక్కడ డాక్టర్ సి. మణి మోహనరావు అధ్యక్షతన జరిగింది. డాక్టర్ బి. మధులయ్య స్వాగతం చెప్పారు. డాక్టర్ పి. జగన్నాథం, డాక్టర్ ఇ. శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కె. బసిరెడ్డి మాట్లాడారు.

డాక్టరుగా వుండండి!
ఇంటివద్దనే వున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.

murphy radio

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

మైన్స్ అండ్ జియోలజి డైరెక్టరు ఆఫీసు, మహాత్మాగాంధిరోడ్డు, హైదరాబాద్-1.

ఫోన్ నెం. 5718

టెండరు నోటీసు

1. ఈ క్రింది పనులు చేయుటకు "గండ్రాయి డిపార్టుమెంటల్ వర్క్సు — 60—61" అని సూపర్ స్క్రైబ్ చేయబడిన టెండర్లు సీల్డుకవర్‌లో చెల్లింపుల సహితముగా 10—1—61 సా. 2 గం. వరకు కోరబడుతున్నవి. ఉత్పత్తి, డిస్పాచి కొరకు రవాణా మున్నగు విభాగములలో 1954 నుంచి 1957(కలుపుకొని) వరకు, కనీసము 75,000 టన్నుల ముడి ఖనిజపు టరన్ ఓవర్ వున్న వ్యాపారస్థులను గూర్చి టెండర్లు పెట్టుకొనవలెను.

2. టెండర్లు హైదరాబాద్ — 1, మహాత్మాగాంధి రోడ్డు నందున్న మైన్స్ అండ్ జియోలజి డైరెక్టర్ ఆఫీసువద్ద 12—1—61 ... 3 గం. లకు తెరువబడును.

3. ... టెండర్లు తెరచు సమయమున టెండర్దారులుగాని, వారిచేత వ్రాతమూలకంగా అధికారమొసంగిన ప్రతినిధులుగాని హాజరగుటకు అనుమతింపబడుదురు.

4. వ్యక్తులవారిగా టెండర్ల వివరములు దిగువ తెలపబడినవి.

వరుస నెం.	బ్లాకు పేరు (బ్లాకు)	కంట్రాక్టు స్వభావం	డిపాజిట్టు చేయవలసిన ధరావతు	అగ్రిమెంటు వ్రాసి యిచ్చు సమయమున డిపాజిట్ చేయవలసిన సెక్యూరిటీమొత్తం	నెలసరి కనీసపు డెలివరీలు (టన్నులలో)	సెక్యూరిటీ డిపాజిట్ జమకట్టవలసిన అకౌంటు హెడ్
1	2	3	4	5	6	7
1.	ఎ	పిట్స్‌హెడ్ ట్రక్ పాడుసువా డెలివరీ—పని చేయు సమయమున ఒక్కొక్క సందర్భంలో స్టాకింగు స్థలముల వద్ద డిపాజిట్టు చేయవలసిన ప్రమాణములు	రు 2500/—	గెలుపొందిన ప్రతిటెండరుదారు చెల్లించవలసినది రు. 25,000 —	60,000/—	"ఎక్స్—11 డిపాజిట్లు, అడ్వాన్సులు—వడ్డీలేని డిపాజిట్లు
2.	బి		,,		75,000/—	సి—ఇతర డిపాజిట్ అకౌంట్లు డిపార్టుమెంటల్ అండ్ జుడిషియల్ డిపాజిట్లు, సివిల్ డిపాజిట్లు
3	సి		,,		25 000/—	రెవిన్యూ డిపాజిట్లు—డిస్ట్రిక్ట్ హెడ్, సెక్యూరిటీ డిపాజిట్లు
4	డి		,,		10,000/—	(డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియోలజి)

* దిగువ హెడ్డింగులో వివరములను చూడండి.

5. పనుల ప్రదేశములు విజయవాడ రైల్వే స్టేషనుకు సుమారు 45 మైళ్ల దూరములో కృష్ణాజిల్లా గవర్నమెంటు భూమిలో జగ్గయ్యపేట సబ్ తాలూకాలోని గండ్రాయి, రామచంద్రునిపేట, తక్కెళ్ళపాడు గ్రామములలో రిజర్వు ఫారెస్టు ఏరియాలోను వాటికి ఆనుకొనివున్న ఖమ్మం తాలూకా జిల్లాలోని అప్పల నరసింహపురం గ్రామములోను కలవు భూములమీద బ్లాకులను గుర్తించుటకుగాను, టెండర్లు పంపదలచినవారు షేక్ మహమ్మద్ పేటలోని మైన్స్ అండ్ జియోలజీ డిపార్టుమెంటు అధికార్ల సహాయమును పొందవచ్చును.

6. తమ క్వారీ కంట్రాక్టు క్లియరెన్సు సర్టిఫికెటు చూపగల కంట్రాక్టర్లే యీ పనులకు టెండర్లు పెట్టుకునేందుకు అర్హులు. పై 4 వ పేరా 2 వ కాలంలో తెలిపిన ఒక్కొక్క పనికి రేట్లు, విడివిడిగా సీల్డు కవరులో ప్రతి సందర్భంలోను పనిపేరు, ఒక్కొక్క దానియెదుట ఇచ్చిన వరుస నెంబరు ఉదహరిస్తూ పంపవలెను. టెండరుదారులు అన్ని పనులకు కలిపి "లంప్సం రేటు" తెలియజేయ వచ్చును. అట్టి సందర్భంలో సీల్డు టెండరు మీద "లంప్సమ్ కొటేషన్ — గండ్రాయి వర్క్సు" అని సూపర్ స్క్రైబ్ చేయవలెను. పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లకు మాత్రమే ఏర్పడు మద్రాసు డిస్ట్రిక్ట్ స్టాండర్డు స్పెసిఫికేషన్లో వివరించిన అర్థంలో "లంప్సం కొటేషన్" భావింపకూడదు. టెండరుదారులు విడివిడిగా టెండర్లు పంపిన ప్రకారం — ఒక్కొక్క పనికి విడివిడిగా టెండర్లను తీసుకోడం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అవసరమని తోచిన యెడల లంప్సం కొటేషనులను పూర్తిగానిరాకరించుటకుగాని, లేదా అంగీకరించుటకుగాని, మైన్స్ అండ్ జియోలజీ డైరెక్టర్‌కు అధికారం కలదు. టెండర్లకు దరఖాస్తు ఫారములతోపాటు, మిగతా వివరములు కంట్రాక్టు షరతులు ఎగ్జిబిట్ రు. 1/— చెల్లించి టెండర్లు తెరిచే తేదీకిపూర్వం ఆఫీసు వేళలలో మైన్స్ అండ్ జియోలజి డైరెక్టర్ ఆఫీసునుంచి పొందవచ్చును

7 టెండరు నోటీసు జారిచేసిన తేదీ నాటికి గవర్నమెంటుకు యివ్వవలసిన రెంట్లు గాని, రాయల్టీలుగాని చెల్లింపక బకాయి పడినవాళ్ళు కనుగొనబడిన వారి టెండర్లు నిరాకరింపబడి వారు టెండర్లు పంపుకొనుటకు అనర్హులుగా చేయబడుదురు.

డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియోలజి.

4. పేరాకు సంబంధించిన వివరములు:

పేరా భాగం నెం. 221 (గండ్రాయి ఆర్. ఎఫ్.)
నెంబర్లు: 94 అండ్ 41—రామచంద్రునిపేట (ఆర్ ఎఫ్)
...ర్లు: 223,224,225,226,228 గండ్రాయి గ్రామం
221 (గండ్రాయి ఆర్ ఎఫ్.)
...ఆర్. ఎఫ్.) సర్వే నం. 38, 39, 40, 48 గండ్రాయి గ్రామం.
...ఆర్. ఎఫ్.) సర్వే నం. 98 తక్కెళ్లపాడు (ఆర్. ఎఫ్)
372, 374 అప్పల నరసింహపురం గ్రామం, ఖమ్మం జిల్లా.

ఆనంద నిలయములైన గృహాలలో గ్రామఫోనులు



ఈ నెలలో విడుదలైన క్రొత్త తెలుగు రికార్డులు

N. 96177—పద్మ పెండ్లిక అప్పానాన్న భాగం 1)
పిఠాపురం, కె. రాణి అండ్ రాధారాణి
ఆత్మారాంటక్కోళ్ళ చెల్లెం (భాగం 2)
పిఠాపురం

N. 96178—డ్యాన్సి కేస్ రతిమన్మథ (భాగములు I అండ్ 2)
ములుకుట్ల, పి. శ్రీరాం అండ్ శ్రీమతి రమ

N. 96179—ఆంధ్రప్రదేశ్ మావర్ణిల్లు
వందనం వందనం
పిఠాపురం, కె. రాణి అండ్ కోరస్

N. 96182—దేవరపి దీవెనలు (కన్నె కూటం)
మంగళమే యేసునకు
కె. రాణి
"భక్తరఘునాథ్" చలనచిత్రము

N. 96643—గోపాల దయసేయరా
ఘంటసాల అండ్ పి. లీల
ఆగవోయి గజేంద్రమా
ఘంటసాల అండ్ పార్టీ
"దీపావళి" చలనచిత్రము

N. 69646—సిరాణి స్వైరేనురా
ఎ. పి. కోమల అండ్ ఘంటసాల
గెలువలరాగం
ఘంటసాల, కె. రాణి అండ్ పార్టీ

"HIS MASTER'S VOICE"
The Hallmark of Quality
Trade Mark Regd.

అనుమతి పొందిన డీలర్లు:
1. నేషనల్ ఫూట్ హోర్మోనియం కంపెనీ, గుంటూరు.
2 విజయా అండ్ కో గుంటూరు.
3. విజయా స్టోర్స్, గుంటూరు.
4. కె. ఆర్. భాస్కరయ్య అండ్ సన్స్, హిందూపురం
5 విజయా అండ్ కో, నాగోల్లు.
6. శ్రీ సత్యనారాయణ గ్రామఫోన్ షాప్, ఒంగోలు
7 ఆఫ్రికన్ షాప్ అండ్ మెడికల్ స్టోర్స్, విజయవాడ.
8 ఆఫ్రికన్ షాప్ అండ్ మెడికల్ స్టోర్స్, ప్రకాశంరోడ్డు గవర్నరుపేట, విజయవాడ.

Printed and published by S V Swamy, B A, on behalf of Andhra Prabha Private Ltd., and printed Andhra Prabha Press and published at Vijayawada Editor: Neelamraju Venkataseshaiah.